THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

★ ★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 212 విజయవాడ 3-8-1963 శనివారం 6 పేజీలు 8 న.పై.

Andhra Pradesh Newspaper ... Abid Road, Hyderabad-A.P.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లు గల ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

కట్నం కోరినందుకు శిక్ష

వారణాసి, ఆగస్టు 2:— జాన్‌పూర్ వాస్తవ్యుడు శ్రీ లక్ష్మీశంకర్‌వద్ద నుంచి, వివాహ కట్నంలో ఒక భాగంగా మోటారు సైకిల్ అడిగిన నేరానికి శ్రీ లక్ష్మీనారాయణ్ ఖన్నా అనే వ్యక్తికి, వరకట్న నిషేధం చట్టంక్రింద రు. 2 వేలు జరిమానా లేదా 3 నెలలు జైలుశిక్ష విధించబడింది. కట్నం విషయమై బేరమాడుతూ శ్రీ ఖన్నా, వధువు తండ్రికి ఉత్తరం వ్రాయగా అది కోర్టులో దాఖలు చేయబడింది. బేరం కుదరనందున పెళ్ళి నిశ్చయం కాలేదు.

'ఇండియాపై తిరిగి దాడి జరిగితే ప్రతిఘటన తప్పదు'

విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ పెకింగ్ యుద్ధోన్మాదులకు ప్రెసిడెంట్ కెన్నెడీ హెచ్చరిక

ఆసియాలో మరెక్కడ దురాక్రమణ జరిగినా అమెరికాతో ప్రత్యక్ష సంఘర్షణకు దారితీయగలదని స్పష్టీకరణ

వాషింగ్టన్, ఆగస్టు 2:— ఇండియాపైకాని, ఆసియాలో మరేప్రాంతంలోకాని చైనా తిరిగి దురాక్రమణకు తలపడే పక్షంలో అమెరికాతో ప్రత్యక్ష సంఘర్షణలకు అది దారితీయగలదని ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్న తీవ్ర హెచ్చరిక చేశారు.

భారత సరిహద్దులలో చైనీస్ సేనల కేంద్రీకరణ, దక్షిణ కొరియా యుద్ధవిరమణరేఖవద్ద జరిగిన సంఘర్షణలను గురించి విలేఖరుల గోష్ఠిలో ప్రశ్నించినప్పుడు కెన్నెడీ పై ప్రకటన చేశారు.

ప్రాక్పశ్చిమ రాజ్యాల శిఖరాగ్రసభకు ఇది అదను కాదని, రష్యా సూచించిన నిరాక్రమణ సంధి ప్రతిపాదనపై మిత్రరాజ్యాలతో సంప్రతింపులు జరిపిన పిమ్మట సోవియెట్ యూనియన్‌కు అమెరికా తన వైఖరిని తెలియజేయగలదని ఆయన అన్నారు.

అణ్వస్త్ర రహస్యాలను పరస్పరం తెలియ చేయడానికి అంగీకరించే పక్షంలో మాస్కోలో కుదిరిన అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ సంధికి ఫ్రాన్సు అంగీకరించ గలదన్న సూచనను ప్రస్తావించి, అణ్వస్త్ర రంగంలో అమెరికా సహకరించ గలదని ఫ్రాన్సుకు ఇటీవలనే తెలియజేసి నప్పటికీ ఇంతవరకు సమాధానం రాలేదని, పోలారిస్ రాకెట్ల విషయంలో ఇదివరకు చేసిన ప్రతిపాదనను సైతం ఫ్రాన్సు తిరస్కరించినదని ప్రెసిడెంట్ కెన్నెడీ వెల్లడిచేశారు.

అంతర్జాతీయ రాజకీయ రంగంలో చైనా ప్రస్తుతం నిర్వహిస్తున్నపాత్ర ప్రమాదకరమైన దని స్పష్టంచేస్తూ, 1970 నాటికి ప్రపంచ శాంతికి 'అత్యంత ప్రమాదకర శక్తిగా' చైనా రూపొంద గలదని కెన్నెడీ హెచ్చరిక చేశారు.

1970 నాటికి ఇప్పటికంటె ప్రపంచ పరిస్థితి ప్రమాదకరంగా రూపొందకుండా నివారించాలనే లక్ష్యంతోనే అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధంపై మాస్కోలో అమెరికా ఒడంబడిక కుదుర్చుకొన్నదని కెన్నెడీ వివరించారు.

అమెరికా సెనేట్ మాస్కో ఒడంబడికను ధ్రువీకరించ గలదన్న ఆశాభావాన్ని కెన్నెడీ ప్రకటించారు. ఈ ఒడంబడికను ధ్రువీకరించనిచో తీవ్ర తప్పిదం కాగలదని, ఒడంబడిక అమెరికాకు భద్రతను కల్పిస్తున్నదని పేర్కొన్నారు. శాంతి సాధనపై ప్రపంచం పురోగమిస్తున్నదను ఆశాభావం ఈ ఒడంబడికవల్ల కలిగిందని, ఆయన అన్నారు.

రాకెట్‌లను మార్గ మధ్యంలోనే విధ్వంసం చేయగల రాకెట్లను ఉత్పత్తి చేయుటకు మాస్కో ఒడంబడిక అంతరాయం కలిగించ గలదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, రాకెట్ విధ్వంసక రాకెట్ అస్త్రాల ఉత్పత్తిపై పరిశోధనలు సాగిస్తున్న శాస్త్రజ్ఞులు ఆ ఆయుధాన్ని రూపొందింపడంవల్ల ఆశాభావాన్ని ప్రకటించలేదని భవిష్యత్తులో ఈ సమస్యను పరిష్కరించడంఅసాధ్యం కాక, పరిశోధనలవల్ల వాతావరణం మరింత కలుషితం కాగలదని ప్రెసిడెంట్ కెన్నెడీ స్పష్టం చేశారు.

మాస్కో ఒడంబడికవల్ల నిషిద్ధంకాని భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను మాత్రం అమెరికా ఇక ముందు కూడా కొనసాగగలదని అన్నారు. మాస్కో ఒడంబడికను తూర్పు జర్మనీ అంగీకరించే విషయం ప్రస్తావించి, ఒడంబడికను గుర్తించినంతమాత్రాన తూర్పు జర్మనీని అమెరికా పరిగణించినట్లు భావించరాదని ప్రెసిడెంట్ కెన్నెడీ అన్నారు.

అట్లాంటిక్ కూటమికి ఉమ్మడి అణ్వస్త్రదళం ఏర్పాటు సమస్యపై కొద్ది వారాలలో మరొక అంతర్జాతీయ సమావేశం ఏర్పాటు కాగలదని ఉమ్మడి అణ్వస్త్రదళం అట్లాంటిక్ కూటమికి ప్రయోజనకరమని ఇప్పటికీ భావిస్తూనే వున్నామని అమెరికా ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

భారత సరిహద్దులలో చైనీస్ సేనల కేంద్రీకరణవల్ల సంఘర్షణలకు అవకాశం కలదని, కాని అనేక సంవత్సరాలుగా ఆసియాలో ప్రమాద పరిస్థితులలో నివసించుటకు అలవాటు పడ్డారని కెన్నెడీ పేర్కొన్నారు. తిరిగి సంఘర్షణలకు పెకింగ్ కాలుద్రువ్విన పక్షంలో అమెరికా తన వాగ్దానాలను నెరవేర్చగలదని స్పష్టం చేశారు.

ప్రత్యక్షంగా సాయుధ సంఘర్షణలకు దారితీయగల పరిస్థితి ఏర్పడబోదని ఆశిస్తున్నానని కెన్నెడీ అన్నారు.

ద్వితీయ ప్రపంచయుద్ధానంతరం ప్రపంచానికి

(మిగతా 2 వ పేజీలో)

కామన్వెల్తు దేశాల హైకమిషనర్ల సమావేశం

లండన్, ఆగస్టు 2:— అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధం ఒప్పందంపై వివరాలు తెలియచేయడానికి కామన్వెల్తు దేశాల కమిషనర్ల సమావేశాన్ని నిన్న యిచ్చట లార్డ్ హోమ్ ఏర్పాటు చేశారు.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్ ఒడంబడికపై సంతకం పెట్టడానికి 3 వ తేదీన మాస్కోకు బయలుదేరుతున్నారు.

కార్పొరేషన్ వచ్చేదాకా కష్టాలు తప్పవా?



విజయవాడ మునిసిపాలిటీని కార్పొరేషన్‌గా మార్చమని కోరుతూ స్థానిక పురపాలకసంఘంవారు తీర్మానించారు

అమ్మకంపన్ను సవరణ బిల్లులో సదుపాయాలు

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన: నిరవధికంగా కౌన్సిల్ వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 2:— కొనుగోలు పద్దుక్రింద వ్యాపారమొత్తం రు. 40,000 లు ఉన్న వ్యాపారస్థుల పద్దులనుమాత్రమే పరిశీలించగలరని, కొనుగోలు, అమ్మకం పద్దులక్రింద వ్యాపారాన్ని పరిశీలించరని, తదనుగుణంగా ప్రభుత్వం రూపొందించే నిబంధనలు ఉండగలవని నేడిక్కడ శాసన మండలిలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

అమ్మకంపన్ను నుంచి నోటు పుస్తకాలను మినహాయిస్తామని మంత్రి చెప్పారు.

అమ్మకంపన్ను సవరణ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, రాష్ట్ర శాసన మండలి బిల్లును సిఫార్సు చేసింది. ప్రతిపక్షం ప్రతిపాదించిన అన్ని సవరణలను త్రోసివేశారు.

వినియోగదార్లు అమ్మకంపన్నును భరించగలరని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

1957 లో ఆమోదించిన బిల్లులోని కొన్ని లోపాలను, అసంగతాలను, ఇబ్బందులను తొలగించడానికి ఈ సవరణబిల్లు ఉద్దేశించబడిందని మంత్రి స్పష్టీకరించారు. షెడ్యూల్‌లోకి కొత్తవస్తువులను చేర్చి ఈ బిల్లులో చేర్చడం జరగలేదన్నారు. పైపెచ్చు, అనేక నిత్యావసర వస్తువులపై ఒకేదఫా పన్నువిధింపు సౌకర్యం ... వేయడం జరిగిందని అన్నారు.

మిల్లర్ల నిమర్శలను పేర్కొంటూ, సహేతుకమైన విజ్ఞాపనలన్నిటిని దృష్టిలో ఉంచుకొనే బిల్లు రూపొందించబడిందని చట్టంలోని కొన్ని లోపాల కారణంగా ప్రధానంగా ధాన్యం, బియ్యం విషయంలో ఎక్కువగా పన్ను ఎగవేత ఉంటున్నదని మంత్రి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో అమ్మకంపన్నుద్వారా వచ్చే రు. 360 లక్షల ఆదాయం ఒక్క బొంబాయి నగరంలో వచ్చేఆదాయంకంటె తక్కువేనన్నారు.

మద్రాసులోలాగ చిన్న వ్యాపారస్థులకు మారటోరియమ్ సౌకర్యం కలిగించాలని చర్చ సందర్భంగా సూచన చేయబడిందని, ఈ విషయంలో మద్రాసు పునరాలోచిస్తున్నదని తా నభిప్రాయపడుతున్నానని మంత్రి అన్నారు.

పన్నులను ఎగవేయడానికి అలవాటుపడినవారిపైనమాత్రమే పన్నుకు అయిదురెట్లు పెనాల్టీ వేయబడగలదని, సహేతుకమైన పొరపాట్లు జరిగితే, సానుభూతితో పరిశీలిస్తారన్నారు. అయితే, బుద్ధిపూర్వకంగా రు. 1000 లకు బదులు, రు. 100 అని వ్రాసి, "అజాగ్రత్త" వల్ల వ్రాశామంటే కుదరదని మంత్రి చెప్పారు. (నవ్వులు.)

అప్పిలేట్ అధికార్లస్థానే, న్యాయస్థానాలకు అధికారాలు ఇవ్వాలన్న సూచనను మంత్రి త్రోసివేశారు.

ప్రారంభంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్ మాట్లాడుతూ అమ్మకం పన్ను 31 శాతం పెంచబడిందన్నారు. ధరలు పెరుగుతున్న సమయంలో, దీనివల్ల ప్రజలపై భారం ఇంకా పెరుగగలదన్నారు.

ఇతర అప్పుపుస్తకాలను కూడా పన్నునుంచి మినహాయించాలని శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి కోరారు.

శ్రీ ఆనందం మాట్లాడుతూ "కంట్రైవర్" నిర్వచన మరింత స్పష్టంగా ఉండాలని చెప్పారు.

డాక్టర్ కమలాజా బిల్లును సమర్థించారు.

శ్రీ ఏ. లక్ష్మీనరసింహారెడ్డి, శ్రీ టి. సదాశివం, శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్‌లు ప్రతిపాదించిన సవరణలన్నిటినీ మూజువాణీ వోటుద్వారా త్రోసివేశారు.

డిప్యూటీ చైర్మన్ శ్రీ జి. ఎస్. రాజు నిరవధికంగా శాసనమండలి సమావేశాన్ని వాయిదా వేశారు.

చర్చ వివరాలు

హైదరాబాద్, ఆగస్టు 2:— ఆంధ్రప్రదేశ్ అమ్మకంపన్ను సవరణ బిల్లును ప్రవేశపెట్టే విషయంలో సభ్యులు లేవదీసిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు సంబంధించిన రెండు అభ్యంతరాలను నేడిక్కడ శాసనమండలిలో డిప్యూటీ చైర్మన్ శ్రీ జి. ఎస్. రాజు త్రోసివేశారు.

ఈ బిల్లు లోపభూయిష్ఠంగా ఉన్నదని, వెనకటి తేదీనుంచి పెనాల్టీ విధించే నిబంధన

(మిగతా 3 వ పేజీలో)

నదీజలాల సమస్యపై తుదినిర్ణయం జరుగలేదట

హైదరాబాదులో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 2:— కృష్ణా - గోదావరి జలాల వివాదంపై తుది నిర్ణయం జరగలేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడు ప్రకటించారు. ఈ సమస్య త్వరలో పరిష్కారమయ్యేది కాదని, అందుచేత తుది నిర్ణయం చేయడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

కృష్ణాజలాలనుండి మైసూరు ప్రభుత్వం 800 టి. ఎం. సి. ఘనపు టడుగుల నీటిని కోరగా 600 టి. ఎం. సి. అడుగుల నీటిని మాత్రమే గుల్హాటీసంఘం కేటాయించిందని, దీన్నిబట్టి తుది నిర్ణయం జరుగలేదని భావించాలని, మైసూరు ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణాలో ప్రవహించే నీటిపై అనేక రకాల అంచనాలు వున్నట్లు గుల్హాటీ కమిషను పేర్కొన్నదని సూచిస్తూ ఈ అంచనాలలో దేనిని తప్పు అనడానికి వీలులేదని శ్రీ నిజలింగప్ప అన్నారు.

తుంగభద్రపై తలపెట్టిన మాల్రప్రభ, ఆలమటి డ్యాములు, ఆంధ్రప్రదేశ్ ప్రారంభించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, ప్రాజెక్టులను ప్రస్తావించి శ్రీ నిజలింగప్ప యిలా అన్నారు:

"ఇంతవరకూ బాగా దర్యాప్తు జరిగి తృతీయ ప్రణాళికలో చేర్చిన ప్రాజెక్టులను ఆ యా రాష్ట్రాలు కొనసాగించవచ్చునని నిర్ణయించారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎగువ కృష్ణా ప్రాజెక్టులకు ఎంతవరకు ఆటంకంకలిగించగలదో చెప్పడం కష్టం. ఈ సమస్య చాలా క్లిష్టమైనది."

శ్రీశైలం ప్రాజెక్టు మైసూరుకు హాని కలిగించగలదని ఆలోచించడం తోడేలు, మేకపిల్ల కథను గుర్తుకు తెస్తున్నదని విలేఖరి సూచించగా "మైసూరు ఎప్పటికీ తోడేలుగా వ్యవహరించదు. మేకపిల్లవలె అసలు వ్యవహరించదు" అని శ్రీ నిజలింగప్ప స్పష్టం చేశారు.

100 కోట్ల రూపాయల ఖర్చుతో ఆలమటి వద్ద తలపెట్టిన ప్రాజెక్టు 25 కోట్ల రూపాయల ఖర్చుతో బీజపూర్ జిల్లాలోని మాల్రప్రభ వద్ద తలపెట్టిన ప్రాజెక్టు మైసూరుకు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. మైసూరులో చాలా తక్కువ ఇరిగేషను సౌకర్యాలు కలవని ఆంధ్రలోని కృష్ణా లోయలో 27 శాతం భూములకు ఇరిగేషన్ సౌకర్యాలుండగా, మైసూరలోని కృష్ణా లోయలో 1.5 శాతం భూములకు మాత్రమే ఇరిగేషన్ సౌకర్యాలు కలవని అన్నారు.

మాల్రప్రభ, ఆలమటి ప్రాజెక్టుల నిర్మాణంవల్ల 15.5 లక్షల ఎకరాల భూమికి ఇరిగేషన్ సౌకర్యాలు ఏర్పడుతాయి.

అక్టోబరులో ఈ రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చెయ్యడానికి ప్రధాని నెహ్రూను ఆహ్వానించినట్లు శ్రీ నిజలింగప్ప వెల్లడి చేశారు.

కేంద్ర జల విద్యుత్ సంఘం ఈ రెండు ప్రాజెక్టులకు అనుమతి యిచ్చినదా అని ప్రశ్నించగా, ప్రాజెక్టులకు అనుమతి లభించగలదని, తృతీయ ప్రణాళికలో రెండింటినీ చేర్చడం జరిగిందని సమాధాన మిచ్చారు.

కృష్ణనీటిని వెనక్కు మరలించరాదు

అరేబియా సముద్రం వైపు కృష్ణానది నీటిని మరలించాలన్న సూచనను శ్రీ నిజలింగప్ప తీవ్రంగా వ్యతిరేకించారు. సహజంగా ఉన్న నదీ ప్రవాహాన్ని వెనక్కు మరలించే ప్రతిపాదనపై మరొక అభిప్రాయానికి తావు లేదని, స్పష్టం చేశారు. థర్మల్ కేంద్రాలద్వారా లేదా అణుశక్తి ద్వారా విద్యుచ్ఛక్తి పథకాలను అమలు జరుపవచ్చునని నీటిని ఏ ప్రాంతంలోనైనా స్థాపించు

(మిగతా 2 వ పేజీలో)

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, ఆగస్టు 2:— ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈనెల 7 వ తేదీన ఇచ్చట నుంచి ఢిల్లీకి బయలుదేరుతారు. ఢిల్లీలో ఆయన 8 వ తేదీనుంచి 11 వరకు వుండి 12 వ తేదీన హైదరాబాద్ చేరుకొంటారు.

కాకినాడ, ఆగస్టు 2:— ఆగస్టు నాలుగులోగా రెండు వర్గాలవారు ఒక జాబితాను ఇవ్వడానికి విఫలమయేపక్షంలో, తూర్పు గోదావరిజిల్లాలోని పి. సి. సి. నియోజకవర్గాలలో కాంగ్రెసుసంస్థ ఎన్నికల నిర్వహణకు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల, పోలింగ్ ఆఫీసర్ల పేర్లను తానే ప్రకటించగలనని నేడిక్కడ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ భరత్ సింగ్ చెప్పారు.

చిత్రజగత్తు!



'ఇదిగో సర్వారావూ! ఈయన మంచినీళ్ళ గ్లాసు ఏదో... కాఫీ గ్లాసు ఏదో చెప్పావంటే — ముందు మంచి నీళ్ళు త్రాగి, తర్వాత కాఫీ తాగుతాను...'

కేంద్ర ఆహార శాఖా మంత్రి శ్రీ పాటిల్ రాజీనామా

రైల్వేలశాఖను స్వీకరించాలన్న ప్రధాని సూచనకు తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 2:— కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మంత్రి పదవికి తన రాజీనామాను ప్రధానమంత్రికి సమర్పించారు.

ఆహార విధానం, ధరలు విషయంలో శ్రీ పాటిల్‌కు, ప్లానింగ్ కమిషన్‌కు, ప్రధానంగా డిప్యూటీ చైర్మన్ శ్రీ నందాకు మధ్య ఇటీవల తలెత్తిన విభేదాలు ఈ రాజీనామాకు దారితీసినవి.

కొన్నివర్గాలు ఈ విభేదాల విషయంలో జరిపే ప్రచార ధోరణికి శ్రీ పాటిల్ అభ్యంతరం తెలియజేసినట్లు చెబుతున్నారు.

ఈ వ్యవహారంలో తన అభిప్రాయాలను ప్రధానమంత్రికి, శ్రీ పాటిల్ వ్రాశారని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రస్తుత పరిస్థితిలో చురుకైన, ప్రతిభగల శ్రీ పాటిల్‌వంటి మంత్రి మంత్రిమండలినుంచి పోరాదని భావించి, ఈ విభేదాలను సర్దుబాటు చేయడానికి మంత్రిమండలిలోని సీనియర్ సభ్యులు కొందరు తమ పలుకుబడిని వినియోగిస్తున్నారు.

తన రాజీనామాను గురించి ఏమిచెప్పడానికి శ్రీ పాటిల్ నిరాకరించారు.

తన హైదరాబాద్ కార్యక్రమాన్ని శ్రీ పాటిల్ రద్దుచేసుకున్నారు.

రైల్వేశాఖ స్వీకారానికి శ్రీ పాటిల్ నిరాకరణ

న్యూఢిల్లీ నుంచి మా రాజకీయ విలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నారు:

"ఆహార, వ్యవసాయశాఖ బదులు, రైల్వేశాఖ మంత్రిపదవిని స్వీకరించడానికి నిరాకరిస్తూ,— కేంద్ర మంత్రిమండలి నుంచి వైదొలగడానికి శ్రీ పాటిల్ నిర్ణయించుకున్నారు. వారి రాజీనామాలేఖ ఈ సాయంకాలం సమర్పించబడింది.

సుమారు రెండువారాల క్రితం రైల్వేశాఖను తీసుకోవాలని తొలిసారిగా ఆయనను కోరినప్పుడు, ఆస్థితిలో ప్రభుత్వంనుంచి వైదొలగడానికే సిద్ధపడగలనని శ్రీ పాటిల్ చెప్పారు. తన ప్రతిపాదనను పునఃపరిశీలించడానికి ప్రధానమంత్రికి వ్యవధిని ఇవ్వడానికి వీలుగా, ఆయన నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలని కోరడం జరిగింది.

శ్రీ పాటిల్‌ను రైల్వేలమంత్రి చేయడానికి, ఆహార, వ్యవసాయశాఖను శ్రీ స్వరణసింగ్‌కు మార్చడానికి తాను నిర్ణయించుకున్నానని శ్రీ పాటిల్‌కు నేడు ప్రధాని శ్రీ నెహ్రూ తెలియజేసినట్లు భావించబడుతున్నది.

శ్రీ పాటిల్ రాజీనామా చేయడానికే నిశ్చయించుకున్నారు. ప్రధానమంత్రికి తన నిర్ణయాన్ని తెలియజేసేముందు, హైదరాబాద్‌లో ఉన్న రాష్ట్రపతితో టెలిఫోన్ ద్వారా శ్రీ పాటిల్ మాట్లాడారు.

గతనెల మధ్యప్రాంతంలో రైల్వేల శాఖను తీసుకోవలసిందని శ్రీ పాటిల్‌కు సూచించినప్పుడు ధరల పరిస్థితిని గురించి ప్రధానమంత్రి పేర్కొన్నారు.

రైల్వేలశాఖను శ్రీ పాటిల్‌కు అప్పగించడం వడమంటె, "చిన్నపదవి" లోకి మార్చడం కాదని శ్రీ నెహ్రూ వివరించారు. "చిన్నపదవి" లోకి మార్చడం కాదనే భావంతో శ్రీ పాటిల్ ఏకీభవిస్తూ, ఈ మార్పును ప్రధానమంత్రి చేయదలచిన పరిస్థితుల విషయంలో ఆయన అభ్యంతరం తెలియజేశారు.

తమభూభాగంలోకి భారత సైన్యాలు అక్రమంగా ప్రవేశిస్తున్నవట

ఇండియాపై చైనా ఆరోపణ

పెకింగ్, ఆగస్టు 2:— పశ్చిమరంగంనుండి తూర్పురంగందాకా చైనీస్ సరిహద్దు భూభాగంలోనికి భారత సైన్యాలు అక్రమంగా చొచ్చుకు రావడం ఇటీవల అధికమైందని ఆరోపిస్తూ చైనా, ఇండియాకు ఆక్షేపణ తెలియజేసిందని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

జూలై 30 వ తేదీగల చైనీస్ విదేశాంగశాఖ లేఖను ఒకదాన్ని పేర్కొంటూ వార్తాసంస్థ, జూలై 4 న, జూలై 11 న భారత సైన్యాలు, 1959 నవంబరు 7 నాటి ప్రత్యక్షాధీన రేఖను దాటి చైనీస్ భూభాగంలోనికి అక్రమంగా చొచ్చుకుని వచ్చాయని, సైనిక స్థావరాలను ఏర్పాటు చేశాయని వివరించింది.

ఒక చైనీస్ సివిలియన్ గస్తీస్థావరంపైన భారత సైన్యాలు గస్తీచర్యలు జరిపినవని, ఇందుకుగాను చైనీస్ ప్రభుత్వం, భారత ప్రభుత్వానికి తన తీవ్రఆక్షేపణ తెలియజేసినట్లు విదేశాంగశాఖ లేఖ పేర్కొన్నదని నవచైనా వార్తాసంస్థ వివరించింది.

'ఏ పదవిలోనూ 3 ఏళ్ళకుమించి ఉండడం లేదు'

శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 2:— ఏ పదవిలోనూ తాను మూడేళ్ళకు మించి ఉండడం జరగడం లేదని నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వ్యాఖ్యానించారు.

పూర్వపు మద్రాసు రాష్ట్రంలో మూడేళ్ళు ఆయన మంత్రిగా ఉన్నారు. కర్నూలులో అలానే జరిగింది. లోగడ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మూడేళ్ళు పనిచేశారు. ఏ. ఐ. సి. సి. ప్రెసిడెంటుగా మూడేళ్ళున్నారు.

"నేను తిరిగి ఇక్కడకు వచ్చాను. ఇక్కడ నేను ఎంతకాలం ఉంటానో తెలవదు" అని పేర్కొన్నారు.

సెక్రెటేరియెట్‌లో ప్రత్యేకంగా ప్లానింగ్ శాఖ

సెప్టెంబరునుంచి ఏర్పాటుచేయడానికి రాష్ట్రం నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 2:— ప్రస్తుతం ఉన్న ప్లానింగ్, పంచాయతీ రాజ్ శాఖను రెండుగా చీల్చి, 1963 సెప్టెంబరు 1 వ తేదీనుంచి సెక్రెటేరియట్‌లో ప్రత్యేకంగా ప్లానింగ్ శాఖను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకున్నది.

రాష్ట్రంలోని ప్రణాళికా యంత్రాంగాన్ని పటిష్ఠం చేయాలన్న దృష్టితో ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నది.

ఇప్పుడు ఏర్పాటు చేయనున్న కొత్తశాఖ, ప్రధానమైన నాలుగు విభాగాలతో కూడి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

ధూమపాన ఆచారం

లోకమంతా యాష్-ట్రేమేనా!



మీ చుట్టు ప్రక్కలగల ని వస్తువుల మీద నైనా సిగరెట్ బూడిదను దులపరాది మీ మర్యాదైన అలవాట్లు ప్రశంసనీయం. ఆష్-ట్రె మీకు కనిపించక పోతే, దానిని అడుగుట చాలా మంచిది. కాలుచుండే పీకలను అగ్గిపెట్టెలోగాని మరెక్కడైనాగాని పేపి వొక్కుట, మూయుట, ప్రమాదకరం.

ధూమపానమునకు, ఐపూకరించుటకు మంచి అహ్లాదకరమైనవి

పనామా



ప్రత్యేక ... గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

ఏజంట్లు కావలెను

అకర్షణీయమైన డిజైనులుగల మా 1964 ఫొటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజంట్లు కావలెను. మంచి కమీషను. ఇంగ్లీషులో వ్రాయండి.

Sri Vadamalayan Offset Printers, SIVAKASI.

పండిత డి. గోపాలాచార్యులవారి

ఓజామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మదరాసు-17

శివకాశి సూపర్ సెలెక్టెడ్ కాలెండరు - 1964

ఏజెంట్లు కావలెను

మంచి కమిషను

వివరములకు:

డాన్ ఆఫ్‌సెట్ పిక్చర్స్

1-1-385, గాంధీనగర్, హైదరాబాద్ - 20.

తంతి: RELIABLE. — ఫోన్: 33904

(హెడ్డాఫీసు :— శివకాశి)

టెండరు నోటీసు

అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానమునకు క్రొత్త రథం కట్టుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. రథం ఎస్టిమేటు రు. 26000 లు. దీనిలో లేబరు చార్జికి మాత్రమే టెండర్లు దాఖలు చేసుకొనవలసి యున్నది. 26—8—'63 వ తేదీ సా. 4 గం. లకు టెండర్లు తీసుకుని యీ దిగువ సంతకము వారు ఆ సాయంకాలమే గం. 4—30 ని. లకు ట్రస్టు బోర్డు టెండరుదార్ల సమక్షములో తెరువగలరు. ఎస్టిమేటు వివరములు, టెండరు షరతులు, యితర వివరములు ఆఫీసువద్ద తెలుసుకొనవచ్చును.

మాకల దుర్గయ్య. బి. ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
దేవస్థానం ఆఫీసు, అంతర్వేది.
తూ. గో. జిల్లా.

ఆగ్నేయ రైల్వే

చేపలు పట్టుట, గడ్డి కోసుకొనుట వగైరా హక్కుల వేలం అమ్మకము

ఖుర్దా ఇంజనీరింగ్ డివిజనులోని వేరువేరు సెక్షన్లలోని రైల్వేభూమిమీద, ప్రతిహక్కుకు ఎదురుగ తెల్పబడిన కాలపరిమితికి దిగువ హక్కుల వేలము 6—8—1963 మ. 2—00 గం.లకు ఆగ్నేయరైల్వే, కటక్, ఖుర్దారోడ్డు, బరంపురం అసిస్టెంట్ ఇంజనీర్ ఆఫీసువద్ద జరుపబడును. నిర్గుండి—తల్చేర్ బ్రాంచిలోనున్న రైల్వేమైలేజి 180 నుండి 228 వరకు అసిస్టెంట్ ఇంజనీర్, కటక్‌చేతను, 260 నుండి 284 వరకు అసిస్టెంట్ ఇంజనీర్, ఖుర్దారోడ్డు చేతను, 328 నుండి 421/12 వరకు అసిస్టెంట్ ఇంజనీర్, బరంపురంచేతను వేలము జరుపబడును.

(ఎ) 1—9—'63 నుండి 31—8—'68 వరకు చేపలుపట్టు హక్కు (రైల్వే భాగాలనుంచి నీరు తీసుకువెళ్ళుటవా).

(బి) 1—9—'63 నుండి 31—8—'64 వరకు గడ్డికోసికొను హక్కులు (పళ్లు కోసికొనుట తత, లాటెట్టుగీయుటవా)

మిగతమైన షరతులు, నిబంధనలు, ఇతర వివరములు దిగువ తెల్పినవారి ఆఫీసులోగాని, ఆయా అసిస్టెంట్ ఇంజనీర్ల ఆఫీసులలోగాని ఆఫీసుపనివేయువేళలలో చూచుకొన వచ్చును.

ఎట్టికారణములను తెల్పకుండ వేలమును రద్దుచేయుటకును, అమ్మకమునుండి ఏ అయిటమునైనను ఉపసంహరించుటకునుగూడ వేలం వేయువారు హక్కును రిజర్వుచేసికొనియున్నారు.

డివిజనల్ సూపరింటెండెంటు
(ఇంజనీరింగ్), కటక్.

చిరస్థాయిగ నిర్మింపబడినవి

300 సంవత్సరాల తర్వాత ఇప్పటికీ తాజ్‌మహల్ ప్రపంచంలోకెల్ల మిక్కిలి సుప్రసిద్ధమైన స్మారక చిహ్నంగా నిలిచియున్నది — ఏమంటే, ఇది చిరస్థాయిగా నిర్మింపబడినది.

చిరస్థాయిగ రీబిల్టు చేయబడినవి



ఏనుగు బ్రాండు రీబిల్టు టైర్లు ఏ ఇతర రీబిల్టు టైర్లకన్నా ఎక్కువ కాలం నిలిచియుండేటట్లు శాస్త్ర విజ్ఞానంతో నిర్మింపబడినవి.

ఏనుగు బ్రాండురీబిల్టుటైర్లు

కాలికట్ టైర్ రీ ట్రెడింగ్ కంపెనీ

హెడ్డాఫీసు: కాలికట్

బ్రాంచీలు: నాగపూర్, బెంగుళూరు, కడప, మధురై, ఎర్నాకుళం.

మైసూర్ టైర్స్ మైసూరు. ఉత్కళ్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ, సికింద్రాబాద్. టైర్ సర్వీస్ (ఇండియా), కలకత్తా.

CT/63-13-TEL

కాలికట్ టైర్ రీ ట్రెడింగ్ కంపెనీ, బందరు రోడ్డు, విజయవాడ—2.

Phone: 331, 1169. Grams: Tyretreads

శ్రీ శోభకృతినామసంవత్సర శ్రావణ శుద్ధ త్రయోదశి

1963 ఆగస్టు 3, శనివారం

శుద్ధ త్రయోదశి ప 2—11

పూ. షా. రా 10—4

వర్జ్యం ఉ: 6—50 మొదలు 8—32 వరకు

మృత్యుచింతా ప్రభావం

మృత్యు చింతచే మొదట హృదయం ప్రేలి నిరాశ, వ్యాకులత మనసులో క్రమ్ముకుంటాయి. కాని, మీపట్టును సడలనీకండి. అట్లే దినములు గడచిపోనివ్వండి. క్రమేణా మీ హృదయాలు మార్తు తేజస్వంతములై, నూత్న జీవనశక్తి మీలో రేకెత్తడం మీకు గోచరిస్తుంది. కాలం గడచినకొద్దీ, మీలోని ఆత్మశక్తి సింహబలంతో మేల్కొనడం మీరు చూచుకో గలుగుతారు. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 3, శనివారం

కాంగ్రెసు ప్రతిష్ఠ

కాంగ్రెసు మంత్రులు, శాసన సభ్యులు తమ ఆస్తి అప్పులను గురించిన స్టేటుమెంటులను పంపాలి. కొంతకాలంక్రిందట అఖిల భారత కాంగ్రెసు కార్యాలయం కోరగా, అలా పంపినవారు ఇంతవరకు చాలా కొద్దిమందేనట! ఇండోరులో కాంగ్రెసు వర్కర్ల శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం జరిపే సందర్భంలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్యగారు ఈ విషయం వెల్లడిచేశారు.

కాంగ్రెసు మంత్రులు, శాసన సభ్యులు ఇట్టి స్టేటుమెంటులను దాఖలు చెయ్యాలనే విధి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్నప్పుడే పుట్టింది. పంపినవారు బహు తక్కువని ఆయనకూడా అప్పుడు ఇలాగే ఆ సంగతి బయట పెట్టారు. శ్రీ సంజీవయ్యగారి హయాములోకూడా ఆ విధిని అమలు జరిపించాలనే ప్రయత్నం జరుగుతూ వున్నప్పటికీ ఫలితం మాత్రం యథాతథంగానే వున్నట్లు దీనివలన స్పష్టం.

తమ ఆస్తి అప్పుల పట్టికలను తమ సంస్థ కార్యాలయానికి పంపడానికి కాంగ్రెసు మంత్రులు, శాసన సభ్యులు ఏల అంగీకరించకపోవాలో అర్థం కావడంలేదు. ప్రజాసేవ పేరట సంస్థలో చేరి పనిచేసేవారికి ఇందులో దాచుకోవలసింది ఏముంటుంది? దాచుకునే ప్రయత్నం చెయ్యడంలోనే ఏదో తొత్తరం వున్నదనే అనుమానానికి తావీయడం లేదా? తమకుగాని, తమ కాంగ్రెసుకు గాని అది ఏమి ప్రతిష్ఠ?

నిస్వార్థమైన ప్రజాసేవయే కాంగ్రెసు ప్రతిష్ఠకు ఆధారం. కాంగ్రెసుకు పట్టాభిషేకం జరిగిందికూడా ఆ ప్రతిష్ఠను బట్టియే. ఎలాగైనా తంటాలుపడి కాంగ్రెసు దానిని నిలబెట్టుకుంటూ రావడం అవసరం. నిస్వార్థపరులకుగాక స్వార్థపరులకు నిలయంగా కాంగ్రెసు నిరూపిత మైననాడు, ఇక దేశాన్ని అది ఉద్ధరించగలిగేది ఏమీ ఉండదు.

అధికార స్థానంలో వుండి కాంగ్రెసు ఈ నాడు ప్రజాసేవ చేయవలసి వున్నది. కనుక నే అది నిస్వార్థసేవయని నిరూపించుకోడానికి ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం. అధికారం ప్రజకొరకుగాక స్వార్థానికి వినియోగించబడితే అది దుర్వినియోగమైనట్లే. అట్టి దుర్వినియోగమేమీ జరగకుండే కట్టుదిట్టం చెయ్యడానికొక ఉపాయమే కాంగ్రెసు మంత్రుల నుంచిగాని శాసనసభ్యుల నుంచిగాని ఆస్తి అప్పుల స్టేటుమెంటు తీసుకోడం.

కాని, ఈ స్టేటుమెంట్లు దాఖలు చెయ్యడానికి అత్యధిక సంఖ్యాకులు నిరాకరిస్తున్నారంటే ఏమనుకోవాలి? ఈ తిరస్కార ప్రదర్శనను కాంగ్రెసు అధిష్ఠానవర్గం దిగమ్రింగి వూరుకోవలసిందేనా? కాంగ్రెసు సంస్థ పేరు ప్రతిష్ఠలబలంతో ఊరేగేవ్యక్తుల చేత అమాత్రపు నియమపాలనం చేయించే అధికారం సంస్థఅధినేతలకు లేదా? ఇది చాల తీవ్రంగా ఆలోచించవలసిన సమస్య.

కాంగ్రెసువారిలో కొందరికి నీతి నిజాయతీలు బొత్తుగా మృగ్యంగా వున్నాయని శ్రీ సంజీవయ్య గారు వ్రాక్రుచ్చారు. 1947 నాటికి భిక్షాధికారులుగా వుండినవారు, ఇప్పుడు లక్షాధికారులూ, కోటీశ్వరులూ అయి రాజభోగా లనుభవిస్తున్నారట! ఇంత ఐశ్వర్యం వీరికి పలాని సక్రమ మార్గంలో అబ్బినట్లు చెప్పుకోడానికి కేమీ అవకాశం లేదట! కాంగ్రెసు అధ్యక్షునిదృష్టిపథాన ఇట్టివారు కొందరున్నారంటే, వారు అజ్ఞాతులు కారనేది సుస్పష్టమే. కాని, అట్టి అవాంఛనీయులనుంచి కాంగ్రెసును శోధించెయ్యడానికి ఎట్టి ప్రయత్నం జరుగుతూవున్నదనేది ప్రశ్న.

కాంగ్రెసులో కుళ్లు చాలా వున్నందుకు బాధపడడమంచిదే. కాని, ఆ కుళ్లును కడిగివెయ్యడానికి కార్యశూరత్వంకూడా దానివెన్వెంటనే వుండాలి. లేనియెడల కుళ్లుదారి కుళ్లుదైతే; బాధదారి బాధదవుతుంది. దానికి శోధనం, దీనికి విమోచనం ఎన్నటికీ వుండవు.

అంతేకాదు; ఈ విపరీత పరిస్థితి తుదకు సంస్థ వినాశానికే దారి తీస్తుంది. ప్రజానురాగం చూరగొన్న ప్రధాని నెహ్రూ అధినేతగా వున్నంతకాలం, అధికారం చేపట్టగల మరొక సంస్థ యేదీ దేశంలో లేనంతకాలం, కాంగ్రెసు అధికార ప్రాభవాలకేమీ ఇప్పుడు విచ్ఛిత్తి కలుగకపోవచ్చు. కాని, కాలం ఎప్పుడూ ఒక్కతీరుగానే వుండబోదుకదా.

కాంగ్రెసుకు ఈ పతనావస్థ నూహించే గాంధి మహాత్ముడు దానిని లోకసేవా సంఘంగా మార్చి దానికి మరింత ఉన్నత స్థాయి కల్పించాలని ఆశించాడు. కాంగ్రెసు కీర్తిప్రతిష్ఠలను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకోవలసిన అవసరం కొద్దీ దానిని ఆ పరివర్తనం చెందనివ్వలేదు. స్వార్థపరులకు క్రీడారంగంగా మారిన కాంగ్రెసుఇప్పుడు తన కీర్తిప్రతిష్ఠలను కోల్పోవడమేకాక తానే నష్టమై పోగల విపత్తునివారణఅయ్యేమార్గంలేదా?

కాంగ్రెసు ఒక సామాన్యరాజకీయ పక్షంకాదనీ, అదొక జాతీయ మహోద్యమమనీ చెప్పుకొని సంతోషించగానే సరికాదు. ఏ నిస్వారసేవా పరాయణత్వం ఆ మహోద్యమానికి జీవగర్రగా వుంటూవచ్చిందో దానిని నిర్నిద్రదీక్షతో పునరుజ్జీవింపజేసుకుంటూ రావడం చాలా అవసరం. అప్పుడే కాంగ్రెసు తాను అమరమై దేశానికికూడా జీవం పోస్తుంది.

మరొక సంఘటన

గుంటూరు జనరల్ హాస్పిటల్ నిర్వహణనుగురించిన ఆరోపణలకు అంతంలేదు సరికదా, వాటి స్వభావంకూడా ఒకదానికంటె మరొకటివిచిత్రంగా వుంటున్నది.

సాధారణ సౌకర్యాల విషయంలోనైతం ప్రభుత్వం ఈ ఆస్పత్రిని ఎంత చిన్నచూపు చూస్తున్నదో, ఇతరులెవ్వరో కాదు, ఆస్పత్రిసూపరింటెండెంటే ఇటీవల ఒక బహిరంగసభలో సోదాహరణంగా వర్ణించాడు.

నిన్న ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ప్రశ్నోత్తరాల సందర్భంలో శ్రీ టి. యస్. రామారావుగారు ప్రసంగిస్తూ గుంటూరు ఆస్పత్రిని గురించి ఆశ్చర్యకరమైన మరొక సంఘటనను వెల్లడించారు. స్త్రీలకు సంబంధించిన స్పెషల్ వార్డులో పురుషుని ప్రవేశపెట్టారనీ, ఆ పురుషపుంగవుడు ఒకానొక మంత్రిపుంగవుని బంధువని కూడా ఆయన పేర్కొన్నాడు.

వైద్యశాఖామాత్యుడు శ్రీ శివరామప్రసాద్ గారేమి, వారొక్కరు చాలరేమో అన్నట్టు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారేమి వెంటనే అందుకొని, "ఋజువైతేనేతప్ప సభ్యుడు చెప్పిన మాటలను నమ్మలేము" అని ధాటిగా వాక్రుచ్చారు.

అంతటితో శ్రీ రామారావుగారు అధైర్యం చెంది ఊరుకోలేదు. స్త్రీల స్పెషల్‌వార్డులో చేర్చుకొనబడిన అపురుషవర్యుని కులగోత్రాలతోసహా అన్ని వివరాలను, అతడావార్డులో చేర్చుకోబడిన తేదీనికూడా సభవారికి నివేదించడానికి సిద్ధంగా వున్నానని సవాలు చేశారు.

కౌన్సిల్ సభ్యుడు శ్రీ రామారావు చేసిన ఆరోపణ అసాధారణమైనదేనని మాటవరసకు అంగీకరించినా, గుంటూరు హాస్పిటల్ గత చరిత్రను దృష్టిలో పెట్టుకున్నట్లయితే, అసాధారణ విషయాలు అసంభవాలు కానక్కరలేదు.

బాధ్యతాయుతులైన ప్రజాప్రతినిధులు శాసనసభలలో ఇలాంటి సంఘటనలను వెల్లడించినప్పుడు వాటిని అబద్ధాలంటూ ఒక్కమాటతో కొట్టివెయ్యడంకంటె, వాటి నిజానిజాలను తెలుసుకోడానికి ప్రభుత్వమే ముందుకు రావాలి. ఇందుకే, రాష్ట్రం మొత్తంమీద ఆస్పత్రులను గురించిన సమగ్రవిచారణ అవసరమని లోగడ మేము హెచ్చరించింది.

లఘు పరిశ్రమలకు ముడిసరకుల కొరత

చాల ఎక్కువగాకలదని ప్రభుత్వానికి ఫోర్డు సంస్థనిపుణులుసమర్పించిననివేదికలోవెల్లడి

డిల్లీ, ఆగస్టు 2: —

ముడిసరుకులు, విడిభాగాల కొరత భారతదేశంలో లఘుపరిశ్రమల వ్యాప్తిని నిరోధిస్తున్నదని, దీని ఫలితంగా లఘుపరిశ్రమలు తమ ఉత్పాదకశక్తిని పూర్తిగా వినియోగించుకొనలేకపోతున్నవని భారతప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఫోర్డుసంస్థ నిపుణులు పేర్కొన్నారు.

భారత ప్రభుత్వం కోరికపైనే ఫోర్డు సంస్థ నిపుణులు దేశంలో లఘుపరిశ్రమల పరిస్థితిని పరిశీలించి ఈ నివేదికను గతవారంలో సమర్పించారు. ముడి సరకులు, విడిభాగాల కొరతను నివారించడం లఘుపరిశ్రమల వ్యాప్తికి చాల అవసరమని, ఈ సమస్యను పరిష్కరించే వరకు దేశం ఆర్థికాభివృద్ధికి లఘుపరిశ్రమలు పూర్తిగా తోడ్పడలేవని ఫోర్డుసంస్థ నిపుణులు స్పష్టం చేశారు.

ఈ నివేదికలోని సిఫార్సులన్నీ భారత ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఇంతవరకు తుది నిర్ణయం తీసికోలేదు. భారతదేశంలో లఘుపరిశ్రమల పరిస్థితిని పరిశీలించిన ఈ బృందంలో ఏడుగురు సభ్యులు వున్నారు.

ముడిసరకుల కొరతవల్ల ఇప్పుడున్న లఘుపరిశ్రమలను అభివృద్ధి పరచడం సాధ్యం కాలేదని, ముఖ్యంగా కొత్త పరిశ్రమల స్థాపన సాధ్యం కావడంలేదని ఫోర్డుసంస్థ నిపుణులు తమనివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికను తయారు చేయడానికి సంవత్సరకాలం పట్టింది.

భారతదేశంలో లఘు పరిశ్రమల వ్యాప్తికి అవకాశాలు హెచ్చుగా కలవని, కాని, దీనికి ముందు ప్రస్తుతం వున్నచిక్కులను తొలగించడం అవసరమని నివేదికలో స్పష్టం చేయబడింది. భారీ పరిశ్రమలతో పోల్చినప్పుడు చిన్నతరహా పరిశ్రమలకు లభించే ముడి సరకులు తక్కువని, అందుచేత సరకుల ఉత్పత్తికి జరిగే పోటీలో లఘుపరిశ్రమలు వెనుకబడుతున్నవని ఫోర్డుసంస్థ నిపుణులు వివరించారు. భారీపరిశ్రమల స్థాపనకు లైసెన్సులను జారీచేసే విధానంలో జాగ్రత్త అవసరమని, అప్పుడే లఘుపరిశ్రమలు అభివృద్ధి పొందగలవని సూచించారు.

లఘుపరిశ్రమలకు, భారీ పరిశ్రమలకు మధ్యగల అవినాభావ సంబంధాల ప్రాధాన్యతను వివరిస్తూ, భారీ పరిశ్రమలతో సమానంగా లఘుపరిశ్రమలకు ముడి సరకులను కేటాయించాలని సిఫార్సు చేశారు. లాభసాటికాని ప్రాంతాలలో పరిశ్రమల కేంద్రీకరణ జరగకుండా దేశంలో పరిశ్రమలను ఇతర ప్రాంతాలలో స్థాపించడానికి ప్రోత్సాహం ఇవ్వాలని, సూచించారు.

భారీ పరిశ్రమలతోపాటు లఘుపరిశ్రమలకు కూడా తక్కువధరకు ముడిసరకుల సరఫరా అవసరమని చేసిన సిఫార్సు చాల ముఖ్యమైనది. లఘుపరిశ్రమల నిమిత్తం కేటాయించిన విదేశమారకద్రవ్యాన్ని యంత్రపరికరాల దిగుమతికి బదులు ముడిసరకుల దిగుమతికి వినియోగించాలని మరొక సిఫార్సు చేయబడింది. లఘుపరిశ్రమలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం, బ్యాంకులు, ఆర్థిక సహాయ కార్పొరేషన్లు అందజేయాలని సూచించారు.

లఘుపరిశ్రమల వ్యాప్తికి ప్రభుత్వం నిర్వహించ వలసిన పాత్రను వివరిస్తూ, అసాధారణ పరిస్థితులలో తప్ప, ప్రభుత్వమే ముందుకు వచ్చి పరిశ్రమలను నిర్వహించరాదని స్పష్టం చేయబడింది. కాని లఘుపరిశ్రమల అభివృద్ధికి అవసరమైన నిబంధనలను మాత్రం ప్రభుత్వం ఖచ్చితంగా అమలు జరపాలని సూచించబడింది.

లఘుపరిశ్రమల వస్తువుల అమ్మకానికై ఏర్పాటుచేసిన కార్పొరేషన్ కార్యకలాపాలు ఫలప్రదం కాలేదని నివేదికలో విమర్శించారు.

కాంగ్రెసులో కొత్తవారికి అవకాశం ఇవ్వాలి

శ్రీ జాదవ్ సూచన

హైదరాబాద్, ఆగస్టు 2:— దేశంలో కాంగ్రెసు వ్యవస్థను పునరుజ్జీవింప చేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసరూ, పార్లమెంట్ సభ్యుడూ అయిన శ్రీ తులసీదాస్ జాదవ్ పదకొండు సూత్రాలుగల ఒక కార్యక్రమాన్ని సూచించారు.

ఆయన చేసిన సూచనలలో 'కొత్తవారికి' స్థానం కలిగించాలనేది ఒకటి. ఇప్పటి రోజులలో ఎవరైనా కాంగ్రెసులో చేరవచ్చుననీ, బాధ్యతాయుతమైన పదవిని, డబ్బుఖర్చుపెట్టి వోట్లు సంపాదించవచ్చునని అనేక సందర్భాలలో నిజాయితీగల బీద కార్యకర్తలకు కాంగ్రెసు సంస్థలో తావులేకుండా పోతున్నదనీ ఆయన అన్నారు.

కొన్ని ప్రాంతాలలో మామూలుగావచ్చే కొత్తవారినికూడా రానీయడం లేదనీ, పాతవారిని గౌరవిస్తూ, కొత్తవారికి కూడా స్థానం కల్పించాలని ఆయన సూచించారు.

అధ్యయన కేంద్రాల ఏర్పాటు అవసరమని ఆయన నొక్కిచెప్పారు. ఆయన తన సూచనలను కాంగ్రెస్ అధ్యక్షునికి తెలియజేశానని, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీద్వారా సభ్యులకు అందజేశానని ఆయన అన్నారు.

శ్రీ నిజలింగప్ప ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

టకు వీలున్నదనీ, కాని, ఇరిగేషన్ ప్రాజెక్టులు మాత్రం నదుల ప్రవాహంపై పూర్తిగా ఆధారపడినవని, వివరించారు.

కృష్ణానీటిని వెనక్కు మరలించాలన్న ప్రతిపాదనను వ్యతిరేకించుటలో ఆంధ్రప్రదేశ్‌తో పూర్తిగాఏకీభవిస్తున్నానని శ్రీ నిజలింగప్ప మరొకసారి ఉద్ఘాటించారు.

ఈ సందర్భంలో శ్రీ నిజలింగప్ప యింకా ఇలా అన్నారు:

"ఇతర రాష్ట్రాలకు నష్టం కలిగించకుండా మహారాష్ట్ర తన విద్యుచ్ఛక్తి పథకాలను అమలు జరిపే పక్షంలో ఎవరికీ పేచీ ఉండదు. ఇక్కడ విద్యుచ్ఛక్తి మాత్రమే సమస్యకాగలదు. కాళిందీ జలవిద్యుచ్ఛక్తిప్రాజెక్టునుంచి ఎనిమిదినుంచి పది లక్షలకిలోవాట్లవరకువిద్యుచ్ఛక్తికిఅవకాశంవున్నందున కొంత విద్యుచ్ఛక్తిని యితరులకు సరఫరా చేయడానికి మైసూరు సిద్ధంగా ఉంది. శరావతి ప్రాజెక్టులో కూడా 15 లక్షల కిలోవాట్లవరకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశం ఉన్నందున మైసూరు, ఇతర రాష్ట్రాలకు కొంత విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే స్థితిలో వుంది."

"ఈ ప్రతిపాదనను మహారాష్ట్ర నాయకులు తమాషా క్రింద జమకట్టి త్రోసిపారేశారు. మైసూరులోనే విద్యుచ్ఛక్తి కొరత వున్నప్పుడు ఇతర రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తిని మైసూరు ఎలా సరఫరా చేయగలదని మహారాష్ట్ర భావిస్తున్నది. కానీ, మైసూరులో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశాలు చాల ఎక్కువన్న విషయంవిస్మరించరాదు."

నదీజలాలబోర్డులకు వ్యతిరేకత

నదీజలాల బోర్డుల ప్రతిపాదనకు తాను వ్యతిరేకినని శ్రీ నిజలింగప్ప మరొకసారి స్పష్టం చేశారు. నదీజలాల బోర్డులు కేవలం సలహాయివ్వాలని అంతకు మించి వాటికి అధికారాలు వుండరాదని విశదం చేశారు.

అందరకు ఉమ్మడి గ్రిడ్‌ను ఏర్పరచాలన్న ప్రతిపాదనకు తాను వ్యతిరేకినని చెపుతూ, శ్రీ నిజలింగప్ప యింకా యిలా అన్నారు:

"ఆయా రాష్ట్రాల అవసరాలను మొదట తీర్చడం అవసరం. ఆ తరువాతనే మిగులు విద్యుచ్ఛక్తి అంటూ ఉంటుంది. అందుచేత తొందరపడి ఉమ్మడి విద్యుచ్ఛక్తి గ్రిడ్‌ను ఏర్పరచరాదు. దక్షిణ రాష్ట్రాలు ఒకదాని కొకటి సహాయం చేయడానికి సిద్ధంగా వున్నాయి.

ఉత్తర హిందూస్థాన్‌కు వ్యతిరేకంగా దక్షిణ రాష్ట్రాలు ఏకంకావాలన్న సూచనను శ్రీ నిజలింగప్ప తిరస్కరించారు.

"దక్షిణ రాష్ట్రాలు ఏకంకావాలన్న సమస్య అంటూ లేదు. పరస్పరం సహకరించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలన్న భావం మాత్రం వుంది. దక్షిణ ప్రాంతీయ మండలిలో దక్షిణ రాష్ట్రాలు మాత్రమే వుండటం కేవలం అనుకూల పరిస్థితులవల్లనే" అని శ్రీ నిజలింగప్ప వివరించారు.

కెన్నెడీ హెచ్చరిక

[1 వ పేజీ తరువాయి]

ఎన్నడూలేని ప్రమాద పరిస్థితి 1970 నాటికి చైనావల్ల ఏర్పడగల అవకాశంకలదని అన్నారు. 18 సంవత్సరాలలో చైనా శక్తివంతమైన అణ్వాయుధాలుగల అణ్వస్త్ర రాజ్యంగా రూపొందగలదని అధికారులు వేసిన అంచనాలు గురించి విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ 70 కోట్ల ప్రజలుగల చైనాలో స్టాలిన్ పద్ధతి ప్రభుత్వం కలదని ఒక ఇండియాతప్ప చైనాకు పొరుగునవున్న రాజ్యాలు అన్నీ చాల చిన్నవని, ఈ దేశాలు సాంఘిక రాజకీయ రంగాలలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నవని కెన్నెడీ వివరించారు.

కమ్యూనిజం వ్యాప్తికి యుద్ధాన్ని కొనసాగించాలని చైనీస్ నాయకులు సూచిస్తున్నారని, ఇది ప్రమాదకరమైన విషయమని కెన్నెడీ వివరించారు.

సంస్థగా కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం

అభివృద్ధి చెందాలని ప్రదానోత్సవంలో మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి హితవు

తిరుపతి, ఆగస్టు 2:—

"ఈ విద్యాపీఠం బృహత్తర పరిశోధనకేంద్రంగా వర్ధిల్లగలదని ఆశిస్తున్నాను. సంస్కృతగ్రంథాలను పరిష్కరించి, ప్రచురించడంతోపాటు, సంస్కృత విద్యాబోధక పద్ధతులనుకూడా నిర్ణయించడం అవసరం" అని యూనియన్ ప్రభుత్వ విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నిన్న యిక్కడ కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం ప్రథమ పట్టప్రదానోత్సవంలో వక్కాణించారు.

ఆయన తన ఉపన్యాసంలో ఇంకాఇలాచెప్పారు. "ముఖ్యమైన విద్యాప్రణాళికలను—అందులో సంస్కృత కార్యక్రమాలను ప్రభుత్వం తగ్గించబోవటంలేదు. ఈ విద్యాపీఠం అభివృద్ధికి సాధ్యమైన పర్యసహాయం ప్రభుత్వం వల్ల లభించగలదు. దేశ దేశాల విద్యాంసులను ఆకర్షించగలిగేటంతగా ఈ పీఠం వర్ధిల్లాలి

"సంస్కృత భాషాభ్యాసనాన్ని ప్రభుత్వం స్కూళ్ళలో నిర్బంధించడానికి సమ్మతించలేదు. త్రిభాషా సూత్రాన్ని ప్రభుత్వం ఆమోదించినందున సంస్కృత కమిషన్ సూచనను అంగీకరించడానికి వీలుకాలేదు. త్రిభాషా సూత్రానికి మరొకభాషను కూడా చేర్చడానికి యిష్టపడకపోవడమే దానిని నిర్బంధించకపోవడానికి కారణం. సంస్కృతం విలువను గుర్తించకపోవడం కాదు. అనేక సాంఘిక రాజకీయాదికారణాలవల్ల త్రిభాషా సూత్రాన్ని ఆమోదించడం అవసరమైంది.

"సంస్కృతం జీవద్భాషకాదు, మృతభాష కూడాకాదు. మనదేశంలోని ప్రాంతీయభాషలను బాగా అర్థం చేసుకొనడానికి సంస్కృత భాషా ప్రవేశం సహాయపడగలదు.

"భారతీయ తత్త్వశాస్త్రంలో, చరిత్రలో, సంస్కృతిలో డాక్టరేట్ డిగ్రీకి థీసిస్ నివేదించేవారికి సంస్కృత భాషాజ్ఞానం విధిగావుండి తీరాలని మనదేశంలోని విశ్వవిద్యాలయాలు నిర్బంధం చెయ్యాలి.

"ప్రాచ్యపుస్తక భాండారానికి సుందర భవనం తిరుపతి దేవస్థానంవారిచ్చే నిధితోనిర్మించడం ప్రారంభించతగును.

"ఇంటర్ యూనివర్సిటీబోర్డు చెయిర్మన్ శ్రీ గోవిందరాజులునాయుడు విద్యాప్రమాణం పడిపోవడానికిగల కారణాలను పరిశీలించాలి. విద్యాప్రమాణం పడిపోకుండావుండడానికి తగు విధానం ఆలోచించాలి.

"స్వాతంత్ర్యంవచ్చిన తరువాత కాలేజీల యూనివర్సిటీల పరిస్థితులు బాగుపడినవి. ప్రాక్టికల్, రిసెర్చికృషికి అనుకూల వసతులు కలిగినవి. అధ్యాపకుల జీతాలు, సర్వీసు నిబంధనలు మెరుగైనవి".

పట్టప్రదానోత్సవంలో 28 మంది విద్యార్థులకు డిప్లమాలివ్వబడినవి.

కేంద్రీయ సంస్కృత విద్యాపీఠానికి తిరుపతి దేవస్థానంవారు 12 లక్షల రూపాయలకు చెక్ మంత్రికి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావుద్వారా అందజేశారు. విద్యాపీఠం భవనాలను నిర్మించడానికి స్థలమివ్వబడగలదని వాగ్దానం చేశారు.

విద్యాపీఠంచైర్మన్ డాక్టర్ రాఘవన్‌కుమంత్రి ఈ చెక్కు శ్రీ అన్నారావు ఇచ్చారు.

ఉత్సవ సభకు విద్యాపీఠం చెయిర్మన్ శ్రీ రాఘవన్ అధ్యక్షత వహించారు. ఆయన తన ఉపన్యాసంలో ఇలా తెలియజేశారు:

"దక్షిణ భారతదేశంలో ప్రయివేటు వ్యక్తుల దగ్గరవున్న సంస్కృత వ్రాతప్రతులన్నిటిని సేకరించడానికి కృషిజరగగలదు. బృహత్ గ్రంథాలు దీర్ఘకాలప్రణాళికలో ప్రచురింపబడుతుండగలవు. ప్రజ్ఞావిశేషానికి నిదర్శనమైన చిన్న సారస్వత గ్రంథాలను త్వరగా ప్రచురించడానికి వీలుకాగలదు. త్వరలోనే ఆధునిక విషయాలను గురించి రచించిన సంస్కృత గ్రంథాలను ఈ పీఠం ప్రచురించగలదు. శాస్త్రీయ పరిభాషాపదకోశం తయారుచెయ్యడం ఈ పీఠం తలపెట్టిన పనులలో ముఖ్యమైనది.

"సంస్కృత పండితులకు బోధనలో శిక్షణ నివ్వడంతో నిరాడంబరంగా ఈసంస్థ ప్రారంభమైంది. దీనితోపాటు సంస్కృత విద్యాబోధలో పరిశోధనకూడా ఏర్పాటుచెయ్యవలసివుంది. ఉపాధ్యాయశిక్షణకోర్సు ఫలప్రదంగా సాగడానికి ఈ సంస్థకు మోడల్‌స్కూలు అవసరం. ప్రభుత్వం వివిధ ప్రాంతాలలో మోడల్ సెంట్రల్ పబ్లిక్ స్కూళ్ళు స్థాపించేపక్షంలో ఒకటి ఈ పీఠానికి కూడా అనుబంధంగా ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను.

"ధనాభావం కారణంగా దక్షిణాదిని సంస్కృత విశ్వవిద్యాలయం అవతరించలేదు. కాని, కేంద్ర సంస్కృత సంస్థతో ఆకృషి ప్రారంభమైంది".

మహారాష్ట్రలో తిలక్ వర్ధంతి

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— మహారాష్ట్ర అంతటా బాలగంగాధర తిలక్ వర్ధంతి ఉత్సవాలు నిన్నపెద్దఎత్తున జరిగాయి. లోకమాన్యునిజన్మస్థలం అయిన కొంకణ తీరంలోని రత్నగిరిలో ఆయన స్మారకచిహ్నంగా ఒక గ్రంథాలయం, హాలు నిర్మిస్తున్నారు.

మహానాయకుని స్మారకార్థం రాష్ట్రంఅంతటా 43 లక్షల మొక్కలను నాటే ఉద్యమం బొంబాయి, చౌపతిలో నిన్న ప్రారంభించారు. ఆయన భౌతికకాయాన్ని 43 సంవత్సరాల క్రిందట అక్కడ దహనం చేశారు.

భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ శ్రీ తిలక్ గుణగణాలను ప్రతిఒక్కరూ అలవరచుకోవాలని ఢిల్లీలో జరిగిన తిలక్ మహాశయుని 43 వ వర్ధంతి సభలో విజ్ఞప్తి చేశారు.

ఉత్తరసరిహద్దులలో శత్రువు దురాక్రమణ జరుపడానికి సిద్ధంగావున్న ఈ తరుణంలో తిలక్ సందేశం ఆచరణీయమని శ్రీ వై. బి. చవన్ అన్నారు.

శ్రీ తిలక్ దూరదృష్టి కలవాడనీ, ప్రజాస్వామ్య పద్ధతివలనసమస్యలనుపరిష్కరించగలదని ఆయన ఏనాడో సూచించారనీ, ఆయన తన జీవితాన్ని ప్రజాసేవకు వినియోగించి ఎన్నోత్యాగాలను చేశారనీ శ్రీ చవన్ ప్రశంసించారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ గజేంద్రగడ్కర్ అధ్యక్షత వహించారు.

మాఫిలిండో సమాఖ్యా ఏర్పాటుకుఅంగీకారం

ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి ప్రకటన

మనీలా, ఆగస్టు 1:—

మలయా, ఇండోనీసియా, ఫిలిప్పీన్స్ దేశాలను కలిపి 'మాఫిలిండో' సమాఖ్యను ఏర్పాటు చెయ్యడానికి ఆ మూడుదేశాలకు సంబంధించిన విదేశాంగ మంత్రులమధ్య నిన్న ఇక్కడ ఒప్పందం కుదిరింది.

నిన్నటి సమావేశంలో విదేశాంగమంత్రులు 'మనీలా ప్రకటన' ముసాయిదాను రచించడం పూర్తిచేశారని, శిఖరాగ్ర సభ ఆమోదానికి దాన్ని సమర్పించగలమని ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి శ్రీ సాల్వడార్ లోపెజ్ తెలియజేశారు.

'మలేసియా' సమస్యపై, మలయా, ఇండోనీసియా, ఫిలిప్పీన్స్ అధినేతలమధ్య గత మంగళవారంనుంచి ఇక్కడ శిఖరాగ్ర చర్చలు కొనసాగుతున్నాయి. మూడు దేశాల అధినేతలు తిరిగి నేడు కలుసు కొన్నప్పుడు ఈ ప్రకటన ముసాయిదా వారికి సమర్పించబడుతుంది.

ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి శ్రీ లోపెజ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ 'మనీలా ప్రకటన'లో మూడు దేశాలు సమిష్టిగా పాటించే సిద్ధాంతాలు, 'మాఫిలిండో' నిర్మాణానికై మూడుదేశాల అధినేతలు గావించిన నిర్ణయం, దాని లక్ష్యాలు పొందుపర్చబడినవని తెలియజేశారు. 'మాఫిలిండో' సమాఖ్య ప్రతిపాదనను ఫిలిప్పీన్స్ సూచించింది. 'మలేసియా' ప్రాంతం, ఫిలిప్పీన్స్ ఇండోనీసియాలతో కలిసి విస్తృత సమాఖ్యను ఏర్పాటుచెయ్యడం ఈ ప్రతిపాదన లక్ష్యం.

భారత్ సమాధానం

ఇది ఇలా ఉండగా 'మలేసియా' సమాఖ్యతో సార్వాక్, ఉత్తర బోర్నియోల ప్రజలు చేరేదీ, లేనిదీ వారి అభిమతాన్ని తెలుసుకొనవలసినదిగా కోరుతూ మూడుదేశాల అధినేతలు చేసిన విజ్ఞప్తిని మిత్రరాజ్య సమితి కార్యదర్శి శ్రీ థాంట్ అంగీకరించినట్లుఅధికారరీత్యా తెలియవచ్చింది.

సార్వాక్, బోర్నియో ప్రజల అభిమతాన్ని తెలుసుకొనడానికి రెఫరెండమ్ జరపడం ఒక్కటే మార్గమని, దీనికి అధమం ఆరువారాల వ్యవధి పడుతుందని శ్రీ థాంట్ తమ సమాధానంలో తెలియజేశారట. ఈవిషయంపై మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమై తనకు తగు అధికారాలు ఇస్తేనేతప్ప సార్వాక్, బోర్నియోలలో రిఫరెండమ్ నిర్వహించడానికివీలుపడుతుందని, లేనిపక్షంలో వచ్చేసెప్టెంబర్‌మధ్యలో జనరల్ అసెంబ్లీ సమావేశమయ్యే వరకువేచిఉండవలసి ఉంటుందని ఆయన స్పష్టం చేసినట్టు కూడా తెలియవచ్చింది.

బ్రిటిష్ ప్రభుత్వం వైఖరి

మనీలా, ఆగస్టు 2:— మలేసియా సమాఖ్య నిర్మాణం అనుకున్న ప్రకారం ఆగస్టు 31 వ తేదీ నాటికి జరిగి తీరవలసిందేనని, సమాఖ్య ఏర్పాటుకై నిర్ణయించిన తేదీని మార్చడానికి వీలు లేదని బ్రిటిష్ ప్రభుత్వం తెలియజేసినట్లు 'మలేసియా' శిఖరాగ్రసభ వర్గాలవారు నిన్న రాత్రి ఇక్కడ వెల్లడించారు.

మనీలా, ఆగస్టు 2:— మలేసియా సమస్యపై మలయా, ఇండోనీసియా, ఫిలిప్పీన్స్ అధినేతల మధ్య జరుగుతున్న శిఖరాగ్రసభ మరొకరోజు పొడిగించబడినట్లు నేటి ఉదయం ఇక్కడ అధికార రీత్యా ప్రకటించారు. శిఖరాగ్రసభ ఆదివారం ఉదయం ముగుస్తుంది.

మాణిక్య వీణ

అనాథ శరణాలయాలనీ, పితృహీన శిశుపాలమందిరాలనీ, దిక్కూదెసా లేని పిల్లలకు ఆశ్రయాలనీ ఇలా పేర్లు పెట్టడం ఆనవాయితీ.

నిజంగా అలాంటివాని ఉద్దేశమేమో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడమేనన్నమాట నిజే.

కానీ అలా పేర్లు పెట్టడంలోనే అక్కడ చేరే పిల్లలకొక విధమైన కించకలుగుతుంది.

అందుతో తాము అనాథులమన్న భావం అనుక్షణం వారిలో తలసూపుతూ ఉంటుంది.

పైగా అక్కడివారి సంరక్షణ బాధ్యత తీసుకున్నవారు కూడా అలాగే మేము గనుక మీకి మాత్రం గంజిపోస్తున్నాం సుమా అన్న ధోరణిలో ప్రవర్తించడమూ కద్దు.

అలాంటి మందిరాలకు విరాళాలు ఇస్తూ చేసే వారూ వారూ కూడా అలా తామేదో వారికి భిక్ష తలకెత్తుతువున్నట్టుగా మెలగడమూ కద్దు.

వీటన్నింటివల్లా అలాంటి ఆశ్రయాలనూ ఆశ్రమాలనూ సంస్థాపించడంలోని మహాత్మ్యమూ లక్ష్యమే దెబ్బతింటున్నది.

ఆ మాటే నెహ్రూ ప్రధాని అన్నారు.

'అర్ఫనేజెస్'— అనాథ శరణాలయాలన్న పేరే దారుణంగా ఉందన్నారాయన. అక్షరాలా నిజం.

* * *

తనలో తానుగానైనా అలాంటిభావం ఉన్నవారు ఇలాంటివాని జోలికే వెళ్ళకూడదు. వెళ్ళితే తాము చేస్తున్న పని మూలంగా నిరాశ్రయుల కింత ఆశ్రయం కల్పించడమేదో జరిగినా జరగకున్నా, అలాంటివారి మనసులను మరింత వికలం చేయడం జరుగుతుంది.

ప్రధానంగా ఇంత తిండి పడవేసి కొన్నాళ్ళు వాళ్ళు జీవించేలా చేయడం మాత్రమే వానిలక్ష్యం కాదుకదా?

దిక్కూ దెసా లేని వారైనాసరే ఆ బాలబాలికలకు ఆ భావమే స్ఫురించకుండా చేయాలి.

వారు మామూలు పిల్లలతో సమానులమే నని భావించేలా చేయాలి.

ఆత్మ విశ్వాసంతో ఏదో ఒక చదువో, సామో, వృత్తో ఉపాధో తమకు అందరివలెనే లభ్యమయ్యేట్లు పాటుబడేలా వారిని నడుపుకొని రావాలి.

సమాజంలో అందరితోపాటు సమాన సభ్యులుగా వారు ముందు ముందు రూపొందేలా చూడాలి.

అదే సమాజ సేవకులు వాని నిర్వహణలో ముందుంచుకొనవలసిన లక్ష్యం.

* * *

ఏ నాగరక సమాజంలోనైన ఇలాంటి అనాథలున్నారంటే ఆ బాధ్యత వారిది కాదు. అందరిదీ.

వైయక్తికంగా ఎవరి పిల్లలను వారెలాగూ చూచుకుంటారు.

అలా ఎవరూలేని వారిని సమాజం చూడాలి.

ఆ సమాజశక్తికి ప్రతిబింబమైన దొరతనమో, ఆ సమాజంలోని జీవం చేవా అయిన పెద్దల పెద్దరికమో ఈ బాధ్యతను వహించాలి.

దిక్కుమాలిన పిల్లలసంఖ్య హెచ్చినకొలదీ ఆ సమాజ వ్యవస్థ లోపభూయిష్ఠమౌతుందని, నువ్యక్తమవుతుంది తప్పితే, మరొకటి అందుతో తేటపడదు.

అలాంటి మచ్చను మాపుకొనడంకోసం, తమ కనిష్ఠవిధిగా ఆ నిరాశ్రయులకు ఆశ్రయకల్పన చేయవలసిందే తప్ప, తమ మహోదారదయా సముద్ర మెంత అగాధమో తెలియజేయడానికై ఈ పని చేస్తున్నట్టు భావించరాదు.

వారందరూ అలా అయిపోవడంలో తమ బాధ్యత ఏమాత్రం లేదనీ, వారేదో తమ పురాకృతంతోనో, మరొకదానితోనో, తమ వారి అవాలోచిత ప్రవర్తనతోనో అలా అయారని అంతరాంతరాలలో కూడా అనుకోరాదు.

అనుకుంటే అది తమ ప్రవర్తనలో ఎలాగూ బహిర్గతమవుతుంది.

అది ముందే కించపడుతున్న కోమల మనస్సులను మరింత క్రుంగిపోజేస్తుంది.

* * *

మనస్తత్వశాస్త్రజ్ఞులెందరో అన్నట్టు తమ జీవిత ప్రథమసోపానంలోనే ఆదరువు గోల్పోయిన వారి మనసు బహుసున్నితంగా ఉంటుంది.

అప్రయత్నంగా వారిలో ఆత్మ విశ్వాస విహీనత, ఏదో తెలియని ఎవరిపైనో పచ్చికసీ, ఎదిరివారెప్పుడూ తమ్మొక చల్లనిమాటతో పలకరించరేమోనన్న నిరంతర సంశయాత్మతా—ఇలాంటివో సవాలక్ష విపరీత భావాలు వారి గుండెల్లో నమిలివేస్తూ ఉంటాయి.

అలాంటివారిలోనే అఖండ ప్రజ్ఞాధురీణులుండవచ్చు. అప్రతిహత కళాదృష్టి వెలార్చగలిగేవారు ఉండవచ్చు.

అలాంటివారిలోని ఏశక్తినో వెలికి తీసుకొని రావడంలో తొట్టతొలివని వారికింత విశ్వాసం నూరిపొయ్యడం, తాము నిరాధారులకాదన్న భావం వారిలో మొలకెత్తించడం, తమ మానవ మహోన్నిగ్రహభావమైన వాత్సల్యానికి కాలేదని, తాము తోడివారి నెనరునకు దూరమైపోలేదనీ నమ్మకం ఏర్పరచడం.

అలాంటి వాతావరణంలో, అందుకు తగినవారి ఆదరాభిమానాలతో వారు పెరిగినప్పుడే సులువుగా వారు తలయెత్తి తిరుగగలుగుతారు. అందరిలాగే తామూ తమ సమాజానికి మూలస్తంభాలుగా తయారు కాగలుగుతారు.

కానినాడు, ముందే చితికిపోయిన వారిమనస్సు మరింత చితికిపోతుంది. అందుతో వాగు తెగిన గాలిపటంలా ఎటుపడితే అటు వాలిపోతారు.

తమకింత వాత్సల్యం కరువైనకొద్దీ, ఇంత గంజిపోసినా తృప్తి చెందకపోతారు.

చెడు సావాసాలు మరిగి అక్కడైనా ఇంత కించపడనక్కరలేకుండా బ్రదకగలమేమోనని చివరకు పాడుదారుల పాల్పడతారు.

ఇందులోనే ఇంకింత మనోవైకల్యం చెందినవారు సంఘ విద్రోహశక్తులలో చేరిపోతారు.

అలా వారిని కానీగూడదనుకొన్నప్పుడు అనాథ అన్న సంగతినే వారు మరచిపోయేలా చేయాలి. అందరి పిల్లలవంటివారే తామూ, కాకతాళీయంగా తమ సొంతంవారు లేకపోయినా—అనే భావంలోనే వారు పెరగాలి.

మరోమార్గం లేదు.

—విశ్వం

యు. పి. కాంగ్రెసు వ్యవహారాలు :

'లెజిస్లేచర్ పార్టీ, పి. సి. సి. సమావేశాలు జరుపరాదు'

గుప్త, జైన్‌లకు పార్లమెంటరీబోర్డు ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 2:—

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచరపార్టీ సమావేశాన్ని, ప్రదేశ్ కాంగ్రెసు సమావేశాన్ని జరుపవలదని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు యు. పి. ముఖ్యమంత్రి శ్రీ గుప్త, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జైన్‌లను ఆదేశించింది.

శ్రీ గుప్త, శాసనసభపార్టీ సమావేశాన్ని ఆగస్టు 7వ తేదీన, శ్రీ జైన్, ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ సమావేశాన్ని ఆగస్టు 18వ తేదీన ఏర్పాటు చేశారు.

ఆరురాష్ట్రాల కాంగ్రెస్ పార్టీలలో ఏర్పడిన వివాదాలను గురించి నేడిచ్చట సమావేశమైన కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు రెండు గంటలసేపు చర్చించింది.

వివాదాలను తమలో తాము సర్దుబాటుచేసుకోలేనప్పుడు, కాంగ్రెస్ వాదులలోని ఉభయ వర్గాలు, కాంగ్రెస్ అధ్యక్షునితో సంప్రతించాలని, ఆయన ఉభయవర్గాలవాదన విని నిర్ణయం ప్రకటించగలరని, ఆరు రాష్ట్రాల కాంగ్రెస్‌పార్టీలకు పార్లమెంటరీ బోర్డు ఆదేశం పంపించింది.

దీనిని ఉల్లంఘించిన వారిపై కఠినచర్య గైకొనడానికి పార్లమెంటరీ బోర్డు నిర్ణయించుకొన్నది.

పార్లమెంటరీబోర్డు సమావేశానంతరం అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. కె. షా, శ్రీ దంత్రికీ, విలేఖరులతో ప్రసంగిస్తూ పెక్కు ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

యు. పి. కాంగ్రెస్ లెజిస్లేచరపార్టీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశాలను నిలిపివేసినందున యు. పి. కాంగ్రెస్ పార్టీలో వివాదం పరిష్కరించబడినట్లే పార్లమెంటరీబోర్డు భావిస్తున్నదా అని విలేఖరులు ప్రశ్నించగా, "ఈవిషయమై నిర్దిష్టంగా తానేమీ ప్రకటించజాలనని, కాంగ్రెస్ అధ్యక్షుడు అసంతృప్తి చెందిన కాంగ్రెస్ వాదులను కలుసుకొని ఏదో ఒక నిర్ణయం కావించగలరని ఇది మంచికే దారితీయ గలదని తాను అనుకొంటున్నానని" శ్రీ కె. కె. షా సమాధాన మిచ్చారు.

యు. పి. లెజిస్లేచర్ పార్టీకి ఎవరు నాయకులుగా వుండాలో నిర్ణయించేబాధ్యతను కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు స్వీకరించినట్లు ఈ సమావేశాలను రద్దుచేయడంవల్ల భావించవచ్చునని, ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏర్పాటుచేసిన రెండు సమావేశాలవల్ల ప్రయోజనం కలుగదని పార్లమెంటరీ బోర్డు అభిప్రాయపడినదని ఆయన తేటపరిచారు.

కాంగ్రెస్ వాదులు ఈ మధ్య ఒకరిపై ఇంకొకరు పత్రికలలో తీవ్రంగా విమర్శించు కొంటున్నారని, యిది ఎంతో శోచనీయమని, కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు తనవిచారం ప్రకటించింది. వివాదం అల్పమైనదైనా అనల్పమైనదైనా, కాంగ్రెస్ వాదులు బహిరంగంగా పరస్పరం విమర్శించుకొనరాదని, వివాదాలు కలిగినప్పుడు ఉభయవర్గాలవారు, కాంగ్రెస్ అధ్యక్షుని సంప్రతించాలని, ఆయన ఇరువర్గాల వివాదాలను తెలుసుకొని నిర్ణయం ప్రకటించ గలరని, దీనిని ఆదేశంగా స్వీకరించి కాంగ్రెస్ వాదులు తదనుగుణంగా ప్రవర్తించక పోయినట్లయితే, ఆట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొనబడగలవని పార్లమెంటరీ బోర్డు హెచ్చరించింది.

కాంగ్రెస్‌పార్టీ ప్రధాన సిద్ధాంతాలను మూలవిధానాన్ని కొందరు కాంగ్రెస్‌వాదులు విమర్శిస్తున్నారని, కాంగ్రెసువాదులు తమఅభిప్రాయాలను కమిటీలలో ప్రకటించ వచ్చునే కాని, బహిరంగంగా విమర్శించరాదని, యిట్టి విమర్శ క్రమశిక్షణకు భంగకరమైనదిగా పరిగణింపబడగలదని పార్లమెంటరీబోర్డు హెచ్చరించింది.

శ్రీ జైనారాయణ్‌వ్యాస్ మరణంవల్ల ఏర్పడిన రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా రాజస్థాన్ నుంచి శ్రీ శారదాభార్గవను పార్లమెంటరీబోర్డు అభ్యర్థిగా నిర్ణయించింది.

యు. పి. కాంగ్రెస్ శాసన సభపార్టీ సమావేశం రద్దు

లక్నో, ఆగస్టు 2:— యు.పి.ముఖ్యమంత్రి పట్ల విశ్వాసం ప్రకటించడానికై ఈనెల 7వ తేదీన ఏర్పాటు చేయబడిన కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశం రద్దు చేయబడినట్టు యు. పి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నేడు ప్రకటించారు.

ఆంధ్ర యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఏ.ఎల్. నారాయణ శుక్రవారంనాడు గుంటూరులో ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి రసాయనిక విభాగం కొత్తభవనానికి ప్రారంభోత్సవంచేశారు. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జె. వి. విలియమ్స్, కాలేజి కమిటీ అధ్యక్షుడు శ్రీ ఏ. రావుగార్లను పైచిత్రంలో చూడవచ్చు

విశాఖపట్నం వద్ద ఎరువుల ఫ్యాక్టరీకి అమెరికా ఋణం

ఎగుమతి - దిగుమతుల బ్యాంకిచే రు. 13 కోట్లు మంజూరు

న్యూఢిల్లీ, ఆగస్టు 2:—

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంవద్ద ప్రయివేటురంగంలో నెలకొల్పడానికి సంకల్పించుకున్న ఎరువుల ఫ్యాక్టరీకి అవసరమైన విదేశమారక ద్రవ్యానికిగాను అమెరికా ఎగుమతి-దిగుమతులబ్యాంకు 27 మిలియన్ డాలర్ల [సుమారు 13 కోట్ల రూపాయల] ఋణాన్ని మంజూరు చేసింది.

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని మద్రాసులోని ప్యారీ అండ్ కంపెనీవారు, అమెరికా ఇంటర్నేషనల్ మినరల్స్ అండ్ కెమికల్స్ కార్పొరేషన్ వారి సహకారంతో చేపట్టింది. అయితే విదేశ మారక ద్రవ్యం లభ్యంకాని కారణంగా పని చాలా కాలంబట్టి నిలిచిపోయింది.

ఇప్పుడు ఎగుమతి—దిగుమతులు బ్యాంకు ఇస్తున్న ఋణంవల్ల సత్వరం ప్రాజెక్టుపనులు కొనసాగించడానికి వీలు ఏర్పడుతుంది. మూడు సంవత్సరాలలోగానే ఫ్యాక్టరీ ఉత్పత్తిని ప్రారంభిస్తుంది కూడా. ఫ్యాక్టరీ 16500 టన్నుల యూరియా ఎరువులను, 3,65,000 టన్నుల అమ్మోనియమ్ ఫాస్ఫేట్‌ను ఉత్పత్తి చేస్తుంది.

ఎగుమతి—దిగుమతుల బ్యాంకు ఇచ్చేఋణాలు ఇంచుమించు వ్యాపార సరళిలో ఉంటాయి. అయితే ఇప్పుడు మంజూరు చేస్తున్న ఋణం విషయంలో బ్యాంకు కొన్ని ప్రత్యేక షరతులకు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

అణ్వస్త్ర విసర్జనపై చైనా ప్రకటన

బ్రిటిష్ ప్రభుత్వానికి అందినట్లు వార్త

లండన్, ఆగస్టు 2:— అణ్వస్త్ర నిరాయుధీకరణను గురించి ప్రపంచ అగ్రదేశాల సమావేశం జరగాలని ప్రతిపాదించుతున్న చైనా ప్రభుత్వ ప్రకటన, బ్రిటిష్ ప్రభుత్వానికి చేరినదని నిన్న యిచ్చట బ్రిటిష్ విదేశాంగ ప్రతినిధి తెలియచేశారు.

ఈ ప్రకటన, కేవలం చైనా ప్రచారపు ఎత్తుగడ తప్ప మరేమీ కాదని ఇచ్చటి అభిజ్ఞ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధపు టొడంబడిక అవసరాన్ని ప్రాధాన్యాన్ని గురించి బ్రిటిష్ ప్రభుత్వం చైనాతో సహా, విదేశ ప్రభుత్వాలకు ఇదివరకే తెలియచేసింది.

అయితే ఈ ఒప్పందాన్ని చైనా తిరస్కరించడం బ్రిటిష్ పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించలేదు.

ప్రపంచంలోకల్లా పెద్ద అమెరికన్ ప్రచారక స్థావరం ఇండియా

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందంలో కొన్ని అంశాలు

(ఆంధ్రప్రభ విలేఖరి)

వాషింగ్టన్, ఆగస్టు 1:— 'వాయిస్ ఆఫ్ అమెరికా'తో ఇండియా చేసుకున్న ఒప్పందంలో కొన్ని ఆశ్చర్యకరమైన అంశాలు తెలియవచ్చాయి.

నిర్మలమైన 'భారతీయ రేడియో ప్రసారాలు' ఈ ఒప్పందంవల్ల 'కలుషితం' కాగలవని విమర్శిస్తున్న విమర్శకులకు ఈ అంశాలు దిగ్భ్రాంతి కలిగించడం తథ్యం.

పరస్పరం కార్యక్రమాలిచ్చిపుచ్చుకొనడంలో ఆల్ ఇండియా రేడియో, వాయిస్ ఆఫ్ అమెరికా చిరకాలంగా సహకరించుకుంటున్నవని రూఢిగా తెలుస్తున్నది.

గత సంవత్సరం వాయిస్ ఆఫ్ అమెరికా నుంచి వారానికి 18½ గంటల కార్యక్రమాలను ఆల్ఇండియా రేడియో ప్రసారం చేసింది. ఇందులో రెండుగంటలపాటు కార్యక్రమం వాషింగ్టన్‌లో రూపొందించగా మిగతా 16½ గంటల కార్యక్రమం ఇండియాలోనే నిర్ణయిస్తున్నారట.

వాయిస్ ఆఫ్ అమెరికాకు ప్రపంచంలోఉన్న ప్రచారక స్థావరాలన్నిటిలోకి ఇండియా పెద్దదని న్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులు ప్రచార కేంద్రాలుగా పనిచేస్తున్నాయనే మాట అమితాశ్చర్యం కలిగించవచ్చు.

భారత ప్రభుత్వం వాయిస్ ఆఫ్ అమెరికాతో చేసుకున్న ఒప్పందం మార్పుచేయడానికి చేస్తున్న ప్రయత్నాలు బయటికి పొక్కకుండా అధికారులు పెదవులు గట్టిగా బిగబట్టుకుంటున్నారు.

న్యూ ఢిల్లీ, ఆగస్టు 2:—ఇండో చైనాలోని రాజ్యాల సార్వభౌమాధికారం తాటస్థ్య విధానం పట్ల ఇండియా గౌరవభావం కలిగివున్నదని, భారత విదేశాంగశాఖ కామన్వెల్తు కార్యదర్శి శ్రీ గుణదివే, ఫోనమ్‌పెన్హ్‌లో వక్కాణించినట్లు యిచ్చటకు సమాచారం చేసింది.

విజయవాడలో చక్కెర దొంగ వ్యాపారస్థుని అరెస్టు

విజయవాడ, ఆగస్టు 2 :— పంచదారను బ్లాకు మార్కెట్టులో విక్రయిస్తున్న నేరానికి యిచ్చట యిద్దరు వర్తకుల చక్కెర స్టాకును దేశరక్షణ చట్టంక్రింద పోలీసులు స్వాధీనంచేసుకున్నారు.

మధిరకు లారీలో ఒక బస్తా పంచదార చేరవేస్తూ ఉండగా, దానిని పోలీసులుస్వాధీనం చేసుకున్నారు.

మధిరలోని ఒక కాఫీహోటల్‌కు బస్తా పంచదారను రు. 200 లకు నారాయణ అనే వర్తకుడు విక్రయించాడని ఆయనకు పంచదార అమ్మడానికి లైసెన్సు లేదని, ఆరోపింపబడుతున్నది. సమాచారం చేరిన వెంటనే, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్.వి. నరసింహారావు నాయకత్వాన పోలీసులు గోడౌనును సోదాచేసి, పంతొమ్మిది పంచదారబస్తాలను స్వాధీనంచేసుకొన్నారు.

నిన్న యిచ్చట, దొంగ మార్కెట్టులో కిలో పంచదార రు. 2—50 లకు అమ్ముతున్నందుకు యం. పిచ్చయ్య అనే వర్తకుని, పోలీసులు అరెస్టు చేశారు. ఆయనకు పంచదార అమ్మకం లైసెన్సు వుంది.

అరెస్టు అయిన వ్యక్తి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు కావింపబడ్డారు.

హైదరాబాదులో 'జై భవానీ' ప్రదర్శన

హైదరాబాద్ ఆగస్టు 2:—

ఛత్రపతి శివాజీ పేరువింటే రక్తం ఉడుకుతెత్తుతుంది ఎలాటి వారికైనా ... భవానీ భక్తుడైన వీరాధివీరుడు శివాజీ! మాతృదేశరక్షణకోసం అసువుల్ని పూజాకుసుమాలుగాఅర్పించడానికి అనుక్షణం సిద్ధంగా వుండే మహారాష్ట్ర వీరులకు నాయకుడు శివాజీ! ... పగతుర గుండెల్లో కొండరాళ్లు దొర్లేవి అతని పేరు విన్నంత మాత్రాన! అలాటి వీరుని చరిత్ర నాటక రూపంగా ప్రదర్శించడం ... ముఖ్యంగా ఈనాటి దేశ పరిస్థితికి ఎంతో అనుకూలంగా వుంది.

మరాఠీ భాషలో మామావరేర్కర్ గారు వ్రాసిన ఈ నాటకాన్ని సినిమా దర్శకులు, రచయితలూ అయిన శ్రీ జగన్నాథ్ తెనిగించారు. నాటక, సినిమా రంగాలలో దర్శకత్వానుభవం గడించిన డాక్టరు రాజారావుగారు దర్శకత్వం వహించారు. నాటకకళోపాసనలో మునిగి ముచ్చటలుపడే శ్రీ జయంతి నిర్మాతలు. రంగాలంకరణలో, ఆహార్యంలో, నేపథ్యసంగీతంలో, లైటింగ్ ఎఫెక్ట్సులో నిర్మాత, దర్శకులు తగినంత శ్రద్ధ తీసుకొన్నారు.

శివాజీపై బీజపూరు సుల్తానులు పగబట్టి సాధించాలనుకొన్న ఘట్టం కథకు ముఖ్యాధారం. బాజీప్రభు దేశపాండే — శివాజీకి సైన్యాధికారిగా వున్నాడా సమయంలో. కాకోజీ జాదవ్ అనే అతడు ముస్లిములలో చేరి శివాజీ పతనానికి దోహదం చేస్తున్నాడు. శివాజీకి పరమ ఆప్తుడైన హీరోజీ శత్రువులచేతిలో పడతాడు. కాని వారు కాకోజీ మాటవిని అతణ్ణి విడిచిపెడతారు.

తిరిగివచ్చిన హీరోజీని సైన్యాధిపతి బాజీ సంశయిస్తాడు. అతణ్ణి వధించవలసిందిగా ఆజ్ఞాపిస్తాడు. కాని హీరోజీ భార్య గజరా పతిభిక్ష కోరుతుంది. బాజీ అనుగ్రహించి వదులుతాడు. కాని దేశం వదలిపొమ్మంటాడు. హీరోజీ అవమానం భరించలేక బాజీమీద పగబడతాడు.

నాటకం ఇక్కడనుంచి మంచి టెంపోలోకి వస్తుంది. కథ ముఖ్యంగా హీరోజీ, కాకోజీ, బాజీలమీదనే నడుస్తుంది. చివరకు శివాజీ భక్తుడైన హీరోజీయే శివాజీవేషంలో శత్రువుల శిబిరానికి వెడతారు. ఆ సమయంలో కూడా భార్య గజరా అతిధైర్యంతో అతనికి వీడ్కోలిస్తుంది. ఈమె నాటకంలో హీరోయిన్‌గా రూపొందుతుంది. శివాజీ పాత్రధారి డి. నారాయణ, బాజీగా కాకరాల, కాకోజీగా కె. వి. చలం, హీరోజీగా బాబు, ఆలీ ఆదిషాగా రణధీర్ తమ నటనా కౌశలాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. ముఖ్యంగా బాజీ, శివాజీ, హీరోజీ, గజరాలు నాటకానికి జీవం పోశారు.

సంగీతం శ్రీ బి. గోపాలం నిర్వహించారు. నేపథ్యగానం, బి. వసంత, పెద్దన్న, మేకప్ అవూర్ మాధవరావు, కృష్ణ, నృత్యం: వేణుగోపాల్, సహాయ దర్శకుడు శ్రీ కాకరాల. భారత ప్రజానాట్యమండలి, రాజమండ్రివారి నాటకాన్ని అందచేసినందుకు అభినందించాలి.

నేటి ఆత్యయిక పరిస్థితికి అనుగుణంగా వున్న నాటక మిది. దేశభక్తి పూరితంగా వున్నాయి పాత్రలూ, సంభాషణలు. ముస్లిము పాత్రలకు సంబంధించిన దృశ్యాలు కొంచెం సంక్షిప్త పరిచి, ఒకటి రెండు దేశభక్తి గేయాలు ప్రవేశపెడితే నాటకం ఇంకా హుందాగా నడవవచ్చు.

ఆంధ్ర ప్రభుత్వంవారి ప్రదర్శన, రాధాకృష్ణ వందితుని సమక్షంలో ప్రదర్శించే అవకాశం కల్పించారు. ఇంకా ఇతర ప్రాంతాల్లో కూడా ప్రదర్శనా లిచ్చేందుకు ఏకాడమీలు ఇన్‌ఫర్మేషన్ శాఖవారూ, దోహదం కల్పించవచ్చు. మహారాష్ట్రంలో ఈ నాటకం 3000 ప్రదర్శన లిచ్చిందనడంలో ఈ నాటకం ప్రాముఖ్యత వెల్లడి అవుతుంది. జగన్నాథ్‌గారి తెనిగింపులో 'బిగి' వుంది.

రాష్ట్రంలో గ్రామీణ విశ్వవిద్యాలయం

కేంద్రంనుంచి మంజూరుకై వేచిఉన్నట్లు మంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 2:— రాష్ట్రంలో గ్రామీణ విశ్వవిద్యాలయ స్థాపనకై కేంద్రం నుంచి మంజూరుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని, వ్యవసాయ మంత్రి తరఫున, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనమండలిలో తెలియజేశారు.

శ్రీ యస్. రామకృష్ణయ్యకు జవాబిస్తూ మంత్రి, ఇందుకు సంబంధించిన ప్రాథమిక చర్యలన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం గైకొన్నదని, పథకం అమలు జరపడానికై కేంద్రంనుంచి మంజూరుకోసం ఎదురు చూస్తున్నదని వివరించారు.

అమ్మకంపన్ను బిల్లు

(1 వ పేజీ తరువాయి)

ఉన్నందున బిల్లు చెల్లరాదని శ్రీ సోమయాజులు పేర్కొన్నారు. దీనివల్ల, ఈ శాసనం రాకపూర్వం నేరం చేసినవారు కూడా పెనాల్టీకి గురికాగల అవకాశం కలదన్నారు.

శ్రీసి. పరశురామనాయుడు(స్వ.పా) మాట్లాడుతూ చట్టం క్రింద రిజిస్టరయిన టోకు వ్యాపారస్థుల నుంచి బియ్యాన్ని లేదా ధాన్యాన్ని చిల్లర వ్యాపారస్థులు కొనితీరాలనే నిర్బంధం బిల్లులో పేర్కొనబడిందని, ఇట్టి బిల్లు చెల్లుతుందా అని ప్రశ్నించారు.

శ్రీసోమయాజులు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను త్రోసివేస్తూ, బిల్లు పరిశీలనను సభవారు కొనసాగించాలని, ఏమైనా లోపాలు ఉంటే కోర్టు నిర్ణయానికి వదలవచ్చని శ్రీ జి. ఎస్. రాజా చెప్పారు.

రాజ్యాంగంలో నిర్దేశించబడిన ప్రకారం వ్యాపారంపై సహేతుకమైన నిర్బంధాలను ప్రవేశపెట్టేహక్కు రాష్ట్ర ప్రభుత్వానికి కలదని పేర్కొంటూ, శ్రీ పరశురామనాయుడు వాదాన్ని డిప్యూటీ చైర్మన్ త్రోసివేశారు.

సభ్యులు పేర్కొన్న అంశాలను పరిశీలించడం, అడ్వకేట్ జనరల్‌వంటి వారి న్యాయశాస్త్ర సలహాను కోరడం జరిగిందని, బిల్లును ప్రవేశపెట్టవచ్చని సలహా యిచ్చారని ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బిల్లును ప్రవేశపెడుతూ, శీలోకనాథం చేసిన సిఫార్సుల ప్రాతిపదికగా బిల్లు రూపొందించబడిందని చెప్పారు.

ఈ బిల్లు పన్నుల విధింపునకు ఉద్దేశించబడిందనడం సరికాదని, పన్నుల వసూళ్లను క్రమబద్ధం చేయడానికి, ఎగవేతను నివారించడానికి ప్రధానంగా బిల్లు ఉద్దేశించబడిందన్నారు.

తరుచు పన్నుల బిల్లులను ప్రవేశపెట్టే ప్రభుత్వ విధానాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూమ్ మొహిఉద్దీన్ విమర్శించారు. నిత్యావసర వస్తువులపై పన్నులు విధించే ఈ బిల్లువల్ల బీద, మధ్యతరగతుల వారికి దెబ్బతగలగల దన్నారు. రిజిస్టర్డ్ టోకు వ్యాపారస్థుల నుంచే చిల్లర వ్యాపారస్థులు కొనుగోలు చేయాలన్న నిబంధనలు వంటివాటివల్ల వ్యాపారస్థులు, ప్రజలు చాలా ఇబ్బంది పడతారన్నారు.

శ్రీ ఎమ్. ఆనంద్ పన్నుల విధింపుపై రివిజనరీ అధికారాలను న్యాయస్థానాలకు కలుగజేయాలన్నారు. అపీళ్లనువిచారించే అధికారం డిప్యూటీ కమిషనర్‌కు కలుగజేయాలన్నారు. అప్పిలేట్ అధికార్లకు పన్నుల వసూళ్లను నిలుపుదలచేసే హక్కు ఇవ్వాలన్నారు.

శ్రీ ఏ. రహమాన్ పన్నుల బిల్లులను సోషలిస్టు దృక్పథంతో రూపొందించా లన్నారు.

శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి లైసెన్సు రుసుము పేరుతో కాంపౌండ్ ఫీజులు విధించడం మంచిదని సూచించారు.

శ్రీ శంకర్‌రావు టే, కుట్టుమిషన్లు, కిరసనాయిల్‌పై పన్నును ఉపసంహరించా లన్నారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి, శ్రీ సోమయాజులు ఈ బిల్లును విరమించి, అవసరమైన సవరణలతో కొత్త బిల్లును పరిశీలించా లన్నారు.

పన్నువిధించే పరిమితిని పెంచాలని శ్రీ పి. లక్ష్మీనరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ బిల్లు ఎక్కువ అవినీతికి, పన్ను ఎగవేతకు అవకాశం ఇవ్వగల దన్నారు.

ఇటీవల హైదరాబాదులో 'జై భవానీ' నాటకప్రదర్శనం జరిగినప్పటి చిత్రం. నాటక రచయిత శ్రీ జగన్నాథ్, దర్శకుడు డాక్టర్ రాజారావు, నిర్మాత శ్రీ జయంతి ప్రభృతులను, నాటకంలో పాల్గొన్న నటీనటులను దీనిలో చూడవచ్చు

'చైనా దాడి చేయకపోవచ్చు'

న్యూయార్కు, ఆగస్టు 1:— సరిహద్దుల వద్ద కొద్దిపాటి సంచలనం కలిగించి ఇండియాను కొద్దిగా వత్తిడిచేయడం మినహా ఆసియాలో పెద్దపెట్టున దురాక్రమణకు చైనా పాల్పడకపోవచ్చునని 'న్యూయార్కు టైమ్సు' నేడు ప్రకటించింది.

'భావి భారతనేత సంజీవరెడ్డి'

శ్రీ నిజలింగప్ప ప్రశంస

హైదరాబాద్, ఆగస్టు 1:— ఏన్నర్థంపాటు కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ నీలం సంజీవరెడ్డి వ్యవహరించినతీరు భావిభారతనేతగా ఆయనే తగుననే విశ్వాసం తమకు కలిగించినదని నేటిరాత్రి మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప పత్తర్‌ఘట్టిలో శ్రీ సంజీవరెడ్డి స్వర్ణోత్సవ సభలో ప్రసంగిస్తూ వక్కాణించారు.

'జాతీయ కార్యక్రమ బాధ్యతలన్నీ శ్రీ సంజీవరెడ్డికి అప్పగించడం సముచితం. ఇంతకంటె పెద్ద అధికారహోదాలో ఆయన దేశానికి సేవ చేయాలి'అని శ్రీ నిజలింగప్ప సూచించారు.

నేటిరాత్రి శ్రీ నిజలింగప్ప, మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ మాలిక్‌తో కలసి బెంగుళూరునుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

'శ్రీ సంజీవరెడ్డి వెనుకబడిన ప్రజలకు రక్షకుడు. పేదవారిని ఉద్ధరించనిదే వారిని అధికారంలో ఉంచిన ప్రయోజనం సిద్ధించదు. వెనుకబడినతనానికి కులం కొలమానం కాదు. హిందువులైనా, ముస్లిములైనా వెనుకబడినవారంతా ఒకటే కులం.'

రాష్ట్ర పరిపాలనాధికార స్థానంలో శ్రీ సంజీవరెడ్డిని కలిగిఉన్నందుకు ఆంధ్రప్రదేశ్ సంతోషించాలని ఆయన విశ్వాసపాత్రులు, సమర్థులయినవారిని మంత్రులుగా తీసుకున్నారని, ముళ్లపుడక అయిన కాంగ్రెస్ అధ్యక్షపదవి స్వీకరించి నేర్పుతో నిర్వహించారని శ్రీ నిజలింగప్ప కీర్తించారు.

భావిలో శ్రీ సంజీవరెడ్డి భారతదేశ నాయకుడు కాదగినవారని తమకు అందరికీ గట్టి అభిప్రాయం కలిగిందని తమకన్న పిన్నవారు దేశ పరిపాలనా బాధ్యత వహించడం అవసరమని ఆయన వివరించారు.

వ్యావసాయిక, పారిశ్రామిక వనరులతో ఆంధ్రప్రదేశ్‌కు మంచి భవిష్యత్తు కలదని, అయితే శ్రీ సంజీవరెడ్డి ఒక్క ఆంధ్రదేశకేకాక, దేశానికే నాయకుడని శ్రీ నిజలింగప్ప ప్రకటించారు.

స్వర్ణోత్సవంలో తస్కరణ

హైదరాబాద్, ఆగస్టు 1:— పత్తర్‌ఘట్టిలో శ్రీ సంజీవరెడ్డి స్వర్ణోత్సవాంకు హాజరయిన సందర్భంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ జి.ఎస్.రాజా జేబునుంచి రు. 500లు ఎవరో తస్కరించారు.

అసిస్టెంటు కమిషనర్ శ్రీ పి. జగన్నాథం ఆధ్వర్యాన అన్వేషణ ప్రారంభమైంది.

అయిదువందలు పోవడంతో తాను ఈరాత్రి పైకి కూడా లేనివారమైనామని, పర్సులో డబ్బుతోపాటు రైల్వే టిక్కెట్టు, గుర్తింపు కార్డు మున్నగునవి కూడా ఉన్నవని శ్రీ రాజా విలేఖరులకు తెలిపారు.

ఎస్. డి. పార్టీలో ఇద్దరు ప్రవేశం

హైదరాబాద్, ఆగస్టు 1:— శ్రీ కూర్మాచార్యులు, శ్రీ టి.ఎస్.రామారావు నేషనల్ డెమోక్రాటిక్‌పార్టీలో చేరారని శాసనమండలిలో డిప్యూటీ చైర్మన్ శ్రీ రాజా ప్రకటించారు.

బిల్లులో పేర్కొనబడ్డ భూమికొలత పద్ధతి స్టాండర్డు తూకాలు, కొలతలుచట్టానికి విరుద్ధంగా ఉన్నందున, ఈబిల్లునుపరిశీలించడానికివూనుకోరాదని శ్రీ టి. ఎస్. రామారావు ప్రారంభంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవదీశారు.

ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్ సరికాదని డిప్యూటీ చైర్మన్ శ్రీ జి. సుబ్బరాజు త్రోసివేశారు.

శ్రీ బి. సదాశివన్ భూమిపై రెండుసార్లు పన్నువేయడానికిబిల్లు ఉద్దేశించబడిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో లఘుపరిశ్రమల అభివృద్ధికి ఇది అవరోధం కాగలదన్నారు.

శ్రీ ఆనందం రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోడానికి ఈ బిల్లు చాలా మంచిదన్నారు. దీనిలోని కొన్ని లోపాలను మాత్రం సవరించాలన్నారు.

శ్రీ సి. పరశురామనాయుడు సభ్యులు సూచించిన తీవ్రమైన లోపాలదృష్ట్యా, ఈ బిల్లు తిరిగి పరిశీలించబడి, సవరించబడడం ముఖ్యమన్నారు.

శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి అన్నిరకాల భూములకు ఒకేరీతి రేటు పన్ను వేయడం సరైనపద్ధతి కాదన్నారు.

శ్రీ కూర్మాచార్యులు బిల్లును తిరిగి పరిశీలించాలని కోరారు. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌కు పన్ను నిర్ణయించే అధికారం ఇవ్వడాన్ని ఆయన వ్యతిరేకించారు. డిప్యూటీ తహసిల్దార్ హోదాకు తక్కువగాని అధికారికి ఈ పనిని అప్పగించాలని, వ్యవసాయేతర భూములను విస్పష్టంగా బిల్లులో నిర్వచించాలని కోరారు.

శ్రీమతి ఎమ్. సూర్యావతి ఈ పన్ను విధింపు అనుచితమని, గ్రామీణ ప్రాంతాలలో లఘుపరిశ్రమల అభివృద్ధికి దెబ్బ అని అభివర్ణించారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి ఈ బిల్లును రూపొందించడంలో పన్నుల విచారణ కమిషన్ సిఫార్సును ప్రభుత్వం అనుసరించకపోవడంపట్ల విచారాన్ని వ్యక్తపరిచారు.

శ్రీ సోమయాజులు రెండుసార్లు పన్నువేయడమని, అనుచితమని అన్నారు.

శ్రీ డి. గోవిందరాజులు, శ్రీ టి. ఎస్. రామారావు బిల్లును వ్యతిరేకించారు.

లండన్, ఆగస్టు 1:— అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధ సంధికి సోవియట్ యూనియన్ సమ్మతించినందుకు దానిపై చైనీస్ ప్రభుత్వం "పూర్తిగా సత్యవిదూరమైన, బాధ్యతారహితమైన" ఆరోపణలను చేస్తున్నదని బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ నేడు నిశితంగా విమర్శించింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 2:—

నిన్నటి క్లోజింగ్	32.93
నేటి ఓపెనింగ్	32.91

చైనాపై సోవియట్ విమానాల పర్యవేక్షణ

లండన్ వర్గాల కథనం

లండన్, ఆగస్టు 2:—

మాస్కోలో రష్యా-చైనాల సిద్ధాంతచర్చలు ముగిసినప్పట్నుంచి సోవియట్ విమానాలు, చైనా సైనికదళాల గుట్టుమట్టులను, సంచలనాన్ని కనిపెట్టడానికై, గస్తీ తిరుగుతున్నవని, యిచ్చటి విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవస్తున్నది.

చైనా, అణ్వస్త్ర పాటవపరీక్షను జరపడానికి ప్రయత్నాలు చేసుకొంటున్నదేమో పరిశీలించడానికి కూడా ఈవిధంగా రష్యన్ విమానాలు, గస్తీ తిరుగుతున్నట్లు వీరు పేర్కొంటున్నారు.

గస్తీ తిరుగుతున్న సోవియట్ విమానాలపేరు "మేండ్రేక్" అని, ఇవి అమెరికా యు—2 విమానాలను పోలినట్టివని వీరు చెబుతున్నారు.

రష్యన్ విమానాలు తమ గగన వీధిలో సంచరిస్తున్నట్లు చైనాకు తెలుసును కాని, వాటిని పడగొట్టే సాధనసంపత్తి దానికిలేదని, రష్యా, ఇదివరకు అనేక విధాలైన ఆయుధ సామగ్రిని చైనాకు సప్లయ్ చేసినప్పటికీ, "మేండ్రేక్" విమానాలను కూల్చివేయగల విధ్వంసక పరికరాలను సప్లయ్ చేయలేదని లండన్ వర్గాలవారు పేర్కొంటున్నారు.

భారతలక్ష్మీబ్యాంకి పనివారి యూనియన్

విజయవాడ, ఆగస్టు 2:— భారత లక్ష్మీ బ్యాంకి పనివారల యూనియన్ సహాయార్థం ఈనెల 4వ తేదీ ఆదివారం ఉదయం 9—30 గంటలకు వినోదాటియేటర్‌లో ఎస్. వి. కే. ఫిల్ము ప్రదర్శించబడుతుంది.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!!!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ గ్రంధే రఘురామగుప్తగారు

యీ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు.

నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, అనకాపల్లి, వాల్తేరు, బరంపురం, హనుమకొండ, హైదరాబాదు, ఆదవాని, బళ్లారి, అనంతపురం, బెంగుళూరు.

3.8.63 శనివారం పగలు 1 గం. నుండి 4.8.63 ఆదివారం పగలు 11 గంటల వరకు
గోకుల బృందావన్ హోటల్, నెల్లూరు.

5.8.63 సోమవారం ఉ॥ 8 గం. నుండి 6.8.63 మంగళవారం పగలు 12 గం. వరకు
రూ. నెం. 8, మోడరన్ హిందూ హోటల్, పార్కురోడ్, విజయవాడ-1.

7.8.63 బుధవారం ఉ॥ 8 గం. నుండి సా. 5 గం. వరకు
హనుమాన్ టాకీస్, రాజమండ్రి.

10.8.63 శనివారం ఉ॥ 8 గం. సా. 5 గం. వరకు
శాజా క్వార్టర్స్, అల్లిపురం జంక్షన్, వాల్తేరు.

11.8.63 ఆదివారం పగలు 1 గం. నుండి సా. 5 గం. వరకు
జి. వి. వి. సెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ వద్ద, బరంపురం.

13.8.63 మంగళవారం ఉ. 9 గం. నుండి సా. 5 గం. వరకు
యాత్రిక లాడ్జింగ్, బస్‌స్టాండులో, హనుమకొండ.

14.8.63 బుధవారం పగలు 1 గం. నుండి 15.8.63 గురువారం పగలు 12 గం. వరకు
రూ. నెం. 17, శంకర్‌షేర్ హోటల్, అఫ్‌జల్‌గంజ్, గౌలిగూడ, చమన్‌దగ్గర. హైదరాబాద్.

17.8.63 శనివారం పగలు 12 గం.నుండి సా. 5 గం. వరకు
కేరళాకేఫ్ లాడ్జింగ్, ఆదవాని.

18.8.63 ఆదివారం ఉ॥ 10 గం. నుండి సా. 5 గం. వరకు
రూ. నెం. 14, గార్డన్ హోటల్, ఆదవాని బస్‌స్టాండువద్ద, బళ్లారి—2.

19.8.63 సోమవారం ఉ. 8 గం. నుండి సా. 5 గం. వరకు
శాంతినివాస్, రిటైరింగ్ రూమ్స్, అనంతపురం.

21.8.63 బుధవారం ఉ॥ 8 గం. నుండి సా. 6 గం. వరకు
రూ. నెం. 27, తాజ్‌మహల్ హోటల్, గాంధీనగర్. ఫోన్ నెం. 2422. బెంగుళూరు.9.

బొల్లి, మేహపువ్వులు, మేహపొడలు, మేహ గ్రంథులు, వక్షవాయు, బోదకాలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి. డయాబెటిస్ (చక్కెరవ్యాధి), సుఖవ్యాధులు, పరిణామశూలలు, (కడుపు నొప్పులు) మున్నగువాటికి లావణ్యమునకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగులు, కోరికపై ఉచితముగ పంపబడును.

సూచన:— డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే పన్నయి చేయబడదు. ఔషధమునకై పూర్తి పైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిష్టరు చేసికొని, వరుస సంఖ్యతో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రూ. 5/-లు

పాతరోగులకు సలహా ఉచితము.

గమనిక:— ఔషధములు తీసికొనగోరువారు, డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికోవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు, డాక్టరుగారికి కనీసము రు. 20లు అడ్వాన్సుగ చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి. గా పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపసు తీసికొనబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపసు ఇవ్వబడవు.

ఫోన్ నెం. 22.
టెలిగ్రామ్సు: 'LEPSIN'
మార్కాపురం.
కర్నూలుజిల్లా. (ఏ. పి.)

ఇట్లు,
మేనేజర్
అమరజ్యోతి ప్రొడక్ట్స్
పి. బి. నెం. 26.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

హైదరాబాదు సమీపములో పండి కాపుగల ద్రాక్షతోట, కొబ్బరితోట అమ్మబడును.
A. Brahmanandam, 3-5-5 Ramakote, Hyderabad. Phone: 42527.

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్నతరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13—ఇంగ్లీషులో రు. 12—50 పోస్టేజి రు. 1-61
COTTAGE INDUSTRY (P.N. 38)
P.B. 1262 Jumna Road, Delhi.

ఏజెంట్లు కావలెను

రిబ్బనులు, గుండీలు, ఫ్యాన్సీ వస్తువులు అమ్ము ఏజంట్లు కావలెను.
INDIA BUTTON COMPANY, Bara Bazaar, Calcutta-7.

1964 వ సంవత్సరపు రాజా ఆఫ్‌సెట్ క్యాలెండర్లు సెలక్టు చేయబడిన ఆకర్షణీయమైన డిజైనులలో ఉన్నవి. అనుభవము కలిగి కష్టించి పనిచేసే ఏజంట్లు ఇంగ్లీషులో వ్రాయుండి.
THE RAJA PICTURE MART, Post Box No. 102, SIVAKASI.

1964 బొమ్మ కాలెండర్లు కాన్వాస్ చేయుటకు ఏజంట్లు కావలెను. విడి చిత్రములు కూడ ఉన్నవి. వివరములకు:—
SHREE ARUNA OFFSET PRINTERS, P.B. No. 47, Madurai, Phone No. 3844.

ప్రసిద్ధులైన చిత్రకారులచే ఎల్లరకు నచ్చగలట్లు రచింపబడిన 1964 ఆకర్షణీయమైన ఫోటో ఆఫ్‌సెట్ కాలెండర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి:—
GANI COLOUR PRINTERS, Muslim Middle Street, Sivakasi.

కావలెను

హైయ్యర్ గ్రేడు తెలుగు ట్రైన్డు టీచర్లు ఇద్దరు కావలెను. దరఖాస్తులు
Manager, Our Lady's Higher Ely. School, Mathagondapalli, Hosur Tq. Salem Dt.

గ్రౌటింగ్ ఆపరేషన్లకు "క్రేన్ ఆపరేటర్" కావలెను. క్రేన్, షవెల్ ఎక్స్‌కవేటరు లేక ఈ మాదిరి ఎక్విప్‌మెంటుమీద మంచి అనుభవము కలిగియుండవలెను. దిగువ అడ్రసుకు వ్రాయండి.
Gammon India Ltd., Po. Box 503, BOMBAY-1.

వెల్లూరి క్రిస్టియన్ హైస్కూలులో దిగువ ఉద్యోగములకు దరఖాస్తులు 8—8—63 లోగా చేరులాగున కోరబడుతున్నవి. స్త్రీ అభ్యర్థినుల నుండి ముఖ్యముగా కోరబడుతున్నది.

1. అర్హతగల హిందీ పండిట్ పర్మనెంటు స్థానంలో పని చేయుటకు 1
2. లెక్కలు, లేక తెలుగు గ్రాడ్యుయేటు—విద్యార్థుల సంఖ్య ననుసరించి ఉద్యోగం పై సంవత్సరానికి కూడా పొడిగింపబడును. 1

ప్రస్తుతం అమలులో ఉన్న గవర్నమెంటు స్కేలు ప్రకారం జీతం యివ్వబడును. విపులములు కాపీ ఒకటి డి. ఇ. ఒ. ఆదోనికి పంపవలెను.

కరస్పాండెంటు.

టెండరు

సెంట్ ఆన్స్ మల్టిపర్పస్ స్కూలు, భీమునిపట్నం, విశాఖజిల్లా, ఆంధ్రా స్టేట్
భీముని పట్నంలో సెంట్ ఆన్స్ హోం వద్ద ఒక బిల్డింగు కట్టడానికి టెండర్లు 11-8-63 ఉ. 11. గం. వరకు భీమునిపట్నం సెంట్ ఆన్స్ హోం, రివరెండ్, సిస్టర్ సుపీరియర్‌చే తీసుకొనబడును.

టెండరు డాక్యుమెంట్లు, ఆదివారము తప్ప, అన్నితర రోజులలో ఉ. 8 గం. నుంచి 11 గం. వరకు రు. 5 రుసుము చెల్లించి (వాపసు చేయబడదు) భీముని పట్నంలో సెంట్ ఆన్స్ హోం రివరెండ్ సిస్టర్ సుపీరియర్‌నుంచి పొందవచ్చును.

రివరెండ్ సిస్టర్ సుపీరియర్

చిట్ టెండరు నోటీసు

జిల్లా పరిషత్, శ్రీకాకుళం

సీలువేసిన టెండర్లు స్పెషల్ రిపేర్లు పాలారు దిండిగాం రోడ్డుపై 6/4 నుండి 11/4 వరకు పనికి శ్రీకాకుళం జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఆఫీసులో 30—8—63 తేది సాయంకాలం 3-00 గంటలవరకు తీసుకొనబడి, ఆ దినమునసే గం. 3-30 అకు తెరువబడును.

ఈ టెండరుకు సంబంధించిన వివరములు, ఫారములు, షెడ్యూల్సు వగైరాలు రూ. 10.20 (పదిరూపాయలు "జిల్లాపరిషత్ జనరల్ ఫండ్స్‌కు" ఇరువై నయాపైసలు సెల్సుటాక్సు (క్రింద "XII జనరల్ సేల్సుటాక్సు") ఈ జిల్లాలోని ట్రెజరీలో గాని, స్టేటు బ్యాంకులో గాని, జమకట్టి చెలానులు జతపరచి, లిఖితరూపముగా కోరినవారు 20—8—'63 వ తేది నుండి 29—8—63 వ తేది వరకు పొందవచ్చును.

ఈ పనికిగాను ప్రథమధరావత్తు రు. 1125 శ్రీకాకుళం జిల్లా పరిషత్తు జనరల్ ఫండ్సుకు జమకట్టి చెలాను టెండరుతో జత పర్చవలెను.

ఎ. వి. సోమయాజి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

అప్పులు

వేపము తాకట్టు లేకుండ డబ్బు ఏర్పాటు చేసెదము. నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. వివరములకై ఇంగ్లీషులో వ్రాయండి:
Citizen Traders, (A.P.), Bombay-54.

అద్దెకు

విజయవాడ బస్సుస్టాండు దగ్గర గోడౌనుకుగాని, ఆఫీసుకుగాని, పనికివచ్చే డాబాహాలు అద్దెకు సిద్ధముగా వున్నది. వివరములకు ఎస్. సదాశివరావు, డోరు నెం. 1436, తాడంకివారివీధి, బస్సుస్టాండు వద్ద, విజయవాడ—2

అమ్మకము

గ్యారంటీ విత్తనము, మొలక్కలు

-12 ప్యాకెట్ల పూలవిత్తనాలు రు 3
డిటో ఇండియన్ కూరకాయల విత్తనాలు రు 3
డిటో ఇంగ్లీషు కూరకాయల విత్తనాలు రు 3
12 రకాల గులాబిమొక్కలు రు 9
12 రకాల పండ్ల మొక్కలు రు 12
నుంచి రు 18— వరకు
అడ్వాన్సుతో ఆర్డరు పంపండి:
ఎం. దేవప్ప అండ్ సన్,
65 లాల్‌బాగ్‌రోడ్డు, బెంగుళూరు—2.

టెండరు నోటీసులు

తాడేపల్లి పంచాయతీ, గుంటూరుజిల్లా

ఈ దిగువ తెల్పిన పనిని చేయుటకు సీలు వేసిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే 10—8—63 తేదీన సాయంకాలము 3 గంటలవరకు పంచాయతీ ఆఫీసునందు స్వీకరింపబడును. టెండర్లు అదేరోజు సాయంకాలం 3—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారం 1 కి రూ. 2 —లు చెల్లించి పొందవచ్చును.
పనిపేరు:— తాడేపల్లిలో రజకులు బావినుండి పాక్షికరక్షిత నీటిసరఫరా పథకము; Partial protected water supply scheme. ను ఏర్పాటు చేయుట.
ఎస్టిమేటు విలువ: రూ. 15,000
టెండరు ధరావతు రూ. 800—
(సం) సి. రాఘవరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

నల్లపాడుగ్రామ పంచాయతీ

గుంటూరుజిల్లా గుంటూరు తాలూకా నల్లపాడు గ్రామ పంచాయతీ ఏరియాలో రూ. 16,000 —లు ఎస్టిమేటు విలువగల రోడ్ల పనులను నిర్వహించుటకు సీలువేసిన టెండర్లు. 7—8—63 వ తేదీ సాయంత్రం 4 గంటలకు నల్లపాడు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ గారిచే తీసుకోబడును. ప్రతిపనికి ఎస్టిమేటు విలువమీద రెండున్నర శాతం డిపాజిట్టు ముందుగా పంచాయతీ ఆఫీసులో చెల్లించి రశీదును టెండరు ఫారముతో జతపరచవలెను. మిగతా వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు సమయములో తెలుసుకొనవచ్చును.
(సం) గుంటూరు వెంకటరెడ్డి,
ప్రెసిడెంట్,
గ్రామపంచాయతీ, నల్లపాడు 23—7—63

ఆలూరు పంచాయతీ, కర్నూలు జిల్లా

ఆలూరు గ్రామపంచాయతీకి సంబంధించిన యీదిగువ కనుబరచిన పనిని మరియు సప్లయి చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు యీదిగువ సంతకమువారుకు 16—8—63 వ తేదీ శుక్రవారము సాయంత్రము నాలుగు గంటలలోగా చేరులాగున పంపుకోవలెను. సదరు టెండర్లు అదే దినము 4—30 గంటలకు ఆలూరు పంచాయతీ కార్యాలయమునందు పరిశీలింపబడును. మిగతా వివరములు షరతులు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకోవచ్చును.
1. హత్తిబెళగల్లులోని మెయిన్‌రోడ్డు బావినుండి చర్చివరకుతారురోడ్డు వేయుట ఎస్టిమేటు మొత్తము. రు. 4,300 — ధరావత్తు మొత్తము రు. 215 —
2. ఉక్కుతో చేయబడిన ఒక పైటబండి—ఒక కమ్మబండి టెండరు షరతులకు లోబడి సప్లయి చేయుట. ధరావత్తు మొత్తము రు. 60—
(సం) ఎస్. కృష్ణమూర్తి,
కార్యనిర్వాహకోద్యోగి,

శ్రీకాకుళం జిల్లా పరిషత్

శ్రీకాకుళం జిల్లాపరిషత్తు యాజమాన్యములో నున్న గవర్నమెంటు హాస్టళ్ళకు 1963-64 సంవత్సరమునకు కావలసిన ఆహారపదార్థములు సప్లయి చేయు నిమిత్తము సీలువేసిన టెండర్లు 20—8—63 తేది పగలు 11 గం. ల లోగా శ్రీకాకుళం జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు వారికి చేరునట్లు పంపుకోనవచ్చును. టెండర్లు ఆ తేదీనాడే మధ్యాహ్నం గం. 3 లకు తెరువబడును. టెండరు ఫారములు, షరతులు, ఇతర వివరములు పొందగోరువారు శ్రీకాకుళంజిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు వారికి మనిఆర్డరు ద్వారాగాని లేదా చెలానా ద్వారాగాని రు. 5 —లు రుసుము చెల్లించి పొందవచ్చును. చెలానాద్వారా చెల్లించిన రూ. 5—లు రుసుము "జిల్లాపరిషత్ జనరల్ (సోషల్ వెల్‌ఫేర్) ఫండ్సు" క్రింద చెల్లించవలెను.

ఇతర విషయములు పరిషత్ కార్యాలయములో సోషల్ వెల్‌ఫేర్ శాఖలో ఆఫీసు వేళల యందు తెలుసుకొనవచ్చును.

జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు,
శ్రీకాకుళం.

తాలూకాస్థాయిలో బ్లాకుల ఏర్పాటు

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శాసనమండలిలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 2:— రాష్ట్రంలో పంచాయతీ సమితులసంఖ్యతగ్గించి తాలూకా వారీగా బ్లాకులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు శాసనమండలిలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు.

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెప్తూ, ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతోసంప్రదించి నిర్ణయం తీసుకుంటుందనిచెప్పారు.

కొత్త సమితుల వాటికవ్వేసారి ఏర్పాటు సిబ్బంది ఖర్చులు, పరిపాలనా నిర్వహణ ఖర్చు తగ్గించడానికి ఈ ఏర్పాటు అవసరమని భావించినట్లు ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏర్పాటును ఆమోదించాల్సి వున్నదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రణాళికాశాఖ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సమాఖ్య అధ్యక్షుడు తదితరులతో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేశామనీ, అలాగే జిల్లా పరిషత్‌లు, పంచాయతీ సమితుల సమాఖ్య కూడా ఒక అనధికార ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిందనీ, వారు రాష్ట్ర ప్రభుత్వానికి తమ సిఫారసులు అందజేయనున్నారనీ, ఈవిషయంలో డిశంబరులోగా నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాకపోవచ్చునని ముఖ్యమంత్రి సూచించారు.

రామచంద్రపురంవద్ద నిర్మించే భారీ విద్యుత్ పరికరాల ప్రాజెక్టుపని చురుకుగా జరుగుతున్నదని శ్రీ వి. పి. రాఘవాచారి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ ప్రాజెక్టును ఇక్కడనుంచి మార్చే ప్రశ్న లేదని, కేంద్ర భారీ పరిశ్రముల మంత్రి ఇటీవల ఇక్కడకు వచ్చినప్పుడు అవిషయంలో హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ను నియమించినదనీ ప్రస్తుతంప్లాన్ని నెరవేర్చడానికి రు. 40 లక్షలు పైగా ఖర్చు చేసిందనీ ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రాజెక్టు ప్రాంతానికి మంచినీటి సరఫరాచేసే కార్యక్రమం కూడా పూర్తి అయిందనీ ఇందుకు తగినవిధంగామంజీరా ప్రాజెక్టునురూపొందించడం జరిగిందనీ ముఖ్యమంత్రి చెప్పారు.

మే నెలవరకూ ఈ ప్రాజెక్టుకోసం రు 150.21 లక్షలు ఖర్చుపెట్టిందని ఇక ఈ పథకంలో వెనుక్కు వెళ్లడం అనేది లేదనీ ఆయన చెప్పారు.

ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ రామకృష్ణయ్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ హైదరాబాద్ కన్స్యూమర్సు కో—ఆపరేటివ్ స్టోర్సులో రు 11 వేల రొక్కం, చెక్కులు దొంగిలించ బడ్డాయని దర్యాప్తు సాగుతున్నదని చెప్పారు.

ఇండియాకు అమెరికా సహాయం

అదనంగా లభించవచ్చునని న్యూయార్కు టైమ్సు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వాషింగ్టన్, ఆగస్టు 2:— భారత సరిహద్దులలో చైనీస్ సేనల కేంద్రీకరణ జరుగుతున్నట్లు వచ్చిన వార్తలు ధ్రువపడిన పక్షంలో ఇండియాకు అమెరికానుండి అదనంగా సహాయం లభించగలదని 'న్యూయార్క్ టైమ్స్' ప్రకటించింది.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య సంఘర్షణలు జరిగే పక్షంలో మిత్రరాజ్య సమితి ద్వారా అమెరికా జోక్యంకలిగించుకోగలదని ఢిల్లీలో అమెరికన్ రాయబారి చెస్టర్ బౌల్స్ స్పష్టం చేసినట్లు 'బాల్టిమోర్ సన్' పత్రిక వెల్లడిచేసింది.

ఆఫ్ఘనిస్థాన్, ఆగస్టు 2:— అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కోలో బ్రిటన్, అమెరికా, రష్యాలమధ్య జరిగిన ఒప్పందంపై సంతకం చెయ్యడానికి తనదేశం సంసిద్ధంగా ఉన్నదని ఆఫ్ఘనిస్థాన్ ప్రధాని శ్రీ మహమ్మద్ యూసఫ్ నిన్న పత్రికా విలేఖరుల గోష్టిలో ప్రకటించారు.

జులై 31 వ తేదీన రవీంద్రభారతిలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అనువదించిన 'రవీంద్రనాటికలు' గ్రంథాన్ని రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆవిష్కరించినదృశ్యం

ఢిల్లీకి మాస్కో సహాయంపై వాషింగ్టన్ అసంతృప్తి

రెండుదేశాల సహాయాన్ని కలగాపులగం చేయరాదని ఇండియాకు స్పష్టీకరణ

వాషింగ్టన్, ఆగస్టు 2:— భారతదేశం అమెరికా, రష్యాల నుండి స్వీకరించే ఆయుధ సహాయాన్ని కలగాపులగం చేయడంవల్ల రెండుదేశాలకు సైనిక, దౌత్య రంగాలలో తీవ్రసమస్యలు ఉత్పన్నం కాగలవని ఇండియా ప్రభుత్వానికి తాము విశదం చేసినట్లు వాషింగ్‌టన్‌లో అమెరికన్ ప్రభుత్వాధికారులు ప్రకటించారు.

సోవియట్ యూనియన్‌నుండి ఆయుధసహాయం పొందడానికి మాస్కోలో భారత ప్రతినిధులు కొనసాగిస్తున్న సంప్రదింపులు గురించి విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా అమెరికన్ అధికారులు ఈ విషయాన్ని వెల్లడి చేశారు.

రష్యానుండి విమాన విధ్వంసక రాకెట్లు, రాడార్ పరికరాలను భారతదేశం స్వీకరించవచ్చునని వెలువడిన వార్తలను తాము చూచామని అమెరికా భారత దేశాలమధ్య ఇటీవల కుదిరిన ఒడంబడిక ననుసరించి ఇండియాలో రాడార్లను, కమ్యూనికేషన్సు కేంద్రాలను అమెరికా నెలకొల్పగలదని అమెరికన్ అధికారులు వివరించారు.

అమెరికా, రష్యాలనుంచి స్వీకరించనున్న ఆయుధ సహాయాన్ని కలగాపులగం చేయబోమని భారతప్రభుత్వం హామీ యిచ్చినప్పటికీ తీవ్ర సమస్యలు ఉత్పన్నం కాగల అవకాశం వున్నందున ఈ సమస్యపై ఢిల్లీతో సంప్రదింపులు కొనసాగించగలమని అమెరికన్ అధికారులు ప్రకటించారు.

విమాన రక్షణకు భారత ప్రభుత్వం రూపొందించే రక్షణ వ్యవస్థ క్రింద అమెరికా రాజ్యాల నుంచి లభించే పరికరాలు వినియోగించుటలో అమెరికా, సోవియట్ సాంకేతిక నిపుణులు కలిసి పనిచేసే పరిస్థితి ఏర్పడినచో సైనిక దౌత్య రంగాలలో తీవ్ర సమస్యలు ఉత్పన్నం కాగలవని అమెరికా ఆందోళన వెలిబుచ్చుతున్నది.

పాకిస్తాన్‌నుండి దొంగచాటుగా ఆయుధాల చేరవేత

సరిహద్దులలో ఎక్కువగా జరుగుతున్నదట

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఫిరోజ్‌పూర్, ఆగస్టు 2:— పాకిస్తాన్‌నుండి సరిహద్దు వద్ద దొంగచాటుగా ఆయుధాలను చేరవేసే వ్యాపారం పెద్దఎత్తున సాగుతున్నట్లు తెలుస్తున్నది. ఇటీవల సరిహద్దు ప్రాంతాలలో పోలీసులు జరిపిన దాడులలో పాకిస్తాన్ ఆయుధాలు అనేకం పట్టుబడ్డాయి.

దొంగసారాయి పట్టుకోడానికి పోలీసులు దాడులుచేయగా పాకిస్తాన్ ఆయుధాలుదొరకడం విచిత్రంగా వుంది. పాకిస్తాన్‌నుండి ఆయుధాలు రాకుండా అరికట్టడానికి తీవ్ర చర్యలు తీసికోవలసిందని సరిహద్దు పోలీసు దళాలకు ఆదేశాలు అందినవని తెలుస్తున్నది.

తోప్‌ఖానా స్త్రీ అపహరణ కేసులో ముద్దాయిలకు 5 సంవత్సరాల కఠిన శిక్ష

హైదరాబాద్, ఆగస్టు 2:— తోప్‌ఖానా స్త్రీ అపహరణ కేసులో ముద్దాయిలు అందరికి సికింద్రాబాద్‌నగర 5వ అసిస్టెంట్ సెషన్సుజడ్జి శ్రీ సి. వి. అవధాని శిక్షలు విధించారు. మొదటి ముద్దాయి శ్రీ రామచంద్రసింగ్ కు 5 సంవత్సరాలు కఠినశిక్ష, రు. 500 జరిమానాను ఐ. పి. సి. 109 (అపహరణ) సెక్షను క్రింద విధిస్తూ, తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించనిచో మూడు నెలలు కఠినశిక్ష విధించారు.

మిగిలిన ముద్దాయి లయిన మాలిక్ అహ్మద్, మొయిన్ ఖ్వాసర్, ఆలీబిన్ అమర్‌లకు చెరి 5 సంవత్సరములు కఠినశిక్ష విధించారు. ఇదిగాక 342 వ సెక్షను క్రింద వారికి చెరి మూడు నెలలశిక్ష, రూ.50 లు జరిమానా విధించబడింది జరిమానా చెల్లించకపోతే ముద్దాయిలు ఒక నెల కఠిన శిక్షను అనుభవించవలసి వున్నది.

జడ్జిగారు 47 పేజీల తీర్పును నేటి మధ్యాహ్నం 2 గంటలకు కోర్టులో చదివారు. అందులో ఆయన పోలీసుల చాకచక్యాన్ని ప్రశంసించారు.

రోదసి పరిశోధనలకై 5200 మిలియన్ డాలర్లు

వాషింగ్టన్, ఆగస్టు 2:— రోదసి పరిశోధనకై ఈ సంవత్సరం 5,200మిలియన్‌డాలర్లు వినియోగించడానికై ప్రజాప్రతినిధులసభ ఆమోదించింది. ఈ మొత్తం ప్రభుత్వం అడిగిన [illegible]

వచ్చేవారంలో కృశ్చేవ్‌తో రస్క్ సమావేశం

వాషింగ్టన్, ఆగస్టు 1:— అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ వచ్చేవారం మాస్కోకు వెళ్లినప్పుడు సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌ను కలుసుకోగలరని నేడిక్కడ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధిపై సంతకం చేయడానికి శ్రీ రస్క్ వచ్చే సోమవారంనాడు రష్యా రాజధాని నగరానికి వెడుతున్నారు. ఆయన అక్కడ మూడు నాలుగు రోజులు వుంటారని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

మికోయాన్ అస్వస్థత

మాస్కో, ఆగస్టు 2:— సోవియట్ ఉప ప్రధాని మికోయాన్, అస్వస్థతవల్ల, ఆస్పత్రిలో చేరారని దౌత్య వర్గాలవారు ప్రకటించారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు. ఆయన జులై 20 వ తేదీన ఇక్కడ ప్రారంభమైన ఇండియా పారిశ్రామిక వస్తువుల ప్రదర్శనానికి విచ్చేశారు. కాని అప్పటికే ఆయన ఒంట్లో బాగులేదు.

ఆయన ఇన్‌ఫ్లుయంజాతో బాధపడుతున్నారని కొందరు, ఉదర వ్యాధితో బాధపడుతున్నారని [illegible]

పార్లమెంటులో విశ్వాసరాహిత్య తీర్మానాలు

ఈసారి సమావేశంలో ప్రతిపాదనకు నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 2 :— ఆగస్టు 13 నుండి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వంపై రెండు విశ్వాసరాహిత్య తీర్మానాలను ప్రవేశ పెట్టడానికి నోటీసులు యివ్వడం జరిగింది. అమెరికా ప్రభుత్వంలో ఉమ్మడి విమాన విన్యాసాలకు అంగీకరించినందుకు, వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం కుదుర్చుకొన్నందుకు ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ, కమ్యూనిస్టులు తీర్మానాన్ని ప్రవేశపెడతారు. మరొక తీర్మానాన్ని జనసంఘం ప్రతిపాదించడానికి నిర్ణయించింది.

సమితి తీర్మానానికి పోర్చుగల్ వ్యతిరేకత

ఉథాంట్‌ను కలుసుకొనడానికి పోర్చుగల్ విదేశాంగమంత్రి నిరాకరణ

మిత్రరాజ్యసమితి, ఆగస్టు 2:— ఆఫ్రికన్ వలసలకు స్వాతంత్ర్యం యివ్వాలని సూచిస్తూ భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానాన్ని అమలు జరిపే విషయమై సంప్రతింపులకు రావలసిందని సమితి కార్యదర్శి ఉథాంట్ పంపిన ఆహ్వానాన్ని పోర్చుగీసు విదేశాంగ మంత్రి డాక్టర్ అల్బర్ట్ ఫ్రాంక్ నోగ్వీరా తిరస్కరించారు. ఈ తీర్మానాన్ని ఇటీవలనే భద్రతాసంఘంఆమోదించిన విషయం తెలిసినదే.

పోర్చుగల్‌కుఆయుధాలను సరఫరా చేయరాదని సభ్య రాజ్యాలకు విజ్ఞప్తిచేస్తూ భద్రతాసంఘం తీర్మానించింది.

కృష్ణాజిల్లా కాంగ్రెస్‌కు అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్లు

జాబితా సమర్పించడానికి శ్రీ చిటికి అధికారం

విజయవాడ, ఆగస్టు 2:— అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమింపబడడానికి 17 మంది పేర్లుగల జాబితాను తయారుచేయుటకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళ చిటికి అధికారమిస్తూ నేడు ఇక్కడ భావన్నారాయణ హాలులో సమావేశమైన కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది.

శ్రీ మరుపిళ్ళచిట్టి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుకూడా ఈ సమావేశానికి హాజరైనారు.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ సూరత్‌సింగ్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెసు కార్యవర్గం తనకు 17 మంది పేర్లను సమర్పిస్తే ఆ జాబితాను డి. ఆర్. ఓ. తనతో సంప్రదించి ఖరారు చేస్తారని చెప్పారు.

కార్యదర్శి శ్రీ టి. లక్ష్మీనరసయ్య ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మరొక కార్యదర్శి అయిన శ్రీ చెన్నుపాటి రామకోటయ్య బలపరిచారు. సభ్యుడు శ్రీ పేట బాపయ్య ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు. తానుకూడా అవసరమైతే తన వ్యక్తిగత హోదాలో ఒక జాబితాను సమర్పించగలనని శ్రీ సూరత్‌సింగ్ పేర్కొన్నారు.

తీర్మానానికి శ్రీ బాపయ్య ఒక్కరే వ్యతిరేకత తెలియజేశారు. జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు హైదరాబాద్ వెళ్ళేలోగా ఈ జాబితాను జిల్లా కాంగ్రెసు సమర్పిస్తుంది.

పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకటరామయ్య కార్యవర్గ సభ్యులకు విందు చేశారు.

యుగోస్లావియా భూకంపంలో జననష్టం వివరాలు

మొత్తం రెండువేల మంది మరణించినట్లు ప్రకటన

స్కోపుల్జే, ఆగస్టు 2:— యుగోస్లావియాలో గతవారం స్కోపుల్జే నగరానికి సంభవించిన భూకంపంలో రెండువేలమంది ప్రజలు మరణించారని, మూడువేలమందికి గాయాలుతగిలాయనిస్కోపుల్జే మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు పోపోవ్ ప్రకటించారు. భూకంపం ఫలితంగా స్కోపుల్జే నగరం భవనాలలో 85 శాతం ధ్వంస మయినట్లే పని భావించాలని ఆయన అన్నారు.

స్కోపుల్జే నగరంనుండి లక్షమంది ప్రజలను పొరుగున వున్న నగరాలకు తరలించారు. మరొక లక్షమంది ప్రజలు నివసించడానికి తాత్కాలికంగా డేరాలను నెలకొల్పారు. కాని స్కోపుల్జేలో 11 ఫ్యాక్టరీలు పని ప్రారంభించినవని, 15 ఫ్యాక్టరీలు త్వరలో ప్రారంభం కాగలవని పోపోవ్ వెల్లడి చేశారు.

ఒంగోలుకు శాశ్వత నీటి పథకం

శీఘ్రగతిని అమలుపరచడానికి ప్రభుత్వం వద్దకు రాయబారం

ఒంగోలు, ఆగస్టు 1:— ఒంగోలు మునిసిపల్ కౌన్సిల్‌సమావేశం శ్రీ వరదా నారాయణరావు (చైర్మన్) అధ్యక్షతన గత 27వ తేదీని జరిగింది.

శాశ్వత నీటి పథకానికి డబ్బు చెల్లించడంలో గల యిబ్బందుల దృష్ట్యా, ఒంగోలులో రోజురోజుకు ప్రజలు నీటికొరకు యిబ్బంది పడుతున్నందునను, ఈ విషయాలు నీటి కిసంబంధించిన మంత్రి, అధికారులకు నచ్చచెప్పి, ఒంగోలు శాశ్వత నీటి పథకాన్ని త్వరితగతిని అమలు జరుపవలసిందిగా కోరడానికి, మునిసిపల్ చైర్మన్ శ్రీ వరదా నారాయణరావు, శ్రీ ఆదిపూడి వెంకట సుబ్బారావు (కౌన్సిలర్) లను హైదరాబాద్‌కు రాయబారం పంపుటకు తీర్మానించడమైనది.

తక్కువ జీతాలు గల ఉద్యోగుల గృహాల నిర్మాణానికి 96,000 రూపాయలు మంజూరు చేయడమైనది.

ఈ మునిసిపాలిటీలో 6—9 మధ్య వయసుగల పిల్లలకు నిర్బంధ విద్యావిధానం 1963—64 నుండి అమలు పరచడానికి నిర్ణయించడమైనది. ఈ సంవత్సరమే 3 వ తరగతి నుండి ఇంగ్లీషు బోధించుటకు, ప్రతిమునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో, ఒక సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుని నియమించుటకు తీర్మానింపబడింది.

ఇప్పుడు నిర్మింపబడిన నీటి కొళాయిలు ప్రజల అవసరములకు చాలవని, ప్రతి 200 మంది ప్రజలకు ఒక కొళాయి యేర్పాటు చేయుటకు గూడ నిర్ణయింపబడింది. (మ. వి.)

అడవి బాపిరాజుపేర స్కూల్ ఆఫ్ ఆర్ట్స్

బందరులో ప్రారంభించడానికి చురుకుగా సన్నాహం

బందరు, ఆగస్టు 1:— కళాతపస్వి శ్రీ అడవి బాపిరాజు స్మారకచిహ్నంగా చిత్రలేఖనా పాఠశాల నెలకొల్పుటకు చురుకుగా పనులు జరుగుతున్నవి.

ఆగస్టు 11 వ తేదీ ఉదయం 9—30 లకు పాఠశాలకు ప్రారంభోత్సవం సినిమా డైరెక్టర్ ఆదుర్తి సుబ్బారావుచే జరిపించడానికి నిర్ణయింపబడింది.

శ్రీ బాపిరాజు చిత్రపటాన్ని ప్రముఖ సినీతార సావిత్రి గణేశన్ ఆవిష్కరిస్తారు. పాఠశాల సహాయార్థం, విజయవాడ శ్రీ నవ్య కళా మండలి వారిచే 'జనేమిటి' (రచన శ్రీ [illegible]) ప్రదర్శింపబడుతుంది.

భూటాన్ అభివృద్ధి పథకాలు

దేశాయితో భూటాన్‌ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2:— భూటాన్ ప్రధాని జిగ్మీడోర్జీ నిన్న యిచ్చట విదేశాంగ కార్యదర్శి శ్రీ దేశాయ్‌ని కలుసుకొన్నారు.

భూటాన్ అభివృద్ధి ప్రణాళికలను గురించి తాను ఆయనతో చర్చించానని, భూటాన్ ప్రధాని తెలియచేశారు.

భూటాన్ అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు తాను ఇండియా సాంకేతిక నిపుణుల సహాయాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలియచేశారు.

వరికొండ గ్రామంలో బొమ్మల తయారీ కేంద్రం

నెల్లూరు, ఆగస్టు 1:— రంపపుపొట్టుతో బొమ్మలు తయారుచేసే కేంద్రాన్ని అఖిల భారత చేతిపనులబోర్డు యిక్కడకు ఆరు మైళ్ళలోవున్న వరిగొండగ్రామంలో ప్రారంభించింది. దీనికి సుమారు రు 4760లు ఖర్చుకాగలదని అంచనా. ఈ కేంద్రానికి 28వ తేదీని చేతివృత్తుల అభివృద్ధి కేంద్రంబెంగుళూరు అధికారి శ్రీ పి. హరిహరన్ ప్రారంభోత్సవంచేశారు.

వరిగొండలో వుంటున్న చిత్రకారు లనేకులు కేంద్రంలో ఆరుమాసాలుశిక్షణ పొందగలరు. త్వరలో వరిగొండగ్రామంలో బొమ్మల తయారీ కొండపల్లి, ఏర్మల ప్రఖ్యాతివహించుటకు గలదని పలువురు ఆశిస్తున్నారు. (మ.వి)

ది సర్కార్స్ పాలిటెక్నిక్

మచిలీపట్టణం (స్థాపితం: 1956)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలలో, సివిల్ అండ్ మెకానికల్ ఇంజినీరింగ్ శాఖలలో, లోయర్ అండ్ హయ్యర్ గ్రేడ్ కోర్సులకు శిక్షితులైన శిక్షణ యివ్వబడుచున్నది. కనీసార్హత: ఎస్.ఎస్.ఎల్.సి. ప్యాస్. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి కేంద్ర, రాష్ట్ర గవర్నమెంట్ ఇంజనీరింగ్ శాఖలలోను, హైవేస్, జిల్లాపరిషత్, పబ్లిక్‌హెల్త్, రైల్వేస్, మైనర్ ఇరిగేషన్ తదితర డిపార్ట్‌మెంట్లలోను రూ. 100 లు పైగా జీతములుగల వుద్యోగములు గ్యారంటీగా దొరకగలవు. గొప్ప విద్యార్హతలుకలిగిన అనుభవశాలురైన ఇంజనీర్లచే నడిపించబడుతూ, రాష్ట్రమంతటిలో హెచ్చు ఫలితాలు, ఫస్ట్ క్లాసులు పొందుటకు ప్రఖ్యాతిగాంచిన సంస్థ. ప్రాస్పెక్టస్ రు. 1/—.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, M.E., A.M.I.E., ప్రిన్సిపాల్.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

R. O. C. No. CE/EST/TN/2/63

దిగువ తెల్పిన పనులకు డూప్లికేట్‌లో సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి వారికి 12—8—1963 సా. 4—00 గం. ల లోపున చేరునట్లు కోరబడుచున్నవి. ఇతర వివరములు దేవస్థానముల సివిల్ ఇంజనీర్, గోగర్భం డామ్ వర్క్సు, తిరుమల (పోష్టు), (వయా తిరుపతి, నుండి పొందవచ్చును.

వరుస నం.	పని పేరు	అంచనా మొత్తము	ప్రథమ ధరావతు సొమ్ము డిపాజిటు	పూర్తి చేయవలసిన కాలము	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు
1.	2.	3	4	5	6
1.	గోగర్భం డామ్‌యొక్క మునిగిపోదగిన ఏరియాకు అదుపు కట్టుట (Fencing).	12,000 rft.	1,200/—	3 నెలలు	3—00
1. ఎ)	గోగర్భం డామ్‌యొక్క మునిగిపోదగిన ఏరియాకు స్తంభాలు, ముళ్లతీగె ఖరీదు మినహా అదుపు కట్టుట	12,000 rdt.	300/—	2 నెలలు	3—00
1. బి)	మునిగిపోదగినఏరియాకు అదుపు కట్టుటకు గాల్వనైజ్డు ముళ్లతీగె సప్లయి చేయుట	320 cwt.	600/—	1 నెల	3—00
1. సి)	గోగర్భం డామ్‌యొక్క మునిగిపోదగిన ఏరియాకు అదుపు కట్టుటకు 3" × 3" × 3/8" ఎం. ఎస్. ఆంగిల్సు సప్లయి చేయుట	24 Tons.	500/—	1 నెల	3—00
2.	గోగర్భం డామ్‌కు చేతి పట్టాలు ఏర్పాటుచేయుట	3200 rft.	800/—	3 నెలలు	3—00
2. ఎ)	గోగర్భం డామ్‌కు స్పైక్‌ల, స్తంభాల ఖరీదు మినహా చేతి పట్టాలు ఏర్పాటు చేయుట	3,200 rft.	120/—	2 నెలలు	3—00
2. బి)	గోగర్భం డామ్‌కు చేతి పట్టాలు ఏర్పాటు చేయుటకు 3/4" డయామీటర్, బి. ఎస్. ఎస్. 'బిక్లాస్' జి. ఐ. పైపులు సప్లయి చేయుట	10,000 rft.	500/—	1 నెల	3—00
2. సి)	గోగర్భం డామ్‌కు చేతి పట్టాలు ఏర్పాటు చేయుటకు 3" × 3" × 3/8" ల ఎం. ఎస్. ఆంగిల్సు సప్లయి చేయుట	175 cwt.	250/—	1 నెల	3—00
3.	గోగర్భం రిజర్వాయరుకు డైవర్షన్ (డైయుమ) నిర్మించుట	1,550 rft.	1,200/—	3 నెలలు	3—00
4.	బస్సుస్టాండు మిట్ట 5 టెనెమెంట్లు టెనెమెంట్ల నిర్మాణము బ్లాకులు మూడు,		1,050/—	4 నెలలు	5—00
	ప్రత్యామ్నాయంగా 5 టెనెమెంట్ల బ్లాకు ఒకటి		550/—	4 నెలలు	5—00
5.	శంకుమిట్ట దక్షిణపు ఎక్‌స్టెన్షన్‌వద్ద వెలుపటి రింగ్ రోడ్డు వేయుట	2250 ft.	1,200/—	3 నెలలు	5—00
6.	శంకుమిట్ట ఎక్స్టెంషన్లలో 88 నుంచి 95 కాటేజిల ముందు కంకర రోడ్డు వేయుట	600 rft.	180/—	3 నెలలు	3—00
7.	కొత్త సత్రంనుండి కళ్యాణకట్ట సంఘసభ్యుల క్వార్టర్ల వరకు మట్టి రోడ్డు వేయుట	1,000 rft.	180/—	3 నెలలు	3—00
8.	కాటేజిల నిర్మాణము (టెండర్లు 5 కాటేజిలకు లేక అయిదు కాటేజిల గుణితములలో (in multiples) పంపవలెను)	100 నం.లు 5 నం. లు	1,500/—	6 నెలలు	4—00
9.	బేస్‌మెంట్ లెవెల్‌కు పైన కాటేజిల నిర్మాణము (టెండర్లు అయిదు కాటేజిలకు లేకఅయిదు కాటేజిల గుణితములలో పంపవలెను)	20 నం. లు	—	—	—
		5 నం. లు	1,000/—	4 నెలలు	4—00
10.	12 టెనెమెంట్ల బ్లాకు నిర్మాణము (టెండర్లు ఒక బ్లాకుకు గాని రెంటికి గాని పంపవలెను)	2 నం.	—	—	—
		1 నం.	800/—	6 నెలలు	4—00
11.	సి. ఐ. పైపులు, స్పెషల్ల సప్లయి	—	1,000/—	2 నెలలు	3—00

గమనిక:— ప్రథమ ధరావతు మొత్తముకు సమానమైన తదుపరి ధరావతు మొత్తము కంట్రాక్టు అమలు జరుపునప్పుడు చెల్లించవలసియుండును.

తేది. 25—7—1963 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

G-7203.

రేడియో

ఆదివారం- ఆగస్టు 4
శక 1885 శ్రావణ 13

హైదరాబాద్ - ఏ 405.4 మీ

ఉ: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 సంగీతశిక్షణ, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమము దశగ్రీవమర్దనం నాటిక, 7—45 ధనంజయ పూజారి: సితార్, 8—15 దేశభక్తి పాటలు, 8—30 సుబద్ధ సంగీతం, 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం దీక్షాకంకణం నాటిక, 1.50 తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సమం సంగీత్, 2—20 బాలవినోదం శ్రవణ్ నాటిక, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 గ్రాం. వా., 6—20 నగరవాణి నగరంలోని శ్రోతలకు, 7—00 తె. వా., 7—40 విరామ సంగీతం, 7—45 హైదరాబాద్ వివిధ, 8—00 చిత్రసీమ, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—45 సితార్: నిలయవిద్వాంసుడు, 9—45 హైదరాబాద్ వివిధ.

హైదరాబాద్ - బి 89.42 మీ

6—30 హైదరాబాద్ ఏ వలె, 8—30 టి. టి.సీత మీనాక్షి సుబ్రమణ్య వయొలిన్ ఎస్. వి. శర్మ: మృదంగం, 12—30 హైదరాబాద్ ఏ వలె, 2—10 శాస్త్రీయ సంగీతం మధురమణి అయ్యర్, 2—20 హైదరాబాద్ ఏ వలె, 6—00 హైదరాబాద్ ఏ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 7—45 చైనా—విన్నావేడు: పెకింగ్ డైరీ (మీవాహెూరా— ఆంగ్ల ప్రసంగమునకు తెలుగు), 7—55 విరామ సంగీతం, 8—00 హైదరాబాద్ ఏ వలె, 8—45 లలిత సంగీతం, 8—55 హైదరాబాద్ ఏ వలె, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఏ వలె, 9—45 సంగీతామృతం, దొశెటి వెంకటేశ్వర్లు.

విజయవాడ - 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 8—45 భక్తిరంజని: ప్రార్థనగీతాలు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీతశిక్షణ, 7—45 త్యాగరాజకృతిసమామ్నాయం: డి.పశుపతి, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 రంపవల్లి, 12—30 మహేంద్రవాడ భావన్నశాస్త్రి 1—50 తె.వా., 3—00 శ్రీశైలమహాత్మ్యం సంగీతనాటిక, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 గ్రాం. వా., 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 పుల్లెలపేరి సోమయాజులు :వయొలిన్ క్రొవ్విడి హనుమంతరావు మృదంగం 8—00 పుల్లెలపేరి సోమయాజులు: వయొలిన్, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—40 ఫిల్మ్ సంగీతం, 9—45 లలిత సంగీతం:పి. సూర్యారావు, 10—00 షేక్ మదీనా సాహెబ్.

మద్రాస్ - ఏ 416.7 మీ

ఉ: 6—45 మంగళగానం, 7—05 ఈమాదవుపాట, 7—30 చిత్రగానం, 8—15 టి. వాగమ్మ, టి. గురురాజప్ప: వయొలిన్ టి. కె. అయ్యాపురి దేవర్: మృదంగం ఎస్. ఎల్. సీతారామశాస్త్రి: ఘటం, 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం ఇనాయత్ ఖాన్: సితార్, 1—30 గానమంజరి, 2—25 జ్ఞానం సుబ్రహ్మణ్యం, 7—30 హెచ్. శంకర భాగవతార్, 8—00 అండాళ్ నరసింహన్, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—55 విరామ సంగీతం, 9—00 హెచ్. శంకర భాగవతార్.

మద్రాస్ - బి 211.3 మీ

ఉ: 6—45 మద్రాస్ ఏ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 సంధ్యావందనం శ్రీనివాసరావు, 8—15 మద్రాస్ ఏ వలె 10—45 ఆటవిడుపు—పిల్లల కార్యక్రమనిర్వహణ:సి. వాగేంద్రప్రసాద్ 1—00 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 3—00 పి.ఎస్. వేదాచలం, 6—35 శ్రోతలకోరిన పాటలు, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 8.30 క్లారినెట్: నిలయవిద్వాంసుడు.

[illegible]టలో వృద్ధుని మృతి

మంగళగిరి, ఆగస్టు 1 :— ఇప్పటకు 4 నెలల క్రితం వున్న తాడేపల్లిలో ఎరుకులవారికీ, వడ్డెరవారికీ కొట్లాట జరుగగా ఒకరు మరణించినట్టున్నూ, యిద్దరికి దెబ్బలు తగిలినట్టున్నూ తెలియవచ్చింది. దెబ్బలు తగిలిన వారిని ప్రభుత్వ హాస్పటలులో చేర్చారు.

తాడేపల్లి పోలీసువారు పంచాయితీ జరిపి, శవమును పరీక్షనిమిత్తం ప్రభుత్వ హాస్పిటలుకు పంపించారు.

గుంటూరు పోలీసు డిప్యూటీ సూపరింటెంటు, శ్రీ వెంకట్రామరెడ్డి, తాడేపల్లి [illegible] ఇన్స్పెక్టరు దర్యాప్తు చేస్తున్నారు.

సత్యవతీకాలేజీ విద్యార్థినులకు వ్యాన్ సదుపాయం

(మన విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 1:— అన్నవరం దేవస్థానం యిక్కడ జగన్నాధపురంలో నడుపుతున్న సత్యవతీదేవి మహిళా కళాశాలకు, పట్టణంనుంచి, విద్యార్థినులు రాకపోకల సదుపాయార్థం ప్రత్యేకం వ్యాన్ ఒకటి నడపాలని, కాలేజీ పాలకవర్గం నిశ్చయించిరి.

మధ్యాహ్నం భోజనసదుపాయంకూడా, అవసరమునుబట్టి కాలేజీ భోజనశాలలో ఏర్పాటుచేసే యత్నాలు కూడా జరుగుతున్నవి.

ఇట్టి ప్రత్యేక సదుపాయాల దృష్ట్యా స్థానిక పి. ఆర్. కాలేజీలో చదువుతున్న విద్యార్థినులు యీ మహిళా కళాశాలకు మారే అవకాశం వున్నదట.

కళాశాలలో చేరే విద్యార్థినులకు ఇంకా అదనపు సౌకర్యాలు కల్పించే నిమిత్తం కాలేజీ పాలకవర్గం త్వరలో సమావేశంకాబున్నది.

కాకినాడ మెడికల్ కాలేజీ అడ్మిషన్‌లు

రెండు ప్రమాణాలతో జరిగినవా ?

కాకినాడ, జూలై 31:— ఇక్కడి రంగరాయ మెడికల్ కాలేజీలో విద్యార్థుల అడ్మిషన్ రెండు విధాల ప్రమాణంపై నిర్ణయించినట్టు కనబడుతున్నది.

ఈ సంవత్సరం కాలేజీకి 206 దరఖాస్తులు వచ్చినవి. ప్రతి దరఖాస్తుదారుడు తన్ను సెలెక్టు చేసుకునే నిమిత్తం రు 8,000 లు విరాళమిచ్చాడు.

నిరుడు విరాళాలిచ్చి, అడ్మిషన్‌లు దొరకకపున్న 32 మంది విద్యార్థులకు ఈ యేడుకూడా కాలేజీలో ప్రవేశం దొరకలేదు. యోగ్యతలు బట్టి సెలెక్షన్ జరగడమే యిందుకు కారణమటకాని, నూటికి 55 మార్కులు వచ్చిన బాలికలకు ప్రవేశం దొరికింది. అయితే, పి. యు. సి. లో నూటికి 60 కి పైగా సైన్సు సబ్జక్టులలో మార్కులురాని బాలురను అడ్మిట్ చేసుకోలేదు. హయ్యర్ సెకండరీకోర్సు విద్యార్థులలో నూటికి 54కంటె ఎక్కువ మార్కులు రాని బాలురకుకూడా అడ్మిషన్ దొరకలేదు.

నిరుడు దరఖాస్తుపెట్టుకున్న సుమారు 40 మంది విద్యార్థులు ఈయేడు చేర్చుకోబడ్డారు. అయితేవారు యోగ్యతనుబట్టి తీసుకోబడలేదు. గతసంవత్సరం విరాళాలిచ్చిన విద్యార్థులలో కొందరు ఈయేడు వెయిటింగ్‌లిస్టులో వున్నారు. వీరిలోకొందరు సైన్సుసబ్జెక్టులలో నూటికి 55 కంటె హెచ్చుమార్కులు తెచ్చుకున్నవారే. నూటికి 34 కంటె కొంచెమే ఎక్కువగా మార్కులు వచ్చిన కొందరు విద్యార్థులకు సీట్లు యివ్వబడినవట.

కాలేజీ విద్యార్థులసంఖ్య 125 నుంచి 150 వరకు పెంచబడింది. వీరిలో 15 సీట్లు యూనియన్ ప్రభుత్వం సిఫారసుచేసినవారికి ప్రత్యేకించబడినవి. అయిదుసీట్లు కాలేజీ ప్రధానపోషకులగు శ్రీ హరిశ్చంద్రప్రసాద్ సిఫారసుచేసేవారికి నిర్ణీతమైనవి. ఒకటి కాకినాడలోని పైడా వారు సిఫారసుచేసేవారికి కేటాయించడమైనది.

ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి గతసంవత్సరం కాలేజీబాలుర హాస్టల్‌కు ప్రారంభోత్సవం చేస్తూ యోగ్యతతో నిమిత్తంలేకుండా యూనియన్ ప్రభుత్వం సిఫారసు చేసేవారికి 16 సీట్లు కేటాయించడం సబబుకాదన్నారు.

దారిదోపిడీలు

పెద్దాపురం—సామర్లకోటమధ్య

పెద్దాపురం, జూలై 31:— ఇటీవల పెద్దాపురం—సామర్లకోట దారిలో రాత్రిపూట దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నవి. దారిలో రాత్రిపూట ప్రయాణించేవారిపై దొంగలు దౌర్జన్యంచేసి వారివద్దవుండే వస్తువులు, సొమ్ము అపహరిస్తున్నారు. పెద్దాపురంనుండి రాత్రిపూట సామర్లకోట రైలుస్టేషనుకు వెళ్లాలంటే రిక్షాలమీద పోవలసివున్నది. కలకత్తా—మద్రాసు ప్రాంతాలకువెళ్లే ప్రయాణీకులు రాత్రి సామర్లకోటనుండి ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్‌లో వెళ్లవలసి వున్నది. దొంగతనాలు జరుగుతున్నవని తెలిసినతరువాత ప్రజలు రాత్రిపూట ప్రయాణం చేయుటకు భయపడుచున్నారు.

ఈ దొంగతనాలు ఈమధ్య విపరీతముగా పెరిగినవి. ఈనెల 22 వ తేదీ రాత్రి పెద్దాపురం నుండి సామర్లకోటవెళ్లే శ్రీ దొడ్డి శివరామకృష్ణ అనే ఆసామి వద్ద మొలనుకట్టిన రూ 1700—దౌర్జన్యముచేసి అపహరించినారు. ప్రభుత్వం రాత్రిపూట ప్రయాణంచేసే ప్రజలకు తగినరక్షణ ఇప్పించవలసిందని పెద్దాపురం యువజన కాంగ్రెసువారు కోరుతున్నారు. దొంగలను పట్టుటకు శ్రీ రాజాకన్నబాబు వాయకత్వమున ప్రతిరోజు రాత్రిపూట యువజనకాంగ్రెస్ సభ్యులు ఆప్రాంతములన్నియు తిరుగుతున్నారు.

కోరుకొండ సైనిక్ స్కూలుకు విద్యామంత్రి రాక

విజయనగరం, జూలై 31:— విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు శ్రీ రాజా రామేశ్వరరావు (యం. పి.) తో కలసి కోరుకొండ సైనిక్ స్కూలును యిటీవల సందర్శించారు. వారు కేడెట్లతో కలిసి భోజనం చేశారు.

కేడెట్లను ఉద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ యు.ఎస్. కస్బిలియేటర్ కమిషన్ సభ్యుడుగా తన అనుభవాలను తెలియజేశారు.

స్కూలు సాధిస్తున్న అభివృద్ధికి శ్రీ రాజా రామేశ్వరరావు సంతృప్తి ప్రకటించి, ప్రిన్సిపల్ కమాన్డర్ టి. డి. ఆల్మేడాను అభినందించారు.

[illegible]లో కుటుంబ నియంత్రణ శిబిరం

బందరు, జూలై 30:—డాక్టర్.హెచ్. ఎం. రావు యిటీవల మోటూరు గ్రామంలో సంతాన నిరోధక ఉద్యమంలో భాగంగావాసెక్టమీ శిబిరానికి ప్రారంభోత్సవంచేశారు. [illegible] కృష్ణమూర్తి (సమితి అధ్యక్షుడు) సభకు అధ్యక్షత వహించి, తాము సర్వ సహాయాలు చేస్తామన్నారు. ఈ శిబిరంలో శ్రీ టి. టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లా కుటుంబ నియంత్రణ సంఘ సభ్యుడు పర్యవేక్షణక్రింద ఆగస్టు 3 నుండి ఆపరేషన్‌లు ప్రారంభిస్తారు. 50 మందికి పైగా దరఖాస్తులు సిద్ధంగాఉన్నవి.

గీతోపన్యాసకునికి సత్కారం

నర్సాపురం, జూలై 30:— నర్సాపురం శ్రీ ఆదికేశవ ఎంబరుమనార్ దేవస్థానంలో వారం రోజులు గీతోపన్యాసాలు చేసిన పరమహంస శ్రీ మద్దుల కోటేశ్వర గుప్తకు గీతా ప్రేమసంఘమువారు ఘన సన్మానం చేశారు.

ఆర్య వైశ్య సంఘాధ్యక్షులు, పురపాలక సంఘంఅధ్యక్షులు శ్రీకురిసేటిరామకృష్ణ మూర్తి సభకు అధ్యక్షతవహించారు.

శ్రీ గాంధే మాణిక్యంగుప్త సభను ప్రారంభించారు.

శ్రీరామకృష్ణమూర్తి గీతాసంఘం తరపున రు 216, కాశ్మీరు శాలువతో శ్రీ గుప్తను సన్మానించారు.

శ్రీ గుప్త ఉచిత శిబిర జిల్లాలు చెప్పారు.

గోదావరిపై రైలు రోడ్డు వంతెనకు రాష్ట్రప్రభుత్వ కర్తవ్యం

నదికి ఇరువైపుల రోడ్లను జాతీయ రహదారులుగా మార్చడం అవసరం

నిడుదవోలు, జూలై 30:— రాజమండ్రి వద్ద గోదావరిపై నిర్మిస్తున్న రైలు వంతెనపైనే రైలు రోడ్డు బ్రిడ్జిగా ద్వంద్వప్రయోజన కారిగా అభివృద్ధి పరచే విషయంలో, నదికి ఇరు వైపులా రోడ్లరాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినందున, కేంద్ర రహదారులశాఖ, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో సహకరించేందుకుఅంగీకరించడంలేదని తెలియవచ్చింది.

జూన్‌నెల 14వ తేదీన అఖిలభారతస్వతంత్ర పార్టీ అధ్యక్షులు ఆచార్యరంగా—కేంద్రకమ్యూనికేషన్లమంత్రి శ్రీ జగ్జీవనరాంకు వ్రాసిన లేఖకు సమాధానంగా, పై విషయం తెలియజేయబడింది.

ఆచార్యరంగా ఈ విషయంపై పత్రికా విలేఖరులతో ఇలా అన్నారు. "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదుగా, గోదావరి నదికి ఇరువైపుల వున్న రోడ్లను, జాతీయ రహదార్లుగా మార్చకుండానే, ఈ బ్రిడ్జిని ద్వంద్వప్రయోజన కరమైన దానిగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సమ్మతి—సహకారములను పొందుటకు ప్రయత్నిస్తున్నామని—ప్రజలను మభ్య పరచడం నాకు చాల ఆశ్చర్యంగా ఉన్నది.

"గోదావరిపై రైల్వే బ్రిడ్జిని నిర్మించేందుకు రైల్వేశాఖ అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా ఉండగా, దినదినాభివృద్ధిగల లారీ సర్వీసు గలిగి, ఉభయ గోదావరులను కలిపే ప్రాణపదమైన ఈ జాతీయ రహదారికి బ్రిడ్జినిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వంనిర్లక్ష్యం వహించడం శోచనీయంగా ఉన్నది.

"గోదావరికి ఉపనదులైన గౌతమి, వశిష్ట వదులపై ప్రత్యేకంగా వంతెనలు నిర్మించి, జాతీయ రహదారిని ఆటుమళ్లించినా, ఈరైలుకం—రోడ్డుబ్రిడ్జి ఉభయ గోదావరులప్రజలకు అవసరాలలో పగమైనా ఆ వంతెనలు తీర్చలేవు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బ్రిడ్జిని బహుళప్రయోజనకరంగా చేయాలంటే—శ్రీ జగ్జీవరాం తెలియ జేసినట్లు, ముందుగా ఈ పథకాన్ని రాష్ట్ర ప్రణాళికలో చేర్చి, కొంత ధనం కేటాయించి, కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖ నుండి, రాష్ట్రప్రభుత్వ పథకాలకు సహాయం చేసే "మిస్‌లేనియస్‌డెవలపుమెంటు స్కీం" పద్దుక్రింద సహాయం పొందేందుకు తక్షణం చర్య తీసుకోవాలి. అయితే, రాష్ట్ర ప్రభుత్వ పథకం క్రింద దీన్ని చేర్చడానికి పూర్వం ప్లానింగు కమీషన్ ఆమోదం విధిగా పొందాలి."

ఆచార్య రంగా ఇంకా ఇలా అన్నారు. "ఈ పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ శాసన సభ, ముఖ్యంగా, కృష్ణా, ఉభయ గోదావరులు, విశాఖ జిల్లాశాసన సభ్యులు, రైతు—వర్తక, వాణిజ్యసంఘాలు రాష్ట్రప్రభుత్వంపైతమ పలుకుబడినివినియోగించి, ఈ రైలు వంతెనను, బహుళప్రయోజన కరమైన బ్రిడ్జిగా అభివృద్ధి పరచేందుకు గాను, పర్వ శక్తులు వినియోగించి, కృషిచేయడము అవసరం."— (మ. వి.)

జలాల్ పేటలో రోటరీ వైద్యశాల ప్రారంభోత్సవం

బందరు, జూలై 30:—బందరు రోటరీ క్లబ్ ఆధ్వర్యాన 1956 నుండి ఉచిత వైద్యశాల నిర్వహింపబడుతున్నది. ప్రథమంలో దానిని ఉల్లింగిపాలెంలో ఏర్పరచి, అప్పటి మత్స్య పారిశ్రామికులకు అయిదు సంవత్సరాలపాటు, దానినాధారంగా చేసుకొని సాంఘికసేవ చేశారు.

అటనుండి వైద్యశాలను, ఇనుగొదురుకు, దరిమిలా నిజాంపేటకూ మారుస్తువచ్చారు. ప్రస్తుతం మార్పిడి, జలాల్‌పేటలోని క్లబ్ కారదర్శి శ్రీ ఆర్. వి. నరసింహారావు ఇంటివద్దకు జరిగింది.

శ్రీ ఎన్. ఆర్. వై. శివరామప్రసాద్, ప్రథమంగా రు 500— విరాళ మివ్వగా అదేప్రాతిపదికగా సాగిన యీవైద్యశాలకు పెక్కువిధాల విరాళాలుచేకూర్చబడుతున్నవి.

మొన్న నూతన వసతి భవనంలో ఆసుపత్రికి ప్రారంభోత్సవం డాక్టర్ హెచ్. ఎం. రావు, జిల్లా వైద్యాధికారిచే జరుపబడ్డది. అనంతరం వారు రోగులకు పళ్ళు పంచిపెట్టారు. శ్రీ వి. ఆర్. చలపతిరావు, జిల్లాజడ్జిబడి పిల్లలకు 'కేర్' పాలు పంచారు. రోటరీ అధ్యక్షులు శ్రీ ఆర్. డి. ఎన్. నరసింహమూర్తి, ప్రముఖ అతిథులను ఎరుకపరిచారు. డాక్టర్ రావును, రొటేరియన్ డాక్టర్ టి. టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు ఎరుకపరిచారు. డాక్టర్‌రావు మాట్లాడుతూయీ వైద్యశాల యిఖలాగే, పూరిలో అన్నిప్రాంతాలకగా తిప్పు బడుతూ పెక్కు సంవత్సరాలు, పూరి వారికీ, పరిసర ప్రాంతాలవారికీ విశేష సేవ చేయాలనికోరారు.

శ్రీ చలపతిరావు, క్రమాభివృద్ధిగా రోటరీ బందరులో చేస్తున్న సేవలకు వారిని అభినందించారు. రొటేరియన్‌లు శ్రీ ఎస్.శ్రీధరం, శ్రీ వడ్డె రంగారావు శ్రీ టి. వెంకట్రావుప్రసంగానంతరం శ్రీ ఆర్. వి. నరసింహారావు, కార్యదర్శి వందనార్పించారు. (మ. వి.)

అనకాపల్లికాలేజీ అభివృద్ధికి వర్తకసంఘంకృషికి ప్రశంస

అనకాపల్లి, జూలై 31 :— ఇక్కడి ఏ. ఎం. ఏ. ఎల్. కాలేజీ పూర్వ విద్యార్థిసంఘ వార్షికోత్సవం గత ఆదివారం కాలేజీ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంలో ఉదయం ఆటలపోటీలు ఏర్పాటు చెయ్యబడినవి. సాయంకాలం పూర్వ విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ పి. అప్పల నరసింహం అధ్యక్షతను సభ జరిగింది.

నాటి ప్రధాన అతిథి ఆంధ్ర యూనివర్శిటీ కాలేజీల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. గోపాలరావు ఈ కాలేజీ అభివృద్ధికి అనకాపల్లి వర్తకసంఘం చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కాలేజీలో మరికొన్నికోర్సులు ఏర్పాటు చెయ్యదగునని ఆయన సూచించారు.

విశాఖపట్నం సంఘ సేవిక శ్రీమతి శకుంతలా నాయర్ పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బయ్యకూడా ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ బి. కామేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

భద్రాచలం ఏజెన్సీలో తంతి-తపాలా సౌకర్యాలు

ఇతోధికం చెయ్యడానికి ప్రయత్నం

భద్రాచలం, జూలై 29:— వరంగల్లు డివిజన్ పోస్టలు సూపరింటెండెంటు శ్రీ వాసుదేవాచారి భద్రాచలం సబ్ డివిజనులో నాల్గురోజులు పర్యటించారు.

ఏజెన్సీ ప్రాంతంలో తంతి తపాలా సౌకర్యాలు పెంపొందింపచేయుటకుగాను పరిశీలించారు. కూనవరం పోస్టాఫీసు బిల్డింగు ప్రమాద స్థితిలో ఉన్నందున వెంటనే మరియొక బిల్డింగులోనికి తరలించవలసిందిగా తాకీదు పంపారు.

భద్రాచలం పోస్టాఫీసు వరద ప్రాంతంలో ఉన్నందున ప్రతి సంవత్సరం వరదల కాలంలో ప్రజలకు నిరుపయోగంగాను, అందుబాటులోను లేకుండా ఉన్నందున (చుట్టూ గోదావరి ముంపు మధ్య కొండపై ఆఫీసు) భద్రాచలం పట్టణంలోనికితరలించడానికి తగుస్థలాలను పరిశీలించారు. వారివెంట భద్రాచలం పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీ శేషగిరిరావు పోస్టు మాస్టరు రామమూర్తిరాజు, జగన్నాధరాజు ప్రభృతులు వున్నారు.

రహదారిబంగళా ముందుగల స్థలము, నేతాజీ చౌకు వద్దగల స్థలాలు అనువుగా ఉన్నవని నిర్ణయము జరిగిన పిదప పని ప్రారంభం కాగలదని ఆయన ప్రకటించారు.

"ఆంధ్రప్రభ ప్రతినిధితో" ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంతం తంతి తపాలా సౌకర్యాలు ఎక్కువ చేయబడగలవని, ఏప్రిల్‌నుండి ఇచ్చట వెలకొల్పబడిన సబ్ డివిజను యిందుకు తార్కాణమన్నారు.

ప్రభుత్వ ప్రణాళికం దృష్ట్యా మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనులకు సైతము తపాలా సౌకర్యాలు యివ్వబడగలవన్నారు.

వరరామచంద్రపురం గౌరిదేవిపేట బ్రాంచి ఆఫీసులు త్వరలో సబ్ పోస్టాఫీసులుగా మార్చబడగలవన్నారు. (ఎ. వి.)

వనావటిలో వనమహోత్సవం

భద్రాచలం, జూలై 29 — ఎగువ గోదావరి అటవీశాఖవారి వనావటి కాలనీలో వనమహోత్సవం ఇయ్యప్రదంగా జరుపబడింది.

మామిడి మొక్కలు, సర్వుడు మొక్కలు, నాటబడినవి. ప్రథమంగా మామిడిమొక్కస్థానిక డిప్యూటీకలెక్టర్ శ్రీ వెంకటరెడ్డిచే నాటబడినది. అనంతరం తదితర అధికారులు, డాక్టరులు గోపాలకృష్ణమూర్తి, సూర్యనారాయణమూర్తి, కుమారి నాగమణి అమ్మాల్, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ రేవతీరావు, పత్రికా ప్రతినిధులు కృష్ణమూర్తి, సుందరరావు తదితరులు పండ్లమొక్కలు నాటారు.

జిల్లా అటవీశాఖ అధికారి శ్రీటి.పి.కేశవరావు పథికులకు స్వాగతం పలుకుతూ, నేటి అత్యవసర పరిస్థితులదృష్ట్యా కూడా అటవీ సంపదను పెంపొందించుట చాలా అవసర మన్నారు.

అటవీసంపద వ్యవసాయాభివృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి, భూమి సారము పెంపొందించుటకు, భూమిలో నీటి వనరులు పెంపొందించుట, ఎడారులను విస్తృతం కానివ్వకుండుట, ముఖ్యావసరమన్నారు.

అటవీ సంపదవల్ల వర్షపాతము ఎక్కువగా వుండగలదన్నారు.

అనంతరం వారు మాట్లాడుతూ వనమహోత్సవాలు జరుపుటలోకంటె, చెట్లనుపోషించి పెంచుటలో ఎక్కువ ఆనందం కలదన్నారు.

మన పూర్వీకులు ఎంతగానో అటవీ సంపదను ప్రేమించారు. మహాత్మాగాంధీ, బుద్ధుడు మొదలగు వారి సందేశాలు ఆయన వినిపించారు.

"షిప్" అనే మహాశయుడు చెప్పినట్లు నాయకులు చేసే దేశసేవకన్నా చిన్న ప్రదేశంలో రెండు గడ్డిపరకలు పెంచినవాడే గొప్పవా డన్నారు.

యావన్మంది తల్లికన్న మిన్నయైన వృక్షములను ప్రేమించమని కోరారు.

అల్పాహారవిందు అనంతరం శ్రీ శ్రీరాములు వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తికి వీడ్కోలు

రేపల్లె, జూలై 30:— శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి రెండు నెలలు అమెరికాలో పర్యటించుటకు అమెరికా ప్రభుత్వ ఆహ్వానం మీదనే వెడుతున్న సందర్భంలో మిత్రులు శ్రీ కృష్ణాటాకీసులో ఆయనకు ఘనంగా వీడ్కోలు యిచ్చారు.

న్యాయవాది సంఘం అధ్యక్షులు శ్రీ ప్రభల సీతారామశాస్త్రి సభకు అధ్యక్షత వహించినారు. అల్పాహారవిందు అనంతరం యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మండలి సుబ్రహ్మణ్యం (అధ్యక్షుడు). శ్రీయుతులు కె. శివరామరెడ్డి, నేతి వెంకటరమణ, శ్రీగోగినేని గోపాలకృష్ణమూర్తి, శింగం బసవపున్నయ్య, అద్యకేట్టుస్వామి, రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంఘకార్యదర్శి శ్రీ దాలిపర్తి శేషయ్య, హరిజన హాస్టల్ మేనేజరు శ్రీ అల్ల రామకోటయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. వి. రాఘవయ్య, శ్రీ యార్లగడ్డ వెంకట సుబ్బారావు, శ్రీ వెలగపూడి నాగయ్య చౌదరి మాట్లాడారు.

శ్రీ గోపాలకృష్ణమూర్తి కృతజ్ఞత తెలిపారు.

కొత్తగూడెండివిజన్ స్వర్ణకారుల సంఘం

కొత్తగూడెం, జూలై 31 :— కొత్తగూడెం డివిజన్ స్వర్ణకారులసంఘ సర్వసభ్యసమావేశం పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సాంబ వెంకటేశం అధ్యక్షతను యిటీవల జరిగింది. ఆంధ్రప్రదేశ్ శిల్పి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సూర్యప్రకాశరావుసమావేశాన్ని ప్రారంభించారు.

శ్రీ తమ్మిసెట్టి రాములు, డాక్టర్ పి. హనుమంతరావు, మరి కొందరు యిట్టి యూనియన్ల ఆవశ్యకతను గూర్చి వాటికి ప్రభుత్వం చెయ్యదగు సహాయం గురించి మాట్లాడారు.

కొత్త సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ రామోజు బ్రహ్మయ్య అధ్యక్షుడు, శ్రీ ఏడిద వీరభద్రాచారి ప్రధాన కార్యదర్శి, శ్రీ చిట్టిమల్ల శ్రీరామమూర్తి కార్యదర్శి, శ్రీ పోలోజు వెంకటయ్య కోశాధికారి, 11 మంది సభ్యులు. అల్పాహారవిందు తరువాత శ్రీ ఎం. వీరభద్రాచారి వందన సమర్పణ చేశారు.

ఎగుమతి, దిగుమతి లైసెన్సుల వేలంపాట

లాభకరమని రాష్ట్ర జనసంఘం అధ్యక్షుని సూచన

(మన విలేఖరి)

నెల్లూరు, ఆగస్టు 1:— అత్యధికమైన పన్నులభారం ప్రజలపై వేయడంకంటె 'ఎగుమతి, దిగుమతి లైసెన్సులను వేలంపాటకు' పెట్టి ఖజానాధనం పెంపొందింపుకొనడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత సమంజసమని ఆంధ్రరాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ జె. ఆదినారాయణ 28 వ తేదీని యిక్కడ జరిగిన బహిరంగసభలో అన్నారు.

పట్టణ జనసంఘం ఆధ్వర్యాన, పట్టణ సంఘం అధ్యక్షుడు శ్రీ డి. జయప్రసాదరావు అధ్యక్షతను యీసభ జరిగింది.

ఇన్‌కమ్‌టాక్సు ఎగవేతలను అరికట్టినట్లయిన, మద్యనిషేధచట్టం రద్దుపరచినట్లయిన, ప్రభుత్వ దుబారా తగ్గించినట్లయినా రక్షణ కార్యక్రమాలకు అవసరంగా రు 1320 కోట్లు రాబడదనికూ... ఆదినారాయణ పక్కాణించారు.

చైనా దండయాత్ర జరపడానికి సంసిద్ధంగా వున్న నేటిపరిస్థితిలో, నిర్నిబంధంగా కమ్యూనిస్టులను విడుదలచేయుడం ప్రభుత్వరాజనీతికి లక్షణంకాదని కూడ ఆయన విమర్శించారు. కమ్యూనిస్టులు సదా మనదేశ వ్యతిరేక కార్యకలాపాలలోనే నిమగ్నులై వుంటున్నారు. నేడువా రెంత దేశభక్తిని, ప్రజాస్వామ్య సిద్ధాంతాలను వల్లించినా నమ్మదగిన దేశభక్తులుగా మారలేదని కూడ ఆయన అన్నారు.

రాజ్యాంగ చట్టంలోని 31 ఆర్టికల్ సవరణ ప్రతిపాదనపై ప్రసంగిస్తూ వ్యవసాయదారునికి అతని భూమిపైవున్న హక్కును పూర్తిగా యీ సవరణ నాశనం చేయుకలదనీ, కాన ప్రజలంతా యీ ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటించాలని ఆయన నొక్కివక్కాణించారు.

నిర్బంధ పొదుపుపథకం, బంగారం కంట్రోలు బస్సురేట్ల హెచ్చింపు ప్రతిపాదనలను కూడ శ్రీ ఆదినారాయణ తీవ్రంగా విమర్శించారు.

ముళాతత్వాలలో చిక్కుకొని వీధిని బడుతున్న కాంగ్రెస్ నాయకులను రాష్ట్ర జనసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ డి. లక్ష్మీనారాయణ విమర్శించారు.

ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ గోపాలరావు థాకూర్ కూడా సభలో ప్రసంగించారు.

పట్టణ, జిల్లాసంఘ సమావేశాలుకూడా జరిగాయి.

నూజివీడులో ఆర్. టి. సి. డిపో భవనప్రారంభోత్సవం

నూజివీడు, జూలై 31:— ఆర్. టి. సి. డిపో ఆఫీసుభవనానికి కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం నిన్న ప్రారంభోత్సవంచేశారు. సభకు కృష్ణా డివిజనల్ కంట్రోలరు శ్రీ యస్. సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు.

కలెక్టరు మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్. టి. సి. ప్రజల విమర్శలకుగురి అవుతున్నది. ఇది పెద్దసంస్థ. ఆర్. టి. సి. ఉద్యోగులు సమర్థంగా కష్టపడి పనిచేసి విమర్శలు రాకుండా జాగ్రత్త వహించవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు ప్రజల సహకారముకూడా అవసరమన్నారు.

అనంతరం విరిగొరవార్థం తేనేటివిందు చేశారు. విందులో ఆర్. టి. సి. సిబ్బంది, ప్రభుత్వఉద్యోగులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

ఈ డిపో నిర్మాణానికి మూడులక్షలరూపాయలు ఖర్చు అయింది. ఈ డిపోలోవున్న బస్సులు రోజుకు మూడువేల రెండువందలమైళ్ళు ప్రయాణంచేస్తవి. వచ్చే అక్టోబరునాటికి ప్రయాణీకుల షెడ్డుకుకూడా ప్రారంభోత్సవం జరుగగలదనుకొంటున్నారు. డిపో సూపరువైజరు శ్రీ షేక్ జహీరుద్దీన్ వందన సమర్పణచేశారు.

'బస్సుచార్జీల పెంపు మోయలేని భారం'

భీమవరం, జూలై 31:— భీమవరం వాణిజ్య మండలి కార్యవర్గం యిటీవల సమావేశమై బస్సు చార్జీలను పెంచరాదని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. ప్రజాసామాన్యం ఆర్థికదుస్థితికి గురి అయిన ఈ రోజులలో ఒకవేపు ఆహారపదార్థాల ధరలు హద్దుపద్దు లేకుండా పెరిగిపోతుండగా, జాతీయంచేయకముందుకంటె హెచ్చుగా వున్న నేటి బస్సుచార్జీలను యిక ఎంతమాత్రం పెంచినా తలకుమించిన బరువుకాగలదని తీర్మానంలో వివరించబడింది.

రాజమండ్రిలో హిందీపండిత ప్రశిక్షణ మహావిద్యాలయం

రాజమండ్రి, జూలై 30:— రాజమండ్రి హిందీప్రేమీమండలి యాజమాన్యాన హిందీ పండితశిక్షణ మహావిద్యాలయం గౌతమీగ్రంథాలయ ఆవరణలో ఆగస్టు 7వ తేదీనుండి నడపడానికి నిశ్చయింపబడింది. రాష్ట్రభాషా విశారదలోను, మూడవ ఫారము లేక ఎనిమిదవ తరగతిలోను ఉత్తీర్ణులయినవారు అందుచేరుటకు అర్హులు, శిక్షణ కాలము తొమ్మిది మాసములు. హాస్టలు సదుపాయములు లేవు. సీట్లు నిండిన వెనుక విద్యార్థులు చేర్చుకొనబడరు. పైని పేర్కొన్న అర్హతలుగలవారు వెంటనే చేరవచ్చును అని ప్రిన్సిపల్ శ్రీ కె. సత్యనారాయణ వ్రాస్తున్నారు.

45 పుట్ల ధాన్యం స్వాధీనం

నెల్లూరు, జూలై 31 :— నెల్లూరు కమర్షియల్ టాక్సెస్ ఆఫీసరు ఇక్కడికి సమీపంలో సంగంకుచెందిన శ్రీ కొరిమెర్ల రాయలునాయుడు యింటిపై దాడిచేసి రైతులకు చెందిన 45 పుట్ల ధాన్యం స్వాధీనం చేసుకున్నారు. తరువాత ఆయన 3,000 రూపాయిల సెక్యూరిటీపై ధాన్యం విడుదల చేశారు.

ఈ అధికారి శ్రీ ఎ. అరుణాచలంసెట్టి దగ్గర వున్న 100 డబ్బాల నెయ్యి, శ్రీమతి కె. వెంకట లక్ష్మి దగ్గరనుంచి 18 టన్నుల రాగి, శ్రీ వెంకట రమణయ్య దగ్గరనుంచి 10 టన్నుల జొన్న స్వాధీనం చేసుకున్నారు.

180 సీట్లకు 2,000 దరఖాస్తులు

కాకినాడ పోలిటెక్నిక్

కాకినాడ, ఆగస్టు 1:— ఇక్కడిపోలిటెక్నిక్‌లో సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ డిప్లొమా తరగతులలో మొత్తం 180 సీట్లు, రావడానికి మొత్తానికి వున్నాయి. అయితే వచ్చిన దరఖాస్తులు షుమారు రెండు వేలు.

ఇక యిక్కడ ద్విసంవత్సర తరగతులకున్న సీట్లు మొత్తం 550. ఈ మొత్తం సెంట్రల్ జోన్‌కు అంటే ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు కేటాయించ బడ్డాయి. వీటికికూడా రెండువేలు దరఖాస్తులు వచ్చాయి.

సాంకేతిక విద్యపట్ల ఆంధ్ర విద్యార్థి లోకానికి నేడు పెల్లుబుకుతున్న ఉత్సాహాతిరేకాలకిది పుష్కలమైన తార్కాణమని పలువురు ఇక్కడ పదేపదే భావించుకొని పరితృప్తు లవుతున్నారు.

నిర్బంధం పొదుపుపథకం చక్కెర కార్మికుల నిరసన

కాకినాడ, ఆగస్టు 1 :— పిఠాపురంలో 27వ తేదీని కిర్లంపూడి చక్కెరమిల్లు కార్మికులు సమావేశమై నిర్బంధ పొదుపుపథకంపట్ల తమ నిరసన సూచకంగా తమ జీతాలు ఒకరోజు ఆలస్యంగా తీసుకోవాలని తీర్మానించారు.

ప్రస్తుతం విపరీతంగా పెరిగిపోతున్న అత్యవసర వస్తువుల ధరలు మధ్యరకం బ్రతుకులకు కూలి, నారి జీవులకు గొడ్డలి పెట్టుగా తయారవుతున్నాయనీ, కాగా, యీ నిర్బంధ పొదుపు పద్ధతి అట్టివారు భరించుకో కలది కాదనికూడా తీర్మానించారు. ఈ పద్ధతికి బదులు ప్రావిడెంటు ఫండుకు చెల్లింపులు $6\frac{1}{4}$ శాతం నుంచి 9 శాతం వరకు పెంచాలని కూడా కోరుతూ తీర్మానించారు.

మంగళగిరిలో ఆక్రమణల తనిఖీ

మంగళగిరి,ఆగస్టు 1 :—ఫారెస్టు చీఫ్ కన్సర్వేటరు శ్రీ పి. ఎస్. రావు, అసిస్టెంటు కన్సర్వేటరు శ్రీ జె. ఆర్. రెడ్డి జిల్లా ఫారెస్టు ఆఫీసరు శ్రీ యన్. రాఘవన్, రేంజి ఆఫీసరు శ్రీ వి. ఎస్. లక్ష్మణస్వామి, (సత్తెనపల్లి) నిన్న యిక్కడకు వచ్చారు. శిఖర్వాడు ఫారెస్టుకోని ప్లాంటేషన్‌కు ఫారెస్టులో ఆక్రమణలను తనిఖీచేసి, వెంటనే ఆక్రమణలను తొలగింపమని జిల్లా అధికారికి ఆదేశమిచ్చినట్లు తెలిసింది. ఆయన ఇచ్చటనుంచి జిల్లాలో పర్యటించుటకు గుంటూరు వెళ్ళారు.

విజయనగరంలో చక్కెరకార్డుల పంపకానికి రోటరీక్లబ్ సహాయం

విజయనగరం,జూలై 31:—విజయనగరంలో చక్కెర పంపకానికి పౌరులకు గుర్తింపుకార్డులు పంచిపెట్టాలని రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఏర్పాటుచేసిన సమావేశంలో నిర్ణయింపబడింది. సమావేశానికి తహసీల్దార్ శ్రీ కె. వీరభద్రస్వామి, కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ పి. మాధవవర్మ హాజరైనారు.

పట్టణ రోటరీక్లబ్ 1,800 కార్డులు ఉచితంగా అచ్చువేయించి పంచిపెట్టడానికి ఏర్పాటు చేసింది.

నెల్లూరుక్లబ్ కొత్త కార్యవర్గం

నెల్లూరు, ఆగస్టు 1:— నెల్లూరుక్లబ్ సర్వసభ్య సమావేశం 1963—64 కు కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది. నెల్లూరు సెటిల్‌మెంటు ఆఫీసరు శ్రీ యం. వెంకటేశ్వరరావు (అధ్యక్షుడు), శ్రీ ఎస్. శంకర్ (కార్యదర్శి), శ్రీయుతులు ఆర్. ఎల్. రెడ్డి, డి. ఎస్. రెడ్డి, డాక్టరు పి. సి. రెడ్డి, నెల్లూరు పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు ఆర్. ప్రభాకర్, సూపరింటెండెంటింగు ఇంజనీరు, పి. డబ్ల్యు.డి. కె. రాజారావు (సభ్యులు). (మ. వి)

తూర్పు గోదావరికి పుష్కలంగా చక్కెర

(మన విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 1:— ప్రతి చక్కెర చిల్లరవర్తకుడు రు. 100 లు సెక్యూరిటీ కట్టవలెనవే నిబంధన వుంటున్నా, దానిని గట్టిగా పాటించ కుండానే అందరు చిల్లరవర్తకులకు చక్కెర కోటాలు విరివిగా సరఫరా అవుతున్నవని ఆంధ్రప్రభ విలేఖరితో జిల్లాకలెక్టరు డాక్టరు రాం. కె. వేపా అన్నారు.

రాజమండ్రిలో చక్కెర విరివిగా నిలువలో వున్నదనీ జిల్లాకవసరమైన వరి కొంతచక్కెర ఒకటి రెండురోజులలో దిగుమతి కాగలదని, కనుక చక్కెర నిమిత్తం ప్రజలు ఆందోళన పడవలసిన అవసరం ఏమాత్రంలేదని కూడ కలెక్టరు పలికారు.

కాకినాడ, రాజమండ్రి పట్టణాలలో కార్డుల పద్ధతి అమలులో వుండకలదని, యీ పద్ధతిని సఫలం చేయగలిగినంత చక్కెర నిల్వలు వున్నవని కూడ ఆయన అన్నారు.

కాకినాడ, రాజమండ్రిలలో యీకార్డులపద్ధతి

మీద లారీపోగా బాలుని మరణం

మంగళగిరి ప్రాంతంలో

మంగళగిరి, ఆగస్టు 1 :— ఇక్కడికి 2 మైళ్ళ దూరములో ఆంకుతోట్ల గ్రామ క్షేత్రందండమోయిన జంజనం సాంబశివరావు కుమారుడు (14)బాలునిమీదుగా లారీపోయిన సంఘటనలో బాలుడు వెంటనే మరణించాడు.

తాడేపల్లి పోలీసువారు పంచాయితీ చేసి శవమును పరీక్ష నిమిత్తం హాస్పిటలుకు పంపారు.

డ్రయివరు లారీతో పరారీ అయినట్లు తెలియుచున్నది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అమలుజరిగిన వెంటనే కొన్ని తదుపరియాకు అడ్డంకులు ఎదురయినాయికాని,వెంటనే కలెక్టరు స్వయంగా కలుగచేసుకొని, ఆయాంతరాలను నివరించి, పరిదిద్ది, పద్ధతి నిరాటంకంగా సాగేటట్టు చూశారు.

A. M. I. E. (INDIA)

B.E. డిగ్రీకు సీటు దొరకనందున నిరాశ చెందకుడు. అద్వితీయమైన ఖ్యాతి పొందిన మా కాలేజీలో చేరి B.E. డిగ్రీకి సమానముగా పరిగణింపబడు A.M.I.E. సెక్షన్లు A.B. లు చదివి, Chartered Engineers గా రూపొందండి. అప్రెంటిస్‌షిప్, ప్రాక్టికల్, సర్వే ట్రెయినింగులతో సహా పూర్తి వసతి ఇవ్వబడును. B.A., B.Sc. licentiates లకు పూర్తి కోర్సు రెండు సంవత్సరములు మాత్రమే.B.Sc. I Year, P.U.C., S.S.L.C. లకు తగిన కోర్సులు కలవు. పరీక్షా ఫలితములు శాతము అత్యధికము. అనుభవశాలులైన అధ్యాపక బృందము కలదు. సీట్లకు త్వరపడుడు.

ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములకు ఒక రూపాయి పంపవలెను.

N. T. GNANAPRAKASAM,
M.E., A.M.I.E., Principal.
The Civil Engineering College,
Estd. 1955, Masulipatam (Registered).

జలుబు మరియు జ్వరవిష్ణములనుంచి సత్వర, మరియు పూర్తి నివారణకు

'ఆస్ప్రో'

జలుబుకు తొలిచిహ్నం కనబడగానే 'ఆస్ప్రో' సేవించండి. తలనొప్పి, పంటినొప్పి, నెమ్ము పోటు, ఒళ్లునొప్పులు, గొంతునొప్పి, నరములనొప్పి, తదితర నొప్పులు, బాధలను కూడా 'ఆస్ప్రో' హరి రేకుంత, తప్పకుండా నివారిస్తుంది.

'ఆస్ప్రో'లో వున్న శక్తివంతమైన ఔషధము కంటె, నిరపాయముగా బాధను నివారించునది మరొకటి లేదని వైద్యశాస్త్రము రుజువు చేసినది. 'ఆస్ప్రో' ఒక పరిశుద్ధ ఔషధం కావడం మూలంగా, ప్రపంచమంతటా లక్షలాది మంది బాధితులకు సత్వర బాధ నివారణకు నిశ్చయం వైద్యులు ఉపయోగిస్తున్నారు. 'ఆస్ప్రో'లో హానికరమైన ఔషధాలు లేవు. దీనిని సురక్షితంగా ఎంత కాలమైనా సేవించ వచ్చును. 'ఆస్ప్రో' ఒకటే మందికి కుటుంబ ఔషధం, ప్రపంచంలో అంతటిమున్నంగా అమ్ముడుపోతున్న బాధనివారిణి ఔషధం మరొకటి లేదు. ఎల్లప్పుడూ 'ఆస్ప్రో'ను దగ్గర వుంచుకొనండి.

'ఆస్ప్రో' అన్నిటికన్న సురక్షితమైనది, గుణకారి

నికొలాస్‌వారి తయారు — నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ ఇదే

A.G.158.TEL.



ఆయన తమాషాగా రైలు ఇంజనులా రింగు రింగులుగా పొగ వదలగలడు. ఆయన ప్రతిభకు పక్కనున్న పిల్లవాడు ముగ్ధుడైపోయాడు. కానీ, క్రిక్కిరిసివున్న ఆ రైలు పెట్టెలోని మిగతా ప్రయాణీకులకు ఆ పొగ ఎంత చిరాకు కలిగిస్తుందో ఆలోచించండి.

పైగా, కాలుతున్న సిగరెట్‌ను అజాగ్రత్తగా విసరేస్తే రైలు పెట్టెకూ, అందున్న ప్రయాణీకులకూ కూడా ముప్పువాటిల్లే ప్రమాదం వుంది.

మీ ప్రయాణం సుఖంగా సాగేటట్లుచేసి మన జవాన్లకు సరఫరాలను అందజేయడంలో రైల్వే వారికి మీ సహకారం అవసరం

INDIAN RAILWAYS
దక్షిణ రైల్వే

గుంటూరు ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్

శాసనమండలిలో ఆరోగ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 1:— గుంటూరు ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటరును సీటీకరత, విద్యుచ్ఛక్తి సరఫరాలేమికారణంగా ఎన్నడూ మూసివేయడం జరుగలేదని వేడిక్కడ శాసన మండలిలో ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ చెప్పారు.

శ్రీ టి.ఎస్.రామారావుకుసమాధానం చెబుతూ ఆస్పత్రిలో స్త్రీలకు ఉద్దేశించిన ప్రత్యేకవార్డులో ఒక పురుషరోగిని చేర్చుకున్నారన్న విషయాన్ని మంత్రి నిరాకరించారు.

అవసరమైతే ఆ రోగిపేరు, ఆయన ఆసుపత్రిలో చేరిన తేదీ సభవారికి తాను తెలుపగలనని ఆయన ఒకానొక మంత్రిగారి బంధువనీ సభ్యుడు తెలియజేశారు.

తన సమాచారాన్నిదర్యాప్తునిమిత్తం ప్రభుత్వానికి పంపాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆ ఆరోపణసరైనదని రుజువైతేతప్ప ఆ ఆరోపణను ఆమోదించేది కాదన్నారు.

'ఎక్స్'రే శాఖలో పనిచేసే డాక్టర్లకు మాత్రమే 'రిస్క్'అలవెన్సు ఇస్తారని శ్రీ ఎన్. రామచంద్రయ్యకు ఆరోగ్యమంత్రి చెప్పారు.

విశాఖపట్టణంలోని "జి. జగన్నాయకులు" సత్రంలో యాత్రికులనుంచి గదులకు రు 2, రు 1—50 వసూలు చేస్తున్నమాట నిజమేనని శ్రీ కూర్మాచార్యులుకు, మంత్రి శ్రీమతి సదాలక్ష్మి చెప్పారు.

వసతి ఏర్పాట్ల విషయంలో యాత్రికులనుంచి సొమ్ము వసూలు చేయడం వాటి వినియోగాన్ని క్రమబద్ధం చేయడానికి అవసరమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అలా వసూలైన మొత్తం సత్రం పునరుద్ధరణకే వినియోగించబడగలదన్నారు.

సింహాచలం కొండ దేవాలయానికి దేవస్థానం బస్సు సర్వీసును ప్రభుత్వం ప్రారంభించదలచిందని శ్రీ కూర్మాచార్యులుకు దేవాదాయశాఖ మంత్రి చెప్పారు.

హెవీగార్డ్సులో జనసంఘ సభ్యులను చేర్చుకోలేదనటం సరికాదని, అట్టి ఆంక్షలేవీ లేవని శ్రీరామకృష్ణయ్యకు ముఖ్యమంత్రి చెప్పారు.

జిల్లా సిబ్బంది మండలుల ఏర్పాటు విషయములో సంయుక్త సిబ్బంది మండలిఉపసంఘ నివేదికకై ఎదురు చూస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

పదవీవిరమణవయస్సు పెంచే విషయంలో శాస్త్ర అభిప్రాయాన్ని కేంద్రం కోరలేదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. రక్షణ నిధివసూళ్ల విషయంలో ఫిర్యాదులేవీ రావడం లేదన్నారు.

ప్రభుత్వోద్యోగులకు చెల్లించే కరువు భత్యం పెంచే విషయంలో ఎట్టి ప్రతిపాదనలు లేవని శ్రీ రామకృష్ణయ్యకు ఆర్థికమంత్రి చెప్పారు.

తెలుగులో సాంకేతిక పదజాలాన్ని తయారు చేయడానికి చర్యలు తీసుకోడానికి ఒక కమిటీని వేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ రఘువాచారికి విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజా చెప్పారు.

ఈరాష్ట్రంలో నాల్గవ ప్రణాళికలో నాలుగవ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నివేదించిందని చెప్పారు.

ప్రతిజిల్లా కేంద్రంలో ఇంగ్లీషు బోధనా హైస్కూలును ప్రారంభించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ రాఘవాచారికి మంత్రి శ్రీ పి. వి. జి. రాజా చెప్పారు.

మెడికల్ కాలేజీలలోని నాన్—క్లినికల్ అధ్యాపకులు ప్రయివేట్ ప్రాక్టీసు చేసుకోడానికి అనుమతించబడరని శ్రీ రఘువాచారికి, ఆరోగ్య మంత్రి శ్రీ శివరామప్రసాద్ చెప్పారు.

బస్సుచార్జీల పెంపు

ప్రజలకు మితిమీరిన భారమని సూచన

విజయవాడ, జులై 31:— కృష్ణాజిల్లా బస్సుప్రయాణీకులసంఘం అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటసుబ్బయ్య ఇలా వ్రాస్తున్నారు:

"బస్సుసర్వీసు జాతీయకరణ కార్యక్రమం 1958 లో ప్రారంభమైనా యీనాటి వరకు అది ఒక రూపానికి రాలేదు. జాతీయం చేసిన చోట్ల బస్సుసర్వీసులు చిలా అధ్వాన్నముగా వుంటూ ప్రజలలో నానాటికి అసంతృప్తి హెచ్చయి పోతోంది. ప్రయివేటు బస్సువారల కన్నా హెచ్చుచార్జీలు చెల్లింపవలసిరావటమేగాక, ఒక్కొక్క రూటుకు తగినన్ని బస్సులు లేక, ఉన్నబస్సులు సకాలములో బయలుదేరక, బయలుదేరిన బస్సులు మధ్యలో చెడిపోయి, గమ్యస్థానం చేరుననే నమ్మకం లేక ప్రజలు యమయాతనలు పడుతూ ప్రయివేటు యాజమాన్యమే మంచిదేమోననే భావాలో వుంటున్నప్పుడు, యీ జాతీయకరణ చాలా మట్టుకు దెబ్బతిన్నదనే మనం అంగీకరించక తప్పటంలేదు. ప్రజా ప్రతినిధులు, సంస్థలవారు, ప్రజలు, నిరంతరం ఆర్. టి. సి. నిర్వహణను గురించి గోల పెడుతూనే ఉన్నారు.

"ఆర్. టి. సి. ని పటిష్టవంతం చేయడానికి ఆర్. టి. సి. ఆధ్వర్యాన ప్రతి జిల్లాలోను అధికారుల, వర్కర్ల, ప్రయాణీకుల సంఘములను తరచు సమావేశం జర్పుతూ వుంటే పొదుపు మార్గాలకు సూచనలు, సమర్ధంగా నడుపబడుటకు సలహాలు సేకరిస్తూ వుంటే నష్టం వస్తుందన్న కోటి గాదు ఎన్నికోట్లైనా పొదుపు మార్గాల ద్వారా ఆదాచేసి లాభసాటిగా బస్సు సర్వీసులను నడుపవచ్చును.

"ప్రయివేటు బస్సులవారు యిప్పటికే నానా విధమైన పన్నుల భారాన్ని మోస్తూనే లాభాలు ఆర్జిస్తూ ఉండగా లాభం కోసం గాక ప్రజాసేవ కోసమే ఏర్పడ్డ ప్రజాసంస్థ 5 నుండి 6 న. పై. లు వసూలు చేయవలసిన అవసరం ఏమికలిగింది? బస్సులను జాతీయం చేసినందుకు ప్రజలీలా బాధలను ఎదుర్కొనవలసినదేనా? జాతీయం చేసి ప్రభుత్వం ఒరగబెట్టేది యిదేనా? ప్రజలకు ఎంతవరకు ఆర్. టి. సి. ఉపయోగపడుతుంది? వాళ్ల అవసరాలు తీర్చేందుకు యింకేమి సౌకర్యాలు చేయాలి. రేట్లు ఏమైనా తగ్గించడానికి వీలవుతుందా? అనే విషయాలమీద శ్రద్ధవహించి ప్రజలను దృష్టిలో పెట్టుకోవలసింది పోయి రాబడి కావాలంటే బస్సురేట్లను పెంచడమే మార్గమనుకొంటే ప్రభుత్వంవారు ప్రజల కష్టసుఖాలను ఏమాత్రం గమనించినట్లు?

"ఇంతలోనే బస్సురేట్లు పెంచడమనేది ప్రజలెవ్వరూ హర్షించే విషయంకాదు. కార్పొరేషన్ వారూ ప్రభుత్వంవారూ పునరాలోచించి పొదుపుమార్గాల ద్వారా ఎక్కువశ్రద్ధ చూపుతారని, రేట్లుహెచ్చింపు ప్రతిపాదన మానుకొంటారని, తగిన చర్యతీసుకొంటారని ఆశించడమేగాక, కోరటం కూడా. బస్సురేట్లు పెంచటం పూర్తిగా అనుచితమని, లోగడ ట్రాన్సుపోర్టు మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి కౌన్సిలులో యిచ్చిన హామీకి విరుద్ధము గనుక ప్రస్తుతము తలపెట్టిన రేట్ల పెంపుదల ప్రతిపాదనను విరమించవలసినదిగా కోరుచున్నాను"



రాజమండ్రి ప్రాథమికోపాధ్యాయ యూనియన్ నూతన కార్యవర్గం. అందు కమిషనర్ శ్రీ ఠాకూర్‌లాల్, మధ్యన చైర్మన్ శ్రీ ఎన్. వి. నరసింహం, జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి వి. హేమలత, శాసనసభ్యుడు శ్రీ పోతుల వీరభద్రరావు ప్రభృతులు కలరు

శ్రమదానంతో కాల్వల త్రవ్వకం, రోడ్డు నిర్మాణం

చంద్రేడు హరిజన దినోత్సవంలో

రాజానగరం, ఆగస్టు 1:— తూర్పు గోదావరి జిల్లా రంగంపేట పంచాయతీ సమితి ఆధ్వర్యాన జులై 30 వ తేదీన చంద్రేడులో హరిజన దినోత్సవం జరుపబడింది.

ఈ సందర్భంగా హరిజనవాడలో నాలుగు ఫర్లాంగులు పొడవుగల రోడ్డు నిర్మించబడింది. ఏడు ఫర్లాంగుల మురుగు కాల్వలు శ్రమదానంతో త్రవ్వబడినాయి. స్థానిక గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం, రక్షణ శ్రామిక బ్యాంకుల సభ్యులు, హరిజనులు, చంద్రేడు పౌరులు, సమితి సిబ్బంది ఈ శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాయంత్రం రంగంపేట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వుండవల్లి వీర వెంకట లక్ష్మీపతిరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో బి.డి.ఓ. శ్రీ గొడవర్తి సుబ్బారావు హరిజనోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించి, సమితినిధులనుంచి హరిజన సంక్షేమానికి నూటికి 15 వంతులు మాత్రమే ఖర్చుపెట్టవలసి ఉండగా, ఈ సమితి 25 వంతులు అందుకు ఖర్చుపెట్టగలదని తెలిపారు.

తమ తమ విభాగాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యకలాపాలను వివరిస్తూ, పంచాయతీ విస్తరణాధికారి శ్రీ ఎ. ఎస్. వెంకట్రావు, పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ మల్లాది రామారావు, విద్యా విస్తరణాధికారి శ్రీ వింజమూరి రామమూర్తి, ముఖ్య సేవిక కుమారి సూరపునేని విమల, హెల్త్ విజిటరు కుమారి వి. సి. వి. ఆర్. కుసుమకుమారి, గ్రామ సేవిక శ్రీ పి. మరిడయ్య ప్రసంగించారు.

హర్షధ్వానాలమధ్యసభాధ్యక్షులు శ్రీ లక్ష్మీపతిరావు ఈ హరిజనవాడకు "నెహ్రూ నగర్" అని పేరు పెటారు.

శ్రీ జి. సంజీవ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 2:—శాసనసభ్యుడు, ఆంధ్రప్రదేశ్ జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడూ అయిన శ్రీ జి. సంజీవరెడ్డి ని ఐ. ఎన్. టి. యు. సి. కేంద్ర కార్యవర్గం సభ్యుడుగా నియమించారు.

శ్రీ సంజీవరెడ్డిని పలువురు ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు అభినందించారు.

శిస్తువసూళ్ళు వాయిదాకై శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 2:— డిశంబరు నెలవరకు శిస్తు వసూళ్ళు ఆపమని అధికారులకు సూచనలు పంపమని కోరుతూ విశాఖపట్నం జిల్లా నుంచి ఎన్నికఅయిన కొందరు శాసనసభ్యులు రాష్ట్ర రెవిన్యూశాఖమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు.

గతసంవత్సరం జూలై, ఆగస్టు నెలలలో వర్షాలులేకపోవడంమూలంగా పంటలు దెబ్బతిన్నాయనీ తర్వాత అక్టోబరులో వరదలు వచ్చాయనీ చేతికందగ, జనుము ధరపడిపోవడంవల్లవ్యవసాయదార్లు దెబ్బతిన్నారనీ ఈ శాసనసభ్యులు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు భాట్టం శ్రీరామమూర్తి, టి. సన్యాసినాయ్డు, ఎన్. సి. హెచ్. అప్పలనాయ్డు, కొమ్మూరు అప్పుడుదొర, కె. అప్పలనాయ్డు, జి. ధర్మనాయ్డు, అల్లు దశావతారం గారలు ఈ విజ్ఞప్తిని సమర్పించారు.

ఉప్పలపాడు హరిజనవాడలో సౌకర్యాలు

రాజానగరం, జులై 30:— తూర్పుగోదావరి జిల్లా రంగంపేట పంచాయతీ సమితికిచెందిన ఉప్పలపాడులో, ఇటీవల హరిజనదినోత్సవసందర్భంగా నిర్మించబడిన మట్టి రోడ్లకు గ్రావెలింగ్ హరిజనవాడలోని మంచినీటి నూతులకు సిమెంటుతో ప్లాట్‌ఫారాలు,నూతులవద్దనే హరిజనస్త్రీలకు స్నానపుగదుల నిర్మాణం ప్రారంభించబడినది.

పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ గంధం బుచ్చిరాజు నాయకత్వంక్రింద, ఉప్పలపాడు పంచాయతీ, హరిజనసంక్షేమానికి ప్రత్యేక కృషి కొనసాగిస్తున్నది.

రంగంపేట సమితి పంచాయతీవిస్తరణాధికారి శ్రీ ఎ. ఎస్. వెంకట్రావు జులై 26 వ తేదీన, ఉప్పలపాడువెళ్లి అక్కడజరుగుతున్న కార్యక్రమాన్ని సందర్శించి—గ్రామస్థుల సహకారాన్ని మెచ్చుకొన్నారు. (మ. వి.)

దార్-ఉల్-సలాం కేసు :

'మజ్లీస్' జమాఖర్చులపై సిరాజుద్దీన్ సాక్ష్యం

హైదరాబాద్, ఆగస్టు 2:—

దార్-ఉల్-సలాం కేసులో మజ్లీస్-ఇ-తామీర్-ఇ-మిలాత్, ఆంధ్రప్రదేశ్ మజ్లీస్‌ల తరపు న్యాయవాది, అఖిలభారత మజ్లీస్ సంస్థ తరపు మూడవసాక్షి శ్రీ సయ్యద్ సిరాజుద్దీన్ క్రాసుపరీక్షను నిన్న పూర్తి చేశారు.

ఈ కేసు విచారణ ఫస్టు అడిషనల్ చీఫ్ జడ్జి శ్రీ బి. రాంలాల్‌కిషన్ కోర్టులో జరుగుతున్నది.

స్వర్గీయ బహదూర్‌యార్ జంగ్, భార్య శ్రీమతి నూర్ అలం న్యాయవాదికోర్టుకు రాలేదు. అందుచేత సాక్షి ఆమె తరపున క్రాసుపరీక్ష చేయబడలేదు. మజ్లీస్—ఇ—షూరాలోగానీ, కార్యవర్గ సమావేశంలోగానీ, ఏవిధమైన సమస్యలు చర్చించింది తాను చెప్పలేననీ, ముస్లింలకు సంబంధించిన అనేక సమస్యలకు మాత్రమే చర్చలు పరిమితమైవుండేవనీ, సాక్షి చెప్పారు. ఎన్నిసార్లు 'షూరా' సమావేశం అయిందీ తాను చెప్పజాల నన్నారు.

న్యాయవాది : షూరా ఆమోదానికి వార్షిక బడ్జెట్ సమర్పించబడిందా ?

సాక్షి : అవును.

న్యాయవాది: మొదటి సంవత్సరం ఆదాయం, ఖర్చులు ఎంత ?

సాక్షి : నాకు తెలియదు.

బడ్జెట్‌ను 'షూరా' కు సమర్పించినప్పుడల్లా ఆమోదిస్తూ ఉండేవారా అని ప్రశ్నించగా, సాక్షి అవునని సమాధానం చెప్పాడు.

మరొక ప్రశ్నకు సమాధానం చెప్తూ బడ్జెట్ వివరాలు తనకు తెలియవనీ, ప్రధాన కార్యదర్శియే పద్దులకు సంబంధించిన రిజిస్టర్లు వోచర్లు చూస్తూండేవాడనీ, సాక్షి చెప్పాడు.

శ్రీ జమీర్ అహ్మద్ బేగ్ జారీచేసిన పత్రికా ప్రకటన (ఎగ్జిబిట్, 179) గురించి అడుగగా సాక్షి దానిని చదివినట్లు చెప్పాడు. వివరాలు చెప్తూ ఆ ప్రకటన అబద్ధమైనదని సాక్షి వివరించాడు.

న్యాయవాది : మీ సంస్థకు పార్లమెంటరీ బోర్డు ఉన్నదా ?

సాక్షి: అలాంటిబోర్డు ఏర్పడినట్లు నేనుచెప్పలేను.

ఈ ప్రశ్న మీద అడిగిన మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు జవాబుచెప్తూ బోర్డు సభ్యుల పేర్లుగానీ, ఆ బోర్డు మజ్లీస్‌కు వ్యతిరేకంగా పోటీ చేసిందనిగానీ, తనకు తెలియ దన్నాడు.

ఎన్నికల సమయంలో ప్రచారానికి పనికివచ్చే ప్రకటనలను తామీర్—ఇ—మిలాత్, ఆంధ్రప్రదేశ్ మజ్లీ సంస్థలు చేశాయని సాక్షి తెలియజేశాడు.

మజ్లీస్ అభ్యర్థి శ్రీ మహబూబ్ అలీ జనరల్ ఎన్నికలలో వోడిపోయాడనీ, ఆంధ్రప్రదేశ్ మజ్లీస్ ప్రముఖ క్రిమినల్ న్యాయవాది శ్రీ షరీఫ్ మహ్మద్‌ను తన అభ్యర్థిగా పెట్టిందనీ, ఆయన నగరంలో విపరీతమైన ఆందోళన కలుగజేశాడనీ,సాక్షి వివరించాడు.

శ్రీ ఒవాసీ 1958 లో ఐదు సంవత్సరాలకు ఎన్నిక ఐనాడనీ, ఆయన పేరు ఎవరు ప్రకటించిందీ ఎవరు బలపర్చిందీ తెలియదనీ, సాక్షి చెప్పాడు

న్యాయవాది శ్రీ ఎం.ఎల్. రామకృష్ణ మిల్లాత్ తరపున సాక్షిని క్రాసుపరీక్ష చెయగా భరణం కోరుతూ, భార్య తనమీద దావా వేయలేదని సాక్షి చెప్పాడు.

నర్సాపురం—హైదరాబాద్ బస్సుకు జేజేలు

నర్సాపురం, ఆగస్టు 2:— నర్సాపురం సముద్రపుకోస్తానుంచి రాజధానీనగరమైన హైదరాబాద్ నగరానికి 275మైళ్ళు చీకట్లను చీల్చుకుంటూ పోయే రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసును ఆర్.టి.సి.వారు గతరాత్రిగం7ల నుంచి ప్రారంభించారు.

ఈ బస్సుకునర్సాపురంలో మున్సిపల్‌చైర్మన్, శ్రీ కురిసేటి రామకృష్ణమూర్తి కౌన్సిలర్లు ప్రజల జయ జయధ్వానాలమధ్య ప్రారంభోత్సవంచేసి ప్రయాణికులకు తేనేటివిందుచేశారు.

పశ్చిమగోదావరిజిల్లా డివిజనల్ మేనేజరు శ్రీ జస్వంతరావు ఇంజనీర్ శ్రీ పి. సీతారామరాజు సూపరవైజరు శ్రీ మల్లన్న ప్రయాణికులకు స్వాగతం చెప్పారు.

ఈ బస్సు నర్సాపురంలో రాత్రి 7 గంటలకు బయలుదేరి పాలకొల్లు,తణుకు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడమీదుగా హైదరాబాద్ ఉదయం 7 లకు చేరుతుంది.

పాలకొల్లులో

ఈ నూతన హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ బస్సుకు పాలకొల్లులో మున్సిపల్ చైర్మన్ శ్రీ చోడిసెట్టి సూర్యారావు, మాజీచైర్మన్ శ్రీ చోళ్ల వెంకటసుబ్బారావు తదితర ప్రముఖులు స్వాగతంయిచ్చి బత్తాయిపండ్లతోప్రయాణికులను సత్కరించారు.

నర్సాపురంనుంచి అంతర్వేదికి స్టీమ్‌లాంచి

రాజోలు, ఆగస్టు 1:— అంతర్వేదిక్షేత్రాన్ని సందర్శించే యాత్రికుల సౌకర్యంకొరకు ప్రతిరోజా నర్సాపురంనుంచి ప్రత్యేకంగా ఒకస్టీమ లాంచీని నడుపుటకు మొన్న పద్మరాజుపురంలో సమావేశమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్టీలబోర్డు తీర్మానించింది.సమావేశానికి బోర్డుచైర్మన్ శ్రీ రుద్రరాజు భీమరాజు అధ్యక్షతవహించారు.

శ్రీ నరసింహస్వామికి రు 26,000లతో క్రొత్తరథం చేయించుటకు,దానికి చెందిన లేబర్‌ఛార్జికి టెండర్లు సత్వరం పిలిపించేదుకు నిర్ణయించబడింది. పైరెండు అంశాలను దేవాదాయ—ధర్మాదాయశాఖ కమీషనర్ సూచనమేరకు జరుపబడినవి.

ధర్మం డబ్బిలోని అర్చకుల వాటా బకాయిలను పూర్తిగాయిచ్చివేయాలనికూడానిశ్చయించబడింది. సమావేశంలో సభ్యులు శ్రీయుతులు జంపన రామరాజు,బళ్ల శ్రీరాములు, బెల్లంకొండ శ్రీరాములు (బాబూరావు) ముప్పర్తి వీరాస్వామి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ నూకలరుద్రయ్య పాల్గొన్నారు. (మ.వి)

ఇగ్నేషియస్ లయోలా వార్షికోత్సవ సందర్భంగా విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన 'విజయపథం' నాటికలో నటించిన శ్రీ యగళ్ల రామకృష్ణ (రచయిత) శ్రీ సూర్యప్రకాశరావు

"యువ స్వర్ణకారులు ఇతరవృత్తులను అవలంబించాలి"

అమలాపురంసభలో హితవు

అమలాపురం, ఆగస్టు 1:— స్థానిక స్వర్ణకారుల సభ గత 30 వ తేదీని యిచ్చట జరిగింది. మునిసిపల్ చైర్మన్ శ్రీ రవణం రామచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు.అఖిల భారత శిల్ప పారిశ్రామిక సంఘాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. ప్రకాశరావు స్వర్ణకారుల యిక్కట్లును గూర్చి, వారి కర్తవ్యముగూర్చి ఉపన్యసించారు. చైనా దాడివల్ల యీసమస్య ఉత్పన్నమైనదని, బంగారం శృంగారమునకంటే దేశరక్షణకిప్పుడెక్కువవసరమని, బంగారముయెడ ప్రజల వ్యామోహము పోవలెనని, స్వర్ణకారులు సాధ్యమైనంతలో తమవృత్తిని విడనాడి, యితరవృత్తులను జూమకొనుట అవసరమని శ్రీ ప్రకాశరావు హితవు పలికారు.

తమ సంఘమువారు స్వర్ణకారుల పునరావాసమునకై అవలంబించిన కార్యక్రమమును వివరించి యిందువిషయమై రాష్ట్రప్రభుత్వము ఎక్కువసానుభూతితో నున్నదనిచెప్పారు. 7వ తరగతివరకు తమ బాలురకు ఉచితవిద్య, కుటీరపరిశ్రమలు., చిన్న తరగతిపరిశ్రమలు, ఉద్యోగములలో వయోనియమములను సడలించుట., సాంకేతికవిద్యలో ప్రత్యేక సౌకర్యములు. పునరావాససమితిని నెలకొల్పుటకై రాష్ట్రప్రభుత్వము అంగీకరించింది. 36 లక్షలరూప్యముతో నొక పథకాన్ని కేంద్రమునకు సిఫారసు చేయగా అందు 20 లక్షలు గ్రాంటుగా నొసంగుటకు కేంద్రప్రభుత్వము అంగీకరించింది. స్వర్ణకారులలో యువకులగువారి బంగారు పనియెడ వ్యామోహమును వదలుకొని, స్వర్ణకారవృత్తిని హేయముగ పరిగణించి యితరవృత్తులకు గడంగుట యవసరమని హితవుపలికారు..

శ్రీ గుమ్మిడిదల సుబ్బారావు స్వాతంత్ర్యము కళాకౌశమునకు భంగమురాకూడదనిచెప్పారు. శ్రీయుతులు డి.రామకృష్ణశర్మ ,ఎమ్. సుబ్బారావు, బొల్లోజు సోమలింగాచార్యులు ప్రసంగించారు.

అధ్యక్షులు తమ తుదిపలుకులలో స్వర్ణకారులు తమ యవసరములను స్పష్టముగ తెల్పినచో ప్రభుత్వము తప్పక సానుభూతితో వ్యవహరించి తోడ్పడగలదని చెప్పారు. (మ.వి)

సీలేరుప్రాజెక్టు హైస్కూలు వార్షికోత్సవం

సీలేరు, ఆగస్టు 1:—సీలేరు ప్రాజెక్టు ప్రభుత్వోన్నత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం గత 28వ తేదీన హైస్కూలులో శ్రీ జె. ఎ.ముద్రే (ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరు) ఆధ్వర్యాన జరుపబడింది.

ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. జనార్దనరావు స్కూలు వార్షికనివేదిక చదివారు. అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఎస్. ఎస్.మూర్తి పిల్లలకు ఎట్టి పలువిధములైన అవకాశములు కల్పించి వారి సంపూర్ణాభివృద్ధికి పాఠశాల తోడ్పడుచున్నది తెలియజేశారు..

పిల్లల నాటకప్రదర్శనలు జరిగినవి.ఆటల పోటీలలో గెలిచినవారికి, పరీక్షలలో ఎక్కువ మార్కులు తెచ్చుకొన్నవారికి, వినోద ప్రదర్శనలు యిచ్చినవారికి రు 150—విలువగలఅనేక బహుమతులు పంచిపెట్టబడినవి.

ఎన్. జి. ఓ అసోసియేషన్ సీలేరు బ్రాంచివారు రు 15—బీద విద్యార్థికొకనికి పుస్తకాలు నిమిత్తం అసోసియేషన్ తరపున యిచ్చారు.

హైస్కూలుగా కోలవెన్ను మిడిల్‌స్కూలు అభివృద్ధి

కోలవెన్ను, ఆగస్టు 1:— కోలవెన్ను గ్రామంలోని జిల్లాపరిషత్ మాధ్యమిక పాఠశాల శ్రీ అడుసుమిల్లి వాగయ్య వితరణముతోను,పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ యలమంచిలి శ్రీరాములు ప్రోత్సాహంతోను ఉన్నత పాఠశాలగా మార్చబడినది. ఈ సందర్భంలో 9వ తరగతికి గొడవర్రు పంచాయతీ అధ్యక్షులు శ్రీ గుత్తా రాజారావు ప్రారంభోత్సవంచేశారు.సభకు పురజనులు పలువురువచ్చారు. అతిథులకు హైస్కూలు కమిటీ నూతన పంచాయతీ భవనంలో తేనీటివిందుచేసింది.

జమ్ములపాలెం కొట్లాటలో 12 మంది అరెస్టు

ఒంగోలు, ఆగస్టు 1:— ఒంగోలుతాలూకా జమ్ములపాలెంలో జరిగిన కొట్లాట సందర్భంలో పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. రాజశేఖర్ రెడ్డి సబిన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణంరాజు (టంగుటూరు) సహాయం, ఉభయవర్గాలకు చెందిన 12 మందిని అరెస్టు గావించినట్లు తెలుస్తున్నది. దర్యాప్తు జరుగుతున్నది.

శ్రీ యం. వీరయ్య చౌదరి (ఒంగోలు జ్యుడిషియల్ రెండవతరగతి మేజిస్ట్రేటు) కాపుసారాయి కేసులో తీర్పుచెబుతూ 10 మందికి 7 వారాలు కఠినశిక్ష విధించారు. (మ.వి)

నెల్లూరులో నీటి సప్లయి వేళల మార్పు

మునిసిపల్ కౌన్సిల్ సభ్యుల అభ్యంతరం

నెల్లూరు, ఆగస్టు 1 :— నీటివిద్దడిగల స్టోన్‌హౌసు పేటకు, నవాబ్ పేటకు నీరు సరఫరా చేసే వేళలుమార్పు చేయడానికి కాంగ్రెసు పార్టీకి, ప్రతిపక్షానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు అభ్యంతరం చెప్పారు.

ఇప్పుడు ఆ యెద్దడి ప్రాంతాలకు తెల్లవారుజామున3—30గంటలనుంచి4—30 గం వరకు మధ్యాహ్నం 2 గంటలనుంచి 4 గంటల వరకు నీరు సరఫరా చెయ్యబడుతున్నది. ఈ వేళలలో పట్టణములోని తక్కిన ప్రాంతాలకు నీటి సరఫరా బంద్ చెయ్యబడుతున్నది.

ఆగస్టు 1 వ తేదీ నుంచి మొత్తం పట్టణానికి తెల్లవారుజామున 4 గంటలనుంచి రాత్రి 10 గంటల వరకు నీరు సరఫరా చెయ్యడానికి కౌన్సిల్‌కు కమిషనర్ ప్రతిపాదన చేశారు.

దానిపై మున్సిపలు యింజనీరు అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తూ, ప్రతిపక్షానికి చెందిన శ్రీ పి. రామకోటయ్య శ్రీ వి. అనంతరామయ్య, శ్రీ వి. హనుమంతరావు, అధికార పక్షానికి చెందిన శ్రీ ఎం. వెంకటేశరెడ్డి ప్రస్తుత విధానాన్నే అనుసరించాలని, ఈ పద్ధతివల్లనే రైలు స్టేషనుకు తూర్పు ప్రాంతానికి నీరు తప్పకసరఫరా కాగలదని అన్నారు.

కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన వైస్ చైర్మన్ శ్రీ పి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, యిప్పు డమలులో ఉన్న పద్ధతి వేసంగికి మాత్రమేనని ఉద్దేశింపబడిం దన్నారు. ఈ పద్ధతి యికముందుకూడా అమలులోవుంచేపట్టణంలోని యితర ప్రాంతాలకు ఇబ్బంది కలుగగలదన్నారు. ఈ అభిప్రాయాన్ని శ్రీ జి. వి. సుబ్బారెడ్డి కూడా బలపరిచారు.

సమగ్రమైన నీటి సరసరా పథకానికి కౌన్సిలు రెండు లక్షల రూపాయలు మంజూరు చేసింది.

పట్టణంలోఫౌంటెన్‌లు కట్టించేవిషయంలో జరుగుతున్న విలంబనకు ప్రతిపక్ష సభ్యుడు శ్రీ అనంతరామయ్య ఆక్షేపించారు. 150ఫౌంటెన్‌లు ఏర్పాటు చేయవలసిందని కౌన్సిలు మంజూరు చేసినా పని జరగటం లేదని అన్నారు.

ఆలస్యానికి వైస్‌చైర్మన్ విచారం ప్రకటిస్తూ, మున్సిపాలిటీయే ఈ పని ప్రారంభించగలదని చెప్పారు.

150 అడుగులదూరం లోపుగా ఫౌంటెన్‌లు ఏర్పాటు చెయ్యదగునని ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ పి. వి. రామచంద్రారెడ్డి సూచించారు.

సంతపేటలోని ప్రయివేటు మార్కెట్టును స్వాధీనం చేసుకోవడానికి పథకాన్ని కౌన్సిలు ఆమోదించింది. పాకీ పనివారికాలనీకి రాష్ట్రప్రభుత్వం దగ్గరనుంచి సబ్సిడీ తీసుకోవడానికి కమిషనర్ పెట్టిన నోటును సమావేశం ఆమోదించింది.

నిర్బంధ విద్య

ఈ సంవత్సరం 6—9 సంవత్సరాల వయస్సుగల బాలబాలికలకు నిర్బంధ ప్రాథమిక విద్యా పథకాన్ని అమలుపరచడానికి మునిసిపల్ కౌన్సిలు నిర్ణయించింది. పట్టణంలోని వివిధ స్కూళ్ళలో అదనంగా ఉపాధ్యాయులను నియమించడానికి నిర్ణయించడమైనది. స్కూళ్ళలో విద్యార్థులందరినీ చేర్చుకోవడానికి తగిన వసతి కలుగచెయ్యాలని శ్రీ పుట్టా బలరామరెడ్డి కోరిరు.

23 వ వార్డునుంచి కొత్తగా ఎన్నుకోబడిన సభ్యుడు శ్రీ మహమ్మద్ ఇబ్రహీం ప్రమాణ స్వీకారం చేశారు.

సింగరేణి బొగ్గుగనులలో ఉత్పత్తి

హైదరాబాద్, ఆగస్టు 2:— సింగరేణి బొగ్గు గనులలోగత జూన్‌నెలలో2,547822 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. ఇదే నెలలో గత సంవత్సరం అక్కడ ఉత్పత్తి అయిన బొగ్గు 2,42,89.0 టన్నులు.



శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పోలిటెక్నిక్, తణుకు

1963-64 లో దిగువ ఉద్యోగములకు అర్హతగల అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

వరుస నం. ఉద్యోగం పేరు.	జీతంస్కేలు, డి. ఏ.	అవసరమైన కనీస అర్హతలు.
1. మెకానికల్ యింజనీరింగ్ సెక్షన్ హెడ్ ఒక కాలీ	రు. 600—40—1000 రు. 600 + రు. 85 డి.ఏ. నెలకు	ఆరుసంవత్సరములకుతక్కువ కాని అనుభవంతో కనీసము రెండవతరగతి బి.ఇ. ఇందులో 2 సం. లు బోధనా రంగంలో ఉండవలెను.
2. డెమాన్‌స్ట్రేటర్లు (3కాలీలు) 1. సివిల్, 2. ఎలక్ట్రికల్, 3. మెకానికల్.	రు. 160—10—300 రు. 160 + రు. 40 డి.ఏ. నెలకు	ఒకసంవత్సరం అనుభవంతో మొదటి తరగతి డిప్లమోలు.
3. వర్కుషాపు ఇన్‌స్ట్రక్టరు (1 కాలీ) ఫౌండ్రి	రు. 125—5—150—7½—180 రు. 125+రు. 10 డి.ఏ. నెలకు	మూడు సం. ల అనుభవంతో ఐ. టి. ఐ. తో మెట్రిక్యులేషను లేదా పరిగణింపబడిన ఫరములోగాని ఫ్యాక్టరీలోగాని 7 సం. ల అనుభవము.
4. ప్రావీణ్యముగల పనివారు (4 కాలీలు) 1. వడ్రంగి, 2. ఫిట్టరు, 3. కమ్మరం, 4. మెషినిస్టు.	రు. 60—80 రు. 60+రు. 10 డి. ఏ. నెలకు	కనీసము3సం.అనుభవముతో డైరెక్టరు జనరల్ ఆఫ్ సెటిల్మెంటు అండ్ ఎంప్లాయిమెంటుచే గాని పరిగణింపబడిన ఇతర అధారిటీచే గాని యివ్వబడిన క్రాఫ్టు మన్‌షిప్ సర్టిఫికెట్టు.

నోటు: 1. దరఖాస్తులు ప. గో. జిల్లా తణుకులోని ఎస్. ఎం. వి. ఎం. పొలిటెక్నిక్ ప్రిన్సిపాలుకు 15—8—63 గాని అంతకు లోగాగాని చేరులాగున పంపవలెను. 15—8—63 తరువాత చేరు దరఖాస్తులు పరిశీలింపబడవు.

2. ప్రత్యేక అర్హతలుగల అభ్యర్థులకు హెచ్చు ప్రారంభ వేతనం యివ్వబడును.

3. పిలిచినప్పుడు అభ్యర్థులు స్టాఫ్ సెలక్షన్ కమిటీ యెదుట తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను. దరఖాస్తులతో అర్హతలు, అనుభవం వగైరాలకు సంబంధించిన రికార్డులను జతపరచి పంపవలెను.

ప్రిన్సిపాల్.



Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

★★ Regd. No. A-4

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 28 సంచిక : 213 విజయవాడ 4-8-1963 ఆదివారం 10 పేజీలు 13 న.పై

భారతీయస్త్రీల సౌందర్యాతిశయమునకు వలయు

కంచి ధర్మవరం బెంగుళూరు బెనారస్ పట్టుచీరలకు

లక్ష్మీ జనరల్ స్టోర్సు

'అతనికంటె ఘనుడు....'

న్యూయార్కు, ఆగస్టు 3:— దొంగ ఘనుడు కావచ్చు. కాని దొంగ తలదన్నేగల ఘనులూ ఉన్నారు. ఇంటి దొంగను కాకపోయినా దొడ్డి దొంగను పోల్ డిమేరియో యుక్తిగా పట్టుకున్నారు. 250 గ్యాలన్ల పెట్రోలు పట్టే తన టాంకునుంచి ఎప్పుడూ పెట్రోల్ దొంగిలించబడుతూ ఆయనకు విసుగెత్తిపోయింది. దొంగ దొరకడంలేదు. ఒక రోజున ఆయన పెట్రోల్ కుబదులు టాంకునిండా నీళ్ళుపోసి నింపివేశారు. ఆ తెల్లవారుఝామునే దొంగ కారు ఒకటివచ్చి కడుపునిండా నీళ్ళుతాగి కదలలేకపోయింది. వెంటనేడిమేరియో పోలీసులను పిలిపించి కారును, 18 ఏళ్ళ డ్రైవరును పట్టుకున్నారు.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ పాటిల్ రాజీనామాపై నిర్ణయం వాయిదా

వారంరోజులు పిమ్మట పరిస్థితులను సమాలోచించుకొనవచ్చునని ప్రధాని నెహ్రూ సలహా

—: x :—

ప్రస్తుతం తనపదవిని తాను యథావిధిగా నిర్వహించడానికి శ్రీ పాటిల్ సమ్మతి

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— కేంద్ర ఆహార వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, తన రాజీనామాను అంగీకరించవలసినదిగా ప్రధాని నెహ్రూను వత్తిడిపెట్టరాదని నిర్ణయించుకొన్నట్లు నేడిచ్చట తెలియవచ్చింది.

నేటి ఉదయం ప్రధాని నెహ్రూ అందజేసిన సందేశాన్ని పురస్కరించుకొని, శ్రీ పాటిల్, పైవిధంగా నిర్ణయించుకొన్నట్లు ఇచ్చట చెప్పబడుతున్నది.

నేడీవిధంగా నిర్ణయించుకొన్నందువల్ల, హైదరాబాద్‌లో జరుగనున్న దక్షిణరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి ఆయన హాజరై ఇదివరకు అనుకొన్న ప్రకారం దక్షిణప్రాంతంలో ఆహారపరిస్థితిని గురించి చర్చలు కొనసాగించగలరని తెలియవచ్చింది. నిన్న ఆయన తనపదవికి రాజీనామాపత్రం సమర్పించడంతోపాటు తన హైదరాబాద్ ప్రయాణాన్నికూడా రద్దుచేసుకొన్నారు.

ఢిల్లీనుంచి మా ప్రత్యేకవిలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: కేంద్ర ఆహార వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, నిన్న తనపదవికి రాజీనామా యిచ్చినందువల్ల ఏర్పడిన పరిస్థితి కొద్దిరోజులలో సర్దుబాటు కావచ్చును.

ఆహార వ్యవసాయశాఖకుబదులుగా, రైల్వేల మంత్రిత్వశాఖను స్వీకరించవలసినదిగా ప్రధాని నెహ్రూ తనసలహాను పునరుద్ఘాటిస్తూ, శ్రీ పాటిల్‌కు ఉత్తరం వ్రాసిన పిమ్మట ఆయన తన పదవికి రాజీనామా యిచ్చారు.

తన అభిప్రాయాలను ప్రధాని నెహ్రూకు, హైదరాబాద్‌లోవున్న రాష్ట్రపతికి, వివరించిన తర్వాత, శ్రీ పాటిల్, ఇదివరకునిర్ణయింపబడిన తన హైదరాబాద్ ప్రయాణాన్ని రద్దుచేసుకొన్నారు.

తన రాజీనామాకు కారణమైన పరిస్థితులను వివరించడానికి నేడు పత్రికావిలేఖరులగోష్ఠి జరపడానికి, పార్లమెంటులో ఒక ప్రకటన కావించడానికి శ్రీ పాటిల్ నిర్ణయించుకొన్నారు.

కాని నేటి ఉదయం ప్రధాని నెహ్రూ వద్దనుంచి ఆయనకు ఒకసందేశం అందడంతో పరిస్థితులలో మార్పువచ్చింది. ఆయన హైదరాబాదులో ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరు కావడానికి రేపుబయలుదేరుతున్నారు.

శ్రీ పాటిల్ రాజీనామా యివ్వడం, ప్రధాని నెహ్రూకు చాలవిస్మయం కలిగించినదని, తన రాజీనామాను అంగీకరించవలసినదిగా పట్టుపట్టవద్దని వచ్చేవారం సమాలోచనలు జరుపుకొనవచ్చునని ప్రధాని నెహ్రూ, పాటిల్‌ను కోరినట్లు తెలియవచ్చింది.

రైల్వేశాఖను స్వీకరించవలసినదిగా శ్రీ పాటిల్‌ను ప్రధాని నెహ్రూ కోరుతున్నారేతప్ప, ఆయనను మంత్రివర్గంనుంచి తొలగించడం ప్రధాని అభిమతంకాదని, తానుసూచించిన మార్పుకు అంగీకరించవలసినదిగా, ప్రధాని, ఇప్పటికీ, కోరుతున్నారని, ఎరుకపడుతున్నది.

శ్రీ పాటిల్, నిన్న సాయంకాలం తన పదవికి రాజీనామా ఇవ్వడానికి నిశ్చయించుకొన్నట్లు తెలియగానే, ఆయన మంత్రివర్గంనుంచి వైదొలగకుండా వుండేటట్లు చేయడానికి, పెక్కుమంది ప్రయత్నించారు. అయితే ఈ వార్త కాంగ్రెస్‌లోని "అభివృద్ధివర్గాని"కి సంతోషం కలిగించకపోలేదు.

ఇటీవల పెరిగిన ధరలను అరికట్టడానికి తీవ్రచర్యలు తీసుకోవాలని, కంట్రోలువద్ధతి ప్రవేశపెట్టాలని, కాంగ్రెస్‌లోని "అతివాద వర్గం" వత్తిడితీసుకు వస్తున్నది. "అతివాద వర్గం" వత్తిడిని గట్టిగా ప్రతిఘటిస్తున్నవారిలో శ్రీ పాటిల్ ముఖ్యులు.

ఆహారవ్యవసాయ మంత్రిత్వశాఖను విడిచిపెట్టి, రైల్వేలశాఖను స్వీకరించవలసినదిగా ప్రధాని నెహ్రూ, గతనెల రెండవవారంలో, శ్రీ పాటిల్‌ను మొట్టమొదటిసారిగా కోరారు. అప్పుడు ప్రధాని నెహ్రూ, ధరలపరిస్థితిని గురించి ప్రస్తావించారుకాని, తాను తలపెట్టిన మార్పు, గతనాలుగేండ్లుగా ఆహారశాఖ కావించిన ఉత్తమకృషిపట్ల న్యూనతాభావాన్ని సూచించబోదని, స్పష్టీకరించారు.

ఈ మార్పువల్ల తన మంత్రిపదవి హోదా తగ్గించబడినట్లుకాదనే అభిప్రాయంతో అంగీకరిస్తూ శ్రీ పాటిల్, ప్రస్తుతపరిస్థితులలో ఆహార మంత్రిత్వశాఖను తానుసరిగా నిర్వహించలేకపోయినట్లు ఒకానొక దురభిప్రాయం కలుగగలదని, కాగా ఈ మార్పుకు అంగీకరించడం దురభిప్రాయానికి తావివ్వగలదని ప్రధానికి తెలియచేశారట.

మామూలుపరిస్థితులలో అయితే, ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖను విడిచిపెట్టడానికి శ్రీ పాటిల్, అంగీకరించి వుండేవారని, ఆయన సన్నిహిత వర్గాలవారు పేర్కొంటున్నారు. కాని తన సహచర మంత్రులలో కొందరు, ప్లానింగ్ కమిషన్, తాను ఆహారపరిస్థితిపట్ల అవలంబించిన వైఖరిని విమర్శించుతున్నందువల్ల, ప్రస్తుత పరిస్థితులలో తానీమార్పుకు అంగీకరించి వట్లయితే, ఆహారశాఖ నిర్వహణలో తనకృషిని తక్కువ అంచనా వేసినట్లే కాగలదని ఆయన అభిప్రాయపడుతున్నారట.

ప్రధాని నెహ్రూ నేడు వ్రాసిన లేఖలో, శ్రీ పాటిల్‌ను, రైల్వేలశాఖను స్వీకరించవలసినదిగా తానుపట్టుబట్టబోనని తెలియచేసినట్లు చెప్పబడుతున్నది.

చిత్రజగత్తు!

'ఏమయ్యా! అరగంట క్రిందట అడిగితే... ఆరు రూపాయలని నువ్వే చెప్పావ్ — ఇప్పుడు ఏడు అంటావేం?...'

'ఆ రోజులు వేరు సార్, ఇప్పుడా ధరకు రాదు!!'

స్వర్గీయ స్వామిశివానందకు శ్రద్ధాంజలి ఘటించే నిమిత్తం గత శుక్రవారంనాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో దివ్యజీవన సంఘంవారి యాజమాన్యంక్రింద జరిగిన సభలో ప్రార్థనను వింటున్న రాష్ట్రపతి రాధాకృష్ణన్, మేయరు కుముదినీదేవి, శ్రీ శేషా సుబ్బారావు

వడపోతసంఘం నిర్ణయాలపై అప్పీళ్ల విచారణ సమాప్తం

—: x :—

ప్రతికూలపక్షంవారి పెక్కు అభ్యంతరాలను ఏ.ఐ.సి.సి. ప్రతినిధి ఆమోదించినట్లు వార్త

హైదరాబాద్, ఆగస్టు 3:— కాంగ్రెసు సభ్యుల జాబితాల విషయంలో ప్రదేశ్ వడపోత సంఘం నిర్ణయాలపై వచ్చిన అప్పీళ్లను, విజ్ఞాపనలను విచారించి, తన నివేదికను ఖరారు చేసిన పిమ్మట శుక్రవారం రాత్రి విమానంలో న్యూఢిల్లీకి ఏ. ఐ. సి. సి. ప్రత్యేక ప్రతినిధి శ్రీ బన్సీలాల్ బయలుదేరి వెళ్లారు.

ఏ. ఐ. సి. సి. కి, పి. సి. సి. కి అందజేయవలసిన తన నివేదిక స్వభావాన్ని గురించి చెప్పడానికి ఆయన నిరాకరించినప్పటికీ, కర్నూలు, గుంటూరు, తూర్పు గోదావరి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలనుంచి వచ్చిన మంత్రివర్గ ప్రతికూల పక్షంవారి అభ్యంతరాలలో పెక్కింటిని శ్రీ బన్సీలాల్ అనుమతించినట్లు భావించబడుతున్నది.

అప్పీళ్ల విచారణకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తరఫున శ్రీ బన్సీలాల్ పంపబడినసంగతి పాఠకులకు విదితమే.

ప్రదేశ్ కాంగ్రెసు వడపోత సంఘం ఖరారు చేసిన కాంగ్రెసు సభ్యుల జాబితాల విషయంలో పెక్కు ఫిర్యాదులు వెళ్లినందున, ఏ. ఐ. సి. సి. శ్రీ బన్సీలాల్‌ను పంపింది. చాలా ఫిర్యాదులు ప్రతికూల పక్షంనుంచి, ప్రధానంగా కర్నూలు, గుంటూరు, మహబూబ్‌నగర్ జిల్లాలనుంచి వచ్చినవి.

"శ్రీ బన్సీలాల్ చేసిన అన్యాయాన్ని" ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి దృష్టికి ప్రదేశ్ కాంగ్రెసులోని అధికారవర్గం తేవచ్చు.

స్టీఫెన్ వార్డు మృతి

లండన్, ఆగస్టు 3:— నిద్రమాత్రలు అధికంగా మింగినందున రెండువారాలనుంచి ఆయన పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని, లండన్ ఆస్పత్రిలో అపస్మారస్థితిలో పడి ఉన్న డాక్టర్ స్టీఫెన్‌వార్డు నేడు మరణించారు.

ఆయన పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని, ఏక్షణంలోనైనా ఆయన మరణించవచ్చునని ఇంతకుమునుపే వార్తలందాయి.

బ్రిటిష్ ప్రభుత్వాన్నిఊపేసినలో ముంచెత్తిన మాజీయుద్ధమంత్రి ప్రొఫ్యూమో — మిస్ కీలర్ ఉదంతంలో కేంద్రపాత్ర వహించిన డాక్టర్ వార్డుపైన వ్యభిచారవృత్తివలన వచ్చే డబ్బుతో జీవిస్తున్నాడని ఆరోపించబడింది.

లండన్ ఓల్డు బెయిలీ కోర్టులో ఆయనపై విచారణ జరిగింది. జూరీ ఆయనను దోషిగా నిర్ణయించింది. అయితే డాక్టర్ వార్డు నిద్రమాత్రలు ఎక్కువగా మింగినందున అపస్మారస్థితిలో ఉండిపోయారు. జూరీ నిర్ణయానికి కొలదిగంటలు ముందు అనగా బుధవారంఉదయం ఆయన్ను ఆస్పత్రిలో చేర్చడం జరిగింది. అప్పటినుంచి ఆయనకు తెలివి రానేలేదు. మధ్యలో రెండుసార్లు గుండె ఆగిపోయిందికూడా. వైద్యులు కృత్రిమ శ్వాసద్వారా ఆయన ప్రాణాలు నిల్పడానికి ప్రయత్నిస్తూ వచ్చారు.

గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం రెండున్నరగంటలకు (భారతకాలమానం ప్రకారం రాత్రి 8 గంటల 20 నిమిషాలు) డాక్టర్ వార్డు మరణించాడు. ఆయన వయస్సు 50.

ఆయన మరణించినట్లు మొదట హాస్పిటల్ పోర్టర్ ఒకతను వెలుపల వేచి ఉన్న విలేఖరులకు తెలియజేశాడు. తరవాత అధికార ప్రతినిధి ఒకరు ఆవార్తను ధ్రువపరిచాడు.

నాల్గవ ప్రణాళికలో నాల్గురెట్లవిద్యుత్ఉత్పత్తి

—: x :—

ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె.ఎల్.రావు వివరణ

పాట్నా, ఆగస్టు 3:— దేశంలో విద్యుదుత్పాదన శక్తిని నాలుగవ ప్రణాళికలో 240 లక్షల కిలోవాటకు పెంచదలిచారని నిన్న ఇక్కడ కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తెలియజేశారు.

ప్రస్తుతం అరవైలక్షల కిలోవాట్ల విద్యుదుత్పాదన జరుగుతున్నది. బీహార్ ఇంజనీర్ల సంస్థ శాఖ సమావేశంలో డాక్టర్‌రావు మాట్లాడుతూ దేశంలో తలకు 40 యూనిట్ల విద్యుత్‌ను వాడడం జరుగుతున్నదని బాగా అభివృద్ధి చెందిన పశ్చిమ రాజ్యాలలో తలకు 500 యూనిట్ల వాడకం ఉంటుందన్నారు.

భోపాల్, హరిద్వార్, రామచంద్రపురంలలో మూడుకొత్త విద్యుదుత్పాదక కేంద్రాలు ఏర్పాటుతో, దేశంలో విద్యుదుత్పాదనశక్తి చెప్పుకోదగ్గంతగా పెరగగలదన్నారు.

కోసి బారేజి నిర్మాణం పూర్తికావడం అపూర్వమైన సంఘటనగా ఆయన అభివర్ణించారు.

నార్త్ — ఈస్టర్న్ రైల్వేలోని మంసిజం జంక్షన్‌స్టేషన్‌సమీపాన గంగానదివల్ల సంభవించే భూమికోత "భయానకంగా" కనిపిస్తున్నదని, వెంటనే దాని నిరోధానికి పనిని ప్రారంభించవలసి ఉన్నదని శ్రీరావుచెప్పారు.

ఉత్తర బీహార్‌లో వరద ప్రాంతాలను విమానంలో సందర్శించి డాక్టర్ రావు నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు. పశ్చిమకోసి కాల్వ పనినిసాధ్యమైనంతత్వరలో చేపట్టవలసి ఉన్నదని పత్రికా విలేఖరులకు చెప్పారు.

మైసూరు ముఖ్యమంత్రి నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్శన

హైదరాబాద్, ఆగస్టు 3:— మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప రాష్ట్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డితో వెళ్లి ఇక్కడికి 90 మైళ్ళలోగల నాగార్జునసాగర్ ప్రాజెక్టును నేడు సందర్శించారు.

విజయవాడ మద్రాసు మధ్య ఎలక్ట్రిక్ రైళ్లు

రైల్వేబోర్డు యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— దక్షిణ రైల్వే మండలంలోని మద్రాసు — విజయవాడ, మద్రాసు — కొచ్చిన్ రైలు మార్గాలపై విద్యుచ్ఛక్తి రైళ్ళు నడపడానికి విస్తృత పథకాన్ని రైల్వేబోర్డు పరిశీలిస్తున్నది.

ఈ రైలు మార్గాలపై రవాణా ప్రయాణాల రద్దీ చాలా ఎక్కువగా ఉన్నందున చతుర్థ ప్రణాళిక కాలంలో ఈ మార్గాలను విద్యుదీకరణ చేసే నిమిత్తం రైల్వేబోర్డు కూలంకషంగా పరిశీలన జరుపుతున్నది. గుంతకల్లు నుంచి ముడి ఖనిజాలు ఎగుమతికి డీసిల్ రైళ్ళు నడిపే విషయం కూడా ఆలోచనలో ఉన్నదట.

విమానవిన్యాసచర్చకై బ్రిటన్, అమెరికాల తొలిజట్టు రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— ఇండియా, బ్రిటన్, అమెరికాల సంయుక్త విమాన విన్యాసాల శిక్షణ ఏర్పాటులను గురించి చర్చించడానికై, బ్రిటన్, అమెరికాల వైమానికుల తొలిజట్టు ఇచ్చటకు చేరుకొన్నది.

బ్రిటిష్ ప్రతినిధివర్గంలో 11 గురుసభ్యులు వున్నారు. అమెరికా సాంకేతిక నిపుణుల తొలిజట్టులో, కొంతమంది, ఇచ్చట పనిచేస్తున్న అమెరికన్లు వున్నారు.

గ్యాసొలైన్ సప్లయ్, వాతావరణ పరిశోధన, సంజ్ఞలద్వారా సమాచార సేకరణ మున్నగు విషయాలపై మూడురాజ్యాల ప్రతినిధులు చర్చించగలరని తెలియవస్తున్నది.

మూడు రాజ్యాలకు సంబంధించిన ఈ చర్చలలో రహస్యాలు కాపాడబడగలవని, ఆయుధ పరికరాల భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోబడగలవని, భారత విదేశవ్యవహారాల ప్రతినిధి పత్రికా విలేఖరులకు తెలియచేశారు.

అమెరికా, సోవియెట్ పరికరాలు కలగా పులగం కారాదని వాషింగ్టన్ వెలిబుచ్చిన ఆందోళనను పురస్కరించుకొని, ఆయన పైవిధంగా, నొక్కివక్కాణించారు.

ఉత్తర సరిహద్దుల పరిస్థితిలో మార్పు వచ్చినట్లు వార్తరాలేదని, ఆయన తెలియచేశారు.

నిన్న రక్షణ మంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశానికి రక్షణమంత్రి, రక్షణశాఖ కార్యదర్శి, ముగ్గురు ప్రధాన దళాధిపతులు హాజరయారు.

నిర్బంధ పొదుపు పథకం డిపాజిట్లు

దేశమంతటా జూలైలో 15 లక్షలు మాత్రమే వసూలయినట్లు వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 3 :— దేశమంతటా పోస్టు ఆఫీసులలో 156170 నిర్బంధ పొదుపు పథకం అకౌంట్లు ప్రారంభించారని, జూలై నుంచి యింతవరకు 15 లక్షల రూపాయలు డిపాజిట్ల రూపంలో లభించినవని, ప్రభుత్వం ప్రకటించిన వివరాలు తెలియజేస్తున్నాయి.

ప్రస్తుతం ఆదాయపు పన్ను చెల్లించేవారు జీతాలు ఉన్న ఉద్యోగులకుమాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. పోస్టు ఆఫీసులు మాత్రమే కాక, కొన్ని ప్రయివేటు బ్యాంకులుకూడా డిపాజిట్లను స్వీకరిస్తున్నాయి.

156170 డిపాజిట్లలోను 138481 డిపాజిట్లు జీతాలున్న ఉద్యోగులకు చెందుతవి. మిగిలినవి ఆదాయం పన్ను చెల్లించేవారివి.

నిర్బంధ పొదుపు డిపాజిట్లలో మహారాష్ట్రకు అగ్రస్థానం లభించింది. మహారాష్ట్రంలో 81302 డిపాజిట్ అకౌంట్లు ప్రారంభించారు. మహారాష్ట్ర తరువాత బెంగాలుకు ద్వితీయస్థానంలభించింది. బెంగాలులో 20200 అకౌంట్లు ప్రారంభించారు. అన్ని రాష్ట్రాలకంటె ఒరిస్సాలో తక్కువ అకౌంట్లు వున్నాయి. ఒరిస్సాలో 1628 అకౌంట్లు మాత్రమే ప్రారంభించారు.

కేరళలో జూలై నెలలో నిర్బంధ పొదుపు పథకంవల్ల ఇంతవరకు 76452 రూపాయలు మాత్రం లభించాయి. కేరళరాష్ట్రంలో 8787 డిపాజిట్లు మాత్రం ప్రారంభించారు.

యు. పి. సి. సి. సమావేశం రద్దు

లక్నో, ఆగస్టు 3:—ఆగస్టు 18 న జరగవలసిన ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సమావేశాన్ని రద్దుచేస్తూ, నేడు యు.పి. సి. సి. ప్రెసిడెంటు శ్రీ జైయిన్ ప్రకటించారు. ఆ సమావేశాన్నిజరపరాదని పార్లమెంటరీబోర్డు ఆదేశించిన సంగతి పాఠకులకు విదితమే.

నిర్ణీత కార్యక్రమంప్రకారం యు.పి.సి.సి. కార్యవర్గ సమావేశం మాత్రం జరుగుతుంది. ఇతర విషయాలను చర్చిస్తారని, శ్రీ జైయిన్ చెప్పారు.

ఇండియాకు అన్నివిధాల సోవియెట్ సహాయం

—: x :—

శ్రీ ఆర్. కె. నెహ్రూ విశ్వాసం

మాస్కో, ఆగస్టు 3 :— శాంతి పరిరక్షణపట్ల తన ప్రయత్నాల కనుగుణంగా, సోవియెట్ యూనియన్, అన్నివిధాల భారతదేశానికి సహాయంచేయగలదని తాను విశ్వసిస్తున్నానని, నిన్న యిచ్చట అంతరాతీయ పత్రికా విలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ భారత విదేశవ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ ప్రకటించారు.

చైనా ఇండియాల సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కరింపబడాలని సోవియెట్ నాయకులు అభిలషిస్తున్నట్లు ఆయన తెలియచేశారు.

ఎట్టి ఒత్తిడి వచ్చినప్పటికీ, సోవియెట్ యూనియన్ తన ప్రధాన సిద్ధాంతాలైన శాంతి సహజీవన విధానాన్ని పరిత్యజించబోదని సోవియెట్ యూనియన్ నొక్కివక్కాణించినట్లు ఆయన ప్రకటించారు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ, బెల్గ్రేడ్, ప్రాగ్, బుడాపెస్టు నగరాలలో పర్యటించి వచ్చినపిమ్మట యిచ్చట జరిగిన విలేఖరుల గోష్ఠిలో ప్రసంగించినప్పుడు, చైనా తిరిగి ఇండియాపై దాడిచేసినట్లయితే, సోవియెట్‌యూనియన్ భారతదేశానికి సహాయం చేయగలదని మీరు ఆశిస్తున్నారా అని విలేఖరులు ప్రశ్నించారు.

పాకిస్తాన్‌తో చైనా, చేతులు కలపడంపట్ల సోషలిస్టు దేశాలకు భారతదేశంపట్ల ఆందోళన కలిగించకపోయినా, విస్మయవిభ్రాంతులు కలిగించినవని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణ ప్రమాదం వున్నప్పటికీ, భారతదేశం, తన అభివృద్ధి పథకాలను తగ్గించుకొనబోదని ఆయన స్పష్టంచేశారు.

తన జాతీయ ప్రాదేశిక ప్రాంతాలను పరిరక్షించుకొనడం, ఆర్థిక విధానను పెంపొందించుకొని, ప్రజల జీవనస్థాయిని అభివృద్ధి చేయడం, తన జాతీయ గౌరవప్రతిష్ఠలకు భంగంకానిరీతిలో, చైనాతో సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనడం, ఈ లక్ష్యాలపట్ల ప్రస్తుతం భారతదేశ దృష్టి నిమగ్నమై వున్నదని ఆయన వక్కాణించారు.

ఇటీవల మాస్కోలో కుదిరిన అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధపు ఒడంబడిక శాంతి సాధనకు తోడ్పడి సత్ఫలితాలను చేకూర్చగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

ఇండియా రష్యాలమధ్య ఆర్థిక సంబంధాలు అభివృద్ధి చెందినవని, దీనివల్ల ఉభయ దేశాల స్నేహం మరింత సన్నిహితమైనదని ఆయన అన్నారు.

'రక్షణ సన్నాహాలు చురుకుగా కొనసాగిస్తాము'

—హోం మంత్రి శ్రీ శాస్త్రి ప్రకటన

ఇండోర్, ఆగస్టు 3:— పశ్చిమరాజ్యాలనుంచి ఇండియా సైనికసహాయం పొందుతున్నందుకు, సంయుక్త వైమానిక విన్యాసాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుంటున్నందుకు పార్లమెంటులో ప్రతిపక్షాలు, ముఖ్యంగా కమ్యూనిస్టులు ఎంతగా విమర్శించినప్పటికీ, రక్షణసన్నాహాలను యథావిధిగా కొనసాగించడానికే భారతప్రభుత్వం సంకల్పించుకున్నదని హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి స్పష్టంచేశారు.

ప్రదేశ్‌కాంగ్రెస్ ఆధ్వర్యాన ఏర్పాటుచేయబడిన రాష్ట్రస్థాయి కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరంలో కేంద్ర హోంమంత్రి శ్రీ శాస్త్రి ప్రసంగించారు.

సభకు వివిధ జిల్లాలనుంచి 200 మంది కాంగ్రెస్ ప్రతినిధులేకాక రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బి. ఎ. మండ్లోయ్, ఇంకా రాష్ట్ర మంత్రులు, ఉపమంత్రులు హాజరైనారు.

మధ్యప్రదేశ్ అడహాక్ కాంగ్రెస్ కమిటీ కన్వీనర్ శ్రీ ఆ. డి. టోట్లా సభకు అధ్యక్షత వహించారు.

గత సంవత్సరం అక్టోబరులో చైనీస్‌దాడి జరిపినప్పటికంటె, ఇప్పుడు ఇండియా సైనికంగా బాగా ఆయత్తమై ఉన్నదని, కనుక ప్రజలు ఏవిధమైన ఆందోళన, భయం, నిరాశ చెందవలసిన పనిలేదని శ్రీ శాస్త్రి తెలియజేశారు. అవసరమైతే అమెరికా, సోవియెట్ యూనియన్‌లు రెండూ కూడా ఇండియాకు సహాయం చేయడానికి అంగీకరించినవని చెపుతూ, భారతదేశంపై చైనా తిరిగి దాడిచేసేయెడల అమెరికా పూర్తిగా సహాయం చేయగలదని ప్రెసిడెంట్

(మిగతా 3 వ పేజీలో)

త్వరలోనే చైనాచే యాటంబాంబు పాటవ పరీక్ష

హోంమంత్రి శాస్త్రి ప్రకటన

ఇండోర్, ఆగస్టు 3:— వచ్చే రెండు, మూడు మాసాలలో చైనా ఒక ఆటంబాంబును ప్రేల్చవచ్చునని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడిక్కడ ప్రకటించారు.

ఏదైనా యుద్ధంలో ఇండియాపై చైనా ఆటంబాంబును ప్రయోగిస్తే అప్పుడేం జరుగుతుందని ఒకరు ప్రశ్నించగా అందుకు శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ, అలాంటిదే సంభవిస్తే అప్పుడు భారత — చైనాల మధ్య మాత్రమే యుద్ధం జరగబోదని, అది ఒక ప్రపంచ యుద్ధంగా మారుతుందని తెలియజేశారు.

ఇండియాకు రష్యా ఆయుధ సహాయం

తమకు వార్త అందలేదని వాషింగ్టన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 3 :— కమ్యూనిస్టు చైనాకు వ్యతిరేకంగా ఇండియా రక్షణకు సోవియట్ యూనియన్ ఆయుధ సహాయ వాగ్దానం చేసినట్లు తమకు సమాచారం చేరలేదని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

ఇండియాకు అమెరికా కావిస్తున్న ఆయుధ సహాయం పట్ల అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి తమ సంతృప్తిని ప్రకటించారు.

విశాఖపట్నంలో మీడియం ట్రాన్స్‌మిటర్ కేంద్రం

ఆగస్టు 4 న ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 3 :— విశాఖపట్నంలో మీడియం వేవ్‌ట్రాన్స్‌మిటర్ కేంద్రంఆగస్టు 4 న నెలకొల్పబడుతుంది. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు కొత్త కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతారు. కేంద్రప్రసారశాఖమంత్రి డాక్టర్ గోపాలరెడ్డి యీ సందర్భంగా జరిగే సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఉషా ఫానులు

ఉషాఫానులు ఇపుడు సులభమైన నెలసరివాయిదాలలో, అదనపు ఖర్చులేకుండ లభించును. మిగతా వివరములకు, దిగువచోట్ల మా షోరూములకు దయచేసి విచ్చేయుండి.

ప్యారేలాల్ మల్‌హోత్ర

సోల్ ఏజంట్లు, ఉషా సూయింగ్ మెషిన్స్ అండ్ ఫాన్సు

పార్కురోడ్డు విజయవాడ—1 — ఏలూరు రోడ్డు, విజయవాడ—2

ఫోను: 893 ఫోను: 1282

ఇంకను గుంటూరు, తెనాలి, చీరాల, నెల్లూరు, కడప, మాచర్ల, గుడివాడ, మచిలీపట్టణంలోని మా బ్రాంచీలలో దొరకును.



ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి

బాలాజీ బ్రాండ్

మైదా సూజి అట్టా

వాడండి.

తయారుచేసినవారు:

ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (ప్రై) లిమిటెడ్,

తాడేపల్లి.

అద్దాలు ఉపయోగించటం ఆపండి

నేత్ర దృష్టి మామూలుగా ఉండదగినట్లు ఉండకపోవటం అన్ని కాలాలలోను కంటికి నిరంతరమైన శ్రమవల్ల ఏర్పడుతున్నది.

పునర్-జ్యోతి

కంటికుక్కలలో నేత్ర శ్రమ ఉపశమింప చెయ్యండి. ఇది ఎంతో ప్రసిద్ధ, ఉజ్జ్వల్‌జ్యోతితో తయారు చెయ్యబడి తామర పుష్పరందం మేళ వించబడింది. వెల బుడ్డి 1 కి రు. 4/-లు. ప్యాకింగు, వి. పి. చార్జీలు రు. 1-50 న.పై.

NEO-HERBAL PRODUCTS
23/32, Gariahat Rd., Calcutta-19.

భారతీయులు, విదేశీయులు

కూడ బుహారీవారి ఆహారాన్ని ఆస్వాదించగా జరుగుతున్నారు. ఏమంటే, ఇది శాకపాకాల విజ్ఞానంలో మాకు గల 63 సంవత్సరాల అనుభవ ఫలితము.

శ్రేడు ఎక్కగా శరీరపుష్టి కలిగేందుకు బుహారీవారి అన్ని బ్రాంచీలలో తయారు చేయబడుచున్న రకరకాల ప్రత్యేక వంటకాలతో భోజనం చెయ్యండి.

BUHARI HOTELS
MADRAS

పెరల్ & ఒపేక్

ప్లాస్టిక్ అల్లిక

బెత్తములు

ఆకర్షణీయమైన రంగులలో.

వివరములకు:

NATIONAL PLASTIC INDUSTRIES,
Manufacturers:
12, South Maddley, 1st Street,
T.Nagar, MADRAS-17.
Phone: 42368

పశువుల వేలం నోటీసు

ముర్రాజాతికి చెందిన గేదెలు, పడ్డలు, దూడలు ఒంగోలుఆవులు, దూడలు మొత్తము సుమారు 40 పశువులను తేది 11.8.63 ఆదివారము ఉదయము 11 గంటలకు విశాఖ పట్నం, హనుమంతవాక గవర్నమెంటు డైరీ ఫారం ఆవరణలో వేలము వేయబడును. వేలము పాడదలచినవారు రూ 100— ధరావత్తు చెల్లించవలయును. వేలములో పశువులను కొనిన వారు మొత్తము పైకము వెంటనేచెల్లించి ఫారము అధికారుల అనుమతిపై పశువులను తోలుకొని వెళ్ళవలయును.

కారణము తెలుపకయే వేలము రద్దుచేయుటకు గాని, నిలుపుటకుగాని సూపరింటెండెంట్ గారికి హక్కుగలదు. ఇతర షరతులు విషయములు వదరు ఆఫీసుపనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

సూపరింటెండెంటు.
గవర్నమెంటు డైరీ ఫారం హనుమంతవాక
విశాఖపట్టణం—4

చెవిటివారికి శుభవార్త

మిక్కిలి చౌకయైన మా వినికిడి సాధనం రు. 210/-ల లోపు ఖరీదు అవుతుంది. స్పెక్టకిల్ హియరింగ్ కరెక్టర్, సైంటిఫిక్ ఫిట్టింగులు.

మిక్కిలి నవీనమైన స్పెక్టకిల్ ఎయిడ్స్ చెవి వెనుక ఎయిడ్స్, ఇతర ట్రాన్సిస్టర్ సమూహాలతో మీ వినికిడి సమస్యలను అధిగమించండి. మా వినికిడి సాధన నిపుణులు శ్రీ వి. వి. రమణ దిగువ తేదీలలో ఆయా తేదీలలో ఉంటారు. మీ వినికిడి లోపాలను పరీక్షించటానికి నిరివర్ణ ఆడియోమీటర్ ఒకటి ఉన్నది. ఇంకా వివిధమైన వినికిడి సాధనాలు ఉన్నవి. వీటి ఉపయోగాన్ని నిరూపించి చూపి మీకు సరిగ్గా అమిరే రకం సాధనాన్ని మీరు మీకు తెల్పగలరు.

కర్నూలు: శ్రీ వెంకటేశ్వర హోటల్, బస్సు స్టాండు దగ్గర, కర్నూలు
1963 ఆగస్టు 6, 7, 8.

హైదరాబాద్: విజయా మైసూర్ కెఫె, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, హైదరాబాద్.
1963 ఆగస్టు 9, 10, 11, 12, 13.

మాడరన్ రేడియో కంపెనీ,
మద్రాసు-10.

భారత - సోవియట్ సాంస్కృతిక సంఘం

ఆంధ్రప్రదేశ్ మహాసభ

విజయవాడ, ఆగస్టు 2:— భారత—సోవియట్ సాంస్కృతిక సంఘం, ఆంధ్రప్రదేశ్ శాఖ మహాసభ 4వ తేదీ సాయంత్రం 5 గంటలకు విజయవాడ గాంధీనగర్‌లోని కృష్ణాజిల్లా రైస్‌మిల్లర్సు అసోసియేషన్ భవనంలో జరుగుతుంది. డాక్టర్ ఎ. వి. దాలిగా (భారత—సోవియట్ సాంస్కృతికసంఘం అధ్యక్షులు) సభకు అధ్యక్షత వహిస్తారు.

డాక్టరు జయసూర్య మహాసభను ప్రారంభిస్తారు. 4వ తేదీ ఉదయం 9 గంటలకు ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్సు (గాంధీనగర్) సోవియట్ ఆరోగ్య, విద్యా, పుస్తక ప్రదర్శనం ప్రారంభమౌతుంది.

సోవియట్ కాన్సల్ జనరల్ శ్రీ బైకోవ్ ప్రదర్శనను ప్రారంభిస్తారు. రాత్రి 8 గంటలనుండి సోవియట్ ఫిల్ములు ప్రదర్శించబడతాయి.

త్రివేండ్రం, ఆగస్టు 2:— కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ కె. ఎ. దామోదరమీనన్, వేడు ప్రజా పనుల మంత్రి, హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని కలుసుకున్నారు.

శ్రీ శోభకృతనామసంవత్సర

శ్రావణ శుద్ధ చతుర్దశి

1963 ఆగస్టు 4. ఆదివారం

శుద్ధ చతుర్దశి ప 2—36
ఉషా. రా 10—56
వర్జ్యం ఉ: 6—21 మొదలు 8—1 వరకు
దు. 3—00 నుండి 4—38 వరకు

మతాలలో ఏకత్వం

ప్రతి మతంలోనూ ప్రధానభాగం, అప్రధాన భాగం అని రెండు ఉంటాయి. అప్రధాన భాగాలు తొలగిస్తే మూలాధారమైన భాగం మిగులుతుంది. అన్నిటికీ మిగులు ఉన్నది ఏకత్వమే. దేవుడన్నా, అల్లా అన్నా, జిహోవా అన్నా, ఆత్మ అన్నా, ప్రేమ అన్నా, సీతాదేవియిము నుంచి అత్యున్నత మానవుని వరకూ సకల జీవరాసు లన్నింటా దాగివుండి జీవాన్నిచ్చేది ఈ ఏక్యతత్వమే.

— శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 4, ఆదివారం

కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం

తిరుపతిలోని కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం ప్రథమ స్నాతకోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ కేంద్ర విద్యామంత్రి డాక్టరు శ్రీ మాలి ఈ విద్యాపీఠపు జాతీయ ప్రాముఖ్యాన్ని తాము బాగా గుర్తించి వున్నామనీ, దేశంలో ఎట్టి అసాధారణ పరిస్థితులున్నప్పటికీ ఈ సంస్థకు సంపూర్ణమైన ఆర్థిక సహాయం, ఇతర సౌకర్యాలు తప్పక సమకూర్చగలమనీ అభయహస్తమిచ్చారు. ఇది చాలా సంతోషించ దగిన విషయం.

వాస్తవానికీ సంస్కృత విద్యాపీఠం సంస్కృత విశ్వవిద్యాలయంగానే ప్రారంభమై వుండవలసింది. సంస్కృత కమిషన్ అట్టి విశ్వవిద్యాలయ స్థాపననే పెక్కు ఉపపత్తులతో తన నివేదికలో సిఫారసు చేసింది. కాని, అనేక కారణాల వల్ల ఇప్పటిరూపంలో మాత్రమే దీనిని స్థాపించడం జరిగింది, ఎప్పటికైనా దీనిని విశ్వవిద్యాలయంగా పరివర్తనం చెందించక తప్పదు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా దీనికి తగిన సహాయ సంపత్తు లొనగూర్చి నప్పుడే అది సాధ్యపడుతుంది.

ప్రస్తుత ఈ విద్యాపీఠంలో సంస్కృతాధ్యాపక శిక్షణమాత్రమే ఇవ్వబడుతూ వున్నది. ముందు ముందు దీనికార్యక్రమాన్ని బాగా విస్తరింపజేయబోతున్నట్టు విద్యాపీఠాధ్యక్షులు డాక్టర్ వి. రాఘవన్ చెప్పారు. అధ్యాపక శిక్షణలో విస్తృతమైన పరిశోధనలు జరుగుతాయట. ఆధునిక విషయములపై సంస్కృత పాఠ్యగ్రంథములు తయారు చేయబడుతవట. విద్యాపీఠంలో విద్యాబోధ సంస్కృతంద్వారానే జరగవలసి వున్నది గనుక, తదనుగుణంగా పాఠ్యగ్రంథ రచన జరగడం అవసరం. ఇదిగాక, పెద్దయెత్తున శాస్త్రీయ పారిభాషిక పదకోశమొకటి తయారు చేయబడుతుందనీ, మూలమూలల నున్న సంస్కృత గ్రంథాల వ్రాతప్రతులను సంపాదించి త్వరితగతిని ప్రచురించడం జరుగుతుందనీ డాక్టరు రాఘవన్ చెప్పారు.

సంస్కృతంలో ఆధునిక విషయాలపై గ్రంథరచన చాలా అవసర మనడానికి సందేహం లేదు. సంస్కృతం ద్వారా ఆధునిక భావానుగుణంగాకూడా మరింత వికాసంచెంది ఆ భాషకు ఇప్పుడున్న ఒక గొప్పలోపం తీరినట్లవుతుంది. అనేక శతాబ్దులుగా, అనేక శాస్త్రాలలో అవిచ్ఛిన్నంగా జరుగుతూ వచ్చిన సంస్కృతభాషా వికాసం ఇటీవలి కాలంలో నిలిచిపోయింది. దానిని పూర్తించి తిరిగి దానికి అవిచ్ఛిన్న గతిని కల్పించడం ఎంతైనా అవసరం.

సంస్కృతం దేశంలోని వివిధ ప్రాంతీయ భాషల వికాసానికెంత గానో తోడ్పడింది. ఆ ప్రాంతీయ భాషల సాహచర్యంతో తాను అభివృద్ధి చెందుతూ వచ్చింది కూడా. దేశసంస్కృతి చరిత్రలో నేమి, భాషా చరిత్రలో నేమి, సంస్కృతం నిర్వహించిన పాత్ర అసాధారణం, సంస్కృతం వేరిసే తప్ప భారత సంస్కృతికి పరిపూర్ణత లేదు; ప్రాంతీయ భాషలకు పరిపుష్టి లేదు. ఇట్టి ప్రత్యేక స్థానాన్ని సంస్కృతం గడించుకొని వున్నందువల్లనే ఆ సంపదను భుక్తపరచుకోవలసిన బాధ్యత మన భారతీయులందరిపైనా ఉన్నది.

నేటి భారతదేశపు ప్రత్యేక పరిస్థితులనుబట్టి, భారతజాతీయ భాషగా సంస్కృతాన్ని వినియోగించుకోడానికి వీలు లేకపోవచ్చును, త్రిభాషా సూత్రాన్ని అనువర్తించవలసి వచ్చిన కారణాన పాఠశాలలలో సంస్కృతాన్ని నిర్బంధ పఠనీయం చేయడానికి అవకాశం లేనిమాటకూడా వాస్తవమే. ప్రాంతీయ భాష, హిందీ, ఇంగ్లీషు— ఈ మూడింటితోపాటుగా సంస్కృతంకూడా తప్పనిసరిగా చదవాలంటే సామాన్య విద్యార్థులకు చాలా కష్టమైనపనే. కాని, అంతమాత్రాన విద్యావిధానంలో దానికి సముచిత స్థానం కల్పించకపోవడం మనలను మనమే వంచించుకోడమౌతుంది. డాక్టరు శ్రీ మాలీ చెప్పినట్టు, సంస్కృతాన్ని స్వచ్ఛందంగా అభ్యసించ గోరే విద్యార్థులకు పాఠశాలల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పించడం అత్యంతావశ్యకం. అంతే కాదు. సంస్కృతభాషా జ్ఞానం లేనిదే ప్రాంతీయ భాషలకుకూడా పరిపుష్టి లేదుకనుక, ప్రాంతీయ భాషా బోధనలో ఒక దశయందు తగుమాత్రమైన సంస్కృతభాషా పరిచయం కల్పించడం కూడా అవసరమే.

పాఠశాలల్లో నిర్బంధ పఠనీయం చేయడానికి వీలులేకపోయినా సంస్కృతం విలువను గుర్తించే వున్నామన్నారు డాక్టరు శ్రీ మాలీ. ఈ మాటను సార్థకపరుచుకోవాలంటే, సంస్కృత భాషాభ్యసనాన్ని పలువిధాలుగా ప్రోత్సహించడమేకాక అలా అభ్యసించినవారికి జీవనోపాధులకు తగిన అవకాశాలు కల్పించడంకూడా అవసరం. ఎలనంటే నేర్చిన విద్య అన్నంపెట్టేది కాకపోతే, అది ఎంత మంచిదని తెలిసినా దానిని నేర్చుకోడానికి సాధారణంగా ఎవ్వరూ ముందుకు రారు. విద్యాశాఖవంటి శాఖలలో సంస్కృతం నేర్చినవారికి విశేష యోగ్యత గుర్తించడం ఇట్టి సందర్భాల్లో సముచితం కాకపోదు.

కేంద్రీయ సంస్కృత విద్యాపీఠానికి మొన్నటి స్నాతకోత్సవ సందర్భంలో తిరుపతి దేవస్థానం రు. 10 లక్షలు విరాళమివ్వడం ముదావహం. అంతేగాక, భవన నిర్మాణానికి స్థలాన్నికూడా దేవస్థానం ఇవ్వడానికి సిద్ధంగా వున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ భవన నిర్మాణం త్వరలో జరగగలదని ఆశిస్తున్నాము. మాజీమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి కృషి ఫలితంగా తిరుపతిలో నెలకొన్న యీ విద్యాపీఠం తన విస్తృత కార్యక్రమంతో త్వరితగతిని అభివృద్ధిగాంచి, అచిరకాలంలో ప్రపంచ ప్రఖ్యాతినందిన విశ్వవిద్యాలయంగాకూడా రూపొందగలదని విశ్వసిస్తున్నాము. దీని భవితవ్యంపైననే దేశంలో సంస్కృతం భవితవ్యం ఆధారపడియున్నది.

అగర్తాలా, ఆగస్టు 3:— సరిహద్దులలో పాకిస్థాన్ సేనల కేంద్రీకరణపై త్రిపుర ప్రభుత్వం తూర్పు పాకిస్థాన్‌కు తీవ్ర నిరసన తెలియజేసింది. కైలాషహర్ సబ్ డివిజన్ ప్రాంతంలో పాక్‌సేనలు కందకాల త్రవ్వకాన్ని సాగిస్తున్నట్లు వార్తలు చేరుతున్నాయి.

బెలోనియా, సబ్రూమ్ ప్రాంతంలో కూడా కొత్తగా పాకిస్థాన్ సేనల కేంద్రీకరణ కొనసాగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి.

★ రాజధాని విశేషాలు ★

మా ప్రత్యేక ప్రతినిధి

ప్రణాళికలు... ప్రజలు

ప్రభుత్వం బృహత్ప్రణాళికలు అమలు జరపవలసిన మాటనిజమే! వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి ఎంతో అవసరం. అయినా నిజమే!... అనుకోకుండా విరుచుకుపడిన 'చీనా ఆపద' నుంచి దేశాన్ని కాపాడుకోవడం అత్యవసర కర్తవ్యమనేదీ సత్యమే! ఈ అన్నిటిని మించి, ప్రజానీకానికి ఆహారంకొరత లేకుండా కాపాడ వలసిన బాధ్యతా తప్పనిదే!...

ఇన్ని తప్పనిసరి కార్యక్రమాల్లో ఒక్కసారి చిక్కుకుంది ప్రభుత్వం. ఒక సమస్యకు మార్గం ఆలోచిస్తుంటే — మరో సమస్య మీదికి వస్తుంది. దానివెనుక మరి ఒకటి... ఈ సందర్భంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిరంతర కృషిలో మునిగిపోతున్నాయి. యుద్ధ ప్రమాదాన్ని తలచి, ప్రణాళికలను ఆపుచెయ్యడం మంచిది కాదు. ఈ భారవహ పరిపాలన సాగించడంలో ప్రభుత్వవర్గీయులు సతమతంకావడం సహజమే!... ఈ స్థితిని సమర్థించుకొనేందుకు, చిత్తస్థైర్యం, రాజకీయశిల్పం చాలా అవసరం. అలాకాకుండా బండి నడిపించడం... బాటవిడిచి పల్లెపుడులోపడ్డట్టే అవుతుంది. దేశరక్షణకు ఆయుధబలం ఎంతఅవసరమో, ప్రజల ఆత్మబలం అంత అవసరమేనన్నది పెద్దలంగీకరించిన విషయమే! ధన మెంత అవసరమో... ప్రజలలో ఐకమత్యమంత అవసరమన్నదికూడా పెద్దలు నిర్ధారణచేసిన విషయమే! అలాగే ప్రగతికోసం ఉత్సాహంతో ఒక అడుగుముందుకు వేసేటప్పుడు ప్రజాజీవనాన్ని తబ్బిబ్బుకాకుండా కాపాడటంకూడా అవసరమే!... వార్తిడి చిత్తవైక్లబ్యానికి దారి తీస్తుంది... అధికార ముద్రలు... ప్రజల ఆమోదముద్రలు చెరిపేవిగా వుండరాదు.

దేశాన్ని పగతుర పాలుచెయ్యాలనేకాంక్ష ఏసంస్కార జీవికీవుండదు. దేశాన్ని అభ్యుదయ పథంలో నడవకుండా అడ్డుపడదామనే అల్పబుద్ధి... ఏకుచ్చితులకో తప్ప అనుమాత్రమైనా వుండదు. దేశరక్షణ కోరేది ప్రజలు... నిర్వహించేది ప్రజలు. విరాళాలిచ్చేది ప్రజలు...ఆయుధాలు పట్టేది ప్రజలు. దేశాన్ని సుభిక్షంచేయ కోరేది ప్రజలు... చేతనైన విధంగా దోహదం కల్పించేదీ ప్రజలే!...

అలాటి ప్రజలలోనుంచి త్యాగం, సాహసం, దాతృత్వం, ఐకమత్యం... ఉరికి వరుగులుతీసే ఉత్సుకతనుకల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. కనుక ప్రభుత్వం ఉభయతారకంగా ప్రవర్తించడంలో ఎక్కువ ప్రాదుర్భావ మేర్పడుతుంది.

ప్రణాళికాభారాన్ని వక్రమంగా నిర్వహించాలంటే పన్నులు ఎక్కువగా వెయ్యాలి. పన్నులు ఎక్కువైతే ప్రజానీకానికి కొంత బరువవుతుంది. భావిభాగ్యోదయానికి అంటుంది ప్రభుత్వమీ పన్నులు. కాదనడంలేదుకాని వర్తమానం మాటేమిటి? అంటుంది ప్రజానీకం. త్యాగం అవసరమంటుంది ప్రభుత్వం... భోగాలు వద్దు భుక్తి గడిచి వ్యక్తిత్వాలు నిలబెట్టుకొంటే చాలంటున్నది ప్రజానీకం...

రాష్ట్రప్రగతి... వర్గరాహిత్యం

మన రాష్ట్రవ్యవహారం ఆలోచిస్తే ప్రజలు ప్రభుత్వంతో అన్నివిధాలా సహకరిస్తున్నారనే చెప్పాలి. ప్రభుత్వ బాధ్యతలు గుర్తించారనే అనుకోవాలి. యుద్ధనిధుల విషయంలో ఏమీ తీసిపోలేదు. ధనవంతులమాట అలా వుంచి— సామాన్యులుసంతోషంతో విరాళాలిచ్చారు. నాయకులు తులాభారాలు తూగారు. భూములమీద అదనపుశిస్తు విధించినా విసుక్కోలేదు—పైగా నికి దిగలేదు. బంగారం ఇవ్వమంటే — ఉన్నదాంట్లోనే తీసి ఇచ్చారు. అధిక పంటలు పండించమంటే—అహరహం కృషిచేస్తున్నారు... బాండులు కొనమంటే—కొన్నారు. శ్రమదానం చెయ్యమంటే చేస్తున్నారు... ఈ అన్నిటిలో క్రమశిక్షణ పొందారనే చెప్పాలి. ఒక అనుభవజ్ఞుడుచెప్పాడు: "రాజకీయవర్గాలలోకంటె, ప్రజానీకంలోనే ఎక్కువ క్రమశిక్షణవుంది. స్వార్థత్యాగం వుంది... సహనం వుంది" అని. ఈ ఆత్మీయక పరిస్థితిలో ప్రతివ్యక్తీ ఆదిపేర భయంకరుడ్డి నిలుపవలసిన తరుణంలో, రాజకీయ వర్గాలలోనే ఐకమత్యం కుదరడంలేదనే వదంతి తప్పడంలేదు.

ఇతరవరాల మాట అలావుంచండి...కాంగ్రెసు నేతలలోనే క్రమశిక్షణ వ్యగ్యమైంది. "మంచికోసం నిలండి... వంచన కోసం కాదు" అన్నసూత్రాన్ని కూడా అవలంబించడంలేదు. ఏ రాష్ట్రంలోనూ నీలికలు లేని కాంగ్రెసు లేదు. ఎవరులలోవున్నా వారికి ఎప్పుడూ ప్రత్యర్థులుంటారు. ప్రాబల్యంకోసం పాటుపడడమే కొందరి సిద్ధాంతం. రాష్ట్రకమిటీలు రాజీలు కుదర్చలేక సతమత మవుతూనేవుంటాయి. పదవుల్లో వారివైపు మొగ్గుచూపితే, ప్రత్యర్థులకు కోపం. పాలకులను సమర్థించకపోతే ప్రగతికి అంతరాయం. ఈ రెండింటి మధ్యా నలిగిపోతూ, పాటుపడడమే ఆ సంస్థల పంతు.

మంత్రిపదవులు ఎందరికిచ్చినా, కొందరికి అసంతృప్తి తప్పదు. మంత్రిమండలిలో చేరని వారికి బయట హాందాగల పదవులైనా ఇవ్వాలి. అలా ఎందరి కివ్వగలరు? ఎన్నని సృష్టించగలరు. మంత్రివర్గంలో కుర్చీలు పెంచితే కొంత రద్దీ తగ్గుతుందనే భావం అందరికీ తెలిసిందే. కుర్చీలతోపాటు—కష్టాలుకూడా మంత్రివర్గంలో చేరుతాయనేభయంకూడా కొందరికి లేకపోలేదు. ప్రజాస్వామ్యంలో సామాన్యపౌరుడు కూడా సార్వభౌముడు. కావాలని ఆశించే అవకాశాలున్నాయి. అవి నెరవేరకపోతే కృశించే సదుపాయాలు కూడా వున్నాయి.

రాష్ట్రపతి ఉద్బోధ...

ఈ వారంలో స్వతంత్రపార్టీ సభ్యులు కొందరు రాష్ట్రపతిని కలుసుకొన్నారు. ఆసందర్భంలో రాష్ట్రపతి వారిని ఉద్బోధించారు... ఈ ఆత్యయిక పరిస్థితిలో విభేదాలు విస్మరించి, దేశక్షేమాన్ని పురస్కరించుకొని, ప్రధాన మంత్రికి, ప్రభుత్వానికి సహాయపడవలసిన అవసరం ఎంతో వుంది. అదొక్కటే అన్నివర్గాల కర్తవ్యం' అని. ఇతర వర్గాలవారికి చేసిన ఈ సూచన కాంగ్రెసు వర్గీయులకు మరింతగా అనువర్తిస్తుంది... వారు ఆదర్శప్రాయంగా నిలిచి, తక్కిన వర్గాలవారికి బోధించవలసిన అవసరం వుంది. కనుక ప్రగతి కార్యక్రమాల దృష్ట్యా, చీనా దుష్టవైఖరి దృష్ట్యా—సమైక్యతకూ, సహకారానికీ అన్నివర్గాలవారి ఐకమత్యంతో మెలగడంఅవసరం. ఆనాడు ప్రజల్లోనైతం త్యాగానికి ప్రోత్సాహం లభిస్తుంది... సేవకు ఉత్సాహం ఉప్పొంగుతుంది. పరీక్షా సమయంలో సుక్షేత్రులు కాలేనివారు ఎప్పుడూ కాలేరు.

విపరీత ధరలూ... విన్నపాలూ!

కారణాలేమైనా కానివ్వండి — నిత్యావసరాల ధరలు పెరిగిపోతున్న మాట మాత్రం సత్యం. ధనవంతులు ఇలాటి ఎద్దడికి తట్టుకోవచ్చు. కాని మధ్యతరగతి, బీద కుటుంబాలు భరించలేక సతమతమవుతున్నాయి. విలాసంకోసం, షోకుకోసం కాకపోయినా, దుస్తులా, పంచభక్ష్యాన్నాలు కాకపోయినా — కడుపునిండే ఆహారం వుండడం అవసరం.

ధరలు పెరిగిపోతున్నాయనే ఆందోళన ప్రజలలోనూ బయలుదేరింది — ప్రభుత్వం దృష్టికీ వచ్చింది. ఆహారధాన్యాల విషయంలో కరువులేదన్నారు వ్యవసాయ మంత్రిగారు. శుభవార్తే! ... 'చౌక డిపోలు' కార్యక్రమం లేకపోవడమే — బియ్యం కొరత లేదనటానికి తార్కాణం అన్నారు మంత్రిగారు... ముతక బియ్యం ధరలుపెరిగినా, మంచి రకాలు పెరగలేదన్నారు. అంటే సన్నవారాలకు ఇబ్బంది లేదు... గంజి త్రాగేవారికే నష్టమనిపిస్తున్నది. ఏమైనా బియ్యానికి అల్లాడవలసిన పనిలేదన్నారు.

పోతే పంచదార విషయంలో అంతులేని రగడ బయలుదేరింది. రాష్ట్రంలోఫ్యాక్టరీలుండికూడా ఇబ్బంది పడవలసి వచ్చింది. కారణం—అమ్మకందారులు కల్పించే అవకతవకలే నన్నారు. నిజం కావచ్చు. దేశంలోపండే ప్రతివస్తువా,వ్యాపారుల చేతుల్లో పడటం, వారు వాటిని ముద్దాడి ధరలు పెంచడం — ప్రజలు వాటిని కొని తెచ్చుకోలేక శతమతమవడం తప్పనిసరి అవుతున్నది. మంచి ఎప్పుడు అమ్ముతున్నారు! లేదా? అనే పరీక్ష చెయ్యడమే తక్కువగా వుంది. వ్యాపారస్థులు నెయ్యి అన్నది నెయ్యి — నూనె అన్నది నూనె! అలా చెలామణి అయిపోతున్నది వస్తుప్రపంచం. వాటితోనే ప్రజానీకం సంతృప్తి చెందవలసి వస్తున్నది. ఆ స్థితిమ ఎప్పుడూ కూడా అందని స్థితి వచ్చింది.

మంచి బెల్లం రవాణా అరికట్టితే, చక్కెర ధర తగ్గి, అందుబాటులోకి వస్తుందంటున్నారు. చక్కెర పరిశ్రమకొంత కోటా కేంద్రాన్ని అడిగామంటున్నారు. కందులు మినుములు ఎక్కువగా పండటంలేదు గనుక ధర పెరిగిందంటున్నారు. విరసకాయలు పండినా ధర పెరిగినమాట నిజమే అంటున్నారు. కారణాలేమైనా, వస్తువుల ధరలు పెరగడం—అందకపోవడం జరుగుతున్నది. ప్రభుత్వం ఈవిషయంలో తగిన శ్రద్ధ వహించి ప్రజలలో కలిగిన ఆలజడిని తగ్గించడానికి ప్రయత్నించడం అవసరం. వ్యాపారస్థులు కల్పించే ఇబ్బందుల్లో నుంచైనా తప్పించడం తక్షణ కర్తవ్యం. సెల్సుటాక్సులో కొన్నిహెచ్చింపులు కూడా జరిగింది. టాక్సు అప్పుడుల్లా వారికి వలకే హెచ్చుతుంది... ప్రభుత్వం ధరను రెండు మెట్లు ఎక్కిస్తే వారు మరో నాలుగుమెట్లు ఎక్కించడం మామూలు. ఈ పరిస్థితి తప్పించడంద్వారా సామాన్య ప్రజానీకానికి కొంత శాంతి కల్పించడం జరుగుతుంది.

మంత్రి శ్రీనివాసరావు

మంత్రి శ్రీనివాసరావుగారు బ్రిటిష్ డ్రామా లీగ్‌లో డ్రామా ప్రొడక్షను శాఖలో మూడు నెలలపాటు తర్ఫీయతు పొంది హైదరాబాదు తిరిగి వచ్చారు. లండనులోని డ్రామాబోర్డువారు వీరికి డిప్లమా ఇచ్చారు. శ్రీనివాసరావుగారు చిరకాలంగా నాటకరంగంలో కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడమీ సభ్యులు. నాట్య విద్యాలయంలో అధ్యాపకులు. 1960లో బొంబాయి, హార్బర్టు మార్షల్ సహాయంతో నాటకశాఖకు చెందిన శిక్షణ పొందారు. ఇదివరలో బ్రిటనులో ఇద్దరు ఆంధ్రులు తర్ఫీయతుపొంది వచ్చారు. శ్రీనివాసరావుగారు నటులు, దర్శకులు ప్రాధ్యాపకులు.

మలయేసియాపై మనిలాసభలో విభేదాలు

మనిలా, ఆగస్టు 3:—

మలయేసియా ఫెడరేషన్ సమస్యపై ఇండోనేసియా, ఫిలిప్పీన్స్ దేశాలు మలయాపై బరిని ప్రతిఘటించడంవల్ల ప్రస్తుతం మనిలాలో జరుగుతున్న మూడు రాజ్యాల శిఖరాగ్రసభ భగ్నమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

'మాఫిలిండో' సమాఖ్య ఏర్పాటుకు అంగీకరిస్తూ విన్నవే ఈ మూడు రాజ్యాలు ప్రకటించాయి. కాని మలయేసియా ఫెడరేషన్ విషయంలో మూడు రాజ్యాల మధ్య తీవ్ర విభేదాలు పొడసూపడంవల్ల సమావేశం విఫలమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

ఆగస్టు 31 నాటికే మలయేసియా ఫెడరేషన్ అవతరించాలని మలయా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ పట్టుబడుతున్నారు. కాని, మలయేసియాలో చేరడం బ్రిటిష్ బోర్నియో సారవాక్ ప్రజలకు ఇష్టమున్నదో లేదో తెలుసుకోడానికి రెఫరెండం జరిపించాలని, అంతవరకు మలయేసియా నిర్మాణాన్ని నిలిపివేయాలని ప్రెసిడెంట్ సుకర్నో,ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మాకపగల్ సూచిస్తున్నారు.

సారవాక్, బోర్నియోలలో రెఫరెండం జరపడానికి కనీసం ఆరువారాలు అయినా పట్టగలదని సమితి అధికారులు అంచనా వేశారు.

మలయేసియాపై మూడు రాజ్యాలమధ్య ఒడంబడిక కుదరగలదని ఆదిలో అందరు ఆశించారు. కాని చివరిక్షణంలో మలయా ప్రధాని 'కఠినవైఖరి' అవలంబించడంతో అంతవరకు వున్న ఆశలు అడుగంటాయి.

బోర్నియో, సారవాక్‌లలో రెఫరెండం జరపవలసినది లేనిది బ్రిటన్ నిర్ణయించాలని ఇండోనేసియా, ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రులు విడివిడిగా ప్రకటించారు. మలయేసియా ఫెడరేషన్ ఆగస్టు 31 నాటికి ఏర్పడాలని ఇటీవల లండన్‌లో ఒడంబడిక కుదిరింది.

బోర్నియో, సారవాక్‌లలో ఇప్పటికీ బ్రిటన్‌కు అధికారం కలదని అందుచేత ఈ రెండు ప్రాంతాలలో రెఫరెండం జరపడానికి బ్రిటన్ సహకారం అవసరమని ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి లోపెజ్ ప్రకటించారు. మనిలాలో జరుగుతున్న శిఖరాగ్ర సభ ఆదివారంనాటికి పొడిగించబడిందని ఆయన అన్నారు.

శిఖరాగ్ర సభను పొడిగించే అవకాశం కలదని దీనికి కాలనిర్ణయం అవసరంలేదని ఇండోనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో ప్రకటించారు. మలయేసియా ఫెడరేషన్‌పై ఉథాంట్ నుండి వచ్చిన సందేశంవల్ల ఇప్పుడున్న విభేదాల పరిష్కారానికిమార్గం ఏర్పడిందని సుబాంద్రియో వివరించారు.

సారవాక్, బోర్నియోలలో రెఫరెండం విషయమై మూడు రాజ్యాలు పంపిన విజ్ఞప్తికి సమాధానంగా ఉథాంట్ ఈ సందేశాన్ని పంపారని తెలుస్తున్నది.

మాస్కోలో ప్రాక్‌పశ్చిమ రాజ్యాల చర్చలు

మాస్కో, ఆగస్టు 3:— అణ్వస్త్ర పరీక్షల పాక్షిక ఒడంబడికపై సంతకాలు చేయడానికి అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్, బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హ్యూమ్ శనివారంనాటికి మాస్కో చేరుకుంటారు. ఒడంబడికపై సంతకాలు చేసే సమయానికి సోవియట్ ప్రధాని కృశ్చేవ్, మిత్రరాజ్య సమితి కార్యదర్శి ఉథాంట్ హాజరవుతారు.

కృశ్చేవ్ విశ్రాంతి తీసుకోడానికి మాస్కోనుండి బయలుదేరాలని చేసుకొన్న నిర్ణయం వాయిదా వేసుకున్నారు. వచ్చేవారంలో తిరిగి మాస్కోలో ప్రారంభమయ్యే ప్రాక్‌పశ్చిమ రాజ్యాల సమావేశంలో కృశ్చేవ్ ప్రధాన పాత్రను నిర్వహిస్తారు. అమెరికా, బ్రిటన్ ప్రతినిధులు కూడా సోవియట్ యూనియన్‌తో ఒడంబడికకు రావడానికిగల అంశాలను పరిశీలిస్తారు.

మోహిత వీణ

కామినీ కాంచనాలు మనిషిని కావలసినంత లోబరచుకోగలవన్న సత్యం ఏనాడో మనిషి కనిపెట్టినాడు.

ఒకొకప్పుడు ధనం చూసి చేయి చాచేవారు కూడా, ధమ్మిల్లం చూసి చేతులు చాస్తారు. కాబట్టే, అనాదిగా ఇతరులను ప్రలోభపెట్టడానికి ప్రమదలను వినియోగించడం జరుగుతున్నది.

మరి రాజులు చారచక్షువు అన్నారు, కౌటిల్యుని అర్థనీతి కోవిదులు కూడా.

సహజంగా శత్రువు ఆయువు పట్టు ఆనుపానులు తెలుసుకొనడానికి గూఢచారుల ద్వారా అన్నివిధాలా తీవ్రప్రయత్నం చేస్తాయి.

అందులో సామదాన భేద దండోపాయాలన్నీ ఉపయోగించుకునేందుకు ఆ చారులు వెనుదీయరు. కొందరికి ధనం ఎర చూపుతారు.

కొందరికి అధికారం ఆశపెడతారు.

కొందరికి రాజ్యమే కట్టబెడతామంటారు.

ఇవన్నీ ఒకవిధంగా, వాటి ఆశతో పూర్తిగా విరోధులవైపు పోయేవారి విషయంలోనే పనిచేస్తాయి.

అలాకాక వారికి తెలియకుండానే వారిని తమకు చారులుగా చేసుకునే పట్ల పనికిరావు.

• • •

అలా బుద్ధిపూర్వకంగాకాక, అప్రయత్నంగా అనాలోచితంగా కొందరు పరపక్ష ప్రధానులను లొంగదీసుకుంటే తప్ప, లేదా వారితో కొన్ని సంగతులు రాబట్టితే తప్ప గూఢచారిదళం విజయవంతం కాదు.

అలాంటప్పుడే రకరకాల సమ్మోహనాస్త్రాలనూ వినియోగిస్తారు.

వానిలో ప్రధానమైన సమ్మోహనం మోహినీ ప్రయోగం.

అందమైన సుందరాంగులను వీరు తరతరా తమ దళంలో ఉంచుకుంటారు.

వారిని కళాకారులనేపేరా, మరో పేరా, మరోపేరా పరభూములకు వదలుతారు.

లేదా ఆ దేశంలోనే ఉన్న ఏ దివ్యసుందరి మారగాత్రంనో తమబుట్టలో వేసుకుంటారు.

అలాంటి గాయనీ గాయకుల ద్వారానో, నారాంగనల ద్వారానో, ఇంకా తెగించితే యోగినీ వేషధారులలోనున్న ఆ భోగినులద్వారానో అక్కడి పెద్ద తలకాయలను వలలో వేసుకుంటారు.

కాముకపతులకు కళ్ళు కానరావంటారు.

అలా ఆ కామినీ వశంవదులైనవారిని ఏ ప్రమత్తస్థితిలోనో వాగించి ఎన్నెన్ని రహస్యాలనో సంపాదిస్తారు.

• •

ఈ కథ అనూహ్యంగా నడుస్తూనే ఉన్నది.

మొన్న మొన్నటి మాతాహారిదాకా ఈ కథే దేశకాల పాత్రాదులకు లొనై కాస్త మారుతూ పునరావృత్తం అవుతున్నది.

ఇప్పటి కీలర్ ఉదంతం లాంటిని ఆ కథనే మరొక రూపంలో పునశ్చరితం చేస్తున్నవి.

చక్కని జల్లెరియా చక్కెర బొంబులను కొందరిని ఒకానొక గూఢచారివర్గం ఇరాక్‌లో వినియోగించి పనిచేస్తున్నదని ఆల్‌జమ్హర్ పత్రికలో జమీల్ సబ్రీ వ్రాశారు.

ఇలా ఈ కామినులూ, మోహినీలూ ఏదోవిధంగా ఎన్నెన్ని దేశాలు, ఎన్నెన్ని దేశాలలో, ఏయే రీతులలో వినియోగించుకుంటున్నారో తెలియదు.

ఎప్పుడో ఏదో ఒకటి బయట పడుతూ ఉంటుంది.

అప్పుడందరూ నివ్వెరపోతారు.

కొన్నాళ్లపాటు అతి జాగ్రత్తగా తెలియని తరుణుల జోలికిపోకుండా ప్రధానశాఖల అధికారులూ వారూ ప్రతిపోటా అప్రమత్తులై వుంటారేమో తెలియదు.

కానీ, ఆ ఉడుకువాప్తా చల్లారగానే మళ్లీ యథావిధిగా ఈతతంగం నడుస్తుంది. కాముకులైతే రకరకాల చకితేక్షణలూ ఏ గొప్పవానినో ఊరించి, కైసారించి, చెంపలు వాయించి వదలుతూనే ఉంటారు.

• •

ఇలాంటి జెడద ఏ దేశంలోనైనా రావచ్చు. ఏ రూపంలోనైనా రావచ్చు.

మామూలు సమయాలలోనే ఇలాంటి మాయాజాలం విసరడం జరుగుతుంది.

అందులో ఏరులుగా ఈ ఏలనాగలూ వారూ సర్వసిద్ధంగా ఉంటారు.

ఎన్నెన్ని రూపాంతరాలో తాము ముందుగానే అనేక ప్రధాన సింహద్వారాలలోనికి ప్రవేశం సంపాదించుకొని కూడా ఉంటారు.

అలాంటి సామాన్య పరిస్థితులలో ఏగొడవా ఉండదు.

కానీ, అసాధారణ పరిస్థితులు వచ్చేటప్పుడే వారు తమ ప్రాబల్యం చిరమూ, స్థిరమూ చేసుకొని ఉంటారు గనుకా, అప్పటికే చాలా సమాచారం స్వాయత్తం చేసుకొని ఉంటారు గనుకా, పరిస్థితివిషమించగనే చకచకా తమ వలలోనికి పెరిని లాగివేసుకుంటారు. పీల్చి పిప్పిచేసి బయటికి పారవేసి చక్కాపోతూనూ ఉంటారు.

• • •

అందుకనే మన పెద్దలు ప్రధాన పదవారాధికారులూ, సచివాదులూ, మరే కొన్ని కీలక స్థానాలలో పనిచేసేవారూ వనితల్నివ్యసనాలకూ దూరులుగా ఉండాలంటారు.

"వేటాడి, పానంబు జూదంబు, వేట..." ఇత్యాదులలో ఏ కాస్త అనుక్తులైనా ఇలాంటి మాయా జాలాలలో పడి పోక తప్పదు.

కేవలం నీతి, అవినీతి వైయక్తికమైనవికావు. తానొకడూ తన వ్యక్తిగత జీవితంలో ఏం చేస్తేనేం అంటే కుదరదు.

అలాంటి వ్యక్తులే ఏనాడో కాలుజారి ఎంత ప్రభుదేశ భక్తిపరాయణులైనా, ఇలా విరోధి గూఢచారివర్గంతో దెబ్బతిని,తద్వారాతమకేకాక, తమ దేశానికి, తోడివారికీ కూడా ముప్పు తెచ్చుకుంటారు.

అనలీ కామినీ ప్రలోభాలకూ, వానికీ లొంగక సంయమం అలవరచుకోవడ మొక్కటే విమోచన మార్గం.

వ్యక్తిగా నీతిపరులు కానివారు ఎప్పుడో ఒకప్పుడు తాము కీలక స్థానాలలోనే ఉంటే ఇలాంటినాటకలో బోల్తాపడక మానరు.

లేఖలు

ఆంధ్రకు ప్రత్యేకంగా రైల్వేజోన్

అయ్యా,

"ఆంధ్రప్రభ" జూలై 4 వ తేదీ సంచికలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆగ్నేయ రైల్వే వారు తెలుగులో టైంటేబిల్సు ప్రచురించడం తాము చూడనట్లు వ్రాసినారు. అది సరికాదని, ప్రతి ఏప్రిలు, అక్టోబరు 1 వ తేదీకి అవి వెలువడుచున్నట్లు ఆగ్నేయ రైల్వే ప్ర. సం. శాఖాధికారి శ్రీ జే. కె. ఘోష్ 16 వ తేదీ ఆంధ్రప్రభలో 'లేఖలు' శీర్షికలో వివరించియున్నారు. ఇది నిజం. వారు వ్రాసినట్టు ప్రతి ఆరు నెలలకు తెలుగు టైంటేబిల్సు బరంపురం ప్రెస్సులలోనే ప్రచురింపబడి వెలువడుచున్నవి.

కాని,గతంలోఒక సంవత్సరానికిపైగా క్రిందటి వరకు బరంపురంనుండి బాలసూర్ (ఆగ్నేయ రైల్వే)వరకు ప్లాటుఫారములందు స్టేషను పేర్లు తెలుగులో కూడా యుండెడివి. అటులనే ఇచ్ఛాపురంనుండి వాల్తేరువరకు ఒరియాలో కూడా ఉండెడివి. కాని ప్రస్తుతం అవాదిరిగా లేవు. ఈ భాషలు చెరిపివేయు సమయం, జాతీయ సమైక్యతాసంఘం ఎన్. ఐ. సి. నియామకం ఇంచుమించు ఒకేసమయంలో జరిగినవి.

గంజాంజిల్లా ఒకానొకప్పుడు ఆంధ్ర సర్కారు జిల్లాలలో ఒకటని అందరికీ తెలిసినదే. అంటే ఈ జిల్లాలలో నున్న బరంపురం, ఛత్రపురం (రైల్వేలైనులో నున్న పట్టణములు) ఆంధ్రప్రాంతంతో ఇప్పటికీ అనేక సంబంధ బాంధవ్యాలు కల్గియున్న విషయం జగద్విఖ్యాతం.

ఇంతకూ రైల్వే ప్లాటుఫారంపై ఏభాషలోనైనా స్టేషనుపేరు వ్రాయడం ఎందుకు? అది స్టేషనులో దిగే ప్రయాణీకులు తెలుసుకుందుకేగా. అయితే బరంపురంలో ఆంధ్రులుతక్కువదిగుటలేదే (ఎక్కుటకూడా)!అందులో ఇంగ్లీషు, ఒరియా హిందీరాక మాతృభాష తెలిసిన (ఆంధ్రప్రాంతీయులు) వారుకూడా ఉందురుగా. వారి సంగతేమిటి? ఇంతకూ మూడు భాషలున్నపుడు ఇంకొకభాష ఉంటే బోర్డుకు బరువా? పోనీ ఏదైనా కొత్త అనుకుంటే 1936 ముందు నుంచి(ఒరిస్సా వ్యవస్థాపన) కూడా ఉన్నట్టు వంటివి ఇప్పుడు చెరిపివేయడంలో అర్థమేమిటి ఇదేనా జాతీయ సమైక్యం? అల్ప సంఖ్యాక భాషా వర్గాలవారి యెడల చూపవలసిన వైఖరి ఇది యేనా?

పైగా, రైల్వేలు రాష్ట్రపరం కావే! కేంద్ర ఆధ్వర్యంలో నున్న వాటికి కూడా ఈ పక్షపాతం చేయువలసిన అవసరమేమిటి? కనుక ఇకనైనా అధికారులు పూర్వంవలెనే గంజాం జిల్లాలో తెలుగుపేర్లు, శ్రీకాకుళం జిల్లాలో ఒరియా వ్రాయించగలందులకు కోరుచున్నాను.

ఇంకొక విషయం. ఆంధ్రకు ప్రత్యేకరైల్వే జోను ఏర్పడితే ఎంతవరకు ఉంటుంది అనే ప్రశ్న వుంది. ఎందుచేత నగా కేవలం ఆంధ్రప్రాంతమే అందులో చేరితే ఇంతవరకు ఇక్కడవారికి ఉన్న సదుపాయము(టైంటేబిల్సు వగైరా) ఇకపై ఉండవు.

కనుక ప్రత్యేక రైల్వే జోను ఏర్పడినట్లైతే, ఈ చివర బరంపురం వరకు పొడిగిస్తే అన్ని విధముల అనుకూలంగా నుండును. ఆ ప్రకారమైతే రెండు రైల్వేల సంధి ఇక్కడ ఉండును కనుక ఆగ్నేయ రైల్వే (గౌడవ) ఇక ఆంధ్రప్రాంతమునకు ఏమాత్రం ఉండదు. కాక బరంపురం కూడ ఆంధ్ర జోన్‌తో సంబంధం కల్గియుండును. ఈ విషయంలో నున్న సాధక బాధకములు పరిశీలించి ఆవిధంగా చేస్తే (రైల్వే జోను ఏర్పడినప్పుడు సుమండీ) విడిపోయిన సోదరులకు ఈ మాత్రమైనా సహాయంఆంధ్ర ప్రజలు చేయుటకు అవకాశం కల్గును.

ఖుర్దారోడ్డువరకు ఈ చివర పొడిగిస్తే కూడ మంచిదే, కారణమేమన గంజాం జిల్లా అంతా అందులో ఇమిడి యుంటుంది. పైగా ఖుర్దా రోడ్డు ఇప్పటికే కూడలి. రైల్వే జిల్లా ప్రధాన కేంద్రమై (వాల్తేరు వలె) యున్నది. అదికూడ సదుపాయంగానే యుండును.

అధికార్లు, ప్రముఖులు సానుభూతిలో పై విషయాలు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుచున్నాను. ముందుగా బోర్డుల విషయం సరిదిద్దడం ఆవశ్యకం.

నారాయణరావు, బరంపురం.

బాలకృష్ణాష్టకము

అయ్యా,

శ్లో: బాలం ఏమస్తు జగిదాలంబ సంబుధర
నీలాంబరాదివినుతం
లోలంబ జాల ఎమవాలం కనత్కనక చేలం
కుచేల వరదం
గోలం వెటుం వినుతశీలం అనత్తిలకపాలం
సురారి జనతా
కాలం మునీంద్రసురపాలం రమాయువతి
లోలంసదా హృదిభజే.

ఈ శ్లోకము చాలకాలము క్రిందట నేను రైలులో ప్రయాణము చేయుచుండగా ఒక పండితులు చదివారు. దాన్ని నేను వ్రాసికొన్నాను. అది 'బాల కృష్ణాష్టకము' లోని మొదటి శ్లోకమనిన్నీ, తిరుపతి కవుల రచనయనిన్నీ చెప్పినారు. మిగత శ్లోకముల కొరకెందరినో అడిగి వేసారినాను. అవి ఎక్కడ దొరకునో తెలియలేదు. మీ పత్రికా చదువరులు గాని, విజ్ఞులుగాని ఈ అష్టకమును గూర్చిన వివరములు—రచయిత ఎవరో, మీ పత్రికాముఖమునగాని, దిగువ సుదహరించిన నాచిరునామాకు గాని తెలియ పరచినచో మిక్కిలి కృతజ్ఞతతో స్వీకరింతును. ఆ శ్లోకములు అముద్రితము లైనచో వానిని తెలిసినవారు శ్లోకములన్నింటిని ప్రకటింప గోరుచున్నాను.

వెంపటి పురుషోత్తం,
సత్యనారాయణపురం, విజయవాడ—3.

ఆయుర్వేదబోర్డు పరీక్షలు

అయ్యా,

జూలై 7 వ తేదీ ఉదయం 10 గంటలనుండి 1 గంట వరకు జరిగిన రోగ విజ్ఞానము, పేపరులో 8 ప్రశ్నలు యిచ్చినారు. ఎన్ని ప్రశ్నలు వ్రాయవలసినది అంతు తెలిపియుండలేదు, పేపరులో 100 మార్కులు అనిపున్నది. ప్రశ్నలకు ఎదుట ప్రతి ప్రశ్నకు 16 మార్కులు వేసివున్నవి. అవి కూడిన మార్కుల సంఖ్య 128 అయినది. విద్యార్థులు తికమకపడుచున్నారు. అంతలో అక్కడనే వున్న బోర్డు అధ్యక్షులు శ్రీ వై. సూర్యనారాయణరావుగారి సలహాపై సూపరింటెండెంట్ యే 6 ప్రశ్నలకైనా సమాధానములు వ్రాసిన చాలునని 'ఓరల్‌'గా తెల్పియుండిరి. బోర్డు పరీక్షలు 5 కేంద్రములలో జరుగుచున్నవి. అధ్యక్షులు ఉన్న యీ కేంద్రములో యీ మార్పు తెల్పియుండిరి.

మిగిలిన కేంద్రముల వారి సంగతి ఏమగునో బోర్డువారు గమనించవలయును. ప్రశ్న పత్రములు యిచ్చి పరీక్ష సమయమున కేంద్ర సూపరింటెండెంట్ 'ఓరల్‌'గా తెలిపిన యీ మార్పు ఎంతవరకు చెల్లునో తెలియదు. బాధ్యతగల యిట్టి విషయములలో బోర్డు రిజిస్ట్రారు కూడా ఇట్టి తప్పు జరగకుండా చూచుటయేగాక యితర ముఖ్యులు కూడా యికముందు ఇలాటి పొరపాట్లు రాకుండా చేసి, ఆయుర్వేద విద్యార్థి లోకమునకు తోడ్పడగలందులకు బోర్డు అధ్యక్షులను సభ్యులను కోరుచున్నాము.

డా. ఏనుపులేటి కృష్ణమూర్తి,
తెనాలి (మెంటల్ స్పెషలిస్టు)

కాళీపట్నంపాతపాడు పాలూరా?

అయ్యా,

"ఆంధ్రప్రభ" ఆదివారం సంచికలో శ్రీనాథుని జన్మస్థానం గూర్చిన వ్యాసంలో కాళీపట్నంగూర్చిన వివరాలు చూస్తే, ఆ పాతపాడు—కాళీపట్నం ప్రాంతాలే వేంగి సాలంకాయనుల నాటి పట్నం అనగా సముద్ర తీరపు రేవు పాలూరని (ప్ర) సిస్తోంది.

సాలంకాయనుల నాడా రేవు ఎక్కువగాధాన్యం ఎగుమతులకే గాక, బర్మా, సయాం, జావా ప్రాంతాలతో సముద్ర ప్రయాణాల కువయోగించేది. బౌద్ధ యాత్రికులకానాడు ఆంధ్ర దేశంనుండి వెళ్లేందుకు, వచ్చేందుకూ ఆ పట్నమే ఎక్కువగా ఉపయోగపడినట్లుంది.

జి. ఆర్. వర్మ, తాడేపల్లిగూడెం

తూ॥ గోదావరి ఏ. ఆర్. ఓ. ల జాబితా

ఉభయవర్గాలచే సమష్టిగా డి.ఆర్.ఓ.కు సమర్పణ

(మన విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 3:— తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు కమిటీలోని ఉభయవర్గాలు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల, పోలింగ్ ఆఫీసర్లకు సంబంధించిన ఒకే జబితాను ఎట్టకేలకు తముకు సమర్పించారని నేడిక్కడ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ భగత్‌సింగ్ ఆంధ్రప్రభ ప్రతినిధికి తెలియజేశారు.

రాజీకై నిన్న డి. ఆర్. ఓ. తీవ్ర కృషిచేశారు. డి. సి. సి. కార్యవర్గ సభ్యుల సమావేశంలో శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ముఠాతత్వాన్ని నిరసించారు. ముఖ్యంగా ఈనాటి అత్యయిక పరిస్థితిలో విభేదాలను విస్మరించి, కాంగ్రెసు వాదులు సమైక్యంగా వ్యవహరించడం మంచిదని శ్రీ ఇస్మాయిల్ ఉద్బోధించారు.

ప్రశాంత వాతావరణాన్ని సృష్టించు కోవడం ద్వారా తూర్పు గోదావరిజిల్లా రాష్ట్రానికి ఆదర్శవంతం కాగలదనే ఆశాభావాన్ని నేడు శ్రీ భగత్‌సింగ్ వ్యక్తపర్చారు. డి. ఆర్. ఓ. హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. ఏ. ఆర్. ఓ. ల జాబితాను పి. ఆర్. ఓ. కు సమర్పిస్తారు.

మండల కాంగ్రెసు కమిటీల ఎన్నికలకు 16 న నామినేషన్లు స్వీకరిస్తారు.

నదీజలాల సమస్య పునఃపరిశీలన

ఆంధ్రులకు హానికరమని రాష్ట్రపతికి శ్రీ వావిలాల స్పష్టీకరణ

హైదరాబాద్, ఆగస్టు 3 :—శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం. ఎల్. ఏ), నేడిక్కడ రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకుని, కృష్ణా—గోదావరి నదీజలాల సమస్యను పునఃపరిశీలన చేయగలమని కేంద్ర ఇరిగేషన్‌మంత్రి, మహారాష్ట్ర ముఖ్యమంత్రికి హామీ ఇవ్వడం ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొనవలసి వచ్చే ప్రమాదాన్ని గురించి ఆయనకు వివరించారు.

ప్రధానినెహ్రూ, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకుశంకుస్థాపన చేస్తున్న సందర్భంలో నదీ జలాల వివాదంపై అప్పుడు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న శ్రీ హఫీజ్ మహమ్మద్‌ఇబ్రహీం చేసిన ప్రకటన న్యాయంగాను, సక్రమంగాను ఉన్నదని వ్యక్తపరిచారని, ఇప్పుడు సమస్యను తిరిగి పరిశీలిస్తామని, ప్రధాని, ఇరిగేషన్ మంత్రి హామీ ఇచ్చారని వస్తున్న వార్తలు ఆంధ్రుల మనస్సులను ఎంతో కలవర పరుస్తున్నవని శ్రీ వావిలాల, రాష్ట్రపతికి తెలియజేశారు.

అత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడం, వస్తులభారం, బంగారం కంట్రోలు ఉత్తర్వు ఫలితంగా నిరుద్యోగులయిన స్వర్ణకారుల పరిస్థితి, మున్నగు సమస్యలను గురించి కూడా శ్రీ వావిలాల, రాష్ట్రపతికి వివరించి చెప్పి పరిస్థితిని మెరుగు పరచడానికి తక్షణం ఏదో ఒక చర్య తీసుకోవాలని గట్టిగా కోరారు.

విద్యాసంస్థలను జిల్లా పరిషత్తులకు బదలాయింపు చేసిన తరవాత ఉపాధ్యాయులను తరచు బదిలీ చేయడం జరుగుతున్నదని దీనివలనవిద్యాప్రమాణాలు చాలా తగ్గిపోతున్నవని ఆయన తెలియజేశారు.

రాష్ట్ర శాసనసభ సక్రమంగా పనిచేస్తున్నట్లు వార్తాపత్రికలవలనతాము తెలుసుకుంటున్నామని చెపుతూ రాష్ట్రపతి, ఇందుకు తమ సంతృప్తిని వెల్లడించినట్లు తెలుస్తున్నది

పశ్చిమదిశగా కృష్ణాజలాల మళ్లింపు

నిజలింగప్ప ప్రాతికూల్య ప్రకటనకు శ్రీ వావిలాల హర్షం

హైదరాబాద్, ఆగస్టు 3:— కృష్ణాజలాలను పశ్చిమదిశగా మళ్ళించడానికి, రివర్ బోర్డుల ఏర్పాటుకు, ప్రాంతీయ విద్యుచ్ఛక్తి సరఫరా గ్రిడ్‌కు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప, వ్యతిరేకించడంపట్ల శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడిక్కడ తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా వీటిని వ్యతిరేకిస్తున్నదని ఆయనఅన్నారు.

ఈ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుకలిసి పనిచేయాలని కూడా శ్రీ వావిలాలకోరారు.

హోంమంత్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

శాస్త్రి చేసిన ప్రకటననుగురించి జ్ఞాపకం చేశారు.

సంయుక్తసైనికవిన్యాసాలు,కేవలంశిక్షణ కార్యక్రమమేనని, దీనివలన ఇండియా అనుసరిస్తున్న తటస్థవిధానానికి ఎట్టి భంగమూ కలుగబోదని, దేశరక్షణకు ఇట్టి శిక్షణ కార్యక్రమాలు చాలా అవసరమని శ్రీ శాస్త్రి స్పష్టపరిచారు.

ప్రభుత్వ యంత్రాంగంలో దుబారానివారణకు చర్యలు

ప్రభుత్వ యంత్రాంగంలో దుబారాను నివారించడానికి కేంద్రప్రభుత్వం కొత్తనిబంధనలను విధివిధానాలను రూపొందిస్తున్న నికూడా హోంమంత్రి శ్రీ శాస్త్రి వెల్లడించారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తల మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ హోంమంత్రి పై విషయాన్ని వెల్లడించారు.

సభకు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీమండ్లోయ్ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల డిప్యూటీమంత్రి శ్రీ పి. సి. సేటీ, మాజీముఖ్యమంత్రి శ్రీ కైలాసనాథ్‌కట్జూ, రాష్ట్ర మంత్రులు, ఉపమంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులుహాజరైనారు.

రాష్ట్రపతిచే శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం సందర్శన

హైదరాబాద్, ఆగస్టు 3 :— రాష్ట్రపతి రాధాకృష్ణన్ యాదగిరి గుట్టవద్ద శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని నిన్న సందర్శించారు. వీరివెంట రాష్ట్ర గవర్నరు శ్రీ నగేశ్ ఉన్నారు. దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి, దేవాలయకమిటీ అధ్యక్షుడు శ్రీపన్నాలాల్‌పిట్టి రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

స్వామి దర్శనం చేసిన అనంతరం రాష్ట్రపతి దేవాలయంలో ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు.

దేవాలయ కమిటీ అధ్యక్షుడు దేవాలయ కార్యకలాపాలను వివరిస్తూ రాష్ట్రపతికి అంతకుముందు నివేదికను సమర్పించారు.

దేవాలయ ఆదాయం మూడున్నర లక్షల రూపాయలు. ఈ మొత్తమంతా యాత్రీకులకు సౌకర్యాలు కల్పించేందుకు వెచ్చింపబడుతున్నదని నివేదికలో వివరించబడింది. నూట ఇరవై అయిదు ధర్మశాలలున్నాయి. పరిశుభ్రమైన మంచినీరు సరఫరా చేసేందుకు ఉద్దేశించిన పథకాన్ని అమలు పరుస్తున్నారు.

దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ శ్రీ పి. లక్ష్మయ్య అభినందనలు తెలిపారు.

మతంలోని హాయిని మానవజాతికి పంచిన మహామనిషి

శివానందకు రాష్ట్రపతి జోహార్లు

హైదరాబాద్, ఆగస్టు 3:—

హైదరాబాదు, 'డివైన్ లైఫ్ సొసైటీ' ఆధ్వర్యాన జరిగిన స్వామి శివానంద స్మారకసభలో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌గారు ప్రసంగించారు. మేయరు కుముదినీదేవిగారు సభను ప్రారంభిస్తూ శివానందజీ జీవితాన్ని గూర్చి ఉపన్యసించారు. రాధాకృష్ణన్ తమ అమూల్యమైన ఉపన్యాసంలో భారత సంస్కృతికిగల ఔన్నత్యాన్ని ఉగ్గడించారు.

"శివానందజీ ప్రజానీకానికి అంతులేని సేవ చేశారు. దానిలో వారు వ్రాసిన గ్రంథాలు, అందించిన అంతేవాసులు మనకు మిగిలారు. శివానందజీ మతంలోగల హాయిని మానవజాతికి పంచిపెట్టారు. దేశానికి వెలుగునిచ్చేది — రాజకీయ వేత్తలు కాదు, సైనికోద్యోగులు కాదు, పారిశ్రామికవేత్తలు కాదు... ప్రవక్తలే అలాటి వెలుగు నందివ్వగలిగింది.

కాలం వడివడిగా నడిచిపోతోంది. ప్రవక్తల జీవితాలు ఏ కాలానికైనా ఆదర్శంగానిలుస్తాయి... వారినుండే వెలువడిన సత్యప్రవచనాలు ఎల్లవేళలా ఎల్లతావులా వ్యాపించి వుంటాయి. విచార, ఆచార, ప్రచారా అనే మూడు ధర్మాలున్నాయి. ముందు తెలుసుకోవాలి. తర్వాత ఆచరించాలి. ఆ తర్వాత ప్రచారంచెయ్యాలి. మన సంస్కృతిలో గల గొప్పతన మిది. దీనినే పెద్దలు మనకూ రూపించి అందించారు.

యుధిష్ఠిరుడు విదురునిగూర్చి చెపుతూ "తీర్థ భూతానాం" అన్నాడు. నీరు వుండటమే కాదు... పవిత్రంగా వుండాలి. అలాటి పవిత్రం మానవులలో వుంది. దాన్ని కనుక్కోవడమే ధర్మం. మానవ హృదయంలో గల వింత పొరలలో, అనంతమైన జ్యోతి ఒకటివెలుగుతూవుంటుందెప్పుడూ. దాన్ని కనుక్కోవడమే మానవుని కర్తవ్యం.

మతంలోగల హాయిని, శాంతిని అనుభవించలేని జీవితాలు వ్యర్థంగా పరిగణింపబడతాయి. తన నుంచి ఉద్బోధించే అంతరాత్మను అణగద్రొక్కిన మానవుడు— నరపశువుగా భావించబడతాడు.

ప్రతిమానవుడూ భగవంతుని దయవలన ఉత్తేజితుడు కాగలడు. ప్రతివ్యక్తి హృదయంలో ఆధ్యాత్మికస్థితినందుకొనే అంశాలున్నాయి. వాటిని గుర్తించడం అవసరం. ప్రతి మానవుడూ ఆత్మపరంగా ఒక్కడే. అందువల్లనే బైబుల్‌లో "నేనూ నా తండ్రీ ఒక్కటే" అనే వాక్యం చెప్పబడింది.

మానవునికీ దైవానికీ మధ్య గల దూరాన్ని తగ్గించాలి. హుటాహుటిని భగవంతుని దర్శించే మార్గం అన్వేషించాలి. అప్పుడు చెప్పుకోవద్దు మన జీవితాలు ధన్యమైనాయని. భగవంతుని తెలుసుకో కలిగేవరకూ, ఆ వెలుగులో అడుగు పెట్టే వరకూ — మానవునికి 'అభివృద్ధి పథం' అనే మాట చెప్పే అధికారం లేదు. ఒక్కటే అభివృద్ధి ... అది భగవంతుని లీలను అవగాహన చేసుకోవడం ... అప్పుడే మానవ జీవితానికి లభ్యమవుతుంది — పరిపూర్తి.

తర్వాత డివైన్‌లైఫ్ సొసైటీ పక్షాన శ్రీ సుబ్బారావుగారు శివానందస్వామి బోధనలను గురించి ప్రసంగించారు.

రెండు కొత్తతపాలాబిళ్లలు

ఢిల్లీ, ఆగస్టు 2:— చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా మనం సాగిస్తున్న జాతీయ రక్షణ సన్నాహాలకు చిహ్నంగా స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రత్యేకంగా రెండు తపాలా బిళ్ళలు విడుదల చేయబడుతున్నవి.

ఈ బిళ్ళలలో ఒకదాని విలువ ఒక రూపాయి. రెండవదాని విలువ 15 నయాపైసలు.

విజయవాడ స్టేషన్‌యార్డ్ అభివృద్ధికి పథకం

ఈ ఏడాదే ప్రారంభిస్తామని దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ ప్రకటన

విజయవాడ, ఆగస్టు 2:— విజయవాడ స్టేషన్ యార్డును అభివృద్ధిచేయడానికి బృహత్ ప్రణాళిక ఖరారైనదని, అందుకు నాలుగుకోట్ల రూపాయలకుపైగా ఖర్చుకాగలదని ఈరోజు ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ హెచ్. డి. సింగ్ ప్రకటించారు.

ఈ ప్రణాళిక పనిని ఈ ఏడాది ప్రారంభించి, అంచెలవారీ కార్యక్రమం ప్రకారం అమలుపర్చగలరని శ్రీ సింగ్ చెప్పారు.

ఈ యార్డు అభివృద్ధిపని పూర్తి అయితే, దక్షిణ, ఉత్తర ప్రాంతాలనుంచి రెండువేల వాగన్లు రావడానికి వీలు ఏర్పడగల దన్నారు. యార్డు అభివృద్ధిపని పూర్తయిన తర్వాతనే, 'ఎలెక్ట్రిక్ ట్రాక్షన్' ప్రసక్తి తలెత్తగల దన్నారు.

ఈ ఏడాది ఈ డివిజన్ నుంచి ఎన్నడూ జరగనంతగా బియ్యం రవాణా జరిగిందని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. గత ఏడు నెలలలో మూడులక్షల టన్నుల బియ్యం రవాణా అయిందని, సిమెంటు, చక్కెర, బెల్లం కూడా చెప్పుకోతగ్గ హెచ్చుగానే రవాణా అయిందని చెప్పారు.

కృష్ణానదిపై నిర్మిస్తున్న రెండవ రైల్వే బ్రిడ్జిపని వచ్చేఏడాది చివరకు పూర్తికాగలదని ఆశిస్తున్నామని శ్రీ సింగ్ చెప్పారు. రెండవ బ్రిడ్జిపని పూర్తి అయిన తర్వాత, మద్రాసునుంచి ఢిల్లీకి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌తోపాటు,మరొక రైలును నడిపే ప్రతిపాదనను దక్షిణరైల్వే పరిశీలించగల దన్నారు.

గోదావరిపై రెండవ బ్రిడ్జి ప్రస్తుత రైల్వే బ్రిడ్జికీ, ఆనకట్టకు మధ్య నిర్మించబడగలదని వివరించారు.

తృతీయ ప్రణాళిక చివరలోగానే, వాల్తేర్—మద్రాసు మధ్య పూర్తిగా జంటరైలుమార్గ నిర్మాణం పూర్తికాగలదని, అందుకు రు. 20 కోట్లకుపైగా ఖర్చుకాగలదని శ్రీసింగ్ చెప్పారు.

ఈ దేశంలో డీసెల్‌కార్ల ఉత్పత్తికి జరిగే యత్నాలు ఫలప్రదమైనప్పుడు, తక్కువదూరం ప్రయాణాలకు వాటిని ప్రవేశపెట్ట వీలుంటుం దన్నారు.

డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి. ఆర్. చోప్రా కూడా హాజరైనారు.

వణిక్ ప్రముఖుడు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లుమృతి

విజయవాడ, ఆగస్టు 3:— ఈ పట్టణంలోని వణిక్‌ప్రముఖుడు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు ఈరోజ మధ్యాహ్నం రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించినట్లు ఇక్కడకు టెలిఫోన్‌ద్వారా సమాచారం అందింది.

వారి వయస్సు 58 ఏళ్లు. ఒక వ్యాపార సమావేశానికి హాజరైన తర్వాత, మద్రాసునుంచి మెయిల్‌లో శ్రీ వెంకటేశ్వర్లు తిరిగి వస్తున్నారని, రైలుపెట్టెలో రాజమండ్రివద్ద స్పృహలేని స్థితిలో వారు కనుగొనబడినట్లు తెలిసింది. వెంటనే వారిని చికిత్సకై ఆస్పత్రికి చేర్చారు. అక్కడ మరణించారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు ఉన్నారు.

ఈ పట్టణ ప్రముఖ వాణిజ్య, వ్యాపార కార్యక్రమాలతో వారికి సన్నిహిత సంబంధం ఉన్నది. పట్టణ వాణిజ్యమండలి చైర్మన్, ఆంధ్రబ్యాంక్ డైరక్టర్, కన్యకాపరమేశ్వరి అన్నసత్రం, ఆర్యవైశ్య హాస్టల్స్ మేనేజింగ్ కమిటీ సభ్యులు.

సంతాప ప్రకటన

శ్రీ కె. నరసింహమూర్తి అధ్యక్షతన ఇక్కడ విజయవాడ రైస్ అండ్ ఆయిల్ మిల్స్ అసోసియేషన్ సమావేశమై సంతాప తీర్మానం చేశారు.

శ్రీ వెంకటేశ్వర్లు భౌతిక దేహాన్ని ఈరాత్రి ఇక్కడకు రాజమండ్రినుంచి తీసుకు వస్తారు. ఆదివారం అంత్య క్రియలు జరుగుతవి.

పాకిస్తాన్‌చే యుద్ధ విరమణశ్రేణి ఉల్లంఘన

శ్రీనగర్, ఆగస్టు 2:— కాశ్మీర్‌లో యుద్ధ విరమణశ్రేణిని పాకిస్తాన్ ఈవారం మొదట్లో ఉల్లంఘించి, కాల్పులు కూడా జరిపించని, ఈ సంఘటనలలో కొద్ది ప్రాణనష్టం కూడా కలిగిందని, టిట్‌వాల్‌నుంచి ఇక్కడకు అందిన వార్తనుబట్టి తెలియవచ్చింది.

అయితేపూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు.

గత రెండు మాసాలలోను యుద్ధవిరమణశ్రేణిని పాకిస్తాన్ తీవ్రంగా ఉల్లంఘించడం ఇది 15 వ సారి. లడక్‌లోని కర్గిల్ నుంచి జమ్మూ రాష్ట్రంలోని చహాంబ్‌వరకూ వివిధ ప్రదేశాలలో యుద్ధవిరమణశ్రేణిని పాకిస్తాన్ ఉల్లంఘించింది.

ఈ సంఘటనలలో పాకిస్తాన్ సైన్యాలు ముగ్గురు భారతీయులను వధించాయి. (వీరిలో ఇద్దరిని జమ్మూలో వధించాయి.) 6 మందిని గాయపరచడం, మరో నలుగురిని ఎత్తుకపోవడం కూడా జరిపాయి.

పాకిస్తాన్ ఇలా యుద్ధవిరమణశ్రేణిని ఉల్లంఘించడాన్ని గురించి మిత్రరాజ్య సమితి పరిశీలకులకు తెలియజేయబడినట్లు భావించబడుతున్నది.

లడక్ జిల్లాలోని కర్గిల్ నుంచి, జమ్మూ రాష్ట్రంలోని చహాంబ్‌వరకూ యుద్ధవిరమణ శ్రేణి పొడవునా పాకిస్తానీ దళాల మోహరింపు పెద్దపెట్టున కొనసాగుతున్నదని కూడా ఇక్కడ అధికారవర్గాలవారు వెల్లడించారు.

ఈ సమాచారాన్ని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడు ధృవీకరించారు కూడా. పరిస్థితి చాలా తీవ్రంగానే ఉన్నదని, అయితే రాష్ట్ర శాంతి భద్రతలకు, తక్షణ ప్రమాదం ఏమీ లేదని ఆయన తెలియజేశారు.

ఇండోర్, ఆగస్టు 3:— కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి,ముఖ్యమంత్రి శ్రీమండ్లోయ్, కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ సాధిలకు ఈ ఉదయం ఇక్కడ బిజాసెన్ విమానాశ్రయంలో విమానందిగుతూ ఉండగా కొద్దిలో ప్రమాదం తప్పిపోయింది.

ఒరిస్సా ముఖ్యమంత్రిపై ఫిర్యాదుల విచారణకై విజ్ఞప్తి

కటక్, ఆగస్టు 2:— ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంస్థలతో జరిపిన వ్యాపార లావాదేవీల విషయంలో, ముఖ్యమంత్రికీ, డిప్యూటీ ముఖ్యమంత్రికిగల సన్నిహిత సంబంధంపై వచ్చిన ఫిర్యాదులపై న్యాయవిచారణ జరిపించాలని ఒరిస్సా అసెంబ్లీ, ఏ. ఐ. సి. సి. సీనియర్ సభ్యులలో ఇద్దరు ఒక లేఖను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు వ్రాశారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా పేర్కొనబడిన సంస్థలు : కళింగ ఇండస్ట్రీస్, ఒరిస్సా ఏజెంట్స్. మొదటి సంస్థ డైరెక్టర్లబోర్డు చైర్మన్ ముఖ్యమంత్రి భార్యయని, రెండవ సంస్థ ప్రొప్రయిటర్ డిప్యూటీ ముఖ్యమంత్రి భార్య అని పేర్కొనబడింది. "ఈసంస్థలకు ఆర్డర్లు ఇవ్వడంలోగానీ, వాటికి సొమ్ము ఇవ్వడంలోగానీ ఆ యా ప్రభుత్వ శాఖలు ఎట్టి నియమ నిబంధనలను అనుసరించడం జరగడంలేదు" అని లేఖలో వివరించబడిందట.

రక్షణనిబంధనల అమలుపై శ్రీ పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— తాను మంత్రిగా ఉండగా వ్యాపారస్థులపై ఇండియా రక్షణ నిబంధనలను వినియోగించేదిలేదని బొంబాయిలో తాను ప్రకటనచేసినట్లు వెలువడిన వార్తను నేడు ఆహారమంత్రి శ్రీపాటిల్ నిరాకరించారు. కొన్నిపత్రికలు మాత్రమే ఆవార్తను ప్రకటించినవి.

చక్కెర, ఆహారధాన్యాల ధరలను స్థిరీకరించడానికి రక్షణ నిబంధనల అధికారాలను వినియోగించాలని రాష్ట్రాలకు తన సలహాపైనే ఆదేశించడం జరిగిందని శ్రీ పాటిల్ చెప్పారు.

అవసరమైన ప్రదేశాలలో, ప్రధానంగా బాగా కొరత ప్రాంతాలలో కంట్రోల్స్‌ను అమలు పర్చాలన్నదే ఆహారశాఖ అభిప్రాయం.

గుంటూరు క్రైస్తవ కళాశాలలో కెమిస్ట్రీ బ్లాక్ కొత్త భవనం

వైస్‌ఛాన్సలర్‌చే ప్రారంభోత్సవం

గుంటూరు, ఆగస్టు 2:— ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్—చాన్సలర్ డాక్టర్ ఏ. ఎల్. నారాయణ(ఎం. ఎల్. సి.), నేడిక్కడ ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో రసాయనిక విభాగానికై నూతన భవనానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు రెవరెండ్ డాక్టర్ జి. దేవసహాయం అధ్యక్షతవహించారు.

కళాశాలప్రిన్సిపాల్ శ్రీ జె. బి. విలియమ్స్, ముఖ్య అతిథిని పరిచయంచేశారు. కళాశాల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. అరుణరావు, డాక్టర్ నారాయణకు ఇంగ్లీషులో స్వాగతం వచనాలు పలుకగా, శ్రీ జె. మాధవరామశర్మ తెలుగులో ఆయనకు స్వాగతం చెప్పారు.

ఇంతకు ముందు ముఖ్య అతిథి కెమిస్ట్రీ బ్లాక్‌లోకి గొనిపోయే బాటలోకి రాగానే విద్యార్థినులు బారులు తీరి ఆయనపై పుష్కలంగా పువ్వులు కురిపించారు.

బ్లాక్ ప్రారంభోత్సవానికి ముందు డాక్టర్ దేవసహాయం ప్రార్థన చేశారు.

శ్రీ మాధవరామశర్మ తన ప్రసంగంలో గత సంవత్సరం యూనివర్శిటీ ఏర్పాటుచేసిన ఎక్స్‌టెన్షన్ లెక్చర్లవల్ల విద్యార్థులకు చాలా ఉపయోగం కలిగిందని ఈ యేడు కూడా అట్టి ఉపన్యాసాలు ఏర్పాటు చెయ్యాలని కోరారు. ఉపాధ్యాయులు ప్రయివేటుగా ఎం. ఏ. పరీక్షకు హాజరు కావడానికి సదుపాయం కలుగజెయ్యవలసిందని ఆయన అర్థించారు.

డాక్టర్ ఏ. ఎల్. నారాయణ సమాధానమిస్తూ ఇలా చెప్పారు:

"గత వేసంగిలో ఏర్పాటుచేసిన ఉపన్యాసాలు ఈ యేడు ఏర్పాటు చెయ్యడానికి అధ్యాపకుల తోడ్పాటుకు వ్యవధి దొరకదు. కనుక, వీలుకాదు. ఉపాధ్యాయులు ప్రయివేటుగా ఎం. ఏ. పరీక్షకు కూర్చోడానికి ఆర్ట్స్ సబ్‌జెక్టులలో సదుపాయం చెయ్యడానికి వీలుకలదు. సైన్సు సబ్‌జెక్టులలో అట్టి సదుపాయం కలుగజెయ్యడానికి సాధ్యం కాదు. యూనివర్శిటీ ఆధ్వర్యంలోవున్న కాలేజీలలోని సంతృప్తులయిన అధ్యాపకులు ఉండాలనే యూనివర్శిటీ అభిమతం. ఈ విషయమై కేంద్రప్రభుత్వం యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ పరిశీలించి నిర యించగలదు.

ఎన్. సి. సి. విద్యార్థులకు ప్రోత్సాహం

"కాలేజీ ఎన్. సి. సి. ఆఫీసర్లతో చర్చించాను. నిర్బంధ ఎన్. సి. సి. శిక్షణ పొందడానికి విద్యార్థులు ఉత్సాహపడుతున్నందుకు సంతోషంగా వుంది. గత సంవత్సరం వలెనే ముందు సంవత్సరాలలో కూడా ఎన్. సి. సి. విద్యార్థులకు కొంత ప్రయోజనపూర్వకమైన ప్రోత్సాహం కలిగించడం మంచిదని నాకుసూచించారు. ఇదివరలో కలిగించిన ప్రోత్సాహం చాలా ప్రశంసింపబడింది. కానీ, వైస్‌చాన్సలర్ల సమావేశంలో అంతకంటే ఉత్తమమైన ప్రోత్సాహం కలిగించదగునని నిర్ణయింపబడింది. యూనివర్శిటీ సర్టిఫికెట్లలో విద్యార్థి నిర్బంధ ఎన్. సి. సి. శిక్షణ పొందినట్లు ప్రత్యేకంగా ఒక పేరా ఉంటుంది. సర్టిఫికెట్లలో విద్యార్థులను గురించి యిలా వ్రాయడంవల్ల వారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగం ఉంటుంది. నిరుడు కలిగించిన ప్రయోజనకరమైన ప్రోత్సాహం తాత్కాలికంగా ఏర్పాటు చెయ్యబడింది. ప్రయోజన మాశించక, ఉత్సాహంతో ఎన్. సి. సి. శిక్షణ పొందవలసిందని విద్యార్థులకు నా హితవు. ఇతర దేశాలలో యిట్టి శిక్షణ సర్వసాధారణ విషయమే."

కాలేజీ ఆర్కెస్ట్రా వారి లలిత సంగీత కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముందు 'స్టాక్ హాలు' బాలికలు హాస్టల్ ఆవరణలో వైస్ ఛాన్సలర్‌కు తేనీటివిందు చేశారు. హాస్టల్ విద్యార్థినుల కార్యకలాపాలు తెలుసుకోవడానికి డాక్టర్ ఆసక్తి కనబరిచారు. ఆయన అడిగిన విషయాలు శ్రీ విలియమ్సు చెప్పారు. బాలికల ఔట్‌డోర్ గేమ్సుకు చేయబడిన ప్రత్యేక సదుపాయాలను గురించి వైస్ ఛాన్సలర్ శ్రద్ధతో తెలుసుకున్నారు. తరువాత హాస్టల్‌లో బాలికలతోను, కాలేజీ సిబ్బంది తోనూ కలిసి ఆయన ఫోటో తీయించుకున్నారు.

అత్యయికపరిస్థితి రద్దుకై పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో కమ్యూనిస్టుతీర్మానం ఓటమి

కలకత్తా, ఆగస్టు 2:— దేశంలో ప్రస్తుతం ఉన్న అత్యవసర పరిస్థితిని తొలగించాలనికోరుతూ కమ్యూనిస్టులు ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని నేడు పశ్చిమబెంగాల్ శాసనసభ 109—21 వోట్లతో త్రోసిపుచ్చింది.

అసెంబ్లీలో హాజరైన 21 మంది కమ్యూనిస్టు సభ్యులు తీర్మానానికి అనుకూలంగావోటు చేశారు. ప్రజాసోషలిస్టు, ఫార్వర్డుబ్లాకు, లోకసేవక సంఘం సభ్యులు దీనిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వానికి అనుకూలంగా వోటుచేశారు.

పాక్‌తో వర్తకానికి నేపాల్‌కు ఇండియా సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— పాకిస్తాన్‌కు సరుకులను సప్లయిచేసేనిమిత్తం నేపాల్‌కు సౌకర్యాలను కలిగించడానికి భారతప్రభుత్వం అంగీకరించినట్లు నేడిచ్చట ప్రకటింపబడింది.

తానెంతమేరకు సరుకులను సప్లయ్‌చేయనున్నదీ, ఎన్నివాగన్లు కావలసివున్నదీ, ఏమిసౌకర్యాలు కలిగించవలసినదీ తెలియచేయవలసినదిగా ఇండియాప్రభుత్వం నేపాల్‌ను కోరింది.

1960 లో నేపాల్—ఇండియాల ఒడంబడిక ప్రకారం నేపాల్‌కు రవాణాసౌకర్యాలు కలిగించడానికి భారతప్రభుత్వం అంగీకరించినట్లు నేడిచ్చట ఉభయదేశాల ప్రతినిధుల చర్చల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటన వివరించింది.

తూర్పుపాకిస్తాన్—ఇండియా సరిహద్దుల వద్దగల రాధికాపూర్, పశ్చిమపాకిస్తాన్—ఇండియా సరిహద్దులవద్దనున్న వాఘాల వద్దనుంచి తనకు రవాణాసౌకర్యాలను కలిగించవలసినదిగా నేపాల్‌ప్రభుత్వం ఇండియాను అభ్యర్థించింది.

ఇండియా ఎగుమతులు దిగుమతులపై, ఒప్పందానికి విరుద్ధంగా నేపాల్ ప్రభుత్వం ఎక్కువ సుంకాలను విధిస్తున్నదని ఇండియా ప్రతినిధివర్గం తెలియచేయగా, దీనికి సంబంధించిన వివరాలను సమాచారాన్ని పరస్పరం తెలియచేసుకొనడానికి అంగీకరింప బడినట్లు సమష్టి ప్రకటన పేర్కొన్నది.

ఈవిషయంలో నేపాల్ ప్రభుత్వం, ఇండియాపట్ల వివక్షత చూపుతున్నదని, తెలియచేయగా ఒప్పందాన్ని పాటించడానికి నేపాల్ ప్రభుత్వం ఆతృతపడుతున్నదని లోపాలు వున్నట్లయితే, ఒప్పందం ప్రకారం సరిదిద్దుకొనబడగలవని, నేపాల్ తెలియచేసినట్లు సంయుక్త ప్రకటన వివరించింది.

దక్షిణాఫ్రికాకు అమెరికా ఆయుధాల సరఫరా

1963అంతానికి నిలిపివేయగలరట

మిత్రరాజ్య సమితి, ఆగస్టు 3:— 1963 అంతానికిదక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరాను నిలిపివేయగలమని అమెరికా ప్రకటించింది. ఆయుధాల సరఫరా నిమిత్తం దక్షిణాఫ్రికా అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందం గడువు 1963 అంతానికిముగియగలదనిఅంతవరకు ఈఒడంబడికను పాటించవలసి వుంటుందని సమితిలో అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్ ప్రకటించారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా నిలిపివేయాలని కోరుతూ 32 ఆఫ్రికన్ రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని భద్రతాసంఘం ఆమోదించిన విషయం తెలిసినదే.

దక్షిణాఫ్రికా జాతివివక్షణ విధానంపై భద్రతా సంఘం సమావేశంలో స్టీవెన్సన్ ఈ ప్రకటన చేశారు.

స్కాప్లేజీ భూకంపం బాధితులకు ఇండియా సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 3 :— స్కాప్లేజీ భూకంపం బాధితుల సహాయార్థం నిన్న యిచ్చటనుంచి ఎయిర్ ఇండియా విమానం ఆహార పదార్థాలతో బెల్‌గ్రేడ్‌కు బయలుదేరింది.

విమానంలో 15 వేల పౌనులు తేయాకు, కాఫీ, కొన్ని దుప్పట్లు, మందులు పంపబడ్డాయి.

అంతకు ముందు వీటి భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిణి లక్ష్మీ మీనన్, యుగొస్లోవియా రాయబారికి వీటిని భారతప్రభుత్వం తరఫున అందజేశారు.

దక్షిణ వియత్నాంలో 27 మంది గెరిల్లాల వధ

సైగాన్, ఆగస్టు 2:— దక్షిణ వియత్నాం పౌరరక్షక దళాలు మంగళవారంనాడు కమ్యూనిస్టు గెరిల్లా దళాలపై దాడిచేసి 27 మందిని వధించినట్లు దక్షిణవియత్నాంప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు. గత వారాంతంలో జరిగిన సంఘర్షణలో మరొక అయిదుమంది కమ్యూనిస్టు గెరిల్లాలు మరణించారు.

మంగళవారంనాడు సైగాన్ నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో కమ్యూనిస్టు గెరిల్లా దళాలు జరిపిన దాడిలో అయిదుగురు పౌర సైనికులు మరణించారు. సోమవారంనాడు సైగాన్‌తో నగరాలమధ్య గెరిల్లాలు నాటిన మందుగుండు పేలుడువల్ల ముగ్గురు ప్రభుత్వ సైనికులు మరణించారు.

tik-20 టిక్-20 నల్లులను చంపును

—రేడియో సర్వీసింగ్—

★ ఎలెక్ట్రికల్ వైర్‌మెన్ కోర్సులు ★

స్కూల్‌ఫైనల్‌వరకు చదివినవారు పది మాసముల ట్రెయినింగ్ పొంది సిటీ అండ్ గిల్డ్సు(లండన్) పరీక్షలకు వెళ్లి గవర్నమెంటు, ఆల్ ఇండియా రేడియో, ఓవర్‌సీస్ కమ్యూనికేషన్సు, ఇండియన్ ఏర్ ఫోర్సు మొదలైన డిపార్టుమెంట్లలో నె॥ రూ॥ 100 పైగా జీతములుగల ఉద్యోగములు సంపాదించవచ్చును. నాల్గవఫారంవరకు చదివినవారు పది నెలల కోర్సు తీసికొని గవర్నమెంటు ఎలెక్ట్రికల్ వైర్‌మెన్ సర్టిఫికేటు పొంది గవర్నమెంటులోను ప్రయివేట్ కంపెనీలతోను నె॥ రూ॥ 75 పైగా జీతములుగల ఉద్యోగములను సంపాదించగలరు. మంచి లేబరేటరీ ప్రాక్టికల్‌తోపాటు అనుభవశాలురైన ఇంజనీర్లు టెక్నీషియన్ల ద్వారా శాస్త్రీయమైన శిక్షణ ఇచ్చుచున్న ప్రైవేట్ సంస్థ ఆంధ్ర ప్రదేశ్‌లో ఇది ఒక్కటే. వివరములకు 25 న. పై. స్టాంపులు పంపుచూ వ్రాయండి.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ., ఎ. ఎం. ఐ. ఇ., ప్రిన్సిపాల్.
సర్కార్స్ పాలిటెక్నిక్, మచిలీపట్నం.

స్నానసుఖం పొందడానికి బెంగాల్ కెమికల్‌వారి గోల్డన్ చందనపు సబ్బు వాడండి.

స్నానంచేసిన తరువాత ఈ చందనపుసబ్బు సువాసనలు పగలంతా గుబాళిస్తూ మిమ్ము హాయిగాను తాజాగాను ఉంచును.

బెంగాల్ కెమికల్
కలకత్తా బొంబాయి కాన్పూరు



బ్రేకులు సింటర్ పుల్ డబుల్ రోలర్ లివర్
ముందు ఫోర్కు : జంట బ్లేడ్, స్వేజ్ పైపులనుండి డూప్లెక్స్ తయారీ
ఒక అట్లాస్ తయారీ
డబుల్ ట్యూబింగ్ ఫోర్కు కలిగిన బైసికిల్
ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనేపట్-ఢిల్లీ వద్ద
కాన్‌టీన్ స్టోర్సు డిపార్టుమెంటుద్వారా సాయుధబలాలకు సైకిళ్ళ సప్లయిదార్లు

ఐ ఎస్ ఐ మార్కుగల ఝున్‌ఝున్ ఇన్‌సెక్టిసైడ్సు
బి. హెచ్. సి., డి. డి. టి., ఎండ్రిన్, మలాధియన్, పరాషన్, క్లోరోడేన్, లిండేన్, జినేబ్‌ల మిశ్రమములు.
సరియైన స్పెసిఫికేషన్లు కలిగినవి.
ఉత్తమమైన విధమున మిశ్రమము చేయబడినవి, సరసమైన ధరలకు అమ్మబడుచున్నవి.
ప్రతినిధులు లేని ప్రాంతాలలో డీలర్లు కావలెను
వివరములకు వ్రాయండి :
జియో ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌సెక్టిసైడ్సు (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
ఆఫీసు : 308/9, లింగిచెట్టి వీధి, మద్రాసు-1. ఫ్యాక్టరీ : తిరువత్తియూర్, మద్రాసు-19.
ఫోన్ : 24573 (ఆఫీసు), 51275 (ఫ్యాక్టరీ), తంతి : "JHUNJHUN"
విజయవాడలో మా బ్రాంచి: భారతీ నివాస్, గాంధినగర్.
గుంటూరులో డీలర్లు : శ్రీ గోపాలకృష్ణ మెన్యూర్ డిపో, పట్నం బజార్, గుంటూరు.
తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు : భాస్కర కార్పొరేషన్, తాడేపల్లిగూడెం.

డేర్-ఉల్-సలాం కేసు :

అఖిలభారత మజ్లిస్ తరఫు నాలుగవ సాక్షి వాఙ్మూలం

హైదరాబాద్, ఆగస్టు 3.— దార్-ఉల్-సలామ్ కేసులో అఖిలభారత మజ్లిస్ తరఫు నాలుగవ సాక్షి శ్రీ గులాం సాందానీ సిద్ది అడిషనల్ చీఫ్ సిటీ సివిల్ కోర్టులో సాక్ష్యమిచ్చారు. కీర్తిశేషుడు నవాబ్ బహదూర్ యార్‌జంగ్‌కు దావా ఆస్తి చెందదనీ, ముస్లిములనుంచి విరాళాలు చేసిన మొత్తంలో ముస్లిముల సంక్షేమంకోసం ఆస్తి కొనబడినదనీ సాక్ష్యమిచ్చాడు. మజ్లిస్ టికెట్‌పై మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నిక అయ్యానని క్రాసుపరీక్షలో సాక్షి చెప్పాడు. తానొక రజాకారు నన్నాడు.

చైనా పాకిస్తాన్‌ల మధ్య విమానాల రాకపోకలు

కరాచీ, ఆగస్టు 3:— చైనా పాకిస్తాన్‌ల మధ్య విమానాల రాకపోకల ఏర్పాటును చేసుకొనడానికి చైనా వైమానికదళం, ఈనెల రెండవ వారంలో ఇచ్చటకు రానున్నట్లు పాకిస్తాన్ ఎయిర్ లైన్స్ మేనేజింగ్ డైరక్టర్ తెలియచేశారు.

అనుకొన్న ప్రకారం దీనికి సంబంధించిన వ్యవహారాలు సాఫీగా జరిగిపోతున్నాయని ఆయన అన్నారు.

భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల విభజన

దేశ సమైక్యతకు అంతరాయం కాకూడదని శ్రీ నిజలింగప్ప హెచ్చరిక

హైదరాబాద్, ఆగస్టు 3:— పరిపాలనా సౌకర్యం కోసం భాషా విషయక ప్రాతిపదికపై రాష్ట్రాలు ఏర్పాటుచేశారనీ, ఈ పద్ధతిలో రాష్ట్రాల విభజన దేశసమైక్యతకు అంతరాయంగా పరిణమిస్తే, అది త్వరగా అంతమవాలనే అభిప్రాయాన్ని మైసూరుముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ ప్రకటించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 51వ జన్మదినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో శ్రీ నిజలింగప్ప ప్రసంగించారు. శ్రీ సంజీవరెడ్డి గుణగణాలను కొనియాడారు.

నదీజలాల వివాదాలు దేశసమైక్యతకుభంగం కలిగించరాదనీ. ఏదో కొంత ఇచ్చి, కొంతపుచ్చుకుని వివాదాలను పరిష్కరించుకోవాలనీ, ఈ పద్ధతిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ కూడా ఆమోదించగలరని విశ్వసిస్తున్నాననీ శ్రీ నిజలింగప్ప వక్కాణించారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరురాష్ట్రాల ముఖ్యమంత్రులు సమాలోచించి అందరికీతృప్తికరంగాఉండే పరిష్కారమార్గాన్ని రూపొందించగలమన్నారు.

శ్రీ సంజీవరెడ్డిని గత ఇరవై అయిదుసంవత్సరాలనుంచీఎరుగుదుననీ,శీలసంపద,కృతనిశ్చయం, చిత్తశుద్ధిగలపురుషుడనీ,దేశాభ్యుదయానికి ఇట్టి నాయకులుఅవసరమనీ నిజలింగప్ప పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో భాషా అల్పసంఖ్యాకవర్గాలు—కన్నడులు, మహారాష్ట్రులు—సుఖంగా జీవిస్తున్నందుకు, చక్కగా చూడబడుతున్నందుకు శ్రీ నిజలింగప్ప హర్షంవెలిబుచ్చారు.

న్యాయశాస్త్ర కళాశాల అధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరిగాయి. స్వామిరామానందతీర్థ, మైసూరు రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఆలీ ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సముచిత రీతిని సమాధానమిచ్చారు. శ్రీశైలం, పోచంపాడు, ప్రాజెక్టులకు స్థిరమైన పునాదులు నెలకొల్పబడ్డాయి గనుక తన 51వ సంవత్సరం చిరస్మరణీయం కాగలదని చెప్పారు. అధికోత్పత్తి వల్ల దేశం అభివృద్ధి కాగలదని పేర్కొన్నారు.

నదీజలాల వివాదాన్ని గురించి ప్రస్తావిస్తూ అందరికి సరిపోయేటంత నీరుప్రస్తుతం కలదనీ ముప్పదిసంవత్సరాల తరువాత నీటికొరత ఏర్పడ వచ్చుననీ, చెప్పారు.

"92 శాతంమేరకు నీరువృధాగా సముద్రంలోకి పోతున్నది. గోదావరిపై మహారాష్ట్రం ఎన్నిప్రాజెక్టులపైనా కట్టుకోవచ్చు. అయితే మహారాష్ట్ర సరిహద్దు నుంచి మాత్రం మనకు నీరురావాలి" అని శ్రీ సంజీవరెడ్డి వక్కాణించారు.

డాక్టర్. జి. ఎస్. మేల్కోటే మైసూరు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. శ్రీ సంజీవరెడ్డి నడవడికను ప్రశంసించారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ట్రాన్స్‌మిటర్‌పై హక్కులు

అయిదు సంవత్సరాల తరువాత ఇండియాకే పూర్తిగా లభించగలవని ఢిల్లీవర్గాల వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి) ఢిల్లీ, ఆగస్టు 3:—

వాయిస్ ఆఫ్ అమెరికానుండి లభించే 1000 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌పై అయిదుసంవత్సరాల అనంతరం భారత ప్రభుత్వానికి సంపూర్ణ హక్కులు చేకూరడం దాదాపు ఖాయమైనని అధికారవర్గాల వల్ల తెలుస్తున్నది.

దేశంలో తీవ్ర వాగ్వివాదాలకు గురిఅయిన వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని అనుసరించి అయిదు సంవత్సరాల అనంతరం ట్రాన్స్‌మిటర్‌ను కొనడానికి ఇండియా ప్రభుత్వం సంప్రదింపులు ప్రారంభించవచ్చును. ట్రాన్స్‌మిటర్‌ను తిరిగి కొనడానికి హక్కును అమెరికా ఉంచుకున్నప్పటికీ, వాయిస్ ఆఫ్ అమెరికా కేంద్రాలు ఉన్న ఏ దేశం నుండి కూడా ఇంతవరకు ట్రాన్స్‌మిటర్‌లను అమెరికా తీసుకోలేదు.

అయిదు సంవత్సరాలు ట్రాన్స్‌మిటర్‌ను వాయిస్ ఆఫ్ అమెరికా వారు వాడుకొనడం వల్ల ట్రాన్స్‌మిటర్ ఖరీదుకంటే ఎక్కువరెట్లు భారత ప్రభుత్వం చెల్లించునట్లు కాగలదని కొందరు సాగిస్తున్న విమర్శనపట్ల అమెరికన్ రాయబారి కార్యాలయోద్యోగులు ప్రభుత్వ వర్గాలవారు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. అమెరికాతో కుదుర్చుకున్న ఒడంబడిక అనుసరించి ట్రాన్సుమిటర్‌ను రోజుకు మూడు గంటలవరకు మాత్రమే వాయిస్ ఆఫ్ అమెరికా ఉపయోగిస్తుంది. ప్రతిరోజు ఒక గంటవరకు ట్రాన్స్‌మిటర్‌ను వినియోగించుకున్నందుకు సంవత్సరానికి 20 వేల డాలర్లు ఖర్చు అవుతుంది. మూడు గంటల వరకు వినియోగించినప్పుడు సంవత్సరానికి 60 వేల డాలర్లు ఖర్చు అవుతుంది. అయిదు సంవత్సరాల వరకు ట్రాన్స్‌మిటర్‌ను ఉపయోగించుకొన్నప్పుడు మూడు లక్షల డాలర్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. దీనికి రెట్టింపు ఖర్చు అయినా ఆరు లక్షల డాలర్లు ఖర్చు అవుతుంది. ట్రాన్స్‌మిటర్ ఖరీదు 20 లక్షల డాలర్లు. అయిదు సంవత్సరాల నిర్వహణఖర్చు మూడులక్షల డాలర్లు కాబట్టి వాయిస్ ఆఫ్ అమెరికా వినియోగించుకోవడంవల్ల అయ్యేఖర్చు ట్రాన్స్‌మిటర్ ఖరీదును ఏవిధంగా మించబోదని భావిస్తున్నారు.

ట్రాన్స్‌మిటర్ ఖరీదు 20 లక్షల డాలర్లు కాబట్టి అయిదు సంవత్సరాల తరువాత భారత ప్రభుత్వానికి అప్పగించే పద్ధతిని అంగీకరించినప్పుడు అమెరికా ప్రతియేటా ట్రాన్సుమిటర్‌ను ఉపయోగించుకున్నందుకు నాలుగు లక్షల డాలర్లు చెల్లించినట్లు అవుతుంది.

వాయిస్ ఆఫ్ అమెరికా ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పడంవల్ల ఆగ్నేయాసియా దేశాలకు శక్తివంతమైన ప్రసారాలను చేయడానికి వీలుండగలదు. ఆగ్నేయాసియా దేశాల మార్కెట్లనిండా జపాన్ ట్రాన్సిస్టర్ రేడియోలు వున్నాయి. అందుచేత ఆ దేశాలకు ప్రసారాలు చేయడానికి వాయిస్ ఆఫ్ అమెరికా ట్రాన్స్‌మిటర్ బాగా ఉపయోగపడగలదు.

అస్సాం, ఈశాన్య సరిహద్దు ప్రాంతాలకు రేడియో ప్రసారాలు చేయడానికి ఈ ట్రాన్స్‌మిటర్‌లు చాలా అవసరం.

వాయిస్ ఆఫ్ అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందంలోని అనేక అంశాలు అపోహలకు, విమర్శలకు దారి తీశాయి. ఈ ఒడంబడికవల్ల ఆలిండియా రేడియో సంస్థ వాయిస్ ఆఫ్ అమెరికా వార్తల సేకరణలో పరస్పరం సహకరించుకొనగలవు. సేకరించిన ఈ వార్తలను ఉపయోగించి తీరాలన్న నిర్బంధం వుండదు. వాయిస్ ఆఫ్ అమెరికా ఇదివరకే అనేక దేశాలతో అనేక ఒడంబడికలను కుదుర్చుకున్నది. ఉదాహరణకు బి. బి. సి. మాస్కో రేడియోలతో కూడా వాయిస్ ఆఫ్ అమెరికా ఇలాంటి ఏర్పాట్లను చేసుకుని వుంది.

వాయిస్ ఆఫ్ అమెరికా ప్రచ్ఛన్న యుద్ధం ధోరణిలో వున్న ప్రసారాలను చాలా సంవత్సరాల క్రిందటే నిలిపివేసింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలపట్ల వ్యాఖ్యానం లేకుండా ప్రసారం చెయ్యడానికి వాయిస్ ఆఫ్ అమెరికా నిర్ణయించింది. ఇటీవల వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారాలను సోవియట్ రష్యా నిరోధించకగలగడం గమనార్హం. దీన్నిబట్టి వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారాలు తమ దేశానికి హానికరమని రష్యాకూడా భావించడంలేదని గుర్తించాలి.

తటస్థ విధానానికి వాయిస్ ఆఫ్ అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందం భంగకరమని వాదించేవారు మొరాకో, సింహళం, వంటి తటస్థ దేశాలు కూడా వాయిస్ ఆఫ్ అమెరికాను రేడియో ప్రసారం సౌకర్యం కల్పించిన విషయం గుర్తించాలి. ప్రస్తుత రాజకీయరంగం క్లిష్టంగా వున్నందున భారతదేశం మిత్రులకు కష్టం కలిగించే విధంగా వాయిస్ ఆఫ్ అమెరికా ఏ సందర్భంలోనూ వ్యవహరించదు.

ఇండియాపై చైనా దాడిఅవకాశాలు లేవట

పాశ్చాత్యవర్గాల భావన

వాషింగ్టన్, ఆగస్టు 3 :— ఇండియాపై చైనా తిరిగి దాడిచేసే అవకాశాలు తక్కువని ఢిల్లీలోని పాశ్చాత్యరాజ్యాలప్రతినిధులు భావిస్తున్నట్లు అమెరికన్ పత్రికలు ప్రకటించాయి. ఇండియాపై త్వరలో చైనా పెద్దయెత్తున దాడిచేసే అవకాశాలు తక్కువని పాశ్చాత్య వర్గాలు భావిస్తున్నాయి.

చైనాదాడి లటువంటి రెండు దేశాలమధ్యగల సరిహద్దు సంఘర్షణకు కూడా అవకాశాలు లేవని భావిస్తున్నారు.

కరాచీ, ఆగస్టు 3:— కరాచీ జిల్లాలో రెండు నెలలపాటు సమావేశాలు, సభలు జరుపరాదని ఐదుమందికంటె ఎక్కువ [illegible] రాదని పాకిస్తాన్ ప్రభుత్వం [illegible] ప్రకటించింది.

దక్షిణ ఆఫ్రికాచే ఆయుధాల సేకరణ

ప్రపంచశాంతికి ఉపద్రవమని భద్రతామండలి సమావేశంలో హెచ్చరిక

న్యూయార్క్, ఆగస్టు 2 :— పశ్చిమరాజ్యాల సహాయంతో దక్షిణాఫ్రికా విపరీతంగా తన రక్షణ అవసరాలకు మించిన విధంగా, ఆయుధాలను సేకరించుకుంటున్నదనీ, ఇది ఆఫ్రికన్ రాజ్యాల శాంతిభద్రతలకు మహా ప్రమాదకరమని నిన్న భద్రతామండలి సమావేశంలో లైబీరియా ప్రతినిధి రుడాల్ఫ్ గ్రిమ్సు హెచ్చరించారు.

దక్షిణాఫ్రికాలో నెలకొనివున్న పరిస్థితులు ప్రపంచ శాంతికి ప్రమాదం తెచ్చిపెట్టగలవని యింతటి ఉపద్రవకర పరిస్థితులు మరెక్కడ నెలకొని వుండలేదని, ఆయన పేర్కొన్నారు.

పోర్చుగల్ విషయమై భద్రతామండలి చర్చలకు హాజరు కాబోతున్న ఆఫ్రికన్ రాజ్యాలు, "నిర్మల హృదయంతో" తమనుతాము ప్రశ్నించుకొని మరీ, హాజరుకావాలని బ్రిటిష్ ప్రతినిధి పాట్రిక్ డీన్ సుడివినవాక్యాలను రుడాల్ఫ్ గ్రిమ్సు నిశితంగా ఖండించారు.

ఆఫ్రికా రాజ్యాలు మిత్రరాజ్య సమితి ప్రణాళికలను ఉల్లంఘించినట్లు బ్రిటిష్ ప్రతినిధి విమర్శిస్తున్నారనీ, కాని అలా ఉల్లంఘించిన ఆఫ్రికన్ రాజ్యం ఏదైనా వున్నట్లు, ఆయన చూపించ గలరా అని, గ్రిమ్సు ప్రశ్నించారు. సమితి ఎత్తాలను పరిశీలించిన ట్లయితే, ఆఫ్రికా రాజ్యాలు సమితి ప్రణాళికను విధేయతతో అనుసరిస్తున్నవని తెలియగలదని ఆయన అన్నారు.

ఈవిషయంలో బ్రిటన్, ఆఫ్రికన్ రాజ్యాల హృదయాలు ఎంతవరకు నిర్మలంగా వున్నాయో పరిశీలించడం సమంజసంగా వుంటుందని ఆయన అన్యాపదేశంగా బ్రిటన్‌ను విమర్శించారు.

మిత్రరాజ్య సమితి ప్రణాళికను తిరస్కరిస్తున్న దక్షిణాఫ్రికాపై భద్రతా మండలిని నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని లైబీరియా ప్రతినిధి కోరారు. మడగాస్కర్ ప్రతినిధి ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం పై గట్టి చర్యలు గైకోవాలన్నారు.

దక్షిణాఫ్రికాపై నిర్దిష్టమైన చర్యలు గైకొనాలని ఆఫ్రికా రాజ్యాలు కోరుతూవుండగా, అమెరికా బ్రిటన్ ఫ్రాన్సులు మాత్రం, దీనికి తమ వ్యతిరేకతను ప్రకటిస్తున్నట్లు తెలియవస్తున్నది.

దక్షిణాఫ్రికాపై ఆర్థికంగా ఎట్టి ఆంక్షలు విధించరాదని, సమితినుంచి బహిష్కరించ రాదని బ్రిటన్ అమెరికా ఫ్రాన్సులు వాదిస్తున్నాయి. దక్షిణాఫ్రికాకు ఆయుధ సహాయం చేస్తున్న దేశాలను పరిమిత ఆయుధ సహాయం మాత్రమే చేయవలసినదిగా అభ్యర్థించిన ట్లయితే చాలునని ఈ దేశాలు పేర్కొంటున్నాయి.

శ్రీ డాంగేతో బ్రెజ్నెవ్ సంప్రతింపులు

మాస్కో, ఆగస్టు 3:— సోవియెట్ యూనియన్ ప్రెసిడెంట్ బ్రెజ్నెవ్, సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి బోరిస్‌పొనొమరేవ్, నిన్న యిచ్చట, భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగేను కలుసుకొని "ఆయనతో స్నేహపూర్వక సంభాషణలు" జరిపినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

శ్రీ సుబ్రహ్మణ్యం పదవీ విరమణ వార్త నిజం కాదట

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 2 :— శ్రీ కామరాజ్ నాడార్ మద్రాసురాష్ట్ర ముఖ్య మంత్రిపదవి నుండి నిష్క్రమించేపక్షంలో ఆయనస్థానంలోకి కేంద్ర భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం రాగలరనివెలువడిన వార్తలు నిజంకాదనితెలుస్తున్నది. శ్రీ సుబ్రహ్మణ్యం కేంద్రమంత్రివర్గంలోనే ఉండగలరని, ఇటీవల ఆయన హైదరాబాదును దర్శించడం కాంగ్రెసుపార్టీ పునర్వ్యవస్థీకరణకై నెహ్రూ కామరాజ్‌ల మధ్య జరిగే సంభాషణలలో పాల్గొనడానికేనని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

వ్యవసాయాభివృద్ధి నమూనా పథకాలు

కేంద్రం కొన్నిటినిరూపొందిస్తున్నదట

న్యూఢిల్లీ, ఆగస్టు 2:—ఇటీవల ఏర్పాటుచేసిన వ్యవసాయ పథకాల కార్పొరేషను నుండి సహాయం పొందడానికి వీలయిన నమూనా వ్యవసాయాభివృద్ధి పథకాలను కేంద్రప్రభుత్వంతయారుచేస్తున్నది. ఇటీవల రాష్ట్రప్రభుత్వాల వ్యవసాయశాఖ కార్యదర్శులు కలుసుకుని కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ బి. ఎల్. శామెన్ ఈ విషయాన్ని వెల్లడి చేశారు.

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వ్యవసాయ పథకాలను రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనకు పంపు[illegible] లభించగానే వ్యవసాయ [illegible] ఏర్పాటు చేయబడ్డ [illegible] అన్నారు.

ఇండియా స్వయంగా 'బొకారో' నిర్మించుకునే అవకాశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— ఈ సంవత్సరానికి బొకారో కర్మాగారనిర్మాణం నిమిత్తం అమెరికన్ సహాయం లభించదని శ్రీ డేవిడ్‌బెల్ చేసినట్లు చెప్పబడుతున్న ప్రకటనపై అధికార ప్రతిక్రియ భారతప్రభుత్వం ఇంకా నిరీక్షిస్తూనే ఉంది.

అమెరికన్ విదేశీ సహాయక శాఖాధికారి శ్రీ బెల్ చేసిన ప్రకటనను సూచిస్తూ వార్తలు నిజం కావని ఆర్థికమంత్రి సెప్టెంబర్, అక్టోబర్‌లలో వాషింగ్టన్ దర్శించనున్నప్పుడైనా కనీసం అమెరికా తన తుదినిర్ణయం తెలియజేయగలదని భావింపబడుతున్నది.

ఒకవేళ ఈ వాగ్దానాలను అమెరికా వదులుకొన్నా సోవియెట్ యూనియన్‌ను ఆర్థిక రాజకీయ విభేదాలు తలయెత్తగలవనుకొన్నా, భారత ప్రభుత్వం స్వయంశక్తితో, సాంకేతిక ప్రతిభతో బొకారో నిర్మాణం కొనసాగించగలదు. ఇందుకు కావలసిన యంత్రాలు, సామగ్రి కొంత వరకు సోవియెట్ సహాయంతో నిర్మింపబడిన రాంచీ భారీయంత్ర నిర్మాణ కర్మాగారంలో తయారుచేసుకోవడానికి ఇండియా సిద్ధంగా ఉన్నది. ఇక బ్లాస్ట్‌ఫర్నేస్, కోక్ ఓవెన్సు భారీ సామగ్రికోసం ప్రపంచ దేశాలనుండి టెండర్లను ఇండియా కోరవచ్చు. ఇదివరకే రష్యా, ఇంగ్లండు, జపాన్, పశ్చిమ జర్మనీ మున్నగు మిత్రదేశాలనేకం యంత్రాలను సప్లయి చేయడానికి ముందుకు రాగలవని తెలుస్తున్నది. బ్రిటన్‌కు యంత్రనిర్మాణశక్తి అదనంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

బొకారో కర్మాగార నిర్మాణ విషయంలో ప్రభుత్వం ఇంకా అమెరికా సహాయం వినా ప్రత్యామ్నాయ మార్గాలను గూర్చి ఆలోచించడం లేదనేది సుస్పష్టమే.

అమెరికా సహాయం సంగతి స్పష్టంగా తేలిన తరువాత ఈ ఆలోచన చేయగలదు. ఏది ఏమయినా చతుర్థ ప్రణాళికా కాలంలో ఇండియా ఈ కర్మాగారం నిర్మించి తీరుతుంది.

శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో చెస్టర్ బౌల్స్ చర్చలు

బొకారో నిర్మాణంపట్ల అమెరికా సుముఖంగానే ఉన్న సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు, 3:— అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ నిన్న కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో చర్చలు జరిపారు. వారిరువురూ బొకారో సమస్యపై తాజాపరిణామాలను గూర్చి చర్చించి వుంటారని భావిస్తున్నారు.

చర్చల ధోరణిపై వ్యాఖ్యానించడానికి భారత, అమెరికన్ వర్గాలు రెండూ నిరాకరించాయి.

ధనం కేటాయించడానికి జాగు కొంతజరుగుతున్నా మొత్తంమీద బొకారో నిర్మాణానికి నేటికీ అమెరికా సముచితంగానే వున్నదని శ్రీ చెస్టర్‌బౌల్స్ భారీ పరిశ్రమల మంత్రికి స్పష్టం చెప్పినట్లు రూఢిగా తెలుస్తున్నది.

ఇటీవల శ్రీ డేవిడ్‌బెల్ చేసిన ప్రకటనవల్ల కలిగిన 'చీకాకు పరిస్థితి' మాత్రం ఇంకా తొలగిపోలేదు.

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

మద్రాసు, ఆగస్టు 3:—రాజ్ కమిటీ నివేదిక, దానితోపాటు ఇటీవల ఢిల్లీలో జరిగిన ఉక్కు ఉత్పత్తిదారులసభ నియమించిన ఉపసంఘం నివేదిక చేతికందిన తర్వాతగాని ఇనుము, ఉక్కులపై కంట్రోల్స్ తొలగించే ప్రసక్తి రాదని కేంద్ర ఉక్కు భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం విలేఖరులకు నేడిక్కడ వెల్లడించారు.

బొకారో ఉక్కుకర్మాగార నిర్మాణవిషయమై కొత్త పరిణామాలేమిటని ప్రశ్నించగా 'జాతీయ ప్రయోజనాల దృష్ట్యా బొకారోను గురించి ఏమాత్రం ప్రస్తుతం మాట్లాడక పోవడమే పత్రికలు చేయగల గొప్పసహాయం' అని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

పాకిస్తాన్‌పై ఇండియా దాడి చేయగలదట

డెయిలీ ఎక్స్‌ప్రెస్ అభూతకల్పన

లండన్, ఆగస్టు 3 :— ఇండియాపై చైనా దాడికి అవకాశంలేదనీ, భారతదేశమే పాకిస్తాన్‌పై దురాక్రమణ జరిపే అవకాశంకలదని సూచిస్తూ, 'డైలీఎక్స్‌ప్రెస్' పత్రికప్రకటిస్తున్నవార్తలకు లండన్ అధికారవర్గాలవారు ఆశ్చర్యాన్ని ప్రకటిస్తున్నారు. ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో చైనీస్ సేనల కేంద్రీకరణ గురించి వివరాలను భారతప్రభుత్వం వెల్లడి చెయ్యలేదనీ, 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' ఆరోపిస్తున్నది.

భారత హైకమిషనర్ శ్రీ చాగ్లాను కలుసుకొని ఈ వార్తలపై వ్యాఖ్యానించవలసిందని కోరగా డెయిలీ ఎక్స్‌ప్రెస్ తుంటరి పత్రిక అని ఫిలిప్ రాకుమారుడు ఒకప్పుడు చేసిన విమర్శను గుర్తుకు తెచ్చారు. చైనీస్ సేనల కేంద్రీకరణ గురించి అమెరికా, బ్రిటన్, రష్యాలకు భారత ప్రభుత్వం వివరాలను అందజేసిందనీ, గతవారమే ప్రధాని నెహ్రూ అన్ని దేశాలకు లేఖం ద్వారా పెకింగ్ సైనిక సన్నాహాలను గురించి తెలియచేశారని శ్రీ చాగ్లా అన్నారు.

చైనా, యిండియాల మధ్య సరిహద్దులలో తిరిగి ఘర్షణలు రాకుండా నివారించాలని వార పత్రిక 'ట్రిబ్యూన్' విజ్ఞప్తి చేసింది. సంఘర్షణల నివారణకు మార్గం మిత్రరాజ్య సమితి ఒక్కటేనని ఈ పత్రిక సూచించింది.

మిత్రరాజ్యసమితి ద్వారా సరిహద్దు వివాదపరిష్కారానికి అంగీకరించినప్పటికీ చైనాకు సభ్యత్వం లేనందున చిక్కులు కలవు. సమితిలో సభ్యత్వం లేనందున ఈ సూచనను నిరాకరించే హక్కుకూడా చైనాకువుందని 'ట్రిబ్యూన్' పత్రిక వ్రాసింది.

కుంచంతో కొలిచి అమ్మినందుకు జుల్మానా

తాడేపల్లిగూడెం, ఆగస్టు 3 :— ప్రభుత్వం నిర్ణయించిన తూకం పద్ధతిలో కాక, కుంచంతో కొలిచి అమ్మినందుకు రాజమండ్రి వర్తకుడు [illegible] సూరన్నకు కొవ్వూరు అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేటు జుల్మానా విధించారు.

ఇక్కడి [illegible] ఇన్స్పెక్టరు శ్రీ వి. సూర్యనారాయణ కేసు దాఖలుచేసి నడిపారు. (ఎ.పి.)

అణ్వస్త్రాల పూర్తి నిషేధానికి ప్రపంచ మహాసభ

పెకింగ్ సన్నాహాలు

పెకింగ్, ఆగస్టు 2:— అణ్వస్త్రాలను పూర్తిగా నిషేధించడానికి ధ్వంసంచేయడానికి అన్ని ప్రభుత్వాధినేతలతో చర్చించే నిమిత్తం ఒక ప్రపంచమహాసభ జరిపే విషయమై చైనీస్ ప్రభుత్వం నేడు మరింత చురుకుగా ఏర్పాట్లు గైకొన్నది.

పెకింగ్‌లోని అన్ని ప్రభుత్వాలదౌత్య ప్రతినిధులను నేటిమధ్యాహ్నం చైనీస్ విదేశాంగశాఖ కార్యాలయానికి పిలిపించారని, తమ ప్రతిపాదనలతోకూడిన ప్రధాని చౌ-ఎన్-లై లేఖ ఒకటి వారికి అందజేయ బడిందని అధికారదౌత్యవర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈ ప్రతిపాదనను చైనీస్ ప్రభుత్వం మొదటి సారిగా జూలై 31 బుధవారంనాడు ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. ఆవారంలో మాస్కోలో సోవియట్‌యూనియన్ అమెరికా, బ్రిటన్‌ల మధ్యసంతకాలుకానున్న అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధంఒప్పందాన్ని చైనాతన ప్రకటనలో తీవ్రంగా వ్యతిరేకించింది.

నేడు లేఖలో అందజేయబడిన ప్రతిపాదనలు కూడా అచ్చంగా జూలై 31నాటి ప్రకటనలోనివే నని దౌత్య వర్గాలవారు తెలియజేశారు.

భారత సరిహద్దులో చైనీస్ సేనలు

కొమింటాంగ్ చైనా ప్రతినిధి ధృవీకరణ

తైపే, ఆగస్టు 2:— చైనాకు దక్షిణభాగాన, ఇండియా సరిహద్దు పొడవునా చైనీస్ కమ్యూనిస్టు దళాలు ఎడతెరిపి లేకుండా సమీకరించబడుతున్నట్లు కొమింగ్‌టాంగ్ రక్షణ మంత్రిత్వ శాఖకు ఇటీవల సమాచారం అందినదని కొమింటాంగ్ చైనా జాతీయ రక్షణశాఖ ప్రతినిధి రియర్ అడ్మిరల్ ఫీ యూ—ఫెన్ నేడిక్కడ తెలియజేశారు.

గత కొరియన్ యుద్ధంలో పాల్గొన్న కమ్యూనిస్టు చైనీస్ పదాతి, విమాన దళాలన్నీ కూడా ఇప్పుడు ఆగ్నేయచైనా తీరం పొడవునా సమీకరించబడినవని కూడా ఆయన వెల్లడించారు.

1962 కుపూర్వమే ఈ దళాలను ఉత్తర కొరియా నుంచి రప్పించడం జరిగిందని ఆయన అన్నారు. తైవాన్ జలసంధిలో ఒకసైనికదాడి జరపడానికి చైనీస్ కమ్యూనిస్టులు ప్రయత్నించవచ్చునని కూడా రియర్ అడ్మిరల్ ఫీ యూ—ఫెన్ హెచ్చరించారు.

చైనా అణ్వస్త్రరాజ్యాలకు బానిస కాబోదు

పీపుల్సుడెయిలీ సంపాదకీయం

హాంకాంగ్, ఆగస్టు 2:— చైనా దేశం చైనా ప్రజలు ఇక ఎంతమాత్రం, అణ్వస్త్రాలకు బానిసలుగా పడివుండబోరని, చైనీస్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "పీపుల్స్ డెయిలీ" అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధపు ఒప్పందాన్ని ఖండిస్తూ నేడు సంపాదకీయం వ్రాసింది.

అధికారంకొరకు రాజకీయపు పెత్తనాలను చేసే కాలం గతించిపోయినదని, ప్రపంచానికి సంబంధించి ప్రధాన సమస్యలను ఏవో కొన్ని దేశాలు నిర్ణయించజాలవని "పీపుల్స్‌డెయిలీ" హెచ్చరించింది. అణ్వస్త్రాలనునిషేధించడం, అణ్వస్త్ర యుద్ధాన్ని నివారించడం అణ్వస్త్ర రాజ్యాలు, అణ్వస్త్రేతర రాజ్యాలు చిన్న పెద్ద దేశాలు అన్నీ చర్చించాలని పీపుల్స్ డెయిలీ అన్నది.

చైనా రక్షణమంత్రికి మాలినోవ్‌స్కీ అభినందనలు

హాంగ్‌కాంగ్, ఆగస్టు 2:— చైనీస్ "ప్రజా విమోచన సైన్యం" 36 వ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ రక్షణమంత్రి మార్షల్ మాలినోవ్‌స్కీ, చైనా రక్షణమంత్రి మార్షల్ లిన్‌పియావోకు ఒక అభినందన సందేశాన్ని పంపినట్లు నేడు పెకింగ్ రేడియో ప్రకటించింది.

SIM-SIM
PADLOCK



for STRENGTH and SECURITY!
ORIENT INDUSTRIAL CORP[illegible]
ఏజెంటు విజయవాడ:
షా హెంరాజ్ శేష్మల్ అండ్ కో.,
విజయవాడ.
interads.

ప్రకటన

రిజిస్ట్రేషను పొందిన ఆయుర్వేద వైద్యులకు మంచి అవకాశము

మా ఏజెన్సీలు లేనిచోట్ల ఆంధ్ర, తెలంగాణా ప్రాంతములలో మా ఫార్మసీ మందులు విక్రయించుటకు ధరావతు కట్టగలిగిన వైద్యులకు ఏజెన్సీలు ఇవ్వబడును.

పూర్తి వివరములకు :
అంభేశ్వర ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డ్)
హెచ్. ఒ. మార్టేరు పశ్చిమగోదావరి జిల్లా (ఆంధ్రప్రదేశ్)

మీ సిమెంటు సమస్యను పరిష్కరించండి
వాడండి
గ్రేనాల్
(సూపర్ సిమెంట్)
సిమెంటుకు ఒక ప్రత్యామ్నాయం
★
నాణ్యతలో, పటుత్వంలో, రంగులో
పోర్ట్‌లాండ్ సిమెంటుకు సమానమైనది.
★
వివరములకు, టెక్నికల్ డివిజన్ స్పెషన్లకు వ్రాయండి :
GREAYNOL CHEMICAL CORPORATION
180, Lloyds Road, MADRAS-14.
స్టాకిస్టుషిప్ దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు
రామగుండం బాయిలర్ ఎక్స్‌టెన్షన్స్
టెండరు నోటీసు నం. 2/63-64.

దిగువ పనికి సీల్డు టెండర్లు క్రింది సంతకందారుచే కరీంనగర్ జిల్లా, రామగుండంలోని ఆయన ఆఫీసులో 30—8—63 మ. 3 గం. వరకు తీసుకొనబడును.

వ. నం.	పనిపేరు.	సుమారు విలువ.	టెండరు షెడ్యూలు ఖరీదు.	ధరావతు సొమ్ము డిపాజిట్టు.	పూర్తిచేయ వలసిన గడువు.
1.	1,50,000 Lbs./hr. బాయిలరుకు ఆర్ సి సి పౌండేషన్స్ నిర్మాణం.	4,20,000	10—20	10,500	3 నెలలు

2. కంట్రాక్టు ఫారం: అప్పం.
3. వివరములుగల టెండరు స్పెసిఫికేషను రామగుండంలో సూపరింటెండింగ్ ఇంజనీరునుంచిగాని, హైదరాబాద్, కింగ్‌కోటిరోడ్డు, నం 5—9—261 వద్దగాని పొందవచ్చును. ఇందుకుగాను, పైన తెలిపిన స్పెసిఫికేషన్ల ఖరీదుక్రింద సొమ్ముకు రామగుండంలోని, రామగుండం థెర్మల్ స్కీము, సూపరింటెండింగ్ ఇంజనీరు పేర, క్రాసుచేసిన ఒక డిమాండ్ డ్రాఫ్టు 9—8—63 తరువాత, ఆఫీసు వేళలలో చూపించవలెను.
4. పైన తెలిపిన ప్రకారం ధరావతుసొమ్ము డిపాజిట్టు రామగుండంలోని, రామగుండం థెర్మల్‌స్కీము, సూపరింటెండింగ్ ఇంజనీరు పేర కరీంనగర్‌లో షెడ్యూల్డు బ్యాంకు బ్రాంచి వద్ద చెల్లింపబడేట్లు, స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాదుచేగాని, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియాచేగాని, ఇతర ఏ షెడ్యూల్డు బ్యాంకుచేగాని డ్రా చేయబడిన క్రాసుచేయబడ్డ డిమాండు డ్రాఫ్టుద్వారా చెల్లించవలెను.
5. టెండర్లు 30—8—63 సా. 4 గం. కు దిగువ సంతకం దారుచేగాని, ఆయన నామినీచేగాని హాజరైన టెండరుదారుల సమక్షములో తెరవబడును.

(సం) పి. వి. కృష్ణారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు (సివిల్)
రామగుండం థర్మల్ స్కీము, రామగుండం.

సంగ్రహ ప్రకటనలు

వైద్యము

నత్తి యుందా? డా. సూరత్‌కర్ "ఆంటి స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros, 480 Shanwarapeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

EDUCATIONAL

ప్రయివేటుగా ప్యాసవండి.

మెట్రిక్ లేకుండ ప్రీ-యూనివర్సిటీ—ప్రీ-యూనివర్సిటీ లేకుండ ఇంటర్మీడియట్—సంవత్సరాలు కలిసివచ్చును. బి. ఏ., ఎం. ఏ., బి. కాం., బి. ఎల్., ప్రాస్పెక్టస్ రు. 1/— Patni's Classes, Laxmi Rd., Poona-2.

ఫోటోగ్రఫీ

Electronic flash (జర్మనీ) f-8 డయాఫ్రంతో Tri-x ఫిలింమీద 30 అడుగుల శ్రేయును. రూ. 450/— + టాక్సు. మూర్తి అండ్ కో., విజయవాడ—2.

రేడియోలు

SANYO (Japan) ట్రాన్సిస్టరు రేడియోలు మోడలు మోడలు ఇప్పుడే వచ్చినవి. త్వరపడిన లభించును. మూర్తి అండ్ కో., బిసెంటు రోడ్డు, విజయవాడ—2

PROFESSIONAL

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషనుకు హిందీలోగాని ఇంగ్లీషులోగాని వ్రాయండి : Board of Homoeopathic Practitioners Punjab, FAZILKA (Punjab).

ఏజెంట్లు కావలెను

1964 ఆఫ్‌సెట్ కాలెండర్లు మనోహరమైన డిజైన్లలో వివిధ రకముల అపూర్వమైన సేకరణ మావద్ద కలదు. అనుభవము గల ఏజంట్లు మాత్రమే కావలెను. దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి. Jupiter Trading Company, Sivakasi.

మా 1964 క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. చాల చౌకైన రేట్లు. అందమైన డిజైన్లు. వ్రాయండి: SIVAKASI CALENDAR CO., P.B. 1775, MADRAS-1.

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషన్. వెలలు 50% తగ్గింపబడినవి. వివరాలకు : AJANTA ART CALENDAR MFG CO Post Box No. 255, MADRAS-1.

ఆకర్షణీయమైన డిజైన్లు మా ఫోటో ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజంట్లు కావలెను. మంచి కమీషన్. ఇంగ్లీషులో వ్రాయండి. GNANAM PICTURE MART., P B 143, Sivakasi.

కావలెను

ఆఫ్‌సెట్ కాలెండర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజంట్లు కావలెను. ఎస్. ఎం. పండిత్, ఎ. కె. బర్మాక్కర్, సి. కొండయరాజు, రామలింగం వగైరాలచే వేయబడిన 125 కు పైబడిన ఉత్తమ డిజైన్లు కలవు. వివరములకు: Jothi Art Calendars, Sivakasi.

మెట్రిక్యులేషను సమానమైన అర్హతగల స్త్రీ, పురుషులనుండి టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్స్, వైర్‌లెస్‌ఆపరేటర్లు, టెలిఫోన్‌ఆపరేటర్లు ఉద్యోగములుగా ట్రెయినింగ్ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు 125 నుండి 220 రూ. లు జీతములుగల ఉద్యోగములు పొందవచ్చును. 25 న. పై. లు పంపిన దరఖాస్తు, పూర్తివివరములు పంపబడును. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలిటెక్నాలజీ, ఆనీసుపేట, రాజమండ్రి—2.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

సీ శాండ్స్ ఏరియాలో మూడు గరాజీల బ్లాకు కట్టడానికి సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే 14—8—63 సా. 4 గం. వరకు కోరబడుతున్నవి. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు 2— చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

కే. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు, యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

అమ్మకము

గ్యారంటీ విత్తనములు, మొక్కలు

12 ప్యాకెట్లు పూలవిత్తనాలు	రు 3
డిటో ఇండియన్ కూరకాయల విత్తనాలు	రు 3
డిటో ఇంగ్లీషు కూరకాయల విత్తనాలు	రు 3
12 రకాల గులాబిమొక్కలు	రు 9
12 రకాల పండ్లమొక్కలు	రు 12
నుంచి రు 18— వరకు	

అడ్వాన్సుతో ఆర్డరు పంపండి:
ఎం. దేవప్ప అండ్ సన్, 65 లాల్‌బాగ్‌రోడ్డు, బెంగుళూరు—2.

కావలెను

పూర్ణానంద విలాస్ ధర్మసత్రంలో ప్రారంభింపబడు సంస్కృతపాఠశాలకు అర్హతలు గల సంస్కృత ఉపాధ్యాయుడు కావలెను.

పై ధర్మసత్రంలో ఉచితముగా సంస్కృతము నేర్పబడును. సంస్కృతభాష అభ్యసించ గోరువారు దరఖాస్తులు పంపుకొనవలెను.

కౌతా సుబ్బారావు, మేనేజింగు ట్రస్టీ, పూర్ణానందవిలాస్ ధర్మసత్రం, పూర్ణానందంపేట, విజయవాడ—3.

విజయవాడ శ్రీ కన్యకాపరమేశ్వరీ విస్సంశెట్టి వెంకటరత్నం హిందూ హైస్కూలు నందు పనిచేయుటకు ఈ క్రింది ఉద్యోగములకు అప్లికేషన్సు కోరబడుచున్నవి.

క్వాలిఫైడ్‌జూనియర్ తెలుగుపండిట్—1
క్వాలిఫైడ్ సంస్కృత పండిట్—1

పై ఉద్యోగములకు అప్లికేషన్సు పంపగోరువారు ఆనరరీ శక్రటరీ అండ్ కరస్పాండెంటుగారి ఎడ్రసుకు పంపవలెను. అప్లికేషను నకలు పశ్చిమ కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిగార్కి కూడ పంపించవలెను.

ఆనరరీ శక్రటరి అండ్ కరస్పాండెంటు.

టెండరు నోటీసు

ఉంగుటూరు పంచాయతీ

పశ్చిమగోదావరి జిల్లా, ఉంగుటూరు పంచాయతీలో ఉంగుటూరు నుండి రావులపర్రు రోడ్డుపని ఎస్టిమేటువిలువ రూ. 3300 — పనిచేయు ది 13—8—1963 సం. మధ్యాహ్నము 2గంటలవరకు సీల్డు టెండర్లు తీసుకొనబడి ఆదేతేదీ మ 2-30 గంటలకు తెరువబడునుగాన తెలియజేయడమైనది. టెండర్లు పెట్టదలచినవారు 5% ధరావత్తు చెల్లించవలయును.

(సం) కె. పురుషోత్తం, ప్రెసిడెంటు.

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్, ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్సులో శిక్షణ పొందే నిమిత్తం తగిన బీదవిద్యార్థులకు 1963—64 సం. కు ఆర్థికంగా సహాయం చేయబడును.

2. సహాయమునకు దరఖాస్తులు, అప్లి ఫారములో శెక్రటరీకి పంపవలెను. సదరు ఫారము 15 న. పై. చెల్లించి ఆంధ్రప్రదేశ్ ముస్లిం వక్ఫ్ బోర్డు శెక్రటరీ ఆఫీసునుంచి పొందవచ్చును.

3 దరఖాస్తులు 14—8—63 వరకు తీసుకొనబడును.

(సం) మహమ్మద్ ఉస్మాన్, సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు, లక్డీ—కా—పూల్, హైదరాబాద్.

కావలెను

35 M. M. వెస్టు ఫిలిం సేఫ్టీ పాజిటివ్ కావలెను. కిలో 1 కి రు. 6—50. దిగువ అడ్రసుకు వ్రాయండి:
కొఠారి అండ్ కంపెనీ
15, పార్థసారథి పేట వీధి, తేనాంపేట పోలీస్‌స్టేషనుకు ఎదురుగ, మద్రాసు—6. ఫోన్: నం. 74686.

P. U. C. H. S. C. S. S. L. C. Matric pass or fail విద్యార్థులు టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను వైర్‌లెస్ ఆపరేటర్లుగను ట్రయినింగుపొందు నిమిత్తం కావలెను. జీతము రూ. 120 నుండి 225 రూ. వరకు గలవు. దరఖాస్తుఫారమునకు పూర్తి వివరములకు రూ. 1—00 ఎం. ఓ. పంపవలెను.

B. SAM-UT.T. COLLEGE, 9th Line Arundelpet Guntur-2.

టెండరు

అనకాపల్లి మునిసిపాలిటీ
R.O.C. No. 5809/63-E-1

దిగువ వివరించిన ప్రకారం రోడ్డు పనులకు, బిల్డింగుల మరమ్మతు పనులకు, సీల్డు టెండర్లు కమీషనరుచే గాని ఆయన ప్రతినిధిచే గాని 16—8—63 సా. 4—45 గం. వరకు తీసుకొనబడి, అదేరోజు సా. 5 గం. లకు హాజరయిన టెండరు దారుల సమక్షమున తెరవబడును. టెండరు ఫారము, పనుల వివరములు, మునిసిపల్ ఇంజనీరునుంచి, ఆఫీసు వేళలలో, 13—8—63 సా. 4 గం. వరకు పొందవచ్చును. గడువు తరువాత టెండరు ఫారం అమ్మబడదు. అవసరమైన డిపాజిట్టు మొత్తం మునిసిపల్ ట్రెజరీలో 14—8—63 సా. 3—30 గం. వరకు తీసుకొనబడును. సదరు చలాను టెండరుతో జతపరిచి పంపవలెను.

రోడ్డు పనులు రు. 30,850—
బిల్డింగు మరమ్మతులు రు. 30,445—

(సం) బి. పరమానందం, కమీషనరు (డెలిగేటు).

ప్రకటనలు

జి.వి.జి.కె. ఆర్. ఓ. హైస్కూలు, పిల్లుట్ల పోస్టు, పల్నాడుతాలూకా, గుంటూరు జి.

హెడ్మాష్టరు లేక లోయరుగ్రేడు పి.ఇ.టి. గా పనిచేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులుకోరబడుచున్నవి. దరఖాస్తులు 15-8-63 వ తేదీలోగా చేరవలెను. దరఖాస్తు నకళ్లను నర్సరావుపేట, జిల్లావిద్యాశాఖాధికారికి పంపవలెను. గవర్నమెంటు వేతనము యివ్వబడును.

(సం) ఎస్. గోపిరెడ్డి, కరస్పాండెంటు.

నా కుమారుడు అంబటి రామచంద్రారెడ్డి వయస్సు 17 సంవత్సరములు గల పిల్లవాడు ఇటీవల ఇతరులు చెప్పెడు మాటలు వింటూ నా మాట వినకుండా, నాకు రావలసిన బాకీలు వసూలుచేసి పైకము నాకు ఇవ్వకుండా దుర్వినియోగము చేయుచున్నాడు. వాయొక్క ఆస్తి యావత్తు నాస్వార్జితము కనుక అందులో అతనికి ఎలాటి హక్కులేదు.

కనుక అతనితో ఎలాటి చర్యలు జరిపిననూ అతనికి బాకీలు యిచ్చిననూ వాటికి నేనుకాని, నా ఆస్తులు కాని ఎంతమాత్రము జవాబుదారిగా వుండనేరవు—అని అందరికీ తెలుపడమైనది.

తాడిపత్రి, 30—7—63. (సం) అంబటి గోవిందరెడ్డి, రామకృష్ణా టింబర్‌స్టోర్సు.

వ్యాపారావకాశములు

విదేశ సాంకేతిక సహకార సహాయం కలిగియున్న మిక్కిలి ఆధునికమైన, విశేషంగా ఆటోమాటిక్‌గా పనిచేసే ఒక పెద్దప్రాజెక్టులో మంచిప్రతిఫలంతో కనీసం 6 లక్షలరూపాయలు పెట్టుబడి పెట్టుటంలో ఆసక్తిగల పెట్టుబడిదారులు కావలెను. ఇంపోర్టు లైసెన్సు రాకటంతో సహాప్రాజెక్టుపూర్తిగ ప్రాసెస్ కాబడినది. బ్యాంకురిఫరెన్సులు ఇవ్వాలి. బాక్సునం: 276, ఆంధ్రప్రభ, మద్రాసు—2 కు వ్రాయండి.

ఆంధ్రప్రభ కళా సాహిత్య విజ్ఞాన వేదిక

సాహిత్య అకాడమి సంభావనము:

మూడు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి సభ్యుడుగావుండి నేనేమి చేసినట్టు?

—శ్రీ జమ్ములమడక మాధవరామ శర్మ

సింహాచలం దేవాలయంలో రెండుచేతులతోవున్న వత్స్యమూర్తి — ఈ పద్ధతి విగ్రహం మరెక్కడాలేదని పరిశోధకులు అంటారు

భారతప్రభుత్వము సాహిత్య అకాడమి ఆరంభించింది. ప్రదేశప్రభుత్వాలుకూడా అకాడమి ఆరంభించడము యుక్తమని పిలసీతిని అనుసరించిన ప్రముఖులు అనుకున్నారు. కొన్ని ప్రదేశ ప్రభుత్వాలు ఏమనుకున్నవో బయటికి తెలియదు కాని అకాడమి ఆరంభించేయులేదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాహిత్య అకాడమీని ఆరంభించింది. ఆరంభంలో అకాడమిసభ్యులుగా ఉండవలసినవారిని ప్రభుత్వము నిర్ణయించింది. నా పేరు కూడా సభ్యుల పట్టికలో ఉంది. నన్ను కొందరు అభినందించారు. లేఖలు వ్రాశారు. ఈ సభ్యత్వము అభినంద నార్హమని నేనూ అనుకున్నాను. నన్నునేను అభినందించుకున్నానో లేదో అన్యసభ్యుల్ని అభినందించాలి కాబట్టి అభినందించాను. నేను ఎందుకు అభినందించ గలిగానో నాకు బాగాగుర్తు ఉంది. సభ్యులుగా నియమితులు అయిన వారిలో చాలామంది చాలా కాలముగా సారస్వత తాపసులు. గద్య పద్యరచనలు చేసినవారు. ఇంకా రచనలు చేయాలన్న ఆస్థ కలవారు. వారందరూ ఒక ఛత్రచ్ఛాయలో చేరి ఏకముఖంగా విశిష్టకార్యం చేయవచ్చు. సావధానంగా విషయవిభాగము గుర్తించి సువరిష్కృతంగా వేరువేరుగా చాలా గ్రంథాలు ప్రకటించవచ్చు. ప్రచురించిన గ్రంథాలకు సరియైన వివరాలు ఇవ్వవచ్చు. రచయితలు సమకాలంలో తమరచనల వలన కొంతరబడి చూచుకో గలుగుతారు అవి యింకా యింకా అనుకుని సభ్యత్వమును అంగీకరించాను. మా కళాశాల ధ్యక్షులు ఆమోదించారు. అకాడమీ సభ్యుడనుగా నేను ఏమిచేయగలుగుతానని అనుకొన్నాను. నేను సంస్కృతవ్రతం అవలంబించి ఆంధ్రులకంతలో సంస్కృతం ఏవిధంగా పలుకుతుందో పరిశీలించుకుంటూ సమాలోచనం చేయాలని అనుకున్నాను కాబట్టి అకాడమి ప్రవేశం మంచిదనుకున్నాను. ఆంధ్రభాషలో అలంకారశాస్త్ర గ్రంథాలను అవతరింప జేయాలని కొన్ని గ్రంథాలు వ్రాశాను కాబట్టి అకాడమి సభ్యత్వంతో ఇంకా విశిష్టంగా చేయగలనని అభిలాష ఉన్నది. నన్ను అభినందించే మిత్రులు నా సభ్యత్వమును అభినందించారు. కొందరికి అకాడమి సంగతి ఇంకా తెలియదు. ఈ సభ్యనియమనమునా [illegible] ఈ విషయంలో వివాదమును కొంత కొద్దికాలంగా [illegible] అకాడమిసభ్యులు కలిసి [illegible] వారిని నియమించక పోవడమువలన అకాడమివిధానం బాగాలేదు. సభ్యుల పట్టికలో చేరని కొందరు కొందరికి బంధువులు. కొందరు కొందరికి మిత్రులు. తమబంధుమిత్రులులేని అకాడమి ఏమి అకాడమి? అని కొందరనుకున్నారట. కొందరిని నియమించడము బాగున్నదనే కొందరనుకున్నారు. ఆ అనుకున్నవారికి అనుకూలమైనవారు అకాడమిలో ఉన్నారు. వారంటివాళ్లు అకాడమిసభ్యులుగా ఉండడము కొందరికి ఇష్టంకాదు. అందువలన అకాడమికూడా ఇష్టంకాదు. అసలు అకాడమి స్థాపనమే కొందరికి ఇష్టంలేదు. అకాడమి స్థాపనం ఒక వంచనం" "ఇది ఒకదమననీతి" "ఇది ఒకపన్నాగం" "ఇది ఒకవిధమయిన రాజనీతి ప్రయోగతంత్రము" అనేవిధముగా అనేకవిధములయిన అకాడమి ప్రతిక్షేప వచనాలు విని ఉంటాము. శ్రమజీవులను బుద్ధిజీవుల వంచనంచేసి వారిశ్రమఫలమును తాము అందుకుంటూ ఉంటారు. బుద్ధిజీవులను అధికారులయిన ఉద్యోగులు వంచనం చేస్తారు. వారిని రాజకీయవాదులు అవిధంగా చేస్తారు. ఈ రాజకీయవాదులు కూడా శాసనసభ్యులను అనుసరించాలిసిందే. వారున్నూ మంత్రివరాధీనంగా ఉండక తప్పదు. ఇకవీరు తమపక్ష స్థైర్యానికి అకాడమిలవంటి వానిని ఏర్పాటుచేస్తూ ఉంటారు. తాముతలచిన రాజకీయవిధానాలకు ఎప్పుడయినా విద్యావిజ్ఞానుల వలనభంగంరావచ్చునని ఆటువంటివారిని అన్యవిధంగా గౌరవ సూత్రంతో బంధించినవిధముగా అకాడమి వంటివానిలో సభ్యుల్నిగా ఏర్పాటుచేస్తే ఇబ్బంది ఉండదని అకాడమిస్థాపనం ఇందుకే అని కొందరి భావము.

చెళ్లపిళ్లవారిని ఆస్థానకవిగా నియమించిన తరువాత విజయవాడలో మహాసన్నాహంతో మహాసభలు జరిగినప్పుడు ఆంధ్రదేశంలోని సారస్వత సంస్థలన్నీ ఏకకార్యనిశ్చయంతో ఉండడము అవసరమని ఆటువంటి పరిషదైక్యభావనము కలుగజేసి కొన్నట్లయితే చక్కని కార్యంసాగుతుందని అప్పుడు కొందరు అనుకున్నారు. పరిషదైక్య సన్నాహం కొంతసాగింది. తత్ఫలముగా భాగ్యనగరంలో (హైదరాబాద్) సారస్వతేయుల సమావేశం జరిగింది. చాలామంది సాహిత్యతాపసులువచ్చారు. అప్పుడు హైదరాబాద్ ఆంధ్రసారస్వత పరిషత్తువారు పరిషదైక్యానికి చాలా యత్నంచేశారు. ఆసమయంలో నేనునాభావగతములయిన సారస్వత కార్యములను విశదంచేసికొన్నాను. ఆంధ్రదేశ ప్రముఖసారస్వత సంస్థ ఏమిచేయవలెనో స్పష్టంగా పలికాను. ఆసభలు అయిపోయినవి. అతరువాతనే అకాడమి ఆరంభం అయింది. కాకినాడలో సాహిత్యతాపసులు సమావేశంజరిపి అన్నీ అనుకూలచర్చలుచేసి ఆసమావేశమునే — ప్రభుత్వము ముద్రాముద్రితము చేయవలసిందని అప్పటి విద్యామంత్రిశర్మను సూచించారని ఇతరస్థలాల వారున్నూ పిలుచుకున్నారు. కాని అకాడమి స్థాపనం జరిగింది. సభ్యనిర్ణయం జరిగింది. సామాన్యసభ్యులు అధికారసభ్యులు సాధికార సభ్యులు అన్న విభాగంకూడా స్పష్టమయింది. ఆదివరలో అనుకున్న పరిషదైక్య కార్యభంగం జరిగింది. అక్కడ అంతంత వ్యవసాయంచేయాలన్నవారు కొందరు అకాడమిసభ్యులయివారు. అదిగాని ఇదిగాని ఒక తంత్రప్రయోగం అని తలచినవారిలో కొందరి భావాలు ప్రకటమయినయి. అకాడమి విషయంలో తీవ్రచర్చసాగింది. అభిజ్ఞులుకూడా ఆచర్చలలో కొన్ని అంశాలను ఆమోదించారు. వార్తనందించే పత్రికలు తమతమభావాన్ని వ్యక్తంచేసినయి. "అకాడమి సభ్యుల గుంటూరు — కృష్ణా —గోదావరిమండలాలకే ప్రాధాన్యం కనపడుతున్నది. బ్రాహ్మణ సారస్వతేయులు అధికంగా ఉన్నారు. సభ్యులలో కూడా ఆటువారిని ఇటు ఉంచవలసింది. ఇటు ఉన్న కొందరిని ఆటుచేర్చకపోతే సారస్వత కార్యం సాగదు. ఆటువంటివారు సమావేశాలకు రానే రారు." ఇటువంటి అభిప్రాయాలు అప్పట్లో పాఠకులను ఆకర్షించినయి.

అకాడమి సమావేశం ఆరంభమయింది. రాజనీతిప్రముఖులు తమహోదాలతో వచ్చి ముందు కూర్చున్నారు. అకాడమిసభ్యులు కొందరు స్థలం ఎక్కడ లభించుతుందోచూచి కూర్చున్నారు. విద్యాసచివులు ఎవరెవరిని ఎందుకు నిర్ణయించినదీన్నీ విశదంచేస్తున్నారు. "సంస్కృతానికి ఎవరిని నిర్ణయించారు?" అని నే నన్నాను. 'మిమ్మల్నె అందుకు నియమించాము' అని సమాధానం. అవును కాబోలు అనుకున్నాను. ఎదట ఉన్నవారిని చూడగా "రాజకీయసభ" అని అనిపించడం సహజం. పట్టాభి ప్రక్కనే ఉన్న నేను మధ్యలో అడిగితే అదిఏదోగా ఉండని రాజ్యపాల భావించడము, రక్షకాధికారులు కదలడం, అకాడమి అధ్యక్షుల మాటతో రాజ్యపాల సంతుష్టి నాకు బాగా గుర్తు. సాయంసభలో కవిసభ్యులు పాతపద్యాలు చదవడం అయింది. నావంతు కల్పించుకున్నాను. "—ప్రతిమండలములో అకాడమిశాఖ ఉండాలి. మండల అకాడమి తాలూకాఅకాడమి ఏర్పరచాలి. ఇవన్నీ ఈ అకాడమితో సంబంధించి ఉంటాయి. ఆయా పరిసర శక్తి ననుసరించి సారస్వత కృషి జరుగుతుంది. ఆ గ్రంథాలకు ప్రకటనాధికారమును అకాడమి ఇస్తుంది. విద్యాశాలలలో పాఠ్యంగా నిర్ణయించవలసిన పుస్తకాలను కూడా అకాడమి పరిశీలిస్తుంది. ఇంకా అర్హులయినవారి విశేషమును అభినందించి గ్రంథాలు వ్రాయించాలి. విమర్శలు అందించాలి. పతంజలి మహాభాష్యం వంటివి ఆంధ్రంలోకి రావాలి. సాహిత్యశాస్త్ర గ్రంథాలు కొన్ని వ్రాశాను, ఇంకాచాలా అకాడమి వ్రాయించి ప్రకటించాలి" ఈవిధంగా నా వూహలను సోపపత్తికంగా పలికాను. అప్పుడు సాధికారసభ్యముఖమున ఈ మాటలు వచ్చినవి: "ఈ సూచనలు అకాడమి అంగీకరించదు. ఏమి అంగీకరిస్తుందో ఇప్పు డెవరికీ తెలియదు. అందరూ నిర్ణయించాలి. మీసూచనలు ఏవీ ఇప్పుడంగీకరించడానికి వీలులేదు—" అకాడమి అంటే ధర్మసత్రం కాదు. ఇది ఒక ధర్మసంస్థ కాదు." ఈ మాటలు విన్నతరువాత నేను ఏది అనుకున్నానో అది కాదనిమాత్రం తెలిసింది. అకాడమి ధర్మసత్రం అని నేను ఎన్నడూ అనుకోలేదు. కాని అది అది కాదని తెలిసింది. నా మనస్సుకు కష్టంకలుగలేదు. అకాడమి కర్తవ్యకార్యం ఏమిటో అక్కడ సాధికారసభ్యులకున్నూ తెలియదని అప్పటిమాటలవలన తెలిసింది. కాని వా రేదో నిశ్చయించుకున్నారని, అసంగతి బయటపెట్టడం లేదని కూడా తెలిసింది. ఇటువంటివాని నిర్వహణంలో కూడా నీతి తంత్రం అవసరంకాబోలు అనుకున్నానుకాని దీన్ని అనుసరించాలని ఇప్పటికీ అనిపించడం లేదు. వంగదేశంలో అకాడమీ పేరుతో బయలుదేరిన సంస్థ చాలా పని చేసింది. ఆటువంటి పని ఇక్కడ ఏమయినా సాగుతుందా? అసలు అకాడమీ ఫ్రెంచివారి ముద్దుబిడ్డ. పరిషత్తు పదంకంటె అకాడమీ పదానికి బరువెక్కువున్నదని ఎవరయినా అనుకుంటే అది ఫ్రెంచివారికృషిఫలం. ఇంకా విదేశాలలో ఇటువంటి గౌరవభారాన్ని గుండెలమీద పెట్టిన సంస్థ లున్నాయి. అవిచేసిన పనులవంటి పనులు ఈ అకాడమీ చేస్తుందా అని స్వగతంగా కొందరు సహృదయులు అనుకున్నారు. కానీ ఆటువంటిదేమీ అప్పుడు స్పష్టంకాలేదు. అకాడమీ సదస్సులలో విదేశ సంచారానుభవాన్ని తెలియ చెప్పి అనిర్దిష్టంగా ఒక కార్యమును మొదట్లో

(మిగతా 6 వ పేజీలో)

★ ఏ భాష? ★

భాష యేమనికాదు
ప్రశ్నించవలసింది
భావమేమని పట్టి
పట్టి ప్రశ్నించాలి ...

పసిపాప లాడుకొను
భాష యెవ్వరిభాష ?
మౌని చిన్ముద్ర యె
వ్వని మాతృభాష ? ...

ప్రకృతి సుందరి విన్న
పలుకరించే భాష
నెమలి నృత్యములోన
నెరివిప్పుకొను భాష
పికగాన మాధురుల
ప్రేమలొలికే భాష
గలగలా ప్రవహించు
సెలయేటి మృదుభాష
బాలకృష్ణుని మురళి
పరవశించే భాష
ఆంగ్లమా ? హిందీ వి
హంగమా ? మరి తెనుగు
సింగమా ? ...

స్వపర భేదాలు భా
షా యోష కనుపావ
వెలుగు మాపే పొరలు
పెనుచీకటుల తెరలు ...

విశ్వ సౌభ్రాత్రతకు
వెలుగుచూపే భాష
మానవత్వము తప్ప
మరియొకటి కనరాదు ...

అన్ని భాషలు నీవె
అందరూ నీవారె
ప్రేమయే నీ భాష
విశ్వమే నీ యిల్లు
భాషలున్నది ఐక్య
భావసిద్ధికి గావి
యుద్ధాల సమిధలై
హోరెత్తుటకుగాదు

—శ్రీ శంకర శ్రీరామారావు

వ్యాఖ్యాతలు అక్కరలేని చక్కని కావ్యం గోవిందరామాయణం

శ్రీ వేలూరి శివరామశాస్త్రి

మనం సీతారాముల కల్యాణం కన్నుల పండువుగానూ ఆనందంగానూ చూచి అక్షింతలు వేసికొంటాం. సిదప శ్రీరాములవారిని యువరాజులుంగారినిగా చూడామని అయోధ్యకు మళ్లా పెండ్లి నడకలు నడచుకొంటూ వస్తాం. మిథిలలో ఆ ప్రకృతి — పురుషుల పెండ్లియేర్పాటులలో పెద్దయెత్తున జీవితంసాగించినమనకు అయోధ్యలోనూడా జీవనప్రవాహం ఏమాత్రమూ తగ్గకపోగా మొగ్గు చూపుతుంది. అయోధ్య అయోధ్య ఒక్కసారిగా అమరావతిపోతుంది— 'దేవానాం పూ రయోధ్యా.'

అదిగదిగో కోతి ! చూడు! ఆ ఏడంతస్తుల మేడమీదికోతి కాదు. మంథర. ఆ మేడ కైకది.

ఈ గూని మంథర ఆమెదాసి. మీకు కోతివలె కనిపించింది. ఆదికవి జ్ఞాతిదాసి అని అన్నాడీ మంథరను. ఇంకొకచోట గంధర్వి అని అన్నాడు. ఒక వ్యాఖ్యాత జ్ఞాతులలో ఒకానొక జ్ఞాతికి దాది అని అర్థం చెప్పాడు. ఇంకొకడు జ్ఞాతియైన దాది అని అన్నాడు. మరొకడు ఆతి జ్ఞానం కల దాది అని అన్నాడు. వీని యన్నింటిని చూస్తే గోవిందులకు ఇలా కనబడ్డది:

"ఎరుక లే దీమెపుట్టుక యుద్దరిత్రి
ఎక్కడిదో! యెప్పు డెప్పోట నెటుగ బెరిగె
నెటుల కైకను జేరెనో యెరుక కాదు
కైకతోడ నయోధ్యలో గాలువెట్టె.'

పాదుక — మాయాశ్వము. 21.

పద్మపు రాణకర్తయీమెపూర్వజన్మం తిరగేసి చూచి యిలాచెప్పాడు:—'ఈమె పూర్వజన్మంలో ఒకానొక అప్సర. రావణవధకోసం దేవత లీమెను భూలోకంలో పుట్టమన్నారు. అమె మంథరగా పుట్టి — నేను మీ రాణివాసంలో దాదిగా ఉంటానని కేకయమహారాజులుంగారి దగ్గరకు వచ్చి కుదురుకుంది. పిమ్మట ఆ మహారాజు కైకను అత్తింటికి పంపుతూ ఈ మంథరను అరణంగా ఇచ్చాడు.' ఇంకో కథగూడా దీని విషయమై పుట్టింది. ఆ కథనే ఆచార్యులు గారు—

క. గంధర్వీరూపము గొని
మంథర దుందుభి యనంగ మారుచుదవమున్
నందించెన్ హరిపై గని
బంధించెన్ గద హృది విధి వరమున్ గోరెన్.

అంటూ ఇంకా కొన్ని పద్యాలలో ఈమెచరిత్రకు మొదలూ తుదలూ తీర్చారు.

వీ రంతా ఎందు కిన్ని పాట్లుపడ్డారు? ప్రపంచానికి వరవడిగా (వ్రాయి రూ. వ్రా. వా రూ. వర+వడి) ఒజ్జబంతిగా తీర్చిదిద్దవలయువారుగా ఉండవలసిన మహారాజదంపతులు బుద్ధిపూర్వకంగా అధర్మానికి ఒడిగట్టారని కావ్యంలో చెపితే ఆ మహారాజదంపతులు కావ్యనాయకునకు జననీజనకులుగా ఉండతగరని వారు ఇన్ని పాట్లుపడ్డారు. వీరిని చూచే కావచ్చు, ఇంకో మెట్టెక్కి ఆనందవర్ధనుడు ధ్వన్యాలోకంలో—

"విభావ భావానుభావ
సంచా ర్యౌచిత్యచారుణః
విధిః కథా శరీరస్య
వృత్తస్యోత్ప్రేక్షితస్య వా
ఇతివృత్తవశా యాతాం
త్య క్త్వానను గుణాం స్థితిమ్
ఉత్ప్రేక్ష్యా ప్యంతరాభీష్ట
రసోచితకథోన్నయః.

(3 — 10, 11)

'కల్పితకథలోనయినాసరే విజకథలోనయినాసరే విభావాద్యౌచిత్యం రసానుగుణంగా చూడాలి. అసలుకథలోనే అననుగుణమయినది ఉంటె తొలగించాలి. అభీష్టరసానికి ఉచితంగా కథను ఉన్నయించాలి' అని అన్నారు. ప్రబంధదోషహానమూ అనౌచిత్యపరిహారమూ చేయాలంటూ భోజరాజు —

'తత్ర దోషహానమనౌచిత్యాదిపరిహారేణ యథా మాయా కైకేయీ దశరథాభ్యాం రామః ప్రవాసితో న మాతాపితృభ్యా మితి రాజశేఖరస్య బాలరామాయణే'

'రాజశేఖరుడు బాలరామాయణంలో ప్రబంధదోషహానంకోసం మాయా కైకేయీ దశరథులను సృష్టించాడు. వారే రాముణ్ణి అడవికి వెళ్లగొట్టారుకాని అసలు తల్లిదండ్రులు వెళ్లగొట్టలేదు' అని శృంగారప్రకాశికలో అంటాడు.

శ్రీమద్రామాయణంలో వాల్మీకి కైక స్వభావం చాలా దొడ్డదిగా చెప్పాడు. మంథరచెడుతలంపుతో 'రామపట్టాభిషేకం రేపు జరగబోతుం' దని చెప్పింది. కైక తన సంతోషానికి చిహ్నంగా మంథరకు నగనొకటి ఇస్తుంది. పిదప మంథరదుర్బోధకు లోనైపోతుంది. ఇంత మాత్రం చాలు ననే ఆదికవి తలపు.

'ఇది నాటకం కాదుకాబట్టి వాల్మీకి మాట్లాడ లేదు' అని ఎవరయినా అంటే అనవచ్చు. అది వేరేసంగతి. మంథరమాటలకు మారిపోయిన కైక మాయాకైకగాక విజకైకా? వాల్మీకి రాముని అక్కడక్కడ భగవంతునిగా చూపినా ఉపాధినిబట్టి సాగే మానవత్వాన్నే వెనువెంటనే సృష్టిస్తాడు. పాఠకుడు మళ్ళ

(మిగతా 6 వ పేజీలో)

స్వాతంత్ర్యసమరవీరుడు. వీరమందిర నిర్మాత

కీ. శే. రెబ్బాప్రగడ మందేశ్వరశర్మ



ఆంధ్రదేశమందలి సార్థక జీవులలో శ్రీ శర్మ గారొకరు. ఈయన శాస్త్రోక్తముగా చతుర్విధ పురుషార్థములను సాధించినవారు. వీరు 6—11—1898 తేదీని శ్రీ రెబ్బాప్రగడ వెంకట రామయ్యగారికి శ్రీమతి సీతమ్మగారికి ఏక పుత్రులుగా జనించిరి. వీరికొకసోదరికలదు. ఈమె శర్మగారివలెనే అఖండ త్యాగమూర్తియైన కీ. శే. వేమూరి రామకృష్ణారావు బి. ఏ., ఎల్. టి., గారి సతీమణి శ్రీమతి అమ్మాయమ్మగారు. శ్రీ శర్మగారి తండ్రి ధర్మవరం ఎస్టేట్ మేనేజర్గ పనిచేసియుండిరి. శ్రీ శర్మగారి విద్యార్థిదశ రాజమహేంద్రవరములో గడచినది. విద్యార్థి దశ నుండి శర్మగారికి పరీక్షల చదువుకంటె లోకజ్ఞానముపై ఆసక్తి. కనుకనే సెకండరీ విద్యకూడా ముగియక ముందే స్కూలుచదువుకు స్వస్తిచెప్పి పెద్దవారు చదువు గ్రంథములను, వార్తాపత్రికలను, చిన్న తనముననే చదువుచుండెడివారు. తాము చదువుటయేగాక ఇతరులచే చదివించుటకై 1916లో అనగా తమ 18 వ యేట రాజమండ్రి మ్యూజియం తోటలో ఆరుబైట పఠనాలయమును స్థాపించి పరిచితులయొద్దనుండి పత్రికలను, గ్రంథములను తెచ్చి, అచ్చట చదువుట, వానిపై చర్చలు జరుపుట చేసెడివారు. ఈ గ్రంథపఠనాసక్తిచే వారు రాజమండ్రిలోని గౌతమీ గ్రంథాలయమునకు సహాయ కార్యదర్శిగా ఉండిరి. సారవంతమైన నేలలో పడిన బీజములు అంకురింప కుండు టెట్లు? అవి—"వందేమాతరం"రోజులు.

రచన:
శ్రీ కే.వేం.నృ. అప్పారావు

ఇంకను గాంధీజీ నాయకత్వము రాలేదు. అయినను అప్పటికే శర్మగారి హృదయమునది ఆకర్షించెను. వీరును శ్రీ పుసులూరి కోదండరామయ్యగారును కలసి రాజమండ్రి జాతీయ పాఠశాలలో భారత సేవక సంఘమును స్థాపించిరి.

1919 లో వీరు తమ నివాసమును కొవ్వూరుకు మార్చిరి. నివాసము మారినను ప్రవృత్తి మారలేదు. కొవ్వూరు క్లబ్బుకు కార్యదర్శిగా కొంతకాలము పనిచేసి అచ్చట వాఙ్మయ ప్రచారము కావించిరి. శర్మగారికి మొదటినుండియు లౌకిక వాఙ్మయముతోబాటు ఆధ్యాత్మిక వాఙ్మయముపై కూడా అభిరుచి మెండు. లోకములో ఇది సాధారణముగా అరుదు. ఆదినములలో మత సంబంధమైన వాఙ్మయమునకు ప్రచారము చాల తక్కువగా నుండెడిది. లోకమాన్య బాలగంగాధర తిలక్గారు బయలుదేరి దానికొక ప్రచారము కల్పించిరి. శ్రీ శర్మగారు మత వాఙ్మయ ప్రచారమునకై 1920 లో మతసాహిత్య వర్ధనీ సంఘమును స్థాపించియుండిరి. తరువాత కొవ్వూరు వచ్చినప్పటినుండియు కాంగ్రెస్లో సభ్యులుగా నుండి 1920 లో తాలూకా కాంగ్రెస్ కార్యదర్శిగా యెన్నుకోబడిరి. తిలక్ నిర్యాణము, గాంధీ నాయకత్వము అప్పుడే వచ్చినవి. అప్పుడు తిలక్ పేర కోటిరూపాయలు స్వరాజ్యనిధి సేకరించుటకు నిశ్చయింపబడినది.

శర్మగారు తమ సహచరులతో సహా తీవ్ర ప్రచారము చేసి తమ తాలూకా వంతును సమర్పించిరి. అట్లే గాంధీజీ బోధించిన విదేశవస్త్ర బహిష్కారము, కాలేజీలు, ఉద్యోగములు విడిచిపెట్టుట గూర్చి తీవ్రముగా ప్రచారముచేసిరి. తణుకు తాలూకాగాజిల్లా కాంగ్రెసు రాష్ట్రకాంగ్రెస్ సభ్యత్వములు వీరిని వరించెను. ఆ సంఘములలో శర్మగారు ప్రతిచర్చావిషయముపైనను మాట్లాడి నాయకుల మన్ననలనొందుచుండెడివారు. అఖిల భారత కాంగ్రెస్ సంఘములో కూడా స్వరాజ్యము వచ్చు పర్యంతము శర్మగారే కొవ్వూరు తాలూకాకు ఏకైకప్రతినిధిగానుండి తమ విజ్ఞానముచే గాంధీజీ, రాజేంద్రబాబు, పండితనెహ్రూ మున్నగు పెద్దల ప్రశంసలనందుచుండిరి.

1921 లో నాగపూరులో జరిగిన జెండా సత్యాగ్రహములో పాల్గొనుటకు శర్మగారు నెల్లూరు నుండి బయలుదేరివెళ్లి నాగపూరులో అరెస్టు అయిరి. నాగపూరు జైలులో శర్మగారికి సేఠ్ జమునాలాల్ బజాజ్ తో స్నేహమేర్పడినది. తరువాతచౌరీచౌరా హింసాకాండమూలముగాసత్యాగ్రహము విరమింపబడినది. అప్పుడు కాంగ్రెస్లో కొందరుమితవాదులు స్వరాజ్యపార్టీ గాఏర్పడి కౌనసభలలోనికివెళ్ళదలచిరి. కాని తీవ్రవాదులుగా శర్మగారు స్వరాజ్య పార్టీలో జేరక గాంధీజీ ఆదేశించిన నిర్మాణ కార్యక్రమము చేపట్టిరి. సంతలలో విదేశవస్త్రములకు వ్యతిరేకముగా పికెటింగుచేసిరి. ఈ తీరుబాటు సమయమును తమ విజ్ఞానాభివృద్ధికి ఉపయోగించుకొని సంస్కృత భాషాధ్యయనము గావించిరి. రాజ్యాంగ శాస్త్రము, ఆర్థికశాస్త్రము కూలంకషముగా చదివిరి. అందును ముఖ్యముగా రైతు సమస్యలపై వీరికి మొదటినుండియు ఆసక్తిహెచ్చు. దీనికికారణం తానురైతైయుండుట.వీరితండ్రిగారు ధర్మవరం ఎస్టేటుమేనేజరై ఎస్టేటును సేవించియుండగా శర్మగారు ఆ జమీందారుకువ్యతిరేకముగా రైతుల పక్షమున కోర్టులో పోరాడుట విశేషము. దీనికే శర్మగారు "యుగధర్మ"మని పేరుపెట్టిరి. ఇటు జమీందారులకు వ్యతిరేకముగనే కాకుండా అటు ప్రభుత్వము చేసిన పన్నులు హెచ్చింపును గూడా ఎదిరించి కృష్ణా—గోదావరి భూమిశిస్తు సెటిల్మెంట్ సందర్భములో ఆరోగ్యస్వామి మొదలియార్ కమిటీకి ఒక బృహన్నివేదిక నందజేసిరి.

1926 లో బార్డోలీలోని పద్ధతితో ఆంధ్ర ల్యాండులీగు స్థాపించిరి. రైతు సమస్యలపై అప్పటి రివిన్యూమంత్రి సర్ నార్మన్ మేర్జరీ బ్యాంకుకు బహిరంగలేఖలు, వ్యాసములు వ్రాసి అప్పటి తెలుగు, ఇంగ్లీషు పత్రికలలో ప్రకటించిరి. అట్లే మాంటిఫర్డు సంస్కరణలపైకూడా విమర్శవ్యాసములు వ్రాసి అప్పటి ఇంగ్లీషు, తెలుగు పత్రికలలో ప్రకటించిరి.

1929 లో శర్మగారు తమ మిత్రులతో కలసి ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతుసంఘమును స్థాపించిరి. 1931లో పన్నులు హెచ్చింపుకు వ్యతిరేకముగా ఆందోళన జరిపి పన్నుల నిరాకరణోద్యమములో జైలుశిక్ష ననుభవించిరి.పన్నులకై భూములను జప్తుచేసినను పన్నుకట్టలేదు.1937 లో మొదటి కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చినప్పుడు జమీందారీ రద్దుపై నివేదికను తయారుచేయుటకు ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘమునియమించిన ఉపసంఘమునకు శ్రీ శర్మగారు కార్యదర్శిగా ఎన్నుకొబడి చారిత్రాత్మకమైన నివేదికను సమర్పించిరి. జమీన్ రైతు ఉద్యమమునకు మూలపురుషుడు ఆ ఉద్యమఫలమును సాధించిన కృతార్థుడు శర్మగారు. ఈ సందర్భములోనే మాడుగుల జమీందారీలో సన్నకొండజాతులతో శర్మగారికి సంపర్కము కలిగినది. వారి దీనాతి దీనావస్థను చూచి శర్మగారి హృదయము కరిగినది. అప్పటినుండి భూములున్న రైతుల కొరకుగాక శ్రమజీవులైన కొండవారి సేవలోనే తమశేషజీవితమును గడుపవలెనని నిశ్చయించుకొని 1941 లో శ్రామిక ధర్మసాధన సంఘమును స్థాపించిరి. ఈ సంఘమే తరువాత ఆంధ్ర శ్రామిక ధర్మరాజ్య సభయైనది. తన ఆరోగ్యమును, ధనమును గూడ వారికై త్యాగముచేసిన దయావీరుడు శర్మగారు. వీరత్వము నాలుగువిధములు(1)ధర్మవీరత్వము,(2)దయావీరత్వము (3)రణవీరత్వము,(4)దానవీరత్వము. ఈనాలుగు ఒకేచోట యుండుట అరుదు. శర్మగారిలో ఈ నాలుగు కలవు. తాను నమ్మిన ధర్మమునకై ఎంతవానినైనను ఎదిరించి వాదింపగల ధైర్యశాలి శర్మగారు. మొదట కాంగ్రెస్ ప్రభుత్వము రాగానే కాంగ్రెస్ సంఘములో అవకాశవాదులు ప్రవేశించుట ప్రారంభించిరి. అప్పుడు శర్మగారు కాంగ్రెస్ సంఘములోకొంతకాలము కాంగ్రెస్ ప్రచారకులకు ప్రత్యేకింపవలెనని పోరాడిరి. అది జరుగక కాంగ్రెసు ప్రచారకులు నిరుత్సాహులగుట

(మిగతా 9 వ పేజీలో)

మనలో మనమాట ఎప్పుడుందీ?

వాక్స్వాతంత్ర్యం!

శ్రీమతి కె. రామలక్ష్మి

పుట్టి బుద్ధెరిగి నా మాట చెల్లిన జ్ఞాపకం లేదు నాకు. అంటుంది సాలమ్మమ్మ.అమ్మమ్మేం చిన్నదికాదు. శతాబ్దంలో మూడువంతు చూసింది. వయస్సుతోటే, అమాయకత్వంతోటే యెండి ఒగ్గియిపోయిన అమ్మమ్మలో చతురోక్తులాడే శక్తి మటుకు తగ్గిపోలేదు. అవే ఆ తరానికీ యీ తరానికీ కల తేడా అనిపిస్తుంది. పెద్దిలుగు కాన్పులు చూసింది. నిరంకుశంగా యాజమాన్యం వహించే భర్త చేతిక్రింద కష్టసుఖాలు సమానంగా పంచుకొంది. తన కళ్ళ ముందే లంకంత యింట్లో కలతలు ఏర్పడ్డం పెద్ద కుటుంబం విచ్చిన్నం కావడం చూసింది. గర్భశోకం అనుభవించింది. తరగ దనుకున్న ఐశ్వర్యం కర్పూరంలా హరించిపోవడం చూసింది. ఏ రోజు కారోజు యీ పూట గడిస్తే చాలు అని వేయి దేముళ్ళకి మొక్కుకుంది. ఇంతవైచిత్రి చూసినమీదట జీవితంలో ఆవిడ కేమున్నా భయం లేకపోయింది. అందుకే తాత ఎంతమాటన్నా విని వినిపించుకోకుండావుండిపోకల్గింది. కొడిలేసహించ కల్గింది. ఎంత విపత్తు వచ్చినా 'నయం యింతటితో ఆగింది'అని తృప్తిగానిట్టూర్చింది.. పడ్డ కష్టాల్లో సుఖాలు విన్నప్పుడు సన్నగా నవ్వుతూ "నామాట ఎప్పుడు చెల్లింది కనుక" అన్నప్పుడు అనిపించింది నిజంగా మనకి వాక్స్వాతంత్ర్యం వుందా అని. అదే అడిగాను డబాయించి. చెల్లించుకుంటాను నా మాట అలా చెప్పడం తప్పా ? అని. పిచ్చిదానా, ఇప్పటి కింత వయస్సొచ్చింది, ఎన్నిసార్లు నీ మాట చెల్లించుకున్నా ? అని అడిగేసరికి మాటగా సమాధానం దొరకలేదు సరి కదా — ఖర్ర దారీ తెన్నూ లేని ఆలోచనలు ప్రారంభించింది.

ఆడపిల్లవి, వాడితో పోటీయా నీకు ? అన్న మాట సర్వే సర్వత్రా వినబడేదే. ఈ సంఘంలో స్త్రీ పురుషులు సమానస్థాయిలో వుంటారనడం, చూడబడతారనడం కూడా సత్యదూరమే. అసలు యింట్లోనే వ్యక్తిత్వం గుర్తింపబడని ఆడపిల్లలు బయటి ప్రపంచంలో పోటీబడి తమ స్థానాన్ని నిలద్రొక్కుకుంటూ దసుకోడం ఉద్ద పొరపాటు. షష్ఠిపేరిట అమ్మాయిలని గౌరవించేటప్పుడైట కాస్త గృహస్థాశ్రమంలోకి వచ్చేసరికి ఆ షష్ఠి భార్య కెందుకు ప్రదర్శించడం అనుకుని పూరుకుంటారు. ఈ నిజం చెప్తే కోసం వస్తుంది. నిజమాడితే నిష్ఠూరమే కదా మరి !

తల్లి ఆడపిల్లలను సాధువులుగా తయారు చేయాలన్న దృష్టితో ఎన్నో అంక్షలు పెడుతుంది. 'నా మాట ఎప్పుడు చెల్లింది ?' అని వాపోయే అమ్మమ్మే స్కూలుఫైనలు ప్యాసయిన మనుమరాలు కాలేజీలో చేరతానని పంతం పడితే ఏవిటే ఆ మొండితనం ? అని కసురుతుంది. పోనీ అని కాలేజీలో చేరిస్తే రసుకోండి, అది అమ్మాయి కిష్టం అయినా, కాకపోయినా నాన్నగారూ, అన్నయ్యా తీసుకోమన్న గ్రూపు తీసుకోవడమే. ఏ డాక్టరు గిరీకో పంపిన తండ్రిస్వార్థం తర్వాత గాని అర్థం అవదు అమ్మాయికి. (అందరూ కాదనుకోండి) తీరా చదువు పూర్తిచేశాక పెళ్ళికని ఎక్కి, దిగే గుమ్మాలతో నాన్నగారు సతమతమవుతూ వుంటారు. అమ్మాయికి ఏళ్ళు ముదురుతాయి. ఇంట్లో కూర్చుని ఏం చేస్తుంది ? అని ఏ ఉద్యోగంలోనో ప్రవేశపెడతారు. అమ్మాయి సర్వీసు పెరుగుతుంటే పెళ్ళిచాన్సులు కాస్తా కనుమరు గవుతాయి. "ఏం, వేణ్ణీళ్ళకి చన్నీళ్ళు" అని అమ్మాయి సంపాదనకూడా యీనాడు కొన్ని మధ్యతరగతి కుటుంబాలలో విషమ సమస్యలుగా తయారై కూర్చుంటాయి. ఇంత జరుగుతున్నా తన మనస్సులో ఏముందో అమ్మాయి చెప్పదు. ఎంచేత ? చెప్పే ప్రయోజనం లేదని తెలిసే. కొన్ని కుటుంబాలలో అక్కగారి పాటున అక్కగారు (పెద్దపిల్లయి పుట్టినదోషానికి) ఉద్యోగం చేస్తూనే ఉంటుంది. చెల్లెళ్ళకి తమ్ముళ్ళకీ పెళ్ళిళ్ళు జరిగిపోతాయి. ఎవరైనా మొండివాళ్ళు పెద్దమ్మాయికి పెళ్ళి చెయ్యలేదేం ? అంటే దానికి పెళ్ళిమిటిక ? అనో, దానికి యిష్టంలేదనో చెప్పడం కూడా చాలామంది వినేవుంటారు. ఇంత దారుణ పరిస్థితిలో కూడా తనకున్న వాక్స్వాతంత్ర్యాన్ని అమ్మాయి ప్రదర్శించదు. ఒక వేళ సైకి తనకు పెళ్ళిచేసుకోవాలని వుందనీ, కానీ వుద్యోగం యింకవెలిగించలేననీ, అంది అనుకొండి, ఆ యింట్లో నిశ్శబ్దసామ్రాజ్యమే. మాటి పోటి మాటలు, దెప్పిపొడుపులూ, చివరకు ఏడుపులు అన్నీ సర్వసాధారణం అయిపోలాయి కొన్ని కుటుంబాలలో. మూగగా తమ విధురజీవితాన్ని గడిపేయాలనే చూస్తారుగానీ, నోరువిప్పి చెప్పరు. మాటలు వచ్చీ మూగతనం అలవాటు చేసుకున్న జీవితాలు పరిశీలించడానికి గమ్మత్తుగావుంటాయి. తాము లేకపోతే గడవదని గట్టి నమ్మకం పెంచుకోవాలని చూస్తారు. అందరి సుఖంకోసం సంతోషంకోసం జీవనసౌలభ్యం కోసం తాము ప్రోదువారి జీవితాలు గడిపేయడానికి సంసిద్ధు లవుతున్నాం, ఇంతటి ఆత్మత్యాగంలోనే ఔన్నత్యం ఉందని తమచుట్టూ కాంతివలయాన్ని సృష్టించుకుని సంతోషిస్తారు. కానీ, కొంచెం ఎదురుతిరిగితే చాలు, యింతటి త్యాగం బూడిదలో పోసిన పన్నీరై పోతుందని గ్రహించుకోలేరు. గ్రహించడానికి కనీసం యిష్టపడరు. మమ్మల్ని ఉద్ధరించడానికి ను వ్వేం బాధపడిపోనక్కరలేదు. అనీ, చెంపపెట్టులాంటి సమాధానం వచ్చినప్పుడు ఏడ్వడానికి మించి ఏం గత్యంతరం ఉంది ?

చిన్నతనంనుంచీ కూడా ఒక గమ్మత్తు అయిన వాతావరణం మధ్య పెంచిన మొక్కగా రాణిస్తుందేగాని స్త్రీ వ్యక్తిత్వంగల ప్రాణిగా అంతగా రాణించకపోవడం నేటి యువతీ లోకపు అంధకారస్థితికి కారణం అని వూహించుకోవచ్చు. అమ్మచేత నాన్నగారికీ,అన్నతమ్ముళ్లకి చెప్పింది, తనకోర్కెలేమైనా (స్నేహితురాలితో సినిమాకి కొత్తచీరకో), తీర్చుకోవడం అలవాటు అయిపోయిన అమ్మాయి తన జీవితసమస్యలని నాన్నగా రెదుట నిలిచి ఎలాపరిష్కరించుకుంటుంది ? ఇంత పుట్టి పెరిగిన ఇంట్లోనే స్వతంత్రించి ఏమీ అడగలేని ఏమీ చేయలేని అమ్మాయి అత్తవారింట అడుగ పెట్టగానే వ్యక్తిత్వం తెచ్చుకోలదా ?

తెగించి తనకు కావలసింది అడిగి చేయించుకోలేని అమ్మాయిలు చదువుకున్నవాళ్ళు చదువు రానివాళ్ళూ వున్నారు. ఈ పరిస్థితిలో చదువుకున్నవారికంటే అది లేనివాళ్ళవనే హాయి. ఈ రోజుకీ రెండణాలు పువ్వులకి యివ్వలేకపోతే ఏడ్పే సాధించో పుచ్చుకోకల్గుతుంది అమ్మ. కానీ, పాడు

(మిగతా 8 వ పేజీలో)

మైసూరురాష్ట్రంలో హరిహర్ గుడిలోని మూలవిగ్రహం హరిహరేశ్వరుడు

ఫోటోసేకరణ : శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ



గాంధీ పథం

ప్రభాకర్‌జీ డైరీనుండి

"అవి నా కంటే గొప్పవి"

పొగ్రతాగటాన్ని గాంధీజీ విప్రాయంగా చూస్తారనే సంగతి అందరకూ తెలిసిందే. ఆత్మకథలో ఆయన ఇలా వ్రాశారు: "పొగ్రతాగే అభ్యాసం,. అనాగరికమనీ,హేయమనీ,అపాయకరమనీ నా అభిప్రాయం. పొగ్రతాగటానికి ప్రపంచమంతటా ఎందుకిలా పాటుపడుతున్నారో నాకు బోధపడదు. అందరూ పొగ్రతాగుతూ ఉంటే రైలుపెట్టెలో ప్రయాణం చేయటం నేను భరించలేను. నాకు వూపిరాడదు".

మౌలానా అబుల్‌కలాం ఆజాద్ తప్ప మరెవరూ గాంధీజీ సమక్షంలో పొగ్రతాగటం ఎరగను. ఆజాద్‌కు ఈ అలవాటు బాగా ఉంది. తననుచూడడానికి ఆజాద్ వస్తున్నాడని తెలియగానే గాంధీజీ ఒక ఏర్పాటు ముందుగాచేసి ఉంచుతారు. తాము ఉమ్మివేసుకునే 'థూప్‌దాన్'ను కడిగించి ఉంచుతారు. ఆజాద్‌రాగానే, సిగరెట్‌నుసి రాల్చటానికి, ఆయన ప్రక్కన దాన్ని పెట్టిస్తారు. ఈ విషయమై ప్రత్యేకంగా బాపూజీ ఆశ్రమ వాసులను ఆదేశిస్తారు. మౌలానాజీ వచ్చికూర్చొని, ఈ ఏర్పాటుచూచి, తన్ను తాను చీదరించుకొంటూ "మీరీ ఏర్పాటు చేయడంచూడగానే మాకు సిగ్గనిపిస్తుంది, కాని, ఏంచెయ్యము? మేము ఈ దురలవాటుకు బానిసలం. మాతలలో మట్టి ఉంది." అంటూ చేతితో తలచూపిస్తారు.

గాంధీజీ చిరునవ్వుతో "ఫరవాలేదు, ఉపయోగించండి" అంటారప్పుడు.

ఐతే,—బీడీ, సిగరెట్లను గురించి ఒకనాడు కొందరు బాపూజీని నిక్కచ్చిగా అడగటంజరిగింది.

షికారు వెళ్ళినప్పుడు, షికారునుండి తిరిగి వచ్చి కూర్చున్నప్పుడు, ప్రార్థనానంతరం, పడుకోబోయేముందు ఉండే విరామసమయంలో బాపూజీతో ఎవరైనా మాట్లాడే అవకాశం ఉంటుంది. అలాటి ఒక విరామ సమయంలో, ఆశ్రమానికి చూడవచ్చిన కొందరు బాపూజీని ప్రశ్నించారు : "బీడీ సిగరెట్ల వ్యాప్తి దేశంలో నానాటికి పెరిగిపోతున్నదికదా? దానిని నిరసిస్తూ మీరెందుకొక ప్రకటన చెయ్యరు బాపూజీ ? అలాచేస్తే ఈ దురాచారం సమసిపోయే అవకాశం కలుగుతుందికదా?" అన్నారు.

బాపూజీ నవ్వుతూ "నేనలాచేస్తే నా'మహాత్మతనాన్ని' వదులుకోవలసి వస్తుంది. బీడీ, సిగరెట్లు నాకంటె గొప్పవి" అన్నారు.

బీడీ, సిగరెట్లు ప్రజలలో ఎంత లోతుగా వ్రేళ్ళు తన్ని ఉన్నాయో ఆ మాటలతో ఆకలింపు చేసికొని, అక్కడివారంతా నివ్వెరపోయారు.

కోసంబీ దేహత్యాగం

ధర్మానంద కోసంబీ దేహత్యాగానికి బాపూజీ అనుమతి ఇచ్చారు. ఇది గాంధీజీ చివరిరోజులలో జరిగింది.

ధర్మానందకోసంబీ గోవాలో పుట్టారు. పాలీ సంస్కృత భాషా పారంగతుడాయన. అవరసరస్పతి.విదేశాలలోకూడా బహుకాలం ఆచార్యుడుగా పనిచేశారు.

గాంధీజీ ఢిల్లీలో ఉన్నారు. ధర్మానందకోసంబీ ఢిల్లీలో గాంధీజీతో మాట్లాడి సేవాగ్రాం వచ్చారు.

కోసంబీకి ఒళ్ళుదురద వ్యాధి ఉంది. చర్మం మీద నైతే వ్యాధిచిహ్నమొక్కటీ కనిపించదు. దేహం ఆరోగ్యంగా, నిర్మలంగా కనిపిస్తుంది. కాని, శరీరమంతా భరించరాని దురద. ఎన్ని చికిత్సలు చేసినా తగ్గలేదు. ఉపవసించి ప్రాణత్యాగం చెయ్యాలని ఆయన సంకల్పం. ఇంతకంటే ఈ వ్యాధికి నివారణోపాయం లేదని ఆయన నమ్మకం. ఈ సంకల్పం బాపూజీ కెరుకపరిచారు. గాంధీజీ సమ్మతించలేదు. ఆహార చికిత్సవలన తగ్గవచ్చునని సూచించారు. సేవాగ్రాంవెళ్ళి, ఈ చికిత్స నడపవలసిందిగా సలహా చెప్పారు. చెప్పి, సేవాగ్రాం పంపారు.

ధర్మానందకోసంబీ బహు పరిశుభ్రంగా ఉంటారు. ఎంత పరిశుభ్రంగా ఉంటారంటే—చెప్పలేనంత పరిశుభ్రంగా ఉంటారు. చాల మృదువైన మనిషి. క్రమశిక్షణ రవ్వంత తప్పనియ్యరు. ప్రార్థన అంటే నమ్మకం లేదాయనకు. కాని, ఆశ్రమనియమం ప్రకారం ప్రార్థనకు వెళ్ళటం ఎవరైనామరచిపోతే, జ్ఞాపకంచేసి పంపుతూంటారు.

నవఖాళీ యాత్రకు వెళ్ళేముందు గాంధీజీ ఏకుటీరంలోనైతే ఉండేవారో ఆ కుటీరానికి 'ఆఖరినివాస్' అని పేరువచ్చింది. గాంధీజీ మామూలుగా ఉండేకుటీరమిదికాదు. జమన్‌లాల్ బజాజ్ తాను బాపూజీ సమీపంలో ఉండటానికి ప్రత్యేకంగా కట్టించుకొన్న చిన్న ఇల్లిది. దీనికి మూడువైపులా వరండా ఉంది. వెనుకభాగంలో ఒకగది ఉంది. నాలుగోవైపు వరండామూసి, హాస్పిటలుగా ఉపయోగిస్తుండేవారు. ఆస్పత్రి బిర్లా భవనానికి మార్చేవరకు ఇచటనే ఉంది. ఇల్లంతా రాళ్ళు పరచివున్నవి. గోడలుమాత్రం మట్టివే. ఈ ఆఖరినివాస్‌లోనే ఉంటూ ఉండేవారు మహదేవ్‌దేశాయ్.ఈ ఇంటిలోనే ఒకమూల గదిని ప్యారేలాల్‌కార్నర్ అంటారు. ఇందులో ప్యారేలాల్‌జీ ఉండేవారు. అప్పట్లో గాంధీజీ ఢిల్లీలో ఉంటున్నారు కనుక ఈ ఇల్లు ఖాళీగానే ఉంది. ధర్మానంద కోసంబీని ఇందులో ఉంచారు.

డాక్టర్ వార్డేకర్ పర్యవేక్షణక్రింద ధర్మానంద కోసంబీకి చికిత్స జరుగుతూ ఉంది. ఒక ఆశ్రమవాసి ఆయన శుశ్రూషకు నియమితుడైనాడు. ఆహారచికిత్స ఆరంభమైంది.

ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం డాక్టర్ వార్డేకర్, ప్రభాకర్‌జీ, కోసంబీనిచూచి మాట్లాడుతున్నారు. ఆహారంలో మార్పులు, చేర్పులు, హెచ్చుతగ్గులు చేస్తున్నారు. చెప్పశక్యంకానన్ని రకాలుగా ఆహారం మార్చారు.ఈ సంగతులన్నీ ఎప్పటి.కప్పుడు, ఢిల్లీలో బాపూజీ దగ్గరఉండే డాక్టర్ సుశీలానయ్యర్‌కు తెలియపరుస్తున్నారు. డాక్టర్‌సుశీలానయ్యర్ బాపూజీకెప్పటివృత్తాంతమప్పుడు ఎరుకపరుస్తున్నారు. కాని, ఎన్ని రకాల ఆహార చికిత్సా ప్రయోగాలుచేసినా రోగం తిరుగుముఖం పట్టలేదు.

రోగికి, ఒకనాటికంటేమరొకనాటికి దేహంపై విరక్తి పెరుగుతున్నది. ఉపవసించి, దేహాన్ని వదలివెళ్ళాలని ఆయన పదేపదే అంటూండేవారు. క్రమంగా ఈ భావన ఒక మహాసంకల్పంగా ఆయనను ఆవహించింది. అది మనసులో పుట్టినప్పుడు మర్రిగింజంతకూడా ఉండి ఉండదు. ఇప్పుడు దానికొమ్మలు, ఊడలు, ఆయన బ్రతుకులోని, మూడుకాలాలను ఆక్రమించినవి. ఈ పరిస్థితి, ఈ సంకల్పం ఇచటివారు అచటికి గాంధీజీకి తెలియపరిచారు.

మహాత్ముడు అనుమతి అనుగ్రహించారు. "ఆయన ఇష్టప్రకారమే జరగనియ్యండి" అన్నారాయన.

ఢిల్లీనుండి సమ్మతి వచ్చింది.

ధర్మానంద కోసంబి ఉపవాస మారంభించారు.

ఉపవాసం నలభై యైదు రోజులు జరిగింది. దినక్రమంగా ఆయన క్షీణించిపోతున్నారు.ఎప్పటికప్పుడు, డాక్టర్ వార్డేకర్, ప్రభాకర్‌జీలు ఆయనను తనిఖీ చేస్తున్నారు. డాక్టర్ సుశీలానయ్యర్ ద్వారా ఆయన దేహపరిస్థితిని గాంధీజీ కేనాటికానాడు తెలియజేస్తున్నారు.కడవటిక్షణంవరకు కోసంబీ ఇంద్రియాలన్నీ క్రమం తప్పక పని చేస్తున్నాయి. అప్పటివరకు ఆయన బుద్ధి సానపట్టిన వజ్రమువలె ప్రకాశిస్తూనే ఉంది. దిన దినం మృత్యువు సమీపిస్తున్నదనే సంగతి ఆయనకూ చూచేవారికీ స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. లేగ అరుపువిన్న ఆవువలె ఆ తల్లి పరుగెత్తి వస్తూనే ఉంది.

తన అస్తమయం, ఎవరి సమయాన్నిగానీ, పనిపాటులనుగానీ హరించరాదని కోసంబీ అభిలాష. తాను వెళ్ళిపోయినతరువాత, ఏది ఎలా జరుగవలెనో డాక్టర్ వార్డేకర్‌ను కూర్చోబెట్టి, ఆయన వ్రాయించారు. తన వస్తువులు ఎవరికేవి చెందాలో, ఏవేళ చనిపోతే ఏమిచెయ్యాలో, ఖననం చెయ్యాలో దహనంచెయ్యాలో — అన్ని వివరాలు చెప్పి వ్రాయించారు. అసువులు విడిచే సమయంలో దేహం మలమూత్రాలను విసర్జించవచ్చును కనుక పాత్తి గుడ్డలుపెట్ట వలెననీ, అప్పుడు తలుపులు కిటికీలు అన్నీ తెరచిఉంచవలెననీ, కాళ్లు చేతులు చాపి పెట్టాలనీ శుశ్రూషచేసే ఆశ్రమవాసికి చెప్పి ఉంచారు.

నలభై యైదవరోజువచ్చింది. కాలము సమీపించినదని ఆయన గ్రహించారు. ప్రక్కనున్న ఆశ్రమవాసిచేతిని, తన ఎడమప్రక్క ఎదపై నొక్కిపట్టు మన్నారు. తలుపొకటి ఓరగా వేసిఉండుట గమనించి, "తలుపుతియ్యి, ఇక నేను పోతున్నాను"అన్నారు. అంతే.

పంజరంనుండి చిలుక వెళ్లిపోయింది.

స్వేచ్ఛా మరణంపొందిన ఆమహనీయుని భౌతికదేహానికి జరిగిన అంత్యక్రియలకు పూజ్యులైన వినోబాజీ యాజమాన్యం వహించారు. ఉపవాస వ్రత పునీతమైన ఆదేహంధనాన్ని పట్టి ప్రజ్వలించిన హవ్యవాహనునికాంతి, అశ్రుపూరమైన ఆశ్రమవాసుల కన్నులలో ప్రతిఫలించింది.

—శ్రీ ఊట్ల కొండయ్య

శ్రావణ పూర్ణిమ : హయగ్రీవ జయంతి

శ్రావణశుద్ధపూర్ణిమ హయగ్రీవ జయంతి దినము. హయగ్రీవుడు అనగా గుర్రపు మొగముకలవాడు అని అర్థము. హయగ్రీవోత్పత్తిని గురించి రెండు-విధాలైన గాథలు పురాణాల్లో వినవస్తున్నాయి.

హయగ్రీవ రాక్షసుడు

హయగ్రీవుడని ఒక రాక్షసుడు. అతడు దేవిని గురించి చాలా సంవత్సరాలు తీవ్రమైన తపం చేశాడు. దేవి ప్రసన్నురాలై ప్రత్యక్షమైంది. తనకు చావులేకుండా వరం ఇమ్మని రాక్షసుడు అడిగాడు. అది ఈయరాని వరమని దేవి చెప్పింది. అందుమీద వాడు తనకు చావు హయగ్రీవుడు అయిన వానివల్లనే వచ్చేటట్లు చేయమని కోరాడు. ఆ వరం దేవి యిచ్చింది. ఆ వరంచేత దర్పితుడై అతడు దేవతలను గారించడానికి ఆరంభించాడు.

ఇది ఇల్లా ఉండగా విష్ణుమూర్తి రాక్షసులతో యుద్ధం చేసిచేసి బాగా డస్సిపోయి ఎక్కుపెట్టిన బాణంమీదనే తలపెట్టుకొని నిలుచుండియే నిద్రపోయాడు. అందుచేత అతడు దేవతలు చేసిన యజ్ఞాల్లోయజ్ఞభాగాలు అందుకోడానికి వెళ్లలేదు. దేవతలు వెతుక్కుంటూ వచ్చి నిద్రపోతూఉన్న విష్ణుమూర్తిని చూచారు. కాని అతణ్ని లేపడానికి ఎవరికీ దమ్ములులేకపోయాయి.

అప్పుడు అతణ్ని లేపడానికి శివుడు ఒక ఉపాయం చెప్పాడు. "ధనుస్సుయొక్క నారినితెంపితే విల్లు కదులుతుంది. ఆ కదలుపాటుకు తలకదలి విష్ణుమూర్తి తప్పకుండా నిద్ర లేస్తాడు."

దేవతలకు ఆ ఉపాయం నచ్చింది.

అప్పుడువారు వ్రమి అనేకీటకంచేత ఆనారిని కొరికించారు. ధనుస్సు ఎక్కుపెట్టబడిఉంది. నారికొరకడంతో వింటికొన బెట్టువదలి విష్ణువు తలనుదూసుకుంటూ పోయింది.

ఆ దెబ్బతో విష్ణుమూర్తి తలతెగి ఎగిరిపోయింది.

విష్ణువునకు గుఱ్ఱపు మెడ

విష్ణుమూర్తికి కలిగిన ఈ ఆపదకు దేవతలు బెగ్గడిల్లారు. విష్ణువు తలకోసం ప్రపంచమంతా గాలించారు. కాని అది ఎక్కడా దొరకలేదు.

అప్పుడు బ్రహ్మ దేవతలచేత దేవిని గురించి తపస్సు చేయించాడు. దేవి ప్రసన్న అయివచ్చి హయము తల తెచ్చి విష్ణుమూర్తి శరీరానికి తగల్చమని చెప్పింది. ఆనాడు శ్రావణ శుద్ధ పూర్ణిమ. దేవతలు అట్లే చేశారు.

అందుతో విష్ణువుకు ప్రాణం వచ్చింది. వచ్చిన ప్రాణంతో మేలుకువకూడా వచ్చింది.

అప్పుడు విష్ణుమూర్తి హయగ్రీవుడు అయినాడు.

ఈ హయగ్రీవుడు ఆ హయగ్రీవునితో యుద్ధంచేసి అతనిని సంహరించాడు.

అప్పుడు ఈ హయగ్రీవుని దేవతలందరూ స్తోత్రం చేశారు. ఇట్లా చెప్పారు: 'స్వామీ! నీవు శ్రావణశుద్ధ పూర్ణిమనాడు పుట్టువు నొందావు. అజేయుడుగా ఉంటూ వచ్చిన హయగ్రీవుడనే రాక్షసుని సంహరించావు.కాగా నీపుట్టిన దినాన నిన్ను పూజించి నీ జయంతి జరుపుకుంటాము.

అప్పటినుంచి శ్రావణశుద్ధపూర్ణిమ హయగ్రీవజయంతిగా వరలుతూ ఉంది.

వేదాలను వెదికాడు

ఇక రెండవ గాథ విషయం.

ఈ గాథలో విష్ణుమూర్తికి గుర్రపుతల అతుకుటచేతకాక స్వయముగ గుర్రపుమొగమును మనుష్యరూపమును గల అవతారమెత్తుటచేత కల్గినట్లు కలదు.

ఆ కథ వినండి.

తొల్లి విష్ణుమూర్తి జలశాయియందు యోగనిద్రచేసి మేల్కాంచిసృష్టికల్పన చేయతలచెను. అప్పుడు అతని నాభినుండి కమలము, కమలము నుండి బ్రహ్మ పుట్టారు.

బ్రహ్మను అతడు సృష్టి కార్యాలందు నియోగించాడు. సృష్టికి ఆదిగా అప్పుడు బ్రహ్మ నాలుగు వేదాలను సృజించాడు.

ఇంతలో మధుకైటభులు అనే రాక్షసులు ఈ వేదాలను నాలుగింటిని దొంగిలించుకొని పోయి పాతాళంలో దాచిపెటారు. వేదాలు లేకుండా తాను సృష్టికార్యాన్ని సాగించలేనని బ్రహ్మ మొరపెట్టాడు.

అప్పుడు విష్ణువు గుర్రపు మొగమురుతాల్చి రసాతలానికి వెళ్ళాడు. అక్కడప్రణవరూపమైన నాదం చేశాడు.

మధుకైటభులు ఆ ధ్వని విని అది పుట్టిన చోటికి వచ్చారు.

ఈ లోపుగా విష్ణుమూర్తి వేదములున్న చోటు తెలుసుకుని వేరొక మార్గానపోయివాటిని తీసుకొనివచ్చి బ్రహ్మకు ఇచ్చాడు.

స్వరంపుట్టిన చోట ఎవరిని కానక మధుకైటభులు తిరిగిపోయి వేదములుకొనిపోబడడం తెలుసుకొని ఆపనిచేసిన హయగ్రీవుని యుద్ధానికి రమ్మన్నారు. హయగ్రీవుడు యుద్ధానికిపోయి వారిని సంహరించాడు.

అది మొదలు హయగ్రీవోపాసన వాఙ్మయంలోనికి వచ్చింది. అన్ని విద్యలకు వేదములు మూలము కావున అప్పటినుంచి హయగ్రీవునిపూజించేవారికి సకల విద్యలు కరతలామలకములు అనే ఫలశ్రుతి ఏర్పడింది.

శ్రావణ శుద్ధ పూర్ణిమనాడు జరిపే ఉపాకర్మ ద్విజులు ఉపనయనానంతరము వేదాధ్యయనారంభకమైన ఒక సంస్కారకర్మ. హయగ్రీవుడు మరుగున పడిన వేదాలను తిరిగి తెచ్చిన దేవుడు. కాగా శ్రావణపూర్ణిమనాడు ఆ దేవుని జయంతి జరపడం ఆచారమైంది.

కింపురుషులు

హయగ్రీవ విగ్రహము యొక్క భావన అపూర్వమైనది. ఈసందర్భంలో దేవతా భేదములలో రెండు రకములవారిని గురించి కొంత తడవ తగియుంటుంది. ఆ రెండు రకములు కింపురుషులు, కిన్నరులు అనునవి.

ఇందులో కింపురుషులు నరముఖమును, అశ్వ శరీరమును కలవారు. కిన్నరులు అశ్వ ముఖమును, నర శరీరమును కలవారు.

మాఘ కవి తన కావ్యంలో ఈ దేవతా భేదమును గురించి కొంత హాస్యప్రస్తావనచేశాడు.

కిన్నరులు

అశ్వ శరీరముగల కింపురుషులు తమ ప్రియురాండ్రను కౌగలించుకొనుటకు చేతులులేకపోయెనే అని చింతించిరట. అశ్వముఖము గల కిన్నరులు తమ ప్రియుల వదనాలను మానవుల వలె ముద్దిడలేకపోవుచుంటిమే అని వాపోయిరట.

లోగడ చెప్పిన హయగ్రీవుని విగ్రహము యొక్క భావన అపూర్వమైనది.

దక్షుడికి మేకమెడ, వినాయకుడికి ఏనుగు మెడ అతికి బ్రతికించుట వంటిది విష్ణుమూర్తికి గుర్రముమెడ అతికి బ్రతికించుట.

సింహపుమెడతాల్చిన విష్ణుమూర్తి రూపము దశావతారాలలో పరిగణనీయమైంది. గుర్రపు మెడతాల్చిన విష్ణుమూర్తి రూపానికి దశావతార పరిగణనలేక పోయినా విద్యావంతులలో విశేష పూజనం ఉంది.

హయగ్రీవజయంతి శిష్ట జనుల విశిష్టాచారంగా ఉంది.

—శ్రీ ఆంధ్ర శేషగిరిరావు

సాహిత్య అకాడమి

(5 వ పేజీ తరువాయి)

సూచించారు. సాధారణసభ్యు లందరికీ దాన్ని తెలియచేయవలసిన అవసరంలేదని కొందరను కున్నారు. అసాధారణ సభ్యులు అధికార సదస్యులు తరవాత ఒకనిర్ణయ్యానికి కలగచేసికొని ఆ మార్గంలో కొన్నాళ్లకు చేసిన కృషిని ఆమోదించినట్లుగా సూచింపవలసిందని తరువాత సమావేశాలలో స్పష్టమయింది. అటువంటి కార్యసమీక్షకులు అంతంతదూరంనుంచి హైదరాబాదు సమావేశాలకు వచ్చినందుకుగాను అయిన ఖర్చునుగూడా ఆమోదించవలసింది అన్నారు. సదస్యులుగా ఉండదలచినవా రామోదించకుండా ఉంటారా? సామెతలుప్రకటించాలని నానుడులు ప్రకటించాలని అకాడమీ అనుకుంది. మొదట సభ్యులుగా ఉన్నవారికి అకాడమీఆ పుస్తకాలను బహూకరించిందిగూడా. మొదట సభ్యులైన వారు కొందరు తరువాత కారు కాబట్టి వాటి తరువాయి భాగాలు అందలేదు. వారికి అర్ధమే గిట్టింది. ఈవిధంగానే భారత పదకోశం వెయ్యాలని గూడా అప్పట్లో అన్నారు. ఈ పనులు చాల గొప్పపనులనిఉపపాదించినవారుఉపపాదనంచేశారు. కాబట్టే ఇది గొప్పపనే అనుకున్నారు. కాని ఈపని చేయడానికి అభిజ్ఞులైన అయిదారుగురు చాలు గదా. ఇంతమంది అకాడమీ సదస్యులుకావలెనా? అనుకొనడముకాని ఇంతింతకై అకాడమీ కావలెనా? అనుకొనడముకాని లోలో జరిగి ఉంటుంది. ఎవరయినా ఈ విషయమును ఉత్తరాలలో వ్రాస్తే అది బయటికి రాదు. అనంతపురంలో నారాయణరావుగారు ఏదో శ్రమపడి లక్షాయిరువైయయిదువేల సామెతలు పోగుచేశారు. అవన్నీ ప్రకటిస్తే ఇంతింతవి పదహారుభాగా లౌచ్చేవి. ఆ ఒక్క నారాయణ రావు చేసినపని గొప్పపని అని నే ననుకున్నాను. అకాడమీలో చెప్పాను. అకాడమీ ఆక్షేపించింది. నేను ఆదుకోలేక పోయినాను. బాపట్లలో ఆంధ్రోపాధ్యాయుడు లిక్కన్న భారతములోని పదబంధపరిశీలనముచేసి ఒక గ్రంథం నిర్మించాడు. ఆ కృషి అందుకుంటారా? నారాయణ రావు కృషిలోకాని, భారతకృషిలో గాని ఏమైనా పొరపాట్లు ఉంటే అకాడమీ సవరించుకోవచ్చు. ఈవిధంగా ఇంతద్రవ్యం వెచ్చించగలిగిన అకాడమీ వారి నుండి వానిని అందుకొనేటట్లయితే వారికృషి నభినందించినట్లుగా సముచితమయిన ద్రవ్య బహుమానం ఇవ్వడం యుక్తమని నేను గౌరవంగా సూచించాను. నామాట నెగ్గలేదని నే నెన్నడూ అనుకోలేదు.

మళ్లీసమావేశం జరిగింది. కార్యవర్గంవారి నిర్ణయాలను సామాన్యసభ్యులందరూ గబగబా ఆమోదించగలిగారు. సాయంసభ ఏర్పాటయితే అకాడమీ సభ్యులు కొందరు తమ నియమానుసారంగా పూర్వపద్యాలు పఠించారు. ఒకప్పుడు రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ సంభాషణము జరిగింది. నేను సంస్కృతంలో అభినందించా లనుకున్నాను. అనుకున్నంత చేశాను. దేశమంతా సారస్వతైక్యం పొందడానికి, భాషాముఖమయిన ఐకమత్యం అనుభవించడానికి నా నిర్ణయాలను నేను స్పష్టంచేశాను. కంఠము, భాష బాగుందని ఆ పూట సభ్యులు నన్నూ మెచ్చుకొన్నారు. నా భావాలు అకాడమీకి అంతగా హత్తుకోలేదని నాకు మరునాడు స్పష్టమయింది. తెలుగుదేశంలో ఉరుదూ రచయితల పరిచాయక సంపుటాలను అకాడమీ ప్రచురించింది. ఆంధ్రదేశంలో సంస్కృత రచయితలు చాలామంది ఉన్నారు. వారి పరిచయ మీమాంస కూడా చాలా అవసరమన్నాను. అందుకై సంస్కృతప్రముఖులసంఘ నిర్ణయించియుండవలెనని నేను సూచించాను. అముద్రితంగా ఆంధ్రుల సంస్కృతగ్రంథాలు అనేకం ఉన్నాయి. వానిని ముద్రించాలి అన్నాను. ఈ సంగతి అకాడమీ ఆలోచనలోకి రాదు అని నాకు తెలిసింది. అకాడమీ సమావేశం అంటూ ఇంతమంది సారస్వతీయులు ఈ నగరంలోకి వచ్చారు. వీరందరు ఒకచోట కూర్చుని చేయవలసిన పని యేమిలేదుకదా ? ఈనగరద్వయంలో విద్యాసంస్థలు, గ్రంథాలయసంస్థలు చాలావున్నవి. ఇద్దరిద్దరిని ఒక్కొక్కసంస్థలానికి పంపించి అకాడమీలక్ష్యమును ఉపన్యసింపచేసి అకాడమీ గౌరవాన్ని అందరికీ అందింపవచ్చు. ఇటువంటి అఖండమైన సారస్వతగోష్ఠి నిర్మాణం బాగుంటుంది అన్నాను. అధికారస్థానము నేత్యాః ఉదాత్తగ్రంథములను ప్రకటన చేయవలసింది అన్నారు. అధికారపీఠం నేత్యాః. అకాడమీలో మంచి గ్రంథాలయం ఏర్పాటుచేయా లనుకున్నారు. అకాడమీసభ్యులందరూ ఉచితంగా గ్రంథాలు దానంచేయాలి అని ఒక మాన్యసభ్యుని సూచన. ప్రభుత్వసంస్థకు బీదవాళ్లయిన రచయితలు తమగ్రంథాలను ఉచితంగా యివ్వవలసిన పరిస్థితి కలుగకూడదు అని నే నన్నాను. అకాడమీ మా అందరిగ్రంథాలు కొని అందరు సభ్యులకు బహూకరించడం మంచిదని నేను సీరియస్‌గానే అన్నానుగాని అకాడమీ పరిహాస పేశలంగా గుర్తిస్తుంది. అకాడమీ సర్వకార్యసమర్థ మని నాకు విశ్వాసంవున్నది.అయినా కార్యకారిణీ కాలేదే అనిపించింది. ఓరియంటల్ కాన్ఫరెన్సు పేరుతో ఒకప్రాచ్యవిద్వన్మహాసభ రెండు సంవత్సరములకొకసారి జరుగుతుండేది. అకాడమీ సదస్యులవంటి విశిష్టులు ఆ సభకు వచ్చేవారు. తమవిమర్శఫలముగ ఒక్కొక్క విషయమును వారువిశదముచేసేవారు. ఆ విషయాలన్నీ సంకలనంచేస్తే మంచి నిబంధనసంపుటం సిద్ధమయ్యేది. ఆ విధంగానే అకాడమీ సభ్యుల చేత చేయించుతారా అన్నాను. ప్రశ్నగానే ఉండిపోయింది.

రెండుసంవత్సరాల్నుంచి నేను అకాడమీ సభ్యుడుగా ఉండి నేంచేసినట్టు? ఆ పేరు గొప్పహోదాగా రెండుమూడు పుస్తకాలపై ముద్రించుకున్నాను. ఆ మూడుసంవత్సరాలు నాపేరు ఎక్కడ అచ్చుపడవలసి ఉన్నా అకాడమీ సభ్యుడు అని వేయించుకొన్నాను. అకాడమీ సభ్యత్వంవలన నే నేదో విశేషం సంపాదించి ఉండవచ్చు. నేను అకాడమీకి ఏమి సేవచేశాను? ఏమయినా చేయాలని ఉంది. చేయగల్గినదీ ఉంది. తుదిసమావేశంలో కాబోలు నా ఆవేదన కుదించుకుంటూ అందరిఎదటా మాంచి సాహిత్యశిబిరంలో కూర్చుని సదస్యులు సాహిత్యగోష్ఠితో ఉంటే నే నీవిధంగా అన్నాను: మూడు వత్సరాలనుంచీ ఈ విశేషం అనుభవించాము. మేము ఏమీ చేయలేదు. మాచేత ఏమీ చేయించలేదు. మాసామర్థ్యమును ఉపయోగించుకోలేదు. మన ఆంధ్రగ్రంథాలకు మంచి విమర్శనం కావాలి. మేము చేయగలం. ఏ విధంగా విమర్శింపవలెనో మాకు తెల్సు. ఆంధ్రగ్రంథాలను ఆంగ్లవిమర్శనంతో చూడవక్కరలేదు. మన భారతీయదృష్టితో మనగ్రంథాలను సమీక్షించి విమర్శగ్రంథం వ్రాయగలం. ఈ అరవైమంది సభ్యులు ఒక్కొకరు నూట యాభైపుటల పరిమితితో ఒక్కొక సంవత్సరము ఒక్కొక్క ఆంధ్రగ్రంథవిమర్శనము అందించేవారు. మూడు సంవత్సరాలకు నూటఏబైగ్రంథాలు విమర్శ సుందరము లయినవి వచ్చేవి. ఇప్పుడయినా మించిపోలేదు. సభ్యులకు గ్రంథాలు విభాగపరచి అందించండి. అకాడమీ సభ్యులు అన్ని సంతోషంతో విమర్శగ్రంథాలు అందించుతాము అన్నాను. ఏకవిమర్శనము ఎట్లా కుదురుతుంది? వివిధవిమర్శనిశ్చయం మేను. శ్రీపాద వారున్నారు. శ్రీశ్రీ వరకు ఉండవలసినవా రున్నారు. వీరందరివి వేరువేరుమార్గములు. అందరికీ ఒకమార్గమని నిర్ణయించడం ఎట్లాకుదురుతుంది? అని ప్రముఖులముఖములనుండి ప్రశ్నలు వచ్చినయి. నా విషయంలో నాకు ప్రశ్నలువస్తే బలే ఉల్లాసంగా ఉంటుంది. నాసాహిత్య మార్గానికి నేను సూత్రా లిస్తాను. అంతకన్న వేరుగా ఈ సదస్యులలో ఎవరికయినా భిన్నంగా సూత్రములుంటే ఇవ్వమని ఆదేశించండి. అరవైమంది దగ్గరా సాహిత్యసూత్రములను రాబట్టవచ్చు. వాని నన్నిటిని కలియగలిపి ఒక పట్టిక సిద్ధం చేద్దాం. ఆ నిర్ణయానుసారంగా మనగ్రంథాలను విమర్శింపవచ్చు. ఇది సాధ్యంకాదని ఎవరో మెల్లిగా అనుకున్నట్లు తోచింది. ఇంతటి అకాడమీకి కూడా సాధ్యంకాకపోతే ఎవరికీ సాధ్యంకాదు. నాకుసామర్థ్యంలేదని నేను అంగీకరించను. ఇంత మంది సూచనలను కలిపి ఏకనిర్ణయం చేసినపుడు, ప్రత్యేకంగా తనభావమును మార్చుకొనవలసి ఉంటే చక్కగా మార్చుకోవచ్చు. సముచితమయిన సామరస్యంతో ఇంతటి నిర్ణయం జరిగితే దీని నెవరూ కాదనక్కరలేదు అని అనిరుద్ధకంఠంతో అన్నాను. ఇంతలో అనంతకృష్ణశర్మగారు ఇలా అందుకున్నారు: "మీరు చెప్పింది బావుంది. నాకొసందేహం కలుగుతున్నది. మీరుచెప్పిన ధ్వన్యాలోకమే సిద్ధాంతగ్రంథమా? దానిపై ఇతరాక్షేపం ఉండదా? ఉంటే అదే సిద్ధాంతం ఎలా అవుతుంది?" అని. నాకు ఈ మాటలో మెలిక తెలుసు. నేను బోళావాడిని. ఈవిధంగా అన్నాను: "ధ్వని మార్గానికి వేరుగా మీ కేదయినా ఆక్షేప వచనం ఉంటే సూచనం చేయండి. ధ్వనికారుడు నిలువగలడో లేడో మీరే చెప్పగల్గుతారు. భారతీయలక్షణం సర్వసంపూర్ణ మన్న విశ్వాసం ఉంది. నిరాక్షేపంగానే మనము సమన్వయంచేద్దాం" అని. అప్పుడు శ్రీ గోపాలరెడ్డి—"యిన్నిగ్రంథాలను అకాడమీ ప్రకటించడం సంగతి ఆలోచిద్దాం. మీ వంతు గ్రంథాలను మీరే నిర్ణయించుకుని మీరు ముందుగా గ్రంథం వ్రాయండి" అని. నాసామర్థ్యంలో గోపాలరెడ్డిగారికి ఏమీ సంకోచంలేదు. వా రాదరంగానే అన్నారు. "ఈ సమావేశంతో నాసభ్యత్వం సరికదా! నాగ్రంథం నాదగ్గరే ఉంటుంది. అకాడమీకు వస్తుందా? అకాడమీ ఆదేశించి ఈ పని చేయించాలి గదా?" అన్నాను. సభ అయిపోయింది. నాసభ్యత్వం అయిపోయింది. ఈ వ్యాసమూ అయిపోయింది. కాని ఇంకా ఉంది.

పాపాలనుండి మానవుడు బయటపడే మార్గం

శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి

మనం ఈ లోకంలో ఉన్నంతవరకూ, మనలో ప్రతి ఒక్కరికీ ఏవో కొంత పేరూ, ప్రతిష్ఠా, కాలక్షేపానికి ధనమూ అవసరంగానే ఉంటుంది. కొందరికి ఇవన్నీ అయాచితంగానే లభిస్తాయి. మరికొందరికి ఎంత శ్రమించినా, ఇవి అందకుండానే పోతాయి. ఐతే ఇవి మనతో స్థిరంగా ఉంటవా అంటే ఉండవు. జీవితకాలంలో వానిని మనమైనా వదలిపెట్టుతాము, లేదా అవైనా మనల్ని వదలిపెట్టుతవి. అందువే పేరుప్రతిష్ఠలకీ, ధనార్జనకోసం మనం జీవితమంతా ధారపోసి శ్రమించవలసిన అవసరంలేదని తేలుతుంది. మరి యత్నపూర్వకంగా మనము దేనికై పాటుపడాలి అన్నప్రశ్న వస్తే, పాపదూరమైన పుణ్యజీవనానికోసమే శ్రమించాలి అని బదులు చెప్పవలసివస్తుంది.

ఐతే ఈ పుణ్యజీవనం సిద్ధించే దెట్లా? ఒకటి, మనం ఇదివరకుచేసిన పాపాలనునాశంచేసుకోవాలి. రెండవది ఇకపైనాడు పాపాచరణకు పూనుకోక, పాపబుద్ధిని తొలగించుకొని చిత్తనైర్మల్యం కోసం పాటుపడాలి. పాపనాశనానికి మార్గమేమిటంటే భగవంతునిపై భారంవేసి, మన రక్షకుడు ఆతడేయనీ, జరిగేది ప్రతియొక్కటీ ఆతని ఎరుకలోనిదేయనీ, మనకుజరిగే మంచిచెడ్డా రెండూ ఆయన ఇచ్ఛాపూర్వకంగానే జరుగుతున్నవనీ, జరిగేవన్నీ మనమంచికేననీ, దృఢనిశ్చయంతో ఉండటం, తన్ను పరిపూర్తిగా స్వామికి అర్పణచేసుకొని ఈశ్వరప్రవాహంలో తేలిపోవడమే శరణాగతికి కీలకం. మరి పాపబుద్ధి తొలగించుకోడానికి మార్గమేమిటంటే, మనకు దొరకిన ప్రతిక్షణమూ, భగవచ్చింతనకు వినియోగిస్తూ, ఆతని నామజపంచేస్తూ ఆయన పుణ్యకథాశ్రవణంచేయడమే.

క్రైస్తవమతంలో, పాపక్షాళనానికై దేవుడు అవతరించాడనిచెప్పుతూ, ఆలాంటిదేదీ హైందవమతంలో కనుపడదు కొందరు వాదిస్తూ ఉంటారు. ఇది సరికాదని ఈ క్రిందిగీతాశ్లోకము చదివితే అర్థమౌతుంది.

"సర్వధర్మా న్పరిత్యజ్య
మా మేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో
మోక్షయిష్యామి మా శుచః."

"సర్వపాపేభ్యో మోక్షయిష్యామి"— నిన్ను అన్ని పాపాలనుండి నేనురక్షిస్తాను. 'సర్వధర్మాన్ పరిత్యజ్య' నీవు అన్నిధర్మాలను వదలివేయి. 'మా మేకం శరణం వ్రజ' నన్నుఒక్కణ్ణి శరణుపొందు'' అని అర్జునుడితో భగవానులు అంటున్నారు. ఈ సందర్భంలో 'సర్వధర్మాన్ పరిత్యజ్య' అంటే సరియయిన అర్థం ఏమిటో తెలుసుకోవాలి. 'గీతలో' ఎక్కడ పడితే అక్కడ ప్రతిఫలత్యక్తితో ఈశ్వరార్పణబుద్ధితో చేస్తూరావాలని సూచింపబడియున్నది. మరి ఇక్కడ'సర్వధర్మాన్' పరిత్యజ్య అనటంలో అర్థమేమి? భగవానుడు అర్జునుడికి అన్నికర్మలనూ వదలిపెట్టి, ఏపనీ చేయకుండా పూరకే కూర్చోమని బోధిస్తున్నాడా? 'లక్ష్యసిద్ధి ఒక్కకర్మ వల్లనే సిద్ధిస్తుందని ఋజువుకాలేదు. ఈ కర్మఫలం లక్ష్యమంటూ అనుకోవద్దు. అన్నిభారాలనూ నాపై వేసి అనన్యశరణంగా ఉండిపో' అని ఆయన అర్జునుడికి బోధిస్తున్నారు.

దీనికిముందు శ్లోకము,

"మన్మనా భవ మద్భక్తో
మద్యాజీ మాం నమస్కురు
మామేవైష్యసి సత్యం తే
ప్రతిజానే ప్రియోసి మే."

'ప్రియోసి మే' అని కృష్ణపరమాత్మ అర్జునుడితో చెప్పుతున్నారంటే ఒక్క అర్జునుడే కాదు, మనమందరమూ వారికి ప్రియులమే. అందుచే 'సత్యంతే ప్రతిజానే' యని వారు మాట ఇస్తున్నారంటే,అది మనకందరికిన్నీ ఇచ్చిన మాటయే. వారిచ్చిన మాటప్రకారము, 'మామేవైష్యసి' వారినే మన మందరమునూ పొందుతాము. దానికి మార్గము 'మన్మనాభవ' మనభావాన్ని ఆయన వంకనే మనం ఉంచవలె. 'మద్భక్తోభవ' వారిభక్తులమైపోవాలి. 'మద్యాజీభవ' వారిపూజకులమైపోవాలి. 'మాం నమస్కురు' వారికి నమస్కరిస్తూ, వారి చరణదాసులమైపోవాలి.

మనప్రేమలను కొంచెం పరిశీలించిచూస్తే భార్యలపై ఉండేప్రేమైనాసరే, పుత్రులపైన ఉండే ప్రేమైనాసరే, నిజానికి స్వాత్మప్రేమగానే పరిణమిస్తుంది. పుత్రుడున్నాడు. వానిపై చాలా మమత. ఆ పుత్రుడు పెళ్లిచేసుకొని భార్యమోజులో పడి తండ్రిని కొంచెం నిరాదరిస్తే, ఈ తండ్రిగారి ప్రేమ ఒక్కసారుగా తుడిచిపెట్టుకొటడి, దానిస్థానంలో వైరబీజం మొలకెత్తుతుంది. అందుచేత మనంచెప్పే ఈ ప్రేమలన్నీ ఏదో ఒక వ్యాజంతో కూడుకొన్నవని తెలుస్తున్నవి. ఈ ప్రేమలకంతా ఏదో ఒక కారణం ఉంది. ఐతే మనలను మనమే ప్రేమించుకొంటున్నామే, ఆప్రేమను పరిశీలిస్తే, అది నిష్కారణమైనప్రేమ, అవ్యాజమైనప్రేమయని తేలుతుంది. 'నేను' 'నేను' అని ఎప్పుడూ తగని అభిమానంతో, నిరంతరప్రేమతో, వల్లెవేసుకొంటున్నామే, ఈ 'నేను' 'వాడే' యని గుర్తించే సరికి, మనమనస్సు, 'వాని' చింతలతో నిండిపోతుంది.'మన్మనాభవ'అన్నవాక్యానికిఅదే అర్థం. ఆయనను ప్రార్థించడం ఆయన ఏదో మనకు వరాల నిస్తాడని కాదు. ఆయనేమనమైతిమి. మన ఆత్మా ఆయనా ఒక్కటే అయెను. ఆయనను అనుకోని క్షణం లేకపోయెను. ఈ భావం బాగా రూఢి అయిపోయిందంటే, మన మనస్సు అవ్యాజభక్తిలో మునిగిపోయిం దన్నమాట.

ఈలాంటి అవ్యాజభక్తికి మనపురాణాలలో ఎన్నో దృష్టాంతము లున్నవి. అక్రూరుడు, విదురుడు ఇట్టి అవ్యాజభక్తులే. చిన్నతనంలో నుంచే, భగవచ్ఛరణాగతిని పొందినవారుధ్రువుడు ప్రహ్లాదుడు. నిరక్షరాస్యులూ, నిమ్నజాతికి చేరినవారూ కన్నప్ప, శబరీ. తమవ్యక్తిత్వాన్నే మరచునట్లు చేసినది వారి భక్తిప్రవంతి. ఒక జీవితమంతా సాధించినా, ఇతరులకు అసాధ్యమైన భక్తిని ఏడురోజులలో సాధించినట్లు పరీక్షిత్తు కథవలన తెలుస్తున్నది. మూడుముహూర్తాల ఘడియలలో మోక్షాన్ని పొందినవాడు ఖట్వాంగుడు.

చేసిన పాపాలను తొలగించడానికి శరణాగతియే మందు. భావిజీవితంలో దుష్టచింతనలులేక సచ్చరిత్ర మలచడుటకు భక్తియే మార్గము. మనస్సుభక్తితో నిండిపోతే ఆ నిర్మలహృదయంలో భగవంతుడు భాసించడానికి అవకాశ ముంటుంది. శరణాగతీ, భక్తీ రెండున్నూ ఒకనాణానికి ఉన్న రెండుముఖాలు. జీవితంగడపడానికి ప్రతి ఒక్కరూ ఏదో ఒక వృత్తిని అవలంబించవలసిన ఆవశ్యకత ఉన్నది. వృత్తిలో ఉన్నంతవరకూ చేతిలోని పనిమీద మనస్సు లగ్నమై ఉంటుంది. విరామకాలంలోనేమనస్సుపాపచింతనలపైకిపోయే అవకాశ ముంది. అందుచేత పాపచింతనల బారినుండి తప్పించుకోవాలంటే, మనం విరామకాలమంతా భగవచ్చింతనలో గడపటానికి అలవాటుపడాలి. దానికి ఎన్నోమార్గాలు. నామజపమో, సత్సంగమో, సత్కథాశ్రవణమో,పూజాదికాల్లో మగ్నులమై పోవడమో ఏదైనా చేయవచ్చును. ఎప్పుడూ భగవచ్చింతనలోనే గడపడానికి ఏదో ఒకమార్గాన్ని అన్వేషించాలన్నమాట. పాపాచరణ జ్ఞానేంద్రియాలతోనానీ, కర్మేంద్రియాలతోకానీ జరగకుండా జాగ్రత్తపడాలి. ఏదైనా ప్రార్థించవలసిన అవసరం ఏర్పడినా 'భగవంతుడు సర్వజ్ఞుడు. అతనికి అన్నీ తెలుసు. అతని ఇష్టానుసారమే జరగనీ' అన్న భావనా, అసంగత్వమూ మనకు అలవాటు కావాలి. ఈవిధంగా ఈశ్వరశరణాగతి, ఈశ్వరభక్తి మనంపెంపొందించుకొంటే ఈశ్వర ప్రసాదము మనకు లభిస్తుంది.

—విశాఖ

గోవింద రామాయణం

(5 వ పేజీ తరువాయి)

రాముణ్ణి ఆదర్శమానవునిగా గాని, ప్రమాదానికి పాలు కాగల మానవునిగాగాని (వాశిష్ఠ ఘట్టాదులలో) అర్థం చేసుకుంటాడు. అనగా వాల్మీకి రామాయణకావ్యాన్నిభక్తిరసప్రధానంగాగాని భక్తిరసం అంగంగాగల కరుణరసప్రధానంగా భాసించే దానినిగా గాని చేయలేదు. రాముడు భగవంతుడని కొన్నిపట్ల రహస్యంగానూ వ్యంగ్యంగానూ, కొన్నిపట్ల వాచ్యంగానూ చెప్పాడు. చెప్పినా మానవత్వము మనకు కనబడుతూనే ఉంటుంది. అది వాల్మీకి కౌశలం.

శ్రీ గోవిందులు శ్రీరాముణ్ణి ఎడాపెడా వాచ్యంగానూ ('పర్యంక విద్యాప్రకాశమూర్తి' సత్యాశ్వాస—43), వ్యంగ్యంగానూ ('రమణీయ హేమపర్యంకమందున' సత్యాశ్వాస—42), అద్వైతుల బ్రహ్మముగానూ,విశిష్టాద్వైతుల విష్ణువుగానూ, శాక్తుల పరశక్తిగానూ, వెరసి భగవానునిగా చిత్రించి (బాలకాండను అయోధ్యాకాండను) —సీతారామమును పాదుకా పట్టాభిషేకమును భక్తిరస ప్రధానంగా చేశారు. దీనితో ఈ కావ్యానికి ఒక నవ్యత్వం వచ్చింది. దానినిబట్టి దాని అంగాలకూ ఉపాంగాలకూ గూడా నవ్యత్వం చేకూర్చవలసివచ్చింది. అలా చేకూరింది. ఈ పట్టున గోవిందాచార్యులుగారు ఆ గూనిదాన్నే బాగా అలంకరించి గ్రంథం నడుపుకొన్నారు. కైకను కౌసల్యా సుమిత్రలంతో పాటు చిత్రకూటం పంపి—

'అద్యి. నెడి వసిష్ఠుని వెనువెంట కైక
జని రాము నేకాంతమున జూచి పలుకు.'

'మన గురుడౌ వసిష్ఠముని
మాన్యుడు నేడె వచింప వింటి నీ
జననవిధమ్ము నాదిపురు
షా! యువివేకముజేసి ని న్నిటుల్
వనమున కంపితిన్ బతిత
పావన! దుష్టను గ్రూరురాల నన్
గనవొ కృపన్ దయాపర! య
కార్యము చేసినదాన బాపవే.'

'మాయామోహితచేతనన్ బతితమున్
మానాథ! నారాయణా!
మాయామానుషరూప మౌని జగతిన్
మాయం బడంద్రోయుదే
నీ యీ మోహజలాబ్ధి నీదుటకు నిన్నే
దిక్కుగా జాతు నీ
మాయం దాటగ నాకు శక్య మొకో! రా
మా! యాపదుద్ధారకా!'

'పొందితి బల్వతాపము
వందన మిదె కొమ్మనంతపాపిష్ఠను, బ్రో
వందగు, నన్ను క్షమింపుము
మంథరనుడి వింటి జెడితి మాధవ! రామా!'

'అచ్యుతా! జగన్నాథ! యాద్యంతరహిత!
విశ్వమయ! భక్తవత్సల! ప్రేమమూర్తి!
అమల! నారాయణా! సత్కృపార్ద్రహృదయ!
పాహి మాం పాహి పాహి తుభ్యం నమోస్తు.'

అని ఆమెచే శరణాగతి చేయించారు. ఇట్లా చేయగా రాము డంటాడు:

* * *

'అమ్మ మోక్షంబు నీ వెంచ వంద గలవు
సాధురక్షణకార్యంబె సలిపి నీవు
దుష్టశిక్షణదీక్షకు దోడ్పడితివి
సర్వ విగాతి హరిసేవ జేసినావు.'

'నీ వొనరించితే యిటుగ!
నీ వెవుడున్ నను గూర్మి జూడవో
నీవు కుటిలవున్ సతివి
నేనయు కొంటి నరణ్యవాసమున్
దైవవిధంబువన్ బ్రతివి
ధర్మము శ్రేయము నెంచి, యింతకున్
నీవ నిమిత్తమై జగతి
నింద భరించుచునుంటి వమ్మరో!'

* * *

ఈరీతిగా కైక శరణాగతి, శ్రీరాముని అభయ ప్రదానము—వీనితో కైకమ్మ భక్తురాలుగానూ, శ్రీరాముడు దైవముగానూ మనకు కనబడతారు. పాపం! ఇంతా చేసింది ఆ మంథర. ఆమెమాటే ఎవరికీ గుర్తులేదు, ఈ ఘట్టంలో. పోనిండి. ఈ పాదుకాపట్టాభిషేకమంతా పాదుకాంత దీక్షతో, భక్తిలో ఎన్ని భేదా లున్నాయో కొంది గొప్ప అన్నిభేదాలతోనూ ప్రస్ఫుటమై భక్తిరసానికి ఉదాహరణంగా ఉన్నది.

ఈ గోవింద రామాయణం వేరు వేరు రామాయణ పోకడలలోని బంగారాన్ని పొదుగుకొన్నది. శ్రీమద్రామాయణానికి గల భిన్న భిన్న వ్యాఖ్యలోని వెన్న కరగించి పెట్టుకున్నది.

కవిలో ప్రతిభా వ్యుత్పత్తులు మరీ ఎక్కువై వానిని కావ్యంలో జోడింపగలమనుకుంటే ఆ కావ్యం దుర్భేద్యమై పోతుంది. ఇట్టి అవస్థ తెలుగు భాషలోనూ, సంస్కృత భాషలోనూ కొన్ని కావ్యాలకు పట్టింది. వానికి వ్యాఖ్యాత లెందరితోనో పని. ఈ గోవింద రామాయణానికి వ్యాఖ్యాతతో కాగలపని లేదు.

గోవింద రామాయణంలో రాముడు మనిషి కాడు. ఆచార్యులుగారు శ్రీ రాముని మనిషిగా నిలబెట్టాలని అనుకున్నట్లు కనబడతారు. కాని ఆ రాముడో ఉపాధి ఊడదీసుకుని ఇట్టే దేముడై కూచుంటాడు.

ఈ కవి జన్మతః పూర్వం కూడా శ్రీవైష్ణవుడు. అప్పుడు రామభక్తుడై రామాయణం చెబుతున్నాడు. రామాయణం దీర్ఘ శరణాగతి కదా ! ఇంకేం, కవికి శరణాగతే కాక, రామాయణం చెప్పడమనే దీర్ఘశరణాగతే దొరికింది. ఆకించన్యం మొదలైన పంచాంగాలూ, అర్థపంచకమూ మొదలగునవి రామాయణపాత్రలలో ఆటనటా ఉన్నవి. ఆచార్యులుకూడా పంచసంస్కారసంస్కృతులు. ఈ రీతిగా ప్రపన్నుడీ కవి. ఈ రామాయణంలో రస మేమిటంటే కరుణరసం అనిన్నీ, దానికి భక్తి, వత్సలముమొదలైన రసాలు అంగాలు అనిన్నీ కవే చెప్పాడు.

ఈ గ్రంథంలో దోషాలున్నా కొన్ని కనబడకపోవు. ఈ ప్రపంచంలో దోషంలేని వస్తువెక్కడయినా ఉందా? కాని అవి కావ్యభంజకాలు కావు.

పూలవలె గుబాళించే మాటలతోనూ, హృదయాన్ని పులకరింపజేసేభావాలతోనూ, మోడును చిగిరింపజేసే భక్తితోనూ, ఇనుపగుండెలను కరగించే కరుణంతోనూ పరుగెత్తే గోవిందరామాయణం చదివాక పానకం అక్కరలేదు.

యోగిపుంగవుడు స్వామి శివానంద

(7 వ పేజీ తరువాయి)

విందునిలో ఈభావాలు మరింత స్పష్టంగా వికసించాయి. అరవిందుని యోగసమన్వయతత్వం విభిన్నమైన మానవజీవితాలకే ఒక సమన్వయంగా అని అరవిందునిగూర్చిన స్వామిజీవాక్యములు గమనార్హములు.

గాంధీజీ నిర్మించిన పథకములలో జాతియొక్క పురోగతి వున్నదనే విశ్వాసంతోపూజాజీపంథా నేటి యువకులకు అవశ్యము శిరోధార్యమనే స్వామిజీ నమ్మిక. కేవలం రాజకీయ ప్రయోజనం కోసం ఉపన్యాస వేదికపైన పుట్టినవికావు బాపూజీ నిర్మాణాత్మక సిద్ధాంతాలు ! "రఘుపతి రాఘవ రాజారాం" అంటూ 'ఈశ్వరుని' 'అల్లాను' ఒకటిగా స్తుతించిన బాపూజీ పలుకులు ఆధ్యాత్మిక శక్తిపుంజాలు అని స్వామి శివానందులు భావిస్తారు. "గాంధీజీ ఒక ఋషి" రామనామమనే మోతాదుతో భౌతికవాదపు సర్వరోగాలనూ పోగొట్ట వచ్చని గాంధీజీ తన చేతలవల్ల చూపించాడు అని స్వామి అన్నారు. (దివ్యజీవనం సంచిక డిశంబరు 1959).

"సంస్కృతి మానవునిలోగల ఆధ్యాత్మికశక్తిని తెలియజేసే సాధనం వంటిది. అంతశ్శుద్ధి, అంతర్విభూతిలోనే సంస్కృతి సంపూర్ణంగా ప్రతిఫలిస్తుంది. " పతంజలి చెప్పిన యమ, నియమాది సాధనలే చక్కటి సంస్కృతిని అలవరుస్తాయి. ధర్మ, అర్థ, కామ, మోక్షములతో కూడుకున్న మన భారతీయుల సంపూర్ణ జీవనం మన సంస్కృతికి పరిపూర్ణ వ్యక్తీకరణము. ఋగ్వేదములోని 'రిత' 'సత్యము' అనేవి రెండూ మన జీవిత విధానమును అనుశాసించి, అనుగమింపజేయవలెనని, ఇదియే సంస్కృతి నిర్దేశమని, స్వామీజీ అంటారు. మన సాహిత్యము, శిల్పము, కళలు, మనవిజ్ఞానశాస్త్రము, మనరాజకీయాలు- ఇవన్నీ మన సంస్కృతిలోని కొన్ని అంశములు మాత్రమే.వీనిలో ఏఒక్కటీ సంస్కృతికి సంపూర్ణ నిర్వచనం ఇవ్వలేవు. కొంత మందికి శక్తిసంపత్తులు, సంపాదించుటయే సంస్కృతికి లక్ష్యం కాదు. ప్రపంచాధిపత్యమూ, సంస్కృతికి లక్ష్యం కానేరదు. 'స్వరాట్' ఆత్మలోని ప్రభుతను మాసుకోవడం సంస్కృతికి చిహ్నం. సంస్కృతి ప్రాపంచికములతో ఏ వక్కరిసాత్తూ కాదు. సంస్కృతి యావత్ప్రపంచమునకూ సంబంధించినది.(దివ్య జీవనం,సంచిక,డిశంబరు1959) అంటారు స్వామి శివానందులు.

పరదేశాన్ని ఏ రూపంలోనైనా స్వామీజీ సహించరు. అవిద్యాహితమైన మానవజన్మలో అన్నీ దుఃఖాలే.అనేకత్వంలో ఏకత్వంచూడటం,ఆత్మలో పరమాత్మని సందర్శించటం, తప్ప ఈ బాధలకు విరుగుడు లేదు.

నైతికంగా విలువలు పెంచుకున్ననాడే జాతికి కలిమి, బలిమి కలుగుతాయి. పంచవర్షప్రణాళికాయోజనలు, యాంత్రిక పురోగతి, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో అపూర్వ ప్రగతి, అభ్యుదయం, ప్రజలను ఈనాడు మిక్కిలి ప్రభావ పరిచాయి. ఎన్నో కొత్త సమస్యలను మనం ఎదుర్కొనుచున్న ఈనాడు మనిషికి విలువ తగ్గిపోతున్న ఈనాడు, ఒక్క ఆధ్యాత్మికశక్తివల్లనే మరల సమాజం పునరుజ్జీవనం పొందుతుంది. ప్రాత కొత్తల మేలి కలయికలో తాత్త్విక సిద్ధాంతముల ఆధునికీకరణములో సమాజం ముందంజ వేస్తుంది. అని స్వామి విశ్వాసం !

భావనాత్మక సమైక్యత కొరకు ప్రజల్లో ప్రేమ, సత్యం, సౌందర్యం, సంతోషం, సహనం పెంపొందించుట అవసరమనీ, ఆధ్యాత్మిక విలువలకు మనం అనుబద్ధులం అయితేనే భావనాత్మక సమైక్యత, జాతీయసమైక్యత సత్వరం సమకూరుతాయి అనీ స్వామిజీ వ్రాశారు.

ఈనాడు మనదేశం గొప్ప క్లిష్టపరిస్థితిలో ఉన్నది. చైనా దండయాత్రల నెదిరించి మనం కష్టించి సముపార్జించుకున్న ప్రియతమ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతివారిపైన ఉన్నది. శ్రీ శివానందస్వామి 1963 జనవరిలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, 'కీడులో మేలు' జరిగింది అన్నారు; "దేశంలోని అత్యయిక పరిస్థితుల దృష్ట్యా యావద్భారతదేశమూ ఒక మహాశక్తిగా నిలిచింది. మాతృదేశ స్వాతంత్ర్యం పరిరక్షించుకొనుటకై దేశంలో యేకైక సంకల్పం విజృంభించింది. భగవంతుడు ఈ రూపంలో మనకు ఒక సదవకాశం ప్రసాదించాడు. భారతావనికి మహోత్కృష్టమయిన భవితవ్యం లభించే వుంది. సాంఘిక, ఆర్థిక, రాజకీయ నైతిక స్థాయిలో జాతి నిర్మాణంగా కృషిచేస్తున్నది. భరత, భీష్మ, అర్జున వాది మహావీరుల వీరశక్తిని, మనలో నిద్రాణంగా వున్న వీరశక్తిని మేలుకొలుపుదాం.అప్రమత్తులు కండు, భరతవర్షపు మహావీరులారా! ముందంజ వేయండి! యోగేశ్వరుడైన కృష్ణపరమాత్ముడే మనకు సారథ్యం వహిస్తున్నాడు ! జయం మనదే. హరహర మహాదేవ్ !" అంటూ ఎత్తికాముఖంగా (దివ్యజీవనం, జనవరి సంచిక 1963) స్వామిజీ తన సందేశంతో దేశంలో వీరోత్సాహముతో పురికొల్పారు.

శ్రీ స్వామి శివానంద సరస్వతి పూజ్యపాదుల నిత్య నిరంతర తపోసాధనలో ఆధ్యాత్మికంగా పుష్టిని కూర్చుకున్న వీరభారతదేశం సమాజ అభ్యుదయం దెసకు కదులుతున్నది.

అలాటి తపస్వి, అలాటి ఋషివర్యుడు, అలాటి యోగి పుంగవుడు, అలాటి బోధకుడు, అలాటి మహామనీషి, శ్రీ శివానంద స్వామిజీ ఇక మనకు లేరు. ఆయన మహిమాన్వితమైన బోధలే, సందేశములే నవ్యభారతావనికి చిరస్మరణీయంగా మనలోనే ఎల్లకాలమూ నిలిచి వుంటాయని ఆశించుదాం.

బాక్లా
అజీర్ణ మలబద్ధకం, ఉదరరోగాలు, లివరులో నెప్పి, పుల్లత్రేపులు, కడుపుబ్బు, కడుపులో త్రిప్పటం, అజీర్ణం, కడుపులో మంట, ఆకలిలేమి మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.
384 గ్రాముల డబ్బా వెల రూ. 3/-. ఒకేసారి 3 డబ్బాలు కొంటే రూ. 8-50. తపాలా ఖర్చులు వేరు. టోకు వ్యాపారస్తులకు ప్రత్యేకమైన రేట్లు. దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు, హిందీలలో వ్రాయండి.
దీ బాక్లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7

నారసింహా లేహ్యం
విస్తృతమును హరించి వీర్యవృద్ధిని, బలము కలిగించును. 20 తు. రు. 3—50
రోజాపువ్వ లేహ్యము
అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. రు. 1—25, పోస్టేజి ప్రత్యేకం. ... పి. వి. ఎ. అండ్ కో. ఆయుర్వేద వైద్యాలయం, పెరిడేప, వెలా రు జిల్లా.

అరిస్టాటిల్
కావ్యమీమాంస
శ్రీ వేమూరి శ్రీరాములు

కావ్యోత్పత్తికి కారణములురెండు. అవి మానవ స్వభావ జన్యములు. ఇతర జంతువులకును మానవులకును గల భేదమతడు శైశవము నుండియు అనుకరణస్వభావము గలవా డగుట. ఆరంభములో నత డనుకరణము వలననే జ్ఞానార్జనము గావించుకొనును. మరియు మానవ స్వభావము అనుకరణముల జూచి యానందించుటయై యున్నది. ఈ రెండవ విషయములోని సత్యము, మనకు అనుభవము వలన తెలియుచున్నది. ఒక విషయము స్వతస్సిద్ధముగ బాధాకరమైనను అది సత్యాత్మకముగ కళారూపమున ప్రదర్శించబడినప్పుడు మన కానందమును కలుగజేయును. నీచమైన జంతువులు వాని కళేబరములు సైతముచిత్రరూపమున ఆనందమిచ్చును. దీనికి మరొక కారణముకూడకలదు. విజ్ఞానులును అంతగ జ్ఞానములేని యితరులును, క్రొత్తవిషయముల దెలిసికొనుటవలననే ఎక్కువ ఆనందమును పొందుదురు. ఒక పటమునుచూచి ఆనందించుట, దానిని గురించి తెలుసుకొనుటలో నున్నది. అనగా ఆ పటములోనిఆకారమును బట్టి దానిని తెలుసుకొని యానందింతుము. మన కదివరకు తెలియనిదైనయెడల అచిత్ర మానంద మీయదు. కాని, చిత్రకారుని కళానైపుణ్యము మాత్రము ఆనందము నిచ్చును. అనుకరణము మానవ స్వభావమగుట — లయ, శ్రుతి జ్ఞానములునిట్టివే, ఛందస్సు వీనికి సంబంధించినదే. దీనిని క్రమముగా వృద్ధిపరచుకుని, మానవుడు కావ్యనిర్మాణమును కావించెను. కవుల ప్రకృతిలో గల భేదములబట్టి కావ్యము ద్వివిధము లయ్యెను. మహాకవులు గొప్ప వ్యక్తుల ఘనకార్యములను, అల్పకవులు అల్పుల కార్యములను తమ కావ్యము లందు పొందుపరచిరి. మొదటివారు దైవప్రార్థనలను, స్తుతులను, రెండవవారు నిందాత్మకకావ్యములను నిర్మించిరి. హోమరునకు పూర్వులు వ్రాసిన నిందాత్మకకావ్యములలభించుటలేదు. కాని,అట్టి కవులుండియుండవచ్చును. హోమరుమార్జైట్సు అను అధిక్షేపక కావ్యమును వ్రాసెను. అతని తర్వాతవారును అట్టివి వ్రాసిరి. ఈ నిందాత్మక కావ్యములకు తగిన ఆరోహణ ఛందస్సును వా రుపయోగించిరి. అయాంబిక్ అను పదము వాని నిందాత్మక కావ్యముల (అయాంబ్సు) నుండియే వచ్చినది. దీని ఫలితముగ కొందరు హిరాయిక్ అనగా పురాణఛందస్సును, కొందరు అయాంబిక్ ఛందస్సును వాడ నారంభించిరి. కవులలో హోమరు స్థానము విచిత్రమైనది. పురాణకావ్యనిర్మాతలలో నత డగ్రస్థానము నలంకరించును. అతని సారస్వతము విశిష్టమైనది. అతని రచన యంతయు నాటకరూపమున నుండును. అతని సుఖాంత నాటక చిత్రణము దూషణమునకుగాక హాస్యరసపోషణమున కాదర్శముగ నుండును. అనగా సుఖాంత నాటకముల కతడే మార్గదర్శకు డనవచ్చును. విషాదాంత నాటకముల కతని ఇలియడ్, ఒడిస్సీలెట్లు జనకములో, సుఖాంత నాటకముల కతని మార్జైట్సు అట్టిది. సుఖాంత, విషాదాంత నాటకములు బయల్వెడలినప్పుడు అయాంబ్సు వ్రాయువారు స్వభావ సిద్ధముగ సుఖాంత నాటకములకును, పురాణకావ్యముల వ్రాయువారు విషాదాంత నాటకములకును కర్తలైరి. అయాంబ్సుకంటెను, పురాణకావ్యములకంటెను, ఈ క్రొత్తగా బయల్వెడలిన నాటకములు గొప్పవియు, గౌరవాస్పదములును అయియున్నవి. ఇప్పుడున్న విషాదాంతనాటకముల కవసరమగు సాధన సంపత్తిపూర్తిగా చేకూరినదా, లేదాయను విషయమును నిర్ణయించుటయు, నాటకమునకు నాట్యశాలకు గల సంబంధమును బట్టి విచారించుటయు విషయాంతరములు.

అప్పటి కప్పుడు పద్యములల్లి పాడుటతో నాటకములు ప్రారంభమైనవి. భావోద్వేగ కవులును, ప్రకృతివర్ణనాపరులగు కవులును (వీరిపాట లిప్పటికిని మన పట్టణములలోని కొన్ని సంస్థలలో పాడబడుచునే యున్నవి) నాటకముల నిర్మించిరి. కాలక్రమమున అనుభవముచే వారి రచనలు వృద్ధిజెంది ఒక పద్ధతికి వచ్చినవి. విషాదాంత నాటకములు తా మొక స్థితికి వచ్చి, అప్పట నిలిచిపోయినవి. ప్రారంభదశలో విషాదాంతనాటకమునం దొక పాత్రయే యుండెడిది. దానికితోడు బృందగాన ముండెడిది. ఇస్కైలసు రెండవ పాత్రను తన నాటకములలో ప్రవేశపెట్టెను. మరియు బృంద గాయకుల పనిని తగ్గించెను. సంభాషణకు ప్రాముఖ్య మిచ్చెను. సోఫోకిల్సు మూడవ పాత్రను రంగములను కలిపెను. ఇట్లు విషాదాంత నాటక మొక పరిణామము చెందెను. మరియు అప్రధానమైన చిన్న కథలను ఆటవిక పద్ధతిలోని హాస్యప్రదములగు సంభాషణలను వదలి, ఉన్నతదశకు వచ్చెను. కవిత్వఛందస్సు అవరోహణ సంప్రదాయమును వదలి ఆరోహణ సంప్రదాయమునకు వచ్చెను.మొదట అవరోహణ సంప్రదాయమున మూడు గణములు గల పద్యపాదము లుండెడివి. దీనికి కారణ మా కాలపు కవిత్వ నాటకము అదియు, నాట్యసంబంధియునై యుండుట. పరిణామదశలో సంభాషణ బహుళతచే స్వభావ సిద్ధముగా ఆరోహణ సంప్రదాయ మేర్పడెను. మన సంభాషణ చాలభాగము ఆరోహణ సంప్రదాయములోనే సాగును గదా! ఈ సంప్రదాయమే వాడుకలోనికి వచ్చినది. ప్రత్యేకావసరములకుతప్ప మన మారుగణముల ఛందస్సు నుపయోగింపము. ఇంకొకమార్పు బహుకథా విషయ సంఘటనము. మిగిలిన విషయములు అనగా ఆహార్యములు (అవి ఎప్పు డెట్లు అమలులోనికి వచ్చినదియు) మొదలగునవి చాల గలవు. వానిని విశదీకరించుటకు దీర్ఘకాలము పట్టును.

సుఖాంత నాటకములయందు మధ్యరకపువానిపులకంటె తక్కువవారి చర్య లనుకరింపబడును. తక్కువవా రనగా, వారియం దన్ని విధములైన దోషము లున్నవని కాదు. ఒక హాస్యాస్పదము లేక జుగుప్సాకరము అగు లోపము వారియం దుండును. హాస్యాస్పద మనగా ఇతరులకు బాధాకరముగానట్టి యే లోపమైనను ఏ వికారమైనను గావచ్చును. వికరరూపధారణము హాస్యాస్పదము. అది వికటముగా నుండవచ్చును. కాని, యితరుల కది హాని కలిగించదు. విషాదాంత నాటకములలో కలిగిన మార్పులును, ఆ మార్పులను తెచ్చిపెట్టిన నాటక కర్తలను గురించిన విషయములును, మనకుసుపరిచితములు. కాని, సుఖాంత నాటకములను గురించి యిట్టి విషయములు మనకు తెలియునవకాశము లేదు. సుఖాంత నాటకము లెట్లు ప్రారంభమైనవి ఎవరికిని తెలియదు. అవి ముఖ్యమైన నాటకములుగ బరిగణింపబడలేదు. అంతకుపూర్వ మీ నాటక ప్రదర్శకులు యాదృచ్ఛికముగ నాటకము లాడిరేకాని, వారు ప్రత్యేక సంఘములుగ నేర్పడలేదు. ఈ నాటక కర్తలు తమ నాటకములను ప్రచురించగలుగు నప్పటికి అవి యొక ప్రత్యేకతగల వయ్యెను. ఈ నాటకముల ప్రదర్శించుటకు వేషము లెవరు తయారుచేసినదియు, నాందీవాక్య మెవరు పలికినదియు, పాత్రధారు లెవరైనదియు, అంతగ తెలియదు. సిసిలీ దేశములో ఎపికార్మస్, ఫార్మిస్‌లు వీనికి తగినట్టి కథాకల్పననుగావించిరి. ఏథెన్సులో నాటకములందు వ్యక్తిదూషణమును మాని, అట్టి దూషణలేని కథాకల్పనకు పూనుకున్నది క్రేట్సు అనుకవి. ఉన్నతకవిత్వముతో, ఉత్కృష్ట విషయముల ననుసరించుటలో పురాణ కావ్యములును, విషాదాంత నాటకములును ఒకటే మార్గము త్రొక్కినవి. కాని, వీనితో భేదము లున్నవి. పురాణకావ్యము లొకేయొక ఛందస్సు నుపయోగించును, వర్ణనాత్మకముగ నుండెను. 2. అవి కాల నియమము లేకుండెనుకాని విషాదాంత నాటకములలోని చర్యలు వీలగునంతవరకు నొకదినములో ముగిసెడునట్టివి. కాని, ప్రారంభదశయందీ నాటకములందుగల యితివృత్తము పురాణకావ్యములలో వలెనే కాలపరిమితి లేక యుండెడిది. 3.పురాణకావ్యములందును విషాదాంత నాటకము లందును గల అంశము లొకటే విధమున నుండును. అందువలన ఈ రెంటిని ఒకడే విమర్శింప వీలగును.పురాణకావ్యములోనివిషయములన్నియు విషాదాంత నాటకములో నుండవచ్చును. కాని ఆ నాటకములోని విషయము లన్నియు పురాణ కావ్యమునం దుండజాలవు.

1. ట్రాజిడీ — విషాదాంత నాటకము :— డైనిసియస్ అను సురాదిదేవత పన్నిద్దిని పండుగ రోజులలో నృత్యగానములు జరుపుదురు. ఇట్లు జరుపువారు బృంద గాయకులు. వీ రెప్పుడును రంగస్థలమునందేయుందురు. వీరి బృందగానము నుండి ట్రాజిడీ ప్రారంభమైనది. కావున గ్రీకు ట్రాజిడీలో బృందగానము ప్రధానముగ నుండును. కాని, కొంతకాలమునకు పాత్ర సంభాషణమునకు ప్రాముఖ్యము హెచ్చి, బృందగానమునకు ప్రాధాన్యము తగ్గెను.

2. ఇస్కైలసు, (క్రీ. పూ. 5 వ శతాబ్ది వాడు. విషాద నాటకకర్తలలో మొదటివాడు. ఇతడు 90 నాటకములను వ్రాసె నందురు. కాని, లభ్యమగునవి 7 మాత్రమే. నాటకములలో రెండవ పాత్రను ప్రవేశపెట్టి సంభాషణలను హెచ్చు చేసెను. ఈయన నాటకములలోని యితివృత్తము మహోత్కృష్టమైనది. మానవ జీవితము దుఃఖమయము. దేవతలు ప్రతిభావంతులు, దేవతల క్రోధమును, ఈర్ష్యయు భయంకర మైనవి. వారి చేష్టలు మనకు గమ్యములు. మానవుడుతన పాపములవలన నశించును. దైవభీతి కలిగినప్పుడే మానవుడు అహంకారమును వదలును. పాపకార్యములకు దిగడు — మొదలగు విషయము లీతని రచనలయందు స్పష్టమగును.

ఈయన నాటకములలో 'ఒరెస్టియా' అను నాటక త్రయము గలదు. వీనిలోని కథ ఇది. ఆర్టిమిస్ దేవతయొక్క ఆగ్రహోపశమనముకొరకై, ఆగమెమ్నానురాజుతన కుమార్తెయగు ఇఫిజీనియాను బలియీయవలెనని దైవజ్ఞులందురు.రాజు అంగీకరించును. రాణి తన విటునితో కలిసి భర్తను వధించును. ఇదివిని కుమారుడగు ఒరెస్టిస్ తన స్నేహితునితోను, చెలియలితోను ఆలోచించి, తల్లిని జంపును. క్రోధదేవత లతనిని వెంబడింతురు. కాని ఎధీనా దేవత వారిని శాంతింపజేసి ఆతనిని స్వస్థచిత్తుని జేయును.

3. గ్రీకు ట్రాజిడీలోని భాగము లివి :— 1. నాందీవాక్యము, ముందు జరుగబోవు కథను సూచించును. 2. బృందగాయకుల ప్రవేశము. వారు పాడెడు పాట పారడాస్ అనబడును. 3.సంఘటనలు వీనిలో ఒకటి,లేక రెండు పాత్రలు పాల్గొందురు. 4. కోరస్ (అనగా బృందగాయకులు) పాడెడుపాట స్టాసిమా కొంతకాలమైన తర్వాత అగధాన్ అను నాటక కర్త యీ పద్ధతిని మార్చి సంఘటనలు జరుగునప్పుడు బృందగాయకులను రంగస్థలమున లేకుండ జేసెను. సంఘటనల మధ్య గల విరామ కాలముననే బృందగానము నుంచెను. దీనివలన నాటకమును అంకములుగ విడదీయుటకు వీలు కలిగెను. 5. చివరి బృందగానానంతరముగల దృశ్యముఎక్సోడాస్ అనబడును. ఇందు నాయకుని క్లిష్టస్థితిలో మార్పు వచ్చును. ఇది అదృష్ట పరిణామము. అపెరిపెటియాయనబడును.ఇందు అనాగ్నోరిసిస్ (జ్ఞానోదయము) కలుగును. దానివలన ఆ విషమ పరిస్థితినుండి నాయకుడు విడుదల యగుటు ఇట్లగుటను ఊహింతురు — గ్రంథివిచ్ఛేదన మందురు.

4. సోఫోకిల్సు (క్రీ. పూ. 5 వ శతాబ్దము వాడు. విషాదాంతనాటక కర్తలలో రెండవవాడు. 120 నాటకము లీయన వ్రాసెనందురు. కాని, 7 మాత్రమే లభించుచున్నవి. ఇందు ఒడీపస్ నాటకములోని గాథ యిది. ఒడీపస్ అజ్ఞానవశమున తండ్రినిజంపి తల్లిని వివాహమాడును. తండ్రి మరణము దేశనాశనహేతు వగును. విచారణపై హంతకుడు తానేయని తేలుటచే విచారముతో నితడు తన కండ్లను తానే పొడుచుకుని గ్రుడ్డివాడగును. ఇతనితల్లి ఉరిపెట్టుకుని చనిపోవును. ప్రశాంత వాతావరణమున మరణించు తలచి ఇతడు ఏథీన్సురాజు వద్దకు బోవును. సోఫోకిల్సు విషాదాంత నాటకములలో మూడవ పాత్రను ప్రవేశపెట్టెను. బృందగాయకుల సంఖ్యను పెంచెను. దేవతాశక్తికంటె మేధాశక్తియే మానవుని ప్రవర్తనకు కారణమని యితడు తెల్పును.

5. యూరిపిడీస్ — క్రీ. పూ. 5 వ శతాబ్ది వాడు. గ్రీకు విషాదాంత నాటక కర్తలలో మూడవవాడు. 90 నాటకములను వ్రాసె నందురు. కాని, లభ్యమగునవి 18 మాత్రమే. ఈయన నాటకములలోని విశిష్టత యిది. అనుపూర్విక మతములను నీతివర్తనమును ప్రశ్నించును. ప్రజాభిప్రాయములను విమర్శించి అందలి లోపములను వెల్లడించును. తన నాటకములందు అనేక స్త్రీ పాత్రలనుసృష్టించును. ప్రాతకథలనుమార్చును జ్ఞానోదయము, నాందీవాక్యము, గ్రంథివిచ్ఛేదనమునకై దేవతాగమనము యీయన నాటకములలో ప్రత్యేకత కల్గినవి. మరియు యీ నాటకములలో భావగీతముల ప్రశస్తములు.

ఈయన నాటకములలో ఒకటి ఒరెస్టిస్. దీని లోని కథ యిది. ఒరెస్టిస్ తండ్రిని వధించిన తల్లిని చంపుటచే క్రోధదేవతలచే బాధింపబడి తరుమబడును. పిచ్చివాడగును. తనచెలియలితని సేవించుచుండును. పినతండ్రిని శరణువేడగా, అతడు నిరాకరించును. అంత వారు పినతండ్రి భార్యను, కుమార్తెను జంప ప్రయత్నింతురు. ఎపోలో దేవుడు ప్రత్యక్షమై అందరినీ శాంతచిత్తులను చేయును.

6. కామెడీ—సుఖాంత నాటకము. డోరియను పల్లెటూరాగు కోమానుండి కామెడి అనుపేరు వచ్చెనను అరిస్టాటిల్ వాదము సరికాదని విమర్శకు లందురు. కోమోస్ అను పదమునుండి కామెడీ అను పద మేర్పడినదని వీ రందురు.కోమోస్ అనగా డైనీసియస్‌పూజలతో నృత్యము, ఆటలు, పాటలు మొదలగునవి.

7. అరిస్టాఫొనీస్ క్రీ. పూ. 5 వ శతాబ్దము వాడు. సుఖాంత నాటక కర్త.మేఘములు, పిట్టలు కప్పలు, యితని నాటకముల పేర్లు. తనకాలపు రాజకీయ సాంఘిక, సాంస్కృతిక మత విషయములను తన నాటకములందు విమర్శించును. మరియు పాతపద్ధతులయందు గౌరవమును, క్రొత్తవిజ్ఞానమున్న అవహేళనమును, ఇతనిలో కన్పడును.

సాంప్రదాయ సంగీతానికి పెట్టినది పేరు అరియక్కుడి

సభావేదికపైన నిండయిన విగ్రహము, బంగారువంటి మేనిఛాయ, గౌళగంభీర గాత్రము—గానసభ ప్రారంభమయింది. దురిత కాలంలో 'విరిబోణి' వర్ణం మొదలు పెట్టాడు. భైరవిరాగంలోని యీ యటతాళవర్ణం ఆయన మేఘ సన్నిభకంఠస్వరంతో మెరుగులుదిద్దుకొని ప్రస్తరిస్తున్నది. ''చిరునవ్వుమోమున అంటూ'' ''సారిగ సరిగారి'' స్వరం పలుకుతున్నాడు. అదే



చిరునవ్వు మోమున ఆ గాయకుడు స్వరంపాడినా, రాగంపాడినా, 'నెరవల' వేసినా,నిండు కల్పనచేసినా ఆ చిరునవ్వు చెంగలిస్తూ ఉంటుంది. ఆ గానరసంతోని ఆనందంతానుఅనుభవించి ప్రేక్షకులచేత అనుభవింపజేస్తాడు. ఆయన ముఖవర్చస్సు, శరీరచ్ఛాయలతోపాటు 'శారీరం' లోని సుకుమార గాంభీర్యం పొందుపరుచుకొన్నాడు. అది అతనికి భగవత్‌వరప్రసాదం. ఆ నిండువిగ్రహమూర్తి దక్షిణాది సంగీతంలో దిగ్దంతి యనదగిన అరియక్కుడి రామానుజయ్యంగారు. యాభై యేండ్ల క్రితం ఆతడు ప్రారంభించిన గానసభలు నిరవధికంగా, నిత్యనూతనంగా నిఖిల సంగీత రసికులను ఆనందింపజేస్తూ నేడు సువర్ణోత్సవమును జరుపుకొంటున్నవి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జూలై నెలాఖరులో 'అరియక్కుడి'గారికి చెన్నపట్నంలో ఘనమైన సన్మానం చేశారు.

త్యాగరాజస్వామివలెనె అరియక్కుడి గాయకుడేగాక గొప్పభక్తుడు. అందుకే ఆ శిష్యపరంపర ప్రచారములోనికి వచ్చినది. ఆ పరంపరలో త్యాగరాజు శిష్యుడు సుసర్ల దక్షిణామూర్తి. ఆయన శిష్యుడు పారుపల్లి రామకృష్ణయ్యపంతులు. రామకృష్ణయ్య పంతులుగారికి రామానుజయ్యంగారికి చాల పోలికలే. ఇద్దరి గాత్రములు నొకరీతి వినిపించును. ఇద్దరు సుస్వరద్రూపులే. ఇద్దరు నిష్ఠాగరిష్ఠులే. ఇద్దరూ శ్రీ రామచంద్ర చరణారవింద భక్తులే. ఇరువురును మేటిగాయకులే. బాణీలలో కొంచెము తారతమ్యములున్నను, త్యాగరాజస్వామి వారి రాగసుధానిధి యిరువురకు లభించిన నిక్షేపమే. ఇరువురును సంప్రదాయము చెడనీయకుండా కర్ణాటక శాస్త్రీయసంగీతములోనిప్రావీణ్యత నెలకొల్పినవారే. వీరిద్దరు గానము చేశారంటే అది రసికులను మెప్పించుటకోసంకాదు. అందుకని, ప్రేక్షకుల నిమిత్తం తామేర్పరచుకున్న ఉన్నత ప్రమాణాలను దిగజార్పలేదు. ప్రేక్షకులే తమ యభిరుచులను ఉన్నతపరచుకుని యీ మహావిద్వాంసుల గానకళ నవగాహన

రచన: శ్రీ వాత్సవ

పరలోచేరి, త్యాగయ్య పెట్టిన రాగభిక్షతో స్వరరాగసుధారసయుత భక్తిని స్వర్గాపవర్గముగా చేకొన్నాడు. త్యాగరాజు ప్రథమ శిష్యులలో ఒకడు పట్నం సుబ్రహ్మణ్య అయ్యరు. ఆయన శిష్యుడు పూంజి శ్రీనివాసయ్యంగారు. రామనాథపురం వాస్తవ్యుడైన యీ భక్తుడు తన గురుపరంపరలో త్యాగయ్య, సుబ్రహ్మణ్యయ్య తీర్చిన ఒరవడిలోనే తానుకూడా వాగ్గేయకారుడై చక్కని కృతులు రచించినాడు. ఆయన శిష్యుడు అరియక్కుడి రామానుజయ్యంగారు. అందుచేతనే త్యాగయ్య గురుశిష్యపరంపరలో సాధించిన నిధి నిక్షేపములను భద్రముగా రక్షించుటయేగాక తన గురువు ప్రత్యేకముగా తెలిపిన మెలకువలను స్వంతం చేసికొన్నాడు. సంప్రదాయమునకు తోడు స్వయముగా సంపాదించిన ఉపజ్ఞను కలిపి, సంగీత సభల కొక ఉన్నతస్థాయి తెచ్చాడు. ఈ కార్యములో అరియక్కుడి రామానుజయ్యంగారికి ఆంధ్రదేశములో మరొకమహనీయునితో పోలిక కనిపిస్తున్నది. త్యాగరాజ గురుశిష్యపరంపరలో పట్నం సుబ్రహ్మణ్యయ్యరు సంప్రదాయము దక్షిణాదిలో వ్యాపకముతోరాగా ఉత్తరాదిని అదే పరంపరలో దక్షిణామూర్తి చేసికునేనిమిత్తం లంతగా పెరగనలసివచ్చింది? అరియక్కుడి రామానుజయ్యంగారిలో గొప్ప సుగుణం ఎన్నడూ ప్రేక్షకులకు ఆశాభంగం కలిగించకపోవడం. యాభై యేండ్లనుండి ఆయన ఎన్ని సభలలోనో గానం చేస్తున్నారు. ఎన్నిచోట్లలోనో కచ్చేరీలు చేస్తున్నారు. ఎన్ని కృతులో పాడుతున్నారు. ఎక్కడ పాడినా ఏవి పాడినా పరిపూర్ణకాముడైన తృప్తి ఆయన పొంది,సహృదయులైనసభాసదులకు కలిగిస్తారు. అవి రేడియోలో కాన్సర్ట్ కానీయండి, రివాజుగా పెళ్లిసభలలో ఉత్సవం కానీయండి, తృప్తిగా పాడవలసిందే. అది అరియక్కుడిలో ప్రత్యేకత. మనశ్శుద్ధితో పైపై మరచి మనోభావం ప్రకటిస్తూ పాడి మనల్ని రంజింపచేయడం ఆయన స్వభావం. ఆకాంక్షిక తీరకుండా ఆయనకుగాని, ఆయన పాట కచ్చేరీకి వెళ్లే రసికులకుగాని ఆశాభంగముగాలేదు, అసంతృప్తి లేదు.

అరియక్కుడి రామానుజయ్యంగారి యింటిపేరులోనే ఉన్నట్లు, 'అరియక్కుడి' గ్రామంలో జన్మించారు. 1890 వ సంవత్సరంలో వారి జననం. దేవకోటలోని తమిళ పాఠశాలలో సామాన్యవిద్య అభ్యసించినా, కుటుంబములో పరంపరాగతమైన సంస్కృతవిద్య తండ్రితాతల విద్య అధ్యయనం చేశారు. సంగీతంలో సరిగమలు మలయప్ప అయ్యరువద్ద మొదలుపెట్టి, తరువాత గీతాలు స్వరజతులు వర్ణాలవద్దకు వచ్చేటప్పటికి మరొక వైష్ణవ గాయకుడు నామక్కల్ నరసింహ అయ్యంగారివద్ద శుశ్రూషచే మరికొన్ని విశేషాలు తెలిసికొన్నారు. కృతులు, రాగములు,స్వరకల్పన యివి నేర్చుకొనేసరికి పూంజి శ్రీనివాసయ్యంగారివద్ద శిష్యరికము లభించింది. ఈ యువగాయకుని జీవితము ధన్యమయింది. ఆ కాలంలో రామనాథపురం జమీందారులవద్ద పూంజి శ్రీనివాసఅయ్యంగారు ఆస్థాన విద్వాంసులు. ఇటువరకుశక్తి సాధనా భక్తి బోధనగా ఆయన సంగీతవిద్యలో నిరంతర కృషిచేసేవారు. తాను గురుపరంపరాగతమైన త్యాగరాజ కీర్తనలు శతాధికముగా గానంచేసి సాధకం చేయడం అలుంది, తన శిష్యులచేత పాడించేవాడు. ఆత్మ సంతృప్తికోసం తాను వేరే కీర్తనలు, జావళీలు, స్వరజతులు మొదలయినవి రచించి వానినికూడా శిష్యులచేత పాడించేవారు. అట్టిగురుపాదుల పదపీఠముక్రింద గానవిద్య నభ్యసించిన అరియక్కుడి రామానుజయ్యంగారు ఆతుతవ ప్రశేణి గాయకుడై నాదంటే ఆశ్చర్యపడవలసిన అంశంలేదు. 1913 జూలై చివరి తేదీని ఆయన తొలిసారిగా పాటకచ్చేరీ చేశారు. నాటినుంచి నేటివరకు అవిరళంగా గానసభలు చేస్తూ వున్నారు. అరియక్కుడి పాటలో— మంచివరము చక్కగావినుకుతుంది. షట్కాలము లతో పల్లవి పాడగల్గిన సమర్థత ఉన్నాగాని కృతులను మధ్యమకాలములో మంచి సాధనతో స్వరకల్పనగానివెరపులేగానిపలికించుటఆయనకుఇష్టం. ఆయన త్యాగరాజ కృతులు పాడినా ఒకేశ్రద్ధ, తిరుప్పావై పాడినా ఒకేభక్తి. భజన సంప్రదాయ కీర్తనలు పాడినా సాహురములు ప్రవచించినా ఒకే పాదవశ్యము. తమిళ—తెలుగు భేదములుపాటించక ''తనికశైవై నాని'' కచ్చేరీలు కూడా త్యాగరాజ కీర్తనలు గానంచేసే రాగరసం ఒలికించి, అందరి మెప్పుపొందగల్గారు. అట్లే శివకేశవభేదము కూడా ఆయన కృతులలో కనిపించదు. వైష్ణవుడైవుండి''శంభోమహాదేవ'',''శివదీక్షాపరురాలను'' వంటి పాటలు పాడి ఆపాటలో తాదాత్మ్యం పొందగల్గిన నిర్మలమతి వారిలో ఉన్నది. ఏటేటా తిరువయ్యారులో జరుగు త్యాగరాజారాధనోత్సవాలలో పంచరత్న కీర్తనలు భక్తి శ్రద్ధలతో పాడనిదే ఆయనకు పరితృప్తిలేదు. ఆ వార్షికము జరుగవలసిందే. అందుకే అగ్రశ్రేణి గాయకుడుగా అనాటినుంచి నేటివరకు అరియక్కుడి అందరి సంగీతాభిమానులచేత ఆరాధన పొందుతున్నారు. దాక్షిణాత్య సంప్రదాయ సంగీతములోని ఉన్నత ప్రమాణములకు లక్ష్యముగా నిలిచియున్నాడు.

ఆయనకు జరిగిన సన్మానాలన్నీ యిన్నీ కావు. 1932 లో సంగీతరత్నాకరన్ బిరుదు ఇచ్చారు. 1938 లో మ్యూజిక్ అకాడమీ సభకు అధ్యక్షత వహించి సంగీతకళానిధి బిరుదు పొందారు. 1944 లో మైసూరు మహారాజా తమ ఆస్థాన విద్వాన్‌గా పిలిపించుకొని దర్బారుకు గౌరవం కలిగించుకొన్నారు. 1952 లో రాష్ట్రపతి బహుమానం పొందారు. 1958 లో పద్మభూషణ బిరుదమిచ్చి రాష్ట్రపతి గౌరవించారు. నేడు దక్షిణాదిలోనున్న సంగీతాభిమాను లందరి వల్లను స్వర్ణోత్సవ సత్కారము పొందుచున్నారు.

అనన్యసాన స్వరరాగ ప్రావీణ్యము నొందిన యీ గాయకునికి సరితూగగల్గినూ వారెవ్వరు లేరు. ఆయన కాయనయేసాటి. డెబ్బది మూడు సంవత్సరములు నిండినను ఇబ్బడి తీరని యువకునివలె పాడగల్గిన యీగాయకుడింకా పదియేండ్లపాటు జీవించి సహస్రచంద్ర జీవిగ సంపూర్ణ జీవిత సాఫల్యముపొంది,సంగీత రసికుల మనోవాంఛలను సఫలీకృతం చేయునట్లు భగవాను డనుగ్రహించుగాక!

యోగిపుంగవుడు స్వామి శివానంద



శ్రీ స్వామి శివానందజీ మహరాజ్ గత ఆషాఢ బహుళఅష్టమి ఆదివారంనాడు రాత్రి 11 గంటలకు (తే. 14—7—63) తమ భౌతిక దేహాన్ని విసర్జించి, విశ్వాత్మలో విలీనులైనారు. జూన్ 25 నుంచి 'సెరిబ్రల్ థ్రాంబసిస్' వ్యాధి బారిని పడినప్పటిగా తరువాత కోల్కొనినట్లు కనుపించారు. రానురాను ఆ వ్యాధి క్లిష్టమై స్వామిజీ జీవితానికి మృత్యువుయొక్క అవనికను కప్పుతూ అప్పుడే వారిని గతకాలంలో కలిపి వేసింది.

సమున్నత గంభీరమైన వారి స్ఫురద్రూపం, దివ్య తేజస్సు జ్యోత్స్న అనుసుధామాధురులతో మేళవించు శాంతిని, క్రాంతిని,కారుణ్యాన్ని, సారళ్యాన్ని విలుకరింపజేస్తూ చూసే స్వామిజీవిశాల నేత్రాలూ, ముజ్జగాలకూ ఉజ్జ్వా నిఖిలమానవతాధర్మాన్ని అఖిలప్రపంచానికి ప్రవచించే ఆయన అమృతవాక్కులూ, ఇకనుంచి మనకు కనరానివి, వినలేనివి అయిపోతాయి !

పరమాత్ముడనీ, పరాత్పరుడనీ తెలిసికూడా, పుట్టుగిట్టువులులేనివాడని తెలిసికూడా కృష్ణుని

రచన
శ్రీ పాతూరి ప్రసన్నం

నిర్యాణాన్నివిన్న ఉద్ధవుడు, వ్రజకులమూ, పాండవులూ అందరూ బహువిధాలుగా వాపోయారు ! బుద్ధదేవుని మహాపరినిర్వాణ అనంతరం తల్లిలేని బిడ్డలుగా నిరాధారులై పొంయినరీతి ఆనందాది భిక్షుకవర్గం ఆక్రోశించారు, విలపించారు.

మహాత్ముని అస్తమయం ఒక్క భారతావనికే కాదు,యావత్ప్రపంచానికీదుఃఖకారణం అయింది మహాత్ముల దివ్యసంస్పర్శతోపునీతములయిన మానవహృదయాలు వారివినిర్గమనమునకూ వారి అనంతవియోగానికి శోకవార్ధిలో ద్రవించిపోతాయి. సహజం !

స్వామి శివానంద సరస్వతి అనగానే హరిద్వారం, హృషీకేశం,అచటిమహోన్నత హిమాలయాల పానువులనుంచి, భారతభూమిని తొలిసారిగా తాకుతూ ప్రసరించేపావన భాగీరథీ... ఆ భాగీరథిని ఆనుకుని వున్న స్వామిజీ ఆశ్రమం, ''ఆనంద కుటీరం'' దానిముందు వేలాదిగా ముముక్షుసంఘాలూ గుర్తొస్తాయి. ఆయనఅవతారసమాప్తికి మానవలోకమే కాదు, అచటి పరిసర అరణ్యాలలోని పక్షులూ, మృగాలూ, చెట్టు చేమలూ, నేను రత్నకంబళిలాగా పరుచుకున్న గడ్డిపరకలూ,మట్టికణాలు సైతం ఇంతవరకు ఏ మహావ్యక్తి సాన్నిహిత్యంతో పులకించి పునీత మయినవో, ఆయన యికముందు లేనందున ఎంతో తల్లడిల్లుతూంటాయి. చేతనాచేతనజగత్తుతో ఆత్మైక్యతను నిరూపించుకున్న మహనీయులకొరకు సృష్టియే తపిస్తుంది.

ఆయన నిండుగా 76 సంవత్సరాల పరిపూర్ణంగా జీవించారు. ధర్మానికి గ్లాని సంభవించిన పరిస్థితిలో ధర్మోద్ధరణకై భగవంతుడే అవతరిస్తాడు. మానవునికి తరుణోపాయంచూపుతాడు. ''శివాంశసంభూతులు స్వామిజీ'' అంటారు. శ్రీరామకృష్ణపరమహంస విశ్వమతసామరస్యాన్ని తన జీవనదర్పణంలో ప్రతిబింబించి, భారతీయ ఆధ్యాత్మికజీవనంలో ఒక నవ్యశకాన్ని సృష్టించి 1886 ఆగస్టులో నిర్యాణమొందారు. అటువంటి రామకృష్ణుని అవతార తారకయొక్క అస్తమయారుణదీప్తుల్లోనే శివానంద స్వామి ఒక వేగుచుక్కగా 1887 సెప్టెంబరు లో 8 వ తేదీన జగద్వంద్యమయిన అప్పయ్య దీక్షితులవంశంలోజన్మించారు.గురుదేవుని పూర్వాశ్రమనామం కుప్పుస్వామి. జీవనోపాధికి వైద్యవృత్తిని చేపట్టి మలయాలో ఒక దశాబ్దంగా పీడితుల భౌతిక రుగ్మతలను తొలగించారు స్వామిజీ. తర్వాత సమస్త భవబాధలను ప్రక్షాళితంచేసే దివ్యజీవనమే చరమవృత్తిగా స్వామిజీ స్వీకరించారు. మలయానుంచి స్వదేశం వచ్చి, భారతపర్యటన చేసి, 1924 లో శృంగేరీ స్వాములయిన శ్రీ విశ్వనాథ పూజ్యపాదుల గురుత్వంలో ఆశీస్సులతో తురీయాశ్రమం స్వీకరించారు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రవృత్తుల్లో అసిధారావ్రతంగా ఆసాంతం కొనసాగిన మహాయజ్ఞం స్వామి జీవితం. తపో, ధ్యాన, అధ్యయన, నిరంతర రచనా, బోధనా, దీక్షలతో అభ్యుదయంపొందుతూ యావత్ప్రపంచానికీ ఆధ్యాత్మికజ్యోతిగా వెలిగింది స్వామి జీవితం. సన్న్యాసాశ్రమంలోని 40 సంవత్సరముల వ్యవధిలో కొన్ని వందల సంవత్సరముల మహత్కార్యములను అనుష్ఠించిన కర్మిష్ఠి ఆయన. అందుకు ప్రతిఫలంగా ఆశ్రమంలోని యోగ వేదాంత ఆరణ్యక విశ్వవిద్యాలయం,వైద్యవిభాగం, ధ్యాన, సంకీర్తన మందిరాలూ, గొప్ప ముద్రణాలయమూ, కార్యాలయమూ, వసతి గృహాలూ, ఒకటేమిటి ఒక కొత్త ప్రపంచమే అచట సృష్టింపబడ్డది. అదంతా అహర్నిశలూ ధారపోసిన ఆయనతపఃఫలం. అచటనే వేద వేదాంతాలకు విశిష్ట వ్యాఖ్యానాలు,జటిల తాత్త్వికసమస్యలకక, సవిస్తర విపులీకరణంవెలిశాయి. దాదాపు 300 ఉద్గ్రంథా లను స్వామిజీ విద్యుద్వేగంతో రచించారు.ఇవి కాక ముముక్షుప్రబోధనలు, స్తోత్ర, ప్రేమాస్పదంగా 'భగవ ద్దాస్సులో' ఆయన వ్రాసినలేఖలు పెద్ద పెద్ద సమస్యలనుమాత్రమేకాదు చిన్న,చిన్న విషయాలుకూడా బృహద్గ్రంథాలుగా, ఆయన చేతిలో తయారయినాయి.

''గంగాఘోష'', (Voice of Ganga) ''హిమాలయప్రతిధ్వనులు'' (Voice of Himalayas) మొదలగు గ్రంథాలు అన్నీ యోగాలనూ జీర్ణించుకున్న ఆయన ప్రవిమల సూక్తులు, సాధకుల సందేహాన్ని పటాపంచలు చేసే సందేశ మయూఖాలు.

స్వామిజీ ఆదేశంతో నడుస్తున్న దివ్యజీవన సమాజాలు, భారతదేశంలోనూ, ఇంకా, బ్రిటన్, అమెరికా, ఆఫ్రికా, జర్మనీ, ఆస్ట్రేలియా — అన్ని ఖండాల్లోనూ ఆధ్యాత్మిక బీజాలను వెదజల్లుతున్నాయి !

మత సామరస్యం : యతమత, తత పథ అనే చిన్నమాటలో శ్రీ రామకృష్ణ పరమహంస మత సామరస్యాన్ని విడనాడి బోధించారు. శివానంద స్వామి జీవితం మానవ మతా లన్నింటినీ ఆదరించి అనుష్ఠించిఒక సామరస్య సాధన. సత్యస్వం క్రీస్తుదేవునిలో స్ఫురించింది. ఉన్నత ప్రేమ, పవిత్రత, నిర్మలత, సత్త్వవర్తన, దయ, మన్నన, న్యాయ సంధత—ఇలాంటి దైవీ సంపత్తులన్నీ క్రీస్తుదేవునిలో గోచరిస్తాయి.

ఆయన ఆదర్శమూర్తి అన్నారు స్వామిజీ యేసుక్రీస్తును ఉద్దేశించి. అందుచేత క్రైస్తవులకు స్వామిజీలో క్రీస్తుప్రభు కన్పించాడు. శ్రీమతి హిల్డా—పెరీ—కీన్ (యింగ్లండు) వ్రాసిన రచనలు యిందుకు తార్కాణం.

ఇలాగే బౌద్ధమతంకూడా స్వామిజీకి సంస్తుతి పాత్ర మయింది. బౌద్ధుల 'ఆర్యసత్యాల్ని' ముంతో 'అష్టాంగమార్గాల్లో' 'మధ్యేమార్గం' లో మానవాళికి శాంతిపథమూ, నిర్వాణపథమూ, వున్నాయని స్వామిజీ నిరూపించారు. బుద్ధుని జీవనంపై స్వామిజీ వ్యాఖ్యానములు బౌద్ధులందరికీ శిరోధార్యము లయిన 'నిర్వాణ' సిద్ధాంతమునకు నిర్వచనములు.'నిర్వాణం'అంటే ప్రపంచనివృత్తి కాదనీ, మనలోని నికృష్టతను అల్పత్వాన్ని నిర్మూలించుట అనీ స్వామిజీ అంటారు. అందుచేత బుద్ధప్రోక్తమయిన సిద్ధాంతములు నిర్వాణ సౌందర్య సముపాసనా విధులనీ, అవి ఒక విశిష్టమైన మత సాంప్రదాయములు కావనీ స్వామి అభిమతం.

"The religion of Buddha is a path way to the Nirvanic Beautitude. It is a way and not a creed" —Divine Life. సంచిక, జూన్ 62) వివేకానందస్వామి ప్రవచించినట్లు బౌద్ధం హిందూమతపు విప్లవాత్మక రూపాంతరం. శివానంద స్వామి బోధలూ ఇందుకు అనుగుణంగానే ధ్వనిస్తున్నాయి. ప్రతి సంవత్సరం జరిగే బౌద్ధ జయంతికి స్వామిజీ సందేశం పంపుతూ, ''విజ్ఞానమూర్తి, నిర్వాణమంత్రోపదేశకుడూ, సిద్ధార్థుడూ, అయిన బుద్ధదేవుని శరణు వేడుదాం'' అంటారు.

అలాగే స్వామిజీ బోధంకూ,'టావోయిజానికీ' దగ్గర సంబంధంవుందని డా.చౌ—సియాంగ్—కువాంగ్, పి. హెచ్. డి. (అలహాబాదులో వీరు చైనాభాష పండితులుగా పనిచేశారు) అభివ్యక్తపరచారు. 'టావో' అంటే మార్గం అని అర్థం. నైతిక సంపదను 'టి' అంటారు. టావోయిజం ఒక మతాన్నీ ఒక తత్త్వశాస్త్రాన్నీ కూడా సూచిస్తుంది. ''సమస్త నైతిక సంపదలనూ పొందిన వ్యక్తి పసిపిల్లవానివలె వుంటాడు'' అన్నది 'టావోయిజం'లోని ఒక సూక్తి. ''పసిపిల్లవాని వంటి మెత్తనిస్వభావం నాది. అందుచేతనే అందరి తోనూకలిసిమెలసి వుంటాను. అందరిలోనూ ఒక డనైపోతాను. అందరినీ సంతోషపరుస్తాను'' అన్న స్వామిజీ మాటలు విని, పైన చెప్పిన చైనా భాషాధ్యాపకుడు 'టావోయిజా' నికీ స్వామిజీ బోధలకూ సాన్నిహిత్యం వుందన్నారు. "Be" absolutely guiltless, frank, and candid like a child" అంటాడు స్వామిజీ.

పాశ్చాత్య పండితులు సైతం స్వామిజీలో ఒక శాస్త్రవేత్తనూ, జగద్గురుని, ఒక సంయమిని సందర్శించారు. ఉపనిషదాత్మక గహన సిద్ధాంతములను పాశ్చాత్యులకు విపులంగా విశదీకరించిన ఖ్యాతి స్వామికి దక్కింది. ఒకనాడు వివేకానంద, రామతీర్థ, అరవింద, రవీంద్రులూ, ఈనాడు రాధాకృష్ణపండితుడు ఇదే రీతిగా ప్రాక్పశ్చిమాల తాత్త్వికసమన్వయానికి పూనుకున్నారు. ప్లేటో, సిడ్నిక్, కాంట్ వంటి పాశ్చాత్య తత్త్వవేత్తలతో స్వామిజీని పోల్చిచూపించారు,స్వామిశిష్యులు ఒకరానందులు. భౌతికవాదం, యాంత్రికవాదం, పరిణామవాదం...ఇలా ఎన్నో 'వాదాలు' వెర్రితలలు వేస్తున్న ఈ తరుణంలో స్వామి బోధలు తత్త్వాలు వీటికి ఎలాంటి సమాధానం చెబుతాయో పాశ్చాత్య పండితులు పరిశీలించారు. మానవుని మనుగడను భయపెట్టే మారణ యంత్రాల యుగంలో, మానవత్వపు ప్రాథమిక సత్యాలను బోధిస్తున్న స్వామిజీ కేంద్ర ఐరోపా, బ్రిటన్ లలో ఎలాటి ప్రభావం తెచ్చింది డా. ఆస్కార్ డా. మాన్ ఫ్రెడ్ మొదలుగు పాశ్చాత్య పండితుల రచనలు చూస్తే తెలుస్తుంది.

విశ్వశాంతి, మానవ సౌభ్రాతృత్వము

''మొదటగా మానవుని మనస్సులో మార్పు తీసుకువస్తేగాని, మనం చేస్తున్న విశ్వశాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వాల నినాదాల్లో విలువ ఉండదని స్వామిజీఅంటారు. ఈ మనఃపరివర్తనకొరకు భారతీయ ప్రాచీన తాత్త్వికుల సందేశాలు ఎంతో శక్తినిముపేతంగా వున్నాయనీ, అద్వైత సిద్ధాంతమే విశ్వమానవ సౌభ్రాతృత్వానికి మూలాధారమనీ స్వామిజీ నిర్దేశించారు. ఆధ్యాత్మికంగా, మానసికంగా స్థైర్యం అలవరచుకొనక ప్రపంచ శాంతి సమైక్యతలను, ప్రగతిని సాధించలేమని ఆయన ధ్వనిపరిచినారు. ''మానవ సౌభ్రాతృత్వం సమాజ శాంతి, మన మనస్సుల్లో మొదటగా కలగాలి. మన హృదయాల్లో పాదుకు పోవాలి మన జీవితాల్లో అల్లుకు పోవాలి'' అనేది స్వామి సంకల్పం (దివ్యజీవనం — సంచిక జనవరి 21) జాతీయ సమస్యలు : పరిష్కారమార్గం— రామాయణ,భారత భాగవతాది ఇతిహాసములు పురాణములు మనసంస్కృతికి పట్టుకొమ్మలుగా మన జాతిని తీర్చి దిద్దినవి.

''సరళం గాఉన్నా,సమున్నత భావగంభీరములు అయినవి, సాహసముగా కన్పించినాకష్టసాధ్యములూ, మానవతా నిబద్ధమైనవీ, తాత్త్విక నిగూఢమైనవీ, హైందవజీవనాన్ని అన్నిరీతులా ప్రభావితం చేసినవి, ఉత్తేజపరిచి, ఉద్దీప్తులను చేసే ఆదర్శములతోనిండినవీమన యితిహాసము'' అనిస్వామిజీవ్యాఖ్యానించారు.వీటినిగుర్తించినాడు ''సంపూర్ణ మానవుడు'' ''సమష్టిసృష్టి'' ''ధర్మసూత్రాలు'' ''ఆదర్శ ప్రభుత'' ఇత్యాదిగా ఎన్నో అంశములపై స్వామిజీ వెలుగులు వెదజిమ్మారు (దివ్య జీవనం సంచిక — ఏప్రిల్ 1959).

మన సాంస్కృతిక పునరుజ్జీవనంలో కవులూ, కళాకారులు, తత్త్వవేత్తలు ప్రముఖపాత్ర వీరు ఎంతో సంస్తుతించారు. ''భారతీయ తాత్త్విక దృక్పథం స్వాభావాత్మక వికాసాలలో అరవిందుని ధర్మశాస్త్ర నిర్వచన, ప్రవచనాలు, ఒక నూతన సామరస్యతత్వాన్ని వెలిగించాయి. రామకృష్ణునితోనే ఈ సామరస్యం మొలకలెత్తితే అర

(మిగతా 6 వ పేజీలో)

స్పెషల్
కేమెల్
ఇంక్

కేమెలిన్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి 16 : కలకత్తా 1

జలుబులు, నొప్పులు, బాధలకు
లిటిల్స్ ఓరియంటల్ బాం



నొప్పులు, బాధలకు లిటిల్స్ ఓరియంటల్ బాం తక్షణమే శమనం చేకూర్చి దీర్ఘకాలం గుణమిచ్చును. జలుబులు, నొప్పులు, బాధలు వగైరాలకు సర్వతోముఖంగా అది కల్పించే ప్రత్యేక శమనమువల్లనే, ప్రపంచఖ్యాతి గాంచినది. అందుచేతనే లిటిల్స్ ఓరియంటల్ బాం ప్రతి యింటిలో సిద్ధంగా వుంచబడుతుంది.

రూపవాణి

చిత్ర సమీక్ష :

మహావీర్ భీమసేన

ఇది డబ్బింగ్ చిత్రం. అయితేనేమి నిర్మాతలు ఎన్నుకొన్న కథావస్తువు మంచిది. ఎన్నిసార్లు చదివినా, చూసినా తనివితీరని మహాభారతగాథను 18 రీల్సులో ఇముడ్చడం కష్టమే. కాని నిర్మాతలు సంగ్రహంగా ప్రధాన దృశ్యాలను ప్రేక్షక మహాశయులకు విసుగులేకుండా రూపొందించడానికి ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో వారు చాలా వరకు కృతకృత్యులైనారనే చెప్పాలి.

పాండవులంటే కౌరవులకు బాల్యంనుంచీ అసూయేకదా. ఆ అసూయవల్లనే పెద్దవారైన

నిర్మాణం: జయకుమార్ పిక్చర్స్, దర్శకుడు: శ్రీ ఎస్. ఏ. సుబ్బరామన్, మాటలు,పాటలు: శ్రీఅనిసెట్టి,సంగీతం: శ్రీ ఘంటసాల, ఛాయాగ్రహణం: శ్రీ ఇ. ఎన్. బాలకృష్ణన్, శబ్దగ్రహణం: శ్రీ ఇ. బి. జీవా, కళ: ఇ. శ్రీనివాసన్, నటీనటులు: శ్రీ టి. కె. భగవతి, పాల్‌శర్మ, అశోకన్, నరసింహభారతి, శ్రీ వి. నాగయ్య, జయశ్రీ, ఎల్. విజయలక్ష్మి మున్నగువారు.

తరువాత కూడా కౌరవులు పాండవులను అష్టకష్టాలకు లోబరచారు. అయినా జయం ధర్మంపక్షానే వుంటుంది. కనుక చివరకు పాండవులే గెలిచారు. కౌరవులు నాశనమైనారు.

తండ్రికి నచ్చచెప్పి దుర్యోధనుడు పాండవులను లక్కయింటికి పంపి తగులబెట్టించాడు. కాని ఈ సంగతి ముందే తెలుసుకున్న భీముడు తల్లిని, సోదరులను రక్షిస్తాడు.

తరువాత హిడింబాసురుని సంహరిస్తాడు.

బందిపోటు చిత్రంలో ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి

అటుపైన మత్స్యయంత్రాని అర్జునుడు ఛేదించగా పాండవులు తల్లిఆనతిపై ద్రౌపదిని పెండ్లి చేసుకొన్నారు.

పాండవులు బ్రతికి వున్నారని తెలిసిన ధృతరాష్ట్రుడు వారిని పిలిపించి ఇంద్రప్రస్థపురాన్నిచ్చి ఏలుకొనమన్నాడు. పాండవుల కోసం మయుడు మయసభ నిర్మించాడు. అక్కడ దుర్యోధనుని పరాభవముచూసి ద్రౌపదినవ్వింది.

మాయాజూదంలో ధర్మరాజును వోడించి నిండుసభలో ద్రౌపదిని వివస్త్రను చెయ్యబోగా కృష్ణుని దయవల్ల ఆమె కాపాడబడింది.

ఉత్తర గోగ్రహణం, కీచకవధ, కృష్ణరాయబారం, కురుక్షేత్రంలో యుద్ధం—అర్జునునకు గీత నుపదేశించడం—వీటితో చిత్రం ముగుస్తుంది.

ఈ చిత్రంలో దుర్యోధనుడుగా శ్రీ టి. భగవతి, భీమసేనుడుగా శ్రీ పాల్‌శర్మ, కర్ణుడుగా శ్రీ అశోకన్, కృష్ణుడుగా శ్రీ నరసింహభారతి, ధృతరాష్ట్రుడుగా శ్రీ వి. నాగయ్య, ద్రౌపదిగా జయశ్రీ నటించారు.

శ్రీ టి. కె. భగవతి దుర్యోధనపాత్ర నిర్వహణ బాగుంది. ఉత్తరగా నటించిన శ్రీ ఎల్. విజయలక్ష్మి నృత్యాలు బాగున్నవి.

జరాసంధవధ, హనుమంతుని వాలాన్ని ఎత్తబోయి భీముడు వోటమిఅంగీకరించడం, శిశుపాల వధవంటి సన్నివేశాలు చిన్నపిల్లలకు బాగా నచ్చుతాయి.

డబ్బింగు చిత్రం అనే భావాన్ని మనస్సులో పెట్టుకోకుండా వుంటే, పౌరాణిక చిత్రాభిమానులకు కాలక్షేపం కలిగించేచిత్రం.

—ఎం. ఎస్. ఎం

అశోక్‌కుమార్, సునీల్‌దత్తు, నందా, తనూజ్ ఆఘా, ధుమర్ మున్నగువారు నటించిన వసంత్ జోగ్లేకర్ చిత్రం 'ఆజ్ ఔర్ కల్' విడుదల కాబోతున్నది. ఈ చిత్రానికి సహీర్ పాటలు, అక్తార్—ఉల్—ఇమాన్ మాటలు వ్రాసారు. రవి సంగీత దర్శకుడు.

బొంబాయిలో శ్రీ బి. ఎన్. రెడ్డికి సన్మానం

ప్రముఖ ఆంధ్ర చలనచిత్ర దర్శకుడు, నిర్మాత శ్రీ బి. ఎన్. రెడ్డికి బొంబాయి ఆంధ్ర మహాసభవారు క్రిందటి ఆదివారం సన్మానం చేశారు.

పై సందర్భంలోనే శ్రీ వి. శాంతారామ్‌కు, భారతప్రభుత్వ సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖా మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డికి కూడా సన్మానాలు జరిగాయి. ఈ సమావేశానికి శ్రీ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

కళాకారులు అతిస్వల్పమైన ప్రతిఫలానికే తమ వృత్తులను కొనసాగించే రోజులు చెల్లిపోయినవనీ, వారికి ప్రజలఅభిమానం హెచ్చుగా లభిస్తున్నందుకు సంఘంలో మర్యాదలు జరుగుతున్నందుకు తాను సంతోషిస్తున్నాననీ, కళాకారులను గౌరవించే సంఘమే సార్థక్యత చెందగలదనీ శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

శ్రీ బి. ఎన్. రెడ్డిని ప్రశంసిస్తూ ఆయన నిర్మించిన చిత్రాలు మన హృదయాలను కదిలించివేయగలవన్నారు. 30 సంవత్సరాలక్రితం శ్రీ రెడ్డి నిర్మించిన తొలిచిత్రం 'వందేమాతరం' తాను చూసినపుడు అందులోని తుదిఘట్టం తన మనస్సును ఎంతో కదలించివేసిందన్నారు.

శ్రీ రెడ్డి ఆ తర్వాతనిర్మించిన 'మల్లీశ్వరి' చిత్రం అత్యుత్తమ కళాఖండమని ప్రశంసించారు.

శ్రీ శాంతారాం ను ప్రశంసిస్తూ ఆయన అసాధారణప్రతిభావంతు డని తనకు ఆయన పట్ల అమితమైన గౌరవం కలదని అన్నారు.

పెక్కుసంవత్సరాలక్రితం ఆయనను గురించి పత్రికలలో చదివినపుడే తనకు ఒక అభిప్రాయం ఏర్పడిం దన్నారు.

దక్షిణాదిని ఆదిలో సబబూ సందర్భంలేని చిత్రాలు తయారౌతూవచ్చినవని తొలిరోజులలోనే శ్రీ బి. ఎన్. రెడ్డి ఉత్తమ కళాఖండాలను నిర్మిస్తూవచ్చారనీ, ఆయన నిర్మించిన 'సుమంగళి'చిత్రం తనకు బాగా నచ్చిందనీ అన్నారు.

ఆంధ్రప్రజలు కళాభిరుచి కలవారనీ, తన చిత్రాలను ఆంధ్రులు విశేషంగా ఆదరిస్తున్నారనీ ఆయన అన్నారు.

కేంద్ర రాష్ట్రప్రభుత్వం ఆర్థికశాఖలు చలనచిత్రాలను వాటి సాంస్కృతికవిలువలదృష్ట్యాగాక ఆర్థిక విలువల దృష్ట్యానే చూస్తున్నారు. అయితే సమాచార మంత్రిత్వశాఖకు శ్రీ గోపాలరెడ్డి మంత్రిగావుండడమే తమకు సమాశ్వాసం కలిగించే విషయమనీ కూడా శ్రీ శాంతారాం పేర్కొన్నారు.

శ్రీ బి. ఎన్. రెడ్డి శ్రీ శాంతారాం, శ్రీ గోపాలరెడ్డి తన యెడల వెలిబుచ్చిన సదభిప్రాయాలకు కృతజ్ఞు డనన్నారు. శ్రీ శాంతారాం తన 'గురు'వని ప్రస్తుతించారు. తనకు జరిగిన సన్మానం తనతోపాటు చలనచిత్ర నిర్మాణంలో పాల్గొంటున్నవారందరిదీనని, చిత్ర నిర్మాత విజయం ఆయనతో కూడా పని

(మిగతా 1 వ కాలంలో)

[2 వ కాలం తరువాయి]

చేసేవారి కృషిపైనే ఆధారపడి వుంటుందనీ శ్రీ రెడ్డి అన్నారు.

దీనికిముందు బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమీషనర్ శ్రీ ఎస్. ఎం. వై. శాస్త్రి తాను మద్రాసు లా కాలేజీలో విద్యార్థిగా వున్నప్పుడే తొలిసారిగా శ్రీ బి. ఎన్. రెడ్డిని కలుసుకొన్నానన్నారు.

కళాత్మకమైన చిత్రాలు ఎప్పుడు ఆర్థిక విజయం పొందలేవనేది రూఢి కాదు కనుక, కళాత్మక చిత్రాలను తయారు చేసే శ్రీ బి. ఎన్. రెడ్డివంటి వారికి ప్రభుత్వమూ, ఇతరసంస్థలూ ఉత్తమచిత్రాల నిర్మాణానికి తగు సహాయాలు చేస్తూ వుండాలని ఆయన సూచించారు.

గుమ్నామ్ చిత్రంలో సునీల్‌దత్, మాలాసిన్హా

చిత్రసమీక్ష :

గుమ్నామ్

వినోదాన్ని, ఉత్తేజనాన్ని కలిగించే ఉత్తమచిత్రం

వినోదంతోపాటు ఒక ప్రయోజనాన్నికూడా సాధించాలనే ఉద్దేశంతో చిత్రాలు నిర్మించే కొలదిమంది ప్రముఖ నిర్మాతలలోను శ్రీబి.ఆర్. చోప్రా ఒకరు. దర్శకుడు ప్రతిభావంతుడైతే చిత్రాన్ని వినోదాత్మకంగానేగాక ఉత్తేజన జనకంగా కూడా రూపొందించగలడని కూడా శ్రీ చోప్రా ఈచిత్రంతో నిరూపించుకొన్నారు.

నిర్మాణం: బి. ఆర్. ఫిలిమ్స్,దర్శక నిర్మాత: శ్రీ బి. ఆర్. చోప్రా, అసోసియేట్ డైరెక్టర్: యస్. చోప్రా, కథ, స్క్రీన్‌ప్లే: బి. ఆర్. ఫిలింస్ కథాశాఖ, మాటలు: అక్తార్—ఉల్—ఇమాన్, పాటలు: సహీద్, సంగీతం:రవి ఛాయాగ్రహణం: ఎం. ఎన్. మల్‌హోత్ర శబ్దగ్రహణం: యుష్వంత్ మిస్త్రీ, నటీ నటులు: అశోక్‌కుమార్ సునీల్‌దత్, మాలాసిన్హా, శశికళ, నానా పల్సీకర్, దేవేన్‌వర్మ, వందన, కరణ్ దివాన్, శ్యామ మున్నగువారు.

కథ సంగ్రహంగా యిది:

నైనిటాల్‌లో ఒక సంపన్నుని కుమార్తె మీనా. ఆమె తనసహాధ్యాయుడు, చిత్రకారుడు అయిన రాజేంద్రను ప్రేమిస్తుంది. రాజేంద్ర కూడా ఆమెను ప్రేమిస్తాడు. ఈ విధంగా ఉభయులూ పరస్పరానురాగబద్ధులై వుంటారు. అయితే చివరకు ఆమె మరణించిన తన సోదరి భర్తయైన అశోక్ అనే బారిస్టర్‌ను పెళ్లి చేసుకొంటుంది. దీనికికారణం సోదరికి ఇద్దరు పిల్లలువుంటారు. వారిని పెంచవలసిందని, ఆ పిల్లలకు తనంటే యిష్టంలేనందున వారిని వదిలివేయక మాతృదేవతస్థానం స్వీకరించవలసిందని తండ్రి చెబుతాడు.

ఆమె రాజేంద్రను మరచిపోవడానికే నిర్ణయించుకొంటుంది. అయితే రాజేంద్ర తిరిగి ఆమె జీవితంలో ప్రవేశిస్తాడు. అతనికి తనకు మధ్య అంతకుముందు సాగిన ప్రణయంబయటపడకుండా, భర్తపట్ల వినయవిధేయతలను విశ్వాసాన్ని ప్రకటించడానికి మీనాతాపత్రయపడడం, విచిత్రమైన భార్య ప్రవర్తన విషయం లో తన అభిప్రాయమేమిటో ఆమె ఊహాకందకుండా నటిస్తూ చివరకు గందరగోళంగావున్న ఈ సమస్యను పరిష్కరించడం—ప్రేక్షకులకు విస్మయం కలిగిస్తుంది.

రామాయణకథలో బంగారులేడిని కోరిన సీత మాట కాదనలేక రాముడు వెళ్లినప్పుడు "హా లక్ష్మణా" అన్నకేక విని సీత లక్ష్మణుని అన్నగారికి సహాయంగా వెళ్లవలసిందని అర్థించగా లక్ష్మణుడు గీతగీసి దానిని దాటి రావలదని చెప్పిన ఘట్టాన్ని ఉదాహరణగా పేర్కొని భారతీయ మహిళా నైతిక, సాంఘిక ధర్మాలను కట్టుబాట్లను హద్దులనుదాటి ప్రవర్తిస్తే ప్రమాదంలోపడగలదని హెచ్చరించడంలో దర్శకుడు చూపిన ప్రతిభ గణనీయమైనది.

బాక్సాఫీసు సూత్రాలదృష్ట్యా చిత్రం ప్రథమార్థ భాగంలోని కొన్ని సన్నివేశాలలో రసస్ఫూర్తి స్వల్పంగా లోపించినప్పటికీ ద్వితీయార్థభాగంలో డిటెక్టివ్‌కథనలె మంచిసస్పెన్సుతో కథ నడచినతీరు ప్రేక్షకులకు తృప్తినిస్తుంది.

సహీద్ పాటలు, అక్తార్—ఉల్—ఇమాన్ మాటలు చిత్రం రక్తి కట్టడానికి విశేషంగా తోడ్పడ్డాయి. రవి సంగీతం చిత్రానికి నిండుదనాన్నిచ్చింది.

బారిష్టర్‌గా అశోక్‌కుమార్, మీనాగా మాలాసిన్హా, ప్రేమికుడుగా రాజేంద్రగా సునీల్‌దత్తు అమోఘంగాఅద్భుతంగాఅభినయించారు.

కథానాయిక తండ్రిగా నానాపల్సీకర్, నవదంపతులుగా శ్యామ, కరన్‌దివాన్, శశికళ,దేవేన్‌వర్మ, వందన తమ పాత్రలకు న్యాయంచేశారు. "చలో ఏక్ బార్ ఫిర్‌సే", 'యుహుమత్‌సేదో వ్యా వ్యాహిహాగా' అన్న పాటలు హిట్సుకాగలవు.

సాంకేతిక విలువలు శ్రీ చోప్రా చిత్రాలన్నిటివలెనే ఉన్నత స్థాయిలోవున్నవి.

ముందు ఏమిజరుగుతుందో అన్న ఉత్కంఠను పోషిస్తూ వినోదాన్ని కూడా కలిగించే చిత్రాన్ని నిర్మించిన శ్రీ బి. ఆర్. చోప్రా అభినందనీయుడు.

హిచ్‌కాక్‌చిత్రంవలె ఎంతో బాగున్నది. తప్పక చూడవలసిన చిత్రం.

శ్రీ దుర్గా పిలింస్‌డిస్ట్రిబ్యూటర్స్ వారి ద్వారా విడుదలైన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలోని శేష్‌మహల్‌లో ప్రదర్శింపబడుతూవుంది.

—రాధాకృష్ణ.



పునర్జన్మ చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి

తెలుగు చిత్రాలు

శ్రీఏ.నాగేశ్వరరావు, బి. సరోజాదేవి,రేలంగి, నాగయ్య, హరనాథ్, ఉదయకుమార్, సూర్యకాంతం మున్నగువారు నటిస్తున్న విక్రమ్ ప్రొడక్షన్సువారి 'అమరశిల్పి జక్కన' చిత్రం నిర్మాణం పూర్తికావస్తున్నది. శ్రీ సముద్రాల రాఘవాచార్య మాటలు, శ్రీ కసముద్రాల (జూనియర్), దాశరథి, సి. నారాయణరెడ్డి, కొసరాజులు పాటలు వ్రాశారు. శ్రీ సాలూరి రాజేశ్వరరావు సంగీతం సమకూర్చారు. నిర్మాత, దర్శకుడు శ్రీ బి. ఎస్. రంగా.

• • •

శ్రీ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రమణారెడ్డి, పద్మనాభం, చలం, ప్రభాకరరెడ్డి, గీతాంజలి (ఆంధ్ర సిస్టర్స్‌లోని ఒక సిస్టర్) సూర్యకాంతం, హేమలత మున్నగువారు నటిస్తున్న రఘురాంపిక్చర్స్‌వారి 'కలవారి కోడలు' చిత్రం సెప్టెంబర్‌లో విడుదల కాగలదని తెలుస్తున్నది. శ్రీ కె. హేమాంబరధరరావు ఈ చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు.

• • •

శ్రీ బి. ఎన్. రెడ్డి దర్శకత్వంలో శంభూ ఫిలింస్‌వారి 'పూజాఫలం' చిత్రంనిర్మాణం చాలమట్టుకు పూర్తిఅయింది. శ్రీ కృష్ణశాస్త్రి, కొసరాజు పాటలు, శ్రీడి.వి.నరసరాజు మాటలు వ్రాస్తున్నారు. శ్రీ ఏ. నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, మిక్కిలినేని లంకసత్యం మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రం అక్టోబరునాటికి పూర్తికావచ్చు నను కొంటున్నారు.

• • •

రవీంద్ర ఆర్ట్సువారు తొలిచిత్రం 'అధ్యాధికారి' షూటింగ్ ఆగస్టు 15కుపూర్తి అయి సెప్టెంబరు మొదటివారంలో వాణిఫిలింస్ వారి ద్వారా విడుదల కావచ్చుననుకొంటున్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రేలంగి, మిక్కిలినేని మున్నగువారు ప్రముఖ పాత్రలను నిర్వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వి. మధుసూదనరావు డైరెక్టు చేస్తున్నారు. శ్రీ తాతినేని చలపతిరావు గారు సంగీతదర్శకుడు. శ్రీ పి. నాగేశ్వరరావు సంగీత దర్శకుడు.

• • •

శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో బాబు మూవీస్‌వారు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి వమున్నగువారితో నిర్మిస్తున్న "మూగ మనసులు" చిత్రంకూడా చాలామట్టుకు పూర్తి అయింది.

• • •

'తోడన్' అనే తమిళ చిత్రం—అంజలీదేవి, మాధురీదేవి, మనోహర్, రావ్‌సింగ్‌మున్నగువారు నటించినది — పురుషోత్తంపిక్చర్సువారిచే 'స్త్రీ సామ్రాజ్యం'అనే పేరుతో తెలుగులో డబ్బింగు చెయ్యబడుతుంది శ్రీ సి. వి. ఆర్. ఆచార్య, శ్రీ ప్రసాద్ మాటలు, శ్రీ బి. ఎన్. చారి, కె. వసంతరావు, కె. రంగయ్యశాస్త్రి పాటలు సుకూర్చారు. దర్శకుడు శ్రీ కె. హెంబు.

విద్యా - పట్టుదల

చక్కగా ఆలోచించి ఏమ్మనంతో చేసిన పనులకు ఆటంకాలెప్పుడు వుంటవు. ప్రారంభించినప్పుడు ఆ ప్రారంభకుని పరీక్షించడానికేమో అన్నట్టు మొదట అనేక ఆటంకాలు వస్తుంటయ్. కాని వాటిని లక్ష్యపెట్టకుండ దీక్షతో ప్రవర్తించినప్పుడు తలపెట్టిన కార్యాలు చాల వరకు విజయసంతములవుతుంటయ్.

ముఖ్యంగా విద్యార్థులకు చదువుకొనేటప్పుడు పట్టుదల చాల అవసరం. విద్యా విధానంలో పూర్వానికి, ఇప్పటికి ఎంతో తేడావుంది. పూర్వం గురువులకు చదువు చెప్పాలని వుత్సాహం వుండేది. శిష్యులకు గూడ నేర్చుకోవాలనే అనక్తి వుండేది. గురుశిష్యులలో ఆ రెండుగుణములు వున్నప్పుడే ఇరువురి అభీష్టాలు నెరవేరటానికి అవకాశం లున్నయ్. ఇక ఈనాటి పరిస్థితి గురువులకు చదువుచెప్పాలనే వున్నప్పటికీ పరి విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం వల్ల వారికి వినుగుడం జనించి చెప్పే వుత్సాహవస్సు గూడా కోల్పోతున్నారు.విద్యార్థులలో 'చదువురావాలి' అనేదానికంటే 'ప్యాసవుతేచాలు' అనే ఆకాంక్ష జాస్తిఅవుతుంది. అటువంటప్పుడు విద్య అబ్బాలంటే ఎలా అబ్బుతుంది? పట్టుదలతో చదువుకోవాలని, నాలుగు ముక్కలు రావాలంటే బుద్ధితో శ్రమపడి చదువుతే విద్య తప్పకుండావచ్చితీరుతుంది. పట్టుదలతో చదివితే చదువు వచ్చి తీరుతుంది అనేదానికి ఒక నిదర్శనమిలా వుంది.

పూర్వం శాలివాహనుడనే రాజు మనదేశాన్ని పాలిస్తుండేవాడు. ఆయన ఒకసారి తన రాణులతో కలసి జలక్రీడార్థం సరోవరానికి వెళ్ళాడు. పరస్పరం జలక్రీడలాడేసమయాన రాజు, ఒకరాణి ముఖాన విరామంలేకుండా నీళ్ళు చల్లుతున్నాడు. ఆట్లాచల్లటం జలక్రీడలో ఒకరకం. అప్పు దారాణి వుండలేక "రాజన్! మా మోదకైః సించ" అని గీర్వాణభాషలో పల్కింది. "రాజా! నన్ను నీళ్ళతో కొట్టవద్దు" అని ఆమాట అర్థం. కాని సంస్కృత పాండిత్యం లేనిరాజు, మోదకములు—తినుబండారాలనే అభిప్రాయంతో ఒక దాసీనిపంపి అనేకరకాలైన తినుబండారాలను తెప్పించాడు. అప్పుడు రాణికి రాజుగారి పాండిత్యం ఎటువంటిదో అర్థమైంది. మహారాజా! స్నానం చేసేటప్పుడు నీళ్ళు కొట్టవద్దని చెప్పానుగాని తినుబండారాలతో పనేమిటి? అని రాజుగారిని పరిహసించింది. రాణి తక్కినరాణులలో తనను ఆ విధంగా పరిహసించడం రాజుగారికి తలకొట్టేసినట్లయింది. తక్షణమే అయనకు ఎలాగైనా సంస్కృత భాషలో పాండిత్యాన్ని సంపాదించాలనే పట్టుదల కలిగింది. సంస్కృత భాషరాని తన జన్మే వృథా అని అనుకున్నాడు.

మర్నాడు సభాభవనంలో ఉన్నప్పుడు రాజు ఈ విషయాన్ని తన ఆస్థాన పండితులకు వినిపించాడు. ఎలాగైనా నన్ను సంస్కృతభాషలో పండితుణ్ణి చేయండని ఆయన అనేక విధాల కోరాడు. చివరకు గుణాఢ్యుడనే పండితుడు రాజుతో 'ప్రభూ! సంస్కృతములో పాండిత్యముసంపాదించడానికి పన్నెండేండ్లుపడుతుంది. కాని నా బుద్ధి చాకచక్యముతో నేను ఆరేండ్లలో తమకు సంస్కృత పాండిత్యాన్ని కలుగజేస్తాను" అని చెప్పాడు. అబ్బో అంతకాలమే. అని రాజు నిరాశచెందాడు. అంతలోనే శర్వవర్మ అనేపేరుగల మరో పండితుడులేచి'రాజా'.చింతింపకండి. నేను ఆరుమాసాల్లోనే మిమ్ములను ససంస్కృతభాషలో పండితుణ్ణిగా చేస్తాను' అని చెప్పాడు. ఈమాటలు వినేసరికి రాజుగారికి సంతోషము, గుణాఢ్యునకు రోషము కల్గినై. వెంటనే గుణాఢ్యుడు లేచాడు. శర్వవర్మ అన్నమాట ప్రకారం ఆరు నెలల్లో రాజుగారిని పండితుణ్ణి చేసినట్లయితే నేను సర్వభాషలను విడిచిపెడతానన్నాడు. చేయకపోతే వన్నెండేండ్లు గుణాఢ్యుని పాదరక్షలు మోసెదనని శర్వవర్మ ప్రతిజ్ఞ చేశాడు. మహాపండితులు చేసిన ప్రతిజ్ఞలకు రాజుగారికి ఒకవేపు బాధ కల్గినప్పటికీ, మరొకవిధంగా తాను పండితుణ్ణే కాగలనని సంతోషంగూడా గలిగింది. చివరికి కుమారస్వామి అనుగ్రహాన్ని సంపాదించి శర్వవర్మ తాను అన్న ప్రకారం రాజుగారిని ఆరుమాసాల్లోనే సంస్కృత భాషలో మహా పండితుణ్ణిచేసి అనేక సన్మానాలను పొందాడు.

కాబట్టి, శిష్యునికి చదువు చెప్పాలనే ఉత్సాహము గురువునందు, గురుశుశ్రూషచేసి పట్టుదలతో చదువు నేర్చుకోవాలి అనే ఆసక్తి విద్యార్థియందును ఉన్నప్పుడే ఆ ఇద్దరి అభీష్టాలు నెరవేరుతై. పట్టుదల లేంది ఒక విద్యేకాదు, ఏపని నెరవేరదు. కాబట్టి పట్టుదలతో శ్రమపడి విద్యాభ్యాసంచేయుడం విద్యార్థులకు ఎంతో అవసరం.

—గుంటూరి గౌరీనాథ శాస్త్రి
ఆంధ్రోపాధ్యాయుడు, విజయవాడ—3

చిన్నకథ :

కొంపతీసిన ఉత్తరం

రామయ్య రంగయ్య బావమరదులు. రామయ్య జయపురంలోనూ రంగయ్య లచ్చిపాలెంలోను నివసిస్తుండేవారు. ఆ రెండు గ్రామాలకు పదిమైళ్ళ దూరముంది. రామయ్యకు మామిడితోట కలదు. ఒక రోజున రామయ్య తన తోటలో పండిన మామిడి పండ్లను తన బావమరిది రంగయ్యగారికి పంపదలచి తన పాలేరు (నౌకరు) ను పిలిచి "వెంకన్నా! నీవు యీ మామిడిపండ్ల మూటను యీ ఉత్తరమును తీసికొనివెళ్ళి, లచ్చిపాలెంలో మారంగయ్య బావగారికిచ్చిరావాలి" అని చెప్పి పంపాడు. ఆ మూటలో ఏభది పండ్లు కట్టి, ఉత్తరంలో ఏభది పండ్లు పంపుతున్నానని వ్రాశాడు. పాలేరు వెంకన్న చదువుకొన్నవాడుకాదు. ఆమూట నెత్తికొని పోవుచు దారిలో అందులోని కొన్నిపండ్లు తినబుద్ధిపుట్టి మూటను దింపి, దారికి చుట్టు ప్రక్కల ఎవరు లేకుండా చూచి తినబోయేముందు "నేను పండ్లు తిన్నసంగతి యీ ఉత్తరం చెప్పునేమో కనుక నేను తినుట చూడకుండా ఈ ఉత్తరమును అంతసేపు పూడ్చి పెడతాను" అని ఆలోచించి, చిన్నగొయ్యితీసి, అందులో ఉత్తరమును పాతిపెట్టి, పదిపండ్లుతిని మూటను బిగించికట్టి ఉత్తరమును వెలికితీసి, జేబులోపెట్టుకొని లచ్చిపాలెం చేరుకున్నాడు.

అపుడు రంగయ్యగారు ఉత్తరం చదువుకొని మూటలో పండ్లు లెక్కపెట్టుకొని పది తక్కువైనవేమని వెంకన్నను గద్దించిరి. అంతట వెంకన్న కంగారుపడి "బాబూ ఉత్తరం మీతో చెప్పుతుందేమో అని పాతిపెట్టినాను. అయినా నిజం చెప్పేసి నా కొంపతీసింది. నే తిన్నమాట నిజం.

బాలవిహారం

చిదంబరం నటరాజు

నటరాజు అనగానే మనకు నాట్యం చేస్తున్న శివుడు గుర్తుకొస్తాడు. శివుడు ఎందుకు నాట్యం చేశాడన్న ప్రశ్న వేసుకుంటే స్కంధపురాణములోని దక్షకాండ దీని కొకకథను ఉదహరిస్తుంది. శివుడు జ్ఞానమయుడే అయినను మునీశ్వరులకు నీతిగరుపటకై దారుకావనములో ఉపన్యాసమును సాగించాడు. లోగడ ప్రాసిన వ్యాసంలో వివరించినట్లు, శివుడు భిక్షాటన మూర్తియై (ప్రత్యేకమూర్తులు), విష్ణువు మోహిని రూపములో వెంటరాగా బయలుదేరినాడు. మునిపత్నులు మొదట ఈ దంపతులను చూచి సమ్మోహితులైనారు. కాని తరువాత వారి నిజరూపాలను పసిగట్టారు. అంతట మునీశ్వరు లుగ్రులై, హోమగుండంనుండి ఒక పులిని రప్పించి పంపించారు. శివుడు దని తోలువొలిచి నడుముకు చుట్టుకొన్నాడు. తరువాత వారొక విషసర్పమును పంపారు. దానిని మహేశ్వరుడు కంఠమున ధరించాడు. కట్టకడపట వారు అపస్మార పురుషుని పంపించారట. శివుడు పరమానందముతో అతని వీపుమీద కాలుంచి నాట్యము చేయనారంభించినాడు. మునులు శివుని మన్నింప వేడుకొన్నారు. ఇట్లు శివుడు నాట్యముచేయుట సంభవించింది.

విష్ణువు ఆ లోకమునకు వెళ్ళి శివుని నాట్యము నభినందించెనట. అంతట ఆదిశేషుడు, తాను నృత్యము చూచుటకు అనుమతిని గోరి విష్ణువద్దకు వెళ్ళి తనకోరికను వెల్లడించినాడు. ఈశ్వరానుగ్రహాన్నైన ఆదిశేషుడు పతంజలిగా జన్మించాడు. వ్యాఘ్రపాదుడుకూడా ఈ దృశ్యము చూడగోరి చిదంబరములో తిరుప్పులీశ్వరంవద్ద వేచిశాడు. పతంజలికూడా చిదంబరమునకు సమీపమునులో అనంతేశ్వరమువద్ద వేచిచాడు. నేటికి చిదంబరంలోని నటరాజ దేవాలయమునకు సమీపములో ఈ ఆశ్రమములు కలవు.

చిదంబరం మద్రాసుకు సమీపములో ఉన్నది. దీనినే అన్నామలై నగర్ అని కూడ పేరు. ఇచ్చటనే అన్నామలై యూనివర్శిటీ కలదు.

చిదంబరంలోని నటరాజ ఆలయం 40 ఎకరాల స్థలమునాక్రమించి ఇంపైన నాలుగు గోపురములతో విలసిల్లుచున్నది. అత్యంత మదనలో మన్న ఈ ఆలయానికి చెట్టినాడ్ చెట్టియార్లు ఎంతో కృషిచేసినారు.

నేను 'మనదేముళ్ళు, దేవతలు' వ్యాసంలో వివరించినట్లు నటరాజు శివుని ప్రత్యేకమూర్తి. నటరాజు నృత్తభంగిమలో వుంటాడు. నాలుగు చేతులు, రెండుకాళ్ళు నాట్యభంగిమలో అలంకరింపబడివుంటాయి. ఈ భంగిమలో శివుని జటాజూటము చెల్లాచెదరై వుంటుంది. వివిధ ఆభరణములతో విశేషముగా అలంకరింపబడి వుంటాడు. పులిచర్మాన్ని నడుముకు, యజ్ఞోపవీతము, ఉదరబంధము కలిగివుంటాడు. ఒక చేతిలో ఢమరుము, ఒకచేయి అభయముద్రలోను, ఒకచేయి భూమిని చూపుచు, మరొకచేతిలో వహ్నిము ధరించివుంటాడు. కుడిపాదము అపస్మారపురుషునిపై వుంచబడి, ఎడమకాలు భుజంగత్రాసపద్ధతిలో ముండును. డాక్టర్ ఏ. కె. కుమారస్వామిగారు వ్రాసిన ప్రకారము శివుని నాట్యములో మూడు విశిష్టగుణము లున్నవి. (1) నాట్యబద్ధమైన వృత్యము, (2) నృత్యము యొక్క ఉద్దేశ్యము సమస్తజనులఆత్మకు శాంతిచేకూరుట, (3) తన ఆత్మలోనే నాట్యము చేయుట. వేదాంతశాస్త్రప్రకారము ఈ నాట్యము పరమాత్ముని పంచకృత్యములను తెలుపుచున్నది. సృష్టి, స్థితి, సంహార, తిరోభవ, అనుగ్రహ-ఈ ఐదు కార్యములు వరుసగా బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వర, సదాశివు లని. ఈ ఐదుకృత్యములు సమ్మేళనమే శివుని ఆనంద తాండవము. నటరాజవిగ్రహము శైవుల పవిత్ర ప్రణవ పంచాక్షరములు నమశ్శివాయ అని తెలుపునంటారు.

శైవ ఆగమ శాస్త్రములు ఏడురకములైన తాండవములను గూర్చి తెలుపును.

1. కాళికా తాండవము (సృష్టికొరకు): ఈ నృత్యములో శివుడు రెండుకళ్ళు, ఎనిమిది చేతులు కలిగివుంటాడు.
2. గౌరితాండవము.
3. సంహార తాండవము (స్థితియొక్క రెండు గుణులకు).
4. సంహార తాండవము: (ధ్వంసము కొరకు).
5. త్రిపుర తాండవము: (జ్ఞానముకొరకు).
6. ఊర్ధ్వతాండవము: (అనుగ్రహము కొరకు).
7. ఆనంద తాండవము: పై ఐదుస్థితులను కలుపుతూ ఆనందముతో చేయు నృత్యము.

జనసామాన్యమునకు పరిచయమైన నృత్యము సంధ్య లేదా ప్రదోషనృత్యము. హిమాలయ పర్వతములో పార్వతితో సహా శివుడు నృత్యము చేయుచున్న దృశ్యము. ఈ నృత్యము అచట మునీశ్వరులను. రక్కసులబారినుండి తప్పించుటకు చేయుచున్నట్లు చెప్పబడుచున్నది. ఈ సంధ్యా నృత్యములో శివుడు రెండుచేతులు కల్గి ఇష్ట జన పరివేష్ఠితుడై, అసురుడు చెంతనుండగా చిత్రీకరింపబడి వుంటుంది.

"శివుడు ఈ నాట్యము చేయునది, మన పాపములు పోగొట్టుటకే.దీనివల్ల మనదేవుడు (శివుడు) మాయను పోగొట్టి, కర్మను కాల్చి, పాపమును హరించును. 'హెచ్. కృష్ణశాస్త్రి' వ్రాసిన "దక్షిణభారత దేముళ్ళు, దేవతల ప్రతిమలు" నుండి 'నేటికి నాట్యము చేయువారు నటరాజును ఆరాధింతురు.' నటరాజు నాట్యభంగిమలన్నియు నాట్యశాస్త్రమునను సరించి వ్రాయబడియున్నవి.

యస్. శ్రీపతి నాయుడు. ఎమ్.ఏ,
అనంతపురం—2.

చిట్టి కథ :

పుట్టుగ్రుడ్డి - పాలు

ఒక వూరిలో ఒక పుట్టుగ్రుడ్డివాడు ఉండేవాడు.

అతడు పాలు ఏ రంగుగా ఉండునని ఒకరిని ప్రశ్నించాడు.దానికిఎదుటివాడు పాలుతెల్లగా వుంటాయని సమాధానము చెప్పాడు. తెలుపు ఎ వుంటుంది అని మళ్ళీ అడిగాడు. తెలుపు కొంగవలె ఉండునని సమాధానము చెప్పాడు. కొంగ ఎట్లు ఉండును అని తిరిగి ప్రశ్నించినాడు.

పుట్టుగ్రుడ్డివానికి కొంగను చూపుట ఎటుల అని తలచి ఎదుటివాడు ఒక ఉపాయము పన్నినాడు. అదిఏమనగా తన మోచేయి దగ్గరనుంచి చేతిని నిలువుగా వంచిపెట్టి అరచేయి కొడవలివలె వంచి కొంగమెడ యిటులుండును తాకి చూడుమని ఆ పుట్టుగ్రుడ్డివాని చెయ్యి తీసుకుని తన చేతికి తాకి చూపించాడు. గ్రుడ్డివాడు చేతిని తాకి తన పుర్వజ్ఞానము వల్ల తెలిసికొని అయితే, పాలు యింత వంకరగా వుండునా యని అడిగాడు. దీనికి ఎదుటివాడు నిర్విణ్ణుడై యిక సమాధానం చెప్పలేక ఇంటికి చక్కా పోయాడు.

నళిలా నాగమల్లేశ్వరి, గుంటూరు

సుభాషితాలు

ప్రపంచంలో ప్రతిదినం ఎలాగో నేర్పుక, డబ్బు సంపాదించటమనే నేర్పువిద్యావిధానం ఏమంత గొప్పది కాదు. — జార్జి

ఒక నెల వివాహించేకన్నా ఒక గంట కష్టపడి పనిచేస్తే నీకు ఆనందం కల్గిస్తుంది. మనస్సు చికాకు తగ్గించి నీ పరిస్థితి బాగుచేస్తుంది.
—షోపెన్‌హార్.

—కుమారిఏ. పద్మావతి, కాజ.

బాలవిహారం సభ్యుల సమావేశం

విజయవాడ బాలవిహారం — కలంస్నేహితుల క్లబ్ సమావేశం ఆగస్టు 15 గురువారం మధ్యాహ్నం 2 మంది 6 వరకు జరుగుతుంది. పరిమితంగానే సభ్యుల ప్రవేశానికి అవకాశం వున్నందున సమావేశంలో పాల్గొనగోరేవారు కార్యదర్శి నల్లూరి రామారావు (శ్రీ విష్ణు అండు కో వారు గాని, వారుగాని 14-13-9(కుటుంబరావు వీధి)12వ తేదీలోగా తెలియ జేయగోర్తాను. "స్వాతంత్ర్యం—మన సమిష్టిగా రక్షణ"పై సభ్యులు ప్రసంగిస్తారు. స్వాతంత్ర్యోద్యమానికి సంబంధించిన నాటికలు, పాటలు,గేయాలు మున్నగు కార్యక్రమాలలో పాల్గొనదలచినవారు ముందుగా తెలియజేయాలి. సమావేశస్థలం సదస్సులో ప్రకటిస్తాను.

—అన్నయ్య

ఇక ఎప్పుడూ జన్మలో ఉత్తరాలను నమ్మను బాబూ క్షమించండి" అని వేడుకొన్నాడు. వారి అవివేకానికి అంతా కడుపుబ్బగా నవ్వారు.

—కొమ్మరాజు కృష్ణకిశోర్,
పెదగొన్నూరు.

చిన్నకథ :

ప్రతిఫలం

చాలా కాలంక్రిందట గ్రీసుదేశాన్ని జాన్ అనే చక్రవర్తి పరిపాలించాడు. అతని పరిపాలనలో దేశంచాలా సుఖపడ్డది. గ్రీకు ఖజానా పొర్లిపోయింది.

సర్వసంపదలతో తులతూగిపోతున్న చక్రవర్తికి తానునివసిస్తున్న పాత భవనం ఏ మాత్రం బాగుండలేదని తోచింది. తనదర్జాకు తగిన సుందర భవనంవేరే కట్టించాలని అనుకున్నాడు. ఎంతధనమయినా సరే ఖర్చుచేయటానికి సిద్ధపడ్డాడు. భవనం నిర్మించటానికి అనువైన స్థలంకోసం జాన్ రాజ్యమంతా వినుగూ, విరామం లేకుండా అన్వేషించాడు.

చివరికి ఒక చక్కని ప్రదేశం కనిపించింది. విశాలమైన స్థలం. ముందు వెనుక కంటికి ఇంపయిన సుందర దృశ్యాలు. చక్కని పరిసరాలలో ఇమిడి ఉన్నది. కాని దాని ప్రక్కనే బీద వృద్ధురాలి కుటీరం ఒకటి ఉన్నది.

తనప్రక్కన ఉన్న ఉద్యోగులతో "ఈస్థలం నాకు నచ్చింది. ఆకుటీరం తీసేస్తే చాలా బాగుంటుంది" అనిచెప్పాడు జాన్.

ఉద్యోగులు వృద్ధురాలి దగ్గరకుపోయి ఆవిషయం తెలియజేశారు. ఆవిడ ఏడుస్తూ రాజుగారి కాళ్ళమీదపడి"మహారాజా! ఈ కుటీరం ఎప్పుడో మా తాతముత్తాతలు కట్టించారు. కళ్ళారా ఈ ఇల్లుమాయంకావటం నేనుచూడలేను. నా ప్రాణంతో సమానమయినది ఈ గుడిసె. దయతో మన్నించండి. మీరు మహారాజులు! మీచిత్తం, మా భాగ్యం" అని మొర పెట్టుకుంది.

చక్రవర్తి ప్రక్కన ఉన్న ఉద్యోగులందరూ ఆమసలిదాన్ని చూచి గేలిచేశారు. నోటికి వచ్చినట్లల్లా మాట్లాడారు. చక్రవర్తి ఆపాకను తప్పక పీకి పారేసి స్థలాన్ని ఆక్రమించుకొంటారని అనుకున్నారు. చక్రవర్తి కొంతసేపు మౌనంగా ఉన్నాడు. తరువాత వారందరికీ ఎంతో ఆశ్చర్యం కలిగేటట్లు ఆయన ముసలావిడతో "అవ్వా! నీ కుటీరంలో నీవు నివసించ వచ్చును. అందుకునీకు హక్కుఉన్నది. నీకుటీరంప్రక్కనే నా భవనం నిర్మించుకుంటాను. నా రాజభవనం ప్రక్కనే నీపూరిగుడిసె ఉన్నంత మాత్రాన నాభవనానికి లోటు కలుగదు. కలిగినా ఫరవా లేదు. అందువల్ల నా భవనం ఆకర్షణ సన్నగిల్లినా అంతమాత్రాన నామీద ఉన్నగౌరవానికి లోటు రాదు కదా!" అన్నాడు.

చక్రవర్తి తన మాట నిలుపుకున్నాడు. ఆపూరిగుడిసె ప్రక్కనే రాజభవనం వెలిసింది. పేరుప్రఖ్యాతులతో జాన్ ఎంతో కాలం రాజ్యాన్ని పరిపాలించాడు.

కిరీటంగల తల చుట్టూ ఎప్పుడూ ఆపదలు గుమిగూడి ఉంటాయి. చక్రవర్తి ఎం త్రిలిద్దరూ ప్రభువుపై కుట్రపన్నారు. అప్పుడు ఆ రాణి పూరిగుడిసెప్రక్కన కూర్చొని, వారు జాన్ రాజును హత్యచేసి, అతడి రాజ్యాన్ని ఏవిధంగా అపహరించాలో పథకం తయారుచేశారు. ఇంట్లోనుంచి కాలుబైటపెట్టలేని ఆ ముసలికళ్ళు ముసలమ్మ వారి మాటలు విన్నంటివి విని, రాజుగారికి తెలియజేసింది. రాజుగారిని హత్యచేయదలచిన ఆ మంత్రులిద్దరికీ కాలం తీరింది.

ఈవిధంగా జాన్ చూపిన ఔదార్యానికి తగు 'ప్రతిఫలం' లభించింది.

"ఇతరుల న్యాయమయిన హక్కులను భంగం కలిగించకుండా ఉండేవారే నిజముయిన తెలివిగలవారు. ఒకనాడు ఆ వృద్ధురాలికి తన కుటీరంమీద గలహక్కును కాపాడాను. ఈనాడు అవృద్ధురాలు నాకు నా సింహాసనంమీద గల హక్కును కాపాడింది!" అని కృతజ్ఞతతో జాన్ ఆమెను ప్రశంసించెను.

—బి. వి. ఆర్. రెడ్డి

> ప్రభూ!
>
> మందిరో మెదిలే
> మధుర భావములన్నీ
> రూపాన్ని కని వాయిచుకు
> నిలుచున్న వరుణమ్మున—
> సిగ్గుయితో నన్ను
> రాగి సెరస్థైరవా ప్రభూ!
> కాంచిన కలలన్నీ
> నిజముగు నమయుమ్మున—
> దేవ నీవియుం నను
> దూరము చేతువుస్వామీ!
> తారస్థాయి పంచమము
> నందుకొన్నది నా జీవన
> గీతికాలాపన—దేవా!
> నాగళమ్మును జీరవోనీకుము,
> ప్రభూ! జీవననాటకములో
> చివరియంకమిది—
> నా పాత్రపూర్తిచేయకమునుపే
> అవనిక వేయకుస్వామీ!
>
> —చక్రవర్తి
> పి. ఎస్. వేణుగోపాల్,
> అనంతపురం.

కలంస్నేహితులు

1123. వి. రామచంద్రరావు, కేరాఫ్ 'సెంట్రల్ మెడికల్‌స్టోర్సు, విశాఖపట్నం. తమ్ముని వయస్సు17 సం.రాలు. పి. యు. సి. చేస్తున్నాడు.మెడికల్ కాలేజీకి.అప్లయి చేస్తున్నాడు. తన అభిరుచు లేమిటో తనకే తెలియవుట. అన్ని సరదాలు వున్నాయట. సినిమాలు చూస్తాడు. నవలలు, డిటెక్టివ్ లంటే యిష్టం. అభిరుచులు వేరైనా కలంస్నేహితులకు కూడా జవాబులిస్తాడు. పిక్నిక్‌లు,ఫోటోలు తీయడం కూడా సరదాయే. సహృదయులందరితోను స్నేహంచేస్తా నంటున్నాడు. అ పైన మీ యిష్టం.

1124. పి. అప్పారావు, అప్రెంటిస్ షైక్ వెన్స్, ఏ.గ్రేడ్. లోకోషెడ్. గదగ్, మైసూరు రాష్ట్రం, కలంస్నేహం, సాహిత్యాభిలాష, అభిరుచులు. స్వంతంగా కథలు, నాటకాలు వ్రాయగలడు. నటించగలడు. ఈ అభిరుచులేగల సోదర సోదరీమణులతో స్నేహంచేయ గోరుతున్నాడు— "భాయీ! అన్నీ చెప్పావుకాని వయస్సు చెప్పకపోతే ఎలా? 25 ఏళ్ళు దాటినవాళ్ళకి సభ్యత్వమిచ్చే అవకాశంలేదు. నీ వయస్సెంతో తెలియజేస్తావా?

ఆంధ్రప్రదేశ్ యన్.జి.వో.ల వార్షిక సమావేశం సందర్భంగా ఈ నెల 15వ తేదీన విజయవాడలో నృత్యము చేసిన చిరంజీవి కుమారి గద్దం వెంకట శివలక్ష్మి, కుమారి వెంకట శివలలిత

1125. వి. శ్రీనివాస్, కె. ఇ. హాస్టల్, రూమ్ నెంబరు 35, కామాచ్చా. వారణాసి, ఉత్తర ప్రదేశ్. తమ్ముడు అగ్రికల్చర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. క్రికెట్, టేబుల్ టెన్నిస్, కలంస్నేహితులకుఉత్తరాలువ్రాయడం, తెలుగు, ఇంగ్లీషు నవలలు చదవడం హాబీలు. వయస్సు 18 ఏళ్ళు. "అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి"—

1126. పి. బుచ్చిబాబు, బి. ఎస్. సి. చదువుతున్నాడు. వయస్సు 17 సం. క్రికెట్, స్టాంపుల సేకరణ, ఆటలు మున్నగునవి అభిరుచులు. కొత్తవారితో కలంస్నేహం చెయ్యడం, ముఖ్యమైన అభిరుచి. సహృదయులైన సోదర సోదరీమణులు తనతో నిరభ్యంతరంగా కలంస్నేహం చెయ్యవచ్చునని హామీ ఇస్తున్నాడు. అడ్రస్: కేరాఫ్ పి. హనుమంతరావుగారు, స్టేట్ బ్యాంక్ ఏజంటు, నరసారావుపేట, గుంటూరు జిల్లా.

1127. వి. మహాదేవరావు, ఇంటి నెంబరు 3—6—566.ప్రక్కవీధి, హిమాయత్‌నగర్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్. వయస్సు 25. ఇంగ్లీషు, తెలుగు, హిందీ, తమిళ చిత్రాలు చూస్తాడు. షమ్మీకపూర్, ఎన్. టి. రామారావు, శివాజీ గణేశన్, డీన్‌మార్టిన్‌లు అభిమాన నటులు. నటీనటులఫోటోలుతెప్పించు కొనడం డిటెక్టివ్ నవలలు చదవటం, చిత్రలేఖనం యిష్టం. అన్నిటినీ విమర్శనాదృష్టితో చూస్తాడు. కలంస్నేహితుడు కావడానికి ఓటు వేయుతున్నాడు. "అన్నిటిని విమర్శనా దృష్టిలో చూస్తున్నావు. రైట్ 'సోదరా! భోజనం, టిఫిన్‌లను కూడావిమర్శ నాత్మకంగానే పరిశీలించి ఆరగింతువో!"

1128 బి. సత్యనారాయణ, కేరాఫ్ శ్రీ జి. వెంకయ్య బి. ఏ. టీచర్ (యం.పి.ఎస్) వనపర్తి పోస్టు మహబూబ్‌నగర్‌జిల్లా, వయస్సు పదిహేడున్నర సంవత్సరాలు. యం. పి. సెకండ్ క్లాసులో ప్యాసైనాడు. దిన,వార మాసపత్రికలు, నవలలు చదవడం, కథలువ్రాయడం,వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ వ్యక్తులమనఃప్రవృత్తులను తెలుసుకోవడం, సహృదయులైన వారితో కలంస్నేహం చెయ్యడం అభిలాషలు. "ఇన్నాంటివరకూ సరిగా ఎవరూ అర్థం చేసుకోలేదు. బహుశః కలంస్నేహితులైనావాళ్లం చేసుకొంటారేమో"—అన్నాడు—"నాకు నమ్మకంలేదు బ్రదర్. నిజానికి నన్నే చాలామంది కలంస్నేహితులు అర్థంచేసుకోలేదు."

తారాబలం-చంద్రబలం

4—8—1963 మొదలు 10—8—1963 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు. కర్కాటకంలో సూర్య, శుక్రులు. సింహంలో బుధుడు. కన్యలో కుజుడు. ధనుస్సులో కేతువు. మకరంలో గురుడు. మీనంలో శని. మకర, కుంభ, మీన, మేషాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు :

ప్రత్తి నూలువస్త్రములు— మందీ, నూనె విత్తనములు —నిలకడ, వనుపు—తేజీ.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

నూతన వ్యాపార పరిశ్రమాభివృద్ధి మార్గాల ననుసరించి పెట్టుబడుల రూపంలో మీ స్వార్జిత విత్తాన్ని విరివిగా వినియోగింపవలసివస్తుంది. అవసరములబట్టి అప్పులుకూడా అధికమవుచుంటవి. కాని, మీ శ్రమకు ధనవ్యయముకు తగిన ప్రయోజనం సాధించకలుగుతారు. ఉద్యోగంలో హెూదా అధికారాలు పెరిగే సూచనలున్నవి. ప్రయత్నించవలగు సమయం. ఎదురు చూస్తున్న ఆదాయం అందివచ్చి అవసరములు గడుస్తవి. ప్రయాణమూలక కార్యసిద్ధి, వ్యవహారానుకూలం బంధు సమాగమం శుభవార్తాశ్రవణం మొదలగు శుభములు సమకూరుతవి. 9, 10 తేదీలలో స్వల్ప అనారోగ్యం, స్వజన విరోధం.

వృషభం

(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగ 1,2 పా.)

ఏవో కొన్ని ఆశలు ఆశయాలున్నా ప్రస్తుతం అందుకు తగిన అవకాశాలు తక్కువ. కుటుంబంలో ఆర్థిక అనారోగ్య యిబ్బందులు తొలగి ఇపుడిపుడే కొంచెం స్వస్థత చిక్కుతుంది. రావలసిన ఆదాయం చేతికంది తొందరలు తీరుతవి. సుఖ సంతోష కార్యాలు నెరవేరుతవి. ఉన్నత భావాలతో మీ కథలు కావ్యాలు ముందుకు సాగి సాంఘికంగా గౌరవము చేకూర్చున్నవి. వృత్తి, వ్యాపారాలలో శ్రమకు తగిన ఫలితం పొందకలుగుతారు. 9, 10 తేదీలలో యత్న కార్యానుకూలం. గౌరవం, ధనలాభం మొదలగు శుభములు జరుగుతవి.

మిథునం

(మృగ. 3,4 పా., ఆర్ద్ర, పున. 1, 2, 3 పా)

మీ పరిస్థితిని అర్థం జేసుకోకుండా మీ సహాయాన్ని కోరేవారు అధికమవుతారు. ఎవరిమాటను కాదనలేని స్థితిలో కొంచెం శ్రమతోస్తుంది. కాని అందరినీ ఏదోవిధంగా సంతృప్తి పరస్తూ వంశమర్యాదను కాపాడుకోకలుగుతారు. మట్ట పక్కాలతో శుభములగూర్చిన ఖర్చులతో కుటుంబ భారం పెరుగుతుంది. వయోధికులగు మాతాపితలలో నొకరికి జబ్బుచేసే సూచనలున్నవి. అభివృద్ధికి ధనసంబంధమైన తొందరలకు, కళత్రవర్గంవారి తోడ్పాటు లభిస్తుంది. వృత్తి మార్గాలలో గౌరవధనలాభములు, లాభదాయకమగు ప్రయాణాలు సమకూరుతవి.

కర్కాటకం

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

ముందాలోచనలు మూఢనమ్మకాలు తగవు. సమయానుకూలంగా వ్యవహరించడం మంచిది. ఎదటివారి పొగడ్తలకు లొంగి మోసపోకండి. వ్యవహార రంగంలో ధైర్యంగా నిలబడి కొంత ప్రయోజనాన్ని సాధిస్తారు. పదుగురిలో మీ మాటకు గౌరవం, పెద్దల సానుభూతిలభిస్తుంది. ముందు ముందు లాభించే కార్యకలాపాల మద్దే శించి విరివిగా మీ ధనాన్ని వినియోగింపవలసి వస్తుంది. దైవానుగ్రహమున ఏదోవిధంగా ద్రవ్యము సమకూరుచు తలచినపనులు ముందుకు సాగుతవి. వృత్తి మార్గాలలో అనుకూలం. కుటుంబంలో సుఖసంతోషాలు లభిస్తవి. 7, 8 తేదీలలో వృథాశ్రమ, ధనవ్యయం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

తొందర పనికిరాదు. క్రమంగా అన్ని సమస్యలు ఒక దారికి వస్తవి. వెంటనే ఫలితం లభించాలన్న తలంపుతో వృథాగా మీ ధనాన్ని వ్యయపరచకండి. వృత్తి మార్గాలలో శుభసూచనలగుపిస్తవి. సన్మంగరాగల ధనుకును వ్యాపారాలు లాభదాయకంగా పరిణమించే అవకాశాలు లభిస్తవి. భయాందోళనలు తొలగి ఉద్యోగాలలో స్వస్థత చిక్కుతుంది. అధికారుల ఆదరాభిమానాలు లభిస్తవి. ఆర్థిక స్థితియును వెనుకటికన్నా కొంత మెరుగ్గా వుంటుంది. మించిన ఖర్చులు పైబడుచు కుటుంబ భారం పెరుగుతుంది. మీ ఆరోగ్యం అంతబావుండకపోవచ్చు.

కన్య

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

సంబంధంలేని వ్యవహారాలకు సాధ్యమైనంత దూరంలో ఉండటమే మంచిది. లేనిపోని నిందలు, నిష్టురములు వస్తుంటవి. నిబ్బరం అవసరం. అవకాశం చూచుకోకుండా ముందుగా వాగ్దానాలిచ్చి ఎవరికిని ఏవిధంగాను కట్టుబడవద్దు. రాజకీయాలతో సంబంధంగల కొందరికి బాధ్యతగల ఉద్యోగములు ప్రాప్తిస్తవి. ఉద్యోగ, వ్యాపారాలలో మీరు ఆశించినంతగా ఫలితం అందకపోవచ్చు. స్పెక్యులేషన్ ఫలించదు. రావలసిన ఆదాయం చేతికంది అవసరములు గడుస్తవి. సుఖాలకు, శుభాలకు, ఖర్చులు అధికం. 9, 10 తేదీలలో ప్రయాణమూలక కార్యసిద్ధి, ధనలాభం.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

మధ్యలో ఎన్ని ఆటంకాలు వచ్చినా, చివరకు మీ పనులు ప్రయత్నములు అనుకూలంగా నెరవేరుతవి. తరచు ప్రజాహిత కార్యకలాపాలలో పాల్గొనుచు పదుగురి ప్రశంసలనందుకుంటారు. గౌరవ రూపంలో ఖర్చులు అధికమవుతవి. ఉద్యోగ వ్యాపారాలలో జాగ్రత్త అవసరం. అవకాశంకొరకు చూచే అవకాశవాదులు కొందరు లేకపోలేదు. నౌకరులను నమ్మతగ్గ సమయంకాదు. రావలసిన ఆదాయం అందుతుంది. నూతన మార్గాలలో ఆదాయం లభించేటట్లు తోచినా నమ్మతగ్గదికాదు. కుటుంబంలోని వారి ఆరోగ్యం అంతబావుండదు. బంధువర్గంలో అనుకూలత తక్కువ.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

మనస్సు చిరచిరలాడ పోతుంటుంది. ఆరోగ్యంకూడా అంతంతమాత్రమే. ముందు ముందు లాభించే మార్గాలనుసరించి కార్యరంగంలోకి దిగటం సంభవిస్తుంది. గౌరవ ప్రదంగా మీ పనులు నెరవేరుతవి. మీ విద్యావిధానాలకు, శాస్త్ర పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుంది. నూతన వ్యాపార పరిశ్రమాభివృద్ధిని గూర్చి అధికవ్యయం, ఋణవృద్ధి అవుతుంది. అందుకు తగిన ప్రయోజనం పొందకలుగుతారు. ఉద్యోగంలో అధికారం పెరిగే సూచనలున్నవి. ప్రయత్నించతగు సమయము. రాదగు ఆదాయం చేతికందుతుంది. కుటుంబంలో సామాన్య యిబ్బందులు తప్పవు.

ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ పా. 1

ఏదోవిధంగా మీ వల్ల తమ కార్యాలను గట్టెక్కించుకొనా జూచువారేకాని మీ అవసరములగుర్తించి తోడ్పడజూచు పెద్దలు ఒక్కరు కనిపించరు. అందువల్ల మీకు జరిగే లోపమును కనిపించదు. వృత్తి వ్యాపారాలలో మీశ్రమకు తగిన ఫలితం పొందుతారు. అధికార వర్గంలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. తలవని తలంపుగా ద్రవ్యము సమకూరి పైనున్న భారం తగ్గుతుంది. శుభవార్తాశ్రవణం. లాభదాయకమగు ప్రయాణము. సాధు సజ్జన సందర్శనం. దైవకార్య నిర్వహణంమొదలగు శుభములుసమకూరుతవి.

మకరం

(ఉ.షా.2,3,4 పా., శ్రవణం, ధనిష్ట 1, 2 పా.)

మీ శ్రమకు ఓర్పుకు, తగిన ఫలితం పొందకలుగుతారు. మీ శ్రేయోభివృద్ధికి తోడ్పడు స్నేహం లభిస్తుంది. ఈ సమయంలో చేయు ప్రయత్నములన్నీ ముందుముందు మీ అభివృద్ధికి మార్గం అవుతవి. వృత్తిమార్గాలననుసరించి కొందరికి దూరపు ప్రయాణం, కొంతకాలం ఇతర ప్రదేశాలలో ఆగిపోవుట సంభవిస్తుంది. ఉద్యోగ, వ్యాపారములు గౌరవప్రదంగా సాగిపోమంటవి. నూతన మార్గాలలో ఆదాయం సమకూరుతుంది. కుటుంబంలో అనారోగ్యములు తొలగి, ప్రశాంతతలభిస్తుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4పా., శతభిషం, పూ.భా.1,2,3పా.)

కొందరు ఎదురుబడి మాట్లాడే సాహసం లేక చాటునజేరి మీ పై అపవాదులను మోపుచుంటారు. అట్టి విషయాలు తెలిసినా తొందరపడతగు సమయంకాదు. సమయంకొరకు వేచియుండటం మంచిది. ధనసముపార్జనకై చేయు ప్రయత్నము ఫలించి తొందరలు తీరుతవి. ఉద్యోగ వ్యాపారాలలో అనుకూలత, ఆదాయం లభిస్తుంది. వ్యవహార రంగంలో మీమాటకు గౌరవం లభిస్తుంది. అధికారులతో కాగల పనులు అనుకూలంగా నెరవేరుతవి. విద్యలలో ప్రోత్సాహం, శుభములగూర్చి ప్రయాణం. కుటుంబ సౌఖ్యం మొదలగు శుభములు సమకూరుతవి.

మీనం

(పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర,రేవతి)

ప్రతికూల వాతావరణం కనుపిస్తున్నా మీ మనోధైర్యం, మీ పట్టుదల ముందుకు నడిపిస్తుంది. మధ్యలో ఎన్ని ఆటంకాలు వచ్చినా, సుఖంలోపించినా తట్టుకొని, మీ లక్ష్యాన్ని సాధింపకలుగుతారు. నూతన వ్యాపార పరిశ్రమాభివృద్ధినిగూర్చి విశేషంగా మీధనం వ్యయమవుతుంది. అందుకు తగిన ప్రయోజనం పొందుతారు. తలవని తలంపుగా ద్రవ్యముసమకూరిమానసిక ఆందోళన తగ్గుతుంది. ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనుట ముఖ్యం. ప్రయాణాలలో జాగ్రత్త చూపవలసిన సమయం. కుటుంబంలోనివారి ఆరోగ్యం కొంచెం లోపిస్తుంది.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1,500 రూపాయల బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శోభకృతులోకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400

మూడవ బహుమతి 300

రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100

దీపావళి కథల పోటీ నిబంధనలు :

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకప్రక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీ' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి తిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని తిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది — 1963 అక్టోబరు 1

కీ. శే. రెబ్బాప్రగడ మందేశ్వరశర్మ

(5 వ పేజీ తరువాయి)

చూచి వారిని సంఘటిత పరచుటకు ఆంధ్ర కాంగ్రెసు ప్రచారక సమితిని స్థాపించిరి. అప్లే ఆంధ్రకేసరి ప్రకాశంగారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా నున్నప్పుడు కార్యవర్గమును అధ్యక్షుడే నామినేట్ చేయు క్యాబినెట్ పద్ధతికి వ్యతిరేకముగాఆందోళన చేసిరి. మొదట ప్రకాశంగారు వ్యతిరేకించినను తరువాత అభినందించిరి. తరువాత శర్మగారి సూచనయే ఆమోదింపబడినది. రాష్ట్ర కాంగ్రెస్ సంఘము వారు అధికారము చేజిక్కగనే చేయవలసిన మొదటిపని మృతవీరులకు కృతజ్ఞత తెలుపుట అని ప్రతిపాదించిరి. అది వారు పెడచెవిని పెట్టగా యథాశక్తిగా తానే ఆపనిని చేయుటకు పూనుకొని స్థాపించినదే వీరమందిరము. ఇట్టి పూనాకు నిర్మాణమునకు భారతదేశము మొత్తముమీద ఇదే ప్రథమము. దీనివక్షమున సుమారు 20 ఛాయాపటములు,200 మృతవీరుల జీవిత చరిత్రలు సంపాదింపబడినవి ప్రచురింపబడినవి. పండితుడే పండితులను గౌరవింపగలడు. వీరుడే వీరులను గౌరవింపగలడు. ఈ వీరమందిరమునకు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు 22—4—42 తేదిని ప్రారంభోత్సవం చేసిరి. అప్పటినుండి ఇది శర్మగారు చేయు సేవా కార్యక్రమములకు కార్యాలయముగా యున్నది. నేడు కొందరు శాసనసభ్యులలో తగినంత రాజకీయ పరిజ్ఞానము కనిపించుటలేదను విమర్శ తరచు వినిపించుచున్నది. దీనికి కారణం నేటి ప్రజాస్వామ్యములో అభ్యర్థులకు ఎట్టి అర్హతలు విధింపబడకపోవుటయే. ఇది దూరదృష్టిగల శర్మగారానాడే గుర్తించి అధికారము చేబట్టుటకు ముందు కాంగ్రెస్ వారు సుశిక్షితులు కావలెనని యుద్బోధించిరి. అంతేకాదు. 1940లో తానే ఒక ప్రచారక విద్యాలయమును తమ యింటి వద్ద స్థాపించిరి. అందు మొదటి విద్యార్థినగు యదృష్టము నాకుపట్టినది. ఈ విద్యాలయమునకు ప్రధానాచార్యులు శ్రీశర్మగారు. అధ్యాపకులు ఆంధ్రచరిత్ర చతురానన శ్రీచిలుకూరి వీరభద్రరావుగారు, శ్రీ వల్లూరి సూర్యనారాయణరావుగారు, శ్రీ వేమూరి రామకృష్ణారావుగారు. వీరందరూ దిగ్దంతులే. ఇందులో కొందరు తయారుకాగానే ఇట్టి కేంద్రములనే ఆంధ్రదేశములో అచ్చటచ్చట స్థాపించి రాజ్యాంగ శాస్త్రము, ఆర్థికశాస్త్రము, చరిత్ర, భారతీయసంస్కృతి మున్నగు విషయములపై పరీక్షల నేర్పాటుచేసిరి. ఇందు మామిడిపూడి వెంకటరంగయ్యగారు, శ్రీ దిగవల్లి వేంకట శివరావుగారు, మానికొండ సత్యనారాయణశాస్త్రి గారు మున్నగుప్రసిద్ధ రచయితలు పరీక్షకులుగా యుండిరి. తెలంగాణాలో కూడా శ్రీ ఎస్. ఎస్. రాజలింగంగారు (మాజీ ఉపమంత్రి) మున్నగువారు ఈ పరీక్షకులకు దోహదమిచ్చిరి. ఈ విజ్ఞాన ప్రచార కృషిలో ఒకశాఖగా గ్రంథరచన కూడా సాగినది. ఉద్యమము సాగించినప్పుడు దానికి సంబంధించిన గ్రంథమే వెలువడినది. ఇదియొక విశేషము. శర్మగారు వ్రాసిన గ్రంథములు తెలుగులో (1) భారత వస్త్రపరిశ్రమల చరిత్ర,(2) విదేశవస్త్రముల పికెటింగు చేసిన చిన్నవాటిది (3) రీసెటిల్‌మెంట్ (పన్నులు హెచ్చింపకూడదను ప్రతిపాదన ఇందు రీసెటిల్‌మెంట్ విధానమంతయు వివరింపబడినది, (3) జమీన్‌దైతు సమస్య. ప్రకాశం కమిటీ రిపోర్టు సంగ్రహము. (4) రాజ్యాంగ వివేకము (చరిత్రదీపిక, వేదకాలము నుండి నేటివరకు రాజ్యాంగ పరిణామమును తెల్పు ప్రామాణిక గ్రంథము. డా. రాధాకృష్ణ పండితుడు మున్నగువారి ప్రశంస నొందినది. ఆంధ్రగీర్వాణ విద్యాపీఠమువారి కోరికపై వారికీయబడినది)(5)నేటిభారతరాజ్యాంగం(1935లో బ్రిటిష్ ప్రభుత్వము ప్రసాదించిన రాజ్యాంగముపై వివరణ, విమర్శ)(6) వీరస్మరణకుసుమాంజలి (200 మంది జాతీయవీరులచరిత్రలుగల గ్రంథము). ఎంతో వ్యయప్రయాసలతో సమకూర్చబడి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ వారికి ఉచితముగా సమర్పింపబడినది(7)శ్రామిక ధర్మరాజ్యము—3భాగములు,(ప్రస్తుతప్రపంచ దేశములమధ్య నున్న ముఠాతత్వములను నివారించుట ద్వారా ప్రపంచయుద్ధమును తప్పించుటకును,ప్రపంచములోశాంతిని స్థాపించుటకును శర్మగారు కనిపెట్టిన క్రొత్త సిద్ధాంతము. ఇందు శంకరాచార్యుల అద్వైతము,గాంధీజీ సత్యాహింసలు,మార్క్సు సామ్యవాదము సమన్వయపరచబడినవి. ఈ సిద్ధాంత ప్రతిపాదిత డాక్టర్ రాధాకృష్ణన్‌మున్నగుపండితుల మెప్పుపొందినది) ఇంగ్లీషులో (1) Sramika Dharma Rajya — 5 Parts (2) 136 years under Jamindaries (3) Standard Society (4) Sramika Dharma Rajya, Why—What — How?

ఇవేగాక అనేక కరపత్రములు, పత్రికలలో వ్యాసములు పై విషయములలో వ్రాసి ప్రకటించిరి. కొండజాతుల దుస్థితిని యెల్లవారికిని తెలుపుటకును, శ్రామిక ధర్మరాజ్య సిద్ధాంతముపై జిజ్ఞాసలు జరుపుటకును "యుగధర్మ"యను ఆంగ్ల—ఆంధ్ర పత్రికను కొన్ని సంవత్సరములు నడిపిరి.

ఈ విధముగా అనేక రంగములలో విరామములేకుండా స్వంత ద్రవ్యమును వెచ్చించి దేశసేవ గావించిన ధర్మవీరులు శర్మగారు. మాడుగుల ఏజన్సీలో 'గొత్తి', 'వెట్టి' మొదలైన దారుణ విధానములక్రింద పడి నలుగు కొండజాతిప్రజల బాధచూచి సహించజాలక అశక్తులయ్యును గుర్రములమీద, డోలీమీద కొండలన్నియుతిరిగి, మలేరియాకు, విషములవ్యాధికి వశమైనను, పట్టువీడక అప్పటి బ్రిటిష్ మంత్రియైన రూథర్‌ఫర్డ్ తో వాదించి గొత్తి విధానమును రద్దు చేయించిన దయావీరుడు శర్మగారు. ఆనాడు కొండలలో అవ్యాధినే తెచ్చుకొని యుండినచో కనీసము యింకొక పదిసంవత్సరములైనను ఆయన బ్రతికియుండెడివారు. "కొండవారి సేవలో శరీరము రాలిపోవుటయే నావాంఛ" అని ఆయన అనుచుండెడివారు. ఈ సేవలో వారు నిమగ్నులై తమ కార్యక్రమమును ఎప్పటికప్పుడు గాంధీజీకి డైరీగా పంపుచుండెడివారు. గొత్తి రద్దునుగూర్చి గాంధీజీకూడా ది 25—3—40 హరిజన పత్రికలో ప్రశంసించిరి. కనుకనే శర్మగారు 1940లో జరిగిన వ్యష్టి సత్యాగ్రహములో పాల్గొనగోరినను, గాంధీజీ కొండవారి సేవ నడుమలో వీడరాదని నివారించెను. 1942 లో జరిగిన "క్విట్‌ఇండియా" ఉద్యమమునాటికి శర్మగారు నరముల వ్యాధితో మంచమే ఎక్కిరి. అయినను ఈ రెండు ఉద్యమములలోను శర్మగారిశిష్యుడుగా నేను పాల్గొనగల్గుటచే శర్మగారు పాల్గొన్నట్లే. నేనునిమిత్తమాత్రుడనేగానిఅంతఃప్రేరణఆయన సహవాసమువలన వచ్చినదే! 1920లోను 1930 లోను రెండుసారులు పరప్రభుత్వము నెదిర్చి జైలు శిక్షను వరించిన రణశూరులు శర్మగారు.

తండ్రిగారిచ్చిన ఆస్తిలో చాలభాగము పై కార్యక్రమములకు వెచ్చించి కుమారులు పెద్దవారైన పిదప వారికి న్యాయశాస్త్ర ప్రకారము పంచియిచ్చి సుమారు లక్షరూపాయలు చేయు తన వాటాను తాను అందరు తండ్రులవలె తన అనంతరము తిరిగి తన కుటుంబమునకే చెందజేయక తాను దేశసేవకై స్థాపించిన సంస్థకే చెందునట్లు మరణ శాసనము వ్రాసి పరమపదించిన దానవీరుడు శర్మగారు. ఇట్టి సర్వస్వదానము చేసినవారు మన ఆంధ్రదేశమున నేనెరిగినవారిద్దరే కలరు. ఇద్దరిలో కీ. శే. వల్లూరి సూర్యనారాయణరావుగారొకరు. రెండవవారు మనశర్మగారు. ఈ ఇద్దరును కొవ్వూరు వాస్తవ్యులగుట కొవ్వూరు వారి యదృష్టము. ఈ విల్లు అమలు పర్చుటకు వారి జ్యేష్ఠపుత్రుడు, నేను నియమింపబడితిమి. ఆయన స్థాపించిన సంస్థలకు వ్యవహర్తగా నేను నియమింపబడితిని.

ఇంతవరకు శర్మగారి సామాజిక వ్యక్తిత్వము వర్ణింపబడినది. ఇక వ్యక్తిగతముగా చూచినను ఆయన వైదిక కర్మానుష్ఠాన పరత్వము ఆత్మైశ్వర్యమును కొల్పును. వైదిక లౌకికములకు ఇంత చక్కని సమన్వయము ఇంకొకచోట చూడజాలము. త్రికాల సంధ్యావందనము సహస్ర గాయత్రీ, బ్రహ్మసూత్ర పారాయణము ఆయన నిత్యకృత్యములు. అశక్తులుగానున్నప్పుడు గూడ కనీసము అర్ఘ్యప్రదానమైనను చేసియే ఫలహారముచేసెడివారు. అట్లే లౌకికమని యెంచబడుచున్న సూత్రయజ్ఞము కూడా ఆయనకు సంధ్యావందనమంత ముఖ్యము. అశక్తులై మంచము పట్టినప్పుడుకూడా ఒత్తిగిలి కేశవ, నారాయణ యన్నట్లే, ఒత్తిగిలి ఒక పోగు దారము తీసినతరువాతనే నిద్రపోయెడివారు. అంతనిష్ఠాపరులు గనుకనే, ఎన్నోసంస్థలు, ఎంతో అర్థబలము, అంగబలములతో సాధింపగల కార్యములు తామొక్కరే సాధింపగల్గిరి. ఆయన సంకల్పబలమట్టిది. కనుకనే ఆయన యనంతరము కూడా ఆ బీజములు నశింపక వికసించిఫలించుచున్నవి. ఆంధ్రశ్రామిక ధర్మరాజ్యసభ కొండజాతి సంఘమును ఆయన చివరి రోజులలోనే ప్రభుత్వము వారు గుర్తించిరి. ఈ సంస్థకిప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే రు. 88,500 గత అయిదు సంవత్సరములలో గ్రాంటుగా పొందగల్గినది. ఈ సభక్రింద మాడుగుల ఏజన్సీలో ప్రస్తుతము 92 పాఠశాలలు నడుపబడుచున్నవి. శర్మగారు తమ శ్రామిక ధర్మరాజ్య ప్రతిపాదన పండితుల ముందు పెట్టుటకు ఢిల్లీ, బొంబాయి, మద్రాసు కలకత్తా మున్నగు పట్టణములలో పండిత సుందరలాల్, డాక్టర్ కాళిదాసనాగ్, డా. బి. ఎల్. ఆత్రేయ మున్నగు పండితుల సహకారముతో వైజ్ఞానికకేంద్రములు స్థాపించి అఖిలభారత స్థాయిలో ప్రసిద్ధిని సంపాదించిరి. ఈ కార్యక్రమములో శ్రీ పేరి సర్వేశ్వర శర్మ ఎం. ఏ. గారెక్కువగా శర్మగారికి తోడ్పడిరి. 1953 లో విశాఖపట్టణమందు శర్మగారి అధ్యక్షతన జరిగిన అఖిలభారత వైజ్ఞానిక సభకు మన ప్రస్తుత రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు ప్రారంభోత్సవము జరిపిరి. నేటి ప్రపంచ సమస్యల పరిష్కారమునకు శర్మగారు చెప్పిన మార్గము విజ్ఞానవంతులెల్లరు పరిశీలింపదగినదై యున్నది. దీని ప్రచారము నిమిత్తమును ఇంకను దానిపై జిజ్ఞాస జరుపుటకును శర్మగారి పేర ఒక రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ స్థాపించవలసి యున్నది. శర్మగారు ప్రారంభించిన కార్యక్రమము కొనసాగించుటయే ఆయనకు మనము చూపదగిన నిజమైన శ్రద్ధాంజలి. అందుకు ఎల్లరు సహకరింపవలెనని అభ్యర్థించుచున్నాను. ఈ సందర్భములో శర్మగారి కుటుంబములో వారు శర్మగారు ప్రారంభించిన సేవాకార్యములకు చక్కని సహకారము ఇచ్చుచున్నారని తెల్పుటకు సంతసించుచున్నాను. శర్మగారి జ్యేష్ఠ కుమారుడు శ్రీరామచంద్రమూర్తి ఆంధ్రశ్రామిక ధర్మరాజ్యసభలో శాశ్వత సభ్యుడుగానుండి గిరిజనసేవలో తన తండ్రిననుసరించుచుండుట ముదావహము. ఈయన ఢిల్లీలోని భారతీయ ఆదిమజాతి సేవకసంఘములో ఈసభ పక్షమున ప్రతినిధిగా కూడా యున్నారు. శ్రీ శర్మగారు ది. 26—7—1959 తేదీ ఉదయము గం. 8—00 లకు భౌతిక శరీరమును వీడిరి. వీరి సతీమణి శ్రీమతి లక్ష్మీనరసమ్మగారు తమ ఇద్దరు పుత్రులు, ముగ్గురు కుమార్తెలతో పాటు శర్మగారు స్థాపించిన సంస్థల అభివృద్ధిని చూచి ఆనందించుచున్నారు. శ్రీ శర్మగారి ఆత్మకు పరమ శాంతిని పరమేశ్వరుడు ప్రసాదించుగాక!

పుస్తక పరిచయం

ప్రస్థాన త్రయము

బ్రహ్మజ్ఞానమును గలిగించుటకు వేదాంతములగు నుపనిషత్తులు సర్వసమర్థములయిన గ్రంథములు. సహస్రాధికములుగా నున్న యీ ఉపనిషత్తులనుండి అష్టోత్తర శతోపనిషత్తులను ప్రధానముగా నెన్నుకొన్నారు. వానిలో గూడ ఈశాదులగు దశోపనిషత్తులు ఎక్కువ ప్రాధాన్యమునందినవి. శంకరాచార్యుల వారీ దశోపనిషత్తులకును భాష్యము వ్రాసినారు. ఉపనిషత్తుల యర్థ నిర్ణయము చేయుటకై బాదరాయణులు బ్రహ్మసూత్రములనువ్రాసినారు. ఈ బ్రహ్మసూత్రములనే బ్రహ్మమీమాంస, ఉత్తర మీమాంస, శారీరకమీమాంస అనియు పేర్కొనుచుందురు. ఉత్తరమీమాంస నాలుగు అధ్యాయముల గ్రంథము. ఒక్కొక్క అధ్యాయము నాలుగేసి పాదములతో నొప్పుచుండును. ఉపనిషత్తులసారమే భగవద్గీతగా రూపొందినది. ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, భగవద్గీత అనుమూటినే ప్రస్థానత్రయ మనుచున్నారు. ఉపనిషత్తులను శ్రుతి ప్రస్థానమనియు, బ్రహ్మసూత్రములను న్యాయప్రస్థానమనియు, భగవద్గీతను స్మృతిప్రస్థానమనియును పేర్కొందురు. శంకరులు దశోపనిషత్తులతోబాటు బ్రహ్మసూత్రములకును, భగవద్గీతకుకూడ అద్వైతపరముగా భాష్యములు వ్రాసియున్నారు. రామానుజులు భగవద్గీతకును, బ్రహ్మసూత్రములకును విశిష్టాద్వైత పరముగను, మధ్వాచార్యులద్వైతపరముగను భాష్యరచన మొనర్చిరి. శైవపరముగా బ్రహ్మసూత్రములకు శ్రీకంఠ భాష్యాదులున్నవి.

తెలుగులో భగవద్గీత కనేక వ్యాఖ్యానములు వెలసినవి. ఉపనిషత్తులకును బ్రహ్మసూత్రములకును వ్యాఖ్యలు అరుదుగానున్నవి. సద్గురు సంప్రదాయమునకు చెందిన శ్రీ శంకరానందగిరి గురు స్వాములవారు ప్రస్థాన త్రయమునకు సుధావ్యాఖ్యను వ్రాసి జిజ్ఞాసువుల కందించినారు. ఈ పుస్తకమును వ్రాయుటలో తమ యుద్దేశ్యమునిట్లు స్వాములవారు వ్యక్తపరిచిరి.

"ప్రస్థానత్రయము ఒకే గ్రంథముగనుండిన పాఠకులకనుకూలమని 108 ఉపనిషత్తులందలిముఖ్యములగు 10 ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, భగవద్గీత—ఈ మూడింటిని ముచ్చటగా మూలార్థమును మాత్రము వివరించుచు వలయు చోట్ల సమన్వయార్థమై భాష్యమునందలి భావమును చేర్చి వ్రాసితిమి. విషయమునుబట్టి యథోచితముగు అవతారికలనుంచితిమి. ఇక ఛాందోగ్య బృహదారణ్యకోపనిషత్తుల యందు మాత్రము ముముక్షువుల కత్యంతోపయుక్తములు గాని కొన్ని భాగములను విడిచి, వాటి సంక్షిప్తమగు నర్థమును మాత్రం తెలిపితిమి. బ్రహ్మసూత్రములకు తాత్పర్యార్థమైన భాష్య సమ్మతమగు సంక్షిప్తార్థమును, భగవద్గీత మూలార్థమును అన్వయ క్రమమున వ్రాసి, పరమ తాత్పర్యార్థమగు భాష్యముయందలి భావములను అచ్చటచ్చట శ్రుతి సమ్మతముగ వివరించితిమి."

స్వాములవారు తమ యుద్దేశ్యమును సఫలము చేసికొన్నారు. భగవద్గీత నటుంచి చూచినచో సంస్కృతభాషరాని వారికి ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములయు నర్థము దురవగాహమనుటలో సందేహము లేదు. సంస్కృతమునెరింగిన వారైనను పూర్వపక్ష, సిద్ధాంతాదులతో గూడిన పై గ్రంథములయర్థమును గుర్తుపెట్టుకొనుట సులభము కాదు. ఇట్టి స్థితిలో తెలుగుభాషా పరిజ్ఞానము మాత్రమే గల తత్త్వ జిజ్ఞాసువులకీ గ్రంథము అవశ్యపఠనీయమై యొప్పుచున్నది. ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, భగవద్గీత అను వానిలోని పరమార్థమును కరతలామలకము నొనర్చు సుధావ్యాఖ్యానమేతమగు శ్రీ ప్రస్థాన త్రయమును ఆంధ్రలోకమున కందించిన శ్రీ స్వాములవారు తత్త్వ సారస్వతమునకు కొనియాడదగిన సేవ జేసినారు.

ఈ గ్రంథమునందలి భాష సరళమై సర్వులకు అందుబాటులో నుండుటయును ఒక విశేషమే. ఆంధ్రులగు వేదాంత జిజ్ఞాసువులు ఈ యుత్తమ గ్రంథమును పఠించి సత్ఫలితము నందగలరని నమ్మెదము.

ప్రస్థాన త్రయము వెల: రు 8—00లు. శ్రీసద్గురు ప్రణవానందాశ్రమము, గుంట మఠము. వయా గుంటూరు.

శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

వాక్స్వాతంత్ర్యం!

(5 వ పేజీ తరువాయి)

ఎంతో చచ్చిపోతుంది చదువుకున్న ఫలితంగా అమ్మాయి. పైవాళ్ళదాకా ఎందుకు, నాకే అన్పిస్తుంది. మా అమ్మలాగా నేనూ ఉండకల్గితే! అని. కానీ, అది చేతులు కాలాక ఆకులు పట్టుకోవడమే. పుచ్చుకున్న పట్టా, బుట్టదాఖలు చేసినా పట్టిన మస్తిత మనస్తత్వం ఎలా పోతుంది ? పోదు.

ఆడపిల్లలు చదువవద్దని, ఉద్యోగాలు వెలిగించవద్దనీ, తల్లిదండ్రులకు చేదోడుగా ఉండవద్దనీ కాదు నా ఉద్దేశ్యం. అసలే ప్రతిమాటకీ అనర్థం తీయక విపరీతార్థాలుతీయడమమామూలైపోయిన యీ రోజుల్లో అభిప్రాయ ప్రకటనంటే భయంగా ఉంది. నమ్మినదాన్ని కాకుండా అందరికీ నచ్చుతుం దన్నదే చెప్పడం సులభ పద్ధతి. కాని, అది ఆత్మవంచన కూడా. వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలని, ఆ సందర్భంలో నోరు తెరచి అడగడం తప్పుకాదని నాభావన. అది స్త్రీ సహజమైన సౌమ్యాన్ని, నమ్రతని, లాలిత్యాన్ని పోగొట్టుకోవడంగానీ కాదని నా నమ్మకం. వ్యక్తిస్వాతంత్ర్యం లేని దేశాలున్నాయి. వాటిలో ప్రతిమనిషి బాధపడుతున్నాడు ఎందుకని ? స్వాతంత్ర్యం లేదనే కదా ! అన్నికాలా అండదండలూ కల్గి మనం గా బానిసత్వం లాంటి ద్వంద్వ వ్యక్తిత్వాన్ని తలదాల్చవలసిన అవసరం వారిలో కానికి లేదే ! సుఖంగా కోరిన జీవితాన్ని, కోరిన హోదాలో గడిపే ఉత్సాహ తరగతి సంగతి వదిలివేయండి. ఎందునా పొందకుండా కుములుతూ, సగం చచ్చిన జీవితాన్ని గడుపుతున్న మహిళాలోకాన్ని గురించి ఆలోచించండి. కనీసం మాట్లాడండి. తీగ కదిపితేనేకదా డొంక అంతా కదిలేది ?

గ్రంథ స్వీకారాలు

బాలరాజ్యం (12వ బాలోత్సవ సంచిక.)

సంపాదకుడు: సుదురుమాటి వెంకటేశ్వరరావు, కార్యస్థానము: శాంతినిలయము, మైలవరం, కృష్ణాజిల్లా.

విజయవాడ మార్కెట్ న్యూస్:

ఎడిటర్: పుణ్యం, వెల 25 నయాపైసలు. కార్యాలయము: కోటసత్యనారాయణగారి ఇల్లు, కేదారేశ్వరపేట, విజయవాడ—3.

TOURIST GUIDE — VISAKHAPATNAM: Editor: R. K. Chamarthi. Price: Rs. 1/-. Publishers: Movie Publications, Visakhapatnam-4.

రజితోత్సవ సంచిక : (హిందీ)

ప్రకాశకులు: రజత జయంతి సమితి ద. భా. హిం. ప్ర. సభ (ఆంధ్ర) హైదరాబాద్—4, మూల్యం మూడురూపాయలు.

వీరభారతము

రచన: శ్రీ వేదాంతకవి, వెల: రు. 3—25, పబ్లిషర్సు: విజయవాణి పబ్లికేషన్స్, 3—4—425/5 నారాయణగూడ, హైదరాబాద్.

నా హనుమన్న

రచన: వేదాంతకవి, వెల రు. 1—50, ప్రాప్తిస్థానము, విజయవాణి పబ్లికేషన్స్, హైదరాబాద్.

ఆనందం జీవనది

రచన: గోపాలచక్రవర్తి, మూల్యం: ఒక రూపాయి ఇరవై ఐదు న. పై. ప్రతులకు: "స్నేహాంజలి", 234—3 ఆర్. టి. విజయనగర కాలని, హైదరాబాద్—28.

కళాతరంగిణి

రచన: ఎం. ఎస్. రామాచారి, వెల: రు.1—50, ప్రతులకు: ఎం. ఎస్. రామాచారి, 1—8—283, చిక్కడపల్లి, హైదరాబాద్—20.

త్యాగహృదయాలు: (సామాజిక నవల)

రచన "పుత్రశ్రీ", వెల రు. 2—00, ప్రతులకు కాగడాబుక్ హౌస్, కర్నూలు.

మణిమాలలు:

రచయిత్రి: శ్రీమతి సుంకర మణి రామచంద్రరావు, గూడూరు, నెల్లూరుజిల్లా, మూల్యము ఒకటిన్నరరూపాయి.

విద్రోహం: (నాటకం).

రచన: బి. గోపయ్య, వెల రు. 2—00, ప్రకాశకులు: బి. రాఘవయ్య, రాఘవవిలాస్, రాజుగిరి, వల్లగొండ పోస్టు.

ఇద్దరు రౌడీలు—ఓ ఆడపిల్ల (పిల్లలనవల)

రచన: పిల్లా సుబ్బారావ్, వెల రు. 1—25, ఆదర్శగ్రంథమండలి, విజయవాడ.

అధికమాస—క్షయమాస—మీమాంస

ప్రచురణ: జ్యోతిషవిజ్ఞాన కేంద్రము, రాజమండ్రి—1.

ఆరోగ్యంతో కళకళలాడే చిన్నారిపాపలు



ప్లానిటాబ్ కు కృతజ్ఞులు

PLANITAB
OVULES

ఎఫ్. పి. క్లినిక్‌లను సంప్రదించండి

HIND CHEMICALS LTD., KANPUR

కాల్గేట్‌తో నోటినుంచి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం కాకుండాకూడా కాపాడుకోండి!



ఎందుకంటే: ఒక్కసారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును.



కాల్గేట్‌తో క్రమంతప్పకుండా పళ్ళు తోముకొంటే
- నోటి దుర్వాసనను పోగొట్టును
- దంతక్షయమును నిరోధించును
- పళ్ళను మెరుస్తూ ఉండేలా ఉంచును

నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్ళు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్ళ తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు

అతిత్వరలో!
విజయవాడ - శ్రీ సరస్వతీలో
కాకినాడ - విజయ్

విశ్వజిత్. ఆశా పరేఖ్
—: నటించిన :—
బిన్ బాదల్ బర్సాత్

మ్యూజిక్: హేమంతకుమార్. డైరెక్షన్: జ్యోతిస్వరూప్.
ఆంధ్ర: పద్మా పిక్చర్సు, విజయవాడ.
సీడెడ్: పూర్ణా పిక్చర్సు, గుంతకల్.

రష్యాలో అమెరికన్ల గూఢచారి చర్యలు

ఇజ్వెస్టియా ఆరోపణ

మాస్కో, ఆగస్టు 2:— అమెరికా పత్రికా రచయిత, అమెరికన్ ప్రొఫెసర్ రష్యాలో అమెరికా తరఫున గూఢచారి చర్యలు జరిపినట్లు ఇజ్వెస్తియా నేడు ప్రకటించింది.

గూఢచారిచర్య జరిపిన అమెరికన్ రచయిత పేరు లర్రి మోర్ఫిని, ప్రొఫెసర్ పేరు ఇర్వింగ్ షా అని, వీరిద్దరూ సోవియట్ యూనియన్‌కు చెందిన రహస్య సమాచారాన్ని సేకరించడానికి విఫలప్రయత్నం చేశారని,ఇజ్వెస్తియా పేర్కొన్నది

న్యూయార్కు గవర్నరు కార్యాలయం ముందు ప్రదర్శనలు

ఏడుగురి అరెస్టు

న్యూయార్కు, ఆగస్టు 2:— న్యూయార్కు గవర్నర్ శ్రీ నెల్సన్ రాక్‌ఫెల్లర్ కార్యాలయ భవనం ముందు జాతివివక్షవ్యతిరేక ప్రదర్శనలు జరిపిన సందర్భంలో ఏడుగురు నీగ్రోలను నిన్న రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. ఇది ఇలా ఉండగా, న్యూయార్కులోని బ్రూక్లిన్, మన్‌హటన్ ప్రాంతాలలో కూడా నిన్న ప్రదర్శనలు జరిగాయి. బ్రూక్లిన్‌వద్ద కొత్తగా నిర్మించబడుతున్న ఒక ఆసుపత్రివద్ద ప్రదర్శనలు జరిపిన సందర్భంలో 40 మంది అరెస్టు చెయ్యబడ్డారు.

సిక్కిం రక్షణకై భారత ప్రభుత్వం చర్యలు

సిక్కిం జాతీయకాంగ్రెస్ తీర్మానం

నాంచీ, ఆగస్టు 3:— మున్నెన్నడూ కనీవిని యెరుగనంత ఉపద్రవంగా సిక్కిం సరిహద్దులపై ఉద్రిక్తపరిస్థితి ఏర్పడి ఆందోళన కలిగిస్తున్నదని అయితే భారత ప్రభుత్వం కడు అప్రమత్తతతో సిక్కిం ప్రజలకు పూర్తి సంతృప్తికలిగేవిధంగా రక్షణ ఏర్పాట్లు చేసిందని మొన్న సిక్కిం జాతీయ కాంగ్రెస్ కార్యవర్గం ఒక తీర్మానం చేస్తూ ప్రకటించింది.

భారత ప్రభుత్వం సిక్కిం రక్షణకు తీసుకున్న చర్యలపట్ల సిక్కింలోని మూడు రాజకీయ పక్షాలూ తమ సంతృప్తిని ప్రకటించాయి.

తక్షణం ప్రజాస్వామిక సంస్థలను నెలకొల్పి గ్రామీణ పరిశ్రమల ద్వారా ఆర్థికమైన సౌకర్యాలు కల్పించి సిక్కిం ప్రజల రక్షణ పాటవాన్ని ధైర్యాన్ని పెంపొందించడం అవసరమని కార్యవర్గం తన తీర్మానంలో పేర్కొన్నది.

వర్గప్రాతిపదికపై అసమానత ఆధారంగా జరిగే ఎన్నికల పద్ధతి తొలగించి ప్రాతమూలకంగా ప్రాథమిక హక్కులు ప్రజలకు చెందేటట్లు చేసినప్పుడే సిక్కిం ప్రజలలో జాతీయ భావసమైక్యత, సంఘటన ఏర్పడగలదని, సంపూర్ణ సమైక్యత లోపంవల్లనే రక్షణ ప్రయత్నాలకు ఆటంకాలు కలుగుతున్నవని కార్యవర్గ తీర్మానం వివరించింది.

ఇక ప్రజానీకం నేపాలీస్, లెప్చా (భూటియా) అనే వర్గాలక్రింద విభజింపబడి ఉంది.

సమావేశానికి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తాండూప్ డోర్జీ ఖాంగ్ సర్పా అధ్యక్షత వహిస్తూ ఈ పరిస్థితిలో ఎట్టి ఉద్రేకాలను రెచ్చగొట్టనీయవని ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిని ప్రాథమిక హక్కుల కై పోరాటం సాగించడానికై వినియోగించనీయమని స్పష్టం చేశారు.

అన్ని రాజకీయ పక్షాలు కలసి, లిఖితపూర్వక రాజ్యాంగ రచనకు వలసిన యంత్రాంగం ఏర్పాటైన ప్రారంభమైతే తప్ప వచ్చే ఎన్నికలను జాతీయ కాంగ్రెస్ ప్రతిఘటించగలదని ఆయన హెచ్చరించారు.

కార్యవర్గ సభ్యులు 60 మందిలో 35 మంది ఈ సమావేశానికి హాజరయినారు. అందులో ఇద్దరు మహిళా సభ్యులు కూడా ఉన్నారు. జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ భీమ్ బహదూర్ గురుంగ్ ప్రసంగించినప్పుడు 30మంది సభ్యులు హాజరయినారు.

లిఖితమైన రాజ్యాంగం క్రింద బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడిన తరువాత సిక్కిం ప్రజలపై 'దర్బార్' చే మోపబడిన 'దివాన్' పదవిని రద్దు చేయాలని సమావేశం మరొక తీర్మానంలో సూచించింది.

స్వలాభపరులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని పేద ప్రజల కొనుగోలు శక్తికి మించని విధంగా ఆహార ధాన్యాలను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని జాతీయ కాంగ్రెస్ అర్థించింది.

సిక్కిం రక్షణకు తీసుకున్న చర్యలను హృదయ పూర్వకంగా బలపరుస్తూ, జాతీయ కాంగ్రెస్ తీర్మానం చేసింది.

సంతాన నిరోధక ఆపరేషన్లు చేసే డాక్టర్లకు ప్రోత్సాహం

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— ప్రతిరోజు పది సంతాన నిరోధక ఆపరేషన్లు చేసే డాక్టర్లకు 100 రూపాయలు యివ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర సమాజాభివృద్ధి శాఖల మంత్రుల సమావేశంలో కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ ఈవిషయాన్ని ప్రకటించారు.

కరాచీ, ఆగస్టు 3:— పాకిస్తాన్‌కు తాము చేస్తున్న సహాయాన్ని అమెరికా తదితర పశ్చిమ దేశాలు ఆపివేసినట్లయితే, పరిస్థితిని తట్టుకొనడానికి పాకిస్తానీయులు సిద్ధంగా వుండాలని, అయితే పశ్చిమదేశాలు యిట్టిచర్య తీసుకోజాలవని తాను భావిస్తున్నానని పాక్ వాణిజ్యమంత్రి శ్రీ వహీద్ అన్నారు.

ప్రభుత్వం అమలుజరిపే విధానాలలో సమన్వయం

గ్రామాభివృద్ధి పథకాలు జయప్రదం కావడానికి అవసరమని శ్రీ ఎస్. కే. డే ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 2:— ప్రభుత్వం అమలు జరిపే అనేక విధానాలమధ్య సమన్వయం కుదరకపోతే, గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు తలక్రిందులు అయ్యే అవకాశం కలదని కేంద్రప్రభుత్వ సమాజాభివృద్ధి సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే. అన్నారు.

ఇక్కడ జరిగిన వివిధ రాష్ట్రాల సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రుల వార్షిక సమావేశంలో ఆయన నిర్మొగమాటమైన ధోరణిలో ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాలలో విభేదాలు వుండకూడదనీ, సమైక్యతకు దోహదం చేసే విధంగా వుండాలనీ ఆయన అన్నారు. సమాజంలో ఒకవర్గానికి బాణమూ, విల్లూ ఇచ్చి, మరొక వర్గానికి తుపాకులు ఇచ్చి వారివారి మధ్య విభేదాలు పరిష్కరించుకోమనే ప్రభుత్వం వుండదని శ్రీ డే అన్నారు.

సమాజంలో మానవ శక్తి నిపూర్తిగా ఉపయోగించడానికి ప్రాధాన్యత ఇవ్వడం అవసరమనీ అందుకు నిరోధం కల్పించే వారు స్వతంత్రదేశంలో మనలేరనీ ఆయన చెప్పారు. వృత్తికాయితైన ప్రజలందరికీ పని కల్పించే బృహత్ ప్రణాళిక ఒకటి అవసరమని శ్రీ డే తన ప్రసంగంలో సూచించారు.

ఇప్పటివరకూ గ్రామాలలో అనువృత్తులు, ఇతర సౌకర్యాలు కల్పగ చేశామేగాని ఆర్థికాభివృద్ధికి పనికివచ్చే కార్యక్రమాలు చేకూర్చలేకపోయామని ఆయన చెప్పారు.

పంచాయతీరాజ్ ఇంతవరకూ దేశంలో 10 రాష్ట్రాలలో ఏర్పడినదనీ, ఇంకా 2 రాష్ట్రాలలో ప్రవేశపెట్టడమనున్నదనీ ఆయన చెప్పారు.

దేశంలో ఆహార ఉత్పత్తి లక్ష్యం

సాధించబడగలదని రాష్ట్రమంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ పాటిల్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 2:— దేశంలో ఆహార ఉత్పత్తి త్వరలోనే తనలక్ష్యాన్ని సాధించగలదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ యస్. కె. పాటిల్, నేడిక్కడ తెలియజేశారు.

రాష్ట్ర వ్యవసాయ, సమాజాభివృద్ధి శాఖల మంత్రుల సమావేశానికి శ్రీ యస్. కె. పాటిల్ నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు. ఈ సమావేశం రెండురోజులపాటు జరుగనున్నది.

వ్యవసాయ ఉత్పత్తి, మైనర్ ఇరిగేషన్, భూసార రక్షణ కార్యక్రమాలు —ఈ మూటికి సంబంధించిన మొత్తం పెట్టుబడులలోదాదాపు 50 శాతంమేరకు, రెండేళ్ళలో ఇంకా ఖర్చుపెట్టే నిమిత్తం మిగిలి ఉన్నదని, దీనినిబట్టి ఆహార ఉత్పత్తిలో అభ్యున్నతి మందగతిని కొనసాగుతున్నట్లు అర్థమవుతున్నదని శ్రీ పాటిల్ తమ ప్రారంభోపన్యాసంలో తెలియజేశారు.

సభలు-సమావేశాలు

గుంటూరుజిల్లా స్వర్ణకారుల సమావేశం ఆగస్టు 15 వ తేదీని మంగళగిరిలోని విశ్వబ్రాహ్మణ సత్రములో మాతనముగా సంఘస్థాపన,కార్యవర్గ ఎన్నికలనిమిత్తం జరుగుతుంది.

తాడేపల్లిగూడెంలో లలితకళాసమితి ఆధ్వర్యాన శ్రీమతి సరోజ లలిత సోదరీల పాటకచేరీ 4 వ తేదీని జరుగుతుంది. శ్రీయుతులు టి. పాపారావు, జనార్దనశాస్త్రి వరుసగా వాయులీనం, మృదంగం నిర్వహిస్తారు. (మ. వి)

శుభవార్త! విజయవాడలోని గృహిణులకు
కాల్ గ్యాస్ ఇప్పుడు లభించుచున్నది.



కాల్‌గ్యాస్ వంటపనిని ఆహ్లాదకరం చేస్తుంది. కాల్‌గ్యాస్ వంటను శుభ్రముగాను, శీఘ్రముగాను చేయును. వంటగదిలోనికి మసి, పొగ రానివ్వదు. మీవంట కాలాన్ని తగ్గిస్తూ, ఆర్థికంగా పొదుపుచేయును. ఒక పర్యాయము మా ఆఫీసుకు దయచేసి, అది పనిచేయు విధానము చూచిన మీరు తప్పకుండా ఇష్టపడుదురు. మీ ఇంటివద్ద డెలివరీ ఇచ్చే ఏర్పాట్లు కలవు. ఇది కాల్టెక్సు ఉత్పత్తి.

ఏజంట్లు:
విజయవాడ గ్యాస్ కంపెనీ,

హెడ్డాఫీస్:	బ్రాంచి:
ప్రకాశంరోడ్,	పార్కు రోడ్,
గవర్నరుపేట సెంటరు,	విజయవాడ—1
విజయవాడ—2	ఫోన్ నం: 1030.
ఫోన్ నం: 2411.	

పురజనుల కోరికపై విజయవాడ (బందరురోడ్డు) లో
కమలా సర్కస్
ప్రదర్శనలు 7-8-63 వరకు పొడిగించబడినవి
ప్రతి రోజూ మూడు ప్రదర్శనలు: 3 గం|| 6 గం|| మరియు 9 గం||
వీడ్కోలు ప్రదర్శన 7-8-63 న యివ్వబడును
TARAKA

గౌరి కాఫీ బిళ్లలు



అవి ఇవిగో!
శ్రేష్ఠమైన రకం కాఫీ
తక్కువ ఖరీదు
ప్రతిచోట దొరకును
నూర్జహాన్ టీ సప్లయింగ్ కంపెనీ, ట్యుటికోరిన్. S.I
అన్ని ముఖ్య నగరాలలో ఏజెంట్లు, డిస్ట్రిబ్యూటర్లు కావలెను. సంప్రదించుడు,
నూర్జహాన్ టీ సప్లయింగ్ కంపెనీ డిపో ఉప్పులూరివారిసందు, విజయవాడ-1.

రేడియో

సోమవారం - ఆగష్టు 5
శక 1885 శ్రావణ 14

హైద్రాబాద్ - 40.54 మీ

ఉదయం:6—30సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45భక్తిరంజని: రాసక్రీడాష్టకం, 6—55సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15ప్రస్తుతాంశం, 7—20ఈ మాసపు పాట, 7—25డి. సరోజ, 8—15దేశభక్తి పాటలు, 8—30 బెంగారీబాయ్: ఖయాల్, మధ్యాహ్నము:1—00 బెంగారీబాయ్:ఖయాల్, 1—30లలితసంగీతం, 1—50తె.వా.,2—00 హైద్రాబాద్ బి వలె, 2—20హైద్రాబాద్ బి వలె, సాయంత్రము:6—00స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—20 వర్గన్ కదంబ కార్యక్రమం, 7—00తె. వా., 7—15 క్వామీగీత్, 7—30హైద్రాబాద్ బి వలె, 9—30బెంగారీబాయ్:తుమ్రీ 9—45 రసమయి (మద్రాసునుండి రిలే), 10—35వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాద్ - బి 89.42 మీ

సాయంత్రము: 6—00 హైద్రాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30ఇ. నాగరాజ ఎస్. ఎల్.ఎస్. శాస్త్రి, వయోలిన్, ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం, 8—40ఇ. నాగరాజ, 9—25 విరామ సంగీతం, 9—30హైద్రాబాద్ఎవలె, 10—35వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ - 367.1 మీ

ఉదయం: 6—30శుభోదయం, 6—35 ప్రసారవిశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15నేటి విశేషం,7—20 చతురంగం, కదంబకార్యక్రమము, 7—30 ఎల్. చూడామణి. మధ్యాహ్నము:12—30 కార్మికుల కార్యక్రమము, ఐక్యభారతము:మహమ్మదీయయుగం ప్రసంగం, 1—00ఎల్. చూడామణి, 1—30భారతదేశం:వైనాభూతం, రూపకం, 1—50తె. వా., సాయంత్రము: 6—00స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం.వా., 6—20గ్రామస్థుల కార్యక్రమం, 7—00తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—40విరామసంగీతం, 9—45 రసమయి (మద్రాసు నుండి రిలే), 10—00భక్తిరంజని: వెంకటాద్రికీర్తనలు సమర్పణ: ప్రయాగ,ద్వారం భావనారాయణరావు,సుసర్ల శివరాం,పి.సూర్యారావు,

మద్రాసు - ఎ 416.7 మీ

ఉదయం:6—45మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—30లక్ష్మీలోకసుబ్రహ్మణ్యం, వీణ, 8—00 మధురగీతం. మధ్యాహ్నము: 12—30మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—50వాతావరణసూచన, గీతమంజరి, సాయంత్రము:5—30 లక్ష్మీలోకసుబ్రహ్మణ్యం:వీణ, 8—40 వాద్యసంగీతం, 9—00కదంబం, 9—30ఎల్. వైద్యనాథన్: వయొలిన్ ఎస్. శంకరన్:మృదంగం,10—30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం:6—45మద్రాసు ఎ వలె,7—00 తె. వా., 7—15వాద్యగోష్ఠి, 7—30మద్రాసు ఎ వలె. మధ్యాహ్నము:12—30మద్రాసు ఎ వలె, 1—00కదంబం, 1—40గీతమంజరి, 1—50తె. వా., 2—00మధురగీతం,సాయంత్రము:6—35కె. ఎస్. రుక్మిణీ వెంకటాచలం, 7—00తె. వా., 7—15సంగీతమాల,7—30 వెల్లికుప్పం, పి. జి. రత్నప్ప, 7—50 శ్రోతల పరిచయము—శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—00శ్రోతలు కోరిన పాటలు, 8—30 వెల్లికుప్పం పి. జి. రత్నప్ప, 9—30కరిగిపోయిన కట్ట నాటిక రచన:ఎస్. హనుమంతరావు, 9—45 రసమయి సాహిత్యకార్యక్రమము అచ్చతెలుగు కావ్యములు ప్రసంగం, 10—00భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 10—35 ప్రసారసమాప్తి, జనగణమన

సరస్వతి పిక్చర్స్ వారి
రాణీ సంయుక్త
యం.జి.ఆర్...పద్మిని...రాగిణి నటించినది. దర్శకత్వం యోగానంద్

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

బెరిటన్, డెకాన్, ఫులన్, కంచి, ధర్మవరం, కాశ్మీర్, బెనారస్, ఫారన్ రకములు, పట్టుచీరలకు పేరొందిన,
మెహర్ క్లాత్ షాప్
ఏలూరురోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-2. ప్రో: మాజేటి రామమోహనరావు

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

ANDHRA PRABHA, CHITTOOR

802571

'కలియుగ రామరాజ్యం'

ఇండూరు, ఆగస్టు 4— "నేను ముఠాతత్వాలకు పాల్పడినానని ఒక పిల్లవాడు చెప్పినా సరే రాజీనామా ఇచ్చేస్తాను" అని ప్రదేశ్ కాంగ్రెసు సమావేశంలో శ్రీ ఆర్. డి. టోట్లా ప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో సవాలు చేశారు. ఉపమంత్రి శ్రీ సజ్జన్ వెంటనే లేచి శ్రీ టోట్లా ముఠాతత్వాలను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. "ఇది రామరాజ్యం కాదు"— అంటూ దేశీయాంగమంత్రి ఈ ఉద్రేక పరిస్థితిని ప్రశాంతపరచడానికి ప్రయత్నించారు. కాని శ్రీ టోట్లా తనతో మాట ప్రకారం రాజీనామా ఇచ్చేస్తాననే అన్నారు.

సంపుటి: 26 — సంచిక: 214 ★ చిత్తూరు: సోమవారం 5-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

బియ్యం ధరలు మాత్రం పెరిగినట్లు పాటిల్ ప్రకటన

ఇతర ఆహారధాన్యాల ధరలు పెరగలేదు

ఈ ఏడాది అదనంగా 50 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 4—

దేశంలో అన్నిరకాల సరకుల వలె ఆహారధాన్యాల ధరలన్నీ పెరగటం లేదనీ, ఉదాహరణకు గోధుమ, జొన్న, సజ్జ ధరలు చాలవరకు దిగజారినవనీ, ఈ ఏడు అదనంగా 5 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చేయనున్నామనీ కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ ఎస్.కె. పాటిల్ ఈ క్రిందివిధంగా అన్నారు: దేశంలోని ఆహార ధాన్యాలలో గోధుమ, జొన్న, సజ్జ, మొక్కజొన్న 58శాతంగా వున్నది. ఈ సరకుల ధరల్లు పెరుగలేదు. బియ్యం మాత్రం కొంత పెరిగింది. సకాలంలో వర్షాలు పడని కారణంగా మద్రాసు, ఒరిస్సాలో పంటలు దెబ్బతిన్నందున బియ్యంధర కొంత పెరిగింది.

ఈ విషయమై ప్రణాళికా మండలి మిల్లీకి [illegible] ప్రణాళికా మండలి సభ్యుణ్ణికాను. అవసరమైతే మీరు ప్రణాళికా మండలితో సంప్రతించండి. ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ సరకుల ధరలు పెరుగుతూనే ఉన్నవి. ఉత్పత్తి రంగంలో ప్రాధాన్యం వహించిన అమెరికాలో కూడా ధరలు పెరిగినవి. ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతున్నందున ధరలుకూడా కొంత పెరిగినవి. కావున ధరల పెరుగుదల భారతదేశానికి మాత్రమే ప్రత్యేకంకాదు.

దేశంలో ధరల పెరుగుదల గురించి ప్రణాళికా మండలి, కేంద్ర ఆహార శాఖల మధ్య చాలా భేదాభిప్రాయాలు వున్నట్లు రాజకీయ వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఈ పరిస్థితులను చక్కబరచటానికి హెచ్చుగా సరకును పంపిణీ చేయటం తప్ప వేరే గత్యంతరం లేదని, దురదృష్టవశాత్తు ప్రణాళికా మండలి ఏది తలపెట్టినా అందుకు భిన్నంగానే పరిస్థితులు ఎదురవుతున్నవనీ రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ఆహార ధాన్యాల ఉత్పత్తి పంపిణీ కార్యక్రమాలకు సంబంధించినంత వరకూ, కేంద్ర వ్యవసాయశాఖ రాష్ట్ర ప్రభుత్వాలతో సన్నిహిత సంబంధం కల్గి ఉన్నది. ఈ వ్యవహారం అంతా రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధపడివున్నందున, ఈ సమస్యను కేంద్ర వ్యవసాయశాఖ మాత్రమే అదుపులో పెట్టగలదు.

ధరలను తగ్గించటానికి హెచ్చుగా ఉత్పత్తి చేయటంతప్ప వేరే గత్యంతరం లేదని దక్షిణ రాష్ట్రాలకు సంబంధించిన ఒక ముఖ్యమంత్రి అన్నారు. ఈ ధరల సమస్యలకు సంబంధించినంత వరకూ రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కేంద్ర వ్యవసాయశాఖ [illegible] ఆధారపడుతున్నవి.

చెరకుసాగు రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం

ఈ ఏడు అదనంగా 5 లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి చేయాలని సంకల్పించిన ఫలితంగా రైతులు హెచ్చుగా చెరకు సాగు చేయ

(మిగతా 8 వ పేజీలో)

కాంగ్రెసువారు పరస్పరం నిందించుకుంటే తీవ్ర చర్యలు

ఎంతపెద్ద వారికైనా క్షమించేది లేదని దేశీయాంగమంత్రి హెచ్చరిక

ఇండోరు, ఆగస్టు 4—

కాంగ్రెసువారు బహిరంగంగా పరస్పరం నిందించుకోరాదన్న పార్లమెంటరీ బోర్డు ఆదేశాన్ని ఉల్లంఘించే కాంగ్రెసు కార్యకర్తలందరిపైన తీవ్రమైన క్రమశిక్షణ చర్యలు తీసుకొనడం జరుగుతుందని దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మధ్యప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తల సమ్మేళనంలో నిన్న మాట్లాడుతూ హెచ్చరించారు.

శ్రీ శాస్త్రి ఇంకా ఇట్లా అన్నారు: "కాంగ్రెస్ వారు బయటబడి తిట్టుకుంటూ పత్రికా ప్రకటనలు చేయటం సహించలేని సహించరాని విషయం. ఎంత పెద్దవాడైనా ఎంత శక్తివంతుడయినాసరే ఈ నేరానికి శిక్షను తప్పించుకోలేడు.

నెహ్రూ త్వరలో కొన్ని నిర్ణయాలు చేస్తారు

"వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు వారిలో చీలికలు వచ్చి కీచులాడుకొంటూ ఎక్కువయిపోవడంతో ప్రధాని శ్రీ నెహ్రూకు చాలా విచారంగా ఉన్నది. ఈ తీవ్రమైన సమస్య పరిష్కారానికి శ్రీ నెహ్రూ ఏ నిర్ణయాలు చేస్తారో తెలియదు. త్వరలోనే కొన్ని నిర్ణయాలుచేస్తారు.

"కాంగ్రెసు వారు కీచులాడుకొనడంకోసం ఇప్పుడు 'కొత్త తంత్రాలు' పన్నుతున్నారు. తమ నాయకులపైన ముఖ్యమంత్రులపైన ఆరోపణలు చేసి వారిని అపఖ్యాతిపాలు చేస్తున్నారు. ఈ ఆరోపణలు ఎక్కువగా అవినీతిని గురించే ఉంటున్నాయి. అయితే నాయకులపైగానీ, ముఖ్యమంత్రులపై కానీ ఇటువంటి ఆరోపణలు అసలే చెయరాదనికాదు. ఇది నెమ్మదిగా చేయవలసిన పని.

"పార్టీ అధిష్టాన వర్గానికి సమర్పించే ఈ ఆరోపణలను బహిరంగంగా ప్రకటించడం కూడా జరుగుతున్నది.

వరసగా పిలిచి చీవాట్లు

"దక్షిణ రాష్ట్రాలలో కంటే హిందీ మాట్లాడే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో కాంగ్రెసు వారి కీచులాటలు మరీ ఎక్కువవుతున్నాయి. ఈరాష్ట్రాల నుంచి పంజాబ్ రాజస్థాన్‌లలోకి కూడా ఈ అంటువ్యాధి వ్యాపించింది.

"ఆంధ్రప్రదేశ్, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోని కాంగ్రెసు వారిలో వ్యతిరేక ముఠాలకు చెందిన వారిని జట్లు జట్లుగా ఢిల్లీకి పిలిపించి వారి అభిప్రాయాలు ఏమిటో విశదీకరించవలసిందిగా అడిగి తెలుసుకొని అభిప్రాయ భేదాలను సరిచేసి, పోట్లాడుకోవద్దని హితవు చెప్పటంపై ఏర్పాట్లు జరుగనున్నాయి.

ప్రతిపక్ష నాయకులతో ప్రధాని సమావేశం

ఢిల్లీ, ఆగస్టు 4—ప్రధాని శ్రీ నెహ్రూ ఆగస్టు 11 తేదీకి పార్లమెంటు ప్రతిపక్ష నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.

సరిహద్దులలో సరికొత్త పరిణామాలను గురించి ఆ సందర్భంలో ప్రతిపక్ష నాయకులకు తెలియచేస్తారని భావిస్తున్నారు.

లక్నో, ఆగస్టు 4—మొన్న ఇక్కడ అమీనాబాద్ పార్కువద్ద షియా, సున్నీ ముస్లింవర్గాల మధ్య జరిగిన అల్లర్ల సందర్భంగా పోలీసులు నిన్న 72 మందిని అరెస్టు చేశారు.

ప్రతిఫలాపేక్ష లేనివారి విభాగం

"అధికారంకోసం ప్రాకులాడకుండా, ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రజాసేవచేసే నిస్వార్థపరులయిన కార్యకర్తలతో కాంగ్రెసు సంస్థలో ఒక సరికొత్త విభాగాన్ని ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఈ విభాగంలోని సభ్యులు కేవలంసంస్థ అభివృద్ధికే కృషిచేస్తూ ఉండాలి. పదవులను ఆశించరాదు. పార్టీ చెప్పే పనులు చేస్తూ ఉండాలి."

మధ్యప్రదేశ్ కాంగ్రెసు వారిని గురించి శ్రీ శాస్త్రి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ అభిప్రాయ భేదాలు మరచి సమైక్యంగా ప్రజాసేవ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

"ఈ తత్వాలు కట్టిపెట్టి ఏకంకాకపోతే ఈ రాష్ట్రంలోనూ కాంగ్రెసు అసలే తుడిచిపెట్టుకపోతుంది. ఈ (మధ్యప్రదేశ్ కాంగ్రెసు వారు) జగడాలు మీలో చీలికలు, ఇప్పటికే శాసన సభలో కాంగ్రెసు పక్షాన్ని అల్పసంఖ్యాక పక్షంగా మార్చివేశాయి"—అని శ్రీ శాస్త్రి హెచ్చరించారు.

వృధావ్యయం నిరోధంకై కొత్త నిబంధనలు

కేంద్రం తయారుచేస్తున్నట్లు దేశీయాంగమంత్రి వివరణ

ఇండూరు, ఆగస్టు 4—

పరిపాలనలో వృధావ్యయం జరగకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను రూపొందిస్తున్నదని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ ప్రకటించారు. ప్రభుత్వ ఖర్చును తగ్గించడానికి అవకాశం వుందని వారు అంగీకరించారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు కర్తల సభలో ప్రసంగిస్తూ వారు పైవిధంగా అన్నారు. తాత్కాలిక కాంగ్రెసు సంఘ సమావేశకర్త శ్రీ ఆర్. డి. తోట్లా అధ్యక్షత వహించారు. కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ, ముఖ్యమంత్రి శ్రీ మండ్లోయ్ మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కైలాసనాథ్‌కట్జూ, రాష్ట్రమంత్రులు, ఉపమంత్రులు పెక్కుమంది శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు హాజరైనారు.

ప్రజలపై కొత్తగా విధించిన పన్నులను సమర్థిస్తూ ఇప్పుడు దేశంలో పరిస్థితుల దృష్ట్యా అవి అవసరమని శ్రీ శాస్త్రి అన్నారు. దేశరక్షణ బలాన్ని పెంపొందించడానికి ఎక్కువ ధనం సమకూర్చుకో వలసిందని వారు అన్నారు.

పన్నులకు ప్రత్యామ్నాయం కూటాల్లో చేరడం

శ్రీ శాస్త్రి ఈ సందర్భంలో ఇంకా ఇలా ప్రసంగించారు:—"పన్నులకు ప్రత్యామ్నాయం ఏదో ఒక సైనిక కూటమిలో చేరడం అలా చేస్తే వ స్వాతంత్ర్యాన్ని, ఆత్మగౌరవాన్ని కోల్పోయిన వారమవుతాము. మనం జాతి సత్వానికి దిగజారినట్లు బాధపడవలసి వస్తుంది.

"ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పినట్లు పెద్ద దేశం చేయవలసింది ఏమిటంటే అభివృద్ధి చెందని దేశాలు అభివృద్ధి చెందేందుకు సహాయం చేయడం.

"భారతదేశం అదనపు బాధ్యతా భారాన్నిపూర్తిగా భరించడం లేదనీ కొన్ని విదేశాలవిమర్శిస్తున్నాయి. కాని ఇప్పుడు మనంచేస్తున్న త్యాగాలను, భరిస్తున్న పన్నులను చూచి ప్రశంసిస్తున్నాయి. భారత ప్రభుత్వం ఎంతో సాహసంతో కొత్త పన్నులను విధించిందని అమెరికా మాజీ రాయబారి శ్రీ గాల్‌బ్రైత్ వీడ్కోలు సందర్భంలో ప్రశంసించారు. ప్రజలనుంచి తీవ్ర విమర్శలను ఎదుర్కోవలసి వస్తుందని తెలిసి కూడా ప్రభుత్వం సాహసంగా ఈ చర్య తీసుకున్నదని శ్రీ గాల్‌బ్రైత్ మెచ్చుకున్నారు.

"అవరోధాలు ఎన్ని ఎదురైనా సరే దేశరక్షణ బలాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కృతనిశ్చయమైంది. అందుచేత సైనిక సన్నాహాలకు కేటాయింపును రెట్టింపు చేసింది.

చైనా ప్రమాదకర వైఖరి

"చైనా భారీఎత్తున సేనలను సమీకరించుకుంటోంది. విశేషంగా ఆయుధాలు సేకరించుకుంటున్నది. చైనా మనపై దాడిచేయవచ్చు, చేయక పోవచ్చు. అయినప్పటికీ మనం సన్నద్ధులమై ఉండాలి. చైనా విమానదాడులకు కూడా మనం సిద్ధంగా ఉండాలి.

"సంయుక్త విమాన విన్యాసాల విషయంలో మనం తీసుకున్న నిర్ణయం అభ్యంతరకరమైనది కాదు. చైనా, పాకిస్తాన్‌ల మధ్య స్నేహం పెరుగుతోంది. ఆ రెండు దేశాలు ఉమ్మడిగా దాడి జరిపినా ఎదుర్కోడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మనకు సహాయంచేయగల దేశాలన్నింటినుంచీ సహాయం స్వీకరిస్తాము. ఆయుధాలు కొనే విషయంలో ఒక ప్రతినిధి వర్గాన్ని మాస్కోకు కూడా పంపించాము.

"పర్వత ప్రాంతాల్లో, ఎత్తు ప్రాంతాల్లో యుద్ధం చేయడంలో మన సైనికులకు విస్తృతమైన శిక్షణ యిస్తున్నాము. ఎటువంటి పరిస్థితినైనా భారతదేశం ఎదుర్కొకలిగి ఉంటుంది. ఇంతవరకు సన్నాహం ఏమీ లేకుండా మన సైన్యం సాహసోపేతంగా పోరాడింది. ఇప్పుడు సర్వసన్నాహాలు చేసుకున్నాము గనుక మరింత శక్తివంతంగా శత్రువులను ఎదుర్కొకలుగుతాము."

సిక్కింం సరిహద్దు ఉల్లంఘన

ఢిల్లీ అసమ్మతి పెకింగ్ తిరస్కారం: ఎదురు ఆరోపణ

పెకింగ్, ఆగస్టు 4— సిక్కింంలోకి అక్రమంగా చొచ్చుకొని వచ్చినట్లు భారతదేశం చేసిన ఆరోపణ నిజం కాదని చైనా ఖండిస్తూ, అదే ప్రాంతంలో భారతదేశం చైనా సరిహద్దును ఉల్లంఘించినట్లు ఎదురు ఆరోపణ చేసింది.

జూలై 31తేది చైనా విదేశాంగశాఖ పత్రంలో 'అసత్యాలపై ఆధారపడి నిర్హేతుకంగా భారతదేశం ప్రకటించిన అసమ్మతిని ఇచ్చితంగా' తిరస్కరించినట్లు నవచైనా వార్తాసంస్థ నిన్న ఒక ప్రకటనచేసింది.

వాస్తవానికి (సిక్కింం సరిహద్దు వద్ద) నాథులా కనుమదాటివచ్చి చైనా భూభాగంలో అనేక సైనిక కేంద్రాలు నిర్మించినది భారత సేన అనికూడా చైనా పత్రంలో పేర్కొన్నారు.

రాజీనామా విషయం ఇప్పుడు చెప్పలేను

మంత్రి శ్రీ పాటిల్ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 4— 'నా రాజీనామా విషయమై చెప్పగలిగిన వార్తలేమీ లేవు' అని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ పత్రికా ప్రతినిధులతో అన్నారు. ఈ వ్యవహారం ఇంకా ఒక రాగానికి రాలేదు. పరిస్థితి ఎట్లావున్నా ఈ విషయమై చర్చించదలచుకోలేదు' అని వారన్నారు.

దక్షిణ రాష్ట్రంలో చక్కెర ఉత్పత్తి పెంచే విషయమై దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరుపటానికి మంత్రి శ్రీ పాటిల్ ఈ రోజు ఉదయం హైదరాబాదుకు వచ్చారు.

వారు ఈ రోజు మధ్యాహ్నం 3—30 గంటలకు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకొంటారు.

ఆంధ్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు

హైదరాబాదు, ఆగస్టు 4—రాష్ట్ర శాసనసభ సభ్యులు శ్రీ ఆర్. దశరధరామిరెడ్డి నేడు ఆంధ్రప్రదేశ్ సహకారబ్యాంకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ బి. నరసింహారెడ్డి ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక అయ్యారు.

మాజీ సహకార రిజిస్ట్రారు, శ్రీ జి.చంద్రశేఖరం శ్రీ దశరధరామరెడ్డి పేరును అధ్యక్ష స్థానానికి ప్రతిపాదించారు. శ్రీ నరసింహారెడ్డి పేరును ఉపాధ్యక్ష పదవికి శ్రీ పి. వి. సుబ్బయ్య చౌదరి ప్రతిపాదించారు.

కాశ్మీర్‌పై దాడికి పాకిస్తాన్ సన్నాహం

సరిహద్దు వెంబడి పాక్ సేనల అసాధారణ సమీకరణ

ఢిల్లీ, ఆగస్టు 4—

చైనా సహకారంతో వచ్చే కొన్ని వారాలలో కాశ్మీర్‌పై దండయాత్రకు పాకిస్తాన్ సంసిద్ధం అవుతున్నట్లు కనిపిస్తున్నదని పంజాబ్ ప్రభుత్వ వర్గాలు చెప్పినవి.

దండయాత్రకోసం పాకిస్తాన్ సేనలు క్రియాపూర్వకమైన సమగ్ర విన్యాసాలు జరుపుతున్నట్లు పంజాబ్ రాజధానికి సమాచారం అందినది.

పాకిస్తాన్ సాయుధబలాల ఉన్నతోద్యోగి ఒకరు కాల్పుల విరమణరేఖ వెంబడి అగ్రస్థావరాలను తనిఖీచేసి, సేనా శతులకు కొన్ని ఆదేశాలు యిచ్చారు.

చండీఘర్‌లో లభించిన సమాచారం ప్రకారం లాహోర్ రావల్పిండి సెయిల్‌కోట లయాల్‌పూర్ జిల్లాలలో పాకిస్తాన్ సేనలకు విశేషంగా అభ్యర్థులను చేర్చుకుంటున్నారు.

భారత—పాకిస్తాన్ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ సేనలను పెద్ద పెట్టున కేంద్రీకరిస్తున్నట్లు కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలను ఢిల్లీలోని అధికార వర్గాలు ధ్రువపరుస్తున్నవి.

అయినప్పటికీ సరిహద్దు వెంబడి స్థానికంగా అప్పుడప్పుడు మామూలు పరిమాణం కన్నా ఎక్కువ మోతాదులో పాకిస్తాన్ సేనలను సమీకరించినట్లు విశ్వసనీయమైన వార్తలు ఇప్పటికి చేరినవి.

కాశ్మీర్ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ సంరంభం వృద్ధి అయినట్లు, కాశ్మీర్, పంజాబ్ ప్రభుత్వాలకు సన్నిహితమైన వర్గాలు వార్తలు పంపినవి.

కాశ్మీర్ జాతీయ మహాసభ చర్చలు

శ్రీ నగర్, ఆగస్టు 4—కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యవర్గం నిన్న యిచ్చట సమావేశమై భారతదేశ సరిహద్దులలో చైనా పాకిస్తాన్ ముప్పును గురించి చర్చించారు.

గంటకుపైగా జరిగిన ఈ సమావేశంలో అంతరంగికస్థితిలో జాతీయ మహాసభ పాత్రను గురించి కూడా చర్చించారు.

పరిస్థితి ఎలా ఉండినప్పటికీ ప్రాదేశిక సమైక్యతా రక్షణలో కాశ్మీర్ తన పాత్రను నిర్వహిస్తుందని తీర్మానించారు.

తర్వాత మహాసభ అధ్యక్షుడు ఖ్వాజా గులాం మహమ్మద్ మాట్లాడుతూ శాసనసభ ఉపఎన్నికలకు మహాసభ అభ్యర్థుల పేర్లను త్వరలో వెల్లడిస్తామని చెప్పారు.

నిస్సైనిక ప్రాంతంలో చైనా పౌర కేంద్రాల నిర్మాణం

—శ్రీ బారువాకు ప్రధాని వివరణ

ఢిల్లీ, ఆగస్టు 4—

ఉత్తర సరిహద్దులోని 20 కిలోమీటర్ల నిస్సైనిక మండలంలో చైనావారు పౌర కేంద్రాలు నిర్మించినట్లు, అవి పౌర కేంద్రాలకన్నా కొంత విభిన్నమైనవని ప్రధాని నెహ్రూ తనకు చెప్పినట్లు పార్లమెంటులోని ప్రజాసోషలిస్టు సభ్యుడు— శ్రీ హేంబారువా నిన్న ఇచ్చట చెప్పారు.

ఇటీవల సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి వచ్చిన శ్రీ బారువా నిన్న ప్రధానితో 50 నిమిషాలసేపు సమావేశం జరిపారు.

పౌరకేంద్రాలకు సైనిక బలం అండగా ఉన్నదని, చైనావారు దండయాత్రకు వారి శక్తిని వృద్ధి చేసుకున్నట్లు కూడా శ్రీ నెహ్రూ చెప్పారని శ్రీ బారువా తెలియజేశారు.

భారతదేశంపై చైనా కొత్తగా దాడిచేసే అవకాశాన్ని గురించి శ్రీ నెహ్రూ మాట్లాడుతూ వర్షాకాలంలో ఉభయపక్షాలవైపు చిక్కులుకలవని చెప్పినట్లు శ్రీ బారువా పేర్కొన్నారు.

పెకింగ్‌లోని సింహళమాజీ రాయబారి శ్రీ ఎ. బి. పెరీరా ప్రకటనను ప్రధాని దృష్టికి తీసుకొని రాగా శ్రీ పెరీరా చెప్పిన విషయాలు తప్పు అని, పెకింగ్‌లో ఆయన విన్నసంగతిని

(మిగతా 4 వ పేజీలో)

కాంగ్రెసు సభ్యత్వ జాబితాలపై అప్పీళ్ల విచారణ సమాప్తి

అన్యాయం జరిగినట్లు అధికార పక్షం ఫిర్యాదు చేస్తుందట

హైదరాబాదు, ఆగస్టు 4—

రాష్ట్ర కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వ జాబితాలపై పరిశీలనసంఘం సమర్పించిన నివేదికకు భిన్నంగా వచ్చిన అప్పీళ్ళను కేంద్ర కాంగ్రెసు ప్రతినిధి శ్రీ బన్సీలాల్ పూర్తిగా పరిశీలించి నిన్న ఢిల్లీకి వెళ్ళారు. పై నివేదికను గురించి శ్రీ బన్సీలాల్ ఎదుట వ్యాఖ్యానం చేయలేకపోయినా, వారు తమ నివేదికను కేంద్ర కాంగ్రెసుకు, రాష్ట్ర కాంగ్రెసుకు సమర్పించనున్నారు. కర్నూలు, గుంటూరు, తూర్పు గోదావరి, మహబూబ్ నగర్, హైదరాబాదు జిల్లాలకు సంబంధించినంతవరకూ అసంతృప్తి వర్గంనుంచి హెచ్చుగా అప్పీళ్లు వచ్చినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు సభ్యత్వ జాబితాలు ప్రచురణకై నియమించిన త్రిసభ్య సంఘం వారు శ్రీయుతులు ఎన్. పి. చెంగల్రాయనాయుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ జి. గం. వెంగళరావు సమర్పించిన పరిశీలన నివేదికపై హెచ్చు ఫిర్యాదులు అప్పీళ్లు వచ్చినందున, విచారణకై కేంద్ర కాంగ్రెసు సంఘం శ్రీ బన్సీలాల్‌ను పంపింది.

శ్రీ బన్సీలాల్ తమకు చాల అన్యాయం చేశారని ప్రస్తుతం ఆంధ్ర వ్యవహారాలను చూచుకొంటున్న శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి అధికార పక్షం వారు ఫిర్యాదు చేయనున్నారు.

చిత్రజగత్తు!

'ఇదిగో సర్వారాయా! ఇందులో మంచినీళ్ల గ్లాసు ఏదో... కాఫీ గ్లాసు ఏదో చెప్పావంటే — ముందు మంచి నీళ్ళు త్రాగి, తర్వాత కాఫీ తాగుతాను...'

ఉషా ఫానులు

ఉషా ఫానులు ఇప్పుడు సులభమైన నెలసరివాయిదాలలో, అదనపు ఖర్చులేకుండ లభించును. వివరాల [illegible], దిగువచోట్ల మా షో రూములను దయచేసి విచ్చేయుండి.

ప్యారేలాల్ మల్‌హోత్ర

షో రూంలు, ఉషా సూయింగ్ మెషిన్స్ అండ్ ఫాన్సు

సార్కురోడ్డు విజయవాడ—1 — ఏలూరు రోడ్డు, విజయవాడ—2

ఫోను: 893 ఫోను: 1282

ఇంకను గుంటూరు, తెనాలి, చీరాల, నెల్లూరు, కడప, మాచర్ల, గుడివాడ, మచిలీపట్నం [illegible] లో దొరుకును.

తేలిక వాయిదాలు

అదనపు ధర లేకుండా..

● ఈ అవకాశము కొద్ది కాలము వరకే.

● అన్ని ఉషా సీలింగ్ ఫ్యాన్లకు [illegible] గ్యారంటీ [illegible] దీర్ఘ జీవితమును విశ్వసించవచ్చు అని జ్ఞాపకముంచుకోండి.

● మరిన్ని వివరములకు సమీపములోనున్న ఉషా డీలరును కలవండి.

ఉషా

ఇప్పుడే కొనండి [illegible]

[illegible] ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా

కాలెండర్లు

మా క్రొత్త ఆకర్షణీయమైన డిజైన్లు గల ఫొటో ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఏజంట్లు కావలెను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:-

CHIDAMBARAM LITHO PRESS, Post Box No. 43, SIVAKASI.

నాకాస్

వేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి వివిధమూలికలతో తయారైన ఆయుర్వేద ఔషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంతకాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 డ్రా. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసన్ హౌస్,

విజయవాడ—2.

శివకాశి సూపర్ సెలెక్టెడ్ కాలెండరు – 1964

ఏజెంట్లు కావలెను

మంచి కమీషను

వివరములకు:

శాన్ ఆఫ్‌సెట్ పిక్చర్స్

1-1-385, గాంధినగర్,

హైదరాబాద్ – 20.

తంతి: RELIABLE. – ఫోన్: 33904

(హెడ్డాఫీసు :— శివకాశి)

BOILER TUBES

స్టీల్ అండ్ హైడ్రాలిక్ పైపులు

M. J. PATEL & CO.,

117, Nagdevi St., BOMBAY-3.

Phone: 321816

టెండరు నోటీసు

అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానమునకు క్రొత్త రథం కట్టుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. రథం ఎస్టిమేటు రు. 26000 లు. డిపాజిట్ చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలెను. ఆఖరు తేదీ 26—8—'63 వ తేదీ సా. 4 గం. లకు టెండర్లు తీసుకుని యీ దిగువ సంతకముగల వారి ఆఫీసులో ఆ తేదీ సా. గం. 4—30 ని.లకు ట్రస్టు బోర్డు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ఎస్టిమేటు వివరములు, టెండరు షరతులు, ఇతర వివరములు ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

సూరీల మునెయ్య, బి. ఏ.,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

దేవస్థానం ఆఫీసు, అంతర్వేది,

తూ. గో. జిల్లా.

సంగ్రహ ప్రకటన

ప్రకటన

ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, స్క్రీన్ పత్రికలను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు నంద్యాలకు మా ఏజంటుగా శ్రీ గుండా సుబ్బారాయుడిగారి కుమారుడు శ్రీ బి. డి. ఎల్. నారాయణశెట్టి, యారన్ మర్చంట్, నంద్యాల వారిని 2—8—1963 నుండి నియమించినాము.

సర్క్యులేషన్ మేనేజరు,

ఆంధ్రప్రభ లిమిటెడ్, చిత్తూరు.

'జవహరిన్'

డా॥ డి. కె. రాయ్ కనిపెట్టిన క్రొత్త క్రిమినివారకౌషధం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కలకత్తా, ఆగస్టు 3—కలకత్తా శాస్త్రజ్ఞుడు డా. డి. కె. రాయ్, సర్వ అంటు జాడ్య క్రిమి నివారక ఔషధాన్నొకదానిని, కొత్త రకం ఆంటిబయోటిక్‌ను కనిపెట్టారనీ, ఇది కొన్ని రకాల రక్త పాండువులను కూడా నివారించగలదనీ తెలుస్తున్నది.

'జవహరిన్' అన్న పేరిట ఈ ఔషధంలో కుళ్లిపోయిన బంగాళాదుంపలపై పట్టిన బూజు నుండి (ఫంగస్) అతి సులభమైన పద్ధతిలో 'కల్చర్' తయారుచేసి ఉపయోగిస్తారట. ఈ మందు తయారీలో కావలసిన శాస్త్రీయ పరికరాలతోసహా అన్నీ స్వదేశంలోనే తేలికగా చేసుకో వచ్చును గనుక 'విదేశీ మారకం' ఇబ్బంది ఎంతమాత్రం ఉండదట.

సామాన్యంగా ప్రస్తుతం వాడుకలో ఉన్న ఏ ఆంటి బయోటిక్ మందుకూ దీనికి ఉన్న శక్తి ఎంత మాత్రం తీసిపోనిదిగా పోలికలూ లేవు.

కుందేళ్లు, తెల్ల ఎలుకలు మొదలైన వాటిపై ప్రయోగించి క్రిములను ప్రయోగించి ఈ మందుతో చికిత్సచేసి చూడగా చాల బాగా పని చేసినట్లు తేలిందట. ఎలుకల రక్త పాండుర వ్యాధిని (లుకీమియా) తెప్పించి, ఈ మందు వాడగా పరుమిచ్చినదట. అలాగే మొండి వ్రణాలకు కూడా ఎలుకలకు అంటు గట్టి చికిత్స చేయగా ఈ మందుతో గొప్ప గుణం కనిపించినదట.

ఈ మందు వాడకంలో మరొక సుగుణం మత్తు కల్గించకపోవటం. పెద్ద మోతాదులలో కోలుంకు ఈ మందు పరుసగా 'ఇంజెక్షను' చేసి చూడగా ఏట్టి దుర్గుణాలూ కూడా ప్రకోపించలేదట.

డా. రాయ్ "కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చి" వారు నిర్వహిస్తున్న శస్త్ర ప్రయోగశాలలో ప్రస్తుతం పని చేస్తున్నారు.

నదీజలాల తగాదా కుటుంబఛిద్రంమాత్రమే

జాతీయైక్యతను భంగం చేయరాదు-నిజలింగప్ప

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 3—

నదీజలాల తగాదా దేశ ఐక్యతను భంగపరచరాదు. ఇటువంటి తగాదాలు కుటుంబంలో జగడాల వంటివే. మనమంతా ఒకే పార్టీవాళ్ళం. ఒక్కోసారి మనం పోట్లాడుకోక తప్పదు- అని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ అన్నారు.

ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ— ఇది మొగుడు—పెళ్లాం కలహం వంటిది. (సభలో నవ్వులు). అయితే నా "కుటుంబంలో" సోదరుల ఇటువంటి కలహాలు లేవు (ముళ్లీ నవ్వులు)—అని శ్రీ నిజలింగప్ప చమత్కరించారు.

పరిపాలనా సౌలభ్యం కోసమే భాషారాష్ట్రాలు

శ్రీ నిజలింగప్ప ఇంకా ఇట్లా అన్నారు: పరిపాలనా సౌలభ్యం కోసమే భాషారాష్ట్రాల విభజన జరిగింది. ఈ విభజన జాతీయైక్యతను విచ్ఛిన్నంచేసే పక్షంలో ఈ భాషారాష్ట్రాలనే అడ్డుచేయాలి.

నా అభిప్రాయం కృతకమైనదే (సభలో నవ్వులు).

ఎవరి ప్రాంతాన్ని వారు అభివృద్ధి చేసుకోవాలని నదీ జలాలపై మనం పోట్లాడుకొంటున్నాము. మా ప్రాంతం (మైసూరు) శ్రేయస్సు కోసం మేము పోట్లాడుతున్నాము. అయితే పొరుగువారి అభిప్రాయాలు కూడా గౌరవిస్తాము. ఇచ్చిపుచ్చుకోలు పద్ధతిలో ఈ జగడం తీరిపోవాలి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ కూడా ఇందుకు అంగీకరిస్తారనుకొంటాను.

అందరికీ ప్రయోజనాలు

కొందరికి 'అత్యధిక' ప్రయోజనాలు కూడదు. అందరికీ చాలా ప్రయోజనాలు కావాలి (నవ్వులు).

నేను (శ్రీ సంజీవరెడ్డి), శ్రీ కన్నంవార్ కలసి సర్వామోదయోగ్యమైన ఒక అంగీకారానికి రాగలమని ఆశిస్తున్నాను.

"దృఢనిశ్చయం, మంచిశీలం గలవారు కీలకమైన స్థానాలలో ఉంటే దేశం బాగుపడుతుంది. ఇటువంటి యోగ్యతలు గల వాయకులలో శ్రీ సంజీవరెడ్డి ఒకరు.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ కన్నడ వారు, శుభరాష్ట్రీయులు ఇతర అల్పసంఖ్యాకులను బాగా చూస్తున్నారు. ఇందుకు సంతోషిస్తున్నాను. వారు ఆంధ్రప్రదేశ్ వారుగానే భావించి ఆంధ్రపురోభివృద్ధికి సహకరించాలి.

శ్రీ సంజీవరెడ్డి సమాధానం చెప్తూ తనకు అభినందనలు తెలిపినవారికి కృతజ్ఞతలు తెలియజేశారు. జన్మదిన సమయంలో ఆంధ్రలో శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు శంకుస్థాపన జరుగడం వల్లనా 51 వ సంవత్సరం నా జీవితంలోకల్లా చాలా ముఖ్యమైనది, నాకు సంతృప్తికరమైనది అయినది." అని శ్రీ రెడ్డి అన్నారు.

నదీ జలాల సమస్యను గురించి ప్రస్తావిస్తూ "మన అందరికీ కూడా కావలసినన్ని నీరు కృష్ణా గోదావరి నదులలో ఉన్నాయి. లోటు ఇప్పుడప్పుడే ఉండదు. ఏ ముప్పై ఏళ్లకు లోటు వాటిల్లే ఉంటుందేమో. ఇప్పుడు 92 శాతం నీరు సముద్రం పాలయిపోతున్నది" అని శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

చిత్తూరు జిల్లాలో సాంద్ర వ్యవసాయం

నగరి, ఆగస్టు 3—చిత్తూరు జిల్లాలో ఉన్న 25 సమితులలో 12 సమితులలో మాత్రం సాంద్ర వ్యవసాయ పథకాన్ని అమలు జరుపడం జరుగుతున్నదనీ, మిగిలిన సమితులలో సాంద్ర వ్యవసాయ పథకాన్ని అమలు పరచడానికి కావలసిన వాతావరణం లేదనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీ కృష్ణమూర్తి "ఆంధ్రప్రభ" విలేఖరితో అన్నారు.

"జిల్లాలో ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో మాత్రం వర్షాలు పడి వేరుసెనగ విత్తనాలు వేయడం జరిగిందనీ, కొన్ని ప్రాంతాలలో విత్తనాలు వేయలేదని కూడా చెప్పారు.

శ్రీ కృష్ణమూర్తి ఈ సమితిలో సాంద్ర వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు పరిచిన గ్రామాలను పరిశీలించి వచ్చారు. (ప.వి.)

భారత వైద్య పరిశోధనలకు అమెరికా సహాయం

ఢిల్లీ, ఆగస్టు 2—భారతదేశంలో వైద్య శాస్త్ర పరిశోధనలకై అమెరికా ప్రభుత్వం పి. యల్. 480 సహాయ పథకం క్రింద నాలుగు గ్రాంట్లను మొత్తం రు. 15,58,090 లకు మంజూరు చేసింది.

ఢిల్లీలోని భారతీయ వైద్య పరిశోధక సంఘానికి రు. 600000 లు. (మూడు సంవత్సరాలపాటు) బొంబాయిలోని అంధుల ఉద్ధరణ జాతీయ సంఘానికి రు. 5,00000 (మూడు సంవత్సరాలు) మధ్యప్రదేశ సాగర్ విశ్వవిద్యాలయానికి రు. 6800 (ఒకటిన్నర సంవత్సరాలపాటు) మద్రాసు వైద్య కళాశాలకు రు. 4,01,290 లు (ఐదు సంవత్సరాలకు) ధన సహాయం మంజూరు చేశారు.

ఉద్యోగావకాశాల దృష్ట్యా చదువులు

కేంద్ర విద్యాశాఖచే పరిశీలనసంఘ నియామకం

ఢిల్లీ, ఆగస్టు 3—ఉద్యోగావకాశాల దృష్ట్యా విద్యా విధాన సమస్యలను పరిశీలించేందుకు కేంద్ర విద్యాశాఖ ఒక ప్రత్యేక సంఘాన్ని ప్రణాళికా సంఘ విద్యా సభ్యులు ఆచార్య యం. ఎస్. థాకర్ నాయకత్వాన నియమించింది.

శ్రీయుతులు పి. ఎన్. కృపాల్, డా: సి. డి. దేశముఖ్, జి. డి. బిర్లా, టి. కె. చంద్రశేఖరన్, అబ్దుల్‌ఖాదిర్, రాంభోల్ ప్రసాద్, వి. కె. రామస్వామి పీతాంబరదాస్, టి. జి. పటేల్, ఆర్. ఏ. గోపాలస్వామి, ఎ. సి. దేవెగౌడ దీనిలో సభ్యులుగా ఉంటారు.

ఈ సంఘం ముఖ్యంగా క్రింది అంశాలను పరిశీలిస్తుంది:

వివిధ విద్యాస్థాయిలలో విద్యావంతులు ఎంతమంది తయారవుతున్నా కోరకులు కనబడుతున్నాయి, అట్లా తయారవుతున్నవారికి ఎందరికి ఉద్యోగావకాశాలు కనబడుతున్నాయి."

విద్యావంతుల తయారీకి, ఉద్యోగాల సృష్టికి, సంబంధం కుదిర్చే పద్ధతిలో సూచనలు చేయవలసిందిగా సంఘాన్ని కోరారు.

విద్యావంతులకు ఉద్యోగాలు చూపుకూర్చేటందుకు, ఎట్టి పద్ధతులు అవలంబించి, ఉద్యోగావకాశాలు పోషణ పరిచేందుకు నిర్వహించే సంఘం ఎట్లా ఉండాలో కూడా సూచించవలసి కోరారు.

రాష్ట్రంలో నాలుగు విజ్ఞాన మందిరాలు

ప్రొద్దుటూరు పాఠశాలలకు మంజూర్లపై మంత్రి ఉమాపణ

హైదరాబాదు, ఆగస్టు 2— రాష్ట్రంలో 4 విజ్ఞాన మందిరాలు జరుపుతున్నదనీ, ఈ సంస్థలకు 1961—62 లో ప్రభుత్వం రూ. 33669—51 ఖర్చు చేసిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శాసనసభలో అన్నారు.

శ్రీ పి. హెచ్. లక్ష్మయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ పురపాలక సంఘాలలోని ప్రాథమిక పాఠశాలలో, ప్రత్యేక పాఠశాలలకు మాతన వేతనాలకు సంబంధించిన ఉద్యోగు మంజూర్ల విషయంలో ప్రభుత్వం విధానం విశదీకరణ చూపడంలేదని మంత్రి అన్నారు.

కాని కడప జిల్లా ప్రొద్దుటూరు పాఠశాలలను గురించి పిర్యాదు చేయగా మంత్రి సరియైన సమాధానం ఇవ్వలేక సభలో క్షమాపణ కోరారు.

రాష్ట్రంలోని 4 విజ్ఞాన మందిరాలు భూసార నీటిపారుదలకు సంబంధించిన శాస్త్రీయ ప్రయోగాలలో కృషి చేస్తున్నవని గ్రామీణ ప్రాంతాలలో శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రచారం చేస్తున్నవని మంత్రి అన్నారు.

ఈ విజ్ఞాన మందిరాలను పూర్వం కేంద్రమే నిర్వహిస్తూ వుండేదనీ, ప్రస్తుతం రాష్ట్రానికి బదిలీ చేసినందున రాష్ట్ర ప్రభుత్వమే భరించవలసి వస్తున్నదనీ ముఖ్యమంత్రి అన్నారు.

వెంకటగిరి యానాది బాలురకు దానం

వెంకటగిరి, ఆగస్టు 3 శ్రీ ఎస్. మోరయ్య ఉపాధ్యాయవృత్తి చేస్తూ నిర్విరామంగా కృషి చేసిన ఫలితంగా స్థాపించిన ఏనాది బాలుర వసతి గృహంలో వుండే 27 మంది యానాది బాలురకు గుప్తదానం ద్వారా లభ్యమైన రు. 1000 విలుగల ఉడుపులు—పలకలు, పుస్తకాలు. నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ రాజగోపాల్ ఇటీవల పంచిపెట్టారు.

ఆనాటి సభకు శ్రీ పాదిలేటి వెంకటస్వామి రెడ్డి అధ్యక్షత వహించారు. పై వసతి గృహంలో శ్రీ వెంకటగిరి కుమారరాజా బహూకరించిన పై వసతి గృహంలో శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి సతీమణి స్వర్గీయ శ్రీమతి రేబాల సుమిత్రాదేవి చిత్రపటాన్ని జిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి జయలక్ష్మీ రాజగోపాల్ ఆవిష్కరించారు. పోటీలలో గెలుపొందిన ఏనాది బాలురకు, శ్రీ రేబాలలక్ష్మీనర్సారెడ్డి బహుమతులను పంచిపెట్టారు.

వసతి గృహం స్థాపించిన మొదలు ఇంతవరకు జరిగిన విషయాలను గురించి వ్యవస్థాపకుడు శ్రీ మోరయ్య నివేదిక చదివారు— శ్రీ రాజగోపాల్ శ్రీ వెంకటస్వామి రెడ్డి గారాలు శ్రీ మోరయ్య సేవను ప్రశంసించారు. శ్రీ లక్ష్మీనర్సారెడ్డి కూడా ప్రసంగించారు. (ప.వి.)

ఆంధ్రలో గ్రామీణ విశ్వవిద్యాలయం

శాసనమండలిలో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 3—రాష్ట్రంలో గ్రామీణ విశ్వవిద్యాలయ స్థాపనకై కేంద్ర ప్రభుత్వ ఆమోదంకోసం రాష్ట్ర ప్రభుత్వం వేచివున్నట్లు వ్యవసాయ మంత్రి బదులు నీటిపారుదల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శాసనమండలిలో నిన్న మాట్లాడుతూ ప్రకటించారు.

రాజీనామా విరమణ వీలుకాదు

ఆసియాజాతి సిబ్బందిపై తూర్పు ఆఫ్రికా నిర్ణయం

నైరోబి, ఆగస్టు 3—పూర్వంనుండీ తమకు ఉండిన సదుపాయాలను కొన్నిటిని ఉగాండా ప్రభుత్వం ఉపసంహరించినందుకు నిరసనగా, బెదరింపుకోసం తూర్పు ఆఫ్రికా దేశాల సమష్టి రైల్వే, తంతి తపాలా శాఖలకు చెందిన వేయి మందికి మించిన ఆసియా జాతీయులైన ఉద్యోగులు ఇచ్చిన రాజీనామా నోటీసులను ఇక ఉపసంహరించుకోనివ్వకూడదని కెన్యా, ఉగాండా, టాంగన్యైకా దేశాల ప్రభుత్వాలు నిశ్చయించాయి.

మొన్న కంపాలాలో జరిగిన తూర్పు ఆఫ్రికా (కెన్యా, ఉగాండా, టాంగన్యైకా) దేశాలను సమష్టి రైల్వే, తంతి, తపాలా సంస్థల మంత్రివర్గ స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించి నిన్న ఇక్కడికి తిరిగివచ్చిన కెన్యా నిర్మాణ వ్యవహారాల మంత్రి శ్రీ డాసన్ ఎంవాన్యుంబా ఈ సమాచారాన్ని వెల్లడించారు.

నోటీసుల ఉపసంహరణకు ఉద్యోగుల సంసిద్ధత

నైరోబి, ఆగస్టు 2—తూర్పు ఆఫ్రికా దేశాల సమష్టి నిర్వహణ సంస్థలోని ఆసియా జాతీయులైన ఉద్యోగులలో దాదాపు నూటికి 90 మంది ఈ సంస్థలోని పదవులనుండి తాము విరమించ దలచినట్లు క్రితంలో ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకొనడానికి అంగీకరిస్తున్నారని ఇక్కడి ఆసియా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎం. లక్ష్మీరియా నిన్న ఇక్కడ తెలియజేశారు.

అయితే ఈ ఉద్యోగులు ఇచ్చిన నోటీసులను రాజీనామాలుగా అంగీకరిస్తున్నామనీ, ఇక వాటి ఉపసంహరణ ఏదీ పరిశీలించబడదనీ ఈ సంస్థ నిర్వాహక వర్గంగా ఉన్న కెన్యా, ఉగాండా, టాంగన్యైకాల ప్రధానులు అప్పుడే ఒక ప్రకటన చేయుడం జరిగింది. ఈ ప్రకటనను ఆఫ్రికా జాతీయుల కార్మిక సంఘాలు ఎంతో సంతోషంతో ఆహ్వానించాయి. ఈ సమష్టి నిర్వాహణ సంస్థలోని ఉద్యోగాల నన్నిటిని ఆఫ్రికా జాతీయులకే ఇవ్వాలని ఆఫ్రికా జాతీయుల కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

ఈ సంస్థలోని ఆసియా జాతీయులైన ఉద్యోగులకు పూర్వంనుంచి ఉండిన కొన్ని సదుపాయాలను ఉపసంహరించుకోవడానికి ఉగాండా ప్రభుత్వం నిశ్చయించగా, దానికి నిరసన తెలియజేస్తూ దాదాపు వేయిమంది ఆసియా జాతీయులైన ఉద్యోగులు తాము పదవీ విరమణ చేస్తామని బెదరిస్తూ నోటీసులు జారీ చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ సమస్య వివాదంగా పరిష్కారమవుతుందో తెలియడం లేదు.

క్రుశ్చేవ్‌తో డాంగే భేటి

మాస్కో, ఆగస్టు 3—సోవియట్ అధ్యక్షుడు క్రుశ్చేవ్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘ కార్యదర్శి బోరిస్ పొనొమరేవ్ లను భారతీయ కమ్యూనిస్టు నాయకుడు డాంగే నిన్న కలుసుకున్నారనీ, సౌహార్దపూర్వకంగా వారిద్దరూ భారతకార్మిక మండలితో సంభాషించారనీ, టాస్ వార్తా సంస్థ తెలిపింది.

భారతీయ హృదయాన్ని పునఃస్పందితం చేసిన మహనీయుడు తిలక్

రచన: శ్రీ జటావల్లభుల పురుషోత్తం

ఇక నొక సంవత్సరమునకు ప్రథమ స్వాతంత్ర్య యుద్ధము (సిపాయిల తిరుగుబాటు) జరుగునదనగా బాలగంగాధర్ తిలక్ జనన మొందెను. ఆయన జననము భారతీయ స్వాతంత్ర్య చరిత్రమునకు నాంది ప్రస్తావనమని చెప్పవచ్చును. కాంగ్రెసులో ఆయన నిలకొల్పిన అతివాద దళము యొక్క ప్రవృద్ధియే జాతీయోద్యమ విజయమని చెప్పుటలో నతిశయోక్తి లేదు. అతివాదము జయించి మితవాద మదృశ్యమై పోయిన ఘట్టమే 1919 లో జరిగిన అమృతసర్ కాంగ్రెసు. ఆ స్థితిలోనున్న జాతీయ భారతమును గాంధీ మహాత్మునకప్పగించి లోకమాన్యుడు 1920 ఆగస్టు 1వ తేదీన నిష్క్రమించెను.

పదకొండు సంవత్సరముల వయస్సు వరకును తిలక్ ఇంటివద్దనే సంస్కృతము, మరాఠీ శ్రద్ధతో అధ్యయనము చేసెను. తండ్రి స్కూళ్ల ఇన్‌స్పెక్టరుగా పనిచేయుచు, గణిత శాస్త్రములో విశేష ప్రజ్ఞ కలవాడుగానుండుటచే తిలక్ గణితములో కూడా చక్కని పరిజ్ఞానము సంపాదించెను. పూనాలో ఆంగ్ల పాఠశాలలో చదివి మెట్రిక్యులేషనులో ఉత్తీర్ణుడై డెక్కన్ కాలేజీలో చేరి బి.ఏ. పట్టము నందెను. ఇంగ్లీషును సంస్కృతంలో పరివర్తనము చేయుటలో శ్లోక రూపములోనే యాయన అనువదించుటచూచి ఉపాధ్యాయులే యాశ్చర్య పడుచుండిరి. అట్లే లెక్కలను చేయుటలో క్రమపద్ధతి అవసరము లేకుండ అనాయాసముగా నాయన సమాధానమును గురువుల యెదుట నుంచుచుండెను.

విదేశీయ పరిపాలనమును బాల్యములోనే యేవగించుకొనగల్గిన సహజ దేశభక్తుడు తిలక్. విద్యపూర్తియైన పిమ్మట ప్రభుత్వోద్యోగమును చేయనని యాయన శపథము తీసికొనెను. ఆ దినములలో మహారాష్ట్ర దేశమును తన రచనలచేతను, ఉపన్యాసములచేతను మేల్కొలుపు దేశభక్తిని హిందూ ధర్మాభిరతిని రేకెత్తించు చుండిన సుప్రసిద్ధ విద్వాంసుడు చిప్లుంకర్ బాలతిలక్ హృదయమును అత్యంతము ఆకర్షించెను. ఆయననుండి యనేక విధములగు స్ఫూర్తిని తిలక్ గ్రహించెను.

ఎల్. ఎల్. బి. పరీక్షలో ఉత్తీర్ణుడయ్యును తిలక్ న్యాయవాద వృత్తి నవలంభింపలేదు. న్యాయవాది పరీక్షలకు చదువు వారికి శిక్షణము నిచ్చుటచే నాయనకు పుష్కలముగా ఆదాయము వచ్చుచుండెను. దేశ సేవకు జీవితము సంకితము చేసి ప్రజా ప్రబోధమునకై యాయన "కేసరి" యను మరాఠీ పత్రికను, "మహరట్టా" యను ఆంగ్ల పత్రికను నెలకొల్పెను. అందలి వ్యాసములు దేశభక్తిని, భారతీయ సంప్రదాయ మహత్త్వమును ప్రబోధించుచు సర్వజన సులభములై యువజనములై యొప్పుచుండెను. మహారాష్ట్ర చరిత్రపైనను, శివాజీపైనను తిలక్‌నకు ఉత్కటమైన యభిమానముండెను. శివాజీ వంశస్థుడైన కొల్హాపుర రాజకుమారునకు జరుగుచున్న అన్యాయములను గుర్తించి విమర్శించుచు తిలక్ తన పత్రికలో వ్రాసినందున ఆయనయు, ఆయన సహచరుడైన అగర్కారును నాలుగు మాసములు కారాగార శిక్ష ననుభవింప వలసి వచ్చెను. అప్పటికి తిలక్ వయస్సు 25 సంవత్సరములు మాత్రమే యైనను ఆయన నిర్భయత, ప్రజాసేవాశక్తి, అసాధారణ రచనాశక్తి యెల్లరకు విదితములైనవి. కారాగారమునుండి బయటకు వచ్చునప్పటి కాయన బరువు 24 పౌనులు తగ్గినను, గౌరవము మాత్రము పలురెట్లు పెరిగినది. ఉన్నతాశయములు కలవాడు, విద్యాధికుడు కారాగారమునకేగుట యెట్లుండునో మొదటిసారిగాచూపినాడు తిలక్.

నాడు తిలక్ నెలకొల్పిన రెండు పత్రికలు నేటికి కూడా నడుచుచున్నవి. ఆయన కాలములో కేసరికి 35 వేల మంది చందాదారులుండిరి.

అదినములలోనే తిలక్ కొంతమంది మిత్రులతో కలిసి న్యూఇంగ్లీషు స్కూలును పూనాలో స్థాపించెను. భారతీయులకు స్వపరిపాలనము నప్పగించుటకు ఆటంకముగా నున్నది వారి విద్యావిహీనతయని బ్రిటిష్‌వారు చెప్పుచుండిరి. ఆ సాకును నిర్మూలనము చేయుటకై దేశీయులలో విద్యా వ్యాప్తిని గావింపవలయునని తిలక్ అభిప్రాయం. ధనముతో విద్యను ముడిపెట్టుచో నీ పేద దేశములో నెన్నటికి ఆధునిక విద్య వ్యాపించదని యాయన యభిప్రాయం. పట్టభద్రులుగా నితర విద్యాధికులను తక్కువ వేతనములను తీసికొనుచు పాఠశాలలు నడిపినగాని ఈ సమస్య లన్నియు తీరవను నిర్ణయమునకు ఆయన వచ్చి ఈ పాఠశాలను స్థాపించెను. మెట్రిక్యులేషన్ వరకు అన్ని విషయములను మాతృభాషలోనే బోధించు పద్ధతి నాచరణములో చూపవలయునను నుద్దేశము కూడ ఆయన కుండెను. తానును తన సహచరులను కూడ నెలకు ముప్పది రూప్యములు మాత్రమే జీతముతీసుకొనుచు ఆ పాఠశాలనాయన నడిపెను. త్వరలో విద్యార్థుల సంఖ్య సుమారు 900 ఆయెను. బొంబాయి రాష్ట్రంలో కెల్ల ఆ పాఠశాలయే సర్వోత్కృష్టముగా నున్నదని ఇన్‌స్పెక్టరు ప్రశంసించెను. తర్వాత ఆ పాఠశాల ఫెర్గూసన్ కాలేజీగా మారినది. గోపాలకృష్ణగోఖలే, వామన శివరామ ఆప్టే మున్నగు మేధావులు తిలక్‌తో కలిసియుండి పన్యాసకులుగానుండి స్వల్ప వేతనములు తీసికొనుచు ఉన్నతాదర్శములను నెలకొల్పిరి. ఈ విద్యాలయము స్థాపించుటలోని యుద్దేశములను వానిని నడిపిన రీతియు తిలక్‌దేశభక్తిని, దూరదృష్టికిని, త్యాగశీలమునకును ప్రబల నిదర్శనములు. 1889 వరకును తిలక్ కాంగ్రెసులో సభ్యుడు కాకుండానే కాంగ్రెసు వారికంటే ప్రగాఢ జాతీయ భావములుగల్గి, భారతీయ స్వపరిపాలనార్హతను గురించియు, ఆత్మగౌరవమును గురించియు, తన పత్రికల ద్వారాను, సభా వేదికల ద్వారాను ప్రబోధముచేయుచుండెను కాంగ్రెసులో చేరినను అందు సముగ్రముగా పాల్గొను అవకాశము నాయనకు అగ్రనాయకులు కలిగింపలేదు. ఆయన అతివాదభీతిని యానాటి కాంగ్రెసు నాయకులకు భయావహముగా నుండెను. కాంగ్రెసు ప్రధాన సంఘములో కాని, ఉప సంఘములలోగాని ఆయనకు స్థానము లేకుండెను. తీర్మానములను ఉపపాదించుటకు కూడ ఆయుకకు అవకాశము నిరాకరింపబడు చుండెను. బ్రిటిష్‌వారి యనుగ్రహమును సంపాదియే కొలది అధికారమునో ప్రభుత్వములో సంపాదించుకొనుట లక్ష్యముగల యా నాయకులకును, స్వరాజ్యమును పొందు హక్కు భారతీయులకు కలదనియు తక్షణమే దానిని పొందు శక్తి కూడ వారికి కలదనియు భావించు తిలక్‌నకును గల బేధము సర్వత్రా గోచరమగుచుండెను. తాను కాంగ్రెసులో చేరునప్పటికి ఆ సంస్థలో తన భావముల నంగీకరించువారు వ్రేళ్లపై లెక్కింపదగినంత మందియైనను ఆయేటికాయేడు తిలక్ వారి సంఖ్యను పెంచుచు ముప్పది సంవత్సరముల తర్వాత జరిగిన అమృతసర్ కాంగ్రెసు నాటికి నూటికి మూరుపాళ్లు తనవాదములోనికేవచ్చునట్లు చేయగల్గిన లోకోత్తర ప్రజ్ఞాశాలి తిలక్ అట్లు మార్చివేయబడిన కాంగ్రెసును ఆయన గాంధీజీ చేతులలో పెట్టెను.

తనకు కాంగ్రెసు నాయకుల వలన ఎంతో యవమానము జరుగుచుండిన దినములలో కూడ తిలక్ కాంగ్రెసును సేవించిన ధోరణి యాయన ఔదార్యములకును, దూరదృష్టికిని, దేశభక్తికిని ప్రబల నిదర్శనము. లక్నో కాంగ్రెసు సభా వేశము అయిదారు సారులు ఆయన నిర్వాట్లనై వల్లనే జరిగినది

ఇటీవలి కాలమున విరరలవలనను, రోగ, భూకంపాదుల వలనను దేశములో నాయా ప్రాంతములలో కల్గిన విపత్తుల నుండి ప్రజలను కాపాడుటకు కాంగ్రెస్ గావించిన సేవా విధానమునకును మార్గదర్శి తిలక్. 1896 ప్రాంతమున పూనాలో సంభవించిన ప్లేగు సందర్భమున ఆయన యాపద్బాంధవుడై ప్రజల కండై నిలచెను. చికిత్సాలయములను నెలకొల్పెను. ఇళ్లనువీడి యూరిబైట గుడిసెలు కట్టుకుని కాపురముండు వారికి సర్వ సౌకర్యములను కల్పించెను. ఊరిలోనే కాపురముండి రోగముపాలపడిన వారిదగ్గరకు నిర్భయముగా వెళ్లి యుపచరించుచుండెను. మిగిలిన పూనా నాయకులు తమ ప్రాణములను కాపాడుకొనుటకై పట్టణమునీడి క్షేమ ప్రదేశములకు పోయి రోగుల పంకకు పోకుండిరి.

ఈ విధముగా తిలక్ ప్రజల హృదయములో స్థానమును సంపాదించుకొనియున్న సమయమున 1897 వ సంవత్సరంలో ప్రభుత్వంపై ప్రజలలో విద్వేషమును రెచ్చగొట్టుచున్నాడను నేరమును ప్రభుత్వ మాయనపై మోపి 18 మాసములు కారాగారశిక్షను విధించెను. ఆరు మాసములు ముందుగానే యాయన విడుదల పొందుట సంభవించెను. ప్రపంచ విఖ్యాతుడు, మహాపండితుడు అయిన మాక్సుముల్లరు తిలక్ పాండిత్యమును, ముఖ్యముగా వేదములను, జ్యోతిషములోను గల వైదుష్యమును సముగ్రముగా నెరిగియున్న వాడగుటచే విక్టోరియా రాణికి తిలక్ మహత్త్వమును నచ్చజెప్పి యాయనను కారాగారమునుండి విడుదల చేయించెను. సంవత్సర కారాగారవాసములో తిలక్ "ఆర్కిటిక్ హోం ఇన్ ది వేదాస్" అను ఆర్యుల ఆదినివాసమునకు సంబంధించిన గ్రంథమును రచించెను. అంతకు పూర్వమే రచింపబడిన "ఓరియన్" అను గ్రంథము లండనులో జరిగిన ప్రాచ్య విద్యా పరిషత్తులో చదువబడినదై ప్రపంచ విద్వాంసుల సన్మానమును పొందెను తిలక్ రాజకీయములోనికి దిగ కుండినను ఈ రెండు గ్రంథములే యాయనకు శాశ్వతకీర్తిని సంపాదింపకలిగి యుండెడివనుటలో అతిశయోక్తి లేదు.

తిలక్ కారాగారమునుండి బయటకువచ్చిన పిమ్మట రత్నములవలె భారతీ ప్రజాహితజీవితములో ప్రకాశింప దొడగెను. భారత రాజకీయములు పడక కుర్చీనుండి కారాగార కఠిన జీవితములోనికి ఎత్తబడుటతో నూతనశకమారంభమాయెను. అనేక యువదేశ భక్తులకు తిలక్ ఆరాధ్యుడు, అనుసరణీయుడు అయినాడు. దేశసేవలో కారాగారమున కేగుట మహాభాగ్యముగా భావించువారు బయలుదేరినారు. తిలకు ప్రభావము ఎల్లెడలను స్ఫుటమాయెను. ఆయన ప్రారంభించిన గణపత్యుత్సవములు, శివాజీ జయంత్యుత్సవములు మహారాష్ట్ర మంతటను వ్యాపించినవి. జాతీయ భావములను, స్వాతంత్ర్య మహిమను చాటుట కాయుత్సవములు అమితముగా సహాయ పడినవి. ఎక్కడ చూచినను తిలక్ ప్రభావము కన్పట్టు చుండెను. ప్రజ లాయనను లోకమాన్య బిరుదముతో వ్యవహరింప దొడగిరి. మహారాష్ట్ర నాయకుడు యావద్భారత నాయకుడాయెను. బెంగాళా విభజనము, వందేమాతరోద్యమము ఆయనను నుక్కటములేని నేతగా చేసినవి.

తరువాత బయలుదేరిన అసహాయోద్యమాది స్వాతంత్ర్యాందోళనముల కన్నింటికిని బీజములు తిలక్‌నాటి యుద్యమములోనేయుండెను. స్వరాజ్యమును పదమును ఆయనయే మొదటగా వాడెను. తరువాత 1906లో దాదాభాయ్‌నౌరోజీ యా పదమును కాంగ్రెసు అధ్యక్షపీఠమునుండి వాడెను. ప్రభుత్వోద్యోగము దేశభక్తులకు తగదని యాయనయే మొదట చాటెను. మద్యపాన నిషేధము దేశభక్తుల కార్యక్రమములో ముఖ్యమనియు, విదేశీవస్త్ర బహిష్కరణమును కూడా నవశ్యపాలనీయమనియు ఆయనయే ముందుగా ప్రకటించెను. దేశీయ వస్తువులనే వాడవలయుననియు, విదేశ పాలకులు ప్రవేశపెట్టిన విద్యావిధానమునకు బదులుగా జాతీయ విద్యా విధానము రచింపవలెనని యాయన ప్రబోధించెను. జాతీయ పాఠశాలలను స్థాపించి ముందుగా నడిపించినది ఆయన యే. ఇట్లు సర్వ విధముల జాతికి మార్గదర్శకుడైన తిలక్‌నన్ను మహాత్మాగాంధీకి ఆదర్శ గౌరవముండెనుటచో వ్యాప్యమానములేదు.

1920—21 సం. లో శాసనాలు చేయబడిన కోటిరూపాయలనిధికి తిలక్ స్మారక స్వరాజ్యనిధియనిపేరు గాంధీజీ నామకరణముచేసెను. 1922లో న్యాయాధిపతి మహాత్మాజీకి కారాగార శిక్షను విధించుచు 1908వ సంవత్సరములో తిలక్‌నారికిశిక్షనే మీకును ఆరు సంవత్సరముల కారాగార శిక్ష విధించుట న్యాయమని నాకుతోచినదని చెప్పెను. అంత గాంధీజీ "నా పేరును లోకమాన్యుని పేరుతో జతపరచినందులకు కృతజ్ఞత సంచు చున్నా"నని న్యాయాధిపతితో పలికెను.

ఆయేటికాయేడు కాంగ్రెసులో అతివాద తత్త్వమును పెంచుచు 1907 సూరత్ కాంగ్రెస్ నాటికి తిలక్ మితవాదులకు దుర్నిరీక్ష ప్రతిపక్షియైనందున సూరత్ కాంగ్రెసు భగ్నమగుట సంభవించెను. కొలది మాసములకే బ్రిటిష్ ప్రభుత్వ మొక కుంటిసాకుతో నాయనపైన కేసు పెట్టెను. ముజఫరుపూరులో ఇరువురు యూరోపియనులు విప్లవ వాదులచే హత్య గావింపబడిరి. తిలక్ పత్రికా రచనలే యట్టి హత్యలకు కారణములగుచున్నవని ప్రభుత్వమాయనను బంధించి ఆరు సంవత్సరములు బర్మాలోని మాండలే జైలులో నుంచెను. శిక్ష విధించుటకు పూర్వము న్యాయాధిపతి 'మీరు కోరునది యేమైనాకలదా' యని అడుగగా తిలక్ "న్యాయస్థానము నేను నిర్బంధితుడనగుట వలన వికసించుటయే పరమేశ్వర సంకల్పమను కాబోలు"నని సమాధానమిచ్చెను. తిలక్ గారు వేదాంతమును జీర్ణించుకొని త్రిగుణభావమును జీవితములో కన్పరుపగలిగిన కర్మయోగి ధర్మాచరణమునందే దృష్టి గలిగి జన్మమువపోవుచుండిన యిష్టా యిష్టములను లెక్కచేయకుండు. ఈ తత్త్వమే యాయన గీతా రహస్య గ్రంథమును వ్రాయుటకు కారణమాయెను. రెండవసారి యాయన శిక్షింపబడినప్పుడు జైలులో ప్రవేశించిన యొక గంట కాలములో గాఢనిద్రలో నుండుటను తెలుసుకొని యాయన మిత్రులాయన స్థితప్రజ్ఞతకు ఆశ్చర్య పడిరి. అట్లే 1908వ సంవత్సరములో జడ్జి శిక్ష విధించుటకు పూర్వము మిత్రులు ఆందోళన పడగా ఆయన వారితో "హతో వా ప్రాప్స్యసే స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీం" అని నవ్వుచూ పలికెను. ఈ ప్రజ్ఞయే మాండలే జైలుల వాతావరణములో ఆయనచేత గీతారహస్యమును రచింప జేసినది. ఆ తరువాత కాలములో కొంతకాలము మాండలే జైలులో ఉండి వచ్చిన సుభాస్‌చంద్రబోస్ "అట్టి నిరుత్సాహ పరిస్థితిలో నుండి గీతారహస్యమువంటి వేదాంత గ్రంథమును రచించి గలిగిన తిలక్ మహోన్నతుడు "మహోన్నత" కొనియాడదగినది" అని ప్రశంసించెను.

తిలక్‌గారువారువార విముక్తి పొంది వచ్చుటతో భారతదేశము స్వాతంత్ర్య సమరచరిత్రలో నూతనాధ్యాయము ప్రారంభించెను. ప్రపంచ సంగ్రామము, గాంధీజీ దక్షిణాఫ్రికా నుండి స్వదేశమునకు వచ్చుట, విప్లవవాదుల చర్యలు ఇట్టి సంఘటనలెన్నియో కలిసి మితవాదతత్త్వమునకు మరింత యాఘాతము గలిగించినవి. గాంధీ, తిలక్ లిద్దరూ పరస్పరము బలము నిచ్చుకొనుచు, తమ పద్ధతులలో అతివాదతత్త్వమును కాంగ్రెసులోనే కాక దేశమంతటనూ వ్యాపింపజేసిరి. తిలక్‌గా రింతకాలముగా పెంచు కొనివచ్చిన బహుముఖాతివాదతత్త్వమునకు తోడుగా నిప్పుడును గాంధీగారు సత్యాగ్రహమను నూతన శాఖను జతపరచి రాబోవు సత్యాగ్రహ మహాసమరమునకు నుచ్చుతునక యపదగిన చంపరాన్ సత్యాగ్రహమును నడిపిరి. నాయకత్వమునకపాద ఈశ్వర్యదర నడుమనే యుండునని స్పష్టమాయెను. దశాబ్దముల కాంగ్రెసు రాజకీయములలో రాణించుచుండిన మహానాయకు లోకాలోకాకరే పెనుకకు పోజొచ్చిరి. అమృతసర్ కాంగ్రెసునాటికి (1919) గాంధీ, తిలక్‌ల సమష్టి విజయము సంపూర్ణమైనది. అది జరిగిన ఆరు మాసములకే లోకమాన్యుడు భౌతిక దేహము వీడెను. ఉత్క్రాంతి సమయమునకు కొంచెము పూర్వము ఆయన "యదా యదా హి ధర్మస్య" యను గీతా శ్లోకమును పఠించుటచే లోకోద్ధరణము నిమిత్తమే తాను జన్మించితినను భావమాయనకు ఎంత సునిరూఢముగ నుండెనో తెలియుగలదు.

తనకు తెలుకులుగల నీ పదవిచేతను తిలక్ తనజీవితము నలంకరించుకొనలేదు. తుదకు లానవజీవముపోసిన కాంగ్రెసునకు కూడా నొక్కసారియైనను అధ్యక్షుడు కాలేదు. సహజ సౌందర్య మాభరణముల నపేక్షింపనట్లు త్యాగసేనామేధాది దివ్యగుణ శోభ ఆయన జీవితము స్వయంప్రకాశమానమైనది. కొంతకాలము లోభపత్వముతో ధనము నార్జించి కూడబెట్టి యకస్మాత్తుగా నార్జన సంచయములను త్యజించి లోకము నాశ్చర్య చకితము చేసిన నాయకశేఖరుకు కూడా ఆయన చెందడు. ఆ మహనీయుడు ఆజన్మ శుద్ధుడగుటచే లోలుపత్వము నెన్నడు నెరుగడు. నిరాడంబర సామాన్య జీవితమునకు కావలసిన ధనము సేకరించు చుండెను. భావదాస్యభీతులైన స్వదేశములలో ఆత్మగౌరవమును వికాధిక శక్తిని రేకెత్తించి, వారిని స్వరాజ్యమును జన్మ హక్కుగా కోరగల ధైర్యవంతులనుగా మార్చి భారతీయ ధర్మశాస్త్ర, తత్త్వశాస్త్రములను జీర్ణించుకొన్న మహావ్యక్తి లోకములో నెట్లు వ్యవహరించునో సద్యోదాహరణముచే చూపి "స్థితప్రజ్ఞస్యకాభాషా?" ఇత్యాది సందేహములను మనకు తీర్చిన మహోజ్జ్వల మూర్తి బాలగంగాధరతిలక్. భారతీయ హృదయమును పునఃస్పందితముగుటకు కావలసిన వాతావరణమును నిర్మించిన యా మహనీయునకు జోహార్లు!

పెద్దలతో ఫోటో దిగితే ప్రయోజనం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 3—ఢిల్లీలో బిచ్చగాళ్ల చట్టం క్రింద అరెస్టయిన పదుగురు రాజస్థాన్ 'బొమ్మలాటల' వాళ్లు, తాము ఒకప్పుడు రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ సమక్షంలో తమ కౌశలం చూపించి ఆయన దీవించి ఆయనవద్ద పొందిన యోగ్యతాపత్రాన్నీ, రాజెన్‌బాబుతో కలిసి తీయించు కొన్న ఒక ఫోటోను చూపించి, తాము బొమ్మలాట వృత్తిగా బ్రతుకుతున్న కళాకారులమనీ, బిచ్చగాళ్లంకామనీ వాదించిన మీదట, చెరి రు. 500లు జామీనులపై మేజిస్ట్రేటు వారిని విడుదలచేశారు.

జోధ్‌పూర్ నుంచి వచ్చిన ఈ 'బొమ్మలాట' వారిలో నల్గురు స్త్రీలు ఒక పది ఏళ్ల కుర్రవాడు ఉన్నారు.

నిరాయుధీకరణపై చైనా ప్రతిపాదన

ప్రపంచదేశాల కన్నిటికి చౌ ఎన్‌లై లేఖ

పెకింగ్, ఆగస్టు 3—అణ్వస్త్రాలను సంపూర్ణంగా నిర్మూలించి, వాటిపై నిషేధంవిధించే విషయమై చర్చించడానికి గాను ఒక ప్రపంచ అగ్రనాయక సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని క్రితంలో తాను చేసిన ప్రతిపాదనలను కార్యరూపంలో పెట్టడానికి గాను చైనా విస్తృతచర్యలను తీసుకున్నది.

ఈ ప్రతిపాదనలతో కూడిన ఒక లేఖను చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై ప్రపంచదేశాల నాయకులందరికీ పంపించారు. నిన్న మధ్యాహ్నం ఇక్కడి విదేశాంగశాఖ కార్యాలయం పద్దకు ఇక్కడున్న అన్నిదేశాల రాయబారులనూ పిలిపించి వారికి ఈ లేఖ ప్రతులను అందచేయడం జరిగింది.

సత్యవేడు తాలూకాలో చక్కెర రవాణా బెడద

నగరి, ఆగస్టు 3—సత్యవేడు తాలూకా మొత్తానికి చెక్కెర సరఫరా చేయటానికి సత్యవేడులో టోకు వర్తకుని నిర్ణాటుచేసి ఉన్నారు. గ్రామాలకు పంపిణీ అయిన చక్కెర బస్తాలు సత్యవేడుకువచ్చి తీసుకొని వెళ్ళాలి. సత్యవేడుకు వచ్చి అడిగినప్పుడు చక్కెర కోటాలు రాలేదనటం జరుగుతుంటుంది.

మారు మూలలనుంచి సత్యవేడుకు వెళ్లి చక్కెర బస్తాలు తీసుకొని రావడానికి కష్టపడుతున్నారు. నాగలాపురంలో ఒక చక్కెర టోకు వర్తకుని నిర్ణాటుచేయాలని కోరుతున్నారు.

చాలామంది వర్తకులు తమకు వచ్చిన చక్కెర కోటాలను తీసుకొని రావడానికికష్ట పడుచున్నారు. లాభాలు చాలా తక్కువట. (ప.వి.)

చతుర్థ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

240 లక్షల కిలోవాట్లకు పెంచుతారని కేంద్రమంత్రి డా॥ కె. ఎల్. రావు ప్రకటన

పాట్నా, ఆగస్టు 3—

చతుర్థ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని 60 లక్షల కిలోవాట్లనుంచి 240 లక్షల కిలోవాట్లకు పెంచడానికి నిశ్చయించినట్లు కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ తెలియజేశారు.

బీహారు ఇంజనీర్ల సంస్థలో ప్రసంగిస్తూ వారు ఇంకా ఇలా తెలియజేశారు: "మనదేశంలో విద్యుచ్ఛక్తి వాడకం సగటున మనిషికి 40 యూనిట్లు మాత్రమే. అభివృద్ధి చెందిన కొన్ని పాశ్చాత్య దేశాలలో వాడకం సగటున మనిషికి 500 యూనిట్లు.

"భోపాల్, హరిద్వారం, రామచంద్రపురంలలో మూడు విద్యుచ్ఛక్తి కర్మాగారాలను స్థాపించడంతో దేశంలో విద్యుదుత్పత్తి తగినంతగా పెరుగగలదు.

"కోసీనదిపై ఆనకట్ట నిర్మాణం ఇంజనీరింగ్‌లో పెద్ద సాహసకృత్యం. ఇంజనీర్ల సమష్టి కృషి ప్రశంసనీయమైనది."

వరద ప్రాంతాల్లో శ్రీ రావు పర్యటన

ఈశాన్య రైల్వేలోని మాన్సీ కూడలి స్టేషన్‌ను గంగానది కోసివేయడం తీవ్రంగా ప్రమాదకరంగా వుందని డాక్టర్ రావు నిన్న సాయంత్రం వరద ప్రాంతాల పర్యటనను౦చి తిరిగి వచ్చిన తర్వాత చెప్పారు. ఉత్తర బీహారులోని వరద ప్రాంతాలలో డాక్టర్ రావు విమానంలో పర్యటించారు.

మాన్సీ స్టేషన్‌లో గంగానది కోతను నిరోధించడానికి వెంటనే పనులు ప్రారంభించాలని వారు చెప్పారు. పశ్చిమ కోసీ కాలువ నిర్మాణం సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలనీ, దీనికి 13.49 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందనీ, దీనివల్ల దర్భంగా జిల్లాలో 8 లక్షల ఎకరాలకు పైగా నీరు లభిస్తుందని శ్రీ కె. ఎల్. రావు చెప్పారు.

విశాఖపట్టణం రేడియో రిలే కేంద్రం

ఢిల్లీ, ఆగస్టు 3—విశాఖపట్టణంలో ఒక కొత్త మీడియంవేవ్ ట్రాన్స్‌మీటర్‌కు ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆగస్టు 4 న ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర సమాచార మంత్రి డా: బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఈ కొత్త ట్రాన్స్‌మీటర్ ప్రసారాలను మీడియంవేవ్ బ్యాండ్ 322.6 మీటర్లు లేక 930 కిలోసైకిల్స్‌పై వినవచ్చును.

విశాఖపట్టణం ట్రాన్స్‌మీటర్ హైదరాబాద్ కేంద్రానికి అనుబంధ కేంద్రంగా పని చేస్తుంది. 5600 చదరపు మైళ్ల ప్రాంతంలో రేడియో అన్నిటికి అందుతుంది.

జాతీయ కార్యక్రమాలనూ, లఖిల భారత స్థాయిలో ప్రముఖ్యమైన ఇతర కార్యక్రమాలనూ ఢిల్లీనుంచి నేరుగా రిలే చేసేనిమిత్తం కూడా విశాఖపట్టణంలో ఏర్పాట్లు చేశారు.

దీనితో ఆంధ్రలో సముగ్రమైన రెండు రేడియో కేంద్రాలు హైదరాబాదులో ఒకటి, విజయవాడలో ఒకటి, రెండు రిలేకేంద్రాలు కడపలో ఒకటి, విశాఖపట్టణంలో ఒకటి ఉంటాయి.

తృతీయ ప్రణాళికా కాలంలోనే హైదరాబాదులోని ప్రస్తుత ట్రాన్స్‌మీటర్ స్థానే బాగా శక్తివంతమైన మరొక ట్రాన్స్‌మీటర్‌ను నెలకొల్పుతారు.

ఆగస్టు 15 న రెండు ప్రత్యేక తపాలా బిళ్ళలు

రక్షణకృషికి చిహ్నం

ఢిల్లీ, ఆగస్టు 3—చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి జరుగుతున్న జాతీయ రక్షణ కృషికి చిహ్నంగా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో రెండు ప్రత్యేక తపాలా బిళ్ళలను జారీ చేస్తారు. వీటిలో ఒకటి రూపాయి తపాలాబిళ్ళ, రెండవది 15 నయాపైసల బిళ్ళ. ఆగస్టు 15న తేదీన వీటిని జారీచేస్తారు.

భారీ విద్యుత్ పరికర కర్మాగారం

హైదరాబాదు, ఆగస్టు 3—రామచంద్రపురంలో కేంద్ర ప్రభుత్వ భారీ విద్యుత్పరికరాల కర్మాగార స్థాపన కార్యక్రమాలు ప్రస్తుత పద్ధతిలో కొనసాగితే 1965 అంతంనాటి 1966 ప్రారంభంలోనో ఉత్పత్తి ప్రారంభించవచ్చు ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి శాసన మండలిలో తెలిపారు.

సరిహద్దు పరిస్థితిపై రష్యా ఆందోళన

శాంతియుత పరిష్కారం వాంఛనీయమని నెహ్రూ-గ్రోమికో సమావేశంలో మళ్లీ సూచన

మాస్కో, ఆగస్టు 4— **భారతదేశ సరిహద్దు పరిస్థితిపై రష్యా ఆందోళన చెందుతున్నది. భారతదేశ పరిసితిని పూర్తిగా అర్థం చేసుకొంటున్నది కూడా.**

నిన్న ఉదయం భారత విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ రష్యా విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికోను కలుసుకున్న సందర్భంలో విదేశాంగమంత్రి రష్యా ఆందోళనను నెహ్రూకు తెలియజేసినట్లు భావిస్తున్నారు.

భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

పరస్పర అభిప్రాయ వినిమయ సందర్భంలో శ్రీ నెహ్రూ భారతదేశ సరిహద్దులో ఇటీవలి చైనా సైనిక కేంద్రీకరణను గురించి శ్రీ గ్రోమికోకు నివేదించినట్లు తెలుస్తున్నది. సైనిక కేంద్రీకరణతోబాటు, చైనా పాకిస్తాన్‌మధ్య కుదుర్చుకున్నట్లు తెలిసిన ఒప్పందంమూలాన పరిస్థితి విషమించి భారతదేశానికి ఆందోళన కలిగిస్తున్నట్లు శ్రీ నెహ్రూ వివరించారు.

భారత చైనా దేశాలమధ్య గౌరవప్రదమైన శాంతియుత పరిష్కారం వాంఛనీయమని రష్యా పక్షాన మరొకసారి చెప్పినట్లు తెలుస్తున్నది.

భారతదేశ అభిప్రాయం కూడా అదేనని శ్రీ నెహ్రూ ప్రత్యేకంగా పేర్కొన్నారు. కాని సైనిక ఒత్తిడి లేదా బలప్రయోగం బెదిరింపు క్రింద భారతదేశం చైనాతో సంభాషణలు జరిపే వీలు లేదని చెప్పారు. భారతదేశం దురాక్రమణకు తలఒగ్గదని, నిర్బంధం క్రింద సంప్రదింపులు జరపదని కూడా వివరించారు.

రక్షణ సమస్యపై భారతదేశంలోని కుడి ఎడమ అభిప్రాయాలను గురించి రష్యా పత్రికల వ్రాతలను శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో ప్రస్తావించినట్లు విశ్వసిస్తున్నారు.

ఆ విషయంపై భారతదేశంలో కుడి ఎడమ అభిప్రాయాలు లేవని శ్రీ నెహ్రూ విదేశాంగ మంత్రికి చెప్పినట్లు తెలుస్తున్నది. రక్షణ విషయంలో యావత్ దేశం దురాక్రమణ ప్రతిఘటనను సంపూర్ణంగా ఏకైక్యంగా ఉన్నట్లు వివరించారు.

అణ్వస్త్ర పరీక్షలపై పాక్షిక నిషేధ ఒప్పందం కుదిరినందుకు శ్రీ నెహ్రూ భారత ప్రభుత్వ హర్షం ప్రకటిస్తూ, శ్రీ క్రుశ్చేవ్ శ్రీ కెన్నెడీ రాజనీతిజ్ఞత అందుకు కారణమని గుర్తించారు.

అణ్వస్త్ర పరీక్షలను నిషేధించాలని మొదట సూచించినది భారతదేశం కావడంవల్ల ఒప్పందానికి భారత్ ఎక్కువగా హర్షిస్తున్నది. ఇక సంపూర్ణ నిషేధంపై ఒప్పందాలుకుదరగలవని సంపూర్ణ నిషేధంపై ఒప్పందాలు కుదరగలవని భానొరతదేశం ఆశిస్తున్నట్లు కూడా చెప్పారు.

మునసబుకు కత్తిపోటు

అలెప్పీ, ఆగస్టు 3—ఇక్కడకు 30 మైళ్ల దూరంలో గల కయాంగులం మునసబును ఒక వ్యక్తి కత్తితో పొడిచాడు. మునసబును క్వైలన్ ఆస్పత్రిలో చేర్చారు. ఆయన పరిస్థితి తీవ్రంగా లేదని పోలీసులు చెప్పారు. పొడిచిన వ్యక్తి పోలీసులకు తానే స్వయంగా లొంగిపోయాడు. అతను మొన్న మునసబు కోర్టులో ఒక కేసు వోడిపోయాడు. ఆకోపంతో నిన్న మునసబు కోర్టుకు వెళ్తుండగా చూచి పొడిచాడు.

ఎల్. జి.
మిశ్ర ఇంగువ
ఇప్పుడూ ఎప్పటివలెనే
కొనుగోలుదారుని ప్రథమ
అత్యవసరమైన వస్తువుగా పరిగణింపబడుతున్నది.
అన్ని స్టోరులలోను, దిగువ చోట్లను దొరకును.
లాల్ జీ గోధూ అండ్ కంపెని
8, పెరుమాళ్ మొదలివీధి, సావుకారుపేట, మద్రాసు—1. హెడ్డాఫీసు: బొంబాయి.

ది సర్కార్స్ పాలిటెక్నిక్
మచిలీపట్టణం (స్థాపితం: 1956)
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలలో, సివిల్ అండ్ మెకానికల్ ఇంజినీరింగ్ శాఖలలో, లోయర్ అండ్ హయ్యర్ గ్రేడ్ కోర్సులకు శ్రేష్ఠమైన శిక్షణ యివ్వబడుచున్నది. కనీసార్హత: ఎస్.ఎస్.ఎల్.సి. ప్యాస్. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి కేంద్ర, రాష్ట్ర గవర్నమెంట్ ఇంజనీరింగ్ శాఖలలోను, హైవేస్, జిల్లా పరిషత్, పబ్లిక్ హెల్త్, రైల్వేస్, మైనర్ ఇరిగేషన్ ఆదితర డిపార్ట్‌మెంట్లలోను రూ. 100 లు పైగా జీతములుగల ఉద్యోగములు గ్యారంటీగా దొరకగలవు. గొప్ప విద్యార్హతలు కలిగిన అనుభవశాలులైన ఇంజనీర్లచే నడిపించబడుతూ, రాష్ట్రమంతటిలో హెచ్చు ఫలితాలు, ఫస్ట్ క్లాసులు పొందుటకు ప్రఖ్యాతిగాంచిన సంస్థ. ప్రాస్పెక్టస్ రు. 1/—
ఎన్. టి. జ్ఞానప్రకాశం, M.E., A.M.I.E., ప్రిన్సిపాల్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టి. బి. పి. హెచ్. ఎల్. పి. స్కీము
డంపర్లు, ఎక్స్కవేటర్లు, ట్రాక్టర్లు, స్క్రేపర్లు వంటి భారీ యంత్రములకు మెకానిక్‌లు, ఆపరేటర్లు కావలెను. పూర్వానుభవము కలవారు తమ అర్హతలు, అనుభవము వయసు, ఆశించుచున్న కనీస వేతనము తెల్పుచు, యోగ్యతా పత్రముల కాపీలు చేర్చి దరఖాస్తులను దిగువ సంతకముదారుకు పంపవలెను.
ఎస్. బి. రావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిడబ్ల్యుయుడి, మెకానికల్ డివిజన్,
గార్లదిన్నె పోస్టు, అనంతపురం జిల్లా.

RONUK
FILTER UNITS


RONUK INDUSTRIES LTD
11 ఎ వర్లి సీ ఫేస్, బొంబాయి-18.
తంతి: RONUKIND టెలిఫోన్: 63550

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

తిరుపతి, ఆగస్టు 4—శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏప్రిల్ మేలలో నిర్వహించిన బి.ఇ. పరీక్షా ఫలితాలు:

1 బి. ఇ. 1

మొత్తం పరీక్ష: 681 83 87 88 90 నుంచి 92 94 నుంచి 96 98 703 05 09 10 12 13 15 17 20 నుంచి 23 25 27 28 32 34 39 42 43 47 నుంచి 51 55 57 58 60 61 63 64 66 నుంచి 69 71 నుంచి 73 76 78 79 81 నుంచి 83 90 93 నుంచి 95 98 నుంచి 800 02 04 05 08 09 12 14 15 18 నుంచి 21 35 36 60 నుంచి 63 68 నుంచి 71 74 నుంచి 77 80 84 88 91 92 94 96 నుంచి 902 నుంచి 06 08 నుంచి 12 16 నుంచి 21 23 నుంచి 25 28 30 31 34 35 37 నుంచి 41 43 44 46 48 50 51 53 నుంచి 60 62 68 70 71 73 76 77 79 మరియు 80.

థియరీ

ఇంగ్లీషు 1: 676 77 79 82 86 700 04 07 08 14 16 18 19 24 26 29 31 33 35 నుంచి 37 40 41 44 46 54 56 59 62 70 74 75 77 80 84 నుంచి 86 88 89 92 96 97 806 07 10 11 13 16 17 22 26 నుంచి 29 31 42 64 65 67 72 73 81 నుంచి 83 85 86 89 90 903 22 26 27 32 33 42 45 49 52 61 63 65 నుంచి 67 69 74 81 90 మరియు 91.

మాథమాటిక్స్ 1: 676 79 82 86 704 07 14 19 24 26 31 33 35 37 740 44 46 54 56 59 62 77 80 85 86 89 96 97 806 07 10 11 16 17 22 26 నుంచి 29 50 64 65 73 82 83 85 89 90 922 26 27 42 45 49 52 65 74 81 83 87 మరియు 93.

మాథమాటిక్స్ 2: 679 82 86 704 07 14 18 19 24 31 33 35 నుంచి 37 40 41 44 54 56 70 74 75 77 84 నుంచి 86 89 96 97 806 07 10 11 13 16 17 22 28 29 31 41 44 48 50 54 56 57 64 67 72 73 82 83 85 90 903 26 27 33 42 45 52 61 63 66 67 69 74 మరియు 81.

ఫిజిక్స్ 1: 676 77 79 82 86 700 07 14 18 19 24 26 29 31 33 37 40 41 59 62 70 74 75 77 80 85 86 88 806 07 10 11 13 16 17 22 26 నుంచి 28 31 45 49 51 59 64 65 67 72 73 81 నుంచి 83 85 86 89 90 903 22 27 32 33 42 45 49 52 61 63 65 నుంచి 67 69 74 81 మరియు 85.

కెమిస్ట్రీ 1: 682 86 700 04 08 16 18 19 24 26 31 33 35 నుంచి 37 41 44 46 54 59 70 74 77 80 85 86 89 96 97 806 07 10 11 13 16 17 22 26 27 29 31 47 52 54 55 64 65 67 72 73 81 83 85 86 903 22 26 32 33 42 45 52 61 66 69 74 81 91 మరియు 95.

జామెట్రికల్ డ్రాయింగ్: 676 77 79 86 700 04 07 08 14 16 నుంచి 19 24 26 29 31 33 35 నుంచి 37 40 41 44 46 54 56 59 62 70 74 75 77 84 నుంచి 86 88 89 92 96 97 806 07 10 11 13 16 17 22 26 27 28 29 31 57 64 65 67 72 73 81 నుంచి 83 85 86 89 90 903 22 26 27 32 33 42 45 49 52 61 63 65 నుంచి 67 69 మరియు 81.

ఇంజనీరింగ్ మెటీరియల్స్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్: 676 77 79 82 86 700 04 07 08 14 16 18 19 24 26 31 33 35 36 40 41 44 46 54 56 59 62 70 74 75 80 84 86 88 89 92 96 97 806 07 10 11 13 17 22 26 నుంచి 29 31 64 65 67 72 81 82 83 85 86 89 90 903 22 26 27 32 33 45 49 52 61 63 65 నుంచి 67 69 74 మరియు 81.

బిల్డింగ్ డ్రాయింగ్: 676 77 79 82 86 700 04 07 08 14 16 18 19 24 26 29 31 33 35 36 40 41 44 46 54 56 59 62 70 74 75 77 80 84 85 88 89 92 96 97 806 07 10 13 16 17 22 26 నుంచి 29 31 57 64 65 67 72 73 81 నుంచి 83 86 89 90 903 22 26 27 32 33 42 49 52 61 63 65 నుంచి 67 69 74 86 మరియు 88.

ప్రాక్టికల్

ఫిజిక్స్: 1676 77 79 82 86 700 04 07 08 14 16 19 29 31 33 35 నుంచి 37 40 54 56 59 62 70 74 75 77 80 84 85 88 89 92 96 97 811 13 16 22 26 నుంచి 28 64 65 67 73 81 నుంచి 83 85 86 89 90 903 22 26 27 32 33 42 45 49 52 61 63 65 నుంచి 67 69 74 81 మరియు 86.

కెమిస్ట్రీ: 676 77 79 82 700 04 07 08 14 16 18 24 26 29 35 నుంచి 37 40 41 44 46 56 59 62 70 74 75 77 80 84 నుంచి 86 88 89 92 96 97 806 11 13 16 17 26 నుంచి 29 31 51 53 58 65 67 72 73 81 82 85 86 89 90 903 22 26 27 32 33 42 45 49 61 63 65 66 69 81 83 నుంచి 85 89 91 నుంచి 93 మరియు 95.

వర్క్‌షాప్ ప్రాక్టీస్: 676 77 79 82 86 700 04 07 08 14 16 18 19 24 26 29 31 33 35 నుంచి 37 40 41 44 46 54 56 59 62 70 74 75 77 80 84 నుంచి 86 88 89 92 91 97 806 07 10 11 13 16 17 22 26 నుంచి 29 31 64 65 67 72 73 81 నుంచి 83 85 86 89 90 903 22 26 27 32 33 42 45 49 52 61 63 65 నుంచి 67 69 74 మరియు 81.

ఈ క్రిందివారి ఫలితాలు తర్వాత ప్రకటిస్తారు: 791 887 893 913 947 964 మరియు 975.

2. మూడవ బి. ఇ. డిగ్రీ పరీక్ష (సప్లిమెంటల్—మద్రాసు)

ఎలెక్ట్రికల్ బ్రాంచి: లేరు.
సివిల్ బ్రాంచి: లేరు.

ఫైనల్ బి. ఇ. డిగ్రీ

సివిల్ బ్రాంచి: లేరు.
మెకానికల్ బ్రాంచి—హీట్ ఇంజన్స్ 2 1107. డిజైన్—డ్రాయింగ్: 1107. ఇంజనీరింగ్ ఎకనామిక్స్: 1107.
ఎలెక్ట్రికల్ బ్రాంచి; లేరు.

పాటిల్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

టానికి ప్రభుత్వం రైతులను హెచ్చుగా ప్రోత్సహించగలదని కేంద్రమంత్రి శ్రీ పాటిల్ అన్నారు. వారి విషయమై ఆంధ్ర, మైసూరు మద్రాసు మంత్రులతో చర్చలు జరుపుతున్నారు.

ఈ చర్చలలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, మద్రాసు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కక్కన్ పాల్గొన్నారు. దక్షిణ రాష్ట్రాలలో ప్రతిహెక్టేకు 3½ లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అవుతున్నదనీ, ఇక్కడ అదనంగా చక్కెర ఉత్పత్తికి హెచ్చు వీలు కన్పిస్తున్నదనీ శ్రీ పాటిల్ అన్నారు.

మంత్రి శ్రీ పాటిల్ ఇంకా ఈ క్రింది విధంగా అన్నారు: కండచక్కెరపరిశ్రమలపై విధించనున్న నిషేధాన్ని గురించి ఇప్పుడే ఏలాటి నిర్ణయాలు చెయ్యలేము. ఏదోవిధంగా కొంతవరకూ ఫురీ, కండచెక్కెర పరిశ్రమకే చెరకు హెచ్చుగా సరఫరా కాకుండా నివారించటం జరుగుతుంది. ప్రస్తుతం ఫురీ, కండచెక్కెర ధరలు రైతులకు ప్రోత్సాహకరంగావున్నమాట వాస్తవమే. కానీ చక్కెర కర్మాగారాలకన్నా పండసార పరిశ్రమవల్ల హెచ్చు నష్టం వస్తున్నది. ఈ పరిశ్రమలో చక్కెర రాలుబడి చాలతక్కువ. కొందరు పెద్ద వ్యాపారులు దొంగలసంగా ఫుర్, కండచక్కెర తయారు చేయవచ్చు. ఈ అక్రమాలను రాష్ట్రప్రభుత్వాలే అరికట్టాలి. ఇందుకు తోడుగా చెరకు పంటకు రైతులను హెచ్చుగా ప్రోత్సహిస్తూ చక్కెర కర్మాగారాలు హెచ్చుగా స్థాపించేలాగు కృషి చేయనున్నాము. ఈ విషయంలో దక్షిణ రాష్ట్రాలు అభినందనీయమైన కృషిచేసినవి. అంతర్జాతీయ చక్కెరధర చాలతక్కువగావున్నందున 1964లో పురీ ధరలు తగ్గనున్నవి.

సచివాలయంలో కేంద్రమంత్రి, దక్షిణ రాష్ట్రాల ప్రతినిధులతో జరిపిన సమావేశంలో రాష్ట్ర మంత్రులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. ఎన్. లక్ష్మీనరసయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీయం. పి. పాయ్, పరిశ్రమల కార్యదర్శి శ్రీ బి. కె. రావు, వనాలికల కార్యదర్శి శ్రీ సి. నరసింహం, ఉపకార్యదర్శి శ్రీ యం. పి. శంకర్, సహకారశాఖ రిజిస్ట్రారు శ్రీ యం. పి. కరియప్ప, వ్యవసాయశాఖ సహాయ కార్యదర్శి శ్రీ టి. వి. రెడ్డి అధికారులు కూడా పాల్గొన్నారు.

అణ్వస్త్ర నిషేధం—విధ్వంసం

చౌ ఎన్‌లై లేఖ ఢిల్లీకి చేరిక

ఢిల్లీ, ఆగస్టు 4— అణ్వస్త్రాలపై సంపూర్ణ నిషేధం, వాటిని పూర్తిగా ధ్వంసం చేయడం ప్రశ్నను చర్చించేందుకు అగ్రనాయక స్థాయిలో సమావేశం జరగాలని ప్రతిపాదిస్తూ చైనా ప్రధాని చౌఎన్‌లై రాజ్యాధినేతలకు పంపిన లేఖ ఢిల్లీకి అందినది.

నాలుగు అంశాలతో కూడిన చైనా ప్రభుత్వ ప్రకటన భారత ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని, తగు వ్యవధిలో జవాబు పంపుతారని అధికార వర్గాలు చెప్పినవి.

గత బుధవారం పెకింగ్‌లోని విదేశీ రాయబారులకు అందచేసిన చైనా ప్రతిపాదన అణ్వస్త్ర పరీక్షలపై మాస్కోలో రష్యా—అమెరికా—బ్రిటన్ కుదుర్చుకున్న పాక్షిక నిషేధ ఒప్పందంవల్ల ఉత్పన్నమైనదిగా భావిస్తున్నారు. మాస్కో ఒప్పందం మోసం అని పెకింగ్ అభివర్ణించింది. భారతదేశం మాస్కో ఒప్పందాన్ని హర్షిస్తూ, దానిపై సంతకం చేయదలచినట్లు తెలియపరిచింది.

అగ్రనాయక స్థాయి సమావేశంలోని ఉద్దేశంపై 18 రాజ్యాల జెనీవా మహాసభ ప్రస్తుతం చర్చిస్తున్నందువల్ల భారతదేశం చైనా సూచనకు సమాధానం యివ్వకపోవచ్చునని తెలుస్తున్నది. ప్రచారం కోసం చైనా అలాంటి సూచన చేసినట్లు భావిస్తున్నారు. ఈ విషయంలో చైనాకు వాస్తవంగా ఆసక్తి ఉన్నఎడల మాస్కో ఒప్పందంపై చేవ్రాలు చేసిన వారు తీసుకొన్న తొలి చర్యను హర్షించి ఉండేదని ఇచ్చట భావిస్తున్నారు.

రూర్కెలా కర్మాగారం

రూర్కెలా, ఆగస్టు 4—కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆగస్టు 12 న రూర్కెలా ఉక్కు కర్మాగార విస్తరణ పథకానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ పథకం ప్రకారం ఈ కర్మాగారంలో ఉక్కు ఉత్పత్తి శక్తి పది లక్షల టన్నులనుండి 78 లక్షల టన్నులవరకూ పెరుగుతుంది. పథక విస్తరణను వివరిస్తూ చేసిన ప్రకటనలో జూలై మాసంలో కర్మాగారంలో ఉత్పత్తి మామూలుకన్నా పెరగటమేకాక, కోక్, పోత తీగెలు, తగరపురేకుల తయారీలో మునుపటికన్నా కూడా ఎక్కువ ఉత్పత్తులను సాధించినట్లు తెలిపారు.

భారత్‌చే ఆగస్టు 8 న అణ్వస్త్ర ఒప్పందంపై సంతకాలు

మాస్కో, ఆగస్టు 4—పాక్షిక అణ్వస్త్ర పరీక్షా నిషేధం ఒడంబడికపై భారతదేశం ఆగస్టు 8 వ తేదీన సంతకం చేస్తుందని నిన్న ఇక్కడ తెలిసింది. భారత ప్రభుత్వం తరపున రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ సంతకంచేస్తారు. రష్యా, అమెరికా, బ్రిటన్‌ల తరపున వాటి విదేశాంగ మంత్రులు క్రెమ్లిన్‌లో ఆగస్టు 5వ తేదీన సాయంత్రం 7 గంటలకు (భారత కాలమానం) సంతకాలు చేస్తారు. మూడు అగ్రరాజ్యాలూ ఈ ఒప్పందం కుదుర్చుకోవడం—అణ్వస్త్ర పరీక్షా నిషేధానికి తొమ్మిదేళ్ల క్రితం శ్రీ నెహ్రూ చేసిన విజ్ఞప్తిని పాటించడం కాగలదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ప్రతిపాదన మొట్టమొదటగా చేసినది భారతదేశమే. ఒప్పందాన్ని మొట్టమొదట సమర్థించినదీ భారతదేశమే.

చరిత్రాత్మకమైన ఈ ఒప్పందంపై సంతకాలు చేసే సందర్భంలో సమితి కార్యదర్శి థాంట్ కూడా హాజరవుతారు.

డా॥ స్టెఫెన్ వార్డ్ మృతి

వార్డ్ వేసిన చిత్రాల ప్రదర్శన పట్ల ప్రజల ఆసక్తి

లండన్, ఆగస్టు 4— **బ్రిటన్‌లోని ఉన్నతాధికారులు కొందరు చిక్కుకున్న కామకలాపాలలో ముఖ్యుడనే ఆరోపణపై పాత బెయిలీ న్యాయస్థానంలో జరిగిన విచారణలో దోషిగా పరిగణితుడైన ప్రముఖ చిత్రకారుడు వైద్యుడు డా॥ స్టెఫెన్ వార్డ్, తీర్పు వెలువడకముందే, విషం తిని ఆసుపత్రిలో నిన్న రాత్రి 8-20 కి మరణించాడు.**

డా॥ వార్డ్ వేసిన చిత్రాల ప్రదర్శన ఒకటి లండన్‌లో జరుగుతున్నది. ప్రజల కోర్కెపై దీనిని మరొక వారం రోజులు సాగించాలని నిర్ణయించారు. ఇప్పటికి దాదాపు 10 వేల పౌనులకు కొన్ని చిత్రాలు క్రయమైనాయి. మరి 60 చిత్రాలు ఉన్నాయి. వార్డ్‌కు కోర్టు ఖర్చులు 5 వేల పౌన్లు అయింది. అది పోగా మిగిలిన ధనాన్ని ఏమి చేస్తారో తెలియదు. వార్డ్ వీలునామా వ్రాసినాడో లేదో తెలియదు. వార్డ్ వయస్సు 50 ఏళ్లు.

వార్డ్ జీవితం ఒక నాటకంగా గడిచింది. అతని మరణం కూడా ఒక నాటకం వలెనే జరిగింది. బుధవారం నాడు మందుతిన్నప్పటినుంచీ వార్డ్‌కు స్మారకం లేదు. "వార్డ్‌ను బతికించలేకపోయినందుకు విచారం కంటే ఎక్కువగా అశాభంగం పొందినాము" అని ఆసుపత్రి ప్రతినిధి చెప్పాడు. వార్డ్‌ను బతికించడానికి వీలైనన్ని ప్రయత్నాలు చేసినాము. వార్డ్ చనిపోయే సమయంలో అతని సోదరుడు పీటర్ వార్డ్, వైద్యులు, నర్సులు, తైదు ఉద్యోగులు చెంతనే ఉన్నారు. వార్డ్‌ను ఉంచిన గదిలో గులాబీ పగ్గెరా పూలగుచ్చాలు, మిత్రులు పంపినవి ఉన్నాయి.

విచారణకు అంతం

కీలర్, హ్యాంపీ వ్యభిచారం చేసి సంపాదించిన ధనంపై వార్డ్ జీవనం గడిపాడనే ఆరోపణలపై పాతబెయిలీ న్యాయమూర్తి తీర్పు చెప్పవలసి ఉన్నది. డా॥ వార్డ్ చచ్చిన తర్వాత తీర్పు చెప్పనున్న న్యాయమూర్తి ఇక "వార్డ్ చనిపోయాడు—ఆగస్టు 3" అని వ్రాసుకుని, అభియోగాన్ని ముగించి వేయాలి.

తన మిత్రుడైన నోయెల్ హోవార్డ్‌జోన్స్ ఇంట్లో ఉంటూ, వార్డ్ మందుతిన్నాడు. జోన్స్ ఇలా చెప్పాడు. "నాకు తెలిసినంతవరకూ వార్డ్ బుధవారం నాడే మరణించాడు. ఆయుపోయింది. ఇక ఇప్పుడు నాకు ప్రత్యేకంగా విచారం ఏదీ లేదు."

జోన్స్‌కు వార్డ్ వ్రాసిన లేఖ చాలా గజిబిజిగా ఉంది. ఉత్తరం, మూడవ పుటలో అసంపూర్ణంగా ఆగిపోయింది. రాను రాను వ్రాతలో స్పష్టత లేకుండా పోయింది. వార్డ్ వ్రాసిన జాబు లేఖలలో ఇది ఒకటి. వీటిని అధికారులకు అందజేశారు.

జోన్స్‌కు వ్రాసిన లేఖలో ఇట్లా ఉన్నది:— నేను ఇక్కడ ఉండి మందు తింటున్నందుకు విచారిస్తున్నాను. కోర్టులోనూ బజార్లలోనూ జరుగబోయే హోరాన్ని నేను భరించ లేను. వాళ్లు నన్ను పట్టేస్తారనే భయం లేదు. వాళ్లు నన్ను పట్టుకొనకముందే, నన్ను నేను పట్టివేసుకుందామని నా భావం. నేను ఎవ్వరినీ ఎక్కువగా మోసగించ లేదు. నాకు సహజమైన పనిచేయ ప్రయత్నించాను. కానీ, న్యాయమూర్తి ఈ అభియోగాంశాలను తేల్చిన తర్వాత నా ఆశలన్నీ నశించినాయి. (లేఖనంతా గజిబిజి అయిపోతున్నది) కానీ ఆరాబండ్ల ఆశలను భగ్నంచేయడానికి విచారపడుతున్నాను. ఇక ఈ పనితో అంతా ముగిసినట్లే అనిస్తున్నాను. నన్ను బతికించడానికి చేసే ప్రయత్నాన్ని వీలైనంత ఆలస్యం చేయండి."

కీలర్ విషాదం

కీలర్ తరపు న్యాయవాది, ఈ మరణవార్త విని కీలర్ చాలా దిన్నురాలైనదనీ, డా॥ వార్డ్ ఆమె జీవితంలో చాలా ప్రముఖ పాత్ర వహించినాడనీ, అతని కొరకై ఆమె చాలా బాధపడుతున్నదనీ చెప్పాడు. కీలర్ జీవితాన్ని చిత్రించే ఒక ఫిలిం నిర్మాణను వచ్చేవారంనుంచీ ప్రారంభిస్తున్నారు. కాని కీలర్ ఇప్పుడు ఆ కార్యక్రమంలో పాల్గొనడం లేదనీ న్యాయవాది చెప్పాడు. ఆమెకు మనస్తిమితం కలిగేవరకూ ఫిలిం నిర్మాణాన్ని వాయిదా వేస్తున్నట్లు, ఫిలిం కంపెనీ ప్రతినిధి చెప్పాడు.

బలిపశువు కావాలని సూచించే నిర్ణయం

ఒక పత్రికా ప్రతినిధికి వ్రాసిన లేఖలో డా॥ వార్డ్ "న్యాయమూర్తి ఆరోపణాంశాలను తేల్చి చెప్పిన తర్వాత నా ఆశలన్నీ భగ్నమైనాయి. బలి పశువు కావాలని తేల్చడం జరిగింది. నేను దీనిని భరించ లేను."

పోలీసు కోర్టులో ఆరోపణాపూర్వకమైన వాఙ్మూలం ఇచ్చి, తర్వాత విచారణలో, తాను లోగడ చెప్పిన అంశాలు సరికావు అని చెప్పిన మార రెట్రికార్డోకు వ్రాసిన లేఖలో ఇట్లా ఉన్నది:—పోలీసు కోర్టులో నీవు చెప్పిన మాటలను ఎందుకు చెప్పినావో నేను అర్థం చేసుకున్నాను. నిన్ను క్షమిస్తున్నాను. నీవు తిరిగి అవన్నీ సరికావని చెప్పినందుకు కృతజ్ఞుడను. నిన్ను ఎంతగా అభిమానిస్తున్నానో చెప్పలేపోయాను. చివరకు అంతా తెలుస్తుంది."

వార్డ్ ఇంటికి తరచు వెళ్లినాననీ, అక్కడ దాదాపు వివస్త్రయై, వివస్త్రులుగా ఉన్న పెద్దవాళ్లను బెత్తాలతో కొరడాలతో కొట్టినాననీ, అక్కడివారితో కామకలాపం జరిపినాననీ కోర్టులో చెప్పిన విక్కీబారెట్, చివరకు తాను ఒక విషయమై అసత్య సాక్ష్యం ఇచ్చినట్లు ఒప్పుకున్నది. ఆమెకు వార్డ్ వ్రాసిన లేఖలో ఇట్లా ఉన్నది:—నీవు చెప్పిన మాటలను ఎందుకు చెప్పావో, ఎవరు చెప్పించారో నాకు తెలియదు. నీలో నిజాయితీ ఏదైనా మిగిలివుంటే, నువ్వు కూడా రికార్డోలాగా నిజం చెప్పాలి. నాకోసం నిజం చెప్పమని అడుగుతున్నానుకోవద్దు. నీలాగా నాలాగా ఇకముందు బాధపడబోయే వారికోసం, నిజం చెప్పు."

ఆస్టర్ నిర్వేదం

వార్డ్‌కు ఇల్లు అద్దెకిచ్చిన మిత్రుడు లార్డ్ ఆస్టర్ ఇట్లా ఒక ప్రకటన చేశారు:—"స్టెఫెన్ వార్డ్‌కు చికిత్స చేయటంలో అసాధారణ నైపుణి ఉంది. విజ్ఞతతో, ఔదార్యంతో, నిజాయితీలో వైద్యసేవ చేసేవాడు. అతనిచేత చికిత్స చేయించుకున్న అదృష్టవంతులు, వారిని కృతజ్ఞతతో స్మరించుకుంటూ ఉంటారు. బాధలో ఉన్న వారికి అతడు సేవ చేయడానికి చూపెట్టిన ఆసక్తి, చిరస్థాయిగా జ్ఞాపకం ఉండదగినది."

ఆస్టర్, నటుడు డగ్లస్‌ఫెయిర్ బ్యాంక్సు జూనియర్ కూడా కామకలాపాలలో పాత్రలనీ, పాత బెయిలీ న్యాయస్థానంలో సాక్ష్యం వచ్చింది. ఆస్టర్ 12 ఏళ్లుగా వార్డ్‌కు స్నేహితుడు. ఆస్టర్ వద్దనుంచి తాను తరుచు అప్పుతీసుకున్నాననీ, కాని దానినంతా చెల్లించివాననీ వార్డ్ చెప్పాడు. ఆస్టర్‌కు నగరం వెలుపల ఉన్న ఊత కాలను లోనే మాజీమంత్రి ప్రొఫ్యూమోకు కీలర్‌ను వార్డ్ పరిచయం చేశాడు.

జూన్ 8 నాడు ప్రొఫ్యూమో మంత్రి పదవికి రాజీనామా యిచ్చిన తర్వాత, వార్డ్‌ను అరెస్టు చేసి, ఏడు ఆరోపణలు చేశారు. వాటిలో ఐదు ఆరోపణలపైన పాతబెయిలీలో విచారణ జరిగింది. మిగతా రెండింటిపైనా విడిగా విచారణ జరగాలని నిర్ణయించారు.

పాత బెయిలీ న్యాయస్థానం 700 ఏళ్ల పురాతనమైనది. ఇక్కడ చేతబడి నేరాలనూ, వేగుల నేరాలనూ అనేక అసాధారణ నేరాలనూ విచారించారు.

ప్రస్తుతం వార్డ్‌పై విచారణ ముగిసినట్లేననీ, అయితే అతని పేరును కళంకరహితం చేయడానికి, కొత్త సాక్ష్యంతో అభియోగం దాఖలు చేయవలసి ఉంటుందనీ, వార్డ్ న్యాయవాది చెప్పాడు.

వార్డ్ వేసిన చిత్రాలలో రాజకుటుంబం వారివి కూడా ఉన్నాయి. నిన్న అమ్మిన అతని చిత్రాలలో, మంత్రి డంకన్‌శాండిస్ చిత్రం కూడా ఉన్నది.

వార్డ్ శవ పరీక్ష రేపు జరుగుతుంది.

విద్యాశాఖ నిర్వహించిన గ్రంథ రచన పోటీ

ఢిల్లీ, ఆగస్టు 3—అట్టే ఎక్కువ విద్యాభ్యాసం లేనివారికి సులభగ్రాహ్యమైన ప్రత్యేక సాహిత్యాన్ని ఉత్పత్తిచేసే పథకంక్రింద నిర్వహించిన గ్రంథ రచన పోటీలో వివిధ భారతీయ భాషలకు చెందిన 34 మంది రచయితలకు బహుమతులు లభించాయి. వీరికి ఒక్కొక్కరికి 500 రూపాయలు ఇస్తారు.

తెలుగు రచయితలలో శ్రీ ఆకెళ్ళ మార్కండేయ, శ్రీ వై. సత్యనారాయణరావు ఈ పోటీలో గెలుపొందారు.

ఈ పోటీని కేంద్ర విద్యాశాఖ నిర్వహించింది.


ఉచితం ఉచితం ఉచితం
మావద్ద కొన్న, సమకూర్చబడ్డ ఇంజన్లు లిస్టర్ లేక పెట్టర్ ఏవి గాని ఇంజనుగాని భాగములు గాని దోషముగలట్టివిగ ఋజువయితే మేము ఉచితముగ తిరిగి వేసిపెట్టగలము.
డీజెల్స్ స్పేర్స్ సర్వీస్,
8/8, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు—1.

చార్మిస్ మీ ముఖవర్చస్సును మనోహరముగా చేస్తుంది!


ఉత్సాహవంతులుకండి...
లాలిత్యం పొందండి...
రోజంతా
శోభచేకూర్చుకోండి!
అల్లని, పేదదేర్చే చార్మిస్ మీకు రోజంతా శోభచేకూర్చుటలో సహాయపడుతుంది. చార్మిస్ యొక్క ఆనందప్రదమైన వాసన మిమ్మల్ని పేదదేర్చుటలో ఇంద్రజాలముల పనిచేస్తుంది—మిమ్మల్ని ఉత్సాహవంతులను చేస్తుంది...మిమ్మల్ని అందముగా మనోహరముగా కనబడేలా చేయుటలో సహకరిస్తుంది.
చార్మిస్
టాల్కమ్ పౌడర్ ఆనందప్రదమైన వాసన కలిగి వున్నది
CHTP.G.11.TEL

జమ్మిమార్కు లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు
దిగువచోట్ల క్రమం తప్పకుండ నెలసరి సంప్రతింపులు

స్థలము	తేది	వేళలు	అడ్రసు
నెల్లూరు	6	ఉ. 9 నుండి 12	అజంతా హోటల్, ట్రంక్ రోడ్.
సికిందరాబాద్	8	ఉ. 9 నుండి 12	తాజ్‌మహల్ హోటల్, సరోజినీ దేవి రోడ్.
హైదరాబాద్	9	ఉ. 9 నుండి 12	న్యూ తాజ్ మహల్ హోటల్, రెసిడెన్సీ రోడ్డు.
తెనాలి	12	ఉ. 9 నుండి 11	కన్యకాపరమేశ్వరీ సత్రం.
చీరాల	13	సా. 3 నుండి 5	రాజ్‌మహల్ లాడ్జి, రైల్వేస్టేషన్ దగ్గర.
గుంటూరు	14	ఉ. 9 నుండి 12	మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
మచిలీపట్నం	16	ఉ. 10 నుండి 12	ఆనందా ఫార్మసీ, మెయిన్‌రోడ్.
రాజమండ్రి	19	సా. 3 నుండి 6	ఈశ్వర్‌దాస్ అండ్ కంపెనీ, ఇన్నీసుపేట.
కాకినాడ	20	ఉ. 9 నుండి 11	వి. ఎల్. మూర్తి అండ్ సన్స్, మార్కెట్ రోడ్.
మదనపల్లి	28	ఉ. 9 నుండి 11	బృందావన్ లాడ్జి.
చిత్తూరు	30	ఉ. 9 నుండి 11	ఓరియంటల్ లాడ్జి, హైరోడ్.
తిరుపతి	30	సా. 3 నుండి 5	డాక్టర్ ఆర్. గోపీనాథ్, 28, గంగుండ్ర మంటపం.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
17/283, హిందీ వీధి, గాంధీనగర్ పి. ఓ.. విజయవాడ-3.
బ్రాంచి:
ఓరుగంటివారి వీధి, విజయనగరం.
గమనిక: ఎప్పటివలెనే మా క్లినిక్‌లో అన్ని రోజులలోను సలహాలు ఇవ్వబడును.

పిల్లల కడుపునొప్పులు త్వరలో నివారించును

గ్రైపాసిల్
(గ్రైప్ మిక్చర్)
మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,
రిజిస్టర్డు ఆఫీసు: మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1.
బొంబాయి, మద్రాసు, న్యూఢిల్లీ, విజయవాడ, శ్రీనగర్, పాట్నా, కాన్పూరు, జైపూర్ సిటీ, జబల్పూరు, హైదరాబాద్, గౌహతి, ఎర్నాకులం, కటక్, చండీఘర్, బెంగుళూరు, అహమ్మదాబాద్.
G/P/3

—రేడియో సర్వీసింగ్—

★ ఎలెక్ట్రికల్ వైర్‌మెన్ కోర్సులు ★

స్కూల్ ఫైనల్‌వరకు చదివినవారు పది మాసముల ట్రెయినింగ్ పొంది సిటీ అండ్ గిల్డ్స్ (లండన్) పరీక్షలకు వెళ్లి గవర్నమెంటు, ఆల్ ఇండియా రేడియో, ఓవర్‌సీస్ కమ్యూనికేషన్సు, ఇండియన్ ఏర్ ఫోర్సు మొదలైన డిపార్టుమెంట్లలో నె॥ రూ॥ 100 పైగా జీతములుగల ఉద్యోగములు సంపాదించవచ్చును. నాల్గవఫారంవరకు చదివినవారు పది నెలల కోర్సు తీసికొని గవర్నమెంటు ఎలెక్ట్రికల్ వైర్‌మెన్ సర్టిఫికేటు పొంది గవర్నమెంటులోను ప్రయివేట్ కంపెనీలలోను నె॥ రూ॥ 75 పైగా జీతములుగల ఉద్యోగము లను సంపాదించగలరు. మంచి లేబరేటరీ ప్రాక్టికల్‌తోసహా అనుభవశాలురైన ఇంజనీర్ల టెక్నీషియన్ల ద్వారా శాస్త్రీయమైన శిక్షణ ఇచ్చుచున్న ప్రైవేట్ సంస్థ ఆంధ్ర ప్రదేశ్‌లో ఇది ఒక్కటే. వివరములకు 25 న. పై. స్టాంపులు పంపుచూ వ్రాయండి.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ., ఎ. ఎం. ఐ. ఇ., ప్రిన్సిపాల్.
సర్కార్స్ పాలిటెక్నిక్, మచిలీపట్నం.

వినిమయసహకారసంఘాలద్వారా అత్యవసర సరకుల పంపిణీ

వ్యాపారులు అలక్ష్యంగా వున్నందున వాణిజ్యశాఖ ముందుకు రావాలని సిఫారసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 4—

ప్రభుత్వ అదుపుకు సంబంధించిన నిత్యజీవితావసర సరకులన్నీ సహకార వినిమయ సంఘాలద్వారా పంపిణీ అయ్యేలాగు చేయాలనీ, ఇందుకు వ్యాపారులు అలక్ష్యంగా వున్నందున కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ హెచ్చు ఆసక్తి చూపాలనికోరుతూ కేంద్ర ప్రణాళికా మండలికి సంబంధించిన ఉన్నతాధికార మండలి సమావేశంలో తీర్మానించారు.

ఈ అత్యవసర సరకులలో బియ్యం, చక్కెర కూడా చేర్పించనున్నారు. వినిమయ సరకులలోని కొన్ని రకాల సరకులను విదేశాల నుంచి దిగుమతి చేసుకొనటానికి అనుమతి కూడా యివ్వాలనీ, ఇందుకు కొన్ని వ్యాపార సంస్థలు విముఖంగా వున్నందున, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ముందుకు వచ్చి వినిమయ సంఘాల రక్షణకు పూనుకోవాలనీ పై సమావేశంలో తీర్మానించారు.

నిన్న జరిగిన ఈ ఉన్నతాధికార సమావేశానికి కేంద్ర ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు. దేశంలోని సహకార వినిమయ సంఘాల నిర్వహణకు ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయనున్నామనీ, దాని ద్వారా దేశంలోని టోకు, చిల్లర వ్యాపారంలో 30 శాతం క్రయవిక్రయాలపై సంస్థల ద్వారానే నిర్వహించే లాగు చూస్తామని మంత్రి అన్నారు.

ఈ సంఘం క్రయవిక్రయాలకు సంబంధించిన అన్ని రకాల హెచ్చు తగ్గులు పరిశీలించి, వినిమయ గిడ్డంగుల నిర్వహణకూడా చూసుకొంటుందని మంత్రి అన్నారు.

ఈ చర్చలలో కేంద్ర మంత్రులు శ్రీ సుధీర్‌చంద్‌ఖన్నా, శ్రీ ఎస్.కె. డే, డాక్టర్ సుశీలానయ్యర్, శ్రీ ఎ. యం. థామస్, శ్రీ ఎస్. డి. మిశ్రా పాల్గొన్నారు.

ప్రస్తుతం మన దేశంలో 94 టోకు సహకార సంఘాలు, 1300 చిల్లర విక్రయశాలలు ఉన్నవనీ, రాబోవు మార్చిమాసానికల్లా 4000 సహకార వీధిమలు సంఘాలను ఏర్పాటుచేయనున్నామనీ, సహకార సంఘాలకార్యక్రమంలో మహారాష్ట్ర, మద్రాసు, మైసూరులలో చాల లాభదాయకంగా ఉన్నదనీ, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాలు, రాజస్థాన్, బీహారు, పశ్చిమబెంగాలు, ఒరిస్సా రాష్ట్రాలలో హెచ్చుగా కృషి జరుగాలని కేంద్ర నిపుణుల శాఖ అభిప్రాయ పడుచున్నది. భవిష్యత్తులో సహకార వినిమయ సంఘాలన్నీ లోకటుకాణాలుగా పనిచేయాలని తీర్మానించటం జరిగింది. ఈ సంఘాలన్నీ పూర్తిగా వాణిజ్య సంఘాల వాస్తవాలు పనిచేయవలసి ఉంటుందని వారన్నారు.

అస్సాం వరదప్రాంతాల్లో డాక్టర్ కె. ఎల్. రావు పర్యటన

గౌహతి, ఆగస్టు 4—అస్సాం వరద ప్రాంతాలలో కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్. కె. ఎల్. రావు పర్యటించారు. వారి వెంట కేంద్ర జల విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు, ప్రధాన ఇంజనీరు కలసి హెలికాప్టర్‌లో వరద ప్రాంతాలన్నింటినీ తిలకించారు. ఈ ప్రాంతాలకు సంబంధించిన రక్షణ పనులను గురించి వారు అస్సాంముఖ్యమంత్రి, ఇతర మంత్రులతో చర్చలు జరుప నున్నారు.

అస్సాం రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి విద్యుచ్ఛక్తి సరఫర్యను పరిష్కరించే విషయమై వారు ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దేశంలో విద్యుచ్ఛక్తి, ఆహార ధాన్యాలు హెచ్చుగా ఉత్పత్తి చేయటానికి ప్రణాళికా బద్ధమైన కృషి అవసరమని డాక్టర్. రావు అన్నారు.

ఇంతేకాకసాంకేతికంగా అభివృద్ధి చెందిన ఇతర దేశాలలో భారతదేశం ఎందుకు వెనుకబడ రాదనీ, డాక్టర్ రావు అన్నారు.

చైనా దురాక్రమణ ప్రతిఘటన

తగిన సైనికబలం కలదని శ్రీ హిల్స్‌మన్ వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 3—చైనా కమ్యూనిస్టుల దురాక్రమణను ప్రతిఘటించేందుకు దూరప్రాచ్యంలో స్వేచ్ఛా ప్రపంచానికి తగినంత సైనిక బలం ఉన్నదనీ దూరప్రాచ్య వ్యవహారాలసహాయవిదేశాంగమంత్రి శ్రీ రోగర్ హిల్స్‌మన్ నిన్నరాత్రి రేడియోలోమాట్లాడుతున్న సందర్భంగా చెప్పారు.

భారత సరిహద్దుల్లో సేనల సమీకరణ, కొరియాలో ఉత్తర కొరియా అమెరికా సైనికుల కొట్లాటల ఫలితంగా చైనా ఉద్దేశాలను గురించి ఒక అభిప్రాయానికి వచ్చే సమయం రాలేదని అన్నారు.

ఆ ప్రాంతంలోని స్వేచ్ఛా ప్రపంచ సైనిక శక్తి, అవసరమైనప్పుడు దానిని ఉపయోగించేందుకు కృతనిశ్చయులవల్ల ఏ దేశం అయినా దురాక్రమణ చేసేందుకు ఉపక్రమించటానికి భయపడుతున్నట్లు శ్రీ హిల్స్‌మన్ చెప్పారు.

ఫ్యుకూనిస్టు చైనా సేనల దాడినుండి రక్షణ నిమిత్తం భారతదేశానికి సైనిక సామగ్రి అవసరమనీ, ఆక్టోబరు సూచించినట్లు తృణపరిచే అధికార వాక్యం అందలేదని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

భారతదేశానికి అమెరికా సైనిక సహాయంపై రక్షణ అవసరాలను తీరుస్తున్నట్లు, అమెరికా సంతృప్తి చెందినట్లు ఆయన పేర్కొన్నారు.

అడవి బాపిరాజుపేర చిత్రకళాశాల

బందరులో ప్రారంభించడానికి సన్నాహాలు

బందరు, ఆగస్టు 4—కళాతపస్వి శ్రీ అడవి బాపిరాజు స్మారక చిహ్నంగా చిత్రలేఖనా పాటశాల నెలకొల్పటానికి చురుకుగా పనులు జరుగుతున్నవి.

ఆగస్టు 11న పాటశాలకు ప్రారంభోత్సవం సినిమా డైరెక్టర్ శ్రీ ఆదుర్తి సుబ్బారావు జరుపుతారు. శ్రీ బాపిరాజు చిత్రపటాన్ని ప్రముఖ సినీతార శ్రీమతి సావిత్రి గణేశన్ ఆవిష్కరిస్తారు. పాటశాల సహాయార్థం, విజయవాడ శ్రీ నవ్యకళా మండలి వారు 'ఇదేమిటి' (రచన శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ) నాటకం ప్రదర్శిస్తారు.



ఏ.ఇ.సి. (హైదరాబాద్) లిమిటెడ్,



బిన్నీ న్యూరెల్లా చెక్ షర్టింగ్‌లతో మీ ఆఫీసు దుస్తులకు కొత్త మెరుగులు దిద్దుకోండి. లాంగ్ స్టేపుల్ పత్తితో తయారైన న్యూరెల్లా దుస్తులు రోజంతా ఎంత కష్టపడి పనిచేసినా పరిశుభ్రంగా, అందంగా ఉంటాయి. ఇంట్లో వేసుకునే మీ దుస్తులకు, పిల్లలకు కూడా అనర్ఘ్యమైనవి.

బిన్నీవారి ఇతర నాణ్యమైన షర్టింగులు: మేఫెయిర్, సింఫొనీ, గ్రాండెల్లా

ఈ వస్త్రాలన్నిటిపైన 'శాన్‌ఫొరైజ్డ్' అనే రిజిష్టర్ ట్రేడు మార్కు ఉంటుంది. ఇది మెస్సర్స్ క్లూయెట్ పీబాడీ & కంపెనీ ఇన్‌క్ (యు.ఎస్.ఏ.) వారి వ్యాపార చిహ్నం. వారి అనుమతితో మేము దానిని వాడుకొంటున్నాము.

బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, అగ్రహారం రోడ్డు, బెంగుళూరు 23
బిన్నీ & కంపెనీ (మద్రాసు) వారి శాఖ

విమాన విధ్వంసక రాకెట్లను భారత్ ఎన్నడూ కోరలేదు

—వాషింగ్టన్‌లో వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 4—

విమాన విధ్వంసక రాకెట్ల సరఫరాకోసం భారతదేశం ఎన్నడూ అమెరికాను అభ్యర్థించలేదని విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ రాబర్ట్ మెక్లోస్కీ నిన్న చెప్పారు.

వాటికోసం భారతదేశం చేసిన ప్రయత్నాన్ని అమెరికా నిరాకరించినట్లు, రష్యా ఇప్పుడు వాటిని సరఫరా చేసేందుకు సమ్మతించినట్లు పేర్కొన్న ఢిల్లీ వార్తపై విదేశాంగ శాఖ ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ ఆ విధంగా చెప్పారు.

అనేక సైనిక వస్తువులకోసం భారత ప్రభుత్వం నుండి అమెరికాకు అభ్యర్థనలు అందినవి. వాటిలో అనేకం వైమానిక రక్షణ రంగానికి సంబంధించినవి. రాడర్లతో సహా ఆ వస్తువులు సరఫరా చేసేందుకు అమెరికా అంగీకరించినట్లు ప్రకటన జరిగింది.

భారతదేశ అవసరాలు తీర్చడంలో భారతీయులతో కలిసి ముందు వెనుకల ప్రాధాన్యం పరిశీలించాం చేశారు. కాని భూమినుండి గాలిలోకి ప్రయోగించే రాకెట్లకోసం భారత ప్రభుత్వం ఎన్నడూ నిర్దిష్టంగా అభ్యర్థించలేదని శ్రీ మెక్లోస్కీ వివరించారు.

సిక్కిం రక్షణకు భారత ప్రభుత్వ చర్యలు

నాంచి (పశ్చిమ సిక్కిం), ఆగస్టు 3—గత గురువారం ఇక్కడ సమావేశమైన సిక్కింజాతీయ కాంగ్రెస్ కార్యవర్గం ఒక తీర్మానంలో, సిక్కిం సరిహద్దులలో అపూర్వమైన ఆందోళనకర పరిస్థితిని ప్రస్తావిస్తూ సిక్కిం జాగరూకత వహించిన భారత ప్రభుత్వం సిక్కిం ప్రజలకు పూర్తిగా సంతృప్తికరమైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నది.

సిక్కింలోని మూడు రాజకీయపార్టీలు భారత ప్రభుత్వ రక్షణ చర్యలను మెచ్చుకుంటూ ప్రకటనలు చేసినవి.

రక్షణకు ప్రజాస్వామిక సంస్థలు నెలకొల్పడం ద్వారా గ్రామీణ పరిశ్రమల వ్యాప్తివంటి ఆర్థిక చర్యలు తీసుకోవడం ద్వారా రక్షణకు సిక్కిం ప్రజల స్థైర్యాన్ని పెంపొందించాలని జాతీయ కార్యవర్గం పేర్కొన్నది.

సంపూర్ణమైన ఐక్యత లోపించడం ద్వారా రక్షణ కృషికి విఘాతం కలుగుతున్నదని, ప్రాతమూలకంగా రాజ్యాంగానికి లోబడిన ప్రాథమిక హక్కులకు హామీ ఇవ్వడం ద్వారా, ఎన్నికల సంస్కరణల ద్వారా పూర్తిగా జాతీయ సమైక్యత భావ సమైక్యత సాధించవచ్చునని వివరించారు.

60 మంది కార్యవర్గ సభ్యులకు గాను 35 మంది సమావేశానికి హాజరైనారు.

మరొక తీర్మానంలో దివాన్ పదవిని రద్దుచేసి, ప్రాతమూలకమైన రాజ్యాంగం సాధించినమీదట పూర్తిగా బాధ్యతాయుతమైన ప్రభుత్వం నెలకొల్పాలని కోరారు.

పేద ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకు ఆహార ధాన్యాల సరఫరా ఏర్పాట్లు చేయాలని, ఆహార ధాన్యాలలో అక్రమ లాభాలు గుంజేవారిపై కఠిన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

అంతకుముందు జారీచేసిన ఒక ప్రకటనలో సిక్కిం రక్షణకు తీసుకున్న చర్యలను జాతీయ కాంగ్రెస్ హృదయపూర్వకంగా బల పరుస్తున్నట్లు పేర్కొన్నారు.

అమెరికా సరఫరాచేసే ఆకాశవాణి పరికరాలు

5 ఏండ్లలో భారత ప్రభుత్వం కొనుక్కునే ఒడంబడిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 4—

భారతదేశానికి అమెరికా సరఫరా చేయనున్న 1000 కి.వా ఆకాశవాణి ప్రసార యంత్రాలను 5 ఏండ్ల లోగా భారత ప్రభుత్వం కొనుక్కొనే ఒడంబడికకు వచ్చినట్లు దృఢంగా తెలుస్తున్నది.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం రీత్యా ఈ పరికరాలను భారత ప్రభుత్వం దిగుమతి చేసుకునే విషయమై ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున విమర్శలు బయలుదేరినవి. 5 ఏండ్ల తర్వాత పై పరికరాలకు ఉచితమైన రవాణా ధరలు చెల్లించి తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నవి.

భారతదేశంలో అమెరికా సంస్థ ద్వారా జరిగే ప్రసారాల క్రింద పై యంత్ర పరికరాల ధరను చెల్లించాలన్న సూచనలకు అమెరికా ప్రభుత్వం, అమెరికా రాయబారి కార్యాలయం వారు తమ అభ్యర్యాన్ని వ్యక్తపరిచారు. ఈ యంత్రాల విలువ 20 లక్షల డాలర్లు, కానీ భారతదేశంలో ప్రసార ఖర్చులు అమెరికా అంచనాల ప్రకారం 20 వేల డాలర్లకన్నా హెచ్చుగా కాదు. రోజుకు 3 గంటలు ప్రసారాలు జరిపే పట్ల సంవత్సరానికి 60 వేల డాలర్లకన్నా హెచ్చుగా వుండదు. ఇంతకన్నా రెండింతలు ఖర్చు అయినా సంవత్సరానికి 120 వేల డాలర్లు మాత్రమే. ఈ విధంగా 5 సంవత్సరాలకు 6 లక్షల డాలర్లకన్నా హెచ్చుగా ధనం ఖర్చుకాదు. కావున భారత ప్రభుత్వం పై ఒడంబడికను సమ్మతించటం వల్ల అమెరికా ప్రభుత్వం నుంచి 5 ఏండ్ల తర్వాత జరిగిన 4 లక్షల డాలర్ల ధనం సంపాదించవచ్చు. మిగతా ధనాన్ని 5 ఏండ్ల తర్వాత ఉచితమైన రీతిని చెల్లించవచ్చు.

ఈ ఒడంబడికను గురించి వాయిస్ ఆఫ్ అమెరికా సంస్థ, భారత ఆకాశవాణి సంస్థ మధ్య ఒడంబడిక చర్చలు చాలా సంతృప్తికరంగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. దా. సెట్టి భారత, అమెరికా ప్రసార కార్యక్రమాలకు సంబంధించినంత వరకు యిచ్చిపుచ్చుకొనే విధానాలు హెచ్చుగా బలపడగలవు.

గత కొద్ది సంవత్సరాలుగా వాయిస్ ఆఫ్ అమెరికా వారు ప్రచ్ఛన్న యుద్ధానికి సంబంధించినంత వరకు ఏలాంటి అవ్యాఖ్యానాలను ప్రసారం చేయకుండా ప్రపంచంలో సంభవిస్తున్న సంఘటనలను గురించి మాత్రమే ప్రసారాలు సాగిస్తున్నారని కొందరు అంటున్నారు. ఈ విధమైన ఒడంబడిక చేసుకునేపట్ల భారతదేశానికి, ఇతర తాటస్థ్య దేశాలకు మధ్య ఏలాటి భేదాభిప్రాయాలు చెందేవని తెలుస్తున్నది.

విమాన ప్రమాదంలో పోయినవారికై అన్వేషణ

బొంబాయి, ఆగస్టు 3—గత ఆదివారంనాడు బొంబాయి సమీపంలో 63 మందితో సముద్రంలో కూలిపోయిన అరబ్ విమాన ప్రయాణీకుల దేహాలకోసం ఆరు రోజులు సాగించిన అన్వేషణను, భారతీయ నౌకలు నిన్నటితో విరమించుకొన్నారు. సముద్రం బాగా కల్లోలంగా ఉండి వెదకటానికి ఏమాత్రం అనువుగా లేదని నౌకా ఉద్యోగులొకరుతెలిపారు. సముద్రం కొంచెం ప్రశాంతపడి వాతావరణం బాగుంటే రేపు ఆదివారం ఒకరోజు తిరిగి అన్వేషణ సాగించే అవకాశం ఉందని వీరు అన్నారు. సముద్రం అడుగున ఉన్న దేహాల పరిశోధనకు నౌకా యంత్రాలు సరిగా పనిచేసే వాతావరణంలేనందున అన్వేషణ విరమించుకోవలసి వచ్చినదట.

కాన్పూరు విమాన నిర్మాణ కర్మాగారం

రక్షణశాఖక్రింద ప్రత్యేక సంస్థగా ఏర్పాటు

ఢిల్లీ, ఆగస్టు 3—కాన్పూరు విమాన నిర్మాణ కర్మాగారాన్ని విమానశాఖ కేంద్ర కార్యాలయం నుండి విడదీసి ప్రభుత్వ వ్యవహారంగంగంలో రక్షణశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సంస్థగా ఏర్పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది.

విమానశాఖ, మెయింటెనెన్సు కమాండ్ ముఖ్య సేనాపతిగా ఉన్న ఎయిర్ వైస్ మార్షల్ హరి ఇంద సింగ్ నేడు విమాన శాఖనుండి పదవీ విరమణచేసి, రక్షణశాఖ ఆధ్వర్యంలోని ఈ పరిశ్రమాగారానికి అధికారిగా ఉద్యోగ స్వీకారం చేస్తున్నారు. విమాన ఉత్పత్తి కర్మాగారం ఇంతవరకు ఆవ్రో 748 విమానాలను యన్. సి. సి. లు, విమాన క్లబ్బులకు గ్లయిడర్ విమానాలను తయారు చేస్తూవచ్చింది. ఆవ్రో 748 టర్బో విమానాల ఉత్పత్తికి మొదట బ్రిటిష్ బోర్డు మంజూరుచేసిన లైసెన్సును, డైరెక్టరు జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విమానయానాలకు ఆవ్రో విమానాలు సక్రమంగా ఉన్నవని సర్టిఫికెట్ము తిరిగి నమోదు చేశారు.

చైనా పౌర కేంద్రాల నిర్మాణం

(1 వ పేజీ తరువాయి)

పర్మించినట్లు శ్రీ నెహ్రూ చెప్పారని శ్రీ బారువా వివరించారు.

సరిహద్దులో తాజా పరిస్థితిని గురించి కొలంబో రాజ్యాలకు తెలియచేసినట్లు, కాని ఇంతవరకు వారివద్దనుండి జవాబురాలేదని ప్రధాన మంత్రి చెప్పారట.

రష్యా-చైనా తగాదావల్ల భారత్‌కు కలిగిన లాభం

రష్యా—చైనా సిద్ధాంత తగాదాల వల్ల భారతదేశం ఎంతవరకు లాభపడిందని ప్రశ్నించగా, సైనికంగా ఇంతవరకు ఏలాంటి లాభం ఉండక పోవచ్చునని శ్రీ నెహ్రూ సమాధానం ఇచ్చారట. కానీ సుహృద్భావం రీత్యా భారతదేశం గొప్పగా లాభపడినట్లు ప్రధాని చెప్పారని శ్రీ బారువా తెలియజేశారు.

ఏదైనా కూటమికి చెందని తటస్థ విధానం నేడు దాదాపు కాగితం మీద వినోదంగా ఏర్పడినట్లు ఒక అభిప్రాయం కలిగిందని శ్రీ బారువా చెప్పగా శ్రీ నెహ్రూ అంగీకరించ లేదు. ఉభయ రాజ్య కూటములలోని కూడా చీలికలు, పాశ్చాత్యదేశాల పునరన్వీకరణ తటస్థ విధాన విజయాన్ని నిరూపిస్తున్నట్లు ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

అమెరికా రేడియో సంస్థతో ఇటీవల చేసుకున్న ఒప్పందం తటస్థ విధానానికి భంగకరమైనదనీ, కాని దాని నుండి తప్పించుకోవడం విపరీత చర్యగా ఉంటుందని ప్రధాని చెప్పినట్లు శ్రీ బారువా వెల్లడించారు.

పంజాబ్ ఐ. సి. ఎస్. అధికారిపై దర్యాప్తు

కూడదని సుప్రీంకోర్టు ఉత్తర్వు

ఢిల్లీ, ఆగస్టు 3—ప్రభుత్వోద్యోగుల (దర్యాప్తుల) చట్టంక్రింద పంజాబ్ ప్రభుత్వం ఐ. సి. ఎస్. అధికారి శ్రీ ఆర్. పి. కపూర్‌పై జరిపించదలచిన దర్యాప్తును అపు చెయాలని శ్రీ ఎం. ఎల్. ధింగ్రాపై శ్రీ కపూర్ దాఖలు చేసిన పిట్యాదును పూర్తిగా విచారించి తీర్పు చెప్పేవరకు ఈ దర్యాప్తు ప్రారంభించరాదని పేర్కొంటూ సుప్రీంకోర్టు నిన్న ఉత్తర్వు చేసింది.

నేర విచారణ న్యాయస్థానంలో విచారణ జరుగుతూవుండగా దర్యాప్తు జరిపించడం పూర్తిగా అవాంఛనీయమని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

సంగ్రహ ప్రకటనలు

అద్దెకు

విజయవాడ బస్సుస్టాండు దగ్గర గోడౌనుకు గాని, ఆఫీసుకుగానీ పనికివచ్చే దుకాణాలు అద్దెకు సిద్ధముగా వున్నది. వివరములకు: ఎస్. సదాశివరావు, ఫోను నెం. 1436, తాడంకివారివీధి, బస్సుస్టాండుపక్క, విజయవాడ—2.

టెండర్లు

సెంట్ ఆన్స్ మల్టిపర్పస్ స్కూలు, భీమునిపట్నం, విశాఖజిల్లా, ఆంధ్రాస్టేట్

భీమునిపట్నంలో సెంట్ ఆన్స్ హోంవద్ద ఒక బిల్డింగు కట్టటానికి టెండర్లు 11—8—63 ఉ. 11 గం. వరకు భీమునిపట్నం సెంట్ ఆన్స్ హోం, రివరెండ్ సిస్టర్ సుపీరియర్‌చే తీసుకొనబడును.

టెండరు డాక్యుమెంట్లు ఆదివారము తప్ప, ఇతర రోజులలో ఉ. 8 గం. నుండి 11 గం. వరకు రు. 5 రుసుము చెల్లించి (వాపసు చేయబడదు) భీమునిపట్నం సెంట్ ఆన్స్ హోం రివరెండ్ సిస్టర్ సుపీరియర్ నుండి పొందవచ్చును.

రివరెండ్ సిస్టర్ సుపీరియర్.

నల్లపాడు గ్రామపంచాయతీ

గుంటూరుజిల్లా గుంటూరు తాలూకా నల్లపాడు గ్రామ పంచాయతీ ఏరియాలో రూ. 16,000—లు ఎస్టిమేటు విలువగల రోడ్ల పనులను నిర్వహించుటకు సీలువేసిన టెండర్లు ది 7—8—63 వ తేదీ సాయంత్రం 4 గంటలకు నల్లపాడు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ గారిచే తీసుకొబడును. ప్రతి పనికి ఎస్టిమేటు విలువ మీద రెండున్నర శాతం డిపాజిట్టు ముందుగా పంచాయతీ ఆఫీసులో చెల్లించి రశీదును టెండరు ఫారముతో జతపరచవలెను. మిగతా వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు సమయములో తెలుసుకొనవచ్చును.

(సం) గుంటూరు వెంకటరెడ్డి,
ప్రెసిడెంట్,
గ్రామ పంచాయతీ, నల్లపాడు 23—7—63.

ఆలూరు పంచాయతీ, కర్నూలు జిల్లా

ఆలూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన ఈ దిగువ కనుపరచిన పనిని మరియు సప్లయి చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు ఈ దిగువ సంతకముదారునకు 16—8—63 వ తేదీ శుక్రవారము సాయంత్రము 3 గంటలలోగా చేరులాగున పంపుకోవలెను. సదరు టెండర్లు అదే దినము 4—30 గంటలకు ఆలూరు పంచాయతీ కార్యాలయమునందు తెరిచి పరిశీలించబడును. మిగతా వివరములు షరతులు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. హత్తిబెళగల్లులోని నెంబర్ రోడ్ల జంక్షన్ మసీదునుండి చర్చివరకు తారురోడ్లవేయుట ఎస్టిమేటు మొత్తము రు. 4,300— ధరావత్తు మొత్తము రు. 215—
2. ఉక్కుతో చేయబడిన ఒక హైబర్ండి — ఒక కనుపుబండి టెండరు షరతులకు లోబడి సప్లయి చేయుట. ధరావత్తు మొత్తము రు. 60—

(సం) ఎస్. కృష్ణమూర్తి,
కార్యనిర్వాహకోద్యోగి.

శ్రీకాకుళం జిల్లా పరిషత్

శ్రీకాకుళం జిల్లాపరిషత్తు యాజమాన్యములో నున్న గవర్నమెంటు హాస్టళ్లకు 1963-64 సంవత్సరమునకు కావలసిన ఆహార పదార్థములు సప్లయిచేయు నిమిత్తము సీలువేసిన టెండర్లు 20—8—63 తేది పగలు 11 గం. ల లోగా శ్రీకాకుళంజిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరువారికి చేరునట్లు పంపుకొనవచ్చును. టెండర్లు ఆ తేదినాడే మధ్యాహ్నం గం. 3 లకు తెరువబడును. టెండరు ఫారములు, షరతులు, ఇతరత్ర వివరములు పొందగోరినవారు శ్రీకాకుళంజిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరువారికి పంపిఅర్జీ ద్వారాగాని లేదా చలానా ద్వారాగాని రు. 5—లు రుసుము చెల్లించి పొందవచ్చును. చలానా ద్వారా చెల్లించిన రూ. 5—లు రుసుము "జిల్లా పరిషత్ జనరల్ (సోషల్ వెల్‌ఫేర్) ఫండ్సు" క్రింద చెల్లించవలెను.

ఇతర విషయములు పరిషత్ కార్యాలయములో సోషల్ వెల్‌ఫేర్ శాఖలో ఆఫీసు వేళలలో భోగట్టాచేసి తెలుసుకొనవచ్చును.

జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు,
శ్రీకాకుళం.

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు

సైన్సు ఏరియాలో మూడు గరాజీల బ్లాకు కట్టడానికి సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే 14—8—63 సా. 4 గం. వరకు కోరబడుతున్నవి. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 2 —చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు, యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

అమ్మకము

గ్యారంటీ విత్తనములు, మొక్కలు

12 ప్యాకెట్ల పూలవిత్తనాలు	రు 3
డిటో ఇండియన్ కూరగాయల విత్తనాలు	రు 3
డిటో ఇంగ్లీషు కూరగాయల విత్తనాలు	రు 3
12 రకాల గులాబి మొక్కలు	రు 9
12 రకాల పండ్లమొక్కలు	రు 12

పంచి రు 18— వరకు అడ్వాన్సుతో ఆర్డర్ పంపండి:
ఎం. దేవప్ప అండ్ సన్స్,
65 లాల్‌బాగ్‌రోడ్డు, బెంగుళూరు—2.

ఏజెంట్లు కావలెను

రు. 200/— లు సంపాదించండి

మా "కాక్టైల్ బ్యాటి" చేనేత చీరలు అమ్మకాలతో మీ తీరికకాలంలో రు. 200 —లు గడించండి. VERMA & CO., (SAP), Matia Mahal, DELHI-6.

కావలెను

పూర్ణానంద విలాస్ ధర్మసత్రంలో ప్రారంభింపబడు సంస్కృత పాఠశాలకు అర్హతలుగల సంస్కృత ఉపాధ్యాయుడు కావలెను.

పై ధర్మసత్రంలో ఉచితముగా వసతి కల్పించబడును. సంస్కృతభాష అభ్యసించగోరువారు దరఖాస్తులు పంపుకొనవలెను.

కౌతా సుబ్బారావు,
మేనేజింగు ట్రస్టీ,
పూర్ణానంద విలాస్ ధర్మసత్రం,
పూర్ణానందంపేట, విజయవాడ—3.

విజయవాడ శ్రీ కన్యకాపరమేశ్వరి విస్సంశెట్టి వెంకటరత్నం హిందూ హైస్కూలు నందు పనిచేయుటకు ఈ క్రింది ఉద్యోగములకు అప్లికేషన్సు కోరబడుచున్నవి.

క్వాలిఫైడ్ జూనియర్ తెలుగుపండిట్—1
క్వాలిఫైడ్ సంస్కృత పండిట్—1

పై ఉద్యోగములకు అప్లికేషన్సు పంపగోరువారు ఆనరరీ సెక్రటరీ అండ్ కరస్పాండెంటుగారి పేరనుకు పంపవలెను. అప్లికేషను నకలు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిగారికి కూడ పంపించవలెను.

ఆనరరీ శక్రటరీ అండ్ కరస్పాండెంటు.

టెండరు నోటీసు

తాడేపల్లి పంచాయతీ, గుంటూరుజిల్లా

ఈ దిగువ తెల్పిన పనిని చేయుటకు సీలువేసిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే 10—8—63 తేదీన సాయంకాలము 3 గంటలవరకు పంచాయతీ ఆఫీసునందు స్వీకరించబడును. టెండర్లు అదే రోజు సాయంకాలం 3—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారం 1 కి రూ. 2—లు చెల్లించి పొందవచ్చును.

పనిపేరు:—తాడేపల్లిలో రజకులు బావినుండి పాక్షిక రక్షిత నీటి సరఫరా పథకము) Partial protected water supply scheme.

నీ ఏర్పాటు చేయుట.

ఎస్టిమేటు విలువ	రూ. 15,000
టెండరు ధరావతు	రూ. 800—

(సం) సి. రాఘవరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

అప్పులు

వేతము తాకట్టు లేకుండ డబ్బు ఏర్పాటు చేసెదము. నెలసరివాయిదాలలో తీర్చవచ్చును. వివరములకై ఇంగ్లీషులో వ్రాయండి: Citizen Traders, (A.P.) Bombay-54

అమ్మకము

హైదరాబాదు నగరములో మంచి కాళీగల — (రామకోట, కొట్టారితోట) అమ్మబడును. A. Brahmanandam, 3-5-5 Ramakote, Hyderabad. Phone: 42527.

చిట్ టెండరు నోటీసు

జిల్లా పరిషత్, శ్రీకాకుళం

సీలువేసిన టెండర్లు స్పెషల్ రిపేర్సు సాలూరు పండిగాం రోడ్డు మై 6/4 నుండి 11/4 వరకు పనికి శ్రీకాకుళం జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసులో 30—8—63 తేది సాయంకాలం 3—00 గంటలవరకు తీసుకొనబడి ఆ దినముననే గం. 3.30 లకు తెరువబడును.

ఈ టెండరుకు సంబంధించిన వివరములు ఫారములు, షెడ్యూల్సు వగైరాలు రూ. 10.20 (పదిరూపాయలు "జిల్లాపరిషత్ జనరల్‌ఫండ్సు"కు జరపై నయాపైసలు సేల్సుటాక్సు (క్రింద "XII జనరల్ సేల్సుటాక్సు"కు) ఈ జిల్లాలోని ట్రెజరీలోగాని, స్టేటు బ్యాంకులోగాని జమకట్టి చలానులు జతపరచి, లిఖితరూపంగా కోరినవారు 20—8—'63 వ తేదీనుండి 29—8—63 వ తేదీ వరకు పొందవచ్చును.

ఈ పనికిగాను ప్రథమ ధరావత్తు రు.112లు శ్రీకాకుళం జిల్లా పరిషత్తు జనరల్ ఫండ్సుకు జమకట్టి చలాను టెండరుతో జతపరచవలెను.

ఎ. వి. సోమాచారి.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

వేలం అమ్మకం

గుమ్మిడిపూండి తాలూకా కురుకాచూర్ గ్రామంలోని సుమారు 80 ఎకరముల పుంజ భూములు—చెట్లు వగైరాలు కలిగియున్నవి—కురుకాచూర్ గ్రామ సావిడివద్ద 14—8—1963 ఉ. 11 గం.లకు వేలం వేయబడును. ఐ. పి. నం. 32/62 (సి. ఎం. డి. జమాల్ మొహిదీన్ ఇన్సాల్వెన్సీ)—మద్రాస్, మద్రాసు—1.

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50. పోస్టేజి అదనం A. S. MONEY & CO. (P), 24. Veerasami Pillai St., Madras-1.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ కాలెండర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజెంట్లు కావలెను. ఎస్. ఎం. పండిత్, వి. కె. బరస్కర్, సి. కొండయరాజు రామలింగం వగైరాలచే వేయబడిన 125 కు పైబడిన ఉత్తమ డిజైను కలవు. వివరములకు: Jothi Art Calendars, Sivakasi.

1964 బొమ్మ కాలెండర్లు కాన్వాస్ చేయుటకు ఏజెంట్లు కావలెను. వివిధ చిత్రములు కూడ ఉన్నవి. వివరములకు.— SHREE ARUNA OFFSET PRINTERS, P.B. No. 47, Madurai, Phone No. 3844.

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమిషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి: The National Trading Corporation, Post Box No. 103, Sivakasi.

శోభకృతునామ సంవత్సరం
శ్రావణ శుద్ధ పౌర్ణమి
1963 ఆగస్టు 6 సోమవారం
[illegible] ఉ. 3—00 గం. [illegible]
శ్రవణం: తె. 10—53 గం. [illegible]
వర్జ్యం: తె. 2—49 ల 4—22 గం. [illegible]

రేడియో

(మంగళవారం, ఆగస్టు 6)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1—20
సాయంత్రం 7 గం.
ఇంగ్లీషులో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1—30,
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 [illegible], 7—20 [illegible] సంగీత శిక్షణ, 7—30 సుగమ సంగీత్, 7—45 [illegible], 8—00 ఇం. వా., 8—15 విజయవాడ నుండి మధ్యాహ్నం, 11—40 ఉన్నత పాఠశాలలకు, సాహిత్యములో రచనకర్తృత్వాలు, 12-10 పాఠశాలలకు (ఇంగ్లీషు) 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—30 వాద్యగోష్ఠి, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఉ. పా., సాయంకాలం, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 సుగమ సంగీత్, 6—30 నగరవాణి నగర శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 కన్నడ శ్రోతలకు, 7—45 రేడియో వార్తావాహిని, 8—00 (శ్రోతలు కోరిన పాటలు, 8—30 ఎ. బి. కనకదుర్గ, 9—00 ఆం. వా., 9—15 ఓ. పా., 10—00 సిహెచ్. భీమశంకరరావు [illegible], 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 ఎ. బి. కనకదుర్గ, 2—00 వాతావరణ సూచన, గ్రామ కదంబం, సాయంకాలం: 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్యవందిని సాహిత్య కార్యక్రమం, 9—25 విరామ సంగీతము, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని తేజోహారి (పద్యములు) రచన: పింగళి లక్ష్మీకాంతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 వేటి విశేషం, 7-20 చతురంగముకదంబకార్యక్రమం, 7-30 బసవరాజ్ రాజగురు, 8—00ఆం.వా., 8—15 దేశభక్తిగేయాలు, 8—30 పుదుక్కోట్టై ఆర్. కృష్ణమూర్తి: వీణ, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రంగానము, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12—10 భారతదేశము: చైనా భూతం రూపకం, 12—20 లలిత సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాదు నుండి రిలే), 1—00 పేరంటం (స్త్రీల కార్యక్రమం, 1—30 లలిత సంగీతము, 1—40 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, వార్తాదర్శిని, ప్రశ్నోత్తర వేదిక, అమురదపు వంట: తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రసంగం, ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్యనందిని (హైదరాబాదు నుండి రిలే), 7—45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే), 8—00 సాంచజన్యం రూపకం, 8—30 కల్పలత (శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా., 9—30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాదు నుండి రిలే), 10—00 ఇంజుక్కుడి పిచ్చైకణ్ణుపిళ్లై: నాదస్వరం, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—55 విరామ సంగీతము, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మార్గవాణిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం: 5—30 కోయంబత్తూర్ ఎస్. రాజలక్ష్మి, 6—05 ప్రాంతీయ వార్తలు 7—30 చిత్రగానం, 8—55 విరామ సంగీతం, 9—00 సంగీతమాల 9—15 దేశభక్తి పాటలు (హిందీ), (9—30 నుండి 10—30 వరకు పార్శ్వనేత్ గూడా), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—00 [illegible], 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 [illegible], 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6—35 కోయంబత్తూర్ ఎస్. రాజలక్ష్మి.

మాస్కోలో జరుగుతున్న భారతీయ ప్రదర్శనకు, రోజుకు 50 వేల మందికి పైగా వచ్చి చూస్తున్నారు. ప్రదర్శనశాలలో ఒక విభాగంలో వస్తువులు చూస్తున్నవారు

అనంతపురంజిల్లాలో క్షామ పరిస్థితులు

వర్షం లేదు-పంటకు తెగుళ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

అనంతపురం, ఆగస్టు 3—

అనంతపురం జిల్లాలో క్షామ పరిస్థితులు ముమ్మరిస్తున్నాయి. ఎర్రనేలలలో విత్తిన వర్షాధారపు పంటలు తరంలేక ఎండిపోతున్నాయి. కొన్ని తాలూకాలలో ఎర్రపురుగు పట్టింది. నల్లరేగడి భూములలో చాలా భాగం ఇంకా దున్నలేదు.

వివిధ తాలూకాలలో పంటల పరిస్థితి గురించి, వివరించే నివేదికలు పంపవలసినదిగా డిప్యూటీ కలెక్టర్లకూ, తహసీల్దార్లకూ, జిల్లా వ్యవసాయశాఖ అధికారికీ, కలెక్టరు ఉత్తరువులు పంపారు. ఆహార పరిస్థితి, మంచినీటి పరిస్థితి, పశుగ్రాస పరిస్థితిని గురించి కూడా వీరు వివరిస్తారు.

ఈ సారి—జిల్లాలో కిస్తు బకాయిలు వసూలు [illegible] సాగుతున్నది. ఇప్పటికి [illegible] వరకూ, మడకశిర తాలూకాలో మాత్రమే కిస్తు బకాయిలు పూర్తిగా వసూలైనవి. మిగతా తాలూకాలో వసూళ్లు 30 శాతంనుంచి 60 శాతంవరకూ జరిగినాయి.

మొరార్జీ అమరనాథ్ యాత్ర

పహల్‌గాంనుంచి 600 మంది యాత్రికుల ప్రయాణం

శ్రీనగర్, ఆగస్టు 3— కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, ఆర్థికశాఖ ఉపమంత్రి తారకేశ్వరి సిన్హాలు అమరనాథ్ యాత్రా బృందంతో కలుసుకొనేందుకు విఫ్ఫ శ్రీనగర్ చేరుకొన్నారు.

కాశ్మీర్ తూర్పు పర్వతశ్రేణిలోని అమరనాథ్ దేవాలయ క్షేత్రాన్ని సందర్శించేందుకు 800 మంది సాధువులతో సహా మొత్తం 4000 మంది యాత్రికులు నిన్న పహల్‌గాంనుండి అమరనాథ్ గుహాలకు బయలుదేరారు. వీరివెంట దాదాపు 6000 మంది కూలీలు, పోలీసులు, వైద్య బృందం, ధర్మార్థ (ట్రస్ట్) ఉద్యోగులు మొదలైనవారున్నారు.

కాశ్మీర్ ప్రభుత్వం ఈ యాత్రికుల సౌకర్యార్థం మొట్టమొదటి సారిగా త్రాగే సాయునీటి కుళాయిలను ఏర్పరచింది.

కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్, నిన్న పహల్‌గాంలో యాత్రికులను వీడ్కోలు పుచ్చారు. యాత్రికుల బృందం పూర్తిగా ప్రయాణానికి సాగేటప్పటికి ఆరు గంటలు పట్టింది.

సినిమా ఎక్‌స్ట్రాల పట్టుదల

హాలీవుడ్, ఆగస్టు 2—'బహుమానం' అనే మెట్రోగోల్డ్‌విన్ మేయర్ ఫిలింలో, వివస్త్రలుగా ఒక రంగంలో నటించవలసిన ఆరుగురు ఎక్‌స్ట్రాలు వివస్త్రలుగా నటించటానికి నిరాకరించారు. కాని స్టూడియోకు వచ్చినందుకు తమకు వేతనం ఇవ్వవలసినదేనన్నారు.

''ఇక వివస్త్రలు అయిపోండి'' అనే ఉత్తరువుకాగానే, వారు సెట్టమీంచి వెళిపోయారు. తర్వాత వాళ్ల సంఘం ద్వారా సలహా తీసుకుని, వివస్త్రలుకాకున్నా, పనికివచ్చినందువల్ల వేతనం పుచ్చుకోవలసినదేనని నిర్ణయించారు. కంపెనీ వాళ్లమాత్రం, ఈ ఎక్‌స్ట్రాలు పనిచేయనివారి కనుక అమకట్ట వేతనం ఇవ్వబోమన్నారు. ఈ సీను ఏమంటే—ఒక దిగంబర కేంద్రంలో [illegible] నాయకుడు ఒకడు దూరంగా నగ్నంగా ఉన్న యువతులను పిలుస్తాడు.

7—00 తె. వా., 7—15 గోటువాద్యం: నిలయవిద్వాంసుడు, 9—00 ఆం. వా., 9—45 సంగీతామృతం, 10—30 ఆం. వా., 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో విరళవాణి (రిలే),

లక్నోలో పోలీసులచే లాఠీ ప్రయోగం

అల్పసంఖ్యాక వర్గంవారి అల్లర్ల ఫలితం

లక్నో, ఆగస్టు 3—నిన్న ఇక్కడ అమీనాబాద్ పార్కులో అల్పసంఖ్యాకవర్గంవారు అల్లర్లు జరిపిన సందర్భంలో గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీ ప్రయోగం చేశారు.

ఈరోజే ముస్లింముల పండుగ సందర్భంలో అల్లర్లు జరగకుండా చెయడానికి ముందు జాగ్రత్తకోసం 144 వ సెక్షన్‌క్రింద నిషేధాజ్ఞ జారీ చేశారు. ఈ ఉత్తర్వుకు విరుద్ధంగా లౌడ్‌స్పీకరును ఉపయోగించాలని అల్పసంఖ్యాక వర్గంవారు కోరారు. కాని పోలీసులు అభ్యంతరం చెప్పడంతో గుంపులో కొందరు ఉద్రేకంతో పోలీసులపై రాళ్లు రువ్వడం ప్రారంభించారు. [illegible] సర్కిల్ ఇన్‌స్పెక్టర్, [illegible] కానిస్టేబుళ్లు గాయపడ్డారు. రాష్ట్రానికి గుర్తయిన మూడు బస్సులు పాడైపోయాయి.

ముఖ్యమంత్రి శ్రీ గుప్త నగరంలో పర్యటించి శాంతి ఏర్పాట్లను పరిశీలించారు.

ప్రభుత్వం భూములను స్వాధీనంచేసుకొనేహక్కు

ప్రజలను మోసంచేయటమని శ్రీ మీనూ మసాని విమర్శ

టొంబాయి, ఆగస్టు 3—''రాజ్యాంగ చట్టానికి 17 వ సవరణ ద్వారా భూములను స్వాధీనం చేసుకొనేందుకు ప్రభుత్వం అధికారం పొందటం ప్రజానీకానికి కేవలం ద్రోహం చేయటమే'' అని అఖిల భారత స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీమీనూ మసాని, నిన్న స్వతంత్రపార్టీ నాల్గవ వార్షికోత్సవ సందర్భంలో ఇచట బహిరంగసభలో విమర్శించారు.

దీనివల్ల లక్షలమంది రైతులు ఆర్థికంగా నాశనమై పోతారని, రైతులను కూలీలుగా చేయటం జరుగుతుందని శ్రీ మసాని హెచ్చరించారు.

ఇంతకాలంగా కాంగ్రెసు ప్రభుత్వం జరిపిన పరిపాలనతో ప్రజలు పూర్తిగా అసంతృప్తులయి, నైరాశ్యం పెరిగి పెరిగి చివరికి జాతి మొత్తంగా కమ్యూనిజంలోకి సత్వరం దొర్లిపోతున్న ప్రమాదం సంభవిస్తున్నదని అన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికాతో ఆలిండియా రేడియో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని ఇప్పుడు గనుక భారత ప్రభుత్వం భంగపరిచి వెనుకాడితే అమెరికా ప్రభుత్వం, ప్రజల విశ్వాసాన్నే భారత జాతి గోల్పోగలదని వ్యాఖ్యానించారు.

నేపాల్‌లో బౌద్ధ హైందవ విగ్రహాలు

పురాతత్వ శాఖచే ప్రశస్త శిల్పాల పరిశీలన

ఢిల్లీ, ఆగస్టు 3—నేపాల్ భారత పురాతత్వ శాఖ, శాస్త్రజ్ఞులు ఇటీవల నేపాల్ దేశంలో పర్యటన, బౌద్ధ హైందవ [illegible] ప్రాచీన బౌద్ధమత విగ్రహాలు చాలా ప్రశస్తమైనవి వెలికితీసి ఉన్నట్లు కనుగొన్నారు. శ్రీ కృష్ణదేవ ఆధ్వర్యాన మే జూన్ నెలలో నేపాల్ ఖాట్మండూ లోయలోని పురాతన దేవాలయాలను, పాడైపోయిన స్తూపాలను పరిశీలించి, దాదాపు 500 విగ్రహాల ఛాయాచిత్రాలను సేకరించారు.

వీరు కొత్తగా పరిశోధించిన వాటిలో, వైష్ణవ విగ్రహాలు, సూర్యుడు, బ్రహ్మ, ఇతర దేవతలకు సంబంధించిన విగ్రహాలు, పార్వతి, నదీ మాతృకలు, కాళి, చండి ఇత్యాదిదేవీ విగ్రహాలున్నవి.

లడఖ్ పర్వత శ్రేణులమధ్య రహదార్ల నిర్మాణంలో ప్రతిభ

-పార్లమెంటు సభ్యుల బృందం ప్రశంస

ఢిల్లీ, ఆగస్టు 4—సరిహద్దు రహదార్ల సంస్థలో అద్భుతమైన ఇంజనీరింగ్ పనులు సాధించినందున పార్లమెంటు సభ్యుల బృందం శ్లాఘించింది.

[illegible] పార్లమెంటు సభ్యుల బృందం లడఖ్‌లో 6 రోజులు పర్యటించి శుక్రవారం ఢిల్లీకి తిరిగి వచ్చారు. వారి పేర్లు ఇవి: శ్రీ రఘునాథ సింగ్, శ్రీ యస్. డి. పాటిల్, శ్రీ యం. పి. భార్గవ, శ్రీ రవీంద్రవర్మ, డాక్టర్ యల్. ఎం. సింఘ్వీ, శ్రీ యస్. దేశాయ్.

సరిహద్దు రహదార్ల సంస్థ నిర్మించిన పండ్రెండు మైళ్ల పొడవు రహదార్లపై తాము ప్రయాణం చేసినట్లు, వాటిలో ఎక్కువభాగం రహదార్లు 11 వేల నుండి 19 వేల ఎత్తున నిర్మించినట్లు వారు ఒక ప్రకటనలో వివరించారు. ఆ రహదార్లు ప్రపంచంలోని కొన్ని అత్యున్నత పర్వత శ్రేణుల మధ్య ఉన్నవని కూడా పేర్కొన్నారు.

స్థానికంగా లభించినంత మంది కార్మికులు లభించకపోవడం, అప్పటి వైపరీత్య శీతోష్ణాలు, ప్రతికూల వాతావరణం వల్ల పని రోజుల సంఖ్య పరిమితం కావడం, చాల ఎత్తులో యంత్రాల సామర్థ్యాన్ని కాపాడే (పక్షి దృష్ట్యా) ఆద్యులమైన ఇంజనీరింగ్ ప్రతిభ, సమర్థవంతమైన ఏర్పాట్లు, కృత నిశ్చయంతో కూడిన కృషి ఈ పనిలో అలాంటి బాధ్యతను నిర్వర్తించటం [illegible] వివరించారు.

రహదార్ల నిర్మాణంలో పనిచేస్తున్న (సాంకేతిక) గొప్ప స్థైర్యాన్ని ప్రస్తావిస్తూ ఆ ప్రకటనలో యిలా చెప్పారు: మేము వెళ్లిన ప్రతిచోటా భారత దేశం నలుమూలల నుండి వచ్చిన ఉద్యోగులు, సిబ్బంది కనుపించారు. వారిలో అనేకులు పంజాబు, ఉన్నత ప్రదేశాలకు అలవాటులేని [illegible] కాలనుండి వచ్చిన వారు. వారు గొప్ప ధైర్యం, దీక్ష, ఉత్సాహంతో పనిచేస్తున్నట్లు గమనించాము. అంతేగాక అలాంటి ఎత్తు ప్రదేశాలలో వారు ఎదుర్కొనే సహజ ఇబ్బందులు [illegible] మధ్య కూడా గొప్ప స్థైర్యం కలిగిఉన్నట్లు గమనించాము.

బొకారో కర్మాగారానికి అమెరికా సహాయం

వ్యతిరేకులైన సెనేటర్ల వంకర ఎత్తుగడలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

వాషింగ్టన్, ఆగస్టు 4—భారత ప్రభుత్వ రంగంలో బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణానికి అమెరికా సహాయం చేయటం ఇష్టగించని, కొందరు అమెరికన్ సెనేటర్లు, అడ్డుపెడేందుకు కొత్త మార్గాలు అవలంబిస్తున్నారు.

మొన్న సెనేట్ విదేశ సంబంధాల సంఘం డెమోక్రటిక్ సభ్యుడు హెన్‌క్‌లూపర్ ఒక ప్రతిపాదనచేస్తూ, విదేశాలలో వ్యక్తి వ్యాపారాలతో పోటీకి దిగే ప్రభుత్వ వ్యాపారాలకు అమెరికా ప్రభుత్వం సహాయం చేయరాదని ఒక ప్రతిపాదన పెట్టారు. దీనిని మరొక డెమోక్రటిక్ సభ్యుడు వేన్‌మార్స్ బలపరచారు. చర్చ అసమగ్రంగా నిలిచిపోయింది. బొకారోకు సహాయం చేయటం విషయంలో సందిగ్ధంగా ఉన్న అమెరికన్ సెనేట్ వైఖరి, ఈ ప్రతిపాదనతో మరింత అనుమానాస్పదంగా తయారయింది.

మాటిగా 'బొకారో కర్మాగారం' పేరు ఎత్తక పోయినా దీని ఉద్దేశం సహాయానికి అడ్డు తగలటమే అని స్పష్టం అవుతున్నది. ప్రభుత్వ పక్ష సభ్యులు ''బొకారో కర్మాగారం'' భారత ప్రభుత్వం నిర్వహించడానికి, భారతీయ ప్రైవేటు వ్యాపారులు ఆమోదించారని, బొకారో ఉక్కు కర్మాగారం నిర్మించుకొన్నాక కూడా భారతదేశానికి 'ఉక్కు' కొరత ఇంకా కొరత ఉంటూనే ఉంటుందని వాదించారు.

కాని సెనేటర్ మోర్స్ మరొక విచిత్రవాదాన్ని లేవదీస్తూ, ''అమెరికాకే స్వయంగా ప్రపంచంలోని అతి అధునిక ఉక్కు కర్మాగారాలు ఎక్కువగా లేవని, భారతదేశం లాంటి ప్రదేశంలో అతి చౌకగా లభించే కూలితో ఉక్కు కర్మాగారం నిర్మించుకొని అమెరికా ఉక్కు వ్యాపారంతో పోటీ వచ్చేందుకు తోడుడితే, వ్యాపార పోటీలో అమెరికా నిల్వకలటమే కష్టం అవుతుందని వాదించారు. ఇందుకు భారతదేశంపై వ్యతిరేకత లేదని, కాని సందర్భంలోనే పోటీ రాగల సందర్భంలో జాగ్రత్త సూచించిదని, మోర్స్ హెచ్చరించారు.

వ్యవసాయ పనులవృద్ధికి ప్రభుత్వశాఖల సహకారం

సమన్వయ కృషి పరిశీలనకు ప్రత్యేక సంఘం ఏర్పాటు

ఢిల్లీ, ఆగస్టు 4—దేశంలో అమలు జరుగుతున్న వ్యవసాయ కార్యక్రమాల అభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం సాధించాలనే ఉద్దేశంతో ఒక సమన్వయ సంఘాన్ని కార్యక్రమాన్ని అమలు జరపటానికి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటైనది.

రాష్ట్రాలలోని అభివృద్ధి వ్యవసాయ పంచాయతీ మధ్య సమన్వయం కృషి జరుగుతున్న, వ్యవసాయ, పశుసంవర్థక, సహకార శాఖల మధ్య సహకారం అవసరమని రాష్ట్ర సమాజ వికాస శాఖ మంత్రుల సమావేశంలో తీర్మానించారు. (గ్రామీణ కార్యకర్తల మధ్య అభివృద్ధి కార్యక్రమాలను [illegible] సమీక్షించిందని గమనించి వివిధ శాఖల మధ్య సమన్వయం కృషి పరిశీలన నిర్ణయించారు.

ఈ సంఘంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, కేంద్ర సమాజ వికాస సహకార శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే, కేంద్ర ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్, ముఖ్యమంత్రి శ్రీ కృష్ణమాచారి, సభ్యులుగా [illegible] వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.

ఈ సంఘం కార్యక్రమాలను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు ఏర్పాటుచేసి పరిశీలించనున్నారు.

గ్రామీణ ఉత్పత్తి ప్రణాళికలో భాగంగా పరిశ్రమల వ్యవసాయదారులకు సంబంధించిన ఋణవసతులు వగైరా అంశాలను పరిష్కరించేందుకు సాగనవి. గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి పథకాలకు తోడ్పడేటట్లు వ్యవసాయదారులకు ప్రోత్సాహం కలిగించే విధానాలను ఈ సమావేశంలో తీర్మానించారు.

గ్రామాలలో అమలు జరుగుతున్న వ్యవసాయ పరిశోధన కార్యక్రమం మొదలైన సాంకేతిక చర్యలకు సంబంధించిన ఉన్నందున, సాంకేతిక నిపుణుల అవసరం హెచ్చుగా ఉన్నదని, ఈ కార్యక్రమానికి ఒక ప్రధాన ఆఫీసర్ నియమించాలని తీర్మానించారు.

నిన్న ఏర్పాటైన కార్యక్రమాల అధికారులు ఈ 11 తేదీ నుండి ఈ 16 తేదీలకు కొనసాగింపు అభివృద్ధి కార్యక్రమాల సమావేశంలో పరిశీలనకు ఏర్పాటు చేశారు.

మాస్కోకు హోం రష్యాల రాక

ఎక్కువ అంగీకారాలు సాధ్యమని ఆశాభావం

మాస్కో, ఆగస్టు 4— పాక్షిక అణ్వాస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై అధికార లాంఛనంగా సంతకం చేసేందుకు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్, బ్రిటన్ విదేశాంగ మంత్రి లార్డ్‌హోం నిన్న ఇక్కడికి వచ్చారు.

నిరాయుధీకరణకు అమెరికా, బ్రిటన్, రష్యాలు సంతకం చేయనున్న ఈ పాక్షిక అణ్వాస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడిక ఫలితంగా ఈ మూడు దేశాల మధ్య ఇంకా ఎక్కువ అంగీకారాలు కుదరడానికి అవకాశాలున్నాయనే ఆశాభావాన్ని వ్యక్తంచేసి సందేశాలు శ్రీ రస్క్, లార్డ్‌హోం వెంట విలేకరులకు చెప్పారు.

అయితే పెద్ద విషయాలని వారి మొదటి ప్రత్యక్ష సమావేశంలో పరిష్కరించలేని విభేదాలున్నాయని, ఇంకా ఏక కాలంలో పరిష్కరించాల్సిన అనేక విషయాలు మిగిలి ఉన్నాయి. నీటి విషయంలో ఈ సమావేశాలు గురించి ప్రసంగాలు మాస్కోలో రెండు రోజులు సంభాషణలు కొనసాగించవచ్చు ఈ ఉపసంఘం ఉద్దేశం.

మాస్కోలో జరిగే ఈ సమావేశాలు ఏదో నిమిత్తం జరుగుతున్నాయని సంప్రదింపులకోసం కాదని ఇతర అధికారులు తెలియజేశారు. మాస్కోలో శ్రీ రస్క్, దాదాపు అయిదారు రోజులుంటారు. అయితే లార్డ్‌హోం మాత్రం ఒకటి రెండు రోజులు ముందుగానే లండన్‌కు తిరిగి వెళతారు.

26 మంది ఉద్యోగులతోసహా వారి భార్యలతో కూడిన అమెరికా ప్రతినిధి వర్గం ఆర్థిక సౌకర్యం కోరిచ్చి శ్రీ డీన్‌రస్క్ మిన్న ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయానికి వచ్చి చేరుకున్న వెంటనే ఒక ప్రకటనచేస్తూ, తాను రష్యాకు రావడం ఇదే మొదటి పర్యాయమని, అయితే అమెరికా విదేశాంగమంత్రి హోదాలో 16 సంవత్సరాలమంది రష్యాకు వచ్చి ఉండలేదని అన్నారు.

పాక్షిక అణ్వాస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై సంతకం చేయడమే తన ప్రస్తుత పర్యటనలోని ముఖ్య ఉద్దేశమని చెప్పారు.

''ఈ అణ్వాస్త్ర పరీక్షల నిషేధం ముఖ్యమైన సంఘటన. ఇది ఒక చరిత్రాత్మకమైన సంఘటన కాగలదు'' అని కూడా శ్రీ రస్క్ వివరించారు.

ఆటుపిమ్మట బ్రిటన్ విదేశాంగమంత్రి లార్డ్‌హోం, ప్రస్తుతకాల సందర్భంలో ఈ ఒడంబడిక విషయమై తామనుకొన్న ప్రయత్నాలు ''శుభప్రదంగా ప్రారంభం'' అయ్యాయని, ఈ రష్యాతో అమెరికా, బ్రిటన్‌లకు కూడా ఇతర సమస్యలను కూడా పరిష్కరించుకోవలసి సాధ్యమని తాము ఆశిస్తున్నామని చెప్పారు.

విమానాశ్రయంలో వీరికి రష్యా విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికో, ఇతర ఉన్నతోద్యోగులు సంతోషంగా చిరునవ్వులతో స్వాగతం చెప్పారు.

కలకత్తాలో 142 మంది స్వర్ణకారుల అరెస్టు

కలకత్తా, ఆగస్టు 3—సువర్ణ నియంత్రణ నిబంధనలకు వ్యతిరేకంగా శాసనోల్లంఘన ఉద్యమం సాగిస్తున్న 142 మంది స్వర్ణకారులను నిన్న అరెస్టు చేశారు. రాజభవనం ఎదుట 144 వ సెక్షన్ అమలులో ఉన్నందున అటువంటి చోట వారిని అరెస్టు చేశారు. వీరిలో 37 మంది స్త్రీలు, 21 మంది పిల్లలు ఉన్నారు. ఉద్యమం నేటికి ఏనిమిదవ రోజు.

తర్వాత పాలకుడిని వెస్ట్‌బెంగాల్ స్టేట్ ఎదుట బైఠాయింపు జరిపారు. సామూహిక నిర్బంధంలో పంపించాలనేదే ఏర్పాటు [illegible]. రాష్ట్ర ఇతర ప్రాంతాలలో ఈ ఉద్యమం సాగుతున్నది.

థాయిలాండ్‌లో పన్నుల ఎగవేత నిరోధక చర్య

బాంగ్‌కాక్, ఆగస్టు 4—రాష్ట్రం వివిధ కార్యాలయాలలో ప్రభుత్వ సిబ్బంది పన్నుల అక్రమాలను అరికట్టేందుకు థాయిలాండ్ ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.

నెల్లూరులో నీటి సరఫరా వేళలు

పురపాలక సంఘ సభ్యుల అభ్యంతరం

నెల్లూరు, ఆగస్టు 4—నీటి ఎద్దడి గల [illegible] ప్రాంతాలకు, నాలుగు కొళాయిల పరిధిలో నీరు సరఫరా చేసే బదులు పూర్తి సరఫరా చేయాలని పురపాలక సంఘ సభ్యులు అభ్యంతరం చెప్పారు.

ఇప్పుడు మొదట ప్రాంతాలకు తెల్లవారు జామున 3—30 గంటలనుంచి 4—30 వరకు మధ్యాహ్నం 2 గంటలనుంచి 4 గంటల వరకు నీరు సరఫరా అవుతున్నది. ఈ వేళలలో పట్టణంలోని తక్కిన ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతున్నది.

ఆగస్టు 1వ తేదీ నుంచి మొత్తం పట్టణానికి తెల్లవారుజామున 4 గంటలనుంచి రాత్రి 10 గంటల వరకు నీటి సరఫరా చేయాలనే ఒక ప్రతిపాదన చేశారు.

దానిపై మొదటలు ఇంజనీరు అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తూ, ప్రతిపక్ష నాయకుడైన శ్రీ వి. రామకోటయ్య శ్రీ బి. అనంతరామయ్య, శ్రీ పి. రామచంద్రారావు, అధికార పక్షానికి చెందిన శ్రీ ఎం. వెంకటరెడ్డి ప్రస్తుత విధానాన్నే అనుసరించాలని, ఈ విషయం కౌన్సిల్ ముందు ఉంచాలని, ప్రాంతాలకు నీటి సరఫరా చేయాలని కోరారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ పి.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, యిప్పుడు జిల్లాలో పని కొనసాగితే మార్పులు చేయడానికి వీలుండదన్నారు. ఈ విషయం కమిషనరుకు కూడా తెలియజేయగా, కాబట్టి కొలది ప్రాంతాలకు అధ్యక్షతవహించి అని తెలిపారు.

సమాగమానికి నీటి సరఫరా పథకానికి రెండు లక్షల రూపాయలు మంజూరు చేశారు.

పట్టణంలో కొళాయిలు కట్టించేపని జరుగుతున్న విషయాన్ని ప్రతిపక్ష సభ్యుడు శ్రీ అనంతరామయ్య లేవదీశారు. 150 కొళాయిలు ఏర్పాటు చేయాలన్న మీదట ఏర్పాటు చేయాలని సభలో జరగటం లేదని అన్నారు.

అందుకు సంబంధించి ఈ పని ప్రారంభించగలమని చెప్పారు.

150 అడుగుల దూరం లోపల పారిశ్రామిక సంస్థలు ఏర్పాటు చేయాలనే ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ వి. వి. రామచంద్రారెడ్డి సూచించారు.

సంతపేటలోని ప్రభుత్వ మార్కెట్టును స్వాధీనం చేసుకొనడానికి ఆమోదించారు. ఇంకా ప్రభుత్వ వసతి ప్రభుత్వ అనుమతి సభ్యుల తీసుకొనడానికి ఆమోదించారు.

నిర్బంధ విద్య

ఈ సంవత్సరం ఈ—వీ సంవత్సరం నుండి పాఠశాలలకు నిర్బంధ ప్రాథమిక విద్య అమలు జరపాలని నిర్ణయించారు. ఇప్పటి నుంచి పిల్లలను ఎంపిక చేసి పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులను కోరాలని, పాఠశాలల్లో పిల్లల అంకితతను పరిశీలించాలని శ్రీ వి. బాల్‌రెడ్డి కోరారు.

23 వ వార్డు నుంచి కొత్తగా ఎన్నికైన సభ్యురాలు శ్రీ మహమ్మద్ ఇబ్రాహిం ప్రమాణ స్వీకారం చేశారు.

పూర్వ మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో మీకు జరుగబోయే సంఘటనలు, మీ జాతకములో వచ్చును తెలుసుకొనగోరిన యెడల ఒక పోస్టుకార్డు పైన మీకు నచ్చిన ఒక పువ్వుపేరు వ్రాసి, మీరు ప్రశ్నలు అడిగి, మీ పరిస్థితులను తెలియజేస్తే వెంటనే వ్రాసి పంపుదును. జ్యోతిష్య శాస్త్రములోని ఆధార సూత్రాలను అనుసరించి 12 నెలల [illegible] 1-25 [illegible]

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISH (A.P.V.)
P.B. 36, JULLUNDUR CITY.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

సీలు వేయబడిన టెండర్లు, రిజిష్టరు అయిన కంట్రాక్టర్లు గాని లేక పెద్ద కంపెనీల నుండి దిగువ సూచించిన పనులకొరకు తీసుకొనబడును.

క.సం.	పని పేరు	కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు పద్ధతి	ధరావతు డబ్బు	టెండర్ ఫారములు ఖరీదు డబ్బు	పని పూర్తి చేయు కాలము
		రూ.		రూ.	రూ.	
1.	కరీంనగర్ జిల్లా [illegible] జంగల్ వాలా ప్రాజెక్టు నిర్మాణం పనులు	7,80,000	ఎ.ప.	18,750	32—64	ఒక సంవత్సరం

1. టెండర్లు, తే. 16—8—1963 మధ్యాహ్నము గం. 3—00 తీసుకోబడి అదే దినము గం. 3—30 లకు తెరువబడును.
2. టెండర్ల దస్తావేజు ఫారము వద్దరాలు 8—8—1963 నుండి 14—8—1963 వరకు ఆఫీసు పనిచేయుకాలములో (సెలవు దినములు మినహా) పొందవచ్చును. ఇట్టి డబ్బు బ్యాంక్ లేక ట్రెజరీ చలానా ద్వారా చెల్లించవలెను. ఎట్టి పరిస్థితుల్లోనైన వాపసు ఇవ్వబడదు.
3. ఇన్‌కమ్‌టాక్సు సెల్యుటాక్సు సర్టిఫికెట్లు, కొటేషన్ కంట్రాక్టర్లు, మరియు కంపెనీల టెండర్లు తోడుగా చేయవలెను.
4. యూ. కె. యస్. యస్. మరియు ఇండియన్ స్టాండర్డ్స్ కోడ్ ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి పని పూర్తి చేయవలయును.
5. టెండరు దాఖలుచేయు ధరములు తీరువు పూర్తిచేసిన వసల లిస్టు దాఖలు చేయవలెను.
6. కంట్రాక్టు పొందగానే కంట్రాక్టు సొమ్ముపై రూ. 2½% చొప్పున అదనపు సెక్యూరిటీ డిపాజిటు తోడుగా చేయవలయును.
7. కోటు చేయబడిన ఏ ఒక టెండరుగాని లేక అన్ని టెండరులను పైతము తిరస్కరించే అధికారము సూపరింటెండింగ్ ఇంజనీర్‌కు వుండును.
8. ప్రాజెక్టు [illegible] వివరములు [illegible] కార్యాలయములో చూచుకొనవచ్చును.

ఆ. కె. ఆ. మూర్తి.
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యూ. డి., వరంగల్
హనుమకొండ.

పి. అండ్. టి. డిపార్టుమెంటు, ఆంధ్ర సర్కిల్

ఈ సర్కిల్‌యొక్క దిగువ తెల్పిన యూనిట్లలో పోస్టుమెన్ మరియు (గ్రామ పోస్టుమెన్ ఉద్యోగములకు (జీతం: రు. 75—1—85—ఇబి—2—95 తప్ప వేరే మామూలు అలవెన్సులు) దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగములు కాయము కాదగినవై యున్నవి.

వయసు: పరీక్ష తేదినాడు 18 సంవత్సరములకు తక్కువగాకుండను, 23 సంవత్సరములకు మించకుండను ఉండవలెను. షెడ్యూల్డు కులములు/తెగలకు గరిష్ఠ వయో పరిమితి 5 సంవత్సరముల వరకు సడలించబడవచ్చును. మాజీ సైన్యోద్యోగులు, మాజీ ఇతర శాఖల సిబ్బంది, రిట్రెంచి చేయబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులు [illegible] వయోపరిమితిలో కొంత సడలింపు అనుమతించబడవచ్చును. విద్యార్హతలు: [illegible] మెట్రిక్యులేషన్ పరీక్ష లేక దానికి సమానమైన పరీక్ష ప్యాసయి యుండవలెను. దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి నుంచిగాని, దిగువ తెల్పిన ఏ రిక్రూటింగ్ అధికారి వద్దనుంచిగాని దరఖాస్తు ఫారమును 25 న.పై. లకు పొందవచ్చును. ఈ 25 న.పై. రుసుము నగదున చెల్లించవచ్చును. లేదా ఏ పోస్టాఫీసులో నైనను [illegible] పోస్టాఫీసుకే జారీచేయబడు రసీదును దరఖాస్తుకై చేయు అభ్యర్థనతో జతచేయవచ్చును. ఆపరంగా ఏ రూపంలో పంపు రుసుమైనను (మనియార్డరు [illegible] పోస్టలు స్టాంపులు వగైరా) తీసికొనబడదు. దరఖాస్తు ఫారము, వగైరా పోస్టు ద్వారా తెప్పించుకోదలచు అభ్యర్థి ఈ అభ్యర్థనతో 4½"×9" సైజు కవరును [illegible] అంటించి పంపవలెను. ప్రవేశ రుసుము రు. 2/—లు (షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలకు 50 న. పై.లు) క్రాస్ చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారముతో చేర్చి పంపవలెను. అభ్యర్థి పరీక్షకు కూర్చొన అనుమతించబడని పక్షమున ఈ రుసుము వాపసు చేయబడదు.

సెలక్షన్: సెలక్షన్ ఒక పోటీ పరీక్ష ద్వారా జరుపబడును. ఈ పరీక్ష 6—10—1963, ఆదివారంనాడు జరుగును. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలో దరఖాస్తులు తీసికొనబడుటకు కడపటి తేది 4—9—1963. అభ్యర్థి దరఖాస్తు ఫారమును తాను ఏ డివిజనల్ సూపరింటెండెంట్ హెడ్‌క్వార్టర్సు నందు పరీక్షకు కూర్చొన గోరుచున్నాడో ఆ డివిజనల్ సూపరింటెండెంట్‌కు అడ్రసుచేసి ఇందుకు సంబంధించిన ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలో దాఖలు చేయవలెను. దరఖాస్తుదారులవద్ద నుండి ఈ నిమిత్తమువ నిర్దిష్టమైన ఉత్తరములుగాని గమనించబడవు. పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములను పోస్టుమాస్టర్ జనరల్‌కు పంపకూడదు.

ఖాళీల వివరములు

రిక్రూటింగ్ అధికారి (యూనిట్ పేరు, హెడ్‌క్వార్టర్సు)	ఖాళీల సంఖ్య: షెడ్యూల్డు కులములు	షెడ్యూల్డు తెగలు	ఇతర్లు వేరు ఖాళీలు
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, అనంతపురం	15	8	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, చిత్తూరు	3	3	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, కడప	—	5	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, ఏలూరు	—	11	—
సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, గుంటూరు	9	20	—
సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, హైదరాబాద్	5	3	10
సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, కృష్ణా డివిజన్, విజయవాడ	3	10	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, కర్నూలు	3	4	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, నెల్లూరు	—	1	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, నిజామాబాద్	4	4	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, వరంగల్ డివిజన్, హనుమకొండ	11	7	—
	53	76	10

గమనిక: షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులు రిజర్వు చేయబడని ఖాళీలకు కూడా పోటీ చేయవచ్చును.

DA-XVII (302) 63

తోప్‌ఖానా స్త్రీ అపహరణ నేరం

ముద్దాయిలకు 5 సంవత్సరాల కఠిన శిక్ష

హైదరాబాద్, ఆగస్టు 2—తోప్‌ఖానా స్త్రీ అపహరణ కేసులో ముద్దాయిలు అందరికీ సికింద్రాబాద్ నగర్ 5వ అసిస్టెంట్ సెషన్సుజడ్జి శ్రీ సి. వి. అవధాని శిక్షలు విధించారు. మొదటి ముద్దాయి రామచంద్రసింగ్‌కు 5 సంవత్సరాలు కఠినశిక్ష, రు. 500 జరిమానా. జరిమానా చెల్లించనిచో మూడు నెలలు కఠినశిక్ష.

మిగిలిన ముద్దాయిలయిన మాలిక్‌అహ్మద్, మొయిన్ క్వాసిర్, ఆలిబిన్ అమర్‌లకు చెరి 5 సంవత్సరాలు కఠినశిక్ష విధించారు. ఇదిగాక వారికి చెరి మూడు నెలలశిక్ష, రూ. 50 లు జరిమానా జరిమానా చెల్లించకపోతే ఒక నెల కఠిన శిక్ష.

జడ్జి 47 పుటల తీర్పును కోర్టులో చదివారు. పోలీసుల చాకచక్యాన్ని ప్రశంసించారు.

ద. ఆఫ్రికాకు అమెరికా రాకెట్లు-టార్పెడోలు

ఇతర ఆయుధాల సరఫరాపై 1963 లోగా నిషేధం

సమితి, ఆగస్టు 3—

ఈ సంవత్సరాంతానికంతా తాను దక్షిణాఫ్రికాకు ఆయుధ సరఫరాలను పూర్తిగా ఆపివేయగలనని భావిస్తున్నట్లు అమెరికా ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

నిన్న భద్రతా సంఘంలో అమెరికా ప్రభుత్వం తరఫున అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ ఈ ప్రకటనచేస్తూ, క్రితంలో అమెరికా నుండి దక్షిణాఫ్రికాకు విమాన యుద్ధంలో ఉపయోగించే రాకెట్లనూ, జలాంతర్గామి విధ్వంసక సాధనాలనూ సరఫరాచేసే విషయమై ఒక కంట్రాక్టు కుదుర్చుకొనడం జరిగిందని మొదటిసారిగా బహిరంగం చేయడం జరిగింది.

దక్షిణాఫ్రికాపై తాము ఆయుధ సరఫరాల నిషేధాన్ని అమలు జరపడానికి ముందుగా, ఈ కాంట్రాక్టును మన్నించి, "విదేశీ ప్రమాదాలను ఎదుర్కొనడానికి ఉపయోగపడే సైనిక ప్రాధాన్యం గల ఈ పరిమితమైన రక్షణ సాధనాలను మాత్రం" సరఫరా చేసి తీరవలసి ఉంటుందని కూడా శ్రీ స్టీవెన్‌సన్ చెప్పారు.

అంతేకాకుండా మిత్రరాజ్యాల సమిష్టి రక్షణ ప్రయత్నాల దృష్ట్యా అవసరమైనప్పుడు తాము ఈ ఆయుధ సరఫరాల నిషేధాన్ని మళ్లీ వీక్షణంలోనైనా రద్దు చేయడం జరుగవచ్చునని కూడా శ్రీ స్టీవెన్‌సన్ నిన్న "దక్షిణాఫ్రికాలో జాతి వివక్షణ విధానం మూలంగా సంక్షోభ పరిస్థితి ఏర్పడిందనే" ఆఫ్రికా దేశాల ఆరోపణపై భద్రతా సంఘంలో జరిగే మూడవరోజు చర్చలలో పాల్గొంటూ వెల్లడించారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరాలను నిషేధించ వలసినదిగా సమితి సభ్యదేశాల కన్నింటికీ విజ్ఞప్తి చేయవలసినదిగా భద్రతా సంఘాన్ని కోరుతూ ఘనా ప్రతినిధి శ్రీ అలెక్స్ క్వాయిసన్ సాకీ ప్రసంగించిన అనంతరం శ్రీ స్టీవెన్‌సన్ ప్రసంగించడం జరిగింది.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరాలను ఆపడంవల్ల, దక్షిణాఫ్రికా తన విధానాల పట్ల ప్రపంచంలో ఏర్పడిన నిరసన భావాన్ని గుర్తించేటట్లు చేయడం జరుగుతుందని తాము ఆశిస్తున్నామనీ, అయితే దక్షిణాఫ్రికాపై సమితి ముఖతః ఆంక్షలను అమలు జరపాలనే ప్రతిపాదనకు అమెరికా ఇప్పటికీ వ్యతిరేకంగానే ఉన్నదనీ శ్రీ స్టీవెన్‌సన్ వివరించారు.

సమితి ముఖతః ఆంక్షలను తీసుకొని రావడానికై కృషిచేసి, సాధించినా దానివల్ల దక్షిణాఫ్రికా విధానాన్ని మార్చాలనే ఉద్దేశం నెరవేరకపోవచ్చునని కూడా అన్నారు. శిక్షారూపంలో తీసుకొనే చర్యల వల్ల ప్రస్తుతమున్న పరిస్థితిని మరింత రెచ్చగొట్టి తీవ్రంగాచేయడంమాత్రమే జరుగుతుందని కూడా వివరించారు.



శ్రీ పులికంటి వెంకట సుబ్బారెడ్డి:-కడపజిల్లా నందిమండలం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణంకోసం రూ 10 వేలు ధనం, రెండు ఎకరాల భూమి ఇచ్చారు.

శ్రీ నెహ్రూతో భూటాన్ ప్రధాని భేటీ

ఢిల్లీ, ఆగస్టు 4—భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మే దోర్జీ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు. ఆయన ఇక్కడకు రావడానికి ముఖ్యకారణం భూటాన్ ప్రణాళికలను చర్చించడమే అయినప్పటికీ తమ దేశంలో సరిహద్దు పరిస్థితిని గురించి కూడా వారు శ్రీ నెహ్రూకు నివేదించినట్లు తెలుస్తున్నది.

సైనిక విన్యాసాల సహకారం కొనసాగుతుంది

వాషింగ్టన్, ఆగస్టు 3—దక్షిణాఫ్రికాపై 1963వ సంవత్సరానికి కంతా ఆయుధ సరఫరాల నిషేధాన్నిపూర్తిగా విధించినప్పటికీ,అమెరికా దక్షిణాఫ్రికాతో అట్లాంటిక్ దక్షిణ ప్రాంతంలోనూ హిందూ మహాసముద్రంలోనూ జలాంతర్గామి ప్రతిఘటన యుద్ధ శిక్షణా కార్యక్రమాల విషయంలో సహకారాన్ని కొనసాగిస్తుందని నిన్న ఇక్కడి అధికారవర్గాల వారు చెప్పారు.

ఆ ప్రాంతంలో భద్రతా సంరక్షణకు ఈ సహకారం అవసరమనీ, దీనికీ జాతి విచక్షణ సమస్యకూ ఏలాటి సంబంధంలేదనీ ఈ ఉద్యోగులు చెప్పారు.

ఆ ప్రాంతంలో భద్రతా సంరక్షణకు ఈ సహకారం అవసరమనీ, దీనికీ జాతి విచక్షణ సమస్యకూ ఏలాటి సంబంధంలేదనీ ఈ ఉద్యోగులు చెప్పారు.

అలాగే ఆ ప్రాంతంలో సమష్టి రక్షణ దృష్ట్యా అవసరమైనప్పుడు దక్షిణాఫ్రికాకు అమెరికా జలాంతర్గామి విధ్వంసక సాధనాలను అమ్మే అవకాశం ఉంటుందనీ, ఈ సంగతిని శ్రీ స్టీవెన్‌సన్ కూడా భద్రతా సంఘంలో వెల్లడించి ఉన్నారనీ వీరు వివరం చేశారు.

చైనా ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు అంగీకారం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 4—చైనా ఆఫ్ఘనిస్తాన్‌లు తమ సరిహద్దు రేఖల విషయమై "ఒక అంగీకార భావానికి" వచ్చాయని నిన్న పెకింగ్ రేడియో ప్రకటించింది.

జూన్ 17 నుండి ఆగస్టు 1 వరకు ఈ విషయమై ఈ రెండు దేశాలమధ్య సంప్రదింపులు జరిగి ఒక ఒడంబడికను రూపొందించడం జరిగిందనీ, ప్రస్తుతం దాన్ని ఉభయ దేశాల ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయనీ, ఈ పరిశీలన ముగియగానే సంతకాలు జరుగుతాయనీ తెలిపింది.

దక్షిణ జావాలో కరువు

జకార్తా, ఆగస్టు 4—దక్షిణ జావా ద్వీపంలోని దాదాపు 3800 మంది ప్రజలు నేడు కరువు ప్రమాదంలో చిక్కుకొని ఉన్నారనీ, అనావృష్టి వల్ల పంటలు దెబ్బతిన్నాయనీ, దీనికి తోడుగా ప్రభుత్వం అక్కడి ప్రజలకు పంచిపెట్టడానికై సరఫరా చేస్తుండిన బియ్యం కోటాను నెలకు 20 టన్నులనుండి మూడు టన్నులకు తగ్గించిందనీ "అంతారా" వార్తాసంస్థ తెలియజేసింది.

అతిత్వరలో!

విజయవాడ - శ్రీ సరస్వతీలో

విజై - కాకినాడ

బిస్వజిత్, ఆశాపరేఖ్

—: నటించిన :—

బిన్ బాదల్ బర్సాత్

మ్యూజిక్: హేమంతకుమార్. డైరెక్షన్: జ్యోతిస్వరూప్

ఆంధ్రా: పద్మా పిక్చర్సు, విజయవాడ.

సీడెడ్: పూర్ణా పిక్చర్సు, గుంతకల్.





తేలికైనవి...
మడతపెట్టగలిగేవి...
ఉపయోగకరమైనవి...

ఖీరా వారి
స్టీలు గొట్టాలతో చేయబడిన
టేబుళ్లు మరియు కుర్చీలు

ఇంచుమించు ఒక అంగుళము వ్యాసముగల స్టీలు గొట్టాలతో తయారుచేయబడిన దాదాపు మూడు అడుగుల చతురస్రముగల ఒక టేబిలు, దానికి తగిన నాలుగు కుర్చీలు, 37 కిలోల (80 పౌనులు) బరువు మాత్రమే ఉంటాయి. ఖీరావారి క్రొత్త మడత ఫర్నిచరు అంత తేలికైనది.

ఈ టేబుళ్లను, కుర్చీలను ఎండలో వాడినా లేక వానలో వాడినా పాడవకుండా ఉంటాయి మరియు యివి అందమైన పిలి లేక ఆకుపచ్చ రంగులలో లభిస్తున్నాయి. వీటిని యింటి ఆవరణలో, వరండాలో, యింటిలోపల వాడుకోవచ్చును. మడిచిపెట్టి పిక్నిక్ చోట్లకు కూడ తీసుకువెళ్లవచ్చును. ఖీరా మడత టేబుళ్లు మరియు కుర్చీలు ఎంతో అనువుగా ఉంటాయి, చాలకాలము మన్నుతాయి. ఎంతో పొంకముగా కనపడతాయి!

Khira ఖీరా స్టీల్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఘోడ్‌బందర్ రోడ్, శాంతాక్రుజ్, బొంబాయి 54

JWT-KSW-4001

అధికారము పొందిన డీలర్లు & స్టాకిస్టులు:
శ్రీ రామా కార్పొరేషన్
ఏలూరు రోడ్డు, పో. బా. నం. 303, విజయవాడ మరియు ఫోర్టుగేటు, రాజమండ్రి.
విశాఖపట్నం: కెరియర్ ఏజన్సీస్. ఏలూరు: కొడాలి గోపాలకృష్ణ రావు.

పురజనుల కోరికపై విజయవాడ (బందరురోడ్డు) లో

కమలా సర్కస్

ప్రదర్శనలు 7-8-63 వరకు పొడిగించబడినవి

ప్రతి రోజూ మూడు ప్రదర్శనలు: 3 గం॥ 6 గం॥ మరియు 9 గం॥

వీడ్కోలు ప్రదర్శన 7-8-63 న యివ్వబడును

TARAKA

శుభవార్త! విజయవాడలోని గృహిణులకు

కాల్ గ్యాస్ ఇప్పుడు లభించుచున్నది.



కాల్‌గ్యాస్ వంటపనిని ఆహ్లాదకరం చేస్తుంది. కాల్‌గ్యాస్ వంటను శుభ్రముగాను, శీఘ్రముగాను చేయును. వంటగదిలోనికి మసి, పొగ రానివ్వదు. మీ వంట కాలాన్ని తగ్గిస్తూ ఆర్థికంగా పొదుపుచేయును. ఒక పర్యాయము మా ఆఫీసుకు దయచేసి, అది పనిచేయు విధానము చూచిన మీరు తప్పకుండా ఇష్టపడుదురు. మీ ఇంటివద్ద డెలివరీ ఇచ్చే ఏర్పాట్లు కలవు- ఇది కాల్టెక్సు ఉత్పత్తి.

ఏజంట్లు:

విజయవాడ గ్యాస్ కంపెనీ,

హెడ్డాఫీస్: ప్రకాశంరోడ్, సూర్యారావుపేట సెంటరు, విజయవాడ—2, ఫోన్ నం: 2411.

బ్రాంచి: ఏలూరు రోడ్, విజయవాడ—1, ఫోన్ నం: 1030.

ద. ఆఫ్రికాకు బ్రిటన్ విమానాలు నౌకలు

ఆత్మరక్షణకై మాత్రం ఆయుధాలు

లండన్, ఆగస్టు 4—

జాతి వివక్షణ విధానాన్ని మరింత ఎక్కువ చేయడానికి ఉపయోగపడే ఏలాటి ఆయుధాలనూ దక్షిణాఫ్రికాకు ఎగుమతి చేయకూడదని బ్రిటన్ అంగీకరిస్తున్నదనీ, అయితే దేశరక్షణకు సంబంధించిన యుద్ధ నౌకలు, విమానాలవంటి సాధనాలను మాత్రం బ్రిటన్ దక్షిణాఫ్రికాకు ఎగుమతి చేస్తూనే ఉంటుందనీ విదేశాంగమంత్రి లార్డ్‌హోం నిన్న ఇక్కడ ప్రకటించారు.

యుద్ధనౌకలు, విమానాలు సరఫరాచేస్తూ ఉండే విషయమై దక్షిణాఫ్రికాకు బ్రిటన్ క్రితంలో వాగ్దానం చేసి ఉన్నదనీ, అందువల్ల తాము వీటి సరఫరాను నిషేధించజాలమనీ, అయినా ఇవి విదేశీ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి పనికివచ్చే సాధనాలేగాని, దక్షిణాఫ్రికాలోని ఆఫ్రికాజాతీయులను అణచడానికి ఉపయోగిస్తున్నవని కావనీ లార్డ్‌హోం సూచించారు.

స్వామీ శివానంద వారసత్వం

రాష్ట్రపతి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 3—దేశానికి ప్రతిష్ఠ తెచ్చిన స్వామీ శివానంద వంటి రుషుల ఆదర్శాలను ప్రజలు అలవరచుకోవాలని రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

దివ్య జీవన సమాజం ఆధ్వర్యాన రవీంద్ర భారతిలో నిన్న జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ మన ప్రాచీన వైభవం మహోన్నతమనీ, ఈ వైభవం వన్నె తరగకుండానే కాపాడుకొనే బాధ్యతలను ప్రతి భారతీయుడు స్వీకరించాలని డా. రాధాకృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

మేయరు శ్రీమతి కుముదినీదేవి, శ్రీ శిష్టి సుబ్బారావు కూడా మాట్లాడారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇతర మంత్రులు హాజరయినారు.

ఢిల్లీ, ఆగస్టు 4—అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ నిన్న సాయంత్రం ప్రధాని నెహ్రూను కలుసుకొని ఒక గంటసేపు సంభాషించారు.

ఆగష్టు 10 విడుదల!

శ్రీ ఫిలింస్

సరస్వతి పిక్చర్స్ వారి

రాణీ సంయుక్త

యం.జి.ఆర్...పద్మిని...రాగిణి నటించినది. దర్శకత్వం..యోగానంద్

అమ్మోఫాస్

20% నత్రజని

20% ఫాస్ఫారికామ్లము

విశాఖపట్టణములో

కోరమండల్ ఫర్టిలైజర్ లిమిటెడ్

వారిచే త్వరలో తయారు చేయువరకు

దిగుమతి చేసి

Parry's

ఫర్టిలైజర్ డిపార్ట్‌మెంట్

వారిద్వారా రైతులకందరకూ పంపిణీ చేయ నిశ్చయించినారు

50 సంవత్సరములకు పైగా మాకు వ్యవసాయముతో ఉన్న సంబంధమును ఇందుమూలముగా యింకా పెంచుకొనగలమని సంతసించుచున్నాము

వివరములకు:

ఇ. ఐ. డి. - ప్యారీ లిమిటెడ్

ఫర్టిలైజర్ డిపార్టుమెంటు పోస్టు బాక్సు నెం. 12 మద్రాసు-1.	లేక	ఫర్టిలైజర్ డిపార్టుమెంటు 66 రాష్ట్రపతిరోడ్, బాక్సు నెం. 53 సికింద్రాబాద్

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA. CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802031

★★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 214 విజయవాడ 5-8-1963 సోమవారం 6 పేజీలు 8 న.పై.

ఆంధ్రప్రభ చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లగల ప్రదేశాలలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

పెరగని చిత్రం డాక్టర్ వార్డ్

లండన్, అగస్టు 4:— ప్రస్తుతం మ్యూజియం గ్యాలరిలో ప్రదర్శింపబడుతున్న డాక్టర్ స్టీఫెన్‌వార్డ్ తైలవర్ణ చిత్రాలు గతిరాత్రి 9872 పౌండ్లకు విక్రయించబడినట్లు గ్యాలరి ప్రతినిధి ఒకరు ప్రకటించారు. మూడు చిత్రాలకు వచ్చిన మొత్తమది. అందులో ఒకటి బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్‌శాండ్స్ చిత్రం. ఏరోనారంపాయి ప్రదర్శనం తెరచి వుంచుతారు.

డాక్టర్ వార్డ్ వ్యక్తిగా గతరాత్రి మరణించారు. చిత్రకారుడుగా ఆయనకు చావులేదు.

పంచదార పరిస్థితిపై దక్షిణరాష్ట్రాల మంత్రులతో శ్రీ పాటిల్ చర్చలు

ఈ ఏడాది ఐదు లక్షల టన్నులు ఉత్పత్తి పెంచడానికి నిర్ణయించినట్లు ఆహారమంత్రి ప్రకటన

—: x :—

ఆహారరంగంలో ఆంధ్రప్రదేశ్ తనవాగ్దానాలను అన్నిటిని నెరవేర్చినందుకు ప్రశంస

—: x :—

తన రాజీనామాపై వ్యాఖ్యానానికి నిరాకరణ

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, అగస్టు 4:— దక్షిణరాష్ట్రాలలో పంచదార ఉత్పత్తిని పెంచే విషయమై చర్చించడానికి కేంద్ర ఆహారమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ఢిల్లీనుండి నేడిక్కడకు వచ్చారు.

గత సంవత్సరం దక్షిణ రాష్ట్రాలలో పంచదార వుత్పత్తి చాల మెరుగని, అయినప్పటికీ ఇకముందు వుత్పత్తిని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

పంచదార, కండచక్కెర వుత్పత్తిని పెంచే విషయమై ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు మంత్రులతో శ్రీ పాటిల్ చర్చించారు.

దేశంలో అయిదు లక్షల టన్నులు అదనంగా పంచదార వుత్పత్తిని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిని సాధించి నప్పుడు 25 శాతం వుత్పత్తి పెరిగినట్లు కాగలదని శ్రీ పాటిల్ వివరించారు. పంచదార వుత్పత్తికి అవసరమైన చెరకు లభ్యం కావడానికై చర్యలు తీసికుంటున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు.

పంచదార వుత్పత్తిని పెంచడానికి తీసికొనే చర్యలలో భాగంగా కొత్తఫ్యాక్టరీలకు లైసెన్సులు యివ్వగలమని, అయితే ఇప్పుడున్న ఫ్యాక్టరీలవిస్తరణకు ప్రాధాన్యం యివ్వబడుతుందని విశదం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలకు పంచదార వుత్పత్తి విషయమై తీసికోవలసిన చర్యలు గురించి వివరాలతో కేంద్రం తెలియజేసిందని శ్రీ పాటిల్ ప్రకటించారు. చెరకును పంచదార, కండచక్కెర వుత్పత్తికి వినియోగించడానికి వీలుగా చెరకు వుత్పత్తిదారులకు ప్రోత్సాహం యివ్వాలని నిర్ణయించినట్లు శ్రీ పాటిల్ వెల్లడి చేశారు.

దక్షిణాది రాష్ట్రాలలో గత సంవత్సరం మూడున్నర లక్షల టన్నుల పంచదార వుత్పత్తి అయింది. ఇకముందు కూడా ఈ రాష్ట్రాలలో ఉత్పత్తిని పెంచడానికి అవకాశాలు హెచ్చుగా కలవని అన్నారు.

బెల్లం, కండచక్కెర వుత్పత్తిని నిషేధించాలన్న ప్రతిపాదనను గురించి వివరించడానికి శ్రీ పాటిల్ నిరాకరించారు. కాని బెల్లం, కండచక్కెర వుత్పత్తికి హెచ్చుగా చెరకును వినియోగించకుండా చూడాలని స్పష్టం చేశారు.

దొంగ సారాయి తయారు చేయడానికి బెల్లాన్ని వినియోగిస్తున్నవిషయం గుర్తుకు తెసికొనిరాగా దీనిని అరికట్టవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై కలదన్నారు. పంచదార వుత్పత్తిని పెంచడానికి అదనంగా ఫ్యాక్టరీలకు లైసెన్సులు మంజూరు చేయడం, చెరకు వుత్పత్తిని పెంచడం ఈ నేటి ప్రధాన సమస్యలని పేర్కొన్నారు.

పంచదార వుత్పత్తిలో దక్షిణ రాష్ట్రాలు సాధించినది చాల ఎక్కువని శ్రీ పాటిల్ మరొకసారి ప్రశంసించారు. ప్రపంచ మార్కెట్‌లో పంచదార ధరలు తగ్గుముఖం పడుతున్నవని పేర్కొన్నారు.

ఆహార వస్తువుల ధరలు పరిస్థితి

ఆహార వస్తువుల ధరల పరిస్థితి గురించి ఒక విలేఖరిఅడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ బియ్యం తప్ప, జొన్నలు, గోధుమలు మొదలైన ఆహార వస్తువులధరలు తగ్గుముఖం పట్టినవని శ్రీపాటిల్ అన్నారు. గత సంవత్సర పంట చెడిపోయినందున బియ్యం వుత్పత్తి తగ్గి ధరలు పెరిగినవని, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో ఒకటిన్నర లక్షల టన్నుల మేరకు బియ్యం వుత్పత్తి పడిపోయిందని వివరించారు. బియ్యం ఉత్పత్తిలో ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే ఉత్పత్తి లక్ష్యాలను అందుకో గలిగిందని, ఆహారరంగంలో తన వాగ్దానాలను పూర్తిగా పాటించిందని అన్నారు.

ప్రపంచ మంతటా ప్రతి దేశంలోను ధరలు పెరుగుతున్న విషయాన్ని గుర్తించాలని, చివరకు అమెరికాలో కూడా ధరలు పెరిగినవని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి ఎక్కువ కావడంకూడా ధరల పెరుగుదలకు దోహదం చేసిందని, గత రెండు దశాబ్దాలలో అన్ని దేశాలలో ధరలు పెరిగిన విషయం గుర్తించాలని అన్నారు.

ఒక విలేఖరి: అలాంటప్పుడు ధరలు పెరిగినట్లు ప్లానింగ్ కమిషన్ నిర్ణయానికి రావడం ఏవిధంగా సంభవించింది.

శ్రీ పాటిల్: నేను ప్లానింగ్ కమిషన్ సభ్యున్ని కాను. ఈ ప్రశ్నను ప్లానింగ్ కమిషన్‌ను అడగండి.

రాజీనామాపై వ్యాఖ్యకు నిరాకరణ

విలేఖరులు రాజీనామా గురించి ప్రశ్నించగా "నా రాజీనామా గురించి చెప్పవలసింది ఏమీ లేదు" అని శ్రీ పాటిల్ సమాధాన మిచ్చారు.

ఈ సందర్భంలో శ్రీ పాటిల్ యింకా యిలా అన్నారు. ఈవిషయం ఇంతటితోపూర్తికాలేదు. అయినా ప్రస్తుతం నేను దీనిని గురించి చర్చించదలచుకోలేదు."

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను సాయంత్రం 3—30 గంటలకు కలుసుకోగలనని, శ్రీ పాటిల్ అన్నారు.

ప్లానింగ్ కమిషన్ ఆహారశాఖలమధ్య విభేదాలు

అత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరోధించడానికి తీసికొనే చర్యల విషయంలో ఆహారశాఖ, ప్లానింగ్ కమిషన్‌ల మధ్య తీవ్ర విభేదాలు ఉన్నాయి. ఈ సమస్యపై త్వరలో బలాబలాలు తేల్చుకునే పరిస్థితి ఏర్పడవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఏదో కొన్ని ఆహార వస్తువుల ధరలు పెరిగినందుకు విమర్శలు, ఆరోపణలు సాగించడంవల్ల, ఆహారశాఖపై దాడి సాగించేవారికి ఉపయోగపడుతున్నదని కేంద్ర ఆహారశాఖ వారు భావిస్తున్నారు.

దేశంలో ఆహార వస్తువుల ధరలు ఆకాశానికి అంటుతున్నట్లు పెరిగినవని ప్రచారం సాగించేవారు చెప్పేది పూర్తిగా అబద్ధమని ఆహార [illegible]

(మిగతా 2 వ పేజీలో)

చిత్రజగత్తు!

'అదేమిటి సార్, ఉద్యోగం ఇప్పించినందుకుగాను మీకు యిచ్చిన సొమ్ములో సగమన్నా ఆర్జించుకోకుండా... ఉద్యోగం తీసేస్తే ఎలా సార్ !!'

'అధర్మంగా మాట్లాడక! నీకు ఉద్యోగం వేయిస్తానని డబ్బుచ్చుకున్నానుగానీ-ఇంతకాలం వుంచుతానని అనలేదుగా?...'

ఢిల్లీకి మంత్రి సుబ్రహ్మణ్యం పయనం

మద్రాసు, ఆగస్టు 4:—కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేటి సాయంత్రం ఇక్కడనుంచి విమానంలో ఢిల్లీకి బయలు దేరి వెళ్ళారు.

పంచదార పంపిణీకి మార్కెటింగ్ బోర్డు

—కేంద్రప్రభుత్వం సంకల్పం

హైదరాబాద్, అగస్టు 4:— పంచదారధర దేశమంతటా ఒకేవిధంగా ఉండేటట్లు చేయాలన్న దృష్టితో, పంచదార పంపిణీ విధానాన్ని కేంద్రీకరణకావించే నిమిత్తం పంచదారకు ఒక మార్కెటింగ్ బోర్డును ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం సంకల్పించుకున్నట్లు కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్ నేటిసాయంత్రం ఇక్కడ పత్రికా విలేఖరులకు వెల్లడించారు

ప్రస్తుతం అనేక చిక్కులు ఎదుర్కొనసంసి వస్తున్నప్పటికీకూడా పంచదార ధరలు పెరుగలేదని, వచ్చే సంవత్సరం ధరలు తగ్గవచ్చుననీ, ఆయన తెలియజేశారు.

పంచదార ఉత్పత్తి పెంచే విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలలో ఇప్పటికే సంప్రతింపులు ముగించిందనీ, ఇప్పటివరకూ ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు రాష్ట్రాలతో కేంద్రం సంప్రదింపులు జరిపిందనీ, శ్రీ శంకర్ వివరించారు.

నేడిక్కడ శ్రీ పాటిల్ ఏర్పాటు చేసిన దక్షిణ రాష్ట్రాల ఉన్నతస్థాయి ప్రతినిధుల మహాసభ విషయమై ప్రస్తావిస్తూ, శ్రీ శంకర్ మూడు అంశాలతో కూడిన కార్యక్రమం ద్వారా పంచదార సమస్యను ఎదుర్కొనడానికి వారు సంకల్పించుకున్నారని, ఉత్పత్తి దారులకు సమపాయాలు కలిగించి వారిని ప్రోత్సహించడం బెల్లం ఉత్పత్తిదారులకు కాక, ఫ్యాక్టరీలకు అధికంగా చెరకు సరఫరా చెయ్యడం, అదనపు ఖర్చులు భరిస్తున్నందుకు ఫ్యాక్టరీలకు నష్టపరిహారం చెల్లించడం, బెల్లం, ఖండశర్కరలను క్రమబద్ధం చేయడం, ఈ కార్యక్రమంలో చేరివున్నాయని వివరించారు.

ఈ సమస్యపై కేంద్రప్రభుత్వం ఇంకా ఒక తుది నిర్ణయం గైకొనలేదని, రాష్ట్రాలతో సంప్రదించిన మీదట ఈ విషయం కేంద్ర మంత్రివర్గం చర్చిస్తుందని ఆయన చెప్పారు.

మండలాల పద్ధతిపై ఫ్యాక్టరీలకు చెరకు సరఫరాను క్రమబద్ధం చేయడానికి కూడా తాము ప్రయత్నించనున్నామని తెలియజేశారు. ఒక రాష్ట్రంనుండి మరొక రాష్ట్రానికి పంచదార తరలించడం కూడా క్రమబద్ధం చేయవలసివని ఆయన చెప్పారు.

ఉత్పత్తివ్యయాన్ని తగ్గించడానికి [illegible] అర్థికపోషణ [illegible]

చెరకుదిగుబడిని పెంచడమే తమ ప్రధాన లక్ష్యమని శ్రీ శంకర్ పేర్కొన్నారు.

కొత్తగా పంచదార ఫ్యాక్టరీలు ప్రారంభించవలసి వస్తే, సహకార ఫ్యాక్టరీలకే తాము ప్రాధాన్యత ఇవ్వగలమని, ఉత్పత్తిని పెంచడానికి ఫ్యాక్టరీలు మామూలు సీజన్ దాటినకూడా పనిచేసేటట్లు చూడగలమని చెప్పారు.

పంచదార నెలసరి కోటాను పలు 800 టన్నులకు పెంచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనను గురించి ప్రశ్నించగా అందుకు శ్రీ శంకర్ సమాధానమిస్తూ, కోటా పెంచడం సాధ్యంకాదనీ, ఈ సంవత్సరం చెరకు పంట బాగా ఉన్నది కనుక 90 మిలియన్ టన్నుల దాకా పంట దిగుబడి కాగలదని, ఇందులో 3 వ వంతు పంచదార ఫ్యాక్టరీలకు ఇచ్చినట్లయితే రాష్ట్రంలో చాలినంత పంచదార లభ్యంకాగలదని తెలియజేశారు.

ప్రస్తుత సంవత్సరంలో 33 లక్షలు టన్నుల పంచదార ఉత్పత్తి చేయవలసి ఉన్నదనీ, 1960 [illegible] సంవత్సరంలోకూడా పంచదార వినియోగం 21 లక్షల టన్నులకు మించలేదనీ, ఒక్క 1961—62 లో మాత్రం వినియోగం దాదాపు 25 లక్షల టన్నులదాకా వెళ్ళిందని, అందుచేత అకస్మాత్తుగా వాడకం ఇంతకంటే పెరగడం అంటూ జరగదని శ్రీ శంకర్ వివులీకరించారు.

దేశంలో 180 పంచదార ఫ్యాక్టరీలకూ [illegible] ఉత్పత్తి ఎంతో తెలియజేయవలసిందిగా కేంద్రప్రభుత్వం సర్క్యులర్లు పంపిందని, ఆయన వెల్లడించారు. ఈ 180 ఫ్యాక్టరీల మొత్తం ఉత్పత్తి 24 లక్షల టన్నులదాకా జరుగుతున్నదని, ఇది ఎంతో నిరుత్సాహకరమైన విషయమని, పేర్కొన్నారు.

ఏప్రిల్ నాటికి పంచదార కొరత ఏర్పడేఅవకాశం ఉన్నది [illegible]

[మిగతా 3 వ పేజీలో]



డాక్టర్ ఎస్. ఎమ్. జయసూర్య విజయవాడలో ఆదివారంనాడు భారత-సోవియెట్ సాంస్కృతిక సంఘం ఆంధ్ర శాఖ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఏ.వి.బాలిగ, సోవియెట్ కాన్సల్-జనరల్ (మద్రాసు) శ్రీ ఇవాన్ ఎస్. బైకోవ్, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గార్లను కూడా పై చిత్రంలో చూడవచ్చు.

పి. సి. సి. వ్యవహారాలు

డి.ఆర్.ఓ.లతో శ్రీ జాధవ్ చర్చలు

బన్సీలాల్ నివేదికపట్ల తిరుగుబాటు వర్గంవారి సంతృప్తి

హైదరాబాద్, అగస్టు 4:— ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాధవ్ నేడు ఆయాజిల్లాల నుంచి తిరిగివచ్చిన డి. ఆర్. ఓ. లను కలిసికొని వారితో చర్చలు జరిపారు.

ఏరియా రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్ల నియామకంవిషయంపై జిల్లాకాంగ్రెస్ కమిటీల కార్యవర్గ సమావేశాలలో పాల్గొని తమ తమ జిల్లాలనుంచి నేటి సాయంత్రమే వీరు రాజధానికి తిరిగి వచ్చారు.

డి. ఆర్. ఓ. లతో చర్చించిన అనంతరం శ్రీ జాధవ్ నేటిరాత్రి షోలాపూర్‌కు బైల్దేరి వెళ్ళారు. అంతిమ నిర్ణయా లేవీ జరుగలేదు.

150 వేలమంది సభ్యత్వం తోసివేత

ఎ. ఐ. సి. సి. ప్రత్యేకప్రతినిధి శ్రీ బన్సీలాల్ సమర్పించిన నివేదిక ప్రతి ఒకటి శ్రీ జాధవ్‌కు కూడా అందజేయబడింది. శ్రీ బన్సీలాల్ దాదాపు 150 వేలమంది సభ్యత్వాన్ని తిరస్కరించినట్లు తెలుస్తున్నది. గుంటూరుజిల్లాలో లక్షమంది, కర్నూలుజిల్లాలో 25 వేలమంది సభ్యత్వం నిరాకరించబడింది. గుంటూరుజిల్లాలో పేరు మోసిన కొందరు కాంగ్రెసునాయకులతోసహా 4,600 మంది క్రియాశీలక సభ్యుల సభ్యత్వం కూడా తోసివుచ్చబడింది. నిజామాబాద్, కడప, తూర్పుగోదావరి జిల్లాలనుంచి వచ్చిన ఫిర్యాదులను ఎ. ఐ. సి. సి. ప్రతినిధి తోసిపుచ్చారు. హైదరాబాద్ జిల్లానుంచి వచ్చిన ఫిర్యాదులపై ఇంకా ఎట్టినిర్ణయం గైకొనలేదని, ఢిల్లీ వెళ్లిన తర్వాత ఆవిషయం తెలియజేయ్యగలనని ఆయన అన్నారు.

శ్రీ బన్సీలాల్ చేసిన నిర్ణయాలు ప్రదేశ్ కాంగ్రెస్‌లోని తిరుగుబాటువర్గం వారికి చాలా లాభం చేకూర్చేటట్టుగా ఉన్నాయి. దీనికి వారు ఎంతో ఆనందం ప్రకటిస్తున్నారుకూడా.

ఇది ఇలా ఉండగా శ్రీ బన్సీలాల్ నివేదికను స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి, అస్వస్థ మంత్రిని కలుసుకొని తాను చర్చలు జరిపినట్లు [illegible] పత్రికలలో వెలువడిన వార్తలను శ్రీ బ్రహ్మయ్య వేసి ఖండించారు. వారిద్దర్నీ సన్నతాను కలుసుకోనేలేదని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

రాజధానికి విచ్చేసిన కేంద్రమంత్రి—హైదరాబాద్ [illegible] శ్రీ ఎస్. కె. పాటిల్‌ను కూడా [illegible] చెప్పినట్లు తెలుస్తున్నది [illegible] మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఆయన్ని కలుసుకొన్నారు.

శ్రోతల అభిరుచులకు తగిన కార్యక్రమాలు

—: x :—

ప్రసారం చేయడమే ఆకాశవాణి ధ్యేయమని విశాఖపట్నంవద్ద కొత్త అనుబంధకేంద్రం ప్రారంభోత్సవంలో శ్రీ గోపాలరెడ్డి ప్రకటన

విశాఖపట్నం, అగస్టు 4:— విశాఖపట్నంవద్ద ఆకాశవాణి కొత్త అనుబంధ కేంద్రానికి రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేటిసాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

విశాఖపట్నానికి సుమారు 11 మైళ్ళ దూరంలో అనకాపల్లికి వెళ్ళే రోడ్డుమీద 43 ఎకరాల స్థలంలో దాదాపు రు. 13.25 లక్షల వ్యయంతో నిర్మించబడిన అనుబంధ కేంద్రంలో ఆకాశవాణి మీడియంవేవ్ ట్రాన్స్‌మిటర్ నెలకొల్పబడింది.

ఈ సందర్భంలో ఆంధ్రవైద్యకళాశాల అసెంబ్లీహాలులో జరిగినసభకు కేంద్ర రేడియో, సమాచార శాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రసంగిస్తూ ఈ అనుబంధ కేంద్రంవలన ఈ ప్రాంతంప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరగలదని, జిల్లాలో ప్రతిభావంతులైన కళాకారుల కార్యక్రమాలను ప్రసారంచేయడానికి ఈ కేంద్రం ఎంతగానో తోడ్పడగలదని తెలియజేశారు.

ఈ కొత్త అనుబంధ కేంద్రం విద్యావిషయకంగా ఎంతటిప్రాధాన్యతకలదో వివరిస్తూ విద్యామంత్రి, ఆకాశవాణి కేంద్రంనుండి ప్రసారమయ్యే విద్యాకార్యక్రమాలలోను, సాహిత్య, సాంస్కృతిక చర్చలలోను విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, విద్యార్థులు కూడా పాల్గొని వచ్చునని అన్నారు. ఈ ప్రాంతానికి ఇట్టి ప్రోత్సాహం లభించడం మూలంగా కొంది సంవత్సరాలలో విశాఖపట్నంజిల్లాలో, శ్రీ ఆదిభట్లనారాయణదాసు, శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు లాంటి ప్రసిద్ధకళాకారులు వెలుగులోనికి రాగలరని ఆయన ఉదాహరించారు.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ దేశంలోని రేడియో శ్రోతల వివిధరకాల అభిరుచులకు తగినట్లుగా కార్యక్రమాలను ప్రసారం చేయడానికి ఆకాశవాణి శాయిశక్తులా కృషి చేస్తున్నదని వ్యాఖ్యానించారు. ఈ దృష్టితో వివిధభారతి కార్యక్రమాలు ప్రసారమవుతున్నవని, అయినప్పటికీ ఇంకా వివిధ ప్రాంతాలనుండి ప్రజలు వివిధ అభిరుచులు కోరుతున్నారని ఆయన తెలియజేశారు. దీనినిబట్టి ట్రాన్సిమిషన్‌శక్తిని ఎంతగానో పెంచవలసిన అగత్యం ఉన్నదని అన్నారు.

తృతీయ ప్రణాళికా కాలంలో ఆకాశవాణి అనుబంధ కేంద్రాలు ఎన్ని దేశంలో ఏర్పాటు చేయడానికి యోచన జరిగింది. ఆంధ్రలో రెండు అనుబంధకేంద్రాలు ఒకటి కడపవద్ద, రెండవది విశాఖపట్నంవద్ద ఇప్పుడు కార్యరూపం ధరించినవని డాక్టర్ గోపాలరెడ్డి పేర్కొన్నారు.

అంతకుముందు హైదరాబాద్ స్టేషన్ డైరెక్టర్ శ్రీ [illegible], ఆకాశవాణి డైరెక్టర్ [illegible] లకు స్వాగతం ఇచ్చారు.

ఉపన్యాసానికి కేంద్ర [illegible] మంత్రి శ్రీ డి. జగన్నాథరావు కూడా హాజరైనారు.

(మిగతా 3 వ పేజీలో)

మాస్కో—ఒప్పందం శాంతియుతఅభ్యుదయ పథంలో ముందడుగు

—ప్రధాని నెహ్రూ అభిభాషణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4:— నిరాయుధీకరణ, శాంతియుత పురోగమనమనే మహత్తర లక్ష్యాలవైపు పాక్షిక అణ్వస్త్రపరీక్షల నిషేధసంధిద్వారా ప్రపంచం ఒక అఘాతం దాటి ముందడుగు వేసిందని ప్రధాని నెహ్రూ నేడిక్కడ విద్యా విజ్ఞానవేత్తల సమావేశం ప్రారంభిస్తూ అభిభాషించారు.

ఆయుధాల తయారీ పందెంలో ప్రపంచం ప్రమాద భూయిష్టమయ్యే ఉపద్రవం ఉన్నది కనుకనే భారతదేశం రష్యా, అమెరికా, బ్రిటన్‌ల పాక్షిక నిషేధసంధిని బలపరిచిందని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ఆయుధ ధారణపై పరిమితికి-నిరాయుధీకరణకు తీసుకున్న అతి భారీచర్య కాకపోయినా మాస్కో ఒప్పందం చరిత్రలో అతిముఖ్యమైనట్టం కాగలదని ప్రధాని వ్యాఖ్యానించారు. ఆయుధ నిర్మాణ ధారణ ప్రయత్నాలకు పందాలకు కట్టుబడి వారణదిశవైపు విజ్ఞానశాస్త్రం మళ్ళించవలసిన దుస్థితి తొలగించేనిమిత్తం ఇతరదేశాలు కూడా ఈ ఒప్పందాన్ని బలపరచడం చాలాఅవసరమని ప్రధాని నెహ్రూ సూచించారు.

"శాంతి పరమావధిగా శాంతియుత అభ్యుదయమే లక్ష్యంగా భారతదేశం కృషిచేస్తున్నది. కాని దురదృష్టవశాత్తు బాహిర ప్రమాదాలు దేశాన్ని రక్షణ ప్రయత్నాలలో నిమగ్నం చేస్తున్నాయి. ఇదితప్పదు. ఏదేశం తనను తాను కాపాడుకొనలేనిదేశం విలువైన మరేపనిచేయలేదు.

శాంతివినా మనదేశానికిగాని, ప్రపంచానికిగాని ఆశవేరేలేదు కనుక శాంతి మన ఆదర్శంగా సర్వ సమస్యలను మనం శాంతియుతంగా పరిష్కరించుకొనడంతప్ప మరోగత్యంతరంలేదు' అని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించారు.

కేంద్ర వైజ్ఞానిక పరిశోధనశాఖ ఈ సమావేశం ఏర్పాటుచేసింది. 1958 లో ప్రభుత్వం చేసిన వైజ్ఞానిక విధాన తీర్మాన సమీక్షకై ప్రముఖ శాస్త్రజ్ఞులు, విద్యావేత్తలు, వైజ్ఞానిక సంస్థల డైరెక్టర్లు ఇందులో పాల్గొంటున్నారు.

ప్రధానికి స్వాగతం చెబుతూ కేంద్రవైజ్ఞానిక పరిశోధనశాఖ మంత్రి శ్రీ హుమాయూన్ కబీరు వైజ్ఞానిక పరిశోధనకై ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను పునఃపరిశీలించి ఎక్కువ చేయకపోతే చైనాపై మనం ప్రగతి సాధించలేమని విన్నవించారు.

ఏదరువులెట్లా ఉన్నా ఆత్యయిక పరిస్థితితో గల గురుతర బాధ్యతలు ఎలావున్నా సముచితమైన కోర్సులు తీర్చి వైజ్ఞానిక పరిశోధనా రంగానికి హెచ్చు కేటాయింపులు జరపడానికి తామెప్పుడూ సిద్ధమేనని ప్రధాని హామీయిచ్చారు. కర్మాగారాలు, ఫ్యాక్టరీలకన్న శిక్షణపొందిన వ్యక్తులు ముఖ్యమని అభివృద్ధి దేశానికి దేశప్రజాళికకు సైతం వెన్నెముక వంటిదని శ్రీ నెహ్రూ వివరించారు. అభివృద్ధికై వ్యయం చేసే మొత్తం అనుత్తగ్గించడంవల్ల చివరకు దేశం బలహీనమైపోగలదన్నారు.

రాష్ట్రపతితో శ్రీ పాటిల్ సమావేశం

హైదరాబాద్, అగస్టు 4:— కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేటి సాయంత్రం ఇక్కడ రాష్ట్రపతి నిలయంలో డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

ఆయన రాష్ట్రపతితో దాదాపు అరగంటసేపు సంభాషించారు. తరువాత శ్రీపాటిల్ ఇక్కడనుండి బొంబాయికి బయలుదేరి వెళ్ళారు.

మాస్కో, ఆగస్టు 4:—మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఉ థాంట్ లండన్‌నుంచి విమానంలో నేడిక్కడకు వచ్చారు.



కాలెండర్లు

మా కొత్త ఆకర్షణీయమైన డిజైన్లు గల ఫొటో ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఏజంట్లు కావలెను. దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి:-
CHIDAMBARAM LITHO PRESS, Post Box No. 43, SIVAKASI.

BOILER TUBES
స్టీం అండ్ హైడ్రాలిక్ పైపులు
M. J. PATEL & CO., 117, Nagdevi St., BOMBAY-3. Phone: 321516

శివకాశి
సూపర్ సెలెక్టెడ్
కాలెండరు - 1964
ఏజెంట్లు కావలెను
మంచి కమీషను
విచారణలకు:
దాన్ అఫ్‌సెట్ పిక్చర్స్
1-1-385, గాంధీనగర్,
హైదరాబాద్ - 20.
తంతి: RELIABLE. — ఫోన్: 33904
(హెడ్డాఫీసు :— శివకాశి)

నాకాన్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడిన పరమ హంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.
8 బా. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము.
ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ—2.

సంఘ సేవయే రోటరీల విధి

నెల్లూరు సమావేశంలో సలహా

(మన విలేఖరి)

నెల్లూరు, ఆగస్టు 4:— ఇతోధికమైన స్థాయిని, రాణింపు రోటరీలకు చేకూర్చ కలిగింది ఆదాశయమైన ఉత్తమ సేవాకార్యక్రమమే అని యిక్కడి రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ 'హిందూ' పత్రిక ప్రతినిధి శ్రీ పి. విశ్వనాథం యీయాదృచ్ఛ అన్నారు. క్లబ్ ప్రెసిడెంట్ డాక్టరు వి.శి. రెడ్డి సమావేశానికధ్యక్షత వహించారు. నేటివరకు యీక్లబ్ సాధించిన కృషిని తెలిపే కరపత్రం సభ్యులకందింపబడింది. ఇక్కడి పత్రికా ప్రతినిధులు సభ కాహ్వానింపబడినారు.

నెల్లూరులో ఆరోగ్య పరిస్థితులు దిగజారిపోయి మురికిపేటలు విపరీతంగా పెరుగుతున్నాయని యీ పరిస్థితులను నివారింపచేసేనిమిత్తం తరచు ఆయా ప్రాంతాలను రోటరీసభ్యులు చూడటం అవసరమనీ శ్రీ పి. వి. సుబ్బారావు (డక్కన్ క్రానికల్) వక్కాణించారు. ఇక్కడ మహిళా కళాశాల ప్రారంభించే విషయంలో రోటరీక్లబ్ కృషి చేయాలని కూడా ఆయన అన్నారు.

మున్సిపాలిటీ, ప్రభుత్వ ఆస్పత్రులను, క్లబ్ సభ్యులు తరుచు సందర్శించి రోగులకుచితమైన సాయం చేకూర్చాలని శ్రీ జయరామరెడ్డి (జమీన్‌రైతు) సూచించారు. శ్రీయుతులు ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం (నగరజ్యోతి), ఎస్. శంకర్ కూడా ప్రసంగించారు.

'ప్రదర్శనలను నిరోధించడం తగదు'

సోషలిస్టుపార్టీ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 4:— ప్రదర్శనలను ఊరేగింపులను నిర్వహించే ప్రజలకు అంతరాయాలు కలిగించడానికి ప్రయత్నించే పోలీసుల ప్రవర్తనను ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. నరసింహారెడ్డి, నిన్న ఒక ప్రకటనలో ఖండించారు.

జూలై 27 వ తేదీన ప్రధాన మంత్రి పదవికి శ్రీ నెహ్రూ రాజీనామా చేయాలని కోరుతూ నిజాం కాలేజీవద్ద ఒక ప్రదర్శనజరిగిందని ఆయన అన్నారు. కాని పోలీసులు ప్రదర్శకులను నిరోధించడానికి ప్రయత్నించారని, ప్రజా స్వామ్య దేశంలో ప్రదర్శనలు జరప డానికి ప్రతివారికి హక్కువుంటుందని, ఆహక్కునునిరోధించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే ప్రమాదాలకు దారి తీయగలదని ఆయన హెచ్చరించారు.

నవాబ్ మొహిదీ నవాజ్‌జంగ్ ఉస్మానియా మెడికల్‌కాలేజి సందర్శన

హైదరాబాద్, ఆగస్టు 4.— గుజరాత్ గవర్నరు నవాబ్ మొహిదీ నవాజ్ జంగ్ ఉస్మానియా యూనివర్సిటీ మెడికల్ కాలేజి 'వైద్యశాస్త్ర' చరిత్ర విభాగాన్ని గత శుక్రవారంనాడు సందర్శించారు. ఆయన అక్కడగల మ్యూజియంను చూసి అందులో ప్రదర్శించిన వస్తువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వైద్యశాఖ డైరెక్టరు డాక్టర్ ఎ. టి. ఎం. ఖాదర్ ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వి. సుబ్బారెడ్డిగారలు గవర్నరుకు స్వాగతం చెప్పారు.

శ్రీ శోభకృతనామసంవత్సరం
శ్రావణ శుద్ధ పౌర్ణమి
1963 ఆగస్టు 5, సోమవారం
శుద్ధ పౌర్ణమి ప 2—27
శ్రవణం రా 11—20
వర్జ్యం ఉ: 3—19 మొదలు 4—55 వరకు

వైద్యకళాశాలలలో సీట్లు రిజర్వేషన్ పద్ధతి

చెల్లనేరదని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు

హైదరాబాద్, ఆగస్టు 4:— వైద్యకళాశాలలో వెనుకబడినతరగతులకు చెందిన అభ్యర్థులకు సీట్లు రిజర్వు చేసే పద్ధతి చెల్లనేరదని శ్రీ పి. సుఖదేవ్ పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్‌నాయర్ దాఖలు చేసుకున్నారు.

ఆనకు మొత్తం మీద 71.75 శాతం మార్కులు వచ్చినప్పటికి - తనకంటె తక్కువ మార్కులు వచ్చిన వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులకు సీట్లు ఇవ్వబడ్డాయని పిటిషన్‌లో పేర్కొన బడినది.

119 వర్గాలను వెనుక బడిన తరగతుల జాబితాలో రాష్ట్ర ప్రభుత్వంచేర్చినదని, ఇలా చేర్చడంతో పౌరునకు రాజ్యాంగం కల్పించిన హామీలకు భంగం కలిగినదని పిటిషనర్ వాదించారు.

పిటిషనర్ తరపున శ్రీ పి. ఏ. చౌదరి కోర్టుకు హాజరయారు.

'నవ్‌బత్ - పహాడ్' అందమైనప్రాంతంగా రూపొందించే కార్యక్రమం

కార్పొరేషన్ కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ పథకం

హైదరాబాద్, ఆగస్టు 4:— బషీర్‌బాగ్‌లోని నవ్‌బత్—పహాడ్ కొండను ఆంధ్రరాజధానిలో అందమైన ప్రదేశంగా రూపొందించడానికి హైదరాబాద్ - కార్పొరేషన్ కొత్తకమిషనర్ శ్రీ అజిత్ సింగ్‌నిర్ణయించారు. ఆయనఈప్రాంతాన్నిచూసిన వెంటనే బొంబాయిలో 'మలబార్ హిల్సు మాదిరిగా' అందమైన తోటలు చుట్టూ పెంచాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని కార్పొరేషన్‌కుఅప్పగించడానికి అంగీకరించింది. సర్వేకార్యక్రమం ప్రారంభించింది.

పాటిల్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

చేస్తున్నాయి. ధరల స్థిరీకరణకు తీసికోవలసిన చర్యలలో ప్రధానమైన అంశం ఒకటి గుర్తించుకోవాలి. వర్తకులలోను, కొనుగోలుదార్లలోను ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికై ధరలు పెరుగుదల గురించి ప్రచారాన్ని విరమించాలి.

కాని దురదృష్టవశాత్తు ప్లానింగ్ కమిషన్ నుండి వెలువడే ప్రతి ప్రకటన ప్రజలలో ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవని ఆందోళన సాగించేవారు వెల్లడిస్తున్న వివరాలకు వాస్తవిక పరిస్థితికి సంబంధంలేదు. ఏమయినప్పటికీ ధరలు గురించి సాగుతున్న విమర్శలు, ఆరోపణల వల్ల దేశంలో ఉద్రిక్త పరిస్థితి అలాగే ఉండిపోయింది.

ఆహారోత్పత్తి, పంపిణీ రంగాలలోను, కేంద్ర ఆహారశాఖ రాష్ట్ర ప్రభుత్వాలతో సహకరిస్తూ ఉంది. ధాన్యం విల్వ, ధరల స్థిరీకరణకు తీసికొనే చర్యలలో కూడా కేంద్ర ఆహారశాఖ సహకరిస్తూ ఉంది. ఆహార సమస్య రాష్ట్రాలకు సంబంధించినది కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వాలకు వున్న ప్రత్యేక పరిస్థితులను గుర్తించి కేంద్ర ఆహారశాఖ వ్యవహరించవలసి ఉంటుంది.

ధరలను అదుపులో పెట్టడానికి తీసికోవలసిన చర్యలు గురించి మాట్లాడుతూ ఒక దక్షిణ రాష్ట్ర ముఖ్యమంత్రి యిలా అన్నారు: "ధరలను తగ్గించడానికి ఉత్పత్తిని పెంచడం ఒక్కటే మార్గం" రైతులకు ప్రోత్సాహాన్ని యివ్వడం అధికోత్పత్తిని సాధించడానికి చాల అవసరం. ముఖ్యంగా రైతులకు లాభసాటి ధరలు లభించునట్లు చూడాలి. దీనిని కేవలం పిడివాద దృష్టితో పరిశీలించి త్రోసిపార వేయరాదు.

కేంద్ర ఆహార శాఖ అనుసరించే విధానాలను దేశంలో ఎక్కువ రాష్ట్రాలు బలపరుస్తున్నాయని తెలుస్తున్నది. ఏవో కొన్ని సిద్ధాంతాల ప్రాతిపదికకు లోనయి ధరలను అదుపులో పెట్టడానికి చర్యలు తీసికొనే ఎడల పరిస్థితి విషమిస్తుందని భావిస్తున్నారు.

ప్లానింగ్ కమిషన్, ఆహార శాఖల మధ్యగల విభేదాలను దృష్టిలో పెట్టుకొని ఆహార సమస్యను రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించగలవని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు శ్రీ పాటిల్‌ను దేశంలో ఎక్కువ రాష్ట్రాలు బలపరుస్తున్నట్లు తెలుస్తున్నది.

దక్షిణరాష్ట్రాల మంత్రులతో సమావేశం

పంచదార ఉత్పత్తిని పెంచడానికి తీసికోవలసిన చర్యల విషయమై శ్రీ పాటిల్ ప్రారంభించిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, మద్రాసు ఆహార మంత్రి శ్రీ కక్కన్ పాల్గొన్నారు. చెరకు పుత్పత్తిని ప్రోత్సహించడానికి, బెల్లం పుత్పత్తిని పంచదార ఫ్యాక్టరీ ప్రాంతాలలో తగ్గించడానికి తీసికొనే చర్యలు గురించి ఈ సమావేశంలో పరిశీలించారు.

ప్రభుత్వం అమలు జరపనున్న చర్యల ఫలితంగా దేశంలో పంచదార పరిస్థితి మెరుగు కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ పాటిల్ వెలిబుచ్చారు. నేటి సమావేశంలో పంచదార, ఖండ చక్కెర, బెల్లం పుత్పత్తి గురించి కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్ వివరించారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య, వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్. పి. పాయ్, పరిశ్రమల కార్యదర్శి శ్రీ వి. కె. రావు, ప్లానింగ్ శాఖ కార్యదర్శి శ్రీ కె. నరసింహం, వ్యవసాయశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ యమ్. శ్రీరాములు, సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ యమ్. పి. కరియప్ప, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి. ఏ. రెడ్డి, నిజాం పంచదార ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ విరళ్‌రావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సమావేశంలో పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా వినియోగదార్ల సహకార దుకాణాలు

ఉన్నతస్థాయి సమావేశం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4 :—

వినియోగదార్ల సహకార స్టోర్స్, చౌకదుకాణాలు నెలకొల్పే కార్యక్రమాన్ని అభివృద్ధి చేయడానికి ప్లానింగ్‌కమిషన్‌కార్యాలయంలో నిన్న జరిగిన ఉన్నతస్థాయి సమావేశం నిర్ణయించింది.

దేశం మొత్తంలో జరిగే టోకు, చిల్లర వ్యాపారంలో 25 నుంచి 30 శాతంవరకు కొంతకాలంలో వినియోగదార్ల సహకారస్టోర్స్ నిర్వహించేందుకు కొన్ని చర్యలు తీసుకోడానికి సమావేశం నిర్ణయించింది. తద్వారా అత్యవసర వస్తువులను దాచిపెట్టి, అధిక లాభాలు గడించాలనే దురలవాట్లు తొలగిపోగలవని భావించబడినది.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ గుల్జారీలాల్‌నందా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సమాజాభివృద్ధి మంత్రి శ్రీ ఎస్. కె. డే, ఆరోగ్యశాఖ మంత్రి, హోం, కార్మిక ఆహార వ్యవసాయ, రవాణా కమ్యూనికేషన్ల శాఖల ఉపమంత్రులు ఈ సమావేశానికి హాజరయారు.

వినియోగదార్ల స్టోర్స్ చౌక దుకాణాలుగా కూడా వ్యవహరించాలని సమావేశం నిర్ణయించింది. అన్ని అత్యవసర, కంట్రోలు వస్తువుల పంపకం స్టోర్సు ద్వారా జరగాలని సమావేశం నిర్ణయించింది. అత్యవసర వస్తువులతో పాటు ఇతర నిత్యావసర వస్తువు లను కూడా స్టోర్స్ ద్వారా సరఫరా చేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఈ స్టోర్సును వ్యాపార సరళిలో నడపాలని దీని అంతరార్థం.

పంచదార పంపకం

పంచదార పంపకాన్ని వినియోగదార్ల సహకార స్టోర్స్‌ద్వారా జరపడానికి ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది.

అవసరమైన వస్తువులను దిగుమతి చేసుకునేందుకు వినియోగదార్ల సహకార స్టోర్స్ ఎట్టి కష్టాలను ఎదుర్కొనకుండా చేయడానికి ఆయా చర్యలు తీసుకోవాలని కూడా సమావేశం నిర్ణయించింది.

ఔషధాలకు ప్రత్యేక శాఖ

ఔషధాలు సరఫరా చేసేందుకు వినియోగదార్ల స్టోర్స్‌లో ఒక ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయబడుతుంది.

బట్టల మిల్లులనుండి, మిల్లులవద్దగిట్టింపు ధరకే, వస్త్రాలను వినియోగదార్ల స్టోర్స్‌కు సరఫరా చేయాలి. ప్రస్తుతం మిల్లులవద్ద గిట్టింపు ధరకు నాలుగు శాతం అదనంగా కలుపుతున్నారు.

ఇతర వర్తకులకు ఇచ్చేధరకే ఆయా వస్తువులను వినియోగదార్ల స్టోర్స్‌కు కూడా సరఫరా చేయాలని పరిశ్రమలశాఖ ప్రయివేటు రంగంలో కంపెనీలతో సంప్రదించి తగినఏర్పాటు చేయాలి.

ఈ కార్యక్రమంతో సహకరిస్తామని చాలా కంపెనీలు హామీయిచ్చాయి. కాని కొన్ని కంపెనీలు వ్యతిరేకిస్తున్నాయి.

రక్షణ అవసర వస్తువుల రవాణా తరువాత అత్యవసరవస్తువుల రవాణాకు ప్రాధాన్యం ఇవ్వాలి.

స్టోర్స్‌వ్యవస్థల సమీపంలో తగినచోట్ల గిడ్డంగుల కార్పొరేషన్ గిడ్డంగుల సౌకర్యాలు ఏర్పాటుచేయాలి.

వినియోగదార్ల స్టోర్స్‌కు అవసరమయే సిబ్బందికి సమాజాభివృద్ధిశాఖ శిక్షణ ఏర్పాట్లు కలుగజేస్తుంది.

ఈ సందర్భంగా కేంద్ర అధికారవర్గం ఒకటి ఉంటుంది. ఈకార్యక్రమానికి సంబంధించిన వివిధవిషయాలను ఈ అధికారవర్గంచూస్తుంది. వివిధ మంత్రిత్వ శాఖల విధులను సమన్వయించేందుకు ఒక అధికార సమన్వయసంఘం ఉంటుంది.

టోకు సహకార స్టోర్సు

వివిధ రాష్ట్రాలలో ఇప్పటికే తొంబదినాలుగు టోకు సహకారస్టోర్స్ ఉన్నాయి. పదమూడు వందలకుపైగా చిల్లర స్టోర్స్ ఉన్నాయి. వచ్చే మార్చి నెలాఖరికి నాలుగువేలకు పైగా చిల్లర స్టోర్స్ నెలకొల్పగలవని సమాజాభివృద్ధిశాఖ విశ్వసిస్తున్నది.

మహారాష్ట్ర, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో ఈసందర్భంగా మంచి అభివృద్ధి కనుపిస్తున్నది.

ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సారాష్ట్రాలలో ఈకార్యక్రమాన్ని ప్రవేశపెట్టవలసిఉంది.

ఒక్క సమాజాభివృద్ధి శాఖే గాక, హోంశాఖ, కార్మికశాఖ, స్వచ్ఛంద సంస్థలు కొన్ని ఇటువంటి కార్యక్రమాంనే అమలుపరుస్తున్నాయి.

ప్రభుత్వ రంగంలో ఐదవ నూనె శుద్ధి కర్మాగారం

నెలకొల్పడానికి ప్రభుత్వ యోచన

గౌహతి, ఆగస్టు 4:— ప్రభుత్వ రంగంలో అయిదవ నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడానికి గల అవకాశాలను కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు పరిశీలిస్తున్నది.

కేంద్ర గనులు, ఇంధనాలశాఖ మంత్రి శ్రీ ఓ.వి. అలగేశన్ నేడు ఇక్కడ ఆసంగతి వెల్లడించారు.

బహుశా ఇది దక్షిణ భారతంలో ఒకచోట ఏర్పాటు చేయబడవచ్చునని చెప్పారు.

భూటాన్ అభివృద్ధి ప్రాజెక్టులపై సంభాషణలు

ఇండియాతో సంతృప్తికరంగా జరిగాయని శ్రీ దోర్జీ ప్రకటన

కలకత్తా, ఆగస్టు 4:— భూటాన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులను గురించి ఇండియాప్రభుత్వోద్యోగులతో జరిపిన సంభాషణలు సంతృప్తికరంగా ఉన్నాయని భూటాన్ ప్రధానమంత్రి శ్రీ జె. దోర్జీ నేడు ఇక్కడ తెలియజేశారు.

ఢిల్లీనుండి శ్రీ దోర్జీ నేడు ఇక్కడికి వచ్చారు. భూటాన్‌కు ఉత్తరంగా చైనా సేనలు [illegible] దింపబడలేదని [illegible] డండం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ఆయన చెప్పారు.

బస్సు చార్జీలు హెచ్చింపు ప్రతిపాదన

విరమించుకోమని ప్రయాణీకులసంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 4:— ఆంధ్రప్రదేశ్ బస్సు ప్రయాణీకుల సంఘం, రాష్ట్ర రవాణా, కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిని కలుసుకుని సామాన్య ప్రజలు చార్జీలు చెల్లించుకొనేశక్తి తక్కువగా వున్న కారణంగా, బస్సు చార్జీలను పెంచాలనే ప్రతిపాదనను విరమించుకోవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ సి. ఎస్. రామశర్మ ఈ విజ్ఞప్తిని అందచేశారు. దానిపై శాసనసభ్యులు చేబ్రోలు హనుమయ్య, జి. రామస్వామిరెడ్డి, ఎల్. లక్ష్మారెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు కూడా సంతకాలు చేశారు.

ఇలాంటి ప్రతిపాదననే కేరళ ప్రభుత్వం కూడా తలపెట్టగా అక్కడ ప్రజలు ఆందోళన ప్రారంభించారనీ, దానిమీదట ప్రభుత్వమూ, ప్రైవేటు బస్సు ఆపరేటర్లుకూడా ఆ ప్రతిపాదనను విరమించుకొన్న విషయాలను కూడా ఆంధ్రప్రదేశ్ బస్సు ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తిలో ఉదహరించింది.

మైసూరు తాత్కాలిక గవర్నరు పదవి

అనారోగ్య కారణంగా శ్రీ పక్వాసా స్వీకరించ లేరట

బొంబాయి, ఆగస్టు 4:— మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వడయార్ సెలవు మీద వెడుతున్నందున ఆ పదవిలో నియమింపబడిన శ్రీ మంగళదాస్ పక్వాసా ఈనెల 7 వ తేదీ ఆ పదవిని స్వీకరించడంలేదు.

ఆయన 'కడుపులో నొప్పి' వల్ల ఆస్పత్రిలో చేరారు. శ్రీ పక్వాసా ఎప్పుడు ఆస్పత్రినుంచి విడుదల అయేదీ చెప్పలేమని ఆస్పత్రి అధికారులు చెప్పారు. తాను మైసూరు తాత్కాలిక గవర్నరు పదవిని స్వీకరించలేనని శ్రీ పక్వాసా మైసూరు ముఖ్యమంత్రికీ, కేంద్ర హోం మంత్రికీ తెలియచేశారు.

శ్రీ జయచామరాజ వడయార్ ఆరువారాల సెలవుపై వెడుతున్నారు.

సత్యాలనరసింహపాత్రుడు మృతి

విజయవాడ, ఆగస్టు 4:— కవిరాజా సత్యాల నరసింహపాత్రుడు (54) ఈ రోజుఉదయం 10 గంటలకు అమెరికన్ ఆస్పత్రిలో మరణించారు. గత 5 సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నారు. ఆయన దూకుడు, నగరాల కుల చరిత్ర, గాంధీజీ అమర పట్టాభిషేకం మొదలైన గ్రంథాలు వ్రాశారు.

వ్యవసాయ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం

మంత్రుల సంయుక్త సమావేశం నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4:—

వ్యవసాయ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి అమలు పరచాలని సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల, రాష్ట్ర మంత్రుల సంయుక్త సమావేశం అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

సమావేశం నిన్న చర్చలను ముగించింది. దీనికిగాను అన్నిశాఖలమధ్య సన్నిహిత సహకారం, సామరస్యం అవసరమని సమావేశం సూచించింది.

రాష్ట్రాలలో వ్యవసాయ వ్యవస్థలను శాయశక్తులా పటిష్ఠవంతం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా సూచించింది.

వ్యవసాయం, పశుసంక్షేమం, సహకారం మొదలగు శాఖలమధ్య సన్నిహిత సహకారం అవసరమని సమావేశం సూచించింది. వివిధ స్థాయిలలో, పంచాయతీల వరకు, ఆయా వ్యవసాయ కార్యక్రమాలను అమలుపరచడానికి తగు అధికారాలు ఉండాలని సమావేశం సూచించింది.

గ్రామస్థాయి కార్యకర్తనుంచి, అభివృద్ధి కమిషనర్‌వరకు పరిపాలన, సహకారం, తదితర విషయాలు సంపూర్తిగా పరిశీలించేందుకు ఒక కమిటీని ఏర్పాటుచేయాలని సమావేశం సిఫారసు చేసింది.

ఈ కమిటీ రెండు నెలలలో నివేదికను సమర్పించాలి. ఈ కమిటీకి కేంద్రవ్యవసాయమంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ అధ్యక్షత వహిస్తారు. వ్యవసాయ, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ, కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, బీహార్, మహారాష్ట్ర, మద్రాసు, అస్సాంరాష్ట్రాల వ్యవసాయ మంత్రులు సభ్యులుగా వ్యవహరిస్తారు.

వ్యవసాయ, సమాజాభివృద్ధి శాఖలకు రెంటికి చెందిన విషయాలనుగురించి చర్చించడానికికేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

న్యూఢిల్లీలో జూలై 26 నుంచి 30 వరకు జరిగిన సమాజాభివృద్ధి, పంచాయతీ రాజ్ వార్షిక సమావేశం చేసిన ప్రధాన సిఫారసులను సమావేశం పరిశీలించింది. వ్యవసాయ [illegible] అభివృద్ధిని గూర్చి కూడా సమావేశం చర్చించింది.

గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తుల పథకాలు అమలుచేయడం, భూసారసంరక్షణ మెట్ట భూములలో సాగు, కంపోస్టు ఎరువు పచ్చిఎరువు, చిన్ననీటిసాగు, సరఫరాలు, సర్వీసులు వ్యవసాయ పరపతి, అధికోత్పత్తికి చేయవలసిన సహాయం, మొదలగు విషయాలన్నీ వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలలో చేర్చబడ్డాయి.

భూసార సంరక్షణ

భూసార సంరక్షణ సాంకేతిక విషయంగనుక సాంకేతిక సిబ్బందికి ఈ కార్యక్రమాల అమలును అప్పగించాలనీ, ఒకే ఒక సీనియర్ ఆఫీసరు ఈ విషయాన్ని నిర్వహించాలని సమావేశం సిఫారసు చేసింది.

చిన్ననీటిపారుదల పథకాల అభివృద్ధికి పరిమితిని పది లక్షల రూపాయలనుంచి పది హేను లక్షల రూపాయలకు హెచ్చించాలని సమావేశం సూచించింది. అదనపు నిధులను వెంటనే మంజూరుచేసి రాష్ట్ర ప్రభుత్వాలకు వాటిని అందజేయాలని సమావేశం సూచించింది.

మేలురకాల విత్తనాలు సరఫరాచేసే కార్యక్రమం లక్ష్యాన్ని సాధించలేదని సమావేశం అభిప్రాయపడింది. చాలినన్ని నిధులు కేటాయించాలనీ, అత్యవసర పరిస్థితి ఏర్పడినపిమ్మట ఈ కార్యక్రమంతో కొన్నిరాష్ట్రాలు కోతకోశాయనీ, నిర్ణయించిన లక్ష్యం మేరకు విత్తనాల క్షేత్రాలను నెలకొల్పాలనీ సమావేశం సిఫారసుచేసింది.

మిశ్రమజాతి మొక్కజొన్నలను ఈ సంవత్సరం రెండున్నర లక్షల ఎకరాలలో పండించవచ్చుననే అభిప్రాయాన్ని సమావేశం వ్యక్తం చేసింది. ఈ విత్తనం నాటితే రాలుబడి నలభై నుంచి అరవై ఒక్క శాతంవరకు హెచ్చుతుంది.

వ్యవసాయ కార్యక్రమాలకు చాలినంత ఇనుము, ఉక్కు దొరకడంలేదనీ, ఈ సమస్యను కేంద్ర ఇనుము ఉక్కు శాఖతో కేంద్ర ఆహార వ్యవసాయశాఖ సంప్రదించి పరిష్కరించాలని సమావేశం సూచించింది.

ఆఖరి సిఫారసుగా డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ [illegible] ఏర్పాటు చేయాలనే [illegible] ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తున్నదని చెప్పారు.

ఆంధ్ర చేనేతపనివారల కాంగ్రెసు సంఘ అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన శ్రీ తాళ్ల కోటీవీరయ్య

లడఖ్ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం

పార్లమెంటు సభ్యుల ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 4:— లడఖ్ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం అద్భుతంగా వున్నదని, ఆ ప్రాంతాన్ని దర్శించివచ్చిన ఆరుగురు పార్లమెంటు సభ్యులు ప్రకటించారు. సరిహద్దు ప్రాంతాలలో నిర్మించిన రోడ్లమీద కొన్ని వందల మైళ్ళు తాము పర్యటించామని, సముద్ర మట్టానికి 11 వేల అడుగుల ఎత్తునుండి 19 వేల అడుగుల ఎత్తువరకు నిర్మించిన ఈరోడ్లు ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమని పార్లమెంటు సభ్యులు పేర్కొన్నారు.

లడఖ్ ప్రాంతాన్ని దర్శించిన వారిలో శ్రీ రఘునాథసింగ్, శ్రీ యస్. డి. పాటిల్, శ్రీ యమ్. పి. భార్గవ, శ్రీ రవీంద్రవర్మ, డాక్టర్ యస్. యమ్. సాంఘి, శ్రీ యస్. [illegible] వున్నారు.

ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు అధ్యక్ష పదవి

శ్రీ దశరథరామరెడ్డి ఎన్నిక

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 4:— ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు అధ్యక్షుడుగా శ్రీ ఆర్. దశరథరామరెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ బి. నరసింహారెడ్డి నేడు ఎన్నికయ్యారు.

సహకారశాఖ మాజీ రిజిస్ట్రార్ శ్రీ టి. చంద్రశేఖరన్ శ్రీ ఆర్. దశరథరామరెడ్డి పేరును సూచించారు. శ్రీ నరసింహారెడ్డి పేరును శ్రీ పి. వి. సుబ్బయ్య చౌదరి ప్రతిపాదించారు.

హిమాలయ పర్వతశిఖరాల ఆరోహణకు జర్మన్ మహిళల బృందం

రోసెల్‌హామ్, ఆగస్టు 3:— హిమాలయ పర్వత శిఖరాల ఆరోహణకై పశ్చిమ జర్మనీ, ఆస్ట్రియాలకు చెందిన నలుగురు మహిళలు కారులో నిన్న బయలుదేరారు. వీరిలో ముగ్గురు పశ్చిమ జర్మనీ మహిళలు, ఒక ఆస్ట్రియన్ యువతి వున్నారు.

లాహోర్‌లో మరి ఇద్దరు జర్మన్ పర్వతారోహకులు వీరిజట్టులో చేరుతారు.

"అణ్వస్త్ర యుద్ధాన్ని ప్రేరేపిస్తున్న చైనా"

మాస్కో ఒడంబడికపై పెకింగ్‌విద్రోహవైఖరిని ఖండిస్తూ సోవియెట్ ప్రభుత్వ ప్రకటన

మాస్కో, ఆగస్టు 4 :—

మాస్కోలో అమెరికా, రష్యా, బ్రిటన్‌లమధ్య అణ్వస్త్రపరీక్షల పాక్షిక నిషేధంపై కుదిరిన ఒడంబడిక పట్ల బూటకమని కమ్యూనిస్టుచైనా చేసిన విమర్శను సోవియెట్ యూనియన్ గతరాత్రి ఖండించింది.

అణ్వస్త్రపరీక్షల ఒడంబడికపట్ల వ్యతిరేకతను రప్పించుకోడానికై చైనా ఈ ఆరోపణలు సాగిస్తున్నదని, పెకింగ్ అనుసరిస్తున్న ఈ విధానం అణ్వస్త్ర యుద్ధాన్ని కోరుతున్నవారిని బలపరుస్తున్నదని రష్యా స్పష్టంచేసింది.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోం, అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ మాస్కో చేరుకొన్న కొద్ది గంటల తరువాత సోవియెట్ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. మాస్కో ఒడంబడిక పట్ల బూటకమని, సామ్రాజ్యవాదులతో పోరాడే ప్రజలను కాళ్ళుచేతులు కట్టివేయడానికి చేసిన ప్రయత్నమని చైనీస్ కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా విమర్శించింది.

చైనాకు వ్యతిరేకంగా అమెరికన్ సామ్రాజ్యవాదులతో కలసి సోవియెట్ నాయకులు చేతులు కలిపి ఐకమత్యపోసం సాగిస్తున్నారని పీపుల్స్ డెయిలీ ఆరోపించింది. సోవియెట్ పార్టీ, ప్రజలు చివరకు కృశ్చేవ్‌ను నాయకత్వంనుండి తొలగించే అవకాశం కలదని పీపుల్స్ డెయిలీ ఈ సందర్భంలో హెచ్చరిక చేసింది.

చైనీస్ పార్టీ ఆరోపణలను సోవియెట్‌పార్టీ పత్రిక 'ప్రావ్దా' తీవ్రంగా ఖండించింది. సోవియెట్ విదేశాంగ విధానంపై చైనా ఆరోపణలు పట్టి అభూతకల్పనలని అంతర్జాతీయ రంగంలో సోషలిస్టు దేశాలు అనుసరిస్తున్న విధానానికి చైనా ప్రకటన పూర్తి విరుద్ధమని ప్రావ్దా స్పష్టంచేసింది.

ప్రావ్దా ఈ సందర్భంలో ఇంకా యిలా వ్రాసింది:

"అణ్వస్త్ర యుద్ధానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంనుండి వైదొలగేవారు మాత్రమే మాస్కో ఒడంబడికను వ్యతిరేకిస్తారు. నిజమైన నిరాయుధీకరణను సాధించడానికి తీసికొనే చర్యలను వ్యతిరేకించడానికై ఒక ముసుగుగా మాత్రమే సంపూర్ణ నిరాయుధీకరణ అవసరమని ప్రచారం సాగిస్తున్నారు."

"అణ్వస్త్ర పరీక్షల అంతం కావాలని చాలకాలంగా కోరుతున్న ప్రజల ప్రయోజనాలను తిరస్కరించే వారు మాత్రమే మాస్కో ఒడంబడికపై చైనా చేసిన వక్రభాష్యాన్ని అమోదిస్తారు."

మాస్కో ఒడంబడిక ద్వారా అమెరికన్ సామ్రాజ్య వాదులకు రష్యా లొంగిపోయిందని చైనా చేసిన ఆరోపణలను ప్రస్తావించి, పెకింగ్ యొక్క 'నిస్పృహ, నిరాశ'లను ఈ ప్రకటన వెల్లడి చేస్తున్నదని 'ప్రావ్దా' వివరించింది.

సోవియెట్ ప్రభుత్వం చేసిన ఈ ప్రకటన సుదీర్ఘమైనది. అయిదువేల పదాలతో కూడిన ఈ ప్రకటనలో మాస్కో ఒడంబడికవల్ల ప్రపంచ బలాబలాలలో ఎట్టి మార్పు రాలేదని ఇతరులకు అనుకూలంగా ఉన్నట్లు ఏమాత్రం అభిప్రాయం కలిగినా అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికకు సోవియెట్ యూనియన్ అంగీకరించి ఉండేదికాదని రష్యా స్పష్టం చేసింది.

భూగర్భ అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి ఈ ఒడంబడికను వర్తింప చేసినప్పటికీ నిరాయుధీకరణ సాధనకు ఇది ఒక ప్రధాన చర్య మాత్రమే అవుతుందని, ఒక్క చైనా తప్ప ప్రపంచంలోని అన్ని రాజ్యాలు నిరాయుధీకరణ సాధనకు ఈ ఒడంబడిక తోడ్పడగలదని గుర్తించాయని సోవియెట్ యూనియన్ వివరించింది.

చైనీస్ వార్తాసంస్థపై 'ప్రావ్దా' విమర్శ

మాస్కో, ఆగస్టు 4:— న్యూచైనా వార్తాసంస్థ తప్పుడు వార్తలను ప్రకటిస్తున్నదని సోవియెట్ పార్టీ, పత్రిక 'ప్రావ్దా' నిన్న మొదటిసారి బాహాటంగా విమర్శించింది. అమెరికన్ సామ్రాజ్యవాదులకు మాత్రమే మాస్కో అణ్వస్త్ర పరీక్షల ఒడంబడిక ఉపయోగపడగలదని బర్మీస్ పత్రికలు భావిస్తున్నట్లు రంగూన్‌నుండి న్యూచైనా వార్తాసంస్థ విలేఖరి పంపిన వార్తపై వ్యాఖ్యానిస్తూ, బర్మా పత్రికలు దాదాపు అన్ని అణ్వస్త్ర ఒడంబడిక సమర్థిస్తున్నవని ఒక మామూలు చిన్న పత్రికలో ప్రకటించబడిన వ్యాసం భాగాలను మాత్రమే చైనీస్ వార్తాసంస్థ ఉదహరించిందని ప్రావ్దా పేర్కొన్నది.

అబద్ధాలు, కల్పనలద్వారా ప్రజలను మోసపుచ్చడానికి చైనీస్ వార్తాసంస్థ కల్పిత వార్తలను సృష్టించిందని ప్రావ్దా విమర్శించింది.

బల్గేరియా పార్టీచే చైనా ఆరోపణల ఖండన

లండన్, ఆగస్టు 4:— సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ, తదితర సోదర పార్టీలపై చైనా సాగిస్తున్న విమర్శలను, ఆరోపణలను బల్గేరియా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండించింది.

జూలై 14 వ తేదీన వ్రాసిన లేఖలో చైనా చేసిన ఆరోపణలు అన్నిటిని ఖండిస్తూ సోవియెట్ యూనియన్ యిచ్చిన సహకారంతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని బల్గేరియా పార్టీ కమిటీ స్పష్టంచేసింది.

ప్రపంచంలో జాతీయ విమోచన [illegible] చైనీస్ నాయకులు గొప్పలు చెప్పుకొంటున్నారని, రివిజనిజంపై పోరాటం సాగించాలన్న సాకుతో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక తెప్పించడానికి చైనా ప్రయత్నిస్తున్నదని బల్గేరియా పార్టీ విమర్శించింది.

హైదరాబాద్‌లో మాక్స్‌ముల్లర్ భవనం

హైదరాబాద్, ఆగస్టు 3 :— 'మాక్స్‌ముల్లర్ భవనం' అనే పరిశోధనాలయానికి హైదరాబాద్‌లో ఆగస్టు 5 వ తేదీన ప్రదేశ్ గవర్నరు శ్రీనగేశ్ ప్రారంభోత్సవం చేస్తారు. మాక్స్‌ముల్లర్ జర్మన్ దేశస్థుడు. ఈయన ప్రసిద్ధ భారతీయ విజ్ఞానవేత్త. ఈయనపేర భారత—జర్మనీ సంస్కృతి సంస్థలు నాలుగు లోగడ న్యూఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బెంగుళూరు పట్టణాలలో స్థాపింపబడినాయి. హైదరాబాదులో యిప్పుడు స్థాపించబడుతున్నది అయిదవది.

ఆగస్టు 5 వ తేదీ పగలు గం. 11లకు జరుగనున్న ఈ ప్రారంభోత్సవసభ కు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు. దక్షిణ భారతంలో వుంటున్న జర్మన్ కాన్సల్ శ్రీగెర్‌హర్డ్ ఫిషర్‌సభలోపాల్గొంటారు.

భవన ఆదర్శం

భారత, జర్మనీ దేశాలమధ్య సంస్కృతీ సంబంధాలను పెంపొందించి పరిపోషించడం, ఇరుదేశాల సంస్కృతీ సంప్రదాయాలపట్ల ఉత్సాహాభిమానాలను హైదరాబాద్ ప్రజలలో రేకెత్తించి, ఆ యా విషయాలలో పరిచయం, భాషల పఠనం వారికి కల్పించి, అట్టి కార్యకలాపాల కవసరమైన సంఘాల స్థాపనకు కృషిచేసి ప్రోత్సహించడం "మాక్స్ ముల్లర్ భవన్' పరిశోధనాలయం ప్రధానాశయం, లక్ష్యం.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జర్మనీ భాషాధ్యాపకునిగా ఉంటున్న డాక్టర్ జాన్ డబుల్‌యు స్టైమన్ను అధ్వర్యంలో యీ పరిశోధనాలయం పనిచేస్తుంది. హైడెల్‌బర్గు యూనివర్శిటీలో డాక్టర్ స్టైమన్ను వుండేవారు. జర్మన్ అకాడమీ ఎక్స్‌ఛేంజిని పురస్కరించుకొని 1962 లో ఆయన భారతదేశానికి వచ్చి నాటినుండి హైదరాబాద్‌లో విద్యాప్రదానం కావిస్తున్నారు.

మాక్స్‌ముల్లర్ జీవితం

శ్రీ మాక్స్‌ముల్లర్ 1823 డిసెంబరు 6వ తేదీన్ని జర్మనీలో పుట్టాడు. చిన్నతనంలో ఆయన సంస్కృతం అభిమానంతో అభ్యసించాడు. ఆపిమ్మట తాను ఇంగ్లండులో వుండగా "ఋగ్వేదాన్ని" పరిష్కరించి, అచ్చొత్తించి ప్రచురించాడు. 1854 లో ఆధునాతన భాషలలో 'టెయిలోరియన్‌ప్రొఫెసర్'గా ఆయనను నియమించారు. తర్వాత క్రీస్తు చర్చి "ఆనరరీ ఫెలో"గాను, "ఆల్‌సోల్సు ఫెలో" గాను కంపేరటివ్‌ఫైలాజీ ప్రొఫెసరుగాను ఆయన వున్నాడు. సంస్కృత వాఙ్మయచరిత్రను వ్రాసి 1859లో మాక్స్‌ముల్లరు ప్రకటించాడు. ఆయనపురాణగాథా పరిచయం వివిధమతతత్త్వ తారతమ్య పరిశీలనకు పురిగొల్పింది. 1873 లో యీయన "సైన్సు ఆఫ్ రిలిజియన్" కు ఉపోద్ఘాతం వ్రాసి ప్రకటించారు. యిట్టికృషిలో అది నూత్న శకారంభం అనవచ్చు.

ప్రాగ్దేశ పవిత్ర గ్రంథాల ప్రకటన మాక్స్‌ముల్లరుకృషికి మకుటాయమానం అనక తప్పదు. మొత్తం 51 సంపుటాలను ఆయన ప్రకటించాడు. ఇందులో విషయానుక్రమణికలు కూడా చేరి వున్నాయి. క్రైస్తవేతర మత గ్రంథాల తర్జుమా లెన్నో ముఖ్యమైనవి, ప్రాగ్దేశానికి చెందినవి యీ సంపుటాలలో ఉన్నవి. భారతీయ తత్త్వదర్శనాన్నిగూర్చి కూడా మాక్స్‌ముల్లరు వ్రాశారు. ఈయన రచనలు పురాతన ప్రాతప్రతుల అన్వేషణకు శాసనపరిశోధనమే చదువరులను ప్రేరేపించాయి. తత్ఫలితంగా స్మృతిపథంలో ఏనాడో మునిగిపోయిన ఎన్నో బౌద్ధ మతగ్రంథాలు పైకి తీయబడినాయి.

మానవాళికి అప్రతిమానమైన సేవాభాగ్యాన్ని అందించి మాక్స్‌ముల్లర్ 1900 అక్టోబరు 28 వ తేదీని కడసారి కనుమూసి తన అను వాలించారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు భారతదేశంలో ఈ మాక్స్‌ముల్లర్ భవనాలు పెట్టింది పేరు. కాగా, హైదరాబాద్ లో ప్రారంభం కానున్న భవనం కూడా యీ కార్యక్రమ నిర్వహణలో ఏవిధంగానూ తీసిపోదు. ఈ ప్రారంభోత్సవ శుభ సమయంలో జర్మన్ చిత్రలేఖకుల కళాఖండాల ప్రదర్శన యిక్కడ జరుగుతుంది. భావానికే ప్రాధాన్య మీయడం యీ కళాఖండాల విశిష్టత. ఈ ప్రదర్శనకుకూడా 5 వ తేదీని గవర్నరు ప్రారంభోత్సవం చేస్తారు.

జర్మనీలోని 'గెటే ఇన్‌స్టిట్యూట్' ఆధ్వర్యంలో యీ హైదరాబాద్ భవనంలో సంగీతసభలు కూడా 1963—64 లో జరుగగలవు.

జేబు కత్తిరించి రు. 1,000 ల అపహరణ

మహబూబాబాద్, ఆగస్టు 4:— ఇక్కడి రైల్వేస్టేషనువద్దనున్న ఆర్. టి. సి. బస్సు ఎక్కుతుండగా శ్రీ మహమ్మద్‌హుస్సేన్ అనే 65 ఏండ్ల వృద్ధుని జేబు కత్తిరించి ఎవరో రు 1,000 —లు కాజేశారు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లేఖలు

నటకు సన్మానం

అర్యా,

తెలుగు నాటక రంగంలో అద్వితీయ నటనా ప్రాభవాన్ని ప్రదర్శించినందుకు లోగడ కేంద్ర సంగీతనాటక అకాడమీ శ్రీ స్థానం నరసింహారావు గార్ని 'పద్మశ్రీ' బిరుదుతో సన్మానించింది.

పిదప, ఇటీవల శ్రీ బండా కనకలింగేశ్వరరావు గారిని కేంద్ర సంగీతనాటక అకాడమీ సన్మానించడానికి కృతనిశ్చయమైవున్నట్లు వార్తయొకటి పత్రికాముఖాన వెలువడింది. ఇందుకు సంతోషించవలసిందే.

తెలుగు నాటకరంగంలోనేను, పేరెన్నికకన్న మహానుభావులు ఇంకా ఎందరో కనీసం రాష్ట్ర నాటక అకాడమీ సన్మానాన్ని కూడా పొందకుండా వున్నవారున్నారు. ముఖ్యంగా వయోవృద్ధులూ, జ్ఞానవృద్ధులూ అయిన శ్రీ అద్దంకి శ్రీరామమూర్తిగారు వంటివారు ప్రభుత్వాదరణ లేక, కనీసం రాష్ట్ర నాటక అకాడమీ గుర్తింపు నానీ, సన్మానమైనా లేక [illegible] బ్రతుకుతూ వున్నారు. ఇలా జరగడం తెలుగు నాటక రంగానికే కాకుండా, రాష్ట్ర నాటక అకాడమీకి కూడా ఒక లోటుగా భావించబడవచ్చు. కావున ఈ సందర్భంలో, శ్రీరామమూర్తిగారిని గురించి వారి నటనా కౌశలాన్ని [illegible] తెల్పుకొని, ఆయనకున్న పేరు ప్రఖ్యాతులను ఇనుమడింప చేయడానికి, రాష్ట్ర నాటక అకాడమీయే కాకుండా, కేంద్ర నాటక అకాడమీ కూడా సాధ్యమైనంత త్వరలో పూనుకోగలదని విశ్వసిస్తున్నాను.

ఒక కళాభిమాని.

ఉపాధ్యాయ దినోత్సవం: ప్రథమ కర్తవ్యం

అర్యా,

సెప్టెంబరు 5వ తేదీ ఉపాధ్యాయుల దినోత్సవం జరుగనున్నది. ఇది మొత్తం జాతి అంతా ఉపాధ్యాయులయెడ గౌరవాన్ని ప్రదర్శించే దినం. కాని, ఈ సంవత్సరంఈ వేడుకలు జరుపుకొనేముందు ప్రభుత్వం క్రింది విషయాలు గూర్చి ఆలోచించవలసివున్నది.

ఆంధ్రప్రాంతంలోని అనేక ఎయిడెడ్ సెకండరీ, ఎలిమెంటరీ పాటశాలలలో అనేక నెలలుగా కొన్నిచోట్ల 10 నెలలవరకు జీతాలులేక ఉపాధ్యాయులు బాధపడుతున్నవార్తలు రోజువింటున్నాము. అసలే చాలీచాలని జీతాలు. అవైనా ప్రభుత్వంనుండి సక్రమంగా రాక ఆకలిబాధలతో అలమటించే ఉపాధ్యాయులు వేడుకోలేది వుండగా యీవేడుకలు చేసికోడంలో అర్థం లేదు. ఇలా జీతాల్లురాకపోవడానికి కారకులెవరన్న ప్రశ్నకాదు కావలసింది. అసలు ప్రభుత్వం అకస్మాత్తుగా మార్చుకొన్న విధానమే ముఖ్యకారణం. అలాగాకకొన్నిచోట్ల యింకెవరైనా కారకులైతే వారిని శిక్షించాలి. అలా శిక్షించే వరకుఆగరాదు. ముందుగా ప్రభుత్వం వెంటనే కల్పించుకొని, విచారణలు—ముదరాలు—శిక్షలూ—తరువాత చూచుకొనే పద్ధతిపై జీతాలురాని ఉపాధ్యాయులందరికి యీ ఉత్సవాలలోగానే వెంటనే జీతాలు ముట్టే పరిస్థితిని చూడాలి. అలాకాని పక్షంలో ఉత్సవాలు జరుపుటలో అర్థములేదు. ఈ విషయంలో పత్రికలన్నికూడ పూనుకొని సంపాదకీయముల ద్వారా ప్రభుత్వాన్ని ఉద్బోధింపవలసినదిగా కోరుతూ ప్రజలువెంటనే ప్రభుత్వానికివిజ్ఞప్తి చేయవలసినదిగా కోరుతున్నాను. ఉపాధ్యాయ సంఘాలన్నికూడా యీవిషయాన్ని బాగా ఆలోచించి ఆందోళన జరుపవలసినది.

—డి. సనత్కుమారశర్మ,
(కార్యదర్శి సిటీ టీచర్స్ అసోసియేషన్)

భీమవరంమీదుగా హైదరాబాద్‌కు బస్సు సర్వీసు

అర్యా,

ఆగస్టు 1వ తేదీనుంచి ఆర్. టి.సి. వారు నర్సాపూర్‌నుంచి హైదరాబాద్‌కు రాత్రిబస్సు సర్వీసు నడుపుతున్నారు. ఇది అందరికీముదావహమైన విషయం. కాని, ఈ సర్వీసు భీమవరం మీదుగాకాక తణుకుమీదుగా నడుచుటవల్ల, భీమవరంనుంచి, ఆచుట్టుపట్లనుంచి హైదరాబాదు మొదలగు ప్రాంతాలకు వెళ్ళు ప్రయాణీకులు పాలకొల్లుకాని, తాడేపల్లిగూడెంకాని వెళ్ళి హైదరాబాద్ బస్సును అందుకొనవలసిఉంది. ఇది చాలాకష్టమైనపని. సీట్లుసంపాదించడం మరింత కష్టం. భీమవరంనుండి విజయవాడకు [illegible] సర్వీసులేకపోవుటవల్ల ఈబస్సు సర్వీసు భీమవరంమీదుగా నడిపిన అనేకమంది ప్రయాణీకులకు ఉపయోగకరంగా ఉంటుంది. పరిశీలకులు ఈ విషయం దృష్టిలో కి తీసుకుంటారని ఆశిస్తున్నాను.

ఎండ్రంగి వెంకటేశ్వరరావు
భీమవరం.

గుంటూరుజిల్లా గ్రంథాలయచరిత్ర

అర్యా,

గుంటూరు జిల్లా గ్రంథాలయ మహాసభ అక్టోబరు మాసంలో బాపట్ల తాలూకా వేటపాలెంలో జరుపుటకు నిర్ణయించాము. ఆ సందర్భమున జిల్లా గ్రంథాలయ చరిత్ర వెలువరింపనున్నాము.

కాన జిల్లాలో ఆయా ప్రాంతములందు వున్న జిల్లా గ్రంథాలయ సంఘ సభ్యుల, గ్రంథాలయోద్యమ నాయకుల, అభిమానుల, గ్రంథాలయ నిర్మాతల సేవను వివరించుచూ, వారివారి ప్రాంతములలో గల గ్రంథాలయములను గురించి, వివరములు అనగా గ్రంథాలయ స్థాపన, గ్రంథముల సంఖ్య, సభ్యుల సంఖ్య, పాఠకుల సంఖ్య, ఆదాయము, స్వంత భవనమూ, అద్దె భవనమూ, మరే యితరశాఖలు నడుపబడుచున్నది, వివరములు సేకరించి వారి, వారి ఫొటోలతోసహా త్వరలో పంపి సహకరింపవలసినదిగా కోరడమైనది. మహాసభ తేదీలు ముందు ప్రకటించబడును.

త్రిపురనేని లక్ష్మయ్య [illegible],
ప్రధాన కార్యదర్శి,
గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘం.

భారత సరిహద్దు పరిస్థితి పట్ల రష్యా ఆందోళన

మాస్కో, ఆగస్టు 3:—

భారత సరిహద్దులో ఏర్పడిన పరిస్థితిపట్ల సోవియెట్ యూనియన్ ఆందోళన చెందుతున్నదని, ఇండియా పరిస్థితిని పూర్తిగా అవగతం చేసుకుంటుందని తెలుస్తున్నది.

భారత విదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ నేటి ఉదయం ఇక్కడ సోవియెట్ విదేశాంగశాఖ కార్యాలయంలో సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఎ.ఎ. గ్రోమికోను కలుసుకున్న సందర్భంలో సోవియెట్ ఆందోళననుగురించి శ్రీ గ్రోమికో, శ్రీ ఆర్. కె. నెహ్రూకు తెలియజేశారని విశ్వసించబడుతున్నది.

ఈ సమావేశానికి భారతరాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ కూడా హాజరైనారు.

అంతర్జాతీయ పరిస్థితిపై శ్రీ గ్రోమికో, శ్రీ ఆర్. కె. నెహ్రూలు పరస్పర అభిప్రాయాలను వెల్లడించుకున్నారని, భారతసరిహద్దులో చైనీస్ ఇటీవల పెద్దఎత్తున సైనిక కవీకరణను కావించడం విషయమై శ్రీ ఆర్. కె. నెహ్రూ, సోవియెట్ విదేశాంగమంత్రికి వివరించి చెప్పారని భావించబడుతున్నది. పైగా చైనా, పాకిస్తాన్‌లమధ్య ఒక ఒప్పందం కుదిరి ఉండడం మూలంగా సరిహద్దుపరిస్థితి మరీ ప్రమాదకరంగా పరిణమించినదని, ఇది ఇండియాకు మరింత ఆందోళన కలిగిస్తున్నదని శ్రీ ఆర్. కె. నెహ్రూ తెలియజేసినట్లు విశ్వసించబడుతున్నది.

అయితే భారత — చైనాలమధ్య శాంతియుతమైన, గౌరవప్రదమైన పరిష్కారం కుదరడమే తమ అభిమతమని సోవియెట్ విదేశాంగమంత్రి తమ అభిప్రాయాన్ని తిరిగి వ్యక్తంచేశారు.

సోవియెట్ సహాయం

తరవాత శ్రీ నెహ్రూ, ఒక పత్రికా విలేఖరుల గోష్ఠితో ప్రసంగిస్తూ ఇండియాకు అనేక విధాలుగా సోవియెట్ తప్పక సహాయం చేయగలదని తెలియజేశారు.

"తమ మూలసూత్రాలైన శాంతి విధానాన్ని, శాంతియుత సహజీవన విధానాన్ని ఎట్టి ఒత్తిడులకులోనై విడనాడబోమని రష్యా మనకు హామీఇచ్చింది"— అన్నారు శ్రీ ఆర్. కె. నెహ్రూ"

తిరిగి చైనావాడిచేసే యడల రష్యానుంచి సహాయం లభించగలదని మీ ప్రభుత్వం భావిస్తున్నదా అని విలేఖరులు ప్రశ్నించగా శ్రీ నెహ్రూ పై విధంగా సమాధానమిచ్చారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధి

ఇండియా 8 వ తేదీని సంతకంచేయగలదట

మాస్కో, ఆగస్టు 3:—అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై అగ్రరాజ్యత్రయం మధ్య కుదిరిన పాక్షిక ఒడంబడికపై ఇండియా ఆగస్టు 8వ తేదీని సంతకం పెట్టగలదని నేడిక్కడ తెలుస్తున్నది.

ఈ ఒడంబడికపై తన తరఫున సంతకం చేయడానికి భారత ప్రభుత్వం మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్.కౌల్‌కు అధికారం యిచ్చింది.

ఈ ఒడంబడికపై రష్యా, అమెరికా, బ్రిటన్‌ల విదేశాంగమంత్రులు ఆగస్టు అయిదవ తేదీ ఉదయం క్రెమ్లిన్‌లో సంతకాలు చేస్తారు.

మాస్కోకు అమెరికన్, బ్రిటిష్ విదేశాంగమంత్రుల రాక

మాస్కో, ఆగస్టు 3:—అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై కుదిరిన పాక్షిక ఒప్పందంపై సంతకాలు చేయడానికి అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్, బ్రిటిష్‌విదేశాంగమంత్రి లార్డ్ హోం నేడు విమానంలో మాస్కోకు వచ్చారు.

ఇండియా ప్రాదేశిక సమగ్రత పరిరక్షణ

కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ తీర్మానం

శ్రీనగర్, ఆగస్టు 3:— ఇండియా సరిహద్దుకు చైనా,పాకిస్తాన్ లాంటి ప్రమాదాన్ని గురించి ఈ సాయంకాలం నేషనల్ కాన్ఫరెన్సు కార్యవర్గం చర్చించింది.

అత్యయికపరిస్థితిలో నేషనల్ కాన్ఫరెన్సు వహించవలసిన పాత్రను గురించి పరిశీలించారు. పరిస్థితి విషమయినప్పటికీ, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించడానికి జరిగే కృషిలో కాశ్మీర్ తన పాత్రను నిర్వహిస్తుందని తీర్మానించారు,

సిక్కిం ప్రాంతంలో సరిహద్దు అతిక్రమణలు

ఢిల్లీ ఆరోపణలపై పెకింగ్ ప్రత్యారోపణలు

పెకింగ్, ఆగస్టు 3:— సిక్కింలోని చైనీస్ సైనిక దళాలు చొరుచుకొని ప్రవేశించినట్టు ఇండియా చేసిన ఆరోపణను పెకింగ్ ప్రభుత్వం తిరస్కరించింది.

పైగా, ఆప్రాంతంలో భారత దళాలే చైనా సరిహద్దును అతిక్రమించినట్టు పెకింగ్ ప్రత్యారోపణ చేసిందని న్యూచైనా న్యూస్ ఏజన్సీ ప్రకటించింది కూడా.

పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుల సమావేశం

11 న ప్రధానిచే ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— పార్లమెంట్‌లోని ప్రతిపక్ష నాయకుల సమావేశాన్ని ఈ నెల 11 న ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఏర్పాటు చేశారు. ప్రస్తుత సరిహద్దు పరిస్థితిని గురించి వారికివివరించడంజరుగగలదనివిభావించబడుచున్నది

కాశ్మీర్ సమస్య

సమితి అసెంబ్లీకి పాకిస్తాన్ నివేదించగలదట

కరాచీ, ఆగస్టు 3:—మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఎదుటకు అక్టోబరు నెలలో కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ తీసుకుపోవచ్చు. ఈ విషయాన్ని నిన్న లాహోర్‌లో కేంద్రమంత్రి శ్రీ సబూర్ చెప్పారు. ఇండో—పాకిస్తాన్ మంత్రులస్థాయి చర్చలు విఫలమైనందున పరిష్కారానికై ఈ సమస్యను సమితి అసెంబ్లీకి తాము తీసుకుపోవలసి ఉంటుందని చెప్పారు.

వీరోచిత చర్యలకు సైనికులకు అవార్డులు

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— పరిహేనుపీర్‌చక్ర అవార్డులు ఇక్కడప్రకటించబడినవి. నేఫాలో చైనీస్ దురాక్రమణలను ప్రతిఘటించడంలో వీరోచితంగా వ్యవహరించినందుకు పదకొండు, లడక్‌లో వీరోచిత చర్యలకు రెండు, కాంగోలో వీరోచిత చర్యలకు రెండు అవార్డులు ఇచ్చారు.

అశోక్ చక్ర (తరగతి మూడు)అవార్డులు శాంతిని వాగా తిరుగుబాటుదార్లనుప్రతిఘటించడంతో వీరోచితంగా వ్యవహరించినవారికి ఇచ్చారు

స్టీఫెన్‌వార్డ్ మృతిపట్ల కీలర్ సంతాపం

లండన్, ఆగస్టు 4:—

డాక్టర్ వార్డు మరణించినట్లు వెలువడిన వార్త కీలర్‌కు అమిత దుఃఖాన్ని కలిగించిందని, కీలర్ న్యాయవాది నిన్న ప్రకటించారు. కీలర్ జీవితంలో డాక్టర్ వార్డు ప్రముఖ పాత్ర నిర్వహించారని, వార్డుపట్ల ఆమెకు ఎంతో గౌరవభావం గలదని న్యాయవాది ప్రకటనలో వివరించారు.

తన జీవిత గాథను చిత్రిస్తూ ప్రారంభించనున్న ఫిల్ములో కీలర్ నటించబోవడంలేదని కీలర్ న్యాయవాది ఈ సందర్భంలో వెల్లడిచేశారు. కీలర్ గాథను సినిమాగా తీయడానికి సంకల్పించిన ఫిల్ము కంపెనీ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, ఫిల్ము ప్రారంభోత్సవాన్ని వాయిదా వేయగలమని, కీలర్ తన పాత్రను నిర్వహించడానికి వీలుగా వాయిదా వేస్తున్నామని పేర్కొన్నారు.

డాక్టర్ వార్డును బ్రతికించలేకపోయినందుకు విచారంకంటె అసంతృప్తి ప్రకటిస్తున్నామని ఆస్పత్రి ప్రతినిధి మేల్కొన్న బుచర్ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. ఆస్పత్రిలో ఏరోగి చనిపోయినా తమకు విచారమేనని అన్నారు.

ఆస్పత్రిలో డాక్టర్ వార్డును బ్రతికించడానికి డాక్టర్లు, నర్సులు, అహోరాత్రులు కృషిచేశారు. కాని బైలీ కోర్టులో తాను నేరస్థుడుగా నిర్ణయించిన విషయం కూడా తెలుసుకోకుండానే అపస్మార స్థితిలో డాక్టర్ వార్డు మృతి చెందాడు.

డాక్టర్ వార్డు రచించిన చిత్రాల ప్రదర్శన మరొక వారంరోజులపాటు కొనసాగగలదని ఎగ్జిబిషన్ నిర్వాహకులు ప్రకటించారు. బ్రిటిష్ రాజ కుటుంబ సభ్యుల తోపాటు, వివిధ అంతర్జాతీయ నాయకుల యొక్క చిత్రాలు 60 ఇందులో ప్రదర్శిస్తున్నారు. ఇంతవరకు పదివేల పౌన్ల ఖరీదుచేసే చిత్రాలు అమ్ముడుపోయాయి.

డాక్టర్ వార్డు తన కోర్టు ఖర్చుల నిమిత్తం ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. నిన్ననే ప్రదర్శనను సమాప్తం కావలసియుండగా, ప్రజల కోరికపై మరి కొంతకాలంవరకు ప్రదర్శనను పొడిగించడానికి నిర్ణయించారు.

ఎగ్జిబిషన్‌వల్ల లభించే డబ్బును దేనికి వినియోగిస్తారో తెలియదు. డాక్టర్ వార్డు అసలు విల్లు వ్రాసిపెట్టారో లేదో కూడా తెలియడంలేదు.

నిద్రమాత్రలు స్వీకరించే ముందు డాక్టర్ వార్డు తన ప్రాణమిత్రుడయిన నోయెల్ హోవార్డు జోన్స్‌కు వ్రాసిపెట్టిన లేఖ ప్రకటించబడింది. "కోర్టులోను వీధులలో ఇంత అవమానం జరిగిన తరువాత, ఇక నేను జీవించడం అసాధ్యం" అని వార్డు తన లేఖలో స్పష్టం చేశారు. ఓల్డు బెయిలీ కోర్టులో జరిగిన విచారణపై వ్యాఖ్యానిస్తూ 'తన ఆశలు పూర్తిగా అడుగంటినవని' డాక్టరు వార్డు పేర్కొన్నారు.

నోయెల్ జోన్స్‌తోపాటు 12 మందికి డాక్టరు వార్డు వ్రాసి వుంచిన లేఖలను అధికారులకు అప్పగించారు. జోన్స్‌కు వ్రాసిన లేఖ అసంపూర్ణంగా వుండిపోయింది. దానిమీద వార్డు సంతకం కూడా లేదు. నిద్రమాత్రలు స్వీకరించడానికి ముందు వ్రాసిన ఈ లేఖలో 'నేను ఈ చర్యతీసికోవడం కేవలం భయంవల్లనే కాదు. దోషిగా నేను అధికారుల స్వాధీనం కావడం యిష్టంలేదు. దీనికి బదులు నేను అంతం కావడమే మంచిది."

డాక్టర్ వార్డు భౌతిక కాయాన్ని హామర్ పెట్ మార్చురీకి తరలించారు. సోమవారం నాడు శవ పరీక్ష అనంతరం అంత్య క్రియలు జరుపుతారు.

స్టీఫెన్ వార్డు న్యాయవాది జే. బి. విట్లీ విలేఖరులతో మాట్లాడుతూ వార్డు మృతితో కేసు అంతమయినట్లేనని, ప్రకటించారు. డాక్టర్ వార్డుపై గల ఆరోపణలను తొలగించడానికి తిరిగి మరొక దరఖాస్తు అవసరమని, అన్నిటికంటె కొత్త సాక్ష్యం కూడా ముఖ్యమని ఆయన అన్నారు.



ఆదివారంనాడు విజయవాడ ఫిల్ము ఛేంబర్ భవనంలో ఏర్పాటు చేయబడిన సోవియెట్ ఫొటోగ్రాఫ్‌ల, గ్రంథాల ప్రదర్శనంలో సోవియెట్ కాన్సల్-జనరల్ శ్రీ బైకోవ్ చిత్రాలను తిలకిస్తున్న దృశ్యం. భారత-సోవియెట్ సాంస్కృతికసంఘం ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావును కూడా ఈ చిత్రంలో చూడవచ్చు

భారత-సోవియెట్ ప్రజల హార్దిక స్నేహ సంబంధాలు

విజయవాడలో సోవియెట్ ప్రదర్శన ప్రారంభిస్తూ కాన్సల్-జనరల్ బైకోవ్ వివరణ

విజయవాడ, ఆగస్టు 4:— భారత — సోవియెట్ దేశాలమధ్య అనేక విషయాలలో పోలికగలదని సోవియెట్ కాన్సల్ జనరల్ శ్రీ బైకోవ్ అన్నారు.

ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలిలో ఏర్పాటైన సోవియెట్ ప్రజల జీవితాన్ని ప్రతిబింబించేసే ఫొటోలు, పుస్తకాల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు.

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ భారత — సోవియెట్ ప్రజల భావాలలోను, సాంఘిక విషయాలలోనూ ఎక్కువ సామ్యం కలదని వాటిని తెలియజేసేందుకే ప్రధానంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడిందనీ ఆయన అన్నారు. భారత ప్రజల సంతోషమే తమ సంతోషంగానూ, వారి దుఃఖమే తమదుఃఖంగానూ మేము భావిస్తామని ఆయన అన్నారు. తాను ఈ దేశంలో గత ఒక సంవత్సరంలోనూ అలాంటి భావాన్నే భారత ప్రజలలోకూడా చూస్తున్నానని శ్రీ బైకోవ్ అన్నారు.

భారత వస్తు ప్రదర్శన ఇప్పుడు మాస్కోలో జరుగుతున్న సమయంలో ఇక్కడ సోవియెట్ ప్రదర్శన ఏర్పాటు చేయడం ఎంతో ఆనందకరమైన విషయమని శ్రీ బైకోవ్ అన్నారు. మాస్కోలో జరుగుతున్న భారత ప్రదర్శనవంటిది ఇతఃపూర్వం విదేశాలలో ఎక్కడా ఇండియా ఏర్పాటు చేసివుండలేదని ఆయన చెప్పారు. అనుభవాలను, సాధించిన విజయాలను పరస్పరం తెలుసుకోవడమే వాస్తవమైన స్నేహానికి చిహ్నం అని ఆయన వివరించారు.

సోవియెట్‌లో 8, 10, 11 సంవత్సరాల నిర్బంధ ఉచిత విద్యావిధానం గ్రామాలలోనూ, పారిశ్రామిక నగరాలలోనూ, అమలు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ ప్రదర్శన ఇరు దేశాలమధ్య స్నేహ సంబంధాలను పెంపొందించ గలదనే ఆశాభావాన్ని ఆయన తన ప్రసంగంలో వ్యక్తం చేశారు.

భారత — సోవియెట్ మైత్రి మండలి ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వాగతం చెప్పారు.

ఈ ప్రదర్శనలో పురావస్తు, గృహనిర్మాణ, నర్సులు, విద్యార్థుల వసతి గృహాల జీవిత విశేషాలు తెలియజేసే గ్రంథాలను, ఫొటోలను ప్రదర్శిస్తున్నారు.

మహాకవి శ్రీ గురజాడ అప్పారావు రచించిన 'కన్యాశుల్కం' నాటకం రష్యన్ తర్జుమాకూడా ఈ ప్రదర్శనలలో వున్నది.

విజయవాడలో బస్సుక్రిందపడి బాలిక దుర్మరణం

(ఆంధ్రప్రభ విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 4:— విజయవాడలోని సీతారామపురం వద్ద నేటి వుదయం సిటీబస్సు క్రిందపడి నార్ల జ్యోతి అను 11 సంవత్సరాల అమ్మాయి మరణించింది. బస్సు ఢీకొన్న తరువాత అక్కడికక్కడే ఆ అమ్మాయి చనిపోయింది.

నార్ల జ్యోతి వెంటవున్న ఆమె తమ్ముడు నార్ల రామారావుకు కూడా కొద్దిగా గాయాలు తగిలాయి. వెంటనే ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం అతనిని చేర్చారు.

ప్రైవేట్ ట్యూషన్‌కు వెళ్లి ఇద్దరు పిల్లలు వస్తూవున్న సమయంలో ఈ విషాద సంఘటన జరిగింది.

వీడ్కోలు సభ

విజయవాడ, ఆగస్టు 4:— ఆంధ్ర స్టేటు కో—ఆపరేటివ్ బ్యాంకు, విజయవాడ, హైదరాబాదు కో—ఆపరేటివు ఎపెక్సు బ్యాంకు హైదరాబాదు విలీకరణ కారణముగ ఆంధ్ర స్టేటు కో—ఆపరేటివ్ బ్యాంకును విజయవాడనుండి హైదరాబాదుకు మార్పుచేయు సందర్భముగ సదరు బ్యాంకు ఉద్యోగుల గౌరవార్థము విజయవాడ కో—ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకువారిచే ఆగస్టు 2 వ బ్యాంకు భవనములో వీడ్కోలుసభ ఏర్పాటుచేయబడింది. ఆ సభకు ఆంధ్ర స్టేటు కో—ఆపరేటివు బ్యాంకుకు, విజయవాడ కో—ఆపరేటివు సెంట్రల్ బ్యాంకుకూ ఉపాధ్యక్షులైన శ్రీ పెదర్ల వెంకటసుబ్బయ్యఅధ్యక్షతవహించిరి. విజయవాడ తూర్పు, పశ్చిమ సర్కిల్ కో—ఆపరేటివు డిప్యూటీ రిజిస్ట్రారులైన శ్రీ పి. సూర్యనారాయణ, శ్రీ జి. భగవన్నారాయణ గార్లు ఆంధ్రప్రదేశ్ స్టేటు కో—ఆపరేటివు బ్యాంకుకు యీ సహకారోద్యమమును నడిపించుటలో గల విశిష్ట స్థానమును గురించి అందుకుగాను ఆ ఉద్యోగులపై గల గురుతర బాధ్యతలను గురించి ఉపన్యసించినారు. ఆంధ్ర స్టేటు కో—ఆపరేటివు బ్యాంకు డైరెక్టరు అయిన శ్రీ ఎం.శిరంగనాయకులు ఉద్యోగుల నుదేశించి వారుయికముందుకూడ తగుశ్రద్ధతో తమ విధులను నిర్వర్తించి కొత్త బ్యాంకులో కూడ వారి విశిష్టతను పై అధికారులు గుర్తించునట్లు చూమకొనవలసినదని సలహాయిచ్చిరి. ఆంధ్రస్టేటు కో—ఆపరేటివు బ్యాంకు ఉద్యోగుల తరపున ఉచితరీతినసమాధానమీయబడెను. విజయవాడ కో—ఆపరేటివు సెంట్రల్‌బ్యాంకు కార్యదర్శి శ్రీ యస్. వి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేసిరి.

మలయా, ఇండోనేసియాల మధ్య విభేదాలకు స్వస్తి

—ఒప్పందం కుదిరినట్టు వార్త

మనిలా, ఆగస్టు 4:— మలయేసియా సమస్యపై మలయా, ఇండోనేసియాలమధ్య రాజీ ఒప్పందం కుదిరినట్టు శిఖరాగ్రసభ వర్గాలవారు నేడు వెల్లడించారు.

దీనిప్రకారం మలయేసియా నిర్మాణం ఆగస్టు 31 వ తేదీన జరిగితీరాలని మలయా ఇకపట్టుపట్టదు. అదేవిధంగా ఉత్తర బోర్నియోలో రెఫరెండమ్ జరగాలని ఇండోనేసియా కూడా పట్టుపట్టదు.

మలయాప్రధాని శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్, ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో నేటిరాత్రి 50 నిమిషాలపాటు చర్చలు జరిపి ఈ నిర్ణయానికి వచ్చినట్టు పైవర్గాలవారు వెల్లడించారు.

మలయా, ఇండోనేసియాలమధ్య రాజీ కుదిరిందని, ఆగస్టు 31 వ తేదీనాటికి మలయేసియా నిర్మాణం జరిగితీరాలన్న తనప్రతిపాదనను ఉపసంహరించుకొనడానికి మలయా అంగీకరించిందని, ఇండోనేసియా కూడా బోర్నియోలో రెఫరెండమ్ జరగాలన్న తన ప్రతిపాదనను ఉపసంహరించడానికి అంగీకరించిందని ఈ వర్గాలవారు వివరించారు.

ఆరురోజులుగా జరుగుతున్న శిఖరాగ్రసభ పన్నెండుగంటల్లో ముగుస్తుందనగా ఈ రాజీ పథకంవార్త వెల్లడయింది.

సమాఖ్య నిర్మాణాన్ని వాయిదా వెయ్యడానికి మలయా అంగీకారం

మలయేసియా సమాఖ్యలో చేరేవిషయంపై ఉత్తరబోర్నియో, సారావక్ ప్రజల అభిమతాన్ని తెలుసుకొనడానికి మిత్రరాజ్యసమితి నిర్వహించే కార్యక్రమానికి తగు వ్యవధిఅవసరమైనపక్షంలో మలయేసియా నిర్మాణాన్ని వాయిదా వెయ్యడానికి మలయాప్రధాని శ్రీ టుంకు అబ్దుల్‌రహమాన్ అంగీకరించారు.

మలయన్ ప్రతినిధివర్గానికి చెందిన ఒక ఉన్నతాధికారి ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఇరుగుపొరుగుదేశాలతో పేచీలకు అవకాశం ఇవ్వకుండా మలయేసియా నిర్మాణాన్ని ప్రశాంతంగా కొనసాగించడమే మలయా అభిమతమని, అందుకోసమే అవసరమైతే సమాఖ్య నిర్మాణాన్ని వాయిదా వెయ్యడానికి తాముసిద్ధంగా ఉన్నామని శ్రీ రెహమాన్ వివరించినటు ఆయనచెప్పారు.

దక్షిణాఫ్రికాకు బ్రిటిష్ ఆయుధాలు

ఇకముందుకూడా సరఫరా చేయగలరట

లండన్, ఆగస్టు 4:— ఆఫ్రికన్ ప్రజలను అణచివేయడంపట్ల తాము వ్యతిరేకులయినప్పటికీ, దక్షిణాఫ్రికాకు బ్రిటన్ ఇకముందు కూడా ఆత్మరక్షణకు అవసరమైన ఆయుధాలను సరఫరా చేయగలదని లార్డ్ హోం ప్రకటించారు. దక్షిణాఫ్రికాకు ఆయుధాలను ఇకముందు అమెరికా సరఫరా చేయబోదని ప్రకటించిన తరువాత లార్డ్ హోం ఈప్రకటన చేశారు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాలను సరఫరా చేయరాదని భద్రతా సంఘం ఇటీవలనే తీర్మానించిన విషయం తెలిసినదే.

శ్రీ గోపాలరెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

అంతకుముందు ఆకాశవాణి చీఫ్ ఇంజనీర్ శ్రీ యం. యల్. శాస్త్రి ప్రసంగిస్తూ, కేంద్రం తాలూకు సాంకేతిక వివరాలను గురించి తెలియజేశారు.

రాష్ట్ర సమాచార, ప్రజాసంబంధాలశాఖ, కేంద్ర పంచవర్ష ప్రణాళిక ప్రచార సంస్థల సంయుక్త ఆధ్వర్యాన జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవం ముగిసింది.

పంచదార పంపిణీ

(1 వ పేజీ తరువాయి)

మావలులు జారీచేయవలసిందిగాకూడా రాష్ట్రాలకు కేంద్రం సూచించినదని ఆయన చెప్పారు.

ఇప్పుడు విదేశ మార్కెట్టులో ధర అనుకూలంగానే ఉన్నందున కొంత సరుకును ఎగుమతి చేయవలసి ఉంటుందని అన్నారు.

పంచదారకు మార్కెటింగ్‌బోర్డు ఏర్పాటు చేసే విషయమై వివిధ రాష్ట్రప్రభుత్వాలతో కేంద్రం సంప్రదించగలదని శ్రీ శంకర్ తెలియజేశారు.

హైదరాబాద్‌లో రాజేంద్ర ప్రసాద్ కాంస్య విగ్రహం

ప్రతిష్ఠాపనకు కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 4:— హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషను స్థాయీ సంఘం గత వారంలో సమావేశమై భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కాంస్య విగ్రహం ఒకదానిని ప్రతిష్ఠించడానికి నిర్ణయించింది.

తొమ్మిది అడుగుల ఎత్తుగల ఈ కాంస్య విగ్రహాన్ని పాతబస్తీలో చార్మినార్‌కు పోయే రోడ్డుమీద గుల్జార్ హౌస్ లేక దివాన్ దేవిడి వద్ద ప్రతిష్ఠిస్తారు.

సంఘం యింతకుముందు సికింద్రాబాద్‌వద్ద సుభాస్‌చంద్రబోస్ కాంస్య విగ్రహం ఒకదానిని ప్రతిష్ఠించడానికి నిర్ణయించుకున్నది.

సెక్రటేరియెట్ సాంస్కృతికసంఘం కొత్తకార్యవర్గం

హైదరాబాద్, ఆగస్టు 4:— ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సాంస్కృతిక సంఘం అధ్యక్షుడుగా ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడుగా శ్రీయుతులు కె. వెంకటేశ్వరరావు, బి. రామారావు, కార్యదర్శిగా శ్రీ ఎస్. నారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎల్. సూర్యనారాయణ గారలు ఎన్నికైనారు.

నిర్దిష్టమైన సూత్రాలపై తిరిగి నదీజలాల కేటాయింపు జరగాలట

కేంద్రానికి ఫిర్యాదు చేయడానికి మహారాష్ట్ర యోచన

(మన విలేఖరి) పూనా, ఆగస్టు 4:—

కృష్ణా, గోదావరి జలాల పంపిణీ సమస్యపై గత రెండు రోజులుగా ఇక్కడ జరిగిన సభ నేటి సాయంత్రం ముగిసింది. నిర్దిష్టమైన సూత్రాలపై అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే పద్ధతిలో నదీజలాల పంపిణీని సాధ్యమైన త్వరలో తిరిగి కేటాయించాలని మహాసభ కోరింది.

ఏకగ్రీవంగా ఆమోదించబడిన ఒక ప్రకటనను పత్రికలవారికి విడుదలచేస్తూ, "ఇట్టి కేటాయింపుజరుగనిపక్షంలో1956నదీవివాదాలచట్టం క్రింద అది వివాదగ్రస్తమైన విషయం కాగలదని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదుచేసే బాధ్యత మహారాష్ట్రప్రభుత్వంపై ఉన్నదని" మహాసభహెచ్చరించింది.

సభకు అధ్యక్షత వహించిన పంజాబ్ మాజీ గవర్నరు శ్రీ నరహర్‌విష్ణు గాడ్గిల్ ప్రసంగిస్తూ కృష్ణా, గోదావరి జలాలలో తన వాటాకు సంబంధించి మహారాష్ట్ర ప్రకటిస్తున్న హక్కులు మహాభారత కథలో పాండవుల హక్కులు ఎంత సహేతుకమైనవో, అంత సహేతుకమైనవని, శాస్త్రసమ్మతమైనవని, ఎవరూకూడా వాటిని త్రోసిరాజనడానికి వీలులేదని వక్కాణించారు.

భాషారాష్ట్ర ప్రాతిపదికపై మహారాష్ట్ర నిర్మాణం, తత్ఫలితంగా తిరిగి తలయెత్తిన నదీజలాల వివాదాన్ని గురించి సమగ్రంగా వివరిస్తూ "మన న్యాయమైన కోర్కెలు" నెరవేరకపోయినట్లయితే, వాటిని సాధించడానికి ఇతరమార్గాలు అవలంబించవలసి వస్తుందని శ్రీ గాడ్గిల్ హెచ్చరించారు.

దీనికి ముందు లోకసభ సభ్యుడు శ్రీ శంకర్ రావుమోరే(కాంగ్రెస్)ప్రసంగిస్తూ,మహారాష్ట్ర హక్కులను సాధించడానికి కేవలం యిటువంటి నిపుణుల సమావేశం వల్ల ప్రయోజనం ఉన్నట్లు కనిపించడం లేదని, ఈ సమస్యపై రాష్ట్రంలోని మొత్తం ప్రజలందర్నీ సమీకరించవలసి ఉంటుందని, ఉద్ఘాటించారు.

కైకేయి, మంథర, అలగేశన్

మహారాష్ట్ర వాదాన్ని ప్రధాని నెహ్రూకు, అప్పటి ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంకు నచ్చచెప్పడానికి లోకసభలోని మహారాష్ట్ర సభ్యులు చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమైనవని, "అలనాడు రాముని సవతితల్లి కైకేయి తన చెలికత్తె మంథర మాటలు విని పెడదారి పట్టినట్లు మద్రాసురాష్ట్రంలోని తన నియోజకవర్గానికి నదీజలాలను సంపాదించిపెట్టాలని తాపత్రయపడిన శ్రీ అలగేశన్ మాటలకు శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం లొంగిపోయారని" ఆయన అన్నారు.

మహారాష్ట్రములోని రైతు తన కొడవలినిపట్టి ముందుకు దూకితేనేతప్ప నదీజలాల వివాదం పరిష్కార మయ్యేటట్లు కనిపించడంలేదని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వ న్యాయసలహాదార్ల సమాలోచనలు

పూనా, ఆగస్టు 4 :— కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీకి సంబంధించిన వివాదంపై 1956 నదీవివాదం చట్టంక్రింద కేంద్రానికి ఫిర్యాదు చెయ్యడానికి గల అవకాశాలను గురించి మహారాష్ట్ర ప్రభుత్వం న్యాయసలహాదారులు సమాలోచనలు జరుపుతున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలుస్తున్నది.

నదీజలాలకు సంబంధించిన వివాదాన్ని గురించి ఒక రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదుచేసిన పక్షంలో కేంద్రం దాన్ని సుప్రీంకోర్టుకు నివేదించడానికి ఈ చట్టం అవకాశం ఇస్తుంది. ప్రధాన న్యాయమూర్తి అప్పుడు ఒకపరిష్కర్తను నియమించవచ్చు.

ఇండియాను దర్శించుటకు జనరల్ నెవిన్ సమ్మతి

రంగూన్, ఆగస్టు 4:— ఇండియాను దర్శించ వలసిందిగా భారత ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని బర్మా విప్లవ మండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్ అంగీకరించారు. కాని జనరల్ నెవిన్ ఏ తేదీన భారతదేశాన్ని దర్శించనున్నదీ నిర్ణయం కాలేదని శ్రీ మనూభాయ్ షా నిన్న యిక్కడ ప్రకటించారు.

గురువారంనాడు శ్రీ మనూభాయ్ షా జనరల్ నెవిన్‌ను కలుసుకొని భారతదేశాన్ని దర్శించవలసిందని ప్రధాని నెహ్రూ పంపిన ఆహ్వానాన్ని గురించి తిరిగి ప్రస్తావించారు. ప్రస్తుతం తనకు తీరికలేదని, భారతదేశాన్ని తరువాత దర్శించగలనని జనరల్ నెవిన్ తెలియజేశారు. ఇండియాబర్మాలమధ్య వాణిజ్యాభివృద్ధి గురించి బర్మా మంత్రులతో శ్రీ మనూభాయ్ షా చర్చించారు. ఆర్థిక, వాణిజ్య రంగాలలో బర్మాతో ఇండియా సహకరించగలదని తాను బర్మీస్ మంత్రులకు తెలియజేసినట్టు శ్రీ మనూభాయ్‌షా వెల్లడిచేశారు.

పితృసమానుడు శ్రీ నెహ్రూ

మాస్కో, ఆగస్టు 4:— తన ఆరవ పుట్టిన రోజుకు తానియా గొంబారోవా అనే రష్యన్ బాలిక ప్రధాని శ్రీ నెహ్రూనుంచి శుభాకాంక్షలు, బహుమతులు అందుకుంది.

గంధపు చెక్కతో చేసిన ఏనుగు బొమ్మను, వెండి చెంచాను శ్రీ నెహ్రూ ఆమెకు ఆశీర్వచన పురస్సరంగా పంపించారు.

చిరంజీవి తానియాకు శ్రీ నెహ్రూ దైవసమానుడు, పితృతుల్యుడు. ఆయన పంపిన పుట్టినరోజు కానుకలు ఆమెకు ఎనలేని ఆనందమిచ్చాయి. ప్రేమవాత్సల్యాలతో శ్రీ నెహ్రూ ఒక లేఖకూడా వ్రాశారు.

'ప్రియమైన తానియా— నీ ఆరవ పుట్టినరోజు పండుగకు మా యింటికి వచ్చి నిన్ను ఆశీర్వదించమని మీ తండ్రి నాకు ఆహ్వానం పంపించారు. నిజానికి నీదగ్గరకు వచ్చి అభినందించి ఆశీర్వదించడం నాకెంతో సంతోషం. కాని ఇక్కడ నాపనిలో తలమునకలుగా ఉన్నందున రాలేకపోయినందుకు చింతిస్తున్నాను. అయితే నేను వచ్చినా రాకున్నా నీకెప్పుడూ నా ఆశీర్వచనాలు ఉండనే ఉంటాయి. ప్రేమతో — నీ శ్రేయోభిలాషి— జవహర్‌లాల్ నెహ్రూ' అని ప్రధాని లేఖ వ్రాశారు.

విమాన విధ్వంసక రాకెట్లను ఇండియా కోరలేదట

అమెరికా ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 4:— విమాన విధ్వంసక రాకెట్లను సరఫరా చేయవలసిందని అమెరికాను ఇండియా కోరలేదని అమెరికావిదేశాంగశాఖ ప్రకటించింది. రాకెట్లను సరఫరా చేయవలసిందని ఇండియా కోరినప్పటికీ అమెరికా తిరస్కరించిందని ఢిల్లీనుండి వెలువడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ విదేశాంగ శాఖ ప్రతినిధి రాబర్ట్ మెక్లోస్కీ ప్రకటించారు.

ఆయుధాల సహాయం విషయంలో ఇండియా నుండి అనేక విజ్ఞప్తులు వచ్చినవని, రాడార్‌లతో సహా విమానదాడినుండి రక్షణకు అవసరమైన సహాయం భారతదేశం కోరిందని విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడిచేశారు. భారత నిపుణులతో కలసి ఆయుధ సహాయం విషయంలో కార్యక్రమాన్ని తయారు చేశామని, విమాన విధ్వంసక రాకెట్లను సరఫరా చేయవలసిందని ఇండియా ప్రత్యేకంగా కోరలేదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

భారీ వర్షాలుపడే సూచన

మద్రాసు, ఆగస్టు 4:— తెలంగాణాలో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయని నేటి ఉదయం వాతావరణ పరిశోధన కేంద్రం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్నిజిల్లాలలోను వివిధ ప్రాంతాలలో వచ్చే 48 గంటలలోను భారీ వర్షాలు పడగలవని ఈప్రకటన తెలియజేస్తున్నది. కొన్ని ప్రాంతాలలో భారీవర్షాలు పడవచ్చును.

గాడ్స్‌డెన్, ఆగస్టు 4:— జాతివివక్షతకు వ్యతిరేకంగా ప్రదర్శనలో పాల్గొన్న నేరానికి అలబామాలోని గాడ్స్‌డెన్ నగరంలో 300 మంది నీగ్రోలను పోలీసులు అరెస్టు చేశారు.



తేలికైనవి... మడతపెట్టగలిగేవి... ఉపయోగకరమైనవి...

ఖీరా వారి స్టీలు గొట్టాలతో చేయబడిన టేబుళ్లు మరియు కుర్చీలు

ఇంచుమించు ఒక అంగుళము వ్యాసముగల స్టీలు గొట్టాలతో తయారుచేయబడిన దాదాపు మూడు అడుగుల చతురస్రముగల ఒక టేబిలు, దానికి తగిన నాలుగు కుర్చీలు, 37 కిలోలు (80 పౌనులు) బరువు మాత్రమే ఉంటాయి. ఖీరావారి క్రొత్త మడత ఫర్నిచరు అంత తేలికైనది... ఈ టేబుళ్లను, కుర్చీలను ఎండలో వాడినా లేక వానలో వాడినా పాడవకుండా ఉంటాయి మరియు యివి అందమైన నీలి లేక ఆకుపచ్చ రంగులో లభిస్తున్నాయి. వీటిని యింటి ఆవరణలో, వరండాలో, యింటిలోపల వాడుకోవచ్చును. మడిచిపెట్టి పిక్నిక్ పోట్లకు కూడ తీసుకువెళ్లవచ్చును. ఖీరా మడత టేబుళ్లు మరియు కుర్చీలు ఎంతో అనువుగా ఉంటాయి. చాలకాలము మన్నుతాయి. ఎంతో సొగసుగా కనపడతాయి!

Khira ఖీరా స్టీల్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్
[illegible], బొంబాయి-1

అధికారము పొందిన డీలర్లు అండ్ స్టాకిస్టులు: శ్రీ రామా కార్పొరేషన్
ఏలూరు రోడ్డు, పో. బా. నం. 303, విజయవాడ మరియు పోర్టుగేటు, రాజమండ్రి
విశాఖపట్నం : కెవియర్ ఏజన్సీస్ ఏలూరు : కొడాలి గోపాలకృష్ణరావు

వలు

గ్లప పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50. పోస్టేజి ఉచితం. A. S. MONEY & CO. (P), 24, Veerasami Pillai St., Madras-1.

అప్పులు

వేము తాకట్టు లేకుండ డబ్బు ఏర్పాటు చేసెదము. నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. వివరములకై ఇంగ్లీషులో వ్రాయండి: Citizen Traders. (A.P.), Bombay-54.

ప్రకటన

వర్తకుల ఫోటోలు, వివరాలు ఆగస్టు 15 పత్రికలో ప్రచురిస్తాము. ఆసక్తిపూర్వులు వారు పత్రిక చందా 5—రూ పంపుతూ వెంటనే వ్రాయండి. విజయవాడ మార్కెట్ న్యూస్, విజయవాడ—3

నోటిఫికేషన్

శ్రీల హెచ్. సి. ఎం. సెకండరీ ట్రెయినింగు స్కూలు, ఒంగోలు

ట్రైనింగు ... అనుభవంలో అర్హతగల క్రిస్టియన్ గుమాస్తా కావలెను. వివాహితులకు ప్రాధాన్య మివ్వబడును.

కరస్పాండెంటు.

ఇల్లరికం

తమ జన్మకు తామే కర్తలు కారని గుర్తించి తాము చేయు చేతలకు తాము కర్మనుభవింపక తప్పదని గ్రహించే నాగరికులైన ధనికపర కుటుంబములో 21 సం. ఉన్నతాదర్శాలుగల యువకుడు (వామనవాయు) స్వతంత్రుడు ఇంటర్మీడియేటు నిరుద్యోగి, ఇల్లరికం ఉండుటకు నిశ్చితుడు. వివరములకు: బాక్సు నం. 1929, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

ఏజెంట్లు కావలెను

1964 బొమ్మ కాలెండర్లు కాన్వాస్ చేయుటకు ఏజంట్లు కావలెను. పెది చిత్రములు కూడ ఉన్నవి. వివరములకు:— SHREE ARUNA OFFSET PRINTERS, P.B. No. 47, Madurai, Phone No. 3844.

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి. The National Trading Corporation, Post Box No. 103, Sivakasi.

రు. 200/-లు సంపాదించండి

మా "కాశ్మీర్‌బ్యూటీ" చేనేత చీరెలు అమ్మకాలతో మీ తీరికకాలంలో రు. 200/—లు గడించండి. VERMA & CO., (SAP), Matia Mahal, DELHI-6.

వేలం అమ్మకము

గుమ్మిడిపూండి తాలూకా కురుకాచూర్ గ్రామంలోని సుమారు 80 ఎకరముల పుంజ భూములు—చెట్లు వగైరాలు కలిగియున్నవి—కురుకాచూర్ గ్రామ సావిడి వద్ద 14—8—1963 ఉ. 11 గంటలకు వేలం వేయబడును. ఐ.పి. నం. 32/62 (సి. ఎం. డి. జమాల్ మొహిదీన్ ఇన్సాల్వెన్సీ)— మద్రాసు, మద్రాసు—1.

కావలెను

ఆఫ్‌సెట్ కాలెండర్లు బుక్ చేయుటకు అనుభవము గల ఏజంట్లు కావలెను. ఎన్. ఎం. పండిట్, ఏ. కె. బరన్కర్, పి. కొండయరాజు, రామలింగం వగైరాలచే వేయబడిన 125 కు పైబడిన ఉత్తమ డిజైన్లు కలవు. వివరములకు: Jothi Art Calendars, Sivakasi.

పూర్ణానంద విలాస్ ధర్మసత్రంలో ప్రారంభింపబడు సంస్కృతపాఠశాలకు అర్హతలుగల సంస్కృత ఉపాధ్యాయుడు కావలెను.

పై ధర్మసత్రంలో ఉచితముగా సంస్కృతము నేర్పబడును. సంస్కృతభాష అభ్యసించ గోరువారు దరఖాస్తులు పంపుకొనవలెను.

కౌశా సుబ్బారావు,
మేనేజింగు ట్రస్టీ,
పూర్ణానందవిలాస్ ధర్మసత్రం,
పూర్ణానందంపేట, విజయవాడ—3.

ఎస్.వి.ఎస్.ఎ. హైస్కూలు. వాటగడ్డ (పి. ఓ.) రేపల్లె తాలూకా, గుంటూరు జిల్లా.

పై పాఠశాలలో పనిచేయుటకు ఒక లెక్కల బి. ఎ. బి. ఇడి., లేక బి. ఎ. (లెక్కలు), ఒక పార్ట్‌టైమ్ టైలరింగుఇన్‌స్ట్రక్టరస్ (లోయరు గ్రేడు) కావలయును. జీతము రివైజుడు స్కేల్సు ననుసరించి ఇవ్వబడును. పూర్తి వివరములతో దరఖాస్తులు పాఠశాల కరస్పాండెంటు గారికి ది. 15—8—1963 వ తేదీ లోగా పంపుతూ, కాపీని బాపట్ల డి. ఇ. ఓ. గారికి పంపవలయును.

కరస్పాండెంటు.

పాలిసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(1956 లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆక్టు క్రింద స్థాపింప బడినది.)
మచిలీపట్నం, డివిజనల్ ఆఫీసు.

వేగేశ్న వెంకట సూర్యనారాయణరాజు మరియు వేగేశ్న సత్యవతిగార్ల జీవితములపై మచిలీపట్నం డివిజనల్ ఆఫీసుచే జారీ చేయబడిన 12866425 నెంబరు పోలసీ పోయినదని తెలుపబడినందున ఈ తేదీలగాయితు నెలలోగా పైకేట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేటుపోలసీ జారీ చేయబడును.

(సం) పి. ఎస్. సుందరం,
డివిజనల్ మేనేజరు.
మచిలీపట్నం, 5—8—63

విజయవాడ మునిసిపాలిటీలో హెచ్చించిన పన్నులు

కోర్టుతీర్పుదృష్ట్యా వసూలు చేయడంలేదని మంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 3:— రాష్ట్రంలో నాలుగు విజ్ఞాన మందిరాలు కలవని వాటికి గాను 1961—62 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రు. 33569—51 లు వెచ్చించినదని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న రాష్ట్ర శాసనమండలిలో తెలియజేశారు.

భూసార రక్షణ, సీటివనరులు, మొక్కల తెగుళ్ళు, గ్రామీణ ఆరోగ్య పారిశుద్ధ్యం, గ్రామీణ ప్రజలలో విజ్ఞాన విద్యావ్యాప్తి వంటి ప్రయోజనకరమైన పెక్కు పనులను ఈ సంస్థలు చేపట్టినవని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి జోక్యం కలిగించుకుని, ఇంతకు పూర్వం విజ్ఞానమందిరాలు కేంద్రంచే నడుపబడుతుండేవని, అవి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు బదిలీ చేయబడినవని, వాటి కయ్యే మొత్తం ఖర్చు రాష్ట్రాలే భరిస్తున్నవని తెలియజేశారు.

జీతంలో కరువుభత్యం కలిపివేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు పరిచే విషయంలో మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలు లేక ప్రత్యేక పాఠశాలలు మధ్య ఎట్టి భేదమూ పాటింపబడదని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ సి. హెచ్. లక్ష్మయ్యకు సమాధానమిస్తూ వివరించారు.

సెక్రెటేరియట్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న బి. కామ్, బి. యు డి లు హైస్కూళ్ళ హెడ్మాస్టర్లుగా ప్రమోట్ చేయడానికి అర్హులని విద్యామంత్రి, మరొక సభ్యునికి తెలియజేశారు.

ప్రభుత్వ ముద్రణాలయం సమస్త పరికరాలతో ఏర్పాటై ఉన్నదని, స్కూళ్ళకు యస్. యస్. యల్. సి. రిజిస్టర్లు సరఫరా చేయడంలో ఆలస్యాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరడం జరిగిందని శ్రీ యస్. టి. పి. వి. కూర్మాచార్యులకు సమాధానమిస్తూ విద్యామంత్రి వివరించారు. రాష్ట్రంలోని ఒరియా ఎలిమెంటరీ పాఠశాలలకుగాను పాఠ్య గ్రంథాలు జాతీయం చేసే ప్రతిపాదన ఏదీ లేదని మరొక సభ్యునికి తెలియచేశారు మంత్రి.

విజయవాడలో ప్రభుత్వం స్వాధీన పరుచుకున్న 5 పాఠశాలలను మాజీ మేనేజర్లకు తిరిగి అప్పగించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ విజయవాడ జిల్లా మున్సబు ఇచ్చిన తీర్పు దృష్ట్యా ముమ్ముందు తీసుకోవలసిన చర్యను గూర్చి ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ యస్. రామకృష్ణయ్యకు సమాధానమిస్తూ విద్యామంత్రి వెల్లడించారు.

రాష్ట్రమంతటికీ ఒక స్టాండింగ్ మెడికల్ బోర్డును, ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో మానవారి మెడికల్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, శ్రీ వి. వి. కృష్ణారెడ్డికి సమాధానమిస్తూ ఆరోగ్యశాఖ మంత్రి తెలియజేశారు.

వైద్య కారణాలపై సివిల్ అధికారులకు, ఇతరులకు సెలవులు మంజూరు చేసేటప్పుడు వారిని వైద్య పరీక్ష చేయడం, అభ్యర్థుల శారీరక అర్హతలను పరీక్షించడం లాంటి పనులను ఈ బోర్డులు నిర్వహిస్తాయని ఆయన చెప్పారు.

మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ పి. శ్రీరామమూర్తికి సమాధానమిస్తూ, స్థానిక సివిల్ కోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా విజయవాడ మునిసిపాలిటీ, హెచ్చించబడిన ఆస్తి పన్నులను వసూలు చేయడం లేదని స్పష్టపరిచారు.

శ్రీ ఎ. శేషారావు అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సమాధానమిస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జోక్యం కలిగించుకుని ద్రాక్షారామ మునిసిపల్ కమిషనర్, పన్ను చెల్లించే ఒక వ్యక్తికి, ఒకరోజు మాత్రం గడువు ఇచ్చిన అనంతరం అతని ఆస్తిని జప్తుచేసినందుకు ప్రభుత్వం, కమిషనర్‌నుండి సంజాయిషీ కోరగలదని తెలియచేశారు.

శ్రీ ఎన్. మాల్కొండారెడ్డికి సమాధానమిస్తూ దేవాదాయ, ధర్మాదాయ మంత్రిణి, నిజాం ధర్మనిధి సక్రమంగా పనిచేస్తున్నదీ లేనిదీ కనుగొనే నిమిత్తం దేవాదాయశాఖ డైరెక్టర్, నిజాం ధర్మనిధి రికార్డులను పరిశీలించవలెనని తెలియజేశారు. ప్రభుత్వం పైన ధర్మనిధి వేసిన ఒక రిట్ దరఖాస్తును హైకోర్టు కొట్టివేసిందని కూడా చెప్పారు. సుప్రీంకోర్టులో ఉన్న అప్పీలును ఉపసంహరించుకోడానికి ట్రస్టీలు అంగీకరించారన్న విషయాన్ని మంత్రిణి నిరాకరించారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 3:—అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్, నేటి సాయంత్రం ఇక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకుని గంటసేపు సుదీర్ఘ సంభాషణలు జరిపారు.

ఆగస్టు 2 వ తేదీన కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యవర్గసమావేశం ఆంధ్రరత్న భవనములో శ్రీ మరుపిళ్ళ చిట్టిగారి అధ్యక్షతను జరిగింది. కృష్ణాజిల్లా కాంగ్రెసుఎన్నికోద్యోగి శ్రీ సూరత్ సింగ్, మద్యనిషేధ శాఖామాత్యులు శ్రీ ఎం.ఆర్. అప్పారావుకూడా ఈ చిత్రంలో వున్నారు

నిస్సైనిక మండలంలో చైనీస్ పౌరగస్తీకేంద్రాలు

భారీ సైనికబలాల మద్దతుతో ఏర్పాటైనట్లు ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 4:— భారత ఉత్తరసరిహద్దులలోని నిస్సైనిక మండలమంతటా చైనీస్ పౌరగస్తీ కేంద్రాలను విస్తృత సైనికదళాల మద్దతుతోసహా ఏర్పాటుచేసినట్లు, ప్రధాని నెహ్రూ పార్లమెంటు సభ్యుడు శ్రీ హేమ్ బారువాకు తెలియజేశారు.

ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ బారువా నిన్న ప్రధానిని కలుసుకుని 50 నిముషాలపాటు చర్చలు జరిపారు.

శ్రీ బారువా ఇటీవలనే సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి వచ్చారు.

20 కిలోమీటర్ల వైశాల్యంగల నిస్సైనిక మండల మంతటా చైనీస్ నెలకొల్పినవి కేవలం పౌరగస్తీ కేంద్రాలు మాత్రమే కావనీ, భారీ సైనిక బలాల మద్దతు వాటి వెనుకవున్నదని, దురాక్రమణ శక్తిని చెప్పుకోదగినంతగా చైనీస్ ఈసారి పెంపొందించుకున్నారని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

భారతదేశంపై చైనీస్ తిరిగి దురాక్రమణ జరిపే అవకాశాలను గూర్చి ప్రశ్నించగా వర్షాకాలంలో ఉభయ పక్షాలకు కొన్ని ఇబ్బందు లుండగలవని శ్రీ నెహ్రూ చెప్పారు.

చైనీస్ సేనల మోహరింపు వార్తలు 'పచ్చి అబద్ధాల'ని పెకింగ్‌లో సిలోన్ రాయబారిగా పనిచేసిన శ్రీ సి. బి. పెరీరా చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ప్రధాని 'అది చాలా పొరబాటు' అన్నారు.

'పెకింగ్‌లో విన్నదేదో ఆయన ప్రకటిస్తున్నారనేది స్పష్టం' అని శ్రీ నెహ్రూ అన్నారట.

సరిహద్దులపై ఏర్పడిన తాజా పరిస్థితులను కొలంబో రాజ్యాలకు తెలిపినట్లు శ్రీ బారువాకు ప్రధాని వివరించారు. అయితే ఇంతవరకు వారివద్దనుంచి ఎట్టి సమాధానము రాలేదట.

వాయిస్ ఆఫ్ అమెరికాతో జరుపుతున్న ఒప్పందం తటస్థ విధానాన్ని ఉల్లంఘించడమేనని, కాని, యిప్పుడు ఆ ఒప్పందం నుంచి వైదొలగడం విపరీతమే కాగలదని ప్రధాని శ్రీ నెహ్రూ తెలియచేసినట్లు శ్రీ బారువా వెల్లడించారు.

రష్యా — చైనా సిద్ధాంత సంఘర్షణవల్ల భారతదేశం ఎంతవరకు ప్రయోజనం పొందిందని ప్రశ్నించగా సైనికంగా ఇంతవరకు దానివల్ల కలిగిన పెద్ద ప్రయోజనం ఏమీ ఉండక పోవచ్చునని, అయినా స్నేహ సద్భావాల విషయంలో భారతదేశం చాలా లాభం పొందిందని ప్రధాని వివరించారట.

తటస్థ విధానం కేవలం అక్షరమాత్రమైన నినాదంగా మిగిలిపోయిందన్న తన అభిప్రాయంతో ప్రధాని ఏకీభవించలేదని శ్రీ బారువా తెలియజేశారు.

కమ్యూనిస్టు ఉభయ కూటములలో విభేదాలు ఏర్పడడమేమి, పశ్చిమ రాజ్యాలతో పునస్సంధి యత్నాలు విజయవంత మవుతూ ఉండడమేమి తటస్థ విధానం విజయవంతమైనదనడానికి తార్కాణాలని శ్రీ నెహ్రూ పక్కాణించారని శ్రీ బారువా వెల్లడించారు.

ఢిల్లీ, ఆగస్టు 3:— భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మేదోర్జీ నేడిక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకుని సంభాషణలు జరిపారు.

ప్రధాని నెహ్రూకు చౌ ఎన్-లై లేఖ

పూర్తి అణ్వస్త్ర నిషేధంపై సూచన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 3:— నిరాయుధీకరణ విషయమై భారత ప్రధాని నెహ్రూకు, చైనా ప్రధాని చౌ ఎన్—లై వ్రాసిన సర్క్యులర్ లేఖ ఒకటి నేడిక్కడ అందింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను, పూర్తిగా నిషేధించడాన్ని గురించి, వాటిని ధ్వంసం చేయడాన్ని గురించి, ఆయాదేశాలలో విదేశ స్థావరాలను తొలగించడాన్ని గురించి చైనీస్ ప్రధాని ఈ సర్క్యులర్ లేఖలో కొన్ని సూచనలు చేసినట్టు తెలుస్తున్నది.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై తొలి చర్యగా మాస్కోలో జరిగిన ఒప్పందాన్ని నిరసించిన పెకింగ్ ఇప్పుడీ సర్క్యులర్ పంపడం విడ్డూరంగా ఉన్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. పైగా ఇప్పుడు శ్రీ చౌ ఎన్—లై లేఖలో పేర్కొన్న సమస్యలను గురించి 18 రాజ్యాల నిరాయుధీకరణ మహాసభ (జెనీవా) ఇప్పటికే చర్చింపడంలో నిమగ్నమై ఉన్నదని, ఇట్టి పరిస్థితిలో చైనా ప్రధాని ఈ లేఖ వ్రాయడం ప్రచారంకోసం ఉద్దేశింపబడిందేనని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్రపతిచే ఉస్మానియా గ్రంథాలయ భవనానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 3:— విశ్వవిద్యాలయ ఆవరణలో పదమూడు లక్షలరూపాయల ఖర్చుతో నిర్మింపబడిన విశ్వవిద్యాలయ గ్రంథాలయ భవనానికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

విద్యార్థులు, అధ్యాపకులు చెప్పే "నోట్స్" చదువుకుని సంతృప్తిపడతారనీ, అయితే గొప్ప గొప్ప గ్రంథాలు, మహా కావ్యాలు, చదివితేనే మనస్సు బాగా వికసించగలదనీ, రాష్ట్రపతి ఉద్బోధించారు. ఒకటి, రెండు గంటలసేపు దేశ నాయకులు ప్రతిరోజు మంచిమంచి పుస్తకాలు పఠిస్తే జీవిత ఒడుదుడుకులను, రాజకీయాలను మరచిపోగలరని సూచించారు. మహా కావ్యాలు ఆధ్యాత్మిక దృష్టిని ప్రసాదించ గలవన్నారు.

అంతకుముందు ఛాన్సెలర్, గవర్నరు శ్రీనగేశ్ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

వైస్‌ఛాన్సెలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి గ్రంథాలయానికి సంబంధించిన నివేదికను చదివారు.

లైబ్రేరియన్, శ్రీ ఎం. యాజ్ఞసీ అభినందనలు తెలిపారు.



ఐందరు రోటరీక్లబ్బుచే నిర్వహింపబడుతున్న వైద్యశాలకు జలాలుపేటలో జిల్లా వైద్యశాఖాధికారి డా॥ హెచ్. ఎం. రావు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

పార్లమెంట్ కార్యక్రమం

14 కొత్త బిల్లుల ప్రతిపాదనకు సన్నాహాలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 3:—ఆగస్టు 13నుంచి ప్రారంభమై, అయిదువారాలు జరిగే పార్లమెంట్ సమావేశ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించింది.

పద్నాలుగు కొత్త బిల్లులను ప్రతిపాదించదలిచారు. వీటికి తోడు లోక్‌సభలో 15 బిల్లులు, రాజ్యసభలో 5 బిల్లులు ఇంకా పరిశీలనలోఉన్నవి.

ప్రెస్‌కౌన్సిల్ బిల్లుకాక, ఆహారకల్తీ నిరోధక చట్టాన్ని కూడా ప్రభుత్వం సవరించదలచింది.

సివిల్ ప్రొసీజర్‌కోడ్ సవరణ బిల్లుకూడా ఉన్నది. కార్మిక శాఖకు చెందిన రెండు బిల్లులున్నవి.

జాతీయ ప్రాముఖ్యత గల సంస్థగా దక్షిణ భారత హిందీ ప్రచారసభను ప్రకటించడానికి ఉద్దేశించబడిన బిల్లు ఒక టున్నది.

ఢిల్లీ అభివృద్ధి సవరణబిల్లు, ఢిల్లీలో మురికివాడల నిర్మూలనకు ఉద్దేశించిన బిల్లు మరొకటి ఉన్నది.

వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ప్రధానకార్యాలయాన్ని ఢిల్లీ వెలుపల ఏర్పాటు చేయడానికి ఒక బిల్లు ఉద్దేశింపబడింది.

ఆర్థికశాఖ మరి మూడు బిల్లులు సిద్ధం చేసింది.

రాష్ట్ర రాజధానిలో ప్రవక్త మహమ్మద్ జన్మదినోత్సవం

పెక్కుచోట్ల ప్రార్థనలు

హైదరాబాద్, ఆగస్టు 3:—నేడు ప్రవక్త మహమ్మద్ జన్మదినం కావడం వలన ఇక్కడ వివిధ ప్రదేశాలలో ప్రార్థనలు, సమావేశాలు జరిగాయి.

అంజుమన్—తమీర్—ఇ— మిలత్ వారి ఆధ్వర్యాన జరిగిన సమావేశానికి విశేషంగా ప్రజలు హాజరైనారు. శ్రీ అబ్దుల్ వహద్ బొఖారీ కూడా సమావేశంలో మాట్లాడారు. ముస్లింలు ఈ సందర్భంలో ప్రార్థనలు జరిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటించబడింది.

అగ్రరాజ్యత్రయ సమావేశం జరిగే సూచన

లండన్, ఆగస్టు 2:— రష్యా అమెరికా బ్రిటన్‌ల అగ్రనాయకుల సమావేశం త్వరలో జరుగగలదా అనే ప్రశ్నకు నిన్న కామన్స్ సభలో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, చాల జాగరూకతతో సమాధాన మిచ్చారు.

మాస్కోలో ఇటీవల జరిగిన మూడు రాజ్యాల సమావేశం సంతృప్తికరంగా జరిగినట్లయితే, ఇక అగ్రరాజ్య సమావేశం త్వరలో జరగడానికి అభ్యంతర మేమిటని లేబర్‌పార్టీ సభ్యుడు ఆర్థర్ హెండర్సన్ ప్రశ్నించారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధపు టొడంబడికపై పూర్తి సంతకాలు జరిగి, ధృవీకరింప బడనిదే, ఇప్పుడప్పుడే అగ్రరాజ్యత్రయ సమావేశాన్ని గురించి చెప్పడం కష్టమని, అమెరికా సలహావల్ల, ఈ చర్చలను ఇంకా కొనసాగించవచ్చునని మాక్మిలన్ సమాధానమిచ్చారు.

స్వాతంత్ర్య దినోత్సవనాడు గవర్నర్ కార్యక్రమం

విశాఖపట్నం, ఆగస్టు 3:— రాష్ట్ర గవర్నర్, జనరల్ యస్.యం. శ్రీనగేశ్ ఈ సంవత్సరం స్వాతంత్ర్యదినంనాడు ఇక్కడే గడపనున్నారు.

ఇక్కడ అందిన తాత్కాలిక కార్యక్రమం ప్రకారం గవర్నరు విమానంలో విశాఖపట్నానికి ఆగస్టు 12న విచ్చేస్తారు. ఆ సాయంత్రం కారులో బయలుదేరి శ్రీకాకుళం వెడతారు.

శ్రీకాకుళం జిల్లాలోరెండు రోజులు పర్యటించిన పిదప ఆగస్టు 14సాయంత్రం తిరిగి విశాఖపట్నానికి విచ్చేస్తారు. ఆగస్టు 15 న ఇక్కడ స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొంటారు. పోలీసుపెరేడు మైదానంలో విన్యాసాలను తిలకిస్తారు.

ధరల పెరుగుదలకు ఆర్. టి. సి. పనివారల నిరసన

హైదరాబాద్, ఆగస్టు 4:— ఆర్. టి. సి. డిపోలో పనిచేసే 500 ల మంది పనివారలు అధికపన్నులు, నిర్బంధడిపాజిట్ పథకం, నిత్యావసర వస్తువులధరల పెరుగుదల—వీటికి నిరసన తెలియజేసేందుకు ఆగస్టు 1 వ తేదీన తమ జీతాలను పుచ్చుకోలేదు.

తెలంగాణాలో కూడా మద్యనిషేధం

ప్రవేశ పెట్టబడుతుందని మంత్రి శ్రీ అప్పారావు ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 3:— మద్యనిషేధం తెలంగాణాలోకూడా ప్రవేశపెట్టబడుతుందనీ, అయితే ఎప్పుడు ప్రవేశపెట్టాలనే విషయాన్ని ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదనీ ఆబ్కారీ, మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ అప్పారావు ఇక్కడ పేర్కొన్నారు.

మద్యనిషేధాన్ని గట్టిగా అమలు పరచడమే ప్రభుత్వ విధానమని చెప్పారు.

గాంధీభవన్‌లో గురువారం అఖిలభారత ద్వితీయ మద్యనిషేధ కార్యకర్తల సమావేశ ఆహ్వానసంఘం కార్యాలయానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

మద్యనిషేధం గట్టిగా అమలుపరచడానికి—సాంఘిక కార్యకర్తల సహాయం పొందేందుకు—కృష్ణాజిల్లాలో ఒకటి, తెలంగాణాలో రెండు—మూడు ప్రయోగాత్మక ప్రాజెక్టులను ప్రారంభించాలని ప్రభుత్వం సంకల్పించినదని చెప్పారు.

శ్రీ ప్రభాకర్‌జీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ జి. మాణిక్యరావు సమావేశ వివరాలను తెలియజేశారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ ఎస్. సుబ్బారెడ్డి, శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, శ్రీ యు. కేశవరావు, డాక్టర్ స్మిత్ కూడా ప్రసంగించారు.

అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల సమావేశానికి నవంబరు నెలలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరుపుతారని శ్రీ కేశవరావు చెప్పారు.

ఆంధ్ర అకాడమీల అధ్వాన్నస్థితి

విద్యామంత్రికి ప్రముఖులచే నివేదిక సమర్పణ

హైదరాబాద్,ఆగస్టు 3 :— ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక అకాడమీలు చేస్తున్న కృషిని సమీక్షించి వాటి కార్యక్రమ ప్రణాళికలను ఆమూలాగ్రంగా మార్పుచేయాలని శాసనసభ్యుడు శ్రీ ఎ. సర్వేశ్వరరావు న్యాయవాది శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావు, పత్రికా రచయిత శ్రీ చావలి వెంకట హనుమంతరావు, శ్రీ మల్లాది వెంకటకృష్ణశర్మ, శ్రీ సి. వి. బి. జగన్నాథరావు, నేడొక మెమోరాండంలో విద్యామంత్రిని కోరారు.

సాహిత్య రీతులను, లలితకళలను అభివృద్ధిపరచి ఆంధ్రజాతి సాంఘిక, సాంస్కృతిక జీవనంలో బృహత్తరమైన పరిణామం తీసుకురావడానికి ఇది అత్యవసరమని ఆ నివేదికలో వారు సూచించారు.

ప్రజల ధనంనుంచి భారీ మొత్తాలు ఈ అకాడమీల నిర్వహణకై ఖర్చుచేయబడుతున్నవని, అవి సత్ప్రయోజనంగా ఖర్చు చేయబడి ఖర్చుకు తగిన ఫలితాలు సమకూరేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై కుందని, ప్రస్తుతం అకాడమీల పరిస్థితి, ఆంధ్రులు కనిన కలలు పెట్టుకున్న ఆశలకు తీరనివిఘాతం కల్పిస్తున్నదని వారు పేర్కొన్నారు. ఇవి ఇప్పుడే సరి చేయకపోతే ప్రజాపాలనా రంగంలో చెడు నిదర్శనంగా నిలుస్తుందని ఏకార్యరంగంతోనైనాసరే నేటిపోరణులే రేపటి ఆచారాలు కాగలవని వారు వివరించారు.

వికలాంగులకు రోటరీల సేవ

అవసరమని వరంగల్ సభలో సూచన

వరంగల్, ఆగస్టు 3:— స్థానిక రోటరీ క్లబ్ సమావేశం ఇక్కడి కాకతీయ మెడికల్ కాలేజీలో మొన్న క్లబ్ ప్రెసిడెంటు డాక్టరు లక్ష్మీనారాయణ అధ్యక్షతను జరిగింది.

మూగి, బధిర, అంధ బాధితుల సహాయ సంఘకార్యదర్శి డాక్టరు యం. వి. ఆర్. ఆచార్యులు వికలాంగులకు తమ సంఘం చేస్తున్న కార్యక్రమాలను గూర్చి ప్రసంగించారు. బధిరాది రుగ్మతలు రాకుండా నిరోధించే కార్యకలాపాలను గురించి వికలాంగుల జీవితాలను సుఖతరం చేయవలసిన పద్ధతుల గురించి కూడ ఆయన ప్రసంగించారు, ఇట్టి పనులకు రోటరీ క్లబ్‌లు ముందడుగు వేయాలని కూడా ఆయన వచించారు.

శ్రీ ఆచార్యులు, చెవి, నాసిక, గొంతు వైద్య నిపుణులు.

మూగ, చెవిటి, గ్రుడ్డి సంస్థలు ఇ. ఎన్. టి. శాఖతో సంప్రదించి పనిచేయడం అవసరమని శ్రీఆచార్యులు నొక్కిచెప్పారు. హైదరాబాద్‌లో మలక్‌పేటలో వుంటున్న మూగి, బధిర, గ్రుడ్డివారి సంస్థ యిట్టివిధంగా సరోజినీదేవి ఆస్పత్రిలోని ఇ. ఎన్. టి. శాఖతో సంప్రదించడం లేదనికూడా ఆయన విమర్శించారు.

శ్రీయుతులు వి. నాగభూషణం, సర్వోత్తమ రెడ్డి క్రొత్తసభ్యులుగా ఎన్నికయారు.

డాక్టరు విశ్వనాథం వందన సమర్పణ కావించారు. (మ. వి.)

'నేను రాష్ట్ర రాజకీయాల్లో ప్రవేశించబోను'

పత్రికల వార్తలపై శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

మద్రాసు, ఆగస్టు 3:— తాను తిరిగి రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించగలనని కొన్ని రాష్ట్ర పత్రికలు ప్రకటించిన వార్తలు గురించి ప్రస్తావిస్తూ, ఈ వార్తలు కేవలం కట్టుకథలని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిచ్చట ఖండించారు.

ఇటీవల హైదరాబాదులో ప్రధాని నెహ్రూ, శ్రీ కామరాజనాడార్, శ్రీ సుబ్రహ్మణ్యముల మధ్య జరిగిన సంభాషణలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ కామరాజ్ యావద్భారతదేశానికి సంబంధించిన పదవిని నిర్వహించబోతున్నారనీ, కాగా, శ్రీ సుబ్రహ్మణ్యం రాష్ట్ర ముఖ్యమంత్రిగా వస్తున్నారనీ కొన్ని పత్రికలు ఊహాగానం చేశాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టి. బి. పి. హెచ్. ఎల్. సి. స్కీము

డంపర్లు, ఎక్స్కవేటర్లు, ట్రాక్టర్లు, స్క్రేపర్లు వంటి భారీ యంత్రములకు మెకానిక్‌లు, ఆపరేటర్లు కావలెను. పూర్వానుభవము కలవారు తమ అర్హతలు, అనుభవము వయసు, ఆశించుచున్న కనీస వేతనము తెల్పుచు, యోగ్యతా పత్రముల కాపీలు చేర్చి దరఖాస్తులను దిగువ సంతకముదారుకు పంపవలెను.

ఎస్. వి. రావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పెడబల్లియుడి, మెకానికల్ డివిజన్,
గార్లదిన్నె పోస్టు, అనంతపురం జిల్లా.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

దిగువ పనులకు టెండర్లు యిచ్చే నిమిత్తం జాబితాలోవున్న ఎం. ఇ. ఎస్., సి. డబ్ల్యు. డి., సి. పి. డబ్ల్యు. డి., మరియు రైల్వే కంట్రాక్టర్లనుంచి దరఖాస్తులు 7—8—63 వరకు సికిందరాబాద్, కమాండర్ వర్క్సు యింజనీరుచే కోరబడుతున్నవి.

పనుల సంగ్రహ వివరములు	రూ. లక్షలలో సుమారు ఖర్చు
1. విశాఖపట్టణంలో అనుబంధ పనులు కలుపుకొని స్టోరేజి, టెక్నికల్ వసతి నిర్మాణము	1.44
2. విశాఖపట్టణంలో అండర్‌గ్రౌండు కాంక్రీట్ స్టేటిక్ టాంకులు, గరాజీలు వగైరా నిర్మాణము	1.50

ఎం. ఇ. ఎస్. జాబితాలో లేని కంట్రాక్టర్లు తమ దరఖాస్తులతో ఇతర డిపార్టుమెంటులలో ఎన్‌లిస్టుమెంటు లెటర్సు కాపీలు, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు, ఆర్థిక స్తోమతు గత రెండు సంవత్సరములలో తాము చేసిన పనుల వివరములు, ఎవరిక్రింద పనిచేసినదీ, వారి ఆఫీసర్ల హోదా మొదలైనవి తెలుపుతూ జతపరచి పంపవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీస్

సీలు వేయబడిన టెండర్లు రిజిస్టరు అయిన కంట్రాక్టర్లునుగాని లేక పెద్ద కంపెనీలు నుండి దిగువ నుదహరించిన పనులకొరకు తీసుకొనబడును.

వ.నె.	పనిపేరు	కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు పద్ధతి	ధరావతు డబ్బు	టెండర్‌ఫారముల ఖరీదు డబ్బు	పనిపూర్తి చేయు కాలము
		రూ.		రూ.	రూ.	
1.	కరీంనగర్ జిల్లా జగిత్యాల తాలూకా జంగల్ నాలా ప్రాజెక్టు నిర్మాణం చేయుట.	7,50,000	ఐ.ని.	18,750	32—64	ఒక సంవత్సరము

1. టెండర్లు ది. 16—8—1963 మధ్యాహ్నము గం. 3—00 తీసుకోబడి అదే దినము గం. 3—30 లకు తెరువబడును.
2. టెండర్ల దస్తావేజు ఫారము వగైరాలు ది. 8—8—1963 నుండి 14—8—1963 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవు దినముల మినహా) పొందవచ్చును. ఇట్టి డబ్బు బ్యాంక్ లేక ట్రెజరీ చలానాద్వార చెల్లించవలెను. ఎట్టి పరిస్థితులలోనైన వాపసు యివ్వబడదు.
3. ఇన్‌కమ్‌టాక్సు సేల్సుటాక్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండరు దాఖలు చేయవచ్చును.
4. యం. డి. యస్. యస్. మరియు ఇండియన్ స్టాండర్డు కోడు ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి పని పూర్తి చేయవలయును.
5. టెండరు దాఖలుచేయు ఫారములు తమరు పూర్తిచేసిన పనుల లిస్టు దాఖలు చేయవలెను.
6. కంట్రాక్టు పొందగానే కంట్రాక్టు సొమ్ముపై రూ. 2½% చొప్పున అదనపు సెక్యూరిటీ డిపాజిటు దాఖలు చేయవలయును.
7. దాఖలు చేయబడిన ఏ ఒక టెండరునుగాని లేక అన్ని టెండరులను పైతము తిరస్కరించే అధికారము సూపరింటెండింగ్ ఇంజనీయర్‌కు యుండును.
8. డ్రాయింగ్ డిజయినులు మొదలగు వివరములు యీ కార్యాలయమునందు ఆఫీసు పనిచేయు కాలములో చూచుకొనవచ్చును.

ఇ. జి. కె. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీయర్, పి. డబ్ల్యు. డి., వరంగల్ సర్కిల్,
హనంకొండ.

పి. అండ్. టి. డిపార్టుమెంటు, ఆంధ్ర సర్కిల్

ఈ సర్కిల్ యొక్క దిగువ తెల్పిన యూనిట్లలో పోస్టుమెన్ మరియు గ్రామ పోస్టుమెన్ ఉద్యోగములకు (జీతం: రు. 75—1—85—ఇబి—2—95 ఆపైన మామూలు ఎలవెన్సులు) దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగములు ఖాయము కాదగినవై యున్నవి.

వయసు: పరీక్ష తేదీనాడు 18 సంవత్సరములకుతక్కువగాకుండను, 23 సంవత్సరములకు మించకుండను ఉండవలెను. షెడ్యూల్డు కులములకు/తెగలకు గరిష్ఠ వయో పరిమితి 5 సంవత్సరముల వరకు సడలింపబడవచ్చును. మాజీ సైన్యోద్యోగులు, మాజీ జనాభా లెక్కల సిబ్బంది, రిట్రెంచి చేయబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులు వగైరాకు గరిష్ఠ వయోపరిమితిలో కొంత సడలింపు అనుమతింపబడవచ్చును. విద్యార్హతలు: కనీసము మిడిల్ స్కూలు పరీక్ష లేక దానికి సమానమైన పరీక్ష ప్యాసయి యుండవలెను. దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి నుంచిగాని, దిగువ తెల్పిన ఏ రిక్రూటింగ్ అధికారి వద్దనుంచిగాని దరఖాస్తు ఫారమును 25 న.పై. లకు పొందవచ్చును. ఈ 25 న.పై. రుసుము నగదున చెల్లించవచ్చును. లేదా ఏ పోస్టాఫీసులోనైనను జమకట్టి ఆ పోస్టాఫీసుచే జారీచేయబడు రసీదును దరఖాస్తుకై చేయు అభ్యర్థనతో చేర్చి పంపవచ్చును. ఇతరంగా ఏ రూపంతో పంపు రుసుమైనను (మనియార్డరు లేక పోస్టేజి స్టాంపులు వగైరా) తీసికొనబడదు. దరఖాస్తు ఫారము, వగైరా పోస్టు ద్వారా తెప్పించుకొనగోరు అభ్యర్థి తన అభ్యర్థనతో 4½"×9"ల సైజు కవరును స్వంత అడ్రసు వ్రాసి, తగినంత పోస్టేజి అంటించి పంపవలెను. ప్రవేశ రుసుము రు. 2/—లు (షెడ్యూల్డు కులములకు, షెడ్యూల్డు తెగలకు 50 న. పై.లు) క్రాస్ చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారముతో చేర్చి పంపవలెను. అభ్యర్థి పరీక్షకు కూర్చొన అనుమతింపబడని పక్షమున ఈ రుసుము వాపసు చేయబడును.

సెలక్షన్: సెలక్షన్ ఒక పోటీ పరీక్ష ద్వారా జరుపబడును. ఈపరీక్ష 6—10—1963, ఆదివారంనాడు జరుగును. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలో దరఖాస్తులు తీసికొనబడుటకు కడపటి తేది 4—9—1963. అభ్యర్థి దరఖాస్తు ఫారమును తాను ఏ డివిజనల్ సూపరింటెండెంట్ హెడ్‌క్వార్టర్సునందు పరీక్షకు కూర్చొన గోరుచున్నాడో ఆ డివిజనల్ సూపరింటెండెంట్‌కు అడ్రసుచేసి ఇందుకు సంబంధించిన ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలో దాఖలు చేయవలెను. దరఖాస్తుదారులవద్ద నుండి ఈ విషయమున వివిధమైన ఉత్తరములుగాని గమనింపబడవు. పూర్తి చేయబడిన దరఖాస్తు ఏకారణముచేతైనను పోస్టుమాస్టర్ జనరల్‌కు పంపకూడదు.

ఖాళీల వివరములు

రిక్రూటింగ్ అధికారి (యూనిట్ పేరు), హెడ్‌క్వార్టర్సు	ఖాళీల సంఖ్య: షెడ్యూల్డు కులములు	షెడ్యూల్డు తెగలు	రిజర్వు చేయబడనివి
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, అనంతపురం	15	8	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, చిత్తూరు	3	3	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, కడప	—	5	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, ఏలూరు	—	11	—
సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, గుంటూరు	9	20	—
సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, హైదరాబాద్	5	3	10
సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, కృష్ణా డివిజన్, చిలకలపూడి	3	10	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, కర్నూలు	3	4	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, నెల్లూరు	—	1	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, నిజామాబాద్	4	4	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, వరంగల్ డివిజన్, హనుమకొండ	11	7	—
	53	76	10

గమనిక: షెడ్యూల్డు కులముల/తెగల అభ్యర్థులు రిజర్వు చేయబడని ఖాళీలకు కూడా పోటీ చేయవచ్చును.

DA-XXII(283)/63

రేడియో

మంగళవారం - ఆగస్టు 6
శక 1885 శ్రావణ 15

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉ:6—30 సుప్రభాత్,6—35 కార్యక్రమవివరణ,6—55సూక్తి ముక్తావళి,7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 హిందూస్థానీ సంగీతశిక్షణ, 7—30 సుగం సంగీత్, 7—45 రాగమంజరి, మ: 11—40 ఉన్నతపాఠశాలలకు సాహిత్యములో రసవద్ఘట్టాలు, దుర్యోధనుడు రూపకం హిందీపాఠము,12—30 కార్మికుల కార్యక్రమము చేయి చేయికలపండి నాటిక,1—30 వాద్యగోష్ఠి, 1—50 తె.వా., 2—00 హైదరాబాద్ బి వలె,2—20హైదరాబాద్ బివలె,సా:6.00స్థానిక ప్రకటనలు,6.05 ప్రాం. వా., 6—20 సుగం సంగీత్,6—30 నగరవాణి నగరశ్రోతలకు, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 7—45 రేడియోవార్తావాహిని, 8—00 శ్రోతలుకోరిన పాటలు, 8—30 వి. బి. కనకదుర్గ, 10—00 సి.హెచ్. భీమశంకరరావు: ఖయాల్.

హైదరాబాద్ - బి 89.42 మీ

మ:11—40హైదరాబాద్ఎవలె,12—10 వి. బి. కనకదుర్గ, 12—30 హైదరాబాద్ ఎ వలె,2—00 వాతావరణ సూచన, గాత్ర కదంబం, సా: 6—00 హైదరాబాద్ ఎ వలె,6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి ప్రకటనలు,ధరలు, వాతావరణం,7—00 తె. వా., 7—15గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్యనందిని, సాహిత్య కార్యక్రమము కథానిక స్వీయకవిత, 7—45 హైదరాబాద్ ఎ వలె, 9—25విరామ సంగీతము.

విజయవాడ - 357.1 మీ

ఉ:6—30 శుభోదయం, 6—35ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: తేజోలహరి (పద్యములు) రచన.పింగళి లక్ష్మీకాంతం,6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా.,7—15 నేటి విశేషం, 7—20 చతురంగం కదంబ కార్యక్రమము,7—30 బసవరాజ రాజగురు,8—15 దేశభక్తిగేయాలు, 8—30పుదుక్కోట్టై ఆర్. కృష్ణమూర్తి: వీణ,మ: 11.30 రాష్ట్రగానం, 12—10 భారతదేశము వైనాథూతము, రూపకమ్12—20లలితసంగీతం, 1—00పేరంటం స్త్రీలకార్యక్రమము1—30 లలిత సంగీతం, 1.50 తె. వా., సా: 6.00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి,7—00 తె. వా.,7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—00 పాంచజన్యం రూపకం, 8—30 కల్పలత—శ్రోతలు కోరినపాటలు, 10—00 ఇంజక్కుడి వచ్చె కణ్ణపిళ్ళై: నాదస్వరం.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉ: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—55 విరామ సంగీతం, 8—00 మధుర గీతం, మ: 12.30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సా: 5—30 కోయంబత్తూర్ ఎస్. రాజలక్ష్మి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉ.6—45 మద్రాస్ ఎ వలె, 7—00తె. వా., 7—15 సంగీతమంజరి, మ: 12—30 మద్రాస్ ఎ వలె,1—00 కదంబం, 1—40 గీతమంజరి,1—50తె. వా.,2—00 మధురగీతం, 2—10 మద్రాస్ఎ వలె, సా:6—35 కోయంబత్తూర్ ఎస్. రాజలక్ష్మి, 7—00 తె. వా., 7—15గోటువాద్యం: విలయవిద్వాంసుడు.

డాక్టర్ కృష్ణన్ జన్మదినోత్సవం

డాక్టర్ రాధాకృష్ణన్ ప్రభృతుల ప్రశంసలు

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 3:—జాతీయ భూభౌతికశాస్త్ర పరిశోధక సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం. ఎస్. కృష్ణన్ శాస్త్రరంగంలో చేసిన కృషిని ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ నేడు ప్రశంసించారు. డాక్టర్ కృష్ణన్ 65 వ జన్మదినోత్సవ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ ప్రసంగించారు.

డాక్టర్ ఎం. ఎస్. కృష్ణన్ కృషిని గుర్తించడానికి 10 వేల రూపాయల నిధిని భూభౌతికశాఖ సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె. ఆర్. రామనాథన్ సమర్పించారు. డాక్టర్ కృష్ణన్ జన్మదినోత్సవ సందర్భంగా 40 శాస్త్ర వ్యాసాలు [illegible] ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు.

సన్మానసంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్. భగవంతం డాక్టర్ రాధాకృష్ణన్‌కు స్వాగతం చెపుతూ ప్రసంగించారు. దేశంలో కొన్ని దశాబ్దాలుగా భూగర్భ భౌతిక శాస్త్ర రంగాలలో అభివృద్ధి జరిగిందని, దేశంలో డాక్టర్ కృష్ణన్ గొప్ప శాస్త్రజ్ఞుడని ప్రశంసించారు.

తనకు సన్మానం జరిగినందుకు డాక్టర్ కృష్ణన్ కృతజ్ఞతను వెలిబుచ్చారు.

శైవ మహాజనులకు సూచన

విజయవాడ, ఆగస్టు 1:— శ్రీశైవపీఠాధిపతి శ్రీశం.శరబారాధ్యులు యిలా ప్రవస్తున్నారు: విజయవాడలో హనుమాన్‌పేటయందు శివాలయమందిరమునకు సమీపమున శైవమహాపీఠ భవనమున్నది. ఇయ్యది పైన యుపయోగార్థము నిర్మింపబడెను. కాని, కొంతకాలము నుండి యాభవనము ఉపయోగ్యము వారి యుక్తశ్రద్ధ [illegible] ఏడుటలేదు.

ప్రస్తుతము పాల కార్యవర్గము మూహూర్తకొత్త కార్యవర్గ మేర్పడినది. ఈ కార్యవర్గ మువారు కాపలసిన పనులు ఎన్నియున్ను సిద్ధ [illegible] నారు. భవనమునందు నీరు, కరెంటు, పాత్రసామాను మొదలగు వసతులన్నియు ఏర్పాటు చేయబడి [illegible] శైవ [illegible] యూవ్యాసకార్యము [illegible] భవనమును సొంతం చేసుకొనవలెను.

స్కూలు ఆస్తుల రక్షణలో మున్సిపాలిటీ అశ్రద్ధ

సమావేశంలో తీవ్ర చర్చలు

(మనవిలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 2 :— రాజమండ్రి మున్సిపలు కౌన్సిలు సాధారణ సమావేశం మొన్న సాయంకాలం మున్సిపలు చైర్మన్ శ్రీ నిడమర్తి వెంకట నరసింహం ఆధ్యక్షతను జరిగింది.

3—30 గంటలకు అని వేసిన కౌన్సిలుసమావేశం 4 గంటలకు ప్రారంభమయినా అధికార పక్షమైన పౌరసమితికి చెందిన కౌన్సిలర్లు గం. 4—30 ల వరకూ సమావేశం జరిగే హాలులోకి రాక మ్యూజియం తోటలో గుంపులు గుంపులుగా కలిసి మాట్లాడుకుంటూ ఆగిపోయారు. చైర్మన్ శ్రీ నరసింహం ప్రతిపక్ష సభ్యుల రాకతో తనతోనూ కలిసి కోరంకాగానే కార్యక్రమం ఆరంభం చేశారు.

కమ్యూనిస్టులతోనూ, ప్రజా పార్టీతోనూ కలిసి అన తీ పౌరసమితి ఏర్పడ్డానికి పౌరసమితి సంస్థాపకులు అనతగ్గ డా. ఏ. బి. నాగేశ్వరరావు వచ్చి పౌరసమితి సభ్యుల సందరినీ కౌన్సిలు మీటింగుకుహాజరుకమ్మని కోరినమీదట అంతా హాలులోకి వచ్చారు.

పౌరసమితికి చెందిన ఒక ప్రతినిధి పత్రికల వారితో మాట్లాడుతూ, పౌరసమితికి చెందిన చైర్మను ఒక గుమాస్తా ఉద్యోగ మివ్వడంతో పౌరసమితి సభ్యుల మాటను తోసివెయ్యటమేకాక ఇంతకు పూర్వమే కొంతకాలం మున్సిపాలిటీలో పనిచేసిన యువకుని అర్హతలను ఖాతరు చెయ్యకుండా తమకు యిష్టంవచ్చిన మరొక యువకుని కి ఆ గుమాస్తాపని యిచ్చెయ్యటమే అధికార పక్షమైన పౌరసమితి సభ్యుల అసమ్మతికి హేతింగులో ఆలస్యంగాపాల్గొనడానికికారణమని చెప్పారు. వివిధ విషయాలపై జరిగిన చర్చలలో అనేక మంది సభ్యులు ప్రసంగాలు చేశారు.

వైస్ చైర్మన్ శ్రీ జి.ఎస్.బాలాజీదాసు ప్రసంగిస్తూ, రాజమండ్రిలోని అనేక మున్సిపలు స్కూళ్లలోకుర్చీలు,బెంచీలుమున్నగు ఫర్నిచరు ఎత్తుకు పోతున్నా మున్సిపలు అధికారులు వాటిని అరికట్టడానికి ఏమాత్రం తీవ్ర చర్యలు తీసుకోవటంలేదని చెప్పారు.

దానిపై కమిషనరు శ్రీ టాగూర్ లాల్ ఏ వస్తువైనా పోయినట్లు ఆఫీసుకు తెలియగానే తాము పోలీసు రిపోర్టు యిస్తూనే ఉన్నామని చెప్పారు.

శ్రీ వంకాయల సుబ్బారావు "అసలు స్కూళ్ళలోనుంచి మున్సిపలుఆఫీసులో నుంచీ సామానులు బాగా బరువైనవే ఎందుకు పోవాలి ? హైస్కూళ్ళకు గేట్లు,తలుపులూ, తాళాలూ ఏమీ లేవా? వాచ్‌మెన్‌లు లేరా అదీకాక ఒక ప్రాంతంలో ఉంటున్నస్కూలులో అదివనిచేస్తున్నకాలంలో ఆవీధి వాళ్ళు వచ్చి అక్కడ బాగా నిద్రపోగా అది వారింపచూచినందుకు ఆ స్కూలు ఉపాధ్యాయులను అనిద్రపోయేవాళ్ళుహింసిస్తున్నారనిబెదిరించారనే ఆరోపణ విషయంలో దర్యాప్తుజరిగిందా అని అడిగారు.

శ్రీ ఇల్లాపు అప్పలస్వామి, మనం ఫలానా ఆస్తి దొంగిలించబడిందని మాటమాటికీ రిపోర్టులు పోలీసులకు యివ్వటమేనా అలా పోయిన సరుకులు దొరికినట్లుగానీ, అందులో కనీసం ఏ అణాల వస్తువు ఏదైనా దొరికిందని మనకి తిరిగి పోలీసులు ఎప్పుడైనా యిచ్చారా ? అని అడిగారు.

శ్రీ అమ్మిన వీరభద్రుడు : "అల్కాట్ గార్డెన్సు లోని మున హైస్కూలులో ఒక పాక కాలిపోగా అందులో రెండే రెండు కాలిపోయిన బల్లలు ఉన్నట్లు రిపోర్టులో వుంది. ఆ పాకలోని ఇంకా సుమారు 8 వందల రూపాయలు ఖరీదుచేసే బల్లలు, కుర్చీలు, బెంచీలు ఏమైపోయాయో తెలియజేస్తారా అని రెండుమార్లు అడిగినా చైర్మన్‌గానీ, కమిషనరుగానీ సమాధానమివ్వలేదు.

శ్రీమతి క్రొవ్వి శ్రీలక్ష్మి, శ్రీ వంకాయల సుబ్బారావు మంచినీళ్ళ సప్లయికి మామూలుగా వున్న రెండు లారీలుగాక, మరో రెండు అద్దెలారీలను ఈ నెలా, పై నెలా కూడా వడవడానికి కొంక్షను చెయ్యమన్న ఆఫీసు నోటును గురించి మాట్లాడుతూ, గత సంవత్సరం వరకూ మెరక ప్రాంతాలవారికిఅద్దెనాలుక్కనేసంగిలోనేలారీలపై మంచినీళ్ళు సప్లై చేయవలసివచ్చేదనీ, ఈ ఏడు ఆదేంచిత్రమోకాని, వర్షాకాలంలో పల్లపు ప్రాంతాలలో కూడా లారీలపై నీళ్ళు సప్లై చేస్తేనే గాని ప్రజలకు త్రాగేనీరు లభించడంలే దన్నారు.

అందుపై తర్జన భర్జనలు జరుగుతుండగా శ్రీ ఏలూరు సూర్యారావు లేచి "ఆఫీసునోటును ఆమోదించి తక్షణం ఇంకో రెండు అద్దె లారీలు పంపారు చెయ్యకపోతే ఉన్న రెండు లారీలుకూడా పడుకుంటాయని, రిపేర్లకు రావడమో, లేక ఆ రెండు లారీలే నాలుగైదు లారీలకు కావలసినంత పెట్రోలును త్రాగెయ్యటమో జరిగే ప్రమాదాన్ని సోదర సభ్యులు గుర్తించి ఆఫీసరు కోరింది [illegible] పాస్ చెయ్యడం సర్వోత్తమ" మన్నారు.

శ్రీ దర్రి రామారావు పుల్లల ప్రాంతాలవారికి కుళాయిలో కూడా రోజుకు ఒక గంటయినా తాగేనీరు రావడంలేదని అన్నారు.

తర్వాత ఎజండాలో 56 అంశాలు పరిష్కరించారు.

స్వామి శివానందకు జోహార్లు

కొవ్వూరు, ఆగస్టు 2:— శ్రీశివానందమూర్తికి భక్త్యాంజలి సమర్పించుటకు స్థానిక దివ్యజీవనసంఘ అధ్యక్షుడు పాలకోడేటి రామలింగేశ్వరరావు ఎంగిపూడి రామలింగశర్మ ప్రభృతులు జూలై 31వ తేదీని ఉదయం ఇక్కడి గౌతమి గోష్పదీతీరాన సాదు సమారాధన ప్రదర్శనలు జరిపారు.

సాయంకాలము స్థానిక మెమోరియల్ హాలులో శ్రీ జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షతను సభ జరిగింది.

శ్రీ శివానందులవారు, ఆయన బారశదేశపర్యటన సందర్భంలోలోగడ కొవ్వూరు ఆహ్వానించి తెచ్చిన పాలకోడేటి రామలింగేశ్వరరావుగారిని అధ్యక్షుడు అభినందించారు.

శ్రీయుతులు మహామహోపాధ్యాయ శ్రీరాములు, కోశరాజు వెంకట నృసింహ అప్పారావు, శ్రీ రాజన్న, పాలకోడేటి రామలింగేశ్వరరావు, మంగిపూడి రామలింగశర్మ ప్రభృతులు శివానందమహర్షి ప్రతిభా విశేషాలగూర్చి [illegible] చెప్పారు.

కాకినాడ తాలూకా మల్లవరంగ్రామంలోని సుబ్రహ్మణ్యేశ్వరాలయంలో మౌనముద్రదాల్చి వేలాది భక్తులకు దర్శనమిస్తున్న సర్పరాజు

రాష్ట్రంలో విరివిగా థియేటర్ల స్థాపన

ఫిలిం పరిశ్రమకు దోహదకారి కాగలదని శ్రీ బి.ఎన్. రెడ్డి సలహా

(మన విలేఖరి)

తాడేపల్లిగూడెం, ఆగస్టు 3:— "రాష్ట్రంలో థియేటర్ల కొరతవల్ల చలన చరిత్ర పరిశ్రమ మొత్తంగా దెబ్బతింటూంది. చలన చిత్ర పరిశ్రమలో అభివృద్ధికి వచ్చిన నటీనటులంతా ఒక్కొక్కరు ఒక్కొక్క థియేటరు నిర్మాణంకు పూనుకోవటం ఎంతో ఉత్తమమయినపని. అటువంటి ఉత్తమమయిన పనికి ముందుకువచ్చి ఆదర్శప్రాయులైన శ్రీ రేలంగి వెంకట్రామయ్య గారికి, వారి పుత్రుడు సత్యనారాయణ బాబుకు అభినందనలు తెలియజేస్తున్నాను" అని శ్రీ బి. యన్. రెడ్డి (వాహిని, విజయ స్టూడియోల అధినేత) లవకుశ 125 దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేయబడిన సభకు అధ్యక్షత వహిస్తూ మొన్న యిక్కడ అన్నారు.

లవకుశలో నటించిన కళాకారులను సాంకేతిక నిపుణులను, శ్రీ రేలంగి సత్యనారాయణబాబు ఆహ్వానించారు.కుమారిలు ఎ. యిందిర, శశికళ, శివగిరి సూర్యకుమారి వందేమాతరంతో కార్యక్రమం ప్రారంభమయింది.

శ్రీ శీరంసెట్టి మునలయ్య రేలంగి చిత్రమందిర్ తరఫున కళాకారులకు, సాంకేతిక నిపుణులకు సన్మాన పత్రములు సమర్పించారు. వారలకు ట్రోఫీలు యివ్వబడినవి. నిర్మాత శ్రీ శంకర రెడ్డి ఈ థియేటరు సిబ్బందికి ఒక నెల జీతం బోనసుగా యిస్తున్నామని ప్రకటించారు.

శ్రీ సి. యస్. రావు శ్రీ యస్. టి. రామారావు, శ్రీమతి అంజలిదేవి, కుమారి గిరిజ, శ్రీ రమణారెడ్డి, శ్రీమతి సూర్యకాంతం ప్రభృతులు ఉచితరీతిని కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ రేలంగి వెంకట్రామయ్య యిలా అన్నారు: "30 సంవత్సరములు సుమారుగా యీ ప్రాంతం వాడనే.లవకుశ 125 దినోత్సవం ప్రప్రథమంగా మనమే చేసుకుంటున్నాము. ఆఖ్యాతి మన పట్టణానికి వచ్చే లవకాశం కల్గించినందుకు కళాకారులకు సాంకేతిక నిపుణులకు అందరికీ కృతజ్ఞతలు. శ్రీరాములవారు 14 సంవత్సరాలు అరణ్యవాసం చేస్తే, నేను పుల్లయ్యగారివద్ద 17 సంవత్సరాలు వనవాసం చేశాను. నేను ఏమిచేసినా హోర్చి, తల్లి బిడ్డను కాపాడినట్లు ఆదరించారు. శ్రీ నాగిరెడ్డిగారిని గూర్చి, వారు ప్రారంభించే సంస్థలను గురించి చెప్పాలంటే, ఎంత ఆదాయంవస్తే అంతా సంస్థ అభివృద్ధికే ఖర్చుపెట్టి నేటికి ఆసియాలోకల్లా ప్రసిద్ధ స్టూడియోలుగా పేరెన్నిక గాంచుటకు తోడ్పడిన త్యాగి. ప్రస్తుతం ఒక కోటి రూపాయల విలువగల సంస్థలుగా రూపొందాయి విజయ, వాహిని సంస్థలు. చలన చిత్రాలలో నటించటం అంటే వాటినిచూచి ఆనందించే ప్రజల అందరి మనస్తత్వాలను అనుకరించటమే."

ఏ చిత్రాలయినా దెబ్బతిన్నాయేమోనా కాని, తెలుగు చిత్రాలు మాత్రం యింతవరకు దెబ్బతినలేదు. కుటుంబత్వాలు లేకుండా ఏంచేసే ఏ సంస్థ అయినా ముందుకు పోగలుగుతుంది. [illegible] శ్రీ బి. ఎన్. రెడ్డి సభను ముగించారు.

"శాంతినివాస్" నిర్మాతలు శ్రీ రేలంగి వెంకట్రామయ్య లతిథులకు, కళాకారులకు, సాంకేతిక నిపుణులకు విందు చేశారు.

పరిశ్రమలకు ఋణ సహాయం నిమిత్తం బ్యాంకి స్థాపన

విశాఖ జిల్లాకలెక్టర్ సూచన

విశాఖపట్నం, ఆగస్టు 2:—"ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సంపద పుష్కలంగా వుంది. ఈ సంపదను ప్రజావినియోగానికి తీసుకు రావడానికి ధనాభావమే పెద్ద ప్రతిబంధకంగా వుంది. పరిశ్రమలను శీఘ్రగతిని అభివృద్ధి చెయ్యడానికి, ఎక్కువగా స్థాపించడానికి కూడా వీలుకాకపోవడానికి డబ్బులేకపోవడమే కారణం. పరిశ్రమలకు స్వల్పకాలిక ఋణాలివ్వడానికి స్వతంత్రమైన బ్యాంకి ఏర్పాటు చేయడం అవసరం" అని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఎ. విద్యాసాగర్ యిక్కడ రోటరీక్లబ్‌లో అభిభాషించారు.

రొటేరియన్ జి. ఎస్. కె. ఆర్య సభకధ్యక్షత వహించారు. రొటేరియన్ కె.వై. కృష్ణమూర్తి వక్తను సభికులకు పరిచయం చేశారు.

కలెక్టర్ యిటీవల ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా విశాఖపట్టణంలో జరుగుతున్న పారిశ్రామికాభివృద్ధిని గురించి సమగ్రంగా ప్రసంగించారు.

మునిసిపల్ పన్నులు పూర్తిగా వసూలు

అమలాపురంలో

అమలాపురం, ఆగస్టు 3:— అమలాపురం మునిసిపల్ కౌన్సిల్ గత 31 వ తేదీని సమావేశమై 1962—63 సంవత్సరపు పరిపాలనా నివేదికను ఆమోదించింది. 1961—62 లో వలె 1962—63 లో గూడ మునిసిపల్ పన్నులు నూటికి నూరుపాళ్ళు వసూలగుట యిందలి ముఖ్యవిశేషం. నిర్మాణంలో నున్న మునిసిపల్ ఆఫీసు భవనమువని దాదాపు పూర్తి అయింది, కాని, మంచినీటి సరఫరా పథకమింకా "కరెస్పాండెన్సు"లోనే ఉన్నది. మార్కెట్, బస్ స్టాండు వగైరా లాభదాయక పనులవల్ల ఆదాయము 1961—62 లో రు. 27,155 నుండి 1962—63 కి రు. 21,560 కి దిగజారినది.

సమావేశానికి చైర్మన్ శ్రీ రవణం రామచంద్రరావు అధ్యక్షత వహించారు. 1948 లో మునిసిపాలిటీ స్థాపితమైనప్పటి నుండియు కౌన్సిల్ సభ్యుడు శ్రీ యాళ్ళ పుండరీకాక్షుడు టౌన్‌ప్లానింగ్ కమిటీ సభ్యుడు, సుప్రసిద్ధ అడ్వొకేట్ అయిన శ్రీ నముడూరి అచ్యుత రామచంద్రమూర్తి మరణానికి సంతాపం ప్రకటించారు. శ్రీ అచ్యుతరామచంద్రమూర్తి గౌరవార్థం 30 వ తేదీన స్థానిక కళాశాలకు ఒక రోజు సెలవిచ్చారు.

సబ్‌కోర్టులోను, జిల్లామునసబు కోర్టులోను, ఆయనగూర్చి సంతాప తీర్మానములు కావింపబడినవి. (మ. వి.)

స్వాధీనం చేసుకున్న విలాస వస్తువుల విక్రయం

విశాఖపట్నం,ఆగస్టు2:— ఇక్కడి కస్టమ్స్ అధికారులు మొన్న చిన్నదుకాణంతెరిచి లోగడ స్వాధీనం చేసుకొబడిన 74 విలాసవస్తువులు విక్రయించారు. ఎవరుపడితేవారు ఆవస్తువులు కొనుక్కోడానికి వీలు కలుగ జెయ్యబడింది. 47 వస్తువులు కొన్నివేల రూపాయలకు విక్రయింపబడినవి. మిగిలిన వస్తువులు విదేశీయసారాకు సంబంధించినవి.

ముందుగా కస్టమ్స్ అధికారులు హాస్టల్ ప్రొహిబిషన్‌శాఖల అధికారులకు తెలియజేసి వస్తువులు జనం కొనడానికి తగు లైసెన్సులిచ్చే ఏర్పాటుచేశారు.

విదేశీ సారా విక్రయించడానికి వీలుకాకపోయినది. ఈ విధంగా కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న వస్తువులను బహిరంగంగా ప్రజలకు విక్రయించడం నిమిత్తం దుకాణం తెరవడం యిదే మొదటిసారి. ఈ విక్రయం కస్టమ్స్ డిప్యూటీ కలెక్టర్ అజమాయిషీని జరిగింది.

ప్రజలు ఉత్సాహంతో కొనడానికివచ్చారు. అమ్మకం పది గంటలకు ప్రారంభం కావలసివుండగా ప్రజలు సూర్యోదయంనుండే అక్కడికి రావడం ప్రారంభించారు.

గ్రీకు నావికుని నుంచి నవర్నులు, డాలర్లు స్వాధీనం

విశాఖపట్నం, ఆగస్టు 2:— "హెల్లెనిక్ స్కై" నౌకలో వచ్చిన గ్రీకుదేశపు నావికుని యిక్కడ బుధవారం స్పెషల్‌కస్టమ్స్ డివిజన్ ఆఫీసర్లు అడ్డగించి ఏడు బంగారు నవర్నులు ఒకచేతిగడియారం స్వాధీనం చేసుకున్నారు.

అతనిని నిగ్గదీసి ప్రశ్నించగా నౌకలోని తన కాబిన్‌లో మరి 15 నవర్నులు ఉన్నవని చెప్పాడు. కాబిన్ సోదాచెయ్యగా 15 నవర్నులు, 60 అమెరికన్ డాలర్లు క్షౌరంచేసుకొనే ఎలెక్ట్రిక్ రేజరు, ఎన్‌సిగరెట్ లైటర్ దొరికినవి. ఈ వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

నెహ్రూ నగర్ యువజనసమాజం

గూడూరు, ఆగస్టు 1:—నెహ్రూనగర్ యువజన సమాజానికి శ్రీ ఎస్. రామచంద్రరావు (రిటైర్డు హెడ్‌మాస్టర్) సోమవారం ప్రారంభోత్సవంచేశారు. ఆటపాటలను, సాంస్కృతిక సంస్కృతి కార్యక్రమాలకు యిట్టి సంఘాలుచాలా అవసరమని ఆయన ఉపన్యసించారు.

గూడూరు కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి శ్రీ ఆర్.ధనసింగ్ సంఘసేవాకార్యక్రమాలలో యువకులను సుశిక్షితులను చెయ్యడం ఈ సంఘం ఆశయాలలో ఒకటని ఆయన చెప్పారు.

ఇంతకుముందు శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి సభికులకు స్వాగతంపలికారు.

భరతనాట్య ప్రదర్శనం, ఫ్యాన్సీడ్రెస్, నాటికల ప్రదర్శనలు జరిగినవి.

సమాజం అధ్యక్షుడు శ్రీ పి. [illegible] వందన సమర్పణచేశారు.

రసీదులులేని జరిమానాల వసూళ్లు

నిడుబ్రోలు స్కూలు విద్యార్థులనుంచి

నిడుబ్రోలు, ఆగస్టు 2:— స్కూలుకు హాజరుగాని విద్యార్థులనుండి రోజు ఒకటికి ఒక్క రూపాయిచొప్పున పెనాలిటీలు విధించే కొత్త విధానాన్ని స్థానిక జిల్లా పరిషత్ హైయర్ సెకండరీస్కూలులో ఈ సంవత్సరం ప్రవేశపెట్టినట్లు తెలియవచ్చింది.

విద్యార్థుల క్లాస్ లీడర్లు ఈ వసూళ్ళు చేస్తున్నారట. పెనాల్టీలు చెల్లించని విద్యార్థులను, ఈ లీడర్లు క్లాసులకు రానీయడంలేదట.

ఈ విషయం ప్రధానోపాధ్యాయులదృష్టికి తీసుకొనిరాగా— విద్యార్థుల క్రమశిక్షణ నిమిత్తం ఈ విధానం ప్రవేశ పెట్టబడిందని, దీనికి రసీదులుండవని, ఆడబ్బు విద్యార్థుల సంక్షేమం నిమిత్తం ఖర్చుచేయబడుతుందని తెలియజేశారు.

జిల్లాలో ఎక్కడాలేని ఈ విధానం ఇక్కడ అమలు జరపడం బాధాకరంగాడున్నదని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. (మ. వి)

నిడుబ్రోలు హైస్కూలులో షిఫ్ట్ పద్ధతి రద్దు

నిడుబ్రోలు, ఆగస్టు 2:— స్థానిక జిల్లా పరిషత్ హైయర్ సెకండరీ స్కూలుక్రింది తరగతులలో 5 సెక్షన్లను, గ్రామంలోని ఎలిమెంటరీ స్కూలుకు మొన్న సాయంకాలం మార్చటంతో, గత పుష్కరానికి పైగా ఈ స్కూలులో అమలు జరుపబడుతున్న 'షిఫ్ట్' పద్ధతికి స్వస్తి చెప్పబడింది.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుటకువచ్చిన జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ బి. లక్ష్మీనారాయణ యిలా అన్నారు:

"ఈ పట్టణంలోని పెద్దలు, ప్రముఖులు 10 వేలు విరాళమిచ్చేయెడల, లోగడపునాది వేయబడిన భవననిర్మాణానికి జిల్లాపరిషత్ పూనుకొనగలదు. ఆనాటికి వసతి కొరతవాల తగ్గుతుంది. పొన్నూరులోని బాలికామాధ్యమిక పాఠశాలను హైస్కూలుగాచేసి మిడిల్‌సెక్షన్ వరకు బాలబాలికలకు సహవిద్య గరపేందుకు సంకల్పించినాము. పొన్నూరు రహదారి బంగళా దానికిచెందిన 3 ఎకరములపైచిలుకు స్థలాన్ని ఈ స్కూలునిమిత్తం పరిషత్తు స్వాధీనంచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరియున్నాము.ప్రభుత్వం అనుమతిని త్వరలో సంపాదించేందుకు కృషిచేయాలి.

"బంగాళా స్వాధీనమైనవాడు, ఇప్పుడున్న 15 వేల రూపాయలకు తోడు మరొక 10 వేలు విరాళాలు సేకరింపబడితే వెంటనే అప్పటుమరొక భవనంనిర్మించి హైస్కూలు ఏర్పాటు చేయవచ్చును. లోగడ 15 వేలు విరాళమిచ్చిన శ్రీ ఆలపాటి సుబ్బారాయుడుగారే, మిగతా 10వేలు యిస్తే, ఆభవనమునకు ఆయన పేరు పెట్టగలము. ఇందుకు జంట పట్టణముల ప్రజలు, ప్రముఖులు కృషిచేయాలని కోరుతున్నాము."

గుంటూరులో రమాసహిత సత్యనారాయణస్వామి ఉత్సవాలు

గుంటూరు, ఆగస్టు 2 :— అప్పవరం దేవస్థానం ధర్మకర్త శ్రీ ఐ. వి. గోపాలరావు యిలా ప్రాస్తున్నారు:

"ఇక్కడి పట్నాభిపురంలో వెంచేసియున్న శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థానం "జయంతి మహోత్సవములు" 4, 5, 6 తేదీలలో జరుగును. ఈ ఉత్సవములకు ఆంధ్రప్రదేశ ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి అధ్యక్షత వహిస్తారు.

"4—8—63 ఆదివారం ఉ. 6—00 నుండి 11—00 వరకు వేదస్వస్తి, మంగళవాద్యము, మంటపారాధన, అభిషేకములు, శ్రీ స్వామివారి వ్రతానుష్ఠానములు,సా. 4—00నుండి6—00 వరకు పురాణ కాలక్షేపము, 6—30 నుండి 9—00 వరకు "శ్రీమద్రామాయణపరిషత్తు" అధ్యక్షులు శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి,ప్రారంభకులు : శ్రీ చావలి సూర్యనారాయణ. ఇందు కవిపండితులు పాల్గొందురు. రాత్రి 9—30 నుండి శ్రీ ములుకుట్లసదాశివశాస్త్రి హరికథ, 5—8—63సోమవారం సాయంత్రం :4—00 నుండి6.00వరకు వీణ వి. మందారు లలిత కుమారి, 6—00నుండి8—30 వరకు "కవి పండితసమ్మేళనము" అధ్యక్షులు : శ్రీ.కల్లూరి చంద్రమౌళిగారు. ప్రారంభకులు : రాయప్రోలు లింగనసోమయాజులు,రాత్రి9—30 నుండి హరికథ:శ్రీ కూచిభొట్ల కోటీశ్వరరావు భాగవతార్, 6—8—63 మంగళవారం : ఉదయం నియమిత కార్యక్రమము,సా. 4—00 నుండి6—00 వరకు శ్రీ రాజనాల వెంకట్రామయ్య గాత్రం, సా. 6—30 నుండి పండిత పరిషత్తు, అధ్యక్షులు శ్రీ వెల్లంకుల జోగయ్య శాస్త్రిగారు, (విగ్రహ ప్రదాత) ప్రారంభకులు : శ్రీ మాధవపెద్ది నాగేశ్వరరావు, శ్రీ మండపర్తి ఉపేంద్ర శర్మ, శ్రీ సంగా లక్ష్మీనరసింహశాస్త్రి, శ్రీ వోరుగంటి నీలకంఠ శాస్త్రి, శ్రీ కొత్తా నరసింహశాస్త్రి రాత్రి 8—30 నుండి "భరతనాట్య ప్రదర్శనము" నాట్యాచార్య శ్రీ బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో. శ్రీ అంబడిపూడి శ్రీరామమూర్తి ఫిడేలు వాద్యమును, శ్రీ బూర్గుల రామనాథం మృదంగవాద్యమును సభలలో నిర్వహింతురు. ఈ పర్వదినములలో యథాతథముగా శ్రీ స్వామివారి వ్రతములు, పూజలు జరుగుచునే యుండును."

శ్రీ రామమోహన ఆయుర్వేద ధర్మ వైద్యశాల

విజయవాడ, ఆగస్టు 3:—విజయవాడ ఒక్కింగ్ హామ్‌పేట, బందరు రోడ్డులో వున్న శ్రీ రామమోహన ఆయుర్వేదధర్మ వైద్యశాల భవనము అభివృద్ధి నిర్మాణమునందుంచుటకే ఏలూరు రోడ్‌లో నాగేశ్వరరావు ప్రభృతి సమీపములో నిర్మించబడిన భవనంలో ప్రస్తుతం ధర్మవైద్యశాల నడుపు బడుతున్నది. దక్షిణ భారత పర్యటనను ముగించుకుని ఆయుర్వేద వైద్యప్రముఖుతో విజయవాడకుతిరిగివచ్చిన శ్రీచిక్రవర్తుల నరసింహాచార్యులుగారు తమ పర్యటన విశేషములను తాము సందర్శించిన ఆయుర్వేద సంస్థలు [illegible] వివరించుచూ [illegible] వైద్యశాల [illegible].

అభ్యుదయ పంథాలో హరిజనులు నడవాలి

శంఖవరంలో జిల్లాకలెక్టరు ఉద్బోధ

(మన విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 2:— పంచాయితీ సమితి అధ్వర్యంలో శంఖవరం గ్రామంలో హరిజన దినోత్సవం గతనెల 30 వ తేదీని జరిగింది. స్వయంకృషి, ఆత్మవిశ్వాసం అలవరచుకొని, అభ్యుదయకార్యక్రమాలసాధనకు ప్రతిరజనదృష్టిగా హరిజనులంతా తోడ్పడాలని జిల్లాకలెక్టరు డాక్టర్ రాం. కె. వేపా ఉద్బోధించారు.

ఈ సందర్భంలో రపుతులపూడి—పంతప్పాడి పాల రోడ్డుకు జిల్లాకలెక్టరు ప్రారంభోత్సవం చేశారు. ఈ రోడ్డు 19 ఫర్లాంగులు. రు. 39,000 —లు ఖర్చుతో వేయబడింది. నెల్లిపూడి ప్రాథమిక పాఠశాలను దర్శించి అక్కడ మాధ్యాహ్నిక భోజన కార్యక్రమాలకు కలెక్టరు ప్రారంభోత్సవం చేశారు.

సమితిలో అమలుజరుగుతున్న పై లెవెల్ ప్రాజెక్టు పథకాన్ని కలెక్టరు సమీక్షించి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి సిబ్బందితో చర్చించారు. శ్రీయుతులు వి. వి. నరసింహారావు (సమితి అధ్యక్షులు), యం. వి. రామసోమయాజులు (బి. డి. ఓ.) సమితిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టరుకు తెలియజేశారు.

శ్రీయుతులు ఓ. చెంచయ్య (పరిషత్తు కార్యదర్శి), బి.విశ్వేశ్వరరావు (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు), మీర్‌ముష్‌రాఫ్ అహమ్మద్ (ఆర్. డి. ఓ.) డాక్టరు బి. సుబ్బారావు, (జిల్లా ఆరోగ్యశాఖాధికారి), ఎస్. దొరస్వామిరెడ్డి (జిల్లా ప్రజాసంబంధాల అధికారి), వి. ఎల్. ఎస్. శాస్త్రి (జిల్లా వ్యవసాయాధికారి) టి. రామమోహనరావు (జిల్లా వెటర్నరీ అధికారి), వై.వి. రమణారెడ్డి (జిల్లా పంచాయితీ ఆఫీసరు), కె. జె. సీతరత్న (జిల్లా గణాంకాధికారి), బి. హెచ్. ఆర్. శేషగిరిరావు (డిప్యూటీ రిజిస్ట్రారు), శ్రీమతి కె. ఎస్. ఈశ్వరి (జిల్లా విద్యాధికారిణి), చర్చలలో పాల్గొని ఆయా శాఖలలో జరుగుతున్న అభివృద్ధిని గూర్చి చెప్పారు.

గ్రామీణ వలంటేరు దళాలు, లేబరు బ్యాంకుల ఆవశ్యకతను గురించి, ప్రజాబాహుళ్యానికి విద్యావధకావశ్యకతను గూర్చి కలెక్టరు నొక్కివక్కాణించారు.





11 ఎ పర్సి సీ ఫేస్, బొంబాయి-18.
తంతి: RONUKIND టెలిఫోన్: 63550





బిన్నీ న్యూరెల్లా చెక్ షర్టింగ్‌లతో మీ ఆఫీసు దుస్తులకు కొత్త మెరుగులు దిద్దుకోండి. లాంగ్ స్టేపుల్ పత్తితో తయారైన న్యూరెల్లా దుస్తులు రోజంతా ఎంత కష్టపడి పనిచేసినా పరిశుభ్రంగా, అందంగా ఉంటాయి. ఇంట్లో వేసుకునే దుస్తులకు, పిల్లలకు కూడా అనువైనవి.

బిన్నీవారి ఇతర నాణ్యమైన షర్టింగులు
మ్యాపెయిల్, సింఫనీ, గ్రాండెల్లా

ఈ వస్త్రాలన్నిటిపైన "శాన్‌ఫొరైజ్డ్" అనే రిజిష్టర్డు ట్రేడు మార్కు ఉంటుంది. ఇది మెసర్స్ క్లూయెట్ పీబాడీ కంపెనీ ఇన్‌క్ (యు.ఎస్.ఏ.) వారి వ్యాపార చిహ్నం. వారి అనుమతితో మేము దానిని వాడుకొంటున్నాము.

బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, అగ్రహారం రోడు, బెంగుళూరు సిటి
బిన్నీ & కంపెనీ (మద్రాసు) వారి శాఖ
JWT BM-N 2913

ప్రపంచ భౌతిక శాస్త్రజ్ఞుల మహాసభ

వార్సా, ఆగస్టు 3 :— ప్రపంచ భౌతిక శాస్త్రజ్ఞుల మహాసభ సెప్టెంబరు 18 నుండి 23వరకు వార్సానగరంలో ప్రారంభం అవుతుంది. 22 దేశాలనుండి 150 మంది శాస్త్రజ్ఞులు ఈ సమావేశంలో పాల్గొందురు.

ఇండియా, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా, రష్యా, మొదలైనదేశాలు, ఈ సమావేశంలో పాల్గొంటాయి.

కలకత్తాలో 142 మంది స్వర్ణకారుల అరెస్టు

కలకత్తా, ఆగస్టు 3:— బంగారం కంట్రోలు నిబంధనలకు వ్యతిరేకంగా స్వర్ణకారులు సాగిస్తున్న ఆందోళన సందర్భంగా నిన్న 142 మంది అరెస్టయ్యారు. అరెస్టయిన వారిలో 37 మంది స్త్రీలు, 21 మంది పిల్లలు కూడా వున్నారు.

వీరినందరిని సోమవారంవరకు రిమాండులో వుంచాలని మెజిస్ట్రేటు వుత్తరువుచేశారు. కలకత్తాలో స్వర్ణకారులు శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించి ఎనిమిదిరోజులయింది.

ఎల్. జి.

మిశ్రమ ఇంగువ

ఇప్పుడూ ఎప్పటివలెనే

కొనుగోలుదారుని ప్రథమ.

అత్యవసరమైన వస్తువుగా పరిగణింపబడుతున్నది.

అన్ని స్టోరులలోను దిగువ చోటను దొరకును.

లాల్ జి గోధూ అండ్ కంపెనీ

8 పెరుమాళ్ మొదలివీధి, సావుకారు పేట మద్రాసు-1. హెడ్ ఆఫీసు: బొంబాయి

No. 2.

జమ్మివారి లివర్‌క్యూర్

పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

దిగువచోట్ల క్రమం తప్పకుండ నెలసరి సంప్రతింపులు

స్థలము	తేది	వేళలు	అడ్రసు
నెల్లూరు	6	ఉ.9 నుండి 12	అజంతా హోటల్, ట్రంక్ రోడ్.
సికిందరాబాద్	8	ఉ.9 నుండి 12	తాజ్‌మహల్ హోటల్, సరోజినీ దేవి రోడ్.
హైదరాబాద్	9	ఉ.9 నుండి 12	న్యూ తాజ్ మహల్ హోటల్, రెసిడెన్సీ రోడ్డు.
తెనాలి	12	ఉ.9 నుండి 11	కన్యకాపరమేశ్వరీ సత్రం.
చీరాల	13	సా.3 నుండి 5	రాజ్‌మహల్ లాడ్జి, రైల్వేస్టేషన్ దగ్గర.
గుంటూరు	14	ఉ.9 నుండి 12	మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
మచిలీపట్నం	16	ఉ.10 నుండి 12	ఆనందా ఫార్మసీ, మెయిన్‌రోడ్.
రాజమండ్రి	19	సా.3 నుండి 6	ఈశ్వర్‌దాస్ అండ్ కంపెనీ, ఇన్నీస్‌పేట.
కాకినాడ	20	ఉ.9 నుండి 11	వి. ఎల్. మూర్తి అండ్ సన్, మార్కెట్ రోడ్.
మదనపల్లి	28	ఉ.9 నుండి 11	బృందావన్ లాడ్జి.
చిత్తూరు	30	ఉ.9 నుండి 11	ఓరియంటల్ లాడ్జి, హైరోడ్.
తిరుపతి	30	సా.3 నుండి 5	డాక్టర్ ఆర్. గోపీనాథ్, 28, గంగుండ్ర మంటపం వీధి.

జమ్మి వెంకటరమణయ్యా అండ్ సన్స్,

17/283, హిందీ వీధి, గాంధినగర్ పి. ఓ., విజయవాడ-3.

బ్రాంచి:

ఓరుగంటివారి వీధి, విజయనగరం.

గమనిక: ఎప్పటివలెనే మా క్లినిక్‌లో అన్ని రోజులలోను సలహాలు ఇవ్వబడును.



Laec-"Aturia"

Electrical Submersible Pumps

అయెక్ "అటోరియా"

విద్యుత్ జలాంతర పంపులు

850 అడుగుల లోతు నుండి కూడ నీటిని తోడుటకు ఉపయుక్తమైనవి

వ్యవసాయ,పారిశ్రామిక, గృహోపయోగములకు తగినవి

సేల్సు & సర్వీస్:

ఐ. ఏ. ఐ. సి. (హైదరాబాద్) లిమిటెడ్,

(గన్‌ఫౌండ్రి, హైదరాబాద్)

బ్రాంచి:

6-1-89. రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

తూర్పు ఆఫ్రికా ఫెడరేషన్

జాంజిబార్ కూడా చేరగలదని ప్రకటన

నైరోబీ, ఆగస్టు 3:— తూర్పు ఆఫ్రికా ఫెడరేషన్‌లో జాంజిబార్ సభ్యదేశంగా చేరగలదని కీన్యా రాజ్యాంగ వ్యవహారాల మంత్రి టామ్ ఎమ్‌బోయా ప్రకటించారు. 15 రోజులలో ఫెడరేషన్ రాజ్యాంగం ముసాయిదా సిద్ధం కాగలదని ఈ సందర్భంలో ఎమ్‌బోయా వెల్లడిచేశారు.

ఫెడరేషన్ స్థాపనకు సంప్రతింపులు జయప్రదంగా కొనసాగుతున్నవని ఈ నెలాఖరులోగాని, సెప్టెంబరులో కాని తూర్పు ఆఫ్రికన్ రాజ్యాల సమావేశం జరుగగలదని ఎమ్‌బోయా వెల్లడిచేశారు.

ఇండియాలో వైద్య పరిశోధనలకు అమెరికా గ్రాంట్లు

ఢిల్లీ, ఆగస్టు 3:— ఇండియాలో వైద్య పరిశోధనల నిమిత్తం 1558090 రూపాయలను అమెరికా కేటాయించింది. పి. యల్. 480 నిబంధన క్రిందకు ఈ గ్రాంట్లను మంజూరు చేశారు.

ఢిల్లీలోని భారతీయ వైద్యపరిశోధన మండలికి ఆరులక్షలరూపాయలు, మద్రాసు మెడికల్ కాలేజీకి 401290 రూపాయలు ఈ మొత్తం నుండి కేటాయించారు.

ఆఫ్ఘనిస్తాన్ - చైనా సరిహద్దు ఒడంబడిక

—: x :—

కుదిరినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటన

పెకింగ్, ఆగస్టు 4 :—

ఆఫ్ఘనిస్తాన్-చైనాలమధ్య సరిహద్దుసంధి కుదిరిందని దాని చిత్తు ప్రతిని రూపొందించిన అనంతరం ఉభయదేశాల ప్రభుత్వాలు ఆమోదం ప్రకటించినవని నవచైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

పీపుల్స్‌చైనా — ఆఫ్ఘనిస్తాన్ ఉభయదేశాల సరిహద్దు నిర్ణయంపై ఒక ఆమోదయోగ్యమైన అంగీకారం కుదుర్చుకొన్నవని పెకింగ్ రేడియో వార్తప్రసారం చేసింది.

ఉభయదేశాల సంయుక్త ప్రకటన సారాంశం వెల్లడిస్తూ పెకింగ్ రేడియో సరిహద్దు సంప్రతింపులు జూన్ 17 నుంచి ఆగస్టు 1 వ తేదీ వరకు జరిగినవని చర్చలలో మొదట కార్యక్రమ నిబంధనావళిపై నిర్ణయాలు జరిగినవని ఆటు తర్వాత భౌగోళిక పటాలను పరిశీలించి ఉభయుసమ్మతంగా సరిహద్దులను నిర్ణయించుకున్నవని తెలియులేసింది.

చర్చల తర్వాత ప్రతినిధి వర్గాలు సరిహద్దు ఒడంబడిక చిత్తు ప్రతిని రూపొందించి తమ ప్రభుత్వాలకు పరిశీలనార్థం పంపినారని పెకింగ్ రేడియో ప్రకటించింది.

సంతకాలు చేయవలసిన అధికార ప్రతినిధులను ఉభయప్రభుత్వాలు నియమించగలవని సంయుక్త ప్రకటనలో ఉన్నదట.

మాస్కో అణ్వస్త్ర ఒడంబడిక బూటకమట

'పీపుల్స్ డెయిలీ' విమర్శ

పెకింగ్, ఆగస్టు 3:— అమెరికా, బ్రిటన్‌లతో అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికను కుదుర్చుకోవడం ద్వారా సోవియెట్ నాయకులు తమను తామే 'ఆత్మవంచన చేసుకున్నారని' చైనీస్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "పీపుల్స్ డెయిలీ" తీవ్రంగా విమర్శించింది. మాస్కో ఒడంబడిక పెద్ద మోసమని, ప్రపంచ శాంతికి విఘాతాన్ని కలిగించగలదని, 'పీపుల్స్ డెయిలీ' ఆరోపించింది.

సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాటాన్ని సాగిస్తున్న ప్రజలను మోసపుచ్చడానికై అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడిక ప్రాశస్త్యాన్ని వివరిస్తూ సోవియెట్ నాయకులు ప్రసంగాలు చేస్తున్నారని, అమెరికాతో ఇట్టి ఒడంబడిక కుదుర్చుకోవడంవల్ల అణ్వస్త్రరంగంలో సోవియెట్ యూనియన్ కంటె అమెరికన్ సామ్రాజ్యవాదులకే ఉపయోగకరమని గతంలో రష్యా నాయకులు ప్రకటించారని 'పీపుల్స్ డెయిలీ' విమర్శించింది.

సోవియెట్ నాయకులు తమ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, మాస్కో ఒడంబడిక శాంతియుత సహజీవనానికి బ్రహ్మాండమైన

బీహార్ మంత్రివర్గ పునర్నిర్మాణం సమస్య

కాంగ్రెసు అధ్యక్షునితో ముఖ్యమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3:— కాంగ్రెసులో విలీనమైన జార్‌ఖండ్‌పార్టీకి ప్రాతినిధ్యం ఇవ్వడానికి వీలుగా తన మంత్రివర్గాన్ని పునర్నిర్మించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యతో నే డిక్కడ బీహార్ ముఖ్యమంత్రి శ్రీ వినోదానందఝా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రివర్గంలోని ఒకరిద్దరిని తీసివేయవలసి రావచ్చు. మరొక ముస్లింనుకూడా చేర్చుకుంటానని శ్రీ ఝా చెప్పారు.

జార్‌ఖండ్‌పార్టీకి మంత్రివర్గంలో మూడు స్థానాలు యిస్తారు. పార్లమెంట్ సభ్యుడు శ్రీ హైపాల్ సింగ్ బీహార్ మంత్రివర్గంలో చేరే అవకాశం బాగా కనిపిస్తున్నది.

రాజమండ్రిలో 600 మంది పాకీపనివారి సమ్మె

రాజమండ్రి, ఆగస్టు 3 :— రాజమండ్రి మున్సిపల్ పాకీ పనివారు సుమారు 600 మంది నేటి ఉదయం ఆకస్మికంగా సమ్మె చేశారు.

తమకు సమ్మె నోటీసును ఇవ్వలేదని మున్సిపల్ అధికారులు చెపుతున్నారు. పట్టణ వీధులు కల్మషభూయిష్ఠమై వున్నవి. దొడ్లు శుభ్రం చెయ్యలేదు.

నిన్న వారికి యిచ్చిన జీతాలలోనుంచి ఒక్కొక్కరిదగ్గర మూడు రూపాయలు వసూలు చేయబడినదట. ఇది నిర్బంధ పొదుపు వసూలని సమ్మెవా రభిప్రాయపడుతున్నారట. ప్రావిడెంటుఫండును హెచ్చుగా వసూలు చేయుడమే సమ్మెకుకారణమనిమరొకవర్గంవా రంటున్నారు

విజయమని బట్టాజా పొగడ్తలు ప్రారంభించారని ఇది కేవలం వెనుకటి సరియైన పంథాకువూర్తిగా విరుద్ధమని పీపుల్స్ డెయిలీ స్పష్టంచేసింది. సోవియెట్ యూనియన్ విధానాలను బలపరచిన ప్రజలకు, చైనాకు ఈ పరిస్థితి విచారాన్ని కలిగిస్తున్నదని 'పీపుల్స్ డెయిలీ' వివరించింది.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమిజరుగబోతున్నదిన్నీ, మీ సరియైన వర్తను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పముపేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము,సంతానము, నిధినిక్షేపములు,లాటరీ ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించిన్నివ్వముగామాసవారీగావ్రాసి రు.1—25 న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేమైనా ఉన్న శాంతివిధానంతెలుపగలము. వివరములు పూర్తిగా వివరించబడును.మాభోగట్టా తృప్తిగా లేని ఎడల పైకం వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISH (A.P.V.)
P.B. 86, JULLUNDUR CITY.



ఇండియాలోనే వుండడానికి 600 మంది చైనీస్ నిర్ణయం

—: x :—

త్వరలోనే దియోలీ శిబిరాన్ని రద్దు చేయడానికి నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 4:— ఇండియానుండి ఇకముందు చైనా జాతివారిని పెద్ద ఎత్తున పంపివేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలుస్తున్నది. దియోలీ శిబిరంలో చైనాకు వెళ్లడానికి యిష్టపడిన వారినందరిని పంపివేయడం జరిగిందని కొద్దిరోజుల క్రిందటనే మూడవ జట్టుకూడా చైనాకు వెళ్లినదని అధికార వర్గాలవారు వెల్లడిచేశారు.

ప్రస్తుతం దియోలీ శిబిరంలో 600మంది చైనావారు వున్నారు. వీరందరు ఇండియాలోనే వుండిపోవడానికి నిర్ణయించారు. వీరిని బలవంతపెట్టి చైనాకు పంపివేయరాదని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

కాని ఇప్పటికీ చైనాకు వెళ్లడానికి ఇష్టపడిన చైనాజాతివారిని మామూలు నౌకలలో పంపివేయడానికి ఏర్పాట్లు జరుగగలవని తెలుస్తున్నది. దియోలీ శిబిరాన్ని త్వరలో మూసివేస్తారు. దేశంలో చైనా జాతివారికి పునరావాస సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇండియానుండి చైనాజాతి వారిని తీసికొనిరావడానికి నాలుగవసారి ఒక నౌకను మద్రాసుకు పంపనున్నట్లు చైనీస్ ప్రభుత్వం పెకింగ్‌లో భారత రాయబార కార్యాలయానికి తెలియజేసింది. కాని చైనాకు వెళ్లడానికి ఇష్టపడుతున్న వారు ఎక్కువగా లేరని దర్యాప్తు చేయగా తెలిసింది.

ఎయిడెడ్ పాఠశాలల గ్రాంటుల నిబంధనలు

తెలంగాణాకుకూడవర్తింపచేయాలని అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 3:— ఆంధ్ర ప్రాంతంలో అమలులో నున్న ఎయిడెడ్ పాఠశాలల గ్రాంటుల నిబంధనలను తెలంగాణాకుకూడా వర్తింప చేయాలని శాసనమండలి ఉపాధ్యాయ సభ్యులు ఎనిమిదిమంది బుధవారం విద్యాశాఖ కార్యదర్శిని కోరారు. యు. జి. సి. స్కేళ్ళను తెలుగుపండితులకు, ఫిజికల్ డైరెక్టర్లకు వర్తింప చేయాలని సూచించారు.

శ్రీయుతులు డి. వి. సుబ్బశాస్త్రి, వి. పి. రాఘవాచారి, పి. శ్రీరామమూర్తి, ఎస్. రామకృష్ణయ్య, సిహెచ్. లక్ష్మయ్య, పి. నరసింగరావు, డి. ఎస్. సుబ్రహ్మణ్యం, కూర్మాచార్యులు, ప్రతినిధివర్గ సభ్యులు.

ఇ. ఎం. ఇ. కేంద్రం : రాష్ట్రపతి సందర్శన

హైదరాబాద్, ఆగస్టు 2:— బొలారం వద్దగల ఇ.ఎం. ఇ. స్టేషన్ (దక్షిణ) ఆఫీసర్లు, వారి సతీమణులు, నిన్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గౌరవార్థం ఇ. ఎం. ఇ. స్కూలులో అల్పాహార విందు చేశారు.

రాష్ట్రపతి బ్రిగేడియర్ జి. ఎం. సయ్యద్ (ఆంధ్ర సబ్—ఏరియా కమాండరు) బ్రిగేడియర్ ఎం. కె. రావు, (కమాండెంట్ సర్వీస్ గ్రూప్) ఎయిర్ కమడోర్ శ్రీ సి. సత్యనారాయణ తదితర ఉన్నతఅధికార్లు స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి అధికారులతోను, వారి భార్యలతోనూ ఇష్టాగోష్టిగా 45 నిమిషాలు ముచ్చటించారు.

రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్. ఎమ్. శ్రీనగేశ్, ఆయన సతీమణి శ్రీమతి రాజకుమారి శ్రీనగేశ్‌లు కూడా హాజరైనారు.

శ్రీకాకుళంజిల్లాకాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

శ్రీకాకుళం, ఆగస్టు 2:— శ్రీకాకుళంజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం ప్రత్యేక సమావేశం జరిపి అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లను, ఎలెక్షన్ ఆఫీసర్‌ను నియమించడానికి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్‌కు శ్రీ యం. బైరాగినాయుడుకు అధికారమిస్తూ తీర్మానించింది.

అభివృద్ధి పథకాలతో గ్రామ వలంటీర్ దళాల సమన్వయం

సమాజాభివృద్ధిశాఖ మంత్రుల సమావేశంలో కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 4:— గ్రామీణ వలంటీర్ దళాల పథకాన్ని ఇతర అభివృద్ధికార్యక్రమాలతో సమన్వయం చేయడానికి ఒక కమిటీని ఏర్పాటుచేయడానికి గత మూడు రోజులుగా ఇక్కడ సమావేశమైన పంచాయతీరాజ్, సమాజాభివృద్ధిశాఖ మంత్రుల సమావేశం నిర్ణయించింది.

ఈ కమిటీ, గ్రామీణ వలంటీర్ దళాలు, రక్షణ, శ్రామిక బ్యాంకుల పథకాలు వివిధ గ్రామీణ అభివృద్ధి పథకాలతో సమన్వయం చేయడానికిగల అవకాశాలను పరిశీలిస్తుంది.

గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలు ఎక్కువమందికి ఉపాధి కల్పన కలిగించడానికి వీలుగా రక్షణ శ్రామిక బ్యాంకులనువటిష్టవంతమైన వ్యవస్థలుగా రూపొందించడానికి తీసుకోవలసిన చర్యలను కూడా ఈ కమిటీ సూచిస్తుంది.

కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ ఈకమిటీకి అధ్యక్షుడుగా వుంటారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, ఎస్. కె. ముఖర్జీ (పశ్చిమ బెంగాల్) ఎస్. ఎస్. టిడ్‌కే (మహారాష్ట్ర), ఎ. ఎల్. ఫ్లెచర్ (పంజాబ్) వి. ఎస్. మాథ్యూస్ (ఒరిస్సా) గారలు సభ్యులుగా వుంటారు. కేంద్ర సమాజాభివృద్ధి సహకారశాఖ జాయింటు కార్యదర్శి శ్రీ బి. డి. ఎన్. సాహి ఈ కమిటీకి కార్యదర్శిగా వుంటారు.

ఈ సమావేశం పంచాయతీ రాజ్‌పై అధ్యయన గోష్ఠులను అన్ని రాష్ట్రాలలోను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. ఇలాంటి గోష్ఠులు మైసూరు, అస్సాం, రాజస్థాన్ రాష్ట్రాలలో ఇటీవల నిర్వహించబడ్డాయి.

ఈ గోష్ఠులలో జరిగిన చర్చలను కేంద్ర ప్రభుత్వ సమాజాభివృద్ధి శాఖకు తెలియజేస్తే అనుభవాలను పరస్పరంతెలుసుకునేందుకు సహాయపడగలవని కూడా ఈ సమావేశం అభిప్రాయపడింది.

గ్రామసభ సమావేశాలు సంవత్సరానికి రెండుసార్లు కనీసం ఏర్పాటు చేయాలని ఈ సమావేశం అంగీకరించింది. కేరళలో గ్రామసభల పథకం కొద్దిమార్పులు చేయబడుతుంది.

పంచాయతీరాజ్ సంస్థల జమాఖర్చులు, బడ్జెట్‌లు విషయంలో పరిశీలక సంఘం చేసిన సిఫారసులను ఈసభ ఆమోదించింది. ఈ సంఘం ప్రధానంగా బడ్జెట్‌లు పంచవర్ష ప్రణాళికకు అనుగుణంగావుండే పథకాలతో రూపొందించాలని సిఫారసు చేసింది.

పంచాయతీరాజ్ సంఘాలకు వాటి ఆర్థిక సంపదను అభివృద్ధి చేసుకోడానికి ప్రోత్సాహం ఇవ్వడానికి తగిన గ్రాంటులు ఇవ్వాలని ఈ సమావేశం సూచించింది. సమాజంలోని పేదవర్గాల ప్రజలకు పునరావాస సౌకర్యాలు కలిపించే కార్యక్రమాలను చర్చించే సందర్భంగా, ఆంధ్రప్రదేశ్, మైసూరు, రాజస్థాన్, రాష్ట్రాలు ఇందుకు కొంతసొమ్మును కేటాయించాయనీ, ఇతర రాష్ట్రాలు కూడా ఇలాగే కొంతసొమ్మును ఇందుకు కేటాయించాలనీ కోరింది. గిరిజనుల సౌకర్యాలకు తగిన చర్యలు తీసుకోవాలని కూడా ఈ సమావేశం తీర్మానించింది.

యువకులకు, మహిళలకు కేంద్ర విద్యాశాఖ, సమాజాభివృద్ధిశాఖలు అమలు జరిపే శాఖలు అమలు జరిపిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సమావేశం సింహావలోకనం చేసింది.

ప్రతిరాష్ట్రంలోనూ మహిళాభ్యుదయశాఖకు అధికారిగా ఒక మహిళ వుండాలని, సాంఘిక సంక్షేమ సంఘానికి ఆఅధికారే కార్యదర్శిగా వుండాలని ఈ సమావేశం అభిప్రాయపడింది.

—రేడియో సర్వీసింగ్—

★ ఎలెక్ట్రికల్ వైర్‌మెన్ కోర్సులు ★

మ్యాట్రిక్‌పైన సర్‌వరకు చదివినవారు పది మాసముల ట్రెయినింగ్ పొంది సిటీ అండ్ గిల్డ్సు (లండన్) పరీక్షలకు వెళ్లి గవర్నమెంటు, ఆల్ ఇండియా రేడియో, ఓవర్‌సీస్ కమ్యూనికేషన్సు, ఇండియన్ ఎయిర్ ఫోర్సు మొదలైన డిపార్టుమెంట్లలో నెల రూ॥ 100 పైగా జీతములుగల ఉద్యోగములు సంపాదించవచ్చును. వాల్గవఫారంవరకు చదివినవారు పది నెలల కోర్సు తీసికొని గవర్నమెంటు ఎలెక్ట్రికల్ వైర్‌మెన్ సర్టిఫికేటు పొంది గవర్నమెంటులోను ప్రయివేట్ కంపెనీలలోను నెల రూ॥ 75 పైగా జీతములుగల ఉద్యోగములను సంపాదించగలరు. మంచి లేబరేటరీ ప్రాక్టికల్ తోపాటు అనుభవశాలురైన ఇంజనీర్లు లెక్చరర్సుయిచ్చు ద్వారా శాస్త్రీయమైన శిక్షణ ఇచ్చుచున్న ప్రైవేట్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఇది ఒక్కటే. వివరములకు 25 న. పై. స్టాంపులు పంపుతూ వ్రాయండి.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ., ఎ. ఎం. ఐ. ఇ., ప్రిన్సిపాల్.

నర్సాపూర్స్ పాలిటెక్నిక్, మచిలీపట్నం.

అమ్మోఫాస్

20% నత్రజని

20% ఫాస్ఫారికామ్లము

విశాఖపట్టణములో

కోరమండల్ ఫర్టిలైజర్ లిమిటెడ్

వారిచే త్వరలో తయారు చేయువరకు

దిగుమతి చేసి

Parry's

ఫర్టిలైజర్ డిపార్ట్‌మెంట్

వారిద్వారా రైతులకందరకూ పంపిణీ

చేయ నిశ్చయించినారు

50 సంవత్సరములకు పైగా మాకు వ్యవసాయముతో ఉన్న సంబంధమును

ఇందుమూలముగా యింకా పెంచుకొనగలమని సంతసించుచున్నాము

వివరములకు:

ఇ. ఐ. డి. - ప్యారీ లిమిటెడ్

ఫర్టిలైజర్ డిపార్టుమెంటు పోస్టు బాక్సు నెం. 12 మద్రాసు-1.	లేక	ఫర్టిలైజర్ డిపార్టుమెంటు 66 రాష్ట్రపతిరోడ్, బాక్సు నెం. 53 సికింద్రాబాద్

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

సంపుటి : 28 సంచిక : 215 విజయవాడ 6-8-1963 మంగళవారం 6 పేజీలు 8 న.పై.

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.
Regd. No. A-4

ANDHRA PRADESH NEWSPAPER STALL Abid Road, Hyderabad-A.P.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

మోటారుకారు ఖరీదుకు విమానం

బాన్, ఆగస్టు 5:— మేలురకం విమానాలను తయారు చేయటంలో అగ్రస్థానం వహించిన జర్మనీ ఇటీవల క్రొత్త రకం బేబీహెలికాప్టర్‌ను ఉత్పత్తి చేసింది. దీని ఖరీదు చాలా తక్కువ, ముప్పైవేల రూపాయలు మాత్రమే. దీనికి ప్రత్యేకమైన నడుపాయాలేమీ అక్కర్లేదు. పొలాల్ని, తోటల్ని చుట్టిరావటానికి రైతులకు, విలాస యాత్రలకు, కూలాసాగా నగరాన్ని చూచిరావటానికి ఈ హెలికాప్టర్ ఎంతో ఉపయోగిస్తుంది. దీనిని ప్రసిద్ధ హెలికాప్టర్ నిపుణుడు డాక్టర్ థియోడార్ లాజర్ తమ ఏరోడైనమిక్స్ సిద్ధాంతాన్ననుసరించి నిర్మించారు. ఈ చిన్న తరగతి విమానాలను డోనియర్ సంస్థ ఉత్పత్తి చేస్తున్నది.

చరిత్రాత్మకమైన మాస్కో ఒడంబడికపై సంతకాలు

లోకకల్యాణానికి ఇది తప్పక దారితీయగలదని అగ్రరాజ్యత్రయ ప్రతినిధుల అభిభాషణ

—: x :—

కృశ్చేవ్, థాంట్ ప్రభృతుల సమక్షంలో అణ్వస్త్రపరీక్షల నిషేధసంధికి ఆమోదముద్ర

మాస్కో, ఆగస్టు 5:—

అణ్వస్త్రపాటవపరీక్షలను పాక్షికంగా నిషేధిస్తున్న చరిత్రాత్మకమైన ఒడంబడికపై బ్రిటన్, అమెరికా, రష్యాల ప్రతినిధులు నేడు ఇక్కడ హర్షధ్వానాలమధ్య సంతకాలు చేశారు.

పట్టశక్యంకాని ఆనందంతో, మహోల్లాసంగా ఉన్న సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్, మిత్రరాజ్యసమితి కార్యదర్శి ఉ థాంట్‌తో కలిసి సంతకాల కార్యక్రమాన్ని అమితాసక్తితో తిలకించారు.

సోవియెట్ యూనియన్ తరఫున విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో, అమెరికా తరఫున శ్రీ డీన్‌రస్క్, బ్రిటన్‌తరఫున లార్డ్ హోమ్ ఒడంబడికపై సంతకాలు చేశారు.

క్రెమ్లిన్ భవనంలోని సెయింట్ కాథరీన్స్ హాలులో మిత్రరాజ్య సమితి కార్యదర్శి శ్రీ థాంట్, సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ప్రభృతుల సమక్షంలో సంతకాలు జరిగినవి.

ఒప్పందంపై సంతకాల కార్యక్రమాన్ని వీక్షించడానికిగాను సమితి కార్యదర్శి శ్రీ థాంట్ న్యూయార్కు నుంచి నిన్న ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చారు. సముద్రంలోను, వాతావరణంలోను, రోదసిలోను అణ్వస్త్ర పరీక్షలు జరపడాన్ని ఈ ఒడంబడిక నిషేధిస్తున్నది. భూగర్భంలో జరిపే అణ్వస్త్ర పరీక్షలు ఈ ఒప్పందంలో చేర్చబడలేదు.

అణ్వస్త్ర పరీక్షలను పాక్షికంగా నిషేధిస్తున్న ఈ ఒప్పందంపై లోగడ మాస్కోలో జూలై 25వ తేదీన మూడుదేశాల ప్రతినిధులమధ్య అంగీకారం కుదిరి, లాంఛనంగా సంతకాలు జరిగిన విషయం పాఠకులకు విదితమే.

నేడు జరిగిన సంతకాలతో ఒప్పందానికి ఆమోద ముద్రపడి, ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య గత ఆరేళ్ళుగా సాగుతూవచ్చిన తర్జన భర్జనలు, వాదోపవాదాలు చివరికి ఒక సుఖాంతానికి చేరుకున్నాయి.

హిరోషిమాపై తొలి అణువుబాంబు ప్రయోగించబడి సరిగ్గా రేపటికి 18 సంవత్సరాలు పూర్తి అవుతున్నాయి. నాటి దారుణ మారణ హోమాన్ని ప్రపంచ ప్రజలకు గుర్తుకుతెస్తూ, అణ్వస్త్రపాటవపరీక్షలను నిషేధించాలనికోరుతూ హిరోషిమాలో నిన్న శాంతిప్రదర్శనలు జరిగాయి. సరిగ్గా ఇదే సమయంలో చరిత్రాత్మకమైన ఈ ఒప్పందంపై మాస్కోలో సంతకాలు జరగడం నిజంగా ఒక ఘనమైన విశేషం.

మూడుదేశాల విదేశాంగ మంత్రులు ఒప్పందంపై సంతకాలు చేస్తున్నప్పుడు సభాంగణంలో పెద్దపెట్టున కరతాళ ధ్వనులు, హర్షధ్వానాలు మిన్నుముట్టినవి. సంతకాలు పూర్తిచేసిన తర్వాత విదేశాంగ మంత్రులు లేచినుంచుని ఉత్సాహంగా ఒకరితో ఒకరు కరస్పర్శ చేసుకున్నారు.

శ్రీ ఆండ్రీ గ్రోమికో లిఖితప్రసంగాన్ని చదివి వినిపిస్తూ ఈ ఒడంబడిక భవిష్యత్తులో అనేక మంచి పరిణామాలకు, ప్రాక్ పశ్చిమ రాజ్యాలమధ్య ఇతర ఒడంబడికలకు దారితీయగలదని ఆశాభావం వెల్లడించారు.

యూరప్ భద్రతతో సహా ఇతర అంతర్జాతీయ సమస్య లన్నిటిని పరిష్కరించుకొనడానికి సోవియెట్ యూనియన్ తన యావచ్ఛక్తిని వినియోగించి కృషి చెయ్యగలదని ఆయన ఉద్ఘాటించారు.

ఒప్పందంపై సంతకంచేసిన శ్రీ డీన్‌రస్క్‌ను, లార్డ్ హోమ్‌ను ఆయన అభినందించారు.

సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్, విదేశాంగ మంత్రులు క్రెమ్లిన్ భవనంలో ప్రవేశించి తమతమ నియమిత స్థానాలలో ఆసీనులైన పిమ్మట కొద్ది నిమిషాల అనంతరం సరిగ్గా సాయంత్రం 7గంటల 4 నిమిషాలకు (ఇండియా కాలమానం) ఒడంబడికపై సంతకాలు జరిగాయి.

సభాసదులంతా శాంతికోసం సోవియెట్ షాంపెయిన్‌తో 'టోస్ట్' త్రాగారు. ప్రధాని కృశ్చేవ్ తనప్రక్కనే ఆసీనులై ఉన్న శ్రీ థాంట్ వైపు చిరునవ్వు నవ్వి, ఆయనగ్లాసుకు తన గ్లాసును తాకించి 'టోస్ట్' త్రాగారు. తనకు

(మిగతా 3 వ పేజీలో)

శాంతిప్రియ దేశాలన్నీ హర్షించే మహత్తర సంఘటన

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధిపై శ్రీ నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 5:—అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై కుదిరిన ఒప్పందంమీద సంతకాలు జరగడం అత్యంత ప్రధానమైన సంఘటన అని ప్రధాని నెహ్రూ అభివర్ణించారు.

ఈ ఒప్పందంపై నేడు మాస్కోలో సంతకాలు జరుగుతున్న సందర్భంలో ఢిల్లీలోని 'టాస్' విలేఖరితో మాట్లాడుతూ ప్రధాని పై విధంగా ప్రకటించారు.

"నేడు మాస్కోలో అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు జరగడాన్ని శాంతి ప్రియత్వంగల ప్రతిదేశమూ కూడా హర్షిస్తుంది. ఇది పాక్షిక ఒప్పందమే అయినప్పటికీ, దీని వల్లనే పూర్తిగానిరాయుధీకరణజరగక పోయినప్పటికీ మహత్తరమైన సంఘటన ఇది. ప్రస్తుతం అలుముకునిఉన్న ప్రచ్ఛన్న యుద్ధ పూరితమైన

(మిగతా 3 వ పేజీలో)



నిజాం నవాబు సోమవారంనాడు రాష్ట్రపతి నిలయంలో ప్రెసిడెంట్ రాధాకృష్ణన్‌ను సందర్శించారు

పి.సి.సి.వ్యవహారాలలో కొత్త పరిణామం

—: x :—

శ్రీ కామరాజ్‌తో సంప్రతింపులకై మద్రాసుకు బ్రహ్మానందరెడ్డి, బ్రహ్మయ్యగార్ల పయనం

—: x :—

ఢిల్లీకి శ్రీ కొండాలక్ష్మణ్ బయలుదేరినట్టు వార్త

హైదరాబాద్, ఆగస్టు 5.—

ప్రాథమిక సభ్యత్వాల జాబితాలవల్ల, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పక్షపోతసంఘానికి వ్యతిరేకంగా, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రత్యేకప్రతినిధి శ్రీ బన్సీలాల్ నివేదిక ఫలితంగా, ప్రదేశ్‌కాంగ్రెస్ రాజకీయాలు, నూతన పరిణామాలకు దారితీశాయి.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ కామరాజనాడార్‌ను కలుసుకొనడానికి నేడిచ్చటనుంచి హఠాత్తుగా మద్రాస్‌కు బయలుదేరారు.

ఇక కొద్ది రోజులలోనే ముఖ్యమంత్రితోసహా మరికొందరు నాయకులు ఢిల్లీకి వెళ్లవచ్చును. కాంగ్రెస్‌లోని తిరుగుబాటుదారుల నాయకుడు శ్రీ కొండాలక్ష్మణ్ నేటి రాత్రి ఢిల్లీ బయలుదేరారు.

రెండు మూడు రోజులలో తిరుగుబాటుదారుల నాయకులు శ్రీ వి. బి. రాజు, శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు ప్రభృతులు ఢిల్లీ వెడతారు.

ఆగస్టు 8 వ తేదీన కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశ మయేలోపున ఉభయవర్గాల నాయకులు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, తదితర వర్కింగ్ కమిటీ సభ్యులను కలుసుకొని, తమతమ వాదాలను తెలియచేయ గలరని తెలియవస్తున్నది.

హైదరాబాద్, ఆగస్టు 5:— కేంద్ర సమాజ అభివృద్ధి సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డె 6 వ తేదీన ఢిల్లీ నుంచి ఇచ్చటకు వచ్చి 8 వ తేదీన తిరిగి ఢిల్లీ చేరుకొంటారు.

చిత్రజగత్తు!

'ఇదిగో! నువ్వు-వాయిల్ చీరలు కాదు-నైలాన్ చీరలు కట్టుకో; వద్దనను; కానీ నన్ను మాత్రం 'పేంటు వేసుకోమనీ, సూటు వేసుకోమనీ ఇబ్బంది పెట్టక!...'

సహకారోద్యమ విజయం పైనే దేశ భవిష్యత్తు ఆధారపడివుంది

—: x :—

ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ప్రారంభోత్సవంలో శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ విలేఖరి). హైదరాబాద్, ఆగస్టు :5—

దేశంలో ప్రైవేట్ బ్యాంకింగ్ వ్యవస్థకు వీలయినంత త్వరలో స్వస్తి చెప్పడం మంచిదని, ప్రైవేట్ బ్యాంకింగ్ వ్యవస్థస్థానంలో సహకార బ్యాంకింగ్ వ్యవస్థ అమలులోకి రాక తప్పదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు స్పష్టంచేశారు.

ఆంధ్ర సహకార బ్యాంకు, హైదరాబాద్ సహకార బ్యాంకుల విలీనంద్వారా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకునకు ప్రారంభోత్సవం జరుపుతూ ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఇప్పటికీ విడివిడిగా వుంటూవున్న ఇతర సహకార సంస్థలను విలీనం చేయడం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు.

సహకారోద్యమంలో పనిచేసేవారు ఇప్పటివలె కొంతకాలాన్ని మాత్రమే సహకార సంస్థల కార్యకలాపాలకు వినియోగించరాదని, భవిష్యత్తులో సహకారోద్యమ కార్యకర్తలు రాజకీయాలలో ప్రవేశించరాదని స్పష్టంచేశారు. దేశంలో సహకారోద్యమం ప్రముఖపాత్రను నిర్వహించవలసి వున్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

సహకారోద్యమంపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి వుందని సహకారోద్యమం విఫలమయిన పక్షంలో, దేశం నాశనం కాగలదని శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటించారు.

ఆంధ్ర ప్రాంతంలోవలె తెలంగాణాలో సహకారోద్యమం వ్యాప్తిలోకి రాలేదని చెపుతూ శ్రీ సంజీవరెడ్డి యింకా యిలా అన్నారు :

"ఏవిధంగా చూసినా రెండు ప్రాంతాలలోని సంస్థలు విలీనం చేయడం తప్పదు. రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం వుంది. ఒకే హైకోర్టు కూడా వుంది. కాని సహకార సంస్థలవంటివి మాత్రమే విడివిడిగా వుండిపోయాయి. రాష్ట్రంలో ఒకేసారి రెండు సంస్థలు వుండడం గందరగోళ పరిస్థితిని సృష్టిస్తున్నది."

"దేశంలో ఇప్పటికీ ప్రైవేట్ బ్యాంకింగ్ వ్యవస్థపై ఆధారపడడం విచారకరం. వ్యక్తిగతంగా నాకు ఒకరిపట్ల ద్వేషంలేదు. కాని ప్రైవేట్ బ్యాంకులను చివరకు తొలగించక తప్పదు."

"సహకార బ్యాంకింగ్ వ్యవస్థను వ్యాప్తిలోకి తీసికొని రావడానికి గ్రామీణ ప్రాంతాలలో ప్రచారం అవసరం. బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తిగా సహకార రంగం క్రిందకు వచ్చినప్పుడే దేశసమస్యల పరిష్కారం సులభమవుతుంది. పారిశ్రామికరంగంలో కూడా సహకార బ్యాంకింగ్ వ్యవస్థను వ్యాప్తి చేయాలి."

"సహకార, కార్యకర్తలకు నిజాయితీ, కష్టపడి పనిచేయడం—ఇవి రెండు చాలఅవసరం. చిన్న బ్యాంకులకు అపెక్స్ బ్యాంకులు ఆర్థిక సహాయం చేయాలి"

ప్రాంతీయ విభేదాలు విస్మరించాలి

"సహకారకార్యకర్తలు ప్రాంతీయ విభేదాలను విస్మరించి పనిచేయాలి. కార్యకర్తలు ప్రాంతీయ విభేదాలకు అతీతంగా వుండి పరిస్థితులకు అనుగుణంగా సర్దుకొనిపోవాలి. 1956 లో ఆంధ్రప్రదేశ్ అవతరించినప్పుడు ఈ ప్రాంతీయ విభేదాలు గురించి అందరం భయపడ్డాము. కాని త్వరలోనే ఈ విభేదాలను అధిగమించగలిగాము"

రెండు బ్యాంకుల విలీనంవల్ల, జీతాలసమస్య, సిబ్బంది నియామకం, మొదలైన సమస్యలు తల ఎత్తగలవని, సిబ్బంది నియామకం విషయంలో విభేదాలకు అవకాశం కలదని ఈ విషయంలో నిష్పక్షికంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ప్రెసిడెంట్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు ముఖ్యమంత్రి అభినందించారు.

బ్యాంకు నిర్వహించే పనిపట్ల ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయంచేసే విషయమై పరిశీలించగలదని శ్రీ సంజీవరెడ్డి హామీయిచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా బ్యాంకు కార్యక్రమాలు వ్యాప్తి ఎంతవరకు జరుగుతున్నదీ పరిశీలించగలదని, సహకార బ్యాంకు ప్రజలకు సేవ చేస్తున్నప్పుడు ప్రభుత్వం తన కర్తవ్యాన్ని నిర్వహించుటలో వెనుకాడదని అన్నారు.

ఆర్థిక, సహకార శాఖలమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజాలకపోయినందున ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ సుబ్బారెడ్డిమాట్లాడుతూ సహకార రంగంలో ప్రత్యేక నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం అవసరమని శ్రీ సంజీవరెడ్డి చేసిన సూచనను బలపరిచారు. సహకార రంగంలో పనిచేయువారు రాజకీయాలలో ప్రవేశించరాదని అన్నారు. సహకారోద్యమం శరవేగంతోవ్యాప్తిస్తున్నందున కార్యకర్తలు తమ పూర్తికాలాన్ని సహకార సంస్థల కార్యకలాపాలకు వినియోగించవలసి వుంటుందని సూచించారు.

సహకార సంస్థల చట్టంలో ప్రస్తుతం అనేక లోపాలు కలవని, ఈ చట్టాన్ని అనుసరించి ఒకసారి అధ్యక్షుడయిన వ్యక్తిని తొలగించడం ప్రభుత్వానికి కూడా కష్టమని అన్నారు. కో—ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు 134 లక్షల లోటు వుండగా, ఆంధ్ర సహకార బ్యాంకు ఒక సంవత్సరంలోనేలోటునుపూడ్చగలిగిందని, ప్రస్తుతం రెండు ప్రాంతాల బ్యాంకులను విలీనం చేయడం ద్వారా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకుకు 20 లక్షల రూపాయల లోటువున్నదని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

రెండు ప్రాంతాల బ్యాంకులను విలీనం చేసిన తరువాత సిబ్బంది నియామకం గురించి విభేదాలను సృష్టించరాదని, బ్యాంకు డైరెక్టర్లకు శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో సహకార సంస్థల రిజిస్ట్రార్‌గా శ్రీ యమ్. పి. కురియన్నను నియమించిన విషయం ప్రస్తావించి, మూడు సంవత్స

(మిగతా 3 వ పేజీలో)

ఇండియా-పాకిస్తాన్ సరిహద్దులలో చైనీస్ సైనిక అధికారుల పర్యటన

—: x :—

భారతదేశానికి వ్యతిరేకంగా సమష్టి గూఢచారి చర్యలు ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 5 :—

భారత - తూర్పుపాకిస్తాన్ సరిహద్దుల కానుకొనివున్న పాక్ ప్రాంతంలో చైనీస్ సైనికనిపుణులు అధికారులు, పర్యటించి పర్యవేక్షణ జరుపుతున్నట్లు నేడిచ్చట తెలియవచ్చింది.

వీరు ఏ ఉద్దేశంతో ఈవిధంగా పరిశీలన కావిస్తున్నదీ స్పష్టంగా తెలియదు కాని, కీలక ప్రాంతాలలో వీరు తిరగడం అనేక సందేహాలకు తావిస్తున్నది.

చైనా, పాకిస్తాన్‌ల మిలాఖత్తు మాటలుదాటి చేతలకు దారితీసినదని, బహుశా భారత దేశానికి వ్యతిరేకంగా సైనికంగా సమష్టి గూఢచారి చర్యలు జరుపుతున్నట్లు భావించవచ్చును.

భారతదేశం, పాకిస్తాన్‌మీద దాడి చేయగలదని తాము భయపడుతున్నట్లు పాకిస్తాన్ నాయకులు గొర్రె — తోడేలు కథలో తోడేలువలె ఎలాగూ బుకాయిస్తున్నారు కనుక, ఈ తోడేలుకు సహాయం చేయడంకోసం సైనికంగా ఏమి జాగ్రత్తలు తీసుకోవాలో, బహుశా, చైనా పాకిస్తాన్‌కు కొన్ని ఎత్తుగడలు బోధించడానికే ఈ ప్రయత్నాలు ప్రారంభించిన దనవచ్చును.

ఇటీవల తూర్పు పాకిస్తాన్‌లో ఈవిధంగా పరిశీలన కావిస్తున్న చైనా సైనికోద్యోగులు 8 గురు కనిపించారు. కరాచీలోని చైనా కార్యాలయానికి సంబంధించిన ఉద్యోగులు చాల తక్కువమంది వున్నారు కనుక, ఇప్పుడు పర్యటిస్తున్న ఈ 8 గురు, కరాచీ కార్యాలయం సైనికోద్యోగులు మాత్రం కాదనేది స్పష్టం.

భారత తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల చేరువను, ఈవిధంగా చైనా సైనికోద్యోగులు పర్యటించడం ఇదే మొదటిసారి. గత అక్టోబరు నవంబరులలో చైనా దురాక్రమణ అనంతరం కలిగిన పరిణామాలలో ఇది ఒకటి.

సిరియాలో కొత్త మంత్రివర్గం

డమాస్కస్, ఆగస్టు 5:— సిరియాప్రధాని సలావద్దీన్ బీటా గతరాత్రి నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటుచేశారు. మంత్రివర్గంలోబాత్‌స్టు పార్టీ, ఇండిపెండెంటు యూనియన్ ప్రతినిధులకు సమానంగా ప్రాతినిధ్యం యివ్వబడింది.

సిరియా విప్లవమండలి అధ్యక్షుడుగా జనరల్ అమీన్ ఎల్‌హాఫిజ్ నియమించబడిన తర్వాత ఈ మంత్రివర్గ పునర్నిర్మాణం జరిగింది.

విదేశపర్యటననుంచి ఆర్. కె. నెహ్రూ పునరాగమనం

న్యూఢిల్లీ, ఆగస్టు5:— భారత విదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ, అయిదు వారాలపాటు సోవియట్‌యూనియన్, యుగోస్లావియా, చెకోస్లవేకియా, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, స్విట్జరులాండ్, ఆస్ట్రియాలలో పర్యటించిన అనంతరం నేడు తిరిగి న్యూఢిల్లీకి విచ్చేశారు.

ఎనిమిదినెలలు మంచుగుహలోగడిపిన భారత సైనికుడు (వార్త 3 పేజీ)

మైనర్ ఇరిగేషన్ పథకాలకు అదనంగా రు. 20 కోట్లు

—: x :—

వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికిగాను ప్లానింగ్ కమిషన్ సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 5:—

వ్యవసాయ ఉత్పత్తులకు తగు ప్రోత్సాహమిచ్చి వాటిని అభివృద్ధిపరచాలన్న దృష్టితో 1963-64 సంవత్సరంలో చిన్నరకం నీటి పారుదల, మొక్కల సంరక్షణ పథకాలకు, ఇంకా ఇతర పథకాలకుగాను అదనంగా రు. 20 కోట్లు కేటాయించాలని ప్లానింగ్ కమిషన్ సిఫార్సు చేసింది.

వ్యవసాయానికి ముఖ్యంగా అవసరమైన ఎరువులు, తదితరమైనవి దిగుమతి చేసుకోడానికి కావలసిన విదేశమారక ద్రవ్యం కేటాయింపును కూడా పెంచవలసిందని ప్లానింగ్ కమిషన్, కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖను కోరింది.

పైన పేర్కొన్న రెండు సూచనలను కూడా ఇప్పుడు ఆర్థికమంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నది.

ఆర్థిక కారణంగా వ్యవసాయోత్పత్తులు దెబ్బతినరాదని ప్లానింగ్ కమిషన్ గట్టిగా భావిస్తున్నది. వివిధ సంస్థలమధ్య సరియైన సమన్వయంలేక, ఋతుపవనాలలో సంభవించే ఒడుదుడుకుల మూలంగా, ఇంకా ఇతర కారణాలవల్ల వ్యవసాయాభివృద్ధి ఇప్పటికే కొంత కుంటు పడుతున్నది.

ప్రణాళికలోని గత రెండు సంవత్సరాలలోను వ్యవసాయానికి తగినంతగా ఆర్థిక కేటాయింపులు జరిగిందని, ఆహార, వ్యవసాయశాఖ ఉపసంఘం సిఫార్సు చేసినమేరకు మొత్తాలు కేటాయించడంలో కొంత తగ్గుదల ఉన్నప్పటికీ, అంత మాత్రంచేత నిధులు చాలలేదని భావించరాదని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయపడుతున్నది.

వ్యవసాయ ఉత్పత్తులు తగ్గడానికి కారణాలు ఏవో పరిశీలించే నిమిత్తం కేంద్ర పరిశీలక బృందాలు ఇటీవల రాష్ట్రాలలో పర్యటించివచ్చి తగు సూచనలు చేశాయి. ఆ సూచనలను అనుసరించే ఎరువులు, ముఖ్యంగా దిగుమతి చేసుకోడానికి కావలసిన విదేశమారక ద్రవ్యంలో హెచ్చు కేటాయింపులు, చిన్ననీటి పారుదల పథకాలకు అదనపు కేటాయింపులు చేయాలని ఇప్పుడు ప్లానింగ్ కమిషన్ సిఫార్సు చేసింది.

ఆహార ఉత్పత్తి అంచనాల అంకెలను మాత్రం కమిషన్, ఆహార మంత్రిత్వ శాఖకు అందజేయలేదని ప్లానింగ్‌కమిషన్ వర్గాలవారు వెల్లడించారు.

'మాఫిలిండో' సమాఖ్య ఒడంబడికపై సంతకాలు

మనిలా, ఆగస్టు 5:— 'మాఫిలిండో'సమాఖ్య ఒడంబడికపై ఇండొనేసియా, మలయా, ఫిలిప్పీన్స్ దేశాల అధిపతులు సంతకాలు చేశారు. ప్రెసిడెంట్ సుకర్నో, మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్, ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ మాకపాగల్ తమ తమ దేశాల తరఫున ఒడంబడిక పత్రంపై సంతకాలు చేశారు.

మనిలాలో వారంరోజులుగా ఈ మూడు రాజ్యాల శిఖరాగ్రసభ జరుగుతూవుంది.మలయేసియా నిర్మాణంపై మూడు రాజ్యాల మధ్య విభేదాలు పొడసూపినందున సమావేశాన్ని పొడిగించవలసివచ్చింది.

న్యూఢిల్లీ, ఆగస్టు 5:—దేశ రక్షణచట్టం క్రింద, తమను నిర్బంధించడం రాజ్యాంగవిరుద్ధమని డిటెన్యూల తరఫున దాఖలు చేయబడిన 14హెబియస్‌కార్పస్ పిటిషన్‌లపై ఉభయపక్షాల వాదన, నేడిచ్చట సుప్రీం కోర్టులో 7 గురు ప్రత్యేక న్యాయమూర్తుల ఎదుట ప్రారంభమైనది.

ఈ దిగువ అడ్రసు గుర్తుంచుకోండి!

నారాయణ్ రేడియో స్టోర్సు

ఫోను నెం. 689, విసెంటురోడ్డు
విజయవాడ-2

ఒకనాడు మీరు కూడా
"బుష్" రేడియో కొంటారు.

పేరా దాగా కారును
ఐరిస్ ఇంకులు
రీసర్చి కెమికల్ లేబరేటరీస్
కింగుశారా—12 ఎ.డాను—20

స్టాకు నుంచి లభిస్తున్నవి
దిగుమతి చేయబడిన పోర్టబుల్ స్ప్రే పెయింటింగ్ యూనిట్, ప్రెషర్‌టాంకు, ట్రాలీమీద సింగిల్ ఫేజ్-230 వోల్టుల మోటార్‌తో సంపూర్ణమైనట్టిది.
పి. రాయ్ అండ్ కంపెనీ,
పోస్టుబాక్సు నం. 139-A,
బొంబాయి-1. బిఆర్.

శ్రీశైలం ప్రాజెక్టు సవరణ

ఆంధ్రప్రభ 24—7—63 తేదీ 4 వ పేజీ 3, 4 కాలముల దిగువనున్న ప్రకటనలో
కే. సుబ్బారెడ్డి
అనే పేరు బదులు
ఎం. సుబ్బారెడ్డి
శ్రీశైలం ప్రాజెక్టు, మేజర్ బిల్డింగ్ పనుల కంట్రాక్టరు అని చదువుకొనవలెను.

ఉచిత చికిత్స
బొల్లి వగైరాలకు
మేము ఒక బుడ్డి మందు
ఉచితంగా యిస్తాము.
వాడి చూడండి.
ARUN PHARMACY, N.22
P. O. Katrisarai (Gaya)

మాస్కో ఒడంబడికను ఖండిస్తూ చైనా ప్రకటన

అవమానకరంగా ఉన్నదని ఇజ్వెస్తియా విమర్శ

మాస్కో, ఆగస్టు 5:— మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పాటవపరీక్షలపాక్షిక నిషేధఒడంబడికను ఖండిస్తూ చైనా చేసిన ప్రకటన అవమానకరమైనదని, సోవియట్ ప్రభుత్వ వార్తాపత్రిక నిన్న విమర్శించింది. రష్యా చర్యకు, ఒడంబడిక పక్షాలకు చైనా ఆపాదనలు కల్పించినదని ఇజ్వెస్తియా వ్యాఖ్యానించింది.

శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు అంత్యక్రియలు

సోమవారంనాడు విజయవాడలో కిరాణావర్తకుల హర్తాళ్

విజయవాడ, ఆగస్టు 5:— శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు, భౌతికదేహాన్ని మొన్నరాత్రి 12 గంటలకు రాజమండ్రినుంచి ఇక్కడకు తీసుకు వచ్చారు. వారి భౌతికదేహానికి నిన్న మధ్యాహ్నం రెండుగంటలకు అంత్యక్రియలు జరిగాయి. నిన్న శ్రీ వెంకటేశ్వర్లుగారి భౌతికదేహాన్ని పెద ఊరేగింపుగా ఉదయం 11—30 గంటలకు శ్మశానవాటికకు తీసుకువెళ్లారు.

అంతకుముందు శాసనసభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు, శ్రీయుతులు మద్ది సుదర్శనం, టి. ఆర్. భగవత్, పి. జి. షెన్‌బాగ్, గుడివాడ ప్రేమరాజు, పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, గ్రంధి లక్ష్మణస్వామి, ఆంధ్రా బ్యాంకు అసిస్టెంటు జనరల్ మేనేజర్లు శ్రీ ఆర్. వి. నరసింహారావు, కె. వి. శివరామశర్మ, స్థానిక ఆంధ్రాబ్యాంకు శాఖ ఏజెంట్లు, శ్రీ చుండూరి వెంకటరెడ్డి, శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, శ్రీ పచ్చున పాపయ్య గార్లు శ్రీ వెంకటేశ్వర్లుగారి ఇంటికి వెళ్లి అంతిమదర్శనం చేసుకుని శ్రద్ధాంజలులు ఘటించారు.

హర్తాలు

నేడు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లుగారి మృతికి సంతాపం తెలియజేస్తూ విజయవాడలోని రిటైల్ కిరాణా మర్చంట్సు అసోసియేషన్ సభ్యులు అంతా హర్తాలు జరిపారు.

కేరళలో వ్యవసాయ సంబంధాల కొత్త బిల్లు

త్రివేండ్రం, ఆగస్టు 5:— వ్యవసాయ సంబంధాల కొత్త బిల్లును కేరళలో కాంగ్రెస్ లెజిస్లేటర్లు నిన్న ఆమోదించారు. కమ్యూనిస్టు చట్టం స్థానే ఇది ప్రవేశపెట్టబడుతుంది. వచ్చేనెల మధ్యలో సమావేశం కానున్న అసెంబ్లీలో ఈ బిల్లును ప్రవేశపెడతారని అనుకుంటున్నారు. కమ్యూనిస్టు చట్టంలో కఠినత్వాన్ని సడలించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడినది.

కొయ్యలగూడెంలో చక్కెరకు కటకట

కొయ్యలగూడెం, ఆగస్టు 5:— కొయ్యలగూడెంపంచాయతీలో ఏడు గ్రామములు ఉన్నవి. కొయ్యలగూడెం హైస్కూలు సమితి ఆఫీసు, ఇంకను అనేక ఆఫీసులు ఉన్నవి. స్థానిక ప్రజలుగాక అనేకమంది ఆఫీసర్లు ఉన్నారు. కాఫీ హోటళ్లు చాలా హెచ్చుగా ఉన్నవి. కొయ్యలగూడెంకు నెలకు 30 బస్తాలు పంచదార ఖర్చులయ్యేది. ప్రస్తుతం కొయ్యలగూడెంతో సహా ఈ పంచాయతీలోని ఏడు గ్రామములకు 4 బస్తాల 8 కిలోల పంచదార చాలక ఇప్పటు చాలా ఇబ్బంది పడుచున్నారు. ప్రభుత్వంవారు కనీసం 16 బస్తాలు పంచదారఅయినా ఇచ్చిన బాగుండునని ప్రజలనుకుంటున్నారు.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర
శ్రావణ బహుళ పాడ్యమి
1963 ఆగస్టు 6, మంగళవారం
పాడ్యమి ప 1—47
... రా 11—14
వర్జ్యం లేదు

సత్యపథంలో ప్రయాణం

మానవుడు ఒకపాటి సత్యమునుండి అధిక సత్యమునకు ప్రయాణిస్తూ ఉంటాడు. ఏ... ములలో అధమాధమములు పరమార్థములకు అసపారాలు. జ్ఞానం మెట్టు మెట్టుగా వెలుగుతుంది. పిశాచారాధనకూడ నిత్య సత్యమైన బ్రహ్మమునకు అపసారమై. అన్నిమతాల్లోనూ సత్యం ఎక్కువగానో, తక్కువగానో ఉన్నది. ఏ మతంలోనూ సమగ్ర సత్యం లేదు.
— శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 6, మంగళవారం

పంచదార సమస్య

దేశంలో పంచదార ఉత్పత్తిని ఈ సంవత్సరం కనీసం 5 లక్షల టన్నులు పెంచడానికి కేంద్ర ఆహారమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ఇప్పటికైనా వేగిరపడుతున్నందుకు సంతోషించవలసిందే. ఉత్పత్తిని త్వరలో ఎక్కువచెయ్యడం ద్వారా తప్ప నేడు దేశంలో పంచదారకొరకై ప్రజలు పడుతున్న కటకట నివారణకావడం సాధ్యంకాదు.

ఇతర దేశాలకు కొంత పంచదార ఎగుమతి అవుతూవున్నప్పటికీ నిజానికి దేశంలోపల ప్రజల అవసరాలకు సరిపడిన పంచదార లేకపోలేదు. కాని, ఆ ఉన్నది సరిగా పంపిణీకాక పోయినప్పుడు, కొరత పరిస్థితులేర్పడి, అది కారణంగా అమ్మకందారులు సరకు దాచి చీకటి బజారులో అమ్మడం, కొనుగోలు దారులు అవసరాన్నిమించి కొని నిల్వ చేసుకోడం ప్రారంభించేసరికి, కొరత మరింత విస్తరించడం సహజమేకదా.

పంచదారకు నేడు దేశంలో ఏర్పడిన కటకట ఇటువంటిదే. లేనికొరతను ఉన్నట్టు కనిపింపచేసే పరిస్థితులు దాపురించాయి. దీనిని తమ స్వార్థానికి ఉపయోగించుకొనజూచే వ్యాపారస్తులెప్పుడూ ఉండనే ఉంటారు. పంచదార ముందెక్కడ దొరక్కపోతుందోనన్న భయంకొద్దీ ఎక్కువగా కొని నిల్వచేసుకునే ప్రజల మూలంగాకూడా పరిస్థితి మరింత విషమిస్తుంది. అంతట కంట్రోలని, రేషనింగని ప్రభుత్వంపరిస్థితిని చక్కజేయడానికి నానాశ్రమలూ పడవలసివస్తుంది.

ఇంతాచేస్తే శ్రమ అధికం, ఫలం స్వల్పం అన్నట్లవుతుంది. కంట్రోలు, రేషనింగుల చాటుననే కుటిలవ్యాపారాలన్నీ సాగిపోతూవుంటాయి. కంట్రోలు పెట్టకుండావుంటే పరిస్థితి మరీ విషమించిపోతుంది. ఇటిసందిగ్ధావస్థనుంచి దేశానికి విముక్తి కల్పించాలంటే, ఉత్పత్తిని త్వరితంగా పెంచడానికి గట్టికృషి చెయ్యడం తప్ప మార్గాంతరం లేదు. చాలీచాలని ఉత్పత్తి ఎప్పుడూ అనర్థదాయకమే.

కనుకనే, అధికతరోత్పత్తి సాధించే ఉపాయాలను గురించి ఆంధ్ర, మైసూరు, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతించడానికి శ్రీ పాటిల్ హైదరాబాదు వచ్చారు. ఈ మూడురాష్ట్రాలూ పంచదార ఉత్పత్తిలో ప్రముఖస్థానం వహిస్తూవున్నట్టివి. చెరకుపంట పెరగడానికీ, పంచదార మిలుల ఉత్పత్తి పెరగడానికీ తగిన చర్యలు తీసుకోడానికి సంకల్పించబడింది.

ఎక్కువపంట పండించడానికి చెరకు ఉత్పత్తిదారులకు విశేష ప్రోత్సాహం కల్పించడం చాల అవసరమే. పండినపంటలో విశేషభాగం పంచదార మిల్లులకు సరఫరా అయ్యేటట్టు చూడవలసిన బాధ్యతకూడా ఉన్నది. ఇటీవల దేశంలో బెల్లపు ధరకూడ పెరగడంతో చెరకుపంట విశేషభాగం బెల్లపు పరిశ్రమకు మళ్లడం సంభవిస్తూవున్నది. దీని నరికట్టి, పంచదార మిల్లులకు చెరకు సరఫరా సమృద్ధిగా కొనసాగేటట్టు ప్రత్యేకసదుపాయాలు కల్పించడం చాల అవసరం.

ఇందులో ఇంకొక ఉపద్రవం(?) పేచీకూడా వున్నది. బెల్లంగిరాకీ కావడానికి దొంగసారా కాపు వ్యాపారం విపరీతంగా పెరగడం ఒక ముఖ్యకారణమని చెప్పక తప్పదు. మద్యనిషేధం అమలులోవున్న రాష్ట్రాలో ఈవ్యాపారం యథేచ్ఛగా సాగిపోతున్న లక్షణాలు కనుపిస్తున్నాయి. ఈ వైపరీత్యాన్ని అరికట్టగల శక్తిసామర్థ్యాలు రాష్ట్రప్రభుత్వాల్లో మృగ్యంగా వున్నవనే చెప్పాలి. ఇట్టి పరిస్థితిలో పంచదారగా మారవలసిన చెరకురస మెంతో మద్యంగా మారి మన మద్యనిషేధ ప్రయత్నాన్ని వికటంగా పరిహసిస్తూ వున్నది. దొంగసారా వ్యాపారాన్ని అరికట్టవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వాలదన్నారు శ్రీ పాటిల్. దీనికి రాష్ట్రప్రభుత్వాలు ఏమి సమాధానం చెప్పుతాయో!

ఏమైనప్పటికీ దొంగసారా వ్యాపారాన్ని రాష్ట్రప్రభుత్వాలు అరికట్ట గలిగేదాకా పంచదార సమస్య పరిష్కారం కాకుండా వుండటానికి వీలులేదు. లేని కొరత ఉన్నట్టు కల్పించి దుర్వ్యాపారులు ప్రజను అగచాట్లపాలు చెయ్యడానికి వీలులేకుండా దేశంలో పంచదార ఉత్పత్తిని అధికతరం చెయ్యడానికి విశేష ప్రయత్నాలు కొనసాగించి తీరవలసినదే. అంతవరకూ ఈ సమస్య పరిష్కారం కాదు.

కార్మికులతో రాష్ట్రపతి గోష్ఠి

హైదరాబాద్, ఆగస్టు 5:— కార్మికవిద్యాకేంద్రంలో శిక్షణపొందుతున్న పనివారినీ, ఆఫీసర్లనూ రాష్ట్రపతినిలయంలో నిన్నరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ కలుసుకున్నారు.

ప్రాంతీయ డైరెక్టరు డాక్టర్ సయ్యద్ అలి మహమ్మద్ మూసవి ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కేంద్రం కార్యకలాపాలను స్థూలంగా తెలియజేశారు.

రాష్ట్రపతి కార్మికులతో 20 నిమిషాలు గడిపారు. ప్రతివారినీ కలుసుకుని యోగక్షేమాలు అడిగారు.

రాష్ట్రపతి నిలయంలో కార్మికులు రాష్ట్రపతిని కలుసుకోవడం ఇదే మొదటిసారి.

'ఆంధ్ర మహాభారతం' ఆవిష్కరణ

హైదరాబాద్, ఆగస్టు 5.— ఉస్మానియా యూనివర్సిటీ తెలుగుశాఖ తరఫున ప్రచురింపబడిన 'ఆంధ్రమహాభారత' సంపుటాన్నిరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ ఆవిష్కరించారు.

ప్రొఫెసర్ కె. లక్ష్మీరంజనం, పి. రంగాచార్యులుగార్లు సంపుటాన్ని రచించారు.

రాష్ట్రపతి రచయితలను ఆశీర్వదించారు. ఆంధ్రరచయితలసంఘం ప్రచురణలను శ్రీ లక్ష్మీరంజనం రాష్ట్రపతికి బహూకరించారు. శ్రీరంగాచార్యులువారు వ్రాసిన 'ప్రతాపరుద్రీయ గోభూషణం' తెలుగుప్రతిని బహూకరించారు.

రక్షణకృషిపై నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రాలు

హైదరాబాద్ మేయరు సూచన

హైదరాబాద్, ఆగస్టు 5:— రక్షణకృషిపై నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రాలు కేవలము సినిమాహాలులలోనేగాక విడిగాకూడా పెద్దఎత్తున ప్రజలకు చూపించడం అవసరమని హైదరాబాద్ మేయర్ శ్రీమతి కుముదినీదేవి నిన్న ఇక్కడ అన్నారు.

ఫిలింసు డివిజన్ నిర్మించిన కొన్ని డాక్యుమెంటరీ చిత్రాలను నిన్న ఇక్కడ ప్రదర్శించిన సందర్భంగా ప్రసంగిస్తూ, సరిహద్దులలోని తాజా పరిస్థితినిబట్టి రక్షణకృషి కార్యక్రమాలను ఏమాత్రం సడలించరాదని ఆమె అన్నారు.

వియెంట్యేన్, ఆగస్టు 5:— ఖాంగ్‌ఖేలో పథేట్‌లావో ప్రధాన కార్యాలయాన్ని శ్రీ గుణదేవియా, వాతావరణం సరిగా లేనందువ, సందర్శించడానికి నిన్న వీలులేకపోయింది. ఇండియన్ బృందాన్ని తీసుకవెడుతున్న హెలికాప్టర్ విమానం వెనుకకు తిరిగి రావలసివచ్చింది.

చైనా ఎప్పుడుఏమిచేయగలదో చెప్పడం కష్టం

పాకిస్తాన్ వైఖరి దానికి తగినట్లుగానే ఉన్నదని శ్రీ చాలిహా హెచ్చరిక

షిల్లాంగ్, ఆగస్టు 5:— పాకిస్తాన్ ఇటీవల అనుసరిస్తున్న ధోరణులదృష్ట్యా ఆ దేశానికి సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవాలనే ఉద్దేశ్యమే లేనట్టు స్పష్టమవుతున్నదని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమల్‌ప్రసాద్ చాలిహా నిన్న ప్రకటించారు.

ప్రపంచయుద్ధం రావాలని ప్రస్తుత మానవాళి మారణహోమమై దాని శిథిలశకలాలపై నూతన సమాజ నిర్మాణం గావించాలని కలలుకంటున్న చైనా ఎంతకైనా వెనుదీయదని, ఎప్పుడు ఎటువంటి ఉపద్రవం చైనావల్ల సంభవిస్తుందో చెప్పలేమని శ్రీ చాలిహా వెల్లడించారు.

కచార్ జిల్లాకు చెందినలాతీతిల్లా ప్రాంతంపై ఇటీవల భారత సాయుధ దళాధిపతి (బ్రిగేడియర్)కితూర్పుపాకిస్తాన్‌రైఫిల్స్‌డిప్యూటీడైరెక్టర్‌కు మధ్య జరిగిన చర్చలలో ఒప్పందం కుదిరిందని, తరువాత ఆ ఒప్పందానికి వక్రభాష్యం చెప్పి పాకిస్తాన్ మన భూభాగంలోనికి చొచ్చుకు వచ్చిందని శ్రీ చాలిహా వెల్లడించారు.

పుత్ని, దంబారీ మున్నగు వివాదగ్రస్త గ్రామాలను దాటి పశ్చిమంగా భారత సాయుధ దళాలు, వాటికి తూర్పుగా పాకిస్తానీ సేనలు రాకూడదని ఒప్పందంలో నిర్ణయించబడిందని యథాతథ స్థితిలో ఆ గ్రామాల పాలనాధికారం ఇండియాకే ఉండాలని అంగీకరించబడగా తరువాత పాకిస్తాన్ స్వవచనవ్యాఘాతం చేసుకుని ఒప్పందం త్రోసివేసిందని శ్రీ చాలిహా వివరించారు. అధీనరేఖను మరోవిధంగా నిర్ణయిస్తూ పాకిస్తాన్ మనభూభాగంలోకి వచ్చి మనదళాలకదలికలనే నిరోధించే స్థితికి వచ్చిందని, ఇందుకు ఒప్పందంలో ఇండియా అంగీకరించే లేదని శ్రీ చాలిహా ప్రకటించారు.

ఉత్తరసరిహద్దులపై చైనీస్ సేనల కేంద్రీకరణ భారతదేశానికి ఎల్లప్పుడూ ఉపద్రవంగానే ఉండగలదని మనం అప్రమత్తులమై కడుజాగరూకతతో మెలగాలని శ్రీ చాలిహా నిన్న విలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ సూచించారు.

అహర్నిశం అనుక్షణం చైనాప్రవర్తనను గమనిస్తూ ఉండాలన్నారు.

అస్సామ్ ప్రజలు జాగరూకులై ఎట్టి అవాంతరాన్నైనా ఎటువైపునుంచి దురాక్రమణ జరిగినా ప్రతిఘటించా లన్నారు.

'చైనీస్ ఎప్పుడు ఏమిచేస్తారో చెప్పడానికి వీలులేదు. గతమాసం రష్యాతో జరిపిన చర్చలలో చైనా ప్రపంచయుద్ధానికి తాను వ్యతిరేకిని కానని చెప్పింది. ప్రస్తుత మానవతరం అంతరిస్తే ఆ మానవనాగరకతా శిథిలశకలాలపై నవసమాజనిర్మాణం సాగించగలనని గర్వోక్తులు పలికింది. ఇటువంటి అభిప్రాయాలు ప్రకటించే దేశం ఎంతకైనా తెగించగలదని ... స్పష్టమని శ్రీ చాలిహా వ్యాఖ్యానించారు.

అంతరంగికసంక్షోభం కలిగించే నిమిత్తం క్రితంసారి దాడిచేసినప్పుడు నేఫాలో చైనా కమ్యూనిస్టు ప్రచారకేంద్రాలను నెలకొల్పినదీ లేనిదీ తమకు తెలియదని శ్రీ చాలిహా వివరించారు. ఉన్నకొద్దికాలంలోనే చైనీస్ స్థానిక కొండజాతుల మతి మార్చడానికి యత్నించారని, కాని నేఫాప్రజలు ఇండియాకు విశ్వాసపాత్రులై ఉన్నారని అంతేకాక రెండవసారి దండెత్తితే శత్రువును తీవ్రంగా ప్రతిఘటించడానికి కృతనిశ్చయులై వున్నారని చెప్పారు.

సంపర్కాంగదళాలు అప్రమత్తకుండా, శత్రుప్రతినిధులు వాతావరణం ప్రమాదకలుషితం చేయకుండాకేంద్రంగట్టిబందోబస్తుచేసెందన్నారు.

'1962లో వలెనే తిరిగి దండయాత్ర జరిగితే అస్సాం దానితాలిదెబ్బను స్వీకరించవలసివస్తుంది. కృతనిశ్చయులైన ప్రజలు మాత్రమే అట్టిదానిని భరించి ప్రతిఘటించగలరు. అందుకై మన ప్రజలు అప్రమత్తులై, జాగరూకులై సంసిద్ధులై ఉండాలి' అని శ్రీ చాలిహా వివరించారు.

రుమేనియన్ నిపుణుల బృందం

ఈవారాంతంలో ఇండియాకు వస్తున్నదని ప్రకటన

గౌహతి, ఆగస్టు 5:— రుమేనియన్ ప్రభుత్వ పెట్రోలియం శాఖ ఉపమంత్రి నాయకత్వాన రుమేనియన్ నిపుణుల బృందం ఈ వారాంతంలో ఇక్కడకు రానున్నది. గౌహతి నూనె శుద్ధి కర్మాగారంలో కొకోసింగ్ విభాగాన్ని పరిశీలించి, దానిని మరమ్మతు చేయడానికి ఈ బృందం వస్తున్నదని కేంద్ర గనులు, ఇంధనాలశాఖ మంత్రి శ్రీ అలగేశన్ తెలియజేశారు.

ఎగువ అస్సాంలోని నూనెగనులను సందర్శించడానికి శ్రీ అలగేశన్ నిన్న విమానంలో వెళ్ళారు. ఆయిల్ ఇండియా లిమిటెడ్, బర్మా ఆయిల్ కంపెనీ ... ఈ నూనెగనులు ఏర్పాటుచేస్తున్నది.

నిరుద్యోగసమస్యాపరిష్కారానికి ప్రజలు ప్రయత్నం చెయ్యాలి

—ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సూచన

హైదరాబాద్, ఆగస్టు 5:— నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రజలు చొరవ తీసుకుని స్వయంగా కృషి చేస్తూ ప్రభుత్వ సహాయం పొందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న ఇక్కడ పురానాబస్తీలో జరిగిన స్వర్ణోత్సవ సభలో సూచించారు.

ప్రజలు తమపట్ల ప్రదర్శిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రభుత్వం వారి సమస్యలను పక్షపాతంలేకుండా పరిష్కరించడానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

అంతకుముందు వివిధ వర్గాలకు, సంస్థలకు చెందిన 5 వేలమంది ప్రజలు ముఖ్యమంత్రినీ, రాష్ట్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్‌నూ ఊరేగించారు.

పలుసంస్థల ప్రతినిధులు వారికి ఘనంగా పూలమాలలువేశారు.

పాతబస్తీ స్వర్ణోత్సవ సంఘంనిన్న శ్రీ సంజీవరెడ్డిని సన్మానించి రు 3,100ల నిధిబహూకరించారు. ఆయన ఆసొమ్మును ఆప్రాంతంలోని బీద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చుచేయమని శ్రీ మీర్‌అహ్మద్‌అలీఖాన్‌కు ఇచ్చారు.

ముస్లింలు ... అభివృద్ధి కార్యక్రమాలలో ఎక్కువగా కృషిచేయాలని శ్రీ సంజీవరెడ్డి వారికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వారి అభివృద్ధిపట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతున్నదన్నారు.

ప్రభుత్వంలో ముస్లింలకు తగు ప్రాతినిధ్యంలేదనే మాటగాని, వారిని నిర్లక్ష్యం చేస్తున్నమాటగాని వాస్తవంకాదని ముఖ్యమంత్రి అన్నారు.

ముస్లింల విద్యాభ్యాసానికి ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.

మీర్ అహ్మదాలీఖాన్ తమప్రసంగంలో శ్రీ సంజీవరెడ్డి నాయకత్వానికి జోహార్లర్పిస్తూ, మైనారిటీల అభివృద్ధిపట్ల ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీయుతులుబి.రామ్‌దేవ్,రామకిషన్, ఖాదర్‌ఖాన్ ప్రభృతులు ప్రసంగించారు.

మీర్‌అక్బర్‌ఆలీ నాసిరిఅభినందనలు తెలిపారు.

"యూరప్ విభజనకు దారితీసే ఒప్పందానికి సమ్మతించరాదు"

హారిమన్ ప్రకటన

వాషింగ్‌టన్, ఆగస్టు 5:— బెర్లిన్‌నగరంలో తన హక్కుల రక్షణకు బలప్రయోగపద్ధతిని విడనాడడానికి అమెరికా అంగీకరించదని అమెరికా ఉపవిదేశాంగమంత్రి హారిమన్ నిన్న టెలివిజన్ గోష్ఠిలో ప్రకటించారు. ఉత్తర అట్లాంటిక్, వార్సా కూటాల మధ్య నిరాక్రమణసంధి జరగాలన్న సూచనపై ప్రశ్నించగా హారిమన్ పైవిధంగా అన్నారు.

బెర్లిన్ విషయంలో ఆత్మరక్షణకు వీలులేని పరిస్థితికి అమెరికా అంగీకరించబోదని హారిమన్ స్పష్టం చేశారు. యూరపును రెండు కూటాలుగా శాశ్వత విభజనను అంగీకరించే ఒడంబడికను ఎన్నటికీ అంగీకరించరాదని అన్నారు.

తూర్పు యూరప్ సోషలిస్టు రాజ్యాలపై రష్యా ఒత్తిడి ఇటీవల తగ్గినదని, ఈ రాజ్యాలు క్రమంగా స్వతంత్ర ప్రతిపత్తిని అందుకుంటున్నవని హారిమన్ పేర్కొన్నారు. ఇటీవలిఅణ్వస్త్రపరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడిక కుదుర్చుకోడానికి మాస్కోలో అమెరికా తరఫున సంప్రతింపులు సాగించిన వ్యక్తిగా హారిమన్ అందరకు సుపరిచితుడే.

దక్షిణ వియత్నాంలో మరొక బౌద్ధభిక్షువు ఆత్మార్పణ

సైగాన్, ఆగస్టు 5:— బౌద్ధులపట్లదక్షిణవియత్నాం ప్రభుత్వ విధానానికి నిరసనగా మరొక బౌద్ధ భిక్షువు నిన్న ఆత్మార్పణచేశాడు. సైగాన్‌కు 45 మైళ్లదూరంలో సముద్రతీరానవున్న పాంటిమిట్ అనునగరంలో ఈసంఘటన జరిగింది.

పాంటియాట్ నగరంలో యుద్ధవీరులస్మారక చిహ్నాలముందు నడివీధిలో ఈ బౌద్ధభిక్షువు తన శరీరానికి నిప్పంటించుకొని ఆత్మార్పణ కావించారు. దక్షిణ వియత్నాంలో ఇలాంటి సంఘటనజరగడంఇది రెండవసారి.

బొకారో ప్రాజెక్టుకు అమెరికన్ సహాయం

ప్రతిఘటించడానికి కొత్త పన్నాగం

వాషింగ్టన్, ఆగస్టు 5:— బొకారో ప్రాజెక్టుకు అమెరికా సహాయాన్ని ప్రతిఘటిస్తున్న వ్యక్తులు ఇప్పుడు పరోక్షంగా అడ్డుతగలడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలు కాంగ్రెస్ దృక్పథంలో కొత్తగా అనిశ్చిత భావాన్ని ప్రవేశపెడుతున్నాయి.

సెనేట్ విదేశ సంబంధాలకమిటీ శుక్రవారం ఒక సవరణను అసంపూర్తిగా పరిశీలించింది. ఈ సవరణను డెమొక్రాటిక్ సెనేటర్ ఫ్రాంక్ లాషే ప్రతిపాదించారు. ప్రయివేటు సంస్థలతో పోటీ వడే ప్రభుత్వప్రాజెక్టులకు సహాయం చేయకూడదని ఈ సవరణ ప్రతిపాదించ బడినది.

స్కౌటు అండ్ గైడ్సు అధ్యక్షుడుగా శ్రీనగేశ్ ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 5:— భారత్ స్కౌట్సు అండ్ గైడ్సు ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షుడుగా రాష్ట్రగవర్నరు, జనరల్ ఎస్. ఎమ్. శ్రీనగేశ్ ఎన్నికైనారు.

రాజభవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్, బేగంనవాబ్ అలీ యార్‌జంగ్, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ జె. వీరాస్వామి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాంట్ (స్టేట్ కమిషనర్) శ్రీ హెచ్. ఎం. ఎస్. ... (కమిషనర్) శ్రీమతి జవ్. ఆర్. రాంజీ స్టేట్ కమిషనర్ గైడ్స్, శ్రీ నారాయణదాస్ కోశాధికారిగాను ఎన్నికైనారు.

కార్యదర్శి శ్రీ డి. ఎస్. రాజారావు అభినందనలు తెలిపారు.

సినిమా ప్రదర్శనల అనంతరం జాతీయగీతాలాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 5:— దేశంలోని సినిమాహాల్స్ అన్నిటా మ్యాటినీ, సాయంకాల ప్రదర్శనల అనంతరం జాతీయ గీతాలాపన జరుపాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

జాతీయ రక్షణ సమితి ప్రజా సంబంధాల శాఖ చేసిన సూచనం మేరకు భారత చలనచిత్ర విభాగంవారు జాతీయ పతాకం వర్ణచిత్రాన్ని దానిపై జాతీయ గీతం ప్రథమ చరణం 'ట్రాక్'ను ఏర్పాటుచేసి విడుదల చేయనున్నారు.

జనరల్ అసెంబ్లీకి హాజరుకావాలని బెన్‌బెల్లా నిర్ణయం

డాకర్, ఆగస్టు 5:— ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి తాను హాజరు కాగలనని ఇతర ఆఫ్రికన్ రాజ్యాల అధిపతులు సమితి సమావేశంలో పాల్గొనగలరని ఆశిస్తున్నానని అల్జీరియా ప్రధాని బెన్‌బెల్లా ప్రకటించారు. ఆఫ్రికా ఐక్యత సాధనాసంస్థ విదేశాంగ మంత్రులు సమావేశానికి హాజరు కావడానికి బెన్‌బెల్లా ఏర్పాట్లు ...

లేఖలు:

పాఠ్యపుస్తకాలలోని దోషాలు

ఆర్యా,

ఆంధ్రప్రదేశ ప్రభుత్వం 1 నుండి 5వ తరగతి వరకు గల పాఠ్యగ్రంథములన్నిటిని జాతీయముచేసి ప్రచురిస్తున్నది. కాని, గ్రంథరచయితలు ఒకే విషయమునుగూర్చి వ్రాయునపుడు కొన్ని కొన్ని చోట్ల సమన్వయం కుదరడంలేదు. కాన యిట్టి పొరపాట్లను మున్ముందు ముద్రణలందు సవరింప విజ్ఞప్తి. గ్రంథమూల్యములు తగ్గించి పేదవిద్యార్థులకు అందుబాటులో ఉండునట్లు చేయుట వాంఛనీయం. మచ్చుకు క్రింది విషయాలు పరిశీలించండి:

భారత ధర్మమును ప్రబోధించుటకై తన కుమారుని, కుమార్తెను సింహళమునకు పంపెను. (5త. తెలుగు పుట. 8)

ఇతర దేశములందు బౌద్ధమతము వ్యాప్తి చేయుటలో అశోకునకు అతని సోదరు డగు మహేంద్రుడు, సోదరి అగు సంఘమిత్ర ఎక్కువగా తోడ్పడిరి. (5త. సాంఘిక శాస్త్రం.పు80)

అశోకుని సోదరుడగు మహేంద్రుడును, అతని కుమార్తెయగు సంఘమిత్రయు యిటి ప్రచారమునకై విదేశములకు పోయిరి.
(4త. సాంఘికశాస్త్రం. పుట 62)

మహమ్మదు క్రీ. శ. 517లో జన్మించెను.
(4త. తెలుగు పుట 55)

మహమ్మదు క్రీ. వె. 570 వ సంవత్సరమున అరేబియాదేశములోని మక్కా నగరమున జన్మించెను. (4త. సాంఘికశాస్త్రం. పుట68)

1. దక్షారామము 2. కాళేశ్వరము 3. శ్రీశైలములలోని శివలింగములను త్రిలింగములందురు.
(3త. తెలుగు పుట 2)

1. శ్రీశైలము 2. శ్రీకాళహస్తి 3. దక్షారామము—అను ఈ మూడు స్థలములలో గల లింగములకు త్రిలింగములని పేరు.
(4త. తెలుగు పుట 44)

అక్కన్న, మాదన్న మొదలగు గొప్పమంత్రులు. (3త. తెలుగు పుట. 4)

అక్కన్న సేనాపతి, మాదన్న మహామంత్రి.
(5త. తెలుగు పుట 46)

మనరాష్ట్రంలోని ''మాచ్‌ఖండ్'' లేదా ''మత్స్య కుండ''మను జలవిద్యుత్కేంద్రము ఇందే కలదు (4త. తెలుగు పుట 66)

ఒరిస్సా రాష్ట్రములో ''మాచ్‌ఖండ్'' అను మరియొక ప్రాజెక్టుకూడ కలదు.
(4త. సాంఘికశాస్త్రము. పుట 14)

ఇప్పుడు విశ్రాంతి తీసుకొనుచు దేశసేవలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ కాలము గడుపుచున్నారు. (5త. తెలుగు పుట 3)

వేమన పదునారవ శతాబ్దియందు దుండినవాడని తోచుచున్నది. (5త. తెలుగు పుట29)

శ్రీ రాళ్ళపల్లి. అనంతకృష్ణశర్మగారు 'వేమన' అను పరిశోధనాగ్రంథములో వేమన 18 వ శతాబ్దివాడని నిరూపించియున్నారు.
(5వత. తెలుగు 10 వ పాఠము)

జపాను ప్రజలు—ఈపాఠములో 'జపాను వరిసాగు పద్ధతి' ప్రస్తావించిన బాగుండెడిది.

'జిజియాపన్ను' తొలగించి హిందువుల ప్రేమకు పాత్రుడయ్యెను. (5త.తెలుగుపుట71)

.....జిజియావంటి అన్యాయపు పన్నులను తీసివేసెను. (5త.సాంఘికశాస్త్రం పుట108)

జిజియాపన్ను అనేమో (బ్రాకెట్టునందు తెల్పియుండిన) బాగుండెడిది.

కరాచీనగరము మొన్నటివరకు పాకిస్తాన్‌కు రాజధాని. (5త. సాంఘికశాస్త్రం పుట3)

ప్రస్తుత పాకిస్తాన్ రాజధాని కూడ తెలుపుట మంచిది.

మాన్‌సూన్ ప్రాంతము
(5త.సాంఘికశాస్త్రం. పుట 56)

దీనికి నిర్వచనముగాని, లేక సమానార్థముగాని బ్రాకెట్టునందు యిచ్చియుండిన బాగుండెడిది.

మనదేశమునకు కొత్త ఉపాధ్యక్షులెవరు?
(5త. సాంఘిక శాస్త్రం, పుట 173)

పాఠముతో ఉపాధ్యక్షపదవి ప్రస్తావనయే లేదు.

కె. హుస్సేన్
రామచంద్రునిపేట, (పోస్టు) అనుమంచిపల్లి.
(జగ్గయ్యపేట తాలూకా, కృష్ణాజిల్లా.)

లోకమాన్యుని నిష్క్రమణ

ఆర్యా,

ఆగస్టు ఒకటవతేదీ 'ఆంధ్రప్రభ'దినపత్రికలో లోకమాన్య బాలగంగాధరతిలక్‌నుగూర్చి శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు వ్రాసిన వ్యాసం చాల శ్రద్ధతో చదివాను. వ్యాసం అంతిమ భాగంలో ''ఉత్క్రాంతి సమయమునకు కొంచెం పూర్వము ఆయన 'యదా యదాహి ధర్మస్య' అను గీతా శ్లోకమును పఠించుటచే లోకోద్ధరణము నిమిత్తమే తాను జన్మించితి నను భావమాయనకు ఎంత నిరూఢముగ నుండెనో తెలియగలదు'' అని వ్రాశారు. బాగున్నది.

కాని, తిలక్ మహాశయుడు మరణశయ్యమీద నున్నప్పుడు అనేక కార్యకర్తల తోపాటు గాంధీ మహాత్ముడుకూడ ఆయన చెంతనున్నారు. అంతవరకు స్వరాజ్య ఉద్యమరథసారథ్యాన్ని వహిస్తున్న తమ నాయకుడు ఇహ జీవితరంగం నుండి శాశ్వతంగా విరమిస్తున్నాడని తెలిసి అందరితోపాటుగా గాంధీజీ కూడ విచారిస్తాడు. పెల్లుబికివస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక కంట తడిపెట్టాడు. తన విశ్రమణకు ఇంక ఉద్యమానికి నాయకత్వం వహించేవ్యక్తి లేడంటూ తిలక్‌ఎదుట విలపిస్తాడు. అప్పుడు తిలక్ లేచి శక్తి తెచ్చుకొని గాంధీమహాత్మునితో ఈ స్వరాజ్య ఉద్యమం ఒకవ్యక్తితో ఆగిపోయేది కాదని, దానికి నాయకత్వం వహించడానికి ఒకవ్యక్తిని భగవంతు డప్పుడే నిర్ణయించాడని చెప్పుతూ పై శ్లోకం చదువుతాడు. అంటే తన జన్మను గురించే కాక భవిష్యత్తులో గాంధీజీమీదనే ఆ భారం పడబోతున్నట్టుకూడ సూచించాడు. సహృదయులైన పాఠకులు అర్థంచేసుకో గలరని ప్రార్థన.

పరిమి సాంబశివరావు,
యలమంచిలి.

రాజమండ్రి పేపర్ మిల్లులో నిల్వసరుకు

విడుదలకు చర్య తీసుకోవాలి

ప్రభుత్వానికి ప్రజాపార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

రాజమండ్రి, ఆగస్టు 5:— రాజమండ్రి పేపరుమిల్లులో ఉత్పత్తి అయిన రెండు సంవత్సరాలసరుకు విడుదలకాకుండా నిల్వవున్నదని, ఈ సరుకు శీఘ్రగతిని విడుదల చెయ్యడానికి తగుతగు చర్య తీసుకోవలసిందని ప్రభుత్వాన్నికోరుతూ యిక్కడ శనివారం సమావేశమైన ప్రజాపార్టీ కార్యవర్గం తీర్మానించింది.

సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం (ఎం. ఎల్. సి.) అధ్యక్షత వహించారు.

పేపర్‌మిల్లులోని సరుకు విడుదలకు ప్రయివేటు పార్టీలమీద ఆధారపడక, ప్రభుత్వమే ఏజెంట్లను నియమించవలెనని సమావేశం సూచించింది.

అల్కాట్ గార్డన్సులో వున్న కొత్త పేపర్ మిల్ యంత్రం వర్షాలకు పాడయిపోకుండా కాపాడ్డానికి తగువర్య తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానంచేసింది.

కృష్ణా, గోదావరి నదీ జలాల పంపకంవిషయమై పునః పరిశీలించాలని ప్రధాని, ఇరిగేషన్ మంత్రి ప్రకటించిన నిర్ణయాలకు సమావేశం ఆశ్చర్యం తెలియజేసింది.

ఈ వివాదాన్ని అంతర్రాష్ట్ర ... చట్టంక్రింద ట్రిబ్యునల్ విచారణకు నివేదించాలని కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరడం అవసరమని సమావేశం కోరింది.

నిర్బంధ పొదుపునుంచి రైతులను మినహాయించాలని కోరుతూ మరొక తీర్మానం చేసింది. ముంగాల వసూళ్ళకు అమ్మకం పన్ను ఉద్యోగులను, రెవిన్యూ ఉద్యోగులను నియమించడంవల్ల అవినీతి పెరుగ గలదని హెచ్చరిక చేయడమైనది.

గోదావరినదిపై రైలు—రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం తనవాటాధనం రైల్వేలకివ్వవలసిందిగాకోరింది.

డిసెంబర్‌నెలలో కొత్తపేటలో పార్టీమహాసభ జరపడానికి తీర్మానించడమైనది.

కార్యవర్గానికి శ్రీయుతులు ముత్యాల సుబ్బారాయుడు (కొత్తపేట), నంబూరి రంగారావు (విశాఖపట్నం) వాడరేవు వెంకట రమణరావు (పిఠాపురం), సిహెచ్. గున్నేశ్వరరావు, (తాడేపల్లిగూడెం), యం. దేవేంద్రరావు (ఏలూరు)కో-ఆప్టు చేసుకోబడ్డారు. శ్రీ తెన్నేటి విశ్వనాధం చెయిర్మన్, డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కార్యవర్గంలో హైదరాబాద్ ప్రతినిధి శ్రీ భవానీప్రసాద్.

విక్రమ్ హాలులో జరిగినసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ, పట్టణాలలోనూ,పల్లెలలోను అవినీతినిర్మూలన సంఘాలు స్థాపించాలనీ అగ్నిప్రమాదం, క్షామం, వరదసమయాలలో ప్రజలను రక్షించడానికి సేవక్‌సంఘాలు స్థాపించాలని కోరారు.

కొడంగల్ మునిసిపల్ ప్రెసిడెంటు తొలగింపు

హైదరాబాద్, ఆగస్టు 5:— మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ మునిసిపాలిటీ ప్రెసిడెంట్ కాజా మొయినుద్దీన్‌ను ఆ పదవినుంచి తొలగించినట్టు నిన్న ఆంధ్ర ప్రదేశ్ గెజెట్‌లో ప్రకటించారు.

మాణిక్యవీణ

పాతచింతకాయ పచ్చడి అని మనం ఎంత ఈసడించినా అదే కొన్ని రోగాలకు పథ్యంగా పనికివస్తుంది.

... హితవుమాటా ఒకొకరికి ఒకొక విధంగా తోచినా, అది పథ్యమన్నమాట కాదనలేము.

కొన్ని ... కొత్తవైతే, ముచ్చట గొల్పితే, కొన్ని పాతపడితేనే రుచికి వస్తాయి.

కొత్తచింతపండు ..., రంగు విషయంలో బాగున్నా, గుణం విషయంలో అలాకాదుకదా!

మరికొన్ని రకాల ఊరగాయలు కూడా అంతే.

బలమాగిన కొలది పచ్చులూరేవి కొన్ని అయితే, కసుగాయగానే కొన్ని రుచులూరిస్తాయి.

ఏ మనుషులూ, మనసులూ కూడా అంతే.

కొందరు వయస్సైనకొద్దీ పరిణతబుద్ధులై స్నేహపాత్రులైతే, మరికొందరు చిన్నతనంలోనే ఉత్సాహప్రపూర్ణులై అనురాగ పాత్రులవుతారు.

* * *

మన ఆహారంలో ప్రధాన భాగం బియ్యంతోటే పరిపూర్ణమవుతుంది.

... బియ్యం ... అన్నిపానాదులు ...

... పరబ్రహ్మ అని ...

అదేమో బియ్యంతోనే వండవేస్తే తప్ప పనికిరాదు.

... మన ... ఉత్తమోత్తమాలుకావు.

నిజానికి వానికోసే ఎత్తం సారం ఉన్నదని ఎందరు చెప్పినా లాభం లేదు.

రొట్టె అదీ కూడా ఏదో యింత చిరుతిండిగా తప్పితే, ప్రధాన స్థానం దాని కివ్వడం దక్షిణాదివారికి సుతరామూ ఇష్టం లేదు.

పూర్వం అసలీ బియ్యంలోనే సర్వం చేసేవారు.

బియ్యం లోనే రొట్టెలూ, తపేలండులూ, దోసెలూ, అరిసెలూ వగైరాలన్నీ భోజ్య తయారు చేసేవారు.

కాస్త మినప్పిండి కలిపితేనో, కాసింత పెసరపిండి కలిపితేనో ఆ బియ్యప్పిండి మరో సవాలక్ష రకాల తినుబండారాలకు ముడిసరకవుతుంది.

ఇప్పటికైనా మన ప్రాతః ఫలహారాలలో ప్రధాన భూమిక నిర్వర్తించే ఇడ్లీ, దోసె వగైరాలన్నీ ఆ పిండి ప్రముఖంగా కలవే.

అవే నేడు పాడ్డస్తమానం దర్శనమివ్వడం కూడా ఆరంభమయింది.

* * *

వడ్లలో రకాలు లెక్కలేనన్ని అని మనకు తెలుసు.

ఏ హంస వింశతిలోనో చూస్తే, ఒక పెద్ద దండకమంత సీసమాలికో అదో కానరానే కనవస్తుంది.

అన్ని పేళ్ళు మనకు కంఠతః రాకున్నా కొన్ని అనుదినం వినేవే ఉన్నవి.

మొలకొలుకులు, అక్కుళ్ళు, ఓర్ల్మిభోగాలు బంగారుతీగెలు వగైరాలు చాలా చాలా ఉన్నవి.

అందులోనూ చెన్నంగులూ, కేసరులూ వగైరాలు తొలుతనే విడిపోయే వంశాలు.

సన్నాలలోనే చచ్చేన్ని భేదాలు.

వీటన్నిటిలోనూ రుచి భేదంకన్నా, ఆకారభేదం ఎక్కువ.

సన్నగా, పొడవుగా, తెల్లగాఉంటే అవి చూడడానికి బాగుంటాయి మరి.

తెనాలి రామలింగడన్నట్టు వెండిలాంటి అన్నమూ, బంగారులాంటి పప్పూ మనకు మహా ప్రియం.

మల్లెపూలలా విస్తట్లో అన్నరాశి కనబడితే అదే మనకు నోరూరించి ''అపిటైజర్''గా పనిచేస్తుంది.

మనమెంత వద్దనుకున్నావర్ణవివక్ష రకరకాలా మనలో పాతుకునే ఉంది.

కాబట్టే రుచికన్నా రంగుమీద మనకు మమకార మెక్కువ.

కాకపోతే ఎంతో రుచిగావున్నా కేసరిబియ్యం ముంటేనో, చెన్నంగి బియ్యముంటేనో, అవేవో ఏనుగులకు పెట్టవలసినవే కాని మనకు కాదని భావిస్తామా?

దంచిన కొలదీ బలవర్ధకత పోతుందో అన్నా, దంచి, చెరిగి, పదిమారులపైగా కడిగి, ఇంకా ఏసారం మిగులుతుందోనన్నట్టు వండి వార్చి పారవేస్తేగానీ, ఆ తెలుపు సరిగా రాదని అవస్థ పడతామా!

* * *

మరి అప్పట్లో ఎప్పుడైనా అసలు పాతవడనిది ఏ బియ్యమైనా—ఎంత మంచి రకమైనా వంటకు ప్రశస్తంకాదు.

పథ్యంమాట దేవుడెరుగును, అసలు ... కాదు.

గంజి చుట్టుకొని పోవడం, ముద్ద అయిపోవడం—ముందుగా దించితే నానబాలు పడిపోవడం కాసేపుంచితే సంగటయి పోవడం—ఇలా ఎటు చూచినా కొత్త బియ్యంతో బాధే.

బియ్యం ఎంత పాతవయితే అంత మంచిది.

మరి పాతబియ్యమనే సగం కొత్తవి కలిపి అమ్మేవారు అమ్మితే, మరీ అతిపాతకులు మొత్తం కొత్తవే పాతవని అమ్ముతారు.

కల్తీనెలా తెలుసుకుంటాం. మరి పాతవి దొరకడం అంత సులువూకాదు.

ఇప్పుడేమో అలా పాతరలలో వేసో, గాదెలలో పోసో ఏళ్ళ కొలది పాతపడజేయవలసిన అవసరం లేదట.

అమెరికాలోని వ్యవసాయశాస్త్ర శాఖకు చెందిన ఫ్లాయిడ్‌వార్నర్ అనే శాస్త్రజ్ఞుడు కొత్త పద్ధతి కనిపెట్టాడట.

కొత్తధాన్యాన్నే టిన్నులలో సీలుచేసి 200 డిగ్రీల ఉష్ణోగ్రతలో పెట్టి అదొకరకం పాకంచేస్తే ఆరుగంటల్లో అవిపాతపడిపోతాయట. పాతబియ్యానికుండే గుణాలన్నీ సంక్రమిస్తాయట. ఇందుకయ్యే ఖర్చు నూరు పౌన్లకు నలభై పెంస్లేనట.

ఇలాంటి దేదో మనదాకా వస్తే ఈ కొత్త బియ్యంతో ఉడికీ ఉడకని తిండి తినే అవసరమైనా తప్పుతుంది!

—విశ్వం.

పారిశ్రామిక సంస్థలకు చౌకధరల దుకాణాలు

ఈ నెలలోనే దేశమంతటా నెలకొల్పడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5:— మూడువందలమంది కార్మికులు పనిచేస్తున్న ప్రతి పారిశ్రామిక సంస్థలోను, ఒక నెలరోజులలోనే కాయధాన్యాల విక్రయానికై సహకార షాపులు నెలకొల్పడానికి, నేడిచ్చట కార్మిక-ప్రణాళికాశాఖమంత్రి శ్రీ నందా అధ్యక్షతను జరిగిన త్రైపక్ష సమావేశంలో నిర్ణయింపబడింది.

ఈ నిర్ణయాన్ని అమలు జరపడానికి సమావేశంలో యజమానుల ప్రతినిధులు అంగీకరించారు. నెలకొల్పబడనున్న సహకార సంఘాలలో, పనివారికి న్యాయమైన ధరలకు కాయధాన్యాలను సప్లయి చేయబడతాయి. చౌకదుకాణాలు సాధారణంగా నిలవ చేసే సరుకులన్నింటిని కంట్రోలు ధరలకు పనివారికి ఈ సంఘాలు అందచేస్తాయి. వీటికి, ప్రభుత్వ స్టోర్సులు ఈ సరుకులను టోకుగా సప్లయి చేస్తాయి.

కార్మికుల అసంతృప్తిని, సమ్మెలను తొలగించడానికి, ఈ నెలలోనే యుట్టి సహకారసంఘాలు 1500వరకు ఏర్పాటు కానున్నవి. నిర్మాణ పథకాలు అమల్లు జరుగుతూ 300మందికిపైగా కార్మికులున్న ప్రాంతాలలో కూడా, డిపోలు తెరవబడతాయి.

నేటి సమావేశంలో పాల్గొన్నకార్మిక సంఘాల ప్రతినిధులు ఈ నిర్ణయాన్ని అమలు జరవడానికి అంగీకరించారు.

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే విలేఖరులతో మాట్లాడుతూ ఈ సంఘాలు సరియైన ధరలకు కార్మికులకు సరుకులను సప్లయి చేస్తున్నవో లేదో చూడడానికై, వివిధ రాష్ట్రాలలో కార్మిక మంత్రులను తమ సంస్థ ఆహ్వానించగలదని, తెలియ జేశారు.

వర్తకులు అధిక లాభాలకు సరకులను అమ్మినట్లయితే వారిపై దేశ రక్షణచర్యలు తీసుకొనవలెననే అభిప్రాయాన్ని యజమానులు సంఘ ప్రతినిధులు బలపరిచారు.

మాస్కో ఒడంబడికపై సంతకాలు

(1 వ పేజీ తరువాయి)

ఇరుపైపులా కూర్చుని ఉన్న విదేశాంగ మంత్రులను కూడా ఆయన పలకరించి, వారి గ్లాసులకు తన గ్లాసు తాకించి 'టోస్ట్' త్రాగారు.

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ ప్రసంగిస్తూ ఈఒప్పందం "మంచి తొలిమెట్టు" అని, అయితే అణ్వస్త్రాల ఉత్పత్తిని, పోటీని నివరించడానికి మాత్రం ఇది తోడ్పడజాలదని అన్నారు.

ఈ ఒప్పందానికి తోడుగా అగ్రరాజ్యాలు మరికొన్ని ఇతర చర్యలు గైకొనిన పక్షంలో మానవుడు చిరకాలంగా కలలు కంటున్న శాంతి వాస్తవరూపం ధరించగలదని ఆయన ఆశాభావం వెల్లడించారు. బ్రిటిష్‌విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ మాట్లాడుతూ "ఇది మనందరికి సంతోషప్రదమైన తరుణమని, ప్రపంచంలో ఇకమీదట ప్రతి మానవ కుటుంబం కూడా తమ పుట్టబోయే సంతానానికి వాతావరణంలో మనిషి సృష్టించిన విషధూళి సోకుతుందనే భయం లేకుండా, స్వేచ్ఛగా, నిశ్చింతగా బ్రతుకవచ్చునని" అభిభాషించారు.

ఈఒప్పందం నిరాయుధీకరణకు ఉద్దేశించినది కాకపోవచ్చు, కాని ఆయుధోత్పత్తిలో పోటీ తగ్గించడానికి తప్పనిసరిగా ఇది తోడ్పడగలదని ఆయన అన్నారు. అణ్వస్త్ర యుద్ధం ప్రపంచ వినాశ హేతువు అని సోవియెట్ యూనియన్ పశ్చిమరాజ్యాల నాయకులు గుర్తించడమే ఈ ఒప్పందానికి అవకాశం కల్పించిందని, నేటి ఆశాభావానికి అదే దారితీస్తుందని లార్డ్ హోమ్ ఉద్ఘాటించారు.

ఒప్పందంపై పెక్కు రాజ్యాలు సంతకంచేసే సూచన

అమెరికా, రష్యా, బ్రిటన్‌ల మధ్య కుదిరిన ఈ ఒడంబడికపై ప్రపంచ రాజ్యాలలో ఎక్కువ భాగం సంతకాలు చేయవచ్చునని తెలుస్తున్నది. ఒడంబడికపట్ల సుముఖతను వెలిబుచ్చుతున్న రాజ్యాలసంఖ్య క్రమంగా పెరుగుతూవుంది. రూటువరది దేశాలవరకు సంతకాలు చేసే పక్షంలో అంతర్జాతీయరంగంలో చైనాను ఏకాకిని చేయడానికి వీలవుతుంది.

మాస్కో ఒడంబడికను ఫ్రాన్సుకూడా అంగీకరించే పక్షంలో రష్యా చాలా సంతోషించగలదని అమెరికన్ వర్గాలవారు భావిస్తున్నారు. అమెరికా తరవున ఫ్రాన్సు అణ్వస్త్ర పరీక్షలు సాగిస్తున్నట్లు గతంలో సోవియెట్ యూనియన్ విమర్శలు సాగించినప్పటికీ, ఫ్రాన్సు చర్యలకు అమెరికా ఏవిధంగాను బాధ్యత వహించదని రష్యా భావిస్తూ వుండవచ్చునని అమెరికనులు చెపుతున్నారు. చైనా ఆటంబాంబునుపరీక్షించడానికి పసిఫిక్‌లో అణ్వస్త్రపరీక్షలను ఫ్రాన్సు కొనసాగించడానికి ఇంకా వ్యవధి కలదని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీకృశ్చేవ్, గ్రోమికోలతో డీన్ రస్కు చర్చలు

మాస్కో, ఆగస్టు 5:— అమెరికన్ విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నేడు క్రెమ్లిన్‌లో సోవియెట్ ప్రధాని శ్రీ నికిటా కృశ్చేవ్‌ను కలుసుకున్నట్లు రష్యన్ వార్తా సంస్థ 'టాస్' ప్రకటించింది.

శ్రీ రస్కు అంతకుముందు సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆంద్రీ గ్రోమికోనుకూడా కలుసుకున్నారని 'టాస్' వెల్లడించింది.

సోవియెట్ విదేశాంగ శాఖ కార్యాలయం వున్న ఆకాశ సౌధానికి శ్రీ రస్కు తన ప్రతినిధి వర్గంతో సహా వెళ్లారు.

17 మంది సభ్యులతో సహా శ్రీ రస్కు శ్రీ గ్రోమికో గదిలోకి సూటిగా వస్తుండగా కొంత ఉత్సాహంతో కూడిన ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ శ్రీ గ్రోమికో 'ఏమిటిది' 'దండ యాత్ర కాదు కదా' అని చమత్కరించారు. శ్రీ గ్రోమికోను చూడడానికే అంతా వచ్చినట్లు శ్రీ రస్కు చెప్పారు.

లార్డ్ హోం, డీన్‌రస్కు చర్చలు

మాస్కో, ఆగస్టు 5:— సోవియెట్ యూనియన్‌లో వచ్చేవారంలో ప్రారంభమయ్యే సంప్రతింపులలో పాశ్చాత్య రాజ్యాలు అనుసరించవలసిన విధానంపై అమెరికా బ్రిటిష్ విదేశాంగ మంత్రి డీన్ రస్కు, లార్డ్ హోమ్ నిన్న సమావేశమయ్యారు. ఇద్దరు మంత్రులు విందులో ఒకగంట వరకు వివిధ సమస్యలపై చర్చలు జరిపారు.

టిబెట్ సరిహద్దులో ఆంధ్రుని అరెస్టు

డెహ్రాడూన్, ఆగస్టు 4:— భారత, టిబెట్ సరిహద్దుసమీపంగా బద్రీనాథ్ అవతల, కాషాయి వస్త్రాలు ధరించిఉన్న ఒక వ్యక్తిని చమోలీజిల్లా అధికారులు అరెస్టుచేశారు.

సరిహద్దు జిల్లాలో నిషిద్ధప్రాంతంగా ప్రకటించబడిన ప్రదేశంలోకి అతను ప్రవేశించాడని చెప్పబడుతున్నది. చమోలీజిల్లా మేజిస్ట్రేటు శ్రీ ఎస్. పి. వత్సాల్ నేడు టెలిఫోన్ ద్వారా ఆ వ్యక్తితో ఇంటర్వ్యూ జరిపారు. ఆ వ్యక్తి తన పేరు ఉస్మాన్‌ఖాన్‌అని, తాను ఆంధ్రప్రదేశ్‌నుంచి వచ్చానని చెప్పాడని మేజిస్ట్రేట్ పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు.

ధైర్యసాహసాలు ప్రదర్శించిన నలుగురు సైనికులకు 'మహావీర్ చక్ర' బహుమతి ఇవ్వబడింది. (పైనుంచి) ఎడమ: లెఫ్టినెంటు వి. పి. త్రెహాన్ (మరణించిన తర్వాత). కుడి: నాయక్ చైన్‌సింగ్, (క్రిందివరుస) ఎడమ; సిపాయి కాన్షిరామ్, కుడి: రైఫిల్‌మాన్ జస్వంత్‌సింగ్ (మరణించినతర్వాత)

నదీజలాల విషయంలో ఆందోళన అనవసరం

—ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 5:— పత్రికలలో పరస్పర విరుద్ధమైన వార్తలు వెలువడుతున్నప్పటికీ, కృష్ణా గోదావరి జలాల వివాదంలో ఆంధ్రప్రదేశ్ ఆందోళన చెందవలసిన అవసరం ఎంతమాత్రం లేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

రాష్ట్రంలోని మూడు ప్రధాన ప్రాజెక్టులయిన నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు నిర్ణీత కార్యక్రమం ప్రకారం అమలుజరుగుతున్నందున, వీటికి వ్యతిరేకంగా అడ్డంకులు కల్పించడం లేదని ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ మూడు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చాలకాలం పట్టగలదని, అంతవరకు రాష్ట్రంలో పెద్ద ప్రాజెక్టులను ప్రారంభించడం సాధ్యంకాదని అన్నారు.

కృష్ణా గోదావరి జలాల వివాదంపై కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా ప్రకటించిన తీర్పును తిరగతోడే సమస్య అంటూ లేదని ముఖ్యమంత్రి అన్నారు. మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు తమకు కేటాయించిన నీటితో ప్రాజెక్టులను ప్రారంభించవచ్చునని, ఆంధ్రప్రదేశ్ వీటికి అడ్డు చెప్పదని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

ముఖ్యమంత్రి సూచన

[1 వ పేజీ తరువాయి.]

రాలు మాత్రమే ఆయన అధికారంలో వుండగలరని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి ఈ సందర్భంలో ఆంధ్ర హైదరాబాదు సహకార బ్యాంకుల అధ్యక్షుల, ఉపాధ్యక్షుల చిత్రాలను ఆవిష్కరించారు. గత పదిహేను సంవత్సరాలుగా ఆంధ్రసహకారబ్యాంకు అభివృద్ధిని సమీక్షిస్తున్న వ్యాసాలతోకూడిన ప్రత్యేక సంచికను కూడా శ్రీ సుబ్బారెడ్డి విడుదల చేశారు. శ్రీయుతులు బిక్కిన వెంకటరత్నం, రేబాల దశరథరామరెడ్డి, బి. నరసింహారెడ్డి, కె. అచ్యుతరెడ్డి, యల్. యస్. గుప్త, అహమ్మద్ మీర్జా (బ్యాంకు అధ్యక్షులు) యస్. వి. సుబ్బారావు, పి. వి. సుబ్బయ్యచౌదరి, వి. తిరుపతిరావు గార్ల(ఉపాధ్యక్షులు) చిత్రాలను ఆవిష్కరించడం జరిగింది.

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ దశరథరామిరెడ్డి, ముఖ్యమంత్రి, తదితరులకు స్వాగతం చెపుతూ ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కూడా రెండు ప్రాంతాలలో రెండు బ్యాంకులు పనిచేస్తూ వచ్చినవని శ్రీ దశరథరామిరెడ్డి అన్నారు. రెండు సహకారబ్యాంకులు రెండు ప్రత్యేకచట్టాల క్రింద ఏర్పడినందున, రెండు బ్యాంకులవిలీనం విషయంలో ప్రభుత్వం అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించిందని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు చెల్లించిన మూలధనం 2.13 కోట్ల రూపాయలు, 84.98 లక్షల రూపాయలవరకు రిజర్వునిధి, 24.53 కోట్ల రూపాయలవరకు డిపాజిట్లుగలవని శ్రీ దశరథరామిరెడ్డి వెల్లడిచేశారు. బ్యాంకు వనరులు రాష్ట్రం అవసరాలకు సరిపోవని మార్కెట్‌లో డబ్బు పరిస్థితి క్లిష్టంగా వున్నందున, ఆర్థిక సహాయానికై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ బ్యాంకు అర్థించవలసి వుంటుందని అన్నారు.

బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ బి. నరసింహారెడ్డి, గుజరాత్ గవర్నర్ మెహిదీ నవాజ్‌జంగ్, కేంద్ర సహకారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ యస్. డి. మిశ్రా, తదితర ప్రముఖుల నుండి వచ్చిన సందేశాలను చదివి వినిపించారు. సమావేశానికి హాజరయినవారిలో లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య, ఎక్సైజ్ శాఖమంత్రి శ్రీ ఖుమ్. ఆర్. అప్పారావు, సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ యమ్. పి. కరియప్ప, మాజీ రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖర్ వున్నారు.

కుర్ద్ తిరుగుబాటుదార్లపై ఇరాకీ సేనల విజయం

బాగ్దాద్ రేడియో ప్రకటన

బాగ్దాద్, ఆగస్టు 4:— ముల్లా ముస్తఫా అల్‌బారజాని నాయకత్వంక్రింద తిరుగుబాటు జరుపుతున్న కుర్ద్‌జాతిపై విశదళాలపై ప్రభుత్వ సేనలు పెద్దపెట్టున విజయాన్ని సాధించినట్టు ఉత్తరఖరాక్ మిలిటరీ గవర్నర్ నేడొక ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నట్టు బాగ్దాద్ రేడియో వివరించింది.

మంచుగుహలో ఎనిమిదినెలలు దుర్భరజీవితం గడపిన భారత సైనికుని సాహసగాథ

బొంబాయి, ఆగస్టు 4:— లడఖ్‌లో భారత గస్తీ కేంద్రానికి చెందిన ఒక సైనికుడు ఆ ప్రాంతాన్ని చైనీస్ దళాలు ఆక్రమించుకున్న సమయంలో శత్రువుల బారినుంచి తప్పించుకుని ఒక మంచు గుహలో ఎనిమిది మాసాలపాటు దుర్భర పరిస్థితులలో జీవించినఉదంతం ఇప్పుడు తెలియవచ్చింది.

అతనిపేరు దోర్జీకాల్జంగ్. లడఖ్ స్కౌట్స్ దళానికి చెందిన లెఫ్టినెంట్ నాయక్ అతడు. ప్రస్తుతం లేహ్ పట్టణంలోని మిలిటరీ ఆసుపత్రిలో అతడు చికిత్స పొందుతున్నాడు.

అతని వయస్సు 42 సంవత్సరాలు మాత్రమే. కాని, శత్రు బారినుంచి తప్పించుకొనడానికి మంచుగుహలో అతడు అనుభవించిన అష్టకష్టాలు అతనిరూపాన్నే పూర్తిగా మార్చివేశాయి. మనిషి పూర్తిగా కుంచించుకుపోయి మూరేళ్ళ వృద్ధుడులా మారిపోయాడు. జుట్టు పెరిగిపోయి జడలు కట్టింది. కాలివేళ్ళను మంచు తినివేసింది.

తమ స్థావరంపై చైనీస్ దాడిజరిపిన తరువాత దోర్జీకాల్జంగ్ అతని సహచరులు అయిదుగురు డౌ లట్‌బాగ్ ఓల్డీవద్దగల ప్రధాన స్థావరానికి వెళ్ళిపోవడానికి నిశ్చయించుకున్నారు. ఈ ప్రయాణంలో దోర్జీ ఒక పర్వతపాదం దగ్గర విశ్రాంతి తీసుకొనడానికి కొంతసేపు ఆగవలసివచ్చింది. మిగతావాళ్ళు అతన్ని అక్కడే వదిలి ముందుకు వెళ్ళిపోయారు. కొంతసేపటికి చీకటి ఆవరించింది. ఎటు వెళ్ళడానికీ దారి తెలియక దోర్జీ ఆ రాత్రల్లా అక్కడే కాళ్ళు ముడుచుకుని మంచులో పడుకున్నాడు. తెల్లవారిన తరువాత పదిమైళ్ళ దూరంలో ఉన్న ఒక భారత స్థావరానికి నడిచివెళ్ళాడు. కాని, అక్కడ భారతసైనికులెవరూ లేరు. అది పూర్తిగా విసర్జించబడింది.

మంచులో నడచివచ్చాడేమో, దోర్జీ కాళ్ళు అప్పటికే బాగా వాచి, కొయ్యబారిపోయాయి. చాకుతో కాలిబూట్లను అతడు కోసివేశాడు. ఇక ముందుకు నడవడానికి వీలులేక ఆ నిర్జన స్థావరంలోనే అతడు ఉండిపోవడానికి నిశ్చయించుకున్నాడు.

మంచు కొరికివేయడంవల్ల పాదాలు పుండ్లెక్కిపోయాయి. కాలివ్రేళ్ళపై కొన్నిచోట్ల మాంసం కుళ్ళడం ప్రారంభించిందికూడా.

శరీరంలో యుకఎంతమాత్రం సత్తువలేక ఆ స్థావరంలోని ఒక బంకర్‌లో దూరి అతడు తలదాచుకొన్నాడు. ఇంతలో తీవ్రమైన హిమపాతం వల్ల ఆ స్థావరం యావత్తు పూర్తిగా మంచుతో కప్పబడి పోయింది.

రోజులు, వారాలు, నెలలు గడచిపోయాయి. శీతాకాలం యావత్తు అతడు అక్కడే ఆ మంచు కందకంలోనే ఉండిపోయాడు. స్థావరంలో మిగిలిన రేషన్లతో ఎలాగో ప్రాణాలు నిలుపుకున్నాడు.

మట్టిమీదకిరసనాయిల్‌చల్లి క్రింద ఒకపొయ్యి తయారుచేసి దానిమీద వండుకుని తినేవాడు. రానురాను అతనికి కాలంతో సంబంధం తెగిపోయింది. సూర్యోదయాన్నిగాని, సూర్యాస్తమయాన్నిగాని చూడనేలేదు. ఇలా ఆరునెలలు గడిచినతర్వాత నెమ్మది నెమ్మదిగా మంచు కరగడం ప్రారంభించింది. దోర్జీ మంచుగుహనుండి బైటికి అడుగు పెట్టగలిగాడు.

కోటుగుడ్డను చించి దోర్జీ తన రెండుకాళ్ళకు కట్లుకట్టాడు. రెండు కొయ్యముక్కలను పూతకోలలుగా తయారుచేసి వాటి ఆధారంతో ఎంతో కష్టంమీద కుంటుకుంటూ కుంటుకుంటూ, అతడు బైటికివచ్చాడు. అలా నెమ్మది నెమ్మదిగా అతడు ఒక భారతీయ స్థావరాన్ని చేరుకున్నాడు. కాని, అదికూడా నిర్జనంగానే ఉంది.

చైనీస్ సైనికులు అక్కడ సమీపంలో ఉన్నదీ, లేనిదీ అతనికి తెలియదు. ఆ స్థావరంలోనే మరొక బంకర్‌ను ఆశ్రయంగా చేసుకుని మరికొన్నాళ్ళు అక్కడ ఒంటరిగా గడిపాడు.

అయితే, ఈసారి మరచుబాధ లేదు. వాతావరణం వెచ్చగా ఉండడం వల్ల పక్షులు, చెవులపిల్లులు బైటికివచ్చి తిరుగుతూండేవి. దోర్జీ వాటిని పట్టుకుని కాల్చుకుని తింటూ ఉండేవాడు.

ఇంతలో జులై నెల వచ్చింది. హఠాత్తుగా ఒకరోజున అతనికి అడుగుల చప్పుడు వినిపించింది. వచ్చేవాళ్ళు చైనీస్ సైనికులేమో ! దోర్జీ తన బంకర్‌లో ఒదిగి కూర్చుని ఆలోచిస్తున్నాడు. ఇంతలోకంఠధ్వనులు కూడా వినిపించాయి. హిందూస్థానీలో మాటలు వినబడుతున్నాయి. దోర్జీకి ప్రాణంలేచివచ్చినట్లయింది. బ్రతుకు జీవుడా అని అతడుతన బంకర్‌నుండి బైటికి వచ్చాడు. కన్నెదుట భారత గస్తీదళానికి చెందిన సైనికులు ప్రత్యక్షంకావడంతో అతనికష్టాలన్నీ ఒక్కసారి ఏటాపంచలైపోయినవి.

గస్తీదళంసైనికులు అందరు దోర్జీకాల్జంగ్‌ను ఒకరి తరువాత ఒకరు కౌగలించుకొన్నారు. ఆతరువాత గుర్రంపైన అతనిని సైనికశిబిరానికి తీసికొని వెళ్లారు. అక్కడనుండి హెలికాప్టర్‌లో లే నగరానికి తీసికొనిపోవడం జరిగింది.

వారంరోజుల తరువాత దోర్జీని లే నగరానికి దగ్గరలోనేవున్న అతని గ్రామానికి తీసికొని వెళ్లారు. దోర్జీపై ఆశలు వదలుకొన్న అతని కుటుంబంవారు మొదట అతన్ని చూసినప్పుడు వారి సంభ్రమాశ్చర్యాలకు అంతులేదు. దోర్జీ తల్లి, అతని సోదరుడు ఆప్యాయంగా కౌగలించుకొని ఇంట్లోకి ఆహ్వానించారు.

చైనాకు బ్రిటిష్ అణుశక్తి పరికరాలు

సరఫరా అవుతున్నట్లు లండన్ పత్రిక ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

లండన్, ఆగస్టు 5:— చైనాకు రేడియో ధార్మిక పరిశీలనకు పనికివచ్చే ఆధునిక అణుశక్తి పరికరాలను ఒక బ్రిటిష్ సంస్థ ఎగుమతి చేస్తున్నదని సండే టైమ్స్ పత్రిక ప్రకటించింది. ఈ పరికరాల విలువ ఏడువేల పౌన్లు మాత్రమే అయినప్పటికీ, ఇకముందు కూడా చైనా మరికొన్ని అణుశక్తి పరికరాలను బ్రిటన్ నుండి దిగుమతి చేసుకొనే అవకాశం గలదని ఈ పత్రిక వెల్లడిచేసింది.

పశ్చిమ యూరపునుండి అణుశక్తి పరికరాలను చైనా దిగుమతి చేసుకోవడం ఇదే మొదటిసారి. చైనా దిగుమతి చేసుకుంటున్న పరికరాలు అణు విద్యుత్ కేంద్రాలలో ఉపయోగపడగలవని తెలుస్తున్నది.

ఈ వేసవి అంతంలోనే చైనా ఆటంబాంబును పరీక్షించే సూచనలు కనిపిస్తున్నవని ఈ సందర్భంలో సండే టైమ్స్ పత్రిక మరొక వార్తను ప్రకటించింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 5:—

నిన్నటి క్లోజింగ్	32.96
నేటి ఓపెనింగ్	32.90

ఇండియా ఆర్థికాభివృద్ధికృషిలో రష్యా సహాయ సహకారాలు

భారత-సోవియెట్ సాంస్కృతిక సంఘం సమావేశంలో బాలిగా ప్రభృతుల ప్రశంసలు

విజయవాడ, ఆగస్టు 4:— వలసవిధానము, అణ్వస్త్రపాటవపరీక్షల విషేధములాంటి పెక్కు అంతర్జాతీయ సమస్యలపైన, భారత, సోవియెట్ యూనియన్‌ల మధ్య ఒకే విధమైన దృక్పథాలు నెలకొని ఉన్నవని నేటిసాయంత్రం ఇక్కడ భారత-సోవియెట్ సాంస్కృతిక సంఘం, ఆంధ్రప్రదేశ్ శాఖ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ డాక్టర్ ఎ. వి. బాలిగా పేర్కొన్నారు.

గత 15సంవత్సరాల కాలంలోను సోవియెట్ యూనియన్‌తో మైత్రివలన భారతదేశం ప్రయోజనంపొందిందని, ఆ మైత్రిని ఇంకా పెంపొందించి, మరింతగా ప్రయోజనాలను పొందేటట్లు కృషిచేయడమే ఈ సంఘం లక్ష్యమని ఆయన వక్కాణించారు.

భారత—సోవియెట్ సాంస్కృతికసంఘం పూర్తిగా రాజకీయేతర స్వభావంకల సంస్థఅని, విస్తృతప్రాతిపదికపై ఎట్టిరాజకీయతత్వాలు కలవారైనా సరే వాటితో ప్రమేయంలేకుండా అన్నివర్గాల ప్రజలు ఇందులో చేరడానికి వీలుగా దీని శాఖలు ఏర్పాటుచేయబడాలని ఆయన అన్నారు.

పారిశ్రామిక, వ్యవసాయ, సాంకేతిక రంగాలలో సోవియెట్ యూనియన్ సాధించిన సత్వరాభివృద్ధిని గురించి డాక్టర్ బాలిగా పేర్కొంటూ వారి అనుభవాలలో పాలుపంచుకోడంద్వారాను, వారు పనిచేసే పద్ధతులను పరిశీలించి, మనకు అవసరమైన మార్పులతో వాటిని అవలంబించడం ద్వారాను ఇండియా ప్రయోజనం పొందగలదని తెలియజేశారు.

ఇండియా నిర్మించుకుంటున్న అనేక ప్రాజెక్టులలో సోవియెట్ అందజేసిన భూరిసహకారానికి భారతప్రజల తరపున సోవియెట్ యూనియన్‌కు, డాక్టర్ బాలిగా కృతజ్ఞతలు వ్యక్తపరిచారు. సోవియెట్ సహకారాన్ని పొందిన కొన్ని పరిశ్రమలను కూడా ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ ఎస్. ఎం. జయసూర్య, సమావేశాన్ని ప్రారంభిస్తూ, అణ్వస్త్రయుద్ధమనేది మానవజాతి కంతటికీ వినాశకరమైనదని చెపుతూ ప్రపంచంలో వున్నయుద్ధతంత్రాలకు స్వస్తిచెప్పడానికి జరుగుతున్న కృషిపట్ల తమసంతోషాన్ని వ్యక్తపరిచారు.

సోవియెట్ యూనియన్‌తో మరింత సన్నిహిత సాంస్కృతిక సంబంధాల ఆవశ్యకతను గురించి డాక్టర్ జయసూర్య నొక్కివక్కాణించారు. వలససామ్రాజ్యతత్వంనుండి స్వేచ్ఛ పొందడానికి జరిగే ఆసియారాజ్యాల పోరాటాలకి టిలోను సోవియెట్ యూనియన్ ఎంతో సహాయపడిందని పేర్కొన్నారు.

సంఘానికి కొత్తగా కార్యదర్శిగా ఎన్నికయిన శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు అతిథులకు స్వాగతం ఇచ్చారు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, మంత్రి డాక్టర్ ఎం.చెన్నారెడ్డి, ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రభృతులు పంపిన సందేశాలను ఆయన చదివి వినిపించారు.

మద్రాసులోని సోవియెట్ కాన్సల్—జనరల్ శ్రీ ఇవాన్ ఎస్. బైకోవ్ ప్రసంగిస్తూ, ఇండియాలోని వివిధ అభివృద్ధి కరమైన ప్రాజెక్టులకు సోవియెట్ అందజేసిన సహాయాన్ని గురించి వివరించారు.

భారత రష్యాలమధ్య తొలి వాణిజ్య ఒడంబడిక 1953 లో జరిగిందని, ఈ పదేండ్లలోను, రెండుదేశాలమధ్య వర్తకం ఎంతో అభివృద్ధిగాంచిందని ఆయన తెలియజేశారు.

భారత—సోవియెట్‌లమధ్య దినదినాభివృద్ధిగాంచుతున్న సాంస్కృతిక, శాస్త్రవిజ్ఞాన సహకారం ఉభయదేశాల ప్రజలను మరింత సన్నిహితులుగా చేయడంలో ప్రధాన పాత్రవహించిందని శ్రీ బైకోవ్ వక్కాణించారు.

సమావేశం ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది: డాక్టర్ జయసూర్య (అధ్యక్షులు), డాక్టర్ బి. ఎల్. ఎన్. రాజా, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, డాక్టర్ పి. వి. రామచంద్రారెడ్డి, డాక్టర్ వి. ఎ. జి. తిలక్, శ్రీ సి. వి. కె. రావు (ఉపాధ్యక్షులు), శ్రీ కె. రాజగోపాలరావు (కార్యదర్శి), శ్రీ జె. జోషి, శ్రీ వై. సూర్యారావు, డాక్టర్ జె. శేషారెడ్డి, (సంయుక్త కార్యదర్శులు), శ్రీ పి. వి. రాఘవయ్య (కోశాధికారి).

జాతీయ కౌన్సిల్‌కు 5 గురు ఎన్నుకోబడ్డారు.

సోవియెట్ రష్యా జీవితాన్ని, విజయాలను ప్రతిబింబించే చలనచిత్రాలు ప్రదర్శించబడ్డాయి.

అమ్మాన్, ఆగస్టు 4:— యెమెనీరాజరిక దళాలు, సానే (యెమెన్‌రాజధాని)కు ఉత్తరదిశగా జరిగిన సంఘర్షణలో 74 మంది ఈజిప్టియన్ సైనికులను వధించినట్లు విప్లవాత్మి మక్కా రేడియో ప్రకటించింది.

శ్రీ నెహ్రూ వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

ఉద్రిక్త వాతావరణాన్ని సడలించడానికి ఈఒడంబడిక తొలి చర్య. కనుక దీనికి గొప్ప ప్రాధాన్యత ఉన్నది. పూర్తి నిరాయుధీకరణజరగడానికి సుస్థిరశాంతి నెలకొనడానికి అవసరమైన ఇతర చర్యలు గైకొనే నిమిత్తం ఇది త్రోవతీస్తుంది. ఒప్పందంపై సంతకాలు చేసేవారిని మనం ఎంతో అభినందించవలసిఉంది. ఈసంధి కుదరడానికి గాను శ్రీ కృశ్చేవ్‌నాయకత్వాన సోవియెట్ ప్రభుత్వం ప్రత్యేక కృషిచేసింది అందుకు వారిని మనం ఎంతగానో ప్రశంసించవలసి ఉంటుంది. అభినందించవలసి ఉంటుంది" అని తెలియ జేశారు శ్రీ నెహ్రూ.

సోవియట్ డీజెల్ ట్రాక్టర్ల నుపయోగించేవారికి

శుభవార్త

ఒరిజినల్ యు. ఎస్. ఎస్. ఆర్. తయారీ 8-32 & 11-38 ట్రాక్టర్ మైర్లు ఇప్పుడు ఎస్. టి. సి. కంట్రోల్డు ధరలకు లభిస్తున్నవి.

కొద్ది మాత్రమే ఉన్నవి. మీ ఆర్డర్లను వెంటనే పంపండి.

తూర్పు ఇండియాకు, ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఇంపోర్టర్లు:

భారత్ ఇండస్ట్రీస్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్

టవర్ హౌస్, చౌరింఘీ స్క్వేర్, కలకత్తా-1.

తంతి: "BHARATSEED" ఫోన్: 23-6571

టినోపాల్ యిచ్చే మెరుగు

మీ దుస్తులకు టినోపాల్ యిచ్చే మెరుగును పెట్టండి— కళ్లు మిరుమిట్లు కొలిపే అదనపు తెల్లదనం. ఒక్క టినోపాల్ మాత్రమే మీ తెల్లని దుస్తులను మిలమిలా తళతళలాడేలా చేస్తుంది.

ఇంకా, టినోపాల్ ఎంతో పొదుపు కూడ.

టినోపాల్ యిచ్చే మెరుగును పెట్టుకొనుటకు మీకు కొంతమ లేక డబ్బు ఏమీ ఎక్కువ ఖర్చు కాదు. టీ చెంచాలో నాలుగోవంతు టినోపాల్ ఒక బకెట్టు దుస్తులను తెల్లగా చేస్తుంది.

జ్ఞాపకముంచుకోండి

కొంచెము టినోపాల్ తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును

టినోపాల్ జె. ఆర్. గెయిగి, ఎస్. ఎ. బాసిల్, స్విట్జర్లెండ్ వారి రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కు.

ఉత్పత్తిదారులు: సుహృద్ గైగి లిమిటెడ్ వడి వారి, బరోడా. పంపిణీదారులు: సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్టు బాక్సు 965, బొంబాయి-1 బి.ఆర్.

TEL SISTA'S-SG-172A

రస్టన్

విద్యుచ్ఛక్తికి శ్రేయోభివృద్ధికి

హారిజంటల్ అండ్ వర్టికల్ ఇంజనులూ ఇండియాలో తయారు



IHR. 5½ b.h.p. 500 r.p.m.

మీరు యెల్లప్పుడు సమృద్ధిగా... సంవత్సరమంతా రస్టన్ ఇంజనుతో... విద్యుచ్ఛక్తి, శ్రేయోభివృద్ధి అంతా మీదే. ఇది మొదలు మీరు ప్రకృతి కటాక్షముపై ఆధారపడ నక్కర లేదు. మీకు విద్యుచ్ఛక్తికొరతలేపుండవు; మీ వద్ద రస్టన్... సంపూర్ణ విశ్వాస మొసంగగల రస్టన్ ఎడతెగక విద్యుచ్ఛక్తి రస్టన్ మీ వద్ద వున్నచో... రస్టన్‌తో మీరు బీడు భూములను పంట భూములుగా మార్చి నిండుపంటలు పొందవచ్చును. మీ వ్యావసాయక పారిశ్రామిక ఫలితము నమ్మకముగా పొందగలరు. నేర్పుగ, పొదుపుగ, నమ్మకముగ పనిచేసే రస్టన్ హారిజాంటల్. మరియు వర్టికల్ ఇంజనులు అనేక విధములైన వ్యావసాయక, పారిశ్రామిక ప్రయోజనములకొఱకు వాడవచ్చును. గ్రీవ్స్ వారుచేసే అమ్మకం-తరువాత-సర్వీసుతో రస్టన్ ఇంజనులు మీ యింటిముందుకు విద్యుత్తు శ్రేయోభివృద్ధి తేగలవు.



IVTH. 7½ b.h.p. 1500 r.p.m.

ఇంజనుల వివరములు: హారిజాంటల్ 5½-18 bhp వర్టికల్ (నీటితో చల్లబడునవి-గాలితో చల్లబడునవి) 5-75 bhp

గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ లి

9 సెకండ్ లైన్ బీచి మద్రాస్

ఇండియా హౌస్ టిటి. రోడ్ కోయంబతూరు

Sold & Serviced by GREAVES

GREAVES/GC/63-8 TEL

చీపురుపల్లి పంచాయతీ
టెండరు నోటీసు

1963—64 సంవత్సరములో చీపురుపల్లి పంచాయతీ యేరియాలో యీ దిగువ నుదహరించిన పనుల జరిగించుటకు సీలువేసిన టెండర్లు తే. 14—8—63 దీ మధ్యాహ్నం 4 గం. వరకు యీ దిగువ చిరునామాదారునిచే పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడునని యిందు మూలముగ ప్రకటించడమైనది. ఇతర వివరములు, టెండరు అప్లికేషన్లు, ఫారములు పంచాయతీ ఆఫీసులో పొందవచ్చును.

	ఎస్టిమేటు	డిపాజిటు
1. ఎరువాని అప్పలస్వామి యింటినుండి సిల్లిపేట స్మశానం వరకు మెటల్ రోడ్డు.	రూ. 850—	రూ. 43—
2. బస్సుస్టాండు ఏరియాలో మెటలింగు చేయుటకు.	రూ. 900—	రూ. 45—
3. కబేలా శాల కట్టుటకు.	రూ. 1000—	రూ. 50—
4. గులివిందాడ అగ్రహారం స్మశానం వరకు రోడ్డు.	రూ. 1280—	రూ. 64—
5. విజయనగరం పాలకొండ రోడ్డు, పోలీస్‌స్టేషను రోడ్డు జంక్షను వద్ద ఖానా కట్టుటకు.	రూ. 2200—	రూ. 110—
6. చీపురుపల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు రిపేర్లు చేయుటకు.	రూ. 2000—	రూ. 100—

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
చీపురుపల్లి పంచాయతీ, 1—8—63

తిరుపతి కాటన్‌మిల్స్ లిమిటెడ్, మద్రాసు.
నోటీసు

ఇందుమూలముగ నోటీసు ఇవ్వనైనదేమనగా, తిరుపతి కాటన్‌మిల్స్ లిమిటెడ్ షేరుహోల్డర్ల వార్షిక సర్వసభ్య సమావేశము దిగువ తెల్పిన కార్యక్రమమును నడుపునిమిత్తము 1963 ఆగస్టు 30 వ తేదీ శుక్రవారం సా. 4 గం.లకు కంపెనీ రిజిష్టర్డు ఆఫీసు, ఇండియన్ చేంబర్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మద్రాసునందు జరుపబడును:—

1. 1963 మార్చి 31 నాటి ఆడిటు చేయబడిన బాలెన్సు షీటును, ఆ తేదీతో ముగిసిన సంవత్సరపు లాభ, నష్టపు ఎక్కౌంటును, వాటిపైన డైరెక్టర్ల మరియు ఆడిటర్ల నివేదికలను స్వీకరించి, పరిశీలించి ఆమోదించుట.

2. డివిడెండు ప్రకటించుట.

3. రిటైరు అగుచున్న డైరెక్టర్ల స్థానే డైరెక్టర్లను నియమించుట. శ్రీ పి. సూర్యనారాయణ, శ్రీ జె. వి. సోమయాజులు, శ్రీ సి. పి. వెంకటస్వామి రొటేషను ప్రకారము ఈ వార్షిక సర్వసభ్య సమావేశమునందు రిటైరు అయ్యెదరు. బోర్డు వారిచే ఒక అదనపు డైరెక్టరుగ 1962, నవంబరు 26 వ కో—అప్టు చేయబడిన శ్రీ సి. ఎస్. నరసింహన్ కూడ ఈ వార్షిక సర్వసభ్య సమావేశమున రిటైరు కాగలరు. ఈ తెల్పిన డైరెక్టర్లు తిరిగి ఎన్నికకు అర్హులు, కాగా తిరిగి ఎన్నుకొనబడగోరుచున్నారు.

ఇట్లు రిటైరగుచున్న ఒక డైరెక్టరు శ్రీ పి. సూర్యనారాయణ వయస్సు 65 సంవత్సరములు పూర్తియైనవారు. వీరు మానేజింగ్ ఏజంట్లయొక్క ఒక అస్సోసియేట్ కూడ అయియున్నారు. మెంబర్లవద్దనుండి (ఎ) 65 సంవత్సరముల వయోనిబంధన నుండి వారిని మినహాయించుచున్నట్లు ఒక సాధారణ తీర్మానమును, (బి) వీరిని ఒక డైరెక్టరుగ తిరిగి నియమించుచున్నట్లు ఒక ప్రత్యేక తీర్మానమును తాము ప్రతిపాదింపదలచినట్లు నోటీసులు వచ్చియున్నవి.

ఇందు ననుసరించి దిగువ తీర్మానములు మీముందు పెట్టబడుచున్నవి:—

(1) దిగువ తెల్పినది పరిశీలించి, తగియున్నదని తలపబడుచో సాధారణ తీర్మానముగ ప్యాస్‌చేయుటకు:

"కంపెనీస్ అక్టు, 1956 యొక్క 280 వ సెక్షనుచే నిర్ణీతమైన వయోపరిమితి 65 సంవత్సరములు శ్రీ పి. సూర్యనారాయణకు వర్తించరాదని తీర్మానించడమైనది."

(2) దిగువ తెల్పినది పరిశీలించి, తగియున్నదని తలపబడుచో ప్రత్యేక తీర్మానముగ ప్యాస్‌చేయుటకు:

"ఈ వార్షిక సర్వసభ్య సమావేశమున రిటైరు అగుచున్నప్పటికియు, ఈ కంపెనీ మానేజింగ్ ఏజంట్లగు శ్రీ పి. సూర్యనారాయణ అండ్ సన్స్ ప్రైవేట్‌లిమిటెడ్ మెంబరు, మానేజింగ్ డైరెక్టరు అయినప్పటికియు శ్రీ పి. సూర్యనారాయణ వారి ఉద్యోగ కాలపరిమితి, రొటేషను ప్రకారము డైరెక్టర్ల రిటైర్‌మెంటు ననుసరించి నిర్ణీతమై యుండగలట్లు, ఈ కంపెనీ డైరెక్టరుగ తిరిగి నియమింపబడుటకును, ఇందుమూలముగ నియమింపబడినట్లును తీర్మానించడమైనది."

దిగువ తెల్పినవి పరిశీలించి, తగియున్నవని తలచుచో సాధారణ తీర్మానములుగ ప్యాస్ చేయుటకు:—

(3) ఈ వార్షిక సర్వసభ్య సమావేశమున రొటేషను ప్రకారము రిటైరగుచున్న శ్రీ జె. వి. సోమయాజులు ఈ కంపెనీ డైరెక్టరుగ తిరిగి నియమింపబడుటకును, ఇందుమూలముగ తిరిగి నియమింపబడినట్లును తీర్మానించడమైనది.

(4) ఈ వార్షిక సర్వసభ్య సమావేశమునందు రొటేషను ప్రకారము రిటైరగుచున్న శ్రీ చిట్టా పెద్దవెంకటస్వామి ఈ కంపెనీ డైరెక్టరుగ తిరిగి నియమింపబడుటకును, ఇందుమూలముగ తిరిగి నియమింపబడినట్లును తీర్మానించడమైనది.

(5) శ్రీ సి. ఎస్. నరసింహన్, వీరి ఉద్యోగ కాలపరిమితి రొటేషను ప్రకారము డైరెక్టర్ల రిటైర్‌మెంటు ననుసరించి నిర్ణీతమై యుండగలట్లు, ఈ కంపెనీ డైరెక్టరుగ నియమింపబడుటకును, ఇందుమూలముగ నియమింపబడినట్లును తీర్మానించడమైనది.

వివరణ స్టేట్‌మెంటు

1. నం. 1 తీర్మానమును గురించి—

పై తీర్మానమును ఒక సాధారణ తీర్మానముగ ప్రతిపాదింప తన ఉద్దేశమైనట్లు ఒక మెంబరు వద్దనుంచి కంపెనీకి ఒక ప్రత్యేక నోటీసు వచ్చియున్నది. ఈ తెల్పిన తీర్మానము ప్యాస్ చేయబడుట వాంఛనీయమనుటకు కారణములు దిగువ తెల్పబడినవి, ఈ కారణములు ఈ తెల్పిన ప్రత్యేక నోటీసులోకూడ తెల్పబడియున్నవి. శ్రీ పి. సూర్యనారాయణ 1897 ఏప్రిల్ 4 వ జన్మించిరి. ఇప్పుడు వీరివయసు 66 సంవత్సరములు. వీరు 1960 ఆగస్టు 10 వ తేదీన జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశమున డైరెక్టరుగ తిరిగి నియమింపబడిరి. 280 సెక్షను క్రింద వయో నిబంధన నుండి మినహాయింపు వీరి విషయమున ఈ వార్షిక సర్వసభ్య సమావేశమున విస్పష్టముగ తీర్మానించుట వాంఛనీయము. రొటేషనల్ డైరెక్టరుగ వీరు తిరిగి నియమింపబడుట కంపెనీకి మిక్కిలి శ్రేయస్కరము.

2. నం. 2 తీర్మానము గురించి—

శ్రీ పి. సూర్యనారాయణ మానేజింగ్ ఏజన్సీ కంపెనీ మేనేజింగు డైరెక్టరై మానేజింగ్ ఏజంట్ల అస్సోసియేట్ అయియున్నారు. రొటేషనల్ డైరెక్టరుగ వీరు తిరిగి నియమింపబడుటకు కంపెనీస్ అక్టు 261వ సెక్షను క్రింద ప్రత్యేకనోటీసు ఇవ్వబడిన ఒక ప్రత్యేక తీర్మానము అవసరమై యున్నది. ఇట్టి ప్రత్యేక నోటీసు కంపెనీకి వచ్చియున్నది. ఈ తెల్పిన తీర్మానము ఒక ప్రత్యేక తీర్మానముగ ప్యాస్ చేయబడుట వాంఛనీయమనుటకు కారణములు దిగువ తెల్పబడినవి, ఈ కారణములు ఈ తెల్పిన ప్రత్యేక నోటీసులో కూడ తెల్పబడినవి.

శ్రీ పి. సూర్యనారాయణ ఈ కంపెనీ స్థాపకులలో ఒకరు. కంపెనీ ప్రారంభించినపటినుండియు వీరు దీనితో సంబంధము కల్గియున్నారు. టెక్స్‌టయిల్ మిల్లులతో సహా వీరు అనేక ఇతర కంపెనీలలోకూడ డైరెక్టరైయున్నారు. టెక్స్‌టయిల్ టెక్నాలజీలోను, ఆర్థిక విషయములలోను, ఇతర పరిపాలనా విషయములలోను వీరికి అపారమైన అనుభవము ఉన్నది. వీరు తమ విధులను ఎల్లప్పుడూ ఉత్సాహముతోను, నిపుణతతోను, శ్రద్ధగను నిర్వర్తించుచుండిరి. వీరి అనుభవము, సలహా కంపెనీకి అమూల్యమైన అండయై యుండగలదు.

3. నం. 5 తీర్మానము గురించి—

శ్రీ సి. ఎస్. నరసింహన్ బోర్డువారిచే 1962 నవంబరు 26 వ తేదీన ఒక అదనపు డైరెక్టరుగ కో—అప్టు చేసికొనబడిరి. వీరు ఈ వార్షిక సర్వసభ్య సమావేశమున రిటైరు అయ్యెదరు. వీరు రొటేషనల్ డైరెక్టరుగ తిరిగి ఎన్నుకొనబడుట కంపెనీకి శ్రేయస్కరము.

శ్రీ సి. ఎస్. నరసింహన్ కంపెనీ డైరెక్టరుగ తిరిగి నియమింప బడుటకు ఒక సాధారణతీర్మానముగ పై తీర్మానమును ప్రతిపాదింప తన ఉద్దేశమైనట్లు ఈ కంపెనీ యొక్క ఒక మెంబరు వద్దనుంచి ఒక నోటీసు వచ్చియున్నది. శ్రీ సి.ఎస్. నరసింహన్ తాను ఎన్నుకొనబడినచో డైరెక్టరుగ ఉండుటకు తన సమ్మతిని తెలియబరచి యున్నారు.

బోర్డువారు 1963 జులై 10 వ జరిగిన సమావేశమున పైన ప్రస్తావించిన ప్రత్యేక నోటీసులలో తెల్పబడిన కారణాలను ఆమోదించి, పైతీర్మానమును మీ అంగీకారమునకై సిఫారసు చేయుటకు తీర్మానించియున్నారు.

4. ఆడిటర్లను నియమించి వారి పారితోషికమును నిర్ణయించుట.

హాజరై వోటు చేయుటకు హక్కుగల ఏ మెంబరుగాని తన బదులు హాజరై వోటు చేయుటకు ఒక ప్రాక్సీనిగాని, ప్రాక్సీలనుగాని నియమించుటకు హక్కు కలిగియుండును. అట్టి ప్రాక్సీ లేక ప్రాక్సీలు కంపెనీ మెంబరు లేక మెంబర్లు అయియుండనక్కరలేదు.

ప్రాక్సీలు చెల్లదగినవై యుండుటకు అవి మీటింగుకు కనీసము 48 గంటల పూర్వము కంపెనీకి చేరియుండవలెను.

కంపెనీయొక్క షేరు ట్రాన్సుఫరు పుస్తకములు, మెంబర్ల రిజిష్టరు 1963 ఆగస్టు 20 నుండి 1963 ఆగస్టు 30 వరకు రెండుదినములు కలుపుకు, మూసియుంచబడును.

(బోర్డు వారి ఉత్తరువుప)

మద్రాసు — పి. సూర్యనారాయణ,
తేది: 1963 జులై 10. — డైరెక్టరు.

గమనిక:— పై వార్షిక సర్వసభ్య సమావేశమున డివిడెండ్లు ప్రకటింప బడినపిమ్మట డివిడెండ్లు తీసికొనుటకు హక్కు కలిగినట్టియు, వార్షిక సర్వసభ్య సమావేశపు తేదీన కంపెనీ రిజిస్టరులో పేర్లు ఉండినట్టియు షేరు హోల్డర్లకు ప్రకటింపబడిన డివిడెండుకు వారంటు 1963 సెప్టెంబరు 7 వ తేదీన పోస్టు చేయబడును.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

రు. 50/— లకు ట్రాన్సిస్టర్

తయారుచేయు పద్ధతిని రేడియో ఇంజనీరింగ్ పూర్తి కోర్సును నేర్చుకొనండి. 600 పటములు వెల: రు. 10— వి. పి. పోస్టేజి రు. 2—.

RAJCO (AP) Box 1494, DELHI.

PROFESSIONAL

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర రిజిస్ట్రేషనుకు హిందీలోగాని ఇంగ్లీషులోగాని వ్రాయండి:

Board of Homoeopathic Practitioners Punjab, FAZILKA (Punjab).

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైన్ల మా ఫోటో ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజంట్లు కావలెను. మంచి కమీషను. ఇంగ్లీషులో వ్రాయండి.

GNANAM PICTURE MART., P.B. 143, Sivakasi.

టెండరు నోటీసు

యలమంచిలి పంచాయతీ, విశాఖజిల్లా

యలమంచిలి పంచాయతీలో యీ దిగువ నుదహరించిన విలువగల పనులు చేయుటకుగాను తే. 12—8—63 దీ సోమవారము మధ్యాహ్నము 3 గంటలవరకు యలమంచిలి పంచాయతీ రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు ఇతర వివరములు యీ ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

మొత్తము పనుల విలువ రూ. 17,300 —
మొత్తము ధరావత్తు రూ. 865 —

పి. అప్పారావు, బి.కాం, బి. యిడి.,
కార్యనిర్వాహక అధికారి.

కావలెను

P. U. C, H. S. C, S. S. L. C. Matric pass or fail విద్యార్థులు టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రాఫిష్టులుగను, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను వైర్‌లెస్ ఆపరేటర్లుగను ట్రయినింగుపొందు నిమిత్తం కావలెను. జీతము రూ. 120 నుండి 225 రూ. వరకు గలవు. దరఖాస్తుఫారమునకు పూర్తి వివరములకు రూ. 1—00 ఎం. ఓ. పంపవలెను.

B. SAM-UT.T. COLLEGE, 9th Line Arundelpet Guntur-2.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డుట్రాన్సుపోర్టు కార్పొరేషన్

దిగువ ఉద్యోగములకు భారతీయుల నుంచి స్వదస్తూరిలో దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. వాచ్‌మెన్:

జీతం: రు 50—1—55 మరియు రూల్సు ప్రకారం అలెవెన్సులు. ప్రస్తుతము డియర్‌నెస్ అలెవెన్సు నెలకు రు. 20—యివ్వబడుతున్నది.

వయస్సు: 1—7—63 నాటికి 35 సం. మించకూడదు. షెడ్యూల్డు కులాలకు, తెగలకు, వెనుక బడినతరగతులకు వయస్సులో 5 సం. సడలింపు చేయబడును.

అర్హతలు: ఇంగ్లీషు, హిందీలోగాని ఏ ప్రాంతీయ భాషలోగాని తేలిక వాక్యములు వ్రాయను చదవను తెలిసివుండవలెను. ఇతర అర్హతలు సమానంగాఉన్నచో, మాజీ డిఫెన్సు సర్వీసులలో పనిచేసినవారికిగాని, పోలీసు ఉద్యోగులకు గాని ప్రాధాన్య మివ్వబడును.

2. వల్కనైజర్లు: (ఉద్యోగములు తాత్కాలికము. అయినా కొనసాగవచ్చును.)

జీతం: రు 80—3—110—4—118 ఇబి—4—122—6.50—128.50—4 152.50—5—157.50 మరియు రూల్సు ప్రకారం డియర్‌నెస్ అలెవెన్సు. ప్రస్తుతము డియర్‌నెస్ అలెవెన్సు నెలకు కనీసం స్కేలు రు25— గరిష్ట ప్రమాణం రు 27.50 యివ్వబడుతున్నది.

వయస్సు: 1—7—63 నాటికి 30 సం. మించకూడదు. షెడ్యూల్డు కులాలకు, తెగలకు వెనుకబడిన తరగతులకు, వయసులో 5 సంవత్సరములు సడలింపబడును.

అర్హతలు: (1) ఇంగ్లీషులో తేలిక వాక్యములు చదువను వ్రాయను తెలిసివుండవలెను.
(2) బస్సుల టైరులు, ట్యూబులు, మరమ్మతు చేయగలిగి వుండవలెను.
(3) ఈ పనిలో 5 సం. ల లోగడ అనుభవం పొంది వుండవలెను.

దరఖాస్తులు పర్సనల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్, ముషీరాబాద్, హైదరాబాద్ — 20 అడ్రెసుకు, 20—8—63 తేదీ మించకుండ చేరవలెను. దరఖాస్తులలో దిగువ వివరములు తెలుపుతూ, గజెటెడ్ ఆఫీసరుచే అటెస్టు చేయబడిన సర్టిఫికెట్ల కాపీలు జతపరిచి పంపవలెను.

1. పేరు, 2. అడ్రెసు, 3. పుట్టిన తేది, 4. అర్హతలు, 5 తెలిసిన భాష, 6. లోగడ అనుభవము.

ఇదివరకే గవర్నమెంటులో గాని గవర్నమెంటు యాజమాన్యములో లేదా నిర్వహణలో వున్న సంస్థలలోగాని పనిచేస్తున్న అభ్యర్థులు దరఖాస్తులను తమపై అధికారుల ద్వారా పంపవలెను. ఒక్కొక్క దరఖాస్తుతో 25 న. పై. విలువగల పోస్టేజి స్టాంపులు పంపవలెను. దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు కవరుపై భాగమున విస్పష్టముగా వ్రాయవలెను.

అభ్యర్థులు తరువాత తెలియజేయబడు కాలమున, ఆయా ప్రదేశంలో ఇంటర్‌వ్యూకు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను. వల్కనైజర్ల విషయంలో, వృత్తిపనిలో ఇంటర్‌వ్యూకు హాజరు కావలెను.

దరఖాస్తుదారులతో ఏవిధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. ఏరూపంలో కాన్వాసింగు చేసినను అది అభ్యర్థులను అనర్హులుగా చేయును.

కార్మికోద్యమంలో చీలికలకు చైనా ఎత్తులు

యుగోస్లావియా కార్మిక నాయకుల విమర్శ

బెల్‌గ్రేడ్, ఆగస్టు 5:—

అంతర్జాతీయ కార్మికోద్యమంలో చీలికలు కల్పించడానికి చైనీస్ నాయకులు ఇటీవల సాగిస్తున్న ప్రయత్నాలపట్ల యుగోస్లావియా ట్రేడ్‌యూనియన్ నాయకులు ఆందోళన వెలిబుచ్చారు.

వెనుకబడిన దేశాలయిన ఆసియా ఆఫ్రికా రాజ్యాల కార్మికులకు, అభివృద్ధి చెందిన దేశాల కార్మికులకు మధ్య తేడాలు కలవని సూచిస్తూ ఆసియా ఆఫ్రికా దేశాల కార్మికుల మధ్య సమైక్యత, స్నేహసంబంధాలు అవసరమని చైనీస్ నాయకులు ప్రచారం కొనసాగిస్తున్నారని, ఈ ప్రచారం ముందు కూడా కొనసాగే పక్షంలో అంతర్జాతీయ కార్మిక సమైక్యత దెబ్బతినగలదని యుగోస్లావియా నాయకులు భావిస్తున్నారు. ప్రస్తుతం చైనీస్ నాయకులు జపాన్, ఉత్తర కొరియా, మరికొన్ని ఆసియా, ఆఫ్రికాదేశాలలో తన దుష్ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ దేశాలలో అప్పుడే కార్మికోద్యమంలో చీలికలు ఏర్పడ్డాయని, ఇకముందు కూడా చైనీస్ ప్రచారం కొనసాగే పక్షంలో అంతర్జాతీయ కార్మిక సమైక్యతకు తీరని నష్టం సంభవించగలదని యుగోస్లావియా నాయకులు పూహిస్తున్నారు.

ఇటీవల చైనాను దర్శించిన ఉత్తరకొరియా, జపాన్, బర్మా కార్మిక నాయకులు చైనా అంతరంగికంగా అనుసరిస్తున్న కమ్యూనిస్టు పద్ధతిని ఇండియాతో సరిహద్దు వివాదం విషయంలో అనుసరిస్తున్న విధానాన్ని సమర్థిస్తూ ప్రకటనలు చేసిన విషయం యుగోస్లావియా నాయకులు గుర్తు చేస్తున్నారు. ఈ ప్రకటనలలో వీరు ఆసియా ఆఫ్రికా దేశాల మధ్య సమైక్యత, సౌహార్ద్ర సంబంధాల ఆవశ్యకత గురించి నొక్కిచెప్పడం జరిగింది.

ఈ ప్రకటనలపై యుగోస్లావియా కార్మిక సంస్థల పత్రిక 'రాడ్' వ్యాఖ్యానిస్తూ యిలా వ్రాసింది:

"ఆసియా, ఆఫ్రికా దేశాల సమస్యలు దాదాపు ఒకటే అయినందున, ఈ దేశాల కార్మికుల మధ్య మామూలుగా స్నేహసంబంధాలు వుండాలని కోరడంలో తప్పులేదు"

"కాని ప్రపంచంలో అభ్యుదయ శక్తులు సాగించే పోరాటంలో నూతన విజయాలను సాధించగలిగేది ఆసియా ఆఫ్రికా దేశాల కార్మికులు మాత్రమేనని నొక్కిచెప్పడంద్వారా ఈ దేశాలను వేరు చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది. ఈ విష ప్రచారంవల్ల అంతర్జాతీయ కార్మిక సమైక్యత దెబ్బతినగలదు. చివరకు ఈ ప్రచారం జాతివిద్వేషానికి దారితీయగలదు. శ్వేతజాతివారిపట్ల రంగుజాతి ప్రజలకు విద్వేషాన్ని పెంచగలదు. అంతర్జాతీయ కార్మికోద్యమానికి ఇంత కంటే ప్రమాదకరమైన అంశం ఏమున్నది ?"

నేటి మన పురుషార్థాలు

బందరు రోటరీ సమావేశంలో శ్రీ ఆచంట జానకిరాం ప్రసంగం

బందరు, ఆగస్టు 3:—శ్రీ ఆచంట జానకిరాం, మొన్న స్థానికరోటరీక్లబ్ సమావేశంలో ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. కృష్ణాకో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి హాలులో జరిగిన ఈ సభకు క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి అధ్యక్షతవహించారు. శ్రీ జి. జగన్నాథం, శ్రీ జానకిరాంను సభికులకు పరిచయం చేశారు.

రోటరీ తన్ను ఆకర్షిస్తున్నదనీ, తానింతవరకూ ఆంధ్రలో పది రోటరీ క్లబ్ సమావేశాలలో ప్రసంగించటం జరిగిందనీ శ్రీ జానకిరాంచెప్పారు.

వారు రచించిన "నేటి మనపురుషార్థములు" లోని స్నేహ సంపద, సౌందర్య సంపద,మంచితనం, సిజాయితీగురించి చదువుతూ వివరించారు.

శ్రీ కోసూరు నారాయణరావు వందన సమర్పణతో సభముగిసింది. సభకు పూర్వం శ్రీ జానకిరాం జైహింద్ సెకండరీ స్కూలులో (లిటరరీ) సాహిత్య సంఘం ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కె. ఎ. ఎల్. నరసింహశర్మ, ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతవహించారు. (మ.వి)

రాజస్థాన్‌లో నేరస్థులసంస్కరణ కార్యక్రమాలు

జైపూర్, ఆగస్టు 5:— రాజస్థాన్ కాల్వ ప్రాంతంలోని అనూప్‌గర్‌లో కొత్తజీవితాన్ని ప్రారంభించడానికి ఇక్కడనుంచి 62 మంది ఖైదీలు— అందులో చాలామంది జీవితఖైదును అనుభవిస్తున్నవారు నిన్న బయలుదేరి వెళ్లారు. వారికి ఎంతో ఆప్యాయంగా రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ మధురదాస్ మథుర్‌వీడ్కోలుచెప్పారు. ప్రతిఒక్కరూ తమ భవిష్యత్తులో విజయం పొందాలన్నారు.

వారికి వీడ్కోలు చెప్పడానికి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కేవల్‌సింగ్‌కూడా వచ్చారు.

ఈ ఖైదీలతోబాటు జోథ్‌పూర్‌నుంచి వచ్చే మరో 60 మంది ఖైదీలు కూడా రాజస్థాన్ కాల్వ ప్రాంతంలో పనిచేస్తారు.

నేరస్థుల సంస్కరణ, పునరావాస సౌకర్యాలు కార్యక్రమం క్రింద రాజస్థాన్ ప్రభుత్వం రాజస్థాన్‌కాల్వ ప్రాంతంలో 200 ల మంది ఖైదీలకు పనిపాటలను కల్పించడానికి ఒకపథకం అమలు జరుపుతున్నది.

మహబూబాబాద్ సమితి ఉపాధ్యక్ష పదవికి శ్రీ టి. రామారావు ఎన్నిక

మహబూబాబాద్, ఆగస్టు 4:— జమండ్లపల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ టి. రామారావు మహబూబాబాద్ పంచాయతీ సమితి ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయారు.

లోగడ ఉపాధ్యక్షునిగా వుంటున్న శ్రీ గండి మల్లికార్జునరావు శాసనసభ సభ్యునిగా చిల్లంచర్ల నియోజకవర్గంనుంచి ఎన్నికయినందున తన ఉపాధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చారు.

అమెరికా సహాయ విధానంలో మార్పులు

డేవిడ్ బెల్ ప్రకటన

వాషింగ్టన్,ఆగస్టు 4:—అభివృద్ధి పొందుతున్న దేశాలకు అందజేసే అమెరికా సహాయంలో ఎక్కువభాగం అమెరికాలోనే ఖర్చుపెట్టడానికి వీలుగా అంతర్జాతీయ సంస్థ డైరక్టర్ డేవిడ్ బెల్ కొన్ని చర్యలను తీసికొనడానికి నిర్ణయించారు. విదేశాలకు డాలర్ల ప్రవాహాన్ని తగ్గించడానికై అమెరికన్ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొనే దేశాలు అమెరికాలోనే వస్తువులను కొనడానికి ఆర్థికసహాయాన్ని వినియోగించాలని అమెరికా భావిస్తున్నది.

అమెరికా ఎగుమతి చేయగల వస్తువుల ఖరీదు చేయడానికి మాత్రమే ఇకమీదట సహాయాన్ని చేయగలదని డేవిడ్ బెల్ ప్రకటించారు.

జార్జిటౌన్ (బ్రిటిష్‌గయానా), ఆగస్టు 4:— బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య అణ్వస్త్రపరీక్షల నిషేధంపై పాక్షికంగా కుదిరిన ఒప్పందంపట్ల బ్రిటిష్‌గయానా ప్రధాని డాక్టర్ చెడ్డి జగన్ హర్షం ప్రకటించారు.

శ్రీ నెహ్రూ ప్రభుత్వం రాజీనామాచేయాలట

శ్రీ యస్. యం. జోషీ ప్రసంగం

కలకత్తా, ఆగస్టు 4:— స్వాతంత్ర్యానికి పూర్వం దేశప్రజలకిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకొనలేక కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనదని ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. యం. జోషి గతరాత్రి విమర్శించారు.

అందుచేత శ్రీ నెహ్రూ నాయకత్వానఉన్న ప్రభుత్వం రాజీనామా చేయాలన్నారు.

సోషలిజం స్థాపన కృషిలో కాంగ్రెస్ నాయకులు కృతార్థులు కాలేదని, అందువల్లనే ప్రజాసోషలిస్టు పార్టీకి ప్రస్తుతం నాయకత్వం వహిస్తున్నవారు 1948 లోనే కాంగ్రెస్‌నుంచి బయటికి వచ్చివేశారని-ఆయన వివరించారు.

పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రజాసోషలిస్టు పక్ష వార్షిక సమావేశం శ్రీ జోషి ప్రారంభించారు.

మంత్రుల ఆస్తులపై దర్యాప్తు అవసరం

శ్రీ లోహియా సూచన

కర్నూల్, ఆగస్టు 5:— మంత్రులు, వారి బంధువుల ఆస్తుల వివరాలను తెలుసుకోడానికి దర్యాప్తు జరిపించాలని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా ప్రకటించారు. పంజాబు పర్యటన సందర్భంలో నిన్న యిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ గత 15 సంవత్సరాలలో కాంగ్రెస్ మంత్రులు, ఉన్నతాధికారులు పెద్దఎత్తున డబ్బును కూడ బెట్టారని, దీనివల్ల దేశంలో అవినీతి పెరిగిందని విమర్శించారు.

పాటియాలా జిల్లాలో నిన్న జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనకు వ్యతిరేకంగా ఆందోళన సాగించాలని ప్రజలకు శ్రీ లోహియా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తొలగించడానికి తనపార్టీ కృషిచేయగలదని శ్రీ లోహియా అన్నారు.

అణ్వస్త్రమారణహోమం కోరే యుద్ధోన్మాదులు

చైనీస్ నాయకులపై సోవియెట్ రక్షణమంత్రి మార్షల్ మాలినోవిస్కీ విమర్శ

మాస్కో, ఆగస్టు :—5

ప్రపంచ అణ్వస్త్ర మహాయుద్ధం వాంఛించే యుద్ధోన్మాదులకు చైనీస్ నాయకులకు చాలా సాన్నిహిత్యం, సారూప్యం కలవని సోవియెట్ రక్షణమంత్రి మార్షల్ రోడియాన్ మాలినోవిస్కీ నేడు విమర్శించారు.

కరెస్కాబల్గే యుద్ధ 20వ వార్షికోత్సవసందర్భంగా 'ప్రావ్దా'లో ఒకవ్యాసం వ్రాస్తూ ప్రపంచ యుద్ధం కోరుతూ ప్రకటనచేసిన చైనా నాయకులు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికేమి, యూరప్, ఆసియా, ఆఫ్రికా, అమెరికా వాసులైన శాంతి ప్రియులైన ప్రజలకేమి తాము ప్రతికూలురమని బుజువుచేసుకున్నారు.

అంతర్జాతీయ ఉద్రిక్తతను రెచ్చగొట్టే రీతినివారు ప్రవర్తిస్తున్నారని, ఆటువంటి చర్యకు పాల్పడుతున్నారని శ్రీ మాలినోవిస్కీ నిశ్చితంగా విమర్శించారని టాస్ ప్రకటించింది.

ప్రపంచ ప్రజల శ్రేయోప్రయోజనాలను త్రోసిరాజని అణ్వస్త్రపాటవ పరీక్షల నిషేధానికి వ్యతిరేకంగా చైనీస్ ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నదని ఆయనపేర్కొన్నారు.

మాక్స్‌ముల్లర్ ప్రతిభకు హైదరాబాద్‌లో జోహార్లు

జర్మన్ పఠనాలయ భవనానికి గవర్నర్ శ్రీనగేశ్ ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 5:—"జర్మనీ, భారతదేశం, యీ రెండింటిమధ్య తరతరాలుగా పెనవేసుకొని ప్రవర్ధిల్లుతూవచ్చిన స్నేహ సౌహార్ద్ర గాథలు ఇతోధికంగా భావిలోకూడా వర్ధిల్లగలవు. యీ రెండుదేశాలమధ్య విరాజిల్లుతూవచ్చిన సంబంధపాశాలు మరింత దృఢతరంగాగలవు" అని, 'మాక్స్‌ముల్లర్ భవనం', పఠనాలయానికి ప్రారంభోత్సవం జరుపుతూ గవర్నర్ శ్రీనగేశ్ నేడిక్కడ వచించారు.

జర్మనీ భాషాభిమానులకు ఈ పఠనాలయంలో ఆధారగరపబడుతుంది. జర్మనీ, భారత దేశాలమధ్య సాంస్కృతి సంబంధాలను పెంపొందించి పరిరక్షిస్తుంది. గత సంవత్సరం దక్షిణ భారతంలోని మద్రాస్, బెంగుళూరు పట్టణాలలో యిట్టి పఠనాలయాలను, దక్షిణభారతంలో వుంటున్న జర్మన్ కాన్సల్ ప్రారంభోత్సవంచేశారు. ఇప్పుడు హైదరాబాద్‌లో ప్రారంభింపబడినది ఈ ప్రాంతంలో మూడవది.

హైదరాబాద్‌లోని యీ పఠనాలయం డాక్టరు సిమ్మెన్ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. డాక్టర్ సిమ్మెన్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో జర్మన్ భాషాధ్యాపకుడుగా పనిచేస్తున్నారు.

పారిశ్రామికంగా, ఆర్థికంగా అభ్యుదయపంథాలో పురోగమించేందుకు భారతదేశానికి శతథా సహాయ సంపత్తులను జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ అందించింది. అత్యుత్తమ జర్మన్ గ్రంథాల సందించి యిప్పుడీ పఠనాలయం ముఖ్యంగా స్థానిక ఉస్మానియా యూనివర్సిటీలో జర్మన్‌భాష పఠిస్తున్న విద్యార్థిలోకానికి అపారసహాయం చేకూర్చగలదని శ్రీ నగేశ్ కృతజ్ఞతావాక్యాలు పలుకుతూ యీసందర్భంలో వచించారు.

మాక్స్‌ముల్లర్‌కు ధన్యవాదాలు

"ఈ భవనం మాక్స్ ముల్లరుపేర స్థాపించడం ముదావహం.

సంస్కృతభాషావ్యాప్తికి, అభివృద్ధికి, గత శతాబ్దిలో అవిరళకృషి చేసిన పుణ్యజీవి మాక్స్ ముల్లరు, జర్మనీ భారతదేశాలమధ్య సుస్థిర సత్సాంస్కృతి సాంప్రదాయాలను ఆయన ప్రతిష్ఠించాడు. ఋగ్వేదాన్ని అనువదించి, భారతీయ సాంప్రదాయవిశిష్టతను పశ్చిమదేశస్థులకు ఆయన చాటిచెప్పాడు. ఈ పఠనాలయానికి మాక్స్ ముల్లర్ పేరుంచడం అత్యంత ముదావహం" అని శ్రీ నగేశ్‌వక్కాణించారు.

పఠనాలయ ఆవశ్యకత

ఈ ప్రారంభోత్సవసభకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆయన యిలా అన్నారు:

"నేను ఏదేశం కూడా, నన్ను ముట్టుకోకు అంటూ తనకుతానై ఏకాకి జీవితం గడపలేదు. ఇదినేను చరిత్రవాటుతున్న సుస్థిరసత్యం. కాగా దేశాలమధ్య సుస్థిర సంబంధ బాంధవ్యాల పరిపుష్టి అత్యవసరం, రెండు దేశాలమధ్య స్నేహ భావాలను పరివృద్ధి చేయకలిగింది భాష మాత్రమే.

'ఇట్టి ఉత్తమాశయ సాధన కీపఠనాలయం వంటి సంస్థలు చాలా అవసరం.

'జర్మనీదేశ సత్సాంప్రదాయ పరిచయం భారతీయులకు వాటివలన లభించకలదు. అంతేకాక ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో నేలమట్టమైన తనసత్సాంప్రదాయాలయాలను జర్మనీ పునః ఎలా ప్రతిష్ఠాపించుకోగలగుతున్నదో కూడ భారతదేశస్థులకు తెలియకలదు.

జర్మన్ దేశస్థుల పరాక్రమ విక్రమం, అనశ్వర కార్యదీక్ష మనం నేర్చుకోవాలి. అది మన ప్రగతికి శీఘ్ర దోహదకారి కాగలదు.''

ఆ పిమ్మట భవనంలో చిత్రలేఖనాల (బ్లర్టైడర్) ప్రదర్శనకు కూడ శ్రీ నగేశ్ ప్రారంభోత్సవం జరిపారు.

భారత జర్మనీ దేశాల రెండింటి మధ్య పరిపుష్టి చెందుతున్న స్నేహ సంబంధాలను ఇంతకు ముందుగానే జర్మన్ కాన్సల్ శ్రీఫిషర్ అభినందించారు.

డాక్టరు సిమ్మెన్ కృతజ్ఞత చెప్పారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డుకు రెండు బాయిలర్ యంత్రాలు

టోకియో, ఆగస్టు 5:— ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు రెండు బాయిలర్ యంత్రాలను పంపవలసిందిగా జపానులో ఒకభారీ పరిశ్రమలకంపెనీకి ఆర్డరు ఇచ్చింది. వీటి ఖరీదు మూడు వందల కోట్ల ఎన్నులు (జపాను నాణాలు)

హిరోషిమాలో శాంతియాత్ర

టోకియో, ఆగస్టు 5:— అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధించాలని కోరుతూ హిరోషిమాలో నిన్న దాదాపు పదకొండువేలమంది వీధులవెంట శాంతి యాత్ర జరిపారు. వీరిలో అరవైమంది విదేశ ప్రతినిధులు ఉన్నారు. హిరోషిమాలోనే తొలి అణు బాంబు పడింది.

న్యూఢిల్లీ, ఆగస్టు 15:— ఈశాన్యరైల్వే లోని రాబర్ట్సుగంజ్—గార్వారోడ్‌లమధ్య గల రైలుమార్గం ఈ నెలలో ప్రారంభించబడుతున్నది.

జర్మెక్స్
అన్ని రకాల చర్మ వ్యాధులకు

ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.
ఎటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు
రామగుండం బాయిలర్ ఎక్స్‌టెన్షన్స్
టెండరు నోటీసు నం. 2/63-64.

దిగువ పనికి సీల్డు టెండర్లు క్రింది సంతకందారుచే కరీంనగర్ జిల్లా, రామగుండంలోని ఆయన ఆఫీసులో 30—8—63 మ. 3 గం. వరకు తీసుకొనబడును.

వ. నం.	పనిపేరు.	సుమారు విలువ.	టెండరు షెడ్యూలు ఖరీదు.	ధరావతు సొమ్ము డిపాజిట్టు.	పూర్తిచేయ వలసిన గడువు.
1.	1,50,000 Lbs./hr. బాయిలరుకు ఆర్ సి సి ఫౌండేషన్ నిర్మాణం.	4,20,000	10—20	10,500	3 నెలలు

2. కంట్రాక్టు ఫారం: లంప్సం.

3. వివరములుగల టెండరు స్పెసిఫికేషను రామగుండంలో సూపరింటెండింగు యింజనీరునుండి గాని, హైదరాబాద్, కింగ్‌కోటిరోడ్డు, నం 5—9—261 వద్దగాని పొందవచ్చును. ఇందుకు గాను, పైన తెలిపిన స్పెసిఫికేషన్ల ఖరీదుక్రింద సొమ్ముకు రామగుండంలోని, రామగుండం థెర్మల్ స్కీము, సూపరింటెండింగ్ యింజనీరు పేర, క్రాసుచేసిన ఒక డిమాండ్ డ్రాఫ్టు 9—8—63 తరువాత, ఆఫీసు వేళలలో చూపించవలెను.

4. పైన తెలిపిన ప్రకారం ధరావతుసొమ్ము డిపాజిట్టు రామగుండంలోని, రామగుండం థెర్మల్‌స్కీము, సూపరింటెండింగ్ యింజనీరుపేర కరీంనగర్‌లో షెడ్యూల్డు బ్యాంకు బ్రాంచి వద్ద చెల్లింపబడేట్లు, స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాదుచేగాని, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియాచేగాని, ఇతర ఏ షెడ్యూల్డు బ్యాంకుచేగాని డ్రా చేయబడిన క్రాసుచేయబడ్డ డిమాండు డ్రాఫ్టుద్వారా చెల్లించవలెను.

5. టెండర్లు 30—8—63 సా. 4 గం. కు దిగువ సంతకం దారుచేగాని, ఆయన నామినీచేగాని, హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

(సం) పి. వి. కృష్ణారావు.
సూపరింటెండింగ్ యింజనీరు (సివిల్)
రామగుండం థెర్మల్ స్కీము, రామగుండం.

సంపదకోసం పెట్టుబడి
ఇంకా ఎక్కువమంది రైతులు కిర్లోస్కర్ డీసెల్ ఇంజన్‌లకోసం పెట్టుబడి పెట్టుచున్నారు. అవి తక్కువ ఖర్చు, నమ్మకం, అత్యధిక సేవ మూలకంగా వారికి సంపద్కరమైన సుఖానందాలను సమకూర్చుచున్నవి. దేశమందంతటా అమ్మకాల అనంతరం వాటికి సర్వీస్ చేయబడుచున్నది. అవి నమ్మకమైనవికూడాను.
కిర్లోస్కర్
5 హార్సు పవర్ డీసెల్ ఎంజన్‌లు
వ్యవసాయమునకు, పరిశ్రమకు. ఓడలకు
కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి.
ఎల్‌ఫిన్‌స్టన్ రోడ్, పూనా-3 (ఇండియా)

రేడియో

బుధవారం — ఆగస్టు 7
శక 1885 శ్రావణ 16

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ,6—45భక్తి రంజని:యాదగిరి లక్ష్మీనృసింహ సుప్రభాతం,6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 ఈ మాసపుపాట, 7—25 సి. ఎస్. లక్ష్మి:వయొలిన్, 7—45 అబ్దుల్ హమీద్, అఫ్జల్‌హుస్సేన్: తుమ్రీ, 8—15 దేశభక్తి పాటలు, 8—30 ఎస్. ఎస్. రాజు, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు మన సంస్కృతి, భగవద్భక్తి ప్రసంగము, 1—00 మహిళాసమాజము, స్త్రీల కార్యక్రమము, ఆనంద క్షణాలు: రూపకం, 1—30 ఎఫ్. పి. వస్సార్: డ్రామా, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 8—45 లలిత సంగీతం, 10—15 అబ్దుల్ హమీద్, అఫ్జల్ హుసేన్: తుమ్రీ.

హైదరాబాద్ — బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 లయవిన్యాసం, 2—00 వాతావరణ సూచన, ఎస్. ఎస్. రాజు, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా.. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 పి. ఎస్. లక్ష్మి: వయొలిన్, 9—25 విలాపసంగీతం, 9—45 సంగీతామృతం: ఎస్. శివకాశి, 10—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ — 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం, కరంబ కార్యక్రమము, 7—30 చల్లపల్లి కృష్ణమూర్తి శాస్త్రి, మధ్యాహ్నం:11—30రాష్ట్రగానం,12—10 భారతదేశం, చైనాభూతం: రూపకం, 12—20 లలితసంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం మాజీ సైనికునితో పరిచయం, 1—30 ఫిల్మ్ గీతం, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, దేవదానవుల యుద్ధము—వృత్రాసురవధ పురాణం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 డాక్యుమెంటరీ చిత్రసమీక్ష, 7—45 రణదుందుభి, 8—00 క్షేమోద్యం నాటిక, 8—40 లలితసంగీతం, 9—45 లలిత సంగీతం, ఎమ్. ఎస్. రామారావు, 10—00 చల్లపల్లి కృష్ణమూర్తి శాస్త్రి.

మద్రాస్ — 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—30 ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం, 8—00 విధురగీతం. మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం: 5—30 ప్రేమా హరిహరన్, 8—00 వి. ఆర్. కృష్ణన్, 8—45 వాద్య సంగీతం, 9—00 పి. ఎస్. రామచరావు(9—30 నుండి 10—30 వరకు పార్క్‌వేస్పై కూడా), 9—45 పి. ఎస్. గోవిందస్వామిపిళ్ళై: నాదస్వరం.

మద్యనిషేధం కింద 20 మంది అరెస్టు

ఒకనికి 6 వారాల ఖైదు

(మన విలేఖరి)

చీరాల, ఆగస్టు 2:— జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ ఆర్. సుబ్బారావునాయుడు,బాపట్ల అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ సి. వెంకటేశ్వర్లు, బాపట్ల ప్రొహిబిషన్ సబ్‌ఇన్స్‌పెక్టర్ శ్రీ ఎస్. జి. కోటేశ్వరరావు, సిబ్బంది సహాయముతో చీరాల జాండ్రపేట, వేటపాలెం, పార్లి గ్రామాలపై గతనెల26, 27 తేదీలను దాడులు జరిపి, నాటుసారాను తయారు చేసినందుకు 6 మందిని, దొంగసారా కలిగియున్నందుకు పదముగ్గురును, విదేశ సారాసీసాలు, 3 బీర్‌సీసాలు కలిగియున్నందుకు ఒకరిని అరెస్టు చేశారు.

చీరాల, బాపట్లలోని జుడిషియల్ సెకండ్ క్లాసు మేజిస్ట్రేటు కోర్టులలో వీరిపై చార్జిషీట్లు దాఖలు చేయబడ్డాయి.

27 వ తేదీన చీరాల జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ వి. వి. నరసింహారావు చట్టవిరుద్ధంగా బీర్ సీసాలు, విదేశసారా కలిగియున్నందుకు శ్రీ కైతేపల్లి కోటేశ్వరరావు అనునతనికి 6 వారములు కఠినశిక్ష విధించారు.

నందిగాం సమితి

గిరిజన సంక్షేమ సంఘం

నౌపడా, ఆగస్టు 3:— నందిగాం సమితిలో గల పెల్లుకోల గ్రామంలో గిరిజన సభ జరిగినది. సమితి అధ్యక్షుడు శ్రీ లట్టాడ జనార్ధనరావు సభకు అధ్యక్షత వహించారు.

గిరిజన గ్రామాభివృద్ధి కార్యకలాపాలపై సమితి చేసే సహాయం, ప్రజల సహకారం గూర్చి వివిధ శాఖల విస్తరణాధికారులు అధ్యక్షులు ప్రసంగించారు.

శ్రీ లట్టాడ జనార్ధనరావు అధ్యక్షులుగాను, శ్రీ పెద్దింటి అప్పన్న కార్యదర్శిగాను, ప్రతి గిరిజన స్థావరం నుండి (గ్రామము) ఇద్దరు ప్రతినిధులును కార్యవర్గము ఏర్పాటు చెయ్యబడినది.

బంగారు వర్తకుల కడగండ్లు

ప్రభుత్వ విధానంపట్ల రాజమండ్రి సభ అసంతృప్తి

(మన విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 2:— రాజమండ్రి బంగారు, వెండి వర్తకుల సంఘ ఆరవ వార్షికోత్సవమూ, ఆ సంఘంనడుపుతున్న స్వర్ణసత్రం 28వ వార్షికోత్సవమూ మొన్న శ్రీ వేత్సా సుబ్రహ్మణ్యం అధ్యక్షతను జరిగింది. స్వర్ణవర్తక సంఘ కార్యదర్శి శ్రీ కుదుపూడి ముత్యం, స్వర్ణసత్రం సంఘ కార్యదర్శి శ్రీ కసిరెడ్డి సోమరాజు తమ తమ నివేదికలను సమర్పించారు. రాజమండ్రి వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ సంపత్కుమార్‌బంగ్ ప్రసంగించారు. మన బంగారం వ్యాపారస్థులను, బంగారం వ్యాపారాన్ని ఎంతవరకు నిరుత్సాహపరచటానికి వీలుందో ప్రభుత్వం అంతవరకు నిరుత్సాహపరచిందనీ ఇంకా మన వ్యాపారాన్ని ఎట్టుకు పోకులాడుతున్నామా అంటే ఇంతకంటే చేసేపని చేతకానందునవేకాని అన్యం కాదనీ, మనలను బాధించటానికి అవసరమైన అన్ని విస్తృతాధికారాలు వాణిజ్య, అమ్మకం పన్నుల అధికార్లకు ప్రభుత్వం ఇచ్చిందనీ మరిచి ప్రభుత్వానికి ఉండవలసిన లక్షణాలు ప్రభుత్వానికి ఉన్నట్లు కనబడవనీ ఆయన అన్నారు. శ్రీయుతులు మామిడి వెంకట్రాజు, ముద్రగడ సూర్యారావు, అల్లు ఎరకయ్య, అల్లు భాస్కరరావు, వక్కలంక వెంకటవరసింహమూర్తి, బంగారువ్యాపారస్థులు పడుతున్న వివిధ ఇబ్బందులను గురించి ప్రసంగించారు.

అనంతరం బంగారు, వెండి వర్తక సంఘం కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. శ్రీ మామిడి వెంకట్రాజు (అధ్యక్షుడు), శ్రీ గంటా వీర్రాజు (ఉపాధ్యక్షుడు), శ్రీ కుదుపూడి ముత్యం (కార్యదర్శి), శ్రీ ముద్రగడ సూర్యారావు (సహాయ కార్యదర్శి) ఎన్నికయ్యారు. స్వర్ణసత్రం సంఘానికి శ్రీ మురళీధర రామగోపాల్ అధ్యక్షుడుగానూ, శ్రీ కాశీభట్ల వీరవెంకట్రామయ్య ఉపాధ్యక్షుడుగాను, శ్రీ కసిరెడ్డి సోమరాజు కార్యదర్శిగానూ, శ్రీ అల్లు భాస్కరరావు సహాయ కార్యదర్శిగనూ ఎన్నికయ్యారు. అధ్యక్షునికి తమకు ఇష్టం వచ్చిన వారిని కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకోటానికి అధికారం ఇచ్చారు.

భీమవరంలో చక్కెర పంపకం

భీమవరం, ఆగస్టు 3:— భీమవరం మున్సిపాలిటీ ఏరియాలోను మరి పది మేజర్ పంచాయితీలలోను గుర్తింపు కార్డులు ద్వారా పంచదార పంపకం చేసే ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఏరియాలో కిలోగ్రాము నుంచి నాలుగు కిలోగ్రాముల వరకు,మేజర్ పంచాయతీ లకు 3/4 కిలోగ్రాము నుంచి 1—1/2 వరకు మిగత 82 గ్రామాలలోని మేజర్ పంచాయతీలకు 1/2 కిలోగ్రాము నుంచి కిలోగ్రాము వరకు పంపకమునకు ఉత్తర్వు లివ్వబడినవి.

పట్టణంలోని పెద్దవాడకం దార్లకు 200 మామూలు విక్రయం దార్లకు 176, మేజర్ పంచాయతీలకు 76, మైనర్ పంచాయతీలకు 277 మొత్తం 745 బస్తాల పంచదార పంపకం జరిగింది.

ఈ సందర్భంలో సక్రమ పంపకమునకు మున్సిపల్ కమిషనర్, తహస్సీల్‌దారు శ్రీ గోపాలరాజు కృషిచేస్తున్నారు. ఈ కోటా 900 బస్తాల వరకు పెంచిన గాని సఫలీకృతంకాదని కిరాణ వర్తక సంఘ కార్యదర్శి శ్రీ సుంకర మునలయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. (మ. వి.)

రైల్వే వినియోగదార్ల సలహాసంఘ సమావేశం

అనకాపల్లి, ఆగస్టు 2:— దక్షిణరైల్వే సలహాసంఘ సభ్యుడు శ్రీ గంధి రామకృష్ణారావు యిలా వ్రాస్తున్నారు:

"దక్షిణరైల్వే వినియోగదార్ల సలహా సంఘ సమావేశము అక్టోబరు మొదటివారములో పూనాలో జరుగుననియూ, అందు చర్చించవలసిన అంశములు యున్నచో, అట్టి అంశములు తే 18—8—63 లోగా నాకు చేరునట్లు పంపవలసినదిగ విజ్ఞప్తి చేయుచున్నాను.

"విజయవాడ డివిజను రైల్వే వినియోగదార్ల సలహా సంఘ 22 వ సాధారణ సమావేశము తే 27—9—63 ని భీమవరములో జరుగుననియూ, అందు చర్చించవలసిన అంశములు ఉన్నచో తే 8—8—63 దీ, నరికి నాకు చేరునట్లు పంపవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాను."

పశ్చిమగోదావరిజిల్లా మెడికల్ ఆఫీసర్ల సమావేశం

కొయ్యలగూడెం, ఆగస్టు 2:— పశ్చిమ గోదావరి జిల్లా మెడికల్ ఆఫీసర్ల త్రైమాసిక సమావేశం కొయ్యలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనంలో శ్రీ జి. ఆర్. నాయుడు (జిల్లా కలెక్టరు) అధ్యక్షతను జరిగినది. శ్రీ డాక్టర్ టి. (నారాయణరెడ్డి జిల్లా మెడికల్ ఆఫీసర్)సభను ప్రారంభించారు.

శ్రీ జి. వి. ఎస్. నాగభూషణరావు (జిల్లా హెల్త్ ఆఫీసరు) డాక్టర్ కె. గోపాలరావు (ప్రాథమిక ఆరోగ్యకేంద్రముల ముఖ్యోద్దేశము లనుగురించి ఉపన్యసించారు. సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రములను నడుపుటలో గల సాధక బాధకములను కూలంకషముగా చర్చించారు.

డాక్టర్ ఎ. [illegible]శ్వరరావు సభికులకు స్వాగతం చెప్పారు. అనంతరం తేనీటివిందు జరిగినది. (మ. వి.)

భారత — సోవియెట్ సాంస్కృతిక సమావేశం

రాజమండ్రి, ఆగస్టు 2:— భారత—సోవియెట్ సాంస్కృతిక సంఘం రాజమండ్రి శాఖ సర్వసభ్యసమావేశం ఇటీవల శ్రీ గాదె బుచ్చి నందరావు అధ్యక్షతను జరిగింది.

ఆంధ్రప్రదేశ్ సంఘం ఆర్గనైజర్ శ్రీ పిలారి సూర్యారావు ఇంతవరకూ ఈ సంఘం చేసిన కార్యక్రమాలను గురించి విజయవాడలో జరగబోయే మహాసభ విశేషాలను గురించి చెప్పారు. (మ. వి.)

తెలుగునాడు

బందరు

స్కౌటు జిల్లాకమిషనర్, జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ పి. హిరణ్యలోచనుడు కృష్ణాజిల్లా బదిలీఅయి వెడుతున్న సందర్భంలో బందరులో ఆయన గౌరవార్థం జిల్లా స్కౌటు సంఘం, యిటీవల హిందూప్రెస్ హాలులో సభ చేశారు. షిప్ జయలక్ష్మి మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయునిఅధ్యక్షతవహించారు. శ్రీచౌదరిస్కౌటుఉద్యమానికియిచ్చినఉత్సాహ ప్రోత్సాహములకు కృతజ్ఞత తెలిపారు. ఇటీవల బొంబాయి ప్రాంత విమాన ప్రమాదంలో 22 మంది వాలయా స్కౌట్సు చనిపోయినందుకు సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

చీరాల

చీరాలలోని ఐ. టి. డి. కంపెనీశాఖ సిరింగ్‌శాఖ సిబ్బంది ఇంజనీర్ శ్రీ బి. ఆర్. కృష్ణమూర్తికి ఆదివారం మునిసిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో అల్పాహారవిందు చేశారు. ఛాయాచిత్రం తీయబడింది. శ్రీ యం. సి. వరదరాజు ప్రార్థన అనంతరం ఇంజనీర్ శ్రీ కృష్ణమూర్తిని గురించి ప్రశంసాపూర్వకంగా కొందరు మాట్లాడారు. ఆయన ఉచితరీతిని సమాధానం చెప్పారు. రేఖాసోదరీమణులు, శ్రీయుతులు యం. సి. వరదరాజు, ఎస్. వెంకటేశ్వర్లు పాటలు పాడారు. శ్రీ వి. సుబ్బారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

తోట్లవల్లూరు

తోట్లవల్లూరు పంచాయతీసమితి సమావేశం గత30 వ తేదీన గొడవర్రు పంచాయితీ అధ్యక్షులు శ్రీ గుత్తా రాజారావు అధ్యక్షతను జరిగింది. బ్లాకు వివిధ అవసరాలనుగూర్చి చర్చించారు.

వీరవల్లి

వీరవల్లి పరిషత్ హైస్కూలులో సైన్సు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శ్రీసట్టపు దశరథ రామయ్య ముసునూరు పరిషత్ హైస్కూలుకు బదిలీ అయిన సందర్భంలో ఆయనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. ఎస్. నారాయణశర్మ అధ్యక్షతన స్కూలుపైన విద్యార్థులు అల్పాహారవిందుచేశారు. పలువురు విద్యార్థులు మాట్లాడారు.

కణితి

కణితి గ్రామంలో సబ్—పోస్టు ఆఫీసుకు సమితి ప్రెసిడెంటు శ్రీ సాగి జోగి జగన్నాథరాజు యిటీవల ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో స్వర్గీయ మాకిని అప్పయ్య పౌత్రుడు చిత్రపటాన్ని ప్రెసిడెంటు ఆవిష్కరించారు. శ్రీ మాకిని అప్పయ్య కుమార్తె డాక్టరు లక్ష్మీకాంతమ్మ విందుచేశారు.డాక్టరు గౌరాంగరావువందనసమర్పణకావించారు.బి.డి.ఓ. బ్లాక్ సిబ్బందీ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

అమలాపురం

"శ్రీ విజయానికేతన్" ట్యూటోరియల్ కాలేజికి స్థానిక మునిసిపల్ ఛైర్మన్, శ్రీరవణం రామచంద్రరావు ప్రారంభోత్సవంచేశారు. శ్రీ జి. వి. సుబ్బారావు ట్యుటోరియల్ సంస్థల విధులు, అవకాశములగురించి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ శ్రీ డి. ఆర్. కృష్ణశర్మ వందన సమర్పణచేశారు.

మంగళగిరి డిప్యూటీ తహసీల్దార్, ఆయన సిబ్బంది మంగళగిరిలో గత 2 రోజుల నుండి పంచదార గుర్తింపుకార్డులు యింటింటికి తిరిగి యిస్తున్నారు.

ఐతిహాసికపరిశోధకుడు శ్రీ ఆర్. సుబ్బారావు విగ్రహా విష్కరణ

రాజమండ్రి, ఆగస్టు 4:— ఇక్కడి ఆంధ్ర ఐతిహాసిక పరిశోధక మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ రాళ్లబండి సుబ్బారావు విగ్రహం మ్యూజియం హాలులో గతనెల 31 వ తేదీన ఆవిష్కరింపబడింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ ఎస్. రామేశ్వరరావు అధ్యక్షత వహించారు.

మండలికి శ్రీ సుబ్బారావు అనాదినుంచిచేస్తున్న సేవను పలువురు ప్రశంసించారు. ఈ మ్యూజియంకూడా శ్రీ సుబ్బారావుపేరనేకట్టింపబడింది.

విగ్రహశిల్పి శ్రీ రత్నశిల్పి ఒడయార్ (బి. ఎ.). ఈయన శాంతినికేతన్‌లో శిల్పకళలో పోస్టు గ్రాడ్యుయేటు విద్య అభ్యసిస్తున్నారు. శ్రీయుతులు శ్రీ వై. విఠల్‌రావు (యం. ఎ. బి. ఇడి.), శ్రీ యం. ఎ. రెడ్డి (యం. ఎ. బి. ఎల్.) ప్రభృతులు శిల్పి శిల్పనైపుణ్యాన్ని శ్రీ సుబ్బారావు చరిత్ర పరిశోధనాభిమానాన్ని శతధా ప్రశంసించారు. మండలి అధ్యక్షుడు విందుచేశారు.

విజయవాడలో క్షేత్రయ్యజయంతి కార్యక్రమం

విజయవాడ, ఆగస్టు 5:— ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారి ఆధ్వర్యాన ఈనెల 11 వ తేదీన విజయవాడలో క్షేత్రయ్య 300జన్మదినోత్సవం జరుగుతుంది. ఆసందర్భంలో కనకదుర్గా కళాసమితి ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ ఆకుమోహన గ్రంథాలయంలో సాయంత్రం ఆరుగంటలకు కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి ప్రసంగిస్తారు. తర్వాత 6—30 గంటలకు శ్రీ పోలేటి వెంకటేశ్వరు గాత్ర కచేరీ జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టి. బి. పి. హెచ్. ఎల్. సి. స్కీము
డంపర్లు, ఎక్స్కవేటర్లు, ట్రాక్టర్లు, స్క్రేపర్లు వంటి భారీ యంత్రములకు మెకానిక్‌లు, ఆపరేటర్లు కావలెను. పూర్వానుభవము కావాలి తమ అర్హతలు, అనుభవము వయసు, ఆశించుచున్న కనీస వేతనము తెల్పుతూ, యోగ్యతా పత్రముల కాపీలు చేర్చి దరఖాస్తులను దిగువ సంతకముదారుకు పంపవలెను.
ఎస్. బి. రావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., మెకానికల్ డివిజన్,
గార్లదిన్నె పోస్టు, అనంతపురం జిల్లా.

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజి అట్టా
వాడండి.
తయారుచేయువారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (ప్రై) లిమిటెడ్,
తాడేపల్లి.

BIECCO
బికో మోటార్లు

స్క్విరల్ కేజ్ మోటార్లు:
సింగిల్-ఫేజ్, త్రీ-ఫేజ్ టైపులు
పూర్తిగా మూయబడినవి:
120 హెచ్.పి. వరకు
స్లిప్‌రింగ్ మోటార్లు:
సింగిల్-ఫేజ్, త్రీ-ఫేజ్
300 హెచ్.పి. వరకు
ది ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, వుల్వర్ హేమ్టన్, ఇంగ్లండ్, వారి సహాయముతో ది బ్రిటిష్ ఇండియా ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా, వారు భారతదేశములోనే తయారుచేస్తున్నారు.
VOLTAS ఏకైక కమ్మకందార్లు: వోల్టాస్ లిమిటెడ్.
డీలర్లు: శావ్నర్ ఇంజనీరింగ్ కం., విజయవాడ., హిందూస్తాన్ ఇంజనీరింగ్ కం., విజయవాడ., కనకదుర్గా మిల్సు స్టోర్సు, విజయవాడ., కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కం., విజయవాడ., ఆటో డీజల్ వర్క్సు, తాడేపల్లిగూడెం., కిసాన్ ఇంజనీరింగ్ కం., ఏలూరు., ఉమా ఎలెక్ట్రికల్ వర్క్సు, నెల్లూరు, లక్ష్మి ఇంజనీరింగ్ కం., రాజమండ్రి., గాంధీ మిల్ స్టోర్సు, విజయనగరం.

Kirloskar
బూంబె చాలా పెద్ద లేత్
భారతదేశంలో తయారుచేయబడినది
త్వరలో ఇమ్ముటకు సిద్ధం
మధ్య కొలత 8" – 9"
బెడ్ పొడవు 12' – 0"
బెడ్ పైన అత్యధిక చలనం 26"

తయారు చేయువారు
ది మైసూర్ కిర్లోస్కర్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: యంత్రపూర్ పోస్టు. (మైసూర్ స్టేట్)
దయచేసి వ్రాయండి
బాట్లీబాయ్ అండ్ కంపెనీ
భాగస్వాములు: బోగీలాల్ రిహార్ చంద్ (ప్రైవేట్ లిమిటెడ్)
12/20 కాన్వెంటు వీధి, విజయవాడ. 87 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు.

రంగంపేట సమితిలో అభివృద్ధి పనులకు ధనం మంజూరు

రాజానగరం, ఆగస్టు 1:— తూర్పుగోదావరి జిల్లా రంగంపేట పంచాయతీ సమితి స్థాయీ సంఘాలు, సర్వసభ్య సమావేశాలు, సమితి అధ్యక్షుడు శ్రీ పుండవల్లి వీరవెంకట లక్ష్మీపతిరావు అధ్యక్షతన, జూలై 31 వ తేదీన రంగంపేటలో జరిగాయి. జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ టి. రమణారెడ్డి ప్రసంగిస్తూ పంచాయతీలను ఉత్తమ స్థాయిలోనికి తీసుకువెళ్లేందుకు, పంచాయతీ ఆర్థిక వనరులను అభివృద్ధిపరచుకొనేందుకు, ప్రతి పంచాయతీ అధ్యక్షుడు దీక్షతో కృషిచేయాలని వక్కాణించారు.

సమావేశంలో సూరంపాలెం, జి. దొంతమూరు గ్రామాలలోని పశువుల ప్రాథమికచికిత్సా కేంద్రాలకు మందులు కొనేందుకుగాను రు.500, ప్రజలకు చేపపిల్లలను సరఫరా చేసేందుకు రు. 1,000 లు, సమితి ఏరియాలో ప్రాథమిక పాఠశాలల భవన నిర్మాణాలకు రు. 42,500 లు, గొనేటిలోళ్ల నిర్మాణానికి రు. 10,600లు, దొడ్డిగుంట గ్రామంలోని మైనర్ ఇరిగేషన్ చెరువు ప్రత్యేక మరమత్తుకు రు. 9,700 లు, నలుగురు రైతులకు ఆయిల్ ఇంజనులు, ఎలెక్ట్రిక్ మోటార్లు సరఫరా చేసేందుకు 7,500లు, రంగంపేట గ్రామపంచాయతీ ఏరియాలో సిమెంటులోళ్ల నిర్మాణానికి రు. 11,500 ల ఖర్చును ఏకగ్రీవంగా మంజూరు చేస్తూ తీర్మానించబడింది.

బోర్డు అధ్యక్షునికి అభినందనలు

రాజానగరం, ఆగస్టు 3:— తూర్పుగోదావరి జిల్లా రంగంపేటలో, యిటీవల జరిగిన పంచాయతీ సమితి సమావేశంలో రంగంపేట పంచాయతీ రాష్ట్రంలో ఉత్తమమైనదిగా ఎన్నుకోబడినందుకు—ఆ పంచాయతీ అధ్యక్షుడు, సమితి అధ్యక్షుడు అయిన శ్రీ పుండవల్లి వీర వెంకట లక్ష్మీపతిరావును జి. దొంతమూరు, రాజపూడి పంచాయతీబోర్డుల అధ్యక్షులు శ్రీ మంగళంపల్లి వీరభద్రరావు,శ్రీ వెలిశెట్టి సూర్యనారాయణ అభినందించారు.

ఇదే సందర్భంగా రంగంపేట సమితిసిబ్బంది తరఫున బి. డి. ఓ. శ్రీ గొదవర్తి సుబ్బారావు శ్రీ లక్ష్మీపతిరావును పూలమాలతో సన్మానించారు.

ఈ గౌరవం తమకు పూర్తిగా సహకరించిన ప్రతిఒక్కరిదిగా భావిస్తున్నానంటూ శ్రీ లక్ష్మీపతిరావు సమితిసభ్యులకు, సిబ్బందికి, రంగంపేటవారులకు కృతజ్ఞత తెలియజేశారు.

రంగంపేట సమితిలో రాజపూడి పంచాయతీ గత రెండుసార్లు ఉత్తమమైనదిగా ఎన్నుకోబడినందుకు—ఆ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వెలిశెట్టి సూర్యనారాయణ కార్యదీక్షనువలువురు సభ్యులు ప్రశంసించారు. (మ.వి)

కంపెనీ మీటింగు:—

రూబీ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

ఈకంపెనీ ఇరువది యేడవ వార్షిక సర్వసభ్య సమావేశమున
1963, జూలై 30 మంగళవారం నాడు

చైర్మన్ శ్రీ బి. ఎం. బిర్లాగారు ఒసగిన ఉపన్యాసము

మహాశయులారా,

ఈ కంపెనీ 27 వ వార్షిక సర్వసభ్య సమావేశం సందర్భాన మీకు స్వాగత మివ్వటానికి నాకు చాల సంతోషముగున్నది. ప్రస్తావన పాలసీ కలిగిన మంచి ఫలితాలను మీరు తృప్తికరంగా గమనించియున్నారని ఆశిస్తున్నాను.

నికరపు ప్రీమియము 1952 లో రు. 70,38,000/—లు ఉన్నది. 1962 లో రు.1,85,12,000/—లకు పెరిగింది. మూలధనం, ఫండ్సు రు. 76,83,000/— లనుంచి రు. 1,88,73,000/—లకు పెరిగినవి.

ఫైర్ డిపార్టుమెంటు:

ప్రీమియం నికరాదాయం 1961 కి రు. 71,99,000/—లు కాగా 1962 కు రు. 78,21,000/—లు వచ్చింది. 1962, జూలై 1 నుండి ప్రీమియం రేట్లు చాలతగ్గింపబడినా ప్రీమియం రాబడిలో ఈ డిపార్టుమెంటు మంచి పెరుగుదల చూపింది. వ్యాపార ఫలితంగా రు. 16,43,000/—ల లాభం కలిగింది. రిజర్వు రు. 35,99,000/—ల నుంచి రు. 39,11,000/—లకు పెరిగింది.

మోటార్ మరియు మిస్‌లేనియస్ డిపార్టుమెంటు:

ప్రస్తావన పాలసు రు. 93,07,000/ల ప్రీమియం నికరాదాయం వచ్చింది. వ్యాపార సేకరణలో, ప్రత్యేకంగా విదేశాలలోని మోటార్‌భీమా వ్యాపారంలో ఈకంపెనీ జాగ్రత్తగా అవలంబించిన అండర్‌రైటింగు విధానంపట్ల ప్రీమియం రాబడి గత సంవత్సరంతో పోల్చినప్పుడు ఈ సంవత్సరం కొద్దితగ్గుదల చూపింది. ఈ డిపార్టుమెంటు రు. 4,17,000/—ల లాభం కనబరచింది. రిజర్వు ఇప్పుడు రు. 46,53,542/—లు అయింది.

అనుకూలమైన క్లెయిముల అనుభవం మూలంగా 1963, ఆగస్టు 1 నుంచి మోటార్ కార్లమీద ప్రీమియం రేట్లు హెచ్చింపబడవలసి వచ్చినా, ఇన్సూరెన్సు ఎస్సోసియేషన్ 5 సంవత్సరాల క్లెయిములేని కాలానికి "నో క్లెయిం బోనస్" గరిష్ఠ పరిమితి 50 శాతంకు పెంచినందుకు నేను సంతసిస్తున్నాను.

మెరైన్ డిపార్టుమెంటు:

ప్రీమియం నికరాదాయం క్రితపు సాలున రు. 15,78,000/—లు వచ్చియుండగా, ఈ సంవత్సరం రు. 13,84,000/—లు వచ్చింది. ప్రీమియం రాబడిలో తగ్గుదల భారతదేశం వెలుపల సేకరించిన వ్యాపారానికి సంబంధించింది. ఇది ప్రధానంగా విదేశీయ హల్ వ్యాపారమై యుంది. ఈవ్యాపారంలో మంచి ఫలితాలు కలిగియుండలేదు. ఈ సంవత్సరపు వ్యాపార ఫలితంగా రు. 1,31,000/—ల లాభం కలిగింది. రిజర్వు మొత్తం రు. 13,83,622/—లు అయింది.

జనరల్:

మొత్తం ప్రీమియం రాబడి క్రితపు సంవత్సరం రు. 1,81,80,000/—లు కాగా, ఈ సంవత్సరం రు. 1,85,12,000/—లు వచ్చింది. మూలస్థానంలో పన్ను మినహాయించి, పన్నులకు ఏర్పాటు చేసిన పిదప మొత్తం రు. 13,35,783/—ల లాభం వచ్చింది. ఇందుమూలంగా మీ డైరెక్టర్లు అదనపు రిజర్వులను ఏర్పరిచి, షేరు 1 కి 1961 వ సంవత్సరానికి రు. 1.05 న. పై. ఇవ్వబడగా ఈ సంవత్సరం రు. 1.25 న. పై. డివిడెండును సిఫారసు చెయ్యగలిగారు.

అత్యయిక పరిస్థితికాలంలో ఫ్యాక్టరీలను, సరుకులను నిర్బంధంగా భీమా చెయ్యడానికి ప్రభుత్వము ఎమర్జెన్సీ రిస్కు ఇన్సూరెన్సు చట్టాన్ని అమలులోకి తెచ్చి లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్‌కు సబ్సిడియరీ అయిన ఒక జనరల్ ఇన్సూరెన్సు కంపెనీని మాత్రమే దరఖాస్తు ఫారాలను తీసికొనటానికీ, పట్టాలు జారీచెయ్యడానికీ అధికారమిచ్చింది. ఈ పనికి ఇతర జనరల్ భీమా సంస్థలు ఇవ్వజూపిన స్వచ్ఛంద సేవను ప్రభుత్వం అంగీకరించకపోవడం శోచనీయం. ఈ పనిని పూనుకొనటానికి జనరల్ భీమాసంస్థలన్నిటినీ అధికారపరచియున్నట్లయితే అది భీమా చేసే ప్రజలకు సౌకర్యంగా ఉండేది. ప్రభుత్వానికి లాభసాటిగా ఉండేది.

అధికమైన రక్షణ అవసరాలను ఎట్టుకొనటానికై ప్రభుత్వం హెచ్చు లాభాల పన్నును ప్రవేశపెట్టింది. భీమా కంపెనీలు వాటి వ్యాపార స్వభావాన్నిబట్టి మినహాయింపబడవలసింది. ఏమయినా ప్రభుత్వం మిగిలియున్నరిస్కుల రిజర్వులను) (reserves for unexpired risks)) హెచ్చు లాభాల పన్ను చట్టం క్రింద మూలధనంలో భాగంగా పరిగణించటానికి అనుమతించాలి.

భీమాపరిశ్రమ పనిచెయ్యటాన్ని అభివృద్ధిపరచటానికి సవరింపబడ్డ వర్తనస్మృతి ఇన్సూరెన్స్ ఎస్సోసియేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ కమిటీవారు తమంతగా తీసికొన్న చర్యలు ఫలితాలను కనబరుస్తున్నవి. కాని సానుకూలం కావటం ఇన్సూరెన్సు కంపెనీలనుంచి ఎంతవరకు వీరికి సహకారం, సహాయం లభిస్తుందన్న దానిమీద ఆధారపడియుంటుంది.

ఈ కంపెనీ మంచిఫలితాలను సాధించగలిగిందంటే ఇందుకు కారణభూతులు నిరంతరం సాయపడుతూండిన మన అభిమానులు, సేవానిరతితో పనిచేస్తూ సహకరిస్తు ఇండియాలోనూ, విదేశాలలోనూ ఉన్న మన ఎగ్జిక్యూటివ్‌లు, సిబ్బంది, ఫీల్డువర్కర్లు, ఏజంట్లు, ఇతర ప్రతినిధులు. ఈ సమీక్షను ముగించేపూర్వం వీరందరికీ నా ధన్యవాదాలను తెల్పుకోరుతున్నాను.

గమనిక: ఇది వార్షిక సర్వసభ్య సమావేశ కార్యక్రమపు రికార్డు కాదని గ్రహించవలెను.

Firestone
ఫైర్‌స్టోన్ న్యూ డిలక్స్ ఛాంపియన్ టైర్
మీ రెప్పుడూ చూచియుండని అతి సురక్షితమైన ట్రెడ్ గలది
ఈ ఫైర్‌స్టోన్ న్యూ డిలక్స్ ఛాంపియన్ టైర్ ఛాయాచిత్రం చూడండి — అదుగో ఆ ట్రెడ్ రకం మోటారిస్టులకు అత్యంత టైర్ భద్రతను సమకూర్చేనిమిత్తం పరిశీలనా స్థలములందును, పందెపు మార్గాలందును ఏళ్ల తరబడిగా జరిపిన పరిశోధనా ఫలితం, వేలకొలది సురక్షక ట్రాక్షన్ కోణములు రోడ్డును నొక్కియుండి, మీరు నడక ప్రారంభించునప్పుడున్ను, ఆపునప్పుడున్ను సులభంగా త్రిప్పుటలోను, ఉత్తమ నడకలోను ప్రత్యేక విశిష్టతను గలిగించును, మీరు ఫైర్‌స్టోన్ కొన్నారంటే మీకు ఏమి లభించుచున్నదో ఎరుగుదురు


ఫైర్‌స్టోన్ — శ్రేష్ఠతకు, ఉత్తమ సేవకు గుర్తు.

ప్రాగాటూల్స్‌లో మితిమీరిన సిబ్బంది

మేనేజింగ్ డైరెక్టరు వివరణ

హైదరాబాద్, ఆగస్టు 5:— ప్రాగాటూల్స్ కార్పొరేషన్‌లో అవసరాలకుమించి హెచ్చు సిబ్బంది ఉన్నదని ఆ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఏ. కేల్కర్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఇలా హెచ్చుగానున్న సిబ్బందిని ఉత్పత్తికి సంబంధించిన ప్రత్యామ్నాయ ఉద్యోగాలలో ప్రవేశపెట్టేందుకు కార్మికయూనియన్ తనకు సహాయపడాలని శ్రీ కేల్కర్ విజ్ఞాపనచేశారు.

కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోనున్న ప్రాగాటూల్స్ కార్పొరేషన్ సిబ్బంది యూనియన్ వార్షిక సమావేశంలో శ్రీ కేల్కర్ ప్రసంగించారు.

సిబ్బందినుంచి 'అవాంఛనీయ, సోమరిపోతు అక్రమ, అవినీతి, పెడదారిపోకడల'ను తొలగించడానికి యూనియన్ నాయకులను తనకు తోడ్పడవలసిందిగా ఆయనవిజ్ఞాపనచేశారు.

సిబ్బంది హెచ్చుగానున్నదని ఆయన విమర్శించారు. ఉదాహరణకు తొంబది లక్షల రూపాయలపెట్టుబడితో నడుస్తున్న సంస్థలో సిబ్బంది పదివేలరువందలనీ, తలసరి ఉత్పత్తి నాలుగువేల అయిదువందలరూపాయలనీ ఆయన పేర్కొన్నారు.

ఉత్పత్తి దృష్ట్యా విఫలమైన విభాగాన్ని ఎట్టి కారణాలు చూపెట్టినా ఎవ్వరూ గౌరవించరని ఆయన వక్కాణించారు.

అదనపు ఖర్చు

పాదరక్షలు, మేజోళ్ళు సిబ్బందికి ఇవ్వడానికి సాలుకు యాభైవేల రూపాయలు అదనంగా మేనేజిమెంటు ఖర్చుపెట్టదలచినదని చెప్పారు.

తీర్మానం

కార్మికుల కోరికలను తీర్చవలసిందిగా సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. జీతాలు హెచ్చించాలని, కరువుభత్యంలో ఇంకోఅయిదు రూపాయలు చేర్చాలని, కార్మికులకు దుస్తులను సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.

శ్రీ మక్దూం మొహియుద్దీన్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ కార్మికుల కోరికలను సమర్థించారు. కార్మికులు పాలకవర్గంతో సహకరించగలరని హామీఇచ్చారు.

శ్రీ ఎం. ఏ. రజాక్ క్రిందటి సంవత్సరపు నివేదికను సమర్పించారు.

శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎ. ఐ. టి. యు. సి. యూనియన్ గుర్తింపు

మేనేజ్‌మెంటు ఉపసంహరించుకోవాలని మజ్దూర్‌సభ విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 5:— దేశశ్రేయస్సు దృష్ట్యా ప్రాగా టూల్స్ కార్పొరేషన్ పనివారల యూనియన్ (ఎ.ఐ.టి. యు. సి.)ను మేనేజిమెంటు గుర్తించకూడదని, ఆమోదాన్ని మేనేజ్‌మెంటు ఉపసంహరించుకోవాలనీ ప్రాగా టూల్స్‌కార్పొరేషన్ మజ్దూర్‌సభ (ఐ.ఎన్.టి. యు. సి.) డిమాండుచేసింది.

మజ్దూర్‌సభ జులై 31 వ తేదీన సమావేశమయింది. కమ్యూనిస్టు ఆధ్వర్యంలో నున్న యూనియన్‌ను, మేనేజిమెంటును రాష్ట్ర ప్రభుత్వం ఒకకంట కనిపెట్టి ఉండాలని కూడా సమావేశం తీర్మానించింది.

కమ్యూనిస్టు యూనియన్‌ను మేనేజిమెంటు బలపరుస్తున్నదనీ, ఆయూనియన్ సభ్యులు అక్రమంగా ప్రవర్తించినా మేనేజిమెంటు ఎట్టి చర్య తీసుకోకుండా విడిచిపెట్టుతున్నదనీ తీర్మానంలో వివరింపబడినది.

మజ్దూర్‌సభకు చెందిన ఇరువురు సభ్యులను మేనేజిమెంటు సస్పెండుచేసింది. ఆ ఇరువురిని తిరిగి పనిలో చేర్చుకోవాలనిమజ్దూర్ సభ కోరింది.

మజ్దూరుసభ కార్యకర్తలు, సభ్యులు "పనికాలం" అయిన పిమ్మట ఆందోళన చేయదలచారు గనుక ఆ ఇరువురిని పనిలో చేర్చుకోవాలని సభ కోరింది.

గత 4 సంవత్సరాలలో రైల్వే ప్రమాదాల వివరాలు

మొత్తంమీద తగుతున్నట్లు వెలడి

న్యూఢిల్లీ, ఆగస్టు 4:— దేశంలోని ఎనిమిది రైల్వే మండలాలకూ ఆరుమండలాలలో 1961–62 సంవత్సరానికి అంతమయ్యే నాలుగు సంవత్సరాల కాలంలోనూ జరిగిన రైలు ప్రమాదాలు మొత్తంమీద తగ్గుతున్నాయి.

తక్కిన రెండు మండలాలు — పశ్చిమ, ఈశాన్య రైల్వేలలో మాత్రం ఈ ప్రమాదాల సంఖ్య ప్రతి ఏడూ తగ్గుతున్నది.

1961—62 సంవత్సరానికి రైల్వే రక్షణ కమిషనర్ విడుదల చేసిన గణాంక వివరాల ద్వారా సెంట్రల్, ఈస్టర్న్, ఈశాన్య రైల్వేలలో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నది.

సెంట్రల్ రైల్వేలో 1958—59 సంవత్సరంలో 606 ప్రమాదాలు జరిగాయి. 1961—62 లో 493 ప్రమాదాలు జరిగాయి.

ఈశాన్య రైల్వేలో 1958—59 లో 737 ప్రమాదాలు జరుగగా 1960—61 లో వాటి సంఖ్య 686.

దక్షిణ రైల్వేలో 1958—59 లో సంభవించిన ప్రమాదాలు 612 కాగా 1960—61 లో 543 జరిగాయి. ఆ మరుసటి సంవత్సరం 633 ప్రమాదాలు జరిగాయి. ఆగ్నేయరైల్వేలో 1958—59 లో 338 ప్రమాదాలు, 1959—60 లో 400 లు, 1960—61 లో 367, 1961—62 లో 359 ప్రమాదాలు జరిగాయి.

రైల్వేలలో ప్రయాణికుల బండ్లు పట్టాలు తప్పిన సందర్భాలు చాలా తక్కువగా వున్నాయి. ఇతర కారణాలతోబాటు రైలు ప్రమాదాలకు రైళ్లకు రైళ్ళు రోడ్డు శకటాలకూ 'ఢీ' కొన్న సందర్భాలు ఎక్కువగా వున్నాయి. ప్రయాణికుల రైళ్లకు ఎక్కువగా పశ్చిమ రైల్వేలో ప్రమాదాలు సంభవించాయి. దక్షిణ రైల్వేలో గుడ్సు రైలు ప్రమాదాలు ఎక్కువగా వున్నాయి.

చైనా దండయాత్రవిషయం తెలియని గ్రామస్తులు

ఉస్మానియాయూనివర్సిటీ జర్నలిజం శాఖ నిర్వహించిన సర్వే వివరాలు

హైదరాబాద్, ఆగస్టు 5:— ఉస్మానియా యూనివర్సిటీ 'జర్నలిజం' శాఖ మూరు గ్రామాలలో నిర్వహించిన సర్వేద్వారా అనేకమంది గ్రామస్తులకు చైనా భారతదేశంపై దురాక్రమణ జరిపిన విషయం తెలియటని తెలుస్తున్నది. హైదరాబాద్ చుట్టుప్రక్కల 10 నుంచి 16 మైళ్ల దూరంలోగల గ్రామాలలో ఈ సర్వే నిర్వహించి గ్రామస్తులను జర్నలిజం విద్యార్థులు ప్రశ్నలు వేశారు.

ఈ నివేదికను నిన్న ఇక్కడ విడుదల చేశారు.

ఈ గ్రామాలలో ప్రజలు చాలా మందికి సరిహద్దు తగాదా సంగతి తెలియదు. నెహ్రూ, గాంధీలు ఎవరో తెలియదు. కొందరు వారిని గురించి విన్నప్పటికీ, వారు ఏమిటో తెలియదు.

ఒకాయన నెహ్రూను పంచాయతీ సమితి అధినేత అని వివరించారు.

సినిమాపాటే కబుర్లే వారికి ప్రచార సాధనాలు. రేడియో వార్తలు వారిలో నూటికి 50 వంతులు మాత్రమే అర్థం అవుతాయి.

ఆరబ్ విమానప్రమాదం

శిథిలాల గాలింపు కార్యక్రమం విరమణ

బొంబాయి, ఆగస్టు 5:—గత ఆదివారం నాడు బొంబాయివద్ద కూలిపోయిన సమైక్య ఆరబ్‌రిపబ్లిక్ విమాన ప్రమాదంలో మరణించినవారికై భారత్‌నౌకలు నిర్వహించిన 'గాలింపు' కార్యక్రమాన్ని నిన్న విరమించుకున్నాయి.

ఈ విమానంలో 63 మంది ప్రయాణికులు వున్నారు. వారిలో 8 మంది వైమానిక సిబ్బంది, టోకియోనుంచి కైరోకు ఈ విమానం వెడుతుండగా శాంటాక్రజ్ విమానాశ్రయానికి 9 మైళ్లదూరంలో అరేబియా సముద్రంలో కూలిపోయింది. అందులో 26 గురు ఫిలిప్పైన్ స్కౌట్లు వున్నారు.

సముద్రంలో వాతావరణ పరిస్థితి బాగుండనందున ఈ గాలింపు కార్యక్రమాన్ని నిలిపి వేసినట్లు నౌకాశాఖ అధికారి ఒకరు చెప్పారు.

ప్రధానితో శ్రీ రాంప్యారా సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 4:— పంజాబ్ శాసనసభ్యుడు శ్రీ రామ్‌ప్యారా నిన్న ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. శ్రీ రామ్‌ప్యారా కర్నాల్ నియోజకవర్గం నుంచి పంజాబ్ శాసనసభకు ఎన్నికైనారు.

ఆయనపై గత నెలలో దౌర్జన్యం జరిగిన సంగతి పాఠకులకు విదితమే.

ఆయన కాళ్లకు, తలకుగల గాయాలకు కట్టిన కట్లు ఇంకా విప్పలేదు. ఆయనను ప్రధాన మంత్రి కార్యలాయానికి ఒకస్ట్రెచర్‌మీద తీసుకువచ్చి ప్రధాన మంత్రి గదివద్దకు 'చేతి కుర్చీ' మీద తీసుకువచ్చారు.

ప్రధాన మంత్రితో ఆయన 30 నిమిషాలు చర్చించారు. ఆ చర్చలో ఆయన, తనపై జరిగిన దౌర్జన్యానికి గల కారణాలను విచారించేందుకు పంజాబ్ పోలీసులు దర్యాప్తు చేసే పద్ధతిపై అసంతృప్తిని తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ అధీనంలోగల ఏజెన్సీ ద్వారా ఈ విచారణ జరిపించాలని ఆయన ప్రధాన మంత్రిని కోరారు.

తన ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామ్‌కు పూర్తి వివరాలను తెలియజేయాలని ప్రధాని ఆయనను కోరారు.

శ్రీ రామ్ ప్యారా శ్రీ రామ్‌తో 90 నిమిషాలు చర్చించి ముఖ్యమైన డాక్యుమెంట్లను అందచేశారు.

రాష్ట్ర నర్సులసంఘం కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 4:— ప్రతి నర్సు సెక్యూరిటీ క్రింద రు. 500లు చెల్లించేపద్ధతిని రద్దు చేస్తూ రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టరు ఉత్తర్వులు జారీచేశారు.

రాష్ట్ర నర్సులసంఘం కార్యదర్శి శ్రీ ఎం. ఏ. అహద్ ఒక ప్రకటన చేస్తూ ఈ నిబంధనను రద్దు చేయడంవల్ల నర్సులకు గల పెద్ద సమస్య ఒకటి తీరిందని చెప్పూ, ఇందుకు వైద్యశాఖ డైరెక్టరు కు తన కృతజ్ఞతలను తెలియజేశారు.

హైదరాబాద్‌లో అఖిలభారత భాషా అల్పసంఖ్యాకవర్గాల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 4:— అఖిలభారత భాషా అల్పసంఖ్యాక వర్గాల సమావేశం హైదరాబాద్‌లో అక్టోబరు నెలలో జరుగుతుందని కన్వీనరు శ్రీ బి. సదానందమూర్తి నిన్నఇక్కడ తెలియజేశారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం ఈ సమావేశానికి తగిన ప్రోత్సాహం ఇవ్వగలనన్నారనీ, వివిధ రాష్ట్రాలలోని భాషా అల్పసంఖ్యాక వర్గాల ప్రతినిధులు హాజరు కాగోరుతున్నారనీ శ్రీ సదానందమూర్తి తెలియజేశారు.

నల్గొండజిల్లాలో మహిళలనుంచి ఉద్యోగాలకు ఎక్కువ దరఖాస్తులు

హైదరాబాద్, ఆగస్టు 4:— నల్గొండ జిల్లాలో ఉద్యోగాలకు చదువుకున్న మహిళలు ఎక్కువగా దరఖాస్తులు చేస్తున్నారు. జిల్లాలోని వివిధ శాఖలలో ఉద్యోగాలుచేస్తున్న వారి సంఖ్య గత సంవత్సరంలో 882 నుంచి 953 కు పెరిగిందని జిల్లా ఉపాధి సౌకర్యాల అధికారి శ్రీ పరమేశ్వరన్ తెలియ జేశారు.

గత సంవత్సరంలో 5,172 మంది అభ్యర్థులు ఉద్యోగాలకై దరఖాస్తు చేశారు.

నిజామాబాద్‌జిల్లాలో మేలిరకం విత్తనాల పంపిణీ పథకం

హైదరాబాద్, ఆగస్టు 4:— నిజామాబాద్ జిల్లా పరిషత్ స్థాయి సంఘం గత ఆదివారం నాడు సమావేశమై మేలిరకం విత్తనాలు పంపిణీకి అన్ని, బ్లాకు, నాన్‌బ్లాక్ ప్రాంతాలకు రు. 2,53,000 లు మంజూరు చేసింది. ఈ సమావేశానికి జిల్లా కలక్టర్ శ్రీ కె. వి. నటరాజన్ అధ్యక్షత వహించారు.

గ్రామీణ వలంటీర్ దళాలలో 141 లక్షల సభ్యత్వం

రక్షణ శ్రామిక బ్యాంకులకు వనమహోత్సవ కార్యక్రమాన్ని అప్పగించాలని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 5:— దేశం మొత్తంమీద గ్రామీణ వలంటీర్ దళాలలో ఇంతవరకూ ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి 141 లక్షలమంది చేరారని తెలుస్తున్నది. ఇందులో 4.96 లక్షలు స్త్రీలు.

అందులో ఎక్కువమంది ఒరిస్సాలో చేరారు. ఒరిస్సా రాష్ట్రంలో చేరినవారిసంఖ్య 2.6 లక్షలు.

వారిద్వారా 562 లక్షల పనిరోజులు మొత్తం విరాళంగా లభించాయి. అందులో 46 లక్షల పనిరోజులు రక్షణ శ్రామిక బ్యాంకుల అధీనంలోని వివిధ కార్యక్రమాల అమలుకు ఉపయోగింపబడ్డాయి.

రక్షణ శ్రామిక బ్యాంకులకు రు. 7.75 లక్షలు విరాళంగా రొక్కరూపంలో లభించింది. గట్టువేయడం, భూమిని చదునుచేయడం మొదలైన వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను ఉత్పత్తి కార్యక్రమాలను వలంటీర్ దళాలు చేపట్టాయి. 25,000 ఎకరాల భూమి మహారాష్ట్రలోను 27,000 ఎకరాల భూమి మధ్యప్రదేశ్‌లోనూ వలంటీర్‌దళాలు అభివృద్ధిచేశాయి. పంజాబ్‌లోనూ,రాజస్థాన్‌లోనూ బీడుభూములు, ఒరిస్సాలో 4600 చెరువులు అభివృద్ధి కార్యక్రమాన్ని పంచాయతీలకు అప్పగించగా రక్షణ శ్రామిక బ్యాంకులద్వారా అభివృద్ధి కార్యక్రమం అమలు జరిగింది. ఇదిగాక ఒరిస్సాలో ప్రతి పంచాయతీకి 5 ఎకరాల భూమిని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి అప్పగించబడింది. ఇందుకు రక్షణ శ్రామిక బ్యాంకుల సహాయం తీసుకుంటున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఒక లక్ష చెరువులను పంచాయతీలద్వారా అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నారు.

రక్షణ శ్రామిక బ్యాంకుల కార్యక్రమంలో వనమహోత్సవాన్ని కూడా చేర్చమని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించబడింది. రాజస్థాన్‌లో ఈ కార్యక్రమానికి రక్షణ శ్రామిక బ్యాంకుల సహాయాన్ని, వనరులను ఉపయోగించుకుంటున్నారు.

మంజూరైన ఋణాలు

డబ్బులేక యివ్వని వైచిత్ర్యం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 2:— విశాల సహకార పరపతి సంఘాలు పెట్టుకున్న దరఖాస్తులపై రెండుకోట్లరూపాయలవరకుఋణం మంజూరు చెయ్యబడినది. కాని, డబ్బులేకపోవడం చేత యివ్వలేదు.

అదేవిధంగా తాడేపల్లిగూడెం సహకారపరపతి సంఘానికి ఏలూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి 60 వేల రూపాయలవరకు ఋణం మంజూరు చెయ్యడమైనది. కాని, డబ్బుకొరత వల్ల యివ్వలేదు.

తక్కువజీతాలు ఇచ్చి ఎక్కువమొత్తాలకు రసీదులు ఇవ్వాలని నిర్బంధం

హైదరాబాద్, ఆగస్టు 5:— ఎయిడెడ్ పాఠశాలల నిర్వాహకులు ఉపాధ్యాయులకు తక్కువ జీతాలుఇచ్చి, హెచ్చు మొత్తాలకు బలవంతంగా రసీదులుపుచ్చుకుంటున్నారని అఖిల హైదరాబాద్ ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయుల గిల్డ్ కార్యదర్శి శ్రీ కె. [illegible] శాసనమండలి ఉపాధ్యాయ సభ్యులకు [illegible] తెలియజేశారు.

ఖైరతాబాద్‌లో ఎస్. పి. హిందీ తెలుగు పాఠశాలలో పదిమంది ఉపాధ్యాయులు హెచ్చు మొత్తాలకు రసీదులు ఇవ్వడానికి నిరాకరించినందున వారిని ఉద్యోగాలనుంచి తొలగించడం జరిగినదని కార్యదర్శి వివరించారు. ఈ సందర్భంగా అవసరమైన చర్య తీసుకుంటామనిశాసనమండలి ఉపాధ్యాయసభ్యులు హామీ ఇచ్చారు.

జైపూర్, ఆగస్టు 5:— రాజస్థాన్‌లోదాదాపు రాష్ట్ర వ్యాప్తంగా వర్షంపడింది. రాష్ట్రంలో క్షామం రాగలదనే భయం అంతటితో కొంత తగ్గింది. అయితే ఇంకా కొన్ని ప్రాంతాలలోనీటి కొరత పశుగ్రాసంకొరత ఉన్నాయి.

దేశ పరిస్థితులపట్ల శ్రీ లోహియా భావాలు

చండీఘర్, ఆగస్టు 4:— భారతదేశంపై పరిపూర్ణమైన దురాక్రమణ జరిపే నిమిత్తం చైనీయులు మరికొంతకాలం యుద్ధ సన్నద్ధులు కాగలరని చిన్నచిన్న చిలిపిదాడులను వారు ఈసారి సల్పరని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా సూచించారు.

విలేఖరుల గోష్టిలో మాట్లాడుతూ శ్రీ లోహియా 1949 నుంచి చైనీస్ కమ్యూనిస్టులు ఇండియాకు పీడగా దాపురించారని ఎప్పుడు వారు దురాక్రమణకు పాల్పడేదీ చెప్పలేమని వివరించారు.

సామాన్య పౌరుని దృష్టిలో ఈనాడు దేశంలో శాంతి భద్రతలు పోలీసులు, గూండాలు, అధికారులు కలసి ఎన్నిన కుట్రలాగాతోస్తున్నదని ఈ 'కుట్ర' బట్టబయలు చేస్తే తప్ప శాంతి ప్రియులైన ప్రజలు క్షేమంగా ఉండజాలరని శ్రీ లోహియా అన్నారు.

ఎన్.సి.సి. వేసవి శిబిరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5:— 1963 వేసవి కాలంలో సుమారు 80 కి పైగా ఎన్. సి. సి. శిబిరాలు నిర్వహించబడ్డాయి. సుమారు 2,800 ల మంది ఆఫీసర్లు 35,000 కెడెట్లు ఈ శిబిరాలలో పాల్గొన్నారు. ఇందులో 96 మంది మహిళా ఉపాధ్యాయులు, 2,900 బాలికలు కూడా ఉన్నారు.

ఈ శిబిరాలలో శిబిరాలు 8 అఖిలభారత స్థాయిలో మద్రాసు, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హిమాచల ప్రదేశ్ రాష్ట్రాలలో నిర్వహించారు.

రాజ్యాంగ సవరణబిల్లు ప్రజల ప్రాథమిక హక్కులకే ప్రమాదకరం

స్వతంత్రపార్టీ కేంద్రసంఘంతీర్మానం

మద్రాసు, ఆగస్టు 4:— రాజ్యాంగం(17 వ సవరణ) బిల్లు రాజ్యాంగంద్వారా ప్రజలకు సంక్రమించే ప్రాథమిక హక్కులకే అత్యంత ప్రమాదకరమైనదని, వోటర్లనుండి అధికారం పొందినదే ఇట్టి చర్య అనుచితమని స్వతంత్రపార్టీ కేంద్ర సంఘం ప్రకటించింది.

ఈ విషయంలో స్వతంత్రపార్టీ కేంద్ర సంఘం చేసిన తీర్మానాన్ని పార్టీ సెక్రటరీ జనరల్ శ్రీ ఎం. ఆర్. మసాని నేడు పత్రికలకు విడుదల చేశారు.

ఈ కొత్త సవరణబిల్లు ప్రజల సేద్యాన్ని తద్వారా కుటుంబ వ్యవస్థను, స్వేచ్ఛను విచ్ఛిన్నం కావించడానికే ఉద్దేశించబడిందని దీనిని స్వతంత్ర పార్టీ తీవ్రంగా ప్రతిఘటించగలదని తీర్మానం పేర్కొన్నది.

ఈ విషయమై ప్రజలకు వివరించిచెప్పే నిమిత్తం తీవ్రమైన ఉద్యమాన్ని ప్రారంభించవలసిందిగా తీర్మానం స్వతంత్రపార్టీ రాష్ట్రాల, జిల్లాల, తాలూకాల, గ్రామాల లోని శాఖలను కోరింది. దీనికి వ్యతిరేకంగా బహిరంగసభలు, సమావేశాలు జరుపాలనికూడా తెలియజేసింది.

సవరణ బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ, విశేషంగా ప్రజలు పార్లమెంటుకు విజ్ఞప్తులుపంపాలనికూడా తీర్మానం కోరింది.

చేతి పనులు

ఈ క్రిందివన్నీ అతిచౌకగా, సులువుగా, మీరే స్వంతంగా చేసుకొనే పద్ధతులు చేతిపనులు అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. మీ కుపయోగించే వెన్నో ఉన్నాయి.

పరిమళాలు:	దంతరక్షణ:	రోగవిముక్తికి:
గులాబి అత్తరు	చిగుళ్ల రక్తం కట్టేవి	శరీర నొప్పులు
మల్లెల అత్తరు	దుర్వాసనాపోవి	బలహీనతకు
అన్ని అత్తర్లు	పంటిపోటుకి	గుండె జబ్బుకు
అన్ని సెంట్లు	దంతాల గట్టికి	రక్తపోటుకు
అగరునూనె	పొడర్లు, పేస్టులు	జ్వరం, రొంప
తలనూనెలు	విలాసానికి:	అతిమూత్రం
చలవ నిమ్మనూనె	శరీర తేజస్సుకి	అజీర్ణం
గులాబి పన్నీరు	శిరోజాలు పెంచేవి	తల, నడుం నొప్పులు
వేస్‌లైన్	పెదవుల రంగు	మూలశంకకు
అగరువత్తులు	పౌడర్లు, స్నోలు	కడుపు నొప్పికి
ఆరోగ్యపాకాలు	వివిధ సబ్బులు	మలబద్ధం
ఆకలిపుట్టించేవి	మొటిమలకు	శరీరపుష్టికి
వాతపైత్యహరాలు	తామర, శోభికి	విషాల విరుగుళ్ళు
రక్తవృద్ధికి	తాంబూల మాత్రలు	తేలుకాటుకు
మంచి బలానికి	ఆయిన్‌క్రీంలు	పాముకాటుకు
రత్నపురుష	వార్నీషులు	నల్లి, చీమ నసింపుకు
సర్బత్తులు	దీపావళి సరుకులు	ఇంకా ఎన్నో

ఈ పైవన్నీ, యింకా ఎన్నోరకాలు, చేతిపనులు పుస్తకంలో సులువుగా చేసుకొనే పద్ధతులున్నాయి. రచన: ఎ. యస్. మూర్తి, యం. ఏ., ధర రూ. 3—50. పోస్టు ఖర్చులుచితం. మీరు అశ్రద్ధచేస్తే మర్చిపోగలరు. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా మీకూ పంపబడును.

SISTA'S-KMS-318

గుడ్డలలో ఖటావ్—అందానికి పెట్టినపేరు. చీరలు, సల్వార్ కమీజులు, డ్రెస్సులు, స్పోర్ట్సు దుస్తులు వస్త్రాలలో మంచి డిజైనులు నాణ్యతకావాలంటే ఖటావ్ గుడ్డలనే తీసుకొనండి.

ఖటావ్ వాయిల్సు



లేత గులాబి, బూడిదవర్ణం చీరమీద తెలుపుప్రింటు, గులాబిరంగు బార్డరు. నీలము తెలుపులో యిచట సల్వార్ కమీజు చూపబడింది. నీలం కమీజుకు తెలుపు, గులాబి, నిమ్మరంగులో ప్రింటు చేయబడింది.

ఖటావ్ ప్రింటుల ఒక్కొక్క మీటరుమీద ఖటావ్‌మిల్సు సెల్వెడ్జి మార్కులు చూచుకొనండి.

ఖటావ్ మకంజీ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లి.,
హెడ్డాఫీసు: లక్ష్మి బిల్డింగు, బలార్డు ఎస్టేటు, బొంబాయి-1.
మిల్సు: హైనెస్‌రోడ్డు, బైకుల్లా, బొంబాయి—27.
హోల్‌సేల్‌గుడ్డలషాపు: గోవిందచౌక్,ముల్జీజేతామార్కెట్,బొంబాయి

జాతీయరక్షణనిధికి ఉదారంగా విరాళమివ్వండి.



వెలుగులోకి... ప్రతి రాత్రి

ఇరువది ఐదు ఏళ్లాయె, మేము... జాతికి వెలుగునిచ్చుటలో సహకరించేము

భారతదేశములో ల్యాంపుయొక్క చరిత్ర అతి ఘనమైనది. అది దేశపు వికాసమునకూ పాండిత్యమునకూ చిహ్నముగా ఉంటోంది. బజాజ్ ఎలెక్ట్రికల్స్‌లో పనిచేయు మాకు ఆధునిక విద్యుద్దీపము సామర్థ్యమునూ ప్రగతిని సూచిస్తుంది...

...ఇన్ని యేళ్లలోను కార్ఖానాలలోను చాల హెచ్చు విద్యుచ్ఛక్తిని వాడి సాధించిన ప్రగతి.

...ఈ 25 ఏళ్లాయె మేము చేయగలిగిన మేరకు సాధించిన ప్రగతి...

1938—63

బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్
45-47 వీర్ నారిమెన్ రోడ్, బొంబాయి-

heros'-BE-123 T6

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

802572

ఉద్యోగులు తమ ఇళ్ళలో ఆఫీసు పనులు చేయరాదు

హైదరాబాదు, ఆగస్టు 6— ప్రభుత్వోద్యోగులు ఆఫీసు పనిని ఆఫీసులోనే చేయాలనీ, ఆఫీసులో పనులు చేసుకోటానికి వచ్చేవారిని ఇళ్ళకు రానివ్వరాదనీ, అత్యవసరం అయినప్పుడే ఇళ్ళలో ఆఫీసు వ్యవహారాలు చర్చించవచ్చుననీ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తరువు చేసింది. కొందరు తమ పనులను అధికార్ల ఇళ్ళకు వెళ్ళి చేయించుకుంటున్నారని ప్రభుత్వానికి తెలిసినదట. (మ.వి.)

అన్నీ కాంగ్రెసులో ఉన్నాయి

హైదరాబాదు, ఆగస్టు 6— "కాంగ్రెసు సంస్థ అనేది దేశంలో అన్ని వైఖరులనూ చూపే ఉపకరణం. కాంగ్రెసులోనే అన్ని ప్రతిపక్షశక్తులూ ఉన్నవి కాబట్టి, ప్రతిపక్షాలు నిరుపయుక్తం అవుతున్నాయి." ప్రాంతీయ పంచాయతీరాజ్ శిబిరంలో మంత్రి శ్రీ ఎస్. కె. డి. వివరణ.

సంపుటి: 26 — సంచిక: 216 ★ చిత్తూరు: బుధవారం 7-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

పంచాయతీరాజ్ ద్వారా ఆశించిన ఫలితాలు ఒనగూడలేదు

తప్పులను కనిపెట్టి దిద్దుకోవాలని విజ్ఞాపన

మహారాష్ట్రలో మెరుగు ఉంది అని శ్రీ సంజీవరెడ్డి భావం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 6—

"ఐదేళ్ళనాడు ప్రారంభించిన పంచాయతీరాజ్ ఫలితాలు ఆశించినంత తృప్తిగాలేవు. ఈ సంవత్సరారంభంలో ప్రారంభించిన గ్రామ స్వచ్ఛంద సేవాదళపథకంకూడా ఆశించినంతగా ఫలించలేదు. దీనికిగల కారణాలను కనిపెట్టి, వాటిని పరిదిద్దుకోవాలి. ఇవి పూర్తిగా దెబ్బతిన్నాయననను. కానీ ఫలితాలుతృప్తిగాలేవు. కానీ మహారాష్ట్రలో మాత్రం పంచాయతీరాజ్ పథకం, మన పద్ధతి కంటే మెరుగుగా ఉంది. అక్కడి ఫలితాలు ఇతర రాష్ట్రాలలో ఫలితాలకంటే మెరుగుగా ఉన్నాయి" అని ప్రాంతీయ పంచాయతీరాజ్ శిబిరం ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ఈ శిబిరంలో ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర, కేరళ, మద్రాసు రాష్ట్రాల శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు హాజరవుతున్నారు.

ప్రస్తుత పరిస్థితులలో పంచాయతీరాజ్ విధానమే మంచిది అనీ, ఇది ఎందువలన సానుకూలం కావటం లేదో శిబిరానికి హాజరైనవారు తెల్పి చెప్పాలని శ్రీ సంజీవరెడ్డి కోరారు. ప్రజల సహకారం ప్రజాస్వామ్యం కోసం అవసరమనీ, సహకారం సాధించాలంటే గ్రామదళాలు అవసరమని ముఖ్యమంత్రి అన్నారు. ఉత్పత్తి వృద్ధికి సహకారం అవసరం. త్వరలో పంచాయితీలకు ఇంకా అధికారాలు ఇవ్వనున్నాము. గ్రామీణ పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగాలను ఎక్కువగా కల్పించడానికై తగు పరిశీలన చేసే నిమిత్తం భారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. సత్ఫలితాలను గురించి ప్రకటించుకునే కంటే, చేయనిపనులను గురించి విచారించడం మంచిది అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే. ఇట్లా ప్రసంగించారు:—వికేంద్రీకరణ చేయటం ప్రజాస్వామ్య సోషలిజంలో అవసరం. ఆర్థికంగా అభివృద్ధి చెందాలి. ప్రతివ్యక్తి సహకార రాజ్యంలో ఆసక్తి వహించాలి. ప్రతి కార్యక్రమంలోనూ సహకార విధానాన్ని అమలు చేస్తారు. ప్రస్తుత అనుభవాన్ని పురస్కరించుకుని పంచశ్రేణి పంచాయితీరాజ్ను రాజ్యాంగబద్ధం చేయటం జరుగుతుంది. కేంద్రం, రాష్ట్రం, జిల్లాపరిషత్తు, సమితి, పంచాయతీ ఈ పంచశ్రేణులవుతాయి. గ్రామస్వచ్ఛంద దళాలు వ్యవసాయం, విద్య వగైరా కార్యక్రమాలలో ప్రజల సహకారాన్ని సమకూర్చాలి. ధనాన్ని రక్షణకే వినియోగిస్తే, అభివృద్ధి ఉండదు. అప్పుడు రక్షణ కార్యక్రమం కూడా దెబ్బ తింటుంది. అందువలన సమగ్ర అభివృద్ధి అవసరం. కార్యక్రమాలను అర్థం చేసుకుని అమలు చేయాలి. ప్రజలకు ప్రజాస్వామ్యం అంటే బాగా బోధపడాలి."

డా: చెన్నారెడ్డి స్వాగతం చెప్పి, రాష్ట్రంలో పంచాయతీరాజ్ను గురించి వివరించి చెప్పారు.

కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

తూర్పు పాక్ నదుల డాముల వల్ల బెడద

కలకత్తా, ఆగస్టు 6—కూచ్‌బిహార్ జిల్లా మధ్య నుంచి ప్రవహించుతూ, తూర్పు పాకిస్తాన్‌లోకి వెళ్ళే నీల్ కమల్, ధంగానీ నదులపై తూర్పు పాకిస్తాన్ వారు డాములు కట్టించడం వల్ల, నీరు పొంగి, కూచ్‌బిహారు జిల్లాకు చాలా నష్టం కలుగుతున్నది. ఈ డాములను పడగొట్టాలని పశ్చిమ బెంగాలు ప్రభుత్వం, తూర్పు పాకిస్తాన్‌ను కోరింది. ఈ విషయమై తూర్పు పాకిస్తాన్ ప్రతినిధులతో చర్చలు జరిగాయి.

పెకింగ్, ఆగస్టు 6—సోమాలీ రిపబ్లిక్ ప్రధాని చైనా సందర్శన సందర్భంలో ఏర్పాటు చేసిన స్వాగత సభలో, చైనీయ ప్రధానోపన్యాసకులు సోవియట్ విధానాలను తీవ్రంగా విమర్శించడం ప్రారంభించగానే, సోవియట్ రష్యా, తూర్పు యూరప్, మంగోలియా రాయబారులు సభ నుండి బయటికి నడిచారు.

రాష్ట్రపతికి వీడ్కోలు

హైదరాబాదు, ఆగస్టు 6—దక్షిణాది 'రాష్ట్రపతి నిలయం' లో 17 రోజులు మకాం చేసి, రాష్ట్రపతి డా: సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు 'రాజహంస' విమానంలో ఢిల్లీకి వెళ్ళిపోయారు. గవర్నరు శ్రీ శ్రీనగేశ్, గుజరాత్ గవర్నరు శ్రీ మెహదీనవాజ్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మంత్రులు, మేయర్ కుముదినీదేవి ప్రభృతులు రాష్ట్రపతికి పూలమాలలు వేసి వీడ్కోలు ఇచ్చారు.

విమానం ఉదయం 8—5కు బయలుదేరినది. రాష్ట్రపతి అందరి వద్ద సెలవు తీసుకున్నారు. మంత్రులను చూసి "మంత్రివర్గ మంతా వచ్చిందే" అన్నారు. శ్రీ బలరామిరెడ్డిని చూసి "మీరు వ్యవసాయశాఖను నిర్వహిస్తున్నారు కదా" అని అడిగారు. మేయరును చూసి "మీరు బాగానే పని జరుపుతున్నారు" అన్నారు. ఆ తర్వాత శ్రీ మెహదీనవాజ్‌వంక తిరిగి "మీరు ఎప్పుడు వెళ్తున్నారు?" అని అడుగగా, వారు 'రేపు' అన్నారు.

విమానంలో ఎక్కబోయే ముందు, రాష్ట్రపతికి గవర్నరు ముఖ్యమంత్రి, మేయరు పూలమాలలు వేశారు. రాష్ట్రపతి ఈ రాష్ట్రంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు తీసిన ఫోటోలను, ముఖ్యమంత్రి బహూకరించారు.

రాష్ట్రపతి మరొక సారి అందరివద్దా సెలవు తీసుకుని కృతజ్ఞత చెప్పారు.

రాష్ట్రపతి నిన్న పురప్రముఖులకై అల్పాహారవిందు చేశారు. గవర్నరు, మంత్రివర్గ సభ్యులు, మేయరు, గుజరాత్ గవర్నరు, కేంద్ర మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్, ఉన్నతోద్యోగులు సైనికాధికారులు హాజరైనారు.

హైదరాబాదులో తనమకాం హాయిగా గడిచినదనీ, ప్రధాన మంత్రి, గుజరాత్ గవర్నర్ ప్రభృతులు వచ్చినారనీ, తాను అనేక కార్యక్రమాలలో పాల్గొని అనేకులను కలుసుకున్నానని డా: రాధాకృష్ణన్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ చక్కగా అభివృద్ధి చెందుతున్నదని సంతోషం ప్రకటించారు. ఆగస్టు 10 వరకూ ఇక్కడ తాను మకాం చేయాలని మొదట్లో అనుకున్నప్పటికీ నేడే వెళ్ళవలసి వచ్చిందనీ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకూ, ముఖ్యంగా నగరవాసులకూ తాను కృతజ్ఞుడననీ రాష్ట్రపతి అన్నారు. (మ. వి)

రక్షణ నిబంధనల చెల్లుబడిపై సుప్రీంకోర్టు విచారణ ప్రారంభం

అప్పిలుదార్ల తరపు న్యాయవాదులలో మాజీ రక్షణమంత్రి ఒకరు

ఢిల్లీ, ఆగస్టు 6— భారతదేశ రక్షణచట్టం, ప్రివెంటివ్ డిటెన్షన్ నిబంధనలు రాజ్యాంగరీత్యా చెల్లవని ఆక్షేపిస్తున్న 14 'హెబియస్ కార్పస్' అప్పీళ్ళపై 7 గురు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జట్టు సమక్షంలో నిన్న విచారణ ప్రారంభం అయింది.

విచారణలో పాల్గొంటున్న న్యాయవాదులు, ప్రజలు, అప్పీళ్ళు దాఖలు చేసిన నిర్బంధితులు విచారణ మధ్యన అప్పీళ్లలో చేరిన నిర్బంధితుల (మొత్తం 80 మందితో) న్యాయస్థానం కిటకిటలాడిపోయింది. నిర్బంధితులు మహారాష్ట్ర, పశ్చిమ బెంగాలు, ఢిల్లీ, పంజాబ్, మద్రాసు రాష్ట్రాలకు చెందిన వారు.

నిర్బంధితులలో కొందరు పంజాబు బొంబాయి హైకోర్టులలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 491—వ సెక్షన్ క్రింద, భారత రక్షణ చట్టం వారిని నిర్బంధించిన నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని ఆక్షేపించారు.

న్యాయస్థానాల సహాయం కోరేహక్కును తాత్కాలికంగా తొలగిస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు వల్ల నిర్బంధితులకు న్యాయస్థానాల సహాయం కోరే హక్కులేదని హైకోర్టులు వారి పిటీషన్లను నిరాకరించినవి.

నిర్బంధితుల తరపున మాజీ అటార్నీ—జనరల్ శ్రీ యం. సి. సెతల్వాడ్, శ్రీ ఎన్. సి. ఛటర్జీ, శ్రీ ఎస్. ఎస్. ఆర్. చారి, శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇంకా అనేకులు సుప్రీంకోర్టులో హాజరు అవుతున్నారు.

వివిధ రాష్ట్ర ప్రభుత్వాల తరపున అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దఫ్తారీ, సొలిసిటర్—జనరల్ శ్రీ హెచ్. ఎన్. సన్యాల్ అదనపు సొలిసిటర్—జనరల్ శ్రీ ఎస్. వి. గుప్తే ప్రభృతులు న్యాయవాదులు హాజరు అవుతున్నారు.

స్పష్టంగా రాజ్యాంగవిరుద్ధం

నిర్బంధితుల తరపున శ్రీ సెతల్వాడ్ వాదం ప్రారంభిస్తూ, భారతదేశ రక్షణ చట్టం, దాని ప్రకారం తయారుచేసిన నిబంధనలు స్పష్టంగా రాజ్యాంగ విరుద్ధమని, చెల్లవని, విచక్షణతో కూడినవని పేర్కొన్నారు.

భారత రక్షణ చట్టం క్రింద నిర్బంధించిన వ్యక్తి తన ప్రాథమిక హక్కుల అమలుకోసం రాష్ట్రపతి ఉత్తర్వు దృష్ట్యా సుప్రీంకోర్టు లేదా మరొక న్యాయస్థాన సహాయం కోరే హక్కు లేక పోవచ్చునని చెప్పారు. కాని క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లోని 491—వ సెక్షన్ క్రింద వ్యక్తి హోదాలకు రాష్ట్రపతి ఉత్తర్వు వర్తించే వీలు లేదని పేర్కొన్నారు. 491—వ సెక్షన్ ప్రకారం అక్రమంగా అరెస్టుచేసిన వారిని విడుదల చేసేందుకు హైకోర్టులకు అధికారం లభిస్తున్నది.

ఉత్తర్వుల సమీక్ష ఏర్పాటు

అంతేకాక, భారత రక్షణ చట్టం క్రింద నిర్బంధానికి ఏర్పాటు చేయడంలో నిర్బంధపు ఉత్తర్వును సలహా సంఘం సమీక్షచేసే వీలు కలిగించలేదని శ్రీ సెతల్వాడ్ వివరించారు. నిర్బంధితులు వారి నిర్బంధానికి గల కారణాలు తెలుసుకుని వారి వ్యవహారాన్ని తగిన అధికారాలకు సమర్పించేందుకు వీలుగా వారికి అవకాశం కూడా కలుగచేయడం లేదని పేర్కొన్నారు. నిర్బంధానికి ఉత్తర్వులు యిచ్చిన అధికారులే వాటిని సమీక్షచేసేందుకు మాత్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

అవిధంగా 1950 ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నిర్బంధించిన వారితో పోల్చినప్పుడు భారత రక్షణ చట్టం క్రింద నిర్బంధం విచక్షణాపూర్వకమైనదని పేర్కొన్నారు. 1950 ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నిర్బంధించిన వారి వ్యవహారాన్ని సలహాసంఘం సమీక్షచేసే హామీ, వారు తమ నిర్బంధంపై అప్పీలు చేసుకోడానికి అవకాశంపై హామీ ఉన్నట్లు గుర్తుకు తెచ్చారు.

నిబంధనలు తయారు చేసేందుకు ప్రభుత్వానికి అధికారమిస్తున్న రక్షణచట్టంలోని 3(2) (5) (1) సెక్షన్, కొన్ని పరిస్థితులలో ఒక వ్యక్తిని గడువులేకుండా నిర్బంధంలో ఉంచడానికి అధికారం యిస్తున్న 30 (1) (బి) నిబంధన రాజ్యాంగంలోని 14, 22, (4) 22 (5) 22 (7) సూత్రాలకు విరుద్ధమని శ్రీ సెతల్వాడ్ పేర్కొన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

జాదవ్‌కు సభ్యుల జాబితాలు ఇవ్వలేదు

శ్రీ లాల్‌బహదూర్‌కు చిక్కులు చెప్తారట

హైదరాబాదు, ఆగస్టు 6—మూడు నాలుగు జిల్లాల కాంగ్రెసు ప్రాథమిక సభ్యుల జాబితాలు తప్ప మిగిలిన వాటిని ప్రదేశ్ కాంగ్రెసు తనకు ఇవ్వలేదని, రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ తులసీదాస్ జాధవ్ చెప్పారు. ఎన్నికల నిర్వహణలో వచ్చే చిక్కులను గురించి తాను శ్రీ లాల్‌బహదూర్‌కు చెప్పనున్నామన్నారు.

ఎన్నికలు అనుకున్న ప్రకారం జరుగుతాయని తాను ఆశిస్తున్నాననీ (పోటీ ఉన్నచోట ఉదయం 10 నుంచి 1 వరకూ ఎన్నిక జరగాలి) ఇక జిల్లా ఎన్నికోద్యోగులు సహాయ ఎన్నికోద్యోగుల నియామకం సాగించవచ్చునని శ్రీ జాధవ్ చెప్పారు. వారు జిల్లాలలో పర్యటిస్తున్నారు. శ్రీ జాధవ్ ఢిల్లీకి వెళ్ళారు. ఆగస్టు 14 న వస్తారు. (మ. వి)

ఢిల్లీకి రాష్ట్రపతి రాక

ఢిల్లీ, ఆగస్టు 6—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ హైదరాబాదునుంచి నేడు తిరిగి వచ్చారు.

యాత్రిక బృందంలో 40 మంది చిత్రవధ

బగోటా, కొలంబియా, ఆగస్టు 6—నిన్న ఉదయం ఇక్కడికి వాయువ్యదిశన 80 మైళ్ల దూరంలో ఒకచోట కొందరు బందిపోటులు ఒక బస్సుతో సహా మొత్తం నాలుగు శకటాలపై దాడిచేసి 40 మందినిహత్యచేశారు.

అయితే ఈ ప్రయాణికుల బృందానికి చెందిన స్త్రీలను మాత్రం బందిపోటులు ఎత్తుకొని వెళ్లలేదట. పురుషులనందరినీ ఒక మందలాగా ఒక కాబిన్‌లోనికి నెట్టి, ఆటు పిమ్మట ఒక్కొక్కరినీ బయటికి తెచ్చి దుడ్డు కర్రలతో చితకగొట్టి చంపారట. ఎలాగో ఒక వ్యక్తిమాత్రం చావుదెబ్బలతో బ్రతికి బయటపడి ఈ దుస్సంఘటనను వెల్లడించాడు.

తూర్పు పాకిస్తాన్‌లో చైనా సైనికోద్యోగులు

భారత సరిహద్దు సమీపంలో కొన్ని రోజులుగా పర్యటన

(ఆంధ్రప్రభ రాజకీయ విలేఖరి) ఢిల్లీ, ఆగస్టు 6—

భారతసరిహద్దుకు కొంత సమీపంగా తూర్పుపాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలలో చైనా సైనికోద్యోగులజట్టు పర్యటిస్తున్నట్లు భారతదేశంవద్ద సమాచారం ఉన్నది.

చైనా సైనికోద్యోగులు ఏపని మీద వచ్చినదీ తెలియడం లేదు. కాని ప్రమాద భరితమైన సరిహద్దు సమీపంలో వారి సంచారం, వారి ఉద్దేశాలను గట్టిగా అనుమానించేందుకు తోడ్పడుతున్నది.

పాకిస్తాన్‌తో చైనా సహకారం అనేది మాటలదశ దాటిపోయినట్లు, కనీసం భారతదేశానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఉభయులు కూడా పలుక్కొనడం ద్వారా పరస్పర సహకారానికి ప్రయత్నాలు ప్రారంభించినట్లు చెప్పడం ఈ సంఘటనకు న్యాయమైన వివరణ.

"భారతదేశం దండయాత్ర చేసే అవకాశం దృష్ట్యా పాకిస్తాన్ భద్రత విషయమై చైనా ప్రదర్శిస్తున్న ఆసక్తినిబట్టి, చైనా పాకిస్తాన్ దేశాల ప్రస్తుత సహకారంపై ఈ వివరణ కనీస అంచనా అవుతుంది.

ఇటీవలి రోజుల్లో కనీసం 8 మంది చైనా ఉద్యోగులు తూర్పు పాకిస్తాన్‌లో కనుపించారు. వారు అందరు కరాచీలోని చైనా సైనికోద్యోగి సిబ్బంది అనడానికి వీల్లేదు. ఇటీవలి వరకు చైనా సైనికోద్యోగి సిబ్బందిలో అందరు లేక పోవడమే ఇందుకు కారణం.

ప్రస్తుత సందర్భంలో చైనా ... కదలికను గురించి ఢిల్లీలోని అధికారవర్గాలు మామూలుగా మౌనం వహిస్తున్నవి. వర్తమాన ప్రకటించిన సమాచారం కూడా, వార్తాపత్రికల విలేఖరుల ప్రశ్నకు సమాధానంగా లభించిన విడివిడి విషయాల ద్వారా వెల్లడి అయింది.

గత అక్టోబరు-నవంబరు పోరాటానికి ముందు నుండి ఇదొక విచిత్ర పరిణామం. ప్రజల్లో ఉద్రేకం కలిగించరాదని, భద్రతకు భంగకరంగా ఉండే సమాచారం వెల్లడించరాదనే కోర్కె, ఏర్పడ

(మిగతా 2 వ పేజీలో)

చైనా గస్తీదళాలు మేనెలలోనే ఈశాన్యంలో దురాక్రమణ చేశాయి

మెక్‌మాహన్ రేఖకు అతిసమీపంలో యుద్ధ సన్నాహాలు సాగుతున్నట్లు శ్రీ లూత్రా వివరణ

షిల్లాంగ్, ఆగస్టు 6—

చైనా సాయుధగస్తీ దళాలు క్రిందటి మే నెలలోనే ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చినట్లు అస్సాం గవర్నర్ సలహాదారుడు శ్రీ పి. ఎన్. లూత్రా నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

అయితే ఈ దళాలు భారత భూభాగంలో ఎంతకాలం మకాంచేశాయో ఖచ్చితంగా తాను చెప్పజాలననివారు చెప్పారు. శ్రీ లూత్రా ఇంకా ఈ క్రిందివిధంగా తెలియజేశారు. :

"చైనా సాయుధ గస్తీ దళాలు క్రిందటి మే నెలలో ఖంజమానే, లాంగ్జూలలో కనిపించాయి. ఇంకా ఇతర ప్రదేశాల్లోకి కూడా చైనీయులు చొచ్చుకువచ్చారేమో నాకు తెలియదు.

"చైనావారు కందకాలు త్రవ్వడం, రక్షణ కట్టడాలను నిర్మించుకోవడం, విద్యుత్ప్రసార తంతులను, టెలిఫోన్ తంతులను నెలకొల్పుకోవడం, సరసరాలకోసం రహదార్లను నిర్మించడం వంటి యుద్ధ సన్నాహాలు చేసుకొంటున్నారు. ఇవన్నీ మెక్‌మోహన్ రేఖకు చాలా సమీపంలో జరుగుతున్నాయి. ఈశాన్య సరిహద్దు నుంచి వికపక్షంగా సేనలను ఉపసంహరించుకొన్న తర్వాత చైనా చెప్పిన మాటలకు విరుద్ధంగా ఈ చర్యలు అన్నీ జరుగుతున్నాయి.

"ఈశాన్య సరిహద్దు ప్రాంతం పాలకవర్గం ఆ ప్రాంతంలోకి ప్రవేశించే వారందరిపైనా ఒక కన్నువేసి ఉంచుతోంది. అనుమానితులను అరెస్టు చేస్తున్నారు. వీరిలో కొందరు టిబెట్ వారు.

"చైనావారి దుష్ప్రచారాన్ని త్రిప్పికొట్టడానికి ఈశాన్య సరిహద్దు పాలకవర్గం చర్యలు తీసుకుంది. చైనా ప్రచారపు ధోరణి ఇప్పుడు అందరికీ బాగా అవగతమైనది. చైనావారి ఉద్దేశాలన్నీ అక్కడి ప్రజలకు తెలిశాయి. టిబెట్ నుంచి వచ్చే కాందిశీకులవల్ల చైనా వారి చర్యలన్నీ ప్రజలకు తెలుస్తున్నాయి. ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో దుష్ప్రచారంకోసం చైనా ప్రత్యేకంగా ఒక ముఠాను తయారుచేసే అవకాశం వుందని కూడా ప్రజలు గుర్తించారు. అయితే ఇంత వరకు అటువంటి ముఠా ఉన్నట్లు ఏమీ బైటపడలేదు. అధికారులు జాగ్రత్తగా ఉంటున్నారు. కనుక ఇక ముందు దుష్ప్రచారం సాధ్యం కాదని నేను భావిస్తున్నాను అక్కడి పాలకవర్గం సమర్థవంతంగా పనిచేస్తున్నది."

టర్కీలో బస్సు ప్రమాదం: 20 మంది మృతి

ఇస్తాంబుల్, ఆగస్టు 6— ఇక్కడినుండి అంకారాకు వెళ్ళే రోడ్డుమీద నిన్న ఒక పెట్రోలు టాంకరు ఒకబస్సు ఒకదానితో ఇంకొకటి ఢీకొనడంవల్ల 20 మంది ప్రయాణికులు మరణించడం, 17 మంది గాయపడడం జరిగింది.

ఈ రెండూ ఢీకొన్న ఫలితంగా అక్కడ అగ్ని ప్రమాదం కూడా సంభవించింది.

మధుర, ఆగస్టు 6—ఇచ్చటికి 60 మైళ్ళ దూరంలో రాజపాలెయం వద్ద నిన్న రెండు బస్సులు ఎదురు బదురు ఢీ కొనడంతో నల్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీరి నల్గురిని ఇచటి ఎర్స్కిన్ ఆసుపత్రిలో చికిత్సకు చేర్చారు.

బ్రిటిష్ కంపెనీనుండి చైనాకు అణుధూళి కొలతసామగ్రి సరఫరా

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

లండన్, ఆగస్టు 6—7 వేల పౌన్లు ఖరీదు చేసే అణుధూళి కొలత ఆధునిక పరికరాలను ఒక బ్రిటిష్ కంపెనీ 'అత్యవసర విషయం' చైనాకు సరఫరా చేస్తున్నట్లు 'సండే టెలిగ్రాఫ్' పత్రిక విజ్ఞానశాస్త్ర విలేఖరి తెలియజేస్తున్నారు.

సమీప భవిష్యత్తులో అదనపు పరికరాల కోసం చైనా అడుగుతుందని భావిస్తున్నారు.

పశ్చిమ జర్మనీనుండి చైనా అలాంటి సరఫరా కోరడం యిదే మొదటి దఫా. 'రాయ్ స్టన్ ఇండస్ట్రీస్' సంస్థకు చెందిన కంపెనీనుండి చైనా ఈ సరఫరా కోరింది.

చైనా కోరిన పరికరాలలో సగభాగం మామూలు అణుధూళి కాలుష్యం కనిపెట్టడంలో ఉపయోగించేవి. అణుశక్తి పదార్థాలతో కూడిన అన్ని పనులకు వీటిని ఉపయోగిస్తారు.

రెండోభాగం పరికరాలు ప్రయోగాత్మక అణ్వస్త్రాలకు, అణుశక్తి కేంద్రాలకు ఉపయోగిస్తారు.

రాజకీయ, శాస్త్రవిజ్ఞాన సూచనలనుబట్టి చైనా త్వరలో అణ్వస్త్ర పరీక్ష జరుపవచ్చునని తెలుస్తున్నట్లు కూడా ఆ విలేఖరి వ్రాశారు.

పరిశ్రమలపై ప్రభుత్వ నిర్బంధాలు

సంకటంగా పరిణమించాయని శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

ఢిల్లీ, ఆగస్టు 6—

పరిశ్రమలపై ప్రభుత్వం విధిస్తున్న నిర్బంధాలలో అనేకం లోగడ ప్రయోజనకరంగా వుండేవేమోగానీ, ఇప్పుడు దిన దినాభివృద్ధి చెందుతున్న మన ఆర్థిక వ్యవస్థకు అవి మోయలేని భారంగానూ, సంకటంగానూ పరిణమించాయని ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు.

ప్రైవేటు, ప్రభుత్వ పరిశ్రమల సమస్యలపై సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ వారు పై విధంగా అన్నారు. మూడు రోజులు జరిగే ఈ సదస్సును భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య నిర్వహిస్తున్నది. పరిశ్రమల ఆర్థిక సమస్యలను, ఆర్థిక నిర్బంధాలను, సిబ్బంది అభివృద్ధి, ముడి పదార్థాల కొనుగోలు, ఉత్పత్తుల విక్రయం, కార్మిక విధానం సమస్యలను సదస్సు చర్చిస్తుంది. పన్నుల విధానాలు, ధరల అదుపు, వాణిజ్య బ్యాంకులు, పెట్టుబడి సంస్థల పాత్ర, సాంకేతిక నిపుణుల కొరత, నిర్వహణ సిబ్బందిలోటు, లైసెన్సుల పద్ధతి, దిగుమతి నిర్బంధాలు, ముడి సరకుల కేటాయింపు, సరఫరాల సమస్య, కార్మిక శాసనాలు, బోనసు మంజూర్ల ప్రత్యేకంగా చర్చకు వచ్చే అంశాలు.

నిర్బంధాలు అవసరమేననీ అయితే సమర్థవంతమైన పారిశ్రామిక నిర్వహణకు అవి సంకటంగా ఏర్పడకుండా చూడాలనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. మనదేశంలో పారిశ్రామిక నిర్వాహకులు అసలు పరిశ్రమల నిర్వహణకంటే ఈ నిర్బంధాల విషయాలలో ఎక్కువగా సతమతం కావడం చింతించతగ్గ విషయమని వారు అన్నారు.

ఈ నిర్బంధాలలో క్లిష్టతను తొలగించి వాటి స్వరూపాన్ని మార్చివేయడానికి మనం శ్రద్ధగా ఆలోచించాలని వారు సూచించారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భరత్‌రాం మంత్రికి స్వాగతం చెప్పారు. ప్రైవేటు, ప్రభుత్వ పరిశ్రమల సమస్యలను ఒకే వేదికపై చర్చించడం ఇదే ప్రథమమని వారు అన్నారు. ప్రైవేట్ ప్రభుత్వ రంగాలలో దేనికి ఎటువంటి స్థానం ఇవ్వాలన్న విషయమై వాదోపవాదాలు నిష్ఫలమనీ, జాతీయ ఆర్థిక అభ్యుదయం కొరకై రెండు రంగాలూ పరస్పరం సహకరించుకోవాలనీ శ్రీ భరత్‌రాం అన్నారు.

ప్రభుత్వ నిర్బంధాలు ప్రైవేట్ పరిశ్రమలకు పెద్ద సంకటంగా పరిణమించాయని వారు అన్నారు. పరిశ్రమలు పనిచేసే తీరును గురించి డైరెక్టర్ల సంఘాల స్థాయిలో వివరంగా చర్చించాలనీ, సమర్థులైన వాణిజ్యవేత్తలను ఈ సంఘాల్లో చేర్చుకోవాలనీ, ప్రభుత్వ ప్రైవేట్ రంగాల మధ్య సిబ్బందిని పరస్పరం మార్చుకునే ఏర్పాటు వుండాలనీ శ్రీ భరత్‌రాం సూచించారు.

మనవంటి పేదదేశంలో వున్న వనరులను జాగ్రత్తగా క్రమబద్ధంగా వినియోగించుకోవడం అత్యవసరమనీ, ప్రణాళికలకు అర్థం అదే ననీ, అయితే ప్రణాళిక అనేది ఆచరించడానికి వీలైనంత సరళంగా ఉండనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

చిత్రజగత్తు!



'అదేమిటిసార్! ఉద్యోగం ఇప్పించినందుకుగాను మీకు యిచ్చిన సొమ్ములో సగమన్నా ఆర్జించుకోకుండా... ఉద్యోగం తీసేస్తే ఎలాసార్ !!'

'అధర్మంగా మాట్లాడక! నీకు ఉద్యోగం వేయిస్తానని డబ్బుపుచ్చుకున్నానుగానీ—ఇంతకాలం వుంచుతానని అనలేదుగా!...'

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1,500 రూపాయల బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శోభకృతులోకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400

మూడవ బహుమతి 300

రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100

దీపావళి కథల పోటీ నిబంధనలు :

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకప్రక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీ' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి త్రిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని త్రిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది — 1963 అక్టోబరు 1

ఏజంట్లు కావలెను

క్రొత్త ఆకర్షణీయమైన డిజైన్ల ఫొటో ఆఫ్ సెట్ క్యాలెండర్లకు ఏజెంట్లు కావలెను. దయచేసి ఇంగ్లీషులో వ్రాయుండి:

CHIDAMBARAM LITHO PRESS, Post Box No. 43. Sivakasi.

శివకాశి
సూపర్ సెలెక్టెడ్
కాలెండర్లు – 1964
ఏజెంట్లు కావలెను
మంచి కమీషను
వివరములకు:
జాన్ ఆఫ్ సెట్ పిక్చర్స్
1-1-385, గాంధీనగర్,
హైదరాబాద్ – 20.
తంతి: RELIABLE. — ఫోన్: 33904
(కొత్తాపేట — శివకాశి)

సర్వే ఆఫ్ ఇండియా

షెడ్యూల్డు కులముల / తెగల అభ్యర్థులనుండి సుమారు 10 లేక ఎక్కువ T. T. 'ఇంద్యో' గ్రాముల కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. షెడ్యూల్డు కులముల / తెగలకు చెందినవారు తప్ప ఎవరును దరఖాస్తు చేయకూడదు. వయసు నియమించబడు తేదీన 18 నుంచి 30 సంవత్సరములు ఉండవలెను. నిర్ణయించి చేయబడిన కేంద్ర/ స్టేట్ ప్రభుత్వ ఉద్యోగులకు, నిర్వాసితులకు అనుమతింపబడినట్లు వడలింపబడవచ్చును. అర్హతలు: (1) తప్పక ఉండవలసినవి:—మెట్రిక్యులేషన్ లేక తత్సమానమైన పరీక్ష ప్యాసయి యుండవలెను. (2) వాంఛనీయమైనవి— లైన్ డ్రాయింగ్‌లో అనుభవము. మొదటి సంవత్సరపు ట్రెయినింగ్ హైదరాబాద్ లేక బెంగుళూరు పీరియాలో ఉండును. ఆ పిమ్మట వారు అవసరమైనప్పుడు సమీకరించబడిన సర్వే యూనిట్‌తో రంగస్థల మిలిటరీ సర్వీసు active military service తోసహా, ఇండియన్ యూనియన్‌లో ఎక్కడనైనను పనిచేయవలసి యుండుదురు. సర్వీసు బహిరంగ సంవత్సరమును పై బడి కొనసాగగలదు. జీతము: ట్రెయినింగ్ కాలములో—ఇది సాధారణముగ నాలుగు సంవత్సరములవరకు ఉండవచ్చును. నెల-1 కి అన్నియు చేర్చి రు. 100 — ట్రెయినింగ్ పూర్తి అయి, వర్గీకరింపబడిన పిమ్మట పేరు రు. 110-3-131-4-155- ఇ. బి.-4-175-5-180 స్కేలునందు, అప్పైన కేంద్ర ప్రభుత్వపు నిబంధనల ప్రకారము కరువు భత్యము, ఇతర ఎలవెన్సులతో నియమింపబడెదరు.

దరఖాస్తులు అవసరమైన డాక్యుమెంట్లతో సహా డైరెక్టర్, ట్రెయినింగ్ డైరెక్టరేట్, సర్వే ఆఫ్ ఇండియా, పోస్టు బాక్సు నం. 124, హైదరాబాద్ (ఆం. ప్ర) కు 22-8-1963 దాటకుండ చేరవలెను. ఇంటర్వ్యూకు హాజరగువారికి చేసిన ప్రయాణమునకు క్లాస్ నగదు రశీదులు / వస్తు టికెట్లు చూపించిన రూల్సు ప్రకారము మూడవ తరగతి సింగిల్ రైలుఛార్జి (ప్యాసెంజర్) లేక బస్సుఛార్జి చెల్లించబడును. మొదటి అప్పు యుంటు మీద టి. ఎ. ఇవ్వబడును.

DA-XVI(13)/63.

చిత్తూరు తంతి తపాలా సిబ్బంది

వార్షికోత్సవాలు

చిత్తూరు, ఆగస్టు 6—తంతి తపాలా సిబ్బంది రిక్రియేషన్ క్లబ్బు వార్షికోత్సవం, సూపరింటెండెంటు శ్రీ వి. వేణుగోపాల్ అధ్యక్షతన జరిగినది. క్రీడలలో, వ్యాస రచనలో (నాలుగు భాషలు), విచిత్ర వేషధారణలో, వంగితంలో నెగ్గిన వారికి శ్రీమతి వేణుగోపాల్ బహుమతులను పంచారు. హెడ్ పోస్టాఫీసు ఎకౌంటెంటు శ్రీ డి. వి. రెడ్డి ఏకగ్రీవంగా కార్యదర్శిగా ఎన్నికైనారు. సాయంత్రం విచిత్ర వేషధారణ, సంగీతం కార్యక్రమాలు జరిగినాయి. వై. టి. ఏంగేల్ వాద్య బృందం వారు కచ్చేరీ జరిపారు. కుమారి అనూరాధ వేణుగోపాల్ పాటలు పాడింది. హెడ్ పోస్టాఫీసు అసిస్టెంటు పోస్టు మాస్టరు శ్రీ బి. సంపత్ అయ్యంగార్ పదవీ విరమణ చేస్తున్నందున, వారికి వీడ్కోలు ఇచ్చారు. శ్రీ జి. పురుషోత్తం వందన సమర్పణ చేశారు.

క్లబ్బు కార్యనిర్వాహక మండలికి ఈ క్రింది వారిని ఎన్నుకొన్నారు:—అధ్యక్షుడు శ్రీ వి. వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు: శ్రీ మహమ్మద్, ఇస్మాయిల్, కార్యదర్శి: శ్రీ డి. వి. రెడ్డి, సహాయ కార్యదర్శి: శ్రీ జి. పురుషోత్తం. ఆర్థిక కార్యదర్శి: శ్రీ యస్. వెంకటరమణ: సహాయ కార్యదర్శులు: శ్రీ టి. జె. శంకరన్, శ్రీ టి. వి. రామకృష్ణన్, శ్రీ జి. రామస్వామి.

క్రీడల కార్యదర్శి: శ్రీ పి. శ్రీనివాసులు నాయుడు. పారస్పరిక కార్యదర్శి: శ్రీ కె. బాలకృష్ణారెడ్డి. సహాయకార్యదర్శి: శ్రీ వల్లియు. ఆర్. బాల గణేశన్, సాంస్కృతిక కార్యదర్శి: శ్రీ జె. ఇ. ఆర్. దాస్, గ్రంథాలయోద్యోగి శ్రీ కె. గోపాలరత్నం, ఆడిటర్ శ్రీ ఎం. వి. వాలెన్ టైన్ సభ్యులు శ్రీయుతులు ఓప్స్ ఆండర్సన్, బి.ఆర్. నటరాజపిళ్లె, ఎం. వెంకటమునిరెడ్డి, వై. వెంకటప్ప నాయుడు, జి. గోవిందస్వామి, పిం. గంగయ్య, పి. చిన్నదొరై.

ప్రొద్దుటూరులో 600 తులాల గంజాయి జప్తు

ప్రొద్దుటూరు, ఆగస్టు 6— కలబండి సుబ్బరాయుడనే వ్యక్తి ప్రయాణికునివలె ఒక ట్రంకును చేతబట్టుకొని పోతుండగా, అనుమానంపై అబ్కారీ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. జాన్ జోసెఫ్ పెట్టె ఆపేసరు శ్రీ ఎస్. ఏ. ఖాదర్ ఇదితర సిబ్బంది అటుమొన్న అతనిని పట్టివేసి పెట్టెను తెరవగా సుమారు 600 తులాల గంజాయి దొరికినది.

సుబ్బరాయునిపై స్థానిక జుడీషియల్ సెకండుక్లాసు మేజిస్ట్రేటు కోర్టులో నేరారోపణలు దాఖలు చేశారు. (మ. ఏ.)

శోభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ విదియ
1963 ఆగస్టు 7, బుధవారం
బహుళ విదియ: ప. 12—13 గం. వరకు
శతభిష: రా. 9—17 గం. వరకు.
వర్జ్యం: తెల్లవారు 6—45 ల పునఃవర్జ్యం తె. 4—24 వరకు

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 7, బుధవారం

చరిత్రాత్మకమైన ఒడంబడిక

అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధానికి సంబంధించి రెండు వారాల క్రిందట రష్యన్, అమెరికన్, బ్రిటిష్ ప్రతినిధుల మధ్య కుదిరిన ఒప్పందంపై అధికారికంగా మొన్న మాస్కోలో సంతకాలు జరిగాయి. ఉత్సాహపూర్వకమైన హర్షధ్వానాల మధ్య మూడు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులూ ఒడంబడిక పత్రంపై సంతకాలు చెయ్యగా, రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్, మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఊథాంట్ అత్యంత ఆసక్తితో ఆ మహోత్సవాన్ని వీక్షించారు.

మన భారత ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పినట్టు అత్యంత విశిష్టమైన సంఘటన యిది. శాంతిప్రియు లెల్లరినీ ఆనంద భరితులనుజేసే సందర్భం. ప్రపంచానికి యుద్ధ ప్రళయం తెచ్చిపెట్టాలని ఉబలాటపడే చైనా అధినేతలకు మాత్రం యీ ఒడంబడిక కంటకప్రాయంగా ఉండడంలో ఆశ్చర్యంలేదు. తా మభిలషించే ప్రళయం యీ ఒప్పందం మూలంగా దూరమై పోతున్న దేయని వారి బాధ.

యుద్ధ ప్రళయంద్వారానే తన కమ్యూనిస్టు విప్లవం విజయవంతమై విశ్వవ్యాప్తి గాంచుతుందని ఉన్మత్తులై వారొక పిచ్చి లెక్క వేశారు. కాని, యీ అణుశక్తి యుగంలో యుద్ధ ప్రళయాన్ని ఆహ్వానించడం సర్వనాశనాన్ని కల్పించుకోడమేనని శ్రీ కృశ్చేవ్ బాగా గ్రహించాడు. కనుకనే సహజీవన సిద్ధాంతాన్ని ప్రతిపాదించి అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధానికి అమెరికా, బ్రిటన్లతో ఒప్పందం కుదుర్చుకోడానికి సంసిద్ధుడయ్యాడు. అంతే అతడు తన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని వదలుకున్నాడని కాదు. సహజీవన పరిస్థితుల లోనే కమ్యూనిస్టు విప్లవం కాపిటలిజంతోడి పోటీలో తన నిసర్గశక్తి సామర్థ్యాలచే విజయవంతం కాగలదని అతని విశ్వాసం.

క్యాపిటలిజం, కమ్యూనిజంల పోటీ ఫలితాలు తుద కేరూపాన పర్యవసించినా ఆపోటీ సహజీవన పూర్వకమైన శాంతి పరిస్థితుల లోనే కొనసాగవలసి ఉంటుందని అంగీకరించక తప్పదు. లేని యెడల యీ అణ్వస్త్రయుగంలో అసలు మానవజాతి మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదమున్నది. మానవజాతి సర్వనాశనమైపోయిన పిమ్మట యిక ఇజములకు మాత్రం తావెక్కడ?

రష్యా, చైనాల పరస్పర సంబంధాలు యీ ఒప్పందం కుదిరిన తర్వాత మరింత బెడిశాయి. చైనా సామ్రాజ్యతత్వాన్ని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ప్రావదా' జంకుగొంకులు లేకుండా బాహాటంగా ఖండించింది. శ్రీ కృశ్చేవ్‌ను పదచ్యుతునిచేస్తే తప్ప తమకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీతో పొత్తు కుదరదని చైనీస్ కమ్యూనిస్టుపార్టీ బరితెగి మాటలాడటానికి సంకోచించలేదు. ఉభయులమధ్య తెగతెంపులు దీనిమూలంగా ఖాయపడిపోయినట్లే.

రష్యా, అమెరికా, బ్రిటన్ల మధ్య యిప్పుడు కుదిరిన ఒప్పందం భూగర్భంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలకు వర్తించదనే మాట వాస్తవమే. ఇదివరకు తయారై ఉన్న అణ్వాయుధాలు అవసరమనుకున్నప్పుడు ప్రయోగించడానికి కూడా యీ ఒడంబడిక అడ్డంరాదు. కాని, అట్టి విపరీత పరిస్థితులను నివారించడానికి అనుకూల వాతావరణాన్ని యీ ఒప్పందం కల్పిస్తూ ఉన్నది. ఆరు సంవత్సరాలుగా కుదరక నానాచిక్కులూ పెట్టుతూ ఉండిన సమస్య యీ నాటికి కుదిరిందంటే అక్కడికది ఘనవిజయం కాదా?

ఆకాశంలో, భూమిమీద, సముద్రంపైన, సముద్రగర్భంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలు యీ ఒడంబడిక ఫలితంగా ఒక్కపెట్టున ఆగిపోనుండడంవల్ల మానవజాతికి కలుగగల ఉపకారం యింతా అంతా కాదు. అణ్వస్త్ర పాటవ పరీక్షల మూలంగా ఉత్పన్నమౌతున్న విషధూళి వాతావరణంలో మిశ్రితమై మానవజాతి భవిష్యత్సంతతికి తీరని హానికల్పించ గలదని అణువైజ్ఞానికులంతా ఒక్కపక్క ఘోష పెట్టుతున్నారు. కాని, తీవ్ర స్పర్థాపరులైన రాజతంత్రజ్ఞులది పెడచెవిని పెట్టి అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఒకరిని మించి ఒకరు యథేచ్ఛగా కొనసాగించుకొంటూ పోవడానికే ప్రవృత్తులయ్యారు. ఇందువలన యిప్పటికే మానవజాతి కెంత హాని వాటిల్లి ఉంటుందో చెప్పలేము. ప్రతి మానవ కుటుంబం యికమీద మానవ కల్పితమైన విషవాతావరణంచే తమ భవిష్యత్సంతానం అపకృతి పొందగలదనీ, భయంలేకుండా జీవించవచ్చుననీ బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ మొన్న సంతకాం సమయంలో అన్నమాటలు యీ సందర్భంలో గమనించదగినవి.

భూగర్భంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై కూడా త్వరలో ఒప్పందం కుదరవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు కుదిరిన ఒప్పందాన్ని యితర రాజ్యాలు కూడా ఆమోదించినా అందుకు కట్టుబడి ఉండేటట్లు కృషి చేయవలసిన బాధ్యత కూడా అగ్రరాజ్య త్రయానికి కలదు. ముఖ్యంగా యిటు చైనా, అటు ఫ్రాన్సు యీ కట్టుబాటు కంగీకరించే ధోరణిలో లేవు.

చైనా ప్రస్తుతం ఎవరు చెప్పినమాటా ఖాతరు చేసేటట్టు కనిపించదు. ఆత్మవినాశకరమైన సిద్ధాంతాన్ని పట్టుకొని వ్రేలాడుతూ అది యెట్టి విపరీత చర్యలకైనా పోవచ్చు. రష్యా, అమెరికా, బ్రిటన్లమధ్య సాన్నిహిత్యం అంతకంటె ఎక్కువ కావడ మొక్కటే దానికి విరుగుడు. ఇక అణ్వాయుధ శక్తితో ఫ్రాన్సును అగ్రరాజ్యంగా రూపొందించుకోవాలని వేగిరపడుతున్న ప్రెసిడెంట్ డీగాల్ కూడా నిజానికొక కొరకరానికొయ్యే. అణ్వస్త్ర పాటవ పరీక్షలపట్ల మిత్రరాజ్య సమితిలో యికమీద మరింత విజృంభించగల వ్యతిరేక భావప్రాబల్యమే నెమ్మదిగా అతనిని అంకెకు తీసుకురావాలి.

రాష్ట్ర కాంగ్రెసు కలతలు

మళ్లీ ఢిల్లీకి ఇరుపక్షాల యాత్రలు

హైదరాబాదు, ఆగస్టు 6— కాంగ్రెసు సభ్యత్వం జాబితాలపై అఖిల భారత కాంగ్రెసు ప్రత్యేక ప్రతినిధి శ్రీ బన్సీలాల్ తీసుకొన్న నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర కాంగ్రెసు కలతలు విచిత్ర స్వరూపం దాల్చినాయి. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న మద్రాసుకు విమానంలో వెళ్ళి, శ్రీ కామరాజును కలుసుకున్నారు.

ముఖ్యమంత్రి, ఇంకా కొందరు ఇక ఢిల్లీకి వెళ్తున్నారు. అసంతుష్ట వర్గానికి చెందిన శ్రీ కొండలక్ష్మణ్ నిన్న రాత్రి ఢిల్లీకి వెళ్ళారు. శ్రీ వి. బి. రాజు, శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ ఎన్. బి. పి. పట్టాభిరామరావు గూడా ప్రయాణం కట్టున్నారు.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఆగస్టు 8న జరిగేలోగా, అందరూ వెళ్ళి శ్రీ లాల్‌బహదూర్‌ను కలుసుకొంటారు.

శ్రీ బన్సీలాల్ మొత్తం 1,43,710 మంది ప్రాథమిక సభ్యులను, 4910 మంది కార్యకర్తలను జాబితాలనుంచి తొలగించి వేశారు. ఇది మంత్రివర్గ పక్షానికిదెబ్బ. గుంటూరు జిల్లాలోనే 112వేల మంది సభ్యులను, 4600 మంది కార్యకర్తలను తొలగించారు. దీనిలో కొందరు మంత్రులుకూడా పోయినారట. ఈ జిల్లా నుంచి 26 మంది ప్రతినిధులను ఎన్నుకొనవలసి ఉన్నది. ఈ తొలగింపు వలన, అసంతుష్ట వర్గానికి పోటీ తేలిక అవుతున్నది.

అట్లాగే కర్నూలు జిల్లాలో 27893 మంది ప్రాథమిక సభ్యులను, 241 మంది కార్యకర్తలను తొలగించారు. ఈ జిల్లానుంచి 16 మంది ప్రతినిధులు ఎన్నికకావాలి. ఇక్కడ కూడా మంత్రి వర్గ పక్షానికి దెబ్బతగులుతున్నది.

హైదరాబాదు, ఖమ్మంమెట్టు, మహబూబ్ నగరం జిల్లా కాంగ్రెసుల సభ్యత్వాలు సరిగా లేవని కూడా ఫిర్యాదులు వచ్చినాయి. జిల్లా కాంగ్రెసు జారీ చేసిన రసీదులు సభ్యుల దగ్గర ఉన్నాయట. ఈ జిల్లాల సంగతిని అఖిల భారత కాంగ్రెసు విచారించాలని శ్రీ బన్సీలాల్ తీర్పు ఇచ్చారు.

శ్రీ బన్సీలాల్ తీర్పులను మార్చరాదని అసంతుష్టులపట్టు. శ్రీ బన్సీలాల్ తీర్పులు మంత్రివర్గంపక్షానికి కలవరం కలిగించినాయి.

ఇరుపక్షాలూ, ఎన్నికల దోరణులను తీవ్రతరం చేసుకుంటున్నాయి. (మ. ఏ.)

తూర్పు పాకిస్తాన్లో చైనా ఉద్యోగులు

(1 వ పేజీ తరువాయి)

కుండా నివారించాలని ప్రభుత్వం ఉద్దేశించినట్లు తోస్తున్నది.

13 తేది పార్లమెంటు సమావేశం ప్రారంభం అవుతున్నది. అప్పుడు చైనా—భారత సరిహద్దు పరిస్థితిపై సమగ్ర ప్రకటన చేయవచ్చును. పార్లమెంటులో చేసే ప్రకటన జాగ్రత్తగా తయారు చేసినదిగా ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

సమితికి కాశ్మీర్ ప్రశ్న: ఆయూబ్‌ఖాన్ ప్రకటన

కరాచీ, ఆగస్టు 6—కాశ్మీర్ సమస్యను ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభకు నివేదించే ప్రశ్నను గురించి గట్టిగా ఆలోచిస్తున్నట్లు అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ నిన్న చెప్పారు.

నాలుగు రోజుల పర్యటన కోసం పాకిస్తాన్ అధ్యక్షుడు క్వెట్టా చేరుకున్న తర్వాత పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆ విధంగా పేర్కొన్నారు.

తూర్పు పాకిస్తాన్ సరిహద్దు వెంబడి భారత సేనల కేంద్రీకరణపై పాకిస్తాన్ భారత దేశానికి అసమ్మతి ప్రకటించిందా అని ఒక విలేఖరి అడిగాడు. ఆయూబ్‌ఖాన్ సమాధానమిస్తూ, పరిస్థితులను గమనించవలసి ఉంటుందని అన్నారు.

పాశ్చాత్యుల ప్రోత్సాహం మీద నెలకొల్పిన ఆగ్నేయాసియా, అరబ్‌రాజ్య రక్షణ కూటముల నుండి పాకిస్తాన్ వైదొలగి చైనాతో పరస్పర రక్షణ సంధి చేసుకోవడం వాంఛనీయమా అని కూడా అధ్యక్షుడు ఆయూబ్‌ను ప్రశ్నించినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఆయూబ్‌ఖాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వం నిరంతరంగా పరిశీలిస్తున్న విషయాలు కొన్ని ఉన్నవని, వాంఛనీయమైనప్పుడు పత్రికా ప్రతినిధులకు తెలియపరుస్తామని వివరించారు.

పాకిస్తాన్ దేశీయాంగ కాశ్మీర వ్యవహారాల మంత్రి హబీబుల్లాఖాన్ ఆదివారం పెషావర్‌లో పత్రికా విలేఖరుల ప్రశ్నకు సమాధానమిస్తూ, దుస్సలహామీదట ఏదేశం అయినా పాకిస్తాన్‌పై దాడిచేసిన ఎడల వారికి పాఠం చెబుతామని పేర్కొన్నారు.

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో భారత సేనలను కేంద్రీకరిస్తున్నారనే వార్తలను గురించి ప్రశ్నించగా ఆయన ఆ విధంగా చెప్పారు.

పాకిస్తాన్ శాంతిలో విశ్వాసం పెట్టుకొని ఉన్నదని, పొరుగుదేశాలతో శాంతియుతంగా జీవించాలని కోరుతున్నట్లు ప్రపంచం గ్రహించాలని అన్నారు. పొరుగుదేశాలలో ఎవరైనా దుస్సాహసంమీద పాకిస్తాన్‌పై దాడిచేస్తే వారికి తీవ్ర ప్రతిఘటన, తగిన గుణపాఠం లభిస్తుందని వివరించారు.

ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ పనుల్లో దుర్గాబాయ్ జోక్యం

ఢిల్లీ న్యాయస్థానంలో మాజీ ఉద్యోగి ఎస్. ఎన్. పండిట్ ఆరోపణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 6—ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ ఉద్యోగంనుంచి బర్తరఫ్ అయి, కంపెనీ డైరెక్టర్లపై రు 67000లకు నష్టపరిహారం దావా తెచ్చిన శ్రీ ఎస్. ఎన్. పండిట్, నిన్న ఢిల్లీ సబ్‌జడ్జి శ్రీ డి. ఆర్. ఖన్నా న్యాయస్థానంలో ప్రతివాదుల సమాధానం నిజం నిలకడలేదని, నిరూపణలకు నిలవజాలనిది కావున త్రోసివేయవలసిందిగా వాదించారు.

డైరెక్టర్లు వ్రాతమూలకంగా ఇచ్చిన సంజాయిషీ, సరిలేయిన దర్యాప్తు ఫలితంగా తేలిన అంశాలను వీటికి కలిగి ఉండనందువల్ల, ప్రతివాదుల వాదాన్ని త్రోసివేయవలసిందిగా వాది కోరారు.

తన ఉద్యోగానికి రెం సంవత్సరాల కంట్రాక్టు ఉన్నాకూడా తనను ముందుగా ఉద్యోగంనుండి బర్తరఫ్ చేశారని తెలిపారు. తనకు రు1000 జీతం ఇస్తూ వచ్చినా అందులో ఆదాయపు పన్ను చాలావరకు పోయిందనీ, అంతేకాక 1958 నుండి 1959 వరకూ తాను నిరుద్యోగిగా ఉన్న కాలపు ఖర్చులు కూడా అందులోకే వచ్చాయని శ్రీ పండిట్ వాదించారు.

వాది రు 3000 లకు భీమాచేసి ఉన్నదని ప్రతివాదుల వాదాన్ని ఖండిస్తూ, జీవితభీమా సంస్థ అధికారులనుండి తాను తెలుసుకున్న విషయాలనుబట్టి తానుచేసిన జీవిత భీమా ప్రస్తుతపు 'సరెండర్' విలువ రు 6552.61న. పై. మాత్రమేననీ, ఇందులో ఇప్పటికి రు. 4635లు తాను అప్పుగా తీసుకున్నాననీ, జనవరి 1963 నుండి ఇప్పటికి తాను చెల్లించవలసిన రు. 988.96న. పైసలు ప్రీమియం మొత్తాలు బకాయి మిగిలి ఉన్నవనీ తెలిపారు.

తాను అప్పుచెయ్యకుండా రు 6000 లకు కారుకొన్నానని ప్రతివాదులు చెప్పిన విషయం అబద్ధమనీ, తన ఉద్యోగ కాలంలో తనకు కారు లేదనీ శ్రీ పండిట్ వాదించారు.

వాది ఇచ్చే 'నిపుణుని సలహా' నిమిత్తం వారికి రు 5000 లు ప్రయాణపు ఖర్చుల క్రిందా ఇతర ఖర్చుల క్రిందా తనకు ఇస్తానని శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ (సంస్థ అధ్యక్షుడు) ఒప్పుకోలేదనీ అంటూన్నమాట అబద్ధమనీ శ్రీ పండిట్ వాదించారు.

శ్రీమతి దుర్గాబాయ్ జోక్యం

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఇంటర్నేషనల్ సంస్థ నిత్యవ్యవహారాలలో జోక్యం కల్గించుకొంటున్నట్లు 1962 డిసెంబరు 12న మాత్రమే మొదటిసారి తాను ఆరోపణలు చేశాననటం అబద్ధమనీ, అంతకుముందు కూడా తానూ, అసిస్టెంటు మేనేజరూ కూడా ఈ విషయమై జాయింట్ డైరక్టరుకు ఎన్నో సార్లు, నిత్య వ్యవహారాల్లో అధికారం లేకుండా శ్రీమతి దుర్గాబాయ్ అమితంగా కలుగచేసుకొంటున్నదని ఫిర్యాదు చేసి ఉన్నమనే శ్రీ పండిట్ వాదించారు.

తాను అధికారుల యెడ నిర్లక్ష్యంగా గాని నిరసనతోగాని అవిధేయతతో వాదిని రెచ్చగొట్టు ప్రవర్తించిన మాట అబద్ధమనీ శ్రీ పండిట్ వాదించారు.

"అసలు విషయం ఏమిటంటే నా ఉద్యోగ ధర్మం సరిగా నిర్వహించనందుకు నన్ను తీసివేయలేదు. నావల్ల తప్పుఉండే నన్ను తీసివేయలేదు. కేవలం శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముక్ అసందర్భంగా ఇచ్చే ఆజ్ఞలన్నింటినీ పాలించక, ఆమెను సంతృప్తిపరచనందుకే నన్ను ఉద్యోగంలుంచి తొలగించారు. శ్రీమతి దుర్గాబాయ్‌దేశ్‌ముక్ తనవాళ్ళకు 'సెంటర్'లో ఉద్యోగాలిప్పించుకోవాలని చూచినందుకు ఆమె కోర్కెకు నన్ను బలిచేశారు.

మూడు నెలల జీతం పరిహారం సక్రమమైనదని ప్రతివాదులు చేస్తున్న వాదం పొరపాటు. నాకింతవరకూ ఉద్యోగం దొరక లేదు. అసలు అలా ఉద్యోగం దొరకక పోవడానికి కూడా ప్రతివాదులే స్వయంగా కారణం. నాకు ఉద్యోగంనుండి క్యారెక్టరు చిటీ ఈయకపోగా, నా నిజాయితీని గురించి, అబద్ధాలు ప్రచారంచేసి నన్ను వారు అపనిందలపాలు చేయుటమే నాకు ఉద్యోగం దొరకక పోవడానికి కారణం" అని శ్రీ పండిట్ తనవాదంలో తెలుపుకొన్నారు.

విచారణ ఆగస్టు 12కు వాయిదా పడింది.

ప్రొద్దుటూరులో లోకమాన్యునికి జోహార్లు

ప్రొద్దుటూరు, ఆగస్టు 5— లోకమాన్య తిలక్ 43వ వర్ధంత్యుత్సవం పురపాలకోన్నత పాఠశాల పాత విద్యార్థుల సంఘంలో జరిపారు. జుడిషియల్ సెకండుక్లాసు మేజిస్ట్రేట్ శ్రీ పి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

లోకమాన్యుని సద్గుణ సంపదను, దేశసేవను, ఆదర్శంగా పెట్టుకోవాలని శ్రీ ఎ. సుబ్బారెడ్డి శ్రీ పి. నాగరాజారావు ప్రసంగించారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. సేతురామయ్య వందనసమర్పణ చేశారు. (మ. ఏ.)

సుప్రీం కోర్టు విచారణ

(1 వ పేజీ తరువాయి)

ఆ విధంగా ప్రస్తుతం దేశంలో రెండు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాలు అమలులోఉన్నవని 1950 చట్టంకన్నా రక్షణచట్టం రక్షణ నిబంధనలు తక్కువ అనుకూలంగా ఎక్కువ బరువుగా ఉన్నట్లు వివరించారు.

అంతేగాక ఈ రెండు చట్టాలలో ఏదో ఒకదానిక్రింద నిర్బంధించే వారి విషయంలో అనుసరించే విధానాన్ని గురించి శాసనసభ సూచించలేదని, ఆ బాధ్యత కేవలం కార్యనిర్వాహకశాఖకు వదిలిపెట్టినట్లు చెప్పారు.

రక్షణచట్టం నిబంధనలు రాజ్యాంగంలోని 13(3), 14 సూత్రాలలోని ఆదేశాలను ఉల్లంఘిస్తున్నట్లు పేర్కొన్నారు.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 491—వ సెక్షన్ క్రింది వ్యవహారానికి రాష్ట్రపతి ఉత్తర్వు వర్తించదని అలహాబాద్ హైకోర్టు ఫుల్‌బెంచి తీర్పు చెప్పింది. కాని రాజ్యాంగంలోని 32—వ సూత్రం క్రింది ప్రాథమిక హక్కులకు మాత్రం ఈ తీర్పు వర్తిస్తుందని చెప్పారు.

రక్షణ నిబంధనల్లోని 30—వ నిబంధన రాజ్యాంగ విరుద్ధమనికూడా పేర్కొన్నది.

రాష్ట్రపతి ఉత్తర్వు క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లోని 491—వ సెక్షన్ క్రింది వ్యవహారానికి వర్తిస్తుందా అనేది సుప్రీంకోర్టు ముందున్న ప్రశ్న.

రాజధాని విశేషాలు

మా ప్రత్యేక ప్రతినిధి

ప్రణాళికలు....ప్రజలు

ప్రభుత్వం బృహత్ప్రణాళికలు అమలు జరపవలసిన మాట నిజమే! వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి పథకాలు అచిర కాలంలో నెరవేర్చవలసిన మాటా నిజమే!...అనుకోకుండా సన్నిపడిన 'చీనా ఆపద' నుంచి దేశాన్ని కాపాడుకోవడం తక్షణ కర్తవ్యమనేది సత్యమే! ఈ అన్నిటినీ మించి, ప్రజానీకానికి ఆహార కొరత లేకుండా కాపాడవలసిన బాధ్యతా తప్పనిదే!..

ఇన్ని తప్పని పని కార్యక్రమాల్లో ఒక్కసారి చిక్కుకుంది ప్రభుత్వం. ఒక సమస్యకు మార్గం ఆలోచిస్తుంటే—మరో సమస్య మీదికివస్తుంది దానివెనుక మరి ఒకటి. . ఈ సందర్భంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిరంతర కృషిలో మునిగిపోతున్నాయి. యుద్ధ ప్రమాదాన్ని తలచి, ప్రణాళికలను ఆపుచేయడం మంచిది కాదు. ఈ భారవహ పరిపాలన సాగించడంలో ప్రభుత్వ పార్టీయులు సతమతం కావడం సహజమే!.... ఈ స్థితిని సమర్థించుకోనేందుకు, చిత్తస్థైర్యం, వాకీయశిల్పం చాలా అవసరం. అలాకాకుండా బండి నడిపించడం.... బాటవిడిచి పల్లంలో పడ్డట్టే అవుతుంది. దేశరక్షణకు ఆయుధబలం ఎంత అవసరమో, ప్రజల ఆత్మబలం అంత అవసరమున్నది పెద్ద లంగీకరించిన విషయమే! ధనమెంత అవసరమో.. ప్రజలలో ఐకమత్యమంత అవసరమున్నది కూడా పెద్దలు నిర్ధారణ చేసిన విషయమే! అలాగే ప్రగతి కోసం ఉత్సాహంతో ఒక అడుగు ముందుకు వేసేటప్పుడు ప్రజాజీవనాన్ని తబ్బిబ్బుకాకుండా కాపాడటం కూడా అవసరమే!.... పత్తిడి చిత్తవైకల్యానికిదారి తీస్తుంది..... అధికారముద్రలు, ప్రజల ఆమోదముద్రలు చెరిపేసిగా ఉండరాదు.

దేశాన్ని పగలురేపాలు చెయ్యాలనే కాంక్ష ఏ సంస్కారజీవికి ఉండదు. దేశాన్ని అభ్యుదయపథంలో నడకపకుండా అడ్డుపడదామనే అల్పబుద్ధి.... ఏ కుచ్చితులకో తప్ప అనుమాత్రమైనా ఉండదు. దేశరక్షణ కోరేది ప్రజలు.... నిర్వహించేది ప్రజలు. విరాళాలిచ్చేది ప్రజలు... ఆయుధాలు పట్టేది ప్రజలు. దేశాన్ని సుభిక్షం చేయకోరేది ప్రజలు... చేతనైన విధంగా దోహదం కల్పించేది ప్రజలే!

అలాంటి ప్రజలలోనుంచి త్యాగం, సాహసం, చాతుర్యం, ఐకమత్యం.... ఉరికి పరుగులుతీసే ఉత్సుకతను కల్పించవలసిన బాధ్యతే ప్రభుత్వానిది. కనుక ప్రభుత్వం ఉభయతారకంగా ప్రవర్తించడంలో ఎక్కువ ప్రాదుర్భావ మేర్పడుతుంది.

ప్రణాళికా భారాన్ని నిర్వహించాలంటే పన్నులు ఎక్కువగా వెయ్యాలి. పన్నులు ఎక్కువైతే ప్రజానీకానికి కొంత బరువు అవుతుంది. భావిభాగ్యోదయానికి అంటుంది ప్రభుత్వ మీ పన్నులు. కాదనడం లేదుకాని వర్తమానం మాటేమిటి? అంటుంది ప్రజానీకం. త్యాగం అవసరమంటుంది ప్రభుత్వం... భోగాలు వద్దు, భుక్తి గడిచి వ్యక్తిత్వాలు నిలబెట్టుకుంటే చాలంటుంది ప్రజానీకం....

రాష్ట్రప్రగతి ... వర్గరాహిత్యం

మన రాష్ట్ర వ్యవహారం ఆలోచిస్తే ప్రజలు ప్రభుత్వంతో అన్నివిధాలా సహకరిస్తున్నారనే చెప్పాలి. ప్రభుత్వ బాధ్యతలు గుర్తించారనే అనుకోవాలి. యుద్ధ నిధుల విషయంలో ఏమీ తీసిపోలేదు. ధనవంతులమాట అలా ఉంచి— సామాన్యులు సంతోషంతో విరాళాలిచ్చారు. నాయకులను తులాభారాలు తూచారు. భూమూమీద అదనపు శిస్తులు విధించినా విసుక్కోలేదు—వైరానికి దిగలేదు. బంగారం ఇవ్వమంటే ఉన్నదాంట్లోనే తీసి యిచ్చారు. అధికపంటలు పండించమంటే—ఆహారం కృషిచేస్తున్నారు. బాండులు కొనమంటే—కొన్నారు. శ్రమదానం చెయ్యమంటే చేస్తున్నారు...... ఈ అన్నిటిలో క్రమశిక్షణ పొందారనే చెప్పాలి. ఒక అనుభవజ్ఞుడు చెప్పాడు. "రాజకీయ వర్గాలలోకంటే, ప్రజానీకంలోనే ఎక్కువ క్రమశిక్షణ ఉంది. నిస్వార్థ త్యాగం ఉంది...సహనం ఉంది అని. ఈ అత్యయిక పరిస్థితిలో ప్రతివ్యక్తి ఆదిరిరథయం కరుడై నిలువవలసిన తరుణంలో, రాజకీయ వర్గాలలోనే ఐకమత్యం కుదరడం లేదనే పడంతి తప్పడం లేదు.

ఇతర వర్గాల మాట అలా ఉంచండి. కాంగ్రెసు గోత్రికులలోనే క్రమశిక్షణ ప్రస్ఫుటమైంది. "మంచికోసం చీలండి....పంచన కోసం కాదు" అన్న సూత్రాన్నికూడా అసలు పరచడం లేదు. ఏ రాష్ట్రంలోనూ చీలికలు లేని కాంగ్రెసు లేదు. పదవులలో ఉన్నవారికి ఎప్పుడూ ప్రత్యర్థు లుంటారు. ప్రాబల్యం కోసం పాటుపడటమే కొందరి సిద్ధాంతం. రాష్ట్ర కమిటీలు రాజీలు కుదర్చలేక సతమతమవుతూ ఉంటాయి. పదవులలో వారిపైపు మొగ్గు చూపితే, ప్రత్యర్థులకు కోపం. పొంకులను సమర్థించకపోతే ప్రగతికి అంతరాయం. ఈ రెండింటి మధ్యా నలిగిపోతూ పాటుపడటమే ఆ సంస్థల సంతు.

మంత్రి పదవులు ఎందరికిచ్చినా, కొందరికి అసంతృప్తి తప్పదు. మంత్రిమండలిలో చేరని వారికి బయట హుందాగల పదవులైనా ఇవ్వాలి. ఇలా ఎందరి కివ్వగలరు? ఎన్నని సృష్టించగలరు. మంత్రివర్గంలో కుర్చీలు పెంచితే కొంత రద్దీ తగ్గుతుందనే భావం అందరికీ తెలిసిందే!... కుర్చీలతోపాటు—కష్టలుకూడా మంత్రివర్గంలో చేరుతాయనే భయం కూడా కొందరికి లేకపోలేదు. ప్రజాస్వామ్యంలో సామాన్యపౌరుడు కూడా సామ్రాట్టు కావాలని ఆశించే అవకాశాలున్నాయి. అని నెరవేరకపోతే భ్రమించే సమస్యలు కూడా ఉన్నాయి.

రాష్ట్రపతి ఉద్బోధ...

ఈ వారంలో స్వతంత్రపార్టీ సభ్యులు కొందరు రాష్ట్రపతిని కలుసుకొన్నారు. ఆ సందర్భంలో రాష్ట్రపతి వారిని ఉద్బోధించారు. 'ఈ అత్యయిక పరిస్థితిలో విభేదాలు విస్మరించి దేశక్షేమాన్ని పురస్కరించుకొని, ప్రధానమంత్రికి, ప్రభుత్వానికి సహాయపడవలసిన అవసరం ఎంతో ఉంది. ఐదమ్మోట్లే అన్ని వర్గాల కర్తవ్యం' అని ఇతర వర్గాల వారికి చేసిన ఈ సూచన కాంగ్రెసు పార్టీయులకు నూరింతయిగా అనువర్తిస్తుంది... వారు అతిరప్రాయంగా విడిచి, తక్కిన వర్గాల వారికి బోధించవలసిన అవసరం ఉంది. గనుక ప్రగతి కార్యక్రమాల దృష్ట్యా, చీనాపన్నవైఖరిదృష్ట్యా, సమైక్యతకూ, సహకారానికి అన్నివర్గాలవారూ ఏకమత్యంతో మెలగడం అవసరం. ఆనాడు ప్రజల్లో సైతం త్యాగానికి ప్రోత్సాహం లభిస్తుంది... సేవకు ఉత్సాహం ఉప్పొంగుతుంది. పరీక్షా సమయంలో సుశిక్షితులు కాలేనివారు ఎప్పుడూ కాలేరు.

విపరీతధరలూ... విన్నపాలూ!

కారణాలేమైనా కానివ్వండి—నిత్యావసరాల ధరలు పెరిగిపోతున్నమాట మాత్రం సత్యం. ధనవంతులు ఇలాంటి ఎన్నడికీ తట్టుకోవచ్చు. కాని మధ్యతరగతి, బీద కుటుంబాలు భరించలేక సతమతమవుతున్నారు. విలాసం కోసం, షోకు కోసం కాకపోయినా గుడ్డముక్కలూ, పంచభక్ష్యాన్నాలు కాకపోయినా—కడుపునిండే ఆహారం ఉండటం అవసరం.

ధరలు పెరిగిపోతున్నాయనే ఆందోళన ప్రజలలోనూ బయలుదేరింది—ప్రభుత్వం దృష్టికీ వచ్చింది. ఆహార ధాన్యాల విషయంలో కరువు లేదన్నవారు వ్యవసాయ మంత్రిగారు. శుభవార్తే! 'చౌకడిపోల' కార్యక్రమం లేక పోవడమే— బియ్యం కొరత లేకపోవటానికి తార్కాణం అన్నారు మంత్రిగారు...... ముతక బియ్యం ధరలు పెరిగినా, మంచిరకాలు పెరగలేదన్నారు. అంటే సన్నవారికు ఇబ్బంది లేదు....గంజి తాగేవారికే నష్టమనిపిస్తున్నది. ఏమైనా బియ్యానికి అల్లాడవలసిన పనిలేదన్నారు.

పొతే పంచదార విషయంలో అంతులేని రగడ బయలుదేరింది. రాష్ట్రంలో ఫ్యాక్టరీలుండి కూడా ఇబ్బంది పడవలసి వచ్చింది. కారణం— అమ్మకందారులు కల్పించే అవకతవకలేనన్నారు. నిజం కావచ్చు. దేశంలోపండే ప్రతివస్తువా వ్యాపారులచేతుల్లో పడటం, వారు వాటినీ సుద్దాడి ధరలు పెంచడం—ప్రజలు వాటిని కొనితెచ్చుకోలేక సతమతమవడం తప్పనిసరి అవుతున్నది.

మంచి వస్తువులు అమ్ముతున్నారా! లేదా? అనే పరీక్ష చెయ్యడమే తక్కువగా ఉంది. వ్యాపారస్థులు నెయ్యి అన్నది నెయ్యి. నూనె అన్నది నూనె! అలా చెలామణి అయిపోతున్నది వస్తుప్రపంచం. వాటితోనే ప్రజానీకం సంతృప్తిచెందవలసి వస్తున్నది. ఆ కృత్రిమ వస్తువులు కూడా అందని స్థితి వచ్చింది.

మంచి బెల్లం రవాణా అరికట్టితే, చక్కెర ధర తగ్గి, అందుబాటులోకి వస్తుందంటున్నారు. చక్కెర పరిశ్రమకొంత కోటా కేంద్రాన్ని అడిగామంటున్నారు. కందులు మనకు ఎక్కువగా పండటం లేదు గనుక ధర పెరిగిందంటున్నారు. మిరపకాయలు పండినా ధర పెరిగిన మాట నిజమేనంటున్నారు. కారణాలేమైనా, వస్తువుల ధరల్లు పెరగడం—అందకపోవడం జరుగుతున్నది. ప్రభుత్వం ఈ విషయంలో తగినశ్రద్ధ వహించి ప్రజలలో కలిగిన అలజడిని తగ్గించడానికి ప్రయత్నించడం అవసరం. వ్యాపారస్థులు కల్పించే ఇబ్బందుల్లో మంచైనా తప్పించడం తక్షణ కర్తవ్యం. పెన్షుటాక్సులో కొన్ని హెచ్చింపులు కూడా జరిగినవి. టాక్సు అన్నప్పుడల్లా వారికి చెలాకీ హెచ్చుతుంది. ప్రభుత్వం ధరలు రెండు మెట్లు ఎక్కిస్తే వారు మరోనాలుగు మెట్లు ఎక్కించడం మామూలు. ఈ పరిస్థితిని తప్పించడం ద్వారా సామాన్య ప్రజానీకానికి కొంత శాంతి కల్పించడం జరుగుతుంది.

హైదరాబాదులో జర్మన్ గ్రంథాలయం

రాష్ట్రగవర్నరుచే ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 5— హైదరాబాదులో ఏర్పాటైన 'మాక్సు మ్యూల్లర్ భవన్' అనే జర్మన్ గ్రంథాలయానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీనగేశ్ ప్రారంభోత్సవం చేశారు. పూర్వం భారత జర్మనీ దేశాలమధ్య చాలా సన్నిహిత సంబంధాలు వుండేవనీ, ఈ గ్రంథాలయం మూలంగా పై సంబంధాలు తిరిగి బలపడగలవనీ గవర్నరు అన్నారు.

ఈ విధంగా హైదరాబాదులోని గ్రంథాలయంతో సహా దేశంలో 3 సంస్థలు ఏర్పాటైనవి. ఈ సంస్థలు ఉభయ దేశాల సాంస్కృతిక సంబంధాలను వృద్ధిచేయటానికి తోడుగా జర్మన్‌భాష, సంస్కృత అభివృద్ధికి దోహదం చేస్తున్నది. ఇటువంటి గ్రంథాలయాలు ప్రస్తుతం మద్రాసు, బెంగుళూరులలో కూడా వున్నవి.

హైదరాబాదు సంస్థ అధిపతిగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని జర్మన్ భాషాచార్యుడు డాక్టర్ సీమన్ పనిచేస్తారు.

భారతీయ పారిశ్రామికాభివృద్ధికి జర్మనీ చాలా సహాయం చేస్తున్నదనీ, ఈ గ్రంథాలయం జర్మన్ భాషను అభ్యసించే విద్యార్థులందరికీ చాలా సహాయకారిగా ఉంటుందనీ గవర్నరు అన్నారు.

ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. భారత, జర్మన్‌దేశాల మధ్య చాల సన్నిహిత సహకారం అవసరమని వారన్నారు.

ఈ సందర్భంలో అలంకరించిన 'బ్లూ రైడర్' తైల చిత్రాలనుకూడా శ్రీ శ్రీనగేశ్ ప్రారంభోత్సవం చేశారు.

జర్మనీ రాయబారి శ్రీ పిశ్చర్ స్వాగతం చెప్పారు. డాక్టర్ సీమన్ వందన సమర్పణ చేశారు.

రష్యా ఉత్తర వియత్నాం

ఆర్థిక ఒడంబడిక

మాస్కో, ఆగస్టు 6—సోవియట్ రష్యా ఉత్తరవియత్నాంల మధ్య ఇతోధికంగా ఆర్థిక సహకారానికై నిన్న ఇచట ఒక ఒడంబడికపత్రంపై ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు సంతకాలు చేశారు.

మాణిక్య వీణ

"నీకు ఇంగ్లీషు చరిత్ర తెలుసా?" అని చర్చిల్ విజయలక్ష్మి పండిట్‌ను అడిగాడట.

"నాకు బాగా తెలిసిందల్లా అదే" అన్నదట ఆమె.

నిజానికి మనదేశంలో ఏ విద్యావంతులైనా ఆ మాటే అనగలరు.

అందుకు కారణం ఆమెగారే అన్నట్టు మరో చరిత్ర ఆనాడు చెప్పేవారు కారు.

చెప్పినా అంత వివరంగా అసలే చెప్పేవారు కారు.

అందులోనూ ఏదో తమ దృక్కోణంనుంచీ పాశ్చాత్యులు వ్రాసినవానినే బోధించేవారు.

ఇదొక్కటే నేమిటి?

భూగోళం అంటే అటు దేశాలేనన్న భావమూ ఉండేవది.

అందుమూలంగా మనదేశంలో ఏ మూల సంగతో కాదు, మన ప్రాంతం సంగతే పూర్తిగా తెలియదు.

అట్లని వారికేమీ తెలీదా అంటే తెలియకేం?

ఇంగ్లండులో ఏ వీధిలో పత్రికా కార్యాలయాలన్నీ ఉంటాయో, న్యూయార్కులో ఏ వీధిలో స్టాక్ ఎక్స్ఛేంజి ఉందో, పారిస్‌లో ఏ హోటలు ప్రసిద్ధమైనదో ఇలాంటి చిన్న వివరాలు కూడా తెలుసు.

అలాగే చరిత్రలోనూ అన్ని వివరాలూ ఇతర దేశాలవి తెలుసుగాని మనవి అంతగా తెలియవు.

ఈ పరిస్థితి చాలాకాలం అలా కొనసాగింది.

* * * *

పర ప్రభుత్వ ప్రాభవం మూలంగా, వారేర్పరచిన విద్యా విధానాలు మూలంగా అలాంటి పరిస్థితి అనేక శాఖలలో ఏర్పడింది.

మన భాషకంటే మరొక భాష, మనసాహిత్యంకంటె మరొకరి సాహిత్యం, మన సంస్కృతికంటె ఇతరుల సంస్కృతి ఇలా ఓ బోలెడు విషయాలతో మనకు అపారమైన సంపర్కం, సాన్నిహిత్యం ఏర్పడింది.

అందుతో మనకు జరిగిందంతా కీడేనని గాని, మేలన్నది జరగనేలేదని గాని భావించడం అజ్ఞతే అవుతుంది.

అలాంటి చదువులు చదువుకొన్న వారిలోనే అనేకులు మన స్వవిషయాలను గురించి, అనంతంగా కృషిచేసి అనేక నూతన సత్యాలను వెలికి తీసినిసా ఉన్నది మనం మరచిపోవీలులేని సత్యం.

కాని, అదంతా అలాంటి విద్యా విధానం కూడా ఏమీ చేయలేని బలవత్తర సంకల్పసిద్ధుల మాట.

ఎవరు గాలికి తట్టుకోనేవారుంటారు.

ఏటికి ఎదురీదేవారుంటారు.

అంతమాత్రంతో అదంతా మన మేలుకే జరిగిం దనడానికి వీలులేదు.

అందుతో వచ్చిన నష్టమూ అంతగా లేదని భావించనూ అవకాశంలేదు.

* * * *

పోనీ జరిగిం దేదో జరిగిపోయింది.

గత జలసేతుబంధనం నిరర్థకమే కాదు, చరిత్రకారులకూ తప్ప ఇతరులకు అంతగా వినియోగపడదు.

మనకేదైనా వినియోగపడితే అది, ఇలాంటి పరిస్థితిని కొనసాగనివ్వరాదన్న భావం మనలో ప్రబుద్ధమయ్యేలా చేయాలి.

అదెంతవరకు మనకు కనువిప్పు కలిగిస్తున్నదీ అన్నది ప్రశ్న.

నిజానికి, ఇప్పటికయినా మనవాటికి సంబంధించిన విషయాలలో తగినంత తరిబీదు విద్యార్థులకు అంటే గట్టిగా కాదనలేమేమో గాని, అంత గట్టిగానూ ఔనని చెప్పగలమా?

అనుమానమే ననుకుంటాను.

మన భాషకూ, మన సారస్వతానికీ, మన చరిత్రకూ, మన సంస్కృతికీ తగినంత ప్రాధాన్యం ఇంకా రాలేదేమో?

రాకపోతే పోయింది, కనీసం అలా రావాలన్న స్థిర సంకల్పంతో అందుకు దారి చదును చేయనున్నారా అన్నది అనుమానమైతే ఎలాగు?

* * * *

మన చరిత్రంటే పురాణాలను పుక్కిటపు సత్య వచనాలనీ, పరిశుద్ధ చరిత్ర అనీ చెప్పాలని కాదు.

మన భూగోళమంటే, సప్తద్వీపా వసుంధరా అని మొదలుపెట్టి, అప్పటి దివ్యటిదో వివరం అలాగే చెప్పాలనీ కాదు.

సంస్కృతి అంటే మరి వైదిక సంస్కృతి అలాగే ఈ నూతన పరిస్థితుల లోనూ పునస్సంస్థాపన చెయ్యడానికి ప్రయత్నించాలని కాదు.

కాని అప్పటివీ, ఇప్పటివీ, ప్రాచ్యులవీ, పాశ్చాత్యులవీ అందరి పరిశోధన ఫలితాలు అవలోడనంచేసి, నేటికి తెలిసిన అంశాలతో అలనాటినుంచి నేటిదాకా మనకు చెందిన చరిత్రాదు లన్నింటినీ తెలివిడి చేసేలా చూడాలి.

కేవలం విద్యార్థులనే ఉద్దేశించిన మాట కాదిది.

మనదేశంలో పయోజను లందరికీ తెలిసేలా ఎన్నైనా ఇలాంటివి రావాలి.

కేవలం మనదంతా గొప్పదే అన్న దురహంకారానికీ అది తావివ్వరాదు. అలాగే మనదంతా పాత చింతకాయ పచ్చడే నన్న ఆత్మ విశ్వాసవిహీనమైన న్యూనభావానికీ అది దోహదం చేయకూడదు.

అది మంచో చెడో మనది మనం తెలుసుకోవాలన్నది ముఖ్యం.

ఎన్నాళ్ళు ఎన్ని ఇతరులవి చదువుకొన్నా, తెలుసుకున్నా అవన్నీ మనలను, మనవానిని బాగుపరిచేందుకు వెరవులను తెలివిడి చేయగలవేమోనన్న ఆస్థలోనే కావాలి.

ఇంట గెలిచి రచ్చ గెలవ మన్నారు పెద్దలు.

ఆ మాటను మనం అన్ని రంగాలకూ అనువర్తింప జెయ్యడం ఎంతైనా నేటి అవసరం.

స్వస్వరూప జ్ఞానంలేని జాతి ఎలా పెరుగుతుంది?

—విశ్వం.

రేడియో

(గురువారం, ఆగస్టు 8)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30, రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తి రంజని) విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 హిందూస్థానీ సంగీత శిక్షణ, 7—30 లలిత సంగీత్, 7—45 డి. కె. పట్టమ్మాళ్, 8—00 ఆం. వా., 8—15 విజయవాడ కళ, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడ నుండిరిలే), 12—10 పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 స్త్రీలకు (ఉర్దూ) 1—30 లలిత సంగీతం, 1—40 హిందీలో వార్తలు, 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 జహాల్ వహాల్ ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 మరాఠీ శ్రోతలకు 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 వీరాను సంగీతము, 8—45 జమీద్ అలీఫ్: సితార్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం (రూపకం), 10—00 ప్రభాపతి ముష్తాక్: ఖయాల్, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణ మన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 ప్రాదేశిక సుగమ సంగీత్, 1—00 పి. కుప్పుస్వామి: వయొలిన్, 2—00 వాతావరణ సూచన, పి. కుప్పుస్వామి: వయొలిన్, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రస్తుత పరిస్థితి: మహనీయుల సందేశము టాగూర్ (ప్రసంగము రాయప్రోలు సుబ్బారావు), 8—45 లలిత సంగీతము, 8—55 వీరాను సంగీతము, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణ మన.

విజయవాడ :

377.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: శ్రీ విశ్వకర్మాష్టకం, కొండూరి వీరరాఘవాచార్య, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం కదంబ కార్యక్రమం, 7—30 ఎన్. సి. నటరాజన్: వేణువు, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గీతాలు, 8—30 ఆర్. కె. శ్రీకంఠన్, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశము: చైనాభూతము రూపకం, 12—20 లలిత సంగీతము, 12—30 కార్మికుల కార్యక్రమం,) హైదరాబాదు నుండి రిలే), 1—00 ఎన్. సి. నటరాజన్: వేణువు, 1—30 ఫిల్మ్ సంగీతము, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగము, (హైదరాబాదు నుండి రిలే), 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 లలిత సంగీతము, 9—00 ఆం. వా., 9—30 గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం, 10—00 సంగీత రూపకముల నుండి పాటలు, లాలి శ్రీకృష్ణయ్య, 10—15 పఠనము: మిట్టపొడ్డి సత్యవతి, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—30 కుండ్రక్కుడి ఆర్. ఎస్. శారద: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 మహిళా మండలి స్త్రీల కార్యక్రమం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణసూచన, గీతమంజరి, సాయంకాలం: 5—30 ఎస్. డి. కుప్పుస్వామి: నాదస్వరం, 7—40 పాడియుగువోం, 8—15 గీతమంజరి, 8—40 వాద్య సంగీతము, 9—00 ఎస్. ఇందిర, ఎస్. రేవతి (9—30 నుండి 10—30 వరకు షార్టువేవ్‌పై గూడా), 10—00 సంగీతామృతం వోలేటి వేంకటేశ్వర్లు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా., సాయంకాలం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్యసంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—35 కుండ్రక్కుడి ఆర్. ఎస్. శారద: వయొలిన్, 7—00 తె. వా., 7—15 వీణ, వేణువు, 7—30 ఎస్. ఇందిర, ఎస్. రేవతి, 7—45 రాగం, తానం, పల్లవి మదికొండాన్ వెంకటరామ అయ్యర్, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా., 9—30 అఖిల భారత రూపక కార్యక్రమం, 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

నిన్న రాత్రినుండి అణ్వస్త్ర ఒప్పందం అమలు

అగ్రరాజ్యత్రయ విదేశాంగ మంత్రుల సంతకాలు

మాస్కో, ఆగస్టు 6—

రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్, సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌ల సమక్షంలో అమెరికా, బ్రిటన్, రష్యాల విదేశాంగ మంత్రులు ఇక్కడ క్రెమ్లిన్ భవనంలో నిన్న సాయంత్రం నాలుగున్నర గంటలకు (భారత కాలమానం ప్రకారం రాత్రి ఏడు గంటలకు) పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై సంతకాలుచేశారు.

ఈ ఒడంబడిక వాతావరణంలోనూ, నీటిలోనూ, రోదసిలోనూ జరిపే అణ్వస్త్ర పరీక్షలను నిషేధిస్తూ ఉంది. భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను మాత్రం ఇది నిషేధించడం లేదు.

ఆరు సంవత్సరాల సంప్రదింపుల అనంతరం అమెరికా, బ్రిటన్, రష్యాల ప్రతినిధులు గత జూలై 25న మాస్కోలో ఈ ఒడంబడికను కుదుర్చుకొనడం జరిగింది. నిన్న ఈ మూడు దేశాల విదేశాంగ మంత్రులూ దీనిపై సంతకాలు చేయడంతో ఇది అమలు లోనికి వచ్చినట్లయింది.

18 సంవత్సరాల క్రితం జపాన్‌లోని హిరోషిమానగరంలో సరిగా ఇదే రోజున (ఆగస్టు 5న) మొట్టమొదటి సారిగా అణ్వస్త్రాన్ని ప్రయోగించడం జరిగింది. ఆ సంఘటన జరిగిన 18 సంవత్సరాలకు నిన్న ఆగస్టు 5న పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై అమెరికా, బ్రిటన్, రష్యాల విదేశాంగ మంత్రులు సంతకాలు చేయడం జరిగింది.

ప్రేక్షకులు కరతాళధ్వనులూ, హర్షధ్వానాలూ చేస్తుండగా ఈ ఒడంబడికపై సంతకాలు చేసిన అనంతరం ఈ మూడు అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులూ తమ స్థానాల నుండి లేచి నిలిచి పరస్పరం కరస్పర్శగావించుకున్నారు.

శ్రీ గ్రోమికో ప్రసంగిస్తూ, ఈ ఒడంబడిక ఇతర సమస్యలపై అంగీకారాలను కుదుర్చుకొనడానికి కూడా దారితీయవచ్చునని అన్నారు.

ఐరోపా భద్రతకు సంబంధించిన సమస్యతో సహా అన్ని అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి రష్యా తన శక్తివంచన లేకుండా సహాయపడుతుందని కూడా శ్రీ గ్రోమికో ప్రకటించారు.

ఈ ఒడంబడికపై సంతకాలు చేసినందుకు గాను శ్రీ రస్క్‌నూ, లార్డ్ హోంనూ శ్రీ గ్రోమికో అభినందించారు.

ఈ ఒడంబడికను కుదుర్చుకొనడం రష్యా శాంతియుత సహజీవన సిద్ధాంతానికి, నూతన యుద్ధాలేవీ రాకుండా చేయడానికై కృషి చేస్తున్న అన్నిదేశాలకూ ఒక ఘనవిజయం వంటిదని వర్ణించారు.

అటుపిమ్మట శ్రీ డీన్ రస్క్ ప్రసంగిస్తూ, ప్రపంచ మానవజాతి చాలాకాలంగా కలలు కంటున్న ప్రపంచశాంతిని సాధించగల ఇతర చర్యలకు ఇది దారితీయగలిగితే "ఇదిశుభప్రదమైన ఒక ముందడుగు" కాగలదని అన్నారు.

లార్డ్ హోం ప్రసంగిస్తూ అణ్వస్త్ర యుద్ధం కలలోనైనా తలంచరానిదని రష్యాలోనూ, పాశ్చాత్య దేశాలలోనూగల బాధ్యతాయుతులైన నాయకులు గ్రహించిన ఫలితంగానే "నేడు మనం ఈ ఆశాజనకమైన పరిస్థితిని" దర్శించగలిగామని అన్నారు.

ఈ సంతకాల కార్యక్రమాన్ని "ఒక గొప్ప సంఘటన"గా అభివర్ణిస్తూ లార్డ్ హోం ఇంకా ఇలా అన్నారు: "మానవ కల్పితమైన గాలితో నిండిన అణుకాలుష్యం వల్ల తమకు పుట్టబోయెడి పిల్లలకు హానికలుగుతుందనే ఆందోళన లేకుండా ఇకమీదట ప్రపంచంలోని ప్రతి మానవ కుటుంబం నిశ్చింతగా ఉండగలుగుతుంది.

నిన్న భారత కాలమానం ప్రకారం రాత్రి ఏడుగంటలకు క్రెమ్లిన్ భవనం లోని చారిత్రక ప్రసిద్ధమైన కాథెరిన్ మండపంలో ఈ మూడు దేశాల విదేశాంగమంత్రులూ, రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్, సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్, రష్యా అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్ సమావేశం కాగానే వెంటనే సరిగా రాత్రి ఏడుగంటల నాలుగు నిమిషాలకు ఈ ఒడంబడికపై సంతకాలు చేయడం జరిగింది.

అక్కడ సమావేశమైన వారందరూ "శాంతి సౌహార్దాలకు" చిహ్నంగా సోవియెట్ చాంపగ్నిని (సారాయి) త్రాగారు.

శ్రీ కృశ్చేవ్ తన గ్లాసును అభినందనసూచకంగా అక్కడ ఉన్న ముగ్గురు విదేశాంగ మంత్రుల పరిసరాలలో ఉండిన అందరి గ్లాసులకూ తాకించారు.

శ్రీ రస్క్ ప్రసంగిస్తూ ఈ ఒడంబడిక "శుభప్రదమైన ఒక ముందడుగు—కాని ఇది అణ్వస్త్రాల నిల్వలను అంతమొందించడం లేదు." అని అన్నారు.

లార్డ్ హోం ప్రసంగిస్తూ, ఈ ఒడంబడికను కుదుర్చుకొనడం వల్ల "అణ్వస్త్ర పోటీని అరికట్టడం జరిగిందే కాని—నిరాయుధీకరణ సిద్ధించ లేదు" అని చెప్పారు.

ప్రస్తుతం తాము నింపాదిగా పురోగమిస్తున్న మాట నిజమేననీ, అయితే ఇందులో ఉరుకులు పరుగులకు తావు లేదనీ, త్వరగా ఏదీ సాధించడం సాధ్యపడదనీ, "ఇది తాబేలు నడకగా ఉన్నప్పటికీ కుందేలు కంటె తామే ముందుగా ధ్యేయాన్ని చేరుకొన కలుగుతామనీ" తమ ధ్యేయం ఏమిటో తమకు తెలుసుననీ, అందువల్ల అక్కడికి చేరుకొనకుండా ఎవరూ తమను తప్పుదారి పట్టించలేరనీ లార్డ్ హోం వివరించారు.

శ్రీ థాంట్ ప్రసంగిస్తూ అమెరికా, బ్రిటన్ రష్యాల రాజనీతిజ్ఞత, ధైర్యాల మూలంగా ఈ ఒడంబడిక సాధ్యపడిందని అన్నారు.

ఇక అస్థిరకాల అణ్వస్త్ర పరీక్షలనూ శాశ్వతంగా నిషేధించే ఒడంబడికను సాధించడానికై కృషిచేస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇంతకూ మొత్తం మీద సంపూర్ణ నిరాయుధీకరణను సాధించడమే అంతిమ ధ్యేయంగా ఉండాలని అన్నారు.

అణ్వస్త్ర రహిత మండలాలను ఏర్పాటుచేసే ప్రతిపాదనలకు అగ్రరాజ్యత్రయం మద్దతు నిస్తుందని తాను హార్దికంగా ఆశిస్తున్నానన్నారు.

చైనా రాయబారి హాజరు కాలేదు

ఈ అణ్వస్త్ర ఒప్పందంపై సంతకాలు జరిగే కార్యక్రమానికి మాస్కోలోని కమ్యూనిస్టు చైనా రాయబారి శ్రీ పాన్‌ట్సూలి హాజరుకాలేదు. అలాగే ఇక్కడి "నవచైనా" వార్తాసంస్థ విలేఖరి కూడా ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు.

తరువాత కార్యక్రమం నిరాక్రమణసంధి

కృశ్చేవ్ వివరణ

మాస్కో, ఆగస్టు 6— పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒడంబడికపై నిన్న ఇక్కడ సంతకాలు జరుగగానే రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ ప్రసంగిస్తూ, ఈ ఒడంబడికను "అంతర్జాతీయ ప్రాధాన్యంగల ఒక గొప్ప ఒడంబడిక" అని శ్లాఘించారు. దీని తరువాతి చర్య "వార్సా, అట్లాంటిక్ కూటాల నిరాక్రమణ సంధి" రూపంలో ఉంటుందని కూడా శ్రీ కృశ్చేవ్ వెల్లడించారు.

అగ్రరాజ్యాలు ప్రత్యేకించి అణ్వస్త్ర రాజ్యాలు అంగీకారాన్ని కుదుర్చుకొనగలవని ప్రపంచానికి స్పష్టం చేయడానికై ఇట్టి నిరాక్రమణ సంధిని కుదుర్చుకొనడం అవసరమని చెప్పారు.

ప్రస్తుతం కుదుర్చుకున్న ఒడంబడిక సహృదయులైన ప్రజలందరికీ చెందిన ఒక ఘన విజయమని అన్నారు.

యుద్ధ వ్యతిరేక పోరాటాన్ని ఆపకుండా, సాధించిన అంగీకారంతో సంతృప్తి పడకుండా ఇంకా ఎక్కువ అంగీకారంకోసం కృషి చేయడం నేడు అత్యంత ముఖ్యమైన కర్తవ్యమని శ్రీ కృశ్చేవ్ వివరించారు.

ఇక పోతే సాంఘిక, వర్గ (పేద— ధనిక) సమస్యలను యుద్ధంద్వారా పరిష్కరించడానికి ప్రయత్నించకూడదనీ, వాటిని ఏదేశానికి చెందిన సమస్యలను ఆదేశంలోని ప్రజలే పరిష్కరించుకోవాలని తాను విశ్వసిస్తున్నాననీ కూడా శ్రీ కృశ్చేవ్ ప్రకటించారు.

పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికను అంగీకరించి, దానిపై సంతకాలు చేసినందుకుగాను అమెరికా బ్రిటన్‌లను అభినందిస్తూ శ్రీ కృశ్చేవ్, ఈ ఒడంబడిక అంతర్జాతీయ వాతావరణంలోనూ, ప్రపంచదేశాల సంబంధాల విషయంలోనూ అనుకూలమైన మార్పులను తీసుకొనిరాగలదని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు.

ఈ ఒడంబడికపై సంతకాలు చేయడం ద్వారా "మానవ జాతి కంతటికీ శ్రేయోదాయకమైన ఒక మంచిపని" చేసినట్లయిందని అన్నారు.

అయినా ఈ ఒడంబడిక మూలంగా ప్రపంచానికి అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం తొలగిపోలేదనీ, "అణ్వస్త్రపోటీ కొనసాగినంతకాలం ఆ ప్రమాదం మానవజాతిని అంటిపెట్టుకొని ఉంటుంది"నీ చెప్పారు.

రెండు సాంఘిక విధానాల మధ్య గల ప్రాథమిక విభేదాలను ఏ ఒడంబడికలూ తీర్చలేవనీ, అయినా శాంతియుత సహజీవనమే రష్యా దృఢ నిశ్చయంగా ఉన్నదని ప్రకటించారు.

ప్రశ్న:—అట్లాంటిక్ వార్సా కూటాలు నిరాక్రమణ సంధిపై సంతకాలు చేస్తాయని మీరు భావిస్తున్నారా?

శ్రీ కృశ్చేవ్:— (నింపాదిగా జాగ్రత్తగా ఇలా అన్నారు) అది పరస్పరాదరణపై ఆధారపడిన వ్యవహారమైతే అటువంటి సంధిని కుదుర్చుకొనడం జరుగుతుందని నేను చెప్పగలను. ప్రస్తుతం మేము అనుకూలంగా సమాధానమిచ్చాము. ఇక మీరు మీ మిత్ర రాజ్యాలైన ఫ్రాన్సు, బ్రిటన్‌లు దీనికి ఏమంటాయో అడిగిచూడండి.

అటుపిమ్మట శ్రీ కృశ్చేవ్ తన ప్రసంగాన్ని ముగిస్తూ, అణ్వస్త్ర ఒడంబడికపై ప్రపంచంలోని వివిధ దేశాలు వెలువరించిన అభిప్రాయాలు దీనిపై ప్రపంచంలో ప్రజాభిప్రాయ సేకరణజరిపిన దానితో సమానమైన ఫలితాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు.

సంయుక్త వైమానిక శిక్షణ విన్యాసాలు

ఢిల్లీలో బ్రిటిష్ అమెరికా నిపుణుల ప్రాథమిక చర్చలు

ఢిల్లీ, ఆగస్టు 6—సంయుక్త వైమానిక శిక్షణ విన్యాసాల సందర్భంగా ఇప్పటికి ఇక్కడ ఉన్న బ్రిటిష్ అమెరికా వైమానిక దళ నిపుణులు నిన్న భారత వైమానిక దళ ఉద్యోగులతో ప్రాథమిక చర్చలు జరిపారు. వైమానిక సిబ్బంది ఉప అధిపతి శ్రీ అర్జున్‌సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బ్రిటిష్ వైమానిక దళ జట్టుకు కెప్టెన్ జి. డి. గ్లాస్ నాయకుడు. అమెరికా జట్టుకు కల్నల్ ఆర్. హెచ్. లంగ్‌స్టెన్ నాయకుడు.

శిక్షణ విన్యాసాలకు హిందీలో 'శిక్షా' అని పేరు పెట్టారు.

యుగోస్లావ్ భూకంప బాధితులకు సహాయం

బెల్గ్రేడ్, ఆగస్టు 6—స్కోప్జే భూకంప బాధితుల సహాయార్థం భారతదేశం విమానంలో మొదటి సారి పంపిన కానుకలను, నిన్న బెల్గ్రేడులో భారత రాయబారి డా: యస్. ఖోస్లా అందుకున్నారు.

2000 కిలోగ్రాములు తేయాకు, 1200 కిలోగ్రాముల కాఫీ 36 బంగీలలో మందుల సరఫరాలు మొత్తం రు 60000 ల విలువకు భారత ప్రభుత్వం పంపినవి, భారత రెడ్‌క్రాస్ సొసైటీ పంపిన మరో 36 బంగీల మందులూ నిన్న విమానంలో బెల్‌గ్రేడ్ చేరాయి.

రెండవ దఫా భారత ప్రభుత్వం 40,000 విలువకు మందులు, భారత రెడ్‌క్రాస్ సంఘం రు 10,000 విలువకు దుస్తులూ పంపుతున్నారు. ఇవికూడా త్వరలో చేరగలవని అనుకొంటున్నారు.

యుగోస్లేవియా ప్రభుత్వం తరఫున రిలీఫ్‌సంఘ ఉద్యోగికి ఇవి అప్పగిస్తూ, యుగోస్లేవియన్లు అనుభవించిన కష్టానికి ఇది భారత ప్రజల సానుభూతికి చిన్న చిహ్నం మాత్రమే అని డా. ఖోస్లా అన్నారు.

కానుకల నందినాక, డా. ఖోస్లా భూకంపం వల్ల భస్మీపటలమైన స్కోప్జే ప్రాంతాన్ని సందర్శించేందుకు యుగోస్లావ్ ప్రభుత్వం ఆహ్వానంపై వెళ్లారు.

రాష్ట్రంలో కొత్త చక్కెర కర్మాగారాలకై యత్నం

కేంద్రానికి 8 అనుమతులకై రాష్ట్ర ప్రభుత్వంచే సిఫారసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 6—

ఆంధ్రప్రదేశ్‌లో మరి ఎనిమిది కొత్తచక్కెర కర్మాగారాల స్థాపనకై అనుమతు లివ్వవలసినదిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేసినదని వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి తెలియజేశారు. వీటిలో ఎక్కువ భాగం సహకార సంస్థల కోసమనీ, కొందరు వ్యక్తులుకూడా కేంద్రానికి నేరుగా దరఖాస్తులు పెట్టుకున్నారనీ మంత్రి చెప్పారు.

మంత్రి ఇంకా ఇట్లా చెప్పారు:—ఈ ఏడాది 250 వేల టన్నుల చక్కెరను ఈ రాష్ట్రం ఉత్పత్తి చేయాలి. క్రిందటి ఏడాది లక్ష్యం 175 వేల టన్నులు. అయితే చక్కెర ఉత్పత్తిని మరొక 5 లక్షల టన్నులు పెంచాలని కేంద్రం సంకల్పించింది. ఈ అధికోత్పత్తి అంతా వచ్చే నాలుగేళ్ళలోనే సాధించాలని కేంద్రం సంకల్పం. దీనికై ఉన్న కర్మాగారాలను అభివృద్ధి అయినా చేయాలి లేక కొత్త కర్మాగారాలనయినా నెలకొల్పాలి. అయితే ఉత్పత్తిని పెంచడానికి సౌకర్యాలకోసం ఒక్క చల్లపల్లి కర్మాగారం మాత్రమే దరఖాస్తు పెట్టుకున్నది. ఇతర కర్మాగారాలు ముందుకు రావటం లేదు. తగినంత చెరుకు లభిస్తుందో లేదో అని వీరు భయపడుతున్నారు. కొత్త కర్మాగారాలు పెట్టడానికి అనుమతులు ఇవ్వటంలో సహకార సంస్థలకే ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం చెప్పుచున్నది కానీ వ్యక్తులు కొందరికి కూడా ఇవ్వక తప్పదు. వెనుకబడిన ప్రాంతాలలో సహకార ప్రాతిపదికను కర్మాగారాలు పెట్టటం కష్టసాధ్యం. రాష్ట్రం సిఫారసు చేసిన వానిలో మూడు తెలంగాణాకై కేంద్రం మంజూరు చేస్తుందని ఆశిస్తున్నాము. ప్రస్తుతం రాష్ట్రంలో 18 చక్కెర కర్మాగారాలు ఉన్నాయి. వీటిలో ఆరు సహకార సంస్థలు. నిజామాబాదు చక్కెర కర్మాగారం ఈ అక్టోబరులో పని ప్రారంభిస్తుందనుకున్నారు. కానీ అది జనవరిలోనే పని ప్రారంభించేటట్లున్నది.

చిత్తూరు చక్కెరమిల్లు డైరెక్టర్ శ్రీ మహదేవన్ మృతి

చిత్తూరు, ఆగస్టు 6—మద్రాసునుంచి చిత్తూరుకు జీపులో వస్తూ, చిత్తూరు సహకార చక్కెర కర్మాగారం డైరెక్టర్ శ్రీ మహదేవన్ (30) జీపు బోల్తాపడి బలంగా గాయపడ్డారు. వెంటనే వేలూరు ఆస్పత్రిలో చికిత్స చేయించగా ఫలించలేదు. నిన్నరాత్రి మరణించారు. వారికి తల్లిదండ్రులు, భార్య ఉన్నారు.

యన్. సి. సి. వేసవి శిబిరాలు

ఢిల్లీ, ఆగస్టు 5—నేషనల్ కెడెట్ కోరు వేసవి శిబిరాలు ఈ సంవత్సరం దేశంలో 80 చోట్లకు పైగా నిర్వహించారు. 2800మంది ఆఫీసర్లు, 35,000 మంది కాడెట్లు, 96 మంది ఉపాధ్యాయులతో సహా 2900 మంది బాలికలు ఈ శిబిరాల కృషిలో పాల్గొన్నారు.

అఖిలభారత స్థాయిలో మద్రాసు, ఉత్తర ప్రదేశ్, పంజాబు, హిమాచల ప్రదేశ్‌లలో వీనిలో 8 శిబిరాలు నడిపారు.

కెడెట్లకు ఉన్నత శిక్షణకై మద్రాసు, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాం, జమ్మూ కాశ్మీర్‌లలో అరు వేసవి శిబిరాలు నడిపారు. ప్రజాహిత కార్యాలలో పాల్గొనేందుకు మరి ఏడు శిబిరాలు నడిపారు.

పంజాబులో అన్నిటికన్నా ఎక్కువ 20 శిబిరాలు నిర్వహించారు.



హెన్లీ కేబిల్స్
నాణ్యతకి నమ్మకకి మరియు సురక్షితమునకు నియమితమైనవి.
హెన్లీ కేబిల్స్ విద్యుచ్ఛక్తి కొనిపోవుటకు ఉపయోగించండి!
ఇప్పుడు భారతదేశంలో తయారగుచున్నవి.
అగ్ని భీమా పత్రము పొందియున్నవి.
నిర్మాతలు :
హెన్లీ కేబిల్స్ ఇండియా లి.,
సోల్ సెల్లింగ్ ఏజంట్లు : VOLTAS
వోల్టాస్ లి., ఎలెక్ట్రికల్ డివిజన్, హెడ్డాఫీసు : బొంబాయి.1
కలకత్తా . మద్రాసు . న్యూ ఢిల్లీ . బెంగుళూరు . కొచ్చిన్ . కాన్పూరు
అహ్మదాబాద్ . సికిందరాబాద్ . కోయంబత్తూరు . పాట్నా . నాగపూర్
IS : 694
IS : 434
VOL-1956 TE

అహా...

ఎంత బాగుగా నున్న పరిశుభ్రతయో కోలినోస్ సురక్షకమైన నురగు వల్లనే!

ఉద్రేకమైన తీపిరకము గడపే జనులు కోలినోస్ సూపర్ వైట్ ఎన్నుకుంటారు... ఎందుకనగా, కోలినోస్ యందుగల నురుగును గలిగించే చర్య మాత్రమే దంత క్షయం మరియు నోటి దుర్గంధం దానినుండి వర్యరా వంశరించును. కనుక కోలినోస్ సూపర్ వైట్‌నే మీ టూత్‌పేస్టుగా వాడుచూ దృఢమైన నమ్మకతో విర్భయంగా వుండండి.

కోలినోస్‌తో చిరునవ్వులు-నమ్మికైన చిరునవ్వులు

తేట, చురుకైన క్లోరోఫిల్ యొక్క జలవరించే పరిశుభ్రత మీకు కావలెనంటే ఇట్లు అడగండి,
క్రొత్త ఫార్ములా కోలినోస్ క్లోరోఫిల్.



దంతక్షయమును అరికట్టును మీ శ్వాసను దుర్గంధరహిత మొనర్చును. మీ పళ్లను తెల్లగా చేయును.

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED.



వెలుగులోకి... ప్రతి రాత్రి

ఇరువది ఐదు ఏళ్లాయె, మేము... జాతికి వెలుగునిచ్చుటలో సహాకరించేము

భారతదేశములో ల్యాంపుయొక్క చరిత్ర అతి ఘనమైనది. అది దేశపు వికాసమునకూ పాండిత్యమునకూ చిహ్నముగా ఉంటోంది
బజాజ్ ఎలెక్ట్రికల్స్‌లో పనిచేయు మాకు ఆధునిక విద్యుద్దీపము సామర్థ్యముగూ ప్రగతినీ చూపిస్తోంది...

1938 – 63

...మన యిళ్లలోను కార్ఖానాలలోను వాని హెచ్చు విద్యుచ్ఛక్తివి వాడి సాధించిన ప్రగతి.
...ఈ 25 ఏళ్లలో మేము చేయగలిగిన మేరకు సాధించిన ప్రగతే.

బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్

సేవింగ్స్ బ్యాంక్ ఖాతా మొదలుపెట్టండి

నేషనల్ అండ్ గ్రిండ్లేస్

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్‌లో సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ప్రారంభించడం అతి తేలిక. ఇందుకు అయిదే అయిదు రూపాయలు చాలు. దీనికి సాలీనా నూటికి 3 రూపాయలు వడ్డీ లభిస్తుంది.

నేడే మీకు సమీపంలోగల స్థానిక బ్రాంచికి వెళ్ళి పూర్తి వివరాలు తెలుసుకోండి. మీ బ్యాంకింగ్ సమస్యలు ఎలాంటివి అయినా సమర్థవంతంగా, సాదరంగా మీ సమస్యలు పరిష్కరించేవారు మీకు స్వాగతమిస్తారు.

1863 1963

ఇండియాలో బ్యాంకింగ్ వ్యాపారంలో నిండిన 100 సంవత్సరాలు

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది • మెంబర్ల బాధ్యత పరిమితం

బ్రాంచిలు: మద్రాసు: 5, నార్త్ బీచ్ రోడ్డు; 378 నేతాజి సుభాస్ చంద్రబోస్ రోడ్డు, (లాయర్స్ బ్రాంచి); 5, అర్మీనియన్ స్ట్రీట్; 166, మౌంట్ రోడ్డు. హైదరాబాద్: ఆబిడ్ రోడ్.

NGB-58 TEL

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 6—

వెండి 1 కిలోగ్రాము	రు. 234—00
చిల్లర ధర 10 గ్రాములు	రు. 2—45

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా

నేనవి వంట	రు. 75—00
	రు. 76—00
తెల్ల	రు. 77—00
మేలు రకం	రు. 78—00
	రు. 79—00

వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద పుంతంతోపహా రెడీరు. 176—00

ఆముదం బజారు రేటు, తిరుపతిన్వారు సరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర రు. 145—00

సేలం కమలము హంసమార్కు

16-6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06

రోగ్రాముల డబ్బా వస్తుతోనహా

ఎస్. ఎస్.	రు. 48—50
రాజా, ఆరోస్	రు. 47—50

ఎ సెనగపిట్టు 72 కిలోగ్రాముల బస్తా ఎక్స్‌పెల్లర్ రకం రు. 30—00

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 6—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 229—50
ఆముదాలు జూన్	—
సెప్టెంబరు	159—00
మార్చి 1964	163—50
వేరుశనగ ఎక్స్‌పెల్లర్ రకం	382—50
వేరుసెనగ జూలై	206—00
జనవరి 1964	217—37
వేరుశనగ నూనె రెడీ	18—75
అవిశగింజలు సెప్టెంబరు	37—87
మార్చి 1964	36—44
పత్తిగింజలు	—
వేరుసెనగ రెడీ	47—50
అవిశగింజలు రెడీ	37—50
అవిశనూనె రెడీ	15—35
ఆముదాలు రెడీ	31—12
జరిల్లా ప్రత్తి ఆగస్టు	700—00
	696—25

న్యూయార్క్ పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 5—

నేటి ప్రారంభ ధర	32—90
నేటి ముగింపు ధర	33—00

శాస్త్ర పరిశోధనలపై కూలంకష పరిశీలన

కేంద్రానికి ప్రముఖ శాస్త్రజ్ఞుల సమావేశంచే సిఫార్సు

ఢిల్లీ, ఆగస్టు 6—

శాస్త్ర పరిశోధనారంగాన్ని గురించి కూలంకషంగా పరిశీలన జరిపి, ఆయా కార్యక్రమాలను, వాటి ప్రాముఖ్యాలను విర్ణయించి, వీటి అమలుకోసం వివిధ సంస్థలకు ధనం ఎంతెంత కేటాయించాలో ప్రభుత్వానికి సలహా ఇవ్వవలసిందిగా ప్రముఖ శాస్త్రజ్ఞులు, విద్యావేత్తల సమావేశం కేంద్ర శాస్త్ర పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల శాఖకు సిఫార్సు చేసింది.

ఈ సమావేశం ఇక్కడ మొన్న, నిన్న జరిగింది. సమావేశపు ముఖ్యసిఫార్సుల సారాంశాన్ని వెల్లడిస్తూ మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ పై విషయం ప్రకటించారు. సమావేశానికి వారే అధ్యక్షత వహించారు. సమావేశానికి రెండు రోజులూ ప్రధాని నెహ్రూ హాజరైనారు.

విజ్ఞానశాస్త్ర రంగంలో ఆర్థిక వనరులను, సిబ్బందిని పూర్తిగా సద్వినియోగం చేసుకోడానికి వీలుగా ప్రభుత్వంలోని ముఖ్యశాఖలు, సంస్థల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు, అధికారేతర సంస్థల ప్రతినిధులు, ప్రముఖ శాస్త్రజ్ఞులతో ఒక సలహా సంఘం నియమించవలసిన అవసరం వుందని శ్రీ కబీర్ చెప్పారు. ఇటువంటి సంఘాన్ని శాస్త్ర పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాలశాఖ నియమించనున్నదనీ, అందులో 21 మంది సభ్యులుండవచ్చుననీ వారు ప్రకటించారు.

భారతీయ శాస్త్రజ్ఞులు ఒకసారి ఆత్మపరిశోధన చేసుకుని, తాము తగినంత కృషి చేస్తున్నామో లేదో ప్రశ్నించుకోవాలని వారు సూచించారు. భారతీయ శాస్త్రజ్ఞుల నుంచి ఆశించతగినంత కృషి జరగడంలేదన్నది సర్వత్రావున్న భావమని కూడా వారు అన్నారు. "ప్రతిభ విషయంలో భారతీయ శాస్త్రజ్ఞులది అందరికంటే పై చేయి. కాని వారి శక్తికి తగినంత పని వారివల్ల జరగడంలేదు. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. నోబెల్ బహుమానాలు గెల్చుకోవాలని కాదు నేను చెప్పేది. ప్రపంచంలో ఏదేవు శాస్త్రజ్ఞులకూ మనవారు తీసిపోకూడదు. వారు అత్యున్నత అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోవాలని నా కాంక్ష" అని వారు అన్నారు.

ప్రస్తుతకాలంలో శాస్త్ర పరిశోధన సర్వతోముఖంగా అభివృద్ధి చెందటానికి, భవిష్యత్తులో దేశానికి పుష్కలంగా శాస్త్రజ్ఞులు లభించేటట్లు చేయడానికి వీలుగా విశ్వ విద్యాలయాలు ఇతర అనధికార సంస్థల అవసరాల పట్ల మరింత ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని సమావేశం కోరింది. శాస్త్ర పరిశోధనలకు అవసరమైన పరికరాలను దిగుమతి చేసుకోడానికిగాను ఏడాదికి 5 కోట్ల రూపాయల మేరకు విదేశీమారకం కేటాయించవలసిందని సమావేశం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

ఈ ధనంలో నూటికి 10 వంతులను ప్రత్యేక నిధిగా అట్టిపెట్టి మిగతా ధనాన్ని ఆయా విశ్వవిద్యాలయాలకు, సంస్థలకు వాటి అవసరాలను బట్టి కేటాయించాలని సమావేశం సూచించింది.

శాస్త్ర పరిశోధనకు సిబ్బందిని చేర్చుకోడానికి సంబంధించిన నిబంధనలను సరళం చెయ్యాలనీ, ప్రయోగశాలలు, పరిశ్రమలలోని శాస్త్ర సిబ్బందిని పరస్పరం మార్చుకునే అవకాశం కల్పించాలనీ కూడా సమావేశం సిఫార్సు చేసింది.

రక్షణశాఖ శాస్త్ర సలహాదారుడు డాక్టర్ ఎస్. భగవంతం ప్రసంగిస్తూ, రక్షణశాఖలో ఒక వైద్య పరిశోధన బృందాన్ని నియమించినట్లు తెలియజేశారు. ఎత్తు ప్రదేశాల చలికి పట్టే జబ్బులు, మంచు కొరుకుడు వ్యాధి మున్నగు వాటిపై వారు పరిశోధనలు జరుపుతారని ఆయన చెప్పారు.

శ్రీ వేంకటేశ్వరుని పవిత్రోత్సవం

తిరుమల, ఆగస్టు 6— శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో అంకురారోపణ సహితంగా పవిత్రోత్సవం 3 రోజులు జరిగినది. ప్రధాన అర్చకులు శ్రీ శేషాచార్యులువారు, శ్రీ పార్థసారధిభట్టాచార్యులవారి, ఆధ్వర్యాన కల్యాణ మంటపంలో హోమం, జపాలు, పారాయణలు, శ్రీ పుష్పమూర్తికి స్నపన తిరుమంజనం, విశేష తిరువాభరణాల సమర్పణ, తిరువీధి వుత్సవాలు వైభవముగా జరిగినవి. మూడవరోజు రాత్రి పూర్ణాహుతి ప్రధాన కుంభం వేంచేపుచేసి ఋత్విక్కులంతా విమాన ప్రదక్షిణముగా ఆలయములోనికి వెళ్ళి మూల విరాట్టుకు కుంభావాహన జరిపారు. దేవాలయ మర్యాదలతో అర్చకులు కుంభంతోసహా తిరువీధి ప్రదక్షిణంగా తిరుమాళిగకు వేంచేసినారు. ఈ పవిత్రోత్సవ సందర్భంలో ప్రతిదినం వర్షం పడటం విశేషం. కేంద్ర విద్యా మంత్రి డా. శ్రీమాలి సతీసమేతముగావచ్చి శ్రీవారిని సేవించారు. (స. వి.)

శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు మృతి

విజయవాడ, ఆగస్టు 6—పటిక ప్రముఖుడు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు మొన్నమధ్యాహ్నం రాజమండ్రి ప్రభుత్వఆస్పత్రిలో మరణించినారు.

వారి వయస్సు 58 ఏళ్ళు. ఒక వ్యాపార సమావేశానికి హాజరైన తర్వాత, మద్రాసునుంచి మెయిల్‌లో శ్రీ వెంకటేశ్వర్లు తిరిగివస్తున్నారు. ఈ ఉదయం విజయవాడలో వారు రైలు దిగవలసింది. కానీ దిగలేదు. ఏలూరు స్టేషన్‌లో రైల్వేసిబ్బంది, ఆయన రైలులో స్పృహలేకుండా ఉన్నట్లు కనుగొన్నారు. రాజమండ్రి రైల్వే స్టేషన్‌కుతెలియజేశారు. రాజమండ్రిలో ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులు వారిని ఆస్పత్రికి తీసుకువెళ్ళారు. అక్కడమరణించారు. ఆయనకు భార్య, నలుగురు కుమారులు ఉన్నారు.

ఈ పట్టణ ప్రముఖ వాణిజ్య, వ్యాపార కార్యక్రమాలతో వారికి సన్నిహిత సంబంధం ఉన్నది. పట్టణ వాణిజ్యమండలి అధ్యక్షుడు ఆంధ్రబ్యాంక్ డైరెక్టర్, కన్యకాపరమేశ్వరి అన్నసత్రం, ఆర్యవైశ్య హాస్టల్ సంస్థల సభ్యులు.

శ్రీ సహాయ్‌కు ఢిల్లీ పౌరుల వీడ్కోలు

ఢిల్లీ, ఆగస్టు 5— ఢిల్లీ చీఫ్ కమీషనర్ వ్యవహరించి ప్రస్తుతం నేపాలు ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన శ్రీ భగవాన్ సహాయ్‌కు నిన్న ఢిల్లీ పౌరులు ఘనమైన వీడ్కోలునిచ్చారు.

వీడ్కోలు ఉత్సవంలో ప్రధాని నెహ్రూ, ఉపరాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్, శ్రీమతి ఇందిరాగాంధీ, ఢిల్లీ మేయరు నూరుద్దీన్ అహమ్మద్, డా. చింతామణిదేశ్‌ముఖ్, నగర ప్రముఖులు పెక్కుమంది పాల్గొన్నారు.

శ్రీ సహాయ్‌కు అభిమానంతో పౌరులు రు. 13,000లు బహూకరించగా దానిని శ్రీ సహాయ్ జాతీయ రక్షణనిధికి సమర్పించారు.

శ్రీ సహాయ్ నేపాల్‌లో భారత రాయబారిగా వ్యవహరించారు. ఢిల్లీ అభివృద్ధికై 'మాస్టర్ ప్లాన్' నిర్వహణలో చాలా పనిచేశారు. సకాలంలో అది పూర్తి కావాలని ఆయన అభిలషించారు.

మెక్లీన్స్

పళ్లను అతితెల్లగాజేయును అని ఋజువు చూచుకోండి

1 దానిని తడమండి జిగటగా అంటుకున్న పొర తగులుచున్నదా? సహజ తెలుపును అది దాచివేయుచున్నది. ఇప్పుడు బ్రష్‌తో తోమండి. మెక్లీన్స్ ఆ పొరను ఎట్లు పూర్తిగా తొలిగించి వేయుచున్నదో చూడండి.



2 దానిని రుచి చూడండి మీరు సరిగ్గా తడిచూచునట్టి జలదరించే పరిశుభ్రతగల రుచి, మెక్లీన్స్‌లోవున్న మూడు చురుకైన పదార్థములు పని చేయుచున్న వనుటకు నిదర్శనం ... మీ పళ్లను శుభ్రపరచుచున్నవి, కాపాడుచున్నవి, తెల్లగా జేయుచున్నవి.



3 దానినీ చూడండి మీ చిరునవ్వుల తెలుపును చూడుటలో మీ కళ్లే మీరి మిల్లు గొలుపును! మెక్లీన్స్ టూత్‌పేస్టు మీ పళ్లను ఇంతకుముందు కంటె ఎక్కువ అతి తెల్లగా జేయును. దీనిని మీరే ఋజువు చూచుకోండి!



మెక్లీన్స్—అతి తెల్లని పళ్లకోసం

MTP 8/P/1/63 • TE.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏపేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళి కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుట గాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామమునకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎర్రిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని నంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రైవేట్ లిమిటెడ్.

రిజిస్టర్డు ఆఫీసు: మర్కెంటైల్ బిల్డింగ్సు, లాల్‌బజారు, కలకత్తా—1.

పాక్ రాజకీయ ఖైదీల ప్రత్యక్ష చర్య

గఫర్‌ఖాన్ కోర్కెలను తీర్చాలని హెచ్చరిక

కరాచీ, ఆగస్టు 6—"ఖైదులో ఉన్న 'రెడ్‌షర్ట్స్' నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ కోర్కెలను ప్రభుత్వం సుముఖతతో పరిశీలించని పక్షంలో ఏదో ఒక ప్రత్యక్ష చర్యకు దిగుతామని" పెషావర్ సెంట్రల్ జైలులో ఖైదుశిక్షలు అనుభవిస్తున్న 15 మంది ప్రముఖ రాజకీయ నాయకులు (మాజీ జాతీయ అవామీ పార్టీకి చెందిన వారు) ప్రభుత్వాన్ని బెదిరిస్తూ నోటీసు అందజేసినట్లు తెలుస్తున్నది.

ఖాన్‌అబ్దుల్‌గఫార్‌ఖాన్‌ను లాహోరు జైలులో నిర్బంధంలో ఉంచారు. తగినవైద్య చికిత్సలేక తన ఆరోగ్యం పాడవుతున్నందున తనను పూర్వపు వాయవ్య ప్రాంత సరిహద్దు రాష్ట్రంలోని జైలుకు మార్చవలసినదిగా ఖాన్ కోరి ఉన్నారు. తన విజ్ఞాపన పాటించకపోతే నిరాహారదీక్ష ప్రారంభిస్తానని గఫార్‌ఖాన్ బెదిరించినట్లు కూడా ఈ వార్తలో తెలిసింది.

గఫార్‌ఖాన్ ప్రస్తుతం నిరాహారదీక్ష ప్రారంభించినదీ లేనిదీ తెలియదు.

పెషావర్ జైలు సూపరింటెండెంటుకు ఈ ఉత్తరం పంపిన రాజకీయ ఖైదీల పేర్లను వారి లేఖలో ముఖ్యాంశాలను కరాచీ డాన్ పత్రిక వెల్లడించింది.

ఫినిక్స్ బట్టలు ఫ్యాషనులో ముందంజ వేస్తున్నాయి

వాయిల్స్ పాప్లిన్లు సూటింగులు

ఫినిక్స్ మిల్స్

ఏకైక పంపిణీదారులు:

బిల్లి కరీమ్ పిన్స్

ఫిల్ల రషా పు: 33, రత్తన్ బజార్, మద్రాసు-1.

OPT-4 TEL.

చీపురుపల్లి పంచాయతి
టెండరు నోటీసు

1963—64 సంవత్సరములో చీపురుపల్లి పంచాయతి యేరియాలో యీ దిగువ ఉదహరించిన పనులు జరిగించుటకు సీలువేసిన టెండర్లు తే. 14—8—63 దీ మధ్యాహ్నం 4 గం. వరకు యీ దిగువ చిరునామాదారునిచే పంచాయతి ఆఫీసులో తీసుకొనబడునని యిందు మూలముగ ప్రకటించడమైనది. ఇతర వివరములు, టెండరు అప్లికేషన్సు, ఫారములు పంచాయతీ ఆఫీసులో పొందవచ్చును.

	ఎస్టిమేటు	డిపాజిట్టు
1. ఎరువాని అప్పలస్వామి యింటినుండి పిల్లపేట స్మశానం వరకు మెటల్ రోడ్డు.	రూ. 850—	రూ. 43—
2. బస్సుస్టాండు ఏరియాలో మెటలింగు చేయుటకు.	రూ. 900—	రూ. 45—
3. కమేళా శాల కట్టుటకు.	రూ. 1000—	రూ. 50—
4. గులివిందాడ అగ్రహారం స్మశానం వరకు రోడ్డు.	రూ. 1280—	రూ. 64—
5. విజయనగరం పాలకొండ రోడ్డు, పోలీస్‌స్టేషను రోడ్డు జంక్షను వద్ద ఖానా కట్టుటకు.	రూ. 2200—	రూ. 110—
6. చీపురుపల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు రిపేర్సు చేయుటకు.	రూ. 2000—	రూ. 100—

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
చీపురుపల్లి పంచాయతి, 1—8—63

తిరుపతి కాటన్‌మిల్స్ లిమిటెడ్, మద్రాసు.
నోటీసు

ఇందుమూలముగ నోటీసు ఇవ్వునదేమన, తిరుపతి కాటన్‌మిల్స్ లిమిటెడ్ షేరుహోల్డర్ల ఏడవ వార్షిక సర్వసభ్య సమావేశము దిగువ తెల్పిన కార్యక్రమమును నడుపునిమిత్తము 1963 ఆగస్టు 30 వ తేదీ శుక్రవారం సా. 4 గం.లకు కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు, ఇండియన్ చేంబర్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మద్రాసునందు జరుపబడును:—

1. 1963 మార్చి 31 నాటి ఆడిటు చేయబడిన బాలెన్సు షీటును, ఆ తేదీతో ముగిసిన సంవత్సరపు లాభ, నష్టపు ఎక్కౌంటును, వాటిపైన డైరెక్టర్ల మరియు ఆడిటర్ల నివేదికలను స్వీకరించి, పరిశీలించి ఆమోదించుట.

2. డివిడెండ్లు ప్రకటించుట.

3. రిటైరు అగుచున్న డైరెక్టర్ల స్థానే డైరెక్టర్లను నియమించుట. శ్రీ పి. సూర్యనారాయణ, శ్రీ జె. వి. సోమయాజులు, శ్రీ పి. పి. వెంకటస్వామి రొటేషను ప్రకారము ఈ వార్షిక సర్వసభ్య సమావేశమునందు రిటైరు అయ్యెదరు. బోర్డువారిచే ఒక అదనపు డైరెక్టరుగ 1962, నవంబరు 26 వ కో—ఆప్టు చేయబడిన శ్రీ సి. ఎస్. నరసింహన్ కూడ ఈ వార్షిక సర్వసభ్య సమావేశమున రిటైరు కాగలరు. ఈ తెల్పిన డైరెక్టర్లు తిరిగి ఎన్నికకు అర్హులు, కాగా తిరిగి ఎన్నుకొనబడగోరుచున్నారు.

ఇట్లు రిటైరగుచున్న ఒక డైరెక్టరు శ్రీ పి. సూర్యనారాయణ వయస్సు 65 సంవత్సరములు పూర్తియైనవారు. వీరు మానేజింగ్ ఏజంట్లయొక్క ఒక అస్సోసియేట్ కూడ అయి యున్నారు. మెంబర్లవద్దనుండి (ఎ) 65 సంవత్సరముల వయోనిబంధన నుండి వారిని మినహా యించుచున్నట్లు ఒక సాధారణ తీర్మానమును, (బి) వీరిని ఒక డైరెక్టరుగ తిరిగి నియమించు చున్నట్లు ఒక ప్రత్యేక తీర్మానమును తాము ప్రతిపాదింపదలచినట్లు నోటీసులు వచ్చియున్నవి.

ఇందు ననుసరించి దిగువ తీర్మానములు మీముందు పెట్టబడుచున్నవి:—

(1) దిగువ తెల్పినది పరిశీలించి, తగియున్నదని తలపబడుచో సాధారణ తీర్మానముగ ప్యాస్‌చేయుటకు :
"కంపెనీస్ ఆక్టు, 1956 యొక్క 280 వ సెక్షనుచే నిర్ణీతమైన వయోపరిమితి, 65 సంవత్సరములు శ్రీ పి. సూర్యనారాయణకు వర్తించరాదని తీర్మానించడమైనది."

(2) దిగువ తెల్పినది పరిశీలించి, తగియున్నదని తలపబడుచో ప్రత్యేక తీర్మానముగ ప్యాస్‌చేయుటకు :
"ఈ వార్షిక సర్వసభ్య సమావేశమున రిటైరు అగుచున్నట్టియు, ఈ కంపెనీ మానే జింగ్ ఏజంట్లగు శ్రీ పి. సూర్యనారాయణ అండ్ సన్స్ (ప్రైవేట్ లిమిటెడ్ మెంబరు, మానేజింగ్ డైరెక్టరు అయినట్టియు శ్రీ పి. సూర్యనారాయణ వారి ఉద్యోగ కాలపరిమితి, రొటేషను ప్రకారము డైరెక్టర్ల రిటైర్‌మెంటు ననుసరించి నిర్ణీతమై యుండగలట్లు, ఈ కంపెనీ డైరెక్టరుగ తిరిగి నియమించబడుటకును, ఇందుమూల ముగ నియమింపబడినట్లును తీర్మానించడమైనది."
దిగువ తెల్పినవి పరిశీలించి, తగియున్నవని తలచుచో సాధారణ తీర్మానములుగ ప్యాస్ చేయుటకు :

(3) ఈ వార్షిక సర్వసభ్య సమావేశమున రొటేషను ప్రకారము రిటైరగుచున్న శ్రీ జె. వి. సోమయాజులు ఈ కంపెనీ డైరెక్టరుగ తిరిగి నియమింపబడుటకును, ఇందుమూలముగ తిరిగి నియమింపబడినట్లును తీర్మానించడమైనది.

(4) ఈ వార్షిక సర్వసభ్య సమావేశమునందు రొటేషను ప్రకారము రిటైరగుచున్న శ్రీ చిట్టా పెద్దవెంకటస్వామి ఈ కంపెనీ డైరెక్టరుగ తిరిగి నియమింపబడుటకును, ఇందుమూల ముగ తిరిగి నియమింపబడినట్లును తీర్మానించడమైనది.

(5) శ్రీ సి. ఎస్. నరసింహన్, వీరి ఉద్యోగ కాలపరిమితి రొటేషను ప్రకారము డైరెక్టర్ల రిటైర్‌మెంటు ననుసరించి నిర్ణీతమై యుండగలట్లు, ఈ కంపెనీ డైరెక్టరుగ నియమింప బడుటకును, ఇందుమూలముగ నియమింపబడినట్లును తీర్మానించడమైనది.

వివరణ స్టేట్‌మెంటు

1. నం. 1 తీర్మానమును గురించి—
పై తీర్మానమును ఒక సాధారణ తీర్మానముగ ప్రతిపాదింప తన ఉద్దేశమైనట్లు ఒక మెంబరు వద్దనుంచి కంపెనీకి ఒక ప్రత్యేక నోటీసు వచ్చియున్నది. ఈ తెల్పిన తీర్మానము ప్యాస్ చేయబడుట వాంఛనీయమనుటకు కారణములు దిగువ తెల్పబడినవి, ఈ కారణములు ఈ తెల్పిన ప్రత్యేక నోటీసులోకూడ తెల్పబడియున్నవి. శ్రీ పి. సూర్యనారాయణ 1897 ఏప్రిల్ 4 వ జన్మించిరి. ఇప్పుడు వీరివయసు 66 సంవత్సరములు. వీరు 1960 ఆగస్టు 10 వ తేదీన జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశమున డైరెక్టరుగ తిరిగి నియమింపబడిరి. 280 సెక్షను క్రింద వయో నిబంధన నుండి మినహాయింపు వీరి విషయమున ఈ వార్షిక సర్వసభ్య సమావేశమున విస్పష్టముగ తీర్మానించుట వాంఛనీయము. రొటేషనల్ డైరెక్టరుగ వీరు తిరిగి నియమింప బడుట కంపెనీకి మిక్కిలి శ్రేయస్కరము.

2. నం. 2 తీర్మానము గురించి—
శ్రీ పి. సూర్యసూర్యనారాయణ మానేజింగ్ ఏజన్సీ కంపెనీ మేనేజింగు డైరెక్టరై మానేజింగ్ ఏజంట్ల అస్సోసియేట్ అయియున్నారు. రొటేషనల్ డైరెక్టరుగ వీరు తిరిగి నియమింపబడుటకు కంపెనీస్ ఆక్టు 261 వ సెక్షను క్రింద ప్రత్యేకనోటీసు ఇవ్వబడిన ఒక ప్రత్యేక తీర్మానము అవసరమై యున్నది. ఇట్టి ప్రత్యేక నోటీసు కంపెనీకి వచ్చియున్నది. ఈ తెల్పిన తీర్మానము ఒక ప్రత్యేక తీర్మానముగ ప్యాస్ చేయబడుట వాంఛనీయమనుటకు కారణములు దిగువ తెల్పబడినవి, ఈ కారణములు ఈ తెల్పిన ప్రత్యేక నోటీసులో కూడ తెల్పబడినవి.
శ్రీ పి. సూర్యనారాయణ ఈ కంపెనీ స్థాపకులలో ఒకరు. కంపెనీ ప్రారంభించినపటి నుండియు వీరు దీనితో సంబంధము కల్గి యున్నారు. టెక్స్‌టయిల్ మిల్లులతో సహా వీరు అనేక ఇతర కంపెనీలలో కూడ డైరెక్టరై యున్నారు. టెక్స్‌టయిల్ టెక్నాలజీలోను, ఆర్థిక విషయములలోను, ఇతర పరిపాలనా విషయములలోను వీరికి అపారమైన అనుభవము ఉన్నది. వీరు తమ విధులను ఎల్లప్పుడూ ఉత్సాహముతోను, నిపుణతతోను, శ్రద్ధగను నిర్వర్తించుచుండిరి. వీరి అనుభవము, సలహా కంపెనీకి అమూల్యమైన అండయై యుండగలదు.

3. నం. 5 తీర్మానము గురించి—
శ్రీ సి. ఎస్. నరసింహన్ బోర్డు వారిచే 1962 నవంబరు 26 వ తేదీన ఒక అదనపు డైరెక్టరుగ కో—ఆప్టు చేసికొనబడిరి. వీరు ఈ వార్షిక సర్వసభ్య సమావేశమున రిటైరు అయ్యెదరు. వీరు రొటేషనల్ డైరెక్టరుగ తిరిగి ఎన్నుకొనబడుట కంపెనీకి శ్రేయస్కరము.
శ్రీ సి. ఎస్. నరసింహన్ కంపెనీ డైరెక్టరుగ తిరిగి నియమింప బడుటకు ఒక సాధారణతీర్మానముగ పై తీర్మానము ప్రతిపాదింప తన ఉద్దేశమైనట్లు ఈ కంపెనీ యొక్క ఒక మెంబరు వద్దనుంచి ఒక నోటీసు వచ్చియున్నది. శ్రీ సి.ఎస్. నరసింహన్ తాను ఎన్నుకొనబడినచో డైరెక్టరుగ ఉండుటకు తన సమ్మతిని తెలియబరచి యున్నారు.
బోర్డువారు 1963 జూలై 10 వ జరిగిన సమావేశమున పైన ప్రస్తావించిన ప్రత్యేక నోటీసులలో తెల్పబడిన కారణాలను ఆమోదించి, పై తీర్మానమును మీ అంగీకారమునకై సిఫారసు చేయుటకు తీర్మానించియున్నారు.

4. ఆడిటర్లను నియమించి వారి పారితోషికమును నిర్ణయించుట.

హాజరై వోటు చేయుటకు హక్కుగల ఏ మెంబరుగాని తన బదులు హాజరై వోటు చేయుటకు ఒక ప్రాక్సీనిగాని, ప్రాక్సీలనుగాని నియమించు టకు హక్కు కలిగియుండును. అట్టి ప్రాక్సీ లేక ప్రాక్సీలు కంపెనీ మెంబరు లేక మెంబర్లు అయియుండనక్కరలేదు.

ప్రాక్సీలు చెల్లదగినవై యుండుటకు అవి మీటింగుకు కనీసము 48 గంటల పూర్వము కంపెనీకి చేరియుండవలెను.

కంపెనీయొక్క షేరు ట్రాన్సుఫరు పుస్తకములు, మెంబర్ల రిజిస్టరు 1963 ఆగస్టు 20 నుండి 1963 ఆగస్టు 30 వరకు రెండుదినములు కలుపుకు, మూసియుంచబడును.

(బోర్డు వారి ఉత్తరువున)

మద్రాసు — పి. సూర్యనారాయణ.
తేదీ: 1963 జులై 10. — డైరెక్టరు.

గమనిక:— పై వార్షిక సర్వసభ్య సమావేశమున డివిడెండ్లు ప్రకటింప బడినపిమ్మట డివిడెండ్లు తీసికొనుటకు హక్కు కలిగినట్టియు, వార్షిక సర్వసభ్య సమావేశపు తేదీన కంపెనీ రిజిస్టరులో పేర్లు ఉండినట్టియు షేరు హోల్డర్లకు ప్రకటింపబడిన డివిడెండుకు వారంటు 1963 సెప్టెంబరు 7 వ తేదీన పోస్టు చేయబడును.

మాజీ జడ్జి ఇంటిలో తుపాకి మాయం

ప్రొద్దుటూరు, ఆగస్టు 6—మైదుకూరు సమీపంలోవున్న మారుతీనగరులో నివసించే మాజీ జడ్జి శ్రీ ఎం. వెంకటప్ప ఇంటి నుం. ఒక డబుల్ బ్యారల్ తుపాకి దొంగిలించ బడింది తెలుస్తున్నది. ఇంటిలోని సొమ్ము లన్నీ భద్రంగా ఉన్నాయి. తుపాకీనిమాత్రం దొంగలించినారు.

మైదుకూరు సబ్‌ఇన్సుపెక్టరు శ్రీ బి. సుబ్రహ్మణ్యం దర్యాప్తు జరుపుతున్నారు. (స. వి.)

నర్సులు ధరావతు కట్ట నక్కరలేదు

హైదరాబాదు, ఆగస్టు 6— నర్సులు ఉద్యోగంలో ప్రవేశించటానికి రు. 500 ధరావతు చెల్లించాలనే షరతును తొలగిస్తున్నట్లు వైద్యశాఖ డైరెక్టరు ప్రకటించారు. ఈ విషయమై డైరెక్టరుకు నర్సుల సంఘంవారు కృతజ్ఞత తెలియజేస్తూ, ఇతర విషయాల పరిష్కారానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశించారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

వర్షపుల ఫోటోలు, వివరాలు ఆగస్టు 15 పత్రికలో ప్రచురిస్తాము. ఇన్నివూళ్లవారు పత్రిక చందా 5—రూ. పంపుతూ వెంటనే వ్రాయండి: విజయవాడ మార్కెట్‌న్యూస్, విజయవాడ—3.

నోటిఫికేషన్

శ్రీల హెచ్. సి. ఎం. సెకండరీ ట్రెయినింగ్ స్కూలు, ఒంగోలు

టైప్‌రైటింగ్ అనుభవంతో అర్హతగల క్రిస్టియన్ గుమాస్తా కావలెను. వివాహితులకు ప్రాధాన్యమివ్వబడును.

కరస్పాండెంట్.

ఇల్లరికం

త్రమ జన్మకు తామే కర్తలు కాదని గుర్తించి తాము చేయు పెతలకు తాము కర్మనుభవింపు టవ్వదని గ్రహించే నాగరికులైన ధనివర్గ కుటుంబ ములో 21 సం. ల ఉన్నతాదర్శాలుగల యువకుడు (ఖాయ ధాయ) స్వతంత్రుడు-ఇంటర్మీడియేట్ విరుద్యోగి—ఇల్లరికం ఉండుటకు నిశ్చ యుడు. వివరములకు: బాక్సు నం. 1929, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

కావలెను

ఎస్.పి.ఎస్.ఎ. హైస్కూలు, చాట్రగడ్డ (పి.ఒ.) రేపల్లె తాలూకా, గుంటూరుజిల్లా.

పై పాఠశాలలో పనిచేయుటకు ఒక సెక్కండ్ బి.ఎ.బి.ఇడి., లేక బి. ఎ. (తెల్గులు), ఒక పార్టుటైము మెట్రిక్యులేషన్ ఇన్‌స్ట్రక్టర్ (లోయర్ గ్రేడు) కావలయును. జీతము:-రివైజ్‌డ్ స్కేల్స్ ననుసరించి ఇవ్వబడును. పూర్తి వివరములతో దరఖాస్తులు పాఠశాల కరస్పాండెంట్ గారికి 15—8—1963 వ తేదీ లోగా పంపుతూ, కాపీని బాపట్ల డి.ఇ.ఒ. గారికి పంపవలయును.

కరస్పాండెంట్.

వెంటిక్యులేషన్‌కు సమానమైన అర్హతగల స్త్రీ, పురుష మండి టెలిగ్రాఫిస్టులు, సిగ్నల్‌ర్సు, వైర్‌లెస్‌ఆపరేటర్సు, టెలిఫోన్‌ఆపరేటర్సు ఉద్యోగములుగా ట్రెయినింగ్ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు 125 నుండి రూ. 220 ల జీతములుగల ఉద్యోగములు పొందవచ్చును. 25 న.పై. లు పంపిన దరఖాస్తులు, పూర్తివివరములు పంపబడును. ఇన్‌స్టిట్యూట్ ఆవ్ టెలికొమ్యూనికేషన్స్, ఇన్నీసుపేట, రాజమండ్రి—2.

పాలిసీ పోయినది

లైఫ్ ఇన్‌ష్యూరెన్సు కార్పొరేషన్ ఆవ్ ఇండియా
(1956 లైఫ్ ఇన్‌ష్యూరెన్సు కార్పొరేషన్ ఆక్టు క్రింద స్థాపింపబడినది.)
మచిలీపట్టణం, డివిజనల్ ఆఫీసు.

వేగేశ్న వెంకటసూర్యనారాయణరాజు మరియు వేగేశ్న సత్యవతిగార్ల జీవితములపై మచిలీ పట్టణం డివిజనల్ ఆఫీసుచే జారీ చేయబడిన 12866425 నెంబరు పాలిసీ పోయినదని తెలుప బడినందున ఈ తేదీ లగాయితు నెలలోగా మా కెట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేట్ పాలసీ జారీ చేయనగును.

(సం) పి. ఎస్. సుందరం,
డివిజనల్ మేనేజర్.
మచిలీపట్టణం, 5—8—63.

ఏజెంట్లు కావలెను

1964 బొమ్మ కాలెండర్లు కాన్వాస్ చేయుటకు ఏజెంట్లు కావలెను. విడి చిత్రములు కూడ ఉన్నవి. వివరములకు,—
SHREE ARUNA OFFSET PRINTERS, P.B. No. 47, Madurai, Phone No. 3844.

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. దివ్యమైన డిజైన్లు, ఆకర్షణీయమైన కమీషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:
Shivaji Calendar Manufacturing Company, Post Box No. 103, Sivakasi.

మెషినరీ

స్ప్రే పెయింటింగ్, పెట్రోలు బంకులకు మరియు కర్మాగారములకు ఉపయోగించు ఎయిర్ కంప్రెస్సర్లు రెడీ స్టాకునుండి దొరకును. సంప్రదించండి: షా ఇంజనీరింగ్ కో. 334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

300 సిబ్బందిగల కర్మాగారాల్లో విధిగా సహకార దుకాణాలు

లేక చౌకడిపోలైనా 4 వారాల్లో స్థాపించాలని పారిశ్రామిక త్రైపక్ష స్థాయీసంఘం తీర్మానం

ఢిల్లీ, ఆగస్టు 6— మూడువందల మందిగాని అంతకు ఎక్కువగాని కల పారిశ్రామిక సంస్థ లన్నిటా నాలుగువారాలలో సహకార దుకాణాలు గాని లేక చౌక డిపోలుగాని స్థాపించితీరాలని, పారిశ్రామిక త్రైపక్ష స్థాయీసంఘం నిన్నటి సమావేశంలో తీర్మానించినట్లు తెలుస్తున్నది.

పెరిగిపోతున్న ధరల విషయమై నిన్నటి సమావేశంలో సుదీర్ఘమైన చర్చలు జరిగినవి. ఎక్కడెక్కడ ఏయే సరకులలోనూ అధికలాభాలు తీస్తున్న వర్తకులను రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ చట్ట నిబంధనల ఆధికారం క్రింద వెంటనే చర్యలు తీసుకొని శిక్షించాలని చర్చల అనంతరం సమావేశంలో నిర్ణయించారు.

వర్తకులు ధరలను సరసంగా ఉంచేటట్లు చూడటానికి తాముకూడా ప్రయత్నిస్తామని, ఇందుకు భిన్నంగా జరిగినచోట్ల ప్రభుత్వం రక్షణ చట్టం క్రింద చర్యలు తీసుకోవలెనని పరిశ్రమల యజమానులు ప్రతినిధులు కూడా సమావేశానికి నచ్చచెప్పినట్లు తెలుస్తున్నది.

నిన్నటి సమావేశానికి కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ జి. యల్. నందా అధ్యక్షత వహించారు. పారిశ్రామిక సంబంధాల తీర్మానానుబంధంగా ఏర్పడ్డ త్రైపక్ష స్థాయీ సంఘం ప్రథమ సమావేశం నిన్ననే జరిగింది. గత భారతీయ కార్మిక సమావేశం అనంతరం పారిశ్రామిక విధానం ఎలా అమలులో ఉన్నది నిత్యం పరిశీలించేందుకు, యజమానులు, కార్మికులు, ప్రభుత్వం మూడు పక్షాల ప్రతినిధులతో, ఈ సంఘాన్ని ఏర్పరిచారు.

సహకార విధానంలోగాని, లేక చౌకదుకాణాల పద్ధతిలోగాని, నిత్య జీవితావసర వస్తువుల కిరాణా దుకాణాలను ప్రతి పారిశ్రామిక సంస్థలలోనూ ప్రారంభించవలసిందిగా పరిశ్రమల నిర్వాహకులందరికీ ఉత్తర్వులు పంపించనున్నట్లు శ్రీ నందా సమావేశంలో వెల్లడించారని తెలుస్తున్నది. అట్టి దుకాణాల ఏర్పాటుకు స్థల సౌకర్యాలు లేనిచోట్ల, తాత్కాలికంగా ఏదో కిలుచేసుకొని దుకాణాలు ఏర్పరచవలసి ఉంటుందని శ్రీ నందా తెలిపారు.

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ డాంగే, "కంట్రాక్టరులు చేపట్టిన పనులలో చాలమంది కార్మికులు పనిచేస్తున్న శిబిరాలలో కూడా ఇట్టి దుకాణాలు ప్రారంభించాలని" చేసిన సూచనను కూడా సమావేశంలో అంగీకరించినట్లు తెలిసింది.

కంట్రోలు సరకులు ప్రభుత్వంచే సరఫరా

"ఈ వినిమయ దుకాణాలలో చౌక దుకాణాలలో అమ్మే నిత్యజీవిత అత్యవసర వస్తువులన్నీ వ్యాపారానికి నిర్ణయిస్తారు. కంట్రోలు సరకులన్నీ టికి సరఫరా చేసే పనికి ప్రభుత్వమే స్వయంగా పూచీ వహిస్తుంది." అని శ్రీ నందా తెలిపారు.

దేశంలో 300 పైగా కార్మికులు పనిచేస్తున్న పారిశ్రామిక సంస్థలు 2180 ఉన్నవి. వీనిలో 500 చోట్ల ఇప్పటికే సహకార వినిమయ దుకాణాలు ప్రారంభించారు. మరొక 500 కర్మాగారాల్లో ప్రారంభం జరుగుతున్నది. నిన్నటి తీర్మానాన్ని అనుసరించి ఇంకా 1200 సంస్థలలో ఇట్టి దుకాణాలు ప్రారంభించవలసి ఉన్నది.

ధరలు అదుపుచేసేందుకు పెట్టపెట్టిన వినిమయ సహకార దుకాణాల స్థాపనకు కార్మిక ప్రతినిధులు హర్షించినట్లు తెలుస్తున్నది.

సమావేశానంతరం విలేఖరులు శ్రీ డాంగేను కలుసుకోగా, "ఈ ప్రయోగంచేసి చూచేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. ఇతరులతో ఆప్త సహకరిస్తాము" అని శ్రీ డాంగే అన్నారు. సమ్మె నోటీసులు, సత్యాగ్రహ యాత్రలు కొంత ఫలితం ఇస్తున్నట్లున్నవని శ్రీ డాంగే వ్యాఖ్యానించారు.

అయితే పార్లమెంటు సమావేశ ప్రారంభకాలానికి "అధిక ధరలు, ఎక్కువ పన్నులు, నిర్బంధపొదుపు డిపాజిట్లకు" వ్యతిరేకంగా తాము తలపెట్టిన ఉద్యమం పూర్తిగా విరమించలేదని విశదించారు. కాకుంటే సెప్టెంబరులో ఎప్పుడో ప్రారంభిస్తారట.

జీవనవ్యయానికి కరువుభత్యం లంకె

జీవన వ్యయ సూచికతో కరువుభత్యానికి లంకె ఏర్పరచాలని శ్రీ యస్. ఆర్. వాసవదా ప్రభృతులు చేసిన సూచనను పరిశీలించటానికి శ్రీ నందా అంగీకరించినట్లు తెలుస్తున్నది. పెరిగిపోయిన జీవితపు ఖర్చులకు సంబంధం లేకుండా, కరువు భత్యాలు ఇస్తున్న పరిశ్రమల విషయం విపులంగా పరిశీలించనున్నట్లు శ్రీ నందా హామీ యిచ్చారట.

జీవన వ్యయ సూచికలు, నికరమైనవే కావనీ ఎప్పటికప్పుడు పరీక్షించే పద్ధతి కూడా ఉండాలని సమావేశంలో అంగీకరించారు.

పెద్ద పెద్ద పారిశ్రామిక నగరాలలో, కార్మిక ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులు కూడా, సరకులు కొనటంలో తాము, యథార్థంగా చెల్లించిన ధరలకూ, ప్రభుత్వ ఇన్‌స్పెక్టర్లు తయారుచేసిన ధరల పట్టికలకూ గల భేదాలను ఎప్పటి కప్పుడు పరిశీలించిమార్పు చేయవలెనని కూడా అంగీకరించారు.

బొంబాయిలో, రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ యం. జి. మానె, కార్మిక ప్రతినిధులు శ్రీ డాంగేను ఇద్దరినీ కలిసి ఈ పరిశీలన సాగిస్తారు.

అధిక ధరల విషయమై చర్చలలో, ఎక్కువ ధరలు లాగుతున్న సంఘ వ్యతిరేకులైన వ్యాపారులపై తీవ్రమైన చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు శ్రీ నందా వివరించారు.

ధరల నిర్ణయం లేని సరుకుల విషయంలో అసహజంగా లాభం ఎక్కువగా తీసిన వ్యాపారుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొన్నట్లు శ్రీ నందా వివరించారు.

ధరలు, వార్షిక పరిస్థితులను, ఆయా రాష్ట్ర హో మంత్రి శ్రీ... [illegible]

(శ్రీపక్షిక సంఘంలో రాష్ట్ర స్థాయిలో పరిశీలనా ఉండాలని శ్రీ నందా సూచించారు.

ధరలు అదుపుచేసే విషయంలో నిన్నటి సమావేశ తీర్మానం వల్ల, పారిశ్రామిక రంగంలో శాంతి మరింత సుసంపటితం కాగలదని శ్రీ నందా తన ఆశ వెల్లడించారు.

సహకార వినిమయ దుకాణాలు ఏర్పరచటంలో యజమానులూ, సిబ్బందీ కూడా, అనుకూల్యాహంతో సహకరించి ముందుకు రావాలని నిన్నటి సమావేశంలో సూచించారు.

స్థాయీ సంఘం మరుసటి సమావేశం, తిరిగి ఆరువారాలలో జరుగవచ్చును. అప్పుడు, సహకార దుకాణాల నిర్వహణకు తగిన శిక్షణను కార్మికులకు ఇప్పించటం విషయం చర్చించగలరని తెలుస్తున్నది.

యజమానుల కార్మికుల మధ్య తగాదాలు అక్కడికక్కడ పరిష్కరించుకొనేందుకు స్వచ్ఛందంగా ఏర్పరచుకున్న మధ్యవర్తి సంఘాల వ్యవహారాలను పరిశీలించేందుకు, కేంద్రం "మధ్యవర్తి సంఘం" ఒకదానిని ఏర్పరచాలన్న విషయం సూత్రప్రాయంగా నిన్నటి సమావేశంలో అంగీకరించుకొన్నారు. కాని యజమానుల ప్రతినిధులు ఈ విషయం మరికొంత ఆలోచించేందుకు వ్యవధి యివ్వవలసిందిగా కోరటంతో, వచ్చే సమావేశంలో దీనిపై విపులంగా చర్చించుకొనేందుకు అంగీకరించారు.

చైనా విపత్తు ఎప్పుడూ ఉంటుంది

నిత్యజాగరూకత అవసరం అని శ్రీ చాలిహా విజ్ఞప్తి

షిల్లాంగ్, ఆగస్టు 5— ఉత్తర సరిహద్దులో చైనా సైన్యాల సమీకరణ ప్రమాదం మనకు ఎప్పుడూ ఉంటుందని చైనా వైఖరిని నిత్య జాగరూకతతో కనిపెట్టి ఉండాలని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా హెచ్చరించారు.

చైనా చర్యలు ఎట్లా పరిణమిస్తాయో ఊహించడం సాధ్యం కాదని ముఖ్యమంత్రి అన్నారు.

కలకత్తా: పశ్చిమ బెంగాలు కమ్యూనిస్టుల జాతీయ వ్యతిరేక కార్యకలాపాల విషయంలో ప్రజలు హెచ్చరికగా ఉండాలనీ, వారి వైఖరి దేశ భద్రతను భంగపరచవచ్చుననీ రాష్ట్ర నాయకులు హెచ్చరించారు.

రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అతుల్య ఘోష్ ప్రభృతులు ఈ విజ్ఞప్తి చేశారు.

చైనా కమ్యూనిస్టుల దురాక్రమణదార్లను సైనికంగానూ, సిద్ధాంత రీత్యానూ కూడా ఎదుర్కొనడానికై ప్రభుత్వం ఆచరణ యోగ్యమైన, శక్తివంతమైన విధానాలను రూపొందించాలని ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎం. జోషి నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

సైనికుల బసకై సరికొత్త శిబిరం

ఢిల్లీ, ఆగస్టు 5— ఎత్తైన కొండలపై సైనికులు బసచేయడానికై అనువైన ఒక సరికొత్త శిబిరం నమూనాను రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ రూపొందించినది.

గంటకు 100 మైళ్ళ వేగంతో వచ్చే గాలిలో కూడా ఈ శిబిరం చెక్కుచెదరకుండా నిలిచి ఉంటుంది. చలిగాడ్పులను అడ్డుకొంటుంది. పై కప్పుపై ఎంతమంచు పేరుకున్నా కూలిపోదు. శిబిర విభాగాలను ముందుగానే తయారుచేసి ఉంచుతారు. అవసరమైనచోట కూర్చుకోవచ్చును.

ప్రొద్దుటూరు బావిలో స్త్రీ శవం

ప్రొద్దుటూరు, ఆగస్టు 6—గడచిన శుక్రవారం రాత్రినుంచి కనబడనటువంటి స్త్రీ ఊరిబయట ఉన్న ఒక బావిలో మొన్న తేలుతూ ఉన్నది.

ఈమె పోసా వెంకటరెడ్డి భార్య సారమ్మ (38) అని గుర్తించటం జరిగింది. ఆమెకు ఇద్దరు బిడ్డలున్నారట.

ఏ కారణంవల్ల ఆమె ఇట్టి చర్యకు పాల్పడినదో అధికారులు ఇంకా చెప్పలేదు.

సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ టి. సాంబిరెడ్డి దర్యాప్తు జరుపుతున్నారు. (మ. వి.)

ప్రొద్దుటూర్లో కార్డులపై చక్కెర పంపిణీ

ప్రొద్దుటూరు, ఆగస్టు 6—పట్టణంలో చక్కెరను గుర్తింపు కార్డులపై పంపిణీచేసే విధానం అమలు పెట్టారు.

10 సుండిగల ఒక కుటుంబానికి నెలకు రెండు కిలోగ్రాములు, పదిమందికి మించిన కుటుంబాలకు నెలకు మూడు కిలోగ్రాములు ఇస్తారు. ప్రత్యేక పరిస్థితులలో తహశీల్‌దారు పర్మిట్‌ను జారీ చేస్తారు.

తహశీల్‌దారు శ్రీ జి. మనోహరన్ పర్యవేక్షణ క్రింద శ్రీ వెంకటేశ్వర సుగర్ మర్చెంట్స్ సిండికేటువారు గుర్తింపు కార్డులను తయారు చేస్తున్నారు.

ఈ పట్టణంలో సుమారు 12000 గుర్తింపు కార్డులు జారీచేసినట్లు తెలుస్తున్నది. (మ.వి.

శ్రీ ఎం. ఏ. జబ్బార్ మృతి

తిరువనంతపురం, ఆగస్టు 6— తిరువనంతపురం సీనియర్ సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్ శ్రీ ఎం. ఎ. జబ్బార్, నిన్న ఇచటి మెడికల్‌కాలేజీ ఆస్పత్రిలో, గుండెజబ్బువల్ల మరణించారు. గుండెపోటు రాగానే వీరిని ఆస్పత్రికి చేర్చారు.

శ్రీ జబ్బార్ వయసు 54 సంవత్సరాలు. వీరి జన్మస్థలం హైదరాబాద్.

దుశ్చర్య చేయనని చైనా నుంచి హామీ తీసుకోవాలి

కొలంబో రాజ్యాలకు ఈజిప్టు పత్రిక సూచన

ఢిల్లీ, ఆగస్టు 6— కైరోనుండి ప్రకటించే ఈజిప్టు గెజెట్ భారతదేశ ఉత్తర సరిహద్దుపై పెద్దపెట్టున చైనా సేనల కేంద్రీకరణను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం అమల్లో ఉన్న కాల్పుల విరమణను ఉల్లంఘించి చైనా సేనలను ప్రయోగించబోమని పెకింగ్‌వద్ద నుండి హామీ పొందేనిమిత్తం 6 కొలంబో రాజ్యాలు వారి యత్నాలను పునఃప్రారంభించాలని కోరింది.

ఆ పత్రిక యింకా యిలా వ్రాసింది: చైనా సేనలు యుద్ధ తంత్ర సంబంధమైన ఉద్దేశం లేని సైనిక విన్యాసాలు జరుపుతున్నట్లు భావించడం అతి వటసగా ఉంటుంది. ఆ ప్రాంతం చాల మారు మూలలో ఉన్నది. అమాటకొస్తే అది అతిప్రమాద భరితమైన ప్రాంతం కావడం వల్ల మామూలు విన్యాసాలకు ఉపయోగించే వీలులేదు. కాబట్టి చైనా సేనల సమీకరణకు ఖచ్చితంగా ఏదోఒక ఉద్దేశం ఉండి తీరాలని ఊహించవలసి ఉన్నది. అనేకమందికి ఈ సమీకరణ భారతదేశంపై కొత్త దండయాత్రకు సన్నాహమని అనుమానం కలిగిస్తుంది.

కిందటి ఏడాది కొలంబోలో సమావేశమైన 6 తటస్థ రాజ్యాలు ఇప్పుడు వారి యత్నాలను పునఃప్రారంభించడం సముచితంగా ఉంటుంది. భారత సరిహద్దు సమీపంలో నేడు సమీకరిస్తున్న సేనలను ప్రస్తుత కాల్పుల విరమణకు విరుద్ధంగా ప్రయోగించ బోమని పెకింగ్‌వద్దనుండి హామీ పొందడం మరింత సముచితంగా ఉంటుంది.

నెదర్లాండ్స్ రాజధాని హేగ్ నుండి ప్రకటించే మరొక పత్రిక కూడా "పెకింగ్ పథకం ఏమిటి" అనే శీర్షిక క్రింద చైనా సేనల సమీకరణను ప్రస్తావిస్తూ, దీనినిబట్టి పెకింగ్ దౌర్జన్యధోరణి నానాటికీ పెరుగుతున్నదని పెద్ద ఆసియాకి లోపటి అశ్విరతావని పేర్కొన్నది.

అనిమెలలో శాంతికోసం పోలీసు కేంద్రం

ప్రొద్దుటూరు, ఆగస్టు 6— కమలాపురం తాలూకా గంగిరెడ్డిపల్లి పోలీసుస్టేషన్ హద్దులోని అనిమెల గ్రామంలో తరచుగా ఉద్రేక పరిస్థితులు ఏర్పడుతూ, శాంతి భద్రతలకు భంగం కలుగుతున్నందువలన, సుమారు ఒక సంవత్సరకాలంనుంచి అక్కడ రిజర్వు పోలీసు దళాన్ని ఉంచారు. గ్రామీణులకు శిక్షాపూర్వకంగా అక్కడ పోలీసు ఔట్‌పోస్టును నెలకొల్పాలని అధికారులు ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. (మ. వి.)

ఢిల్లీలో పాక్ హైకమిషనర్

శ్రీ అర్షాద్ హుస్సేన్ నియామకం

రావల్పిండి, ఆగస్టు 6—సోవియట్ రష్యాలో పాకిస్తాన్ రాయబారిగా వ్యవహరిస్తున్న శ్రీ అర్షాద్ హుస్సేన్‌ను భారతదేశంలో పాకిస్తాన్ హైకమిషనర్‌గా నియమిస్తున్నట్లు నిన్న ఇచట ప్రకటించారు.

మాస్కోలో పాకిస్తాన్ నూతన రాయబారిగా శ్రీ తోఫాల్ అర్హాద్‌ను నియమించారు. భారతదేశంలో హైకమిషనర్‌గా వ్యవహరించిన శ్రీ ఆగాహిలాలీని బ్రిటన్‌లో హైకమీషనర్‌గా నియోగించారు.

'పంచాయతీ రాజ్యం'

మంత్రి చెన్నారెడ్డి అధ్యక్షతన పుస్తక ఆవిష్కరణ

హైదరాబాదు, ఆగస్టు 5—ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రచురించిన "పంచాయతీ రాజ్యం" అన్న గ్రంథాన్ని కేంద్ర పంచాయతీ రాజ్యశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే ఆగస్టు 7 వ తేదీన సాయంత్రం 6 గంటలకు నారాయణగూడాలో వై. ఎం. సి. ఏ. భవనంలో ఆవిష్కరణోత్సవం జరుపుతున్నారు.

రాష్ట్ర పంచాయతీ మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తున్నారు.

ఆంగ్లంలో శ్రీ డే రచించిన "పంచాయతీ రాజ్యం" అన్న ఈ పుస్తకాన్ని శ్రీ డి. రామలింగం తెలుగు చేశారు.

రాంతీర్థ బ్రాహ్మీ ఆయిల్

స్పెషల్ నం. 1. రకపట్టు.

ఇప్పుడు విటమిన్ 'ఏ' చేర్చబడి ఎక్కువ శక్తివంతమైనది.



చుండు, వెంట్రుకలు రాలడం నివారించడానికి అమూల్యమైన హెయిర్ టానిక్. మెదడును చల్లపరచి, శరీరమునకు బలము నిచ్చి హాయిగా నిద్రపట్టించు విశిష్టమైన ద్రవ్యములతో ఇది శాస్త్రీయంగా తయారుచేయబడినది. శరీర వర్ధనకు కూడ మంచిది. అన్ని ఋతువులలో ప్రతివారికి ప్రయోజనకారి. ప్రతిచోటా దొరకును.

శ్రీ రాంతీర్థ యోగాశ్రమం,

దాదార్, సెంట్రల్‌రైల్వే, బొంబాయి-14.

Tel: 62399 — Grams: "PRANAYAM", Dadar, Bombay.

టెలిగ్రాం : "PALAYKATCO" — ఫోన్ : 23040

నాణ్యతలో అత్యుత్తమమైనదని అందరిచేతను కొనియాడబడినది

మా సంగు మార్కు

తైలి, షర్టింగు, చోళి, చేతి రుమాలు

PALAYAKAT COY., LTD. MADRAS
80 80
REGD. TRADE MARK

ది మద్రాస్ పలయకాట్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్,
"సంగు నిలయం"
31, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.

CHARI

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టి. బి. పి. హెచ్. ఎల్. సి. స్కీము

డంపర్లు, ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్లు, స్క్రేపర్లు వంటి భారీ యంత్రములకు మెకానిక్‌లు, ఆపరేటర్లు కావలెను. పూర్వానుభవము కలవారు తమ అర్హతలు, అనుభవము వయసు, ఆశించుచున్న కనీస వేతనము తెల్పుచు, యోగ్యతా పత్రముల కాపీలు చేర్చి దరఖాస్తులను దిగువ సంతకముదారుకు పంపవలెను.

ఎస్. బి. రావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిడబ్ల్యుడి, మెకానికల్ డివిజన్,
గార్లదిన్నె పోస్టు, అనంతపురం జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీసు

విశాఖపట్టణము, మహారాణిపేట పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ యింజనీర్ వారిచే వారి కార్యాలయములో 12—9—63 తేదీ సాయంత్రము 3 గంటల వరకు యీ దిగువ ఉదహరించిన పనులకు సీలుచేసిన టెండర్లు తీసుకొనబడును:

పనియొక్క పేరు	టెండరు డిపాజిట్టు	అగ్రిమెంటు ఫారము	పని పూర్తిచేయుటకు విధించిన కాలము
ఎ. అదనపు లెక్చర్ గాలరీలు విశాఖపట్టణము మెడికల్ కాలేజి కొరకు కట్టుటకొరకు.	రు. 6250—	ఇంప్రం	ఒక సంవత్సరం
బి. విశాఖపట్టణము జిల్లా, చోడవరం తాలూకా, మంగళాపురం గ్రామం వద్ద బొడ్డేరు నదికి అడ్డముగా ఆనకట్ట కట్టుటకు.	రు. 3450—	కేటు	ఒక సంవత్సరం

1. టెండరు ఫారము అయినయెడ 'ఏ' విశాఖపట్టణము డివిజన్ ఆఫీసులో అమ్మబడు గడువు. — 25—8—63 నుంచి 5—9—63 వరకు సం. 11—5 ల మధ్యన కార్యాలయము పనిచేయు రోజులలో.

2. టెండరు ఫారము అయినయెడ 'బి' విజయనగరము స్పెషల్ యిన్వెస్టిగేషన్ డివిజన్ ఆఫీసులో అమ్మబడు గడువు. — 25—8—63 నుంచి 5—9—63 వరకు సం. 11—5 ల మధ్యన కార్యాలయము పనిచేయు రోజులలో.

3. టెండరు ఫారము ఖరీదు అమ్మకపు పన్నుతోసహా (వాపసు కానిది) — రు. 8—16 లు.

(సం) ఎం. ఏ. కాదిర్.
సూపరింటెండింగ్ యింజనీర్, పాల్తేరు సర్కిల్.

దేవిక
సౌందర్య రహస్యం...

'లక్స్‌వల్ల నా చర్మ సౌందర్యం అతిమనోహరం'
అనుచున్నది ఈ సుందర తార

దేవిక ఇలా చెప్పుతున్నది : నా సౌందర్య సంరక్షణ రోజూ లక్స్‌తో ప్రారంభం. దాని శుద్ధమైన, సౌమ్యమగు, సురగ నాకు ప్రీతి... మీ చర్మ సౌందర్య పోషణ గురించి సరియైన లక్స్ శ్రద్ధ వహించుగాక!

లక్స్ టాయ్‌లెట్ సబ్బు
సినిమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు
4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి. LTS. 146-85 TL

పాకిస్తాన్ ఉద్దేశాలు మనకు చక్కగా తెలుసు

పరిస్థితి మరీ తీవ్రంగా లేదని శ్రీ చవన్ వివరణ

శ్రీనగర్, ఆగస్టు 6— **సరిహద్దుల్లో పాకిస్తాన్ ఇటీవలి చర్యలనుబట్టి, చేసిన ప్రకటనలనుబట్టి వారి ఉద్దేశాలను భారతదేశం చక్కగానే అర్థంచేసుకున్నదని రక్షణమంత్రి శ్రీ చవన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.**

తన గౌరవార్థం కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ చేసిన విందులో ప్రసంగిస్తూ వారు పై విధంగా అన్నారు. భారత సరిహద్దు పై చైనా పాకిస్తాన్లు రెండూ సేనలను సమీకరిస్తున్న ఈ తరుణంలో భారతదేశం స్వయం శక్తిపై ఆధారపడాలని అన్నారు. శ్రీ చవన్ ఇంకా ఇలా ప్రసంగించారు:—"చైనా సేనలు సమీకరిస్తున్న విషయం అంతకంతకు మరింత ధృవపడుతున్నది. చైనావారి ప్రకటనలనుబట్టి చూచినా నిస్సైనిక మండలం అంటూ ఒకటి ఉంది. కాని ఇప్పుడు ఆ మండలంలోకూడా చైనా రాకపోకలు, వార్తా పౌకర్యాలను అభివృద్ధి చేస్తున్నది. చైనాసేనల కేంద్రీకరణను గురించి ప్రకటనలు చేయుడంలో భారతదేశపు భయా దోళనలను కనిపిస్తున్నాయని కొందరు అంటున్నారు. కాని అది నిజం కాదు. సరిహద్దుల్లో ఏం జరుగుతున్నదో ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయడమే ఈ ప్రకటన ఉద్దేశం.

"ఉత్తర సరిహద్దుల్లో తీవ్రంగా సేనలను కేంద్రీకరించింది అంటే, త్వరగా భారతదేశంలోకి చొచ్చుకు వస్తుందని అర్థం కాదు. పరిస్థితి మరీ అంత తీవ్రంగా లేదు.

"ఇప్పుడు జమ్మూ, కాశ్మీర్ సైనికదళాన్ని ఒక శాశ్వతదళంగా పరిగణించి, నిర్వహిస్తారు గనుక ఈ దళంలోవారందరూ దేశంలో ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి."

కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, చైనా పాకిస్తాన్ల బెడదవల్ల ఏర్పడే ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కోడానికి కాశ్మీర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

ఈ సందర్భంలో శ్రీ చవన్‌కు జాతీయ రక్షణనిధి కొరకై రాష్ట్రం తరపున ఒక లక్ష రూపాయలను సమర్పించారు. ఇదికాక ప్రత్యేకంగా ఈశాన్య సరిహద్దుల్లోనూ, లడఖ్‌లోనూ పోరాడిన భారత సైనికుల కోసం ఖర్చు పెట్టడానికి మరొక 50 వేల రూపాయలు కూడా సమర్పించారు.

అంతకుముందు శ్రీ చవన్ శ్రీనగర్ విమాన దళ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ వారు సిబ్బంది సమావేశంలో ప్రసంగించారు. వారు నిన్న సదర్‌ఇరియాసత్ కరణ్‌సింగ్‌ను కూడా కలుసుకున్నారు. కరణ్‌సింగ్ తాను ఇటీవల రచించిన 'భారత జాతీయ తత్వప్రవక్త' అనే గ్రంథాన్ని శ్రీ చవన్‌కు బహూకరించారు.

నిన్న సాయంత్రం రక్షణమంత్రి ప్రభుత్వ రవాణా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఆయనకు రక్షణ నిధికి గానూ నాల్గవ దఫాగా 27 వేల రూపాయలు సమర్పించారు.

పాకిస్తాన్‌చే ఇటలీ జెట్‌ల కొనుగోలు

రాయబారికార్యాలయ ఖండన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 6—పాకిస్తాన్ ఇటలీ జెట్ యుద్ధ విమానాలు సంపాదించినట్లు పేర్కొన్న వార్తలను ఇచ్చట ఇటలీ రాయబారి కార్యాలయ వర్గాలు ఖండించినవి.

కొంతకాలం క్రిందట ఇటలీ జెట్ విమానం ఒకటి, కరాచీ విమానం ఒకటి కరాచీ విమానాశ్రయం మీదుగాపోవడంతో బహుశా అలాంటి వార్తలు వ్యాపించి ఉండవచ్చునని భావిస్తున్నారు.

పాకిస్తాన్ ఇటలీ జెట్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయబోతున్నదనే సూచనలు కూడా లేవని ఇటలీ రాయబారి కార్యాలయ వర్గాలు చెప్పినవి.

వేపరాలలో హత్య!

ప్రొద్దుటూరు, ఆగస్టు 6—జమ్మలమడుగు తాలూకా వేపరాల గ్రామంలో ఇటీవల పుల్లయ్య (70) అనే వ్యక్తిని ఒక కొట్లాటలో కుంటుమళ్ల పెద్దరంగడు (25) రాళ్లతో కొట్టిన ఫలితంగా పుల్లయ్య మరణించినట్లు తెలియవచ్చినది.

హంతకుడు పరారీలో ఉన్నాడట. పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. ఏ. షరీఫ్ దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

శ్రీ మండ్లోయ్‌పై అవినీతి ఆరోపణలు

ప్రత్యేక కాంగ్రెస్ సభలో ప్రస్తావనకు వచ్చే సూచన

ఇండోర్, ఆగస్టు 6—మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అసంతుష్ట వర్గ శాసన సభ్యులు, డాక్టర్ కట్జూ అనుయాయులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. ఎ. మండ్లోయ్‌పై తెచ్చిన అవినీతి ఆరోపణలు, ఈ నెల 9 తేదీనుండి ఢిల్లీలో ప్రారంభం అయ్యే కాంగ్రెస్ ప్రత్యేక సభలో ప్రస్తావనకు రాగలదని భావిస్తున్నారు.

అసంతుష్టవర్గీయులు వారి ఆరోపణలకు మద్దతుగా సాక్ష్యపత్రాలను కూడా సమర్పించినట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్ ప్రత్యేక సభకు హాజరు కావలసిందిగా డాక్టర్ కట్జూను కాంగ్రెసు అధ్యక్షుడు ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు కూడా తెలుస్తున్నది.

అసంతుష్టవర్గీయులు కట్జూ అనుయాయులు మధ్యప్రదేశ్ శాసన సభ-కాంగ్రెస్ పక్ష సమావేశంలో అటోయిటో తేల్చుకొనే నిమిత్తం అధికసంఖ్యలో శాసన సభ్యుల మద్దతు సంపాదించు కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వ రాబడి పెంపుదలకు భూమిశిస్తును హెచ్చించేసుదులు, రవాణా జాతీయం చేసే కార్యక్రమాన్ని ఆటంకంలేకుండా అమలు జరపాలని సూచిస్తున్నారు.

పులివెందులలో పట్టపగలే హత్య

ప్రొద్దుటూరు ఆగస్టు 6—చెర్లోపల్లి వాస్తవ్యుడైన నారాయణరెడ్డి అటు మొన్న పులివెందులలో హోటల్‌లోనికి ప్రవేశిస్తూ ఉండగా అతనిని ఎవరో చంపివేశారట.

జమ్మలమడుగు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎ. సుదర్శన్ దర్యాప్తు జరుపుతున్నారు. (మ. వి.)

మాదన్నగారిపల్లెలో హత్య

ప్రొద్దుటూరు, ఆగస్టు 6— రజకపుత్తిలో ఉగాదాపచ్చి గతినెల 25న కోనాపురం మాదన్నగారి పల్లెలో కొండప్ప (50) ను ముదిగాడు హత్యచేసినాడని తెలియవచ్చింది.

గంగిరెడ్డిపల్లె పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ వి. వి. శాస్త్రి ముద్దాయికోసం తీవ్రంగా గాలిస్తున్నారు. (మ. వి.)

జమ్మలమడుగులో హత్య

ప్రొద్దుటూరు, ఆగస్టు 6—జమ్మలమడుగులో కొందరు హుసేన్‌మియా (35) ను హత్యగావించినట్లును, దర్శి మహబూబ్ (38) ను తీవ్రంగా గాయపరచినట్లును తెలియవచ్చింది. హంతకులు పరారీలో ఉన్నారట. పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. ఎ. షరీఫ్ దర్యాప్తు జరుపుతున్నారు. (మ. వి.)

రొంపను దరిచేరనీయకండి

సేవించండి

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

—కేవలం నివారిణియే కాదు నమ్మకమైన టానిక్కు కూడా!



వాటర్‌బరీస్ కాంపౌండు మీద, తరతరాలుగా, కుటుంబాలు నమ్మకముంచి ఆధారపడడానికిగల అనేక మంచి కారణాలలో నాలుగింటిని ఈ క్రింద ఉదహరిస్తున్నాము.

1. వాటర్‌బరీస్ కాంపౌండులో క్రియోసోట్ మరియు గయాకోల్ గలవు. అవి వాయుతిత్తులను శుభ్రపరుస్తాయి.
2. వాటర్‌బరీస్ కాంపౌండు దగ్గులను శత్వరం ఫలప్రదంగా నిర్మూలిస్తుంది.
3. వాటర్‌బరీస్ కాంపౌండు నివారిణియేగాక నమ్మకమైన టానిక్కు కూడా. శరీర ప్రతిఘటనే శక్తిని పెంపొందించడంలో సాయపడుతుంది.
4. వాటర్‌బరీస్ కాంపౌండు ఆకలిపుట్టిస్తుంది. జీర్ణమగుటలో సాయపడుతుంది. రక్తమును శుభ్రపరుస్తుంది. మరియు ఖనిజలవణముల నష్టమును భర్తీ చేస్తుంది.



వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

వార్నర్-లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలతో యు. ఎస్. ఎ లో స్థాపితము)

WCRY-3-TE

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

★★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 216 విజయవాడ 7-8-1963 బుధవారం 6 పేజీలు 8 న.పై.

"ఆంధ్రప్రభ" చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రూ. న.పై.	పోస్టుద్వారా రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ఆలోచించే యంత్రాలు

బాన్, ఆగస్టు 6:— సాంకేతికంగా ప్రకృతిని మేధను సృష్టించి, దాని ద్వారా కొన్ని చిన్నచిన్న పనులను చేయించటంలో కార్ల్స్రుహి శాస్త్రజ్ఞులు కృతకృత్యులయ్యారు. యంత్రాలకు నేత్రేంద్రియ, శ్రవణేంద్రియ జ్ఞానాన్ని కల్పించి, వారిచేత చదివించటం, తిరిగి చెప్పించటం సాధ్యమేనని వీరు వెల్లడించారు. తమ సిద్ధాంతానికి ఋజువుగా వారు, అంకెలను చదవగల ఒక యంత్రాన్ని ఈ సమావేశంలో ప్రదర్శించారు. ఈ యంత్రం కి పుపేసిన అంకెలను, చేతో వ్రాసిన వాటిని దానంతటదే చదివి చెప్పింది. ఇది సెకనుకు మూడువేల అంకెలను చదువగలదు.

'రాష్ట్ర కాంగ్రెస్ సభ్యత్వంపై శ్రీ బన్సీలాల్ నిర్ణయాలు చెల్లనేరవు'

అప్పీళ్లను పరిశీలించే అధికారం ఎ. ఐ. సి. సి. కి లేదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

బన్సీలాల్‌ను హోంమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రిగాని, కాంగ్రెస్ కార్యవర్గంగాని నియమించలేదని వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 6:—

రాష్ట్ర కాంగ్రెస్ సభ్యత్వ జాబితాలపై ఎ. ఐ. సి. సి. ప్రతినిధి శ్రీ బన్సీలాల్ నిర్ణయాలుచెల్లనేరవని, ప్రదేశ్ కాంగ్రెస్‌వడపోత సంఘం నిర్ణయాలు తుదినిర్ణయాలు కాబట్టి, అప్పీళ్లను పరిశీలించే అధికారం ఎ. ఐ. సి. సి. కి ఎంతమాత్రం లేదని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలను పరిశీలించడానికి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నియమించిందని, శ్రీ బన్సీలాల్‌ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీగాని, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి గాని నియమించలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్యతో కలసి, గతరాత్రి ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డి మద్రాసునుండి విమానంలో తిరిగి వచ్చారు. శ్రీ బన్సీలాల్ నిర్ణయం ఫలితంగా ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలలో ఏర్పడిన నూతన పరిణామాలపై వ్యాఖ్యానించవలసిందని విలేఖరులు కోరగా శ్రీ బ్రహ్మానందరెడ్డి పైవిధంగా అన్నారు.

శ్రీ బన్సీలాల్ నిర్ణయం ఫలితంగా మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య, శ్రీ బ్రహ్మానందరెడ్డి [illegible] త్వంతో సహా, గుంటూరు జిల్లాలో అధికార వర్గానికి చెందిన కాంగ్రెస్ వాదులకా చాలమంది సభ్యత్వం రద్దయిన విషయం తెలిసినదే.

మద్రాసులో శ్రీ కామరాజ్‌తో జరిపిన సంప్రతింపులు గురించి అడిగిన ప్రశ్నలకు సమాధాన మివ్వకుండా ఆర్థిక మంత్రి దాట వేశారు.

కాంగ్రెస్ సంస్థ వ్యవహారాలకు సంబంధించిన సమస్యలపై పత్రికలకు ప్రకటనలు యివ్వరాదని హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తనకు సలహా యిచ్చారని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

శ్రీ బ్రహ్మయ్య, శ్రీ బ్రహ్మానందరెడ్డి గార్లు మద్రాసులో నిన్న శ్రీ కామరాజ్‌తో ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాలను గురించి, ముఖ్యంగా శ్రీ బన్సీలాల్ నిర్ణయం ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించారని తెలుస్తున్నది.

శ్రీ బన్సీలాల్‌ను హైదరాబాద్‌కు పంపడం చెల్లనేరదని భావిస్తున్న ఫలితంగా ఇకముందు తీసికొనే చర్య ఏమిటని ప్రశ్నించగా శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధాన మివ్వలేదు. కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం కూడా లేనప్పుడు మంత్రిగా వుండడానికి అర్హత కలదా ఒక విలేఖరి చలోక్తి విసరగా, తనకీ విషయం అర్థంకావటంలేదని నవ్వుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధాన మిచ్చారు.

1932 నుండి కాంగ్రెస్‌లో సభ్యులుగా వుంటున్నప్పటికీ ప్రాథమిక సభ్యత్వం నుండి తమ [illegible] శ్రీ బన్సీలాల్ [illegible] సమావేశంలో పాల్గొనడానికై ఢిల్లీకి బయలుదేరి వెళ్లగలనని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

చిత్రజగత్తు!



'ఇదిగో, ఇది మినపట్టా? పెసరట్టా?'
'మీ రేది అడిగారు?'
'మినపట్టు...'
'అయితే, అది మినపట్టే....'

ఢిల్లీకి జాదవ్ పయనం

హైదరాబాద్, ఆగస్టు 6:— ప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాదవ్ నేడిక్కడ ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ, పి. ఆర్. ఓ.లు, పోలింగ్ ఆఫీసర్ల నియామకం విషయంలో ఆయా జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లకు తన ఆమోదాన్ని తెలియజేశానని చెప్పారు.

ఆ యా జిల్లాలకు వారు తిరిగి వెళ్లి, పి. ఆర్. ఓ.ల, పోలింగ్ ఆఫీసర్ల పేర్లను ప్రకటించి, ఎన్నికలు ఎలా జరపాలో వారికి వివరిస్తారని శ్రీ జాదవ్ పేర్కొన్నారు.

శ్రీ జాదవ్ షోలాపూర్ నుంచి నేడిక్కడకు తిరిగివచ్చారు. డి. ఆర్. ఓ.లను కలుసుకున్నారు. ఏ. ఐ. సి. సి. సమావేశాలకు హాజరవడానికి ఢిల్లీకి వెళ్లడానికై విమానంలో బొంబాయికి బయలుదేరి వెళ్లారు. ఆగస్టు 14 కు తిరిగి ఇక్కడకు రాగలరు.

ఢిల్లీకి వెళ్ళబోయేముందు ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ ఆగస్టు 5వ తేదీన బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో వీడ్కోలు విందు జరిపారు. ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, గవర్నర్ శ్రీనగేశ్, బూర్గుల, మాడపాటి ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు

పంచాయతీరాజ్ ఫలితాలు ఆశాజనకంగా లేవు

హైద్రాబాద్ ప్రాంతీయ శిబిరాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 6:—

అయిదేళ్ళ క్రితం ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ పథకం, ఈ ఏడాది తొలిదశలో ప్రారంభించిన గ్రామ వలంటీర్ దళాల ఏర్పాటుపథకం ఆశించినంతగా సత్ఫలితాలను సాధించలేకపోయినవని నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఉద్ఘాటించారు.

యథార్థ విషయాలను మనం దాచరాదని, ఈ అతిప్రధానమైన సాధనాలద్వారా పూర్తి విజయాన్ని మనం సాధించలేకపోవడానికి గల కారణాలేమిటో శ్రద్ధగా పరిశీలించాలని, అయితే ఈ రెండు పథకాలు విఫలమయాయని అననని, లోపాలను సరిదిద్దుకొని, పరిస్థితిని మరింతగా మెరుగుపర్చుకోడానికి మనం శాయశక్తులా యత్నించాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

జూబిలీ హాలులో పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యుల ప్రాంతీయ పరిశీలక శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ, గ్రామవలంటీర్ పథకం ఎందువల్ల మరింత కట్టుదిట్టంగా అమలు జరగడం లేదో ప్రతినిధులు అన్వేషించాలని ముఖ్యమంత్రి సూచించారు.

గత అయిదేళ్ళలో పంచాయతీరాజ్ పథకం ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నప్పటికీ, అపూర్వ విజయాలనుసాధించలేకపోవడం జరిగిందని, మహారాష్ట్ర పథకం మరింత మెరుగైనదని, ఈ విషయంలో ఆరాష్ట్రం అన్నిరాష్ట్రాలకంటె అగ్రగామిగాఉన్నదని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎస్. కె. డే కూడా శిబిరంలో ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్, మైసూర్, మహారాష్ట్ర, కేరళ, మద్రాసు రాష్ట్రాల ప్రతినిధులు శిబిరంలో పాల్గొంటున్నారు.

అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజల సహాయ సహకారాలను సమకూర్చుకోడానికి పంచాయతీరాజ్ పథకం ఒక్కటే మార్గమని, మరింత ఉత్తమ పథకం కనుగొనబడేవరకు, ఈ పథకాన్నే కొనసాగించితీరాలని, ప్రస్తుత పరిస్థితులలో ఈ పథకం శ్రేష్ఠతరమైనదని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

సరిహద్దు సమస్య రోజురోజుకూ ప్రమాదకరంగా రూపొందుతున్నదని, పరిస్థితి చాలా క్లిష్టతరంగా ఉన్నదని, ఎప్పుడు తిరిగి దాడి జరుగుతుందో చెప్పలేమని, మనం సర్వదా సిద్ధంగా ఉండాలని, అందుకు గ్రామ వలంటీర్‌దళాలు ఎంతగానో తోడ్పడగలవని ముఖ్యమంత్రి వక్కాణించారు. సరిహద్దులలో జరిగే సంఘటనలను ప్రజలకు ఎప్పటికప్పుడు ఎరుకపర్చగలగాలని, అప్పుడే ఈ దళాలలో విరివిగా ప్రజలు పాల్గొనడానికి ముందంజవేయగలరని అన్నారు.

ప్రజల సహాయ సహకారంతో దేశాభివృద్ధికి పూనుకోని పక్షంలో, ప్రజాస్వామిక వ్యవస్థే దెబ్బతినిపోయే ప్రమాదం సంభవించవచ్చుని. అందువల్ల అభివృద్ధి కార్యక్రమములపట్ల ప్రజల ఆసక్తిని పెంచడానికి, కొంతబాధ్యతను వారికి కలుగజేయడానికి గ్రామ వలంటీర్‌దళాలు ఉద్దేశింపబడిన వన్నారు.

గ్రామ వలంటీర్ దళాలు, రక్షణ [illegible] బ్యాంకుల ద్వారా ప్రజలలో పొదుపుకోత్సాహం కలుగజేస్తే, అధికోత్పత్తి సాధనకు మరింత కట్టుదిట్టంగా కృషిచేయాలని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

పంచాయతీరాజ్ సంస్థలకు మరింత అధికారాలను సమకూరుస్తామన్నారు.

గ్రామీణ, మధ్యరకం పరిశ్రమలు ప్రజా సమస్యలను పరిష్కరించగలవని, ఈ వ్యవహారాల పరిశీలనకు ఇండియా ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

పంచాయతీరాజ్ ప్రవేశపెట్టి అయిదేళ్ళయినా గణనీయమైన ఫలితాలను ఎందుకు సాధించలేకపోయామో మనం ఇప్పుడు తిరిగి పరిశీలించి లోపాలను తెలుసుకొని, వాటిని చక్కదిద్దడానికి ప్రయత్నించవలసిన సమయమాసన్నమైనదని శ్రీ సంజీవరెడ్డి [illegible].

కేంద్రమంత్రి ప్రసంగం

కేంద్రమంత్రి శ్రీ డే ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య పోషణను ఎలా సాధించడమన్నదే ఈ (మిగతా 4 వ పేజీలో)

హైదరాబాదునుంచి ఢిల్లీకి రాష్ట్రపతి పయనం

గవర్నర్ ప్రభృతుల వీడ్కోలు

హైదరాబాద్, ఆగస్టు 6:— రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పదిహేను రోజులపాటు తమ దక్షిణాది విడిది 'రాష్ట్రపతి నిలయం'లో మకాం చేసిన అనంతరం ఈ ఉదయం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ప్రత్యేక విమానం 'రాజహంస'లో ఆయన ప్రయాణించారు. మూడువారాలపాటు ఉండ

[మిగతా 3 వ పేజీలో]

'ఆంధ్ర ముందడుగు'

హైదరాబాద్, ఆగస్టు 6:—ఎంతో ఉత్తేజకరంగా ఉండే శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోపన్యాసాన్ని విని పదిహకాశాన్ని కోల్పోయినట్లు భావిస్తున్నానని ఇక్కడ ప్రాంతీయ పరిశీలక శిబిర ప్రారంభోత్సవానికి రెండు గంటలు ఆలస్యంగా వచ్చిన కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే పేర్కొన్నారు.

అకారాది క్రమంలో రాష్ట్రాలలో ఆంధ్ర ప్రథమ స్థానాన్ని ఆక్రమించడమే కాకుండా, ఇంకా అనేక విషయాలలో తొలిస్థానాన్ని పొందిందని, దావాపు అన్ని కొత్త కార్యక్రమాలు చేపట్టడంలో ముందంజవేసిందని, ఆంధ్రపేరు తలుచుకున్నా, లేక ఆంధ్రను గురించి మాట్లాడినా రక్తం ఉప్పొంగుతుందని, ఆంధ్రను గురించి తరుచు తాను చెప్పినప్పుడు శ్రీ సంజీవరెడ్డి పేరును కూడా ఇతర ప్రాంతాలలో పేర్కొంటూ ఉంటానని శ్రీ డే వివరించారు.

ఇండియా రక్షణకు సోవియెట్ సహాయం

ఇతోధికంగా లభించగలదని శ్రీ ఆర్. కె. నెహ్రూ ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 6:—

భారతదేశ రక్షణకు ఆర్థికాభ్యున్నతికి సోవియెట్ యూనియన్ సహాయపడగలదని, సోవియెట్ యూనియన్ నాయకులు, శ్రీ ఆర్. కె. నెహ్రూకు హామీ ఇచ్చినట్లు నేడిచ్చట తెలియవచ్చింది.

ఒకవేళ కొలంబో ప్రతిపాదనలను చైనా అంగీకరించినప్పటికీ అది, భారతదేశాన్ని బల ప్రదర్శనద్వారా, దురాక్రమణద్వారా బెదిరించినట్లయితే, ఆ బెదిరింపులకు ఇండియా లొంగిపోయి, సంప్రతింపులు ప్రారంభింపబోదని శ్రీ ఆర్. కె. నెహ్రూ, తన పర్యటన సందర్భంలో వెలువరించినట్లు తెలియవచ్చింది.

భారతదేశ రక్షణకు ఆర్థికస్తోమతను ఇనుమడింపచేయడానికి సోవియెట్ యూనియన్ సహాయంచేయగలదని, రష్యా, తన సహాయ కార్యక్రమాన్ని విరమించుకొనే ప్రసక్తి లేదని, ఆయనకు సోవియెట్ ప్రభుత్వం హామీ ఇచ్చింది.

శ్రీ ఆర్. కె. నెహ్రూ, తూర్పుయూరోపియన్ పశ్చిమరాజ్యాల పర్యటన ముగించుకొని నిన్ననే ఇచ్చటకు తిరిగివచ్చారు. ఆయన, భారత దేశ శాంతి, తటస్థవిధానాలు మారబోవని, ఆ యా దేశాలకు తెలియచేశారు.

సోవియెట్ యూనియన్, తన శాంతి, సహజీవన విధానాన్ని ఎట్టిపరిస్థితులలోను మార్చుకొనబోదని ఆయనకు సోవియెట్ నాయకులు స్పష్టీకరించారు.

భారత—చైనా సరిహద్దు వివాదంపట్ల సోవియెట్ యూనియన్ తటస్థవైఖరిని అనుసరింపగలదని, తనశాంతియుత విధానానికి అనుగుణంగా, శాంతియుతంగా ఈ సమస్య ఉభయ దేశాలకు గౌరవప్రదమైన పద్ధతిలో పరిష్కరింపబడాలని వాంఛిస్తున్నదని, శ్రీ ఆర్. కె. నెహ్రూ అభిప్రాయపడుతున్నారు.

చైనా దురాక్రమణకు బలప్రదర్శనానికి బెదిరింపులకు తల ఒగ్గి ఇండియా ఎంతమాత్రం, చైనాతో సంప్రతింపులు ప్రారంభింపబోదని, గౌరవప్రదంగా శాంతియుతంగా సరిహద్దు సమస్య పరిష్కరింపుకొనడానికి, ఇండియా ఎప్పుడూ సంసిద్ధమేనని శ్రీ ఆర్. కె. నెహ్రూ ఆ యా రాజ్యాలవారికి స్పష్టీకరించారు.

ఇండియా శాంతి తటస్థవిధానాలలో మార్పు కలగబోదని ఆయన తెలియచేశారు.

అమెరికా బ్రిటన్‌లతో ఇండియా కావించుకొన్న సమష్టి విమాన విన్యాసశిక్షణ ఏర్పాట్లు గురించివాయిస్ ఆఫ్ అమెరికాగురించికమ్యూనిస్టు దేశాల ప్రభుత్వాధినేతలెవరూ, శ్రీ ఆర్. కె. నెహ్రూతో ప్రస్తావించలేదని, తెలియవచ్చింది.

అయితే, ఈ దేశాలలోని పత్రికలు మాత్రం, భారతదేశంలో సమష్టి విమాన విన్యాసాలు, భారత దేశ తటస్థవిధానాన్ని బలహీన పరచగలవని, అభిప్రాయపడుతున్నాయి.

పశ్చిమదేశాల సహాయాన్ని ఇండియా స్వీకరించడం గురించి కూడా కమ్యూనిస్టు దేశాల నాయకులు వ్యాఖ్యానించలేదు.

చైనా, పాకిస్తాన్‌లమధ్య ఇటీవల హెచ్చిన సన్నిహితసంబంధాలను గురించి, శ్రీ ఆర్. కె. నెహ్రూ, కమ్యూనిస్టుదేశాల నాయకులతో జరిపిన సంభాషణలలో ప్రస్తావనకు వచ్చింది. ఇందుకు ఇండియా వెలిబుచ్చుతున్న ఆందోళనను కమ్యూనిస్టుదేశాలనాయకులు అర్థంచేసుకొని తమ ఆందోళనను వ్యక్తంచేశారు.

పశ్చిమరాజ్యాల సైనికకూటమిలో చేరిన పాకిస్తాన్ వంటిదేశం, చైనాతో చేతులుకలపడం ఎంతైనా వున్నదని శ్రీ ఆర్. కె. నెహ్రూ, కమ్యూనిస్టుప్రభుత్వాలనాయకులమవివరించారు.

భారతదేశ ఉత్తరసరిహద్దులవద్ద చైనా సైనికుల కేంద్రీకరణపట్ల, కమ్యూనిస్టు దేశాల నాయకులు తమ ఆందోళన వెలిబుచ్చారు.



బ్యాటరీతో నడిచే రైలుబండి: ఆంధ్ర యువకుని నిర్మాణ నైపుణి

(ఆంధ్రప్రభ విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 6:— కొంతకాలం క్రితం రైలు ఇంజన్ నిర్మించి తన ప్రతిభను నిరూపించిన శ్రీ పెన్మెంట నారాయణరావు (21) బ్యాటరీ సహాయంతో నడిచే రైలు పెట్టెను కూడా తయారుచేశాడు.

ఇక్కడికి ఆరుమైళ్ళ దూరంలోవున్న ధవళేశ్వరంలో ఆయన నిర్మించిన రైలు పెట్టెను నిన్న పత్రికా ప్రతినిధులకు చూపారు. ఒక బటన్ నొక్కితే రైలు ముందుకు పోతుంది. మరొక బటన్ నొక్కితే వెనక్కి వస్తుంది. దీనిని విద్యుచ్ఛక్తి సహాయంతో నడపవచ్చునని, తీరికవేళల పనిచేస్తూ దీనిని అయిదు నెలల కాలంలో పూర్తిచేశానని, దీనిని తయారు చెయ్యడానికి 450 రూపాయలు ఖర్చు అయిందని శ్రీ నారాయణరావు చెప్పారు.

సరిహద్దు ప్రాంతంలో పౌరరక్షణ చర్యలు

చైనా ప్రమాదం దృష్ట్యా మరింత పటిష్ఠతరం చేయబడుతున్నట్లు వార్త

గౌహతి, ఆగస్టు 6:—

ఉత్తర సరిహద్దు ప్రాంతమంతట, విమానదాడులనుండి రక్షణతో పాటు అన్ని విధాలైన పౌరరక్షణ చర్యలు పటిష్ఠం చేయబడుతున్నట్లు యిచ్చటకు సమాచారం చేరింది.

చైనా, పాకిస్తాన్ బెదిరింపుదృష్ట్యా, పౌర రక్షణచర్యలు గైకొనడంలో ఏమాత్రం అలసత్వం చూపరాదని, జిల్లా అధికారులందరికీ, ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

సరిహద్దుల వద్దగల జిల్లాలను అనేక మండలాలుగా విభజించి, ఒక్కొక్కమండలానికి ఒక్కొక్క వార్డెన్ నియమింపబడ్డాడు. వీరు, పౌరరక్షణ ఏర్పాట్లపై ఆధిపత్యం వహిస్తున్నారు.

హోంగార్డులుగా, అగ్నిమాపకదళ కార్యకర్తలుగా, ప్రథమ చికిత్సాదళ సభ్యులుగా అనేక మందికి శిక్షణ యివ్వబడింది. తమ బాధ్యతలను స్వీకరించవలసినదిగా వీరికి అవకాశం ఇవ్వబడి, ఆ బాధ్యతలను వీరికి అప్పగిస్తున్నారు.

తూర్పుపాకిస్తాన్, పశ్చిమ బెంగాల్ సరిహద్దులవద్ద గస్తీ ఏర్పాట్లు

కలకత్తా, ఆగస్టు 6:— తూర్పుపాకిస్తాన్ పశ్చిమ బెంగాల్ సరిహద్దుప్రాంతంలో, గస్తీచర్యలకై పటిష్టమైన చర్యలు గైకొనబడినట్లు ముఖ్యమంత్రి శ్రీ సేన్, నేడు శాసనమండలి సభ్యులకు తెలియజేశారు.

దీని కొరకు, ప్రభుత్వం పోలీసు శాఖను పునర్వ్యవస్థీకరించిందని, ఆయన వివరించారు.

తూర్పు పాకిస్తాన్ పశ్చిమ బెంగాల్ సరిహద్దులకు అభిముఖంగా పాకిస్తాన్ సైనిక దళాల కేంద్రీకరణను గురించి చర్చించవలసిందిగా ప్రతిపక్ష సభ్యుడు శ్రీ సన్యాల్, ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెబుతూ, ఇదికేంద్రప్రభుత్వానికి సంబంధించిన సమస్యలని, సరిహద్దులవద్ద ఎట్టి పరిణామాలు పొడ చూపినా, ఎప్పటి కప్పుడు రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి తెలియ జేస్తున్నదని, పాకిస్తాన్ సైనికుల కేంద్రీకరణ విషయమై రాష్ట్రప్రభుత్వానికి సమాచారం అందలేదని, ఒక్కొక్కప్పుడు పాకిస్తాన్‌పోలీసులను చూచి, సైనికులుగా పొరబడడానికి అవకాశం కలదని వివరించారు.

చైనీస్ గూఢచారి చర్యలు

(ఆంధ్రప్రభ ప్రత్యేకవిలేఖరి)

లండన్, ఆగస్టు 6:— చైనా తనకు అవసరమైన గూఢచారిచర్యలు కొనసాగించుకునే విషయంలో రెండేండ్లక్రితంవరకు ఎక్కువగారష్యా, తూర్పుయూరప్ దేశాలపైన ఆధారపడుతూ వచ్చింది.

అయితే గత [illegible] ఇందుకు అవసరమైన ఏర్పాట్లను స్వంతంగానే చేసుకుంటూ పథకాలు, వ్యూహాలు పన్నడం మొదలుపెట్టింది. రష్యా, తూర్పుయూరప్ దేశాలలోను, కమ్యూనిస్టేతర దేశాలలోను గూఢచారి చర్యలను సాగించడం చైనా తన లక్ష్యంగా పెట్టుకున్నది.

మాస్కోతో తనకు ఏర్పడిన సిద్ధాంత విభేదాలలో తమవైఖరిని సమర్థించే తూర్పు, పశ్చిమ యూరప్ కమ్యూనిస్టు ఏజంట్లను ఇప్పుడు చైనీస్ చేర్చుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఇలా చేర్చుకోడంలో వారు, యూరప్ ఫ్యాక్టరీలలో శిక్షణపొందుతున్నట్టి లేదా విశ్వవిద్యాలయాలలో చదువుకుంటున్నట్టి భారతయువకులకోసం ప్రత్యేకంగా గాలిస్తున్నట్లు తెలుస్తున్నది.

పశ్చిమయూరప్‌లో సొరుగా గూఢచారి కార్యక్రమాలు కొనసాగించడానికి జెనీవాలో ఒకప్రత్యేక గూఢచారి కేంద్రం ఉన్నది. రెండుసంవత్సరాల క్రితం లావోస్ సమస్యపై జెనీవాలో జరిగిన మహాసభకు హాజరైన ఉన్నతస్థాయి చైనీస్ ప్రతినిధివర్గమే ఈ గూఢచారి కేంద్రానికి పునాదులు వేసింది.

వీటితోపాటు చైనా, తన రేడియోలో ఇండియాకువ్యతిరేకంగా పెద్దపెట్టున ప్రచారం ప్రారంభించింది. పెకింగ్ రేడియో 1959 నుంచి హిందీలో ప్రసారాలను ప్రారంభించింది. ఇప్పుడు అదనంగా తమిళంలోకూడా ప్రసారాలు ప్రారంభించి అవిధింగా ఇండియాకు వ్యతిరేక ప్రచారాన్ని మరింత పెద్దఎత్తున కొనసాగించడానికి పూనుకున్నది. ఈ ప్రసారాలు తమిళభాష గల లక్షలాది సింహళీయులు వినడానికి అవకాశం ఏర్పడింది. అంతేకాదు, మలయాలో దాదాపు 7,50,000 మంది భారతీయులు, పాకిస్తానీలు ఉన్నారు. వీరిలో నూటికి 90 మంది పూర్వం దక్షిణభారతం నుండి వెళ్ళినవారు. వీరిలో ఎక్కువమంది తమిళులు. చైనా తనరేడియో ప్రసారాల ద్వారా వీరందరిలోను ఇండియాకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నది.

చైనాకు 17 ఆధునిక జలాంతర్గాములు ఉన్నట్లుకూడా తెలియవచ్చింది.

అయితే ఇవి సంప్రదాయసిద్ధమైనవేతప్ప అణుశక్తితో కూడినవి కావని భావించబడుతున్నది. సముద్రతీరంలో శిక్షణకోసం ఉపయోగించే మరో 12 చిన్నరకం జలాంతర్గాములు కూడా చైనాకు కలవట. ఇవన్నీకూడా ఇంతకు ముందు రష్యావి అని తెలుస్తున్నది.

ఈ జలాంతర్గాములలో కొన్ని ఇప్పుడు మధ్యధరా సముద్రప్రాంతంలో ఉన్నట్లు, అల్బేనియా వార్తాపత్రిక 'బష్కీమీ' అందజేసిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ప్రాక్ పశ్చిమ దేశాల మధ్య స్నేహాభివృద్ధి

అణ్వస్త్ర నిషేధ సంధి దృష్ట్యా మాస్కోలో విదేశాంగమంత్రుల చర్చలు

మాస్కో, ఆగస్టు 6:—

అణ్వస్త్రనిషేధ సంధిపత్రంపై సంతకాలుచేసిన అనంతరం ప్రాక్, పశ్చిమదేశాల సంబంధబాంధవ్యాలను అభివృద్ధిపరచడానికి తగు మార్గాలను అన్వేషించేనిమిత్తం అమెరికా, రష్యా, బ్రిటన్ విదేశాంగమంత్రులు నేడిక్కడ సమాలోచనలు జరిపారు.

నిన్న శ్రీ డీన్ రస్క్, లార్డ్ హోం విడివిడిగా రష్యన్ విదేశాంగమంత్రి శ్రీ ఆంద్రీ గ్రోమికోను కలుసుకుని చర్చలు జరిపారు. సంతకాలు చేసే ముందు శ్రీ కృశ్చేవ్‌తో మంతనాలు జరిపారు.

మరొక విదేశాంగ మంత్రుల సమావేశానికి గాని, లేదా 'శిఖరాగ్ర స్థాయి' సమావేశానికి గాని మూడు అగ్రరాజ్యాలు చర్య ప్రణాళికను తయారుచేస్తున్నట్లు పరిశీలకులుభావిస్తున్నారు.

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధసంధి, హఠాత్ దండయాత్రల నుంచి రక్షణ చర్యలు, ఉత్తర అట్లాంటిక్, వార్సా సంధి రాజ్యాల మధ్య నిరాక్రమణ ఒప్పందం ఈ మూడు విషయాలను గూర్చి విదేశాంగమంత్రులు చర్చిస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ ఢిల్లీ ప్రయాణం

మద్రాసు, ఆగస్టు 6:— మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె.కామరాజ్ నేటిసాయంత్రం ఢిల్లీ వెళ్లారు.

ఆయన ఈ నెల 9, 10, తేదీలల్లో అక్కడ జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశంలో పాల్గొంటారు. ఆగస్టు 11 వ తిరిగి మద్రాసు వస్తారు.

హాయితీపై ప్రవాస విప్లవసైనికులదాడులు

శాంటాడొమింగో, ఆగస్టు 6:— హాయితీ ఉత్తరప్రాంతంలోని మూడు పట్టణాలను ప్రవాసంలోవున్న హాయితీ విప్లవ కారులకు చెందిన దళాలు ఆక్రమించుకొన్నవని ప్రవాస విప్లవోద్యమ నాయకుడు శ్రీ పాల్‌వెర్నా నేడు ప్రకటించారు.

దాదాపు 500మంది విప్లవ సైనికులు ఈ దాడిలో పాల్గొన్నారని, వారికి నష్టమేమైనా సంభవించినదీ వివరాలు ఇంకా తెలియవని ఆయన అన్నారు.

ఏజెంట్లు కావలెను

మా క్రొత్త ఆకర్షణీయమైన డిజైన్ల ఫొటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఏజంట్లు కావలెను. దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి.

CHIDAMBARAM LITHO PRESS, Post Box No. 43, SIVAKASI.

సంగ్రహ ప్రకటనలు

మెషినరీ

స్ప్రే పెయింటింగుకు, పెట్రోలు బంకులకు మరియు కర్మాగారములకు ఉపయోగించు ఎయిరు కంప్రెస్సర్లు రెడీస్టాకునుండి దొరకును. సంప్రదించండి. షా ఇంజనీరింగ్ కో, —334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1

ఏజెంట్లు కావలెను

1964 బొమ్మ కాలెండర్లు క్యాన్వాస్ చేయుటకు ఏజంట్లు కావలెను. వీడి చిత్రములు కూడ ఉన్నవి. వివరములకు:—

SHREE ARUNA OFFSET PRINTERS, P.B. No. 47, Madurai, Phone No. 2844.

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. దివ్యమైన డిజైన్లు ఆకర్షణీయమైన కమిషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:

Shivaji Calendar Manufacturing Company, Post Box No. 103, Sivakasi

PERSONAL

ఎట్టిదృష్టి దోషమైనా, దృష్టి పరీక్షణ యంత్రంతో కనుగొనబడి సరైన కళ్ళజోడు ఇవ్వబడును. రిఫ్రాక్షను ఏ. శ్రీనివాసన్, డి. ఒ. ఎస్‌సి., గారిచే చూడబడును. ఆంగ్లో అమెరికన్ ఆప్టికల్ కం., 68, కమర్షియల్ వీధి. బెంగుళూరు—1. ఫోన్ 4229.

EDUCATIONAL

ఎం. ఏ., బి. ఏ., బి. కాం., బి. ఎస్‌సి., '64కు మా ప్రాతనమైన, మిక్కిలి పొదుపైన "పర్సస్—స్కీము" తో కూర్చొనండి — చదువుకు సహాయముతోబాటు ఎన్‌రోల్‌మెంటుకు తోడ్పడును. ప్రాస్పెక్టసుకు 75 న. పై. ఎం. ఓ. ద్వారా పంపండి. కాంతి ట్యుటోరియల్స్, హనుమాన్‌పేట, విజయవాడ—3.

పుస్తకములు

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6— ఎలెక్ట్రికల్ భాగము రు 6, స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, మెకానిక్స్ గైడ్ రు. 5, అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ ఎం. ఇ. చింతగుంటపాలెం, [illegible] పోస్టు (కృష్ణాజిల్లా).

కావలెను

పశ్చిమగోదావరి జిల్లా, పెనుగొండ బి. ఎస్. ఎ. ఆర్. హైస్కూలునకు (1) ఒక జానియరు తెలుగుపండిట్ (2) ఒకలెక్చరర్ బి. యిడి., వెంటనే కావలయును. దరఖాస్తు 10—8—63 తేదీ లోపుపంపవలయును. ఒక కాపీ తణుకు విద్యాశాఖాధికారిగారికి పంపవలయును.

కరస్పాండెంటు.

మెట్రిక్యులేషన్‌కు సమానమైన అర్హతగల స్త్రీ, పురుషులనుండి టెలిగ్రాఫిస్టులు, పిన్సర్స్, వైర్‌లెస్‌ఆపరేటర్లు, టెలిఫోన్ ఆపరేటర్లు ఉద్యోగులుగా ట్రెయినింగ్ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. నెలకు 125 నుండి 220 రూ. లు జీతముగల ఉద్యోగములు పొందవచ్చును. 25 న. పై. లు పంపిన దరఖాస్తులు, పూర్తి వివరములు పంపబడును. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలికెమ్యూనికేషన్స్, ఇన్నీసుపేట, రాజమండ్రి—2.

శ్రీ కందుకూరి వీరేశలింగం డాక్యుమెంటరీ చిత్రం

నిర్మాణానికి కేంద్ర ఫిలింశాఖ సన్నాహాలు

హైదరాబాద్, ఆగస్టు 6:— వ్యక్తిగా కందుకూరి వీరేశలింగం పంతులు జీవితానికి సంబంధించిన డాక్యుమెంటరీని ఇండియా ప్రభుత్వ ఫిలిం డివిజన్ నిర్మించవున్నది. తదన, ఇతర ఏర్పాట్లు ఖరారైనవి. త్వరలో షూటింగును ప్రారంభిస్తారు. ఇందుకయ్యే ఖర్చులో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరిసగం భరిస్తాయి.

అస్సాం వరదలు

క్లిష్టసమస్య అని డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

గౌహాతి, ఆగస్టు 6:— అస్సాం వరదల సమస్య అతి క్లిష్టమైన సమస్య, దానిని అతి త్వరలో పరిష్కరించాలని కేంద్ర సేద్యపునీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ పేర్కొన్నారు. మూడు రోజులపాటు మంత్రి వరద ప్రాంతాలలో పర్యటించారు. బ్రహ్మపుత్ర వరదలను నిరోధించడం కష్టమని, వరదలవల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి మాత్రమే వీలవుతుందనీ వివరించారు.

మంత్రులపర్యటన కార్యక్రమాలు

హైదరాబాద్, ఆగస్టు 6:— ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆగస్టు 8 న భువనగిరికి కారులో వెడతారు. అదేరోజున తిరిగి వస్తారు.

ఎక్సైజుమంత్రి శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు 8 న ఢిల్లీకి విమానంలో వెడతారు. 12 న ఇక్కడకు తిరిగి వస్తారు.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర

శ్రావణ బహుళ విదియ

1963 ఆగస్టు 7, బుధవారం

బహుళ విదియ ప 12—4 వరకు

శతభిషం రా 10—39 వరకు

వర్జ్యం తె. 4—52 మొదలు 7—52

పురాణాల ప్రాముఖ్యం

ప్రతి పురాణానికీ మూలభూతమైన సత్యం వున్నది. పురాణాల ముఖ్యోద్దేశ్యం జనులకు ఉదాత్త తత్వార్థాన్ని భిన్నరీతుల బోధించడమే. వానిలో చారిత్రక సత్యం లేకపోయినా అవి బోధించే ఉన్నతసత్యం వరకూ పురాణాలు మనకు పరమ ప్రమాణాలే. — శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 7, బుధవారం

చరిత్రాత్మకమైన ఒడంబడిక

అణ్వస్త్ర పాటవపరీక్షల పాక్షిక నిషేధానికి సంబంధించి రెండు వారాల క్రిందట రష్యన్, అమెరికన్, బ్రిటిష్ ప్రతినిధులమధ్య కుదిరిన ఒప్పందంపై అధికారికంగా మొన్న మాస్కోలో సంతకాలు జరిగాయి ఉత్సాహపూర్వకమైన హర్షధ్వానాలమధ్య మూడు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులూ ఒడంబడిక పత్రంపై సంతకాలు చెయ్యగా, రష్యా ప్రధాని శ్రీ కృశ్చెవ్, మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్ అత్యంతాసక్తితో ఆ మహోత్సవాన్ని వీక్షించారు.

మన భారతప్రధాని శ్రీనెహ్రూ చెప్పినట్టు, అత్యంతవిశిష్టమైన సంఘటన ఇది. శాంతిప్రియులకరికీ ఆనందభరితులను జేసే సందర్భం. ప్రపంచానికి యుద్ధప్రళయం తెచ్చిపెట్టాలని ఉబలాటపడే చైనా అధినేతలకు మాత్రం ఈ ఒడంబడిక కంటకప్రాయంగా వుండడంలో ఆశ్చర్యంలేదు. తా మభిలషించే ప్రళయం ఈ ఒప్పందం మూలంగా దూరమై పోతున్నదే యని వారి బాధ.

యుద్ధప్రళయంద్వారానే తమ కమ్యూనిస్టు విప్లవం విజయవంతమై విశ్వవ్యాప్తి నొందుతుందని ఉన్మత్తులై వారొక పిచ్చిలెక్క వేశారు. కాని ఈ అణుశక్తియుగంలో యుద్ధప్రళయాన్ని ఆహ్వానించడం సర్వనాశాన్ని కల్పించుకోడమేనని శ్రీ కృశ్చెవ్ బాగా గ్రహించాడు. కనుకనే సహజీవనసిద్ధాంతాన్ని ప్రతిపాదించింది. అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధానికి అమెరికా, బ్రిటన్‌లతో ఈ ఒప్పందం కుదుర్చుకోడానికి సంసిద్ధు డయ్యాడు. అంటే అతడు తన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని వదులుకున్నాడని కాదు. సహజీవన పరిస్థితులలోనే కమ్యూనిస్టు విప్లవం కేపిటలిజం తోడి పోటీలో తననిసర్గశక్తిసామర్థ్యాలచే విజయవంతం కాగలదని అతని విశ్వాసం.

కేపిటలిజం, కమ్యూనిజంల పోటీఫలితాలు తుద కేరూపాన పర్యవసించినా, ఆ పోటీ సహజీవన పూర్వకమైన శాంతి పరిస్థితులలోనే కొనసాగవలసివుంటుదని అంగీకరించక తప్పదు. లేనియెడల ఈ అణ్వస్త్రయుగంలో అసలు మానవజాతి మనుగడకే ముప్పువాటిల్లే ప్రమాదమున్నది. మానవజాతే సర్వనాశమైపోయిన పిమ్మట ఇక ఇజములకు మాత్రం తా వెక్కడ?

రష్యా, చైనాల పరస్పర సంబంధాలు ఈ ఒప్పందం కుదిరిన తర్వాత మరింత బెడిశాయి. చైనా సామ్రాజ్యతత్వాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా జంకుగొంకులులేకుండ బాహాటంగా ఖండించింది. శ్రీ కృశ్చెవ్‌ను పదచ్యుతుని చేస్తేతప్ప తమకు సోవియెట్ కమ్యూనిస్టుపార్టీతో పొత్తుకుదరదని చైనీస్ కమ్యూనిస్టుపార్టీ బరితెగి మాట్లాడడానికి వెంకోచించలేదు. ఉభయులమధ్య తెగతెంపులు దీని మూలంగా ఖాయపడిపోయినట్లే!

రష్యా, అమెరికా, బ్రిటన్‌ల మధ్య ఇప్పుడు కుదిరిన ఒప్పందం భూగర్భంలో అణ్వస్త్రపాటవ పరీక్షలకు వర్తించదనేమాట వాస్తవమే. ఇదివరకే తయారై వున్న అణ్వాయుధాలను అవసరమనుకున్నప్పుడు ప్రయోగించడానికికూడా ఈ ఒడంబడిక అడ్డంరాదు. కాని, అట్టి విపరీత పరిస్థితులను నివారించడానికి అనుకూలవాతావరణాన్ని ఈ ఒప్పందం కల్పిస్తూవున్నది. ఆరు సంవత్సరాలుగా కుదరక నానా చిక్కులూ పెట్టుతూ వుండిన సమస్య ఈ నాటికి కుదిరిందంటే అక్కడికదే ఘనవిజయం కాదా?

ఆకాశంలో, భూమిమీద, సముద్రంపైన, సముద్రగర్భంలో అణ్వస్త్ర పాటవపరీక్షలు ఈ ఒడంబడిక ఫలితంగా ఒక్కపెట్టున ఆగిపోనుండడం వల్ల మానవజాతికి కలుగగల ఉపకారం ఇంతాఅంతాకాదు. అణ్వస్త్ర పాటవపరీక్షల మూలంగా ఉత్పన్నమౌతున్న విషధూళి వాతావరణంలో మిశ్రితమై మానవజాతి భవిష్యత్సంతతికి తీరనిహాని కల్పించగలదని అణువైజ్ఞానికులంతా ఒక ప్రక్క ఘోష పెట్టుతున్నారు. కాని, తీవ్రస్పర్థాళువులైన రాజకీయతజ్ఞులది పెడచెవిని పెట్టి, అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఒకరినిమించి ఒకరు యథేచ్ఛగా కొనసాగించుకుంటూ పోవడానికే ప్రవృత్తులయ్యారు. ఇందువలన ఇప్పటికే మానవజాతి కెంతహాని వాటిల్లివుంటుందో చెప్పలేము. ఈ నాటి కైనా ఈ ఒప్పందం కుదిరినందువల్ల ప్రతి మానవ కుటుంబం ఇకమీద మానవ కల్పితమైన విషవాతావరణంచే తమ భవిష్యత్సంతానం అపకృతి పొందగలదనే భయం లేకుండా జీవించవచ్చునని బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డుహోం మొన్నసంతకాల సమయంలో అన్నమాటలు ఈ సందర్భంలో గమనించదగినవి.

భూగర్భంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపైన కూడా త్వరలో ఒప్పందం కుదరవలసిన అవసరం వున్నది. అంతేకాదు; ఇప్పుడు కుదిరిన ఒప్పందాన్ని ఇతరరాజ్యాలు కూడా ఆమోదించి అందుకు కట్టుబడివుండేటట్లు కృషిచేయవలసిన బాధ్యత కూడా అగ్రరాజ్యత్రయానికి కలదు. ముఖ్యంగా ఇటు చైనా, అటు ఫ్రాన్సు ఈ కట్టుబాటు కంగీకరించే ధోరణిలో లేవు.

చైనా ప్రస్తుతం ఎవరు చెప్పినమాటా ఖాతరుచేసేటట్టు కనిపించదు. ఆత్మవినాశకరమైన సిద్ధాంతాన్ని పట్టుకొని వ్రేలాడుతూ అది ఎటి విపరీత చర్యలకైనా దిగవచ్చు. రష్యా, అమెరికా, బ్రిటన్‌ల మధ్య సాన్నిహిత్యం అంతకంత కెక్కువ కావడ మొక్కటే దానికి విరుగుడు. ఇక, అణ్వాయుధశక్తితో ఫ్రాంసును అగ్రరాజ్యంగా రూపొందించుకోవాలని వేగిరపడుతున్న ప్రెసిడెంటు డిగోల్‌కూడా నిజానికొక కొరపన కొయ్యయే. అణ్వస్త్రపాటవపరీక్షలపట్ల మిత్రరాజ్యసమితిలో ఇకమీద మరింత విజృంభించగల వ్యతిరేకభావప్రాబల్యమే నెమ్మదిగా అతనిని అంకెకు తీసుకురావాలి.

సవరణ

జులై 30 వ తేదీ ఆంధ్రప్రభ 2 వ పేజీలోని అసెంబ్లీ గ్యాలరీ శీర్షికక్రింద తణుకుతాలూకా గ్రామం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ గురించిన వార్తలో గ్రామంపేరు "కొమ్మర" అని వుండడానికిబదులు "కోమర్రు" అని పొరబాటు దొర్లింది. పాఠకు లీ సవరణను గమనింతురుగాక — ఎడిటర్.

మిత్రరాజ్య సమితి, ఆగస్టు 6:— జాతి వివక్షణ ఉద్యమం నిరోధించే నిమిత్తం దక్షిణాఫ్రికాకు యుద్ధ ఆయుధాలు సరఫరా చేయకూడదని భద్రతా సంఘాన్ని కోరగలరని తెలుస్తున్నది.

సహాయ నిరాకరణవాది

హైదరాబాద్, ఆగస్టు 6:— తన జీవితంలో తానెప్పుడూ సహకారవాదిని కాదనీ, సహాయ నిరాకరణవాదినిమాత్రమేనని నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అంగీకరించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుకు ప్రారంభోత్సవం చేస్తూ, స్వాతంత్ర్య సమరంలో స్వర్గీయ కళా వెంకటరావు, శ్రీ బి. ఎస్. వెంకటరత్నం ఎంటివారు సహాయ నిరాకరణ వాదులుగానే కాకుండా, సహకార వాదులుగా కూడా పనిచేసి, ఆ రంగంలో కూడా ఎంతో సేవచేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మట్టిపాత్రలో నాణెములు

మొరాదాబాద్, ఆగస్టు 6:— మొరాదాబాద్ జిల్లా చిచెరి గ్రామంలో ఒక రైతు పొలం దున్నుతుండగా ఒక మట్టిపాత్ర బయటపడింది. ఆ పాత్రలో దాదాపు మూడువందల వెండి నాణెములు ఉన్నాయి. అవి ప్రాచీన కాలంనాటివని విశ్వసిస్తున్నారు.

ప్రక్క పొలాలలోని రైతులు ఇది చూచి అక్కడికి పరుగెత్తుకుంటూ వచ్చారు. దాదాపు రెండువందలయాభై నాణెములను వారు ఆ రైతు నుండి లాక్కున్నారు. మిగిలిన నాణెములతో రైతు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదుచేశాడు. దాదాపు ఆరుగురు గ్రామస్తులపై పోలీసులు కేసు పెడుతున్నారు.

బొకారోకు ఈ ఏడాది అమెరికా సహాయం లభించదట

విదేశసహాయ కార్యక్రమాలపట్ల కాంగ్రెస్‌సభ వైఖరి దీనికి కారణమని వార్త

(ఆంధ్రప్రభ ప్రతినిధి) వాషింగ్టన్, ఆగస్టు 6:—

బొకారో ఉక్కు ఫ్యాక్టరీకి ఈ ఏడాది అమెరికానుండి ఆర్థికసహాయం లభించే అవకాశాలు దాదాపు లేనట్టేనని తెలుస్తున్నది. ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ అక్టోబరులో అమెరికాకు వచ్చి ప్రయత్నించినప్పటికీ పరిస్థితిలో మార్పువుండదని పరిశీలకులు ఊహిస్తున్నారు.

అమెరికన్ కాంగ్రెస్‌కు ఎన్నికలు జరిగే సమయంలో సాధారణంగా విదేశ సహాయ కార్యక్రమాలకు డబ్బు కేటాయింపులో పట్టుదల చూపడం, యిక్కడ పరిపాటి. దీన్నిబట్టి ఈ సంవత్సరం బొకారోకు ఆర్థిక సహాయానికి అమెరికన్ కాంగ్రెస్ అంగీకరించకపోవచ్చు.

బొకారోకు సహాయం చేయడానికి నిర్ణయించే ముందు కాంగ్రెస్ సభను సంప్రదించవలసి [illegible] సహాయానికి నిర్ణయించడం [illegible] మరొక పద్ధతిలో కాంగ్రెస్ సభకు [illegible] జరిగింది.

ఈపరిస్థితులలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ అమెరికాకువచ్చి ప్రయత్నించినప్పటికీ పరిస్థితిలో మార్పు వుండదు. విదేశ సహాయ కార్యక్రమాలపై కెన్నెడీ ప్రభుత్వ వైఖరిపట్ల చాలమంది అసంతృప్తి ప్రకటిస్తున్నారు. ఒకప్పుడు కెన్నెడీ ప్రభుత్వాన్ని ఆకాశానికి ఎత్తి ప్రశంసా వర్షంకురిపించినవారిలో కూడా అసంతృప్తి కలిగింది.

నిగ్రో పౌరహక్కుల సమస్య, ఎన్నిక సంస్కరణ, శాసనరంగంలో అమలుజరుగుతున్న ఇతర సంస్కరణల వ్యవహారాలలో సతమతమవుతున్న [illegible] లేదు [illegible] పరిస్థితి తాత్కాలికంగా మాత్రమేనని, త్వరలో విదేశసహాయ కార్యక్రమాలకు ఎక్కువ సహాయం లభించవచ్చునని ఆశిస్తున్నారు.

బొకారో ఫ్యాక్టరీ విషయంలో పూనికతో విధానాన్ని అనుసరించిన కెన్నెడీ ప్రభుత్వం [illegible]

చైనా-ఇండియా వివాదం పొరుగురాజ్యాలకు ప్రమాదకరమట

—అయూబ్‌ఖాన్ విమర్శ

క్వెట్టా, ఆగస్టు 6 :—

భారత-చైనా సరిహద్దువివాదం పాకిస్తాన్‌కు, పొరుగుననున్న చిన్న దేశాలకు ప్రమాదకరంగా వున్నదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న ప్రకటించారు.

చైనాతో సరిహద్దువివాదాన్ని భారత నాయకులు శాంతియుతంగా పరిష్కరించుకోగలరని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ఇండోనేసియానుండి ఆఫ్గనిస్తాన్ వరకు వున్న కమ్యూనిజం వ్యాప్తిచెందకుండ పాకిస్తాన్ తన పలుకుబడిని విస్తరింపచేసుకోవాల్సి [illegible] ప్రముఖ లక్ష్యాలు ఇండియాకు వున్నందున వివాద పరిష్కారం సాధ్యం కాలేదు — అయూబ్‌ఖాన్ ఆరోపణ చేశారు. కమ్యూనిజాన్ని నిరోధించగల బ్రహ్మాండమైన శక్తిగా భారత దేశాన్ని రూపొందించవచ్చునని పాశ్చాత్యరాజ్యాలు భావిస్తున్న పక్షంలో, ఈ దేశాలకు పూర్తిగా ఆశాభంగం కలుగగలదని హెచ్చరించారు.

కమ్యూనిజాన్ని ఇండియా ఎప్పటికీ నిరోధించజాలదని, భారతదేశానికి సహాయం చేయడం [illegible] ప్రెసిడెంట్ విశదంచేశారు.

పాకిస్తాన్ భూభాగంలోకి అక్రమంగా భారత సేనలు ప్రవేశింపడానికి ప్రయత్నిస్తే త్రిప్పికొట్టగలమని అయూబ్‌ఖాన్ కరాచీలో నిన్న ప్రగల్భాలు పలికారు. క్వెట్టానుండి విమానంలో కరాచీని చేరుకున్న తరువాత విలేఖరులతో అయూబ్‌ఖాన్ ఈవిధంగా అన్నారు.

పాశ్చాత్య రాజ్యాల సైనిక కూటాలనుండి ఉపసంహరించుకొని చైనాతో పాకిస్తాన్ చేతులు కలపడం క్షేమకరం కాదా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఇలాంటి ఏర్పాటు చేసికోవాలని పాకిస్తాన్ ఆలోచిస్తున్నట్లు — అయూబ్‌ఖాన్ వెల్లడిచేశారు.

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి కాశ్మీర్ సమస్యను నివేదించాలనే ఆలోచన కలదని ఈ సందర్భంలో అయూబ్‌ఖాన్ వెల్లడిచేశారు.

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో భారత సేనల కేంద్రీకరణపై అసమ్మతి తెలియజేశారా అని ప్రశ్నించగా, పాకిస్తాన్ ప్రభుత్వం పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నదని సమాధానమిచ్చారు.

'నాట్యకళ'

సంగీత నాటక అకాడమీచే హైదరాబాద్‌నుండి ప్రచురణ

హైదరాబాద్, ఆగస్టు 6:— సంగీత,నాటక, నృత్యాది లలిత కళల ప్రగతికి ప్రచారానికి యింతవరకు విజయవాడనుండి శ్రీ శివానంద కవర్తి సంపాదకత్వంలో ప్రకటింపబడుతున్న 'నాట్యకళ' సంచికను యికనుండి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ స్వయంగా ప్రకటిస్తుంది.

అకాడమీ ప్రధాన కార్యదర్శి సంపాదకత్వంతో హైదరాబాద్ నుండి యీ 'నాట్యకళ' యిక ప్రకటితం కాగలదు.



[illegible] గెరెసక్షన్‌నుండి [illegible] వుంటుంది [illegible] అనుమతి కోరడానికి నిర్ణయిస్తే సరిహద్దు వాదోపవాదాలతో మరింత ఆలస్యం అవుతుంది.

లక్షకుపైగా ప్రాథమిక సభ్యత్వాల రద్దు

అధికారపక్షం ఆశ్చర్యం

హైదరాబాద్, ఆగస్టు 6:— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సభ్యత్వ జాబితానుంచి 1,43,710 ప్రాథమిక సభ్యత్వాలను, 4,910 కార్యకర్తల సభ్యత్వాలను ఏ. ఐ. సి. సి ప్రతినిధి శ్రీ బన్సీలాల్ రద్దుచేయడం అధికారపక్షాన్ని ఆశ్చర్య చకితులను చేసిందని నేడిక్కడ తెలియవచ్చింది.

గుంటూరు జిల్లాలో 1.12 లక్షల ప్రాథమిక సభ్యత్వం, 4,600 కార్యకర్తల సభ్యత్వాలను జాబితానుంచి తొలగించివేశారు. ఈ జిల్లానుంచి 26 గురు ప్రతినిధులను ఎన్నుకోవలసి ఉన్నది. ఈ సభ్యత్వాల రద్దులో కొందరు ప్రముఖ మంత్రుల సభ్యత్వాలు కూడా చేరిఉన్నవి. ప్రతికూల పక్షానికి చాలా అనుకూల వాతావరణం ఏర్పడే అవకాశం కలదు.

కర్నూలు జిల్లాలో 27,893 ప్రాథమిక, 241 కార్యకర్తల సభ్యత్వాల రద్దు, అధికార పక్షానికి మరొక పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. ఈ జిల్లానుంచి 16 గురు ప్రతినిధులను ఎన్నుకోవలసి ఉన్నది.

హైదరాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల కాంగ్రెసు కమిటీలపై తీవ్రమైన ఆరోపణలు వచ్చినవి. సభ్యత్వం రుసుం చెల్లించినట్లు పి. సి. సి. లు ఇచ్చిన రసీదులు సభ్యులవద్ద ఉన్నప్పటికీ, జాబితాలో ప్రతికూలపక్షం సమర్పించిన జాబితాలు కనిపించలేదు.

ఈ ఆరోపణలను ఏ. ఐ. సి. సి. కి శ్రీ బన్సీలాల్ నివేదించారు.

రాష్ట్రకాంగ్రెసు సంస్థలోని ఉభయపక్షాలవారు ఎన్నికల సన్నాహాలలో బాగా నిమగ్నులై ఉన్నారు.

అనుకోకుండా తలెత్తిన ప్రస్తుత పరిణామాలపట్ల ప్రతికూలపక్షం వారు సంతోషిస్తున్నారు. శ్రీ బన్సీలాల్ సభ్యులను పర్యవేక్షించే కమిటీ తారుమారు చేయకుండా చూడడానికి ప్రతికూల పక్షానికి చెందిన కొందరు ప్రముఖులు ఢిల్లీకి వెళ్ళారు.

శ్రీ బన్సీలాల్ ధోరణిపట్ల అధికారపక్షం ఆశ్చర్యపడుతున్నది.

ఆగస్టు 8 వ తేదీన నిరసనదినోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 6:— నిర్బంధ పొదుపు పథకం అమలుకు వ్యతిరేకంగా ఆగస్టు 8 న నిరసన దినోత్సవాన్ని తంతి, తపాలా సిబ్బంది జరుపుతారు. కరువుభత్యం విషయంలో పరిష్కారార్థ తీర్పుకు వదలాలని కోరారు.

హైదరాబాద్ నగర తంతి తపాలా సమన్వయ సంఘం కన్వీనర్ శ్రీ గోపాలస్వామి ప్రకటన చేశారు. రాజా ప్రతాపగిర్జి కోఠీలో ఆరోజున సభ జరుగుతుంది.

ఇండియా—పాకిస్తాన్ సామరస్యవర్గం

న్యూఢిల్లీ, ఆగస్టు 6:— పాకిస్తాన్‌పై దాడి చేయాలనే వాంఛ ఇండియాకు లేదని ఇండియా—పాకిస్తాన్ సామరస్యవర్గం అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ ఒక ప్రకటనచేశారు. ఇరుగు పొరుగు దేశాలు మైత్రీ భావంతో మెలగడానికి సామరస్యవర్గం కృషి చేస్తున్నదని చెప్పారు.

మాణిక్యవీణ

"నీకు ఇంగ్లీషు చరిత్ర తెలుసా?" అని చర్చిల్ విజయలక్ష్మి పండిట్‌ను అడిగాడట.

"నాకు బాగా తెలిసిందల్లా అదే" అన్నాదట ఆమె.

నిజానికి మన దేశంలో ఏ విద్యావంతుడైనా ఆ మాటే అనగలడు.

అందుకు కారణం ఆమెగారే అన్నట్టు మరో చరిత్ర ఆనాడు చెప్పేవారు కారు.

చెప్పినా అంతవరకంగా అసలే చెప్పేవారుకారు.

అందులోనూ ఏదో తమ దృక్కోణంనుంచి పాశ్చాత్యులు వ్రాసిన వానినే బోధించేవారు.

ఇ దొక్కటే నేమిటి?

భూగోళం అంటే అటుదేశాలున్న భావమూ ఉండినది.

అందువలనగా మనదేశంలో ఏ మూల సంగతో కాదు, మన ప్రాంతంసంగతే పూర్తిగా తెలియదు.

అన్నీ వారి కేమీ తెలిసేదాంటే తెలియకేం?

ఇంగ్లాండులో ఏ వీధిలో ఏ థియేటర్లు ఉంటాయో, న్యూయార్కులో ఏ వీధిలో ఏ స్టాక్ ఎక్స్‌ఛేంజి ఉందో, పారిస్‌లో ఏ హోటలు ప్రసిద్ధి మైనదో ఇలాంటి చిన్న వివరాలుకూడా తెలుసు.

అలాగే చరిత్రలోనూ ఎప్పుడు ఏలాంటి ఘటన జరిగిందీ ఆ దేశాలని తెలుసునుగాని మనవి అంతగా తెలియదు.

ఈ పరిస్థితి చాలాకాలం అలా కొనసాగింది.

మన విద్యావిధానం మూలంగా, పాదేశిక విద్యావిధానాల మూలంగా ఇలాంటి పరిస్థితి అనేకకాలంలో ఏర్పడింది.

ఒక భాషనంటే మరొక భాష, మనసాహిత్యం కంటె మరొకరి సాహిత్యం, మన సంస్కృతికంటె ఇతరుల సంస్కృతి ఇలా ఒకటేమిటి [illegible] లతో మనకు ఆరాధ్యమైన సంపర్కం సాన్నిహిత్యం ఏర్పడింది.

అందుతో మనకు జరిగిందంతా కీడేనని కాదు, మేలన్నది జరగలేదని గాని భావించడం అజ్ఞతే అవుతుంది.

అలాంటి చదువులు చదువుకొన్నవారిలోనే అనేకులు మన స్వవిషయాలను గురించి అనంతంగా కృషిచేసి అనేక సూత్రసంగ్రహం వెలికి తేగలిగారన్నది మనం మరచిపో వీలులేని సత్యం.

కానీ, అదంతా అలాంటి విద్యావిధానం కూడా ఏమీ చేయలేని ఒకవత్తిడి [illegible].

ఎదుటివాటికి తట్టుకొనేవా రుంటారు.

ఏటికీ ఎదురీదేవా రుంటారు.

అంతమాత్రంతో అదంతా మన మేలుకే జరిగిందనడానికి వీలులేదు.

అందుతో ఎన్నిన నష్టమూ అంతా లేదని భావించనూ అవకాశంలేదు.

పోని జరిగిం దేదో జరిగిపోయింది.

గతజలసేతుబంధనం వరిశోధకులకు చరిత్రకారులకూ తప్ప ఇతరులకు అంతగా వినియోగపడదు.

ఎవరి కేమై నావినియోగపడితే అది, ఇలాంటి పరిస్థితి కొనసాగనివ్వరాదన్న భావం మన [illegible] యేలా చేయాలి.

ఆ చెంతవరకు మనకు కనువిప్పుకలిగిన్నస్థితి అన్నది ప్రశ్న.

నిజానికి, ఇప్పటికయినా మనవాటికి సంబంధించిన విషయాలలో తగినంత తరిఫీదు నిస్తున్నామా విద్యార్థులకులుంటే కాదనలేమేమో గాని, అంత గట్టిగానూ ఔనని చెప్పగలమా?

అనుమానమే ననుకుంటాను.

మన భాషకూ, మన సారస్వతానికీ, మన చరిత్రకూ, మన సంస్కృతికీ తగినంతప్రాధాన్యం ఇంకా రాలేదేమో?

రాకపోతే పోయింది, కనీసం అలా రావాలన్న స్థిర సంకల్పంతో అందుకు దారి చదును చేయనున్నారా అన్నది అనుమానమైతే ఎలాగు?

మన చరిత్రంటే పురాణాలను పురాణాలనే 'నిత్యవచనాలనీ, పరిశుద్ధ చరిత్ర అనీ' చెప్పాలని కాదు.

మన భూగోళమంటే సప్తద్వీపా వసుంధర అని మొదలుపెట్టి, అప్పటిదేన్నటిదో వివరం అలాగే చెప్పాలనీ కాదు.

సంస్కృతి అంటే మరీ వైదికసంస్కృతి అలాగే ఈ నూతన పరిస్థితులలోనూ పునస్సంస్థాపన చెయ్యడానికి ప్రయత్నించాలనీ కాదు.

కాని అప్పటివీ, ఇప్పటివీ ప్రాచ్యులవీ, పాశ్చాత్యులవీ అందరి పరిశోధనలనూ అవలోకనంచేసి, నేటికి తెలిసిన అంశాలతో అలనాటినుంచీ నేటి దాకా మనకు చెందిన చరిత్రాదు లన్నింటినీ తెలివిడిచేసేలా చూడాలి.

కేవలం విద్యార్థులనే ఉద్దేశించినమాటకాదిది. మన దేశంలో ప్రయోజనులందరికీ తెలిసేలా ఎన్నైనా ఇలాంటివి రావాలి.

కేవలం మనదంతా గొప్పదే అన్న దురహంకారానికి అది తావివ్వరాదు. అలాగే మనదంతా పాత చింతకాయ పచ్చడే నన్న ఆత్మ విశ్వాస విహీనమైన న్యూనభావానికీ అది దోహదంచేయకూడదు.

అది మంచో, చెడో మనది మనం తెలుసుకోవా లన్నది ముఖ్యం.

ఎన్నాళ్ళు ఎన్ని ఇతరులవి చదువుకొన్నా, తెలుసుకున్నా అవన్నీ మనలను, మనవానిని బాగు పరిచేందుకు వెరవులను తెలివిడిచేయగలవేమో నన్న ఆశతోనే కావాలి.

ఇంట గెలిచి రచ్చ గెలవ మన్నారు పెద్దలు.

ఆ మాటను మనం అన్ని రంగాలకూ అనువర్తింపచేయడం ఎంతైనా నేటి అవసరం.

స్వస్వరూప జ్ఞానం లేని జాతి ఎలా పెరుగుతుంది?

—విశ్వం.

వరదల నిరోధక చర్యలకై ఆదిలాబాద్‌లో ఏర్పాట్లు

హైదరాబాద్, ఆగస్టు 6:— వరదల సమయంలో జాగ్రత్తకై చర్యలు తీసుకోడానికి ఆదిలాబాద్‌లో జిల్లా సమన్వయ సంఘం ఏర్పాటైనది. గ్రామ సంఘాలు, పంచాయతీ సమితులు ఏర్పాటు చేయాలని రెవిన్యూ అధికారులకు, కలెక్టర్ ఆదేశించారు. వరద నిరోధకం విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశించడమైనది.

హరికథ చెందుకు చిత్రవధ!...

సినిమాలకూ, నాటకాలకూ, పరుగెత్తడమంటే .... ఈరోజుల్లో చాలామందికి పండగ. పిల్లలకే ననుకొంటారేమో — ముసలివాళ్ళక్కూడా ఈ అపేక్ష అంతులేదు. గుళ్ళోకి వెళ్ళడం, పురాణం వినడం, హరికథ వినడం.... ఇలాటి ఆచారాలన్నీ అడవుల్లోకి పారిపోయాయి....

అక్కడక్కడా, అప్పుడప్పుడూ, పల్లెటూళ్ళల్లో ఎప్పుడైనా ఎవరైనా హరికథ అంటే వస్తున్నారేమోగాని — పట్నం, నగర వాతావరణాలలో ఆ గొడవే వుండటంలేదు. ఈమధ్య ఒకరితో, "పోనీ కల్చరల్ ప్రోగ్రాము అంటున్నారుగదా.... ఒక హరికథకూడా పెట్టించకూడదా?" అన్నాను. వెంటనే ఒకాయన "ఎందుకా చిత్రవధ పోనిద్దురూ?" అన్నాడు. హరికథమీద అలాటి పూజ్యభావం వుంది ఆయనకు.

ఆంధ్రదేశంలో హరిదాసుగా చాలా పేరు పొందిన ఒకర్ని కలుసుకొన్నా నిటీవల "ఏమండి! కులాసాగా వున్నారా? హరికథలు బాగా సాగుతున్నాయా?" అన్నాను. "లేదండీ — హరికథల మాట ఎత్తేవాళ్ళేలేరు. బుర్రకథలు వచ్చిన తర్వాత హరికథల మాట ఎత్తడంలేదు చాలా మంది. అందుకని ఒక స్కూలులో తెలుగు పండితుడుగా చేరా.... ఏటికో, కోటికో ఎవరన్నా పిలుస్తుంటే వెడుతున్నా" నన్నా రాయన. ఆయనగారి హరికథ అంటే బందరులో, బార్ ఎసోసియేషన్ వారు, కాలేజీ లెక్చరర్లు, వ్యాపార ప్రముఖులు అనేకమంది హాజరయ్యేవారు. అలాటి హరిదాసుగారికే పిలుపులుతగ్గాయంటే ఆశ్చర్యం వేసింది....

ఎందు కేరంభా ఈసునసూయలు...

అక్కడక్కడా కొందరు హరికథలు చెప్తున్నా.... పూర్వపు కీర్తనలు, మట్లూ పనికిరాకుండా పోయాయి. సమయానుకూలంగా సినిమా పాటలు పాడటం ప్రారంభించారు. అందువల్ల కొంచెం వింటున్నారా హరికథలు. కొందరు సినిమాపాటలు తీసుకొని, మాటలు క్రొత్తవి వేసుకొని పాడటం కూడా ప్రారంభించారు....

"వాడిన పూలే వికసించెనా" అన్నపాట పద్ధతిలో పాడాలని ఒకాయన. రాముని సీతే వరించెనా? పూవు బాణాలు పరువాన కురిపించెనా? అని వ్రాసుకొని సీతాకళ్యాణం హరికథలో పాడాడు ఒకసారి.

స్వర్గానికి పోయిన ఒక పుణ్యాత్ముని కథలో ఆయన రంభను చూచి ఇలా పాడాడుట:

"నీ అందము మరి అందరిదీ
దేవేంద్రుడు మనవాడేనే !
ఎందుకె రంభా ఈసునసూయలు
అందము అందరి ఆనందములేనే !

—అని 'బృందావన మది అందరిదీ' అన్నపాటలో రాగాన్ని పాడటం ప్రారంభించా డింకో ఆయన.

ఇలాటి రాగాలతో హరికథను రక్తికట్టించడానికి ప్రయత్నిస్తున్నారు చాలామంది. ఇవైనా ఏ నవరాత్రి ఉత్సవాలలోనో, కూరగాయల దుకాణాల వద్దనో మాత్రం జరుగుతున్నాయి.... రేడియోలలో కూడా — హరికథలు తగ్గిపోయాయి. ఎప్పుడైనా వస్తే ఆరగంటకు సరిపడే "ఏకబిగ్గిడు" కథలే వస్తున్నాయి....

గంటలతరబడి హరికథలు చెప్పేవారు క్రొత్తలో రేడియోలో స్థానం సంపాదించుకోలేక అవస్థపడుతూ వుండేవారు. ఒకసారి ఏవరో హరిశ్చంద్ర హరికథ చెప్పారు చాలాకాలం క్రిందట. ఆయన "విశ్వామిత్రుని ఋణం తీర్చడంకోసం, పాపం, ఆ హరిశ్చంద్రుడు, భార్యను అంగడిలో నిలబెట్టి...." అన్నారు. రెండు క్షణాలు ఏమీ వినిపించలేదు.

ఆ తర్వాత 'బజారు ధరలు.... బియ్యం బస్తా మొదటి వట్టు 64 రూపాయలు, రెండో వట్టు 68. ఒలిచిన వేరుశనగ 39 రూపాయలు, గుంటూరు మిరపకాయలు గోనెతో 64 రూపాయలు.... విడిగా 63" అని చెప్పుకుపోతున్నారు. హరిశ్చంద్రుడు 'అంగడి' అన్నాడు గనుక అక్కడి ధరలే చెపుతున్నా రనిపించింది కొంచెంసేపు. గుంటూరు మిరపకాయ అన్న తర్వాత... ఆ మార్కెట్టు వేరు, ఈ మార్కెట్టు వేరు అని తేలింది.

ఈ వారం అనురాగం...

పైవారం అనుబంధం...

ఇప్పుడు ప్రతి ఇంటా వినిపించేది సినిమా వార్తలు.... సినిమా పాటలు.... సినిమా ఉపమానాలు.... ఉదాహరణలు. ఆదివారమంటూ వస్తే.... మొగవాడికి ఇంట్లో వుండాలనిపిస్తుంది. ఆడదానికి ఇల్లువదలాలనిపిస్తుంది. శనివారం సాయంత్రంనుంచే సినిమా కబుర్లు ప్రారంభమవుతాయి.

ఒకావిడ "ఆదివారం అనురాగం" అని చెప్పుకొంటోంది. వరసమేంటా అనుకొన్నాను. అక్కడితో పూరుకోకుండా "పైఆదివారం అనుబంధం" అంది. వక్రమంగా చెపుతోందని పించింది. "అనురాగంలోనుంచి అనుబంధం ఏర్పడుతుం"దని ఆవిడ ఆలోచించి వుంటుం దనుకొన్నాను. కొందరు 'అనుబంధం' ముందు అనేవారూ వుంటారు. ఏమో ఈవిడ భావమేమిటో ననిపించింది.

అక్కడితో ఆవిడ పూరుకొంటే బాగుండేది. పూరుకోక "క్రిందటి ఆదివారం 'దిల్‌తేరా దివానా' కాని నాకు నచ్చలేదు పైగా జోరున వాన.... ఇంటికి చేరేసరికి వారికీ, పసివాడికీ రొంపపట్టుకొచ్చింది. నౌకిరీ చెయ్యలేక నా దుంపతెగింది" అంది. అప్పుడనిపించింది ఈవిడ చెప్పేది సినిమాల పేర్లు కాబోలని.

ఇటీవల ఒక యాభైయేళ్ళ ముసలమ్మా, పదహారేళ్ళ అమ్మాయీ, బస్సు స్టాండులో నుంచుని వున్నారు. ముసలమ్మ "రేపు నవరంగ్" అంటున్నది. ఆ చిన్న అమ్మాయి "కాదు, దిల్ ఖుష్" అంటున్నది. ఆ అమ్మాయి దిల్‌ఖుష్ అనుకోవచ్చు.... యాభై ఏళ్ల ఆవిడకు మళ్ళీటికి నవరంగ్ (క్రొత్తరంగు) ఎలా వస్తుందా? అని పించింది.

ఆ ముసలావిడ "దిల్ ఏక్ మందిర్" అంది. ఆ పడుచమ్మాయి "దిల్ తేరా దివానా"యే అంది. అప్పు డర్థమైంది...వీరిద్దరూ మాట్లాడు వెళ్లదలచిన సినిమానుగురించి ఆలోచిస్తున్నారని. ఇంకో ఇల్లాలు తను చూడదలచిన సినిమాలన్నీ జాబితా వ్రాసుకొంటుంది. ఒకటి చూచి రాగానే అది కొట్టేస్తుందిట....

మొన్న కులగోత్రాలు కొట్టేశాం

ఆవిడ ప్రక్కఇంటి ఆవిడతో చెప్పుతున్నది "మొన్న ఆదివారం కులగోత్రాలు కొట్టేశాం" "ఈ ఆదివారం ఆత్మబంధువుల్ని కొట్టెయ్యాలి" అని. కులగోత్రాలు కొట్టేసినందుకు అభినందించాను. కాని ఆత్మబంధువుల్ని కూడా కొట్టెయ్యా లంది. అదికూడా ఈనాడు జరుగుతున్న పనే ననిపించింది.

చాలామంది "తాజ్‌మహల్" సినిమాచూశారు. దానిగురించి ఇంట్లో చెప్పుకోవడం కూడా ఎక్కువగా వుంది. ఒకావిడ అంది "ప్రేమంటే అలా వుండాలి.... చచ్చిపోయిన తర్వాత కూడా మరచిపోకుండా అంత చక్కటి తాజ్‌మహల్ కట్టించాడు. ఈరోజుల్లో ఏంవుందమ్మా! బ్రతికివుండి, బండచాకిరీచేస్తున్నాపుంది. ఎప్పుడైనా ఒక చీర కొనమంటే, మగవాళ్ళ కళ్ళల్లో నిప్పు [illegible] — పెళ్ళాంటూ చేసుకొన్నారుగాని.... ప్రేమ లెక్కడనుంచి పుట్టుకొస్తాయి?.... నల్లరాతిమీద పుల్లమొక్కలు మొలుస్తాయా?....

"ఎంత ప్రేమ! ఎంత ప్రేమ!...'ముంతాజ్ ముంతాజ్' అంటూ ఎన్నిమాట్లు మూర్ఛపోయాడో! ప్రేమంటే అలా పుట్టుకురావాలి గాని, మూడుపూటలా వండిపెడితే వస్తుందా? మాటలురాని మూగదయ్యంలాగా ఇంట్లో పడివుంటే వస్తుందా!....ఆవిడపోతే ఆయన విలపిస్తూ పాలరాతితోమందిరంకట్టించాడు....మనంపోతే వీళ్ళు ఒక కంకటూరాయి నిలబెడతారా?.... కన్నీళ్లు కారుస్తారా!....." అని ఎంతో ఉపన్యాసం చెప్పింది.

ఒకావిడకు తాజ్‌మహాల్ పాటలు బాగా నచ్చాయి.... ఎప్పుడూ అవే పాడుతూవుంటుంది ఇంట్లో.... ఆవిడ దోబీకి బట్టలు వేస్తూ—

"ఆనా పదేగా...." ఆనా పదేగా" అంటూ పాడటం మొదలు పెట్టింది ఆ దోబీ కుర్రవాడిక్కూడా ఈ పాట వచ్చు... ఆవిడ ఆనాపదేగా (వచ్చితీరాలి) అంటోంది గదా అని అతగాడు —

"నైనే నిభానా పదేగా" (నేను వాగ్దానం చేస్తున్నాను) అని పాడాడట. అప్పు డావిడ కెంతో సంతోషం వచ్చిందిట...అతనికొక్కడా యీపాట వచ్చిందని. "ఎన్నిమాట్లు వెళ్ళావు తాజ్ మహల్‌కి" అన్నదట. అతగాడు "పదహారుసార్లు" అన్నాడుట. ఆవిడ "మంచివాడివి, నే నొ అర్థరూపాయి ఇస్తా, మళ్లీ ఇవ్వాళ వెళ్ళు" అందిట. అతడు బట్టలమూట తీసుకొని

"పావాకియా హైనే
నిభానా పదేగా.....
ఆనా పదేగా...."

—అని పాడుకొంటూ వెళ్లిపోయాడట.

ఒకావిడ భర్తకు అన్నం వడ్డించి, ఇలా అందిట—"ఏమండి అన్నా?.... ఇంకా చూడవలసినవి ఏడుసినిమా లున్నాయి పూర్తిగా! ఈలోగా మళ్లీ ఎన్నివస్తాయో! ప్రక్కవాళ్ళు వచ్చి 'ఆ సినిమా చూశావా! ఈ సినిమా చూశావా!' అంటుంటే సిగ్గు తోతలవంచుకోవలసివస్తోంది..

"మీకు సినిమాలంటే పడవేం ఖర్మమో! పోనీ ఒక్కదాన్నీ పోతానంటే పోనివ్వరు. ప్రతి రోజూ ఈ సంసారం సినిమే సరిపోతోంది — మారని హీరో, మామూలు సెట్టింగ్.... అంతుతెలియని పుష్టేజీ..." అని.

"నామీద కోపమెందుకే! పోనీ రోజూ వెళ్ళు ఒక్కవారంలో అయిపోతాయి.... ప్రక్కవాళ్ళడుగుతారని భయం అలా వుంచు.... పైన భగవంతుడు అడుగుతాడు — ఎన్ని సినిమాలు చూశావని!.... కొన్ని వదిలావని తెలిస్తే.... మళ్లీ ఈలోకంలోకి తోసివేస్తాడు.... వచ్చి ఈ కూపంలో పడతావు... చూసొయ్యి, ఇవ్వాళే మొదలుపెట్టి.... చూసొయ్యి కొంప ఈవారమంతా!... ఎప్పటినీలకు ముప్ప పో.... గేటు దగ్గర నే కావలావుంటా" అన్నాడట.

—రావూరు

ఇండియాలో కొత్త పాకిస్తాన్ హైకమిషనర్

రావల్పిండి, ఆగస్టు 6:—రష్యాలో ప్రస్తుతం పాకిస్తాన్ రాయబారిగా వుంటున్న అర్షద్ హుసేన్‌ను ఇండియాల్లో హైకమిషనర్‌గా నియమించినట్లు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

మాస్కోలో ఇక్బాల్ అతార్ కొత్తరాయబారిగా నియమింపబడినట్లు ఇదేసమయంలో ప్రకటించబడింది.

(ప్రస్తుతం ఇండియాలోని పాకిస్తాన్ హైకమిషనర్ ఆగా హిలాలీని లండన్‌లో హైకమిషనర్‌గా నియమించారు.

చండీఘర్, ఆగస్టు 5:— ఈశాన్య సరిహద్దులవద్ద నుంచి భారతదేశానికి ప్రమాదం సంభవించనున్నదని, చైనా, పాకిస్తాన్‌లవల్ల దేశానికి ప్రమాదం రానున్నప్పటికీ, దానిని ఎదుర్కొనడానికి ప్రజలు సంసిద్ధంగా వుండాలని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ నేడిచ్చట అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

విశాఖపట్నణము పూర్ణామార్కెట్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగు యింజనీరు వారి వారి కార్యాలయములో ది 12—9—63 సాయంత్రము, 3 గం.ల వరకు ఈ దిగువ ఉదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

పనియొక్క పేరు.	టెండరు డిపాజిట్.	అగ్రిమెంటు ఫారము.	పనిపూర్తి చేయుటకువిధించిన కాలము.
ఓ. అదనపులెక్చర్ గాలరీలు విశాఖపట్నణం మెడికల్ కాలేజి కొరకు కట్టుట కొరకు.	రు.6250—	లమ్‌సమ్	ఒక సంవత్సరము
బి. విశాఖపట్నం జిల్లా చోడవరం తాలూకా మంగళాపురం గ్రామం వద్ద బొడ్డేరు నదికి అడ్డముగా ఆనకట్ట కట్టుటకు	రు.3450—	కేటు	ఒక సంవత్సరము

1. టెండరు ఫారము అయిటము ఎ. విశాఖపట్నం డివిజను ఆఫీసులో అమ్మబడు గడువు. — 25—8—63 నుంచి 5—9—63 వరకు గం. 11—5 లు మధ్యను కార్యాలయము పనిచేయు రోజులలో.
2. టెండరు ఫారము అయిటము 'బి' విజయనగరము స్పెషలు యిన్‌స్పెక్టి గేషను డివిజను ఆఫీసులో అమ్మబడు గడువు. — 25—8—63 నుంచి 5—9—63 వరకు గం. 11—5 లు మధ్యను కార్యాలయము పనిచేయు రోజులలో.
3. టెండరు ఫారము ఖరీదు అమ్మకపు పన్నుతో సహా (వాపసు కానిది). — రు. 8—16 లు.

(సం) యం. ఎ. కాదిర్,
సూపరింటెండింగ్ యింజనీరు, వాల్తేరు సర్కిల్.

రాష్ట్రంలో అదనంగా 8 పంచదార ఫ్యాక్టరీలు

లైసెన్సులు యివ్వాలని కేంద్రాన్ని కోరినట్లు వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 6:—

రాష్ట్రంలో అదనంగా ఎనిమిది పంచదార ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులను ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని, ఇందులో ఎక్కువభాగం సహకారరంగంలోనే స్థాపించాలని సూచించామని వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడు ప్రకటించారు.

పంచదార ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు కావాలని కొందరు ప్రైవేటు వ్యక్తులు కేంద్రానికి నేరుగా దరఖాస్తులు పెట్టుకొన్నారని వ్యవసాయ మంత్రి వెల్లడిచేశారు. గత సంవత్సరం రాష్ట్రంలో 1.73 లక్షల టన్నుల పంచదార వుత్పత్తి అయినదని, ఈ ఏడాది రెండున్నర లక్షల టన్నుల పంచదార వుత్పత్తి చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు.

దేశమంతటా ఈ ఏడాది అయిదు లక్షల టన్నుల మేరకు పంచదార వుత్పత్తిని పెంచాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రస్తావించి, ఉత్తర ప్రదేశ్ ఫ్యాక్టరీలలోకంటె, దక్షిణ రాష్ట్రంలోనే ఈ అధికోత్పత్తిని సాధించడమే కేంద్రం ఆశయమని శ్రీ బలరామరెడ్డి వివరించారు.

ప్రస్తుతం వున్న ఫ్యాక్టరీలను విస్తృతపరచడం లేక కొత్త ఫ్యాక్టరీలను నెలకొల్పడం ద్వారానే అధికోత్పత్తిని సాధించవచ్చునని, కాని ఒక్క చల్లపల్లి ఫ్యాక్టరీ మాత్రమే పంచదార వుత్పత్తిని పెంచడానికి అనుమతి కోరగా మిగిలిన ఫ్యాక్టరీలు ముందుకు రావడంలేదని వ్యవసాయ మంత్రి అన్నారు. రైతులనుండి కావలసినంత చెరకు లభ్యంకాకపోవచ్చునను భయంతోనే ఉత్పత్తి పెంచడానికి పంచదార ఫ్యాక్టరీలు ప్రభుత్వ అనుమతిని కోరలేదని పేర్కొన్నారు.

సహకార రంగంలో నూతనంగా పంచదార ఫ్యాక్టరీల స్థాపనకు ప్రాధాన్యం యివ్వాలని కేంద్రం సూచించినప్పటికీ, వెనుకబడిన ప్రాంతాలలో సహకార ఫ్యాక్టరీలకు అవసరమైన పెట్టుబడిని సేకరించడం కష్టం కాబట్టి, ప్రైవేట్ సంస్థలకు కూడా ఫ్యాక్టరీల స్థాపనకు అనుమతి యివ్వవలసివుంటుందని అన్నారు.

ఎనిమిది ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు యివ్వాలని తాము సిఫార్సు చేసినప్పటికీ, కనీసం మూడు నాలుగు ఫ్యాక్టరీల కయినా కేంద్రం అనుమతి యివ్వగలదని ఆశిస్తున్నానని వ్యవసాయ మంత్రి ప్రకటించారు. సహకార రంగంలోని ఆరు ఫ్యాక్టరీలతో కలుపుకొని రాష్ట్ర మంతటా ప్రస్తుతం 18 పంచదార ఫ్యాక్టరీలు కలవని, ఇటీవల నిజామాబాదులో సహకార రంగంలో ఏర్పాటుచేసిన పంచదార ఫ్యాక్టరీ అక్టోబరు నెలలో కాక వచ్చే జనవరి నుండి ఉత్పత్తిని ప్రారంభించగలదని వివరించారు.

పంచదార ఫ్యాక్టరీల స్థాపనకై లైసెన్సులు కావాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రం నలుమూలలనుండి దరఖాస్తులు అందుతున్నవని ఈ సందర్భంలో శ్రీ బలరామరెడ్డి వెల్లడిచేశారు. గత సంవత్సరం బెల్లం వుత్పత్తికి చెరకును ఎక్కువగా వినియోగించారని, దీనివల్లనే పంచదార వుత్పత్తి ఎక్కువ కాలేదని వివరించారు. దీనికంటె గత సంవత్సరం సహకార రంగంలో నెలకొల్పిన ఫ్యాక్టరీల ఉత్పత్తి కూడా తక్కువని పేర్కొన్నారు.

దక్షిణ వియత్నాంలో 79 మంది గెరిల్లాల మరణం

సైగాన్, ఆగస్టు 6:— ఆగస్టు ఒకటవ తేదీన కామౌనగరం దక్షిణదిశ జరిగిన సంఘర్షణలో 79 మంది కమ్యూనిస్టు గెరిల్లాలు మరణించారని దక్షిణవియత్నాం ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు.

ఇదికాక జులై 27 నుండి ఆగస్టువరకు అయిదుసార్లు సంఘర్షణలు జరిగినవని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు. ఈ అయిదు సంఘర్షణలలోను 21 మంది గెరిల్లాలు మరణించారు.

చైనీస్ రాయబారిచే మాస్కో ఒడంబడిక సమావేశంబహిష్కరణ

మాస్కో, ఆగస్టు 6:— అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికపై సంతకాలు జరిగిన సమయంలో క్రెమ్లిన్ సమావేశానికి చైనీస్ రాయబారి పాన్ జూలీ హాజరుకాలేదు.

విదేశ విలేఖరులతో కలసి న్యూచైనా వార్తాసంస్థ విలేఖరి కూడా సమావేశానికి రాలేదు.

నాగా విద్రోహుల పట్ల గ్రామస్థుల ఔదార్యం

లొంగిపోతే బహుమతిఇవ్వడానికి నిర్ణయం

కోహిమా, ఆగస్టు 6:— నాగా విద్రోహులు ఆగస్టు 31 వ తేదీలోపల వారంతట వారు లొంగిపోతే ప్రతి ఒక్కరికి అయిదువందల రూపాయలు ఇవ్వాలనీకి మొకొక్‌చుంగ్ జిల్లా లోథా గ్రామస్తులు నిర్ణయించారని అధికార వార్తలవల్ల నేడు ఇక్కడ తెలిసింది. క్షమాభిక్షకాలం ఆగస్టు 31 వ తేదీవరకు అమలులో ఉంటుంది. ఇటువంటి ఇంకో మూడు గ్రామాలు కూడా ప్రకటించాయి. అలా లొంగిపోనిచో వారితో సంబంధాలు తెగతెంపులు చేసుకుంటామని కూడా గ్రామస్తులు హెచ్చరించారు.

ఈ వారాంతంలో గ్రామస్తుల నాగావిద్రోహుల సంయుక్త సమావేశం జరుగుతుంది. అప్పుడు ఈ సమస్యలన్నీ చర్చింపబడతాయి.

బర్మా ఇండియాల మధ్య వాణిజ్యం

పెంపొందించే ప్రతిపాదనలపై చర్చలు

రంగూన్, ఆగస్టు 6:— ఇండియా అంతర్జాతీయ వాణిజ్యశాఖమంత్రి శ్రీ మనూభాయ్ షా బర్మీస్ ఉద్యోగులతో నిన్న వాణిజ్య విషయాలపై సంభాషణలు జరిపారు.

ఉభయదేశాలమధ్య వాణిజ్యం పెంపొందించేందుకు ఉద్దేశించిన ప్రతిపాదనలపై చర్చ జరిగింది.

అమెరికా ట్రాన్స్‌మీటర్‌ను మొదట థాయ్‌లెండు తిరస్కరించినదట

తరువాతనే ఇండియాతో ఒప్పందం జరిగినట్లు వెల్లడి

బాల్టిమోర్, ఆగస్టు 6:— ఆగ్నేయాసియా దేశాలలో వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారాల నిమిత్తం థాయ్‌లెండులో మొదటి వెయ్యి కిలోవాట్ల ట్రాన్స్‌మీటర్‌ను నిర్మించడానికి అమెరికా ప్రయత్నించిందని, ఈ ప్రతిపాదనను థాయ్‌లెండ్ ప్రభుత్వం తిరస్కరించిన తరువాతనే కలకత్తాలో ట్రాన్స్‌మీటర్ నిర్మాణానికి భారత ప్రభుత్వంతో అమెరికా ఒడంబడిక కుదుర్చుకొన్నదని 'బాల్టిమోర్‌సన్' పత్రిక నిన్న ప్రకటించింది.

ఈ వార్తను వాషింగ్టన్‌నుండి 'బాల్టిమోర్ సన్' విలేఖరి పంపాడు.

వాయిస్ ఆఫ్ అమెరికా ట్రాన్స్‌మిటర్ ఒప్పందంపై భారతదేశంలో ఇటీవల తీవ్ర వాదోపవాదాలు చెలరేగిన విషయం తెలిసినదే.

సిక్కింలో సైరన్‌ల ఏర్పాటుకు ఉత్తర్వులు

గాంగ్‌టాక్, ఆగస్టు 5:— రాజధాని నగరమైన గాంగ్‌టాక్‌లో విమానదాడులను గురించి హెచ్చరించే రెండు సైరన్‌లను తక్షణం ఏర్పాటు చేయవలసిందిగా సిక్కిమ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

టిబెట్‌నుంచి గాంగ్‌టాక్‌కు (విమానం ద్వారా) 10 మైళ్ళదూరం మాత్రమే.

ఒకవేళ విమానదాడులు జరిగేయెడల ముందు జాగ్రత కోసం ఈచర్య గైకొనబడిందని అధికార వర్గాలు తెలియజేశారు.

బందిపోటుదొంగల హింసాకాండ

బొగోటా, కొలంబియా, ఆగస్టు 6:— బొగోటాకు వాయువ్యంగా ఎనుబదిమైళ్ళ దూరంలో బందిపోటు దొంగలు నాలుగు శకటాలపై నిన్న ఉదయం దాడిచేసి నలుబదిమందిని చంపారని ఇక్కడ ఒకరేడియో స్టేషన్ ప్రసారం చేసిన వార్తరీత్యా తెలుస్తున్నది. శకటాలలో ఒకటి బస్సు.

విశాఖలో పుష్కలంగా చక్కెర సరఫరా

కార్డుపద్ధతి అమలు

(మన విలేఖరి)

విశాఖపట్నం, ఆగస్టు 6:— ఈ మాసారంభంనుంచి యే తికమకలు లేకుండా కొత్తగా అమలులోకి వచ్చిన పద్ధతివలన బజారులో ప్రజలందరకు పంచదార దొరకగలదని ఇక్కడి రెవిన్యూ అధికారి ఒకరన్నారు.

పట్టణాన్ని 55 విభాగాలుగా కేటాయించి, ప్రతి విభాగానికి పంచదార షాపులు నిర్ణయించి, ఆయా ప్రాంతాలవారికి పంచదార లభించేందుకు కార్డులు పద్ధతి అమలు జరుపబడింది.

ఇట్టి కార్డులు లభించనివారు తాలూకా తహశీల్దారుకు దరఖాస్తు పెట్టుకొని కార్డులు పొందవచ్చును. ఆదిలో ప్రతికార్డుకు పంచదార ఒకవారం కోటామాత్రం యీయబడుతుంది. ఆ పిమ్మట క్రమంగా నెలసరి కోటా సరఫరా చేయబడుతుంది.

అయితే ప్రత్యేక సంస్థలవారికి లోగడ యివ్వబడిన పరిమిట్లుమాత్రం అమలులోనే వుంచబడినవి. వాటిని రద్దుపరచి కార్డులు ప్రవేశపెట్టబడలేదు.

కార్వార్, ఆగస్టు 4:— బొంబాయి పోలీసు చట్టంక్రింద కార్వార్ సబ్‌డివిజనల్ మేజస్ట్రేట్ శుక్రవారం పదముగ్గురిని కార్వార్ డివిజన్‌నుంచి రెండుసంవత్సరాలపాటు బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. బహిష్కరింపబడిన వారిలో ఒక మహిళకూడా కలదు.

దొంగతనంగా గోవా సరిహద్దునుంచి వస్తువులను చేరవేయడానికి ఒక ముఠాగా ఏర్పడ్డారనే నేరం వారిపై మోపబడినది.

హైదరాబాద్ మేయర్ పదవి

ఊహాగానాలు

హైదరాబాద్, ఆగస్టు 6:— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పదవినుంచి శ్రీమతి కుముదినీదేవి ఈ నెలాఖరికి విరమించుకుంటారు. శ్రీ రామారావు డోకే, లేక శ్రీ బనార్సీలాల్‌గుప్తా మేయర్‌గా ఎన్నిక అవుతారని అనుకుంటున్నారు.

కాంగ్రెస్ మునిసిపల్ పార్టీ నేటి ఉదయం ఇక్కడ సమావేశమయింది. కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌కు అధిక సంఖ్యాకబలం ఉంది. 93 మంది సభ్యులలోను 61మంది కాంగ్రెస్‌సభ్యులు. శ్రీ కొండల్‌రెడ్డిని డిప్యూటీ మేయర్‌గా కాంగ్రెస్ నామినేటు చేయవచ్చు. స్థాయీ సంఘం అధ్యక్షునిగా శ్రీ పి. బలరాంను, (హరిజన్) నామినేట్ చేయడానికి పార్టీ నిర్ణయించింది.

అణ్వస్త్ర వ్యతిరేక మహాసభ

హిరోషిమా, ఆగస్టు 6:— అణ్వస్త్ర వ్యతిరేక ప్రపంచ మహాసభ ప్రారంభసమావేశానికి కమ్యూనిస్టేతర ప్రతినిధులు నిన్నరాత్రి హాజరు కాలేదు. ప్రస్తుతానికి వారీ సమావేశాన్ని బహిష్కరించారు. కమ్యూనిస్టులలోనే విభేదాలు ఏర్పడ్డాయి. అల్లర్లు జరగకుండా దాదాపు వెయ్యి మంది పోలీసులు కాపలా ఉన్నారు.

అన్ని అణ్వస్త్రాలను నిషేధించాలా, లేక శాంతికాముకులు అభివృద్ధి చేసిన అణ్వస్త్రాలను మినహాయించాలా, అనే అంశంపై సోషలిస్టులు, కమ్యూనిస్టులమధ్య వివాదం ఏర్పడింది. వివాదం పరిష్కరింపబడుతుందని ఆశించారు. కాని అది పరిష్కారం కాలేదు. అంతట కమ్యూనిస్టేతర ప్రతినిధులు సభనుంచి వెళ్ళిపోయారు.

పాకిస్తాన్‌లో పత్రికాస్వాతంత్ర్యం హెచ్చుగా కలదట

కరాచీ, ఆగస్టు 6:— చాలా ఇతర దేశాలలో కంటె బ్రిటన్, ఇండియా దేశాలలోకంటె పాకిస్తాన్‌లో హెచ్చు పత్రికా స్వాతంత్ర్యం కలదని ఒక పాకిస్తాన్ మంత్రి నిన్న పేర్కొన్నారు.

పంచాయతి రాజ్

(1 వ పేజీ తరువాయి)

నాటి ప్రధాన సమస్య అన్నారు. రాజకీయాధికారాన్ని వికేంద్రీకరించినదే, ప్రజాస్వామ్య సోషలిజాన్ని నెలకొల్పలేమని, ఆర్థిక ప్రజాస్వామ్యం సాధించందే, పంచాయతీరాజ్ ఉద్దేశించిన రాజకీయ ప్రజాస్వామ్య స్థాపన వీలుపడదని మంత్రి అన్నారు.

అన్ని రంగాలకు సహకారభావన విస్తృతం కావాలన్నారు. వికేంద్రీకరణ ఆర్థికవ్యవస్థను సాధించందే, నిరుపేద వర్గాలకు సహాయపడడానికి వీలులేదన్నారు. అందువల్ల, ఆర్థిక పురోభివృద్ధి సాధనే ప్రధానమైన లక్ష్యం కావాలన్నారు.

మనదేశంలో కేంద్రం, రాష్ట్ర, జిల్లా, బ్లాకు, గ్రామస్థాయి ప్రభుత్వాలున్నవని, ఈ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే వాటన్నిటికి తగుస్థానం కలుగజేయడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించుకోవలసి ఉంటుందని శ్రీ శే పేర్కొన్నారు.

ప్రతిగ్రామంలోని వలంటీర్‌దళం వ్యవసాయం, మత్స్యపరిశ్రమ, విద్య, తదితర కార్యక్రమాలలో పాల్గొని, వాటిని విజయవంతంగా కొనసాగించడానికి అవిరళకృషి చేయాలన్నారు.

దేశంలో ఒకవైపు రక్షణకృషి, మరొకవంక అభివృద్ధి కార్యక్రమాలు చేదోడు వాదోడుగా కొనసాగాలని కేంద్రమంత్రి సూచించారు. కాంగ్రెసు లక్ష్యమైన ప్రజాస్వామ్య సోషలిజం సాధనకై ప్రజలలో సమధికోత్సాహాన్ని కలుగజేయడం ఎంతైనా అవసరమన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి స్వాగతం

రాష్ట్ర ప్రణాళికామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి స్వాగతం చెబుతూ పంచాయతీరాజ్ సంస్థలకు మరెన్నో అధికారాలను ఇవ్వడానికి ప్రభుత్వము దృఢనిశ్చయంతో ఉన్నదన్నారు.

పంచాయతీరాజ్ సంస్థలు, భారత్ సేవక్ సమాజ్, స్కౌట్లు, గైడ్స్, మహిళామండలుల వంటి సంస్థలను సంఘటితపర్చడానికి యత్నించాలని, గ్రామ వలంటీర్ దళాలు మరింత శక్తివంతంగా పనిచేసేటట్లు చూడాలని అన్నారు.

పంచాయతీరాజ్ సంస్థలు జయప్రదంగా పనిచేయడానికి ఒక పరిశీలకబృందాన్ని ఇటీవల జరిగిన రాష్ట్రాల సమాజాభివృద్ధి శాఖల మంత్రుల సమావేశం నియమించిందన్నారు.

కేంద్ర సమాజాభివృద్ధి శాఖ డిప్యూటీమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వందన సమర్పణ చేస్తూ గ్రామ వలంటీర్‌దళాలలో ఒకటిన్నర కోట్లమంది వారిపేర్లను నమోదుచేయించుకున్నారన్నారు. వారిలో ఒకటిన్నర లక్షలమంది స్త్రీలున్నారన్నారు.

ప్రజల జీవన విధానాన్ని మెరుగుపర్చడమే పంచాయతీరాజ్ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమాన్ని పదిరాష్ట్రాలు ప్రారంభించినవన్నారు. స్వాతంత్ర్యంవచ్చి పదహారేళ్ళు అయినా, ఆర్థికంగా బలహీనంగా ఉన్నవారి సమస్యలను మెజారిటీ పంచాయతీలు చేపట్టలేదని, ఆర్థికంగా బలహీనమైన వర్గాలున్నంతకాలం, నిజమైన అభివృద్ధిని సాధించలేమని శ్రీ మూర్తి చెప్పారు.

శ్రీ మిశ్రా, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ శివరామప్రసాద్, డాక్టర్ లక్ష్మీనరసయ్య, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ బలరామరెడ్డి, శ్రీ హయగ్రీవాచారి, శ్రీ నరసింహం ప్రభృతులు హాజరైనారు.

ప్రశంసల తాత్పర్యం

ఢిల్లీలో జరిగిన రాష్ట్రమంత్రుల సమావేశంలో ఒకానొకప్పుడు ఏమీలేకపోయినా ఆంధ్రప్రదేశ్‌ను ప్రస్తుతించడం జరిగిందని నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ పరిశ్రమల పురోభివృద్ధిని గురించి ఢిల్లీ సమావేశంలో ప్రశంసలు వచ్చినట్టు మనమంత్రి తిరిగివచ్చిన తర్వాత తనకు చెప్పారన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో నిజానికి ఏమీ జరుగనందున తాను ఆశ్చర్యపడ్డానన్నారు. బహుశా మిగతా రాష్ట్రాలు సాధించినది "పెద్ద గుండుసున్న" అయి ఉండవచ్చని, ఆంధ్రప్రదేశ్ సాధించిన "చిన్నసున్న" తోనే అభివృద్ధి చెందినట్టు పరిగణించి ఉంటారని చమత్కరించారు.

చరిత్రాత్మక ప్రాధాన్యం గల ఒడంబడిక

మాస్కో అణ్వస్త్ర పరీక్షల ఒప్పందంపై కృశ్చేవ్ వ్యాఖ్య

మాస్కో, ఆగస్టు 6:—

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధఒడంబడిక అత్యంత చారిత్రాత్మక ప్రాధాన్యంగల ఒడంబడిక అని సోవియెట్‌ప్రధాని కృశ్చేవ్ నిన్న ప్రశంసించారు. ఒడంబడికపై సంతకాలఅనంతరం క్రెమ్లిన్‌విందులో ప్రసంగిస్తూ శాంతిసాధనకు ఇక తీసికోవలసిన చర్య వార్సా, అట్లాంటిక్ కూటాలమధ్య నిరాక్రమణ సంధి అని సూచించారు.

నిరాక్రమణ సంధి కుదుర్చుకొనే పక్షంలో అగ్రరాజ్యాలు, ముఖ్యంగా అణ్వస్త్ర రాజ్యాలు, ప్రధాన సమస్యలపై ఒడంబడికకు రాగలవని ప్రపంచానికి చాటిచెప్పవచ్చునని సోవియట్ ప్రధాని అన్నారు.

క్రెమ్లిన్ విందుకు హాజరయిన అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్‌హోమ్, సమితి కార్యదర్శి ఉథాంట్ వివిధ దేశాల దౌత్య ప్రతినిధుల నుద్దేశించి, ప్రసంగిస్తూ 'అణ్వస్త్ర ఒడంబడిక ప్రపంచ ప్రజల శాంతికాముక ఆశయాలకు విజయమని' కృశ్చేవ్ పేర్కొన్నారు.

అణ్వస్త్ర పరీక్షల ఒడంబడికతో తృప్తిపడరాదని స్పష్టంచేస్తూ మరొక ప్రపంచయుద్ధ నివారణకు పోరాటం సాగించాలని సోవియట్ ప్రధాని విజ్ఞప్తి చేశారు. సాంఘిక, వర్గసమస్యలను యుద్ధంద్వారా పరిష్కరించరాదని ఆ యా దేశాల ప్రజలు మాత్రమే ఈ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

మాస్కో ఒడంబడిక అంతర్జాతీయరంగంలో నూతన పరిణామాలకు దారితీయగలదని, వివిధ దేశాల మధ్య స్నేహసంబంధాలు నెలకొనడానికి దోహదం చేయగలవని ఆశిస్తున్నానని కృశ్చేవ్ అన్నారు.

"అణ్వస్త్ర పరీక్షల ఒడంబడిక కుదిరినంత మాత్రాన అణ్వస్త్రయుద్ధ ప్రమాదం వైదొలగినట్లు భావించరాదు. ఆయుధాలపోటీ కొనసాగినంతకాలం మానవాళికి ఈ ప్రమాదం వుంటుంది"

"ఒడంబడికలు కుదుర్చుకొన్నంత మాత్రాన, విభిన్న సాంఘిక వ్యవస్థల మధ్యగల ప్రధాన విభేదాలు వైదొలగిపోవు. కాని సోవియట్ యూనియన్ శాంతియుత సహజీవన విధానానికి కట్టుబడి వుంది" అని అన్నారు కృశ్చేవ్.

అట్లాంటిక్, వార్సా రాజ్యకూటాల మధ్య నిరాక్రమణసంధి కుదిరే అవకాశం కలదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా కృశ్చేవ్ యిలా అన్నారు:

"పరిస్థితి అంతా మాపై ఆధారపడివుంటే, ఒడంబడిక తప్పక కుదరగలదని చెప్పగలను. ఈ ప్రతిపాదనకు మేము సుముఖంగా వున్నామని తెలియజేశాము. ఇకపోతే మీరు మీ మిత్రరాజ్యాలయిన ఫ్రాన్సు, బ్రిటన్‌ల వైఖరి ఏమిటో తెలుసుకోవడం అవసరం."

హైదరాబాద్, ఆగస్టు 6:— ధరలు పెరుగుదల, నిర్బంధ పొదుపు పథకంపట్ల నిరసన సూచకంగా నిన్న ఇక్కడ ఆర్. టి. సి. సిటీ బస్సు స్టేషన్ డ్రైవర్లు, కండక్టర్లు దాదాపు 1,200 మంది వారి జీతాలు తీసుకోడానికి నిరాకరించారు.

భారత సహాయక సంఘంనుండి సహాయం

105 కోట్ల డాలర్లు లభించే సూచన

వాషింగ్‌టన్, ఆగస్టు 6:— ఇండియాకు 105 కోట్ల డాలర్లమేరకు మాత్రమే భారత ఆర్థిక సహాయక సంఘ దేశాలనుండి సహాయం లభించే అవకాశం కలదని తెలుస్తున్నది. బుధవారంనాడు జరిగే సమావేశంలో అమెరికా, జర్మనీలు తమమధ్య విభేదాలను పరిష్కరించుకొని ఇండియాకు సహాయం విషయంలో ఏకాభిప్రాయానికి రాగలవు.

పారిస్ సమావేశంలో ఇండియాకు 195 కోట్ల డాలర్ల వరకు సహాయం చేయాలని పాశ్చాత్యరాజ్యాలు హామీ యిచ్చాయి. పశ్చిమయూరపు రాజ్యాలు ఇండియాకు పది సంవత్సరాల వాయిదాలతో మామూలు వర్తక పద్ధతులలో ఋణాలను యివ్వాలని చేసిన సూచనపట్ల అమెరికా ఆక్షేపణ తెలియజేసింది. అమెరికా వైఖరి ఫలితంగా భారతదేశానికి దీర్ఘకాలిక వాయిదాలపై ఋణసహాయానికి పశ్చిమ యూరపు రాజ్యాలు అంగీకరిస్తున్నాయి. అయితే అదనంగా యివ్వవలసిన ఆర్థిక సహాయంతో సమానంగా అమెరికా తనవంతు వాటా చెల్లించాలని పశ్చిమ రాజ్యాలు పట్టు బడుతున్నాయి.

మెక్లీన్స్

పళ్లను అతితెల్లగాజేయును అని ఋజువు చూచుకోండి

1 దానిని తడమండి జిగటగా అంటుకున్న పొర తగులుచున్నదా? సహజ తెలుపును అది దాచివేయుచున్నది. ఇప్పుడు బ్రష్‌తో తోమండి. మెక్లీన్స్ ఆ పొరను ఎట్లు పూర్తిగా తొలిగించి వేయుచున్నదో చూడండి.



2 దానిని రుచి చూడండి మీరు సరిగ్గా చవిచూచునట్టి జలదరించే పరిశుభ్రతగల రుచి, మెక్లీన్స్‌లో వున్న మూడు చురుకైన పదార్థముల పని చేయుచున్న వనులకు నిదర్శనం ... మీ పళ్లను శుభ్రపరచుచున్నవి, కాపాడుచున్నవి, తెల్లగా జేయుచున్నవి.



3 దానినీ చూడండి మీ చిరునవ్వుల తెలుపును చూచుటలో మీ కళ్లే మిరిమిట్లుగొలుపును! మెక్లీన్స్‌టూత్‌పేస్టు మీ పళ్లను ఇంతకుముందు కంటె ఎక్కువ అతి తెల్లగా జేయును. దీనిని మీరే ఋజువు చూచుకోండి!



మెక్లీన్స్—అతి తెల్లని పళ్లకోసం

MTP/I/P/1963-TL

రసమును ప్రతీ చుక్కను పిండును కిర్లోస్కర్ చెరుకు గానుగ



కిర్లోస్కర్ చెరుకు గానుగలు, అతిస్వల్ప ఖర్చుతో అత్యధికంగా రసమును తీయుటకు, తదితర గానుగలకంటె ఎక్కువ పొదుపైనవి, నమ్మకమైనవి, వేగమైనవి. రోలర్లు, గేర్లు, బేరింగులు మొదలైనట్టి ముఖ్యభాగములన్నియు, పంవత్సరాల కొలదీ విరామంగా పని చేయునట్లు ఎన్నికైన ఉక్కు, పోత ఇనుము, ఫిరంగి లోహములతో తయారుచేయబడినవి. ఇవి 5,10,15, గుఱ్ఱాల పవర్ సైజులలోను, పశువులచేత లాగబడునట్టి రకములు, 2,4,6, ఎడ్ల సైజులలోను నిర్మించ బడినవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి॥ కిర్లోస్కర్‌వాడి. డిస్ట్రిక్ట్. సాంగ్లి

STUSA KTISHS

రొంపను దరిచేరనీయకండి

సేవించండి

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

—కేవలం నివారిణియే కాదు నమ్మికమైన టానిక్కు కూడా!



వాటర్‌బరీస్ కాంపౌండు మీద, తరతరాలుగా, కుటుంబాలు నమ్మకముంచి ఆధారపడడానికిగల అనేక మంచి కారణాలలో నాలుగింటిని ఈ క్రింద ఉదహరిస్తున్నాము.

1. వాటర్‌బరీస్ కాంపౌండులో క్రియోసోట్ మరియు గయాకోల్ గలవు. అవి వాయుతిత్తులను శుభ్రపరుస్తాయి.
2. వాటర్‌బరీస్ కాంపౌండు దగ్గులను సత్వరం ఫలప్రదంగా నిర్మూలిస్తుంది.
3. వాటర్‌బరీస్ కాంపౌండు నివారిణియేగాక నమ్మకమైన టానిక్కు కూడా. శరీర ప్రతిఘటన శక్తిని పెంపొందించడంలో సాయపడుతుంది.
4. వాటర్‌బరీస్ కాంపౌండు ఆకలిపుట్టిస్తుంది. జీర్ణమగుటలో సాయపడుతుంది. రక్తమును శుభ్రపరుస్తుంది. మరియు ఖనిజలవణముల నష్టమును భర్తీచేస్తుంది.

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

వార్నర్-లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలతో యు. ఎస్. ఏలో స్థాపితము)

పరిశ్రమలపై ప్రభుత్వ కంట్రోలు నిబంధనలు

ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా లేవని కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6:— పారిశ్రామిక రంగంలో ప్రస్తుతం అమలులోవున్న కంట్రోళ్లు, లైసెన్సుల విధానంబదులు మరొకపద్ధతిని ప్రవేశపెట్టడం అవసరమని కేంద్రభారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అంగీకరించారు.

పరిశ్రమలపై ప్రభుత్వం విధించిన కంట్రోలు నిబంధనలు కొనటబీనటగా తయారయి ఆర్థికాభివృద్ధికి ఆటంకంగా పరిణమించినవని-ఆయన అన్నారు.

ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల పరిశీలనకై భారత వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాఖ్య ఏర్పాటుచేసిన సదస్సును ప్రారంభిస్తూ పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం అమలు జరిపిన కంట్రోలు నిబంధనల పరిశీలన నిమిత్తం ఒక ఉపసంఘాన్ని ఏర్పరచి, ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని సదస్సు నిర్వాహకులకు శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వ రంగంలోనిపరిశ్రమలతో నిర్వహణ సామర్థ్యం తక్కువగా వుండడం సహజమేనవి కొందరు చేస్తున్న వాదన అర్థంలేనిదని, ఫ్రాన్సు, ఇటలీలో ప్రభుత్వ సంస్థలయిన రేనాల్ట్, ఇ. యన్. ఐ పరిశ్రమలు ప్రపంచ ప్రసిద్ధి గాంచినవని ఈ సందర్భంలో భారీ పరిశ్రమల మంత్రి ఉదహరించారు. భారతదేశంలో కూడా హిందూస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ, పెరంబూర్ రైలు పెట్టెల ఫ్యాక్టరీ, మందుల ఫ్యాక్టరీ మొదలైన ప్రభుత్వ సంస్థలు ఎంతో అభివృద్ధిని సాధించినవి, కాని ఇతర ప్రభుత్వ సంస్థలు ఈ ప్రమాణాలను అందుకోనకపోవడానికి గల కారణాలను పరిశీలించవలసి వుందని అన్నారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల నిర్వహణ అనుభవాన్ని వినియోగించుకోడానికి ముందుకు వచ్చిన ప్రైవేట్ పారిశ్రామిక వేత్తలను శ్రీ సుబ్రహ్మణ్యం అభినందించారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా వ్యవహరించాలని, అమెరికా, రష్యావంటి దేశాలు పరస్పర అనుభవాలనుండి గుణపాఠాలను నేర్చుకొంటున్నవని వివరించారు.

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య సాంకేతిక నిపుణులు, నిర్వాహకులను పరస్పరం మార్పిడి చేసుకోవాలన్న ప్రతిపాదనను మంత్రి అభినందించారు. ప్రభుత్వ పరిశ్రమలకు చాలవరకు నిర్వహణ స్వాతంత్ర్యం వుండడం అవసరమని, ఇంతవరకు పార్లమెంటు ప్రభుత్వ పరిశ్రమలలో జోక్యం కలిగించుకోలేదని శ్రీసుబ్రహ్మణ్యం అన్నారు.

ప్రభుత్వ సంస్థల డైరెక్టర్లలో ప్రైవేట్ పారిశ్రామిక వేత్తలను నియమించాలన్న శ్రీ భరత్‌రామ్ సూచనను మంత్రి సుబ్రహ్మణ్యం తిరస్కరించారు.

ప్రభుత్వ కంట్రోలు నిబంధనలు, సంకీర్ణంగా తయారయినందున, నిబంధనలసంఖ్యను తగ్గించవలసిన అవసరం వున్నదని సూచించారు.

దేశం నలుమూలలనుండి ఈ సదస్సులో 100 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. మూడురోజులపాటుఢిల్లీలోఈ సదస్సు జరుగుతుంది.

అంతకుముందు వాణిజ్య పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భరత్‌రామ్ ప్రసంగిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల పరిశ్రమల సమస్యలను ఒకే సదస్సులో పరిశీలించడం ఇదే మొదటిసారి అని ప్రకటించారు. దేశం ఆర్థిక వ్యవస్థలో ప్రైవేట్, ప్రభుత్వ రంగాలకు వుండవలసిన వాటా గురించి వివాదాలకు స్వస్తిచెప్పి, పరస్పరం సహకరించడం అవసరమని శ్రీ భరత్‌రామ్ సూచించారు.

ప్రభుత్వ సంస్థలను వర్తక పద్ధతులపై నిర్వహించిన పక్షంలో సత్ఫలితాలను సాధించగలవని శ్రీ భరత్‌రామ్ అన్నారు.

రాజధానిలో పంచదార పరిస్థితి సంతృప్తికరం

జిల్లాకలెక్టరు శ్రీ పి. వి. రత్నం ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 6:— హైదరాబాద్ జిల్లాకలెక్టరు శ్రీ పి. వి. రత్నం నగరంలోని పంచదార దుకాణాలను కొన్నింటిని తణిఖీచేశారు. ఆతర్వాత ఆంధ్రప్రభ విలేఖరితో మాట్లాడుతూ నగరంలో పంచదార పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని చెప్పారు.

పంచదార పరిస్థితి జిల్లాలోని ఇతర ప్రాంతాలలో కూడా బాగున్నదని ఆయనచెప్పారు.

పంచదార వర్తకులసంఘం సహకారాన్ని ఆయన శ్లాఘించారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందంపై ఇండియా వైఖరి

వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రకటన చేయగల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 6:— వాయిస్ ఆఫ్ అమెరికాతో ఒప్పందం విషయమై భారత ప్రభుత్వం వైఖరి ఏమిటో వివరిస్తూ ప్రధాని నెహ్రూ పార్లమెంటులో ఒక ప్రకటన చేయనున్నారని తెలుస్తున్నది.

ఈ ఒప్పందం విషయమై చాలా పెద్దగా విమర్శలు బయలుదేరడం దృష్ట్యా, ఇంతవరకు ఈ వ్యవహారాన్ని చూస్తూ వచ్చిన రేడియో, సమాచార మంత్రిత్వశాఖ ఆధీనంనుండి వ్యవహారం మొత్తాన్ని తప్పించడానికే ప్రధాని ఇట్టి చర్యగైకొంటున్నట్లు భావించ బడుతున్నది.

ఒప్పందం విషయమై కాలింగ్ అటెన్షన్ తీర్మానాలు, వాయిదా తీర్మానాలు, చర్చలకై డిమాండ్లు ఉభయసభల సభ్యులచేత సమర్పించబడడం దృష్ట్యాను, భారత కమ్యూనిస్టుపార్టీ ఒప్పందాన్నిపూర్తిగా రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ అందుకు తీర్మానాలు సమర్పించడం దృష్ట్యాను ప్రధాని, ఈ వ్యవహారాన్ని ఇంతత్వరగా చేపట్ట వలసిన ఆగత్యం ఏర్పడింది.

ఒప్పందంలో ప్రధానమైన మార్పులుచేయడానికి వాయిస్ ఆఫ్ అమెరికా అంగీకరించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. కాని వాయిస్ ఆఫ్ అమెరికాతో సంభాషణలు ప్రారంభించింది రేడియో, సమాచార మంత్రిత్వ శాఖయేనన్న విషయం ఇప్పుడు స్పష్టమైంది.

ప్రత్యేకమైన ఈ ట్రాన్స్‌మిటర్‌ను ఏర్పాటుచేయాలని. కనీసం ఒక ఆసియారాజ్యం కోరినప్పటికీ, దీనిని వారు సద్వినియోగం చేసుకోగలరన్న విశ్వాసం అమెరికా ప్రభుత్వానికి లేనందున దీనిని ఇవ్వడానికి నిరాకరించిందని, ప్రపంచంలో చాలా శక్తివంతమైన అయిదు ట్రాన్స్‌మిటర్‌లలోను ఒకటి అయిన ఈ వెయ్యికిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌ను అనుమానాస్పదమైన వైఖరితో ఉన్న ఒకదేశంలో నెలకొల్పడం కంటె పూరికే అట్టిపెట్టి ఉంచుకోడమే ఉచితమని వాయిస్ ఆఫ్ అమెరికా భావిస్తున్నట్లు అధికార వర్గాలనుంచి లభ్యమైన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఈ ఒప్పందం విషయం బహిర్గతం చేయడానికి రేడియో, సమాచార మంత్రిత్వశాఖ అధికారులే వ్యతిరేకించారని (ఇప్పటికీ కూడా ఒప్పందం అతిరహస్యంగానే ఉంచబడింది) కూడా ఇప్పుడు తెలియవచ్చింది. దీనివివరాలు బహిర్గతం చేయడం అంతప్రధానమైన విషయంకాదని మంత్రిత్వశాఖ భావించడమే ఇందుకు కారణమని సంజాయిషీ చెప్పబడుతున్నది.

ఉభయసభలలోగల 'అభ్యుదయవర్గం' ఈ ఒప్పందం విషయంలో గొడవ లేవదీయడానికి అవకాశం ఉన్నప్పటికీ సాధారణంగా కాంగ్రెస్ పార్లమెంటుసభ్యులు ఎక్కువమంది తీర్మానాలకు ఏవో స్వల్పసవరణలు మాత్రం సూచించి ప్రభుత్వవైఖరికి అనుకూలంగా ఉండగల రనడంలో సందేహంలేదు. ఒప్పందం సంతకాలైనకొద్దిరోజులలోనే దానిని రద్దుపరుచుకున్నట్లయితే అది భారతప్రభుత్వానికి అంతగౌరవప్రదంగా ఉండదని, పైగా అమెరికా ప్రభుత్వంలో ఇండియాపట్ల సానుభూతి గల అనుకూల వర్గాలకు చిక్కులు తెచ్చిపెట్టగలదని కాంగ్రెసుసభ్యులు భయపడడం సహజం.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఏమల్షన్-పవిత్రమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను-సమాప్పటకు-విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యు. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏ పేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార నరళి కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీషియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుటగాని, హెచ్చుటగాని జరుగదు. కాని విశిష్ట తయారుచేయు వారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మన తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము వలన ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎర్రగిన పేరు కలిగిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని నంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రైవేట్ లిమిటెడ్,
రిజిస్టర్డు ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, లాల్‌బజారు, కలకత్తా—1.

"నదీజలాలపై కేంద్రం తీర్పులో మార్పువుండదు"

శ్రీ సుబ్బారెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, ఆగస్టు 6:— నదీజలాల వివాదంపై కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తాత్కాలిక నిర్ణయాన్ని పునఃపరిశీలన చేసే ప్రశ్న అంటూ లేదని ఇరిగేషన్ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి నిన్న ప్రకటించారు. పత్రికలలో పరస్పర విరుద్ధ వార్తలు పడుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

కృష్ణా, గోదావరి నదుల నీటి వివరాలను సేకరించాలని ప్రధాని నెహ్రూ సూచించారని, తాత్కాలిక తీర్పును పునఃపరిశీలన చేయగలమని మహారాష్ట్రకు హామీ యివ్వలేదని దీనివల్ల స్పష్టమవుతున్నదని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు. వీటి వివరాలను సేకరించడంలో అభ్యంతరం ఏమీలేదని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రి అయిన డాక్టర్ కె. యల్. రావు ఆంధ్ర ప్రయోజనాలను చూడగలరను దీమాతో రాష్ట్ర ప్రభుత్వం ప్రమత్తతతో మెలగడంలేదని, నిజం చెప్పాలంటే డాక్టర్ కె. యల్ రావు కేంద్రంలో మంత్రిగా వుండడం నదీజలాల సమస్యపై రాష్ట్రానికి అంత మంచిదికాదని అన్నారు.

నదీజలాల సమస్యపై వెనుక యిచ్చిన తాత్కాలిక తీర్పునట్ల కేంద్రం వైఖరిలో ఏమాత్రం మార్పు వచ్చినట్లు తెలిసినప్పటికీ ఢిల్లీకి బయలుదేరి వెళ్లగలనని శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించారు.

హైదరాబాద్, ఆగస్టు 6:— ప్రముఖ రచయిత శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి తాను రచించిన 'అణిముత్యాలు' అనే గ్రంథాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు, నిన్న రాష్ట్రపతి నిలయంలో అంకితం ఇచ్చారు.

రాష్ట్రపతికి వీడ్కోలు

(1 వ పేజీ తరువాయి)

వలసిన రాష్ట్రపతి నాలుగురోజులు తమ మకాం తగ్గించుకున్నారు.

ఆంధ్ర గవర్నర్ శ్రీ యస్. యం. శ్రీనగేష్, గుజరాత్ గవర్నర్ శ్రీ మెహదీ నవాజ్ జంగ్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, హైదరాబాద్ మేయర్ శ్రీమతి కుముదినీదేవి బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పారు. సరిగా 8—5 గంటలకు విమానం బయలుదేరింది.

అంతకు పదినిమిషాలు ముందే వచ్చిన రాష్ట్రపతి అందరివద్ద సెలవు తీసుకున్నారు. మంత్రులవైపు తిరిగి డాక్టర్ రాధాకృష్ణన్ తమ మాతృభాషలో 'మంత్రివర్గ మంతా వచ్చిందే' అన్నారు. మంత్రి శ్రీ బలరామరెడ్డి వైపు తిరిగి 'మీది వ్యవసాయ శాఖ. నాకు తెలుసు' అన్నారు. మేయర్ శ్రీమతి కుముదినిదేవి వైపు తిరిగి 'మీరు వెళ్ళుతున్నారు' అన్నారు. అహమ్మదాబాద్ ఎప్పుడు వెడుతున్నారని శ్రీ జంగ్‌ను అడుగగా ఆయన 'రేపు' అని జవాబిచ్చారు.

విమానం ఎక్కబోయేముందు రాష్ట్రపతి మెడలో గవర్నరు, ముఖ్యమంత్రి పుష్పమాలలు వేశారు. ఆంధ్రలో రాష్ట్రపతి పర్యటన ఛాయా చిత్రాల ఆల్బమ్‌ను రాష్ట్ర సమాచార శాఖ పక్షాన ముఖ్యమంత్రి సమర్పించారు.

అందరికీ నమస్కరించిన అనంతరం రాష్ట్రపతి విమానం ఎక్కారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, పార్లమెంటు, శాసనసభల సభ్యులు కూడా విమానాశ్రయానికి వచ్చారు.

ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 6:— హైదరాబాద్‌లో విడిది చేసిన అనంతరం రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 'రాజహంస' ప్రత్యేక విమానంలో నేడిక్కడకు తిరిగి వచ్చారు.

ఇస్తాంబుల్, ఆగస్టు 5:— ఇస్తాంబుల్—అంకారామార్గంలో నేడు ఒక బస్సు ఒకపెట్రోలు వాహనం ఢీకొనడంవల్ల 20 మంది చనిపోయారు. 17 గురు గాయపడ్డారు.

రష్కాతో క్రుశ్చేవ్ ఛలోక్తులు

మాస్కో, ఆగస్టు 5:— అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధిపై సంతకాలు జరగడానికి కొద్ది గంటలకు ముందు అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రష్కా సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌ను కలిసికొని సంభాషణలు జరిపారు. వీరిరువురి సమావేశం అత్యంత ఆసక్తిదాయకంగా ఉంది.

సంభాషణలు జరుగుతున్నంతసేపు శ్రీ క్రుశ్చేవ్ ఎంతో హుషారుగా, ఉత్సాహంగా ఉన్నారు. మధ్యమధ్య ఛలోక్తులువిసురుతూ శ్రీ రష్కాను, ఆయనవెంట వచ్చిన ప్రతినిధి వర్గాన్ని ఆయన ఆనందంలో ముంచెత్తివేశారు.

శ్రీ రష్కా క్రెమ్లిన్ భవనంలో అడుగు పెట్టగానే శ్రీ క్రుశ్చేవ్ ఎప్పుతూ ఆయనకు స్వాగతం చెప్పి లోనికి తీసుకు వెళ్లారు.

శ్రీ రష్కాతో కరస్పర్శ చేస్తూ "అంతా సవ్యంగానేఉంది" అని ధైర్యంచెప్పారు శ్రీక్రుశ్చేవ్.

శ్రీ రష్కా సమాధానం చెబుతూ "అంతా సవ్యంగాఉండాలనే మాకోరికకూడా" అనిఅన్నారు

శ్రీ క్రుశ్చేవ్ మామూలు అలవాటు ప్రకారం నల్లని సూటు, తెలిరంగు నెక్‌టై ధరించి ఎంతో హుషారుగా నిలువెల్లా నవ్వులు ఒలకబోస్తూ ఉత్సాహంగా ఉన్నారు. కోటుమీద వివిధ పతకాలన్నిటినీ ముచ్చటగా అలంకరించుకున్నారు.

"రండి, కూర్చోండి, కాపిటలిజాన్ని, కమ్యూనిజాన్ని మిశ్రమం చేస్తే ప్రమాదం లేదులెండి" అని అంటూ శ్రీ రష్కాను, ఆయన వెంటవచ్చిన పరివారాన్ని లోనికి తీసుకు వెళ్లారు.

తర్వాత శ్రీ క్రుశ్చేవ్ వారందరితో కలిసి ఫొటోలు తీయించుకున్నారు. ఫొటోగ్రాఫర్లు ప్రధాని కార్యాలయం లోనికి రావడానికి కొద్ది నిమిషాలు అనుమతి ఇవ్వబడింది.

సంభాషణలకు ఉపక్రమించబోయేముందు శ్రీ క్రుశ్చేవ్ తన అతిథులతో కొంతసేపు పిచ్చాపాటీ మాట్లాడారు. నిన్న తను బాతులవేటకు వెళ్లానని, చాలా బాతులను కొట్టగలిగాననీ సగర్వంగా ఆయన చెప్పారు.వేటతర్వాత ఒక సరస్సులో ఈత కొట్టాననికూడా ఆయన చెప్పారు.

తర్వాత శ్రీ క్రుశ్చేవ్ రష్యన్‌భాషలో 'డవాయ్, డవాయ్' అని బిగ్గరగా అరుస్తూ ఫొటోగ్రాఫర్లను ఫొటోలు తియ్యమనిహెచ్చరించారు. ఇంతలో రష్కావైపు తిరిగి ఇంగ్లీషులో దానికి ఏమంటారని అడిగి హుషారుగా "ఓ. కే, ఓ. కే" అని అరిచారు. ప్రక్కనే కూర్చుని ఉన్న శ్రీ గ్రోమికో ఇంగ్లీషులో తడబడుతూ మాట్లాడుతూ "అంతాబాగానే ఉంది" అని కూడా అనవచ్చు అని అన్నారు.

శ్రీ రష్కా వెంటవచ్చిన ప్రతినిధివర్గంలో ఒక్కొక్కరినే అమెరికారాయబారి శ్రీ ఫాయ్ కోహ్లర్ శ్రీ క్రుశ్చేవ్‌కు పరిచయం చేశారు. వారితో సెనేటర్‌హంబర్ట్‌హంఫ్రీని శ్రీ క్రుశ్చేవ్ గుర్తించి ఆయనతో ప్రేమపూర్వకంగా కరస్పర్శచేశారు. "మిమ్మల్ని తిరిగి చూసినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది" అని ఆనందం ప్రకటించారు.

ఫొటోగ్రాఫర్లు పత్రికావిలేఖరులు బైటికి వెళ్లిపోవడానికి ముందు మాస్కో వాతావరణాన్ని గురించి శ్రీ క్రుశ్చేవ్ శ్రీ రష్కా కొద్దిసేపు మాట్లాడుకొన్నారు. శ్రీ రష్కా క్రుశ్చేవ్‌ను ఉద్దేశించి "మీరు చాలా ఆరోగ్యంగా కనిపిస్తున్నారు. బహుశా ఈ వాతావరణం ఫలితమేకావచ్చును" అని ఛలోక్తిగా అన్నారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్‌హోమ్ ప్రధాని క్రుశ్చేవ్‌కు మాక్మిలన్ పంపిన ఒకలేఖను అందజేశారు.

అమెరికన్ ప్రతినిధులు వెళ్లిపోయిన తర్వాత ఆయన క్రుశ్చేవ్‌ను కలిసికొన్నారు.

శ్రీ రష్కా అంతకుముందు సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆంద్రి గ్రోమికోనుకూడా కలుసుకున్నారని 'టాస్' వెల్లడించింది.

సోవియెట్ విదేశాంగ శాఖ కార్యాలయం వున్న ఆకాశ సౌధానికి శ్రీ రష్కా తన ప్రతినిధి వర్గంతో సహా వెళ్లారు.

17 మంది సభ్యులతో సహా శ్రీ రష్కా శ్రీ గ్రోమికో గదిలోకి సూటిగా వస్తుండగా కొంత ఉత్సాహంతో కూడిన ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ శ్రీ గ్రోమికో 'ఏమిటిది' 'దండయాత్ర కాదు కదా' అని చమత్కరించారు. శ్రీ గ్రోమికోను చూడడానికే అంతా వచ్చినట్లు శ్రీ రష్కా చెప్పారు.

శాశ్వత సైన్యంగా కాశ్మీర్‌సేన మార్పు

రక్షణమంత్రి శ్రీ చవన్ ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 5:—కాశ్మీర్‌సేనను (మిలిషియాను)ఇంతటి నుంచి శాశ్వతసైన్యంగా చేయడం జరుగుతుందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడిక్కడ ప్రకటించారు.

అందువలన కాశ్మీర్‌సేనలో పనిచేసే జూనియర్‌కమిషన్డ్ ఆఫీసర్లకు, సైనికులకు ఉద్యోగభద్రతయే కాక మంచి జీతాలస్కేళ్ళు పింఛను సౌకర్యాలు లభించగలవనిఆయన తెలియజేశారు.

నేడు ఢిల్లీనుంచి ఇక్కడకు విచ్చేసిన వెంటనే శ్రీ చవన్, జమ్మూ—కాశ్మీర్‌సేన అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశరక్షణలో, ఈ సేన ప్రముఖ పాత్ర వహించిందని ప్రశంసించారు.

తరవాత ఆయన శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వారు ఉన్నత సైనిక సంప్రదాయాలను కాపాడుకోవాలని బోధించారు.

అంతకుముందు రక్షణమంత్రి శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

రక్షణమంత్రి రాక సందర్భంలో విమానాశ్రయం వద్ద ఆయనకు ప్రధాని బక్షీగులాం మహమ్మద్ స్వాగతమిచ్చారు.

పాకిస్తానీయులచే వ్యక్తుల అపహరణ

కలకత్తా, ఆగస్టు 5:— గత అయిదేళ్లలో పశ్చిమ బెంగాల్‌నుంచి 273 గురు వ్యక్తులు పశ్చిమ పాకిస్తానీయులచే అపహరింప బడ్డారని ముఖ్యమంత్రి శ్రీ సేన్, నేడు తెలియచేశారు. ఇదే కాలంలో పశ్చిమ బెంగాల్‌లోనికి అక్రమంగా ప్రవేశించిన నేరానికి 32521 గురు పాకిస్తానీయులు అరెస్టు కావింపబడ్డారని ఆయన వివరించారు.

భారత సరిహద్దులో చైనీస్ సేనల మోహరింపు సమస్య

శాంతిచర్చలకై కొలంబో రాజ్యాలకు అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 5:— ఇండియా ఉత్తర సరిహద్దులో చైనీస్ సేనలు పెద్దపెట్టున సమీకరించబడడాన్ని గురించి ప్రస్తావిస్తూ కయిరోనుంచి ప్రచురించబడే 'ఈజిప్షియన్ గజెట్' అనే పత్రిక ప్రస్తుత యుద్ధవిరమణను చైనీస్ సేనలు ఉల్లంఘించకుండా పెకింగ్‌నుంచి హామీని గైకొనే నిమిత్తం ఆరు కొలంబోరాజ్యాలు తమ కృషిని కొనసాగించాలని కోరింది.

ఎట్టి యుద్ధ తంత్రమూ లేకుండా చైనా తన సైన్యాలను ఇలా సమీకరించిందని భావించడం పొరపాటే కాగలదని, ఇలా సేనలను కేంద్రీకరించడంలో ఒక నిర్దిష్టమైన ఉద్దేశం ఉండి తీరాలని, దీనిమూలంగా ఇండియాపై తిరిగి చైనా దాడి జరపనున్నదేమోనని పెక్కు వేళలు అనుమానించడానికి అవకాశం కలుగుతున్నదని పత్రిక వివరించింది.

గత సంవత్సరంలో కొలంబోలో సమావేశమైన 6 తటస్థ రాజ్యాలు, అలాంటి చర్య ఏమీ తీసుకోబోమని పెకింగ్‌నుంచి హామీ గైకొన దానికి తిరిగి కృషి సాగించవలసిన సమయం ఇప్పుడు ఆసన్నమైందని కూడా పత్రిక తెలియజేసింది.

సరిహద్దులలో చైనీస్ సైనిక చర్యలు

షిల్లాంగ్, ఆగస్టు 5:— మేనెల ప్రారంభంలోనే చైనీస్ సైనికులు ఈశాన్య సరిహద్దులలోని భారత ప్రాంతాలలోనికి చొచ్చుకు వచ్చారని, ఈ గస్తీ సైనికులు ఈ ప్రాంతాలలో ఎన్నాళ్లు వున్నదీ తాను చెప్పజాలనని, ఈశాన్య సరిహద్దు వ్యవహారాల సలహాదారుడు శ్రీ అథర్ నేడిచ్చట విలేఖరులకు తెలియ చేశారు.

కెన్జెమేన్, లాంగ్జూలలో మేనెలలోనే చైనీస్ గస్తీ సైనికులు కనిపించారని ఇతర ప్రాంతాలలో చైనీస్ సైనికులు మన సరిహద్దులను అతిక్రమించి వచ్చారో లేదో తాను చెప్పలేనని ఆయన అన్నారు.

ఈ గస్తీసైనికులు రెగ్యులర్ ఆర్మీకి చెందినవారే కావచ్చునని ఆయన అన్నారు. చైనీస్ సైనికులు కందకాలను త్రవ్వుకొంటున్నారని, బంకర్లను, విద్యుచ్ఛక్తి, టెలిఫోన్‌లను, రోడ్లను నిర్మించుకొంటున్నారని, వస్తువుల సరఫరాకు చిన్నచిన్న రహదార్లను ఏర్పాటు చేసుకొంటున్నారని, యివి యుద్ధ ప్రయత్నాలవంటి చర్యలే అని ఆయన వివరించారు.

ఈ ప్రయత్నాలన్నీ చైనీస్ సైనికులు 20 కిలోమీటర్ల దూరంగా వున్నట్లు చెప్పుకొంటున్న మెక్‌మోహన్ రేఖకు దగ్గరగానే జరుగుతున్నాయని ఆయన తెలియచేశారు.

యుద్ధవిరమణ అనంతరం, చైనీస్ ప్రకటించిన ప్రకటనలకు, ఈ ప్రయత్నాలు, పూర్తిగా విరుద్ధంగా వున్నవని ఆయన వివరించారు.

ఈ ప్రాంతంలో మన భాగంలో ప్రవేశిస్తున్న ప్రజలపై ప్రభుత్వం జాగ్రత్తగా కన్నువేసి వుంచిందని, అనుమానాస్పదులైన వ్యక్తులను అరెస్టు కావించామని ఇట్టివారిలో కొందరు టిబెట్టువానులు కలరని ఆయన అన్నారు.

క్రుశ్చేవ్ విధానం

సోవియెట్ ప్రజల అభిమానాన్ని చూరగొన్నదని శ్రీ బైకోవ్ వివరణ

విజయవాడ, ఆగస్టు 5:— సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌పరిపాలనలో అనుసరించబడుతున్నఔదార్యవంతమైనవిధానాన్ని ఆ దేశప్రజలు పూర్తిగా బలపరుస్తున్నారని, గత అయిదుసంవత్సరాలలోనూ రష్యాలో రాజకీయ ఖైదీలు లేకపోవడాన్ని బట్టి ఈవాస్తవాన్ని మనం గ్రహించవచ్చునని మద్రాసులోని సోవియెట్ కాన్సల్‌జనరల్ శ్రీ ఇవాన్‌యస్.బైకోవ్, నేటి ఉదయం ఇక్కడ ప్రభుత్వ అతిథి భవనం వద్ద పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ఉత్పత్తి పద్ధతులను అభివృద్ధిపరచడానికై పత్రికలలోను, వేదికలపైనుకూడా ఎలాంటిభావప్రకటననా స్వాతంత్ర్యం ఇవ్వబడిందో శ్రీ బైకోవ్ వివరించారు.

తాము చిన్నప్పుడు భారతదేశాన్ని గురించి అద్భుతమైన కథలెన్నో చదువుకున్నామని, అప్పటినుంచీ ఈ దేశాన్ని చూడాలని కలలు కంటూ వచ్చామని, ఇప్పుడీ పదవి ఫలితంగా తమ కలలు ఫలించినవని ఆయన అన్నారు. తాము, తమ సతీమణి భారతదేశంలో శిల్పసౌందర్యంతో శోభిల్లే ఆలయాలు ఎన్నో సందర్శించి ముగ్ధులమైనామని తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చేసిన ఏర్పాటు వలన ఇటీవల తాము నాగార్జునసాగర్ ప్రాజెక్టునుకూడా సందర్శించ గలిగామని, అది ఒక బ్రహ్మాండమైన నిర్మాణం అని ఆయన పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికై జరుగుతున్న జాతీయకృషికి ఈ ప్రాజెక్టు ఒక గొప్పచిహ్నంగా వెలయగలదని అన్నారు. భారత సోవియెట్ మైత్రి సంబంధాలను సుస్థిరం చేయడానికి మరింతగా కృషి కొనసాగాలని ఆయన కోరారు.

నేటిసాయంత్రం శ్రీ బైకోవ్, బెజవాడ మెడికల్ అసోసియేషన్ ఆవరణలో ప్రపంచ వ్యవహారాల భారతీయమండలి స్థానిక శాఖవారిని ఉద్దేశిస్తూ ప్రసంగించారు. ప్రపంచశాంతిని పెంపొందించడమే సోవియెట్ విదేశ విధానం లక్ష్యమని ఆయన వివరించారు.

సభకు శ్రీ ఎం. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, ఆగస్టు 6:—

నిన్నటి క్లోజింగ్	33.00
నేటి ఓపెనింగ్	32.97

కేంద్ర మంత్రిత్వశాఖలలో కొత్త ఉద్యోగాల సమస్య

న్యూఢిల్లీ, ఆగస్టు 5:— కేంద్ర ఆర్థిక, హోంశాఖల అనుమతి పొందనిదే ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలలో కొత్తగా ఉద్యోగ స్థానాలు కల్పించరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

సెక్రటేరియట్ ఉద్యోగుల సంఖ్య, పనిచేసే పద్ధతులను పరిశీలించడానికి నియమింపబడిన కమిటీ సిఫారసు ప్రకారం పైవిధంగా నిర్ణయింపబడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టి. బి. పి. హెచ్. ఎల్. సి. స్కీము

ఓవర్సీర్లు, ఎస్టిమేటర్లు, డ్రాఫ్ట్సుమన్లు, ట్రేసర్లు వంటి ... మెకానిక్‌లు, ఆపరేటర్లు కావలెను. పూర్వానుభవము కలవారు తమ అర్హతలు, అనుభవము వయస్సు, ఆశించుచున్న కనీస వేతనము తెల్పుచు, యోగ్యతా పత్రముల కాపీలు చేర్చి దరఖాస్తులను దిగువ సంతకముదారుకు పంపవలెను.

ఎస్. బి. రావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిడబ్ల్యుడి, మెకానికల్ డివిజన్,
గార్లదిన్నె పోస్టు, అనంతపురం జిల్లా.

కోలినోస్‌తో చిరునవ్వులు-నమ్మికైన చిరునవ్వులు

కొత్త ఫార్ములా కోలినోస్ క్లోరోఫిల్

సేవింగ్స్ బ్యాంక్ ఖాతా మొదలుపెట్టండి



నేషనల్ అండ్ గ్రిండ్లేస్

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్‌లో సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ప్రారంభించడం అతి తేలిక. ఇందుకు అయిదు రూపాయలు చాలు. దీనికి సాలీనా నూటికి 3 రూపాయలు వడ్డీ లభిస్తుంది

నేడే మీకు సమీపంలోగల స్థానిక బ్రాంచికి వెళ్ళి పూర్తి వివరాలు తెలుసుకోండి. మీ బ్యాంకింగ్ సమస్యలు ఎలాంటివి అయినా సమర్థవంతంగా, సాదరంగా మీ సమస్యలు పరిష్కరించేవారు మీకు స్వాగతమిస్తారు.

1863 1963

ఇండియాలో బ్యాంకింగ్ వ్యాపారంలో నిండిన 100 సంవత్సరాలు

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది • మెంబర్ల బాధ్యత పరిమితం

బ్రాంచీలు: మద్రాసు: 5, నార్త్ బీచ్‌రోడ్డు; 878 నేతాజీ సుభాస్ చంద్రబోస్ రోడ్డు, (లాయెడ్స్ బ్రాంచి) 6, ఆర్మీనియన్ స్ట్రీట్; 166, మౌంట్ రోడ్డు. హైదరాబాద్: అబిద్ రోడ్.

శివకాశి
సూపర్ పెర్ఫెక్ట్
క్యాలెండరు – 1964
ఏజెంట్లు కావలెను
ఎంటి శివకాశి
వివరములకు:
షాన్ ఆఫ్‌సెట్ పిక్చర్స్
1-1-385, గాంధీనగర్,
హైదరాబాద్ – 20.
తంతి: RELIABLE.— ఫోన్: 33904
(హెడ్డాఫీసు :— శివకాశి)

మిద్నపూర్ జిల్లాలో వినోబాజీ పాదయాత్ర

ఇండోర్, ఆగస్టు 6:— మధ్యప్రదేశ్ రాయ్‌పూర్‌లో డిసెంబరు నెలాఖరికి జరుగనున్న సర్వోదయ సమ్మేళనంలో ఆచార్య వినోబాభావే పాల్గొంటారని సర్వోదయసంస్థ ప్రకటించింది. వినోబాజీ ఇప్పుడు పశ్చిమ బెంగాల్ మిద్నపూర్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్నారు. ఈ జిల్లాలో పర్యటించిన మొదటి పదిహేను రోజులలో వినోబాజీకి ఇరవై నాలుగు గ్రామాలు దానంచేశారు.

అమలాపురం భూమి తనఖాబ్యాంకు ఎన్నిక

చెల్లరాదన్న రిట్ త్రోసివేత

హైదరాబాద్, ఆగస్టు 6:— గత ఏప్రిల్ 12న జరిగిన అమలాపురం కో—ఆపరేటివ్ భూమి తనఖాబ్యాంకు డైరెక్టర్లబోర్డు ఎన్నిక చెల్లకుండా చేయాలని కోరుతూ దాఖలైన రిట్ దరఖాస్తును నిన్న హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్ త్రోసివేశారు.

ఈవివాదం బ్యాంకు కార్యకలాపాలకుసంబంధించినదైనందున, కో—ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రార్ పరిష్కారానికి నివేదించబడవలసిన విషయమని, ఎన్నిక ఏక్రమంగా జరిగిందా, లేదా రిజిస్ట్రార్ నిర్ణయించగలరని న్యాయమూర్తి పేర్కొన్నారు.

రిట్ దరఖాస్తును శ్రీ కూచిమంచి వెంకటరత్నం దాఖలుచేశారు.

దరఖాస్తుదారు తరఫున శ్రీ సుందరరావు, డైరెక్టర్ల తరఫున శ్రీ టి. వి. సుబ్రహ్మణ్యం, కో—ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రార్ వంక ప్లీడర్ తరఫున శ్రీ ఇ. కళ్యాణరామ్ వాదించారు.

నిర్బంధ పొదుపునకు నిరసనగా సమ్మెలు, పని ఎగవేతలు

—: x :—

పారిశ్రామిక ఒప్పందానికి విరుద్ధమని కేంద్రమంత్రి శ్రీ నందా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 6:— సమ్మె చెయ్యడం గాని, పనిని ఆపుచేయడంగాని పారిశ్రామిక శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించడమే కాగలదు. అందువల్ల ఆగస్టు 20 న బొంబాయిలో పెద్ద ఎత్తున చేయదలచిన ఒకరోజు సమ్మెను విరమించగలరని ఆశిస్తున్నట్లు నేడిక్కడ ఒక కార్మికమంత్రి శ్రీ నందా ప్రకటించారు.

పారిశ్రామిక శాంతి ఒప్పందం కేంద్ర స్టాండింగ్ కమిటీ సమావేశానంతరం ఆయన మంత్రి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, దేశంలోని ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా ఏరకమైన సమ్మెకు పాల్పడరాదని కార్మికసంస్థలకు తాను, కేంద్ర కార్మికమంత్రి శ్రీ నందా విజ్ఞప్తి చేశా మన్నారు. పురింతగా నిరుద్యోగాన్ని, ఫ్యాక్టరీలని, చాలామంది కార్మికులని తెరవాల్సి వస్తుందని, యాజమాన్యాలు, త్వరలో ధరల పరిస్థితి మెరుగుపడగలదని పేర్కొన్నారు.

శ్రీ నందా ఆఫీసులో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా ధరల పరిస్థితి, బొంబాయిలో ప్రారంభించదలచిన సమ్మె విషయం చర్చించడం జరిగింది.

బొంబాయి మునిసిపల్ కార్మికుల కోరికల విషయంలో, సామరస్య పద్ధతిని కలుసుకోవాలని యూనియన్‌ను తాను కోరానని మహారాష్ట్ర మంత్రి చెప్పారు.

అన్ని వివాదాలు రాష్ట్రస్థాయిలో త్రైపాక్షిక సంఘాలు పరిశీలిస్తున్నవని, సమ్మె ప్రమాదించగానీ, ఖూపానేత ప్రమాదంగాని నివాటి విషయంలో తాను స్వయంగా పరిశీలిస్తానని శ్రీ నందా నేటి సమావేశంలో చెప్పారని తెలుస్తున్నది. నిర్బంధ పొదుపు పథకంలో ఎట్టి మార్పులనైనా సూచించే పక్షంలో వాటిని పరిశీలించడానికి తాను సిద్ధంగా ఉన్నానని కూడా శ్రీ నందా ఉద్ఘాటించా రంటున్నారు. నిర్బంధ పొదుపు పథకం కారణంగా పనిని నిలిపివేయడంగానీ, సమ్మె చేయడంగానీ పారిశ్రామిక శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించడమే కాగలదని శ్రీ నందా స్పష్టీకరించినట్లు విశ్వసిస్తున్నారు.

కార్మిక వివాదాలను త్వరితగతిని పరిష్కరించాలని రాష్ట్ర మంత్రులకు తాను వ్రాయగలనని శ్రీ నందా హామీ ఇచ్చా రంటున్నారు.

ప్రభుత్వం ఈనాడు ప్రారంభంలో సూచించిన చర్యలు తీసుకొనే పక్షంలో అంతగా ఆందోళన ఉండబోదని కార్మికప్రతినిధులు పేర్కొన్నారని చెబుతున్నారు.

ధరలు అదుపుచేయటానికి సంబంధించిన పారిశ్రామిక శాంతి ఒప్పందంలోని భాగాలు మరింత కట్టుదిట్టం కాగలవని శ్రీ నందా చెప్పారు.

నిర్బంధ సైనిక శిక్షణ

ఆగస్టు 15 న పట్టణాలలో ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 6:— జంటనగరాల కళాశాల విద్యార్థుల నిర్బంధ సైనికశిక్షణ పథకానికి 14 న సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో ఉదయం తొమ్మిది గంటలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

రాష్ట్రంలోని ఇతర పట్టణాలలో ఈ పథకానికి ఆగస్టు 15 న ప్రారంభోత్సవం జరుగుతుంది.

ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వ కొత్త ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 6:— పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన ఎట్టి విషయాలనైనా చర్చించడానికి ప్రయివేట్ వ్యక్తులనుగానీ, అనధికారులనుగాని ప్రభుత్వోద్యోగులు తమ ఇళ్ళవద్ద కలవరాదనీ, ఆఫీసులలోనే అట్టి వ్యవహారాలను గురించి చర్చించాలని నిన్న ప్రభుత్వం ఆదేశించింది.

కొందరు అనధికార సభ్యులు, అధికారులను వారి ఇళ్ళవద్ద కలుసుకొని పరిపాలనకు సంబంధించిన అంశాలపై చర్చించడానికి పూనుకుంటున్నారని తమ దృష్టికి రావడంతో ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఎంతో అత్యవసరం కలిగినప్పుడు, ఎక్కువ ఆలస్యం జరిగేపక్షంలో సమాచారం తెలియజేస్తున్నప్పుడు మాత్రమే అనధికారులను అధికారులు ఇట్టి సందర్భాలలో తమ ఇళ్ళవద్ద కలవవచ్చని ప్రభుత్వం ఆదేశించింది.

హైదరాబాద్‌లో గుజరాత్ గవర్నర్

హైదరాబాద్, ఆగస్టు 6:— గుజరాత్ గవర్నర్ శ్రీ మెహిదీనవాజ్ జంగ్ నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన విధానాలను వ్యక్తపర్చే ఫిల్ము ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గవర్నర్‌ను ప్రశంసించారు.

గుజరాత్ ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎస్. షా స్వాగతం చెప్పారు.

హైదరాబాద్‌లో 'బళ్ళ లాగేవారి' ఇబ్బందులు

హైదరాబాద్, ఆగస్టు 6:— సుమారు అయిదువందలమంది "బళ్ళులాగేవారు" పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫీసుకు వచ్చి వారి సాధకబాధకాలను తెలియజేసుకున్నారు. హైదరాబాద్ బళ్ళులాగేవారి యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ ఖాన్ పోలీసు అధికారికి ఈ కోరికలను వెంటనే తీర్చాలని కోరారు. కోరికలు తీర్చబడని పక్షంలో, ఆగస్టు 16న సెక్రెటేరియట్ ఎదుట సత్యాగ్రహం చేయదలచినామన్నారు.

'నేనిక్కడ ఎంతో హాయిగా గడిపాను'

ఢిల్లీ తిరిగి వెడుతూ వీడ్కోలు విందులో రాష్ట్రపతి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 5:— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడ 17 రోజులపాటు గడిపిన అనంతరం రేపు ఉదయం ఇక్కడనుంచి తిరిగి ఢిల్లీ వెళ్ళనున్న సందర్భంలో నేటి సాయంత్రం బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆయన చాలాపెద్ద విందు ఏర్పాటుచేశారు.

జంటనగరాలకే శోభను తెచ్చిపెట్టే ట్టుగా ఎంతో ఘనంగా జరిగిన ఈ విందుకు ప్రముఖులైన నూర్లమంది అతిథులు హాజరైనారు. విందును ఏర్పాటు చేసిన వారిలో గవర్నర్, జనరల్ ఎస్. ఎం. శ్రీనగేశ్, గుజరాత్ గవర్నర్ శ్రీ మెహిదీనవాజ్ జంగ్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆతరువాత హైదరాబాద్ మేయరు శ్రీమతి కుముదినీదేవి, కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ బి. యస్. మూర్తి, తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ హయగ్రీవాచారి, చీఫ్‌విప్ శ్రీ ఎం. ఎ. యస్. సుబ్బరాజు, విశ్వవిద్యాలయ అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు, పలువురు శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రెటరి శ్రీ యం. ఎ. పాయ్, ఇతర సెక్రెటరీలు, వివిధ శాఖల అధికారులు చీఫ్ ఇంజనీర్లు, మునిసిపల్ కమీషనర్ శ్రీ అజిత్‌సింగ్, ఉన్నత సైనికాధికారులు ఉన్నారు.

అతిథులతో చాలా సరదాగా, ప్రసన్నంగా మాట్లాడుతూ రాష్ట్రపతి 45 నిముషాలసేపు వారితో గడిపారు.

తరువాత ఆయన పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, తాము హైదరాబాద్‌లో ఎంతో సుఖంగా, హాయిగా గడిపామని, అనేక సభలలో, ఉత్సవాలలో పాల్గొన్నామని, 17 రోజులలోను పెక్కు సంస్థలను దర్శించామని పెక్కుమందిని కలుసుకున్నామని తెలియజేశారు. — ముఖ్యంగా ప్రధాని నెహ్రూ, ఆంధ్ర, గుజరాత్ గవర్నర్లు కొంతకాలం తమతోపాటు ఇక్కడ గడిపినందుకు తమకెంతో ఆనందంగా ఉన్నదని పేర్కొన్నారు డాక్టర్ రాధాకృష్ణన్. ఆంధ్రప్రదేశ్ బాగా పురోభివృద్ధి గాంచుతున్నదనికూడా ఆయన తెలియజేశారు.

తమకు ఘనంగా స్వాగతం ఇచ్చి తమపట్ల ఆదరాభిమానాలు చూపినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ముఖ్యంగా నగర వాసులకు రాష్ట్రపతి తమ కృతజ్ఞతలు వెల్లడించారు.

మొదట నిర్ణయించుకున్న కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి ఇక్కడ ఆగస్టు 10 వరకూ ఉండవలసి ఉన్నది. కాని 4 రోజులు తగ్గించుకుని రేపే ఆయన ఢిల్లీ వెడుతున్నారు.

దార్–ఉల్–సలాం కేసు:

అధికారం హస్తగతం చేసుకోవాలని మజ్లిస్ వాంఛ

శ్రీ గులాం సొందాని సాక్ష్యం

హైదరాబాద్, ఆగస్టు 6:— అఖిలభారత మజ్లిస్—ఇ—ఇత్తెహాద్—ఉల్— ముస్లిమీన్ తరఫు నాలుగవసాక్షి శ్రీ గులాంసొందాని నిన్న ఇక్కడ అడిషనల్ సిటీసివిల్ కోర్టులో, దార్—ఉల్—సలాం కేసులో జాతీయ రాజ్యాంగరీత్యా ఢిల్లీ అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనే తమ పార్టీ ఆశయమని చెప్పాడు.

తమీర్—ఇ—మిల్లత్ తరఫు న్యాయవాది శ్రీ గురురాజ్‌రావు, "అధికారంద్వారా మీసంస్థ ఢిల్లీని స్వాధీనపరుచుకోడానికి ఆశిస్తుందా?" అని వేసిన ప్రశ్నకు సాక్షి పైవిధంగా సమాధానమిచ్చాడు.

న్యాయవాది:—

ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనా, లేక భారతదేశ వ్యాప్తంగానా, మీసంస్థ అధికారాన్ని స్వాధీనపరుచుకోవాలనుకుంటున్నది?

సాక్షి:— రాజ్యాంగం ప్రకారం మేము ఢిల్లీకి కూడా వెళతాము.

న్యాయవాది:— రాజ్యాంగాన్ని మీరు గుర్తిస్తారా?

సాక్షి:— గుర్తిస్తాము.

న్యాయవాది:— భారతదేశ ప్రాదేశిక సమగ్రతను కూడా మీరు విశ్వసిస్తారా?

సాక్షి:— విశ్వసిస్తాము, రాజ్యాంగం ప్రకారం.

న్యాయవాది:— చైనా దురాక్రమణను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ మజ్లిస్ ఏదైనా ఒక తీర్మానాన్ని ధ్రువపరిచిందా?

సాక్షి:— అవును. దురాక్రమణ అంతమొందించడానికి పోరాడతామనికూడా తీర్మానించింది.

న్యాయవాది:— ఇండియాపై పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ మీసంస్థ ఇంతవరకు ఏదైనా ఒక తీర్మానాన్ని ఆమోదించిందా?

సాక్షి:— లేదు. మేము అట్టి తీర్మానాన్ని ఆమోదించలేదు.

న్యాయవాది:— కాశ్మీర్ సమస్యను గురించి మీపార్టీ ఎప్పుడైనా చర్చించిందా?

సాక్షి:— కాశ్మీర్ ఇండియాలో భాగంగానే ఉండాలని మేము నమ్ముతున్నాము.

తనపార్టీకి చెందిన వారు ఇరవైమంది తొలుత మునిసిపల్ కార్పొరేటర్లుగా ఎన్నిక అయ్యారనీ, ఆతరువాత తనపార్టీలో ఆరుగురు మాత్రమే ఉన్నారని లెక్కవేశారని సాక్షి మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పాడు.

ప్రజాస్వామ్య ప్రాతిపదికపై తనపార్టీ వ్యవహరిస్తున్నదనీ, అది మతప్రసక్తిలేని పార్టీ అని, ఏవరైనా సరే ఆ పార్టీలో చేరవచ్చుననీ, చైనా దురాక్రమణను నిరసిస్తూ అనసంస్థ ప్రదర్శన, ఊరేగింపు జరిపినదని సాక్షి చెప్పాడు.

నిజాం ఫ్యాక్టరీ చెఱకు పంటదార్లకు ఎరువులు

వెంటనే సరఫరాకై మంత్రికి, శాసనసభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 6:— నిజామ్ షక్కర్ ఫ్యాక్టరీ ప్రాంతంలోని చెరకు పంటదారులకు, బోధన్ సహకార మార్కెటింగ్ నుంచి ఎరువులను వెంటనే సరఫరా చేయడం ఎంతైనా అవసరమని వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డికి శాసనసభ్యుడు శ్రీ రామ్‌గోపాల్ రెడ్డి ఒక విజ్ఞాపనను సమర్పించారు.

ఎరువులు సకాలంలో సరఫరా కాని పక్షంలో దాదాపు 4,000 ఎకరాల చెరుకుపంట దెబ్బతినగలదని పేర్కొన్నారు.

శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్

హైదరాబాద్, ఆగస్టు 6:— శ్రీ ఎల్. వెంకట కృష్ణయ్యర్‌ను జూలై ఒకటినుంచి మరొక ఉయిదునెలలు ఇరిగేషన్ సలహాదారుగా ఇంజనీరుగా, పబ్లిక్‌వర్క్సు అదనపు కార్యదర్శిగా ప్రభుత్వం నియమించింది.



హెన్లీ కేబిల్స్
నాణ్యతకీ నమ్మకకీ మరియు
సురక్షితముకకు నియమితమైనవి.
హెన్లీ కేబిల్స్
విద్యుచ్ఛక్తి ఉపకరణాలకు
ఉపయోగించండి!
ఇప్పుడు ఇండియాలో
తయారవుతున్నవి.
ఆగ్నేయ ప్రతిఘటన ఇవి
పొందియున్నవి.
నిర్మాతలు:
హెన్లీ కేబిల్స్ ఇండియా లి.,
పోల్ సెల్లింగ్ ఏజంట్లు: VOLTAS
వోల్టాస్ లి., ఎలెక్ట్రికల్ డివిజన్, హెడ్డాఫీసు: బొంబాయి-1
కలకత్తా . మద్రాసు . న్యూఢిల్లీ . బెంగుళూరు . కొచ్చిన్ . లక్నో
అహ్మదాబాద్ . సికింద్రాబాద్ . కోయంబత్తూరు . పాట్నా . నాగపూర్
IS 694 IS 424
VOL-1986 TE

రాంతీర్థ బ్రాహ్మీ ఆయిల్
స్పెషల్ నం. 1. రిజిష్టర్డు.
ఇప్పుడు విటమిన్ 'సి' చేర్చబడి ఎక్కువ శక్తివంతమైనది.
ఎండు, వెంట్రుకలు రాలడం నివారించడానికి అమూల్యమైన హెయిర్ టానిక్. మెదడుకు చల్లదనం, శరీరమునకు బలము నిచ్చి హాయిగా ఉంచును. విశుద్ధమైన ద్రవ్యములతో ఇది శాస్త్రీయంగా తయారుచేయబడినది. శరీర మర్దనకు కూడ మంచిది. అన్ని ఋతువులలో ప్రతివారికీ ప్రయోజనకారి. ప్రతిచోటా దొరకును.
శ్రీ రాంతీర్థ యోగాశ్రమం,
దాదార్, సెంట్రల్‌రైల్వే, బొంబాయి-14.
Tel: 62899 Grams: "PRANAYAM", Dadar, Bombay.

రేడియో

గురువారం – ఆగస్టు 8
శక 1885 శ్రావణ 17

హైదరాబాద్ – 405.4 మీ

ఉదయం:6—30సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6—55సూక్తిముక్తావళి, 7—00ఇ. వా., 7—15ప్రస్తుతాంశం, 7—30హిందూస్థానీ సంగీత శిక్షణ, 7—30లలిత సంగీత్, 7—45డి. కె. పట్టమ్మాళ్. మధ్యాహ్నము: 12—30కార్మికుల కార్యక్రమం, 1—30 లలితసంగీతం, 1—50ఇ. వా. 2—00హైదరాబాద్ బి వతి, 2—20హైదరాబాద్ బి వతి. సాయంత్రము: 6—00స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 7—00ఇ. వా.,7—30 హైదరాబాద్ బి వతి, 7—45రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే),8—40వివాదు సంగీతం, 8—45జమీద్ అలీఖా:సితార్, 9—30 గ్రామీణస్వచ్ఛంద సేవాదళం (రూపకం), 10—00 ప్రభావతీ మ్యూజిక్: ఖయాల్, 10—35వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నము: 12—10 ప్రాదేశిక్ సుగం సంగీత్, 12—30హైదరాబాద్ ఎ వతి, 1—00 పి. కుప్పుస్వామి: వయొలిన్, 1—30 హైదరాబాద్ ఎ వతి, 2—00వాతావరణ సూచన, పి. కుప్పుస్వామి:వయొలిన్.సాయంత్రం: 6—00హైదరాబాద్ ఎ వతి, 6—20గ్రామస్థుల కార్యక్రమం, 7—00ఇ.వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ప్రస్తుత పరిస్థితి:మహాసాయుల సందేశము:టాగూర్ ప్రసంగము:రామప్రోలు సుబ్బారావు, 7—45 వతి, 8—4[illegible] 10—35వాతావరణసూచన ప్రసారసమాప్తి.

విజయవాడ – 357.1 మీ

ఉదయం:6—30శుభోదయం, 6—35 ప్రశార విశేషాలు, 6—45భక్తిరంజని:శివకర్ణామృతం—కొండూరివీరరాఘవాచార్య,6—55 సూక్తిముక్తావళి, 7—00ఇ. వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం కదంబకార్యక్రమము, 7—30ఎస్. పి. నటరాజన్:వేణువు, 8—15దేశభక్తి గేయాలు, 8—30ఆర్. శ్రీకంఠన్. మధ్యాహ్నము: 11—30 రాష్ట్రగానం, 11—40మాధ్యమిక పాఠశాలలకు మనదేశాలు:కృష్ణ రూపకము, 12—10భారతదేశం: చైనాభూతం—రూపకము, 12—20లలితసంగీతం, 1—00ఎస్. పి. నటరాజన్:వేణువు, 1—30ఫిల్మ్‌సంగీతం,1—50ఇ. వా. సాయంత్రము:6—00స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—20 గ్రామస్థులకార్యక్రమం, కథావీధి:కలిసివేసిన పనివేద్దాం—కథానిక,7—00 ఇ. వా. 7—15గ్రామస్థుల కార్యక్రమం, 7—45రాగం, తానం, పల్లవి(మద్రాసు నుండి రిలే),8—40లలితసంగీతము, 9—30గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం, 10—00సంగీతరూపక ముఖనుండి పాటలు లాలి శ్రీకృష్ణయ్య, 1—15 నవరసనః:మిట్టదొడ్డి సత్యవతి, 10—35వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు – ఎ 416.7 మీ

ఉదయం:6—45మంగళగానం, 7—05 నాదస్వరసంగీతం, 7—30మండక్కుడి ఆర్.ఎస్. శారద:వయొలిన్, 8—00 మధురగీతం.మధ్యాహ్నము:12—30మాధ్యమిక పాఠశాలలకు, 1—00మహిళామండలి స్త్రీల కార్యక్రమము హిందీ రచయిత్రులు:సుభద్రా కుమారి చౌహాన్ ప్రసంగము, వనితాలోకము— వార్తాసమీక్ష, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10ఉన్నతపాఠశాలలకు. సాయంత్రము:5—30 ఎస్. డి. కుప్పుస్వామి:నాదస్వరం, 6—15 తెలుగు కుటుంబాలకు 7—50కావుకట్టి చిత్రం, 8—15గీతమంజరి, 8—40వాద్యసంగీతం, 9—00ఎస్. ఇందిర, ఎస్. రేవతి (9—30నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై కూడా), 10—00సంగీతామృతం హోలేటి వెంకటేశ్వర్లు, 10—30వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం:6—45మద్రాసు ఎ వతి, 7—00 ఇ. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వతి. మధ్యాహ్నము12—30మద్రాస్ ఎ వతి, 1—00కదంబం, 1—40 గీతమంజరి, 1—50ఇ. వా., 2—00 మధురగీతం, 2—10మద్రాసు ఎ వతి. సాయంత్రము: 6—35మండక్కుడి ఆర్. ఎస్. శారద: వయొలిన్, 7—00ఇ. వా., 7—15వీణ, వేణువు, 7—30 ఎస్. ఇందిర, ఎస్. రేవతి, 7—45 రాగం, తానం, పల్లవి: ఘుడికొండాన్ వెంకటరామయ్యర్, 8—30 ప్రోతలు కోరిన పాటలు, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమము, గ్రామీణ స్వచ్ఛందసేవాదళం, 10—00 మద్రాసు ఎ వతి, 10—35 ప్రసారసమాప్తి.



పాలిమార్
డెలికో
బిస్కత్తులు
ఎంతో పుష్టికరమైన ఉత్తమ పదార్థములతో నైపుణ్యముగా తయారుచేయబడిన బిస్కట్లు.
ఇతర రకాలు:
★ క్రాకర్స్
★ వేఫర్ క్రీం
★ ఫ్రూట్ క్రీం
★ ఆరంజ్ క్రీం
★ [illegible]
★ బిజర్ స్టిక్
★ కోకోనట్ క్రంచ్
★ రైస్ ★ గ్లూకోస్
పాలిమార్ బిస్కట్లు ప్రైవేట్ లిమిటెడ్
పర్‌మెల్ ఎస్టేట్,
బొంబాయి—13.
ఏజంట్లు:
శ్రీపాద నరసింహం బ్రదర్సు
కాకినాడ * ఏలూరు * రాజమండ్రి * విజయవాడ * విశాఖపట్నం

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
దీపావళి కథల పోటీ
1,500 రూపాయల బహుమతులు
ప్రతి సంవత్సరమే కొత్తఉత్సాహంతో దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.
శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.
తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూర్వ విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని ఆశిస్తున్నాము.
మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400
మూడవ బహుమతి 300
రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100
దీపావళి కథల పోటీ నిబంధనలు:
1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకవైపునే వ్రాయాలి.
5. బహుమతి పొందిన కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి తిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని తిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, విజయవాడ'కు పంపాలి.
బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురింపబడును
దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 1963 అక్టోబరు 1



అనాసిన్
తలనొప్పులు • జలుబులు • జ్వరము
ఇన్‌ఫ్లూయంజా • వొళ్ళునొప్పులకు
చాలా మంచిది
ఎందుకనగా అది నాలుగు విధాల పనిజరుపును
Registered User: GEOFFREY MANNERS & CO. LTD. ● 2 బిళ్ళల వెల 13 న. పై. మాత్రమే 7 31 TEL

ఉచితం
రెక్సోనా సబ్బు పెద్ద సర్ఫ్ ప్యాకెట్ కొన్నప్పుడు

ప్రత్యేక సర్ఫ్ ప్యాకెట్ పెద్ద కొనండి, హిందూస్థాన్‌లో అంతటి బట్టలను అమిత తెల్లగా వుతుక్కోండి. దీనితో పాటు ఒక రెక్సోనా సబ్బు బిళ్ళను ఉచితంగా తీసుకోండి. త్వరపడండి! సరకు ఉన్నంతవరకు
విశాఖపట్నం, విజయవాడ, సికింద్రాబాద్ / హైదరాబాద్, గుంటూరు, కాకినాడ, రాజమండ్రి, కర్నూల్, మచిలీపట్నం, విజయనగరం, వరంగల్, ఏలూరు, నెల్లూరు, కొత్తగూడెం, ఈ పట్టణాలలో మాత్రమే లభించుచున్నది.
సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకును!
హిందూస్థాన్ లీవర్ ఉత్పత్తి
SU.AI.[illegible]

సర్వే ఆఫ్ ఇండియా

షెడ్యూల్డు కులముల/తెగల అభ్యర్థులనుండి షుమారు 10 లేక ఎక్కువ టి. టి. టి. 'బి' ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. షెడ్యూల్డు కులముల / తెగలకు చెందినవారు తప్ప ఎవరును దరఖాస్తు చేయకూడదు. వయసు నియమింపబడు తేదీన 18 నుంచి 30 సంవత్సరములు ఉండవలెను. రిక్రూటు చేయబడిన కేంద్ర/స్టేట్ ప్రభుత్వ ఉద్యోగులకు, సర్వాసులకు అనుమతింప దగినట్లు సడలింపబడవచ్చును. అర్హతలు: (1) తప్పక ఉండవలసినవి—మెట్రిక్యులేషన్ లేక తత్సమానమైన పరీక్ష ప్యాసయి యుండవలెను (2) వాంఛనీయమైనది—లైన్ డ్రాయింగులో అనుభవము. మొదటి సంవత్సరపు ట్రెయినింగు హైదరాబాద్ లేక బెంగుళూరు ఏరియాలో ఉండును. అవిమ్మట వారు అవసరమైనప్పుడు సమీకరించబడిన సర్వేయూనిట్ తో ఆక్టివు మిలిటరీ సర్వీసు (active military service) తోసహా, ఇండియన్ యూనియన్ లో ఎక్కడ నైనను పనిచెయవలసియుండురు. సర్వీసు బహుశా ఒక సంవత్సరమునకు పైబడి కొనసాగగలదు. జీతము ట్రెయినింగు కాలములో — ఇది సాధారణముగ నాలుగు సంవత్సరములవరకు ఉండవచ్చును —నెల 1కి అన్నియు చేరి రు. 100 —లు. ట్రెయినింగు పూర్తి అయి వర్గీకరింపబడిన పిమ్మట వీరు రు. 110—3—131—4—155—ఇబి—4—175—5—180స్కేలునందు ఆపైన కేంద్ర ప్రభుత్వపు నిబంధనల ప్రకారము కరువుభత్యము, ఇతర ఎలవెన్సులతో నియమింపబడెదరు.

దరఖాస్తులు అవసరమైన డాక్యుమెంట్లతో సహా డైరెక్టర్, ట్రెయినింగ్ డైరెక్టరేట్, సర్వే ఆఫ్ ఇండియా, పోస్టుబాక్సు నం. 124, హైదరాబాద్ (ఆం.ప్ర.) కు 22—8—1963 దాటకుండ చేరవలెను. ఇంటర్వ్యూకు హాజరగువారికి చేసిన ప్రయాణమునకు రైల్వే వగైరా రసీదులు, బస్సు టికెట్లు చూపినంతట రూల్సు ప్రకారము మూడవతరగతి సింగిల్ రైలుచార్జి (ప్యాసింజర్) లేక బస్సుచార్జి చెల్లించబడును. మొదటి అప్పాయింటుమీద టి. ఏ. ఇవ్వబడదు.

DA-XVI(13)/63.

టెలిగ్రాం: "PALAYKATCO" ఫోన్: 23040
నాణ్యతలో అత్యుత్తమమైనదని అందరిచేతను కొనియాడబడినది
మా సంగు మార్కు
లైలి, షర్టింగు, చోలి, చేతి రుమాలు
PALAYAKAT COY., LTD. MADRAS
80 80
REGD. TRADE MARK
ది మద్రాస్ పలయకాట్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్,
"సంగు నిలయం"
31, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.
CHARI

చైనా పాకిస్తాన్ ల పన్నాగం మనకు తెలుసు'

ఆ విషయమై భయసందేహాలు అనవసరమని శ్రీ చవన్ హితవు

శ్రీనగర్, ఆగస్టు 6:— సరిహద్దు వివాదంపై ఇటీవల చేస్తూవచ్చిన ప్రకటనలు, అనుసరిస్తున్న ధోరణులదృష్ట్యా పాకిస్తాన్ ఆంతర్యమేమిటో ఇండియా సక్రమంగానే అర్థంచేసుకుంటున్నదని మన శక్తిసామర్థ్యాలే ఇక వీటికి తగిన జవాబులని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నిన్న ఇక్కడ కాశ్మీర్ ప్రధాని చేసిన విందులో మాట్లాడుతూ స్పష్టీకరించారు.

భారత సరిహద్దులపై చైనా, పాకిస్తాన్ సేనలు మోహరిస్తున్న విషయం ప్రస్తావించి విస్తృతమైన మండలం ఒకటి ఉన్నదని చైనీస్ చేసిన ప్రకటనలవల్ల తెలిసినదని అయితే అక్కడ కూడా చైనీస్ కమ్యూనికేషన్సు ఏర్పాటు చేసుకుంటున్నారని శ్రీ చవన్ వివరించారు.

'సరిహద్దు వద్ద చైనీస్ సేనల సమీకరణను గురించిన ప్రకటనలవల్ల భారతీయులు భయభ్రాంతులు అవుతున్నారని కొందరంటున్నారు. కాని సరిహద్దు వద్ద ఏమి జరుగుతున్నదీ ప్రజలు తెలుసుకోవాలన్నదే మన లక్ష్యం. ఉత్తర సరిహద్దులపై సేనలు నిలిపినంతమాత్రాన చైనీస్ సరాసరి భారతదేశంలోకి వచ్చేస్తున్నారని భావించరాదు. పరిస్థితి అంత ప్రమాదకరం కాదు. ఇప్పుడిక జమ్మూ కాశ్మీర్ సైన్యం శాశ్వతసేనగా మార్పు చెందుతున్నది కనుక దేశంలో ఎక్కడ ఏమి అవసర మొచ్చినా ఆ సేన మనకు ఉపయోగపడుతుంది' అని శ్రీ చవన్ పేర్కొన్నారు.

పాకిస్తాన్, చైనీస్ సేనల మోహరింపువల్ల కలిగే ఎట్టి పరిణామాలనైనా ఎదుర్కొనడానికి కాశ్మీర్ ప్రజలు సర్వసంసిద్ధులై ఉన్నారని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ ప్రకటించారు.

జాతీయ రక్షణనిధికి మరోలక్ష రూపాయల నిధిని కాశ్మీర్ ప్రజలు శ్రీ చవన్ కు సమర్పించారు. రు. 30 వేల నిధి, లడక్ ప్రాంతాలలో సారాయి పై నిషేధం సంస్థాపనకై సమర్పించారు.

అంతకుముందు శ్రీ చవన్ శ్రీనగర్ విమానదళ కేంద్రం సందర్శించి లోగడ కేంద్రం పంపిస్తుందని దేశానికి చేసిన సేవను ప్రశంసించారు.

(ఎయిర్ ట్రాన్స్ పోర్ట్) కేంద్రాలలో రక్షణ మంత్రికి జాతీయ రక్షణనిధి నిమిత్తం రెండవ సారి 37 వే లరూపాయలు సమర్పించారు.

మలయేసియా సభ్యత్వానికి బ్రూనీ వ్యతిరేకత

సింగపూరు, ఆగస్టు 6:— మలయేసియా ఫెడరేషన్ లో తాము చేరబోమని బ్రూనై ప్రభుత్వ ప్రతినిధి నిన్న యిక్కడ ప్రకటించారు. లండన్ నుండి విమానంలో యిక్కడకు వచ్చిన బ్రూనీ ప్రతినిధివర్గ నాయకుడు విలేఖరులతో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు.

లండన్ లో బ్రూనీ ప్రతినిధివర్గం బ్రిటన్ తో రక్షణ ఒడంబడికను కుదుర్చుకొన్నది.

మనిలాలో మలయేసియా భవితవ్యంపై చర్చలు ఫలప్రదమయినందుకు బ్రూనీ ప్రతినిధి వర్గ నాయకుడు హర్షాన్ని వెలిబుచ్చారు.

రష్యా, ఉత్తరవియత్నాంలమధ్య ఆర్థిక ఒడంబడిక

మాస్కో, ఆగస్టు 6:— సోవియట్ యూనియన్, ఉత్తరవియత్నాం దేశాలు ఆర్థిక సహాయ ఒడంబడికను కుదుర్చుకొన్నట్లు టాస్ ప్రకటించింది. అదనంగా ఆర్థిక సహాయానికి ఈ ఒడంబడిక అవకాశాన్ని కల్పిస్తున్నట్లు టాస్ పేర్కొన్నది.





Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

802573

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

పెద్దసున్నాలలో ఒక చిన్నసున్నా

హైదరాబాదు, ఆగస్టు 6— ఆంధ్రప్రదేశ్‌లో సాగే అభివృద్ధిని గురించి ఢిల్లీలో రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రుల సమావేశంలో పొగడినారని తనకు తెలిసినదనీ, ఆంధ్రప్రదేశ్‌లో జరిగింది ఏమీలేదనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రాంతీయ పంచాయతీరాజ్ శిబిరంలో అన్నారు. "ఇతర రాష్ట్రాలు పెద్ద సున్నాలయి ఉండవచ్చు. ఆంధ్ర ప్రదేశ్ చిన్న సున్నా అయి ఉండవచ్చు" అన్నారు. (మ. వి.)

నాగావిద్రోహుల ముఠాలో ముసలం

కోహిమా, ఆగస్టు 7— ప్రచ్ఛన్న జీవితం సాగిస్తున్న నాగా విద్రోహుల ముఠాలో ముసలం పుట్టినట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది. ప్రభుత్వం ప్రకటించిన క్షమాభిక్ష షరతులను ఆమోదించి, లొంగిపోవాలని ఒకవర్గంవారు, చావనైనా చావాలిగాని లొంగకూడదని మరొకవర్గంవారు కీచులాడుకుంటున్నారు. లొంగిపోయినవారిపై కఠినచర్య తీసుకుంటామని వీరు బెదిరిస్తున్నారట.

సంపుటి: 26 — సంచిక: 217 ★ చిత్తూరు: గురువారం 8-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

చైనా సేనలు చాలా సమీపంలో ఉన్నాయని శ్రీ నెహ్రూ ప్రకటన

చైనాకు మరొక దాడిచేసే ఉద్దేశం ఉన్నట్లుంది

శత్రువు చాలా సన్నాహాలు సాగిస్తున్నట్లు ప్రధాని వివరణ

ఢిల్లీ, ఆగస్టు 7— చైనా సేనలు మన సరిహద్దులకు చాలా సమీపంలో వున్నాయనీ, సరఫరాలను నిలవచేసుకునే కొట్లాలను, ఇతర స్థావరాలను వారు నెలకొల్పుకున్నారనీ ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటు కాంగ్రెసు పక్షం కార్యవర్గ సమావేశంలో ప్రకటించినట్లు తెలిసింది.

సరిహద్దుల పొడవునా చైనావారు బందోబస్తును పటిష్ఠం చేసినట్లు కూడా శ్రీ నెహ్రూ తెలియజేశారని పార్టీ ప్రతినిధి ఒకరు విలేఖరులకు చెప్పారు.

"చైనావారు మన సరిహద్దు ప్రాంతాలపై మరొక దాడి జరపాలని యోచిస్తూ వుండవచ్చు" అని శ్రీ నెహ్రూ అన్నారట.

పార్టీ కార్యవర్గం సరిహద్దు పరిస్థితిని గురించి చర్చించలేదు. అది చర్చనీయాంశాలలో వున్నప్పటికీ రక్షణమంత్రి హాజరు కావడంవల్ల దానిని చర్చించలేదు. (శ్రీ చవన్ కాశ్మీరులో వున్నారు).

కాంగ్రెస్ సమావేశం

కల్లోలంగా ఉండవచ్చునట

(ఆంధ్రప్రభ ప్రతినిధి).

ఢిల్లీ, ఆగస్టు 7— ఈ వారాంతంలో జరుగనున్న అఖిల భారత కాంగ్రెస్ ప్రత్యేక సమావేశానికి పత్రికా ప్రతినిధులను రానివ్వరాదని నిశ్చయించడంతో చర్చల్లో పాల్గొనేవారు, వారి అభిప్రాయాలను బలవిపెట్టుకోకుండా స్వేచ్ఛగా మాట్లాడే వీలు ఉంటుంది. అందువల్ల సమావేశం కల్లోలంగా ఉండవచ్చునని తెలుస్తున్నది.

కాంగ్రెసుకు కంచుకోటలుగా ఉండిన నియోజక వర్గాలలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఉపఎన్నికలలో పార్టీ పరాజయాలకు కారణాలు ఏమిటో తేల్చడం ఈ రహస్య సమావేశం ముందున్న ప్రశ్న. సమావేశంలో మరొక విషయం చర్చించరు.

ఉపఎన్నికలలో కాంగ్రెస్ పరాజయ కారణాలను గురించి దర్యాప్తు చేసేందుకు శ్రీ ... అధ్యక్షతన అధిష్ఠానవర్గం ఒక సంఘం నియమించడంపై వివాదం చెలరేగుతుందని భావిస్తున్నారు. ఎందువల్లనంటే— కాంగ్రెస్ ప్రత్యేక సమావేశం జరపాలని కోరినవారు అలాంటి దర్యాప్తు బాధ్యతను అఖిల భారత కాంగ్రెస్ సభ్యులు 11 మందితో కూడిన సంఘానికి అప్పగించాలని కోరుతున్నట్లు తెలియచేశారు. ఆవిధంగా వారిని అలక్ష్యంచేసినట్లు వారు భావిస్తున్నారు.

అధిష్ఠానవర్గం దర్యాప్తుకు ఉత్తర్వు చేయడం మామూలు విచారణ అవుతుందని ప్రధానంగా ఆక్షేపిస్తున్నారు. లోగడ జరిగిన విచారణల నిర్ణయాలను నాయకత్వం ఏనాడు అఖిల భారత కాంగ్రెసుకు తెలియచేయలేదని కూడా ఫిర్యాదు చేస్తున్నారు.

కాని విచారణ సంఘాధ్యక్షుడు శ్రీ నందా తాత్కాలిక నివేదిక సమర్పించడంతో విమర్శకుల ఆటలను కట్టించవచ్చు.

చిత్రజగత్తు!



'ఇదిగో! నువ్వు-వాయిల్ చీరలు కాదు నైలాన్ చీరలు కట్టుకో! వద్దనను! కానీ నన్ను మాత్రం పేంటు వేసుకోమనీ, సూటు వేసుకోమనీ ఇబ్బంది పెట్టక....'

ముల్తాన్ ఖైదుకు గఫార్‌ఖాన్ బదిలీ

రావల్పిండి, ఆగస్టు 7—లాహోరు సెంట్రల్ జైలులో రెండు సంవత్సరాలుగా నిర్బంధంలో ఉంటూ ఆరోగ్యం కోల్పోయిన రెడ్‌షర్ట్ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను నిన్న, ముల్తాన్ జైలుకు మార్చారు. అక్కడికి దగ్గరలోనున్న నిష్తార్ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తారట. గఫార్ ఖాన్‌కు సరియైన చికిత్స ప్రభుత్వం జరపించటంలేదని పాకిస్తాన్ నాయకులు చాలమంది. ఆయన కుమారుడు అబ్దుల్ వారీఖాన్‌తోసహా ఇటీవల పాకిస్తాన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

గఫార్‌ఖాన్ గత శుక్రవారంనాడు కూడా మామూలుగా భోజనం చేశారని నిరశనవ్రతం అవలంబించలేదని తెలిపారు.

స్కూల్ ఫైనలుకు ప్రైవేటు అభ్యర్థినులు

సిండికేట్ వైఖరి

తిరుపతి, ఆగస్టు 7—ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు స్త్రీలు ప్రైవేటుగా హాజరు కావటానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అనుమతి నీయాలనీ, స్త్రీలకు ఇటువంటి సౌకర్యం కలిగించాలని స్త్రీ విద్యా మండలి కోరిఉన్నదనీ రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల కమీషనరు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి వ్రాసినారు. పరీక్షకు హాజరు కాగోరే యువతులు 15 ఏళ్ళు దాటినవారై ఉండాలి—ఇదిగాక వీరు పరీక్షకు హాజరు కావటానికి అర్హులని ఒక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని వద్దనుంచి యోగ్యతాపత్రం ఉండాలి.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సిండికేట్ పరీక్షల కమీషనరు జాబుపైన ఈ విధంగా అభిప్రాయం వెల్లడించింది:—ఈ ఉత్తరువు స్త్రీ విద్యాభివృద్ధి పథకానికి విరుద్ధంగా ఉంది. రాష్ట్రంలో స్త్రీలకోసం అనేక పాటశాలలున్నాయి. వారికి కూడా సమానావకాశాలున్నాయి. ప్రైవేటుగా చదివి పరీక్షకు వచ్చేవారి ఉత్తీర్ణతను గురించి మూడు విశ్వవిద్యాలయాలూ నిర్ణయం తీసుకోవాలి. అప్పుడు ఒక వయస్సు దాటినవారి నెవరినైనాసరే మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరు కానీయవలసి ఉంటుంది.

సైన్యంలో కమిషన్డ్ ఆఫీసర్ల పింఛన్లు

శ్రీనగర్, ఆగస్టు 7—సాయుధ దళాలలోని కమిషన్డ్ ఆఫీసర్ల పింఛను ప్రమాణాలను పెంచడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ నిన్న ప్రకటించారు. ఈ హెచ్చింపు పింఛనులు 1961 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తాయనీ, అప్పటినుంచి ఉద్యోగ విరమణ చేసినవారికి, మరణించినవారికి కూడా వర్తిస్తాయనీ వారు చెప్పారు.

ఇక్కడకు 34 మైళ్ళ దూరంలోవున్న కారా ముల్లాజబ్జ... సైనికుల సమావేశంలో వారు ఈ విషయం ప్రకటించారు. ఆఫీసర్ల హోదాకంటె తక్కువ హోదాగల రక్షణ సిబ్బందికి పింఛను ప్రమాణాలను క్రిందటి సంవత్సరమే పెంచడం జరిగిందని శ్రీ చవన్ చెప్పారు.

ఈ హెచ్చింపును అనుసరించి 350 రూపాయలు పింఛను పుచ్చుకుంటున్న కెప్టెన్‌లకు 425 రూపాయలు లభిస్తుందని, కల్నల్‌కు 750 రూపాయలు, బ్రిగేడియ లకు అదనంగా మరొక 25 రూపాయలు లభిస్తాయని వారు తెలియజేశారు.

చైనా వేగులవారి బలగం అభివృద్ధి

జెనీవాలో ప్రత్యేక కేంద్రం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

లండన్, ఆగస్టు 7— చైనా వేగుల చర్యలు జరపాలంటే రెండేళ్ళ క్రితం వరకూ కూడా రష్యా, తూర్పు యూరప్ దేశాల పైననే ఎక్కువగా ఆధారపడిఉండేది. గత జనవరి నుంచి స్వయంగా వేగులవారి బలగాన్ని పెంచుకొంటున్నది.

ఈ వేగుల వ్యూహం లక్ష్యం రష్యా, తూర్పు యూరప్, కమ్యూనిస్టేతర రాజ్యాలలో యుద్ధతంత్రరీత్యా కీలకమైన రహస్య సమాచారాలను సేకరించడం.

వివిధ దేశాల్లో కమ్యూనిస్టులు వేగుల వారుగా మార్పు

ప్రాక్పశ్చిమాలలో వివిధ దేశాలలో పెకింగ్ తత్వం ఒంటపట్టిన కమ్యూనిస్టులను వేగుల దళంలోకి చేర్చుకొంటున్నట్లు తెలుస్తున్నది.

ముఖ్యంగా విశ్వవిద్యాలయాలలో చదువుకొంటున్న భారతీయ విద్యార్థులకూ, యూరోపియన్ ఫ్యాక్టరీలలో శిక్షణపొందుతున్న భారతీయ యువకులకూ మొదట కమ్యూనిజాన్ని, ఆ తరవాత రష్యా చైనాలమధ్య భావ వైరుధ్యంలో తమ (చైనా) పిడివాదాన్ని బుర్రలలో కెక్కించి తమ తొత్తులుగా మార్చుకొనడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

పశ్చిమ యూరప్‌లో వేగుల చర్యలను నిర్వహించడానికై చైనావారు జెనీవాలో ఒక ప్రత్యేక కేంద్రాన్ని నెలకొల్పినారు.

రెండేళ్ళక్రితం లావోస్ సమస్యపై జెనీవాలో జరిగిన సమావేశానికి చైనా ప్రతినిధివర్గం వచ్చినప్పుడు ఈ వేగుల కేంద్రాన్ని ఏర్పాటుచేశారు.

తమిళ్‌లో కూడా భారత వ్యతిరేక ప్రచారం

భారత వ్యతిరేక ప్రచారాన్ని చైనా మరీ తీవ్రతరం చేసినది. ప్రతి రోజూ ఇంగ్లీషులోనే కాకహిందీ, తమిళ భాషలలో కూడా భారత వ్యతిరేక ప్రసారాలు చేస్తున్నది.

హిందీలో ప్రచారాలు 1959 నుంచే ప్రారంభమైనాయి.

సింహళంలో కొన్ని లక్షలమంది తమిళ భాష మాట్లాడుతారు. మలయాళంలో 750 వేలమంది భారతీయులు, పాకిస్తానులు ఉన్నారు. ఇందువల్ల హిందీలోకాక తమిళంలో కూడా ప్రసారాలు ప్రారంభించినది. ఈ ప్రసారాల ద్వారా మలయాసియా ఏర్పాటుకు కూడా దెబ్బ తీస్తున్నది.

మధ్యధరా సముద్రంలో చైనా జలాంతర్గాములు

చైనాలో ఆధునికమైన జలాంతర్గాములు 17 ఉన్నాయి. అయితే ఇవి అణుశక్తితో నడిచేవి మాత్రం కావు. మరి పన్నెండు చిన్నరకం జలాంతర్గాములు కూడా ఉన్నాయి. ఈ జలాంతర్గాములను చైనాకు ఇచ్చినది రష్యాయే.

ఆల్బేనియా వార్తాపత్రిక 'బాష్కిమీ' వార్తనుబట్టి ఈ జలాంతర్గాములలో కొన్ని ప్రస్తుతం మధ్యధరా సముద్రంలో ఉండవచ్చని తెలుస్తున్నది.

15 నెలలక్రితం రష్యా ఆల్బేనియాలమధ్య సంబంధాలు బెడిసిపోగానే ఆల్బేనియాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొన్నట్లు చైనా ప్రకటించినది. చైనా ఆల్బేనియాలమధ్య నౌకల రాకపోకలు జోరు అయినాయి. వర్తకులకు రక్షణ పేరిట సరుకు నౌకల వెంట గస్తీ నౌకలను పంపుతున్నది.

చైనా వర్తక నౌకలు వెంట ఇటీవల జలాంతర్గాములు నాలుగు వస్తున్నాయని ఆల్బేనియా పత్రిక వార్తలద్వారా తెలుస్తున్నది.

ఈశాన్య ఇటలీ, ఆల్బేనియాకూ, పెకింగ్ శత్రు దేశం యుగోస్లేవియాలో పెకింగ్ తొత్తులు చైనా రహస్య సందేశాలు ... వగా అందే అవకాశాలు ఉండవచ్చును.

రేడియో ఒప్పందాన్ని సవరించాలని నిర్ణయం

నెహ్రూ ప్రకటన: వ్యవహారం సరిగా జరగలేదని విచారం

ఢిల్లీ, ఆగస్టు 7— వెయ్యి కిలోవాట్ల (ట్రాన్స్‌మిటర్‌ను పొందడానికి వాయిస్ ఆఫ్ అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని సవరించడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటు కాంగ్రెసు పక్ష కార్యవర్గానికి తెలియజేశారు. ఈ విషయమై ప్రస్తుతం సంప్రదింపులు జరుగుతున్నట్లు కూడా వారు ప్రకటించారు.

వందనివిపోలాసేపు జరిగిన కార్యవర్గ సమావేశంలో ఈ విషయమై శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన సారాంశాన్ని పార్టీ ప్రతినిధి ఒకరు పత్రికల వారికి తెలియజేశారు.

"దురదృష్టవశాత్తు ఈ వ్యవహారం మామూలుగా జరుగవలసిన విధంగా జరగలేదు. ముందు మంత్రి వర్గం పరిశీలించకుండానే జూలై 9న ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఆ తర్వాత దీనిని పూర్తిగా పరిశీలించిన పిమ్మట—ఒప్పందంలోని కొన్ని అంశాలు మన విదేశాంగ (తటస్థ) విధానానికి అనుగుణంగా ఉండవేమోనని భావించడం జరిగింది. అందువేత చిక్కులు ఏమీ రాకుండా వుండటం కోసం ఒప్పందాన్ని సవరించాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ ప్రాతిపదికపైనే ఇప్పుడు సంప్రదింపులు జరుగుతున్నాయి" అని శ్రీ నెహ్రూ వివరం చేశారు.

ఈ పద్ధతిని కార్యవర్గం ఆమోదించిందని పార్టీ ప్రతినిధి తెలియజేశారు. శ్రీ నెహ్రూతో సంప్రతించి తయారు చేసిన ఒక సంగ్రహ ప్రకటనను ప్రతినిధి ఈ సందర్భంలో విలేఖరులకు చదివి వినిపించారు. ఒప్పందాన్ని గురించి కార్యవర్గ సమావేశంలో జరిగిన వాదోపవాదాలను వారు వెల్లడి చేయలేదు. సమావేశానికి సమాచార ఆకాశవాణి శాఖ మంత్రి శ్రీ గోపాలరెడ్డికూడా హాజరైనారు.

ఒప్పందానికి సంబంధించిన పరిస్థితినంతటినీ శ్రీ నెహ్రూ వివరించినట్లు పార్టీ ప్రతినిధి చెప్పారు.

ఒప్పందాన్ని రద్దుచేసే అమెరికాలో అది అవాంఛనీయపర్యవసానాలకు దారి తీయవచ్చుననీ, అందువెత మన తటస్థ విధానానికి విరుద్ధం కానివిధంగా దానిని సవరించాలనీ కొందరు సభ్యులు సూచించినట్లు తెలుస్తున్నది. మరి కొందరు ఒప్పందాన్ని విమర్శించారు. ఈ ఒప్పందం కుదుర్చుకొంటున్నందుకు ఇప్పటికే ఆసియాలోనూ, ఆఫ్రికాలోనూ భారతదేశానికి వ్యతిరేకంగా ప్రచారం చాలా జరిగిందనీ, అందువేత ఒప్పందాన్ని ప్రస్తుత రూపంలో ఆమోదించరాదనీ వారు అభిప్రాయపడ్డారు. మొత్తంమీద అందరూ ఒప్పందాన్ని సవరించడానికి సుముఖంగానే ఉన్నట్లు తెలుస్తున్నది.

ఒప్పందాన్ని విమర్శించినవారు— అసలు దీనిని ఎలా కుదుర్చుకున్నారో దర్యాప్తు జరిపించి బాధ్యులైనవారిని శిక్షించాలని కోరినట్లు తెలుస్తున్నది.

పంజాబ్‌లో ఉపాధ్యాయులపై చర్య

విద్యార్థులు ఎక్కువగా తప్పుతున్నందున

చండీగఢ్, ఆగస్టు 7— పరీక్షలలో విద్యార్థులు ఎక్కువగా తప్పుతున్నందుకు పంజాబులో బాధ్యత వహించవలసిందిగా 1431 మంది ఉపాధ్యాయులను పంజాబ్ ప్రభుత్వం కోరింది. వీరంతా హయ్యర్ సెకండరీ పాటశాలలు,ఉన్నత పాటశాలల ఉపాధ్యాయులు. వీరిపై చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ నిన్న విధానసభలో చెప్పారు.

ఢిల్లీ, ఆగస్టు 7—1961—'62 సంవత్సరంలో అత్యున్నత ప్రమాణంలో ఉత్పత్తి కార్యక్రమం సాగించిన ప్రభుత్వ రంగంలోని ఏడు పారిశ్రామిక సంస్థలకు రాష్ట్రపతి బహుమతులు ఇస్తారు. భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఆగస్టు 16న బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది.

కుమాన్ దళం స్మారక చిహ్నం

లడఖ్‌లో మృతవీరులకు

ఢిల్లీ, ఆగస్టు 7—లడఖ్‌లో చైనా దురాక్రమణ దార్లతో గత నవంబర్ నెలలో చివరి వ్యక్తి వరకూ చివరి మందుగుండు వరకూపోరాడి ప్రాణాలర్పించిన కుమాన్ దళానికి చెందిన 14 మంది ఆహిర్‌ల స్మృతి చిహ్నంగా చుసూల్‌లో నిర్మించిన కట్టడాన్ని నిన్న ఆవిష్కరించారు. ఆహిర్‌లు మేజర్ సైతాన్‌సింగ్ నాయకత్వాన పోరాడినారు.

చుసూల్‌లో సిరిశిరాంకు అంత్యక్రియలు జరిగిన స్థలంలోనే ఈ స్మారక చిహ్నాన్ని నిర్మించారు. లడఖ్‌లో భారత సేనాలను నడిపించిన డివిజనల్ కమాండర్ దీనిని ఆవిష్కరించారు.

కేంద్రంలో కొత్త ఉద్యోగాలు ఉండవు

ప్రభుత్వ నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 6— ఆర్థిక దేశీయాంగ మంత్రుల ఆమోదం పొందకుండా ఏ శాఖ కూడా కొత్త ఉద్యోగాలను సృష్టించడానికి వీల్లేదని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలిసింది.

సచివాలయంలో ఉద్యోగాలను, ఉద్యోగుల తీరును పరిశీలించి అవసరానికి మించి ఉన్న ఉద్యోగాలను దృష్టికి తీసుక రావడానికై ప్రభుత్వం నియమించిన సంఘం సూచనను పురస్కరించుకొని ఈ నిర్ణయం చేశారు. ఈ సంఘంలో సభ్యులు దేశీయాంగశాఖ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, ప్రణాళికా సంఘపు అదనపు కార్యదర్శి.

కేంద్ర సచివాలయంలో పని పెరిగినా సిబ్బంది పెరగలేదని ఈ సంఘం పరిశీలనవల్ల తేలినట్లు తెలుస్తున్నది. ఈ క్రింది హోదాలలో సిబ్బంది అదనంగా వున్నట్లు సంఘం చూపించింది. సంయుక్త కార్యదర్శులు, వారి హోదాలోని అధికారులు 9 మంది. ఉప కార్యదర్శులు వారి హోదాలోని అధికారులు 33 మంది. సహాయ కార్యదర్శులు 75 మంది, సెక్షన్ ఆఫీసర్లు 152 మంది. సహాయకులు, అప్పర్ డివిజన్ గుమాస్తాలు 486 మంది. డివిజన్ 730 మంది. నాల్గవ శ్రేణి ఉద్యోగులు 475 మంది.

ఇంకాకొన్ని సాంకేతిక ఉద్యోగాలలోనూ, సహాయ ఉద్యోగాలలోనూ అవసరానికి మించిన ఉద్యోగులున్నట్లు సంఘం సూచించింది. ఈ అదనంగా ఉన్నవారిని తొలగించడం జరుగదు. అదనపుపనివున్న ఇతర శాఖల్లోకి వీరిని బదిలీ చేస్తారు. అయితే ఆర్థికంగా పొదుపు జరిగేదేమీ వుండదు. కాని కొత్తగా చేర్చుకోవడం మాత్రం జరుగదు.

అన్ని శాఖలలోకీ దేశీయాంగశాఖ ఉద్యోగాల సంఖ్యను బాగా తగ్గించుకుంది. ఉపకార్యదర్శి ఉద్యోగాలను నాలుగింటినీ, సహాయ కార్యదర్శి ఉద్యోగాలను ఆరింటినీ, సెక్షన్ ఆఫీసరు ఉద్యోగాలను తొమ్మిదింటిని, 77 సహాయకుల ఉద్యోగాలను 135 లోయర్ డివిజన్ గుమాస్తా ఉద్యోగాలను 103 నాల్గవ శ్రేణి ఉద్యోగాలను దేశీయాంగశాఖ తగ్గించుకుంది.

జొహాన్నెస్‌బర్గ్, ఆగస్టు 7— ఇచటికి 316 మైళ్ళ దూరంలో ఉన్న "బోస్బర్గ్" గనిలో నిన్న అధిక పీడనపల్ల ప్రేలుడు సంభవించి, 9 మంది ఆఫ్రికన్ కూలి పనివారు హతులయ్యారు. ముగ్గురు తెల్లవారితోసహా మరి 23 మందికి గాయాలు తగిలాయి. ఒక ఆఫ్రికన్ కూలీ పత్తా తెలియలేదు.

తేజ్‌పూర్‌కు చాలిహా రాక

పౌర, రక్షణ ఏర్పాట్ల పర్యవేక్షణకు

తేజ్‌పూర్, ఆగస్టు 7—అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు. మళ్ళీ చైనా దాడి జరిగితే ఎదుర్కొనడానికి తగిన బందోబస్తు ... పరిశీలించడానికి వారు వచ్చారు. ... పరిపాలనను పటిష్ఠం చేయడానికై డివిజనల్ కమిషనర్ కార్యాలయాన్ని ఇక్కడకు తరలిస్తారని తెలుస్తున్నది.

కృష్ణమాచారితో శ్రీ హెఫ్రాన్ భేటీ

ఢిల్లీ, ఆగస్టు 7— న్యూరిపబ్లిక్ ప్రధాని శ్రీ ఆర్. హెఫ్రాన్ నిన్న ఆర్థిక రక్షణ సమన్వయ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలుసుకొని 45 నిమిషాలసేపు వారితో సంభాషించారు.

అంతకు ముందు వారు రాజఘాట్‌ను సందర్శించి మహాత్మాగాంధీ సమాధిపై పూల మాలను సమర్పించారు.

అమెరికా విదేశ సహాయ పథకానికి ఆమోదం

వాషింగ్టన్, ఆగస్టు 7—అమెరికన్ సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం నిన్న విదేశ సహాయ నిధికై అధ్యక్షుడు కెన్నెడీ పథకాన్ని ఆమోదించింది. ... అధ్యక్షుడు కెన్నెడీ ... యించవలసినదిగా కోరారు.

భారతదేశానికి రష్యా సహాయం

మార్పు ఉండదని విదేశాంగ ప్రధాన కార్యదర్శికి హామీ

ఢిల్లీ, ఆగస్టు 7— భారతదేశ ఆర్థికాభివృద్ధికి, రక్షణ శక్తిని పటిష్ఠం చేసేందుకు సహాయపడుతున్న తన విధానాన్ని మార్చుకొనబోమని రష్యా హామీ ఇచ్చింది.

విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ ఇటీవల మాస్కోలో రష్యా ప్రభుత్వ నాయకులతో సంభాషణలు జరిపిన సందర్భంగా ఆయనకు ఈ హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

నెల రోజులపాటు పశ్చిమ యిరోపా, తూర్పు యిరోపాలో అనేక దేశాలను సందర్శించిన పిమ్మట శ్రీ నెహ్రూ సోమవారం ఢిల్లీకి తిరిగి వచ్చారు. ఏ రాజ్య కూటమికి చెందని భారతదేశ తాటస్థ్య విధానం, చైనా—భారత సరిహద్దు తగాదాపై భారతవైఖరిని గురించి శ్రీ నెహ్రూ ఆదేశాలలో వివరించారు.

ఏ పరిస్థితిలో ఏ శక్తి ఒత్తిడిక్రిందకూడా తన శాంతియుత సహజీవన విధానం మారకదని రష్యా ప్రభుత్వం సుస్పష్టంగా చెప్పినట్లు వ్యాఖ్యాతలు ...న్నారు.

భారత—చైనా సరిహద్దు సమస్యపై రష్యా ప్రభుత్వ వైఖరి ఇప్పటికీ తటస్థంగానే ఉన్నదని, తాను శాంతియుత విధానానికి అనుగుణమైన ధోరణికే చైనా, భారతదేశాల మధ్య గౌరవ ప్రదమైన శాంతియుత పరిష్కార మార్గానికి ప్రాధాన్యం యిస్తున్నట్లు శ్రీ నెహ్రూ అభిప్రాయపడుతున్నారు.

రష్యా, కొన్ని తూర్పు యిరోపా దేశాలు ప్రస్తుతం చైనాకు సైనిక సామగ్రి సరఫరా చేయడం లేదని తెలుస్తున్నది.

భారతదేశం దురాక్రమణకు తలఒగ్గదనీ, చైనావారు కొలంబో ప్రతిపాదనలను అంగీకరించినప్పటికీ బలప్రయోగం బెదిరింపు క్రింద చైనాతో భారతదేశం సంప్రదింపులు జరుపదనీ తను సందర్శించిన దేశాల ప్రభుత్వాలకు శ్రీ నెహ్రూ చెప్పినట్లు భావిస్తున్నారు. కాని గౌరవప్రదమైన శాంతియుత పరిష్కారానికి భారతదేశం ఎల్లప్పుడు సిద్ధంగానే ఉంటుందని తెలియచేశారు.

భారతదేశ ప్రాథమిక తాటస్థ్య విధానంలో ఏవిధంటిమార్పు లేదనికూడా శ్రీ నెహ్రూ స్పష్టం చేసారట.

కమ్యూనిస్టు ప్రభుత్వాలు ప్రస్తావించిన విషయాలు

శ్రీ నెహ్రూ సందర్శించిన కమ్యూనిస్టు దేశాల ప్రభుత్వ నాయకులతో ఒక్కరు కూడా సంయుక్త వైమానిక విన్యాసాలను గురించి ... అమెరికా రేడియోతో ఒప్పందాన్ని గురించి మాట్లాడలేదని తెలుస్తున్నది.

కాని ఆదేశాలలోని పత్రికలు, సంయుక్త వైమానిక విన్యాసాల ఒప్పందం భారతదేశ తాటస్థ్య విధానాన్ని బలహీన పరచగలదనే భావాన్ని ప్రకటించినవి.

పాశ్చాత్య సహాయం పొందటానికి భారతదేశ ప్రయత్నాలపైకూడా ఆదేశాల ప్రభుత్వ నాయకులు వ్యాఖ్యానించలేదు.

కమ్యూనిస్టు దేశాల ప్రభుత్వాలతో శ్రీ నెహ్రూ చర్చల సందర్భంగా చైనా, పాకిస్తాన్ మధ్య పెంపొందుతున్న సన్నిహిత మైత్రిని గురించి కూడా ప్రస్తావన వచ్చినటుల తెలుస్తున్నది. ఈ విషయంలో ఆ దేశాల ప్రభుత్వ నాయకులు భారతదేశ ఆందోళనతో ఏకీభవించినట్లుకూడా తెలుస్తున్నది.

పాశ్చాత్య సైనిక కూటమితో సఖ్యత్వం వున్న పాకిస్తాన్ నేడు చైనాకు సన్నిహిత మిత్రుడు కావడం ఎంత అసాధారణమైన విషయమో శ్రీ నెహ్రూ వారికి వివరించారు.

భారతదేశ ఉత్తర సరిహద్దులపై చైనా పరికొత్త సైనిక సమీకరణను గురించి కూడా ఆ దేశాలలో ఆందోళన ప్రకటించారట. ఏ పరిస్థితులలో కూడా భారతదేశం దురాక్రమణకు లొంగదని శ్రీ నెహ్రూ స్పష్టంగా చెప్పారని భావిస్తున్నారు.

చైనా సైనిక సమీకరణను గురించి కొలంబో రాజ్యాలు కొత్త చొరవ తీసుకోలేదని తెలుస్తున్నది.

చైనా సైనిక సమీకరణను గురించి భారత ప్రభుత్వం ఇటీవల కొలంబో రాజ్యాలకు, ఇతర మిత్ర రాజ్యాలకు తెలియపరచింది.

అసంతుష్టులతో జాధవ్ చేరిక: అధికారపక్ష భావం

అధికారపక్షానికి పెద్దల నిర్ణయాలపట్ల నిర్లక్ష్యం: అసంతుష్టుల భావన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 7— ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల నిర్వహణ ఉద్యోగి శ్రీ తులసీదాస్ జాధవ్ అసంతుష్టవర్గంతో చేరినాడని అధికారపక్షం ప్రచారం చేస్తున్నది. అధిష్ఠానవర్గం నియమించిన పెద్దమనిషి నిర్ణయాలను కూడా అధికారపక్షం నిర్లక్ష్యం చేస్తున్నదని అసంతుష్టవర్గం చెప్తున్నది. ఈ పక్షాల ప్రముఖులందరూ శ్రీ లాల్‌బహదూర్ వద్ద పిర్యాదులు చేసుకొనటానికి ఢిల్లీకి వెళ్ళారు.

ప్రాథమిక సభ్యుల, కార్యకర్తల జాబితాల పరిశీలనకై నియుక్తుడైన అఖిలభారత కాంగ్రెసు ప్రతినిధి శ్రీ జస్పలాల్, దాదాపు 150 వేల మంది సభ్యత్వాన్ని రద్దుచేయటం, ముఖ్యంగా గద్దరు గుంటూరు జిల్లా మంత్రుల సభ్యత్వాన్ని కూడా రద్దుచేయటం తీవ్రవ్యవహారంగా పరిణమించింది. ఈ వ్యవహార పరిష్కారానికి శ్రీ లాల్ బహదూర్ గనక ఏదో ఒకమార్గం చూపకపోతే, దీనిని కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో విచారణకు తెస్తారని తెలుస్తున్నది. కార్యవర్గం రేపు సమావేశమవుతున్నది.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్నరాత్రి ఢిల్లీకి వెళ్ళారు. ఈదేవిమానంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కూడా ప్రయాణం చేస్తున్నారు. నేటి రాత్రి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఢిల్లీకి వెళ్తున్నారు.

శ్రీ కొండాలక్ష్మణ్ ఇప్పుడే ఢిల్లీకి వెళ్ళారు. శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ ఎన్. వి. పి. పట్టాభిరామారావు, శ్రీ వి. బి. రాజు కూడా ఢిల్లీ వెళ్తున్నారు.

శ్రీ తులసీదాస్ జాధవ్ నేడు బొంబాయి మీదుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

వీరందరూ ఆగస్టు 9న ప్రారంభమయ్యే అఖిల భారత కాంగ్రెసు సమావేశంలో పాల్గొనటమేగాక, శ్రీ లాల్‌బహదూర్‌ను కూడా కలుస్తారు.

అధికారపక్షంవారు ఇట్లా చెప్తున్నారు:— 150 వేల మంది ప్రాథమిక సభ్యులను శ్రీ జస్పలాల్ తిరస్కరించటం, కాంగ్రెసు నిబంధనలకు విరుద్ధం. ప్రదేశ్ కాంగ్రెసు పరిశీలక సంఘం నిర్ణయమే కాయం. తీవ్రమైన ఆరోపణలు ఉంటేనే, అఖిల భారత కాంగ్రెసు విచారణ జరపవచ్చును. శ్రీ జస్పలాల్ నిర్ణయాలను రద్దుచేయాలని శ్రీ లాల్ బహదూర్‌ను కోరుతాము. శ్రీ జాధవ్ పక్షపాత వ్యవహారిస్తున్నారు— అసంతుష్టవర్గంతో చేరారు. శ్రీ జాధవ్ ఒక హోటలులో పని చేస్తున్నారు. ... ఆఖరు క్షణంలో కొన్ని జిల్లా ఎన్నికల తేదీలను శ్రీ జాధవ్ మార్చారు. ఎన్నికలు నిష్పాక్షికంగా జరుగుతాయనే నమ్మకం లేదు. అధిష్ఠానవర్గంవారు ఒక పరిశీలకుడినో, ఒక పర్యవేక్షకుడినో పంపాలి.

అసంతుష్టవర్గంవారు ఇట్లా చెప్తున్నారు: అధికారపక్షంవారు అధిష్ఠానవర్గం ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. అఖిల భారత కాంగ్రెసు నియమించిన శ్రీ జాధవ్, శ్రీ జస్పలాల్ చేసిన నిర్ణయాలనుకూడా లెక్క చేయకుండా, ఎన్నికల కార్యక్రమానికి అవరోధాలు కల్పించ జూస్తున్నారు.

అయూబ్ దృష్టిలో కమ్యూనిస్టు బెడద

క్వెట్టా, ఆగస్టు 7— భారత-చైనాల స్పర్థ పాకిస్తాన్‌కూ, చిన్న చిన్న పరిసర రాజ్యాలకూ పెద్ద బెడద అని అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ అన్నారు. అయితే చైనాతో ఈ తగాదాను భారత నాయకులు సామరస్యంతో పరిష్కరించుకోగలరని తాను విశ్వసిస్తున్నానన్నారు.

కానీ, భారతీయులు తమ ప్రాబల్యాన్ని ఆఫ్ఘనిస్తాన్‌నుంచి ఇండొనీషియావరకూ వ్యాపింప చేయాలని ఆశిస్తున్నారనీ, భారత దేశపు దురాక్రమణ వాంఛే చైనాతో పరిష్కారం సాధ్యం కాకుండా చేస్తున్నదనీ శ్రీ అయూబ్‌ఖాన్ అన్నారు. "కమ్యూనిజాన్ని నిరోధించటంకోసం భారతదేశానికి సహాయంచేసేటట్లయితే, పాశ్చాత్యులు ఆశాభంగం పొందుతారని హెచ్చరిస్తున్నాను. భారతదేశం కమ్యూనిజాన్ని సానుకూలంగా నిరోధించలేదు. భారతదేశానికి సహాయంచేస్తే కమ్యూనిజం వ్యాపికే సహాయం చేసినవుతుంది" అని శ్రీ అయూబ్‌ఖాన్ చెప్పారు.

ఏజంట్లు కావలెను

కొత్త ఆకర్షణీయమైన డిజైన్లు గల ఆఫ్ సెట్ క్యాలెండర్లకు ఏజంట్లు కావలెను. దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి:

CHIDAMBARAM LITHO PRESS, Post Box No. 43. Sivakasi.

ఉచితము ! ఉచితము !!

తెల్ల మచ్చలు

1000 మంది రోగులకు ఒక సీసా మందు ఉచితంగా యివ్వబడును. త్వరపడి యింగ్లీషులో వ్రాయండి.

Shri Nath Chikitsalaya (G) P.O. Lal Bigha (Gaya).

ఉచిత చికిత్స

బొల్లి వగైరాలకు

మేము ఒక బుడ్డి మందు ఉచితంగా యిస్తాము.

వాడి చూడండి.

ARUN PHARMACY, N.22

P.O. Katrisarai (Gaya)



ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు వలన లాభము కలుగును. 30 రోజుల మందు వెల రు. 25/- మెంటలీ ఆయిల్ వెల రు. 8/-

శాస్త్రవైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా

హాస్పిటలు, ఉన్మాద చికిత్సాలయము, చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్

హైదరాబాద్—ఆం. ప్ర.

శ్రీశైలం ప్రాజెక్టు సవరణ

ఆంధ్రప్రభ 24-7-63 తేదీ 4 వ పేజీ 3, 4 కాలముల దిగువున ప్రకటనలో "కే. సుబ్బారెడ్డి" అనే పేరు బదులు "ఎం. సుబ్బారెడ్డి" (శ్రీశైలం ప్రాజెక్టు, మేజర్ బిల్డింగ్స్ పనుల కంట్రాక్టరు) అని చదువుకొనవలెను.

భారతదేశంనుంచి రష్యా కొనుగోళ్లు

అల్లిక ఉన్ని దుస్తులు రుమాళ్లు

మాస్కో, ఆగస్టు 7—భారతదేశంనుంచి అల్లకం దుస్తులు, ఉన్ని దుస్తులు, అద్దకం దుస్తులు, రుమాళ్ళు మొదలయినవి పెక్కు వస్తువులు కొనుక్కోవాలని రష్యా నిశ్చయించినది.

సిగరెట్లు, రేజర్-బ్లేళ్ళు, పాదరక్షల సరఫరాకు అప్పుడే ఒప్పందాలు కుదిరినాయి.

ఇవికాక రూ. 6 లక్షల విలువగల రెడీమేడ్ చొక్కాలు సరఫరా చేయుడానికై భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఒడంబడిక కుదుర్చుకొన్నది.

రూ. 13 లక్షల అద్దకం దుస్తులు, రూ. 4 లక్షల అల్లకం దుస్తులు, రూ. 2 లక్షల ఉన్ని దుస్తులు కొనడానికి కూడా ఒప్పందాలు కుదిరినాయి.

భారతదేశంలో తయారయిన మేజోళ్ళు రష్యా వారికి చాలా బాగా నచ్చినాయి. రూ. 13 లక్షల మేజోళ్ళకు ఆర్డరు ఇచ్చారు. ఇవికాక 139 వేల చేతిరుమాళ్ళు కూడా కొంటారు.

మామిడి, అనాస రసాలతోసహా మరికొన్ని వస్తువుల సరఫరాకై ఉభయ దేశాలమధ్య చర్చలు జరుగుతున్నాయి. రష్యా 50 టన్నుల అనాస రసం కావాలని కోరినది. భారతదేశం ఇంత రసాన్ని వెంటనే సరఫరా చేయలేదు.

బ్రిగేడియర్ జస్వంత్ రాజ్ బహదూర్ మృతి

కలకత్తా, ఆగస్టు 7—సాయుధదళాల తూర్పు కేంద్ర కార్యాలయానికి చెందిన బ్రిగేడియర్ జస్వంత్ రాజ్‌బహదూర్ (వయస్సు 47) గుండెజబ్బువల్ల మొన్నరాత్రి ఇక్కడ మరణించారు.

బ్రిగేడియర్ రాజ్‌బహదూర్ 1938 లో సైనికోద్యోగంలో చేరారు. 1960 లో బ్రిగేడియర్ అయినారు.

సమితి సిబ్బంది ఉన్న విమానం మాయం

సియోల్, ఆగస్టు 6—కొరియాలో అమెరికా సైనిక సలహా బృందానికి కేటాయించిన చిన్న విమానం ఒకటి గత ఆదివారంనుండి కనిపించటం లేదనీ విమానంలో ఆర్గురు ఉన్నారనీ, సమితి సైనిక కార్యాలయం ప్రకటించింది.

ఈ యల్—20 విమానంలో ఉన్న ఆర్గురూ అమెరికా సైన్యానికి చెందిన వారేనట.

కొరియా విరామ రేఖకు 30 మైళ్ళ దూరాన తూర్పుతీర సమీపంలో కాంగ్‌సాంగ్ని వద్ద విమానాలకై ఏర్పరచిన తాత్కాలిక స్థావరం నుంచి ఈ విమానం బయలుదేరినట్లు మాత్రమే తమకు వార్త అందిందని సమితి సైనిక కార్యాలయం తెలిపింది.

సమావేశాల అనంతరం, ముగ్గురు విదేశాంగ మంత్రులుకూడా ఉప చర్చలు చాలా సంతృప్తికరంగా సాగినట్లు కనపించారు. చర్చలు చాల ప్రయోజనకరంగానే జరిగినవని లార్డ్ హోం ... అన్నారు.

శోభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ తదియ
1963 ఆగస్టు 8, గురువారం
బహుళ తదియ: ప. 10—12 గం. వరకు
పూర్వాభాద్ర: రా. 8—00 గం. వరకు.
వర్జ్యం: తెల్లవారు 5—8 ల 6—33 వరకు

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 8, గురువారం

పంచాయతీరాజ్ ఫలితాలు

అయిదు సంవత్సరాల క్రిందట ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ పథకంగాని, యీ ఏడాది మొదట్లో ప్రారంభించిన గ్రామ వాలంటీరు దళాల పథకంగాని ఆశించినంతగా సత్ఫలితాలను సాధించలేకపోయాయని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మొన్న హైదరాబాదులో శాసన సభ్యుల ప్రాంతీయ పరిశీలన శిబిరాన్ని ఉపక్రమిస్తూ ఆశాభంగం ప్రకటించారు.

విమానం రాక ఆలస్యమై అదే సభకు రెండు గంటలాలస్యంగా చేరిన కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ ఎస్. కే. దే గారికి ముఖ్యమంత్రి ప్రకటించిన ఈ ఆశాభంగం సంగతి తెలియ లేదు. ఆకారాది అక్షరక్రమాన్ని బట్టే కాక అనేక నూతన కార్యక్రమాలను బట్టి కూడా ఆంధ్ర ప్రదేశ్ అగ్రేసరత్వాన్ని ఆయన శ్లాఘించారు. ఆంధ్రను గురించి తలచినప్పుడెల్ల, మాట్లాడినప్పుడెల్ల ఆయన రక్తనాళాల్లో నెత్తురు పొంగుతుందట. ఆంధ్ర ప్రదేశాన్ని గురించి. శ్రీ సంజీవ రెడ్డి గారిని గురించి యితర రాష్ట్రాల్లో ఆయన ఎప్పుడూ గొప్పగా చెప్పుతూ ఉంటారట.

మన రాష్ట్రంపేరూ, మన రాష్ట్రనాయకుని పేరూ యీ రీతిగా యితర రాష్ట్రాల్లో మ్రోగడం సంతోషదాయకమే. కాని, యే ఘనకార్యాలను పురస్కరించుకొని యీ ఖ్యాతి ఆంధ్ర ప్రదేశానికి వస్తున్నదో, అది ఆశించిన సత్ఫలితాలు సాధించలేకపోయాయని శ్రీ సంజీవరెడ్డిగారే చెబుతున్నారు. ఆలా సాధించలేక పోవడానికి గల కారణాలను అన్వేషించి తెలుసుకొని, లోపాలు దిద్దుకోడం ద్వారా విజయం సాధించాలని ఆయన హెచ్చరిక.

నిజమే, — నూతన కార్యక్రమాలను చేపట్టినంతమాత్రాననే ఘనతరాదు. ఆ కార్యక్రమాలను నిర్దుష్టంగా నిర్వహించడం కూడా చేతగావాలి. శ్రీ సంజీవరెడ్డిగారు యిందు నిమిత్తమై ఆందోళన చెందడం శుభసూచకమే. కాని, యీ ఆందోళన కూడా నిర్దిష్టమైన కార్యరూపందాల్చి. కనిపించిన లోపాలను సత్వరం సవరణ చెయ్యగలిగినప్పుడే ప్రయోజనకారి అవుతుంది.

దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలో పంచాయతీ సంసలు నిర్వహించగల పాత్ర గొప్పదనడానికి సందేహంలేదు. ప్రజల నుత్సాహ పరుస్తూ, వారిలో కార్యదీక్షనూ, సహకార ప్రవృత్తినీ మేల్కొలిపేటట్టయితే యీ సంస్థలద్వారా ఎట్టి ఘనకార్యాలైనా సాధించడానికి వీలుంది. ప్రజాప్రతినిధులుగా ప్రభుత్వాధికారంకూడా నిర్వహిస్తున్న ప్రజానాయకులపై దీని బాధ్యత విశేషంగా ఉన్నది.

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలలోనిదే కనుక ఆటు ప్రభుత్వపు జయాపజయాలవలెనే యిటు పంచాయతీరాజ్ జయాపజయాలను కూడా కాంగ్రెస్ పట్టించుకోకుండా ఉండడానికి వీలులేదు. పంచాయతీరాజ్ సంస్థలను విజయవంతం చెయ్యడానికి ప్రభుత్వ సహకారం కూడా పుష్కలంగా ఉండడం అవసరం. ఇది ఉండవలసినంతగా అందుతూ ఉన్నదో లేదో ముఖ్య మంత్రి గట్టిగా విచారించి తెలుసుకోడం అవసరం.

ప్రభుత్వ శాఖలను నిర్దుష్టంగా, అవినీతిదూరంగా పని చేయించగలిగితే, దాని సత్ఫలితాలు పంచాయతీరాజ్ సంస్థల వంటి వానిలో కూడా ప్రతిబింబిస్తాయి. పంచాయతీరాజ్ సంస్థల చేంబరును నిర్మించి దానితో సలహా సంప్రతింపులు జరపడానికి, పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాలను ఇంకా ఎక్కువగా ప్రసాదించి వాటిని మరింత పటిష్ఠం చెయ్యడానికి ప్రభుత్వం సుముఖంగా ఉండడం సంతోషించదగిందే. కాని, వాని చేత చక్కగా పనిచేయించాలంటే ప్రభుత్వం మొదట తన వివిధ శాఖలలోని లోటుపాట్లను సవరించుకోడం అత్యంతావశ్యకం.

అధికార వికేంద్రీకరణమని, సోషలిస్టు సమాజ నిర్మాణమని, పేద వర్గాలవారి ఉద్ధరణమని నినాదాలు తరచుగా చేయబడుతూనే ఉంటాయి. కాని, సమాజంలో ధనికవర్గాలవారి ప్రాబల్యమే అవ్యాహతంగా సాగిపోతూ ఉన్నది. సహకార సంస్థల ప్రయోజనాలు సమాజంలో పలుకుబడిగల వర్గాలకూ, వ్యక్తులకూ మాత్రమే దక్కుతున్నాయి. ఇట్టి పరిస్థితులలో సోషలిస్టు సమాజ స్థాపన జరుగుతున్న దెక్కడ?

సహకార సంస్థలద్వారా ప్రజలకు అందే పరపతి సౌకర్యం గడచిన దశాబ్దిలో 3 శాతం నుంచి 22 శాతంకు పెరిగిందనీ, అలాగే సహకార సంస్థలకు రిజర్వు బ్యాంకుద్వారా సమకూడే నిధులు కొలది కోట్లనుంచి రు. 150 కోట్లకు పెరగగా వ్యవసాయదారులకు సహకార సంస్థలద్వారా అందిన ఋణాలు 3 శాతంనుంచి 20 శాతంకు వృద్ధి చెందాయనీ లెక్క చెప్పబడుతూ ఉన్నది. కాని యీ ఋణాలు అత్యధికభాగం ధనికుల నింకా ధనవంతులను చెయ్యడానికి ఉపయోగపడినవే కాని పేదల నుద్ధరించడానికే కాదు.

ఇటివే అనేక వక్రధోరణులను పేర్కొనవచ్చును. పంచాయతీరాజ్ సంస్థలను విజయవంతంచేసి, సత్ఫలితాలను సాధించాలంటే, శ్రీ సంజీవరెడ్డిగారు యిట్టి వైపరీత్యాల నుండి సంఘాన్ని ఉద్ధరించడం ఎంతైనా అవసరం.

న్యాయమైన కోరిక

చంద్రలోక యాత్రకు రోదసీ నౌకలో తావు దొరకవచ్చునేమో గాని, ఆంధ్రప్రదేశ్‌లోని వైద్యకళాశాలలో — విశేషించి గుంటూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం లభించడం దుర్లభమే అనాలి.

ఈ సందర్భంలో మన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపనపత్రం సమర్పిస్తూ శ్రీ వి. కే. ఆర్. జి. కే. ఎం. ప్రసాద్‌గారు వెల్లడించిన వివరాలను బట్టి ఈ ఏడు విశాఖపట్నం, కర్నూలు వైద్య కళాశాలలకు వరుసగా 500 మంది, 600 మంది విద్యార్థులు దరఖాస్తులు పెట్టుకోగా గుంటూరు కళాశాలలోని 180 స్థానాలకు 2000 దరఖాస్తులు వచ్చినవట.

విశాఖపట్నం కళాశాలలో నూటికి 60 మార్కులే లభించిన విద్యార్థులకూ, కర్నూలు కళాశాలలో నూటికి 50 మార్కులే వారికీ లభించిన సీట్లు లభ్యపడగా, గుంటూరు కళాశాలలో మాత్రం నూటికి 70 మార్కులు వచ్చిన వారికికూడా ప్రవేశంలేకపోవడం గుంటూరు, కృష్ణ, పశ్చిమ గోదావరి మండలాల ప్రజలు చేసుకున్న పాపమే అనవలెనా?

వైద్య కళాశాలలో సీటు కోసం కొన్నిచోట్ల ఏడువేలు మొదలుకొని పదివేల రూపాయలవరకు ముడుపులు చెల్లించుకుంటున్నారన్నది బహిరంగ రహస్యం. అయితే సమ్మదిగా కలిగినవారే అట్టి కానుకలను సమర్పించుకుంటున్నారు. అందుకు చాలని వారేమి కావాలి?

ముఖ్యంగా గుంటూరు, కృష్ణ, పశ్చిమ గోదావరిజిల్లాల ప్రజలకు కలుగుతున్న యీ అసౌకర్యాన్ని గురించి శ్రీ ప్రసాద్ గారు మరొక వైద్య కళాశాలను విజయవాడలో స్థాపించవలసినదిగా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నారు— న్యాయమే. ఒకవేళ కళాశాలకయ్యే ఖర్చు యావత్తూ ప్రభుత్వమే భరించలేకపోతే ప్రజనుంచి తగిన విరాళాలను సేకరించడానికి పూనుకుంటామని వారు హామీ యిస్తున్నారు. ఇది యింకా సహేతుకం.

లోగడ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో చూపిన శ్రద్ధనుబట్టి ప్రజాహితోద్యమాలపట్ల శ్రీ ప్రసాద్‌గారికి గల అభినివేశం తేటతెల్లం. వైద్య కళాశాల స్థాపనకు ప్రభుత్వం అంగీకరించిన పక్షంలో యీ మూడు జిల్లాలలో ఇట్టి ప్రజాహితతత్పరుల సహకారం తప్పక లభ్యం కాగలదు.

నిర్బంధపొదుపు పట్ల నిరసన

తంతితపాలా సిబ్బంది కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 6—ఆరువేల రూపాయలకంటె తక్కువ వార్షిక ఆదాయం వచ్చే ఉద్యోగుల వద్దనుంచి నిర్బంధపొదుపు ధనం వసూలుచేయరాదనీ, కరువుభత్యాన్ని సవరించడానికి మధ్యవర్తి విచారణను ఏర్పాటు చేయాలనీ కోరడానికి ఆగస్టు 8న, తంతితపాలాశాఖవారు ఒక 'నిరసనదినం' జరుప నిశ్చయించారు.

నిర్బంధ పొదుపు పథకం, దేశమంతటా, ముఖ్యంగా కేంద్ర ఉద్యోగులలో ఏహగింపు కలిగించినదనీ, ప్రావిడెంటుఫండుకు డబ్బు కట్టటం కాక, పొదుపు పథకానికి కూడా కట్టడం కష్టమనీ, హైదరాబాదు కార్యక్రమ నిర్వాహకుడు శ్రీ పి. గోపాలస్వామి ప్రకటించారు. ఆరువేల రూపాయల లోపు వార్షిక ఆదాయం వచ్చే ఉద్యోగులను ఈ నిర్బంధపొదుపు పథకం నుంచి మినహాయించవలసినదిగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మార్చిలోనే కోరినదనీ, ప్రావిడెంటుఫండు ఒక రకంగా నిర్బంధ పొదుపు అవుతుందనీ, వీరు చెప్పారు.

ఉద్యోగుల చిక్కులను విచారించడానికి, 'విట్లే' సంఘాలను నియమించాలనీ, హైదరాబాదు నగరాన్ని 'ఏ' తరగతి నగరంగా పరిగణించాలనీ, కార్యాలయాలలో తగినంత సిబ్బందిని నియమించాలని కూడా వీరు కోరారు. (స. వి)

ఢిల్లీలో ఆర్. కె. నెహ్రూ

ఢిల్లీ, ఆగస్టు 6—విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ ఐదు వారాలపాటు విదేశాలలో పర్యటించిన పిమ్మట నిన్న ఇక్కడకు తిరిగి వచ్చారు. వారు రష్యా, యుగోస్లావియా, జెకొస్లొవాకియా, పశ్చిమజర్మనీ, ఫ్రాన్స్, స్విట్జర్లండ్, ఆల్జీరియాలను సందర్శించారు.

తాను సందర్శించిన దేశాలలో ప్రజలకు భారతదేశపు శాంతివిధానంపట్ల, తటస్థ విధానం పట్ల ఎంతో గౌరవం ఉన్నదని వారు విమానాశ్రయంలో విలేఖరులతో చెప్పారు.

ఈ దేశాలన్నీ ఆర్థికంగానూ, ఇతర విధాలుగానూ భారతదేశానికి సహాయం చేస్తున్నాయనీ, చైనాతో వివాదాన్ని మన ఆత్మగౌరవానికి భంగకరం కాని విధంగా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆ దేశాల ప్రజలు కోరుతున్నారనీ శ్రీ ఆర్. కె. నెహ్రూ చెప్పారు.

భారత సరిహద్దుపై చైనా సేనల విషయంలో రష్యా అభిప్రాయాలు ఎలా ఉన్నాయని ప్రశ్నించగా వారు ఇలా చెప్పారు: "రష్యా, అమెరికా, బ్రిటన్‌లు మూడూ అణ్వస్త్ర పరీక్షా నిషేధ ఒడంబడికపై సంతకాలు చేయడం ద్వారా శాంతికి ఎంతో దోహదం చేశాయి. ఈ ఒప్పందాన్ని ఇంకా విస్తృతంచేయడానికి ఆ మూడు దేశాలు చర్చలు జరుపుతున్నాయి. ఇట్టి పరిస్థితుల్లో, శాంతికి భంగం కలిగించే ఏ విషయమైనా సహజంగా ఈ మూడుదేశాలకు ఆందోళన కలిగిస్తుంది."

చైనాకు బ్రిటన్ ఉక్కు అమ్మకాలు

లండన్, ఆగస్టు 6—బ్రిటన్‌నుంచి ఉక్కు, యంత్రపరికరాలు, కొన్ని లక్షల పౌనుల విలువైనవి కొనటానికి చైనా బేరం చేసుకున్నది. గత మూడు నెలలలో 30 వేల టన్నుల ఉక్కు చైనాకు అమ్మారు. ఈ ఏదాది 20 లక్షల పౌనుల విలువగల ఉక్కుకూ, 10 లక్షల పౌనుల విలువగల యంత్రపరికరాలకూ బేరాలు ఇచ్చారు.

కాంగ్రెస్ లోపాలు-వాటికి కారణాలు

శ్రీ మిశ్రా పత్రంలో వివరణ

ఢిల్లీ, ఆగస్టు 6—

దనశక్తి, ప్రజాస్వామ్యం న్యాయం లోపించడం, అధికారంలోని కాంగ్రెస్ వాదులకు, ఇతరులకు మధ్య నిరంతరం పెరిగిపోతున్న అఘాతం కాంగ్రెస్ పార్టీలోని ప్రస్తుత లోపాలకు కారణమని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా తయారుచేసిన పత్రంలో పేర్కొన్నారు.

కాంగ్రెసు ప్రత్యేక సభకు ముందుగా ఇప్పుట జరిగే యిష్టాగోష్ఠి సమావేశానికి ఆహ్వానించిన వారికి అఖిలభారత కాంగ్రెస్ సభ్యులకు ఈ పత్రాన్ని పంపి పెట్టారు.

ప్రత్యేక సభలో కాంగ్రెస్ బలహీనతలను గురించి, ప్రత్యేకంగా ఇటీవలి ఉప ఎన్నికలలో పరాజయం దృష్ట్యా కాంగ్రెసు లోపాలను గురించి చర్చిస్తారు.

శ్రీ మిశ్రా తమ పత్రంలో యిలా వివరించారు:

సభ్యత్వానికి పేటి ప్రాతిపదిక పార్టీ గొప్పదిగా కనుపించునట్లు చేయవచ్చు. కాని గొప్ప పార్టీగా ఉండేందుకు అది అడ్డువచ్చి నివారిస్తున్నది. ఎక్కువ డబ్బు వసతి కలిగిన వారు సంస్థపై ఆధిపత్యం వహించడానికి అందువల్ల ప్రభుత్వంపై కూడా ఆధిపత్యం వహించడానికి అది వీలు కలిగిస్తున్నది.

డబ్బు ముప్పును మనం ప్రతిఘటించజాలని ఎడల, సాంఘిక ఆర్థిక అభ్యున్నతికి కాంగ్రెసు సాధనం కాజాలదు—త్వర త్వరగా క్షీణించి కూలిపోవచ్చు కూడా.

ఈ పార్టీలో ప్రజాస్వామ్యం వ్యాయం విషయమై స్వేచ్ఛాయుత చర్చలకు సాంకేతికంగా అంతరంగిక స్వేచ్ఛ ఉన్నప్పటికీ, ఆచరణలో అందుకు తగిన వాతావరణం లోపించింది. నిజాయితీగా నిర్మొగమాటంగా చర్చించే వారికి ప్రమాదం లేకుండా పోలేదు.

పార్టీలో సోదరభావం శూన్యం

అనేకచోట్ల కాంగ్రెసు పెద్దలకు కార్యకర్తలను మధ్య ఒక విధమైన భూస్వామ్య పెత్తనందారీ సంబంధాలు ఏర్పడినవి. అందువల్ల పార్టీలో సోదరభావంలోపించింది.

అఖిలభారత కాంగ్రెసు సంఘం, కాంగ్రెస్ వార్షిక సమావేశం హోదా ప్రాముఖ్యం క్షీణించడానికి కూడా ఆలోపమే కారణం.

సమున్నత కార్యనిర్వాహక స్థాయిలో కార్యవర్గం కేంద్ర ఎన్నికల సంఘం వాటి ప్రాముఖ్యాన్ని చాలవరకు పోగొట్టుకున్నవి.

అధికారంలోని వ్యక్తుల వివక్ష నిర్ణయ ధోరణికీ, దురుసుతనం బారినుండి రక్షణ లేదని కాంగ్రెసు వాదులలో ఒక అభిప్రాయం విస్తారంగా వ్యాపించి ఉన్నది. దేశంలో చట్టబద్ధమైన పరిపాలన ఉన్నది. కాని కాంగ్రెసు సంస్థల అలాంటిది లేదు. సాధారణ కాంగ్రెసు వాదికి కూడా రక్షణ లభించునట్లు, అతిశక్తివంతుడు కూడా హోదాతో నిమిత్తం లేకుండా శిక్ష పొందడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలి.

అధికారంలోని కాంగ్రెసు వాదులకు ఇతరులకు మధ్యపెరిగిపోతున్న అఘాతాన్ని కలిపేందుకు నాయకత్వం కృత నిశ్చయంతో సత్వర చర్యలు తీసుకోవాలి.

ఉన్నతవర్గాలలో అవినీతిని దృఢసంకల్పంతో అవసరమైన ఎడల నిర్దాక్షిణ్యంగా తుదముట్టించాలి. అలాంటి వ్యవహారాలు చూచేందుకు ఉన్నతాధికారస్థాయీ సంఘం నెలకొల్పాలని చాలాకాలంగా ఒక కోర్కె ఉన్నది. ఈ కోర్కెను ప్రతిఘటించడం రాను రాను చాల కష్టమైపోతున్నది.

అవిశ్వాసతీర్మానంలో కారణాలు కూడదు

డాక్టర్ లోహియా వివరణ

జలంధర్, ఆగస్టు 6— నిర్దుష్టమైన కారణాలు ఉదహరించకుండా అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించే ఎడల, దానిని లోక్ సభలో తన పార్టీ బలపరుస్తుందని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా చెప్పారు. ఏ వర్గం లేదా పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించేది అంత ముఖ్యంకాదని, కాని అవిశ్వాస తీర్మానంలో కారణాలు పార్టీ లక్ష్యాలు లేకుండా కేవలం అవిశ్వాసతీర్మానంగాఉండాలని వివరించారు.

డాక్టర్ లోహియా ఆదివారం యిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ సంత్‌ఫతేసింగ్ వెల్లడించిన రీతిగా పంజాబీ సుబాకోర్కెను తను బలపర్చడంలేదని చెప్పారు.

ఇంగ్లీషు ఉపయోగాన్ని తక్షణం విరమిస్తే దేశంలో భాషా సంబంధమైన వివాదం ఉండదని అన్నారు.

సినిమా ప్రదర్శనలలో జాతీయ గీతం

ఢిల్లీ, ఆగస్టు 5— దేశమంతటా అన్ని సినిమా ప్రదర్శన శాలలోనూ మ్యాటినీ, మొదటి ప్రదర్శనల అనంతరం, జాతీయ గీతం పాడితీరాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ రక్షణ సంఘ సలహాపై ప్రభుత్వం ఈ శాసనం చేస్తున్నది.

ఫిల్ము డివిజన్‌వారు, రంగుల ఫిల్ములు, సాదా ఫిల్ములు కూడా జాతీయ కేతనం ఎగురుతూ జాతీయగీతం వినబడే చిన్న ఫిల్ము తయారుచేశారు.

ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసులలోని పెద్ద థియేటర్లలో రంగుల జాతీయగీతం ఇతర సినిమాహాల్సులోనూ, తక్కిన పట్టణాలలోని సినిమాహాల్సులోనూ సాదా 'జాతీయగీతం' ఫిల్ములను నిత్యం ప్రదర్శిస్తారు.

హిరోషిమా శాంతి సమావేశం

రాజకీయాల రభసతో విసిగిన వ్యక్తి ఆత్మహత్య

టోకియో, ఆగస్టు 7—

18 సంవత్సరాల క్రితం హిరోషిమాపై ఆటంబాంబు వేసినప్పుడు దేహం కాలి, బ్రతికి బయటపడి కోబేలో ఉద్యోగం చేస్తున్న 33 సంవత్సరాల వయస్కుడు నోహిబురో సెటో కావా అనునతడు హిరోషిమా విధ్వంస వార్షికదినోత్సవం నాడు నిన్న విస్పృహతో ఉరి పోసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

ఉరిపోసుకొంటూ ఆతడు వ్రాసిఉంచిన ఉత్తరంలో, "ప్రస్తుతం హిరోషిమాలో జరుగుతున్న" శాంతి సమావేశం రాజకీయ రభసలతో రసాభాసం కావటంతో విసుగెత్తి నిస్పృహతో ఆత్మహత్య చేసుకొంటున్నట్లు" తెలిపారు.

నిన్న టోకియోలో హిరోషిమా 18 సంవత్సరాల క్రితం ఆటంబాంబుకు బలియైన రోజు వార్షికోత్సవం జరుపుతూ విషాద సూచకంగా చర్చి గంటలు మ్రోగసాగాయి.

నిన్నటి విషాద సూచక సమావేశంలో ప్రపంచ అణ్వస్త్ర వ్యతిరేకోద్యమంలో చీలికలుగా ఏర్పడ్డ జపాన్ పక్షంవారూ, ఇతర ప్రపంచదేశాల పక్షంవారూ కూడా పాల్గొన్నారు.

క్రితంరోజురాత్రి ప్రపంచ ఆటంబాంబు నిరసన సభలో జపాన్ సోషలిస్టు ప్రతినిధులు సమావేశంనుండి బయటికి నడిచారు. జపాన్ అణ్వస్త్ర నిరసన సంఘం నుండి కూడా తాము వెళ్ళెడలుతున్నట్లు ప్రకటించారు.

నిన్న ఈ ప్రతినిధులు హిరోషిమా నగరంలో శాంతిసభలు, సమావేశాలు వేరుగా జరిపారు.

నిన్న హిరోషిమా "శాంతివనంలో" జరిగిన 'బాష్పాంజలి' సమావేశంలో హిరోషిమా మేయరు షిజో హమాయ్, అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై అగ్రరాజ్యాలు మూడూ కుదుర్చుకొన్న పాక్షికపుటొడంబడికపట్ల హర్షం వెలిబుచ్చారు.

నిన్న హిరోషిమా స్థానికాధికారుల ప్రపంచ శాంతి సమావేశంలో రెండు పక్షాలుగా చీలిపోయి వేర్వేరుగా సభలు పెట్టుకొనేందుకు ప్రయత్నించిన రెండు పక్షాలవారికి సమావేశ స్థలాలు సమకూర్చటానికి నిరాకరించారు.

అణ్వస్త్రాలు అభివృద్ధిపరుస్తూ, పరీక్షలు సాగిస్తున్న సర్వదేశాలను ఖండిస్తూ మొన్న రాత్రి ప్రపంచ అణ్వస్త్ర నిషేధ సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి కమ్యూనిస్టు సభ్యులు వ్యతిరేకించినందువలననూ, మాస్కోలో జరిగిన ఒడంబడికను "పెద్ద మోసం" అంటూ చైనా ప్రతినిధి విమర్శిస్తుంటే, రష్యా ప్రతినిధులు బైటికి నడవటంవలననూ, జపాన్ సోషలిస్టు ప్రతినిధులు తాము ఈ ప్రపంచ సమావేశంనుండి చీలిపోతున్నట్లు ప్రకటించి జపాన్ అణ్వస్త్ర నిషేధ సంఘంనుండి కూడా వేరుపడ్డట్లు చెప్తూ సభనుండి నిష్క్రమించారు. సోషలిస్టుల సభనుండి నిష్క్రమించటంతో ప్రపంచ సమావేశంలో కమ్యూనిస్టు ఆధిక్యత మిగిలింది.

నిన్నటి సమావేశంలో సోవియట్ ముఖ్య ప్రతినిధి అలెగ్జాండర్ ఝుకోవ్, అమెరికా అణ్వస్త్ర జలాంతర్గాములు జపాన్ సముద్ర రేవులలోకి రాకుండా నిషేధించాలని పట్టుబట్టారు.

నిన్న ప్రపంచ సమావేశం రెండవరోజు సమావేశం జరిపింది. 22 దేశాలనుండి వివిధ ప్రపంచ శాంతి సంస్థల నుండి 100 మంది ప్రతినిధులు, ప్రపంచ నిరాయుధీకరణ, అణ్వస్త్ర నిషేధంపై చర్చలలో పాల్గొనేందుకు ప్రపంచ సమావేశంలో పాల్గొన్నారు.

బోర్నియోలో సమితి పరిశీలన

మలయాసియా సమస్యపై అగ్రనాయకుల ఒప్పందం

మనిలా, ఆగస్టు 7—ఆగస్టు 31 న ఏర్పడనున్న మలయాసియా సమాఖ్యలో చేరడానికి ఉత్తర బోర్నియో, సారవాక్ ప్రాంతాల ప్రజలు ఇష్టపడుతున్నారో లేదో తెలుసుకొనడానికై సమితి పరిశీలక బృందాలను అక్కడికి పంపించడంలో సహకరించవలసినదిగా బ్రిటన్‌ను మలయా కోరనున్నదని నిన్న ఇక్కడ ప్రకటించారు.

నిన్నటితో ఇక్కడ సమాప్తమైన ఇండోనీషియా, మలయా, ఫిలిప్పైన్స్ దేశాల అగ్రనాయక సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకొనడం జరిగింది.

మలయాసియా సమస్య విషయమై కుదిరిన ఈ ఒడంబడిక ఇండొనీషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నోకు ఏమాత్రం సంతృప్తికరంగా లేదనీ, ఈ విషయమై వారు చాలా కోపంగా ఉన్నారనీ తెలుస్తోంది.

నిన్న ఈ మూడు రాజ్యాల అగ్రనాయకుల సంయుక్త ప్రకటనలో వెల్లడించిన ఈ ఒడంబడికలోని ముఖ్యాంశాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

1—ఆగస్టు 31 వ మలయాసియా ఏర్పాటుకు ముందుగా ఉత్తరబోర్నియో, సారవాక్ ప్రాంతాలలోని ప్రజలు ఈ మలయాసియాలో చేరడానికి ఇష్టపడుతున్నారో లేదో తెలుసుకొనే సమస్యను పరిష్కరించే నిమిత్తం ఆ ప్రాంతాలకు సమితి బృందాలను పంపించవలసినదిగా సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌కు "మఫిలిండో" రాజ్యాలు విజ్ఞప్తి చేయాలి.

2—సమితి బృందాల కార్యనిర్వహణ విధానాన్ని చూస్తూ ఉండే నిమిత్తం ఇండొనీషియా, మలయా, ఫిలిప్పైన్స్ దేశాలు పరిశీలకులను పంపిస్తాయి. అయితే సమితి బృందాలు ఆ ప్రాంతంలో ప్రవేశించడానికి వీలుకలిగించే నిమిత్తం మలయా, బ్రిటన్, బోర్నియా ప్రభుత్వాల సహకారాన్ని పొందడానికి ప్రయత్నించాలి.

వార్డ్ ఆత్మకథ వ్రాసుకున్నాడట

జరిగిన కథపై రాజకీయ కలవరం

లండన్, ఆగస్టు 7—డా. స్టీఫెన్ వార్డ్ ఆత్మకథ వ్రాసుకున్నాడట. అయితే ఈమధ్య సంఘటనలవలన అది సంపూర్ణంగా లేదు అని వార్డ్ తరపువారు చెప్పున్నారు. వార్డ్ వేసిన చిత్రాల ద్వారా 20 వేల పౌనులు లభిస్తుందనీ, దీనిలో 5 వేలు అతని కోర్టు ఖర్చులకు పోయిందనీ చెప్పున్నారు. వార్డ్ పాలుకు 5 వేల పౌనులు సంపాదించేవాడు కానీ, చనిపోయేముందు పైసా లేదు.

అతని ఆత్మ కథలో, 'నా కళామయ జీవితం' అనే శీర్షిక క్రింద కొన్ని అధ్యాయాలున్నాయి. ఇది గాక "నేను ఎటువంటి కథ వ్రాయాలని వారు కోరుతున్నారు" అనే శీర్షిక క్రింద కల్పన కూడా ఉన్నదట.

ఇదిగాక చాలా ఫోటోలున్నాయి, అతని జీవితంలో ఒక రోజును చూపే టెలివిజన్ చిత్రం ఉంది—అంతేగాక 'క్రిస్టియన్ కీలర్ కథ'ను ఫిలిం తీస్తే, వార్డ్‌కు వాటా వస్తుంది.

అయితే ఈ ఫిలింను తీస్తారా అన్నది సందేహం కీలర్ ఈ ఫిలింలో దిగనంటున్నదట. ఫిలిం తీస్తాము అని కంపెనీవాళ్ళు చెప్పున్నారు.

వార్డ్ వేసిన చిత్రాలలో 83 అమ్మకం అయినాయి. 10049 పౌనులు వచ్చింది. మరి 87 చిత్రాలు అమ్మకానికి తయారుగా ఉన్నాయి.

పాత బెయిలీ న్యాయస్థానం సెప్టెంబరులో తిరిగి విచారణ ప్రారంభించినప్పుడు, వార్డ్ అభియోగం ముగుస్తుంది.

ఈలోగా ఈ కథకు మూలకందమైన ప్రొఫ్యూమో వ్యవహారంపైన రాజకీయంగా చాలా వ్యవహారం నడుస్తున్నది. వార్డ్ అభియోగంలో కొన్ని అంశాలపై ప్రత్యేక విచారణ జరిపించాలని, పార్లమెంటులో లేబర్‌పార్టీ సభ్యురాలు ఆలైస్ బేకన్ తాను దేశీయాంగ మంత్రికి జాబు వ్రాసినాని చెప్తున్నారు.

ఇదిగాక వార్డ్ అభియోగంలో ముగ్గురు యువతులపై (మాండీ, బారెట్, రికార్డో) వత్తిడిచేసి, సాక్ష్యం ఇప్పించిన సంగతిపై శ్రీమతి ఆలైస్ బేకన్ ఆందోళన వెల్లడించారు.

హైటీ అంతర్యుద్ధం

ప్రవాస విప్లవకారులచే ముఖ్యనగరం పట్టుబాటు

వాషింగ్టన్, ఆగస్టు 7— హైటీ ద్వీపపు ముఖ్య నగరాలలో రెండవదైన 'కాప్‌హైటీన్' నగరాన్ని ప్రవాస విప్లవకారులు నిన్న పట్టుకున్నట్లు హైటీ ప్రవాస విప్లవ సైన్య నాయకుడు జనరల్ కాంటేవ్ అల్లుడైన కార్లో దూసెనా చెప్పిన వార్తలవల్ల తెలుస్తున్నది.

తన అంచనా ప్రకారం పదిహేను రోజులలో విప్లవ కారులు హైటీని స్వాధీన పరుచుకోగలరని దూసెనా తెలిపారు.

హైటీ నియంత డాక్టర్ ఫ్రాంకోయిదువాలీని పదభ్రష్టుని చేసి ప్రభుత్వం ఆక్రమించుకోవాలని "హైటీ ప్రవాస విప్లవ కారులు పెంకిరించి ఆదివారంనాడు 500 మంది సైన్యంతో డొమినికన్ రిపబ్లిక్ ద్వారా హైటీలో ప్రవేశించినట్లు అమెరికన్ నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ తెలిపింది. నిన్న డొమినికన్ రిపబ్లిక్ నుండి ముందుగా తెలిసిన వార్తలవల్ల, ప్రవాస "విప్లవోద్యమ నాయకులలో ఒకడైన పాల్ వెర్నా, "విప్లవ సైన్యాలు, ఫోర్ట్‌లియెనేడ్, ఫోర్ట్‌లిబర్టీ, ట్రూ, అనే మూడు పట్టణాలను పట్టుకొని, కాప్‌హైటీన్ వైపుగా పురోగమిస్తున్నాయి" అని చెప్పినట్లు తెలిసింది.

హైటీ ప్రవాస సైన్యాల ఉద్యమం కారిబియన్ దీవులలో ప్రారంభమయినదని కార్లో దూసెనా తెలిపారు.

నిన్న డొమినికన్ రిపబ్లిక్‌లో అమెరికన్ స్టేట్సుకౌన్సిల్ సంస్థ (వో. ఎ. యస్.) సమావేశంలో ఈ విప్లవం ప్రారంభమైనట్లు హైటీ ప్రభుత్వం చేసిన ఆరోపణ అబద్ధమని దూసెనా అన్నారు.

నిన్న వో. ఎ. ఎస్.) అమెరికా రాజ్యాల సమావేశం) సభలో, హైటీ రాయబారి, యం. బొగుయుడి, డొమినికన్ రిపబ్లిక్‌పై ఆరోపణలు చేస్తూ డొమినికన్ రిపబ్లిక్ తమతో సంధి ఒడంబడికల నన్నిటినీ భంగించి, హైటీ ప్రవాస విప్లవసేన 300 మందికి వత్తాసై తమపై దాడి చేయించిందని నిందించారు.

అయితే ఇందుకు ప్రతిక్రియగా ఏమిచేయాలని బొగుయుడి సమావేశాన్ని కోరలేదు.

అమెరికా రాజ్యాల సమావేశం ఈ సమస్యను పరిశీలించేందుకు సంధి సంఘాన్ని ఒకదాన్ని ఏర్పరిచింది. ఈ ఉప సంఘం నేడు సమావేశమవుతున్నది.

మాస్కోలో భారత చలన చిత్రోత్సవం

రాజ్‌కపూర్ చిత్రంతో ప్రారంభం

మాస్కో, ఆగస్టు 7— మాస్కోలో నిన్న భారత చలన చిత్రోత్సవం ప్రారంభమయింది. రాజ్‌కపూర్ నిర్మించిన 'జిస్ దేశ్‌మే గంగా బహతీ హై' చిత్రంతో ఈ ఉత్సవం ప్రారంభమయింది. రాజకపూర్ రష్యా ప్రేక్షకులకు చిరపరిచితుడు, అభిమాన పాత్రుడు, ఇంతకుముందు ఆతడు నిర్మించిన అనేక చిత్రాలు రష్యా ప్రజల ప్రశంసలందుకున్నాయి.

ప్రారంభోత్సవానికి మాస్కోలోని భారత రాయబారి, ఇతర ఉద్యోగులు, రష్యా చలన చిత్ర సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వ్లాదిమిర్ గోలోవ్న్యా హాజరైనారు. ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించడానికి చలన చిత్రాలు ఎంతో తోడ్పడుతాయని శ్రీ గోలోవ్న్యా అన్నారు.

ప్రపంచ ప్రజలు ఒకరిని గురించి ఇంకొకరు తెలుసుకోడానికి చలన చిత్రాలు మంచి సాధనాలని భారతరాయబారి శ్రీ కౌల్ అన్నారు. ఈ చిత్రోత్సవంలో 10 చిత్రాలు ప్రదర్శిస్తారు. బాకూ, తాష్కెంట్, యెరెవాన్, త్బిలిసీలలో కూడా ఈ ఉత్సవం ఏర్పాటు చేస్తారు.

"బ్రాహ్మణా దేవు గ్రహః" అనడం ఒక నాటి మాట.

అలనాడు అల్లుడంటే మహారాజ భోగం అనుభవించేవాడని ప్రతీతి.

అనేకంగా కథలూ అవీ కూడా ఉన్నవి.

అతని మాట అత్తవారింట్లో మృగ్రోమ్మగా చెల్లుబాటు కావలసిందే.

అతను పులి పాలు కావాలన్నా తెచ్చి ఈ వలసిందే.

ఎప్పుడు, ఏ క్షణం, ఏ విషయంలో అతనికి కోపం వస్తుందో తెలియదు.

ఎప్పుడు అలుక చెంది, ఆగ్రహించి, అనశన వ్రతం అవలంబిస్తాడో తెలియదు.

పైగా అతను ఉన్నన్నినాళ్ళూ భోగోపచారాలూ జరుగవలసిందే.

ఒక్క విషయంలో లోపం రాకూడదు.

షడ్రసోపేతంగా భోజన భాజనాలూ జరిగిపోవలసిందే.

ఇది అనాదిగా వస్తున్న ఆచారం.

ఈనాటికీ వెరిగిపోని ఆచారం.

ఇందులో కొన్ని మినహాయింపులు ఉంటే ఉండవచ్చు. ఆ మినహాయింపులు ప్రధానసూత్రాన్ని మరింత రుజువుపరచేవే గాని వేరు కావు.

* * * *

కొన్ని అలాంటి ఆచారంలో వ్యాపార పరిభాష రాదు.

ఆప్యాయంగానే కాస్త భయభక్తులతో చేసేవారు ఉపచారాలు చేస్తారు.

ఆ ఆదరాన్ని అర్థం చేసుకుంటూనే కాస్త బింకంగా పరిగ్రహించేవారు పరిగ్రహిస్తారు.

కానీ ఆ తర్వాత తర్వాత ఒకప్పుడు కన్యాశుల్కం, మరొకప్పుడు వరశుల్కం ఆ దాన ప్రదానాలలోనికి ప్రవేశించడంతో పరిస్థితి అదోలా అయిపోయింది.

ఎన్ని పెట్టినా, ఎంతగా రాజోపచారాలు చేసినా, అతను మరింత ఎంతగా బిగిసిపోయినా వాటిలో బేరసారాలు లేవు.

తమ అల్లుడింతగా తమ యింటఉన్న కొన్నాళ్ళూ—ఒకసారి కాసేపే ఉండేవారు మరీ గొప్ప అల్లుళ్ళు—ఆ కాసేపూ మహేంద్ర భోగ మనుభవించడం తమకూ గొప్పగానే ఆ అత్త మామలు భావించేవారు.

అలాగే తానెంత మహారాజైనా, కుబేరుల భోజనం, మహోన్నత వ్యక్తిగా, మరొ దూరాన్నుంచో ఎంత ప్రవర్తించినా వాటి నన్నిటినీ ఓర్చి తన అడుగులకు మడుగు లొత్తడం అత్తవారి ఆప్యాయతకు నిదర్శనమే గాని, తన గొప్ప కాదని ఆ అల్లుళ్ళూ లలోన భావించేవారు.

* * * *

శుల్కం వచ్చేసరికి పై వాటి సంగతి ఉన్నా ఇందులో బేరం మొదలయింది.

ఏదో ఆ శుల్క మూల్యం అతని యోగ్యతను బట్టో, అతనికున్న ఆస్తిపాస్తులను బట్టో, ఆశించున్న పదవినిబట్టో, అతనికి రానున్న ఉద్యోగాన్ని బట్టో ఇలా నిర్ణీతమయిపోతుంది.

మరి ఆ మొత్తం చేసే శక్తి యుక్తులున్నవారి మాట సరే. అది లేనివారి ఆప్యాయతంతా ఆ అంకెతోనే వరారి అయిపోతుంది.

ఇందుతో ఆ రాజసంగా అనుభవించే గొప్పదనం కాస్త పోయి, తామసంగా ధర హెచ్చు పెట్టి తెచ్చిన బాపతుగా సరుకు తయారయి పోతాడు.

కన్యాశుల్కం ఎలా పోయిందో దాదాపు పోయింది.

అక్కడక్కడా మరీ కొన్ని వెనుకబడిన వర్గాలలో ఉన్నా అదేదో అనుశ్రుతాచారంగా, అల్పంగా ఉంటున్నది.

మరి వరశుల్కం అలా కాదు. విశ్వరూపం దాల్చివేసింది.

దీని వణచడం కోసం చట్టాలూ వచ్చినవి.

* * * *

ఇప్పుడొక విచిత్రమైన పరిస్థితి ఎదురవుతున్నది.

వరశుల్కం శాసనరీత్యా నిషిద్ధం.

అది అడగడమూ శాసన ధిక్కారమే, అది ఇవ్వడమూ శాసన ధిక్కారమే.

అయినా ఎవరికీ దానిని అలాగే చూచే శక్తి యుక్తులు కానరావడంలేదు.

మరి చట్టం వద్దంటున్నదని ఆ మాట ఎత్తకపోతే మంచి సంబంధం దొరకదేమో నని వధూ బంధువుల భయం.

అడగకపోతే తమ ఘనతకు నామోషీ నేమో అనీ, అయినా అది అటునుంచే వస్తే ఏ బాధా లేదనీ వర బంధువుల భావం.

మధ్యలో ఇరువాగులలోని మామూలు మనుషులబా వచ్చి వెంక్కాయలలాగానే తయారవుతున్నాడు.

అయినా ఎవరో ఒకరు తెగిస్తేతప్ప ఇది పోయేటట్టు లేదు.

జౌన్‌పూర్ అనే గ్రామవాసి లక్ష్మీశంకర్ టాండన్ సీతాపూర్ వాసి లక్ష్మీనారాయణ్ ఖన్నాకు కూతురు నివ్వడం ఖాయమయింది.

ఆ "అల్లుడు" గారు తనకు ఇవ్వవలసిన శుల్కంలో ఒక మోటారు సైకిల్ కావాలన్నాడు. అది వ్రాతలోనే పెట్టాడట.

అందుపై ఆ కన్యాదాత కోర్టు కెక్కాడు. వారణాసిలోని జిల్లా న్యాయాధికారి ఆ వరునికి రెండు వేల రూపాయల జరిమానా, చెల్లించకపోతే మూడు నెలల శిక్షా వేశాడు—ఈ ఆగస్టు ఒకటో తేదీనే.

* * * *

మరి ఇలాంటివి జరిగితే ఆ వధూవరుల భావి జీవితం సంగతి అది ఎలా ఉంటుందో!

పోనీ పెళ్లి కాకముందే ఇలా అయితే అసలు వారికి వివాహ మెంత సమస్యగా మారుతుందో తెలియదు.

ఏమైనా చట్టం చట్టమే. దాన్ని ధిక్కరించడం నేరమే అనే ధోరణితోనే పెక్కురు ప్రవర్తిస్తే ఈ శుల్కం అంతర్హితమయ్యే దారిని పడుతుందేమో గాని, ఇప్పటిలా చూచి చూడనట్టుంటే అది మరింత పాదుకుంటుందేమో తెలియదు.

ఎగదోస్తే బ్రహ్మ హత్య, దిగదోస్తే గోహత్యలా పరిణమిస్తున్న దిదంతా.

—విశ్వం.

భూతలింగంబృందం తిరిగి మాస్కోకు రాక

ఢిల్లీ, ఆగస్టు 7— భారతదేశానికి రక్షణ పరికరాల బేరంలో శ్రీ భూతలింగం నాయకత్వాన వెడలిన భారతీయ బృందం నేడు ప్రేగ్ నుంచి తిరిగి మాస్కోచేరి చివరిదఫా ఆయుధ పరికరాల బేరాలపై చర్చలు ముగించుకోగలదని ఢిల్లీ అధికార వర్గాలవల్ల తెలుస్తున్నది.

ఇంతవరకూ సోవియట్ ప్రభుత్వంతో జరిపిన సంప్రదింపులు ఫలవంతంగానే సాగాయని ఒకటి రెండు ప్రధానాంశాలు— ముఖ్యంగా రూపాయిమారకంలో బేరం ధరల చెల్లింపువంటి వాటి విషయంలో కొంత సంప్రదించుకోవలసి ఉన్నదని అధికారులు తెలిపారు.

శ్రీ భూతలింగంబృందం రష్యానుండి కొన్ని ఆయుధ పరికరాల కొనుగోలుకై బేరాలు సాగించినా, ముఖ్యంగా భారతదేశంలో ఆయుధోత్పత్తికి కావలసిన యంత్రాలు, కర్మాగారాల స్థాపనకుబేరాలుకుదుర్చుకోవేందుకే రష్యావెళ్ళారు.



JINTAN
THERMOMETER
జిన్‌టాన్ ధర్మామీటర్
ఎల్లప్పుడూ సరైనది ● నిక్కచ్చియైనది ● నిర్దుష్టమైనది
కంట్రోలర్ పేటెంట్ నం. 2576
మద్రాసు, మైసూరు, ఆంధ్ర, కేరళలకు
డిస్ట్రిబ్యూటర్లు:
సి. జె. మెహతా అండ్ కంపెనీ,
1, బందరువీధి, 2వ అంతస్తు, మద్రాసు-1.

అమెరికాలోని మిన్నెసోటా ఇండియన్లు తయారుచేసిన ఒక "శాంతి పైప్" (పొగ పీల్చే గొట్టం)ను అమెరికా వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఆర్విల్ ఫ్రీమన్ (ఎడమ చివరన) రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్‌కు గతవారం బహూకరించారు. శ్రీ ఫ్రీమన్ రెండు వారాలపాటు రష్యాలో పర్యటించారు. పైపను స్వీకరిస్తూ శ్రీ కృశ్చేవ్ "నేను పొగ తాగను. కానీ సౌహార్దచిహ్నంగా తీసుకుంటున్నాను" అన్నారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 7—

వెండి 1 కిలోగ్రాము	రు. 234—00
చిల్లర ధర 10 గ్రాములు	రు. 2—45

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా	
వేసవి పంట	రు. 76—00
బోల్డు	రు. 77—00
మేలు రకం	రు. 78—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద మండలంలో పెవారికి	రు. 180—50
ఆముదం బజారు రేటు, తిరువత్తూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	రు. 144—00
పేలం కమలము హంసమార్కు 16.6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
లోగ్రాముల డబ్బా పన్నులోపల ఎస్. ఎస్.	రు. 48—00
రాజా, ఆరోన్	రు. 47—25
వి సెనగపిట్టు 72 కిలోగ్రాముల బస్తా పెల్లెక్సర్ రకం	రు. 30—00

న్యూయార్కు పత్తిధర
(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 7—

నేటి ప్రారంభ ధర	32—97
నేటి ముగింపు ధర	33—00

కొత్త మర్ఫీ

మోడెల్ టిఏ/టియు 0552
ఆల్‌వేవ్ • 3 బ్యాండ్ • పియానో-కీ స్విచ్ • ఏసి అండ్ ఏసి/డిసి
*ధర రు. 330/-
ఎక్సైజ్ డ్యూటీ సహా, అమ్మకం పన్ను మరియు ఏవైనా ఇతరత్ర స్థానిక పన్నులు అదనం
*మహారాష్ట్రలో తప్ప [illegible]

murphy radio
మర్ఫీ రేడియో [illegible]
NATIONAL

ఫోను: 1259 గ్రామ్స్: క్రెసెంట్
దుర్గా డీసెల్ హౌస్ (రిజిష్టర్డు)
మైకో-బాష్ సర్వీస్ ఏజెంట్సు
గోపాలరెడ్డి రోడ్ :: విజయవాడ-2.

పెర్కిన్స్	ఫోర్డ్సన్
బెంజ	ఫెర్గూసన్
లేలాండ్	డేవిడ్ బ్రౌన్
మెకోవ్	బైలారప్

పైన తెలియపర్చిన డీసెల్ ఇంజన్ల పంపులు, పవర్ కేలిబ్రేషను అరుగుదల తక్కువగా నున్న పాతనాజిల్సు రీ కండిషనింగ్ అధునిక యంత్రములపై అనుభవముగల పనివారిచే ఆటోమొబైల్ ఇంజనీరు పర్యవేక్షణక్రింద సకాలములో చేయబడును.
SWASTIK

ఉ.ప్రదేశ్ కాంగ్రెసునాయకులకు శ్రీ సంజీవయ్య ఆహ్వానం

ప్రస్తుత మంత్రివర్గ ప్రతిష్టంభనలో త్రిపాఠీ—గుప్తా తొలి సమావేశం

(ఆం. ప్ర. ప్రతినిధి)

లక్నో, ఆగస్టు 7— కాంగ్రెస్ ప్రత్యేక సమావేశం సందర్భంగా ఢిల్లీకి రావలసిందని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌లోని పోటీవర్గాల నాయకులను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలో అప్పుడప్పుడు రాజకీయ ప్రతిష్టంభన తెచ్చిపెట్టుతున్న పోటీవర్గ నాయకుల మధ్య వివాదాలను గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు వారితో చర్చిస్తారని విశ్వసిస్తున్నారు.

పోటీ వర్గాల నాయకులు హాజరుఅయ్యే సమావేశాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు జరపడం యిదే మొదటి దఫాగా ఉంటుంది.

ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ, ముఖ్యమంత్రి శ్రీ గుప్తా నిన్న 2 గంటలసేపు మంత్రివర్గ ప్రతిష్టంభనను గురించి సంభాషించుకున్నారు.

ప్రస్తుత ప్రతిష్టంభన సందర్భంగా వారు ఉభయులు కలుసుకోవడం యిదే మొదటి దఫా.

మంత్రివర్గంలోని రెండు పోటీ వర్గాలమధ్య వివాదాలను పరిష్కరించేందుకు ఈ సంభాషణలు ఒక ప్రయత్నమని కాంగ్రెస్ వర్గాలు చెప్పినవి.

తమ రాజీనామాలు ఉపసంహరించుకోవాలనే నిర్ణయానికి ప్రోత్సహించే విధంగా సంభాషణలు జరగలేదని త్రిపాఠీ—గుప్తా సమావేశం తర్వాత ఆ [illegible] వర్గం పేర్కొన్నది.

సంభాషణలను గురించి ముఖ్యమంత్రి కాని శ్రీ త్రిపాఠీ కాని ఏమీ చెప్పలేదు.

సమావేశం తర్వాత శ్రీ త్రిపాఠీ, అసంతుష్ట వర్గంలోని తన సహచరులను కలుసుకొని సంభాషణలను గూర్చి వివరించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బనార్సి దాస్ మాత్రం సంభాషణలు ఆశాజనకంగా జరిగినట్లు మళ్లీ వారు ఉభయులు కలుసుకోవచ్చునని చెప్పారు.

రాజీనామాలు యిచ్చిన 8 మంది అసంతుష్ట వర్గ మంత్రులలో శ్రీ కమలాపతి త్రిపాఠీ ఒకరు.

ఢిల్లీ వ్యాపారసంస్థ భాగస్వామి అరెస్టు

ఢిల్లీ, ఆగస్టు 7—నైసరాక్ సంస్థలో భాగస్వామి లాల్‌చంద్‌ను కస్టమ్స్‌శాఖవారు సోమవారం అక్రమంగా తెప్పించిన వస్తు సామగ్రి దగ్గర ఉంచుకున్న నేరంపై ఆయనను అరెస్టు చేశారు.

జూలై 25 తేది ఆ సంస్థనుండి రు. 20 వేలు ఖరీదుచేసే కుట్టుమిషన్ విడిభాగాలు స్వాధీనం చేసుకున్నట్లు, మరొక భాగస్వామిని అరెస్టు చేసినట్లు చెబుతున్నారు.

లాల్‌చంద్‌ను నిన్న ఢిల్లీ న్యాయాధికారి వద్ద హాజరు పెట్టగా, జామీనుపై అతనిని విడుదల చేయాలని ఉత్తర్వు చేశారు.

అమెరికా ప్రదర్శనకు పాక్ విద్యార్థులపై ఆంక్ష

'విదేశీ ఏజెంట్ల'ని అన్నారని పాకిస్తాన్ పత్రికల విమర్శ

కరాచీ, ఆగస్టు 6—కరాచీలో అమెరికా దౌత్యాలయం ప్రదర్శిస్తున్న 'సర్కారామా' సినిమా ప్రదర్శనానికి నిన్న నగరంలోని విద్యార్థులు ముగ్గురిని, ప్రదర్శనకు రానీయకుండా నిషేధించారు. వీరు విదేశ ప్రభుత్వ గూఢచారులన్న మిషపై వీరిని సినిమా చూడటానికి లోనికి రానీయలేదట.

అమెరికన్ దౌత్యాలయోద్యోగులొకరు పాకిస్తాన్‌లోని విద్యార్థులందరినీ మూకుమొత్తంగా అసభ్యంగా తిట్టారనీ, తమవద్ద వక్రమంగా టిక్కెట్లున్నా కూడా తమను ప్రదర్శన చూడటానికి రానీయలేదని విద్యార్థులు ఆరోపించినట్లు స్థానిక పత్రికలు ప్రకటించినాయి.

ఇటీవల కరాచీ విద్యార్థులు కొందరు, పాకిస్తాన్ వ్యవహారాల్లో 'అమెరికా జోక్యం' పై నిరసిస్తూ ప్రజలను రెచ్చగొట్టూ వచ్చారు.

అమెరికన్ దౌత్యాలయోద్యోగులు ఈ సంఘటనపై ఇంతవరకూ ఏమీ చెప్పలేదు.

"పాక్ విద్యార్థులు విదేశీ ఏజెంట్లని అమెరికా ఆరోపణ" అన్న శీర్షికతో కరాచీ ఆంగ్ల దినపత్రిక ఒకటి ఈ వార్తను ప్రచురించింది.

విమాన ప్రమాదంలో మృతులకు శ్రద్ధాంజలి

పరిస్థితులు అనుకూలించక అన్వేషణ నిలుపుదల

బొంబాయి, ఆగస్టు 8— బొంబాయి తీరాన 63 మంది ప్రయాణీకులతో సముద్రంలో కూలిపోయిన అరబ్ విమానంలో వారికై సముద్రంలో నౌకలు, జలాంతర్గాములు విమానాలతో వారం రోజులుగా జరిపిన అన్వేషణ నిన్నటితో విరమించుకొన్నారు.

నిన్న కృపాణ్ అనే జలాంతర్గామి నౌకతో, ప్రయాణీకుల దేహాలకై అన్వేషణ జరిపారు. విమానం పగిలిపోయిన ముక్కలు కూడా కన్పించలేదు. సముద్రంలో జలాంతర్గాములతో పరిశోధనకు తగ్గ యంత్రాలకు తగిన వాతావరణం లేనందున అన్వేషణ విరమించుకోవలసి వచ్చినదట.

ఇంత వరకూ ఈ అన్వేషణలో 30 మంది మృతదేహాలు (కొన్ని తలలులేని మొండెములు మాత్రం) లభించినవట. వీనిలో చాల వరకూ గుర్తించలేని స్థితిలో ఉన్నవి. మరికొన్ని ఛిద్రాంగాలు ఒడ్డుకు కొట్టుకొనివచ్చి దొరికాయి. విమానంలో 63 మందిలో 26 గురు ఫిలిప్పైన్ స్కౌట్లు బాలురు. ఏథెన్సులో స్కౌట్ సమావేశానికి వెళ్తూ ప్రయాణం చేశారు.

చనిపోయినవారి సమాధిపై నిన్న అరబ్ రిపబ్లిక్ కాన్సిల్ జనరల్ యేసుఫ్ ఖలాక్, జపాన్ కాన్సిల్ జనరల్ శ్రీ యోషికావా ఫిలిప్పైన్సు కాన్సిల్ జనరల్ శ్రీ కె. ఎం. మోడేల్, భారత నౌకాశాఖ తరపున కమాండర్ కూపర్ అరబ్ ప్రతినిధి యూసఫ్ టూఫిక్ ఇండియాలో అరబ్ విమానం కంపెనీ మేనేజర్ తహసేన్ ఆఫీలు వరుసగా పుష్పగుచ్ఛాలు ఉంచారు.

గంగానదిచే 15 వేల ఎకరాలు కోత

2 వేల మంది రైతులకు నష్టం

పాట్నా, ఆగస్టు 7— పాట్నా జిల్లా మొకామెహ్ బ్లాకులో 15 వేల ఎకరాల ప్రాంతాన్ని గంగానది ప్రవాహం పూర్తిగా కోసివేసినది. దీని వల్ల దాదాపు రెండువేల మంది వ్యవసాయదార్లకు నష్టం వాటిల్లినది.

గంగానది ప్రధాన వెల్లువ ఉత్తరంవైపు చీలికగుండా ప్రవహిస్తున్నది. ఈ చీలిక మొకామెహ్‌కు నాలుగు మైళ్ళ దూరంలో ఉండేది. 40 ఏళ్ళ క్రితం ఈ ప్రవాహం హఠాత్తుగా దక్షిణంవైపుకు మరలినది. నదీ ప్రవాహం గత కొద్ది వారాలుగా మొకామెహ్ బ్లాకులోని భూములను కోసివేస్తున్నది.

లక్నో: గోరఖ్‌పూర్ జిల్లాలోని నదులు పొంగుతున్నాయి.

రాప్తి, లోహినాలా, బారిగండక్, చోటి గండక్, నదులు బాగా పొంగుతున్నాయి.

గండక్‌నది నీరు ప్రమాద మట్టాన్ని మించి పొంగినది. వరదల వల్ల 415 గ్రామాలు 76521 ఎకరాల పైర్లు దెబ్బతిన్నాయి. 129884 మందికి బాధ కలిగినది. సహాయ చర్యలు, రక్షణ చర్యలు జరుగుతున్నాయి.

బారాబంకి జిల్లాలో ఘోగ్రానది నీటి మట్టం 347.66 అడుగులకు పెరిగినది.

పంజాబ్ కౌలుదారీచట్టం సవరణకు నిర్ణయం

చండీఘర్, ఆగస్టు 7—పంజాబ్ కౌలుదారీ చట్టంలోని కొన్ని నిబంధనలు అసాధారణ స్థితి దశలో సైనికుల భూములకు వర్తించకుండా తాత్కాలికంగా అపుదలచేసే నిమిత్తం ఆ చట్టాన్ని సవరించాలని పంజాబ్ ప్రభుత్వం నిశ్చయించింది.

సైనిక దళాల సిబ్బంది హక్కులను కాపాడే నిమిత్తం ఈ సవరణ తలపెట్టినట్లు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ చెప్పారు.

సరిహద్దుల్లో రక్షణ చర్యలు

గౌహతి, ఆగస్టు 6—ఉత్తర సరిహద్దుల్లో రక్షణ చర్యలు కట్టుదిట్టంగా జరుపుతున్నారు. విమాన దాడి రక్షణ ఏర్పాట్లు కూడా చేస్తున్నారు చైనా, పాకిస్తాన్‌లు ప్రస్తుతం చేస్తున్న బెదిరింపులను దృష్టిలో ఉంచుకొని, జిల్లా అధికార్లను గట్టిగా భద్రతా చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. హోంగార్డులను, అగ్నిమాపక దళాలను ప్రథమ చికిత్స దళాలను వారి వారి పనులు చేయ, టానికి అనువుగా ఏర్పాటుచేసినారు.

బార్డోలీ సత్యాగ్రహంలాంటి ఉద్యమం: రంగా సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బెంగుళూరు, ఆగస్టు 7— దేశంలో భూమినంతటినీ వశంచేసుకుని, సహకార సేద్యం ప్రారంభించటానికని కేంద్ర ప్రభుత్వం 'రాజ్యాంగం 17 వ సవరణ బిల్లు' తలపెట్టినదనీ, దీనిని రైతులు ఎదుర్కొంటారనీ, బార్డోలీ సత్యాగ్రహం లాంటి సత్యాగ్రహం చేయటం కూడా సాధ్యమేననీ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా ప్రకటించారు.

వ్యవసాయ సమాఖ్య దక్షిణ ప్రాంత మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ రంగా పై విధంగా అన్నారు:

శ్రీ వి. పి. మీనన్ ఇట్లా ప్రసంగించారు:— రాజ్యాంగం 17 వ సవరణ బిల్లువలన, కేరళలో 30 లక్షలమంది రైతులు, హక్కులు కోల్పోతారు. ప్రభుత్వం తీవ్రమైన మార్పులు తలపెట్టింది. దీనివలన గ్రామాలలో కల్లోలం చెలరేగుతుంది. దానిని ప్రభుత్వం అణచివేస్తుంది. పట్ల గ్రామీణులపట్ల సానుభూతి గల వారిని కూడా అణచివేస్తారు. ఈ సవరణ వలన ఆర్థిక, సాంఘికమైన మార్పులు విపరీతంగా సంభవిస్తాయి. ఇప్పుడే పోరాటం సాగించపోతే, దాస్యం తప్పదు. దాస్యమో, స్వాతంత్ర్యమో తేల్చుకోవలసినది ప్రజలు."

మద్రాసు మాజీమంత్రి శ్రీ కె. ఆర్. కరంత్ ఇట్లా అన్నారు:—ప్రస్తుతం ప్రభుత్వం సాగిస్తున్న రక్షణ కృషి సరిగా ఉన్నదా, ఈ 17 వ సవరణ బిల్లు మంచిదేనా, సువర్ణ నియంత్రణ ఆమోదయోగ్యమేనా, అన్న అంశాలపై ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని (ఎన్నిక ద్వారా) సేకరించి చూడాలి. నేను స్వతంత్రపార్టీ సభ్యుడను కాను. దేశంలో దారిద్ర్యం అనంతంగా ఉంది. సోషలిజంను వదలుకొనలేము. స్వేచ్ఛా వర్తకం మేలు చేస్తుందని అనుకొనటం పొరపాటు. కాని ప్రజల శీలాన్ని అనుసరించి సోషలిజాన్ని అమలు చేయాలి. ప్రజాసేవ చేసేవారి శీలాన్ని బట్టి కూడా సోషలిజాన్ని అమలు చేయాలి. ప్రజాహిత కార్యాలకై భూమిని వశం చేసుకొనటానికని ప్రభుత్వం తలపెట్టిన, రాజ్యాంగ సవరణవలన, ముందు ముందు చాలా అనర్థాలు సంప్రాప్తిస్తాయి. అది పార్టీ ప్రయోజనాలకే తోడ్పడుతుంది."

శ్రీ ఎం. కె. నంబియార్ మహాసభను ప్రారంభం చేస్తూ, ఈ 17 వ సవరణవల్ల చట్టరీత్యా ఏర్పడే చిక్కులను వివరించారు.

హైదరాబాదు మేయర్ పదవికి అభ్యర్థులు

హైదరాబాదు, ఆగస్టు 6—ఈ నెలాఖరులోగా హైదరాబాదుకు కొత్త మేయరును ఎన్నుకొనవలసి ఉన్నది. నగర పాలక సంఘంలోని 93 మంది సభ్యులలో 61 మంది కాంగ్రెసువారు. కాంగ్రెసుపక్షం శ్రీ రామారావు డోకేనుగానీ, శ్రీ బనార్సీలాల్ గుప్తనుగానీ అభ్యర్థిగా నిలబెట్టవచ్చునని తెలుస్తున్నది. శ్రీ రామారావు ప్రస్తుతం డిప్యూటీ మేయరు. శ్రీ బనార్సీలాల్ స్థాయీ సంఘాల అధ్యక్షుడు. నగరపాలనపై వార్షిక నివేదికను వీరి హయాంలో మొదటిసారిగా 1960 నుంచి ప్రచురిస్తున్నారు. ఇదిగాక శ్రీ బనార్సీలాల్ చేసిన సూచనలను కొన్నింటిని అమలు చేయటంవలన ఏడెనిమిది లక్షల ఆదాయంపై పెరిగింది.

డిప్యూటీ మేయరుగా శ్రీ కొండలరెడ్డిని కాంగ్రెసు వారు నిలబెట్టారట. స్థాయీ సంఘాల అధ్యక్షుడుగా శ్రీ పి. బలరాంను నిలబెట్టారు. వచ్చేవారం పార్టీ సమావేశం జరుగుతుంది.

ఆస్ట్రియాలో అయిదుగురు బ్రిటన్ జాతీయుల అరెస్టు

వియెన్నా, ఆగస్టు 6— అక్రమంగా సరిహద్దులు దాటిన నేరానికిగాను బాంబుల నిషేధ ఉద్యమానికి చెందిన అయిదుగురు బ్రిటన్ జాతీయులను నిన్న ఇక్కడ అరెస్టు చేశారు.

అమర్‌నాథ్ భక్త బృందంలో మొరార్జీ

హిమలింగ దర్శనం

శ్రీనగర్, ఆగస్టు 7—అమర్‌నాథ్ క్షేత్రంలో నిన్న నాలుగువేలమంది భక్తులు హిమలింగాన్ని దర్శించారు. అమర్‌నాథ్ ఇక్కడకు 85 మైళ్లదూరంలో వుంది. భక్త బృందంలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా కూడా వున్నారు.

శ్రీ దేశాయ్ సుమారు 11 మైళ్ళు భక్త బృందంతో కలిసి నడిచారు.

కుష్టువ్యాధుల డాక్టరుగారి రాక!!!
మా డాక్టరుగారగు వైద్యశ్రీ
గ్రంధే రఘురామగుప్తగారు
ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు:
వాల్తేరు, బరంపురం, హనుమకొండ, హైదరాబాదు, ఆదవాని, బళ్లారి, అనంతపురం, బెంగుళూరు.

10-8-63 శనివారం ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు. రాజా క్వార్టర్స్, అల్లిపురం జంక్షన్, వాల్తేరు.
11-8-63 ఆదివారం పగలు 1 గం. నుండి సా. 5 గం. వరకు బి.వి.వి. సెట్టిగారి సత్రం, రైల్వేస్టేషన్ వద్ద, బరంపురం.
13-8-63 మంగళవారం ఉ. 9 గం. నుండి సా. 5 గం. వరకు యాత్రిక్ లాడ్జింగ్, బస్‌స్టాండులో, హనుమకొండ.
14-8-63 బుధవారం పగలు 1 గం. నుండి 15-8-63 గురువారం పగలు 12 గం. వరకు రూం. నెం. 17, శంకర్‌విలాస్ హోటల్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, చమన్‌దగ్గర, హైదరాబాద్.
17-8-63 శనివారం పగలు 12 గం. నుండి సా. 5 గం. వరకు కేరళ కేఫ్ లాడ్జింగ్, ఆదవాని.
18-8-63 ఆదివారం ఉ. 10 గం. నుండి సా. 5 గం. వరకు రూం. నెం. 14, గార్డన్ హోటల్, ఆదవాని బస్‌స్టాండువద్ద, బళ్ళారి-2.
19-8-63 సోమవారం ఉ. 8 గం. నుండి సా. 5 గం. వరకు శాంతినివాస్ రిఫ్రెషింగ్ రూమ్సు, అనంతపురం.
21-8-63 బుధవారం ఉ. 8 గం. నుండి సా. 6 గం. వరకు రూం. నెం. 27, తాజమహల్ హోటల్, గాంధీనగరం. ఫోన్ నెం. 2422. బెంగుళూరు — 9.

బొల్లి, మేహపుచ్చలు, మేహపొడలు, మేహగ్రంధులు, పక్షవాతము, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి. డయాబెటిస్ (చక్కెరవ్యాధి), ముఖవ్యాధులు, పరిణామశూలలు, (కడుపు నొప్పులు) సన్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగులు కోరినవారికి ఉచితముగ పంపబడును.
సూచన:— డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే సప్లయి చేయబడదు. ఔషధమునకై పూర్తి పైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిష్టరు చేసికొని, వరుస సంఖ్యలో ఔషధము పంపెదము.
డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రు. 5/- లు
పాతరోగులకు సలహా ఉచితము.
గమనిక:— ఔషధములు తీసికొనగోరువారు, డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికోవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు, డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగ చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి. గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసికొనబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ ఇవ్వబడవు.
ఫోన్ నెం. 22.
టెలి(గ్రామ్స్): 'LEPSIN'
మార్కాపురం, కర్నూలు జిల్లా, (ఏ. పి.)
ఇట్లు, మేనేజర్, అమరజ్యోతి ప్రొడక్ట్సు, పి. బి. నెం. 26.

మలబద్ధకాన్ని
సురక్షితంగా, నిశ్చయంగా నివారించగలదు
బై-కోలెట్స్
మిమ్ము నమోత్సాహంగా వుంచడంతో ప్రకృతికి సాయపడగలవు
మలబద్ధకం చికాకు వరకమేగాక తగు సమయంలో నివారించకపోతే తీవ్రమైన దుష్పరిణామాలకు దారితీయగలదు.
శక్తిమంతమైన విరేచనకారిని పదే పదే ఉపయోగిస్తే, శరీరకోశాలకే అపకారం జరుగగలదని వైద్యులకు తెలిసిన విషయమే.
నిరపాయంగా మలబద్ధకాన్ని నివారించుకొనడానికి బై-కోలెట్స్‌ను సేవించండి. సాటిలేనిది. మీ లివర్‌మీద పనిచేసి మలకోశాన్ని క్రమబద్ధం చేసి ప్రకృతి సహజమైన విధంగా మలబద్ధకాన్ని మీకే నివారించుకోగలిగేటట్లు చేస్తుంది.


ఇండియాలో ఉత్పత్తిచేసి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నవారు
మార్టిన్ అండ్ హారిస్ (ప్రై) లిమిటెడ్,
రిజిస్టర్డు ఆఫీసు: మర్కెంటైల్ బిల్డింగ్స్ లాల్‌బజార్ కలకత్తా-1.
బొంబాయి — న్యూ ఢిల్లీ — మద్రాసు. BP/16 TE

ఫైలింగుపని సక్రమంగా జరగాలంటే, తగిన ఫైలును, తగువిధంగా వాడాలి,
సక్రమమైనను, వక్రమంగా ఉపయోగించడం మూలంగా, పని బాగా, కొద్ది కాలంలో కావడమే కాకుండా ఖర్చు కూడా తగ్గుతుంది.
జె. కె. ఇంజనీర్సు ఫైల్సు ఈ నాడు భారత దేశంలో అత్యంత సమగ్రమైన అనేక రకాల ఇంజనీర్సు ఫైల్సు తయారు చేస్తున్నారు. ఉత్కృష్టమైన దిగుమతి చేసిన ఉక్కుతో తయారు చేసిన, సన్‌ఫ్లవర్ బ్రాండ్ జె. కె. ఫైల్సు [illegible].

A J.K. product
జె. కె. ఇంజనీర్స్ ఫైల్స్
జె. కె. బిల్డింగ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

సెల్లింగ్ ఏజంట్లు: మెస్సర్సు హిందుస్తాన్ జనరల్ ఏజన్సీస్, 5/16 పాత పోస్టాఫీసు రోడ్డు, కోయంబత్తూరు.

రసమును ప్రతీ చుక్కను పిండును
కిర్లోస్కర్ చెరుకు గానుగ

కిర్లోస్కర్ చెరుకు గానుగలు, అతిస్వల్ప శ్రమతో అత్యధికంగా రసమును తీయుటకు, తదితర గానుగలకంటె ఎక్కువ పొదుపైనవి, నమ్మకమైనవి, వేగమైనవి. రోలర్లు, గేర్లు, బేరింగులు మొదలైనట్టి ముఖ్యభాగములన్నియు, సంవత్సరాల కొలదీ నిరాఘాటంగా పని చేయునట్లు ఎన్నికైన ఉక్కు, పోత ఇనుము, ...ంగి లోహములతో తయారుచేయబడినవి. ఇవి 5,10,15, గుఱ్ఱం పవర్ సైజులలోను, పశువులచేత లాగబడునట్టి రకములు, 2,4,6, ఎడ్ల సైజులలోను విక్రయించ బడినవి.
కిర్లోస్కర్ బ్రదర్స్ లి. కిర్లోస్కర్‌వాడి, డిస్ట్రిక్ట్, సాంగ్లీ
STUSA KT15/62

బెంగుళూరులో దక్షిణప్రాంత అఖిలభారత వ్యవసాయకుల మహాసభ — శ్రీ ఎమ్. కె. నంబియార్ ప్రారంభోపన్యాస మిస్తున్నప్పుడు — కూర్చున్నవారు శ్రీ రంగా, రాజాజీ, శ్రీ కె. ఆర్. కరంత్, శ్రీ వి. పి. మీనన్, శ్రీ పి. మేడప్ప

నిక్షిప్త ధనం

మొరాదాబాద్, ఆగస్టు 6—మొరాదాబాద్ జిల్లాలోని చిచెర్ గ్రామంలో ఒక రైతు పొలం దున్నుకుంటూ ఉండగా వెండి నాణాలుగల ఒక మట్టిపాత్ర బైట పడింది. పాత్రలో సుమారు 300 వెండి నాణా లున్నాయి. ఇవి బహుపురాతనకాలం నాటివని చారిత్రకులు భావిస్తున్నారు. రైతుకు ఈ నిక్షిప్తధనం దొరికిందని తెలియగానే పొరుగున ఉన్న రైతులు పరుగెత్తుకువచ్చి 250 నాణాలను ఎత్తుకు పోయారు. రైతు పోలీసులకు పిర్యాదు చేయగా వారు 12మందిని అరెస్టు చేశారు.

రాజ్యాంగంలో పదాలు మార్చి పసను చంపివేస్తున్నారని రాజాజీ భావం

17 వ సవరణ తర్వాత ప్రాథమిక హక్కుల అధ్యాయాన్ని చింపివేయవచ్చునని విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) బెంగుళూరు, ఆగస్టు 7—

కేంద్రప్రభుత్వం తలపెటిన 17 వ రాజ్యాంగ సవరణబిల్లు, దానికి సంబంధించిన చట్టాలు పార్లమెంటులో ఆమోదితమైనట్లయితే, ఇక రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల అధ్యాయాన్ని చింపివేసి నట్లేనని అఖిలభారత వ్యవసాయదారుల సమాఖ్య దక్షిణప్రాంత మహాసభలో శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు. ప్రభుత్వం రాజ్యాంగంలోని పదాలను మార్చి పసను చంపివేస్తున్న దన్నారు.

రాజాజీ ఇట్లా ప్రసంగించారు:— చిరకాలం స్వాతంత్ర్యంలేని వారుగా బతికినాము. మధ్యలో ఒక మెరుపువలె గాంధీజీ వచ్చారు. ఇది మినహాయిస్తే మిగిలినది దాస్యజీవనమే. ప్రభుత్వం చేసే చర్యల వల్ల నిర్లిప్తత నవలంభిస్తున్నాము. వాటిని ఎదుర్కొనే దస్థతి లేకుండా పోయింది. ప్రభుత్వాన్ని ఎదుర్కొనటం తిరిగి నేర్చుకోవాలి. నేటి ప్రభుత్వం క్రౌర్యానికి దింగింది. ఇది చాలా హీనమైన కార్యం. ఒక వ్యక్తి చేసే క్రౌర్యంఅవుతే, అది అతనితోనే అంతమవుతుంది. కానీ ఇది ఒక పార్టీ చేసే క్రౌర్యం. పార్టీకి అంతం లేదు. ఈ పార్టీ ప్రభుత్వం, ఎన్నికల నిర్వహణకై చేసే ఏర్పాట్లు, దేశ ఆర్థికాభివృద్ధి పేరిట కల్పించుకుంటున్న జోక్యాలు చాలా ఉన్నాయి. వాటివలన ఆ పార్టీ 'చిరంజీవి' అవుతున్నది. వారికి ఇష్టం ఉంటే, ఎల్లకాలం పాలించవచ్చును. అందువలన ఇది అతి హేయమైన క్రౌర్యం అవుతున్నది. అయితే మనం దీనికి లొంగిపోరాదు. కష్టసాధ్యమే అయినా. మనం దీనిని విరోధించాలి. ఆందోళన చేయాలి. ప్రజలకు నచ్చేటట్లు ప్రదర్శనలు చేయాలి. ఈ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటువారు, ఆలస్యం చేసేటట్లు చేయాలి— అడ్డుకోవాలి— బిల్లును ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ప్రచురించేటట్లు చేయాలి. ఇన్ని చేసినా, ఈ బిల్లు నెగ్గుతుందనుకోండి. అప్పటికీ పోరాటాన్ని విరమించరాదు. ప్రజలు తల్చుకుంటే, చట్టాలు చేయవచ్చు, చట్టాలను మార్చవచ్చు. అయితే దానికై ప్రజలు పోయిన సాహసాన్ని తిరిగి కల్పించుకోవాలి. ఫలితం ఏమైనా పోరాటం సాగించాలి.''

జీవన ప్రమాణాన్ని పడగొట్టుతున్నారు

"ఏవో డబ్బులు మిగులుతున్నవనీ, వాటిని నిర్బంధంగా పొదుపు చేయాలని ప్రభుత్వం చెప్తున్నది. ఈ విధంగా, జీవన ప్రమాణాన్ని దిగలాగి వేస్తున్నది. నిర్బంధ పొదుపు పథకం వలన జీవన ప్రమాణం పడిపోతుందని, లెక్కలు వేయటం తెలిసిన ఏ వ్యక్తి అయినాసరే, చెప్పగలడు. ఈ విషయం మన ఆర్థిక మంత్రికి అవగాహన కాలేదు. ప్రభుత్వం, జీవన ప్రమాణాలను పెంచుతున్నామంటూ, ఈ నిర్బంధ పొదుపు పథకాన్ని, ఒకరికికాదు, ఇద్దరికికాదు, ముగ్గురికి కాదు, దేశంలో అందరికీ వర్తింప చేస్తున్నది. మనం కాలక్షేపం చేస్తున్న ఈ ప్రభుత్వ హయాంలో, స్త్రీలు బంగారం నగలు కాక, ఇత్తడి నగలు ధరించాలంటున్నారు. బంగారాన్ని నిసం పన్నెకు అగ్గిస్తే, జరిగేది అదే."

ఎస్టేట్ అనగా ఏమి?

"ప్రభుత్వం ఈ మధ్య చేస్తున్న చట్టాలలో 'ఎస్టేట్' అనే పదం ఉపయోగిస్తున్నారు. రైతుల వద్దనుంచి శిస్తు వసూలుచేసి, దానిలో కొంతభాగం ప్రభుత్వానికిచ్చి, మిగిలినది తాను ఉంచుకునే ఒకవ్యక్తి యొక్క ఆస్తిని 'ఎస్టేట్' అని లోగడ అనేవారు. కానీ ఈమధ్య కేరళ హైకోర్టు, సుప్రీంకోర్టు 'ఎస్టేట్' అనేది రైతువారీ భూములు యజమానులకు వర్తించదని ఇచ్చిన తీర్పుల దృష్ట్యా, ప్రభుత్వం తికమక పడింది. దీనికి భారత ప్రభుత్వ న్యాయశాస్త్రశాఖ ఒక తేలిక పరిష్కారం చెప్పింది. రైతువారీ భూముల ఆస్తులను కూడా 'ఎస్టేట్' నిర్వచనం క్రిందకు తెచ్చింది. ఇది ఢిల్లీలోని న్యాయశాఖవారి తెలివితేటల సరళి. దీనిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. రాజ్యాంగానికి 17వ సవరణను తెస్తున్నది. జమీందారీలను, ఇతర దళారీలను దాదాపు 120 శాసనాలుచేసి, రద్దు చేశారు. కానీ రైతువారీ భూమిని కూడా 'ఎస్టేట్' నిర్వచనం క్రింద చేర్చడంటం వలన రైతువారీ హక్కు కూడా రద్దుయిపోతున్నది. ప్రభుత్వం ఈ పనిని వెంటనే చేయదు—కానీ అందుకు అవసరమైన అధికారాన్ని స్వీకరిస్తున్నది. ఆస్తి అనేది అయోమయ స్థితిలో పడింది. మన స్వాతంత్ర్యం అయోమయ స్థితిలో పడింది. ఒక స్వేచ్ఛాయుతమైన దేశంలో మన స్వేచ్ఛను గురించి సందేహంలో పడి అయోమయావస్థలో జీవించాలా? ఈ 17వ సవరణ ఫలితం ఏమిటి? ఎవరి ఆస్తినైనా సరే, ప్రభుత్వం, తనకు తోచిన పరిహారం ఇచ్చి, వశం చేసుకోవచ్చును. ఈ చర్యపై న్యాయస్థానాలలో పరీక్షించే వీలులేదు.''

అర్థమైనవారు చేయలేరు —చేసేవారికి అర్థంకాదు

"ఈ శాసనాలలోని ఈ పరిస్థితి న్యాయవాదులకు అర్థం అవుతుంది కానీ వారు అందోళన చేయలేరు. పౌరులు అందోళన చేయగలరు. కానీ వారికి ఈ పరిస్థితి అర్థం కాదు. (నవ్వులు) అధికార పక్షంవారు, ఎన్నికలలో మరి ఇద్దరు అభ్యర్థులమధ్యచేసి, వోట్లు సంపాదించినట్లే, ఈ చట్టాన్ని కూడా నెగ్గించుకొని పోవాలని చూస్తున్నారు. (నవ్వులు). సోషలిజం, సహకారం అనే రెండు మాటలు చెప్పి, గంద్రగోళం సృష్టిస్తున్నారు. ప్రజలు సోషలిజం కావాలంటున్నారనీ, ప్రతివారూ సోషలిజమే కావాలంటున్నారనీ, అన్ని పార్టీలూ కూడా సోషలిజమే కావాలంటున్నారనీ, అటువంటి సందర్భంలో కొందరు మాత్రం సోషలిజానికి అభ్యంతరం చెప్పటం ఏమిటి అని ప్రధాన మంత్రి అంటున్నారు. అయితే దీనిలో సోషలిజం ఆచరణకూ, సోషలిజం లక్ష్యానికీ మధ్య తేడా వచ్చిపడుతున్నది. సోషలిజంయొక్క లక్ష్యం, మనం అందరం వాంఛించేదే—ప్రతివాడూ హాయిగా జీవితం గడపటం, ఎవ్వరికీ దైన్యం లేకపోవటం దీనిలక్ష్యం. ప్రభుత్వం చెప్తున్న సోషలిజం, ప్రణాళికా మండలి ఆచరణలో చూపుతున్న సోషలిజం, ఒక ఆచరణ పద్ధతికి చెందినవి, లక్ష్యానికి సంబంధించినవి కావు. సోషలిజం అంటే ప్రభుత్వ నిర్బంధం ఉంటుంది. ప్రభుత్వం చెప్పినట్లు చిన్నా పెద్దా అందరూ నడుచుకోవాలి. ప్రభుత్వ పద్ధతిని 'అధికార స్వామ్యం' అని ఒకరు వర్ణించారు. ప్రభుత్వం చెప్తున్న సోషలిజాన్ని "అధికారస్వామ్యం" అనటం సరిగా ఉంటుంది. మనకు అధికార స్వామ్యంవద్దు. ప్రజల సంక్షేమం కావాలి. కానీ ఒక నిర్ణీత కార్యక్రమం ద్వారా అధికార స్వామ్యాన్ని అమలు చేయబూనుకొని, దానిని సోషలిజం అన్నంత మాత్రాన, సంక్షేమం సిద్ధించదు. గాంధీజీ కూడా తాను సోషలిస్టునని చెప్పేవారు. వారు చెప్పిన సోషలిజం, ఐచ్ఛికంగా ఆదరించిన సోషలిజం, నైతికమైన ప్రేరణతో అవలంబించిన సోషలిజం, మత విశ్వాసంవలన చేపట్టిన సోషలిజం, ప్రభుత్వ నిర్బంధంవలన వచ్చి పడినదికాదు.''

సహకారం - పంచాయతీలు

"సహకారం లేనిదే మానవుల మనుగడ అసాధ్యం. కానీ ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న సహకార సంఘాలు దేనికై ఏర్పడుతున్నాయి? సహకార సేద్య సంఘాలు, సహకార దుకాణాలు ఏ లక్ష్యంతో ఏర్పడుతున్నాయి? వాటి నిర్వాహకులనుబట్టి ఉంటుంది. ప్రజలు నిజాయితీ కలిగి, విశ్వాసపాత్రులై ఉన్న దేశాలలో సహకార ఉద్యమం సానుకూలమవుతున్నది. కానీ మన దేశంలో అనుభవం ఏమిటి? ఎటువంటి వారైతే వాటిని నిర్వహిస్తున్నారో, వారి శీలమే, ఆ సంస్థలకు కూడా అనువర్తిస్తున్నది. గూండా రాజ్యం కావాలంటే, పంచాయతీ రాజ్యానికి ఒప్పుకోనండి. (నవ్వులు). మోసం, దౌర్జన్యం కావాలంటే, దేశమంతటా సహకార సేద్య సంఘాలు నెలకొల్పండి. నేను ప్రభుత్వాన్ని తప్పుపట్టటం లేదు. ప్రభుత్వంలోనివారు, ఇతర దేశాలలోఉన్న, తమలాంటి వారిని అనుకరిస్తున్నారు. తగువిధంగా వ్యవహరించటానికి మనం చాలా ఆలస్యం చేశాము. శతాబ్దాలు గడిచిపోయాయి. అవకాశాలు పోగొట్టుకున్నాము. ధనం సంపాదించటంకోసం, ప్రభుత్వం, ప్రజలలో ఆకలిని వ్యాపింప జేస్తున్నది. వెనుకటి ప్రభుత్వం రెండు వందల ఏళ్ళలో చేసిన హానికంటే, ఈ ప్రభుత్వం ఎక్కువ హాని కలుగజేస్తున్నది. డబ్బు ఆశవలన ప్రజలలో నైతిక పతనం కలిగింది. అందువలన పంచాయతీరాజ్యం, సహకార రాజ్యం మన దేశంలో పనిచెయ్యలేవు. వీటిల్లో జోక్యం పుచ్చుకొనటానికి ఉద్యోగులు ఉండటమే మేలు. ఉద్యోగులకు ఏదో ఒక సంప్రదాయమైనా ఉన్నది. ప్రస్తుతం ఆ సంప్రదాయంకూడా చెదిరి పోతున్నది."

ధర్మం అవసరం

"ఈ మాటలు అనటానికి విచారిస్తున్నాను. ఇవన్నీ మనలను మనం విమర్శించుకున్నట్లే. కానీ ధర్మం పతనమైనది. తిరిగి ధర్మాన్ని ప్రతిష్ఠించుకోవాలి. ఈ దేశంలో ఏదైనా సక్రమంగా జరగాలంటే, పంచాయతీరాజ్ పైనా, సహకార సంఘాలపైనా ఆధారపడి ప్రయోజనంలేదు. సక్రమంగా ప్రవర్తించే వ్యక్తులపైన ఆధారపడాలి. అంతకంటే గత్యంతరం లేదు. ప్రస్తుత రాజ్యాంగ సవరణ వలన ఎవ్వరూ భద్రంగా ఉన్నామనుకునే అవకాశం లేదు. 'బతకటానికి టిక్కెట్టు' అనే పద్ధతిలో బతకలేము. ఏ సమయంలోనైనా సరే ప్రభుత్వం వశం చేసుకుంటుందనే ఆస్తి మనకు వద్దు. మన స్వాతంత్ర్యం, మన హక్కులు సురక్షితంగా ఉండాలి. అసలు ఈ రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల అధ్యాయాన్ని చేర్చుతున్నప్పుడు, బ్రిటన్‌లో ఇటువంటిది లేదని చెప్పి, మనంకూడా ప్రత్యేకంగా దీనిని వ్రాసుకో నక్కరలేదనీ, బ్రిటన్‌లో వలెనే సాంప్రదాయకంగా ప్రజలు అనుభవిస్తున్నట్లు అనుభవించుతూ ఉండాలని చెప్పాను. కానీ వ్రాయాలన్నారు. వ్రాసిన వాటిని పార్లమెంటు మార్చుతుందికదా. కాదు— అమెరికా రాజ్యాంగంలో ఇట్లాగే ఉన్నదన్నారు.

ప్రచ్ఛన్న యుద్ధాన్ని ఛేదించే మొదటి చర్య

అణ్వాస్త్ర ఒడంబడికపై ప్రధాని నెహ్రూ అభిప్రాయం

ఢిల్లీ, ఆగస్టు 7—పాక్షిక అణ్వాస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై మాస్కోలో జరిగిన సంతకాల కార్యక్రమం ప్రాక్పశ్చిమ కూటాల మధ్యగల "ప్రచ్ఛన్న యుద్ధాన్ని ఛేదించే మొదటి చర్య" అని ప్రధాని నెహ్రూ మొన్న ఇక్కడ వర్ణించారు.

ప్రధాని నెహ్రూ సందేశాన్ని నిన్న మాస్కోలో సోవియట్ పత్రిక 'ప్రవ్దా' ప్రముఖంగా ప్రకటించింది.

ఈ ఒడంబడిక విషయమై రష్యా వార్తాసంస్థ "టాస్" విలేఖరితో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ఈ సంతకాల కార్యక్రమం "అత్యంత విశేష సంఘటన" అని కూడా పేర్కొన్నారు.

ఇది ఒక పాక్షికమైన నిషేధంగా ఉంటూ, నిరాయుధీకరణ విషయంలో ఏమంత ఎక్కువ ఫలితాన్ని ఇవ్వకుండా ఉన్నప్పటికీ, ఇది ప్రపంచంలోని ప్రతి శాంతికాముకునికీ అత్యంత ఆదరణీయమైనదిగానూ, ప్రత్యేకంగా గుర్తించదగిన ఒక సంఘటనగానూ ఉంటున్నదనీ, ఇది ప్రపంచంలోని ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని ఛేదించే మొదటి చర్యగా ఉన్నదనీ శ్రీ నెహ్రూ వివరించారు.

ఇది ప్రాక్పశ్చిమాల మధ్య ఇంకా ఎక్కువ ఒడంబడికలకు దారి తీయగలదని తాను భావిస్తున్నానని అన్నారు.

"ఈ మహత్తరమైన చర్య తీసుకున్నందుకు గాను ఈ ఒడంబడికపై సంతకాలు చేస్తున్న దేశాలను అభినందించడం అవసరం. ప్రపంచంలోని విభిన్న సాంఘిక విధానాల ననుసరించే దేశాలన్నీ కూడా శాంతియుతంగా కలిసి జీవించాలని మేము సర్వదా కోరుకొంటున్నాము."

"యుద్ధ ప్రమాదాలను తగ్గించి, శాంతి సంయమనాలతో కూడిన వాతావరణాన్ని సంపాదించడానికి నిరాయుధీకరణ సంధులు సహాయపడతాయి. గనుక వీలైనప్పుడల్లా వాటిని కుదుర్చుకొని అమలు జరుపుతూ ఉండటం మంచిదని మేము చాలాకాలం క్రిందటనే సూచించి ఉన్నాము."

"అణ్వాస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై సంతకం చేయడానికి భారతదేశం నిశ్చయించుకున్నదని మేము అప్పుడే వెల్లడించాము. సాధ్యమైనంత త్వరలో భారతదేశం దానిపై సంతకం చేయగలుగుతుందని మేము ఆశిస్తున్నాము."

సంతకం చేయడానికి మొత్తం 90 దేశాల సమ్మతి

పాక్షిక అణ్వాస్త్ర పాటవ పరీక్షల నిషేధ ఒడంబడికపై సంతకంచేసి అందులో సభ్యత్వం పొందడానికి ఇంతవరకూ మొత్తం 90దేశాలు తమ సమ్మతిని ప్రకటించడం జరిగింది.

అంగోలాలో అంతర్జాతీయ సాయుధ ముఠాలు

లిస్బన్, ఆగస్టు 6—జూలై నెల చివరి వారంలో అంగోలాలోని పోర్చుగీసు సైనికులు "సాయుధ ముఠాలతో" తీవ్రమైన ఘర్షణలు జరిపి, ఆ "అంతర్జాతీయ ముఠా" నిర్బంధంలో ఉండిన 100 మంది ఆఫ్రికా జాతీయులకు విముక్తిని కల్పించారనీ, ఈచర్యలలో పోర్చుగీసు సైనికులు ఇద్దరు మరణించడం, ముగ్గురు గాయపడటం జరిగిందనీ నిన్న ఇక్కడి సైనిక కార్యాలయం ఒక ప్రకటన చేసింది.

క్రిమి సంహారక ఔషధాల కొనుగోలు

రాష్ట్రాలకు కేంద్రం అప్పులు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 7—

అధికాహారోత్పత్తి కార్యక్రమం క్రింద క్రిమి సంహార ఔషధాలు కొని వ్యవసాయదారులకు పంచిపెట్టడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుంచి స్వల్పకాలిక ఋణాలు ఇస్తుంది.

ఇంత వరకూ చిన్న నీటి వనరుల కల్పన, ఎరువులు, విత్తనాలు కొని పంపిణీ చేయడం కోసం మాత్రమే కేంద్రం అప్పులు ఇచ్చేది.

చిన్న నీటి వనరుల లక్ష్యాలను (1965—66 నాటికి) పెంచడంవల్ల పాండిచేరికి తృతీయ పంచవర్ష ప్రణాళిక క్రింద కేటాయింపును మరి రు. 523 వేలు పెంచారు.

చిన్న నీటి వనరులకై హంగేరీ నుంచి గొట్టాలు దిగుమతి చేసుకునే నిమిత్తం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి రు. 23 లక్షలు విదేశీ ద్రవ్యం ప్రత్యేకంగా మంజూరు చేశారు.

అమెరికా సహాయ కార్యక్రమం క్రింద అమెరికా నుంచి మట్టి త్రవ్వకం యంత్రాలు దిగుమతి చేసుకునే నిమిత్తం మద్రాసు రాష్ట్రానికి రు. 1155 లక్షల అదనపు విదేశీ ద్రవ్యం మంజూరు చేశారు.

కేంద్ర అధికాహారోత్పత్తి పథకం క్రింద 1963 ఏప్రిల్ మే, జూన్ నెలలో ఆంధ్రప్రదేశ్‌కు రు. 30 లక్షలు, బీహార్‌కు రు. 3479వేలు, కేరళకు రు. 13 లక్షలు, మద్రాసుకు రు. 22350 వేలు, మహారాష్ట్రకు రు. 9671 వేలు, రాజస్థాన్‌కు రు. 40 లక్షలు, ఉత్తరప్రదేశ్‌కు రు. 46.64 వేలు మొత్తం అన్ని రాష్ట్రాలకూ కలిసి రు. 5 కోట్లు అప్పులు మంజూరు చేసింది.

హైదరాబాదు, ఆగస్టు 6—కందుకూరి వీరేశలింగం జీవితంపై డాక్యుమెంటరీ చిత్రాన్ని తీయడానికి కేంద్ర ప్రభుత్వ చలనచిత్ర విభాగం వారు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో పని ప్రారంభిస్తారు. ఖర్చులను కేంద్రం, రాష్ట్రం చెరిసగం భరిస్తాయి. (మ. వి)

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 9)

తెలుగులో వార్తలు :
ఉదయం 7: మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8: మధ్యాహ్నం 1-30;
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని: రుక్మిణీ కల్యాణ తరంగాలు, 6—55 సూక్తిముక్తావళి: ఖురాన్—ఇ—షెరిఫ్, 7—00 తె. వా. 7—15 ప్రసారితాంశం, 7—20 గాంధీ మార్గము, 7—30 కమలా రాఘవన్, 7—45 షేక్ దావూద్: తబ్లా, 8—00 ఆం. వా. 8—15 దేశభక్తి పాటలు, 8—30 వి. అంకయ్య, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12—10 పాఠశాలలకు (ఉర్దూ) 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1—40 హిం. వా. 1—50 తె. వా. 2—10 ఉ. వా. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 మరాటీ శ్రోతలకు, 7—00 తె. వా. 7—15 గాండివడ్, (ఉర్దూ), 7—45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్‌నుండి రిలే), 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 వ్యాధిచికారి—నాటిక, రచన: మల్లాది వెంకటకృష్ణశర్మ, 9—45 సరస్వతీ రావ్: ఆయాల్, 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో: మధ్యాహ్నం: 12—10 కమలా రాఘవన్, 2—00 వాతావరణసూచన, కమలా రాఘవన్, సాయంత్రం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి—రూపకం (మద్రాస్‌నుండిరిలే) 9—25 విరామ సంగీతం, 9—45 వి. అంకయ్య, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా. 7—15 నేటి విశేషం, 7—20 గాంధీమార్గము, 7—30 శిష్టు బ్రహ్మయ్యశాస్త్రి: వయొలిన్, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 11—30 రాష్ట్ర గానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, మన జాతీయ పతాకం, మన జాతీయగీతం, 12—10 భారతదేశం: వైనాభూతం—రూపకం, 12—20 లలిత సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి—స్త్రీల కార్యక్రమం, 1—40 హిం. వా. 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి—రూపకం (మద్రాస్‌నుండి రిలే) 7—45 సంగీత కచ్చేరి (మద్రాస్‌నుండి రిలే) 8—00 ఆం. వా. 9—30 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 9—45 డి. పాండురంగరాజు, 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 గాంధీ అంజలి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 హిందూస్థాని సంగీతము, భీమ్‌సేన్ జోషి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—40 విరామసంగీతం, 2—45 పాఠశాలలకు (తెలుగు) చర్చావేదిక, దేశరక్షణ బాధ్యత పెద్దలదికాని మనదికాదు, సాయంత్రం: 6—00 డి. ఎస్. పద్మజ, 7—45 వేదుమూరి కృష్ణమూర్తి, ఎన్. పి. వి. కృష్ణమాచార్యులు: వయొలిన్, దండమూడి రామమోహనరావు: మృదంగం, 8—55 విరామ సంగీతం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై కూడా) 9—45 సంగీతామృతం, కె. ఎస్. వెంకటరామయ్య: వయొలిన్, 10—00 చిత్రగానం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా. 7—00 తె. వా. 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం. వా. 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6—35 డి. ఎస్. పద్మజ, 7—00 తె. వా. 7—15 సంగీతమాల, 7—30 జయభేరి—రూపకం, 9—00 ఆం. వా. 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ఆం. వా. 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో: వివిధ భారతి (రిలే)

కలకత్తా, ఆగస్టు 7—పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ పన్నాలాల్ సారాగీ (వయస్సు 42) నిన్న సాయంత్రం ఇక్కడ ఎస్. ఎం. కె. ఎం. ఆసుపత్రిలో మరణించారు. **వీరికి భార్య, ఒకకొడుకు, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు.**

పెరుగుతున్నది,
నానాటికీ
పెరుగుతున్నది...



అనేక సంవత్సరాలుగా క్షిప్రదంగా పెరుగుతున్నది.. ఎస్ట్రెలా సంస్థ మీద భారతీయుల విశ్వాసమే దీనికి కారణం. సాంఘిక బాధ్యత, న్యాయప్రవర్తన, క్షమతా అనేవి పునాదులుగా, ఎస్ట్రెలా భావి కాలంలో కూడా ఈ ప్రజా విశ్వాసానికి పాత్రులు కాగలదని ఆశిస్తున్నాము.
ఒకనాటి భావం ఈ నాటి జాతీయ సంస్థ
ఎస్ట్రెలా
బ్యాటరీస్ లిమిటెడ్
బొంబాయి • ఢిల్లీ • కలకత్తా • మద్రాసు • కాన్పూరు



సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

దిగువ ఉద్యోగములకు భారతీయులనుంచి స్వదస్తూరిలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. వాచ్ మెన్:

జీతం: రు. 50—½—55 మరియు రూల్సు ప్రకారం అలవెన్సులు. ప్రస్తుతము డియర్‌నెస్ అలవెన్సు నెలకు రు. 20—యివ్వబడుచున్నది.

వయస్సు: 1—7—63 నాటికి 35 సం. మించకూడదు. షెడ్యూల్డు కులాలకు, తెగలకు, వెనుకబడిన తరగతులకు వయస్సులో 5 సం. సడలింపు చేయబడును.

అర్హతలు: ఇంగ్లీషు, హిందీలోగాని, ఏ ప్రాంతీయ భాషలోగాని తేలిక వాక్యములు వ్రాయను, చదవను, తెలిసివుండవలెను. ఇతర అర్హతలు సమానంగా ఉన్నచో, మాజీ డిఫెన్సు సర్వీసులలో పనిచేసినవారికిగాని, పోలీసు ఉద్యోగులకుగాని ప్రాధాన్య మివ్వబడును.

2. వర్క్ షాపు క్లీనర్లు: (ఉద్యోగములు తాత్కాలికము; అయినా కొనసాగవచ్చును.)

జీతం: రు. 80—3—110—4—118 ఇ బి —4—122—6.50—128.50—4 152.50—5—157.50 మరియు రూల్సు ప్రకారం డియర్‌నెస్ అలవెన్సు. ప్రస్తుతము డియర్‌నెస్ అలవెన్సు నెలకు కనీసం స్కేలు రు. 25— గరిష్ఠ ప్రమాణం రు. 27.50 యివ్వబడుతున్నది.

వయస్సు: 1—7—63 నాటికి 30 సం. మించకూడదు. షెడ్యూల్డు కులాలకు, తెగలకు, వెనుకబడిన తరగతులకు, వయసులో 5 సంవత్సరములు సడలింపబడును.

అర్హతలు, (1) ఇంగ్లీషులో తేలిక వాక్యములు చదువను, వ్రాయను తెలిసివుండవలెను.

(2) బస్సుల టైరులు, ట్యూబులు, మరమ్మతు చేయగలిగి వుండవలెను.

(3) ఈ పనిలో 5 సం. ల లోగడ అనుభవం పొంది వుండవలెను.

దరఖాస్తులు పర్సనల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్, ముషీరాబాద్, హైదరాబాద్—20 అడ్రసుకు 20—8—63 తేదీ మించకుండ చేరవలెను. దరఖాస్తులలో దిగువ వివరములు తెలుపుతూ, గెజిటెడ్ ఆఫీసర్‌చే అటెస్టు చేయబడిన సర్టిఫికెట్ల కాపీలు జతపరిచి పంపవలెను.

1. పేరు, 2. అడ్రసు, 3. పుట్టిన తేదీ, 4. అర్హతలు, 5 తెలిసిన భాష, 6. లోగడ అనుభవము.

ఇదివరకే గవర్నమెంటులోగాని, గవర్నమెంటు యాజమాన్యములో లేదా ఏర్పాటులో వున్న సంస్థలలోగాని పనిచేస్తున్న అభ్యర్థులు దరఖాస్తులను తమ పై అధికారులద్వారా పంపవలెను. ఒక్కొక్క దరఖాస్తుతో 25 న. పై. విలువగల పోస్టేజి స్టాంపులు పంపవలెను. దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు కవరు పై భాగమున విస్పష్టముగా వ్రాయవలెను.

అభ్యర్థులు తరువాత తెలియజేయబడు కాలమున, ఆయా ప్రదేశంలో ఇంటర్‌వ్యూకు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను. వర్క్ షాపు క్లీనర్ల విషయంలో, వృత్తి పనిలో ఇంటర్‌వ్యూకు హాజరు కావలెను.

దరఖాస్తుదారులతో ఏవిధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. ఏవిధమైన కాన్వాసింగు చేసినను అది అభ్యర్థులకు అనర్హతగా చేయును.

EDUCATIONAL

ప్రయివేటుగా ప్యాసవండి

మెట్రిక్ లేకుండ ప్రీ—యూనివర్సిటీ—ప్రీ—యూనివర్సిటీ లేకుండ ఇంటర్మీడియెట్—సంవత్సరాలు కలిసివచ్చును. బి.ఏ., ఎం. ఏ., బి.కాం., బి. ఎల్., ప్రాస్పెక్టస్ రు. 1/—

Patni's Classes, Laxmi Rd., Poona-2.

టెండరు నోటీసులు

యలమంచిలి పంచాయతీ. విశాఖ జిల్లా.

యలమంచిలి పంచాయతీలో యీ దిగువ నుదహరించిన విలువగల పనులు చేయుటకుగాను 12—8—63 తేదీ సోమవారము మధ్యాహ్నము 3 గంటలవరకు యలమంచిలి పంచాయతీ రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు, తదితర వివరములు యీ ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

మొత్తము పనుల విలువ రూ. 17,300—

మొత్తము ధరావతు రూ. 865—

పి. అప్పారావు. బి.కాం., బి.యిడి., కార్యనిర్వాహక అధికారి.

బనగానిపల్లె పంచాయతీ

కర్నూలు జిల్లా బనగానిపల్లె పంచాయతీ యిలాఖా ఒక రెస్ట్ హౌస్ కట్టుటకు 21-8-63వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు సీలు వేసిన టెండర్లు కోరబడినవి.

టెండర్లు తెల్లకాగితములో వ్రాసి పంపవచ్చును. టెండరు ధరావతు రు. 675/—లు పంచాయతీ ఆఫీసులో జమకట్టి తగు రశీదు పొందవలయును. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో కనుగొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తము రు. 13,500/— టెండర్లు 21—8—1963 వ తేదీననే సాయంకాలము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల యెదుట తెరువబడును.

బనగానిపల్లె, (సం) వై. వీరభద్రుడు. 4—8—1963. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైన్ల మా ఫోటో ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు అనుభవము గల ఏజెంట్లు కావలెను. మంచి కమిషను ఇంగ్లీషులో వ్రాయండి.

GNANAM PICTURE MART, P.B. 143, Sivakasi.

అప్పులు

వేము తాకట్టు లేకుండ డబ్బు ఏర్పాటు చేసెదము. నెలసరివాయిదాలలో తీర్చవచ్చును. వివరములకై ఇంగ్లీషులో వ్రాయండి:

Citizen Traders, (A.P.) Bombay-54

PROFESSIONAL

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషన్‌కు హిందీలో గాని, ఇంగ్లీషులోగాని వ్రాయండి.

Board of Homoeopathic Practitioners Punjab, FAZILKA (Punjab).

కావలెను

P.U.C, H.S.C, S.S.L.C. Matric pass or fail విద్యార్థులు టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను ట్రెయినింగు పొందు నిమిత్తం కావలెను. జీతము రూ. 120 నుండి రూ. 225 వరకు గలవు. దరఖాస్తుఫారమునకు, పూర్తి వివరములకు రూ. 1—00 ఎం. ఒ. పంపవలెను.

B. SAM-UT.T. COLLEGE, 9th Line Arundelpet Guntur-2.

మెషినరీ

'స్పెక్'—1, మోడలు ఎ. ఎస్ 01 జర్మనీ తయారు ఆటోమేటిక్ పంపుసెట్టు ఇండియాలో తయారు చేయబడిన మోటారు మరియు ప్రెషరుటాంకు, పరికరములతో పూర్తి సెట్టు వెల రు. 900/— సంప్రదించండి: షా ఇంజనీరింగ్ కో, 334/1 తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
రామగుండం బాయిలర్ ఎక్స్‌టెన్షన్
టెండరు నోటీసు నం. 2/63-64

దిగువ పనికి సీల్డు టెండర్లు క్రింది సంతకందారుచే కరీంనగర్ జిల్లా, రామగుండంలోని ఆయన ఆఫీసులో 30—8—63 మ. 3 గం. వరకు తీసుకొనబడును.

వ. నం.	పనిపేరు.	సుమారు విలువ	టెండరు షెడ్యూలు ఖరీదు	ధరావతు సొమ్ము డిపాజిట్టు	పూర్తి చేయవలసిన గడువు
1.	1,50,000 Lbs./hr. బాయిలరుకు ఆర్. సి. సి. ఫౌండేషన్సు నిర్మాణం.	4,20,000	10—20	10,500	3 నెలలు

2. కంట్రాక్టు ఫారం. లభ్యం.

3. వివరములుగల టెండరు స్పెసిఫికేషన్ రామగుండంలో సూపరింటెండింగ్ ఇంజనీర్‌నుండిగాని, హైదరాబాద్, కింగ్‌కోఠీ రోడ్డు, నం 5—9—261 వద్దగాని పొందవచ్చును. ఇందుకగాను పైన తెలిపిన స్పెసిఫికేషన్ల ఖరీదు క్రింద సొమ్ముకు రామగుండంలోని, రామగుండం థర్మల్ స్కీము, సూపరింటెండింగ్ ఇంజనీర్ పేర ప్రాసుచేసిన ఒక డిమాండ్ డ్రాఫ్టు 9—8—63 తరువాత ఆఫీసు వేళలలో చూపించవలెను.

4. పైన తెలిపిన ప్రకారం ధరావతు సొమ్ము డిపాజిట్టు రామగుండంలోని, రామగుండం థర్మల్‌స్కీము, సూపరింటెండింగ్ ఇంజనీర్‌పేర కరీంనగర్‌లో షెడ్యూల్డు బ్యాంకు బ్రాంచి వద్ద చెల్లింపబడేట్లు స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదుచేగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచేగాని, ఇతర ఏ షెడ్యూల్డు బ్యాంకుచేగాని డ్రా చేయబడిన క్రాసు చేయబడ్డ డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను.

5. టెండర్లు 30—8—63 సా. 4 గం.కు దిగువ సంతకందారుచేగాని, ఆయన నామినీచేగాని, హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును.

(సం) పి. వి. కృష్ణారావు.
సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్),
రామగుండం థర్మల్ స్కీము, రామగుండం.

క్రీడాలోకం

రక్షణనిధి సహాయార్థం క్రికెట్ పోటీ

భారత క్రికెట్ బోర్డు నిర్ణయం

బెంగుళూరు, ఆగస్టు 6— రక్షణనిధి సహాయార్థం భారతదేశంలో యం. సి. సి. పర్యటనానంతరం బ్రిటను ఆస్ట్రేలియా వెస్టు ఇండీస్, భారత్ దేశాల ఉద్దండ క్రికెట్ ఆటగాళ్లతో మూడు రోజుల క్రికెట్ పోటీని బొంబాయిలో ఏర్పాటు చేయటానికి భారత క్రికెట్ బోర్డు నిశ్చయించి ఉన్నదని బోర్డు కార్యదర్శి శ్రీ యం. చిన్నస్వామి తెలిపారు.

ఈ పోటీ వివరాలు శ్రీ నగరులో ఆగస్టు 11వ తేదీ జరిగే బోర్డు కార్యవర్గ సభలో నిర్ణయం కాగలదని శ్రీ చిన్నస్వామి యీ రాత్రి యిక్కడ చెప్పారు.

తాము ఇంగ్లాండులో ఉన్నపుడు భారత పర్యటనకు రాగల యం. సి. జట్టు సాధ్యమైనంత మంది ఉత్తమ ఆటగాళ్ల సేవ లభింపజేయటానికి విశేషంగా ప్రయత్నించినట్లు ఆయన తెలిపారు.

శ్రీ నగరులో జరిగే క్రికెట్ బోర్డు కార్యవర్గ సభవారు యం. సి. సి. ఆడే 5 రోజుల సాధారణ పోటీలు ఏస్థలాల్లో జరగాలనే సంగతి కూడా నిర్ణయిస్తారు.

తొలి టెస్టు బహుశా మద్రాసులో

యం. సి.సి. జట్టుతో 5 రోజులు సాగే అయిదు టెస్టు పోటీలు బొంబాయి, కాన్పూరు ఢిల్లీ, కలకత్తా, మద్రాసులలో జరుగుతాయి. తొలి టెస్టు బహుశా మద్రాసులో సంక్రాంతి పండుగ సెలవు రోజులలో జరుగవచ్చని ఆయన తెలిపారు.

నర్సు 103 పరుగులు

వెస్టు ఇండీస్ — గ్లామర్గన్ పోటీ డ్రా

స్వాన్సీ, ఆగస్టు 6— సేమూర్ నర్సుయీ పర్యటనలో వెస్టు ఇండీస్ జట్టు తరఫున రెండవ సారి సెంచరీ సాధించి గ్లామర్గన్ జట్టుతో పోటీని డ్రా చేసుకున్నారు.

పర్యటకులు రెండవ రోజు సాయంత్రం ఒక వికెటు నష్టానికి 82 పరుగులు చేసినవారు మూడవ రోజు లంచివేళకు 5 వికెట్లు నష్టపోయి 243 పరుగులు సాధించి ఇన్నింగు మూసుకున్నారు. నర్సు యీ ఇన్నింగులో 103 పరుగులు సంపాదించాడు.

విజయసాధనకు 150 నిమిషాలలో 274 పరుగులు సంపాదించవలసి ఉండిన వెస్టు ఇండీస్ పర్యటకులు ఆట ముగిసేవేళకు మూడు వికెట్లు కోల్పోయి 156 పరుగులు సాధించగలిగారు.

వెస్టు ఇండీస్‌వారు తొలి ఇన్నింగులో 237 పరుగులు సంపాదించగా మర్గన్ జట్టు 207 పరుగులు సాధించింది. వెస్ట్‌హాల్ యీ పర్యటనలో అత్యుత్తమ ప్రజ్ఞతో 51 పరుగులకు 5 వికెట్లను నష్టపరచాడు.

జాతీయ టెన్నిస్ పోటీలు

ఢిల్లీలో రాబోవు ఫిబ్రవరిలో ఏర్పాటు

ఢిల్లీ, ఆగస్టు 6:—జాతీయలాన్ టెన్నిస్ పోటీలు ఢిల్లీలో 1964 ఫిబ్రవరిలో జరుగుతాయని అఖిల భారత టెన్నిస్ సంఘ ప్రకటన తెలుపుతోంది.

జాతీయ ఛాంపియన్‌షిప్పు ముందుగా అలహాబాదులో మధ్య భారత్ ఛాంపియన్ షిప్పు, కలకత్తాలో ఆసియా అంతర్జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు జరుగుతాయి. అంతర్జాతీయ ఛాంపియన్ షిప్పు జనవరి 31 నుండి ఫిబ్రవరి 9 వరకు మధ్య భారత్ టోర్నమెంటు ఫిబ్రవరి 10 నుండి 16 వరకు సాగుతాయి.

అఖిల భారత హార్డు కోర్టు టెన్నిస్ ఛాంపియన్‌షిప్పు మద్రాసులో జనవరి నుండి 28 వరకు జరుగుతాయి.

బ్రిటన్‌కు 3-2 విజయం

డేవిస్‌కప్ టెన్నిస్

లండన్, ఆగస్టు 6— బ్రిటను సోమవారం నాడు ఎంబుల్డన్‌లో స్వీడన్ దేశాన్ని 3—2 పోటీలతో ఓడించినపుడు డేవిస్‌కప్ టెన్నిస్ యిరోపియమండల ఫైనలును 30 యేండ్లలో తొలిసారిగా గెలుచుకుంది.

కడపటి సింగిల్సులో మైక్‌సాంగ్‌స్టర్ (బ్రిటన్) ఉల్ఫ్‌స్మిడ్‌ట్ ను (స్వీడన్) 7—5, 6—2, 9—11 3—6, 6—3 తో గెలిచాడు.

అఖిలభారత క్రీడా మండలి సభ

ఢిల్లీ, ఆగస్టు 5—కొత్తగా తిరిగి నిర్మితమైన అఖిలభారత క్రీడామండలి తొలిసమావేశం ఆగస్టు 16న యిక్కడ జరుగునుండని తెలుస్తోంది.

జూలై 16న రెండేండ్ల పదవి కాలానికి పునర్నిర్మాణమైన యీ మండలి అనాటి సమావేశంలో క్రీడలలో పేరు ప్రతిష్ఠలను గడించిన వారిలో నుండి యిద్దరిని సభ్యులుగా చేర్చుకోగలరని కూడా తెలియుచున్నది.

13 మంది సభ్యులు కలిగిన కొత్తమండలికి పాటియాలా మహారాజా అధ్యక్షులు. ఇంకో సభ్యుని కూడా మండలివారు చేసుకుంటారు. విద్యాశాఖ మంత్రి పర్యపు సహాయ కార్యదర్శి శ్రీ పి. కె. కల్పేకియా యీ మండలికి కార్యదర్శి.



జూలై 28 న బొంబాయివద్ద మార్ దీవి సమీపంలో సముద్రంలో 62 మంది ప్రయాణీకులతో ఒక అరబ్ విమానం కూలింది. భారత నౌకాదళం (కిర్పాన్ నౌకకు చెందినవారు) వారు పూలగుచ్ఛాలను ఉంచి, మృతుల గౌరవార్థం తుపాకులు పేల్చుతున్నప్పుడు—

భారత్‌కు యం. సి. సి. జట్టు

మైక్‌స్మిత్‌కు బహుశా నాయకత్వం

లండన్, ఆగస్టు 5—రాబోవు సంవత్సరం జనవరి ఫిబ్రవరి మాసాలలో భారతదేశంలో పర్యటన సలిపే యం.సి.సి. జట్టుకు మైక్‌స్మిత్ 30 ఏండ్ల వార్విక్‌షయరు ఆటకాడిని నాయకుడుగా బహుశా నియమించటం జరుగవచ్చునని ఐయాన్‌ఉల్‌డ్రిడ్జ్ లండన్ "డెయిలీమెయిల్" క్రికెట్ విలేఖరి నే డిక్కడ చెప్పాడు. తానా బాధ్యతను మోయటానికి సిద్ధంగా ఉన్నట్లు ఆతడు ఇదివరకే యం. సి.సి. కి తెలియజేసి వున్నాడని ఆయన ఇంగ్లాండు టెస్టు ఆటలు మూడింటిలో యిటీవల ఆడకపోయినప్పటికీ టెడ్ డెక్స్టర్ వారసుడుగా ఎన్నిక అవటానికొక్క పోటు తేడాలో మాత్రమే అతను ఉన్నట్లు తోస్తున్నదని కూడా యీ విలేఖరి వ్రాశాడు.

ఆగస్టు 18 వ తేదిని లార్డ్సులో యీ పర్యటన జట్టును ఎన్నుకొనే సభకు కొత్త కెప్టెనును సహా ఆహ్వానించవలసి ఉన్నందున యీ నిర్ణయం బహుశా ఒక పక్షం రోజులలోగా గావించవలసి ఉంటుందని కూడా ఉల్‌డ్రిడ్జ్ తెలిపాడు.

లంకాషయరు ఇంగ్లాండు జట్ల పోటీ

ట్రూమన్ సూచన

లండన్, ఆగస్టు 5—లంకాషయరు కౌంటు జట్టుకును ఇంగ్లాండు జట్టుకును సార్వసడితే స్కార్బరోలో క్రికెట్ ఉత్సవ పోటీని ఏర్పాటు చేయవలసిందిగా లార్డ్సులో గల క్రికెట్ అధికారులను ఫ్రెడ్డి ట్రూమన్ కోరుతూ ఒక సూచన చేశాడు.

"ది పీపుల్" అనే పత్రికలో ట్రూమన్ వ్రాస్తూ లంకాషయరులు లీగ్ జట్టుకు భారత ఆటకాడు చందుబోర్డే నాయకత్వం వహించి అందులో 5 గురు వెస్టు ఇండీస్ ఆటకాళ్లు క్యామాస్మిత్, క్లైర్‌డెటిజో (వికెట్ కీపర్) చెస్టర్ వాట్సన్, రాయ్ గిల్‌క్రిస్ట్ సన్నీరామ్‌ధిన్, పాకిస్తాన్ ఆటకాడు ఇక్రం ఇలాహి, దక్షిణాఫ్రికా ఆటకాడు బేసిల్‌డొలివేరా, ఆస్ట్రేలియా ఆటకాడు డెన్‌హార్, దక్షిణ ఆస్ట్రేలియా ఆటకాడు ఐయాన్ చాపెల్ ఇంగ్లాండు ఆటకాడు జానివార్డల్ మొదలగు వారు ఆడేపక్షంలో ఆ జట్టు ఇంగ్లాండు జట్టుకే గాక వెస్టు ఇండీస్ జట్టుకు సహా తగు పోటీ యివ్వగలది కాగలదని ఆయన సూచించాడు.

భాంస్లే అవుటుగాక 127

లండన్, ఆగస్టు 5—డార్విన్ క్రికెట్ క్లబ్ వృత్తి ఆటకాడు విజయభాంస్లే సెంట్ ఆన్స్‌తో క్రికెట్ పోటీలో అసమాన ప్రజ్ఞతో ఆడి అవుటు గాక 127 పరుగులు సాధించాడు.

ఆయన బొత్సాహిక ఆటకాడు జెప్‌ఎక్‌లిన్‌తో కలిసి ప్రారంభ ఆటగాళ్ల భాగస్వామ్యంలో 207 పరుగులు మొత్తానికి చేర్చినారు. వెనుక యీ క్లబ్‌రాయీ భాగస్వామ్యానికి రికార్డు అయిన 202 పరుగులను వీరు అధిగమించినారు. జెప్ ఎక్‌లిన్ అవుటుగాక 68 పరుగులు సాధించాడు.

భాంస్లే తన తొలి 50 పరుగులు 68 నిమిషాలలో వంద పరుగులు 103 నిమిషాలలో 127 పరుగులు 128 నిమిషాలలో సంపాదించుకొన్నాడు. అందులో ఆయన 18 బౌండరీలు రెండు అయిదు పరుగులు సాధించాడు.

డార్విన్ జట్టు ఎవరూ అవుటుగాక 204 పరుగులకు ఇన్నింగును మూసుకుంది. సెంట్ ఆన్స్‌జట్టు 3 వికెట్లకు 66 పరుగులు సంపాదించినపుడు వర్షంవల్ల ఆట ఆగిపోయింది.

అమెచూర్ ఆటకాడు ఫి. గిరిధారి (వృత్తి ఆటకాడు యస్. కె. గిరిధారి సోదరుడు) వేసర్ షీల్డు జట్టు తరపున ప్లీట్‌ఉడ్ జట్టుతో జరిగిన పోటీలో చక్కగా బౌలుచేసి 74 పరుగులకు 6 వికెట్లను నష్టపరచాడు. ప్లీట్‌ఉడ్ జట్టు 214 పరుగులకు అందరూ వెంగిపోయారు. వేసర్ షీల్డు జట్టు తమ ఇన్నింగులో 7 వికెట్లకు 148 పరుగులు చేసినపుడు వర్షంవల్ల పోటీ జరగలేదు.

టోకియోలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశం

టోకియో, ఆగస్టు 6— 19వ అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశం సెప్టెంబరు 7 నుండి 11 వరకు టోకియోలో జరుగుతుందని నిన్న ఇక్కడ ప్రకటించారు. ఇందులో 100 దేశాల నుండి దాదాపు 2 వేల మంది ప్రభుత్వ నాయకులూ, ఆర్థిక శాస్త్రవేత్తలూ వచ్చి పాల్గొంటారు. ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశం కూడా దీనితోపాటే ఇక్కడ జరుగుతుంది.

రేడియో ఒప్పందాన్ని ఆమోదించాలా వద్దా?

పార్లమెంటు కాంగ్రెసు సభ్యుల తర్జనభర్జన: బాధ్యత తన శాఖదికాదని శ్రీ రెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 7—

పార్లమెంటు కాంగ్రెసు పక్ష కార్యవర్గ సభ్యులు కొందరు నిన్న ఇక్కడ ఇష్టాగోష్ఠిగా సమావేశమైన సందర్భంలో 'వాయిస్ ఆఫ్ అమెరికా' ఒప్పందం విషయం ప్రస్తావనకు వచ్చింది. సమావేశం 90 నిమిషాలసేపు జరిగింది. నిర్ణయమేమీ తీసుకోలేదు. వీరు ఈ రోజు మళ్ళీ ప్రధాని నెహ్రూ అధ్యక్షతన సమావేశమై ఈ విషయం చర్చిస్తారు.

కొన్ని షరతులను సవరించి ఈ ఒప్పందాన్ని ఆమోదించాలా లేక రద్దుచేయాలా అనేది ఈ రోజు నిర్ణయిస్తారు.

నిన్నటి సమావేశం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, పార్టీ ప్రధాన సచేతకుడు అయిన శ్రీ సత్యనారాయణ సిన్హా నివాసంలో జరిగింది. ఈ రేడియో ఒప్పందం విషయంలో ఇటీవల పరిణామాలను గురించి సభ్యులకు తెలియజేసే వుద్దేశంతో దీన్ని ఏర్పాటు చేశారు. సమాచార, ఆకాశవాణిశాఖమంత్రి శ్రీ గోపాలరెడ్డి, శ్రీ సత్యనారాయణసిన్హా ఈ ఒప్పందానికి సంబంధించి జరిగిన కథ అంతటినీ క్లుప్తంగా వివరించారు.

ఈ ఒప్పందంలోని షరతులకు నిందితవలసింది తన శాఖను కాదన్న ధోరణిలో అచ్చితంగా శ్రీ గోపాలరెడ్డి మాట్లాడారు. ఈ విధంగా దీనికి సంబంధించిన బాధ్యత అంతా విదేశాంగశాఖ మీదికి త్రోసివేయడం జరిగింది. ఈ ఒప్పందం తనకు విచారం కలిగించిందని ప్రధాని నెహ్రూ ఇదివరకే చెప్పారు. అయినా వారు బాధ్యత తనదేనని అంగీకరించారు.

నిన్నటి సమావేశం ధోరణిచూస్తే ఈ ఒప్పందాన్ని ఆమోదించాలా, రద్దుచేయాలా అన్న విషయంపై కార్యవర్గంలో భిన్నాభిప్రాయాలున్నట్లు తెలుస్తోంది. ఒప్పందాన్ని పూర్తిగా వ్యతిరేకించినవారు కొద్దిమందే వున్నారు. అయితే వారిని అందరినీ వామపక్షీయులని అనడానికి వీల్లేదు.

'వాయిస్ ఆఫ్ అమెరికా' నుంచి ట్రాన్స్‌మిటర్‌ను పొందే ప్రతిపాదనను మార్చి 6 వ తేదీన మొదటగా పార్లమెంటు సభ్యుల సంఘంలో ప్రతిపాదించడం జరిగిందని శ్రీ గోపాలరెడ్డి, శ్రీ సిన్హా చెప్పినట్లు తెలుస్తున్నది. చైనా ప్రచారాన్ని ప్రతిఘటించేందుకు చర్యలను సూచించే నిమిత్తం ఆ సంఘాన్ని నియమించారు. ఆ సంఘం ఈ ప్రతిపాదన మంచిదేననీ, ట్రాన్స్‌మిటర్‌ను సంపాదించే ప్రయత్నాలు చేయవలసిందనీ విదేశాంగశాఖకు, ఇందుకు సంబంధించిన ఇతర శాఖలకు సూచించిందట. అప్పుడు ఈ ట్రాన్స్‌మిటర్‌ను సంపాదించడానికి షరతులను 'వాయిస్ ఆఫ్ అమెరికా'తో చర్చించలేదు. అంతేకాదు. ఈ ప్రతిపాదనలో వుండే రాజకీయమైన అంతరార్థాలను, సమస్యలను ఈ సంఘం పరిశీలించలేదు. ఈ సంఘానికి అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణసిన్హా.

తర్వాత ఈ ప్రతిపాదనపై సంప్రతింపులు జరుపుతున్నప్పుడు గానీ, ఒప్పందం కుదుర్చుకోబోయేముందుగానీ ఏ విషయమూ ఈ సంఘానికి తెలియజేయలేదని శ్రీ సిన్హా నిన్నటి సమావేశంలో చెప్పారు. ఒప్పందం విషయమై సంప్రతింపులు జరిపిన వ్యక్తులు—ఇందులోని రాజకీయమైన అంశాలను గమనించకపోయినప్పటికీ నిజాయితీతోనే వ్యవహరించారని శ్రీ రెడ్డి, శ్రీ సిన్హా చెప్పారు.

ఈ ఒప్పందం వ్యవహారాలు నెరవడంలో సమాచార ఆకాశవాణిశాఖ అనేక విపర్యలకు గురియైనది. ఉభయ సభలలోనూ పెక్కు వాయిదా తీర్మానాలు వచ్చాయి. ప్రత్యేక చర్చలు జరపాలని కొందరు కోరారు. ఒప్పందాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరినది ఒక్క కమ్యూనిస్టు పార్టీయే. ఆ పార్టీ విశ్వాస తీర్మానం ప్రతిపాదించింది.

ఒప్పందంపై మొదటంట మాట్లు తేస్తే 'వాయిస్ ఆఫ్ అమెరికా' అంగీకరించదనే చెప్పారు. అసలు 'వాయిస్ ఆఫ్ అమెరికా' చర్చలు ప్రారంభించింది సమాచార ఆకాశవాణి శాఖ అన్నది ఇప్పుడు స్పష్టమయింది. ఈ ట్రాన్స్‌మిటర్‌ను ఇంతకు ముందు ఒక ఆసియాదేశం కోరిందనీ, కాని అమెరికా ఖర్చులేదని అధికార వర్గాల ద్వారా తెలిసింది. ప్రపంచంలో వున్నవి పెద్ద ట్రాన్స్‌మిటర్లు ఐదింటిలో ఇది ఒకటి. దీని శక్తి వెయ్యి కిలోవాట్లు. అందువేత చందేవారిదమైన వ్యవస్థగల దేశంలో దీన్ని నెలకొల్పుకుంటే, ఇతరికే తమ వద్దనే ఉంచుకోవడం మంచిదని 'వాయిస్ ఆఫ్ అమెరికా' భావించింది.

కుంటిసాకు

అసలు ఈ ఒప్పందాన్ని గురించి వెల్లడి చేయడానికి వ్యతిరేకించింది ఆకాశవాణి శాఖాధికారులేనని కూడా తెలుస్తున్నది. (ఈ ఒప్పందాన్ని ఇప్పటికి అతి రహస్యమైన విషయంగా దాచిపెట్టారు) దీనికి వారు చెప్పే సంజాయిషీ కుంటిసాకుగానే కనిపిస్తున్నది. ఎందుకంటే అధికారులు—ఈ ఒప్పందంలో వివరాలను వెల్లడి చేయడం అవసరమని తాము భావించలేదని, ఈ ఒప్పందం అంత ముఖ్యమైనదని తాము అనుకోలేదని చెబుతున్నారు.

ఈ ట్రాన్స్ మిటర్ ప్రభుత్వానికి ఒక ఆస్తిగా సంక్రమించడానికి బదులు ఒక తలనొప్పిగా పట్టుకుంది.

వాజ్‌పాయీ ప్రకటన

ఆగ్రా, ఆగస్టు 7— 'వాయిస్ ఆఫ్ అమెరికా'తో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని జనసంఘం కార్యదర్శి శ్రీ ఏ. బి. వాజపేయి నిన్న ఇక్కడ విలేఖరులతో అన్నారు. ఇది ఒక వ్యాపార సంబంధమైన బేరమేగానీ, దీనికి తటస్థ విధానంతో నిమిత్తం లేదని వారు అన్నారు. ఆగ్నేయాసియా పై చైనా దుష్ప్రచారానికి విరుగుడుగా ఈ ట్రాన్స్‌మిటర్ ఉపకరిస్తుంది కనుక ప్రభుత్వం దీనిని వదులుకోకూడదని వారు అన్నారు.

ఈ ఒప్పందాన్ని తాను పూర్తిగా సమర్థిస్తున్నట్లు శ్రీ నెహ్రూ ఆగస్టు 3 వ తేదీన తనతో చెప్పినట్లు శ్రీ వాజపాయీ తెలియ జేశారు.

అగ్రరాజ్యత్రయ మంత్రుల సమావేశం

సంబంధాల అభివృద్ధికి అవకాశాల పరిశీలన

మాస్కో, ఆగస్టు 7— పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధఒడంబడికపై సంతకాలు చేసిన అనంతరం ప్రాక్పశ్చిమ కూటాల సంబంధాలను అభివృద్ధి చేసే ఇతర అవకాశాల పరిశీలనార్థం, అమెరికా, బ్రిటన్ రష్యాల విదేశాంగ మంత్రులు డీన్‌రస్క్, లార్డ్‌హోం, ఆంద్రీ గ్రోమికోలు నిన్న ఇక్కడ ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు సమావేశమయ్యారు.

విదేశాంగ మంత్రుల స్థాయిలో లేక అగ్రనాయక స్థాయిలో మళ్లీ ప్రాక్పశ్చిమ రాజ్యాల సమావేశాన్ని జరపడానికి ఒక చర్చనీయాంశాల జాబితాను రూపొందించడమే ప్రస్తుత సమావేశ లక్ష్యమని ఇక్కడి పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

ఇంతకూ అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించే ఒడంబడికను కుదుర్చుకోవడం, హఠాత్తుగా జరిగే దాడులకు వ్యతిరేకంగాచర్యలు తీసుకోవడం, వార్సాఅట్లాంటిక్ కూటాల మధ్య ఏదో ఒక రూపేణా నిరాక్రమణ సంధిని సాధించడం అనే మూడు అంశాలూ ప్రస్తుతం ఈ సమావేశంలో తప్పకుండా చర్చకు వచ్చేటట్టయని తెలుస్తోంది.

త్వరలో నెహ్రూ ప్రకటన

'వాయిస్‌ఆఫ్ అమెరికా'తో ఒప్పందం గురించి ప్రధాని నెహ్రూ పార్లమెంటులో ఒక ప్రకటన చేస్తారు. దీనిపై ప్రభుత్వపు వాదాన్ని వారు వివరిస్తారు. అంటే ఈ ఒప్పందానికి సంబంధించిన బాధ్యతనంతా శ్రీ నెహ్రూ తానే స్వీకరిస్తున్నారన్నమాట.



షాలిమార్ డెలికో బిస్కత్తులు

మంచి పుష్టికరమైన ఉత్తమ పదార్థములతో నైపుణ్యముగా తయారుచేయబడిన బిస్కట్లు.

ఇతర రకాలు:
* బాకీస్
* క్రీం
* ఫ్రూట్ క్రీం
* ఆరంజిక్రీం
* ఖర్జూర్ క్రీం
* జింజర్‌నట్
* కోకోనట్ క్రంచ్
* నైస్ * గ్లూకోస్

షాలిమార్ బిస్కట్సు ప్రైవేట్ లిమిటెడ్ సన్‌మిల్ ఎస్టేట్, బొంబాయి—13.

ఏజంట్లు:
శ్రీపాద నరసింహం బ్రదర్సు
కాకినాడ * ఏలూరు * రాజమండ్రి * విజయవాడ * విశాఖపట్నం

టెండరు నోటీసు

1963 సం. ఆగస్టునెల 14 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఈ దిగువ కనపరచిన పనులుచేయు నిమిత్తం సీలువేసిన టెండర్లు అనంతపురం జిల్లా, బుక్కపట్నం పంచాయతీ కార్యనిర్వాహక అధికారిచే కోరబడుచున్నవి. అదేదినం సాయంత్రం 4—30 గం.కు కరకు ఆఫీసులో రాబడిన టెండర్లు తెరువబడును. మిగత వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

వ. నం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిట్టు మొత్తం
1.	బుక్కపట్నంలో కరణం నారప్ప ఇంటినుండి పుప్పకాయల తిప్పన్న ఇంటివరకు బండలు పరచుట.	రు. 1300—	రు. 65—
2.	బుక్కపట్నంలో కరణం ఇంటినుండి గండోడి రామప్ప ఇంటివరకు బండలు పరచుట.	రు. 600—	రు. 30—
3.	బుక్కపట్నం చింతకాయల అప్పమ్మ ఇంటినుండి పెమకొండ, ముదిగుబ్బరోడ్డువరకు మెటలు రోడ్డు వేయుట.	రు. 600—	రు. 30—
4.	బుచ్చేగారిపల్లిలో బలిజ చెన్నప్ప ఇంటినుండి హోటి గంగప్ప ఇంటివరకు బండలు పరచుట.	రు. 700—	రు. 35—
5.	జానకంపల్లిలో బోడాయినుండి మారెమ్మ వెంకట రాముని ఇంటివరకు బండలు పరచుట.	రు. 900—	రు. 45—
6.	జానకంపల్లిలో పల్లపురమ్మ గుడినుండి బలిజ ముద్దప్ప ఇంటివరకు బండలు పరచుట.	రు. 900—	రు. 45—
7.	జానకంపల్లిలో బోడాయినుండి ఆదిరెడ్డి తిప్పమ్మ ఇంటివరకు బండలు పరచుట.	రు. 900—	రు. 45—
8.	పుటికరెడ్డిపల్లిలో చిన్న రామప్ప ఇంటినుండి మేదరవాండ్ల ఇంటివరకు బండలు పరచుట.	రు. 1400—	రు. 70—
9.	బుక్కపట్నంలో అల్లం సుబ్బరాయుని ఇంటినుండి బలిజ సాపని ఇంటివరకు బండలు పరచుట.	రు. 1100—	రు. 55—
10.	బుక్కపట్నంలో దర్జీ వరసోజిరావు ఇంటినుండి బోయ పార్వతమ్మ ఇంటివరకు బండలు పరచుట.	రు. 1500—	రు. 75—
11.	బుక్కపట్నంలో దాసరి రంగప్ప ఇంటినుండి వడ్డె రామప్ప ఇంటివరకు బండలు పరచుట.	రు. 1500—	రు. 75—
12.	బుక్కపట్నంలో దాసరి రంగప్ప ఇంటినుండి గడ్డమీద మహమ్మద్‌సాహెబ్ ఇంటివరకు బండలుపరచుట.	రు. 1300—	రు. 65—
13.	బుచ్చేగారిపల్లిలో వెంకటకొండప్ప ఇంటినుండి చిలకల వెంకటేశు ఇంటివరకు బండలు పరచుట.	రు. 1400—	రు. 70—

(సం) కె. రామచంద్రారెడ్డి.
బుక్కపట్నం, కార్యనిర్వాహక అధికారి,
తేదీ: 4—8—63. బుక్కపట్నం పంచాయతీ,

టెండరు ప్రకటన

ఇందుమూలమున ఎల్లరకును తెలియుగలందులకు ప్రకటించునదేమన, దిగువ డిపోలో ఉన్న దిగువ తెల్పిన రకములు, మొత్తముల కలవ దక్షిణ కూర్గు డివిజన్, హున్సూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు గారిచేగాని వారిచే అధికారమివ్వబడిన ఏ ఇతర ఆఫీసరుగారిచేగాని బహిరంగ వేలము అమ్మబడును.

డిపో స్థానము	అమ్మకపు తేదీ, టైము	అమ్మకమునకు ఉన్న మొత్తము	
కూర్గు కలప డిపో, హున్సూరు	1963, ఆగస్టు 26, సోమవారం,	(1) టేకు	40,000 ఘ. అ. లు
	27, మంగళవారం,	(2) బీటి	8,000 ఘ. అ. లు
	28, బుధవారం.	(3) హొన్నె	15,000 ఘ. అ. లు
	అమ్మకము ప్రతిదినము	(4) మత్తి	30,000 ఘ. అ. లు
	ఉ. 10 గం.లకు ప్రారంభింపబడును.	(5) నంది	10,000 ఘ. అ. లు
		(6) ఇతర రకములు	25,000 ఘ. అ. లు
		(7) కైజాలు	8,000 ఘ. అ. లు

గమనిక: కిన్‌మెంట్ రకపు బీటి ఏదియు అమ్మకమునకు లేదు.

గమనిక: 1. మొత్తములు ఇంచుమించుగ ఉండును.

2. అమ్మకపు షరతు, నిబంధనల వివరములు మామూలుగనే యుండును. వివరములుగల ప్రకటన కాపీని, దరఖాస్తుపైన దక్షిణకూర్గు డివిజన్, హున్సూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగారి వద్దనుండి ఆఫీసు దినములలో ఆఫీసు వేళలందు పొందవచ్చును.

3. బాకీ పడినవారి (Defaulters) కుపయోగ తిరిగి అమ్మబడును.

4. బాకీపడినవారు అమ్మకములో పాల్గొనుటకు అనుమతింపబడరు.

5. అమ్మకములో మొదటిసారిగ పాల్గొనువారు తాము సాధారణముగ నివసించుచున్న లేక ఆస్తి కలిగియున్న చోట్లపైన జూరిడిక్షన్ కలిగియున్న తహసిల్దార్, గ్రామ పంచాయత్ చైర్మన్, తాలూకా బోర్డు, మ్యునిసిపాలిటీ, ప్రజాసభ ప్రెసిడెంటు వద్ద మంచి ఐడెంటిఫికేషన్ సర్టిఫికేటును పొంది దానిని అమ్మకమును నడుపు ఆఫీసరుగారి ముందుగాని వారిచే అధికారమివ్వబడిన ఏ ఇతర ఆఫీసరుగారి ముందుగాని హాజరు పెట్టవలెను.

(సం.) డి. డి. తెన్నేటి,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
దక్షిణ కూర్గు డివిజన్.

చేతి పనులు

ఈ క్రిందివన్నీ లతిచౌకగా, సులువుగా మీరే స్వంతంగా చేసుకొనే పద్ధతులు 'చేతిపనులు' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. మీకు కుపయోగించే వెన్నో ఉన్నాయి.

పరిమళాలు:	దంతరక్షణ:	రోగవిముక్తికి:
గులాబి అత్తరు	చిగుళ్ళ రక్తం కట్టేవి	శరీరనొప్పులు
మల్లెల అత్తరు	దుర్వాసన నాపేవి	బలహీనతకు
అన్ని అత్తర్లు	పంటి పోటుకి	గుండె జబ్బుకు
అన్ని సెంట్లు	దంతాల గట్టికి	రక్తపోటుకు
అగరు నూనె	పౌడర్లు, పేస్టులు	జ్వరం, దగ్గు
తలనూనెలు	విలాసానికి:	అతిమూత్రం
చలవ నిమ్మనూనె	శరీర తేజస్సుకి	అజీర్ణం
గులాబి పన్నీరు	శిరోజాలు పెంచేవి	తల, నడుంనొప్పులు
వేస్లైన్	సెంటెంట రంగు	మూలశంకకు
అగరువత్తులు	పౌడర్లు, స్నోలు	కడుపునొప్పికి
ఆరోగ్యపాకాలు:	వివిధ సబ్బులు	మలబద్ధకం
ఆకలి పుట్టించేవి	మొటిమలకు	శరీర పుష్టికి
వాతపైత్య హరాలు	తామర, శోభికి	విషాల విరుగుళ్లు
రక్తవృద్ధికి	తాంబూల మాత్రలు	తేలుకాటుకు
మంచి బలానికి	అయిన్ క్రీంలు	పాముకాటుకు
రత్నపురుష	హార్లీసులు	నల్లి, చీమ నశింపుకు
షర్బత్తులు	దీపావళి సరుకులు	ఇంకా ఎన్నో

ఈ పైవన్నీ, ఇంకా ఎన్నో రకాలు, చేతిపనులు పుస్తకంలో సులువుగా చేసుకొనే పద్ధతులున్నాయి. రచన: ఏ. ఎస్. మూర్తి ఎం. ఏ. ధర రూ. 3—50. పోస్టు ఖర్చులు ఉచితం. మీరు అశ్రద్ధ చేస్తే మర్చిపోగలరు: దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా సీను పంపబడును.



లిటిల్స్ గ్రైప్ వాటర్

దంతివిడ్డలకు ఎడబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులనునివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.

తయారుచేయువారు.

లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు - 2.

మీరు పెద్ద ప్యాకెట్ డెట్ కొన్నప్పుడల్లా మీకు ఒక ప్రత్యేక స్టెయిన్‌లెస్ స్టీల్ టీ చెంచా ఉచితంగా ఇవ్వబడును



సరుకు ఉన్నంత వరకే

ప్రతి బట్టలుతికే పౌడర్ మురికిని తొలగించి పుతుకును గాని కాదినా, ఉద్దిన మరకలు నిలవుంటవి. అయితే, డెట్ ఇంకా బాగుగా మురికి, మరకలు, పోవునట్లు ఉతుకు తుంది. అంతేగాక డెట్‌లో తెలుపు, మెరుపు గలిగించే పదార్థమున్నది గనుక బట్టలు మెరయుచూ అతితెల్లగాను పరిశుభ్రంగాను ఉండి మిమ్మల్ని గర్వింపజేయును!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్., బొంబాయి-1.

పాకిస్తాన్‌పై భారత్‌కు దురుద్దేశాలు లేవు

సామరస్య బృందం తరఫున శ్రీ జైప్రకాశ్ ఖండన

ఢిల్లీ, ఆగస్టు 6—

పాకిస్తాన్‌పై భారతదేశానికి ఏలాంటి విస్తరణోద్దేశం దురాక్రమణ ఉద్దేశం లేదని భారత-పాకిస్తాన్ సామరస్య బృందం అధ్యక్షుడు శ్రీ జైప్రకాశ్ నారాయణ్ నిన్న యిచ్చట సామరస్య బృందం తరఫున జారీ చేసిన ప్రకటనలో నొక్కి చెప్పారు.

భారతదేశం శాంతికి గాఢంగా కట్టుబడి ఉన్నందువల్ల, తన పొరుగు దేశాలలోదేనిమీద అయినా భారతదేశానికి సామ్రాజ్యకాంక్ష లేదా విస్తరణ కాంక్ష కలిగి ఉన్నదనే భావం కన్నా చౌకబారైన భావం మరొకటి సామరస్య బృందం ఊహించలేదని అన్నారు.

ఉభయదేశాల మధ్య సంబంధాలు త్వరత్వరగా క్షీణిస్తున్నందుకు సామరస్య బృందం వ్యథ చెందుతున్నట్లు వివరించారు.

తాత్కాలిక వివాదాల ఉద్రేకంలో రాజకీయవాదులు ప్రచారకులు విసిరే ఆరోపణలు ప్రతి ఆరోపణల మూలాన ప్రాథమిక సుహృద్భావం ఇరుగు పొరుగు సంబంధాలు విషమించకుండా నివారించాలని సామరస్య బృందం ఆదుర్దాగా ఉన్నట్లు శ్రీ నారాయణ్ పేర్కొన్నారు.

కలత చెందిన రాజకీయ సంబంధాల స్థాయి అడుగున ఉభయదేశాల ప్రజలు పరస్పర సుహృద్భావం సామరస్యం కోరుకొంటారని ఉభయదేశాల ఉమ్మడి శ్రేయస్సుకోసం ఆ భావాలను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని చెప్పారు.

భారత—పాకిస్తాన్ సామరస్య బృందం గత ఏడాది సెప్టెంబరులో ఏర్పడింది.

బ్రహ్మపుత్ర వరదల పూర్తి నిరోధం అసాధ్యం

డాక్టర్ కె.ఎల్.రావు వివరణ

గౌహతి, ఆగస్టు 7—అస్సాం వరదల సమస్య భూమికోత అత్యంతతీవ్రంగా వున్నాయనీ, ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుందనీ కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ చెప్పారు.

వరదప్రాంతాల్లో డాక్టర్ రావు మూడు రోజులు పర్యటించారు. బ్రహ్మపుత్రా నదిలో వరదలను పూర్తిగా నిరోధించడం సాధ్యంకాదనీ, అది అంత పెద్దనది అని వారు చెప్పారు. నిర్దిష్ట చర్యలు తీసుకోవడం ద్వారా ఆ నదివల్ల జరిగే నష్టాన్ని తగ్గించడం మాత్రమే చేయగలమనీ, అది అయినా నది స్వభావాలను జాగ్రత్తగా పరిశీలించినమీదటే సాధ్యమవుతుందని డాక్టర్ రావు చెప్పారు.

రాష్ట్రపతి ఉత్తర్వు హైకోర్టు అధికారాలకు అడ్డురాదు

రక్షణ నిబంధనల చెల్లుబడి విచారణలో శ్రీ ఛటర్జీ వాదం

ఢిల్లీ, ఆగస్టు 7—భారతదేశ రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించినవారిలో కొందరి తరఫున శ్రీ యన్. సి. ఛటర్జీ నిన్న సుప్రీంకోర్టు విచారణలో పాల్గొంటూ, అక్రమంగా నిర్బంధించిన వారిని క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్‌లోని 491 వ సెక్షన్ క్రింద విడుదల చేసేందుకు హైకోర్టుకుగల అధికారాలను, రాజ్యాంగంలోని 359 వ సూత్రం క్రింద రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వు హరించివేసే వీలులేదని పేర్కొన్నారు.

భారతరక్షణచట్టం, ప్రివెంటివ్ డిటెన్షన్‌కు సంబంధించిన నిబంధనలు రాజ్యాంగరీత్యా చెల్లవని ఆక్షేపిస్తూ నిర్బంధితులు దాఖలుచేసిన 14 'హేబియస్ కార్పస్' అప్పీళ్ళపై సుప్రీంకోర్టులో నిన్న రెండో రోజు విచారణ జరిగింది.

7 గురు న్యాయమూర్తులు ప్రత్యేక బెంచిగా ఈ విచారణ జరుపుతున్నారు. వారి పేర్లు ఇవి: శ్రీ పి. బి. గజేంద్ర గాడ్కర్, శ్రీ ఎ. కె. సర్కార్, శ్రీ కె. సుబ్బారావు, శ్రీ కె. యన్. వాంచూ, శ్రీ యం. హిదయతుల్లా, శ్రీ కె. సి. దాస్‌గుప్తా, శ్రీ పి. షా.

సుప్రీంకోర్టు విచారణలో ఉన్న ప్రశ్న యిది: న్యాయస్థానాల సహాయం కోరే హక్కును తాత్కాలికంగా రద్దుపరుస్తున్న రాష్ట్రపతి ఉత్తర్వు, ప్రాథమిక హక్కుల అమలుకోసం రాజ్యాంగంలోని 32 వ సూత్రం క్రింద దాఖలుచేసిన పిటీషనుకు మాత్రం వర్తిస్తుందా లేక క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 491 వ సెక్షన్ క్రింద వ్యవహారాలకు కూడా వర్తిస్తుందా?

నిర్బంధితుల తరఫున మాజీ అటార్నీ—జనరల్ శ్రీ సెతల్వాడ్ లోగడ చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నట్లు ప్రకటించేముందు శ్రీ ఛటర్జీ తన వాదం వినిపిస్తూ యిలా అన్నారు:

1950 ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం మొదలగు ప్రస్తుత శాసనాలను కాదని, వ్యక్తులను నిర్బంధించే విషయమై నిబంధనలు తయారుచేసేందుకు భారత రక్షణచట్టం కార్యనిర్వాహక శాఖకు సంపూర్ణ సర్వాధికారం యిస్తున్నది. ఇది, శాసన సంబంధమైన అధికారాలను అతిగా పార్లమెంటుకు యివ్వడం అవుతుంది. సుప్రీంకోర్టు నిర్ణయించిన సూత్రాల ప్రకారం అలాంటి చర్య అనవసరం.

రాష్ట్రపతికి హక్కులేదు

అమల్లో ఉన్న శాసనాన్ని రద్దుచేసేందుకు మార్పు చేసేందుకు లేదా సవరించేందుకు రాష్ట్రపతికి అధికారం లేదు. నేడు చెల్లుబడిలో ఉన్న 491 వ సెక్షన్ క్రింది ఏర్పాట్లను రాష్ట్రపతి ఉత్తర్వు హరించివేయజాలదు లేదా గొప్పగా మార్పు చేయజాలదు. కాబట్టి 491 వ సెక్షన్‌ను పార్లమెంటు రద్దుచేసేవరకు లేదా సవరించేవరకు అది పూర్తిగా అమల్లో ఉంటుంది.

భారత రక్షణచట్టంలోని 43 వ సెక్షన్ పరితంగా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం విరుపయోగం అవుతున్నది. ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద ఏర్పాటుచేసిన రక్షణలు నిర్బంధితులకి లేకుండా చేశారు. మరో విధంగా చెప్పాలంటే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని కార్యనిర్వాహక శాఖ గొప్పగా సవరించింది. రాజ్యాంగ ప్రకారం ఇందుకు వీలులేదు.

కాబట్టి క్రిమినల్ ప్రొసీజర కోడ్‌లోని 491 వ సెక్షన్ క్రింద చర్య తీసుకోవడానికి హైకోర్టులకు గల అధికారాలను రాష్ట్రపతి ఉత్తర్వు అడ్డగించజాలదు.

రాష్ట్రపతి ఉత్తర్వు చెల్లదు

మరికొందరు నిర్బంధితుల తరఫున శ్రీ వి. యన్. ఆర్. చారి వాదిస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వు ప్రజల హక్కును తాత్కాలికంగా రద్దుచేయడం లేదని, భారత రక్షణచట్టం క్రింద నిర్బంధించిన లేదా ప్రాథమిక హక్కులుహరించివేసిన ఒకవర్గం ప్రజల హక్కును మాత్రం తాత్కాలికంగా రద్దు చేస్తున్నదని, అందువల్ల రాష్ట్రపతి ఉత్తర్వు చెల్లదని పేర్కొన్నారు.

సైనిక శాసనం అమల్లో ఉన్నచోట ప్రాథమిక హక్కులను ఆంక్షలు విధించవచ్చునని రాజ్యాంగంలోని 34 వ సూత్రం పేర్కొంటున్నది. అవాంతర స్థితిలో 19 వ సూత్రం క్రింది హక్కులను తాత్కాలికంగా రద్దు చేయవచ్చునని 350 సూత్రం చెబుతున్నది. 359 వ సూత్రం క్రింది ప్రాథమిక హక్కులలో దేనిని కూడా తాత్కాలికంగా రద్దు చేయడానికి రాష్ట్రపతికి అధికారంలేదు. కాని న్యాయస్థానాల సహాయం సహాయం కోరే హక్కును తాత్కాలికంగా రద్దు చేయడం ద్వారా రాష్ట్రపతి రద్దుఅయిన భారత రక్షణ చట్టాన్ని అమలు జరిపేందుకు ప్రయత్నిస్తున్నట్లు శ్రీ చారి వివరించారు.

ఆ తర్వాత మరో 4 గురు న్యాయవాదులు—శ్రీ కె. టి. సుల్, శ్రీ ఎ. ఎ. పీర్‌భాయ్, శ్రీ డి. యన్. నర్సోల్కార్, శ్రీ ఇ. నాయుడు కూడా నిర్బంధితుల తరఫున 359 వ సూత్రం క్రింద రాష్ట్రపతి అధికార అవకాశాలను వివరించారు.

అంతటితో విచారణ మరునటి రోజుకు వాయిదా పడింది.

ఉ. ప్రదేశ్ శాసన సభ్యుడి ఎన్నిక

సక్రమమేనని అలహాబాద్ హైకోర్టు తీర్పు

అలహాబాద్, ఆగస్టు 7—ఉత్తరప్రదేశ్ శాసనసభ సభ్యుడు శ్రీ నెక్‌రాంశర్మ (స్వతంత్రుడు) ఎన్నిక సక్రమమేనని అలహాబాద్ హైకోర్టు నిన్న ప్రకటించింది.

గత జాతీయ ఎన్నికలలో అలీఘర్ జిల్లాలోని సికింద్రా—రావు నియోజకవర్గంనుండి శాసనసభకు శ్రీ శర్మ ఎన్నిక చెల్లదని ఆక్షేపిస్తూ నియోజకవర్గ వోటరు శ్రీ మదన్‌గోపాల్ దాఖలు చేసిన పిటీషన్‌ను అలీఘర్ ఎన్నికల న్యాయస్థానం కొట్టివేసింది. అందుమీదట పిటీషనరు అలహాబాద్ హైకోర్టుకు అప్పీలు చేశారు.

హైకోర్టు అప్పీలును కొట్టివేస్తూ, పిటీషనరు ప్రతివాదికి ఖర్చులు చెల్లించాలని కూడా ఉత్తర్వు చేశారు.

ప్రపంచ అణ్వస్త్ర వ్యతిరేకోద్యమం

కమ్యూనిస్టులతో సోషలిస్టుల విభేదం

హిరోషిమా, ఆగస్టు 7—ఇక్కడ జరిగే ప్రపంచ అణ్వస్త్ర వ్యతిరేకోద్యమ సమావేశంలో అణ్వస్త్రాల నిషేధం విషయమై కమ్యూనిస్టులకూ, సోషలిస్టులకూ అభిప్రాయభేదాలు ఏర్పడి, చివరకు సోషలిస్టులునిరసనగా ఈసమావేశాన్నుండి బయటికి వెళ్లిపోవడం జరిగింది. ప్రస్తుతం రెండువర్గాలుగా చీలిఉన్న కమ్యూనిస్టులే ఈ సమావేశాన్ని కొనసాగిస్తున్నారు.

పశ్చిమ బెంగాల్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు

1964 ఏప్రిల్‌లోగా గుర్తింపుకై ఒడంబడిక

కలకత్తా, ఆగస్టు 7—

పశ్చిమ బెంగాల్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు వివాదాలపై ఉభయ రాష్ట్రాల ఉద్యోగులు మొన్న నిన్న జరిపిన చర్చలు సఫలవంతమైనాయి. సరిహద్దు గుర్తింపును గురించిన అన్ని సమస్యలపైన ఒక అంగీకారానికి వచ్చారు.

పశ్చిమ బెంగాల్ తూర్పు పాకిస్తాన్ మధ్య మొత్తం 1332 మైళ్ల సరిహద్దు గుర్తింపు 1964 ఏప్రిల్‌లోగా పూర్తి చేయడానికి అంగీకారం కుదిరినట్లు భారత ఉద్యోగి ఒకరు తెలిపారు.

బెరుబారీపై అంగీకారం మొన్న కుదిరినది. బెరుబారీ సరిహద్దు రేఖ పటాన్ని గురించిన ఈ ఒప్పందంపై పాకిస్తాన్ నిన్నటి సమావేశంలో సంతకం చేసినది.

ఇతర ప్రాంతాలలో సరిహద్దు గుర్తింపును కూడా త్వరితంగా పూర్తి చేయడానికి పాకిస్తాన్ ఆమోదించినట్లు ఉద్యోగి తెలిపారు.

వచ్చే మూడు నెలలో కార్యక్రమం 75 మైళ్ళ సరిహద్దును పరిశీలించడం, 1600 స్తంభాలను పాతడం.

బంగాన్—జెస్సూరీ మధ్య ఒక చిన్న భూభాగం విషయంలో మాత్రం ఇంకా అంగీకారం కుదరలేదు. అక్కడ ప్రవహించే ఇచ్ఛతి ఉపనది చీలికలలోదేనిని సరిహద్దుగా నిర్ణయించాలన్న కేంద్ర ప్రభుత్వాల స్థాయిలో పరిష్కరించవలసి ఉన్నది.

ప్రభుత్వంచే మందుల ధరల నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 7—కొన్ని మందుల ధరలను నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలిసింది. మందుల ధరలు పెరుగుతున్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ప్రకటించిన ధరలకంటే హెచ్చు ధరలకు అమ్మే వర్తకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మూలవ్యాధి ఇంక సమస్య కాదు

కొత్త నివారణ పదార్థము, దురద, మంట, మరియు నొప్పిని నివారించి మొలలను అణచివేయుచున్నది అని బాధితులు తెలుపుచున్నారు.

ప్రపంచ ఖ్యాతి కొంచిన రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఒక కొత్త ఉపశమన పదార్థమును కనిపెట్టినది. అది నొప్పి లేని కొత్త నివారణముగ మొలలను అణచివేసే మూలవ్యాధిని నివారించుచున్నది. అది విమిషాల్లో దురదను, మంటను పోగొట్టి, ఎగిరిన మొలలను వేగంగా నిపారించును, ఆ సమయం నుండే మొలలు అణగిపోవును.

అశ్చర్య వర్యపేకారిలో జరుపబడిన పరీక్షలలో ఈ పదార్థమును బుఖాపు వరుసగా — 10-20 ఏళ్ల నుండియు నిలవున్న వ్యాధుల సందర్భంలో సహకం. దీనిని మించిన ఆశ్చర్యం ఏమంటే ఈ అద్భుత నివారణ అనేక మాసములవరకూ నిలిచియుంటుంది!

సింగా పరిశమలు పూర్తిగా సంతృప్తికరం గనుకనే 'మూలవ్యాధి ఇంక సమస్య కాజాలదు' అని బాధితులు తెలుపగలిగారు. సార్కోటిక్స్, ఎస్ట్రింజెన్ట్సుగాని లేక సవిత్రమైన అనాస్తటిక్స్ గాని ఉపయోగించ వక్కర్లే కుండానే ఈ నివారణంరకము సంభవమై యున్నది.

ఈ కొంతు ప్రశంసనీయమైన కొత్త నివారణ శక్తి పదార్థము (బయోడైన్*) అని పరిచిన మొలలను వేగంగా నివారించి, ఆరోగ్యవంతమైన కండరములను పునర్ సృష్టిని పురికొల్పు ఉంది. ఇది ప్రిపరేషన్, హెచ్.* అనే ఆయింట్‌మెంట రూపంలో లభించుతున్నది. ప్రిపరేషన్ హెచ్. వరిగా మొలలను అణచివేయుటతో పాటు నొప్పి లేకుండా కరిగించి ఉపశమనము. మూల వ్యాధికి ముఖ్యకారణమైన అంటువా విరోధించును.

ఉచిత పుస్తకం

మీరు మూల వ్యాధివల్ల బాధపడుతున్న యెడల, "క్రేడ్ మెంట్" వర హైక్సీ బ్యాపేయిన్ లెస్‌వే" అనే ఉచిత చిన్న పుస్తకం కోసం నేడే ఈ చిరునామాకు వ్రాయండి: డిపో. ఆంధ్ర ఫార్మా మేనర్స్ అండ్ కం., లిమిటెడ్., పోస్టు బాక్స్ నం. 878, బొంబాయి-1

ప్రిపరేషన్ హెచ్* ఆయింట్‌మెంటు * ట్రేడ్ మార్కు

నేడు మిక్కిలి ప్రజాదరణ పొందిన ఎలెక్ట్రికల్ పరికరాలు

సీమో లైట్



పరీక్ష చేయబడి నమ్మకంగా పనిచేసేట్లు నిరూపింపబడినవి.

బ్రాస్ లాంప్ హోల్డర్లు

బి ఎస్ మరియు ఐ ఎస్ స్పెసిఫికేషనులకు అనుగుణంగా తయారుచేయబడి ఆలిపూర్ గవర్నమెంటు టెస్టుహౌసులో పరీక్షింపబడినవి.

ఫ్లష్ టైప్ స్విచ్చీలు, సాకెట్లు

5 ఆంప్సు 250 వోల్టులు

ఇంగ్లీషు ఇండియన్ పోర్సిలిన్ బేస్

స్విచీలు

5 ఆంప్సు 1 వే • 15 ఆంప్సు 1 వే—ఇ. ఎఫ్. ఇ. టైపు

సాకెట్లు

5 ఆంప్స్ 2 పిన్ బి.జి. టైపు • 5 అండ్ 15 ఆంప్స్ 3 పిన్ బి.జి. టైపు



తయారుచేయువారు :

సౌరాష్ట్ర ఎలెక్ట్రికల్ అండ్ మెటల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లి., 117, క్వీన్సు రోడ్డు, బొంబాయి—1.

ఇంక్వయిరీలకు :

న్యూ ఇండియా ట్రేడింగ్ కార్పొరేషన్, శేరవాలా బిల్డింగు, లోహార్‌చాల్, బొంబాయి—2.

ఐఎస్ఐ మార్కుగల

ఝున్ ఝున్ ఇన్‌సెక్టిసైడ్స్

బి.హెచ్.సి., డి.డి.టి., ఎండ్రిన్, మలాధియన్, పరాథన్, క్లోరోడేన్, లిండేన్, జినెబ్ ల మిశ్రమములు సరైన స్పెసిఫికేషన్లు కలిగినవి

ఉత్తమమైన విధమున మిశ్రమము చేయబడినవి. సరసమైన ధరలకు అమ్మబడుచున్నవి.

ప్రతినిధులు లేని ప్రాంతాలలో డీలర్లు కావలెను

వివరములకు వ్రాయండి:

జియో ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌సెక్టిసైడ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,

ఆఫీసు : 308/9, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

ఫ్యాక్టరీ : తిరువత్తియూర్, మద్రాసు—19.

ఫోన్ : 24573 (ఆఫీసు), 51275 (ఫ్యాక్టరీ), తంతి : "JHUNJHUN"

విజయవాడలో మా బ్రాంచి: భారతి నివాస్, గాంధినగర్.

గుంటూరులో డీలర్లు : శ్రీ గోపాలకృష్ణ మెన్యూర్ డిపో, పట్నంబజారు, గుంటూరు.

తూర్పు, పశ్చిమగోదావరిజిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు : మెస్సర్స్ భాస్కర కార్పొరేషన్, తాడేపల్లిగూడెం.

SISTA'S-KMS-318

గుడ్డలతో ఖటావ్—అందానికి పెట్టివాసీరు. చీరలు, పర్వార్ కమీజులు, డ్రెస్సులు, షర్టులు దుమ్ము పర్యాణాలలో మంచి డిజైనులు వాస్యతకావాలంటే ఖటావ్ గుడ్డలనే తీసుకొనండి.

ఖటావ్ వాయిల్సు

శీత గులాబి, జూడిదవర్ణం పీఠమీద తెలుపు ప్రింటు, గులాబిరంగు బార్డరు. పీఠమే తెలుపులో యిచట సల్వార్ కమీజు చూపబడింది. పీలం కమీజుకు తెలుపు, గులాబి, నిమ్మరంగులో ప్రింటు చేయబడింది.

ఖటావ్ ప్రింటు ల ఒక్కొక్క మీటరుమీద ఖటావ్‌మిల్సు సెల్వెడ్జి మార్కును చూచు కొనండి.

ఖటావ్ మెకంజీ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లి.,

హెడ్డాఫీసు: లక్ష్మీ బిల్డింగు, బలార్డు ఎస్టేటు, బొంబాయి-1.

మిల్సు : హైనెస్‌రోడ్డు, బైకుల్లా, బొంబాయి—27.

హోల్‌సేల్‌గుడ్డలషాపు: గోవిందచౌక్, ముల్జీజేతామార్కెట్, బొంబాయి

వాకియరికనలకి ఉదారంగా విరాళ మిచ్చింది.

Printed and Published by S. V.Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

F... Copy

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

★★ Regd. No. A-

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య 802035

సంపుటి : 28 సంచిక : 217 విజయవాడ 8-8-1963 గురువారం 6 పేజీలు 8 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియమిత్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

'మనుమ'సిద్ధిని

లండన్, ఆగస్టు 7:— శ్రీమతి ఆలిస్ ఆకర్ అనే ఆమె యాభయ్యోసారి ముత్తవ తల్లి అయింది. యాభయ్యో మనుమడు ఆమెకు జన్మించాడు. ఆమె వయస్సు 68. ఆలిస్‌కు మొత్తం పదిమందిపిల్లలు. వారికి 27మంది పుత్రులు, 23 మంది పుత్రికలు కలిగారు. వారంనుంచి 23 ఏళ్ల మధ్య వయస్సుగల పిల్లలు వారికి ఉన్నారు. పీరంతా తామరతంపరగా పెంపొందుతున్నారు. 'నాకు వంద మంది మనుమలు, మనుమరాళ్లూ వున్నా భయంలేదు. ఎటొచ్చీ వాళ్లందరూ ఒక్కసారి నన్ను చూడవస్తేనే చిక్కు' అని ఆలిస్ చమత్కరించింది.

భారతదేశంపై తిరిగి చైనా దురాక్రమణ ప్రమాదం

సరిహద్దులకు సమీపంలోనే చైనీస్ సేనలు స్థావరాలను నెలకొల్పినవని నెహ్రూ హెచ్చరిక

—:x:—

వాయిస్ ఆఫ్ అమెరికా ఒడంబడిక సవరణకు ప్రభుత్వం నిర్ణయించిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రకటన

డిల్లీ, ఆగస్టు 5:— భారత సరిహద్దులకు అతి సమీపంలోనే చైనీస్ సైన్యాలు ఆయుధ గిడ్డంగులు, సైనిక స్థావరాలను నెలకొల్పినవని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

సరిహద్దుల పొడవునా తమ స్థావరాలను చైనీస్ పటిష్ఠం కావించుకొన్నారని ప్రధాని వెల్లడి చేశారు.

బహుశా భారత సరిహద్దులపై తిరిగి మరొక దండయాత్రకు చైనా ఆలోచిస్తూ వుండవచ్చునని శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధాని ప్రసంగంగురించిన సమావేశం తరువాత పార్టీ ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులకు తెలియజేశారు. సమావేశం ఎజెండాలో సరిహద్దు సమస్య వున్నప్పటికీ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం చర్చించ లేదు. రక్షణమంత్రి శ్రీ చవన్ కాశ్మీర్‌లో వున్నందున సరిహద్దు సమస్యను కార్యవర్గం చర్చింపలేకపోయిందని, ప్రధాని మాత్రం తన ప్రసంగంలో దీనిని ప్రస్తావించారని పార్టీ ప్రతినిధి అన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికా వ్యవహారం

వాయిస్ ఆఫ్ అమెరికాతో ట్రాన్స్‌మిటర్ స్థాపనపై కుదుర్చుకొన్న ఒడంబడికను సవరించాలని భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని ప్రకటించారు. ప్రస్తుతం అమెరికాతో ఈ విషయమై సంప్రతింపులు కూడా కొనసాగుతున్నట్లు ప్రధాని వెల్లడిచేశారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం 100 నిమిషాలపాటు జరిగింది. ట్రాన్స్‌మిటర్ స్థాపనకై ఒడంబడిక మామూలు పద్ధతులలో జరుగలేదని, మంత్రివర్గ పరిశీలన లేకుండానే ఒడంబడికపై జులై 9 వ తేదీన సంతకాలు జరిగినవని ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో వివరించారు.

సంతకాల అనంతరం ఒడంబడికను పరిశీలించిన తరువాత తటస్థ విధానానికి అనుగుణంగా ఒడంబడికలోని కొన్ని అంశాలు లేవని తేలిందని అందుచేత భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా నివారించడానికి ఒడంబడికను సవరించాలని ప్రభుత్వం నిశ్చయించిందని ప్రధాని అన్నారు.

ట్రాన్స్‌మిటర్ స్థాపనకై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఆమోదించిందని పార్టీ ప్రతినిధి అన్నారు.

పార్టీ సమావేశం చర్చల వివరాలు గురించి విలేఖరులకు పార్టీ ప్రతినిధి వివరిస్తూ అంతకు ముందు వ్రాసుకొని వచ్చిన పత్రాన్ని చదివి వినిపించారు. ప్రధానితో సంప్రతించి ఈ పత్రాన్ని పార్టీ ప్రతినిధి వ్రాసుకొని వచ్చారు.

వాయిస్ ఆఫ్ అమెరికాతో ట్రాన్స్‌మిటర్ స్థాపనకై సమావేశంలో జరిగిన చర్చల వివరాలను పార్టీ ప్రతినిధి వెల్లడి చేయలేదు. ఈ ఒడంబడికపై పార్టీ సభ్యుల వైఖరి కూడా విలేఖరులకు పార్టీ ప్రతినిధి వివరించలేదు. నేటి సమావేశంలో సమాచార శాఖ మంత్రి శ్రీ గోపాలరెడ్డి కూడా పాల్గొన్నారు.

దేశంలో శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ ఆవశ్యకత వున్నందున ట్రాన్స్‌మిటర్ నిమిత్తం సంప్రతింపులు జరిగినవని ప్రధాని వివరించారు. ఆ తరువాత ఒడంబడికను సవరింపచేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటించారు.

నేటి చర్చలలో పాల్గొన్న సభ్యులు కొందరు

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'ఏమిటండీ...ఫోన్ కనెక్షన్ తీసేశారూ...'

'ఇవాళంతా అలాగేవుంచు! ఊళ్లో జనరల్ మానేజరు వున్నాడు!!'

అమెరికానుండి త్వరలో 25 కోట్ల డాలర్ల ఋణం

—:x:—

ముడి సరకులు, విడి పరికరాల దిగుమతికి మంజూరు అయ్యే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 7:— ఇండియాలో పరిశ్రమల నిర్వహణకు అవసరమైన విడిపరికరాలు, ముడి సరకుల దిగుమతి నిమిత్తం 25 కోట్లడాలర్లను అప్పుగా యివ్వడానికి త్వరలోనే అమెరికా అంగీకరించవచ్చునని తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరంలో ఈ ఋణాన్ని వినియోగించుకోడానికై సంప్రతింపులు కూడా త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఇదేవిధంగా బ్రిటన్ మంజూరు చేసిన మూడుకోట్ల పౌన్లలోను ఎక్కువభాగాన్ని తనకు వచ్చిన పద్ధతులలో వినియోగించుకొనే అవకాశం భారత ప్రభుత్వానికి కల్పించడానికి సంప్రతింపులు జరుగుతాయి.

భారతదేశం దిగుమతులు తగ్గకుండా, ఆర్థిక సహాయం చేయాలని అమెరికా భారత సహాయక సంఘంలోని ఇతర రాజ్యాలపై ఒత్తిడి తీసికొని వచ్చింది. పరిశ్రమల నిర్వహణకు అత్యవసరమైన విడిపరికరాలు, ముడిసరుకులు అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ దేశాలనుండి దిగుమతి కానిచో భారతదేశం తన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం కష్టమని భావిస్తున్నారు.

కాని ఇండియాకు యిచ్చే ఋణాలపై వడ్డీ రేటును తగ్గించవలసిందని పశ్చిమ జర్మనీ, జపాన్, ఇటలీ, ఫ్రాన్సు దేశాలకు అమెరికా నచ్చ జెప్పినప్పటికీ, ఈ దేశాలుమాత్రం అమెరికా సలహాను పాటించడానికి నిరాకరించాయని తెలుస్తున్నది.

విదేశాల ఋణాలపై హెచ్చు వడ్డీరేటు వున్న పక్షంలో అప్పులను చెల్లించడానికి ఇప్పటికే కొరతగావున్న విదేశమారక ద్రవ్యాన్ని ఇండియా వినియోగించుకోవలసిరావడంవల్ల పరిస్థితి క్లిష్టమవుతుంది.

ఇంతవరకు అమెరికా సలహా మేరకు వడ్డీ రేటును తగ్గించడానికి బ్రిటన్‌మాత్రం అంగీకరించింది. 25 సంవత్సరాల వాయిదా కాలంలో మొదటి ఏడు సంవత్సరాలకు వడ్డీని వదలుకోడానికి బ్రిటన్ అంగీకరించింది. మిగిలిన సంవత్సరాలలో మాత్రం మామూలు వడ్డీరేటు వుండగలదు. (నాఫెన్)

కెన్నెడీ విదేశ సహాయ కార్యక్రమం

వాషింగ్టన్, ఆగస్టు 7:— విదేశ సహాయ కార్యక్రమాలకు ప్రెసిడెంట్ కెన్నెడీ కోరిన 410 కోట్ల డాలర్ల మొత్తాన్ని అమెరికాకాంగ్రెస్ విదేశ వ్యవహారాల సంఘం ఆమోదించింది.

ఇక కాంగ్రెస్ ప్రతినిధులసభ ఆమోదించడం మాత్రమే మిగిలివుంది.

చైనా విమానాలచే భారత సరిహద్దుల అతిక్రమణ

న్యూఢిల్లీ, ఆగసు 7:— భారతదేశ ఆకాశ మార్గంలోనికి కొత్తగా చైనీస్ విమానాలు చొచ్చుకు వచ్చినవనే వార్తను పురస్కరించుకొని ఆమాకీ తీయబడుతున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి తెలియచేశారు.

ఉత్తర సరిహద్దులలో చైనీస్ విమానాలు భారత అంతరిక్షంలోనికి చొచ్చుకు వచ్చినట్లు కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను గురించి ప్రస్తావిస్తూ, ఈవిషయమై ఆమాకీ తీయబడుతున్నదని ఆయన తెలియచేశారు.

"భారత సైన్యం సర్వసన్నద్ధమై ఉన్నది"

చాలిహా ప్రకటన

గౌహతి, ఆగస్టు 7:— చైనా తిరిగి ఎట్టి దండయాత్ర జరిపినా భారతసైన్యం దాన్ని త్రిప్పికొట్టడానికి సర్వసన్నద్ధమై ఉన్నదని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి.పి. చాలిహా నేడు యిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

తేజ్‌పూర్ సరిహద్దులలోని పరిస్థితిని పరిశీలించి తిరిగి షిల్లాంగు వెడుతూ శ్రీ చాలిహా నేటి మధ్యాహ్నం ఇక్కడ కొద్ది సేపు ఆగారు.

తిలుషాయిపర్వతసరిహద్దులపొడుగునాపాకిస్తాన్ సేనలు కేంద్రీకరించబడినట్లు వినవచ్చిన వార్తలు గురించి సమాచారం ఏదైనా అందజేస్తారా అని విలేఖరులు ప్రశ్నించగా, పాకిస్తాన్ అక్కడ కొన్ని స్థావరాలు నెలకొల్పిందని సేనల కేంద్రీకరణ మాత్రం జరుగలేదని శ్రీ చాలిహా అన్నారు.

తేజ్‌పూరులో శ్రీ చాలిహా సరిహద్దు పరిస్థితిని గురించి భారత సేనాని జనరల్ మానెక్‌షాతో చర్చలుజరిపారు. చైనీస్‌దాడి ప్రభావితంప్రాంతాల్లోని స్థానిక పరిపాలనా యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేసే విషయాన్ని గురించి కూడా స్థానిక అధికారులతో ఆయన చర్చలు జరిపారు.



గత ఆదివారంనాడు విశాఖపట్టణం వద్ద ఆకాశవాణి మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్‌కు ప్రారంభోత్సవం జరిగినప్పటి చిత్రాలు : కుడివైపు చిత్రంలో ఆంధ్ర ప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ట్రాన్స్‌మిటర్‌కు ప్రారంభోత్సవం జరుపుతున్న దృశ్యాన్ని, ఎడమవైపు ఆ ఉత్సవంలో కేంద్ర రేడియో — సమాచార శాఖమంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యాన్ని చూడవచ్చు.

ప్రదేశ్ కాంగ్రెసులో కొత్తపరిణామాలు

—:x:—

శ్రీ శాస్త్రితో చర్చలకై ఢిల్లీకి నాయకుల పయనం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 7:— ప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలలో, ప్రధానంగా ఇద్దరు మంత్రుల కాంగ్రెసు సభ్యత్వాలను ఏ. ఐ. సి. సి. ప్రతినిధి శ్రీ బన్సీలాల్ రద్దు చేయడంతో ఉత్పన్నమైన అత్యంతక్లిష్ట పరిస్థితి పరిష్కారానికి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మార్గాన్ని అన్వేషించడం జరగని పక్షంలో, ఈసమస్య ఢిల్లీలో గురువారంజరిగే కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో చర్చకు రావచ్చని ఆశించబడుతున్నది.

ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్నరాత్రి ఢిల్లీకి వెళ్లారు. అక్కడ శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని కలుసుకుంటారు. ఢిల్లీకి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ పయనిస్తున్న విమానంలోనే వీరు వెళ్లారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ రాత్రి ఢిల్లీకి బయలుదేరుతున్నారు. శ్రీ పి. వి. రాజు, శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీపట్టాభి రామారావుకూడా ఢిల్లీకి వెడుతున్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ ఇదివరకే ఢిల్లీకి వెళ్లారు.

వీరందరూ ఢిల్లీలో ఏ. ఐ. సి. సి. సమావేశానికి హాజరవడమేకాకుండా, ఒకవర్గంపై మరొకరు ఫిర్యాదు చేసుకోడానికి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని కలుసుకుంటారు.

శ్రీ జాధవ్, శ్రీ బన్సీలాల్‌పై ఆధికారపక్షం ఫిర్యాదుచేయవచ్చు. ఇక్కన్నర కాంగ్రెసు సభ్యత్వాన్ని రద్దు చేసిన శ్రీ బన్సీలాల్ చర్య న్యాయ విరుద్ధమని అధికార పక్షం వాదన.

ప్రదేశ్ పడపోత సంఘం నిర్ణయాలే తుది

[మిగతా 3 వ పేజీలో]

పి. సి. సి. రద్దు సంభవమా?

హైదరాబాద్, ఆగస్టు 7:— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీజాధవ్ "గుర్తింపు అనర్హుడైన వ్యక్తి ఆని" అధికారవర్గానికి చెందిన ఎక్కువమంది సభ్యులు అభిప్రాయపడుతున్నారు. కనుక ఆయనతో సహకరించరాదనే ధోరణి ఈ వర్గంలో ప్రబలంగా కానవస్తున్నది.

ఇట్టి పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రద్దు కాగలదా? అనే ప్రశ్న తరుచు విన వస్తున్నది.

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల పాక్షిక వైఖరిని అనుసరిస్తున్నారని కనుక అసలు కాంగ్రెస్ శాఖలకు ఎన్నికలేజరుగవని

[మిగతా 3 వ పేజీలో]

దిగువసీలేరు ప్రాజెక్టుకు రు 25 కోట్లు వ్యయం

రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు అంచనాలు

హైదరాబాద్, ఆగస్టు 7:— దిగువ సీలేరు ప్రాజెక్టు నివేదికను రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు నేడు ఖరారు చేసింది. 100 మెగావాట్లు శక్తిగల మూడు యూనిట్లను స్థాపించడం ద్వారా 300 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి రు. 25.16 కోట్లు కావలసివుంటుందని అంచనా వేయబడింది.

కేంద్ర జలవిద్యుత్ కమిషన్ ఆమోదానికి ఈ నివేదిక పంపబడుతుందని రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షుడు శ్రీజె. వి. నరసింగరావు, నేడు జరిగిన బోర్డుసమావేశంఅనంతరం ఆంధ్రప్రభ విలేఖరితో మాట్లాడుతూ తెలియజేశారు.

వ్యవసాయదారులు నీటికై ఉపయోగించే 10 హా. ప., 16 హా. ప. మోటార్లకు తక్కువ రేటు తీసుకోవాలని బోర్డు నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

గోదావరినుంచి కృష్ణానదికి లింకు కాల్వల త్రవ్వకం

—:x:—

కేంద్ర జలవిద్యుత్ కమిషన్‌చే పరిశీలన ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 7:— గుల్హాతీ కమిషన్ సిఫారసుల ప్రకారం గోదావరినుంచి కృష్ణానదిలోనికి లింకుకాల్వలను ఏర్పాటుచేసే పథకాన్ని పరిశీలించే కార్యక్రమాన్ని కేంద్ర జల విద్యుత్ కమిషన్ అమలు పరచడానికి నిర్ణయించింది.

కేంద్రజలవిద్యుత్‌కమిషన్ ఇందుకై హైదరాబాదులో రెండు సర్కిళ్లను ఏర్పాటు చేసింది. ఇందులో ఒకటి లింకు కాల్వల పరిశీలన కార్యక్రమం చూస్తుంది. మరొకటి నదీప్రవాహం అంచనా వేస్తుంది.

కృష్ణా, గోదావరీ నదీ జలాల సమస్యను పరిశీలించిన గుల్హాతీ కమిషన్ కృష్ణానదీ జలాలను ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర—ఈ మూడు రాష్ట్రాల అవసరాలకు తీర్చేందుకుగాను రెండు 'లింకు కాల్వలను' గోదావరినుండి కృష్ణలోనికి త్రవ్వమని సిఫారసు చేసింది. ఇందుమూలంముగా 300 టి. ఎం. సి. నీళ్లను మళ్లించడానికి వీలుంటుంది. గోదావరిమీద గల ఇచ్చంపల్లి నుండి కృష్ణానదిమీదగల పులిచింతలకు ఈ కాల్వలో ఒకదానిని నిర్మించడంద్వారా 100 టి. ఎం. సి. ల నీరును మళ్ళించవచ్చునని రెండవ కాల్వను గోదావరిమీద గల పోలవరంనుంచి కృష్ణాబ్యారేజి వరకూ నిర్మించడం ద్వారా 200 టి. ఎం. సి. ల నీరు మళ్ళించవచ్చునని, గుల్హాతీ కమిషను సిఫారసు చేసింది.

ఈ సందర్భంగా కేంద్ర జలవిద్యుత్ కమిషన్ చీఫ్‌ఇంజనీరు శ్రీ పి.ఆర్.ఆహూజా ఢిల్లీనుంచి, మిత్రరాజ్యసమితి నిపుణుడు శ్రీ ఎం. ఎక్సు టప్ లు ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ వచ్చి రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపారు. వారు తిరిగి అక్టోబరు నెలలో ఇక్కడకు వస్తారు.

హైదరాబాద్ ఏ. సి. గార్డ్సు వద్ద రెండు కార్యాలయాలను ఏర్పాటు చేశారు. శ్రీ ఆహూజా

(మిగతా 3 వ పేజీలో)

సరిహద్దు వివాదంలో జోక్యానికి రష్యా నిస్సహాయ స్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 7 :— చైనా-ఇండియాల సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనే విషయమై, మరికొంత సరళంగా వ్యవహరించేటట్టు చైనాకు నచ్చచెప్పడం తన శక్తికిమించిన పని అని, సోవియెట్ యూనియన్, దౌత్యవర్గాలద్వారా, భారతదేశానికి తెలియచేసింది.

అయితే ఈ అశక్తత, తన నిస్సహాయ స్థితినే సూచిస్తుంది తప్ప, తాను సహాయ పడరాదనే భావాన్ని సూచించదని, సోవియెట్ యూనియన్ స్పష్టీకరించింది.

చైనా, ఇండియాల మధ్య శాంతిని సాధించాలని, రష్యన్లు వాంఛిస్తున్నప్పటికీ, అట్టి స్థితి వారికి సమకూడలేదు.

చైనా సోవియెట్ యూనియన్ల మధ్య సంబంధాలు బాగా బెడిసిపోయినవని, చైనా — ఇండియాల సరిహద్దు సమస్యకు చెందిన అభిప్రాయ భేదాలను గురించి చైనా నాయకులతో ప్రస్తావించడానికి సైతం వీలులేనంతగా, రష్యా — చైనాల సంబంధాలు చెడిపోయినవని, సోవియెట్ నాయకులు ఎట్టి దాపరికం లేకుండా వివరించారు.

ఇటీవల మాస్కోలో చైనా, రష్యా ప్రతినిధుల మధ్య జరిగిన సిద్ధాంత చర్చలలో భారతదేశ విషయం ప్రధానంగా ప్రస్తావింపబడింది. భారతదేశానికి సహాయపడుతున్నందుకు చైనా ప్రతినిధి వర్గ నాయకులు పదేపదే సోవియెట్ యూనియన్‌ను నిందించారు.

మాస్కోనుంచి తిరిగి వచ్చిన భారత విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూకు సోవియెట్ నాయకులతో సంభాషణల ఫలితంగా ఏర్పడిన అభిప్రాయాలకు, పైన వివరించిన సమాచారం సాదృశంగానే వుంది.

భారతదేశ రక్షణ శక్తిని పటిష్ఠం చేయడానికి సహాయపడవలెనని సోవియెట్ యూనియన్ భావిస్తున్నదని, కాని, చైనాతో తనకుగల వివాదాన్ని ప్రత్యక్ష చర్చలద్వారా పరిష్కరించుకొనడానికి ఇండియా ప్రయత్నించాలని, సోవియెట్ నాయకులు భావిస్తున్నట్లు శ్రీ ఆర్. కె. నెహ్రూ అభిప్రాయపడుతున్నారు.

మాస్కోలో శ్రీ భూతలింగం ప్రతినిధివర్గం సాధించబోయే ఫలితాలు ఎలా ఉంటాయో యింకా తేలవలసి ఉంది కాని, సోవియెట్‌యూనియన్ భారతదేశానికి రాడారు పరికరాలు యివ్వబోవటం తెలియవచ్చింది. ఇక భారతదేశానికిపశ్చిమ దేశాలు ఇవ్వబోయే రాడార్ పరికరాలనుబట్టిసోవియెట్ యూనియన్ ఇవ్వబోయే అంతరిక్ష విమాన విధ్వంసక విమానాలు ఆధారపడి ఉంటాయి.

ఆయుధపరికరాలకై చెకోస్లోవేకియాలో శ్రీ భూతలింగం జరిపిన సంప్రదింపులు చెప్పుకోతగినంత విజయాన్ని సాధించాయి. చెకోస్లోవేకియా భారతదేశానికి ఒక ఆయుధ ఉత్పత్తి కర్మాగారాన్ని విక్రయించడానికి తన సంసిద్ధత తెలియజేసింది.

చైనా, భారత సరిహద్దులవద్ద పరిస్థితిలో అదనంగా కొత్త పరిణామాలు కలుగలేదు.

(మిగతా 3 వ పేజీలో)

వెయ్యి టన్నుల శీతల గిడ్డంగి

హైదరాబాద్‌లో ఏర్పాటుకు కేంద్రం యోచన

హైదరాబాద్, ఆగస్టు 7:— ఎగ్జిబిషన్ మైదానం సమీపాన ఎకరం స్థలంలో వెయ్యి టన్నులశక్తిగల శీతలగిడ్డంగిని హైదరాబాద్‌లో కేంద్రప్రభుత్వం నెలకొల్పుతుంది.

రు 1,200,000 ఖర్చయే ఈగిడ్డంగి స్థాపనకు అవసరమైన భూమిని ఉచితంగా ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించిందని సెంట్రల్ వేర్ హౌసింగ్‌కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దాస్, నాఫెన్ విలేఖరికి తెలియచేశారు.

గరిష్ఠస్థాయిలో వ్యవసాయోత్పత్తి పెంపుదల

—:x:—

చిన్ననీటివనరులకు అదనంగా రు.72కోట్లు కేటాయించడానికి ప్లానింగ్‌కమిషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 7:— దేశంలో వ్యవసాయ ఉత్పత్తిని గరిష్ఠస్థాయిలో పెంపొందించడానికి ప్రణాళికా సంఘం నేడు మూడునిర్ణయాలను చేసింది.

తృతీయ ప్రణాళికలో మిగిలిన కాలానికి చిన్న నీటి వనరులకు అదనంగా రూ. 72 కోట్లు ఇవ్వాలని ప్రణాళికా సంఘం సిఫారసు చేస్తూ తీర్మానించింది. ప్రస్తుతం కేటాయించిన సొమ్ము రు. 174.5 కోట్లు. 1963—64 సంవత్సరానికి రాష్ట్రాల ప్రణాళిక సీలింగులను మించి రు. 18.5 కోట్లు ఉంటుంది.

ప్రణాళికలో ముందు చిన్న నీటి వనరులకు 12.8 మిలియన్ ఎకరాలు లక్ష్యంగా నిర్ణయించబడింది. అది ఇప్పుడు 13.8 మిలియన్ ఎకరాలకు పెంచబడింది.

భూమిని అభివృద్ధి చేయడానికి మిగిలిన ప్రణాళికా కాలంలో రు. 17.5 కోట్లు అదనంగా ఇస్తారు. దేశంలో కావలసినంత ఎరువులు లభ్యం కాకపోవడంవల్ల విదేశాలనుంచి ఎరువులను దిగుమతి చేసుకోవడానికి కావలసిన విదేశీ మారక ద్రవ్యాన్ని ఇవ్వాలని కూడా ప్రణాళికా సంఘం నిర్ణయించింది. మొదట్లో అనుకున్నట్లు 10 లక్షల టన్నులలోటుగాక, ప్రణాళికాంతానికి 7.5 లక్షల టన్నులు ఎరువులు కావల్సి వుంటాయి. దేశంలో తయారయ్యే ఎరువులు కావలసిన అవసరాలకు సరిపోవడం లేదు. అందుచేత ఆర్థికశాఖ తగినంత విదేశీ మారకద్రవ్యం అదనంగా కేటాయించాలని ప్రణాళికా సంఘం అభిప్రాయపడింది.

కేంద్ర మంత్రిత్వశాఖల పునర్విభజన

న్యూఢిల్లీ, ఆగసు 7:— కేంద్రమంత్రుల మంత్రిత్వశాఖలను పునర్విభజించడానికై తన పథకం యిప్పటికింకా పూర్తి కాలేదని, ప్రధాని నెహ్రూ నేడిచ్చట కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశంలో తెలియచేసినట్లు ఎరుకపడింది.

పార్టీ కృషికోసం ఐచ్ఛికంగా పదవీ విరమణ

ప్రధానసూత్రానికి కాంగ్రెస్ అగ్రనాయకుల ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 7:— కేంద్రంలోగాని, రాష్ట్రాలలోగాని అధికారంలో ఉన్న కాంగ్రెస్ అగ్రనాయకులుఐచ్ఛికంగా తమపదవులను వదలుకొని పార్టీ నిర్మాణంకోసం కృషిచేయాలన్న సూత్రాన్ని నేటి సాయంత్రం ఇక్కడ ప్రధాని నెహ్రూ వసతిగృహంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆమోదించినట్లు తెలుస్తున్నది.

అయితే ఈ సూత్రాన్ని పాటించి ముందు ఎవరుబైటికి వచ్చేదీ ఇంకాస్పష్టంకాలేదు.

కాకపోతే, మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్ మాత్రం, అందరికంటె ముందుగా పదవీబాధ్యతలను వదలుకొని పార్టీనిర్మాణ కార్యక్రమం చేపట్టడం తథ్యమని భావించబడుతున్నది.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశంలో బహుశా ఈ విషయంపై రేపు తిరిగి చర్చజరుగవచ్చు.

నేటి సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ మురార్జీదేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ కామరాజ్‌నాడార్, శ్రీ జగ్‌జీవన్‌రావ్, శ్రీ వై. బి. చవన్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీమతి ఇందిరాగాంధి పాల్గొన్నారు.

కీ॥ శే॥ మన్నె సత్యనారాయణమూర్తి (మాజీ జమీందారు) కొవ్వూరు.

నా తండ్రిగారు, మాజీ జమీందారు

శ్రీ మన్నె సత్యనారాయణమూర్తి

ది 31—7—63 బుధవారం ఉదయం గం. 4—45 లకు కీర్తిశేషులైరి.

ది 10—8—63 శనివారం పెద్ద కార్యం జరుపబడును.

బంధుమిత్రులకు ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

ఇట్లు,
మన్నె వెంకటనారాయణ,
కొవ్వూరు
ప. గో. జిల్లా.

లివర్ అండ్ స్ప్లీన్ (బల్ల) వారానికి 50% నివారణ. గొట్టం రు. 5-50. మూలవ్యాధి వారానికి 50% నివారణ. సీసా రు. 7—25. వి. పి. ల శేవు. పోస్టేజి వగైరా అదనం.
డాక్టర్ కె. పి. శాస్త్రి, హెచ్.ఎం.పి.
సరిపల్లె, గణపవరం పోస్టు, ప. గో.

ఉచితము! ఉచితము!!
తెల్ల మచ్చలు
1000 మంది రోగులకు ఒక సీసామందు ఉచితంగా యివ్వబడును. తీరపది యింగ్లీషులో వ్రాయుండి.
Shri Nath Chikitsalaya (G)
P.O. Lal Bigha (Gaya)

కాలెండర్లు
మా కొత్త ఆకర్షణీయమైన డిజైన్ల గల ఫొటో ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఏజంట్లు కావలెను. దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి:-
CHIDAMBARAM LITHO PRESS,
Post Box No. 43, SIVAKASI.

ఉన్మాద చికిత్స
ఒక రోజు మందు వలన శాశ్వతము కలుగును. ఏది రోజుల మందు వెల రు. 25/— మెంటల్ ఆయిల్ వెల రు. 8/—
కొంకసైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా
సౌభాగ్య విలాసం, ఉస్మాద్ చికిత్సాలయం, చౌక్ మైదాన్ ఖాన్, చార్‌మినార్
హైదరాబాద్—ఆం. ప్ర.

నోటిఫికేషన్
ప్రజలకు యిందు మూలమున తెలియపరచునదేమనగా, ఆంధ్ర జిల్లాలలో అనగా 1. శ్రీకాకుళం, 2. విశాఖపట్టణం, 3 తూర్పు గోదావరి, 4. పశ్చిమ గోదావరి, 5. కృష్ణా, 6. గుంటూరు, 7. నెల్లూరు, 8. చిత్తూరు, 9. కడప, 10. అనంతపూరు, 11 కర్నూలు జిల్లాలలో ది. 1—10—63 నుంచి 30—9—64 వరకు తీసికల్లు షాపుల అమ్మకం హక్కు ఆయా కలెక్టర్లచే గాని, వారి నామినీలచేగాని కలెక్టరు ఆఫీసులో ఆయా జిల్లాలకు ఎదుట తెలిపిన తేదీలలో ఉ. 11 గం. కు వేలం వేయబడును.
శ్రీకాకుళం, నెల్లూరు, అనంతపూర్ జిల్లాలు 19, 20 ఆగస్టు 63.
విశాఖపట్టణం, కర్నూలు జిల్లాలు 21, 22 ఆగస్టు 63.
తూర్పుగోదావరి, కడప జిల్లాలు 24, 25 ఆగస్టు 63.
ప. గోదావరి, చిత్తూరు జిల్లాలు 26, 27 ఆగస్టు 63.
కృష్ణా, గుంటూరు జిల్లాలు 30. 31 ఆగస్టు 63.
2. షాపులు తెరువబడు స్థలముల గురించిన వివరములు, పాట పెట్టువారు గమనింపవలసిన షరతులు వగైరా కలెక్టర్ల ఆఫీసులలోనూ, ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమీషనర్, గుంటూరు, డిస్ట్రిక్టు ప్రొహిబిషన్ ఆఫీసర్లు, రివిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, తహశీల్దార్ల ఆఫీసులలోను దొరకును. వాటిని ఆఫీసు వేళలలో ఆయా ఆఫీసులలో తెలుసుకొనవచ్చును.
కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్,
రివిన్యూబోర్డు,
(ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్),
హైదరాబాద్, 2—8—63.

రాష్ట్ర ప్రణాళిక ఖర్చుకు కేంద్రం సహాయం

ప్రణాళిక మంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 7:—ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం రు 360,000,000 ఖర్చిస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం సూచన ప్రాయంగా తెలియజేసింది.

ఈ సమాచారాన్ని ప్రణాళికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, వార్తా విలేఖరికి తెలియజేస్తూ ఈ ఏడాది రాష్ట్ర ప్రణాళికాఖర్చుల కేంద్రం ఇచ్చే మొత్తం పోగా, మిగిలిన రు. 140,000,000 రాష్ట్రం ఖర్చుపెట్టవలసి ఉన్నదన్నారు.

1964—65 సంవత్సరానికి రాష్ట్ర ప్రణాళికకై రు 650,000,000 ఖర్చు చేయవలసి రావచ్చని మంత్రి భావిస్తున్నారు.

మైసూరు తాత్కాలిక గవర్నర్

ఢిల్లీ, ఆగస్టు 7:— మైసూరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నిట్టూర్ శ్రీనివాసరావును మైసూరు తాత్కాలిక గవర్నరుగా రాష్ట్రపతి నియమించారు.

మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వడయార్‌కు విదేశాలలో పర్యటనకై రేపటినుంచి సెలవు మంజూరు చేయబడిన కారణంగా ఈ నియామకం జరిగింది.

జస్టిస్ హెచ్. హొంబెగౌడ మైసూరు హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తారు.

కుమ్మరిగుంట కేసులో ముద్దాయిల విడుదల

హైదరాబాద్, ఆగస్టు 7:— శ్రీకాకుళం జిల్లా కుమ్మరిగుంట పంచాయతీ అధ్యక్షుడు, గ్రామమున్‌సిఫ్ బలరామనాయుడిని, కనకాల అప్పలనాయుడిని ఇంకానలుగురిని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మిర్జా విడుదలచేశారు.

శ్రీకాకుళంలో సెషన్స్‌జడ్జి ఈ కేసుకు సంబంధించిన 21 మందిపై విచారణజరిపి మిగిలిన 15 మందిని విడుదలచేశారు.

శ్రీ శోభకృత నామసంవత్సర
శ్రావణ బహుళ తదియ
1963 ఆగస్టు 8, గురువారం
బహుళ తదియ ప 11—12వరకు
పూర్వాభాద్ర రా 9—47వరకు
శేష వర్జ్యం ఉ. 6—25 వరకు

జనసామాన్యోద్ధరణ

జన సామాన్యమునకు అభ్యుదయం చేకూర్చాలంటే లౌకిక విద్య వారికి గరపాలి. సకల ఆదర్శములనూ వారి అందుబాటుకు తేవాలి. పై తరగతులవారితో వారికి సమానత్వం ఘటింపజెయ్యాలి.- లౌకికజ్ఞానాన్ని కూడా మతంద్వారానే బోధించాలి.
— శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 8, గురువారం

పంచాయతీరాజ్ ఫలితాలు

అయిదు సంవత్సరాల క్రిందట ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ పథకంగాని, ఈ ఏడాది మొదటో ప్రారంభించిన గ్రామ వలంటీర్ దళాల పథకంగాని ఆశించినంతగా సత్ఫలితాలను సాధించలేకపోయాయని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మొన్న హైదరాబాదులో శాసనసభ్యుల ప్రాంతీయపరిశీలన శిబిరాన్ని ఉపక్రమిస్తూ ఆశాభంగం ప్రకటించారు.

విమానంరాక ఆలస్యమై అదే సభకు రెండుగంట లాలస్యంగా చేరిన కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి శ్రీ యస్. కె. దే గారికి ముఖ్యమంత్రి ప్రకటించిన ఈ ఆశాభంగం సంగతి తెలియలేదు. అకారాది అక్షరక్రమాన్ని బట్టే కాక అనేక నూతన కార్యక్రమాలను బట్టికూడా ఆంధ్రప్రదేశ్ అగ్రేసరత్వాన్ని ఆయన శ్లాఘించారు. ఆంధ్రనుగురించి తలంచినప్పుడెల్లా, మాట్లాడినప్పుడెల్లా, ఆయన రక్తనాళాల్లో నెత్తురు పొంగుతుందట. ఆంధ్రప్రదేశాన్ని గురించీ, శ్రీ సంజీవరెడ్డిగారిని గురించీ ఇతర రాష్ట్రాల్లో ఆయన ఎప్పుడూ గొప్పగా చెప్పుతూ వుంటారట.

మన రాష్ట్రంపేరూ మన రాష్ట్ర నాయకుని పేరూ ఈ రూపేణా ఇతర రాష్ట్రాల్లో మ్రోగడం సంతోషదాయకమే. కాని, ఏ ఘనకార్యాలను పురస్కరించుకొని ఈ ఖ్యాతి ఆంధ్రప్రదేశానికి వస్తున్నదో, అవి ఆశించిన సత్ఫలితాలు సాధించలేక పోయాయని శ్రీ సంజీవరెడ్డిగారే చెపుతున్నారు. అలాసాధించలేక పోవడానికి గల కారణాలను అన్వేషించి తెలుసుకొని లోపాలు దిద్దుకోడం ద్వారా విజయం సాధించాలని ఆయన హెచ్చరిక.

నిజమే.- నూతన కార్యక్రమాలను చేపట్టినంత మాత్రాననే ఘనతరాదు. ఆ కార్యక్రమాలను నిర్దుష్టంగా నిర్వహించడం కూడా చేతగావాలి. శ్రీ సంజీవరెడ్డిగారు ఇందు నిమిత్తమై ఆందోళన చెందడం శుభసూచకమే. కాని ఈ ఆందోళనకూడా నిర్దిష్టమైన కార్యరూపం దాల్చి కనిపించిన లోపాలను సత్వరం సవరణ చెయ్యగలిగినప్పుడే ప్రయోజనకారి అవుతుంది.

దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలో పంచాయతీ సంస్థలు నిర్వహించగల పాత్ర గొప్పదనడానికి సందేహం లేదు. ప్రజలను ఉత్సాహపరుస్తూ, వారిలో కార్యదీక్షనూ, సహకార ప్రవృత్తినీ మేల్గొలిపేటట్లయితే ఈ సంస్థలద్వారా ఎట్టి ఘనకార్యాలనైనా సాధించడానికి వీలుంది. ప్రజాప్రతినిధులుగా ప్రభుత్వాధికారం కూడ నిర్వహిస్తున్న ప్రజానాయకులపై దీని బాధ్యత విశేషంగా వున్నది.

అధికారంలోవున్న కాంగ్రెసు ప్రజలలోనిదే కనుక, ఆటు ప్రభుత్వపు జయాపజయాల వలెనే ఇటు పంచాయతీరాజ్ జయాపజయాలను కూడా కాంగ్రెసు పట్టించుకోకుండావుండడానికి వీలులేదు. పంచాయతీరాజ్ సంస్థలను విజయవంతం చెయ్యడానికి ప్రభుత్వ సహకారం కూడా పుష్కలంగా వుండడం అవసరం. ఇది అందవలసినంతగా అందుతూవున్నదో లేదో ముఖ్యమంత్రి గట్టిగా విచారించి తెలుసుకోడం అవసరం.

ప్రభుత్వ శాఖలను నిర్దుష్టంగా, అవినీతి దూరంగా పనిచేయించ గలిగితే, దాని సత్ఫలితాలు పంచాయతీరాజ్ సంస్థల వంటి వానిలోకూడా ప్రతిబింబిస్తాయి. పంచాయతీరాజ్ సంస్థల చేంబరును నిర్మించి దానితో సలహా సంప్రతింపులు జరపడానికీ, పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాల నింకా ఎక్కువగా ప్రసాదించి వాటిని మరింత పటిష్ఠం చెయడానికీ ప్రభుత్వం సుముఖంగా వుండడం సంతోషించదగిందే. కాని వానిచేత చక్కగా పనిచేయించాలంటే, ప్రభుత్వం మొదట తన వివిధశాఖలలోని లోటుపాట్లను సవరించుకోడం అత్యంతావశ్యకం.

అధికార వికేంద్రీకరణమనీ, సోషలిస్టు సమాజ నిర్మాణమనీ, పేదవర్గాలవారి ఉద్ధరణమనీ, నినాదాలు తరుచుగా చేయబడుతూనేవుంటాయి. కాని, సమాజంలో ధనికవర్గాలవారి ప్రాబల్యమే అవ్యాహతంగాసాగిపోతూ వున్నది. సహకార సంస్థల ప్రయోజనాలు సమాజంలో పలుకుబడిగల వర్గాలకూ, వ్యక్తులకూ మాత్రమే దక్కుతున్నాయి. ఇట్టి పరిస్థితులలో సోషలిస్టు సమాజస్థాపనం జరుగుతున్న దెక్కడ?

సహకార సంస్థలద్వారా ప్రజలకు అందే పరపతి సౌకర్యం కడచిన దశాబ్దిలో 3 శాతంనుంచి 22 శాతంకు పెరిగిందనీ, అలాగే సహకార సంస్థలకు రిజర్వు బ్యాంకుద్వారా సహకారనిధులు కొలదికోట్లనుంచి రు 150 కోట్లకు పెరుగగా, వ్యవసాయదారులకు సహకారసంస్థలద్వారా అందిన ఋణాలు 3 శాతంనుంచి 20 శాతంకు వృద్ధిచెందాయనీ లెక్కచెప్ప బడుతూవున్నది. కాని, ఈ ఋణాలు అత్యధిక భాగం ధనికుల నింకా ధనవంతులను చేయడానికి ఉపయోగపడినవేకాని పేదల నుద్ధరించడానికి కాదు.

ఇట్టివే అనేక వక్రధోరణులను పేర్కొనవచ్చును. పంచాయతీరాజ్ సంస్థలను విజయవంతంచేసి సత్ఫలితాలను సాధించాలంటే, శ్రీ సంజీవరెడ్డిగారు ఇట్టి వైపరీత్యాలనుండి సంఘాన్ని ఉద్ధరించడం ఎంతైనా అవసరం.

న్యాయమైన కోరిక

చంద్రలోక యాత్రకు రోదసీ నౌకలో తావు దొరకవచ్చునేమోగాని, ఆంధ్రప్రదేశ్‌లోని వైద్య కళాశాలల్లో, విశేషించి గుంటూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం లభించడం దుర్లభమే అనాలి.

ఈ సందర్భంలో మనరాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపనపత్రం సమర్పిస్తూ శ్రీ వి.ఆర్.జి.కె.యం. ప్రసాదుగారు వెలడించిన వివరాలనుబట్టి, ఈయేడు విశాఖపట్టణం, కర్నూలు వైద్య కళాశాలలకు వరసగా 500 మంది, 600 మంది విద్యార్థులు దరఖాస్తులు పెట్టుకోగా, గుంటూరు కళాశాలలోని 180 స్థానాలకు 2000 దరఖాస్తులు వచ్చినవట.

విశాఖపట్టణం కళాశాలలో నూటికి 60 మార్కులు లభించిన విద్యార్థులకూ, కర్నూలు కళాశాలలో నూటికి 50 మార్కులే లభించినవారికీ సీట్లు లభ్యపడగా, గుంటూరు కళాశాలలో మాత్రం నూటికి 70 మార్కులు వచ్చిన వారికికూడా ప్రవేశంలేకపోవడం గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి మండలాల ప్రజలు చేసుకున్న పాపమే అనవలెనా?

వైద్యకళాశాలలో సీటుకోసం కొన్నిచోట్ల ఏడువేలు మొదలుకొని పదివేల రూపాయలవరకు ముడుపులు చెల్లించుకుంటున్నారన్నది బహిరంగ రహస్యం. అయితే సమృద్ధిగా కలవారే అట్టి కట్నాలను సమర్పించుకుంటున్నారు. అందుకు చాలనివా రేమి కావాలి?

ముఖ్యంగా, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలకు కలుగుతున్న ఈ అసౌకర్యాన్ని గుర్తించి, శ్రీ ప్రసాదుగారు మరొక వైద్య కళాశాలను విజయవాడలో స్థాపించవలసినదిగా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నారు. న్యాయమే.

ఒకవేళ, కళాశాలకయ్యే ఖర్చు యావత్తు ప్రభుత్వమే భరించ లేకపోతే ప్రజలనుంచి తగిన విరాళాలను సేకరించడానికి పూనుకుంటామని కూడా వారు హామీ ఇస్తున్నారు. ఇది ఇంకా సహేతుకం.

లోగడ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో చూపిన శ్రద్ధనుబట్టి ప్రజాహితోద్యమాలపట్ల శ్రీ ప్రసాద్‌గారికి గల అభినివేశం తేటతెల్లం. వైద్య కళాశాల స్థాపనకు ప్రభుత్వం అంగీకరించిన పక్షంలో ఈ మూడుజిల్లాలలో ఇట్టి ప్రజాహిత తత్పరుల సహకారం తప్పక లభ్యం కాగలదు.

పశ్చిమ బెంగాల్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు నిర్ణయం

ఉభయప్రభుత్వాల అంగీకారం

కలకత్తా, ఆగస్టు 7:— పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్‌ల సరిహద్దు రేఖ నిర్ణయానికై ఉభయ ప్రభుత్వ సర్వే అధికారులు రెండురోజులు చర్చలు జరిపి ఒక అంగీకారం కుదుర్చుకున్నారు. ఉభయ భూభాగాల హద్దులకు చెందిన అన్ని ముఖ్య [illegible] ఒప్పందం కుదిరింది.

1964 ఏప్రిల్ నాటికి 1332 మైళ్ల పొడుగులవరిహద్దు రేఖనిర్ణయంపూర్తికాగలదు.

బెరుబారీ పాకిస్తాన్‌లో విలీనమైన దృష్ట్యా ఆ ప్రాంతానికి చెందిన సరిహద్దు రేఖ నిర్ణయం నిన్న జరిగింది. దాని తాలూకు ఒప్పందంపై పాకిస్తాన్ సంతకం చేసింది. ఇతర ప్రాంతాల సరిహద్దుల నిర్ణయ కృషి త్వరితం చేయాలనే విషయమై పాకిస్తాన్ అంగీకరించింది.

తిరుచిరాపల్లి, ఆగస్టు 7:— తిరుచ్చిలో 105 మందికి కలరా సోకి 23 మంది మరణించినట్టు స్థానిక ఆరోగ్యశాఖ ఉద్యోగి ప్రకటించారు. 71,000 మందికి ఇంజక్షనులు యివ్వబడినవి.

శీఘ్రగతిని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికీకరణ

—ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విశ్వాసం

హైదరాబాద్, ఆగస్టు 7:—

ఆంధ్రప్రదేశ్ త్వరితగతిని పారిశ్రామికవంతం కాగలదనే అకుంఠిత విశ్వాసాన్ని నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రకటించారు.

తగినంతగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావడం, పారిశ్రామికవేత్తలకు ఉదారంగా సదుపాయాలు కలుగజేయడంతో, తృతీయ ప్రణాళిక చివరలోగా పారిశ్రామికకళకళం ఆవిర్భవించగలదని ఆశిస్తున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

వ్యవసాయఉత్పత్తిలో రాష్ట్రం ఏమాత్రం వెనుకబడిలేదని, అధికోత్పత్తిసాధనకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని, ఈ సందర్భంగా కేంద్ర ఆహారశాఖతో సహకరించి వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు.

సాంద్ర వ్యవసాయ కార్యక్రమాన్ని విరివిగా విస్తరింపచేయాలని కేంద్రం నిర్ణయించిందని, ఈ రాష్ట్రంలో పది జిల్లాలను నిర్ణయించిందని శ్రీ రెడ్డి చెప్పారు.

తూర్పు గోదావరి జిల్లాలో రెండవ పంటగా ప్రత్తి పండించడంవల్ల ఎకరాకు రు. 400 నుంచి రు. 508 గిట్టుబాటయినట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అంతర్జాతీయ భావ సమైక్యతకు విదేశీ విద్యార్థుల కృషి

అవసరమని విశాఖ సభలో డాక్టరు గోపాలరెడ్డి సలహా

(మన విలేఖరి)

విశాఖపట్నం, ఆగస్టు 7:— ఇక్కడ ఆంధ్ర యూనివర్సిటీలో చదువుతున్న విదేశ విద్యార్థుల సంఘ సభలో కేంద్ర సమాచార శాఖ మంత్రి డాక్టరు గోపాలరెడ్డి సోమవారం ప్రసంగించారు. పరస్పర భావ సమైక్యతకు, సంస్కృతి వికాసానికి, అంతర్జాతీయ సామరస్యానికి విదేశీ విద్యార్థులు తోడ్పడాలని ఆయన అన్నారు. పరస్పరం చక్కగా అర్థం చేసుకొనేగలిగేందుకు, దేశీయ వసతి గృహాలలో విదేశీ విద్యార్థులు కలిసి మెలిసి ఉండడం అవసరమని కూడా శ్రీ రెడ్డి వచించారు.

అన్నిదేశాలనుంచి వచ్చి యిక్కడ చదువుకొంటున్న విద్యార్థులంతా తెలుగు భాష అభ్యసించాలని, యిక్కడి వారికి వారి దేశ భాషలు నేర్పాలని కూడ ఆయన సలహా యిచ్చారు.

అంతర్జాతీయ వసతి గృహాన్ని యిక్కడ నిర్మించే విషయం, విదేశ విద్యార్థుల అభ్యర్థన అనుగుణంగా ప్రయత్నంచేయగలనని కేంద్ర మంత్రి వచించారు.

ఈ సభకు వైస్‌చాన్సలరు డాక్టరు వి. ఎల్. నారాయణ అధ్యక్షత వహించారు. అప్పారావు కార్యకలాపాలు విదేశీ విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ సేతురామన్ నిర్వహించారు. సంఘ కార్యదర్శి కృతజ్ఞత చెప్పారు.

కెన్నెడీకి డిగోల్ లేఖ

వాషింగ్టన్, ఆగస్టు 7:— ప్రెసిడెంట్ డిగోల్ నుంచి గత ఆదివారం, ప్రెసిడెంట్ కెన్నెడీకి ఒక లేఖ చేరిందని నిన్న వైట్‌హౌస్ ప్రకటించింది.

అసంపూర్ణ జీవి డాక్టర్ వార్డ్

జీవితకథ మధ్యలోనే ఆగిపోయిన వైనం

లండన్, ఆగస్టు 7:—డాక్టర్ స్టీఫెన్ వార్డ్ అసంపూర్ణజీవితకథ నిజంగానే అసంపూర్ణంగా మిగిలిపోయింది. ఆయన జీవితం అసంపూర్ణంగా సమాప్తమైంది. ఆయన జీవితకథ అసంపూర్ణంగా మిగిలిపోయింది. సమాప్తంకాలేదు.

ఈ విషయం నిన్న లండన్‌పత్రిక 'డెయిలీ టెలిగ్రాఫ్' ప్రకటించింది. ఎనిమిది రోజుల కోర్టు విచారణకు ముందు 25,000 మాటలు మాత్రమే తన జీవిత చరిత్ర పేర డాక్టర్ వార్డ్ రచించారు.

డాక్టర్ వార్డ్ చిత్రాల అమ్మకంవల్ల అతని కోర్టు ఖర్చులు పోను 20,000 పౌండ్లు మిగులగలదని ఆ పత్రిక ప్రకటించింది.

సాలుకు 5000 పౌండ్లు పైచిలుకు డాక్టర్ వార్డ్ సంపాదిస్తారని కోర్టులో తేలినా చివరకు ఆయన నిద్రమత్తులో మరణించారు. జీవితచరిత్రలో 'నాకళాప్రియజీవితం' 'నేను వ్రాయాలని అందరూ కోరే సంగతులు' అని రెండుశీర్షికల క్రింద డాక్టర్‌వార్డ్ కొన్ని ముచ్చటైన విషయాలు వ్రాశారు.

కీలర్‌పై చిత్రం

అసంపూర్ణ జీవితకథ ఒటుంది ఫోటోగ్రాఫులు, టెలివిజన్ ఫిల్ములు, 'క్రిస్టిన్ కీలర్‌కథ' పేర తీయదలచిన చలనచిత్రంపై వచ్చే 'రాయల్టీ'లుకూడా వార్డ్‌ఆస్తిలో ఉన్నాయి.

క్రిస్టిన్ కీలర్‌పై తీయదలచిన చిత్రం తీసే అవకాశం ఉందా లేదా అని నేటికీ అనుమానాస్పదంగానే ఉన్నది. మిస్ కీలర్ స్నేహితులు ఆమె విరమించుకున్నట్లు చెబుతున్నారుగాని నిర్మాతలు తీస్తున్నామంటున్నారు. ఇప్పటివరకు డాక్టర్ వార్డ్ చిత్రాలలో 83 అమ్మకమై 10,049 పౌనులు రాబడి వచ్చింది. 87 ఇంకా అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి.

హరిజన విద్యార్థుల సహాయానికై రు 17,500

నల్గొండ జిల్లాకు రాష్ట్రప్రభుత్వంచే కేటాయింపు

హైదరాబాద్, ఆగస్టు 7:—హరిజనవిద్యార్థుల స్కాలర్‌షిప్పులకు, విద్యాసహాయానికి 1963—64కు నల్గొండజిల్లాకు రు.17,500 ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని నిన్న నల్గొండ జిల్లాపరిషత్తు ఆర్థిక, పన్నుల స్టాండింగ్‌కమిటీ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ కలెక్టర్ శ్రీ అల్లాయార్‌ఖాన్ తెలియజేశారు.

జిల్లాలోని రెండువేల హరిజన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయుడానికి కమిటీ తీర్మానించింది. వెనుకబడిన తరగతుల విద్యార్థుల స్కాలర్‌షిప్పులకు రు. 11,000 మంజూరు చేశారు. ఒక ఉపసంఘాన్ని నియమించారు.

1963—64 లో నల్గొండ జిల్లాలో రు. 25 లక్షలు జాతీయ పొదుపు క్రింద, రు. 3 లక్షలు ప్రీమియమ్ బహుమతిబాండ్ల క్రింద సేకరించదలిచామని, అందుకు అధికార్లు శక్తివంచన లేకుండా కృషిచేయాలని శ్రీ అల్లాయార్‌ఖాన్ విజ్ఞప్తి చేశారు.

విద్యా స్టాండింగ్ కమిటీ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ, ఇంతవరకు పూర్తికాని పూర్వపు జిల్లాబోర్డు పనులకు రు. 3,330 లు మంజూరైనదని కలెక్టర్ చెప్పారు.

వర్గేల్ గ్రామంలో ప్రత్యేక గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం నిర్వహించబడింది. పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ సి. రామకృష్ణారెడ్డి శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. గ్రామాల అభివృద్ధికి రక్షణ, శ్రామిక బ్యాంకులు నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ నారాయణరెడ్డి శిబిర లక్ష్యాలను వివరించారు. బ్లాక్ కార్యక్రమాలను వివరించే ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు.

ఆయుర్ వృద్ధి రహస్యం

(మన విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 7 :— ఎప్పటికప్పుడు ఆరునెలలు మాత్రమే తాను జీవించగలననుకొంటూనే, దశాబ్దాలు గడిచిపోయినవని, ఆ విశ్వాసమే తన జీవితంలో విజయాన్ని సాధించగలిగిందని నిన్న ఇక్కడ గుజరాత్‌గవర్నర్ శ్రీ మెహదీ నవాజ్‌జంగ్ పేర్కొన్నారు. ఆరునెలలకు మించి జీవించననే భావంతో ఆ స్వల్ప వ్యవధిలో శక్తివంచన లేకుండా కర్తవ్య నిర్వహణకు పూనుకొంటూ వచ్చానని, తన జీవితంలో పంచవర్ష ప్రణాళిక ఒంటూ ఎన్నడూ లేనేలేదని విదేశీ సహాయక ప్రదర్శన సందర్భంగా ఆయన వివరించారు. స్వల్ప వ్యవధికి పథకాలను రూపొందించుకొని, అనిర్దిష్ట గడువులో శక్తివంచన లేకుండా వాటి విజయానికి కృషి చేయాలని విద్యార్థులకు సలహా ఇచ్చారు.

రాజా బహదూర్ వెంకటరామరెడ్డి

జన్మదినోత్సవ సభలో పలువురి ప్రముఖుల జోహార్లు

హైదరాబాద్, ఆగస్టు 7:— స్వర్గీయ రాజా బహదూర్ వెంకటరామరెడ్డి 94 వ జన్మదినోత్సవాన్ని నారాయణగూడా బాలికల హైస్కూలులో రాజా బహదూర్ వెంకటరామరెడ్డి మహిళా కళాశాల, బాలికల మల్టిపర్పస్ హైస్కూలు, హాస్టల్ వారు జరిపారు. మేయర్ శ్రీమతి కుముదినీదేవి అధ్యక్షతవహించారు. శ్రీమతి శాంతాబాయ్, శ్రీమతి సుభద్ర, కుమారి కల్పలత, సుభద్రలు, రాజా బహదూర్‌కు జోహార్లర్పించారు. స్త్రీవిద్యావ్యాప్తికి ఆయన చేసిన సేవ గణనీయమైనదని మేయర్ శ్రీమతి కుముదినీదేవి ప్రస్తుతించారు.

శ్రీ మాడపాటి హనుమంతరావు కూడా హాజరైనారు.

రాజా బహదూర్ విగ్రహానికి పూలమాల వేయబడింది. శ్రీ పి. నరసింహారెడ్డి వందన సమర్పణ చేశారు.

మాస్కో ఒడంబడికపై శ్రీ నెహ్రూ సందేశం

ప్రావ్దా ప్రకటన

మాస్కో, ఆగస్టు 7:— అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికపట్ల హర్షాన్ని వెలిబుచ్చుతూ ప్రధాని నెహ్రూ పంపిన సందేశాన్ని 'ప్రావ్దా' పత్రిక మొదటిపేజీలో ప్రకటించింది.

ప్రపంచ యుద్ధంవల్ల ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితిని తొలగించడానికి మాస్కో ఒడంబడిక తొలిచర్య కాగలదని, నిరాయుధీకరణ సాధనకు ఇది తోడ్పడవచ్చనేమాట నిజమే అయినా, ఒడంబడిక ప్రముఖ సంఘటన అని ప్రధాని నెహ్రూ తన సందేశంలో పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో వరదలు

బాధితులసంఖ్య లక్షకుపైగా వున్నట్టు వార్త

లక్నో ఆగస్టు 7:— గోరక్‌పూర్ జిల్లాలో నదులనీటి మట్టం క్రమక్రమంగా హెచ్చుతున్నది.

వారి గండక్ తదితర నదులకు వరదనీరు ఎగిసింది. పథార్నుపర్దా బారీ గండక్‌నది నీటిమట్టం మూడు వందలఅరవైఆరు అడుగులకు పైగా ఉంది. అయితే చోటీ గండక్‌నదినీటి మట్టం హెచ్చలేదు. 318. 2 అడుగులు.

754 గ్రామాలు, 1,25,644 ఎకరాల భూమి, 1,29,679 మంది జనానికి వరదలవల్ల ఏదో కొంత దెబ్బతగిలినటుల ఇప్పటివరకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

కేరళలో బస్సురేట్ల తగ్గింపునకు నిర్ణయం

త్రివేండ్రం, ఆగస్టు 7:— సాధారణబస్సుల కనీసరేట్లు తగ్గించడానికి కేరళ ప్రభుత్వం నిర్ణయించింది. బస్సురేట్లు పెరుగుదలపట్ల ప్రజలు, కాంగ్రెసువాదులు, ఆందోళనవ్యక్త పర్చి, వాటిని తగ్గించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ఐశ్వర్యాభివృద్ధికి భారీపరిశ్రమల స్థాపన ముఖ్యం

ధనికులు దేశక్షేమందృష్ట్యా ముందుకు రావాలని గుంటూరులో శ్రీ ధర్మతేజ ప్రబోధం

గుంటూరు, ఆగస్టు 7:— ఆంధ్రప్రదేశ్‌లోపారిశ్రామికాభివృద్ధికికృషిచెయ్యడానికి తాను కృతనిశ్చయుడయినానని, ఆ ఆశయ సంసిద్ధికి ధనికులు ముందుకువచ్చి సహకరించవలసినదని, తన పథకాలకు, అభిప్రాయాలకు ప్రోత్సాహమిచ్చి రాష్ట్రం అభివృద్ధికి తోడ్పడవలసిందని ప్రముఖ పారిశ్రామికవేత్త, జయంతి షిప్పింగ్ కంపెనీ చైర్మన్ డాక్టరు జయంతి ధర్మతేజ యిక్కడ విజ్ఞప్తిచేశారు.

భారత వాణిజ్యమండలి మొన్నరాత్రి తనకు స్వాగతమిచ్చిన సందర్భంలో సమాధానమిస్తూ శ్రీ ధర్మతేజ పైవిధంగా అభిభాషించారు.

శాసన సభ్యుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రసంగిస్తూ ఆంధ్రరాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి కావలసినన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం దగ్గరనుంచి సరైన ప్రోత్సాహం లభించడంలేదన్నారు. గుంటూరులో పరిశ్రమలను స్థాపించవలసిందిగా ఆయన శ్రీ ధర్మతేజను కోరారు.

వాణిజ్యమండలి అధ్యక్షులు డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు ప్రధాన అతిథికి స్వాగత వాక్యాలు పలికారు.

స్టేట్‌బ్యాంకి డైరెక్టర్ శ్రీ మద్ది సుదర్శనం శ్రీ ధర్మతేజను సభికులకు పరిచయం చేస్తూ విద్యుత్ సరఫరా చాలినంతలేక ఆంధ్రలో పరిశ్రమలు కుంటుపడుతున్నవని చెప్పారు. విద్యుత్ రేట్లుకూడా పెరిగినవన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పవలసిందిగా ఆయన శ్రీధర్మతేజను కోరారు.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు (యం. పి.) తన ప్రసంగంలో శ్రీ ధర్మతేజ విద్వత్కుటుంబానికి చెందినవాడని, ఈయన కుటుంబంవారు దేశభక్తి పరాయణులని, మత, సంఘసంస్కర్తలని తెలియజేశారు. పిమ్మట శ్రీ తెల్లాకుల జాలయ్యకూడా ప్రసంగించారు.

డాక్టర్ ధర్మతేజ తన సమాధానంలో వ్యాపారస్థులు భారీపరిశ్రమలను గురించి స్థాపించే విషయమై శ్రద్ధగాఆలోచించవలసిందనికోరారు. కేవలం చిన్న పరిశ్రమలను స్థాపించడంతో సంతృప్తి చెందితే ప్రయోజనం లేదన్నారు. విస్తారంగా పెట్టుబడిధనం కావలసి వున్నదని ఆయన సూచించారు. ప్రభుత్వం ఏమిచెయ్యాలి, ఏమి చెయ్యకూడదు అనే విషయం అటుంచి, ప్రతివారు దేశాన్ని అభివృద్ధి చెయ్యాలన్న బాధ్యత తను గుర్తించాలని వక్కాణించారు. ప్రభుత్వ సహాయం అపేక్షించకుండా ప్రజలే దీక్షవహించి స్కీములను అమలుపరచి కొనసాగించాలని ప్రబోధించారు.

ఆయన తనషిప్పింగ్ కార్పొరేషన్ పనిచేస్తున్న తీరును గురించి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి వినియోగించేనిమిత్తం ఏటా కోటిరూపాయలు రిజర్వుచేయడానికి వీలుగా తమ పథకం రూపొందించానని ఆయన వివరించారు.

రామగుండం హైడ్రో—ఎలెక్ట్రిక్ ప్రాజెక్టును గురించిఆయన చెబుతూ దానికి 17—19 కోట్ల రూపాయల ఖర్చు కాగలదన్నారు. ఆ ప్రాజెక్టువల్ల రెండు లక్షల కిలోవాట్ల విద్యుత్ సరఫరా కాగలదన్నారు. తాను రాష్ట్రప్రభుత్వానికి అప్పగించే నిమిత్తం ఆ ప్రాజెక్టును తలపెట్టానని వెంటనే ప్రభుత్వం డబ్బు యివ్వనక్కరలేకుండా ప్రాజెక్టుఫలితం అనుభవంలోకి వచ్చినతరువాత లాభాలలోనుంచి 15 ఏళ్ళలో వాయిదాలమీద యివ్వడానికి వీలుగా ఉద్దేశించానని ఆయన వాక్రుచ్చారు.

ధనికులుకూడా దేశక్షేమంకోరేవారని, వారు తమధనం స్వార్థరహితంగా దేశాభ్యుదయం నిమిత్తం వినియోగించేవారని తాను నిరూపించదలచానని శ్రీ ధర్మతేజ వక్కాణించారు.

తాను పదునారేళ్ళు విదేశాలలో వుండి భారతదేశానికివచ్చి, పారిశ్రామిక రంగంలో ప్రవేశించదలచినప్పుడు దేశంలో ప్రభుత్వరంగం, ప్రయివేటురంగం అని రెండుగా వున్నవనిచెప్పారు. ఆగర్భ శ్రీమంతులు, దరిద్రనారాయణులు దేశంలో వున్నారన్నారు. ఉభయులు పరస్పరం అనుమానంతో వ్యవహరిస్తుండేవారు. ప్రభుత్వప్రయివేటు రంగాలమధ్యవున్న విపరీతమైన వ్యత్యాసాన్ని తొలగించడం అవసరమని తనకు తోచినదని పలికారు. అప్పుడుగాని భారతదేశం పురోగతి సాధ్యంకాదనిపించింది. అప్పుడుగాని ప్రజలు తమ బాధ్యతను గుర్తించరు ప్రజల సహకారం లేకుండా ప్రభుత్వం విశేషంగా సాధించగలిగేదీ కూడాలేదు.

మండలి కార్యదర్శి శ్రీ పి. మృత్యుంజయరావు వందన సమర్పణ చేశారు.

ఇటీవల తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న శ్రీ జయంతి ధర్మతేజకు యిక్కడ వర్తక ప్రముఖులు, మిత్రులు ఘనస్వాగతమిచ్చారు. ఆయన పారిశ్రామికవాడను సందర్శించారు.

ఎస్టేటు ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు, శ్రీ ఎ. వాసుదేవరావు ఆయనకు స్వాగత మిచ్చి అక్కడ జరుగుతున్న అభివృద్ధిని తెలియజేశారు. తరువాత ఆయన ఈస్ట్‌ఇండియా టుబాకో కంపెనీకికూడా వెళ్లారు. అక్కడ శ్రీ కె. ఎస్. ప్రకాశరావు టుబాకో డ్రైయింగ్ యంత్ర పనిచేసే తీరుచూపారు. పిమ్మట శ్రీ ధర్మతేజ జ్యూట్‌మిల్స్ డైరెక్టర్ శ్రీ మురారిలాల్ ధువల్లను చూశారు. ఆయనతో ఆంధ్రలో జ్యూట్ పరిశ్రమను గురించి చర్చించారు. ఎగుమతి వ్యాపారం గురించి తెలుసుకున్నారు.

విజయవాడలో క్షేత్రయ్య సారస్వత సమావేశం

11 వ తేదీన ఏర్పాటు

విజయవాడ, ఆగస్టు 7:— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పక్షాన క్షేత్రయ్య సారస్వత సమావేశం ఇక్కడ ఈనెల 11 న సాయంకాలం అయిదుగంటలకు రైల్వేమిల్లర్స్ హాలులో శ్రీ విస్సా అప్పారావు అధ్యక్షతన జరుగుతుందని కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రకటిస్తున్నారు. ఉపన్యాసాలు : 'క్షేత్రయ్య—సంగీతం'—శ్రీ వి. రజనీకాంతరావు, 'క్షేత్రయ్య—తెలుగు నుడికారాలు'—శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, 'క్షేత్రయ్య—తెలుగు పదకవిత్వం'—శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, 'క్షేత్రయ్య—శృంగారం'—శ్రీ దివాకర్ల వెంకటావధాని.

కుమారి జయశ్రీ నాట్య ప్రదర్శనంఉంటుంది.

ఏథెన్స్, ఆగస్టు 7:— అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై తాను సంతకం చేస్తానని నిన్నరాత్రి గ్రీక్ ప్రభుత్వం ప్రకటించింది.

'నిరంకుశ పరిపాలనను ప్రతిఘటించాలి'

—రాజాజీ సూచన

బెంగుళూరు, ఆగస్టు 7:—

భారత రాజ్యాంగానికి ప్రతిపాదించనున్న 17 వ సవరణ ఆమోదించబడితే ప్రాథమిక హక్కులన్నీ రద్దయిపోయినట్లే కాగలదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారిగారు హెచ్చరించారు.

ప్రాథమిక హక్కులు అనుల్లంఘనీయమైనవని, ప్రభుత్వం చేస్తున్నదని ప్రాథమికంగా తప్పనీ రాజ్యాంగంలోని మాటలకే మితిమీరిన ప్రాధాన్యమిచ్చి అసలు రాజ్యాంగం ఆంతర్యానికే పూర్తిగా భంగం కలిగించే విధంగా ప్రభుత్వం ప్రవర్తించడం నైతికంగా తప్పనీ శ్రీమాన్ రాజగోపాలాచారి స్పష్టీకరించారు.

ప్రభుత్వం ఈనాడు రాజ్యాంగ ప్రథమలక్ష్యాలనే నాశనం చేస్తున్నదని ఆయన విమర్శించారు.

అఖిలభారత వ్యవసాయదారులసమాఖ్య, మైసూర్‌రాష్ట్ర స్వతంత్రపార్టీ ఆధ్వర్యాన జరిగిన దక్షిణరాష్ట్రాల 17.వ సవరణ మహాసభలో ప్రసంగిస్తూ రాజాజీ ప్రభుత్వం నిరంకుశ పరిపాలనను ప్రతిఘటించ వలసిందిగా ప్రజలను ఉద్బోధించారు. ఆందోళన, ప్రదర్శనలు జరిపి, 17.వ. సవరణకు నిరసనగా ప్రభుత్వానికి 'పిటిషన్'లు పంపుకోవాలని సూచించారు. ప్రాథమిక హక్కులలో నిరంకుశంగా జోక్యం చేసుకుంటే ప్రజలు సహించరాదన్నారు.

స్వతంత్రపోరులముగా మనం స్వాతంత్ర్యం దక్కుతుందాలేదా అని అనుక్షణం భయ సందేహాలకు లోనవుతూ బ్రతుకవలసిందేనా అని రాజాజీ ప్రశ్నించారు.

అన్నిని స్వాధీనం చేసుకునే హక్కును పొందినా 17.వ.సవరణక్రింద ఆహక్కులను ప్రభుత్వం అమలుజరుపదని ప్రధాని ప్రజలకునచ్చచెప్ప చూస్తున్నారని, ఈ సవరణ ప్రకారం కొలుకిచ్చిన ఏ చిన్న కొండ అయినా ఎప్పుడు ఎంత పరిహారమిచ్చినా ప్రభుత్వమునకే చెందగలదని ఇది దారుణమని శ్రీ రాజగోపాలాచారి తీవ్రంగా విమర్శించారు.

'కాంగ్రెస్ వాదులు బయటపడి వివాదాలు తేల్చుకోవాలి'

శ్రీ రాజగోపాలాచారి సూచన

బెంగుళూరు, ఆగస్టు 7:—కాంగ్రెస్‌వాదులు తమకీచులాటలు 'ముసుగులోగుద్దులాట'లుగాకాక బహిరంగంగా ప్రజానీకంఎదుట ఉంచి పోరాడుకొనడం అవసరమని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారిగారు నిన్న ఇక్కడ ఒక బహిరంగసభలో సూచించారు.

'వారిలోవారే కీచులాడుకుంటే దేశానికి సంబంధించిన వారి వ్యవహారాలలో ఏ మేమి అవకతవకలున్నదీ బైటికిరావు. తమ కుళ్ళునంతటినీ బయటపెట్టుకోవద్దని ప్రధాని, హోంమంత్రి కాంగ్రెస్‌వాదులను హెచ్చరించడంలో నిమగ్నులైఉన్నారు. అంటే కుళ్ళుకడిగివేయకుండా ఆలాగే అట్టిపెట్టుకోవా లనేగా దీనిఅర్థం? లేదా దేశాన్ని పాలిస్తున్న కాంగ్రెస్‌వాదుల వ్యవహారా లేమైనా శుద్ధవహౌతా యనే ఆశ ఉన్నదా?

కుళ్ళిపోయిన పండును వారాలతరబడి దాచినంతమాత్రాన అది కుళ్ళ లేదని అర్థంకాదు, కుళ్ళు, దుర్వాసన అక్కడ వుండవేఉంటాయి. ఎటొచ్చీ ప్రజలను మాత్రమే కొంతకాలం భ్రమలో ఉంచగలుగుతారు. అయితే దీనివల్ల ప్రయోజనం ఏమీ ఉండదు. అందుచేత కాంగ్రెస్‌వాదులు వొళ్ళునొక్కుకుంటూ లోలోపల పోరాడుకునే కంటె బయటపడి పోట్లాడుకొనడం ఉత్తమం' అని రాజాజీ వక్కాణించారు.

'ఈ కీచులాటలవల్ల కాంగ్రెస్‌సంస్థ పూర్తిగా కుళ్ళిపోయిందనే మాట ఋజువయింది కనుక ఆ పార్టీ ప్రభుత్వాన్ని తొలగించడ మొక్కటే ప్రజల ఉత్తమకర్తవ్యం' అని శ్రీమాన్ రాజగోపాలాచారిగారు సూచించారు.

'అక్టోబర్ తర్వాతనే వేరుసెనగపంట'

శ్రీకాకుళం, విశాఖ ప్రాంతాల మిల్లర్ల సూచన

హైదరాబాద్, ఆగస్టు 7:— అక్టోబర్ నెలాఖరు తర్వాతనే వేరుసెనగ పంట సిద్ధం కావాలని శ్రీకాకుళం, విశాఖ ప్రాంతాల వేరుసెనగ మిల్లర్లు తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల సమాఖ్య నేడిక్కడ విడుదల చేసిన ప్రకటనలో వేరుసెనగకాయలు బాగా తయారయిన తర్వాతనే మొక్కలను పీకాలని, ఆ జిల్లాల మిల్లర్లు తీర్మానించారని పేర్కొన్నారు. అట్టి వేరుసెనగకాయలు మంచి బాగా నూనె దిగుబడి కాగలదని వారభిప్రాయపడ్డారు.

ఈ ఫెడరేషన్ సోమవారం సమావేశమై శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు మృతికి సంతాప తీర్మానం చేశారు.

మాస్కో, పెకింగ్‌లమధ్య తిరిగి కొత్త విభేదాలు

ఆఫ్ఘనిస్తాన్, చైనాల సరిహద్దు ఒడంబడిక ఫలితంగా తలఎత్తే సూచన

లండన్, ఆగస్టు 6:— ఆఫ్ఘనిస్తాన్, చైనాల మధ్య సరిహద్దు ఒడంబడిక కుదిరిన ఫలితంగా మాస్కో పెకింగ్‌ల మధ్య కొత్త విభేదాలు రేకెత్తే అవకాశం కలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

చైనా ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య వున్న సరిహద్దు రష్యాకు ఆనుకొని వుంది. ఇంతవరకు ఈ సరిహద్దు రేఖను సరిగా నిర్ణయించలేదని చైనా వాదించిన ఫలితంగానే సంప్రతింపులు జరిగి ఒడంబడిక కుదుర్చుకోవడం జరిగింది.

ఆఫ్ఘనిస్తాన్ ఆనుకొనివున్న రష్యాలో కూడా తమ సరిహద్దు నిర్ణయం కాలేదని పెకింగ్ భావిస్తూవుంది. సింకియాంగ్‌లో మైనారిటీ జాతులవారు నివసిస్తున్న ప్రాంతాలకు రష్యా చైనా సరిహద్దు దూరంగా లేదు. చైనీస్ సేనలతో సింకియాంగ్‌లోని మైనారిటీ జాతులవారు ఇటీవల తీవ్రంగా సంఘర్షణలు కొనసాగించినట్లు వార్తలు వస్తున్నాయి. తిరుగుబాటుదార్లను రష్యన్‌లు బలపరచి సహాయాన్ని అందజేసినట్లుకూడా వార్తలు వచ్చాయి.

గెరిల్లాల శిక్షణకు పాకిస్తాన్ సన్నాహాలు

లండన్, ఆగస్టు 7:— గెరిల్లా పోరాట పద్ధతులలో పౌరులకు శిక్షణ యివ్వాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నట్లు లండన్ 'డెయిలీ టెలిగ్రాఫ్' పత్రిక ప్రకటించింది. గెరిల్లాల శిక్షణకు ఎక్కువ ఖర్చు వుండదని, చాల కొద్ది ఖర్చుతో భారతసైన్యం రెట్టింపు అయినప్పటికీ, ఇండియాతో సమానంగా సైనికశక్తిని పెంపొందించడానికి వీలుండగలదని పాకిస్తాన్ భావిస్తున్నది.

ప్రారంభంలో మాజీ సైనికులకు మాత్రమే గెరిల్లా సైనికుల శిక్షణకు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రయత్నించగలదట. దీనివల్ల అమెరికానుండి ఆయుధ సహాయం తగ్గినప్పటికీ సైనికపాటవం తగ్గకుండా చూడవచ్చునని పాకిస్తాన్ భావిస్తున్నది.

చైనానుండి ప్రమాదంలేదని భావిస్తున్న తరుణంలో పాకిస్తాన్‌కు సైనిక సహాయం తగ్గించగలమని అమెరికా పాకిస్తాన్‌కు తెలియజేసిందని 'డెయిలీ టెలిగ్రాఫ్' వెల్లడిచేసింది. రెండు ప్రపంచ యుద్ధాలలోను శౌర్యసాహసాలు ప్రదర్శించిన పంజాబీలు, పఠానులు, బలూచీలు, ప్రాంచీలు మొదలైన జాతులకు చెందిన మాజీ సైనికులకుగెరిల్లా శిక్షణ యిస్తారట. (నాఫెన్)

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ విధానాలకు టిటో ప్రశంస

బియోని, ఆగస్టు 7:— సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ అనుసరించే విధానాలు ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు అభ్యుదయకాముకులైన ప్రజలను చాలమందిని ఆకర్షిస్తున్నవని యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో తన సందేశంలో అభినందించారు.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ 60 వ వార్షికోత్సవ సమయంలో సందేశాన్ని పంపుతూ అభ్యుదయకాముకులైన ప్రజలు నిర్ణయాత్మక పాత్రను నిర్వహించే సమయం ఆసన్నమయినదని టిటో పేర్కొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరల పరిశీలన

సాంకేతిక నిపుణులసంఘం నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 6:—నిత్యావసర వస్తువులకు నిర్ణయించినధరలను పరిశీలించడానికికేంద్ర ప్రభుత్వం ఒక సాంకేతిక నిపుణుల సంఘాన్ని నియమించింది. మొదట ఈ సంఘం 9 రకాల ధరలను పరిశీలిస్తుంది.

ఇందులో ఆరోగ్య, రక్షణ, ప్రణాళికాశాఖ ప్రతినిధులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు వుంటారు. ఈ సంఘం ప్రస్తుత ఆర్థికసంవత్సరం ముగిసేవరకూ పనిచేస్తుంది.

జమ్నాలాల్ బజాజ్

హైద్రాబాద్ సభలో శ్రీ సంజీవరెడ్డి జోహార్లు

హైదరాబాద్, ఆగస్టు 7:— జాతీయోద్యమ రథచోదకులలో ఒకరు, గాంధీజీకి సన్నిహిత సహచరుడు అయిన స్వర్గీయ శ్రీ జమ్నాలాల్ బజాజ్‌కు నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జోహార్లర్పించారు.

నిజామ్ కాలేజీక్లబ్‌లో జరిగిన బజాజ్ ఎలెక్ట్రికల్స్ రజతోత్సవాలకు ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.

సేవాగ్రామ్‌ను సందర్శించిన ప్రతిజాతీయ నాయకుడు జమ్నాలాల్ బజాజ్‌కు ఆతిథిగా ఉండడం జరిగేదని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదరణ, ఆప్యాయతతో అందరి హృదయాలను చూరగొనేవారన్నారు.

పారిశ్రామిక రంగంలో శ్రీ బజాజ్ గణనీయమైన విజయాలను సాధించారన్నారు.

శ్రీ రామకృష్ణ బజాజ్ సమర్పించిన నివేదిక గర్వకారణమైనదని, దేశంలోనే విద్యుచ్ఛక్తి పరికరాలు ఉత్పత్తిచేసుకో వలసిన సమయమాసన్నమైనదని ఆయన పేర్కొన్న విషయం అక్షరాలా యదార్థమైనదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ బజాజ్ తనవ్యాపార సంస్థల స్థాపన విషయంలో ఆంధ్ర ప్రదేశ్‌ను కూడా చేర్చినందుకు ముఖ్యమంత్రి హర్షాన్ని వెలిబుచ్చారు. బజాజ్ ఎలెక్ట్రికల్స్ జయప్రదంగా సేవచేయాలని ఆశీర్వదించారు.

బజాజ్ ఎలెక్ట్రికల్స్ సాధించిన విజయాలను శ్రీ రామకృష్ణ బజాజ్ వివరించారు. రక్షణావసరాలను సరఫరా చేస్తున్నామని, వారికై ప్రత్యేక పరికరాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

విదేశీ మార్కెట్లకుకూడా సరుకును ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రిని శ్రీ బజాజ్ ప్రశంసించారు. మార్కెటింగ్ మేనేజర్ శ్రీ సోని వందన సమర్పణచేశారు. అతిథులకు తేనీటి విందు చేశారు. శ్రీ పి.వి. జి.రాజు,డాక్టర్ లక్ష్మీ నరసయ్య, శ్రీ జె.వి. నరసింగరావు ప్రభృతులు హాజరైనారు.

త్రివేండ్రం, ఆగస్టు 7:— కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్ నేడు విమానంలో ఢిల్లీకి బయలుదేరారు. అక్కడ 9, 10 తేదీలలో జరిగే ఏ. ఐ. సి. సి. సమావేశాలకు హాజరై, 11 న త్రివేంద్రంకు తిరిగివస్తారు.

ఇండియా హిందూరాజ్య విస్తరణ కోరుతున్నదట

—అయూబ్‌ఖాన్ అక్రమ ఆరోపణ

కరాచీ, ఆగస్టు 7:— హిందూమతం వ్యాపించిన ప్రాంతాలన్నిటిపైన తన పలుకుబడిని, ప్రాబల్యాన్ని వ్యాప్తి చేయడమే భారతదేశం లక్ష్యమనీ పొరుగురాజ్యాలపట్ల ఇండియాకు శాంతియుతమైన ఉద్దేశ్యాలులేవని పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ అయూబ్‌ఖాన్ ప్రసంగించారు.

క్వెట్టాలో జరిగిన ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో మాట్లాడుతూ భారత నాయకులు పొరుగు దేశాలతో శాంతి స్నేహాలు నెరపే ఉద్దేశ్యం కలిగిలేరన్నారు.

హిందూమతం వ్యాపించిన ప్రదేశాలన్నీ తన ప్రాబల్యం వ్యాపింప చేయాలని కలలు కంటున్న ఇండియా హిందూకుష్ పర్వతాల నుంచి ఇండోనీసియాలోని మీకాంగ్ నదివరకు కన్నువేసి ఉంచిందని ఆయూబ్ వివరించారు.

శ్రీ దెహ్లవీ ప్రసంగం

సోమాలియా నుంచి ఇండోనీసియా వరకు వ్యాపించి అగ్రరాజ్యంగా కుదుర్కోనడమే ఇండియా ఉద్దేశ్యమని సమైక్య అరబ్ రిపబ్లిక్‌లో పాక్ రాయబారి శ్రీ ఎస్. కె. దెహ్లవీ ఆరోపించారు.

ఇన్నేళ్ళుగా తానై ప్రకటిస్తూ వచ్చిన ప్రతి సూత్రాన్నీ ఇండియా ఉల్లంఘించినదని యుద్ధోన్మాద వైఖరితో ప్రవర్తిస్తున్నదనీ ఆయన విమర్శించారు.

సామ్రాజ్యవాద, నూతన వలసతత్వ విధానాలతో చుట్టుప్రక్కల చిన్నరాజ్యాలను ఆక్రమించడమే ఇండియా అంతర్యమని శ్రీ దెహ్లవీ దుర్భాషలాడారు.

మిత్రరాజ్యసమితి, బాండుంగ్ సమావేశం, ఇస్లామిక్ సిద్ధాంతాలు ఆదర్శంగా శాంతియుత పరిష్కారవిధానమేపాకిస్తాన్ అనుసరించగలదన్నారు.

1958 నుంచీ బోనస్

ఇప్పించవలసినదిగా చెరుకు రైతుల కోరిక

హైదరాబాద్, ఆగస్టు 7:— చెరుకు రకాన్నిబట్టి, పంచదార దిగుబడినిబట్టి చెరుకుధరను నిర్ణయించాలనీ, 1958 నవంబరు నుంచి నాలుగు పంటలకు బోనస్ ఇప్పించాలనీ, చెరుకు రైతులు నిన్న కోరారు.

చెరుకు రైతుల,చక్కెర మిల్లుల ప్రతినిధుల, వ్యవసాయశాఖ డైరెక్టరు కార్యాలయంలో, నిన్న జరిగిన సంయుక్త సమావేశానికి ఈ కోరికలు సమర్పించబడ్డాయి. చెరుకు రైతుల యోగక్షేమాలు విస్మరింపబడుతున్నాయని సమావేశంలో తెలియజేశారు.

కాన్పూరులోని జాతీయ చక్కెర సంస్థ డైరెక్టరు శ్రీ ఎస్. ఎన్. గండురావు ఈ సమావేశానికి హాజరయారు.

కోరికలు లాభసాటికాదు

అట్టి కోరికలు లాభసాటి కాదని[illegible]కు చక్కెరమిల్లుల తరఫున శ్రీ ఎం. హరిశ్చంద్ర ప్రసాద్ చెల్లూరి చక్కెర మిల్లుల తరఫున శ్రీ బి. వెంకటరత్నం, సామర్లకోట మిల్లుల తరఫున శ్రీ ఎం. జి. కుమార్ సమావేశంలో వాదించారు. అదిగాక బెల్లం ధరలు పెరిగిపోతున్నవనీ, అందువలన చక్కెర ఉత్పత్తికి దెబ్బతగిలే అవకాశం కలదనీ వివరింపబడినది.

శ్రీ కె. వి. కొండలరావు, శ్రీ భావనాచారి, శ్రీ వి. సూర్యారావు ఈ ముగ్గురితోకూడిన ప్రతినిధివర్గం నిన్న ఢిల్లీకి బయలుదేరారు. ఈ విషయాలను కేంద్ర ఆహార వ్యవసాయ శాఖకు నివేదించడానికి వీరు ఢిల్లీ వెడుతున్నారు.

కళాశాల విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ

ఆగస్టు 14 నుంచీ ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 7:— కళాశాలలకు వెళ్ళే పురుష విద్యార్థులందరికీ నిర్బంధ సైనిక శిక్షణ ఇచ్చే పథకాన్ని 1963 ఆగస్టు 14 వ తేదీన ఢిల్లీలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రవేశపెడతారు.

జంటనగరాలలో ఆ పథకాన్ని ఆనాడే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రవేశపెడతారు.

శ్రీ పి. బలరామ్

హైదరాబాద్ కార్పొరేషన్ స్థాయీసంఘం అధ్యక్షుడుగా ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 7:—హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం అధ్యక్షుడుగా శ్రీ పి. బలరాం నిన్న ఎన్నికయారు.

శ్రీ బలరాం హరిజనుడు. సీనియర్ కాంగ్రెస్‌వాది. కుట్టుపని వృత్తి.

స్థాయీసంఘం అధ్యక్షపదవినుంచి విరమించుకున్న శ్రీ బనారసీలాల్‌గుప్తా, ఇదితర సభ్యులు శ్రీ బలరాంను, ఉన్నత పదవికి ఎన్నుకోబడినందుకు, అభినందించారు.

ఓట్లను తిరిగి లెక్కించడానికి ట్రిబ్యునల్‌కు అధికారం

ఉన్నదని శ్రీనివాసాచారి అభిప్రాయం

హైదరాబాద్, ఆగస్టు 7:— రిటర్నింగ్ ఆఫీసరు వోట్ల లెక్కింపు సమయంలో తప్పు జరిగిందని తోచినట్లయితే వోట్లను తిరిగి లెక్కించడానికి చట్టరీత్యా ఎలా అవకాశంవున్నదో, అలాగే ట్రిబ్యునల్‌కు కూడా తప్పు జరిగినప్పటి నుంచీ వోట్లను తిరిగి లెక్కించ మనడానికి పూర్తి అధికారం కలిగివున్నదని ఇందుకు ప్రత్యేకంగా ఒక నిబంధనను పాటించవలసిన అవసరం లేదనీ ఎన్నికల న్యాయస్థానం జడ్జి శ్రీ ఎస్. శ్రీనివాసాచారి నిన్న అభిప్రాయం వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి శ్రీ మాలకొండారెడ్డి, మరి తొమ్మిదిమంది సభ్యుల ఎన్నికను సవాలుచేస్తూ శ్రీ పి. వెంకట నారాయణ ఒక ఎన్నిక పెటిషన్‌ను దాఖలుచేశారు. బ్యాలెట్‌పేపర్ల లెక్కింపులో జరిగిన తప్పుల ప్రభావం తన ఎన్నిక ఫలితంపై కనిపించినదని శ్రీ వెంకట నారాయణ తన పిటిషన్‌లో వాదించారు.

1963 జూన్ 25 న ట్రిబ్యునల్ ఫైండింగ్‌కు వ్యతిరేకంగా వోట్లను ట్రిబ్యునల్ తిరిగి లెక్కించాలని శ్రీ వెంకటనారాయణ కోరారు. రిటర్నింగ్ ఆఫీసరు అవలంబించిన విధానం ట్రిబ్యునల్ అవలంబించిన విధానానికి భిన్నంగా వున్నదని ఆయన వాదించారు.

ట్రిబ్యునల్ తిరిగి బ్యాలెట్ పేపర్లను లెక్కించరాదని ప్రతివాదులు దాఖలుచేసిన అభ్యంతరాన్ని ట్రిబ్యునల్ త్రోసివేసింది.

రిటర్నింగ్ ఆఫీసరు అంతకు ముందు జరిగిన లెక్కింపు విధానం సక్రమంగా జరగలేదని తోచినట్లయితే తిరిగి లెక్కించడానికి ఉత్తర్వులు జారీ చేయవచ్చునని కూడా ట్రిబ్యునల్ అభిప్రాయపడింది.

బ్యాలెట్ పత్రాలను తిరిగి 1963 ఆగస్టు 10 వ తేదీన లెక్కిస్తారు.

నిరాక్రమణ సంధికి తిరిగి రష్యా సూచన

ప్రస్తుతం అమెరికా ఒడంబడికకు సిద్ధంగా లేదని హారిమన్ ప్రకటన

మాస్కో, ఆగస్టు 7:— మాస్కోలో నిన్న జరిగిన బ్రిటన్, అమెరికా, రష్యా విదేశాంగ మంత్రుల సమావేశంలో వార్సా అట్లాంటిక్ రాజ్యకూటాల మధ్య నిరాక్రమణసంధి జరగాలని సోవియెట్ యూనియన్ తిరిగి సూచించినట్లు అమెరికన్ వర్గాలవారు వెల్లడిచేశారు.

సోవియెట్ విదేశాంగమంత్రి ఆంద్రీగ్రోమికో చేసిన సూచనకు సమాధానమిస్తూ ఈ ప్రతిపాదనపై తమ మిత్రరాజ్యాలతో సంప్రతింపులు కొనసాగిస్తున్నామని, అందుచేత అమెరికా తనంతట తాను ముందుకువచ్చి ఒడంబడికకు సంప్రతింపులు ప్రారంభించలేదని డీన్‌రస్క్ సమాధాన మిచ్చారు.

రెండు రాజ్యకూటాల మధ్య త్వరలోనే నిరాక్రమణసంధి జరగాలన్న సోవియెట్ సూచనను అమెరికా అంగీకరించే అవకాశం లేదని అమెరికా ఉపవిదేశాంగమంత్రి అవరెల్ హారిమన్ నిన్న వాషింగ్‌టన్‌లో ప్రకటించారు.

విదేశ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నిరాక్రమణసంధికి చాలవరకు అవకాశం లేదని, యూరపు విభజనకు అమెరికా పూర్తి వ్యతిరేకమని, యూరపు సమైక్యతను సాధించడానికి అమెరికా కృషి చేయగలదని అవరెల్ హారిమన్ స్పష్టం చేశారు.

మద్రాసు, ఆగస్టు 7:— నైవేలి లిగ్నైట్ గనుల నిమిత్తం రు. 85 లక్షలు కిమ్మతుగల రెండవ బక్కెట్—వీల్ ఎక్స్‌వేటర్ కొనడానికి ఆర్డర్ చేశారు.

మాస్కో ఒడంబడికపై సంతకాలకు 90 రాజ్యాల సుముఖత

మాస్కో, ఆగస్టు 7:— అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికపై సంతకాలు చేయడానికి ఇంతవరకు 90 రాజ్యాలు తమ సంసిద్ధతను ప్రకటించాయి.

మాస్కో ఒడంబడికను ఫ్రాన్సు కమ్యూనిస్టు చైనా, అల్బేనియాలు మాత్రమే బాహాటంగా తిరస్కరించినవని మాస్కోలోని అమెరికా బ్రిటన్ దేశాల ప్రతినిధివర్గాలవారు వెల్లడిచేశారు.

కలకత్తాలో దొంగరవాణా వస్తువుల స్వాధీనం

కలకత్తా, ఆగస్టు 7:— పాకిస్తాన్ నుంచి దొంగ రవాణా అయినట్లు అనుమానింపబడిన మెన్‌థల్, విదేశీ క్వినైన్, మెడిసిన్‌లుగల కొన్ని కంటైనర్లను నిన్న ఇక్కడ పోలీసులు స్వాధీన పరచుకున్నారు. ఈ సందర్భంగా ఒక కూలీని అరెస్టులో ఉంచారు.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!!!

మా డాక్టర్‌గారగు వైద్యశ్రీ గ్రంధే రఘురామగుప్తగారు

యీ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు.

వాల్తేరు, బరంపురం, హనుమకొండ, హైదరాబాదు, ఆదవాని, బళ్లారి, అనంతపురం, బెంగుళూరు.

10.8.63 శనివారం ఉ. 8 గం. సా. 5 గం. వరకు
రాజా క్వార్టర్స్, అల్లిపురం జంక్షన్, వాల్తేరు.

11.8.63 ఆదివారం పగలు 1 గం. నుండి సా. 5 గం. వరకు
జి. వి. వి. సెట్టిగారి సత్రం, రైల్వే స్టేషన్ వద్ద, బరంపురం.

13.8.63 మంగళవారం ఉ. 9 గం. నుండి సా. 5 గం. వరకు
యూనిక్ లాడ్జింగ్, బస్‌స్టాండులో, హనుమకొండ.

14.8.63 బుధవారం పగలు 1 గం. నుండి 15.8.63 గురువారం పగలు 12 గం. వరకు
రూ. నెం. 17, శంకర్‌షేర్ హోటల్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, చమన్‌దగ్గర. హైదరాబాద్.

17.8.63 శనివారం పగలు 12 గం.నుండి సా. 5 గం. వరకు
కేరళాకేఫ్ లాడ్జింగ్, ఆదవాని.

18.8.63 ఆదివారం ఉ. 10 గం. నుండి సా. 5 గం. వరకు
రూ. నెం. 14, గార్డన్ హోటల్, ఆదవాని బస్‌స్టాండువద్ద, బళ్ళారి—2.

19.8.63 సోమవారం ఉ. 8 గం. నుండి సా. 5 గం. వరకు
శాంతినివాస్, రిఫ్రెషింగ్ రూమ్స్, అనంతపురం.

21.8.63 బుధవారం ఉ. 8 గం. నుండి సా. 6 గం. వరకు
రూ. నెం. 27, తాజ్‌మహల్ హోటల్, గాంధినగర్. ఫోన్ నెం. 2422. బెంగుళూరు-9.

బొల్లి, మేహముచ్చలు, మేహపొడలు, మేహ గ్రంథులు, పక్షవాయు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి. డయాబెటిస్ (చక్కెరవ్యాధి), సుఖవ్యాధులు, పరిణామశూలాలు, (కడుపు నొప్పులు) వస్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగులు, కోరికపై ఉచితముగ పంపబడును.

సూచన:— డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే పన్నయి వేయబడదు. ఔషధమునకై పూర్తి సైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిస్టరు చేసికొని, వరుస సంఖ్యలో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రూ. 5/- లు

పాతరోగులకు సలహా ఉచితము.

గమనిక:— ఔషధములు తీసికొనగోరువారు, డాక్టరుగారికి పూర్తి సైకము చెల్లించి తీసికోవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు, డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగ చెల్లించిన, మిగత సైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి. గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపసు తీసికోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపసు ఇవ్వబడవు.

ఫోన్ నెం. 22.
టెలిగ్రామ్స్ : 'LEPSIN'
మార్కాపురం,
కర్నూలుజిల్లా, (ఏ. పి.)

ఇట్లు,
మేనేజర్
అమరజ్యోతి ప్రాడక్ట్స్
పి. బి. నెం. 26.

యు. పి. కాంగ్రెసు నాయకులకు ఢిల్లీ ఆహ్వానం

భేదాభిప్రాయాలపై ఉభయవర్గాలతో శ్రీ సంజీవయ్య చర్చించగలరట

లక్నో, ఆగస్టు 6:— ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌లో ఇరువర్గాలకు చెందిన నాయకులను ఢిల్లీలో ఈ నెల 9, 10 తేదీలలో జరిగే ఏ. ఐ. సి. సి. మహాసభ సందర్భంగా ఢిల్లీ వచ్చినప్పుడు తనను కలుసుకోమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ఆహ్వానించారు.

ఇరుపక్షాల నాయకులతోనూ శ్రీ సంజీవయ్య, వారికిగల విభేదాలపై చర్చలు జరుపుతారు. ఇలాంటి సమావేశాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు ఏర్పాటుచేయడం ఇదే మొదటిసారి. ఇదివరకు స్వర్గీయ గోవిందవల్లభపంత్, డాక్టర్ సంపూర్ణానంద్‌లు యు. పి. ముఖ్యమంత్రులుగా వున్నప్పుడు రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన సమస్యలను వారికి వారే పరిష్కరించుకునేవారు. ఏదైనా కావల్సివస్తే అధిష్టానవర్గంలోని ఉత్తరప్రదేశ్ సభ్యులు తగుసలహాలు ఇచ్చేవారు.

ఉత్తరప్రదేశ్ నాయకులు తమ సమస్యలను తాము పరిష్కరించుకోలేదనే అపవాదు రాకుండా చూడాలని మంత్రివర్గం సన్నిహితులు అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త అనారోగ్యంగా వున్నందువల్ల ఈ విషయంమీద ఆయన అభిప్రాయం ఏమిటో ఇంకా తెలియడంలేదు. ఆయన అనుయాయులు, తిరుగుబాటువర్గంతో రాజీపడే మార్గానికై ప్రయత్నిస్తున్నారు.

కాంగ్రెస్ పరాజయాలు

నందాకమిటీ నియామకంపై ఏ. ఐ. సి. సి. లో తీవ్రచర్చలు జరుగగల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 6:— ఈ వారాంతంలో ఏ. ఐ. సి. సి. రహస్యసమావేశంలో వాద, వివాదాలు తీవ్రధోరణిలో నడిచే సూచనలు కానవస్తున్నాయి. ఇటీవల పార్లమెంటు ఉపఎన్నికలలో కాంగ్రెస్ పరాజయాలను గురించి సమావేశం ముఖ్యంగా చర్చిస్తుంది. పరాజయ కారణాలను పరిశీలించడానికి అధిష్ఠానవర్గం నందాకమిటీని నియమించడంపట్ల కొందరికి అయిష్టత కలిగింది.

ఏ. ఐ. సి. సి. 11 మందితో ఒకవిచారణ కమిటీని నియమించాలనే తమప్రతిపాదనను అధిష్ఠానవర్గం త్రోసిపుచ్చి నందుకు వీరికి అసంతృప్తిగా వుంది. శ్రీ నందాకమిటీ మూడు నియోజకవర్గాలలోనూ కాంగ్రెసు పరాజయాలకు గలకారణాలను సేకరించి తాత్కాలిక నివేదికను అందచేస్తారు.

పాట్నాజిల్లాలో గంగానదికి వరదలు

మోకామెహ, ఆగస్టు 6:— గంగానది ప్రవాహం పాట్నాజిల్లాలోని మోకామెహ డెవలప్‌మెంటు బ్లాకులోని 15 వేల ఎకరాల భూమిని కోసివేసింది. ఈ కారణంగా రెండువేలమంది వ్యవసాయదారులు నిర్వాసితులైనారు.

'దక్షిణాఫ్రికాపై ఆంక్షలు'

మొరాకో, ఘనా, ఫిలిప్పీన్స్ దేశాల తీర్మానాన్ని భద్రతాసంఘం ఆమోదించే సూచన

మిత్రరాజ్యసమితి, ఆగస్టు 7:— దక్షిణాఫ్రికాకు సమితి సభ్యదేశాలు ఆయుధాల సరఫరాను వెంటనే విరమించి, ఆదేశంతో వర్తకం చేయకుండా ఆంక్షలు విధించాలని ఘనా, మొరాకో, ఫిలిప్పీన్స్ దేశాలు భద్రతా సంఘం సమావేశంలో విజ్ఞప్తి చేశాయి. దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించాలని కోరుతూ 32 ఆసియా ఆఫ్రికా దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని బ్రిటన్ వ్యతిరేకించింది. నేటిరాత్రి ఈ తీర్మానాన్ని భద్రతాసంఘం ఆమోదించవచ్చునని తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికాలో జాతివివక్షణ విధానం ఫలితంగా ఏక్షణంలోనయినా అక్కడ పరిస్థితి విషమించవచ్చునని ఆసియా ఆఫ్రికా రాజ్యాలు తమ తీర్మానంలో హెచ్చరించాయి. బ్రిటిష్ ప్రతినిధి పాట్రిక్ డీన్ ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికా జాతి వివక్షణ విధానాలను విమర్శించారు. కాని దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించాలన్న ప్రతిపాదనను తాము బలపరచబోమని ఈ సందర్భంలో పాట్రిక్ డీన్ స్పష్టంచేశారు.

దక్షిణాఫ్రికాతో వర్తకాన్ని బహిష్కరించాలని, భద్రతా సంఘం దక్షిణాఫ్రికా విధానాన్ని విమర్శిస్తూ ప్రకటన చేయాలని ఘనా, మొరాకో, ఫిలిప్పీన్స్ దేశాలు తమ తీర్మానంలో సూచించాయి.

దక్షిణాఫ్రికాకు ఆయుధాలను, ఆయుధోత్పత్తికి అవసరమైన సరకులను సరఫరా చేయరాదని కూడా ఈ దేశాలు సూచించాయి.

కృష్ణమాచారితో న్యూసౌత్‌వేల్సు ప్రధాని సంభాషణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6:— న్యూసౌత్‌వేల్సు ప్రధాని హెఫ్రాన్ నేడిక్కడ కేంద్రమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలుసుకుని 45 నిమిషాలపాటు సంభాషణలు జరిపారు. ఆయన అంతకు ముందు రాజఘాట్‌వద్ద మహాత్మాగాంధి సమాధిని దర్శించి పూలమాలలు వేశారు.

నేటి మధ్యాహ్నం ఆయన ఆగ్రా వెళ్ళారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందంపై కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీచర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 6:— వాయిస్ ఆఫ్ అమెరికాతో జరిగిన ఒప్పందాన్ని అంగీకరించడమో లేక నిరాకరించడమో చేయడంవల్ల వచ్చే రాజకీయ సాధకబాధకాలను గురించి నేడిక్కడ కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సభ్యులు చర్చించినట్లు తెలుస్తున్నది.

పార్టీకార్యవర్గ సభ్యులు పెక్కుమంది నేడిక్కడ ఒక ఇష్టాగోష్ఠి సమావేశం జరిపి 90 నిముషాలసేపు ఈ వ్యవహారాన్ని గురించి చర్చలు జరిపారు. అయితే సభ్యులు ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. కార్యవర్గం తిరిగి రేపు సమావేశమై కొన్ని మార్పులతో వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని ఆమోదించడమో లేదా నిరాకరించడమో నిర్ణయించగలదని తెలుస్తున్నది.

పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నివాసభవనంలో జరిగిన ఈ ఇష్టాగోష్ఠి సమావేశంలో కేంద్ర రేడియో, సమాచార శాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, జరిగిన వ్యవహారం యావత్తూ వివరించి చెప్పారని తెలుస్తున్నది. ఒప్పందంలో గల షరతుల విషయంలో తమమంత్రిత్వశాఖ పైనిందారోపణకు, విమర్శలకు ఆస్కారంలేదని ఆయన సభ్యులకు స్పష్టపరిచారు. ఈ విషయమై ఆయన తమదృఢవిశ్వాసాన్ని ప్రకటించారుకూడా. అందువల్లబాధ్యత, విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖదిగా భావించవలసి వచ్చింది.

ఈ వ్యవహారం విషయంలో ప్రధాని నెహ్రూ ఇప్పటికే తమవిచారాన్ని, బాధను వ్యక్తంచేశారు. అయితే ఇందుకు బాధ్యత స్వీకరించడానికి ఆయన అంగీకరించారు.

ఏమైనప్పటికీ ఈనాటి సమావేశంలో జరిగిన చర్చల ధోరణినిబట్టి ఒప్పందాన్ని ఆమోదించడమా లేక నిరాకరించడమా అన్న విషయంపై కార్యవర్గ సభ్యుల అభిప్రాయం రెండువిధాలుగా ఉన్నట్లు స్పష్టమవుతున్నది. ఒప్పందాన్నిపూర్తిగా వ్యతిరేకించేవారు సభ్యులలో చాలా కొద్దిమంది మాత్రమే ఉన్నారు. అయితే వీరిని వామపక్షీయులు పేర్కొనడానికి ఏవిధంగాను వీలులేదు.

జనసంఘ నాయకుని సూచన

ఆగ్రా, ఆగస్టు 7:— ఇండియాలో శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ ఏర్పాటుకు వాయిస్ ఆఫ్ అమెరికాతో చేసుకున్న ఒప్పందం విషయంలో ప్రభుత్వం వెనుతిరగరాదని నిన్న ఇక్కడ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వాజ్‌పాయీ చెప్పారు.

ఈ ఒప్పందానికి, మన తటస్థ విధానానికి విట్టి ప్రమేయంలేదని, ఈ ట్రాన్స్‌మిటర్ వల్ల, ఆగ్నేయాసియా దేశాలలో చైనీస్ ప్రచారాన్ని ఖండించడానికి వీలవుతుందని పేర్కొన్నారు.

ఈ ఒప్పందానికి తన పూర్తి తోడ్పాటు ఉండదని నెహ్రూ తనకు తెలియజేశా రన్నారు.

మంత్రులు వారి బంధువులుపై గల అవినీతి ఆరోపణల విచారణకు శాశ్వత ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.

ఆగస్టు 14 న తమ పార్టీ పార్లమెంట్ ఎదుట శాంతియుతప్రదర్శనాన్ని జరపదలచింది శ్రీ వాజ్‌పాయీ పేర్కొన్నారు.

నెహ్రూ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ఒడంబడికపట్ల వ్యతిరేకతను ప్రకటించారు. కాని ఒడంబడికను రద్దు చేయడంవల్ల అమెరికాలో ఇండియాపట్ల వ్యతిరేకత ఎక్కువ కాగలదని, అందుచేత ఒడంబడికను రద్దు చేయరాదని కొందరు సభ్యులు సూచించారు. కాని ఒడంబడికను సవరించడానికి తీసికొన్న నిర్ణయాన్ని వీరు సమర్థించారు.

ఈ ఒడంబడిక కుదుర్చుకోవడంవల్ల ఇండియాకు వ్యతిరేకంగా ఆఫ్రికా, ఆగ్నేయాసియాలో అప్పుడే వ్యతిరేక ప్రచారం ప్రారంభమయినదని మరి కొందరు సభ్యులు విమర్శించారు. మొత్తంమీద ఒడంబడిక సవరించడం మంచిదేనని సభ్యులు అందరు సమర్థించారు.

ప్రధానికి తెలియకుండానే ఒడంబడిక కుదుర్చుకొన్నందున దీనిని గురించి దర్యాప్తు అవసరమని, దీనికి కారకులయిన వారిని శిక్షించాలని ఒడంబడికను వ్యతిరేకిస్తున్న సభ్యులు సూచించారని తెలుస్తున్నది.

శ్రీ గోపాలరెడ్డిగారు ఒడంబడిక విషయంలో తన మంత్రిత్వశాఖ వైఖరిని సమావేశంలో పాల్గొన్న సభ్యులకు సూచించారు.

రక్షణచర్యలపట్ల కమ్యూనిస్టుల ప్రవర్తన

కార్మికవర్గాలలో తప్పుడు అభిప్రాయాలు కలిగిస్తున్నారని ముఖ్యమంత్రి హెచ్చరిక

హైదరాబాద్, ఆగస్టు 6:—మన రక్షణ శక్తిని అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కార్మిక వర్గాలలో దురభిప్రాయాలు కలిగించడానికి ప్రయత్నిస్తున్న కమ్యూనిస్టులకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు హెచ్చరిక చేశారు. కొత్త పన్నులపై వారు పూరికే గొంతు ఎత్తి కేకలు వేస్తున్నారనీ, పార్లమెంటుకు 'మహావిజ్ఞాపన పత్రాన్ని' సమర్పించనున్నట్లు తెలిసిందని ఆయన అన్నారు.

భవిష్యత్తులో దేశక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోకుండా దీనిని రాజకీయప్రయోజనాలకు ఉపయోగించుకోవడానికి కమ్యూనిస్టులు చేసే ప్రయత్నాలను ఆయన హెచ్చరించారు. ఈ ప్రయత్నాలు క్షమించరానివని ప్రజలు ప్రభుత్వ కృషిలో ఎక్కువ సహకారం ఇవ్వగలరని ఆయన అన్నారు.

కొత్తపరిణామాలు

(1 వ పేజీ తరువాయి)

నిర్ణయాలని, ఎంతో తీవ్రమైన ఫిర్యాదులు వస్తేతప్ప, ఏ. ఐ. సి. సి. కలుగజేసుకోరాదని అధికారపక్షం భావిస్తున్నది. శ్రీ బన్సీలాల్‌చేశా రన్న నిర్ణయాలను త్రోసిపుచ్చాలని శ్రీశాస్త్రిని వీరు కోరుతారు.

శ్రీ జాదవ్ పక్షపాతవైఖరిని ప్రదర్శిస్తున్నారని అధికార పక్షం ఆరోపిస్తున్నది. పదేపదే కోరినప్పటికీ, ఆయన ఆఫీసును సిటీ హోటల్ నుంచి గాంధీ భవన్‌కు మార్చుకోడానికి నిరాకరించారు. కొందరు డి. ఆర్. ఒ. లను ఆఖరు క్షణంలో ఆయన మార్చారు. ఒకటి, రెండు సందర్భాలలో డి. ఆర్. ఒ.లన్నాసే, ఇతర కాంగ్రెసు వాదులను పంపారు. ఆయన, సంస్థ ఎన్నికలను సక్రమంగా నిర్వహిస్తారనే విశ్వాసం వారికిలేదు. పరిశీలకునిగానీ, పర్యవేక్షకునిగాని అధిష్ఠానవర్గం పంపాలని వారు పునరుద్ఘాటిస్తారు.

శ్రీ జాదవ్, శ్రీ బన్సీలాల్ వంటి ఏ. ఐ. సి. సి. ప్రతినిధులు తీసుకున్న నిర్ణయాలను అంగీకరించడానికి నిరాకరించడంద్వారా, అధిష్ఠానవర్గాన్ని కూడా అధికారపక్షం ధిక్కరిస్తున్నదని, ఎన్నికలకు అవరోధం కలిగించడానికి యత్నిస్తున్నదని ప్రతికూలపక్షంవారు ఫిర్యాదు చేస్తున్నారు. ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాదవ్ బొంబాయిమీదుగా ఢిల్లీకి చేరుకున్నారు.

శ్రీ జాదవ్ తీసుకున్న చర్యలను ప్రతికూలపక్షంవారు పూర్తిగా సమర్థిస్తున్నారు. శ్రీ బన్సీలాల్ ప్రదేశ్ కాంగ్రెసు వడపోతసంఘం నిర్ణయాలపై వచ్చిన అప్పీళ్ళు విచారించి అమలు జరిపిన నిర్ణయాలను కూడా వారు పూర్తిగా సమర్థిస్తున్నారు. కాంగ్రెసు సంస్థ ఎన్నికల నిర్వహణలో అధికారపక్షం తనతో సహకరించడంలేదని అధిష్టానవర్గానికి ఫిర్యాదు చేస్తున్నారు. జిల్లాల సభ్యత్వ జాబితాలను కూడా ఇవ్వలేదని ఆయన చెప్పున్నారు.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల పనిలో అధికారపక్షం అడ్డంకులను కలిపిస్తున్నది. గాంధి భవనంలోనికి తన కార్యస్థానాన్ని మార్చుకోమని వచ్చినసూచనపై మాట్లాడుతూ శ్రీ బ్రహ్మయ్య కూడా ఎక్కువగా తన నివాసం నుంచే కార్యక్రమాలను నిర్వహిస్తారని శ్రీ జాదవ్ వాదిస్తున్నారు. కొన్ని రహస్య పత్రాలు వుంటాయనీ తాను టెలిఫోనులో ఢిల్లీకి మాట్లాడాల్సి వుంటూ వుంటుందనీ, ఇందుకు తన హోటల్ గదిలో గాంధిభవన్‌లోని గదిలోకన్న ఎక్కువఅనుకూలంగా వుంటుందనీ ఆయన వాదన.

ప్రతికూలపక్షం వారికి తాను అనుకూలంగా వున్నాననే వార్తను ఆయన నిరాకరించారు. రెండు పక్షాల సహకారంతోనూ ఎన్నికలను సక్రమంగా నిర్వహించడమే తన ఆశయమని ఆయన అన్నారు.

శ్రీ లాల్ నిర్ణయాలతో తనకు ఏమీ సంబంధం లేదనీ, శ్రీలాల్ నిర్ణయించినప్రకారం కాంగ్రెసు సభ్యుల జాబితాలో చేర్పులను, తీసివేతలను అమలు జరుపుతాననీ ఆయన అన్నారు.

శ్రీ బన్సీలాల్ నియామకం విషయం తనకు తెలియదని శ్రీలాల్‌బహదూర్‌శాస్త్రి అన్నట్లుగా చెప్పబడుతున్నది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లోని ఇరుపక్షాలవారి వాదనలూ విన్న తర్వాత శ్రీ శాస్త్రి నిర్ణయాన్ని తీసుకోవాల్సి వుంది. ఆ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు సంస్థ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరగడానికి దోహదం చేయాలి. ఇందులో శ్రీ శాస్త్రి విజయం పొందకపోతే ఈ వివాదం కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ముందుకు వెడుతుంది.

లింకు కాల్వల త్రవ్వకం

[1 వ పేజీ తరువాయి]

పర్యవేక్షణ క్రింద కార్యాలయాలు పనిచేస్తాయి. "లింక్ కాల్వల" పరిశీలనా పథకానికి సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ మానొహానీ ఇన్‌చార్జిగా ఉంటారు. గేజింగ్ సర్కిల్‌కు సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ ధావన్ ఇన్‌చార్జిగా ఉంటారు.

వారు ఈ కార్యక్రమాలను శీఘ్రగతిని అమలు జరిపేందుకు కృషి చేస్తున్నారు.

హెయిటీ ప్రభుత్వం పతనం కాగలదట

తిరుగుబాటుదార్ల నాయకుని ప్రకటన

వాషింగ్‌టన్, ఆగస్టు 7:— హెయిటీ దేశంలోని పెద్దనగరాలలో రెండవది అయిన కేప్ హెయిటన్‌ను తాము స్వాధీనపరచుకోగలిగినట్లు, తిరుగుబాటుదార్ల నాయకులు ప్రకటించారు. ఆదివారంనాడు హెయిటీ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి తిరుగుబాటుదారులు పొరుగు దేశంనుండి దాడి ప్రారంభించారు.

15 రోజులలో హెయిటీలోని డాక్టర్ ఫ్రాంకాయిస్ దువాలియర్ నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలద్రోయగలమని తిరుగుబాటుదారుల నాయకుడు జనరల్ లియోన్ కాంటావ్ అల్లుడు కారల్ డ్యూసేనా ప్రకటించారు.

డొమినికన్ రిపబ్లిక్ నుండి ఈ దాడి జరిగిందని హెయిటీ ప్రభుత్వం ఆరోపిస్తున్నది.

లాహోర్‌నుంచి ముల్తాన్ జెయిల్‌కు గఫార్‌ఖాన్ బదిలీ

చికిత్సనిమిత్తం

రావల్‌పిండి, ఆగస్టు 7:— లాహోర్ సెంట్రల్ జెయిల్‌లో గత రెండేళ్ళుగా నిర్బంధంలో ఉన్న ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను చికిత్స నిమిత్తం ముల్తాన్ జెయిల్‌కు మార్చారు. అక్కడగల నిష్టార్ హాస్పిటల్‌లో ఆయన చికిత్స పొందుతారు.

కొన్ని నెలలుగా ఆయనకు సరి అయిన చికిత్స అందడంలేదని అసంతృప్తి ప్రకటిస్తూ గఫార్‌ఖాన్ కుమారునితో సహా ప్రతిపక్ష సభ్యులు కొంతమంది ఆందోళన చేస్తున్నారు.

పి.సి.సి. రద్దు సంభవమా ?

(1 వ పేజీ తరువాయి)

జిల్లా కాంగ్రెస్ కమిటీలలో పెక్కు కమిటీలు అభిప్రాయ పడుతున్నవి.

రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్లు, కాంగ్రెస్‌లోని అసంతృప్తిదారుల వర్గానికి చెందిన వ్యక్తులే అనే ఆరోపణ ప్రతిచోట వినిపిస్తున్నది.

1090669 ప్రాథమిక సభ్యత్వాలలో 17541 క్రియాశీలక సభ్యత్వాలలో 1.5 లక్షల సభ్యత్వాలను ఏ. ఐ. సి. సి. ప్రత్యేక ప్రతినిధి శ్రీ బన్సీలాల్, రద్దుచేశారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే 1.2 లక్షల సభ్యత్వం రద్దుచేయబడింది. దీనికి "సాంకేతిక కారణాలు" చూపబడ్డాయి.

జిల్లా కాంగ్రెస్‌కమిటీల వ్యవహారాలనుచూస్తున్న వ్యక్తులు, ప్రదేశ్ కాంగ్రెస్‌కు ప్రాథమికసభ్యుల సభ్యత్వ రుసుముచెల్లించనందున, అది కారణంగా ప్రాథమిక సభ్యులు, తమ సభ్యత్వాలను కోల్పోవలసిన అగత్య మేమొచ్చిందని చాలమంది వాదిస్తున్నారు. ఏదైనా చర్య అంటూ తీసుకోవలసివస్తే ప్రాథమిక సభ్యుల సభ్యత్వ రుసుము మొత్తాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి జమచేయనివారిపై తీసుకోవాలే కాని, దీనికి ప్రాథమిక సభ్యుల సభ్యత్వాలను బలిచేయరాదని వాదింపబడుతున్నది.

సరిహద్దువివాదంలో...

(1 వ పేజీ తరువాయి)

అధికారవర్గాలద్వారా నే డిప్పట తెలియవచ్చింది. గత సోమవారంనాడు, చైనీస్ సైనిక దళాలు భారతదేశంపై దండయాత్ర ప్రారంభించదలచినట్లు కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలు ఉబుసుపోని కబుర్లని అధికార వర్గాలద్వారా ఎరుకపడింది.

చైనీస్ సైనికులు భారత దేశంపై దండెత్తనున్నారనే పుకార్లు ఈశాన్య సరిహద్దులలోని కొండజాతి ప్రజల ప్రాంతాలలో కొన్ని రోజుల క్రితం వ్యాపించాయి. ఈ పుకార్లను గురించి అప్పటి అధికారులు, కేంద్రప్రభుత్వానికి తెలియజేశారు.

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 7:—

వెండి 1 కిలోగ్రాం 234—00
" చిల్లర 10 గ్రాములు 2—45

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు 77—00
సుపీరియర్ 78—00
వేరుశనగనూనె ఎక్స్ట్రా సప్లుతో మద్రాసు గోడవును వద్ద 180—50
తిరువత్తూరు ఆముదముఎక్సుపెల్లరి మద్రాసు గోడవున్ 144—00
కొబ్బరినూనె 48—00
ఛాజా ఆలోని 47—25
వేరుశనగ కేక్ 30—00

హైకోర్టులో బ్యాంకి డైరెక్టర్‌చే రిట్ దాఖలు

హైదరాబాద్, ఆగస్టు 7:— శ్రీ వ్యాడేపు జగ్గరాజు పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను నిన్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ దాయర్ దాఖలు చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకి (హైదరాబాద్) మేనేజిమెంటు బోర్డుతో తన సభ్యత్వం (డైరెక్టరు పదవి) రద్దయిపోయిందంటూ జారీచేసిన నోటీసు చెల్ల నేరదని శ్రీ జగ్గరాజు రిట్‌పిటిషన్ దాఖలుచేశారు.

శ్రీ జగ్గరాజు అమలాపురం భూమి తనఖా బ్యాంకి ప్రతినిధి. హైదరాబాద్ బ్యాంకి డైరెక్టరుగా ఎన్నికయ్యారు.

హైదరాబాద్ బ్యాంకి డైరెక్టర్ల బోర్డు బుధవారం సమావేశానికి శ్రీ జగ్గరాజు హాజరవ డానికి అనుమతించవలసిందిగా న్యాయమూర్తి ఆదేశించారు. అయితే వోటువేసే హక్కువారి తం వారికి ఉండదు.

శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు మృతికి భీమవరం వాణిజ్యమండలి సంతాపం

భీమవరం, ఆగస్టు 6:— భీమవరం వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ బొండాడ బంగారాజు అధ్యక్షతన సమావేశమై శ్రీ బచ్చువెంకటేశ్వర్లు ఆకస్మికమరణానికి సంతాపం తెలియ పరుస్తూ తీర్మానించారు.

"ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌పై ఆరోపణలు నిరాధారం"

కార్యదర్శి ప్రకటన

ఖమ్మం, ఆగస్టు 6:— ఖమ్మంజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా ఇలా వ్రాస్తున్నారు:

"1961 వ సంవత్సరానికి చెందిన ఆరువేల కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం, ప్రస్తుతం అధికారంలో వున్న జిల్లాకాంగ్రెస్‌కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో దాఖలుచేయకుండా అట్టి పెట్టు కున్నదని, ఇటీవల అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పంపిన సభ్యత్వ ప్రత్యేక పర్యవేక్షకుడు శ్రీ బన్సీలాల్‌జీకి చేయబడిన ఆరోపణ పూర్తిగా నిరాధారమైనది. గడువుతేదీలోగా జిల్లానుండి అందిన పూర్తి సభ్యత్వాన్ని అప్పుడే ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘానికి అందజేయబడినది. ఏ సభ్య త్వాన్నీ జిల్లాకాంగ్రెస్ అట్టిపెట్టుకోలేదు. జిల్లాకాంగ్రెస్ అధికారాన్ని అక్రమపద్ధతిలో కైవసం చేసుకోవాలన్న తలంపే వీరి యీ అస త్యారోపణలకు కారణం. కాంగ్రెస్‌పై ఈ వ్యాత్మకావ భక్తివిశ్వాసాలు లేని ఈ రకమైన వ్యక్తుల ఆరోపణకు జిల్లాకాంగ్రెస్‌కు ఎట్టి సంబంధంలేదని తెలియపరచడమైనది."

రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకానికి సిఫారసు

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శీలంసిద్దారెడ్డి అధ్యక్ష తన 2 వ తేదీని సమావేశమైంది. జిల్లాలోని పి. సి. సి. నియోజకవర్గాలకు డిప్యూటీ డి. ఆర్. ఓ. లు మరియు మండల కాంగ్రెస్ సంఘాలకు అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఏక గ్రీవంగా సిఫారసుచేసి పంపింది.

ఈసందర్భంగా లోగడ ఖమ్మంజిల్లా కాంగ్రెసు కమిటీ ఏకగ్రీవంగా జిల్లారిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నికకుగాను సూచించిన ముగ్గురిలో ఒకరైన శ్రీ కత్తులశాంతయ్య ఎం. ఎల్. ఏ. ను జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్‌గనియమించవలసిందిగా ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరును కోరుతూ ఏకగ్రీవంగా కార్యవర్గం తీర్మానం చేసింది.

జిల్లాపరిషత్ కాంగ్రెస్ పార్టీనాయకులు శ్రీ జె. వెంగళరావు ప్రసంగిస్తూ ఖమ్మంజిల్లాలో కాంగ్రెస్ ఎన్నికలు నిష్పాక్షికంగానే జరుపబడగల వని, కార్యకర్తలు సమైక్యంగా ఈ ఎన్నికల కార్య క్రమాన్ని జయప్రదంగా కొనసాగిస్తారని ఆశి స్తున్నా నన్నారు.

పెకింగ్‌సభనుంచి రష్యా రాయబారి వాకౌట్

పెకింగ్, ఆగస్టు 7:— సోమాలీ రిపబ్లిక్ ప్రధాని ఆగమనం సందర్భంగా ఇచ్చట ఏర్పాటు చేసిన సభలో చైనీస్ ఉపన్యాసకుడు ఒకరు, సోవి యట్ ప్రభుత్వ విధానాలను దుయ్యబడుతూ నిందాగర్భితంగా ప్రసంగించగా, ఆయనవైఖరికి నిరసనగా సోవియట్, తూర్పుయూరోపియన్ రాజ్యాలరాయబారులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

సభావేదికపై ఆసీనులైవున్న చైనాప్రధాని చౌ—ఎన్ లై, విదేశాంగమంత్రి మార్షల్‌చెన్ యీ, సోవియట్‌యూనియన్, తూర్పు యూరోపియన్‌రాజ్యాల రాయబారులు నిష్క్ర మించడం జాగ్రత్తగా గమనించారు.

వీరిద్దరికీ మధ్య సోమాలీ ప్రధాని ఆసీనులై వున్నారు. పెకింగ్ వైస్ మేయర్ ఎలన్‌వీ, సోవి యట్ యూనియన్‌ను నిందిస్తూ ఎందే పెద్దపరచుకొన్న ఉపన్యాసప్రతిని తెరచి పారం భవుచెయ్యబోతూవుండగా, సోవియట్ రాయబారి స్టెపెన్‌వర్వోనెంకో, సమావేశంనుంచి బయటకు నిష్క్రమించారు. పదినిమిషాలు గడిచిన పిమ్మట తూర్పు జర్మనీ చార్జిడి—ఎఫెయిర్స్, సమావేశ స్థలాన్ని విడిచిపెట్టారు. మరి పదినిమిషాలకు పోలెండ్, చెకొస్లొవేకియా, బల్గేరియా, రుమే నియా, హంగరీ, మంగోలియా రాయబారులు వాకౌట్ చేశారు.

సభలో పెకింగ్ వైస్ మేయర్ వాన్‌లీ, ప్రసం గిస్తూ సోవియట్ విధానాలను విమర్శిస్తూ, ఇటీ వల కుదిరిన అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధ ఒడంబడికను నిరసించారు. ఎవరో కొద్దిమంది సామ్రాజ్యవాదులు, వారి తాబేదారులు అణ్వస్త్రా లను కలిగివున్నారని, ప్రపంచభవిష్యత్‌నిర్ణయం వేరి సీరుకాదనీ, సంపూర్ణ అణ్వస్త్రాల నిషేధాన్ని కోరుతున్న ప్రజలే భవిష్యత్‌ను తేల్చివేస్తారని ఆయన అన్నారు.

హిరోషిమా సభలో సోవియెట్ ప్రతినిధుల వాకౌట్

చైనాప్రతినిధి ప్రసంగానికి నిరసనగా

హిరోషిమా, ఆగస్టు 7:— హిరోషిమాలో గతరాత్రి ప్రపంచ అణ్వస్త్ర వ్యతిరేక మహాసభ నుండి సోవియట్ ప్రతినిధులు చైనా ప్రతినిధి ప్రసంగానికి నిరసనగా వాకౌట్ చేశారు. మాస్కో లో కుదిరిన అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడిక వట్టి బూటకమని చైనీస్ ప్రతినిధి ప్రకటించగానే సోవియట్ ప్రతినిధులు సమా వేశంనుండి వెళ్లిపోయారు. ఫ్రాన్సు, ఇండియా, జెకోస్లొవేకియా, యుగోస్లేవియా శాంతిసంఘం ప్రతినిధులు కూడా రష్యన్ ప్రతినిధులతోపాటు సమావేశంనుండి నిష్క్రమించారు.

హిరోషిమాలో ప్రజల సంతాపం

టోకియో, ఆగస్టు 6:— పద్దెనిమిది సంవ త్సరాల క్రితం తొలిసారిగా అణుబాంబు ప్రయో గించబడి, దారుణవిధ్వంసం జరిగిన దానికి జ్ఞాపక చిహ్నంగా నిన్న హిరోషిమాలో విషాదసూచకంగా గంటలుమ్రోగాయి.

హిరోషిమా 'పీస్‌పార్క్'లో జరిగిన బ్రహ్మాం డమైన సంతాపసభకు సుమారు 30 వేలమంది ప్రజలు హాజరైనారు. మేయర్ షింజోహమాయ్ ప్రసంగించగా ప్రజలు శ్రద్ధగావిన్నారు.

అణ్వస్త్రపాటవపరీక్షం పాక్షికనిషేధంపై జరి గిన ఒప్పందంపట్ల మేయర్ తమహర్షాన్ని వెలి బుచ్చారు.

దక్షిణ వియత్నాంలో బౌద్ధులకు, పోలీసులకు సంఘర్షణ

సైగాన్, ఆగస్టు 7:— దక్షిణ వియ త్నాంలో ప్రభుత్వ పోలీసులకు, బౌద్ధులకు నిన్న పారధియాట్ నగరంలో సంఘర్షణ జరిగింది. ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఆత్మార్పణ కావించిన బౌద్ధ బిక్షువు భౌతిక కాయాన్ని ఆస్పత్రి అధికారులనుండి స్వాధీనం చేసుకోడానికి బౌద్ధులు ప్రయత్నించినప్పుడు ఈ సంఘర్షణ జరిగింది.

దక్షిణ వియత్నాం ప్రజలలో బౌద్ధులు అధిక సంఖ్యాకులు. కాని క్యాథలిక్కు మతస్థుల ప్రాబల్యం గల ప్రభుత్వం బౌద్ధుల పట్ల విచక్షణ ప్రదర్శిస్తున్నందుకు అక్కడ ఆందోళన బయలు దేరింది. రెండురోజుల క్రిందట మరొక బౌద్ధ బిక్షువు నడివీధిలో ఆత్మార్పణ కావించుకొన్నాడు.

అయూబ్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన

పాక్ ముస్లింలీగ్ హెచ్చరిక

రావల్పిండి, ఆగస్టు 7:— అయూబ్‌ఖాన్ ప్రభుత్వం అమలుజరిపిన క్రిమినల్ న్యాయ శాసనాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందో ళన సాగించగలమని పాకిస్తాన్‌ముస్లింలీగు హెచ్చ రిక చేసింది. ప్రజలకు శాంతిభద్రతలను సమ కూరే లక్ష్యంతో ఆందోళన సాగించగలమని లాహోర్‌లో ముస్లింలీగు కార్యవర్గం తీర్మానిం చింది.

దేశంలో ప్రాథమిక హక్కుల పునరుద్ధరణ సమస్యపై పాకిస్తాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ముస్లింలీగు విమర్శించింది.

ప్రస్తుతం నిర్బంధంలోవున్న సరిహద్దు నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ కోర్టు లను ప్రభుత్వం పరిశీలించనిపక్షంలో తీవ్రచర్యలు తీసికోగలమని 15 మంది మాజీ అవామీపార్టీ నాయకులు ప్రకటించారు. ఈ 15 మంది నాయకులు కూడా జైళ్లలో వున్నారు.

రావల్పిండి, ఆగస్టు 6:— ఫిలింసెన్సార్ షిప్పుబిల్లుపై ఇంకా చర్చ సాగిస్తున్నందుకు నిర సన సూచకంగా పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ నుంచి ఇస్లామిక్ డెమాక్రాటిక్ ఫ్రంట్ నిన్న వాకౌట్‌చేసింది. ఈ బిల్లు రాష్ట్ర స్వాతంత్ర్యా నికి భంగకరమనీ కొద్దిమంది శ్రేయస్సుకు ఇది ఉపకరిస్తుందనీ పార్టీ విమర్శించింది.

విజయవాడలో మెడికల్ కాలేజీ స్థాపనావశ్యకత

—రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 6:—విజయవాడలో మెడికల్ కాలేజీ స్థాపనావశ్యకతను సూచిస్తూ ముఖ్యాల జమీందారు శ్రీ వి. ఆర్. జి. కె. యం. ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి మెమొరాండం అందజేశారు. మెమొ రాండంలో దిగువవిషయాలు పేర్కొనబడినవి:

"మనదేశంలో, ముఖ్యంగా మనరాష్ట్రంలో యోగ్యతగలిగిన డాక్టర్ల కొరత ఎక్కువగావున్న సంగతి అందరికి తెలిసినదే. అందరి కంటె ప్రభుత్వానికి ఈ విషయం మరింతబాగా తెలుసు. ఏటా ఎక్కువమంది డాక్టర్లు కాలేజీ లలో శిక్షితులయ్యే ఏర్పాటు జరగనంతవరకు దేశంలోను, విశేషించి మనరాష్ట్రంలోను డాక్టర్ల కొరత తప్పదనేమాట నిశ్చయం. అనగా మెడికల్ కాలేజీలను అధికాధికంగా నెలకొల్పడం అత్యంత అవసరం.

"మెడికల్ కాలేజీ స్థాపించడం సులభమైన పనికాదనేమాట నిజమే. విశేషవ్యయభారంతో కూడినపని అది. అయినప్పటికి కడు ముఖ్యమైన ఈ విషయమై ప్రభుత్వం శ్రద్ధవహించడం ధర్మం. ఆరోగ్యంకంటె ముఖ్యవిషయమేమున్నది?

"విజయవాడ, దానిచుట్టుపట్ల ప్రజలు వైద్యవిద్యాభ్యాసం ఎంతగా కాంక్షిస్తున్నారంటే, ఈ యేడు దాదాపు రెండువేలమంది విద్యా ర్థులు గుంటూరులోని ప్రభుత్వ మెడికల్ కాలే జీకి అడ్మిషన్‌లకు దరఖాస్తు చేశారు. ఈ దర ఖాస్తుచేసిన విద్యార్థులందరు గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన వారు. రెండువేలమంది దరఖాస్తులు పెట్టినది 180 సీట్లకు. విశాఖపట్నం మెడికల్ కాలే జీకి 500 మంది, కర్నూలు మెడికల్ కాలేజీకి 600 మంది మాత్రమే దరఖాస్తులు పెట్టారు.

"ప్రాంతీయ ప్రాతిపదికపై మెడికల్ కాలే జీలలోకి విద్యార్థులను చేర్చుకొనే విధానానికి ఈ మూడుజిల్లాల ప్రజలు అసంతృప్తిగా వున్నారు. ఈ మూడు జిల్లాలలో విద్యార్థికి నూటికి 70 మార్కులు వచ్చినా కాలేజీలో ప్రవేశం దొరకడంలేదు. విశాఖపట్నం, కర్నూలు ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు వరుసగా నూటికి60,50 మార్కులు వచ్చినాఆయా కళా శాలలలో ప్రవేశం దొరుకుతున్నది. ఇది ఈ మూడు జిల్లాలకు దారుణమైన అన్యాయమే నన్నమాట నిశ్చయం.

"ఈ అన్యాయం నివారించడానికే కాక, ఈ మూడు జిల్లాల ప్రజల శ్రేయస్సునిమిత్తం, రాష్ట్రంలో డాక్టర్ల కొరతను నివారించడం నిమిత్తం విజయవాడలో మెడికల్ కాలేజీని స్థాపించడానికి ప్రభుత్వం వెంటనే చర్యతీసు కొనడం అవసరం. హైదరాబాద్ తరువాత ఆంధ్రప్రదేశ్‌లోకెల్ల పెద్దపట్టణం విజయవాడ.

"ప్రభుత్వమే కాలేజీ స్థాపించడం మంచిది. ఆపని ప్రభుత్వానికి చాలా కష్టమైన పని అయితే ప్రభుత్వం సహాయపడే పక్షంలో ఈ మూడుజిల్లాలప్రజలు కాలేజీస్థాపనకు పూనుకునేందుకు సంసిద్ధంగా వున్నారు. అందుకు ఉత్సాహ పడుతున్నారు. ఈమూడు జిల్లాల ప్రజాభి ప్రాయాన్ని నేను తెలియజేస్తున్నాను. విజయ వాడలో కాలేజీ స్థాపనకు ప్రభుత్వం సహాయపడ గల పక్షంలో ప్రజాసహకారంతో కృషిచెయ్య డానికి నేను ప్రయత్నించగలను. హాస్పిటల్‌కోసం తీసుకున్న విస్తారమైన స్థలం వుంది. అక్కడే కాలేజీ నెలకొల్పవచ్చు. ఈ ప్రతిపాదనను సాను భూతితో పరిశీలించవలందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం దగ్గరనుంచి అను కూలమైన సమాధానం రాగానే ప్రభుత్వం సూచించే పద్ధతిని కాలేజీ స్థాపనకు ఏర్పాట్లు జరగగలవు".

మంగళగిరిలో ఓవర్ బ్రిడ్జి

త్వరలో నిర్మించాలని రైల్వే ప్రయాణీకుల సంఘం అభ్యర్థన

మంగళగిరి, ఆగస్టు 5:—మంగళగిరి రైలు—బస్ ప్రయాణీకుల సంఘ సమావేశం శ్రీ కె. వి. రత్నం అధ్యక్షతను జరిగింది.

మంగళగిరి రైల్వేస్టేషనుకు యిరువైపుల బ్రాడ్‌గేజి, మీటరుగేజి లైనులు వున్నందున ప్రయాణీకులు రైలుపట్టాలుదాటి స్టేషనులోకి పోవలసి వుంది. గూడ్సుబండి లైనుమీద వున్న ప్పుడు బండి దాటిపోవుట చాలా ప్రమాదకరంగా వుంది. కాన రైల్వేఅధికారులు లోగడ మంజూరు చేసిన ఓవర్‌బ్రిడ్జినివెంటచే నిర్మించవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

మంగళగిరి పట్టణంనుంచి రైలుస్టేషన్‌కు వచ్చురోడ్డు బాగా చెడిపోయిగుంటలుపడి వానకు నీళ్లు నిలచి ప్రయాణీకులకు చాలా యిబ్బందిగా వున్నది గాన రైల్వే అధికారులు రోడ్డును మర మ్మతు చేయించవలసిందని కోరారు.

రోడ్డు ట్రాన్సుపోర్టువారు గత మూడు సంవత్సరాలనుంచి బస్సులు నడుపుతున్ననూ ప్రయాణీకులకు ఎట్టివసతి సౌకర్యములు కలుగ జేయనందుకు తమ అసమ్మతి తెలుపుచూ ప్రభు త్వం నిర్ణయించి, కార్పొరేషన్‌వారికి యిచ్చిన స్థలంలో బస్‌స్టాండు అన్ని వసతులతో వెంటనేఏర్పాటుచేసి ప్రయాణీకులకు సౌకర్యాలు కలిగించవలెనని అర్థించారు.

మంగళగిరి సమితి ఏరియాలోని తాడికొండ, మంగళగిరి, దుగ్గిరాల, మంగళగిరి, అమరావతి మంగళగిరి రోడ్లును అన్ని పంచాయతీల సహకా రంతో వెంటనే నిర్మాణమునకు పూనుకొని అన్ని గ్రామాలనుంచి మంగళగిరిరహదారి సౌకర్యములు కలుగజేయవలయునని ప్రభుత్వం వారిని జిల్లా పరిషత్‌ను అర్థించారు. (మ. వి.)

కారుఢీకొనగా రిక్షావానికిగాయాలు

మంగళగిరి, ఆగస్టు 3:—ఇప్పటికి అయిదు మైళ్ల దూరంలో కాజ సమీపాన ట్రంకు రోడ్డున నిన్న ఒక మోటారు కారు రిక్షాను ఢీ కొన్న కారణంగా రిక్షావానికి దెబ్బలు తగిలి నవి. రిక్షా పచ్చడైపోయింది. పోలీసువారురిక్షా వానిని గుంటూరు హాస్పిటలుకు చికిత్స నిమి త్తం పంపారు. దర్యాప్తు జరుగుతున్నది.

ఢిల్లీవద్ద అణువిద్యుత్ కేంద్రం

చతుర్థప్రణాళికలో ఏర్పాటుచేసే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 7:— చతుర్థ ప్రణాళిక కాలంలో ఢిల్లీవద్ద రెండు లక్షల కిలోవాట్ల అణువిద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. తృతీయ ప్రణాళిక కాలంలోనే దేశంలో అణువిద్యు కేంద్రాల నుండి ఎనిమిది లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభించగలదను అంశాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర జలవిద్యుత్ సంఘం ఢిల్లీ వద్ద అణువిద్యుత్ కేంద్ర స్థాపనకు సంబంధిం చిన పథకాన్ని రూపొందించింది.

మహారాష్ట్రలో తారాపూర్‌వద్ద ఏర్పరచే అణువిద్యుత్ కేంద్రం శక్తిని 150000 కిలో వాట్లనుండి నాలుగున్నర లక్షల కిలోవాట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇదికాక మద్రాసు వద్ద మూడు లక్షల కిలోవాట్ల శక్తిగల అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు.

దేశంలో ఇతర అణువిద్యుత్ కేంద్రాలనిర్మాణం పూర్తి అయిన తరువాతనే ఢిల్లీ కేంద్ర నిర్మా ణాన్ని ప్రారంభిస్తారు. చతుర్థ ప్రణాళికలో 11.5 మిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని వుత్పత్తి చేయడానికి పథకాలను తయారుచేస్తు న్నారు. వీటిని అమలుజరపడానికి 2320 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. దేశంలో హైడ్రో ఎలక్ట్రిక్, థర్మల్ కేంద్రాల నిర్మాణానికి ప్రాధా న్యం యిస్తారు. చతుర్థ ప్రణాళికలో 60 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని థర్మల్ కేంద్రా లలో ఉత్పత్తి చేస్తారు.

ఆ యా రాష్ట్రాలలో వున్న ప్రకృతిసంపద ఒకేవిధంగా లేనందున భవిష్యత్తులో విద్యుచ్ఛక్తి పథకాలు కూడా అన్ని ప్రాంతాలలో సమానంగా వుండవట. అందుచేత జాతీయ ప్రయోజనాల దృష్ట్యా వివిధ పథకాలను అమలుజరుపుతారు. దేశాన్ని ఏడుభాగాలుగా విభజించి, ఆ యా ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి పథకాలను అమలు జరుపుతారు.

సైనిక ఆఫీసర్ల పెన్షన్‌లు పెంపుదల

రక్షణమంత్రి వెల్లడి

శ్రీనగర్, ఆగస్టు 7:— సాయుధ దళాల లోని కమిషన్డ్ ఆఫీసర్ల పెన్షన్ స్కేళ్లను పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించిందని నిన్న రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ ప్రక టించారు. ఈ స్కేళ్లు 1961 అక్టోబర్ ఒకటినుంచి అమలులోకి వచ్చినవని, అప్పటి నుంచి పదవీ విరమణచేసిన, లేదా మరణించిన వారికి ఇవి వర్తించగలవని పేర్కొన్నారు. బారా మూలాలో సైనికుల నుద్దేశించి రక్షణ మంత్రి ప్రసంగించారు. ఆఫీసర్ల హోదాకు తక్కువగల, రక్షణ సిబ్బంది పెన్షన్ స్కేళ్లను గత ఏడాది ప్రభుత్వం పెంచిందన్నారు.

శ్రీ చవన్ మొన్న ఇక్కడకు ఢిల్లీనుంచి వచ్చి, కాశ్మీర్ లోయలోని అగ్రరక్షణ స్థావరా లను నిన్న సందర్శించారు. మృతవీరుల స్మారక చిహ్నాలపై పూల గుచ్ఛాలను ఉంచారు.

అధికాహారోత్పత్తి పథకాలకు అప్పులు

న్యూఢిల్లీ, ఆగస్టు 7:— అధికాహారోత్పత్తి పథకాల అమలుకు 1963 ఏప్రిల్—జూన్ మాసాలకు ఆయా—రాష్ట్రాలకు అయిదుకోట్ల రూపాయలకు పైగా స్వల్పకాలిక అప్పులు, గ్రాంట్లులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ సంవత్సర తొలి క్వార్టర్‌లో మంజూరైన అప్పులు: ఆంధ్రప్రదేశ్‌కు రు. 30 లక్షలు.

ఈ ఏడాదినుంచి క్రిమి సంహారక మందుల కొనుగోలుకు, పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వాలకు స్వల్పకాలిక అప్పులు ఇవ్వడానికి కేంద్రం నిర్ణయించింది. రాష్ట్రాలకు కావలసిన వివరాలు తెలపవలని కోరారు.

ఆంధ్రా హెరాల్డ్ ఎడిటర్‌పై కేసు

హైదరాబాద్, ఆగస్టు 7:— "ఆంధ్ర హెరాల్డ్"లో "టీ—వాలా" అని తన పేరును కుదించి ప్రకటించడం సంఘంలో తనకు అవ మానం కలిగించినదనీ, తనకు అవమానం కలిగించడానికే ఇలా ప్రకటించబడినదనీ, స్థలం కలిసిరావడానికి కాదనీ తాను ఆరవ సిటీ మేజి స్ట్రేటు కోర్టులో శ్రీ వి. రమణారావుపై దాఖలుచేసిన పరువు నష్టం దావాలో నిన్న నిజాం ఆర్థిక సలహాదారు శ్రీ సి. బి. తారా పోర్వాలా పేర్కొన్నారు.

బొంబాయిలో "నాజ్" థియేటర్, న్యూఢిల్లీలో "పేరడైజ్" లక్నోలో "మినర్వా" తనవని కావని చెప్పారు.

"టెక్‌కో" వాటాలను గురించి ఫిర్యాదిని ప్రశ్నించగా వాటిని గురించి ప్రశ్నించకూడ దని శ్రీ తారాపోర్వాలా తరఫు న్యాయవాది గట్టిగా ప్రతిఘటించారు.

రేడియోద్వారా సింగరేణి కార్యక్రమాల ప్రసారం

కొత్తగూడెం, ఆగస్టు 4:— ఆల్‌ఇండియా రేడియో హైదరాబాద్ అసిస్టెంటు ప్రొడ్యూ సర్ శ్రీ మునిమాణిక్యం నరసింహారావు ఇటీవల ఇచ్చటకు సింగరేణి బొగ్గుగనుల వారి కార్య క్రమాలు ఆకాశవాణిద్వారా ప్రసారం చెయ్యడా నికివచ్చారు,

బొకారో ఫ్యాక్టరీ నిర్మాణ అవకాశాలు

అమెరికాలో పరిశీలక సంఘం ఏర్పాటు

వాషింగ్టన్, ఆగస్టు 7:— బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణ అవకాశాలను గురించి పరిశీలించ డానికి ప్రజాప్రతినిధులసభ ఉపసంఘం ఐదు గురుసభ్యుల్ని నియమించింది.

బొకారో నిర్మాణానికి మొదట 512 మిలి యన్‌డాలర్ల అప్పుకోసం భారతదేశం ప్రయ త్నించింది. బొకారో నిర్మాణపథకానికి ప్రెసి డెంటు కెన్నెడీ హర్షం ప్రకటించారు. కాని కాంగ్రెస్‌లో కొంతమంది ఇది ప్రభుత్వరంగానికి చెందినదనే కారణంతో దానిని వ్యతిరేకి స్తున్నారు. పరిశీలకసంఘం బొకారో ఫ్యాక్టరీ నిర్మాణవిషయమై ముగ్గురివద్ద సాక్ష్యం తీసు కున్నది. వీరిలో ఇండియాలో అమెరికా మాజీ రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ ఒక్కరు మాత్రమే బొకారో పథకానికి అనుకూలంగా వున్నారట.

పరిశీలకసంఘం వచ్చేసోమవారం మరికొందరి సాక్ష్యాన్ని సేకరిస్తుంది.

శ్రీ గుప్త, శ్రీ త్రిపాఠి చర్చలు

లక్నో, ఆగస్టు 7:— ఆర్థికమంత్రి శ్రీ కమలాపాటిత్రిపాఠి నిన్న ఇక్కడ ముఖ్య మంత్రి శ్రీ సి. బి.గుప్తను వారిబసలో కలుసు కుని రెండుగంటలకుపైగా చర్చలుజరిపారు.

మంత్రివర్గ సంక్షోభం ప్రారంభించిన తర్వాత వారుభయులు తొలిసారిగ కలుసుకున్నారు. ఈ వ్యవహారాలను చర్చించారని భావిస్తున్నారు.

ఈ చర్చలను గురించి తాను ఏమీ చెప్ప దలచుకోలేదని ముఖ్యమంత్రి చెప్పారు. చర్చలు 'ఆశాజనకంగా' ఉన్నవా అన్నప్రశ్నకు సమాధానం చెప్పకుండా దాటవేశారు.

ప్రదేశ్‌కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ బనార్సీదాస్ చర్చలు ఆశాజనకంగా ఉన్నవని, తిరిగి వారుభయులు సమావేశం కావచ్చని, సత్ఫ లితాలు రాగలవని ఆశిద్దామని అన్నారు.

శ్రీ త్రిపాఠి ఈదశలో ఏమి చెప్పేస్థితిలో లేనని అన్నారు: శ్రీ త్రిపాఠి తన సహచరులను కలుసుకుని, ఈ చర్చల వివరాలను నివేదించి నట్టు తెలుస్తున్నది.

కరీంనగర్ జిల్లాలో సాంద్రవ్యవసాయ పథకం

15 బ్లాకులలో అమలుకు కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 7:— కరీంనగర్ జిల్లాలోని 15 బ్లాకులలోఖరీఫ్‌పంటకాలంనుంచీ సాంద్ర వ్యవసాయ పథకం ఈ ఏడాదిలోఅమలు జరుపుతారు.

ఈ పథకం అమలుకు రు 2,44,500లు ఖర్చు అవుతుంది.

ఈ పథకాన్ని అమలు జరపడానికి హుస్నాబాద్, గంగాధర, హుజూరాబాద్, భీమదేవరపల్లి, సుల్తా నాబాద్, పెద్దపల్లి, కామ్నపూర్, మంథని, జగ త్యాల, మెట్‌పల్లి, వేములవాడ, సిరిసిల్ల, నిర్మల్ లు, ఎన్ను కున్నారు.

ఈ కార్యక్రమాన్ని అనుసరించి గ్రామాలలో నూటికి 50వంతుల భూమిలో ఆహార పంట లను 1963—64సంవత్సరంలోనూ, నూటికి 75వంతులు1964—65లోనూ 1965—66 నాటికి నూరుపాళ్లు చొప్పునా పండిస్తారు.

ఈ పథకాన్ని అనుసరించి రాష్ట్రప్రభుత్వం ప్రతిబ్లాకుకు రు 10 వేలు చొప్పున రికరింగ్ గ్రాంటుగానూ, రు 6,300లు నాన్‌రికరింగ్ గ్రాంటుగాను మంజూరు చేసింది.

భారత వస్తు విన్నాణానికి ఉథాంట్ ప్రశంస

మాస్కో, ఆగస్టు 7:— మిత్రరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్, నిన్న ఇచ్చట భారత పారిశ్రామిక వస్తుప్రదర్శనను తిలకించి, దాని నెంతో ప్రశంసించారు.

"భారతదేశ పారిశ్రామిక వస్తువుల విన్నా ణాన్నిచూసి నేనెంతో ముగ్ధుడనయాను. ప్రద ర్శకుల ప్రయత్నం జయప్రదమగుగాక" అని ఆయన ప్రేక్షకుల గ్రంథంలో వ్రాశారు.

ఇండియారాయబారి శ్రీ కౌల్, ఆయనకు భారతతేయాకు, కాశ్మీర్ శాలువబహూకరించారు.

పిమ్మట ఆయనకు, ఆయనతో వచ్చిన బరా రాయబారికి, ఇండియన్ రెస్టారెంటులో విందు చేయబడింది.

మదురై, ఆగస్టు 7:—మదురైలో నిన్న ఉదయం పోలీసులురెండు ఇండ్లపైదాడిచేసి 1,100గ్రాముల గంజాయిని పట్టుకున్నారు.

ఫోను: 1259 గ్రామ్స్: ప్రెసిషన్

దుర్గా డీసెల్ హౌస్ (రిజిష్టర్డు)

మైకో-బాష్ సర్వీస్ ఏజెంట్సు

గోపాలరెడ్డి రోడ్ :: విజయవాడ-2.

పెర్కిన్స్ | ఫోర్డుసన్
కెంజి | ఫెర్గూసన్
శేకెండ్ | డేవిడ్‌బ్రౌన్
మెకోన్ | లైలారన్

పైన తెలియపర్చిన డీసెల్ ఇంజన్ల పంపులు, పవర్ తెల్రోస్తు అతుగుడల తక్కువగా నున్న పాతనాజిల్సు రీ కండిషనింగ్ ఆధునిక యంత్రములపై అనుభవముగల పనివారిచే ఆటోమొబైల్ ఇంజినీరు పర్యవేక్షణక్రింద సకాలములో చేయబడును.

టెండరు ప్రకటన

ఇందుమూలముగ [illegible] దిగువ డిపోలో ఉన్న దిగువ తెల్పిన రకముల, మొత్తముల కలప దక్షిణ కూర్నూలు డివిజన్, హొన్నూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు గారిచేగాని వారిచే అధికారమివ్వబడిన ఏ ఇతర ఆఫీసరుగారిచేగాని బహిరంగ వేలముల అమ్మబడును.

డిపో స్థానము	అమ్మకపు తేది, టైము	అమ్మకమునకు ఉన్న మొత్తము
కూర్నూలు కలప డిపో, హొన్నూరు	1963, ఆగస్టు 26, సోమవారం, 27, మంగళవారం, 28, బుధవారం. అమ్మకము ప్రతిదినము ఉ. 10 గం.లకు ప్రారంభించ బడును.	(1) టేకు 40,000 ఘ. అ. లు
		(2) బీటీ 8,000 ఘ. అ. లు
		(3) హొన్నె 15,000 ఘ. అ. లు
		(4) మద్ది 30,000 ఘ. అ. లు
		(5) వంది 10,000 ఘ. అ. లు
		(6) ఇతర రకములు 25,000 ఘ. అ. లు
		(7) సైజులు 8,000 ఘ. అ. లు

గమనిక : షిప్‌మెంట్ రకపు బీటీ ఏదియు అమ్మకమునకు లేదు.

గమనిక: 1. మొత్తములు ఇంచుమించుగ ఉండును.
2. అమ్మకపు షరతు, నిబంధనల వివరములు మామూలుగనె యుండును. వివరములు గల ప్రకటన కాపీని, దరఖాస్తుపైన దక్షిణకూర్నూలు డివిజన్, హొన్నూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగారి వద్దనుండి ఆఫీసు దినములలో ఆఫీసు వేళలందు పొంద వచ్చును.
3. బాకీ పడినవారి (Defaulters) కలపకూడ తిరిగి అమ్మబడును.
4. బాకీపడినవారు అమ్మకములో పాల్గొనుటకు అనుమతింపబడరు.
5. అమ్మకములో మొదటిసారిగ పాల్గొనువారు తాము సాధారణముగ నివసించుచున్న లేక ఆస్తి కలిగియున్న చోట్లపైన జూరిడిక్షన్ కలిగియున్న తహసిల్దార్, గ్రామ పంచాయత్ చైర్మన్, తాలూకా బోర్డు, మ్యునిసిపాలిటీ, ప్రకటిత ప్రవేశముల ప్రెసిడెంటు వద్ద మంచి ఐడెంటిఫికేషన్ సర్టిఫికేటును పొంది, దానిని అమ్మకమును నడుపు ఆఫీసరుగారి ముందుగాని వారిచే అధికారపరచబడిన ఏ ఇతర ఆఫీసరుగారి ముందుగాని హాజరు పెట్టవలెను.

(సం.) డి. జి. వెస్లే,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
దక్షిణ కూర్నూలు డివిజన్.



THERMOMETER

జింటాన్ థర్మామీటర్

ఎల్లప్పుడూ సరైనది ● నిక్కచ్చియైనది

కంటైనర్ పేటెంట్ నం. ఎ. 2576 ● నిర్దుష్టమైనది

మద్రాసు, మైసూరు, ఆంధ్ర, కేరళలకు
డిస్ట్రిబ్యూటర్లు:
సి. జె. మెహతా అండ్ కంపెనీ,
1, బందరు వీధి, 2 వ అంతస్తు, మద్రాసు-1.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

మోడలు PM 10 'స్పెక్'—1" జర్మనీ తయారు ఆటోమేటిక్ పంపుసెట్టు ఇండి యాలో తయారుచేయబడిన మోటారుమరియు ప్రెషరుటాంకు, పరికరములతో పూర్తి సెట్టు వెల రు. 900— సంప్రదించండి.

షా ఇంజనీరింగ్ కో.,
334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైన్ల మా ఫోటో ఆఫ్ సెట్ కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజంట్లు కావలెను. మంచి కమీ షను. ఇంగ్లీషులో వ్రాయండి.

GNANAM PICTURE MART.,
P.B. 143, Sivakasi.

ప్రకటనలు

కడప సబార్డినేటు జడ్జివారి కోర్టులో
O.S. No. 52 of 1959.

వంకదార నరసింహులు వగైరాలు: వాదులు (ఋణదాతలు).

బుశెట్టి రామచంద్రగుప్త వగైరాలు:—
కొండాపురం: జమ్ములమడుగు తాలూకా:— ప్రతివాదులు.

పై నెంబరులోవున్న కీర్తిశేషులైన బుశెట్టి వెం కటపతిశెట్టిగారి ఆస్తికి అడ్మినిస్ట్రేటరుగా కోర్టువారు నియమించియున్నారు. ఋణదాతలు తమ యొక్క బాకీలను నావద్ద 20—10—63 తేదీలోగా ఋజువుపర్చుకోవాలని తెల్పడమైనది. తప్పినయెడల రుజువు పర్చని బాకీలతో నిమిత్తము లేకుండా క్లెయింటు షెడ్యూలు బాకీదార్లకు వసూలు అయిన మొత్తము చట్టరీత్యా దామాషా పంచబడును.

కడప, 31—7—63. ఇ. పి. నారాయణరెడ్డి, అడ్వకేటు, అండ్ అడ్మినిస్ట్రేటర్.

సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టునందు
వ్యాజ్యము నెంబరు. ఓ. ఎస్. 35/63

వెంగలదాస్ రాజమల్లు ... వాది.
వెంగలదాస్ భూమయ్య ... ప్రతివాది.
Claim:— Recovery of Money:

వెంగలదాస్ భూమయ్య వ. రాజం. కులము పద్మశాలి, వయస్సు 35 సంవత్సరములు. వృత్తి కులవృత్తి. నివాసము ఎలిగేడుగ్రామము, తాలూకా సుల్తానాబాద్.

యిందుమూలముగా నీకు తెలియపరచునది ఏమనగా నీపై వెంగలదాస్ రాజమల్లు ఎలిగేడు గ్రామ కాపురస్తుడు నీపై యీ కోర్టులో దావాచేసినాడు. నీపేర సమను సరువు నిమిత్తము పంపబడినది. అట్టి సమను నీవు ఆగ్రామములో లేనందున వాపసుచేయబడినది. కావున నీవు స్వయముగాకాని, లేక ప్లీడర్ ద్వారాగాని ది. 13—8—1963 ఉదయము 11 గంటలకు కోర్టులో హాజరు అయి జవాబు చెప్పుకోగలవు. లేనియెడల చట్టప్రకారము తీర్పు నీ పరోక్ష మందు యివ్వబడును.

పి. రాజిరెడ్డి, బి.ఎ. ఎల్‌ఎల్.బి.,
ప్లీడర్, సుల్తానాబాద్,
జిల్లా: కరీంనగర్.
ది. 22—7—1963.

EDUCATIONAL

ప్రయివేటుగా ప్యాసవండి.

మెట్రిక్ లేకుండ ప్రీ—యూనివర్సిటీ— ప్రీ—యూనివర్సిటీ లేకుండ ఇంటర్మీడియెట్— సంవత్సరాలు కలిపివచ్చును. బి. ఏ., ఎం. ఏ., బి. కాం., బి. ఎల్., ప్రాస్పెక్టస్ రు. 1/—
Patni's Classes, Laxmi Rd., Poona-2.

అప్పులు

వేము తాకట్టు లేకుండ డబ్బు ఏర్పాటు చేసెదము. నెలసరి వాయిదాలలో తీర్చవచ్చును. వివరములకై ఇంగ్లీషులో వ్రాయండి:
Citizen Traders, (A.P.), Bombay-54.

PROFESSIONAL

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషనుకు హిందీలోగాని ఇంగ్లీషులోగాని వ్రాయండి:
Board of Homoeopathic Practitioners Punjab, FAZILKA (Punjab).

కావలెను

లేడీ డాక్టరు యం.బి.బి.ఎస్.

గుంటూరుజిల్లా కారంచేడు గ్రామములో నూతనముగా 50 వేల రూపాయిల కిమ్మతుతో నిర్మింపబడిన యార్లగడ్డ సీతాదేవి మెమోరి యల్ హాస్పిటల్‌లో వారి బాధ్యతపైన పని చేయుటకు డాక్టరు కావలెను. ఈ బిల్డింగు ఆధునిక పద్ధతిలో ఎలెక్ట్రిక్ శానిటరీ ఫిట్టింగు లతో మెటర్నిటీ ప్లానుతో 12 మంచముల వసతితో నిర్మింపబడినది. అద్దెలేకుండా నియ మిత కాలమునకు యివ్వబడును. గ్రామ జనాభా 12 వేలు. గ్రామంలో అన్ని సౌకర్యాలు కలవు. చీరాల స్టేషనుకు ఆయిదుమైళ్ళలో వున్నది.

(సం) యార్లగడ్డ ఆదిలక్ష్మమ్మ,
కారంచేడు, వయా చీరాల.

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

వాల్తేరు, ఆంధ్రయూనివర్సిటీ కాలేజీలలో గ్లాస్ మెకానిక్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోర బడుతున్నవి. జీతం స్కేలు: రు. 100—5—150 లు.

అర్హతలు:

అభ్యర్థులు 6 వ ఫారంవరకు చదివి, లెన్సులు, అద్దములు, ప్రిజం సర్ఫేసుల, గ్రైండింగు లోను పాలిషింగులోను అనుభవం కలిగివుండ వలెను. ఇంకను వారు సాధారణ వర్కుషాపు పని ముట్లను, మెకానిక్సును ఉపయోగించుటలో అనుభవము కలిగివుండవలెను. లోగడ అనుభవ మున్నవారికి ప్రాధాన్యమివ్వబడును. వయస్సు 35 సం. లోపు వుండవలెను. దరఖాస్తులు దిగువ సంతకందారుకు 31—8—63 గాని అంతకు లోపుగాని చేరవలెను. ఉద్యోగంలో వున్నవారు దరఖాస్తులను తమ అధికారులద్వారా పంపవలెను. అవసరమైనచో అభ్యర్థులు తమ స్వంతఖర్చులతో వాల్తేరులో ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు,
యూనివర్సిటీ ఆఫీసు. వాల్తేరు, 31-7-63.

ఐ ఎస్ ఐ మార్కుగల ఝున్‌ఝున్ ఇన్‌సెక్టిసైడ్స్

బి. హెచ్. సి., డి. డి. టి., ఎండ్రిన్, మలాథియన్, పరాథన్, క్లోరోడేన్, లిండేన్, జినేబ్‌ల మిశ్రమములు.

సర్టైన స్పెసిఫికేషన్లు కలిగినవి.

ఉత్తమమైన విధమున మిశ్రమము చేయబడినవి, సరసమైన ధరలకు అమ్మబడుచున్నవి.

ప్రతినిధులు లేని ప్రాంతాలలో డీలర్లు కావలెను

వివరములకు వ్రాయండి:
జియో ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌సెక్టిసైడ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
ఆఫీసు: 308/9, లింగిచెట్టి వీధి, మద్రాసు-1. ఫ్యాక్టరీ: తిరువత్తియూర్, మద్రాసు-19.
ఫోన్: 24573 (ఆఫీసు), 51275 (ఫ్యాక్టరీ), తంతి: "JHUNJHUN"
విజయవాడలో మా బ్రాంచి: భారతీ నివాస్, గాంధినగర్.
గుంటూరులో డీలర్లు: శ్రీ గోపాలకృష్ణ మెన్యూర్ డిపో, పట్నం బజార్, గుంటూరు.
తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు: భాస్కర కార్పొరేషన్, తాడేపల్లిగూడెం.

Chari.

రేడియో

శుక్రవారం - ఆగస్టు 9
శక 1885 శ్రావణ 18

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: రుక్మిణీకల్యాణ హరికథ, 6—55సూక్తిముక్తావళి: ఖురాన్ షరీఫు, 7—00తె. వా., 7—15ప్రసంగం, 7—20గాంధీమార్గము, 7—30 సమాచారము, 7—45షేక్ దావూద్:తబ్లా, 8—15దేశభక్తిపాటలు, 8—30వి. అంకయ్య. మధ్యాహ్నము:1—50 తె.వా., 2—00హైదరాబాద్ బి వలె, 2—20హైదరాబాద్ ఎ వలె. సాయంత్రము: 6—00స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం. వా., 6—20 తె.వా., 7—30 హైదరాబాద్ బి వలె, 7—45 కర్ణాటకసంగీత కచేరీ (మద్రాసునుండి రిలే), 9—30వ్యాధి నాటిక, 9—45 సరస్వతీరాజ్: ఖయాల్, 10—35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నము: 2—00 వాతావరణసూచన: కమలా రాఘవన్. సాయంత్రము: 6—00హైదరాబాద్ ఎ వలె, 6—20గ్రామస్థులకార్యక్రమం, 7—00తె. వా., 7—15 గ్రామస్థులకార్యక్రమం, 7—30ఒంటరిరూపకం,(మద్రాసునుండి రిలే), 7—45హైదరాబాద్ ఎ వలె, 8—25విరామసంగీతం, 9—30హైదరాబాద్ ఎ వలె, 9—45 వి. అంకయ్య, 10—35వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి 7—00తె. వా., 7—15 నేటిసంగీతం, 7—20 గాంధీమార్గము, 7—30 శిష్టు బ్రహ్మయ్య శాస్త్రి:వయొలిన్ మధ్యాహ్నము: 11—30 లలితసంగీతము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశం: వైవిధ్యం—రూపకం, 12—20లలితసంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00వనితావాణి, 1—50తె.వా. సాయంత్రము:6—00స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం. వా., 6—20గ్రామస్థుల కార్యక్రమము, 7—00తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30జయభేరి రూపకం, (మద్రాసు నుండి రిలే), 7—45సంగీత

విజయవాడ - గుంటూరు రోడ్డు

ప్రమాదాలనివారణకు వెడల్పు చెయ్యాలని సూచన

మంగళగిరి, ఆగస్టు 5:— దక్షిణ ప్రాంతాల నుంచి వచ్చే రహదారులు అన్నీ గుంటూరుకువచ్చి కలుస్తవి. గుంటూరు, విజయవాడ ప్రముఖ రోడ్డున రహదారి రద్దీగావుండి విజయవాడ నుంచి అన్ని ప్రాంతాలకు రహదార్లు చీలిపోతవి.

గుంటూరు, కృష్ణాజిల్లాలలో లారీలు, కారులు చాలా హెచ్చుగా వున్నవి. గుంటూరు విజయవాడ మధ్య రోడ్డు వెడల్పు తక్కువ. పైగా, రోడ్డు మార్జిను ఆక్రమితమైనది. ఎదురుగా బండ్లు వచ్చేటప్పుడు తప్పుకోడానికి వీలు కలగడంలేదు. అందుచేత ప్రమాదములు జరుగుతున్నవి. కాన ప్రభుత్వం రోడ్డు బాగా వెడల్పు చేయించి మార్జినులో వున్న ఆక్రమణలు తొలగించి ప్రమాదముల నుంచి ప్రజలను రక్షించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. (మ. వి.)

కచేరి (మద్రాసు నుండి రిలే), 9—45డి. పాండురంగరాజు, 10—35 వాతావరణసూచన,ప్రసారసమాప్తి.

మద్రాస్ - ఎ 418.7 మీ

ఉదయం:6—45మంగళగానం, 7—00గాంధి అంజలి 8—00 మధురగీతం. మధ్యాహ్నము: 1—00 హిందూస్థానీసంగీతము, భీమసేన్‌జోషి 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—40విరామ సంగీతం, 2—45పాఠశాలలకు (తెలుగు) చర్చ వేదిక దేశ రక్షణ బాధ్యత పెద్దలది కాని, మనది కాదు. సాయంత్రము:5—30బి. ఎస్. పద్మజ,7—45 నేదునూరికృష్ణమూర్తి, ఎన్. సి. వి. కృష్ణమాచార్యులు:వయొలిన్, దండమూడి రామమోహనరావు:మృదంగం, 8—55 విరామ సంగీతం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, (9—30నుండి 10—30వరకు షార్ట్‌వేవ్ పై కూడా), 9—45సంగీతామృతం కె. ఎన్.వెంకట రామయ్య:వయొలిన్, 10—00 చిత్రగానం, 10—30వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ బి 211.3 మీ

ఉదయం:6—45మద్రాసు ఎ వలె,7—00 తె. వా., 7—15సంగీతమంజరి. మధ్యాహ్నము: 1—40గీతమంజరి, 1—50తె. వా., 2—00 మధురగీతం. సాయంత్రము:6—35బి. ఎస్. పద్మజ, 7—00తె. వా., 7—15సంగీతమాల, 7—30జయభేరి రూపకం, 7—45మద్రాసు ఎ వలె, 10—35ప్రసారసమాప్తి.

లఘుపరిశ్రమలలో ఎరివిగా స్వర్ణకారులకు శిక్షణ

కాకినాడసభ అభ్యర్థన

కాకినాడ, ఆగస్టు 5:— కాకినాడ తాలూకా శిల్ప పారిశ్రామిక సంఘ సర్వసభ్య సమావేశం సంఘాధ్యక్షులు శ్రీ అదపాల నరసింహమూర్తి అధ్యక్షతను జరిగినది. అమలాపురం శిల్ప పారిశ్రామిక సంఘ అధ్యక్షులు శ్రీ మావేళ్ళ సుబ్బారావు సభను ప్రారంభించారు.

శ్రీ ఏర్లేడమూడి వీరభద్రరావు 7వ విడుదలమానముఅనుండి స్వర్ణకారులు వృత్తిని కోల్పోయి చాలా ఇబ్బందులు పడుచున్నారని, ప్రత్యామ్నాయ వృత్తులు పొందుటకు మనమంతా కలిసి శిల్ప పారిశ్రామిక సంఘంద్వారా కృషిచెయ్యాలన్నారు.

గొల్లప్రోలు శిల్పపారిశ్రామిక సంఘకార్యదర్శి శ్రీ కొంగాడపట్టియ్య శ్రీ పి. ఎస్. ప్రకాశరావును ప్రశంసిస్తూ శిల్పకాంగ్రెస్ సంపూర్ణంగా బలపరచాలని కోరారు. తరువాత శ్రీ పి. ఎస్. ప్రకాశరావు మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ శిల్పపారిశ్రామిక సంఘ నాయకులతో పాటు కాకినాడ తాలూకానుండి సుమారు 10 మంది బయలుదేరి హైదరాబాద్ వెళ్ళి ప్రభుత్వానికి శాంతియుతంగా విన్నవించుకొనుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

పూర్వాదాయ సమితి నిర్ణయాల ప్రకారం కేంద్రప్రభుత్వం అందించిన సొమ్ముకు స్కీముల ప్రకారం కాలవసిన మిగతాసొమ్ము యావత్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనువెంటనే సర్దుబాటుచేస్తూ ఇంతవరకూ ఇచ్చిన స్కీముల నన్నియు అమలు జరిపించాలని కోరుతూ తీర్మానించారు.

వృత్తిని కోల్పోయిన స్వర్ణకారుల తాలూకు పిల్లలకు కూడ వారి వారి విద్యార్హతలనుబట్టి ప్రభుత్వరంగాలలో ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ వయస్సు 35 సంవత్సరాలవరకు ప్రవేశార్హతను కలుగచేస్తూ ఉద్యోగము లివ్వాలని అర్థించారు.

ఇప్పటివరకూ ఇచ్చిన స్కీములో కేవలం జిల్లా ఒక్కంటికి ఒకటిరెండు పట్టణాలలో సుమారు50మందికి మాత్రమే ప్రవేశము కలిగించెడిలఘుపరిశ్రమలను నెలకొల్పుటకు నిర్ణయించబడింది. మిగతా పట్టణాలలో గ్రామాలలో వేలకు వేలుగావున్న స్వర్ణవృత్తిని కోల్పోయిన స్వర్ణకారులకు పునరావాసం కల్పించుటకు ఇంకనూ కొన్ని లఘుపరిశ్రమలు కుటీరపరిశ్రమలుగా నెలకొల్పించుటకు కావలసిన ఆర్థిక స్తోమత కలిగించాలని అర్థించారు.

కాకినాడలో సంగీత కళాశాల

స్థాపించడం అవసరమని శ్రీ విస్సా అప్పారావు అభిభాషణ

కాకినాడ, ఆగస్టు 5:— కాకినాడలో సంగీత కళాశాల నెలకొల్పవలసిన ఆవశ్యకత ఉందని శ్రీ విస్సా అప్పారావు యిక్కడ 2వ తేదీని సంగీత విద్వత్సభ ప్రారంభోత్సవంలో సూచించారు.

సభకు కలెక్టర్ డాక్టర్ రాంకే. వేపా అధ్యక్షత వహించారు.

శ్రీ విస్సా అప్పారావు తన ఉపన్యాసంలో కాకినాడ సంస్కృతి కార్యకలాపాలకు ప్రసిద్ధిగన్నదని, ఈ పట్టణం లలితకళల అభివృద్ధి విషయంలో వెనుకబడి వుండరాదని చెప్పారు. కర్ణాటక సంగీతాభివృద్ధికి తమిళులు దీక్షవహించారని, ఈ విషయంలో ఆంధ్రులు తమిళులను అనుసరించడం మంచిదని ఆయన సూచించారు. వాగ్గేయకారుడయిన త్యాగరాజు మనవాడుకాగా మనం కర్ణాటక సంగీతం అభివృద్ధి విషయంలో శ్రద్ధవహించకపోవడం తగదని ఆయన అన్నారు. కాకినాడలో సంగీత కళాశాల స్థాపించడానికి పౌరులు కృషిచేసి, సంగీతవిద్యాంసులకు ప్రోత్సాహమివ్వవలసిందని ఆయన ప్రోత్సహించారు.

సంస్థ గౌరవకార్యదర్శి శ్రీ యం. శ్రీరామమూర్తి సభికులకు స్వాగతవాక్యాలు పలికారు.

కలెక్టర్ తన అధ్యక్షోపన్యాసంలో లలితకళల అభివృద్ధికి ప్రజలు ఇతోధిక ప్రోత్సాహమివ్వవలసిందని హితవుపలికారు.

కాకినాడలో ఖాదీభాండారి ప్రారంభోత్సవం

కాకినాడ, ఆగస్టు 5:— కాకినాడలో సాలీనా నాలుగయిదు లక్షలు విలువగల ఖాదీ గ్రామోద్యోగ సంఘం ఆధ్వర్యాన ఉత్పత్తి అయిన వస్తువుల విక్రయం జరిపే "ఖాదీభాండారు" ఖాదీ గ్రామోద్యోగమండలి ఆధ్వర్యాన నిర్వహింపబడుచున్నది.

కాకినాడలోగల అమ్మకమఅదృష్ట్యా రెండు భాండారాల ఆవశ్యకతను, ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగమండలి చైర్మన్ శ్రీ పి. తిమ్మారెడ్డి, డైరెక్టరు ఆర్. కె. రామంనాయుడు గుర్తించి జగన్నాథపురం వంతెనయొద్ద "రెండవ ఖాదీ భాండారు" ప్రారంభించుటకు నిర్ణయించారు.

"ఖాదీ కమీషను డైరెక్టరు శ్రీయుత పి. వి. రాఘవన్‌గారిని మండలి తరఫున రీజినల్ సేల్సు ఆర్గనైజరు శ్రీ ఏ. యల్. నరసింహమూర్తి ప్రారంభోత్సవం జరుపవలసినదిగా ఆహ్వానించారు.

శ్రీ పి. వి. రాఘవన్ ప్రారంభోత్సవ చిహ్నంగా జ్యోతిని వెలిగించారు. భాండారు—మెయిన్ రోడ్డులో, శ్రీ వావవి కన్యకాపరమేశ్వరి ఆలయమునకు ఎదురుగా తెరువబడినది.

వణుకుపేట హరిజనవాడలో పారిశుద్ధ్య కార్యక్రమం

బొబ్బిలి, ఆగస్టు 5:— బొబ్బిలి పంచాయతీలో చేరిన వణుకుపేట గ్రామంలో 'హరిజన దినోత్సవం' జరుపబడింది. బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్ సమితిలోని యితర ఉద్యోగులు హరిజన వాడలో గ్రామపారిశుద్ధ్య కార్యక్రమం జరిపించారు. వీధిలో వర్షపునీరు పారుటకు కచ్చాకాలువ హరిజనులచే త్రవ్వబడింది. అచట జరిగిన సభలో శ్రీ యన్. ప్రకాశరెడ్డి, బి. డి. ఓ. ఇ. ఓ. మున్నగు సవర్ణ హిందువులు హరిజనోద్ధరణకు చేయవలసిన పనులను గురించి చెప్పారు. హరిజన సోదరులు వడ్డించగా, అల్పాహారములను సవర్ణ హిందువులందరు భుజించారు. (మ. వి.)

మోటూరు సమితి ఆఫీసుకు కొత్త భవనాలు

కలెక్టర్ చే ప్రారంభోత్సవం

(మన విలేఖరి)

గుడివాడ, ఆగస్టు 5:— మోటూరులో పంచాయతి సమితి ఆఫీసు భవనాలకు జిల్లాకలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం మొన్న ప్రారంభోత్సవం జరిపారు. గుడివాడ సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం సభాకోత్సవం జరిపారు. శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు. సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కోడూరు మధుసూదనరావు శ్రీ జి. యస్. రాజు, కలెక్టరులకు స్వాగత పత్రం సమర్పించారు.

సుమారు రు. 59,000 ల ఖర్చుతో యీ భవనాలు నిర్మింపబడినాయి. మోటూరు సమితి జిల్లాలోని మిగతా సమితులకు ఆదర్శమనుటలో సందేహంలేదని,పంచాయతీరాజ్‌లో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు ఎంతవరకు సాధించటానికి అవకాశం కలదో యీ సమితి నిరూపిస్తున్నదని కలెక్టరు అన్నారు. ఈ పంచాయతీ సమితి పాండ్రవ్యవసాయపద్ధతి, రోడ్లు, ఆస్పత్రులు, ఎలిమెంటరీ పాఠశాలలు మున్నగు కార్యక్రమాలను సంతృప్తికరంగా నిర్వహిస్తున్నదని ఆయన ప్రశంసించారు. ప్రజా సహకారంతో యిలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నంతకాలము అధికారుల సహకారం తప్పక లభించగలదన్నారు.

సమితిఅధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తి మాట్లాడుతూ పంచాయతి అధ్యక్షుడు శ్రద్ధ తీసికొంటే గ్రామాలలో రోడ్లు, ఆస్పత్రి, పాఠశాలల భవననిర్మాణం మున్నగు కార్యక్రమాలు దిగ్విజయముగా కొనసాగగలవనుటలో సందేహం లేదన్నారు. ఈసమితిలోని దాదాపు అన్ని గ్రామాలలోను రోడ్లు, ఎలిమెంటరీస్కూళ్ళు, ఆఫీసు బిల్డింగులు మున్నగు కార్యక్రమాలు అమలు జరుపబడినవని కూడ ఆయన అన్నారు. పంచాయతి అధ్యక్షులు, గ్రామపెద్దలు కలిసి పంచాయతీల ఆర్థికస్తోమతు పెంపొందించుటకు పోటీపడాలని కూడ ఆయ నన్నారు.

ఇటీవల గాల్‌బ్రెత్ (అమెరికా రాయబారి) చెప్పినట్లు మనదేశంలో రెండే సమస్యలు కలవని ఒకటి కుటుంబ నియంత్రణ, రెండు వ్యవసాయాభివృద్ధి యని అన్నారు.

తర్వాత జాతీయరక్షణ నిధికి రు.1303.83 లు జిల్లాకలెక్టరుకు అందజేశారు. సాయంత్రం దాసు హరికథా కాలక్షేపం, అనంతరం సినిమా ప్రదర్శన జరిగింది.

'తాహతుకు మించిన సంతానప్రాప్తి క్షమించరాని నేరం'

(మనవిలేఖరి)

గుడివాడ, ఆగస్టు 5:— మోటూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కృష్ణా మెడికల్ అసోసియేషన్ వారి యాజమాన్యమున జరుగుతున్న కుటుంబ నియంత్రణ శిబిరాన్ని శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. రాజు ప్రారంభోత్సవం జరిపారు.

ఆపరేషన్లలో 12 మంది డాక్టర్లు, జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ హెచ్. యం. రావు, జిల్లా హెల్త్ ఆఫీసరు శ్రీ జి. వెంకటేశ్వరరావు మున్నగువారు పాల్గొన్నారు.

శ్రీ జి. యస్. రాజు యిలా అన్నారు: 'ప్రస్తుతం ప్రపంచ జనాభాలిమిషనికి 95మంది చొప్పున పెరుగుతుంటే మనదేశ జనాభా విమిషానికి 18 వంతున పెరుగుతున్నది. ఆహారోత్పత్తి కంటె ఎక్కువ వేగంతో జరుగుతున, సంతానోత్పత్తిని క్రమబద్ధం చేయకపోతే, త్వరలోనే యావత్ప్రపంచం ముఖ్యంగాభారతదేశం చాలతీవ్రమైన సమస్యల నెదుర్కొనవలసి వస్తుంది. కొద్దిపాటి తల్లుల ఆరోగ్యంబాగుపడి లక్షలాది కుటుంబాల ఆర్థికపరిస్థితి అభివృద్ధి చెంది, ప్రణాళికలు విజయవంతం కావడమే కుటుంబనియంత్రణోద్యమలక్ష్యం.తాముచక్కగా పోషించగలిగినంతమంది కంటె ఎక్కువమందిని కనడం క్షమించరాని నేరం. కేంద్రప్రభుత్వం యీ పథకంకొరకు ప్రథమ ప్రణాళికలో 65 లక్షలు, రెండవ ప్రణాళికలో 5 కోట్లు, మూడవ ప్రణాళికలో రూ. 25 కోట్లు, ఖర్చుపెట్టింది. పేదవారికి ఉచితముగా గర్భనిరోధక సాధనాలను, మందులను సప్లయి చేస్తున్నది. దీని ప్రయోజనాలను యీప్రాంత ప్రజలు పొందగలరని ఆశిస్తున్నాను".

"ఈపథకంక్రింద నేడు ఆపరేషన్ను చేయించుకొనుటకు గాను వివిధ గ్రామాలకు చెందిన సుమారు 90 మంది తమ పేర్లను నమోదు చేసికొన్నారు.

నెల్లూరుజిల్లాలో రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం

నెల్లూరు, ఆగస్టు 5:— జిల్లారిటర్నింగ్ ఆఫీసర్, డిప్యూటీ జిల్లారిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకంతో నెల్లూరుజిల్లాలో కాంగ్రెస్ ఎన్నికల సన్నాహం ప్రారంభమైంది.

నెల్లూరుజిల్లా రిటర్నింగ్ ఆఫీసర్‌గా శ్రీ ఎస్. చెంగల్వరాయచెట్టిని నియమించవలసిందిగా జిల్లాకాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్‌ను ఏకగ్రీవంగా కోరింది. అట్టినియామకానికి అంగీకరించవలసిందని శ్రీ చెంగల్వరాయచెట్టిని అర్థించింది. జిల్లాలోని కాంగ్రెస్‌సంఘ నిర్మాణకృషిని ఆయన అజమాయిషీ చెయ్యవలసిందని విజ్ఞప్తిచేసింది.

జిల్లాకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం శ్రీ ఆనెం సంజీవరెడ్డి (యం. యల్. ఏ) అధ్యక్షతను 2 వ తేదీని నెల్లూరు కో—ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకిలో జరిగింది.

గుడివాడలో కార్డుల పద్ధతిని పంచదార పంపకం

గుడివాడ, ఆగస్టు 5:— గుడివాడలో పంచదార సప్లయికి యింటింటికి కార్డులు పంచిపెట్టారు. 2 వ తేదీనుండి ప్రతికార్డుకు ఒక కిలోగ్రాం వంతున పంచదార యిస్తున్నారు. సుమారు 10 వెల కార్డులను 32 మంది డీలర్లను ఏర్పాటుచేశారు. (మ. వి.)

నైతిక ప్రమాణాలకు మన్నన

మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ప్రబోధం

గుంటూరు, ఆగస్టు 6:— ప్రాచీన నైతిక ప్రమాణాలను మన్నించవలసిందిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి మొన్నరాత్రి పట్టాభిపురంలో రమా సహిత సత్యనారాయణస్వామి ఉత్సవ సభలకు అధ్యక్షత వహించిన సందర్భంలో ప్రబోధించారు. ప్రజలు తమ విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని హితవు పలికారు.

దేవాలయం వంశపారంపర్య ట్రస్టీ శ్రీ ఐ. వి. గోపాలరావు మంత్రి శ్రీమతి సదాలక్ష్మికి దేవాలయ మర్యాదలతో, పూర్ణకుంభంతో స్వాగతమిచ్చారు. ఉత్సవాలకు గుంటూరు గృహనిర్మాణ సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కాలనీ ఆధునిక సౌకర్యాలతో నిర్మింపబడిందని, ఈ కాలనీవాసులు దేవుని పూజించుకొనడంకోసం ఈదేవాలయం నిర్మింపబడిందని ఆయనచెప్పారు.

తరువాత రామాయణంపై విద్వద్గోష్ఠి జరిగింది. గోష్ఠిని శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ నిర్వహించారు. గోష్ఠిలో ప్రముఖులు జంధ్యాల పాపయ్యశాస్త్రి, పిళ్లపల్లి శ్రీ వెంకటహనుమంతరావు, స్ఫూర్తి శ్రీ, డి. వెంకటాచార్యులు, విశ్వేశ్వరశర్మ, యం. నారాయణశాస్త్రి పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా తరగతులు

విజయవాడ పోలీటెక్నిక్‌లో ప్రారంభించాలని ప్రతిపాదన

(మన విలేఖరి)

నిడుబ్రోలు, ఆగస్టు 5:— మంగళగిరిలో ప్రత్యేకం టెక్స్‌టైల్ టెక్నాలజీలో కాలేజీని ప్రారంభించడం లాభదాయకం కానేరదని, దానికి బదులు మంగళగిరికి సమీపంలోనేవున్న విజయవాడ పాలిటెక్నిక్‌లో డిప్లొమాకోర్సు ప్రారంభించడం లాభకరమని తెలిపింది, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సూచనకు విరుద్ధంగా వ్రాసింది.

మొదట యీ కాలేజీ ఆవశ్యకతను గురించి ప్రదేశ్ చేనేత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థించగా ఆ విషయమై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం వ్రాయవలసివచ్చింది.

టెక్నాలజికల్ కాలేజీని ప్రారంభించేపక్షంలో మూడు లక్షలరూపాయల విరాళ మివ్వ అవని ఆంధ్రదేశచేనేతకాంగ్రెస్, విజయవాడ ఆంధ్ర చేనేత సహకార సంఘం తరఫున, గుంటకల్లులోని ఆంధ్ర కోఆపరేటివు స్పిన్నింగు మిల్లుల తరఫున, ఆంధ్రలోని ప్రాథమిక చేనేత సహకార సంఘాల తరఫున రాష్ట్రప్రభుత్వానికి వాగ్దానం చేసింది.

కేంద్ర ప్రభుత్వం సూచనమేరకు విజయవాడలో డిప్లొమాకోర్సును పాలిటెక్నిక్‌లో ప్రారంభించేపక్షంలో ఆను లోగడ యిచ్చిన విరాళ వాగ్దానాన్ని పరిశీలించాలని కోరుతూ చేనేత కాంగ్రెస్‌ను రాష్ట్రప్రభుత్వం అడిగింది.

ఈ ప్రతిపాదన ఆదిలో ఆశించినదానికి భిన్నంగా వున్నందున విరాళం విషయం పునరాలోచన చేయవలసిన అవసరం వుందని చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య అన్నారు.

ఎలమంచిలి గరల్సు స్కూలులో ఎస్. ఎస్. ఎల్. సి. ప్రారంభం

యలమంచిలి, ఆగస్టు 5:— స్థానిక జిల్లాపరిషత్తు బాలికాపాఠశాలలో ఎస్. ఎస్. ఎల్. సి. తరగతి ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతించింది.

ఈ ప్రారంభోత్సవం సందర్భంలో పేరెంట్సు సంఘం ఒకటవతేదీని స్కూలులో సభజరిపింది. సభకు అడ్వకేటు శ్రీ జి. సోమసుందరం అధ్యక్షత వహించారు. ఎస్. ఎస్. ఎల్. సి. తరగతికి జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ రాజాసాగి సీతారామరాజు ప్రారంభోత్సవం చేశారు. హెడ్మిస్ట్రెస్ కుమారి జి. లక్ష్మి నివేదికచదివారు.

పేరెంట్సుసంఘం స్కూలుభవన నిర్మాణానికి కొంతధనం విరాళ మిచ్చిందనీ, కనుక భవననిర్మాణానికివలసినసాయం తప్పకచేయగలనని పరిషత్తు చైర్మన్ వచించారు.

తర్వాత సంఘంకార్యవర్గం ఎన్నికలు జరిగాయి. శ్రీ పి. వి. కృష్ణయ్య (ఉపాధ్యక్షుడు), శ్రీయుతులు కె. సత్యనారాయణ, కొల్నూరు విశ్వనాథం, జెట్టిసూర్యారావు (సభ్యులు).

ఉపాధ్యాయిని కుమారి పి. లలిత వందన సమర్పణ కావించారు. (మ. వి.)

ఆహారపదార్థాల కల్తీ నేరాలకు శిక్షలు

బందరు, ఆగస్టు 4:— స్థానిక మున్సిపల్ ఆరోగ్యశాఖవారు పెట్టిన కేసులలో ఆహారపదార్థాలలో కల్తీనిరోధకచట్టంక్రింద బందరు మున్సిఫ్ మేజిస్ట్రేటు తొమ్మండుగురికి క్రింది విధంగా జరిమానాలు విధించారు.

జి. లింగయ్యకు—నువ్వులనూనెలో కల్తీ ఉన్నందుకు రు 300—జరిమానా. పాలలో కల్తీకి పి. మాణిక్యమ్మకు రు 200— జి.చిన్నసత్యంకు రు 150— డి. మహాలక్ష్మికి రు 150—వి. డి. ప్రసాదరావుకు రు 125—, జి. పైడియ్యకు రు 75—పి.లక్ష్మణస్వామికి రు 60—వి. భాగ్యంకు రు 50— ఎ. వి. నరసమ్మ కురు 100—

బందరులో చక్కెర కార్డులు

బందరు,ఆగస్టు 3:—మూడు వారాలు రోజులుగా పంచదారకుగాను గృహస్థులకు గుర్తింపు కార్డులు అందజేశారు.ఐయిదుగురు సభ్యులలోపు కుటుంబాలు 10,333 అని, అయిదుగురికంటె ఎక్కువమంది గల కుటుంబాలు 8,002 అని లెక్కతేలింది. మొదటి పదివేలపై కుటుంబాలకు నెలకు మూడు మారులు ఒక్కొక్కకిలో పంచదార, మిగతా8 వేల కుటుంబాలకు నెలకు మూడుమారులు 2 కిలోల చొప్పున పంచదార పంచుతారని తెలుస్తున్నది. సుమారుగా 250 కార్డుల వరకూ ఒక డిపో చొప్పున ఏర్పాటు చేస్తున్నారు. ఈ వర్తకులంతా రు 100—చొప్పున ఫీజు చెల్లించి లైసెన్సు పొందాలి. (మ.వి)

అంతర్జాతీయ సామరస్య సాధన

రోటేరియన్ల కృషికి డాక్టర్ గోపాలరెడ్డి ప్రశంస

(మన విలేఖరి)

విశాఖపట్నం, ఆగస్టు 6:— కేంద్ర సమాచారశాఖ మంత్రి డాక్టరు బి. గోపాలరెడ్డి నిన్న స్థానిక రోటరీక్లబ్‌లో ప్రసంగించారు. చైనా జరిపినదురాక్రమణపూర్తిగా తొలగించేనిమిత్తం, మనదేశం రక్షణ కార్యకలాపాలను బహుముఖంగా సాగించవలసి వచ్చినదనీ, మనదేశం సదా సామరస్యాన్ని, శాంతిని అభిలషిస్తున్నను యీ కార్యకలాపాలకు తప్పనిసరిగా పూనుకోవలసివచ్చినదనీ ఆయన అన్నారు.

సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు, ఆర్థిక, రక్షణ సమన్వయశాఖ కేంద్ర డిప్యూటీమంత్రి శ్రీ జగన్నాథరావు కూడా హాజరయారు.

సాంఘికసేవా కార్యక్రమాలు విరివిగా సాగిస్తున్నందుకు రోటరీలక్లబ్‌ని శ్రీ గోపాలరెడ్డి అభినందించారు. శాంతి సముపార్జనకు, పరస్పర భావ సమన్వయానికి, అన్యోన్య సామరస్య సముపార్జనకు అంతర్జాతీయరంగంలో రోటరీ యున్లు విరివిగా తోడ్పడగలవని ఆయన సాక్ష్యం చెప్పారు. రక్షణ కార్యక్రమాలకు రోటరీ యున్లు అందిస్తున్న సాయాన్ని ఆయన అభినందించారు.

ఆస్ట్రేలియాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గూర్చి రచియింపబడిన 18 పుస్తకాలను క్లబ్‌తరఫున ఆంధ్ర యూనివర్సిటీకి బహూకరింపగా వాటిని వైస్‌చాన్సలర్ శ్రీ ఎ.ఎల్. నారాయణ అందుకున్నారు.

ఇంకి 18 గ్రంథాలను స్థానిక సెంటు జోసెఫ్ మహిళా కళాశాలకు బహూకరింపగా, ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఆ బహుమానాన్ని స్వీకరించారు.

ఈ గ్రంథాలను ఆస్ట్రేలియాలోవున్న సెప్నీ పట్టణంలోని రోటరీక్లబ్ బహూకరించింది.

ఉమెన్స్ ఇండియా అసోసియేషన్ స్థానిక శాఖ అధ్యక్షురాలు శ్రీ రమాదేవి భానోజీ, రోటరీ క్లబ్ సమర్పించిన కొన్ని వైద్య పరికరాలను, మందులను తాము నడుపుతున్న ప్రసూతి సంస్థ ఉపయోగార్థం అందుకొన్నారు. ఇవి గర్భవతులను పరీక్షచెయ్యడానికి ఉపయోగిస్తాయి.

పిమ్మట గవర్నరు శ్రీ కె. ఎస్. దత్తు కృతజ్ఞతలు చెప్పారు.

ప్రావిడెంటుఫండు కోసం బ్యాంకుపై దావా

బందరు, ఆగస్టు5:— బందరు కృష్ణా కోఆపరేటివు సెంట్రలుబ్యాంకు మాజీ ఉద్యోగి శ్రీ ఘంటసాల సత్యనారాయణ తనకు సదరు బ్యాంకునుండి రావలసిన ప్రావిడెంటు ఫండు ఎగ్రిగా రు. 11,443.81 ఉద్యోగ విరమణ గావించిన సుమారు మూడు సంవత్సరముల తర్వాత ఇవ్వని కారణమున స్థానిక సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు కోర్టులో దావా గతనెల దాఖలు చేసినారు. విచారణ నిమిత్తం దావా 31—8—63 కు వాయిదా వేయబడింది.

Grams: LEYMAN Phone: 72511 (3 lines)

ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్,

8571, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్-3.

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియపరచునదేమనగా, మహీంద్ర అండ్ మహీంద్ర లిమిటెడ్., బొంబాయివారిచే తయారు చేయబడిన విల్లీస్ 'జీప్' ప్రొడక్టులకు మేనర్సు ముప్పిడి ఆటోమొబైల్సు, సూర్యబాగ్, విశాఖపట్నంవారు 7—8—63 నుంచి శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరిజిల్లాలకు మా సబ్‌డీలర్లుగా రు. పై ప్రొడక్టులలో దేనికైనను వారితో వ్యవహరించువారు తమ స్వంత బాధ్యతపై చేసినవారగుదురు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము: ఇంజనీరింగ్ కాలేజి

ఇంజనీరింగులో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు

యింజనీరింగులో ఎం. ఇ. డిగ్రీ నిమిత్తం రెండు సంవత్సరముల పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ, యింజనీరింగు కాలేజిలో 1963 సెప్టెంబరు నుంచి దిగువ సబ్జెక్టులలో ప్రారంభింపబడును.

ఇంజనీరింగు బ్రాంచి:	కోర్సులు:
సివిల్ యింజనీరింగు	స్ట్రక్చరల్ యింజనీరింగు, పబ్లిక్ హెల్తు యింజనీరింగు.
ఎలెక్ట్రికల్ యింజనీరింగ్	ఎలెక్ట్రికల్ మెషినరి, పవర్ సిస్టములు.
మెకానికల్ యింజనీరింగు	మెషిన్ డిజైను.

దరఖాస్తులు పై కోర్సులకు ఈ యూనివర్సిటీ బి. ఇ. డిగ్రీపరీక్షగాని, దానికి సమానమైనదిగా పరిగణింపబడిన పరీక్షగాని ప్యాసయిన అభ్యర్థుల నుంచి వాల్తేరు, యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాలుకు 21—8—63 గాని అంతకులోపుగా గాని చేరులాగున కోరబడుచున్నది.

దరఖాస్తులలో దిగువ విషయములు తెలియపరస్తూ విశాఖపట్నం—3, ఆంధ్ర యూనివర్సిటీ, యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాలుపేర, డ్రా చేసిన రు. 10—ల క్రాసు చేయబడ్డ పోస్టల్ ఆర్డరు జతపరిచి పంపవలెను.

1. పూర్తిపేరు, అడ్రెసు.
2. తండ్రిపేరు, అడ్రెసు.
3. జాతి.
4. ఆంధ్ర యూనివర్సిటీ ఏరియాలోని జిల్లాకు చెందినట్లు నేటివిటీ సర్టిఫికెట్టు.
5. పుట్టిన తేది—1—9—63 తేదీనాటికి వయస్సు.
6. జాతి, మతము, కులము.
7. తండ్రి సాలీనా ఆదాయం.
8. అన్ని సంవత్సరములకు, సబ్జెక్టువారీగా, బి. ఇ. డిగ్రీకోర్సు ఒక్కొక్క సంవత్సరంలో వచ్చిన మార్కుల సర్టిఫైడ్ కాపీలు—ఇచ్చిన డిగ్రీ తరగతి.

సెలెక్టు అయిన అభ్యర్థులు, గవర్నమెంటుచే యివ్వబడినప్పుడు, యింజనీరింగులో పోస్టు గ్రాడ్యుయేటు చదువుకు స్కాలర్‌షిప్పులకు అర్హులగుదురు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు. ప్రిన్సిపాల్, యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరు.

లిటిల్స్ గ్రైప్ వాటర్



పంటిబిడ్డలకు ఎడబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులకు నివారిణి. ఉదరముకు తక్కువ పట్టుటలో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.

తయారుచేయువారు.
లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్.
మద్రాసు - 2.

కొత్త మర్ఫీ



మోడెల్ టిఎ/టియు 0552
ఆటోప్రెస్ • 8 బ్యాండ్ • పియానో-కీ స్విచ్ • ఎసి అండ్ ఎసి/డిసి
• ధర రు. 330/-
ఎక్సైజ్ డ్యూటీ వగైరా, అమ్మకంపన్ను మరియు ఎవైనా ఇతర స్థానిక పన్నులు అదనం
• మహారాష్ట్రలో తప్ప భారత దేశమంతటా
murphy radio
మర్ఫీ రేడియో మీ గృహానికి ఆనందదాయకం!

NATIONAL MRI 23963-A

మలబద్ధకాన్ని

సురక్షితంగా, నిశ్చయంగా నివారించగలదు

బై-కోలేట్స్

మిమ్ము సముత్సాహంగా ఫుంచడంలో ప్రకృతికి సాయపడగలవు

మలబద్ధకం విరాకు పరవర మెగాకు తగు సమయంలో నివారించకపోతే తీవ్రమైన దుష్పరిణామాలకు దారితీయగలదు.
శక్తివంతమైన విరేచనకారిని ఎడే పదే ఉపయోగిస్తే, తత్కాలానికి ఆనవాయితీ జరుగగలదని వర్తులకు తెలిసిన విషయమే.
నిరపాయంగా మలబద్ధకాన్ని నివారించుకోవడానికి బై-కోలేట్స్‌ను సేవించండి. పొటిరేవిడి, మీ లివర్‌మీద పనిచేసి మలోత్సర్గ క్రియను ఉత్తేజపరచి ప్రకృతి సహజమైన విధంగా మలబద్ధకాన్ని మీరే నివారించుకోగలిగేటట్లు చేస్తుంది.



ఇండియాలో ఉత్పత్తిచేసి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నవారు.
మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,
మర్కంటైల్ బిల్డింగ్స్ లాల్‌బజార్ కలకత్తా-1.
బొంబాయి — న్యూ ఢిల్లీ — మద్రాసు. B.P.16 TE

పెరుగుతున్నది. నానాటికి పెరుగుతున్నది...



అనేక సంవత్సరాలుగా తరతరంగా పెరుగుతున్నది...
ఎస్ట్రెలా సంస్థ మీద భారతీయుల విశ్వాసమే దీనికి కారణం.
సాంఘిక బాధ్యత, న్యాయప్రవర్తన, క్షమతా అనేవి
పునాదులుగా, ఎస్ట్రెలా రాబోవు కాలంలో కూడా ఈ ప్రజా
విశ్వాసానికి పాత్రులు కాగలమని ఆశిస్తున్నాము.

ప్రతినాటి కాపం ఈ నాటి జాతీయ సంస్థ

ఎస్ట్రెలా
బ్యాటరీస్ లిమిటెడ్
బొంబాయి • ఢిల్లీ • కలకత్తా • మద్రాసు • కాన్పూరు

బందరు కోఆపరేటివ్ పంచదార కోటా

రద్దుచేసే సూచన

(మన విలేఖరి)

బందరు, ఆగస్టు 6:— స్థానిక వినియోగదార్ల కో—ఆపరేటివ్ సొసైటీ తనకు టోకుగా కేటాయించి సరఫరా చేసిన 100 బస్తాల పంచదార కోటాను తీసుకోలేదనే వార్త యధార్థమేనని యిక్కడి తహశీల్దారు అన్నారు.

కాగా టోకు వ్యాపారార్థం మంజూరు చేసిన యీ సొసైటీ లైసెన్సును రద్దుచేయాలని అధికారులు చూస్తున్నారనికూడ తెలియవచ్చింది.

ఇక్కడి సహకారశాఖ వారిని సంప్రదించగా ఏంపుం తాలూకు చాలా అవకతవకలను జిల్లా ఆడిటరు పట్టుకొన్నారనీ, సీనియరు సబ్‌రిజిస్ట్రారు వీటిపై దర్యాప్తుచేస్తున్నారని ఆశాఖ వారన్నారు.

పొన్నూరు–హైదరాబాద్ బస్సు సర్వీసు ప్రారంభం

పొన్నూరు, ఆగస్టు 4:— పొన్నూరుహైదరాబాద్ మధ్య కొత్తగా ప్రవేశపెట్టిన ఎక్స్‌ప్రెస్‌బస్సు 1 వతేదీనుదయం 10—00 గంటలకు పొన్నూరులో బయలుదేరింది. ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ అడవాపురపు ... గిరిరావు హైదరాబాద్‌కు మొట్టమొదటి టిక్కెట్టుకొని సర్వీసును ప్రారంభోత్సవం చేశారు.

వ్యాపారస్థులకు, రాజకీయ నాయకులకు, ఈ పరిసర ప్రాంతాలలోని ప్రజలకు ఈసర్వీసు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పొన్నూరులో డిపోయేర్పాటు చేసే యెడల మరో కొన్ని సౌకర్యాలు యేర్పడగలవని ప్రజలు ఆశిస్తున్నారు. ఇప్పుడు పొన్నూరులో 6 బస్సులు రాత్రి నిలవ ఉంటున్నాయి. ఆఫీసు సౌకర్యం సరిగా లేదని తెలియువస్తున్నది. (ఐ.పి)

హరిజనులకు ప్రత్యేక సహకారసంఘం

కొయ్యలగూడెం, ఆగస్టు 5:— గోపాలపురం పంచాయతీసమితిలోని భీమోలు గ్రామంలో హరిజనుల నిమిత్తం రిజిస్టరు చెయ్యబడినసాముదాయిక వ్యవసాయ సహకార సంఘమునకు శ్రీ ఎర్నిన రాయుడు(సమితిఅధ్యక్షుడు) ప్రారంభోత్సవం చేసిరి. శ్రీ పి. భద్రాచలం (బి. డి. ఓ) సహకార విస్తరణ శాఖాధికారులు ఇతర బ్లాకు సిబ్బంది హాజరయి తగు సలహాలు ఇచ్చిరి.

తూర్పు గోదావరిలో నూలుమిల్లు స్థాపన

జిలాపరిషత్తు సన్నాహం

కాకినాడ, ఆగస్టు 6:— బృహత్ప్రణాళిక క్రింద, చేనేత పారిశ్రామిక కో ఆపరేటివ్ సొసైటీద్వారా 12000 మరకదుల్నుంచె నూలు మిల్లును రు 50 —లక్షల ఖరీదుతో నిర్మించాలని జిల్లాపరిషత్తు మూడవ స్థాయీసంఘం జిల్లాకలెక్టరు డాక్టరు రాం. కె. వేపా అధ్యక్షతను సమావేశం జరిపి ఏకగ్రీవంగా సిఫార్సుచేసింది. ఇట్టి మిల్లుస్థాపన కవసరమైన ధనసేకరణ విషయమైన ప్రతిపాదనలుకూడ పరిశీలింపబడుచున్నవి.

వ్యవసాయిక పనిముట్లు తయారీకవసరమైన కార్ఖానాల ప్రారంభం, బ్లాక్ స్థాయిలో ఖాదీ కో ఆపరేటివ్ సంఘాలస్థాపన, గ్రామీణ పారిశ్రామికవాడలస్థాపనకూడ జిల్లాలో ప్రారంభించాలని ప్రతిపాదనలు జరిగాయి.

జిల్లామహిళామండలులు నిర్వహించిన చేతిపనులకు ప్రదర్శనలను జిల్లాస్థాయిలో డిసెంబరునెలలో జరపాలని, ఉత్తమపరిశ్రమలకు బహుమతులీయాలని మూడవ (ఎ) స్థాయీసంఘం నిర్ణయించింది.

స్త్రీ, శిశుసంక్షేమ కార్యక్రమాలు అమలు జరిపే పంచాయతీసమితులకు తనరవిస్కాలో 5 రోజుల 'గ్రాంటు ఇన్ ఎయిడ్'గా యివ్వడానికి కూడా సమావేశం నిర్ణయించింది.

సాంఘిక సంక్షేమ పథకంక్రింద 15 పంచాయతీసమితులలో వెనుకబడిన తరగతులవారి వసతిగృహాల నిమిత్తం రు 11,250 —లు, షెడ్యూలు తరగతులవారి వసతిగృహాలకు రు. 81,000 —లు పంచడానికిని, నాన్ సమితీ, మున్సిపాలిటీ ఏరియాలలో వుంటున్న వసతిగృహాలకు రు 1,07,300 పంచడానికి నిర్ణయించడమైనది. హరిజనులకు యిండ్ల స్థలాలు సేకరించే నిమిత్తం రు. 56,317 లు మంజూరు చేయడమైనది.

"ఆఫీసర్ ఆర్డర్ ఆఫ్ మెరిట్"

బొంబాయి, ఆగస్టు 6:— అపూర్వమైన ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించినందుకు స్టీఫెన్స్ ఆడిసన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంటు రోగెర్ డబ్ల్యు. బార్గన్‌కు తూర్పు ఆఫ్రికాలోని మారిటేనియా ఇస్లామ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ మొక్తార్ ఔల్ దాదా "ఆఫీసర్ ఆర్డర్ ఆఫ్ మెరిట్" బిరుదునిచ్చారు. శ్రీ బార్గన్ ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్నారు.

నారాయణగుడా బహుళార్థసాధక బాలికోన్నతపాఠశాల విద్యార్థినీ సంఘానికి ఇటీవల శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభోత్సవం జరిపారు. స్వర్ణలత, అరుణశ్రీ, . శ్రీ వి. నాగేశ్వరరావు, మాదపాటి హనుమంతరావు, శ్రీమతి కస్తూరిప్రసాద్, కుమారి కల్పలతలు చిత్రంలో వున్నారు

ప్రణాళికపట్ల విద్యార్థులకు మరింతగా శ్రద్ధాసక్తులు

కలుగజేయడంఎంతైనాఅవసరమనిగుజరాత్ గవర్నర్ శ్రీ మెహిదీనవాజ్‌జంగ్ సూచన

హైదరాబాద్, ఆగస్టు 7:— "ప్లానింగ్ ఫోరంల" ద్వారా ప్రణాళికలలో మరింతగా ఆసక్తిని పాఠశాల, కళాశాల విద్యార్థులలో కలుగజేయాలని నేడిక్కడ గుజరాత్ గవర్నర్ శ్రీ నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్ సూచించారు.

ఇండియాలో విదేశీ సహాయక ప్రాజెక్టుపై ప్రదర్శనానికి గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు. ప్రణాళిక కార్యక్రమాల మంచి చెడుగులను విద్యార్థులు తెలుసుకోవడం ఎంతైనా అవసరమన్నారు.

ఇండియా అభివృద్ధికి విదేశాలు చేస్తున్న సహాయాన్ని ప్రశంసించారు. అట్టి సహాయం పొందగలగడానికి ఇండియా విదేశీ విధానమే ప్రధానకారణ మన్నారు.

ప్రణాళిక ప్రదర్శనాల విలువలపై వ్యాసరచన పోటీలను నిర్వహించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు.

అమెరికన్ సహాయక ప్రాజెక్టుల ఇన్‌—చార్జి శ్రీ పికెట్ ఈ దేశంలో చేస్తున్న సహాయక కార్యక్రమాలను వివరించారు. ఆంధ్రలో వ్యవసాయ యూనివర్సిటీ ఎంతైనా అవసరమన్నారు.

శ్రీ మిరానోవ్ ఇండియాకు రష్యా చేసే సహాయాన్ని వివరించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సయ్యద్ అలీ అక్బర్ స్వాగతం చెప్పారు. ప్లానింగ్ ఫోరమ్ కార్యదర్శి శ్రీ క్వాద్రి వందన సమర్పణ చేశారు.

భూమిపన్నువసూలులో అధికారుల వొత్తిడి

భీమవరం, ఆగస్టు 6:— భీమవరం తాలూకా బస్సుప్రయాణీకులసంఘం, వీరవాసరం మండలి కాంగ్రెసుసంఘం అధ్యక్షుడు శ్రీ జి. నరసింహమూర్తి క్రిందివిధంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

"వీరవాసరం ఫిర్కాలో రెవిన్యూ అధికారులు భూమిపన్ను దౌర్జన్యంగా వసూలుచేస్తున్నారు. కాలవ్యవధి యివ్వకుండా రైతులను అల్లరిపెట్టి ఆస్తులు జప్తుచేస్తున్నారు.

ఈ ఫిర్కాలోని రైతులు యుద్ధంపన్ను సంతృప్తికరంగా చెల్లించివారు. హెచ్చింపుపన్ను కూడ చాల వరకు చెల్లించివారు. రైతువ్యవసాయ పెట్టుబడులకు సొమ్ము వ్యయపరచి ఈ రోజులలో ఆర్థిక యిబ్బందులకులోనై వుంటాడు.

"అధికారులు ఈ విషయాలను పరిశీలించి రైతులు ఈ నిరంకుశత్వమునకు గురికాకుండా తగుఉత్తర్వు లివ్వవలసిందిగావిజ్ఞప్తిచేస్తున్నాను.

పశ్చిమ గోదావరిలో పంచదార సరఫరాకు కార్డులు

ఏలూరు, ఆగస్టు 5:— పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలోను, 5,000, అంతకు మించిన జనాభాగల పంచాయతీలలోను పంచదార పంపకానికి కార్డులపద్ధతి అమలు పరుపబడిందని, దీనివలన చక్కెరకొరత జిల్లాలో తొలగిందని జిల్లాకలెక్టరు శ్రీ జి. ఆర్. నాయరు అన్నారు.

మాసానికి 5,100 బస్తాల పంచదారను యీ జిల్లాకు ప్రభుత్వం కేటాయించినదని దీనిని అన్ని తాలూకాలకు పంచడం జరుగుతున్నదని కూడ ఆయనఅన్నారు. ప్రతి మాసంలోను పక్షానికొకసారి చొప్పున రెండుదఫాలు పంచదార కార్డులున్నవారి కీయబడునని, కార్డులు లేనివారు ఆయా తహశీల్దారులకు దరఖాస్తు పెట్టుకొని తీసుకొన వచ్చునని కూడా ఆయన అన్నారు.

ఒక్కొక్క కార్డుకు ఎంత చక్కెర యివ్వాలనే నిర్ణయం ఆయా కుటుంబాల వాడకం వగైరా విషయాలపై ఆధారపడును. ఆయా విషయాలు జిల్లా గణాంక శాఖాధికారి శ్రీ ఎ. సర్వేశ్వరరావు స్వీకరిస్తున్నారు.

రాబర్ట్‌సన్ స్క్వేర్ కౌంటర్ కేసులో ముద్దాయి విడుదల

బందరు, ఆగస్టు 4:— బందరు రాబర్ట్‌సన్ స్క్వేర్ ఖూనీకేసులో కౌంటర్ కేసుగా పెట్టబడినకేసుకు కృష్ణాజిల్లా అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ పి. రంగనాయకులు, తీర్పు చెబుతూ ముద్దాయి మాగంటి గంగరాజును, ఐ.పి. సి. 307 క్రింద నేరం చేయలేదని నిర్ణయించి విడుదలచేశారు.

రాబర్ట్సన్ స్క్వేరులో ఖూనీ జరిగిన నాటి రాత్రి అంతకుపూర్వం—ఆకేసులో 5 వ ముద్దాయి కూనపరెడ్డి వెంకటేశ్వరరావు తనను మాగంటి గంగరాజు వగైరాలు చంపే తలంపుతో గాయ పరచారని ప్రయివేటు కంప్లెయింటు యిచ్చారు. (మ. వి.)

తేజ్‌పూర్‌కు అస్సాం ముఖ్యమంత్రి చాలిహారాక

పరిస్థితుల పరిశీలన

తేజ్ పూర్, ఆగస్టు 6:—సరిహద్దులో రక్షణ ఏర్పాట్లను, పరిస్థితిని పరిశీలించే నిమిత్తం అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలప్రసాద్‌చాలిహా నిన్న ఉదయం ఇక్కడికి వచ్చారు.

తరవాత ముఖ్యమంత్రి, సైనికాధికారి జనరల్ మానెక్‌షాను కలుసుకున్నారు. సర్క్యూట్ భవనంవద్ద, పౌర అధికారులతోను, ప్రముఖులైన పౌరులతోను ఆయన చర్చలు జరిపారు కూడా.

మెక్‌మహన్‌రేఖ సమీపంగా చైనీస్‌సేనల సమీకరణ దృష్ట్యా, పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్ఠంచేయడానికి డివిజనల్ కమిషనర్ కార్యాలయాన్ని తక్షణం తేజ్‌పూర్‌కు మార్చనున్నట్లు తెలుస్తున్నది.

తేజ్‌పూర్‌లో ఆహారపరిస్థితిని గురించి కూడాముఖ్యమంత్రి విచారణచేసి తెలుసుకున్నారు.

బొబ్బిలి కాలేజి విద్యార్థిసంఘ స్థాపన

బొబ్బిలి, ఆగస్టు 6:— ఇక్కడి రాజా ఆర్. ఎస్. ఆర్. కె. రంగారావుకాలేజీ విద్యార్థి సంఘాన్ని 2 వ తేదీని ప్రారంభోత్సవం జరిగింది. పార్వతీపురం అడ్వొకేటు శ్రీ ఎస్. పతంజలిశాస్త్రి ప్రారంభోత్సవ ప్రసంగంచేశారు. సభకు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జి. సుబ్బిరెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థి అధ్యక్షుడు శ్రీ వి. ఎ. అప్పారావు సభికులకు స్వాగతవాక్యాలు పలికారు. పిమ్మట శ్రీ పి. సింహాచలం (పార్వతీపురం అడ్వొకేటు) శ్రీ పి. అప్పలదాసు తమవాద్యసంగీతంతో శ్రోతలనానందపరచారు.

నవుడూరులో గ్రామనాయకుల శిక్షణ శిబిరం

వీరవాసరం, ఆగస్టు 6:— వీరవాసరం పంచాయతీసమితి ఆధ్వర్యాన, నవుడూరులో గ్రామసహాయకుల శిక్షణ శిబిరానికి శ్రీ యరకరాజు సత్యనారాయణరాజు 3 వ తేదీని ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కొండ్రెడ్డి ఆదినారాయణ అధ్యక్షత వహించారు.

ఈ సమితి ఆఫీసరు శ్రీ కె. బలరాముడు శిక్షణ శిబిర లక్ష్యాలను గురించి చెప్పారు. జిల్లా పబ్లిక్ రిలేషన్సు అండ్ పబ్లిసిటి ఆఫీసరు శ్రీ గోపాలకృష్ణయ్య జాతీయ అత్యవసరపరిస్థితులు ప్రజల కర్తవ్యం గురించి మాట్లాడారు.

పంచాయతీసమితి ఉపాధ్యక్షులు శ్రీ తమ్మిసెడి రామచంద్రరావు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ యాళ్లబండి పోలిశెట్టి వందన సమర్పణచేశారు.

నవుడూరులో హరిజనదినోత్సవం

వీరవాసరం, ఆగస్టు 6:— వీరవాసరం పంచాయతీ ఆధ్వర్యమున, నవుడూరు హరిజనపేటలో హరిజనోత్సవం, గ్రామనాయకుల సహకారంతో జరుపబడింది. హరిజనవాడలో పారిశుద్ధ్యం, పిల్లల స్నానము, పరిశుభ్రముగా చక్కగా అమర్చబడిన గృహముల పోటీ, పిల్లల ఆటలపోటీలు మొదలగు కార్యక్రమములు జరుపబడెను. సమితి ఉపాధ్యక్షులు శ్రీ తమ్మిసెడి రామచంద్రరావు ఈ పోటీలలో నెగ్గిన వారికి బహుమతులు పంచిపెట్టారు.

విజయవాడ ఆనియన్ మర్చంట్సు అసోసియేషన్‌సమావేశమై శ్రీ బచ్చువెంకటేశ్వర్లు అకాలమరణమునకు సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మశాంతికై భగవంతునిప్రార్థించుచూ ఆయన కుటుంబమునకు సభవారు సానుభూతి తెలిపారు.

దార్-ఉల్-సలాం కేసు :

'కాంగ్రెస్ పరిపాలనలో ఇస్లాం సురక్షితంగాఉంది'

—శ్రీ గులాం పాందానీ సాక్ష్యం

హైదరాబాద్, ఆగస్టు 7:—

ప్రస్తుత పరిపాలనలో మహమ్మదీయ మతం సురక్షితంగా ఉన్నదని దార్-ఉల్-సలాం కేసులో అఖిలభారత మజ్లిస్ తరపు నాలుగవ సాక్షి శ్రీ గులాంపాందానీ నిన్న వస్తు అడిషనల్ సిటీ సివిల్ కోర్టులో పేర్కొన్నారు.

తమీర్—ఇ—మిలాత్ తరపు వ్యాయవాది శ్రీ గురురాజ్‌రావు చేసిన క్రాసు పరీక్షలో సాక్షి ఇలా చెప్పాడు:

"కీర్తిశేషుడు నవాబ్ బహదూర్ యార్ జంగ్ "దార్—ఉల్—సలాం" అని పిలువబడే ఆస్తి అంతా కొన్నారు. ఈ ఆస్తి ఎప్పుడు కొన్నదీ, ఆస్తి మజ్లిస్‌కు చెందినదీ, లేక చెందనిదీ తెలిపే వ్రాతమూలక ఆధారం ఏదైనా ఉన్నదీ, లేనిదీ నేను చెప్పలేను. శ్రీ జి. ఖమౌషిని నేను ఎరుగుదును. ఎన్నికలలో అతను కాంగ్రెస్ తరపున పనిచేసిన మాట వాస్తవం. ముస్లిముల ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, సాంఘిక కార్యక్రమాలకోసం దావా ఆస్తిని కొన్నానని కీర్తిశేషుడు నవాబ్ ఉపన్యాసాలలో చెప్పగా నేను విన్నాను. తమీర్—ఇ—మిలాత్ సంస్థలో ఎంతమంది సభ్యులున్నదీ నాకు తెలియదు.

రజ్వీ స్థానం

కాశిం రజ్వీ మజ్లిస్‌తో శ్రీ హబీబ్ మహమ్మద్ ఖాన్ (ఆంధ్రప్రదేశ్ మజ్లిస్ అధ్యక్షుడు)కు సంబంధం ఉన్నది. ఆ సంస్థలో అతడొక ప్రధాన స్థానంలో ఉండేవాడు. అతను కాంగ్రెస్ వాది కాదు.

కాని ఆయన ప్రసంగాలు విన్నమీదట అతను కాంగ్రెస్ వాది అని నిర్ణయించాను.

మా సంస్థకు బీజపూర్, ఆగ్రా, బీదార్, మహారాష్ట్రం, తదితర ప్రాంతాలలో శాఖలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మహబూబ్‌నగర్ నిజామాబాద్‌లో శాఖలున్నాయి. మహబూబ్‌నగర్ నుంచి ఎంతమందిని మూరాలో చేర్చుకున్నదీ నాకు తెలియదు. మహబూబ్‌నగర్ శాఖ అధ్యక్షుని పేరు నాకు తెలియదు.

పార్టీ కార్యక్రమం

ముస్లిముల ఆర్థిక పరిస్థితి అభివృద్ధిపరిచే కార్యక్రమాల సందర్భంగా పనిలేని వారికి పని కల్పించడం జరిగింది.

నగరంలో మొత్తం మీద 175 అఖిలభారత మజ్లిస్ ప్రాథమిక విభాగాలు పనిచేస్తున్నాయి. దావా ఆస్తి సందర్భంగా ప్రభుత్వానికి మానంస్థ కొన్ని నోటీసులు ఇచ్చింది.

ముస్లిమేతరులు మా సంస్థలో ఎంతమంది సభ్యులుగా ఉన్నదీ నేను చెప్పలేను.

అయితే మా సంస్థకు అఖిలభారత ముస్లింలీగుతో ఎట్టి సంబంధం లేదు."

క్రిమినాశక ఔషధాల కొనుగోలుకై రాష్ట్రాలకు స్వల్పకాలికఋణాలు

ఇవ్వడానికి కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 7:— క్రిమినాశక ఔషధాల కొనుగోలు, పంపిణీలకుగాను ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రప్రభుత్వాలకు భారతప్రభుత్వంనుంచి స్వల్పకాలిక ఋణాలు లభ్యం కాగలవని తెలుస్తున్నది.

వ్యవసాయ ఉత్పత్తులను అభివృద్ధిపరచడంలో క్రిమినాశక ఔషధాలఉపయోగం ఎంతైనా ప్రాధాన్యత వహించగలదు కనుక, ఈ ఔషధాల కొనుగోలు, పంపిణీలకుగాను రాష్ట్రాలకు ఋణ సౌకర్యాలు కలిగించాలని భారతప్రభుత్వం నిర్ణయించుకున్నది. మామూలుగా అయితే వ్యవసాయదారులకు ఎరువులు, విత్తనాలు మొన్నగు వాటి కొనుగోలు, పంపిణీలకు మైనర్ ఇరిగేషన్ పథకాలకు స్వల్పకాలిక ఋణాలు ఇవ్వబడుతున్నాయి.

1963 సంవత్సరంలో ఏప్రిల్‌మొదలు జూన్ ఆఖరువరకు భారతప్రభుత్వం రు. 5 కోట్ల మేరకు స్వల్పకాలిక ఋణాలు, గ్రాంట్లు ఇచ్చింది. ఈఋణాలను మద్రాసు, మహారాష్ట్రలు గరిష్ఠ పరిమాణంలో అనగా మద్రాసు రాష్ట్రం రు. 223.50 లక్షలు, మహారాష్ట్ర రు. 96.71 లక్షలు పొందగలిగాయి. ఉత్తరప్రదేశ్ మూడవ స్థానం ఆక్రమించింది. ఆ రాష్ట్రానికి రు 46.64 లక్షలు ఋణంగా లభించాయి. తక్కిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌కు రు. 30 లక్షలు, ఓరిస్సాకు రు. 34.79 లక్షలు, కేరళకు రు. 13 లక్షలు, రాజస్థాన్‌కు రు. 40 లక్షలు, పశ్చిమబెంగాల్‌కు రు. 5 లక్షలు లభ్యమైనాయి.

శ్రీకాకుళంజిల్లా మునసబు స్టే ఉత్తరువు

శ్రీకాకుళం, ఆగస్టు 5:— శ్రీకాకుళం ప్రిన్సిపల్ జిల్లామునసబు శ్రీ డి. వీరభద్రరావు, మార్కెటు ఆవరణ దరినున్న మేదరివాళ్ళ ఇండ్లమీద ఎట్టిచర్య తీసుకొనరాదని పిలుదేలంటూ, 182, 338, 339 మందరికి జిల్లా మున్సిపల్ చట్టాన్ని అనుసరించితాత్కాలిక స్టే ఉత్తరువు జారీచేశారు.

కొత్తగా ఏర్పాటుచేయు బస్సుస్టాండు విషయంలో మేదరివాళ్ళంటోయేతీసివెయ్యాలని మున్సిపాలిటీవారి నోటీసుఇచ్చారు.

ఈ ఇళ్ళస్థలం ప్రభుత్వానిది. కాబట్టి మున్సిపాలిటీవారికి తీయించే అధికారం లేదని, మేదరవాళ్ళ వాదం. (మ. వి.)

కుసుంభ వ్యవసాయాభివృద్ధికి మద్రాసు ప్రభుత్వం కృషి

మద్రాస్, ఆగస్టు 6:— కుసుంభపుష్పాలు విరివిగా లభించే నిమిత్తం తత్సంబంధమైన వ్యవసాయ వ్యాప్తికి రాష్ట్రప్రభుత్వం కృషిచేయుచున్నదని శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయ శాఖమంత్రి శ్రీ పి. కక్కన్ అన్నారు.

ఈ పథకాలు విరివిగా రామనాథపురం, మధుర, తిరునల్వేలి జిల్లాలలోఅమలుజరుగుతుననీ, యీ పంట అభివృద్ధి జరిగితే విరివిగా కుసుంభతైలం లభించగలదని కూడ ఆయన వచించారు.

ఈ పథకానికి భారతదేశ కేంద్ర నూనెవిత్తనాలసంఘం ఆర్థిక సహాయం చేయుటకలదు.

మూలవ్యాధి ఇంక సమస్య కాదు

కొత్త నివారణ పదార్థము, దురద, మంట, మరియు నొప్పిని నివారించి మొలలను అణచివేయుచున్నది అని బాధితులు తెలుపు చున్నారు.

ప్రసిద్ధ ఖ్యాతి పొందిన రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఒక కొత్త ఓషధి పదార్థమును కనిపెట్టినది. అది నొప్పి లేని కొత్త విధానమున మొలలను అణచివేసి మూలవ్యాధిని నివారించుచున్నది అది నిమిషాల్లో దురదను, మంటను పోగొట్టి, పగిలిన మొలలను వేగంగా నివారించును, ఆ సమయ మందే మొలలు అణిగిపోవును.

శాస్త్రజ్ఞ పర్యవేక్షణలో జరుపబడిన పరిశీలనలు ఈ యదార్థమును ఋజువు పరచినవి — 10-20 ఏళ్ల నుండియు వీలవున్న వ్యాధుల సందర్భంలో సహితం. దీనిని మించిన ఆశ్చర్యం ఏమంటే ఈ అద్భుత నివారణ అనేక మాసములవరకూ నిలిచియుంటుంది!

మిలంగా పరీక్షలు పూర్తిగా సంతృప్తికరం గనుకనే 'మూలవ్యాధి ఇంక సమస్య కాదు' అని బాధితులు తెలుపగలిగారు. ... ఏవిధమైన ... గాని ఉపయోగించక ... ఈ నివారణంతయు సంభవమై యున్నది.

ఈ కిటుకు ప్రశంసనీయమైన కొత్త నివారణ ఓషధి పదార్థము (బయొ-డైన్*) అది పగిలిన మొలలను వేగంగా నివారించి, ఆరోగ్యవంతమైన కండరములు పునర్ సృష్టిని పురికొల్పు తుంది. ఇది ప్రిపరేషన్ హెచ్ * అనే ఆయింట్ మెంటు రూపంలో లభించుచున్నది. ప్రిపరేషన్ హెచ్. సరిగ్గా మొలలను అణచివేయుటతో పాటు నొప్పి లేకుండా ... మూల వ్యాధికి ముఖ్యకారణమైన ... నిరోధించును.

ఉచిత పుస్తకం :

మీరు మూల వ్యాధివల్ల బాధపడుచున్న యెడల, ... ఉచిత చిన్న పుస్తకం కోసం నేడే ఈ చిరునామాకు వ్రాయండి: ... పోస్టు బాక్సు నం. 378, బొంబాయి-1.

ప్రిపరేషన్ హెచ్*

ఆయింట్ మెంటు *(రిజి. మార్కు)

ఫైలింగుపని సక్రమంగా జరగాలంటే, తగినఫైలును, తగువిధంగా వాడాలి,

సక్రమఫైలును, సక్రమంగా ఉపయోగించడం మూలంగా, పని బాగా, కొద్ది కాలంలో కావడమే కాకుండా ఖర్చు కూడా తగ్గుతుంది.

జె. కె. ఇంజనీర్స్ ఫైల్సు ఈ నాడు భారత దేశంలో అత్యంత సమగ్రమైన అనేక రకాల ఇంజనీర్స్ ఫైల్సు తయారు చేస్తున్నారు. ఉత్కృష్టమైన దిగుమతి చేసిన ఉక్కుతో తయారు చేసిన, సన్‌ఫ్లవర్ బ్రాండ్ జె. కె. ఫైల్సు చాలా నాణ్యమైనవి.

A J.K. product

జె. కె. ఇంజనీర్స్ ఫైల్స్

జె. కె. బిల్డింగ్, బలార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.



సెల్లింగ్ ఏజంట్లు: మెసర్స్ హిందూస్థాన్ జనరల్ ఏజెన్సీస్

5/16, పాతపోస్టు ఆఫీసురోడ్డు, కోయంబత్తూరు.

నేడు మిక్కిలి ప్రజాదరణ పొందిన ఎలెక్ట్రికల్ పరికరాలు

సీ మో లైట్

పరీక్ష చేయబడి నమ్మకంగా పనిచేసేటట్లు నిరూపింపబడినవి.

బ్రాక్ లాంప్ హోల్డరు

బి ఎస్ మరియు ఐ ఎస్ స్పెసిఫికేషన్లకు అనుగుణంగా తయారుచేయబడి ఆలిపూర్ గవర్నమెంటు టెస్టుహౌసులో పరీక్షింపబడినవి.

ఫ్లష్ టైప్ స్విచ్చీలు, సాకెట్లు

5 ఆంప్సు 250 వోల్టులు

ఇంగ్లీషు ఇండియన్ పోర్సిలేన్ బేస్

స్విచ్చీలు

5 ఆంప్సు 1 వే • 15 ఆంప్సు 1 వే—ఇ. ఎఫ్. ఇ. టైపు

సాకెట్లు

5 ఆంప్సు 2 పిన్ బి.జి. టైపు • 5 అండ్ 15 ఆంప్సు 3 పిన్ బి.జి. టైపు

తయారుచేయువారు :

సౌరాష్ట్ర ఎలెక్ట్రికల్ అండ్ మెటల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లి., 117, క్వీన్సు రోడ్డు, బొంబాయి—1.

ఇంక్వయిరీలకు :

న్యూ ఇండియా ట్రేడింగ్ కార్పొరేషన్, కేరవాలా బిల్డింగు, లోహార్‌చాల్, బొంబాయి—2.







నుకు ఉన్నంత వరకు)

ప్రతి బట్టలుతికే పౌడర్ మురికిని తొలగించి వుతుకును గాని బాదినా, ఉద్ధినా మరకలు నిలవుంటవి. అయితే, డెట్ ఇంకా బాగుగా మురికి, మరకలు, పోవునట్లు ఉతుకు తుంది. అంతేగాక డెట్‌లో తెలుపు. మెరుపు గలిగించే పదార్థమున్నది గనుక బట్టలు మెరయుచూ అతితెల్లగాను పరిశుభ్రంగాను వుండి మిమ్ములను గర్వింపజేయును!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్., బొంబాయి-1.

అపురూపాలను మించిన అందం

సాన్ఫరైజ్డ్ పాప్లిన్‌లు :
కోర్డ్ డ్రింక్, బ్లూ బర్డ్, ఎవర్ బ్రైట్, గుడ్ షైన్.
షర్టింగులు :
వ్రయిప్, డోబీ, చెక్సు షైటమా.
దోవతులు :
రాజా స్పెషల్, రాణీ స్పెషల్, ప్లాటినమ్, కామరాప్.
సూటింగులు :
గబర్డిన్.
వోవెన్ కలర్డ్ బుట్టాస్
ప్రింట్స్ :
ప్రింటెడ్ లాన్‌లు, వాయిల్స్, పాప్లిన్స్.
స్క్రీన్ ప్రింట్ సారీస్.
లెనో బుట్టాస్‌లలో 2x2 ఫ్యాన్సీ
ఫుల్ వాయిల్స్

SANFORIZED





Arvind Quality FABRICS

అరవింద్ మిల్స్ లిమిటెడ్

అహమ్మదాబాద్

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Pub... Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

★★ Regd. No. A-4

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య 8-20-36

సంపుటి : 28 సంచిక : 218 విజయవాడ 9-8-1963 శుక్రవారం 6 పేజీలు 8 న.పై.



జాబిలికి షికార్లు

న్యూయార్క్, ఆగస్టు 8:- అందాలసీమ చందమామకు ఆనందయాత్రలు ఐరవతం ఏడేళ్ళలో సాధ్యమని, తథ్యమని నేషనల్ ఏరోనాటిక్స్‌వారి పరిశోధనలవల్ల తేలింది. రాకెట్లు రానుపోను ప్రయాణసాధనాలుగా ఉపయోగపడగలవని, రాకెట్లో పదిమంది ప్రయాణించవచ్చునని, తలకు టిక్కెట్టు వెల 18,000 పౌనులు ఉండగలదని వారు ప్రకటించారు.

మంత్రి పదవులందున్న ప్రముఖ కాంగ్రెసు నేతలచే పార్టీ నిర్వహణ

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ప్రతిపాదించిన సూత్రానికి కాంగ్రెసుకార్యవర్గం ఆమోదం

దీనిపై నిర్దిష్టమైన ప్రతిపాదనలను శనివారం ఎ. ఐ. సి. సి. లో ప్రవేశపెట్టడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 8: —

ప్రస్తుతం మంత్రిపదవులను నిర్వహిస్తున్న కాంగ్రెస్ అగ్రనాయకులలో కొందరు తమ పదవులకు రాజీనామా ఇచ్చి పార్టీ నిర్మాణానికై తమ పూర్తి కాలాన్ని వినియోగించాలని మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్ చేసిన సూచనను కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నేడు స్థూలంగా ఆమోదించింది.

ఎ. ఐ. సి. సి. ఈ సందర్భంలో ఒక సంక్షిప్త ప్రకటనను విడుదల చేస్తూ, "ఇట్టి చర్య అన్నివిధాలా వాంఛనీయమైనదని, వర్కింగ్‌కమిటీ ఈ ప్రతిపాదనపట్ల స్థూలంగా ఆమోదాన్ని వెల్లడించిందని" ప్రకటించింది.

వర్కింగ్ కమిటీ నేడు రెండు గంటలసేపు ఈ ప్రతిపాదనపై చర్చ జరిపి సమావేశాన్ని మరునటి రోజుకు వాయిదా వేసింది.

రేపటి సమావేశంలో దీనిపై తిరిగి చర్చలు జరిగి, ప్రతిపాదనను అమలు పర్చడానికి నిర్దిష్టమైన సూత్రాలు రూపొందించబడతాయి.

శ్రీ కామరాజ్ చేసిన ఈసూచనను దాన్ని ఆచరణలో పెట్టడానికి రూపొందించే నిర్దిష్ట ప్రతిపాదనలను వర్కింగ్ కమిటీ ఆగస్టు 10వ తేదీన ఎ. ఐ. సి. సి. సమావేశంలో చర్చకు సమర్పిస్తుంది.

ఎ. ఐ. సి. సి. సమావేశం రేపటినుంచే ప్రారంభమవుతున్నది. చర్చలు రహస్యంగా జరుగుతాయి.

నేటి సమావేశంలో పాల్గొన్న సభ్యులు, ఆహ్వానితుల పేర్లు ఇవి: శ్రీయుతులు సంజీవయ్య, నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి, మొరార్జీ దేశాయ్, హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, జగ్జీవన్‌రాం, నిజలింగప్ప, అతుల్యఘోష్, హరేకృష్ణ మెహతాబ్, ఎస్. కె. పాటిల్, రామ్‌సుభాగ్‌సింగ్, సి. బి. గుప్తా, వై. బి. చవన్, సంజీవరెడ్డి, యు. ఎన్. డేబర్, కామరాజ్‌నాడార్, బినోదానందఝా, ప్రతాప్‌సింగ్‌కైరాన్, బి. పట్నాయక్, దర్బారాసింగ్, ఎం. ఎం. సుఖాడియా, బి. ఎ. మండ్లోయ్, సాదిక్‌అలీ, గోవిందన్‌నాయర్, జి. రాజగోపాలన్, ఆర్. శంకర్, ఎం. ఎస్. కన్నంవార్, సి. సుబ్రహ్మణ్యం, జి. ఎల్. నందా, శ్రీమతి ఇందిరాగాంధి.

కార్యదర్శులు శ్రీ కె. కె. షా శ్రీ చంద్రశేఖర్లతో పాటు హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. పారమార్, పుదుచ్చేరి ముఖ్యమంత్రి డాక్టర్ ఎడ్వర్డ్‌గూబెర్ట్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

దొంగ సభ్యత్వసమస్య

న్యూ ఢిల్లీ, ఆగస్టు 8:— కాంగ్రెస్‌లో దొంగ సభ్యత్వాన్ని నిర్మూలించడానికి, పార్టీ సభ్యత్వం విషయంలో ప్రస్తుతం ఉన్న నిబంధనావళిని మార్చడానికి ఒక కమిటీని నియమించవలసినదిగా కోరుతూ రేపు ప్రారంభం కానున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఒక ప్రతిపాదన ప్రవేశపెట్టడానికి ఎ. ఐ. సి. సి. లోని కొందరు సభ్యులు నేడు నిర్ణయించారు.

రెండురోజులుగా జరుగుతున్న పిటి ఇష్టాగోష్ఠి సమావేశం నేటితో ముగిసింది.

సోషలిస్టు విధానాలను ఆచరణలో పెట్టే బాధ్యతను సోషలిజంపట్ల, ప్రజాస్వామ్య విధానాలపట్ల విశ్వాసం గలవారికి మాత్రమే ప్రభుత్వం అప్పగించేటట్టు చూడాలని కూడా ఎ.ఐ.సి.సి. ని కోరడానికి వారు నిర్ణయించారు.

ఆగస్టు 9, 10 తేదీలలో ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని కోరిన సభ్యులలో ఒకరైన శ్రీ ఎస్. ఎన్. మిశ్రా (ఎమ్. పి.) యీ ఇష్టాగోష్ఠి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

పార్టీని పటిష్టతరం చెయ్యడానికి కొన్ని సూచనలు పొందుపరుస్తూ, నేటి సమావేశంలో ఒక పత్రం సిద్ధం చెయ్యబడింది. కాంగ్రెస్ అధ్యక్షునికి దీన్ని సమర్పిస్తారు.

తృతీయ ప్రణాళిక పథకం నిర్వహణ నాల్గవ రచనకు సంబంధించిన సన్నాహాలు మొదలైన సమాచారాన్ని కాంగ్రెసు వాదులకు ఎప్పటికప్పుడు తెలియజెప్పడానికిగాను ప్లానింగువిషయాలపై ఒక స్థాయీ సంఘాన్ని ఏర్పాటుచెయ్యాలని కూడా ఎ. ఐ. సి. సి. ని కోరడానికి సమావేశం నిర్ణయించింది.

దుబారా వ్యయాన్ని తగ్గించి, ప్రజలలో ఉత్సాహాన్ని పెంపొందించడానికి అనువుగా సామాజికాభివృద్ధి కార్యక్రమాన్ని పునర్వ్యవస్థీకరించాలనికూడా ఎ. ఐ. సి. సి. వారు కోరుతారు.

మద్రాసు, ఆగస్టు 8:— ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ శ్రీ బి. పి. భట్ నేటి ఉదయం న్యూఢిల్లీనుంచి ఇక్కడికి విచ్చేశారు.

రేపు మధ్యాహ్నం జరుగనున్న మద్రాసు ఆకాశవాణి కార్యక్రమాలసలహా సంఘం అర్ధసంవత్సర సమావేశానికి శ్రీ భట్ అధ్యక్షత వహిస్తారు.

చిత్రజగత్తు!

'ఏమయ్యా! ఫైల్సుయివ్వమంటే... కాఫీకి డబ్బులు అడిగావుట...!'
'ఎబ్బే! మీ రడిగారని నాకు చెప్పలేదండీ; వాళ్లేఅడిగారని అనుకుని... అలవాటుచొప్పున...నోరుజారింది!..'

మహావిజ్ఞాపన పత్రం

సెప్టెంబర్ 13 న పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8:— మహా విజ్ఞాపన పత్రాన్ని పార్లమెంటుకు సెప్టెంబరు 13 వ తేదీన నిరసనయాత్ర జరిపి సమర్పించడానికి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సెక్రటేరియట్ నేడు నిర్ణయించింది.

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా ఆపుదలకు విజ్ఞప్తి

—భద్రతాసంఘం తీర్మానం

మిత్రరాజ్యసమితి న్యూయార్క్, ఆగస్టు 8:—

దక్షిణాఫ్రికాకు ఆయుధాల సరఫరా నిలిపివేయాలని భద్రతాసంఘం నిన్న అన్నిదేశాలకు విజ్ఞప్తి చేసింది.

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి వివక్షణ విధానాన్ని గురించి 11 మంది సభ్యులు గల భద్రతా సంఘం చర్చించిన అనంతరం, దక్షిణాఫ్రికాకు యుద్ధావసరవస్తువులు ఆయుధాలు వెటిని సరఫరా చేయరాదనే ముసాయిదా తీర్మానాన్ని సంఘం ఆమోదించింది. తీర్మానానికి అనుకూలంగా 9 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా ఎవరూ ఓటుచేయలేదు. ఇద్దరుసభ్యులు మాత్రం (ఫ్రాన్స్, బ్రిటన్‌లు) ఓటింగులో పాల్గొనకుండా తటస్థంగా ఉన్నారు.

అయితే తీర్మానంలో దక్షిణాఫ్రికాతోవర్తక సంబంధాలను పూర్తిగా బహిష్కరించాలనే అంశాన్ని మాత్రం భద్రతాసంఘం నిరాకరించింది.

సవరణ రూపంలోనైనా తీర్మానం ఆమోదించబడినందుకు ఆఫ్రికన్ ప్రతినిధులు తమ హర్షాన్ని వెలిబుచ్చారు. అయితే ఈ తీర్మానం దక్షిణాఫ్రికాపై పెద్దగా ప్రభావాన్ని కలిగిస్తుందని, తనవిధానాలను మార్చుకుంటుందని వారు ఏమాత్రం భావించడంలేదు.

ఏమైనప్పటికీవారు, సెక్రెటరీ జనరల్ నివేదిక అందేవరకు వేచి ఉంటారు.

ఘనా, మొరాకో, ఫిలిప్పీన్స్‌దేశాలు తీర్మానాన్ని ప్రతిపాదించాయి. తీర్మానాన్ని ఆమోదిస్తూ భద్రతాసంఘం, దక్షిణాఫ్రికాకు అన్ని రకాల ఆయుధాలు, మందుసామగ్రి, సైనిక శకటాలు అమ్మరాదని, సరఫరా చేయరాదని అన్ని దేశాలకు విజ్ఞప్తిచేసింది.

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి వివక్షణ విధానాలను సంఘం తీవ్రంగా ఖండించిందికూడా. ఈ విధానాలకు స్వస్తి చెప్పవలసిందిగాను, జైలులో ఉన్నవారి నందరినీ విడుదల చెయ్యవలసిందిగాను, జాతి వివక్షణ విధానాలను వ్యతిరేకిస్తున్నవారిపై విధించబడిన అన్ని నిర్బంధాలను తొలగించవలసిందిగాను విజ్ఞప్తిచేసింది.

దక్షిణాఫ్రికాతో వర్తకాన్ని పూర్తిగా బహిష్కరించాలన్న అంశం అసలు తీర్మానంలో భాగంగాఉన్నది. అమెరికా కోరికపై, దీనిమీద ప్రత్యేకంగా ఓటు తీసుకోబడింది. దీనికి అనుకూలంగా 5 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఘనా, మొరాకో, ఫిలిప్పీన్స్‌లు, సోవియట్ యూనియన్, వెనిజులాలు అనుకూలంగా ఓటుచేశాయి.

ఆరుగురు సభ్యులు 6 గురు (ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా, చైనా, నార్వే, బ్రెజిల్‌లు) ఓటింగులో పాల్గొనకుండా తటస్థంగాఉన్నారు. తీర్మానంలోని ఈ భాగాన్ని ఆమోదించాలంటే ఇందుకు అనుకూలంగా ఏడు ఓట్లు రావలసి ఉన్నాయి. అలా రానందున ఈ భాగాన్ని తీర్మానంనుంచి తొలగించడం జరిగింది.

దార్-ఉల్-సలాం కేసులో వింత పరిణామం

రాజీ సంప్రదింపులకు రెండు వారాల గడువు మంజూరు

హైదరాబాద్, ఆగస్టు 8:— ఫస్టు అడిషనల్ సిటీ సివిల్ కోర్టులో దార్—ఉల్—సలాం కేసు విచారణ నేడొక వింత పరిణామం పొందింది. అఖిలభారత తమీర్—ఇ—మిల్లత్, అఖిలభారత మజ్లిస్—ఇ—ఇత్తెహాద్—ఉల్— ముస్లిమీన్, ఆంధ్రప్రదేశ్ మజ్లిస్—ఇ— ఇత్తెహాద్—ఉల్—ముస్లిమీన్, జేం యార్—ఇ—ఆలమ్, నలుగురు ప్రతివాదులు విచారణను రెండు వారాల పాటు వాయిదా వేయిస్తే రాజీకి సంప్రదింపులు జరపడానికి అవకాశం చిక్కుతుందని కోర్టును అర్థించారు.

ఈ ప్రార్థనను జడ్జి అంగీకరించారు. ముస్లిం శ్రేయస్సుకోసం కేసు విచారణను వాయిదా వేయడానికి అంగీకరించినట్లు జడ్జి పేర్కొన్నారు.

అయితే ఆగస్టు 24 వ తేదీ నాటికి రాజీ రిపోర్టు కోర్టుకు అందజేయనిచో పార్టీల సాక్ష్యం తీసుకోడం కొనసాగుతుందని జడ్జి హెచ్చరించారు.

న్యూ సౌత్‌వేల్స్ (ఆస్ట్రేలియా) ప్రధానమంత్రి శ్రీ ఆర్. జె. హెఫ్రాన్ గత సోమవారంనాడు ప్రధానమంత్రి నెహ్రూను కలుసుకున్నారు

ఇండియాకు రష్యానుంచి రాకెట్ విధ్వంసక ఆయుధాలు

చైనా, పాకిస్తాన్ లు ఇప్పటికైనా కనులు తెరవడం మేలని లండన్ వర్గాల వ్యాఖ్య

లండన్, ఆగస్టు 8:—

భారతదేశానికి రష్యా రాకెట్ విధ్వంసక ఆయుధాలను అమ్మడానికి అంగీకరించిందని బ్రిటిష్‌వార్తాపత్రికలు నిన్న విస్తృతంగా ప్రముఖంగా ప్రకటించడమేకాక, బ్రిటిష్ వార్తాసంస్థ బి. బి. సి., ఇతర టెలివిజన్ కార్యక్రమాలలోకూడా బహుళంగా ప్రచారం జరిగింది.

చైనా, పాకిస్తాన్‌లకు ఇది సకాలంలో కనువిప్పు కలిగించే హెచ్చరిక అని రష్యా పూర్తిగా ఇండియాను బలపరుస్తున్నదనడానికి ఇది నిదర్శనమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

కాశ్మీర్ ఇండియా నుంచి అవిభాజ్యమైనదని భారత దేశంలోని అంతర్భాగమనీ దాని ప్రతిపత్తికి భంగం కలిగించే ఎట్టి చర్యను తీసుకున్నా పాకిస్తాన్‌ను సహించేది లేదని తాను భారతదేశం పక్షం వహించగలనని లోగడనే రష్యా స్పష్టంగా హెచ్చరించింది.

ఇక్కడ వినవస్తున్న వార్తలనుబట్టి ఇండియాకు రాకెట్ విధ్వంసక రాకెట్లు యివ్వడం ద్వారా రష్యన్‌లు తమ శాంతియుత సహజీవన విధానం ప్రకారం ఇండియాపై ఎట్టి అఘాయిత్యానికి చైనా పాల్పడరాదని కోరుతున్న సంగతి కూడా విదితమవుతున్నది.

భారత—రష్యా దేశాల మధ్య ఆయుధాల సహాయం ఒడంబడిక కుదరడం, ప్రధాని నెహ్రూపై సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఇటీవల ఎక్కువ గౌరవాభిమానాలు ప్రేమ ప్రదర్శింపడంవల్ల, రష్యా—చైనాల మధ్య వ్యవహారం తెగతెంపుల వరకు వచ్చినట్లు తేటతెల్లమవుతున్నదని 'డెయిలీ స్కెచ్' పత్రిక వ్యాఖ్యానించింది.

భారతదేశంపక్షం రష్యా వహించడంవల్ల చైనాకు దిమ్మతిరిగేటట్లు రష్యా లాగి చెంపదెబ్బ కొట్టినట్లు అయిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

అస్సాంలో ముప్పది వేలమందిపాకిస్తానీలు

ఇంతవరకు పట్టుబడినట్లు వార్త

షిల్లాంగ్, ఆగస్టు 8:— అస్సాంలో ఇంతవరకు దాదాపు ముప్పదివేలమంది పాకిస్తానీలు పట్టుబడ్డారనీ, వీరిలో దాదాపు పదునెనిమిదివేల మంది వారి వారి ఇళ్ళకు వెళ్ళిపోయారనీ, నేడు యిక్కడ అధికారికంగా తెలియవచ్చింది.

అక్రమంగా ఇండియాకు వస్తున్న పాకిస్తానీలను పట్టుకోవడంలో భారత ముస్లిములు అధికారులకు సహాయపడుతున్నారని కూడా తెలుస్తున్నది.

ఉయ్యూరు నుంచి మద్రాసుకు పంచదార దొంగ రవాణా

నెల్లూరులో రు. 70,000 లు ఖరీదు చేసే 9 లారీల సరుకును స్వాధీనం

నెల్లూరు, ఆగస్టు 8:— కలెక్టరు ఆదేశాననుసరించి నేడు నెల్లూరు ఉత్తరచెక్‌పోస్టు వద్ద రు. 40,000 ల ఖరీదుచేసే ఐదులారీల పంచదారను కమర్షియల్‌టాక్సు ఆఫీసర్ స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేయబడ్డ పంచదారను, లారీలను ఆయన కలెక్టరుకు అప్పగించారు.

ఉయ్యూరునుండి మద్రాసుకు పంచదార అక్రమ రవాణా చేయబడుతున్నదని తెలుస్తున్నది.

ఇంకా భారీయెత్తున పంచదార అక్రమరవాణా కొనసాగేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవనే వదంతులు వినవస్తున్నందున అధికారులు కడు జాగరూకత వహించి యున్నారు. ఈ విధంగా అక్రమ రవాణా జరుపుతున్న ఇతరులను కూడా పట్టుకునేందుకు దర్యాప్తు కొనసాగుతున్నది.

ఈ సంఘటన నేటి మధ్యాహ్నం జరిగింది.

మళ్ళీ నేటి రాత్రి దాదాపు 8 గం. లకు మరొక రు. 30,000 లు ఖరీదుచేసే 4 లారీల సరుకును కూడా స్వాధీనం చేసుకున్నారు.

మొత్తం ఈ 9 లారీల సరుకు ఉయ్యూరు నుంచి మద్రాసుకు దొంగతనంగా రవాణా చేయబడుతున్నట్లు తెలుస్తున్నది.

ఎయిడెడ్ సెకండరీ పాఠశాలల గ్రాంటులు

వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్, ఆగస్టు 8:— ఆంధ్రప్రదేశ్‌లో ఎయిడెడ్ సెకండరీపాఠశాలలకు 1963-64 మెయింటెనెన్సు గ్రాంటులు 1963 ఏప్రిల్ నుండి జులై వరకు రావలసిన బకాయిలు వెంటనే విడుదల చేయవలసిందిగా విద్యాశాఖ డైరెక్టరును ఆదేశిస్తూ, రాష్ట్రప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

1963—64 ఆడిట్ అయిన అకౌంట్సు అందుబాటులో ఉంచేవాటి ననుసరించి సెంబరు గ్రాంటులు నిర్ణయింపబడతాయి. అవి అందుబాటులో లేనిచో 1962—63 లో చెల్లించిన మొత్తం ప్రకారం 1963—64 లో చెల్లింపబడతాయి.

అయితే, ... అందిన లెక్కల ప్రకారం ... గ్రాంటులు నిర్ణయింపబడతాయి.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధిపై ఇండియా సంతకం

మాస్కో, ఆగస్టు 8:—

అణ్వస్త్రపాటవ పరీక్షలను నిషేధిస్తున్న పాక్షిక ఒప్పందంపై భారత దేశం నేడు సంతకం చేసింది.

బ్రిటన్, అమెరికా, రష్యాల తర్వాత ఈ ఒప్పందంపై సంతకం చేసిన మొట్టమొదటిదేశం భారత దేశమే.

సముద్రంలోను, వాతావరణంలోను, రోదసిలోను అణ్వస్త్ర పరీక్షలను నిషేధిస్తున్న ఈ ఒప్పందంపై భారత రాయబారి శ్రీ త్రిలోక్ నాథ్ కౌల్ సంతకం చేశారు.

మాస్కోలో అలెక్సి టాల్‌స్టాయ్ వీధిలో ఉన్న సోవియట్ విదేశాంగ శాఖ కార్యాలయ భవనంలో సంతకాల కార్యక్రమం నిర్వహించబడింది.

ఒప్పందంపై సంతకాలు చెయ్యనున్న 24 మంది రాయబార ప్రతినిధులలోను శ్రీ కౌల్ నేడు మొట్టమొదట సంతకం చేశారు.

భారత రాయబారి కౌల్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, "ఈ ఒప్పందం ప్రపంచ మానవకోటికి సుఖాన్ని, ఆయురారోగ్యాలను సమకూర్చే ప్రణాళిక" అని ప్రపంచంలోని అన్ని దేశాలవారు త్వరలోనే దాన్ని ఆమోదించగలరని విశ్వసిస్తున్నానని ఆశాభావం ప్రకటించారు.

శ్రీ కౌల్ ఇంకా ఇలా ఉద్ఘాటించారు: "విభిన్న సామాజిక విధానాలను అనుసరిస్తున్న మానవజాతి పరస్పరం సఖ్యతతో సుఖశాంతులతో మనగలిగేటట్లు చెయ్యడానికి సంకల్పించిన శాంతియుత సహజీవన మహాసూత్రాన్ని ఆచరణలో పెట్టడంలో ఈ ఒప్పందం అత్యంత ప్రధానమైన తొలిమెట్టు"

"ప్రపంచ ప్రజలందరి భవిష్యత్తుపట్ల మానవజాతి విశ్వాసానికి ఈ ఒప్పందం ఒక తార్కాణంకూడా.

"అపరిష్కృతంగాఉన్న ఇతర సమస్యలపై కూడా ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఈ ఒప్పందం అవకాశాలు కల్పించగలదని, తద్వారా సుస్థిర శాంతి, సమగ్ర నిరాయుధీకరణకు దోహదం చెయ్యగలదని నేను ఆశిస్తున్నాను."

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ

13 మంది సభ్యుల రాజీనామా

భోపాల్, ఆగస్టు 8:— మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ శ్రీ రామేశ్వర్ దయాళ్‌తోత్లాతో వచ్చిన విభేదాల కారణంగా అడ్‌హాక్ కమిటీలోని 24 మంది సభ్యులలో 13 మంది తమ కమిటీలో సభ్యత్వాలకు రాజీనామా చేశారు.

రాజీనామా చేసిన వారిలో శ్రీయుతులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాసనాథ కట్జూ, మాజీ మంత్రులు డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ, రాజా నరేష్‌చంద్రసింగ్, శంభునాథ్ శుక్లా, మిశ్రీలాల్‌గంగ్వాల్, పార్లమెంటు సభ్యుడు శ్రీ అమర్‌సింగ్ సెహగల్,

ఈ కమిటీలో తాము ప్రస్తుత పరిస్థితిలో సభ్యులుగా ఉండజాలమని తమ నిర్ణయాన్ని తెలుపుతూ, వారు కాంగ్రెసు అధ్యక్షునకు లేఖలు వ్రాశారు.

కాంగ్రెసు సంస్థ ఎన్నికల నిర్వహణకై వివిధ జిల్లావర్గాల విభజనపై అడ్‌హాక్ కమిటీలో అభిప్రాయభేదాలు వచ్చాయి.

ముఖ్యమంత్రి శ్రీ మండ్లోయ్ అఖిలభారత కాంగ్రెసు ఆదేశాలకు విరుద్ధంగా సంచరించారా? కన్వీనర్ నియంతృత్వ ధోరణిలో వ్యవహరించారని వారు పేర్కొన్నారు.

జంటనగరాల పంచదారకోటా

పెంచాలని కార్పొరేషన్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 8:— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేడు ఇక్కడ సమావేశమై జంట నగరాలలో చౌకడిపోలద్వారా పంపిణీ జరిపించే పంచదార కోటాను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

1963 జనవరి — మార్చి లెక్కల ననుసరించి జంట నగరాలకు కేటాయించబడుతున్న పంచదార కోటా నగర ప్రస్తుత అవసరాలకు సరిపోదని పేర్కొనబడింది.

బ్లాక్‌మార్కెట్‌ను, అధిక లాభాల ఆర్జనను ప్రభుత్వం అరికట్టలేక పోయిందని, రాష్ట్రప్రభుత్వాన్ని సభ్యులు విమర్శించారు. సంఘ వ్యతిరేక శక్తులను నిరోధించడానికి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

పలువురు సభ్యులు పంచదార కోటాను పెంచాలని సూచించారు.

మేయరు శ్రీమతి కుముదినీదేవి సమావేశానికి అధ్యక్షత వహించారు.

నిజాం ధర్మనిధి

హైదరాబాద్, ఆగస్టు 8:— నిజాం ధర్మనిధి నిర్వహణలో అక్రమాలున్నవని ఆరోపిస్తూ సికింద్రాబాద్ జిల్లా కోర్టులో బుధవారం ఒక దావా దాఖలు చేయబడింది.

శ్రీ మనూర్ హుస్సేన్, శ్రీ రాంసింగ్ వర్మ ఈ దావా దాఖలు చేశారు. దావా విచారణపూర్తి అయ్యేలోపల రిసీవర్‌ను నియమించాలని అర్జీదార్లు కోరారు.

1963 సెప్టెంబరు 9కి కేసు విచారణను జడ్జీలు వాయిదా వేశారు.

ఇండియాకు 13.8 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయం

తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరంలో అందజేయడానికి మిత్రదేశాల నిర్ణయం

వాషింగ్టన్, ఆగస్టు 8:—

భారత సహాయకదేశాలు నిన్న ఇండియా తృతీయప్రణాళిక మూడవ సంవత్సరపు ఖర్చులనిమిత్తం 13 కోట్ల 80 లక్షల డాలర్ల సహాయం అందించడానికి వాగ్దానంచేశాయి. దీనితో ఇంతవరకు తృతీయప్రణాళికకు ఆ దేశాలు చేసిన ఆర్థికసహాయం 105 కోట్ల 20 లక్షల డాలర్లు అవుతుంది.

నిన్నటి సమావేశంలో ఆర్థిక సహాయాన్ని వాగ్దానం చేసిన దేశాలు అయిదు. ప్రపంచ బ్యాంకు కూడా ఉన్నది. అమెరికా 6 కోట్లు, పశ్చిమ జర్మనీ 3 కోట్ల 40 లక్షలు, ఇటలీ 1 కోటి, జపాన్ 50 లక్షలు, ఆస్ట్రియా 30 లక్షలు, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ కలిసి 2 కోట్ల 50 లక్షల డాలర్ల ఆర్థిక సహాయం ప్రకటించాయి.

ఈ మొత్తంలో ... సామాన్యమైన వడ్డీకి ఋణాల రూపంలోను, గ్రాంటుల రూపంలోను ఉంటుంది.

... ఆగస్టు 8:— ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ... 1964 ... మద్రాసు అసెంబ్లీలో మంత్రి శ్రీ భక్తవత్సలం ప్రకటించారు.

ముచ్చటైన 3వ వారం



రాయల్ స్టూడియోస్‌వారి

దేవసుందరి



సంగ్రహ ప్రకటనలు

మెషినరీ

స్ప్రే పెయింటింగుకు, పెట్రోలు బంకులకు మరియు కర్మాగారములకు ఉపయోగించు ఎయిరు కంప్రెస్సర్లు రెడీస్టాకునుండి దొరకును. సంప్రదించండి. షా ఇంజనీరింగ్ కో., —334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1

ఏజెంట్లు కావలెను

1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమిషన్, ఖర్చు ఉచితంగా. హిందీ భాషలో ముద్రించి ఇవ్వగలం.
THE EAGLE CALENDAR CO., Patti St., Sivakasi.

1964 బొమ్మ కాలెండర్లు కాన్వాస్ చేయుటకు ఏజంట్లు కావలెను. విడి చిత్రములు కూడ ఉన్నవి. వివరములకు:—
SREE ARUNA OFFSET PRINTERS, P.B. No. 47, Madurai, Phone No. 3844.

కావలెను

జి. యం. హోమియో కాలేజి (గుంటూరు)
ఏ.పి. ప్రభుత్వ రికగ్నైజ్డు ఇన్‌స్టిట్యూట్‌లో 3 సం. డిప్లొమా, 6 నెలల రిఫ్రెషర్ కోర్సులకు అర్జీలు తీసికొనబడును. ప్రాస్పెక్టసు 50న.పై. పర్సుల్లా, 'ఏ' క్లాసు డాక్టర్లు కావలెను.

నోటీసు

నరసాపూర్ మునిసిపాలిటీ
మునిసిపల్ ఏరియాలో ఆంటీ-ఫైలేరియల్ ఆంటీ—మలేరియల్ పనులకుగాను సుమారు 13,600 లీటర్ల బి. పలేరియాల్ సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 20—8—63 సా. 4 గం. వరకు కోరబడుచున్నవి. అవి 1963—64 సం. రం మిగతా కాలమునకు నరసాపూర్ మునిసిపల్ ఆఫీసు ఎఫ్. ఓ. ఆర్. గా సప్లయిచేయవలసి ఉన్నది.
ధరావతు డిపాజిట్టు రు 100 —
కమీషనరు.

టెండరు నోటీసులు

బనగానిపల్లె పంచాయతీ
కర్నూలు జిల్లా బనగానిపల్లె పంచాయతీ బులబా ఒక రెస్ట్ హౌస్ కట్టుటకు 21—8—1963 వ తేది సాయంకాలము 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు కోరబడినవి.
టెండర్లు తెల్లకాగితములో వ్రాసి పంపవచ్చును. టెండరు ధరావతు రు. 675 లు పంచాయతీ ఆఫీసులో జమకట్టి తగు రసీదు పొందవలయును. యితర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో కనుగొనవచ్చును.
ఎస్టిమేటు మొత్తము రు. 13,500—
టెండరు 21—8—1963 వ తేదినసే సాయంకాలము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల యెదుట తెరువబడును.
(సం) వై. వీరభద్రుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

నందికొట్కూరు పంచాయతీ సమితి
నందికొట్కూరు (కర్నూలు జిల్లా)
ఈ క్రిందిగువవూపిన పనిముట్లు సప్లై చేయుటకు వ్యాపారస్తులనుండి, సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. సీల్డు టెండర్లు విక్రీతఫారములో 30—8—'63 తేది సాయంత్రము 3—00 గంటల లోపల సదరు కార్యాలయములో చేరవలయును. అదేరోజు 4—00 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుఫారము 25—8—63 తేదీవరకు, ఫారము ఒకటికి రు 2—04 లు చొప్పున, నందికొట్కూరు పంచాయతీసమితి కార్యాలయములో అమ్మబడును. టెండరుతోబాటు నందికొట్కూరు పంచాయతీసమితి ఫండుకు రు 150—00 లు ఎర్నెస్ట్ మనీడిపాజిట్టు చెల్లించి, చెలానా జతపరుచవలయును.
వడ్రంగము, కమ్మరము విలువ రు 6000— మేలురకపు పనిముట్లు.
ఇతరవివరములు, సమితి ఆఫీసునుండి ఆఫీసు పనిచేయువేళలలో పొందవచ్చును.
(సం) వి. రామమోహనశాస్త్రి, బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు.

సౌల్, ఆగస్టు 8:— అమెరికా సైనికుల సలహా సంఘానికి చెందిన తేలిక రకం విమానం ఒకటి ఆరుగురు మనుష్యులతో ఏమైనది తెలియడంలేదని సమితి వర్గాలు ప్రకటించాయి. గత ఆదివారం మంచి ఈ విమానం కనుపించడంలేదు.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర
శ్రావణ బహుళ చవితి
1963 ఆగస్టు 9, శుక్రవారం
బహుళ చవితి ప 9—18 వరకు
ఉత్తరాభాద్ర రా 8—35వరకు
వర్జ్యం ఉ.6—54 మొదలు 8—26 వరకు

ప్రజకు విద్యాశిక్షణ

రాజులు పోయారు. అధికారం ప్రజలది. కనుక, ప్రజలు విద్యావంతులయ్యేవరకు, వారికి తమ అక్కరలు అర్థమయ్యేవరకు, తమ సమస్యలు తామే పరిష్కరించుకోదానికి వారు సంసిద్ధులు, సమర్థులు అయ్యేవరకు, ఖవం వేచివుండాలి. దురధికారాలన్నిటికోసూ అధికసంఖ్యాకులపై అల్పసంఖ్యాకులు చెలాయించే దురధికారం చాలా చెడ్డది. కనుక, చెడుగును మూలంలో ఛేదించడానికి శాసకవర్గాన్ని నిర్మించాలి. అనగా, ప్రజలకే విద్య గరపాలి.
—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 9, శుక్రవారం

లేనిపోని రగడ

కలకత్తాలో వేయి కిలోవాట్ల రేడియో ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పడానికి 'వాయిస్ ఆఫ్ అమెరికా' సంస్థతో మన ఆకాశవాణి సంస్థ ఇటీవల చేసుకున్న ఒప్పందాన్ని సవరించడానికి సంప్రతింపులు జరుగుతున్నాయని ప్రధాని నెహ్రూ పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సమావేశంలో వెల్లడిచేశారట.

ఈ ఒడంబడికపై ఈ మధ్య దేశంలో చాలా రగడ జరిగింది. ఒడంబడికలు చేసుకునేటప్పుడే జాగ్రత్తగా చేసుకోవాలి. చేసుకున్న తరువాత మళ్ళీ వెంటనే దానిని మార్చడంకోసం ప్రయత్నించడం యుక్తంగా వుండదు. అందులోనూ ఆ ప్రయత్నం ఒక పెద్ద వివాదాన్ని పురస్కరించుకుని జరిగేటప్పుడు. ఎంతో మెలకువతో వ్యవహరించి ఏ విషమ పరిణామాలకు తావు లేకుండేటట్టు కార్యం సాధించుకోడం అవసరం.

'వాయిస్ ఆఫ్ అమెరికా' తో జరిగిన ఒడంబడిక సంగతులు పూర్వం భారత కార్యవర్గం ముందుకు చర్చకు రాలేదని తెలుస్తున్నది. వ్యవహారం ఎందుకిలా అపసవ్యంగా నడిచిందో అర్థం కాలేదు. తీరా ఇప్పుడు సంతకాలు అయిపోయిన తర్వాత, ఒడంబడికను మార్పించడానికి ప్రయత్నించడం రద్దుచేయించడంలోకే పర్యవసించవచ్చు. అమెరికా నుండి అనేక విధాల సహాయ సంపత్తులు మనం పొందుతూ వున్న ప్రస్తుత సందర్భంలో ఈ విపరిణామం ఎంతమాత్రం అపేక్షణీయం కాదు.

ఇంతకూ. వేయికిలోవాట్ల రేడియో ట్రాన్స్‌మిటర్ అత్యవసరంగా కావలసివున్నది మనకు: మన ఆకాశవాణికి ఇంతటి శక్తిమంతమైన ట్రాన్స్‌మిటర్ ఒక్కటి కూడా లేదు. వందకిలోవాట్లకు మించని శక్తిగల ట్రాన్స్‌మిటర్లతో మాత్రమే అది ఎలాగో కాలక్షేపం చేస్తున్నది. ఆగ్నేయాసియా దేశాల్లోగాని. ఆఫ్రికా దేశాల్లోగాని, రేడియో ద్వారా ప్రచారం చెయ్యటానికి మనకు ఇందుమూలాన బొత్తుగా అవకాశం వుండడంలేదు. చైనాకు ఇట్టి లోపం లేనికారణాన, దాని విషప్రచారం పై దేశాల్లో విచ్చలవిడిగా సాగిపోతూవున్నది. దీనిని ఖండించి, భారతదృక్పథం ఆ యా దేశాలవారికి స్పష్టంచెయ్యాలంటే, వేయికిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ ఒక్కటైనా మనకు ఉండడం అవసరమేకదా?

అంతేకాదు; ఉత్తర సరిహద్దులోని హిమాలయ ప్రాంతాలతో రేడియో సంబంధం పెట్టుకోడానికికూడా ఇట్టి ట్రాన్స్‌మిటర్ లేని లోపం గొప్ప ప్రతిబంధకంగావున్నది. అచటి పార్వతేయులమధ్య ప్రచారానికే గాక, మనసైనికులతో వార్తాసంబంధం పెట్టుకోడానికికూడా ఇట్టి ట్రాన్స్‌మిటర్ చాలా అవసరమని మొన్నటి చైనా ఉండయాత్ర అనుభవంవల్ల మనకు బాగా తెలిసివచ్చింది. కనుక, చైనా ఉపద్రవం ఎదుర్కోడానికి మనకు పెద్దయెత్తున ఆయుధ సహాయం వగైరాలు చేస్తూవున్న అమెరికాయే వేయికిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌ను కూడా ఇస్తానన్నప్పుడు సంతోషపూర్వకంగా కృతజ్ఞతతో దానిని మనం స్వీకరించడం తప్పుకానేరదు.

వేయి కిలోవాట్ల ట్రాన్స్‌మిటరొకటి మనకోరకు అమెరికా క్రొత్తగా తయారుచేయాలంటే అయిదేళ్ళకు తక్కువ పట్టదు. అందుచేత తాను వాడుకునే ట్రాన్స్‌మిటర్ ఒకటి మనకు సప్లయి చేస్తానన్నది. దీని ఖరీదుకుగాను అయిదేండ్లపాటు రోజూ మూడుగంటలసేపు 'వాయిస్ ఆఫ్ అమెరికా' ప్రసారాలు దీనిద్వారా రిలే చేసుకోడానికి అవకాశ ముండాలని కోరింది. అయిదేళ్ళ అనంతరం ట్రాన్స్‌మిటర్ నామమాత్రమైన ఖరీదుకు మనదైపోతుంది. ఈ షరతుకు అంగీకరించడమే మొన్నటి ఒప్పందం ద్వారా జరిగిన పని. కాని, దీనితో లేనిపోని ఒకపెద్ద గాలిదుమారం రేగింది. తన కిచ్చిన మూడు గంటల అవకాశంలోనూ అమెరికా ఆగ్నేయాసియా దేశాలలో మన విదేశాంగవిధానానికి విరుద్ధంగా దుష్ప్రచారం చెయ్యవచ్చునని విమర్శకుల విమర్శ.

అమెరికా వాస్తవానికి తన అవకాశాన్ని అలాదుర్వినియోగం చేస్తుందో లేదో తెలియదు. చేసే అవకాశం వున్నమాట నిజం. కనుక, అందుకు కాపుదలగా ఒడంబడికలో తగిన ఏర్పాటు కూడా వుంటే బాగానే వుండేది. ట్రాన్స్‌మిటర్‌ద్వారా భారతదేశం పాకిస్తాన్‌కు వ్యతిరేకప్రచారం చేయకుండా వుండడం కోసం ఉర్దూ, బెంగాలీ భాషలలో ప్రసారాలను మినహాయింపజేసింది. అమెరికా. అట్టి సందర్భంలో మన విదేశాంగవిధానానికి అహితమైన ప్రసారాలు జరగకుండేటట్టు మనం కొంత కట్టుబాటు కోరడంకూడా సముచితమే. కాని, ఈ ప్రసారాలు భారతదేశంలో తయారుకావడం లేదనే కారణాన దీనికి అంతగా ప్రాధాన్య మివ్వటం జరగలేదు.

దురదృష్టవశాత్తూ దీనిపై తీవ్రవిమర్శలు చెలరేగాయి. ఒడంబడికను రద్దుచేయక తప్పదనేటంతవరకూ ధోరణిసాగింది. కాని. ఒడంబడిక రద్దుచేయబడే పక్షంలో ఇప్పటి భారత అమెరికాల అన్యోన్య సంబంధాల కది తీవ్రఆఘాతమై తగలడం నిశ్చయం. ఇది యెంతమాత్రం శ్రేయస్కరం కాదు. ఒడంబడికను సవరించే ప్రయత్నం చేసేటప్పుడు ఇది గుర్తుంచుకోడం చాలా అవసరం. పరస్పర విశ్వాసం, మైత్రి ఉభయదేశాలమధ్యా పెంపొందే విధంగా ఈ సవరణను సాధించవలసి వుంటుంది. తప్పక అలా జరగగలదనే హృదయపూర్వకంగా ఆశిస్తున్నాము.

నాగార్జునసాగర్ కార్మికుల ఇబ్బందులు

హైదరాబాద్, ఆగస్టు 8:— నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పనిలో నియుక్తులైన కార్మికులకు ఇళ్ళు, నీరువంటి సౌకర్యాలను కలుగజేయడంలేదని, పోలీసుల జులుంకూడా కనిపిస్తున్నదని నాగార్జునసాగర్ పనివారల కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీదాస్ నేడు ఆరోపించారు.
ఈ లోపాలను సవరించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

కుర్దు తిరుగుబాటుదారుల లొంగుబాటు

బాగ్దాద్, ఆగస్టు 8:— కుర్దు తిరుగుబాటుదారుల నాయకుడు ముల్లా ముస్తఫా అల్ బరజానీ అనుచరులు 242 మంది తమ ఆయుధాలతోసహా నిన్న ఇరాక్ మిలిటరీ సైనిక అధికారులకు లొంగిపోయారని బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

నాగార్జున కొండ: దాని ప్రాచీనవైభవం

ఆంధ్రదేశమును వెలసిన బౌద్ధ క్షేత్రాలలో నాగార్జునలోయలోని నిర్మాణాలు, అక్కడ ప్రభవిల్లిన సంస్కృతి ప్రముఖస్థానాన్ని అందుకున్నాయి. క్రీ. శ. రెండు మూడు శతాబ్దాలవరకు దేశాంతరాలలో కూడా నిరుపమానమైన ప్రతిష్ఠను గడించుకొన్న ఈ ప్రాంతపు వివరాలు యిటీవరు 1926 వ సంవత్సరము వరకు ఆంధ్రులకు అపరిచితాలుగానే వుండిపోయేయి.

1926 వ సంవత్సరంలో మాచర్లపురాజు వెంకటరామయ్య అనే మాచర్ల ఉపాధ్యాయుడు నాగార్జునకొండపైకి వాహ్యాళికి వెళుతుండగా అతనికి కొన్ని ప్రాచీన శిథిలాలు కనపడ్డాయి. ఆ విషయాన్ని ఆయన మద్రాసు ప్రభుత్వానికి తెలియజేశారు. అప్పుడు తెలుగు ఎపిగ్రాఫికల్ అసిస్టెంటుగా వున్న శ్రీ రంగస్వామి సరస్వతి గారిని పరిశోధనార్థం పంపేరు. ఆయన రిపోర్టు పైన ప్రాంతీయ పురాతత్వశాఖ డైరెక్టరు

శ్రీ క్రొవ్విడి రామం

గారైన లాంగ్‌హర్స్ట్ గారినిక్కడ అక్కడ ప్రభుత్వం పంపింది. ఈయన పదిమాసాలు అక్కడ కూలంకషంగా పరిశోధనలను సాగించారు. ఆపరిశోధనల ఫలితంగానే మనకు నాగార్జునకొండ ప్రాచీన వైభవానికి సంబంధించిన ఎన్నో విశేషాలు తెలిశాయి.

ఇక్ష్వాకు రాజుల రాజధానీనగరము విజయపురి. నాగార్జునకొండవంటి ప్రఖ్యాత బౌద్ధ క్షేత్రము విశ్వవిద్యాలయం దరిని వుండడం చేత ఆ రాజధానీనగరమున్నూ సిరిసంపదలతో తులతూగే విజయపురి అలంబనగా వుండడంచేత ఈ బౌద్ధక్షేత్రమున్నూ అహమహమికభావంతో శోభించాయి. క్రీ. శ. 117—138 సంవత్సరాలలో జీవించిన హేడ్రియన్ అనే రోముదేశపు రాజుయొక్క బంగారు నాణాలు ఈ నాగార్జునకొండ శిథిలాలలో లభ్యమయినాయి. గ్రీసు, ఆసియామైనరు మొదలైన ప్రాంతాల ప్రజలు ప్రజలు కూడా యిక్ష్వాకుల పాలనాకాలంలో వ్యాపార సౌకర్యాలకోసం విజయపురిని సందర్శించేవారు. నలందా, విక్రమశిలవంటి బౌద్ధ విశ్వవిద్యాలయంగా నాగార్జునకొండ బౌద్ధ విశ్వవిద్యాలయాన్ని రూపొందించడానికి నాటి ఇక్ష్వాకురాజవంశీయులు, అక్కడ నివసించిన బౌద్ధ సన్యాసులు నిరంతరము కృషిచేసేవారు. నాగార్జునకొండత్రవ్వకాలలో విజయపురికి సమీపాన నగల ఓడలలోకి సరకులను ఎక్కించడానికి, విదేశాలనుండి వచ్చిన వోడలలోని సరకులను దించడానికి అనువుగా వుండే ఒక పెద్ద కట్టడం యొక్క శిథిలాలను కూడా పురాతత్వశాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ కట్టడాన్ని వార్ఫ్ అని ఇంగ్లీషులో పిలుస్తారు. నాగార్జున కొండ దరిని రేవు సమీపాన ఈ కట్టడం 250 అడుగుల పొడవున్నూ, 50 అడుగుల వెడల్పున్నూ నేటి నీటి మట్టానికి 6 అడుగుల ఎత్తున్నూ, వుండేటట్టుగా నిర్మించబడింది. ప్రాచీన కాలంలో ఈ ప్రదేశంనుంచి మేలి రకమైన దూది, బంగారము, పావురాలవంటి పల్చని బట్టలు ఎగుమతి అయేవి. స్నానములు, సంఘారామములు మొదలైనవి కట్టడానికి కావలసిన చంద్రకాంత శిలలు, ఇతర వస్తువులు ఇక్కడకు దిగుమతి అయేవి. ఈ కట్టడంలో గమనార్హమైన మరొక విశేషంకూడా వుంది. బౌద్ధ భిక్షుకులు స్నానపానాదులకు నదీ జలాన్ని చేరుకోడానికి ఈ కట్టడంలో ఒక భాగం కేటాయించబడింది. ఈ విషయాన్ని ఆ కట్టడానికి సమీపంలోనే బ్రాహ్మీలిపిలోనున్న శాసనంవల్ల మనం గ్రహించవచ్చును.

నాగార్జునకొండ సమీపానగల సింహళవిహారంలో బోధివృక్షమున్నూ, బుద్ధుని అవశేషాలతో కూడిన స్థూపమున్నూ వున్నవి. సింహళసంప్రదాయానికి చెందిన బౌద్ధానుయాయులు తమ బౌద్ధకట్టడాలచెంత విధిగా బోధివృక్షాన్ని పెంచుతారు. నాగార్జునకొండవద్ద వ్యక్తమయిన బౌద్ధ శిథిలాల చెంత బోధివృక్షం యొక్క అవశేషాలు కూడా కనబడడం చేత లాంగ్‌హర్స్ట్ మొదలయిన పరిశోధకులు ఈ ప్రాంతంలో కొంతభాగం సింహళంనుంచి వచ్చి యిక్కడ స్థిరపడిన బౌద్ధసన్యాసులకు కేటాయించబడివుండవచ్చునని వూహిస్తున్నారు. బౌద్ధభిక్షుకులు నివసించే ప్రదేశాలను సంఘారామా అంటారు. ఒక్కొక్క బౌద్ధ భిక్షుకునికి ఆ ఆరామంలో ఒక ప్రత్యేకమయిన గది, వంటవసతి ఏర్పాటుచేయబడింది. ప్రతిగదికీ అనుబంధంగా స్నానశాలకూడా ఏర్పాటుచేయబడింది. ఆరోగ్యశాఖకు సంబంధించినవిబంధనలనుపాటించడానికి యీ ప్రాంతంలో వుండే బౌద్ధ భిక్షుకులకు మంచి అవకాశ ముండేది. ఇదిగాక ప్రతి సంఘారామంలోనూ ఒక పెద్ద మండపముండేది. బౌద్ధ సన్యాసులందరూ మతచర్చలు జరుపుకోడానికి, లేదా వారి ఆచార్యవర్యుల ప్రసంగాలు వినడానికి యీమండపాలు ఎక్కువగా వుపయోగపడేవి. పర్వదినాలలో జరిగే గోష్ఠులకుసామాన్య ప్రజానీకానికి కూడా యిక్కడ ప్రవేశం లభ్యమయేది. ప్రతిసంఘారామంలోనూ సన్యాసుల వసతులతోపాటు చైత్యము ఆరాధనమందిరము కూడా వుండేవి. నాగార్జున కొండవద్ద మహాసాంఘిక శాఖకు చెందిన బౌద్ధ భిక్షుకులు వుండేవారు. వీరు మొదట వైశాలి, పాటలీపుత్రము మొదలయిన ప్రాంతాలలో బయలుదేరి పర్యటన చేసుకుంటూ క్రమంగా అమరావతి వద్ద కొందరు, నాగార్జునకొండవద్ద మరికొందరు స్థిరపడి వుంటారని పరిశోధకులు వూహిస్తున్నారు. హీనయానశాఖకు చెందిన సింహళ బౌద్ధులున్నూ వీరున్నూ కలిసిమెలిసి మెలిగేవారు. అందుచేత యీ ప్రాంతంలోమాత్రం విభిన్నశాఖలకు చెందిన బౌద్ధులందరూ సోదరులవలెనే హాయిగా సంచరించేవారు. నాగార్జునాచార్యులవారు ఈకొండకి సమీపానగల శ్రీపర్వతం మీద నివసించేవారని పూర్వులుచెబుతారు. శ్రీ పర్వతంమీద రెండు చిన్న ప్రాచీన దేవాలయాలు, రెండు పురాతనమయిన మాతులు కనబడతాయి. నాగార్జునలోయ అంతా ప్రాజెక్టు నిర్మాణ సందర్భంలో జలమయమయిపోయే పరిస్థితిలో యిక్కడ లభ్యమయిన అవశేషాలు శ్రీపర్వతంమీద భద్రపరుస్తారు.

నాగార్జునకొండ స్నానశాలా [illegible]

జావా మొదలయిన ప్రాగ్దేశ ద్వీపములలో విస్తరించినదని శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు పేర్కొన్నారు.

నాగార్జునకొండ స్థూపము ఒక మహానిర్మాణం. ఇది మహాచైత్య మని శాసనాలలో పేర్కొనబడివుంది. ఈ నిర్మాణం బౌద్ధుల ధర్మచక్రపు నమూనాపైన నిర్మితమై వుండవచ్చునని శ్రీ మల్లంపల్లివారు వూహిస్తున్నారు. ప్రాకార రేఖను చక్రముగా తీసుకోవచ్చు. ప్రదక్షిణ మార్గము చక్రముయొక్క ఆకులు, పట్టాలరేఖ చక్రపు నడిగుబ్బ.

బుద్ధదేవునియొక్క ఒక చిన్న ఎముక ముక్కగల ఒక బంగారపు పెట్టెలో భద్రపరచబడి వుంది. ఆ పెట్టెను స్థూపాకారంకలిగిన వెండిపెట్టెలో అమర్చారు. ఆ వెండిపెట్టెను మరొక మట్టి పాత్రలో భద్రపరచి, దానిని పురస్కరించుకొని యీ మహాచైత్యాన్ని నిర్మించారు. బుద్ధుని అవశేషాన్ని "ధాతు" అని పిలుస్తారు. బుద్ధుల, ప్రత్యేక బుద్ధుల లేక చక్రవర్తుల జ్ఞాపకార్థం మాత్రమే స్థూపనిర్మాణం జరగాలని బుద్ధభగవానుల ఆదేశం. నాగార్జునకొండవద్ద త్రవ్వకాలలో లభించిన మహాచైత్యంయొక్క చుట్టుకొలత పీఠం దగ్గిర 106 అడుగు లుంటుంది. ఈ చైత్యం దగ్గిర "ఆయక" అనే పేరు గల మంటపం వుంది. దాని పొడవు 26 అడుగులు. ఈ ఆయకాన్ని అనుకొని 5 సన్నని స్తంభాలు వున్నాయి. ఒక్కొక్క స్తంభము పైన బుద్ధునియొక్క జన్మ, మహాపరినిర్వాణ, సమ్యక్సంబోధి మొదలయిన వివరాలు తెలియజేసే వివరాలు వున్నాయి. ఈ బౌద్ధక్షేత్రాన్ని అభివృద్ధి చేసిన ఇక్ష్వాకువంశీయులైన రాజపోషకులకు సంబంధించిన దాన శాసనాలుకూడా యిక్కడ కనబడతాయి. ఈ చైత్యంలోవుండే ప్రదక్షిణ మండపం 13 అడుగుల వెడల్పు వుంది. ఈ మంటపంలో ప్రదక్షిణ చేసే భక్తులకు యీదానశాసనాలు స్పష్టంగా కనబడతాయి. స్థూపగర్భంయొక్క ఉపరితలంపైన రకరకాలయిన జాతకకథలు ఎంతో మనోజ్ఞంగా రూపొందించబడ్డాయి. నాగార్జునకొండపైన రూపొందించబడిన బుద్ధదేవుని జన్మానికి సంబంధించిన జాతకకథలో కొంతవిశేషంకూడా వుంది. బుద్ధుడు పుట్టగానే ఏడడుగులు వేసినట్టు ఒక జాతకకథలో చెప్పబడివుంది. ఆ కథనుసరించి నాగార్జునకొండలోని శిల్పకారులు, దేవతలు బుద్ధదేవుని ఏడుపాద ముద్రలుగల ఒకగుడ్డను పట్టుకున్నట్టుగా ఒక మనోజ్ఞమయిన చిత్రానికి రూపకల్పన చేశారు. అశ్వఘోషుడు బుద్ధచరిత్రలో సూచించిన యితివృత్తానికి ఆధారమయిన సిద్ధార్థుని కేశఖండన విహారమునకు సంబంధించిన గాథ కూడా యిక్కడ చిత్రితమయింది. 500 లకు పైగావున్న అమూల్యచిత్రసంపదతో కూడిన పాలరాతిఫలకలను పురాతత్వశాఖవారు పైకి తీశారు.

నాగార్జునకొండ లోయ దరిని క్రీ. శ. రెండవశతాబ్దము మొదలు క్రీ. శ. మూడవ శతాబ్దంవరకు పెంపొందిన నాగరికత, శిల్పకళ, బౌద్ధమత ప్రభావము ఆంధ్రదేశచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖితమవడానికి తగివున్నాయి. కృష్ణానదిలోయదరినిగల అమరావతి, జగ్గయ్యపేట, ఘంటసాల, భట్టిప్రోలు మొదలయిన నదీ రేవులు ఆనాడు విభిన్నదేశాలకు చెందిన వర్తకశ్రేణులతోను, సిరిసంపదలతోను తులతూగుతూ వుండేవి. ఘంటసాలను ప్రాచీనులు 'కాంత కోసల' అని పిల్చేవారు. క్రీ. శ. ప్రారంభంలో ఈ రేవు అఖండమయిన ప్రాభవాన్ని అనుభవించింది. సింహళంనుంచి, సుమిత్రా నుంచి ఇండియాకు వచ్చే బౌద్ధయాత్రికులు ఘంటసాలరేవులోనే ఓడ దిగేవారు. అక్కడకూడా ఒక మహాచైత్య ముండేది. ఈ వ్యాసరచనలో భారత ప్రభుత్వ పబ్లికేషను డివిజనువారు ప్రచురించిన 'నాగార్జునకొండ' అనే గ్రంథమున్నూ, మల్లంపల్లివారి చారిత్రక వ్యాసములున్నూ నాకు తోడ్పడ్డాయి. సారనాథలో మూలగంధకుటీ విహార ప్రవేశోత్సవ సందర్భములో నాగార్జునకొండ స్థూపంలో లభించిన బుద్ధ ధాతువును సారనాథకు తరలించారు.

తిరుపతి కొండపై మరి వేయికుటీరాల నిర్మాణం

యాత్రికుల సౌకర్యార్థం జరుగుతున్నట్టు దేవస్థానం ఎక్జిక్యూటివ్ ఆఫీసరు ప్రకటన

తిరుపతి, ఆగస్టు 8:— అధికాధికంగా వస్తున్న యాత్రికుల సౌకర్యార్థం తిరుపతి కొండమీద మరి వెయ్యికుటీరాలు నిర్మించడానికి దేవస్థానం మేనేజిమెంటు నిర్ణయించినదని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావు గత [illegible] యిక్కడ తెలియజేశారు.

మద్రాసు, బెంగుళూరు, విజయవాడ, మంగుళూరు, హైదరాబాద్, బొంబాయి నగరాలలోని తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న సమాచార కేంద్రాల అధ్యక్ష, కార్యదర్శుల, సభ్యుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పైని పేర్కొన్నవిషయం తెలియజేశారు. ఆయన ఇలా చెప్పారు.

"బ్రహ్మోత్సవానికి యాత్రికులు సగటున లక్షమంది వస్తున్నారు. ఇప్పుడు కొండమీద 500 కుటుంబాలకు, కొండక్రింద 500 కుటుంబాలకు వసతి ఉన్నది. కొండమీద వెయ్యి కుటీరాలను నిర్మించడానికి పథకం రూపొందించబడుతున్నది. ఇప్పటికి 250 పూర్తి అయినవి. ఏటా పారిశుద్ధ్యంకోసం 10, 15 లక్షల రూపాయలు ఖర్చుచెయ్యబడుతున్నవి. రిజర్వాయర్‌స్కీము పూర్తి అయింది. పైపనులు చేయవలసివుంది."

మైసూరుప్రభుత్వ ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ నాగప్ప ఆల్వా సమావేశాన్ని ప్రారంభిస్తూ దేవస్థానం పరిపాలనను ప్రస్తుతించారు. చిత్తస్వాస్థ్యంలేనివారికి తిరుపతి ఆరోగ్యకేంద్రం కావాలని ఆయన సూచించారు.

బెంగుళూరు సమాచార కేంద్రం అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. నాయుడు మాట్లాడుతూ సమాచార శాఖలద్వారా తిరుపతికి వచ్చేవారిని ఆదరంగా చూడాలన్నారు. వారిని దేవాలయ సిబ్బంది చాలా అమర్యాదగా చూస్తున్నట్టు పెక్కుఫిర్యాదులు వస్తున్నాయని ఆయన చెప్పారు.

శ్రీ సగర్‌కర్ (మంగుళూరు) సమాచార కేంద్రాలకు దేవస్థానం నిధుల వినియోగం గురించి తాజా లెక్కల వివరాలు తెలియజేస్తుండాలని సూచించారు. భక్తుల మనస్సులలో కల సందేహాలను నివృత్తిచెయ్యడానికి కది అవసరమని ఆయన అన్నారు.

శ్రీ యం. వి. శివశర్మ (విజయవాడకేంద్రం అధ్యక్షుడు) దేవాలయప్రాంతం కేవలం మత ప్రబోధ కేంద్రంగా వుండాలన్నారు.

శ్రీ వై. రామబ్రహ్మం (విజయవాడ) ఘాట్‌రోడ్డుమీది వంకరలను ఇంజనీర్లతో సంప్రతించి తగ్గించడానికి ప్రయత్నించవలసిందని కోరారు.

సభకు శ్రీ కె. వెంకటస్వామినాయుడు అధ్యక్షత వహించారు. దేవస్థానంవారు చేస్తున్న పునఃకార్యాల ఫలితంగా ప్రజలకు శ్రీ వెంకటేశ్వర స్వామియందు భక్తి ఎక్కువ అవుతున్నదని అధ్యక్షులు, (శ్రీ యం. యస్. కోటేశ్వరన్) హైదరాబాద్ వచించారు.

శ్రీ చంద్రశేఖర్ (బెంగుళూరు), శ్రీ టి. ఏ.పి. కృష్ణమాచారి (బొంబాయి), మరికొందరు మాట్లాడారు.

కార్యవర్గం

దిగువ పేర్కొన్న సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది.

శ్రీ కె. వేంకటస్వామినాయుడు చెయిర్మన్, శ్రీ యస్. ఆర్. చంద్రశేఖర్ (బెంగుళూరు), శ్రీ సి. సంజీవనాయుడు (మద్రాసు) సంయుక్త కార్యదర్శులు. శ్రీయుతులు పి. ఆర్. నాయుడు, (బెంగుళూరు), యం. యస్. కోటేశ్వరన్ (హైదరాబాద్), నగర్‌కర్ (మంగుళూరు), రామబ్రహ్మం (విజయవాడ), టి. వి. పి. కృష్ణమాచారి (బొంబాయి) సభ్యులు. మరికొందరు సభ్యులను కోఆప్టుచేసుకోడానికి నిర్ణయింపబడింది.

అమ్మకంపన్ను సవరణచట్టం

వివరాలు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 8:— "ఆగస్టు 1 వ తేదీనుంచి అమలులో పెట్టబడిన అమ్మకంపన్ను చట్టంలోని అంశాలు యింతవరకు ప్రకటించలేదు, ఆమోదించబడిన చట్టంలోని క్లాజులను తెలుసుకొనుటకు అవకాశం లేక వర్తకలోకం చాలా యిబ్బందిపడుతూంది" అని ది విజయవాడ గ్రెయిన్ మర్చంట్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ భాస్కరుని నరసింహారావు పేర్కొంటూ పత్రికా ప్రకటన చేస్తున్నారు. ఆయన తమ ప్రకటనలో యింకా యిలా సూచించారు :

"శ్రీ లోకనాథం చేసిన సిఫార్సులు ప్రాతిపదికగా అమ్మకంపన్ను సవరణబిల్లు రూపొందించబడినది. ఈ బిల్లు శాసనసభలో జూలై 31 న ప్రతిపక్ష నాయకుల తీవ్ర అభ్యంతరముల తోసిపుచ్చుటతో మూజువాణి వోటుద్వారా ఆమోదించబడినది. ఆగస్టు 1 నుండి చట్టం అమలులోకి వస్తుందని ప్రకటించారు. అనేక వర్తక సంస్థలు, వర్తక ప్రముఖులు ఈ బిల్లు అమలుకు అక్టోబరు 1 కి మార్పించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. వర్తకులు బిల్లులోని అంశాలు తెలుసుకొని, ఆ ప్రకారం ఆచరించుటకు తగిన వ్యవధి యిప్పించాలని ఆ విజ్ఞప్తితో కోరారు.

"కాని, ప్రభుత్వం విజ్ఞప్తులను మన్నించలేదు సరికదా ఆగస్టు 1 నుండి అమలులో పెట్టబడిన చట్టంలోని అంశాలను గూడా ఇంతవరకు ప్రకటించలేదు. ఆమోదించబడిన చట్టంలోని క్లాజులను తెలుసుకొనుటకు అవకాశము లేక వర్తకలోకం చాలా యిబ్బంది పడుతూంది. వ్యవధి యివ్వకుండా చట్టాన్ని అమలుపరచడం, చట్టంలోని వివరాలు యింతవరకు ప్రకటించకపోవటం చాలా అన్యాయం. వర్తకలోకాన్ని ఈవిధమైన ఇరుకులో పెట్టటం, పై పెచ్చు అనుమానించడం మిక్కిలి శోచనీయం. ఇప్పటికైనా ప్రభుత్వం చట్టంలోని క్లాజులను పూర్తిగా వివరముతో తక్షణం ప్రకటించాలని కోరుతున్నాను."

రవీంద్ర భారతిలో సంగీత కచేరీ

హైదరాబాద్, ఆగస్టు 8:— ప్రాంతీయ పరిశీలక శిబిర సభ్యుల నిమిత్తం మొన్న రవీంద్ర భారతిలో ఒక సాంస్కృతిక ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. కేంద్రమంత్రి శ్రీ డే, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ప్రణాళికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి హాజరైనారు.

శ్రీ ఎస్. వి. సత్యనారాయణ కర్నాటక సంగీతాన్ని, శ్రీమతి వసుమతి దంతాలే హిందూస్తానీ సంగీతాన్ని వినిపించారు. కుమారి స్నేహలత, కుమారి సువంద నాట్యాలను ప్రదర్శించారు. శ్రీ మహేంద్ర సితార్‌పై హిందూస్తానీ సంగీతాన్ని వినిపించారు.

హైదరాబాద్, ఆగస్టు 8:— ఒక జర్మన్ కవున్సల్ జెంట్ శ్రీ జెరోహార్డ్ ఫిషర్‌కు చెందిన రు 15,000 పై చిలుకు కిమ్మతుగల ఆస్తి మొన్న రాత్రి అపహరించబడినట్టు తెలియవచ్చింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లేఖలు

తెలుగు ఎం. ఏ. లో తమిళ, కన్నడములు

ఆర్యా,

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు ఎం. ఏ. లో విద్యార్థులు ద్రావిడ భాషలైన తమిళ, కన్నడ, మలయాళములలో ఏదో ఒక భాష అనివార్యంగా చదవాలని విశ్వవిద్యాలయం అధికారులు నిర్ణయించినారు. దీనికొరకు ఎం. ఏ. ప్రీవియస్‌లో ప్రత్యేకంగా 100 మార్కుల పేపరు పెట్టారు. ఇదిగాక ఫైనల్‌లో సంస్కృతం కూడ అనివార్యం. అంటే విద్యార్థులు తెలుగుసాహిత్యంతోపాటు రెండు అన్యభాషా సాహిత్యాలలో కూడ పాండిత్యమూ, పరిచయమూ సంపాదించాలి.

ఎం. ఏ. తెలుగులో 'సంస్కృతం అనివార్య విషయంగా పెట్టడం సమంజసమే, 'వాంఛనీయమేగాని తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏదో ఒకటి తప్పక చదవాలనడం అత్యాశతో కూడిన కార్యమని చెప్పకతప్పదు. ముఖ్యంగా దీనివలన తెలుగు విద్యార్థులపై అదనపుభారం పడుతుంది. ఎందుకంటే పూర్వంపూర్వం అంతా అలాగే ఉంచి అదనంగా మరొక క్రొత్త విషయాన్ని ప్రవేశపెట్టారు. అంతేగాక విద్యార్థులు ప్రధాన విషయమైన తెలుగుసాహిత్య అధ్యయనం కొరకు తమ సమయశక్తిసామర్థ్యాలను వినియోగించడానికి ఎక్కువ వీలు ఉండదు. విద్యార్థి సమయమంతా క్రింద తరగతులలో ఏమాత్రం పరిచయంలేని ఒక క్రొత్తభాషను, సాహిత్యాన్ని చదవడంతోనే సరిపోతుంది. తన ప్రధానలక్ష్యం దెబ్బతింటుంది.

భాషా వికాసం దృష్ట్యా తెలుగుకు అన్యద్రావిడ భాషలకు సంబంధం ఉండవచ్చు. కాని సాహిత్యం రీత్యా, ప్రత్యేకంగా 100 మార్కుల పేపరు కేటాయించవలసినంత సంబంధం లేదు గదా! కావాలనుకుంటే 'భాషాశాస్త్రం' పేపరులో 20 మార్కులు ద్రావిడ భాషా వికాస చరిత్రకు కేటాయించవచ్చు. అంతగా ఒకవేళ తప్పక పూర్తి పేపరు ద్రావిడభాషకై యివ్వాలనుకొంటే సంస్కృతం బదులు ఏదో ఒక ద్రావిడ భాషను చదవవచ్చుననవచ్చు. ఇటువంటిపద్ధతి బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం హిందీ ఎం. ఏ లో కూడ ఉంది. దానిలో ఒక పేపరు సంస్కృతం లేక హిందీ ప్రాంతపు ఉపభాషలలో ఒకటిగా తీసుకొన వచ్చును. ఈ పద్ధతి అనుసరించిన విద్యార్థుల భారం తగ్గుతుంది. అభిరుచి ఉన్నవారు ఏదో ఒక ద్రావిడ భాషలో ప్రవేశం సంపాదిస్తారు.

విశ్వవిద్యాలయ అధికారులు ఈవిషయమై ఆలోచించి తగునిర్ణయం త్వరలోనే (ఈ విద్యా సంవత్సరంలోనే) చేయగలరని విశ్వసిస్తున్నాను.

డి. వి. యస్. రావు, నిజామాబాద్.

ఉద్యోగాన్వేషణ

ఆర్యా,

మనదేశంలో రోజురోజుకు నిరుద్యోగుల సంఖ్య అధికమైపోతున్నది. ఉద్యోగాలకొరత అటుండగా మరొక క్రొత్తసమస్యకూడా పీడించడం గమనింపదగ్గది.

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు ఫారం కావలసినవారు యేదో ఒకరూపాయి ట్రెజరీరసీదు ఫలానా వారి పేర పంపిస్తారు. అదరఖాస్తుఫారం వచ్చాక దానిని పూర్తిచేసి దానితోపాటు అయిదురూపాయల ట్రెజరీరసీదు దానికి జతచేసి రిజిస్టరుపోస్టులో పంపుతుంటారు. అపిమ్మట అభ్యర్థులు తమ స్వంత ఖర్చులపై యింటర్వ్యూకు హాజరుకావలసి ఉంటారు. పై విధంగా చూస్తే ఒక్కొక్క ఉద్యోగానికి రు. 50 అగాయితు రు. 60 దాకా అవుతుంది. ఇంతడబ్బు ఖర్చుపెట్టినా ఉద్యోగం వస్తుందనే నమ్మకం ఉండదు.

ఉదాహరణకు ఈమధ్య ఆకాశవాణిలో ప్రోగ్రాం అసిస్టెంట్ల ఉద్యోగాలకు ప్రకటన పడింది. అవి టెంపరరీ ఉద్యోగాలు. దరఖాస్తుఫారం రూపాయ మనియార్డరుచేసి తెప్పించుకోవాలి. తరవాత దరఖాస్తుతోపాటు అయిదురూపాయల చలానా, రెండుఫొటోలు (3 రూపాయలు) రిజిస్టరుపోస్టులో పంపాలి. ఇక్కడకు పది రూపాయల ఖర్చు. ఇది కాక, అభ్యర్థులు వాళ్ళునిర్ణయించిన కేంద్రాలలోఒక పరీక్ష వ్రాసి రావాలి. తరువాత ఈ పరీక్షలో బాగా నెగ్గితే మళ్ళీస్వంతఖర్చులపై యింటర్వ్యూకు వెళ్ళిరావాలి. ఒక తాత్కాలిక ఉద్యోగానికే పై విధంగా వందరూపాయలవరకుఖర్చుచేయవలసి వస్తుంది.

వెంకుసేలు ఖర్చు పెట్టి యెంతో కష్టపడి చదువుకున్న యువకులను ఈవిధంగా ప్రభుత్వం శిక్షించడం న్యాయంగా లేదు. కొందరు అభ్యర్థులు తగిన అర్హతలుండి కూడా యింతడబ్బు ఖర్చుచెయ్యలేక ఉద్యోగాలకు దరఖాస్తులు పంపకుండా ఉండిపోతున్నారు. ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టకుండా ఉంటే ఉద్యోగం చేసేవంత ఫలితం అన్నిటికి నిరుద్యోగులంతా దిగజారిపోతున్నారు. అందువల్ల ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి వెంటనే తగినచర్య తీసుకుని నిరుద్యోగులను రక్షించగోరుతున్నాను.

నిరుద్యోగులకు ఉద్యోగంయెంత అవసరమో ప్రభుత్వం తమకు ఉద్యోగులూ అంతే అవసరమన్న విషయం గుర్తించాలి.

కె. సంజీవరావు, రాజమండ్రి.

మైలవరంలో చక్కెర పరిస్థితి

ఆర్యా,

నెలదినములనుండి మైలవరంలో పంచదార దొరుకుట లేదు. అమ్ముట లేదు. కొనుట లేదు. ఎప్పుడుపడితే అప్పుడు, ఎక్కడబడితే అక్కడ, ఎవరికిపడితే వారికి దొరికే పంచదార ఏమైన దినాడు ?

కంట్రోలు రేటు అమలుపరచి, అందరకు అందజేసే అధికారవర్గం మృగ్యం. పటికబెల్లం కూడ లభ్యమగుట లేదు. బెల్లం కాఫీ కూడ అందుబాటులో లేదు. ఈ బిడద ఎంతకాలమో తెలియకున్నది. కాఫీకి అలవాటుపడి, హోటళ్లకు వెళ్ళని, గృహస్థులు ఏడే పొట్టేంతంత కాదు. చాటుమాటున కిలోగ్రాం రు. 2 చొ.న తెచ్చుకుని పేద బిక్కి కటకటపడి కాలక్షేపం చేసికొంటున్నారు. [illegible]

17 కోట్ల రూ. విలువగల పంచదారను ఎగుమతి చేస్తున్నట్లు తెలుస్తున్నది.

జిల్లావారీగా కృష్ణాజిల్లాకు 580టన్నులు కోటా యిచ్చినట్లు పత్రికా ప్రకటన మాత్రం జర్గుచున్నది. ఇందలి అంతర్యమేమో అర్థమగుటలేదు. కాబట్టి ఇకనైనా ప్రభుత్వాధికార్లు తగు శ్రద్ధ వహించి. క్రమపద్ధతిని ప్రజలందరకు చెక్కెర సరఫరా చేసే పథకాన్ని అమలుపరచాలి. లేదా సాధ్యంకానిచో లాభమో నష్టమో వర్తకులకే ఆ భారాన్ని వదలివేయుట మంచిది.

శంభిరెలుగు వెంకటేశ్వర శర్మ, మైలవరం, కృష్ణాజిల్లా.

ఆహారవస్తువులధరల పెరుగుదల

ఆర్యా,

ఆహార పదార్థములు — బియ్యము, పప్పు, చింతపండు, మంచినూనె వగైరాలు ఈ సంవత్సరము మే 30 వ తేదీనుండి రోజువారీగా విపరీతముగా ధర పెరిగిపోవుచున్నవి. బియ్యము ధర, బస్తా 111 కిలోస్ గత సంవత్సరము రు. 52—00 ఉంటే ఈ సంవత్సరము రు. 64—00 లు ఉండి ఉన్నవి. పప్పు 1 కిలో రు. 1 అమ్ముచున్నది. తదితర వస్తువులు ధరలు కూడా విపరీతంగా పెరిగి, కూలినాలివల్ల జీవనము చేయు వ్యవసాయ కూలీలు తదితర బీద కార్మికులు రోజువారీగా ఈ ధరలవలన అవస్థలువడి పస్తులు కూడా ఉంటున్నారు.

రోగడ ధరలు ఏమాత్రమూ పెంపుపోదని జాగ్రత్తగా చూస్తామని ప్రభుత్వమునకు హామీ ఇచ్చిన వాణిజ్య మండలివారు ధరలు పెరుగుతూ ఉంటే మిన్నకున్నారు. భారతదేశములో ఆహార కొరతలేదని ప్రభుత్వము చెప్పుచున్నారు. ధరలు అదుపులో ఉంచుతామని కూడా రోజూ పత్రికలలో స్టేటుమెంట్లు ఇస్తూనే ఉన్నారు. కాని ధరలు ఏమాత్రము తగ్గుదల కన్పించుటలేదు.

వెంటనే చర్య తీసుకొని పల్లెలలో, పట్నములలో రిలీఫ్ షాపులు పెట్టించి బీద కార్మికులకు ఆహార పదార్థములు తక్కువ రేటుకు అమ్మించే ఏర్పాటు చేయించవలెనందులకు ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

దాసరి సంజీవరావు, మాజీదు

నిర్బంధ పొదుపు వల్ల నిర్బంధ ఋణాలు

ఆర్యా,

పట్టణాలలో నివసించే ఏ ఉద్యోగి అయినా కనీసం తన భార్యా పుత్రులను పోషించుకొనుటకు కనీసజీతం నెలకు రు. 200 అవసరం. ఇట్టి స్థితిలో ప్రభుత్వం నెలకు రు. 125 లు జీతం సంపాదించేవారి నుండి నిర్బంధ పొదుపు ఉద్యమం అంటూ ఒక పథకం బయటకు తీశారు. దాదాపు ప్రతి గుమాస్తా తనకు వచ్చే జీతంతో తన కుటుంబాన్ని పోషించుకోలేక నెల పూర్తయ్యేటప్పటికి ఒకరిని అర్థించి అప్పుపుట్టించుకుని తన జీవనయాత్రను నడుపుతున్నారు.

రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఆకాశమంటుతున్నాయి. ప్రభుత్వం విధించిన పన్నులకారణంగా వస్తువుల ధరలు రెండుమూడు రెట్లుగా పెరుగుతున్నవి. ప్రభుత్వం విధించే పరిపన్నూ, చివరి వినియోగదార్లలో ఎక్కువశాతంగాగల కార్మికులు ఉద్యోగులు భరిస్తున్నారు. ఆదాయం పెరుగుదల కనబడుతూ, తమకు వచ్చే జీతంతో అప్పుతెచ్చే డబ్బుతో తమ కుటుంబానికి పూర్తితిండి పెట్టుకోలేకపోయినా యింటి అద్దెలు ప్రభుత్వ పన్నుల భారంతో పెచ్చుపెరుగుతున్న వస్తువుల కొనుగోలుకే ఖర్చు పెడుతున్నారు. యింకా యిప్పుడు ఉద్యోగులకు రైతులకు క్రొత్తగా పెట్టే ఈ కొత్తపన్ను నిర్బంధ పొదుపు అనేదానిని ప్రవేశపెట్టడం యింకా అధిక అప్పులపాలుచేసి నానా బాధలు పడవలసి వస్తుంది కాన ప్రభుత్వం పునరాలోచించి దానిని రద్దుచేస్తారని ఆశిస్తున్నాను.

గుజారి సింహాచలం, విజయవాడ.

పోరంకి ఆటో టెలిఫోన్

ఆర్యా,

పోరంకి ఆటో టెలిఫోను ఎక్స్చేంజి "సెలక్టర్లు" సరిగాలేనందున అందువల్ల ఈ ప్రాంతంలోని ఫోనులు సరిగా పనిచేయుటంలేదని మేము వాటిని వాడకం మానుకుంటున్నాము. ఈ ఎక్స్చేంజిలోని లోపంవల్ల, మే 1 వ తేదీనుండి ఏఫోనుసరిగా పనిచేయడంలేదు. ఈ విషయాన్ని ఎంతోకాలంగా అధికారుల దృష్టికి తెస్తూ వస్తున్నాము. అయినా, ఇంతవరకు ఏటి చర్యతీసుకోలేదు. "సెలక్టర్లు" మరమ్మత్తు జరగలేదు.

విజయవాడ ఎక్స్చేంజి "ఆపరేటర్లు" "మానేటర్లు" పిలిచినా తగుసమాధానమివ్వరని, ఇచ్చినా, కొందరు చాలా అమర్యాదగా జవాబులు ఇస్తారని, ఈవిధమైన ప్రవర్తన సహింపరానిదని, వెంటనే ఈ విషయములో అధికారులు. అవసరచర్య తీసుకోవాలని కూడా కోరుతున్నాము.

పోరంకి, పెనములూరు గ్రామపంచాయతీల అధ్యక్షులు.

హిందీవిద్యాలయం ప్రిన్సిపాల్‌కు సన్మానం

రాజమండ్రి, ఆగస్టు 8:— విజ్ఞానట్యుటోరియల్ కాలేజి హిందీశాఖ ఉత్సవం గత శనివారం యిచటి ప్రభుత్వ కళాశాల హిందీ శాఖాప్రధానాచార్యులు శ్రీ కాదంబరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా రాజమండ్రిహిందీ మహావిద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ కప్పగంతుల సత్యనారాయణను కాలేజీతరపున శ్రీ చింతలూరి జానకిరామయ్య సన్మానించారు. శ్రీయుతులు కస్తూరి సుబ్బారావు, ఎం. సన్యాసిరావు, ఎం. సూర్యనారాయణమూర్తి, దశిక సూర్యప్రకాశరావు భవిష్యత్తులో అత్యంతప్రధానపాత్ర వహించేహిందీ భాషను యువతీ యువకులందరూ తప్పక నేర్చుకోవలసిన ఆవశ్యకతను గురించి చెప్పారు.

సరిహద్దులో మనరక్షణ దళాల అప్రమత్తత

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, ఆగస్టు 7:— తూర్పుపాకిస్తాన్ - పశ్చిమబెంగాల్ సరిహద్దులకు ఆనుకొన్న మన ప్రాంతమంతట, మన రక్షణదళాలు, పునర్నిర్మించబడి సంఘటిత యాజమాన్యంక్రింద వుంచబడినవని, పాకిస్తానీయులు, భారతదేశ ప్రాంతంలోనికి ప్రవేశించకుండా, యివి నిరోధించగలవని, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సేన్, రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం కూచ్ బీహార్ జిల్లా మీదుగా పాకిస్తాన్‌లోని దహగ్రాం దుర్గానికి చేరుకున్నడంతంపై ఫార్వర్డుబ్లాకు సభ్యుడు శ్రీ అమరేంద్రనాథ్ ప్రధాన్ నేడు శాసనసభలో కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదించగా, ముఖ్యమంత్రి పై విధంగా ప్రకటించారు.

మేనెల 17, 18 తేదీలలో పాకిస్తాన్ పోలీసు దళం భారతదేశ ప్రాంతంద్వారా పాకిస్తాన్ దుర్గానికి రహస్యంగా చేరినదని ముఖ్యమంత్రి తెలియజేశారు. సరిహద్దు వద్ద మనరక్షణదళాలను అటు ఇటు పక్కబాటు చేసి కట్టుదిట్టం చేయడంవల్ల ఇకముందు ఇట్టి చర్యలు జరుగకుండా నిరోధించగలమని భావింపబడుతుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

పార్లమెంటుముందు ప్రదర్శనలకు ప్రతిపక్షాల నిర్ణయం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 7:— ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపట్ల నిరసన సూచకంగా ఆగస్టు 14 వ తేదీన పార్లమెంటు భవనం ముందు ప్రదర్శనలు జరుపబోతున్నామని వివిధ ప్రతిపక్షాలకు చెందిన ప్రతినిధులు నేడు ఇక్కడ ప్రకటించారు.

పత్రికా విలేకరుల సమావేశంలో ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేస్తూ "ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అశాంతిని, అసంతృప్తిని రెచ్చగొట్టి దేశభక్తులనుకున్నట్లు ఉత్సాహాన్ని సడలింప చేస్తున్నవని" వారు అన్నారు.

ప్రకటనపై సంతకం చేసినవారిలో అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్, శ్రీ శాక్ నారాయణ్‌సింగ్, (సోషలిస్టు) శ్రీ బలరాజ్ మధోక్ (జనసంఘం) శ్రీ చౌదరీ దేవీలాల్ (ప్రోగ్రెసివ్ ఇండిపెండెంట్ గ్రూప్) మున్నగువారు ఉన్నారు. విలేకరులసమావేశంలో పాల్గొన్న స్వతంత్రపార్టీ ఫార్వర్డ్‌బ్లాక్ సభ్యులు ఈ ప్రకటనతో తమకు సంబంధం కలదని, ప్రదర్శనల్లో తాము కూడా పాల్గొనబోతున్నామని ప్రకటించారు.

అమ్మకంపన్ను సవరణ చట్టం నిబంధనలు

అమలుజరపడంలో అధికారులకు సూచనలు ఇవ్వగలమని కమిషనర్ హామీ

విజయవాడ, ఆగస్టు 7 :— అమ్మకంపన్ను సవరణచట్టం నిబంధనలు అమలు జరుపడంలో అధికారులు, వ్యాపారస్తుల పట్ల కొన్ని నెలలవరకు ఉదారంగా ప్రవర్తించమని తగు సూచనలు ఇవ్వగలమని రాష్ట్రప్రభుత్వ అమ్మకంపన్ను కమిషనర్ శ్రీ ఎం. టి. రాజా నేడిక్కడ వ్యాపారస్తులకు హామీ యిచ్చారు.

రెవిన్యూబోర్డు సభ్యుడూ, అమ్మకం పన్ను కమీషనరూ అయిన శ్రీ ఎం. టి. రాజా నేడిక్కడ విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం, వాణిజ్య మండలుల ప్రతినిధులతోనూ, బియ్యం, నూనె మిల్లుల సంఘం ప్రతినిధులతోనూ ఇనుము, స్టేషనరీ, కాఫీగింజలు, ఔషధాల విక్రయదారులతోనూ,చర్చలు జరిపారు. ఈ సమావేశం కృష్ణాజిల్లా రైస్, అండ్ ఆయిల్‌మిల్లర్స్‌అసోసియేషన్ హాలులో జరిగింది.

ఇలాంటి సమావేశంజరుగడంఇదే మొదటిసారి.

శ్రీ రాజా ఈచట్టంనిబంధనలను వివరించారు. ఈ వివరణలు హైదరాబాద్‌నుంచి వర్తకమండలులకు పంపే ఉత్తర్వులలో ధృవపరుస్తారు.

కొత్త నిబంధనలను అర్థంచేసుకోవడానికి వ్యాపారస్తులకు, అధికారులకు తగినంత వ్యవధి లేదనీ, ఇలాంటి సమావేశాలు సవరణ నిబంధనలు సక్రమంగా అమలు జరుపడానికి తోడ్పడగలవనీ, శ్రీ రాజా చెప్పారు.

వర్తకుల కష్టాలనుతెలుసుకోవడానికి ఇలాంటి సమావేశాలు ప్రాంతాలవారీగా ఏర్పాటు చేయబడగలవని ఆయన హామీ ఇచ్చారు.

స్టేషనరీ సామానులు, మందులూ మొదలైన అనేక వ్యాపారాలుచేసే వర్తకులు స్టాక్ రిజిస్టర్లను నిర్వహించడంలో గల చిక్కులను పలువురు ప్రతినిధులు వివరించారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో ఇచ్చిన హామీని శ్రీ రాజా పునరుద్ఘాటిస్తూ, ఇంకా ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోలేదని పరిశీలనలో ఉన్నదనీ, ఆ నిర్ణయం తీసుకునేటంతవరకూ రిజిస్టర్లు నిర్వహించకపోవడాన్ని నేరంగా వాణిజ్యపన్నులశాఖ పరిగణించదని ఆయన అన్నారు.

భాగ్మతినదికి వరదలు

ముజఫర్‌పూర్, ఆగస్టు 8:— సీతామారి సబ్‌డివిజన్‌లోని భాగ్మతినదికి తిరిగి వరద వచ్చింది. గతమంగళవారం టోప్లియాగ్రామం సమీపాన పక్నేటిలో పడవ తల్లక్రిందై ముగ్గురువ్యక్తులు మునిగిపోయారని వార్త వచ్చింది.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, ఆగస్టు 8:—

నిన్నటి క్లోజింగ్	33.00
నేటి ఓపెనింగ్	33.01

హైదరాబాద్‌లో గత మంగళవారం నాడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి బజాజ్ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్ రజతోత్సవంలో ప్రసంగించినప్పటి చిత్రం

సమితి సమావేశానికి భారత ప్రతినిధివర్గం

ఉపరాష్ట్రపతి నాయకత్వం వహించే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 7:— మిత్రరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి భారత ప్రతినిధివర్గ నాయకునిగా ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్, హాజరు కావచ్చునని యిచ్చట వూహింపబడుతున్నది.అయితే డాక్టర్‌జకీర్‌హుస్సేన్, ఆరోగ్యం దూరప్రయాణాలకు, అంతటి కార్యభారాన్ని వహించడానికి అనుకూలంగా లేదు కనుక, ఆయన దీనికి అంగీకరిస్తారో లేదో తెలియదు. ఇంతవరకు సమితి సర్వసభ్య సమావేశాలకు భారత ప్రతినిధివర్గ నాయకునిగా కేంద్ర మంత్రినో, లేదా, దేశంలో పేరుప్రఖ్యాతులుగల విశిష్ట వ్యక్తినో, పంపించడం ఆచారంగా వస్తున్నది. డాక్టర్ జకీర్‌హుస్సేన్,సమితిప్రతినిధివర్గానికినాయకత్వం వహించినట్లయితే, ఈ సంప్రదాయాన్ని పాటించనట్లే అవుతుంది.

విజయవాడ రైల్వే ప్లాట్‌ఫారంమీద అక్రమంగా తిరిగే వ్యక్తులపై దాడి

140 మందికి శిక్షలు

విజయవాడ, ఆగస్టు 7:— విజయవాడ రైల్వేస్టేషన్లో ప్లాట్‌ఫారంమీద అక్రమంగా తిరిగే 140 మందివ్యక్తులను గతనెల 29 వ తేదీనుంచి ఈనెల 1 వ తేదీవరకూ ఆంటీక్రైమ్ స్క్వాడ్ జరిపిన దాడులలో అరెస్టుచేశారు. వీరిలో 35 మంది లాఠీ చర్యలు జరిపినవారు కూడా వున్నారు.

డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ డి.జగన్నాథంఉత్తర్వులపై శ్రీ సీతారామయ్య ఈ దాడులను నిర్వహించారు.

వీరందరినీ రైల్వేఅనరరీ మేజిస్ట్రేటు ఎదుట హాజరుపరచగా ఆయన మూడు నెలలు మొదలు ఏడాదివరకూ వారికి శిక్షలు విధించారు.

అమెరికా - హంగేరీలమధ్య దౌత్య సంబంధాలు

వియన్నా, ఆగస్టు 8:— అమెరికా, హంగేరీలు పూర్తి దౌత్య సంబంధాలను పునరుద్ధరించుకోడానికి అంగీకరించినట్టు బుడాపెస్ట్‌లోని విశ్వసనీయ వర్గాలద్వారా నేడు తెలిసింది.

హైదరాబాద్, ఆగస్టు 8:— రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి 12 వ కర్నూలుకు బయలుదేరుతారు. ఆజిల్లాలో పర్యటించి 14 కు తిరిగివస్తారు.

హిందీ భాషను నేర్చుకోవడంముఖ్యం

రాష్ట్రమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ సూచన

హైదరాబాద్, ఆగస్టు 8:— హిందీభాషను నేర్చుకోవడం ఎంతైనా అవసరమని రాష్ట్ర మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్‌వాక్కొ వక్కాణించారు.

మహబూబ్‌నగర్ హిందీ ప్రచారసభ ఆఫీసులో యోగ్యతా పత్రాలను మంత్రి విద్యార్థులకు అందజేశారు. భాషావివాదానికి త్వరలో స్వస్తిచెప్పి, హిందీని అందరూ అభ్యసించడానికి ముందంజవేయాలన్నారు.

శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ రామారావు ప్రభృతులు మాట్లాడారు.

యాత్రాస్థల సందర్శన

షాద్‌నగర్ సమితిలోని పండిగాడ్ సమీపాన గల దర్గా యాత్రాస్థలానికి వేయదలచిన రోడ్డు ప్రదేశాన్ని మంత్రి పరిశీలించారు. రు 1.75 లక్షలు ఖర్చుతో రోడ్డును వేయడానికి మంజూరైనది. యాత్రాస్థలాన్నికూడా మంత్రి సందర్శించారు. వాక్ఫ్‌బోర్డు సభ్యుడు శ్రీ ఇబ్రహీం ఆయాత్రాస్థలం అవసరాలను గురించి మంత్రికి నివేదించారు.

పోర్చుగల్,దక్షిణాఫ్రికాలతో సంబంధాల తెగత్రెంపులకు గినియా నిర్ణయం

కోనాక్రి, ఆగస్టు 8:— పోర్చుగల్, దక్షిణాఫ్రికాలతో అన్ని రాజకీయ, దౌత్య, ఆర్థిక సంబంధాలను త్రెంచి వేసుకోడానికి గినియా నిశ్చయించుకున్నది.

ఈ విషయమై నిన్న రాత్రి ఒక అధికార ప్రకటన వెలువడింది. గినియా రేవులు, విమానాశ్రయాలు, ఆకాశపరిధి—వీటన్నిట్లో కూడా పోర్చుగల్, దక్షిణాఫ్రికాల ప్రవేశాన్నిపూర్తిగా నిషేధించామని, ఈ రెండు దేశాల జాతీయులను గినియా భూభాగంలోనికి రానివ్వబోమని అప్రకటన పేర్కొన్నది.

అమెరికా, కెనడాల సాయంతో రెండుఅణు విద్యుత్‌కేంద్రాల స్థాపన

—ఒప్పందం కుదిరినట్టు వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 8:— మహారాష్ట్రలో తారాపూర్‌వద్ద తొలి భారత అణువిద్యుత్‌కేంద్ర నిర్మాణం నిమిత్తం భారత - అమెరికాదేశాలు చేసుకున్న ఒప్పందంలోని అంశాలను నేడు కేంద్రప్రభుత్వం ఆమోదించింది, రాజస్థాన్‌లోని కోటవద్ద రెండవ అణు విద్యుత్‌కేంద్ర నిర్మాణానికి సైతం ప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తున్నది.

కోటవద్ద నిర్మించనున్న రెండవ కేంద్రం భారత— కెనడాదేశాల సంయుక్త నిర్మాణం కాగలదు.

తారాపూర్ అణువిద్యుత్ కేంద్ర నిర్మాణ ఒప్పందంపై అధికారికంగా భారత అమెరికా ప్రభుత్వాలు వాషింగ్టన్‌లో సంతకాలుచేస్తారు. భారత రాయబారిని సంతకంచేయవలసిందిగా కోరారు.

తారాపూర్ కేంద్రం ఉత్పత్తి శక్తి 380 మెగావాట్లుకాగా, కోటలో నెలకొల్పబోయే అణువిద్యుత్ కేంద్రం 200 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఈకేంద్రం కెనడాలో ఇటీవల నిర్మిస్తున్న 'కండూ' పద్ధతికి చెందిన సవినరకపు కేంద్రం, దీని నిర్మాణంలో కెనడా నిపుణుల సహాయం స్వీకరిస్తారు. అణుసామగ్రి బాధ్యతలనుమాత్రం భారతీయ వైజ్ఞానిక శాస్త్రవేత్తలే భరిస్తారు.

ఒకటి తృతీయ ప్రణాళికాంతంలోను, రెండవది చతుర్థ ప్రణాళిక మొదటి సంవత్సరంలోను పని ప్రారంభిస్తాయని భావించబడుతున్నది.

కాశ్మీర్‌లో నష్టంతో నడుస్తున్న ప్రభుత్వ పరిశ్రమల సమస్య

పరిశీలనకు ఉన్నతాధికారమండలి ఏర్పడనున్నట్లు బక్షీ ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 8:— కాశ్మీర్ రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు కొన్ని నష్టంమీద నడుస్తున్న కారణంగా ఇటీవల వాటిని మూసివేయడం జరిగిందని, అయితే వీటిని తిరిగి నడిపే విషయం ఆలోచించడానికి ఉన్నతాధికార మండలి ఒకటి ఏర్పాటు చేయబడగలదని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ పరిశ్రమలు కనీసం లాభం, నష్టం లేకుండానయినా నడవవలసి ఉన్నదని ఆయన అన్నారు.

కాశ్మీర్ వాణిజ్య మండలి వార్షిక సాధారణ సమావేశంలో ప్రధాని బక్షీ ప్రసంగించారు. కేంద్రంనుంచి లభించే ఋణాలు, గ్రాంట్లు అన్ని రాష్ట్రాలకు ఒకటేనని, ఆయన స్పష్టపరిచారు.

అల్లరి గుంపుపై పోలీసు కాల్పులు

మధురాంతకంలో సంఘటన

మద్రాసు, ఆగస్టు 8:— చెంగల్‌పట్ జిల్లా, మధురాంతకంలో రాళ్ళువిసిరే గుంపుపై నిన్నసాయంకాలం పోలీసులు కాల్పులు జరిపారని, ఒకరుగాయపడ్డారని ప్రభుత్వానికి సమాచారం అందింది.

గుంపును చెదరగొట్టడానికి లాఠీచార్జి జరిగినా, వారువెళ్లిపోనందున కాల్పులు జరుపవలసి వచ్చినదని తెలియవచ్చింది.

ఒక ప్రయివేట్‌బస్సుకు సంబంధించిన కార్మికుల సమ్మె, ఆయూనియన్ ప్రెసిడెంటు నిరశన దీక్ష సందర్భంగా ఈ సంఘటన సంభవించింది.

వివాదపరిష్కారం జరిగినందున, సమ్మె, నిరశనదీక్ష నిన్న విరమించబడినవి. దీనికిపూర్వం కొందరు హర్తాళ్ జరపడానికి యత్నించారు. పోస్టల్‌మెయిల్ బస్సుమీద రాళ్ళువిసరడం ప్రారంభించారు. ఆసందర్భంగా లాఠీచార్జి, కాల్పులు జరిగినవి.

ఈ సందర్భంగా మద్రాసు అసెంబ్లీలో ఈ ఉదయం వాయిదా తీర్మానాలు తేవడానికి సభ్యులు యత్నించగా, సభానాయకుడు ప్రకటన చేయడంతో తీర్మానాలను స్పీకర్ అనుమతించకపోవడం జరిగింది.

సహజీవన మొక్కటేకాదు సహకారం కూడా కావాలి

—లార్డ్ హోం ప్రకటన

మాస్కో, ఆగస్టు :8— సోవియట్ యూనియన్‌తో కేవలం కలసి సహజీవనంచేయడమే బ్రిటన్ కోరడంలేదని అంతకుమించిన ఉత్తమాదర్శాలు కలవని బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్‌హోం గతరాత్రి ఇక్కడి ఉద్ఘాటించారు.

'కేవలం సహజీవనం నెరపడమేకాదు. మేము పరస్పరం సహకరించుకుంటూ కలసి పనిచేయాలని కోరుతున్నాము. అది మాకేకాక ప్రపంచానికిసైతం మంచిదని మాదేశంలో భావిస్తున్నాము''అని సోవియట్ టెలివిజన్ ప్రసారంలో ప్రసంగిస్తూ లార్డ్ హోం వక్కాణించారు.

ఆయుధ నిర్మాణపుపోటీని మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధసంధి తప్పక ఆపివేయగలదని సోవియట్ టెలివిజన్‌లో ప్రసంగించిన తొలి బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్‌హోం వివరించారు.

ఉథాంట్ ప్రకటన

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న కోపెన్‌హేగన్‌లో ప్రసంగిస్తూ అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై సంతకం చేయనిరాకరించిన దేశాలసంఖ్య కడుస్వల్పమని వాటి వ్యతిరిక్తతను పట్టించుకొనవలసిన పనిలేదని స్పష్టంచేశారు.

దీనివల్ల సంధివల్ల కలిగేప్రయోజనాలకు ఎట్టి అంతరాయం కలుగబోదన్నారు.

సెప్టెంబర్‌లో జరిగే జనరల్ అసెంబ్లీ సమావేశంలో నిరాయుధీకరణ సమస్యచర్చించబడుతుందని, కాగా మాస్కో సంధివల్ల దీనికి అనుకూల పరిస్థితులు ఏర్పడగలవని వెల్లడించారు.

హోం-గ్రోమికో చర్చలు

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో, బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోం నిన్న రెండుగంటలపాటు తీవ్రసమాలోచనలు జరిపారు.

ప్రపంచశాంతిని సుస్థిరంచేసే తదుపరిచర్యల సంగతి వీరుభయులూచర్చించారనితెలుస్తున్నది.

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో చైనీస్ సైనికాధికారులు

వార్త నిజంకాదని కరాచీపత్రాల ఖండన

కరాచీ, ఆగస్టు 8:— భారత సరిహద్దు సమీపంగా ఉన్న తూర్పుపాకిస్తాన్ ప్రాంతాలలో చైనీస్‌సైనిక అధికారుల బృందం ఒకటి పర్యటించిందన్న వార్తలు నిజంకావని కరాచీలోని అధికారవర్గాలవారు ఖండించారు.

ఈ వార్తలు పాకిస్తాన్‌పై దుష్ప్రచారానికి మరొక తార్కాణమని అధికారవర్గాలవారు అంటున్నారని కూడా పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

చైనా దుష్ప్రచారానికి రష్యా తీవ్ర విమర్శ

మాస్కో, ఆగస్టు 8:— రష్యాలో ప్రజాజీవితం గురించి అభాండాలువేసే అభూతకల్పనలతో దురుద్దేశపూర్వకమైన దుష్ప్రచారం సాగించినందుకు పీపుల్స్ చైనా అధికారిక వార్తాసంస్థ 'నవచైనా వార్తా సంస్థ'ను సోవియట్ యూనియన్ నిన్న తీవ్రంగా హెచ్చరించింది.

రష్యా విదేశాంగవిధానాన్ని దెప్పి అడ్డమైన వ్రాతలు ప్రచురించడమేగాక అనేక అభూతకల్పనలు చైనా ప్రచారం చేస్తున్నదని 'టాస్' విమర్శించింది.

పాకిస్తాన్ యువకులకు మూక ఉమ్మడిగా సైనిక శిక్షణ

కరాచీ, ఆగస్టు 8:— దేశమంతటా విద్యాసంస్థలలోగల యువకులకు మూకఉమ్మడిగా తక్షణం సైనిక శిక్షణప్రారంభించవలసినదని పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తర్వులు చేసినట్లు తెలుస్తున్నది.

చదువుకునే బాలురకు, బాలికలకుకూడా—సైనిక అధికారులచే ఈ శిక్షణ ఇవ్వబడుతుందని పాకిస్తాన్ దినపత్రిక 'డాన్' నిన్న ప్రకటించింది.

మొదట్లో క్రీడా మైదానాలు,బహిరంగ స్థలాలుగల కొన్ని విద్యాసంస్థలలో ఈ శిక్షణను ప్రారంభిస్తారు. ఆ తరువాత ఇది తక్కినపాఠశాలలకు, కళాశాలలకు విస్తరింపబడుతుంది.

పాకిస్తాన్ దినపత్రిక తెలియజేసిన దాన్ని బట్టి, ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడానికిగాను ఒక్క కరాచీలోనే 20 పాఠశాలలు, కళాశాలలు ఎన్నుకోబడినవని తెలుస్తున్నది.

హైదరాబాద్, ఆగస్టు 8:— మునవర్ ఆలీ అనే అతనిని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ డిటెక్టివ్ అరెస్టుచేసి, అతనిచ్చిన ఆచోకీపై అపహరింపబడినవని చెప్పబడే పెక్కువైర్ కట్టలను స్వాధీనపరచుకున్నట్లు తెలియజేయబడింది. ఇంకాదర్యాప్తు జరుగుతున్నది.

నృత్య - నాటకరంగంలో ఆంధ్ర ముందంజ

కేంద్రమంత్రి శ్రీ దే ప్రశంస

హైదరాబాద్, ఆగస్టు 8:— నృత్య, నాటకరంగంలో ఆంధ్రప్రదేశ్ చాలాపురోభివృద్ధిని సాధించినదన్న విషయం శ్రీ కోరాడ నరసింహారావు బృందం ప్రదర్శించిన కళానైపుణ్యంద్వారా మరింతగా రుజువైనదని నిన్నరాత్రి ఇక్కడ కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. దే పేర్కొన్నారు.

రవీంద్రభారతిలో ప్రాంతీయ పరిశీలక శిబిర సభ్యుల నిమిత్తం శ్రీ కోరాడ చైనీస్ దురాక్రమణపై కూచిపూడి పద్ధతి యక్షగానాన్ని ప్రదర్శించారు. శ్రీ దే ప్రశంసించారు. ఈనాడు ఇట్టి నృత్య నాటకాలు ఎంతైనా అవసరమని, దేశం నలుమూలలా వాటిని ప్రదర్శించాలని సూచించారు.

కుమారి జయశ్రీ ''బాలగోపాల తరంగం'' శ్రీ బెనర్జీ బృందం కార్యక్రమాలు ఉన్నవి.

డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ బి. ఎఫ్. మూర్తి, శ్రీ మిశ్రా, శ్రీ హయగ్రీవాచారి, శ్రీ ఎస్. పి. పాయ్ ప్రభృతులు హాజరైనారు.

నెహ్రూతో కామరాజ్ సంభాషణలు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 8:— మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్ నిన్న ప్రధాని నెహ్రూను కలిసికొని సంభాషణలు జరిపారు.

పార్టీనిర్మాణానికిసంబంధించిన వ్యవహారాలపై లోగడ హైదరాబాద్‌లో జరిపిన చర్చలను వారిరువురు తిరిగి కొనసాగించినట్టు తెలుస్తున్నది.

వచ్చే మూడు రోజులలో జరుగనున్న కాం. గ్రెస్ వర్కింగ్ కమిటీ, ఏ. ఐ. సి. సి. సమావేశాలలో పాల్గొనడానికిగాను శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడికి వచ్చారు.

యువకునిఆత్మహత్య

విజయవాడ, ఆగస్టు 8 :— శ్యామసుందరరావు అనే ముప్ఫైసంవత్సరాలయువకుడు ఆత్మహత్య చేసుకుని నేడు మరణించాడు.

ఉద్యోగం దొరకదనే నిరాశతో ఎండ్రిన్ విషపదార్థాన్ని తిని, స్థానికహోటలులో మరణావస్థలో నుండగా అతనిని నిన్న గవర్నమెంటు హాస్పిటల్‌లో చేర్పించారు. కాని నేటి ఉదయం ఆయువకుడు మరణించాడు.

అతను తెనాలి తాలూకా మూల్పూరు గ్రామస్థుడని తెలుస్తున్నది.

నామ మహిమ

ఆడిలైడ్, ఆగస్టు 8:— బ్రిటిష్ మాజీయుద్ధమంత్రి జాన్ ప్రొఫ్యూమోకు చరిత్ర, అన్యాయం చేసిందని, అంతమంచివాడులేడని, అతనేం తప్పుచేయలేదని అభిమానించిన ఆస్ట్రేలియన్ చిన్నవాడొకడు తనపేరు రాబర్ట్ జేమ్స్‌నీల్ మాక్ — మార్చి ఆనహీతో పేరు 'సవాల్'గా స్వీకరించి పెట్టుకున్నాడు. వెంటనే అతని ఉద్యోగం పుటుక్కున అక్షణంలోవూడిపోయింది. ప్రొఫ్యూమో అనేపేరుగలవాడు తన కంపెనీలో పనిచేయడానికి వీల్లేదని యజమాని శాసించాడు. ఆ జాన్ ప్రొఫ్యూమోలాగానే ఈఅపరప్రొఫ్యూమో కూడా పనికోసం పనికట్టుకు అదేపనిగా వెతుకుతున్నాడు.

5 వ ప్రణాళికాంతం నాటికి విద్యుచ్ఛక్తిలో స్వయంసమృద్ధి

సాధించగలమని మంత్రి డాక్టర్ కె. యల్. రావు ప్రకటన

కలకత్తా, ఆగస్టు 8:— విద్యుచ్ఛక్తి అవసరాలలో భారతదేశం అయిదవపంచవర్ష ప్రణాళికాంతంనాటికి స్వయంసమృద్ధిని సాధించవచ్చునని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. యల్. రావు నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఫరక్కా బ్యారేజిస్థలాన్ని సందర్శించిన అనంతరం ఇక్కడికి వచ్చిన డాక్టర్ రావు, పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, మూడవ ప్రణాళికాంతంనాటికి ఇండియాకు 12 మిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉండగలదని అన్నారు. అయిదవ ప్రణాళిక అంతమునాటికి 35 మొదలు 40 మిలియన్ కిలోవాట్లవరకు పెరుగవచ్చునని, ఇప్పుడున్న జవాబాలుబట్టి దేశానికి ఈ విద్యుచ్ఛక్తి పుష్కలంగా సరిపోతుందని ఆయన వివరించారు.

విలేఖరుల ప్రశ్నకు సమాధానమిస్తూ డాక్టర్ రావు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచడానికి మహారాష్ట్రలోని తారాపూర్ వద్ద ఒక అణువిద్యుత్ కేంద్రం నెలకొల్పబడుతున్నదని, మరో రెండు కేంద్రాలు— ఒకటిరాజస్థాన్‌లోని రాణాప్రతాప్ సాగర్‌వద్ద తృతీయ ప్రణాళికలోను, రెండవది మద్రాసు సమీపంగా మహాబలిపురంవద్ద నాలుగవ ప్రణాళికలోను నిర్మించబడనున్నవని ఆయన తెలియజేశారు.

మూడవప్రణాళిక అంతమునాటికికూడా పశ్చిమబెంగాల్, రాజస్థాన్, మరికొన్ని రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తికొరత ఉండగలదని, పశ్చిమబెంగాల్‌లోని విద్యుచ్ఛక్తి కొరతమాత్రం నాలుగవ ప్రణాళికాంతంనాటికి తొలగిపోవచ్చునని డాక్టర్ రావు అన్నారు.

మండలాలవారీగా గ్రిడ్‌లను నిర్మించే ప్రతిపాదన విషయమై వ్యాఖ్యానించవలసిందిగా విలేఖరులు కోరగా అందుకు డాక్టర్ రావు, ఈసమస్య వంతటినీ ఇప్పుడు ఒకసంఘం పరిశీలిస్తున్నదని తెలియజేశారు.

మద్రాసు- విజయవాడ విమాన సర్వీస్

ఐ. ఏ. సి. యోచన

మద్రాసు, ఆగస్టు 8:— మద్రాసు—విజయవాడమధ్య వారానికి రెండురోజులు డకోటా విమాన సర్వీస్‌ను ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ శీతాకాల కార్యక్రమంలో చేర్చడానికి యోచిస్తున్నదట.

శీతాకాలపు కార్యక్రమం అక్టోబర్ ఒకటి నుంచి అమలులోకి వస్తుంది.

మద్రాసు—విజయవాడ మధ్య విమానాలు నడపాలని వాణిజ్యసంస్థలవారు, పారిశ్రామిక వేత్తలు కోరుతూ వస్తున్నారు.

ప్రస్తుతం వారానికి మూడురోజులు కలకత్తా భువనేశ్వర్ మధ్యనడుస్తున్న డకోటా సర్వీస్ శీతాకాలం కార్యక్రమంలో విశాఖపట్టణం వరకు పొడిగించ బడవచ్చు.

వారానికి రెండురోజులు విజయవాడ మీదుగా విశాఖవరకు ఒక డకోటా సర్వీస్ పొడిగించబడనున్నది.

మద్రాసు — విజయవాడ సర్వీస్ వేళలు, మద్రాస్,విజయవాడ,విశాఖ,భువనేశ్వర్,కలకత్తా ప్రాంతాల ప్రజలకు వీలుగా ఉండేటట్టు ఏర్పాటుచేస్తారు.

మద్రాసు—విజయవాడ డకోటా సర్వీస్‌పై రద్దీబాగా ఉండేపక్షంలో తర్వాత రోజువారీ సర్వీస్ నడపవచ్చు.

మద్రాసు – విజయవాడ బస్ సర్వీస్‌కు యోచన

మద్రాసు, ఆగస్టు 8:— మద్రాసు — విజయవాడ మధ్య బస్సులు నడిపే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు ఇక్కడ మద్రాసు అసెంబ్లీలో పరిశ్రమల మంత్రి శ్రీ వెంకటరామన్ తెలియజేశారు. రాష్ట్రంలో ఏడు కొత్త రూట్లలో ఎక్స్‌ప్రెస్ బస్సులు, మూడు అంతర్రాష్ట్ర రూట్లలో బస్సులు నడపడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నవని మంత్రి వివరించారు.

స్వర్ణకారులకు భూములు మంజూరుకై ప్రతిపాదన

మద్రాసు ప్రభుత్వ పరిశీలన

మద్రాసు, ఆగస్టు 8:— బంగారం కంట్రోల్ ఉత్తర్వు ఫలితంగా జీవనోపాధిని కోల్పోయిన స్వర్ణకారులకు భూములను మంజూరు చేసే విషయాన్నికూడా మద్రాసు ప్రభుత్వం యోచిస్తున్నదని నేడిక్కడ మద్రాసు అసెంబ్లీలో మంత్రి శ్రీ వెంకటరామన్ చెప్పారు.

ఈ రాష్ట్రంలో దాదాపు 20,000 మంది స్వర్ణకారులు నిరుద్యోగులైనట్లు వారిపేర్లను నమోదు చేయించుకున్నారని సరైన సంఖ్య ప్రభుత్వానికి తెలియదని అన్నారు.

శ్రీ తుంకూ, సుకర్నో, డియోసే డాడోలకు నెహ్రూ అభినందనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8:—మలేసియా నిర్మాణ సమస్యపై మనీలా సమావేశంలో సంతోషకరమైన నిర్ణయాన్నిసాధించగలిగినందుకు మలయా ప్రధాని శ్రీ తుంకూ అబ్దుల్ రహమాన్, ఇండొనీసియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్నో, ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ డియోసేడాడో మాకపాగల్‌లకు ప్రధాని నెహ్రూనిన్న అభినందనలుతెలిపారు.

పశ్చిమజర్మనీ —ఆఫ్ఘనిస్తాన్ సాంస్కృతిక ఒప్పందం

బాన్, ఆగస్టు 8:— ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమజర్మనీలమధ్య కుదిరిన సాంస్కృతిక ఒడంబడికపై నిన్న ఇక్కడ సంతకాలు జరిగాయి. ఉభయదేశాలప్రజలు ఒకరినొకరు మరింత ఎక్కువగా అవగాహనచేసుకొనడానికి ఈ ఒడంబడిక విశేషంగా దోహదకరం కాగలదని ఆశింపబడుతున్నది.

ఆఫ్ఘనిస్తాన్ రాజు మహమ్మద్ జహీర్ షా ప్రస్తుతం ఇక్కడ వున్నారు.





భవిష్యత్తుపై ఆశను కలిగించే ఒడంబడిక

మాస్కో ఒప్పందంపై మాక్మిలన్ వ్యాఖ్య

హెల్సింకీ, ఆగస్టు 8:— భవిష్యత్తులో అగ్రరాజ్యాలు మధ్య ఇతర ఒడంబడికలు కుదుర్చుకోడానికి అవకాశం కలదని మాస్కో ఒడంబడిక నిరూపిస్తున్నదని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ఫిన్లెండు రాజధాని హెల్సింకీలో నిన్న ప్రకటించారు. ఫిన్లెండు ప్రెసిడెంట్ కెక్కొనెన్ ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ప్రాక్ పశ్చిమ రాజ్యాలు తిరిగి సంప్రతింపులు ప్రారంభించడానికి అవసరమైన ప్రోత్సాహం ఈ ఒడంబడికవల్ల లభిస్తున్నదని మాక్మిలన్ అన్నారు.

మాక్మిలన్ ఈ సందర్భంలో యింకా యిలా అన్నారు.

"అనేక సంవత్సరాలుగా అణ్వస్త్ర పరీక్ష నిషేధానికై సంప్రతింపులు సాగిస్తూ వచ్చాము. యీ సందర్భంలో కొన్నిసార్లు ముందుకు వెళ్లడం, వెంటనే, వెనక్కు తగ్గడం — అనేకసార్లు సంభవించింది. కాని ఈ చర్చలవల్ల ఒక గుణపాఠాన్ని నేర్చుకొన్నాము. ఏ పరిస్థితులలోను భవిష్యత్తుపట్ల ఆశ వదులుకోరాదని ఈ చర్చలవల్ల నేర్చుకొన్నాము."

"ఈ ఒడంబడికవల్ల ఏ ఒక పక్షం మరొక పక్షానికి లొంగిపోయినట్లు భావించరాదు."

ఫిన్లెండులో నాలుగురోజులపాటు పర్యటించడానికి బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ప్రపంచ విజ్ఞానసమితి డైరక్టర్ హర్షం

మాస్కో, ఆగస్టు 8:— ప్రపంచ యుద్ధం ద్వారా శాంతి, నిరాయుధీకరణ సాధనకు పెద్ద ఎత్తున పోరాటాన్ని కొనసాగించడం వీలుకలిగి ఉందని మాస్కో అణ్వస్త్ర పరీక్షల ఒడంబడిక ఫలితంగా ఆశ శాంతిసాధన కృషిని త్వరంగా ప్రారంభించవచ్చునని ప్రపంచ విజ్ఞాన సమితి డైరక్టర్ జనరల్ శ్రీ మోహియో 'ఇజ్వెస్తియా' పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు.

వారంరోజులు మాస్కోలో గడపిన అనంతరం మాస్కోనుండి మోహియోలెనిన్‌గ్రాడ్‌కు బయలుదేరి వెళ్లారు.

మాస్కో అణ్వస్త్ర పరీక్షల ఒడంబడికను ప్రపంచ విజ్ఞాన సమితి హార్దికంగా స్వాగతిస్తున్నదని శ్రీ మోహియో అన్నారు. అక్టోబరులో జరిగే ప్రపంచ విజ్ఞాన సమితి సమావేశంలో వలసవిధానానికి వ్యతిరేకంగా పోరాటం, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు సహాయం, నిరాయుధీకరణ సమస్య గురించి చర్చించగలమని ఆయన వెల్లడిచేశారు.

ప్రజలను మభ్య పెట్టడానికి చైనీస్ నాయకుల ప్రయత్నం

సోవియెట్ పత్రిక విమర్శ

మాస్కో, ఆగస్టు 8:— తమదేశంలో అంతరంగికంగా ఏర్పడిన 'చిక్కులు' తమవిధానాలవల్ల కలిగిన 'అపజయాలను' కప్పిపుచ్చుకోడానికి చైనీస్ నాయకులు ప్రస్తుత విధానాలను అనుసరిస్తున్నారని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంత పత్రిక 'కమ్యూనిస్టు' విమర్శించింది. చైనీస్‌పార్టీ ఇటీవల అమలుజరిపిన 'తప్పుడు విధానాల' ఫలితంగానే ఈ చిక్కులు ఏర్పడ్డాయని ఈ పత్రిక వ్రాసింది.

ఇతర సోషలిస్టు దేశాలపై చైనా అంతటా పెద్దఎత్తున విద్వేష ప్రచారాన్ని చైనీస్ నాయకులు ప్రారంభించారని, 'కమ్యూనిస్టు' పత్రిక విమర్శించింది. ఆంతరంగికంగా ఏర్పడిన చిక్కుల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి చైనీస్ నాయకులు ప్రజలలో జాతివిద్వేషాన్ని, రెచ్చగొట్టుతున్నారని ఈ పత్రిక వ్రాసింది.

బ్రిగేడియర్ జస్వంత్ రాజ్‌బహదూర్ మృతి

కలకత్తా, ఆగస్టు 7:— శతఘ్నిదళాల బ్రిగేడియర్ జస్వంత్ రాజ్‌బహదూర్ మొన్న రాత్రి గుండెపోటువల్ల మరణించారు. ఆయన వయస్సు 47.

1938 నుంచి ఆయన సైన్యంలో పనిచేస్తూ తూర్పురంగంలో సేనలకు 1960 లో ఆధిపత్యం వహించారు.



రాజమండ్రిలో గత ఆదివారంనాడు హిందీ మహావిద్యాలయం వార్షికోత్సవం జరిగినప్పటి చిత్రం

రాష్ట్రాలలో పెద్దబ్లాకుల ఏర్పాటు తగదు

ఆంధ్రప్రదేశ్ సూచనను అనుమతించబోమని శ్రీ డే ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 8:— రాష్ట్రాలలో పెద్దబ్లాకులు ఏర్పాటుచేయడానికి కేంద్రప్రభుత్వం అనుమతించబోదని కేంద్ర సమాజాభివృద్ధి సహకారశాఖ మంత్రి శ్రీ యస్. కె. డే నిన్న ఇక్కడ 'ఆంధ్రప్రభ' విలేఖరికి తెలియజేశారు.

తాలూకావారీ బ్లాకుల ఏర్పాటుకు రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి సిఫార్సుచేయడాన్ని గురించి, పెద్దపెద్ద బ్లాకులను ఏర్పాటుచేసుకోడం తమ అభిమతమని రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించడాన్ని గురించి ప్రశ్నించగా అందుకు శ్రీ డే సమాధానమిస్తూ, తాము ఈ ప్రతిపాదనను ఆమోదించజాలమని స్పష్టంచేశారు.

ఈ విషయం తాము రాష్ట్రమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డితో నిన్న చర్చించామని, ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని మార్చుకుంటున్నదని ఆయన వివరించారు.

తాలూకాలవారీ, నియోజకవర్గాలవారీ బ్లాకుల ఏర్పాటుకు శ్రీ డే తమ వ్యతిరేకతను వెల్లడించారు.

అయితే జనసంఖ్య మరీ అధికంగాగల ప్రాంతంలో బ్లాకుల పరిమాణాన్ని రాష్ట్రం స్వల్పంగా మార్చుకోవచ్చునని సూచించారు.

ఏవోకొన్ని సందర్భాలలో మాత్రం 1½ బ్లాకుల వైశాల్యాన్ని ఒక బ్లాక్‌గా ఏర్పాటు చేసుకోవచ్చునని, అయితే బ్లాక్ ప్రాంతంలో సరాసరి మీద జనసంఖ్య 80,000 ఉండాలని ఆయన విపులీకరించారు. అంతేకాని ఈ నిబంధనలో ఎట్టి ప్రధానమైన మార్పు ఉండరాదని, పెద్ద పెద్దబ్లాకుల ఏర్పాటువల్ల పంచాయతీరాజ్ ప్రయోజనాలే దెబ్బతినగలవని శ్రీ డే వివరించారు.

శ్రీ డే తో పాటు హాజరైన రాష్ట్రమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ బ్లాకుల పరిమాణానికి సంబంధించిన అంశాలన్నిటినీ రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియజేశారు.

పంచాయతీరాజ్‌పై గ్రంథం ఆవిష్కరణ

హైదరాబాద్, ఆగస్టు 8:— కేంద్రసమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ ఎస్. కే. డే, తాము రచించిన "పంచాయతీరాజ్యం" అనే గ్రంథాన్ని నిన్న ఇక్కడ నారాయణగూడా లోని వై. యం. సి. ఎ. హాలులో జరిగిన ఒక సభలో విడుదలచేశారు.

శ్రీ డే ఈ గ్రంథాన్ని ఇంగ్లీషులో రచించారు.

దీనిని శ్రీ డి. రామలింగం తెలుగులోకి అనువదించగా, తెలుగు అనువాదాన్ని యం. శేషాచలం అండ్ కంపెనీవారు ప్రచురించారు.

ఈ గ్రంథావిష్కరణ మహోత్సవానికి రాష్ట్ర పంచాయతీరాజ్, ప్లానింగ్ మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

కేంద్రమంత్రి శ్రీ డే ప్రసంగిస్తూ, భారతీయ భాషలన్నిటికీ ఒకే లిపి ఉండాలన్న ప్రతిపాదనను వ్యతిరేకించారు. భాషకు లిపికి అవినాభావసంబంధం కలదని, ప్రతిభాషకు దానికి తగిన లిపిదానికి ఉండాలని ఆయన అన్నారు. అలాలేనినాడు ఆ భాష తనసౌందర్యాన్నే కోల్పోగలదని తెలియజేశారు.

ఒకభాషలో ఒకరు తెలియజేసిన భావాలను మరొక భాషలోనికి అనువదించడం చాలా కష్టమైన పనిఅని ఆయన అన్నారు. తెలుగువారికి బెంగాలీ రచనలపట్ల ఎక్కువమక్కువ అని, శరత్చంద్రునిరచనలు పెక్కింటిని వారు తెలుగులోనికి అనువదించుకున్నారని, ఇప్పుడు తమ గ్రంథాన్నికూడా తెలుగులోకి అనువదించారని ఆయన వక్కాణించారు.

కేంద్ర సమాజాభివృద్ధి, సహకారశాఖడిప్యూటీ మంత్రి శ్రీ బి. యస్. మూర్తి ప్రసంగిస్తూ ఈ పుస్తకం చాలా ఉపయోగకరమైనదని తెలియజేశారు.

శ్రీ రామలింగం చేసిన తెలుగు అనువాదం చాలా అద్భుతంగా ఉన్నదని, శ్రీ డే తెలుగులోనే వ్రాశారాఅన్నంత సరళ సుందరంగాఉన్నదని ఆయన ప్రశంసించారు.

అంతకుముందు ప్రచురణసంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ యం. శేషాచలం సభికులకు స్వాగతం పలికారు.

శ్రీ యం. ఎన్. రావు శ్రీ డే కు గ్రంథం బహూకరిస్తూ, అందులోని కొన్ని భాగాలను చదివి వినిపించారు.

శ్రీ డేను, డాక్టర్ చెన్నారెడ్డిని నూతనవస్త్రాలతో సత్కరించడం జరిగింది.

కేంద్ర సమాజాభివృద్ధిశాఖ డిప్యూటీమంత్రి శ్రీ మిశ్రాకూడా సభకు హాజరైనారు.

శ్రీ సుబ్బారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

'సి' ఫారం పుస్తకాల సరఫరాలో విలంబన

నివారణకు అమ్మకంపన్ను కమిషనరుకు విజ్ఞప్తి

(మన విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 7:— స్థానిక స్టేషనరీ పచారీవర్తకులసంఘం,అమ్మకంపన్ను కమిషనరు శ్రీ యం. టి. రాజుకు రెండవతేదీని యిక్కడ విజ్ఞాపనపత్రం సమర్పించారు.

'సి' ఫారం పుస్తకాలకు వలసిన ఖరీదు ఎ. సి. టి. ఓలు తీసుకొని ఆఫారాలపుస్తకాలు లోగడ వర్తకులకు సరఫరా చేస్తూండేవారనీ, ఆపద్ధతి మాని ఆపుస్తకాల ధరను సబ్‌ట్రెజరీలలో కట్టి చలానులు దాఖలుచేసి ఆపుస్తకాలు తీసుకోవాలనే పద్ధతి యిప్పుడు అమలుజరుప బడిందనీ, యీ పద్ధతివల్ల కాలయాపన శ్రమ అధికమవుతున్నదనీ, కనుకపూర్వపద్ధతిని తిరిగి అమలు పరచవలసిందనీ విజ్ఞప్తిలో కోరబడింది.

'రిఫండు ఓచర్లు' యిచ్చేవిషయంలో కూడ నిర్దిష్టపద్ధతి అనుసరింప బడటం లేదని, 'సి' ఫారం మూడవపేరాలో చెప్పబడినట్లు ఆఫారాలతోపాటు 'రిఫండు ఓచర్లు' కూడా పంపవలసి వుండగా అలా పంపనందున, యీ ఓచర్ల నిమిత్తం అధికార్ల చుట్టూ వర్తకులు పదేపదేతిరగవలసివస్తోందని కనుక 'సి' ఫారంతో సహా ఓచర్లుపంపేపద్ధతిని అమలు జరిపించవలసిందని కూడ కోరబడింది.

కాకినాడలోని అమ్మకంపన్ను కార్యాలయానికి పనిమీదవచ్చేవారికి, అక్కడ ప్రత్యేకం విశ్రాంతి గదికాని, లేదా కూర్చుండేందుకు ఎట్టి సదుపాయాలుకాని కల్పించ బడనందున వర్తకులు శ్రమపడుతున్నారు కనుక తగినసదుపాయాలు ఏర్పాటుచేయించాలని కూడ విజ్ఞప్తి చేయబడింది.

సభలు-సమావేశాలు

మువ్వ గోపాల పదకర్త క్షేత్రయ త్రిశత జయంతి ఉత్సవాలు, వారి జన్మస్థలమగు కృష్ణాజిల్లా, మువ్వ గ్రామంలో ఈనెల 12 వ తేదీని శ్రీమంత్ రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహద్దూర్ ప్రారంభిస్తారు.

హిందీ ప్రచారానికి ఇతోధిక సహాయం

ప్రభుత్వానికి రాజమండ్రి సభలో వినతి

రాజమండ్రి, ఆగస్టు 6:— రాజమండ్రి హిందీ మహావిద్యాలయం 13 వ వార్షికోత్సవం మొన్న విక్రమహాలులో తూర్పుగోదావరి జిల్లా సెషన్సుజడ్జీ శ్రీ బి. ఎస్. రామమోహనరావు అధ్యక్షతను జరిగింది.

అధ్యక్షులు "హిందీని దేశమంతకీ ఒక జాతీయభాషగా రూపొందించి అందరూ వ్యవహరించాలనీ, అంతేతే ప్రాంతీయభాషల కివ్వవలసిన ప్రాధాన్యంమీసమైనా తగ్గించవీలులేదనీ, రష్యాలో యిట్టి విధానం జయప్రదమయినదనీ, రాజమండ్రిలో హిందీ ప్రచారాభివృద్ధికి నిరంతరం సేవ చేస్తున్న హిందీ ప్రేమీమండలి కార్యక్రమాలకు అందరు తోడ్పడాలనీ చెప్పారు.

హిందీప్రేమీమండలి కార్యాధ్యక్షులు శ్రీ ట్. ఆర్. త్రివేదీ ప్రసంగిస్తూ "హిందీపండిత శిక్షణకు అయ్యే ఖర్చు నాటికి మూడు పాళ్ళు గత సంవత్సరం కేంద్రప్రభుత్వం మంజూరు చేసినా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవినియోగించలేదనీ, గుజరాత్, మదరాసు, కేరళ, మైసూరు రాష్ట్రాలు పూర్తిగా వినియోగించుకున్నాయనీ చెప్పారు.

ప్రేమీమండలి అధ్యక్షులు డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు కేంద్రప్రభుత్వం హిందీలేనిప్రాంతాలలోకంటె హిందీ ప్రాంతాలలోనే హిందీ ప్రచారానికి ఎక్కువ ఖర్చుపెడుతుందనీ, రాష్ట్ర ప్రభుత్వం తగు శ్రద్ధ వహించకపోతే హిందీ ప్రచారం ఆంధ్రలో దెబ్బతినే భయం తమకు కలుగుతుందనీ చెప్పారు.

శ్రీయుతులు కప్పగంతుల సత్యనారాయణ, దశిక సూర్యప్రకాశరావు, ములుకుట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, పురాణపండ కామేశ్వరరావు, జామి సన్యాసిరావు, శ్రీమతి చాట్ల సత్యవతిరాజు, కుమారి జానకి హిందీ ప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగిస్తూ, హిందీ అంటే అభిమానంఉండే చాలదనీ అందరూ నేర్చుకోవాలనీ చెప్పారు.

కార్పొరేషన్ వోటర్ల జాబితాల సవరణ

హైదరాబాద్ కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ వివరణ

హైదరాబాద్, ఆగస్టు 8:— హైదరాబాద్ కార్పొరేషన్ నియోజకవర్గాల జాబితాలు ఈ ఏడాది సవరించబడుతున్నవని కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ ప్రకటించారు.

కార్పొరేషన్ చట్టంలోని పదవ సెక్షన్ ప్రకారం అనర్హులుకాని, 1963 మార్చి ఒకటవ తేదీకి 21 ఏళ్ళు తక్కువకాని వయస్సుగల,— ఆరోజున హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో నివాసిగాఉన్న ప్రతివ్యక్తి నియోజకవర్గ జాబితాలలో తనపేరు నమోదు చేయించుకొడానికి హక్కుగలిగి ఉంటాడు. 1961 లో తయారైన జాబితాలను సవరించిన పిమ్మట ఆమోదిస్తారు. 1964 లో కార్పొరేషన్ ఎన్నికలకై సవరణ జాబితాలు మాత్రమే సిద్ధం చేస్తారు. ఇందుకై నియమించబడిన సిబ్బంది ఇంటింటికి తిరిగి, చేర్పులు, మార్పుల జాబితాలను రూపొందిస్తారు.

ఈ సందర్భంగా సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం ఇవ్వాలని శ్రీ అజిత్‌సింగ్ కోరారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి

కొయ్యలగూడెంబ్లాక్ 10 కేంద్రాలలో

కొయ్యలగూడెం, ఆగస్టు 7:— కొయ్యలగూడెం బ్లాక్‌వారు 10 కేంద్రములలో 740 మంది ప్రాథమికపాఠశాలల విద్యార్థులకు కేర్ సంస్థయాజమాన్యమున ఉచిత మధ్యాహ్న భోజనవసతి ఏర్పాటుచేశామని శ్రీ సుంకర దశరథ రామయ్య (బి. డి. ఒ.) తెలియజేశారు.

కొయ్యలగూడెం బ్లాక్ ఏరియాలోని తుపాకులగూడెం, రాగోలపల్లి గ్రామాలను శ్రీ డి. రామదాసు (జిల్లాపరిషత్ కార్యదర్శి) శ్రీ సుంకర దశరథరామయ్య (బి. డి. ఒ), విస్తరణ అధికారులు డిఫెన్సులేబరు బ్యాంకువారిచే స్వయం కృషితో ఒక ప్రాథమికపాఠశాలను నిర్మించే పథకాన్ని తనిఖీచేశారు.

కొయ్యలగూడెం బ్లాకుసమితి స్థాయీసంఘ సమావేశములు శ్రీ పోతన అప్పారావు (సమితి అధ్యక్షులు) అధ్యక్షతను జరిగినవి.

కైకలూరు పంచాయతీ రద్దు

హైదరాబాద్, ఆగస్టు 8:— కృష్ణాజిల్లాలోని కైకలూరు పంచాయతీని ఈనెల 7 నుంచి ఆరునెలలపాటు రద్దుచేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వు చేశారు. 1964 ఫిబ్రవరి 7 వ తేదీని పునరుద్ధరిస్తారు.

'మహా ప్రమాదాలను ప్రజ ప్రతిఘటించాలి'

—ప్రధాని నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 8:— మాతృదేశ స్వాతంత్ర్యానికి ఇంటా బయటా వాటిల్లుతున్న ప్రమాదాన్ని ప్రజానీకం సాహసంతో, సంకల్పబలంతో, సంఘటిత శక్తితో ప్రతిఘటించవలసి ఉన్నదని ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ 'క్విట్ఇండియా' ఉద్యమం 21 వ వార్షికోత్సవ సందర్భంగా ఇచ్చిన సందేశంలో ఉద్బోధించారు.

'ఆంతరంగిక విచ్ఛిన్నకర శక్తులు మనసమైక్యాన్ని విచ్ఛిన్నం చేస్తాయి, అందుచేత మనం సుసంఘటితంగా అట్టి కుశక్తులను నుట్టుపెట్టాలి. లోగడ మన పోరాటంలో మనను నడిపించిన మౌలిక సూత్రాలను నిరంతరం మననం చేసుకుంటూ స్వతంత్ర సమైక్య నవభారత నిర్మాణానికి కారణమైన ఆ సిద్ధాంతాలతోనే నేటి ప్రమాదాలను సైతం మనం ఎదుర్కోవాలి.

స్వాతంత్ర్యంకోసం పోరాటం ఒకనాటితో ఆగేదికాదు. అందులో సడలింపు వుంటే స్వాతంత్ర్యం బలహీనమవుతుంది. భారత చరిత్రలో బృహత్తరమైన అధ్యాయానికి విదేశ ప్రభుత్వపాలనను అంతం చేయడంద్వారా మనం భరతవాక్యం చెప్పాము. అమరవీరులై ఆ ఉద్యమాన్ని నడిపించిన మహనీయులు వహించిన పాత్ర అద్వితీయం.

నేడు చుట్టుముట్టిన మహాప్రమాదాల మధ్య మన జాతిశక్తిని,ప్రతిష్ఠను మన ప్రజల ముందు ప్రపంచప్రజల ముందు నిలబెట్టుకొనవలసిన కర్తవ్యం మనపై ఉన్నది' అని ప్రధాని తమ సందేశంలో ఉద్ఘాటించారు.

ప్రధాని తమ సందేశాన్ని ఢిల్లీప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీకి పంపించారు.

ప్రతికూలపక్షంతో యు.పి. ముఖ్యమంత్రి చర్చలు

సామరస్యసాధనకై యత్నం

లక్నో, ఆగస్టు 8:— ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్త నిన్న ఇక్కడ ప్రతికూలపక్షంనాయకులు శ్రీ చరణసింగ్, శ్రీ చతుర్భుజ శర్మలతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో మంత్రివర్గ సంక్షోభాన్ని పరిష్కరించడానికి శ్రీ గుప్త కొనసాగిస్తున్న యత్నాలలో ఈ చర్చలు ఒకభాగంగా గుర్తించబడుతున్నవి. శ్రీ త్రిపాఠీతో మొన్న శ్రీ గుప్త చర్చలుజరిపారు.

ప్రతికూలపక్షంవారు ఈ చర్చలు ఏమంత ఆశాజనకంగా లేవంటున్నారు. ఈ సందర్భంగా శ్రీ బనార్సీదాస్ చేసిన ప్రకటన "అపోహలకు" తావిచ్చేదిగా ఉన్నదని ప్రతికూలపక్ష మంత్రులలో ప్రముఖులొకరు అన్నారు.

బెంగాల్ కమ్యూనిస్టు సభ్యుడు నిరేన్ ఘోష్‌పై క్రమశిక్షణ చర్య

ఏడాదిపాటు పార్టీనుండి తొలగింపు

కలకత్తా, ఆగస్టు 8:—రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నిరేన్‌ఘోష్, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారన్న ఆరోపణపై భారత కమ్యూనిస్టు పార్టీనుండి ఒక ఏడాదిపాటు సస్పెండ్ చేయబడినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

శ్రీ భవానీసేన్, శ్రీ సోమనాథ్‌లాహిరీల నాయకత్వానగల రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజింగ్ కమిటీలో శ్రీ ఘోష్ సభ్యుడుకూడా.

ఇటీవల జరిగిన 24 పరగణాలజిల్లా సంఘం సమావేశంలో శ్రీ ఘోష్ ప్రస్తుత సంఘాన్ని రద్దుచేయాలని ప్రతిపాదించారు. కాని ఆయన ప్రతిపాదన విఫలమైంది. దాంతో ఆయన ఒక ప్రత్యేకజిల్లా సంఘాన్ని ఏర్పాటుచేయడానికి ప్రయత్నించారు.

ఇందుకు సంజాయిషీ ఇవ్వవలసిందిగా రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ఆయనను కోరింది. కాని ఆయన సరియైన సంజాయిషీ ఇవ్వలేకపోయారు. అందువలన ప్రస్తుత ఆర్గనైజింగ్ కమిటీ ఆయన పై క్రమశిక్షణచర్య గైకొన్నది.

ఏ.ఐ.సి.సి. సమావేశ అంశాలపై చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8:— అఖిల భారత కాంగ్రెసు ప్రత్యేకసమావేశాన్ని ఏర్పాటుచేయాలని కోరినవారితోసహా, ప్రముఖ కాంగ్రెసువాదులు 9 నుంచి ఇక్కడ ప్రారంభమయే ఏ. ఐ. సి. సి. సమావేశం చర్చించవలసిన అంశాలను గురించి నిన్న ఇక్కడ ఇష్టాగోష్ఠి చర్చలుజరిపారు.

సంస్థవ్యవహారాలనుమాత్రమే చర్చించడానికి ఏటా కనీసం ఒక వారంరోజులైనా ఏ. ఐ. సి. సి. సమావేశం జరగాలని ఒకసూచన చేయబడింది.

9, 10 తేదీలలో జరిగే ఏ. ఐ. సి. సి. సమావేశంలో ప్రతి ఒక్కరు వారి మనోగతాభిప్రాయాలను నిష్కాపట్యంగా ప్రకటించడానికి అనుమతించాలని కాంగ్రెసు అధ్యక్షుని కోరడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

దొంగసభ్యత్వాల సమస్యనుకూడా చర్చించడం జరిగింది.

తోష్‌ఖానా కేసు: ముద్దాయిబెయిల్‌దరఖాస్తు

హైదరాబాద్, ఆగస్టు 8:— తోష్‌ఖానా స్త్రీ అపహరణ కేసులో ముద్దాయి రామచంద్రసింగ్ తరఫున దాఖలైన బెయిల్ దరఖాస్తు సందర్భంగా హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ గోపాలరావ్ ఎక్బోటే నిన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు నోటీసు జారీచేయాలని ఉత్తర్వుచేశారు. సోమవారం దరఖాస్తును విచారిస్తారు.

శ్రీ అబుల్ ఖాయిర్ సిద్దిక్కీ, శ్రీ షరీఫ్ మహమ్మద్ ముద్దాయి తరఫున వాదిస్తారు.

మాస్కో పౌరులను ఆకర్షిస్తున్న భారత చలన చిత్రోత్సవం

మాస్కో, ఆగస్టు 8:— మాస్కోలో భారత చలనచిత్రోత్సవం ప్రారంభమయినందుకు రష్యన్ ప్రజలు హర్షిస్తున్నారని 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది.

రష్యాలో ఇప్పటికే బాగాపేరుపొందిన ప్రసిద్ధ నటుడు రాజకపూర్ నటించిన 'జిస్‌దేశ్‌మే గంగాబహితీహై' చిత్రం ప్రజల మన్ననలను అందుకొన్నది.

మాస్కోలో చలనచిత్ర ప్రారంభోత్సవానికి భారత రాయబారి, ఇతర ఉద్యోగులు హాజరయ్యారు. సోవియట్ యూనియన్ సినిమా పరిశ్రమ సంఘం ఉపాధ్యక్షుడు వ్లాడిమిర్ గోలోవ్నాయా ప్రసంగిస్తూ రెండుదేశాల మధ్య సినిమాల మార్పిడి రష్యా, ఇండియాల మధ్య సాంస్కృతిక రంగంలో ప్రస్తుతంవున్న సహకారానికి చక్కని నిదర్శనమని ప్రశంసించారు. రెండుదేశాల మధ్య సహకారం మరింత విస్తృతం కాగలదన్న ఆశాభావాన్ని గోలోవ్నాయా వెలిబుచ్చారు.

భారత రాయబారి కౌల్ ప్రసంగిస్తూ సినిమా ద్వారా పరస్పరం సన్నిహితంకావడానికి వీలున్నదని, భారతదేశాన్ని గురించి తెలుసుకోడానికి ఈ చలనచిత్ర ప్రదర్శన తోడ్పడగలదని అన్నారు.

మాస్కోలోనేకాక, బాకూ, తాష్కెంట్, ఎరవాన్, టిబ్లిస్ నగరాలలో కూడా ఫిల్మ్ ఉత్సవాలను ఏర్పాటు చేస్తారు.

రష్యాకు జీవితావసర వస్తువుల సరఫరా

ఇండియానుండి ఎగుమతులు పెరగడానికి మాస్కోలో సంప్రతింపులు

మాస్కో, ఆగస్టు 8:— భారతదేశంనుండి ఉన్ని దుస్తులు, బనియన్లు, చేతిగుడ్డలు మొదలైనవాటిని ఇండియానుండి దిగుమతి చేసుకోడానికి సోవియట్ యూనియన్ నిర్ణయించింది. ఇదివరకే సిగరెట్లు, రేజర్‌బ్లేడ్లు, పాదరక్షలను రష్యాకు ఎగుమతి చేయడానికి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఒడంబడిక కుదుర్చుకొన్నది.

ఆరులక్షల రూపాయలు ఖరీదు చేయగల ఒకలక్ష రెడిమేడ్ దుస్తులను రష్యాకు ఎగుమతి చేయడానికి ఒడంబడిక కుదుర్చుకోవడం జరిగింది. ఇదికాక భారతదేశంనుండి చేతిగుడ్డలను పెద్దఎత్తున దిగుమతి చేయాలని రష్యా నిశ్చయించింది. 13 లక్షల రూపాయల ఖరీదుగల చేతిగుడ్డలను దిగుమతి చేయడానికి అప్పుడే ఒడంబడిక కుదిరింది.

భారతదేశంనుండి అదనంగా నిత్యజీవితావసర వస్తువులను రష్యా దిగుమతి చేసుకోడానికి సంభాషణలు కొనసాగుతున్నాయి.

స్కోప్లీ భూకంప బాధితులకు సహాయం

ఒక పోతఇళ్ల ఫ్యాక్టరీని యివ్వడానికి రష్యా సంసిద్ధత

ట్రిపోలీ, ఆగస్టు 8:— ఇటీవల భూకంపంవల్ల ధ్వంసమయిన స్కోప్లీనగర వాసులకు తిరిగి ఇళ్లను నిర్మించడానికి ఒక పోతఇళ్ల ఫ్యాక్టరీని యుగోస్లేవియాకు యివ్వగలమని సోవియట్ ప్రభుత్వం సూచించింది.

ప్రెసిడెంట్ టిటోకు వ్రాసిన లేఖలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఈ సూచన చేశారు.

శ్రీ దేశాయ్‌తో అమెరికా రాయబారి భేటీ

సమష్టి విమాన విన్యాసాలపై చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 8:— నిన్న సాయంకాలం యిచ్చట ఇండియాలోని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్, హైకమిషనర్ పాల్‌గోర్‌బూత్, ఇండియా విదేశ వ్యవహారాల కార్యదర్శి శ్రీ దేశాయ్‌ని కలుసుకొన్నారు.

వారు ఏమి చర్చించినదీ తెలియరాలేదు కాని, అమెరికా, బ్రిటన్ , ఇండియాల సమష్టి విమాన విన్యాస శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన కొన్ని విషయాలను గురించి సంప్రతించుకొని వుంటారని భావింపబడుతున్నది. తాను అణ్వస్త్ర పాటవ పరీక్షలను జరపడానికి వీలుగా, చైనా, అణ్వస్త్రపాటవ పరీక్షల నిషేధ ఒడంబడికను ఖండించడం గురించి కూడా వీరు చర్చించి వుంటారని వూహింపబడుతున్నది.

కెన్నెడీకి పుత్ర జననం

ఓటిస్ ఎయిర్ ఫోర్స్‌బేస్ మాస్, ఆగస్టు 8:— అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ సతీమణి శ్రీమతి జాక్వలైన్ కెన్నెడీ నిన్నఇచ్చటఒకమగబిడ్డను ప్రసవించింది. ఆమెకు ఇది మూడవ కాన్పు.

మద్రాసు, ఆగస్టు 7:— నైవేలి లిగ్నైట్ సంస్థ నిమిత్తం రు. 85 లక్షలు కిమ్మతుగల రెండవ బక్కెట్—వీల్ ఎక్స్‌కవేటర్ కొనడానికి ఆర్డర్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు - తేదీ పొడిగింపు

(1) ఈ క్రింది సుదహరించిన పనికి టెండర్లు తీసుకొను ఆఖరు తేదీ 30—7—1963 నుండి 16—8—1963 కు పొడిగింపబడినది.

(2) తదనుసారముగా టెండరు దస్తా పేజీల ఫారములు తేదీ 10—8—1963 నుండి 14—8—1963 వరకు, ఆఫీసు సమయమందు అమ్మబడును.

పనిపేరు	కంట్రాక్టు సొమ్ము	టెండరు ఫారము ఖరీదు
ఆదిలాబాదు జిల్లా		
హైదరాబాదు — చాందా రోడ్డుకు, ఆసగాము వద్ద 39/1 మైలుకు నుండు తైరని నదిపై వంతెన నిర్మాణము చేయుట	రూ. 8,85,000—	రూ. 47—94 ప్రైసె.

(3) టెండరుదార్లు తమ ఆల్టర్‌నేటు డిజైనులను (Alternate designs) కోట్ చేస్తున్నచో సహా యివ్వవలసియుండును.

(4) ఈ ఆల్టర్‌నేటు డిజైనులు అంగీకరించుట లేక అంగీకరించకపోవుట సి. ఇ. వరంగల్ సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీయరుగారి అభిప్రాయాను సారముగా నుండును.

(5) ఇతర నిబంధనలు పూర్వపు ప్రకటన ప్రకారముగానే యుండును.

ఇ. జీ. కే. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీయర్,
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్, హనంకొండ.

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, ఇంకా దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును

విజయవాడ టైరు డీలర్సు సిండికేటు

కృతజ్ఞతాభివందనములు

టైర్లపై అమ్మకం పన్ను అధికం చేయడంలోగల సాధక బాధకాలను, ఇతర రాష్ట్రాలకు — మన రాష్ట్రానికిగల తేడాను, అందువల్ల ఇతర రాష్ట్రాలకు పోతున్న వ్యాపారాన్ని, రెవిన్యూనుగురించి మేము తెలియజేసిన వివరాలన్ని సాకల్యంగా వినడమే కాకుండా టైర్లపై అమ్మకంపన్ను మామూలుగా వుంచి మాకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిగారికి, శాసన సభ్యులకు టైర్ డీలర్ల తరఫున కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాము.

ఇట్లు,
విజయవాడ టైరు డీలర్సు సిండికేటు.



పామొలివ్ షేవింగ్ క్రీంలో—లాదర్ లేక బ్రష్‌లెస్, గెడ్డాన్ని మెత్తగా చేసే ప్రత్యేక పదార్థాలుండటంతో, పామొలివ్ షేవ్, నున్నగా పరిశుభ్రంగా జరుగుతుంది. పామొలివ్‌తో గెడ్డంగీసుకొన్న ప్రతిసారి, దానిలో అతి నైపుణ్యంతో కలిపిన నూనెల మూలంగా, మీ ముఖం నున్నగా, చల్లగా వుంటుంది... మీకు విలాసకరమైన సౌఖ్యమే గాక, జీవితంలో విజయంసాధించిన వారిపొందాదనం కూడా లభిస్తుంది.

మృదువైన చర్మంకు నున్నని హాయైన సౌఖ్యంగల షేవ్‌కు

బ్రష్ లేక చికాకు లేక త్వరగా నున్నని షేవ్

పామొలివ్ ప్రతిచోటా విజయవంతులైన పురుషులు ఎన్నుకొనేది.

PLBS.G.5.TEL.

సురబల్లి కషాయ

జీవశక్తిని పునరుద్ధరించును.



సురబల్లి కషాయ, రక్తమును తిరిగి పునరుజ్జీవింపజేసి జీవశక్తిని, మరల చేకూర్చును. బలహీనతను పోగొట్టును. జబ్బువలనగాని అధికశ్రమ వలనగాని, నీరసించిన వారికి గూడ అది మంచి పుష్టినిచ్చును.

సురబల్లి కషాయ

సి. కే. సేన్ అండ్ కంపెనీ ప్రైవేట్ లి.
జబాకుసుమ హౌస్, కలకత్తా—12.

KALPANA.C.K.570

రేడియో

శనివారం – ఆగస్టు 10
శక 1885 శ్రావణ 19

హైదరాబాద్ ఎ 405.4 మీ

ఉదయం: 6—30 ప్రభాత్ కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రముఖాంశం, 7—20 సంగీత శిక్షణ, 7—30 బృందగానం, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 రేడియో కళాశాల—కదంబ కార్యక్రమము, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 3—30 బాలానందము, సాయంత్రం: 6—30 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 7—00 తె. వా., 7—15 ఖ్యామీగీత్, 7—25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 8—25 విరామ సంగీతం, 8—40 విరామ సంగీతము, 8—45 [illegible], 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, గిరిజాదేవి, దామోదర్ లాల్ కాబ్రా (ఢిల్లీనుండి రిలే).

హైదరాబాద్ – బి 89.42 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: వయొలిన్ 3—30 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—00 రాగలక్షణం: శ్రీరంజని, సమర్పణ: పింజమూరి వరదరాజ అయ్యంగార్, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ – 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 కావ్యబృందము, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 చిత్తూర్ సుబ్రహ్మణ్యంపిళ్లై, మధ్యాహ్నం: 1—30 భారతదేశము: వైమానిక రూపకము, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు శివాజీ నాటకం సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 దేశరక్షణ మన కర్తవ్యం ప్రసంగం, 7—40 విరామ సంగీతం, 7—45 ఆసిజ్ఞం అభిప్రాయం, 8—00 ఫిల్మ్ సంగీతం, 8—15 ఉభయ కుశలోపరి—శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—40 లలిత సంగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము గిరిజాదేవి, దామోదర్ లాల్ కాబ్రా (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 కాంచీపురం పి. జ్ఞానసుందరం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 మైసూర్ వి. కృష్ణమూర్తి, సాయంత్రం: 5—30 కల్యాణి వరదరాజన్: వీణ, 7—30 కె. ఆర్. లక్ష్మి, వి. ఎల్. వేదగిరి: వయొలిన్, పాల్ఘాట్ కె. కుంజుమణి: మృదంగం, 8—40 వాద్యగోష్ఠి, 9—00 చిత్రగానం (9—30 నుండి 10—30 వరకు సార్స్ సర్వీసెస్ మైగూడా), 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, గిరిజాదేవి, దామోదర్ లాల్ కాబ్రా (ఢిల్లీనుండి రిలే),

మద్రాస్ బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సుప్రభాతం సంస్కృత కార్యక్రమము, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: 6—35 కల్యాణి వరదరాజన్: వీణ, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 కాంజీపురం పి. జ్ఞానసుందరం.

నూజివీడు తాలూకా రైతుల సమస్యలు

ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే నిమిత్తం మహాసభ జరపడానికి నిర్ణయం

నూజివీడు, ఆగస్టు 7:— నూజివీడు, ముసునూరు సమితుల కాంగ్రెసుపార్టీ, కాంగ్రెసు పెద్దలు, వర్కర్ల సమావేశం జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ సూరానేని నరసింహారావు అధ్యక్షతను జరిగింది. ఈ రెండు సమితులనుండి సమావేశానికి హాజరైన సభ్యులు 54 మంది.

విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కె. ఎల్. రావు కేంద్రప్రభుత్వ జల విద్యుత్ శాఖామాత్యులుగా నియమింపబడినందుకు సమావేశం అభినందిస్తూ తీర్మానించింది.

తాలూకాసంఘం ఆర్గనైజేషను పటిష్టం చేయుటకుగాను కాంగ్రెసు కార్యకర్తలనుండి ఒక కమిటీని ఎన్నుకొనుటకు తాలూకా, మెట్ట ప్రాంతముగుటవలన రైతుల బాధలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి వారి సమస్యలను పరిష్కరించుటకు గాను, తాలూకా రైతుకాంగ్రెసు మహాసభను జరుపుటకుగాను తీర్మానించారు. ఇందుకు ఆహ్వాన సంఘాన్ని మద్యపాన నిషేధశాఖామాత్యులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఈ నెల 13, 14 తేదీలలో యిచ్చుటకు వచ్చినప్పుడు యిదే తీరున సమావేశం జరిపి ఎన్నుకొనుటకు తీర్మానించింది.

నూజివీడు తాలూకా, బస్సు ప్రయాణీకుల యిబ్బందులను ఆర్. టి. సి. వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుటకుగాను తాలూకా బస్సు ప్రయాణీకులసంఘాన్ని ఎన్నుకున్నది.

6 వ నంబరు నీటితీరువ భూములకు రైతులు ప్రభుత్వంవద్ద పర్మిషను ముందుగా పొందాలనే ఆదేశం రైతుకు చాలా యిబ్బందుల్ని కలుగజేస్తున్నది. కాబట్టి ప్రభుత్వం సదరు భూముల విషయంలో లోగడ పాటించిన విధానాన్నే తిరిగి అమలు జరిపించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

మచిలీపట్టణం సహకార సంఘ వ్యవహారాలు

అధికారుల పరిశీలన

బందరు, ఆగస్టు 6:—మచిలీపట్టణం వివిధ ఉద్యోగదారుల కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్ష పదవికి శ్రీ విస్సకోట ఉదయభీమరాజు మరొక సీనియర్ డైరెక్టర్ రాజీనామా చేసినట్లు తెలుస్తున్నది.

కృష్ణా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకువారు సొసైటీకి మూడేళ్ళక్రితం రు 75,000అప్పు యివ్వగా ఈ నాటికింకా రు 25,000మిగిలి వున్నది. ఆ కారణంగా వారు తిరిగి అప్పుపెట్ట నిరాకరించారు. ఇటీవల ఈ సొసైటీని మెరుగు చేయాలని, స్థానిక కో ఆపరేటివ్ ఆఫీసర్లు సొసైటీకి తిరిగి అప్పు యివ్వవలసిందిగా సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులను కోరగా వారు, డైరెక్టర్లు స్వంతబాధ్యతమీద ష్యూరిటీవుంటే ఎంతైనా అప్పుయివ్వడానికి అభ్యంతరం లేదన్నారట.

జిల్లా వ్యవసాయశాఖాధికారి గతమాసం, తనకందిన ఫిర్యాదుపై విచారణ జరిగించి, సొసైటీ ద్వారా ఎరువుల చీకటిబజారు వ్యాపారం ఎక్కువగా సాగినట్లు తెలుసుకున్నారుట. సొసైటీ లైసెన్సు రద్దుచేయబడినట్లును, మిగతావర్తకులకు [illegible] రిపోర్టు పంపినట్లు తెలుస్తున్నది.

ఇండియన్ ఆయిల్ కంపెనీ కిరసనాయిల్: సొసైటీకి యీ ఆయిల్ కంపెనీ లైసెన్సు లేదు. కొన్ని సార్లుగా వచ్చిన సరుకును వెంటనే విడుదలచేసుకోజాలక, 'డెమరేజు' కట్టుకోవలసివస్తున్నది. ఇటీవల వచ్చిన ఎరువుకు, వ్యాగన్ ఖాళీచేసి డ్రమ్ములలోనింపి, విడుదలచేసుకోవడానికి డబ్బు లేక, ఆ డ్రమ్ములు రైల్వే యార్డులోనే వుంచబడివున్నవి.

ఫిర్యాదు విచారణ: గత ఏప్రిల్ జనరల్ బాడీ సమావేశం విషయమై సభలో కొందరు సభ్యులు ఫిర్యాదు ప్రభుత్వానికి, కో ఆపరేటివ్ రిజిస్ట్రారుకూ పంపిన రిపోర్టుల పర్యవసానంగా విచారణ జరుగుతూన్నట్లుగా తెలుస్తున్నది.

1960—61 ఆడిటు రిపోర్టు, తరువాతి సంవత్సరం 1961—62 ఆడిట్ రిపోర్టు ఆ నాటికే (జూలై 15) సొసైటీ పాలకులకు అందింది. ఆ రిపోర్టు అప్పటికీ—యిప్పటికీ బయట పెట్టలేదు.

దానిని గురించి క్రిందివిషయాలు యిక్కడ అనుకుంటున్నారు. 1961—62 ఆడిటుద్వారా సొసైటీకి దాదాపు లక్ష రూపాయలు నష్టం వచ్చింది. (97వేలు) ఈ రిపోర్టును పంపుతూ విజయవాడలోని జిల్లా కో ఆపరేటివ్ ఆడిటరు, బందరు డిప్యూటీ రిజిస్ట్రారును, సొసైటీ పరిస్థితులపై రిపోర్టులో వెల్లడియైన ప్రత్యేక అంశాలపై సమగ్ర విచారణ జరిపించవలసిందని కోరినారు. అందుపై వారు ఒక సీనియర్ సబ్ రిజిస్ట్రారును అందుకుగాను నియమించారు. కో ఆపరేటివ్ ఉన్నతాధికారులు ధృవపరిచారు. సబ్ రిజిస్ట్రారు రిపోర్టుకై ఎదురు చూస్తున్నారు.

పంచదార బ్లాక్: ఇవన్నీయిట్లావుండగా పంచదార పర్మిట్లు, సొసైటీపాలకులకు వచ్చినట్లు యిని అయిందనీ, మరొక ప్రవాదం వుంది.

ఖాదీమండలికి నష్టం: ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగమండలి, హైదరాబాద్, సొసైటీ వారు నడుపుతూన్న దంపుడుబియ్యం డిపోకు పెట్టుబడిగా రు30,000కు పైబడి సొసైటీకి అందజేశారు. వారామొత్తాన్ని, వేరుగాపుంచక తమ జనరల్ ఫండులో కలుపుకున్న కారణంగా, వాటిలెక్కలు తేలజాలవంటున్నారు.

ఉండ్రాజవరం హైస్కూలు భవన ప్రారంభోత్సవం

ఉండ్రాజవరం, ఆగస్టు 4:— స్థానిక పరిషత్ హైస్కూలు బిల్డింగు కమిటీవారిచే నూతనముగా నిర్మింపబడిన మూడుగదుల భవనానికి యిటీవల కార్యదర్శి శ్రీ కుదప బ్రహ్మన్న భవనప్రవేశోత్సవం జరిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ పోడూరి సత్యనారాయణమూర్తి పాఠశాలకు వలసిన ఆవశ్యకతను గురించి ప్రసంగించారు.

మధ్యాహ్నం జరిగిన సభకు శ్రీ గన్నమని సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. సభలో శ్రీ అక్కిన వీరన్న నూతన భవన నిర్మాణమునకు రు 10,000 లు, శ్రీ కేశవస్వామి ఆలయట్రస్టీల తరఫున మేనేజింగుట్రస్టీ శ్రీ మల్లిన వెంకన్న రు. 15,000లు, శ్రీమతి కుదప వెంకాయమ్మ రు. 10,000 లును, శ్రీ మల్లిన సూర్యనారాయణ (దత్తుడు) బాలికలకు సెప్టిక్ లెట్రిన్ కట్టించి యిచ్చుటకు, శ్రీ గన్నమని సత్యనారాయణమూర్తి పాఠశాల ఆవరణ వరకు ఎలక్ట్రిక్ స్తంభములు వేయించుటకు వాగ్దానము చేశారు. శ్రీమతి మల్లిన వెంకటనరసమ్మ నిర్మింపబడిన భవనముపై మేడవేయించుటకు శ్రీ బూరుగుపల్లి చినకృష్ణమూర్తి వాగ్దానము చేశారు. ప్రధానోపాధ్యాయుల వందన సమర్పణతో సభముగిసినది. పాఠశాల విద్యార్థులందరికి పాయసము పంచిపెట్టబడెను.

శ్రీమతి కుదప వెంకాయమ్మ నిర్మింపచేసిన భవనమునకు శ్రీ అక్కిన వీరన్న శంకుస్థాపన గతనెల 27 వ తేదీన గావించారు.

అత్యయిక పరిస్థితిలో ఎన్. సి. సి. ల పాత్ర

రాజమండ్రి, ఆగస్టు 5:— రాజమండ్రి రోటరీక్లబ్బు సాధారణసమావేశం యిటీవల క్లబ్బు అధ్యక్షులు శ్రీ కె. నాగిరెడ్డి అధ్యక్షతను జరిగింది.

కార్యదర్శి శ్రీ మీర్ ఇక్బాల్ అలీ క్లబ్బు తరఫున కొన్ని ముఖ్యప్రకటనలు చదివారు.

రాజమండ్రి ప్రభుత్వ కళాశాల జంతుశాస్త్ర శాఖ అధిపతి కెప్టెన్ కె. రామమూర్తి భారతదేశంలో ఎన్. సి. సి. పాత్రను గురించి ప్రసంగిస్తూ విద్యార్థుల తలిదండ్రులు, సంఘంలో పెద్దలు, రాజకీయ నాయకులూ కూడా యువకులను, విద్యార్థులను తగువిధంగా ప్రోత్సహించి దేశంలో క్రొత్త నాయకత్వానికి అవసరమైన ప్రాతిపదిక ఏర్పాటుచేయవలెనని విద్యార్థులు ఎన్. సి. సి. శిక్షణలోపాటు ఉత్తమబుద్ధినీ, నాయకత్వశక్తినీ, పాటశీలత్వాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు.

తెలుగునాడు

రంగంపేట

తూర్పుగోదావరిజిల్లాలోని రంగంపేట పంచాయతీ ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమమైనదిగా ఎన్నుకోబడినందుకు, ఆ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పుండవల్లి వీరవెంకటలక్ష్మీపతిరావును—రంగంపేట కేంద్రోపాధ్యాయ యూనియన్ ఆగస్టు 3 వ తేదీన ఘనంగా సన్మానించింది. సభకు వెంకటాపురం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నాగులపాటి సూర్యరాజు అధ్యక్షత వహించారు. రంగంపేట పంచాయతీసమితి విద్యావిస్తరణాధికారి శ్రీ పింజమూరి రామమూర్తి, కేంద్రోపాధ్యాయ యూనియన్ కార్యదర్శి శ్రీ దుర్గాపర్సుల వెంకటనారాయణ సన్మానపత్రం సమర్పించారు. బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసర్ శ్రీ గొడవర్తి సుబ్బారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. వి. మహేంతి, పంచాయతీ విస్తరణాధికారి శ్రీ ఏ. ఎస్. వెంకట్రావు, సమితి ఉపాధ్యాయ యూనియన్ కార్యదర్శి శ్రీ చంద్రమౌళి కామేశ్వరరావు, మరువురు ఉపాధ్యాయులు ప్రసంగించారు. శ్రీ వీరవెంకటలక్ష్మీపతిరావు కృతజ్ఞత తెలియచేశారు. (మ. వి.)

దిమిలి

దిమిలి గ్రామంలోని యువజనసంఘ వార్షికోత్సవం యీ మధ్య శ్రీ జి. వి. వి. సత్యనారాయణ అధ్యక్షతను జరిగింది. కొత్త కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. శ్రీయుతులు కరణం సత్యారావు (అధ్యక్షుడు), ఎస్. జోగినాయుడు (ఉపాధ్యక్షుడు), కె. పాపారావు, ఎస్. కె. అంజనేయప్రసాద్ (సంయుక్త కార్యదర్శులు) ఎస్. అప్పారావు (కోశాధికారి). (మ. వి)

రాజమండ్రి

రాజమండ్రి హుసేర్ క్లబ్బువారి యాజమాన్యమున శ్రీ శివానందసరస్వతీస్వామి స్మారక సభ [illegible] తేదీని విజ్ఞాన ట్యుటోరియల్ కాలేజీలో జరిగింది. డాక్టరు యం. రామకృష్ణారావు సభకు అధ్యక్షత వహించారు. అధ్యక్షుడు, శ్రీయుతులు వద్దిపర్తి లక్ష్మీనారాయణ, అద్దంకి వెంకటేశ్వరరావు, కమ్మారి సుబ్బారావు, బులుసు సీతారామశాస్త్రి, సి. నరసింహాచారి శివానందుని ఉపదేశములను గురించి వారి సమాజము దాని కార్యకలాపములను గురించి వారి ఆధ్యాత్మిక శక్తి, ప్రవాదములను గురించి మాట్లాడి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆకివీడు

పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆగస్టు నెల నుంచి ఆకివీడు పట్టణంలో పంచదార కార్డులు ఈ గ్రామస్థులకు పంచాయతీ సిబ్బంది యిచ్చారు. ఈ గుర్తింపు కార్డుల ప్రకారం నెలకు ఒకసారి పంపిణీచేయబడును.

శ్రావణశుద్ధ ద్వాదశినాడు శ్రీ జొన్నాడ సుబ్బన్న ఇంటివద్దను, శ్రీ పులవర్తి వెంకటసుబ్బారావు యింటివద్దను, వేదపండితసభ జరిగింది. సదరు సభకు అనేక జిల్లాలనుండి వేదపండితులు వచ్చారు. (మ. వి.)

నాన్ గెజెటెడ్ ఉద్యోగులకు కఱవుభత్యం పెంపు

కృష్ణాజిల్లా సభ అభ్యర్థన

బందరు, ఆగస్టు 7:— తూర్పుకృష్ణా జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగులసంఘం వార్షికోత్సవం 4 వ తేదీని స్థానిక పురమందిరంలో జరిగింది. రాష్ట్రసంఘం అధ్యక్షుడు శ్రీ ఏ. శ్రీరాములు సభకు అధ్యక్షత వహించారు. గతమాసం విజయవాడలో జరిగిన, రాష్ట్రమహాసభలో ఆమోదించిన తీర్మానాలనే యీ వార్షిక సమావేశం ఆమోదించి ధృవపరచింది.

జిల్లాకలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం సభను ప్రారంభిస్తూ, గెజిటెడ్ — నాన్ గెజిటెడ్ అనేవిభాగం ప్రభుత్వసిబ్బందిలో చాలా అసహజమైనదనీ, ఉభయవర్గాలూ ప్రభుత్వ యంత్రాంగం సమర్థంగా నడవడానికి పూర్తిబాధ్యత వహించేవేననీ, ఆఫీసర్లు వస్తూపోతూవుంటే నాన్ గెజిటెడ్ సిబ్బంది జిల్లాస్థాయిలో పనులు సమర్ధంగా నడవడానికి కారకులని అన్నారు.

ప్రస్తుత దేశపరిస్థితులలో బజారుధరలు పెరుగుదల ఈ శాఖ ఉద్యోగులను తల్లడిల్లేటట్లు చేస్తున్నవని గమనిస్తూనే వున్నాననీ, తనపరిధిలో సాధ్యమైన సాయంచేయడానికి సర్వదా సిద్ధమని హామీ యిచ్చారు.

చదువూ సంస్కారముగల ఈ సంఘసభ్యులు, కార్మికసంఘాలవలె ఆందోళనలకు స్వామిన్నక తమసమస్యల పరిష్కారానికి, నిర్మాణాత్మకమైన అభ్యుదయదాయకమైన పంథాలు అనుసరించాలని హితవుపలికారు.

జాయింట్ కౌన్సిల్స్

వారుకోరే జాయింటుస్టాఫ్ కౌన్సిళ్ళ ఏర్పడి తద్వారా వారి సమస్యలు పరిష్కారం కాగలవని ఆశిస్తున్నానన్నారు.

ప్రారంభంలో సంఘాధ్యక్షుడు శ్రీ జి. వి. రమణయ్య సభికులకు స్వాగతంచెపుతూ తమ సమస్యలను సవిమర్శించారు. కార్యదర్శి శ్రీ వి. వి. ఎస్. సోమయాజులు వార్షిక నివేదిక, జమాఖర్చులు అందజేశారు.

రాష్ట్ర సంఘం అసోసియేటెడ్ అధ్యక్షుడు శ్రీ జె. వి. రాజారావు, సిబ్బంది సమస్యలను ప్రభుత్వం సాదరంగా పరిశీలించాలనీ, ఉభయులూ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు ఇచ్చి—పుచ్చుకునే పంథాలో పరిష్కారాలు చేసుకోవాలన్నారు.

శ్రీమతి నీరజా సుబ్రహ్మణ్యం ఆటలపోటీలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

అధ్యక్షులు శ్రీ శ్రీరాములు తన ప్రసంగంలో గతమాసం విజయవాడలో జరిగిన రాష్ట్రసభా కార్యక్రమాలను, తీసుకున్న నిర్ణయాలను సమీక్షించారు.

జీతాలస్కేళ్ళు, సర్వీసు షరతులు గురించి జారీచేసే ఉత్తర్వులలో ఉత్తరువుల వ్యాఖ్యానం కోసం కానవస్తున్న పెక్కుసందిగ్ధ విషయాలను, వ్యత్యాసాలను పేర్కొన్నారు.

ప్రస్తుతం అమలులోనున్న కాండక్టు రూల్సు, సర్వీసురిజిస్టరూ పూర్వమెందిదేనేవి ప్రభుత్వోద్యోగికి సంఘంలో గౌరవస్థానం లేదన్నారు.

దేశంలో నిత్యమూ పెరుగుతున్న ధరవరలను గూర్చి ప్రస్తావిస్తూ న్యాయానికి తలకు రు 15 కరువుభత్యానికి అర్హతగలదైనా ప్రస్తుతం ఎన్. జి. ఓలు రు 10 — మాత్రం కరువుభత్యం కోరుతున్నారనీ, ప్రభుత్వం ఈవిషయంలో ఉదారంగా వ్యవహరించాలనీ కోరారు.

కో ఆపరేటివ్ స్టోర్లు వివిధంగానూ సిబ్బందికి సదుపాయంగా గ్రహించరాదనీ, అనుభవం మీద, పాత కో ఆపరేటివ్ పంథాలో నడపబడే ఈ స్టోర్లు దరహంమీద కొత్తచిక్కులను తెచ్చిపెడుతూన్నవేగాని మేలుచేయడంలేదంటూ పెక్కు ఉదాహరణలిచ్చారు.

ప్లానింగ్— టార్గెట్లు విషయం ప్రస్తావిస్తూ, సిబ్బందిని సంతృప్తిపరచజాలనంతవరకూ టార్గెట్లు లక్ష్యాలు అందుకోవటం అసాధ్యమని పేర్కొన్నారు. కార్యదర్శి శ్రీ సోమయాజులు వందన సమర్పణ చేశారు.

పిమ్మట నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది: అధ్యక్షులు: శ్రీ జి. వి. రమణయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ కె. వి. సుబ్బారావు, కార్యదర్శి శ్రీ వి. వి. సోమయాజులు, సంయుక్త కార్యదర్శి: శ్రీ యం. రామకృష్ణారావు, కోశాధికారి: శ్రీ బి. వీరభద్రరావు, క్లబ్ కార్యదర్శి: శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు.

గ్రామీణ ప్రగతికి విద్యావంతుల ఆవశ్యకత

డాక్టరు గోపాలరెడ్డి సూచన

విశాఖపట్నం, ఆగస్టు 7:— ఇక్కడి ఆంధ్ర యూనివర్సిటీలోని గ్రామీణవిద్య, సాంఘిక సేవ విభాగంలో చదువుతున్న విద్యార్థి సంఘ సమావేశంలో కేంద్రసమాచారమంత్రి డాక్టరు బి. గోపాలరెడ్డి సోమవారం ప్రసంగించారు. ఆంధ్ర యూనివర్సిటీలో యిట్టి ప్రత్యేకశాఖ స్థాపించడం సాహసోపేతమైన కార్యమని ఆయన అన్నారు.

ఇప్పటికి మూడు పంచవర్ష ప్రణాళికలు దేశంలో అమలు జరిగినా మనదేశం యింకా వెనుకబడే వున్నదనీ, గ్రామాలలో అభివృద్ధి సాధింపబడలేదని దీనికి కారణం విద్యావంతులయినవారు గ్రామాలపట్ల తమదృష్టిని మళ్లింపక కేవలం పట్నవాసాల కెగబాకటమే అనికూడ ఆయన విమర్శించారు.

నిర్మాణాత్మకకార్యకలాపసాధనకు సాంఘికసేవా సంస్థల్లో సమన్వయభావంతో ఏకముఖంగా పనిచేయాలని కూడ శ్రీ గోపాలరెడ్డి సూచించారు. ఇట్టి కార్యసాధనకు సుశిక్షితులైన సంఘసేవకు లవసరమని ఆయన వక్కాణించారు.

ప్రస్తుతం యిక్కడ యీశాఖలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు సంఘసంక్షేమంఅంటే అర్థం కార్మికసంక్షేమం అని తేలికగా భావించరాదని, లేబరు డిపార్టుమెంటులోనే తమ కుద్యోగాలు లభించాలని భావించడం సముచితం కాదనీ శ్రీ రెడ్డి వచించారు. ఏశాఖలో ఉద్యోగం లభించినా సంఘసంక్షేమానికి యీ శిక్షితులు తమ కాలంలో కొంతభాగం వినియోగించవలసిందని ఆయన వచించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు డాక్టరు ఎ. ఎల్. నారాయణ (సైన్స్ ఫాకల్టీ) అధ్యక్షత వహించారు.

సాంఘిక సంక్షేమ శిక్షితులసంఘ కార్యదర్శి శ్రీ వై. భరద్వాజ శ్రీ గోపాలరెడ్డికి విజ్ఞాపనపత్రం సమర్పించారు.

కార్మిక సంక్షేమానికి, సాంఘిక సంక్షేమానికి సంబంధించిన శాఖలలోని ఉద్యోగాలు ఆంధ్ర యూనివర్సిటీలోవున్న యీశాఖలో శిక్షణను పొందినవారి కివ్వాలని విజ్ఞాపనలో ఆయన కోరారు.

ఈ విషయమై తప్పక ప్రయత్నించ గలనని శ్రీ రెడ్డి అంటూ సేవాసక్తులంతా ఐక్యంగా ఎట్టి పరిస్థితులలోనూకూడా సేవాకార్యకలాపాలకు పూనుకొనడం ఉచితమని సూచించారు.

యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. గోపాలరావు వందనసమర్పణ కావించారు.

ఖర్గపూర్ లో శ్రీ బందా కనకలింగేశ్వరరావుకు సన్మానం

ఖర్గపూర్, ఆగస్టు 4 :— స్థానిక తెలుగు విద్యాపీఠం కార్యవర్గం యాజమాన్యాన తెలుగు విద్యాపీఠం పాఠశాలలో శ్రీ బందా కనకలింగేశ్వరరావుకు సన్మానం జరుపబడింది.

కవి శ్రీ పసనాగుల అప్పలదాసు రచించిన "పంచరత్నములు" శ్రీ విద్యాపీఠము సన్మానపత్రం ఆయనకు సమర్పింపబడినవి. నాటి కార్యక్రమానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసరు శ్రీ మొక్కా వరసింగరావు సభాధ్యక్షత వహించారు.

అనేకమంది నటులు, కళాకారులు, కవులు పుర ప్రముఖులు సభకు వచ్చారు. శ్రీ భువనేశ్వరరావు వీణా వాద్యముచే సభవారి నందరిని ఆనందపరిచారు.

శ్రీ బందావారు వివిధ పాత్రాభినయము, ప్రతి నటుడు సుప్రసిద్ధ నటు డనిపించుకొనుటకు చేయవలసిన కృషి భావయుక్తమగు పద్యపఠనము, ఉచ్చారణ, మొదలగు ముఖ్యాంశములను గురించి దీర్ఘంగా ప్రసంగించి సభికుల నానందపరిచారు. బాలబాలికల విద్యాభివృద్ధికై తమ సహాయము ఎప్పుడు కావలయునన్న అప్పుడే లభింపగలదని శ్రీ బందావారు తెలుగు విద్యాపీఠ అధ్యక్షులగు శ్రీ ప్రయాగ ప్రసాదరావు కార్యదర్శి శ్రీ రామదాసులకు మాట యిచ్చారు.

కుమ్మరిగుంట కేసులో ముద్దాయిల విడుదల

హైదరాబాద్, ఆగస్టు 7:— శ్రీకాకుళం జిల్లా కుమ్మరిగుంట పంచాయతీ అధ్యక్షుడు, గ్రామమునసిఫ్ బలరామనాయుడిని, కనకాల అప్పలనాయుడిని [illegible] హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మీర్జా విడుదలచేశారు.

శ్రీకాకుళంలో సెషన్స్ జడ్జి ఈ కేసుకు సంబంధించిన 21 మందిపై విచారణజరిపి మిగిలిన 15 మందిని విడుదలచేశారు.

శ్రీకాకుళం జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పనులు

త్వరితగతిని పూర్తిచెయ్యాలని ఇంజనీరింగ్ సిబ్బందికి కలెక్టర్ ప్రబోధం

శ్రీకాకుళం, ఆగస్టు 6:—శ్రీకాకుళంజిల్లా మైనర్ ఇరిగేషన్ కు సంబంధించిన ఇంజనీరింగ్ సిబ్బంది సమావేశాన్ని కలెక్టర్ శ్రీ ఎస్. కె. మురళీధరరావు ఏర్పాటు చేశారు.

అధిక తరలగా పంట పండించడానికి ఇంజనీరింగ్ సిబ్బంది ఇరిగేషన్ పనులు చకచకసాగించాలని ఆయన ప్రబోధించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"50 ఎకరాలుగల చిన్న చెరువు మరమ్మత్తు లేకుండా వదిలిపెడితే 500 బస్తాలధాన్యం మనకు నష్టమవుతుంది. ఇటువంటిచెరువుల 100 మరమ్మత్తులేకపోతే, 50000 బస్తాలు చేతులార జారవిడుచుకున్నట్టే. మొత్తంమీద రు 12,150,000లు ధనం వృధా అయిపోయి దేశంలో ఆహారకొరతఏర్పడి యితర దేశాలనుంచి ఆహార దిగుమతులమీద ఆధారపడవలసివస్తుంది. కాబట్టి మైనర్ ఇరిగేషన్ కార్యక్రమము కుంటుపడితే దేశానికి ముప్పు అని పదేపదే ఇంజనీరింగ్ ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు.

"ఈ అత్యవసర పరిస్థితులలో పంటలు అధికంగా పండించాలి. అందుకు ఇంజనీర్లు నడుము కట్టుకొని వెన్వెంటనే పనులు అయ్యేటట్టుచూసే బాధ్యత వహించాలి. ముఖ్యంగా పంచాయతీరాజ్ లో ఇరిగేషన్, ఆహారోత్పత్తి రెండు ఒకదానికొకటి అంటి ఉన్నాయి. ఏది కుంటుపడినా ప్లాను కార్యక్రమానికి అవరోధం. తద్వారా ప్రజలు దేశం కష్ట నష్టాలకు గురికావలసివస్తుంది. కాబట్టి ఇంజనీర్లు యిది వారి బాధ్యతే గాకుండా—దేశభక్తికి ఇది చిహ్నంగా తెలుసుకొని వెంటనే మేలొని—మైనర్ ఇరిగేషన్ మరమ్మత్తులు చిత్తశుద్ధితోను, రెడ్ టేపిజమ్ లేకుండా చాకచక్యంతో త్వరితంగా కొనసాగిస్తూ—దేశాభ్యుదయానికి చేయూతనిస్తారని ఆశిస్తున్నాను"

పంచాయతీరాజ్ లోనికి ఈ మైనర్ యిరిగేషన్ చేరినప్పుడు 250పనులు మిగిలిపోయాయి. వాటిమీద ప్రత్యేకశ్రద్ధవహించి పూర్తిచెయ్యాలన్నారు.

1962—1963లో 1953 పనులుపూర్తిచేయబడినవి. 7.46 లక్షలు ఖర్చుచేయబడినవి. 1963—1964లో 13.88 లక్షల ఖర్చుతో మైనర్ ఇరిగేషన్ పనులు పూర్తిచేయటకు నిశ్చయింప బడినది. (మ. వి.)

వనమహోత్సవాలు

కొయ్యలగూడెం, ఆగస్టు 5:— కొయ్యలగూడెం పంచాయతీ సమితి అధ్వర్యమున వనమహోత్సవ సందర్భమున సమితి ఆఫీసు ఆవరణలో వనమహోత్సవమునకు బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసర్ శ్రీ ముంకర దశరథరామయ్య ప్రారంభోత్సవం చేశారు. సమితి విస్తరణాధికారులు ఆఫీసుసిబ్బంది హాజరైనారు. అనేకరకముల మొక్కలను నాటారు.

గవరవరంలో

గవరవరం సమితి ఎలిమెంటరీ స్కూలు ఆవరణలో వనమహోత్సవ సందర్భమున అనేక రకముల మొక్కలను నాటిరి. శ్రీ తానెంకి వెంకటరత్నం, శ్రీ కృపావారం వనమహోత్సవ ప్రాముఖ్యం గురించి చెప్పారు.

కన్నాపురంలో

కన్నాపురం పశువైద్యశాల ఆవరణలో వనమహోత్సవానికి శ్రీ కానుమిల్లి వెంకటనరసమ్మ ప్రారంభోత్సవం చేసినారు. 150 మొక్కలను నాటిరి. ఈ వనంనకు శాంతివనం అని నామకరణం చేసిరి. కుమారి కృపావేణి (సూపర్వైజరు) వనమహోత్సవం గురించి చెప్పారు.

ఆకివీడులో

ఆకివీడు, ఆగస్టు 6:— శ్రీ జొన్నల సోమ మాధవరావు (డిప్యూటీ జైలర్ సెంట్రల్ జైలు విశాఖపట్నం.) పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి శివావతి (బి. ఎస్. సి.) కి శ్రీ భమిడిపాటి శ్రీరామమూర్తి (ఏజెంటు స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా అవనిగడ్డ) జ్యేష్ఠపుత్రుడు శ్రీ రామచంద్రమూర్తి (బి. యి.) కి రాజమండ్రిలో శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ గృహంలో జూలై నెల 26వ తారీకున వివాహ మహోత్సవం జరిగింది. (మ. వి.)

అమలాపురం కాలేజీ పాలకవర్గ సమావేశం

చర్చలలో కొందరుసభ్యుల వాకౌట్

అమలాపురం, ఆగస్టు 7:— ఇక్కడి ఎస్. కె. బి. ఆర్. కాలేజీ పాలకవర్గ సమావేశం గత ఆదివారం జరిగింది. వైస్ ప్రెసిడెంటు సమావేశానికి రాని కారణంగా ప్రొఫెసర్ మినాక్షి సుందరం అధ్యక్షత వహించారు.

కాలేజీ అధ్యాపకవర్గం అవసరాలను గురించి చర్చించి కొన్ని నిర్ణయాలు చేశారు. చర్చలలో రాజవర్గం వారికి, డాముర్స్ వర్గంవారికి కొన్ని తీవ్ర వాదాలు వచ్చినవి. వోటింగ్ లో యూనివర్సిటీ ప్రొఫెసర్లు యిరువురూ రాజవర్గాన్నే బలపరచారు.

శ్రీయుతులు కె. వి. వి. రామమూర్తి, కుంతా సుబ్బారావు, కె. శ్రీరామమూర్తి, ఉద్యోగాల విషయంలో సిఫార్సులలో అనుసరింపబడినట్లు చెప్పబడే క్రమపూర్వపర్యంతకు నిరసనగా సమావేశంనుంచి బయటికి వెళ్ళారు. రాజవర్గం పక్షపాతవైఖరితో వ్యవహరిస్తున్నదని ఆరోపణ చెయ్యబడింది. ఇందువల్ల కాలేజీకి ఆర్థికంగా నష్టం కలిగిందట.

వారు వెళ్లిపోయినప్పటికీ సమావేశం కార్యక్రమం కొనసాగించబడింది. ఈ యేటికి ఉద్యోగాల నియామక విషయమై తుదినిర్ణయాలు జరిగినవి. టెంపరరీ సిబ్బంది ఉద్యోగాలు పొడిగింపబడినవి. అడ్వర్టయిజ్ చేసిన ఉద్యోగాలకు ఇంటర్వ్యూ లేకుండా నియామకాలు జరిగినవి. ఒక ఉద్యోగం విషయంలో యూనివర్సిటీ ప్రతినిధులలో ఒకరు రాజు అభ్యర్థికి అనుకూలంగా వోటు చేశారు. మరొక ప్రతినిధి వోటు చెయ్యలేదు. కార్యదర్శి వ్యతిరేకంగా వోటువేశారు.

భాగవతార్ కు సత్కారం

తెనాలి, ఆగస్టు 5:— శ్రీ పిళ్లలమర్రి రామదాసు భాగవతార్ తెనాలి మారీసుపేటలోని శ్రీ బాలాత్రిపురసుందరీ సమేత శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానమునందు 30 దినములు శ్రీమద్రామాయణ మహాకావ్యము హరికథాగానము చేశారు.

దేవస్థానం ట్రస్టీలు శ్రీయుతులు గ్రంధి వెంకటేశ్వర్లు, చుండూరు సుబ్బారావు, పొన్నూరు వెంకటసుబ్బారావు ప్రభృతులు పురప్రముఖుల సమకూర్చి దాసుగారికి రు. 500/—లు సన్మానం చేయించారు. శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర గుప్తా భాగవతార్ సాందీప గరిమను, సంగీత సాహిత్య నృత్యగీతాదుల విశేషమును ప్రస్తుతించారు. మాల్యవస్త్రాలిచ్చి సత్కరించారు. ప్రసిద్ధ హరిదాసు శ్రీ మోపర్రు దాసు, శ్రీ పుప్పాలపాటి లక్ష్మీనారాయణ, శ్రీ కాజస విశ్వరూపాచారి. శ్రీమతి లేబీకాణి కూడా ప్రసంగించారు.

శ్రీమతి అన్నపూర్ణమ్మ భాగవతార్ పు మూర్తి వస్త్రముతో సత్కరించారు. ఇంకా పలువురు ఆయనను సన్మానించారు. శ్రీకృష్ణ రాయబారము, భక్త అంబరీష, భద్రాచల రామదాసు చరిత్ర మొదలైన కథలు గానంచేసి శ్రీ రామదాసు శ్రోతల నానందపరిచారు.

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజీ అట్టా
వాడండి.
తయారుచేయువారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ (ప్) లిమిటెడ్,
తాడేపల్లి.


సకలసిద్ధపురుషులకు
సొగసైన బట్ట
మఫత్ లాల్
గ్రూప్
సూటింగులు
మఫత్ లాల్ గ్రూప్
న్యూ షోరక్ (శోరక్) అహమదాబాద్, న్యూ శోరక్, నదియాడ్, స్టాండర్డ్, బొంబాయి. స్టాండర్డ్ (న్యూ చైనా), బొంబాయి : స్టాండర్డ్ [...] బొంబాయి. [...] (న్యూ యూనియన్) బొంబాయి, [...]

నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్,
ప్రకటించునదేమనగా
స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్స్టిట్యూటు ఎలక్ట్రిక్ మోటార్
ఫ్యాక్టరీ, తిరువల్లా వారిచే తయారుచేయబడిన
సి సి స్క్విరల్ కేజి
ఇన్ డక్షన్ మోటార్లుకు
Fractional to 7.5 H.P. IS : 996/1959 & 325/1961
వారు ఇండియన్ యూనియన్ కు సోల్ సెల్లింగ్
ఏజంట్లుగా నియమింపబడినారు.
స్టాకిస్టు/డిస్ట్రిబ్యూటర్ల నియామకమునకు
దిగువ అడ్రెసుకు వ్రాయండి.
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్.
(మార్కెటింగ్ డివిజన్)
8/1 లింక్ రోడ్డు, జండేవాలా ఎక్స్టెన్షన్,
న్యూ ఢిల్లీ.

ఒక్కొక్క ఎకరానికి మీ ఫలసాయం
తృప్తికరంగా ఉన్నదా



నేలనుండి ఎక్కువ ఉత్పత్తి సాధిస్తే అది రైతుకు ఎక్కువ లాభాలు, దేశానికి అధిక సౌభాగ్యం చేకూరుస్తుంది. ట్రాక్టర్లను, ఆధునిక వ్యవసాయ పనిముట్లను ఉపయోగిస్తేనే అధిక ఉత్పత్తి సాధ్యమవుతుంది.
ఉర్సుస్ సి-325 మాడల్ 11 డీసెల్ ట్రాక్టరు
సరైన ధరకు
జరిగా పనిచేయడానికి
సరైన ట్రాక్టరు
ఎస్కార్ట్సు వ్యవసాయ పనిముట్లు భారత వ్యవసాయ దారులకు తగినట్లు రూపొందింపబడి, అతి కఠిన పరీక్షలలో శ్రేష్ఠమైనవిగా నిరూపింపబడినవి. అన్ని 3 పాయింట్ లింకేజి ట్రాక్టర్లకు సరిపోవును.
ఉచిత ప్రదర్శనానికి మా డీలర్లను అడగండి.
ఎస్కార్ట్సు లిమిటెడ్ అగ్రికల్చర్ డివిజన్ (సేల్సు అండ్ సర్వీస్) 18/4, మధురరోడ్డు, ఫరీదాబాద్ (పంజాబ్)
సేల్సు అండ్ సర్వీస్ డీలర్లు: లాక్ సన్స్, విజయవాడ. ఆంధ్ర ఇంజనీరింగ్ కార్పొరేషన్, హైదరాబాద్. అగ్రో ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ (ఏజన్సీస్) (ప్) లిమిటెడ్, బెంగుళూరు. ఎక్సెల్ ఏజన్సీస్, మంగుళూరు. సెంట్రల్ ఆటో సర్వీస్ అండ్ జనరల్ ఏజన్సీస్, కలీకట్. (ద. వేవాడ్) ఏ. కే. ఏజన్సీస్ (కేరళ), తిరువేంద్రం., [...]

స్వస్తి శ్రీ చాంద్రమాన శోభకృతునామ సంవత్సర శ్రావణ బహుళ పంచమి శుక్రవారం అనగా ది 9—8—63 వ తేదీని

మా తండ్రిగారు

శ్రీ రావూరి అప్పారావు

గారి సంవత్సరీకము తాడేపల్లి గూడెంలో మా స్వగృహమందు జరుగును.

ఇట్లు,
రావూరి వెంకట సుబ్బారావు
,, పాండురంగారావు
,, రామమోహనరావు

నేడే చూడండి! మ్యాట్నీతో
విజయవాడ - శ్రీనివాస మహల్ లో

ప్రభురామ్ పిక్చర్స్‌వారి "రాఖీ"
తారాగణం: అశోక్‌కుమార్, వహీదా రహెమాన్, ప్రదీప్‌కుమార్, మెహమూద్ మరియు లలితాపవర్.
డైరెక్షన్: భీమ్‌సింగ్ — మ్యూజిక్: రవి
రోజూ 3 ఆటలు, ఆదివారం 4 ఆటలు. ఆదివారం ఉ. 9-30 గం. లకు ఆటకలదు.

వ్యవసాయ, పశువైద్య కళాశాలల్లో ప్రవేశాలు

—మంత్రి శ్రీ బలరామరెడ్డి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 8:— ఇకముందు వ్యవసాయ, పశువైద్య కళాశాలలలో విద్యార్థులకు ప్రవేశం కలిగించే సందర్భంలో, వారి ఇతర యోగ్యతలతోపాటు, వ్యవసాయరంగంతో వారికి గల సన్నిహితత్వం ప్రాతిపదికగా నిర్ణయాలు జరుగగలవని నిన్నఇక్కడ వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రకటించారు.

ఉస్మానియా యూనివర్సిటీ పశువైద్య కళాశాల విద్యార్థుల యూనియన్‌కు మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, విద్యార్థులు శ్రద్ధాసక్తులతో విద్యను అభ్యసించాలని సలహా ఇచ్చారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత, మీ కాళ్లపై మీరు నిలబడడానికి ఎక్కువగా యత్నించాలన్నారు.

కుటుంబాల ఆదాయాలను పెంపొందించుకోడానికి, చిన్నచిన్న కోళ్ల పెంపకం కేంద్రాలను ఏర్పాటుచేసుకోడానికి ప్రజలు ముందుకు రాకపోవడంపట్ల మంత్రి ఆశ్చర్యాన్ని వ్యక్తపర్చారు.

విద్యార్థులు కళాశాలను విడిచిపెట్టిన తర్వాత, కోళ్ల పెంపకం కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుకు పూనుకోవాలని శ్రీ బలరామరెడ్డి సలహా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పరిశ్రమాభివృద్ధికి ఎంతో అవకాశం కలదన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి మాట్లాడుతూ మంత్రి సలహాపట్ల విద్యార్థులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పశువైద్య డాక్టర్ల ఉద్యోగపరిస్థితులను మెరుగుపర్చడం అవసరమన్నారు.

శ్రీ బలరామరెడ్డి, విద్యార్థులకు పతకాలను బహూకరించారు.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. బి. జి. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

రు 10 లక్షల పంచాయతీ నిధి సేకరణ

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 8:— రు. 10 లక్షల అఖిల భారత పంచాయతీనిధిని సేకరించాలని గ్రామ పంచాయతీలు, సమితులు, జిల్లాపరిషత్తులకు, అఖిల భారత పంచాయతీ పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ విజ్ఞప్తి చేశారు.

అఖిల భారత పరిషత్తు కార్యాలయానికిస్వంత భవనం సంపాదించడానికి, పరిశోధన ఏర్పాట్లు, ప్రచురణల ప్రకటనకు ఈనిధి ఉద్దేశించబడిందని ప్రకటనలో శ్రీ నారాయణ పేర్కొన్నారు.

కయిరో, ఆగస్టు 8:— లెబనాల్‌కు సిరియన్ నగరాలు డమాస్కస్, అలెప్పోహావ్స్‌లకు మధ్య 'టెలిఫోన్ టెలిగ్రాఫ్ సంబంధాలు హెచ్చరిక లేకుండా త్రెంచి వేయబడినవని కయిరో రేడియో గతరాత్రి ప్రకటించింది.

ఎయిడెడ్ పాఠశాలలకు గ్రాంట్లు

విద్యాశాఖ డైరెక్టర్ వివరణ

హైదరాబాద్, ఆగస్టు 8:—1962—63 లో చెల్లించవలసిన నెలసరి గ్రాంట్లు ప్రాతిపదికగా ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఎయిడెడ్ పాఠశాలలకు మాసవారీ గ్రాంట్లను విడుదలచేస్తామని నిన్న ఇక్కడ ఆంధ్రప్రభ ప్రతినిధికి విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ వి. సి. వామనరావు తెలియజేశారు.

గత ఏడాదిలో అదనపు చెల్లింపులుగానీ, తక్కువ చెల్లింపులుగానీ, ఏమైనా జరిగింటే, వాయిదాలపై వాటిని సర్దుబాటు చేసుకోవడం జరుగుతుందని డైరెక్టర్ వివరించారు.

ఎయిడెడ్ సంస్థల పాలకవర్గం, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల యూనియన్ తరఫున రాయబారవర్గం మొన్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజులను కలుసుకుని, వారి సాధకబాధకాలను గురించి నివేదించారు. ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ అబ్బాసిని కూడా వారు కలుసుకున్నారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ గుప్తను కలుసుకున్నారు. డాక్టర్ వామనరావు, శ్రీ బుల్లయ్య, శ్రీ వేణుగోపాలనాయుడు ప్రభృతులు హాజరైనారు.

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, శ్రీ పి. శ్రీరామ మూర్తితో కలిసి ఈరాయబారవర్గానికి నాయకత్వం వహించారు. త్వరలో ఈ సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వు జారీ కాగలదని భావిస్తున్నారు.

రాయబారవర్గంలో శ్రీ టి. నాగభూషణం, శ్రీ ఎస్. సీతారామస్వామి, శ్రీరామచంద్రరావు, శ్రీ వి. కనకాచారి ప్రభృతులు పాల్గొన్నారు.

"ఫ్లాష్-10" కేసు

హైదరాబాద్, ఆగస్టు 8:— మొదటి ముద్దాయి శ్రీ పద్మనాభన్ సమర్పించిన సాక్షుల జాబితాలో మరి నలుగురిని, రెండవముద్దాయి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ సమర్పించిన జాబితాలో మరొక ఇద్దరుసాక్షులను, వీరికితోడు ప్రధానమంత్రి, హోమ్‌మంత్రి ఆఫీసులకు సంబంధించిన వారిని పిలవవచ్చని నిన్న "ఫ్లాష్—10" కేసు విచారణ సందర్భంగా అదనపుసిటీమేజిస్ట్రేట్ శ్రీ ఇ. రామనారాయణరెడ్డి ఉత్తర్వుచేశారు.

శ్రీ ఇ. వి. పద్మనాభన్ ప్రారంభంలో 29 సాక్షుల జాబితాను దాఖలుచేశారు. అందులో ముగ్గురి విచారణ జరిగింది. మిగిలిన 26 గురిలో మరినలుగురిని మాత్రమే పిలవాలని మేజిస్ట్రేట్ ఉత్తర్వుచేశారు.

శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ తొమ్మిదిమంది సాక్షులతో సవరించిన జాబితాను సమర్పించారు. ప్రధానమంత్రి, హోమ్‌మంత్రి ఆఫీసులతో వారితోపాటు, మరి ఇద్దరిని పిలవాలని ఉత్తర్వు ఇయ్యబడింది.

ఈకేసు 20 కి వాయిదా పడింది.

దార్-ఉల్-సలాం కేసు విచారణ

హైదరాబాద్, ఆగస్టు 8:— తమ రాజకీయ కార్యక్రమాలలో పాల్గొనే ముస్లిమేతరుల నైతిక జీవన పునరుద్ధరణకై మజ్లిస్ ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయునప్పటికీ, ప్రసంగాలద్వారా అందుకు ప్రయత్నాలు జరిగినవని దార్—ఉల్—సలాం కేసులో అఖిలభారత మజ్లిస్‌తరఫున నాలుగవసాక్షి శ్రీ గులాం పొందానీ నిన్న ఫస్టు అడిషనల్ సివిల్‌కోర్టులో పేర్కొన్నారు.

అఖిలభారత మజ్లిస్ కార్యవర్గంలో తన సభ్యత్వానికి సంబంధించిన వివరాలను సాక్షి తెలియజేశారు.

అమ్మకము
కాకినాడ పట్టణములో వ్యాపార కేంద్రమయిన మార్కెటు వీధిలో సుమారు గ 800 లు గల స్థలములో కాంక్రీటుతో నిర్మించిన మూడు అంతస్తుల మేడ అమ్మబడును. వివరములకు:
శ్రీ సత్యభాస్కర రైస్ డిపో
ప్రో॥ మాజేటి వసంతకుమార్
వార్ఫ్‌రోడు, కాకినాడ (తూ. గో. జిల్లా)

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

File Copy
Dept. of Information and Public Relations, Hyd, A.P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

802574

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 219 ★ చిత్తూరు: శనివారం 10-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

స్త్రీలు పురుషులుగా పురుషులు స్త్రీలుగా మారటం అసంభవం

లండన్, ఆగస్టు 9—శాశ్వతంగా స్త్రీలు పురుషులుగానూ, పురుషులు స్త్రీలుగానూ మారటం అసంభవం. కాకుంటే కొంత శస్త్రచికిత్స వల్ల అంగాలు రూపుమాపి, స్త్రీలు పురుషులుగానూ, పురుషులు స్త్రీలుగానూ కనిపించేటట్లు చేయవచ్చును. అంతేతప్ప ప్రపంచంలో ఇంతవరకూ ఆడది మగవాడుగానూ, మగవాడు ఆడదిగానూ మారిన ప్రత్యక్ష నిదర్శనం లేదు. సి.కి జన్మతః లోపించిఉంటే పురుషాంగాన్ని గాని, స్త్రీ గర్భకోశాన్ని గాని కృతకంగా అమర్చే నైపుణ్యం ఇంతవరకూ వైద్యశాస్త్రానికి లభించలేదు'' అని ప్రముఖ బ్రిటిష్ మానసిక వైద్యవేత్త డా. క్లిఫర్డ్ అలెన్ 'నర్సింగ్ మిర్రర్' అనే పత్రికలో నేడు ప్రకటించారు.

ఉపఎన్నికలలో కాంగ్రెసు ఓటముల దర్యాప్తుకై సంఘాన్ని వేయాలి

రహస్య కాంగ్రెసు సమావేశంలో ప్రతిపాదన: ముతాతత్వాల నిరసన

కామరాజు సూచనలకు మద్దతు: నెహ్రూ నాయకత్వంపట్ల విశ్వాసప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 9—

అఖిలభారత కాంగ్రెసు సంఘ రహస్య సమావేశం ఈ ఉదయం నాలుగుగంటలసేపు జరిగింది. శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షత వహించారు. సంస్థలో ఏర్పడిన బలహీనతల నివారణకై తగు చర్యలు ఆలోచించే నిమిత్తం ఈ సమావేశం జరుగుతున్నది. ఈ సమావేశం జరగాలని 83 మందితోకలసి అభ్యర్థనను పంపిన శ్రీ ఎస్. ఎన్. మిశ్ర ప్రధాన తీర్మానాన్ని ప్రతిపాదించారు. వారూ, వారితర్వాత మాట్లాడిన వారు ఉపఎన్నికలలో కాంగ్రెసు పరాజయాలకుగల కారణాలు విచారించే నిమిత్తం ఒక సంఘాన్ని నియమించాలని అభిప్రాయపడినారు.

పెద్దనాయకులు పదవులు వదలుకుని, సంస్థ అభివృద్ధికై పనిచేయాలని శ్రీ కామరాజు చేసిన సూచనను పలువురు మెచ్చుకున్నారు. సమావేశంలో, శ్రీ నెహ్రూ 3 గంటలసేపు ఉన్నారు కానీ, ప్రసంగించలేదు. మరే పెద్దనాయకుడుకూడా ప్రసంగించలేదు. సమావేశం మళ్ళీ మధ్యాహ్నం సాగుతున్నది.

ఈ సమావేశంలో చేయదగు నిర్దుష్ట ప్రతిపాదనను, నేటి రాత్రి కార్యవర్గం చర్చించి

(మిగతా 2 వ పేజీలో)

ఉత్తరప్రదేశ్ అసంతుష్ట మంత్రులు

ఢిల్లీ మకాంలో సమాలోచనలు

ఢిల్లీ, ఆగస్టు 9—ప్రస్తుతం ఇచ్చటికి వచ్చిఉన్న ఉత్తరప్రదేశ్ అసంతుష్ట వర్గ మంత్రులు నిన్న సమావేశం జరిపి, తమ నాయకులు లక్నోలో గవర్నర్‌తో, ముఖ్యమంత్రి శ్రీ గుప్తాతో జరిపిన సమావేశాల దృష్ట్యా వారి వారి అభిప్రాయాలను వివరించుకున్నారు.

ఆమీదట వారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఏ. పి. జైన్‌తో, మాజీమంత్రి శ్రీ అలగురాయ్ శాస్త్రితో కూడా సంభాషణలు జరిపారు. శ్రీ శాస్త్రి ఇదివరకే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కలుసుకొని ఉన్నారు.

అసంతుష్టవర్గ మంత్రులు ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ మోహన్‌లాల్ గౌతంతో కూడా సమాలోచనలు జరిపారు.

అసంతుష్టవర్గీయుల ప్రతినిధి నిన్నరాత్రి పొద్దుపోయిన మీదట మాట్లాడుతూ, తమ వైఖరిలో మార్పు లేదని, శ్రీ గుప్తా మంత్రివర్గంనుండి నిష్క్రమించేందుకు కృతనిశ్చయంతో ఉన్నట్లు వెల్లడించారు.

దూరమైన మంత్రులతో సమావేశాలు ప్రారంభించడం శ్రీ గుప్తా ఎత్తు అని అసంతుష్ట వర్గ మంత్రులలో ఒకరు చెప్పారు.

బళ్లారి పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె

బళ్లారి, ఆగస్టు 9—మూడేళ్ళ డిప్లొమా కోర్సుతో 18 నెలల డిప్లొమా కోర్సును సమానం చేస్తూ ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల్పై నిరసన తెలియజేస్తూ ఇక్కడి ఒక పాలిటెక్నిక్ పాఠశాల విద్యార్థులు అందరూ లాంఛనప్రాయంగా నేడు ఒక రోజు సమ్మె చేశారు. మూడేళ్ళ కోర్సును డిగ్రీ కోర్సుతో సమం చేయాలని కోరారు.

ఆస్సాంలో మొత్తం 30 వేలమంది పాకిస్తానీల అక్రమ ప్రవేశం

తూర్పు పాకిస్తాన్ నుంచి 2300 మంది హిందువుల వలస

షిల్లాంగ్, ఆగస్టు 9—

భారత ఉద్యోగులు అస్సాంలో ఇంతవరకూ 30 వేలమంది పాకిస్తానీలను గుర్తించారు. వీరు తూర్పు పాకిస్తాన్‌లోనుంచి సరిహద్దుదాటి అస్సాంలోకి అక్రమంగా ప్రవేశించారు. తగిన ప్రయాణానుమతి పత్రాలు ఏవీ వీరివద్ద లేవు.

భారతదేశం వదలి వెళ్ళిపోవలసినదిగా వీరందరికీ తాకీదులు జారీ చేయగా ఇంతవరకూ 18 వేలమంది మాత్రం తూర్పు పాకిస్తాన్‌కు తిరిగి వెళ్ళిపోయారు.

100 తాకీదులపై అస్సాం హైకోర్టులోనూ, సుప్రీంకోర్టులోనూ రిట్ దరఖాస్తులను దాఖలు చేయగా రెండింటిని మాత్రం ఆమోదించినవి. అస్సాం ప్రభుత్వ ఉత్తరువులను బలపరుస్తూ మిగతా రిట్ దరఖాస్తుల నన్నిటినీ తిరస్కరించినవి.

భారతీయ ముస్లింల సహాయం

తూర్పు పాకిస్తాన్‌నుంచి అక్రమంగా ప్రవేశించిన ముస్లింలను గుర్తించడానికై ఉద్యోగులకు భారతీయ ముస్లింలు సహాయపడుతున్నారని అధికారపూర్వకంగా తెలుస్తున్నది.

స్వదేశానికి తిరిగివెళ్ళే పాకిస్తానీల అభ్యర్థనకై భారత ఉద్యోగులు సరిహద్దువరకూ ప్రయాణ సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారు.

అక్రమ వలసలు ఇంకా కొనసాగుతూనే ఉండటంవల్ల ఉద్యోగులు అదుపు చర్యలు తీసుకొంటున్నారు. అయితే అస్సాం, తూర్పు పాకిస్తాన్ మధ్య 620 మైళ్ళ సరిహద్దునంతా మూసి ఉంచడం అసాధ్యమైన పని. ఉద్యోగులు రోజు రోజూ ఇంకా చాలా మంది అక్రమ వలసదార్లను కనుగొంటూనే ఉన్నారు.

అస్సాం ప్రభుత్వం నదీ పోలీసు దళాన్ని గుర్తించి, వారికి పొగ పడవలు ఇచ్చి, పాకిస్తానీలు నదీ మార్గంలో అస్సాంలోకి అక్రమంగా ప్రవేశించకుండా గస్తీ ఏర్పాటు చేసినది.

పోలీసు దళాన్నంతా కూడా ఈ పనికి నియోగించే సన్నాహాలు జరుగుతున్నాయి.

తూర్పు పాకిస్తాన్‌లో మత విభేదాలు

తూర్పు పాకిస్తాన్‌లో మతవిభేదాలు వెర్రితలలువేసి అల్పసంఖ్యాకుల పరిస్థితి దిన దిన గండంగా మారడంతో హిందువులు అనేకులు మూక ఉమ్మడిగా అస్సాంలోకీ, త్రిపురాలోకీ శరణార్థులుగా వచ్చారు.

అస్సాంలోకి ఇంతవరకూ 2369 మంది హిందువులు ఈ విధంగా తూర్పు పాకిస్తాన్ నుంచి వలస వచ్చారు. వీరిలో 325 మందివద్ద మాత్రం వలస పత్రాలు ఉన్నాయి. మిగతా వారెవ్వరివద్ద ఎటువంటి ప్రయాణానుమతి పత్రాలు లేవు.

మరి రెండు వేలమంది అజ్ఞాతమైన మార్గాలలో రాష్ట్రంలోకి ప్రవేశించి, ఉద్యోగులతో చెప్పకుండా రాష్ట్రంలోని వివిధ స్థలాలకు వెళ్ళి ఉంటారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ వలసలకు ప్రోత్సాహం ఇవ్వకపోయినప్పటికీ కొత్తగా వలస వచ్చే హిందువులపై ఆంక్షలు విధించలేదు. వీరిలో చాలామందికి అస్సాంలో బంధువులు ఉన్నారు. బంధువుల ఇళ్ళకు వెళ్ళారు. మిగతావారు తమకు తెలిసిన ప్రదేశాలలో ప్రవేశించి అనువయిన చోట్ల స్థిరపడుతున్నారు.

త్రిపురా సరిహద్దులో పాకిస్తాన్ సైన్యాలు

అగర్తలా: త్రిపురా సరిహద్దులలో భారీ ఎత్తున పాకిస్తాన్ సైన్యాల సమీకరణ జరుగుతున్నందుకు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి త్రిపురా ప్రభుత్వం మరొకసారి తీవ్రమైన నిరసన తెలియజేసినది.

త్రిపురాకు మూడువైపుల పాకిస్తాన్‌తో సరిహద్దులు ఉన్నాయి. సరిహద్దులలోని పాకిస్తాన్ సైన్యాలవద్ద, మరఫిరంగులు, చేతి బాంబులు ఉన్నట్లు తెలుస్తున్నది.

చిట్టగాంగ్‌నుంచి చీకటి వేళల్లో పాకిస్తాన్ సైనికులు ఆయుధ సామగ్రి సిల్హెట్ ప్రాంతానికి వస్తున్నట్లు కూడా తెలియవచ్చినది.

కైరాన్‌పై ఆరోపణల జాబితా

ఇక విచారణ జరిగే అవకాశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 9—పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై ఇటీవల అసంతుష్ట వర్గంవారు రాష్ట్రపతికి సమర్పించిన ఆరోపణల జాబితాపై ఇప్పుడు దర్యాప్తు జరిగే అవకాశం ఉన్నది.

ప్రధాన మంత్రి, దేశీయాంగ మంత్రి కూడా ఈ విషయమై చాల దూరం ఆలోచించినట్లు, దర్యాప్తు అవసరం కావచ్చుననే అభిప్రాయం వైపు మొగ్గినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

విచారణ ఏ విధంగా ఉండేది ఇంకా తెలియదు. ఒక వినికిడి ప్రకారం, దర్యాప్తు జరిపి రాష్ట్రపతికి నిర్ణయాలు తెలియపరచవలసిందిగా రాష్ట్ర గవర్నర్‌ను కోరవచ్చునని తెలుస్తున్నది.

ఇచ్చట ప్రత్యేక దృష్టిని ఆకర్షించిన ఆరోపణలలో కొన్ని ముఖ్యమంత్రి కుటుంబ ఆర్థిక స్తోమతకు సంబంధించిన ఫిర్యాదులు.

శ్రీ కైరాన్‌తో సంప్రదించినమీదట విచారణ విషయమై ఒక నిర్ణయం తీసుకుంటారు.

పదవులను వదలుకొనటానికి ప్రముఖులనేకుల సంసిద్ధత

పరిపాలనావసరాలనుబట్టి నిర్ణయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 9—

కేంద్ర మంత్రులు శ్రీ లాల్ బహదూర్, శ్రీ ఎస్. కె. పాటిల్, ముఖ్యమంత్రులలో శ్రీయుతులు ప్రతాప్‌సింగ్ కైరాన్, సంజీవ రెడ్డి, చంద్రభానుగుప్త, బిజయానంద్ పట్నాయక్, మోహన్ లాల్ సుఖాడియా తాము పదవులు వదలివేసి, శ్రీ కామరాజ్ ప్రతిపాదనానుసారం సంస్థకోసం పనిచేయటానికి సంసిద్ధత వెల్లడించారు.

కేంద్రమంత్రుల కంటే, ఈ విషయంలో ముఖ్యమంత్రులే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. అయితే శ్రీ పాటిల్, శ్రీ లాల్‌బహదూర్ తాము వెంటనే పదవులు వదలు కొనగలమని, నిన్న కార్యవర్గ సమావేశంలో ప్రకటించారు. శ్రీ లాల్‌బహదూర్ తన సంసిద్ధతను తెల్పుతూ శ్రీ నెహ్రూకు జాబు వ్రాసినారు. శ్రీ కామరాజ్ ప్రతిపాదనను సమర్థిస్తూ, శ్రీ మొరార్జీ దేశాయ్ కేంద్రమంత్రివర్గంలో సమర్థులైన వారిని నియమించుతూ, పునర్నిర్మించాలనీ, ఇట్లా చేస్తే సంస్థకు కూడా ప్రతిష్ఠ ఇనుమడిస్తుందనీ చెప్పారట.

అయితే ఎవ్వరైనా సరే పదవి వదలుకోడానికి, అధిష్ఠానవర్గం నుంచి అనుమతి తీసుకోవాలి. కొందరు పదవులనుంచి తప్పుకున్నందువలన, పరిపాలన దెబ్బతినవచ్చు కాబట్టే, పరిపాలనా సౌలభ్యం చూచుకుని అనుమతి నివ్వటం జరుగుతుంది.

కెన్నెడీ తృతీయ పుత్రుని మృతి

రెండురోజుల సంబరం ముగియకముందే దుర్ఘటన

బోస్టన్, ఆగస్టు 9—అమెరికా అధ్యక్షునిసతి శ్రీమతి జాక్విలైన్ కెన్నెడీకి రెండు రోజుల క్రితం పుట్టిన పుత్రుడు పాట్రిక్ ఆసుపత్రిలో నేడు మరణించాడు.

శిశువు గుండె మరీ బలహీనంగా ఉండటం వల్ల ఉచ్ఛ్వాస నిశ్వాసాలు కష్టమయినాయి.

శిశువు అయిదువారాలు ముందుగానే పుట్టినది. పుట్టినప్పుడు బరువు 4 పౌన్ల 10ఔన్సులు మాత్రమే.

శిశువు మరణవార్తను శ్రీమతి కెన్నెడీకి వెంటనే చెప్పలేదని అధ్యక్ష భవన పత్రికా కార్యదర్శి శ్రీ శాలింజర్ తెలిపారు. శిశువు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు సరిచేయడానికి వైద్యులు కృషిచేస్తున్నంతసేపూ శ్రీ కెన్నెడీ ఆసుపత్రిలోనే ఉన్నారు. సోదరుడు అటార్నీ జనరల్ శ్రీ రాబర్ట్ కెన్నెడీ కూడా ఆసుపత్రికి వచ్చారు.

ఎయిడెడ్ పాఠశాలల బకాయిల బట్వాడా

1963 ఏప్రిల్-జులై నిల్వలు త్వరగా ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశం

(ఆం. ప్ర. ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 9—

ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన ప్రభుత్వ సహాయ పాఠశాలల గ్రాంట్ల మంజూరు విషయంలో 1963 ఏప్రిల్‌నుంచి జూలై వరకూ గల మొత్తాన్ని తక్షణమే బట్వాడా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు చేసింది.

ఈ మాసవారీ గ్రాంటుల నిర్ణయం, 1962—63 లెక్కల ప్రాతిపదికగా నిర్ణయిస్తారు. ఈ విధంగా నిరుటి సంవత్సరం లెక్కల ప్రాతిపదికగా యిచ్చిన గ్రాంటులలో హెచ్చు తగ్గులేమైనా ఉంటే 1963—64 లో సర్దుబాటు చేసుకుంటారు. ఈ విధంగా నిరుటి సంవత్సరం లెక్కలు ఆడిట్ జరిగిన తర్వాత మరుసటి సంవత్సరానికి గ్రాంటుల నిర్ణయం జరుగుతుంది.

1962—63 లెక్కల ప్రాతిపదికనా, ఈ ఏడు మరికొంత హెచ్చుగా ధనం చెల్లించవలసి వచ్చేటట్లు, అయినంటి వ్యవహారాలను ప్రత్యేకంగా పరిశీలిస్తారు.

ఇటువంటి వ్యవహారాలపై సంయుక్తంగా పరిశీలన జరిపి, ఒక నివేదిక సమర్పించవలసిందని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరును ప్రభుత్వం కోరింది.

పాకిస్తాన్‌లో కొన్ని సంస్థానాల మనుగడ

పెద్ద నాయకులతో చుట్టరికం ఫలితం అని ఆందోళన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

రావల్పిండి, ఆగస్టు 9—

పశ్చిమ పాకిస్తాన్‌లో నాలుగు సంస్థానాలను ఇంతవరకూ రద్దు చేయకుండా నిలిపి ఉంచుతున్నారు. ఈ సంస్థానాధిపతులు రాజకీయ చర్యలను నిషేధించి యథేచ్ఛగా పాలిస్తున్నారు. ఈ నాలుగు సంస్థానాలు: దీర్, స్వాత్, చిత్రాల్, అంబేర్. ఈ సంస్థానాధీశ్వరులకు పెద్ద నాయకులతో బాంధవ్యాలున్నాయి.

ఈ నాలుగు సంస్థానాలూ వాయవ్య సరిహద్దులలో ఉన్నాయి. వీటి వైశాల్యం పదివేల చదరపు మైళ్ళు ఉంటుంది. జనాభా 12 లక్షలు. ఈ సంస్థానాలలో ప్రజలకు ప్రాథమిక హక్కులు లేవని, జాతీయ శాసనసభలో ప్రతిపక్షాలు ఆందోళన ప్రకటించాయి. అయితే అక్కడి ప్రజలు, ఈ సంస్థానాలను పశ్చిమ పాకిస్తాన్‌లో లీనం చెయ్యాలని అడగటంలేదని ప్రభుత్వం చెప్పున్నది. సంస్థానాధిపతులు కూడా తమ సంస్థానాలను లీనం చేయమని అడగటంలేదని ప్రభుత్వం చెప్పున్నది.

స్వాత్ సంస్థానాధిపతి పెద్ద కుమారుడు, పాకిస్తాన్ అధ్యక్షుని అల్లుడు. దేశీయాంగ మంత్రికి దీర్ సంస్థానాధిపతి చుట్టం. అంబేర్ సంస్థానం 12 చదరపు మైళ్ళ వైశాల్యం గలది. ఇక్కడినుంచి సరిహద్దుల మీదుగా అక్రమ సరుకుల రవాణా యథేచ్ఛగా సాగుతున్నదని కూడా ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు. ఈ సంస్థానాల ఉనికివలన ప్రజాస్వామ్యం వృద్ధికావటం లేదని కూడా విమర్శించారు.

ఈ సంస్థానాలు పుష్టు ప్రాంతంలో ఉన్నవి కాబట్టి, అక్కడి ప్రజలను తృప్తిపరచటానికి ప్రభుత్వం వీటిని రద్దు చేయకుండా ఉంటున్నదనీ, పుష్టు ప్రజలపట్ల ప్రభుత్వానికి చాలా అనుమానాలు ఉన్నవనీ ఒక కారణం వినవస్తున్నది.

చిత్రాల్ సంస్థానం ఒకప్పుడు కాశ్మీర్ సంస్థానానికి అనుబంధమైనది. అందువలన కూడా ప్రభుత్వం దాని జోలికి పోవటం లేదంటున్నారు.

కలాత్, భావల్పూరు, ఖైర్పూర్ వగైరా సంస్థానాలను లోగడ రద్దు చేశారు.

నౌగాంగ్ నగరం వరదలో ముంపు

ఒక బాలిక మృతి: అంటు వ్యాధుల ప్రకోపం

కలకత్తా, ఆగస్టు 9—నౌగాంగ్ నగరాన్ని [illegible] భాగం వరదలో మునిగింది. నగరంలో వరద తీవ్రత తిరిగి హెచ్చింది. నగరంలో వరద ముంపు భాగాలలో అధమం నాటికి మున్నెన్నడూ లేనంత నీటిలో తేలియాడుతున్నవి.

నౌగాంగ్‌లోని గోపాల్‌పూర్ పేటలో ఒక యింటి పైనుంచి జారిపడిన ఒకబాలిక ఉన్న వరదనీటిలో మునిగిపోయినట్లు వార్త తెలిసింది. ఆ సమయంలో [illegible]

నగరంలో వరదనీరు మురుగెత్తిపోవటంతో అంటువ్యాధులు నగరమంతటా వ్యాపిస్తున్నవని, అస్సాం శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ లక్ష్మీ ప్రసాద్ గోస్వామి, విలేఖరులకు తెలిపారు. పట్టణంలో మురికినీటి పథకం ఏది నకోయినది లేనందున నీరు నిల్వ మురిగిపోయి. అంటువ్యాధులువ్యాపించినవని, ప్రభుత్వం వెంటనే శ్రద్ధతీసుకోవాలనీ శ్రీ గోస్వామి హెచ్చరించారు.

చిత్రజగత్తు!



'ఏమిటండీ....ఫోన్ కనెక్షన్ తీసేశారూ?...'

'ఇవాళంతా ఆలాగేవుంచు! ఊళ్లో జనరల్ మానేజరు వున్నాడు!!'

ముచ్చటైన 3 వ వారం

రాయల్ స్టూడియోస్‌వారి

దేవసుందరి

ధూమపాన ఆచారం

పొగమేఘాలు—మీరాకకు నిదర్శనమా!

ఉత్తరాపేశగల కార్యాలయమునకు వ్యాపార రీత్యా వెళ్లినప్పుడు, మీ ఆగమన సూచకంగా దట్టమైన సిగరెట్ పొగమేఘాలుగాని, మీ రాకకు నిదర్శనంగా నేలమీద సిగరెట్ పీకలు, అగ్గిపుల్లల శ్రేణిగాని రూఢిగా వుండ అవసరం లేదు.

ధూమపానమునకు, ఐహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా





ప్రత్యేక సమ్మిశ్రమ కర్తలు: గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-28.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT 613 TEL Greens' Advtg.



SNOW WHITE • TRANSLUCENT • CRAZE PROOF • HEAT RESISTING • MOST DURABLE

దేశ సౌభాగ్యమునకు మా అభివృద్ధి ఒక గీటురాయి

ప్రొప్రయిటర్లు: పంపిణీదార్లు:
బావా గ్లాస్ అండ్ క్రోకరీస్ (ప్రయివేట్) లిమిటెడ్,
ఒక్‌పేట బజార్, బెంగుళూరు. ఫోన్: 3854.
ఇండియా అంతటా బ్రాంచీలు

పింగాణీ సామానులు
గాజు సామానులు
కిటికీ అద్దములు
ప్లయివుడ్
గట్టి మరియు మెత్తని అట్ట బోర్డులు

PRATAP

కీ॥ శే॥ మన్నె సత్యనారాయణమూర్తి (మాజీ జమీందారు) కొడమంచిలి.



నా తండ్రిగారు, మాజీ జమీందారు

శ్రీ మన్నె సత్యనారాయణమూర్తి

ది 31—7—63 బుధవారం ఉదయం గం. 4—45 లకు కీర్తిశేషులైరి.

ది 10—8—63 శనివారం పెద్ద కార్యం జరుపబడును.

బంధుమిత్రులకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

ఇట్లు,
మన్నె వెంకటనారాయణ,
కొడమంచిలి.
ప. గో. జిల్లా.

ఏజంట్లు కావలెను

కొత్త అభివృద్ధి పొందిన లిత్తో ఆఫ్ సెట్ క్యాలెండర్లకు ఏజంట్లు కావలెను. దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి:

CHIDAMBARAM LITHO PRESS, Post Box No. 43. Sivakasi.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మదరాసు-17

ఏజంట్లు కావలెను

ముద్రణకు శ్రేష్ఠమైన చిత్రకారులచే చిత్రించబడిన బొమ్మలుగల 1964 ఆఫ్ సెట్ క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. వెంటనే వ్రాయుము. 15 న.పై. స్టాంపు పంపుచు ఉత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

RAVIRAJ COLOUR PRINTERS, Post Box 57, SIVAKASI.

ఆగ్నేయ రైల్వే

టెండర్లు తెరువబడు తేదీ పొడిగింపబడినది

వాల్తేరులో పిల్లబడిక్వార్టర్ల నిర్మాణమునకు, ఇందుకు సంబంధించిన ఇతర పనులకు టెండరు నోటీసు నం 4—వి పి/63. ఈ పత్రికలో ఇటీవల ప్రకటించబడినది. ఈ టెండరు తెరుచు తేదీ ఇందుమూలముగ 19—8—'63 వరకు పొడిగింపబడినది.

టెండరు ఫారములు దిగువ తెల్పిన వారి ఆఫీసునుండి 19—8—'63 మ. 12—00 గంటల వరకు పొందవచ్చును. ఇతర షరతులు, నిబంధనలలో మార్పులేదు.

ఇంజనీర్—ఇన్—చీఫ్ (కన్‌స్ట్రక్షన్) బిలాస్‌పూర్.

కాళహస్తిలో భాగవత సంకీర్తన

కాళహస్తి, ఆగస్టు 9—గుంటూరు కృష్ణా మండలాల శ్రీ సనాతన భాగవత భక్తసమాజం, శ్రీ ములుకుట్ల గోపాలకృష్ణ శాస్త్రి అధ్యక్షతను, శ్రీ కాళహస్తీశ్వరుని ఆలయ ఆవరణలో ఆగస్టు 4 నుండి 6 వరకూ సంకీర్తనాది కార్యక్రమాలు జరిపారు. వేకువ నగర సంకీర్తనం జరిపారు. శ్రీ వైషధం చంద్రశేఖర అవధానులు వేదగానం చేశారు. శ్రీ చిలూరి రామకృష్ణమూర్తి వ్యాసగానం చేశారు. శ్రీ చావలి వాసుదేవమూర్తి శాస్త్రి పురాణం చెప్పారు. శ్రీయుతులు చింతపాటి వీరరాఘవశాస్త్రి, బుర్రా శివరామకృష్ణశాస్త్రి, కంచిభొట్ల కామేశ్వరశాస్త్రి హరికథాగానం చేశారు. శ్రీయుతులు కొమ్మ లక్ష్మీనరసింహమూర్తి, వైషధం చంద్రశేఖర అవధానులు, శ్రీ [illegible], శ్రీ రామకృష్ణశాస్త్రి పాటకచ్చేరీలు చేశారు. శ్రీ [illegible] (రామదాసు) చేశారు. ఉపయదర్శి శ్రీ డి. సుబ్రహ్మణ్య శాస్త్రి వందన సమర్పణ చేశారు. శ్రీ [illegible] శాస్త్రి పురజనులకు [illegible] చేశారు. (మ.వి.)

అంగోలా ప్రవాస ప్రభుత్వానికి టునీసియా గుర్తింపు

ట్యూనిస్, ఆగస్టు 9—డా: హోల్డెన్ రాబర్ట్సు నాయకత్వాన ఏర్పడిన తాత్కాలిక అంగోలా ప్రవాస విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించటానికి ట్యునీసియా ప్రభుత్వం నిర్ణయించినట్లు నిన్న ట్యునీసియా విదేశాంగశాఖ ప్రకటించింది.

అంగోలా విప్లవ ప్రభుత్వం లియోపోల్డ్ విల్లీలో ప్రవాస ప్రభుత్వంగా ఏర్పాటైంది. లియోపోల్డ్ విల్లీలోని ట్యునీసియా రాయబారి డా. రాబర్ట్సుకు తన ప్రభుత్వ నిర్ణయాన్ని తెలిపారు. డా. రాబర్ట్సు, గత ఏప్రిల్‌లో లియోపోల్డ్ విల్లీలో "అంగోలా ప్రవాస ప్రభుత్వాన్ని" తాత్కాలికంగా తాను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. డా. రాబర్ట్సు "అంగోలా ప్రజల ఐక్య యూనియన్" పార్టీకి చెందిన నాయకుడు. ఈ పార్టీకి పోటీ పార్టీ పోర్చుగల్ ప్రభుత్వాన్ని రూపుమాపాలని ప్రయత్నిస్తున్న మరొక అంగోలా జాతీయ పక్షం కూడా లియోపోల్డ్ విల్లీలోనే తన కేంద్ర కార్యాలయం స్థాపించింది.

కొలంబియా మాజీ అధ్యక్షుని అరెస్టు

బొగోటా, ఆగస్టు 9—కొలంబియా మాజీ అధ్యక్షుడు జనరల్ గుస్తావో రోహాస్ పినిల్లా, ఆయన [illegible] ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్నట్లు [illegible] సంబంధం ఉన్నదనే ఆరోపణపై నిన్న ప్రభుత్వం అరెస్టు చేసినట్లు [illegible] ప్రకటించింది. [illegible]

1957 లో [illegible] మాజీ జనరల్ [illegible] ప్రభుత్వం [illegible]

శోభకృతునామ సంవత్సరం శ్రావణ బహుళ షష్ఠి
1963 ఆగస్టు 10, శనివారం
బహుళ షష్ఠి: తె. 3—20 గం. వరకు
రేవతి: సా. 6—59 గం. వరకు.
వర్జ్యం: ఉ. గ. 7—16.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 10, శనివారం

కాంగ్రెస్ పునరుజ్జీవనం (1)

కేంద్రంలో, రాష్ట్రాలలో ప్రస్తుతం మంత్రిపదవులను నిర్వహిస్తున్న కాంగ్రెస్ అగ్రనాయకులు కొందరు తమ పదవులకు రాజీనామా లిచ్చి తమ తమ యావచ్ఛక్తులను పార్టీ నిర్మాణానికే వినియోగించాలని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడర్ చేసిన సూచనను కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించడం కాంగ్రెసులో చైతన్యం పూర్తిగా నశించలేదనడానికి నిదర్శనం.

స్వాతంత్ర్య సంపాదనానంతరం గత పదునాలుగేళ్ల లోపల కాంగ్రెస్ నాయకులు తమ సంస్థ పునరుజ్జీవనానికై పట్టిన కొన్ని చర్యలలో ఇది అత్యంత ప్రధానమనీ, అందుచేత శ్లాఘనీయమనీ చెప్పడం అతిశయోక్తి కాజాలదు.

కేంద్ర, రాష్ట్ర మంత్రి పదవుల నాక్రమించిన కాంగ్రెస్ నాయకులలో కొందరుగానీ, అందరుగానీ ఒక్కసారిగా తమ పదవులను త్యజించినంత మాత్రాన హఠాత్తుగా దేశానికేదో మహత్ప్రయోజనం సిద్ధిస్తుందన్న భ్రమతో మేమీమాట లనడం లేదు.

వ్యక్తిగతంగా చూచేటట్లయితే, దేశ సేవ చేసినవారు, త్యాగశీలం కలవారు, ప్రజానురాగాన్ని పొందజాలినవారు దేశంలోని యితర పార్టీలలోకంటె యీనాటికీ కాంగ్రెస్‌లోనే అధికంగా ఉన్నారు. పార్టీ దృక్పథంతో చూచినా, మొత్తంమీద కాంగ్రెస్ కంటె పురోగామి లక్ష్యం కలది గాని, కాంగ్రెస్‌కంటె సు[illegible]మైనదిగాని, కాంగ్రెస్‌లో కంటె పరిపాలనానుభవంగల వ్యక్తులు కలదిగాని మరొక రాజకీయ పక్షం కానరాదు.

అందుచేత, యిప్పటి ప్రతిపక్షాలలోనుంచి దక్షత గలిగిన, సుశిక్షితమైన అట్టి ప్రత్యామ్నాయ రాజకీయ పక్షమొకటి ఉత్పన్నమయ్యేవరకూ దేశ పరిపాలన కాంగ్రెస్‌ద్వారా కొనసాగక గత్యంతరం లేదు.

అయితే, అనేక కారణాల వల్ల కాంగ్రెస్ తన పూర్వ ప్రాభవాన్ని కోల్పోయింది. కాంగ్రెస్‌లో జీవశక్తి కొరవడింది. ఒక్క మాటలో మహాత్మాగాంధీ నాయకత్వం కింద దేశానికి స్వాతంత్ర్యం సాధించినది యీ కాంగ్రెస్ మహాసంస్థేనా?' అని సందేహించదగిన దుస్థితి పట్టింది.

దేశంకోసం తమ సర్వస్వం ధారపోసినవారు, స్వాతంత్ర్య వీరులుగా ప్రజలచే ఆరాధించబడినవారు యించుమించు కాంగ్రెస్‌లోని అగ్రనాయకులంతా కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ అధికార పదవులలో కూరుకుపోయారు. కాంగ్రెస్ సంస్థ అజాగళస్తనంగా కాంగ్రెస్ అధ్యక్షపీఠాన్ని అలంకరించినవారు అగస్త్యభ్రాతలుగా తయారైనారు.

ఒకప్పుడు దేశారాధనమే కాంగ్రెస్‌వాదులకు పరమార్థం. స్వార్థత్యాగమే ప్రతిఫలం. ఇప్పుడట్లకాదు. అక్రమధన సంపాదనపై, అధికార పదవులపై లక్షగలవారే విశేషంగా కాంగ్రెస్‌చే ఆకర్షించబడుతున్నారు.

అధికారాన్ని చవిచూచిన వారు దానిని విడువలేకున్నారు. ఒక్కసారి మంత్రిపదవి నధిష్ఠించిన వ్యక్తి ఎన్ని అవస్థలు పడి అయినా, ఎందరిని నాశ్రయించి అయినా, అంతో ధనం ఖర్చు చేసి అయినా తిరిగి తానే మంత్రి కావలెనని తాపత్రయపడుతున్నారు.

"అధికారం అవినీతికి దారితీస్తుంది. సంపూర్ణాధికారం వల్ల సంపూర్ణమైన అవినీతి పాలు చేస్తుంది" అన్న ఆంగ్ల మహిళ గురికాని వ్యక్తులను వ్రేళ్లపై లెక్కించవలసిన పరిస్థితి. త్యాగధనుల కునికిపట్టయిన కాంగ్రెసుకే దాపురించింది.

అక్రమ ధనార్జన మొక్కటే అవినీతి అనిపించుకొనదు. స్వజన పక్షపాతంగానీ, భోగలాలసగానీ, న్యాయాన్యాయ విచారణ శూన్యతగానీ యివన్నీ పదవీ వ్యామోహం వల్ల సంక్రమించే దోషాలే. అన్ని వ్యసనాలలోకి అత్యంత బలీయమైనది బహుశా అధికార వ్యామోహమే నేమో! ఎంతటి త్యాగమూర్తినైనా క్షణంలో భ్రష్టుని చేయగాలిన దొక్క అధికారతృష్ణయే నేమో!

అందుచేతనే, కాంగ్రెస్‌లో నేడు ఎక్కడ బట్టినా పదవుల కొరకు కీచులాటలు; వాటాలు కుదరకపోవడంచేత దేశారాధకులే ముఠాదారులుగా తయారు కావడాలు; ఏ రాష్ట్రంలో బట్టినా ప్రదేశ్ కాంగ్రెస్ పెత్తనదారులకూ, అధికారం చేపట్టిన మంత్రివర్గానికీ మధ్య కౌరవ పాండవ యుద్ధాలు!

ఇట్టి శోచనీయస్థితినుంచి కాంగ్రెసును ఉద్ధరించడానికి శ్రీ కామరాజ్‌నాడార్ చేసిన సూచనకంటే ఉత్తమమైనది మరొకటి లేదు. అగ్రనాయకులంతా గవర్నర్లుగా, అమాత్యశేఖరులుగా అధికారపదవులకు అంటుకుపోకుండా, కాంగ్రెస్ సంస్థద్వారా ప్రజాసేవకు నడుములు బిగించినప్పుడు కాంగ్రెస్ కార్యక్రమం పటిష్ఠంగా, ప్రజారంజకంగా కొనసాగే అవకాశ మున్నది.

అంతేకాదు: ప్రముఖులైన కాంగ్రెస్ నాయకులు పదవులను పరిత్యజించి సాధారణ కాంగ్రెస్ సభ్యులవలె ప్రజాసేవకు కంకణం దాల్చినప్పుడు, ఇతర కాంగ్రెస్ వాదులకు వారు మార్గదర్శకులూ, ప్రజల మన్ననలకు పాత్రులూ కాకమానరు. ఇందువల్ల దేశంలో కాంగ్రెసుకు తిరిగి ప్రాణప్రతిష్ఠ జరుగగలదు.

అయితే, ఎక్కువకాలం అధికారంలో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తన పదవిని త్యజించి తీరవలెననడంవల్ల యింతకంటె విషమసమస్యలనేకం తిరిగి ఉత్పన్నం కాగలవు. అందుచేత, నెహ్రూవంటి ప్రధాన వ్యక్తులను యీ సామాన్యసూత్రాలచే బంధించడం ఎంతమాత్రం సమంజసం కాదు.

భారతీయ తేనెటీగలు: ఇటలీ రాణి ఆధిపత్యం

ఢిల్లీ, ఆగస్టు 9—పంజాబ్‌లోని నగ్రోటాకు ఇటలీనుంచి రాణి ఈగను పిలిపించి, స్థానిక వాతావరణం అలవాటు చేసి భారతీయ కార్మిక ఈగలపై అధికారిణిగా నియమించారు. విదేశరాణికి సపర్యలు (పూలనుంచి మకరందం పుప్పొడి తెచ్చి కానుకలు సమర్పించుకొనడం, తేనెతుట్టెను శుభ్రంచేయడం, కొత్త రాణిపెట్టిన గుడ్లనుంచి వచ్చే పిల్ల ఈగలకు తేనె తినిపించడం) చేయడానికి భారతీయ తేనెటీగలు మొదట కొంత మొరాయించినప్పటికీ, క్రమేణా ఆమెగారి ఆధిపత్యానికి అలవాటు పడక తప్పలేదు.

భారతదేశంలో అధిక మకరందోత్పత్తికై చేసిన ఈ ప్రయోగం సఫలవంతమయినట్లు భారత వ్యవసాయ పరిశోధక మండలికి సమాచారం అందినది.

అణ్వస్త్ర ఒప్పందంపై భారతదేశం సంతకం

మాస్కోలో అగ్రరాజ్యాలకు పిమ్మట ప్రథమ స్థానం

మాస్కో, ఆగస్టు 9—

త్రైరాజ్య అణ్వస్త్ర నిషేధ ఒడంబడికపై నిన్న ఇక్కడ జరిగిన సంతకాల కార్యక్రమంలో మొదటి దేశంగా భారతదేశం సంతకం చేసింది.

అమెరికా, రష్యా, బ్రిటన్‌లు కుదుర్చుకున్న ఈ ఒడంబడికపై భారతదేశం తరపున సంతకం చేయడానికిగాను మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. ఎస్. కౌల్ ముందుకు రాగానే అక్కడ ఉండిన రష్యా ఉద్యోగులూ, దాదాపు 30 దేశాల రాయబారులూ హర్షధ్వానాలు చేశారు.

సంతకం పెట్టిన అనంతరం శ్రీ కౌల్ నాలుగు మాటలు మాట్లాడుతూ 1954 లో అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికను కుదుర్చుకోవాలని మొదటిసారిగా ప్రతిపాదించినది భారత ప్రధాని నెహ్రూయేనని, అందువల్ల ప్రస్తుతం ఈ ఒడంబడికపై అగ్రరాజ్యాల తరువాత భారతదేశం మొదటిదిగా సంతకం పెట్టడం సమంజసంగా ఉన్నదని అన్నారు.

స్వాతంత్ర్యం పొందిన మొదటి రోజునుండి కూడా భారతదేశం ప్రపంచ శాంతి, నిరాయుధీకరణలనే తన ఆశయంగా పెట్టుకొని ఉన్నదని, ప్రస్తుతం కుదుర్చుకున్న ఈ ఒడంబడిక "మానవ ఆరోగ్య సౌభాగ్యాల పత్రం"గా ఉన్నదని శ్రీ కౌల్ వర్ణించారు.

మొత్తం 76 దేశాల సంతకాలు

మాస్కోలోనే కాకుండా వాషింగ్టన్, లండన్‌లలో కూడా నిన్న ఈ ఒడంబడికపై సంతకాలు చేసే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.

వాషింగ్టన్‌లో భారత రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ, లండన్‌లో భారత హైకమిషనర్ శ్రీ ఎం. సి. చాగ్లా భారతదేశం తరపున ఈ సంతకాల కార్యక్రమాలలో పాల్గొని ఒడంబడికపై సంతకాలు చేశారు.

మాస్కో, వాషింగ్టన్, లండన్‌లలో మూడు చోట్లా నిన్న మొత్తం 76 దేశాలు ఈ ఒడంబడికపై సంతకాలు చేశాయని తెలుస్తోంది. వాషింగ్టన్‌లో మొదట ఆస్ట్రేలియా, లండన్‌లో మొదట కెనడా దీనిపై సంతకం చేశాయి.

ఈ ఒడంబడికపై సంతకాలు చేయని దేశాలలో ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, చైనా గుర్తించదగిన దేశాలుగా ఉన్నాయి. ఈ ఒడంబడికపై తూర్పు జర్మనీ సంతకంచేసే ఉన్నందున పశ్చిమ జర్మనీ ఇందులో పాల్గొనడానికి తటపటాయిస్తున్నదని చెబుతున్నారు.

కృశ్చేవ్‌తో డీన్ రస్క్ సమావేశం

మాస్కో, ఆగస్టు 9—నల్లసముద్ర తీరంలోని గాగ్రా విడిదిలో ఉంటున్న రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్‌ను అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ ఈ రోజున కలుసుకొని సంభాషణలు జరుపబోతున్నారు.

సెనెట్ ఆమోదానికై ఒడంబడికి సమర్పణ

వాషింగ్టన్, ఆగస్టు 9—పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికను అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ నిన్న సెనెట్ ఆమోదం కోసం సమర్పించారు.

ఈ ఒడంబడిక ప్రపంచ శాంతిని స్థిరం చేసేదిగా లేకపోయినప్పటికీ శాంతియుత పరిస్థితిని అభివృద్ధిపరిచేదిగా ఉన్నందున దీన్ని ఆమోదించవలసినదిగా శ్రీ కెన్నెడీ సెనెట్‌కు ఒక సందేశం పంపించారు.

తూర్పు జర్మనీ అభినందనలు

తూర్పు బెర్లిన్, ఆగస్టు 9—అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికను కుదుర్చుకున్నందుకుగాను అమెరికా, రష్యా, బ్రిటన్‌లను అభినందిస్తూ తూర్పు జర్మనీ ప్రభుత్వం నిన్న ఆ మూడు దేశాలకూ ఒక సందేశాన్ని పంపింది.

కృశ్చేవ్‌కు పోప్ అభినందనల సందేశం

మాస్కో, ఆగస్టు 9—పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికను కుదుర్చుకున్నందుకుగాను రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్‌ను అభినందిస్తూ పోప్ ఆరవ పాల్ ఒక టెలిగ్రాం పంపించారని "టాస్" వార్తాసంస్థ తెలియజేసింది.

సబ్సిడీ బావులకు 2 కంతుల్లో ధనం

[illegible], ఆగస్టు 9—ఆంధ్రప్రదేశ్‌లో పదివేల సబ్సిడీ బావులు త్రవ్వడానికి కేంద్ర ప్రభుత్వం మొదటి కంతుగా ఒకకోటి రూపాయలు మంజూరు చేసింది.

ప్రస్తుతం త్రవ్వే సబ్సిడీ బావులకు ప్రభుత్వం రెండు వేల రూపాయలు యిస్తుంది. ఈ మొత్తం రెండు కంతులుగా ఇస్తుంది.

ఇంతకుపూర్వం సబ్సిడీ బావులకు రు.750 ఇచ్చేవారు. దీనితో రైతులు బావులు త్రవ్వలేకపోయారని ఉద్దేశంతో ఈ మొత్తాన్ని రెండువేల రూపాయలకు పెంచారు.

ప్రతి సబ్సిడీ బావికి మొదటి కంతులో వెయ్యి రూపాయలు యివ్వడం జరుగుతుంది. ఈ వెయ్యి రూపాయలు రైతు సబ్సిడీ బావికి ఖర్చు పెట్టిన తరువాత, రెండవ కంతులో మరో వెయ్యి రూపాయలు యివ్వడం జరుగుతుంది.

ఈ ప్రతిపాదిక ప్రకారం మొదటి కంతులో యిచ్చిన ఒకకోటి రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన తర్వాత రెండవ కంతులో మరో కోటి రూపాయలు కేంద్ర ప్రభుత్వం యివ్వడం జరుగుతుంది. (మ. వి)

రాంప్యారాపై హత్యాప్రయత్నం

విచారణలో ఇద్దరు ప్రాసిక్యూషన్ సాక్షుల పల్టీ

కర్నాల్, ఆగస్టు 9—పంజాబు శాసనసభ సభ్యుడు శ్రీ రాంప్యారాపై హత్యాప్రయత్నం చేశారన్న ఆరోపణపై హుకుంచంద్‌కుకీ, తారలోక్‌సింగ్, శాంతాలపై నేరారోపణలను నిన్న సిటీ మేజిస్ట్రేట్ శ్రీ జి. ఎస్. అగర్వాలు న్యాయస్థానంలో విచారణ జరుగుతుండగా ప్రాసిక్యూషన్ తరపు సాక్షులు ఇద్దరు అకస్మాత్తుగా ప్రాసిక్యూషన్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్ప ప్రారంభించారు.

జూలై 17న కర్నాల్‌వద్ద శ్రీ రాంప్యారాను ముద్దాయిలు తారలోక్‌సింగ్, శాంతాలు పైన బడి కొట్టుతుండగా, పోలీసులు వారిని పట్టివేశారు. ఈ దాడిలో సహాయంచేశాడన్న కారణం చేత హుకుంచంద్‌కుకీని కూడా ముద్దాయిగా చేర్చారు.

ధన్వాపూర్ గ్రామానికి చెందిన రైతు ప్యారాసింగ్‌ను తమ మూడవ సాక్షిగా ప్రాసిక్యూషన్ ఇన్‌స్పెక్టర్ నిన్న సాక్షి పరీక్ష జరుపుతూ, సాక్షి నిజం కప్పిపుచ్చుతున్నాడని న్యాయమూర్తి చెప్పిన మీదట తమసాక్షిని తామే క్రాసుపరీక్ష చేయటానికి కోర్టు అనుమతించింది. సాక్షి తమముందు ఇచ్చిన వాఙ్మూలాలు పోలీసులు, మేజిస్ట్రేట్ బెదిరించి బలవంతంచేసినమీదట ఇచ్చిన వాఙ్మూలాలని కోర్టులో తెలిపాడు.

మరొక సాక్షి డిప్యూటీ కమిషనర్ ఆఫీసులో పనిచేస్తున్న ప్యారాసింగ్ కూడా ప్రతికూలం అయ్యాడని ప్రాసిక్యూషన్ ఇన్‌స్పెక్టర్ న్యాయమూర్తికి నివేదించారు. రాంప్యారాను కొట్టేముందు—రాంప్యారా రాకపోకలను గురించి హుకుంసింగ్‌కుకి, తనను అడిగాడన్న మాట అబద్ధమని, ముద్దాయిలు తనను [illegible] నిజంకాదని కమిషనర్ ఆఫీసులో ఉద్యోగి ప్యారాసింగ్ కోర్టులో చెప్పాడు.

నిన్నటి విచారణలో ప్రాసిక్యూషన్ తరపున ఇద్దరు డాక్టర్ల సాక్ష్యం తీసుకొన్నారు. సివిల్ ఆసుపత్రిలో గాయాలతో ఉన్న రాంప్యారాను చేర్చిన తర్వాత తాము అతని గాయాలకు చికిత్స చేసినట్లు వీరు తెలిపారు. అసిస్టెంట్ సర్జను డా: శారదారామన్ తనసాక్ష్యంలో రాంప్యారా వంటిమీద 18 చోట్ల గాయాలున్నవనీ, తలలో వాటిలో [illegible] తీవ్రమైనవనీ చెప్పారు. ఈ గాయాలన్నిటి మొత్తం బాధవల్ల రోగికి 'షాక్' తగిలి ఉన్నట్లయితే ప్రమాదకరంగానే పరిణమించి ఉండేదని డా. రామన్ చెప్పారు.

విచారణ తిరిగి ఆగస్టు 14 కు వాయిదా పడింది.

నిర్బంధ పొదుపు

సిబ్బంది అభ్యర్థన

ఢిల్లీ, ఆగస్టు 9—

నెలకు రు. 6 వేల వరకు వేతనం తీసుకొనే ఉద్యోగులకు నిర్బంధ పొదుపు పథకం వర్తింప చేయరాదని కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సమాఖ్య నిన్న ప్రభుత్వాన్ని కోరింది.

కేంద్ర ప్రభుత్వోద్యోగులపై బలవంతంగా నిర్బంధ పొదుపు పథకం విధించినందుకు వారు గట్టి అసమ్మతి ప్రకటిస్తున్నారని, పొదుపు మొత్తాలు చెల్లించే స్తోమత వారికి లేదని పేర్కొంటూ సమాఖ్య ఏర్పాటుచేసిన సభలో ఒక తీర్మానం చేశారు.

దేశీయాంగ మంత్రి కార్మిక వ్యవహార సంయుక్త పార్లమెంటులో హామీ ఇచ్చిన ప్రకారం జీవన వ్యయంలో 125 పాయింట్లవరకు పెరుగుదలకు సమానంగా అగిన భత్యం ఇవ్వాలని మరొక తీర్మానంలో కోరారు.

సరిహద్దుల్లో మఠాలు ఖాళీ

చైనా సన్నాహాలు: గిరిజనుని వెల్లడి

గాంగ్‌టక్, ఆగస్టు 9—

సిక్కిం, భూటాన్ సరిహద్దును ఆనుకొనివున్న మఠాలు అన్నింటినీ ఖాళీ చేయవలసిందిగా 8 వారాల క్రిందట చైనా సైన్యం ఉత్తర్వు చేసినట్లు, ఆ ప్రాంతం నుంచి తప్పించుకొని పారిపోయి వచ్చిన ఒక గిరిజన వ్యక్తి చెప్పాడు.

భారత సంతతికుడు అయిన ఆ వ్యక్తి టిబెట్ భాష మాట్లాడుతాడు. అతను ఇటీవలే యిక్కడికి వచ్చాడు.

తను బయలుదేరేముందు భారీ విమానాలు [illegible] వేగంతో పయనించడం చూచినట్లు చెప్పారు. [illegible]

గాంగ్‌టక్—యాటుంగ్ రహదారి పై [illegible] చైనా [illegible] విమానాశ్రయం నిర్మించినట్లు కూడా చెప్పారు.

[illegible]

దక్షిణబొంబాయి క్షురకుల సమ్మె

బొంబాయి, ఆగస్టు 9—దక్షిణ బొంబాయిలోని క్షురకర్మశాలలోని పనివారు అధిక వేతనాలకోసం లాంఛనప్రాయంగా నేడు ఒక రోజు సమ్మె చేశారు. క్షురక రాయబారవర్గం కార్మిక మంత్రిని కలుసుకొన్నది.

రహస్య కాంగ్రెసు సమావేశం

(1 వ పేజీ తరువాయి)

రూపొందిస్తుంది. రేపు దానిని సమావేశంలో ప్రతిపాదిస్తారు.

నేటి తీర్మాన ప్రతిపాదకుడు శ్రీ మిశ్ర తన ప్రసంగంలో శ్రీ కామరాజ సూచనలను ఆమోదించారు. వారి తర్వాత ప్రసంగించినవారు, ఉపఎన్నికలలో కాంగ్రెసు పరాజయాలకు కారణం, ముఠాతత్వాలనీ, వీటిని వెంటనే తుదముట్టించాలని, శ్రీ కామరాజ సూచనలను ఆమోదిస్తే, సంస్థ పరిస్థితి బాగు అవుతుందని అన్నారు.

అయితే ప్రజల అభిమానం కలిగిన నాయకుడు శ్రీ నెహ్రూ అనీ, వారిపట్ల కాంగ్రెసు వారికి సంపూర్ణ విశ్వాసం ఉన్నదనీ, వారు పదవిలో ఉండాలనీ, వీరు సూచించారు. సంస్థ ఆదర్శాలలోగానీ, కార్యక్రమాలలోగానీ లోపం ఏదీలేదనీ, వ్యక్తుల తగాదాలు పరిచేస్తే, కాంగ్రెసుకు పూర్వపుశక్తి చేకూరుతుందని అన్నారు. పదకొండుమంది సభ్యులుగల ఒక సంఘం, ఎన్నికలలో కాంగ్రెసువారి చర్యలను గురించి పరిశీలించి, ఈ లోపాలను సర్దుబాటు చేయడానికి చేపట్టవలసిన కార్యక్రమాన్ని సూచిస్తూ, ఒక నివేదికను, వచ్చే కాంగ్రెసు సమావేశంలో సమర్పించాలని శ్రీ మిశ్ర ప్రతిపాదనలో ఉన్నది.

అయితే శ్రీ భగవత్‌ఝా అజాద్ ప్రభృతులు కొందరు ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు. వారు చెప్పే కారణాలు ఏమంటే—సంస్థలోని బలహీనతలు కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి తెలును. ఈ బలహీనతలే ఉప ఎన్నికలలో పొడచూపినాయి. సంస్థను ఎట్లా బలపరచాలా అనే విషయమై అధిష్ఠానవర్గం తీవ్రంగా ఆలోచిస్తున్నది. ఇదిగాక, దీనికై శ్రీ గుల్జారీలాల్‌నందా అధ్యక్షతన ఒక విచారణ సంఘాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు నియమించి ఉన్నారు కూడాను.

కామరాజ్ సూచనకు కాంగ్రెసు కార్యవర్గంలో ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 9—

ప్రస్తుతం మంత్రి పదవులు నిర్వహిస్తున్న ప్రముఖ కాంగ్రెస్‌వాదులు కొందరు రాజీనామాయిచ్చి, పూర్తిగా కాంగ్రెస్ సంస్థ కార్యక్రమాన్ని చేపట్టవలెనని శ్రీ కె. కామరాజ్ చేసిన సూచనకు కాంగ్రెస్ కార్యవర్గం నిన్న స్థూలంగా అంగీకారం ప్రకటించింది.

అఖిల భారత కాంగ్రెస్ సంఘం జారీచేసిన సంగ్రహ ప్రకటనలో, ఇది వాంఛనీయమైన అవసరమైన చర్య అని కార్యవర్గం స్థూలంగా అంగీకరించినట్లు పేర్కొన్నారు.

కార్యవర్గం మరికొంత దూరం ఈ విషయాన్ని పరిశీలించిన మీదట, అమలు జరిపే నిమిత్తం నిర్దుష్ట ప్రతిపాదనలు తయారు చేస్తుంది.

కార్యవర్గ సభ్యులు, ఆహ్వానంపై హాజరైన వారు—వీరిలో ముఖ్యమంత్రులు చాలా మంది ఉన్నారు—కేంద్రంలో రాష్ట్రాలలో ఎవరు రాజీనామా ఇవ్వాలనే విషయాన్ని ప్రధాని నెహ్రూకు వదలిపెట్టాలని అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

వివరాలు తయారుచేయడంలో, పార్టీ కార్యక్రమం చేపట్టే వారికి కేటాయించే పనుల [illegible] ప్రభావం పట్ల శ్రద్ధ చూపాలని కూడా సభ్యులు సూచించినట్లు తెలుస్తున్నది. అలా చేయనియెడల లక్ష్యాన్ని సాధించలేక పోవచ్చునని భయపడుతున్నారు. ఇందుకు పార్టీ కార్యక్రమాన్ని గురించి పథకాలు తయారుచేయడం అవసరం.

ఇటీవల రాష్ట్రంలో ఉప ఎన్నికలు జరిగినప్పటినుండి శ్రీ కామరాజ్ ఈ విషయమై ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. తర్వాత ఆ ఆలోచనను గురించి శ్రీ నెహ్రూతో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రితో చర్చించారు. పదవులు వదలిపెట్టేందుకు శ్రీ కామరాజ్ శ్రీ శాస్త్రి కూడా వారి సుముఖతను ఇదివరకే వెల్లడించారు.

నిన్న కార్యవర్గ సమావేశానికి ముందు, తర్వాత కూడా శ్రీ కామరాజ్ శ్రీ శాస్త్రితో దీర్ఘ సంభాషణలు జరిపారు.

కార్యవర్గం 2 గంటలకు పైగా ఈ సూచనను చర్చించిన మీదట మరునటిరోజుకు సమావేశం వాయిదా వేశారు.

ఈ సూచనను, తమ సిద్ధపరిచే నిర్దుష్ట ప్రతిపాదనను చర్చకోసం ఆదివారం అఖిల భారత కాంగ్రెసు సంఘానికి సమర్పించాలని కార్యవర్గం సంకల్పించింది.

కార్యవర్గ సమావేశానికి శ్రీ డి. సంజీవయ్య, శ్రీ నెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ హాఫీజ్‌మహమ్మద్ ఇబ్రహీం, శ్రీ జగ్జీవన్‌రాం, శ్రీ నిజలింగప్ప, శ్రీ అతుల్య ఘోష్, డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్, శ్రీ ఎస్. కె. పాటిల్, డాక్టర్ రాంసుభగ్‌సింగ్, శ్రీ సి.బి. గుప్తా, శ్రీ వై.బి. చవాన్, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ యు. ఎన్. ధేబర్, శ్రీ కామరాజ్, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ బినోదానందఝా, శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్, శ్రీ విజయానంద్ పట్నాయక్, శ్రీ దర్బారాసింగ్, శ్రీ ఎం. ఎల్. సుఖాడియా, శ్రీ బి. పి. మండ్లాయ్, శ్రీ సాదిక్‌అలీ, శ్రీ గోవిందన్ నాయర్, శ్రీ టి. రాజగోపాలన్, శ్రీ ఆర్. శంకర్, శ్రీ ఎం. ఎన్. కన్నంవార్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ గుల్జారీలాల్‌నందా హాజరైనారు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. కె. షా, శ్రీ [illegible], హిమాచల్‌ప్రదేశ్ పుదుచ్చేరి ముఖ్యమంత్రులు కూడా హాజరైనారు.

త్వరలో ఆశ్చర్యకర మార్పులు ఉండవు

ప్రముఖ కాంగ్రెస్ వాదులు మంత్రి పదవుల నుండి వైదొలగి పార్టీ కార్యక్రమం చేపట్టాలని కాంగ్రెస్ కార్యవర్గం [illegible] నిర్ణయం చేయడం వల్ల సమీప భవిష్యత్తులో కేంద్రంలో కాని, రాష్ట్రాలలో కాని ఆశ్చర్యకరమైన మార్పులు రాగలవని భావించడం లేదు.

కార్యవర్గం ఈ నిర్ణయం చేయడంలో ప్రభుత్వము దేశం, ప్రత్యేకంగా చైనా మళ్లీ దండయాత్ర ప్రారంభించే ప్రమాదం దృష్ట్యా ఎదుర్కొనవలసిన దేశీయ పరిస్థితిని, వెలుపలి పరిస్థితిని పూర్తిగా గ్రహించినట్లు తెలుస్తున్నది.

ప్రజా సంస్థగా తన అధికృతను కోల్పోతున్న కాంగ్రెస్‌ను పటిష్టం చేయాలనే ప్రధాన ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకులు ఆ నిర్ణయం చేశారు.

ఎవరు పదవుల నుండి వైదొలగి పార్టీ కార్యక్రమం చేపట్టాలనే విషయంలో నిర్ణయ బాధ్యతను ప్రధాని నెహ్రూకు అప్పగించాలని నాయకులు నిశ్చయించడంవల్ల, ఒక మంత్రిని పార్టీ కార్యక్రమం చేపట్ట పంపిందని కోరేముందు శ్రీ నెహ్రూ ప్రభుత్వ నాయకుడుగా అన్ని విషయాలను ఆలోచిస్తారు.

అంతేగాక నాయకుల నిశ్చయం, దేశానికి శ్రీ నెహ్రూ నాయకత్వంపట్ల విశ్వాస ప్రకటనగా కూడా అర్థం చెబుతున్నారు. కాబట్టి ఆయన ప్రభుత్వంనుండి రాజీనామా చేసే ప్రశ్నలేదు. కాకపోతే ప్రభుత్వ నాయకత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కూడా శ్రీ నెహ్రూ తనలో మిళితం చేసుకోవచ్చు.

వచ్చే వారం ప్రారంభం అవుతున్న పార్లమెంటు వర్షాకాలపు సమావేశం ముగిసేలోగా కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణం జరగడం అసంభవమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సెప్టెంబరులో 3 వారాల పాటు విదేశపర్యటనకు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ఇదివరకే నిర్ణయించుకున్నారు.

కేంద్రంలో, రాష్ట్రాలలో మంత్రులుగానున్న కొందరు పెద్దలు రాజీనామా యిచ్చి పార్టీ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆలోచిస్తున్నట్లు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధి తెలియజేస్తున్నారు.

ముగ్గురు బర్మా మాజీ మంత్రుల విడుదల

రంగూన్, ఆగస్టు 9—బర్మా విప్లవ ప్రభుత్వం మాజీ మంత్రులు ముగ్గురిని నిన్న విడుదల చేసినట్లు బర్మా రేడియో ప్రకటించింది.

శేర్లు మణుగుల్లో సరకులపై ఒప్పందాలు

చట్టవిరుద్ధంగా పరిగణిస్తారు: మెట్రిక్ తూకాలు వాడాలట

ఢిల్లీ, ఆగస్టు 9—

వ్యాపార ఒడంబడికలకు సంబంధించిన అన్నిరకాల వ్యవహారాల్లో మెట్రిక్ తూనికలు, కొలతలు తప్ప సేర్లు, మణుగుల రూపంలో జరిగే ఒడంబడికలను చట్టవిరుద్ధంగా భావిస్తూ దండించాలని తూకాలు, మానికల ఉద్యోగుల సంఘ సమావేశంలో తీర్మానించుకున్నారు.

భారతదేశం మొత్తంపైన భవిష్యత్తులో మెట్రిక్ తూకాలను అమలుజరపాలని, సరకుల పరిమాణంకూడా భవిష్యత్తులో మెట్రిక్‌మానంలోనే తెలియచేస్తూ రావాలని కోరుతూ తీర్మానించారు. పాత పద్ధతులను అవలంబిస్తున్నవారిని చట్టరీత్యా దండించటానికి శిక్షాస్మృతిని బట్టి రూపొందించాలని తీర్మానించుకున్నారు.

ప్రస్తుతం చాలా ప్రాంతాలలో పాత పద్ధతులద్వారా కొలతలు, తూకాలు వున్నందున, వినియోగదార్లకు చాలా నష్టం కలుగుతున్నదనీ, ఈ నష్టాన్ని నిర్దిష్టం నివారించటానికి పై చర్య చాలా ప్రధానమైనదనీ తెలుస్తున్నది.

మెట్రిక్ తూకాలు, కొలతలకు సంబంధించినంత వరకూ తీసుకోవలసిన ప్రచార కార్యక్రమాలను గురించి కూడా చర్చలు జరిగినవి.

[illegible] వీణ

భాషకు మించిన మానవానుబంధం మరిలేదని శాస్త్రజ్ఞులు అంటారు.

ఆ భాషను ఎవరు ఎక్కడ, ఎలా సృష్టి చేశారో గాని, అందులో ఆ నలుగురూ ఒక్కటైపోయి [illegible] భావించారు.

తన మనసులో పొంగిపొరలే భావాలను తోడివారికి తెలియజెయ్యడం ఒకటి—

తన మనోభావాలపై వారిని మరలించుకోవడం రెండు—

ఈ రెండు ఆశయాలూ ఆ భాష తీరుస్తుంది.

ఎక్కడికక్కడ కొన్ని మానవ సముదాయాలు విడివిడిగా ఒకో భాషను మలచుకొన్నవో, తొలిగుంపే విడిపడిపడి కొద్దీ, మరో ప్రాంతంలో [illegible] ప్రత్యేకలక్షణం సంతరించుకొన్నకొద్దీ [illegible] వేర్పడ నారంభించినవో గట్టిగా చెప్పలేం.

కాని ఎలాగయినా ఎక్కడికక్కడ కొన్ని రూపొందటానికి, అవలు విడివిడిగానే రూపొందినా ఈ భాషలన్నీ అవి మాట్లాడే సంఘాలను ఒక్కటిగా ఉంచడంలో మాగొప్ప [illegible] నిర్వహిస్తాయి.

* * * *

భూ[illegible] మతాలూ, కులాలూ [illegible].

[illegible] ఉన్నాయి, ఎన్నిరకాల [illegible] ఎన్నిరకాల [illegible] ఒక భాష మాట్లాడేవారందరూ [illegible] సమానులుగా [illegible].

వారి వారి [illegible], చదువుసంధ్యలూ, [illegible] బట్టి కొన్ని మనుష్యుల [illegible] ప్రదేశాలలో [illegible].

అలా సంతరించుకొనిన [illegible] కొన్ని [illegible] ఒక గాటిని కట్టివేసిన [illegible] అంటగట్టడం [illegible] తెలియదు.

తూర్పు పాకిస్తాన్‌లోని బెంగాలీ [illegible] మహమ్మద్ [illegible] ఆ [illegible].

పశ్చిమ బెంగాల్‌లోని [illegible] వంగభాష [illegible].

అవి [illegible] భాష [illegible] అలా అయిపోయినట్లు.

[illegible] ప్రాయశ్చిత్తం [illegible] తూర్పు పాకిస్తాన్ బెంగాలీ భాష [illegible].

అలా చెయ్యాల్సి [illegible] అలా వ్యక్తం చేశాడు.

* * * *

ఏ [illegible] ఆయా విషయాలు [illegible] సందర్భంలో ఆయా [illegible] పంబంధించిన [illegible] ఉన్నవి.

అంతేకాని [illegible] భాష [illegible] పొరపాటు?

నిజమే [illegible] కొన్ని [illegible] పదజాలాలు, కొన్ని పదబంధాలూ [illegible] పూర్వ వాసనతో గుబాళించవచ్చు.

కాని వాని ఉద్దేశ్యం, వాని వ్యంగ్యం పైన [illegible] ఆయా మతాలకో వానికో కట్టుబడి [illegible] వాదించారు. [illegible] అనుకొండి. అందుకు వందికేశ్వర పూజో అదో [illegible] ప్రారంభించారు [illegible].

అలాంటివే శరతభాష్యాలాంటివి.

ఇంకా సమిధలూ, యజ్ఞాలూ, బలులూ [illegible] మాటలకూ, నైవేద్యం; కైంకర్యం లాంటి పదాలకూ ఏదో ఒక విధమైన మత వాసన ఉన్నా అవి ఆ మతాలకు దత్తం కావు. వాని రంగూ, రుచీ, వాసనా పూర్తిగా మామూలు [illegible] మారిపోతాయికదా!

వాని పుట్టుపూర్వోత్తరాలు చూచేవారికి [illegible] ఆయా సందర్భాలలో ఉన్నట్లనిపిస్తాయి, వానికి విశ్వ వ్యవహారంలో ఆ వాసనే లభించిందే?

[illegible] సంపుటిలో ఉన్నా, [illegible] జాగీర్ మాలు ఉన్నా—అవి రెండు రెండు రకాల సంస్కృతి వాసనలతో పరస్పర సంబంధం లేకుండా వేసినవే.

అయినా ఆ వస్తుంకా[illegible] వారికైనా వాటి గొంతును వేరుగా వినిపించి, వారి మనసుల్లో ఏదో భావం [illegible] కల్పిస్తూనే ఉంటాయి!

* * * *

కం[illegible] కిరీటంలాంటి మాటలను ఆ మతి సంబంధం [illegible] వాడుతూనే ఉన్నారు, వారికేదో ఒక నావ ద్యోతకం అవుతూ ఉన్నది.

కంటక కిరీటధారి మహాశిశువు మాట దత్తం అయిపోయిందా?

[illegible] ఒక మతంవారే వాడాలి ఉన్నదా?

[illegible] అయినాటికిదే అంకితమైపోవాలా? గ్రహవారం, కర్త పద్యరాలా అంతేకదా!

ముఖ్యంగా ఆయా భాషలలో, ఎక్కువ సాహిత్యాది ప్రక్రియలలో పనిచేసిన ఎక్కువమందికి చెందిన మాటలు కొన్ని [illegible] ఉపయోగిస్తారు. అంతమాత్రంతో అవి వారివే కావు.

సికే, బుల్‌బుల్‌లాంటి పేర్లు ఇక్కడికి ఏను [illegible].

రానురాను వివిధ ప్రాంతాల సాహిత్య సంస్కృతీ వాసనలు ఎటుమూలలకూ గుబాళి[illegible], అక్కడక్కడా ఆయా ప్రత్యేక [illegible] వేసిన పదాలు [illegible] అందరికీ ఆయా ఉద్దీప్తార్థాను [illegible] కల్పించాలన్నా విధిన్న ప్రాంతాలనూ [illegible].

వాటి యోగార్థాలంతా, కేవలం రూఢ్యర్థమే స్ఫురింపజేయడమూ స్ఫురింపజేస్తాయి.

వాటిని చూచి ఆయా భాషలకూ మతాలూ, [illegible] అంటగట్టి మనం చెడిపడి, చెడుచున్నది చాలక ఆ భాషలనూ మతం ఖప్పించి, వినటానికి ద్వేషించినట్లు వానిని ద్వేషించి, వానిని మన స్థాయికి గొనిపోవడం ఎవరికి మంచిది?

ఎందుకంటే వెర్రి ఆలోచనలు మనలో పొటమరిల్లుతున్నాయో దైవానికెరుక!

—విశ్వర్షి

చెవిటివారికి శుభవార్త

మిక్కిలి చౌకైన మా వినికిడి సాధనం రు. 210/-ల లోపు ఖరీదు అవుతుంది. స్పెక్టికిల్ హియరింగ్ ఎయిడ్స్, సైంటిఫిక్ ఫిట్టింగులు.

మిక్కిలి నవీనమైన స్పెక్టికిల్ ఎయిడ్స్, చెవి వెనుక ఎయిడ్స్, ఇతర ట్రాన్సిస్టర్ నమూనాలతో మీ వినికిడి సమస్యలను అధిగమించండి. మా వినికిడి సాధన సలహాదారు శ్రీ వి. వి. రమణ 1963 ఆగస్టు 9, 10, 11, 12, 13 తేదీలను హైదరాబాద్‌లో ఉంటారు. వీరిని నియో మైనూర్ కఫె, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, హైదరాబాద్‌నందు కలుసుకోనండి. మీ వినికిడి లోపాలను పరీక్షించటానికి వీరివద్ద ఆడియోమీటర్ ఒకటి ఉన్నది. ఇంకా వివిధమైన వినికిడి సాధనాలు ఉన్నవి. వీటి ఉపయోగాన్ని విరూపించి చూపి మీకు సరిగ్గా అమిరే రకం సాధనాన్ని వీరు మీకు తెల్పగలరు.

మాడరన్ రేడియో కంపెనీ,
మద్రాసు-10.

3వ ప్రణాళిక పథకాలకు అదనపు మంజూర్లు

ప్రణాళికా మండలి సిఫార్సుచేసే సూచనలు

ఢిల్లీ, ఆగస్టు 9—

తృతీయ ప్రణాళికకు సంబంధించిన విద్యుచ్ఛక్తి, రవాణా పథకాలపై అదనంగా మరికొంత ధనాన్ని కేటాయించాలని కేంద్ర ప్రణాళికామండలి సిఫార్సు చేయనున్నట్లు తెలుస్తున్నది.

నిన్న ప్రణాళికామండలి సమావేశం ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షతన జరిగింది. దేశంలోని కీలక పరిశ్రమలు, వాటికి అవసరమైన పెట్టుబడులు, ముడిసరకులు లదితర అంశాలపై సమగ్రంగా చర్చలు సాగినవి. తృతీయ ప్రణాళికా చర్చలు జరుగకపోయినా, ప్రణాళికా మండలి వైఖరి చూస్తే విద్యుచ్ఛక్తి రవాణా పథకాలకు అదనపు వద్దతి కేటాయింపు జరుగవచ్చునన్న భావం అర్థమవుతున్నది. పై రెండు రకాల పథకాలకు కొద్దిపాటి ఖర్చుతో త్వరగా అంచనాలను స్థాపించటానికి వీలు ఉన్నదట.

తృతీయ ప్రణాళికాంతానికి 125 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగలమని ప్రణాళికా మండలి వారు ఆశాభావాన్ని వ్యక్తపరిచింది. ఇందుకు రూ. 1089 కోట్ల కేటాయించటం జరిగింది. ఈ ఉత్పత్తి అంచనాలను 130 లక్షల కిలోవాట్లకు పెంచాలని సంకల్పించాయి. కాని ఇతర పథకాలు దెబ్బతినే ప్రమాదం వున్నదన్నందున తిరిగి పై ప్రతిపాదనలను ఉపసంహరించుకొన్నారు.

రైల్వే శాఖకు సంబంధించిన అన్ని రకాల నిర్మాణ పనులు యథావిధిగా సకాలంలో పూర్తి చేయటం జరుగుతుందని ప్రణాళికా మండలి తెలియజేసింది. దేశంలో బొగ్గు సరఫరా పరిస్థితి కూడా కొంత సంతృప్తికరంగానే ఉన్నది. తృతీయ ప్రణాళికాంతానికి బొగ్గు ఉత్పత్తి 920 లక్షల టన్నులకు పెరుగగలదు.

ప్రస్తుత ప్రణాళికా మండలి వైఖరి బట్టి చూస్తే కీలక పరిశ్రమలకు సంబంధించిన అంచనాలలో ఏ పద్దుగాని తగ్గించటం జరుగదని దృఢంగా తెలుస్తున్నది.

రాబోవు పార్లమెంటు సమావేశాలలో తృతీయ ప్రణాళికా అభివృద్ధి నిగురించి చర్చలు జరుగనున్నవి. ఈ విషయం పై సెప్టెంబర్ 2,3 న రాజ్యసభలోనూ, సెప్టెంబర్ 16,17న లోకసభలోనూ చర్చలు జరుగగలవు.

భారత ఆయుధశక్తి వృద్ధిపై పాక్ వైఖరి

అమెరికా పరిశీలనలో ఉన్నదని రాయబారి ప్రకటన

కరాచి, ఆగస్టు 9— కరాచీలోని అమెరికా రాయబారి శ్రీ వాల్టర్ పి. మెక్కొనాట్ నిన్న క్వెట్టాలో పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, భారత చైనా దేశాల మధ్య యుద్ధం సంభవించదని తన ప్రభుత్వం ఆశిస్తున్నట్లు చెప్పారు.

భారతదేశంలో బ్రహ్మాండంగా ఆయుధాలను నిల్వచేస్తున్న విషయమై పాకిస్తాన్ అసమ్మతి ఏమైందని ఒక విలేఖరి ప్రశ్నించగా, అమెరికా ప్రభుత్వం పరిస్థితిలోని హెచ్చు తగ్గులను పరిశీలిస్తున్నట్లు రాయబారి చెప్పారు. అలాంటి తేడాలేకుండా సమస్థాయిని కాపాడేందుకు తన ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కూడాచెప్పారు.

కాశ్మీర్ తగాదాపై మధ్యవర్తిత్వం విషయమై బ్రిటన్—అమెరికాలు సూచించిన మధ్యవర్తిత్వ ప్రతిపాదనలోని కొన్ని అంశాలపై పాకిస్తాన్ ప్రభుత్వం కోరిన స్పష్టీకరణలు అమెరికా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు శ్రీ మెక్కొనాట్ వివరించారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారంలో ఉత్తమోత్తమంగా సహాయపడడం ఎట్లా అని కూడా అమెరికా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

బుధవారం తను అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ జరిపిన సమావేశం విషయమై, ఉభయులకు సంబంధించిన వ్యవహారాలను గురించి చర్చించడంకోసం అప్పుడప్పుడూ జరిగే సమావేశాలలో అది ఒకటని రాయబారి అన్నారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు

13 మంది సభ్యుల రాజీనామా

భోపాల్, ఆగస్టు 8—మధ్యప్రదేశ్ కాంగ్రెసు తాత్కాలిక సంఘ సభ్యులు 13 మంది సమావేశకర్త శ్రీ రామేశ్వర దయాల్‌తో అభిప్రాయ భేదాలవల్ల రాజీనామా ఇచ్చారు.

వారిలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాస్‌నాథ్‌కట్జూ, రాష్ట్ర మంత్రులు నలుగురు పార్లమెంటు సభ్యుడు శ్రీ అమరసింగ్ సెగల్ కూడా ఉన్నారు.

శ్రీ సెగల్ ఇటీవల రాష్ట్రంలో 26 కాంగ్రెసు మండలాల ఏర్పాటుపై ఒక నివేదిక సమర్పించారు.

వీరు తమ రాజీనామా పత్రాలను కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి పంపిస్తూ ప్రస్తుతం సాగుతున్న పరిస్థితులలో తామిక తాత్కాలిక సంఘ సభ్యులుగా వ్యవహరించలేమని చెప్పినట్లు కూడా తెలియవచ్చినది.

గత ఫిబ్రవరిలో ప్రదేశ్‌కాంగ్రెసు తాత్కాలిక సంఘం ఏర్పడింది.

గత నాలుగు నెలల్లో సంఘ సమావేశం జరగ లేదు. జిల్లా కాంగ్రెసు సంఘాలను గురించి పునః చర్చించే నిమిత్తం నిన్న సమావేశమైనప్పుడు విభేదాలు చరమస్థాయి అందుకున్నవి. ముఖ్యమంత్రి శ్రీ బి. ఏ. మండ్లోయ్ తీర్మానాన్ని ఉద్రేకపూరితమైన చర్చానంతరం ఆమోదించారు.

ఇదే విషయంపై వ్యాయశాఖ మంత్రి డా: శంకర్ దయాళ్‌శర్మ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అధ్యక్షస్థానంలో ఉన్న సమావేశకర్త తిరస్కరించారు.

డా: శర్మ మద్దతుదార్లు అందుకు ఆక్షేపణ తెలియజేశారు.

వారు తమ భిన్నాభిప్రాయ పత్రాన్ని అందజేస్తూ దానిని ఆమోదించిన తీర్మానంతోపాటు అఖిలభారత కాంగ్రెసుకు అందచేయాలని కోరారు.

ముఖ్యమంత్రి తీర్మానాన్ని వేగిరపాటుతో ఆమోదించినట్లు అసంతృప్త వర్గీయులు ఫిర్యాదు చేశారు. ఆ తీర్మానం అఖిలభారత కాంగ్రెసు ఆదేశాన్ని ఉల్లంఘించడం అవుతుందని కూడా చెప్పారు. సమావేశకర్త నియంతృత్వ ధోరణిని నిరసించారు.

దక్షిణ రాష్ట్రాలలో గోధుమకూడా పంపిణీ చేయాలని కేంద్రసూచనలు

బియ్యం కొరత సర్దుబాటుకు మార్గం

ఢిల్లీ, ఆగస్టు 9—

దేశంలో బియ్యం కొరత చాల వరకూ తగ్గటానికి పంజాబు, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ మినహాయించి మిగత అన్ని ప్రాంతాలలోనూ బియ్యంతో పాటు గోధుమలుకూడా సరఫరా చేయాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఒక సూచన చేసింది.

ఈ పద్ధతిని అమలు జరపటానికి అవసరమైన గోధుమను వివిధ రాష్ట్రాలకు పంపిణీ చేస్తామని కేంద్రం హామీ యిచ్చింది. ఈ ఏడు ప్రపంచంలో వరిసాగు చాలావరకూ సన్నగిల్లటమే కాకుండా, మన ప్రభుత్వ విదేశీ మారక ద్రవ్య వసతులు కూడా చాల బలహీనమై వున్నందున హెచ్చుగా బియ్యాన్ని దిగుమతి చేసుకొనే అవకాశం కన్పించ లేదు. ఈ కారణంగా బియ్యాన్ని ఎక్కువగా వాడే ప్రాంతాలలో గోధుమ వాడకం ప్రచారంలోనికి తీసుకురావాలని తీర్మానించారు.

గోధుమ పంపిణీ విషయంలో రాష్ట్రాలకు అవసరమైన సరకును పంపిణీ చేయటానికి కేంద్రంవద్ద కావలసినంత సరకు నిల్వవున్నదట.

ఇటువంటి సూచనలను కేంద్రం ఇదివరకే వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిందని, కొన్ని రాష్ట్రాలలో ఇందుకు తగుచర్యలు తీసుకోవటం జరిగిందని తెలుస్తున్నది.

భోపాల్‌లో ఆంధ్ర విజ్ఞాన సమితి

భోపాల్, ఆగస్టు 9— భోపాల్‌లో ఆంధ్ర విజ్ఞాన సమితి 1959లో స్థాపించారు. అప్పటికి ఇక్కడ తెలుగువారు సుమారు పలుబది మంది మాత్రమే ఉండేవారు. భారీ విద్యుత్ పరికరాల కర్మాగారంతోపాటు ఆంధ్ర సోదరుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం ఇక్కడ ఆంధ్రులు సుమారు నాలుగు వందల పైబడి ఉన్నారు.

ప్రతి సంవత్సరం సభ్యులు నాటక, నాట్య, గాన ఇత్యాది వివిధ వినోద విజ్ఞానదాయక కార్యక్రమాలు జరుపుతున్నారు. శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గాన కచేరి కూచిపూడివారి భామకలాపం కూడా జరిపించారు. 'బంగారుసంకెళ్లు', 'వరుసదాత' అనే రెండు నాటికలు వేశారు. రెండవ నాటికలో శ్రీ జి. జగన్మోహనరావు ఐ. ఏ. ఎస్. (మధ్యప్రదేశ్ జనాభా లెక్కల సూపరింటెండెంటు) పాల్గొని తమ నటనా చాతుర్యంచే ప్రేక్షకులను ఆనందింపజేశారు. టికెట్లతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఖర్చులుపోగా వచ్చిన రు. 625ను, జాతీయ రక్షణ నిధికి సమర్పించారు. 1963—64కు ఈ దిగువ వారు క్రొత్త కార్యనిర్వాహక సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు : శ్రీ మాడభూషి వెంకటకృష్ణమాచార్యులు (అధ్యక్షుడు), శ్రీ కె. వి. సుబ్బారావు) ఉపాధ్యక్షుడు), శ్రీ పైడా రామలింగేశ్వరరావు (కార్యదర్శి), శ్రీ బి. ప్రభాకరమూర్తి, శ్రీ వెలువోలు నారాయణరావు (సంయుక్త కార్యదర్శులు), శ్రీ ఎస్. సాంబమూర్తి (కోశాధికారి). సభ్యులు: శ్రీ పి. చంద్రశేఖరరెడ్డి, శ్రీ కె. జయన్న, శ్రీ సరిమెళ్ల ప్రభాకరరావు, శ్రీ బలభద్రుని రామారావు, శ్రీ జి. ధృవుడు, శ్రీ డి. మోహనరావు, శ్రీ ఎస్.కృష్ణమూర్తి, శ్రీ చందనరాధాకృష్ణమూర్తి.

హైటీ అంతర్యుద్ధం

ప్రవాససైన్య విప్లవకారులు 27 మంది పట్టుబాటు

పోర్టు ఆప్రిన్సు, ఆగస్టు 8— హైటీ ద్వీప ఈశాన్యభాగంలో ప్రవాస విప్లవ సైన్యాలతో ప్రభుత్వ సైన్యాలు పోరాడి 27 మంది ప్రవాస సైనికులను ఖైదీలుగా పట్టుకున్నట్లు, విప్లవ సైన్యాలను వెనక్కు తరిమివేసినట్లు ఇక్కడ అధికార వర్గాల అనుయాయుల వల్ల తెలుస్తున్నది. ప్రభుత్వ సైన్యాల విజయ విషయం త్వరలోనే అధికార ప్రకటన జరుగనున్నట్లు తెలుస్తున్నది. రాజధానిలో ఏవిధ సంక్షోభం లేకుండా అంతా ప్రశాంతంగా ఉన్నది.

న్యూయార్కుకు అందిన వార్తల వల్ల విప్లవ సైన్యాలు రాజధానికి 90 మైళ్ల దూరంలో ముందుకు సాగివస్తున్నట్లు తెలుస్తున్నది.

సోమవారం హైటీ ద్వీపంలో ప్రవేశించిన 300 మంది విప్లవ సైనికులు కాప్‌హైటీకి గల మార్గాలన్నిటినీ నిరోధించి వేశారని తెలుస్తున్నది. అంతకు ముందు ఈ పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నట్లుగా హైటీ ప్రవాస సైన్యాల ప్రతినిధి కార్లోస్ హోసె న్యూయార్క్‌లో ప్రకటించారు.

హైటీ అధ్యక్షుడు డువాలియర్, 150 మంది సైనికులను విప్లవకారులను ఐచివేసేందుకై పంపినట్లు న్యూయార్క్ రేడియో ప్రకటించింది.

డొమినికన్ రిపబ్లిక్ ప్రభుత్వ ప్రోద్బలంతో అచట నుంచే ఈ విప్లవం ప్రారంభమయి సాగుతున్నదన్న హైటీ ప్రభుత్వ ఆరోపణను డొమినికన్ రిపబ్లిక్ ప్రభుత్వం ఖండించింది.

ఈ విషయం పరిశీలించటానికై కొలంబియా, చిలీ, ఈక్వెడార్, ఎల్‌శాల్వదార్ రాజ్యాల ప్రతినిధులు వల్లు గలిగిన ఒక పరిశీలక సంఘాన్ని అమెరికన్ రాజ్యాల సమావేశం ఏర్పరిచింది.

కాన్పూర్‌లో రవాణా విమానాల ఉత్పత్తి విభాగం

రక్షణశాఖ ఉపయోగించుకొనడం లేదని విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 9—

ఆవ్రో 748 రవాణా విమానాలు తయారుచేసే కాన్పూరు డిపోను నిర్వహణాధిష్ఠానం నుంచి తొలగించారు.

నిర్వహణాధిష్ఠానం కేంద్ర కార్యాలయాన్ని అప్పుడే కాన్పూర్‌నుంచి నాగపూర్‌కు బదిలీ చేశారు.

ఈ డిపోను ప్రభుత్వ రంగంలో లిమిటెడ్ కంపెనీగా మార్చాలని కేంద్ర మంత్రి మండలి ఆరు వారాల క్రిందటనే నిశ్చయించినప్పటికీ కంపెనీని రిజిస్టరు చేయడానికై ఇంతవరకూ ఎటువంటి చర్యలు తీసుకొనడం జరగలేదు.

ఆవ్రో 748 రవాణా విమానాలు 29 తయారు చేయాలను నిశ్చయం జరిగినప్పటికీ రక్షణశాఖ విమానాలకోసం బేరం ఇవ్వలేదు.

డిపోలో అప్పుడే మూడవ ఆవ్రో 748 రవాణా విమానం తయారీ పూర్తి అయినది. ఆగస్టు 25 న ప్రయాణానికి సిద్ధమవుతుంది.

డిపోలో కంపెనీగా మార్చడంలో ఆలస్యాన్ని, చైనా తిరిగి దాడిచేసే ప్రమాద పరిస్థితిలో రక్షణశాఖ ఈడిపోవల్ల ఉపయోగం పొందే ప్రయత్నాలు చేయకపోవడాన్నీ పార్లమెంటు సభ్యుడు శ్రీ అర్జున్ అరోరా విమర్శించారు.

అమెరికా నీగ్రోలకు చైనా మద్దతు

పెకింగ్, ఆగస్టు 9— అమెరికాలో జాతి విచక్షణను వ్యతిరేకించడానికై ప్రపంచంలోని ప్రజలు ఏకం కావాలని కమ్యూనిస్టు చైనాలోని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు మావో సెటుంగ్ కోరినట్లు "నవచైనా" వార్తా సంస్థ తెలియజేసింది.

నిన్న ఇక్కడ ఆఫ్రికానుండి వచ్చిన అతిథుల గౌరవార్థం జరిగిన సభలో ప్రసంగిస్తూ మావోసెటుంగ్, అమెరికాలో జాతివిచక్షణకు వ్యతిరేకంగా, స్వేచ్ఛకోసం, సమాన హక్కులకోసం అక్కడి నీగ్రోలు కొనసాగిస్తున్న పోరాటానికి చైనా సంపూర్ణమైన మద్దతునిస్తున్నదని కూడా ప్రకటించారు.

సమాన హక్కులకోసం పోరాడుతున్న నీగ్రోలను అమెరికాలో కెన్నడీ ప్రభుత్వం శిక్షిస్తున్నదని నిందిస్తూ, "నీగ్రోలపై అమెరికా సామ్రాజ్యవాదులు కొనసాగిస్తున్న ఈ నియంతృత్వ చర్యలు అమెరికాలోని మహాగొప్పగా చెప్పుకునే ప్రజాస్వామ్య, స్వాతంత్ర్యాల విజస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నాయి" అని కూడా మావో చెప్పారు.

"విదేశాలలో అమెరికా కొనసాగిస్తున్న అభివృద్ధి నిరోధక దురాక్రమణ విధానాల అంతరార్థాన్నికూడా ఈ చర్యలు వెల్లడి చెస్తున్నాయి."

"న్యాయమైన తమ పోరాటంలో అమెరికా నీగ్రోలు ప్రపంచంలోని ప్రజలలో నూటికి 90 మంది మద్దతును పొందుతూ ఘనవిజయాన్ని చేపట్టగలరు."

"నీగ్రోలను బానిసలుగా చేస్తూ, బానిసవ్యాపారాన్ని కొనసాగించడంతోపాటు అనర్థదాయకమైన వలసవాద, సామ్రాజ్యవాదాలు పెచ్చు పెరిగాయి. నీగ్రోలుపూర్తిగా విజ్ఞానాన్ని పొందగానే ఇవి అన్నీ తప్పకుండా అంతమొందడం జరుగుతుంది" అని కూడా మావోచెప్పారు.

మాస్కో రేడియోలో అశ్లీలపు పాటలు

అదేతరంగంపై దొంగ రేడియో కేంద్ర ప్రసారం

మాస్కో, ఆగస్టు 9—మాస్కోకు దక్షిణంగా వున్న దసుల పేట 'ఖాలా'పరివాసులు మాస్కో రేడియో 'ట్యూన్'చేసే టప్పటికి, కక్కిరయి పాటలు, బూతులు, బూతుపాటలు ప్రతిరాత్రి వినబడసాగేటప్పటికి టులావాసులు దిగ్భ్రమతో అసహ్యపడసాగారట.

మాస్కో రేడియో ప్రసారం చేసే తరంగానికు (మాస్కో రేడియోకు కాదు) ట్యూన్ చేయటంతో ఈ పాటలు వినిపించ సాగాయట. "స్వయంరాజా స్వయంరాణి" అని చెప్పుకొనే ఒక యువక రష్యన్ ముఠా ఈ ప్రసారాలు ఒక కేంద్రం నుంచి సాగిస్తూ వచ్చారట. పురజనుల పోలీసులకు తెల్పగా పోలీసులు ముగ్గురు యువకులను అరెస్టు చేసి, న్యాయస్థానానికి తీసుకుపోయి జుల్మానాలు విధించారని 'సోవియట్ రష్యా' పత్రిక నిన్న తెల్పింది.

ఆగస్టు 31 కి ఉత్తర బోర్నియోకు స్వాతంత్ర్యం

శాసనమండలి తీర్మానం

ఎస్సెల్సన్, ఆగస్టు 9—మలయాసియా సమాఖ్య ఏర్పాటు అయినా కాకపోయినా ఆగస్టు 31 నాటికి ఉత్తరబోర్నియోకు స్వాతంత్ర్యం ఇచ్చితీరాలని కొత్తగా ఏర్పడిన ఉత్తరబోర్నియో శాసనసభ (సభ) నిన్న ఏకగ్రీవంగా తీర్మానించింది.

కొత్తగా ఎన్నిక అయి నిన్న ప్రమాణస్వీకారం చేసిన 16 మంది శాసనసభ్యులు మలయాసియాలో చేరాలనీ, సమితి నిబంధనావళి రీత్యా స్వయంనిర్ణయాధికారం ఉండాలనీ శాసనసభ అంతకుముందు చేసిన నిర్ణయాన్ని తిరిగి బలపరచారు.

గత వారం మలయా, ఫిలిప్పైన్స్, ఇండొనీషియాల సమావేశంలో ఉత్తర బోర్నియోలో సమితి ఆధ్వర్యం క్రింద జనవాక్య సేకరణ కోరి ఉన్నారు.

వేగులనేరంపై దంపతులకుశిక్ష

కార్ల్స్‌రూహి, ఆగస్టు 9—పశ్చిమ జర్మని కార్ల్స్‌రూహె ఫెడరల్ న్యాయస్థానం నిన్న గెర్‌హార్ట్ బ్లాంచ్ (39 సం) అతని భార్య ఇంజ్ బ్లాంచ్ (30 సం)లు వేగుల చర్యలో పాల్గొని తూర్పు జర్మనికి జర్మనీలోని అమెరికన్ సైనిక స్థావరాల సైనిక స్థావరాల రహస్యాలను అందించారు నేరంపై విచారించి, గెర్ హార్ట్‌కు మూడు సంవత్సరాలు, ఇంజ్‌కు ఒక సంవత్సరం ఖైదు శిక్షలు విధించారు. గెర్ హార్ట్ భార్య ఇంజ్ రహస్య పత్రాలను లిపి తెలుసుకొని అర్థం చెప్పటంలో భర్తకు తోడ్పడినదన్న నేరంపై శిక్ష విధించారు. ఈ దంపతులు వేగులవారన్న అనుమానంపై గత నవంబరు 19 న పశ్చిమ జర్మనీలో అరెస్టు అయారు.

5 వైద్యశాలలకు ఒకే వైద్యుడు!

నగరి, ఆగస్టు 9—పుత్తూరు తాలూకాలో వైద్యశాలలకు వైద్యులు లేనందువలన ప్రజలు బాధ పడుతున్నారు. నగరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శ్రీ శ్రీనాథ్ పుత్తూరు ప్రభుత్వ వైద్యశాలకు, సంచార వైద్యశాలకు, కార్వేటి నగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కమ్మపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులుగా ఉన్నారు.

అనగా ఐదు వైద్యశాలలకు ఒక వైద్యుడు. రాష్ట్ర జిల్లా స్థాయిలోవున్న అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు పంపుకొన్నా లాభం లేకపోతున్నదని ప్రజలు వివరిస్తున్నారు. (మ. వి.)

రాయలసీమలో శ్రీ లచ్చన్న పర్యటన

హైదరాబాదు, ఆగస్టు 8—రాయలసీమలో 3 రోజులు పర్యటించే నిమిత్తం రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న రేపు బొంబాయినుంచి ఆదోనికి బయలుదేరుతారు. వారు ఆగస్టు 10 న ఆదోని చేరుకొని ఆగస్టు 11 న ఉదయం గుంతకల్లుకు వెళ్ళుతారు. వారు ఎమ్మిగనూరు, అనంతపురం, ఉరవకొండ ప్రాంతాలను దర్శించి, ద్రోణాచలం, గుత్తి ప్రాంతాలలో పర్యటించిన తర్వాత కర్నూలు చేరుకొంటారు. ఆగస్టు 13 న హైదరాబాదుకు వస్తారు.

దొంగల ముఠా అరెస్టు

ఒక ఏడాదిగా తమిళ కేరళ రాష్ట్రాలలో దోపిడీలు

మధుర, ఆగస్టు 9—ఒక ఏడాదిగా తమిళ, కేరళరాష్ట్రాలలో బందిపోటు దొంగతనాలు జరుపుతూ వచ్చిన అంతర్రాష్ట్ర బందిపోటు ముఠాలో ఐదుగురిని ఉసిలంపట్టి పోలీసులు ఆగస్టు 6 వ తేదీన అరెస్టు చేశారు.

ఇద్దరు స్త్రీలతోసహా మొత్తం 17 మంది దొంగలున్న ఈ జట్టు, మధురజిల్లా, కేరళలలో మున్నార్ లోనూ 1962, 63 లలో వరుసగా బందిపోటు దొంగతనాలు, ఇంటి దొంగతనాలూ చేస్తూ వచ్చారని పోలీసులు చెప్తున్నారు.

బిందెలు తప్పేలాలు మొదలైన గృహ పరికరాలు దాదాపు నాల్గువేల రూపాయల మేలుగల దొంగలు దాచిన వస్తువులు అరెస్టయినవారు చెప్పిన చోట్ల వెదుకగా పోలీసులకు లభించినట.

గఫార్‌ఖాన్‌నువెంటనే విడుదల చేయాలి

తూర్పు పాకిస్తాన్ రాజకీయ నాయకుల సంయుక్త ప్రకటన

ఢక్కా, ఆగస్టు 8—పశ్చిమ పాకిస్తాన్‌లో నిర్బంధంలో ఉన్న ఖాన్ అబ్దుల్‌గఫార్‌ఖాన్‌ను వెంటనే విడుదల చేయాలని తూర్పు పాకిస్తాన్‌కు చెందిన ఆరుగురు రాజకీయ నాయకులు గట్టిగా కోరారు. వీరిలో ఒక మాజీ ముఖ్యమంత్రి కూడా ఉన్నారు. వీరు నిన్నరాత్రి ఒక సంయుక్త ప్రకటన చేశారు.

1958 అక్టోబరులో ప్రజాస్వామ్యం కూలిపోయిన నాటినుంచి గఫార్‌ఖాన్, ఇంకా పెక్కుమంది ఇతర రాజకీయ నిర్బంధితులు కారాగారవాసం అనుభవిస్తున్నారని, అయూబ్‌ఖాన్ ప్రభుత్వం ప్రజల స్వాతంత్ర్యాన్ని కాలదన్నుతున్నదని వారు ప్రకటనలో పేర్కొన్నారు. ఇకముందు గఫార్‌ఖాన్‌కు ఏదైనా సంభవిస్తే దాని బాధ్యత అంతా అయూబ్ ప్రభుత్వానిదే అవుతుందని కూడా వారు పేర్కొనారు. గఫార్‌ఖాన్ అనారోగ్యంవల్ల వారు ఆందోళన ప్రకటించారు.

గఫార్‌ఖాన్ నిరశన వ్రతం

రావల్పిండి, ఆగస్టు 7—రెడ్‌షర్టు నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ ముల్తాన్‌లోని నిస్పార్ ఆస్పత్రిలో చికిత్సకై మార్చకముందే లాహోర్ సెంట్రల్ జైలులో, ఆగస్టు 3 నుంచి 5 వరకు మూడు రోజులని రశనవ్రతం అవలంబించినట్లు నిన్న పాకిస్తాన్ అసెంబ్లీలో అంతరంగిక మంత్రి హబీబుల్లాఖాన్ అంగీకరించారు. ఇప్పుడు తిరిగి గఫార్‌ఖాన్ నిరసనవ్రతం మానివేసినట్లు తెలిపారు.

భావేకు 300 గ్రామాల దానం

పశ్చిమ బెంగాల్ పర్యటనలో రు.60లక్షలవిలువభూమిలభ్యం

కలకత్తా, ఆగస్టు 9—ఆచార్య వినోబా భావే పశ్చిమ బెంగాల్‌లో పర్యటించిన పది నెలల్లో 300 గ్రామాలు గ్రామదానంగానూ, 60 లక్షల రూపాయలు విలువచేసే భూములు వేరే భూదానంగానూ లభించినట్లు ఇక్కడి సర్వోదయ కార్యాలయం ప్రకటించింది.

కలకత్తాలో ఒక మూడంతస్తుల మేడ కూడా ఆచార్య భావేకు దానంగా యిచ్చారు.

వినోబాజీ 1962 సెప్టెంబరు 21 న ఈ రాష్ట్రంలో పాదయాత్ర ప్రారంభించారు. పది నెలల పందొమ్మిది రోజుల బెంగాలులో పర్యటన అనంతరం రేపు (ఆగస్టు 10 న) బీహార్‌రాష్ట్రం చేసుకొంటారు. అక్కడ మూడు రోజులు పాదయాత్ర సాగించి ఆగస్టు 13 న ఒరిస్సారాష్ట్రం ప్రవేశిస్తారు.

బ్రిటన్‌లో భారత యువజన పర్యటన

లండన్, ఆగస్టు 9— భారత యువజన సంఘాల నాయకులు నల్గురు కామన్వెల్తు సంబంధాల శాఖ ఆహ్వానంపై నిన్నటినుండి నాల్గువారాలపాటు బ్రిటన్‌లో పర్యటిస్తున్నారు.

భారతీయ యూత్ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు, ప్రస్తుతం ఢిల్లీ కార్పొరేషన్ స్థాయీ సంఘ అధ్యక్షుడు అయిన శ్రీ బ్రిజ్ మోహన్, రాజస్థాన్ శాసనసభలో ముఖ్యవిప్ శ్రీ హరిదేవ్ జోషీ, ఒరిస్సా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సంతోష్, కుమార్ సాహు, అఖిల భారత పంచాయతీ సంఘ సభ్యుడు శ్రీ ఇంటూభాయ్ పటుర్భాయ్ పటేల్‌లను నల్గురిని బ్రిటన్‌లో యువజన సంఘాలు, రాజకీయ పక్షాలు వ్యవహరించే విధానాలు పరిశీలించేందుకై బ్రిటిష్ కామన్వెల్తు సంబంధశాఖ ఆహ్వానించింది.

సముద్రంలో గాంధీ స్మారక చిహ్నం

బొంబాయి మెరైన్ డ్రైవ్ సమీపంలో

బొంబాయి, ఆగస్టు 8—బొంబాయిలో మెరైన్‌డ్రైవ్ సమీపంలో సముద్రంలో మహాత్మాగాంధీ బ్రహ్మాండమైన స్మారక చిహ్నాన్ని నెలకొల్పవలసిందిగా మహారాష్ట్ర ప్రభుత్వానికి ఒక పౌరసంఘం సూచించింది. ఈ సంఘానికి నాయకుడు కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్.

ఈ స్మారక చిహ్నానికి 27 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. సముద్రంలో 70 అడుగుల ఎత్తైన పీఠంపైన గాంధీజీ విగ్రహాన్ని నెలకొల్పుతారు.

న్యూయార్క్ నౌకాశ్రయం ద్వారంవద్ద లిబర్టీ విగ్రహం నెలకొల్పిన మాదిరిగా దీనిని నెలకొల్పుతారు.

కమలాపురం తాలూకా స్వర్ణకారులు

కమలాపురం, ఆగస్టు 9— బంగారు, వెండి పనివారు శ్రీ జి. వి. సుబ్బారెడ్డి (పంచాయతీ అధ్యక్షుడు) అధ్యక్షతన సభ జరిపారు. సభకు అన్ని గ్రామాల బంగారు, వెండి పనివారు వచ్చారు. తాలూకా సంఘం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు శ్రీ ఎస్. సి. కృష్ణమాచార్యులు, ఉపాధ్యక్షుడు శ్రీ గఫూర్‌ఖాన్, కార్యదర్శి శ్రీ ఎస్. జాఫర్‌హుసేన్, కోశాధికారి శ్రీపి. సుబ్బరాయుడు. సభ్యులు శ్రీయుతులు పి. రుస్తుంఖాన్, పల్లూరు మహబూబ్‌సాహెబ్, పల్లూరు ఖాశింసాహెబ్, బి. ఎన్. నరసింహులు, ఎస్. ఖాదర్ హుసేన్.

తాలూకా మొత్తంలో నూటయాభై మంది బంగారు, వెండి పనివారు ఉన్నారు. వారికి పనులు లేక బాధపడుచున్నారు. వారికి తగు విధంగా ప్రభుత్వం సహాయం చేయవలెనని కోరుతూ తీర్మానం చేశారు.

గుజరాత్ నగరాలలో దౌర్జన్య సంఘటనలు

హర్తాళ్ ఉద్యమ సందర్భంలో లాఠీ ప్రయోగాలు అరెస్టులు

అహమ్మదాబాద్, ఆగస్టు 9—నూతన్ మహా గుజరాత్ జనతా పరిషత్ విజ్ఞప్తి మేరకు నిన్న నగరంలో సార్వత్రిక హర్తాల్ జరిపిన సందర్భంగా రాళ్లు రువ్వుతుండిన వారిని చెదరగొట్టే నిమిత్తం పోలీసులు దాదాపు 6 చోట్ల ఒక మోస్తరుగా లాఠీలు ప్రయోగించారు.

ధరల పెరుగుదలను, మితిమీరిన పన్నులను, నిర్బంధపొదుపు పథకానికి మహా గుజరాత్ ఉద్యమ సందర్భంగా పోలీసులు కాల్పులలో మరణించిన వారికి స్మారక చిహ్నం నిర్మించడంలో ప్రభుత్వ ఉదాసీన వైఖరికి అసమ్మతిగా రాష్ట్రం అంతటా హర్తాళ్ జరపాలని పరిషత్ విజ్ఞప్తి చేసింది. ఒక కమ్యూనిస్టుపార్టీ వర్గం ఈ విజ్ఞప్తిని బలపరిచింది. మిగతా రాజకీయ పార్టీలు అన్నీ వ్యతిరేకించినవి.

నిన్న రాళ్లు రువ్వడంమూలాన ముగ్గురు పోలీసు ఉద్యోగులు, ఇద్దరు పోలీసు కానిస్టేబిల్లతో సహా మొత్తం 15 మంది గాయపడినట్లు పోలీసులు చెప్పారు. 60కి పైగా పురపాలక సంఘ బస్సుల గాజు తలుపులకు నష్టం కలిగింది. ఒక బస్సు కండక్టరుకు కూడా గాయాలు తగిలినవి.

నిన్న రాత్రివరకు మొత్తం 33 మందిని అరెస్టు చేశారు.

ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా నిన్న సాయంత్రం నగరంలోని ప్రధాన వ్యాపారకేంద్రంలో సందర్శించారు.

రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ వాసికోలాల్ ఫరేక్ పోలీసు అధికారుల ద్వారా పరిస్థితి గమనిస్తూ వచ్చారు. 90 నిముషాలసేపు నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు.

నిన్న నగరంలో రెండు ఊరేగింపులు జరిగినవి. ప్రజా సోషలిస్టు పార్టీ, పరిషత్ మెంబర్లు మాట్లాడటాని 'షహీద్' స్మారక సమితి' ఊరేగింపు ఉత్సవం జరిపింది. సాయంత్రం ఒక పరిషత్ నాయకత్వం ఆందోళనా కార్యక్రమంలో భాగంగా ఉత్సవం జరిపింది.

బరోడాలో స్థానిక కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి, ఇద్దరు పురపాలక సంఘ సభ్యులు ఇద్దరు కార్మిక సంఘ కార్యకర్తలతో సహా 15 మందిని అరెస్టుచేసినట్లు అచ్చటనుండి వార్తలు అందినవి

పగలు ప్రశాంతంగా గడిచిపోయినట్లు సాయంత్రం పరిషత్ బహిరంగ సభ వద్ద పోటా పోటీగా దౌర్జన్యం ప్రజ్వరిల్లినట్లు బరోడా జిల్లా పోలీసు సూపరింటెండెంటు తెలియచేశారు.

సభలో ప్రసంగిస్తుండిన నాయకులు, శాంతి భద్రతలకోసం నియమించిన పోలీసులు అప్పటినుండి వెళ్లిపోవాలని పట్టుపడ్తూ కోలాహలంతో ప్రజలు రెచ్చిపోయి పోలీసులమీద ప్రభుత్వ రవాణా బస్సులమీద రాళ్లు రువ్వినట్లు కూడా తెలియచేశారు. కొందరు పోలీసులకు, బస్సు ప్రయాణికులకు గాయాలు తగిలినవి. తర్వాత సభ విరమించారు.

నిన్న అహమ్మదాబాద్‌లో సబర్మతి నదీతీరంలో పరిషత్ ఏర్పాటుచేసిన బహిరంగసభలో, అహమ్మదాబాద్ ప్రజల సహకారానికి కృతజ్ఞత ప్రకటిస్తూ, పోలీసులచే లాఠీ ప్రయోగాలను ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు. హర్తాళ్ మొత్తంమీద జయప్రదం అయినట్లు పరిషత్ నాయకుడు శ్రీ ఇందూలాల్‌యాగ్నిక్ సభలో ప్రకటించారు.

రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ రసిక్‌లాల్‌పరీక్ ఒక విలేఖరితో మాట్లాడుతూ కొన్ని స్వల్ప సంఘటనలు మినహా బరోడా అహమ్మదాబాద్‌లో నిన్నటి హర్తాళ్ ప్రశాంతంగా గడిచిపోయినందుకు ప్రజలను అభినందించారు.

బాధగా అసహ్యంగా ఉండే తామరనుంచి బయటపడండి!

తామర వుండేచోట అమృతాంజన్‌వారి డెర్మల్ ఆయింట్‌మెంట్‌ని మర్దించి త్వరగా ఉపశమనం పొందండి. తామర భయంకరమైన అంటువ్యాధి. తామర తప్పినవారు వుపయోగించే దుస్తులు, తుండు గుడ్డ, సబ్బు మొదలైనవి వేడిగా వుండు కోవాలి. ఎక్కడైనా తామర వుందని తోస్తే వెంటనే అమృతాంజన్‌వారి డెర్మల్ తైలాన్ని మర్దించండి.

అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ తైలాన్ని పామిన కాళ్ళకూ, గజ్జి, దురద లకు కూడా వాడవచ్చు.

అమృతాంజన్ లిమిటెడ్ వారి **డెర్మల్ ఆయింట్‌మెంట్**

అమృతాంజన్ లిమిటెడ్
14/15, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ-1.

సీటా

మంచి ప్రెస్ బటన్‌లకు పెట్టిన పేరు

NITA

సీటా

మీరు విశ్వసించదగిన పేరు

మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్ర ప్రదేశ్‌లకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు : షా ధర్మచంద్ భీమాజీ
13, నారాయణముదలి వీధి. మద్రాసు-1

ఉత్పత్తిదారులు : సీడల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
కెట్టీ పోస్టు, నీలగిరి దక్షిణ ఇండియా.

SDMC-3 TE



ది కలకత్తా కెమికల్ కంపెనీ, లి. కలకత్తా-29.

దక్షిణ ఇండియా ఆఫీసు : 5/149 బ్రాడ్వే, మద్రాసు-1.

సురబల్లి కషాయ
జీవశక్తిని పునరుద్ధరించును.



సురబల్లి కషాయి, రక్తమును తిరిగి పునరుజ్జీవింపజేసి జీవశక్తిని, మరల చేకూర్చును. బలహీనతను పోగొట్టును. బల్యవలనగాని అధికశ్రమ వలనగాని, నీరసించిన వారికి గూడ అది మంచి పుష్టినిచ్చును.

సురబల్లి కషాయ



డి.కె. సేన్ అండ్ కంపెనీ ప్రైవేట్ లి.,
జబాకుసుం హౌస్, కలకత్తా—12.
KALPANA.C.K.S.78

బిన్నీవారి
సున్నితమైన టస్సూర్
చల్లగా, హాయిగా, గౌరవప్రదమైనవి

బిన్నీ సున్నితమైన టస్సూరులు చూడ్డానికి ఎంత అందమైనవో అంత మన్నేవి కూడా. ఇవి అనేక రంగులలోను తెలుపులోను కూడా లభిస్తాయి.

ఛాలావుకు ఈ బట్టలు 'కాన్‌ఫొరైజ్డ్' అనే మార్కు కలిగి ఉంటాయి. ఇది యు.ఎస్.ఎ.లో స్థాపితమైన మెస్సర్స్ క్లూయెట్ పీబాడీ & కంపెనీ రిజిస్టర్ ట్రేడు మార్కు. దీనిని ఉపయోగించుటకు మేము లైసెన్సు పొందినాము.

బి బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.
అగ్రహారం రోడ్డు, బెంగుళూరు 23 బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖ
JWT-BM-T-2236

రేడియో

(ఆదివారం, ఆగస్టు 11)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
అంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30, రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 మంగళవాద్యం, కార్యక్రమ వివరణ, 6—40 అం. వా., 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి (విజయవాడ నుండి రిలే), 7—45 రత్నాకర్‌వ్యాస్: పరోద్, 8—00 అం. వా., 8—15 దేశభక్తి పాటలు: ఎస్. చిత్తరంజన్: బృందం, 8—30 సుబద్ధ సంగీత్: ఎస్. ఆర్. గౌతం, 8—15 పిల్లలకు పాటలు (ఉర్దూ), 9—00 బచ్చోంకే లియే, మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సుగం సంగీత్, 2—10 ఉ. వా., 3—20 బాలవినోదం పిల్లల కార్యక్రమం, 3—00 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 నగరవాణి క్షేత్రయ్య పద పంపద గోష్ఠి, ఎంత ధన్యము స్తుతిపదం, సమర్పణ: పి. వీరయ్య చౌదరి, క్షేత్రయ్య పదాల ప్రభావం, డి. నరసరాజు, లక్ష్మలక్షణ సమన్వయం, జి. వి. సీతాపతి, సంగీత సాహిత్య సామరస్యం ఆరిగితే, హుస్సేని: పదం, ప్రా: విస్సా అప్పారావుతో పరిచయము సంగీతం: ఎస్. జనగన్నాథరావు, 7—00 తె. వా., 7—15 మెహ్‌ఫిల్—ఇ—షేర్: స్వీయకవిత (ఉర్దూ), 7—30 దేశభక్తి స్వామి వివేకానంద ప్రసంగం (హిందీ), 8—00 చిత్రసీమ, 8—45 రత్నాకర్ వ్యాస్: పరోద్, 9—00 అం. వా., 9—15 ఉ. వా., 9—45 కవితాగోష్ఠి (హిందీ, ఉర్దూ), (ఢిల్లీ నుండి రిలే), 10—30 అం. వా., 10—35 కవితాగోష్ఠి (ఢిల్లీ నుండి రిలే), 11—15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

89.42 మీటర్లలో ఉదయం: 8—20 మాలతి పద్మనాభరావు, మధ్యాహ్నం: 2—10 టి. ఎస్. రాజరత్నంపిళ్ళై: నాదస్వరం, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 క్షేత్రయ్య పదాలు: ఆకాశవాణి వాద్యగోష్ఠి, 9—25 విరామ సంగీతం, 10—15 నృత్య సంగీతం క్షేత్రయ్య పదాలు ఎన్. గోపాలరత్నం (విజయవాడ నుండి రిలే), 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 అం. వా., 6—45 భక్తిరంజని: కాళిదాసుని దేవీస్తుతి, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం, 7—45 త్యాగరాజ కృతి సమామ్నాయం, 8—00 అం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—30 పిలవల్లి పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12—30 అల్లంకోటేశ్వరరావు: గోటు వాద్యం, 1—00 రంగవల్లి (హైదరాబాదు నుండి రిలే), 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, 3—00 రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (హైదరాబాదు నుండి రిలే), సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 క్షేత్రయ్య పదాలు నేదునూరి కృష్ణమూర్తి, 8—40 క్షేత్రయ్య పదాలు నేదునూరి కృష్ణమూర్తి, 9—00 అం. వా., 10—15 నృత్య సంగీతం: ఎన్. గోపాలరత్నం, 10—30 అం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 ఈ మాసపుపాట, 7—30 చిత్రగానం, 8—00 మధుర గీతం, 8—15 పి. ఎస్. నారాయణస్వామి, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం శరణ మాదుర్: సరోద్, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—25 ఎ. టి. పి. సంతానం, ఎ. ఎస్. ఆర్. గోవిందన్, 3—00 కాటమరాజు కథ నాటిక రచన: ఆరుద్ర, సమర్పణ: నటరాజ కళా సమితి, సాయంకాలం: 5—30 సీతా సుబ్రహ్మణ్యం, 7—30 ముదికొండాన్ ఎల్. కృష్ణమూర్తి, 8—00 సీతా సుబ్రహ్మణ్యం, 8—55 విరామ సంగీతం, 9—00 ముదికొండాన్ ఎల్. కృష్ణమూర్తి, (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై గూడా), 10—15 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 అం. వా., 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 ఎ. ముత్తయ్య: వీణ, 8—00 అం. వా., 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12—00 హూమాళి కన్నడ కదంబ కార్యక్రమం, 12—30 సూర్యకాంతి (తిరుచ్చి నుంచి రిలే), 1—00 వాద్యగోష్ఠి, 1—30 అం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధు గీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 అం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—(5 కదంబం, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—45 దుబాష్ వీడు, 8—3) ఎ. ముత్తయ్య: వీణ, 9—00 అం. వా., 9—45 పాశ్చాత్య సంగీతము, 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).



మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజ వడియార్ రెండు నెలలపాటు పాశ్చాత్య దేశాలలో పర్యటించటానికి గురువారం ఉదయం రోంకు బయలుదేరి వెళ్ళారు—బెంగుళూరు విమానాశ్రయంలో వీడ్కోలు—ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, శ్రీ వడియార్, తాత్కాలిక గవర్నర్ శ్రీ నిట్టూరు శ్రీనివాసరావు

ప్రజాస్వామ్య అనుభవంకై పంచాయతీరాజ్యం

మంత్రి శ్రీ ఎస్. కే. డే వివరణ

హైదరాబాదు, ఆగస్టు 6—

ప్రజాస్వామ్య పద్ధతుల్లో గ్రామీణ ప్రజలకు హెచ్చుగా అనుభవం కల్పించటానికి మాత్రమే పంచాయతీరాజ్ సంస్థలు. గ్రామసభలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర సమాజ వికాస శాఖమంత్రి శ్రీ ఎస్. కే. డే అన్నారు.

5 దక్షిణ రాష్ట్రాలకు సంబంధించిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల తోకూడా ప్రాంతీయ పరిశీలన సంఘ చర్చలపై సమస్యచేస్తూ మంత్రి శ్రీ డే ఈ క్రింది విధంగా అన్నారు: రాజకీయ ప్రజాస్వామ్యనికి గ్రామ సభలు మూలం గ్రామీణ ప్రజల భావాలకు ఆశయాలకు తుది రూపం యివ్వగలవి గ్రామ సభలు మాత్రమే. ప్రతిఒకరు పాలక కార్యక్రమంలో పాల్గొనే లాగు చూడాలన్న సంకల్పంతో పంచాయతీరాజ్ సంస్థలు ఏర్పాటైనవి. ఇందుకు గ్రామ స్థాయిలో పంచాయతీలు కార్యనిర్వాహక విభాగంగా ఉండాలి. గ్రామ పంచాయతీ కార్యకలాపాలలో ప్రజలందరు సంపూర్ణంగా సహకరిస్తు పనిచేయనిపట్ల గ్రామాలు అభివృద్ధి చెందజాలవు. పంచాయతీరాజ్ సంస్థద్వారా గ్రామాలలో వాస్తవిక ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పవచ్చు.

గ్రామాలకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను పరిశీలించి అచరణలో పెట్టడం గ్రామ సంస్థలు చాల చురుకుగా పనిచేయవలిసి ఉంటుంది. వ్యక్తిగత వ్యవహారాలకన్నా సమిష్టి లాభదాయకమన్న భావంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొల్పాము. వ్యక్తిగత అధికారం ప్రజాస్వామ్యానికి పూర్తిగా భిన్నమైన సిద్ధాంతం. ఈ నూతన వ్యవస్థలో ప్రజలకు ప్రోత్సాహకరమైన వాతావరణం అంటూ వుండదు. కావున ఉన్నతపదవులు, వున్నత నాయకులు, ప్రజల భావాలు, ఆశయాలు చర్యలు నిర్మాణాత్మకంగా కార్యక్రమాలపైపు మళ్ళించేలాగు చూడాలి. గ్రామ సభలద్వారా స్థానిక ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునే లాగూ చూడాలి.

ఎస్. కె. డే వివరణ

గ్రామాలలో అమలు జరుపుతున్న స్వచ్ఛంద సేవాదళాలు, కార్మిక బ్యాంకులు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఏర్పాటు కావాలనీ, బీద ప్రజలను ఏదో విధంగా తమ స్వార్థానికి వాడుకోవటానికి యత్నించరాదనీ, యువజన సంఘాలు మహిళా సంఘాలు పంచాయతీరాజ్ కార్యక్రమాలను విరివిగా అమలు జరుపటానికి కృషి చేయాలని పలువురు సభ్యులు సూచించారు.

గ్రామాలలో 'విద్యాధన' పథకాలను అమలు జరుపుతూ కార్మిక బ్యాంకులలో పాఠశాల ఉపాధ్యాయులను వాడుకుంటూ వయోజన విద్య కార్యక్రమం విరివిగా సాగాలనీ, కార్మిక బ్యాంకులన్నీ స్వేచ్ఛాయుతంగానే ఏర్పాటు కావాలనీ ఈ బ్యాంకులద్వారా చేయించే పనులన్నీ గ్రామంలోని అన్ని వర్గాలకు సంబంధించిన విధంగా వుండాలని వారన్నారు.

గ్రామాలకు సంబంధించిన సహకార సంఘాలలో కుల, మత ప్రాంతీయ విభేదాలు లేకుండా ప్రజాస్వామ్య బద్ధంగా కొనసాగేలాగు చూడాలని మరికొందరు అన్నారు.

ఆర్థిక ప్రజాస్వామ్యంలో సహకారమే ఒక ప్రధాన అంశంగా కాకుండా, ఇది అన్ని ప్రధాన అంశాలలో ఒకటిగా తీసుకోవాలనీ, సహకార సంఘాల ద్వారానే సాంఘిక వ్యవస్థ స్థాపన ఎంత వరకూ ప్రాతుందో చూడాలనీ కేంద్ర సమాజ వికాసశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్ర అన్నారు.

సహకార సిద్ధాంతాలలోని 'ప్రతి వ్యక్తికి ఒకే ఓటు' అన్న సంప్రదాయం ఆర్థిక ప్రజాస్వామ్యానికి దోహదం చేస్తుందని వారన్నారు. గ్రామంలో వ్యవసాయానికి అవసరమైన పరపతి వసతులకు తోడుగా, వ్యవసాయ సరకుల క్రయ విక్రయాలలోకూడా హెచ్చు శ్రద్ధ చూపాలని ఆర్థిక ప్రజాస్వామ్యం లేనిదే సాంఘిక ప్రజాస్వామ్యాన్ని సాధించటం వీలుకాదనీ మంత్రి తెలియజేశారు.

ఆర్థిక ప్రజాస్వామ్య వ్యవస్థ ఏ కొద్దిమందికో హస్తగతం కాకుండా అందరికీ అందుబాటులో ఉండేలాగు చూడాలని వారన్నారు.

సైకిళ్ల చోరీకి 6 నెలలు ఖైదు

కాళహస్తి, ఆగస్టు 8—నెల్లూరుజిల్లా విడిగుంటపాటిపాళెంకుచెందిన వెందోటిసావయ్యలవే వీరాస్వామి, కాళహస్తి తాలూకా మునగలపాళెంకు చెందిన కంకణాల సుబ్రహ్మణ్యం, నెల్లూరు చిత్తూరు జిల్లాలలో 6 సైకిళ్ళు దొంగిలించినారనే నేరాన్ని జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు విచారించి, ఆరు నెలల చొప్పున కఠిన శిక్ష విధించారు. ఇన్‌స్పెక్టరు శ్రీ వెంగన్న, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రామస్వామి నాయుడు ఈ అభియోగం దాఖలు చేశారు. పై ముద్దాయిలు మరికొన్ని నేరాలు చేసినారట. ఆరోపణలు దాఖలు కావలసి ఉంది. (మ. వి.)

త్రోంబేపై విషప్రయోగం

కొద్దిలో తప్పించుకొని బయటపడ్డాడట

(బస్సెల్స్, ఆగస్టు 9—ఈ సంవత్సర ప్రారంభంలో కటాంగాలో తనకు విషంపెట్టి చంపడానికై ఎవరో ప్రయత్నించారని, అయితే అదృష్టవశాత్తు తాను కొద్దిలో తప్పించుకొని బయట పడగలిగాననీ కటాంగా మాజీ అధ్యక్షుడు శ్రీ మోయిస్ త్షోంబే చెప్పారు.

శ్రీ త్షోంబే ప్రస్తుతం బార్సెలోనాలో వున్నారు. బస్సెల్స్‌నుండి వెలువడే ఒక వార్తా పత్రికతో ప్రసంగిస్తూ శ్రీ త్షోంబే ఈ జూన్ నెలలో కటాంగా నుండి తాను విదేశాలకు బయలుదేరినాటికి చాలా తీవ్రంగా జబ్బుపడి ఉండినట్లు చెబుతూ, "కటాంగాలో అలానే ఇంకా కొన్ని రోజులు ఉండినట్లయితే ఈపాటికి నేను మరణించి ఉండేవాడిని" అని కూడా అన్నారు.

అటువంటప్పుడు తనకు ఎవరో విషం పెట్టి ఉండినట్లు బ్రస్సెల్సు వైద్యులు ఇచ్చిన సర్టిఫికెట్లను బట్టి తెలిసిందని శ్రీ త్షోంబే తనకు పెట్టిన విషం ఏదో తెలియడానికి చేసిన పరీక్ష వైద్యులు ప్రకటిస్తున్నారనీ; అయితే ఆఫ్రికాలోని నాయకులు విషయం చాలా ఉన్నాయనీ వాటిని తెలుసుకొనడం కష్టమనీ, అందుచే ఈ విషయమై వైద్యులు తమ అభిప్రాయం ప్రకటించి పరీక్షలు జరిగించని అన్నారు.

హరిజన దినోత్సవం

నగరి, ఆగస్టు 9—జిల్లాలోని చాలా సమితులలో ప్రతినెలా 30న తాలూకాలో జరిపే హరిజనదినోత్సవాలు ప్రస్తుతం జరుపడం మానుకొన్నట్లు తెలుస్తున్నది.

ఈ కార్యక్రమం పంచాయతీ సమితులలోని సాంఘిక విద్యా నిర్వాహక ఉద్యోగులు జరిపేవారు. వాటిలో కొందరిని విచారిస్తే ప్రస్తుత హరిజనదినోత్సవాలు జరుపడం మానుకొన్నామని తెలియజేశారు. (మ. వి)

ఆంధ్రప్రదేశ్ ఐశ్వర్యాభివృద్ధికి భారీ పరిశ్రమల స్థాపన ముఖ్యం

ధనికులు దేశక్షేమందృష్ట్యా ముందుకు రావాలని గుంటూరులో శ్రీ ధర్మతేజ ప్రబోధం

గుంటూరు, ఆగస్టు 9—ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామికాభివృద్ధికి కృషి చెయ్యడానికి తాను కృతనిశ్చయుడయినాడనని, తన ఈ ఆశయ సంసిద్ధికి ధనికులు ముందుకువచ్చి సహకరించవలసిందని, తన పథకాలకు, అభిప్రాయాలకు ప్రోత్సాహమిచ్చి రాష్ట్రం అభివృద్ధికి తోడ్పడవలసిందని ప్రముఖ పారిశ్రామికవేత్త, జయంతి షిప్పింగ్ కంపెనీ అధ్యక్షుడు డాక్టర్ జయంతి ధర్మతేజ భారత వాణిజ్య మండలిలో అన్నారు.

శాసనసభ్యుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రసంగిస్తూ ఆంధ్రరాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి కావలసినన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం దగ్గరనుంచి సరైన ప్రోత్సాహం లభించడం లేదన్నారు. గుంటూరులో పరిశ్రమలను స్థాపించవలసిందిగా శ్రీ ధర్మతేజను కోరారు.

స్టేట్ బ్యాంకు డైరెక్టర్ శ్రీ మద్ది సుదర్శనం, శ్రీ ధర్మతేజ పారిశ్రామికులకు పరిచయం చేస్తూ విద్యుచ్ఛక్తి సరఫరా చాలినంతలేక ఆంధ్రలో పరిశ్రమలు కుంటుపడుతున్నవని చెప్పారు. విద్యుత్ ధరలు కూడా పెరిగిన వన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పవలసిందిగా శ్రీ ధర్మతేజను కోరారు.

శ్రీ వాళ్ల వెంకటేశ్వర్లరావు తన ప్రసంగంలో శ్రీ ధర్మతేజ విద్యాకుటుంబానికి చెందినవాడని, ఈయన కుటుంబంవారు దేశభక్తి పరాయణులని, మత, సంఘ సంస్కర్తలని తెలియజేశారు. శ్రీ వెల్లాకుల జాలయ్య కూడా ప్రసంగించారు.

డాక్టర్ ధర్మతేజ తన సమాధానంలో వ్యాపారులు భారీ పరిశ్రమలను గురించి శ్రద్ధగా ఆలోచించవలసిందని కోరారు. కేవలం చిన్న పరిశ్రమలను స్థాపించడంతో సంతృప్తిచెందితే ప్రయోజనం లేదన్నారు. విస్తారంగా పెట్టుబడి ధనం కావలసివున్నదని సూచించారు. ప్రభుత్వం ఏమి చెయ్యాలి, ఏమి చెయ్యకూడదు అనే విషయం అటుంచి, ప్రతివారు దేశాన్ని అభివృద్ధి చెయ్యాలన్న బాధ్యతను గుర్తించాలన్నారు. ప్రభుత్వ సహాయం ఆపేక్షించకుండా ప్రజలే పూనుకొని పథకాలు అమలుపరచి కొనసాగించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి వినియోగించే నిమిత్తం ఏటా కోటి రూపాయలు నిలువ చేయడానికి వీలుగా తన పథకం రూపొందించాలని వివరించారు. రామగుండం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టును గురించి చెబుతూ దానికి 17—19 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదన్నారు. ఆ ప్రాజెక్టువల్ల రెండు లక్షల కిలోవాట్ల విద్యుత్ సరఫరా అవుతుంది. తాను ఆ మొత్తం ప్రభుత్వానికి అప్పుగించే నిమిత్తం ఆ ప్రాజెక్టును ఆపెట్టాలనీ, వెంటనే ప్రభుత్వం డబ్బు యివ్వనక్కరలేదనీ, ప్రాజెక్టు ఫలితం అనుభవంలోకి వచ్చినదగ్గర లాభాలలోనుంచి 15 ఏళ్ళలో వాయిదా మీద ఇవ్వడానికి వీలుగా ఉద్దేశించానని అన్నారు. ధనికులు కూడా దేశక్షేమం కోరేవారనీ, వారు తమ ధనం స్వార్థరహితంగా దేశాభ్యుదయం నిమిత్తం వినియోగించేవారని తాను విరూపించ దలచానని శ్రీ ధర్మతేజ అన్నారు.

తాను పదునారేళ్ళు విదేశాలలో వుండి భారతదేశానికి వచ్చి, పారిశ్రామిక రంగంలో ప్రవేశించదలచినప్పుడు దేశంలో ప్రభుత్వ రంగం, ప్రయివేటు రంగం అని రెండుగా వుప్పవని చెప్పారు. ఉభయులు పరస్పరం అనుమానంతో వ్యవహరిస్తుండేవారు. ప్రభుత్వ ప్రయివేటు రంగాల మధ్యవున్న విపరీతమైన వ్యత్యాసాన్ని తొలగించడం అవసరమని తోచినది. అప్పుడు గాని భారతదేశం పురోగతి సాధ్యం కాదనిపించింది. అప్పుడు గాని ప్రజలు తమ బాధ్యతను గుర్తించరు ప్రజల సహకారం లేకుండా ప్రభుత్వం విశేషంగా సాధించగలిగేది కూడా లేదు."

మండలి కార్యదర్శి శ్రీ పి. మృత్యుంజయరావు వందన సమర్పణ చేశారు.

ఇటీవల తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న శ్రీ జయంతి ధర్మతేజకు యిక్కడి వర్తక ప్రముఖులు, మిత్రులు ఘన స్వాగత మిచ్చారు.

Grams: LEYMAN Phone: 72511 (2 lines)

ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్,
8571, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్—3.

ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియపరచువదేమనగా, మహేంద్ర అండ్ మహేంద్ర లిమిటెడ్., బొంబాయివారిచే తయారు చేయబడిన విల్లీస్ 'జీప్' ప్రొడక్టులకు మెసర్సు సుప్రీం ఆటోమోబైల్సు, సూర్యబాగ్, విశాఖపట్నంవారు 7—8—63 నుండి శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరిజిల్లాలకు మా డీలర్లుగా లేరు. పై ప్రొడక్టులలో దేనికైనను వారితో వ్యవహరించువారు తమ స్వంత బాధ్యతకై చేసినవారగుదురు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము:
ఇంజనీరింగ్ కాలేజి
ఇంజనీరింగులో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు

ఇంజనీరింగులో ఎం. ఇ. డిగ్రీ నిమిత్తం రెండు సంవత్సరముల పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ, ఇంజనీరింగు కాలేజీలో 1963 సెప్టెంబరు నుండి దిగువ సబ్జెక్టులలో ప్రారంభింపబడును.

ఇంజనీరింగు బ్రాంచి :	కోర్సులు :
సివిల్ ఇంజనీరింగు	స్ట్రక్చరల్ ఇంజనీరింగు, పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు.
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్	ఎలెక్ట్రికల్ మెషినరి, పవర్ సిస్టములు.
మెకానికల్ ఇంజనీరింగు	మెషిన్ డిజైను.

దరఖాస్తులు పై కోర్సులకు ఈ యూనివర్సిటీ బి. ఇ. డిగ్రీవరకైగాని, దానికి సమానమైనదిగా పరిగణింపబడిన పరీక్షగాని ప్యాసయిన అభ్యర్థుల నుంచి వాల్తేరు, యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాలుకు 21—8—63 గాని అంతకులోపుగా గాని చేరులాగున కోరబడుచున్నది.

దరఖాస్తులలో దిగువ విషయములు తెలియపరుస్తూ విశాఖపట్నం—3, ఆంధ్ర యూనివర్సిటీ, యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాలుపేర, డ్రా చేసిన రు. 10—ల క్రాసు చేయబడ్డ పోస్టల్ ఆర్డరు జతపరిచి పంపవలెను.

1. పూర్తిపేరు, అడ్రసు.
2. తండ్రిపేరు, అడ్రసు.
3. జాతి.
4. ఆంధ్ర యూనివర్సిటీ ఏరియాలోని జిల్లాకు చెందినట్లు చేయిటి సర్టిఫికెట్టు.
5. పుట్టిన తేది—1—9—63 తేదినాటికి వయస్సు.
6. జాతి, మతము, కులము.
7. తండ్రి సాలీనా ఆదాయం.
8. అన్ని సంవత్సరములకు, సర్టిఫికెట్టువారిగా, బి. ఇ. డిగ్రీకోర్సు ఒక్కొక్క సంవత్సరంతో వచ్చిన మార్కుల సర్టిఫైడ్ కాపీలు—ఇచ్చిన డిగ్రీ తరగతి.

సెలెక్టు అయిన అభ్యర్థులు, గవర్నమెంటుచే యివ్వబడినప్పుడు, ఇంజనీరింగులో పోస్టు గ్రాడ్యుయేటు చదువుకు స్కాలర్‌షిప్పులకు అర్హులగుదురు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు.
ప్రిన్సిపాల్,
యూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వాణిజ్య పరిశ్రమల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసు
స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్
వాణిజ్య పరిశ్రమలశాఖ, హైదరాబాదు.

ఆంధ్రా పేపరు మిల్లు, రాజమండ్రి విస్తరణ పథకముక్రింద ఫ్యాక్టరీ బిల్డింగుల నిర్మాణమునకు గాను టెండరు నోటీసు.

ఈ దిగువ సుదహరింపబడిన పనులకు ఎల్. ఎస్. (ఒ.బి.) కాంట్రాక్టులకు సీలువేసిన టెండర్లు ప్రసిద్ధినొందిన సంస్థలనుండి గానీ, కేంద్ర, రాష్ట్ర పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లనుండి గాని కోరబడుచున్నవి.

వ. నం.	పనిపేరు	కాంట్రాక్టు మొత్తము (సుమారు)	కాంట్రాక్టు రకము	ఎర్నెస్టు మనీ ధరావతు	అగ్రిమెంటు సంతకము చేసినంగా యతువూర్తి చేయవలసిన కాలము	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు అమ్మకపు పన్ను
1	2	3	4	5	6	7
1.	ఫినిషింగు, పేపరు మెషిన్సు, మరియు సల్పింగు రిపైవింగు బిల్డింగు నెం.7.8.9 ఫ్యాక్టరీ బిల్డింగుల నిర్మాణము.	21.00 లక్షలు	ఎల్. ఎస్.	52,500	22 నెలు	70—00 +1—40
2.	లోడ్సు ప్రిపరేషను, ర్యాగ్సు బ్లీచింగు మరియు స్క్రీనింగు వాషింగు మరియు కుకింగ్, బిల్డింగు నెం. 10.11.12.13. ఫ్యాక్టరీ బిల్డింగుల నిర్మాణము.	12.00 లక్షలు	ఎల్. ఎస్.	రూ. 30,000	15 నెలు	50—00 +1—0

గమనిక: (1) ఈ క్రిందసంతకము చేసినవారిచే టెండర్లు 10—9—63 మధ్యాహ్నము 2 గం. ల వరకు తీసుకొనబడును. మరియు అదే దినము సాయంత్రము 4 గం. లకు టెండర్లు తెరువబడును. టెండరుదారులు లేదా వారి ప్రతినిధులు టెండర్లు తెరువబడు సమయమున హాజరు కావచ్చును.

(2) టెండర్లు నియమిత ఫారములలో దాఖలు చేయవలయును. ఈ ఫారములు సూపరింటెండింగ్ ఇంజనీర్, స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్, వాణిజ్య పరిశ్రమలశాఖ, హైదరాబాద్‌వారికి దరఖాస్తుచేసి(7)వ కాలములోని సొమ్ము చలానుద్వారా చెల్లించి పొందవచ్చును.

(3) టెండరుషెడ్యూలు సొమ్మును చలాను రూపమున XXIX Industries—Miscellaneous Receipts—Sales Proceeds అను క్రెడిట్ హెడ్డునకు చెల్లించవలయును. వేరు చలానుద్వారా అమ్మకపు పన్ను చెల్లించుట అవసరము. దాని క్రెడిట్ హెడ్డు Major head XII. A other Sales Taxes Duties—D. other items—Sales Tax. ద్వారా సూపరింటెండింగ్ ఇంజనీరు వాణిజ్య పరిశ్రమల శాఖకు చెల్లింపవలయును.

(4) ఎర్నెస్టుమని ధరావతు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ డివిజన్, ఆంధ్రా పేపరు మిల్సు, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్‌కు చలానుద్వారా లేక షెడ్యూల్డు బ్యాంకు డ్రాఫ్టుద్వారా చెల్లించవలయును. ఎర్నెస్టుమని క్రెడిట్ హెడ్డు: హైదరాబాదు స్టేట్‌బ్యాంకు, హైదరాబాదు చలానుద్వారా T. II. Deposits and Advances—Advance not bearing interest—Public Works Departs (Works under Industrial Department). Earnest money Deposits కు చెల్లింపవలయును.

(5) టెండరుషెడ్యూళ్ళు కొనుటకు అప్లికేషన్లు తీసుకొను ఆఖరురోజు 27—8—63. పోస్టుద్వారా 31—8—63 నుండి 3—9—63 వరకు లేక స్వయముగా పొందువారికి 8—9—63 వరకు టెండరు షెడ్యూలులు అమ్మబడును.

(6) పని పైన పేర్కొనబడిన కాలములో అన్ని విధములుగా పూర్తి చేయవలయును.

(7) ఆదాయపుపన్ను క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుచేయు కంట్రాక్టరుమాత్రమే పనిని పొందుటకు అర్హులు.

(8) పనులుఆగస్టు 1951 (పునర్ముద్రణ 1956) M.D.S.S. ప్రకారముచేయవలయును.

(9) ఈ దిగువ సంతకము చేసినవారిచే ఒక్క టెండరుగానీ, అన్ని టెండర్లుగానీ ఏవిధమైన కారణము తెలుపకుండా నిరాకరించుటకు హక్కు కలిగియున్నారు.

(సం) సయ్యద్ హసన్ ఆలీ,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్,
వాణిజ్య పరిశ్రమలశాఖ, హైదరాబాదు.

కేరళ కమ్యూనిస్టుల సత్యాగ్రహం విరమణ

తిరువేంద్రం, ఆగస్టు 9—కేరళలో బస్సు ఛార్జీలు పెంచినందుకు నిరసనగా వివిధ జిల్లా కేంద్రాలలో కమ్యూనిస్టులు జూలైనుంచీ జరుపుతున్న సత్యాగ్రహాన్ని నేడు విరమించుకొన్నారు.

విద్యార్థులకు ముదరా ఇస్తామనీ, వేగంగా నడిచే బస్సులలో పెంచిన ఛార్జీలను తగ్గిస్తామనీ ప్రభుత్వం ప్రకటించడంతో కేరళ కమ్యూనిస్టులు సత్యాగ్రహాన్ని విరమించుకున్నారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టునందు

వ్యాజ్యము నెంబరు ఒ.ఎస్. 35/63

వెంగలదాస్ రాజమల్లు ... వాది.

వెంగలదాస్ భూమయ్య ... ప్రతివాది.

Claim:—Recovery of Money

వెంగలదాస్ భూమయ్య వ. రాజం. కులము పద్మశాలి; వయస్సు 35 సంవత్సరములు; వృత్తి కులవృత్తి; నివాసము ఎలిగేడు గ్రామము; తాలూకా సుల్తానాబాద్.

ఇందుమూలముగా నీకు తెలియపరచటము ఏమనగా నీపై వెంగలదాస్ రాజమల్లు ఎలిగేడు గ్రామ కాపురస్తుడు నీపై యీ కోర్టులో దావా చేసినాడు. నీ పేర సమను సరపు నిమిత్తం పంపబడినది. అట్టి సమను నీవు ఆ గ్రామములో లేనందున వాపసుచేయబడినది. కావున నీవు స్వయముగాగానీ, లేక ప్లీడర్ ద్వారా గానీ 13—8—63 తేదీ ఉదయము 11 గంటలకు కోర్టులో హాజరు అయి జవాబు చెప్పుకోగలవు. రానిపక్షమున చట్టప్రకారము తీర్పు నీ పరోక్షమందు యివ్వబడును.

పి. రాజిరెడ్డి, బి.ఏ. ఎల్. ఎల్. బి.,
ప్లీడర్, సుల్తానాబాద్,
జిల్లా: కరీంనగర్.
22—7—1963 తేదీ.

కావలెను

లేడీ డాక్టరు ఎం.బి.బి.ఎస్.

గుంటూరు జిల్లా కారంచేడు గ్రామములో నూతనముగా 50 వేల రూపాయల కిమ్మతుతో నిర్మింపబడిన యార్లగడ్డ సీతాదేవి మెమోరియల్ హాస్పిటల్‌లో వారి బాధ్యతపైన పని చేయుటకు డాక్టరు కావలెను. ఈ బిల్డింగు ఆధునిక పద్ధతిలో, ఎలెక్ట్రిక్ శానిటరీ ఫిట్టింగులతో మెటర్నిటీ ప్లానుతో, 12 మంచముల వసతితో నిర్మింపబడినది. అద్దె లేకుండా నియమిత కాలమునకు యివ్వబడును. గ్రామ జనాభా 12 వేలు. గ్రామంలో అన్ని సౌకర్యాలు కలవు. చీరాల స్టేషనుకు అయిదుమైళ్ళలో వున్నది.

(నం) జాగర్లమూడి ఆదిలక్ష్మమ్మ,
కారంచేడు, వయా చీరాల.

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

వాల్తేరు, ఆంధ్రయూనివర్సిటీ కాలేజీలో గ్లాస్ మెకానిక్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుతున్నవి. జీతం స్కేలు:రు. 100—5—150 లు.

అర్హతలు:

అభ్యర్థులు 6 వ ఫారంవరకు చదివి,శెమ్ములు, అద్దములు, ప్రిజంసర్ఫేసుల, గ్రైండింగ్ లోను, పాలిషింగులోను అనుభవం కలిగివుండవలెను. ఇంకను వారు సాధారణ వర్కుషాపు పనిముట్లను, మెకానిక్కును ఉపయోగించుటలో అనుభవము కలిగివుండవలెను. లోగడ అనుభవమున్నవారికి ప్రాధాన్య మివ్వబడును. వయస్సు 35 సం. లోపు వుండవలెను. దరఖాస్తులు దిగువ సంతకందారుకు31—8—63 తేదీగానీ, అంతకు లోపుగాగానీ చేరవలెను. ఉద్యోగంలో వున్నవారు దరఖాస్తులను తమ అధికారులద్వారా పంపవలెను. అవసరమైనచో అభ్యర్థులు తమ స్వంతఖర్చులతో వాల్తేరులో ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రార్,
యూనివర్సిటీ ఆఫీసు,వాల్తేరు, 31—7—63.

మెషినరీ

'స్పెషల్—1, మోడలు పి. ఎస్. 01 జర్మనీ తయారు ఆటోమేటిక్ పంపుసెట్టు ఇండియాలో తయారు చేయబడిన మోటారు మరియు ప్రెషర్ స్టాండు, పరికరములతో పూర్తి సెట్టు వెల రు. 930/— సంప్రదించండి: షా ఇంజనీరింగ్ కో, 334/1 టంకసాలవీధి, మద్రాసు—1.

అమ్మకము

గ్యారంటీ విత్తనములు, మొక్కలు

12 ప్యాకెట్ల పూలవిత్తనాలు	రు 3
డిటో ఇండియన్ కూరగాయల విత్తనాలు	రు 3
డిటో ఇంగ్లీషు కూరగాయల విత్తనాలు	రు 3
12 రకాల గులాబి మొక్కలు	రు 9
12 రకాల పండ్లమొక్కలు	రు 12

మంచి రు 18— వరకు
అడ్వాన్సుతో ఆర్డర్ పంపండి:
ఎం. దేవప్ప అండ్ సన్స్.
65 లాల్‌బాగ్‌రోడ్డు, బెంగుళూరు—2.

ఏజెంట్లు కావలెను

రిస్టువాచీలు, గుండీలు, స్టేషనరీ వస్తువులకు ఏజంట్లు కావలెను.

INDIA BUTTON COMPANY,
Bara Bazaar, Calcutta-7.

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. దివ్యమైన డిజైన్లు ఆకర్షనీయమైన కనిషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:

Shivaji Calendar Manufacturing Company, Post Box No. 103, Sivakasi.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 9

వెండి 1 కిలోగ్రాము	రు. 234-50
చిల్లర ధర	
10 గ్రాముల	రు. 2-40

నూనెదరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా	
కేనవి పంట	రు. 76—00
బోల్డు	రు. 77—00
మేలు రకం	రు. 78—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్	
రు దానవద్ద సుంకం తోనహా రెజీరు	180—00
1964 జనవరి వాయిదా రు.	170—00
(నామకం)	
ఆముదం బజారు రేట్ల్యుతీరవకళ్ళ రు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	
	రు. 143—00
సేలం కమలము పాండమార్కు	
16-6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరిమానె ఒక టిన్ను	16—06
గ్రాముల డబా వన్నుతోసహా	
ఎస్. ఎస్. రు.	48—00
రాజా, ఆరోస్	రు. 47—25
పెసగిపట్లు 72 కిలోగ్రాముల బస్తా	
పెల్లెక్సర్ రకం	రు. 30—50

న్యూయార్కు పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 8—

నేటి ప్రారంభ ధర	33—02
నేటి ముగింపు ధర	33—02

హైతీని కమ్యూనిస్టుల వశంకానివ్వకూడదు

అమెరికాపార్లమెంటుసభ్యుడు శ్రీ పిలియన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 9—హైతీ దేశం కమ్యూనిస్టుల స్వాధీనం కాకుండా నిరోధించడానికి, అక్కడి అమెరికా జాతీయులనూ, హైతీ జాతీయులనూ సంరక్షించడానికి అనుగుణంగా అక్కడి వ్యవహారాలతో అమెరికా "సంపూర్ణమైన జోక్యం" కలిగించుకోవాలని రిపబ్లికన్‌పార్టీకి చెందిన ఒక పార్లమెంటు సభ్యుడు శ్రీ జాన్ పిలియన్ మొన్న అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్‌నూ, రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మాక్ నమరానూ కోరారు.

ఈ విషయమై శ్రీ పిలియన్ అమెరికా అధికారులకు వ్రాసిన లేఖలో, క్యూబానుండి హైతీపై కమ్యూనిస్టులు దాడి చేయకుండా నిరోధించే నిమిత్తం హైతీ పరిసర ప్రాంతాలలో అమెరికా నౌకా, వైమానిక దళాల గస్తీలను ఏర్పాటు చేయాలని కోరారు.

ఇది ఇలా ఉండగా హైతీలోని డాఫిన్‌వద్ద అమెరికావారి యాజమాన్యంక్రింద ఉన్న తోటలో నివసిస్తూ ఉండిన అమెరికా జాతీయులను కొందరిని హైతీ ఉత్తర తీరంలోని హైతీన్ అగ్రంవద్దకు తీసుకొనివచ్చి వసతి కల్పించడం జరిగిందని అమెరికా విదేశాంగశాఖ ఒక ప్రకటన చేసింది.

హైతీలోని ప్రస్తుత పరిస్థితి గురించి ప్రసంగిస్తూ అమెరికా విదేశాంగ శాఖోద్యోగి ఒకరు, "ప్రస్తుతం హైతీ రాజధాని నగరమైన పోర్టు—ఆ—ప్రిన్స్‌పైకి ప్రశాంతంగా ఉన్నట్లే కనిపిస్తూ ఉంది." అని అన్నారు.

ఆగ్నేయాసియా దేశాల సాంస్కృతికోత్సవాలు

సింగపూర్‌లో ఆగస్టు 8 నుండి 15 వరకు

సింగపూర్, ఆగస్టు 9—ఆగ్నేయాసియా దేశాలు మొదటి సారిగా జరుపుకొంటున్న సాంస్కృతిక ఉత్సవాలు నిన్న ఇక్కడ కొత్తగా నిర్మించిన జాతీయ మంటపంలో ప్రారంభమయ్యాయి.

ఈ ఉత్సవాలలో 11 దేశాలనుండి 1500 మంది కళాకారులు వచ్చి పాల్గొంటున్నారు.

సింగపూర్ అధ్యక్షుడు శ్రీ ఇంచేయూసఫ్ బిన్ ఇషాక్ ఈ ఉత్సవాలను ప్రారంభోత్సవం చేస్తూ, ఆగ్నేయాసియాదేశాలు ఒకదానికొకటి చాలా సమీపంలో ఉన్నప్పటికీ కొన్ని శతాబ్దాల తరబడిగా ఏదో ఒక కారణం వల్ల చాలా స్వల్పమైన సంబంధాలను మాత్రమే పెట్టుకుని ఉండినాయనీ, ఇకమీదట అలా కాకుండా ఈ దేశాలన్నీ పరిపూర్ణ సన్నిహిత సంబంధాలను అభివృద్ధి చేసుకుంటూ, పరస్పర సంస్కృతులను సమ్మిళితం చేసుకుంటూ పురోగమిస్తాయనీ, దానికి ఈ ఉత్సవాలు నాంది కాగలవని తాము ఆశిస్తున్నామనీ అన్నారు.

ఈ ఉత్సవాలు ఆగస్టు 15 వరకు కొనసాగుతాయి.

వాయల్పాడు సమితిలో హరిజన దినోత్సవం

మదనపల్లె, ఆగస్టు 9—వాయల్పాడు పంచాయతీ సమితి ఆధ్వర్యాన ఆసాదావాండ్లపల్లె హరిజనవాడలలో హరిజన దినోత్సవం జరిపారు. పారిశుద్ధ్య కార్యక్రమం తర్వాత బాలికలకు స్నానం చేయించారు. సమితి అభివృద్ధి అధికారి శ్రీ వి. రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన సభ జరిగింది. మూగల మర్రి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సి. నరసింహారెడ్డి హరిజనులకు వస్త్రాలు పంచారు.

పంచాయతీ ఆఫీసరు శ్రీ విశ్వేశ్వరం, సాంఘిక విద్యా ప్రచారకుడు శ్రీ ఎ. రంగనాథన్ ప్రభుత్వం హరిజనులకు చేస్తూన్న సౌకర్యాలను వివరించారు. (మ.వి.)

క్రీడాలోకం:

వార్విక్ పయురుపై వెస్టు ఇండీస్ ఆధిక్యత

ఒర్రెల్-71 పరుగులు

బర్మింగ్‌హామ్, ఆగస్టు 9—వెస్టు ఇండీస్ జట్టువారు వార్విక్‌షయరు తొలి ఇన్నింగులో సాధించిన 210 పరుగులకు బదులుగా నేడు రెండవరోజు, 270 పరుగులు సాధించి అందరూ ఔటయినారు.

కెప్టెన్ ఒర్రెల్ (71) మర్రే (67) సోబర్సు (45) పరుగులు సంపాదించి వార్విక్ షయరుపై ఆధిక్యతను సాధించ గలిగారు.

ఒర్రెల్ మర్రే 6వ వికెట్ భాగస్వామ్యంలో అత్యంత సామర్థ్యంతో ఆడుతూ పలు ఫోర్లు కొట్టారు. 53 నిమిషాలలో 40 పరుగులు సాధించడం జరిగింది. 90 నిమిషాలలో 100 పరుగులు అయినాయి. ఒర్రెల్ తన 50 పరుగులు వంద నిమిషాలలో సాధించాడు. ఒర్రెల్ 71 పరుగులుగాయించినప్పుడు పికెస్టన్ బౌలింగులో ఐబిడబ్ల్యూగా ఒర్రెల్ అవుటయ్యాడు. 270 పరుగులకు వెస్టుఇండీస్ తొలి ఇన్నింగు పూర్తి అయింది.

సింహళానికి మద్రాసు హాకీ జట్టు

15 మందిలో కార్‌కు అగ్రస్థానం

మద్రాసు, ఆగస్టు 9—సింహళం జట్టుతో కొలంబోలో సెప్టెంబరు 14వ తేదీని జరిగే వార్షిక హాకీ పోటీయందు పాల్గొనే మద్రాసు జట్టులో అనుభవజ్ఞుడైన జిమ్మికార్ తోపాటు 15 గురుని మద్రాసు హాకీ సంఘం ఎన్నుకొని ఉన్నది.

ఈ ఆటగాళ్ళ వరవగా జిమ్మికార్, మునీర్ సేట్, గణేష్, మురుగేశన్, నటరాజన్, బదియన్స్, అటాఉల్లాఖాన్, కదిరేశన్, నవమణి జబ్బార్, రమన్, ఉస్మాన్‌ఖాన్, సంతానకృష్ణన్, దెసూబట్, రషీద్.

ఈ జట్టు సింహళానికి సెప్టెంబరు 10 వ తేదీ బయలుదేరి వెళ్తుంది. లయాన్సు అంతర్జాతీయ హాకీ పోటీకి పంపబడే భారత జట్టు ఆటగాళ్లకు జరిగిన ట్రయల్సు యిస్తున్న సమయంలో ప్రస్తుతం కదిరేశన్, నటరాజన్ శిక్షణ పొందుతున్నారు. వాళ్లు సింహళం పోటీ జరిగేనాటికి వస్తారని వారికి బదులు ఇతరులను వేసుకుంటారు.

ఈ ఇంటర్ అసోసియేషన్ పోటీ అనంతరం మద్రాసు జట్టు, సింహళం జట్టు మైసూరు జట్టుతో పోటీ చేస్తాయి.

మెర్డెకా ఫుట్‌బాల్ పోటీలు

మలయాసియాపై జపాన్ ఆశ్చర్యమైన విజయం

కౌలాలంపూర్, ఆగస్టు 8—ఇక్కడ ఆసియా యొక్క ఉత్తమ ఫుట్‌బాల్ టోర్నమెంటుగా ప్రఖ్యాతిచెందిన మెర్డెకాఫుట్‌బాల్ పోటీలో జపాను ఆశ్చర్యకరమైన పోటీని నిర్వహిస్తున్న మలయాసియా జట్టును 4—3 గోలులతో ఓడించింది. జపాను జట్టు విరామ సమయానికి 2—1 ఆధిక్యతగా ఉండింది.

ఫైనలులో ఐ సి యఫ్ పై వింకో జట్టు గెలుపు

మద్రాసు, ఆగస్టు 8—డాన్‌బోస్కో ఆరేటర్ నిర్వహించిన రెవరెండ్ మెరిగాజ్ ఫుట్‌బాల్ ఫైనలులో వింకో జట్టు ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టును 3—0 గోలులతో ఓడించింది. సెంటర్ ఫార్వర్డు మణి 2 గోలులు వేయగా ఆల్బర్టన్ ఒక గోలు సాధించాడు.

మద్రాసు ఫుట్‌బాల్ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. నిరలజ్యోతి బహుమతులు పంచిపెట్టారు.

విల్సన్‌పై లాల్ విజయం

గ్లెన్‌కోవ్, న్యూయార్కు, ఆగస్టు 8—భారత ఆటగాడు ప్రేమ్‌జిత్‌లాల్ నాసిలాక్ లాన్ టెన్నిస్ మూడవ వరుస పోటీలో సెడ్ బ్రిన్ డీ.స్వీ ఆటగాడు బాబీవిల్సన్‌ను ఓడించాడు. లాల్ 6—4, 6—4తో గెలిచి క్వార్టరు ఫైనలు చేసుకున్నాడు.

ఫ్రాన్సుకు ప్రపంచ సైక్లింగ్ బిరుదు

హెరెంటాల్సు, ఆగస్టు 8—ఫ్రెంచి అమెచూర్ జట్టు నేడిక్కడ ప్రపంచ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్పును గెలుచుకుంది. ఈ పందెంలో 21 దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు.

ఫ్రెంచి జట్టు ఎదురుగాలివీచినేల పరిస్థితులను సహా ఎదుర్కొని 97.8 కిలోమీటర్ల (61 మైళ్లు) పోటిని 2 గం. 5 ని. 45—95 క్షణాలలో సాధించారు.

ఇటలీ 2గం. 6 నిమిషాలు 22—97 క్షణాలలో సాధించి రెండోస్థానం రష్యా 2గం 6 ని 23—05 క్షణాలలో మూడోస్థానం ఆక్రమించాయి.

విమానదళంలో అధికారుల మార్పులు

ఢిల్లీ, ఆగస్టు 8—విమానదళ ప్రధాన కార్యాలయంలో వైస్—చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా వైస్ మార్షల్ అర్జన్‌సింగ్‌ను నియమించారు. ఈ స్థానంలో ఉన్న వైస్ మార్షల్ డి. ఏ. ఆర్. నందా పదవి విరమణకై సెలవు మీద వెళ్తున్నారు. డిప్యూటీ చీఫ్‌ఆఫ్‌స్టాఫ్‌గా వైస్‌మార్షల్ రాజారాం నియమించారు.

విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ

ఇష్టంలేనివారిని చేర్చవద్దని సర్వసేవా సంఘ విజ్ఞాపన

వార్ధాగ్రాం, ఆగస్టు 9—ఇష్టంలేని విద్యార్థులకు విశ్వవిద్యాలయాలలో నిర్బంధ ఎన్. సి. సి. సైనిక శిక్షణ అవసరం లేకుండా తప్పించవలసిందని నిన్న సేవాగ్రాంలో సమావేశమైన సర్వసేవా సంఘ కార్యవర్గం ప్రధాని నెహ్రూకు ఒక విజ్ఞాపన పంపింది.

నిన్నటి సమావేశంలో సర్వసేవా సంఘ కార్యవర్గం అమెరికాతో ఆకాశవాణి ఒడంబడిక మొదలు విశ్వవిద్యాలయాల్లో నిర్బంధ సైనిక శిక్షణ వరకూ అనేక జాతీయ సమస్యలను చర్చించింది. సమావేశానికి శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్, అన్నా సాహెబ్ సహస్ర బుద్ధి, ఆర్. కె. పాటిల్, శ్రీమతి ఆర్యనాయకం ప్రభృతులు హాజరయ్యారు.

అస్సాం, ఉత్తరప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలలో గాంధీ స్మారకనిధి సంఘం కస్తూరిబా ధర్మనిధి సంఘం, ఖాదీ గ్రామ పరిశ్రమల సంఘాలతో సహకరించి సర్వ సేవా సంఘం చేసిన కృషిని పర్యాలోకన మొనర్చారు.

శ్రీ మన్‌మోహన్ చౌధురి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రొద్దుటూరు వాణిజ్య పన్నుల ఉద్యోగి

ప్రొద్దుటూరు, ఆగస్టు 8—స్థానిక డిప్యూటీ వాణిజ్య పన్నుల ఆఫీసరు శ్రీ బి. గోపాలరావు అమలాపురానికి వాణిజ్య పన్నుల ఆఫీసరుగా బదిలీ అయిన సందర్భంలో శ్రీ జి. వెంకటస్వామి సత్కారం చేశారు.

శ్రీ జె. వేమయ్య, శ్రీ ఎన్. ఎల్. నరసింహారావు శ్రీ కొప్పరపు సుబ్బారావు, ఈ అధికారి గుణగణాలను ప్రసంశించారు.

తహశీల్‌దారు శ్రీ జి. మనోహరన్ శ్రీగోపాలరావు ప్రజాదరణ పొందగలిగినందులకు అభినందించారు.

ఈ పట్టణంలో ఈ నెల ఆరంభం నుండి జిల్లా వాణిజ్య పన్నుల ఆఫీసరు కార్యాలయం ప్రారంభించారు. కడపలోని జిల్లా కార్యాలయానికి తోడుగా, ఈ కార్యాలయం పనిచేస్తుంది. బద్వేలు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల (కడపజిల్లా), తాడిపత్రి (అనంతపురంజిల్లా), తాలూకాలు పై ఆఫీసరు పర్యవేక్షణ క్రింద ఉంటాయి. (మ.వి.)

ఖమ్మంజిల్లా కాంగ్రెస్‌పై ఆరోపణలు

నిరాధారమని కార్యదర్శి ప్రకటన

ఖమ్మం, ఆగస్టు 9—ఖమ్మం జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా ఇలా వ్రాస్తున్నారు:

'1961వ సంవత్సరానికి చెందిన ఆరు వేల కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న జిల్లా కాంగ్రెస్, ప్రదేశ్ కాంగ్రెస్‌లో దాఖలు చేయకుండా అట్టిపెట్టుకున్నదని, ఇటీవల అఖిల భారత కాంగ్రెస్ పంపిన సభ్యత్వ ప్రత్యేక పర్యవేక్షకుడు శ్రీ బన్సీలాల్‌జీకి చేసిన ఆరోపణ పూర్తిగా నిరాధారమైనది. గడువు తేదీలోగా జిల్లా నుండి అందిన పూర్తి సభ్యత్వాన్ని అప్పుడే ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి అందజేశారు. ఏ సభ్యత్వాన్నీ జిల్లా కాంగ్రెస్ అధికారాన్ని అట్టిపెట్టుకోలేదు. జిల్లా కాంగ్రెస్ అధికారాన్ని అక్రమ పద్ధతిలోకై వసం చేసుకోవాలన్న తలంపే వీరి-యీ అనవ్యారోపణలకు కారణం. కాంగ్రెస్ పై ఈ అత్యాభ్రాతమైనా భక్తి విశ్వాసాలు లేని ఈ రకమైన వ్యక్తుల ఆరోపణ జిల్లా కాంగ్రెస్‌కు ఎట్టి సంబంధం లేదని తెలియపరచడమైనది.'

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శీలం సిద్దారెడ్డి అధ్యక్షతన సమావేశమైంది. జిల్లాలోని ఎన్నికోద్యోగుల పేర్లను ఏకగ్రీవంగా సిఫారసు చేసి పంపింది.

ఈ సందర్భంగా లోగడ ఖమ్మం జిల్లా కాంగ్రెసు ఏకగ్రీవంగా జిల్లా ఎన్నికోద్యోగి ఎన్నికకుగాను సూచించిన ముగ్గురిలో ఒకరైన శ్రీ కత్తుల శాంతయ్యను నియమించవలసిందిగా ప్రదేశ్ ఎన్నికోద్యోగిని కోరుతూ ఏకగ్రీవంగా కార్యవర్గం తీర్మానం చేసింది.

జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ జె. వెంగళరావు ప్రసంగిస్తూ ఖమ్మంజిల్లాలో కాంగ్రెస్ ఎన్నికలు నిష్పక్షికంగానే జరుగుతవనీ, కార్యకర్తలు సమైక్యంగా ఈ ఎన్నికల కార్యక్రమాన్ని జయప్రదంగా కొనసాగిస్తారని ఆశిస్తున్నామనీ అన్నారు.

బలిద్వీపంలో కరువు

జకార్తా, ఆగస్టు 9—40 వేలమంది ప్రజలతో కూడిన బలిద్వీపంలో కరువు వీర్పడిందని ఇండోనేషియా అధికార వార్తాసంస్థ "అంతారా" నిన్న తెలియజేసింది.

ఈ సంవత్సరం ఆ ద్వీపంలో పంటలు పండలేదు, ఆ ద్వీపంలోని తూర్పు ప్రాంతంలో నివసించే ప్రజలు హతాశులయ్యారనీ, ఇటీవల మార్చి నెలలో ఆకుంగ్ అగ్నిపర్వతం ప్రేలుడుతో లావా ప్రవహించి కొన్ని ప్రాంతాలను పెరగనీయక "అంతారా" తెలిపింది.

అణ్వస్త్ర స్థావరాల పరీక్షల సమస్య

స్థిరంగా ఉండే పరిశీలకులకు కృశ్చేవ్ అంగీకారం

వాషింగ్టన్, ఆగస్టు 8— అమెరికాలోగాని రష్యాలోగాని అణ్వస్త్ర స్థావరాలను పరిశీలించే ఉద్యోగులు సంచారులుగా ఉంటే అభ్యంతరం తప్ప స్థిరంగా ఉండే వారయితే తన కభ్యంతరం లేదని సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ తనతో చెప్పినట్లు అమెరికా రాజకీయ వ్యవహారాల ఉప కార్యదర్శి అవెరెల్ హారిమన్ నిన్న యూపీయువాజీ యుద్ధ వీరుల సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు.

సంచారకు పరిశీలక బృందాలు దాదాపు వేగుల వారిగా పరిణమించే ప్రమాదం ఉన్నదని కృశ్చేవ్ తనకు చెప్పినట్లు హారిమన్ వెల్లడించారు. (మాస్కోలో అణ్వస్త్ర నిషేధపు ఒడంబడికకై వెళ్ళిన అమెరికన్ బృందానికి హారిమన్ నాయకత్వం వహించారు.)

అలాగే ఒకరి సైనిక సౌకర్యాలను ఒకరు పరస్పరం పరీక్షలు చేయుటానికి గూడా కృశ్చేవ్ వ్యతిరేకత చూపించారు.

అకస్మాతుగా దాడులు జరుగకుండా కాపాడేందుకు, ఆయుధ పరిశీలనను ఒకరికొకరు బదిలీ పంపించాలని కృశ్చేవ్ చేసిన సూచన కూడా ఆలోచించతగ దే అని శ్రీ హారిమన్ అన్నారు.

అట్లాంటిక్ వార్సా కూటముల సంధి

అట్లాంటిక్ వార్సా సైనిక కూటముల మధ్య నిర్యుద్ధ ఒడంబడిక ఒకటి జరగాలని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ సూచనను ఆలోచించవలసి ఉన్నదీ లేనిదీ తానిప్పుడు చెప్పలేనని హారిమన్ అన్నారు. ఈ విషయంలో అమెరికా తన మిత్ర రాజ్యాలను కూడా సంప్రదించవలసి ఉన్నదని అన్నారు. పశ్చిమ బెర్లిన్ స్వాతంత్ర్యానికి భంగకరంగా గాని, యూరప్‌ను విభజించే విధంగాగాని పరిణమించగలపెట్టి చర్యలకూ అమెరికా ఉపక్రమించదని హారిమన్ వివరించారు

మాస్కోలో జరిగిన పాక్షిక ఒడంబడికి రహస్య ఒడంబడికకూ పుడినడి లేదని తెలిపారు. ఈ ఒడంబడికపై కృశ్చేవ్ సంతకం పెట్టడానికి హారిమన్ మూడు కారణాలను పేర్కొన్నారు.

ఒకటి అణ్వస్త్ర యుద్ధం నివారించటం, రెండు చైనాను ఏకాకిగా చేసివేయుటం మూడు సోవియట్‌రష్యా ఆయుధాలకై చేస్తున్న ఖర్చును కొంత ఆర్థికాభివృద్ధికై వినియోగించ సంకల్పించటం అని హారిమన్ వివరించారు.

రాజ్యాంగం 17 వ సవరణ సరికాదు

చిత్తూరు, ఆగస్టు 8—భారత రాజ్యాంగం 17వ సవరణ చట్టం ప్రాథమిక హక్కులను హరించివేస్తుందని, దివాన్ల న్యాయశాఖ గౌరవానికి కూడా భంగం కలిగే విధంగా ఉన్నదని తెలియజేస్తూ చిత్తూరు న్యాయవాదుల సంఘ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశానికి చిత్తూరు న్యాయవాదుల సంఘ అధ్యక్షులు శ్రీ వెంకట్రమణ అయ్యర్ అధ్యక్షత వహించారు. భారత రాజ్యాంగ చట్టానికి సంబంధించిన ఈ సవరణఫలితంగా శాసన సభ్యులకు న్యాయాలు తారుమారు కాగలవని తీర్మానించారు. ఈ విషయాన్ని లోక్ సభ శాసన విభాగ కార్యదర్శి ప్రెసిడెంటుకి తెలుపుతూ దీని కూడా తీర్మానించుకొన్నారు. న్యాయవాది శ్రీ ఆర్. శ్రీనివాసరావు బలపర్చగా సమర్థన చేశారు. (మ.వి.)

జెక్ నుండి రష్యాకు భారత రక్షణబృందం

మాస్కో, ఆగస్టు 9—భారతదేశానికి రక్షణ సామగ్రిని సహాయంగా పొందేనిమిత్తం ప్రస్తుతం తూర్పు యూరోపు దేశాలలో పర్యటిస్తున్న భారత రక్షణ బృందం నిన్న జెకోస్లోవేకియా నుండి మాస్కోకు తిరిగి వచ్చింది.

ఈ బృందం భారతదేశానికి తిరిగి వెళ్లడానికి ముందుగానే మళ్లీ రెండు రోజులు రష్యా ఉద్యోగులతో సంప్రదింపులు జరుపుతుంది.

అనంతపురం జిల్లాలో వర్షం

అనంతపురం, ఆగస్టు 8—అనంతపురం జిల్లాలో ఆదివారం నాడు, సోమవారం నాడు తేలికగా వర్షం పడింది. చాలా కాలంగా వర్షం లేక వాడిపోతున్న పంటలకు ఈ కొంచెం వర్షం కొద్దిగా ఉపయోగపడింది. పంట నిలవడానికి విత్తులు మొలవడానికీ ఇంకా వర్షం అవసరం. ఇప్పుడు పడిన వర్షం మూలంగా కొర్ర, సజ్జ, తనగ, పత్తి, వేరుశనగ (మిగిలిన ఉన్న పొలాల్లో) విత్తవచ్చును. అయితే మళ్ళీ వర్షం రావాలి.

ఈ వర్షం వలన చెరువులకు నీరు తగంలేదు. చెరువులకు నీరువస్తేనే, ఖరీఫ్‌పంట వేసే వీలు కలుగుతుంది. ఏమైనప్పటికీ, కొందరు నారుమళ్లు వేశారు. వీరులభిస్తుందనిఆశ.

పెనుకొండ, ధర్మవరం, అనంతపురం తాలూకాలలో వేసిన రాగిపంట కోతకు వచ్చింది. కొన్నిచోట్ల మరికొంత కాలానికి, ఒక వారం తర్వాత కొన్నిచోట్ల రాగి కోతకు వస్తుంది. అయితే రాగిపంట బాగా పండలేదు. ఎకరానికి మూడునుంచి ఐదు బస్తాలవరకూ మాత్రమే పండింది. అయితే పశుగ్రాసం కొంతలభిస్తుంది. (మ. వి.)

పార్లమెంటు వద్దకు కమ్యూనిస్టుల యాత్ర

ఢిల్లీ, ఆగస్టు 9—పార్లమెంటు భవనం వద్దకు శుక్రవారం సెప్టెంబరు 13 వ యాత్ర జరపాలని భారత కమ్యూనిస్టు కార్యాలయం నిశ్చయించినది.

అధిక ధరలు, అధిక పన్నులు, నిర్బంధ పొదుపు ప్రతికూలంగానూ, బ్యాంకులు, నూనె పరిశ్రమలను జాతీయం చేయాలని,కోరుతూ పార్లమెంటుకు ఒక పెద్ద విజ్ఞప్తి పత్రాన్ని సమర్పిస్తారు. దీనిపై కోటి సంతకాలు సేకరిస్తారు. ఇప్పటికి 40 లక్షల సంతకాలు సేకరించారు.

సమితిలో బ్రిటన్ ఫ్రాన్సులు ఏకాకులు

భద్రతాసంఘంలో ఓటింగుపై బ్రిటిష్ కార్మికపక్ష విమర్శ

లండన్, ఆగస్టు 9—"బ్రిటన్ ఫ్రాన్సులు, భద్రతా సంఘంలో దక్షిణాఫ్రికాకు ఆయుధాలను సరఫరా చేయరాదన్న తీర్మానంపై వోటు చేయక పోవటంతో, తన మిత్రరాజ్యాల నుండి కూడా వేరుపడి ఏకాకి అయిపోయింది" అని బ్రిటిష్ కార్మిక పక్షం నిన్న ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించింది.

"అమెరికా కూడా దక్షిణాఫ్రికాకు ఆయుధ సైనిక పరికర సహాయాలను చేయరాదన్న తీర్మానంపై అనుకూలంగా వోటుచేయగా బ్రిటన్ మాత్రం ఫ్రాన్స్‌తోపాటు వోటింగులో పాల్గొనకుండా ఊరుకొన్నది.

"ఏ విషయంలో ప్రపంచమంతా ఉద్రిక్తమైన ఏకాభిప్రాయంతో ఉన్నదో, అట్టి విషయంలోనే మనోపరిని బ్రిటన్ ఫ్రాన్స్‌తో జతపడి కడ మిత్రరాజ్యాలన్నింటి నుండి వేరుపడి ఏకాకిగా నిలిచింది" అని ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.

నిర్బంధ పొదుపుపై కార్మికుల ఉద్యమం

వద్దని శ్రీ ఆబిద్ ఆలీ హితవు

ఢిల్లీ, ఆగస్టు 9—నిర్బంధ పొదుపు ఆగస్టు 20 నుంచి బొంబాయి కార్మికులు జరుప తలపెట్టిన నిరసన ఉద్యమాన్ని ఉపసంహరించుకోవాలని భారత కార్మిక మంత్రి ఉపమంత్రి శ్రీ ఆబిద్ ఆలీ ఒక విజ్ఞప్తి చేశారు.

గత డిసెంబరు మాసంలో జరిగిన త్రైపాక్షిక సంఘ సమావేశంలో యజమానులు కార్మికుల మధ్య జరిగిన ఒడంబడికరీత్యా రోజా ఒక వేతనం ఆదా చెయ్యాలని ఉన్నదనీ, ఈ కార్యం నిర్బంధ పొదుపు పథకం రీత్యా నిర్వహించి వారన్నారు.

బొంబాయిలో సమ్మెచేయదలచినంత ప్రత్యేక పరిశ్రమలు ఏవీ లేవనీ, అనవసరంగా చేసే సమ్మెల వల్ల ఏలాంటి ప్రయోజనం ఉండదనీ, ఇరుపక్షాల కార్మికులకు యజమానులకు కలిగే వివాదాలకు చేస్తున్న పన్నాగాలు తప్పవేయటానికి, స్వచ్ఛాయుతంగా సమ్మతించిన ఒడంబడికలకు భంగం కలిగేలా వ్యవహరించటం గొప్పనేరంగా భావించాలని వారన్నారు.

70 కొత్త స్కాలర్‌షిప్ అప్పులు మంజూరు చెయ్యబడ్డాయి

కెనరా బ్యాంక్ 1963 లో వైద్యము, ఇంజనీరింగ్, టెక్నాలజీ చదువులు చదువుతున్న 70 మంది విద్యార్థుల సహాయార్థం అప్పు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసింది. దీనితో ఇట్టి అప్పు స్కాలర్‌షిప్‌లు పొందుతున్నవారి మొత్తం సంఖ్య 298 అయింది. ఇంతవరకు మంజూరుచేసిన మొత్తం 3,20,000. కెనరాబ్యాంక్ జాబితో విద్యానిధిచే సెలెక్టు చెయ్యబడ్డ ఈ విద్యార్థులు భారతదేశపు వివిధప్రాంతాలకు చెందినవారు.

కెనరా బ్యాంక్ లిమిటెడ్

(స్థాపితం: 1906)

— జాతి సేవలో —

రిజిస్టర్డు ఆఫీసు : మెంగుళూరు ::: పరిపాలన ఆఫీసు : బెంగుళూరు.

తాజా మరియు ఆహ్లాదకరము

నౌనిహాల్ వారి జీవితమును ఆరోగ్యకరముగా నుంచును.

నౌనిహాల్ గ్రైప్ సిరప్ లో పిల్లల జీర్ణశక్తిని పెంపొందించు దినుసులున్నియా కలవు. నౌనిహాల్ బేబీ టానిక్, సాధారణ ఆకలికి, రక్తహీనతకు, శరీరోష్ణమునకు, దిగుల్ల ఉబ్బుకు.

ఓర్పు అభ్యుంతు ఉపయుక్తముగా నుండును.

నౌనిహాల్

హమ్‌దర్ద్

ఢిల్లీ - కాన్పూర్ - పాట్నా

ROO.HDN 1281 TE

నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్,

ప్రకటించునదేమనగా

స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూటు ఎలెక్ట్రిక్ మోటార్ ఫాక్టరి, తిరువల్లా వారిచే తయారుచేయబడిన

సి సి స్పైరల్ కేజి

ఇన్‌డక్షన్ మోటార్సుకు

Fractional to 7.5 H.P. IS : 996/1959 & 325/1961

SISI

వారు ఇండియన్ యూనియన్‌కు సోల్ సెల్లింగ్ ఏజంటుగా నియమింపబడి ఉన్నారు.

స్టాకిస్టు/డిస్ట్రిబ్యూటర్ల నియామకమునకు దిగువ అడ్రెసుకు వ్రాయండి.

నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్

(మార్కెటింగ్ డివిజన్)

3/1 లింక్ రోడ్డు, జండేవాలా ఎక్స్‌టెన్షన్,

న్యూ ఢిల్లీ.



ఒక్కొక్క ఎకరానికి మీ ఫలసాయం తృప్తికరంగా ఉన్నదా





CPH/TSC/295

ఎకరానికి ఎక్కువ ఉత్పత్తి సాధిస్తే అది రైతుకు ఎక్కువ లాభాలు, దేశానికి అధిక సౌభాగ్యం చేకూరుస్తుంది. ట్రాక్టర్లను, ఆధునిక వ్యవసాయ పనిముట్లను ఉపయోగిస్తేనే అధిక ఉత్పత్తి సాధ్యమవుతుంది.

ఉర్సస్ సి-325 మార్కు 11 డీసెల్ ట్రాక్టరు

సరైన ధరకు
సరిగా పనిచేయడానికి
సరైన ట్రాక్టరు

ఎస్కార్టు వ్యవసాయ పనిముట్లు భారసాయ దారులకు తగినట్లు రూపొందింపబడి, అధికశ్రేణి పరీక్షలలో శ్రేష్ఠమైనవిగా నిరూపింపబడినవి అన్ని 3 పాయింట్ లింకేజి ట్రాక్టర్లకు సరిపోవును.

ఉచిత ప్రదర్శనానికి మా డీలర్లను అడగండి.

ఎస్కార్ట్సు లిమిటెడ్ అగ్రికల్చర్ డివిజన్ (సేల్సు అండ్ సర్వీస్) 18/4, మధురరోడ్డు, ఫరీదాబాద్ (పంజాబ్)

సేల్సు అండ్ సర్వీస్ డీలర్లు : రావ్‌సన్స్, విజయవాడ. లక్ష్మీ ఇంజనీరింగ్ కార్పొరేషన్, హైదరాబాద్. ఆగ్రో ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ (ఏజన్సీస్) (ప్రై) లిమిటెడ్, బెంగుళూరు. ఎక్సెల్ ఏజన్సీస్, మంగుళూరు. సెంట్రల్ ఆటో సర్వీస్ అండ్ జనరల్ ఏజన్సీస్, కల్‌పెటా. (ద. వేనాడ్) ఏ. కే. ఏజన్సీస్ (కేరళ), తిరువేంద్రం., హోర్వెన్నుగోల్డా, కార్తైకాల్ ద. ఇం.

A. M. I. E. (INDIA)

B.E. డిగ్రీకు సీటు దొరకనందున నిరాశ చెందకుడు. అద్వితీయమైన ప్రఖ్యాతి పొందిన మా కాలేజీలో చేరి B.E. డిగ్రీకి సమానముగా పరిగణింపబడు A.M.I.E. సెక్షన్లు A.B. లు చదివి, Chartered Engineers గా రూపొందండి. అప్రెంటిస్‌షిప్, ప్రాక్టికల్, సర్వే ట్రెయినింగులతో సహా పూర్తి పగటి శిక్షణ ఇవ్వబడును. B.A., B.Sc. licentiates లకు పూర్తి కోర్సు రెండు సంవత్సరములు మాత్రమే. B.Sc. I Year, P.U.C., S.S.L.C. లకు తగిన కోర్సులు కలవు. పరీక్షా ఫలితముల శాతము అత్యధికము. అనుభవశాలులైన అధ్యాపక బృందము కలదు. సీట్లకు త్వరపడుడు.

ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములకు ఒక రూపాయి పంపవలెను.

N. T. GNANAPRAKASAM,
M.E., A.M.I.E., Principal,
The Civil Engineering College,
Estd. 1955, Masulipatam (Registered).

'అణ్వాస్త్ర ఒడంబడిక వ్యతిరేకులకు పిచ్చి ఆస్పత్రిలో చికిత్స చేయించాలి'

మాస్కో ఒడంబడిక సందర్భంలో సోవియట్ ప్రధాని వ్యాఖ్యానం

వాషింగ్టన్, ఆగస్టు 9— "మాస్కోలో ఇటీవల జరిగిన అణ్వాస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై పాక్షిక ఒడంబడికను వ్యతిరేకించే వారందరినీ పిచ్చి ఆసుపత్రిలో చేర్చి మానసిక చికిత్స చేయించాలి" అని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ అన్నట్లు, మాస్కో ఒడంబడికకు హాజరైన అమెరికన్ ప్రతినిధి వర్గంలోని సెనేటర్ హ్యూబర్ట్ హంఫ్రీ, నిన్న విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

హ్యూబర్ట్ హంఫ్రీ అమెరికా సెనేట్‌లోని డెమొక్రాటిక్ పక్షానికి సహాయ నాయకుడు. మిన్నెసోటా రాష్ట్రంనుండి సెనేట్‌కు ఎన్నికయ్యారు. వీరు నిన్న మాస్కోనుంచి రాగానే విలేఖరుల గోష్ఠిలో కృశ్చేవ్ సంభాషణలను వివరించ సాగారు.

"ప్రపన్న యుద్ధాన్ని గట్టిగా వేళ్ళు పాతుకొని ఉన్న బలమైన ఒక మహావృక్షంతో కృశ్చేవ్ పోల్చారు. ఒక్క గొడ్డలిపెట్టుతో ఇట్టి వృక్షం కూలిపోదు. వరుసగా కాట్లుపెట్టి ముక్కలు ముక్కలుగా నరకవలసి ఉంటుంది" అని కృశ్చేవ్ వర్ణించారు.

"అణ్వస్త్రపాటవ నిషేధపు టొడంబడిక మంచిదేనని కృశ్చేవ్ అన్నారు. ప్రజలు ఇది కావాలంటున్నారు. ప్రపంచ సంఘ రుగ్మతల కన్నిటికీ ఇదొక్కటే మందు అని వైద్యులు నిర్ణయించారు. ఇది పనికి రాదనేవారికి మానస చికిత్స చేయించవలసిందేనని కృశ్చేవ్ అన్నారు" అని హ్యూబర్ట్ విలేఖరులకు తెలిపారు.

అమెరికా అధ్యక్షుని సతీమణి ఆరోగ్యం

హోటెస్, ఆగస్టు 9—నిన్న నాలుగు పౌనుల పదిన్నర అవున్సుల బరువుగల ఒక మగశిశువును ప్రసవించిన అనంతరం అమెరికా అధ్యక్షుని సతీమణి శ్రీమతి జాక్వెలిన్ కెన్నెడీ నిన్న రాత్రి "హాయిగా నిద్రించ" గలిగారని ఇక్కడి ఆసుపత్రి ఉద్యోగులు చెప్పారు.

ప్రస్తుతం శ్రీమతి కెన్నెడీకి ద్రవరూపంలో ఆహారానిస్తున్నట్లు చెప్పారు.

ఆమె ఇంకా తన భర్తతో మాట్లాడ లేదు. పిల్లవాని ఆరోగ్యం సంగతి కూడా ఆమెకు ఇంకా తెలియదు.

చి॥ పాట్రిక్‌బోవియర్ అనే పేరుపెట్టిన ఈ శిశువును ఇక్కడినుండి చికిత్సకోసం బోస్టన్‌లోని ఒక ఆసుపత్రికి తీసుకొని వెళ్లడం జరిగింది. అయిదున్నర వారాలముందుగానే జన్మించిన ఈ శిశువు ఉచ్ఛ్వాస నిశ్వాసలకు సంబంధించిన రుగ్మతతో బాధపడుతున్నట్లు వైద్యులు చెప్పారు. ఇలా ముందుగా జన్మించిన వారికి ఇది మామూలేనని కూడా వారు అన్నారు.

అధ్యక్షుడు కెన్నెడీ నిన్న బోస్టన్ ఆసుపత్రిలో తన కుమారుని చూశారు. నిన్నరాత్రి బోస్టన్‌లోని ఒక హోటల్‌లో కాలం గడిపారు.

మలే ప్రతినిధులతో థాంట్ సంప్రదింపులు

బోర్నియో విషయమై త్వరలో సమాధానం

సమితి, ఆగస్టు 9—మలయాసియా నిర్మాణంపై విషయమై సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్ నిన్న ఇక్కడ బ్రిటన్, మలయా ఫిలిప్పైన్స్, ఇండొనీషియాల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు.

ఆగస్టు 31 న రూపొందించడానికి నిర్ణయించిన మలయాసియా సమాఖ్యలో బోర్నియో, సారవాక్ దీవులను కూడా కలిపే విషయమై ఆ దీవులలోని ప్రజల అభిప్రాయం ఎలా ఉందో తెలుసుకొనవలసిందిగా మలే రాజ్యాలు చేసిన విజ్ఞప్తికి శ్రీ థాంట్ ఈ రోజున సమాధాన మిస్తారని తెలుస్తోంది.

కాశ్మీర్ మంత్రులకు శాఖలు తిరిగి పంపిణీ

పరిపాలనను మరింత చైతన్యవంతంచేసే చర్య

శ్రీనగర్, ఆగస్టు 9— కాశ్మీర్ మంత్రులకు శాఖలను తిరిగి పంచిపెట్టుతూ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నిన్న ఒక ప్రకటన చేశారు. ప్రస్తుత మంత్రి మండలి రెండేళ్ల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఇదే మొదటి మార్పు. పరిపాలనను సక్రమంగా చైతన్యవంతం చేసే నిమిత్తం ఈ మార్పులు చేసినట్లు కాశ్మీర్ ప్రధాని తెలిపారు.

ప్రధాని, విద్యామంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ ఆలీ తప్ప మిగతా మంత్రులంతా శాఖలను మార్చుకొన్నారు.

అయితే ప్రధాని లదఖ్ వ్యవహారాలు, యాత్రలు, రవాణామొదలయిన కొన్ని శాఖల వదలిసి, శ్రీ డి. పి. ధర్‌నుంచి పరిశ్రమలు—వాణిజ్యశాఖను తీసుకున్నారు.

1947 నుంచి ఆర్థికశాఖను నిర్వహిస్తున్న శ్రీ దోగ్రాకు వర్క్సు—రవాణా శాఖ ఇచ్చారు.

అభివృద్ధి శాఖను విభజించి పబ్లిక్‌వర్క్సు ప్రత్యేక శాఖను శ్రీ దోగ్రాకూ, సిడిటివసర్లు—విద్యుచ్ఛక్తి ప్రత్యేక శాఖను సయ్యద్‌మీర్ ఖాశింకు ఇచ్చారు.

పరిశ్రమల సహాయమంత్రి శ్రీ జి. ఎన్. సోగామీ సహకారము శాఖను తీసుకొన్నారు.

శ్రీ సాదిక్ విద్యాశాఖను ఉంచుకొని, లదఖ్ వ్యవహారాల శాఖను కూడా ప్రధానినుంచి తీసుకున్నారు. లదఖ్ వ్యవహారాల సహాయమంత్రిగా లదఖ్ ప్రధాన లామాను నియమించారు.

విద్యాశాఖలోని సంస్కృతి—కళల విభాగాన్ని ప్రధాని నిర్వహిస్తారు.

అందరికీ ఆశ్చర్యం కలిగించిన విషయం న్యాయశాఖమంత్రి శ్రీ డి. ఎన్. మహాజన్‌ను ఆర్థికమంత్రిని చేయడం.

వర్క్సు—రవాణా ప్రత్యేక శాఖను కొత్తగా ఏర్పాటు చేశారు.

కొత్త ఆర్థికమంత్రి శ్రీ మహాజన్, ఎక్సైజ్ ఆక్ట్రాయ్, పన్నులు, బ్యాంకింగ్, భీమా శాఖలను కూడా నిర్వహిస్తారు.

మీర్‌ఖాశీం రెవిన్యూ, పునరావాస సమాచారాల శాఖను స్వీకరిస్తారు.

ఆరోగ్యమంత్రి శ్రీ పి. ఎల్. కౌశాల్‌ను న్యాయశాఖమంత్రిగా నియమించి, అడవులు, [illegible], త్వాజా (ఆతిథ్యం) శాఖలను కూడా అప్పజెప్పారు.

ఆహార—వ్యవసాయమంత్రి శ్రీశంసుద్దీన్‌కు ఆరోగ్యశాఖను నిర్వహిస్తారు.

సహాయమంత్రి శ్రీ [illegible] ఆరోగ్యశాఖలో సమాజ సంక్షేమం, షెడ్యూల్డు తరగతులు, వెనుకబడిన తరగతుల శాఖలకు ప్రధానోద్యోగిగా నియమించారు.

మంత్రిమండలి నిన్న ఉదయం చాలాసేపు సమావేశమయిన అనంతరం ఈ మార్పులను ప్రధాని ప్రకటించారు.

సిక్కిం రాకుమారునికి ప్రధాని నెహ్రూ విందు

ఢిల్లీ, ఆగస్టు 9—సిక్కిం రాకుమారుడు మహారాజకుమార్ థొండప్ నంగ్యాల్ నిన్న ప్రధాని నెహ్రూతో అల్పాహారవిందు స్వీకరించారు.

సిక్కిం చైనా సరిహద్దు పరిస్థితులను మహారాజ కుమార్ ప్రధాని నెహ్రూకు వివరంగా తెలిపారట.

తర్వాత సిక్కిం రాజదంపతులు దలైలామాను కలుసుకొనేందుకై డల్‌హౌసీకి బయలుదేరి వెళ్లారు. నేడు దలైలామాను కలుసుకుంటున్నారు.

చిన్న పత్రికల సంపాదకుల సభ

గుంటూరు, ఆగస్టు 9—శ్రీ హెచ్. ఆర్. పట్నంపూడి ఇలా వ్రాస్తున్నారు:—ప్రథమ ఆంధ్రప్రదేశ్ చిన్న పత్రికల సంపాదకుల, ప్రచురణ కర్తల సమావేశం నవంబరులో గుంటూరులో జరుగుతుంది. సమావేశంలో పాల్గొనటానికి డా. బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ పి. వి. నరసింహారావుకూ ఆహ్వానాలు పంపినాము. చిన్న పత్రికలకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించి అభివృద్ధికై సమిష్టి కార్యవిధానం ఏర్పరచుకొనే నిమిత్తం ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. వివరాలు కోరేవారు శ్రీ హెచ్. ఆర్. పట్నంపూడి, సమావేశకర్త, ఆంధ్రప్రదేశ్ చిన్న పత్రికల మహాసభ, పోస్టుబాక్సు 228, గుంటూరు—2కు వ్రాయాలని కోరుతున్నారు.

ముల్తాన్ ఆసుపత్రిలో అబ్దుల్ గఫార్‌ఖాన్

ఆరోగ్యం చాలా మెరుగయిందట

కరాచి, ఆగస్టు 9—పాకిస్తాన్ ప్రముఖ రాజకీయ నాయకుల్లో ఒకరైన ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను లాహోర్ జైలునుండి [illegible] వారు ముల్తాన్‌లోని [illegible] ఆసుపత్రికి తీసుకొని రావడం జరిగింది. ప్రస్తుతం వారి ఆరోగ్యం చాలా మెరుగయిందని ఆసుపత్రి ఉద్యోగులు చెప్పారు.

గఫార్‌ఖాన్ ఆరోగ్యం "సామాన్యంగా సంతృప్తికరంగా ఉంది. ఆందోళన చెందదగిన అవసరమేమీ లేదు" అని పాకిస్తాన్‌లోని అసోసియేటెడ్ వార్తాసంస్థ తెలియజేసింది.

దక్షిణ ధృవప్రాంతంలో ఆస్ట్రేలియన్ జట్టు ఇక్కట్లు

కాన్‌బెరా, ఆగస్టు 9—దక్షిణ ధృవప్రాంత పరిశోధనలకై బయలుదేరిన ముగ్గురు ఆస్ట్రేలియనుల బృందం, ధృవప్రాంతపు శీతగాలి తుపానులలో తీవ్రంగా బాధపడి చలి తీవ్రతలోనే ఆరుబయట గడుపుతూ కడ ప్రాణాలతో 30 మైళ్ళ దూరం పడుతూ లేస్తూ గడచివచ్చి చివరికి మాసన్ స్థావరానికి ఎల్లాగో ఆ చలి తుపానులోనే చేరుకొన్నారట.

వీరు పూర్తిగా ఆరోగ్యం కోలుకొనేందుకు కొన్ని నెలలు పట్టవచ్చుననీ, కాళ్ళు చేతులూ మంచు దెబ్బకు కొరుకుడు పడిపోయినవనీ విదేశాంగ శాఖకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.


ఇల్లు కట్టండి, ఫాన్ పెట్టండి!
అవును, మీ గృహాన్ని ఆధునికం చెయ్యటానికి ఒక సొగసైన ఫేన్‌ను నేడే మాయొద్దనుంచి ఎంచుకొనండి.
ఓరియంట్, ఉషా, క్రాంప్టన్, జియిడబ్లియు & రాలిన్ సహా మేము వివిధమైన టేబిల్, సీలింగ్ ఫానను మిక్కిలి సరసమైన ధరలకు ఇవ్వగలం.
అధికారము పొందిన ఫిలిప్స్ డీలర్లు :
జె. హజారిమల్ అండ్ కం.,
ఎలెక్ట్రికల్ సామాన్ల టోకు అమ్మకందారు,
126, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు—1.
పో. బా. 2830 తంతి: "HAZARI" ఫోన్: 32866.
VP

నేడే చూడండి! మ్యాట్నీతో
విజయవాడ – శ్రీనివాస మహల్‌లో

ప్రకాష్‌రామ్ పిక్చర్స్‌వారి "రాఖీ"
తారాగణం: అశోక్‌కుమార్, వహీదా రహెమాన్, ప్రదీప్‌కుమార్, మెహమూద్ మరియు లలితాపవర్.
డైరెక్షన్: భీమ్ సింగ్ —— మ్యూజిక్: రవి
రోజూ 3 ఆటలు, ఆదివారం 4 ఆటలు. ఆదివారం ఉ. 9-30 గం.లకు ఆట కలదు.

కుటుంబమంతా, సౌఖ్యమునకు, అందమునకు బట్టలను ధరించుటకు...
వాళ్ళు కొనుక్కొనేవి...

రోహిత్ షర్టింగులు
సాదా లేక గీతలవి
*సాన్‌ఫొరైజ్‌డ్
రోహిత్ చీరలు...
రవిక, ఫ్రాక్, ఇత్యాది బట్టలు
చక్కగా నేయబడినవి
అద్భుతముగా తయారైనవి
రోహిత్ మిల్స్ లిమిటెడ్
ఖోఖ్రా మెహమెదాబాద్, అహమ్మదాబాద్ - 8.
రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్
RPY-5



B.S.C. Quality Shoes
చూపులందు మంచిది
నడచుటకు మంచిది
మన్నుటలో మంచిది
ఉత్పత్తిచేయువారు:
బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

నేడే చూడండి!
మ్యాట్నీతో ప్రారంభం



సరస్వతీ పిక్చర్సు వారు
సమర్పించు
రాణీ సంయుక్త
యం.జి.ఆర్...పద్మిని...రాగిణి నటించినది.
దర్శకత్వం..యోగానంద్

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

★★ Regd. No. A

సంపుటి : 28 సంచిక : 219 విజయవాడ 10-8-1963 శనివారం 6 పేజీలు 8 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	ఏజెంట్ల ద్వారా (రు. న.పై.)	పోస్టుద్వారా (రు. న.పై.)
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

'రాణి'కి రక్షణ

లండన్, ఆగస్టు 9:— బ్రిటన్‌లో ఒక పెద్దమనిషి ... ఒక గ్రామం నుండి లండన్‌కు కారులో ... ఒక పెద్ద తేనెటీగల రాణి ... తేనెటీగలు ... రక్షించుకోడానికి ... ప్రయత్నించింది. ఆ రాణితోబాటు ... తేనెటీగలు ... తొలగించడానికి తేనెటీగల పెంపకంలో నిపుణుడొకణ్ణి పిలిపించవలసివచ్చింది.

పార్లమెంటులోని కాంగ్రెసు సభ్యులందరకు చీఫ్ విప్ ఆదేశం

ఆగస్టు 13 నుండి ఆరువారాలవరకు మంత్రులతోసహా సభ్యులు ఢిల్లీని వదలి వెళ్లరాదని ఉత్తరువు

ప్రతిపక్షాల ఎత్తుగడలను ఎదుర్కొనుటకు అప్రమత్తతతో వ్యవహరించాలని మంత్రులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి) ఢిల్లీ, ఆగస్టు 9:—

ఆగస్టు 13 నుండి ఆరువారాలపాటు జరిగే పార్లమెంటు సమావేశానికి కాంగ్రెస్ సభ్యులుఅందరు విధిగా హాజరుకావాలని చీఫ్ విప్ ఆదేశాలను పంపినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కాంగ్రెస్ సభ్యులు తక్కువ సంఖ్యలో హాజరు కావడాన్ని అవకాశంగా తీసికొని ప్రభుత్వ ప్రయోజనాలకు హానికలిగించే విధంగా ప్రతిపక్షాలు వ్యవహరించే ప్రమాదం వున్నందున ఈ హెచ్చరిక చేయబడింది.

ఈ సందర్భంలో మంత్రులకు ప్రత్యేకంగా మరొక హెచ్చరిక చేయబడింది. ప్రతిపక్షాల నుండి వచ్చేదాడులనుఎదుర్కొనుటకు మంత్రులు సంసిద్ధంగా వుండాలని మంత్రులనుఆదేశించడం జరిగింది.

ప్రతిపక్ష సభ్యులలో కొందరు ఇటీవల అనుసరిస్తున్న కార్య కలాపాలను ప్రస్తావించి మంత్రులకు ఈ క్రింది ఆదేశం యివ్వబడింది. మంత్రులకు కాంగ్రెస్ చీఫ్ విప్ ఉత్తరువు వివరాలివి.

"ప్రతిపక్షాలు ప్రభుత్వంపై దాడి ప్రారంభించడానికి ఎప్పుడు ప్రయత్నించినా ఎదుర్కొనుటకు మంత్రులు సంసిద్ధంగా వుండాలి. అందుచేత పార్లమెంటు సమావేశం జరిగే రోజులలో ఢిల్లీలోనే మంత్రులు అందరు వుండాలి."

నిన్న సాయంత్రం ప్రధాని నెహ్రూ, న్యాయమూర్తి శ్రీ యస్. కె. దాసుల మధ్య సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా విదేశాలలో పర్యటిస్తున్నందున శ్రీ యస్. కె. దాసు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు. శ్రీ కె. డి. మాలవియాపై శ్రీ దాసు రిపోర్టు గురించి వీరు చర్చించారని తెలుస్తున్నది.

న్యాయమూర్తి శ్రీ దాసు నివేదికను ప్రకటించాలని ప్రతిపక్షాలు తిరిగి కోరగలవు. కాంగ్రెస్ సభ్యులలో కూడా చాలమంది ఈ నివేదికను బయట పెట్టాలని కోరుతున్నారు. కాని బహిరంగంగా వీరు తమ కోరికను ప్రకటించడంలేదు. అందుచేత శ్రీ దాసు నివేదిక భాగాలను రహస్యంగా పరిగణించరాదని ప్రధానిపై ఒత్తిడి తీసికొని రావడానికి ప్రయత్నాలు జరుగవచ్చు.

పార్టీ సేవకు ప్రధాని నెహ్రూ సంసిద్ధత

శ్రీ కామరాజ్ సూచనకు కాంగ్రెస్ కార్యవర్గ ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 9:— కేంద్రంలోను, రాష్ట్రాలలోను సీనియర్ మంత్రులు తమ పదవులను విసర్జించి పార్టీ సేవకు అంకితం కావాలని శ్రీ కామరాజ్ చేసిన సూచనను ఎ. ఐ. సి. సి. ఆమోదానికి సిఫార్సు చేయాలని కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించింది.

శ్రీ కామరాజ్ సూచనను అనుసరించి ప్రధాని పదవికి రాజీనామా యిచ్చి పార్టీ సేవ చేయడానికి తామకూడా సంసిద్ధుడనేనని శ్రీ నెహ్రూ కార్యవర్గానికి తెలియజేశారు. కాని శ్రీ నెహ్రూ ప్రధాని పదవిలో వుండి, ప్రభుత్వానికి, పార్టీకి నాయకుడుగా వ్యవహరించాలని కాంగ్రెస్ కార్యవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

ఎ. ఐ. సి. సి. కార్యవర్గ సూచనను ఆమోదించిన తరువాత మంత్రులు సమర్పించే రాజీనామాల విషయంలో నిర్ణయాలుచేసే బాధ్యత శ్రీ నెహ్రూకు కాంగ్రెస్ కార్యవర్గం అప్పగించింది. పదవులలో ఎవరు వుండవలసినదీ, ఎవరు పార్టీ సేవకు ముందుకు రావలసినదీ ప్రధాని నిర్ణయిస్తారు.

మంత్రుల రాజీనామాలను పరిశీలించి నిర్ణయాలను చేయడానికి చిన్న కమిటీని ఒకదానిని నియమించాలన్న సూచనను కార్యవర్గ సభ్యులలో చాలమంది ఆమోదించలేదు. అవసరమయితే రాజీనామాల వ్యవహారాన్ని పరిశీలించి నిర్ణయించడానికి ఇతరుల సహకారాన్ని శ్రీ నెహ్రూ స్వీకరించవచ్చునని కార్యవర్గం నిర్ణయం చేసింది.

ఆహార వస్తువులపై కంట్రోళ్లు, రేషనింగు

నందాకు, పాటిల్‌కు మధ్య ఎన్నడూ విభేదాలు రాలేదని ప్లానింగ్ కమిషన్ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 9:— ఆహార వస్తువుల సంపిణీపై కంట్రోళ్లు, రేషనింగ్ ప్రవేశపెట్టాలన్న విషయంపై ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు, ప్లానింగు ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎల్. నందాకు మధ్య అభిప్రాయ భేదాలు ... లేదని ప్లానింగు కమిషన్ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

కంట్రోళ్లు, రేషనింగు ప్రవేశపెట్టాలని ప్లానింగు కమిషన్ ఎప్పుడూ సూచించలేదని ఈ సందర్భంలో ఆయన స్పష్టపరిచారు. నిర్దిష్టమైన షరతులపై లైసెన్సులు జారీ చెయ్యడం ద్వారా టోకు వ్యాపారాన్ని క్రమబద్ధం చేయాలని మాత్రమే ప్లానింగు కమిషన్ వాదిస్తూ వచ్చిందని ఆయన వివరించారు.

నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టడానికి గాను ప్లానింగు కమిషన్ చేసిన ప్రతిపాదనలు వివరిస్తూ, దేశీయ ఉత్పత్తులనుంచి ప్రధానంగా తగినన్ని హెచ్చు నిల్వలు ఏర్పాటు చెయ్యడం అవసరమని కమిషన్ సూచించిందని, దీనికి గాను మిగులు ప్రాంతాలలో రోడ్లు, రైల్వే సౌకర్యాలు లేని మారుమూలచోట్ల వీలైనన్ని హెచ్చు కొనుగోలు కేంద్రాలు నెలకొల్పాలని కమిషన్ సూచించిందని ఆయన అన్నారు.

బియ్యం ప్రధాన సమస్య కనుక, మిగులు రాష్ట్రాలనుంచి ఎక్కువగా సేకరించి అధమం 2 లక్షల టన్నుల బియ్యాన్ని నిల్వ చెయ్యాలని ప్లానింగు కమిషను మొదటినుంచీ సూచిస్తూ వచ్చిందని, దీనివల్ల ధరలు పెరిగిపోయిన పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రభుత్వంతననిల్వలనుంచి మార్కెటులోనికి సరుకు విడుదలచేసి చౌకడిపోద్వారా ప్రజలకు సరసమైన సరేట్లకుబియ్యాన్నిఅందజేయడానికి వీలుపడుతుందని, కమిషన్ భావించిందని ఆయన అన్నారు.

వ్యవసాయదారులకు గిట్టుబాటు ధరలు లభింప చెయ్యడానికి కూడా ఈ నిల్వల ఏర్పాటు తోడ్పడగలదని ఆయన అన్నారు.

'రిటర్నింగ్ ఆఫీసర్ల నిజాయితీని శంకించరాదు'

గుంటూరు డి. ఆర్. ఓ. శ్రీ కౌశల్ విజ్ఞప్తి

ఖమ్మం, వరంగల్, అనంతపురంజిల్లా ఎ. ఆర్. ఓ.ల జాబితా ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 9:—

రాష్ట్రంలో జిల్లా రిటర్నింగ్ ఆఫీసరుగా నియమించబడినవారందరు కాంగ్రెస్ సంస్థ ఎన్నికలను న్యాయంగా నిర్వహించగలరని, కాంగ్రెస్‌పార్టీకి కళంకం తెచ్చేవిధంగా వారు వ్యవహరించబోరని గుంటూరుజిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ హెచ్. యస్. కౌశల్ ప్రకటించారు.

ఎనిమిదవ తేదీ పత్రికలలో ప్రదేశ్ కాంగ్రెస్ రద్దు కాగలదా అన్న శీర్షికక్రింద ప్రకటింపబడిన వార్తలో ఇతర రాష్ట్రాలనుండి నియమితులయిన ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నిజాయితీని శంకించడం జరిగిందని పేర్కొంటూ శ్రీ కౌశల్ తన ప్రకటనలో యింకా యిలా అన్నారు:

"ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో అధ్వాన్నంగా తయారయిన పరిస్థితిని మరింత విషమింప చేసే విధంగా కొందరు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు ప్రకటనలు చేయడం విచారకరం."

"కాంగ్రెస్ సంస్థ ఎన్నికలను నిర్వహించడానికి నియమించబడిన నేను, నా మిత్రులు, గ్రూపు రాజకీయాలకు ఎట్టి సంబంధం లేదు. కాని దీనికి విరుద్ధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలలో బాధ్యతాయుత పదవులను నిర్వహిస్తున్న వారు సహాయ నిరాకరణ సాగిస్తున్నారు. ఎన్నికల విషయంలో వీరు మాతో సహకరించడం లేదు. బాధ్యత కల కాంగ్రెస్ కార్యకర్తలు అనుసరింపవలసిన విధానం కాదిది."

"జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లు పక్షపాత దృష్టితో వ్యవహరిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు నేను నిశితంగా ఖండిస్తున్నాను."

ప్రాథమిక సభ్యత్వ జాబితాలో పేరువున్న యూనిట్‌నుండి మాత్రమే మండల కాంగ్రెస్‌కు పోటీ చేయవలసి వుంటుందని, ఇతర ప్రాంతాలలో పోటీ చేయడానికి వీలులేదని ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ జాధవ్ రూలింగ్ యిచ్చారు. ఈ రూలింగ్ అనుసరించి మండల కాంగ్రెస్‌కు తమ సభ్యత్వంవున్న యూనిట్‌నుండి మాత్రమే అభ్యర్థులు పోటీచేయవలసివుంటుంది. ఇతర యూనిట్లనుండి పోటీ చేయడానికి వీలుండదు.

1959 లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆమోదించిన నిబంధనలకు ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ యిచ్చిన రూలింగ్ విరుద్ధమని, ప్రదేశ్ కాంగ్రెస్ నిబంధనలను ఎ. ఐ. సి. సి. కూడా ఆమోదించిందని పి. సి. సి. కార్యాలయం ప్రకటించింది. ప్రస్తుతం ప్రతికూల వర్గానికి చెందిన శ్రీ పిడతల రంగారెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వున్న రోజులలో ఈ నిబంధనలను తయారు చేశారు. ఆరోజులలో శ్రీ పి. వెంకటరావుగారే స్వయంగా ఈ నిబంధనలను తయారు చేశారు. ప్రస్తుతం శ్రీ పి. వెంకటరావు కూడా ప్రతికూల వర్గానికి చెందినవారే.

ఈ పరిస్థితులలో ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం పక్షపాత దృష్టితో ఎన్నికల నిబంధనలను తయారు చేసిందని ఆరోపించుటకు ఆధారంలేదని భావిస్తున్నారు. ఈ నిబంధనల క్రింద ప్రతి మండల కాంగ్రెస్ ఎన్నికలకు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, ప్రదేశ్ కాంగ్రెస్ నియోజకవర్గానికి జిల్లా డిప్యూటీ రిటర్నింగ్ ఆఫీసర్‌ను నియమించ వలసి వుంది.

కాని శ్రీ జాధవ్ ఈ నిబంధనను పాటించకుండా రెండిటికి కలిపి ఒకే అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్‌ను నియమించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధుల నియోజకవర్గంలో అయిదుమండలకాంగ్రెస్‌లువుంటాయి. ప్రతి మండల కాంగ్రెస్‌ను పది యూనిట్లక్రింద భాగిస్తారు. ప్రతి యూనిట్‌నుండి మండల కాంగ్రెస్ కమిటీకి ఇద్దరేసి ప్రతినిధులను ఎన్నుకోవలసి వుంది. దీన్నిబట్టి మొత్తంమీద 100 మంది ప్రతినిధులను ఎన్నుకోవాలి.

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయించిన ఎన్నికల కార్యక్రమం అనుసరించి 100 మంది ప్రతినిధుల ఎన్నికకు ఒకేరోజున 10 గంటల ...

(మిగతా 3 వ పేజీలో)

జమ్మూ కాశ్మీరులలో ఒకచోట భారత సైనికుల సమావేశంలో ఇటీవల రక్షణమంత్రి శ్రీ చవాన్ ప్రసంగించారు. ఆయనకు ఎడమ ప్రక్కన కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ వున్నారు.

ఉబాస్యేతోసహా బర్మాలో ప్రముఖ నాయకుల నిర్బంధం

విప్లవ ప్రభుత్వం చర్య

రంగూన్, ఆగస్టు 9:— బర్మా విప్లవ ప్రభుత్వం నేడు యాంటిఫాసిస్ట్ పీపుల్స్ ఫ్రీడం లీగ్ అధ్యక్షుడు ఉబాస్యేతో సహా 11మంది వ్యక్తులను అరెస్టు చేసి, నిర్బంధంలో ఉంచింది.

నిర్బంధంలో ఉంచబడిన వారిలో ఫ్రీడమ్ లీగ్ ఉపాధ్యక్షుడు ఉ క్యాల్ వెయిక్ ఢిల్లీలో మాజీ రాయబారి ఉలిన్, 'నేషన్' ఆంగ్ల దినపత్రిక సంపాదకుడు ఉ లాయెన్ మొదలైన ప్రముఖులు ఉన్నారు.

ముగ్గురు మాజీమంత్రుల విడుదల

ఇదియిలా ఉండగా, లోగడ నిర్బంధంలో ఉంచిన ముగ్గురు మాజీ మంత్రులను ప్రభుత్వం నేడు విడుదల చేసినట్లు బర్మా రేడియో ప్రకటించింది.

విడుదలకు కారణం తెలియదు. కాని వీరిలో కొద్ది రోజులుగా వారు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఆ మధ్య వార్తలు వెల్లడించబడ్డాయి.

అధికారం నుంచి తొలగించబడిన యునెవో, ప్రభుత్వంలోని యితర మంత్రులతో సహా గత యేడాది మార్చి నెలనుంచి వీరు నిర్బంధంలో ఉంటున్నారు.

చైనా విమానాలచే భారత వియత్తలం అతిక్రమణ

గత పదిరోజులలో రెండుసార్లు జరిగినట్టు ప్రకటన; పెకింగ్‌కు ఇండియా తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 9:—

మధ్య సరిహద్దుప్రాంతంలో చైనీస్ విమానాలు గత జూలై 30 వ తేదీన, ఆగస్టు ఒకటవ తేదీన రెండుసార్లు భారత వియత్తలాన్ని అతిక్రమించినట్టు నేడు ఇక్కడ వెల్లడించబడింది.

కొత్తగా జరిగిన యీ అతిక్రమణలకు తీవ్ర నిరసన తెలియజేస్తూ, భారత ప్రభుత్వం పెకింగ్‌కు ఒకఅధిక్షేపణ పత్రాన్ని పంపిందని విదేశవ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

చైనీస్ విమానాలు ఉత్తరప్రదేశ్ సరిహద్దులో (బదరీనాథ్, ఆస్కోటలకు చేరువగా) జూలై 30, ఆగస్టు 1వ తేదీలలో 16 మైళ్లు 48 మైళ్ళు, వరకు లోనికిచొచ్చుకు వచ్చాయని ఆయన వివరించారు.

సిక్కిమ్, భూటాన్ సరిహద్దులలోని బౌద్ధమఠాలు

ఖాళీ చెయ్యవలసినదిగా చైనా ఉత్తర్వులు జారీచేసినట్టువార్త

గాంగ్‌టోక్, ఆగస్టు 9:— సిక్కిం, భూటాన్‌సరిహద్దుప్రాంతాలలోని బౌద్ధారామాలన్నింటిని ఖాళీ చేయవలసిందిగా చైనీస్ సైనికాధికారులు ఎనిమిది వారాలక్రితం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇటీవల ఆ ప్రాంతంనుంచి తప్పించుకుని వచ్చిన ఒక భారతజాతీయుడు వెల్లడించాడు.

ఇతడు కొండజాతులకు చెందినవ్యక్తి. టిబెట్ భాష మాట్లాడుతాడు. తాను గాంగ్‌టోక్ చేరుకొనడానికి ముందు "పొగలువిరజిమ్ముతూ ఎంతో వేగంతో పయనిస్తున్న ఒకభారీ విమానాన్ని, చూశా"నని అతడు అన్నాడు. తనపేరు బైటపెట్టడానికి అతడు యిష్టపడలేదు.

బహుశా అదిజెట్ విమానంఅయివుండవచ్చునని అనుకుంటున్నారు.

గాంగ్‌టోక్ — యాటుంగ్—లాసా రోడ్డుమీద గల ప్రాచీన దుర్గం ఫరిజ్జాంగుకు చేరువలో చైనావారు జెట్ విమానాలు దిగడానికి అనువైన విమానాశ్రయాన్ని నిర్మించారని కూడా అతడు తెలియజేశాడు.

చైనాలో శ్రీ కృశ్చేవ్‌కు వ్యతిరేక ప్రచారం

విద్యార్థులలో ఉధృతంగా వ్యాపింపజేస్తున్నటు వార్త

హాంగ్‌కాంగ్, ఆగస్టు 9:— సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి, ప్రధాని కృశ్చేవ్‌కు వ్యతిరేకంగా చైనీస్ కమ్యూనిస్టులు తీవ్రంగా ప్రచారం కొనసాగిస్తున్నారని ఇక్కడ ప్రచురించబడుతున్న 'సింగటావో డెయిలీ న్యూస్' తెలియజేసింది.

చైనాలో విద్యార్థులు సయితం తమ ఏడాది పరీక్షలప్పుడు వారానికి రెండు రోజులు, మార్చి 30 న సోవియట్ వ్రాసిన లేఖకు సమాధానంగా చైనీస్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం జూన్ 14 న అందజేసిన ప్రకటనను విధిగా అధ్యయనం చేస్తున్నారు. శ్రీ కృశ్చేవ్‌ను, సోవియట్ కమ్యూనిస్టు పార్టీని విమర్శించవలసిందిగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారట. ఈ విషయమై చైనానుంచి ఇటీవల వచ్చిన ఒక విద్యార్థి తెలియజేశారు.

"శ్రీ కృశ్చేవ్ చేసిన నేరాలు" అను శీర్షికతో కొన్ని నివేదికలను చైనీస్ విద్యార్థులకు వినిపిస్తున్నారు. శ్రీ కృశ్చేవ్ అనుసరించిన స్టాలిన్ వ్యతిరేక విధానాలను గురించి, సోవియెట్ ఋణాలను తిరిగి చెల్లించివేయాలని చైనాను ఒత్తిడిచేయడాన్ని గురించి, చైనానుంచి సోవియెట్ నిపుణులను తిరిగి పిలిపించుకోడాన్ని గురించి విద్యార్థులకు తెలియచెపుతున్నారు.

శ్రీ కృశ్చేవ్ వ్యతిరేకఉద్యమంలో పాల్గొనే నిమిత్తం పార్టీసభ్యులైన యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి కార్యకర్తలు వేసవి సెలవులలో కూడా విధిగా స్కూళ్ళలోనే ఉండాలని తెలుస్తున్నది.

కాంగ్రెస్ సేవకై పదవులను త్యజించడానికి కొందరు ముఖ్యమంత్రుల సంసిద్ధత

న్యూఢిల్లీ, ఆగస్టు 9:— కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికై పార్టీ నిర్మాణకార్య కలాపాలను చేపట్టే నిమిత్తం తమ పదవులకు రాజీనామా ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రులు కొందరు తమ సంసిద్ధతను వెల్లడించారు. వీరిలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాపసింగ్ కైరాన్, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బి. పట్నాయక్. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.సంజీవరెడ్డికూడా ఉన్నారని తెలుస్తున్నది.

పార్టీ నిర్మాణానికై కాంగ్రెస్ అగ్రనాయకులు కొందరు తమ పదవులకు రాజీనామా యివ్వాలని శ్రీ కామరాజ్ చేసిన ప్రతిపాదనపట్ల కేంద్ర మంత్రులకంటే రాష్ట్ర ముఖ్యమంత్రులే ఎక్కువ ఉత్సాహం చూపి ముందుకు వచ్చారు.

కేంద్ర మంత్రులలో ఇప్పటికే హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఆహారమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ మాత్రమే తమ పదవులను పరిత్యజించి పార్టీ నిర్మాణ కార్యక్రమం చేపట్టడానికి తమ సంసిద్ధతను వెల్లడించారని తెలుస్తున్నది.

శ్రీ శాస్త్రి ప్రధాని నెహ్రూకు ఒక లేఖ వ్రాస్తూ నిర్ద్వంద్వంగా తమ పదవికి రాజీనామా ఇచ్చి పార్టీ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టడానికి సంసిద్ధంగా ఉన్నామని తెలియజేసినట్లు భావించబడుతున్నది.

ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ నిన్న వర్కింగ్ కమిటీ సమావేశంలో శ్రీ కామరాజ్ ప్రతిపాదనకు హర్షం వెలిబుచ్చారని, అయితే మరింత సమర్థులతో కూడిన కేంద్ర మంత్రివర్గాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని కూడా ఆయన కోరారని తెలుస్తున్నది.

ఏమైనప్పటికీ, రాష్ట్ర మంత్రులు, లేదా కేంద్ర మంత్రులు తమ పదవులకు రాజీనామా ఇవ్వడమనేది అధిష్ఠానవర్గం ఆదేశం మీదనే, ఆమోదంపైన ఆధారపడి ఉండగలదనేది నిస్సంశయం.

చిత్రజగత్తు!

"ఈ డాక్టర్ దగ్గరికి ఒక్కరోగి కూడా వచ్చినట్టు కనిపించదుకదా... కారుఎలా మెయింటెయిన్ చేస్తున్నాడో?..."

"ఆయన రోగాలకి మందులిచ్చే డాక్టర్ కాదు; రోగం లేనివాళ్ళకి... వుందని సర్టిఫై చేసేవాడు!..."

ప్రభుత్వ టంకశాలలో పనిచేసే కెమిస్టు ఆత్మహత్య

ఆలీపూర్‌లో సంఘటన

కలకత్తా, ఆగస్టు 9:— ఆలీపూర్‌లోని భారత ప్రభుత్వ టంకశాలలో కెమిస్టు సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న శ్రీ ఎస్. మిత్రా మొన్న బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో చనిపోయి ఉండగా కనుగొనబడింది.

శ్రీ మిత్రా కొన్నిరోజులనుంచి తీవ్రమైన మానసిక ఆందోళనతో బాధపడుతున్నట్లు తెలియవచ్చిందని పోలీసు అధికారులు అన్నారు.

మృతుని జేబులో ఒక లేఖ కూడా దొరికింది. ఆఫీసుపని సక్రమంగా చేయలేకపోతున్నానని, దానివల్ల తనజీవితాన్ని తుదముట్టించుకుంటున్నానని శ్రీ మిత్రా ఆ లేఖలో వ్రాశారు.

శ్రీ మిత్రా వయస్సు 45 సంవత్సరాలు. 1943 లో ఆయన ఈ ఉద్యోగంలో ప్రవేశించారు. ... సిఫార్సులు చెయ్యబడ్డాయి...

శ్రీ మిత్రాకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పాత పద్ధతులలో తూకాల్పు, కొలతలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9:— తూకాలు, కొలతల విషయంలో మెట్రిక్‌పద్ధతి ప్రవేశపెట్టబడినప్పటికీ ... పాతపద్ధతిలో కూడ ... తక్కువ ... విధించవలసి ఉంటుందని మొన్న ఇక్కడ తూకాలు కొలతల కంట్రోళ్ల సభ నిర్ణయించింది.

కాంగ్రెస్ పరాజయాల దర్యాప్తు సంఘంలో మరి ఇద్దరకు స్థానం

శ్రీ నెహ్రూ సూచనపై ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశంలో శ్రీ మిశ్రా తీర్మానంఉపసంహరణ

ఢిల్లీ, ఆగస్టు 9:—

కాంగ్రెస్ పార్టీలోని 'లోపాలను, దౌర్బల్యాలను' నిర్మూలించడానికై తగు మార్గాలను సూచించే నిమిత్తం ఒక కమిటీని నియమించాలని సూచిస్తూ అఖిలభారత కాంగ్రెసు కమిటీలో శ్రీ యస్. యన్. మిశ్రా ప్రవేశపెట్టిన తీర్మానం, ఏడుగంటలపాటు చర్చ జరిగిన అనంతరం ఉపసంహరించబడింది.

శ్రీ ఎస్. ఎన్. మిశ్రా తీర్మానంపై ఈరోజు ఉదయం నుంచి ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశంలో చర్చ జరిగింది.

చర్చ ముగిసే సమయంలో ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకుని తీర్మానాన్ని ఉపసంహరించాలని, ఎన్నికల పరాజయాలకు కారణాలను పరిశీలించడానికి శ్రీ నందా అధ్యక్షతన నియమించిన కమిటీలో ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశం జరుగాలని కోరినకాంగ్రెస్‌ప్రతినిధులనుంచి ...

[మిగతా 3 వ పేజీలో]



నోటిఫికేషన్

సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు 'బి' తరగతి పరీక్షలు 1963 అక్టోబరు 12, 13 తేదీలలో జరుపుటకు ఉద్దేశింపబడింది. దరఖాస్తు ఫారములు, ఇతర వివరములకు, తపాలా స్టాంపు అంటించిన కవరు పంపుతూ 20—8—63 లోగా హైదరాబాద్—2 సెక్రటరీ, బోర్డుకు వ్రాసుకొనండి.

సెక్రటరీ

హైదరాబాద్, 7—8—63.

ఆంధ్రా యశోదా

మెట్రిక్యులేషన్ ప్రవేశ పరీక్ష

వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయం... నోటీసు నెం. 4—ఏ/63... ఆఖరు తేదీ 19—8—63 వరకు పొడిగించబడినది.

దరఖాస్తు ఫారములు దినము తెల్లవారి అఫీసు నుండి 19—8—63 ఉ. 12—00 గం. వరకు పొందవచ్చును. ఇతర వివరములు, సమయం, ఏటిలో మార్పు లేదు.

రిజిస్ట్రార్ (ఇన్‌ఛార్జి), విశాఖపట్నం.

చెవిటివారికి శుభవార్త

మిక్కిలి చౌకయైన మా వినికిడి సాధనం రు. 210/-లకే ఎలక్ట్రికల్ హియరింగ్ కరెక్టర్, సైంటిఫిక్ పద్ధతులు.

...శ్రీ వి. ఐ. ... 1963 అగస్టు 9, 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్‌లో ఉంటారు...

మాడర్న్ రేడియో కంపెనీ, మద్రాసు-19.

దండకారణ్య - బొలాంగీర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

Tender Notice No. KB/45/63 Dt. 7-8-63

...రూ. 2,462.

...

ఇంజనీర్-ఇన్-చీఫ్

డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు, (ఆర్. ఎస్.).

నూజివీడు తాలూకా

బస్సు ప్రయాణీకుల సంఘం

నూజివీడు, అగస్టు 7:— ...

(ప. ప.)

నిజామాబాదులో చక్కెర కొరత

నిజామాబాదు, అగస్టు 8:— ... 1—30 ... (ప. ప.)

నిజామాబాదు, అగస్టు 8:— ...

శ్రీ శోభకృతనామసంవత్సర

శ్రావణ బహుళ పంచమి

1963 అగస్టు 10, శనివారం

...ఉ. 7—15 వరకు

...తె. 4—57 వరకు

...ఉ. 7—7 వరకు

...ఉ. ...51 ...9—21 వరకు

ఆంగ్లేయుల గుణగణాలు

...

ఆంధ్రపత్రిక

1963 అగస్టు 10, శనివారం

కాంగ్రెసు పునరుజ్జీవనం

కేంద్రంలో, రాష్ట్రాలలో ప్రస్తుతం మంత్రి పదవులను వదిలి పెడుతున్న కాంగ్రెసు అగ్రనాయకులు కొందరు, తమ పదవులకు రాజీనామాలిచ్చి, తమ తమ యావచ్ఛక్తులను పార్టీ నిర్మాణానికి వినియోగించాలని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ చేసిన సూచనను కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించడం కాంగ్రెసులో క్రొత్తదనాన్ని తెలుపుతుంది.

స్వాతంత్ర్య సంపాదనానంతరం గత పదిహేను సంవత్సరాలలో కాంగ్రెసు నాయకులు తమ పదవుల ... ఇది అత్యంత ప్రధాన ... చెప్పడం అతిశయోక్తి కాజాలదు.

కేంద్ర, రాష్ట్ర మంత్రి పదవులనాక్రమించిన కాంగ్రెసు నాయకులలో కొందరినైనా, అందరినీ ఒక్కసారిగా తమ పదవులను త్యజించి ... మాత్రాన, హఠాత్తుగా దేశానికేదో మహోపకారం జరిగినట్లు ... అనడంలేదు.

వ్యక్తిగతంగా చూచేటయితే, దేశ సేవ చేసినవారూ, త్యాగశీలం కలవారూ, ప్రజాను రాగాన్ని పొందగలిగినవారూ ... ఇతర పార్టీలలో కంటె ఈనాటికీ కాంగ్రెసులోనే అధికంగా వున్నారు. పార్టీ దృక్పథంతో చూచినా మొత్తంమీద కాంగ్రెసు కంటె పురోగామి ఆశయంగలది గాని, కాంగ్రెసు కంటె సుసంఘటితమైనదిగాని, కాంగ్రెసు కంటె పరిపాలనానుభవం గల వ్యక్తులు గలదిగాని మరొక రాజకీయపక్షం కానరాదు.

అందుచేత ఇప్పటి ప్రతిపక్షాలలోనుంచి దేనికైనా ... ఆదర్శ ... కాంగ్రెసు ద్వారా కొనసాగక గత్యంతరం లేదు.

అయితే, అనేక కారణాలవల్ల కాంగ్రెసు తన పూర్వ ప్రాభవాన్ని కోల్పోతున్నది. కాంగ్రెసులో శక్తి కొరవడింది. ఒకప్పుడు, 'మహాత్మాగాంధి నాయకత్వం క్రింద దేశానికి స్వాతంత్ర్యం సాధించినది ఈ కాంగ్రెసు మహాసంస్థేనా?' అని సందేహించదగిన పరిస్థితి దాపురించింది.

దేశంకోసం తమ సర్వస్వం త్యాగం చేసినవారూ, స్వాతంత్ర్య వీరులుగా ప్రజలచే 'ఆరాధింపబడినవారూ, ఇంచుమించు కాంగ్రెసులోని అగ్రనాయకులంతా కేంద్రంలోనో, రాష్ట్రంలోనో అధికార పదవుల్లో మునిగిపోయారు. కాంగ్రెసు సంస్థ అనాగరకమయింది. కాంగ్రెసు ఆదర్శాలను ... జారు అగస్త్య భ్రాతలుగా ఉన్నారు.

ఒకప్పుడు దేశాభివృద్ధి ...

కాంగ్రెసువాదులంతా పదవులకూ, స్వార్థత్యాగమే ప్రతిఫలం. ఇప్పుడటా కాదు. ఆర్థిక సంపాదనపై, అధికారపదవులపై అన గలవారే విశేషంగా కాంగ్రెసుచే ఆకర్షింపబడుతున్నారు.

అధికారాన్ని చవిచూచిన వారు దానిని విడువలేకున్నారు. ఒక్కసారి మంత్రిపదవి నిర్వహించిన వ్యక్తి ఎన్నికలలో ఓడిపోయినా, ఎందరి నాశనం చేయించి అయినా, ఎంత ధనం ఖర్చు పెట్టి అయినా తిరిగి తానే మంత్రి కావాలని తాపత్రయ పడుతున్నారు.

"అధికారం అవినీతికి దారి తీస్తుంది. సంపూర్ణాధికారం వ్యక్తి సంపూర్ణమైన అవినీతిపాలు చేస్తుంది" అన్న ఆంగ్ల సూక్తి సర్వకాల సర్వావస్థలయందు ... కాంగ్రెసుకే ప్రాప్తించింది.

అధికారం ... అవినీతి అనివార్యం ... దేశాభివృద్ధి ... అత్యంత ... అధికారవ్యామోహమే ... ఎంతటి త్యాగమూర్తి అయినా ఈనాడు ... అధికారవ్యామోహమే ...

అందుచేతనే, కాంగ్రెసులో నేడు ఏర్పడుతున్న పరిస్థితుల కారణం ... ఏ రాష్ట్రంలో ... మంత్రి పదవికీ ...

ఈ తీర్మానం యుక్తమైన సమయంలో కాంగ్రెసును ఉద్ధరించడానికి శ్రీ కామరాజనాడార్ చేసిన సూచన కంటె ఉత్తమమైనది మరొకటి లేదు. అగ్రనాయకులంతా పదవులను త్యజించి, అనుభవాన్ని ... అధికార పదవులకు అంటుకుపోయిన కాంగ్రెసు సంస్థద్వారా ప్రజాసేవకు ... కాంగ్రెసు కార్యక్రమం ... సాగే అవకాశమున్నది.

అంతేకాదు: ప్రముఖులైన కాంగ్రెసునాయకులు పదవులను పరిత్యజించి సాధారణ కాంగ్రెసు సభ్యులవలె ప్రజాసేవకు అంకితం ... ఇతర కాంగ్రెసు వాదులకు కూడా మార్గదర్శకులూ, ప్రజల మన్ననలకు పాత్రులూ కాగలరు. అందువల్ల దేశంలో కాంగ్రెసుకు తిరిగి ప్రాబల్యప్రతిష్ఠ జరుగగలదు.

అయితే, ఎప్పుడైనా ... ప్రతి ఒక్కరూ ... పదవిని త్యజించి ... అనేకం తిరిగిరావచ్చు ... నెహ్రూవంటి ప్రధాన వ్యక్తులను ఈ సామాన్య సూత్రానికి బంధించడం ఎంతమాత్రం సమంజసం కాదు.

'తుపాకి శిక్షణలో యువతుల ప్రజ్ఞ ప్రశంసనీయం'

కాకినాడలో పోలీసు అధికారి అభినందన

కాకినాడ, అగస్టు 9:— ... 24 మంది ... 98 మార్కులు ... ప్రథమ బహుమతి ...

విద్యార్థినులు 21 మంది ...

కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వానికి కృషి

—ఇండియా వైముఖ్యం

(మన రాజకీయ విలేఖరి) న్యూఢిల్లీ, అగస్టు 9:—

కాశ్మీర్ ప్రతిష్ఠంభన విషయంలో మధ్యవర్తిత్వ ఏర్పాటుకై పశ్చిమరాజ్యాలు కొనసాగించే కృషిపట్ల ఇండియా ఎంతమాత్రం సుముఖంగా లేదని తెలుస్తున్నది.

ఇండియాలోని అమెరికా రాయబారి, బ్రిటిష్ హైకమిషనర్ ... కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వ ప్రతిపాదనను ...

ఇండియాపై పాకిస్థాన్ ... చైనాతో పాకిస్థాన్ ...

మధ్యవర్తిత్వాన్ని అంగీకరించడానికి పాకిస్థాన్ ... రెండు ప్రతిపాదనలు ... ఆ షరతులను ఇండియా ...

అమెరికా, బ్రిటన్ల ప్రతిపాదనను ... చైనాతో పాకిస్థాన్ సంబంధాలు ... కాశ్మీర్‌పై ... అంతగా ఆస్కారం కనిపించడంలేదు.

బేగంపేటవద్దగల ఐ. ఏ. సి. స్థావరం తరలింపు ప్రతిపాదన

హైదరాబాద్, అగస్టు 9:— హైదరాబాద్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ... శ్రీ ఎం. శేషిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

బేగంపేటవద్దగల 'ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్' స్థావరాన్ని ... ప్రతిపాదనపట్ల సమావేశం ...

...

కాబా, కార్మికశాఖామంత్రి శ్రీ ... కేంద్రమంత్రి శ్రీ ... మొహియుద్దీన్ ...

శాంతినికేతన్‌లో గురుదేవ్ వర్ధంతి

శాంతినికేతన్, అగస్టు 9:— గురుదేవ్ రవీంద్రనాథ్ టాగూర్ వర్ధంతిని ఇక్కడ విశ్వభారతి వారు జరిపారు. ...

కలాని, అగస్టు 9:— ...

కాశ్మీర్ మంత్రివర్గంలో మార్పులు

ప్రభుత్వశాఖల పునర్విభజన

శ్రీనగర్, అగస్టు 9:— కాశ్మీర్ మంత్రివర్గంలో, మంత్రులు నిర్వహిస్తున్న శాఖల విషయమై పునర్విభజన జరిగినట్లు ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నిన్న ప్రకటించారు. మొత్తం 12 మంది మంత్రులలోను 10 మంది మంత్రుల మధ్య శాఖల మార్పిడి జరిగింది.

దాదాపు రెండు సంవత్సరాల క్రితం ప్రస్తుత మంత్రివర్గం ఏర్పడింది. అప్పటినుంచి తొలి సారిగా జరిగిన శాఖల పునర్విభజనలో ప్రధాని బక్షీ, ... హోం, ... పరిపాలన, ప్లానింగ్ శాఖలు కాక శ్రీ డి. పి. ధర్ ... వాణిజ్య శాఖలను స్వీకరించారు.

శ్రీధర్ ఆహార, వ్యవసాయ, సహకార, ... శాఖలనిర్వహిస్తారు.

విద్యామంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ ... శాఖలు ... ఉదార వ్యవహారాల శాఖను కూడా స్వీకరించారు. ... విద్యామంత్రికి సహాయంగా ఉంటారు.

నిన్న ఉదయం మంత్రివర్గం సుదీర్ఘమైన సమావేశం జరిగిన అనంతరం ఈ మార్పులు ప్రకటించబడినాయి.

కాకినాడలో మోటారు కార్మికుల ఊరేగింపు

ఎస్. ఆర్. యం. టి. చర్యకు నిరసన

(మన విలేఖరి)

కాకినాడ, అగస్టు 9:— వేయిమంది మోటారు కార్మికులను, ముప్పదిమంది సీనియర్ కార్మికులను ఎస్. ఆర్. ఎం. టి. కంపెనీ, మోటారు కార్మికులను బర్తరఫ్ చేసినందుకు, నిన్నటిరోజు చేసిన 7 వ తేదీన ఊరేగింపు శాంతియుతంగా నిరసన ప్రదర్శనలు జరిపారు.

ఈ ఊరేగింపు శ్రీ జి. ఎస్. బాలాజీదాసు, శ్రీ యం. సూర్యనారాయణ, డాక్టరు యం. కె. విశ్వనాథం, శ్రీ కె. మోహనరావు, దివికెట్టి ... ఆధ్వర్యంలో జరిగింది. ... డాక్టరు యం. కె. విశ్వనాథం అధ్యక్షతను ... సభ జరిగింది.

కంపెనీయాజమాన్యం ... 4 గురు కార్మికులు శ్రీయుతులు టి. జోగిరాజు, ఎస్. శేఖర్, ... పి. శ్రీరామమూర్తి ... చేయబడ్డారు.

ఈ కార్మిక ఆందోళన ప్రస్తుతం హైదరాబాద్‌లోని లేబరు కమిషనరు పరిశీలనలో వున్నదని ఎ. పి. టి. యు. సి. ఉపాధ్యక్షుడు శ్రీ యం. వి. భద్రం అన్నారు. లేబరు కమిషనరు అభిప్రాయం తెలిసేవరకు ... అని శ్రీ బాలాజీదాసు వివరించారు. ... ఎస్. ఆర్. యం. టి. కంపెనీ ప్రవర్తిస్తున్నదని డాక్టరు విశ్వనాథం విపులంగా విమర్శించారు.

లేబరు కమిషనరు నిర్ణయం తెలిసేవరకు ... నిర్ణయించబడకలదు.

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

నెల్లూరు, అగస్టు 9:— ... యునాని డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. ... ఉద్యోగాన్ని పొడిగించే విషయం ... నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ ... అభిప్రాయం వెలిబుచ్చింది.

...

సమావేశానికి చైర్మన్ శ్రీ పి. ... అధ్యక్షత వహించారు.

కమిషనర్ సిఫారసును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ కౌన్సిలర్లు, డాక్టర్ ... యునాని డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ...

...

కాని, ప్రతిపాదన వోటుకుపెట్టగా కాంగ్రెస్ పక్షంలో ... మంది ప్రతికూలంగా వోటుచేశారు. ...

లేఖలు

ఇదా అకాడమీ వ్యవహారం!

అయ్యా,

ఆంధ్రప్రభ గత ఆదివారం సంచికలో శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ వ్యాసం సాహితీ తోటములలో చాలా కల్లోలాన్ని రేకెత్తించింది. సాహిత్య అకాడమీలో జరుగుతున్న వినోదాలూ, విశాలాంధ్ర శ్రీ శర్మ తెలుపడంతో అనేకులకు బాధ కలిగింది. సాహిత్య అకాడమీ ... మాధవరామశర్మగారిని ... అకాడమీ పెద్దలకు ... నిందించారు. ...

స్వయంకృషితో యిన్నేళ్లకైనా గ్రంథాలను ప్రచురించి, తెలుగులో విమర్శ సాహిత్యాన్ని ప్రసాదిస్తున్న మాధవరామశర్మగారే యెందుకూ వినియోగించుకోలేదు అకాడమీ, అధికారులు మాత్రం ఏమి వినియోగించుకొనేగలరు?

వ్యాసానికి సంవత్సరాని కొకటి, రెండు ... హైదరాబాద్‌వంటి రాజధాని నగరాలు ... అకాడమీ ... ఎంత విచారం!

అకాడమీ యేర్పడినాటినుంచీ, దానిలోని సభ్యులైనా, ఆ సభ్యత్వంకోసం ప్రాకులాడే వారికైనా అది యేమి చేస్తున్నదో, దాని ప్రయోజనమేమిటో తెలియడంలేదు. ...

ఆ గ్రంథాలు గ్రంథాలయాలకే అవి ఎందుకు ... సాహితీ జ్ఞానం ఉన్నవారికీమాత్రం లేదు. ...

లేకపోతే యిన్నివేల రూపాయలు వెచ్చించి, 20 రూపాయల ధరకు ఈ సూక్తిముక్తావళిని ... కొనాలి...

... గ్రంథ పఠనం ...

... అకాడమీ కార్యదర్శి ... అనలేము.

... ఇంతలో శ్రీ మాధవరామశర్మ వ్యాసం ... ఆకాడమీలో కొత్త జీవిత సభ్యత్వాలు ... అకాడమీ ...

... పాలపర్తి రామమూర్తి, కార్యదర్శి, గుంటూరు జిల్లా ప్రయాణీకుల సంఘం, గుంటూరు.

కళాశాలా అధ్యాపకుల వేతనములు ప్రకటింపబడినా ... కాని, ఆదేశమును ... యు. జి. సి. ప్రణాళిక ననుసరించి ... కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు, ప్రిన్సిపాల్స్‌కు ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరియున్నారు. ...

పై వివరించినట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓరియంటల్ కళాశాల అధ్యాపకులకు వెంటనే క్రొత్త వేతనములు నిర్ణయించి జీ. ఒ. రూపముగా ప్రకటించి ఆ అధ్యాపకుల ఆందోళనను నివారింపగోరుచున్నాము.

కొమ్మోటి ... భానుమూర్తి, ప్రధానకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ... విజయవాడ.

బస్సు రేట్ల హెచ్చింపు

అయ్యా,

బస్సు చార్జీలు ... జాతీయం చేసినప్పటినుంచీ, ... ప్రయాణీకులు ... టిక్కెట్లు ... కండక్టర్లు ... బస్సు ...

బస్సు సాగిన తర్వాత బస్సు ... రైలు రేట్లు పెంచారు. పోస్టలు రేట్లు పెంచారు. ఆదాయపు పన్ను, పాడుపు పద్యమం ... భారత నారీమణులకు స్త్రీ ధనంగా వొంటిమీద ఏదో బంగారు వుండేది. ఇప్పుడు అదీ పోయింది. ... రామరాజ్యం ... ప్రజలందరు ఆలోచింపవలసిన విషయం.

పాలపర్తి రామమూర్తి, కార్యదర్శి, గుంటూరు జిల్లా ప్రయాణీకుల సంఘం, గుంటూరు.

స్టేటుబస్సులలో అక్రమత

అయ్యా,

గుంటూరు బస్టాండునుంచి ఉదయం బయలుదేరే ఏ బస్సుకూడా క్రమమైన స్థితిలో వుండదు. ...

... 40 మంది కూర్చొనే బస్‌లో ... ప్రయాణీకులకు ... కలుగచేయుదురని కోరుచున్నాము.

ఎస్. ఆర్. వై. గురునాథ ప్రసాదు, మచిలీపట్నం.

ఓరియంటల్ కాలేజీ అధ్యాపకుల వేతనాలు

అయ్యా,

ఓరియంటల్ కళాశాలలు ... 1958 లో ... 1961 లో జి. ఒ. ... ఓరియంటల్ కళాశాలాధ్యాపకులకు క్రొత్త వేతనములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించకపోవుట ...

... పురాణపండ దీక్షితులు, హైదరాబాద్.

హైదరాబాద్, అగస్టు 9:— ... రు. 1—1 ... శ్రీ కె. సుబ్రహ్మణ్యం ...

మోహనవేణు వీణ

భాషనుబట్టి మానవసంబంధం ఉండి తీరాలని ... అంటారు.

ఆ భాషను ఎవరు, ఎక్కడ, ఎలా సృష్టించేశారో గాని, అందులో ఆ పలుగురూ ఒక్కొక్కపాటు పెట్టు భావించారు.

తమ మనసులో పొంగిపొరలే భావాలను తోడివారికి తెలియజెయ్యడం ఒకటి—

తన మనోభావాలవైపు వారిని మరలించుకోవడం రెండు—

ఈ రెండు ఆశయాలూ ఆ భాష తీరుస్తుంది.

ఎక్కడెక్కడ కొన్ని మానవ సముదాయాలు విడివిడిగా ఒకో భాషను ఏర్పరుచుకొన్నవో, వాటినుంచే విడివడినకొద్దీ, మరో ప్రాంతంలో చేరి ప్రత్యేకతను సంతరించుకొన్నకొద్దీ ఇవి నేర్పడ నారంభించినవో గట్టిగా చెప్పలేం.

కాని ఏలాగయినా ఎక్కడి కక్కడ కొన్ని రూపాంతరాలెత్తినా, అవి విడివిడిగానే రూపొందినా ఈ భాషలన్నీ అవి మాట్లాడే సంఘాలను ఒక్కటిగా ఉంచడంలోనూ గొప్ప పాత్రను నిర్వహించాయి.

• • •

భాషకు మతాలూ, కులాలూ లేవు.

ఎన్నిరకాల ఉచ్చారణలు, ఎన్నిరకాల నుడికారాలున్నా, ఎన్నిరకాల మారుమూల ఉన్నా ఒక భాష మాట్లాడేవారంతా పరస్పరం సులువుగా వ్యవహరించుకోగలుగుతారు.

వారి వారి నాగరకతా, పదునుబట్టి ... కొన్ని మార్పులు జరిగినా ... వ్యవహారాలతో వ్యవహరించుకుంటారు.

ఇలా ఎంతకాలంగానో కొందరిని ఒకటిగా కలిపి ఉంచిన భాషకు మతాలూ, కులాలూ అంటగట్టడం మొదలయితే ఇంకేం మిగులుతుందో తెలియదు.

తూర్పు పాకిస్థాన్‌లోని బెంగాలీ అకాడమీ అధ్యక్షుడు మహమ్మద్ ... ఈ పనే చేశారు.

పశ్చిమ బెంగాల్‌నుంచి వస్తున్న బెంగాలీ భాష హిందువులది.

అసలది హిందూ మతానికి సంబంధించిన భాష అని ...

దాని నుంచి ప్రాయశ్చిత్తం ఒకటే వుంది. తూర్పుపాకిస్థాన్ బెంగాలీ భాష కాదేమో.

అలా చేయాలి అని ... అలా వ్యక్తంచేశారు.

• • •

ఏ మతానికైనా పవిత్రభావాలను ... సందర్భంలో అయినా మతాలకు, కొన్ని కొన్ని సంబంధించిన పారిభాషిక పదాలు ఉండవచ్చు.

అంతేకాని ఒక భాష హైందవమో, తదితరమో అంటే అర్థం ఏమిటి?

ఏనాడో ఏ భాషలోనో కొన్ని జాతీయాలూ, సుడికారాలూ, కొన్ని పదబంధాలూ ఏదో ఒక తెగవారి సంస్కృతితో ముడిపడి ఉండవచ్చు.

కాని వాని రాహిత్యంతో వాని వ్యుత్పత్తి ... అలా మాట్లాడ వచ్చునా?

... అందుకు సందికేశ్వరపూజో ఆదో వుంటే ... ప్రారంభించారు అర్థమే తోస్తుంది.

అలాంటిదే భరతవాక్యం లాంటిది.

ఇంకా సమిధలా, యజ్ఞాలూ, బలులూ ఇలాంటి మాటలకూ, నైవేద్యం, కైంకర్యం లాంటి పదాలకూ ఏదో ఒక విధమైన మత వాసనలున్నా అవి ఆ మతాలకు దత్తం ... వాని రంగూ, రుచీ, వాసనా పూర్తిగా మామూలు భాషలో మాసిపోతాయికదా!

వాని పుట్టుపూర్వోత్తరాలు మూడేవారికి తప్పితే ఆయా సందర్భాలలో ఉచ్చరించే వాని ... వానికి నిత్యవ్యవహారంలో ఆ వాసనే వుంటుందా?

ఉమ్మని మహిమవు లోపుమంటి అన్నా, తలనొప్పు జాగిలమ్ము అన్నా — అది రెండు రకాల సంస్కృతి వాసనలతో పరస్పర సంబంధంలేకుండా వెలిసినదే.

అయినా ఆ సమ్మేళనే తెలివారిక్కైనా వాటి గొంతును వేరుగా విని, వారి ... పది భావన్యూర్తిని కల్పిస్తూనే ఉంటాయి!

• • •

కంటకిరీటం లాంటి మాటలను ఆ మత సంబంధం ఏమీలేనివారు వాడుతూనే ఉన్నారు. వారికేదో ఒక భావద్యోతనం అవుతూనే ఉన్నది.

కంటక కిరీటధారి మతానికే అమాట దత్తం అయిపోయిందా?

జగన్నాథరథం ఒక మతంవాకే వాడాలి ఉన్నదా?

అంకురారోపణం అయినా ఒకరికే అంకితమై పోవాలా? గ్రహచారం, కర్మ వగైరాలాంటివేమిటి!

ముఖ్యంగా అనూ భావాలో, ఎక్కువమంది ... ప్రక్రియలలో ... ఎక్కువమందికి చెందిన మాటలు కొన్ని ... అవి వారికే తావాలని లేదు.

పోకి, టకటక లాంటి వెన్ని ఇక్కడికి వచ్చి నిలిచిపోతాయి.

తాము తాను ఒక ప్రాంతం వారు ... సంస్కృతి ... మనసొప్పకపోవచ్చు ... అన్ని సంబంధాలను అందరికీ ఆ భావమూర్తిని కల్పించవలె ... ఆలోచనా వ్యాపిస్తాయి.

వాటి యోగార్థంతోకాక, కేవలం రూఢ్యర్థమే మిగులుతుంది.

వాటిని చూచి ఆయా భాషలనే మతాలంటగట్టి మనం చెడినది, చెడుతున్నది చాలక ఆ భాషలకూ మతం ఇప్పించి, వికటం ... ద్వేషించి, వాటిని మన స్వయంకి గౌరవించడం ఎవరికి ముంచిది?

ఎందు తేజాంటి వైరిలను ... మనలో పెంపునిరిస్తున్నారో దైవానికే తెలియాలి!

విశ్వం.

బియ్యానికి బదులు గోధుమ వాడకం

: x :

అధికంచేయడానికి చర్యలుగైకొనవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 9:— బియ్యంఉత్పాదకం ఎక్కువగా ఉన్నదని, వాడకానికి తగినంత బియ్యం నిల్వలు లేనందున ఈ వత్తిడిని తగ్గించడానికిగాను చౌక డిపోల ద్వారా అధికంగా గోధుమలను పంపిణీ చేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందని, పంజాబ్, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు తప్ప తక్కిన రాష్ట్రాలన్నిటికీ భారతప్రభుత్వం సూచించింది.

ఇందుకుగాను అదనంగా అవసరమైన గోధుమ నిల్వలు భారతప్రభుత్వం లభ్యమయ్యేటట్లు చేస్తుంది.

మొత్తంమీద చూస్తే ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా బియ్యం కొరత ఉన్నది. దీనికి తోడు విదేశమారక ద్రవ్యం విషయంలో ఏర్పడిన క్లిష్టపరిస్థితి దృష్ట్యా విదేశాలనుంచి బియ్యం దిగుమతి చేసుకోడం కష్టంగా ఉన్నది. అందువల్ల బియ్యానికి మారుగా గోధుమ వాడకాన్ని అధికం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ముఖ్యంగా దేశంలో బియ్యం ప్రధానంగా వాడే రాష్ట్రాలలో బియ్యానికి మారుగా గోధుమ వాడకాన్ని హెచ్చించడం ఎంతైనా అవసరమైంది.

ఇందుకుగాను అదనంగా అవసరమైన గోధుమలు సరఫరా చేయడానికి, వాటిని చౌకడిపోల ద్వారా పంపిణీ చేయించడానికి భారతప్రభుత్వం నిర్ణయించుకున్నది. గోధుమ నిల్వలు పుష్కలంగా ఉన్నవి కనుక ఈవిషయమై ఎట్టి ఇబ్బందీలేదు.

బియ్యానికి మారుగా గోధుమ వాడకాన్ని ఎక్కువ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ రాష్ట్రాలకు సూచించడం ఇది మొదటిసారి కాదని, ఈ విషయంలో అనేక రాష్ట్రాలు ఇదివరకే తగుచర్యలు గైకొన్నవని తెలుస్తున్నది.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌పై ఆరోపణలు

విచారణ సంభవం

న్యూఢిల్లీ, ఆగస్టు 9:— పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాపుసింగ్ కైరాన్‌పై ఇటీవల వ్యతిరేకవర్గంవారు చేసిన కొన్ని ఆరోపణల విషయమై ఇప్పుడు విచారణ జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ, హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఈ ఆరోపణలపై ఒక విచారణ అవసరమని భావించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. అయితే విచారణ ఏస్వరూపంలో ఉండేదీ ఇంకా తెలియరాలేదు. కాని రాష్ట్ర గవర్నర్‌ను ఈవిషయమై విచారణ జరిపి ఒక నివేదిక అందజేయవలసినదిగా కోరవచ్చునని తెలుస్తున్నది.

ఏమైనప్పటికీ శ్రీ కైరాన్‌తో సంప్రతించిన మీదటనే విచారణ విషయమై ఒక నిర్ణయం తీసుకోడం జరుగుతుంది.

నాలుగున్నర లక్షల దొంగ బంగారం

రైల్వే పోలీసులచే స్వాధీనం

బొంబాయి, ఆగస్టు 9.— నేటి ఉదయం సౌరాష్ట్ర మెయిల్‌లో ఇక్కడ సెంట్రల్ స్టేషన్‌లో దిగిన ముగ్గురు ప్రయాణికులవద్ద నుంచి సుమారు నాలుగున్నర లక్షల రూపాయలు విలువచేసే 3,200 తులాల దొంగ బంగారాన్ని పశ్చిమ రైల్వే పోలీసువారు స్వాధీనం చేసుకున్నారు.

ఈ బంగారాన్ని ఆ ప్రయాణికులు ప్రత్యేకంగా కుట్టించుకున్న తమ వెయిస్ట్ కోటులలో దాచి తెచ్చారని పోలీసులు తెలియజేశారు.

మద్రాసునగరం అభివృద్ధికి బృహత్ ప్రణాళిక

కేంద్రం మంజూరు

మద్రాసు, ఆగస్టు 9:— మద్రాసునగరాభివృద్ధికిగాను ఒక బృహత్ ప్రణాళికను తయారు చేయడానికై కేంద్రం సంకల్పించిన పథకం మంజూరు అయిందని మద్రాసు ఆరోగ్యమంత్రి శ్రీమతి జ్యోతి వెంకటాచలం నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

డి. యం. కె. సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి, ఈ బృహత్ ప్రణాళిక1967 ఆఖరునాటికితయారుకావచ్చునని వివరించారు.

కరీంనగర్ జిల్లా ఎ. ఆర్. ఓ.ల జాబితా

హైదరాబాద్, ఆగస్టు 8 :— కరీంనగర్ జిల్లాలో పన్నెండు పి. సి. సి. నియోజకవర్గాల ఎ. ఆర్. ఓ. ల పేర్లను నేడు డి. ఆర్. ఓ. శ్రీ రామగోపాలరావు ప్రకటించారు.

జిల్లా కాంగ్రెసు కార్యవర్గంలోను, ప్రదేశ్ రిటర్నింగు ఆఫీసరు శ్రీ తులసీదాస్ జాధవ్‌తోను సంప్రదించిన పిమ్మట శ్రీ రామగోపాలరావు ఈ పేర్లు ప్రకటించారు.

ఎ. ఆర్. ఓ. ల పేర్లు : శ్రీయుతులు సీతారామారావు (కరీంనగర్), కె. విశ్వనాథం (చొప్పదండి), పి. రాజేశ్వరరావు (ఇందుర్తి), ఎ. జగ్గారావు (సిరిసిల్ల) జె. హనుమంతరావు (గంభీరరావుపేట), బి. జోగయ్య (జగిత్యాల్), బి. కిషన్‌రావు (బుగ్గారం), సిహెచ్. హనుమాన్లు (మెట్‌పల్లి) ధర్మారావు (వాగాకం), ఎం. నరసింహారావు (మంథని), పి. పాపయ్య (పెద్దపల్లి), వి. శ్రీనివాసరావు (హుజూర్ నగర్).

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 9:—

నిన్నటి క్లోజింగ్	33.02
నేటి ఓపెనింగ్	33.00

పంటదార్లకు రు. 20 లక్షల అప్పులు

రాష్ట్రప్రభుత్వంచే మంజూరు

హైదరాబాద్, ఆగస్టు 9:— 1963 ఖరీఫ్ ఉద్యమ సందర్భంగా వ్యవసాయదార్లకు స్వల్పకాలిక అప్పులకై రు 20 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది.

జిల్లావారీ కేటాయింపులవివరాలు: శ్రీకాకుళం— రు 3. 50 లక్షలు., విశాఖ— రు 3 లక్షలు., అనంతపురం—రు 3 లక్షలు., కడప రు 2 లక్షలు., హైదరాబాద్—రు1.50 లక్షలు., నల్గొండ-రు 2 లక్షలు., ఆదిలాబాద్ రు 1—50 లక్షలు., మెదక్—రు 2 లక్షలు., ఖమ్మం — రు. 1—50 లక్షలు.

లండన్, మాస్కో వాషింగ్టన్లలో పెక్కు దేశాల సంతకాలు

లండన్, ఆగస్టు 8 :— అణ్వస్త్ర పరీక్షలను నిషేధిస్తున్నఒప్పందంపై మాస్కో, వాషింగ్టన్, లండన్‌లలో భారతదేశం తోపాటు పెక్కు దేశాలు నేడు సంతకం చేశాయి.

లండన్‌లో23దేశాల ప్రతినిధులు,మాస్కోలో 22 దేశాల ప్రతినిధులు, వాషింగ్టన్‌లో 26 దేశాల ప్రతినిధులు నేడు సంతకాలు చేశారు. రేపు, అటుపైన ఇంకా మరికొన్ని దేశాలు సంతకం చేస్తాయి.

ఈ మూడు రాజధానులలోను సంతకాలు చెయ్యడం ద్వారా ప్రపంచ దేశాలలో ఎక్కువభాగం మాస్కో ఒప్పందానికి తమ మద్దత్తును ప్రకటిస్తాయి. ఒకటి, లేక రెండు రాజధానులలో ప్రాతినిధ్యంగల దేశాలు ఆ రాజధానులలో సంతకాలు చేస్తాయి.

మాస్కో ఒప్పందం'పచ్చి మోసమని' ఖండించిన చైనావలెనే, రష్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టు దేశాలు మాత్రం సంతకాలు చెయ్యలేదు.

పశ్చిమ జర్మనీ కూడా ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. తూర్పు జర్మనీ నేడు సంతకం చేసింది.

మాస్కోలో మొట్టమొదట సంతకం చేసిన దేశం ఇండియా. వాషింగ్టన్‌లో మొట్టమొదట ఆస్ట్రేలియా, లండన్‌లో మొట్టమొదట కెనడా సంతకాలు చేశాయి.

మూడు రాజధానుల్లోనూ ఫ్రాన్సు సంతకం చెయ్యలేదు. అణ్వస్త్ర సంపత్తిని పెంపొందించుకోవాలన్న తన విధానాన్ని ఫ్రాన్స్ విడనాడబోదని ప్రెసిడెంట్ డీగోల్ ఇటీవల చేసిన ప్రకటన పాఠకులకు విదితమే.

అద్యతన భావిలో మార్పులు వుండవట

న్యూఢిల్లీ, ఆగస్టు 8:— కొందరు ప్రముఖ కాంగ్రెసు వాదులు మంత్రి పదవులనుంచి వైదొలగి పార్టీ నిర్మాణకృషిని చేపట్టాలని కాంగ్రెస్ కార్యవర్గం నేడు చేసిన నిర్ణయం వలన అద్యతన భావిలో కేంద్రంలో గాని, రాష్ట్రాలలో గాని ఎలాంటి అకస్మిక మార్పులు జరుగబోవని భావించబడుతున్నది.

చైనా దాడిచేసే ప్రమాదం ముందుండగా దేశపు ప్రభుత్వపు పగ్గాలను విడుదల చేయరాదని జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు పూర్తిగా గమనించియే కాంగ్రెసు కార్యవర్గం ఈనిర్ణయం గైకొన్నదని తెలుస్తున్నది.

ఎవరు మంత్రి పదవులకు రాజీనామాచేసి పార్టీ కార్యక్రమం నిర్వహణలో పనిచేయాలనేది నెహ్రూ నిర్ణయానికి నాయకులు విడిచిపెట్టటం వలన, ప్రభుత్వ నాయకుడుగా నెహ్రూ ఏమంత్రినైనా పార్టీ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరేటప్పుడు అన్ని విషయాలను గమనిస్తారు.

దీనిని ఇక్కడ దేశానికి నెహ్రూ నాయకత్వం పట్ల విశ్వాసం ప్రకటించినట్లుగా భావిస్తున్నారు. కాగా ఇటు ప్రభుత్వానికీ, అటు కాంగ్రెసు సంస్థకూ రెంటికీ ఆయనే నాయకత్వం వహించవచ్చుననీ, అందుచేత నెహ్రూ, ప్రభుత్వంనుంచి రాజీనామాచేసే ప్రసక్తే వుండబోదనీ భావిస్తున్నారు. వచ్చేవారంనుంచి ప్రారంభంకానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశం ముగిసేలోపున కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి మార్పులు జరగకపోవచ్చునని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సెప్టెంబరులో విదేశాలలో పర్యటనకై ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ఇప్పటి కప్పుడే మూడువారాల కార్యక్రమం నిర్ణయించుకున్నారు.

మద్రాసు, ఆగస్టు 8:— ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షకు ముందు జరిపే సెలెక్షన్ పరీక్షల పద్ధతిని మద్రాసురాష్ట్రంలో 1964 మార్చినుంచి రద్దు చేస్తారని నేడిక్కడ మద్రాసు అసెంబ్లీలో మంత్రి శ్రీ భక్తవత్సలం ప్రకటించారు.

ఎ. ఐ. సి. సి.

[1 వ పేజీ తరువాయి]

ఇద్దరు సభ్యులను నియమించాలని సూచించారు. ప్రధాని సూచనను ఆమోదిస్తూ, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

నేటి సమావేశం ప్రారంభంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ, 84 మంది కాంగ్రెసు సభ్యుల కోరికపై ఎ. ఐ. సి. సి ప్రత్యేక సమావేశం ఏర్పాటుచెయ్యబడిందని, ఎన్నికలలో కాంగ్రెసుకు సంభవించిన పరాజయాలను గురించి పరిశీలించి శ్రీ నందా అధ్యక్షతను ఒక కమిటీ నియమించబడినందున ఎ. ఐ. సి. సి. సమావేశం అనవసరమయినప్పటికీ, 84 మంది సభ్యులు కోరినందున వారి కోరికపై ఏర్పాటు చేయబడిందని వివరించారు.

నేటి సమావేశంలో జరిగిన చర్చల వివరాలను గురించి అధికార ప్రకటన వెలువడింది.

శ్రీ సంజీవయ్య ప్రసంగం అనంతరం మాజీ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా కాంగ్రెస్‌లోని లోపాలను, బలహీనతలను నిర్మూలించడానికి తగు మార్గాలను సూచించే నిమిత్తం 11 మంది సభ్యులతో ఒకకమిటీని నియమించాలని సూచిస్తూ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఇటీవల ఉపఎన్నికలలో కాంగ్రెసు పొందిన పరాజయాలకు కాంగ్రెసు సంస్థలో ఇటీవల పొడసూపిన ధోరణులపట్ల తమ ఆందోళన ప్రకటిస్తున్నామని, ఈ ధోరణులను అరికట్టడానికి తీవ్ర చర్యలు అవసరమనీ, శ్రీ మిశ్రా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసు ఆశయాలలో విశ్వాసం లేకపోవడం, క్రమశిక్షణా రాహిత్యం వీటివల్లనే కాంగ్రెసు సంస్థ బలహీనంగా తయారయిందని ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు రుజువు చేసినవని శ్రీ మిశ్రా స్పష్టం చేశారు.

పార్టీ కార్యక్రమాన్ని చేపట్టడానికై మంత్రి పదవులను విసర్జించాలని, శ్రీ కామరాజ్ చేసిన సూచనను శ్రీ మిశ్రా అభినందించారు. శ్రీమతి రేణుకా రే తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రసంగించారు.

కాంగ్రెసు పార్టీ విధానాలలో లోపం లేదనీ, వున్న లోపమల్లా అమలు జరుపుటలోనే కలదని శ్రీమతి రేణుకా రే స్పష్టం చేశారు. సుశిక్షితులైన కార్యకర్తలు కాంగ్రెస్‌కు అవసరమని ప్రజలు కాంగ్రెస్ ఆశయాలను గురించి ప్రచారం చేయడానికి సుశిక్షితులయిన కార్యకర్తలు మాత్రమే ఉపయోగపడగలరని శ్రీమతి రేణుకా రే అన్నారు.

ప్రభుత్వ విధానాలను అమలు జరుపుటలో, ప్రజలలో ప్రచారం చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలను ప్రభుత్వం విశ్వసించాలని బీహార్ ప్రతినిధి శ్రీ విభూతి మిశ్ర విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర ప్రతినిధి శ్రీ దేవకీనందన్ నారాయణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బలహీనత, కార్యకర్తల కొరత ఫలితంగానే ఎన్నికలలో పరాజయం సంభవించిందని పేర్కొన్నారు.

ప్రజలలో కాంగ్రెస్ సంస్థ ఆశయాలు, లక్ష్యాలు గురించి ప్రచారం సాగించడానికి సుశిక్షితులయిన కార్యకర్తలు అవసరమని శ్రీ సి. యమ్. స్టీఫన్ (కేరళ) సూచించారు.

శ్రీ షా మహమ్మద్ ఉమెర్ (బీహార్) ప్రసంగిస్తూ ఎన్నికలలో కాంగ్రెస్‌కు సంభవించిన పరాజయాలను తక్కువ అంచనా వేయరాదని, ఇదే సమయంలో పరాజయాలను చూసి ఆందోళన పడరాదని విజ్ఞప్తి చేశారు.

అభ్యర్థుల ఎన్నికలో లోపాలు

శ్రీ కన్హయాలాల్ కాడీవాలా (మధ్యప్రదేశ్) ప్రసంగిస్తూ అభ్యర్థుల ఎన్నిక సరిగా లేనందున ఎన్నికలలో పరాజయాలు కలిగినవని వివరించారు. పశ్చిమ బెంగాల్ ప్రతినిధి శ్రీ కాశీముఖర్జీ మాట్లాడుతూ సోషలిస్టు విధానానికి అనుగుణంగా కాంగ్రెస్ సంస్థను మార్పుచేయాలని సూచించారు. దేశానికి కమ్యూనిస్టుల ప్రమాదం వున్నందున కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ, సమైక్యత అవసరమని శ్రీ జోచిమ్ ఆల్వా (మైసూరు) విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలను వివరిస్తూ

కొత్తగూడెం వద్ద త్రవ్వకాల పరికరాల భారీ కర్మాగారం

—నిర్మాణానికి కేంద్రం యోచన

హైదరాబాద్, ఆగస్టు 9:— గనుల త్రవ్వకాల పరికరాల భారీ కర్మాగారం ఒకదానిని ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగూడెం వద్ద నెలకొల్పడానికి గల అవకాశాలను గురించి భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇటీవల కొత్తగూడెం బొగ్గు గనులనుసందర్శించినకేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇక్కడ ఒక భారీ కర్మాగారాన్ని మంజూరు చేయడం అవసరమని అంగీకరించినట్లు విశ్వసించబడుతున్నది.

ఈ కర్మాగారానికి సుమారు రు30 కోట్లు వ్యయం కాగలవని అంచనా. ఇది నెలకొల్పడం జరిగితే రాష్ట్రంలో కెల్లా ఇది భారీ పరిశ్రమగా రూపొందుతుంది.

సింగరేణి బొగ్గుగనులలో యంత్ర పరికరాలతో పనిచేయించే విధానం క్రమేణా అభివృద్ధిగాంచుతున్నందున దానివల్ల ఇక గనులలో కార్మికులతో అంతగా పనిఉండకపోవచ్చు. అలా నిరుద్యోగులయిన కార్మికులకు ఈ భారీ కర్మాగారంలో ప్రత్యామ్నాయ పనిసౌకర్యాలు కల్పించడానికి అవకాశాలు ఉన్నాయి.

కొత్తగూడెంవద్ద ఈ కర్మాగారం నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం విదేశ సహకారం పొందడానికి ప్రయత్నిస్తుంది. ఒకటి, రెండు మాసాలలో కేంద్రప్రభుత్వ నిర్ణయం కూడా వెల్లడి కాగలదని తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకూ, ఈ కర్మాగారంనెలకొల్పడానికి కేంద్రానికి అన్ని విధాలా సహాయ, సౌకర్యాలు అందజేయడానికి రాష్ట్రం సంసిద్ధంగా ఉన్నది.

ప్రజలలో తీవ్ర ప్రచారం అవసరమని ఇందుకు సుశిక్షితులయిన కార్యకర్తలు కాంగ్రెస్ సంస్థ తయారుచేయాలని శ్రీ మాధవ్‌లాల్ షా కోరారు.

శ్రీ అబిద్ ఆలీ ప్రసంగిస్తూ మంత్రిగా పది సంవత్సరాలు మించి అధికారంలో వుండరాదని సూచించారు. ప్రతిపక్షాలు కలసి ప్రచారం సాగించిన ఫలితంగానే కాంగ్రెస్ ఎన్నికలలో పరాజయం పొందినదని శ్రీ జాధవ్ అన్నారు.

మంత్రులు తమ జీతాలలో నాలుగింట మూడు వంతులు పార్టీ ప్రచారానికి కేటాయించాలని శ్రీమతి సావిత్రి నిగామ్ సూచించారు. శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు తమ జీతాలలో సగం వంతు పార్టీకి ఇవ్వాలని కోరారు. తగిన ప్రచారం లేనందున ఎన్నికలలో పార్టీ వోడిపోయిందని పంజాబు సభ్యుడు శ్రీ డి. సి. శర్మ అన్నారు.

ఉప ఎన్నికలలో సంభవించిన అపజయాలు, పార్టీలో నానాటికి వృద్ధి పొందుతున్న ముఠాతత్వాలను దృష్టిలోనిడుకొని సంస్థకు సంబంధించిన సమస్యలను గురించి ప్రధానంగా చర్చించడానికి ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ నెహ్రూ, శ్రీ యు. ఎన్. ఢేబర్, శ్రీ జగజీవన్‌రావ్, శ్రీ వై. బి. చవన్, శ్రీ లాల్ బహదూర్, శ్రీ సి. బి. గుప్త, శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభృతులు ఈనాటి సమావేశానికి హాజరైనారు.

ఈ సమావేశం జరుగుతున్న సప్రూభవనం సభ్యులతో, ఆహ్వానితులతో కిటకిటలాడింది.

స్వాతంత్ర్యోత్సవాలు ఈయేడు నిరాడంబరంగా జరపడానికి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 9:— ఆత్యయిక పరిస్థితి కారణంగా, ఈ ఏడాది రాష్ట్రమంతటా ఆగస్టు 15 న స్వతంత్ర దినోత్సవం నిరాడంబరంగా జరుపబడుతుందని నిన్న ఇక్కడ ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడింది. ప్రభుత్వ భవనాలకు దీపాలంకరణ జరుగదు.

సైనిక, నౌకాదళ, పోలీసు, అగ్నిమాపక, ఎన్. సి. సి. దళాల పెరేడ్ సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో ఆరోజున ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. ముఖ్యమంత్రి గౌరవవందనాన్ని స్వీకరించి ప్రసంగిస్తారు.

అన్ని జిల్లా కేంద్రాలలో పోలీసు గౌరవ వందనాన్ని కలెక్టర్లు స్వీకరిస్తారు. విశాఖపట్నంలో పోలీసుల పెరేడ్ జరుగుతుంది. గవర్నర్ గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు.

జిల్లా కేంద్రాలలో కూడా ఆరోజున ఉదయం 9 గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతవి. దీనికిముందు జాతీయగీతం ఆలాపిస్తారు. విద్యా, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల నుంచి విద్యార్థుల, ఇతరుల ఊరేగింపులు జరుగుతవి.

ఇతర పట్టణాలలో, గ్రామాలలో విద్యార్థుల ఊరేగింపులు, సభలు జరుగుతవి.

అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయజెండాలు ఎగురవేస్తారు.

ఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 9:—ఈఏడు స్వాతంత్ర్య దినోత్సవాలలో ఇక్కడ త్రివిధ యుద్ధశాఖలకు సంబంధించిన దళాల, పోలీసుల గౌరవవందనాన్ని ప్రధానమంత్రి స్వీకరిస్తారు. ఆయన జాతీయ జెండాను ఎగురవేస్తారు.

ఉదయం 7—10 గంటలకు ఎర్రకోట ఎదుట మైదానంలో కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఆతర్వాత అయిదు నిమిషాలకు ప్రధానమంత్రి గౌరవవందన స్వీకారానంతరం, ఎర్రకోటపై 7—30 గంటలకు జాతీయ జెండాను ఎగురవేస్తారు.

ఈ సందర్భంగా 31 సార్లు ఫిరంగులను పేలుస్తారు. జాతీయగీతాన్నిబ్యాండ్‌ఆలాపిస్తుంది.

అనంతరం ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. ఆలిండియారేడియో, పాఠశాలలపిల్లలనుంచి వచ్చిన కళాకారులబృందం జాతీయ గీతాన్ని ఆలాపించడంతో ఉత్సవాలు సమాప్తమవుతవి.

ఈ ఉత్సవాల కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఢిల్లీ ఆకాశవాణి కేంద్రం అప్పటికప్పుడే ఇంగ్లీషు, హిందీ భాషలలో ప్రసారం చేస్తుంది.

ప్రెసిడెంట్ కెన్నెడీకి పుత్ర వియోగం

బోస్టన్, ఆగస్టు 9:— ప్రెసిడెంట్ కెన్నెడీకి మూడురోజులనాడు జన్మించిన కుమారుడు పాట్రిక్ నేడిక్కడ ఆస్పత్రిలో మరణించాడని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ సతీమణి శ్రీమతి జాక్విలైన్ కెన్నెడీ, మామూలుకన్నా 5 వారాలు ముందుగానే ఈ పిల్లవాణ్ణి కన్నది.

ఈ నెలతక్కువ పిల్లవాడికి పుట్టినప్పటినుంచే ఊపిరి సరిగా ఆడలేదు.

ఊపిరి ఆడేటట్లు చేయడానికి వైద్యులు అహర్నిశలూ కృషిచేశారు. కాని నిష్ప్రయోజనమైంది.

పిల్లవాడు మరణించాడని నేడు ఉదయం ప్రకటించబడింది.

శ్రీమతి జాక్విలైన్ కెన్నెడీకి ఇది మూడవ కాన్పు. పిల్లవాడి బరువు 4 పౌనుల 10 ఔన్సులు మాత్రమే.

తెలంగాణాలో మంచినీటి సరఫరాకు రు. 1 కోటి

ఖర్చుపెట్టడానికిప్రాంతీయసంఘం సంసిద్ధత

హైదరాబాద్, ఆగస్టు 8 :— తెలంగాణ పట్టణాలలో—జిల్లా,తాలూకా,కేంద్రాలలోనుంచి నీటి సరఫరా అభివృద్ధికి తెలంగాణా ప్రాంతీయ సంఘం ఒక కోటి రూపాయలు ఖర్చు పెడుతుందని ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి నేడు "ఆంధ్రప్రభ" విలేఖరికి తెలియజేశారు.

1964—65 తో ప్రారంభించి, రెండు, మూడు సంవత్సరాలవరకు సొమ్ము కేటాయింపు జరుగుతుందని ఆయన అన్నారు.

రామగుండం, హుస్సేన్ సాగర్, పథకాలవలన విద్యుచ్ఛక్తి పరిస్థితిఅభివృద్ధి చెందగలదనీ,అయితే ధనాభావంవలన సరఫరా పథకాలను వెంటనే చేపట్టజాలకపోతున్నదనీ, ఆయన అన్నారు. అందుచేత ప్రాంతీయ సంఘం ఈ కార్యక్రమాన్ని తీసుకోవలసి వస్తుందన్నారు.

నీరు, విద్యుచ్ఛక్తి లభిస్తే, వరంగల్‌లో కొన్ని పరిశ్రమలను ఏర్పాటు చెయ్యడానికి ఇద్దరు ముగ్గురు కొన్ని కోట్లు పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

ఎ. ఆర్. ఓ. ల జాబితా

(1 వ పేజీ తరువాయి)

నుండి సాయంత్రం 3 గంటలలోగా నామినేషన్లను స్వీకరించవలసి వుంది. ఆ తరువాత అదే రోజున 3 నుండి అయిదు గంటలలోగా నామినేషన్లను పరిశీలిస్తారు. ఈ కార్యక్రమాన్ని ఒకే రోజున ఒక ఎన్నికల ఉద్యోగి మాత్రమే నిర్వహించడం చాలకష్టం.

అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితా

ఖమ్మం, అనంతపురం, వరంగల్ జిల్లాలలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించబడినవారి పేర్లివి:

ఖమ్మం జిల్లా

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్: శ్రీ దేశరాజ్ (పంజాబ్), అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్లు: మధిర: శ్రీ డి. వెంకటయ్య, వేంసూరు: శ్రీ వై. రంగారెడ్డి, పాల్వంచ: డాక్టర్ అశ్వత్థామ, బూర్గంపాడు: శ్రీ యస్. సత్యనారాయణ, భద్రాచలం: శ్రీ పి. హెచ్. లక్ష్మీనారాయణ, ఎల్లందు: శ్రీ యస్. రామిరెడ్డి, ఖమ్మం: శ్రీ యల్. వెంకటేశ్వరరావు, పాలేరు: శ్రీ ఐల్‌రావు.

అనంతపురం జిల్లా

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్: శ్రీ రామకృష్ణన్, అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్లు: అనంతపురం: శ్రీ సత్యనారాయణగుప్త, తాడిపత్రి: శ్రీ పి. రంగారెడ్డి, పెనుగొండ: శ్రీ డి. కె. అశ్వత్థప్ప, గుత్తి: శ్రీ యస్. పీరాన్‌సాహెబ్, కళ్యాణదుర్గం: శ్రీ పి. సుబ్బారావు, హిందూపురం: శ్రీ కె. వెంకటరావు, గోరంట్ల: శ్రీ జి. సత్యనారాయణ, కదిరి: శ్రీ యస్. సుబ్బరాయుడు, నల్లమాడ: శ్రీ పి. వెంకట్రమణ, ధర్మవరం: శ్రీ జి. రామకృష్ణ, పుట్లూరు: శ్రీ యమ్. అనంతగిరిరెడ్డి, ఉరవకొండ: శ్రీ పి. సుగటప్ప,

వరంగల్ జిల్లా

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్: శ్రీ ఆర్. కె. ప్రసాద్ (మైసూరు) అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్లు : వరంగల్ పట్టణం: శ్రీ వీరాస్వామి, హనుమకొండ: శ్రీ బి. నరసయ్య, గన్‌పూర్: శ్రీ పి. మోహనరావు, ములుగు: శ్రీ ప్రభాకర్, వరకాల: శ్రీ యల్. వీరన్న, హసన్‌పర్తి: శ్రీ టి. వెంకటేశ్వరరావు, వరదన్నపేట: శ్రీ చిత్తరంజన్ రెడ్డి, డోర్నకల్: శ్రీ కె. గోపాలరావు, చిల్లంచర్ల: శ్రీ టి. పుల్లారెడ్డి, నరసంపేట: శ్రీ యు. సాంబశివరావు, కొడుగుంట్ల: శ్రీ వి.భాస్కరరెడ్డి, జనగామ్: శ్రీ బి. లక్ష్మారెడ్డి, చెరియాల్: శ్రీ యస్. యాదగిరి.

గుంటూరుజిల్లా సభ్యత్వ వ్యవహారం

గుంటూరు జిల్లాలో 1.12 లక్ష కాంగ్రెస్ సభ్యత్వం రద్దుకు సంబంధించిన మరికొన్ని వివరాలు నేడు తెలిసాయి. జిల్లా కాంగ్రెస్‌ల నుండి ప్రదేశ్ కాంగ్రెస్, ఎ. ఐ. సి. సి. లకు రావలసిన సభ్యత్వ ఫీజు కోటాలను , సభ్యత్వ జాబితాలను స్వీకరించి, జిల్లా కమిటీలకు రసీదులు యివ్వడం పరిపాటి. జిల్లాకాంగ్రెస్ కమిటీలు సభ్యత్వ ఫీజుల కోటాలను యూనిట్లు, మండల కాంగ్రెస్ కమిటీల మధ్య విభజించడం రివాజుగా వుంది.

ఈ పద్ధతి అనుసరించే గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ నారపరెడ్డి సభ్యత్వ జాబితాతోసహా ప్రదేశ్ కాంగ్రెస్, ఎ. ఐ. సి. సి. లకు యివ్వవలసిన సభ్యత్వ ఫీజు మొత్తాలను కూడా జమకట్టారు. ప్రదేశ్ కాంగ్రెస్ వారు కూడా సభ్యత్వ జాబితాను స్వీకరించి శ్రీ నారపరెడ్డికి రసీదును కూడా యిచ్చారట. కాని సభ్యత్వ జాబితాలో మండల కాంగ్రెస్ కమిటీలు, యూనిట్లమధ్య సభ్యత్వ ఫీజుల మొత్తాన్ని ఏ విధంగా విభజించినదీ ప్రత్యేకంగా పేర్కొనలేదు. అందుచేత యూనిట్లు, మండల కాంగ్రెస్ కమిటీల వారీగా సభ్యత్వ జాబితాలను తిరిగి సమర్పించాలని శ్రీ నారపరెడ్డిని ప్రదేశ్ కాంగ్రెస్ కోరింది.

1962 జులై 15 వ తేదీన సభ్యత్వ జాబితాలు రిజిస్టరు కావడం జరిగింది. సభ్యత్వ రుసుం కూడా చెల్లించబడింది.

గుంటూరు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ నారపరెడ్డిగార్ల మధ్య విభేదాలు వున్నందున యూనిట్లు, మండల కాంగ్రెస్ కమిటీల వారీగా సభ్యత్వ జాబితాలను సమర్పించలేదు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈ విషయమై గుంటూరు జిల్లాకాంగ్రెస్ ప్రెసిడెంట్ కార్యదర్శుల దృష్టికి తీసికొనివచ్చింది కూడా.

దీనికి సమాధాన మిస్తూ సభ్యత్వ జాబితాలను కార్యదర్శినుండి స్వీకరించ వలసిందని గుంటూరు జిల్లాకాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ప్రదేశ్ కాంగ్రెస్‌కు వ్రాశారు. ఈ ఉత్తరాన్ని అనుసరించి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ శ్రీ నారపరెడ్డికి వ్రాయగా యూనిట్లు, మండల కాంగ్రెస్ కమిటీల వారీగా సభ్యత్వ జాబితాలను ఆయన సమర్పించారు.

శ్రీ బస్సీలాల్ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు గుంటూరు జిల్లాకాంగ్రెస్ సభ్యత్వ జాబితా సకాలంలో సమర్పించ బడలేదని, ఇందుకు శ్రీ నారపరెడ్డికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్రాసిన లేఖను సాక్ష్యంగా ప్రతికూలవర్గం వారు చూపించారు. శ్రీ బస్సీలాల్ ప్రతికూలవర్గం వారి వాదనను అంగీకరించి నిర్ణయాన్ని సిద్ధం చేశారు.

కాని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాత్రం గుంటూరు జిల్లాకాంగ్రెస్ సభ్యత్వ జాబితా సకాలంలో సమర్పించబడిందని, సభ్యత్వ రుసుం కూడా చెల్లించ బడిందని వాదిస్తున్నది. వెనుక వ్రాసిన

రక్షణచట్టం అప్పీళ్లపై సుప్రీంకోర్టుతీర్పు వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 9:—ఇండియా రక్షణ చట్టం, డిటెన్షన్‌కు సంబంధించిన నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని వాదించే పద్నాలుగు అప్పీళ్ల విషయంలో తమ తీర్పును తర్వాత చెబుతామని సుప్రీంకోర్టు నేడు ప్రకటించింది.

బొంబాయి, పంజాబ్ హైకోర్టులలో డిటెన్యూలు దాఖలుచేసిన దరఖాస్తులను పురస్కరించుకుని ఈ అప్పీళ్లు చేయడం జరిగింది. ఆదరఖాస్తులను ఆ హైకోర్టులు త్రోసిపుచ్చినవి.

శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్

మద్రాసు, ఆగస్టు 9:— డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ మద్రాసు విశ్వవిద్యాలయానికి తిరిగి వైస్-ఛాన్సలర్‌గానియమించబడ్డారు.

డాక్టర్ మొదలియార్ ఈ పదవిని 1942 నుంచి నిర్వహిస్తున్నారు.

ఉత్తరాన్ని ఉదహరిస్తూ శ్రీ నారపరెడ్డికి వ్రాసిన పి. సి. సి. లేఖను ఆధారంగా చేసుకొని శ్రీ బస్సీలాల్ తన నిర్ణయాన్ని ప్రకటించారని, పి. సి. సి. నుండి కాని శ్రీ నారపరెడ్డి నుండి కాని వాస్తవ సమాచారమేమిటో తెలుసుకోడానికి ఆయన ప్రయత్నించలేదనిఅధికారపక్షం వారు వాదిస్తున్నారు.

ప్రదేశ్‌కాంగ్రెస్ అసమ్మతి

శ్రీ బస్సీలాల్ నిర్ణయంపై ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి లేఖ వ్రాశారని తెలుస్తున్నది. ఎ. ఐ. సి. సి. కి అసమ్మతి కూడా తెలియ జేయబడింది.

కాంగ్రెస్ సంస్థ ఎన్నికలు గురించి రకరకాల వదంతులు వ్యాప్తిలో వున్నాయి.

ఒకవైపు ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను తయారు చేయడంలో నిమగ్నులై వున్నారు.

కాంగ్రెస్ సంస్థ ఎన్నికలు వాయిదా పడగలవని ఒక వదంతి ప్రబలంగా వుంది. కాని దీనిని అధికారరీత్యా ధ్రువీకరించలేదు.

విద్యుచ్ఛక్తి, రవాణా పథకాలకు అదనపు కేటాయింపులు

: x :

ప్లానింగ్ కమిషన్ సిఫార్సుచేసే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 8:— తృతీయ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి, రవాణా సదుపాయాల విస్తరణకు సంబంధించిన లక్ష్యాలను సాధించే నిమిత్తం ప్లానింగ్ కమిషన్ అదనపునిధులు సిఫార్సుచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రణాళికలో ఈ రెండు రంగాలలోను ఇంత వరకు సాధించిన ప్రగతిని ప్లానింగ్ కమిషన్ సమీక్షించింది.

ప్రధాని నెహ్రూ అధ్యక్షతను ప్లానింగ్ కమిషన్ నేడు జరిపిన సమావేశంలో పరిశ్రమలు, ఖనిజాలకు సంబంధించిన విషయాలతోపాటుదేశ ఆర్థిక వ్యవస్థలో కీలకస్థానాన్ని వహిస్తున్న ఈ రెండు రంగాలకుసంబంధించిన ఆర్థిక విషయాలు కూడా చర్చించబడ్డాయి.

నేటి సమావేశంలో అదనపు నిధులు కేటాయించే విషయాన్ని గురించి చర్చించకపోయినప్పటికీ, ఈ రెండు రంగాలకు స్వల్పంగా కొంత అదనపు నిధులు కేటాయించినట్లయితే, తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి విద్యుచ్ఛక్తి రవాణా సౌకర్యాలపరిస్థితిని చాలావరకు చక్కదిద్దుకొనవచ్చునని ప్లానింగు కమిషను అభిప్రాయ పడినట్లు తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి 12.5 మిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించగలమని ప్లానింగ్ కమిషన్ విశ్వసిస్తున్నది.

తృతీయ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి పథకాల నిర్వహణకై అంచనా వెయ్యబడిన మొత్తంఖర్చు రు 1089 కోట్లు. ఇందులో ప్రభుత్వరంగం క్రింద తలపెట్టిన పథకాలకు రు. 1039 కోట్లు ఖర్చు అయితే, ప్రైవేట్ రంగంలోని వాటికి రు.50 కోట్లు ఖర్చు అవుతాయి.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యాన్ని 13 మిలియన్ల కిలోవాట్లవరకు పెంచాలని ప్లానింగు కమిషను మొదట్లో భావించింది. అయితే, తలపెట్టిన కొత్త పథకాలు ఆలస్యం కావచ్చు గనుక లక్ష్యాన్ని 12.5 మిలియన్ల కిలోవాట్ల మేరకు యథాతథంగా ఉంచడమే మంచిదని కమిషన్ యిప్పుడు నిర్ణయానికి వచ్చింది.

రైల్వేలకు సంబంధించిన పథకాలన్నీ యథావిధిగా నిర్వహించబడతాయి. ప్లానింగు కమిషన్ ఈ విషయంలో పూర్తి విశ్వాసాన్ని కలిగివుంది.

నేలబొగ్గు ఉత్పత్తి పరిస్థితి కూడా ఉత్సాహకరంగానే ఉంది. తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి బొగ్గు ఉత్పత్తి 92 మిలియన్ల టన్నులు లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

ప్రణాళికా కార్యక్రమాల సమీక్ష యింకా పూర్తికాలేదు. అయినప్పటికీ ప్రధానమైన కీలక రంగాలలో లక్ష్యాలను తగ్గించడం అనేది జరుగకపోవచ్చునని, ఒక వేళ జరిగినా అది అట్టే అంత లక్ష్యపెట్టతగినంతగా ఉండక పోవచ్చునని ప్రస్తుత సూచనలు తెలుపుతున్నాయి.

ప్రణాళికా కార్యక్రమాల సమీక్షను బహుశా మూడు వారాలలో జాతీయ అభివృద్ధి మండలి సమావేశం నాటికి ప్లానింగుకమిషను పూర్తి చేయవచ్చు. తృతీయ ప్రణాళికలో ఇంతవరకు సాధించిన ప్రగతిని అంచనా వెయ్యడానికి ఒక స్పష్టమైన రూపం అప్పుడు ఏర్పడుతుంది.

పార్లమెంటు వచ్చేసమావేశంలో తృతీయప్రణాళికప్రగతినిగూర్చి చర్చ జరుగుతుంది. ప్రస్తుత కార్యక్రమం ప్రకారం రాజ్యసభ సెప్టెంబరు 2, 3 తేదీలలోను, లోక్‌సభ సెప్టెంబరు 16, 17 తేదీలలోనూ చర్చ జరుపుతుంది.

"ప్రాథమిక హక్కు దేశరక్షణకు అడ్డు రాకూడదు"

సుప్రీం కోర్టులో అటార్నీ జనరల్ వాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 8 :— భారత రక్షణ చట్టం అత్యవసర చట్టమనీ, అందువలన దేశరక్షణకు వ్యతిరేకంగా ప్రవర్తించగల వ్యక్తిని నిర్బంధంలో ఉంచితే అతని ప్రాథమిక హక్కులకు భంగం కలిగిందనే కారణంగా అతనిని విడుదల చేయడానికి అంగీకరించరాదనీ, అలా అంగీకరిస్తే దేశరక్షణకు తీసుకునే చర్యలన్నీ విఫలమౌతాయనీ నేడు సుప్రీంకోర్టులో అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దఫ్తరీ వాదించారు.

భారత రక్షణ చట్టం, ఆ చట్టానికి సంబంధించిన నిబంధనలు, రాజ్యాంగ విరుద్ధమని నిర్బంధితుల తరఫున చేసిన వాదనకు సమాధానమిస్తూ అటార్నీ జనరల్ పైన ఉదహరించిన కారణాలు చూపెట్టారు. అటార్నీజనరల్ సమాధానం నేడు పూర్తి అయింది.

సుప్రీంకోర్టు స్పెషల్ బెంచిలో ఏడుగురు న్యాయమూర్తులు పదునాలుగు "హెబియస్ కార్పస్" పిటిషన్లను విచారిస్తున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు ఏనుబదిమంది ఇతర నిర్బంధితులుకూడా ఈవిచారణలో ఉన్నారు.

భూతలింగం ప్రతినిధివర్గం

మాస్కో, ఆగస్టు 8 :— రష్యాతో ఆయుధ సహాయ సంభాషణలకై విచ్చేసిన భారత ప్రతినిధి వర్గం చెకోస్లొవేకియా నుంచి గతరాత్రి తిరిగి ఇక్కడకు చేరారు.

శ్రీ భూతలింగం నాయకత్వాన గతవారం రోజులు ప్రాహాలో గడిపిన ఈ బృందం చెకోస్లోవేకియా చేయగల సైనిక సహాయంపై చర్చలు జరిపారు.

ఈ బృందం ఇండియాకు బయలుదేరబోయే ముందు వచ్చే రెండు రోజులలో సోవియట్ అధికారులతో మరొకసారి సంప్రదింపులు జరుపుతారు.



మెడికల్ కాలేజీలో సెలెక్టెడ్ అభ్యర్థుల జాబితా ప్రకటన

—విలంబనకు తల్లిదండ్రుల ఆందోళన

గుంటూరు, ఆగస్టు 9:— ఆంధ్రప్రాంతంలోని మెడికల్ కాలేజీలలో ప్రవేశానికి సెలెక్టు చెయ్యబడిన అభ్యర్థుల పట్టీ వేటికింకా ప్రకటింపబడలేదు. ఇప్పటికే చాలా ఆలస్యమైంది. ఎప్పుడు జాబితా ప్రకటింపబడుతుందో ఎవ్వరికీ తెలియడంలేదు.

500 సీట్లకు సుమారు 3,500 దరఖాస్తులు వచ్చినవని చెప్పబడుతున్నది. ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీలకు చెందిన విశాఖపట్టణం, గుంటూరు, కర్నూలు, తిరుపతి కాలేజీలకు వచ్చిన దరఖాస్తులవి. సాధారణంగా

(మిగతా 3 వ కాలంలో)

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

రిప్పువాషీలు, గుండీలు, ప్లాస్టిక్ ఏజంట్లకు ఏజంట్లు కావలెను...

INDIA BUTTON COMPANY,
Bara Bazaar, Calcutta-7.

కావలెను

కొత్తగా ప్రారంభించు హోటల్ యందు భోజనం వంటలు బాగా తెలిసినవాడు, కనీసము 15 సం. ల ప్రాక్టికల్ అనుభవము కలిగినవాడు, కుక్సు సర్వీస్ సెక్షనుకు కావలెను. అర్హతలు, అనుభవములను తెలిపి జవాబు వ్రాయవలెను. వివరములకు : పి. బి. నం. 14, విజయవాడ—1.

కావలెను

మో టారు ఇన్స్యూరెన్సు, ఫైర్ పర్సనల్ పాలిసీ, పనివారి పరిహారం, ఫైడెలిటీ గ్యారంటీ, వ్యక్తిగత అపాయములు, జబ్బు, హెల్తు ఇన్స్యూరెన్సు వగైరా వ్యాపారంచేసే ఒక టారిఫ్ ఇన్స్యూరెన్సు కంపెనీకి ఇండియాలో ప్రతి వాణిజ్య కేంద్రంలోను మంచి షరతులమీద, మేనేజి రియల్ మరియు ఫీల్డు వర్కర్ల ఉద్యోగములకు తగిన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడు చున్నవి. ఇన్స్యూరెన్సు వ్యాపారంలో గల అనుభవ మును తెలుపుతూ దిగువ అడ్రసుకు దరఖాస్తులు పంపండి.

బాక్సు నం. 1950,
కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

అమ్మకము

స్టేషనా ప్రొజెక్టర్లు మరియు 18 సౌండ్ గి అతలు పనిచెయ్యు స్థితిలో యున్నవి. వివరములకు ప్రొప్రైటరు శ్రీ వెంకటేశ్వరటాకీసు, పిఠాపురము అని వ్రాయుడు.

ప్యాకెంటి విత్తనములు, మొక్కలు

12 ప్యాకెట్లు పూలవిత్తనాలు రు 3
ఓటో ఇండియన్ కూరకాయల విత్తనాలు రు 3
ఓటో ఇంగ్లీషు కూరకాయల విత్తనాలు రు 3
12 రకాల గులాబిమొక్కలు రు 9
12 రకాల పండ్లమొక్కలు రు 12

నుంచి ఈ 18— వరకు అడ్వాన్సుతో ఆర్డరు పంపండి:

ఎం. దేవప్ప అండ్ సన్,
65 లాల్‌బాగ్‌రోడ్డు, బెంగుళూరు—2.

మా వద్ద PM 10 "స్టార్—1" ఆర్చుని తయారు ఆటోమేటిక్ పంపుసెట్లు ఇండియాలో తయారుచేయబడిన మోటారుపంపు ప్రెషరుగేజీ, పరికరములతో పూర్తి సెట్టు వెల రు. 900— సంప్రదించండి.

షా ఇంజనీరింగ్ కో.,
384/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

వేలము ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా దువ్వ గ్రామములో వేంచేసియున్న శ్రీ ముడియాలమ్మ మరియు శ్రీ మహాలక్ష్మమ్మ వార్ల దేవస్థానము తాలూకు ఆర్. ఎస్. నం. 833 లో 10—60 ట్ల భూమిలో నున్న యీసత్తు వరిసస్యము(స్టాండింగ్ క్రాపు) ది 29—8—63 వ తేది సాయంకాలము గం. 3 లకు హిందూమత దేవాదాయ ధర్మాదాయముల ఏలూరు అసిస్టెంట్ కమిషనరువారి సమక్షమున సదరుదేవస్థానముల ధర్మకర్తగారిచే దువ్వ గ్రామములో సదరు అమ్మవార్ల దేవస్థానమువద్ద బహిరంగ వేలము జరుపబడును. పాటలో పాల్గొనువారు పాటకుముందు రు. 100 —లు ధరావత్తు కట్టవలెను. యితర షరతులు పాటకాలమందు తెలియపర్చబడును.

దువ్వ, నూకల రామకృష్ణారావు,
6—8—63. ధర్మకర్త.

నోటిఫికేషన్

చీరాల మునిసిపాలిటీ

చీరాల మునిసిపల్ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలో నియమిత స్కేలులో పనిచేయుటకు అర్హతగల వేలు సర్వింగు అర్హర్లనుండి మరియు సిపేలు సర్వింగు అర్హర్లనుండి 21—8—63 వ తేదీలోపల దరఖాస్తులు కోరబడినవి. దరఖాస్తుదారులు ఆయుర్వేద, సిద్ధ, యునానిలేక హెూమి యోపతి ఆసుపత్రిలోగాని డిస్పెన్సరీలోగాని ఒక సంవత్సరము అనుభవం పొంది, 5 వ స్టాండర్డు ప్యాసై 25 సంవత్సరములు లోపుగా యుండవలయును. వారు జిల్లా ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ఆఫీసులో వారిపేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకొని రిజిస్ట్రేషన్ నంబరు దాఖలు చేయవలయును.

కమీషనరు.

టెండరు నోటీసు

ఐనగానివల్లి పంచాయతీ

కర్నూలు జిల్లా, ఐనగానిపల్లె పంచాయతీ యందు ఒక రెస్ట్ హౌస్ కట్టుటకు 21—8—1963 వ తేది సాయంకాలము 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు కోరబడినవి.

టెండర్లు తెల్లకాగితములో వ్రాసి పంపవచ్చును. టెండరు ధరావతు రు. 675 లు పంచాయతీ ఆఫీసులో జమకట్టి తగు రసీదు పొందవలయును. యితర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తము రు. 13,500—

టెండరు 21—8—1963 వ తేదీన సాయంకాలము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల యెదుట తెరువబడును.

(సం) వై. వీరభద్రుడు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

టెండరు నోటీసులు

మునిసిపల్ ఆఫీసు, బాపట్ల

బాపట్ల మునిసిపాలిటీ 17 వ వార్డులోగల ఇమ్మడిసెట్టివారి పాలెంలో సిడింగు రూము నిర్మించుటకు సీలువేసిన టెండర్లు 19-8-63 సాయంత్రము 4 గంటలకు మునిసిపల్ ఆఫీసులో శ్రీ కమిషనరుగారిచే గాని వారి అధికారము పొందబడినవారిచేగాని టెండర్లు తీసుకొనబడును. టెండరు వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో ఇద్దునగాని వ్రాతపూర్వకముగాగాని తెలుసుకొనవచ్చును.

(సం) సి. యస్. రాజశేఖరన్,
కమిషనరు.

తుమ్మపాల పంచాయతీ

తుమ్మపాల పంచాయతీ ఏరియాలోని యీ క్రింద వివరించిన రోడ్లకు సిమ్మెంటురోడ్లు వేయుటకు సీలువేసిన టెండర్లు తే 20-8-63 సాయంత్రము 4—00 గంటలవరకు పంచాయతీ కార్యనిర్వాహకోద్యోగిగారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడి అదేదినము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల యెదుట తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

1. కొత్తపేట శ్రీ వీరాస్వామి ఇంటి నుండి పంచాయతీ కార్యాలయం వరకు సిమ్మెంటు రోడ్లు వేయుటకు.
ఎస్టిమేటు మొత్తం రు. 9000—
డిపాజిట్టు రు. 180—00.
2. తుమ్మపాలవీధి నరసింహులు ఇంటి నుండి హరిజనపేట సందు వరకు సిమ్మెంటు రోడ్డు వేయుటకు.
ఎస్టిమేటు మొత్తం రు. 7500—
డిపాజిట్టు రు. 150—00.
3. గవరపేట గంగాలమ్మ పుట్ట పద్ద నుండి శివాలయం వరకు సిమ్మెంటు రోడ్డు వేయుటకు.
ఎస్టిమేటు మొత్తం రు. 16000—
డిపాజిట్టు రు. 320—00.
4. చిటకాబుగారి యింటివద్ద నుండి బ్రాహ్మణ వీధిగుండా విష్ణాలయం వరకు సిమ్మెంటు రోడ్డు వేయుటకు.
ఎస్టిమేటు మొత్తం రు. 14300—
డిపాజిట్టు రు. 286—00.

టెండరుదార్లు తమ టెండరులో సిమ్మెంటు పంచాయతీవారు ఇచ్చినచో ఏ రేటో, వారే సిమ్మెంటు తెచ్చుకొని వేయుటకు ఏంత రేటో వివరముగా తెలుపవలెను. సబ్ గ్రేడ్ వర్కు అయిన తరువాత 3% ఎడిషనల్ సెక్యూరిటీ తీసుకొనబడును.

(సం) చతరం కన్నయ్యనాయుడు,
కార్యనిర్వాహకోద్యోగి—యిన్—ఛార్జి.

పుస్తకములు

1964 FIVE PANDITS NOTES

ఆంధ్రా పి. యు. సి. అండ్ 7 వ ఫారం తెలుగు ఫుల్ నోట్సు రు.—00, ఆంధ్రా పి. యు. సి. అండ్ 7 వ ఫారం ఇంగ్లీషు ఫుల్ నోట్సు 2—50, 7 వ ఫారం హింది నోట్సు 1—25 రాజకీర్తి నోట్సు 1—00, వికాస్ ఆనోకోపిలు నోట్సు 1—00, వైపి అవ్వలు ద్వితీయ ముద్రణను పొంది సిద్ధముగా కలవు.

ఎస్. ఎస్. ఎల్. సి. ఇంగ్లీషు ఫుల్ నోట్సు 2—50 ఎస్.ఎస్.ఎల్.సి. తెలుగు నోట్సు స్టాకులేదు తెలుపుటకు విచారించుచున్నాము. 10 ప్రతులకు తక్కువ కాని క్యాష్ ఆర్డర్లకు మాత్రమేపంపగలము. తక్కువకాపీలు కొనువారు తమకు దగ్గర బుక్ స్టాలుతో కొనగోరెదము.

వి. పి. అండ్ కో, రాజమండ్రి-2.

నోటీసు

కావలి సబ్ జడ్జి కోర్టులో

S. C. No. 111 of 1962

వాది: జమ్మిగుంపుల పిచ్చయ్య నాయుడు

ప్రతివాది: మన్నూరు జమ్ముప్ప వరఫ్ యర్ర జమ్ముప్ప గారి పెద్ద జమ్ముప్ప—

ప్రతివాదికి దావా నోటీసు—

వాది యీ కోర్టులో ప్రోనోటు బాకీనిమిత్తము నీమీద దావా వేసియున్నాడు. నీకు నీకు గల ఆక్షేపణలు వాయిదా అయిన తే 30—8—63 ది పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెల్పుకోవలెను. లేనియెడల యెక్స్‌పార్టీగా తీర్మానించబడును.

టి. రామమూర్తి,
వాది ఆడ్వకేటు.



"నౌబత్ పహాడ్"

హైదరాబాద్, ఆగస్టు 9:— హైదరాబాద్‌లోని "నౌబత్‌పహాడ్" ప్రాంతాన్ని అత్యంత రమణీయమైన స్థలంగా రూపొందించడానికి ఉద్దేశించబడిన పథకం అమలు పర్చడంతో, హైదరాబాద్ ప్రాముఖ్యం పెరిగి తీరగలదని విశ్వసిస్తున్నారు.

హైదరాబాద్ నగరానికి ఎంత ప్రాచీన చరిత్ర ఉన్నదో, ఈ కొండకుఅంత అపూర్వ చరిత్ర ఉన్నది.

పూర్వం హైదరాబాద్ రాష్ట్రానికి దివాన్‌గా పనిచేసిన సర్ మిర్జా ఇస్మాయిల్ ఆకొండపై ఒక మండపాన్ని నిర్మించారు. "మిర్జాదీపం" అని పిలుస్తారు. కొండఎక్కడానికి దారిచూపుతుంది. కొండమీద నుంచిని చూస్తూ, మొత్తం నగరాన్నంతయూ చూడవచ్చు.

కార్పొరేషన్ కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ ఆ కొండను గొంటాయిలోని మలబార్ హిల్‌లాగ రూపొందించడానికి నిర్ణయించారు.

ఆ కొండను కార్పొరేషన్‌కు అప్పగించడానికి ప్రభుత్వం అంగీకరించింది. సర్వేపని కూడా ప్రారంభించినట్టు చెబుతున్నారు.

పోటుమెరక పంచాయతికి రు. 1000 ల బహుమతి

రేపల్లె, ఆగస్టు 7:— రేపల్లె పంచాయతీ సమితిలోని పోటుమెరక పంచాయతీ ఆదర్శంగా చేసిన పనులకు రు 1,000 లు బహుమానం పొందినది.

ఈ పంచాయతీచేసిన ముఖ్యమైన పనులు: విడువికరాలలో సగం మంచినీటికి, సగంపశువులు త్రాగుటకు విడగొట్టి మంచినీటికి సగం చెరువుకు అప్పి ప్రక్కల రివెటుమెంటు, చుట్టూ పెన్సింగువేశారు. కట్ట 10 నుంచి 20 గజాలవెడల్పుతోను దానిపైవాద బుహారు 200 కొబ్బరిచెట్లతోను అందంగా నిర్మించి ఈ చెరువులోనుంచి పంపులద్వారా పిల్లరువాటరు చెరువుపైభాగా మూడుబావులలోనికి మంచినీటి వసతి కల్పించారు. గ్రామంలోని రెండువేల ప్రజకు స్వచ్ఛమైన మంచినీటివసతి కలిపించారు.

ఇందుకు అయినఖర్చు రు. 20,000లలోను శ్రమదానంపల్ల రు 3,300 విల్లరపంచాయతీ రు 6,600 ల చిల్లరజిల్లాపరిషత్ రు 10 వేలు యిచ్చారు. ఇంకా గొడపాలెంకు, మాదెపల్లెకు రెండువెరువులు తీయించారు. గ్రామంలో మట్టిరోడ్లు వేయించారు. వీటికి సుమారు రు 1,500 లు అయినది. ఇంకా గ్రామంలో ఆయుర్వేదవైద్యాలయం, ప్రాథమికపాఠశాల, గ్రంథాలయం వున్నవి. ఇంకా రెండువందలు మామూలు రాట్నములు, 25 అంబరుచరఖాలు పనిచేస్తున్నవి.

ద్వారకా తిరుమల పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, ఆగస్టు 9:— ఏలూరు తాలూకా ద్వారకాతిరుమల పంచాయతీ అధ్యక్షపదవినుంచి శ్రీ ఎస్. వెంకట కృష్ణమూర్తిని ఆగస్టు 20 నుంచి తొలగిస్తూ ఏలూరురెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఉత్తర్వుచేశారు.

వలంటీర్ దళాలు, శ్రామిక బ్యాంకులు

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అవిరళ కృషిచేయాలని హైద్రాబాద్ సభలో సూచన

హైదరాబాద్, ఆగస్టు 9:— గ్రామ వలంటీర్ దళాల, రక్షణ శ్రామిక బ్యాంకుల పథకాలపట్ల ప్రజలలో సమధికోత్సాహం పెంచడానికి, ఆ సంస్థలు మరింత శక్తివంతంగా పనిచేసేటట్లు చూడడానికి తీసుకోవలసిన చర్యలను గురించి అయిదు దక్షిణరాష్ట్రాల పరిశీలకశిబిరంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు పరిశీలించారు.

మూడురోజులు జరిగిన ఈ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర, మైసూర్, కేరళ సభ్యులు హాజరైనారు. నిన్నటితో సమావేశాలు ముగిసినవి.

గ్రామవలంటీర్ దళాలలో ఇంతవరకు దాదాపు 1.66 కోట్లమంది చేరారన్న, అందులో 4. 8 లక్షలమంది మహిళలు ఉన్నారన్న విషయంపట్ల ప్రతినిధులు హర్షాన్ని వెలిబుచ్చారు.

ఈ కార్యక్రమాల అమలుకు యువజన క్లబ్‌లు, మహిళామండలులు ప్రముఖపాత్రవహించవలనే అభిప్రాయం వ్యక్తపర్చబడింది.

పంచాయతీభూములు, కంపోస్ట్, కూరగాయలు, పళ్ల తోట్ల,వంటచెరకుతోట్ల, గ్రామీణ చెరువులు, ఇతర అభివృద్ధి పనులద్వారా స్థానిక సామూహిక సంపదను పెంపొందించడానికి, వ్యవసాయ ఉత్పత్తులఅభివృద్ధికి వలంటీర్‌దళాలను, శ్రామిక బ్యాంకులను ప్రక్రమంగా వినియోగించడానికి గలమార్గాలను గురించి ప్రతినిధులు చర్చించారు. పెద్దఎత్తున విద్యావ్యాప్తి జరపేవిషయంకూడా పరిశీలించబడింది.

రేడియో ఫోరంలను పెంపొందించడానికి 'విద్యాదాన్' పాతిపదికగా పయోజన విద్యా కార్యక్రమాన్ని కట్టుదిట్టంగాఅమలు పర్చడానికి ప్రయత్నాలు జరగాలని కొందరు సూచించారు. శ్రామిక బ్యాంకుకు గ్రామపాఠశాలల ఉపాధ్యాయులు ఇచ్చే విరాళాన్ని వయోజనవిద్యా వ్యాప్తికి వినియోగించాలని అభిప్రాయపడ్డారు.

రక్షణ శ్రామిక బ్యాంకుల కృషి విషయంలో, విప్పీకపద్ధతినే అనుసరించాలని,సమాజంలోని పేద ప్రజలను పీడించడానికి దీనిని వినియోగించరాదనే అభిప్రాయం వ్యక్తపర్చబడింది. సమాజ శ్రేయస్సుకు ఉపకరించే శ్రామిక బ్యాంకులను వినియోగించాలని సూచించబడింది. గ్రామీణ పనుల కార్యక్రమం, శ్రామిక బ్యాంకుల కృషిని సమన్వయించడానికి గల అవకాశాలను గురించి చర్చించారు.

దేశ ప్రజాస్వామిక వ్యవస్థలో గ్రామసభ వహించవలసిన ప్రముఖపాత్రపై చర్చలు జరిగినవి. గ్రామసభ స్థాపించి తీరాలని ఏకాభిప్రాయానికి వచ్చారు.

సామాజిక ప్రజాస్వామ్య సుస్థిరతకు, ఆర్థిక ప్రజాస్వామ్యం ప్రధమంగా సాధించడం ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

సహకారరంగ ప్రాముఖ్యాన్ని గురించి పెక్కు మంది వ్యక్తులు వక్కాణించారు. ఆర్థికరంగ ప్రజాబలం, కులతత్వం, మాతతత్వం, ప్రాంతీయతత్వంవంటి సంకుచిత భావాలు సమసిపోగల అవకాశం ఎంతైనా కలదని భావించబడింది.

కేంద్ర సహకారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ శ్యామ్ ధర్ మిశ్రా పాల్గొంటూ ఆర్థిక ప్రజాస్వామ్య సాధనకు సహకారవాదం ప్రధాన మార్గాలలో ఒకటన్నారు.

వ్యవసాయానికి సంబంధించిన వివిధ రంగాలలో సహకార వాదానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడాలని సూచించారు.

ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించందే, సాంఘిక ప్రజాస్వామ్యం సాధించడానికి వీలుపడదని కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే వక్కాణించారు. ఆర్థికసంపద కొద్దిమందిచేతులలోనో, కొన్నివర్గాలచేతులలోనో ఉండిపోయేపక్షంలో ప్రజాస్వామ్యం నిజమైనది కాలేదని పేర్కొన్నారు. సహకారరంగం, ఆర్థిక ప్రజాస్వామ్యానికి దారితీస్తుందన్నారు. ప్రయివేట్, ప్రభుత్వ రంగాలమధ్య సహకారరంగం ప్రముఖపాత్ర వహించవలసివస్తుందన్నారు.

గ్రామీణాంగబలం వినియోగింపై అత్యధిక ప్రాధాన్యం ఇవ్వని సమాజం, బలహీనసమాజం కాగలదని, రక్షణ శ్రామిక బ్యాంకుల ఏర్పాటు, గ్రామీణ శక్తుల సద్వినియోగానికి ఎంతగానో ఉపకరించగలదని శ్రీ డే చెప్పారు.

విజయవాడ, ఆగస్టు 8 :— ఆర్మూరు పంచాయతీ సమితి అధ్యక్ష పదవికి శ్రీ ఆలూరు మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. రాజకీయ గ్రూపులకు గడ్డయైన ఆర్మూరులో యీలా యేకగ్రీవముగా ఎన్నిక జరగడం యిది మొదటిసారి.

గ్రామోద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి

ఆంధ్రరాష్ట్ర సంఘాధ్యక్షుని అసంతృప్తి

రాజమండ్రి, ఆగస్టు 8 :— ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ కోరిమిల్లి తూర్పు గోదావరిజిల్లాలో నాలుగు రోజుల పర్యటనను ముగించుకుని యిచట నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు గ్రామోద్యోగుల వంశపారంపర్యహక్కులకు భిన్నంగా తీర్పు చెప్పిన తరువాత గ్రామోద్యోగులలో పెచ్చు పెరుగుతున్న అశాంతిని పోనాడడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదన్నారు. ఆయన యింకా ఇలా చెప్పారు:

"62 వ సంవత్సరంలో గ్రామోద్యోగులకు ఇస్తామని ప్రకటించిన తాత్కాలిక సహాయాన్ని ఏదోఒక ఏకని తప్ప ఉద్యోగులు అమలుపర్చని సంగతి ప్రభుత్వానికి స్పష్టంగాతెలుసు. కాని, ఈ విషయంపై ప్రభుత్వం మవునం వహించడం చూస్తే ప్రభుత్వానికి తెలియకుండా ఉద్యోగులిలా చెయ్యటంలేదనే అనుమానం నానాటికీ బలపడుతున్నది. గ్రామోద్యోగులు ఏమినేరం చేశారో వ్రాతపూర్వకంగాగాని, మరొక విధంగాగాని, వారికి తెలియజేయకుండానే వారి జీతాలలో మంచి జుల్మానాలకు మినహాయిస్తున్నారు. అందువల్ల ఈ అర్థరహిత జుల్మానాల విషయమై గ్రామోద్యోగులకు పైకి అప్పీలు చేసుకునేందుకు దారి లేకుండా పోతుంది.

"ఈ కష్టాలు చాల వున్నట్లు పంచాయతీ రాజ్య సంస్కరణల పేరుమీద శతాబ్దాల తరబడి గా ఏర్పాటైన గ్రామోద్యోగ వ్యవస్థను ఎత్తివేసి గ్రామోద్యోగులలోనూ, నూటికి 70 మంది అయినా నిరుద్యోగులను చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ సంవత్సరం సెప్టెంబరు 2 వ తేదీన విశాఖపట్నంలో న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతను జరుగనున్న రాష్ట్ర సంఘ మహాసభల నాటికైనా ప్రభుత్వం గ్రామోద్యోగుల వివిధ విషయాలపై తమ స్పష్టమైన విధానాన్ని ప్రకటిస్తుందని ఆశిస్తున్నాను"

[2 వ కాలం తరువాయి]

ఏటా ఈనాటికి సెలెక్టు చెయ్యబడిన విద్యార్థుల జాబితా ప్రకటించబడేదే. ఈ సంవత్సరం అభ్యర్థులకు దరఖాస్తు ఫారంలు యివ్వడమే ఆలస్యమయింది. ఈ ఏడు ప్రారంభించిన కొత్త కాలేజీ సంగతి, ఒక్కొక్క కాలేజీలు ఏర్పాటుచేయడం తరువాత, ఆరువారాల క్రితమే తెరవవలసిన వాటితోపాటు అన్ని సీట్లు ఒకే పర్యాయం.

కాలేజీలలో అడ్మిషన్‌లు, వాటికి సంబంధించిన నియమాలు, సెలక్షన్‌ కమిటీలో కొత్తగా మార్పులో ఏకరిటీ కొంచెంగా పుప్పడులు. ప్రభుత్వం పెండింగులో వున్నట్లు తెలుస్తున్నది. ఇందువల్ల సెలెక్షన్ అధికారులు అభ్యర్థుల జాబితా తుది నిర్ణయం చెయ్యలేకపోయారు. సెలెక్షన్ కమిటీలోని సభ్యులు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్స్ జూలై 22 వ తేదీన సమావేశమై అనుసరించదగు కార్యక్రమం గురించి చర్చించారు. కాని, జాబితా తుది నిర్ణయం అప్పటికి పూర్తి కాలేదు. అంతా సవ్యంగా — అనుకూలంగా జరిగే పక్షంలో వారం పదిరోజులలో జాబితా తయారు కాగలదు. అడ్మిషన్‌లను గురించి, వాటికి సంబంధించిన అధికారులు సంగతేమీ తెలియనివ్వడంలేదు. మాటలలోకి దింపి విషయం గ్రహిద్దామంటే వారు వరకు అవకాశమివ్వడం లేదు.

అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితిలో ఏమి చెయ్యడమో వారికి తోచడంలేదు. ఇంతవరకు ఏ సంగతి వారికి తెలియలేదు.

ఇతర కాలేజీలతోపాటుగానే ఈ మెడికల్ కాలేజీలలో కూడా సెలక్షన్ పూర్తి అయ్యేటట్లు చూడడం ప్రభుత్వం బాధ్యత అని కొందరు తల్లిదండ్రులు "ఆంధ్రప్రభ" ప్రతినిధితో అన్నారు. ప్రాఫెషనల్ కాలేజీలలో సీట్లు రాకపోతే అభ్యర్థులు యితర కోర్సులు తీసుకొనే అవకాశ మేముండదన్నారు.

సరకు ధరను మించిన పన్నులా?

గుడివాడ సభ నిరసన

గుడివాడ, ఆగస్టు 8 :— హైస్కూలు సెంటరులో "భారతీయ జనసంఘం ఆధ్వర్యంలో శ్రీ పెయ్యేటి వెంకటరావు అధ్యక్షతను బహిరంగసభ యీమధ్య జరిగింది. కృష్ణాజిల్లా సంఘటన కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు ప్రసంగిస్తూ ప్రస్తుత అసలుధరలకంటెపన్నులే అధికముగా ఉన్నవనిచెబుతూ, పెట్రోలు లీటర్లు 5 కి రు. 1—00 అయితే, పన్నులు వేయగా మనకు వచ్చునరికి ఖరీదు రు. 3—75 న. పై. అవుతుంది. అలాగే పంచదార ఫ్యాక్టరీలో కి.గ్రా. ఒకటికి 0—56 న. పై. అయితే, పన్ను విధించిన తర్వాత ఖరీదు 1—18 న. పై. అవుతుంది. మనం ప్రతి కిలో పంచదారకు రు. 0—16 న. పై. పన్నులు కట్టుచుంటిమి. ఈ పంచదారే ఎగుమతి అయి విదేశాలలో ప్రతికిలో 0—56 న. పై. లకు అమ్ముతున్నారు.

బస్సు చార్జీలపై, స్వర్ణకారుల గురించి, నిర్బంధ పొదుపు గురించి, ప్రభుత్వాన్ని ఆయన యింకా నిశితంగా విమర్శించారు. రాష్ట్ర, పోషలిస్టు కార్యవర్గ సభ్యులు శ్రీ తుమ్మల చౌదరి శ్రీ నైహరూ బంధుప్రీతిని గురించి తీవ్రంగా విమర్శించారు. గుంటూరుజిల్లా జనసంఘం సంఘటన కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు ఆయన పున్యాసములో స్వాతంత్రం రాకపూర్వంకాంగ్రెసు "తొలి ఏకాదశి" జీవితాలను గడిపి నటువంటిదనీ, నేటి కాంగ్రెసు "ద్వాదశి" లాగా భుక్తాయాసంతోనిండియున్నదని అన్నారు. ప్రజలనిత్యావసరములను గమనించక, వారిపై అధిక పన్నులువేసి సామాన్యప్రజానీకాన్ని యింకా గోరుచుట్టపై రోకటిపోటన్నట్లు నిర్బంధపొదుపు చేయుమనుట—యీనాటి ద్వాదశి కాంగ్రెసు ప్రభుత్వమును గురించి ఖండితముగా విమర్శించారు. పిన్నమట శ్రీ మలిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి కమ్యూనిస్టుల తత్వాలు గురించి ఉపన్యసించారు. కృష్ణాజిల్లా కార్యదర్శి శ్రీ కాట్రగడ్డ నాంచారయ్య నిరసన తీర్మానము ప్రతిపాదించగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. పట్టణ కార్యదర్శి శ్రీ గుంటముక్కల వెంకట రమణరావు వందన సమర్పణతో సభ ముగిసింది. (మ. ఏ)

బస్సు చార్జీల పెంపునకు జగ్గయ్యపేటసభ నిరసన

జగ్గయ్యపేట, ఆగస్టు 7:—జగ్గయ్యపేట నేతాజీ చౌకులో భారతీయ జనసంఘం ఆధ్వర్యాన యిటీవల బహిరంగసభ జరిగినది. సభకు డాక్టరు శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రి అధ్యక్షతవహించారు.

సభలో శ్రీ టి. రామాచార్యులు (ఆంధ్రప్రదేశ్ జనసంఘ సహాయకార్యదర్శి) పున్యసిస్తూ భూమిపై రైతు హక్కును హరించే 17వ. రాజ్యాంగసవరణబిల్లును ప్రతిఘటించాలని చెప్పారు. ప్రభుత్వం రోజురోజుకు రైతాంగంమీద అధికపన్నులు విధించుటేగాక నిర్బంధ పొదుపు విధానాన్ని అమలుపరుస్తున్నది. సమష్టి సహకారసేద్యాన్ని నిర్బంధంగా అమలుజరుపనెంచి నామమాత్రంగా నష్టపరిహారమిచ్చి రైతు భూమిని స్వాధీనపర్చుకొనడానికి పార్లమెంటులో చేయనున్న 17 వ రాజ్యాంగ సవరణబిల్లు సవరణను ప్రతిఘటించాలని విజ్ఞప్తిచేశారు.

సభికులకు జగ్గయ్యపేట మండల జనసంఘం అధ్యక్షులు శ్రీ తూములూరి పురుషోత్తం ప్రాగతం చెప్పారు. సభలో శ్రీ కె. కృష్ణ మోహనరావు (జిల్లా జనసంఘ సంఘటనాకార్యదర్శి), బస్సు చార్జీల హెచ్చింపునకు బంగారు కంట్రోలునిబంధనలకు అమ్మకపుపన్ను మొదలగు అధిక పన్నులకు తీవ్ర నిరసన తెలిపారు.

నిర్బంధ పొదుపుతనాన్ని అధికపన్నుల విధానాన్ని విరమించి నిత్య జీవిత వస్తువులధరలు స్థిరీకరించాలని కోరుతూ తీర్మానించారు. పట్టణ జనసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ సంకా జనార్దనరావు వందనసమర్పణతో సభముగిసింది.

సభలు—సమావేశాలు

తూర్పుగోదావరిజిల్లా వెయిట్‌లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ పోటీలు ఆగస్టు 15 వ తేదీ ఉదయం గం. 7—30 నుంచి సాయంకాలం గం. 8—0 వరకు శ్రీ గౌతమీవ్యాయామ కళాశాల (రాజమండ్రి) ఆధ్వర్యాన రాజమండ్రిలోని వ్యాయామ కళాశాల ఆవరణలో జరుపబడుతవి. తూర్పుగోదావరిజిల్లాలోని ఉత్సాహవంతులైన యువకులెల్లరూ ఈ పోటీలో పాల్గొని కార్యక్రమము జయప్రద మొనర్పవలసిందిగా కార్యదర్శి శ్రీ ఎ. నారాయణరావు కోరుతున్నారు.

ప్రకటన

కొత్తవలస పంచాయతీ

విశాఖపట్నం జిల్లా శృంగవరపుకోట తాలూకా కొత్తవలస పంచాయతీ కార్యనిర్వాహక అధికారి వారిచే యీ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు 1963 వ సం. ఆ తే. 21—8—63 ది బుధవారం మధ్యాహ్నము 3 గంటలు వర్కు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. కాగా సదరు టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 4 గంటల్కు హాజరయిన కంట్రాక్టర్ల లేక వారి ఏజంట్ల ఎదుట తెరువబడును. యితర విషయములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనివివరం	ఎస్టిమేటు విలువ రూ.	చెల్లించవలసిన ధరావత్తు సైకం రూ.న.పై.	పనిపూర్తిచేయుటకునిర్ణయించబడిన కాల పరిమితి
1.	దత్తి గ్రామం రోడ్డు మెటలు వేయుట.	2000—	100—00	31—3—64
2.	గనరపాలెం గ్రామములో మురుగుదొడ్డి కట్టుట.	850—	42—50	31—3—64
3.	కొత్తవలస గ్రామం హరిజనవీధి ఎప్రోచి రోడు మెటలు వేయుట.	1530—	76—50	31—3—64
4.	చీపురువలస యాతపేట రోడ్డు మెటలు వేయుట.	580—	29—00	31—3—64
5.	కొత్తవలస పంచాయతీ మిందివలస గ్రామంలో రోడ్డు వేయుట.	800—	40—00	31—3—64

జి. ఆదియ్యం.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

గుంటూరు పరిషత్ గుమాస్తా అరెస్టు

దొంగసొత్తు అమ్మడంలో తోడ్పడినటు ఆరోపణ

గుంటూరు, ఆగస్టు 9:—ఇంటిదోపిడిలోను దొంగసగల అమ్మకంలోను సహాయ పడిన ఆరోపణపై జిల్లా పరిషత్ గుమాస్తా బి. సీతారామయ్యను పోలీసువారు అరెస్టు చేశారు.

పేరుపొందిన దొంగ అని చెప్పబడే జె. వేణుగోపాలరావు జ్యూట్‌మిల్లు అసిస్టెంటు మేనేజర్ శ్రీ మార్కండేయులు ఇల్లు రెండు రోజులక్రితం పట్టపగలు దోచి కానుకలదండ ఎత్తుకుపోయినాడట. జిల్లా పరిషత్ గుమాస్తాలు బి. సీతారామయ్య, సి. హెచ్. సూర్యనారాయణ దొంగసొత్తుమ ఐ. పిచ్చయ్య అనే వానికి అమ్మడంలో దొంగకు సహాయపడ్డారట.

తెనాలిలో మురుగు పారుదల పథకం

కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 9:— 1959 లో ప్రభుత్వం మంజూరు చేసిన సమగ్ర మురుగు పారుదల పథకం అమలును కొనసాగించాలని తెనాలి మునిసిపాలిటీ కమిషనర్‌ను ప్రభుత్వం కోరింది.

1959—60 మునిసిపాలిటీ తనిఖీల నివేదికను సమీక్షిస్తూ, మంజూరైన 606 అదనపు వీధి దీపాలను, 31 మెర్క్యురీ దీపాలను ఏర్పాటు చేయడానికి అవసర చర్యలు తీసుకోవాలని కూడా ప్రభుత్వం సూచించింది.

పోలీసువారు వేణుగోపాలరావును, సీతారామయ్యను అరెస్టుచేశారు. సూర్యనారాయణ పరారైనాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - వాణిజ్య పరిశ్రమల శాఖ

చిట్ టెండర్ నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు పబ్లిక్‌వర్క్సుశాఖ రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి గాని, ప్రసిద్ధిపొందిన ఫరముల వద్దనుండిగాని సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనిపేరు	కంట్రాక్టు మొత్తం	కంట్రాక్టు ఫారము	అర్నెస్టు మనీ	టెండరు ఫారము ఖరీదు	రిమార్కులు
		రు.		రు.	రు. న.	
1.	నాల్గు "బి" టైపు ఫ్యాక్టరీల నిర్మాణము, వికారాబాదు, ఇండస్ట్రియల్ ఎస్టేటు.	1,00,000—	ఇ—2	2,500—	10—20	
2.	నాల్గు "సి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము ఇండస్ట్రియల్ ఎస్టేటు, వికారాబాదు.	82,000—	ఇ—2	2,050—	9—30	
3.	ఆరు "డి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణం, ఇండస్ట్రియల్ ఎస్టేటు, వికారాబాదు బ్లాకునం.1	1,17,000—	ఇ—2	2,925—	11—22	
4.	ఆరు "డి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము,ఇండస్ట్రియల్ ఎస్టేటు,వికారాబాదు. (బ్లాకు నెం. 2)	1,17,000—	ఇ—2	2,925—	11—22	
5.	ఎనిమిది "ఇ" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము,ఇండస్ట్రియల్ ఎస్టేటు,వికారాబాదు.	1,29,000—	ఇ—2	3,225—	11—22	
6.	ఆరు "డి" టైపు ఫ్యాక్టరీల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, నిజామాబాదు.	1,22,500—	ఇ—2	3,075—	11—22	
7.	ఎనిమిది "ఇ" టైపు ఫ్యాక్టరీల నిర్మాణం, ఇండస్ట్రియల్ ఎస్టేటు,నిజామాబాదు.	1,36,00—	ఇ—2	3,400—	12—24	
8.	రెండు "సి" టైపు ఫ్యాక్టరీ భవన నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లా.	41,000—	ఇ—2	1,025—	7—14	
9.	రెండు "డి" టైపు ఫ్యాక్టరీ భవన నిర్మాణములు, ఇండస్ట్రియల్ ఎస్టేటు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లా.(బ్లాకు నెం.1)	40,000—	ఇ—2	1,000—	6—12	
10.	రెండు "డి" టైపు ఫ్యాక్టరీ భవన నిర్మాణము,ఇండస్ట్రియల్ ఎస్టేటు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లా. (బ్లాకు నెం. 2.)	40,000—	ఇ—2	1,000—	6—12	
11.	రెండు "ఇ" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము ఇండస్ట్రియల్ ఎస్టేటు, కొత్తగూడెం.	32,500—	ఇ—2	813—	6—12	
12.	రెండు "ఎఫ్" టైపు భవన నిర్మాణములు, ఇండస్ట్రియల్ ఎస్టేటు, కొత్తగూడెం.	30,000—	ఇ—2	750—	6—12	

నోటు :— 1. టెండర్లు 3—9—63 సాయంత్రము 3—30 వరకు తీసుకొనబడును. మరియు అదేరోజు 4—0 గంటలకు కోరియున్న కంట్రాక్టర్ల సమక్షమున తీయబడును.
2. టెండరు ఫారములు 19—8—63 నుండి 31—8—63 వరకు పైన సూచించిన ధరకు అమ్మబడును.
3. ఆదాయపుపన్ను క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుచేయు కంట్రాక్టర్లు మాత్రమే టెండరు పొందుటకు అర్హులు.
4. పనులు ఎస్. డి. ఎస్. ఎస్. ప్రకారము చేయవలెను.
5. అర్నెస్టుమనీ ఎగ్జిక్యూటివ్ యింజనీరు, హైదరాబాదుపేర చలానుద్వారా ధరావతు హెడ్‌క్రింద బ్యాంకులోకట్టి, చలాను దాఖలు చేయవలెను.
6. ఈ దిగువ సంతకము చేసినవారికి ఏ టెండరు కాని లేక మొత్తం టెండర్లు కాని, త్రోసిపుచ్చు అధికారము ఉండును. దీనికి కారణము చూప వనిలేదు.

(సం) సయ్యద్ హసన్ అలీ,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్,
వాణిజ్య పరిశ్రమలశాఖ, హైదరాబాదు.

పండిత
శ్రీ గోపాలాచార్యులువారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు

ఏజంట్లు కావలెను
సుప్రసిద్ధమైన చిత్రాలచే చిత్రించబడిన బొమ్మలతో 1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు అనుభవమున్న ఏజంట్లు కావలెను. మంచి కమిషను. 15 న.పై. స్టాంపు పంపుచు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.
RAVIRAJ COLOUR PRINTERS,
Post Box 57, SIVAKASI.

టెండరు నోటీసు

1963 సం. ఆగస్టు నెల 14 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఈ క్రిందివ కనపరచిన పనులుచేయు నిమిత్తం సీలువేసిన టెండర్లు అనంతపురం జిల్లా, బుక్కపట్నం పంచాయతీ కార్యనిర్వాహక అధికారివే కోరబడుచున్నవి. అదేదినం సాయంత్రం 4—30 గం. కు సదరు ఆఫీసులో దాఖలైన టెండర్లు తెరువబడును. మిగత వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలిసికొనవచ్చును.

వ. సం	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిట్టు మొత్తం
1.	బుక్కపట్నంలో కరణం నారప్ప ఇంటినుండి పుట్ట కాలువ తిప్పన్న ఇంటివరకు బండలు పరచుట.	రు. 1300—	రు. 65—
2.	బుక్కపట్నంలో కరణం ఇంటినుండి గంపోడి రామప్ప ఇంటివరకు బండలు పరచుట.	రు. 600—	రు. 30—
3.	బుక్కపట్నం ఓబయ్య అప్పమ్మ ఇంటినుండి మొదటి వీధి రోడ్డువరకు మెట్లు కట్టుట.	రు. 600—	రు. 30—
4.	బుక్కపట్నంలో వడిజ వెన్నప్ప ఇంటినుండి ఫ్లేట్ గంగప్ప ఇంటివరకు బండలు పరచుట.	రు. 700—	రు. 35—
5.	జానకంపల్లిలో బొ్రడాయుండి మాదినేని వెంకట రాముని ఇంటివరకు బండలు పరచుట.	రు. 900—	రు. 45—
6.	జానకంపల్లిలో నల్లాపురమ్మ గుడినుండి కురుబ ముద్దప్ప ఇంటివరకు బండలు పరచుట.	రు. 900—	రు. 45—
7.	జానకంపల్లిలో బొ్రడాయుండి ఆదిరెడ్డి తిప్పమ్మ ఇంటివరకు బండలు పరచుట.	రు. 900—	రు. 45—
8.	పులికరెడ్డిపల్లిలో పెద్ద రాముడు ఇంటినుండి మేదరవాండ్ల ఇంటివరకు బండలు పరచుట.	రు. 1400—	రు. 70—
9.	బుక్కపట్నంలో అల్లం సుబ్బరాయుడు ఇంటినుండి బలిజ పాపోడి ఇంటివరకు బండలు పరచుట.	రు. 1100—	రు. 55—
10.	బుక్కపట్నంలో వక్కి సుబ్బరాయుడు ఇంటినుండి బోయ పెద్దక్క ఇంటివరకు బండలు పరచుట.	రు. 1500—	రు. 75—
11.	బుక్కపట్నంలో దాసరి రంగప్ప ఇంటినుండి ఎద్దె రామప్ప ఇంటివరకు బండలు పరచుట.	రు. 1500—	రు. 75—
12.	బుక్కపట్నంలో దాసరి రంగప్ప ఇంటినుండి సిద్ద పీర మహమ్మద్‌సాబ్ ఇంటివరకు బండలుపరచుట.	రు. 1300—	రు. 65—
13.	బుక్కగారిపల్లిలో వెంకటకొండప్ప ఇంటినుండి చిలకల వెంకటేసు ఇంటివరకు బండలు పరచుట.	రు. 1400—	రు. 70—

[సం] కె. రామచంద్రారెడ్డి,
కార్యనిర్వాహక అధికారి,
బుక్కపట్నం, పంచాయతీ.

బుక్కపట్నం,
తేది: 4—8—63.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వాణిజ్య పరిశ్రమల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీర్ల ఆఫీసు
స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్
వాణిజ్య పరిశ్రమల శాఖ, హైదరాబాదు.

ఆంధ్రా పేపరుమిల్సు, రాజమండ్రి విస్తరణ పథకము క్రింద ఫ్యాక్టరీ బిల్డింగుల నిర్మాణమునకు గాను టెండరు నోటీసు.

ఈ దిగువ సూచింపబడిన పనులకు యల్.యస్. (L.S.) కాంట్రాక్టులకు సీలువేసిన టెండర్లు ప్రసిద్ధి పొందిన సంస్థలనుండి గానీ, లేదా కేంద్ర రాష్ట్ర, పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లనుండి గానీ కోరబడుచున్నవి.

వ. నెం.	పనిపేరు.	కాంట్రాక్టు మొత్తము (సుమారు)	కాంట్రాక్టు రకము	ఎర్నస్టు మనీ ధరావతు	ఎగ్రిమెంటు సంతకము చేసిన లగా యతు పూర్తి చేయవలసిన కాలము	టెండరు డాక్యుమెంట్సు ఖరీదు అమ్మకపు పన్ను
1	2	3	4	5	6	.7
1.	పిసికేంగు, పేపరు మెషిన్సు, మరియు పర్పింగు రిప్టైవింగు బిల్డింగు నెం. 7.8.9 ఫ్యాక్టరీ బిల్డింగుల నిర్మాణము.	21.00 లక్షలు.	యల్. యస్.	52,500	23 నెలు	70—00 +1—40
2.	లాడ్సు ప్రిపరేషను, ర్యాగ్సు క్లీనింగు మరియు ప్రిపేరింగు, వాషింగు మరియు కుకింగు, బిల్డింగు నెం. 10.11.12.13. ఫ్యాక్టరీ బిల్డింగుల నిర్మాణము.	12.00 లక్షలు.	యల్. యస్.	రూ. 30,000	15 నెలు	50—00 +1—0

గమనిక: (1) ఈ క్రింద సంతకము చేసినవారిచే టెండర్లు 10—9—63 మధ్యాహ్నము 2 గం. ల వరకు తీసుకోబడును. మరియు అదే దినము సాయంత్రము 4 గం. లకు టెండర్లు తెరువబడును. టెండరుదారులు లేదా వారి ప్రతినిధులు టెండర్లు తెరువబడు సమయమున హాజరు కావచ్చును.

(2) టెండర్లు నియమిత ఫారములలో దాఖలు చేయవలయును. ఈ ఫారములు సూపరింటెండింగు ఇంజనీరు, స్పెషల్ సివిల్ ఇంజనీరింగు సర్కిల్, వాణిజ్య పరిశ్రమల శాఖ, హైదరాబాదు, వారికి దరఖాస్తు చేసి (7)వ కాలములోని సొమ్ము చలానుద్వారా చెల్లించి పొందవచ్చును.

(3) టెండరు షెడ్యూలు సొమ్మును చలాను రూపమున XXIX Industries—Miscellaneous Receipts—Sales Proceeds అను క్రెడిట్ హెడ్డు క్రింద చెల్లించవలయును. సేల్సు టాక్సు చలాను ద్వారా అమ్మకపుపన్ను చెల్లించుటఅవసరము. దాని క్రెడిట్ హెడ్డు, Major head XII. A other Sales Taxes Duties—D. other items—Sales Tax. ద్వారా సూపరింటెండింగు ఇంజనీరు వాణిజ్య పరిశ్రమల శాఖకు చెల్లించవలయును.

(4) ఎర్నెస్టుమనీ ధరావతు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్ డివిజన్, ఆంధ్రాపేపరుమిల్సు, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్‌కు చలానుద్వారా లేక షెడ్యూలు బ్యాంకు డ్రాఫ్టుద్వారా చెల్లించవలయును. ఎర్నెస్టుమనీ క్రెడిట్ హెడ్డు: హైదరాబాదుస్టేట్‌బ్యాంకు, హైదరాబాదుచలానుద్వారా T. II. Deposits and Advances—Advance not bearing interest—Public Works Departs (Works under Industrial Department). Earnest money Deposits కు చెల్లించవలయును.

(5) టెండరు షెడ్యూల్సు కొనుటకు అప్లికేషన్సు తీసుకొను ఆఖరుతేది 27—8—63 పోస్టుద్వారా 31—8—63 నుండి 3—9—63వరకు లేక స్వయముగా పొందువారికి5—9—63 వరకు టెండరు షెడ్యూలులు అమ్మబడును.

(6) పని స్థైన పేర్కొనబడిన కాలములో అన్నివిధములుగా పూర్తిచేయవలయును.

(7) ఆదాయపుపన్ను క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుచేయు కంట్రాక్టరు మాత్రమే పనిని పొందుటకు అర్హులు.

(8) పనులు ఆగస్టు 1951 (పునర్ముద్రణ1956)M.D.S.S. ప్రకారముచేయవలయును.

(9) ఈ దిగువ సంతకము చేసినవారిచే ఒక్క టెండరుగాని, అన్ని టెండర్లుగానీ ఏవిధమైన కారణము తెలుపకుండా నిరాకరించుటకు హక్కు కలిగియున్నారు.

(సం) సయ్యద్ హసన్ అలీ,
సూపరింటెండింగు ఇంజనీరు,
స్పెషల్ సివిల్ ఇంజనీరింగు సర్కిలు.
వాణిజ్య పరిశ్రమల శాఖ, హైదరాబాదు.

రేడియో

ఆదివారం — ఆగస్టు 11
శక 1885 శ్రావణ 20

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉ: 6—30సుప్రభాత్, కార్యక్రమవివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా. 7—15 ప్రస్తుతాంశం, 7—20 సంగీతశిక్షణ, 7—45 రత్నాకర్ వ్యాస్: సరోద్, 8—15 దేశభక్తి పాటలు: ఎమ్. చిత్తరంజన్ బృందం, 8—30 సుబద్ధ సంగీత్: ఎమ్. ఆర్. గౌతం. మ: 12—30చిత్రజగత్, 1—00 రంగవల్లి, 1—50 తె.వా. 2—20 జానపదం, 3—00 రేడియో సంక్షిప్త చిత్రం. సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 నవవాణి, శ్రోతయ్య వద సంపద గోష్ఠి, 7—00 తె.వా. 7—45 హైదరాబాద్ ఏ వెళి, 8—00 చిత్రసీమ, 8—45 రత్నాకర్ వ్యాస్: సరోద్, 10—35 కవితాగోష్ఠి (ఢిల్లీ నుండి రిలే).

హైదరాబాద్ — బి 89.42 మీ

ఉ: 8—30 మాలతి చెన్నూరు. మ: 12—30 హైదరాబాద్ ఏ వెళి, 2—10 టి. ఎస్. రాజరత్నం పిళ్లే: నాదస్వరం, 2—20 హైదరాబాద్‌వెళి. సా: 6—00 హైదరాబాద్ ఏ వెళి, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 శ్రోతయ్యపదాలు, ఆకాశవాణి వాద్యగోష్ఠి, 8—00 హైదరాబాద్ ఏ వెళి, 9—25 విరామసంగీతం,

విజయవాడ — 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: కాళిదాసు దేవి స్తుతి, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా. 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి, సంస్కృతి కార్యక్రమము, కావ్యస్య ప్రయోజనమ్, ప్రసంగం (సంస్కృతం) 7—45 త్యాగరాజస్మృతి సమారోహం, 8—15 దేశభక్తిగేయాలు, 8—30 పిలవెర్రి, వారి ఆడుగుజాడలలో: మహాత్మాగాంధి, నాటిక. మ: 12—30 అల్లం కోటేశ్వరరావు: గోటువాద్యం, 1—50 తె.వా. 3—00 రేడియో సంక్షిప్త చిత్రం (హైదరాబాద్‌నుండి రిలే). సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, శ్రీకృష్ణ జననము, కథాకాలక్షేపం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 శ్రోతయ్యపదాలు: నేదునూరి కృష్ణమూర్తి, 8—40 శ్రోతయ్య పదాలు: నేదునూరి కృష్ణమూర్తి, 10—15 సృష్టి సంగీతం: ఎస్. గోపాలరత్నం.

మద్రాస్ — ఎ 416.7 మీ

ఉ: 6—45 మంగళవాద్యం, 7—05 ఈ మాసపుపాట, 7—30 చిత్రగానం, 8—00 మధురగీతము, 8—15 పి. ఎస్. నారాయణ స్వామి. మ: 12—30 కీర్తనలు, 1—00 హిందూస్థానీ సంగీతం, ఇరన్‌రాణి మాథుర్: సరోద్, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—25 వి. టి. పి. సంతానం, ఎ. ఎస్. ఆర్. గోవిందన్, 3—00 కాలుమజాజు కథ: నాటిక, రచన: ఆరుద్ర, సుభద్రః పటురాజశేఖరుని. సా: 5—30 సీతా సుబ్రహ్మణ్యం, 7—30 ముదికొండాన్ ఎల్. కృష్ణమూర్తి, 8—00 సీతా సుబ్రహ్మణ్యం, 8—55 విరామసంగీతం,9—00 ముదికొండాన్ ఎల్. కృష్ణమూర్తి, (9—30 నుండి 10—30 వరకు షెడ్యూల్‌నావా), 10—15 మంగళాష్టకం.

మద్రాస్ — బి 211.3 మీ

ఉ: 6—45 మద్రాస్ ఎ వెళి, 7—00 తె. వా. 7—15 సంగీత మంజరి, 7—30 ఎ. ముత్తయ్య: వీణ, 8—15 మద్రాస్ ఎ వెళి. మ: 10—45 ఆటవిడుపు:పిల్లలకార్యక్రమము, 1—00 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధుర గీతం. సా: 6—35 కథలు, 7—00 తె.వా., 7—15 వాద్యగోష్ఠి, 7—45 దువాషేపీలు, 8—30 ఎ. ముత్తయ్య వీణ.

శ్రీ గురునాథరెడ్డిపై ఎన్నికలపదరఖాస్తు విచారణ

హైదరాబాద్, ఆగస్టు 9:— నల్గొండ జిల్లా, చిన్న—కొండూరు నియోజకవర్గమునుండి అసెంబ్లీకి ఎన్నికైన శ్రీ కె. గురునాథరెడ్డి ఎన్నికపై పోటీచేసిన శ్రీ వి. కేశయ్య, శ్రీ జి. అనంతరెడ్డి తరఫున దాఖలైన దరఖాస్తు విషయంలో ట్రిబ్యూనల్ శ్రీ కె. ఉమాపతిరావు ఎదుట సాక్ష్య సేకరణ పూర్తయింది.

ఈ కేసులో శ్రీ కొండా లక్ష్మణ్ (కాంగ్రెసు), శ్రీ జి. నారాయణరెడ్డి (స్వ. పా.) ఇతర రెస్పాండెంట్లుగా ఉన్నారు.

ఉభయపక్షాల తరఫున వాద ప్రతివాదాలు కొనసాగుతున్నవి.

"పోస్టుకార్డు ఉద్యమం"

కొత్తఘాపాడి, ఆగస్టు 8:— మైలవరం నియోజకవర్గపు స్వతంత్రపార్టీ శాఖ అధ్యక్షుడు శ్రీ తాడిపాటి జగన్మోహనరావు ఇలా వ్రాస్తున్నారు:

"నేను 3 వ తారీఖున రాజాజీగారిని, రంగాగారిని కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ విషయాలను గురించి మాట్లాడినాను. అదిగినప్పుడు, గత ఎన్నికలలో రంగాజీ గెలిచినట్లుగా, తెలిసీలు ఉన్నప్పటి వలెనే ప్రకారం తిరుపతిలోకు వెంకటేశ్వరునికి తెలిసిలు ఉన్నాను.రాజ్యాంగం 17వ సవరణకు వ్యతిరేకతను తెలియజేయడానికి ఉద్దేశింపబడిన పోస్టుకార్డు ఉద్యమమును తీవ్రముగా ప్రచారం చేయవలసిందిగా రంగాజీ చెప్పినారు.

వివాహమహోత్సవం

నిడదవోలు, ఆగస్టు 8 :— నిడదవోలుకు చెందిన డాక్టర్ చాముర్తి సత్యనారాయణమూర్తి చిరంజీవి సౌభాగ్యవతి వెంకట రత్నమాలకు పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ చిట్టవల్లి వెంకటకృష్ణారావు కుమారుడు శ్రీ వెంకట గోపాలరావుకు ఇటీవల నిడదవోలులో వివాహం జరిగింది.

రాజమండ్రిలో మశూచి నిర్మూలన కార్యక్రమం

రాజమండ్రి, ఆగస్టు 7:— మశూచి నిర్మూలనకు దేశవ్యాప్తంగా అమలుజరుపుతున్న టీకాల కార్యక్రమం రాజమండ్రిలో మొన్న మునిసిపల్ కౌన్సిలుహాలులో రాష్ట్రపరిషత్తులు డాక్టర్ కె. ఎల్. నరసింహారావు అధ్యక్షతను జరిగినసభలో మునిసిపల్ కమిషనర్ శ్రీ ఠాకూర్‌లాల్ ప్రారంభించారు.

తూర్పుగోదావరిజిల్లా హెల్తుఆఫీసర్ శ్రీ జి. సుబ్బారావుకు టీకాలువేయ్యటంద్వారా ఠాకూర్ ఈ జాతీయకార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ ఠాకూర్‌లాల్— "ఈవ్యాధి భయంకరమైందని, తొగిన కురూపిగా చేస్తుందని ప్రమాదకరమైన ఈవ్యాధిని కుదుర్చేమందు ఇంతవరకూ లేదని, అందుచేత టీకాలద్వారా ఈవ్యాధిసోకకుండా చూసుకోవటమే శ్రేయమని చెబుతూ రాజమండ్రిపౌరులు ఈ కార్యక్రమం జయప్రదం కావటానికి హృదయపూర్వకంగా తోడ్పడాలని కోరారు.

సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ నరసింహారావు ఇప్పుడుప్రపంచంలో 1958 లో భారతదేశం లోను పాకిస్తాను లోను ఈవ్యాధివల్ల రెండు లక్షలమంది మరణించినట్లు తెలిపారు.ఈవ్యాధి ప్రభుత్వం ఏడుకోట్లరూపాయలను ఈ కార్యక్రమానికి వెచ్చించి సూచించినారిక ఆఖరుకు ఈవ్యాధి ఈ దేశంలో నిర్మూలనం చెయ్యాలనే కృతనిశ్చయంతో ఈ జాతీయ మశూచి నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు.

తూర్పుగోదావరిజిల్లాఆరోగ్యశాఖాధికారి శ్రీ జి. సుబ్బారావు ఇంతవరకూ జిల్లాలో ఈకార్యక్రమం క్రింద 11 లక్షలమందికి టీకాలువేయబడ్డాయని ఇప్పుడు 100 మంది సిబ్బందితోకూడిన ఆ యూనిట్ రాజమండ్రి వచ్చిందని,పౌరులంతా సహకరించి జాతీయకార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని చెప్పారు.

డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు భారతప్రభుత్వ ఆరోగ్యమంత్రిత్వశాఖ ఈ కార్యక్రమం చేపట్టినందుకు అభినందిస్తూ ఆరోగ్యశాఖాధికారులు ఆమోదించుకుని ప్రజ శివర్మైనా టీకాలు వేయించుకోవటానికి ఇష్టపడి వారిని ఒడిపట్టిస్తూ తదితరించి,వారికి టీకాలవల్లకలిగే వ్యక్తిగత సాంఘిక ఉపకారాలను వివరించాలని కోరారు.

మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారి శ్రీ డి. సూర్యనారాయణ, రాజమండ్రి రెడ్‌క్రాస్‌సొసైటీ కార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణ, తూ. గో. జిల్లా పౌరసంబంధాల ఆఫీసర్ శ్రీ ఎస్. దొరైస్వామి ప్రసంగించారు. ఈ విషయంపై డాక్యుమెంటరీ చిత్రం కూడా చూపించబడింది.

ఫ్యామిలీప్లానింగు యూనిట్ అధికారి శ్రీ కాశిం వందనసమర్పణ గావించారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఎస్. వి. నరసింహం మొదలు జాతీయజెండాను ప్రతిష్ఠించారు. (ఏ. పి)

తూర్పు కృష్ణా భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షునికి అభినందనలు

అవనిగడ్డ, ఆగస్టు 6:—తూర్పు కృష్ణాజిల్లా భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షుడుగా శ్రీ తూమాటి వాలెశ్వేశ్వరరావు నియమింపబడిన సందర్భమున వారి గౌరవార్థము అవనిగడ్డ పంచాయతీ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ మండలి రాఘవయ్య యిక్కడ 4 వ తేదీన తేనీటి విందు చేసినారు. ఆ విందుకు దివితాలూకా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యల్. ఏ. జి. కృష్ణమూర్తి, దివి కో—ఆపరేటివ్ యూనియన్ ప్రెసిడెంటు శ్రీ కూనపురెడ్డి పెదబసివేశయ్య, అవనిగడ్డ పంచాయతీ సమితి ఏరియా భారత్‌సేవక్ సమాజ్ అధ్యక్షులు శ్రీ కోట కేశవ పెరుమాళ్ళు, మాచవరం, యడ్లలంక, పంచాయతీ అధ్యక్షులు, తదితరులు వచ్చారు.

సభకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ రాయపతి సుబ్బారావు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు కోనేరు కుటుంబరావు, పెద్ది శ్రీనివాసరావు, డాక్టరు నల్లె వెంకటకృష్ణయ్య ప్రసంగించారు.

శ్రీ వైఖానస గౌతమ యోగానందాశ్రమ వార్షికోత్సవం

మంగళగిరి, ఆగస్టు 7:— శ్రీ వైఖానస గౌతమ యోగానందాశ్రమ 11వ వార్షికోత్సవం శ్రీ పి. సూర్యనారాయణ దీక్షిత భాగవతార్ అధ్యక్షతను 5 వ తేదీన జరిగింది.

సంఘకార్యదర్శి శ్రీ యం. కృష్ణమాచార్యులు సంవత్సర ఆదాయవ్యయనివేదిక చదివి సమర్పించారు.

శ్రీ దివి లక్ష్మీనృసింహాచార్యులు జీవాత్మ పరమాత్మలకుగల అవినాభావ సంబంధము, సృష్టిస్థితి, లయ, సంకల్ప, తిరోధాన పంచకృత్యములు పరబ్రహ్మస్వరూపమని, జీవుడు నిష్కామకర్మలను ఆచరించి భక్తితో పరమాత్మని సేవించినచో ముక్తినొందునని, సర్వవ్యాపకుడు విష్ణువుకు, ఈశ్వరునకుభేదము లేదని, మనుష్యధర్మమైన వైరాగ్యభక్తితోసరిపి మానవ జగత్కల్యాణమునకు తోడ్పడాలని అన్నారు.

శ్రీ పెద్దింటి సూర్యనారాయణభాగవతార్ (ఏలూరు)చే ప్రహ్లాద, పరనారాయణ యుద్ధము భగవతీ అక్కమహిమ హరికథా కాలక్షేపము జరిగింది. (ఏ. పి)

తమలపాకుల వర్తకులకు ప్రత్యేక మార్కెట్టు ఆవశ్యకత

తెనాలి, ఆగస్టు6:— తెనాలిపట్టణ తమలపాకుల వర్తకుల సంఘ సమావేశం తెనాలిలో మున్సిపల్ హాలునందు ఆగస్టు 4వ తేదీనచౌడి కెల్లి సోమకాంతారావు అధ్యక్షతన జరిగినది. కూరగాయల వ్యాపారస్తులకు వలె తమలపాకులవ్యాపారులకుకూడ ప్రత్యేకంగా కొంతప్రదేశమును కేటాయించి తమల పాకుల మార్కెట్‌గావిర్పాటు చేయవలసినదిగా స్థానిక పురపాలకసంఘంవారిని కోరుతూ సమావేశంలో తీర్మానించడమైనది.

నూతనకార్యవర్గ ఎన్నికలు జరిగాయి: శ్రీ పోడిశెట్టి సోమకాంతారావు,(అధ్యక్షుడు),భూరపూడి వెంకటేశ్వర్లు(ఉపాధ్యక్షుడు), చింతానారాయణరావు(కార్యదర్శి), తోరానం వీరయ్య, పింగు అప్పనరావు, సంఘసభ్యులు, చంద్రమౌళి మూర్తి, జల్లం నాగిరెడ్డి(సభ్యులు).

ధాన్యంపై అదనపు అమ్మకం పన్ను

కేంద్ర ప్రభుత్వం కొంతభారం వహించాలని సూచన

విజయవాడ, ఆగస్టు 8:— ధాన్యంపైన విధింపబడిన అదనపు అమ్మకం పన్నుభారం కొంత యూనియన్ ప్రభుత్వం వహించుకోవాలని సూచిస్తూ ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్లసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె. కోటయ్య పత్రికా ప్రకటన చేస్తున్నారు. ఆయన తన ప్రకటనలో యింకా ఇలా పేర్కొన్నారు:

"బియ్యం సేకరణకు కేంద్రప్రభుత్వం నిర్ణయించిన ధరలు చాలా తక్కువగా వున్నవి. అయితే,అమ్మకంపన్ను పెంచడంవల్ల ధరవరలలో మార్పు అవసరమైనది. మిల్లర్లు 3 శాతం, ప్రభుత్వం 1 శాతం భరించాలనే అభిప్రాయంతో ధరలు నిర్ణయించబడినవి. కాని, క్రొత్తపెంపుల ప్రకారం మిల్లర్లు ఎక్కువ చెల్లించవలసి వుంది. మిల్లర్లు ప్రభుత్వానికి సేకరించిపెట్టే బియ్యం సేకరణధర పెంచుటయినా పెంచాలి. లేదా, అదనపు 3 శాతం పన్ను భరించుటయినా భరించాలి.

"యూనియన్ ప్రభుత్వం ధాన్యసేకరణలో మిల్లర్ల సహకరిస్తున్నందుకు వారికోర్కెపై కోస్‌కుటుంబ 15 పెంటున్నర బంగారంతోసహ పర్మిట్లు యివ్వడానికి వాగ్దానంచేసింది. కాని, రాష్ట్రప్రభుత్వం తూర్పు పశ్చిమగోదావరిజిల్లాల మిల్లర్లకుమాత్రమే పర్మిట్లు యివ్వడానికి నిర్ణయించినట్లు చెప్పబడుతున్నది. ఈ నిర్ణయంవల్ల ఆంధ్రప్రదేశ్‌లోని యితర ప్రాంతాలలోని మిల్లర్లు మనసులకును విరుగుటి చేయకోవడానికి వీలుండదు. రాష్ట్రప్రభుత్వ ప్రస్తుత వైఖరివల్ల సేకరణ పథకానికి విఘాతం కలిగించి తోస్తున్నది. ఈ వార్త వహించవలసినది రాష్ట్రప్రభుత్వమేగాని మిల్లర్లు కాదు."

ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు ముదరాసొమ్ము

త్వరలో యివ్వాలని విజ్ఞాపన

విస్సన్నపేట, ఆగస్టు 8:— ప్రాథమిక చేనేత సహకారసంఘాలకు యివ్వవలసిన ముదరాసొమ్మును వెంటనే యిప్పించవలసినదిగా ప్రభుత్వాన్ని అర్థిస్తూ, ఆంధ్రచేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తాళ్ళ కోటివీరయ్య ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు.

"అనాదికాలంనుండి చేనేతవస్త్రం విడుదల యుండగిలిని, చాలినంత పెట్టుబడిలేనందున చేతిలో లేక చాలా ప్రాథమిక చేనేత సహకారసంఘాలు ఇబ్బందులకు ఎదురైన్నాళాలని స్థితిలోపడినాయి. దానికి తోడు 18 మాసాలనుండి ప్రాథమిక సంఘాలకివ్వవలసిన ముదరాసొమ్మును ప్రభుత్వం యింతవరకు యివ్వకుండలేదు. ఈ 'ముదరా' క్రింద ప్రాథమికసంఘాలకు యివ్వవలసిన ధనం 40 లక్షలరూపాయలవరకు వుంటుంది.

"1963—64 బడ్జెట్‌ఓద్దలు ఆమోదం కాగానే ముదరాసొమ్మును బట్వాడాచేయగలరని ప్రాథమికసంఘాలు ఎదురుచూసినవి. కాని, యింతవరకు అది జరగలేదు. ప్రభుత్వం తక్షణం తీసుకుని, ప్రాథమికసంఘాలకు యింతవరకు రావలసివున్న ముదరాసొమ్మును వెంటనే బట్వాడా చేయుటకు ఏర్పాట్లుచేయాలని కోరుతున్నాను. ఆలస్యం జరిగినకొద్దీ చాలాసంఘాలు మూలబడే ప్రమాదం వుంది."

బ్రిటన్‌ను ప్రతిఘటించిన తొలిభారతీయనాయకుడు

హైదరాబాద్ సభలో తిలక్‌కు జోహార్లు

హైదరాబాద్, ఆగస్టు 8:— లోకమాన్య బాల గంగాధరతిలక్ వర్థంతి ఉత్సవం వివేకవర్ధని పాఠశాలలో "అమెచ్యూర్ ఆరేటర్స్" క్లబ్ ఆధ్వర్యాన జరిగింది. డాక్టర్ ఆర్.ఎన్. సెట్టి అధ్యక్షత వహించారు.

'తిలక్ జీవితంపై' గోష్ఠిలో శ్రీ జి. వెంకట నారాయణ్ ప్రారంభిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిన తొలిభారతీయ నాయకుడు తిలక్ అని ప్రస్తుతించారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ మధుసూదన్‌రావ్, భారత రాజకీయ పునరుజ్జీవనోద్యమ సింహంగా తిలక్‌ను అభివందించారు.

దేశంలో విదేశీ పరిపాలనను తుదముట్టించడానికి పోరాటం కొనసాగించాలని మధ్య, దిగువ మధ్య తరగతులను ఆయన మేలుకొలిపారు. తర్వాత గాంధీజీ ఈ ఉద్యమంలోకి రైతులను కూడా ఆకర్షించారన్నారు.

శ్రీ మాధవ్‌కట్టి, శ్రీ రమేష్ బాబు మాట్లాడారు.

కృష్ణాజిల్లా పబ్లిసిటీ కోఆర్డినేషన్ కమిటీ

బందరు, ఆగస్టు 7:— కృష్ణాజిల్లా పబ్లిసిటీ కోఆర్డినేషన్ కమిటీలో దిగువపేర్కొన్నవారినిసభ్యులుగాచేర్చుకోవడమైనది: శ్రీమాగంటి అంకినీడు, శ్రీ ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు, జిల్లాపరిషత్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లు ఈ క్రింది సమితుల అధ్యక్షులు, శ్రీ జి. కృష్ణమూర్తి—మోపూరు, శ్రీ వి. విరఖాజనరావు—గుడివాడ, శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్—జగ్గయ్యపేట, శ్రీ పి. ఎల్. నాయుడు—గన్నవరం, శ్రీ కాకాని వెంకటరత్నం (జిల్లా భారత్ సేవక సంఘాధ్యక్షుడు), మేనేజర్ సేల్సు ఉద్యమం తాలూకు అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్.

ఈ సంఘానికి జిల్లాకలెక్టర్ అధ్యక్షుడు, జిల్లాపబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్ కార్యదర్శి. అభివృద్ధి కార్యక్రమాలలో జోక్యముగల జిల్లా ఆఫీసర్లు అందరూ యిందుసభ్యులుగా వుంటారు.

కృష్ణాజిల్లా ఛేంబర్ ఆఫ్ కామర్సు కార్యవర్గసమావేశంలో విజయవాడ వాణిజ్యసంఘ అధ్యక్షుడు శ్రీ బస్సు వెంకటేశ్వర్లు ఆకాలమరణానికి చింతిస్తూ వారి సేవలను కొనియాడుతూ వారి కుటుంబానికి సానుభూతితెల్పుతూ తీర్మానించారు. శ్రీ ఎం. జగన్నాథరావు అధ్యక్షులు అధ్యక్షత వహించారు.

కాలెండర్లు
మా క్రొత్త ఆకర్షణీయమైన డిజైన్లు గల ఆఫ్‌సెట్ కాలెండర్లకు ఏజంట్లు కావలెను. దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి—
CHIDAMBARAM LITHO PRESS,
Post Box No. 43, SIVAKASI.

సీటా
మంచి
ప్రెస్
బటన్‌లతో
పెట్టిన
పేరు
NITA
సీటా
మీరు విశ్వసించదగిన పేరు
మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మె వర్ధచంద్ భీమాజీ
13, నారాయణముదలి వీధి, మద్రాసు-1
తయారుచేయువారు:
సివిల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
రెడ్‌హిల్స్ రోడ్డు, పేరంబూరు, దక్షిణ ఇండియా.
SOMCATE

70 క్రొత్త స్కాలర్‌షిప్ అప్పులు మంజూరు చెయ్యబడ్డాయి
కెనరా బ్యాంక్ 1963 లో వైద్యము, ఇంజనీరింగ్, టెక్నాలజీ చదువులు చదువుతున్న 70 మంది విద్యార్థుల సహాయార్థం అప్పు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసింది. దీనితో కలిపి అప్పు స్కాలర్‌షిప్‌లు పొందుతున్నవారి మొత్తం సంఖ్య 298 అయింది. ఇంతవరకు మంజూరుచేసిన మొత్తం 3,20,000. మాబ్యాంక్ జారీ చేస్తే విద్యాధికులు చెయ్యబడ్డ ఈ విద్యార్థులు భారతదేశపు విశిష్ట పౌరులుగా చెందినవారు.
కెనరా బ్యాంక్ లిమిటెడ్
(స్థాపితం: 1906)
— జాతీయ సేవలో —
రిజిస్టర్డు ఆఫీసు: మంగుళూరు ::: నిర్వాహక ఆఫీసు: బెంగుళూరు.

A. M. I. E. (INDIA)
B.E. డిగ్రీకి సీటు దొరకనందున నిరాశ చెందకుడు. అద్వితీయమైన ఖ్యాతి పొందిన మా కాలేజీలో చేరి B.E. డిగ్రీకి సమానమయిన పరీక్షలనందు A.M.I.E. చేస్తున్న A.B. లు పొంది, Chartered Engineers గా రూపొందండి. ఆర్కిటెక్చర్, ప్రాక్టికల్, సర్వే ట్రైనింగులతో సహా పూర్తి పగటి శిక్షణ ఇవ్వబడును. B.A., B.Sc. licentiates లకు పూర్తి కోర్సు రెండు సంవత్సరములు మాత్రమే.B.Sc. I Year, P.U.C., S.S.L.C. లకు తగు కోర్సులు కలవు. పరీక్షా ఫలితములు శాతము అత్యధికము. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందము కలదు. సీట్లకు త్వరపడుడు.
(ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములకు ఒక రూపాయి పంపవలెను.
N. T. GNANAPRAKASAM,
M.E., A.M.I.E., Principal.
The Civil Engineering College,
Estd. 1955, Masulipatam (Registered).

బాధగా అసహ్యంగా ఉండే తామరనుంచి బయటపడండి!

తామర సూచించిన అమృతాంజన్ వారి డెర్మల్ ఆయింట్‌మెంట్‌ని మర్దించి త్వరగా ఉపశమనం పొందండి. తామర భయంకరమైన అంటువ్యాధి. తామర వచ్చినచోట పురమ్మాగించే దురదవుండి గుల్ల, మచ్చ పెంకులాగ వికారంగా పుండు తోచుతుంది. ఎప్పుడైనా తామర పుండని తోస్తే వెంటనే అమృతాంజన్ వారి డెర్మల్ తైలాన్ని మర్దించండి.
అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ తైలాన్ని కూడా వాడవచ్చు.

అమృతాంజన్ లిమిటెడ్ వారి
డెర్మల్ అయింట్‌మెంట్
అమృతాంజన్ లిమిటెడ్
14/15, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ-1.

బిన్నీవారి
సున్నితమైన టస్సోర్
చల్లగా, హాయిగా గౌరవప్రదమైనవి
బిన్నీ సున్నితమైన టస్సోరులు చూడటానికి ఎంత అందమైనవో అంత మన్నేవి కూడా. ఇవి అనేక రంగులలోను రెండుపులోనూ కూడా లభిస్తాయి.
బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.
అగ్రహారం రోడ్డు, బెంగుళూరు 23 బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి కొరకు

తాజా మరియు ఆహ్లాదకరము
నౌనిహాల్ వారి జీవితమును ఆరోగ్యకరముగా మలచును.
నౌనిహాల్ సైన్ సిరప్ లో పిల్లల శక్తికి విటమిన్లు ఉన్నవి. నౌనిహాల్ పిల్లల టానిక్, సాధారణ జబ్బులు, ఇతర వ్యాధులు, ఎముకలు, పళ్ళ బలం.
నౌనిహాల్
హమ్‌దర్ద్
ఢిల్లీ - కాన్పూర్ - పాట్నా

కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్,
కలకత్తా—29.
సౌత్ ఇండియా ఆఫీసు :
5/149 బ్రాడ్వే, మద్రాసు 1.

ప్రపంచ క్షేమ సౌభాగ్యాలకు భారత విధాన వైశిష్ట్యం

పశ్చిమ గోదావరి జిల్లా శాంతి మహాసభలో ప్రసంగాలు

నిడదవోలు, ఆగస్టు 8 :— పశ్చిమ గోదావరి జిల్లా శాంతి మహాసభ నిడదవోలులో మొన్న జరిగింది. నిడదవోలు శాంతిసంఘం అధ్యక్షులు శ్రీ బుద్ధరాజు ఆంజనేయరాజు శాంతి పతాకాన్ని ఎగురవేశారు. శాంతి నినాదాలు అయిదు ప్రాంతాలు ఎగురవేయబడినవి. శ్రీ ఆంజనేయరాజు ప్రపంచ శాంతి స్థాపనకై అగ్రరాజ్యాల నాయకులు ఒక ఒప్పందానికి రావడంవల్ల మానవజాతి అభ్యుదయ అయిదు ప్రధానాంశాలనుంచి కొంతవరకు బయటపడగలిగిందన్నారు.

సభాపతిగా శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సత్తిరాజు రామమూర్తి, ఎం.పి. ఎస్. కవర్ది— మున్నగువారి అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. నిడదవోలు శాంతిసంఘ కార్యదర్శి డాక్టర్ బి. వి. ఎల్. ఎస్. రాజు జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, అణుయుద్ధము వస్తే ప్రపంచం అంతా సర్వనాశనం కాగలదని, శాంతి ఉద్యమం అభివృద్ధి ప్రపంచ శాంతిసాధన అసాధ్యం కాదని అన్నారు.

సభాధ్యక్షులు, ప్రెసిడియం సభ్యులలో ఒకరైన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం. ఎల్. ఏ.) ఇలా ముచ్చటించారు.

"మానవులు ఇదివరకులాగా లేరు. అంతరిక్షం దాటివెళ్ళాలనే ఆశ అతనిలో కలిగింది. ఈ ఆశ మానవాభ్యుదయానికే గాకుండా మారణహోమానికికూడా దారి తీస్తుంది. అందుచేత మనం ఏమి కోరుకుంటామో మనం ఆలోచించుకోవాలి. ప్రపంచశాంతికి ఇండియా చాలా కృషి చేసింది. శాంతి విధానానికి ప్రయత్నించినట్లే ఇండియా అలీన విధానానికి కృషి జరుపుతున్నది. అలీనం అంటే తటస్థం కాదు. ప్రపంచశాంతిని మానవ వికాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఇండియా అలీన విధానానికి కృషి చేస్తున్నది.

"మనకు ఇష్టమున్నా, లేకపోయినా, అనేక పరిస్థితులు, శక్తులమధ్య మనం ఉన్నాం. ఈ పరిస్థితులను వర్ణించాలంటే వివిధ వృత్తులుగల మనుష్యులు ప్రయాణంచేసే 3 వ తరగతి రైలు పెట్టె వలె ఉందని చెప్పాలి. ఈవేళ అగ్రరాజ్య నాయకులమధ్య జరిగిన ఒడంబడిక శాంతి ఉద్యమానికి వాంఛి. ఇది అమలు జరిగేటట్లు చేసేది కూడా ప్రజల ఉద్యమమే. మనకు కావలసింది శ్మశానశాంతి కాదు.

"అణ్వస్త్ర ప్రయోగాలకు ఉపయోగిస్తున్న సైంటిస్టులను అణుశక్తిని అభ్యుదయ కార్యక్రమాలకు వినియోగించిననాడే మనం కోరుకున్న శాంతి వస్తుంది."

శ్రీ సత్తిరాజు రామమూర్తి మాట్లాడుతూ, చైనా మనపై చేసిన యుద్ధంలో మనం ఓడిపోలేదు. యుద్ధ వాతావరణంలో 'శాంతి' అంటూ కూర్చోడమేగాక, ధరలు పెరుగకుండా అక్రమాలు పెరగకుండా చూడాలి. అధికోత్పత్తి చేస్తూ, ధైర్యంగా నిలబడ్డప్పుడే మనం శత్రువులను ఎదుర్కొంటామన్నారు.

శ్రీ ఎం. వి. ఎస్. కవర్ది సోవియట్ రష్యాలో శాంతి ఉద్యమం వివిధంగా కొనసాగుతున్నదీ తెలియజేశారు. తాము సోవియట్‌లో చూసిన అనుభవాలను గురించి చెప్పారు. యుద్ధం విషమ ఫలితాలు రష్యా ప్రజలు ఎక్కువగా అనుభవించడంవల్ల శాంతివాంఛను వారు లోక దీక్షగా చేబట్టారు. ప్రపంచ కల్యాణానికి జరిగే కృషిలో వారు అండగా నిలబడుతున్నారు.

జిల్లాలోని పలు ప్రాంతాలనుండి అన్ని రాజకీయ వర్గాలనుండి కాంగ్రెసు, పి. ఎస్. పి., ఎస్.పి., సర్వోదయం పక్షాలనుండి ప్రతినిధులు వచ్చి సభలో పాల్గొన్నారు. రచయితలు, స్త్రీడర్లు, డాక్టర్లు, ఇతరత్ర పెద్దలు, వర్తకులుకూడా సభా కార్యక్రమాలలో పాల్గొనడంచేత, ఈ జిల్లా శాంతి మహాసభ అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహించింది. రాష్ట్రంలోని పెద్దలు చాలమంది సభ జయప్రదం కావాలని సందేశాలు పంపారు.

మధ్యాహ్నం సభలో ప్రపంచశాంతి ఉద్యమాన్ని గురించి శ్రీయుతులు ముదిగంటి జగ్గన్నశాస్త్రి, వంక సత్యనారాయణ (ఎం. ఎల్. ఏ.) జొన నాగేశ్వరరావు, కాట్రావులపల్లి సుబ్బారావు, టి. వి. ఎస్. శర్మ, ప్రసంగించారు.

కార్యదర్శి డాక్టర్ బి. వి. ఎల్. ఎస్. రాజు సమర్పించిన నివేదికలో అణ్వస్త్ర యుద్ధాల ప్రమాదాన్ని గురించి, దానిక్రింద ప్రపంచం మొత్తంమీద అయ్యే ఖర్చును గురించి ప్రపంచ శాంతి ఉద్యమాన్ని గురించి పేర్కొన్నారు.

పిమ్మట వివిధ సమస్యలను గురించి చర్చించి తీర్మానాలుచేయబడ్డాయి. అగ్రరాజ్యాల అణ్వస్త్ర నిషేధ ఒప్పందం పట్ల హర్షాన్ని ప్రకటిస్తూ, చైనా, ఫ్రాన్సు దేశాలు కూడా ఈ ఒప్పందంపై సంతకాలు చేయాలని కోరుతూ తీర్మానించబడింది. భారతదేశ అలీన విధానంపైన, కాశ్మీర్ సమస్యపైన చైనా దురాక్రమణపైన యింకా తదితర సమస్యలపైన ఏకగ్రీవ తీర్మానాలు చేయబడ్డాయి.

పశ్చిమ గోదావరిజిల్లా శాంతి మహాసభకు నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. పిమ్మట శ్రీ గోపరాజు వెంకటానందం వందనముతో సభ ముగిసింది. మహాసభకు వచ్చిన ప్రతినిధులకు భోజనాది సౌకర్యాలు చేయబడ్డాయి.

రాత్రి నిడదవోలు శాంతిసంఘ అధ్యక్షులు శ్రీ బుద్ధరాజు ఆంజనేయరాజు అధ్యక్షతనుజరిగిన బహిరంగసభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పరకాల పట్టాభిరామారావు, పెన్మెత్స భాస్కరరాజు ప్రపంచశాంతి ఉద్యమాన్ని గురించి ప్రసంగాలు చేశారు. సభానంతరం శ్రీ రాఘవ కళా సమితి వారిచే 'ప్రగతి' నాటిక సాబాగారిచే "మహారథి కర్ణ" ఏకపాత్రాభినయం ప్రదర్శించబడ్డాయి.

లాదేగాం గ్రామంలో ముద్దాయి విడుదల

నిజామాబాదు, ఆగస్టు 8 :— గత సంవత్సరం అక్టోబరు 16 న లాదెగాం గ్రామంలో 12 సంవత్సరాల బాలుని హత్యచేశాడన్న ఆరోపణపై అరెస్టు చేయబడ్డ పీరియాను హత్యానేరం రుజువు కాలేదని విడుదలచేస్తూ, జిల్లా సెషన్సు జడ్జి శ్రీ తారాచందగుప్త మొన్న తీర్పు చెప్పారు.

కర్ణాటక సంగీత ప్రచారానికి కృషి

నిడుబ్రోలులో త్యాగరాజ గాన సమాజం స్థాపన

నిడుబ్రోలు, ఆగస్టు 9:— కర్ణాటక సంగీతంలో ఆసక్తిని గలిగి, శాస్త్రీయంగా అభ్యాసం చేసిన వారికి ప్రోత్సాహకరంగానూ, అభ్యాసం చేసేవారికి మార్గదర్శకంగానూ ఉండేందుకు, నిడుబ్రోలు పట్టణంలోని సంగీతప్రియులు కళాభిమానులు, గాయకులు కలిసి శ్రీ ఆళ్వారి రామకృష్ణస్వామి (రిటైర్డ్ హైస్కూలు హెడ్‌మాస్టరు) అధ్యక్షతన "త్యాగరాజగానసమాజము" అనే పేరుతో సంఘాన్నొకదానిని గత నెలలో స్థాపించారు.

ప్రతి ఆదివారం సాయం సమయమునందు వివిధ వాద్యములలో ప్రవీణులైన వారు తమ విద్యను ప్రదర్శిస్తున్నారు. గత ఆదివారం జరిగిన సంగీతగోష్ఠిలో శ్రీ తాడేపల్లి శ్రీకంఠ శాస్త్రి గాత్రం, శ్రీ వి. అయోధ్యరామయ్య కంజరా శ్రీ ఆర్. సీతారామయ్య ఫిడేలు, శ్రీ ఆర్. నాగేశ్వరరావు వాయులీనం, శ్రీ జి.ఎల్.నిభార్దనాచారి, మువారి అలూరు సావిత్రిదేవి మొదలగువారు పాల్గొని త్యాగరాజనాద బ్రహ్మోపాసన చేశారు. ప్రముఖ మార్దంగికులు శ్రీ ముద్దా సుబ్రహ్మణ్య శాస్త్రి ఈ సమాజాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు.

పట్టణంలోని డాక్టర్లు, ప్రముఖులు, సంగీతకళాభిజ్ఞులు, ఈ సంగీత కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రోత్సాహాన్ని యిస్తున్నారు. సంగీత సాధన చేస్తున్న బాలబాలికలకు ఈ కర్ణాటక సంగీత కార్యక్రమాలు చాల ఉపయోగకరంగా ఉంటున్నాయి. (మ. ప్ర.)

ఈమని సమితిలో పుష్టికరమైన ఆహార పథకం

అధికారుల పరిశీలన

ఈమని, ఆగస్టు 8 :— పుష్టికర ఆహార పథకం క్రింద ఈమని సమితి ఏరియాలో నడుపబడుచున్న పాఠశాలలలోని తోటల అభివృద్ధిని పరిశీలించుటకై భారత ప్రభుత్వం తోటల పెంపకం సలహాదారుడు హెయివ్ గాచ్ (ఎఫ్.ఎ.ఓ., ఇ. డబ్ల్యు. ఎం. హెయివ్ ఎఫ్. ఎ. ఒ.) ఆంధ్రప్రదేశ్ తోటల పెంపకం నిపుణులు జనాబ్ మహమ్మద్ ఖాసీం (జాయింటు డైరెక్టరు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ), శ్రీ కె. వి. చలమయ్యశాస్త్రి (గుంటూరుజిల్లా అదనపు వ్యవసాయ శాఖాధికారి), శ్రీ సి.హెచ్.హనుమత్ప్రసాద్ (ఇ. ఎస్. పి.) ఈమనికి 6 వ తేదీ వచ్చారు. సమితి ఆఫీసు భవనంవద్ద శ్రీ పుతుంబాక శ్రీరాములు (సమితి అధ్యక్షులు), శ్రీ ఎస్. చక్రవర్తి ఐ. ఎ. ఎస్. (బి. డి. ఒ.) వారికి స్వాగతము చెప్పి పెదకొండూరు గ్రామంలోని సమితి పాఠశాల తోట పరిశీలనకై తీసుకొని వెళ్ళిరి. పాఠశాల బాలికలు అతిథులకు జైహింద్‌తో స్వాగతము చెప్పి పుష్పమాలలు వేశారు.

గ్రామస్థులు, పాఠశాలల ఉపాధ్యాయులు, తోటపనికై ఆయిలు యింజన్లు వెంటనే సప్లయి చేయించవలసిందిగా అధికారులను కోరారు. శ్రీ గ్రాహ్ వర్ హెయిడ్ పాఠశాల విద్యార్థులకు తోటలో ఫలించిన కూరగాయలు పంచిపెట్టారు.

తిరిగి ఈమనికి వచ్చునప్పుడు పెదపాలెం పాఠశాల తోటనుపరిశీలించారు. అతిథులకు శ్రీ పుతుంబాక శ్రీరాములు సమితి భవనంలో విందు చేశారు.

రేపల్లెలో వేర్‌హౌసింగ్ సౌకర్యాలు

రేపల్లె, ఆగస్టు 8 :— రేపల్లెలోని ఆంధ్రప్రదేశ్ స్టేటు వేర్‌హౌసింగు కార్పొరేషను మేనేజరు శ్రీ మహమ్మద్‌గౌసు "ఆంధ్రప్రభ" ప్రతినిధి ఇంటర్వ్యూ చెయ్యగా ఆయన యిలా చెప్పారు:

"వేర్‌హౌసింగు సంస్థ వల్ల అతి సామాన్య రైతులకు ఎక్కువగా ఉపయోగాలు పొందవచ్చు. వారికొరకే ఈ సంస్థ రూపం దాల్చింది. సామాన్య రైతు రెండు బస్తాలు ధాన్యం మావద్ద నిల్వచేస్తే మా రసీదు మీద ఏ బ్యాంకి అయినా అప్పు స్వల్ప వడ్డీతో ఇస్తారు. ఇది వారికి చాలా సులువయిన పద్ధతి. బస్తాకు నెలకు 12 నయాపైసలు మాత్రమే అద్దె తీసుకుంటాము. అన్ని ప్రమాదాలకు భద్రత ఉన్నది. ఇక్కడ ప్రత్యేకంగా కార్పొరేషనువారి గిడ్డంగులు లేకపోవడం చాలా ఇబ్బందిగా ఉన్నది. తాలూకా మొత్తంమీద రైతులు తమ సరుకులను ఇచ్చుటకు చేర్చడం కష్టమని ముఖ్యమయిన పది కేంద్రాలలో రైతుల సరుకులను నిల్వ చేస్తున్నాము. ఇప్పటికి ఈసంవత్సరం దాదాపు50 వేల బస్తాలు నిల్వచెయ్యడమైనది. అందువల్ల రు8,64,000లు వ్యాపారం జరిగింది. ఇందులో నూటికి 60 వంతులు సామాన్య రైతువల్లనే అయినది. ముఖ్యంగా శాస్త్రీయమైన గిడ్డంగులు నిర్మించటం చాలా అవసరం. ఈ స్కీము వల్ల హెచ్చుగా సామాన్య రైతు పండగల లాభాన్ని పొందటం ముఖ్యం." (ఏ. ఏ.)

శ్రీ యలమర్తి సత్తిరాజు కాలధర్మం

కొవ్వూరు, ఆగస్టు 9:— శ్రీ యలమర్తి సత్తిరాజు (70) యిక్కడకు సమీపమందున్న దొమ్మేరు గ్రామంలో నేటి ఉదయం కాలధర్మం చెందారు. ఈయన ఆ గ్రామ పంచాయితీకి కొంత కాలం అధ్యక్షులుగా వున్నారు. ఈయనకు భార్య, ఇద్దరు కొడుకులు, ఆరుగురు కొమార్తెలు వున్నారు. (మ. ప్ర.)

ఉయ్యూరునుంచి పంచదార దొంగరవాణా వార్త

కంపెనీ కార్యదర్శి ప్రకటన

ఉయ్యూరు ఆగస్టు 9:— ఉయ్యూరుచక్కెర ఫ్యాక్టరీ కార్యదర్శి శ్రీ యం. సీతారామారావు క్రింది ప్రకటన చేస్తున్నారు:

'తొమ్మిదిలారీల చక్కెరను నెల్లూరుననివాసంలో నెల్లూరుజిల్లా కలెక్టర్ ఆర్డరుపుల్పై సమర్థ యంటాక్స్ అధికారులు పట్టుకున్నట్లు నేటి "ఆంధ్రప్రభ"లో ప్రముఖంగా ప్రచురించబడినది. ఈవార్త చూసి మేము ఆశ్చర్య చకితులమైనాము. యథార్థవార్త యిది:

"ఇండియా ప్రభుత్వం "రిలీజ్ ఆర్డర్"ను, మద్రాసు జిల్లాకలెక్టర్ 'డిస్ట్రిబ్యూషన్ ఆర్డర్స్'ను అనుసరించి చక్కెర మద్రాసుకు రవాణా చెయ్యబడింది. ఫ్యాక్టరీలకు సంబంధించినంత వరకు సక్రమమైన "రిలీజు ఆర్డరు", కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ ఎలాట్‌మెంటులేకుండా చక్కెర రవాణా చెయ్యడం సాధ్యంకాదు. ఈ ప్రత్యేకసందర్భంలో తొమ్మిదిలారీల చక్కెర 1963 ఆగస్టు 7వ తేదీన డెలివరీ యిచ్చారు. ఇందులో మెసర్స్ ఎల్. వి. నారాయణస్వామిచెట్టి అండ్ సన్, మద్రాసుకు 300 బస్తాలు, మెసర్స్ టి.యం. యం. శంకరలింగనాడార్‌సన్స్ కంపెనీ మద్రాసుకు 80 బస్తాలు, మెసర్స్ అయ్యాస్వామినాడార్ మద్రాసుకు 80 బస్తాలు, మెసర్స్ హాజీకరీం ఉద్దీన్ సాహెబ్ అండ్ కంపెనీ మద్రాసుకు 105 బస్తాలు, మెసర్స్ అశోక్ స్టోర్స్‌కు 105 బస్తాలు, మొత్తం 670 బస్తాలకు డెలివరీ యివ్వడమైనది..

"ఫ్యాక్టరీ వెలుపల పాదగ్గర డెలివరీ తీసుకున్న ఈ మద్రాసు వర్తకులు రోడ్డు రవాణా చేసుకోడానికి అలాటుమెంటు ఇండియా ప్రభుత్వం రిలీజు ఆర్డర్లద్వారా జరిగింది. ఎస్. 51/62—63/ఏ/మద్రాసు డి/1963 జూలై 27 మద్రాసు కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ ఆర్డరు హెచ్ 2—30890/63, 1963 ఆగస్టు 1.

"వార్తలోనుదహరింపబడిన తొమ్మిదిలారీలు యువేనని నానమ్మకం. చెక్‌లదగ్గర అంతర్ రాష్ట్ర చక్కెరరవాణా తనిఖీ చెయ్యవలసినదని అమ్మకంపన్నుశాఖను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినది. నెల్లూరులోని అమ్మకంపన్ను చెక్ వారు ఈలారీలను తనిఖీచేసి వుండాలి. మేమిచ్చిన బిల్లులతీరును వారు పరిశీలించినా, కనీసం మద్రాసు కలెక్టర్ యిచ్చిన డిస్ట్రిబ్యూషన్ ఆర్డర్లు చూపవలసిందని అడిగినా (తొందరపడి పత్రికా ప్రకటన చెయ్యకుండా) ప్రజలకు కలవరం కలగకుండా వుండేది.

"కొంతకాలంక్రితం విజయవాడలోని సేల్స్ టాక్స్ చెక్ రైలులో మద్రాసుకు సరకురవాణా చేసే నిమిత్తం విజయవాడకు వెడుతున్న మా కంపెనీ లారీలను పట్టుకున్నారని ఈ సందర్భంలో మీ గుర్తుకు తెస్తున్నాను. యథార్థం తెలియజేయగా వారు తమ తప్పు గుర్తించారు."

జంగారెడ్డిగూడెంలో యం. జి. క్లినిక్ వార్షికోత్సవం

కొయ్యలగూడెం, ఆగస్టు 7 :— డాక్టర్ రాజేంద్రప్రసాదరెడ్డి సంవత్సరం క్రితం జంగారెడ్డిగూడెంలో స్థాపించిన ఎం. జి. క్లినిక్ వార్షికోత్సవం డాక్టర్ సి.వ్యాఘేశ్వరుడు(విశాఖపట్నం) అధ్యక్షతను జరిగింది.

డాక్టర్.టి. నారాయణరెడ్డి (జిల్లా మెడికల్ ఆఫీసరు, ఏలూరు) భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

డా. సి. వెంకటేశ్వర్లు ఆపరేషను థియేటరును ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ ఎం. రామకృష్ణారెడ్డి డాక్టర్ ప్రసాదరెడ్డి సేవను గురించి ప్రసంగించారు. సభలో పాల్గొన్నవారిలో డాక్టర్ గిద్దా రఘునాథరావు కూడా కలరు. సభికులకు డాక్టర్ రాజేంద్రప్రసాదరెడ్డి స్వాగతం చెప్పారు. బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరు మంకర దశరథ రామయ్య, డాక్టర్ అమలేశ్వరరావు, డాక్టర్ కె. ఎస్. ఎన్. రాజు, డాక్టర్ కె.గోపాలరావు, డాక్టర్ పి. కామేశ్వరరావు, డాక్టర్ వాడేళ్ళ గోపాలం, డాక్టర్ తానింకి వెంకటరత్నం, డాక్టర్ జి. బి. ఎన్. సుబ్రహ్మణ్యం డాక్టర్ రంగారావు, పట్టణ ప్రజలు, చుట్టుపట్ల గ్రామస్థులు సభకు వచ్చారు. తేనీటివిందు జరిగింది. డాక్టర్ ప్రసాదరెడ్డి వార్షికనివేదిక చదివారు. జంధ్యాల వెంకటేశ్వరశాస్త్రి డాక్టర్ ప్రసాదరెడ్డి ఉపాధ్యాయుల తరపున పుష్పాంజలి సమర్పించారు.

శ్రీ మాగంటి అంకినీడుకు పుత్రవియోగం

గుడివాడ, ఆగస్టు 9:— కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యులు శ్రీ మాగంటి అంకినీడు ఏకైకపుత్రుడు శ్రీ మోహన్ దాస్ (18) 6 వ తేదీ రాత్రి గుండెజబ్బుతో గుంటూరు ఆసుపత్రిలో చనిపోయారు. శ్రీ దాసు గుడివాడ కాలేజీలో బి. యస్. సి. చదువుతున్నారు. ఆయన మరణమునకు సానుభూతిగా మొన్న కాలేజి మూసివేశారు. శ్రీ దాసు భౌతికాయముకు వారి స్వగ్రామమైన అమిరికలో అంత్యక్రియలు జరిగాయి. (మ. ప్ర.)

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 9:—

వెండి 1 కిలోగ్రాం	234—50
" చిల్లర 10 గ్రాములు	—40

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	77—00
సుపీరియర్	78—00
వేరుశనగనూనె ఎక్స్ట్రా పన్నుతో	
మద్రాసు గోడౌను ఎద్దు	180—00
తిరుపుత్తూరు ఆముదముఎక్సువెరి	
మద్రాసు గోడౌన్	143—00
కొబ్బరినూనె	48—00
రాజు ఆరాన్	47—25
వేరుశనగ [illegible]	30—50

ప్రజాభిప్రాయ ప్రకటనకు వేదికలు గ్రామసభలు

కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే స్పష్టీకరణ

హైదరాబాద్, ఆగస్టు 9:— ప్రజలు మరింత ప్రత్యక్షంగాను పరిపాలనా వ్యవహారాలలో స్వయంగా పాల్గొనేటట్లు చెయడమే పంచాయతీరాజ్ లక్ష్యమని, ప్రజల మనోగతాభిప్రాయాలకు, ఆకాంక్షలకు ఒక సమగ్రరూపాన్ని ఇవ్వడానికి గ్రామ పంచాయతీ గ్రామస్థుల రాజ్యనిర్వాహక సంస్థగా వ్యవహరిస్తున్నదని, కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే ప్రాంతీయ పరిశీలక శిబిర వర్గాలపై సింహావలోకనం చేస్తూ చెప్పారు.

ప్రజలచే ప్రజలకొరకు ప్రజలచేసిన జరిపే పంచాయతీరాజ్ లక్ష్యమని మంత్రి స్పష్టీకరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పంచాయతీలు పనిచేయాలి వర్గంలో ప్రజలలో నిర్లిప్తత తొలగించబడాలి అందువల్ల, పంచాయతీలు, గ్రామసభలు, మరింత కట్టుదిట్టంగా, మరింత సన్నిహితంగా పనిచేయడానికిగల మార్గాలను అన్వేషించడానికి ప్రజాభిప్రాయాన్ని పంపుటికనుర్పడం అవసరమన్నారు.

ఈనాడు గ్రామాలు దారిద్ర్యంతో బాధపడుతున్నవని, అందువల్ల గ్రామాల సర్వతోముఖాభివృద్ధి సాధనకు ప్రజలు కలిసికట్టుగా వ్యవహరిస్తే అవిరళకృషిచేస్తే తప్ప, పరిస్థితులు చక్కబడటంలేదని, అందుకే గ్రామీణవలంటీర్ దళాలు సృష్టించబడినవని పేర్కొన్నారు. ప్రజలు తమమనోగతాభిప్రాయాలను బాహాటంగా వ్యక్తపరచడానికి గ్రామసభలు ఎంతైనా ఉపకరిస్తున్నవన్నారు.

వ్యక్తిపూజాపరంగా, ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యం పెరుగుతున్నదని, ఇవి ప్రజాస్వామ్యభావన ప్రభావోత్తేజమని, ఈ రహస్యం, ప్రజలు అర్థంచేసుకుంటూ, వారి అభిప్రాయాలను వ్యక్తపరచడానికి అవకాశాలు ముందరు రావాలని శ్రీ డే అన్నారు.

మందీమార్బలాల ఏకపక్ష రాజ్యాంగం ప్రజలతో ఎంతగా జరిగితే, అంతగా దేశం పటిష్ఠమవుతుందని, అందువల్ల గ్రామసభలవంటి సంస్థలద్వారా వారి సమస్యలపరిష్కారానికి ప్రజలు పూనుకునే సదవకాశాన్ని వారికి కలుగజేయాలని మంత్రి ఉద్బోధించారు.

495 గ్రాముల బంగారం జప్తు

నిజామాబాదు, ఆగస్టు 8 :— సెంట్రల్ ఎక్సైజు అధికారులు శ్రీయుతులు ఓ. మునివెంకటప్ప (ఇన్‌స్పెక్టరు) బి. రమేష్, బి. రామగోపాల్, (సబ్—ఇన్‌స్పెక్టరు) సహాయంతో 3 వ తేదీన నాందేడుకు చెందిన విఠల్‌రావును అరెస్టుచేసి అతనివద్ద వున్న 495 గ్రాముల బంగారమును స్వాధీనపరచుకొని, కేసు రిజిష్టరు చేశారు.

ఈ 495 గ్రాముల బంగారం అమ్మడానికి గంజకు వెళ్ళుతుండగా సమయంలో స్థానిక అశోక్ టాకీసువద్ద యీ జప్తు జరిగింది.

ఆర్మూరుసమితి రైతులకు లక్షరూపాయల తక్కావీ ఋణాల మంజూరు

నిజామాబాదు, ఆగస్టు 8 :— ఆర్మూరు పంచాయతీ సమితి స్థాయీసంఘం బ్లాకులోని రైతులకు లక్ష రూపాయలవరకు అప్పు యిచ్చుటకు నిర్ణయించింది.అధికోత్పత్తి కొరకు ఆయిల్ ఇంజనులు, ఎలక్ట్రిక్ మోటారులను కొనుటకు, కొత్త బావులను త్రవ్వుటకు, పాత బావులను మరమ్మత్తు చేయుటకు యీతక్కావి డబ్బు రైతులు ఉపయోగించుకునే నిమిత్తం ఈ ఋణం మంజూరు చెయ్యబడింది.

ఇల్లు కట్టండి, ఫాన్ పెట్టండి!



మీ స్వగృహాన్ని ఆధునికం చెయ్యటానికి ఒక సొగసైన ఫాను నేడే మావద్దనుంచి ఎంచుకొనండి.
ఓరియంట్, ఉషా, క్రాంప్టన్, జంబదల్లియు & రాలిన్ సహా సౌను వివిధమైన కేబిల్, సీలింగ్ ఫాన్లను మిక్కిలి సరసమైన ధరలకు ఇవ్వగలం.
దయచేసి వ్రాయండి:
అధికారము పొందిన డీలర్లు :
జె. హజారిమల్ అండ్ కం.,
ఎలెక్ట్రికల్ సామాన్ల టోకు అమ్మకందార్లు,
126, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు-1.
పో. బా. 2830 తంతి: "HAZARI" ఫోన్: 32866.

కుటుంబమంతా, సౌఖ్యమునకు. అందమునకు బట్టలను ధరించుటకు...
వాళ్ళు కొనుక్కొనేవి...

రోహిత్
షర్టింగులు
సాదా లేక గీతలవి
*సాన్‌ఫొరైజ్‌డ్
రోహిత్
చీరలు...
రవిక, ఫ్రాక్, ఇత్యాది బట్టలు
ఎక్కగా నేయబడినవి
అద్భుతముగా తయారైనవి
రోహిత్
మిల్స్
లిమిటెడ్
రోఖ్రా మెహమెదాబాద్,
అహమ్మదాబాద్ - 8.
రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్

నేడే చూడండి!
మ్యాట్నీతో ప్రారంభం

సరస్వతీ పిక్చర్సువారి
సమర్పించు
రాణీ సంయుక్త
యం.జి.ఆర్...పద్మిని...రాగిణి నటించినది.
దర్శకత్వం..యోగానంద్

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 220 ★ చిత్తూరు: ఆదివారం 11-8-1963 ★ 10 పేజీలు — వెల: 13 న. పై. (విమానం ద్వారా 16 న. పై.)

బలిద్వీపంలో పిచ్చికుక్కల వేట

జకార్తా, అగస్టు 10— గత మార్చినెలలో ఇక్కడ అగ్ని పర్వతం ప్రేలిన ఫలితంగా ఒక్కసారిగా 1600 మంది మరణించడం, ఆ శవాలను తిన్న కుక్కలు పిచ్చివట్టి విచ్చల విడిగా [illegible] కరుస్తూ సంచరించడం ప్రారంభమయింది. దానితో [illegible] నెలలుగా ఇక్కడ ఆరువేల పిచ్చికుక్కలను వేటాడి చంపడం జరిగింది.

స్తోత్ర పాఠాలు నాకు గిట్టవు: త్యాగి ప్రశ్నకు నెహ్రూ జవాబు

ఢిల్లీ, అగస్టు 10— కాంగ్రెస్‌వాదులలో అధికారంకోసం పెనుగులాట శాసన సభల్లో ప్రవేశానికి టిక్కెట్లకోసం హంగామా పట్ల ప్రధాని నెహ్రూ నిన్న నిరాశం ప్రకటించారు. కాంగ్రెస్ రహస్య సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, అధికారంలోని వ్యక్తుల స్తోత్ర పాఠాలకు లొంగిపోయే ధోరణిని గురించి చెప్పగా, ఎల్లప్పుడు హుషారుగా ఉండే శ్రీ మహావీర్ త్యాగి వెంటనే అందుకొని శ్రీ నెహ్రూలో ఈ బలహీనత లేదా అని ప్రశ్నించారు. ప్రధాని సమాధానమిస్తూ, ఈ చెడు విషయంపట్ల తను సర్వదా జాగ్రత్తగా ఉన్నట్లు, ఆ ధోరణి తనకు గిట్టదని, శ్రీ త్యాగిలో అపోహలు ఉంటే తను చెప్పిన వివరణతో అవి తొలగిపోవాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

శ్రీ కామరాజ్ సూచనకు అఖిలభారత కాంగ్రెసుసంఘ ఆమోదం

కాంగ్రెసుముఖ్యనాయకుల మంత్రిపదవుల రాజీనామాలపై శ్రీ నెహ్రూకు తుదినిర్ణయాధికారం

ప్రధానిగా దేశనాయకత్వం నెహ్రూయే సాగించాలని తీర్పు

ఢిల్లీ, అగస్టు 10—

కాంగ్రెసు ముఖ్యనాయకులు కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గాలలో ప్రభుత్వ పదవులకు రాజీనామా చేసి, సంస్థ నిర్మాణాత్మక కృషిలో నిమగ్నులు కావాలన్న ప్రతిపాదన సమర్థనీయంగా ఆచరణలోకి వచ్చేందుకు సత్వర చర్యలు తీసుకోవలసిందిగా కార్యవర్గానికి అధికార మిస్తూ అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశం నేడు తీర్మానించింది.

అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం తయారుచేసిన తీర్మానాన్ని కాంగ్రెసు సమావేశం ఆమోదించింది. తీర్మానంలో కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్య మంత్రులు కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేసేందుకై సంస్థ నిర్మాణాత్మక కృషిలో నిమగ్న మయే ఆశయంతో తమ తమ మంత్రి పదవులకు రాజీనామాలు ఇచ్చే సందర్భంలో వాటి విషయమై నిర్ణయాలు తీసుకో వలసిందిగా ప్రధాని నెహ్రూను కోరారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య తీర్మానాన్ని ఓటింగుకు పెట్టూ, ఇది చరిత్రాత్మకమైన తీర్మానం అనీ, కృషి అవసరాన్ని మన అందరిలోనూ పురికొల్పు తున్నదనీ వర్ణించారు శ్రీ కామరాజ్ ప్రతిపాదన ఆచరణలో పెట్టటంలో అందరి అభిమానం పురస్కరించు కొని బాధ్యతను తాను వహిస్తున్నట్లు ప్రధాని నెహ్రూ ప్రకటించారు. నేటితో సమావేశం పూర్తిఅయినది.

కాంగ్రెసు తీర్మాన పాఠం ఇలా ఉన్నది:

అఖిల భారత కాంగ్రెసు సంస్థ, కార్యవర్గం పతిపాదించిన దిగువ తీర్మానాన్ని సంతోషంతో మోదించినది. ఈ తీర్మానం సమర్థనీయంగా చరణలో పెట్టేందుకు సత్వర చర్యలు తీసుకో నసిందిగా కార్యవర్గాన్ని కోరుతున్నది.

"భారత జాతీయ కాంగ్రెసు, విదేశ పరి లననుండి దేశాన్ని విముక్తం చేయటంలో చారిత్రాత్మకమైన పాత్రను వహించింది. స్వాతంత్ర్యం లభించిన అనంతరం దేశ పరిపాలనా మహాభారాన్ని కాంగ్రెసు వహించింది. స్వాతంత్ర్య ఫలాలను భారత ప్రజానీకం కోటానుకోట్లకు అందజేయుటానికి, సత్వర ఆర్థిక సాంఘికాభి వృద్ధులను సాధించి అపారమైన కృషి చేసింది. ఈలోగా విదేశస్థుల దాడి ఫలనూ, దేశంలో అభివృద్ధి నిరోధక, విఘాతక శక్తుల ప్రకోపనవలననూ, దేశం మహా విషమ పరిస్థితులలో పడిపోయింది.

ఈ పరిస్థితులలో భారత జాతీయ కాంగ్రెసు గురుతరమైన బాధ్యతను వహించి కృషి చేయ వలసిన అగత్యం ఏర్పడినది. అట్టి బాధ్యత సరిగా నిర్వహించటం పార్టీ సుశిక్షితంగా ఐక్య తతో వ్యవహరించగలిగినప్పుడు మాత్రమే సాధ్యం కాగలదు.

దురదృష్టవశాత్తూ ఇటీవల కాంగ్రెసు సంస్థ చాల బలహీనపడి సుస్థిరత కోల్పోయి నీరస పడటం సంభవించింది. పార్టీలో ముఠాలు, కక్షలు ఏర్పడటం జరిగింది. ఇట్టి దుష్పరిణామాలను వెంటనే అరికట్టి తీరాలి. ఇది జరగాలంటే కాంగ్రెసు సంస్థ మహాత్ముని నాయకత్వాన నెలకొల్పుకొన్న మహోన్నత సాంప్రదాయాలను అనుసరించవలసి ఉంటుంది.

ఈ సందర్భంలో అనుభవజ్ఞులైన పూర్వ కాంగ్రెసు నాయకులు, ప్రస్తుతం ప్రభుత్వంలో మంత్రి పదవులలో ఉన్నవారు, స్వచ్ఛందంగా తమ మంత్రి పదవులకు రాజీనామా లిచ్చి, అహర్నిశలూ కాంగ్రెసు సంస్థ నిర్మాణాత్మక కృషిలో నిమగ్నులు కావాలని శ్రీ కామరాజ్ నాడార్ సూచించారు. కాంగ్రెసు కార్యవర్గం స్థూలంగా ఈ సూచనను ఆమోదించి, ఈ పద్ధతిలో పని ప్రారంభించాలని నిశ్చయించింది.

అందరికన్నా ముందుగా ప్రధాని నెహ్రూయే అందర్నూ [illegible]కొన్నట్లుగా ప్రధాని పదవికి రాజీనామా [illegible]న్నారు. కాని కాంగ్రెసు కార్యవర్గం ప్రధాని రాజీనామా విషయం సర్వ కోణాల నుంచి సమగ్రంగా పరిశీలించి శ్రీ నెహ్రూ రాజీనామా చేయటం, దేశ క్షేమానికి భంగకరమని, అసలు ఆశయానికే మొదటికి మోసం రావచ్చునని తోచినందున కార్యవర్గం తీసుకొన్న చర్యలో

(మిగత 3 వ పేజీలో)

భారత ఆకాశ హద్దుల ఉల్లంఘన

చైనాకు అసమ్మతి ప్రకటన

ఢిల్లీ, అగస్టు 10—జూలై 30 తేది, అగస్టు 1 తేది సరిహద్దు మధ్య రంగంలో భారత ఆకాశ హద్దులను చైనా ఉల్లంఘించినట్లు నిన్న యిచ్చట వెల్లడి చేశారు.

కొత్తగా ఆకాశ హద్దులను ఉల్లంఘించిన ఈ సంఘటనలపై భారతప్రభుత్వం గురువారం చైనా ప్రభుత్వానికి అసమ్మతి పత్రం [illegible]పినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. [illegible] 30వ తేది మొదటి సంఘటనలో చైనా విమానం ఉత్తర ప్రదేశ్‌లోని బదరీనాద్ వరకు 16 మైళ్ళు భారత ఆకాశమండలంలోకి చొచ్చుకొని వచ్చింది. అగస్టు 1 తేది రెండో సంఘటనలో మరొక చైనా విమానం ఉత్తరప్రదేశ్‌లోని ఆస్కోటివరకు 48 మైళ్ళు చొచ్చుకొని వచ్చింది.

పాకిస్తాన్ పత్రికావార్తల ఖండన

పాకిస్తాన్ సరిహద్దులో భారీఎత్తున భారత సేనలను కేంద్రీకరించినట్లు పాకిస్తాన్ పత్రికలు ప్రచురించిన వార్తలలో ఏమాత్రం యథార్థం లేదని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

ఒక ప్రశ్నకు [illegible] సమాధానమిస్తూ భారతదేశంపై దండయాత్ర జరిగినప్పటి నుండి భారత సాయుధ సైనిక దళాలలో ఎక్కువభాగాన్ని ఉత్తర సరిహద్దులో ప్రమాద ప్రతిఘటనకు నియమించినట్లు వివరించారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనే నిమిత్తం విశేషంగా భారతసేనలను వాస్తవానికి పాకిస్తాన్ సరిహద్దునుండి తరలించినట్లు యిదివరకే ప్రకటించడం జరిగిందని కూడా అన్నారు.

భారత పాకిస్తాన్ దేశాలకు అమెరికా సహాయం

కాశ్మీర్ తగాదాలో అభివృద్ధి కలగనివెడల కోతకు సిఫారస్

వాషింగ్టన్, అగస్టు 10—

భారత-పాకిస్తాన్ దేశాలమధ్య కాశ్మీర్ తగాదాలో అభివృద్ధి కలగనియెడల ఉభయదేశాలకు అమెరికా సహాయంలో కోతకు సిఫారసు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రతినిధుల సభ విదేశ వ్యవహారాల సంఘం నిన్న పేర్కొన్నది.

1963—64 సంవత్సరంలో విదేశాలకు 41,000 లక్షల డాలర్ల సైనిక—ఆర్థిక సహాయం యివ్వడానికి అధికారాన్ని ఆమోదించవలసిందిగా సభకు సిఫారస్ చేస్తూ, నివేదికలో ఆ సంఘం కాశ్మీర్‌ను ప్రస్తావించింది.

భారత పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థలను పటిష్టం చేసేందుకు అమెరికా విస్తారమైన ఆర్థిక సహాయం యిచ్చినట్లు నివేదికలో గుర్తించారు. అంతేకాక పాకిస్తాన్ సైనిక దళాల అభివృద్ధికి గొప్ప మొత్తాలు, కమ్యూనిస్టు చైనాబారినుండి భారతదేశ రక్షణ ఏర్పాట్ల పటిష్టతకు సైనిక సహాయం యిచ్చినట్లు కూడా గుర్తించారు.

భారత పాకిస్తాన్ దేశాల మధ్య తగాదా కొనసాగడం ఉభయదేశాల భద్రతకు ప్రమాదమని, సామరస్యపూరితమైన పరిష్కారం సాధించే వరకు ఉభయదేశాలు వారి ఉమ్మడి ఆర్థిక లక్ష్యాలను సాధించడం వీలుకాదని పేర్కొన్నారు.

తగాదా పరిష్కారం అయ్యేవరకు ఉభయ దేశాలకు అమెరికా సహాయాన్ని గొప్పగా తగించివేయగల సూచనను సంఘం జాగ్రత్తగా పరిశీలించినట్లు వివరించారు. తగాదాను తొలగించే నిమిత్తం ఉభయపక్షాలు, న్యాయమైనవి అయినప్పటికీ ప్రోత్సాహకరమైన చర్యలు తీసుకున్నట్లు సంఘం గుర్తించింది. ఆ విషయాన్ని సంఘం ఎల్లప్పుడు సమీక్షచేస్తూ ఉంటుంది.

పరిస్థితిలో అభివృద్ధి కలిగినట్లు సాక్ష్యం లభించని పక్షంలో ఉభయ పక్షాలకు (దేశాలకు) సహాయాన్ని తగించి వేయాలని సిఫారస్ చేసేందుకు సంఘం సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

ఢిల్లీ, అగస్టు 10—భారతదేశంలో సింహళం హైకమీషనర్‌గా శ్రీ హామిల్టన్ షిర్లీ అమెరసింఘేను నియమించారు. వీరికి 50 సంవత్సరాల వయస్సు.

లక్షలు ఖర్చుపెట్టే ముఖ్యమంత్రి పదవి

కోట్లు ఖర్చుపెట్టే ప్రధాని— శ్రీ హనుమంతయ్యా వ్యాఖ్య

ఢిల్లీ, అగస్టు 10—మైసూరు కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. హనుమంతయ్య నేటి అఖిల భారతకాంగ్రెసుసమావేశంలో కొందరు కాంగ్రెసువారు పదవులు చేపట్టటానికై అవలంబించిన కలుషమార్గాలను వివరిస్తూ, "ఒక ముఖ్యమంత్రి కొన్ని లక్షలు ఖర్చుపెట్టి ముఖ్యమంత్రి అయారని చెప్పుకొన్నారు. అంతేకాక కొన్ని కోట్లు ఖర్చుపెట్టి దేశ ప్రధాని కూడా కావచ్చునని కొందరు అంటూంటే విన్నాను." అని చెప్పగానే, పశ్చిమ బెంగాలు కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్య ఘోష్ వెంటనే లేచి, "మీకు ఎవరు చెప్పారు" అని అడిగారు.

"మీకు కావలిస్తే ఏకాంతంగా చెప్తాను. మీకు కూడా తెలిసిన విషయమే." అని శ్రీ హనుమంతయ్య జవాబు చెప్పారు.

అలా అన్నవారి పేరు చెప్పవలసిందని శ్రీ ఘోష్‌నిగ్గదీశారు. "శ్రీ హనుమంతయ్య తన ఆరోపణను ఉపసంహరించుకోన్నా ఉపసంహరించుకోవాలి లేదా అన్నవారెవరో పేరు చెప్పాలి" అని పట్టుబట్టారు.

తర్వాత శ్రీ ఘోష్, వేదికవద్దకు ఉద్దేశంతో వచ్చి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యతో చర్చసాగించారు. శ్రీ సంజీవయ్య "అలా అన్నవారి పేరైనా చెప్పాలి లేదా [illegible] ఉపసంహరించుకోవాలి" శ్రీ హనుమంతయ్యను ఆదేశించారు.

"నేను విన్నమాటలు చెప్పాను. అది ఉపసంహరించుకోటంకన్నా, కాంగ్రెసునుండి బైటికి పొమ్మన్నా పోయేందుకు సిద్ధంగా ఉన్నాను" అని హనుమంతయ్య అన్నారు.

కేవలం వినికిడి మాటలు ఆధారం చేసుకొని ఆరోపణలు చేయరాదని శ్రీ సంజీవయ్య శ్రీ హనుమంతయ్యను మందలిస్తూ, "సభ్యుడు తన మాటలను ఉపసంహరించుకొటానికి ఇష్టపడనందున సభా కార్యక్రమం వివరణలనుండి ఈసంఘటననే పరిహరిస్తున్నాను" అనిఅన్నారు.

ఇది "రాజకీయ సన్యాసం" కాదని కామరాజ్ వివరణ

ఢిల్లీ, అగస్టు 10—

కాంగ్రెసు సంసను పటిష్టం చేసేకృషిలో నిమగ్నులయేందుకు మంత్రిపదవులకు రాజీనామాలు చేయటం కేవలం అధికారం నుండి దూరంగా పారిపోయి "రాజకీయ సన్యాసులు కావటంకాదనే" తీర్మానాన్ని కాంగ్రెసు సమావేశంలో ప్రతిపాదిస్తూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ వివరించారు.

మంత్రుల రాజీనామాల ప్రతిపాదనను కాంగ్రెసు సమావేశంలో శ్రీ కామరాజ్ ప్రవేశపెట్టారు. తమిళంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు.

"స్వతంత్ర దేశంలో, ఆర్థిక, సాంఘిక అభ్యుదయ ఆశయాల సాధనలో ప్రభుత్వ బాధ్యతలు వహించడం చాల అవసరం కాని, ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న సంస్థ నిర్మాణాత్మకంగా పటిష్టంగా వ్యవహరించని పక్షంలో సుస్థిరమైన శీఘ్ర అభివృద్ధిని సాధించడం దుష్కరం.

మద్రాసు ముఖ్యమంత్రిగా నా అనుభవాన్ని బట్టి కాంగ్రెసు సంస్థకు నేను ఎక్కువ కాలం వినియోగించ లేకపోయినానని తెలిసింది. అది కారంలో ఉన్నవ్యక్తి ఎంతవలసుకుబడికల వాడైనా అటు సంస్థనూ ఇటు ప్రభుత్వాన్ని కూడా ఏకకాలంలో సరిచూసుకొంటూ సమర్థనీయంగా కృషి చేయలేడు.

"దేశానికి స్వతంత్రం రాకముందు కాంగ్రెస్ సుసంఘటితమైన సంస్థగా [illegible] స్వతంత్రం లభించాక, స్వతంత్ర ఆశయాలను అమలు పరచడంలో దృక్పథభేదాలు, ఆచరణలో భేదాలు పొడసూపడం సహజమే. అందుచేత మనతో ఏకీభవించని మిత్రులు కొందరు మన లను విడనాడి వెళ్ళిపోయారు. కాని అంత మాత్రాన మనం విచారించ వలసిన పని ఏమీ లేదు.

ఆ తర్వాత కూడా కాంగ్రెసు సంస్థ ప్రజల ఆదరాభిమానాలను, విశ్వాసాన్ని అపారంగా చూరగొంటూనే వచ్చినదని మొన్నటి జనరల్ ఎన్నికలు నిరూపించాయి. కాని దురదృష్టవశాత్తు మనలో కొన్ని భిన్నభేదాలు సంస్థలోనే ఆరంభమయ్యాయి. ప్రతిపక్షాలు వీనిని గోరంతలు కొండంతలుగా చేసి కాంగ్రెసును నీరసపరచాలని ప్రయత్నిస్తున్నాయి.

కాంగ్రెసు నాయకులు సంస్థను బలపరచేందుకు ఎక్కువ కాలం వినియోగించాలన్న విషయం కొంత కాలంగా గ్రాహ్యమవుతూవచ్చింది.

ఈ విషయమై సుదీర్ఘంగా ఆలోచించిన మీదట అధికారంలో ఉన్నకాంగ్రెసు నాయకులు పదవులను త్యజించి సంస్థ పునరుజ్జీవనానికై కృషిచేస్తే తప్ప గత్యంతరం లేదని నాకు గట్టి నమ్మకం కల్గింది. తమిళనాడు కాంగ్రెసులో విభేదాలు కాని ముఠాలుగాని లేని మాట నిజమే అయినా, ఇటు ప్రభుత్వ అధికారంలో ఉండటం వలన నేను సంస్థను బలపరచలేకపోయాను. ఆ పనికి ప్రయత్నిస్తే ఇటు పరిపాలన, అటు కాంగ్రెసు సంస్థ రెండూ కూడా సమర్థించుకోడానికి ... అవకాశంలేకుండా పోయేవి" అని కామరాజ్ వివరించారు.

మన నాయకుడు పండిట్ నెహ్రూకు ఈ మొదట నా అభిప్రాయం తెల్పేసుందు ఈ విషయం చాలా ఆలోచించ వలసి వచ్చింది. తర్వాత శ్రీ నెహ్రూ హైదరాబాద్ వచ్చినప్పుడు వారితో ఈ విషయం ఇంకా చర్చించాను. ఇతర కేంద్ర నాయకులతో కూడా అక్కడే సంప్రదించాను.

నాయకులు తమ కాలమంతా సంస్థకై వినియోగిస్తే తప్ప వారిలో ఉత్సాహవంతులు కమంగా వినియోగం కావు. కేవలం ఎన్నికల సమయంలో తప్ప తక్కిన కాలమంతా కాంగ్రెస్ కార్యకర్తలు సంస్థ విషయంలో ఉత్సాహం లేకుండా పనిచేయటమే మా అనుభవంలో తెలిసి వచ్చింది.

ఈ సూచనను ప్రధాని నెహ్రూకు నేను చేసినప్పుడే, "ఈ దేశాన్ని ముందుకు నడిపేందుకు ప్రజలను సక్రమంగా ముందుకు నడిపించేందుకు ప్రధాని శ్రీ నెహ్రూ ఒక్కరిపైనవే ప్రజలందరూ విశ్వాసం ఉంచి ఉన్నారనే, పరిపాలనలోనూ సంస్థలోనూ నాయకుడుగా నడిపించేందుకు ఆయన సేవ చాల అవసరమని శ్రీ నెహ్రూకు నేను వివరించాను. శ్రీ నెహ్రూ తాను స్వయంగా పదవి వదలి, సంస్థకు సేవ చేస్తున్నారు. కాని అట్టి విషయం ఆలోచించటానికి కూడా అవకాశం లేదని, ప్రధాని శ్రీ నెహ్రూకే అట్టి సంకల్పం ఉంటే, నేను వెంటనే నా ప్రతిపాదనను ఉపసంహరించుకొంటానని ఆయనతో చెప్పాను.

కాంగ్రెసు కార్యవర్గం ఈ ప్రతిపాదనపై కూలంకషంగా చర్చించి, ప్రధాని నెహ్రూ పదవి విరమణ చేయటం దేశానికి హానికరమని ఏకగ్రీవంగా నిర్ణయించింది" అని శ్రీ కామరాజ్ వెల్లడించారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం శ్రీ కామరాజ్ ఉపన్యాసాన్ని అనువదించి చెప్పగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

నాయుడుపేట సమితి అధ్యక్షునిపై అవిశ్వాసం

46 మంది సభ్యులలో 31 మంది ఓట్లతో విశ్వాసరాహిత్య తీర్మానం విజయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

గూడూరు, అగస్టు 10—

నాయుడుపేట పంచాయతీ సమితి అధ్యక్షునిపై విశ్వాస రాహిత్య తీర్మానం, 46 మందిలో 31 మంది విశ్వాసరాహిత్యానికి అనుకూలంగా ఓటు చేసినందున కావలసిన మెజారిటీతో నెగ్గినది.

నాయుడుపేట పంచాయతీ సమితి ప్రత్యేక సమావేశం నిన్న మధ్యాహ్నం గూడూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ కె. కె. మొయినుద్దీన్ అధ్యక్షతను పంచాయతీ సమితి కార్యాలయంలో జరిగింది.

సమితి అధ్యక్షుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యంపై విశ్వాస రాహిత్య తీర్మానంపై వోటింగుకై ఈ ప్రత్యేక సమావేశం ఏర్పరిచారు. విశ్వాస రాహిత్య తీర్మానంపై వోటింగు జరపగా అట్టి తీర్మానం నెగ్గేందుకు కావలసిన మెజారిటీ మొత్తం 46 మంది సభ్యులలో 31 మంది విశ్వాస రాహిత్య తీర్మానానికి అనుకూలంగా వోటు చేయుటంతో తీర్మానం నెగ్గినది.

కటాంగాలో తిరుగుబాటు

కసెంగాపట్టణం కటాంగా మాజీ సైనికుల వశం

ఎలిజబెత్‌విల్లీ, అగస్టు —10

ప్రస్తుతం తిరుగుబాటు దారులుగా ఉన్న కటాంగా మాజీ సాయుధ దళాలవారు ఇక్కడికి ఈశాన్య దిశన 145 మైళ్ళ దూరంలో ఉన్న కసెంగా పట్టణాన్ని స్వాధీన పరచుకొని దిగ్బంధనంచేశారని నిన్న ఇక్కడి సమితి వర్గాలవారు చెప్పారు.

టాంగనైకా సరస్సుకు సమీపంలో ఉన్న కసెంగా పట్టణాన్ని తిరుగుబాటుదారుల నుండి విడుదలచేసే నిమిత్తం వారిపై దాడిచేయడానికై కాంగో జాతీయ సైనిక దళాలు విమానాలతో సహా "సాధ్యమైనంత త్వరితగతిని" ముందుకు చొచ్చుకొని పోతున్నారని కూడా సమితి వర్గాలవారు చెప్పారు.

ఇంతకూ ఈ సైనిక చర్య విషయంలో సమితికి చెందిన పౌర వ్యవహారాల ఉద్యోగులూ, సైనికోద్యోగులూ ఏమాత్రం ఉత్సాహ కనబరచడంలేదు. ఈ సైనిక చర్య విషయంలో కాంగో జాతీయ సైన్యాలకు రవాణా సౌకర్యాలను కల్పించడం, అవసరమైతే వ్యోమ రక్షణ ఏర్పాటు చేయడంవరకు మాత్రమే సమితి పాత్ర పరిమితమై ఉంటుందని ధ్రువంకాని వార్తల తెలుస్తోంది.

కటాంగాసాయుధ తిరుగుబాటు దారుల కార్యకలాపాలను గురించి వచ్చిన తాజా వార్తల ప్రకారం, కసెంగా పట్టణానికి 100 మైళ్ళ దూరాన కటాంగా అంతర్భాగంలో గల మిత్వాబా నుండి అల్బర్ట్‌విల్లీ వరకుగల రోడ్డుపై ఈ తిరుగుబాటుదారులు 1200 నుండి రెండు వేలమంది వరకూ ఉన్నారని తెలుస్తోంది.

కాంగ్రెస్ సభ్యులు మంత్రులు ఢిల్లీలో హాజరుగా ఉండాలి

పార్లమెంటులో ప్రతిపక్షాల ఉమ్మడి దెబ్బకు తట్టుకునేందుకు ఆదేశం

(ఆం. ప్ర. రాజకీయ విలేఖరి)

ఢిల్లీ, అగస్టు 10—అగస్టు 13 తేది మంగళవారం నుండి 6 వారాల పాటు జరిగే పార్లమెంటు సమావేశం సందర్భంగా పార్లమెంటు కాంగ్రెస్ పక్ష సభ్యులు యావన్మంది ఢిల్లీలో ఉండాలని శాసించారు.

కాంగ్రెస్ పక్ష సభ్యుల సంఖ్య తగ్గుదల వల్ల ప్రభుత్వానికి హానికల్గే పరిస్థితిని ప్రతిపక్షాలు సృష్టించగల అవకాశం ఉన్నందువల్ల సమావేశం జరిగినంతకాలం వారు హాజరుగా ఉండాలనికోరారు.

అంతేకాక, అదేఉద్దేశంతో మంత్రులకుకూడా ప్రత్యేక ఆదేశం జారీచేశారు. ప్రభుత్వంపై విమర్శల తీవ్రతను మంత్రులు మొదట భరించాలని ఆదేశంలో పేర్కొన్నారు.

ప్రతిపక్ష సభ్యులు, ప్రభుత్వ వ్యతిరేకులు ఇటీవల సాగిస్తున్న కార్యకలాపాలను గురించి కాంగ్రెస్ పక్ష ప్రధాన అనుశాసకుడు ప్రస్తావిస్తూ, ఉమ్మడిగా దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు చేసే ప్రయత్నాన్ని ఎదుర్కొనే నిమిత్తం ప్రభుత్వం నిరంతరం సిద్ధంగా ఉండవలసి వస్తుందని వివరించారు.

కాబట్టి సమావేశంకాలం పొడుగునా మంత్రులు విధిగా ఢిల్లీలో వుండవలెనని శాసించారు.

ప్రధాని-దాస్ సమావేశం

ప్రధాన మంత్రి, సుప్రీంకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న శ్రీ ఎస్. కె. దాస్ మధ్య గురువారం సమావేశం జరిగింది. శ్రీ కె. డి. మాలవియా వ్యవహారంపై దాస్ నివేదికను గురించి వారు ఉభయులు సంభాషించుకున్నారు.

దాస్ నివేదికను పార్లమెంటుకు అందజేయాలని ప్రతిపక్ష సభ్యులు నిస్సందేహంగా కోరారు. కాంగ్రెసు పక్ష సభ్యులలో అనేకులు కూడా ఆంతరంగికంగా అదే అభిప్రాయంతో ఉన్నారు. నివేదికలోని విషయాలను రహస్యంగా పరిగణించరాదని వచ్చుచెప్పేందుకు ప్రధానమంత్రిపై నిబ్బరంగా ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉన్నది.

క్లోరిన్ టాంకుకు చిల్లిపడిన ప్రమాదం

వందలాది మందికి స్పృహ తప్పిన సంఘటన

ఫిలడెల్ఫియా, అగస్టు 10—నిన్న ఇక్కడ క్లోరిన్ వాయువును నింపి పెట్టిన ఒక టాంకుకు చిల్లిపడి అందులోని గాలి బయటికి వచ్చిన ఫలితంగా కొన్ని వందల మందిని ఆసుపత్రికి చేర్చవలసి వచ్చింది. అంతేకాకుండా నగరంలోని ఒక వాడలో నివసించే వారినందరినీ పూర్తిగా వేరే స్థలానికి మార్చవలసి వచ్చింది.

ఇక్కడి ఒక రసాయనికోత్పత్తుల కర్మాగారం ప్రక్కన నిలిపిఉంచిన ఒక రైల్వే టాంకుకు చిల్లిపడటంవల్ల ఈ ప్రమాదం సంభవించిందనీ, వెంటనే ఈ చిల్లిని మూసివేశారనీ తెలిసింది.

అభ్యాసం కూసువిద్య

మాస్కో, అగస్టు 10—నిన్న గాగ్రా విడిదివద్ద రాజకీయమైన సంభాషణలు ముగిసిన పిమ్మట రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్‌తో బాడ్మింటన్ ఆడారట. మొదట కొంతకాలం శ్రీ రస్క్‌దే పైచేయిగా ఉండి చివరకు శ్రీ క్రుశ్చేవ్‌ది పై చేయి అయిందనీ, అప్పుడు శ్రీ రస్క్, "ఇక నేను ఓడిపోతున్నట్లే. మీరు బాగా ఆడగలరు" అని అనగా శ్రీ క్రుశ్చేవ్, "అభ్యాసం కూసువిద్య" అని సమాధానమిచ్చారనీ "టాస్" వార్తాసంస్థ తెలిపింది.

చమురు పొదుపుకు చైనా ఉత్తర్వు

రష్యా చర్యవల్ల సంకటస్థితి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

గాంగ్‌టోక్, అగస్టు 10—చమురు వినియోగంలో పొదుపు చేయవలసిందని చైనా ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వు జారీచేసినట్లు చైనా దినపత్రిక 'జిన్‌మిన్‌జింపావో' వెల్లడించింది.

కొత్త చమురు గనులు బావులు ప్రారంభించినట్లు కూడా ఆ పత్రిక ప్రకటించింది.

చైనాలోని భారీ చమురు గనుల్లో ఒకటి అయిన క్రిమాయ్‌గనివద్ద ఈ ఏడాది మొదటి 5 నెలల్లో కొత్తగా 25 చమురు బావులు తవ్వారు.

టిబెట్‌వాన్ రాష్ట్రంలో ఇంధనవాయువు గనుల ఉపయోగానికి సన్నాహాలు చేస్తున్నారు.

రష్యా చమురు గనుల పరిశోధకులు ఉపసంహరణ, రష్యా చమురు సరఫరాలో కోత వల్ల చైనావారు సంకటస్థితిలో పడినట్లు తెలుస్తున్నది. చైనా ఇంజనీర్లు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ గొప్ప ఫలితాలు సాధించలేక పోయారు. టిబెట్‌లో చమురు వినియోగం పొదుపుకు ఇటీవల అనేక చర్యలు తీసుకున్నారు.

అజ్మీర్ రైలుస్టేషన్లో దొంగ సరుకులు

అజ్మీర్, అగస్టు 10—మొన్న ఇక్కడ రైల్వేస్టేషనులోని సామానుగదిని ఎక్సైజు కస్టమ్స్ అధికారులు సోదా చేయగా ఒక సూట్ కేసులో 84 వేల రూపాయల మేరకు కొన్ని ప్రయాణికుల చెక్కులు, పెక్కు వజ్రాలు, రత్నాలు, సుమారు 35 భారతీయ చిత్తరువుల నగ్నచిత్రాలు, కొన్ని దంతపు నగిషీ వస్తువులు దొరికాయి. ఈ సూట్‌కేసు ఢిల్లీకి చెందిన శ్రీ బాబూలాల్‌శర్మ పేరిట ఉంది.

ఒక సి. ఐ. డి. సబ్‌ఇన్‌స్పెక్టరు మొన్నరైల్వే స్టేషనులో ఒక బ్రిటన్ వ్యక్తిని, ఒక దక్షిణాఫ్రికా వ్యక్తిని ప్రయాణానుమతి పత్రాలు చూపించవలసిందని అడిగాడు. వారు పత్రాలు తీసుకు వస్తామని చెప్పి బయటికి వెళ్ళి మళ్ళీ తిరిగి రాలేదు. వారు తమవెంట ఉన్న శ్రీ శర్మను, సామానును అక్కడే వదలిపెట్టి పోయారు.

సి. ఐ. డి. అనుమానం కలిగి శర్మపై ఒక కన్నువేసి ఉంచాడు. తర్వాత ఎక్సైజు అధికారులకు తెలియపరచాడు. వారు వచ్చి సామాను సోదా చేశారు.

కెన్నెడీకి పోప్ సానుభూతి సందేశం

వాటికన్‌సిటీ, అగస్టు 10—నాలుగు రోజుల క్రితం జన్మించిన తన మూడవ కుమారుడు నిన్న ఉదయం మరణించినందుకు దుఃఖిస్తున్న అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీకి పోప్ ఆరవ పాల్ నిన్న సానుభూతి తెలియజేస్తూ ఒక టెలిగ్రాం పంపించారు.

శిశువు మరణవార్తను విన్న శ్రీమతి కెన్నెడీకి తెలియ జేయడం జరిగింది.

చిత్రజగత్తు!



'ఏమయ్యా! ఫైల్సుయివ్వమంటే.... కాఫీకి డబ్బులు అడగావుటా....!'

'ఏప్పు! మీ రడిగారని నాకు చెప్ప లేదండి! వాళ్ళేఅడిగారని అనుకుని... అలవాటుచొప్పున...నోరుజారింది!...'

రామ్‌ప్యారా దౌర్జన్యం కేసు

ముద్దాయి కుకికి జామీను మంజూరుచేస్తూ ఉత్తర్వు

కర్నాల్, అగస్టు 10—శాసనసభ్యురాలు శ్రీరామ్ ప్యారాపై జరిపిన దౌర్జన్యం కేసులో నిందితుడైన హుకుంచంద్‌కుకుకికి జామీను మంజూరుచేస్తూ కర్నాల్ జిల్లా, సెషన్సుజడ్జి శ్రీ జాల్లే ఉత్తర్వు చేశారు. కేసుపై తీర్పు జరిగేవరకూ 5 వేల రూపాయల జామీనుపై కుకీని విడుదల చేయుడానికి అనుమతించారు.

ఈ కేసులో కుకీ కాక మరొక ఇద్దరు నిందితులున్నారు.

ఉయ్యూరునుండి మద్రాసుకు చక్కెర దొంగరవాణా

నెల్లూరువద్ద 9 లారీలసరకు (రు. 70,000) స్వాధీనం

నెల్లూరు, అగస్టు 10—

600 బస్తాల చక్కెర అక్రమంగా ఉయ్యూరునుండి మద్రాసుకు 9 లారీలలో దొంగరవాణా చేస్తుండగా నెల్లూరు సమీపాన పెన్నార్ ఉత్తర చౌకీవద్ద అధికారులు పట్టుకొని జిల్లా కలెక్టరుకు అప్పగించారని తెలుస్తున్నది. చక్కెర విలువ రు. 70,000 ఉంటుందట.



ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి

బాలాజీ బ్రాండ్

మైదా సూజి అట్టా వాడండి.

తయారుచేసినవారు:

ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (పి) లిమిటెడ్, తాడేపల్లి.

నంద్యాల నుండి మార్కాపురం వరకుగల మీటర్‌గేజికి సెల్లింగ్ ఏజెంట్లు:

షా ఈశ్వర్‌లాల్ వాడిలాల్,

పి. ఓ. బాక్స్. 138 విజయవాడ.

టిక్ అండ్ స్ప్లీన్ (బిళ్ల) వారికి 5% వివాలు. గ్రాస్సు రు. 5—50. మూలవ్యాధి వారికి 5% వివాలు. సీసా రు. 7—25 వి. పి. లు లేవు. పోస్టేజి వగైరా అదనం.
డాక్టర్ కె. పి. శాస్త్రి. హెచ్. ఎం. పి.
సరిపల్లి, గణపవరం పోస్టు, ప. గో. జిల్లా

ఏజెంట్లు కావలెను
మా 1964 బొమ్మ క్యాలెండర్లకు ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు కావలెను. పొదా రేట్లు(?) లభించును. ఉత్తరములు ఇంగ్లీషులో ఉండవలెను.
JUPITOR LITHO PRESS,
P.B. 78, SIVAKASI.

ఆరోగ్యమైన జీవితం
ఆనందమైన జీవితం
మీరు తీసుకునే ఆహారం పైననే మీ ఆరోగ్యానికి అవశ్యం సరిపడాలి. 63 సంవత్సరాల అనుభవంతో తయారు చెయ్యబడ్డ బుహారీవారి వివిధమైన వంటకాలు మీ ఆరోగ్యానికి ఉత్తమమైనవి.
నేటి ప్రత్యేక పాకాన్ను ఆరగించి ఉత్తమ ఆరోగ్యాన్ని సంపాదించండి.
BUHARI HOTELS
MADRAS

అమ్మకము
కాకినాడ పట్టణములో వ్యాపార కేంద్రమయిన మార్కెటు వీధిలో సుమారు గ. 800 లు గల స్థలములో కాంక్రీటుతో నిర్మించిన మూడు అంతస్తుల మేడ అమ్మబడును. వివరములకు:
శ్రీ పతి... కె. సి. డిపో
ప్రొ॥ మూజేటి వసంతకుమార్,
పార్కురోడు, కాకినాడ (తూ. గో. జిల్లా)

నోటిఫికేషన్

ప్రజలకు ఇందుమూలముగ తెలియపరచునది ఏమనగా ఆంధ్ర జిల్లాలలో అనగా 1. శ్రీకాకుళం, 2. విశాఖపట్నం, 3. తూర్పుగోదావరి 4. పశ్చిమగోదావరి, 5. కృష్ణా, 6. గుంటూరు 7. నెల్లూరు, 8. చిత్తూరు, 9. కడప, 10. అనంతపూర్, 11. కర్నూలు జిల్లాలలో 1—10—63 మొదలు 30—9—64 వరకు [illegible] కల్లు షాపుల అమ్మకం హక్కు ఆయా కలెక్టర్లచే గాని, వారి నామినీలచేగాని కలెక్టరు ఆఫీసులలో ఆయా జిల్లాలకు ఎదుట తెలిపిన తేదీలలో ఉ. 11 గం. లు వేలం వేయబడును.
(శ్రీకాకుళం, నెల్లూరు
అనంతపూర్ జిల్లాలు 19, 20 ఆగస్టు 63.
విశాఖపట్టణం, కర్నూలు
జిల్లాలు 21, 22 ఆగస్టు 63.
తూర్పుగోదావరి, కడప
జిల్లాలు 24, 25 ఆగస్టు 63.
ప. గోదావరి, చిత్తూరు
జిల్లాలు 26, 27 ఆగస్టు 63.
కృష్ణా, గుంటూరు
జిల్లాలు 30, 31 ఆగస్టు 63.)

2. షాపులు తెరువబడు స్థలముల గురించిన వివరములు, పాట పెట్టువారు గమనించవలసిన షరతుల పట్టిక కలెక్టర్ల ఆఫీసుల లోనూ, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమీషనర్, గుంటూరు, ఉన్నతప్రొహిబిషన్ ఆఫీసర్లు, రివిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, తాలూకా ఆఫీసులలోను దొరకును. వాటిని ఆఫీసు వేళలలో ఆయా ఆఫీసులలో తెలుసుకొనవచ్చును.

కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్.

తిరువాస్తవ్యు,
(ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్),
హైదరాబాద్, 2—8—63.

టిబెట్‌లో చైనా కల్పిస్తున్న బాధలు

నిర్బంధంనుంచి తిరిగి వచ్చిన భారతీయుని వివరణ

గాంగ్టాక్, ఆగస్టు 9—పూర్వం భారతదేశానికి తూర్పు-సెట్‌లో ఉన్న వాణిజ్య కార్యాలయంలో బంట్రోతుగా పనిచేసిన శ్రీ సిపాహిసోగే నిన్న ఇక్కడికి చేరుకున్నాడు. మన వాణిజ్య కార్యాలయాన్ని మూసివేసే, సిబ్బంది తిరిగి వచ్చేటప్పుడు శ్రీ పాసాంగ్‌ను చైనా వారు అరెస్టు చేసి, నిర్బంధంలో ఉంచారు. అతడు నేపాల్ పౌరుడని, భారతీయులతో వెళ్లరాదని, చైనా ఉద్యోగులు అభ్యంతరం పెట్టారు.

నిర్బంధంలో ఉన్నప్పుడు శ్రీ పాసాంగ్‌ను రోజూ రాజకీయ పాఠం తరగతికి హాజరు పెట్టే వారు. చైనా పెద్ద దేశమని, మంచి మార్గం అవలంభించినదని, కాని భారతదేశం పెద్ద దేశమే అయినా అమెరికా సామ్రాజ్యవాదులతో చేరి చెడుమార్గం అవలంభించినదని ఈ పాఠాలలో చెప్పారట. టిబెట్‌లో పౌర స్వాతంత్ర్యం ఉన్నదని చెప్పా, దలైలామాతో బాటు భారతదేశానికి వెళ్లిన లక్షమంది టిబెట్ పౌరులు చాలా కష్టపడుతున్నారని కూడా చెప్పారట. చైనా సేనలు నిరంతరం టిబెట్‌లోకి వస్తూ ఉంటాయి. వలన టిబెట్‌లో ఆహారం కొరత ఏర్పడినదని, చైనా పశువులనుంచి బాసంచాదా ద్రాస్యం లాగుకుంటున్నారని, శ్రీ పాసాంగ్ చెప్పారు.

టిబెట్ పౌరుల నిర్బంధంగా చాకిరీచేసి, అకలితో బాధపడుతున్నారని కూడా చెప్పారు.

[illegible] (ఒక [illegible] లో ప్రవేశించగా [illegible] పట్టుకొన్నారు. (ప. పి.)

శోభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ సప్తమి
1963 ఆగస్టు 11, ఆదివారం
బహుళ సప్తమి: రా. 1—10 గం. వరకు
అశ్విని: ప. 3—21 గం. వరకు.
వర్జ్యం: ప. 11—17 ల 1—7 కు, మరియు రా. 12—21 ల 1—51 కు.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 11, ఆదివారం

కాంగ్రెస్ పునరుజ్జీవనం (2)

నిన్న శ్రీ కామరాజ నాడార్ చేసిన సూచనను గురించి వ్యాఖ్యానిస్తూ ఎక్కువకాలం అధికార పదవులలో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తన పదవిని త్యజించాలి అనడంవల్ల, కొత్త సమస్యలనేకం ఉత్పన్నం కాగలవనీ, నెహ్రూ వంటి ప్రధాన వ్యక్తులు నీ సూత్రాలచే బంధింపబడం సముచితం కాదనీ వ్రాశాము.

అదే ప్రకారం, ప్రధాని పదవికి రాజీనామా యిచ్చి పార్టీ సేవ చెయ్యడానికి నెహ్రూ తన సంసిద్ధతను తెలియజేసినా, ఆయనమాత్రం పదవినుంచి వైదొలగరాదని కాంగ్రెస్ కార్యవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించినందుకు సంతోషిస్తున్నాము.

గాంధీ, నెహ్రూలవంటి మహావ్యక్తులు సామాన్య సూత్రాలకు అతీతులని చెప్పకతప్పదు. సత్తువల్ల వారికి సహకూర్చే అవకాశాలకంటె, వారివల్ల సంస్థలకు కలిగే బలసంపదలే అధికం. పదవులు వారి వెంటపడవలసినవే గాని, పదవులకు వా రంటిపెట్టుకొనరు.

అయితే, యీ సందర్భంలో కొందరు మహాత్ముని సాధ్యత్వాన్ని సూచించవచ్చు. నాటి గడుపు సాధారణ కాంగ్రెస్ సభ్యులు కాకున్నా, ఏకైక నాయకుడుగా ఆనాడు గాంధీజీ కాంగ్రెస్ వరంపను నడిపించలేదా! అదేవిధంగా నెహ్రూ మాత్రం నేడు ప్రధాని పదవికి రాజీనామా యిచ్చి, కాంగ్రెస్‌ను సేవించరాదా అని ప్రశ్నించవచ్చు.

కానీ, ఆ పోలికే యిక్కడ పొసగదు. కాంగ్రెస్ సంస్థ వేరు; ప్రభుత్వం వేరు. కాంగ్రెస్ సంస్థ బయట ఉండి కాంగ్రెస్‌ను నడిపిన విధంగా, ప్రభుత్వం వెలుపల ఉండి దానిదె నందిన కార్యక్రమాలను నిర్వహించడానికిగాని, దాని విధానాలను రూపొందించడానికి గాని సాధ్యంకాదు.

అదేగాక, అసాధారణ పరిస్థితులు లేకుండా, దేశం విరుపద్రవంగా ఉన్నప్పటిమాట వేరు. అనేక కష్టాలుపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యానికే హాని వాటిల్లనున్న ప్రస్తుత విషమావస్థ మాట వేరు. ఆసన్నమైన చైనా బెడద తప్పిన పిమ్మట యిట్టి 'ఎక్స్‌పెరిమెంట్సు'ను ఎన్నింటినైనా మనం అమలు పెట్టుకోవచ్చు — వాని మంచి చెడ్డలను పరిశీలించనూ వచ్చు. ఇది మాత్రం అదనుకాదు.

ఎనభయ్యో పడిలో ఉండి కూడా నెహ్రూవంటి మహానాయకుడు సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రస్తుత దేశ పరిస్థితులలో మనకు సారథిగా, సచివుడుగా లభ్యం కావడం మన అదృష్టం. అందుచేత ఆయన నాయకత్వాన్ని ప్రభుత్వ మిప్పుడు కోల్పోరాదు.

కాని, నెహ్రూ అనంతరం ప్రభుత్వాన్ని చక్కదిద్దగల ద్వితీయశ్రేణి నాయకులను యిప్పటినుంచే తయారు చెయ్యడంకూడా అవసరమనీ, ఆ దృష్టితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మంత్రులను వియమించడం వాంఛనీయమనీ యీ సందర్భంలో చెప్పక తప్పదు. బ్రిటన్ మొదలైన ప్రజాస్వామిక దేశాలలోవలె యిట్టి పద్ధతిని ప్రదాయాన్ని మనంకూడా అనుసరించడం అభిలషణీయం.

ఒక్క నెహ్రూను మినహాయిస్తే, తక్కిన కాంగ్రెస్ నాయకు లెవ్వరుగాని మంత్రులుగా ఉండడం అనివార్యంగా పరిగణించ నక్కరలేదు. దానినామాల సూచనకు కోరకుడైన శ్రీ కామరాజ్‌నాడార్ మాత్రమే గాక, రాష్ట్ర ముఖ్యమంత్రులలో చాలమంది తమ పదవులనుంచి వైదొలగడానికి సుముఖులుగా ఉండడం ప్రశంసించదగిన విషయమే.

కాని, నిన్న మేము పేర్కొన్నట్లు సామూహికంగా అందరు మంత్రులూ తమ పదవులకు స్వస్తి చెప్పి అతిస్వల్పకాలం, పైటనే దేశానికి ఒనగూడే దేమీ ఉండదు. పీటంతా పదవులను వీడడం వల్ల ప్రభుత్వం పేద పడకుండా చూడాలి. వీరందరి సేవలనూ కాంగ్రెస్ సంస్థ వినియోగించ గలిగే విధానాన్ని కూడా యోచించుకోవాలి.

ఈ సందర్భంలో మరొక మాట, అధికార పరిత్యాగం త్యాగబుద్ధితో చేయదగిందే కాని, ఉద్రేకమైన ఆవేశంతో ఆచరించవలసిందికాదు. గతంలో మంత్రిపదవులను పరిత్యజించి కాంగ్రెస్ అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించిన ప్రముఖ వ్యక్తులు కొందరు, తిరిగి మంత్రి పదవుల ప్రలోభానికి లోనుకావడం చూచి మేమీ హెచ్చరిక చేయవలసి వస్తున్నది. యుద్ధభూమిలో సైనికునివలె, ప్రతి రంగంలో తన సేవలను వినియోగించుకొనవలసినా కాంగ్రెస్ వాదులు తమ నాయకుని ఆజ్ఞలను తలదాల్చడానికి సిద్ధంగా ఉండాలి. అట్టి విశ్వాసం ఉన్నప్పుడే పదవీపరిత్యాగం సార్థకం కాగలదు.

కాంగ్రెస్ అధ్యక్షుని పదవిలో కంటే, ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తికి అధికారమూ, ఆడంబరమేగాక, ఆత్మనిగ్రహం చాలని స్థితిలో అక్రమ సంపాదనకు అంతులేని అవకాశాలు ఉండడంచేతనే యిట్టి వైపరీత్యాలు సంభవిస్తున్నవి. అందుచేత, కాంగ్రెస్ మంత్రులుగా ఉన్నవారంతా తమ ఆస్తిపాస్తులను తప్పకుండా ప్రకటించాలనే నిబంధనను అమలు పరచడం అవసరం.

కాంగ్రెస్ మంత్రులందరూ ఒక వేళ, వేతనాలను తగ్గించుకొనలేక పోయినా, తక్కిన ఆడంబరాలను పూర్తిగా త్యజించడానికి, సాటి కొరన పన్నుల పిలెనే ప్రజలతో కలసిమెలసి దరించడానికి సిద్ధంగా ఉండాలి. అటి నిరాడంబరమే, అట్టి సేవాపరత్వమే వ్యక్తికి గౌరవాన్ని, కాంగ్రెస్‌కు ఘనతనూ చేకూర్చగలవు.

బాపట్ల ఇక్కట్లు

గుంటూరుజిల్లా బాపట్ల, తాలూకా ముఖ్యపట్టణం. తాలూకా కచ్చేరి, సబ్ కోర్టులతోపాటు ఆంధ్రదేశానికెల్ల ముఖ్యమైన వ్యవసాయకళాశాలగల కేంద్రం. ప్రజల సహకార సంపత్తితో యిటీవల మామూలు కళాశాలను కూడా క్రొత్తగా స్థాపించుకున్నది. కాని చిత్రమేమంటే, సామాన్యమైన పోస్టల్ సౌకర్యం కూడా దీనికి లేదు. అంటే, ఉండడం మద్రాసు – హౌరా రైలుమార్గం మీదనే ఉన్నా, మెయిలు ఎక్స్‌ప్రెస్సు ఆగని దోషాన ఉత్తరాలు వగైరాలు దూరానగల ఒంగోలుమీదుగా ఒక రోజు ఆలస్యంగాగాని సర్వసాధారణంగా చేరవు.

ఇదీ యిలా ఉండగా యీ తాలూకాలోని రోడ్ల పరిస్థితి కడు దుర్భరంగా తయారయింది. ఉదాహరణకు బాపట్లనుంచి పరుచూరుకు వెళ్ళేది, రోడ్డో డొంకో మరేదిమిటో తెలియదు. దానిమీదుగా ప్రయాణం చేసినవారి ఒళ్లు హూనాహూనమై పోవలసినదే. ఇదేవిధంగా గుంటూరు – బాపట్ల రోడ్డు స్థితికూడా అధ్వాన్నమే. మొన్న బాపట్లలో పౌర సన్మానసమయమందు కొన్ని రాష్ట్ర రహదారుల మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్‌గారు యీ రోడ్ల దుస్థితిని తాము గుర్తించామనీ, వీటిని బాగు చెయ్యడానికి రు. 30 లక్షలు అదనంగా మంజూరు చెయ్యబోతున్నామనీ సెలవిచ్చారు. ఈ మొత్తం సక్రమంగా రోడ్లకు దక్కి, ఇకనైనా అవి బాగుపడితే సంతోషించవలసినదే.

ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణాసంస్థ యీ మధ్యనే క్రొత్తగా హైదరాబాదునుంచి పొన్నూరువరకూ సరాసరి ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుపుతూ ఉన్నది. పొన్నూరుకు చేరువలోనే ఉన్న తమ పట్టణంవరకు కూడా దీనిని పొడిగించవలసిందని బాపట్ల వాసుల కోరిక. తాలూకా ముఖ్య కేంద్రమై యితర యితర వీథుల ప్రాముఖ్యం గడించి ఉండికూడా మెయిల్సు ఆగే అదృష్టానికి నోచుకోని యీ పట్టణానికి, రోడ్డు రవాణా సంస్థయైనా యీ మాత్రపు సౌకర్యం కలుగజెయ్యాలని కోరడం న్యాయం కాకపోదు. పై సంస్థ అధికారులు తమ పథకాన్ని పునఃపరిశీలన చేసుకొని పొన్నూరు–హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ బస్సుల సౌకర్యం బాపట్లకు కూడా విస్తరిల్లేటట్టు తగిన ఏర్పాటు త్వరలో చేయగలరని ఆశిస్తున్నాము.

మాస్కో భారత ప్రదర్శన వల్ల భారీ నష్టాలు

ప్రదర్శనలో వస్తువులు రష్యాకు చౌకగా అమ్మవలసివస్తుందట

(ఆంధ్రప్రభ విలేఖరి)

కలకత్తా, ఆగస్టు 9—

మాస్కో భారత ప్రదర్శన వల్ల భారతదేశం చాల పెద్ద మొత్తం నష్టంగా భరించవలసి వస్తుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

మాస్కో ప్రదర్శనకై పంపిన కొన్ని రకాల వస్తువులు సోవియట్ ప్రభుత్వమే కొనవచ్చునని కాని చాలా చౌకగా ధర చాలా తగ్గించి అమ్మవలసి రావచ్చునని భావిస్తున్నారు. మరికొన్ని వస్తువులు తిప్పి స్వదేశానికి పంపే అవకాశం కూడా ఉన్నది.

భారతదేశం భరించవలసి వచ్చే నష్టం మొత్తం రష్యాకు అమ్మే వస్తువులపై ఎంత తగ్గింపు వేయవలసి వస్తుందన్న విషయంపై ఆధారపడి ఉంటుందట. ప్రదర్శనకు పెట్టిన వస్తువుల అమ్మకంలో ఎగుమతుల ప్రోత్సాహ పథకాన్ని ప్రభుత్వం అమలుచేసేదీ లేనిదీ కూడా ఈ నష్టానికి ఆధారభూతం కాగలదట.

ప్రదర్శనకు తమ తమ సరకులను పంపిన వ్యాపారులు "ఎగుమతుల ప్రోత్సాహ పథకం తమ వస్తువుల అమ్మకానికి వర్తించేటట్లు చూడాలని భారత ప్రభుత్వాన్ని కోరినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రష్యా ప్రభుత్వం 25000 భారతీయ మర కుట్టు యంత్రాలు పూర్తిగా మగ్గాలు తదితర పరికరాలతోసహా ప్రయోగార్థం కొంటుందని విశ్వసనీయ వర్గాలవల్ల తెలుస్తున్నది.

భారతదేశంనుండి ప్రదర్శనకై పంపిన అన్ని వస్తువులను ప్రదర్శనలో అమర్చడానికి స్థలం చాలనందున పెద్దరగా అన్నిటినీ ప్రదర్శించటం కుదరలేదట.

తేయాకు సరకులు, యంత్రాలు, రేడియోలు, సైకిళ్ళు, రిఫ్రిజిరేటర్లు మొదలైనవి రష్యాలోనే పెద్దపెట్టున తయారౌతున్నవి గనుక వీటి కొనుగోలు విషయంలో రష్యా ప్రభుత్వం ఏ మాత్రం ఉత్సాహం చూపలేదని తెలుస్తోంది. సైకిళ్ళు, రేడియోల అమ్మకానికి అసలు అవకాశం లేదు. రిఫ్రిజిరేటర్ యంత్రాలు ఆ దేశంలో తయారుచేసుకొన్నా కొంత కొరత ఉన్నదట గనుక, ఇక్కడి రిఫ్రిజిరేటర్ల ధర భారతీయ యంత్రాల ధరలో సగానికి సగం మాత్రానికే అక్కడ లభిస్తున్నవి.

ప్రదర్శనలో చూపిన భారతీయ లినోలియం అను ఇక్కడికే వచ్చి స్వయంగా పరిశీలించటానికి ప్రయోగాల ద్వారా నాణ్యత తెలుసుకొనేందుకు నిపుణుల సంఘాన్నొకదానిని భారతదేశానికి పంపే అని రష్యా భావిస్తున్నదట.

పత్తి వస్త్రాల విషయంలో వస్త్రాలు ఏమాత్రం లోపం లేనివిగా ఉండాలని నమూనాలో చూపినవాటికి అమ్మకం వస్త్రాలకు ఎట్టి తేడాలు లేకుండా తిరిగి ఏ పరీక్షలు చేసుకోవలసిన అవసరం లేకుండా ఉండాలని రష్యా ప్రభుత్వం సూచించిందట.

వస్త్రాల బేరంలో ధరలను కనిష్ఠ ప్రమాణానికు దించివేసేందుకు రష్యా ప్రభుత్వం ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

రష్యన్ వస్త్రశాఖ ముఖ్యోద్యోగి ఒక రోజు ప్రదర్శనలో అకస్మాత్తుగా కొన్ని నమూనాలను పై తీసి, నేతలోనూ పనితనంలోనూ వస్త్రాలలో చాల లోపాలు చూపించారట. అవి పగుమతికై కేటాయించిన వస్త్రాలలోనివే.

శ్రీ యం. పి. బిర్లా నాయకత్వాన ఆరుగురు వ్యాపార ప్రతినిధుల బృందం ఒకటి నేడు రష్యాకు బయలుదేరి వెళ్తున్నది. రష్యాలో 'నార' అమ్మకానికి గల అవకాశాలను వీరు పరిశీలిస్తారు.

బోధనాభాషగా తమిళం వ్యాప్తి

ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ ఆర్థిక సౌకర్యాలు

మద్రాసు, ఆగస్టు 9—తమిళం బోధనా భాషగా వివిధ శాస్త్రాలను అభ్యసించే విద్యార్థులకూ, తమిళం బోధనా భాషగా పెట్టుకునే కళాశాలలకూ మద్రాసు ప్రభుత్వం 1963—64 వ సంవత్సరంలో కూడా ఆర్థిక సౌకర్యాలను కలిగిస్తుందని ఆర్థికమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు మద్రాసు శాసనసభలో వెల్లడించారు.

ఆర్ట్సు కళాశాలల్లో తమిళం బోధనా భాషగల కోర్సులలో విద్యార్థులు ఎక్కువగా చేరడం లేదనీ, అందువల్ల దీన్ని "సరిచేయడానికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని" కోరుతూ, ద్రవిడ మున్నేట్ర కజగం సభ్యుడు శ్రీ రాము అరంగన్నల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి సమాధానమిస్తూ శ్రీ భక్తవత్సలం ఈ సంగతి తెలిపారు. తమిళం బోధనా భాషగాగల కోర్సులలో చేరిన విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన వివరాలు ఇంకా తమకు అందలేదనీ, అందువల్ల "దాన్ని సరిచేయడానికి తగిన చర్యలను" తీసుకోవాలనే ప్రసక్తి ఏదీ ప్రస్తుతానికి తలెత్తలేదనీ అన్నారు.

కోయంబత్తూరులోని నాలుగు ఆర్ట్సు కళాశాలలకు తోడుగా ఈ సంవత్సరం మద్రాసులోని ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలోనూ, క్వీన్ మేరీ కళాశాలలోనూ, కుంభకోణంలోని ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలోనూ తమిళం బోధనా భాషగా ఉండే కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.

3200 తులాలు దొంగ బంగారం

బొంబాయి, ఆగస్టు 9—సౌరాష్ట్ర మెయిల్‌నుంచి ఈ ఉదయం దిగిన ముగ్గురు ప్రయాణీకులను రైల్వే పోలీసులు సోదాచేసి రూ. 450 వేల విలువగల 3200 తులాల దొంగ బంగారాన్ని స్వాధీనపరచుకొన్నారు.

బంగారాన్ని వీరు ప్రత్యేకంగా కుట్టించుకొన్న కోట్లలో దాచిపెట్టారు. పోలీసులకు ఈ వార్త ముందుగానే తెలిసినది.

రక్షణచట్టం చెల్లుబడిపై విచారణ సమాప్తి

సుప్రీంకోర్టు తీర్పు వాయిదా

ఢిల్లీ, ఆగస్టు 9—

రాజ్యాంగ రీత్యా భారత దేశ రక్షణచట్టం (ప్రివెంటివ్ డిటెన్షన్‌కు సంబంధించిన నిబంధనల చెల్లుబడిని ఆక్షేపిస్తున్న 14 అప్పీళ్ళపై తీర్పును సుప్రీంకోర్టు నేడు వాయిదా వేసింది.

7గురు న్యాయమూర్తుల ప్రత్యేకబెంచి సమక్షంలో అప్పీళ్ళపై విచారణ నేటితో ముగిసింది.

అప్పీళ్ళు దాఖలుచేసిన నిర్బంధితుల తరఫు వాదానికి అటార్నీ జనరల్ శ్రీ దఫ్తారీ సమాధానం యివ్వడం నిన్నటితో ముగిసింది.

భారత రక్షణచట్టం అసాధారణ చర్య అని కొట్టి, దేశరక్షణకు భంగకరంగా వ్యవహరించగల వ్యక్తిని నిర్బంధించినప్పుడు ప్రాథమిక హక్కులకు భంగం కలిగిందనే కారణంతో అతనిని విడుదల చేయడానికి వీలు లేదని శ్రీ దఫ్తారీ నివేదించారు. ఆవిధంగా చేసినప్పుడు యావద్దేశ రక్షణ కోసం తీసుకున్న మూల ఉద్దేశమే విఫలం అవుతుందని అన్నారు.

రక్షణ చట్టం క్రింద నిర్బంధానికి గల కారణాలను నిర్బంధితులకు అందించే ఏర్పాటు లేదని శ్రీ దఫ్తారీ అంగీకరించారు. నిర్బంధితులు వారి నిర్బంధం సరికాదని విజ్ఞప్తి చేసుకోడానికి రక్షణ చట్టం క్రింద వీలులేదని కూడా అంగీకరించారు.

కాని 1950 ప్రివెంటివ్ డిటెన్షన్ క్రింద ఉత్తర్వు సమీక్షకు ఏర్పాటు చేసినట్లే, రక్షణ చట్టం క్రింద నిర్బంధ ఉత్తర్వు సమీక్షకు వీలుకలిగించాలని పేర్కొన్నారు.

న్యాయమూర్తి శ్రీ సుబ్బారావు: కారణాలు అందచేసేందుకు, విజ్ఞప్తికి వీళ్ళు కలిగించకపోవడం వల్ల రక్షణ చట్టం చెడ్డదికాదా?

శ్రీ దఫ్తారీ: అందుకు చట్టం బాగుండదని న్యాయమూర్తి చెప్పవచ్చు.

శ్రీ సుబ్బారావు: అది 22 వ సూత్రానికి విరుద్ధం కాదా?

శ్రీ దఫ్తారీ: నేను చెప్పవలసినది నివేదించాను ఇక న్యాయమూర్తి నిర్ణయించాలి.

బీహార్ ప్రభుత్వం తరఫున హాజరు అవుతున్న న్యాయవాది శ్రీ ఎస్. పి. వర్మ, పంజాబ్ ఉప అడ్వొకేట్—జనరల్ శ్రీ లక్ష్మణ్‌దాస్ కౌశల్ కూడా శ్రీ దఫ్తారీ వాదనతో ఏకీభవిస్తున్నట్లు చెప్పారు. తర్వాత నిర్బంధితుల తరఫున మొట్టమొదట వాదించిన మాజీ అటార్నీజనరల్ శ్రీ సెతల్వాడ్ శ్రీ దఫ్తారీ వాదానికి సమాధానం చెప్పడం ప్రారంభించారు.

ప్రపంచ జంతుశాస్త్ర మండలి మహాసభ

డాక్టర్ పంపాపతిరావు పయనం

తిరుపతి, ఆగస్టు 9—ఆగస్టు 20 నుండి 27 వరకూ వాషింగ్టన్‌లో జరుగనున్న అంతర్జాతీయ జంతుశాస్త్ర మండలి మహాసభలకు విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాలు డాక్టర్ కె. పంపాపతిరావు పాల్గొంటారు.

విశ్వవిద్యాలయ కళాశాల భౌతికశాస్త్ర ఆచార్యుడుగా డాక్టర్ జె. భీమసేన్‌చార్ నియుక్తులైనారు. వేదాంతశాస్త్ర రాడర్లుగా డాక్టర్ (శ్రీమతి) యస్. చిన్నకేశవన్, డాక్టర్ పి. నాగరాజరావు నియుక్తులైనారు. సంస్కృతభాష శాఖలో ఆచార్యుడుగా డాక్టర్ ఇ. ఆర్. కృష్ణశర్మ రాడర్లుగా డాక్టర్ వి. వరదాచారి, డాక్టర్ వి. సుబ్బారావు నియుక్తులైనారు.

అంతర్ కళాశాల పోటీల నిర్వహణ సంఘాలు

నాటక, సంగీత శాస్త్రాలలో పోటీలను నిర్వహించే నిమిత్తం విశ్వవిద్యాలయ సిండికేట్ ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘంలో రిజిస్ట్రారు శ్రీ యం. రామానుజరావునాయుడు (సమావేశకర్త), శ్రీ యం. ఎస్. ప్రకాశరావు శ్రీ ఎస్. భుజంగరావుశర్మ, శ్రీ డి. పశుపతి, శ్రీమతి టి. శారద.

ఆంగ్ల, తెలుగు, ఉర్దూ, తమిళ, హిందీ భాషలలో వ్యాసాల పోటీలను నిర్వహించే నిమిత్తం మరొక సంఘాన్ని నియమించారు. సభ్యులు:—ఆచార్య యం. వి. రామశర్మ, ఆచార్య పి. లక్ష్మీకాంతం, డాక్టర్ ఎస్. ఎస్. శర్మ (చి. టి. కళాశాల) కర్నూలు ఉస్మానియా ప్రిన్సిపాలు.

ఇదే విధంగా క్రీడోత్సవాలు నిర్వహణకు మరొక సంఘాన్ని నియమించడం జరిగింది. సభ్యులు:—విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాలు డాక్టర్ కె. పంపాపతిరావు (అధ్యక్షుడు), వ్యాయామ విద్యాశాఖ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ ఎం. ఎస్. శివశంకరయ్య, డాక్టర్ ఎస్. ఎస్. శర్మ (మదనపల్లి), శ్రీ ఎస్. రఘువాచారి (కడప), శ్రీ ఎస్. నాగయ్య (తిరుపతి ఆర్ట్సు కళాశాల), డాక్టర్ జె. పి. ధామన్ (మద్రాసు) శ్రీ సి. రామస్వామి, డాక్టర్ ఎల్. కె. గోవిందరాజులు, శ్రీ పి. రామచంద్రరావు, శ్రీ ఆర్. రామదాస్, శ్రీ గనాఖాన్. (మ. వి)

'క్విట్ ఇండియా' వార్షికోత్సవం

అమరవీరులకు శ్రద్ధాంజలి

బొంబాయి, ఆగస్టు 9—ప్రజాసోషలిస్టు పార్టీ బొంబాయి శాఖ నేడు '1942 విప్లవ దినోత్సవం' జరిపి, క్విట్ ఇండియా ఉద్యమ అమరవీరులకు జోహార్లు అర్పించింది.

నేటి ఉదయం పార్టీ నాయకులు లోకమాన్య తిలక్, వల్లభాయ్‌పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసిన సమయంలో పోలీసువద్ద గొప్ప జన సమూహం చేరింది. వారు తర్వాత నిశ్శబ్దంగా గోవాలియా టాంకు ఉత్సవంగా వెళ్లారు. 21 ఏండ్ల క్రిందట ఇచ్చట మహాత్మాగాంధీ నాయకత్వం క్రింద దేశనాయకులు బ్రిటిష్‌వారిని 'భారతదేశం నుండి వెళ్ళిపొండి' అని కోరారు.

ఉత్సవంలో మహాత్మాగాంధీ చిత్రపటాలను క్విట్‌ఇండియా ఉద్యమానికి చెందిన ఇతర నాయకుల చిత్రపటాలను ప్రదర్శించారు.

ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ ఎన్. జి. గోరే ఉత్సవానికి నాయకత్వం వహించారు. పార్టీ ప్రముఖులు శ్రీ ఎం. హారిస్, శ్రీ ఎం. ఆర్. దండావత్ శ్రీ బి. రాడ్ ప్రభృతులు ఉత్సవంలో పాల్గొన్నారు. గోవాలియా టాంకువద్ద స్మారకచిహ్నంకు పూలు పుష్పగుచ్ఛాలు సమర్పించారు.

ఆ తర్వాత శ్రీ గోరే ప్రసంగిస్తూ, 'క్విట్ ఇండియా' అని గాంధీజీ శంఖారావం వినిపించిన ఈ చారిత్రాత్మక స్థలంలో తగిన స్మారకచిహ్నం నిర్మించాలని చెప్పారు.

యువజన కాంగ్రెస్ ఉత్సవం

పాట్నా, ఆగస్టు 9-అమరవీరుల దినోత్సవాన్ని నేడు బీహార్ యువజన కాంగ్రెసువారు యువజనకాంగ్రెసు దినోత్సవంగా జరిపారు. ఈ సందర్భంలో సదాకత్ ఆశ్రమం నుండి (ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యాలయం) సచివాలయం ముందు అమరవీరుల స్మారక చిహ్నంవరకు ఉత్సవం నిర్వహించారు.

1942 ఆగస్టు 9 తేదీ ఆ స్థలంలో 7 గురు విద్యార్థులు పోలీసు కాల్పులకు బలిఅయిపోయారు.

విదేశీ దుష్పరిపాలన నుండి దేశరక్షణకు వారి కృతనిశ్చయాన్ని వెల్లడిస్తూ ఉత్సవంలో పాల్గొన్నవారు నినాదాలుచేశారు. అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు.

బీహార్ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు విప్లవ దినోత్సవ సమావేశం జరిపారు. ఆ తర్వాత అమర వీరుల స్మారక చిహ్నంవద్దకు వెళ్ళి పుష్పగుచ్ఛాలు సమర్పించారు.

సర్వోదయ మండలి శాఖ ఆరుగురు మధ్యపాన నిషేధ వరకుం కారి ప్రభాతఫేరీలు జరిపారు.

బీదల్లో కనీస జీవన ప్రమాణలోపం

శ్రీ శ్రీమన్నారాయణ్ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 9— భారతదేశంలోని బీదపట్టణాలకి కనీస జీవన ప్రమాణం నిశ్చయంలో ప్రభుత్వం తన విధ్యుక్త రక్షణ ఇవ్వలేకపోతున్నదు ఈ ప్రణాళికా విధ్వంసం ఆర్థిక వ్యవస్థ సార్థకం కాదని ప్రణాళికా మండలి సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ అన్నారు.

ప్రస్తుత మన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా దేశంలోని 60 శాతం జనాభా తమ కుటుంబాలకు నెలకు రూపాయికి ఆదాయం రు. 100 సంపాదించుకోలేకపోతున్నారని, కావున నాల్గవ ప్రణాళికలో జాతీయరాబడి పెంపు పెంచుకొని అర్ధులో బీద ప్రజల ఆర్థిక స్థితులు పెరిగే విధంగా చూడాలని వారన్నారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ పెరుగుతున్నపుడు తోటుగా బీద ప్రజల రాబడికూడా సమానంగా పెరిగేటట్లు ప్రణాళిక తీసుకోవాలని వారన్నారు.

రోటరీ క్లబ్ సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ శ్రీమన్నారాయణ్ ఇంకా ఈ క్రింది విధంగా అన్నారు. నాల్గవ ప్రణాళికలో సాంఘిక వ్యవస్థ పెంపును హెచ్చుగా పద్ధతులు చూపవలసి వుంది. ఇందుకు ప్రభుత్వ ఖర్చుల్నీ బీద ప్రజల ఆర్థికాభివృద్ధి దృష్ట్యా రూపొందించాలి. ఈ విధంగా ధనికులు, బీద ప్రజల మధ్య ఆర్థిక తేడా సమానంచేసేదే సామ్యవాద వ్యవస్థ స్థాపన కాదని వారన్నారు.

విదేశీ సహాయంతో 13.7 కోట్లడాలర్ల వృద్ధి

ఆర్థిక సహాయసంఘ దేశాల నూతన వాగ్దానాలపట్ల భారత ప్రభుత్వ హర్షం

ఢిల్లీ, ఆగస్టు 9—భారతదేశపు ప్రస్తుత ప్రణాళికలోని మూడవ సంవత్సరపు అభివృద్ధి కార్యక్రమాలకుగాను క్రొత్తగా 1370 లక్షల డాలర్ల ఆర్థిక సహాయాన్ని పెరిగిసుని భారత ఆర్థిక సహాయ సంఘ దేశాలు చేసిన వాగ్దానాన్ని హర్షకరమైనదని ఇక్కడి అధికారవర్గాలు భావిస్తున్నారు.

భారత అభివృద్ధి ప్రణాళికల పరిపుష్టికై సకాలంలో ఎక్కువ ఆర్థిక సహాయాన్ని చేయడానికై ఈ సంఘంలోని అన్ని దేశాలూ, సంస్థలూ ప్రశంసనీయుని కూడా వీరు ప్రశంసిస్తున్నారు.

అయినా భారతదేశం కోరి ఉండిన మొత్తం 2550 లక్షల డాలర్లకు ఇంకా 2030 లక్షల తక్కువ పడుతుందని, అది కూడా, ఈ సంవత్సరంలోగా ఈ సంఘంలోని దేశాలు, వెలుపల గల దేశాలు చేసే సహాయం వల్ల లభించగలదని ఆశింపవచ్చునని ఈ అధికారవర్గాల వారు భావిస్తున్నారు.

భారత అభివృద్ధి సహాయ సంఘ దేశాలు గతంలో వాషింగ్టన్‌లో 9150 లక్షల డాలర్ల సహాయం చేస్తామని వాగ్దానం చేశాయి. మొన్న వాషింగ్టన్‌లో జరిగిన సమావేశంలో దీన్ని 10520 లక్షల డాలర్లకు పెంచుతూ వాగ్దానాలు చేశారు.

నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో అమెరికా 3750 లక్షల డాలర్ల నుండి 4350 లక్షల డాలర్లకు తన వాగ్దానాన్ని పెంచింది. అలాగే పశ్చిమ జర్మనీ 65350 వేల నుండి 995 లక్షల డాలర్లకు, ఆస్ట్రియా 3850 వేల నుండి 70 లక్షల డాలర్లకూ, ఇటలీ 350 నుండి 450 లక్షల డాలర్లకు, జపాన్ 6 కోట్లనుండి 65 లక్షల డాలర్లకూ, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ అభివృద్ధి సంఘాలు సంయుక్తంగా తమ సహాయాన్ని 2150 లక్షల డాలర్లకు పెంచుతూ వాగ్దానాలు చేయడం జరిగింది.

ఇదిగాక ఈ సంఘంలోని దేశాలు ఋణాలు విడిగా చేసే సహాయం రూపంలోనూ ఇతర దేశాలనుండి వచ్చే సహాయం రూపంలోనూ ఇంకా ఒకటి కోటి డాలర్ల విదేశీ సహాయం లభించగలదని భారత ప్రభుత్వం భావిస్తూ ఉంది.

[illegible]

ఏ మూల లోకంలో ఏం జరిగినా ఇట్టే తెలిసిపోయే రోజులివి.

ప్రొద్దున్న పత్రికల్లో చదివినదాని సాయంత్రం దాకా గట్టిగా ఆ వార్త చెప్పడానికి వీలు లేదు.

ఆ మధ్యలో రేడియోలో విన్నదాని మరొకరు ఆ వార్తనే తలక్రిందులు చేసి మరో వార్త చెప్పవచ్చు.

అదేదో మనకు సంబంధించింది కానక్కర లేదు. మన ప్రాంతానికి, మన దేశానికి, మన ఖండానికి కూడా చెందినది కావలసిన పనిలేదు.

ఎక్కడ దయినా వార్త అనగానే కుతూహలం కలిగిస్తుంది.

అందుచేత ఆ సంగతులను వింత ఏకాగ్రంగా తెలిసినవార్తే అంత ఆధునికులుగానూ పరిగణితులవుతారు.

మరి లోకం రానురానూ చిన్నదై పోతూ ఉండడం వల్లనూ, ఎక్కడ ఏది జరిగినా వస్తుతః మనకు ప్రత్యక్షంగా కాకున్నా పరోక్షంగానైనా తగిలే ప్రభావం కానరావడంవల్లనూ ఈ వర్తమాన సమాచార సంగ్రహణకృత్యం అలవాటై పోయింది.

* * * *

ఇప్పుడు ఇరుగు పొరుగుల సంగతులనే గోరంతలు కొండంతలు చేసి చెప్పుకొని తెలిసినవారు తమ ఘనతను చాటుకుంటుంటే, వినేవారు తమ కుతూహలాన్ని తీర్చుకొనే వారు.

తిరిగే వీరు, యాత్రికులుగా కోటలల్ల వాచకులుగా మారిపోయేవారు.

అలాంటిది రాను రాను అది ఊరికి ప్రాంతానికి దేశానికి ప్రాకి ఇప్పుడు నలుగడలనూ తన పరిధిలోనికి తెక్కుంటు ది.

ఏది ఎప్పుడు ఏ జరిగినా, ఏ సిద్ధుడో, ఏ పన్యాసో అలా దారినపడివస్తే, ఎవరో కొన్ని సంగతులలో తెలుసుకోవచ్చునని చెప్పుట చీకటే చేతుకొని కొందరు గేట్లు సిద్ధముఖంగా తుండిన రోజులు పోయినవి.

"ఏ యే దేశములన్ వసించితిరి" అని ప్రారంభించి, ఆయా చోట్ల నున్న చిత్ర విచిత్రాలనూ, స్వతాణ భిన్న సంప్రదాయాలనూ విని సంబరపడి పొగడ సమయం ఆ ఆట్ల అందరికీ అంతసులువుగా ఆ నాళ్లలో లభించేది కాదు.

ఇప్పుడదంతా మారిపోయింది.

* * * *

ప్రాగ పత్రికలూ, రేడియోలూ వచ్చిన తరువాత ఆ పని చారణంతా మన ముంగిట నిలబడి తలుపులు తట్టి పిలుస్తూ వుండేను!

మరి సహజంగా కుతూహలాత్ములు లేత్తు కొన వారు గబగబా వాటిని కళ్ళతోనే, చెవులతోనే మింగివేస్తూ ఉండిరి!

అయితే ఇంకా చదువు రానివారు నిర్ధనులు రేడియో కొనలేనివారు! గనుక, రేడియోలంటేనే పైకొన్న గడనలకు చెప్పినంత చౌకగా లేవుగనుక, ఆ ధరలకే కొనలేని మంది ఆయనా అంతటా ప్రచారం గనుక పూర్తిగా వీటి ప్రయోజనాలు వ్యాప్తి జరగడం లేదు.

కానీ కొందరు చదివిన వాళ్ళు విన్నవన్నీ నలుగురకు చెప్పడమే పనిగా పెట్టుకొని తిరగడమూ అటువంటి కలదు.

అలాంటి వారి ద్వారా వ్యాపించే వార్తలు కొన్ని రంగు పులుముకొని, కొంత సుగంధాల అలదుకొని, ఇంకొంచెం విస్తరించి వెలికి రావడమూ కలదు. ఒక నోటినుంచి మరొక నోటికి మారేగానే వాని రూపురేఖలు మారిపోవడం మాట కున్న దౌర్బల్యం.

* * * *

ఏమైనా ఎలాగైనా నేటి లోకవృత్త పరివ్యాప్తి బాగా పెరిగినట్టే కనిపిస్తుందంటే కాదనలేం. ఉబ్బల్సార్ ప్రాంతంలోని కొండల్లో నివసిస్తున్న భారత చోక్రాగెరిదరి గుహల్లో నివసిస్తున్న చక్రవర్తులు కూడా వార్తల విషయంలో చాలా తాజా తాజాగా ఉంటున్నారట.

వాళ్ళ చేతుల్లో పడి అప్పించుకొని వచ్చిన ధనీరాం అనే అతని మాటల ప్రకారం వాళ్ళదగ్గర ట్రాన్సిస్టర్ రేడియోలు ఉన్నాయట.

వార్తాపత్రికలు కొన్ని వారికి వస్తాయట.

డబ్బాలలో నిల్వచేసిన ఆహార పదార్థాలను వారు వాడుతూంటారట — అంటే ఆశ్చర్యం వేయకుండా ఉండగలదా!

అలాగే ధూరావు జాడలు విధిగా వినిఫయి తలగా నడుపుకొంటున్నారన్నా వింతపడవలసిన పనిలేదు.

అలాంటివేపోకాక, వార్తల విషయంలో ఇలా ఆ ప్రాచీన మహా కళను అభ్యసిస్తూ, లోకాన్ని శాసించగలమనుకొనే సాహసిక తస్కరచక్రవర్తులు కుతూహలం కనబరుస్తున్నారంటే కాస్త అచ్చెరుపాటు కలుగుతుంది.

* * * *

అయినా కాలమహిమ ఎంతో కొంత అందరినీ ప్రభావితం చేయక మానదేమో మరి!

అలా అనుకోడానికి కొన్ని తాజా విరుద్ధ వార్తలూ వింటూంటాం.

హైదరాబాదు ప్రాంతంలోనే గాంధీ పేరు వినని గ్రామస్థులు కొందరున్నారని ఈ మధ్యనే సర్వేచేసిన వారు ప్రకటించినట్లున్నారు.

జనం ఎంత రేడియోఉన్నా, దానిలో పాటల పెట్టగానే పరిగెడుతూ, వార్తా ప్రసార యంత్రంగా భావించటం లేదట.

ముఖ్యంగా జనం వినోదానికే వాటిని వినేవాటన్నే నమ్మకం కనబరుస్తున్నారట.

పోనీ వారలా కొంతే అలాగే కొంత సమాచారం అందించే వెరపులేవో చూడవలసిందే ననిపిస్తుంది.

అక్కడేమో పాత కాలంలో దారులుకొట్టే దొరతనం నెరపే వారేమో అలా ఉంటే, మన తోడివారిలా వార్తాదూరులై ఉంటున్నారంటే మనకు కష్టంగానే ఉంటుంది.

పత్రికలు నిరక్షరాస్యులకు వినిపించే కేంద్రాలూ ఆపై కొన్ని పెంచడం అంత అసాధ్యం కాదేమో!

అలాగే వార్తలు వినేవా చేసే పద్ధతులూ ఏవో ఉండనే ఉండి, వెదకితే దొరకనే దొరుకుతాయేమో!

ఈ కాలంలో ఏమీ ఎరగకుండా బ్రతికే వారి నలా వదిలితే, ఏ పైనలుగురో నాగరకులమైనా మని రొమ్ము విరుచుకొని తిరగడం ఏం బాగుంటుంది?

—విశ్వం.

క్రీడాలోకం

వార్విక్ షయరుపై వెస్టు ఇండీస్ గెలుపు

గ్రిఫిత్ బౌలింగ్ ప్రజ్ఞ

బర్మింగ్‌హామ్, ఆగస్టు 10—ప్రారంభ ఆటగాడు, వార్నర్, మైకెన్సిల్‌లు పట్టుదలతో ఆడినప్పటికీ వెస్టుఇండీస్ చేతుల్లో తమజట్టుకు ఓటమిని నివారించుకోలేక పోయినందున వెస్టు ఇండీస్ జట్టు నేడు 7 వికెట్ల తేడాతో మంచి విజయాన్ని పొంద గలిగారు.

మైకెన్సిల్ (68) వార్నర్ (23) బార్బర్ (40) లు విలుకడతో పోరాడి చెంగి పోయాక వార్విక్‌షయరు ఇతర ఆటగాళ్ళు వెస్టుఇండీస్ బౌలింగ్ ధాటికి తట్టుకోలేక తొందరగా అవుటు అయ్యారు. వెస్టుఇండీస్ ఆటగాడు గ్రిఫిత్ అందరికన్నా సామర్థ్యంగా బౌలుచేసి 49 పరుగులకు 6 వికెట్లను పడ్డ పరచాడు.

వెస్టుఇండీస్ జట్టు 2వ ఇన్నింగులో సర్వ్ 47, ఆర్. కన్హై అవుటుకాక 50, జి. సోబర్సు అవుటుకాక 18 పరుగులు సంపాదించారు.

స్కోరు:—వార్విక్‌షయరు 210 మరియు 187. వెస్టుఇండీస్ 370, మరియు 8 వికెట్లకు 133 (డిక్లేర్డు)

ఎం. సి. సి. కి బహుశా కౌడ్రె నాయకత్వం

లండన్, ఆగస్టు 10—రాబోవు జనవరి ఫిబ్రవరి మాసాలలో భారతదేశమందు పర్యటించే యం. సి. సి. జట్టుకు కాలిన్ కౌడ్రె బహుశా నాయకుడు కావచ్చును.

ఆయన భార్య అనారోగ్యంగా ఉండటంవల్ల ఇంకా నిర్ణయమై ఆయన తన నిశిత ఆమోదం ఇంకా తెలుపవలసివున్నాడు. భారతదేశ పర్యటనకు పోనుకోడం తనకు అత్యంత ఇష్టమేనని, కాని వైద్యుడు తన సతి ఆరోగ్యం విషయమై ధైర్యం తెలిపితే అందుకు ఒప్పుకోడానికి వేరే అభ్యంతరం లేదన్నట్టు చెప్పాడు.

యం. యు. సి. రజతోత్సవ ఫుట్‌బాల్

8 బయటి ఊర్ల జట్లు పోటీ చేస్తాయి

మద్రాసు, ఆగస్టు 10—వేడుకగా ప్రారంభమైన మద్రాసు యునైటెడ్ క్లబ్ రజతోత్సవ ఫుట్‌బాల్ పోటీలో 8 బయటిఊర్ల జట్లులు పాల్గొంటున్నవి.

వాటిలో ముఖ్యమైనవి: సింహళంనుండి కొళంబో మునిసిపల్ క్రిశ్చియన్ క్లబ్, బెంగుళూరునుండి యం. ఇ. జి. జట్టు, మైసూరు రాష్ట్ర పోలీసు జట్టు (బెంగుళూరు), హైదరాబాదునుండి ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు.

ప్రారంభదిన పోటీలో యం. యు. సి. జట్టు పోటీనుండి విరమించుకొన్నందున విక్టోరీ జట్టుకు పోటీ ఆడవలసిన నిమిత్తం లేనే విజయం సిద్ధించింది.

మొత్తం మీద 25 జట్లు పోటీ చేస్తున్న ఈ టోర్నమెంటుకు దరఖాస్తులు పెట్టిన వన్ని బయటఊర్ల జట్టుకు ప్రత్యేక అధికృత లభించబడి ఉన్నది.

సెమిఫైనలుకు లాల్ చేరిక

గ్లాస్గో న్యూయార్కు, ఆగస్టు 10—ఇక్కడ జాతీయ అంతర్జాతీయ చెస్సు పోటీలో నేడు భారత ఆటగాడు ప్రేమ్‌జిత్‌లాల్, ఫిట్జుగిబ్బన్‌ను ఓడించి సెమిఫైనలు చేరుకున్నాడు. ఫిట్జుగిబ్బన్ పొలిసెట్టులో ఉభయులూ 3 గేములను గెలిచిన సమయంలో పోటీనుండి ఉపసంహరించుకున్నాడు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 10—

వెండి 1 కిలోగ్రాము రు. 235—00
చిల్లర ధర
10 గ్రాములు రు. 2—40

మానె ధరలు

పోసారు పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా
పెసర పంట రు. 76—00
జొన్న రు. 77—00
మొలకలు రు. 79—00
పేరుపెట్టి వాటి ఒక క్వింటాల్
... రు. 181—00
1964 జనవరి వాయిదా రు. 171—00
(వామకం)
ఆముదం బజారు రేటు, తెరవబ్బాటు పరకు, మద్రాసువద్ద క్వింటాల్ చిల్లర ధర రు. 143—00
నేలం కమలము హంసమార్కు
16-6 కిలోగ్రాముల డబ్బా 1 కి రు. 26—00
కొబ్బరిమాటె ఒక టిన్ను 16—06
కిలోగ్రాముల డబ్బా వన్నెతోసహా
ఎస్. ఎస్. రు. 48—00
రాజా, ఆరంజ్ రు. 47—25
... 72 కిలోగ్రాముల బస్తా
... రకం రు. 30—37

న్యూయార్కు వత్తిధర

(క్వింటాలు)

న్యూయార్కు, ఆగస్టు 9—
పేటి ప్రారంభ ధర 33—00
పేటి ముగింపు ధర 33—16

కాంగ్రెస్ ప్రత్యేక సభ తీర్మానం ఉపసంహరణ

నెహ్రూ విజ్ఞప్తికి మిశ్రా మన్నన: అధ్యక్షుడిపై అబీద్ ఆలీ విమర్శ

డిల్లీ, ఆగస్టు 10—

నిన్న ఇచ్చటి అఖిలభారత కాంగ్రెస్ రహస్య సమావేశంలో 7 గంటల చర్చ తర్వాత, సంస్థకు సంబంధించిన బలహీనతల నిర్మూలనకు చర్యలు సిఫారస్‌చేసే నిమిత్తం ఒక సంఘం నియమించాలని కోరుతున్న తీర్మానాన్ని ప్రధాని నెహ్రూ సూచనపై ఉపసంహరించుకోవడం జరిగింది.

ఇటీవలి ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి దృష్ట్యా పై తీర్మానాన్ని చర్చించే నిమిత్తం, కేంద్ర మాజీ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నాయకత్వం క్రింద 84 మంది సభ్యులు కొత్తపై రహస్య సమావేశం ఏర్పాటుచేశారు. ఉప ఎన్నికలలో ఓటమి, పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని సంస్థ పట్ల విశ్వాస విధేయతా లోపాన్ని వెల్లడిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

చర్చలో పాల్గొన్న సభ్యులలో చాలమంది తీర్మానంతో మౌలికంగా ఏకీభవించారు. కాని విచారణ మార్గాలను గురించి మాత్రం కొందరు విభేదాలు ప్రకటించారు.

ప్రధాని నెహ్రూ విన టీ కార్యక్రమం చివరన చర్చలో పాల్గొంటూ, తీర్మానం ఉపసంహరించుకోవాలని ప్రత్యేక సమావేశం కోరినవారి తరపున ఇద్దరు ప్రతినిధులను లోగడ శ్రీ గుల్జారిలాల్ నందా అధ్యక్షత క్రింద నియమించిన విచారణ సంఘంలో చేర్చుకోవాలని సూచించారు.

శ్రీ నెహ్రూ ఇలా ఉపన్యసించారు:

ఇటీవలి ఉపఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ సంస్థలోని లోపాలను సవిపెట్టే విషయం ఒక సంఘం నియమించడం ద్వారా కార్యవర్గం సముచితమైన చర్యలు తీసుకున్నది. కాంగ్రెస్ అధ్యక్షుడు విచారణ సంఘం నియమించినమీదట శ్రీ మిశ్రా ప్రతిపాదించిన తీర్మానం అనవసరమని భావిస్తున్నాను.

వివిధదశలవారీ తీర్మానం విక్రమంగా లేదని సూచించడం జరిగింది. కాని అఖిలభారత కాంగ్రెస్ సమావేశం ఏర్పాటుచేసి స్వేచ్ఛగా నిర్మొగమాటంగా చర్చించడం సత్యంగా ఉంటుందని కార్యవర్గం భావించింది. 7 గురు సభ్యులతో లోగడ నియమించిన విచారణ సంఘంలో, ప్రత్యేక సమావేశం కోరినవారినుండి ఇద్దరిని చేర్చు కోవచ్చు.

కాంగ్రెసువాదులకు సలహా

ప్రజాస్వామ్యం, ప్రజాస్వామిక ప్రభుత్వ విషయంలో ప్రజాస్వామిక ప్రభుత్వం ఉత్తమ పద్ధతి ప్రభుత్వంకాదు. కాని అదిస్తున్న పద్ధతులలో అది ఉత్తమమైనది. ప్రజాజీవిత విధానానికి ప్రజాస్వామ్యం ప్రతిబింబం. కాంగ్రెసువాదులు మారుతున్న ఆధునిక ప్రపంచంతో సర్దుబాటు కావాలి. వెనుకపడుతున్నవారు కొందరు ఉన్నారు. ఇప్పటికీ వారు పాత జీవిత విధానాలను గురించి మాట్లాడుతుంటారు. కాంగ్రెస్ ఎల్లప్పుడు చైతన్యవంతమైన శక్తిగా ఉంటున్నది. మారుతున్న కాలంతో బాటు సర్దుబాటు కావడం అందుకు కారణం.

కాంగ్రెస్‌లో ముఠాలు కొత్తకాదు

స్వాతంత్ర్యసిద్ధికి పూర్వపు రోజుల్లో కూడా కాంగ్రెస్‌లో ముఠాలు ఉండేవి. కాని స్వాతంత్ర్యసిద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పుడు సంస్థలో విద్వేషాలు ముఠాలు పెచ్చు పెరిగినవి. ఇది వాంఛనీయమైన విషయం కాదు.

ఇటీవలి ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమికి ప్రత్యేక ప్రాధాన్యంలేదు. అవి కాంగ్రెస్ విధానాలు కార్యక్రమంపై (ప్రజల) తీర్పు కాదని నా దృఢఅభిప్రాయం. అవి ప్రతిపక్షాలు ఏకమైనవి. అధికారంకోసం వాటిమధ్య కూడా పెనుగులాట జరిగింది. అధికారంకోసం ప్రయత్నించడం మంచిదికాదు. అధికార వ్యామోహాన్ని విద్వేషం తగ్గించుకోడానికి ప్రయత్నించాలని గాంధిజీ ప్రబోధించారు. అధికారంకోసం పెనుగులాటలో అర్హులైన వ్యక్తులు మరుగుపడిపోయి, అనుచితమైన వారు ముందుకు వస్తారు.

కాంగ్రెసును ఓడించేందుకు ప్రతిపక్షాలు ఏకమైనవి. అనేక విషయాలలో వారిలో వారికి భేదాలు ఉన్నవి. కాని కాంగ్రెస్‌తో పోరాడే నిమిత్తం వారు ఏకమైనారు. కాంగ్రెస్ అవినీతికరమైన సంస్థ అని వారు ఏకగ్రీవంగా పేర్కొంటున్నారు. ఇది గుణసంపద లేమిని ఘోషిస్తుంది. కాంగ్రెస్ నాయకులలో దాదాపు అందరూ అవినీతిపరులు అయినట్లు చెప్పడం సబబుకాదు.

లక్ష్యసాధనకు కృతనిశ్చయం

అంతర్జాతీయ పరిస్థితి మారుతున్నది. ప్రపంచ భూగోళపటం క్రమేపీ మారుతున్నది. భారతదేశం ఏ రాజ్యకూటమికి చెందకుండా తటస్థ్య విధానం అనుసరిస్తున్నది. మనకు కీడుచేయని అన్ని దేశాలతో మనం స్నేహంగా ఉంటున్నాము.

మన లక్ష్యం సోషలిజం. మనం ధైర్యంగా ఆ లక్ష్యాన్ని అంటిపెట్టుకొని ఉండాలి. మన ఆలోచనలు స్పష్టంగా ఉండాలి. సోషలిస్టు లక్ష్య సాధనకు కృతనిశ్చయం ఉండాలి. లక్ష్యసాధన మార్గాలు, పద్ధతులు నిస్సందేహంగా కష్టంతో కూడినవి. కాని మనం మనఃపూర్వకంగా అందుకోసం కృషి చేయాలి. ఇప్పటికీ కాంగ్రెసు చైతన్యవిలసితమైన శక్తి అని, చాలకాలంపాటు అలాగే ఉంటుందని నా విశ్వాసం.

దీపస్తంభం అయిన కాంగ్రెసు అభ్యర్థిగా గెలుపు పొందగల రోజులు ఒకప్పుడు ఉండినవి. కాని ఇప్పుడు కాలం మారింది. కాలం అవసరాల ప్రకారం మనం సర్దుబాటు కావలసి ఉన్నది.

శ్రీ నెహ్రూ తన ఉపన్యాసం ముగిస్తూ, ప్రతిపాదకుడు తన తీర్మానం ఉపసంహరించుకోవాలన్న విజ్ఞప్తిచేస్తూ ప్రత్యేక సమావేశం కోరిన వారినుండి ఇద్దరిని కాంగ్రెసు అధ్యక్షుడు విచారణ సంఘంలో చేర్చవచ్చునని సూచించారు.

అందుమీదట శ్రీ నెహ్రూ అభిప్రాయాన్ని మన్నిస్తూ, ప్రతిపాదకుడు సభవారి అనుమతితో తీర్మానం ఉపసంహరించుకున్నారు.

సభ్యులను కలవరపరుస్తున్న విషయాలు

అధికారయుత ప్రకటన ప్రకారం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య తన ప్రారంభోపన్యాసంలో, 84 గురు సభ్యుల అభిమతాన్ని మన్నించి ఈ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ఆ తర్వాత శ్రీ మిశ్రా తన తీర్మానం ప్రతిపాదిస్తూ, ఉపఎన్నికలలో కాంగ్రెసు ఓటమును గురించి సభ్యులు ఆందోళన పడటం లేదని, కాంగ్రెసులోని దోరణులకు వారు కలత చెందుతున్నారని, వాటిపై గట్టి చర్య అవసరమని పేర్కొన్నారు. క్రమశిక్షణా రాహిత్యం పార్టీ విధానాల పట్ల విశ్వాసం దీక్ష లోపంవల్ల కాంగ్రెసు బలహీనంగా ఉన్నట్లు ఉపఎన్నికల ద్వారా వెల్లడి అయిందని చెప్పారు.

మంత్రిపదవుల్లో ఉన్న పార్టీ పెద్దలు వైదొలగి పూర్తిగా పార్టీ కార్యక్రమం చేపట్టాలని సూచించినందుకు శ్రీ కామరాజ్‌ను అభినందించారు.

శ్రీమతి రేణుకారే (పశ్చిమ బెంగాల్) తీర్మానాన్ని బలపరుస్తూ, కాంగ్రెసు విధానాలలో లోపం లేదని చెబుతూ, కాని వాటిని సముచితంగా అమలు జరపాలని కోరారు. శిక్షణ పొందిన కార్యకర్తలదళం ఏర్పాటు చేయాలని సూచిస్తూ అప్పుడు మాత్రమే ప్రజలకు చక్కగా విషయాలు తెలియ చెప్పడం జరుగుతుందని అన్నారు. శ్రీ కామరాజ్ సూచనను హర్షించారు.

శ్రీ విభూతి మిశ్రా (బీహార్): విధానాల నిర్ణయం అమలులో ప్రభుత్వం కాంగ్రెసు కార్యకర్తలను విశ్వాసపాత్రులుగా పరిగణించాలని పట్టుదల చూపారు.

శ్రీ దేవకీనందన్ నారాయణ (మహారాష్ట్ర) ఉపఎన్నికల ఓటమికి సంస్థలోని బలహీనత, కార్యకర్తల లోటు కారణమని పేర్కొన్నారు.

శ్రీ పి. ఎం. స్టీఫెన్ (కేరళ) కాంగ్రెసు సందేశాన్ని ప్రజల వద్దకు తీసుకునిపోయే నిమిత్తం శిక్షితులైన కార్యకర్తల దళం ఉండాలని చెప్పారు.

శ్రీ షా మహమ్మద్ ఉమయార్ (బీహార్): ఫలంగారు కూడదని, ఉపఎన్నికలలో పరాజయాలకు ప్రాధాన్యం ఇవ్వరాదని అన్నారు.

శ్రీ కన్హైలాల్‌ఖడివాలా (మధ్యప్రదేశ్): పరాజయాలకు అనుచితమైన అభ్యర్థుల నిర్ణయం కారణమని చెప్పారు. కార్యకర్తలకు ఉత్సాహం కలిగించే విధంగా స్థానిక అభ్యర్థులను సాధారణంగా నిర్ణయించాలని కోరారు.

కాంగ్రెస్ వ్యవస్థలో మార్పు

శ్రీ కాళీముఖర్జీ (పశ్చిమబెంగాలు): ప్రస్తుత సోషలిస్టు విధానానికి అనుగుణంగా కాంగ్రెసు వ్యవస్థను మార్పుచేయవచ్చునని సూచించారు.

శ్రీ జోకింలాల్ (మైసూరు): కమ్యూనిస్టు ప్రమాదం దృష్ట్యా పార్టీలో క్రమశిక్షణ ఐకమత్యం వృద్ధి కావాలని కోరారు. కాంగ్రెస్ పునాదిని గట్టిపరచాలని పట్టుదలగా చెప్పారు.

శ్రీ మాధవ్‌లాల్‌షా (గుజరాత్): కాంగ్రెస్ విధానాలను గురించి ప్రజల్లో ముమ్మరంగా ప్రచారం చేయాలని కోరారు. అందుకు శిక్షితులైన కార్యకర్తల దళం కావాలని అన్నారు.

అజాద్‌కు శృంగభంగం

శ్రీ భగవత్‌ఝా అజాద్ (బీహార్): ప్రత్యేక సమావేశం కావాలని కోరిన వారిని నిశితంగా విమర్శిస్తూ, వారు అలా కోరడం సమర్థనీయం కాదని, ఉపఎన్నికలలో ఓటమి కాంగ్రెసు సంస్థ బలహీన పడినట్లు సూచించలేదని పేర్కొన్నారు.

అంతట సభ్యులు ఒక్కుమ్మడిగా 'కాదు—కాదు' అని కేకలు వేయడంతో శ్రీ అజాద్ కూర్చోవలసి వచ్చింది.

మాజీ ఉపమంత్రి ఆవేదన

శ్రీ అబిద్‌ఆలీ (మహారాష్ట్ర): కాంగ్రెసు బలహీనపడలేదని, కాంగ్రెసు వాదుల శేముషీ సంపదను సక్రమంగా వినియోగించడం లేదని అన్నారు. మంత్రుల పదవీ కాలానికి 10 ఏండ్లు పరిమితి విధించాలని సూచించారు. శ్రీ అబిద్ ఆలీ కేంద్ర మాజీ ఉపమంత్రి.

1947 లో నిరుపేదలుగా ఉండిన కాంగ్రెస్ వారు ఇప్పుడు కోటీశ్వరులు కావడం కాంగ్రెస్ ప్రఖ్యాతి తగ్గుదలకు ఒక కారణమని ఇండోర్‌లో చెప్పినందుకు, బహిరంగంగా అలాంటి విషయాలు మరికొన్ని చెప్పినందుకు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను శ్రీ అబిద్‌ఆలీ గట్టిగా విమర్శించారు.

శ్రీమతి సావిత్రినిగం (ఉత్తరప్రదేశ్) శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులు కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ కార్యక్రమం కోసం వారి వేతనాలలో సగం విరాళంగా యివ్వాలని సూచించారు.

శ్రీ డి. పి. శర్మ (పంజాబ్) కాంగ్రెసు విధానాల తరఫున సక్రమ ప్రచారానికి ఏర్పాట్లు చేయాలని కోరారు.

శ్రీ తులసీదాస్‌జాదవ్ (మహారాష్ట్ర) ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఓటమికి కాంగ్రెస్ విధానాల లోపం కారణం కాదని, కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఏకం కావడం కారణమని పేర్కొన్నారు.

సిన్హా సవరణ

శ్రీ బి. కె. పి. సిన్హా (బీహార్) తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదిస్తూ, కాంగ్రెస్ కార్యవర్గం నియమించిన విచారణ సంఘం పరిశీలించవలసిన విషయాలు, తీర్మానంలో కోరిన విచారణ సంఘం పరిశీలించే విషయాలు ఒకటేనని, కాకపోతే కొత్తగా కోరిన సంఘం పరిశీలించే విషయాలలో సంస్థకు సంబంధించిన ప్రశ్న కూడా చేర్చారని అన్నారు. ఈ రెండు సంఘాలు రెండు విభిన్న నివేదికలు సమర్పించడం వల్ల చిక్కులు ఏర్పడ వచ్చును కాబట్టి, శ్రీ మిశ్రా తన తీర్మానం ఉపసంహరించుకొని సవరణను ఆమోదించాలని కోరారు.

సేత్‌గోవిందదాస్ (మధ్యప్రదేశ్) నేడు దేశంలో కాంగ్రెసు ఒక్కటే రాజకీయ సంస్థ అని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెసును ఎదుర్కొంటున్న చిక్కుల పరిష్కారానికి శ్రీ నెహ్రూ స్వయంగా పరిస్థితిని అదుపులోకి తెచ్చి కాంగ్రెసు సంస్థ నిర్వహణకుగాను ప్రతి రాష్ట్రంలో తనకు విశ్వాసపాత్రుడైన వ్యక్తిని నియమించడం ఒక్కటే మార్గమని వివరించారు.

శ్రీ బనార్సిదాస్ (ఉత్తరప్రదేశ్) ఎన్నికలకు అభ్యర్థులను ప్రతిభనుబట్టి నిర్ణయించాలని కోరారు. సంస్థ పునాదిని బలపర్చవలెనని కూడా చెప్పారు.

శ్రీ జగదీశ్‌ప్రసాద్ (ఉత్తరప్రదేశ్) అమ్రోహా ఉపఎన్నికలలో కాంగ్రెసు ప్రచారానికి మంచి కార్యకర్తలు లేకపోయినట్లు చెప్పారు. ప్రత్యర్థి తరపున పనిచేసిన గాంధీ ఆశ్రమ కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని గొప్ప దీక్షతో సాగించినట్లు చెప్పారు.

విచారణ కృషి వివరణ

తర్వాత విచారణ సంఘ అధ్యక్షుడు శ్రీ గుల్జారిలాల్‌నందా ఇంతవరకు విచారణ సంఘ కృషిని సంగ్రహంగా వివరించారు. ఈ సంఘం 3 జట్లుగా చీలిపోయి అమ్రోహా, ఫరూకాబాద్ రాజ్‌కోట ఉపఎన్నికలలో కాంగ్రెస్ ఓటమిని గురించి కొన్ని ఇతర రాష్ట్రాలలో సంభవించిన పరాజయాలను గురించి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ మరుసటి సమావేశానికి విచారణ సంఘ నివేదిక లభించగలదని భావిస్తున్నట్లు చెప్పారు.

శ్రీ ఎస్. యం. అన్వార్ (మద్రాసు) సభ్యులు కొంత ఆత్మశోధన చేసుకోవాలని కోరారు.

శ్రీ కామరాజ్ సూచన

(1 వ పేజీ తరువాయి)

దేశ పరిపాలన వ్యవస్థ ఏమాత్రం నీరసపడకుండా జాగ్రత్త పడవలసిఉన్నందున పరిస్థితులను సమగ్రంగా సమన్వయము నొనర్చుకొని శ్రీ నెహ్రూ ప్రధాని పదవికి రాజీనామా చేయరాదని కాంగ్రెసు కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

చాలమంది రాష్ట్ర ముఖ్య మంత్రులూ కేంద్ర మంత్రులూ కూడా సంస్థను పటిష్ఠం చేసే కృషిలో నిమగ్నం కాగలిగేందుకు ఈ సూచన ప్రకారం స్వచ్ఛందంగా తమ మంత్రి పదవులకు రాజీనామా అర్పించటానికి సంసిద్ధత చూపారు.

వీరి రాజీనామాల విషయంలో తుది నిర్ణయం తీసుకోవలసిందిగా ప్రధాని నెహ్రూను కార్యవర్గం కోరింది.

మంత్రులు పదవులను వదులుకొన్నందున దేశంలో కొత్త వాతావరణం ఏర్పడగలదు. ఈ రాజీనామాల తర్వాత సంస్థను పునరుజ్జీవితంచేసి పటిష్ఠం చేయగల కార్యక్రమాన్ని కాంగ్రెసు అవలంబించవలసి ఉన్నది. అట్టి కార్యక్రమం ఒకటి సుదీర్ఘంగా ఆలోచించి తయారు చేసుకోవలసి ఉన్నది. ఈ విషయంలో సత్వర చర్యలు తీసుకొనేందుకు కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది.

నెహ్రూచే బాధ్యత స్వీకారం

"మా అందరి సౌభ్రాతృత్వంలో నాకుగల విశ్వాసంతో భారత ప్రజానీక సౌహార్దంపట్ల నమ్మకంతో శ్రీ కామరాజ్ నాడార్ సూచనను ఆచరణలో పెట్టవలసిన బాధ్యతను నేను స్వీకరిస్తున్నాను" అని ప్రధాని నెహ్రూ కాంగ్రెసు సమావేశంలో ప్రకటించారు.

"కాంగ్రెసుచేసిన తీర్మానమూ, సభ్యుల ప్రసంగాలూ కూడా నన్ను ఆందోళనపరిచి కదలించి వైచినవి. నాకుగల సుగుణా లేవో నేను ఎరుగుదును. నాలో నిరస గుణాలు కూడా నాకు తెలుసును. మీరు నాపై ఇప్పుడు పెడుతున్న ఇంతటి మహా భారాన్ని ఏ ఒక్క వ్యక్తీ భరించగలడని నేను అనుకోను. కాని ఈ బాధ్యత నుండి తప్పించుకోటం ఎలాగో కూడా నాకు తెలియటం లేదు. అందుచేత మీ అందరి సౌభ్రాతృతతో భారత ప్రజలకు నాయందుగల ఆదరణలో విశ్వాసముంచి ఈ భారం వహిస్తున్నాను" అని నెహ్రూ అన్నారు.

ఈ తీర్మాన పరిణామాలు చాల దూరం పోగలవని నెహ్రూ అన్నారు. "కాంగ్రెసు నికటకాలంలో రెండు మహా బాధ్యతలను, దేశ పరిపాలన బాధ్యతను, నవ్య నిర్మాణ బాధ్యతను కూడ వహిస్తున్నది. ఈ రెంటిలో ఏ ఒక్కదాని గురుతర స్వభావాన్ని కూడా తగ్గించి చెప్పటం సరికాదు. రెండూ అవినాభావ సంబంధం కల కృషి విభాగాలే" అని నెహ్రూ వర్ణించారు.

ప్రభుత్వ పరిపాలన సమర్థనీయంగా నిర్వహించటంలో కల కష్టాలను వివరిస్తూ, "ఎప్పుడైనా పరిపాలన నిర్వహణ కష్టాలతో కూడిన పనే అందులో ఈనాడు ఇంటా బయటా కూడా తీవ్రమైన సమస్యలు అలముకొనివున్న సమయంలో ఈ పని మరింత కష్టంగా తయారయింది" అని నెహ్రూ తెలిపారు.

కాంగ్రెసు వ్యతిరేక పక్షాలు వ్యవహరిస్తున్న విధానాలను నెహ్రూ తీవ్రంగా విమర్శించారు. వీరికి తర తమ విచక్షణాశక్తి పూర్తిగా నశించినదని, కేవలం కాంగ్రెసుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వివాదాలు చేయటం మాత్రమే వీరికి లక్ష్యంగా తయారైందని, కేవలం బాధ్యతారహితంగా విచ్చలవిడిగా వీరు ప్రవర్తించటం చూస్తే నాకు చాల బాధ కలుగుతున్నది. ఒక్కొక్కప్పుడు దేశంలోని కొన్ని ముఠాలు, కొన్ని పార్టీలు నీచ అసభ్య ప్రవర్తనలకు కూడా దిగుతున్నారు అని నెహ్రూ అన్నారు.

రాష్ట్రకాంగ్రెసు ఎన్నికలు నిజాయితీతో నిర్వహిస్తాం

ఎట్టి అపవాదూ రానీయమని గుంటూరు ఎన్నికోద్యోగి వెల్లడి

(ఆం. ప్ర. ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 10—

"రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలలో జిల్లా ఎన్నికోద్యోగులముగా వ్యవహరిస్తున్న నేనూ, నా స్నేహితు లందరమూ కూడా ఎన్నికలు న్యాయంగా, స్వేచ్ఛగా జరిగేటట్లు చూస్తాం. కాంగ్రెసు కీర్తికి మచ్చతెచ్చే ఎట్టి సంఘటనను కూడా జరగనీయం" అని గుంటూరుజిల్లా ఎన్నికోద్యోగి శ్రీ హెచ్.ఎస్.కౌశల్ చెప్పారు.

"ఆగస్టు 8 వ తేదీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో 'రాష్ట్ర కాంగ్రెసును రద్దు చేస్తారా' అన్న శీర్షిక క్రింద పడ్డ ఒక వార్తలో రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికోద్యోగి, ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన జిల్లా ఎన్నికోద్యోగుల నిజాయితీని న్యాయబుద్ధిని శంకిస్తూ ఒక ప్రకటన చేశారు.

ఆంధ్ర కాంగ్రెసు నాయకులు కొందరు అసలే అంతంతగా ఉన్న రాష్ట్ర కాంగ్రెసు పరిస్థితులను మరింత అధ్వాన్నంగా చేస్తూ ఇట్టి ప్రకటనలు చేయటం చాల దురదృష్టకరం.

"రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల నిర్వహణలో సహాయం చేయటానికై ఆహ్వానంపై వచ్చిన నేను గాని, నా స్నేహితులు గాని, ఇచటి ముఠా రాజకీయాలతో ఎట్టి ప్రమేయమూ లేనివారము" అని శ్రీ కౌశల్ వివరించారు.

సభ్యత్వం ఉన్న మండలిలోనే పోటీచేయాలి

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికోద్యోగి ఎన్నికల పోటీ విషయంలో ఒక నిబంధనచేస్తూ కాంగ్రెసు సభ్యుల పట్టికలలో ఏ యూనిట్‌ను సభ్యులు చెందిఉంటారో ఆ మండలినుండి మాత్రమే ఎన్నికకు పోటీ చేయవచ్చుననీ, ఇతరత్రా వీలులేదనీ ఉత్తర్వులు చేశారు.

అంటే మండలులకు ప్రతినిధులు తమ కాంగ్రెసు సభ్యత్వం ఏ యూనిట్‌లో ఉన్నదో అచట ఒక్క చోటునుండి తప్ప వేరొక్కడనుంచీ ప్రతినిధి ఎన్నికకు పోటీ చేయరాదని అర్థం వస్తున్నది.

1959 లో రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం తయారుచేసి, అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించి ఉన్న ఎన్నికల నిబంధనలనూ, రాష్ట్ర ఎన్నికోద్యోగి పెట్టిన ఇప్పటి నిబంధనలకు అర్థానికి పొంతన కుదరటం లేదని, రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం చూపి చెప్పింది.

"రాష్ట్ర కాంగ్రెసు నిబంధనల ప్రకారం ఇప్పటికి ముందే రెండు ఎన్నికలు జరిగాయి. అవి ప్రదేశ్ కాంగ్రెసులో ముఠా రాజకీయాలు పొడసూపకముందే జరిగినవి. అందులోనూ ప్రస్తుతం చీలిపోయిన ముఠాలుగా వ్యవహరిస్తున్నవారి నాయకులలో వారైన శ్రీ పిడతల రంగారెడ్డి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్నప్పుడే ఈ నిబంధనలు ఏర్పడ్డాయి. అంతేకాక అప్పుడు ఈ నిబంధనలను తయారు చేసినవారు కూడా ఇప్పుడు చీలిక పక్షంలోవారైన రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావే. ఇట్టి పరిస్థితుల్లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఆమోదించిన నిబంధనలు ఎంతమాత్రం సక్రమ ప్రవృత్తితో చేసినవి అయిఉండటానికి వీలులేదు" అని అధికారపక్షం వాదిస్తున్నారు.

"రాష్ట్ర కాంగ్రెసు నిబంధనల ప్రకారం ప్రతి రాష్ట్ర కాంగ్రెసు నియోజకవర్గానికి ఒక డిప్యూటీ జిల్లా ఎన్నికోద్యోగి, అలాగే ప్రతి మండలికి ఒక సహాయ ఎన్నికోద్యోగి ఉండాలి.

"కాని ప్రస్తుత రాష్ట్ర ఎన్నికోద్యోగి రెండిటికి కలిసి ఒక సహాయ ఎన్నికోద్యోగిని మాత్రమే నియోగించారు" అని కూడా వీరు అభ్యంతరం తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘ ప్రతినిధి నియోజకవర్గంలో ఐదు మండలులు ఉంటాయి. ప్రతి మండలికి పది యూనిట్లు ఉండాలి. ఒక్కొక్క యూనిట్ మండలికి ఇద్దరు సభ్యుల చొప్పున ఎన్నుకొంటుంది. ఆ లెక్కన మొత్తం 100మంది ప్రతినిధుల ఎన్నిక జరగాలి.

రాష్ట్ర ఎన్నికోద్యోగి నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం ఈ నూరు స్థానాలకు నామినేషన్లు ఒకే ఒక రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలలోగా స్వీకరించుకొని వాటిని ఆ సాయంత్రమే 3 గంటలనుండి 5 గంటలలోగా పరిశీలన పూర్తిచేసి సమోదు చేయాలి. ఇంత భారీ పనిని ఒకే ఒక్క మనిషి పూర్తి చేయాలంటే చాల శ్రమ కల్గుతుందని రాష్ట్ర కాంగ్రెసు సంఘం సూచించారు.

ఖమ్మం, అనంతపురం వరంగల్ ఉద్యోగులు

ఖమ్మంమెట్టు, అనంతపురం, వరంగల్ జిల్లాలలో జిల్లా ఎన్నికోద్యోగులు, కాంగ్రెసు సహాయ ఎన్నికోద్యోగుల పేర్లను నిన్న ప్రకటించారు.

ఖమ్మం: జిల్లా ఎన్నికోద్యోగి శ్రీ దేవ్... (పంజాబు). సహాయ ఉద్యోగులు—మధిర: శ్రీయుతులు డి. వెంకటయ్య; వేంసూరు: వై. రంగారెడ్డి; పాలవంచ: డా. అశ్వర్థ...; బూర్గంపాడు: ఎస్. సత్యనారాయణ. భద్రాచలం: సిహెచ్ కృష్ణనారాయణ. ఎల్లందు: ఎస్. ...రెడ్డి. ఖమ్మం: ఎల్. వెంకటేశ్వరరావు. పాలేరు: బైరా...

అనంతపురంజిల్లా: డి. ఆర్. ఓ. (శ్రీరు...)

ఏ. ఆర్. ఒ లు:—శ్రీయుతులు సత్యనారాయణ గుప్త (అనంతపురం); పి. రంగారెడ్డి (తాడిపత్రి); డి. కె. అశ్వత్థప్ప (పెనుకొండ); పీరన్ సాహెబ్ (గుత్తి); పి. సుబ్బరావు (కల్యాణదుర్గం); కె. వెంకట్రావు (హిందూపూర్); జి. సత్యనారాయణ (గోరంట్ల); ఎస్. సుబ్బారాయుడు (కదిరి); పి. వెంకటరమణ (వజ్రకరూరు); జి. రామకృష్ణ (ధర్మవరం); ఎం. అనంతగిరిరెడ్డి (పుట్లూరు); పి. సుగతప్ప (ఉరవకొండ).

వరంగలుజిల్లా: శ్రీ ఆర్. కె. ప్రసాద్ (మైసూరు), డి. ఆర్. ఓ.

ఏ. ఆర్. ఒ లు:—శ్రీయుతులు వీరస్వామి (వరంగల్‌సిటీ); బి. నరసయ్య (హనుమకొండ); సి. మోహన్‌రావు (మన్పూర్); ఎం. ప్రభాకర్ (ములుగు); ఎల్. పిరన్న (పర్కాల్); టి. వెంకటేశ్వరరావు (హసన్‌పర్తి); చిత్తరంజన్ రెడ్డి (వర్ధన్నపేట); కె. గోపాలరావు (డోర్నకల్); టి. పుల్లారెడ్డి (చిల్లంచెర్ల); యు. సాంబశివరావు (నరసంపేట); వి. భాస్కరరెడ్డి (కొడుగుంట్ల); ఐ. అక్కారెడ్డి (జనగాం); ఎస్. యాదగిరి (చేరియాల్).

112 వేలమంది సభ్యుల నిరాకరణ వివరాలు

గుంటూరు జిల్లాలో లక్ష పన్నెండువేలమంది పేర్లు కాంగ్రెసు సభ్యుల జాబితాలో నిరాకరించటం విషయంలో మరికొన్ని వివరాలు ఇప్పుడు తెలుస్తున్నది.

సాధారణంగా సభ్యుల జాబితాలను, పి. సి. సి., ఎ. ఐ. సి. సి.ల అసలు సభ్యత్వ చందా రుసుముల కోటానూ, జిల్లా కాంగ్రెసు సంఘాలనుండి రాష్ట్ర కాంగ్రెసు సంఘం స్వీకరించి, జిల్లా కాంగ్రెసులకు వాటి రసీదులను ఇస్తుంది. ఆ రసీదులను జిల్లా కాంగ్రెసు తిరిగి చందా రుసుం కోటా రసీదులను, యూనిట్లకు మండలులకు అప్పచెప్తుంది.

ఇదే ప్రకారంగా శ్రీ నారప్పరెడ్డి గుంటూరు జిల్లా సంఘం కార్యదర్శిగా ఉన్నప్పుడు సభ్యత్వం రుసుములను పి. సి. సి. ఎ. ఐ. సి. సి. కోటాలను ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి అప్పచెప్పారు. ప్రదేశ కాంగ్రెసు ఆ జాబితానూ, కోటానూ ఆమోదించి ఆయనకు రసీదును కూడా ఇచ్చింది. కాని సభ్యుల జాబితాలో యూనిట్లకు, మండలులకు సభ్యుల పేర్లు వేరువేరుగా చూపించలేదు. మండలుల ప్రకారం తిరిగిజాబితా సమర్పించవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసు సంఘం శ్రీ నారప్పరెడ్డిని కోరింది.

కాబట్టి జాబితాలు సక్రమంగా సకాలంలోనే 1962 జులై 15 లోగానే నమోదు అయి ఉన్నప్పు చెల్లించటం జరిగింది.

గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణమూ, కార్యదర్శి శ్రీ నారప్పరెడ్డికీ కొన్ని అంతరంగికమైన ఏభేదాలుండటంవల్ల మండలివారీగా తయారుచేసిన జాబితాలు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి సమర్పించడం జరగలేదు. ఈ విషయమై అధ్యక్షునీ, కార్యదర్శినీ ప్రదేశ్ కాంగ్రెసు హెచ్చరించింది. అధ్యక్షుడు కార్యదర్శినుంచి జాబితా తెప్పించుకోవలసిందనీ, పిదప తాను జాబితా సమర్పిస్తాననీ తెలిపారు. దానితో శ్రీ నారప్పరెడ్డిని తిరిగి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం కోరినమీదట శ్రీ నారప్పరెడ్డి యూనిట్ మండలి వారీగా సభ్యుల జాబితా సమర్పించారు.

శ్రీ బన్సీలాల్ ఇచటికి వచ్చినప్పుడు ప్రతిపక్షంవారు ఈ జాబితా సకాలంలో ప్రదేశ్ సంఘానికి సమర్పించబడలేదని చూపించి, శ్రీ నారప్పరెడ్డికి జ్ఞాపకం చేస్తూ ప్రదేశ్ కాంగ్రెసు వ్రాసిన ఉత్తరాన్ని ఉటంకించుటతో జాబితా సభ్యత్వాలను పూర్తిగా నిరాకరించారు.

సభ్యుల జాబితా సకాలంలోనే అందినప్పటికీ అప్పు యూనిటుకే చెల్లించాలని, శ్రీ బన్సీలాల్ సభ్యుల జాబితా నిరాకరణకు ఆధారంగా తీసుకొన్న ఉత్తరం ఒకటి మాత్రమేనని ఈ ఉత్తరం విషయాలు ప్రదేశ్ కాంగ్రెసునుండి గాని, శ్రీ నారప్పరెడ్డినుండి గాని తెలుసుకోటానికి శ్రీ బన్సీలాల్ ప్రయత్నించనే లేదని ప్రదేశ్ కాంగ్రెసు వారు ఆరోపిస్తున్నారు.

ఈ విషయమై రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి తన అభ్యంతరం తెల్పుతూ, ఎ. ఐ. సి. సి. కి కూడా ఆక్షేపణను పంపిఉన్నారు.

కాంగ్రెసు ఎన్నికల విషయంలో పరస్పర విరుద్ధమైన పుకార్లు ఇక్కడ ప్రకటిస్తున్నాయి.

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ఉద్యోగి, జిల్లా ఉద్యోగులూ కూడా తమ పనులు తాము సాగిస్తూ కొంటూ పోతున్నారు. ఎన్నికలు వాయిదా వేస్తారని ప్రవాదం బలంగా ఉన్నది. కాని అధికారరీత్యా ఇంతవరకూ రూఢి కాలేదు.

నాగసాకి మృతులకు శ్రద్ధాంజలి

నాగసాకి, దక్షిణజపాన్, ఆగస్టు 9—పద్దెనిమిదేళ్ళ క్రితం ఇదేరోజు నాగసాకి నగరంపై అమెరికా విమానం మంచి అణుబాంబు పడి 75 వేలమంది ప్రాణాలను బలిగొన్న సమయం స్మృతిచిహ్నంగా స్థానిక కాలమానం ప్రకారం నేడు 11—02 కు నగరంలోని దేవాలయాలలో ఘంటానాదం వినిపించినది. ఫ్యాక్టరీలు సైరన్ మోగించాయి. రేవులోని నౌకలు ఈలలు వేశాయి.

మృతుల ఆత్మశాంతికై నగరప్రజలు 380 వేలమంది ఒక నిమిషం సేపు మౌనంపాటించి ప్రార్థన చేశారు.

అంతర్జాతీయ సాంస్కృతిక మందిరంలో జరిగిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ ప్రపంచ శాంతికై ప్రజలు కృషిని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

నాటికి మూడు రోజుల క్రితం హిరోషిమాపై మొదటి అణుబాంబు పడినది.

ఉత్తరప్రదేశ్ నదుల పొంగు

లక్నో, ఆగస్టు 9—గోరఖ్‌పూర్ జిల్లాలో రాప్తీ నది వరదమట్టం మొన్నటికన్నా అడుగులో కొంత పెరిగి బ్రిడ్జ్‌ఘాట్ వద్ద 243.05 అడుగులున్నట్లు అధికారవార్తలు తెలిపాయి.

రోహిణి నది వరద మట్టం మణిరాం వద్ద 249.50 అడుగుల నుండి 249.30కి కొంత తగ్గినది. బారిగండక్ నది మట్టం పత్రాహ్వావద్ద 328.40 అడుగులు స్థిరంగా ఉన్నది. చోటీ గండక్ కూడా భాసూళే వద్ద 318.90 అడుగుల పొంగులో నిలిచింది.

దేవోరియా జిల్లాలో నదులన్నీ వరదలతో పొంగుతున్నాయి. రాప్తీ, సాగ్రూ జారీ గండక్ నదుల ప్రమాద మట్టం కన్న కొంత తక్కువలోనూ, చోటీగండక్ నది ప్రమాద మట్టంకన్న కొద్ది ఎక్కువలోనూ ప్రవహిస్తున్నాయి.

తాజాగా అందిన వార్తల ప్రకారం, 498 గ్రామాలు, 97,584 ఎకరాల పొలాలు, 1,38,684 మంది గ్రామస్థులు, నదుల వరదల వల్ల దెబ్బతిన్నారు. 18 ఇళ్ళు వరదలకు దెబ్బతిని పోయాయి.

బారాబాంకి జిల్లాలో ఘాగ్రానది వరద కొద్దిగా (347.58 నుండి 347.42 అడుగులకు) తీసింది.

కాంగ్రెసు మహిళా మండలి సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 10—అఖిల భారత కాంగ్రెసు మహిళాశాఖ శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతన పెద్ద పెట్టున మహిళా ఉత్సవం ఒకటి తలపెట్టినదనీ, 1963 సెప్టెంబరులో ఢిల్లీలో ఈ ఉత్సవం జరుపుతారనీ తెలుస్తున్నది.

అగ్రనాయక సమావేశం

ప్రయోజనకారిగా ఉంటే మాక్మిలన్ సిద్ధమేనట

హెల్సింకీ, ఆగస్టు 9—అగ్రనాయక సమావేశం ప్రయోజనకారిగా ఉండేటట్లయితే, అందులో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నానని బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ చెప్పారు.

ఫిల్మ్‌తీసి అటుపిమ్మట ప్రసారం చేసిన ఒక టెలివిజన్‌లో ప్రసంగిస్తూ శ్రీ మాక్మిలన్ అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికను ఆమోదించిన పిమ్మట ఇరువురు అగ్రరాజ్యాల్లో ఒక నిరాక్రమణ సంధిని కుదుర్చుకునే అవకాశం విషయమై మిత్రరాజ్యాలతో చర్చలు జరుపుతుంటని వెల్లడించారు.

అగ్రనాయక సమావేశంలో పాల్గొనడానికి తాను సర్వదా సిద్ధంగా ఉంటానని చెబుతూ, అన్నిటికంటె ముఖ్యం ఒక అంగీకారం కుదుర్చుకొన గలగడమేననీ, ఒకవేళ దానికి అగ్రనాయక సమావేశం ఉత్తమ మార్గంగా ఉండేటట్లయితే అప్పుడు తాను దాని తప్పకుండా అనుసరిస్తానని చెప్పారు.

రాష్ట్రపతి నేపాల్ సందర్శన

ఖాట్మాండు, ఆగస్టు 10—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నవంబరు మొదటి వారంలో నేపాల్‌ను సందర్శిస్తారని తెలుస్తున్నది. వారి కార్యక్రమం వివరాలేమీ తెలియలేదు. అయితే వారు అక్కడ నాలుగు రోజులుంటారని మాత్రం తెలుస్తున్నది.

గౌరి కాఫీ బిళ్లలు
అవి ఇవిగో!

శ్రేష్ఠమైన రకం కాఫీ
తక్కువ ఖరీదు
ప్రతిచోట దొరకును
సూర్యహాన్ టీ సప్లయింగ్ కంపెనీ, ట్యుటికోరిన్.
అన్ని ముఖ్య నగరాలలో ఏజెంట్లు, డిస్ట్రిబ్యూటర్లు కావలెను. వివరములకు: సూర్యహాన్ టీ సప్లయింగ్ కంపెనీ డిపో, ఉప్పలూరివారిసందు, విజయవాడ-1.



ఆటోమెటిక్ 6 గుండ్లు మరియు 12 గుండ్లు విరుగనిది మరియు మీరు వద్దనిచో తిరిగి ఇవ్వబడును. లైసెన్సు కొరకు అవసరములేదు. మీరు దొంగల నుండియు మరియు క్రూర మృగముల నుండియు, మరియు నాటకముల కొరకు సినిమాల కొరకు, ఉపయోగించ బడును.
వెల: 6 గుండ్ల పిస్టోలు నెం. 333 రు. 8/- నెం. 444 రు. 10/- నెం. 555 రు. 15/- మరియు 12 గుండ్ల పిస్టోలు నెం. 666 రు. 18/- నెం. 777 రు. 18/- నెం. 888 రు. 30/- 100 గుండ్లు ఉచితముగా ఇవ్వబడును. ఎక్స్ట్రా 100 గుండ్లు రు. 5/- పోస్టు ఖర్చులు రు. 2/-.
BOMBAY COMPANY, 23-A, Forjett St., Bombay-26.

విజయవాడ టైరు డీలర్సు సిండికేటు
కృతజ్ఞతాభివందనములు
టైర్లపై అమ్మకం పన్ను అధికం చేయడంలో గల సాధక బాధకాలను, ఇతర రాష్ట్రాలకు—మన రాష్ట్రానికి గల తేడాను, అందువల్ల ఇతర రాష్ట్రాలకు పోతున్న వ్యాపారాన్ని, రెవిన్యూను గురించి మేము తెలియజేసిన వివరాలన్నీ సాకల్యంగా వినడమే కాకుండా టైర్లపై అమ్మకంపన్ను మామూలుగాపుంచి మాకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిగారికి, శాసన సభ్యులకు టైర్ డీలర్ల తరఫున కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాము.
ఇట్లు,
విజయవాడ టైరు డీలర్సు సిండికేటు.

ప్రకటన

కొత్తవలస పంచాయతీ

విశాఖపట్నం జిల్లా శృంగవరపుకోట తాలూకా కొత్తవలస పంచాయతీ కార్యనిర్వాహక అధికారి యగు నేను ఈ దిగువ సుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు 1963 వ సం. ఆ. తే. 21—8—63 ది బుధవారం మధ్యాహ్నము 3 గంటల వరకు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. కాగా సదరు టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 4 గంటలకు హాజరయిన కంట్రాక్టర్లు లేక వారి ఏజంట్ల ఎదుట తెరువబడును. యితర విషయములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	ఎస్టిమేటు విలువ రూ.	చెల్లించవలసిన ధరావత్తు సైకం రూ.న.పై.	పని పూర్తిచేయుటకు నిర్ణయింపబడిన కాల పరిమితి
1.	దత్తి గ్రామం రోడ్డు మెటలు వేయుట.	2000—	100—00	31—3—64
2.	గవరపాలెం గ్రామములో మురుగుదొడ్డి కట్టుట.	850—	42—50	31—3—64
3.	కొత్తవలస గ్రామం హరిజనవీధి ఎప్రోచి రోడు మెటలు వేయుట.	1530—	76—50	31—3—64
4.	చీపురువలస యాతపేట రోడ్డు మెటలు వేయుట.	580—	29—00	31—3—64
5.	కొత్తవలస పంచాయతీ సిందివలస గ్రామంలో రోడ్డు వేయుట.	800—	40—00	31—3—64

ఇ. ఆదియ్య.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మాజీ డైరెక్టర్లకు కంపెనీల చెల్లింపులు

తమ అనుమతిలేనిదే ఈయరాదని ప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 9—పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలలో పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన మేనేజింగ్ డైరెక్టర్లకు లేక యావత్కాల డైరెక్టర్లకు, పూర్వపు సేవకు గుర్తింపుగా కంపెనీలు కొన్ని చెల్లిస్తున్న అదనపు మొత్తాలు (గ్రాట్యుయిటి సెలవు జీతం మొదలైన రూపాలలో) కంపెనీ చట్టాలకు విరుద్ధమనీ, వారి కంట్రాక్టు ప్రకారం అట్టి అదనపు మొత్తాలు అందుకొను అధికారం వారికి లేదన్న స్పష్టంగా తెలుస్తున్నది. ఏ కంపెనీ అయినా (పబ్లిక్ లిమిటెడ్ కాని, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీకి అనుబంధంగా ఉన్న ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ కాని) అలా ఉద్యోగ విరమణ చేసిన మేనేజింగ్ డైరెక్టర్ లేక యావత్కాల డైరెక్టరులకు ఏ రూపేణనైనా అదనపు మొత్తం చెల్లించదలచినప్పుడు కేంద్ర ప్రభుత్వం అనుమతిని పొంది అట్టి చెల్లింపులు జరిపించుకోవాలనీ, కేంద్ర కంపెనీల నిర్వహణశాఖ నేడొక ఉత్తరువు జారీచేసింది.

ఇట్టి మొత్తం చెల్లింపు, 1956 కంపెనీ చట్టం 31 వ నిబంధన (కింద డైరెక్టర్ల నియామక) నిబంధన క్రిందికి రాదని, కంపెనీలు ఇకముందు ప్రభుత్వ సలహా పొందనిదే ఇలా చేయుటం మంచిదికాదని కేంద్రశాఖ ఉత్తర్వులో తెలిపింది.

సిక్కింలో టిబెట్ కాందిశీకులు

5000 మందికి సహాయానికై భారతసంఘ అంగీకారం

గాంగ్టక్, ఆగస్టు 9—సిక్కిం చేరిన 5000 మంది టిబెట్ కాందిశీకులు పునరావాసానికి చేతనైన సహాయం అంతా చేస్తామని భారత కేంద్ర కాందిశీక సహాయ సంఘం అంగీకరించినట్లు ఇచట అధికారరీత్యా తెలిసింది.

ఇటీవల మహారాజ కుమారి యాప్సీ ప్యూంఖాంగ్ లచ్మం, ఢిల్లీవచ్చినప్పుడు టిబెట్ కాందిశీకుల పునరావాసాల విషయంలో భారత కేంద్ర సంఘంతో వివిధ పథకాలను చర్చించారు. టిబెటు నేత మొదలగు చేటవన కేంద్రాలను కాందిశీకుల పునరావాస కార్యక్రమంలో వారి సహాయార్థం ఏర్పరచడానికి పథకాలు తయారవుతున్నవి.

బౌద్ధమతంపై స్వాదంపతుల విమర్శల ఖండన

సైగాన్, ఆగస్టు 10—బౌద్ధ మత రక్షణకై ఏర్పడిన అఖిల బౌద్ధ సమ్మేళనాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఇటీవల దక్షిణవియత్నాం అధ్యక్షుని సలహాదారుడు శ్రీ న్హూ, వారి భార్య శ్రీమతి న్హూ కలసి చేసిన ఒక ప్రకటనను దేశంలోని బౌద్ధులే కాకుండా, వాషింగ్టన్ దక్షిణవియత్నాం రాయబారిగా ఉన్న శ్రీమతి న్హూ తండ్రి కూడా ఖండించడం జరిగింది.

స్వాతంత్ర్య దినోత్సవం

నెహ్రూచే ఎర్రకోటపై పతాకావిష్కరణ

ఢిల్లీ, ఆగస్టు 10—ఈసంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవంలో కూడ ఎప్పటివలెనే ప్రధాని నెహ్రూకు సంయుక్త సైన్యాల సైనికవందనం, ఎర్రకోటపై ప్రధానిచే పతాకావిష్కరణ ముఖ్య కార్యక్రమాలు ఉంటవి.

1963 ఆగస్టు 15 స్వాతంత్ర్య దిన సందర్భంలో భారత తంతి తపాలా శాఖ 1 రూపాయి తపాలా బిళ్ళను, 15 నయాపైసల తపాలా బిళ్ళను (పై చిత్రాలలో ఉన్న నమూనాలో) రెంటిని—చైనా దాడి నెదుర్కొనేందుకు చేసిన జాతీయ రక్షణ కృషి చిహ్నంగా విడుదల చేస్తున్నది.

ఆ రోజు ఉదయం 7—10 నిమిషాలకు ఎర్రకోట ముందు పచ్చిక మైదానంలో, భూ, నౌకా, వైమానిక సైన్యాలనుండి, సంయుక్త సైన్యంగా ఏర్పరచిన సైనిక దళం ఏర్పడతారు. ఐదునిమిషాల తర్వాత ప్రధాని నెహ్రూ అచటికి వచ్చి సైన్యాలను పరీక్షించి సైనిక వందనం స్వీకరించి ఎర్రకోట బురుజు పైకి అధిరోహించి సరిగా 7—30 గంటలకు జాతీయ పతాకావిష్కరణం చేస్తారు. అదే సమయంలో 31 ఫిరంగులతో సైనిక వందనం సమర్పించి, మిలిటరీ బ్యాండు జాతీయగీతం పాడుతారు.

తర్వాత ప్రధాని అచటి బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. ఆలిండియా రేడియో గాయకులు, బాలబాలికల బృందం జాతీయగీతం పాటలతో అక్కడి కార్యక్రమం ముగుస్తుంది.

ఢిల్లీ ఆకాశవాణి కేంద్రం ఈ ఉత్సవాని ప్రత్యక్ష వ్యాఖ్యానం ఆంగ్ల, హిందీ భాషలలో అప్పటికప్పుడు చెప్తూ ప్రసారం చేస్తుంది.

"కలతల నగరం కలకత్తా!"

ఆంధ్రప్రభ కలకత్తా ప్రతినిధి

దేశంలోని ప్రముఖనగరాలలో ఒకటయిన కలకత్తాలో నిరంతరం అశాంతి చెలరేగుతున్నది. దినదినమూ నిరసనలు, ఊరేగింపులు, ప్రదర్శనలు, శాసనోల్లంఘన చర్యలు ఇపుడు మామూలయిపోయినవి. చట్టవిరుద్ధ చర్యలు—అరెస్టుల వార్త లేని పదని రోజు వెతికినా కనుపించదు. కలకత్తా నగరం 'నిరసనలు-ప్రదర్శనల నగరం' గా మారినది.

నగరం నానావిధములైన సమస్యలలో మున్గి సంచలనమయం అయి ఉద్యోగుల ఆవేశానికి కారణమవుతుంది.

క్రమేణ ఈ తీవ్ర పరిస్థితి కూడా సర్వసాధారణ విషయం కావడంతో ప్రజలు కోపావేశంతో అరవడం, ప్రతిపక్షాల నాయకులు ఉద్రేకపూరితమైన విమర్శలు చేయడం ప్రారంభమైనది.

కొన్నినెలల నుండి స్వర్ణకారులు, కాండక్టర్లు, ఆహారోద్యమకారులు అరెస్టు అయినారని రోజూ పత్రికల వార్తలిప్పుడు ఏమాత్రం ఆశ్చర్యం కలిగించవు.

ఆహార సమస్యపై ఆందోళన ఆగిపోయిన తరువాత బంగీయస్వర్ణశిల్పి సంఘం శాసనోల్లంఘనోద్యమాన్ని 12రోజు నుండి పట్టుదలగా కొనసాగిస్తుంది. పురుషులు, స్త్రీలు, పిల్లలు ఒడులోని శిశువులు కూడా 144 సెక్షన్ క్రింద చట్ట విరుద్ధంగా వ్యవహరించి తమంతట తాము అరెస్టు అవుతున్నారు.

స్వర్ణనియంత్రణ వల్ల నిరుద్యోగులయిన వారు సుమారు బెంగాలులో 110 వేలమంది ఉన్నారు. వీరందరికీ పునరావాస సదుపాయాలు కల్పించడానికి ప్రదేశ ప్రభుత్వం నిర్ణీత విధానాల ప్రదర్శిస్తున్నది. ఇందుకై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకాలు అమలు జరిపే నిమిత్తం కేంద్రం ఆర్థిక సహాయం చేయాలనే తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కానీ ఈ ఇబ్బందులు పూర్తిగా తీర్చే వరకు ఉద్యమానికి స్వస్తి చెప్పం—అని స్వర్ణకారులు ప్రమాణ స్వీకారం చేశారు. వీరి ఆందోళనకు ప్రజలనుంచీ సంపూర్ణ సానుభూతి సహకారాలు లభిస్తున్నాయి. ప్రభుత్వ విధానానికి నిరసనగా నగలదుకాణాలు పికెటింగ్ మూసి ఉంచారు.

కమ్యూనిస్టులు ఏకాకులు అయిపోవడం ఈ ఉద్యమాలలో ఒక ప్రత్యేక విశేషం. చిన్న చిన్న వామపక్షాలు, సమిష్టిగా ఏర్పాటుచేసుకున్న సంఘాలలో కీలక పదవులనుంచీ క్రమేణా తొలగించివేస్తున్నారు. అసలు కమ్యూనిస్టు పార్టీయే ఇప్పుడు రెండు ముక్కలుగా విడిపోయినది. వారిలో వారికేపడదు. ఇక వీరందరి అయినా జరిపినా, అనంతపర్యవసానం ... ఏ ఉద్యమానైనా ప్రారంభించనా వారికి ఉత్సాహం కూడా ఉన్నట్లు కనపడదు.

మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవి

డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ నియామకం

మద్రాసు, ఆగస్టు 9—మద్రాసు విశ్వ విద్యాలయ అధ్యక్షుడు గవర్నరు శ్రీ బిష్ణురాంమేధి డాక్టరు ఏ. లక్ష్మణస్వామి మొదలియార్‌ను వరుసగా ఎనిమిదవ తూరి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునిగా నియమించినారు.

డాక్టరు మొదలియార్ యీ పదవిని 1942 సం. నుంచి వహించి ఉన్నారు.

క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవాలు

ఆకాశవాణి ప్రత్యేక కార్యక్రమం

మద్రాసు, ఆగస్టు 9—17వ శతాబ్దానికి సంబంధించిన బహుముఖ గాయకుడు క్షేత్రయ్య శత వార్షికోత్సవాల సందర్భంలో ఆగస్టు 11 నుంచి 17 వరకూ ఆకాశవాణి కేంద్రాలనుంచి ప్రధాన కార్యక్రమాలు ప్రసారం అవుతవి. క్షేత్రయ్య కూచిపూడి ప్రాంతంలోని మువ్వ గ్రామంలో జన్మించారు.

ఈ శతవార్షికోత్సవాలకు కేంద్ర సమాచార శాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. పై 7 రోజులు ఆకాశవాణి కేంద్రం ద్వారా సంగీతం, ఉపన్యాసాలు, చర్చలు, సంభాషణల రూపంలో వివిధ రకాల కార్యక్రమాలు ప్రసారం కాగలవు.

కాంగ్రెస్ సేవాదళ్ జట్టు దేశపర్యటన

40-వ వార్షికోత్సవ చిహ్నంగా కాగడాతో సైకిళ్ళమీద యాత్ర

ఢిల్లీ, ఆగస్టు 10—కాంగ్రెస్ సేవాదళం 40 వ వార్షికోత్సవ చిహ్నంగా సేవాదళం స్వచ్ఛంద సేవకుల జట్టు ఒకటి కాగడాతో సైకిళ్ళమీద ఢిల్లీనుండి నిన్న దేశ పర్యటనకు బయలుదేరింది.

నెహ్రూ మందిరం ఆవరణంలో నిరాడంబరంగా కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య కాగడాజ్యోతి వెలిగించారు. అఖిల భారత కాంగ్రెస్ సమావేశం ఈ మందిరంలోనే జరుగుతున్నది.

ప్రధాని నెహ్రూ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ నిరంతర అప్రమత్తత స్వాతంత్ర్యానికి మూల్యమని, అప్రమత్తతను సడలించిన జాతి లేదా అంతా సర్వంగా ఉన్నదనే సంతృప్తి భావం పెంపొందించుకున్న జాతి తన స్వాతంత్ర్యం పోగొట్టుకొనడం సంభవమని ప్రజలకు గుర్తు చేశారు. మనం మన స్వాతంత్ర్యం సాధించుకున్నాము. కాని ఎల్లకాలం దానిని మనం దీక్షతో సంరక్షించుకోనిఎడల అది మన చేతులనుండి జారిపోయే అవకాశం ఉన్నదని మనం తప్పక గుర్తుంచుకోవాలి. దేశ స్వాతంత్ర్యాన్ని ప్రేమించేవారు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని శ్రీ నెహ్రూ కోరారు.

40 ఏండ్ల క్రిందట కాంగ్రెస్ సేవాదళ్‌ను ఏర్పాటుచేసిన సమయం ఈనాడు తనకు గుర్తు వస్తున్నదని, దేశం అంతటా ఈ జ్యోతిని తిప్పుతున్న స్వచ్ఛంద సేవకులు, ఘనతర స్వాతంత్ర్య పోరాట స్మృతులను ప్రజల్లో పునఃగుర్తుకు తెచ్చేందుకు ప్రయత్నించగలరని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌ను గురించి నేడు అన్ని విధాల చెడుగా చెబుతున్నందువల్ల కాంగ్రెస్ సందేశాన్ని ప్రజలకు మరొక దఫా వినిపించడం చాల అవసరమైనట్లు వివరించారు.

ప్రజలు కాంగ్రెస్ చరిత్రను మరచిపోలేరు కాని అడపా దడపా విషయాలను పునశ్చరణ చేసుకోవడం ప్రతి ఒక్కరికీ మంచిదని అన్నారు.

సేవాదళ స్వచ్ఛంద సేవకులు తీసుకొనిపోతున్న జ్యోతి ఒక విధంగా దేశ స్వాతంత్ర్య జ్యోతి అని, ఈ విషయాన్ని వారు 6 వేల మైళ్ళ దేశ పర్యటనలో క్షణంపాటు కూడా మరువరాదని చెప్పారు.

యువజనుల బాధ్యత

శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ సమైక్యత త్యాగం క్రమశిక్షణ నేడు అవసరమని పేర్కొన్నారు. దేశ సంప్రదాయాలను సజీవంగా ఉంచి, ఏమైనప్పటికీ దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించడం నేటి యువజనుల బాధ్యత అని వివరించారు.

కాలక్రమేణా సేవాదళ్ శక్తి వృద్ధి చెందగలదనే ఆశాభావం ప్రకటిస్తూ, సేవాదళంలో చేరే యువజనులు వారి బాధ్యతలను నిర్వర్తించగలరని ఆశిస్తున్నట్లు కూడా చెప్పారు.

సేవాదళం జట్టు 4½ నెలలపాటు దేశంలో పర్యటిస్తుంది. సైకిళ్ళమీద వారు క పంజాబ్ రాజస్థాన్ మధ్యప్రదేశ్ గుజరాత్ మహారాష్ట్ర మైసూరు ఆంధ్ర ఉత్తరప్రదేశ్ బీహార్ బెంగాల్ రాష్ట్రాల మీదుగా 1964 జనవరిలో పూరీలో జరిగే కాంగ్రెస్ సభకు సకాలంలో చేరుకుంటారు.

సేవాదళ్ అఖిల భారత కార్యకర్త శ్రీ యస్. వి. ఘనాందార్ ఒక ప్రకటన చేస్తూ, వార్షికోత్సవ సందర్భంగా గ్రామస్థాయిలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో సభలు జరుపుతామని చెప్పారు.

లండన్ తపాలా రైలు దొంగతనం

దొంగలకై పోలీసుల తీవ్ర అన్వేషణ

లండన్, ఆగస్టు 10—మొన్న ఒక తపాలా రైలును ఆపి దాదాపు 250 లక్షల పౌనుల విలువ గల వస్తువులను దోచుకొని వెళ్లిన బందిపోటు దొంగలను పట్టుకొనడానికై బ్రిటన్ పోలీసులు క్రితంలో ఎన్నడూ లేనంత భారీఎత్తున ప్రయత్నాలు సాగిస్తున్నారు.

ప్రపంచంలో ఎన్నడూ కనీ వినీ ఎరుగనంతటి పెద్ద ఎత్తున జరిగిన ఈ రైలు దోపిడీ నేరాన్ని ఆచూకీ తీయడానికై అపరాధ పరిశోధక శాఖ వారు నిన్నవేరస్తులకు ఆటపట్టుగా ఉండే బకింగ్‌హాంషైర్, బరాస్, డైవ్స్ నగరాలలోని ప్రతి మూలా వదలకుండా గాలించారు.

దొంగలకు విమానంకూడా ఒకటి ఉండింది

వెడ్డింగ్టన్ వద్ద ఈ దొంగతనం జరిగిన ప్రాంతానికి సమీపంలో నిరుపయోగంగా ఉండిన ఒక విమానాశ్రయంలో మొన్న రాత్రి ఎర్ర రంగు గల ఒక చిన్న విమానం క్రిందికిదిగి మళ్లీ కొంతకాలానికి పైకి ఎగిరి వెళ్లడం ఆ సమీప ప్రాంతంలోని ప్రజలు కొందరు చూశారనీ, బహుశా దొంగలు తమ దోపిడీ వస్తువులను ఈ విమానంలో వేసుకొని ఎక్కడికైనా వెళ్లిపోయి ఉండవచ్చుననీ వచ్చిన సూచనలను గురించి ప్రస్తుతం స్కాట్‌లాండ్‌యార్డు (అపరాధ పరిశోధక శాఖ) సిబ్బంది దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

నష్టం వివరాలు

ఈ దోపిడీ మూలంగా తమకు ఏర్పడిన నష్టాలను లెక్కకట్టడంలో నిన్న ఇక్కడి బ్యాంకులన్నీ లీనమైపోయాయి.

స్కాట్లాండ్‌లోని గ్లాస్కో నగరాన్నుండి లండన్ నగరానికి రాత్రిపూట వస్తూవుండిన ఈ తపాలా రైలును బందిపోటు దొంగలు మొన్న రాత్రి చెడ్డింగ్టన్ పట్టణానికి సమీపంలోని ఒక గ్రామం వద్ద ఆపివేసి, అందులో ఉండిన 120 సంచుల రిజిస్టరుచేసిన తపాలాలను దొంగిలించుకొని వెళ్లడం జరిగింది. ఈ సంచులలో గుజ్జు చేయుడానికై లండన్‌కు పంపుతూ ఉండిన బ్యాంకునోట్లు పాతవి చాలా వుండినాయనీ, వావాలంటే వాటిని యిప్పటికీ మార్చుకొనవచ్చునని తెలుస్తోంది.

ఈ దోపిడీ మూలంగా ఇక్కడి నేషనల్ ప్రావిన్షియల్ బ్యాంకు ఎక్కువగా నష్టపడడం జరిగిందని తెలుస్తోంది. అయితే ఈ బ్యాంకు ఈ రైలులో బట్వాడాచేసిన ధనాన్ని ముందుగా ప్రమాదభీమాచేసి ఉండింది కనుక, ఈ నష్టాన్ని ఇక భీమాకంపెనీ భరించవలసి ఉంటుంది. ఈ బ్యాంకుకు ఈ దోపిడీ వల్ల మొత్తం 1064 వేల పౌనుల నష్టం వాటిల్లిందని ఇక్కడి భీమాకంపెనీ ప్రకటించింది.

దొంగలను పట్టిస్తే 260 వేలు పౌనుల బహుమతి

లండన్‌కు చెందిన నష్టం పూడ్చే (ప్రమాద భీమా) వ్యాపారానికి చెందిన రెండు కంపెనీలు హార్ట్ అండ్ కంపెనీ, టోప్లిన్ అండ్ హా కంపెనీ ఈ దొంగతనాన్ని పట్టియిచ్చిన వారికి తాము యింకా రెండు లక్షల పౌన్లు బహుమతి ఇస్తామని ప్రకటించారు. క్రితంలో వీరు 60 వేల పౌనుల బహుమతిని ప్రకటించి ఉండినారు. అందువల్ల ప్రస్తుతం మొత్తం 260వేల పౌనుల బహుమతి ప్రకటించినట్లయింది.

విదర్భ ప్రాంతంలో హర్తాళ్

నాగపూర్, ఆగస్టు 9—విదర్భ ప్రాంతంలో విద్యా సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించినందుకు అసమ్మతిగా మహారాష్ట్రలో విదర్భ ప్రాంతంలోని 8 జిల్లాలలో 7 జిల్లాలు హర్తాళ్ జరిపినట్లు ఇప్పటికి వార్తలు అందినవి.

విదర్భ విద్యా సౌకర్యాలను అలాగే ఉంచాలని కోరుతున్న మహాసభ విజ్ఞప్తి మేరకు ఈ హర్తాళ్ జరిగినది.

అమరావతి జిల్లా కార్యాచరణ సంఘం హర్తాళ్‌ను వాయిదా వేసింది. అందుకు బదులుగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మంత్రి డాక్టర్ జి. బి. కేద్కర్ ఆగస్టు 13 తేది అమరావతికి వచ్చినప్పుడు నల్లజెండాల ప్రదర్శనం జరపాలని నిశ్చయించారు.

విదర్భ ప్రాంతంలో సెకండరీ పాఠశాలల విద్యార్థులు వేలాదిమంది తరగతులకు హాజరు కాకుండా, వారి వారి పట్టణాలలో ముఖ్యవీధుల వెంబడి ప్రదర్శనలు జరిపారు. విద్యాసౌకర్యాలను పునరుద్ధరించాలని ఈ సందర్భంలో నినాదాలు చేశారు.

నాగపూర్‌లో నేడు బహుకొద్ది పాఠశాలలు మాత్రం పనిచేస్తున్నవి. అనేక వ్యాపార సంస్థలను మూసివేశారు.

పనిచేస్తున్న పాఠశాలలను మూసివేయాలని కోరుతూ వందలాది విద్యార్థులు ప్రదర్శనం జరిపారు. నగరంలో అనేకచోట్ల పోలీసుకాపలా జట్లు నియమించారు. అవసరమైనప్పుడు కార్యరంగంలో ప్రవేశించేందుకు ఉక్కు శిరస్త్రాణధరులైన పోలీసులను టుపాకులతో సహా కలెక్టర్ ఆఫీసువద్ద సిద్ధంగా ఉంచారు.

రేడియో

(సోమవారం, ఆగస్టు 12)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30, రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: గోపికా గీతాలు, (సంస్కృత భాగవతం నుండి), 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రసన్నతాంశం, 7—20 ఎ. ఎమ్. మాణిక్యశర్మ: వీణ, 8—00 ఆం. వా. 8—15 రంగవీధి సంగీత రూపకం (క్షేత్రయ్య త్రిశతవార్షికోత్సవం పురస్కరించుకొని) రచన: దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి, మధ్యాహ్నం: 11—30 ధర్మ సంస్థాపనార్థాయ నాటిక రచన: వి. సహజానంద 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే) 1—00 ఎస్. ఎ. మహదీకర్: ఖయాల్, 1—30 లలిత సంగీతం, డి. ఎల్. పద్మప్రియ బి.గోపాలం, సి. రామచంద్రశర్మ, 1—40 హిం. వా. 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 స్వరతరంగిణి, (విజయవాడనుండి రిలే), సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 విజయ వివంచి కదంబ కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 ఖ్యాయీగీత్, 9—00 ఆం.వా., 9—15 ఉ. వా., 10—30 ఆం. వా., ప్రసంగమాల ఆం. వా. 10—35 వాతావరణ సూచన, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో ఉదయం: 2—00 వాతావరణ సూచన, ఎ. ఎమ్. మాణిక్యశర్మ: వీణ-సాయంత్రం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం 7—00 తె. వా.. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 మువ్వగోపాల (విజయవాడనుండి రిలే) 8—40 విజయవాడవాణి, 9—25 విరామసంగీతం, 10—00 ప్రకటింబడును. 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం:6—30 శుభోదయం, 6—55 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం, కదంబ కార్యక్రమం, 7—30 తరంగములు, అష్ట పదులు బృందగానం, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 రామవరపు సుబ్బారావు: వీణ, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 లాలి శ్రీ కృష్ణయ్య సంగీత రూపకం, 2—30 స్వర తరంగిణి సంగీత మాగజైన్ కార్యక్రమం, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 మువ్వగోపాల సంగీత రూపకము; రచన: కాటూరి వెంకటేశ్వరరావు, 8—40 టి. బృంద, టి. ముక్త: ముక్తపదములు, 9—00 ఆం.వా. 10—00 భక్తిరంజని, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం:6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 క్షేత్రయ్య త్రిశతవార్షికోత్సవములు, రంగ రామానుజ అయ్యంగార్: వీణ (క్షేత్రయ్య పదాలు), 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రం: 6—30 క్షేత్రయ్య త్రిశతవార్షికోత్సవములు, రంగ రామానుజ అయ్యంగార్ వీణ, (క్షేత్రయ్య పదాలు), 8—40 వాద్య సంగీతం, 9—00 కదంబం, 9—15 దేశభక్తి పాటలు, (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై కూడా), 10—00 ప్రకటింపబడును. 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె.వా., 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం.వా., మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం. 1—00 కదంబం, 1—30 ఆం.వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6—35 అష్టపదులు: బి. వైదేహి, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 తాళవాద్య కచేరి: వినయ విద్యాంసుడు. 7—50 సమరు తపాల్ పెటి, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 ఆల్. శకుంతల, 9—00ఆం.వా., 9—30 తెలియనిది-నాటిక-రచన: జి. మారుతిరావు, 9—45 రసమయి (విజయవాడనుండి రిలే), 10—00 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే) 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

19[illegible].5 మీటర్లలో వివిధ భారతి (రిలే)

24 వన్నెల బంగారం స్వాధీనం

తిరునల్వేలి, ఆగస్టు 10—ఎక్సైజు ఉద్యోగులు మొన్న ఇక్కడ ఒక ఇంటిని సోదాచేసి 24 వన్నెల బంగారం కడ్డీలు పదింటిని స్వాధీనపరచుకొన్నారు. ఈ కడ్డీలలో మొత్తం రూ. 10 వేల విలువగల వెయ్యి గ్రాముల బంగారం ఉంటుంది

క్రుశ్చేవ్‌తో రస్క్ సమావేశం

మాస్కో, ఆగస్టు 9—అమెరికా ప్రభుత్వ కార్యదర్శి డీన్ రస్క్‌కు నల్లసముద్రతీర విశ్రాంతి స్థానంలో గాగ్రా సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడు ఆతిథ్యం యిచ్చినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ తెలిపింది.

రస్క్ దంపతులు విశ్రాంతి మందిరంలో ఒక రెండు అంతస్థులమేడలో దిగారు. ప్రధాని క్రుశ్చేవ్ కుటుంబ సమేతంగా వారిని కలుసుకొన్నట్లు టాస్ సంస్థ తెలిపింది.

ఉభయులూ హృదయపూర్వకంగా కరచాలనం చేసుకొన్నారని టాస్ తెలిపింది.

సముద్రతీరాన క్రుశ్చేవ్ బంగాళాలో ఇద్దరూ కలుసుకొన్నారట. రస్క్ బసచేసిన ప్రభుత్వ అతిథిగృహం ఇక్కడకు దగ్గరలోనే ఉన్నదట.

స్టీఫెన్‌వార్డు మృతి

ఆత్మహత్య అని శవపంచాయతీ తీర్పు

లండన్, ఆగస్టు 9—జూలై 31 న లండన్ ఆస్పత్రిలో మరణించిన డా: స్టీఫెన్‌వార్డు స్వయంగా నిద్రమందు విషం (బార్బిట్యురేట్స్) అధిక మోతాదులో తీసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు శవపంచాయతీదారులు ఏడుగురు నేడు తీర్పుచెప్పారు.

స్టీఫెన్‌వార్డుపై జరుగుతున్న నేర విచారణలో వ్యభిచారవృత్తి ఆదాయంపై జీవిస్తున్నాడని న్యాయమూర్తులు రెండు నేరాలపై దోషిగా నిరూపించి చెప్పిన శిక్షల తీర్పును వినకుండానే స్టీఫెన్‌వార్డు మరణించాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - వాణిజ్య పరిశ్రమల శాఖ

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు పబ్లిక్‌వర్క్సుశాఖ రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి గాని, ప్రసిద్ధిపొందిన ఫరములు వద్దనుండిగాని సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం	కంట్రాక్టు ఫారము	ఎర్నెస్టు మనీ	టెండరు ఫారము ఖరీదు	రిమార్క్సు
		రూ.		రూ.	రూ. న.పై.	
1.	నాల్గు "బి" టైపు ఫ్యాక్టరీల నిర్మాణము, వికారాబాదు, ఇండస్ట్రియల్ ఎస్టేటు.	1,00,000—	క—2	2,500—	10-20	
2.	నాల్గు "సి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, వికారాబాదు.	82,000—	క—2	2,050—	9—80	
3.	ఆరు "డి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, వికారాబాదు బ్లాకు నెం. 1.	1,17,000—	క—2	2,925—	11—22	
4.	ఆరు "డి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, వికారాబాదు. బ్లాకు నెం. 2.	1,17,000—	క—2	2,925—	11—22	
5.	ఎనిమిది "ఇ" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, వికారాబాదు.	1,29,000—	క—2	3,225—	11—22	
6.	ఆరు "డి" టైపు ఫ్యాక్టరీల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, నిజామాబాదు.	1,22,500—	క—2	3,075—	11—22	
7.	ఎనిమిది "ఇ" టైపు ఫ్యాక్టరీల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, నిజామాబాదు.	1,36,000—	క—2	3,400—	12—24	
8.	రెండు "సి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, కొత్తగూడెం, ఖమ్మంజిల్లా.	41,000—	క—2	1,025—	7—14	
9.	రెండు "డి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, కొత్తగూడెం,ఖమ్మంజిల్లా, బ్లాకు నెం.1	40,000—	క—2	1,000—	6—12	
10.	రెండు "డి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, కొత్తగూడెం, ఖమ్మంజిల్లా. బ్లాకు నెం. 2.	40,000—	క—2	1,000—	6—12	
11.	రెండు "ఇ" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, కొత్తగూడెం.	32,500—	క—2	813—	6—12	
12.	రెండు "ఎఫ్" టైపు భవనముల నిర్మాణము, ఇండస్ట్రియల్ ఎస్టేటు, కొత్తగూడెం.	30,000—	క—2	750—	6—12	

నోటు :— 1. టెండర్లు 3—9—63 తేదీ సాయంత్రము 3—30 వరకు తీసుకొనబడును. మరియు అదేరోజు 4—0 గంటలకు కోరియున్న కంట్రాక్టర్ల సమక్షమున తీయబడును.

2. టెండరు ఫారములు 19—8—63 తేదీనుండి 31—8—63 తేదీ వరకు పైన సూచించిన ధరకు అమ్మబడును.

3. ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుచేయు కంట్రాక్టర్లు మాత్రమే టెండరు పొందుటకు అర్హులు.

4. పనులు ఎస్. డి. ఎస్. ఎస్. ప్రకారము చేయవలెను.

5. ఎర్నెస్టుమనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాదు పేర చలానుద్వారా ధరావతు హెడ్ క్రింద బ్యాంకులో కట్టి, చలాను దాఖలు చేయవలెను.

6. ఈ దిగువ సంతకము చేసినవారికి ఏ టెండరు కాని, లేక మొత్తం టెండర్లు కాని త్రోసిపుచ్చు అధికారము ఉండును. దీనికి కారణము చూప పనిలేదు.

(సం) సయ్యద్ హసన్ అలీ,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
స్పెషల్ సివిల్ ఇంజనీరింగ్ సర్కిల్,
వాణిజ్య పరిశ్రమలశాఖ, హైదరాబాదు.

సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

ప్రయివేటుగా ప్యాసవండి

మెట్రిక్ లేకుండ ప్రీ—యూనివర్సిటీ—ప్రీ—యూనివర్సిటీ లేకుండ ఇంటర్మీడియట్—సంవత్సరాలు ఖలిసివచ్చును. బి.ఏ., ఎం. ఏ., బి.కాం., బి. ఎల్., ప్రాస్పెక్టస్ రు. 1/—
Patni's Classes, Laxmi Rd., Poona-2.

ఆంధ్ర మెట్రిక్.... పార్థసారథిట్యుటోరియల్ కాలేజీచే కొత్త సిలబస్ ప్రకారం భారతదేశ చరిత్ర (ఇంగ్లీషు మీడియం) కు ప్రశ్నోత్తరజవాబులు రు.2-50. ప్రతులు పిటిసీ పబ్లికేషన్సు, 158, లిగ్‌స్ట్రీట్, ట్రిప్లికేన్, మద్రాసు—5. పి.టి. సెల్, మద్రాసు—1వద్ద లభించును. బుక్‌సెల్లర్లకు మంచి కమీషను.

ఆటో మోబైల్సు

మెక్కెన్స్ పి. 6, తాతా మెర్సిడీస్ పార్ట్సు, షెవర్లెట్, డాడ్జి ట్రక్కుల విడిభాగాలు పెద్దస్టాకునుండి దొరకును. సంప్రదించండి: ఫో ఇంజనీరింగ్ కో 334/1, లింగిచెట్టీవీధి, మద్రాసు—1.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ కాలెండర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజెంట్లు కావలెను. ఎస్. ఎం. పండిత్, ఏ. కె. బరావ్కర్, సి. కొండయరాజు రామలింగం వర్ణచిత్రాలచే వేయబడిన 125 క్రొత్త డిజైన్లు కలవు. వివరములకు: Jothi Art Calendars, Sivakasi.

రు. 200/— లు సంపాదించండి

మా "ఫ్యాషన్ బ్యూటీ" చేనేత చీరలు అమ్మకాలతో మీ తీరికకాలంలో రు. 200 —లు గడించండి. VERMA & CO., (SAP), Matia Mahal, DELHI-6.

ప్రసిద్ధులైన చిత్రకారులచే ఎల్లరకు నచ్చునట్లు రచింపబడిన 1964ఆకర్షణీయమైన ఫోటో ఆఫ్ సెట్ క్యాలెండర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి:— GANI COLOUR PRINTERS, Muslim Middle Street, Sivakasi.

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్ సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషను. వెలలు 50% తగ్గింపబడినవి. వివరాలకు: AJANTA ART CALENDAR MFG CO. Post Box No. 355, MADRAS-1.

మా 1964 క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. చాల చౌకైన రేట్లు అందమైన డిజైన్లు వ్రాయండి. SIVAKASI CALENDAR CO., P.B. 1775, MADRAS-1

చక్కటికోకలు 10[illegible]×50" రు.10/— బోస్కీ 3 గ. ×27" రు. 7/50. ఆమోదింపబడకపోతే డబ్బు వాపసు చెయ్యబడును. ఏజెంట్లు కావలెను. Moti Textiles, Ludhiana.

వైద్యము

నత్తియుందా? డా. సూరత్‌కర్ "ఆంటీ స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros., 480, Shanwarpeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

వైద్య విషయములు

6 గం లలో తెల్ల జుట్టును రూపుమాపండి

ఒక సరికొత్త పరిశోధన, కొండ మూలికచే తయారు చేయబడినది. మీ తెల్లజుట్టును ఏ వయసుదైనను ఒక్కరాత్రిలో శాశ్వతంగా, సంపూర్తిగా నల్లపుచేస్తుంది. మచ్చలుండవు. సహజమైన రంగునిస్తుంది. పూర్తి కోర్సు రు.13/50 వి. పి. ఛార్జీలు రు.2/-ఫలితములేదని బుజువు [illegible]
Gemini Traders (H) Box 1607, Delhi.

నోటీసు

నరసాపూర్ మునిసిపాలిటీ

మునిసిపల్ ఏరియాలో ఆంటి—ఫిలేరియల్ ఆంటి—మలేరియల్ పనులకుగాను సుమారు 13,600 లీటర్ల బి. మలేరియాల్ సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 20—8—63 సా. 4 గం. వరకు కోరబడుచున్నవి. అవి 1963—64 సం. రం మిగతా కాలమునకు నరసాపూర్ మునిసిపల్ ఆఫీసు ఎఫ్. ఓ. ఆర్. గా సప్లయి చేయవలసి ఉన్నది.

టెండరు డిపాజిట్టు రు. 100—
కమీషనర్.

టెండరు నోటీసు

నందికొట్కూరు పంచాయతీ సమితి
నందికొట్కూరు (కర్నూలు జిల్లా)

ఈ దిగువచూపిన పనిముట్లు సప్లయి చేయుటకు వ్యాపార సంస్థలనుండి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. సీల్డు టెండర్లు నిర్ణీతఫారములలో 30—8—63 తేది సాయంత్రము 3—00 గంటలలోపల సదరు కార్యాలయములో చేరవలయును. ఆరోజు 4—00 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుఫారము 25—8—63 తేదీవరకు ఫారము ఒకటికి రు. 2—04 లు చొప్పున, నందికొట్కూరు పంచాయతీసమితి కార్యాలయములో అమ్మబడును. టెండరుతోబాటు నందికొట్కూరు పంచాయతీసమితి పేరుకు రు. 150—00 లు ఎర్నెస్టు మనీడిపాజిట్టు చెల్లించి, చలానా జతపరచవలయును.

వడ్రంగము, కమ్మరము విలువ రు. 6000-మేలురకపు పనిముట్లు.

ఇతర వివరములు సమితి ఆఫీసునుండి ఆఫీసు పనిచేయువేళలలో పొందవచ్చును.

(సం) వి. రామమోహనశాస్త్రి.
బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు.

ఔషధము

ఉబ్బస నిర్మూలన మాత్రలు

అన్ని రకముల దీర్ఘ ఉబ్బస వ్యాధులను తగ్గించును. తగ్గించలేనిచో—మీ డబ్బు వాపస్ చేయబడును.
డాక్టర్ వల్లెం వెంకటేశ్వర్లు, తెనాలి-2, (బ్రాంచి :—వినుకొండ, గుంటూరుజిల్లా).

వేలం నోటీసు

ప్రిన్స్ ఆఫ్ వేల్సు మార్కెట్
విజయనగరం

ఇందుమూలముగ తెలియపరచునది యేమనగా, విజయనగరంలో ప్రిన్స్ ఆఫ్ వేల్సు మార్కెట్ అని వ్యవహరింపబడే ఏరియా, దిగువ షెడ్యూలు ప్రకారం బహిరంగవేలంలో ఒకే లాటుగా మొత్తంగా గాని, భాగములుగా గాని, 18—9—63 తేదీన ఉ. 11 గం. కు ఫోర్టు విజయనగరం, విజయనగరం రాజా సాహెబ్ దివాన్ ఆఫీసులో అమ్మబడును. అమ్మకం షరతులు, ఇతర వివరములు ఆఫీసువేళలలో దివాన్ ఆఫీసునుంచి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

విశాఖపట్టణంజిల్లా, విజయనగరం టౌన్, విజయనగరం తాలూకా, సంతపేట సౌత్‌వార్డు టి. ఎస్. నం. 1042, 966, 1041, 1044, 1043/2, 906, 843, 905, 1045, 845, 844, 682, 677, 846, మరియు కొన్ని వెస్టువార్డు 9/1—పరిమితి మొత్తం యు. 16—41802 చ. అ. లు

జి. ఎస్. ఎన్. రామమూర్తి,
దివాన్ అండ్ ఆథరైజుడు ఏజంటు,
రాజా ఆఫ్ విజయనగరం.

కావలెను

జి.ఎం. హోమియో కాలేజి (గుంటూరు)

ఎ. పి. ప్రభుత్వ రికగ్నైజ్డ్ ఇన్‌స్టిట్యూట్‌లో 3 సం. డిప్లొమా,6 నెలల రిఫ్రెషర్ కోర్సులకు అర్జీలు తీసికొనబడును. (ప్రాస్పెక్టసు 50న.పై. స్టాంపులు), 'ఏ' క్లాసు డాక్టర్లు కావలెను.

ఆంధ్రప్రభ కళాసాహిత్య విజ్ఞాన వేదిక

భాషాసౌందర్యంలో, గానమాధుర్యంలో రసపోషణలో, అర్థసంపదలో క్షేత్రయ్య పదాలకే అగ్రతాంబూలం

కృష్ణాజిల్లాలో కూచిపూడి అనే గ్రామానికి సమీపంలోమొవ్వఅనే చిన్నపల్లె ఉంది. పద కవితాపితామహుడు క్షేత్రయ్య యీ పల్లెలో జన్మించినట్లు చరిత్ర ప్రసిద్ధి. ఇతడు 17 వ శతాబ్దంనాటివాడు. క్షేత్రయ్యకు వరదయ్య అనిచిన్ననాటిపేరు. మొవ్వపురిలో నెలకొనియున్న మువ్వ గోపాలస్వామి అనుగ్రహము చే క్షేత్రయ్య మహాగాయకుడై శృంగారపదకవిత్వము చేస్తూ తంజావూరు విజయరాఘవ నాయకుని కొలువులోనూ, మధుర గోలుకొండ ప్రభువుల దర్బారులోనూ మువ్వగోపాలాంకితముగ అద్భుతమైన పదాలు రచించి, గానముచేసి అద్వితీయమైన గౌరవము పొందాడు. పైడాల

ఆలయంలోని వేణుగోపాలస్వామి దివ్యసుందర విగ్రహం

గురుమూర్తిశాస్త్రి గీతం, వీణకుప్పయ్య వర్ణం, త్యాగయ్య కృతి, ధర్మపురి సుబ్బారావు జావళి, క్షేత్రయ్య పదం కర్ణాటకసంగీతానికి స్వరూపమునిచ్చిన మేటికల్పనలు. క్షేత్రయ్య యీ వాగ్గేయకారులందరికంటె పూర్వుడయ్యు గేయరచనలో మహోన్నతమైన స్థాయికి చెందిన పదాలు రచించడం చాల ఆశ్చర్యకరం.

క్షేత్రయ్యకు పూర్వం అన్నమయ్య, పురందరదాసు పదాలను రచించి గానం చేసిన మహాభక్తులు. కాని నేటికాలమున వారిసంగీతములేదు ప్రచారములో లేదు. పదములసాహిత్యములు మాత్రం లభ్యమై ఇటీవల అచ్చువేయబడినవి. వారు పాడిన సంగీత సామగ్రి మాత్రము మాయమైపోయింది.

క్షేత్రయ్య తర్వాత సారంగపాణి, బొల్లవరం వారు మొదలైన ప్రసిద్ధ వాగ్గేయకారులు ఎన్నో పదాలు రచించారు. వీటన్నిటిలోనూ రసపోషణయందు, అర్థసంపదయందు, భాషా సౌష్ఠవమున, గానమాధుర్యములోనూ క్షేత్రయ్య పదాలకే అగ్రస్థానం. క్షేత్రయ్య పదాలలో శృంగారరసమే తాండవిస్తుంది. ఇతడు రసప్రకరణం, శృంగారశాస్త్రం జీర్ణించుకున్న కవిశ్రేష్ఠుడు, గాయకశిఖామణి. శృంగారరసం క్షేత్రయ్య పదాలలో వలె ఇతరకావ్యాలలో పోషించబడలేదనుట అతిశయోక్తిగాదు. నాయికా నాయక భేదాలూ, వివిధావస్థలూ, వివిధ విభావానుభావ వ్యభిచారి భేదాలూ అన్నింటికీ లక్ష్యాలు క్షేత్రయ్య పదాలలో కనపడతాయి.

క్షేత్రయ్య లక్షణసమ్మతమైన భాష రానివాడు కాదు. దీర్ఘసంస్కృత సమాసాలు క్లిష్టమైన తత్సమపదాలు విడిచిపెట్టి చెవికింపైన వాడుకపదాలు సర్వజనసామాన్యముగా అర్థమయే రీతిని సందర్భశుద్ధితో ప్రయోగించి భాషను స్వతంత్రంగా ఉపయోగించాడు. ఇతను వాడిన తెనుగుభాషకు జానుతెనుగు అని పేరు. కొన్ని శబ్దాలకు క్షేత్రయ్య ఉద్దేశించిన అర్థాలు ఇతరులెవ్వరూ వాడినట్లు కనపడదు. కోరిక అనే అర్థంతో ఎన్నిక అనేమాట, పక్షక అనుటకు ఏడియుచుండురుగా, చందురు పిల్లలా అనే మాటలు, చేయిచేయి పట్టుకుని గుంటలాడుటకు చేపట్టు అనేమాట ఇందు కుదాహరణములు.

ఇతడు తన పదాలలో వాడిన ఛలోక్తులెన్నో ఉన్నాయి. 'తోటకూరవొంగవలె తాలగిపోయేవాడవు, బావికోసిరు వెల్లవ పాయ్యానటవే, వెన్నెలటికట ఎవ్వారికైనా లేదా? వెన్నపంటిమనసు రాయిజేసుకొన్నాడు, సముఖాన రాయబారములేలే, యిత్తడిసొమ్ము లెచ్చైన బంగారమౌనె, సొమ్ముడిపోగివలె పోయె నా బ్రతుకు' ఇట్లాంటి వెన్నో ఉన్నాయి.

క్షేత్రయ్య శృంగారశాస్త్రమునకూ, ఆంధ్రవాఙ్మయమునకూ కంటె సంగీత శాస్త్రమునకు చేసిన సేవ చాల ఎక్కువని నా అభిప్రాయం. నాలుగువేలకుపైగా అనుపమాన ప్రతిభతో అద్భుతమైనపదాలురచించి గానంచేసి శ్రోతలను ముగ్ధులనుచేశాడు. ముఖ్యంగా రక్తిరాగములలోనే కల్పన చేశాడు. సప్తతాళములలోనూ మేటి యనదగిన త్రిపుటతాళంలోనే చాలాపదాలు రచించాడు. సంగీతరసాన్ని సాటిలేని ప్రతిభతో ప్రకటించడానికి తగినవిళంబగతిలోనే గానం చేశాడు. పాడేటందుకు సానుకూలమైన వాడుకభాషలో సులభశైలిలో పలుకుపలుకునను తేనె లొలికేలాగ

డాక్టర్ శ్రీపాద పినాకపాణి

పదకల్పన చేశాడు. ఇతని పదాలన్నీ అభినయం చేయడానికి తగియుండడంవల్ల నాట్యకళకు బోలెడు సామగ్రినిచ్చి ఆ కళకు నూతన వికాసం కలిగించాడు. మరే వాగ్గేయకారునికీ ఇంత అదృష్టం పట్టలేదని నా నమ్మకం.

క్షేత్రయ్యపాడిన రాగాలు నేటికాలమున లభ్యమైన పదాలనుబట్టిచూస్తే 40 కి పైగా ఉన్నాయి. అందు రక్తిరాగములే ఎక్కువ. రక్తిరాగము అనగా ద్రాక్షాపాకమువలె వినువారి వీనులకు విందుగ సోకి క్షణంలోనే మనసు నాకర్షింపగలిగిన జీవరాగములు. చర్వితచర్వణముగా ఎంతసేపు ఆలాపనచేసినా సరే రాగభావం అనుక్షణమూ స్ఫురిస్తూ రక్తిపుట్టిస్తాయి ఈ రాగాలు.

శహన, ముఖారి, సావేరి, కేదారగౌళ, మోహన, ఆనందభైరవి, పున్నాగవరాళి, నాదనామక్రియ, సురటి, అఠాణా మొదలైనవి రక్తిరాగాలు. మేళకర్తరాగములలో కూడ రక్తిప్రధానములైన కళ్యాణి, తోడి, పంతువరాళి, శంకరాభరణం మొదలైన రాగాలే ఉపయోగించాడు. రాగలక్షణం ఇతని పదాల్లో ఇమిడిపోయి వుంటుంది. ఏ రాగంలో పదమైనాసరే రాగభావాన్ని క్షణమాత్రమైనా వీడకుండా రచించడం క్షేత్రయ్య కల్పన. రాగలక్షణమూ, రాగభావాన్ని పోషించే ప్రయోగాలు తెలుసుకోవాలంటే క్షేత్రయ్యపదాలు లక్ష్యములవలె ఉపకరిస్తాయి.

ఉదాహరణకు సురటి పదంలో రాగం ఉళేని—మందరభరుమైన—పదంలో రాగలక్షణం గమనించవచ్చు—చాలా వాటో బాసలు కర్ణాటక సంగీతానికి గమకం ప్రాణం వంటిది. ఒక స్వరమును తక్కిన స్వరముల ఛాయతో పలకడమే గమక మనిపించుకుంటుంది. బేగడవర్ణంలో పల్లవి వినవచ్చు. రెండుస్వరాలమధ్య నున్న నాదం ఉపయోగిస్తూ స్వరాలకు అందం తెచ్చేలాగ వాడడమే గమకం. అట్లా గమకం పాడినవాడే సరియైన రాగభావం స్ఫురిస్తుంది. దర్బారువర్ణం—తోడలో— గాంధారం— నిషాదం— ధైవతం అలాగాక సప్తస్వరములనూ తమతమ స్థానములతోనే పాడినా గమకరహితంగా పలికితే రాగభావ మూరాదు, సంప్రదాయ విరుద్ధమూ అవుతుంది.

గమకం తృప్తిగా పాడవలసివస్తే పాట వేగంగా నడవకూడదు. నెమ్మదిగా పాట నడిచినప్పుడే గమకాలు పాడడానికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ రహస్యం బాగా తెలిసి క్షేత్రయ్య చౌకకాలం — అనగా స్లోటెంపో లోనే ఎక్కువగా పదాలు రచించాడు. తాళం కూడా చౌకకాలంలో నడిపారు. కీర్తనకారులలో ముత్తుస్వామి దీక్షితులు యీ విషయం బాగుగా గుర్తెరిగినవాడు. పున్నాగవరాళిలో దీక్షితారకృతి ... ఉదాహరణ 'ఏహి అన్నపూర్ణే' నిన్ను జూచి అనే క్షేత్రయ్యపదం చూడవచ్చు. కర్ణాటక సంగీత సంప్రదాయంలో గమకశుద్ధి పొందాలంటే ప్రతిగాయకుడూ క్షేత్రయ్యపదముల తగురీతిని పాఠంచేసి సాధకం చెయ్యాలి. పాటకు మందగమనం తక్కువ మాటలూ ఉన్నప్పుడే గమకాలు సమృద్ధిగా, యథోచితంగా పాడడానికి సావకాశం ఏర్పడుతుంది.

ఉదా:— పయ్యెదపై—నాదనామ క్రియ పదంలో చూడండి. సప్తతాళాల్లోనూ త్రిపుట తాళానికి పొంకం, గమనసౌదర్యం ఎక్కువ. ఏడు క్రియల తాళం. మొదటి భాగంలో మూడు క్రియలూ, రెండవభాగంలో నాలుగుక్రియలూ కలిగి బేసిసంఖ్యలో ఉన్న లయబింకం, సరిసంఖ్యలో ఉన్న సులభగమనం కలిసి మొత్తం తాళానికి ఒక విధమైన జిగి వస్తుంది. లయలోని ప్రతిభ ప్రదర్శించడానికి త్రిపుటతాళం చాలా అనువైనది.



సాలంకృత వేణుగోపాలమూర్తి. క్రిందివరుసలో ఉత్సవ విగ్రహాలు

ఉదా:— ఆదితాళంలో ముఖారిపదం అక్కర లేని—బసొసే— ఇక త్రిపుట తాళంలో అదే రాగంలో మరొక పదం వుంది.

శ్యామశాస్త్రి త్రిపుటతాళంలో చేసిన భైరవి స్వరజతి, పూరికల్యాణి, కళ్యాణి, ధన్యాసి, మాయామాళవగౌళ రాగాల్లో చేసిన కృతులు ఆదితాళంలో చేసిన కృతులలో కంటె ఎక్కువ గమన సౌందర్యం కలిగి ఉంటాయి. విద్వాంసులకు నెరవు, స్వరకల్పన యీ త్రిపుటతాళపు కృతులలో పాడడమంటే మహోల్లాసంగా ఉంటుంది. సమర్థించి త్రిపుటతాళంలో మనోధర్మ సంగీతం పాడిన విద్యార్థి విద్వాంసు డగును. క్షేత్రయ్య పదములవలెనే సారంగపాణి, ఘనం సీనయ్య, బొల్లవరంవారు మొదలైన ప్రసిద్ధ వాగ్గేయకారులు రచించిన పదాలు కూడా ప్రస్తుత కాలంలో అమలులో ఉన్నాయి. కర్ణాటక సంగీతములో క్షేత్రయ్య పొందిన ఔన్నత్యంలో వారికి కూడా భాగముంది. క్షేత్రయ్యకుపూర్వం అన్నమయ్య పురందరదాసులు పదాలు రచించారు. కాని వారు కల్పనలలో ఉద్దేశించి ప్రకటించిన సంగీతం యీనాడు వినబడుటలేదు. అదెలాంటిదో మనకు తెలియదు. త్యాగరాజాది సంగీత జ్యోతుల పోకడలు తెలియకుండగనే ఇంతటి మహోన్నతస్థాయికి చెందిన కర్ణాటకసంగీతరచనలు కల్పించి గానం చేసినవారిలో ప్రథముడు క్షేత్రయ్యమహాశయుడే అని భావించవచ్చు.

పాట కత్యంతానుకూలమైన విళంబగతిలో సుప్రసిద్ధ రక్తిరాగములలో సప్తతాళములలోను మేటి యనదగిన త్రిపుట తాళములో, ముద్దులొలుకు తేటతెనుగు భాషలో వేలకొలది అనన్యసాధ్యములైన సంగీతరచనలు కల్పించి, కర్ణాటక సంగీతపు ఔన్నత్యమును ప్రకటించిన క్షేత్రయ్య మహావిద్వాంసుని ఋణము కవి గాయక రసిక మహాజనులు ఏనాటికి తీర్చుకోగలరు ?

క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవం

పదకర్తలలో సాటిలేనివాడుగా, పరమ భక్తాగ్రేసరుడుగా ఖ్యాతిగాంచిన క్షేత్రజ్ఞుడు కృష్ణామండలంలోని మొవ్వ గ్రామంలో అవతరించి ఇప్పటికి మూడువందలేళ్లు. ఈ నెల 11 నుంచి 17 వరకు తెలుగు దేశం పలుతావులలో క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవాలు జరుగుతున్నవి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ ప్రత్యేక అనుబంధాన్ని ప్రచురిస్తున్నాము. —ఎడిటర్.



కృష్ణాజిల్లా కూచిపూడికి సమీపంలోని మొవ్వగ్రామంలో వెలసిన వేణుగోపాలస్వామిదేవళం. ఈ స్వామిని కీర్తించే విటరాయుడైన? వరదయ్య క్షేత్రయ్యగా శాశ్వత కీర్తినార్జించాడు

క్షేత్రయ్యగా చిరకీర్తి నార్జించిన మొవ్వ వరదయ్య

పలుకు పలుకునా తేనె లొలుకు మాటలతో— పదేపదే ప్రతిఫలించే లోకానుభవంతో—ఎంతటి వారికైనా 'భళిరా' అనిపించే భావసంపదతో— 'ప్రేయసీ' ప్రియుల హావభావాలలో దర్శింపచేసే నుడికారపు సొంపులతో —— ప్రేక్షకులను, శ్రోతలను ఉఱ్ఱూతలూగించే పదసాహిత్యానికి శ్రీకారంచుట్టిన ప్రముఖ వాగ్గేయకారుడు క్షేత్రయ్య.

'క్షేత్రయ్యపదము'లంటే పలువురికితెలియదేమో! ఈ పేరుతో పెనవేసుకొన్న పరిచయం కంటే "ఇక నేలనే ఇట్టి వలపు యిసుమంతైన తెలియదాయె, మగువా! యిది నానోముఫలము— మరచేనంటే మరువదాయె" —ఇత్యాది పదముల తోటి పరిచయం మనవారి కెక్కువంటే అతిశయోక్తికాదు. వారి పదాల్ని కొన్నింటిని మాత్రమే కూచిపూడివారు సాధన చేశారు. తదనుగుణంగా 'నాట్యప్రక్రియ' కూచిపూడివారితోబాటుతెనుగు

రచన: **శ్రీ వాదారి శ్రీనివాసశర్మ**

నాట వాడవాడలా వ్యాపించిపోయింది. ఇట్టి ఉత్తమోత్తమ పదసాహిత్యరీతిని వాఙ్మయసరస్వతికి కాన్కపెట్టి తెనుగునాట తనపేరును అజరామరమొనరుచుకొన్న మహనీయుడు క్షేత్రయ్య.

క్షేత్రయ్య సరససాహిత్యకవితా చతురుడు. ఉభయ భాషలయందు గాఢమైన దుష్య మందిన ప్రజ్ఞాశాలి. 'క్షేత్రయ్యపదములు' చూచినవెంటనే చప్పున స్ఫురించే సంగతి—సంస్కృతంలోను, ఇంటింటా సరసుల వ్యవహారంలో ఇంత శ్లిష్టమైన పలుకుబళ్ళతో నిండిన తెలుగులోను— అతని కుండే గాఢవైదుష్యం. సంస్కృత వాఙ్మయంలో శృంగార భావవిలసితాలైన కావ్యాలను కూలంకషంగా చదివి, లక్షణగ్రంథములను కూడా అడుగంటా ఆపోశనం పట్టిన మహనీయుడు క్షేత్రయ్య.

'దేశి సాహిత్యం' ఈ పదాలలో ప్రతిబింబించినంతగా, ఇతర కర్ణాటకబాణీలో కలగా పులగమైన దాక్షిణాత్యసంగీతంలో ప్రతిఫలించలేదేమో! తెనుగు గడ్డయందే పుట్టిన తెనుగు కవితే స్వతంత్రంగా రూపొందించబడి జానుతెనుగుసరళిని హక్కుభుక్తం చేసుకున్న ఈపద సాహిత్యం—ద్రావిడుల ప్రభావానికి లొంగి, ద్రావిడదేశంలో ప్రాణప్రతిష్ఠ చేసు కున్న సంగీతంకంటె తెనుగువారి ఆదరాభిమానాలు చూరగొన్నదేమో! కాని—

భక్తిరసామృత ప్రవాహంలో తన్మయులైన అన్నమయ్య త్యాగయ్య తీరులు వేరు; అడుగడుగునా శృంగారరసనిర్ఝరిని వెలువరించి ఒలకబోసిన క్షేత్రయ్య తీరువేరు: శ్రీ వేంకటేశ్వరుని దివ్యచరణామృతాన్ని గ్రోలి, రసతన్మయుడై మధుర ఝుంకారం చేస్తూ వేలకొలది కీర్తనలు తత్పద సన్నిధిలో గానం చేశాడు అన్నమయ్య. శ్రీ రామచంద్ర దివ్యచరణారవింద ధ్యాన భజన సుధారసంచే మత్తిల్లి — సంగీతానికే అవతరించిన అవతారమూర్తిలా — వేలాది కీర్తనలు వ్రాసి శిష్యపరంపర కందించిన మహనీయుడు త్యాగయ్య. భక్తికివైరాగ్యమే ప్రధానం. అచంచల వైరాగ్య మున్నవాడు భక్తుడు నిద్రాహారాలు మాని భగవద్గుణగానంలో లీనమైపోతాడు. భక్తుడు శృంగార ప్రియుడైతే వాని భక్తిని శృంగారరసంలో ముంచెత్తి వెలువరింపచేస్తాడు. అన్నమయ్య వేంకటేశ్వరుని భక్తుడు. త్యాగయ్య శ్రీరామభక్తుడు. వారి భక్తి వైరాగ్య ప్రధానమయింది. కాని క్షేత్రయ్య భక్తిలో వైరాగ్యం ఉపసర్జన మాత్రమే. అతని భక్తి జయదేవుని భక్తిలాంటిది. అతని భక్తికి ఆలంబనం మువ్వగోపాలుడు, గోపికాంగనలు.

మొట్టమొదట పద సంప్రదాయాన్ని సంస్కృత భాషలో సృష్టించినవాడు — పద్మావతీ చరణచారణ చక్రవర్తి — జయదేవుడు. జయదేవుని 'గీత గోవింద' మనే కావ్యం ఈనాటికీ ఆసేతు హిమాచలం సాటిలేనిదిగా పేరు గాంచింది. దానినే మనం 'అష్టపదు'లంటాం. అందులో రాధాకృష్ణులు—నాయికానాయకులు—ఆలంబనం. వారి శృంగారభావాలే వర్ణనీయాలుగా రూపొందించి పదగ్రథన చేశారు జయదేవుడు.

భరతనాట్యానికి తగిన విధంగా ఎనిమిది చరణములతో ఒక్కొక్క పదాన్ని రూపొందించి, చివరిపాదంలో తన 'జయదేవ' ముకుటం పెట్టివాడు. శృంగార భావతరంగిణి రమణీయ పదబంధాన్ని ప్రియురాలు, ధర్మపత్ని అయిన పద్మావతి అభినయించి చూపేసరికి వారోత్కర్షతో పొంగిపోయేవాడట. ప్రేక్షకులను పులకితుల చేసే భావసంపద, శ్రవణపేయమైన మధుర కోమల పద విన్యాసం అష్టపదులలో నింపి మహాకవులను కూడా 'బాపురే' అనిపించేటట్లు చేశాడు జయదేవకవి. అత డన్నాడు కదా!—

"యది హరిస్మరణె సరసం మనో
యది విలాస కళాసు కుతూహలం
మధురకోమల కాన్త పదావలిం
శృణు తదా జయదేవ సరస్వతీమ్!!"

కాబట్టే విశ్వకవియైన రవీంద్రనాథ టాగోరు వంటివారు కూడ జయదేవుని పదజాలాన్ని పుణికి పుచ్చుకున్నారు.

పదము లీనాడు మనకు క్రొత్తగా వచ్చింది కాదు. కావ్యాలలోను, శాసనాలలోను ఈ పదముల సంగతి మనకు వినవస్తూనే వున్నది. నన్నయ్యకు పూర్వం మధ్యాక్కరలు, ద్విపద, త్రిపద, షట్పదల వంటివి రచించి జనులు గానం చేసేవారట. పాల్కురికి సోమనాథునికాలంలో, అంతకు మునుపుకూడా దేశంలో ప్రచారపథంలో ఉన్న పదసాహిత్య సంపద నిలా పేర్కొన్నాడు —

"పదముల్, తుమ్మెదపదముల్, ప్రభాత
పదములు, శంకర పదముల్, నివాళి
పదములు, వాలేశు పదముళ్ళు, గొబ్బి
పదములు, వెన్నెల పదములు, సంజ
వర్ణన మరి గణవర్ణ పదములు
బాడుచు నాడుచు — "

శిష్యులు, శివభక్తులు పండితారాధ్యులతో గూడి వెంటవచ్చారట. ఆడుచు పాడుచు వస్తుండే వారిని వెంటబెట్టుకొని పండితారాధ్యుడు వెలనాటి చోడుని కొల్వు గురువుతో వాదించేందుకు బయలుదేరారుట. పద సాహిత్యం తెనుగువారికి సొంతమైన సొమ్ము; స్వతంత్ర భావస్ఫూర్తిలో దీనిని తెనుగువారి కందించి, భావస్వాతంత్ర్యం, భాషా స్వాతంత్ర్యం చూపిన మొనగాడు క్షేత్రయ్య. ఈ మహనీయుడు కీర్తికాయుడై నెలకొన్నాడే కాని, యితని పుట్టుపూర్వోత్తరాలు — తక్కిన మహనీయ కవిజీవితాలవలెనే — ఇదమిత్థమని నిర్ణయించటానికి వీలులేక అయోమయమైపోయింది. ఇంతవరకు తేలిన పరిశోధనా ఫలితాన్ని శ్రీ విస్సా అప్పారావుగారు క్షేత్రయ్య పదాలలో ప్రకటించారు.

'క్షేత్రయ్య' అసలు పేరు మొవ్వ వరదయ్య. కృష్ణాజిల్లాలో ఘంటసాలకు సమీపమందు గల 'మొవ్వ పురి' ఇతని జన్మచే పావనమయింది. ఆ గ్రామంలో వేణుగోపాలస్వామి దేవళం క్షేత్రయ్య హృదయాన్ని మారగొంది. భక్తితన్మయుడై, గణిక ప్రేరణచే వేణుగోపాలనామాంకితములైన శృంగార పదాలు వ్రాసి భగవదంకితం చేశాడు క్షేత్రయ్య.

వరదయ్య చిన్నవాడే విద్యాభ్యాసానికి కూచిపూడి చేరాడు. కూచిపూడి మొవ్వకు చాల సమీపంలోనే వుంది. అందుచే వరదయ్య కూచిపూడికి పోయి అచ్చట ఒక విద్వాంసుని వద్ద చేరి సంస్కృతాంధ్రము లభ్యసించాడు. అతని ప్రజ్ఞా పాటవం ఎటువంటి తక్కిన విద్యార్థులు విజయవిలేకపోయేవారు. సాహిత్యమందే కాకుండా, సంగీతంలోకూడా అతనికి అసాధారణ వైదుష్యం అలవడింది. అతడు

(మిగతా 6 వ పేజీలో)



మొవ్వగ్రామంలోనిదే శివాలయం



వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహాలు (ఫోటోలు: ... ఫోటోగ్రాఫర్ ఎస్. మురళీధర్)

క్షేత్రస్వామి ప్రశంసా

నమ స్వద్భక్తిసంగీతక్షేత్రా యామరమూ రయే
యస్య వాచి వసన్ మువ్వగోపాలో దృశ్యతే హసన్.

యస్య గీతానులాపేన భుక్తిముక్తీచ సాధితే
వారకన్యాభి రప్యద్య తస్మై క్షేత్రాయ మే నమః.

స్వామిన్ త్వ(ద)చితా రచనేన నిభృతా గోపాలలీలాపరాః
శృంగారాత్మకగీతికాః శ్రవణయో రన్యోక్తినిర్మోహతామ్
సంస్పృశా నితరాం మదాత్మజలజే భృంగాయమానం హరిం
గోపీబాహులతావృతామరతరుం బధ్నం త్యహో తే కిథాః

అస్తు మాఽస్తు మహైశ్వర్యం సతతో రిపూరకమ్
త వాత్మస్థైర్య మేకం మే ప్రయచ్ఛ క్షేత్రసద్గురో.

—శ్రీ దేవరకొండ చిన్నికృష్ణశర్మ

గాంధీపథం
ప్రభాకర్‌జీ డైరీనుంచి

నూరు పౌన్లు

పనిచేసేవారిని ప్రోత్సహించి, ఇబ్బడిగా, ముబ్బడిగా ఫలితాన్ని సాధించడం బాపూజీకే తెలుసును.

వ్యవసాయ విభాగాన్ని చూస్తూండే మాజీ సైనికుడు బలవంత్‌సింగ్‌జీ ప్రార్థనానంతరం గాంధీజీని సమీపించారు. పెద్ద గుమ్మడికాయ మోసుకు వచ్చా రాయన.

గుమ్మడి కాయలు పండించడంలో అందె వేసినచెయ్యి బలవంత్‌సింగ్‌జీది. మనిషి అంత బరువుగల గుమ్మడికాయలు పండిస్తా రాయన.

బలవంత్‌సింగ్‌జీ సమీపించగనే బాపూజీ చిరునవ్వు నవ్వుతూ ఆయనవంక ఆయనమోసి తెచ్చినగుమ్మడికాయవంక చూచారు 'ఏమిటి?' అన్నట్లు.

బలవంత్‌సింగ్‌జీ సంతృప్తి ఉట్టిపడే చూపులతో, బాపూజీ యెదుట గుమ్మడికాయదించి, "బాపూజీ, ప్రభాకర్‌జీతో దీని తూకంవేశాను. ఆయనకంటే ఇది బరువే ఉంది. ఆయనబరువు ఎనభై నాలుగుపౌనులు" అన్నారు.

బాపూజీ ప్రశాంతవదనంపై సంతోషరేఖలు పొడసూపినవి. "నూరుపౌన్లు పూర్తి చెయ్యాలి" అంటూ ముసి ముసినవ్వుతూ వెళ్లిపోయా రాయన.

అనంతరాంజీ

అనంతరాంజీకి పూర్తిగా స్వస్థత చిక్కలేదు. అప్పు డప్పుడు అదిజొటపడుతూఉండేది. నాలుగునెల్లకు, ఐదునెల్లకొకసారి అలా జరుగుతూ ఉండేది. అది ఏవేళవస్తుందో, ఏచోట వస్తుందో ఎవరికీ తెలియదు. మొత్తంమీద అది నేనున్నానుసుమా అని ఒకసారి తలబెట్టి పెట్టి అందరికీ కనిపించి పోతుంది.దానిపేరే ఉన్మాదం.

ఒకనాడు ప్రార్థనకు అందరూ కూర్చున్నారు., బాపూజీకూడా ఉన్నారు. గాంధీజీ 'ప్రార్థన' అని ప్రకటించటంతో ఆశ్రమ ప్రార్థన ఆరంభమవుతుంది. ఆయన ఆ ప్రకటన చేయగానే "కనూగాంధీగానీ,ప్రభాకర్‌జీగానీ ప్రార్థన ఆరంభిస్తారు. ఆరోజులలో వీరిద్దరిలో ఎవరో ఒకరు ప్రార్థనను నడుపుతూ ఉండేవారు. ఆనాడు గాంధిజీ, 'ప్రార్థన' అని ప్రకటించగానే, అనంతరాంజీలేచి చెయ్యెత్తి, "ఆగండి" అన్నాడు. అందరూ నివ్వెరపోయి అతని వంకచూచారు.

"ఇంత చిన్న విషయం కూడా మీరు తెలుసుకోలేక పోతున్నారు. జారులు తీర్చి ప్రార్థనకు కూర్చున్నారు కదా? అలాగ మీ చెప్పులు కూడా వరుసగా ఎందుకు పెట్టలేదు. ? చిందరవందరగా ఎందుకలాపారవేసి వచ్చారు?లేవండి, చెప్పులన్నీ చక్కగా సర్ది వచ్చి కూర్చోండి.ఇంత నిర్లక్ష్యపు మనసుతో ప్రార్థనము భగవంతుడు కూడాఆలకించడు. లేవండి" అంటూ ఉపన్యసించాడు.

సాధారణంగా బాపూజీని సందర్శించగోరే వారందరూప్రార్థన సమావేశానికి హాజరవుతారు. అక్కడ ఏ తొందర లేకుండా తనవితీరా ఆయనను చూచే వీలుంటుంది. ఆశ్రమ వాసులైతేనేమి, సందర్శనార్థం వచ్చినవారైతేనేమి దాదాపు వెయ్యమంది నాటి సమావేశంలో ఉన్నారు. అందరూ ఆశ్చర్య చకితులై చూస్తున్నారు. ఇదేమిటో తెలియక. బాపూజీకి, ప్రభాకర్‌జీకి, మరి కొందరు ఆశ్రమ వాసులకు మాత్రం తెలుసును అనంతరాంజీని పట్టి వేధిస్తున్న బాధ్య మేమిటో.

"అనంతరాంజీ, ఇక్కడకువచ్చి కూర్చోండి" అంటూ అనునయంగా పిలిచారు ప్రభాకర్‌జీ. అనంతరాంజీ పిడుగుపంటి సమాధానమిచ్చాడు "నేను రాను, మీతంబురా తన్‌బురా" అన్నాడ. ఉన్నచోటినుంచి కాలు కదపకుండా. 'తన్‌బురా' అంటే 'తనువు చెడుది' అనికదా అర్థం? ఈ మాట అని ఆగక, "ఓం, ఓం' అంటూ కేకలు వేస్తూ, అక్కడ అందరి నడుమ గంతులువేయ సాగాడు.

బాపూజీ లేచారు, అనంతరాంజీ వద్దకు నడిచారు. అతడి చేయి పట్టుకొని, తీసుకు వచ్చారు. తన ప్రక్కనే కూర్చోబెట్టుకున్నారు. అనంతరాంజీ అప్పటికి శాంతించాడు, మం త్ర ము గ్ధు ని వ లె. ప్రార్థన మరే విఘ్నం లేకుండా జరిగిపోయింది. అనంతరాంజీని వెంట బెట్టుకొని బాపూజీ వెళ్లారు. అతని ఉద్విగ్నతను ఉపశమింపజేయుటానికి ఏవేవో కబుర్లు చెప్పారు. కాని, ప్రయోజనం లేకపోయింది. అతని ఉన్మాదం తీవ్రమైంది.

"ఇతడికి ఉన్మాదమైతే ఉందికాని, చెప్పేవన్నీ నీతి మాటలే!" అంటూ నవ్వారు బాపూజీ. ఆ ఒక్కసారే కాదు, అనంతరాంజీకి ఆ వ్యాధి తిరగ బెట్టినప్పుడల్లా బాపూజీ ఈ మాటే అంటూండేవారు.

ఈ విధంగా పిచ్చి రేపెత్తిపోయిన తర్వాత, ఈయనను ఆస్పత్రిలో చేర్పించాలా లేదా అనే వివాదాంశ ఆశ్రమ వాసులలో బయలు దేరింది. అది బాపూజీదాకా ప్రాకింది. బాపూజీ ఆశ్రమ వాసులలో అన్నారు. "సంఘటంలో దోషముంటుందని నాకనిపించటం లేదు. అక్కడ కూడా ఉండేది ఈయన మిత్రులే కదా? అయితే ఆలన, పాలనలలో తేడా ఉండవచ్చును. రోజా ఒక మనిషిచేత అన్నం పంపటం, అతని సుఖ దుఃఖాలు కనుక్కు రావటం మంచిది."

బాపూజీ చెప్పిన ప్రకారమే జరిపారు.

వారం రోజులలో అనంతరాంజీకి వ్యాధి కుదిరి ఆశ్రమానికి తిరిగి వచ్చారు.

ఉప్పు, సోడా

బాపూజీవద్ద ఉప్పు సీసాఒకటి, తినేసోడా సీసా ఒకటి ఎప్పుడూ ఉంటాయి. రెండు సీసాల్లోనూ రెండు చిన్న చెంచాలుంటాయి. భోజన సమయంలో కొంచెం ఉప్పు, కొంచెం సోడాకూరలలో వేసుకొని, కొయ్య గరిటెలో కలుపుకొని తింటారు. ఏ సీసాలోని చెంచాతో ఆ సీసాలోని పదార్థం వడ్డించుకుంటారు. పుళ్ళి ఎందులో చెంచా అందులోనే ఉంచుతారు.

వడ్డించుకునే టప్పుడు బాపూజీ చేతులు వణకుతుంటాయి. రోజా ఇదంతా చూస్తూ ఉండేప్రభాకర్‌జీ, బాపూజీకి ఈ శ్రమతప్పించ టం మెళాగని యోచించారు. ఒకనాడు బాపూజీ ఉప్పువడ్డించుకోబోతుండగా తాను ముందుకు వచ్చి, ఉప్పుసీసా మూత తీసి క్రింద పెట్టి, కొంచెం ఉప్పువడ్డించారు. వెంటనే సోడా సీసా మూత తీసి క్రింద పెట్టికొంచెం సోడా వడ్డించ బోయారు.

"నై, నై, నై" అంటూ చేయి అడ్డం పెట్టారు బాపూజీ. ప్రభాకర్‌జీ చేతిలోని, సోడా చెంచాతో అలాగే ఆగిపోయారు.

"అది తప్పు" అన్నారు బాపూజీ.

"ఇందులో ఏముంది? ఉప్పులో చెంచా సోడాలోవాడితే ఏముంది?" అన్నారు ప్రభాకర్‌జీ తికమక పడుతూ.

చిరునవ్వు చిందిని బాపూజీ అన్నారు: "ఒకరికి ఉప్పుమాత్రమే ఉపయోగించడం నియమం, సోడా నిషేధం, మరొకరికి సోడా ఉపయోగించటం నియమం, ఉప్పు నిషేధం అనుకో, అలాటప్పుడు మనం రెండూ కలపటం వారి నియమ భంగం కలుగుతుంది కదా? చిన్న చిన్న పనులు వివేచనతో చేయటం నేర్చుకోవాలి. చిన్న పనులలో చూపే అశ్రద్ధ పెద్ద పనులలో అశ్రద్ధకు దారి తీస్తుంది. పైగా, మూతలు క్రింద బోర్లపెట్టావు, అలా పెట్ట కూడదు. వెల్లకిల పెట్టాలి. తెలిసిందా?"

అప్పుడు తెలిసింది ప్రభాకర్‌జీకి, బాపూజీ "నై, నై, నై" అని ఎందుకు అన్నారో. "తెలిసింది బాపూజీ!" అన్నారు వినయంతో.

-శ్రీ ఊట్ల కొండయ్య

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పుట్టుపూర్వోత్తరాలు

రచన: ఆరుద్ర

1957 ఆగస్టు పదవతేదీన అప్పటి రాష్ట్రపతి శ్రీ బాబూ రాజేంద్రప్రసాద్‌గారు స్థానిక ప్రభుత్వ అధ్వర్యంక్రింద ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీని ప్రారంభించారు.

భారతీయ భాషలలోని సాహిత్య కార్యక్రమాలను పెంపొందించడానికి, సమన్వయించడానికీ, వాటిద్వారా సాంస్కృతిక సమైక్యతను సాధించడానికీ, ఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడమీని అంతకుముందే మొదలుపెట్టారు. కేంద్రసంస్థను స్థాపించడానికి చేసిన తీర్మానంలోనే ప్రాంతీయ సంస్థలను కూడా ఏర్పరచి, వాటిద్వారా సాహిత్య ప్రమాణాలసత్వరాభివృద్ధిని సాధించాలని ప్రాంతీయభాష లన్నింటిలోనూ సాహిత్య కార్యక్రమాలను ప్రోత్సహించాలనీ ఉద్దేశించారు. ఈ ఆశయంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీని ప్రారంభించింది. దీనిని సంస్థల రిజిస్ట్రేషన్‌చట్టం ప్రకారం నమోదు చేయించారు. ప్రభుత్వంవారు ప్రారంభించినా అకాడమీ స్వతంత్ర సంస్థగానే పనిచేస్తుంది.

కేంద్రమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ సంస్థకు అధ్యక్షులు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు ఉపాధ్యక్షులు. రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్థిక కార్యదర్శి గౌరవ కోశాధికారి. దేవులపల్లి రామానుజరావుగారు కార్యదర్శి.

ఈసంస్థలో అరవైముగ్గురు సాధారణ సభ్యులుండాలని నిర్ణయించారు. ఇందులో ఇరవైనాలుగుమంది పూరా పేరూ ఉన్న సాహిత్య సంస్థలప్రతినిధులు,మరో ఇరవైనాలుగు మందిని ప్రభుత్వమే సూచించి నియమిస్తుంది. సర్కారువారు స్వసంకల్పించే సభ్యులలో ఇద్దరు ప్రభుత్వాధికారులు, ఒకరు ఆర్థికశాఖ కార్యదర్శి, ఇంకొకరు విద్యాశాఖ కార్యదర్శి. ప్రభుత్వం నియమించే మిగతా సభ్యులు ప్రఖ్యాత పండితులు. మూడు విశ్వవిద్యాలయాలనుండి మూడు రెళ్ళు ఆరుగురుప్రతినిధులనుకూడా చేర్చుకుంటారు. తదితర ప్రాంతీయ భాషలైన ఉరుదూ నిమిత్తం ఒకరూ, మహారాష్ట్ర భాషకోసం ఒకరూ ప్రాతినిధ్యం వహిస్తారు. సోదరసంస్థలైన సంగీత నాటక అకాడమీనుండి ఒక సభ్యుణ్ణీ, లలితకళా అకాడమీనుండి ఇంకొక సభ్యుణ్ణీ కూడా కలుపుకుంటారు. ఈవిధంగా అరవైమంది సభ్యులను చేర్చుకున్నాక ముగ్గురు పండితులను 'కో ఆప్ట్' చేసుకుని సంఖ్యని పూర్తిచేస్తారు.

ఆశయాలలో ఈ మోస్తరు కేటాయింపులు చేసినా, ఆచరణలో మాత్రం సభ్యులను చేర్చుకోడానికి కొన్ని రకాలైన ఈతిబాధలు తప్పనిసరిగా వున్నట్లు కనబడతాయి. ఈమధ్య ఒకానొక అకాడమీ సభ్యుడు చెప్పినట్లు "అష్టాదశవర్ణాలవారికీ అధికారవర్గాలవాళ్ళ ఆశ్రితులకీ, 'అవును' రాయుళ్ళకీ, మూడు ప్రాంతాలవాళ్ళకీ, ముఖ్యమైన రాజకీయ ముఠాలవారి ఇష్టులకీ, సరిసమానమైన ప్రాతినిధ్యం ఇవ్వాలి" కనుక ఆ అవసరాలకు అనుగుణ్యంగానే సభ్యత్వాలను పంచిపెట్టక తప్పదు.

మొట్టమొదట అకాడమీని సంస్థాపించదలుచుకున్నాక, అందులో సభ్యత్వానికి అర్హులైన వాళ్ళఅంగీకరిస్తారో, లేదో తెలుసుకోవాలని కార్యకర్తలు భావించినట్లున్నారు. అంతర్జాతీయ విఖ్యాతి పొందిన ఒకానొక ఒకేఒక్క తెలుగు కథకుడికిలేఖవ్రాసి ఆయనను అకాడమీలోకి తీసుకోదలిచిన సంగతిచెప్పి అందుకు ఆయన ఆమోదాన్ని తెలియజేయమన్నారు. ఆయన ప్రత్యుత్తరం వ్రాసి తన సంసిద్ధత తెలియజేసేలోపున యింకో పుత్తరం వ్రాశారు. కారణాంతరాలవల్ల వారికి అకాడమీలో స్థానం కల్పించలేకపోతున్నందుకు కార్యకర్తలు రెండవలేఖలో చాలా చింతించారు.

అర్హతలుండి, అంతర్జాతీయ ఖ్యాతిపొంది, అది జాబితాలో ఎక్కి, ఆమోదానికి ఉత్తరం వచ్చిన అంతటి వ్యక్తికే అకాడమీలో ఎందుకు స్థానం యివ్వలేకపోయారో, ఆ కారణాంతరా లేమిటో కార్యకర్తలకే తెలియాలి.

స్థానాలు కల్పించిన తరువాత సభ్యులందరినీ మొదటిసారి సమావేశపరిచారు. ఆ ప్రాథమిక దశలో సభ్యులకు అకాడమీకార్యక్రమాలగురించి సహజంగానే ఏకాభిప్రాయాలు లేవు. సబబైమంది సభ్యులు సమావేశమైన సభలో దాదాపు అన్నిరకాల అభిప్రాయాలు వెలువడ్డాయి. పత్రికా విలేఖరులు వ్రాసిన ప్రకారం తొలిసభలో అనుకున్న మాటలు పరిశీలిస్తే నవ్వు వస్తుంది.

"రచయితలు పరస్పర సద్భావంతో కలిసిమెలసి పనిచేయాలని,నియమావళి సూత్రాలలో ఒకటి. డబ్బు ఖర్చేమీ ఉండదు కాబట్టే ముందు ఇలా పని ప్రారంభిద్దామని శ్రీ కృష్ణశాస్త్రిగారు సూచించారట."

అకాడమీ ఎనిమిదిపది సభ్యులు సమావేశమై కలుసుకొనడానికే అసలు ఖర్చు తప్పదు. సభ్యులకు మొదటి తరగతి రైలుఖర్చులు దార్కిఅలా రోజా పది రూపాయలు దినవెచ్చం అకాడమీ భరించాలి. ఈ సాహిత్య అకాడమీకి తాత్కాలికంగా పదివేల రూపాయలు మొదలు కేటాయించారు.

శ్రీ వేదుల "అకాడమీకి కేటాయించిన పదివేలు నాకుగాని, అర్హుడై సమర్పకరచయితకు గాని ఇవ్వండి" అని చలోక్తిగా అన్నారు. శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు. 'అదిగో అక్కడే వస్తుంది చిక్కల్లా' అన్నారట' ఈ హాస్యోక్తులు సభ్యులకి,శ్రవణానంద మవుతున్న వేళకు ముందుగానే కేటాయించిన పదివేలలోనూ చాలాభాగం అకాడమీ ప్రారంభోత్సవానికే ఖర్చైపోయిందని పత్రికా విలేఖరి కథనం.

ప్రాథమిక సమావేశంలో శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు "మనప్రాచీన కావ్యాలను సవిమర్శకంగాఅకాడమీప్రచురించాల"ని సూచించారు. "తెలుగు సారస్వత చరిత్ర తయారు చేయాలని, ఒక భాషలోని ముఖ్యమైన గ్రంథాలను మరొక భాషలోకి తర్జుమా చేయాల"నీ కూడాఆయన చెప్పారు. శ్రీ జాషువ "యితర భాషలలోకి అనువాదం చేయతగిన ఉత్తమ గ్రంథాలెన్నో తెలుగులో ఉన్నాయి" అన్నారు.

అనువాదాల కార్యక్రమాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ వారుచేబట్టారని, ఆంధ్రమహాభారతంలోని ఒక ఘట్టం మొదలు అడవి బాపిరాజు నవల దాకా పద్నాలుగు గ్రంథాలను పలుభాషలలోకి అనువదించామని మన కేంద్రసభ్యులు సెలవిచ్చిన సంగతి చాలామందికి తెలియక పోవచ్చును. కేంద్ర కార్యనిర్వాహకసంఘంలోనూ, సలహాసంఘంలోనూ సభ్యులైన పింగళి లక్ష్మీకాంతం గారి 'గౌతమ వ్యాసాలలో' సలహాసంఘంలో ఇతర సభ్యులైన విశ్వనాథ సత్యనారాయణగారి "ఏకవీర" దాయప్రోలు సుబ్బారావుగారి 'రూపనవనీతం' రామానుజరావుగారి 'సారస్వత నవనీత' వ్యాసాలూ అన్నిభాషలలోనికీ అనువదించాలని సిఫార్సు చేసిన సంగతి తరువాత ప్రచురించిన సాధికార రిపోర్టులం వల్ల విశదమవుతున్నది.

ప్రదేశ్ అకాడమీ ప్రాథమిక సమావేశంలో శ్రీ అబ్బూరిరామకృష్ణరావుగారు "ఉన్నదబ్బును దృష్టిలో పెట్టుకుని ఆచరణ సాధ్యమైన నిర్ణయాలు చేయా"లన్నారు. శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తిగారు "వ్యావహారికభాషాకోశం తయారు చేయాలనీ, మాండలిక పదాలకు వ్యవహారికభాషకు వ్యాకరణాన్ని పరిశోధించి తయారుచేయాల"ని సూచించారు. శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ ఇలాంటి "విషయాలలో ఇప్పుడప్పుడే తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దన్నారు" అప్పుడు వివాదాస్పదమైన విషయాలు తదుపరి సమావేశానికి వాయిదా వేశారు.

చివరకు అకాడమీ ఆశయాలూ, ఉద్దేశాలూ, విధానాలూ ఒక రూపందాల్చాయి. తెలుగుభాషా సారస్వతాల అభివృద్ధికి సాహిత్యవేత్తల మధ్య సహకారాన్ని పెంపొందించాలి. ఆధునిక ఆంధ్రభాషకు సప్రమాణికమైన వ్యాకరణాన్ని, నిఘంటువుని రచించే ఉద్దేశ్యంతో ఆధునిక మాండలిక పదాలనూ ప్రాంతీయమైన ఆనుశ్రుత వివరాలనూ పరిశోధించాలి. గ్రంథ వివరణ పట్టికలో, నిఘంటువులో, విజ్ఞాన సర్వస్వాలూ, ప్రాథమిక భాషాకోశాలూ, సేకరించి ప్రచురించే సంస్థలకూ, వ్యక్తులకూ సహాయం చేయ్యాలి. బాగా చెప్పుకోతగ్గ రచనలు చేసిన వ్యక్తికి రచయితలను గుర్తింపడానికి గౌరవాలూ, పారితోషికాలూ యివ్వాలి. భాషాసారస్వతాలలో పరిశోధనను పెంపొందించాలి. జనసామాన్యంలో సాహిత్య ప్రచారానికీ, అధ్యయనానికీ ప్రోత్సాహ మివ్వాలి. ఈ ప్రస్ఫుటమైన ఆశయాలతో పనిచేయ దలచుకున్నారు.

అకాడమీ పరమావధుల్లో ఒకటి మాత్రం శాస్త్రీయ పద్ధతులలో సమగ్రమైన తెలుగు నిఘంటువుని ప్రచురించటమే. అందుకోసం వ్యవసాయం, చేనేత, కమ్మరం మొదలైన వృత్తులలో వున్నవారి వృత్తిపదకోశాలను తయారు చేయడంతో బాటు ఆదికవి నన్నయభట్టు దగ్గర నుంచి ప్రబంధయుగందాకా ప్రముఖకవుల పద ప్రయోగకోశాలను ప్రకటించడానికి ఏర్పాట్లు చేశారు.

అంచెలవారీగా ఈ ఆశయాలను నెరవేర్చడానికి పథకాలు వేస్తున్నారు. అనుకున్న ప్రణాళికలు ఫలించాలంటే ఆర్థికస్తోమత ఉండాలి. అకాడమీకి ప్రదేశ్ ప్రభుత్వం మొదటి మూడేళ్ళు ఏటా యాభైవేల రూపాయలు ధనసహాయం చేశారు. 1961 నుంచీ ఏటా లక్ష రూపాయలు సహాయంచేయడానికి ప్రభుత్వంవారు తీర్మానించుకున్నారు. అకాడమీ కార్యక్రమాలు విస్తృతమవుతున్న స్థాయి కనుక, ఈ డబ్బు సరిపోదని కార్యకర్తలు భావిస్తున్నారు.

ఈ ఆరేళ్ళలో రాష్ట్రప్రభుత్వం నుంచి నాలుగున్నర లక్షలరూపాయలు, కేంద్రప్రభుత్వం నుండి ముప్పయి మూడువేల రూపాయలు పైచిలుకూ అకాడమీవారికి సహాయం లభించింది. అంటే దాదాపు అయిదు లక్షలరూపాయలు ఈ ప్రజాధనాన్ని మన సాహిత్యపరులు సద్వినియోగంచేసి ఎక్కటి గ్రంథాలు ప్రచురించి అర్హులకే నగదు బహుమతులిచ్చి భాషా సారస్వతాల అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలుసుకున్నాడు ప్రజలందరూ సంతోషిస్తారు.

అకాడమీవారి కృషిని విపులంగా సమీక్షించి ప్రజలకు వివరాలు తెలియజేయడం చాలా అవసరం. అకాడమీవారి ఆశయాలను, తెలుసుకున్నాక, అంచెలవారీగా వారు పూర్తిచేసిన కార్యక్రమాలను సమీక్షించడం సముచితం. అవి యింకొక వ్యాసంలో మనవి చేస్తాను.

మువ్వ వరదయ్య

[5 వ పేజీ తరువాయి]

సంగీతాన్ని, భరతనాట్యాన్ని వారికడ శ్రద్ధగా నేర్చాడు.

కూచిపూడివారికడ నాట్యవేదాన్ని అభ్యసించేందుకు సమీప గ్రామాలనుండి ఎంద రెందరో వచ్చేవారు. వారిలో దేవాలయాలున్న గ్రామాలలోని సానులు 'భరతం' వారికడ నేర్చుకునేవారు. వారు నందికేశ్వర సంప్రదాయం ప్రకారం వారికి నాట్యరీతిని నేర్పి పంపేవారు. వారును యథోచితంగా గురుదక్షిణ సమర్పించి స్వగ్రామాలకు చేరుకుని దేవళాలలో నృత్య గీత వినోదాలతో దేవునికి అంగరంగ వైభవాలు అమరించేవారు.

మువ్వపురికి ప్రక్కనే సానిపేట ఉంది. రూపాజీవలై, నాట్య జీవనలైన వారాంగన లందులో ఉన్నారు. వారిలో రూపగుణ వైభవోపేతలై, అగ్రశేణికి చెందిన గణికలు కూడా ఉన్నారు. వారికి రాజాశ్రయ మెక్కువగా వుండేది. ప్రభువుల పర్యవేక్షణలో వారు తక్కిన వారాంగనలకంటె అగ్రశేణి మర్యాదలు పొందేవారు. వారికి దేవదాసీలని పేరుకూడా ఉంది.

మువ్వవరదయ్య కూచిపూడిలో చదువుతున్న రోజులలో అతనికి కొందరు దేవదాసీలతో పరిచయ మేర్పడింది. వారిలో ఒక బాలగణిక— సానిపేటది — వరదయ్య సహాయమెక్కువగా పొంది అతనితో నేస్తం చేసింది. వారిరువురు ప్రతిదినం 'ఏలవావి తోటలో' కలుసుకునే వారు. రాగాలు, అభినయాలు మొదలైన విషయాలను గూర్చి చర్చించుకునేవారు. తెలుగులో 'జయదేవుని అష్టపదుల' వంటి పదాలు లేకపోవటం అతని కొరక లోపంగా తోచేది. ఎందరు నాట్యంచేసినా వారి ప్రక్రియలో అభినయం మాత్రమే గోచరించేది. గీతంలేక మూగతనంతో పెదవు లాడిస్తూ, అంగాభినయంతో భావప్రదర్శనం మాత్రమే గోచరిస్తూవుంది. నాట్యానురూపమైన గీతం, భావజుష్టమైన సంగీతం తెలుగులో లేకపోవడం నాట్యానికీ, తెలుగువారి అభినయానికీ తీరని కళంకంగా భావించాడు వరదయ్య. ఇరువురు దీని విషయమై చర్చలు సాగించేవారు.

క్రమక్రమంగా ఇరువురి స్నేహం రసావేశభరితమైన ప్రేమక్రింద మారింది. ఆమెను చూడకుండా ఒకనాడుకూడా ఉండలేడు వరదయ్య. వరదయ్యను చూడందే ఆమె కొక్కపూట కూడా గడవదు. పరవం వచ్చింతర్వాత ఆమె తప్పే పెండ్లాడ మనేది. కన్నెరికంనాడు కట్నం ఎక్కువగా అడగకుండా చేస్తానని చెప్పి అతనిని కవ్వించేది. ఆత డామెతో సరసాలాడుతూ ఎన్నో బాసలు చేశాడు ఆమెదగ్గర. పరవం రానేవచ్చింది. అతడు తాను వంచిన ప్రేయసి ప్రియబంధంలో మునిగి ఆమెనే జీవితసర్వస్వంగా భావించాడు. వారు కలుసుకున్నప్పుడు ఏవేవో మాట్లాడుకునేవారు. యౌవనము తొంగిచూచి చూడటంలో వారిలో ఏవేవో భావాలు దోబూచులాడేవి.

విద్యాభ్యాసమైన వెంటనే 'గణిక' మువ్వపురిలో దేవదాసియై ఉత్సవవేళలలో 'మేజువాణి' చేసి వేణుగోపాలస్వామికి అంగరంగవైభవాన్ని అమరించింది. వరదయ్య కూడా వెలుజాతికి చెందిన వలపుకత్తెతో జేరి కొన్ని సంవత్సరాల పాటు ఇష్టభోగా లనుభవించాడు. తాను వంచిన దేవదాసిని తప్ప అతడు మరెవ్వరిని కన్నెత్తి అయినా చూడలేదు. అతని దృష్టిలో సామాన్య స్త్రీ అనడు. పదపద్య రచన చేయుమని ప్రోత్సహిస్తూ, తాను చెప్పే ముద్దు కవితను వ్రాస్తూ, తన పదములను పాడగలిగి, కవితా రహస్యము లెరిగి మెప్పింపగల ప్రౌఢ — రూపయౌవన సంపన్న — తనకు తగిన స్త్రీ అని, అట్టి వలపుకత్తె దేవదాసియే అని అతడు భావించాడు.

వరదయ్య తన వలపుకత్తెతో గూడి పూరూరా దేవళాలు తిరిగి నాట్యగీత ప్రదర్శనలు జరిపే వాడు. సానివాడలలోని గణికలకు, దేవదాసీలకు నాట్యవిద్యాసానికి అనురూపమైన పదాలు నిర్మించవలెననే కోరిక అతనికి ప్రబల మయింది. అతని వలపుకత్తె కూడా అట్టి పదాలు వేణుగోపాలాంకితముగా వ్రాయుమని వరదయ్యను ప్రోత్సహించింది. గణిక లందరూ ప్రోత్సహించారు.

కామశాస్త్ర ప్రవర్తకుడైన దత్తకుని వృత్తాంతం అతనికి స్మృతి వచ్చింది. పాటలీపుత్రంలోని గణికలు ప్రార్థించగా దత్తకాచార్యులు వైశిక ప్రకరణాన్ని ప్రత్యేకించి వ్రాశారు. వారు వైశికప్రకరణంలో పేర్కొన్న విధంగానే యావద్భారతంలోని గణికలు తమ తమ రీతుల్ని తీర్చిదిద్దుకున్నారు. అట్లే తాను కూడా భగవదంకితంగా పదాలు వ్రాసి, ఇహాన్నీ పరాన్నీ సాధించదలచాడు వరదయ్య. పదరచనకు దీక్ష బూనాడు. ఇతరము లన్నీ మరచి, తనకున్న లోకానుభవాన్నీ శృంగారానుభవాన్నీ మేళవించి తదేక దీక్షతో మువ్వగోపాలనామాంకితములైన పదాలు వ్రాశాడు. వలపుకత్తె అతని పదములన్నీ సాధనచేసి అభినయించి చూపింది.

ఋతువులు మారాయి. మాసాలు గడిచాయి. సంవత్సరాలు దొర్లిపోయాయి. మేలిమి వలపుకత్తెతో అనితరసాధ్య అనుభవించిన భోగాలకు ఒక ముగింపు రానేవచ్చింది. ఇంతటి విద్వాంసుడైనా కూడ కులధర్మాన్ని ఖాతరుచేయలేదు. సనాతన కుటుంబంలో పుట్టికూడా పెండ్లాడలేదు. లోకరీతిని కూడా పాటింపక ఇష్టం వచ్చినట్లున్న వరదయ్య అంటే పూరివారందరు అసహ్యించుకున్నారు. అతనికి పూరిలో ఎక్కడా కాని పుట్ట లేదు. అతనిదగ్గర ఉన్న పైతృకసంపత్తి అంతా హారతికర్పూరంలా క్రమేపి క్షీణించింది.

వరదయ్య చదువుకున్నవాడు. సంగీత సాహిత్యాలు అతని సొమ్ములు. భక్తివైరాగ్యాలు అతనిని పెనవేసుకున్నాయి. అతడు తంబురచేతబట్టాడు. మువ్వగ్రామాన్ని విడిచిపెట్టాడు. ప్రియురాలు వచ్చి ప్రాధేయపడింది. ఆమె మాటను జవదాటలేకపోయాడు. మరల వచ్చి కలుసుకుంటా నన్నాడు. తాను చేసిన పాపాలు పటాపంచలు కావటానికి క్షేత్రములు చూడ దలచాడు. దేశంలోని ప్రతిదివ్యక్షేత్రాన్ని దర్శించి, అక్కడి దేవాలయాలలో భగవత్స్తుతి క్షణంలో పదాలు పాడుతూ ఆవే లోకంలో తన పూర్వజీవితాన్ని మరచిపోయాడు వరదయ్య. అతనికి క్షేత్రయ్య అనే వాడుక క్షేత్ర సంచారం వల్ల పాదుకొనిపోయింది.

క్షేత్రయ్య రాజుల సంస్థానములకు కూడా పోయి దేశికవితతో తాను కూర్చిన పదబృందాన్ని వినిపించి వారి సన్మానా లందుకోవా లనుకున్నాడు. మొదట గోలకొండకు వెళ్ళాడు. అక్కడి రసికులు వరదయ్య గీతాలు విని ఆనందతన్మయులై నవాబుకు చెప్పారు. నవాబు దర్బారులో క్షేత్రయ్య తంబుర మీటి పదాలు వినిపించాడు. గోలకొండలో తులసిమూర్తి అనే గాయకు డుండేవాడు. నవాబు సమక్షంలో క్షేత్రయ్య కాతనితో వివాదం వచ్చింది. ఒక మండలంలో అంటే నలభై దినాలలో వెయ్యిన్నైనూరు (1500) పదములు వ్రాయాలి. మండలంలో అది పూర్తికాకుంటే క్షేత్రయ్య తులసిమూర్తికిముందు ఓడినట్టే. ఆ వివాదంలో క్షేత్రయ్య మువ్వగోపాలునిపై భారం వేసి, పదరచన కుపక్రమించాడు. అతని దివ్యానుగ్రహం వల్ల నలువది దినాలలో 'వెయ్యిన్నైనూరు' పదాలు పూర్తి చేయగలిగాడు. తులసిమూర్తికి శృంగభంగమయింది. గోలకొండ నవాబు క్షేత్రయ్యను అఖండంగా సన్మానించాడు.

దారిలో తారసిల్లిన క్షేత్రాలలో తాను రచించిన పాటలు పాడుతూ తంజావూరు సంస్థానానికి వచ్చి చేరాడు. ఆనాడు తంజావూరును విజయరాఘవనాయకుడు పాలించేవాడు. విజయరాఘవుని కొలువులో వేలుపదములు రచించి పాడిచూపాడు. రాజు కోరికపై విజయరాఘవునిమీదకూడ కొన్ని పదములు వ్రాశాడు. విజయరాఘవు డాతని శృంగారభావానికి మెచ్చి గొప్ప బహుమానము లిచ్చి సన్మానించాడు. తన కవితా చమత్కృతితో రాజాస్థాన విద్వాంసులను కిక్కురుమనకుండ చేశాడు.

మధురను పాలించే తిరుమల నాయకుని సంస్థానానికి పోయినాడు క్షేత్రయ్య. తిరుమల నాయకుని దర్శించి 'రెండువేల పదములు— ఇవిగో ఎంచుకో' అంటూ సమర్పించాడు.

తిరుమలనాయకుడున్ను అతని గొప్పగా సన్మానించాడు. ఇలా నానాక్షేత్రాలు చూడటం, నానాసంస్థానాలు వీక్షించి పదములకు తన మువ్వకు తిరిగిరాకుండానే ఉండగా, అతని వలపుకత్తె క్షేత్రయ్యను వెదకుకుంటూ కంచిపురం వచ్చి చేరింది. ఆమె వెన్నెల్లో ఊరడించి మువ్వకు పంపి తన జీవితయాత్రను అజ్ఞాతంగానే గడిపాడు క్షేత్రయ్య.

క్షేత్రయ్య నిజంగా క్షేత్రజ్ఞుడే. క్షేత్రజ్ఞలక్షణాన్ని భగవద్గీతతో వివరిస్తా—

"ఇదం శరీరం కౌంతేయ
క్షేత్రమి త్యభిధీయతే.
ఏత ద్యోవేత్తి
తం ప్రాహుఃక్షేత్రజ్ఞ ఇతితద్విదః"

క్షేత్రజ్ఞుడంటే ద్రష్ట. నిజంగా అట్టి మహనీయత క్షేత్రయ్యలో ఉండుటచేతనే ఆంధ్రులాతనిని క్షేత్రజ్ఞులుగా కీర్తిస్తున్నారు.

క్షేత్రయ్య మొత్తము 4,500 పదములు రచించినట్లుగా ఈ పదాన్నిబట్టి చెప్ప వచ్చు.

"వేడుకతో నడుచుకొన్న — వియనాయడే
ఏకువనాడు తనాల నుండి—మొందుగా
గాని యొపతి
కూరుకొని మువ్వగోపాలుడు—కృపచున్ని నా
విభుడు వేడుక
మధుర తిరుమలేంద్రుడు — మంచి
బహుమాన మొసగి
యెదుట గూర్చుండుమని — యొన్నిన
యిమ్మనెనే
యిదిగో రెండువేల పదము — లివి
డెందుకొమ్మనిన
చదురుమీదనే నున్న సామికి — సంతోష
మిచ్చితిగాదె—వేడుక
ఆలిమీర తంజావురి పెంకొన్న విజయరాఘవుని
వెంయమునుజూపెంబకి—వేగమె పాడగాంచి
చలువ చప్పరమున నుండగ—ఎక్కువ
వేయి పదముల
పలుకరింపుకోగానె — బహుమాన
మిచ్చె నాకేల—వేడుక
బలవంతుడై గోలకొండ — పాదుషా
బహుమాన మిచ్చి
తులసిమూర్తితో నాకు — వాదుకలహమై
వెలయ మువ్వగోపాలుకు — వెయ్యిన్నై
నూరు పదములు
నలువది దినములలోన — నన్ను గని
వినిపించెనే—వేడుక

క్షేత్రయ్యభాష, భావాలు అన్నివిధాలా స్వతంత్రాలు. సంస్కృతంలోని ఏ భావాలనూ ఇతడు అనువదించలేదు. ఉదాహరణశాసంప్రదాయానికి అందచందిన మడికొరపుటీము ఇతని పదాలతో అడుగడుగునా సాగివచ్చింది. ఇక దాంధ్రులకు సంతరించిపెట్టిన 'సంగీత భాండారం' క్షేత్రయ్య పదాలు. వారి యోగ్యతను, వారి కవితను చక్కగా విలువగట్టగలవారు సంగీత సాహిత్య నిష్ణాతులే. చిన్నచిన్న వాక్యాలతో గొప్పగొప్ప భావాలను అందివ్వగల సామర్థ్యం వీరి పదాల కుంది చూడండి—

వెనాళ—మువ్వ
"మగువ తన కేళికా—మందిరము వెడలెన్
వగకాడ మా కంచి—వరద తెల్లవారె
ననుచు —మగువ
వికచారు గొజ్జంగి—పరిమళ జలకోను
కనుదమ్ములకు పెడ నను—కంటిపడి తోను
నిదురకన్నులవేరు—నిమురవుబ్బు తోను
తొలవి పక్షయుగమున—నఖాంకము
నతోను —మగువ
సొగసు సొగయుని వలపు —పొంపు
జాడ్పులతోను
వగలు ఘనసార — వాసనతోను
జిగిమించు కెమ్మోవి—చిగురు
కెంపులతోను
నగవు కులుకుల విసియ —నడక
తీరుతోను —మగువ
తరితీపు పేయువను — మరతి
బడలికతోను
ఇరుగుపైన వెరగు — జాఱ్రుటతోను
యురుగుడుల కైదండ—లివ్వ
తరుణులతోను
వరమాత్మ మువ్వగో—పాలు తెల్లవారె
ననుచు —మగువ

ఈ పదంలో క్షేత్రయ్య స్వభావాభిప్రాయాలు కొన్ని వర్ణనా పదాలు చూడండి—

వనితరో చేరవచ్చి పిలువరే —
వానిదేమి వానిదే
పూని నాప్రాణనాథుడంతగనేరి
పురుషుడేమి పురుషుడే ఓ చెలియరో! —వా
వెన్నెలలైన వనిలోను వెన్నెట్టి —
చేరు కేరు చేరుకే
[illegible] —
చిత్తమేమి చిత్తమే

గ్రంథస్వీకారం

మలదోష చికిత్సాదర్శిని
రచయిత:డా. పి.వేం. గోపాలరావు,మూల్యము: రెండు రూపాయలు, ప్రకాశకులు: హోమియో పరిషత్, పొన్నూరు, గుంటూరుజిల్లా.

జ్వలితజ్వాల (ఏకాంక నాటిక)
రచన: చింతపల్లి హనుమంతరావు, వెల: రు. 1—00, ప్రతులకు: ఉదయ సాహితీ పబ్లికేషన్స్, విజయవాడ—1.

అంతరంగ శతకము
గ్రంథకర్త: దవ్వా వెంకటశాస్త్రి, వెల: 50 న. పై. ప్రచురణకర్త: పొన్నా సత్యనారాయణగారు, ఈనాందార్లు, భీమవరం.



ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
దీపావళి కథల పోటీ
1,500 రూపాయల బహుమతులు

ప్రతి ఏడాదిలాగే శోభకృతులోకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. అతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా ఆశ విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400
మూడవ బహుమతి 300
రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100

దీపావళి కథల పోటీ నిబంధనలు:
1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన ఆరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకప్రక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి త్రిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని త్రిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది: 1963 అక్టోబరు 1

క్రుషెన్ సాల్టుల ప్రభావమైన 7-విధముల పని మిమ్ము స్వస్థతగా నుంచును!

■ క్రుషెను రక్తమును శుభ్రపరచి — వాతరోగము, గౌట్, లుంబాగో, సయాటికా, ఎక్జిమా మరియు ఇతర చర్మవ్యాధుల బారినుండి విశ్రాంతినిచ్చును. ■ క్రుషెను, ప్రేగు, కడుపు మరియు ప్రేగు కండరముల కదలికకు సహాయపడి — మలబద్ధకమును నిరోధించును. ■ క్రుషెన్, మూత్రపిండములను శుభ్రపరచి — మూత్రపిండముల బాధలను నిరోధించును. ■ క్రుషెన్, మందగించిన కాలేయమును చురుకుగా నుంచి — కాలేయము బాధలను పోగొట్టును ■ క్రుషెన్, మీ ఆకలిని అధికము చేసి — మీ ఆహారము యందు మీకు అభిరుచిని కలుగచేయును. ■ క్రుషెన్, లాలా జలగ్రంధుల? అధికము చేసి — జీర్ణమునకు సహాయపడును. ■ క్రుషెన్, 'టిష్యూ'లలోని శరీరపు పెరుగుదల తగు రీతిలోనుంచి — మిమ్ము స్వస్థతగా నుంచును.

ప్రతిరోజు — మీ ప్రొద్దుట, పానీయములో ఒక చెంచాడు కలిపి త్రాగండి! — శాశ్వత ఆరోగ్యము? ఇది ప్రసాదము చేస్తాయి.



క్రుషెన్ తీసుకోండి దినచర్య ప్రారంభించండి!
నికోలాస్‌వారి (N) తయారు

పొలాలమీద మీకు అధిక లాభం కావాలా?

అయితే మీకు కావలసిన ట్రాక్టర్ ఇదిగో — మాసీ-ఫెర్గూసన్ 1035!

నేడు ప్రపంచంలో ఇతర కంపెనీల ట్రాక్టర్లకన్న మాసీ-ఫెర్గూసన్ ట్రాక్టర్లు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇండియాలో అమ్ముడయ్యే ప్రతి రెండు ట్రాక్టర్లలో ఒకటి మాసీ-ఫెర్గూసన్ 1035. ఇది ఫెర్గూసన్ డెప్త్‌కంట్రోల్ విధానంతో సమగ్రమైనది.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మాసీ-ఫెర్గూసన్ సంస్థ సహకారంతో ట్రాక్టర్స్ అండ్ ఫారమ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ వారిచే ఇండియాలో మద్రాసు నూతన ఫ్యాక్టరీలో నేడు మాసీ-ఫెర్గూసన్ 1035 ట్రాక్టరు తయారౌతూంది.

ఇతర వివరాలకు నేడే మాకు వ్రాయండి:

మెయిన్ డీలర్స్:
టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్
ప్రైవేట్ లిమిటెడ్, మదురై
బ్రాంచీలు: తిరుచిరాపల్లి - పుదుకోట్టై - తిరునల్వేలి - శేలం
సుందరమ్స్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - సికింద్రాబాదు
TVS
MASSEY-FERGUSON

పూర్ణమ్మ కథలోని విషాదాంశ పరిపుష్టి

గురజాడ అప్పారావుగారి "ముత్యాలసరా" లన్నిటిలోకీ ఎక్కువవిలువైనదరం 'పూర్ణమ్మ' కథ. ఆయన యొక్క సర్వమైన కవితాశక్తి రూపుకొన్నదీ గేయకథలోనే. నదులన్నీ సముద్రములో కలిసినట్లుగా, ఈ కథలోని ప్రతి అంశమూ ప్రధానమైన కరుణరసాభిముఖంగానే సాగి కథాంతం కరుణ సాగరంగా రూపొందుతోంది. అసలు కథ—పూర్ణమ్మ అనే పిల్లను ఆమె తల్లిదండ్రులు ఆశాలకాశపడి ఒక ముసలి తాతకి ముడిపెట్టడం, తత్ఫలితంగా ఆమె ఆత్మహత్య చేసుకోవడం—ఈ కాస్త కథని ఎన్నో కల్పనలతో పరిపుష్టంచేసి, మన హృదయాల్ని రసప్లావితం చేయడంలో కవి సిద్ధహస్తుడనిపించారు. రచనలోని ప్రతి అంశమూ హృదయాన్ని స్పందింపజేస్తుంది. ప్రతి స్పందనా కన్నీరుగా బయటికి వస్తుంది.

కథలోని విషాదాంశ పరిపుష్టిని వివరించడానికి స్థూలంగా రెండు విభజనలు చేసుకోవచ్చు. మొదటిది ఆయన రచనా శిల్పం. రెండవది పూర్ణమ్మపాత్ర చిత్రణ. పూర్ణమ్మ పాత్ర చిత్రణ గూడా రచనాశిల్పాంతర్భాగమే ఐనా, దానిని గూర్చి చెప్పవలసినది విశిష్టంగా ఉన్నది గనుక రెండవ విభజనగా చేయబడింది.

రచనా శిల్పవివరణలో ప్రథమంగా చెప్పవలసిన విషయం, కవి ఎంచుకొన్న ఛందస్సు. ముత్యాలసరాలలో అన్ని ఖండికలూ ఒకే ప్రత్యేక ఛందస్సులో వ్రాయబడినవే—యీ పూర్ణమ్మ కథ తప్ప. "ఆటవెలది ఛందస్సును స్వయంగా సృష్టించక పోయినా వేమన్న దానిని తనసొంతం చేసుకున్నట్లే గురజాడ కూడా జానపద జీవితములో ఒదిగివున్న ముత్యాల సరాన్ని తనదిగా చేసుకొన్నాడు" అని శ్రీ శ్రీ అన్నట్లుగా, ఈ ప్రత్యేకమైన ఛందస్సుని తానుగా ప్రచారానికి తెచ్చిన గురజాడ—ఈ పూర్ణమ్మ కథని ఆ ఛందస్సులో ఎందుకు వ్రాయలేదు అన్నది విచారించదగ్గ విషయం. నే ననుకోవడం—ఈ పూర్ణమ్మ కథ మిగిలిన గేయాలకంటే సంగీతాపేక్ష ఎక్కువగా కల్గినది. ఒక విషాద రాగంలో పాడిగి పాడితే ఎక్కువ వరస స్ఫూర్తిని కల్గించేది. అందుకని పాడడానికి వీలైన ఛందస్సులో—పూర్తిగా జానపద గేయ ముద్రతో—ఈ కథ వ్రాయబడింది. అంటే లిరిక్కు అన్న దానికి ముఖ్యలక్షణాల్లో ఒకటియైన గానార్హత దీనికుంది. అదీగాక లిరిక్కుకి మరొక లక్షణమైన మనోగాఢ వేదన యీ గేయం వెనకాల ప్రతి అక్షరంలోనూ వినిపిస్తూ వుంటుంది. ఈ విధంగా ఈ ఖండిక ఆంధ్ర సాహిత్యంలోని గొప్ప లిరిక్కులలో ఒకటి.

కథా ప్రారంభం కథలోని విషాద లక్షణాన్ని పెట్టి యున్నేదిగా ఉంది. కవి కథను ముఖ్యరికి వినిపిస్తున్నట్టుగా ప్రారంభించారు. అంటే తన హృదయవేదనని ప్రత్యక్షంగా వేరొకరి హృదయం లోకి ప్రవేశ పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నమాట. అదీ వివరికి వినిపించడం? కరిగే లక్షణం లేని కర్కశ హృదయాలకు కాదు. సృష్టిలోని మాధుర్యానికి నిధులైన హృదయాలకి. తాను వర్ణించబోయే కథలోని పూర్ణమ్మతో సమాన ధర్మం కలిగి ఆమె వేదన మనసా అనుభవింపగలహృదయాలకి. అందుకే, మేలిమి బంగరు మెలతలకీ—కలువలకన్నుల కన్నెలకీ—తల్లి హృదయాన్ని చవిచూచిన పిల్లలకీ—ఆటల పాటల పేటికలకీ—కమ్మని మాటల కొమ్మలకీ—ఆడపిల్లల్లిగన్న అమ్మలకీ— ఈకథ వినిపించారు. హృదయ ద్రవీభవన ప్రధానమైన ఈ కథని యీ విధంగా మొదలు పెట్టడంలో ఉన్న పరిపుష్టి వివరణ తీతం. కవియొక్క శిల్ప దృష్టికి మణికిరీటం.

ఇక, "పుత్తడి బొమ్మా పూర్ణమ్మా" అనే ప్రయోగంలో ఎంతో దీప్తి లక్షణం ఉన్నది. కవి తన కథలో ప్రధానంగా చెప్ప దల్చుకున్నది, మహాసౌందర్యవతియైన పూర్ణమ్మ ఒక ముసలి తాతకు పెండ్లి చేయబడి, తన సౌందర్యం బూడిదలో పోసిన కన్నీరు కాగా—తను వయస్సు అడవి కాచిన వెన్నెల కాగా —ఈ లోకం నుంచి నిష్క్రమించడం. ఆమె యొక్క వయస్సూ, సౌందర్యమూ పరవు నిష్ప్రయోజనాలుకావడంలోని బాధను మనహృదయాల నాటుకొనేటట్లు చెప్పడానికి 'పుత్తడిబొమ్మా పూర్ణమ్మా' అనే ప్రయోగం కథలో అక్కడక్కడ వాడబడింది. ఇది కవికి కావలసిన గొప్ప వ్యంజకశక్తుల్లో ఒకటి. ఇటువంటి శిల్పమే జ్ఞాతశిల్పం అని పిలువ బడుతుంది.

అదీగాక, కవి యీ "పుత్తడి బొమ్మా పూర్ణమ్మా" అని ఉపయోగించిన స్థలాలు—ఎక్కడైతే మన హృదయం పూర్ణమ్మ జీవితవైయర్థ్యాన్నిగూర్చి ఆక్రోశింపజేసి ఉంటో—అటువంటివి. పూర్ణమ్మ శీలంలోని ప్రధానాంశ దుర్గని భక్తితో కొలవడం. అంత భక్తితో దుర్గను కొలిచినా ఆమె జీవితం వ్యర్థమైనదన్న విషయం కవిచెప్పదలచుకొన్నది. ఇది అంత ముఖ్యమైన విషయం కాబట్టి 'పుత్తడిబొమ్మ' అని ఈ సందర్భంలో పేర్కొన్నారు.

ఏ యే వేళం పూసే పువ్వుల
ఆ యా వేళ అందించి.......
ఏయే ఋతువుల పండే పళ్ళను
ఆయా ఋతువుల అందించి
బంగరు దుర్గను భక్తితో కొలిచెను
పుత్తడి బొమ్మా పూర్ణమ్మా—

తరువాత, ఆమె ముసలి మొగుడికి ముడివేయబడి నప్పుడు ఈ ప్రయోగం చేయ బడింది.

పుత్తడి బొమ్మను పూర్ణమ్మను ఒక
ముదుసలి మొగుడుకు ముడివేస్రీ.

కొన్నాళ్ళు కాపును పతి తీసికొని వెళ్ళడానికి వస్తాడు. ఈ ఘట్టం హృదయ ద్రవీభవనానికి ముఖ్యమైనఒకస్థానం. అందుకని ఆ ప్రయోగము ఇక్కడ చేయబడింది.

కొన్నాళ్ళకు పతికొని పోవచ్చెను
పుత్తడి బొమ్మను పూర్ణమును,
చీరెలు, సొమ్ములు చాలగ దెచ్చెను
పుత్తడి బొమ్మకు పూర్ణమకు.

తరువాత మళ్ళీ ఆమె మగనితో ప్రయాణ మవబోయేముందు పెద్దలకు మొక్కిన సందర్భంలో కవి ఈ పదాల్ని ప్రయోగించారు:

ఈ సందర్భం పూర్ణమ్మ శీలంలోని గొప్ప లక్షణాన్ని వివరించేపట్టు. తల్లిదండ్రి దీవించగా,

దీవన వింటూ పక్కున నవ్వెను
పుత్తడి బొమ్మా పూర్ణమ్మా.

ఆమె యే నిర్ణయం చేసుకుని పక్కున నవ్వింవో తల్లిదండ్రులకు తెలియదు. ఆ "పుత్తడిబొమ్మ" అభిప్రాయం మనకు తెలుసు. ఇప్పు డామె చిన్నల సందిట్లే కౌగిటచేర్చుకుని కన్నీరు పెట్టి,

అన్నల తమ్ముల నప్పుడు పలికెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మా.

ఆ "పుత్తడిబొమ్మ" హృదయంలోని వార్ధన్ని వ్యంగ్యంచేయడం కవి లక్ష్యం. ఆమె తను చెప్పవలసిన మాటలు చెప్పిన తర్వాత వలవలా ఏడ్చింది. వెంటనే కన్నీరు తుడుచుకొని కలకలా నవ్వింది. ఈ సందర్భం కథాసాగరంలో తేలిన తాత్పర్యం తేలటం. అందుకే మళ్ళా "పుత్తడిబొమ్మ" అనే ప్రయోగం చేయబడింది.

బల బల కన్నుల కన్నీరొలికెను
పుత్తడిబొమ్మకు పూర్ణమకు,
కన్నులు తుడుచుకు కలకల నవ్వెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మ.

ఈ విధంగా కథలో ఎక్కడెక్కడ పూర్ణమ్మ మీది జాలి మనలో దీపించవలసిఉంటో అక్కడక్కడ ఆమె పుత్తడిబొమ్మ అని చెప్పబడింది. ఇది అసాధారణమైన వ్యంజనశక్తి.

శ్రీ అద్దేపల్లి రామమోహనరావు

పుత్తడిబొమ్మ—అనే ప్రయోగం లాటిదే బంగరు దుర్గమ్మ—అనేది కూడా. అటువంటి దుర్గను ఆపదిసమూ పూజించినా పూర్ణమ్మ బ్రతుకు సుఖాలకు నోచుకోలేదని సూచించడానికి యీ ప్రయోగం చెయ్యబడింది.

ముసలిభర్త ఆమెను కాపురానికి తీసుకుపోయే సమయానికి కవివసంత ఋతువునువాతావరణంగా ఎన్నుకున్నారు. వేగంగా నడిచిన కథామాత్ర ప్రధానమైన యీ ఖండికలో ఆ ఋతువు వర్ణన విస్తారంగా చేయనవసరంలేదు. అందుకే కవి నాలుగుపాదాల్లో సూచించి వదలారు. అదీ ఆమె హృదయ దుఃఖరసాన్ని వ్యంజితం చేయగల వర్ణన—

ఆమనిరాగా దుర్గకొలనులో
కలకల నవ్వెను తామరలు
ఆమనిరాగా దుర్గవనములో
కిలకిల పలికెను కీరములు.

ఈ వర్ణనలో పూర్ణమ్మ కారాధ్యదైవమైన దుర్గ యొక్క కొలను, వనములే చెప్పబడినై. అంటే దుర్గకు నిత్యసహవాసులైన ఆ సరస్సూ, వనమూ, ఆమనిలో అంత సౌభాగ్యం పొందగా, ఆదుర్గనే తన మనస్సులో నమ్ముకొని ఉన్న పూర్ణమ్మకు అంత అన్యాయం జరిగిందని మనకు తోచడం కవియొక్క పరమార్థం. తామరలు కలకల నవ్వినవట! ఈనవ్వు—నిజంగా అట్టిస్థితిలోనే ఉండవలసిన పూర్ణమ్మయొక్క విషాదాన్ని గుర్తు తేవడం లేదా? కీరములు కిలకిల పలికినవట! నిజంగా ఆ ఆమనిలో భర్తతో కీరములవలెనే పలుకవలసిన పూర్ణమ్మ యొక్క దౌర్భాగ్యాన్ని స్ఫురింపచేయడం లేదా? ఆమెయొక్క యౌవనం కంతా యీ రీతిగా విఫలమైనట్టు దీపింపచెయ్యడానికే వసంత ఋతువు—ఈరీతిగా వర్ణింపబడింది. నాలుగు పదాల ప్రకృతి వర్ణనలో ఇంత కథాగత రసాన్నిధ్వనింపచేయ్యడం సాధారణమైనశక్తి కాదు.

ఇక రచనాశిల్ప విషయంలో ప్రధానంగా చెప్పవలసిన ఒకానొక మహావిషయం కథాంతం. ఇట్టి విషాద కథను ముగించడంలో కవి ఒక గొప్ప భావుకతని ప్రదర్శించారు. ఇట్టి కథాంత శిల్పాన్ని వ్యాసాంతంలో వివరిస్తే, వ్యాసానికి శోభ కలుగుతుందనే భావంతో, ముందుపూర్ణమ్మ శీల చిత్రణ విషయంలో కవియొక్కరచనాశక్తి నివరిశిలిస్తాను.

పాత్రపోషణ మనేది కావ్యంలోని ముఖ్యాతి ముఖ్యమైన విషయాల్లో ఒకటి. ఈపాత్రపోషణ శిల్పానికిపరాకాష్ఠ —కవి ఎంతసహజంగా చిత్రించగలిగాడు—ఎంత సంస్కారాన్ని బోధించగలిగాడు? అన్నది పరిశీలించడం కంటే—ముఖ్యమైన అంశం మరొకటున్నది. కథా ప్రధాన రసపరిపోషణకి ఈ పాత్రశీలం ఎంతవరకు ఉపకరించింది? అనేవిచారణ. ఒక పాత్రయొక్క గుణశీల కల్పన యీ దృష్ట్యా చేయబడితే, ఆ పాత్ర మన హృదయంలో స్థానం ఏర్పరచుకోగల్గుతుంది. ఈ విధమైన శిల్పం ప్రస్తుత పూర్ణమ్మకథలో చాలా బాగా ప్రదర్శింపబడింది.

అసలు పూర్ణమ్మ "పుత్తడిబొమ్మ". ఈ పదం యొక్క విశిష్టతమైన వివరించబడే ఉంది ఆమె "అన్నల తమ్ముల కనుగైన"దట. అంటే ఆమె సోదరులకు చాలా ప్రేమపాత్రురాలు. తల్లిదండ్రుల స్వచ్ఛమైన ప్రేమ కామె నోచుకోలేదన్న విషయంవ్యంజితమై, హృదయం కలచివేస్తున్నది.

ఇకపూర్ణమ్మశీలంలోని ప్రధానమైన అంశం ఆమె దుర్గ యొక్క భక్తురాలు. ఈ విషయం కథాగత కరుణ రసానికి మిక్కిలి పరిపోషకం. స్త్రీయై పుట్టి సౌభాగ్యకర స్త్రీ దేవతాభక్తి సంపూర్తిగా కల్గి, జీవితంలో ఆ సౌభాగ్యానికి నోచుకోకపోవడం సృష్టిలో విషాద సంఘటన కాక మరేమిటి? ఆ దేవిమీద ఆమె కెంత భక్తి అంటే

"ఏ యే వేళ పూసే పువ్వుల
ఆ యా వేళ" అందించేది.
"ఏ యే ఋతువుల పండే పళ్ళను
ఆ యా ఋతువుల" అందించేది—

ఫలితంగా ఆమె పొందింది, ఆ పళ్ళను వీరిన తీపుల నడలు, ఆ పువ్వుం వీరిన పోడుములు—తన భక్తికి ఫలంగా ఆమె ఈ సౌందర్యాన్ని పొందగలిగింది. ఎందుకు? అంత సౌందర్యమూ వృథాయై పోవడానికి!

ఆమెను తల్లిదండ్రీ ధనముకు స్వైరి, నెనరూ న్యాయం విడనాడి ఒక ముసలి మొగుడుకు ముడివేశారు—ఆ మొగుణ్ణి చూడగానే ఆమె కన్నుల నీరు క్రమ్మింది. తన హృదయాధిష్ఠాన దేవత ఐన దుర్గనుచేరి దుఃఖించింది. ఆమెను మగడు తనతో కొనిపోవడానికి వచ్చిన దగ్గరనుండి ఆమె పాత్రపోషణ రసారామపథవిహార మనోహరంగా ఉంది.

మొదట ఆమె తల్లికీ,తండ్రికీ మొక్కిందట. వాళ్ళు సహజంగా దీవించారు. ఆ దీవన విని "ఆమె పక్కున నవ్విందట!" ఈ మాటల్లో ఉన్నది కవి యొక్క శక్తి అంతా! అట్టి నవ్వినే తనతో పక్కున నవ్వగం పూర్ణమ్మ యొక్క హృదయ గాంభీర్యం, ఉదాత్తతా పూహానితంగా ఉన్నవి. ఆమె అప్పటికే తన శరీర త్యాగాన్ని నిశ్చయించుకుని ఉన్నది. వారు దీవించినది తన అభ్యుదయ సౌఖ్యాలగూర్చి. వారి దీవనలు తన కెంత అవసరమో తనకుతెలుసు! అట్టి తన గాఢ దుఃఖాన్ని హృదయంలోని పొరల్లో దాచేసి, చిత్తాన్ని స్థిరపరచుకుని నవ్వడానికి-అందులో పక్కున నవ్వడానికి — ఎంత గుండె దిటవు కావాలి! ఎంత దుఃఖాన్ని మింగేశక్తి కావాలి! ఇంత స్థిరబుద్ధిగా పూర్ణమ్మను చిత్రించారు గురజాడ. సాధారణంగా యిట్టి సన్నివేశాలలో బావురుమని పాత్రను ఏడిపించి, తద్వారా మన జాలిని చూరగొన యత్నించడం సామాన్య కవు లెరిగిన మార్గం. కాని ఇంత ఉదాత్తురాలుగా చిత్రించడం ఆ మార్గంకన్నా ఉత్తమమైనది. బహిర్గతంగా ఏడ్చే వ్యక్తికన్నా, సముద్రమంత తన దుఃఖాన్ని మింగేసి నవ్వేశక్తిగల వ్యక్తి మనలో ఇంకా లోతైన కరుణలోకల్గించగలదు!

తర్వాత ఆమె చిన్నల నందరనూ కౌగిట జేర్చుకుని కన్నీరు పెట్టుకుంది—వాళ్ళని శాశ్వతంగా తాను వీడిపోతున్నాననే బాధ. తన రహస్యంగూడా వాళ్ళకి తెలియకుండా వెళ్ళుతున్నానే అని యిర్కా బాధ. అట్టి సమయంలో వాళ్ళని కౌగిలించుకుని దుఃఖించడానికి ఎంత ప్రేమైకహృదయం కావాలి?

తర్వాత ఆమె వాళ్ళకు కొన్నిమాటలు చెప్పింది, మొదట తల్లిదండ్రులను జాగ్రత్తగా చూడమని చెప్పింది. ఎవరిమీద తా నింత ప్రేమ చూపగల్గుతుందో ఆ తల్లిదండ్రి, ఆమెను అన్యాయం చేస్తున్నారని ధ్వనింపచేయ్యడం కవి హృదయం. తర్వాత తన యిష్టదైవతమైన బంగరుదుర్గను భక్తితో కొలవమన్నది. ఆ యా వేళల పూలూ, ఆయా ఋతువుల పళ్ళూ యిమ్మన్నది. ఈ మాటల్లో తను ఆ దేవికాపాడలేకపోయినా, ఆమెభక్తి ఏమాత్రం చెదరకపోవడంద్వారా, ఆమె శీలంలోని మహోదాత్తత మన కరుణను బాగా ఉద్దీపింపజేస్తుంది. చివరకు, నలుగురు కూర్చుని నవ్వేవేళల తన పేరొకసారి తలవమనీ, వాళ్ళు వాళ్ళ కన్నబిడ్డలో ఒకరికి తనపేరిమ్మనీ చెప్పి 'బలబలా' ఏడ్చింది. వెంటనే కన్నులు తుడుచుకుని 'కలకలా' నవ్వింది. ఈ నవ్వు కేవలం మిగిలినవారిని సంతోషపెట్టడానికే. తాను కొద్ది నిముషాలలో ఆత్మహత్య చేసుకోబోతున్నది. అట్టిస్థితిలో ఆమె తన దుఃఖాన్నంతనీ దాచేసుకుని, కేవలం తనవారిని తన దుఃఖంలో లీనంచెయ్యకుండా ఉండడానికి కలకలా నవ్వింది. ఆమెయొక్క శీలంలోని దైవత్వాన్ని యింతఅని నిశ్చయించగలమా! ఇంత దివ్యమైన శీలం కలది కనుకనే, ఆమెకు జరిగిన అన్యాయానికి మన హృదయం అంతులేనిఆవేదన పొందుతున్నది. ఆనాటి పరిస్థితులో ఎంతో చింతవహింపజేస్తుంది. మన హృదయంలో ఇట్టి అనుభూతిని రగిలించడమే ఈ ఖండకావ్యంలో కవి యొక్క ధ్యేయం. అందుకు ఎంతో అనుగుణంగా పూర్ణమ్మ శీలాన్ని తీర్చి కృతకృత్యు డయ్యారు గురజాడ.

ఇక, ఈ కథాంత శిల్ప విషయం. పూర్ణమ్మ చివరకు ఆత్మహత్య చేసుకున్నది. ఈ విషయాన్ని కవి ప్రత్యక్షంగా చెప్పలేదు. మహావ్యంజనశక్తిచేత సూచించారు. ఈ వ్యంజనశక్తి కల్గిన చివరి చరణం కన్న ముందు, మరి రెండు చరణా లున్నవి. వినితోనే మనలో చాలా దుఃఖాన్ని రేకెత్తిస్తారు కవి.

—ఆవులు పెయ్యలు మందల జేరెను.
పిట్టలు చెట్లను గుమిగూడెన్
మింటను చుక్కలు మెరయుచు పొడమెను
యింటికి పూర్ణమ రాదాయె—

ఆమె ఆత్మహత్య విషయం చెప్పకుండా ముందుగా "ఆమె యింటికి రాదాయె" అనడం ఎంతో జాలి కలిగిస్తుంది. ఇది విశిష్టమైన శిల్పశక్తి. పైగా యీ చరణంలో మరో విశేషం ఉంది! ఆవులు పెయ్యలు మందల్లో చేరడం, పిట్టలు చెట్లపై గుమిగూడడం—తాటి అనురాగ సాహచర్యానికి ప్రతిబింబం. కానీ, ఆ స్థితికి పూర్ణమ్మ నోచుకోలేక పోయిందనేది యీ చరణంలోని వ్యంగ్యం.

ఇక చివ్వరి చరణం—కవితాశక్తిమూర్తిగొన్న చరణం.

కన్నుల కాంతులు కలువల జేరెను.
మేలిమి జేరెను మేనిసవల్
హంసల జేరెను నడకల బెడగులు
దుర్గను జేరెను పూర్ణమ్మ—

దుర్గగుడిలోని కొలనులో దూకి ఆమె చనిపోయిందని వ్యంగ్యం చేయడం ప్రధాన విషయం. ఆమె ఆత్మహత్య ఎంత నిగూఢంగా చేసుకుందో ఆ విషయాన్ని అంత నిగూఢమైన శిల్పంతో చెప్పడం కవియొక్క హృదయం.

ఇంకా ఈ చరణంలోని వ్యంగ్యాన్ని వివరిస్తాను. బంగారమూ, హంసలూ, కలువలూ, సృష్టిలోని దర్శనీయ వస్తు సముదాయము. పూర్ణమ్మ వీనితో లీనమై పోయినది. అంటే—ఆమె శరీర సౌందర్యం యొక్క గొప్పదనం మనకు తట్టుతోంది. తద్వారా కవియొక్క పరమార్థం-అంత సుందరమైన ఒకానొక వస్తువు వృథాయై పోయిందన్నది మన స్ఫురణకి తేవడం.

ఈ చరణంలో మరొక సంపూర్ణత్వం ఉన్నది. కథ ప్రారంభంలోని చరణాన్ని మనం గుర్తుతెచ్చుకుంటే మనకిది గోచరిస్తుంది.

మేలిమి బంగరు మెలతల్లారా
కలువల కన్నుల కన్నెల్లారా—

అని కథ మొదలౌతుంది. అవే బంగారు, కలువల కథ చివరలో పూర్ణమ్మతో ఏకమైనవి. కథ మొదట, చివర, వీనిని ప్రయోగించడం ద్వారా కవి కథ కొక స్వయం సంపూర్ణత్వాన్ని సాధించారు. ఇంత శిల్పమహత్త్వం ఈ కథాంతచరణంలో ఉండబట్టే "ఒక మహాకావ్యాన్ని చదివి ముగించి అనుభూతి యీ చరణంలో మనకి లభిస్తుంది" అన్న శ్రీశ్రీ వాక్యం లోని పరమార్థం బుజువవుతోంది.

ఈ విధంగా పూర్ణమ్మ కథ విషాదాంశ పరిపుష్టి కలిగినదై, కవి తాను కథద్వారా సాధించదలచిన పరమార్థాన్ని పూర్తిగా నెరవేర్చగల్గుతోంది. పూర్ణమ్మమీద మిక్కిలి జాలి కల్గి, తద్వారా వాటి సంఘ పరిస్థితుల వైషమ్యం పతితుల హృదయాల్లో నాటుకొనడం కవి హృదయం. ఈ కథ కవి ఆశని పూర్తిగా నెరవేరుస్తోంది.

ఈ కథలోని శిల్పచాతుర్యం మహోకవిసహస్యం— అని వేరే చెప్పనక్కర లేదు.

యోగాసన వ్యాయామ విద్య

పూర్వతాన మాసనం

విధానం:— వెల్లకిలా పడుకోవాలి. గాలి పీల్చాలి. చేతులమీదలేవాలి. మెడ పీలు అంతవెనుకకు వంచి గాలి కుంభించి దృష్టి భ్రూమధ్యమందుంచి వుండగలిగినంతసేపుండి, గాలివిడుస్తూ యథాస్థానానికి రావాలి. ఇల్లా పన్నెండుసార్లు చేయాలి.

ఫలితాలు: నడుము నొప్పులు, నొడనొప్పులు నివారణ మవుతాయి. పశ్చిమోత్తానాసనంచేసిన వెంటనే యీ ఆసనంవేస్తే మలబద్ధకం నివారణ అవుతుంది. అతిమూత్రవ్యాధి నివారణ చేస్తుంది. చేతులకు బలం చేకూరుతుంది.

బ్రహ్మ నమస్కారం

విధానం: రెండుకాళ్ళు వెడల్పుగాపెట్టి నిలుచోవాలి. బాగావంగాలి. తల, రెండుకాళ్ళమధ్యగా పెట్టాలి. తొడలకిందుగా చేతులుతీసుకు రావాలి. తలక్రింద చేతులు ఉంచాలి. కళ్ళు మూసుకోవాలి. "ఓం" అని గాలి పీల్చి "నమః" అని గాలి విడుస్తూ 108 సార్లు చేయాలి. కళ్ళు వంచరాదు. గమనిక కుంభకం—చేయరాదు. పూరక రేచకములు మాత్రం చేయాలి.

ఫలితాలు: జ్ఞాపకశక్తి వృద్ధిఅవుతుంది. గుండెకు బలం కలుగజేస్తుంది. వాతనొప్పులు, వాయు నొప్పులు నివారణ మవుతాయి. కీళ్ళ నొప్పులు వెంటనే నివసిపోతాయి.

ఊర్ధ్వ నమస్కారం

విధానం: వెల్లకిలా పడుకోవాలి. నమస్కార ముద్రను గుండెమీదుంచి గాలిపీల్చి కాళ్ళు ఎత్తకుండా తల, నడుము,నమస్కార ముద్రతోసహా రెండు అడుగులు ఎత్తి— తిరిగి గాలి విడుస్తూ యథాస్థానానికి రావాలి. ఇలా పన్నెండుసార్లు చేయాలి.

ఫలితాలు: నడుముకు మంచిబలం కలుగుతుంది. మలబద్ధం నివారణ మవుతుంది. ఆకలి కలుగజేస్తుంది. అజీర్తి నివారణ మవుతుంది. గుండెదడ నీరసం. నివారణమయి గుండెకుమంచి బలం కలుగజేస్తుంది.



నిర్వికల్ప సమాధి

విధానం: వెల్లకిలా పడుకోవాలి.చేతులువెనక్కు చాచాలి—గాలి పీల్చాలి. పీల్చినగాలిని పూర్తిగా విడచి—పొట్ట అక్కలించి, గుదస్థానంబిగించి, మనస్సులో ఏవిధమయిన తలంపులు రానీకకళ్ళు మూసుకుని ఉండకల్గినంతసేపుండి, ఉండలేనప్పుడు గాలి పీల్చుకోవాలి. గాలివిడచి పొట్ట అక్కలించి గుదస్థానం బిగించి ఎంత ఎక్కువసేపు ఉండకల్గితే అంతమేలు కలుగుతుంది. ఇల్లా పన్నెండుసార్లు చేయాలి.

ఫలితాలు: ఏకాగ్రత కలుగుతుంది. రక్తపోటు నివారణమవుతుంది. పొట్ట అక్కలించి యుంచుటవల్ల, పొట, పొత్తికడుపుకు సంబంధించిన సర్వ వ్యాధులు నివారణమవుతాయి. గుదస్థానం బిగించుటవల్ల నపుంసత్వం నివారణమయి వీర్యవంతులు అవుటకు ఆస్కారంవుంది. డెబ్బైరెండు వేల నరాలకు గొప్పశక్తి ఏర్పడుతుంది.

పాదాంగుష్ఠాసనం

విధానం: ఒక కాలి వ ఎడమతో గుదస్థానం బిగించి—రెండోకాలు మొదటి కాలి తొడమీద ఉంచి నమస్కార ముద్రతో ఉండాలి. కళ్ళు మూసుకోవాలి. "ఓం" అని గాలిపీల్చాలి. "నమః" అని గాలి విడవాలి. ఇల్లా పన్నెండు సార్లు చేయాలి. అదే విధంగా రెండోకాలితో కూడా చేయాలి.

ఫలితాలు: మొలల వ్యాధి నివారణ మవుతుంది. కాళ్ళకు బలం చేకూరుతుంది. వీర్య వృద్ధి కలుగజేస్తుంది. నిదురలో వీర్యస్ఖలనం అయ్యేవారికి యిది అద్భుతోపమానంగా పనిచేస్తుంది.

—సిలగొండ రామచంద్రరావు

మనోనిగ్రహం

శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి

గీత సమత్వాన్ని పాటించవాటికి బోధిస్తున్నది. కష్టంలో కాని, సుఖంలోకాని, ఏవిధమైన ఉద్వేగమూ ఉండరాదని చెప్తుతున్నది. 'దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః' ఈ స్థితి మనకు రావాలంటే మనం పరిపూర్ణంగా ఈశ్వరుని శరణుజొచ్చితే కానీ రాదు. ఈ విషయంలో భగవానులు చక్కగా నిస్సందేహమైన ఆదేశాలిస్తున్నారు. 'యుక్త ఆసీత మత్పరః' — 'మామేకం శరణం వ్రజ'— 'వాసుదేవస్సర్వమితి' అన్నిటినీ సమభావంతో దర్శించలేక కోరికలతో క్రోధంతో తనమనస్సు రెపరెపలాడుతూంటే, సమర్పణాబుద్ధితో తన ధర్మాన్ని చేయలేనివాడిని గీత అయుక్తుడని పేర్కొంటున్నది. అయుక్తునికి బుద్ధి లేదు, భావనయూ లేదు. భావన అంటే భక్తితోడి శరణాగతి. ఎప్పుడైతే వానికి భావన లేకపోయిందో, వానికి శాంతి సహితము లేదు. శాంతిలేనివానికి సుఖ మెక్కడిది? 'అశాంతస్య కుతః సుఖమ్?' ఈ గీతోపదేశాన్ని అనుసరించే, త్యాగయ్య 'శాంతములేక సౌఖ్యములేదు'—అని కీర్తన వ్రాసినారు. ప్రపంచిక సుఖాలపై తరచూ మళ్లే మనస్సు నిత్యసౌఖ్యాన్ని తెలుసుకోలేక, చిల్లిపడిన నేతిపాత్రవలె ఎన్నడూ నిండక భంగపడుతుంది. గీతాశాస్త్రంలో మనం చూచే 'యోగం' పరోక్షజ్ఞానానికి, అపరోక్ష జ్ఞానానికీ, రెంటికీ అవసరమని తేలుతున్నది.

ఐతే గీతలో యోగసందర్భంగా ఉపయోగింపబడిన సమత్వానికి అర్థం ఏకత్వం కాదు. రాజూ రౌతూ సమమని కాదు దానికి అర్థం. సుఖదుఃఖాలని సమభావంగా చూడటమే దానిఉద్దేశం. సారాంశం నియతకర్మలను చేయుమని. ఆ చేయడం ఫలాభిసక్తిలేక భక్తితో ఆర్ద్రమైన హృదయంతో చేయాలని. కర్మ పూర్తి కాగానే అది ఈశ్వరార్పితం కావాలని—ఇవి భగవాముని ఆదేశాలు. ఈ ఆదేశాలను పాటించాలంటే ఇంద్రియనిగ్రహం ఉండాలి. విషయ ప్రపంచంనుండిఇంద్రియాలనువిముఖంచేయాలి అట్లుకాక విషయములను చూచినదే తడవుగా, మనస్సు కళ్లెములేని గుర్రమువలె పరుగిడిపోతే దానిసాయంతో ఆత్మచింతననుగానీ, సత్యదర్శనంగానీ చేయజాలము. ఇంద్రియాలతో ఉద్వేగమైన మనస్సు ప్రజ్ఞ తప్పిపోయి తుపానులో చిక్కుకొన్ననావవలె అల్లాడిపోతుంది. 'వాయుర్నావ మి వాంభసి' మనస్సుకూ, ప్రజ్ఞకూ గీతలో చేయబడిన తారతమ్యాన్ని మనం గుర్తించాలి—మనస్సు చేసే కార్యాలను అనుసరించి. సంస్కృతములో దానికి బుద్ధి చిత్తము అని వేర్వేరు పదాలను వాడుతుంటారు. అంతర్ముఖ ధ్యానము చేసేది ప్రజ్ఞ. గీతలోని ఉపమానంలో మనస్సు సముద్రంతోనూ, ప్రజ్ఞ నావతోనూ ఇంద్రియోద్వేగం తుపానుతోనూ పోల్చబడినది.

ఇంద్రియనిగ్రహ మనే అగ్నిశాలంపై స్థితప్రజ్ఞత్వ మనే సౌధం కట్టబడింది. ఇంద్రియానుశ అంతర్ముఖంచేస్తే, ఆత్మైక్యత సిద్ధిస్తుంది. ఎన్నినదులు వచ్చి తనలో పడుతున్నా నిశ్చలంగా ఉంటుంది సముద్రం. 'ఆపూర్యమాణ మచల ప్రతిష్ఠం'. ఆ విధంగా ఒకనిమనస్సు పరివర్తమైతే అతడు జ్ఞాని. అట్టివాడు నిత్యానిత్య వివేకంతో వ్యాపకబ్రహ్మాన్ని అనుసంధానించి ఆ ఆనందానుభూతితో జీవాత్మ పరమాత్మైక్యాన్ని సాధిస్తున్నాడు. ప్రాపంచికుడు దేనిని నిజమని అనుకొంటాడో జ్ఞానికి అది మిథ్య. అందుచేతనే భగవానుడు అర్జునుడిని అతని కర్తవ్యాన్ని చేయమని చెప్పడం. యుద్ధంచేయడం రాజ్యం కోసంకాదు, మనోనిగ్రహంకోసం. మనోనిగ్రహం లభించిందంటే, నైష్కర్మ్యం సిద్ధించి, బ్రహ్మనిర్వాణానికి దారితీస్తుంది. ఆత్మపరమాత్మల ఐక్యతే బ్రహ్మనిర్వాణం.

—విశాఖ

ఆంధ్ర నాయకమణులు:

శ్రీ గాజుల లక్ష్మీనరసు సెట్టి

ఈస్టిండియాకంపెనీవారు ఏలనాలో ప్రభుత్వము చేయుచున్నప్పుడు, విదేశీపాలనలో జనులు నానా అగచాట్లు పడుచుండిరి. అధికారదాహంచేతనో,ధనార్జనకొరకో,డంబముకొరకోకొందరు ప్రజానాయకత్వమును సాధారణముగా వహించుచుండురు గాని, లక్ష్మీనరసుశెట్టిగారు రాకపోకు జెందక తన కాలములో ప్రజాసేవకుడుగా మంచి నాయకుడుగా ప్రసిద్ధివహించెను. ఈయన మదరాసులో పెరియమెట్టు నివాసిగానుండి నీలిమందు వ్యాపారము చేయుచువచ్చిన సిద్ధులు శెట్టిగారికి 1806లో జన్మించి వృద్ధికి వచ్చెను. వ్యాపారమునకు కావలసినంత చదువుమాత్రమే తండ్రి యీయనకుచెప్పించి పిమ్మట వ్యాపారరంగమందు దింపెను. తండ్రితోపాటు ఇతడు మొదట నీలిమందు వ్యాపారము జేయుచు, యనాతడు గతించిన తరువాత పసుపుయానుకాలముగా వ్యాపారము విదేశీయులతో చేయజొచ్చెను. అస్పష్టముగా పంపిణీ యందులో యీతడు అక్కలాది ద్రవ్యమార్జించెను. కలకత్తా, బొంబాయిలలో నుండిన సంఘములను జూచి, "చెన్నపట్టణ స్వదేశీ సంఘ"మను పేరిట నితడొక సంఘమును స్థాపించి, యిప్పటి ప్రభుత్వపు అన్యాయములను అంకనములోని పొంక వర్ణనమువారిదృష్టికి దెచ్చి, తగిన న్యాయమును పొందుటకు యత్నించెను. ఆ కాలములో క్రైస్తవ మిషనరీలు ప్రభుత్వము అండగల జూచుకొని గ్రామములలో దౌర్జన్యమునగాడా తమ మతములనందు ప్రజలను కల్పుచుండిరి. ఈ అన్యాయములనరికట్టుటకై యీతడు క్రిసెంటు అను ఇంగ్లీషుపత్రిక 1844లో నెలకొల్పిదానితో వానిని వివరించుచుండెను. ఆనాటి మిషనరీలే గాక అధికారులతో తిరుగబడి జిల్లాకలెక్టరు తానును, సర్కారు కోర్టు న్యాయవాదులు పదవీయు బట్టవ్ మున్నగువారు బహిరంగముగా తమ తమ ఆఫీసులలోనే మతప్రచారమునేయు చుండిరి. విద్యార్థులకు మతము నూరిపోసి వ్యాసందు కల్పుకొనుచుండిరి. 1843లో ఏ మతముల్లో నున్నను పిత్రిపకుకు ఆస్తిపై అధికారముండునటు ప్రభుత్వము ప్రాసకొనగా, దానిని విరోధించి శ్రీ శెట్టి దానిని చేయకుండ జూచిరి. అంతవే హిందూగవుత్తులు హిందూనా అందులోకి పోవుటకు ఆగినది. 12 నెలలుంచి నుండకముతో క్రైస్తవులగువానికే ఉద్యోగములు, న్యాయము కలుగుచున్నదని తక్కినవారికి అవకాశములు కలుగుటలేదని, హిందూ విద్యార్థులను పరీక్షలలో అన్యాయముగా నెగ్గకుండా జేయుచున్నారని గొప్పమహజరును ఈయన నాటి బ్రిటిషుపార్లమెంటుకు పంపించిరి. పన్నులీయలేని బీదరైతులను పెట్టు తిప్పలు మితిమీరుటచే పార్లమెంటుమెంబరు మనదేశము వచ్చినపుడు ప్రత్యక్షముగా కడలూరు, కోయంబత్తూరు, కుంభకోణములలో చూపించగా నాతడు అందరు వెళ్ళి వర్ణించి చెప్పెను. అందుపై పన్నులు వెన్నుడిగా వసూలు చేయుటకు,హింసపరచుటకు అర్హులు వచ్చినవి. 1852 లో కంపెనీపాలనము తగ్గించి, రాణిగారి పాలనవచ్చుటకై కూడా ఏరు పార్లమెంటుకు నివేదించిరి. తర్వాత 1857 లో సిపాయిపితూరి యైన పిమ్మట రాణిగారు పాలన స్వీకరించి ప్రజల కేవిధమైన యన్యాయములు చేయమనియు, మత సంబంధములలో జోక్యము కల్గజేసుకొమనియు, ఉద్యోగములు వగైరా సర్వులకు జాతి, కుల, మత వివక్షణలు లేక అర్హతనుబట్టి యిత్తుమనియు ప్రకటించెను. దానితో కొంతవరకు శాంతి నెలకొనెను.

క్రమముగా నీయన దేశసేవను ప్రభుత్వము గుర్తించినది. ఈయనకు ప్రభుత్వము సి.ఎస్.ఐ. బిరుదమునిచ్చి గౌరవించెను. ఈయన పలుకుబడివల్లనే ఆరోజులలో మైసూరు మహారాజాకు దత్తతాధికారము, తంజావూరురాజా రాణీలవంశ గౌరవము నిల్పుట, ఆర్కాట్ కర్నాటక నవాబు వంశీకులను గుర్తించుట మున్నగు కార్యములు సఫలములయ్యెను. ఇవి యున్నియు పార్లమెంటు వారి వశ్యలు.

నాటి గవర్నరు కౌన్సిలసభయం దీయన ఒక మెంబరుగా చేయబడెను. పచ్చయప్ప కళాశాల ధర్మకర్తలలో నొకడుగా నీయన తీసుకోబడిరి, దాని యభివృద్ధికై నిరంతర కృషి సల్పెను—రంగరామానుజాచారి యను వకీలును శ్రీ శెట్టి తన కేసులలో వాదించుటకై నియమించుకొనెను. అడ్వకేటు జనరల్ జె.బి. నార్టను శ్రీ శెట్టి యుద్యమము లన్నిటియందును గాఢాభిమానము జూపుచు మిత్రుడుగా నుండెను. ఈయన 1868వ సంవత్సరంలో చనిపోయెను.

ఈయనకు వ్యాపారములో వచ్చుచుండిన లాభమంతయు క్రిసెంటు పత్రిక కొరకును, యితర ధర్మకార్యములకును ఉపయోగించుచుండెను. ఈయన సేవకు మెచ్చి తిరువాన్కూరు రాజా, ఆయన మంత్రియు మిక్కిలి ప్రశంసించిరి. పచ్చయప్ప కళాశాలలో నీయన విగ్రహము నెలకొల్పబడెను. ప్రెసిడెన్సీ కాలేజీలో నీయన పేరిట యేటేట నొక స్కాలరుషిప్పు సంస్కృత విద్యార్థుల కిచ్చునట్లుగా నీయన మరణానంతరము ప్రజలచే నేర్పాటు చేయబడుట యీతని సేవాబాహుళ్యమును తెలుపుచున్నది. శ్రీ శెట్టిగారు తరుచుగా పార్లమెంటుకు బంపే మహజర్లలో రైతుల పన్నుల కష్టాలు, ఆరోగ్య విషయమై చేయవలసిన పనులు, విద్యార్థులను యితరులను క్రైస్తవమతములోనికి దుర్బోధలచేసి చేర్చుట, న్యాయస్థానములలో గూడ మతేతరుల కన్యాయము చేయుట, పన్నులు చెల్లించునప్పుడు దుష్టమైన బాధలు పెట్టుటయిత్యాదులన్నియు కంపెనీ యధికారులు తర్వాత ప్రభుత్వాధికార్లుచేయుచున్నట్లు చక్కగా నివేదించుచు వచ్చిరి.

ఈయన రాజకీయ నాయకుడుగానే గాక, సారస్వతమందును అభిమానియై పండితపోషకుడుగా యుండెను. చిన్నయసూరిగారి రచనల నితడు ప్రోత్సహించుచు నాతనిచే శబ్దలక్షణ సంగ్రహము 1853 లో కృతినొంది సహాయ పడుచున్నట్లు దృష్టాంతములు కనబడుచున్నవి. చిన్నయసూరి యీయనకు వకీలుగారి కుమారుడట. 1857సం. లో జరిగిన సిపాయీపితూరీ కాలములో నీయన ప్రభుత్వ వ్యతిరేకిగానేమైన పనులు చేయుచున్నాడేమోనని సంశయం వచ్చి ప్రభుత్వమీయనపై సి. ఐ. డి. లను వేసిరి. గాని యిట్టి దేమియు లేదని కేవలమీతడు దేశసేవాభిలాషచేననియు తెలుసుకొని ప్రభుత్వ మీయనకు నాటినుండి బిరుదులు, గౌరవములు నొసంగినది. నిజమునకీయనకు దేశాభిమానము తక్క అన్యములేదు—ఈయన కాలములోనే ఏనుగుల వీరాస్వామయ్య మున్నగువారొక హిందూ పాఠశాలను స్థాపించి, యూనివర్సిటీలు జరుపు పరీక్షలకు వివిధ విషయములలో చైతన్యము కలిగించుచుండిరి. శ్రీ శెట్టిగారు ప్రచురించుచువచ్చిన క్రిసెంటు ఇంగ్లీషులో నొక ఆంగ్లేయ సంపాదకుని యాజమాన్యమున ప్రచురించి యది పార్లమెంటు మెంబరు దృష్టికి వచ్చునట్లు చేసిరి. ఆ సంపాదకుడు హ్యూ యనువాడు.

—శ్రీ కొత్త భావయ్యచౌదరి

రచయితలకు సూచనలు

కళా సాహిత్య, విజ్ఞానవేదికలో ప్రచురణకు పంపే వ్యాసాలు శిష్టవ్యావహారికంలో, అచ్చులో మూడుకాలములకు మించకుండునట్లు విడివిడి అక్షరములలో వ్రాసి పంపవలెను.

కాగితము కొరతవల్ల దీర్ఘములైన వ్యాసాలను ప్రకటించడానికి సాధ్యపడదు. రచయితలు దయచేసి ఈ విషయానుగమనించ కోరెదము.



ప్రథమ సాధనము

చర్మ ఆరోగ్యానికి మరియు సౌందర్యానికి సింథాల్ రూఢియైన సాధనము. సింథాల్ యందున్న అద్భుత క్రిమి నిరోధకమైన జి-11* శిశువుయొక్క మన్నితమైన చర్మమును, దానిమీద సామాన్యంగా పెరుగుచుండే లక్షలకొలది క్రిములబారినుండి కాపాడును...చర్మ పొడలను, పొక్కపోతను, బట్టరాపిడివల్ల కలిగే చర్మరోగములను పోగొట్టి నిరోధించును.

మనోల్లాసకరంగా పరిమళ మొనర్పబడిన సింథాల్ చాల సౌమ్యమైనది. శుభ్రపరచుచూ రక్షణనిచ్చును... అది కళ్లకు హానిచేయనిది... శిశువులుగల గృహమందు ఉండవలసినది.



శరీరపూర్ణ రక్షణకోసం, మనోహరమైన సువాసనకూ, దుర్గంధమును తొలగించే, శమనకరమైన జి-11తో గూడిన గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడర్ వాడండి.

* "జి.11.ఏమిటి?" అనే ఉచిత సలహా పుస్తకము కోసం 'గోద్రెజ్, బొంబాయి-12'కు వ్రాయండి.

* ఎల్. జివోదాన్ కంపెనీ యొక్క ట్రేడ్ మార్కు



రోగను గలిగించే సబ్బు,
దుర్గంధమును తొలగించును కూడా

గోద్రెజ్ సబ్బులలో ఉత్తమ నామము

CT-1. 2/63 (23 cm x 4) TED.

రూపవాణి

ఫిల్ములకు పెట్టుబడి సహాయక సంఘం

చలనచిత్ర నిర్మాణానికి సహాయంగా ఏర్పాటైన ఫిలిం పెట్టుబడిసహాయకసంఘం(ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్) తృతీయ వార్షిక నివేదిక వెలువడడంతో ఆ సంస్థ యింతవరకు కొనసాగించిన కార్యకలాపాలు కొన్ని వెల్లడి అయినవి. అది ఫిల్ములకు పెట్టుబడి పెట్టడంలో సాగించిన కృషిఫలితం తగుమాత్రంగానే వున్నట్లు నివేదిక సూచించింది. 1,37,00 లాభం వచ్చినట్లు కూడా నివేదిక తెలుపుతున్నది. అయితే, ఈ లాభంలో చాలావుట్టుకు కార్పొరేషన్ మూలధనం మీద బ్యాంకుల నుంచి లభించే వడ్డీయే. ఈ మూలధనం యాభై లక్షలు. ఇది హెచ్చుక అంతలోనే ఉండేపక్షంలో కార్పొరేషన్ పెట్టదలచిన ఫిలిం నిర్మాణానికి సాయపడడం కష్టమే. ఈ పెట్టుబడిని ద్విగుణీతం అంటే కోటి రూపాయలు చెయ్యడానికి అవకాశం వుంది. అయితే, ప్రభుత్వం యీ మూలధనాన్ని హెచ్చించడంపట్ల సుముఖంగా వున్నట్లు కనుపించదు. పైగా ఈ ఏడాదికి కార్పొరేషనుకు ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఋణంగా యివ్వడానికినిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది. దీనివల్ల కార్పొరేషన్‌కు కలగగల ప్రయోజనం అంతంతగానే వుండగలదట.

ఇప్పటికి కార్పొరేషన్ ఫిలిం నిర్మాతలకు మంజూరు చేసిన మొత్తం 81 లక్షల రూపాయలపైచిలుకు. ఇందులో యథార్థంగా చెల్లించిన మొత్తం రూ. 35,5,000 ఈ వైరుధ్యానికి కార్పొరేషన్ నివేదిక రెండుకారణాలను వివరిస్తున్నది. మొదటిది: ఫిలిం నిర్మాతలకు ఋణాలు వారు తమ నిర్మాణంలో సాధించిన పురోభివృద్ధి దృష్ట్యానే వాయిదాల రూపంలో యివ్వడం. రెండవది: ఋణం మంజూరు చెయ్యడానికిముందు నిర్మాతలు తమవంతు నిర్మాణవ్యయాన్ని భరించి నిర్మాణం సాగించలేక పోవడం.

ఫిలిం నిర్మాతఋణానికి పెట్టుకున్న దరఖాస్తు అమలులో ఉండడగు కనీసపుగడువు పరిమితిని నిర్ణయించడంవల్ల రెండవ కారణంగా పేర్కొనబడిన చిక్కును అధిగమించవచ్చు. పెద్దమొత్తాలను మంజూరు చేసినప్పటికీ అవి వినియోగించబడకపోవడంవల్ల వాటిని మంజూరు చేసిన ప్రయోజనం తప్పవేకదా!

ఇక ఋణాలను తిరిగి రాబట్టుకొనడంపరిస్థితి కూడా అంత తృప్తికరంగా కనుపించదు. దీనికి నిర్మాణం మెల్లగా కొనసాగడంవల్ల తిరిగి చెల్లించడంకూడా ఆలస్యంగానే జరుగుతూ ఉండవచ్చునని నివేదిక సూచిస్తున్నది. తగుమాత్రం బడ్జెట్ చిత్రాలకే కార్పొరేషన్ ఋణాలిస్తున్నదని అయితే వీటిపంపిణీకి డిస్ట్రిబ్యూటర్లు అంతజోరుగా ఎగబడడంలేదని నివేదిక పేర్కొన్నది. కార్పొరేషన్ స్వయంగా డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లు చేసుకోవాలని ఫిలింనిర్మాతలు కూడా పున్నసలహాసంఘం సిఫారసు చేసింది. అయితే కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ కోటక్ యిటీవల మద్రాసులో ప్రసంగిస్తూ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్‌లకు పూనుకోవడంపట్ల సుముఖతను వెలిబుచ్చలేదు. ఋణాలను సత్వరంగా రాబట్టుకొనడానికి మరొక మార్గం లేదనే చెప్పవచ్చు.

ఏమైనప్పటికీ ఫిలిం నిర్మాతలకు పెట్టుబడి సహాయం చెయ్యడంలో నేమి, వాటి నిర్మాణం సత్వరంగాపూర్తి చేయించి,ఋణధనాలనువసూలు చేసి, ఎక్కువమందికి ఎక్కువగా సహాయం చేసి ఫిలిం పరిశ్రమ ప్రగతికి మరింతగా కార్పొరేషన్ తోడ్పడగలదనే ఆశిస్తున్నాము.

బొంబాయిలో రెండు కంబయిన్‌ల ఏర్పాటు

బొంబాయిలోని పలుచిత్ర నిర్మాతలు 12 మంది "యునైటెడ్ ప్రొడ్యూసర్స్" అనేపేరుతో కంబైన్ (సంఘం) స్థాపించుకొన్నారు. శ్రీ నజీర్‌హుస్సేన్ భవనంలో ఇటీవల సమావేశమై సాలుసరి సభ్యత్వం చందా పదివేల రూపాయలతోనూ సగం అయిదేసి వేలు చెల్లించారు. కంబైన్ పేర బ్యాంకులో ఖాతా ఏర్పాటు కాగానే మిగిలిన అయిదేసి వేలూ చెల్లిస్తారు.

కంబైన్ నియమావళిని రూపొందించడానికి శ్రీ బి. ఆర్. చోప్రా, శ్రీ జి. పి. సిప్పీ, శ్రీ. మోహన్ సెహగాల్‌లతో ఒక కమిటీ ఏర్పాటైంది.

జూలై 17 తర్వాత ఈ 12 గురు నిర్మాతల చిత్రాలు ఏది విడుదలైనా పదిశాతం రాబడి వేరే తీస్తారు. అందులో సగం ఏడాది కొకసారి సభ్యులు పంచుకొంటారు. మిగిలినది 'రిజర్వు' నిధిగా వుంటుంది.

ఇది ఇలావుండగా చిత్రాల నిర్మాణం, పంపిణీ, ప్రదర్శనలను ఒక సంఘంగా ఏర్పడి నిర్వహించే నిమిత్తం శ్రీ సునీల్‌దత్తు ఒక 'కంబైను' ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు.

"బందిపోటు" చిత్రంలో ఇ. వి. సరోజ

తెలుగు చిత్రాలు

'సిరిసంపదలు' నిర్మించిన పద్మశ్రీ పిక్చర్స్ వారు మరొకచిత్రం నిర్మాణానికి సిద్ధపడుతున్నారు. శ్రీ ఏ.నాగేశ్వరరావు, జమున,శారద,సూర్యకాంతం మున్నగువారు ఈ చిత్రంలో నటించనున్నారు. ఆచార్య ఆత్రేయ సంభాషణలు వ్రాశారు. శ్రీ సి. నారాయణరెడ్డి పాటలు వ్రాశారు. మాస్టర్ వేణు సంగీత దర్శకుడు. శ్రీ పి. పుల్లయ్య బి. ఏ., ఈ చిత్రానికి దర్శకులు. నిర్మాత శ్రీ ఎ. వెంకటేశ్వర్లు. హైదరాబాద్‌లోని శ్రీ సారథీస్టూడియోస్‌లో ఈ చిత్రం నిర్మించబడుతోంది.

• • •

రోహిణీ ఫిలిమ్స్‌పేర శ్రీ యడవల్లి లక్ష్మీనారాయణ నిర్మిస్తున్న 'అమ్మ—నాన్న' చిత్రంలో శ్రీ కాంతారావు, హరనాథ్, నాగయ్య, రాజనాల, చదలవాడ, బాలకృష్ణ, జానకి, రాజశ్రీ, హేమలత, సురభి బాలసరస్వతి, ఛాయాదేవి మున్నగువారు పాల్గొంటున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, శ్రీ యడవల్లి వ్రాసుకొన్నారు. ఆయన ఒకటిరెండు పాటలు కూడా వ్రాయవచ్చు. శ్రీ టి. వి. రాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు. శ్రీ మల్లి ఇరానీ ఛాయాగ్రాహకుడు, శ్రీ ఏ. కె. చోప్రా నృత్య దర్శకుడు.

•

శ్రీ కాంతారావు, రేలంగి, కె. వి. ఎస్. శర్మ, కృష్ణకుమారి, రాజసులోచన, గిరిజ మున్నగువారు ప్రధానభూమికలనిర్వహిస్తున్న కనకదుర్గ ఫిలింసువారి చిత్రం 'ఆవేదన' త్వరితగతిని శ్రీ గోపీనాథ్ దర్శకత్వంలో తయారవుతూవుంది. శ్రీ ఘంటసాల సంగీత దర్శకుడు. శ్రీ ఎం. ఏ. రహమాన్ ఛాయాగ్రాహకుడు.

"బిన్ బాదల్ బర్సాత్" చిత్రంలో బిశ్వజిత్, ఆశాపరేఖ్

హిందీ చిత్రాలు

మరి పదిరోజుల షూటింగ్‌లో ఫిల్మిస్తాన్ వారి 'దూజ్ కాచాంద్' చిత్రం నిర్మాణం పూర్తి అవుతుంది. శ్రీ భరత్‌భూషణ్ నిర్మిస్తున్న ఈచిత్రంలో అతనితోపాటు అశోక్‌కుమార్, బి. సరోజాదేవి, చంద్రశేఖర్, సులోచన, ఉల్హాస్, ఆఘా మున్నగువారు నటిస్తున్నారు. శ్రీ రోషన్ సంగీతదర్శకుడు. శ్రీ నితిన్‌బోసు ఈ చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు.

• • •

దర్శక నిర్మాత హెచ్. ఎస్. రావెయిల్ చిత్రం 'మేరే మెహబూబ్' ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మాణం పూర్తి అయింది. రాజేంద్రకుమార్, సాధన ప్రధాన భూమికలు ధరించిన ఈ చిత్రం ఆగస్టులో విడుదల కానుంది.

ఈ చిత్రం కథను వినోద్‌కుమార్ వ్రాశారు. అశోక్‌కుమార్, నిమ్మి, ప్రాణ్, ముంతాజ్‌బేగం, జానీవాకర్‌లు కూడా ఈ చిత్రంలో పాల్గొంటున్నారు. షకీల్‌బదాయుని పాటలు వ్రాశారు, నౌషద్ ఆలీ సంగీతం సమకూర్చారు.

• • •

శ్రీ బి. ఆర్. చోప్రా నిర్మించిన 'గుమ్రా' చిత్రం ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ మూడవ తేదీవరకు వెనిస్‌లో జరిగే అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవానికి భారతీయ ఫీచర్‌చిత్రంగా పంపబడుతూవుంది. ఫ్రెంచి భాషలో సబ్ టైటిల్సుతో ప్రత్యేకంగా ఎడిట్ చెయ్యబడిన వెర్షన్ యిది.

• • •

ప్రకాష్ పిక్చర్స్ అధినేత శ్రీ విజయభట్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న 'హిమాలయ్ కి గోద్‌మే' చిత్రం షూటింగు ప్రారంభమయింది. మనోజ్‌కుమార్, మాలా సిన్హాలు ప్రధానభూమికలు నిర్వహిస్తున్నారు.

హిమాలయ పర్వత పాదం దగ్గరవున్న ఒక కుగ్రామం కథాంశం గంగా, ఓంప్రకాష్, మంత్రవేత్తగా మనోజ్‌కుమార్ ఆధునిక వైద్యునిగా ఈచిత్రంలో పాల్గొంటారు. కల్యాణ్‌జీ,ఆనంద్‌జీలు సంగీతం సమకూరుస్తున్నారు.

పునర్జన్మ

లోగడ ఇల్లరికం, భార్యాభర్తలు, కులగోత్రాలు చిత్రాలను నిర్మించిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారు పూర్వచిత్రాల ధోరణికాకుండా సరికొత్త ధోరణిలో నిర్మించబడిన నూతన చిత్రం పునర్జన్మ.

ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్స్ వారు మొదటినుండీ వారి చిత్రాలలో కొత్తదనాన్ని ఇముడ్చటానికి కృషి చేస్తున్నారు.

రజతోత్సవం చేసుకొన్న ఇల్లరికం చిత్రంలో వారెంతో కొత్తదనాన్ని, అంతకుముందు లేనటువంటి హాస్యాన్ని ఇల్లరికపు అల్లుళ్ల బాధను రూపంలో ఇమిడ్చారు.

రాష్ట్రపతి రజతపతకం పొందిన భార్యాభర్తలు చిత్రంలో 'భార్యా భర్తల'మధ్య ఆధునిక సమాజంలో వచ్చే సమస్యలను చిత్రించారు. ఒకసారి తప్పుచేస్తే జీవితాంతం కష్టపడాల్సింకాకటనటం తప్పు అని యీ చిత్రంలో చూపించారు. ఈ చిత్రంలో హాస్యాన్ని, అనుభవాన్ని సరికొత్తస్థాయిలో అందజేశారు.

రాష్ట్రపతి యోగ్యతాపత్రం పొందిన కులగోత్రాలు చిత్రంలో కథయందు కొత్తదనం చూపించారు. వారి చిత్రాలన్నిటిలోనూ హాస్యానికి చాలా ప్రాధాన్యమిచ్చారు.

పునర్జన్మ చిత్రంలో సంవిధానానికి ప్రాముఖ్యం ఇచ్చారు. హృదయాలను కదలించే కరుణామయ భావాలతో నింపివేసే సంవిధానాన్ని యీ చిత్రంలో చూపించారు.

అందువలన ఇల్లరికం, భార్యాభర్తలు, కులగోత్రాలు చిత్రాల మాదిరికాకుండా యీ చిత్రంలో హాస్యానికంటే మానసిక సంఘర్షణకు ప్రాముఖ్యత ఇవ్వబడింది.

మతి చలించిన ఒక యువకునికి మనసిచ్చి అతనిలో మధురస్మృతులను రేకెత్తించి,చైతన్యాన్ని కలిగించిన ఒక అసమాన యువతి అపూర్వత్యాగం యీ చిత్రంలో హృదయానికి హత్తుకునే విధంగా చిత్రించారు.

హైదరాబాద్, శ్రీ సారథీ స్టూడియోస్‌లో 4 నెలలలోనే బహువ్యయప్రయాసల కోర్చి, నిర్మింపబడిన యీ చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి, వాసంతి, సూర్యకాంతం,సంధ్య, గుమ్మడి, పద్మనాభం, రమణారెడ్డి, ప్రభాకరరెడ్డి మున్నగువారు నటించారు. యువదర్శకుడు శ్రీ కె. ప్రత్యగాత్మ దర్శకత్వం వహించిన యీ చిత్రం యీనెలలోనే ఆంధ్రదేశమంతటా విడుదల కాబోతున్నది. ఈచిత్ర నిర్మాత శ్రీ అనుమోలు వెంకట సుబ్బారావు.

టూకీ వార్తలు

ఇటీవల ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలో 'బొండా'లనే ఆదివాసి తెగవారికి డాక్యుమెంటరీ విద్యాచిత్రాలు చూపబోగా అంతకుముందు ఎన్నడూ చలనచిత్రాలు చూసివుండనివారు తెరమీద బొమ్మలు కనిపించగానే భయభ్రాంతులై చెల్లా చెదురుగా పారిపోయారు.

• • •

జేమ్స్ మిచ్నెర్ రచించిన 'కారవాన్స్' అనే నవల ఫిలిం హక్కులను మెట్రో గోల్డ్విన్ మేయరువారు కొన్నారు.

• • •

బొంబాయిలోని ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీ రోషన్‌లాల్ మల్‌హోత్రా ఎన్నికైనారు.

భరణీవారి కొత్త చిత్రం

ఉత్తమ చిత్ర నిర్మాణ సంస్థగా పేరు పొందిన 'భరణీ' పిక్చర్స్ వారు ఉత్తమ చిత్ర నిర్మాణానికి సర్వసన్నాహాలూపూర్తి చేసుకున్నారు.

'భరణీ' అధినేత శ్రీ రామకృష్ణ 'సాత్ పాకే బాంధా' అనే బెంగాలీ చిత్రం హక్కుల్ని, నిర్మాణదశలో వుండగానే, కొన్నారు. తర్వాత ఈ చిత్రం బెంగాలంతటా విజయవంతంగా నడవడమూ, మాస్కో ఫిలిం ఫెస్టివల్‌కు పంపబడడమూ, ఆ ఫెస్టివల్లో, యీ చిత్రంలో నటించిన శ్రీమతి సుచిత్రాసేన్ 'ఉత్తమనటి'గా ఎన్నికకావటమూ అందరికీ తెలిసినవిషయమే.

భరణీచిత్రంతో ప్రధానభూమికలు శ్రీమతి భానుమతి, శ్రీ ఎన్. టి. రామారావుగార్లు నిర్వహిస్తారు. రచన శ్రీ పిచ్చేశ్వరరావు. దర్శకత్వం శ్రీ రామకృష్ణ.


"పునర్జన్మ" చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి


"పెంపుడు ప్రేమ" చిత్రంలో హరనాథ్, జానకి

మాతృ ఋణం

ఎన్ని నమ్ముకున్న దేశమా!
ఎన్నెన్నటికీ వంచింపను!
పవిత్రమైన నీ నీడలో
ప్రాణంపోసుకున్న నేను,
ఆప్రాణం నిరక్షణకై ధారపోయ
వెనుదీయను! వెనుదీయను!

నా స్వార్థమే చూసుకుని—
చేసేప్రతిపనిలో "నేను" "నాది"
అనే సంకుచితభావాన్ని
ప్రతిబింబించుకొని—
నలుగురికీ నిరుపయోగంగా బ్రతికి
పుట్టినగడ్డకే పుండుగా మారలేను!

నీ కడగండ్లు చూసి కన్నీరు
కార్చలేని నాడు—
నీ చిత్తక్షోభ నా రక్తాన్ని
జ్వలింపచేయని నాడు—
నా మనుగడ దేనికి చెప్పు!

స్వద్రోహం ఊహల్లో తలపెట్టినా,
నా నిర్లక్ష్యంవల్ల నీకే అపకారం జరిగినా
ముందుతరాలవారు నన్ను క్షమించరు!
నాకు నరకంలోకూడ స్థానముండదు!

పవిత్రాత్ములు, ప్రచండశూరులు,
శాంతిదూతలు, విశ్వనేతలు
ఊపిరిపోసుకున్న ఈ గడ్డపై
జన్మించిన నేనెంత అదృష్టవంతుణ్ణి!
జన్మజన్మలకైనా నీ నీడనే పుట్టాలని
భగవంతుని కోరుకుంటా!

పవిత్ర రక్తంనాలో ప్రవహిస్తున్నంతవరకు
జీవితపు తుది ఘడియలవరకు
నీకోసమే జీవించి, నీమహిమనే కీర్తించి,
భక్తి భావంతో నీపూజనే గావించి
జన్మతరింపజేసుకుంటా!
నా దృష్టిని విశాలంచేసుకొని
ఆచరణ పరిధిని పెంచుకొని
అడ్డొచ్చే అవరోధాల నధిగమించి
అడుగు ముందుకే వేస్తా!
తనుమనధనాల నర్పించైనా
విజయం చేకూరుస్తా నీకు!
నన్నుదీవించు నా మాతృదేశమా!
నీ దీవెనే నాకు శ్రీరామరక్ష!

—పరిగి రాధాకృష్ణ, బి. ఇ.

కలంస్నేహితులు

1129. డి. సుబ్రహ్మణ్యం, కేరాఫ్ శ్రీ సి. హెచ్. శ్రీరామమూర్తి, మర్చెంట్, గొల్లప్రోలు, వయస్సు 19. సెకెండ్‌ఫారం చదివాడు. హిందీ మధ్యమ కూడా చదివాడు. కలంస్నేహం, డిటెక్టివ్‌లు చదవడం హాబీలు, ఫుట్‌బాల్ ఆడటంకూడా సరదా. తమ్ముడికి సిస్టర్స్ లేరట. కనక సిస్టర్స్ అడ్రసులు కావాలంటాడు. "ఏ సిస్టర్ వెంటనే జవాబిస్తుందో నాకు ఈ క్షణంలో స్ఫురించడంలేదు. ఆగస్టు 15 సమావేశానికి వచ్చేసిస్టర్స్‌కు నీవే రిప్లైస్తు. ఇష్టమైతే వారు రాయవచ్చు."

1130. ఇ. గౌరీశంకర్, డోర్ నెం. 27—2—1. వీరభద్రపురం, రాజమండ్రి. వయస్సు 24. ప్రస్తుతం మెట్రిక్ చదువుతున్నాడు. కులం బ్రాహ్మణులు. సినీఫోటోలు, కలంస్నేహితులకు పంపడం, స్టాంపుల సేకరణ, సినిమాలు మంచివి అయితే అయిదారుసార్లు చూడటం, స్నేహితులతో సంతోషంగా మాట్లాడటం, చీట్లపేక బాగా ఆడటం, రేడియోలో ఫిలింసంగీతం వినడం, స్నేహితుల ఉత్తరాలకు వెంటనే సమాధానాలివ్వడం హాబీలు. చెల్లాయిలకు మాత్రం రిప్లయి లెటర్స్ రాస్తాడట.

1131. దువ్వాడ రమణారావు, పెంగలిపేట, విజయనగరం, విశాఖపట్నంజిల్లా, తమ్ముని వయస్సు 19 ఏళ్లు. కబాడీ, ఫుట్‌బాల్ ఆటలంటే ఇష్టం. కలంస్నేహం, నవలాపఠనం, రేడియోశ్రవణం సరదాలు. సైంటిఫిక్, పొలిటికల్, ఫిలాసఫికల్ భావాలు కల సోదరి సోదరీమణుల స్నేహం కోర్తున్నాడు.

"థియోసాఫికల్ డెమొక్రాటిక్ వస్త్రైరాభావాలను వదిలివేశానేం బ్రదర్. పరోపకారాలు ఉత్తరాలు తెలుగులోనే వ్రాయమని సోదర సోదరీమణులను ప్రార్థిస్తున్నాడు."

1132. కుమారి అద్దేపల్లి విద్యావతి, కేరాఫ్ శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి గారు, బి. ఎ. బి. ఇడి. జిల్లాకోర్టువద్ద, ఈడేపల్లి, మచిలీపట్నం. వయస్సు 13. ఫిప్తుఫారం చదువుతోంది. సంగీతం, కవిత్వం, చిత్రలేఖనం చెల్లి అభిమాన కళలు. టాగూర్, శరత్‌లు అభిమాన రచయితలు. సోదరీమణుల స్నేహం మాత్రమే కోరుతుంది. "బాలవిహారం బందరు శాఖ ప్రారంభోత్సవానికి నేను వచ్చినప్పుడు మీ నాన్నగారు ప్రసంగించారు. అవునా? శారదారాజీ అడ్రసు? 26—25—16 దుర్గిగారివీధి, గాంధీనగరం విజయవాడ. ఈవారం ఆ అమ్మాయి వ్రాసిన వ్యాసం చదివి నీఅభిప్రాయం తెలియజేయి."

1133. పి. రాధాకృష్ణ. 13—1—54, దోవలపాలెం, ఒంగోలు, గుంటూరు జిల్లా. వయస్సు 17. పి. యు. సి. చదువుతున్నాడు. టైపురైటింగు (ఇంగ్లీషు) హయ్యర్ ప్యాసైనాడు. హిందీలో రాష్ట్రభాష ప్యాసైనాడు. మంచిసినిమాలు, మంచినవలలు, వారపత్రికలు, చదివి క్రమేపి జ్ఞానాభివృద్ధి చేసుకొంటాడు. తమిళం వ్రాయటం, మాట్లాడ్డం కోరిక. ఎవరైనా నేర్పితే సంతోషంగా నేర్చుకొంటాడు. పై హాబీలుకల సోదరసోదరీమణులతో స్నేహం చేస్తాడు. "బాబాయీ తెలుగులోనే నీ ఉత్తరం రాసివుంటే ఇంకా సంతోషించేవాణ్ణి. నువ్వు నివసిస్తున్నది దోవలపాలెమా, డోవలపాలెమో తెలియదు. ఎలా ఉచ్చరించేదీను. ఇది రాస్తున్నప్పుడు (రాత్రివేళ) దోమలు ఒకటి రెండు బుస్సుమంటున్నందున దోమలపాలెం అనాలనిపించింది. కాని అక్కడ దోమలు వున్నాయో లేవో అని సందేహించి "దోవలపాలెం" అన్నాను. నేను రాసింది కరెక్టేనా, బేకరెక్టా?"

1134. వి. హనుమంతరావు, బి. ఇ. మోతీలాల్‌నెహ్రూ రీజినల్ ఇంజనీరింగ్ కాలేజిహాస్టల్. తెలియార్‌గంజ్ పోస్టు, అలహాబాద్, ఉత్తరప్రదేశ్. ఇంగ్లీషు తెలుగు నవలలు చదవడం, ఇంగ్లీషు, తెలుగు, హిందీ సినిమాలు చూడడము, టేబిల్ టెన్నిస్, కలంస్నేహం తమ్ముడి హాబీలు. చెల్లెళ్ళు లేరుకనుక సోదరీమణులస్నేహం కోరుతున్నాడు. ఉత్తరాలపై అడ్రసు ఇంగ్లీష్‌లో రాయాలి.

బాలవిహారం

మేథస్సును పెంచే మేథమెటిక్స్

"అబ్బబ్బబ్బ! ఛీ పాడు లెక్కలు, తెల్లారి అయిదింటినుంచీ చేస్తున్నాను. ఒక్కలెక్క కాన్సర్లు రావయ్యే. బుద్ధి తక్కువయి తీసుకున్నా గాని లేకపోతే అసలు తీసుకోకే పోదును: ఏమైనాసరే, ఈవేళ వెళ్ళి గ్రూపు మార్చుకు రావలసిందే" అంటూ ఓ రోజు కాలేజి శ్రుతియుక్తంగా తిట్టుకొంటుంటుంది. కమల.

ఈలెక్కలు మన ప్రాణంతీయడానికే సృష్టించి పెట్టున్నాడు దేముడు. ఇది మా విపుల కామెంట్.

అబ్బ ! ఈ లెక్కలంటేనే తలనొప్పోయ్. ఇది తలనొప్పి జబ్బుగల వినత చిరాకు. అసలీ ప్రపంచంలో కష్టమంటకంటే కష్టమైంది లెక్కలేనే ! చొత్తగా లెక్కలు రాని పార్వతి స్వానుభవ వాక్యం.

అసలీ లెక్కలు లేకపోతే ఏదేము దేవుడు ? రాజ్యం ప్రశ్న. రోజూ ఇలాంటి కామెంటులతో క్లాసు క్లాసు దద్దరిల్లుతూంటుంది మాది.

అసలీ లెక్కలు లేకపోతే నేం. అసలు మా రాజ్యం పోయేది అన్నం మానేస్తే ఏం అని వచ్చినా అనుకోదు సుమండీ !

అందుకే ఈ వేళ ఈ వ్యాసం వ్రాయా లని పించింది. అసలీ లెక్కలనేవి మనం కనిపెట్టనవా మన ప్రాణం తీయడానికి ప్రాచీనకాలంనుంచి ఎంతరో గణితశాస్త్రజ్ఞులు కష్టించి కాల్క్యులేషన్ చేసినవి ఈనాడు మనం మోడల్ లెక్కలు చెప్పి మరో లెక్క చేయమంటే అన్సర్లు రావని పుస్తకాలు గిరాటు వేస్తుంటాము.

మనం ఈనాడు లెక్కపెడుతున్న ఒకటి, రెండు లాంటి అంకెలు ఎప్పుడు, ఎవరు కనిపెట్టారు ? ఎలా కనిపెట్టారు వంటి వన్నీ మనం ఒక్కనాడైనా ఆలోచించేందుకు ప్రయత్నించం. అసలంతదాకా మన ఊహలు సాగవు లెక్కల్ని దుమ్మెత్తిపోయడం తప్పించి.

అసలు లెక్కల్లో ఎన్ని భాగాలు, ఎన్ని రకాలు వున్నవికూడా మనం తెల్సుకుందుకు ప్రయత్నించంగదా !

సర్వసాధారణంగా తరువు ఫిప్తుఫారం నుంచి ప్రతి విద్యార్థీ ఆల్జీబ్రా, జామెట్రీ, ట్రిగొనామెట్రీ విడిగానే ప్రయాణం సాగిస్తారు.

గణితశాస్త్రానికి ప్రాణపాయసువంటివి, పునాదిరాళ్ళలాంటివి, వేరు లాంటివి అంకెలు, సంఖ్యలూను.

ఇటువంటి అంకెలు అన్నీ ప్రాచీన హిందూవేదాలలో ప్రప్రథమమైన "ఋగ్వేదంలో వెలసి వున్నాయి.

వారు ఆ నాడు ఎలా ప్రారంభించారు? భూమి తనచుట్టూ తాను తిరుగుతూ, అప్పుడప్పుడు చుట్టూ కూడా తిరుగుతుం దన్న విషయం మనవా ళ్ళీనాడు కొత్తగా కనిపెట్టిందేమీ కాదు. అనాడు అంటే ఆ వేదకాలంనాటివారే భూమి సూర్యునిచుట్టూ పరిభ్రమించగల కాలాన్ని చంద్రుడు భూమి చుట్టూ పరిభ్రమించగల కాలాన్ని ఒకడ్డానిబట్టే మరొకదాన్ని భాగించగా వచ్చినదాన్నిబట్టి గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, ఇలా విభజించిపెట్టారు. కనుకే, అనాటినుంచే ఋతువులు కూడా ఇన్నేసి నెలల కిలా మారుతాయని

నీలాటి రేవుకాడ

—ఎ. వేం. ల. స. నా. శర్మ

వ్రాయబట్టే మనకీనాడింత సులభంగా ఉన్నాయి. అప్పుడే ఈ జామెట్రీ కూడా ఉద్భవించింది.

సరిగ్గా 1000 బి. సి. నుంచి జామెట్రీ బాగా వృద్ధిగాంచిం దనడానికి నిదర్శనంగా ఆపస్తంబ సులువు సూత్రాలు అనబడే పుస్తకం నిలిచివుంది. ఈ పుస్తకం 1000—800 బి. సి. మధ్య వ్రాయబడి ఉంటుందని శాస్త్రజ్ఞుల అంచనా.

ఆ పుస్తకంలోనే కొన్నిపద్ధతులతో జామెట్రీ లెక్కలు, వృత్తాలు, పరిధులు లాంటివన్నీ వ్రాయబడ్డాయి.

అసలీ వృత్తాలనేవి ఎలా కనిపెట్టాలనిపించిందికూడా అందులో రాశారు. అదిచదువుతుంటే మనమూ వున్నాం దేనికి అనిపిస్తుంది. ఆనాడు యజ్ఞగుండాలుండేవన్న సంగతి అందరికీ తెలిసిందే గదా! ప్రతివాళ్ళు యజ్ఞగుండంలో సర్పి (నెయ్యి) పోస్తూ చుట్టూరా తిరుగుతుండేవారట. ఆ తిరగడంతో ఈ చుట్టుకొలతలు వృత్తాకారంగా తిరగడం ఇవన్నీ గమనించి కనిపెట్టగలిగారట. ఇహ ఈ జామెట్రీ అలా కొంత అభివృద్ధి అయి నిలచిపోయింది.

తరువాత 5 వ శతాబ్దం బి. సి. నాటికాలంలో గ్రీసుదేశస్థుడైన పైతాగరస్ తన సిద్ధాంతాలతో మానవాళిని సవాల్ చేశాడు. ఈయన సిద్ధాంతాలే మనంఇప్పుడుసాల్వ్ చేస్తున్నవి కూడ. ఈయన రాకతోనే మనం ఈయన సిద్ధాంతాల ప్రభావానికి లోనయి పూర్తిగా ప్రాచీనకాలపు విషయాన్ని తెల్సుకోవడానికి కొంచెము చొంక వదిలివేసి వెనుకబడిపోయివుంటాం.

అసలు అతిసులభంగా కొట్టుకుపోయేదీ, తేలిగ్గా తెలిసిపోయేదీ, అంకెపక్కన సున్నా ఉంటేనే. అసలీ సున్నా కనిపెట్టిం దెవరు ? సత్పురుషులని పేరెన్నికగన్నవారిలో కొందరు పిరి కొందరు పురుష్యుని థియరీ, రోమకుని థియరీ, వశిష్ఠుని థియరీ, ఇలా చెప్పుకోవచ్చు మనం. జ్యోతిషశాస్త్రాన్ని కూడా అంకెలతో అన్నిటివి వేసి చెప్పడం మానవులకోసం రాసేవుంచారు వారు.

అవి లింకకే ఈ లెక్కలు ఎప్పుడు బాగా ప్రచారంలోకి వచ్చాయి? బి.సి. 15 వ శతాబ్ది మంచి అని తెలుస్తోంది...

బి. డి. 3 వ శతాబ్దంలో ఆర్యభట్టు అనే పండితుడు దీన్ని కొంత సంస్కరించాడు. ఈనాడు "ఆల్జీబ్రా గుండెల గాభరా" అనిపించుకుంటున్న బీజగణితం (కాంపోజిట్ మాథమెటిక్స్) ఈ మహానుభావుడే ప్రవేశపెట్టాడు. అందువల్లే ప్రథమ తాంబూలం తిన్నా ఆయన్ని చేరుకుంది. ఆయన స్వయంగా గొప్ప ఉద్గ్రంథాన్ని రాసాడు కూడా. దానిపేరు "ఆర్యభట్టీయం" అంటారు. ఇందులో ఈయన రాసినవన్ని మెథడ్స్, థియరీలు, అన్నీ పొందుపరిచివుండాలేనాని, పదవాలంటే చాలా రోజులు పట్టాయి. ఈయన బీజగణితం ప్రవేశపెట్టడంతోనే సంతృప్తి పడలేదు. భవిష్యత్తులో గెలిలి యో లాంటి మహానుభావుల "టెలిస్కోప్" కనిపెట్టడం నిమిత్తం కటక వ్యవహారమనే మహో పుస్తకం కూడా రాసే మరీ అమరుడయ్యాడు. ఇందులో ఈయన రాసినవన్నీ ఈనాటికీ అర్థంచేసుకోలేక పోయామని సహృదయంతోవప్పుకుంటున్నారు వైజ్ఞానికులు.

ఈయన తరువాతి శతాబ్దంలో వరాహమిహిరు డనే ఆయనచంద్రగుప్త విక్రమాదిత్యుని కాలంలో నవరత్నాలనబడే కవులలో ఒక రత్నం. ఈయన ఫిజిక్సు లెక్కల్ని గురించి అనేక గ్రంథాలు వ్రాసి రాజసన్మానం పొందాడు. ఈయన రాసిన వాటిల్లో ముఖ్యమైనది "పంచ సిద్ధాంతాలు" "బృహత్సంహిత"అనే గ్రంథాలు. ఈయన ప్రథమంగా పైస్సులోని సభలు రవాల్ని విప్పి చెప్పాడు. ఈయన పుస్తకాలు ఇంగ్లీషు, మొదలైన వివిధ భాషల్లోకి అనువాదా చేయబడ్డాయి. 17—19 శతాబ్దాల మధ్య.

ఈ సమయంలోనే బ్రహ్మగుప్తు డనే మరో గణితశాస్త్రవేత్త "బ్రహ్మగుప్త సిద్ధాంతాలు" అనే పుస్తకం రాస్తూ, లెక్కలేని నవీన పద్ధతులలోని జామెట్రీని గురించి తెలియజెప్పాడు. వృత్తపరిధి, వ్యాసము, అర్ధవ్యాసం, ఇలాంటి లెక్కలు ఈనాడు అర్థమెటిక్, జామెట్రీ, అన్నింటికీ కావలసి వచ్చిన 22/7 అనే పైని సృష్టించిన ఘనకీర్తి ఈయనదే'ఇప్పుడు మనం22/7 అంటున్నాం. అప్పుడు 62831853/20000000 ఈ పద్ధతి ప్రకారం గుణించడం, భాగించడం చేసేవారు. ఆర్యభట్టుని, బ్రహ్మగుప్తునివి రెండూ కలిపి నూతనత్వాన్ని అన్వేషించాలని గ్రీకు శాస్త్రవేత్తలు ప్రయత్నించారు. కాని, అన్యస్తంగా తయారైపోవడంతో, 'పర్షియ' కటక మనే గ్రంథాన్ని (బ్రహ్మగుప్తునిది) తమ భాషలోనికి తర్జుమా చేసుకున్నారు.

ఈనాడు "స్క్వేర్" అని అంటున్న మనకొన్ని లెక్కల్ని మహావీరాచార్య అనే పండితుడు తన "గణితసార సంగ్రహ" మనే పుస్తకంలో "జీరో"తో ప్రారంభించి 35 రకాలు తెల్పాడు.

అక్కడితో మరికొంత అభివృద్ధి గాంచిన గణితం భాస్కరాచార్యునితో మరింత రాణించింది. ఈయన 18 కాండలు రాసాడు. అర్థమెటిక్, జామెట్రీ, ఆల్జీబ్రా వీటన్నిటి గురించి క్షుణ్ణంగా 18 పుస్తకాల్లో ఈయన రాసినట్లేవరూ రాయలేకపోయారు. ఉజ్జయినీ నివాసి అయిన భాస్కరాచార్యుడు, ఆ తర్వాత లీలావతి బీజగణితంతో సోపానాల నలంకరించి మానవాళిని పునీతం చేశారు.

16 వ శతాబ్దిలోని ఈ భాస్కరాచార్యుని లెక్కల ఫలితమే అక్షాంశాలు, రేఖాంశాలు, అనబడేవి మనకోసం నిర్మితమయ్యాయి. ఆయన ఇతర గ్రంథం జ్యోతిపతి ప్రకరణం అనేది.

ఆపైని భాస్కరాచార్యుని తరువాత ఎవరూ బీజగణితాన్ని తిరిగి కొత్తపోకడలతో విప్పిచెప్పినవా రింతవరకూ కానరాలేదు.

స్థూలంగా దీని కథ యిది: దీన్నిబట్టి మనకి తెలిసిందేమిటి ? గణితశాస్త్రం మన భారతీయుల జన్మహక్కని. తరతరాలుగా ప్రాచీనకాలం నుంచి మహామహాన్వితుల కాటపట్టు, నివాసభూమి అయిన భారతావనికా అఖండ మేథాశక్తి సంపదలతో, ఖండఖండాల విఖ్యాతిగాంచిన మనవారి కష్టార్జితాన్ని ఈనాడు మనం లెక్కలంటే తలనొప్పి, ఎందుకు పెట్టినట్లు? ఇలాంటి మాటలతో న్యూనత పరుచుకొంటున్నామంటే అది ఎవరికి అన్యాయంచేస్తుంది? మనకే !

అజ్ఞాన తిమిరాన్ని అంతంచేసి విజ్ఞాన దీపాల్ని వెలిగించిన మనిషిలో వివేకవంతమైన మనీషితమైన మేథాశక్తిని పెంపొందింప చెయ్యాలంటే లెక్కలు సైన్సే కావాలి. ఈనాడీ భారతదేశం మీదస్థితిలో ఉంటానికి కారణం ఏమిటి ? మన బద్ధకం, నిర్లక్ష్యం, విసుగు, చిరాకుల వల్లే ! సంఘానికి పటిష్టమైన పునాదులు వెయ్యాలంటే అఖండమైన విజ్ఞానం ఉండితీరాలి. అనాడే మనని కన్న భారతమాత నిరాశా, నిట్టూర్పులతో దైన్యంగా రాల్చే అశ్రువులను కళకళలాడే నెమ్మోముతో దరహాసచంద్రికలతో ఆనందబాష్పాలుగా మార్చుకుని మన భవిష్యత్తు ఉజ్వల దీప్తి కాంతిమంతం కావాలని ఆశీర్వదిస్తూ, ఆనందింపగలదు.

స్టూడెంటుని తీర్చిదిద్దే బాధ్యత పూర్తిగా విద్యాబోధకులది. తెలియకపోతే ఒకసారి కింకొకసారి చెప్పుండాలేగాని కసురుకుని, అక్షింతలేస్తూ పిరికితనంకలిగించకూడదు. అప్రస్తుతమేఅయినా నా అనుభవం ఒకటి వ్రాస్తాను. ఒకసారి ముందు పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకున్న నేను అదేపని ఆ తర్వాతి క్లాసు టెస్ట్‌లో పదిమార్కులు తక్కువగా రావడంతో పరీక్షపేపరు చూపిస్తూ, 'క్రితంసారి అందరిలోకీ మంచిమార్కులు తెచ్చుకున్నావని సంతోషించాను. ఈ సారి పదిమార్కులు తగ్గిపోయాయి.వచ్చేసారి ఇంకోపది తగ్గిపోతాయి. ఇలా అయితే, వచ్చేఏడు పరీక్షలకి ఎన్నో స్థాయో తెలుసా' అంటూ కేకలేసారు మాస్టారు. అంతే ఆ దెబ్బతో ఎప్పుడు లెక్కలువేయాలన్నా ఆ మాటలే గుర్తురావడం, నాకీ మార్కులు రావు కాబోలు, రావు, రావు అని ఏడుస్తూ కూర్చునేదాన్నేగాని, పోనీ ఆ పదికెంకోపది తెప్పించుకుందాం అని వుండేది కాదు. సర్వసాధారణంగా చిన్నమాట అంటేనే చిన్నబుచ్చుకోవడం నా కలవాటు గనుక అదే పట్టుకుని బాధపడతూండేదాన్ని. ఆ తర్వాత తర్వాత ఆయనే గ్రహించుకుని "నేను నిన్ను చిన్న బుచ్చాలని అనలేదమ్మా!తెలిసోటలుండి నిర్లక్ష్యం

స్వర్గీయ శ్రీ పింగళి వెంకయ్యగారు

శ్రీ పింగళి వెంకయ్యగారి జీవిత చరిత్రను ఆదివారప్రు దినపత్రికలో చూసేను. జాతీయ పతాక నిర్మాతఅయిన మహానుభావుని దుస్థితి చదివి నాకళ్ళవెంట నీళ్ళుతిరిగాయి.

పోయిన సంవత్సరమంతాబెజవాడలోనే వుండుట వలన ఎలా అయినా ఆమహాత్ముణ్ణి వెళ్ళి దర్శనం చేసుకోవాలని, ఆయన జరిపిన మహత్తర కృషిని ఆయనద్వారానే తెలుసుకొని ఆనందించాలని నిశ్చయించుకొన్నాను.

ఆ రోజు ఆదివారం. అదే నాపర్వదినం. ఆ రోజే వారి యింటికి సాయంత్రం నాలుగు గంటలకు వెళ్ళాను. చిట్టినగర్‌లో బస్‌దిగి సుమారు ఒక మైలు నడిచీ వారి యిల్లు చేరుకోగలిగాను. ఆయన నివసించేది బహుశా కుటీరం అనవచ్చేమో అన్నట్లుగా వుంది. ఒకే గదితోకూడిన, పాడుపడిపోయిన గోడలతోవుంది ఆపాక. ఎన్నో ఘనకృత్యాలను సాధించిన మహాత్మునికి యిదేనా మనప్రభుత్వం చేస్తున్న సత్కారం అని ఆశ్చర్యపోయాను.

ద్వారం దగ్గ రనేకూర్చుని అతి హీనస్వరంతో, నేను చేసిన నమస్కారానికి ప్రతిగా "ఎవరుబాబూ! మీరు?" అన్నపలకరింపు యింకా నా చెవులలో వినిపిస్తూనే వుంది. ఆ పలకరింపులో ఎంతో ఆప్యాయత కనపడింది నాకు. కొద్ది నిముషాలలోనే ఎంతో ఆప్యాయత పొందగలిగాను. ఎన్నో విషయాలను అడిగి తెలుసుకొన్నాను.

వెంకయ్యగారు పాల్గొన్న పోరాటయుద్ధం నాటి విశేషాలను వివరిస్తుంటే, అంతటి హీనస్వరంలోకూడా ఎంతో గాంభీర్యత, ఉద్రేకం చూడగలిగాను. జాతీయపతాక నిర్మాణాన్ని, దాని విషయమై "ది నేషనల్ ఫ్లాగ్ ఫర్ ఇండియా" అనే పుస్తకాన్ని వ్రాసి ప్రచురించడం మొదలయిన సంగతులు చెప్తుంటే ఎంతో ఆశ్చర్యం కలిగింది.

"డైమండ్ తీరి' ని ప్రస్తావించి నపుడ ఆయన ఎంతో ఉత్సాహంతో కొన్ని సంగతులు చెప్పగలిగారు.అందులో ముఖ్యముగా చెప్పిన వివరాలివి: వజ్రానికి ఒక తల్లిరాయిఅంటిది వుంటుందని, దాని చుట్టూ చిన్నరాళ్ళు పుడతాయని, కర్బనము, వజ్రము ఒకేజాతికి చెందినవని అయితే వజ్రము క్రిస్టలైజ్ అయినదని వెల్లడించారు. యీ "డైమండ్ తీరి"విషయమై ఆయనదక్షిణ అమెరికా వెళ్ళి సాధించగలిగారట. అక్కడే యీ వజ్రాలగనులు ఎక్కువగా అభిలాషయని కూడా చెప్పారు.

ప్రత్తి వివరాలు అస్వస్థతగా వుండుటవలన ఎక్కువగా తెలియజేయ లేకపోయినా కొన్ని వివరాలు మాత్రం చెప్పగలిగారు. "ప్రత్తి" పండించడంలో ఆయన ఎంతగానో కృషిసల్పినారు. అందుకే కాబోలు ప్రత్తి వెంకయ్యగారని కూడా ఆయనని అంటారు.

దక్షిణ అమెరికా వెళ్ళినపుడు నౌకా పయనాన, కొలంబో సందర్శించడం, అక్కడే మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసుకావడం వంటి విశేషాలు వెల్లడిస్తుంటే అంతటి మహానుభావునికి యింతటి దుస్థితి పట్టిందా అని ఆశ్చర్యంకలిగి దైవానికి కూడా దయలేకపోయిందా అనిపించింది.

ఇన్ని సంగతులు ఆయన ఎంతో గొంతు నొప్పి, గుండెదడతో వున్నా తెలియజేసినందులకు నేనెంతో ఋణపడి ఉన్నాను. ఇలా ఒక గంట కాలం గడిచేసరికి ఆయన సతీమణిగారు గొంతు నొప్పికి ఔషధం తెచ్చియిచ్చారు. ఆ మందును నాస్వహస్తములతో ఆ మహానుభావుని గొంతుకకు పూయుటవంటి అదృష్టభాగ్యం కల్గింది. మందుపూతవేసిన కొద్ది నిముషాలకే ఆయన ఎంతో ఆప్యాయతతో "గీత" ప్రబోధంలోని ఒక శ్లోకాన్ని వివరించి, "ప్రతిఫలాపేక్షలేని సేవయే నిజమయిన 'సేవ'"యని నాయీ చిన్న అదృష్టాన్ని సరిపోల్చి అందించిన ఆశీర్వాదాన్ని నా జీవితాంతం మరువలేని సంఘటన.

అంతటి మహానుభావుణ్ణి సందర్శించి, ఆయన ఆప్యాయతని చూరగొన్నాననే గర్వం లేకపోలేదు. వణుకుతున్న ఆయన స్వహస్తాలతో వ్రాసి యిచ్చిన "ఆటోగ్రాఫ్"ని చూస్తుంటే ఆయన మాట్లాడుతున్నట్లుగానే వుంటుంది. గాంధీ తాత తరువాత గాంధీతాతవంటి బోసినోరు, కంటిదృష్టి తక్కువైనా పుస్తకాన్ని చదవాలని అభిలాష సాహిత్యాభిలాషి అయిన శ్రీ పింగళి వెంకయ్యగారు యిక మనకు లేరని పేపర్లో చదివేసరికి ఒక్కసారిగా గుండెదెబ్బతిన్నట్టయింది. శ్రీ వెంకయ్యగారు యిక మనకు లేకపోయినా ఆయననిల్పిన మన జాతీయ పతాకాన్ని చిరకాలం నిల్పుకోవాలి, ఎప్పుడూ ఆయన్ని మననం చేసుకోవాలి.

శ్రీ పింగళి వెంకయ్యగారి పరిచయ భాగ్యాన్ని కలిగించిన దైవానికి కృతజ్ఞత తెల్పుతూ, ఆయనకు భక్తితో నా శ్రద్ధాంజలిని ఘటిస్తున్నాను.

—డి. కె. ప్రసాద్,
విశాఖపట్నం.

సుభాషితాలు

దేశాభ్యుదయమునకు ఉపయోగపడని ఆత్మోద్ధరణ ఉద్ధరణమే కాదు — అరవింద యోగి

ఏదివాదించినా నీ యిష్టము వచ్చినట్లు మాట్లాడక మౌనము వహించుము. మితసంభాషణ శ్రేయోదాయకము. —శ్రీ శారదాదేవి

ఇతరుల అభ్యుదయానికి కృషిసల్పేవాడు ఆదర్శవాది. —గాంధి

బాలవిహారం సభ్యులసమావేశం

బాలవిహారం విజయవాడ కలంస్నేహితుల క్లబ్ సమావేశం 15 ఆగస్టున బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 వరకు జరుగుతుంది. సభ్యులందరు వస్తారనే ఆశిస్తున్నాను.

లోగడ తన కార్యదర్శి పదవికి రాజీనామా యిచ్చిన తమ్ముడు ముళ్ళపూడి సత్యనారాయణ రావు (విజయవాడ—7) నా ఆదేశంపై రాజీనామాను ఉపసంహరించుకొన్నందున యికపైన తిరిగి కేంద్రసంఘానికి ఎప్పటివలె ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తాడు.

చేస్తానేమో యెన్నగలోనే త్రుంచి రాణీ ఫస్టున చదువుతుందనే పేరు తగ్గిపోకుండా చూడాలని అనే ఆ పాట అన్నానని మరేమీ లేమ" అని చాలా బాధపడ్డారు. కనుకమనకి అసలిపోలు కూడా అర్థం చేసుకునేపాటి దూరదృష్టి వుండాలి.

—ఎ. శారదారాజీ,
విజయవాడ—3

తారాబలం-చంద్రబలం

11—8—1963 మొదలు 17—8—1963 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు. కర్కాటకంలో శుక్రుడు కర్కాటక సింహాలలో సూర్యుడు. సింహంలో బుధుడు. కన్యలో కుజుడు. ధనుస్సులో కేతువు. మకరంలో శని. మీనంలో గురుడు. మేష వృషభ మిథున కర్కాటకాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు

ప్రత్తి, నూలు వస్త్రములు—నిలకడ. నూనె, విత్తనములు — స్వల్పతేజీ. పసుపు — నిలకడ, తగ్గుదలసూచన.

మేషం

(అశ్వని, భరణి, కృత్తి 1 పా.)

జీవితంలో మంచి మార్పు రాదగు సమయం. ప్రయత్నం పట్టుదల అవసరం. అసాధ్యం అంటూ కనిపించదు. కాని ప్రస్తుతం పెట్టుబడులరూపంతో మీ ధనాన్ని విరివిగా వినియోగింపవలసివస్తుంది. ప్రయోజనం కనుపిస్తుంది. సాంకేతిక విద్యలలో ప్రావీణ్యత కలవారికి ప్రభుత్వంలో గౌరవస్థానం లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలు ప్రోత్సాహంగా ముందుకు సాగుతవి. కాంట్రాక్టు వంటి పనులు కమిషన్ వ్యాపారాలు లాభదాయకంగా కలిసి వస్తాయి. ఆదాయమెంత వచ్చినా, అవసరములకు వెదకుకొనక తప్పదు. కుటుంబవిషయాలు సుఖంగా సాగిపోతవి.

వృషభం

(కృత్తి 2, 3, 4 పా. రోహి. మృగ 1, 2 పా.)

కాలం జరిగినకొలదీ మీ పరిస్థితులలో ఒకింత క్రొత్తదనం కనుపిస్తూ, పైగల బాధ్యతలు భారము తగ్గిపోచుంటుంది. సారస్వతములో మీ ప్రతిభ రాణించి సంఘములో గౌరవము సమకూరుతుంది. వివేకులతో పరిచయం. పెద్దలఅనుభూతి లభిస్తుంది. వృత్తి వ్యాపారాదులు గౌరవప్రదంగా సాగిపోతుంటవి. నూతన మార్గాలలో స్వల్ప ఆదాయం సంప్రాప్తమవుతుంది. కుటుంబంలో బిడ్డలగూర్చిన యోచనలు ఒక దారికివచ్చి మనశ్శాంతి లభిస్తుంది. మాతృవునకు స్వల్ప అనారోగ్యం. వాహనము నుండి జారిపడుట, పశుసంపదను విక్రయించుట మొదలగు సూచనలను కలవు.

మిథునం

(మృగ. 3, 4 పా. ఆరు. పున. 1, 2, 3 పా.)

క్రమంగా అన్ని వ్యవహారాలు ఒకదారికి వస్తవి. అనేక సందర్భాలలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. తరచు గొప్పవారితో సమావేశాలు సంభవిస్తుంటవి. వృత్తి, వ్యాపారాలలో పోటీ కనుపిస్తున్నా శక్తిసామర్థ్యములు వినియోగించి ఫలితాలు పొందగలుగుతారు. భాగస్వులతో కలసి చేయు వ్యాపారాలు మాత్రం కొంత చీకాకు కలిగిస్తుంటవి. బంధుమిత్రుల రాకపోకలతో ఆదాయమునకు మించిన ఖర్చులతో కుటుంబభారం పెరుగుతుంది. తలవని తలంపుగా ద్రవ్యం సమకూరి తొందరలు తీరుతవి. ప్రయాణమూలకి కార్యసిద్ధి, ధనలాభం.

కర్కాటకం

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్రేష)

మీ తోడ్పాటుకు మీ శ్రమకు తగిన ఫలితం పొందకలుగుతారు. వ్యవహారానుకూలం. మీ మాటకు గౌరవం సమకూరుతుంది. విరుద్ధభావంకల వారు కూడా ఈ సమయంలో మీ మాటను గౌరవించి మీమార్గాన్ని అనుసరిస్తారు. వృత్తి ఉద్యోగాలలో మిమ్ము బెదిరింప జూచేవారుంటారు. వారి ఉడుత ఊపులు ఏమియు చేయజాలవు. ఎట్టి సందర్భంలో మేనిగ్రహశక్తిని కోల్పోకూడదు. వ్యాపారం లాభసాటిగ సాగిపోతుంది. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికంది అవసరములు తీరుతవి. ప్రయాణమూలక కార్యసిద్ధియు గౌరవ ధనలాభములును సమకూరుతవి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

క్రమంగా మీ పరిస్థితులలో అనుకూల మార్పులు అభివృద్ధి సూచనలు అగుపిస్తవి. ఇంతకుముందు అసాధ్యంగా తోచిన వ్యవహారాలు, నష్టం రాగలదనుకొన్న వ్యాపారాలు, లాభదాయకంగా పరిణమిస్తవి. ఉద్యోగ వ్యాపారాలలో నిలకడ చిక్కి ముందుకు పోగల అవకాశములు లభిస్తవి. శత్రువులు తమతప్పును తాము తెలుసుకొని క్రమంగా వెనుకకు తగ్గుచుంటారు. నూతన మార్గాలలో ఆదాయం లభించేటట్లు తోచినా ధనలోపంవల్ల కొంచెం నిదానించవలసివస్తుంది. ఆర్థిక అనారోగ్య ఇబ్బందులు తొలగి కుటుంబంలో ప్రశాంతత లభిస్తుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.)

ముందువెనుకలు పొరచూచుకోకుండా అనుసరించిన మార్గాలు ప్రస్తుతం కొంత శ్రమగా తోస్తవి. ఏదోవిధంగా మీ మాటను, మీ బాధ్యతను చెల్లించుకొని మీ గౌరవాన్ని నిలబెట్టుకో కలుగుతారు. వ్యవహారరంగంలో ఉన్నదున్నట్లు మాట్లాడటంవలన కొంత మందితో విరోధం కావలసివస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో సామాన్యానుకూలం. అధికృత అంతగా కనుపించదు. ఇతరులతో పొత్తు, పోటీలకు సిద్ధపడకూడదు. అనారోగ్య సూచన లున్నవి. శుభవార్తలు తెలుస్తవి. ఆధ్యాత్మికవిషయాసక్తి అధికమవుతుంది. దైవకార్యాలు నెరవేరుతవి. బంధుమిత్రులతో ఉత్సాహంగా కాలం జరిగిపోతుంది.

తుల

(చిత్త 3, 4 పా. స్వాతి, విశా 1, 2, 3 పా.)

స్వవిషయంలో చిక్కులు కనుపిస్తున్నా పరమార్థానికి వెనుకాడరు. కాదు, లేదనకుండా, చాతనైనంత వరకు ఇతరులకు సహాయపడుచుంటారు. సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతవి. ఇది చూచి సహించలేనివారు కూడా కొందరు లేకపోలేదు. ఉద్యోగ — వ్యాపారాలలో కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుంది. నౌకరులవల్ల, పై అధికారులవల్ల కొన్ని పేచీలు వస్తుంటవి. కాని సమర్థించుకో కలుగుతారు. మీ క్షేమంకోరి మీ అభివృద్ధికి తోడ్పడు స్నేహం లభిస్తుంది. నూతన మార్గాలలో ధనాదాయం అందివచ్చి అవసరములు తీరుతవి. తరచు అనారోగ్యములు వెంబడించుచు కుటుంబ విషయాలు కొంచెం చీకాకుపరుస్తవి.

వృశ్చికం

(విశా 4 పా. అనూ, జ్యేష్ఠ)

కొన్ని సందర్భాలలో అసంతృప్తి తోస్తున్నా ధైర్యంతో మీ పనులను సాధించుకో కలుగుతారు. అధికారులతో కాగలపనులు అనుకూలంగా నెరవేరుతవి. అభివృద్ధి మార్గాల ననుసరించి తరచు ప్రయాణాలు. ఖర్చులు అధికం. కొంచెం శ్రమ తోచినా ఉపయోగం బావుంటుంది. ఉద్యోగ, వ్యాపారంలో క్రమాభివృద్ధి కనుపిస్తుంది. మీ సమర్థత కార్యరంగంలో స్ఫుటపడుచునదుగురితో గౌరవం సమకూరుతుంది. రావలసిన డబ్బు కొంచెం నిదానంగా చేతికందుతుంది. కుటుంబంలో సుఖ సంతోషాలు లభిస్తవి.

ధనుస్సు

(మూల, పూర్వా, ఉత్త 1 పా.)

మీ పనులు ప్రయత్నములు అప్పటికప్పుడు నెరవేరేటట్లు తోచినా, వినాశం తప్పదు. ఎదుటివారు ముఖప్రీతికి మాటలు చెప్పినా పనులు చేయుటం సమన్యాగానే ఉంటుంది. మార్పును బట్టి వ్యవహార రంగంలో ఎప్పటికప్పుడు నూతన విధానాలను అనుసరించవలసి వస్తుంది. ఉద్యోగ వ్యాపార పరిస్థితు లన్నియు యథాక్రమంలో గౌరవప్రదంగా సాగిపోతుంటవి. మీ పరపతితో పలువురకు సాయం చేయకలుగుతారు. శక్తికి మించిన ఖర్చులను ఏదోవిధంగానమర్థించుకొనుచు ముందుకు పోకలుగుతారు. ప్రయాణ సూచనలున్నవి. గృహమార్పులు ప్రస్తుతం తగవు.

మకరం

(ఉత్త 2, 3, 4 పా. శ్రవ, ధని 1, 2 పా.)

ఒకప్పుడున్న ఉత్సాహం మరొక సమయంలో కనుపించదు. శ్రమపడిన విషయాలలో ఫలితం అందుకునే వరకు సందేహంగానే ఉంటుంది. కాని మీ న్యాయమార్గమే మీకు తోడ్పడుచు ఏవిధమగు కొరత లేకుండా ముందుకు నడుపిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో మీ శ్రమకు తగిన ఫలితం పొందుతారు. అధికారుల ఆదరాభిమానాలు లభిస్తవి. ఆస్తికి, అప్పుకు సంబంధించిన వ్యవహారాలలో కొలది అనుకూలత అగుపిస్తుంది. క్రమంగా, కుటుంబ పరిస్థితులతో ఆర్థిక అనారోగ్య ఇబ్బందులు తొలగి ప్రశాంతత చిక్కుతుంది.

కుంభం

(ధని 3, 4 పా. శత, పూభా 1, 2, 3 పా.)

ముందుగా మీ శక్తిని అవకాశమును చూచుకొనకుండా ఎక్కువ ధన వ్యయంతో కాగల పనులను తలపెట్టకండి. మిత్రులవల్ల ఆశించినంతగా ప్రయోజనం కనుపించదు. నూతన వ్యాపార వ్యవహారముల గూర్చి ప్రయాణ అవసరములు కలుగుతవి. ఉద్యోగ వ్యాపారాలలో కొలది అనుకూలత. అభివృద్ధి అగుపిస్తుంది. నూతన మార్గాలలో ఆదాయం అందివచ్చి అవసరములు తీరుతవి. గొప్పవారితో స్నేహం లభిస్తుంది. కుటుంబ విషయాలు ప్రశాంతంగా సాగిపోచుంటవి. మీ ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనుచుండాలి.

మీనం

(పూభా 4 పా. ఉభా, రేవతి)

శుభ సూచనలు కనుపిస్తవి. ఇంతకుముందు ఎదురుతిరిగిన వ్యవహారములన్నియు అనుకూలంగా కలసివస్తవి. అధికారవర్గంలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ప్రస్తుతం పెట్టుబడుల రూపంలో అధికంగా ధనం వినియోగింపవలసి వస్తుంది. శ్రమతోచినా ఫలితం బావుంటుంది. ఉద్యోగంలో అధికారం పెరిగే సమయం. మంచి అవకాశాలున్నవి. స్వల్పఆదాయ సమకూరినా అవసరములను బట్టి ఋణంచేయుం తప్పదు. కుటుంబంలో స్వల్ప అనారోగ్యములు సూచిస్తూ సమసిపోతుంటవి.

శూలహరిణి



పరిణాము శూలలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పై వ్యాధి ఎన్ని సంవత్సరములనుంచి యున్ననూ, ఎంత సోడావుప్పు సేవించి యున్నను, ఏ వయస్సులో యున్ననూ బాగుచేయబడును. ఆపరేషన్ అవసరం లేదు.
15 రోజుల మందు ఖరీదు రు 20/— ముందుగా రు. 5—/ అడ్వాన్సు పంపాలి.
అనుభవ వైద్యశాల,
హెడ్ ఆఫీసు : నెల్లూరు—2
Swastik.

బాధపడేవాళ్లకే తెలుసు కడుపునొప్పి ఎంత బాధాకరమో
కడుపుకు సంబంధించిన నొప్పులను, బాధలను తొలగించు దివ్యౌషధం ఇదిగో.

బాక్లా

ఆమ్లాధిక్యతకు, ఉదరశూల, లివరులో నొప్పి, పుల్లత్రేపులు, కడుపుబ్బు, కడుపులో త్రిప్పుట, అజీర్ణం, కడుపులో మంట, ఆకలిలేమి మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.
384 గ్రాముల పట్టా వెల రూ. 3/-. ఒకేసారి 3 డబ్బాలు కొంటే రూ. 8-50. తపాలా ఖర్చులు వేరు. టోకు వ్యాపారస్తులకు ప్రత్యేకమైన రేట్లు. దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు, హిందీలలో వ్రాయండి.
ది బాక్లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7

బొమ్మల భారతం..... [విరాటపర్వం]

చిత్రకారుడు : శ్రీ మండపాక సీతారామాంజనేయులు

పుస్తక పరిచయం

సువర్ణశృంఖల

(చిన్నకథల సంపుటి)

రచన: డాక్టరు యస్వీ జోగారావు, ప్రాప్తిస్థానం: క్వాలిటీ పబ్లిషర్సు, విజయవాడ. మూల్యం: రూ 1—50.

చిన్న కథల కథనం తొలుత ఆసియాలో జన్మించినదని, అందులో మన భారతభూమిలోనే జన్మించినదని కొందరుపండితుల అభిప్రాయం. అయినప్పటికీ నేటి ఈ రోజులలో మన చిన్న కథల రచనలమీద పాశ్చాత్యప్రభావంగాఢంగా కనుపిస్తుంది. ఈ ప్రభావం మూలంగానే తమ పరిసరాల్లో జరిగే సంఘటనలనే కథావస్తువులుగా తీసుకొని అనేకమంది రచయితలు కథల నల్లడం నాగించారు. శ్రీ డాక్టర్ యస్వీ జోగారావుగారు రచించి, సంపుటీకరించిన సువర్ణ శృంఖల యను గ్రంథములోని కథలన్నీ అలాంటివే.

ఈ గ్రంథంలో ఏడు కథలున్నాయి. ఈ కథలన్నీ శిష్టజనవ్యవహారిక భాషలోనే రచింపబడినాయి. కాని అక్కడక్కడ భాష సమాసభూయిష్ఠమయి పాండిత్య ప్రకర్షణ గోచరిస్తూనే ఉంటుంది. కాని ఆ సమాసాలన్నీ చక్కగా అమిరి, భాష సుందరంగా, సరళంగా కూడ నడుస్తుంది.

శ్రీ యస్వీ జోగారావుగారి సువర్ణశృంఖల కథలన్నింటిలోనూ, ఒక రకమయిన హాస్యము, నిందాస్తుతి గోచరిస్తాయి. ప్రథమ కథయయిన సువర్ణ శృంఖలలో నేటి మనసంఘం, కవులను తగిన రీతిగా ఆదరించడం లేదను గ్రంథకర్తగారి భావము స్పష్టంగానే ధ్వనిస్తుంది. మిగిలిన కథలలోనిందాస్తుతి సంఘపరంగా కనుపించదు. అసభ్య భావాలకులోనయి తెలివి తక్కువగా ప్రవర్తించే ఏడి వ్యక్తులమీదుగా వీరి హాస్య పరమయిన నిందాస్తుతి, నడుస్తుంది.

కొందరు కవులు తమ రచనలలో ప్రత్యక్షలోకాన్ని సరిదిద్ది, పరోదివ్య ప్రపంచం కల్పింప యత్నిస్తారు. కొందరు కవులు ప్రపంచంలోని లోటు పాట్లనే మరింతగా విస్తార్యమొనరించి, గాఢంగా చిత్రింప యత్నిస్తారు. డాక్టర్ యస్వీ జోగారావుగారు. ఈ రెండవ జాతికి చెందిన కవిగా తోస్తారు.

తన పరిసరాలలో జరిగే సంఘటనలేఅయినా, ఈయన తన సువర్ణ శృంఖలలో కథలకుపరిన సన్నివేశములన్నీ మంచి రుచికరమైనవే. చిన్న కథలకు సొంపు సగంనిర్మాణక్రమంలో వస్తుంది. కాని శ్రీయస్వీ జోగారావుగారికి చిన్న కథలనిర్మాణక్రమమున్న అంతగాఅభిరుచి ఉన్నట్లు తోచదు. అయినను, ఈ పుస్తకమునకు వ్రాసిన పీఠికలో శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారన్నట్లు, ఇక ముమ్ముందు వీరు వ్రాయ బోయే కథలలో కథా నిర్మాణ సౌందర్యానికీ శిల్ప సౌందర్యానికి ఎక్కువప్రాధాన్యంఇవ్వగలరని మనంఆశించవచ్చు.

ప్రాచీన గాథాలహరి

(చిన్న కథల సంపుటి)

రచన: పి. గణపతిశాస్త్రి. ప్రాప్తిస్థానం: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, రాష్ట్ర పబ్లిషర్సు, సికింద్రాబాద్. మూల్యం: సాదా ప్రతి: రూ 2—25.

కథలు రచించడం, చెప్పడం అనాది విద్యలే. మన భారతీయ సాహిత్యంలో కూడా కథల రచన అత్యంతప్రాచీనమైనది. మన ప్రాచీన గ్రంథములలో ఎన్నో మనోజ్ఞమయిన కథలు గోచరిస్తాయి. వాటిలో అనేకములు ప్రపంచ భాషలలోకి కూడ అనువదింపబడ్డాయి. ఎన్నో మన ప్రాచీన కథలను మన దేశ సామాన్యప్రజలు నేటికీ ఇంటింట, వినోదానికీ, మనోవికాసానికీ చెప్పుకుంటుంటారు కూడ. అందులో అనేక కథలు మన తెనుగు భాషలోనికి కూడ అనువదింపబడి గ్రంథస్థములయినాయి.

అయినప్పటికీ మన తెలుగు భాషలోకిగాని, ఇతర ప్రపంచభాషలలోకిగాని అనువాదంకాని ఎన్నో రమ్యమయిన కథలు మన ప్రాచీనగ్రంథాలలోనే అనేకములు కలవు. ఎప్పుడయినా ఒక పండితుడు అటువంటి కథాకదాన్ని విలాసంగా చెబుతున్నప్పుడు, ఆ కథ ఎంతో మనోహరంగానూ, ఆహ్లాదకరంగానూ ఉంటుంది. ఎందుకనగా అది క్రొత్త కథ. అంతేకాదు. మనసర్వ ప్రాచీన కథలకు వలెనే, ఆ క్రొత్త ప్రాచీన కథలో కూడ మన భారతీయ హృదయం సంపూర్ణంగా, అఖండంగా ప్రతిఫలిస్తుంటుంది.

శ్రీ గణపతిశాస్త్రిగారు ఇటువంటి అపూర్వమయిన క్రొత్త ప్రాచీన కథలెన్నింటినో, మన ప్రాచీన గ్రంథములలో వెతికి, ఏరి బయటికి తీశారు. ప్రాచీనగాథాలహరిలో అటువంటి తొమ్మిది కథలను వారు వివరించారు. ఇందులో మూడు కథలు మన పురాణముల నుండి ఏరినవే. తక్కిన ఆరు కథలు, మన ఇతర పురాతన సంస్కృతాదిసారస్వతాలల్లో ఆయనకు అక్కడక్కడ గోచరించిన సన్నివేశాలు.

కాని ఈ కథలన్నీ వట్టి అనువాదమాత్రములుకావు. వీటిలో గణపతిశాస్త్రిగారి కల్పనా భాగం కూడ చాల కలదు. అందుచేత ఈ కథలలో ప్రాత ఏమి తోచదు. కథలు చాల రసవంతంగా ఉన్నాయి కూడ. శ్రీ గణపతిశాస్త్రిగారు, మంచి పండితులు. గొప్ప కృషిచేసి ఇటువంటి అపూర్వ సన్నివేశాలను సేకరించి, మంచి కథలను వారు వ్రాయ గలిగారు. కథానిక రచనలో ఆయనది తిరిగిన చేయి. సలక్షణమయిన భాషను మరి పింపగల, సుబోధము, సరళము, పలుకుబడిగల శిష్టమయిన తెలుగు శైలి వారిది. భారత హృదయమును ప్రతిబింబించుమంచి కథల సంపుటిప్రాచీనగాథాలహరి. ఆబాల గోపాలం చదువ తగినగ్రంథంఇది.

—శ్రీ. గో

గీతామకరందము

(రచయిత: శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వాములు, రాయల్ సైజు— 1037 పుటలు, ప్రకాశకులు: శ్రీ శుకబ్రహ్మాశ్రమము, శ్రీ శుకబ్రహ్మాశ్రమము (పోటు), కాళహస్తి (చిత్తూరుజిల్లా).

"సర్వ వేదమయీ గీతా
సర్వ ధర్మమయో మనుః
సర్వ తీర్థమయీ గంగా
సర్వ దేవమయో హరిః."

గీతా ప్రాశస్త్యాన్ని అభివర్ణించే దివ్యసూక్తి యిది. గీత దైవీవాణి. తన్మననం అన్యాత్ముకులకు ధ్యేయం.

"చక్కని పూలమాలవలె — మనోహర కుసుమ సముదాయమువలె — క్రమ పద్ధతితో సుందరముగ కూర్చబడిన ధర్మముల సముదాయమే గీత" అన్నారు వివేకానంద సంయమీంద్రులు.

"గేయం గీతానామ సహస్రం" అని గీతపై శంకర భగవత్పాదుల భక్తిపూర్వక నిర్వచనం.

ఆధ్యాత్మిక తత్త్వం అంతరించి పాశవిక భావాలు ప్రబలుతున్న ప్రాంతాన బీటలువారి పోయే మానవ హృదయ కేదారాల మీదుగా పారమార్థికచింతన అనే జలధారలు ప్రవహించాలి.

ఈ దివ్యప్రవాహం యెంత ఉద్ధతితో జరిగితే జాతికంత త్వరగా మోక్షం సిద్ధించి తీరుతుంది.

దివ్యభావనముతో దేశాన్ని పునీతం చేయగల మతగ్రంథాలలో పవిత్ర భగవద్గీతా శాస్త్రమునకు ప్రథమ తాంబూలాన్ని సర్వులూ యిస్తారు. ఇది ఒక దివ్య సుధాభాండం. ఇందలి అమృతము మెండుమునుమీద చిందితే అందమైన జీవిత ఫలితం లభ్యపడుతుంది.

అయితే యీ మకరందాన్ని సంపుటీకరించడానికి చాలా ప్రయత్నం జరగాలి. సిద్ధహస్తులైన ఆధ్యాత్మిక పారిశ్రామికుల నిరంతర తపఃఫలంగా గాని యిది మానవకోటికి దక్కదు.

ప్రముఖ దైవభక్తి సంపన్నులు, చిరాయు జీవనులు, శుకబ్రహ్మాశ్రమాధిపతులు శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి చిరకాల కృషిఫలముగా, యీ ఆధ్యాత్మిక సుధ — "గీతామకరందము" పేరిట పాఠకులకు దక్కింది. 1037 పుటలు గల యీ బృహద్గ్రంథమున శ్రీ స్వాములవారు గీతనుగూర్చి వివిధ విశేషాంశములను సవ్యమైన తార్కిక దృష్టితో పరిశీలించి సత్యాలను ప్రకటించారు.

ఉపోద్ఘాతరూపంలో వున్న 210 పుటలు—గీతాహృదయమును వివిధ దృక్కోణాలలో వ్యక్తీకరిస్తున్నవి. గీతాయుద్ధము మున్నగువాని నిర్వహణముపట్ల రచయిత యుక్తిప్రాయములకింపు మిక్కిలిగా స్థానము గల్పింపబడినది.

అధ్యాయముల మహిమను వర్ణించుచు, ఉదాహరణ ప్రాయములైన కథలు సూచింపబడినవి.

"గీతయందలి ఉపమానములు"
"గీతయందలి జ్ఞానయోగము"
"గీతా తాత్పర్యనిర్ణయము"
"గీత—సమత్వము"
"గీత — సర్వశాస్త్ర సారము."
"గీత — సర్వసిద్ధాంతసారము" మున్నగు శీర్షికలు రచయితయొక్క సర్వతోముఖ వేదాంత ప్రజ్ఞకు, చక్కని పరిశోధనాత్మకమైన జ్ఞానదృష్టికి ప్రబల నిదర్శనములు.

అన్ని యధ్యాయములందునుగల శ్లోకముల కన్నింటికి సరళమైన శైలిలో తాత్పర్యమున వ్రాయుట జరిగినది. ఆ తాత్పర్యము సాధారణముగ గాక వ్యాఖ్యారూపమున, వారు చేసిన, విపుల వివరణయు, గీతాస్వరూప వైభవమును సర్వులకు సువ్యక్తము చేయు సమర్థత గలదియే.

ఇంతటి బృహత్ప్రణాళికమీద విస్తృత చర్చతో సమగ్ర గీతారహస్య సూచకముగా సృష్టింపబడిన యీ గ్రంథమున, రచయిత వ్యాఖ్యానముతో బాటుగ, గీతపై యితర యోగిపుంగవులు— శంకరాచార్యాదిమహనీయులు, తిలక్ వంటి జాతీయవాదులు వెలువరించిన యుక్తిప్రాయములను సైతము సందర్భానుసారముగా సంగ్రహముగానైన సూచితము గావింపబడకుండుట లోటుగనే తోచును. అందుకు గ్రంథవిస్తరభీతియే కారణమగుచో, ఉపోద్ఘాతమున కుపయోగింపబడిన పుటలనుండి యీ ప్రత్యేకాంశముల ప్రకటనకు కొంత స్థలమును స్వీకరించుటయే సమ సబబుగనే యుండెడిది.

అట్టి సమన్వయాత్మక రీతి యీ గ్రంథమున నున్నచో యిది యింకెంతయో సమగ్రతను వహించియుండెడిది.

వ్యాఖ్యచివర "ప్రశ్న—సమాధానము" అనెడి విభాగముయొక్క అవసరము యీ గ్రంథమున నిజమున కనవసరము. ఆ భాగమును గ్రంథము నుండి తొలగించినను, విషయమునకు ప్రత్యేకముగా వాటిల్లెడి లోటేమియు నుండదు.

గీతా యంత్రములు కొన్ని యిందు ప్రకటింపబడినవి. వాని అనుష్ఠాన విధానముకూడా ప్రోక్తమైనది. గీతామహామంత్రము—బ్రహ్మాండమైన దివ్యాలోచన—మానవ మేధస్సును రేకెత్తించి జీవిత తరణోపాయమునకు సాధకమైన గీత నిజముగ నొక మహామంత్రమే అయినపుడు తన్మంత్రానుష్ఠానము యంత్రబద్ధము గావలయునని యెంచి యేమో తన భావానుగుణముగా శాస్త్రసమ్మతములైన కొన్ని యంత్రములను రచయిత పొందుపరచినాడు.

వ్యాఖ్యాన రూపమునను, తాత్పర్యమునను, గ్రంథమునందంతటను పరచుకొనియున్న రచయిత భావనలు గీతయొక్క మహాపవిత్రతను మరియొకమారు గ్రంథరూపమున రుజువు జేయుచున్నది.

వ్యాఖ్యాన నైపుణీ విశేషము శ్రీ స్వాముల వారికి పూర్ణముగ గలదు. గీతాప్రతిభ పాఠకుని హృదయమందిరమున శాశ్వతముగ నిల్చునట్టి చతురధోరణిలో గ్రంథరచన సాగినది.

తాత్పర్య రచనయు నుదాత్త శైలిలో, గీతా మాతృహృదయ గాంభీర్యమును ద్యోతకము ఒనరించుచున్నది.

శ్రీ స్వాములవారికి గీతపట్ల గల అపూర్వ భక్తిప్రపత్తులకు, వారికి గల లోతైన వేదాంత విజ్ఞానమునకు వారికిగల తత్త్వ సుధామథన విద్వత్తునకు "గీతామకరందము" సాక్ష్యము.

—పింగళి పరశురామయ్య

విరివాన

ఇది బీహారీలాల్ హిందీలో రచించినసుప్రసిద్ధమైన సత్ సంయీ (సప్తశతికి)తెలుగు పద్యాను వాదము. అనువాదకులు శ్రీ చల్లా లక్ష్మీనారాయణశాస్త్రి—24—ఎ. రాధాంబా నివాస్. తాండవరాయ గ్రామణివీధి. తండియార్పేట, మద్రాసు—21.

వెల రు: 3—00.

బీహారీలాల్ 17వ శతాబ్దంలో జయసింహుని ఆస్థానమున కేగెను. రాజ దర్శనం కాలేదట.

జయ సింహుడు నవయువతీ శృంగారా సక్తుడై రాజ కార్య విముఖుడై యుండెను. అపుడు ఒక శృంగార పద్యం వ్రాసి పంపెను. దానిలోని వ్యంగ్య సౌందర్యంచూచి ముగ్ధుడై రాజదర్శనం ఇవ్వడమే కాక, దినదినము ఇతడు సమర్పించిన శృంగార పద్యాలకు ఒక్కొక్కదాని కొక్కొక్క బంగారు నాణెమిచ్చి సత్కరించెను. ఇలా ఇవి 700పద్యాలయినాయి. హాలుని గాథా సప్తశతి మొదలైన శృంగార కావ్యాలలోని రత్నాలను సంగ్రహించి హిందీలోనికి మలిపి రాజువల్ల బంగారు కానుక లందికొన్నాడు బీహారీలాల్. భావాలు అతనివి కాకపోయినా భాష అతనిదే. రాజును మొట్ట మొదట తన వంక ఆకర్షించు కొన్న పద్యం ఇది—

"నహి పరాగు నహి మధురమధు
నహి వికాసు నహి కాలు
అలీ కలీ హీ సౌ బంధ్యో
ఆగే కౌను హవాలు."

"పుప్పొడి హుళక్కి—పూ దేనెమొదలేకల్ల
పూర్ణ వికసన మంతకు మున్నె సున్న
ఇట్టి తరి మొగ్గ కీ వెట్లు గట్టు వడితి
తేటి! నిగతి ముందెట్లు తెల్లవారు".

దీనికి సంస్కృత శ్లోకమొకటి మూలం ఉన్నది. హిందీమూలము చాల ప్రౌఢము. శబ్దార్థాలంకార విశిష్టము. ఏ పద్యాని కాపద్యమే సమగ్రము. తెలుగు అనువాదము అంత ప్రౌఢముగాలేదు. కాని ఇప్పుడు ఎచ్చే అనువాదాలు పెక్కింటి కంటె బాగున్నది.

మూలంలో ఒక పద్యం.

"కనకకనకతెసౌగుణీమాదకతాఅధికాయ
వహ ఖాయే బౌరాత్ హై యహ పాయే
బౌరాత్"

దీనికి తెలుగు

"పసిడి యుమ్మెత్తకంటె నూర్వంతులంత
మత్తు గలిగించు, వెర్రి యుమ్మెత్త దినిన
గలుగు, బంగరు చేకురన్ గలుగు వెర్రి
కనక మెటులైన నున్మాద కారణంబు"

కనకము—బంగారము(2)ఉమ్మెత్త—ఒక కనకము(ఉమ్మెత్త) తింటేపిచ్చియెత్తును. రెండవ కనకము) బంగారము) దగ్గరకువస్తే చాలు(తిన నక్కరలేదు) పిచ్చి యెత్తును అని శ్లేషచమత్కారము. మూలములోని భావము. తెలుగులో రూపు కట్ట లేదు. హిందీలో బీహారీ శబ్ద ప్రయోగంలో ఒకప్రత్యేకత కనిపిస్తుంది. అదికాక హిందీ దోహాలకు తెలుగు కందపద్యం దగ్గరగా ఉంటుంది. మూలలోకుదింపుగా ఉన్న భావం లేట గీతలో పాకిపోయింది. ఈ గ్రంథానికి "విరివాన"అని పేరు పెట్టారు ఇది బీహారీ సత్ సంయీకి(సప్తశతి). అను వాదమనేస్ఫూర్తి కలిగించడం లేదు.

శృంగార రసోచిత శయ్య—పదగుంఫనం గ్రంథం అంతా ఒక తీరుగా లేక పోయినా అనువాదకులు పని పట్టి యింకాకొంచెంమెలకువతో వ్రాస్తే ఆ అందచందాలు తెలుగులో తీర్చి దిద్దగలవారే అవడానికి సందేహం లేదు.

—కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు.

ఆరోగ్యంతో కళకళలాడే చిన్నారిపాపలు



ప్లానిటాబ్ కు కృతజ్ఞతలు
PLANITAB
OVULES
నమ్మకము * సులభము * తక్కువ ఖర్చు
మీ డాక్టరును లేక
ఎఫ్. పి. క్లినిక్‌లను సంప్రదించండి
HIND CHEMICALS LTD., KANPUR

నారసింహా లేహ్యం
శీఘ్ర స్కలనము — మేహము, ఏకాంత విరుత్సాహము హరించి వీర్యవృద్ధిని, బలము శక్తివృద్ధి కలిగించును. 20 తు. రు. 3—50
రోజాపుష్ప లేహ్యము
అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. రు. 1—25, పోస్టేజి ప్రత్యేకం. క్యాటలాగు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో., ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.



స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ. సికింద్రాబాదు. మధుర. బరంపురం. బెంగుళూరు

నమ్మకంతో కొనండి
గోయెల్
నాణ్యతకు గ్యారంటీ



GOEL
GOEL STEEL WORKS,
RAILWAY ROAD, MEERUT (U.P.)

ఐ ఎస్ ఐ మార్కుగల ఝున్‌ఝున్ ఇన్‌సెక్టిసైడ్స్
బి. హెచ్. సి., డి. డి. టి., ఎండ్రిన్, మలాథియన్, పరాథన్, క్లోరోడేన్, లిండేన్, జినెబ్‌ల మిశ్రమములు.
సరియైన స్పెసిఫికేషన్స్ కలిగినవి.
ఉత్తమమైన విధమున మిశ్రమము చేయబడినవి, సరసమైన ధరలకు అమ్మబడుచున్నవి.
ప్రతినిధులు లేని ప్రాంతాలలో డీలర్లు కావలెను
వివరములకు వ్రాయండి:
జియో ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌సెక్టిసైడ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
ఆఫీసు: 308/9, లింగిచెట్టి వీధి, మద్రాసు-1. ఫ్యాక్టరీ: తిరువత్తియూర్, మద్రాసు-19.
ఫోన్: 24573 (ఆఫీసు), 51275 (ఫ్యాక్టరీ), తంతి: "JHUNJHUN"
విజయవాడలో మా బ్రాంచి: భారతి నివాస్, గాంధినగర్.
గుంటూరులో డీలర్లు: శ్రీ గోపాలకృష్ణ మెన్యూర్ డిపో, పట్నం బజార్, గుంటూరు.
తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు: భాస్కర కార్పొరేషన్, తాడేపల్లిగూడెం.
Chari.



గురువారంనాడు ఢిల్లీలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో శ్రీయుతులు మొరార్జీదేశాయ్, జగ్జీవనరాం, హాఫీజ్ మహమ్మద్ ఇబ్రాహీం, పండిట్ నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రభృతులు

నీటివనరుల వినియోగం పట్ల డా॥ రావు సంతృప్తి

కోసీనదికి గండిపడే సూచన- ఇంజనీర్ల నిర్విరామ కృషి

ఢిల్లీ, ఆగస్టు 10— **దేశంలో అందుబాటులో వున్న నీటివనరులను ప్రస్తుతం నూటికి 74 వంతుల వరకు వినియోగించుకోవడం జరుగుతున్నదనీ, ఇది "సంతృప్తికరమైన" విషయమేననీ కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు.**

ప్రతిఏటా కొత్తగా సృష్టిస్తున్న నీటి పారుదల సౌకర్యాలను ఎంతవరకు వినియోగించుకో గలుగుతున్నాము అన్న విషయంపై తనశాఖ ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నదని వారు చెప్పారు.

చతుర్థ ప్రణాళికలో తనశాఖకు ఎక్కువ ధనం కేటాయించాలని అడగనున్నదని కూడా వారు సూచించారు. తృతీయ ప్రణాళికకు నిర్దేశించిన 125 లక్షల కిలోవాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యాన్ని సాధించగలమని తాను ఆశిస్తున్నాననీ, ఐదవ ప్రణాళికాంతానికి విద్యుచ్ఛక్తి విషయంలో స్వయం సమృద్ధి సాధించవచ్చుననీ డాక్టర్ రావు తెలియజేశారు.

నేపాల్‌లోని హనుమాన్ నగర్ నుంచి అరమైలు మేర గట్టును కోసీనది కోసివేసి నట్లు వార్త చేరిందని, పడమడిగట్టుకు గండి పడే పరిస్థితి తీవ్రంగా పరిణమించినదని డాక్టర్ రావు తెలిపారు.

ప్రమాదాన్ని తప్పించడానికి స్థానిక ఇంజనీర్లు రాత్రింబవళ్ళు నిర్విరామంగా పనిచేస్తున్నారనీ, ఢిల్లీనుంచి చీఫ్ ఇంజనీర్ కూడా వెళ్ళారనీ వారు చెప్పారు.

శ్రీ రావు అస్సాం వరద ప్రాంతాలను సందర్శించి తిరిగివచ్చారు. నౌగాంగ్ పట్టణంవద్ద బ్రహ్మపుత్రానది మరొక నదితో కలిసిజల ప్రళయం సృష్టించే ప్రమాదం వుందనీ, అది జరిగితే విపరీతంగా దెబ్బతింటుందనీ, ఈప్రమాదాన్ని నివారించడానికి తాను కొన్ని చర్యలను సూచించి వచ్చాననీ ఆయన చెప్పారు. జలప్రవాహాన్ని అదుపులో పెట్టడానికి ఒక రెగ్యులేటర్‌ను నిర్మించవలసిందిగా కూడా తాను సలహా ఇచ్చినట్లు వారు చెప్పారు.

"అస్సాంలో పెద్ద చిక్కు ఏమిటంటే అక్కడినదులు అనకట్టలవల్ల లొంగేవి కాదు. ఇప్పుడు అక్కడ తీసుకుంటున్న చర్యలు ఏమిటంటే ముఖ్యమైన నదులకు 12 ప్రమాద స్థలాల్లో గట్లువేయడం, భూమిలో తను అదుపులోకి తీసుకురావడం" అని వారు తెలియజేశారు.

ఢిల్లీలో విద్యుచ్ఛక్తి సరఫరా లోపాలను వచ్చే వేసవిలోగా సవరించడం జరిగిందనీ, నిపుణుల సంఘం ఒకటి ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదనీ వారు చెప్పారు. జనాభా పెరుగుదల తోపాటు విద్యుచ్ఛక్తి అవసరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయనీ, విద్యుచ్ఛక్తి పంపిణీని సక్రమంగా నిర్వహించడానికి చాలా జాగ్రత్తగా ప్రణాళిక తయారు చేయవలసిన అవసరం వుందనీ డాక్టర్ రావు చెప్పారు.

ద. కొరియాలో ముగ్గురు సైనికోద్యోగులకు ఉరిశిక్ష

సియోల్, ఆగస్టు 10—జనరల్ చుంగ్‌హీ పార్క్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రయత్నించారనే నేరంపై లెఫ్టినెంట్‌జనరల్‌పార్క్ లిం హాంగ్‌క్యూ, ఇంకా ఇద్దరు సైనికోద్యోగులకూ దక్షిణ కొరియా సైనిక న్యాయ స్థానంలో నిన్న మరణశిక్ష విధించారు.

దార్-ఎ- సలాంనుండి నైరోబీకి సరాసరి రైళ్లు

నైరోబీ, ఆగస్టు 10—కెన్యా ముఖ్య పట్టణమైన నైరోబీనుండి ఉగాండా మీదుగా టాంగనైకా రాజధాని నగరమైన దార్—ఎ—సలాం వరకు సరాసరి నడిచే రైళ్ళను మొదటిసారిగా ప్రవేశపెడుతున్నట్లు నిన్న తూర్పు ఆఫ్రికా దేశాల సమష్టి రైల్వేశాఖ ప్రకటించింది.

చిన్నభూఖామందుల ఇబ్బందులు

అటార్నీ—జనరల్ సానుభూతి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

పాల్ఘాట్, ఆగస్టు 9—రాజకీయ విలువకలిగిన వ్యక్తులు భూసంస్కరణల విషయంలో ప్రభుత్వంపై పలుకుబడి ఉపయోగించవచ్చునని అటార్నీ—జనరల్ శ్రీ సి. కె. దఫ్తారీ అఖిల కేరళ చిన్న భూఖామందుల సంఘానికి తెలియచేశారు.

సంఘ తీర్మానాలలో కొన్నిటి ప్రతులను శ్రీ దఫ్తారీకి పంపగా, ఆయన సమాధానమిస్తూ ఆవిధంగా వ్రాసారు.

కౌలుదారీ చట్టంవల్ల తీవ్రంగా నష్టపడే చిన్న చిన్న భూఖామందుల కుటుంబాలను గురించి తనకు చాల బాధగా ఉన్నదని ఆయన సమాధానంలో పేర్కొన్నారు. కాని ప్రభుత్వ భూసంస్కరణల విధానం జాతీయ విధానానికి సంబంధించిన ప్రశ్నకావడం, దానిపై గట్టి నిర్ణయం తీసుకోవడంవల్ల దానిని ప్రతిఘటించగల అవకాశంలేదని శ్రీ దఫ్తారీ వివరించారు. రాజకీయ విలువ కలిగినవారు, రాజకీయ నిర్ణయాలపై పలుకుబడి ఉపయోగించగలిగినవారు మాత్రమే ఈ విషయంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయవచ్చునని చెప్పారు.

కాంగ్రెసు వ్యతిరేక పక్షాల ఉద్యమం

అలహాబాద్ కలెక్టరు కచేరీముందు ప్రదర్శనలు

అలహాబాద్, ఆగస్టు 9—జనసంఘ్, ప్రజా సోషలిస్టు, సోషలిస్టు పార్టీల సభ్యులు నేడు అలహాబాద్ కలెక్టరు కచేరీ ఆవరణలో కాంగ్రెసు వ్యతిరేక నినాదాలతో ప్రదర్శనలు జరిపారు.

పార్టీ జెండాలతో ఊరేగింపుగా బయలుదేరినవారందరూ గుంపుగా జిల్లా మేజిస్ట్రేటు కచేరీ వద్ద 'కాంగ్రెసు ప్రభుత్వం పోవాలి' అంటూ నినాదాలు చేసి, తమ కోర్కెలను క్రోడీకరించిన ఒక పత్రాన్ని మేజిస్ట్రేటుకు అందజేశారు.

ఆ పత్రంలో ప్రభుత్వ పన్నుల విధానాన్ని ఆ పత్రంలో విమర్శిస్తూ, నిర్బంధ పొదుపుమొత్తాల విధానం ఉపసంహరించాలనీ, భూమిపై అదనపు పన్నును తీసివేయాలనీ కోరారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, జిల్లాపరిషత్ అధ్యక్షులను స్వయంగా నియోగించినందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశంలో దారిద్ర్యం, నిరుద్యోగం నివారించటానికి అవినీతి నిర్మూలనకు, పంచదార కొరత తీర్చటానికి ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని కోర్కెల పత్రంలో తెలిపారు.

రవీంద్రనాథ టాగూర్ వర్ధంతి

శాంతినికేతన్, ఆగస్టు 9—నిన్న విశ్వ భారతి విశ్వవిద్యాలయంలో గురుదేవుడు రవీంద్రనాథ టాగూరు వర్ధంతి జరిపారు.

ఉదయమే విద్యార్థులు, విశ్వవిద్యాలయ ఆవరణ అంతటా ప్రదక్షిణగా తిరిగి టాగూర్ గీతాలను పాడుతూ వెళ్లారు. తర్వాత ప్రార్థనా మందిరంలో, శ్రీమతి కిరణ్‌బాలాసేన్ ప్రార్థనలు జరిపారు. వేదమంత్ర పారాయణలు చేశారు. టాగూరు రచనలనుండి కి. శీ. క్షితీశ మోహన్ సేన్ రచనల నుండి కొన్ని భాగాలను పఠించారు.

మధ్యాహ్నం "ఆంధ్రూన్‌పల్లి"లో వన మహోత్సవం జరిపి మొక్కలు నాటారు.

ఆచార్య నిర్మల కుమార్ బోస్ ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. డా. కాళీదాస్ భట్టాచార్జీ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

నేటి నుండి శాంతినికేతన్‌లో రవీంద్ర సప్తాహం ప్రారంభించి జరుపుతున్నారు.

ప్రజలను తికమక పెట్టే ప్రయత్నం

కాంగ్రెస్ సరికొత్త ప్రతిపాదనపై రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, ఆగస్టు 10—పార్టీ పనికోసం మంత్రి పదవులకు రాజీనామా యివ్వాలనే ఇటీవలి ప్రతిపాదనల ద్వారా కాంగ్రెసు నాయకులు ప్రజలను తికమక పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని స్వతంత్రపార్టీ సంస్థాపక నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి చెప్పారు.

నిన్న ఇచ్చట స్వతంత్రపార్టీ ఆధ్వర్యంక్రింద జరిగిన బహిరంగసభలో శ్రీ రాజగోపాలాచారి ప్రసంగిస్తూ, ఈ ప్రతిపాదనల ద్వారా కాంగ్రెస్ వారులు ప్రభుత్వము పార్టీ వేరుకాదనే భావం ప్రజల్లో కలిగిస్తున్నట్లు చెప్పారు. ఇకచైనా, రష్యా ఏకపక్ష నియంతృత్వపాలనతో పోలినదని పేర్కొన్నారు.

17—వ దఫా రాజ్యాంగ సవరణకు ప్రభుత్వ ప్రతిపాదనను ఆయన విమర్శిస్తూ, హిందీకి ప్రసాదించిన ప్రాథమిక హక్కులను సవరణల ద్వారా క్రమ క్రమంగా హరించి వేసినట్లు చెప్పారు. న్యాయస్థానం వ్యతిరేకంగా తీర్పు చెప్పిన ప్రతిసారి రాజ్యాంగ సవరణ ద్వారా దానినుండి తప్పుకోడానికి కాంగ్రెసు ప్రభుత్వం ప్రయత్నించినట్లు పేర్కొన్నారు.

స్వాతంత్ర్యదినోత్సవంలో దీపాలంకరణ ఉండదు

ఢిల్లీ, ఆగస్టు 10—స్వాతంత్ర్యదినంనాడు ప్రభుత్వ భవనాలకు వేటికీ దీపాలంకరణ చేయవద్దని దేశీయాంగశాఖ రాష్ట్ర ప్రభుత్వాలన్నింటికీ తెలియపరచడం జరిగింది.

ఉత్తర కాశీలో వేషధారి అరెస్టు

విమానశాఖ ఇంజనీర్‌నని దబాయింపు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

డెహ్రాడూన్, ఆగస్టు 10—విమానశాఖ ఇంజనీరునని చెప్పుకొంటూ తిరుగుతున్న ఒక వ్యక్తిని ఉత్తరకాశీ సరిహద్దు ప్రాంతంలో గతవారం అరెస్టు చేశారు.

తనపేరు వి.కె. వోజాఅనీ తాను బెంగుళూరు విమాన శిక్షణ కేంద్రంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుననీ, సరిహద్దు ప్రాంతాలను విమానంలో తిరిగి పర్యవేక్షించడానికి తనను నియమించారనీ ఇతను చెప్పుకొన్నాడు.

కానీ ఈటనవద్ద పేరూ ఉద్యోగం ఇతనిని గుర్తించేందుకు అభిజ్ఞపత్రాలు గానీ ఏవిధమైన 'పర్మిట్'గానీ లేకపోవడంతో జిల్లా అధికారులు ఇతన్ని నిర్బంధించి దర్యాప్తుకై డెహ్రాడూన్ పంపారు.

ఇతను దొంగవేషధారి అని ఇటు బయల్పడింది. ఇతని పూర్వ చరిత్ర సరిగ్గా కనుక్కోవలసిందని చెప్పి ఉత్తరకాశీకి త్రిప్పిపంపారు.

ఉపగ్రహం మీదుగా ఫోటో ప్రసారం

న్యూయార్కు, ఆగస్టు 10— న్యూజెర్సీ రాష్ట్రంలోని లేక్‌హర్స్టునుండి నిన్న మొదటిసారిగా ఒక వార్తా ఫోటోను నైజీరియా రాజధాని నగరమైన లాగోస్‌కు వార్తాప్రసారాల ఉపగ్రహం మీదుగా టెలివిజన్ ప్రసారం ద్వారా పంపించడం జరిగింది.

ఈ ఫోటో ప్రసారం "చాలా చక్కగా" జరిగిందని లేక్ హర్స్ట్ ప్రసార కేంద్రంవారు చెప్పారు.

అమెరికా సహాయంతో నిర్మించే అణు విద్యుత్కేంద్రం

శాంతి నిబంధనల ఒప్పందంపై వాషింగ్టన్‌లో సంతకాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 10—

అమెరికా సహాయంతో మహారాష్ట్రలోని తారాపూర్‌లో నిర్మించే అణు విద్యుదుత్పత్తి కేంద్రాన్ని శాంతిప్రయోజనాలకు తప్ప అణ్వాయుధాల తయారీ తదితర సైనిక ప్రయోజనాలకు ఉపయోగించ రాదన్న ఒడంబడికపై భారత దేశం అమెరికాలు వాషింగ్‌టన్‌లో మొన్న సంతకాలు చేశాయి.

తారాపూర్ అణువిద్యుత్కేంద్రంలో ఉత్పత్తి అయ్యే ప్లూటోనియంను అణ్వస్త్రాల తయారీకి అణ్వస్త్రాల అభివృద్ధికై పరిశోధనలలో కాని ఏ ఇతర సైనిక ప్రయోజనాలకు కానీ ఉపయోగించడం అని అమెరికా హామీ ఇచ్చినది.

విద్యుత్కేంద్రానికై అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే సామగ్రి, పరికరాలు [illegible] అణ్వస్త్రాలకు కానీ, ఇతర సైనిక ప్రయోజనాలకు కానీ ఉపయోగించుకోబోమని భారత దేశం హామీ ఇచ్చినది.

ఒడంబడిక నిబంధనలన్నీ సంతృప్తికరంగా ఉన్నాయని భారతదేశ విధానాలకు ఈ ఒప్పందం వల్ల ఎటువంటి దెబ్బ ఉండదనీ అధికార ప్రకటన వెలువడింది.

ఈ ఒప్పందంవల్ల ప్లూటోనియం ఉపయోగం, అణువిద్యుత్ యంత్రాల ఉపయోగంలో అమెరికా సాధించిన అత్యాధునికమైన సాంకేతిక విజ్ఞానం భారతీయ నిపుణులకు అనుభవపూర్వకంగా అందుబాటు అవుతుంది.

బొగ్గు ఇంధనంగా ఉపయోగించే విద్యుత్కేంద్రాలలో కంటే అణుశక్తితో పనిచేసే ఈ కొత్త విద్యుత్కేంద్రంలో విద్యుచ్ఛక్తి చాలా చౌకగా ఉత్పత్తిచేసి మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు తక్కువ ధరకు సరఫరా చేయవచ్చును.

ఈవిద్యుత్కేంద్ర నిర్మాణానికి అవసరమైన విదేశద్రవ్యం క్రింద అంతర్జాతీయ అభివృద్ధి సంస్థద్వారా అమెరికా 8 కోట్ల డాలర్ల అప్పు ఇస్తుంది.

భారతదేశం తరఫున ఈ ఒడంబడికను భారత అణుశక్తి సంఘాధ్యక్షుడు డా: భాభా కుదిర్చారు.

ఈ కేంద్రంలో ఉత్పత్తి అయ్యే ప్లూటోనియంలో భారతదేశ అవసరాలకు పోను మిగిలి దానిని అమెరికా కొంటుంది. ప్లూటోనియంను శాంతి ప్రయోజనాలకు మాత్రమే అమెరికా ఉపయోగించుకోవాలని షరతు.

ప్లూటోనియం ఉత్పత్తివల్ల అమెరికా నుంచి అత్యంత ఖరీదైన రేడియం దిగుమతి ఆపి వేసుకోవచ్చుననీ దీనివల్ల విశేషంగా విదేశ ద్రవ్యం పొదుపు అవుతుందని శ్రీ భాభా తెలిపారు.

ఒప్పందం 30 సంవత్సరాలు అమలులో ఉంటుందని శ్రీ భాభా తెలిపారు.

ప్రశ్న: 30 ఏళ్ల మాత్రమే అమలులోనే ఉండటానికి కారణం?

శ్రీ భాభా: ఏ విద్యుత్కేంద్రమైనా సాధారణంగా 25 సంవత్సరాలు మాత్రం పని చేస్తుంది. తారాపూర్ విద్యుత్కేంద్ర నిర్మాణం పూర్తి అయి పూర్తి ఉత్పత్తి శక్తి కలిగే నాటికి ఐదేళ్లు పట్టుతుంది. అక్కడ నుంచి 25 ఏళ్ల లెక్కవేసి మొత్తం 30 సంవత్సరాల ఒడంబడికను కుదుర్చుకొన్నాము. నిర్మాణం అక్టోబర్‌లోనో నవంబర్‌లోనో మొదలు పెట్టుతారు. 1967 సంవత్సరాంతంలో ఉత్పత్తి ప్రారంభమౌతుంది.

"తారాపూర్ విద్యుత్కేంద్రానికి ప్రభుత్వం రూ. 51 కోట్లు ప్రత్యేకించినది. రూ. 48 కోట్లు సరిపోవచ్చును. అంటే ఈ కేంద్రంలో 3—22 నయాపైసలకు ఒక కిలోవాట్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయవచ్చును. థర్మల్ కేంద్రంలో అయితే ఒక కిలోవాట్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తివ్యయం 3—76 నయాపైసలు అవుతుంది. 15 ఎకరాల స్థలంలో ఈ విద్యుత్కేంద్రాన్ని నిర్మిస్తారు" అని శ్రీ భాభా వివరించారు.

తారాపూర్ అణువిద్యుత్కేంద్ర నిర్మాణానికై భారత—అమెరికా ఒప్పందం భారతదేశ అభివృద్ధిలో ఒక ముఖ్య ఘట్టం అవుతుంది. ప్రపంచంలోని పెద్ద విద్యుత్కేంద్రాలలో ఇది ఒకటి అవుతుందనీ అమెరికా రాయబారి శ్రీ బౌల్స్ ఢిల్లీలో పత్రికాప్రతినిధులతో నిన్న మాట్లాడుతూ అన్నారు.

తారాపూర్ విద్యుత్కేంద్రం నమూనాలో భారతీయ ఇంజనీర్లు మరొక చిన్న విద్యుత్కేంద్రాన్ని తయారు చేస్తారు. దీనిని పరిశోధనలకు మాత్రం ఉపయోగిస్తారు.

'ప్రధాన పథకాలు దెబ్బతినవు'

భారత సహాయ దేశాల నిర్ణయంపై ఢిల్లీవర్గాల సంతృప్తి

ఢిల్లీ, ఆగస్టు 10— **భారత సహాయ దేశాల క్లబ్ ఔదార్యంతో భారత తృతీయ పంచవర్ష ప్రణాళికకు చేయదలచిన అదనపు ఆర్థిక సహాయంపై ఇక్కడి ఉద్యోగ వర్గాలు సంతృప్తిని ప్రకటించారు.**

భారతదేశం 12550 లక్షల డాలర్ల సహాయం కోరినది. మొదట 9150 డాలర్లు మాత్రం ఇస్తామని సహాయ దేశాలు మాట యిచ్చాయి. ఇప్పుడు మొత్తం 10520 లక్షల డాలర్లు దీర్ఘకాలిక రుణం క్రింద ఇస్తామని వాగ్దానం చేశాయి.

మరి 6 కోట్ల డాలర్లు స్వల్పకాలిక రుణం

అయితే భారతదేశ అవసరానికి ఇంకా 2030 లక్షల డాలర్ల కొరత అవుతుంది. ఈ దృష్టితో పశ్చిమ జర్మనీ, ఇటలీ, జపాన్‌లు స్వల్పకాలిక రుణం క్రింద 300 లక్షలడాలర్లు ఇస్తామని హామీ యిచ్చాయి. స్విట్జర్లాండ్, నార్వే, డెన్మార్కు దేశాలు కూడా మరి 300 లక్షల డాలర్లు ఇస్తాయి.

ఇక 1430 లక్షల డాలర్లు మాత్రం కొరవడుతుంది. దీనివల్ల ప్రణాళికా కార్యక్రమాలలో కొద్దిపాటి మార్పులు మాత్రం చేయవలసి ఉన్నప్పటికీ మొత్తం మీద ప్రధాన పథకాలు ఏవీ దెబ్బతినవని అధికార వర్గాలు సూచించారు.

ప్రపంచ బ్యాంకు కృషి

ముఖ్యంగా ప్రపంచ బ్యాంకు కృషిని ఢిల్లీ వర్గాలు ప్రశంసించారు. ప్రపంచ బ్యాంకు తన పలుకుబడిని ఉపయోగించి వివిధదేశాలద్వారా భారతదేశానికి సహాయాన్ని సమకూర్చటమేగాక స్వయంగా కొంత రుణాన్ని ఇస్తున్నది.

సహాయదేశాలు యిచ్చే డాలర్లతో వారు నిర్ణయించిన దేశాలనుంచీ మాత్రమే మన అవసరాలను కొనుక్కోవాలి. ప్రపంచబ్యాంకు సహాయంపై ఇటువంటి నిబంధనలు ఏవీలేవు. ఆ ధనంతో మనకు ఇష్టమైన దేశంనుంచీ వస్తువులను కొనుక్కోవచ్చును.

ప్రపంచ బ్యాంకు ఇంత శ్రద్ధ తీసుకొన్నదానిని బట్టి ధరలు కంట్రోల్లు ప్రణాళికల ద్వారా అభివృద్ధి కృషిపై భారతదేశ విధానాలలో బ్యాంకు విశ్వాసం ఏమాత్రం చెదిరిపోలేదని భారత ప్రభుత్వ విధానాలపై బ్యాంకు ప్రతినిధి శ్రీ వైట్ నివేదిక బ్యాంకుకు సంతృప్తిని కలిగించినదని తేటతెల్లమవుతున్నది.

శ్రీ వైట్ మళ్లీ భారతదేశానికి వచ్చి భారత ఉద్యోగులతో ఇంకా చర్చలు జరుపుతున్నారు.

జపానులో తుపాను: ఆరుగురి మృతి

నౌకలకు వంతెనలకు పెద్దపెట్టున నష్టం

టోకియో, ఆగస్టు 10—ఈ రోజ ఉదయం దక్షిణ జపాన్ భూభాగం మీదుగా జపాన్ సముద్రంలోనికి వెళ్ళిన తుపాను ఫలితంగా ఆరుగురు మరణించారనీ, ఎనిమిదిమంది కనిపించకుండా పోయారనీ, 39 మంది గాయపడ్డారనీ, 19 నౌకలు మునిగిపోయాయనీ, 61 వంతెనలు కూలిపోయాయనీ, 20 వేల ఇళ్ళలో నీరు వరదలు కట్టిందనీ ఇక్కడి పోలీసులు చెప్పారు.

మీనాకుమారి డబ్బు ఆదాయపుపన్ను క్రిందజమ

కట్టరాదని బొంబాయి హైకోర్టులో రిట్ దరఖాస్తు

బొంబాయి, ఆగస్టు 9—సినీతార మీనాకుమారి ఇంట్లో చోరీలో దొంగిలించబడి పోలీసులకు పట్టుబడ్డ ధనం రు. 2,03,000 లను ఇన్‌కంటాక్సు ఉద్యోగులు పెట్టిన దరఖాస్తుపై వారికి స్వాధీనం చేయకుండా ఆపి వేయవలసిందని కోరుతూ నేడు బొంబాయి హైకోర్టులో సినీతార మీనాకుమారి, ఆమెకు ఉద్యోగం ఇచ్చిన సినిమా కంపెనీ మహల్ పిక్చర్సు ప్రొప్రైటర్లు రెండు రిట్ పిటీషన్‌లను దాఖలు చేయగా, న్యాయమూర్తి శ్రీ కె. కె. దేశాయి వాటిని నమోదు చేయించి 'ఇంటెరిమ్ స్టే' ఇస్తూ ఉత్తరువు చేశారు.

ఇన్‌కంటాక్సు అధికారులు జూన్ 16 న బొంబాయి ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో మీనాకుమారి యింట్లో దొంగతనంలో పోలీసులకు స్వాధీనమైన రు. 2,03,000 లను, సినీతార మీనాకుమారి, ఆమె భర్త కమల్ అమ్రోహీలవద్దనుండి రావలసిన ఆదాయపు పన్ను బాకీల క్రింద తమకు అప్పగించవలసిందని దరఖాస్తు పెట్టి ఉన్నారు. మేజిస్ట్రేటు విచారణను తాత్కాలికంగా నిలిపిఉంచవలసిందిగా హైకోర్టు న్యాయమూర్తులు ఉత్తరువు ఇచ్చారు.

tik-20
టిక్-20
నల్లులను చంపును
ఒక టాటా-ఫైసన్ ఉత్పత్తి

MERCURY SPECIAL HB
మెర్క్యూరీ
పెన్సిళ్ళకు పెట్టిన పేరు
ఇంగ్లండు, కోహినూర్ పెన్సిళ్ళు తయారుచేసేవారైన ఎల్ & సి. హార్డ్‌మత్ (గ్రేట్ బ్రిటన్) లిమిటెడ్ వారి సాంకేతిక సాహచర్యంతో తయారు చెయ్యబడినవి.
తయారుచేసినవారు:
మద్రాస్-పెన్సిల్ ఫ్యాక్టరీ, 3, స్ట్రింగర్స్ వీధి, మద్రాసు—1.
MERCURY
ARUNA

కొలే
రకంవారీ నాణ్యమైన మీగడ బిస్కట్లు & కన్ఫెక్షనరీలు


కొలే బిస్కట్ కం. ప్రైవేట్ లిమిటెడ్.
కలకత్తా-10.

పరిశ్రమలకై
ఏషియాటిక్
ఆక్సిజన్‌వారి
విస్తృత
కార్యక్రమం

ఎలెక్ట్రోడ్లు, వెల్డింగ్, కటింగ్ ఎక్విప్‌మెంటు, ట్రాన్సుఫార్మర్లు తయారుచేసే నిమిత్తం బొంబాయి, మద్రాసు, దుర్గాపూర్, రౌర్‌కెలా, హైదరాబాద్‌లలో కొత్త గాస్ ప్లాంట్లు, కలకత్తాలో మూడు ఫ్యాక్టరీలు త్వరలో ఉత్పత్తి ప్రారంభింపనున్నవి.
ప్రపంచ ఖ్యాతిగాంచిన అమెరికా ఫరములు ఎయిర్ ప్రొడక్ట్సు అండ్ కెమికల్సు ఇంక్., కే. జి. ఎం. ఎక్విప్‌మెంట్ కంపెనీ, వెస్టింగ్ హౌస్ ఎలెక్ట్రిక్ ఇంటర్నేషనల్ కంపెనీ, ఎం అండ్ టి కెమికల్స్ ఇంక్ మొదలైన వాటితో ఏషియాటిక్ ఆక్సిజెన్ లిమిటెడ్. సహకార సహాయం ఏర్పాట్లు చేసుకొని ఉన్నది.
దీనికితోడు, ఏషియాటిక్ ఆక్సిజెన్ లిమిటెడ్, కలకత్తా, బరౌని, దుర్గాపూర్, కుంహారి (భిలాయ్) లలో గాస్ తయారుచేస్తున్న తన సబ్సిడియరీ, ఏషియాటిక్ ఆక్సిజెన్ అండ్ అసెటిలెన్ కంపెనీ లిమిటెడ్ వారి మంచి అనుభవ ప్రయోజనమును వినియోగించుకొని పరిశ్రమను శక్తివంతంగా నిర్వహింపగల అవకాశమును కలిగి ఉన్నారు. ఇంకను అసన్‌సోల్, జబల్‌పూర్, నాగపూర్, బెంగుళూరు లందలి డిపోలద్వారా సేవ చేయగలుగుతున్నారు.
ఏషియాటిక్ ఆక్సిజన్ లిమిటెడ్
8 డల్‌హౌసి స్క్వేర్. కలకత్తా-1


Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802039

★★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 220 విజయవాడ 11-8-1963 ఆదివారం 10 పేజీలు 13 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లున్న ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

"నాయకులకు నాయకుడు"

న్యూఢిల్లీ, ఆగస్టు 10:— "నాయకులకు నాయకుడుగా" శ్రీ నెహ్రూను నేడిక్కడ ఏ. ఐ. సి. సి. సమావేశంలో శ్రీ ఎస్. కె. పాటిల్ అభివర్ణించారు. 16 ఏళ్ళుగా కాంగ్రెసు అధికారంలో ఉన్నప్పటికీ, దేశానికి ఎట్టి అరిష్టం జరగకుండా పోవడానికి ప్రభుత్వాధినేతగా శ్రీ నెహ్రూ ఉండడమే కారణమన్నారు. కేవలం ప్రధానమంత్రిగా ఏమాత్రమే కాకుండా, ప్రజానాయకుడుగా ప్రజలు ఆయనపై అపార ప్రేమాభిమానాలను వ్యక్తపరుస్తున్నారని కూడా వివరించారు.

'పార్టీ సేవకై మంత్రులు పదవులను పరిత్యజించాలి'

ఇందుకు సత్వరచర్యలు తీసుకోడానికి వర్కింగ్ కమిటీకి అధికారమిస్తూ ఏ.ఐ.సి.సి. తీర్మానం

—: x :—

మంత్రుల రాజీనామాలపై తగు నిర్ణయాలను గైకొనే బాధ్యత శ్రీ నెహ్రూకు అప్పగింత

—: x :—

ప్రజల అశేష ఆదరాభిమానాలను చూరగొన్న ప్రధానమంత్రి దేశశ్రేయస్సుదృష్ట్యా ఇంకా పదవిలో వుండితీరాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 10:—

ప్రముఖ కాంగ్రెస్‌వాదులు తమ మంత్రిపదవులు పరిత్యజించి సంస్థకు సేవచేయడానికే తమ కాలాన్ని పూర్తిగా వినియోగించడానికి సంసిద్ధులు కావాలన్న ప్రతిపాదనను అమలుపరచేనిమిత్తం సత్వరం చర్యలు గైకొనడానికి వర్కింగ్ కమిటీకి అధికారం ఇస్తూ అఖిల భారత కాంగ్రెస్‌కమిటీ నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది.

వర్కింగ్ కమిటీ ప్రతిపాదించిన రీతిగా ఎ. ఐ. సి. సి. ఆమోదించిన ఈ తీర్మానం, సంస్థబాధ్యతలను తమ భుజస్కంధాలపై వేసుకునే నిమిత్తం పలువురు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, రాష్ట్రమంత్రులు రాజీనామాలు సమర్పించడం విషయంలో తగు నిర్ణయాలు గైకొనవలసిందిగా ప్రధాని నెహ్రూను అభ్యర్థించింది.

తీర్మానాన్ని వోటుకు పెట్టడానికి ముందు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య ఇది ఒక చరిత్రాత్మకమైన తీర్మానమని, సమయోచిత చర్య అని అభివర్ణించారు.

తీర్మానం ఆమోదించబడిన పిమ్మట ప్రధాని నెహ్రూ ప్రసంగించారు.

ప్రధాని ప్రసంగించిన తరువాత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక సమావేశం ముగిసింది.

వర్కింగ్ కమిటీ తీర్మానాన్ని ఎ. ఐ. సి. సి. పరిశీలించి, తన హర్షాన్ని వెలిబుచ్చుతూ దానిని ఆమోదించింది. తీర్మానం అమలుపరచడానికి సత్వర చర్యలు తీసుకోడానికి ఎ. ఐ. సి. సి. వర్కింగ్ కమిటీకి అధికారం ఇచ్చింది.

తీర్మానం పూర్తిపాఠం ఇది :

"విదేశ పాలననుండి విముక్తి పొందడానికై సాగించిన పోరాటంలో భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రాత్మకమైన పాత్ర నిర్వహించింది. స్వాతంత్ర్యం సాధించిన పిమ్మట కాంగ్రెస్ దేశపరిపాలనా భారాన్ని చేపట్టింది. అక్షలాది మనదేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలను పంచిపెట్టడానికి, దేశంలో సాంఘిక, ఆర్థిక సత్వరాభివృద్ధిని సాధించడానికి కాంగ్రెస్ నిర్విరామంగా కృషిచేసింది.

"ఇలాగా అన్యదేశం మనపై దురాక్రమణ జరపడమూలంగా దేశం అత్యంతవిషత్కర పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. ఇట్టి క్లిష్ట సమయంలో భారత జాతీయ కాంగ్రెస్ మహత్తరమైన బాధ్యతను నిర్వహించవలసి ఉన్నది. పార్టీ చక్కటి క్రమశిక్షణతో మెలగుతూ, సమైక్యంగా కృషిచేసినప్పుడే ఇట్టి బాధ్యతను జాతీయ కాంగ్రెస్ జయప్రదంగా నిర్వహించగలదు.

"దురదృష్టవశాత్తూ ఇటీవల కొంత కాలంనుంచీ కాంగ్రెస్ సంస్థ బలహీనమవుతూ, పార్టీలో ముఠాలు, చీలికలు ఏర్పాటుకు త్రోవ తీస్తూ వచ్చింది. ఇట్టి అనర్థకరమైన ధోరణులను అరికట్టడం అత్యవసరం. గాంధీమహాత్ముని నాయకత్వాన కాంగ్రెస్ నిర్మించుకున్న మహోన్నత సంప్రదాయాలకు అనుగుణమైన చర్యలు గైకొన్నప్పుడే ఇట్టి అనర్థకరమైన ధోరణుల అరికట్టడం సాధ్యం.

"ఈ సందర్భంలో ప్రముఖ కాంగ్రెస్ వాదులంతా తమ మంత్రి పదవులను ఐచ్ఛికంగా పరిత్యజించి కాంగ్రెస్ సంస్థకు పూర్తిగా సేవచేయడానికై సంసిద్ధులు కావాలని శ్రీ కామరాజ్ ఒక ప్రతిపాదన చేశారు. ఈ ప్రతిపాదనను వర్కింగ్ కమిటీ హర్షించింది. ఈ పద్ధతుల పైననే చర్య తీసుకోవాలని నిర్ణయించింది.

"ఈ ప్రతిపాదనను అనుసరించి మొట్టమొదట ప్రధాని నెహ్రూయే తమ పదవికి రాజీనామా యివ్వడానికి, పార్టీకి సేవచేయడానికి

(మిగతా 2 వ పేజీలో)

వి. ఓ. ఏ. ఒప్పందం

ఇంకా చర్చలు జరుపుతున్నట్లు అమెరికా ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 10:— ఇండియాలో రేడియో ట్రాన్స్‌మిటర్ ఏర్పాటుచేయడానికై వాయిస్ ఆఫ్ అమెరికాతో జరిగిన ఒప్పందం విషయం అమెరికా, ఇండియాతో ఇంకా చర్చిస్తున్నదని అమెరికా విదేశాంగశాఖ విస్త్ర తెలియజేసింది.

రెండుదేశాలకూ సంతృప్తికరంగా ఉండే రీతిగానూ, ఉభయతారకంగా ఉండేటట్లుగానూ యీఒప్పందాన్ని ఏర్పాటు చేసుకోడానికి అమెరికా కృషిచేస్తున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు స్పష్టంచేశారు.

భద్రాచలంవద్ద గోదావరికి వరద

గంటకు 2 అంగుళాలు పెరుగుదల

భద్రాచలం, ఆగస్టు 10 :— గోదావరికి మళ్ళీ వరద వచ్చింది. గంటకు రెండు అంగుళములు వంతున నీటిమట్టం పెరుగుతున్నది. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద 14.5 అ. భద్రాచలం నీటిమట్టం 145 అ.

శబరి, మొదలగు ఉపనదులు పొంగిపట్లుగా వార్తలు వస్తున్నవి. మూలవరం, రాజమండ్రి మధ్య లాంచీ సర్వీసు నిలుపుదలచేస్తూ ఉత్తర్వు జారీ చేశారు.

ప్రధానికిముఖ్యమంత్రుల రాజీనామాలసమర్పణ

—: x :—

త్వరలో కేంద్రమంత్రులుకూడా రాజీనామా చేయగలరని ఏ. ఐ. సి. సి. ప్రతినిధి ప్రకటన

—: x :—

తీర్మానం అమలుకు వర్కింగ్ కమిటీచే నాలుగు కమిటీల నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 10:—

నేడిక్కడ కాంగ్రెస్‌వర్కింగ్‌కమిటీ సమావేశానికి హాజరయిన రాష్ట్ర ముఖ్యమంత్రులందరూ ప్రధాని నెహ్రూకు తమ రాజీనామాలు సమర్పించడానికి అంగీకరించారు.

కేంద్రమంత్రులుకూడా తమ రాజీనామాలు త్వరలో ప్రధానికి అందజేయగలరని ఎ. ఐ. సి. సి. ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

క్రమేణా ప్రధాని నెహ్రూ రాజీనామాల విషయం పరిశీలించగలరని ఎ.ఐ.సి.సి. కార్యాలయం నుంచి వెలువడిన ఒక ప్రకటనవల్ల తెలుస్తున్నది.

అయితే నేడు ఒక గంటపాటు ప్రధానమంత్రితో సమాలోచనలు జరిపిన ముఖ్యమంత్రులందరూ తమ తమ రాజీనామాలపైన సత్వర నిర్ణయాలు తీసుకోవలసిందని అభ్యర్థించారు.

సమావేశానికి హాజరుకాని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ తంతి ద్వారా రాజీనామా చేయడానికి తమ సంసిద్ధతను తెలియజేశారు. అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా కూడా సమావేశానికి హాజరు కాలేదు.

కాంగ్రెసు సంస్థలో చేయవలసిన సంస్కరణలు కాంగ్రెస్‌వాదులచే వివిధఆరోపణల దర్యాప్తు విధం విషయాలను సంబంధించిన నియమావళి విషయాలు, ముఖ్యంగా అంశాలను అఖిలభారత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు ముఖ్యమంత్రులు ప్రధాని కలుసుకున్న అనంతరం చర్చించింది.

పూర్తిగా కాలాన్ని పార్టీకార్యక్రమానికి వినియోగించగల కార్యకర్తలకు స్థానం కల్పించే విధంగా పార్లమెంటరీబోర్డును పునర్నిర్మించాలని వర్కింగ్‌కమిటీ నిశ్చయించింది.

రాజీనామాలపై ప్రధాని నిర్ణయాలు తీసుకున్న పిదప ఈ కమిటీలను ఏర్పాటు చేయడం పెంచేది నిర్ణయించడం జరుగుతుంది.

ఈ అంశాలన్నింటిపై తుది నిర్ణయాలు తీసుకునే నిమిత్తం ఆ సంస్థ 20వ తేదీని వర్కింగ్ కమిటీ తిరిగి సమావేశం కాగలదు.

అఖిలభారత కాంగ్రెసు సంఘం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఇలాఉంది:

"శ్రీ కామరాజ్ ప్రతిపాదనపై ఎ. ఐ. సి. సి. తీర్మానాన్ని అనుసరించి ముఖ్యంగా నాలుగు అంశాలపై సత్వర పరిశీలన అవసరంగా భావించబడుతున్నది.

1. సంస్థ వ్యవహారాల పరిశీలనకై కమిటీ నియామకం.

2. అవినీతి ఆరోపణల పరిశీలనకై కమిటీ నియామకం.

3. విధుల విషయాలకు సంబంధించిన నియమావళి రచన.

4. పార్టీ కార్యక్రమానికిపూర్తికాలం వినియోగించగలవారికి సభ్యత్వ ముండేరీతిని పార్లమెంటరీ బోర్డును పునర్నిర్మించడం.

ఈ పద్ధతిలో న్యూఢిల్లీలో ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రులందరూ ప్రధానిని కలుసుకున్నారు. ఉదయం ఆమోదించబడిన తీర్మానాన్ని అనుసరించి వారు రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. వీరి రాజీనామాలను క్రమేణా ప్రధాని పరిశీలిస్తారు.

ఆటుతరువాత పై కమిటీల నిర్మాణ విషయం ఆలోచించడం జరుగుతుంది. పీ సంస్థలకి ఉదయం

[మిగతా 3 వ పేజీలో]

గురువారంనాడు ప్రధాని నెహ్రూ గృహంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగినప్పటి చిత్రం : ఎడమనుంచి కుడికి— శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, శ్రీ నెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి.

"ప్రజల సుహృద్భావ బలం చూచుకుని ఈ గురుతర బాధ్యతను స్వీకరిస్తున్నాను"

—: x :—

కామరాజ్ తీర్మానంపై ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10:—

కాంగ్రెసు నాయకులు తమ మంత్రిపదవులు విడిచిపెట్టి సంస్థను సేవించడానికి సంసిద్ధులు కావాలని శ్రీ కామరాజ్ చేసిన ప్రతిపాదనను అమలుపరిచే బాధ్యతను కాంగ్రెస్‌పార్టీ, భారత ప్రజలు తమపట్ల సుహృద్భావాన్ని చూపుతున్నదనే విశ్వాసంతో స్వీకరిస్తున్నామని ప్రధాని నెహ్రూ నేడు అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి తెలియజేశారు.

శ్రీ నెహ్రూ ఇకముందుకూడా దేశానికి, పార్టీకి మార్గదర్శకులుగా ఉంటూ తమ ప్రధాని పదవిని కొనసాగించి తీరాలని, తమ పదవులకు రాజీనామాలిచ్చి పార్టీ సేవకై సంసిద్ధులైన సీనియర్ కాంగ్రెస్ నాయకుల సేవలను ఆయన సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ వర్కింగ్ కమిటీ చేసిన నిర్ణయానికి ఏ. ఐ. సి. సి. తీర్మానం ఆమోదముద్ర వేసింది.

ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, ఎ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానమూ, సభ్యులు కొనిచిన ప్రసంగాలు తమను ఎంతగానో పరిశీలింప చేసినవని పేర్కొన్నారు.

"నా యోగ్యతలేమిటో నాకు తెలుసు. నాలోపాలేమిటో కూడా నాకు తెలుసు. మీరిప్పుడు నాపైన పెడుతున్న ఈ మహత్తరమైన భారాన్ని మరొక మనుష్యమాత్రుడు వహించగలడని నేననుకోను. అయినా ఈ గురుతర బాధ్యతనుండి తప్పించుకోడం ఎలాగో కూడా నాకు తెలియడంలేదు. అందువల్ల మీరు నాపట్ల చూపుతున్న సుహృద్భావబలంతోను, నాకు మీరు తోడ్పడగలరన్న విశ్వాసంతోను, అలాగే భారత ప్రజలు నాపట్ల సుహృద్భావం చూపుతున్నారనే విశ్వాసంతోను నేనీ బృహత్తరమైన బాధ్యతను స్వీకరిస్తున్నాను"—అని వివరించారు ప్రధాని నెహ్రూ.

ప్రభుత్వ, పార్టీవ్యవస్థలను కాంగ్రెస్ ఒకేసారి నిర్వహింపవలసి రావడంవల్ల తీర్మానం ఫలితంగా నిష్పక్షపాతమైన పరిణామాలు సంభవించగలవని కాంగ్రెస్ పైసడిన ఈ రెండు బాధ్యతలలో దేనిప్రాధాన్యాన్ని తగ్గించడానికి వీలులేదని ప్రధాని నెహ్రూ తమ ప్రసంగంలో హెచ్చరికచేశారు.

ప్రభుత్వవ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించగలిగేటంత చిక్కులను ఉదహరిస్తూ, అంతరంగికంగా, విదేశాలనుండి దేశానికి ప్రమాదం పొంచివుండడం ప్రభుత్వవ్యవస్థను నిర్వహించడం మరింత క్లిష్టవంతం కాగలదని అన్నారు. కాంగ్రెస్‌పార్టీని ఎదుర్కొంటున్న ప్రతిపక్షపార్టీలను ప్రస్తావించి, కాంగ్రెసును వ్యతిరేకించడంతప్ప ఈ పార్టీలకు మరొక లక్ష్యంలేదని, ఈ పార్టీలు కేవలం బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నవని ప్రధాని విమర్శించారు.

ప్రతిపక్షాల హీనస్థితి

స్వాతంత్ర్యం తరువాత 15 సంవత్సరాలు గడచినప్పటికీ దేశంలో బలమైన ప్రతిపక్షం ఏర్పడలేదని విమర్శిస్తూ శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

"ప్రతిపక్షాలు రాజకీయరంగంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనడం నిరసించి మరొక రంగానికి తమకార్యకలాపాలు అరలించాయి. రాజకీయ రంగంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనడం ప్రతిపక్షాల తరంకాదు"

"రాజకీయరంగంలో కాంగ్రెస్ చేతులలో పరాజయం పొందిన ఫలితంగా, కాంగ్రెస్‌నాయకుల వ్యక్తిత్వ ఎదురుబడిన ద్వేషం చేయడానికై దుష్ప్రచారాన్ని ప్రారంభించాయి. ప్రతిపక్షాలు అన్యాయరమైనపాత్రను నిర్వహిస్తున్నాయి".

'విదేశాంగవిధానంలో మార్పు వుండదు'

ఇండియా విదేశాంగవిధానాన్ని ప్రస్తావించి ... దేశంలో ...

(మిగతా 3 వ పేజీలో)

పార్టీ సేవకై పదవులను త్యజించడం అవసరం

—: x :—

తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి. సమావేశంలో ప్రతిపాదిస్తూ శ్రీ కామరాజ్ వివులీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10:— ప్రభుత్వంలో మంత్రి పదవులను నిర్వహిస్తున్న ప్రముఖ కాంగ్రెసువాదులు ఐచ్ఛికంగా వారి పదవులను త్యజించి, సంస్థ సేవకై వారి జీవితాలను అంకితము చేయాలనే శ్రీ కామరాజ్ ప్రతిపాదనను సమర్థించే వర్కింగ్ కమిటీ తీర్మానాన్ని పరిశీలించడానికి ఈ ఉదయం ఇక్కడ అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశమైంది.

పార్టీ సేవకై ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయడానికి నెహ్రూ తన సంసిద్ధతను తెలియజేశారని, జాతిశ్రేయస్సుకే ఈ ఆదర్శ చారిత్రాత్మక విఘాతం కలిగిస్తుంటని, మంత్రలక్ష్య సిద్ధికే దెబ్బ తీస్తుందని వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా అభిప్రాయపడిందని వర్కింగ్ కమిటీ తీర్మానం స్పష్టీకరించింది.

సంస్థసేవకై, వారి పదవులను త్యజించ

(మిగతా 3 వ పేజీలో)

నిరూపణలేని ఆరోపణలు

వర్కింగ్ కమిటీసమావేశంలో హనుమంతయ్య రగడ

న్యూఢిల్లీ, ఆగస్టు 10:— పదవులార్జించడంలో కాంగ్రెస్‌వాదులు అనుసరిస్తున్న అవినీతి కరదోరణులపై చర్చజరిగిన సందర్భంలో శ్రీ కె. హనుమంతయ్య (మైసూర్)కు పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ అతుల్య ఘోష్‌కు నేడు తీవ్రవాగ్వివాదం జరిగింది. అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ సమావేశంలో నేటిసంఘటన తీవ్రవాతావరణం కల్పించింది.

కొన్నిలక్షలు ఖర్చుచేసి ఒక ముఖ్యమంత్రి ఆ పదవిని సంపాదించుకున్నారని కొందరు మాట్లాడు కుంటుండగా తాను విన్నానని శ్రీ హనుమంతయ్య ప్రకటించారు. కొన్నికోట్లు ఖర్చుచేయగలిగితే ప్రధానమంత్రికూడా కావచ్చునని కొందరు అనుకుంటుండగా తాను విన్నానని శ్రీ హనుమంతయ్య చెప్పారు.

అంతలో శ్రీ అతుల్యఘోష్ జోక్యం చేసుకుని 'మీకీ విషయాలు ఎవరు చెప్పారు?' అని మాటిగా ప్రశ్నించారు.

'మీకు తరువాత ప్రయివేటుగా చెబుతాను, నాకీదివరకే తెలుసు' అని శ్రీ హనుమంతయ్య అన్నారు.

అసలు ఆ విషయం చెప్పిన వ్యక్తి ఎవరో వెల్లడించవలసిందని శ్రీ ఘోష్‌పట్టుపట్టారు. చాలామంది సభ్యులుకూడా 'వ్యక్తిపేరైనా చెప్పాలి లేదా తన ఆరోపణలు శ్రీ హనుమంతయ్య ఉపసంహరించుకోవాలి' అని గట్టిగా పట్టుపట్టారు.

అనంతరం శ్రీ ఘోష్ వేదికవద్దకు నడచి వెళ్ళి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యతో తీవ్రంగా తన 'పాయింట్ ఆఫ్ ఆర్డర్'ను గురించి వాదించారు. కొన్నినిముషాల అనంతరం శ్రీసంజీవయ్య శ్రీ హనుమంతయ్యను ఉద్దేశించి 'పేరైనా చెప్పాలి, లేదా ఆరోపణ ఉపసంహరించుకోవాలి అని శ్రీ ఘోష్ కోరుతున్నారని చెప్పారు.

తాను విన్నది చెప్పానని ఉపసంహరించుకోవలసి గనుకవస్తే అంతకంటె కాంగ్రెస్‌నుంచి బయటకయినా పోతాగాని ఆ పని మాత్రం చేసేదిలేదని స్పష్టీకరించారు.

వినికిడిమీద ఆపీయుపీ శ్రీ హనుమంతయ్య చెప్పరాదని, ఆయన తనమాట ఉపసంహరించుకొనసందున ఎ. ఐ. సి. సి. రికార్డులనుంచి వానిని తొలగించమని ఉత్తరువులు జారీచేశామని శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

ఇండియా సహాయక దేశాల ఔదార్యానికి ఢిల్లీవర్గాల హర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 10:— తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరపు ఖర్చులనిమిత్తం ఇండియా సహాయక దేశాలసంఘం చాలా ఔదార్యంతో పెద్దఎత్తున సహాయం చేయడానికి పూనుకున్నందుకు ఇక్కడ అధికార వర్గాలవారు తమ సంతృప్తిని, హర్షాన్ని వెల్లడించారు.

125 కోట్ల 50 లక్షల డాలర్ల సహాయం చేయవలసిందని ఇండియా కోరగా అందుకుగాను సహాయక దేశాలు, మొత్తం 105 కోట్ల 20 లక్షల డాలర్లు ఇప్పుడు దీర్ఘకాలిక ప్రాతిపదికపై సహాయం అందజేయడానికి అంగీకరించాయి. అంతకుముందు 91 కోట్ల 50 లక్షల డాలర్లు మాత్రమే ఇవ్వడానికి సహాయక దేశాలు వాగ్దానం చేశాయి.

వీటిదృష్ట్యా ఇండియా ప్రణాళికా కార్యక్రమంలో కొన్ని సర్దుబాట్లు చేసుకోడం అవసరం కాగలదు. అయితే ఇందుమూలంగా అత్యవసరమైన పథకాలు ఏవీ దెబ్బతినవని అధికారవర్గాలవారు సూచించారు.

ప్రపంచబ్యాంకు తన పలుకుబడిని వినియోగించి ఇండియాకు సహాయం చేయడంలో ప్రముఖ పాత్ర నిర్వహించినదని అధికార వర్గాలవారు ప్రశంసించారు.

పశ్చిమగోదావరి జిల్లా అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్లు

జాబితా ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 11 :— పశ్చిమ గోదావరిజిల్లా రిటర్నింగ్ ఆఫీసరు నేడు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను ప్రకటించారు. జిల్లా కాంగ్రెసు కమిటీతోనూ, ప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగ్ ఆఫీసరుతోను, సంప్రదించిన పిమ్మట ఈ జాబితాను తయారు చేశారు. పశ్చిమ గోదావరిజిల్లాలోని 16 పి.సి.సి.నియోజకవర్గాలకు నియమించబడిన అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లు యివి.

1. శ్రీ చల్లా నారాయణస్వామి (ఏలూరు), 2. శ్రీ కె.జగన్మోహనరావు (చింతలపూడి) 3. శ్రీ చల్లా గిణపతి (పెదపాడు, దెందులూరు) 4. శ్రీ రేవులగడ్డ ఏసుపాదం (గోపాలపురం), 5. శ్రీ పర్వతనేని సత్యనారాయణ (కొవ్వూరు), 6. శ్రీ వేగేసిని వెంకటరామరాజు (పోలవరం), 7. శ్రీ వెలగల రామచంద్రారెడ్డి (పెంటపాడు) 8. శ్రీ యమ్. శ్రీరాములు (తాడేపల్లిగూడెం), 9. శ్రీ హెచ్. హనుమంతరావు (తణుకు) 10. శ్రీ యమ్. సత్యప్రకాశరావు (పెనుగొండ). 11. శ్రీ సి. సుబ్బారావు (అత్తిలి, పెనుమంట్ర), 12. శ్రీ అడ్డాల వెంకటరత్నం, (ఆచంట), 13. శ్రీ భూపతిరాజు గోపరాజు (పాలకొల్లు), 14. శ్రీ సందూరి శ్రీరామరావు, (నరసాపూరు), 15. శ్రీ అల్లూరి వెంకటేశ్వరరావు (భీమవరం), 16. ఎరుకరాజు సత్యనారాయణ రాజు (ఉండి).

పట్టన్‌వాడ పూరిపాకల ప్రజలను వెడలగొట్టరాదని మంత్రి ఉత్తరువు

హైదరాబాద్, ఆగస్టు 10 :— హైదరాబాదులోని పెట్లన్‌వాడ, ఆఫ్‌జల్‌గంజిలోని పూరిపాకలలో నివసిస్తున్న వారిని వెడలగొట్టడానికి ఎస్టేటు జారీచేసిన ఉత్తరువులను తాత్కాలికంగా అమలు జరుపరాదని గృహనిర్మాణ మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ కుటీరవాసుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. బి. కృష్ణారావు చేసిన విజ్ఞప్తిని అనుసరించి మంత్రి ఈ ఉత్తరువును చేశారు.

30 సంవత్సరాలుగా పట్టన్‌వాడలో నివసిస్తున్న 60 మంది కుటీరవాసులను వెడలిపోవాలని ఎస్టేటు ఆఫీసరు ఉత్తరువు జారీ చేశారు.

భద్రాచలం, ఆగస్టు 10 :— భద్రాచలం గ్రామ మునసబు శ్రీ కోళ్ళ సరసయ్య మధ్యనిషేధ కానిస్టేబిల్ శ్రీ జమాల్, మరి ఐదుగురు కానిస్టేబిళ్ళు భద్రాచలానికి 1 స్వర మైళ్ళ దూరంలో కొత్తరాజులగుంట వద్ద బండిపై రవాణా చేయబడుతున్న 19 డబ్బాల సారాయిని (సుమారు 56 గ్యాలన్లు) బండిని పెట్టుకుని జప్తు చేశారు.

ఈ సారాయి బస్తరు నుంచి భద్రాచలానికి రవాణా అవుతున్నట్లు తెలుస్తున్నది. బండి యజమాని యొరిసి పోలయ్యను అరెస్టు చేసి, కేసు పెట్టారు.

చిత్రజగత్తు!

'నేను మీ సినిమాకి రాసినంత బాగా...ఏ సినిమా గురించీ మా పత్రికలో రాయలా!...'

'చాలాథాంక్స్! ఇవాళో రేపో... దాదాపు డబ్బాలన్నీ తిరిగొచ్చేస్తాయి ఓ ప్రింట్ తీసుకువెళ్ళి డబ్బులు చేసుకోండి!...'

హైదరాబాద్ మచిలీపట్టణాల మధ్య రాత్రి బస్సు సర్వీసు

ఆగస్టు 15 నుండి ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 10:— ఆగస్టు 15 నుండి హైదరాబాదు, మచిలీపట్టణాల మధ్య రాత్రిపూట ఎక్స్‌ప్రెస్‌బస్సు సర్వీస్ నడపాలని రాష్ట్రరోడ్డురవాణా కార్పొరేషన్ ప్రకటించింది. జగ్గయ్యపేట, విజయవాడ, పామర్రు, గుడివాడ మీదుగా ఈ బస్సుప్రయాణం చేయగలదని, విజయవాడనుండి గుడివాడ మీదుగా మచిలీపట్నం చేరుకొన్నప్పటికీ చార్జీలలో మార్పువుండరాదని కార్పొరేషన్ నిర్ణయించింది.

రాత్రి ఎనిమిదిగంటలకు హైదరాబాదు నుండి ఈ బస్సు బయలుదేరి ఉదయం 6—30 గంటలకు మచిలీపట్టణం చేరుకోగలదు. జగ్గయ్యపేట, గుడివాడలలో బస్సు అరగంటవరకు ఆగుతుంది. మచిలీపట్టణంనుండి ఈ సర్వీసు క్రిందనే ఎనిమిదిగంటలకు ఎక్స్‌ప్రెస్ బస్సు బయలుదేరి హైదరాబాద్‌కు ఉదయం 6—30 గంటలకు చేరుకోగలదు.

ముందుగా టిక్కెట్లుకొని రిజర్వుచేసుకోడానికి హైదరాబాదు, జగ్గయ్యపేట, విజయవాడ, పామర్రు, గుడివాడ ... లలో సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు. హైదరాబాదు, మచిలీపట్నాల మధ్య ... చార్జి 11—80 ...

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి



బాలాజీ బ్రాండ్

మైదా సూజీ ఆట్టా

వాడండి.

తయారుచేసినవారు:

ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (ప) లిమిటెడ్,

తాడేపల్లి.

ఏజంట్లు కావలెను
1964 సంవత్సరం క్యాలెండర్లకు ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు కావలెను. సాదా చిత్రములు లభించును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి.
JUPITOR LITHO PRESS,
P.B. 78, SIVAKASI.

ఆరోగ్యమైన జీవితం
ఆనందమైన జీవితం
మీరు ఏ ఆహారం తీసుకున్నా అది మీ ఆరోగ్యానికి అవశ్యం పనికిరావాలి. 68 సంవత్సరాల అనుభవంతో తయారు చెయ్యబడిన బుహారీవారి వివిధమైన వంటకాలు మీ ఆరోగ్యానికి ఉత్తమమైనవి.

నేటి ప్రత్యేక ఫలహారాలను ఆరగించి ఉత్తమ ఆరోగ్యాన్ని సుఖపడండి.
BUHARI HOTELS
MADRAS

జంటనగరాలలో పంచదార పరిస్థితి

బ్లాక్‌మార్కెట్ జరగడంలేదని టోకువర్తకసంఘం స్పష్టీకరణ

హైదరాబాద్, ఆగస్టు 10:— జంటనగరాలలో వర్తకులు పంచదారను బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతున్నారని, అక్రమ నిల్వలు చేస్తున్నారనే ఆరోపణలు ఏమాత్రం నిజం కావని పంచదార టోకు వర్తక సంఘం అధ్యక్షులు శ్రీ వి. తేజ్‌మల్ సురనా నిన్న ఇక్కడ ఖండించారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో పంచదార సరఫరా క్రమబద్ధం చేయబడిందని, ఎప్పటికప్పుడు అధికారుల తనిఖీ చర్యలు కొనసాగుతున్నవని, అంచాత పంచదార బ్లాక్‌మార్కెట్‌లో అమ్మడానికి, అక్రమంగా అధిక నిల్వలు చేయడానికి ఎంతమాత్రం ఆస్కారమే లేదని వర్తక సంఘం అధ్యక్షులు శ్రీ తేజమల్, కార్యదర్శి శ్రీ టి. వాగీశ్వరరావు, ఇతర టోకు వర్తకులు నిన్న ఇక్కడ ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో స్పష్టంచేశారు.

నిన్న ఇక్కడ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో కౌన్సిలర్లు, పంచదార వర్తకులపై ఆరోపణలు చేయడాన్ని గురించి ప్రస్తావిస్తూ టోకు వర్తకులు, ఇవి ఎంతమాత్రం నిజం కావని, పంచదార పంపిణీకి సంబంధించినంతవరకు వర్తకులు ఎట్టి అవినీతి చర్యలకు ఒడిగట్టడం లేదని, కావాలంటే ఈ విషయం నగర పెద్దలు ఏ క్షణమైనా విచారణ జరిపి అలాంటివి జరుగుతున్నవేమో బయటపెట్టవచ్చునని, తెలియజేశారు.

పంచదార కోటాలో 75 శాతం టోకు వర్తకులు, చిల్లర వర్తకులకు సరఫరా చేస్తున్నారని, వారు ఆ సరకును తమ ఖాతాదారులకు, మూడువాయిదాలలోగాక, ఆగస్టునుంచి ఒకే మొత్తంలో పంపిణీ చేస్తున్నారని శ్రీ తేజ్ వివరించారు. నెల ఆఖరున పంచదార మిగులు నిల్వలు ఉన్నట్లు చిల్లర వర్తకులు పెక్కుమంది తెలియజేశారని కూడా ఆయన అన్నారు.

అత్యవసర పరిస్థితిని ఎదుర్కోడానికి పంచదార టోకువర్తక సంఘం గిడ్డంగిలో 3000 బస్తాల పంచదార 'రిజర్వు'లో ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

జంటనగరాలలో పంచదార కొరత ఎంతమాత్రం లేదని పైగా నిజాం సుగర్ ఫ్యాక్టరీ నుంచి టోకు వర్తక సంఘం సిబ్బంది అదనంగా నిల్వలు కూడా సేకరించిందని, వాటిని చిల్లర వర్తకులకు నేరుగా పర్మిట్లపై పంపిణీ చేస్తున్నదని వర్తకులు తేటతెల్లం చేశారు.

తిరిగి సరకు కావాలని కోరే ముందు చిల్లర వర్తకులు లోగడ తమకు ఇచ్చిన పంచదార పంపిణీని గురించి తెలియజేసే స్టేట్‌మెంట్లు సంఘానికి అందజేయవలసి ఉన్నదని కూడా వారు పేర్కొన్నారు. చిల్లర దుకాణాలలో పంచదార పంపిణీ సక్రమంగా జరుగుతున్నదీ లేనిదీ తెలుసుకునే నిమిత్తం, రివెన్యూ ఇన్‌స్పెక్టర్లేకాక, వర్తక సంఘం కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చర్యలు సాగిస్తున్నదని వారు వివరీకరించారు.

పంచదార పరిస్థితి తిరిగి యథాస్థితికి వచ్చేవరకు ఈ సమయంలో కార్డుల పంపిణీ పద్ధతిని ప్రవేశపెట్టడం సరియైన పద్ధతి కాదని కూడా టోకు వర్తకులు తెలియజేశారు.

కొరియన్ సైనికాధికారులకు మరణదండన

సోల్, ఆగస్టు 10:— జనరల్ పార్క్ హీ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి జరిగిన కుట్రలో పాల్గొన్న నేరానికి జనరల్ పాక్ ఇం హాంగ్‌కు, మరి ఇద్దరు సైనికాధికారులకు కొరియన్ సైనిక న్యాయస్థానం నేడు మరణదండన విధించింది.

సభలు — సమావేశాలు

రాజమండ్రి [illegible] ఆధ్వర్యాన 43 వ కార్యక్రమంగా క్షేత్రయ్య త్రిశత వర్ధంతి (300 వ జన్మదినోత్సవము) 12 వ తేది సోమవారం సాయంత్రం గం. 6—30 లకు జరుగుతుంది. శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితులు (నర్సాపురం) గారిచే క్షేత్రయ్య జీవితం గానంచేయబడుతుంది.

పండిత హేమాద్రి చిదంబర దీక్షితులు వారి (నర్సాపురం) నిర్వహణలో క్షేత్రయ్య పదాల అభినయ ప్రదర్శన జరుగుతుంది. ప్రముఖులచే క్షేత్రయ్య సంగీతం, శృంగారం, తెలుగు నుడికారాలు, తెలుగు పదకవిత్వం వాట్ల ప్రదర్శనం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

న్యూఢిల్లీ, ఆగస్టు 10:— ప్రభుత్వోద్యోగులు ఉద్యోగంనుంచి విరమించుకునే వయఃపరిమితిని 55 నుంచి 58 కి ఏడురాష్ట్రాలు పొడిగించాయి. వాటి పేర్లు: అస్సాం, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్.

శ్రీ శోభకృతనామసంవత్సర శ్రావణ బహుళ నవమి
1963 ఆగస్టు 11, ఆదివారం
బహుళ నవమి రా. 2—30 వరకు
అశ్విని రా. 5—32 వరకు
వర్జ్యం ఉ.1—48 మొదలు 3—18 వరకు

ఆదర్శ మానవులు

భారతదేశం యూరపునుంచి బాహ్య ప్రకృతిని జయించడం, యూరపు భారతదేశంనుంచి అంతర ప్రకృతిని జయించడం నేర్చుకోవాలి. అప్పుడు భారతీయులని, యూరోపియనులని గాక బాహ్యాంతర ప్రకృతులను జయించిన ఆదర్శమానవు లుంటారు. మన మత సాంకేతిక [illegible] స్వాతంత్ర్యము' అను దాని నిజమైన అర్థం భౌతిక, మానసిక, పారమార్థిక స్వాతంత్ర్యమే.
—శ్రీ వివేకానంద

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 11, ఆదివారం

కాంగ్రెసు పునరుజ్జీవనం
2

నిన్న శ్రీ కామరాజనాడార్ చేసిన సూచనను గురించి వ్యాఖ్యానిస్తూ ఎక్కువకాలం అధికారపదవులలో వున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తన పదవిని త్యజించాలి అనడంవల్ల కొత్త సమస్యలనేకం ఉత్పన్నం కాగలవనీ, నెహ్రూ వంటి ప్రధానవ్యక్తుల నీ సూత్రాలచే బంధించడం సమంజసం కాదనీ వ్రాశాము.

అదే ప్రకారం, ప్రధాన పదవికి రాజీనామా ఇచ్చి పార్టీసేవ చెయ్యడానికి నెహ్రూ తన సంసిద్ధతను తెలియచేసినా, ఆయన మాత్రం పదవినుంచి వైదొలగరాదని కాంగ్రెసు కార్యవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించినందుకు సంతోషిస్తున్నాము.

గాంధీ, నెహ్రూ లవంటి మహావ్యక్తులు సామాన్యసూత్రాలకు అతీతులని చెప్పక తప్పదు. సంస్థలవల్ల వారికి సమకూరే ఐశ్వర్యాలకంటే, వారివల్ల సంస్థలకు కలిగే బలసంపదలే అధికం. పదవులు వారి వెంటపడవలసినవేగాని, పదవులకు వారంటిపెట్టుకొనరు.

అయితే, ఈ సందర్భంలో కొందరు మహాత్ముని సాదృశ్యాన్ని సూచించవచ్చు. నాటిగాంధీ సాధారణకాంగ్రెసు సభ్యుడు కాకున్నా, ఏకైకనాయకుడుగా ఆనాడు గాంధీజీ కాంగ్రెసు సంస్థను నడిపించలేదా. అదేవిధంగా నెహ్రూ మాత్రం నేడు ప్రధాని పదవికి రాజీనామాయిచ్చి, కాంగ్రెసును సేవించరాదా అని ప్రశ్నించవచ్చు.

కాని, ఆ పోలిక ఇక్కడ పొసగదు. కాంగ్రెసు సంస్థ వేరు; ప్రభుత్వం వేరు. కాంగ్రెసు సంస్థ బయటవుండి కాంగ్రెసును నడిపిన విధంగా, ప్రభుత్వం వెలుపలవుండి దాని దైనందిన కార్యక్రమాలను నిర్వహించడానికి గాని, దాని విధానాలను రూపొందించడానికి గాని సాధ్యం కాదు.

అదీగాక, అవాంతర పరిస్థితులు లేకుండా, దేశం నిరుపద్రవంగా ఉన్నప్పటి మాటవేరు. అనేక కష్టాలుపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యానికే హాని వాటిలనున్న ప్రస్తుత విషమ సమయంలో [illegible] బెడదతప్పినపిమ్మట ఇట్టి 'ఎక్స్‌పెరిమెంట్సు'ను ఎన్నిటినైనా మనం అమలులోపెట్టుకోవచ్చు. వాటి మంచి చెడ్డలను పరిశీలించనూవచ్చు. ఇది అదను కాదు.

ఎనభయ్యో పడిలో వుండి కూడా నెహ్రూవంటి మహానాయకుడు సంపూర్ణ ఆరోగ్యవంతుడై ప్రస్తుత దేశపరిస్థితులలో మనకు సారధిగా, సచివుడుగా లభ్యం కావడం మన అదృష్టం. అందుచేత ఆయన నాయకత్వాన్ని ప్రభుత్వమిప్పుడు ఎంతమాత్రం కోల్పోజాలదు.

కాని, నెహ్రూ అనంతరం ప్రభుత్వాన్ని చక్కదిద్దగల ద్వితీయ శ్రేణి నాయకులను ఇప్పటినుంచే తయారు చెయ్యడం కూడా అవసరమనీ, ఆదృష్టితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో మంత్రులను నియమించడం వాంఛనీయమనీ ఈ సందర్భంలో చెప్పకతప్పదు. బ్రిటన్ మొదలైన ప్రజాస్వామ్య దేశాలలోవలె ఇట్టి సత్సంప్రదాయాన్ని మనంకూడా అనుసరించడం అభిలషణీయం.

ఒక్క నెహ్రూను మినహాయిస్తే, తక్కిన కాంగ్రెసు నాయకు లెవ్వరుగానీ మంత్రులుగా వుండడం అనివార్యంగా పరిగణించ నక్కరలేదు. రాజీనామాల సూచనకు కారకుడైన శ్రీ కామరాజ్‌నాడార్ మాత్రమేగాక, రాష్ట్ర ముఖ్యమంత్రులలో చాలామంది తమ పదవులనుంచి వైదొలగ దానికి సుముఖులుగా వుండడం ప్రశంసించదగిన విషయమే.

కాని, నిన్న మేము పేర్కొన్నట్టు సామూహికంగా అందరు మంత్రులూ తమ పదవులకు స్వస్తి చెప్పినంతమాత్రానవెంటనే దేశానికి ఒనగూడే దేమీఉండదు. వీరంతా పదవులను వీడడంవల్ల ప్రభుత్వం పేదవడకుండా చూడాలి. వీరందరి సేవలనూ కాంగ్రెసు సంస్థ వినియోగించగలిగే విధానాన్నికూడా యోచించుకోవాలి.

ఈ సందర్భంలో మరొక్క మాట. అధికార పరిత్యాగం త్రికరణశుద్ధితో చేయదగిందేగాని క్షణికమైన ఆవేశంతో అవలంబించవలసింది కాదు. గతంలో మంత్రి పదవులను పరిత్యజించి కాంగ్రెసు అధ్యక్షపీఠాన్ని అధిష్ఠించిన ప్రముఖవ్యక్తులుకొందరు తిరిగి మంత్రిపదవుల ప్రలోభానికి లోను కావడం చూచి మేమీ హెచ్చరిక చేయవలసివస్తున్నది. యుద్ధభూమిలో సైనికులవలె, ఏరంగంలో తన సేవలను యోగించుకొనదలచినా కాంగ్రెసువాదులు తమనాయకుని ఆజ్ఞలను తలదాల్చడానికి సిద్ధంగావుండాలి. అట్టి చిత్తశుద్ధి ఉన్నప్పుడే పదవీపరిత్యాగం సార్థకం కాగలదు.

కాంగ్రెసు అధ్యక్షుని పదవిలో కంటె, ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తికి అధికారమూ, ఆడంబరమేగాక, ఆత్మనిగ్రహం చాలని స్థితిలో అక్రమ సంపాదనకు అంతులేని అవకాశాలు ఉండడంచేతనే ఇట్టి పై పరీక్షలు సంభవిస్తున్నవి. అందుచేత కాంగ్రెసుమంత్రులుగా ఉన్నవారంతా తమ ఆస్తిపాస్తులను తప్పకుండా ప్రకటించాలనే నిబంధనను అమలు పరచడం అవసరం.

కాంగ్రెసు మంత్రులందరూ ఒకవేళ వేతనాలను తగ్గించుకొనలేకపోయినా, తక్కిన ఆడంబరాలను పూర్తిగా త్యజించడానికి, సాటి [illegible] వలెనే ప్రజలతో కలిసి మెలసి చరించడానికి సిద్ధంగావుండాలి. అట్టి నిరాడంబరమే, అట్టి సేవాపరాయణమే వ్యక్తికి గౌరవాన్నీ, కాంగ్రెసుకు ఘనతనూ చేకూర్చగలవు.

బాపట్ల ఇక్కట్లు

గుంటూరుజిల్లా బాపట్ల, తాలూకా ముఖ్యపట్టణం. తాలూకా కచేరీ, సబ్‌కోర్టులతోపాటు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కళాశాలలకు కేంద్రం. ప్రజల సహకార సంపత్తితో ఇటీవల మామూలు కళాశాలను కూడా క్రొత్తగా స్థాపించుకొన్నారు. కాని, చిత్రమేమంటే, సామాన్యమైన "పోస్టల్ సౌకర్యం" కూడా దీనికి లేదు. అంటే, ఉండడం మద్రాసు–వాల్తేరు రైలుమార్గం మీదనే వున్నా, మెయిల్ రైలయినా ఆగని దోషాన ఉత్తరాలు వగైరా దూరానగల ఒంగోలుమీదుగా ఒకరోజు ఆలస్యంగాగాని సర్వసాధారణంగా చేరవు.

ఇది ఇలా వుండగా, ఈ తాలూకాలోని రోడ్ల పరిస్థితి కడు దుర్భరంగా తయారయింది. ఉదాహరణకు, బాపట్లనుంచి పరుచూరుకు వెళ్ళేది రోడ్డో, డొంకో, మరేమిటో తెలియదు. దానిమీదుగా ప్రయాణం చేసినవారి ఒళ్ళు హూనాహూనమై పోవలసినదే. ఇదే విధంగా గుంటూరు–బాపట్ల రోడ్డు స్థితి కూడా అధ్వాన్నమే. మొన్న బాపట్లలో పౌర సన్మాన మందుకొన్న రాష్ట్ర రహదారులమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్‌గారు ఈ రోడ్ల దుస్థితిని గుర్తించామనీ, బాగుచెయ్యడానికి రు. 30 లక్షలు అదనంగా మంజూరు చెయ్యబోతున్నామనీ సెలవిచ్చారు. ఈ మొత్తం సక్రమంగా రోడ్లకు వినియోగమై ఇకనైనా ఇవి బాగుపడితే సంతోషించవలసినదే.

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఈ మధ్య క్రొత్తగా హైదరాబాదునుంచి పొన్నూరువరకూ సరాసరి ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుపుతూవున్నది. పొన్నూరుకు చేరువలోనేవున్న తమ పట్టణం వరకూ కూడా దీనిని పొడిగించవలసిందని బాపట్లవాసుల కోరిక. తాలూకా ముఖ్యకేంద్రమై ఇంకా ఇతరవిధాల ప్రాముఖ్యం గడించివున్నా మెయిళ్లు ఆగే అదృష్టానికి నోచుకోని ఈ పట్టణానికి రోడ్డు రవాణాసంస్థయైనా ఈ మాత్రపు సౌకర్యం కలుగజేయ్యాలని కోరడం న్యాయం కాకపోదు. పైన సంస్థ అధికారులు తమ పథకాన్ని పునఃపరిశీలనచేసుకొని, పొన్నూరు–హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ బస్సుల సౌకర్యం బాపట్లకు కూడా విస్తరిల్లేటట్టు తగిన ఏర్పాటు త్వరలో చేయగలరని ఆశిస్తున్నాము.

న్యూఢిల్లీ, ఆగస్టు 10:— కాంగ్రెసు సేవాదళ్ నలభయ్యో జన్మదినోత్సవ చిహ్నంగా ఒక "జ్యోతి"ని పుచ్చుకొని, సేవాదళ్ వాలంటీర్లు కొందరు సైకిళ్ళమీద నిన్న సాయంకాలం దేశవ్యాప్త పర్యటనకై ఢిల్లీనుంచి బయలుదేరారు.

ప్రభాతవేళ మైదానంలో నిరాడంబరంగా జరిగిన ఒక ఉత్సవసభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య 'జ్యోతి'ని వెలిగించారు.

స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనే విషయంలో సర్వకాల సర్వావస్థలలో ప్రజలు జాగరూకులై మెలగాలని, అలా మెలగనినాడు తమ స్వాతంత్ర్యాన్ని కోల్పోయే ప్రమాదం సంభవించవచ్చని ప్రధానమంత్రి నెహ్రూ స్పష్టీకరించారు.

స్వాతంత్ర్యాన్ని మనం కష్టించి సంపాదించుకున్నామని, ఎంతో జాగరూకతతో పరిరక్షించుకోలేనిపక్షంలో మనం దానిని కోల్పోయే ప్రమాదం సంభవించవచ్చునని, అందువల్ల స్వాతంత్ర్యాన్ని కోరేవారు అత్యంత అప్రమత్తతతో మెలగాలని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు. ఈ జ్యోతిని దేశంనలుమూలలకు తీసుకువెళ్ళే సేవాదళ్ వాలంటీర్లు, స్వాతంత్ర్య పోరాటంనాటి స్మృతులను ప్రజలకు గుర్తుచేయగల రన్నారు.

ఈనాడు కాంగ్రెసుపార్టీ సందేశాన్ని ప్రజలకు అందజేయవలసిన అవసరం ఎంతైనా కలదని శ్రీ నెహ్రూ చెప్పారు. కాంగ్రెసు సేవాదళ్ తీసుకువెళుతున్న 'జ్యోతి' దేశ 'స్వాతంత్ర్యజ్యోతి' అనే సంగతిని విస్మరించరాదన్నారు.

ఈనాడు దేశంలో నెలకొన్న [illegible] శ్రీ సంజీవయ్య చెప్పారు. కాంగ్రెసు సత్సంప్రదాయాలను [illegible] కాపాడుకొని, దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనే బాధ్యత యువకులమీద ఉన్నదని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

ఈ సేవాదళ్ వాలంటీర్లు పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, మైసూర్, ఆంధ్ర, ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్‌లలో పర్యటించి, 1964 జనవరిలో పూరీలో జరిగే కాంగ్రెసు మహాసభలనాటికి అక్కడకు చేరుతారు.

విజయవాడలో చక్కెర కార్డుల దరఖాస్తులకు గడువు

విజయవాడ, ఆగస్టు 10:—"విజయవాడలో ఆగస్టు 11 వ తేదీనుంచి 20 వ తేదీవరకు గుర్తింపు కార్డులమీద ప్రజలకు పంచదార సరఫరా చేసే నిమిత్తం చిల్లర వర్తకులకు మరల 700 బస్తాలు పంచదార కోటా యియ్యబడినది. "విజయవాడపట్టణవాసులు పంచదారకు గుర్తింపు కార్డులపైన 1963 ఆగస్టు నెలలో రెండవసారి 11వ తేదీ నుంచి 20వ తేదీలోగా మొదటి పర్యాయంవలెనే పొందవచ్చును.

"పంచదార కార్డులు లేనివారు ఆగస్టు 14వ తేదీలోగా విజయవాడ తహశీల్దారుకు అర్జీపెట్టుకొనాలి. పదరు తేదీ తరువాత వచ్చిన అర్జీలు తీసుకొనబడవు." అని విజయవాడ తాలూకా ఆఫీసు కార్యాలయంవారు తెలియజేస్తున్నారు.

★ రాజధాని విశేషాలు ★

—మా ప్రత్యేక ప్రతినిధి

రవీంద్రభారతిలో రాష్ట్రపతి, నెహ్రూలు

జూలై 20 వ తేదీన రాష్ట్రపతి హైదరాబాదు నగరానికి వచ్చారు మూడువారాల మకాం వెయ్యడానికి. వారి రాకను పురస్కరించుకొని, నగరంలో చాలా సంస్థలు, వారిని పాల్గొనవలసిందిగా ఆహ్వానించాయి. కొన్ని సంస్థలు గ్రంథాలు అంకితమిస్తాం — దయచేసి స్వీకరించవలసింది— అని విజ్ఞప్తి అందచేశాయి. ప్రారంభోత్సవాలు చెయ్యవలసిందిగా కొందరు కోరారు.

తమకు అవకాశం వున్నంతవరకు రాష్ట్రపతి కార్యక్రమాలలో పాల్గొనడానికి అంగీకరించారు. వారు వచ్చిన రెండురోజులకే నెహ్రూజీ కూడా హైదరాబాదు వచ్చారు. వారు అనేక కార్యక్రమాల్లో మునిగిపోయారు. పోలంపాడు, శ్రీశైలాలు వెళ్ళి, శంకుస్థాపనలు చెయ్యడం — అన్నిటితో నెహ్రూ కార్యక్రమమైంది. ఆ ప్రయాణంలో నాలుగురోజులు గడిచినాయి. తక్కిన సమయంలో వారు కూడా రాష్ట్రపతి భవనంలోనే వున్నారు. "నెహ్రూజీ కూడా వచ్చి కొంతకాలం ఇక్కడ వుండటంవల్ల, ఎంతో కులాసాగా గడిచింది" అన్నారు రాష్ట్రపతి.

రాష్ట్రపతి, ప్రధానీ — ఇద్దరూ విజయనగరం గీతా నృత్యకళామందిర్‌వారు ప్రదర్శించిన అభిజ్ఞాన శాకుంతల ప్రదర్శనానికి హాజరయ్యారు. రెండు గంటలు ప్రదర్శనం చూశారు. నటీనటులు వారిని పుష్పమాలాలంకృతుల్ని చేశారు. నెహ్రూజీ తమ హారాన్ని బాలనటికి వేసి దగ్గరకు తీసుకొన్నారు. ఆ ఇరువురు మహనీయుల సమక్షంలో రవీంద్ర భారతి ఎంతో ప్రకాశించింది.

అన్ని గ్రంథాలుపోయి—ఒక్క భారతం

రాధాకృష్ణ పండితులు జూలై 21 వ తేదీన దక్షిణభారత హిందీ ప్రచారసభ రజతోత్సవాలను ప్రారంభించారు. భారతీయ సంస్కృతిని గురించి, అనర్గళమైన ఉపన్యాస మిచ్చారు. ఆసందర్భంలో వారు భారతేతిహాసాన్ని గురించి ప్రసంగిస్తూ "మన సంస్కృతి అంతకీ మూలకందం భారతం. మానవజీవితానికి అవసరమైన 'ధర్మార్థ కామ మోక్షాలు' అందులో చక్కగా వివరింపబడ్డాయి. భారతీయు లందరికీ అది అమూల్య గ్రంథం. అందువల్లనే దానిని 'మహాభారతం' అన్నారు.

"భారతం మనకే కాదు... విదేశీయులకు కూడా ఎంతో అమూల్య గ్రంథమైంది. కాలిఫోర్నియా దేశస్థుడు ప్రొఫెసరు రైడర్ అనే ఆయన ఇలా అన్నాడు: "ప్రపంచంలో వున్న గ్రంథాలన్నిటినీ తీసివేసి ఒక్కటే గ్రంథం మిగిల్చాలంటే? ఏ గ్రంథం కావాలంటావో కోరుకో!—అని ఎవరన్నా ప్రశ్నిస్తే నేను వెంటనే 'మహాభారతం' అంటాను అన్నాడు. మహాభారతానికి ఆ ప్రశస్తి అలాంటిది.— అన్నారు రాధాకృష్ణ పండితులు.

తులసీదాస్ చేసిన హిందీప్రచారం

ఆ ఉపన్యాసంలోనే హిందీ వ్యాప్తిని గురించి [illegible] హృదయంలో స్థానం సంపాదించాయి. అనుకుండా, హిందీభాష—ఆ మాధుర్యంద్వారా—అలవడింది చాలామందికి. తులసీదాస్ చేసిన హిందీ వ్యాప్తి—మరి ఏ ఇతర సంస్థలూ చెయ్యలేవు—అన్నారు.

"మానవజాతి పురోగమిస్తున్నది, క్రొత్త క్రొత్త రంగులు సంతరించుకొంటున్నది. మానవుడు దానితోపాటు ఎదగాలి. జడత్వం మరణ సదృశం. చైతన్యం జీవస్రవంతి. కనుక మనం మన సంస్కృతిని ముందుకునెట్టాలి. కాలంతోపాటు సంస్కృతి కూడా కలిసి పరుగులెత్తేలాగా చెయ్యాలి, ఇంకా మానవలోకం ఎంతో కాలం జీవించవలసింది. ప్రస్తుతమది శైశవదశలో వుంది. కనుక ప్రతివ్యక్తీ మన సంస్కృతిని ముందుకు నడిపించి, భావియుగాలవారికి అందించాలి" అన్నారు రాష్ట్రపతి. "మానవుడు మనిషిగా మారాలి. 'మనిషి' అనే పదవికి కరుణ అనేదెంతో అవసరం. [illegible] కరుణ ఉత్పత్తికి విజ్ఞానం. కనుక కరుణద్వారా మానవుడు [illegible] 'మనిషిపదవి' నందుకోవచ్చు — అన్నారు రాధాకృష్ణ పండితులు.

శివానంద స్మారకసభలో రాష్ట్రపతి ఉపన్యసించారు. ఆసందర్భంలో ప్రసంగిస్తూ "భారతదేశానికి చెప్పుకోదగ్గ నిలిచింది సంస్కృతి. [illegible] ఇలాటి ఉన్నాయి [illegible] 'అధోగతి' అని వారు ఉద్బోధించారు. ఇలాటి ఉపన్యాస సమయాల్లో రాధాకృష్ణ పండితులలోగల 'పరమవేదాంతి' జైటికివచ్చి ఉద్బోధించే దృశ్యాలు కనిపిస్తాయి.

నా మొదటి ఉపన్యాసం మసీదులో

రాష్ట్రపతి కొన్ని గ్రంథాలకు ఆవిష్కరణ మహోత్సవం జరిపారు. అబ్దుల్‌కలాం అజాద్ ఓరియంటల్ పరిశోధక సంస్థ తరపున వారు రెండు గ్రంథాల్ని ఆవిష్కరించారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ —"ఇరాన్‌లో దయ, కారుణ్యం వున్నాయి. అవిద్వైత లక్షణాలు. ఎవరు మతాన్ని నమ్మివుంటారో వారిలో ద్వేషం, రాగం, లోభం, మాత్సర్యం వుండకూడదు. అవి నశించి వాటిస్థానంలో కరుణ మొలకలెత్తాలి. మతాలు ఎన్నిరకాలైనా కావచ్చు. ఎన్ని కంఠాలతోనైనా వినిపించవచ్చు. కాని అన్నిటి ఉద్బోధ ఒక్కటే— అదిదయ, కరుణ!—

"భారతదేశం పర్షియన్ భాషకు చాలాసేవ చేసింది. మొదటి పర్షియన్ సాహిత్య పత్రిక భారతదేశంలో ప్రకటించ బడిందని ఇరాన్‌రాజా నాతో చెప్పాడు. ఉర్దూ పర్షియన్ భాషల అనురక్తి మనం విడనాడకూడదు. నా ప్రథమ ఉపన్యాసం ఒక మసీదులో ఇచ్చాను''అన్నారు రాష్ట్రపతి.

రచయితలలో ప్రవక్త రవీంద్రుడు

రాష్ట్రపతి రవీంద్ర భారతిలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అనువదించిన రవీంద్రనాటికలను ఆవిష్కరించారు. రవీంద్రునిపైన అమూల్యమైన గ్రంథాన్ని రచించిన రాధాకృష్ణన్ పండితులు—రవీంద్రునిపై తిరిగి కొన్ని భావాలను వెలిబుచ్చడంతో ఎంతో వెలుగు కనిపించింది. 'రవీంద్రుడు రచయితలలో ప్రవక్త—ప్రవక్తలలో రచయిత. ఆయన జీవిత ఔన్నత్యాన్ని మానవజాతికి ఉపదేశించారు. అందువల్లనే విశ్వకవి అయ్యాడు'' అన్నారు.

"శ్రీ వాణీ గిరిజాశ్చిరాయ..."

శ్రీ లక్ష్మీరంజనంగారు ఉస్మానియా విశ్వవిద్యాలయం పక్షాన ప్రచురించతలచిన "ఆంధ్ర మహాభారతము ... పరిశోధిత ముద్రణము"ను గురించి రాష్ట్రపతికి తెలియజేశారు. రాష్ట్రపతి వారి పూనికకు ఎంతో ఆనందించి వారి ప్రస్తావంతో "శ్రీ వాణీగిరిజాశ్చిరాయ"అనే శ్లోకాన్ని వ్రాసి గ్రంథానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ చెలమచర్ల రంగాచార్యులు "ఆంధ్ర ప్రతాపరుద్రయశోభూషణం" అనే గ్రంథాన్ని, లక్ష్మీరంజనంగారు "ఆంధ్రరచయితల సంఘ ప్రచురణలను" రాష్ట్రపతికి బహూకరించారు.

కూర్చుంటూ, కూర్చుంటూవుండేవారు

శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి గారలు రాష్ట్రపతిని కలుసుకొన్నారు. ఆ సమయంలో వారు "మీ కౌన్సిల్ ఎలావుందమ్మా?"అని ప్రశ్నించారట.సరస్వతీదేవి గారు "బాగా ఉత్సాహంగా వుంది. ఇప్పుడు కౌన్సిలులో నలుగురు లాయర్లు, అయిదుగురు మంది టీచర్లు వచ్చారు. వారివల్ల కొంతజీవం వచ్చింది" అన్నారట.

అదివిని రాష్ట్రపతి "అప్పుడు నేను రాజ్యసభలో వుండగా అలాగే వుండేది. లాయర్లు, టీచర్లే ఎక్కువ మందుంటూ మాట్లాడుతూ, కూర్చుంటూ వుండేవారు" అన్నారట. ఇలా ఎవరు వెళ్ళినా వారు పరిస్థితులు చక్కగా తెలుసుకొంటూ వుండేవారు.

ఇప్పుడు ఇంద్రుడూ, చంద్రుడూ

శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి రచించిన "అణిముత్యాలు" అనే గ్రంథాన్ని రాష్ట్రపతి అంకితం తీసుకొన్నారు. ఆసమయంలో శ్రీ బూర్గుల రామకృష్ణారావు దంపతులు పట్టిషర్ల శ్రీ శేషాచలం ప్రభృతులున్నారట. రాధాకృష్ణమూర్తిగారు వ్రాసిన అంకితం గేయాన్ని ఒకటి రెండు సార్లు చదివించి —విని "పూర్వం కృతి భర్తను ఇంద్రుడూ, చంద్రుడూ అనేవారు. ఆధునికులు కూడా అలా అంటున్నారే" అన్నారట.

రాష్ట్రపతి...గయోపాఖ్యానం

ఆ సమయంలో రాష్ట్రపతి తమకు వీరేశలింగంపంతులు, వడ్డాది సుబ్బారాయుడు, చిలకమర్తి లక్ష్మీనరసింహం గారలతోగల పరిచయాన్ని గురించి తెలియచేశారట. చెపుతూ గయోపాఖ్యానంలో పద్యాలు కొన్ని చదివారట. ఆటు పిమ్మట పోతన పద్యాలు, చదివారట. త్యాగరాజ కీర్తనలు కూడా చదివారట. రాష్ట్రపతి తెలుగు నాటక, సినిమా రంగాల్ని గురించి ప్రశ్నించారట.

ప్రతినిత్యం వారిని చూడటానికి ఎంతమందో వెడుతూ వుండేవారు. వారందరితో రాష్ట్రపతి చక్కగా మాట్లాడుతూ, వివరాలు తెలుసుకొంటూ, సలహాలిస్తూ వుండేవారు. వారు వెడుతూ "హైదరాబాదు నాకు చక్కగా కాలం గడిచింది" అన్నారు. ముఖ్యంగా హైదరాబాదు వాసుల్ని అభినందించారు. నిజానికి వారిక్కడ వున్నంతకాలం హైదరాబాదువాసులు ఎంతో సంతోషంతో గడిపారు. వారి దర్శనమైనవాళ్లు, వారితో మాట్లాడినవారూవాటిని మధుర స్మృతులుగా దాచుకోగలిగారు.

—రావూరు

"తారాపూర్ కేంద్రంలో అణ్వస్త్రాల ఉత్పత్తి జరగదు"
—అమెరికాకు ఇండియా హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 10:—

మహారాష్ట్రలో తారాపూర్‌వద్ద ఏర్పాటుచేయమన్న అణు విద్యుత్కేంద్రానికిగాను అమెరికా సరఫరాచేసే యంత్రాలను, యంత్ర పరికరాలను, అణు ఉత్పాదక ద్రవ్యాలను అణ్వస్త్రాలను తయారు చేయడానికిగాని, మరేటి ఆయుధాల ఉత్పత్తిచేయడానికిగాని ఎంత మాత్రం ఉపయోగించబోమని ఇండియా అమెరికాకు హామీఇచ్చింది.

తారాపూర్‌వద్ద అణువిద్యుత్కేంద్రం నెలకొల్పడానికై ఇండియా అమెరికాల మధ్య నిన్న వాషింగ్టన్‌లో ఒక సంప్రదింపులో ఉభయపక్షాలు ఒక అధికార ప్రకటన చేస్తూ, ఒప్పందంపై ఉభయులు సంతృప్తికరంగా ఉన్నామని, ఇండియాయొక్క సైకొన్న ప్రధానమైన అంగీకారం కాకుండా ఉన్నదని తెలియజేసింది.

మహారాష్ట్ర, గుజరాత్‌లకు ఈ అణువిద్యుత్కేంద్రం ఆ ప్రాంతాలలో నెలకొన్నతరువాత ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి ఎంతో చౌకగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడమేకాక, ఇండియాలో అణుశక్తిసాధనకై జరుగుతున్న కృషితో తారాపూర్ కేంద్రం ఒక మైలురాయి కాగలదని కూడా ఆ ప్రకటన పేర్కొన్నది.

విదేశమారక ద్రవ్యం

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థద్వారా విదేశమారక ద్రవ్యం క్రింద 80 మిలియన్ డాలర్ల ఋణం ఈ ప్రాజెక్టుకు ఋణసౌకర్యం కలిగిస్తున్నట్టు కూడా ప్రకటన తెలియజేసింది. ఈ ఋణం ప్రాజెక్టు నిర్మాణానికి, ప్రాథమిక ఏర్పాట్లకు అయ్యే ఖర్చుక్రింద సరిపోతుందని కూడా ప్రకటన తెలియజేసింది.

తారాపూర్ అణువిద్యుత్కేంద్రంలో విద్యుచ్ఛక్తి ఎంత చౌకగా ఉత్పత్తి చేయడానికి అవకాశం కలదో కూడా ప్రకటన వివరించింది.

తారాపూర్‌లో ఉత్పత్తి అయ్యే ప్లూటోనియం, ఇండియా అవసరాలు తీరగా మిగిలినదానిని అణుశక్తి కమీషన్ వరకు కొనుక్కోవడంలో మొదట అమెరికాకే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఈ ఒప్పందం విషయంలో ఇండియాతరపున సంప్రదింపులు జరిపిన భారత అణుశక్తి కమీషన్ అధ్యక్షులు డాక్టర్ హెచ్. జె. భాభా తెలియజేశారు.

"ప్రజలను తికమక

పార్టీసేవకై పదవులను త్యజించాలన్న కాంగ్రెసు ప్రతిపాదనలపై రాజాజీ విమర్శ

మద్రాసు, ఆగస్టు 10:— పార్టీకి సేవచేయడానికై, మంత్రి పదవులను త్యజించాలనే ప్రతిపాదనలద్వారా, ప్రజలను తికమకపెట్టడానికి కాంగ్రెసు నాయకులు యత్నిస్తున్నారని నిన్న ఇక్కడ స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడు శ్రీ రాజగోపాలాచారి పేర్కొన్నారు.

స్వతంత్రపార్టీ ఏర్పాటుచేసిన బహిరంగసభలో రాజాజీ ప్రసంగిస్తూ, ప్రజలను పాలిస్తున్న ప్రభుత్వానికి, వారి పార్టీ భ్రష్టమైనది కాదనేభావం ప్రజలకు ఈ ప్రతిపాదనద్వారా ద్వారా కాంగ్రెసువాదులు కలిగిస్తున్నారనివైనా, రప్పాలలోని ఏకపక్ష నియంతృత్వ పద్ధతులను, ఈ ధోరణికి పోలికగలదని వివరించారు.

రాజ్యాంగాన్ని 17వ సారి సవరించాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను విమర్శిస్తూ, పౌరులకు కలుగజేయబడిన ప్రాథమిక హక్కులను, ఈ సవరణలద్వారా క్రమేపీ తొలగిస్తున్నారని రాజాజీ అన్నారు.

ఎ. ఐ. సి. సి. తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

సంసిద్ధతను వెల్లడించారు. అయితే ప్రధాని రాజీనామా ప్రతిపాదనపై జరిగే సాధక బాధకాలన్నిటినీ పరిశీలించి వర్కింగ్ కమిటీ పరిశీలించింది. ప్రధాని రాజీనామా చేసినట్లయితే మొత్తం జాతి ప్రయోజనాలకేవిఘాతం ఏర్పడగలదన్న, ఈటువంటి సంక్షోభమేదెబ్బతినగలదని భావించి,దీనికి అంగీకరించరాదని వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయానికి వచ్చింది. దేశపరిపాలన ఏవిధంగాను, బలహీనం కారాదని, పైపెచ్చు ఈసమయంలో దేశపరిపాలన పటిష్టంగా ఉండేటట్టు చూడడం అత్యవసరమని వర్కింగ్ కమిటీ భావించింది. కనుక ఈ పరిస్థితిలో ప్రధాని నెహ్రూ తాము రాజీనామా ఇస్తామని ఎంతమాత్రం పట్టుపట్టరాదని కోరుతూ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించింది.

"ప్రతిపాదనను అనుసరించి, తమ పదవులకు రాజీనామా ఇవ్వడానికి, కాంగ్రెస్ సంస్థనుసేవించే భారాన్ని పైన వేసుకోడానికి తమ సంసిద్ధతను వెల్లడిస్తూ పలువురు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు ముందంజవేశారు. అయితే ఈ రాజీనామాల విషయంలో తగు నిర్ణయాలు గైకొనవలసిందిగా ప్రధాని నెహ్రూను వర్కింగ్ కమిటీ అభ్యర్థించింది.

"మంత్రులు తమ పదవులను పరిత్యజించడం ద్వారా దేశంలో ఒక నూతన వాతావరణం ఏర్పడే అవకాశం కలదు. కనుక దీంతోపాటు సంస్థను తిరిగి శక్తివంతం చేయడానికై ఒక క్రియాత్మకమైన కార్యక్రమంద్వారా కృషిచేయవలసి ఉన్నది. ఇట్టి కార్యక్రమాన్నిపూర్తిగా పరిశీలించి, రూపొందించుకోవలసి ఉన్నది. పైన పేర్కొన్న ప్రతిపాదనను అమలు పరచడానికి సత్వర చర్యలు గైకొనడానికి కూడా వర్కింగ్ కమిటీ నిర్ణయించుకున్నది".

"ఆంధ్ర మహాభారత సంశోధిత ముద్రణము"

రాష్ట్రపతి ఆశీస్సులు

హైదరాబాద్, ఆగస్టు 9:—రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రశాఖాధ్యక్షులు శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనంగారికి, శ్రీ చలమచర్ల రంగాచార్యులుగారికి(రీడరు తెలుగుశాఖ) ఇటీవల ఆదరముతో దర్శనమిచ్చారు.

శ్రీ లక్ష్మీరంజనంగారు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రశాఖ పక్షమున ప్రకటింప నుద్దేశించిన "ఆంధ్ర మహాభారతము—సంశోధిత ముద్రణము" అనుదాని ప్రణాళికను రాష్ట్రపతికి నివేదించి వారి ఆశీస్సులను అభ్యర్థించారు. రాష్ట్రపతి తమ శుభాశీస్సుల నొసంగుచు నన్నయభట్టారకుని మంగళ శ్లోకమును "శ్రీవాణీగిరిజా శ్చిరాయ" అను దానిని తమ శుభహస్తములతో, విజిష్టరువందు లిఖించి ఈ మహాకార్య ప్రారంభమును నావించారు.

శ్రీ చలమచర్ల రంగాచార్యులుగారు తమ ఆంధ్ర ప్రతాపరుద్రయశోభూషణమును, శ్రీ లక్ష్మీరంజనముగారు ఆంధ్ర రచయితల సంఘ ప్రచురణంము రాష్ట్రపతికి సమర్పించారు.

మాణిక్య వీణ

ఏ మూల లోకంలో ఏం జరిగినా ఇట్టే తెలిసిపోయే రోజు లివి.

ప్రొద్దున పత్రికలలో చదివానని పొయింత్రం తిక్కగా ఆవార్త చెప్పడానికి వీలులేదు.

అమధ్యలో రేడియోలోవిన్నానని మరొకరు ఆవార్తనే తలక్రిందులు చేసే మరో వార్త చెప్పవచ్చు.

అదేదో ఘనకుసంబంధించింది కానక్కరలేదు. మన ప్రాంతానికి, మనదేశానికి, మనఖండానికి కూడా చెందినది కావలసిన పని లేదు.

ఎక్కడిదయినా వార్త అనగానే కుతూహలం కలిగిస్తుంది.

అందులో ఆధునికులను ఎంత ఎక్కువగా తెలిసినవారైతే అంత ఆధునికులుగానూ పరిగణితులవుతారు.

మరి లోకం రానురాను చిన్నదై పోతూఉండటం వల్లనూ, ఎక్కడో ఏదో జరిగినా తన్మూలంగా మనకూ ప్రత్యక్షంగా కాకున్నా పరోక్షంగా నైనా తత్ప్రభావం కానరావడం మూలంగానూ ఈ సర్వసమాచారసంగ్రాహకత్వం ఆవశ్యకమైపోయింది.

• • •

ఒకప్పుడు ఇరుగుపొరుగుల సంగతులనే గొరంతలు కొండంతలు చేసి చెప్పుకొని తెలిసినవారు తమఘనతను చాటుకుంటుంటే, వినేవారు తమ కుతూహలాన్ని తీర్చుకొనేవారు. తిరిగి వీరు యథాక్రమంగా శ్రోతలన్న వాచకులుగా మారిపోయేవారు.

అలాంటిది రాను రాను అది ఊరికీ ప్రాంతానికీ దేశానికీ ప్రాకి ఇప్పుడు నలుగడలనూ తన పరిధిలోనికి లాక్కుంటున్నది.

ఏదోఎప్పుడో ఏజడదారో,ఏసిద్ధుడో, ఏసన్యాసో అలా దారినవడివస్తే ఎవరోకొన్ని సంగతులు తెలుసుకోవచ్చునని చెవులు చికిలి చేసుకొని కొందరుగేస్తులు సిద్ధమవుతూవుండిన రోజులు పోయినవి.

"ఏ యే దేశములన్ వసించితిరి" అని ప్రారంభించి, ఆయాచోట్ల నున్న విచిత్రవిధానాలనూ, స్వభావ భిన్న సంప్రదాయాలనూ విని సంబరపడిపోగల సమయం అట్టే అందరికీ అంతసులువుగా ఆనాళ్ళలో లభించేది కాదు.

ఇప్పుడంతా మారిపోయింది.

• • •

పైగా వార్తాపత్రికలు, రేడియోలూ వచ్చిన తరువాత ఆసమాచారమంతా మనవముంగిట నిలబడి తలుపులుతట్టి పిలుస్తూవుండెను!

మరి సహజంగా కుతూహలాయత్తచిత్తులైన వారు గబగబా వాటిని కళ్లతోనే చెవులతోనే మ్రింగివేస్తూవుండిరి!

అయితే యింకా చదువుసాములు సర్వేసర్వత్రా వ్యాపించలేదు గనుక, రేడియోలాంటి సింకా పెక్కుగడపలకు వెళ్ళేంత సౌకర్యాలేవునుకూ, ఆదరణకే కొనగలిగేంత స్తోమతయినా అంతటా పెరగలేదు గనుకా పూర్తిగా వీటిమూలంగానే వార్తావ్యాప్తి జరగడంలేదు.

కాని, కొందరు చదివినవన్నీ విన్నవన్నీ పదుగురితోవుల్లో వేయడమేపనిగా పెట్టుకొని తిరగతమూ ఆటుటూ కలదు.

అలాంటి వారి ద్వారా వ్యాపించేవార్తలు కాస్త రంగుపులుముకొని, కొంత సుగంధం అలదుకొని, ఇంకొంచెం విస్తరించి వెటికి రావడమూ కలదు. ఒకనోటినుంచి మరోకనోటికి మారగానే దానిరూపురేఖలు మారిపోవడం మాట కున్న దౌర్బల్యం

• • •

ఏమైనా వినూత్నమైనేం లోకవృత్తపరివ్యాప్తి బాగాపెరిగినట్టే కనిపిస్తుందంటే కాదనలేం.

జగ్గంపూర్ ప్రాంతంలోని కీకారణ్యంలో గిరిజనకుటుంబాల్లు నివసిస్తున్న భారతదేశ గోండు క్రవర్తులు కూడా వార్తలవిషయంలో చాలా తాజా తాజానాపుంటున్నారు.

వాళ్లవేలుంతో పని తప్పించుకొని ఎప్పినట్టిరాం అనే ఆదినిమోటంప్రకారం వాళ్లదగ్గర ట్రాన్సిస్టర్ రేడియోలు ఉన్నాయుట.

వార్తాపత్రికలు కొన్ని వారికి వస్తాయుట. పట్నాలలో నిర్వహిస్తోన్న ఆహారవార్తాపంవారు వాయిదుతుంటారుట—అంటె ఆశ్చర్యం లేదను కొండి.

అలాగే దుర్వాపూజాదులు విధిగా విధియుతంగా వడుపుకొంటున్నారన్నా వింతవడవలసినది లేదు.

అలాంటివరోకాక వార్తలవిషయంలో ఇలా ఆ ప్రాపిన మహాశయులు అత్యాసిస్తూ లోకాన్ని శాసింపగలమనుకొనే సాహసిక తస్కరచక్రవర్తులు కుతూహలంకలగ జరుస్తున్నారంటే కాస్త అచ్చెరువుకలుగుతుంది.

• • •

అయినా కాలమహిమ ఏంతో కొంత అందిరిని ప్రభావితం చేయక మానదేమో! మరి!

ఇలా అనుకోడానికి కొన్నితరత్ విరుద్ధవార్తలూ వింటుంటాం.

హైదరాబాదు ప్రాంతంలోనే గాంధీ పేరు వినని గ్రామస్థులు కొంద రున్నారని ఈ మధ్యనే సర్వేచేసినవారు ప్రకటించినట్టున్నారు.

జనం ఎంత రేడియోఉన్నా దాని నేదో పాటలపెట్టెగానే పరిగణిస్తూ, వార్తా ప్రసారయంత్రంగా భావించడం లేదు.

ముఖ్యంగా జనం మౌఖికంగా వినేవాట్నైనే నమ్మకం కనబరిచేట్టున్నారట.

పోనీ వారెలా కోరితే అలాగే వార్త సమాచారం అందించే వెరపుటేవో చూడవలసిందే ననిపిస్తుంది.

అక్కడేమో పాతకాలంలో దారులు కొట్టి దొరతనం నెరపేవారేమో అలా ఉంటే, మనతోడివా రిలా వార్తాదూరులై ఉంటున్నా రంటే మనకు కష్టంగానే ఉంటుంది.

పత్రికలు,నిరక్షరాస్యులకు వినిపించేకేంద్రాలూ, అవీ కొన్ని పెంపడం అంత అసాధ్యం కాదేమో!

అలాగే వార్తలు వినేలా చేసే పద్ధతులూ ఏవో ఉండనే ఉండి, వెతికితే దొరకనే దొరుకు తాయేమో!

ఈ కాలంలో ఏమీ ఎరుగకుండా బ్రతికేవారిపలా వదిలేసి, ఏ పై నలుగురో నాగరకులమైవామని రొమ్మువిరుచుకుని తిరగడం ఏం బాగుంటుంది?

—విశ్వం

నెహ్రూ ప్రకటన

[1 వ పేజీ తరువాయి]

కృతనిశ్చయులమై వున్నామని, ఒక వైపు, శాంతి, తటస్థవిధానాలను తు. చ. పాటిస్తూనే దేశ రక్షణకు కృషిచేయగలమని ప్రకటిం ఉద్ఘాటించారు.

సైనికకూటాలు క్రమంగా అంతరించి పోతున్నందువ ప్రపంచ రాజకీయరంగం మారి పోతున్నదని, ఒకవైపు ప్రత్యర్థికూటాలకు నాయకత్వం వహిస్తున్న రష్యా, అమెరికాలు సన్నిహితం అవుతూవుండగా, చైనా రష్యాలమధ్య విభేదాలు పెరిగినవని శ్రీ నెహ్రూ వివరించారు.

ప్రధాని మొత్తం 45 నిమిషాలపాటు ప్రసంగాన్ని కొనసాగించారు. మంత్రిపదవులను విసర్జించి కాంగ్రెస్‌వాదులు పార్టీ సేవకు అంకితం కావాలని తీర్మానించడంద్వారా కాంగ్రెస్‌కు ఇప్పటికీ జవసత్వాలు కలవని బుజువయినదని శ్రీ నెహ్రూ అన్నారు.

మంత్రిపదవులకు కాంగ్రెస్ నాయకులు సమర్పించే రాజీనామాలపై నిర్ణయాలు చేయవలసిన బాధ్యత తనకు అప్పగించడాన్ని ప్రస్తావించి, "ఈ బాధ్యతను ఇతర కాంగ్రెస్‌వాయకుల సహకారంతో నిర్వహించగలనని ఆశిస్తున్నాను" అని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ యింకా ఇలా అన్నారు:

"ఈ బాధ్యతనునాపై మీరువుంచడంద్వారా నాపట్ల అభిమానాన్ని ప్రదర్శించారు. కాని తీర్మానాలలో సూచించిన విధంగా ఇతరుల సహకారం వున్నప్పుడే ఈ వ్యవహారంపై విజయాన్ని సాధించవచ్చు".

"ఏదో అద్భుతమైన కార్యాన్ని నిర్వహించినంత మాత్రాన దేశస్వరూపం మారిపోగలదని భావించడం పొరపాటు. దేశంలో సుషుప్తావస్థలోవున్న కొందరిని ఈ తీర్మానం మేల్కొలుపవచ్చు. కాని ఆవేశంతో ఏదో ఒక చర్యతీసికొని, ఆతరువాత తగిన ఆసక్తిని ప్రదర్శించనిపక్షంలో అంతకంటె దురదృష్టకరమైన అంశం మరొకటి లేదు."

"ఈ తీర్మానం ఆమోదించడంవల్ల విప్లవాత్మక పరిణామాలు సంభవిస్తాయి. పరిపాలనను నిర్వహిస్తున్న కాంగ్రెసువాదులు ప్రజలనుండి ఎన్నుకోబడ్డారు. ఎన్నికలలో జయం సంపాదించడంద్వారా వీరు ప్రజల అభిమానానికి పాత్రులయ్యారు. కాంగ్రెస్‌సంస్థపట్ల ప్రజలకు అభిమానం వున్నందున వీరు అధికారంలోకి రాగలిగారు. మరొకమాటలో చెప్పాలంటే అధికారంలో కాంగ్రెసువారు వుండడానికి కాంగ్రెసు సంస్థ ప్రధాన కారణం. ఉదాహరణకు ప్రధానిగా నేను అధికారంలో వుండరాదని ఎ.ఐ.సి.సి. కాని కార్యవర్గంకాని నిర్ణయిస్తే, ఇకదానికి తిరుగు వుండదు. దానితో నా ప్రధానిపదవి అంతం కాగలదు."

"ప్రభుత్వంపార్టీ వ్యవస్థలనుఉన్నతస్థాయిలో వుంచడం అవసరం. ఈ రెండు పరస్పరం సహకరించడం చాలముఖ్యం. ఈ సహకారం లేనిచో ప్రజలకు ద్రోహంచేసిన వారం అవుతాము."

"ప్రముఖకాంగ్రెస్‌నాయకులు పదవులను విసర్జించి పార్టీ సేవకు అంకితం కావాలని సూచించడం సరియైనదే. మంత్రిపదవులకు అనవసరమైన ప్రాధాన్యం యిచ్చిన నేటిపరిస్థితులలో ఈ సూచన సరియైనది."

"ప్రతిపక్షాలలో ఫాసిస్టుధోరణి కనిపిస్తున్నందున కాంగ్రెస్‌పార్టీ ఈ ధోరణిని ధైర్యంగా ఎదుర్కోవాలి. సమైక్యంగా వ్యవహరిస్తూ, నిర్దిష్టమైనకార్యక్రమంతో ముందుకుకొనసాగినప్పుడే ఇదిసాధ్యం అవుతుంది"

ఆకస్మికంగాచేసిన సూచనకాదు

మంత్రిపదవులమకొందరు ప్రధానకాంగ్రెస్ నాయకులు వదలుకోవాలని ఈ సూచన ఆకస్మాత్తుగా చేయబడిందికాదని, ఎ. ఐ. సి. సి. కి తెలియకుండా కార్యవర్గం ఈ నిర్ణయం చేయలేదని ప్రధాని స్పష్టం చేశారు. కొన్నివారాలుగా ఈ సూచనపై పరిశీలన జరిగిందని, ఈ ప్రతిపాదన ఒక స్వరూపాన్ని అందుకొన్న తర్వాతనే ఎ. ఐ. సి. సి. కి తీర్మానరూపంలో సమర్పించబడిందని వివరించారు.

కాంగ్రెస్‌వాదులలో, క్రమశిక్షణ అవసరమని, క్రమశిక్షణారాహిత్యంవల్ల కాంగ్రెస్‌సంస్థ బలహీనం కాగలదని హెచ్చరించారు.

కాంగ్రెస్‌పార్టీలో సంఖ్యాబలంకంటె, సభ్యుల యోగ్యతకు ప్రాధాన్యం అవసరమని, పూర్వం కాంగ్రెస్‌వారిసంఖ్య తక్కువగా వున్నప్పటికీ ప్రజలకు మార్గదర్శకులుగా వుండేవారని పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌లోని కలతలను ప్రస్తావించి, 1920 లోని యు. పి. కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణతో వ్యవహరించలేదని శ్రీ నెహ్రూ అన్నారు. ఆ రోజులలో యు. పి. కాంగ్రెస్‌వలెనే ఇతర ప్రాంతాలలో కూడా కాంగ్రెస్ సంస్థలు క్రమశిక్షణతో వ్యవహరించినవని దేశంలో సుశిక్షితమైన పార్టీలు లేకపోవడం కూడాకాంగ్రెస్ పలుకుబడికి కారణమని అన్నారు.

ఈశాన్యరంగంలో సైన్యం పరాజయానికి కాంగ్రెస్‌ప్రభుత్వం కారణమని ప్రతిపక్షాలు సాగిస్తున్న విమర్శలను ప్రస్తావించి యుద్ధం అంటే ఏమిటో తెలియనివారే ఈ విమర్శ సాగిస్తున్నారని, ప్రధాని పేర్కొన్నారు. ఈశాన్యరంగం పరాజయాలకు అందరిబాధ్యత గలదని, కాని ఈ పరిస్థితిని స్వార్థానికి వినియోగించుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.

దేశంలో తలఎత్తుతున్న విచ్ఛిన్నకరధోరణుల ప్రభావానికి కాంగ్రెస్‌కంటె ప్రతిపక్షాలు ఎక్కువగా గురి అవుతున్నవని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రతిపక్షాలు బాధ్యతారహితంగావ్యవహరిస్తున్నవని విమర్శిస్తూ, రాజకీయరంగంలో ఉన్నత ప్రమాణాలు ప్రతిపక్షాల వైఖరి ఫలితంగా పడిపోతున్నవని విమర్శించారు.

చైనా, పాకిస్తాన్‌లనుండి దేశానికి సంభవిస్తున్న ప్రమాదాన్ని ప్రస్తావించి, పరిస్థితుల ప్రాబల్యంవల్ల చైనా పాకిస్తాన్‌లు ఏకమయినవని భారతదేశంపట్ల ద్వేషమే ఈ రెండుదేశాలకును సన్నిహితం చేసినదని ప్రధానివివరించారు.

దేశం ఒకవైపు అంతరంగికంగా విదేశాలనుంచి ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ శాంతితటస్థ విధానాలను ఇండియా వదులుకొనదని స్పష్టం చేశారు.

"చైనా, పాకిస్తాన్‌ల దాడినుండి దేశాన్ని రక్షించడానికి తీవ్రంగా పోరగలము. ఇదే సమయంలో శాంతిసాధన మన లక్ష్యమని విస్మరించ

నిర్బంధ పొదుపునకు బొంబాయిలో నిరసన

వివిధ పారిశ్రామికసంస్థల ఉద్యోగుల ప్రదర్శనలు

బొంబాయి, ఆగస్టు 9:— నిర్బంధ పొదుపు పథకానికి, అధికధరలకు వ్యతిరేకంగా బొంబాయిలో నేడు వివిధ పారిశ్రామిక సంస్థలు, కంపెనీలు, బ్యాంకులకు చెందిన ఉద్యోగులు పెద్ద ఎత్తున ప్రదర్శనలను జరిపారు. రిజర్వుబ్యాంకు, ఇన్సూరెన్సు కంపెనీలు, సిటీబస్సు సర్వీసుకు చెందిన ఉద్యోగులు అందరు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

నిర్బంధ పొదుపు పథకాన్ని రద్దుచేయాలని, కరువుభత్యాన్ని పెంచాలని, ప్రదర్శకులు కొందరు ప్రజాసోషలిస్టు, జనసంఘం, సోషలిస్టు పార్టీల నాయకత్వాన ఈ ప్రదర్శనలు జరిగాయి.

సాయంత్రం దక్షిణ బొంబాయిలో ఆజాద్ మైదాన్‌వద్ద మైలు పొడవున పెద్ద వూరేగింపు జరిగింది. ఉత్తర బొంబాయిలోని కామ్‌గర్ మైదాన్ వరకు ఈ వూరేగింపు కొనసాగింది.

అలహాబాదులో ప్రతిపక్షాల ప్రదర్శన

కాంగ్రెస్‌ప్రభుత్వం వైదొలగాలని నినాదాలు

అలహాబాదు, ఆగస్టు 9:— అలహాబాదు కలెక్టర్ ఆఫీసుముందు జనసంఘం, ప్రజాసోషలిస్టు, సోషలిస్టుపార్టీల సభ్యులు నేడు ప్రదర్శనలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంనుండి వైదొలగి పోవాలని ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

జిల్లా మేజిస్ట్రేటుకు ఈ మూడు పార్టీల ప్రతినిధులు ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. జిల్లా పరిషత్తుల అధ్యక్షుల నియామకంలో ఉత్తర ప్రదేశ్ అనుసరించిన విధానాన్ని వీరు తీవ్రంగా విమర్శించారు. నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించాలని, భూమిపై సర్‌చార్జిని రద్దుచేయాలని ప్రదర్శకులు కోరారు.

ప్రధాని భవనం ముందు రిపబ్లికన్‌ల ప్రదర్శన

ఢిల్లీ, ఆగస్టు 9:— అత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నందుకు నిరసనగా ప్రధాని నెహ్రూ భవనముందు రిపబ్లికన్‌పార్టీకి చెందిన 200 మంది సభ్యులు నేడు ప్రదర్శనలు జరిపారు. ధరల పెరుగుదలను నిరోధించడానికి ప్రభుత్వం కఠిన చర్యలను తీసికోవాలని ప్రదర్శకులు కోరారు.

పార్లమెంటు సమీపంలో కీర్తిశేషులయిన శ్రీ అంబేద్కర్ శిలావిగ్రహాన్ని ఏర్పరచాలని ప్రధాని నెహ్రూను కోరుతూ ఒక మెమోరాండంను సమర్పించారు.

మాస్కో ఒడంబడికపై మరికొన్ని రాజ్యాల సంతకాలు

మాస్కో, ఆగస్టు 9 :— మాస్కో అణ్వస్త్ర పరీక్షల పాక్షికనిషేధ ఒడంబడికపై నేడు 11 దేశాలు సంతకాలు చేశాయి. బ్రెజిల్ రాయబారి వాస్కోడికున్హా నేడుసంతకాలుచేసినవారిలో మొదటివాడు. ఆ తరువాత డెన్మార్కు, ఆఫ్ఘనిస్థాన్, నార్వే, అర్జెంటీనా, చిలీ, టర్కీ, నెదర్లాండు, సూడాన్, గ్రీసు, ఐర్లెండు దేశాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

నిన్న 22 దేశాల ప్రతినిధులు ఒడంబడికపై సంతకాలు చేశారు. రష్యా, నెదర్లాండుల మధ్య దౌత్య సంబంధాలు లేనందున బ్రిటన్‌లోని ఐర్లెండు రాయబారి ఒడంబడికపై సంతకం చేశారు.

రాజీనామాల సమర్పణ

(1 వ పేజీ తరువాయి)

గులు దిద్దడానికి వర్కింగ్‌కమిటీ ఆగస్టు 20 వ తేదీని సాయంత్రం 5—30 కు తిరిగి సమావేశం కాగలదు.

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చి పార్టీ పనికై పూర్తికాలాన్ని వినియోగించడానికి పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ తమ సంసిద్ధతను ప్రకటించారు.

శ్రీకామరాజ్‌నాడార్ చేసిన సూచనను ఆమోదిస్తూ, నా రాజీనామాను అంగీకరిస్తే మన మహత్తర సంస్థకు యావత్కాలాన్ని నేను వినియోగించి, సేవ చేస్తాను. అని శ్రీ పి. సి. సేన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యకు తంతిద్వారా తెలియజేశారు.

తంతి ప్రతులను ప్రధాని నెహ్రూ, శ్రీ అతుల్యఘోష్, పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. సిన్హాలకు కూడా పంపించారు.

రాదు. సైనిక దురాక్రమణ ఇండియా లక్ష్యం కాదు శాంతివిధానాన్ని అనుసరిస్తున్నంతమాత్రాన మనం బలహీనులమై దురాక్రమణదారులకు లొంగిపోగలమని భావించరాదు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

ప్రపంచ రాజకీయ రంగంలో శరవేగంతో సంభవిస్తున్న పరిణామాలను ప్రస్తావించి, సైనిక కూటాలు క్రమంగా అంతరించిపోతున్నవని వివరించారు. భారతదేశం అనుసరిస్తున్న తటస్థ విధానం సరియైనదని ఇంక ముందుకూడా ఆ విధానం ఉత్తమమైనదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంలో ప్రధాని నెహ్రూ మాస్కోలో ఇటీవలకుదిరిన అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికను ప్రస్తావించారు. మాస్కో ఒడంబడిక చరిత్రాత్మకమైనదని ప్రశంసించారు.

దారిద్ర్యం నిర్మూలన దేశంముందున్నప్రధాన కర్తవ్యమని, రక్షణవ్యయం పెరిగినందున దేశంనుండి దారిద్ర్య, పిశాచాన్ని తరిమి వేయడం కొంత క్లిష్టతరమైనదని వివరించారు. ప్రసంగాన్ని ముగిస్తూ, మంత్రి పదవులకు రాజీనామాలను సమర్పించే వారి విషయంలో నిర్ణయాలు చేయవలసిన బాధ్యత తనకు అప్పగించినందుకు కృతజ్ఞత వెలిబుచ్చారు.

ప్రధాని ప్రసంగం అనంతరం ఎ. ఐ. సి. సి. సమావేశం పరిసమాప్తి అయింది.

కాంగ్రెసు వాదులలో పదవీ వ్యామోహం

ఏ.ఐ.సి.సి. సమావేశంలో నెహ్రూ నిశితవిమర్శ

కామరాజ్ వివరణ

(1 వ పేజీ తరువాయి)

డానికి సంసిద్ధతను వ్యక్తపర్చే పెక్కుమంది ముఖ్యమంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రుల రాజీనామాల విషయంలో తగు నిర్ణయాలను తీసుకోవాలని ప్రధానమంత్రిని వర్కింగ్ కమిటీ కోరినట్టు కూడా తీర్మానంలో పేర్కొనబడింది, సంస్థను పునరుజ్జీవింపజేసి, పటిష్ఠవంతం చేయడానికి వీలుగా శ్రీ కామరాజ్ ప్రతిపాదనను అమలుపర్చేందుకు సత్వరచర్యలను తీసుకోడానికి వర్కింగ్‌కమిటీ నిర్ణయించిందని వివరించబడింది.

శ్రీ కామరాజ్ ప్రసంగం

తన ప్రతిపాదనను పొందుపరుస్తూ వర్కింగ్ కమిటీ రూపొందించిన తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి. సమావేశంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ ప్రతిపాదించారు.

శ్రీ కామరాజ్ తమిళంలో ప్రసంగిస్తూ పదవులను త్యజించి, నాయకులు పారిపోయి, "రాజకీయ సన్యాసులు" కావాలని ఈ తీర్మాన ఉద్దేశం కాదన్నారు. స్వాతంత్ర్యదేశంలో ఆర్థిక సాంఘిక లక్ష్యాల సాధనకే ప్రభుత్వం బాధ్యతలను చేపట్టవలసిఉంటుందని, ప్రభుత్వాన్ని నిర్వహించే పార్టీ కట్టుదిట్టమైనపద్ధతులలో నడిస్తేతప్ప, గణనీయమైనసత్వర పురోభివృద్ధిని సాధించడానికి వీలుపడదని ఆయన నొక్కివక్కాణించారు.

మద్రాసు ముఖ్యమంత్రిగా తన అనుభవాన్ని వివరిస్తూ, సంస్థ కార్యక్రమాలపట్ల తాను ఎక్కువగా శ్రద్ధాసక్తులను ప్రదర్శించడానికి సాధ్యపడేదికాదన్నారు. అధికారంలోని వ్యక్తి ఎంతపలుకుబడి గలవాడైనా, సంస్థ, ప్రభుత్వ స్థాయిలలో కట్టుదిట్టంగా కార్యక్రమాలను నిర్వర్తించడానికి వీలుపడదని శ్రీ కామరాజ్ వివరించారు.

స్వాతంత్ర్య అవతరణకు పూర్వం, కాంగ్రెసు సంస్థ కట్టుదిట్టమైన వ్యవస్థగా పనిచేసేదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత లక్ష్యాల సాధన విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండడం సహజమేనని, అందువల్ల భిన్నదృక్పథం గల కొందరు మిత్రులు మనలను విడిచిపోవడం కూడా సంభవించిందని, ఇందుకు విచారించ వలసిన పనిలేదని అన్నారు.

ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెసు ఈనాటికీ చూరగొంటున్నదనే విషయం జనరల్ ఎన్నికలలో వ్యక్తపడిందన్నారు. దురదృష్టవశాత్తు, సంస్థలో "స్వల్ప విభేదాలు" ఉన్నవని, వాటిని ప్రతిపక్ష పార్టీలు కొండంతలు చేసి, కాంగ్రెసును దుర్బల పర్చడానికి యోచిస్తున్నారన్నారు. ప్రముఖ కాంగ్రెసు వాదులు సంస్థ సేవకు పూనుకోవాలనే భావాన్ని గుర్తించడం జరిగిందని శ్రీ కామరాజ్ పేర్కొన్నారు. ఈవిషయాన్నిగురించి బాగా ఆలోచించి, పదవులలో వున్న నాయకులు అధికారాన్ని వదలి, సంస్థ సేవకు సిద్ధపడితేనేగాని, సంస్థను పటిష్ఠవంతం చేయడానికి సాధ్యం కాదనే నిర్ణయానికి వచ్చానని శ్రీ కామరాజ్ చెప్పారు. తమిళనాడు కాంగ్రెసులో విభేదాలు, వైషమ్యాలు లేనప్పటికి, అధికారంలో తాను ఉన్నందున, సంస్థను మరింతగా పటిష్ఠవంతం చేయడానికి వీలుపడలేదని చెప్పారు.

తన ప్రతిపాదనను ప్రప్రథమంగా "పూజనీయుడైన నాయకుడు పండిట్ నెహ్రూ"కు సూచించగా, ఈవిషయాన్ని పరిశీలించవలసి ఉంటుందని నెహ్రూ తనకు చెప్పారని, ఆతర్వాత హైదరాబాద్‌లో శ్రీ నెహ్రూతోను, అనంతరం ఇతర కేంద్ర నాయకులతోను తాను చర్చించానని శ్రీ కామరాజ్ వివరించారు.

కార్యకర్తలతో కలిసి మెలిసి వారి మధ్య ఉంటూ, నాయకులు పనిచేయుండే, వారిలో ఉత్సాహాన్ని, సేవాసక్తిని పెంపొందించడానికి వీలుపడదని భావించవన్నారు.

తన ప్రతిపాదనను శ్రీ నెహ్రూకు సూచిస్తూ, ప్రజల ఆకుంఠిత విశ్వాసాన్ని చూరగొన్న ప్రధానమంత్రి, పదవిలో ఉండి తీరడం అవసరమనికూడా తాను శ్రీ నెహ్రూకు స్పష్టీకరించానని శ్రీ కామరాజ్ పేర్కొన్నారు. తొలి పట్టంలో, ఈ ప్రతిపాదనను గురించి ప్రస్తావించగానే, శ్రీ నెహ్రూయే పదవిని వదలి, సంస్థ సేవకు నడుం కట్టగలనన్నారని, అలా జరగరాదని తాను వారికి తెలియజేసి, ఆవిధంగా వారు భావించే పక్షంలో, ఈ ప్రతిపాదననేతాను వెంటనే ఉపసంహరించుకోగలనని వారికి తాను చెప్పానని శ్రీ కామరాజ్ అన్నారు.

తన ప్రతిపాదనను, పదవిని త్యజించ దలచిన శ్రీ నెహ్రూ సంసిద్ధతను, వర్కింగ్ కమిటీ కూలంకషంగా పరిశీలించి, శ్రీ నెహ్రూ వారి రాజీనామాను ఆమోదించవలని పట్టుబట్టే పక్షంలో, జాతికే తీరని హాని చేకూరగలదని వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని మద్రాసు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. (హర్షధ్వానాలు.)

శ్రీ కామరాజ్ ప్రసంగాన్ని శ్రీ సుబ్రహ్మణ్యం తర్జుమాచేసి వినిపించగానే, మరింతగా హర్షధ్వానాలు చేయడం జరిగింది.

దృఢ సంకల్పంతో మనం కృషిచేస్తే, సంస్థను మనం పటిష్ఠవంతం చేసి తీరగలమని శ్రీ కామరాజ్ స్పష్టీకరించారు. అగ్రనాయకులు అధికారంలో ఉంటే, కట్టుదిట్టంగా పనిచేయగలమని అభిప్రాయ పడరాదని, పదవులను త్యజించాలని చెబుతున్నానంటే, బాధ్యతను వదిలి పారిపోవాలని కాదని, మరింతగా బాధ్యతలను నిర్వహించడానికే నని తన అభిప్రాయమని అన్నారు.

ఈ సందర్భంగా వర్కింగ్ కమిటీ సముచిత నిర్ణయాన్ని తీసుకున్నదని, వీరు, దేశం ఈ నిర్ణయాన్ని ఆమోదించి తీరుతారని విశ్వసిస్తున్నానని, దీనివల్ల దేశంలో కొత్త వాతావరణం ఏర్పడి, సంస్థ ప్రతిష్ఠను ఇనుమడింపజేయగలదని అన్నారు. పూజనీయుడైన మన నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ ప్రజల ప్రేమ వాత్సల్యాలను చూరగొన్నారని, సంస్థ, ప్రభుత్వ బాధ్యతల నిర్వర్తించడంలో ఆయన జీవితాన్ని అంకితం చేసి కృషి చేస్తున్నారని, ఆయన నాయ

న్యూఢిల్లీ, ఆగస్టు 10:— కాంగ్రెసువాదులలో పెరిగిపోతున్న పదవీవ్యామోహాన్ని, శాసనసభలలో స్థానాలకై "టిక్కెట్లు" సంపాదించుకోవాలనే తాపత్రయాన్ని నిన్న ఇక్కడ ఏ. ఐ. సి. సి. జనాంతిక సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నిశితంగా విమర్శించారు.

అధికారంలోఉన్న వ్యక్తులు ఒక్కొక్కప్పుడు ఇచ్చకాలకు, పొగడ్తలకు లోనుకాగల ప్రమాదం ఉండవచ్చునని ప్రధాని పేర్కొనగానే, ఈ విషయంలో మీ అనుభవం ఏమిటని శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నించారు. ఇట్టి అనుచితధోరణి విషయంలో తాను అనుక్షణం జాగరూకతతో, అప్రమత్తతతో ఉంటానని, దుర్గుణాలు పడవలసినపని లేదని శ్రీ నెహ్రూ వివరించారు.

క్షేత్రజ్ఞ త్రిశత జయంతి ఉత్సవాలు

ఆకాశవాణి కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 10 :— సుప్రసిద్ధ ఆంధ్ర వాగ్గేయకారుడు శ్రీ క్షేత్రజ్ఞుని త్రిశత జయంత్యుత్సవాలు ఆగస్టు 11 నుంచి 17 వరకూ ఆల్ ఇండియా రేడియో జరుపుతున్నది.

రేపురాత్రి గం8—30లకు కేంద్రరేడియో సమాచారశాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆంగ్ల ప్రసంగంద్వారా ఈ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆకాశవాణి కేంద్రాలన్నీ ఈ ప్రసంగం అనుప్రసారం చేస్తాయి.

ఆగస్టు 12వ తేదీ రాత్రి గం9—30లకు క్షేత్రయ్యపదాలుకర్ణాటకసంగీతానికిఆయనచేసిన సేవ అనే విషయమై విద్వత్సదస్సుజరుగుతుంది. శ్రీ టి.ఎల్.వెంకట్రామయ్యర్ అధ్యక్షత వహిస్తారు. శ్రీ పాకాల వెంకటరాజమన్నార్, శ్రీ కె. చంద్రశేఖరన్, శ్రీ పి. సాంబమూర్తి, శ్రీ ఇ. కృష్ణ అయ్యర్ పాల్గొంటారు.

అమలాపురం కాలేజీ వ్యవహారాల పరిష్కారం

సాధనకు ప్రత్యేకకమిటీ కృషి

(మన విలేఖరి)

విశాఖపట్నం, ఆగస్టు 10 :— అమలాపురం కాలేజీ వ్యవహారాల పరిశీలన నిమిత్తం అయిదుగురు సభ్యులతో నియమింపబడిన కమిటీ మొన్న యిక్కడ సమావేశ మయింది.

కమిటీ సభ్యులు : కర్నల్ ఎం. వి. రమణమూర్తి (కన్వీనరు) తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు డాక్టర్ రాం. కె. వేపా, విద్యాశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ ఎల్. బుల్లయ్య, శ్రీయుతులు ఎ. వి. బి. రామయ్య, ఎస్. రామభద్రరాజా.

ఈ సమావేశానికి డాక్టరు ఎం. సుబ్బారావు, శ్రీయుతులు జి. సూర్యనారాయణ, ఆర్. రామచంద్రరావు, కె. శ్రీరామమూర్తి, వీరంతా అమలాపురం కాలేజీ పాలకవర్గం సభ్యులు. ప్రిన్సిపాల్ జి. పి. రామేశం కూడా సమావేశానికి వచ్చారు.

ఈ సమావేశం చేసే సిఫారసులపై సిండికేటు చేయనున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండగలమని కాలేజీ పాలకవర్గ సభ్యులనుంచి ప్రిన్సిపాల్ నుంచి ఆదిలోనే హామీ గైకొనబడినట్లు తెలుస్తున్నది.

కాలేజీకి వ్యతిరేకంగా కోర్టులో యింకా తేలకుండా ఉన్న దావాలన్నింటినీ బేషరతుగా వుపసంహరించుకొనడానికిఅంగీకరింపబడినట్లు తెలుస్తున్నది.

ప్రిన్సిపాలుకు సంబంధించిన వ్యవహారంతో సహా కాలేజీ సమస్యలన్నీ పరిశీలించబడుతున్నట్లు కూడా చెప్పబడుతున్నది.

వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ కమిటీ సభ్యులకు విందు చేశారు.

కత్వం క్రింద మనం పనిచేస్తామని చెప్పారు. ఈ తీర్మానాన్ని ఆమోదించినంత మాత్రానే చాలదని, వెంటనే కార్యరూపంలోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని, అలా కానప్పుడు ఆశించిన ఫలితాలను పొందడం జరుగదని శ్రీ కామరాజ్ స్పష్టీకరించారు.

శ్రీ పాటిల్ ప్రసంగం

తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ ఎస్. కె. పాటిల్ పదవులకు రాజీనామా చేయడానికి సంసిద్ధతను వ్యక్తపర్చినవారు బాధ్యతలను వదిలించుకుని పారిపోతున్నారను కోవడం పొరపాటన్నారు. మంత్రి పదవులను త్యజించి, మరింత పెద్ద బాధ్యతలను పైని వేసుకోడానికే వారు వెడుతున్నారన్నారు.

కాంగ్రెసు చరిత్రలోనే ఈ తీర్మానం అత్యంత ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తుందంటూ, ఈ తీర్మానం "బ్రహ్మాండమైనదని, చరిత్రాత్మకమైనదని" శ్రీ పాటిల్ అభివర్ణించారు.

ఈనాడు కాంగ్రెసు పార్టీని పటిష్ఠవంతం చేయడమంటే, పరిపాలనా యంత్రాంగ దక్షతను ఇనుమడింప జేయడమన్నమాటేనని ఆయన పేర్కొన్నారు.

కేంద్రంలో, రాష్ట్రాలలో కొందరు మంత్రులు పదవులను త్యజించే సందర్భంగా, పరిపాలనా సమర్థత దెబ్బతినకుండా తగు శ్రద్ధ తీసుకోవలసి ఉంటుం దన్నారు.

కొందరు మంత్రులు ఇవ్వదలచిన రాజీనామాలు, అరాచక పరిస్థితిని కలిగించబోవన్నారు. ఒకవైపు సంస్థ, మరొకవంక పరిపాలన కట్టుదిట్టంగా నిర్వహించ బడేటట్లు చూడడానికి దృఢ నిశ్చయులమై ఉన్నామన్నారు.

పదవినుంచి ప్రధాని నెహ్రూ తప్పుకోవాలనే భావనను శ్రీ పాటిల్ వ్యతిరేకించారు. జాతి శ్రేయస్సు దృష్ట్యా, ఆయన ప్రభుత్వ అధినేతగా ఉండడం ఎంతైనా అవసరమన్నారు.

కాకతీయ గాయత్రి

వరంగల్, ఆగస్టు 10 :— ఇక్కడ రామన్నపేట ప్రాంతంలో వరంగల్ వస్త్ర వ్యాపారుల సంఘం భవనానికి పునాదులు తీస్తుండగా శ్రీ గాయత్రీ అమ్మవారి విగ్రహం ఒకటి కన్పించింది. నల్లరాతిలో చెక్కబడిన ఈ ప్రతిమ 2 న్నర అడుగుల ఎత్తు, 1 న్నర అడుగుల వెడల్పు కలిగి వుంది.

ధ్యానముద్రలో వున్నట్లుగా పద్మాసనం భంగిమలో కూర్చున్న శ్రీ గాయత్రి అమ్మవారి ప్రతిమకుచతుర్బాహువులు,దక్షిణహస్తాలలో అంకుశం అక్షమాల,వామహస్తాలలో పాశం,వేదంఉన్నాయి. విగ్రహరీతి కాకతీయ శిల్పరీతికి చెందినదని భావింపబడుతున్నది.

ఆ స్థలంలో ప్రాచీన దేవాలయం ఒకటి ఉండనడానికి తగిన చిహ్నాలు కనుపిస్తున్నవి.

వస్త్ర వ్యాపారుల సంఘం కార్యదర్శి శ్రీ రాయవరపు వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర పురాతత్త్వశాఖలకు ఈ విషయం తెలిపినట్లు విలేఖరులతో చెప్పారు.

మంగళగిరి సమీపంలో టెలిగ్రాఫ్ తీగెల దొంగతనాలు

మంగళగిరి, ఆగస్టు 10:— మంగళగిరి పరిసరాలలో ప్రభుత్వ టెలిగ్రాఫ్ రాగితీగెలు దొంగతనములు జరుగుతున్నవి. గత మూడు నాలుగురోజులలో విశేషంగా తీగె దొంగిలించబడినవి. అధికారులు పోలీసువారికి రిపోర్టు చేశారు. పోలీసువారు దర్యాప్తుజరుపుతున్నారు. (మ. వి)

రాష్ట్రకాంగ్రెస్‌లో నేటి పరిస్థితికి అధికారపక్ష వైఖరే కారణం

నిజామాబాదు, నెల్లూరు డి.ఆర్.ఓ.ల విమర్శ

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 10:— ప్రతికూలపక్షానికిచెందిన కాంగ్రెస్‌వారిని ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీకి ఎన్నికకాకుండా చేయడానికి అధికారపక్షానికిచెందిన కొందరు కాంగ్రెస్‌వాదులు ప్రయత్నించిన ఫలితంగా రాష్ట్ర కాంగ్రెస్‌లో నేడు ఈ పరిస్థితి ఏర్పడిందని నిజామాబాద్ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఓంకార్‌లాల్, నెల్లూరురిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ సోహన్‌లాల్ విమర్శించారు.

ఆంధ్రప్రభ విలేఖరితో, మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయసమ్మతంగా ఎన్నికలను నిర్వహించడానికి తాము వచ్చామని వీరు ప్రకటించారు. శ్రీ ఓంకార్‌లాల్ ఆగస్టు 8 వ తేదీన నిజామాబాదుజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు.కాంగ్రెసులో సమైక్యతను సాధించడానికై జిల్లా కాంగ్రెసు నాయకులు రాజీకి రావలసిందని శ్రీ ఓంకార్‌లాల్ విజ్ఞప్తి చేశారు. గత రాత్రి ప్రొద్దుపోయే వరకు శ్రీ ఓంకార్‌లాల్ నిజామాబాదు జిల్లా కాంగ్రెసు నాయకులతో సంప్రదింపులు కొనసాగించారు. నిజామాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. హనుమంతరెడ్డి, శాసనసభ్యుడు డాక్టర్ కె. వి. రెడ్డి, జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి.రాజారాం, మరి కొందరు ఈ సంప్రదింపులలో పాల్గొన్నారు.

నిజామాబాదు జిల్లా కాంగ్రెస్ వ్యవహారాలను గురించిహోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి శ్రీ ఓంకార్‌లాల్ లేఖ వ్రాశారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు కూడా ఆయన ఒక లేఖ వ్రాశారు.

కాంగ్రెసు ఎన్నికలను నిర్వహించడానికి అన్ని వర్గాలకూ చెందిన కాంగ్రెసు వాదులు ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లతో సహకరించాలని శ్రీ ఓంకార్‌లాల్ విజ్ఞప్తి చేశారు. రిటర్నింగు ఆఫీసర్లతో కాంగ్రెస్ వాదులు సహకరించనిచో ఎన్నికలను నిర్వహించడం కష్టమని శ్రీ ఓంకార్‌లాల్ అన్నారు. శ్రీ జాధవ్‌తో సంప్రదించిన మీదట మరొక అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను ప్రకటించగలనని ఆయన అన్నారు.

శ్రీ సోహన్‌లాల్‌ను మొదట మహబూబ్ నగర్ జిల్లా రిటర్నింగ్ ఆఫీసరుగా నియమించారు. ఆ తరువాత నెల్లూరు జిల్లాకు బదిలీ చేయబడినందున అసిస్టెంటు రిటర్నింగ్‌ఆఫీసర్ల జాబితాను ప్రకటించే విషయమై నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీతో సంప్రదింపుల నిమిత్తం శ్రీ సోహన్‌లాల్ బయలుదేరి వెళ్ళారు.

రాష్ట్రంలో తాము న్యాయసమ్మతమైన ఎన్నికలను నిర్వహించడానికి ప్రయత్నించగలమని గుంటూరు జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ కౌశల్ చేసిన ప్రకటనతో ఏకీభవిస్తున్నట్లు మెదక్ జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ సూర్యనారాయణ జోషి ప్రకటించారు.

కాంగ్రెస్‌సంస్థ ఎన్నికల ప్రాధాన్యాన్ని గుర్తించామని, ఈ పవిత్రబాధ్యతను గుర్తించినందున ఎన్నికలనిర్వహణనిమిత్తం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చామని శ్రీ జోషి అన్నారు.అసిస్టెంటురిటర్నింగ్‌ఆఫీసర్లు పోలింగు ఆఫీసర్ల నియామకం గురించి జిల్లా కాంగ్రెసు కమిటీలతో ఇప్పుడిప్పుడే చర్చలు ప్రారంభించామనిఅన్నారు. రాష్ట్రంలోఎన్నికలను క్రమంగా ఎవరిపట్లా విచక్షణ చూపకుండా నిర్వహించగలమని ఆంధ్ర కాంగ్రెసు నాయకులు రిటర్నింగ్ ఆఫీసర్ల నిజాయితీని శంకించరాదని శ్రీ జోషి విజ్ఞప్తి చేశారు.

మెదక్‌జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లు

మెదక్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ నిమిత్తం అసిస్టెంటు రిటర్నింగు ఆఫీసర్ల పేర్లను శ్రీ సూర్యనారాయణ జోషి ప్రకటించారు. అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లివి :

1. శ్రీ ఎస్. వెంకటరావు (సిద్దిపేట), 2. శ్రీ కె. పశుపతినాథ్ (దొమ్మాట), 3. శ్రీ గోపాలరాములు (గజ్వేలు), శ్రీ నరసయ్య (ఆందాయంపేట), 5. శ్రీ ఎం. భీమారెడ్డి (మెదక్), 6 శ్రీ బి. మాధవరావు (నర్సాపూరు), 7. రామిరెడ్డి (జోగిపేట), 8. శ్రీ విష్ణువర్ధనరెడ్డి (సంగారెడ్డి), 9. శ్రీ యార్ ఇబ్రహింయాలీ హషీర్ (శంకరపల్లి), 10. శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాదు), 11. శ్రీ శ్రీనివాసరావ్ (నారాయణఖేడ్)

తూర్పుగోదావరి జిల్లా స్కౌటు సంఘం కొత్తకార్యవర్గం

కాకినాడ, ఆగస్టు 10:— భారత బాలభట, గైడుల జిల్లాసంఘ సర్వసభ్య సమావేశం 1963—64 సంవత్సరానికి క్రొత్త కార్యవర్గాన్ని యీమధ్య ఎన్నుకొన్నారు.

జిల్లాకలెక్టరు డాక్టరు రాం. కె. వేపా (అధ్యక్షుడు), శ్రీమతి చంద్రవేపా (గైడ్సుల జిల్లా కమిషనరు), శ్రీయుతులు పైడా వెంకట నారాయణ, దంటు భాస్కరరావు, శ్రీమతి రేణుక రామలక్ష్మి, శ్రీమతి వై. సావిత్రీనరసింహారావు (ఉపాధ్యక్షులు), శ్రీ యుతులు పి. సుబ్రహ్మణ్యాచార్ (కార్యదర్శి), టి. శేషగిరిరావు (సంయుక్తకార్యదర్శి), శ్రీమతి వి. తులసీదేవి (సంయుక్తకార్యదర్శి), శ్రీ సి. ఆర్. జాన్ (కోశాధికారి), శ్రీమతి వి. రమణమ్మ (జిల్లాగైడుల కెప్టెన్), శ్రీ యం. ఖండేశ్వరరావు (జిల్లా స్కౌటుమాస్టరు) శ్రీ యు. ఎ. పద్మనాభరావు(జిల్లాకబ్‌మాస్టరు), శ్రీ డి. సి. జాన్ (ఆడిటరు) (మ. వి)

భద్రాద్రి, శ్రీశైలం ఆలయాల నిర్వహణ తృప్తికరంగా లేదట

దేవాదాయ మంత్రిణి ప్రకటన

(మన విలేఖరి)

నెల్లూరు, ఆగస్టు 10:— మధ్య దళారీల అవసరం లేకుండా, దేవాలయాల భూములను సీల్డు టెండరు కోఆపరేటివ్ సొసైటీలకు కౌలుకు యిచ్చి నేరుగా భూమిని దున్నుకొనే వారే ఫలితమును అనుభవించడానికి వీలుగా వుండుటకు ఇప్పుడు అమలులోవుంటున్నచట్టాన్ని తగువిధంగా సంస్కరించే విషయమై తాను వ్యాయోశిలతో సంప్రతిస్తున్నానని మంత్రిణి శ్రీ టి. ఎస్. సదాలక్ష్మి యిక్కడ మొన్న వచించారు. ఆమె ఇక్కడి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు భవనంలో పత్రికా ప్రతినిధులతో పైవిధంగా అన్నారు.

ఆంధ్ర, తెలంగాణాలకు సంబంధించిన దేవాదాయ ధర్మాదాయాల చట్టాలు సమన్వయించబడి మొత్తం రాష్ట్రాని కొకేవిధంగా అమలు పరిచేటానికి బిల్లు ప్రతిపాదింపబడనున్నదని కూడా మంత్రిణి వక్కాణించారు. ఈ బిల్లువల్ల దేవాలయాలకేకాక భూమిదున్నే వారికి కూడా ప్రయోజనం కలుగగలదు. ఈబిల్లు వచ్చేఅసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టబడకలదు.

దేవాలయాల ఆదాయ వ్యయాలను కచ్చితంగా తెలుసుకొనే నిమిత్తం, అన్ని దేవాలయాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించడానికి చర్యలు తీసుకొన్నామని కూడా మంత్రిణి అన్నారు, తాను తీసుకొంటున్న చర్యకు కొన్నిదేవాలయాలవారు విముఖులుగా వున్నారని, వారిని ఒప్పించ కలిగే ఆశాభావం తనకు లేకపోలేదని కూడా ఆమె గట్టిగా అన్నారు.

పెనుశిల ఆలయం

నెల్లూరు జిల్లా పెంచలకోనలోని శ్రీ పెనుశిల నరసింహస్వామి ఆలయానికి పునరుద్ధరణ సంఘం త్వరలో నియమింపబడకలదని మంత్రిణి అన్నారు. ఈ కార్యక్రమాలకు తాను రెండు లక్షల రూపాయలు వసూలుచేసి యివ్వకలనని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వాగ్దానంచేశారు.

శ్రీశైలం, భద్రాచలం ఆలయాల పరిపాలన సక్రమంగా లేదని మంత్రి శ్రీమతి సదాలక్ష్మి స్పష్టీకరించారు. క్షుణ్ణంగా పరిశీలించే నిమిత్తం ఆ దేవాలయాల ఆడిటురిపోర్టులను తనకు పంపవలసినదని ఆదేశించానికూడా ఆమె వచించారు.

మంత్రి శ్రీమతి సదాలక్ష్మి 7 వ తేదీ రాత్రి యిక్కడకు వచ్చారు. ఇక్కడి దేవాలయాలను సందర్శించారు. రంగనాథ ఆలయ ఆదాయాల విషయమై దర్యాప్తుచేశారు. లాభదాయకంగా ని దేవాలయంభూముల నమ్మి ఆసొమ్ము బ్యాంకులో వేయమని ఆమె అన్నారు.

ప్రధాన యుగ చిత్రకారుడుగ నిలిచిపోయిన బహుముఖ ప్రజ్ఞాశాలి అడివి బాపిరాజు

1920 వ సంవత్సరంలో మన ఆంధ్రుల జీవితమందు ఒక నూతన శకం ప్రారంభమయినదని చెప్పవచ్చును. అది భారతదేశమునకే ఒక దివ్య మహోదయం. అంతకు ముందే ఎంతో మంది మహానాయకులు, సంఘ సంస్కర్తలు, విప్లవ వాదులు, కవులు, పండితులు ఎందరో మహానుభావులు దేశంలో నవచైతన్యంకోసం ప్రబల కృషి సల్పినమాట వాస్తవం. ఇందుకు కారణం నాటి వరకూ బ్రిటీషు పరిపాలనలో మనలనువరించిన పాశ్చాత్య ప్రభావమే. ఆ నికృష్ట ప్రభావము ననుసరించి మన దేశంలోనే ఒక స్తబ్దత, నిస్సారము, నీచఅనుకరణలు, ప్రబలినమాట వాస్తవమే. కానీ, 1920 ప్రాంతాలలో మహాత్మాగాంధిగారు చేసిన అపూర్వ శంఖారావము భారతదేశాన్నంతా ఒక్కసారిగా గాఢనిద్రనుంచి మేల్కొల్పినట్లయింది. ప్రతిప్రాంతమందునూ, మహామహు లెందరో గాంధిగారు పూరించిన దివ్యనాదమునందికొనిదేశము ముందుకు నడిపింపసాగారు. మన ఆంధ్ర

సూర్యదేవుడు

ముందు సంయుతం ఆ రోజులలో అనేకమంది దివ్యపురుషులు ముందుకువచ్చి ఒక నవచైతన్యమునకు కారకులైనారు. ఆ దివ్యపురుషులలో మన అడవి బాపిరాజుగారుకూడా ఒకరు.

నాడు మహాత్మాగాంధిగారి శంఖారావము ప్రధానముగా రాజకీయ విప్లవాగ్నినే రగిల్చింది. నాడు గాంధిగారు ఉపక్రమించిన ఆ మహోద్యమము రాట్నముతోనూ, ఖద్దరుతోనూ, సహాయనిరాకర

శ్రీ అమంచర్ల గోపాలరావు

ణోద్యమముతోనూ ప్రారంభమయి అన్నిరంగములలోనూ ప్రజ్వరిల్లింది. మన బాపిరాజుగారు కూడ ఆ మహావిప్లవాగ్నియందు తన సమిధను కూడ వేశారు. రెండు సంవత్సరములు కఠిన కారాగారమునుకూడ అనుభవించి ప్రథమ శ్రేణికి చెందిన మన స్వాతంత్ర్య యోధులలో కూడ ఒక ప్రబలస్థానం వీరు ఆక్రమించుకున్నారు.

అంతకుముందు వీరు బి. ఎల్. ప్యాసయిన ప్లీడరు. కాని, వీరు జైలునుంచి వచ్చిన తరువాత గాంధిగారి ఆదేశము ననుసరించి విసర్జించిన ప్లీడరు వృత్తికి మరల పూనుకొనలేదు. అప్పుడు వీరు బందరు జాతీయ కళాశాలలో ఉపాధ్యాయులుగా ప్రవేశించారు. బందరులో వీరికి గొప్ప సత్సాంగత్యము కుదిరినది. చిత్రలేఖనమునకు వీరికి ప్రమోదకుమారచటర్జీగారు గురువైనారు. శ్రీ కోపల్లె హనుమంతరావుగారు, శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు, శ్రీ పురాణం సూరిశాస్త్రిగారు, మొదలైనవారి ప్రభావం వీరిమీద ప్రసరించింది. అన్నింటినీ మించి జాతీయ కళాశాలలోని గొప్ప గ్రంధాలయము ఇతనికి లభించినది. ఆటు తర్వాత జీవిత పర్యంతము ఆంధ్ర చిత్రలేఖనమునకూ, ఆంధ్ర వాఙ్మయమునకూ, బాపిరాజుగారు చేసిన అపారసేవ కంతటికీ అతని బందరు కళాశాల జీవితమే ప్రాతిపదికలు ఏర్పరచినట్లు మనం అనుకొనవచ్చును.

అసలు బాపిరాజుగారికి చిత్రలేఖనమునందునూ వాఙ్మయమునందునూ, అభిరుచులు బాల్యమునందే ఏర్పడినమాట వాస్తవము. ఈయనగారు



బాపిరాజు

కాలేజీలో చదువుకొనుచున్నప్పుడు కూడ కూర్లేదొరగారు ఈయనగారి అభిరుచులను గుర్తించి ఎంతో ప్రోత్సాహముకూడ నిచ్చిరి. కాని, ఈతవిలో నిర్దిష్టమయి, నిద్రించుచున్న విప్లవాగ్నిని గాంధిగారి సహాయ నిరాకరణోద్యమము రగిలించినది. బందరు కళాశాలా జీవితము ప్రజ్వలింప చేసినది.

చిత్రకళలో వీరు ఆంధ్రమునకు చేసిన సేవ అపారము. అంతకుపూర్వము దేశమందంతటనూ అనేకమంది చిత్రకారులు పాశ్చాత్య ప్రభావమునకులోనయి రవివర్మనే అనుకరించుచుండెడివారు. 1920 వ సంవత్సరంలో ఉదయించిన నవచైతన్యము దేశములో అన్నిటికినీ వలె చిత్రకళను కూడ ఆవరించినది. పాశ్చాత్య శైలులను వదలి, ప్రాక్ శైలులను అనుకరించుటే ఇందలి ప్రథమ సోపానము. ఈ ఉద్యమము ననుసరించి నాడు బెంగాలులో అవనీంద్రనాథ్ టాగూరు నాయకత్వమున చిత్రశైలి ఒక నూత్నపద్ధతిననుసరించినది. పంజాబులో అబ్దుల్ రహమాన్ చౌకతాయిగారు ఒక నవ్యశైలికి ప్రారంభకులైనారు.

ధనుర్దాసు ప్రేయసి, ఆమె ఇష్టదైవము శ్రీరంగనాయకులు

వీణాపాణి 'శారద'

మన ఆంధ్రదంలో కూడ ఒక ప్రక్కనుంచి దామెర్ల రామారావుగారు, మరొక ప్రక్కనుంచి మన అడవి బాపిరాజుగారు రెండు విశిష్ట నూతన శైలులకు దారి తీశారు.

బాపిరాజుగారు తాను స్వయముగానే అనేకమంది యువకులకు చిత్రలేఖన విద్య గరపి ప్రోత్సహించి, చిత్రలేఖన విద్యావ్యాపకులైనారు. నాటి వరకూ మన ఆంధ్రమందు చిత్రలేఖనము డ్రాయింగుమాస్టరు వృత్తికి మాత్రమే పనికివచ్చు ఒక నీచవిద్యగానే పరిగణింపబడుచుండెడిదన్న ది అతిశయోక్తిగాని, అసత్యముగాని లేదు. చిత్రలేఖనము లలితకళలలో ఒకటని, మన ప్రాచీన భారతమునకు ప్రతిష్ఠ చేకూర్చిన విద్యలలో చిత్రలేఖనము కూడా ఒక మహావిద్యయని, ప్రతి భారతీయుడు తప్పక అభ్యసింపవలసిన ఉత్తమ విద్యలలో అదికూడ ఒకటని ఈ నవ్యభావములను ఆంధ్రములో వ్యాపక మొనర్చుటకు బాపిరాజుగారు సల్పిన కృషి అపారము. నేడు ఆంధ్రమందు చిత్రలేఖనమునకున్న గౌరవమునకు ముఖ్యకారకులలో శ్రీ అడవి బాపిరాజుగారు ఒకరని చెప్పక తప్పదు.

శ్రీ బాపిరాజుగారు గొప్ప ప్రతిభాశాలి. ఆయనగారి ప్రజ్ఞ బహుముఖము. మహావక్తలలో కూడ చేర్చతగినవాడు శ్రీ బాపిరాజు. రాజకీయరంగమందునను, కళావేదికలపైనను, వాఙ్మయసభలయందును, ఆయనగారి ఉపన్యాసములు విద్యుత్ ప్రసారములవలె ఉండెడివి. ఇంతేగాదు, వారు కవీంద్రులు కూడ. అన్నింటిలో వలెనే నాడు కవిత్వమునందు కూడ కలిగిన నవచైతన్యమునకు బాపిరాజుగారు కూడ ఎంతో దోహద మివ్వగలిగారు. సాహితీ సమితిలో ఒక ముఖ్యసభ్యుడయి, ఎన్నో నూతన సాహితీ మార్గములకు కూడ ఈయన త్రోవలు కల్పించారు. ఆయనగారు వ్రాసిన పాటలకూ, వ్యాసములకూ, నవలలకూ లెక్కలేదు.

అయినప్పటికీఆంధ్రులహృదయములలో బాపిరాజుగారు ప్రధాన యుగ చిత్రకారుడుగనే నిలిచిపోయినారు. వీరి చిత్రములందు ఒక అనిర్వచనీయమయిన దివ్యత గోచరించును. వీరి రేఖలలోగల విన్యాస భావము, లావణ్యము, పాటవము, ఏ యితర చిత్రకారుల చిత్రములందును కావవు. వీరి చిత్రము లందలి వర్ణసంకలనము కూడ అతి సొంపుగ ఏర్పడును. వేయి ఉత్తమ చిత్రకారుల చిత్రములమధ్య కూడ లావణ్యము ననుసరించి బాపిరాజుగారి చిత్రములను గుర్తింపవీలగును.

అసలు నిజలావణ్యమూర్తి శ్రీ బాపిరాజుగారు. వారితోడి సహచరము, సంభాషణలు, పండుగలవలె నుండెడివి. అతి లలితప్రకృతి వారిది. కోమల హృదయం ఆయనసొమ్ము. అయినప్పటికి, "అడవి బాపడిపేరు ఏడలేద దింకాను, ఎడుతుంది టొరలలో పడినయపుడు" అని దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు అనవలసి వచ్చింది. అపుడు. జీవితంలో తగురీతిని ఆయనను ఆంధ్రదేశం ఆదరించలేకపోయినమాట వాస్తవం. ఇందుకు కారణం లేకపోలేదు. స్వాతంత్ర్య సమరంలో నిమగ్నమయిన ఆంధ్రదేశమునందు నాడు అసంతృప్తి ఎక్కువ. ఎంతటి మహామహుడు కూడ నాడు దేశమునకు కొరవపడియే యుండెడివాడు. కాని, వారి విషయములను నేడు తలచుకొని నపుడెల్ల వారి లలిత ప్రకృతి, అసమాన ప్రతిభ, అపార సేవలు, పెద్ద కొండలవలె మన కెదురుపుచునే యుండును. ఆంధ్రదేశం ఎన్నటికీ మరువలేని లావణ్యమూర్తి మన అడివి బాపిరాజు.

డాక్టర్ వార్డ్ అంత్యక్రియలు

లండన్, ఆగస్టు 9:— బ్రిటిష్ ప్రభుత్వాన్ని గిజగిజలాడించిన ప్రొఫ్యూమో ఉదంతంలో ప్రముఖ పాత్రధారుడు డాక్టర్ స్టీఫెన్‌వార్డ్ అంత్యక్రియలు నేడు ఇక్కడ అతి నిరాడంబరంగా జరుపబడినవి.

దీనికి ముందు శవపరీక్ష జరిపి డాక్టర్‌వార్డ్ ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లుగా జ్యూరీ నిర్ణయించింది.

డాక్టర్ వార్డ్ చనిపోయిన సెయింట్ స్టీఫెన్స్ ఆసుపత్రి ఆవరణంలో అంత్యక్రియలు జరుపబడ్డాయి.

బంధువులు మాత్రం హాజరైనారు. సమాధిపై పుష్పగుచ్ఛాలేవీ ఉంచబడలేదు.

బ్రిటిష్‌ప్రజలనుఅలజడిలో ముంచెత్తిన సంఘటన

ప్రొఫ్యూమో ఉదంతంపై మాక్మిలన్ ప్రకటన

హెల్సింకీ, ఆగస్టు 9:— మాజీ యుద్ధమంత్రి జాన్ ప్రొఫ్యూమో ఉదంతం బ్రిటిష్ ప్రజలలో తీవ్రమైన అలజడి, ఆందోళన కలిగించిందని, పౌర జీవితంలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడానికి మేము సాగించే ప్రయత్నాలను అది ఒక విదర్శన మని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

జాన్ ప్రొఫ్యూమోను గురించి ఫిన్లాండ్ విలేఖరి ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ, ప్రొఫ్యూమో ఉదంతం బ్రిటిష్ ప్రజ లందర్నీ దిగ్భ్రాంతుల్ని చేసిందని శ్రీ మాక్మిలన్ అన్నారు.

ఇటువంటి సంఘటన జరుగడం అత్యంత విచారకరం. ప్రత్యేకించి సహచరుడుగా ఉంటున్న ఒక వ్యక్తి తనతోటివారికి నిజాన్ని చెప్పకుండా దాచివెయ్యడం అనే దోషానికి పాల్పడ్డం నాకు ఎంతో బాధ కలిగించింది '' అని అన్నారు శ్రీ మాక్మిలన్.

వచ్చే ఎన్నికలలో కన్సర్వేటివ్‌పార్టీకి తిరిగి తామే నాయకత్వం వహించగలమని భావిస్తున్నారా అని ఒక అమెరికన్ విలేఖరి ప్రశ్నించగా, శ్రీమాక్మిలన్ ఇలా అన్నారు:

''అటువంటి ప్రశ్న అడగటం భావ్యమని, నేను అనుకోను. అయినప్పటికీ సమాధానం చెపుతున్నాను. అధికారానికి అంటిపెట్టుకోవాలన్న ఉద్దేశం నాకు లేదు. నా దేశానికి నా పార్టీకి ఏది శ్రేయస్కరమో అది చేస్తాను.''

కృశ్చేవ్‌తో రస్క్ సమావేశం

మాస్కో, ఆగస్టు 10:— అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ శ్రీ కృశ్చేవ్‌ను నల్ల సముద్రప్రాంతంలోని ఒక భవనంలో నిన్న సందర్శించారని టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

వ్యవసాయ కార్మికులకు 50 వేల ఎకరాలభూమి

కేటాయించాలని మద్రాసు ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సూచన

మద్రాసు ఆగస్టు 10:—

మద్రాసురాష్ట్రంలో భూమిలేని పదివేల వ్యవసాయకార్మిక కుటుంబాలకు యాభై వేల యకరాల బంజరు భూములను పంచిపెట్టడానికి ఉద్దేశించిన ఒక పథకాన్ని కేంద్రప్రభుత్వం మద్రాసు రాష్ట్రప్రభుత్వానికి సూచించింది.

ఈ పధకాన్ని అమలు పరిచే విషయంలో త్వరలో ఒక నిర్ణయం చేయబడుతుందని రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ వి. రామయ్య నేడు తెలియజేశారు.

సిటిసాను ప్రాజెక్టులవల్ల లాభం కలిగేవారే బోదెలను త్రవ్వుకోవాలని బిల్లు ప్రవేశపెట్టవలసినదిగా కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు.

'చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సర్వసన్నాహాలు చేయాలి'

ఉపరాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 10:— సరిహద్దులలో చైనా సైన్యాలను సమీకరిస్తుండగా రాజకీయవేత్తలు వివాదాలకు తలపడి, ఒకరి నొకరు పడగొట్టడానికి ప్రయత్నిస్తుండడం విషాదకరమని ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నిన్న ఇక్కడ వక్కాణించారు.

పంజాబ్ ఐక్య కమిటీ ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో ఆయన ప్రసంగించారు:

''చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సర్వసన్నాహాలు చేయడం నేడు మన ప్రధాన కర్తవ్యం. స్వల్ప విషయాలతో కాలం వృధాపుచ్చడం మంచిది కాదు. చైనా ప్రమాదం శాశ్వతంగా ఉంటుంది. ఈ ప్రమాదాన్ని దేశం దృఢసంకల్పంతో ఎదుర్కొనడానికి సమాయత్తమవాలి. చైనా బలీయమైన శత్రువు. దేశమంతా ఒకేఒక వ్యక్తిగా వ్యవహరించి అప్రమత్తులమై ఉండాలి'' అని ఉపరాష్ట్రపతి హెచ్చరించారు.

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ ఖైరాన్ కూడా సమావేశంలో ప్రసంగించారు. నెహ్రూ విధానాలు దేశానికి తూచినటుల సరిపోగలవన్నారు.

ఇండియాకు కెనడా కొత్త సహాయ కార్యక్రమం

రూపొందుతున్నట్లు వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 10:— అమెరికన్ ఆహార సహాయ కార్యక్రమాలవంటి ఒక కొత్త ఆహార సహాయ కార్యక్రమాన్ని కెనేడియన్ ప్రభుత్వం తలపెట్టింది.

అమెరికాలో గోధుమపంట విపరీతంగా పండినందున ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తలపెట్టింది. ఈ పంటవలన రైతులకు చేతినిండా డబ్బువస్తుంది. అదిగాక పెద్ద మొత్తంలో గోధుమలు మిగిలిపోయాయి. వీటిని ఎలా విడుదల చెయాలనే పెద్ద సమస్య ఎదురైనది.

సాలీనా వాలుగుకోట్ల డాలర్ల సహాయ కార్యక్రమాన్ని కెనేడియన్‌ఉద్యోగులు ఇప్పుడు రూపొందిస్తున్నారని నిన్న ఇక్కడికి వచ్చినవార్తలరీత్యా తెలుస్తున్నది. ఈ కొత్త కార్యక్రమంద్వారా ఇండియాకు హెచ్చుగా మేలు జరుగుతుంది.

కెనేడియన్ సహాయ కార్యక్రమం వివరాలు ఇంకా నిర్ణయింపబడలేదు. గోధుమ ధరను రూపాయిలలో చెల్లిస్తే అంగీకరిస్తారో లేదో తేల్చవలసి ఉంది. గోధుమలను పంచే యంత్రాంగాన్ని కూడా ఇక ఏర్పాటు చేయవలసి ఉంది.

కార్పొరేషన్‌లో పనిచేసే ప్రభుత్వోద్యోగుల జీతాలు

ప్రభుత్వానికి కార్పొరేషన్ విజ్ఞాపన

హైదరాబాద్, ఆగస్టు 10:— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాల క్రింద కార్పొరేషన్ ఆదాయంలో పన్నెండున్నరశాతం రాష్ట్రప్రభుత్వానికి కార్పొరేషన్ చెల్లిస్తున్నదనీ, ప్రభుత్వం కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు చెల్లిస్తున్న మొత్తంకంటె ప్రభుత్వానికి కార్పొరేషన్ చెల్లిస్తున్న మొత్తం హెచ్చనీ, ఎంత మొత్తం చెల్లిస్తూ ఉంటే అంతమొత్తమే కార్పొరేషన్ ఆదాయం నుంచి తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కార్పొరేషన్ అభ్యర్థిస్తున్నదనీ శ్రీమతి కుముదినీదేవి నేడు ఆంధ్రపత్రిక విలేఖరికి తెలియజేశారు.

ప్రభుత్వం ఈ ప్రతిపాదనను అంగీకరిస్తుందనే ఆశాభావాన్ని ఆమె ప్రకటించారు. తద్వారా కార్పొరేషన్ కనీసం మూడుశాతం మిగుల్చుకో గలదని చెప్పారు.

నగరం మధ్యలో కార్పొరేషన్ భవనాలకు స్థలాన్ని సంపాదించడం మరొక ముఖ్య ప్రాజెక్టు అనీ, రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి స్థలం మంజూరు చేయడానికి అంగీకరించారనీ, మత్స్యశాఖ డైరెక్టరు కార్యాలయానికి ఎదురుగా ఉండే స్థలాన్ని కార్పొరేషన్ కోరినదనీ మేయర్ వివరించారు.

చైనా ఏకాకితనం పట్ల శ్రీ సుందరయ్య ఆవేదన

—నెల్లూరు సభలో ప్రసంగం

నెల్లూరు, ఆగస్టు 10:— ''రష్యా, కమ్యూనిస్టు చైనాల లక్ష్యం ఒక్కటే. లక్ష్య సాధనకు అనుసరించదగు మార్గం విషయమై మాత్రమే వాటికి అభిప్రాయభేదం కలిగింది. అంతమాత్రంచేత భారత కమ్యూనిస్టుపార్టీలో కలుగగల మార్పేమీ లేదు'' అని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య మొన్నసాయంకాల మిక్కడచెప్పారు.

నెల్లూరు పట్టణ కమ్యూనిస్టుపార్టీ యాజమాన్యాన జరిగిన సన్మాన సభలో శ్రీ సుందరయ్య ఉపన్యసిస్తూ పైని పేర్కొన్న అభిప్రాయం ప్రకటించారు. ఆయన యింకా ఇలా చెప్పారు :

''చైనా జనాభా విస్తారం. దాని సహజ సంపద అపారం. కనుక అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో తన్ను రష్యాతో సమానంగా పరిగణించాలని చైనా కోరుకొనడం సహజం. కాని, చైనాను తనతో సమానంగా చూడక తన ఉపగ్రహంగానే రష్యా పరిగణిస్తున్నది.

''అణ్వస్త్ర నిషేధం విషయంలోగాని, విదేశాంగ విధానంలోగాని రష్యా చైనాను తన అంతర్యంలోకి ఏల తీసుకోలేదో నాకర్థం కావడం లేదు. అంతంతమాత్రంగానే వున్న ఆర్థిక స్తోమతతో చుట్టూవున్న శత్రువులనుంచి తన్ను తాను కాపాడుకోడానికి రక్షణ బలాన్ని పెంపొందించుకొంటున్న చైనాను దాని కర్మానికే రష్యా విడిచిపెట్టడం ఏమి సబబో తెలియడం లేదు.

''అయితే, రష్యా, చైనాల విభేదాలవల్ల భారత కమ్యూనిస్టుపార్టీలో కలుగవలసిన మార్పే మీలేదు. భూస్వామ్య, పెట్టుబడిదారీ ఆధిపత్యాన్ని తొలగించడంలో మనపాత్ర మనం నిర్వహించవలసి వుంది. అశేష ప్రజాబలంతో మనపార్టీని శక్తి సంభరితం చేసుకోగలం. డిటెన్షన్‌లకు బెదిరిపోయేవారము కాము, మనము. మనకు దేశభక్తి కలదనిముఖ్యమంత్రి దగ్గరనుంచి సర్టిఫికెట్లు తీసుకోడానికి మనం సిద్ధపడటాలము.''

శ్రీ సుందరయ్య భావాలను బలపరుస్తూ పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య ప్రసంగించారు. (మ. వి.)

పాక్ సరిహద్దుల వద్ద భారత సేనల కేంద్రీకరణజరుగలేదు

ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 9:— పాకిస్తాన్ సరిహద్దుల పొడవున భారతసేనల కేంద్రీకరణ జరిగినట్లు పాకిస్తాన్ పత్రికలు సాగిస్తున్న ప్రచారంలో 'ఎంతమాత్రం' నిజం లేదని విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి నేడు ప్రకటించారు.

విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఇండియాపై చైనా దాడి లనంతరం, భారత సైన్యంలో ఎక్కువ భాగాన్ని సరిహద్దుల రక్షణకు కేటాయించబడిందని చైనీస్ ప్రమాదాన్ని ఎదుర్కొనుటకై పాకిస్తాన్ సరిహద్దులనుండి ఎక్కువ సైన్యాన్ని తరలించినట్లు ప్రకటించామని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

కోసీనదికి వరదలు

ప్రాజెక్టు సమీపంలో ప్రమాదపరిస్థితి

పాట్నా, ఆగస్టు 9:— కోసీనది ప్రాజెక్టుకు 15 మైళ్ల దూరంలో నేపాల్‌లోని దాల్వాపద్ద పశ్చిమం వైపువున్న గట్లు తెగిపోయే ప్రమాదం ఏర్పడిందని ఇక్కడకు చేరిన వార్తవల్ల తెలుస్తున్నది. దాల్వాపద్ద నది గట్లకు గండిపడే పక్షంలో 300 నుండి 400 వరకువున్న పల్లెభాగం పూర్తిగా జలమయం కాగల ప్రమాదం వుంది. కోసీ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్, ప్రాజెక్టు అధికారి పరిస్థితిని ఎప్పటి కప్పుడు పరిశీలిస్తున్నారు. దాల్వాపద్ద కోసీనది ప్రవాహానికి, గట్లకు వున్న దూరం 10 అడుగులు మాత్రమే అని, ఏక్షణంలో నయినా వరదనీరు విజృంభించి గట్లను తెంచివేయవచ్చునని తెలుస్తున్నది

మద్రాసు, ఆగస్టు 10:— రాష్ట్ర ప్రభుత్వము తీసుకున్న కఠినచర్యల ఫలితంగా అక్రమంగా ఇప్పుడు చక్కెర అమ్మే వీలుండదని నేడు మద్రాసు అసెంబ్లీలో వ్యవసాయమంత్రి శ్రీ కక్కన్ తెలియజేశారు.

ఇండియా, పాకిస్తాన్‌లకు అమెరికా సహాయం

తిరిగి కాశ్మీర్ ప్రస్తావన

వాషింగ్టన్ ఆగస్టు 10:—

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై జరిగేకృషిలో ఎట్టివిధమైన అభివృద్ధి కానరాకపోయిన పక్షంలో ఇండియా, పాకిస్తానులకు అమెరికా అందచేసే సహాయాన్ని తగ్గించవలసినదిగా సిఫార్సుచెయ్యడానికి తాము వెనుకాడమని ప్రజాప్రతినిధులసభ విదేశవ్యవహారాలసంఘం నిన్న స్పష్టం చేసింది.

1963—64 సంవత్సరములో విదేశసహాయ కార్యక్రమానికి 4,100 మిలియనుల డాలర్ల సొమ్మును వెచ్చించడానికి అధికారరీత్యా ప్రజాప్రతినిధిసభ ఆమోదాన్ని సిఫార్సుచేస్తూ సమర్పించినఒక నివేదికలో ఈ సంఘం ఈవిషయాన్ని స్పష్టం చేసింది.

దీపాలంకరణ లేకుండా స్వాతంత్ర్య దినోత్సవం

రాష్ట్రప్రభుత్వాలకు హోంశాఖ ఆదేశం

ఢిల్లీ, ఆగస్టు 10:— ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ భవనాలను విద్యుద్దీపాలతో అలంకరించే పద్ధతిని ఈసారి విరమించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర హోంశాఖ సూచించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

దేశంలో నేటి పరిస్థితి

జనసంఘం సమీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 10:— ఉత్తర సరిహద్దులలో చైనా సేనల సమీకరణదృష్ట్యా, పాకిస్తాన్ నూతన పోకడల దృష్ట్యా దేశంలో ఏర్పడిన పరిస్థితిని అఖిలభారత జనసంఘకార్యవర్గం నిన్న సమీక్షించింది.

ఈసమావేశం రెండు రోజులపాటు సాగుతుంది.

రేడియో

సోమవారం – ఆగస్టు 12
శక 1885 శ్రావణ 21

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తి రంజని, గోపికా గీతాలు (సంస్కృత భాగవతం నుండి) 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రసన్నాంతకం, 7—20 ఎ. ఎం. మాణిక్యశర్మ వీణ, 8—15 రాగిరి సంగీత రూపకం, (క్షేత్రయ త్రిశత వార్షికోత్సవం పురస్కరించుకొని) రచన : దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి. మధ్యాహ్నము : 11—30 ధర్మసంస్థాపనార్థాయ నాటిక, 1—00 ఎస్.ఎ. మహదేకర్ : జయాల్, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 విజయవిపంచి కదంబ కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 భ్యాసి గీత్, 9—30 హైదరాబాద్ బి వలె,

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నం : 11—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణసూచన, ఎ. ఎం. మాణిక్యశర్మ, వీణ, సాయంత్రము : 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—25 విరామసంగీతం 10—00 ప్రకటించబడును.

విజయవాడ – 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00తె.వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం, కదంబ కార్యక్రమము, 7—30 తరంగములు , అష్టపదులు, బృందగానం, మధ్యాహ్నము : 12—30 కార్మికుల కార్యక్రమము, మన కర్తవ్యము చర్చ, 1—00 రామవరపు సుబ్బారావు : వీణ, 1—30 ఫిల్ముసంగీతం, 1—50 తె. వా., 2—00 లాలి శ్రీ కృష్ణయ్య సంగీత రూపకం, 2—30 స్వర తరంగిణి సంగీత మాగజైన్ కార్యక్రమము, క్షేత్రయ్యపై సమర్పణ, సత్య, సంపాదకీయం, క్షేత్రయ్య పదాలు, ప్రసంగం, సంగీత రచనగా పదములు ప్రసంగం, పదాభినయం, క్షేత్రయ్య పదాలు కూచిపూడి శైలిలో ప్రసంగం, సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, అభిమన్యుని పద్మవ్యూహ ప్రవేశము, పురాణ కాలక్షేపం, వేలూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, వ్యవసాయములో పురోగమనం ప్రసంగము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 మువ్వగోపాల సంగీత రూపకము, రచన కాటూరి వెంకటేశ్వరరావు, 8—40 టి. బృంద, టి. ముక్త, పదములు, 10—00 భక్తిరంజని.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం : 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవము, రంగ రామానుజ అయ్యంగార్ : వీణ (క్షేత్రయ్య పదాలు), 8—00 మధురగీతం, మధ్యాహ్నము: 1—30 గానమంజరి,సాయంత్రం 5—30 క్షేత్రయ్య త్రిశతవార్షికోత్సవములు, రంగ రామానుజ అయ్యంగార్ : వీణ (క్షేత్రయ్య పదాలు), 8—00 తరంగాలు, 8—40 వాద్య సంగీతం, 9—00 కదంబం, 9—15 దేశభక్తి పాటలు, 10—00 ప్రకటించబడును.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం : 6—45 మద్రాసు ఎ వలె, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నము 12—30 మద్రాసు ఎ వలె, 1—00 కదంబం 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము : 6—35 అష్టపదులు జి. వైదేహి, 7—00 తె. వా., 7—15 సంగీతమాల,7—30 తాళవాద్య కచ్చేరి, నిలయ విద్వాంసులు, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 ఆర్. శకుంతల 9—30 తెలియనిది నాటిక, రచన శ్రీ జి. మారుతిరావు, 9—45 రసమయి, (విజయవాడనుండి రిలే), 10—00 భక్తిరంజని (విజయవాడనుంచి రిలే).

ఇండియాకు నేపాల్ రాజు ప్రయాణం

ఖాట్మండూ, ఆగస్టు 10:— భారతదేశంలో వారంరోజులగడపడానికై నేపాల్‌రాజు మహేంద్ర ఆగస్టు 27 న బయలుదేరగలరని తెలుస్తున్నది. అమర్‌నాథ్ దేవాలయాన్ని దర్శించడంతోపాటు కాశ్మీర్‌లో ఆయన కొన్నాళ్ళపాటు వుండగలరని తెలుస్తున్నది.

కాశ్మీరులోమహేంద్రరాజు గౌరవార్థం శ్రీనగర్‌లో ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ సర్దార్ రియాజల్, శ్రీ కరణ్‌సింగ్ విందు చేస్తారు. మహేంద్రరాజు గుల్మార్గ్‌నుకూడా దర్శిస్తారు.

నవంబరులో నేపాల్‌కు రాష్ట్రపతి పయనం

ఖాట్మండూ,ఆగస్టు10:—నవంబరుమొదటివారంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేపాల్‌ను దర్శిస్తారని తెలుస్తున్నది.

రాష్ట్రపతి పర్యటన కార్యక్రమం వివరాలు యింతవరకు వెల్లడి కాలేదు. కాని, ఆయన నేపాల్‌లో నాలుగు రోజులపాటు వుండగలరని తెలుస్తున్నది.

నల్గొండజిల్లాలో గ్రామీణ వలంటీర్‌దళాల పథకం

650 గ్రామ పంచాయతీలలో అమలు

హైదరాబాద్, ఆగస్టు10:— ఉత్పత్తిని అభివృద్ధిపరచడానికి, గ్రామీణ రక్షణ, మూకుమ్మడి విద్యా కార్యక్రమాలు కొనసాగించడానికి ఉద్దేశించబడిన గ్రామీణ వలంటీర్ దళాల పథకం నల్గొండ జిల్లాలోని 650 గ్రామ పంచాయతీలలో ప్రవేశపెట్టడం జరిగింది.

వలంటీర్ దళాలలోను, రక్షణ లేబర్ బ్యాంకులలోను ఇంతవరకు సుమారు 29,727 మంది చేరారు. దాదాపు 700 మంది దళపతులకు శిక్షణ ఇవ్వబడింది.

ఆంధ్రప్రభ కళాసాహిత్య విజ్ఞాన వేదిక

భాషాసౌందర్యంలో, గానమాధుర్యంలో రసపోషణలో, అర్థసంపదలో క్షేత్రయ్య పదాలకే అగ్రతాంబూలం

కృష్ణాజిల్లాలో కూచిపూడి అనే గ్రామానికి సమీపంలో మొవ్వ అనే చిన్నపల్లె ఉంది. పదకవితాపితామహుడు క్షేత్రయ్య యీ పల్లెలో జన్మించినట్లు చరిత్ర ప్రసిద్ధి. ఇతడు 17 వ శతాబ్దంనాటివాడు. క్షేత్రయ్యకు వరదయ్య అని చిన్ననాటిపేరు. మొవ్వపురిలో నెలకొనియున్న మువ్వ గోపాలస్వామి అనుగ్రహముచే క్షేత్రయ్య మహానాయకుడై శృంగారపదకవిత్వము చేస్తూ తంజావూరు విజయరాఘవ నాయకుని కొలువులోనూ, మధుర గోలకొండ ప్రభువుల దర్బారులోనూ మువ్వగోపాలాంకితముగ అద్భుతమైన పదాలు రచించి, గానముచేసి అద్వితీయమైన గౌరవము పొందాడు. పైడాల క్షేత్రయ్య తర్వాత సారంగపాణి, బొల్లవరం వారు మొదలైన ప్రసిద్ధ వాగ్గేయకారులు ఎక్కువ పదాలు రచించారు. వీటన్నిటిలోనూ రసపోషణమున, అర్థసంపదయందు, భాషా సౌందర్యమున, గానమాధుర్యములోనూ క్షేత్రయ్య పదాలకే అగ్రస్థానం. క్షేత్రయ్య పదాలలో శృంగారరసమే తాండవిస్తుంది. ఇతడు రసప్రకరణం, శృంగారశాస్త్రం జీర్ణించుకున్న కవిశ్వరుడు, గాయకశిఖామణి. శృంగారరసం క్షేత్రయ్య పదాలలో వలె ఇతరకావ్యాలలో పోషించబడలేదనుట అతిశయోక్తిగాదు. నాయికా నాయక భేదాలూ, వివిధావస్థలూ, వివిధ విభావానుభావ వ్యభిచారి భేదాలూ అన్నింటికీ లక్ష్యాలు క్షేత్రయ్య పదాలలో కనపడతాయి.

ఆలయంలోని వేణుగోపాలస్వామి దివ్యసుందర విగ్రహం

గురుమూర్తిశాస్త్రి గీతం, వీణకుప్పయ్య వర్ణం, త్యాగయ్య కృతి, ధర్మపురి సుబ్బారాయ జావళి, క్షేత్రయ్య పదం కర్ణాటకసంగీతానికి స్వరూపము నిచ్చిన మేటికల్పనలు. క్షేత్రయ్య యీ వాగ్గేయకారులందరికంటె పూర్వుడయ్యు గేయరచనలో మహోన్నతమైన స్థాయికి చెందిన పదాలు రచించడం చాల ఆశ్చర్యకరం.

క్షేత్రయ్యకు పూర్వం అన్నమయ్య, పురందరదాసు పదాలను రచించి గానం చేసిన మహాభక్తులు. కాని నేటికాలమున వారిపదములేవీ ప్రచారములో లేవు. పదములసాహిత్యములు మాత్రం లభ్యమై ఇటీవల అచ్చువేయబడినవి. వారు పాడిన సంగీత సామగ్రి మాత్రము మాయమైపోయింది.

క్షేత్రయ్య లక్షణసమ్మతమైన భాష రానివాడు కాదు. దీర్ఘసంస్కృత సమాసాలు క్లిష్టమైన తత్సమపదాలు విడిచిపెట్టి చెవికింపైన వాడుకపదాలు సర్వజనసామాన్యముగా అర్థమయే రీతిని సందర్భశుద్ధితో ప్రయోగించి భాషను స్వతంత్రంగా ఉపయోగించాడు. ఇతను వాడిన తెనుగుభాషకు జానుతెనుగు అని పేరు. కొన్ని శబ్దాలకు క్షేత్రయ్య ఉద్దేశించిన అర్థాలు ఇతరులెవ్వరూ వాడినట్లు కనపడదు. కోరిక అనే అర్థంతో ఎన్నిక అనేమాట, నఖక్షతములకు విదియచందురులూ, చందురు పిల్లలూ అనే మాటలు, చేయిచేయి పట్టుకుని గుంటలాడుటకు చేపట్టు అనేమాట ఇందు కుదాహరణములు.

ఈతడు తన పదాలలో వాడిన ఛలోక్తులెన్నో ఉన్నాయి. 'తోటకూరదొంగవలె తొలగిపోయేవాడవు, బావిలోనీరు వెల్లువ పొయ్యీనటువే, వెన్నెలచీకటి ఎవ్వరికైలేదా? చెప్పవంటిమనసు రాయిజేసుకొన్నాడు, సముఖాన రాయబారములేలే, యిత్తడిసొమ్ము లెచ్చైన బంగారమౌనె, పామాడి జోగివలె పోయె నా బ్రతుకు' ఇట్లాంటి వెన్నో ఉన్నాయి.

క్షేత్రయ్య శృంగారశాస్త్రమునకూ, ఆంధ్ర వాఙ్మయమునకూ కంటె సంగీత శాస్త్రమునకు చేసిన సేవ చాల ఎక్కువని నా అభిప్రాయం. నాలుగువేలకుపైగా అనుపమాన ప్రతిభతో అద్భుతమైన పదాలురచించి గానంచేసి శ్రోతలను ముగ్ధులనుచేశాడు. ముఖ్యంగా రక్తిరాగములలోనే కల్పన చేశాడు. సప్తతాళములలోనూ మేటియనదగిన త్రిపుటతాళంలోనే చాలాపదాలు రచించాడు. సంగీతరసాన్ని సాటిలేని ప్రతిభతో ప్రకటించడానికి తగినవిళంబగతిలోనే గానం చేశాడు. పాడేటందుకు సానుకూలమైన వాడుకభాషలో సులభశైలిలో పలుకుపలుకునకు తేనె లొలికేలాగ

డాక్టర్ శ్రీపాద పినాకపాణి

పదకల్పన చేశాడు. ఇతని పదాలన్నీ అభినయం చేయుడానికి తగియుండడంవల్ల నాట్యకళకు తోలెడు సామగ్రినిచ్చి ఆ కళకు నూతన వికాసం కలిగించాడు. మరే వాగ్గేయకారునికీ ఇంత అదృష్టం పట్టలేదని నా నమ్మకం.

క్షేత్రయ్యపాడిన రాగాలు నేటికాలమున లభ్యమైన పదాలనుబట్టి చూస్తే 40 కి పైగా ఉన్నాయి. అందు రక్తిరాగములే ఎక్కువ. రక్తిరాగము అనగా ద్రాక్షాపాకమువలె వినువారి వీనులకు విందుగ పోకి క్షణంలోనే మనసు నాకర్షింపగలిగిన జీవరాగములు. చర్వితచర్వణముగా ఎంతసేపు ఆలాపనచేసినా వరే రాగభావం అనుక్షణమూ స్ఫురిస్తూ రక్తిపుట్టి స్థాయి ఈ రాగాలు.

శహన, ముఖారి, సావేరి, కేదారగౌళ, మోహన, ఆనందభైరవి, పున్నాగవరాళి, వాదనామక్రియ, సురటి, అఠాణా మొదలైనవి రక్తిరాగాలు. మేళకర్తరాగములలో కూడ రక్తిప్రధానములైన కల్యాణి, తోడి, పంతువరాళి, శంకరాభరణం మొదలైన రాగాలే ఉపయోగించాడు. రాగలక్షణం ఇతని పదాల్లో యిమిడిపోయివుంటుంది. ఏ రాగంలో పదమైనాసరే రాగభావాన్ని క్షణమాత్రమైనా విడకుండా రచించడం క్షేత్రయ్య కల్పన. రాగలక్షణమూ, రాగభావాన్ని పోషించే ప్రయోగాలు తెలుసుకోవాలంటే క్షేత్రయ్యపదాలు లక్ష్యములవలె ఉపకరిస్తాయి.

ఉదాహరణకు సురటి పదంలో రాగం ఉశేని—మందరధరుడైన—పదంలో రాగలక్షణం గమనించవచ్చు—చాలా వాతో బానలు కర్నాటక సంగీతానికి గమకం ప్రాణం వంటిది. ఒక స్వరము తక్కిన స్వరముల ఛాయతో పలకడమే గమక మనిపించుకుంటుంది. బేగడవర్ణంలో పల్లవి వినవచ్చు. రెండుస్వరాలమధ్య నున్న నాదం ఉపయోగిస్తూ స్వరాలకు అందం తెచ్చేలాగ వాడడమే గమకం. అట్లా గమకం పాడినవాడే పరిపూర్ణమైన రాగభావం స్ఫురిస్తుంది. దర్బారువర్ణం—తోడిలో— గాంధారం— నిషాదం— ధైవతం అలాగాక సప్తస్వరములనూ తమతమ స్థానములతోనే పాడిగా గమకరహితంగా పలికితే రాగభావ మూరాదు, సంప్రదాయ విరుద్ధమూ అవుతుంది.

గమకం తృప్తిగా పాడవలసివస్తే పాట వేగంగా నడవకూడదు. నెమ్మదిగా పాట నడిచినప్పుడే గమకాలు పాడడానికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ రహస్యం బాగా తెలిసి క్షేత్రయ్య చౌకకాలం — అనగా స్లోటెంపో లోనే ఎక్కువగా పదాలు రచించాడు. తాళం కూడా చౌకకాలంలో నడిపారు. కీర్తనకారులలో ముత్తుస్వామి దీక్షితులు యీ విషయం బాగుగా గుర్తెరిగినవాడు. పున్నాగవరాళిలో దీక్షితులకృతి ... ఉదాహరణ 'ఏహి అన్నపూర్ణే' నిన్ను జూచి అనే క్షేత్రయ్యపదం చూడవచ్చు. కర్నాటక సంగీత సంప్రదాయంలో గమకశుద్ధి పొందాలంటే ప్రతిగాయకుడూ క్షేత్రయ్యపదముల తగురీతిని పాఠంచేసి సాధకం చెయ్యాలి. పాటకు మందగమనం తక్కువ మాటలూ ఉన్నప్పుడే గమకాలు సమృద్ధిగా, యథోచితంగా పాడడానికి సావకాశం ఏర్పడుతుంది.

ఉదా:— పయ్యెదపై—వాదనామక్రియ పదంలో చూడండి. సప్తతాళాల్లోనూ త్రిపుట తాళానికి పొంకం, గమనసౌందర్యం ఎక్కువ. ఏడు క్రియల తాళం. మొదటి భాగంలో మూడు క్రియలూ, రెండవభాగంలో నాలుగుక్రియలూ కలిగి బేసిసంఖ్యలో ఉన్న లయబింకం, సరిసంఖ్యలో ఉన్న సులభగమనం కలిసి మొత్తం తాళానికి ఒక విధమైన బిగి వస్తుంది. లయలోని ప్రతిభ ప్రదర్శించడానికి త్రిపుటతాళం చాలా అనువైనది.



సాలంకృత వేణుగోపాలమూర్తి, క్రిందివరుసలో ఉత్సవ విగ్రహాలు

'ఉదా:— ఆదితాళంలో ముఖారిపదం అక్కర లేని—బసోసి— ఇక త్రిపుట తాళంలో అదే రాగంలో మరొక పదం వుంది.

శ్యామశాస్త్రి త్రిపుటతాళంలో చేసిన భైరవి స్వరజతి, పూరికల్యాణి, కల్యాణి, ధన్యాసి, మాయామాళవగౌళ రాగాల్లో చేసిన కృతులు ఆదితాళంలో చేసిన కృతులలో కంటె ఎక్కువ గమన సౌందర్యం కలిగి ఉంటాయి. విద్వాంసులకు నెరవు, స్వరకల్పన యీ త్రిపుటతాళపు కృతులలో పాడడమంటే మహోల్లాసంగా ఉంటుంది. సమర్థించి త్రిపుటతాళంలో మనోధర్మ సంగీతం పాడిన విద్యార్థి విద్వాంసు డగును. క్షేత్రయ్య పదములవలెనే సారంగపాణి, ఘనం సీనయ్య, బొల్లవరంవారు మొదలైన ప్రసిద్ధ వాగ్గేయకారులు రచించిన పదాలు కూడా ప్రస్తుతకాలంలో అమలులోఉన్నాయి. కర్నాటక సంగీతములో క్షేత్రయ్య పొందిన ఔన్నత్యంలో వారికి కూడా భాగముంది. క్షేత్రయ్యకుపూర్వం అన్నమయ్య పురందరదాసులు పదాలు రచించారు. కాని వారా కల్పనలలో ఉద్దేశించి ప్రకటించిన సంగీతం యీనాడు వినబడుటలేదు. ఆదెలాంటిదో మనకు తెలియదు. త్యాగరాజాది సంగీత జ్యోతుల పొడలు తెలియకుండగనే ఇంతటి మహోన్నతస్థాయికి చెందిన కర్నాటకసంగీతరచనలు కల్పించి గానం చేసినవారిలో ప్రథముడు క్షేత్రయ్యమహాశయుడేనని భావించవచ్చు.

పాట కత్యంతానుకూలమైన విళంబగతిలో సుప్రసిద్ధ రక్తిరాగములలో సప్తతాళములలోను మేటి యనదగిన త్రిపుట తాళములో, ముద్దులొలుకు తేటతెనుగు భాషలో వేలకొలది అనన్యసాధ్యములైన సంగీతరచనలు కల్పించి, కర్నాటక సంగీతపు ఔన్నత్యమును ప్రకటించిన క్షేత్రయ్య మహావిద్వాంసుని ఋణము కవి గాయక రసిక మహాజనులు ఏనాటికి తీర్చుకోగలరు?



వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహాలు (ఫోటోలు: స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఎన్. మురళీధర్)

క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవం

పదకర్తలలో సాటిలేనివాడుగా, పరమభక్తాగ్రేసరుడుగా ఖ్యాతిగాంచిన క్షేత్రజ్ఞుడు కృష్ణామండలంలోని మొవ్వ గ్రామంలో అవతరించి ఇప్పటికి మూడువందలేళ్లు. ఈ నెల 11 నుంచి 17 వరకు తెలుగు దేశం పలుతావులలో క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవాలు జరుగుతున్నవి. పై సందర్భాన్ని పురస్కరించుకుని ఈ ప్రత్యేక అనుబంధాన్ని ప్రచురిస్తున్నాము. —ఎడిటర్.

క్షేత్రస్వామి ప్రశంసా

నమ స్సద్భక్తిసంగీతక్షేత్రా యామరమూ రయే
యస్య వాచి వసన్ మువ్వగోపాలో దృశ్యతే హసన్.

యస్య గీతానులాపేన భుక్తిముక్తీచ సాధితే
వారకన్యాభి రప్యద్య తస్మై క్షేత్రాయ మే నమః.

స్వామిన్ త్వ్వచితా రసేన సిక్తా గోపాలలీలాపరా:
శృంగారాత్మికగీతికా: శ్రవణయో రన్యోక్తినిర్మోహతామ్
సంస్పృష్ట్వా నితరాం మదాత్మజలజే భృంగాయమానం హరిం
గోపీబాహులతావృతామరతరుం బధ్నం త్యహో తే కథా:।

అస్తు మాఽస్తు మమైశ్వర్యం సతతోఽరపూరకమ్
తవాత్మస్థైర్య మేకం మే ప్రయచ్ఛ క్షేత్రసద్గురో!

—శ్రీ దేవరకొండ చిన్నికృష్ణశర్మ



కృష్ణాజిల్లా కూచిపూడికి సమీపంలోని మొవ్వగ్రామంలో వెలసిన వేణుగోపాల స్వామిదేవళం. ఈ స్వామిని కీర్తించే విటరాయుడైన వరదయ్య క్షేత్రయ్యగా శాశ్వత కీర్తి నార్జించాడు

క్షేత్రయ్యగా చిరకీర్తి నార్జించిన మొవ్వ వరదయ్య

పలుకు పలుకునా తేనె లొలుకు మాటలతో— పదేపదే ప్రతిఫలించేలోకానుభవంతో—ఎంతటివారికైనా 'భళిరా' అనిపించే భావసంపదతో— ప్రేయసీ ప్రియుల హావభావాలలో దొర్లివచ్చే మడికారపు సొంపులతో —— ప్రేక్షకులను, శ్రోతలను ఉర్రూతలూగించే పదసాహిత్యానికి శ్రీకారంచుట్టిన ప్రముఖ వాగ్గేయకారుడు క్షేత్రయ్య.

'క్షేత్రయ్యపదము'లంటే పలువురికితెలియదేమో! ఈ పేరుతో పెనవేసుకొన్న పరిచయం కంటె "ఇక నేలనే ఇట్టి ఎలపు యుసుమంతైన తెలియదాయె,మువ్వా! యిది నానోముఫలము— మరచేనంటే మరువదాయె" —ఇత్యాది పదముల తోటి పరిచయం మనవారి కెక్కువంటే అతిశయోక్తి కాదు. వారి పదాల్ని కొన్నింటిన్నైనా తమ కూచిపూడివారు సాధన చేశారు. తదనుగుణంగా 'నాట్యప్రక్రియ' కూచిపూడివారితో బాటు తెనుగు

రచన: **శ్రీ వాదారి శ్రీనివాసశర్మ**

నాట వాడవాడలా ఎగబాకిపోయింది. ఇట్టి ఉత్తమోత్తమ పదసాహిత్యరీతిని వాఙ్మయసరస్వతికి కాన్కపెట్టి తెనుగునాట తనపేరును అజరామర మొనర్చుకొన్న మహనీయుడు క్షేత్రయ్య.

క్షేత్రయ్య సరససాహిత్యకవితా చతురుడు. ఉభయ భాషలయందు గాఢవైదుష్య మందిన ప్రజ్ఞాశాలి. 'క్షేత్రయ్యపదములు' చూచిన వెంటనే చప్పున స్ఫురించే సంగతి—సంస్కృతంలోను, ఇంటింటా సరసుల వ్యవహారంలో అంతర్లీనమైన పలుకుబళ్ళతో నిండిన తెలుగులోను— అతని కుండే గాఢ వైదుష్యం. సంస్కృత వాఙ్మయంలో శృంగార భావవిలసితాలైన కావ్యాలను కూలంకషంగా చదివి, లక్షణ గ్రంథములను కూడా అడగంటా ఆపోశనం పట్టిన మహనీయుడు క్షేత్రయ్య.

'దేశి సాహిత్యం' ఈ పదాలలో ప్రతిబింబించినంతగా, ఇదే కర్ణాటకబాణిలో కలగా పులగమైన దాక్షిణాత్యసంగీతంలో ప్రతిఫలించలేదేమో! తెనుగు గడ్డయందే పుట్టిన తెనుగు కవితే స్వతంత్రంగా రూపొందించబడి జానుతెనుగు నరలిని హక్కుభుక్తం చేసుకున్న ఈపద సాహిత్యం—ద్రావిడుల ప్రభావానికి లొంగి, ద్రావిడదేశంలో ప్రాణప్రతిష్ఠ చేసు కున్న సంగీతంకంటే తెనుగువారి ఆదరాభిమానాలు చూరగొన్నదేమో! కాని—

భక్తిరసామృత ప్రవాహంలో తన్మయులైన అన్నమయ్య త్యాగయ్య తీరులు వేరు: అడుగడుగునా శృంగారరసనిర్ఝరిని వెలువరించి ఒలకబోసిన క్షేత్రయ్య తీరువేరు: శ్రీ వేంకటేశ్వరుని దివ్యచరణామృతాన్ని గ్రోలి, రసతన్మయుడై మధుర ఝంకారం చేస్తూ వేలకొలది కీర్తనలు తత్పద సన్నిధిలో గానం చేశాడు అన్నమయ్య. శ్రీ రామచంద్ర దివ్యచరణారవింద ధ్యాన భజన సుధారసంచే మత్తిల్లి — సంగీతానికే అవతరించిన అవతారమూర్తిలా — వేలాది కీర్తనలు వ్రాసి శిష్యపరంపర కందించిన మహనీయుడు త్యాగయ్య. భక్తికివైరాగ్యమే ప్రధానం. అచంచల వైరాగ్య మున్నవాడు భక్తుడు నిద్రాహారాలు మాని భగవద్గుణగానంలో లీనమైపోతాడు. భక్తుడు శృంగార ప్రియుడైతే వాని భక్తిని శృంగారరసంలో ముంచెత్తి వెలువరింపచేస్తాడు. అన్నమయ్య వేంకటేశ్వరుని భక్తుడు. త్యాగయ్య శ్రీరామభక్తుడు. వారి భక్తి వైరాగ్య ప్రధానమయింది. కాని క్షేత్రయ్య భక్తిలో వైరాగ్యం ఉపసర్జన మాత్రమే. అతని భక్తి జయదేవుని భక్తిలాంటిది. అతని భక్తికి ఆలంబనం మువ్వగోపాలుడు, గోపికాంగనలు.

మొట్టమొదట పద సంప్రదాయాన్ని సంస్కృత భాషలో సృష్టించినవాడు — పద్మావతీ చరణచారణ చక్రవర్తి — జయదేవుడు. జయదేవుని 'గీత గోవింద' మనే కావ్యం ఈనాటికీ ఆసేతు హిమాచలం సాటిలేనిదిగా పేరుగాంచింది. దానినే మనం 'అష్టపదు'లంటాం. అందులో రాధాకృష్ణులు—నాయికానాయకులు— ఆలంబనం. వారి శృంగారభావాలే వర్ణనీయాలుగా రూపొందించి సద్గ్రథన చేశారు జయదేవుడు. భరతనాట్యానికి తగిన విధంగా ఎనిమిది చరణములతో ఒక్కొక్క పదాన్ని రూపొందించి, చివరిపాదంలో తన 'జయదేవ' మకుటం పెట్టేవాడు. శృంగార భావతరంగిత రమణీయ పదబంధాన్ని ప్రియురాలు, ధర్మపత్ని అయిన పద్మావతి అభినయించి చూపేసరికి హర్షోత్కర్షతో పొంగిపోయేవాడట. ప్రేక్షకులను పులకితుల చేసే భావసంపద, శ్రవణపేయమై మధుర కోమల పద విన్యాసం అష్టపదులలో నింపి మహాకవులను కూడా 'బాపురే' అనిపించేటట్టు చేశాడు జయదేవకవి. అత డన్నాడు కదా!—

"యది హరిస్మరణ సరసం మనో
యది విలాస కళాసు కుతూహలం
మధురకోమల కాన్త పదావళిం
శృణు తదా జయదేవ సరస్వతీమ్!!"

కాబట్టే విశ్వకవియైన రవీంద్రనాధ టాగోరు వంటివారు కూడ జయదేవుని పదజాలాన్ని పులికి పుచ్చుకున్నారు.

పదము లీనాడు మనకు క్రొత్తగా వచ్చింది కాదు. కావ్యాలలోను, శాసనాలలోను ఈ పదముల సంగతి మనకు వినవస్తూనే వున్నది. నన్నయ్యకు, పూర్వం మధ్యాక్కరలు, ద్విపద, త్రిపద, షట్పదుల వంటివి రచించి జనులు గానం చేసేవారట. పాల్కురికి సోమనాథునికాలంలో, అంతకు మునుపుకూడా దేశంలో ప్రచారపథంలో ఉన్న పదసాహిత్య సంపద నిలా పేర్కొన్నాడు —

"పదముల్, తుమ్మెదపదముల్, ప్రభాత
పదములు, శంకర పదముల్, నివాళి
పదములు, వాలేశు పదములు, గొబ్బి
పదములు, వెన్నెల పదములు, సంజ
వర్ణన మరి గణవర్గ పదములు
బాడుచు నాడుచు — "

శిష్యులు, శివభక్తులు పండితారాధ్యులతో గలిసి వెంటవచ్చారట. అడుగు పాటలు వస్తుండే వారిని వెంటపెట్టుకొని పండితారాధ్యుడు వెలనాటి చోడుని బొప్ప గురువుతో వాదించేందుకు బయలుదేరారట. పద సాహిత్యం తెనుగువారికి సొంతమైన సొమ్ము. స్వతంత్ర భావస్ఫూర్తితో దీనిని తెనుగువారి కందించి, భావస్వాతంత్ర్యం, భాషా స్వాతంత్ర్యం చూపించినవాడు క్షేత్రయ్య. ఈ మహనీయుడు కీర్తిశాలియై నెలకొన్నాడే కాని, యితని పుట్టుపూర్వోత్తరాలు — తక్కిన మహనీయ కవిజీవితాలవలెనే — ఇదమిత్థమని నిర్ణయించటానికి వీలులేక అయోమయమైపోయింది. ఇంతవరకు తేలిన పరిశోధనా ఫలితాన్ని శ్రీ విస్సా అప్పారావుగారు క్షేత్రయ్య పదాలలో ప్రకటించారు.

'క్షేత్రయ్య' అసలు పేరు మొవ్వ వరదయ్య. కృష్ణాజిల్లాలో ఘంటసాలకు సమీపమందు గల 'మొవ్వ పురి' ఇతని జన్మచే పావనమయింది. ఆ గ్రామంలో వేణుగోపాలస్వామి దేవళం క్షేత్రయ్య హృదయాన్ని సూరగొనింది. భక్తితన్మయుడై, గణిక ప్రేరణచే వేణుగోపాల నామాంకితముగా శృంగార పదాలు వ్రాసి భగవదంకితం చేశాడు క్షేత్రయ్య.

వరదయ్య చిన్ననాడే విద్యాభ్యాసానికి కూచిపూడి చేరాడు. కూచిపూడి మొవ్వకు చాల సమీపంలోనే వుంది. అందుచే వరదయ్య కూచిపూడికి పోయి అక్కడ ఒక విద్వాంసుని దగ్గర చేరి సంస్కృతాంధ్రము లభ్యసించాడు. అతని ప్రజ్ఞా పాటవం ఎదుట తక్కిన విద్యార్థులు వెలవెలబోయేవారు. సాహిత్య [illegible] అసాధారణ వైదుష్యం అలవడింది. అటుపు

మొవ్వగ్రామంలోనిదే శివాలయం

(మిగతా 8 వ పేజీలో)

గాంధీపథం
ప్రభాకర్జీ డైరీనుంచి

నూరు పౌన్లు

పనిచేసేవారిని ప్రోత్సహించి, ఇబ్బడిగా, ముబ్బడిగా ఫలితాన్ని సాధించడం బాపూజీకి తెలుసు.

వ్యవసాయ విభాగాన్ని చూస్తున్నంతసేపు బాజీ పైనికుడు బలవంత్‌సింగ్‌జీ ప్రార్థనానంతరం గాంధీజీని సమీపించారు. పెద్ద గుమ్మడికాయ వెంట తెచ్చారాయన.

గుమ్మడి కాయలు పండించడంలో అందె వేసిన చెయ్యి బలవంత్‌సింగ్‌జీది. మనిషి అంత బరువుగల గుమ్మడికాయల పండిస్తారాయన.

బలవంత్‌సింగ్‌జీ సమీపించగానే బాపూజీ చిరునవ్వు నవ్వుతూ ఆయనవంక ఆయనమోసి తెచ్చినగుమ్మడికాయవంక చూచారు 'ఏమిటి?' అన్నట్లు.

బలవంత్‌సింగ్‌జీ సంతృప్తి ఉట్టిపడే చూపులతో, బాపూజీ యెదుట గుమ్మడికాయదించి, "భాపూజీ, ప్రభాకర్‌జీతో దీని తూకంవేశాను. ఆయనకంటే ఇది బరువే ఉంది. ఆయనబరువు ఎనభై వాలుగుపౌనులు" అన్నారు.

బాపూజీ ప్రశాంతవదనంపై సంతోష రేఖలు పొడసూపినవి. "నూరుపౌన్లు పూర్తి చెయ్యాలి" అంటూ ముసి ముసినవ్వుతూ వెళ్లిపోయా రాయన.

అనంతరాంజీ

అనంతరాంజీకి పూర్తిగా స్వస్థత చిక్కలేదు. అప్పు డప్పుడు అదిబైటపడుతూఉండేది. నాలుగునెల్లకు, ఐదునెల్లకొకసారి అలా జరుగుతూ ఉండేది. అది ఏవేళవస్తుందో, ఏచోట వస్తుందో ఎవరికీ తెలియదు. మొత్తంమీద అది నేనున్నానుసుమా అని ఒకసారి తలెత్తి పెట్టి అందరికీ కనిపించి పోతుంది.దానిపేరే ఉన్మాదం.

ఒకనాడు ప్రార్థనకు అందరూ కూర్చున్నారు., బాపూజీకూడా ఉన్నారు. గాంధీజీ 'ప్రార్థన' అని ప్రకటించటంతో ఆశ్రమ ప్రార్థన ఆరంభమవుతుంది. ఆయన ఆ ప్రకటన చేయగానే "కనూగాంధీగాని,ప్రభాకర్‌జీగాని ప్రార్థన ఆరంభిస్తారు. ఆరోజులలో వీరిద్దరిలో ఎవరో ఒకరు ప్రార్థనను నడుపుతూ ఉండేవారు. ఆనాడు గాంధీజీ, 'ప్రార్థన' అని ప్రకటించగానే, అనంతరాంజీలేచి చెయ్యెత్తి, "ఆగండి" అన్నాడు. అందరూ నివ్వెరపోయి అతని వంకచూచారు.

"ఇంత చిన్న విషయం కూడా మీరు తెలుసుకోలేక పోతున్నారు. బారులు తీర్చి ప్రార్థనకు కూర్చున్నారు కదా? అలాగ మీ చెప్పులు కూడా వరుసగా ఎందుకు పెట్టలేదు. ? చిందరవందరగా ఎందుకలాపారవేసి వచ్చారు?వెళ్ళండి, చెప్పులు చక్కగా సర్ది తిప్పి కూర్చోండి.ఇంత నిర్లక్ష్యపు మనుషుల ప్రార్థనను భగవంతుడు కూడాఆలకించడు. లేవండి" అంటూ ఉపన్యసించాడు.

సాధారణంగా బాపూజీని సందర్శించగోరేవాళందరూ ప్రార్థన సమావేశానికి హాజరవుతారు. అక్కడ ఏ తొందర లేకుండా తనివితీరా ఆయనను చూచే వీలుంటుంది. ఆశ్రమ వాసులైతే నేమి, సందర్శనార్థం వచ్చినవారైతేనేమి దాదాపు వెయ్యిమంది నాటి సమావేశంలో ఉన్నారు. అందరూ ఆశ్చర్య చకితులై చూస్తున్నారు. ఇదేమిటో తెలియక. బాపూజీకి, ప్రభాకర్‌జీకి, మరి కొందరు ఆశ్రమ వాసులకు మాత్రం తెలుసును అనంతరాంజీని పట్టి వేధిస్తున్న జాడ్య మేమిటో.

"అనంతరాంజీ, ఇక్కడకువచ్చి కూర్చోండి" అంటూ అనునయంగా పిలిచారు ప్రభాకర్‌జీ. అనంతరాంజీ పిడుగువంటి సమాధానమిచ్చాడు "నేను రాను, వీతంబురా తన్‌బురా" అన్నాడ. ఉన్నచోటినుంచి కాలు కదపకుండా. 'తన్‌బురా' అంటే 'తనువు చెడుది' అనికదా అర్థం? ఈ మాటఅని ఆగక, "ఓం, ఓం' అంటూ కేకలు వేస్తూ, అక్కడ అందరి వడుమ గంతులువేయసాగాడు.

బాపూజీ లేచారు, అనంతరాంజీ వద్దకు నడిచారు. అతడి చేయి పట్టుకొని, తీసుకు వచ్చారు. తన ప్రక్కనే కూర్చోబెట్టుకున్నారు. అనంతరాంజీ అప్పటికి శాంతించాడు, మంత్రము గ్ధుని వలె. ప్రార్థన మరే విఘ్నం లేకుండా జరిగిపోయింది. అనంతరాంజీని వెంట బెట్టుకొని బాపూజీ వెళ్లారు. అతని ఉద్రేకము ఉపశమింపజేయటానికి ఏవేవో కబుర్లు చెప్పారు. కాని, ప్రయోజనం లేకపోయింది. అతని ఉన్మాదం తీవ్రమైంది.

"ఇతడికి ఉన్మాదమైతే ఉందిగాని, చెప్పేవన్నీ నీతి మాటలే!" అంటూ నవ్వారు బాపూజీ. ఆ ఒక్కసారే కాదు, అనంతరాంజీకి ఆ వ్యాధి తిరగబెట్టినప్పుడల్లా, బాపూజీ ఈ మాటే అంటూండేవారు.

ఈ విధంగా విచ్చి రెచ్చిపోయిన తర్వాత, ఈయనను ఆస్పత్రిలో చేర్పించాలా లేదా అనే మీమాంస ఆశ్రమ వాసులలో బయలు దేరింది. అది బాపూజీదాకా ప్రాకింది. బాపూజీ ఆశ్రమ వాసులతో అన్నారు. "పంపటంలో దోషముంటుందని నాకనిపించటం లేదు. అక్కడ కూడా ఉండేది ఈయన మిత్రులే కదా? అయితే ఆలన, పాలనలలో తేడా ఉండవచ్చును. రోజు ఒక మనిషిచేత అన్నం పంపటం, అతని సుఖ దుఃఖాలు కనుక్కు రావటం మంచిది."

బాపూజీ చెప్పిన ప్రకారమే జరిపారు.

వారం రోజులలో అనంతరాంజీకి వ్యాధి కుదిరి ఆశ్రమానికి తిరిగి వచ్చారు.

ఉప్పు; సోడా

బాపూజీవద్ద ఉప్పు సీసాఒకటి, తినేసోడా సీసా ఒకటి ఎప్పుడూ ఉంటాయి. రెండు సీసాల్లోనూ రెండు చిన్న చెంచాలుంటాయి. భోజన సమయంలో కొంచెం ఉప్పు, కొంచెం సోడా కూరలలో వేసుకొని, కొయ్య గరిటెతో కలుపుకొని తింటారు. ఏ సీసాలోని చెంచాతో ఆ సీసాలోని పదార్థం వడ్డించుకుంటారు. మళ్ళీ ఎందులో చెంచా అందులోనే ఉంచుతారు.

వడ్డించుకునే టప్పుడు బాపూజీ చేతులు వణకుతుంటాయి. రోజూ ఇదంతా చూస్తూ ఉండే ప్రభాకర్‌జీ, బాపూజీకి ఈ శ్రమతప్పించట మెలాగని యోచించారు. ఒకనాడు బాపూజీ ఉప్పువడ్డించుకోబోతుండగా తాను ముందుకు వచ్చి, ఉప్పుసీసా మూత తీసి క్రింద పెట్టి, కొంచెం ఉప్పువడ్డించారు. వెంటనే సోడా సీసా మూత తీసి క్రింద పెట్టికొంచెం సోడా వడ్డించ బోయారు.

"నై, నై, నై" అంటూ చేయి అడ్డం పెట్టారు బాపూజీ. ప్రభాకర్‌జీ చేతిలోని, సోడా చెంచాతో అలాగే ఆగిపోయారు.

"అది తప్పు" అన్నారు బాపూజీ.

"ఇందులో ఏముంది? ఉప్పులో చెంచా సోడాలోవాడితే ఏముంది?" అన్నారు ప్రభాకర్‌జీ తికమక పడుతూ.

చిరునవ్వు నవ్వి బాపూజీ అన్నారు: "ఒకరికి ఉప్పుమాత్రమే ఉపయోగించడం నియమం, సోడా నిషేధం, మరొకరికి సోడా ఉపయోగించటం నియమం, ఉప్పు నిషేధం అనుకో, అలాటప్పుడు మనం రెండూ కలపటం వారి నియమ భంగం కలుగుతుంది కదా? చిన్న చిన్న పనులు వివేచనతో చేయటం నేర్చుకోవాలి. చిన్న పనులలో చూపే అశ్రద్ధ పెద్ద పనులలో అశ్రద్ధకు దారి తీస్తుంది. సైగా, మూతలు క్రింద బోర్లపెట్టావు, అలా పెట్టకూడదు. వెల్లకిల పెట్టాలి. తెలిసిందా?"

అప్పుడు తెలిసింది ప్రభాకర్‌జీకి, బాపూజీ "నై, నై, నై" అని ఎందుకు అన్నారో. "తెలిసింది బాపూజీ!" అన్నారు వినయంతో.

—శ్రీ ఊట్ల కొండయ్య

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
పుట్టుపూర్వోత్తరాలు

రచన: ఆరుద్ర

1957 ఆగస్టు ఏడవతేదీన అప్పటి రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్‌గారు స్వంత ప్రభుత్వ ఆధ్వర్యంక్రింద ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీని ప్రారంభించారు.

భారతీయ భాషలలోని సాహిత్య కార్యక్రమాలను పెంపొందించడానికి, సమన్వయించడానికీ, వాటిద్వారా సాంస్కృతిక ఏకత్వాన్ని సాధించడానికీ, ఢిల్లీలో కేంద్ర సాహిత్య అకాడమీని అంతకుముందే మొదలుపెట్టారు. కేంద్రమంత్రి వర్గ తీర్మానంలోనే ప్రాంతీయ సంస్థలను కూడా నిర్వచించి, వాటిద్వారా సాహిత్య ప్రమాణాలనుత్వరాటప్పడ్ని సాధించాలని ప్రాంతీయభాష లన్నింటిలో సాహిత్య కార్యక్రమాలు ప్రోత్సహించాలని ఉద్దేశించారు. ఈ ఆశయంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీని ప్రారంభించింది. దీనిని సంస్థల రిజిస్ట్రేషన్‌చట్టం ప్రకారం నమోదు చేయించారు. ప్రభుత్వంవారు ప్రారంభించినా అకాడమీ స్వతంత్ర సంస్థగానే పనిచేస్తుంది.

కేంద్రమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ఈ సంస్థకు అధ్యక్షులు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు ఉపాధ్యక్షులు. రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్థిక కార్యదర్శి గౌరవ కోశాధికారి. దేవులపల్లి రామానుజరావుగారు కార్యదర్శి.

ఈ సంస్థలో అరవైముగ్గురు సాధారణ సభ్యులుండాలని నిర్ణయించారు. ఇందులో ఇరవైనాలుగుమంది పూర్తా పేరూ ఉన్న సాహిత్య సంస్థల ప్రతినిధులు,మరో ఇరవైనాలుగు మందిని ప్రభుత్వమే సూచించి నియమిస్తుంది. సర్కారు వారు స్థానంకల్పించే సభ్యులలో ఇద్దరు ప్రభుత్వాధికారులు, ఒకరు ఆర్థికశాఖ కార్యదర్శి, ఇంకొకరు విద్యాశాఖ కార్యదర్శి. ప్రభుత్వం నియమించే మిగతా సభ్యులు ప్రఖ్యాత పండితులు. మూడు విశ్వవిద్యాలయాలనుండి మూడు రెళ్ళు ఆరుగురు ప్రతినిధులనుకూడా చేర్చుకుంటారు. ఇతర ప్రాంతీయ భాషలైన ఉరుదూ నిమిత్తం ఒకరూ, మహారాష్ట్ర భాషకోసం ఒకరూ ప్రాతినిధ్యం వహిస్తారు. సోదరసంస్థలైన సంగీత నాటక అకాడమీనుండి ఒక సభ్యుణ్ణీ, లలితకళా అకాడమీనుండి ఇంకొక సభ్యుణ్ణీ కూడా కలుపుకుంటారు. ఈవిధంగా అరవైమంది సభ్యులను చేర్చుకున్నాక ముగ్గురు పండితులను 'కో ఆప్ట్' చేసుకుని సంఖ్యని పూర్తిచేస్తారు.

ఆశయాలలో ఈ మోస్తరు కేటాయింపులు చేసినా, ఆచరణలో మాత్రం సభ్యులను చేర్చుకోడానికి కొన్ని రకాలైన ఈతిబాధలు తప్పనిసరిగా వున్నట్లు కనబడతాయి. ఈమధ్య ఒకానొక అకాడమీ సభ్యుడు చెప్పినట్టు "అష్టాదశవర్ణాల వారికీ అధికారవర్గాలవాళ్ళ ఆశ్రితులకీ, 'అపుసు' రాయుళ్ళకీ, మూడు ప్రాంతాలవాళ్ళకీ, ముఖ్యమైన రాజకీయ ముఠాలవారి ఇష్టులకీ, సరిసమానమైన ప్రాతినిధ్యం ఇవ్వాలి" కనుక ఆ అవసరాలకు అనుగుణ్యంగానే సభ్యత్వాలను ఎంపిక చెయ్యక తప్పదు.

మొట్టమొదట అకాడమీని సంస్థాపించినప్పుడు, అందులో సభ్యత్వానికి అర్హులైన వాళ్ళు అంగీకరిస్తారో, లేదో తెలుసుకోవాలని కార్యకర్తలు భావించినట్టున్నారు. అంతర్జాతీయ ఖ్యాతి పొందిన ఒకానొక ఒకేఒక్క తెలుగు కథకుడికిలేఖ వ్రాసి ఆయనను అకాడమీలోకి తీసుకోదలిచిన సంగతిచెప్పి అందుకు ఆయన ఆమోదాన్ని తెలియజేయమన్నారు. ఆయన ప్రత్యుత్తరం వ్రాసి తన సంసిద్ధత తెలియజేసేలోపున యింకో ఉత్తరం వ్రాశారు. కారణాంతరాలవల్ల, వారికి అకాడమీలో స్థానం కల్పించలేకపోతున్నందుకు కార్యకర్తలు రెండవలేఖలో చాలా చింతించారు.

అర్హతలుండి, అంతర్జాతీయ ఖ్యాతిపొంది, ఆదిజాబితాలో ఎక్కి, ఆమోదానికి ఉత్తరం వచ్చిన అంతటి వ్యక్తికే అకాడమీలో ఎందుకు స్థానం యివ్వలేకపోయారో, ఆ కారణాంతరా లేమిటో కార్యకర్తలకే తెలియాలి.

స్థానాలు కల్పించిన తరువాత సభ్యులందరినీ మొదటిసారి సమావేశపరిచారు. ఆ ప్రాథమిక దశలో సభ్యులకు అకాడమీకార్యక్రమాలగురించి సహజంగానే ఏకాభిప్రాయాలు లేవు. నలభైమంది సభ్యులు సమావేశమైన సభలో దాదాపు అన్నిరకాల అభిప్రాయాలు వెలువడ్డాయి. పత్రికా విలేఖరులు వ్రాసిన వైనం ప్రకారం తొలిసభలో అనుకున్న మాటలు పరికిలిస్తే నవ్వు వస్తుంది.

"రచయితలు పరస్పర సద్భావంతో కలిసి మెలసి పనిచేయాలని,నియమావళి సూత్రాలలో ఒకటి. డబ్బు ఖర్చేమీ ఉండదు కాబట్టి ముందు ఇలాంటి "సిద్ధాంతాలు" ఇప్పుడు ప్రకటించవచ్చు. తరువాత క్రమంగా వివాదాస్పదమైన నిర్ణయాలు తీసుకోవచ్చును" అన్నారు శ్రీ పూతలపట్టు శ్రీరాములరెడ్డి. "ఈనాటి సభ ప్రారంభిద్దామని శ్రీ కృష్ణ శాస్త్రిగారు సూచించారు."

అకాడమీ పరిపాలక సభ్యులు సమావేశమైతే ఎలా ఖర్చు సాగటానికే అసలు ఖర్చు తప్పదు. సభ్యులకు మొదటి తరగతి రైలు ఛార్జీలు చెల్లింపులా రోజూ ఎది సహాయులు దినవెచ్చం అకాడమీ భరించాలి. ఈ సాహిత్య అకాడమీకి తాత్కాలికంగా పదివేల రూపాయలు మొదలు కేటాయించారు.

"శ్రీ వేదుల "అకాడమీకి కేటాయించిన పదివేలు చాలవు, అర్హమైన పురస్కారం చెయ్యాలి" అని ఫలోక్తిగా అన్నారు. శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి గారు. 'అది' అక్కడే ఉన్నందు చిక్కుల్లా' అన్నారట ఈ హాస్యోక్తులు సభ్యులకి, అకాడమీ సముపార్జన వుతున్న వేళకు ముందు గానే కేటాయించిన పదివేలలోనూ చాలాభాగం అకాడమీ ప్రారంభోత్సవానికే ఖర్చైపోయిందని పత్రికా విలేఖరి కథనం.

ప్రాథమిక సమావేశంలో శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు "ముద్రితం కాని ప్రాచీన కావ్యాలను సవిమర్శకంగాఅకాడమీ ప్రచురించాలి" అని సూచించారు. "తెలుగు సారస్వత చరిత్ర తయారుచేయాలని, ఒక భాషలోని ముఖ్యమైన గ్రంథాలను మరొక భాషలలోకి తర్జుమా చేయాలి" అని కూడా ఆయన చెప్పారు. శ్రీ జాషువ "యితర భాషలలోకి అనువాదం చేయతగిన ఉత్తమ గ్రంథాలెన్నో తెలుగులో ఉన్నాయి" అన్నారు.

అనువాదాల కార్యక్రమాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ వారుచేబట్టారని, ఆంధ్రమహాభారతంలోని ఒక ఘట్టం మొదలు అనువాదాలు చేయించి దాకా పద్నాలుగు గ్రంథాలను పలుభాషలలోకి అనువదించాలని మన కేంద్రసభ్యులు సలహా ఇచ్చిన సంగతి చాలామందికి తెలియక పోవచ్చును. కేంద్ర కార్యనిర్వాహకసంఘంలోనూ, సలహాసంఘంలోనూ సభ్యులైన పింగళి లక్ష్మీకాంతంగారి 'గౌతమ వ్యాసాలలో' సలహాసంఘంలో ఇతర సభ్యులైన విశ్వనాథ సత్యనారాయణగారి 'ఏకవీర' రాయప్రోలు సుబ్బారావుగారి 'రూపనవనీతం' రామానుజరావుగారి 'సారస్వత నవనీత' వ్యాసాలూ అన్నిభాషలలోనికీ అనువదించాలని సిఫార్సు చేసిన సంగతి తరువాత ప్రచురించిన సాధికార రిపోర్టుల వల్ల విశదమవుతున్నది.

ప్రదేశ్ అకాడమీ ప్రాథమిక సమావేశంలో శ్రీ అబ్బూరి రామకృష్ణారావుగారు "ఉన్నదున్నట్టు దృష్టిలో పెట్టుకుని ఆచరణ సాధ్యమైన నిర్ణయాలు చేయా"లన్నారు. శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తిగారు "వ్యావహారికభాషాకోశం తయారుచేయాలని, మాండలిక పదాలకు వ్యావహారికభాషకు వ్యాకరణాన్ని పరిశోధించి తయారుచేయాల"ని సూచించారు. శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ గారు "పుస్తకాలను" ఇప్పుడు ప్రకటించవలసిన నిర్ణయాలు తీసుకోవచ్చు"న్నారు అప్పుడు వివాదాస్పదమైన విషయాలు తరువాత సమావేశానికి వాయిదా వేశారు.

చివరకు అకాడమీ ఆశయాలు, ఉద్దేశాలు విధానాలు ఒక రూపందాల్చాయి. తెలుగుభాషా సారస్వతాల అభివృద్ధికి సాహిత్యేతర ముఖ్య సహకారాన్ని పెంపొందించాలి. ఆధునిక ఆంధ్ర భాషకు ఒక ప్రామాణికమైన వ్యాకరణాన్ని, నిఘంటువును రచించే ఉద్దేశ్యంతో ఆనాటి వాడుకలోవున్న భాషాభేదాలను ప్రాంతీయమైన అన్ని రకాలుగా పరిశోధించాలి. గ్రంథ విపరణ పట్టికలు, నిఘంటువులు, విజ్ఞాన సర్వస్వాలూ, ప్రామాణిక గ్రంథాలు, సంకలిత ప్రచురించే ఏర్పాటు చేయాలి. వ్యక్తులకు సహాయం చెయ్యాలి. నాణ్యమైన రచనలు చేసే వ్యక్తికి రచయితల సంఘాలకు సహాయపడాలి, సాహిత్య సభలు జరపాలి. భాషా సారస్వతాలలో పరిశోధనలు ఏర్పాటు చెయ్యాలి. జనసామాన్యంలో సాహిత్య ప్రచారానికి, అధ్యయనానికీ ప్రోత్సాహమివ్వాలి ఈ ప్రముఖమైన ఆశయాలతో పనిచేయదలచుకున్నారు.

అకాడమీ ఏర్పాటయిన ఒక్కసారి అనంతశాస్త్రిగారు ఏక్కటిగా సమగ్రమైన తెలుగు నిఘంటువుని ప్రచురిస్తామన్నారు. ఇందుకు కావలసిన వ్యవసాయం, చేనేత, కమ్మరం మొదలైన వృత్తులలో సూచనలు వచ్చిన పదకోశాలను అనువదించేందుకు ఎంచుకొని వ్యాసాలు ఎవరెవరి నుంచి ప్రచురించాలో ప్రముఖులు పద ప్రయోగకోశాలను ప్రకటించడానికి ఏర్పాటు చేశారు.

అందులోనవారికి ఈ ఆశయాలను నెరవేర్చేటానికి పథకాలు వేస్తున్నారు. అనుకున్న ప్రణాళికలు ఫలించాలంటే ఆర్థిక కష్టాలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి మూడేళ్ళు ఏటా యాభైవేల రూపాయలు పంపించారు. 1961 నుంచి ఏటా లక్ష రూపాయలు సహాయం చేయడానికి ప్రభుత్వంవారు తీర్మానించుకున్నారు. అకాడమీ కార్యక్రమాలు విస్తృతమవుతున్న స్థాయి కనుక, ఈ డబ్బు చాలక, కార్యకర్తలు భావిస్తున్నారు.

ఈ ఆరేళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి నాలుగున్నర లక్షలరూపాయలు, కేంద్రప్రభుత్వం నుంచి ముప్పయి మూడువేల రూపాయల పైచిలుకూ అకాడమీవారికి సహాయం లభించింది. అంటే దాదాపు అయిదు లక్షలరూపాయలు. ఈ ప్రజాధనాన్ని మన సాహిత్యపరులు సద్వినియోగంచేసే దక్షుటి గ్రంథాలు ప్రచురించి అర్హులకే నగదు బహుమతులిచ్చి భాషా సారస్వతాల అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలుసుకున్నాడు ప్రజలందరూ సంతోషిస్తారు.

అకాడమీవారి కృషిని విపులంగా సమీక్షించి ప్రజలకు వివరాలు తెలియజేయడం చాలా అవసరం. అకాడమీవారి ఆశయాలను, తెలుసుకున్నాక, అందులోవారు పూర్తిచేసిన కార్యక్రమాలను సమీక్షించడం సముచితం. అది యింకొక వ్యాసంలో మనవి చేస్తాను.

మువ్వ వరదయ్య

[5 వ పేజీ తరువాయి]

సంగీతాన్ని, భరతనాట్యాన్ని వారికడ శ్రద్ధగా నేర్చాడు.

కూచిపూడివారికడ నాట్యవేదాన్ని అధ్యసించేందుకు సమీప గ్రామాలనుండి ఎందరెందరో వచ్చేవారు. వారిలో దేవాలయాలున్న గ్రామాలలోని సానులు 'భరతం' వారికడ నేర్చుకునేవారు. వారు నందికేశ్వర సంప్రదాయ ప్రకారం వారికి నాట్యరీతిని నేర్పి పంపేవారు. వారును యథోచితంగా గురుదక్షిణ సమర్పించి స్వగ్రామాలకు చేరుకుని దేవళాలలో నృత్య గీత వినోదాలతో దేవునికి అంగరంగ వైభవాలు అమరించేవారు.

మొవ్వపురికి ప్రక్కనే సానిపేట ఉంది. రూపాజీవులైన, నాట్య జీవనులైన వారాంగనలందులో ఉన్నారు. వారిలో రూపగుణ వైభవోపేతలై, అగ్రశ్రేణికి చెందిన గణికలు కూడా ఉన్నారు. వారికి రాజాశ్రయ మెక్కువగా వుండేది. ప్రభువుల పర్యవేక్షణలో వారు తక్కిన వారాంగనలకంటె అగ్రశ్రేణి మర్యాదలు పొందేవారు. వారికి దేవదాసీలని పేరుకూడా ఉంది.

మువ్వవరదయ్య కూచిపూడిలో చదువుతున్న రోజులలో అతనికి కొందరు దేవదాసీలతో పరిచయ మేర్పడింది. వారిలో ఒక బాలగణిక—సానిపేటది — వరదయ్య సహాయమెక్కువగా పొంది అతనితో స్నేహం చేసింది. వారిరువురు ప్రతిదినం 'ఎలమావి తోటలో' కలుసుకునేవారు. రాగాలు, అభినయాలు మొదలైన విషయాలను గూర్చి చర్చించుకునేవారు. తెలుగులో 'జయదేవుని అష్టపదుల' వంటి పదాలు లేకపోవటం అతని కొక లోపంగా తోచేది. ఎందరు నాట్యంచేసినా వారి ప్రక్రియలో అభినయం మాత్రమే గోచరించేది. గీతంలేక మూగతనంతో పెదవు లాడిస్తూ, అంగాభినయంలో భావప్రదర్శనం మాత్రమే గోచరిస్తూవుండేది. నాట్యానురూపమైన గీతం, భావజుష్టమైన సంగీతం తెలుగులో లేకపోవడం నాట్యానికీ, తెలుగువారి అభినయానికి తీరని కళంకంగా భావించాడు వరదయ్య. ఇరువురు దీని విషయమై చర్చలు సాగించేవారు.

క్రమక్రమంగా ఇరువురి స్నేహం రసావేశభరితమైన ప్రేమక్రింద మారింది. ఆమెను చూడకుండా ఒకనాడుకూడా ఉండలేడు వరదయ్య. వరదయ్యను చూడందే ఆమె కొక్క పూట కూడా గడవదు. పరవం వచ్చింతర్వాత ఆమె తన్నే పెండ్లాడ మనేది. కన్నెరికంనాడు కట్నం ఎక్కువగా అడగకుండా చేస్తానని చెప్పి అతనిని కవ్వించేది. ఆత డామెతో సరసా లాడుతూ ఎన్నో పాటలు రేశాడు ఆమెదగ్గర. ఎరవం రానేవచ్చింది. అతడు తాను వలచిన ప్రేయసి ప్రియబంధంలో మునిగి ఆమెనే జీవితసర్వస్వంగా భావించాడు. వారు కలుసుకున్నప్పుడు ఎనో నాట్యాలు ఆడుకునేవారు. యోవనమదం లొంగిచూపి చూడటంతో వారిలో ఏవేవో భావాలు దోబూచులాడేవి.

విద్యాభ్యాసమైన వెంటనే 'గణిక' మువ్వపురిలో దేవదాసియై ఉత్సవవేళలలో 'మేజువాణి' చేసి వేణుగోపాలస్వామికి అంగరంగవైభవాన్ని అమరించింది. వరదయ్య కూడా మేలుజాతికి చెందిన వలపుకత్తెతో జేరి కొన్ని సంవత్సరాలపాటు ఇష్టభోగా లనుభవించాడు. తాను వలచిన దేవదాసిని తప్ప అతడు మరెవ్వరిని కన్నెత్తి అయినా చూడలేదు. అతని దృష్టిలో సామాన్య స్త్రీ ఆమె. పదపద్య రచన చేయుమని ప్రోత్సహిస్తూ, తాను చెప్పే ముద్దు కవితను వ్రాస్తూ, తన పదములను పాడగలిగి, కవితా రహస్యము లెరిగి మెప్పింపగల ప్రౌఢ — రూపయౌవనసంపన్న — తనకు తగిన స్త్రీ అని, అట్టి వలపుకత్తె దేవదాసియే అని అతడు భావించాడు.

వరదయ్య తన వలపుకత్తెతో గూడి పూరూరా దేవళాలు తిరిగి నాట్యగీత ప్రదర్శనలు జరిపేవాడు. సానివాడలలోని గణికలకు, దేవదాసీలకు నాట్యవిన్యాసానికి అనురూపమైన పదాలు నిర్మించవలెననే కోరిక అతనికి ప్రబల మయింది. అతని వలపుకత్తె కూడా అట్టిపదాలు వేణుగోపాలాంకితముగా వ్రాయుమని వరదయ్యను ప్రోత్సహించింది. గణిక లందరూ ప్రోత్సహించారు.

కామశాస్త్ర ప్రవర్తకుడైన దత్తకుని పుత్తాంతం అతనికి స్మృతి వచ్చింది. పాటలీపుత్రంలోని గణికలు ప్రార్థించగా దత్తకాచార్యులు వైశిక ప్రకరణాన్ని ప్రత్యేకించి వ్రాశారు. వారు వైశికప్రకరణంలో పేర్కొన్న విధంగానే యావద్భారతంలోని గణికలు తమ తమ రీతులను తీర్చిదిద్దుకున్నారు. అట్లే తాను కూడా దిగవదంకితంగా పదాలు వ్రాసి, ఇహాన్ని పరాన్ని సాధించదలచాడు వరదయ్య. పదరచనకు దీక్ష బూనాడు. ఇతరులు అన్నీ మరచి, తనకున్న లోకానుభవాన్ని శృంగారానుభవాన్ని మేళవించి ఆదేక దీక్షతో మువ్వగోపాలనామాంకితములైన పదాలు వ్రాశాడు. వలపుకత్తె అతని పదములన్నీ సాధనచేసి అభినయించి చూపింది.

బుతువులు మారాయి. మాసాలు గడిచాయి. సంవత్సరాలు దొర్లిపోయాయి. మేలిమి వలపుకత్తెతో తనివితీర అనుభవించిన భోగాలకు ఒక ముగింపు రానేవచ్చింది. ఇంతటి విద్వాంసుడై కూడ కులధర్మాన్ని బాతరుచేయలేదు. సనాతన కుటుంబంలో పుట్టికూడా పెండ్లాడలేదు. లోకరీతిని కూడా పాటింపక ఇష్టం వచ్చినట్లున్న వరదయ్య అంటే పూరివారందరు అసహ్యించుకున్నారు. అతనికి పూరిలో ఎక్కడా కాని పుట్టలేదు. అతనిదగ్గర ఉన్న పైతృక సంపత్తి అంతా హారతికర్పూరంలా క్రమేపి క్షీణించింది.

వరదయ్య చదువుకున్నవాడు. సంగీత సాహిత్యాలు అతని సొమ్ములు. భక్తి వైరాగ్యాలు అతనిని పెనవేసుకున్నాయి. అతడు తంబుర చేతబట్టాడు. మువ్వగ్రామాన్ని విడిచిపెట్టాడు. ప్రియురాలు వచ్చి ప్రాధేయపడింది. ఆమె మాటలు ఆపవాటలేకపోయాను. మరల వచ్చి కలుసుకుంటా అన్నాడు. ఆలా దేశం పాపాలు పాలాసాయిలు రావయాన్నికి క్షేత్రములు చూడదలిచాడు. దేశంలోని ప్రతిదివ్యక్షేత్రాన్ని దర్శించి, అక్కడి దేవాలయాలలో భగవత్సమక్షంలో పదాలు పాడుతూ ఆదే లోకంలో తన పూర్వజీవితాన్ని మరచిపోయాడు వరదయ్య.

అతనికి క్షేత్రయ్య అనే వాడుక క్షేత్ర సంచారంవల్ల సిద్ధించింది.

క్షేత్రయ్య నాటి సంస్థానములకు కూడా పోయి ఔచిత్యంతో తాను కూర్చిన పదములందాన్ని వినిపించి వారి సన్మానా లందుకోగా లనుకున్నాడు. మొదట గోలకొండకు వెళ్ళాడు. అక్కడి రసికులు పదములను విని ఆనందపడ్డారు. పాదుకు నెప్పారు. సనాయి నవ్వారులో క్షేత్రయ్య అంటూర పోటీ సనాయి నిర్ణయించారు. గోలకొండలో తులసిమూర్తి అనే గాయకు డుండేవాడు. సనాయి సమక్షంలో క్షేత్రయ్య కూతిరానే ఉంది. ఒక మాసంలో అంతే నల్లా వినాలలో నేయ్యన్నారు. (1500) పదములు వ్రాయాలి. సుందరంగా అతి ల్లాన్సి కాకుంటే క్షేత్రయ్య తులసిమూర్తిమింపు ఉండాలి. ఆ వివాదంలో క్షేత్రయ్య ముప్ప ఇరాలులో కూడా వేసి, చక్రవర్తి కుతుకమింపాడు. అతని విన్యాసాలు గొంతు వల్ల సరి ఇదినాలలో 'వెయ్యన్నేనూరు' పదాలు పూర్తి చేయగలిగారు. తులసిమూర్తికి భంగమైయింది. గోలకొండ సనాయి క్షేత్రయ్యను అభినందించారు.

వారితో తాపసిద్ధిన క్షేత్రంతో తాను రచించిన పాటలు పాడుతూ తంజావూరు సంస్థానానికి వచ్చి చేరాడు. అక్కడ తంజావూరు విజయరాఘవనాయకుడు పాలించేవాడు. విజయరాఘవుని కొలువులో వేయిమంది కవులు, రచించిన రాచనారాయాలు. నాయకులు పై విజయ రాఘవునికి సామాన్య కాదూ కళాకారులను విజయరాఘవుని ఆదరణ సన్మానాలు పొందేవారు. గొప్ప బహుమానాలను అతని సన్మానించారు. అతనికి కుతూహలముతో రాజు కొన్ని విద్యాంసులు కిక్కిరిసియున్నారు. చేశారు.

మధురకు పోయినకి తిరుమల నాయకుని సంస్థానానికి పోయాడు క్షేత్రయ్య. తిరుమలనాయకుని దర్శించి 'రంజనము రసనా—' అనే ఎంపిక కవిత చదివారు.

తిరుమలనాయకుడున్న ఆదరణ చేస్తూ నన్మానించారు. ఇరా తాను క్షేత్రాలు దర్శించి, రామాయణాన్ని వ్రాసి పద్యం చదివిరిని, చక్షుస్సాక్షిగా ముచ్చటకు తిరుగుతూనేవాడు, అతని తరువాత క్షేత్రయ్యను దర్శించుకుని కలిసెం వల్ల చేరింది. అతని కీర్తి ఉత్తరకోరిని వాగ్దానాలు పంపిన కవి జీవితమంతా అన్నాసాలు నాటి గడిపాడు క్షేత్రయ్య.

క్షేత్రయ్య నిజంగా క్షేత్రజ్ఞుడే. క్షేత్రజ్ఞ అక్షర్యాన్ని భగవద్గీత తో వివరిస్తూ—

"ఇదం శరీరం కౌంతేయ
క్షేత్రమి త్యభిధీయతే
ఏత ద్యోవేత్తి
తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతితద్విదః"

క్షేత్రజ్ఞుడంటే ద్రష్ట. నిజంగా ఆక్షేత్రయ్య మహావియాత క్షేత్రయ్యలో ఉన్నట్టే ఆంధ్రులందరిని క్షేత్రజ్ఞులుగా కీర్తిస్తున్నారు.

క్షేత్రయ్య మొత్తము 4,500 పదములు రచించినట్లు. ఈ వివాదంలో చెప్ప వచ్చు.

"వేడుకతో నడచుకొన్న — విబుధాయుడి ఏడుమూర్తి ఘనా ముండి—పొందుగా
గాని యూవతి
కూరుకోని మువ్వగోపాలుడు—కృపతోల్చి నా విభుడు వేడుక
మధుర తిరుమలేంద్రుడు — మంచి బహుమాన మొసగి
యొసుపు గూర్చుండుమని — యెన్నిన యమ్మనెనే
బుడికో కెంపుల పదము — లిచ్చి తెంపుకొమ్మనెను
చమురుమీదనే మువ్వ సామికి — సంతోష విశ్రాంతగాడే—వేడుక
ఆలిమీర తంజావూరి నెలకొన్న విజయరాఘవుని
వెంటయ మరు జూజలెంటికి—కేరి పాడగాంచి
పలుప నెప్పరవమున నుండక—నక్కా
వేయు పదముల
పలుకరించుమకొనె — బహుమాన
మిచ్చె నావేళ—వేడుక
బలవంతుడై గోలకొండ — పాదుషా
బహుమాన మిచ్చి
తులసిమూర్తితో వాదు — ఈవే నావేళ
వెలయ మువ్వగోపాలుడు — వెయ్యన్నే
నూరు పదములు
సలుపది దినములలోన — నన్ను గుంపి
వినిపించెనే—వేడుక

క్షేత్రయ్యభావాలు, భావాలు అన్నివిధాలా స్వతంత్రాలు. సంస్కృతంలోని ఏ భావాలనూ ఇతడు అనువదించలేదు. ఉదారకవితాసంప్రదాయానికి అందవలసిన నుడికారపుతీరు ఇతని పదాలలో అడుగడుగునా సాగివచ్చింది. ఇత డాంధ్రులకు సంతరించిపెట్టిన 'సంగీత భాండారం' క్షేత్రయ్య పదాలు. వారి యోగ్యతను, వారి కవితను చక్కగా వినవగట్టగలవారు సంగీత సాహిత్య నిష్ణాతులే. చిన్నచిన్న వాక్యాలతో గొప్పగొప్ప భావాలకు అంది వ్వగల సామర్థ్యం వీరి పదాల కుంది చూడండి—

మోహన—ఝంపె

"మగువ తన కేళికా—మందిరము వెడలె
వగకాడ వగా కలిచి—దరిది తెల్లవారె
నను దు — మగువ
విడవారు గొజ్జంగి—నీరిడెడ జలతోను
కడుచిక్కు బడిపె నను—కలికచరితోను
నిడుదకన్నులదేరు—నిదురమబ్బుతోను
తొడరి పదయుగముగును—దడబడెడు
నడతోను —మగువ
సొగసు సొగయుని వలపు —సొంపు
బావులతోను
వగరగల మునపాల — వానెలతోను
జగిమించు కెమ్మోవి—విగురు
కెంపులతోను
నగము కుచముల విరియు—పంట
కుటతోను —మగువ
తరితీపు సేయు నవ — మరతి
బడలికతోను
జరుతపావడ చెరగు — జారిచుటతోను
బురుగడల కైదండ—లిచ్చు
తరుణులతోను
పరమాత్మ మువ్వగో—పాల తెల్లవారె
నను దు —మగువ

ఈ పదంలో క్షేత్రయ్యస్వీయాభిప్రాయాలు కొన్ని చక్కగా మనకు గోచరిస్తుంది చూడండి—

మానినిలో చేరవద్దని పిలువని —
పాలిమేటి వాలిమే
పూని నాప్రాయ మనుభవింపగలేని
పురుషుడేటి పురుషుడే ఓ చెలియా! —మా
వెన్నెలజ్ఞైట సంగీతము వినవట్టి —
వేమ కేమి వేడుకే
చిన్నెలు మెరయించి చిరునవ్వునవ్వని—
చిత మేటి చిత మే"

పన్నులాంగిరో కనుస్నైగచేయుని
యట్టి—సరసమేటి సరసమే
పన్నుల దారి వర్ణింపలేనట్టి— పదము
లేటి పదములే ఓ చెలియా —మా
విరిపాన్పుపై గొలి వేగింపలేనట్టి —
విరహమేటి విరహమే
తరిపుతో జాల అనుకమై ని యట్టి —
తమవులేటి తనువులే
కరికుంభములపోటి కుచములపై లేని —
కరములేటి కరములే
చిరిగొన్న పిడములు నధర మానని యట్టి
పెదవులేటి పెదవులే ఓ చెలియా! —మా
సీకే నాప్రాణనాయకుని యని యెంచని—
నెవరులేటి నెవరులే
వపురీతిబంధము విధము తెలియనట్టి—
చదువులేటి చదువులే
కపులకు బహుమాన మియ్యలేనట్టి—
కలుములేమి కలుములే
అవునని మువ్వగోపాలుడు మెచ్చని—
యందమేటి యందమే ఓ చెలియా! —మా

సంగీత సాహిత్య పారంగుడుగా, వేణుగోపాల భక్తుడుగా, కర్మరసాయన పదసాహిత్య నిర్మాణ దక్షుడుగా, ఆయుబ్ యుడుగా పేరుపొందిన మువ్వ వరదయ్య—క్షేత్రయ్యగా—, అతని త్రిశతవార్షికోత్సవ సందర్భంలో స్మరించి ఆయన జీవితాన్ని ధన్యమొనర్చుకోవడం మనధర్మం.

గ్రంథస్వీకారం

మలబోషధ చికిత్సావర్గిని రచయిత: డా. పి. వెం. గోపాలరావు,మూల్యము: రెండు రూపాయలు, ప్రకాశకులు: ఆయుర్వేద పరిషత్, సోన్నూరు, గుంటూరుజిల్లా.

జ్వలితజ్వాల (ఏకాంక నాటిక) రచన: చింతపల్లి హనుమంతరావు, వె. రు. 1—00, ప్రతులకు. ఉదయ సాహితీ పబ్లికేషన్స్, విజయవాడ—1.

ఆంధ్ర తిరంగ శతకము గ్రంథకర్త: దర్భా వేంకటశాస్త్రి, వెల: 50 న. పై. ప్రచురణకర్త: వెన్నా సత్యనారాయణగారు, ఆలమూరు, పశ్చిమ గోదావరి.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
దీపావళి కథల పోటీ
1,500 రూపాయల బహుమతులు

ప్రతి సంవత్సరంవలెనే ఈ సంవత్సరంకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

క్రితం సంవత్సరంలో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. అంతకంటే అధికమైన ప్రోత్సాహం ఇవ్వాలనే నిమిత్తం ఈ సంవత్సరం 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పోటీకి ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా ఆశకు విజయవంతంగా నెరవేర్చడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400

మూడవ బహుమతి 300

రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100

దీపావళి కథల పోటీ నిబంధనలు:

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయమైనవే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకప్రక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరుమీద 'దీపావళి కథల పోటీ' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి తిప్పి పంపే నిమిత్తం తగినంత తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని తిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది	1963 అక్టోబరు 1



పూర్ణమ్మ కథలోని విషాదాంశ పరిపుష్టి

గురజాడ అప్పారావుగారి "ముత్యాలసరాలు" అప్పటిలోకే ఎక్కువవిలువైన సరం. 'పూర్ణమ్మ' కథ. ఆయన యొక్క విశిష్టమైన కవితాశక్తి రూపుకొన్నది యీకథలోనే. నదులన్నీ సముద్రములో కలిసినట్లుగా, ఈ కథలోని ప్రతి అంశమూ ప్రధానమైన కరుణరసాభిముఖంగానే సాగి కథాంతం కరుణ సాగరంగా రూపొందుతోంది. అసలు కథ—పూర్ణమ్మ అనే పిల్లను ఆమె తల్లిదండ్రులు కాసులకాశపడి ఒక ముసలి తాతకి ముడిపెట్టడం, తత్ఫలితంగా ఆమె ఆత్మహత్య చేసుకోవడం—ఈ కాస్త కథని ఎన్నో కల్పనలతో సరిపుష్టంచేసి, మన హృదయాల్ని రసప్లావితం చేయడంలో కవి సిద్ధహస్తత చూపించారు. రచనలోని ప్రతి అంశమూ హృదయాన్ని స్పృశింపజేస్తుంది. ప్రతి స్పందనా కన్నీరుగా ఎదుటికి వస్తుంది.

కథలోని విషాదాంశ పరిపుష్టిని వివరించడానికి స్థూలంగా రెండు విభజనలు చేసుకోవచ్చు. మొదటిది ఆయన రచనా శిల్పం. రెండవది పూర్ణమ్మపాత్ర చిత్రణ. పూర్ణమ్మ పాత్ర చిత్రణ గూడా రచనాశిల్పాంతర్భాగమే నిజం. దానిని గూర్చి చెప్పవలసినది విశిష్టంగా ఉన్నది. గనుక రెండు విభజనగా చేయబడింది.

రచనా శిల్పవివరణలో ప్రథమంగా చెప్పవలసిన విషయం, కవి ఏనుకొన్న ఛందస్సు. ముత్యాలసరాలలో అన్ని ఖండికలూ ఒకే ఛందస్సులో వ్రాయబడినా—యీ పూర్ణమ్మ కథ తప్ప. "ఆటవెలది ఛందస్సును స్వయంగా సృష్టించక పోయినా వేమన్న దానిని తనసొంతం చేసుకున్నట్లే గురజాడ కూడా జానపద గేయ ఛందంలో ఒదిగివున్న ముత్యాల సరాన్ని తనది చేసుకొన్నాడు" అని శ్రీ శ్రీ అన్నట్లుగా, ఈ ప్రత్యేకమైన ఛందస్సుని తానుగా ప్రచారానికి తెచ్చిన గురజాడ—ఈ పూర్ణమ్మ కథని ఆ ఛందస్సులో ఎందుకు వ్రాయలేదు అన్నది విచారించవలసిన విషయం. నే ననుకోవడం—ఈ పూర్ణమ్మ కథ మిగిలిన గేయాలకంటే సంగీతాపేక్ష ఎక్కువగా కల్గినది. ఒక విషాద రాగంలో పాడిగి పాడితే ఎక్కువ వరణ స్ఫూర్తిని కల్గించేది. అందుకని పాడడానికి వీలైన ఛందస్సులో—పూర్తిగా జానపద గేయ ముద్రతో—ఈ కథ వ్రాయబడింది. అంటే లిరిక్కు అన్న దానికి ముఖ్యలక్షణాల్లో ఒకటియైన గానార్హత దీనికుంది. అదీగాక లిరిక్కుకి మరొక లక్షణమైన మనోగత వేదన యీ గేయం వెనకాల ప్రతి అక్షరంలోనూ వినిపిస్తూ ఉంటుంది. ఈ విధంగా ఈ ఖండిక ఆంధ్ర సాహిత్యంలోని గొప్ప లిరిక్కులలో ఒకటి.

కథ ప్రారంభం కథలోని విషాద లక్షణాన్ని సూచించేదిగా ఉంది. కవి కథను మరొకరికి వినిపిస్తున్నట్లుగా ప్రారంభించారు. అంటే తన హృదయావేదనని ప్రత్యక్షంగా వేరొకరి హృదయంలోకి ప్రవేశపెట్టే ప్రయత్నంచేస్తున్నారన్నమాట. అదీ ఎవరికి వినిపించడం? కఠినాత్మలు లేని కర్కశ హృదయాలకు కాదు. సృష్టిలోని మాధుర్యానికి నిధులైన పసిహృదయాలకి. తాను వర్ణింపబోయే కథలోని పూర్ణమ్మతో సమాన ధర్మం కలిగి ఆమె వేదన మనసా అనుభవింపగలహృదయాలకి. అందుకే, మేలిమి బంగరు మెలతలకి—కలువలకన్నుల కన్నెలకి—తల్లి హృదయాన్ని చవిచూచిన పిల్లలకి—ఆటల పాటల పేటికలకి—కమ్మని మాటల కొమ్మలకి—ఆడపిల్లల్నిగన్న అమ్మలకి— ఈ కథ వినిపించారు. హృదయ ద్రవీభవన ప్రధానమైన ఈ కథని యీ విధంగా మొదలు పెట్టడంలో ఉన్న పరిపుష్టి వివరణాతీతం. కవియొక్క శిల్ప దృష్టికి మణికిరీటం.

ఇక, "పుత్తడి బొమ్మా పూర్ణమ్మా" అనే ప్రయోగంలో ఎంతో దీప్తి లక్షణం ఉన్నది. కవి తన కథలో ప్రధానంగా చెప్ప దల్చుకున్నది, మహాసౌందర్యవతియైన పూర్ణమ్మ ఒక ముసలి తాతకు పెండ్లి చేయబడి, తన సౌందర్యం బూడిదలో పోసిన పన్నీరు కాగా—తన వయస్సు అడవి కాచిన వెన్నెల కాగా —ఈ లోకం నుంచి నిష్క్రమించిందని. ఆమె యొక్క వయస్సూ, సౌందర్యమూ పరమ నిష్ప్రయోజనాలుకావడంలోని బాధను మనహృదయాల పాటు కొనేటట్లు చెప్పడానికి 'పుత్తడిబొమ్మా పూర్ణమ్మా' అనే ప్రయోగం కథలో అక్కడక్కడ వాడబడింది. ఇది కవికి కావలసిన గొప్ప వ్యంజకత్వ శక్తుల్లో ఒకటి. ఇటువంటి శిల్పమే జ్ఞాతశిల్పం అని పిలువ బడుతుంది.

అదీగాక, కవి యీ "పుత్తడి బొమ్మా పూర్ణమ్మా" అని ఉపయోగించిన స్థలాలు—ఎక్కడైతే మన హృదయం పూర్ణమ్మ జీవిత వైయర్థ్యాన్నిగూర్చి ఆక్రోశింపవలసి ఉందో—అటువంటివి. పూర్ణమ్మ శీలంలోని ప్రధానాంశ దుర్గని భక్తితో కొలవడం. అంత భక్తితో దుర్గను కొలిచినా ఆమె జీవితం వ్యర్థమైపదన్న విషయం కవిచెప్పదలచుకొన్నది. ఇది అంత ముఖ్యమైన విషయం కాబట్టే 'పుత్తడిబొమ్మ' అని ఈ సందర్భంలో పేర్కొన్నారు.

ఏ యే వేళల పూసే పువ్వుల
ఆ యా వేళల అందించి.......
ఏయే ఋతువుల పండే పళ్ళను
ఆయా ఋతువుల అందించి
బంగరు దుర్గను భక్తితో కొలిచెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మా—

తరువాత, ఆమె ముసలి మొగుడికి ముడివేయ బడినప్పుడు ఈ ప్రయోగం చేయ బడింది.

పుత్తడి బొమ్మను పూర్ణమ్మను ఒక
ముదుసలి మొగుడుకు ముడివేస్రే.

కొన్నాళ్ళు కామెను పతి తీసికొని వెళ్ళడానికి వస్తాడు. ఈ ఘట్టం హృదయ ద్రవీభవనానికి ముఖ్యమైన ఒకస్థానం. అందుకని ఆ ప్రయోగము ఇక్కడ చేయబడింది.

కొన్నాళ్ళకు పతికొని పోవచ్చెను
పుత్తడి బొమ్మను పూర్ణమును,
చీరెలు, సొమ్ములు చాలగ తెచ్చెను
పుత్తడి బొమ్మకు పూర్ణమకు.

తరువాత మళ్ళీ ఆమె ముసలితో ప్రయాణ మవబోయేముందు పెద్దలకు మొక్కిన సందర్భంలో కవి ఈ పదాల్ని ప్రయోగించారు:

ఈ సందర్భం పూర్ణమ్మ శీలంలోని గొప్ప లక్షణాన్ని వివరించేటట్లు. తల్లిదండ్రి దీవించగా,
దీవన వింటూ వక్కున నవ్వెను
పుత్తడి బొమ్మా పూర్ణమ్మా.

ఆమె యీ నిర్ణయం చేసుకుని నక్కున నవ్వింపో తల్లిదండ్రులకు తెలియదు. ఆ "పుత్తడిబొమ్మ" అభిప్రాయం మనకు తెలుసు. ఇప్పు డామె చిన్నల నందరి కౌగిటచేర్చుకుని కన్నీరు పెట్టి,

అన్నల తమ్ముల నన్నుదు వలికెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మా.

ఆ "పుత్తడిబొమ్మ" హృదయంలోని మార్దవాన్ని వ్యంగ్యం చేయడం కవి లక్ష్యం. ఆమె తను చెప్పవలసిన మాటలు చెప్పిన తర్వాత వలవలా ఏడ్చింది. వెంటనే కన్నీరు తుడుచుకొని కిలకిలా నవ్వింది. ఈ సందర్భం కథాసారంలో లేదని తాకెల్లా కెరటం. అందుకే మళ్ళా "పుత్తడి బొమ్మ" అనే ప్రయోగం చేయబడింది.

బల బల కన్నుల కన్నీరొలికెను
పుత్తడిబొమ్మకు పూర్ణమకును,
కన్నులు తుడుచుకు కలకల నవ్వెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మా. —

ఈ విధంగా కథలో ఎక్కడెక్కడ పూర్ణమ్మ మీది జాలి ఎంతో దీపింపవలసిఉందో అక్కడక్కడ ఆమె పుత్తడిబొమ్మ అని చెప్పబడింది. ఇది అసాధారణమైన వ్యంజనశక్తి.

శ్రీ అద్దేపల్లి రామమోహనరావు

పుత్తడిబొమ్మ—అనే ప్రయోగం లాటిదే బంగరు దుర్గమ్మ—అనేది కూడా. అటువంటి దుర్గను అనుదినమూ పూజించినా పూర్ణమ్మ బ్రతుకు సుఖానికి నోచుకోలేదని సూచింపడానికి యీ ప్రయోగం చెయ్యబడింది.

ముసలిభర్త ఆమెను కాపురానికి తీసుకుపోయే సమయానికి, కవివసంత ఋతువును వాతావరణంగా ఎన్నుకున్నారు. వేసంగి ఎడివిన కథామాత్ర ప్రధానమైన యీ ఖండికలో ఆ ఋతు వర్ణన విస్తారంగా చేయనవసరంలేదు. అందుకే కవి నాలుగుపాదాల్లో సూచించి వదలారు. అదీ ఆమె లోని దుఃఖరసాన్ని వ్యంజితం చేయగల వర్ణన—

ఆమనిరాగా దుర్గ కొలనులో
కలకల నవ్వెను తామరలు
ఆమనిరాగా దుర్గ వనములో
కిలకిల పలికెను కీరములు.

ఈ వర్ణనలో పూర్ణమ్మ కారాధ్యదైవమైన దుర్గ యొక్క కొలను, వనములే చెప్పబడినై. అంటే దుర్గకు నిత్యసహవాసాలైన ఆ సరస్సూ, వనమూ, ఆమనిలో అంత సౌభాగ్యం పొందాయి. ఆదుర్గనే తన మనస్సులో నమ్ముకొని పూర్ణమ్మకు అంత అన్యాయం జరిగిందని వినుతించడం కవియొక్క పరమార్థం. తామరలు కలకల నవ్వినవట! ఈ నవ్వు—నిజంగా అట్టిస్థితిలో ఉండవలసిన పూర్ణమ్మయొక్క విషాదాన్ని సూచిస్తే తేవడం లేదా ? కీరములు కిలకిల పలికినవట! నిజంగా ఆ ఆమనిలో భర్తతో కీరములలాగే పలకవలసిన పూర్ణమ్మ యొక్క దౌర్భాగ్యాన్ని స్ఫురింపచేయడం లేదా? ఆమెయొక్క యావజ్జీవితంతా యీ రీతిగా విఫలమైనట్టు దీపింపచెయ్యడానికే వసంత ఋతువు ఈరీతిగా వర్ణింపబడింది. నాలుగు పదాల ప్రకృతి వర్ణనలో ఇంత కథాగతి రసాన్నిధ్వనింపజేయ్యడం సాధారణమైన సంగతి కాదు.

ఇక రచనాశిల్ప విషయంలో ప్రధానంగా చెప్ప వలసిన ఒకానొక మహావిషయం కథాంతం. ఇట్టి విషాద కథను ముగించడంలో కవి ఒక గొప్ప భావ కతని ప్రదర్శించాడు. ఇట్టి కథాంత శిల్పాన్ని వ్యాసాంతంలో వివరిస్తే వ్యాసానికి శోభ కలుగుతుందనే భావంతో, ముందుపూర్ణమ్మ శీల చిత్రణ విషయంలో కవియొక్క రచనాశక్తి నిపరిశీలిస్తాను.

పాత్రపోషణ మనేది కావ్యంలోని ముఖ్యాతిముఖ్యమైన విషయాల్లో ఒకటి. ఈ పాత్రపోషణ శిల్పానికి పరాకాష్ఠ—కవి ఎంతసహజంగాచిత్రింప గలిగాడు—ఎంత సంస్కారాన్ని బోధింపగలిగాడు? ఇత్యాది పరిశీలనలకంటే—ముఖ్యమైన అంశం మరొకటున్నది. కథా ప్రధాన రసపరిపోషణకి ఈ పాత్రశీలం ఎంతవరకుఉపకరించింది ?అనేదివిచారణ ఒక పాత్రయొక్క గుణశీల కల్పన యీ దృష్టితో చేయబడితే, ఆ పాత్ర మన హృదయంలో స్థానం ఏర్పరచుకోగల్గుతుంది. ఈ విధమైన శిల్పం ప్రస్తుతపూర్ణమ్మకథలో చాలా బాగా ప్రదర్శింపబడింది.

అసలు పూర్ణమ్మ "పుత్తడి బొమ్మ". ఈ పదం యొక్క విశిష్టతనైన వివరించబడే ఉంది. ఆమె "అన్నల తమ్ముల కనుస్నైన"దట. అంటే ఆమె సోదరులకు చాలా ప్రేమపాత్రురాలు. తల్లిదండ్రుల స్వచ్ఛమైన ప్రేమ కామె నోచుకోలేదన్న విషయంవ్యంజితమై, హృదయం కలచివేస్తున్నది.

ఇకపూర్ణమ్మశీలంలోని ప్రధానమైన అంశం, ఆమె దుర్గ యొక్క భక్తురాలు. ఈ విషయం కథాగత కరుణ రసానికి మిక్కిలి పరిపోషకం. స్త్రీయై పుట్టే సౌభాగ్యకర స్త్రీ దేవతాభక్తి సంపూర్తిగా కల్గి, జీవితంలో ఆ సౌభాగ్యానికి నోచుకోకపోవడం సృష్టిలో విషాద సంఘటన కాక మరేమిటి ? ఆ దేవిమీద ఆమె కెంత భక్తి అంటే,

"ఏ యే వేళలపూసే పువ్వుల
ఆ యా వేళల" అందించేది.
"ఏ యే ఋతువుల పండే పళ్ళను
ఆ యా ఋతువుల" అందించేది—

ఫలితంగా ఆమె పొందింది, ఆ పళ్ళను మీరిన తీపుల నడలు, ఆ పువ్వుల మీరిన సొడుములు—తన భక్తికి ఫలంగా ఆమె ఈ సౌందర్యాన్ని పొందగలిగింది. ఎందుకు ? అంత సౌందర్యమూ వృథామై పోవడానికి !

ఆమెను తల్లిదండ్రీకాసులకాశై, నేరన్యాయం విడనాడి ఒక ముసలి మొగుడుకు ముడివేశారు—ఆ మొగుణ్ణి చూడగానే ఆమె కన్నుల నీరు క్రమ్మింది. తన హృదయాధిష్ఠాన దేవత ఐన దుర్గనుచేరి దుఃఖించింది. ఆమెను మగడు తనతో కొనిపోవడానికి వచ్చిన దగ్గరనుంచీ ఆమె పాత్రపోషణ రసానుపథమీదుగా మనోహరంగా ఉంది.

మొదట ఆమె తల్లికీ,తండ్రికీ మ్రొక్కిందట. వాళ్ళు సహజంగా దీవించారు. ఆ దీవన విని "ఆమె పక్కున నవ్విందట!!" ఈ మాటల్లో ఉన్నది కవి యొక్క శక్తి అంతా! అట్టి సన్నివేశంలో పక్కున నవ్వగల పూర్ణమ్మ యొక్క హృదయ గాంభీర్యం, ఉదాత్తతా ఊహాతీతంగా ఉన్నవి. ఆమె అప్పటికే తన శరీర త్యాగాన్ని నిశ్చయించుకుని ఉన్నది. వారు దీవించినది తన ఆత్మోదయ సౌఖ్యాన్నిగూర్చి. వారి దీవనలు తన కెంత అవసరమో తనకుతెలుసు! అట్టి తన నాథ దుఃఖాన్ని హృదయంలోని పొరల్లో దాచేసి, చిత్తాన్ని స్థిరతరముకుని నవ్వడానికి-అందులో ఎక్కువ నవ్వ దానికి — ఎంత గుండె దిటవు కావాలి ! ఎంత దుఃఖాన్ని మింగేశక్తి కావాలి ! ఇంత స్థిరబుద్ధిగా పూర్ణమ్మను చిత్రించారు గురజాడ. సాధారణంగా యిట్టి సన్నివేశాలలో బావురుమని ఏడ్చి ఏడిపించి, తద్వారా మన జాలిని చూరగొన యత్నించడం సామాన్య కవు లెరిగిన మార్గం. కాని ఇంత ఉదాత్తంగా చిత్రించడం ఆ మార్గంకన్నా ఉత్తమమయినది. బహిర్గతంగా ఏడ్చే వ్యక్తికన్నా, సముద్రమంత తన దుఃఖాన్ని మింగేసి నవ్వేశక్తిగల వ్యక్తి మనలో ఇంకా లోతైన కరుణలోకల్పి కదల్చగలదు !

తర్వాత ఆమె చిన్నల నందరనూ కౌగిట జేర్చుకుని కన్నీరు పెట్టుకుంది—వాళ్ళని శాశ్వతంగా తాను విడిపోతున్నాననే బాధ. తన రహస్యంగూడా వాళ్ళకి తెలియకుండా వెళ్ళుతున్నానే అని యింకా బాధ. అట్టి సమయంలో వాళ్ళని కౌగలించుకుని దుఃఖించడానికిఎంత ప్రేమైకహృదయం కావాలి?

తర్వాత ఆమె వాళ్ళకు కొన్నిమాటలు చెప్పింది. మొదట తల్లిదండ్రులను జాగ్రత్తగా చూడమని చెప్పింది. చివరిసారిగా తా నింత ప్రేమ సగా గల్గినటుంటో ఆ తల్లిదండ్రీ, ఆమెను అన్యాయం చేస్తున్నారని ధ్వనింపచెయ్యడం కవి హృదయం. తర్వాత తన యిష్టదైవతమైన బంగరుదుర్గను భక్తితో కొలవమన్నది. ఆ యా వేళల పూలూ, ఆయా ఋతువుల పళ్ళూ యిమ్మన్నది. ఈ మాటల్లో తనను ఆ దేవికాపాడలేకపోయినా,ఆమెభక్తి ఏమాత్రం చెదరకపోవడంద్వారా, ఆమె శీలంలోని మహోదాత్తత మన కరుణను బాగా ఉద్దీపింపజేస్తోంది.చివరకు, నలుగురు కూర్చుని నవ్వేవేళల తన పే రొకసారి తలవమనీ, వాళ్ళు వాళ్ళు కన్న బిడ్డల్లోనొకరికి తనపేరివ్వమనీ చెప్పి 'బలబలా' ఏడ్చింది. వెంటనే కన్నులు తుడుచుకుని 'కలకలా' నవ్వింది. ఈ నవ్వు కేవలం మిగిలినవారిని సంతోష పెట్టడానికే. తాను కొద్ది నిముషాలలో ఆత్మహత్య చేసుకోబోతున్నది. అట్టిస్థితిలో ఆమె తన దుఃఖాన్నంతటినీ దాచేసుకుని, కేవలం తనవారిని తన దుఃఖంలో లీనంచెయ్యకుండా ఉండడానికి కలకలా నవ్వింది. ఆమెయొక్క శీలంలోని దైవత్వాన్ని యింతలని నిశ్చయించగలమా! ఇంత దివ్యమైన శీలం కలది కనుకనే, ఆమెకు జరిగిన అన్యాయానికి మన హృదయం అంతులేనివేదన పొందుతున్నది. ఆనాటి పరిస్థితులలో ఎంతో చింతనహింప జేస్తోంది: మన హృదయంలో ఇట్టి అనుభూతిని రగిలించడమే ఈ ఖండకావ్యంలో కవి యొక్క ధ్యేయం. అందుకు ఎంతో అనుగుణంగా పూర్ణమ్మ శీలాన్ని తీర్చి కృతకృత్యు డయ్యారు గురజాడ.

ఇక, ఈ కథాంత శిల్ప విషయం. పూర్ణమ్మ చివరకు ఆత్మహత్య చేసుకున్నది. ఈ విషయాన్ని కవి ప్రత్యక్షంగా చెప్పలేదు. మహావ్యంజనశక్తిచేత సూచించారు. ఈ వ్యంజనశక్తి కల్పిత చివరి చరణం కన్న ముందు, మరి రెండు చరణా లున్నవి. వీనిలోనే మనలో చాలా దుఃఖాన్ని రేకెత్తిస్తారు కవి.

—ఆవులు పెయ్యలు మందల చేరెను
పిట్టలు చెట్టను గుమిగూడెను
మింటను చుక్కలు మెరయుచు పొడమెను
యింటికి పూర్ణమ రాదాయె —

ఆమె ఆత్మహత్యా విషయం చెప్పకుండా ముందుగా "ఆమె యింటికి రాదాయె" అనడం ఎంతో జాలి కలిగిస్తుంది. ఇది విశిష్టమైన శిల్పశక్తి. పైగా యీ చరణంలో మరో విశేషం ఉంది! ఆవులు పెయ్యలు మందల్లో చేరడం, పిట్టలు చెట్లపై గుమిగూడడం—వాటి అనురాగ సహవర్యానికి ప్రతిబింబం. కానీ, ఆ స్థితికి పూర్ణమ్మ నోచుకొనలేక పోయిందనేది యీ చరణంలోని వ్యంగ్యం.

ఇక చివరి చరణం—కవిశక్తిమూర్తి గొన్న చరణం.

కన్నుల కాంతులు కలువల చేరెను,
మేలిమి చేరెను మేనిపసల్
హంసల చేరెను నడకల బెడగులు
దుర్గను చేరెను పూర్ణమ్మ —

దుర్గగుడిలోని కొలనులో దూకి ఆమె చనిపోయిందని వ్యంగ్యం చేయడం ప్రధాన విషయం. ఆమె ఆత్మహత్య ఎంత నిగూఢంగా చేసుకుందో ఆ విషయాన్ని అంత నిగూఢమైన శిల్పంతో చెప్పడం కవియొక్క ప్రావీణ్యం.

ఇంకా ఈ చరణంలోని వ్యంగ్యాన్ని వివరిస్తాను. బంగారమూ, హంసలూ, కలువలూ, స్పష్టంగా రమణీయాలు. పూర్ణమ్మ వీనిలో లీనమై పోయినది. అంటే—ఆమె శరీర సౌందర్యం యొక్క గొప్పదనం మనకు తట్టుతోంది. తద్వారా కవియొక్క పరమార్థం-అంత సుందరమైన ఒకానొక వస్తువు వృథామై పోయిందనేది మన స్ఫురణకి తేవడం.

ఈ చరణంలో మరొక సంపూర్ణత్వం ఉన్నది. కథ ప్రారంభంలోని చరణాన్ని మనం గుర్తుతెచ్చుకుంటే మనకిది గోచరిస్తుంది.

మేలిమి బంగరు మెలతల్లారా
కలువల కన్నుల కన్నెల్లారా—

అని కథ మొదలౌతుంది. అవే బంగారు, కలువలు కథ చివరలో పూర్ణమ్మతో ఏకమైనవి. కథ మొదట, చివర, వీనిని ప్రయోగించడం ద్వారా కవి కథ కొక స్వయం సంపూర్ణత్వాన్ని సాధించారు. ఇంత శిల్పమహత్వం ఈ కథాంతచరణంలో ఉండబట్టే "ఒక మహాకావ్యాన్ని చదివి ముగించిన అనుభూతి యీ చరణంలో మనకి లభిస్తుంది" అన్న శ్రీశ్రీ వాక్యం లోని పరమార్థం బుజువవుతోంది.

ఈ విధంగా పూర్ణమ్మ కథ విషాదాంశ పరిపుష్టి కలిగినదై, కవి తాను కథద్వారా సాధించదలచిన పరమార్థాన్ని పూర్తిగా నెరవేర్చుతోంది. పూర్ణమ్మమీద మిక్కిలి జాలి కల్గి, తద్వారా నాటి సంఘ పరిస్థితుల వైషమ్యం పతితుల హృదయాల్లో నాటుకొనడం కవి హృదయం. ఈ కథ కవి ఆశని పూర్తిగా నెరవేరుస్తోంది.

ఈ కథలోని శిల్పచాతుర్యం మహాకవికిసాధ్యం—అని వేరే చెప్పనక్కర లేదు.

[illegible]

పూర్వతాన మాసనం

విధానం:— వెల్లకిలా పడుకోవాలి. గాలి పీల్చాలి. చేతులుపాదలేవాలి. మెడ వీలు అంత వెనుకకు వంచి గాలి కుంభించి దృష్టి భూమధ్యమందుంచి వుండగలిగినంతసేపుండి గాలివిడుస్తూ యథాస్థానానికి రావాలి. ఇల్లా పన్నెండుసార్లు చేయాలి.

ఫలితాలు: నడుము నొప్పులు, పొడనొప్పులు నివారణ మవుతాయి.పశ్చిమోత్తానాసనంచేసిన వెంటనే యీ ఆసనంచేస్తే మలబద్ధకం నివారణ అవుతుంది. అతిమూత్రవ్యాధి నివారణ చేస్తుంది. చేతులకు బలం చేకూరుతుంది.

బ్రహ్మ నమస్కారం

విధానం: రెండుకాళ్ళు వెడల్పుగాపెట్టి నిలబడాలి. బాగావంగాలి. తల, రెండుకాళ్ళమధ్యగా పెట్టాలి. తొడలకిందుగా చేతులుతీసుకు రావాలి. తల క్రింద చేతులు ఉంచాలి. కళ్ళు మూసుకోవాలి. "ఓం" అని గాలి పీల్చి "నమః" అని గాలి విడుస్తూ 108 సార్లు చేయాలి. కాళ్ళు వంచరాదు. గమనిక కుంభకం—చేయరాదు.పూరక రేచకములు మాత్రం చేయాలి.

ఫలితాలు: జ్ఞాపకశక్తి వృద్ధిఅవుతుంది.సంకెకు బలం కలుగ జేస్తుంది. వాతనొప్పులు. వాయు నొప్పులు నివారణ మవుతాయి. కీళ్ల నొప్పులు వెంటనే నమసిపోతాయి.

ఊర్ధ్వ నమస్కారం

విధానం: వెల్లకిలా పడుకోవాలి. నమస్కార ముద్రను గుండెమీదుంచి గాలిపీల్చి కాళ్ళు ఎత్తి ముందు తల, నడుము,నమస్కార ముద్రతోపాటు రెండు అడుగులు ఎత్తి—తిరిగి గాలి విడుస్తూ యథాస్థానానికి రావాలి. ఇలా పన్నెండుసార్లు చేయాలి.

ఫలితాలు: నడుముకు మంచిబలం కలుగుతుంది. మలబద్ధం నివారణ మవుతుంది. ఆకలి కల్గుగజేస్తుంది. అతిరి నివారణ మవుతుంది. గుండెదడ నిరసం. నివారణమయి గుండెకుమంచి బలం కలుగజేస్తుంది.

నిర్వికల్ప సమాధి

విధానం: వెల్లకిలా పడుకోవాలి.చేతులుపెనుక్కవాలి—గాలి పీలవాలి. పీల్చినగాలిని పూర్తిగా విడచి—పొట్ట అక్కలించి, గుదస్థానంబిగించి, మనస్సులో ఏవిధమయిన తలంపులు రానీకకళ్ళు మూసుకుని ఉండకల్గినంతసేపుండి, ఉండలేనప్పుడు గాలి పీల్చుకోవాలి. గాలివిడచి పొట్ట అక్కలించి గుదస్థానం బిగించి ఎంత ఎక్కువసేపు ఉండకల్గితే అంతమేలు కలుగుతుంది.ఇల్లా పన్నెండుసార్లు చేయాలి.

ఫలితాలు: ఏకాగ్రత కలుగుతుంది.రక్తపోటు నివారణమవుతుంది. పొట్ట అక్కలించి యుండుటవల్ల,పొట్ట, పొత్తికడుపుకు సంబంధించిన సర్వ వ్యాధులు నివారణమవుతాయి. గుదస్థానం బిగించుటవల్ల నపుంసత్వం నివారణమయి వీర్యవంతులు అవుటకు అస్కారంవుంది. దేహా రెండు వేల నరాలకు గొప్పశక్తి ఏర్పడుతుంది.

పాదాంగుష్ఠాసనం

విధానం: ఒక కాలు పంజీరుతో గుదస్థానం బిగించి—రెండోకాలు మొదట కాలి తొడమీద ఉంచి నమస్కార ముద్రతో ఉండాలి. కళ్ళు మూసుకోవాలి. "ఓం" అని గాలిపీల్చాలి."నమః" అని గాలి విడవాలి.ఇల్లా పన్నెండు సార్లు చేయాలి. అదే విధంగా రెండోకాలితో కూడా చేయాలి.

ఫలితాలు: మోకాలినొప్పి నివారణ మవుతుంది. కాళ్లకు బలం చేకూరుతుంది. వీర్య వృద్ధికలుగజేస్తుంది. నిద్రలో వీర్యస్ఖలనం అయ్యేవారికి యిది అద్భుతౌషధంగా పనిచేస్తుంది.

—ఏలగొండ రామచంద్రరావు

మనోనిగ్రహం

శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి శంకరాచార్యస్వామి

గీతా తత్వాన్ని బోధించే గీత ఏర్పడ్డది. కష్టంలో కానీ, సుఖంలో కానీ, ఏవిధమైన ఉద్వేగమూ ఉండరాదని చెప్పుతున్నది. 'దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః' ఈ స్థితి మనకు రావాలంటే మనం పరిపూర్ణంగా ఈశ్వరుని శరణుజొచ్చితే కాని రాదు. ఈ విషయంలో భగవానులు ఎక్కువగా స్పష్టమైన ఆదేశాలని ఇచ్చారు. 'యుక్త ఆసీత మత్పరః' — 'మామేకం శరణం వ్రజ' — 'వాసుదేవస్సర్వమితి' ఇట్లాటివి సమభావంతో దర్శించలేక కోరికలతో క్రోధాలతో తనమనస్సు కొట్టుకొంటూ, సమత్వబుద్ధితో తన ధర్మాన్ని చేయలేని వాడిని గీత అయుక్తుడని పేర్కొంటున్నది. అయుక్తునికి బుద్ధిలేదు, భావనయూ లేదు. భావన అంటే భక్తితోడి శరణాగతి. ఎవ్వడైతే వానికి భావన లేకపోయిందో, వానికి శాంతి సహితము లేదు. శాంతిలేనివానికి సుఖ మెక్కడిది? 'అశాంతస్య కుతః సుఖమ్?' ఈ గీతోపదేశాన్ని అనుసరించే,త్యాగయ్య 'శాంతమూ లేక సౌఖ్యమూ లేదు'—అని కీర్తన వ్రాసినారు. ప్రాపంచిక సుఖాలపై తరచూ పట్లే మనస్సు సత్యసౌఖ్యాన్ని తెలుసుకోలేక, చిల్లిపడిన నేతిపాత్రవలె ఎన్నడూ నిండక భంగపడుతుంది. గీతాశాస్త్రంలో మనం చూచే 'యోగం' పరోక్షజ్ఞానానికీ, అపరోక్ష జ్ఞానానికీ, రెంటికీ అవసరమని తెలుస్తున్నది.

ఐతే గీతలో యోగశబ్దాన్ని ఉపయోగించబడిన సమత్వానికి అర్థం ఏకత్వం కాదు. రాజూ రైతూ సమమని కాదు దానికి అర్థం. సుఖ దుఃఖాలని సమభావంగా చూడటమే దానిఉద్దేశం. సారాంశం నియతకర్మలను చేయుమని. ఆ చేయడం ఫలాభిసక్తిలేక భక్తిలో ఆర్ద్రమైన హృదయాలతో చేయాలి. కర్మ పూర్తిగానే అది ఈశ్వరార్పితం కావాలని—ఇవి భగవానుని ఆదేశాలు. ఈ ఆదేశాలను పాటించాలంటే ఇంద్రియనిగ్రహం ఉండాలి. విషయ ప్రపంచంనుండిఇంద్రియాలను విముఖంచేయాలి. అట్లుకాక విషయములను చూచినచే తడవుగా, మనస్సు కళ్ళెములేని గుర్రమువలె పరుగిడితే వానిసాయంతో ఆత్మచింతననూ, సత్యదర్శనం గానీ చేయజాలము. ఇంద్రియాలతో ఉద్వేగమైన మనస్సు ప్రజ్ఞ తప్పిపోయి తుపానులో చిక్కుకొన్ననావవలె అల్లాడిపోతుంది. 'వాయుర్నావమివాంభసి' మనస్సుకూ, ప్రజ్ఞకూ గీతలో చేయబడిన తారతమ్యాన్ని మనం గుర్తుంచాలి—మనస్సు చేసే కార్యాలను అనుసరించి. సంస్కృతములో దానికి బుద్ధి చిత్తము అని పేర్లు పదాలు వాడుతుంటారు. అంతర్ముఖ ధ్యానము చేసేది ప్రజ్ఞ. గీతలోని ఉపమానంలో మనస్సు సముద్రంలోనూ, ప్రజ్ఞ నావతోనూ ఇంద్రియోద్వేగం తుపానుతోనూ పోల్చబడినది.

ఇంద్రియనిగ్రహ మనే అస్థిభారంపై, స్థితప్రజ్ఞత్వ మనే సౌధం కట్టబడింది. ఇంద్రియాలను అంతర్ముఖంచేస్తే,ఆత్మసాక్షాత్కారం సిద్ధిస్తుంది. ఎన్నో నదులు వచ్చి తనలో పడుతున్నా నిశ్చలంగా ఉంటుంది సముద్రం. 'ఆపూర్యమాణ మచలప్రతిష్ఠం'. ఆ విధంగా ఒకనిమనస్సు నిశ్చలమైతే అతడు జ్ఞాని. ఆత్మానాత్మ వివేచనంతో వ్యావహారిక బ్రహ్మాన్ని అనుసంధానించి ఆ ఆనందానుభూతితో జీవాత్మ పరమాత్మైక్యాన్ని సాధిస్తున్నాడు. ప్రపంచికుడు దేనిని నిజమని అనుకొంటాడో జ్ఞానికి అది మిథ్య. అందుచేతనే భగవానుడు అర్జునుడిని అతని కర్తవ్యాన్ని చేయుమని చెప్పడం. యుద్ధంచేయడం రాజ్యం

కోసంకాదు, కామక్రోధాదులను జయించి మనోనిగ్రహం లాభించిందంటే, నైష్కర్మ్యం సిద్ధించి, బ్రహ్మనిర్వాణానికి దారితీస్తుంది. ఆత్మపరమాత్మల ఐక్యతే బ్రహ్మనిర్వాణం.

—విశాఖ

ఆంధ్ర నాయకమణులు :

శ్రీ గాజుల లక్ష్మీనరసు సెట్టి

ఈస్టిండియాకంపెనీవారు ఏదరాజులతో ప్రభుత్వం చేయుచున్నప్పుడు, విదేశీపాలనలో జనులు నానా అగచాట్లు పడుచుండిరి. అధికారవాంఛచేతకో,ధనార్జనకొరకో,సంబంధముకొరకో కొందరు ప్రజానాయకత్వమును సాధారణముగా వహించుచుందురు గాని, లక్ష్మీనరసుశెట్టిగారు లోకోపకారకాంక్షతో తన కాలములో ప్రజాసేవకుడుగా మంచి నాయకుడుగా ప్రసిద్ధివహించెను. ఈయన మదరాసులో పెరియమెట్ట నివాసిగానుండి నీలిమందు వ్యాపారము చేయుచువచ్చిన సిద్ధులు శెట్టిగారికి 1806 లో జన్మించి వృద్ధికి వచ్చెను. వ్యాపారమునకు కావలసినంత చదువుమాత్రము తండ్రి యీయనకుచెప్పించి పిమ్మట వ్యాపారరంగమునందు దింపెను. తండ్రితోపాటు ఇతడు మొదట నీలిమందు వ్యాపారము జేయుచు, యాతడు గతించిన తరువాత స్వతంత్రముగా వ్యాపారము విదేశీయులతో చేయజొచ్చెను. అందులో నీతడు అగ్రగణ్యుడై ద్రవ్యమార్జించెను. కలకత్తా, బొంబాయిలలో సంకీర్ణ సంఘములను జూచి, "చెన్నపట్టణ స్వదేశీ సంఘ"మను పేరిట నితడొక సంఘమును స్థాపించి, యిప్పటి ప్రభుత్వపు అన్యాయములను అందులోని పౌరులు సర్వమువారిదృష్టికి తెచ్చి, తగిన విజ్ఞాపనలను చేయించుచు వచ్చెను. ఆ కాలములో క్రైస్తవ మిషనరీలు ప్రభుత్వము అండదండలు జూచుకొని గ్రామములలో దౌర్జన్యముగానూ తమ మతములో ప్రజలను కలిపించుచుండిరి. ఈ అన్యాయములనరికట్టుటకై యీతడు క్రిసెంటు ఇంగ్లీషు పత్రికను 1844లో నెలకొల్పి దానిలో వానిని వివరించుచుండెను. అనాటి మిషనరీలే నాక అధికారులతో తిరుపతిలో టిన్నికల్వెల్లి జాలును, సద్దరు కోర్టు న్యాయాధిపతి సర్ విలియం బర్టన్ మున్నగువారు బహిరంగముగా తమ ఆఫీసులలోనే మత ప్రచారము చేయుచుండిరి. విద్యార్థులకు మతము నూరిపోసి వారిని క్రైస్తవులుగా మార్చుచుండిరి. 1846లో ఏ... మిత్రయుగము ఆస్తిపై అధికారముండకుండ ప్రభుత్వము బూనుకొనగా, దానిని విరోధించి శ్రీ శెట్టి దాని చేయకుండా జూచిరి. అందుచే హిందువులకుగాను పెద్దపెత్తనముగా ఆయన ఆగినది. 12 వేలమంది సంతకములతో క్రైస్తవులగువారికే ఉద్యోగములు, న్యాయము కలుగుచున్నవి, దేశ మతీనవారికి అవకాశములు కలుగుటలేదని, హిందూ విద్యార్థులను పరీక్షలలో అన్యాయముగా నెగ్గకుండా జేయుచున్నారని గొప్పమహజరును ఈయన నాటి బ్రిటిషుపార్లమెంటుకు పంపించిరి. పన్నులియలేని బీదరైతులను పెట్టు త్రిప్పలు పెడుతుండటనే పార్లమెంటుమెంబరు మనదేశము వచ్చినప్పుడు ప్రత్యక్షముగా కడలూరు, కోయంబత్తూరు, కుంభకోణములలో చూపించగా నాతడు లండను వెళ్ళి వర్ణించి చెప్పెను. అందుపై పన్నులు వెమ్మడిగా వసూలు చేయుటకు,హింసించుటకు ఆర్డరులు వచ్చినవి. 1852 లో కంపెనీపాలనము తగ్గించి, రాణిగారి పాలనచేయుటకై కూడా ఏరు పార్లమెంటుకు నివేదించిరి. తర్వాత 1857 లో సిపాయీపితూరి యైన పిమ్మట రాణిగారు పాలన స్వీకరించి ప్రజల కేవిధమైన యన్యాయములు చేయమనియు, మత సంబంధములతో జోక్యము కల్పించుకోమనియు, ఉద్యోగములు వర్ణ జాతి కుల మత ఎక్కువ తక్కువలు లేక అర్హతనుబట్టి యిత్తుమనియు ప్రకటించెను.దానితో కొంతవరకు శాంతి నెలకొనెను.

క్రమముగా నీయన దేశసేవను ప్రభుత్వము గుర్తించినది. ఈయనకు ప్రభుత్వము సి.ఎస్.ఐ. బిరుదమునిచ్చి గౌరవించెను. ఈ మధ్య ... పడి వర్ష్వన్ ఆరోజులలో మైసూరు మహారాజాకు దత్తతాధికారము,తంజావూరురాజా రాజేపంత గౌరవము నిల్పుట, అట్లే కర్ణాటక నవాబు వంశీకులను గుర్తించుట మున్నగు కార్యములు సఫలమయ్యెను. ఇవి యున్నియు పార్లమెంటు నాటి చర్యలు.

నాటి గవర్నరు కౌనసులలో నీయన ఒక మెంబరుగా చేయబడెను. పచ్చయప్ప కళాశాల ఎగ్జిక్యూటివ్ కమిటీలో నొకడుగా నీయన తీసుకోబడిరి, దాని యభివృద్ధికై నిరంతర కృషి సల్పెను—రంగాచార్యులుగారి యను వకీలును శ్రీ శెట్టి గారు పోషించుటకై నియమించుకొనెను. అడ్వొకేటు జనరల్ జె.బి. నార్టను శ్రీ శెట్టి యుద్యమము అన్నిటియందు ... మిత్రుడుగా నుండెను. ఈయన 1868వ సంవత్సరంలో చనిపోయెను.

ఈయనకు వ్యాపారములోవచ్చుచుండిన లాభ మంతయు క్రిసెంటు పత్రిక కొరకును, యితర ధర్మకార్యములకును ఉపయోగించుచుండెను. ఈయన సేవకు మెచ్చి తిరువాన్కూరు రాజా, ఆయన మంత్రియు మిక్కిలి ప్రశంసించిరి. పచ్చయప్ప కళాశాలలో నీయన విగ్రహము నెలకొల్పబడెను. ప్రెసిడెన్సీ కాలేజీలో నీయన పేరిట యేటేట నొక స్కాలరుషిప్పు సంస్కృత విద్యార్థుల కిచ్చుచున్నారు. నీయన మరణానంతరము ప్రజలచే నేర్పాటు చేయబడుట యీతని సేవాబహుళతను తెలుపుచున్నది. శ్రీ శెట్టిగారు తరుచుగా పార్లమెంటుకు పంపే మహజర్లలో రైతుల కష్టాలు, ఆరోగ్య విషయమై చేయవలసిన పనులు, విద్యార్థులను యితరులను క్రైస్తవమతము లోనికి దుర్బోధలచేసి చేర్చుట, న్యాయస్థానములలో గూడ మతేతరుల కన్యాయము చేయుట, పన్నులు చెల్లించునప్పుడు దుష్టమైన బాధలు పెట్టుటయుత్యాదులన్నియు కంపెనీ యధికారులు తర్వాత ప్రభుత్వాధికార్లు చేయుచున్నట్లు చక్కగా నివేదించుచు వచ్చిరి.

ఈయన రాజకీయ నాయకుడుగానే గాక, సారస్వతమందును అభిమానియై పండితపోషకుడుగా యుండెను. చిన్నయసూరిగారి రచనల నీతడు ప్రోత్సహించుచు నాతనిచే శబ్దలక్షణ సంగ్రహము 1853 లో కృతినొంది వహించా... పడుచున్నట్లు దృష్టాంతములు కనబడుచున్నవి. చిన్నయసూరి యీయనకు వకీలుగారి కుమారుడట. 1857 సం.లో జరిగిన సిపాయీ పితూరీ కాలములో నీయన ప్రభుత్వ వ్యతిరేకిగానేమైన పనులు చేయుచున్నాడేమోనని సంశయించి ప్రభుత్వమీయనపై సి. ఐ. డి. లను వేసినది. గాని యిట్టి దేమియు లేదనియు కేవలమీతడు దేశసేవాభిలాషి యేనని యు తెలుసుకొని ప్రభుత్వ మీయనకు నాటినుండి బిరుదులు, గౌరవములు నొసగులనిచ్చి గౌరవించినది. నిజమునకాయనకు దేశాభిమానము తక్క అన్యములేదు—ఈయన కాలములోనే ఏనుగుల వీరాస్వామయ్య మున్నగువారొక లిటరరీసంఘం మొకదానిని స్థాపించి, యాపేకసభలు జరుపుచు ప్రజలకు వివిధ విషయములలో చైతన్యము కలిగించుచుండిరి. శ్రీ శెట్టి గారు ప్రచురించుచువచ్చిన క్రిసెంటు ఇంగ్లీషులో నొక ఆంగ్లేయ సంపాదకుని యాజమాన్యమున ప్రచురింపబడి పార్లమెంటు మెంబరు దృష్టికి వచ్చునట్లు చేసెను. ఆ సంపాదకుడు హార్లీ యనునతడు.

— శ్రీ కొత్త భావయ్యచౌదరి

రచయితలకు సూచనలు

కళా సాహిత్య, విజ్ఞానవేదికలో ప్రచురణకు పంపే వ్యాసాలు శిష్టవ్యావహారికంలో, అచ్చులో మూడుకాలములకు మించకుండు నట్లు విడివిడి అక్షరములలో వ్రాసి పంపవలెను.

కాగితము కొరతవల్ల దీర్ఘమైన వ్యాసాలను ప్రకటించడానికి సాధ్యపడదు. రచయితలు దయచేసి ఈ విషయాలనుగమనించ కోరెదము.



ప్రథమ సాధనము

చర్మ ఆరోగ్యానికి మరియు సౌందర్యానికి సింథాల్ యాదియైన సాధనము. సింథాల్ యందున్న అద్భుత క్రిమి నిరోధకమైన జి-11 శిశువుయొక్క సున్నితమైన చర్మమును, దానిమీద సామాన్యంగా పెరుగుచుండే లక్షలకొలది క్రిములబారినుండి కాపాడును...చర్మ పొడలను, ఉక్కపోతను, బట్టరాపిడివల్ల కలిగే చర్మరేగుడును పోగొట్టి నిరోధించును.

మనోహ్లాదకరంగా పరిమళ మొనర్చబడిన సింథాల్ చాలా సౌమ్యమైనది, శుభ్రపరచుచూ రక్షణనిచ్చును...అది కళ్లకు హానిచేయనిది... శిశువులుగల గృహమందు ఉండవలసినది.



రోగను గాలించే సబ్బు.
దుర్గంధమును తొలగించును కూడా

సంపూర్ణ రక్షణకోసం, మనోహరమైన సువాసనగల, దుర్గంధమును తొలగించే, శమనకరమైన జి-11తో గూడిన గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడర్ వాడండి.

"జి-11 ఏమిటి" అనే ఉచిత సచిత్ర పుస్తకము-కోసం 'గోద్రెజ్', బొంబాయి-12కు వ్రాయండి.

ఎస్. ఎచ్. బెనర్జీ కంపెనీ యొక్క క్రియేషను

గోద్రెజ్ సబ్బులలో ఉత్తమ నామము

రూపవాణి

ఫిల్ములకు పెట్టుబడి సహాయక సంఘం

చలనచిత్ర నిర్మాణానికి సహాయంగా ఏర్పాటైన ఫిలింపెట్టుబడిసహాయకసంఘం(ఫిలింఫైనాన్స్ కార్పొరేషన్) తృతీయ వార్షిక నివేదిక వెలువడడంతో ఆ సంస్థ యింతవరకుకొనసాగించిన కార్యకలాపాలు కొన్ని వెల్లడి అయినవి. అది ఫిల్ములకు పెట్టుబడి పెట్టడంలో సాగించిన కృషిఫలితం తుపుహ్రుతంగానే వున్నట్లు నివేదిక సూచించింది. 1,37,00 లాభం వచ్చినట్లు కూడా నివేదిక తెలుపుతున్నది. అయితే, ఈ లాభంలో చాలామట్టుకు కార్పొరేషన్ మూలధనం మీద బ్యాంకుల నుంచి లభించే వడ్డీయే. ఈ మూలధనం యాభై లక్షలు. ఇది హెచ్చుక అంతలోనే ఉండేపక్షంలో కార్పొరేషన్ పెద్దయెత్తున ఫిలిం నిర్మాణానికి సాయపడడం కష్టమే. ఈ పెట్టుబడిని ద్విగుణీతం అంటే కోటి రూపాయలు చెయ్యడానికి అవకాశం వుంది. అయితే, ప్రభుత్వం యీ మూలధనాన్ని హెచ్చించడంవల్ల సుముఖంగా వున్నట్లు కనుపించదు. పైగా ఈ ఏడాదికి కార్పొరేషనుకు ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఋణంగా యివ్వడానికినిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది. దీనివల్ల కార్పొరేషన్‌కు కలగగల ప్రయోజనం అంతంతగానే వుండగలదట.

ఇప్పటికి కార్పొరేషన్ ఫిలిం నిర్మాతలకు మంజూరు చేసిన మొత్తం 81 లక్షల రూపాయల పై చిలుకు. ఇందులో యధార్థంగా చెల్లించిన మొత్తం రూ. 35,5,000 ఈ వైరుధ్యానికి కార్పొరేషన్ నివేదిక రెండుకారణాలను వివరిస్తున్నది. మొదటిది : ఫిలిం నిర్మాతలకు ఋణాలు వారు తమ నిర్మాణంలో సాధించిన పురోభివృద్ధి దృష్ట్యానే వాయిదాల రూపంలో యివ్వడం రెండవది :ఋణం మంజూరు చెయ్యడానికిముందు నిర్మాతలు తమవంతు నిర్మాణవ్యయాన్ని భరించి నిర్మాణం సాగించలేక పోవడం.

ఫిలిం నిర్మాతలఋణానికి పెట్టుకున్న దరఖాస్తు అమలులో ఉండదగు కనీసపుగడువు పరిమితిని నిర్ణయించడంవల్ల రెండవ కారణంగా పేర్కొనబడిన చిక్కును అధిగమించవచ్చు. పెద్దమొత్తాలను మంజూరు చేసినప్పటికీ అవి వినియోగించబడకపోవడంవల్ల వాటిని మంజూరు చేసిన ప్రయోజనం తక్కువేకదా !

ఇక ఋణాలను తిరిగి రాబట్టుకొనడంపరిస్థితి కూడా అంత తృప్తికరంగా కనుపించదు. దీనికి నిర్మాణం మెల్లగా కొనసాగడంవల్ల తిరిగి చెల్లించడంకూడా ఆలస్యంగానే జరుగుతూ ఉండవచ్చు నని నివేదిక సూచిస్తున్నది. తగుమాత్రం బడ్జెట్ చిత్రాలకే కార్పొరేషన్ ఋణలిస్తున్నదనీ అయితే వీటిపంపిణీకి డిస్ట్రిబ్యూటర్లు అంతజోరుగా ఎగబడడంలేదనీ నివేదిక పేర్కొన్నది. కార్పొరేషన్ స్వయంగా డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లు చేసుకోవాలని ఫిలింనిర్మాతలు కూడా వున్నవలహాసంఘం సిఫారసు చేసింది. అయితే కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కోటక్ యిటీవల మద్రాసులో ప్రసంగిస్తూ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్‌లకు పూనుకోవడంపట్ల సుముఖతను వెలిబుచ్చలేదు. ఋణాలను సత్వరంగా రాబట్టుకొనడానికి మరొక మార్గం లేదనే చెప్పవచ్చు.

ఏమైనప్పటికీ ఫిలిం నిర్మాతలకు పెట్టుబడి సహాయం చెయ్యడంలో నేమి, వాటి నిర్మాణం సత్వరంగాపూర్తి చేయుంచి,ఋణధనాలనువసూలు చేసి, ఎక్కువమందికి ఎక్కువగా సహాయం చేసి ఫిలిం పరిశ్రమ ప్రగతికి మరింతగా కార్పొరేషన్ తోడ్పడగలదనే ఆశిసు నా ము.

బొంబాయిలో రెండు కంబయిన్‌ల ఏర్పాటు

బొంబాయిలోని చలనచిత్ర నిర్మాతలు 12 మంది "యునైటెడ్‌ప్రొడ్యూసర్స్" అనేపేరుతో కంబైన్ (సంఘం) స్థాపించుకొన్నారు. శ్రీ నజీర్‌హుస్సేన్ భవనంలో ఇటీవల సమావేశమై సాలుసరి సభ్యత్వం చందా పదివేల రూపాయలోనూ సగం అయిదేసి వేలు చెల్లించారు. కంబైన్ పేర బ్యాంకులో ఖాతా ఏర్పాటు కాగానే మిగిలిన అయిదేసి వేలూ చెల్లిస్తారు.

కంబైన్ నియమావళిని రూపొందించడానికి శ్రీ బి. ఆర్. చోప్రా, శ్రీ జి. పి. సిప్పీ, శ్రీ. మోహన్‌సెఘాల్‌లతో ఒక కమిటీ ఏర్పాటైంది.

జులై 17 తర్వాత ఈ 12 గురు నిర్మాతల చిత్రాలు ఏది విడుదలైనా పదిశాతం రాబడి వేరే తీస్తారు. అందులో సగం ఏడాది కొకసారి సభ్యులు పంచుకొంటారు. మిగిలినది 'రిజర్వు' నిధిగా వుంటుంది.

ఇది ఇలావుండగా చిత్రాల నిర్మాణం, పంపిణీ, ప్రదర్శనలను ఒక సంఘంగా ఏర్పడి నిర్వహించే నిమిత్తం శ్రీ సునీల్‌దత్తు ఒక 'కంబైను' ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు.

తెలుగు చిత్రాలు

'సిరి సంపదలు' నిర్మించిన పద్మశ్రీ పిక్చర్స్ వారు మరొకచిత్రం నిర్మాణానికి సిద్ధపడుతున్నారు. శ్రీ ఏ.నాగేశ్వరరావు, జమున,శారద,సూర్యకాంతం ముప్పుగువారు ఈ చిత్రంలో నటించనున్నారు. ఆచార్య ఆత్రేయ సంభాషణలు వ్రాశారు. శ్రీ సి. నారాయణరెడ్డి పాటలు వ్రాశారు. మాస్టర్ వేణు సంగీత దర్శకుడు. శ్రీ పి. పుల్లయ్య బి. ఏ., ఈ చిత్రానికి దర్శకులు. నిర్మాత శ్రీ ఏ. వెంకటేశ్వర్లు. హైదరాబాద్‌లోని శ్రీ సారథీస్టూడియోస్‌లో ఈ చిత్రం నిర్మించబడుతోంది.

•

రోజా ఫిలిమ్స్‌పేర శ్రీ యడవల్లి లక్ష్మీనారాయణ నిర్మిస్తున్న 'అమ్మ—నాన్న' చిత్రంలో శ్రీ కాంతారావు, హరనాథ్, నాగయ్య, రాజనాల, చదలవాడ, బాలకృష్ణ, జానకి, రాజశ్రీ, హేమలత, సురభి బాలసరస్వతి, ఛాయాదేవి ముప్పుగువారు పాల్గొంటున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, శ్రీ యడవల్లి వ్రాసుకొన్నారు. ఆయన ఒకటిరెండు పాటలు కూడా వ్రాయవచ్చు. శ్రీ టి. వి. రాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు. శ్రీ మల్లి ఇరానీ ఛాయాగ్రాహకుడు, శ్రీ ఏ. కె. చోప్రా నృత్య దర్శకుడు.

•

శ్రీ కాంతారావు, రేలంగి, కె. వి. ఎస్. శర్మ, కృష్ణ కుమారి, రాజసులోచన, గిరిజ ముప్పుగువారు ప్రధానభూమికలునిర్వహిస్తున్న కనకదుర్గ ఫిలింసువారి చిత్రం 'ఆవేదన' త్వరితగతిని శ్రీ గోపీనాథ్ దర్శకత్వంలో తయారవుతూవుంది. శ్రీ ఘంటసాల సంగీత దర్శకుడు. శ్రీ ఎం. ఏ. రహమాన్ ఛాయాగ్రాహకుడు.

"బందిపోటు" చిత్రంలో ఇ. వి. సరోజ

హిందీ చిత్రాలు

మరి పదిరోజుల షూటింగ్‌తో ఫిల్మాసియా వారి 'దూజ్‌కాచాంద్' చిత్రం నిర్మాణం పూర్తి అవుతుంది. శ్రీ భరత్‌భూషణ్ నిర్మిస్తున్న ఈచిత్రంలో అతనితోపాటు అశోక్‌కుమార్, బి. సరోజాదేవి, చంద్రశేఖర్, సులోచన, ఉల్హాస్, ఆఘా ముప్పుగువారు నటిస్తున్నారు. శ్రీ రోషన్ సంగీతదర్శకుడు. శ్రీ నితిన్‌బోసు ఈ చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు.

•

దర్శక నిర్మాత హెచ్. ఎస్. రావెయిల్ చిత్రం 'మెరే మెహబూబ్' ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మాణం పూర్తి అయింది. రాజేంద్రకుమార్, సాధన ప్రధాన భూమికలు ధరించిన ఈ చిత్రం ఆగస్టులో విడుదల కానుంది.

ఈ చిత్రం కథను వినోద్‌కుమార్ వ్రాశారు. అశోక్‌కుమార్, నిమ్మి, ప్రాణ్, ముంతాజ్‌బేగం జానీవాకర్‌లు కూడా ఈ చిత్రంలో పాల్గొంటున్నారు. షకీల్‌బదాయని పాటలు వ్రాశారు, నౌషద్ అలీ సంగీతం సమకూర్చారు.

•

శ్రీ బి. ఆర్. చోప్రా నిర్మించిన 'గుమ్రా' చిత్రం ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ మూడవ తేదీవరకు వెనిస్‌లో జరిగే అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవానికి భారతీయ ఫీచర్‌చిత్రంగా పంపబడుతూవుంది. ఫ్రెంచి భాషలో సబ్ టైటిల్సుతో ప్రత్యేకంగా ఎడిట్ చెయ్యబడిన వెర్షన్ యిది.

•

ప్రకాష్ పిక్చర్స్ అధినేత శ్రీ విజయభట్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న 'హిమాలయ్ కి గోద్ మే'చిత్రం షూటింగుప్రారంభమయింది. మనోజ్‌కుమార్, మాలా సిన్హాను ప్రధానభూమికలు నిర్వహిస్తున్నారు.

హిమాలయ పర్వత పాదం దగ్గరవున్న ఒక కుగ్రామం కథారం గంగా, ఓంప్రకాష్ మంత్రవేత్తగా మనోజ్‌కుమార్ ఆధునిక వైద్యునిగా ఈచిత్రంలో పాల్గొంటారు. కల్యాణ్‌జీ,ఆనంద్‌జీలు సంగీతం సమకూరుస్తున్నారు.

పునర్జన్మ

లోగడ ఇల్లరికం, భార్యాభర్తలు, కులగోత్రాలు చిత్రాలను నిర్మించిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారు పూర్వచిత్రాల ధోరణికాకుండా సరికొత్తధోరణిలో నిర్మించబడిన నూతన చిత్రం పు న ర్జ న్మ.

ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్స్ వారు మొదటినుండి వారి చిత్రాలలో కొత్తదనాన్ని ఇముడ్చటానికి కృషి చేస్తున్నారు.

రజితోత్సవం చేసుకొన్న ఇల్లరికం చిత్రంలో వారెంతో కొత్తదనాన్ని, అంతకుముందు లేనటువంటి హాస్యాన్ని ఇల్లరికపు అల్లుళ్ళ బాధల రూపంలో ఇమిడ్చారు.

రాష్ట్రపతి రజతపతకం పొందిన భార్యాభర్తలు చిత్రంలో 'భార్యా భర్తల'మధ్య ఆధునిక సమాజంలో వచ్చే సమస్యలను చిత్రించారు. ఒకసారి తప్పుచేస్తే జీవితాంతం క్షమార్హంకాదనటం తప్పు అని యీ చిత్రంలో చూపించారు. ఈ చిత్రంలో హాస్యాన్ని, ఆనందాన్ని సరికొత్త స్థాయిలో అందజేశారు.

రాష్ట్రపతి యోగ్యతాపత్రం పొందిన కులగోత్రాలు చిత్రంలో కథయందు కొత్తదనం చూపించారు. వారి చిత్రాలన్నిటిలోనూ హాస్యానికి చాలా ప్రాధాన్యమిచ్చారు.

పునర్జన్మ చిత్రంలో సంవిధానానికి ప్రాముఖ్యం ఇచ్చారు. హృదయాలను కదలించే కరుణామయ భావాలతో నింపివేసే సంవిధానాన్ని యీ చిత్రంలో చూపించారు.

అందువలన ఇల్లరికం, భార్యాభర్తలు, కులగోత్రాలు చిత్రాల మాదిరికాకుండా యీ చిత్రంలో హాస్యానికంటే మానసిక సంఘర్షణకు ప్రాముఖ్యత ఇవ్వబడింది.

మతి చలించిన ఒక యువకునికి మనసిచ్చి అతనిలో మధురస్మృతులను రేకెత్తించి,చైతన్యాన్ని కలిగించిన ఒక అసమాన యువతి అపూర్వత్యాగం యీ చిత్రంలో హృదయానికి హత్తుకునే విధంగా చిత్రించారు.

హైదరాబాద్, శ్రీ సారథీ స్టూడియోస్‌లో 4 నెలలలోనే బహువ్యయప్రయాసల కోర్చి, నిర్మించబడిన యీ చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి, వాసంతి, సూర్యకాంతం,సంధ్య, గుమ్మడి, పద్మనాభం, రమణారెడ్డి, ప్రభాకరరెడ్డి ముప్పుగువారు నటించారు. యువ దర్శకుడు శ్రీ కె. ప్రత్యగాత్మ దర్శకత్వం వహించిన యీ చిత్రం యీనెలలోనే ఆంధ్ర దేశమంతటా విడుదల కాబోతున్నది. ఈచిత్ర నిర్మాత శ్రీ అనుమోలు వెంకట సుబ్బారావు.

"బిస్ సాదల్ బర్సాత్" చిత్రంలో బిశ్వజిత్, ఆశాపరేఖ్

భరణీవారి కొత్త చిత్రం

ఉత్తమ చిత్ర నిర్మాణ సంస్థగా పేరు పొందిన 'భరణీ' పిక్చర్స్ మరో ఉత్తమ చిత్ర నిర్మాణానికి సర్వసన్నాహాలూపూర్తి చేసుకున్నారు.

'భరణీ' అధినేత శ్రీ రామకృష్ణ 'సాత్ పాకే బాంధా' అనే బెంగాలీ చిత్రం హక్కుల్ని, నిర్మాణదశలో వుండగానే, కొన్నారు. తర్వాత ఈ చిత్రం బెంగాలంతటగా విజయవంతంగా పడవడమూ, మాస్కో ఫిలిం ఫెస్టివల్‌కు పంపబడడమూ, ఆ ఫెస్టివల్లో, యీ చిత్రంలో నటించిన శ్రీమతి సుచిత్రాసేన్ 'ఉత్తమనటి'గా ఎన్నికకావటమూ అందరికీ తెలిసినవిషయమే.

భరణీచిత్రంలో ప్రధానభూమికలు శ్రీమతి భానుమతి, శ్రీ ఎన్. టి. రామారావుగార్లు నిర్వహిస్తారు. రచన శ్రీ పిచ్చేశ్వరరావు. దర్శకత్వం శ్రీ రామకృష్ణ.

టూకీ వార్తలు

ఇటీవల ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలో 'బొండా'లనే ఆదివాసి తెగవారికి డాక్యుమెంటరీ విద్యాచిత్రాలు చూపబోగా అంతకుముందు ఎన్నడూ చలన చిత్రాలు చూసివుండనివారు తెర మీద బొమ్మలు కనిపించగానే భయభ్రాంతులై చెల్లా చెదరుగా పారిపోయారు.

•

జేమ్సు మిచ్నెర్ రచించిన 'కారవాన్స్' అనే నవల ఫిలిం హక్కులను మెట్రో గోల్డ్విన్ మేయరువారు కొన్నారు.

•

బొంబాయిలోని ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీ రోషన్‌లాల్ మల్‌హోత్రా ఎన్నికైనారు.

"పునర్జన్మ" చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి

"పెంచిన ప్రేమ" చిత్రంలో హరనాథ్, జానకి

మాతృ ఋణం

నన్ను నమ్ముకున్న దేశమా!
నిన్నెన్నటికీ వంచించను!
పవిత్రమైన నీ పేడలో
ప్రాణంపోసుకున్న నేను,
ఆప్రాణం నీరక్షణకై ధారపోయ
వెనుదీయను! వెనుదీయను!

నా స్వార్థమే చూసుకుని—
చేసేప్రతిపనిలో "నేను" "నాది"
అనే సంకుచితభావాన్ని
ప్రతిబింబించుకొని—
నలుగురికి నిరుపయోగంగా బ్రతికి
పుట్టినగడ్డకే పుండుగా మారలేను!

నీ కడగండ్లుచూసి కన్నీరు
కార్చలేని నాడు—
నీ చిత్తక్షోభ నా రక్తాన్ని
జ్వలింపచేయని నాడు—
నా మనుగడ దేనికి చెప్పు!

సిక్కుద్రోహం వూహల్లో తలపెట్టినా,
నా నిర్లక్ష్యంవల్ల నీకే అపకారం జరిగినా
ముందుతరాలవారు నన్నుక్షమించరు!
నాకు నరకంలోకూడ స్థానముండదు!

పవిత్రాత్ములు, ప్రచండశూరులు,
శాంతిదూతలు, విశ్వనేతలు
వూపిరిపోసుకున్న ఈ గడ్డపై
జన్మించిన నేనెంత అదృష్టవంతుణ్ణి!
జన్మజన్మలకైనా నీ సీడనే పుట్టాలని
భగవంతుని కోరుకుంటా!

పవిత్ర రక్తంనాలో ప్రవహిస్తున్నంతవరకు
జీవితపు తుది ఘడియలవరకు
నీకోసమే జీవించి, నీమహిమనే కీర్తించి,
భక్తిభావంతో నీపూజనే గావించి
జన్మతరింపజేసుకుంటా!
నా దృష్టిని విశాలంచేసుకొని
ఆచరణ పరిధిని పెంచుకొని
అడ్డొచ్చే అవరోధాల నధిగమించి
అడుగు ముందుకే వేస్తా!
తనుమనధనాల నర్పించైనా
విజయం చేకూరుస్తా నీకు!
నన్నుదీవించు నా మాతృదేశమా!
నీ దీవెనే నాకు శ్రీరామరక్ష!

—పరిగి రాధాకృష్ణ, బి. ఇ.

కలంస్నేహితులు

1129. డి. సుబ్రహ్మణ్యం, కేరాఫ్ శ్రీ సి. హెచ్. శ్రీరామమూర్తి, మర్చెంట్, గొల్లప్రోలు, వయస్సు 19. సెవెన్తుఫారం చదివాడు. హిందీ మధ్యమ కూడా చదివాడు. కలంస్నేహం, డిటెక్టివ్‌లు చదవడం హాబీలు, ఫుట్‌బాల్ ఆడటంకూడా సరదా. తమ్ముడికి సిస్టర్స్ లేరట. కనక సిస్టర్స్ అడ్రసులు కావాలంటాడు. "ఏ సిస్టర్ వెంటనే జవాబిస్తుందో వాకు ఈ క్షణంలో స్ఫురించడంలేదు. ఆగస్టు 15 సమావేశానికి వచ్చేసిస్టర్స్‌కు నేనే రిస్టాను. ఇష్టమైతే వారు రాయవచ్చు."

1130. కె. గౌరిశంకర్, డోర్ నెం. 27—2—1. వీరభద్రపుడ, రాజమండ్రి. వయస్సు 24. ప్రస్తుతం మెట్రిక్ చదువుతున్నాడు. కులం బ్రాహ్మణులు. సినీఫోటోలు, కలంస్నేహితులకు పంపడం, స్టాంపుల సేకరణ, సినిమాలు మంచివి అయితే అయిదారుసార్లు చూడటం, స్నేహితులతో సంతోషంగా మాట్లాడటం, చీట్లపేక బాగా ఆడటం, రేడియోలో ఫిలింసంగీతం వినడం, స్నేహితుల ఉత్తరాలకు వెంటనే సమాధానాలివ్వడం హాబీలు. చెల్లాయిలకు మాత్రం రిప్లయి లెటర్స్ రాస్తాడట.

1131. దువ్వాడ రామారావు, మంగలివీధి, విజయనగరం, విశాఖపట్నంజిల్లా, తమ్ముని వయస్సు 19 ఏళ్ళు. కబాడీ, ఫుట్‌బాల్ ఆట అంటే ఇష్టం. కలంస్నేహం, నవలాపఠనం, రేడియోశ్రవణం సరదాలు. సైంటిఫిక్, సైకలాజికల్, ఫిలసాఫికల్ భావాలు కల సోదరి సోదరీమణుల స్నేహం కోరుతున్నాడు.

"థియొసాఫికల్ డెమొక్రాటిక్ వర్గారాభావాలను వదిలివేశావేం బ్రదర్. మరోమాట. ఉత్తరాలు తెలుగులోనే వ్రాయమని సోదర సోదరీమణులను ప్రార్థిస్తున్నాడు."

1132. కుమారి అద్దేపల్లి విద్యావతి, కేరాఫ్ శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి గారు, బి. ఎ. బి. ఇడి. జిల్లాకోర్టువద్ద, ఈడేపల్లి, మచిలీపట్నం. వయస్సు 13. సిప్తుఫారం చదువుతోంది. సంగీతం, కవిత్వం, చిత్రలేఖనం చెల్లి అభిమాన కళలు. టాగూర్, శరత్‌లు అభిమాన రచయితలు. సోదరీమణుల స్నేహం మాత్రమే కోరుతుంది. "బాలవిహారం బందరు శాఖ ప్రారంభోత్సవానికి నేను వచ్చినప్పుడు మీ నాన్నగారు ప్రసంగించారు. అవునా? శారదారాణి అడ్రసా? 26—25—16 దుర్గివారివీధి, గాంధీనగరం విజయవాడ. ఈవారం ఆ అమ్మాయిరాసిన వ్యాసం చదివి నీఅభిప్రాయం తెలియజేయి."

1133. పి. రాధాకృష్ణ. 13—1—54, దోవలపాలెం, ఒంగోలు, గుంటూరు జిల్లా, వయస్సు 17. పి. యు. సి. చదువుతున్నాడు. టైపురైటింగు (ఇంగ్లీషు) హైయ్యర్ ప్యాసైనాడు. హిందీలో రాష్ట్రభాష ప్యాసైనాడు., మంచిసినిమాలు, మంచినవలలు, వారపత్రికలు, చదివి క్రమేపి జ్ఞానాభివృద్ధి చేసుకొంటాడు. తమిళం వ్రాయటం, మాట్లాడ్డం కోరిక. ఎవరైనా నేర్పితే సంతోషంగా నేర్చుకొంటాడు. పై హాబీలుకల సోదరసోదరీమణులతో స్నేహం చేస్తాడు. "బాబాయీ తెలుగులోనే నీ వుత్తరం రాసివుంటే ఇంకా సంతోషించేవాణ్ణి. నువ్వు నివసిస్తున్నది దోవలపాలెమో, దోవలపాలెమో తెలియదు. ఎలా ఉచ్చరించేదీను. ఇది రాస్తున్నప్పుడు (రాత్రివేళ) దోమలు ఒకటి రెండు కుట్టుతున్నందున దోమలపాలెం అనాలనిపించింది. దాని అక్కడ దోమలు వున్నాయో లేదో అని సందేహించి "దోవలపాలెం" అన్నాను. నేను రాసింది కరెక్టేనా, జేకరెక్టా?"

1134. వి. హనుమంతరావు, బి. ఇ. మోతిలాల్ నెహ్రూ రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీహాస్టల్. తిలియార్‌గంజ్ పోస్టు, అలహాబాద్, ఉత్తరప్రదేశ్. ఇంగ్లీషు తెలుగు నవలలు చదవడం, ఇంగ్లీషు, తెలుగు, హిందీ సినిమాలు చూడటము, టేబిల్‌టెన్నిస్, కలంస్నేహం తమ్ముడి హాబీలు. చెల్లెళ్ళ లేరు...ఒక సోదరీమణి స్నేహం కోరుతున్నాడు. ఉత్తరాలపై అడ్రసు ఇంగ్లీషులో రాయాలి.

బాలవిహారం

మెధస్సును పెంచే మేథమెటిక్స్

"అబ్బబ్బబ్బ! ఛీ పాడు లెక్కలు, తెల్లారి అయిదింటిమంచి చేస్తున్నాను. ఒక్క లెక్క కాన్సర్లు రావయ్యె. బుద్ధి తక్కువయి తీసుకున్నా గాని లేకపోతే అసలు తీసుకోకే పోదును : ఏమైనాసరే, ఈవేళ వెర్రి గ్రూపు మార్కులు రావలసిందే" అంటూ ఏ రోజు కారోజు ప్రతి యుక్తంగా తిట్టుకొంటుంటుంది. కమల.

ఈలెక్కలు మన ప్రాణంతీయడానికే సృష్టించి నట్టున్నాడు దేముడు. ఇది మా విమల కామెంట్. బబ్బు ! ఈ లెక్కలంటేనే తలనొప్పోయ్. ఇది తలనొప్పి జబ్బుగల వినత చిరాకు. అసలీ ప్రపంచంలో కన్నింటికంటే కష్టమైంది లెక్కలేనే ! బొత్తిగా లెక్కలు రాని పార్వతి స్వానుభవ వాక్యం.

అసలీ లెక్కలు లేకపోతే ఏదేము డేడ్చాడు ? రాజ్యం ప్రశ్న. రోజు ఇలాంటి కామెంట్సుతో క్లాసు క్లాసు దద్దరిల్లుతూంటుంది మాది.

అసలీ లెక్కలు లేకపోతే నేం అనగల మా రాజ్యం పోపూట అన్నం మానేస్తే ఏం అని వచ్చినా అనుకోదు సుమండీ !

అందుకే ఈ వేళ ఈ వ్యాసం వ్రాయా అనిపించింది. అసలీ లెక్కలనేవి మనం కనిపెట్టినవా మన ప్రాణం తీయడానికి ప్రాచీనకాలంనుంచి ఎందరో గణితశాస్త్రజ్ఞులు కష్టించి కాల్‌క్యులేషన్ వేసినవి ఈనాడు మనం మోడల్ లెక్కలు చెప్పి మరో లెక్క చేయమంటే ఆన్సర్లు రావని పుస్తకాలు గిరాటు వేస్తుంటాము.

మనం ఈనాడు లెక్కపెడ్తున్న ఒకటి, రెండు లాంటి అంకెలు ఎప్పుడు, ఎవరు కనిపెట్టారు ? ఎలా కనిపెట్టారు వంటి వన్నీ మనం ఒక్కసారైనా ఆలోచించేందుకు ప్రయత్నించం. అవ అంతదాకా మన వూహలు సాగవు లెక్కల్ని దుమ్మెత్తిపోయడం తప్పించి.

అసలు లెక్కల్లో ఎన్ని భాగాలు, ఎన్ని రకాలు వున్నదీకూడా మనం తెల్సుకుందుకు ప్రయత్నించంగదా !

సర్వసాధారణంగా తరచు సిక్సుఫారం నుంచి ప్రతి విద్యార్థీ ఆల్జీబ్రా, జామెట్రీ, ట్రిగనామెట్రీ మీదుగానే ప్రయాణం సాగిస్తారు.

గణితశాస్త్రానికి ప్రాణమయినటువంటివి, పునాదిరాళ్ళలాంటివి, వేరు లాంటివి అంకెలు. సంఖ్యలూను.

ఇటువంటి అంకెలు అన్నీ ప్రాచీన హిందూ వేదాలలో ప్రప్రథమమైన "ఋగ్వేదంలో వెలిసి వున్నాయి.

వారు ఆ నాడు ఎలా ప్రారంభించారు? భూమి తనచుట్టూ తాను తిరుగుతూ, అర్కునిచుట్టూ కూడా తిరుగుతుం దన్న విషయం మనవా ళ్ళీనాడు కొత్తగా కనిపెట్టిందేమీ కాదు. ఆనాడు అంటే ఆ వేదకాలంనాటివారే భూమి సూర్యునిచుట్టూ పరిభ్రమించగల కాలాన్ని చంద్రుడు భూమి చుట్టూ పరిభ్రమించగల కాలాన్ని ఒకదాన్నిబట్టి మరొకదాన్ని భాగించగా వచ్చినదాన్నిబట్టి గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, ఇలా విభజించిపెట్టారు. కనుకే, ఆనాటినుంచే ఋతువులు కూడా ఇన్నిన్ని నెలం కిలా మారుతాయని ప్రాయబట్టే మనకీనాడింత సులభంగా ఉన్నాయి.

అప్పుడే ఈ జామెట్రీ కూడా ఉద్భవించింది. సరిగ్గా 1000 బి. సి. నుంచి జామెట్రీ బాగా వృద్ధిగాంచిం దనడానికి నిదర్శనంగా ఆపస్తంబ సుళువు సూత్రాలు అనబడే పుస్తకం నిలిచి వుంది. ఈ పుస్తకం 1000—800 బి. సి. మధ్య వ్రాయబడి ఉంటుందని శాస్త్రజ్ఞుల అంచనా.

ఆ పుస్తకంలోనే కొన్నిపద్ధతులతో జామెట్రీ లెక్కలు, వృత్తాలు, పరిధులు లాంటివన్నీ వ్రాయబడ్డాయి.

అసలీ వృత్తాలనేవి ఎలా కనిపెట్టాలనిపించిందికూడా అందులో రాశారు. అదివచువుతుంటే మనమూ వున్నాం దేనికి అనిపిస్తుంది. అనాడు యజ్ఞగుండాలుండేవన్న సంగతి అందరికీ తెలిసిందేగదా! ప్రతివాళ్ళు యజ్ఞగుండంలో సర్పి (నెయ్యి) పోస్తూ చుట్టూరా తిరుగుతుండేవారుట. ఆ తిరగడంతో ఈ చుట్టుకొలతలు వృత్తాకారంగా తిరగడం ఇవన్నీ గమనించి కనిపెట్టగలిగారట. ఇహ ఈ జామెట్రీ అలా కొంత అభివృద్ధి అయి నిలచిపోయింది.

తరువాత 6 వ శతాబ్దం బి. సి. నాటికాలంలో గ్రీసుదేశస్థుడైన పైతాగరస్ తన సిద్ధాంతాలతో మానవాళిని సవాల్ చేశాడు. ఈయన సిద్ధాంతాలే మనంఇప్పుడుసాల్వ్ చేస్తున్నవి కూడ. ఈయన రాకతోనే మనం ఈయన సిద్ధాంతాల ప్రభావానికి లోనయి పూర్తిగా ప్రాచీనకాలపు విషయాన్ని తెల్సుకోవడానికి టైము చాలక వదిలేసి వెనుకబడిపోయివుంటాం.

అసలు అతిసులభంగా కొట్టుకుపోయేదీ, తేలిగ్గా తెలిసిపోయేదీ, అంకెపక్కన సున్నా ఉంటేనే. అసలీ సున్నా కనిపెట్టిం దెవరు ? సత్పురుషులని పేరెన్నికగన్నవారిలో కొందరు మరి కొందరు పులస్త్యుని థియరీ, లోమకుని థియరీ, వశిష్ఠుని థియరీ, ఇలా చెప్పుకోవచ్చు మనం. జ్యోతిషశాస్త్రాన్ని కూడా అంకెలతో లగ్నాలవి వేసి చెప్పడం మానవులకోసం రాసిపెట్టుంచారు వారు.

అసలింతకీ ఈ లెక్కలు ఎప్పుడు బాగా ప్రచారంలోకి వచ్చాయి?బి.సి. 15వ శతాబ్దిమంచి అని తెలుస్తోంది.

వి. డి. 3 వ శతాబ్దంలో ఆర్యభట్టు అనే పండితుడు దీన్ని కొంత సంస్కరించాడు. ఈనాడు "ఆల్జీబ్రా గుండె గాభరా" అనిపించుకుంటున్న బీజగణితం (కాంపోజిట్ మాథమెటిక్స్) ఈ మహానుభావుడే ప్రవేశపెట్టాడు. అందువల్లే ప్రథమ తాంబూలం తిన్నగా ఆయన్ని చేరుకుంది. ఆయన స్వయంగా గొప్ప ఉద్గ్రంథాన్ని రాశాడు కూడా. దానిపేరు "ఆర్యభట్టీయం" అంటారు. ఇందులో ఈయన రాసినన్ని మెథడ్స్, థియరీలు, అన్నీ వోపికవుండాలేగానీ, చదవాలంటే చాలా రోజులు పట్టాయి. ఈయ నీ బీజగణితం ప్రవేశపెట్టడంతోనే సంతృప్తి పడలేదు. భవిష్యత్తులో గెలీలియో లాంటి మహానుభావుల "టెలిస్కోప్" కనిపెట్టడం నిమిత్తం కటుకవ్యవహారమనే మరో పుస్తకం కూడా రాసే మరీ అమరు డయ్యాడు. ఇందులో ఈయన రాసినవన్నీ ఈనాటికీ అర్థంచేసుకోలేక పోయామని సహృదయంతోవప్పుకుంటున్నారు వైజ్ఞానికులు.

ఈయన తరువాతి శతాబ్దంలో వరాహమిహిరు డనే ఆయనచంద్రగుప్త విక్రమాదిత్యుని కాలంలో నవరత్నాలనబడే కవులలో ఒక రత్నం. ఈయన ఫిజిక్సు లెక్కల్ని గురించి అనేక గ్రంథాలు వ్రాసి రాజసన్మానం పొందాడు. ఈయన రాసిన వాటిల్లో ముఖ్యమైనది "పంచ సిద్ధాంతాలు" "బృహత్సంహిత"అనేగ్రంథాలు. ఈయన ప్రథమంగా సైన్సులోని పలభయి రకాల్ని విప్పి చెప్పాడు. ఈయన పుస్తకాలు ఇంగ్లీషు, మొదలైన వివిధ భాషల్లోకి తర్జుమా చేయబడ్డాయి. 17—19 శతాబ్దాల మధ్య.

ఈ సమయంలోనే బ్రహ్మగుప్తు డనే మరో గణితశాస్త్రవేత్త "బ్రహ్మగుప్త సిద్ధాంతాలు" అనే పుస్తకం రాస్తూ, లెక్కలేని సమీకరణాలులోని జామెట్రీని గురించి తెలియచెప్పాడు. వృత్తపరిధి, వ్యాసము, అర్ధవ్యాసం, ఇలాంటి లెక్కలు ఈనాడు అర్థమెటిక్, జామెట్రీ, అన్నింటికీ కావలసి వచ్చిన 22/7 అనే పై ని సృష్టించిన ఘనకీర్తి ఈయనదే!ఇప్పుడు మనం22/7 అంటున్నాం. అప్పుడు 62831853/20000000 ఈ పద్ధతి ప్రకారం గుణించడం, భాగించడం చేసేవారు. ఆర్యభట్టుది, బ్రహ్మగుప్తునిది రెండూ కలిపి నూతనత్వాన్ని అన్వేషించాలని గ్రీకు శాస్త్రవేత్తలు ప్రయత్నించారు. కానీ, అస్తవ్యస్తంగా తయారైపోవడంతో, 'వర్గీయ' కటక మనే గ్రంథాన్ని (బ్రహ్మగుప్తునిది) తమ భాషలోనికి తర్జుమా చేసుకున్నారు.

ఈనాడు "స్క్వేర్" అని అంటున్న మనకొన్ని లెక్కల్ని మహావీరాచార్య అనే పండితుడు తన "గణితసార సంగ్రహ" మనే పుస్తకంలో "జీరో" తో ప్రారంభించి 35 రకాలు తేల్చాడు.

అక్కడితో మరికొంత అభివృద్ధి గాంచిన గణితం భాస్కరాచార్యునితో మరింత రాణించింది. ఈయన 18 కాండలు రాసాడు. అర్థమెటిక్, జామెట్రీ, ఆల్జీబ్రా వీటిల్ని గురించి క్షుణ్ణంగా 18 పుస్తకాల్లో ఈయన రాసినట్లేవరూ రాయలేకపోయారు. ఉజ్జయినీ నివాసి అయిన భాస్కరాచార్యుడు, ఆ తర్వాత లీలావతి బీజగణితంలో సోపానా లంకరించి మానవాళిని పునీతం చేశారు.

16 వ శతాబ్దిలోని ఈ భాస్కరాచార్యుని లెక్కల ఫలితమే అక్షాంశాలు, రేఖాంశాలు, అనబడేవి మనకోసం నిర్మితమయ్యాయి. ఆయన ఇతర గ్రంథం జ్యోతపతి ప్రకరణం అనేది.

అప్పైని భాస్కరాచార్యుని తరువాత ఎవరూ బీజగణితాన్ని తిరిగి కొత్తపోకడలతో విప్పిచెప్పినవా రింతవరకూ కానరాలేదు.

స్థూలంగా దీని కథ యిది: దీన్నిబట్టి మనకి తెలిసిందేమిటి ? గణితశాస్త్రం మన భారతీయుల జన్మహక్కని. తరతరాలుగా ప్రాచీనకాలం నుంచి మహామహిమాన్వితుల కాటపట్టు, నివాసభూమి అయిన భారతావనిలో అఖండ మేధాశక్తి సంపదలతో, ఖండఖండాల విఖ్యాతిగాంచిన మనవారి కష్టార్జితాన్ని ఈనాడు మనం లెక్కలంటే తలనొప్పి, ఎందుకు పెట్టినట్లు? ఇలాంటి మాటలతో న్యూనత పరచుకొంటున్నాంఅంటే అది ఎవరికి అన్వయిస్తుంది? మనకే !

అజ్ఞాన తిమిరాన్ని అంతంచేసి విజ్ఞాన దీపాల్ని వెలిగించిన మనిషిలో వివేకవంతమైన సునిశితమైన మేధాశక్తిని పెంపొందింప చెయ్యాలంటే లెక్కలు సైన్సే కావాలి. ఈనాడీ భారతదేశం బీదస్థితిలో ఉంటానికి కారణం ఏమిటి ? మన బద్ధకం, నిర్లక్ష్యం, విసుగు, చిరాకుల వల్లే ! సంఘానికి పటిష్టమైన పునాదులు వెయ్యాలంటే అఖండమైన విజ్ఞానం ఉండితీరాలి. అనాడే మనని కన్న భారతమాత నిరాశా, నిట్టూర్పులతో దైన్యంగా రాల్చే అశ్రువులను కిలకిలలాడే నెమ్మోముతో దరహాసచంద్రికలతో ఆనందబాష్పాలుగా మార్చుకుని మన భవిష్యత్తు ఉజ్వల దీప్తి కాంతివంతం కావాలని ఆశీర్వదిస్తూ, ఆనందించగలదు.

స్టూడెంట్సును తీర్చిదిద్దే బాధ్యత పూర్తిగా విద్యాబోధకులది. తెలియకపోతే ఒకసారి కింకొకసారి చెప్తుండాలేగాని కసురుకుని, అక్షింతలేస్తూ పిరికితనంకలిగించకూడదు. అప్రస్తుతమేఅయినా నా అనుభవం ఒకటి వ్రాస్తాను. ఒకసారి ముందు పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకున్న నేను ఆదేవిడు ఆ తర్వాతి క్లాసు టెస్ట్‌లో పదిమార్కులు తక్కువగా రావడంతో పరీక్ష పేపరు చూపిస్తూ, 'క్రితంసారి అందరిలోకీ మంచిమార్కులు తెచ్చుకున్నావని సంతోషించాను. ఈసారి పదిమార్కులు తగ్గిపోయాయి.వచ్చేసారి ఇంకో పది తగ్గిపోతాయి. ఇలా అయితే, వచ్చేఏడు పరీక్షంకి ఎన్నాస్తాయో తెలుసా' అంటూ కేకలేసేరు మాస్టారు. అంతే ఆ దెబ్బతో ఎప్పుడు లెక్కలువేయాలన్నా ఆ మాటలే గుర్తురావడం, నాకీ మార్కులు రావు కాబోలు, రావు, రావు అని ఏడుస్తూ కూర్చునే దాన్నేగాని, పోనీ ఆ పదికింకోపది తెప్పించుకుందాం అని వుండేది కాదు. సర్వసాధారణంగా చిన్నమాట అంటేనే చిన్నబుచ్చుకోవడం నా కలవాటు గనుక అదే పెట్టుకుని బాధపడుతూండేదాన్ని. ఆ తర్వాత తర్వాత ఆయనే గ్రహించుకుని "నేను విన్న చిన్న బుచ్చాలని అనలేదమ్మా!తెలివితేటలుండీ నిర్లక్ష్యం చేస్తే మాటలే అనవసరం. రేపటినుంచి చక్కగా చదువుకోవాలి." అన్నారు. ఆ ధైర్యంతోనే లెక్కలు బాగా చేసి కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకోవాలని ఆశిస్తూ, ఆ తర్వాత చెప్పేదేముంది. ఇలాంటి ఉపాధ్యాయులు ఉంటే చాలు. చేస్తావేమో మొగ్గలోనే త్రుంచి రాణి ఫస్టుగా చదువుతుందనే పేరు తగ్గిపోకుండా చూడాలని అనే ఆ మాట అన్నాగాని మరేమీ లేదు" అని చాలా బాధ పడ్డారు. కనుకమనకి అసలిపోలు కూడా అర్థం చేసుకునేపాటి దూరదృష్టి వుండాలి.

—ఎ. శారదారాణి.

విజయవాడ—3

నీలాటి రేవుకాడ

—వ. వేం. ల. స. నా. శర్మ

స్వర్గీయ శ్రీ పింగళి వెంకయ్యగారు

శ్రీ పింగళి వెంకయ్యగారి జీవిత చరిత్రను ఆదివారపు దినపత్రికలో చూసేను. జాతీయ పతాక నిర్మాతవంటి మహానుభావుని దుస్థితి చదివి నాకళ్ళవెంట నీళ్ళుతిరిగాయి.

పోయిన సంవత్సరమంతా బెజవాడలోనే వుండుట వలన ఎలా అయినా ఆమహాత్ముణ్ణి వెళ్ళి దర్శనం చేసుకోవాలని, ఆయన జరిపిన మహత్తర కృషిని ఆయనద్వారానే తెలుసుకొని ఆనందించాలని నిశ్చయించుకొన్నాను.

ఆ రోజు ఆదివారం. అదే పావర్వదినం. ఆ రోజే వారి యింటికి సాయంత్రం నాలుగు గంటలకు వెళ్ళాను. చిట్టినగర్‌లో బస్‌దిగి సుమారు ఒక మైలు నడిస్తే వారి యిల్లు చేరుకోగలిగాను. ఆయన నివసించేది బహుశా కుటీరం అనవచ్చేమో అన్నట్టుగా వుంది. ఒకే గదితోకూడిన, పాడుపడిపోయిన గోడంతోవుంది ఆపాక. ఎన్నో ఘన కృత్యాలను సాధించిన మహాత్మునికి యిదేనా మనప్రభుత్వం చేస్తున్న సత్కారం అని ఆశ్చర్య పోయాను.

ద్వారం దగ్గరనేకూర్చుని అతి హీనస్వరంతో, నేను చేసిన నమస్కారానికి ప్రతిగా "ఎవరుబాబూ! మీరు?" అన్నపలుకరింపు యింకా నా చెవులలో వినిపిస్తూనే వుంది. ఆ పలుకరింపులో ఎంతో ఆప్యాయత కనపడింది నాకు. కొద్ది నిముషాలలోనే ఎంతో ఆప్యాయత పొందగలిగాను. ఎన్నో విషయాలను అడిగి తెలుసుకొన్నాను.

వెంకయ్యగారు పాల్గొన్న బోయరుయుద్ధం నాటి విశేషాలను వివరిస్తుంటే, అంతటి హీనస్వరంలోకూడా ఎంతో గాంభీర్యత, ఉద్రేకం చూడగలిగాను. జాతీయపతాక నిర్మాణాన్ని, దాని విషయమై "ది నేషనల్ ఫ్లాగ్ ఫర్ ఇండియా" అనే పుస్తకాన్ని వ్రాసి ప్రచురించడం మొదలయిన సంగతులు చెప్తుంటే ఎంతో ఆశ్చర్యం కలిగింది.

"డైమండ్ ఫీల్డ్' ని ప్రస్తావించి నప్పుడు ఆయన ఎంతో ఉత్సాహంతో కొన్ని సంగతులు చెప్పగలిగారు.అందులో ముఖ్యముగా చెప్పిన వివరాలివి: వజ్రానికి ఒక తల్లిరాయివుంటిది వుంటుందని, దాని చుట్టూ చిన్నరాళ్ళూ పుడతాయని, కర్బనము, వజ్రము ఒకేజాతికి చెందినవని అయితే వజ్రము క్రిస్టలైజ్ అయినదని వెల్లడించారు. యీ"డైమండ్ ఫీల్డ్" విషయమై ఆయనదక్షిణ అమెరికా వెళ్ళి సాధించగలిగారట. అక్కడే యీ వజ్రాలగురించి ఎక్కువగా అభిప్రాయని కూడా చెప్పారు.

ప్రత్తి వివరాలు అస్వస్తతగా వుండుటవలన ఎక్కువగా తెలియజేయ లేకపోయినా కొన్ని వివరాలు మాత్రం చెప్పగలిగేరు. "ప్రత్తి" పండించడంలో ఆయన ఎంతగానో కృషిసల్పినారట. అందుకే కాబోలు ప్రత్తివెంకయ్యగారని కూడా ఆయనని అంటారు.

దక్షిణ అమెరికా వెళ్ళినప్పుడు నౌకాప్రయాణం, కొలంబో సందర్శించడం, అక్కడే మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసుకావడం వంటి విశేషాలు వెల్లడిస్తుంటే అంతటి మహానుభావునికి యింతటి దుస్థితి పట్టిందా అని ఆశ్చర్యంకలిగి దైవానికి కూడా దయలేకపోయిందా అనిపించింది.

ఇన్ని సంగతులు ఆయన ఎంతో గొంతు నొప్పి, గుండెదడతో వున్నా తెలియజేసినందులకు నేనెంతో ఋణపడి ఉన్నాను. ఇలా ఒక గంట కాలం గడిచేసరికి ఆయన సతీమణిగారు గొంతు నొప్పికి ఔషధం తెచ్చియిచ్చారు. ఆ మందును నాస్యపానముంతో ఆ మహానుభావుని గొంతుకకు పూయుటవంటి అదృష్టభాగ్యం కల్గింది. మందుపూతవేసిన కొద్ది నిముషాలకే ఆయన ఎంతో ఆప్యాయతతో "గీతా" ప్రబోధంలోని ఒక శ్లోకాన్ని వివరించి, "ప్రతిఫలాపేక్షలేని సేవయే నిజమయిన సేవ"యని నాయీ చిన్న అదృష్టాన్ని సరిపోల్చి అందించిన ఆశీర్వాదాన్ని నా జీవితాంతం మరువలేని సంఘటన.

అంతటి మహానుభావుణ్ణి సందర్శించి, ఆయన ఆప్యాయతని చూరగొన్నానవే గర్వం లేకపోలేదు. వణుకుతున్న ఆయన స్వహస్తాలతో నాడైరీకో యిచ్చిన "ఆటోగ్రాఫ్"ని చూస్తుంటే ఆయన మాట్లాడుతున్నట్టుగానే వుంటుంది. గాంధీ తాత తరువాత గాంధీతాతవంటి బోసినోరు, కంటిదృష్టి తక్కువైనా పుస్తకాన్ని చదవాలని అభిలాష, సాహిత్యాభిలాషి అయిన శ్రీ పింగళి వెంకయ్యగారు యిక మనకు లేరని పేపర్లో చదివేసరికి ఒక్కసారిగా గుండెగతుక్కుమంది. శ్రీ వెంకయ్యగారు యిక మనకు లేకపోయినా ఆయననిల్పిన మన జాతీయపతాకాన్ని చిరకాలం నిల్పుకోవాలి, ఎప్పుడూ ఆయన్ని మననం చేసుకోవాలి.

శ్రీ పింగళి వెంకయ్యగారి పరిచయ భాగ్యాన్ని కలిగించిన దైవానికి కృతజ్ఞత తెల్పుతూ, ఆయనకు భక్తితో నా శ్రద్ధాంజలిని ఘటిస్తున్నాను.

—డి. కె. ప్రసాద్

విశాఖపట్నం.

సుభాషితాలు

దేశార్థమునకు ఉపయోగపడని ఆత్మోద్ధరణ ఉద్ధరణమే కాదు — అరవింద యోగి

ఏమిచూచినా నీ యిష్టము వచ్చినట్లు మాట్లాడక మౌనము వహించుము. మితసంభాషణ శ్రేయోదాయకము. —శ్రీ శారదాదేవి

ఇతరుల అభ్యుదయానికి కృషిసల్పేవాడు ఆదర్శవాది. —గాంధి

బాలవిహారం సభ్యులసమావేశం

బాలవిహారం విజయవాడ కలంస్నేహితుల క్లబ్ సమావేశం 15 ఆగస్టున బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 వరకు జరుగుతుంది. సభ్యులందరు వస్తారనే ఆసిస్తున్నాను.

లోగడ తన కార్యదర్శి పదవికి రాజీనామా యిచ్చిన తమ్ముడు ముళ్ళపూడి సత్యనారాయణరావు (విజయవాడ—7) నా ఆదేశంపై రాజీనామాను ఉపసంహరించుకొన్నందున యిటుపైన తిరిగి కేంద్రసంఘానికి ఎప్పటివలె ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తాడు.

తారాబలం-చంద్రబలం

11—8—1963 మొదలు 17—8—1963 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు. పూర్వార్థ కటకంలో శుక్రుడు. కర్కాటక సింహంలో సూర్యుడు. సింహంలో బుధుడు. కన్యలో కుజుడు. ధనుస్సులో కేతువు. మకరంలో శని. మీనంలో గురుడు. మేష వృషభ మిథున కర్కాటకాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు.

ప్రత్తి, నూలు వస్త్రములు—నిలకడ. నూనె, విత్తనములు — స్వల్పతేజీ. పసుపు — నిలకడ, తగ్గు దలకావచ్చును.

మేషం

(అశ్విని, భరణి, కృత్తి 1 పా.)

జీవితంలో మంచి మార్పు రాదగు సమయం. ప్రయత్నం ఎక్కువ అవసరం. అపాద్యం అంటూ కనిపించదు. కాని ప్రస్తుతం పెట్టుబడులరూపంలో మీ ధనాన్ని విరివిగా వినియోగించవలసివస్తుంది. ప్రయోజనం కనుపిస్తుంది. సాంకేతిక విద్యలలో ప్రావీణ్యత కలవారికి ప్రభుత్వంలో గౌరవస్థానం లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలు ప్రోత్సాహంగా ముందుకు సాగుతవి. కాంట్రాక్టు వంటి పనులు కమీషన్ వ్యాపారాలు లాభదాయకంగా కలిసి వస్తాయి. ఆదాయమెంత వచ్చినా, అవసరములకు వెదుకుకొనక తప్పదు. కుటుంబవిషయాలు సుఖంగా సాగిపోతవి.

వృషభం

(కృత్తి 2, 3, 4 పా. రోహి. మృగ 1, 2 పా.)

కాలం జరిగినకొలదీ మీ పరిస్థితులలో ఒకింత క్రొత్తదనం కనుపిస్తూ, పైగల బాధ్యతలు భారము తగ్గిపోవుచుంటుంది. పారస్పరతములో మీ ప్రతిభ రాణించి సంఘములో గౌరవము సమకూరుతుంది. వివేకులతో పరిచయం. పెద్దలసానుభూతి లభిస్తుంది. వృత్తి వ్యాపారములు గౌరవప్రదంగా సాగిపోచుంటవి. నూతన మార్గాలలో స్వల్ప ఆదాయం సంప్రాప్తమవుతుంది. కుటుంబంలో విఘ్నంగూర్చిన యోచనలు ఒక దారికివచ్చి మనశ్శాంతి లభిస్తుంది. మాతృవునకు స్వల్ప అనారోగ్యం. వాహనము నుండి జారిపడుట, పశునంపదను విక్రయించుట మొదలగు సూచనలను కలవు.

మిథునం

(మృగ. 3, 4 పా. ఆరు. పున. 1, 2, 3 పా.)

క్రమంగా అన్ని వ్యవహారాలు ఒకదారికి వస్తవి. అనేక సందర్భాలలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. తరచు గొప్పవారితో సమావేశాలు సంభవిస్తుంటవి. వృత్తి, వ్యాపారాలలో పోటీ కనుపిస్తున్నా శక్తిసామర్థ్యములు వినియోగించి ఫలితం పొందగలుగుతారు. భాగస్తులతో కలసి చేయు వ్యాపారాలు మాత్రం కొంత చికాకు కలిగిస్తుంటవి. బంధుమిత్రుల రాకపోకలతో ఆదాయముకు మించిన ఖర్చులతో కుటుంబంభారం పెరుగుతుంది. తలచిన తలంపుగా ద్వారా సమకూరి తొందరలు తీరుతవి. ప్రయాణ మూలక కార్యసిద్ధి అవకాశం.

కర్కాటకం

(పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

మీ పోర్పుకు మీ శ్రమకు తగిన ఫలితం పొందకలుగుతారు. వ్యవహారానుకూలం. మీ మాటకు గౌరవం సమకూరుతుంది. విరుద్ధ భావంకల వారు కూడా ఈ సమయంలో మీ మాటను గౌరవించి మీమార్గాన్ని అనుసరిస్తారు. వృత్తి ఉద్యోగాలలో మిమ్ము వేధించ జూచేవారుంటారు. వారి ఉడుత వూపులు ఏమియు చేయజాలవు. ఎట్టి సందర్భంలో మీ నిగ్రహ శక్తిని కోల్పోకూడదు. వ్యాపారం లాభసాటిగా సాగిపోతుంది. ఎదురుచూస్తున్న ఆదాయం చేతికంది అవసరములు తీరుతవి. ప్రయాణ మూలక కార్యసిద్ధియు గౌరవ ధనలాభములును సమకూరుతవి.

సింహం

(మఖ. పుబ్బ, ఉత్తర 1 పా.)

క్రమంగా మీ పరిస్థితులలో అనుకూలమార్పులు అభివృద్ధి సూచనలు అగుపిస్తవి. ఇంతకుముందు అపాద్యంగా తోచిన వ్యవహారాలు, విస్తృతం చేయదలచుకొన్న వ్యాపారాలు, లాభదాయకంగా పరిణమిస్తవి. ఉద్యోగ వ్యాపారాలలో నిలకడ చిక్కి ముందుకు పోగల అవకాశములు లభిస్తవి. శత్రువులు అమిత్రులును తాము తెలుసుకొని క్రమంగా వెనుకకు తగ్గుచుంటారు. నూతన మార్గాలలో ఆదాయం లభించేటట్లు తోచినా ధనలోపంవల్ల కొంచెం నిదానించవలసివస్తుంది. ఆర్థిక అనారోగ్య ఇబ్బందులు తొలగి కుటుంబంలో ప్రశాంతత లభిస్తుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.)

ముందువెనుకలు పారచూసుకోకుండా అనుసరించిన మార్గాలు ప్రస్తుతం కొంత శ్రమగా తోస్తవి. ఏదోవిధంగా మీ మాటను, మీ బాధ్యతను చెల్లించుకొని మీ గౌరవాన్ని నిలబెట్టుకో కలుగుతారు. వ్యాపారరంగంలో ఉన్నదున్నట్లు ఎకాఎకి మాట్లాడుటవలన కొంతమందితో విరోధం కావలసివస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో సామాన్యానుకూలం. అధిక్యత అంతగా కనుపించదు. ఇతరులతో పొత్తు, పోటీలకు సిద్ధపడకూడదు. అనారోగ్య సూచన లున్నవి. శుభవార్తలు తెలుస్తవి. ఆధ్యాత్మికవిషయాసక్తి అధికమవుతుంది. దైవకార్యాలు నెరవేరుతవి. బంధుమిత్రులతో ఉత్సాహంగా కాలం జరిగిపోతుంది.

తుల

(చిత్త 3, 4 పా. స్వాతి, విశా 1, 2, 3 పా.)

స్వవిషయంలో చిక్కులు కనుపిస్తున్నా పరమార్థానికి వెనుకాడరు. కాదు, లేనప్పుడు, వాత్సల్యంత వరకు ఇతరులకు సహాయపడుతుంటారు. సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతవి. ఇది చూచి సహింపలేనివారు కూడా కొందరు లేకపోలేదు. ఉద్యోగ — వ్యాపారాలలో కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుంది. రాకకులవల్ల, పై అధికారులవల్ల కొన్ని పేచీలు వస్తుంటవి. కాని సమర్థించుకో కలుగుతారు. మీ క్షేమంకోరి మీ అభివృద్ధికి తోడ్పడు స్నేహం లభిస్తుంది. నూతన మార్గాలలో ధనాదాయం అందివచ్చి అవసరములు తీరుతవి. తరచు అనారోగ్యములు వెంబడించుట కుటుంబ విషయాలు కొంచెం చికాకుపరుస్తవి.

వృశ్చికం

(విశా 4 పా. అనూ, జ్యేష్ఠ)

కొన్ని సందర్భాలలో అసంతృప్తి తోస్తున్నా ధైర్యంతో మీ పనులను సాధించుకో కలుగుతారు. అధికారులతో కాగలపనులు అనుకూలంగా నెరవేరుతవి. అభివృద్ధి మార్గాల ననుసరించి తరచు ప్రయాణాలు. ఖర్చులు అధికం. కొంచెం శ్రమ తోచినా ఉపయోగం కావుంటుంది. ఉద్యోగ, వ్యాపారంలో క్రమాభివృద్ధి కనుపిస్తుంది. మీ సమర్థత కార్యరంగంలో స్ఫుటమవుటవలన గౌరవం సమకూరుతుంది. రావలసిన డబ్బు కొంచెం నిదానంగా చేతికందుతుంది. కుటుంబంలో సుఖ సంతోషాలు లభిస్తవి.

ధనుస్సు

(మూల, పూషా, ఉషా 1 పా.)

మీ పనులు ప్రయత్నములు అప్పటికప్పుడు నెరవేరేటట్లు తోచినా, నిదానం తప్పదు. ఎవరుటవారు ముఖప్రీతికి మాటలు చెప్పినా పనులు చేయుటం సమస్యగానే ఉంటుంది. మార్పును బట్టి వ్యవహార రంగంలో ఎప్పటికప్పుడు మాతృమార్గాలు అనుసరించవలసి వస్తుంది. ఉద్యోగ వ్యాపార పరిస్థితులు అన్నియు యథాక్రమంలో గౌరవప్రదంగా సాగిపోచుంటవి. మీ పరపతితో పెలువురకు సాయం చేయకలుగుతారు. శక్తికి మించిన ఖర్చులు ఏదోవిధంగాసమర్థించుకొనుచు ముందుకు పోకలుగుతారు. ప్రయాణ సూచనలున్నవి. స్వాహార్పులు ప్రస్తుతం తగవు.

మకరం

(ఉషా 2, 3, 4 పా. శ్రవ, ధని 1, 2 పా.)

ఒకప్పుడున్న ఉత్సాహం మరొక సమయంలో కనుపించదు. శ్రమపడిన విషయాలలో ఫలితం అందుకునే వరకు సందేహంగానే ఉంటుంది. కాని మీ వ్యవహారాలన్నీ మీకు తోడ్పడును. ఏవిధంగాను కొరత లేకుండా సమకూరుచు ఉంటుంది. ఉద్యోగ వ్యాపారాలలో మీ శ్రమకు తగిన ఫలితం పొందుతారు. అధికారుల అనురాగ బాధ్యతలు లభిస్తవి. ఆస్తికి, అప్పుకు సంబంధించిన వ్యవహారాలలో కొంత అనుకూలత అగుపిస్తుంది. క్రమంగా, కుటుంబ పరిస్థితులలో ఆర్థిక అనారోగ్య ఇబ్బందులు తొలగి ప్రశాంతత చిక్కుతుంది.

కుంభం

(ధని 3, 4 పా. శత, పూభా 1, 2, 3 పా.)

ముందుగా మీ శక్తిని అవకాశమును చూసుకోకుండా ఎక్కువ ధన వ్యయంతో కార్య పనులను తలపెట్టకండి. మిత్రులవల్ల ఆశించినంతగా ప్రయోజనం కనుపించదు. నూతన వ్యాపార వ్యవహారముల గూర్చి ప్రయాణాలు అవసరములు కలుగుతవి. ఉద్యోగ వ్యాపారాలలో కొంచెం అనుకూలత. అభివృద్ధి అగుపిస్తుంది. నూతన మార్గాలలో ఆదాయం అందివచ్చి అవసరాలు తీరుతవి. గొప్పవారితో స్నేహం లభిస్తుంది. కుటుంబ విషయాలు ప్రశాంతంగా సాగిపోతుంటవి. మీ ఆరోగ్యం శ్రద్ధగా చూసుకోవలసి ఉంటుంది.

మీనం

(పూభా 4 పా. ఉభా, రేవతి)

శుభ సూచనలు కనుపిస్తవి. ఇంతకుముందు ఎదురుతిరిగిన వ్యవహారములన్నియు అనుకూలంగా కలిసివస్తవి. అధికారవర్గంలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ప్రస్తుతం పెట్టుబడుల రూపంలో అధికంగా ధనం వినియోగించవలసి వస్తుంది. శ్రమతోనైనా ఫలితం బావుంటుంది. ఉద్యోగంలో అధికారం పెరిగే సమయం. మంచి అవకాశాలున్నవి. స్వల్పఆదాయ సమకూరినా అవసరములను గట్టెక్కుచుంటారు. తప్పదు. కుటుంబంలో స్వల్ప అనారోగ్యములు సూచిస్తూ నమసిపోతుంటవి.

నా లహరి జీ



పరిణామ బాల అకాల శక్తి కాడు. వస్త్రాలు ఉపసమి గాంచిన దివ్యౌషధము పై వ్యాధి ఎన్ని సంవత్సరములుగ ఉన్నప్పటికీ, ఎంత పొడావృద్ధి చేసింది ఉన్నను, ఏ వయస్సులో ఉన్నవారైనా బాగుచేయబడును. ఆపరేషన్ అవసరం లేదు.

15 రోజుల మందు ఖరీదు రు 20/— ముందుగా రు. 5—/ అడ్వాన్సు పంపాలి.

అనుభవ వైద్యశాల, హెడ్ ఆఫీసు : నెల్లూరు—2

బాక్‌లా

అర్ధాంగిక్షీణత, ఉదరరోగాలు, లివరులో వాపు, సుస్తిశూలలు, కడుపులో త్రిప్పుట, అజీర్ణం మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.

384 గ్రాముల బుడ్డి వెల రూ. 3/-. ఒకేసారి 3 బుడ్లుల కొంటే రూ. 8-53. ...హిందీలలో వ్రాయండి.

దీ బాక్‌లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7

బొమ్మల భారతం..... [విరాటపర్వం]

చిత్రకారుడు : శ్రీ మండపాక సీతారామాంజనేయులు

పుస్తక పరిచయం

సువర్ణశృంఖల

(చిన్న కథల సంపుటి)

రచన: డాక్టరు యస్వీ జోగారావు, ప్రాప్తిస్థానం: క్వాలిటీ పబ్లిషర్సు, విజయవాడ. మూల్యం: రూ 1—50.

చిన్న కథల కథనం తొత్తి ఆసియాలో జన్మించినదని, అందులో మన భారతభూమిలోనే జన్మించినదని కొందరుపండితుల అభిప్రాయం. ఆరుసప్తటికీ నేటి ఈ రోజులలో మన చిన్న కథల రచనలమీద పాశ్చాత్యప్రభావంగాఢంగా కనుపిస్తుంది. ఈ ప్రభావం మూలంగానే తమ పరిసరాల్లో జరిగే సంఘటనలనే కథావస్తువులుగా తీసుకొని అనేకమంది రచయితలు కథల నిర్మాణం సాగించారు. శ్రీ డాక్టర్ యస్వీ జోగారావుగారు రచించి, సంపుటించినసువర్ణ శృంఖల యను గ్రంథములోని కథలన్నీ అలాంటివే.

ఈ గ్రంథంలో ఏడు కథలున్నాయి. ఈ కథలన్నీ శిష్టజనవ్యవహారిక భాషలోనే రచింపబడ్డాయి. కాని అక్కడక్కడ భాష గ్రాంథిక భూయిష్ఠమయి పాండిత్య ప్రకర్షణ గోచరిస్తూనే ఉంటుంది. కాని ఆ సమాసాలన్నీ చక్కగా అమిరి, భాష సుందరంగా, సరళంగా కూడ నడుస్తుంది.

శ్రీ యస్వీ జోగారావుగారి సువర్ణశృంఖల కథలన్నింటిలో నా, ఒక రకమయిన హాస్యము, నిందాస్తుతి గోచరిస్తాయి. ప్రమాదకథ యందు సువర్ణశృంఖలలో నేటి మనుష్యుల కపటము తగిన రీతిగా ఆవిష్కరింపబడి, శౌర్యము గంధకర్తగారి భావము స్పష్టంగానే ధ్వనిస్తుంది. మిగిలిన కథలలోనిందాస్తుతి సంపూర్ణంగా కనుపించదు. ఆయా భావాలకనుగుణంగా తెలివి తక్కువగా ప్రవర్తించే విచిత్ర వ్యక్తులమీదుగా పేరి హాస్య పరమయిన సింగాస్తుతి నడుస్తుంది.

కొందరు కవులు తమ రచనలలో ప్రత్యక్షలోకాన్ని సరిదిద్ది, పరోదివ్య ప్రపంచం కల్పింప యత్నిస్తారు. కొందరు కవులు ప్రపంచంలోని లోటు పాట్లనే మరింతగా విస్తార్యము రించి, గాఢంగా చిత్రింప యత్నిస్తారు. డాక్టర్ యస్వీ జోగారావుగారు. ఈ రెండవ జాతికి చెందిన కవిగా తోస్తారు.

తన పరిసరాల్లో జరిగే సంఘటనలేఅయినా, ఈయన తన సువర్ణశృంఖలలో కథకుపరిన సన్నివేశములన్నీ మంచి రుచికరమైనవే. చిన్న కథలకు సొంపు నగంనిర్మాణక్రమంలో వస్తుంది. కాని శ్రీయస్వీ జోగారావుగారికి చిన్న కథలనిర్మాణ క్రమమున్న అంతగాఅభిరుచి ఉన్నట్లు తోచదు. అయిననూ, ఈ పుస్తకమునకు వ్రాసిన పీఠికలో శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారన్నట్లు, ఇక ముమ్ముందు వీరు వ్రాయ బోయే కథలలో కథా నిర్మాణ సౌందర్యానికీ శిల్ప సౌందర్యానికీ ఎక్కువప్రాధాన్యంఇవ్వగలరని మనంఆశించవచ్చు.

ప్రాచీన గాథాలహరి

(చిన్న కథల సంపుటి)

రచన: పి. గణపతిశాస్త్రి. ప్రాప్తిస్థానం: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్. మూల్యం : సాదా ప్రతి: రూ 2—25.

కథలు రచించడం, చెప్పడం అనాది విద్యలే. మన భారతీయ సాహిత్యంలో కూడా కథారచన అత్యంత ప్రాచీనమైనది. మన ప్రాచీన గ్రంథములలో ఎన్నో మనోజ్ఞమయిన కథలు గోచరిస్తాయి. వాటిలో అనేకములు ప్రపంచ భాషలలోకి కూడ అనువదింపబడ్డాయి. ఎన్నో మన ప్రాచీన కథలను మన దేశ సామాన్య ప్రజలు నేటికీ ఇంటింటా, వినోదానికి, మనోరంజనానికి చెప్పుకుంటుంటారు కూడ. అందులో అనేక కథలు మన తెలుగు భాషలోనికి కూడ అనువదింపబడి గ్రంథస్థములయినాయి.

అయినప్పటికీ మన తెలుగు భాషలోకేగాని, ఇతర ప్రపంచభాషలలోకేగాని అనువాదంకాని ఎన్నో రమ్యమయిన కథలు మన ప్రాచీనగ్రంథాలలోనే అనేకములు కలవు. ఎప్పుడయినా ఒక పండితుడు అటువంటి కథాదానిని విలాసంగా వెలుగుస్తే, ఆ కథ ఎంతో మనోహరంగానూ, ఆహ్లాదకరంగానూ ఉంటుంది. ఎందుకనగా అది క్రొత్త కథ. అంతేకాదు. మనసర్వ ప్రాచీన కథలకు పలెనే, ఆ క్రొత్త ప్రాచీన కథలో కూడ మన జాతియ స్వభావము సంపూర్ణంగా, అఖండంగా ప్రతిఫలిస్తుంటుంది.

శ్రీ గణపతిశాస్త్రిగారు ఇటువంటి అపూర్వమయిన క్రొత్త ప్రాచీన కథలెన్నింటినో, మన ప్రాచీన గ్రంథములలో వెదకి, ఏరి బయటికి తీశారు. ప్రాచీనగాథాలహరిలో అటువంటి తొమ్మిది కథలను వారు సంకలించారు. ఇందులో మూడు కథలు మన పురాణములనుండి ఏరినవి. తక్కిన ఆరు కథలు, మన ఇతర పురాతన సంస్కృతాదిసారస్వతాలలో ఆయనకు అక్కడక్కడ గోచరించిన సన్నివేశాలు.

కాని ఈ కథలన్నీ పట్టి అనువాదమాత్రములుకావు. వీటిలో గణపతిశాస్త్రిగారి కల్పనాభాగం కూడ చాల కలదు. అందువేత ఈ కథలలో ప్రాతఏమి తోచదు. కథలు చాల రసవంతంగా ఉన్నాయి కూడ. శ్రీ గణపతి శాస్త్రిగారు, మంచి పండితులు. గొప్ప కృషి చేసి ఇటువంటి అపూర్వ సన్నివేశాలను సేకరించి, మంచి కథలుగ వారు వ్రాయ గలిగారు. కథా రచనలో ఆయనది తిరిగిన చేయి. లక్షణమయిన భాషను మరి పింపగల, బిగువయు, సరళమయు, ఏరుగిడగల శిష్టమయిన తెలుగు శైలి వారిది. భారత హృదయమును ప్రతిబింబించుమంచి కథల సంపుటి ప్రాచీనగాథాలహరి. ఆబాల గోపాలం చదువ తగిన గ్రంథంఇది.

—ఆ. గో

గీతామకరందము

(రచయిత: శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వామి, రాయల్ సైజు— 1037 పుటలు, ప్రకాశకులు: శ్రీ శుకబ్రహ్మాశ్రమము, శ్రీ శుకబ్రహ్మాశ్రమము (పోస్టు), కాళహస్తి (చిత్తూరుజిల్లా).

"సర్వ వేదమయీ గీతా
సర్వ ధర్మమయో మనుః
సర్వ తీర్థమయీ గంగా
సర్వ వేదమయో హరిః."

గీతా ప్రాశస్త్యాన్ని అభివర్ణించే దివ్యవాక్యమిది. గీత దైవీ వాణి. తన్మననం ఆధ్యాత్మికులకు ధ్యేయం.

"ఎన్నని పూలమాలవలె — పరోపకారము సముదాయమువలె — క్రమ పద్ధతితో సుందరముగ కూర్చబడిన ధర్మముల సముదాయమే గీత" అన్నారు వివేకానంద "ఎందుకు విహంగులు.

"గేయం గీతానామ సహస్రం" అని గీతపై శంకర భగవత్పాదుల భక్తిపూర్వక నిర్వచనం.

ఆధ్యాత్మిక తత్త్వం అంతరించి పాశవిక భావాలు ప్రబలుతున్న ప్రాంతాన బీటలువారిపోయే మానవ హృదయ కేదారాల మీదుగా పారవార్థి కవితను అనే జలధారలు ప్రవహించాలి.

ఈ దివ్యప్రచారం యెంత ఉద్ధతితో జరిగితే జాతికంత త్వరగా మోక్షం సిద్ధించి తీరుతుంది.

దివ్యభావ సముతో దేశాన్ని పునీతం చేయుగల పవిత్రగంధాలలో పవిత్ర భగవద్గీతా శాస్త్రము సమ ప్రథమ తాంబూలాన్ని సర్వులూ యిస్తారు. ఇది ఒక దివ్య సందేశం. ఇందలి అమృతపు బిందువులమీద చిందిలో ఉన్నట్టి జీవిత ఫలితం లభ్యపడుతుంది.

అయితే యీ మకరందాన్ని సంపుటీకరించడానికి చాలా ప్రయత్నం జరగాలి. సిద్ధహస్తులైన ఆధ్యాత్మిక పారిశ్రామికుల నిరంతర తపఃఫలంగా గాని యిది మానవకోటికి దక్కదు.

ప్రముఖ దైవీశక్తి సంపన్నులు, యోగీశులు, అర్క బ్రహ్మశ్రమాధిపతులు శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి చిరకాల కృషి ఫలముగా, యీ ఆధ్యాత్మిక సుధ — "గీతా మకరందము" పేరిట పాఠకులకు దక్కింది. 1037 పుటలు గల యీ బృహద్గ్రంథమున శ్రీ స్వాములవారు గీతనుగూర్చి వివిధ విశేషాంశములను సవ్యమైన తార్కిక దృష్టితో పరిశీలించి సత్యాలను ప్రకటించారు.

ఉపోద్ఘాతరూపంలో వున్న 210 పుటలు— గీతాహృదయాన్ని భిన్న దృక్కోణాలలో వ్యక్తీకరిస్తున్నవి. గీతాయజ్ఞము మున్నగువాని నిర్వహణముల్ని రచయిత యభిప్రాయములకిందు సుస్పష్టంగా స్థాపించి నిర్ణయింపబడినవి.

అధ్యాయముల మహిమను వర్ణించుచు, ఉదాహరణ ప్రాయములైన కథలు సూచింపబడినవి.

"గీతయందలి ఉపమానములు"
"గీతయందలి జ్ఞానయోగము"
"గీతా తాత్పర్యనిర్ణయము"
"గీత—సమత్వము"
"గీత — సర్వశాస్త్ర సారము."
"గీత — పలువిధరూపములు" మున్నగు శీర్షికలు రచయితయొక్క సర్వతోముఖ వేదాంత ప్రజ్ఞకు, తక్కని పరిశోధనాత్మకమైన జ్ఞాన దృష్టికీ ప్రబల నిదర్శనములు.

అన్ని యధ్యాయములందుగల శ్లోకముల కన్నింటికి సరళమైన శైలిలో తాత్పర్యమును వ్రాయుట జరిగినది. ఆ తాత్పర్యము పాధారముగ సోవి వ్యాఖ్యారూపమున, వారు చేసిన, విపుల వివరణయు, గీతాస్వరూప వైభవమును సర్వులకు సువ్యక్తము జేయు సమర్థత గలదియే.

ఇంతటి బృహత్ప్రణాళికమీద విస్తృత చర్చతో సమగ్ర గీతారహస్య సూచకముగా సృష్టింపబడిన యీ గ్రంథము, రచయిత వ్యాఖ్యానములతో బాటుగ, గీతపై యితర యోగిపుంగవులు— శంకరాచార్యాదిమహనీయులు, తిలక్ వంటి జాతీయ వాదులు వెలువరించిన యభిప్రాయముల సైతము సందర్భానుసారముగా సంగ్రహించినై సూచితము గావింపబడకుండుట లోటనతోచును. అందుకు గ్రంథవిస్తృతియే కారణముగుచో, ఉపోద్ఘాతమున కుపయోగింపబడిన పుటలనుండి ఈ ప్రత్యేకాంశముల ప్రకటనకు కొంత స్థలము స్వీకరింపబడి యున్నను నటలుగనే యుండెడిది.

అట్టి సమన్వయాత్మక రీతి యీ గ్రంథమునున్నచో యిది యింకెంతయో సమగ్రతను వహించియుండెడిది.

వ్యాఖ్యచివర "ప్రశ్న—సమాధానము" అనెడి విభాగముయొక్క అవసరము యీ గ్రంథమున నిజముగ కనపడదు. ఆ భాగమును గ్రంథము నుండి తొలగించినను, విషయమునకు ప్రత్యేకముగా వాటిల్లెడి లోపేమియు నుండదు.

గీతా యంత్రములు కొన్ని యుందు ప్రచురింపబడినవి. వాని అనుష్ఠాన విధానముగూడా ప్రోక్తమైనది. గీతామహామంత్రము—బ్రహ్మాండమైనదిన్వాళ్లో ...మానవ మేధస్సును రెచ్చెత్తించి జీవిత తరణోపాయమునకు సాధకమైన గీత నిజముగ నొక మహామంత్రమే అయినపుడు తన్మంత్రానుష్ఠానము యంత్రబద్ధము గావలయునని యెంచి యేమో తన భావానుగుణముగా శాస్త్రసమ్మతములైన కొన్ని యంత్రములను రచయిత పొందుపరచినాడు.

వ్యాఖ్యా రూపమునను, తాత్పర్యమునను, గ్రంథమునందంతట పరచుకొనియున్న రచయిత భావనలు గీతయొక్క మహాపవిత్రతను మరియొకసారి గ్రంథరూపమున రుజువు జేయుచున్నది.

వ్యాఖ్యాన వైపుణి విషయము శ్రీ స్వాముల వారికి పూర్ణముగ గలదు. గీతాప్రతిభ పాఠకుని హృదయమందిరమున శాశ్వతముగ నిల్చునట్లు చతురధోరణిలో గ్రంథరచన సాగినది.

తాత్పర్య రచనయు నుదాత్త శైలిలో, గీతామాతృహృదయ గాంభీర్యమును ద్యోతకము ఒనరించుచున్నది.

శ్రీ స్వాములవారికి గీతపట్ల గల అపూర్వ భక్తి ప్రపత్తులకు, వారికి గల లోతైన వేదాంత విజ్ఞానమునకు వారికిగల తత్త్వ సిద్ధాంతపు విద్వత్తునకు "గీతామకరందము" సాక్ష్యము.

—పింగళి పరశురామయ్య

విరివాన

ఇది బీహారీలాల్ హిందీలో రచించినప్రసిద్ధమైన సత్ సయీ (సప్తశతి)తెలుగు పద్యాను వాదము. అనువాదకులు శ్రీ చల్లా లక్ష్మీనారాయణశాస్త్రి—24—ఏ. రాధాంబా నివాస్, తాండవరాయ గ్రామణివీధి. తండియార్పేట, మద్రాసు—21.

వెల రు: 3—00.

బీహారీలాల్ 17వ శతాబ్దంలో జయసింహుని ఆస్థానమున శోభిను. రాజ దర్శనం కాలేదట.

జయసింహుడు నవయువతీ శృంగారా సక్తుడై రాజ కార్య విముఖుడై యుండెను. అపుడు ఒక శృంగార పద్యం వ్రాసి పంపెను. దానిలోని వ్యంగ్య సౌందర్యంచూచి ముగ్ధుడై రాజదర్శనం ఇవ్వడమే కాక, దినదినము ఇతడు సమర్పించిన శృంగార పద్యాలకు ఒక్కొక్కదాని కొక్కొక్క బంగారు నాణెంఇచ్చి సత్కరించెను. ఇలా ఇవి 700పద్యాలయినాయి. హాలుని గాథా సప్తశతి మొదలైన శృంగార కావ్యాలలోని రత్నాలను సంగ్రహించి హిందీలోనికి మలిచి రాజువల్ల బంగారు కానుక అందికొన్నాడు బీహారీలాల్. భావాలు అతనివి కాకపోయినా భాష అతనిదే. రాజును మెప్పు మొదట తన వంక కాకర్షించిన కొన్న పద్యం ఇది—

"నహి పరాగు నహి మధురమధు
నహి వికాసు నహి కాలు
అలీ కలీ హీ సౌ బంధ్యో
ఆగై కౌను హవాలు."

"పుప్పొడి పాలేక్కి—పూల దేనెమొదలేకల్ల పూర్ణ వికసన మంతకు మున్నె మున్న ఇట్టి తరి మొగ్గ కే పెట్టు గట్టు పడితే తేటీ! నీగతి ముందెట్లు తెల్పవారు".

దీనికి సత్యస్వత శ్లోకమొకటి మూలం ఉన్నది. హిందీమూలము చాల ప్రౌఢము. శబ్దార్థాలంకార విశిష్టము. ఏ పద్యాని కావద్యమే సమగ్రము. తెలుగు అనువాదము అంత ప్రౌఢముగాలేదు. కాని ఇప్పుడు వచ్చే అనువాదాల పెక్కింటికంటె బాగున్నది.

మూలంలో ఒక పద్యం.

"కనకకనకతైసోగునీ మాదకతాఅధికాయి
వహ ఖాయే బౌరాత్ హై యహ పాయే బౌరాత్"

దీనికి తెలుగు

"పసిడి యుమ్మెత్తకంటె మూర్ఖంతులంత
మత్తు గలిగించు, వెర్రి యుమ్మెత్తదినిన
గలుగు, బంగారు చేకురన్ గలుగు వెర్రి
కనక మెటులైన మున్నాన కారణంబు"

కనకము—బంగారము (2) ఉమ్మెత్త—ఒక కనకమును (ఉమ్మెత్త) తిందేవిచ్చియెత్తును. రెండవ కనకము) బంగారము) దగ్గరకుచేస్తే చాలు (తిన నక్కరలేదు) పిచ్చి యెత్తును అని శ్లేషచమత్కారము. మూలములోని భావము. తెలుగులో రూపు కట్టలేదు. హిందీలో బీహారీ శబ్ద ప్రయోగంలో ఒకప్రత్యేకత కనిపిస్తుంది. అదికాక హిందీ దోహాలకు తెలుగు కందపద్యం దగ్గరగా ఉంటుంది. వానితోకుదింపుగా ఉన్న భావం తేట గీతతో పాకిపోయింది. ఈ గ్రంథానికి "విరివాన" అని పేరు పెట్టారు ఇది బీహారీ సత్ సయీ (సప్తశతి). అను వాదములేవ్వర్తి కలిగించడం లేదు.

శృంగార రసోచిత శయ్యా—ఛదుసుంచుపదం గ్రంథం అంతా ఒక తీరుగా లేక పోయినా అనువాదకులు పని పట్టి యింకాకొంచెంమెలకువతో వ్రాస్తే ఆ అందచందాలు తెలుగులో తీర్చిదిద్దగలవారే అనడానికి సందేహం లేదు.

—తల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు.

ఆరోగ్యంతో కళకళలాడే చిన్నారిపాపలు

ప్లానిటాబ్ కి కృతజ్ఞులు

PLANITAB OVULES

మమ్మీ "ఎలిజిబు." ఉన్నావ తర్వ మీ డాక్టరును అడిగి టి. పి. క్లినిక్ లను సంప్రదించండి

HIND CHEMICALS LTD., KANPUR

నారసింహ లేహ్యం

శిరోవ్యాధి — వీర్యము, వృద్ధాప్య నివారణకు ... కలిగించును. 20 తు. రు. 3—50

రోజావువ్వు లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం వారికి బుద్ధికి సౌందర్యము, శక్తి కలిగించును. 15 తు. రు. 1—25, పోస్టేజి ప్రత్యేకం. ...సి. సి. ఏ. అండ్ కో., ...

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు

లోధ్ర

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

నమ్మకంతో కొనండి

గోయెల్

నాణ్యతకు గ్యారంటీ



GOEL STEEL WORKS, RAILWAY ROAD, MEERUT (U.P.)

ఐ. ఎస్. ఐ. మార్కుగల ఝున్‌ఝున్ ఇన్‌సెక్టిసైడ్స్

బి. హెచ్. సి., డి. డి. టి., ఎండ్రిన్, మలాధియన్, పరాథన్, క్లోరోడేన్, లిండేన్, జినెబ్‌ల మిశ్రమములు.

సర్వసాధారణ స్పెసిఫికేషన్సు కలిగినవి.

ఉత్తమమైన విధమున మిశ్రమము చేయబడినవి, సరసమైన ధరలకు అమ్మబడుచున్నవి.

ప్రతినిధులు లేని ప్రాంతాలలో డీలర్లు కావలెను

వివరములకు వ్రాయండి:

జీమో ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌సెక్టిసైడ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.

ఆఫీసు: 308/9, లింగిచెట్టి వీధి, మద్రాసు-1. ఫ్యాక్టరీ: తిరువత్తియూర్, మద్రాసు-19.

ఫోన్: 24573 (ఆఫీసు), 51275 (ఫ్యాక్టరీ), తంతి: "JHUNJHUN"

విజయవాడలో మా బ్రాంచి: భారతి నివాస్, గాంధీనగర్.

గుంటూరులో డీలర్లు: శ్రీ గోపాలకృష్ణ మెన్యూర్ డిపో, పట్నం బజార్, గుంటూరు.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు: భాస్కర కార్పొరేషన్, తాడేపల్లిగూడెం.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

భవాని జంపకానాలకు, గట్టిచాయ దుప్పట్లకు మంచి షరతులపైన కమిషన్ ఏజంట్లు కావలెను.
R. CHIDHAIA PANDARAM SONS, BHAVANI, P.O. (VIA) ERODE, S I

ఒక సోషల్ స్టడీస్ బి. ఎ., బి. ఇడి. కావలెను. దరఖాస్తులు 17 వ తేదీలోగా కరస్పాండెంటు, సెయింటు జోసెఫ్స్ హైస్కూలు, రెంటచింతల, గుంటూరు జిల్లాకు పంపుకొనవలయును.

ఆఫ్‌సెట్ కాలెండర్లు, బుక్ చేయుటకు అనుభవము గల ఏజంట్లు కావలెను. ఎస్. ఎం. పండిత్, వి. కె. బరన్కర్, సి. కొండయరాజు, రామలింగం వగైరాలచే వేయబడిన 125 కు పైబడిన ఉత్తమ డిజైన్లు కలవు. వివరములకు: **Jothi Art Calendars, Sivakasi.**

వైద్యము

నతి యుందా? డా. సూరత్‌కర్ "ఆంటీ షామక్ సెటు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros, 480 Shanwarapeth, Poona-2 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

EDUCATIONAL

ప్రయివేటుగా ప్యాసనండి.
మెట్రిక్ లేకుండ ప్రీ–యూనివర్సిటీ—ప్రీ-యూనివర్సిటీ లేకుండ ఇంటర్మీడియెట్—సంవత్సరాలు కలిసివచ్చును. బి. ఏ., ఎం. ఏ., బి. కాం., బి. ఎల్., ప్రాస్పెక్టస్ రు. 1/—
Patni's Classes, Laxmi Rd., Poona-2.

ఏజంట్లు కావలెను

చక్కటి శాలువలు 100×50" రు. 10/- బోస్కి 3 గ. ×27" రు. 7/50. ఆమోదింపబడకపోతే డబ్బు వాపసుచెయ్యబడును. ఏజంట్లు కావలెను. **Moti Textiles, Ludhiana.**

రు. 200/-లు సంపాదించండి
మా "కాశ్మీర్‌బ్యూటీ" చేనేత చీరెలు అమ్మకాలతో మీ తీరికకాలంలో రు. 200/—లు గడించండి. **VERMA & CO., (SAP), Matia Mahal, DELHI-6.**

మా 1964 క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. చాల చౌకైన రేట్లు. అందమైన డిజైన్లు. వ్రాయండి:
SIVAKASI CALENDAR CO., P.B. 1775, MADRAS-1.

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషన్. వెలలు 50% తగ్గింపబడినవి. వివరాలకు :
AJANTA ART CALENDAR MFG CO Post Box No. 255, MADRAS-1.

ప్రముఖులైన చిత్రకారులచే ఎల్లరకు నచ్చగలట్లు రచింపబడిన 1964 ఆకర్షణీయమైన ఫోటో ఆఫ్‌సెట్ కాలెండర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి:—
GANI COLOUR PRINTERS, Muslim Middle Street, Sivakasi.

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. దివ్యమైన డిజైన్లు ఆకర్షణీయమైన కమిషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:
Shivaji Calendar Manufacturing Company, Post Box No. 103, Sivakasi

అమ్మకము

షెవర్లెన్స్ P 6, తాతా మెర్సిడీస్, ఫోర్డ్, షెవ్రలెట్, డాడ్జి ట్రక్కుల విడిభాగాలు రెడీ స్టాకునుండి దొరకును. సంప్రదించండి:
షా ఇంజనీరింగ్ కో.,
334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

వైద్య విషయములు

6 గం.లలో తెల జుట్టును రూపుమాపండి
ఒక సరికొత్త పరిశోధన, కొండ మూలికలచే తయారు చేయబడినది. మీ తెల్లజుట్టును ఏ వయసుదైనను ఒక్కరాత్రిలో శాశ్వతంగా, సంపూర్తిగా నలుపు చేస్తుంది. మచ్చలుండవు. సహజమైన రంగునిస్తుంది. పూర్తి కోర్సు రు.13-50. వి. పి. ఛార్జీలు రు. 2—. ఫలితములేదని ఋజువు చేయబడినచో ఖరీదు వాపసు చేయబడును. **Gemini Traders (H) Box 1607, Delhi,**

వేలం నోటీసు

ప్రిన్స్ ఆఫ్ వేల్సు మార్కెట్
విజయనగరం.

ఇందుమూలముగ తెలియపరచున దేమనగా, విజయనగరంలో ప్రిన్స్ ఆఫ్ వేల్సు మార్కెట్ అని వ్యవహరింపబడే ఏరియా, దిగువ షెడ్యూలు ప్రకారం, బహిరంగవేలంలో, ఒకే అయిటంగా మొత్తంగా గాని, భాగములుగా గాని, 18—9—63 తేదీన ఉ. 11 గం. కు, ఫోర్టు విజయనగరం, విజయనగరం రాజా సాహెబ్ దివాన్ ఆఫీసులో అమ్మబడును. అమ్మకం షరతులు, ఇతరవివరములు, ఆఫీసువేళలలో దివాన్ ఆఫీసునుంచి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు.
విశాఖపట్టణంజిల్లా, విజయనగరం టౌన్, విజయనగరం తాలూకా, సంతపేట సౌత్‌వార్డు టి. ఎస్. నం. 1042, 966, 1041, 1044, 1043/2, 906, 843, 905, 1045, 845, 844, 682, 677, 846, మరియు కాస్త వెస్టువార్డు 9/1— పరిమితి మొత్తం య. 16—41802 చ. అ. లు.

టి. ఎస్. ఎస్. రామమూర్తి.
దివాన్ అండ్ అధరైజుడు ఏజంటు,
రాజా ఆఫ్ విజయనగరం.

అప్పులు

అప్పు రు 9600— వరకు వ్యక్తి హామీల మీద అప్పిచ్చబడును. సులభమైన నెలసరి వాయిదాలపై తీర్చవచ్చును. వ్రాయండి: **JAPCO (AP) P. BOX 1866, DELHI.**

ఔషధము

ఉబ్బస నిర్మూలన మాత్రలు
అన్ని రకముల దీర్ఘ ఉబ్బస వ్యాధులను తగ్గించును. తగ్గించలేనిచో — మీ డబ్బు వాపసు చేయబడును.
డాక్టరు వల్లెం వెంకటేశ్వర్లు, తెనాలి—2 (బ్రాంచి.— వినుకొండ, గుంటూరుజిల్లా.

EDUCATIONAL

ఆంధ్ర మెట్రిక్....పార్థసారధి ట్యుటోరియల్ కాలేజిచే కొత్తసిలబస్ ప్రకారం **భారతదేశ చరిత్ర** (ఇంగ్లీషుమీడియం) కు ప్రశ్నలు & జవాబులు— రు. 2/50. ప్రతులు పిటిసి పబ్లికేషన్స్, 158, బిగ్‌స్ట్రీట్, ట్రిప్లికేన్, మద్రాసు—5. పి. టి. బెల్, మద్రాసు—1 వద్ద లభించును. బుక్‌సెల్లర్లకు మంచికమిషను.

ప్రకటన

కృష్ణాజిల్లా, దివితాలూకా పెద్దకళ్ళేపల్లి గ్రామ కాపురస్థులు నా భర్తగారైన ఏలేశ్వరపు వెంకట రామావధానులుగారు చనిపోయినందున వారి తాలూకు స్థిర, చరాస్తి అన్నింటియందు నాకు జాయింటువాటాగలదనిన్ని, కాని వారిదత్త కుమారుడు వెంకట శివరామచంద్రేశ్వర శర్మ తాను ఏకైక వారసుడనని అన్యాక్రాంతములు చేయుటకు ప్రయత్నము చేయుచున్నట్లు తెలియుచున్నందున, ఎవ్వరును మోసపోవద్దని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఏలేశ్వరపు రాజేశ్వరి (అనే) రాజ్యలక్ష్మి
విజయవాడ—2.

టెండరు నోటీసులు

వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ హాస్టలుకు ఈ దిగువ వ్రాసిన సామానులు 1. 9.63 నుండి 29. 2. 64 వరకు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కావలయును. సదరు టెండర్లు తే 19—8—63 దీ మధ్యాహ్నము 4 గంటలలోగా దాఖలు చేయవలెను. వివరములు హాస్టలు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

1. నరుగుడు కర్రలు, 2. పాలు, 3. నెయ్యి, 4. బియ్యము, 5. విస్తళ్ళాకులు, 6. పప్పులు, మిర్చి, చింతపండు, పోపు సామానులు వగైరా 7. మాంసము, కోడి, చేపలు, కోడి గ్రుడ్లు, 8. దేశవాళీ కూరగాయలు, 9. ఇంగ్లీషు కూరగాయలు, 10. కాఫీపొడి, 11. పండ్లు.

వార్డను.

తెనాలి మునిసిపాలిటీ

తెనాలి మునిసిపాలిటీవారిచే గుర్రాల సందు (బలిజేపల్లి వారివీధి)లో క్రొత్తగా నిర్మించిన రెండవ కొట్టు (ఉత్తరపువైపు) కాంపిటెంటు అధారిటీవారి ఆమోదము పొందినప్పటి నుండి 31—3—1964 వరకు గుత్తకిచ్చుటకు సీల్డు టెండర్లు శ్రీ కమిషనరువారిచే 17—8—63 సాయంత్రము 3—0 గం.ల వరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము గం. 4—0 లకు తెరువబడును.

గుంటూరు జిల్లా గెజెట్‌లో ప్రచురించబడిన 7—5—'63 గం తెనాలి మునిసిపల్ సేలు నోటిఫికేషనులోని సాధారణ మరియు ప్రత్యేక షరతులకు లోబడి ధరావత్తు — రు. 150—00 లు చెల్లించి, టెండరు దాఖలు చేయవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పని చేయు దినములలో పొందవచ్చును.

(సం) యస్. యం. మూర్తుజా,
కమిషనరు.

శ్రీ మహారాజా అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్సు అండ్ సైన్సు, ఫోర్టు, విజయనగరం వారి హక్కు భుక్తములో నున్నటువంటిన్నీ విశాఖపట్నము జిల్లా భీమునిపట్నం తాలూకా చిప్పాడ గ్రామంలో నున్నటువంటిన్నీ సుమారు య. 60—00 లు విస్తీర్ణము గలదిన్నీ అయిన జీడితోట ఫలసాయము పది సంవత్సరముల కాలపరిమితికి కవుల హక్కులను టెండర్లద్వారా యివ్వబడునుగాన, టెండర్లు పంపకోరువారు తెల్లకాగితముపై టెండరు వ్రాసి అందుతో ధరావతుగా రు. 200 లు విజయనగరంలోఉన్న ఏ షెడ్యూలు బ్యాంకుపైనను చెక్కును జతపరచి, సొసైటీ ఆఫీసునకు 31—8—1963 ది నాటికి పంపవలెను. తదితర వివరములను సొసైటీ వారి ఆఫీసునుండి తెలుసుకొనవలెను.

సామర్లకోట మునిసిపాలిటీ

ది. 16—8—1963 వ తేదీ సాయంకాలము 5 గం.ల వరకూ సామర్లకోట మున్సిపల్ కమిషనర్ గారిచే ఈ క్రింద వుదహరించిన సామానులు సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. 3 అడుగుల డయామీటరుగల ఆర్. సి. సి. పైపులు, 6 అడుగుల పొడవుగలవి 15 నెంబర్లు, 3 అడుగుల పొడవుగలవి 3 నెంబర్లు డిపాజిట్టు రు. 75—

చిన్నపిల్లల ఆటపరికరములు :
2. సీసా బోట్‌ఫిట్ (సింగిల్ అండ్ డబుల్)—2
3. స్వింగ్ (సింగిల్ అండ్ డబుల్)—2.
4. స్లైడ్ (సింగిల్ అండ్ డబుల్)—2.
5. సీనియర్ కాంబినేషన్‌సెట్—2.
డిపాజిట్టు రు. 50—

కె వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు,
కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు.

ప్రాక్–పశ్చిమరాజ్యాల సంబంధాలలో నూతనాధ్యాయం

మాస్కో ఒప్పందంతో ప్రారంభమయిందని మాక్మిలన్ అభిభాషణ

హెల్సింకీ, ఆగస్టు 10:—అణ్వస్త్ర పరీక్షలను పాక్షికంగా నిషేధిస్తూ మాస్కోలో జరిగిన ఒప్పందం ప్రాక్, పశ్చిమ రాజ్యాలమధ్య సంబంధాలలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించగలదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నిన్న యిక్కడ అభ్యాటించారు

పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ భూగర్భంలో జరిగే అణ్వస్త్ర పరీక్షలను నిషేధించకపోయినంతమాత్రాన పరిస్థితిలో పెద్దమార్పు ఏమీ జరుగబోదని వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు జరుపకుండా కొత్తరకం అణ్వస్త్రాలను నిర్మించుకోవడం దాదాపు అసాధ్యం కనుక, దానివల్ల ప్రమాదం ఏమీ లేదని ఆయన అన్నారు.

మాస్కో ఒప్పందంతో వాతావరణంలో జరిగే అణ్వస్త్ర పరీక్షలు నిషేధింపబడ్డాయి. సోవియెట్ యూనియన్‌తో కొత్తగా జరిగే సంప్రదింపులతో ఏంచేసేకోడినా వ్యవహరించడంగానీ, లేదా ప్రస్తుత ఏర్పాటుశాల్ని పోగొట్టుకునే విధంగా ప్రవర్తించడం గాని జరిగిందని శ్రీ మాక్మిలన్ అన్నారు.

అలా అని తొందరపడి చిక్కులు తెచ్చుకొనడం కూడా మంచిది కాదని ఆయన హెచ్చరించారు.

విదేశాంగమంత్రి లార్డ్ హోం మాట్లాడుతూ, సోవియెట్ యూనియన్‌కు ఉత్తర అట్లాంటిక్ కూటానికి గల సమస్యలను గురించి మాస్కోలో అది ఏమిటో తెల్పిన తరువాత ఈ క్రింది అంశాలపై చర్చలు జరుగగలవని ప్రకటించారు.

ఆ అంశాలు యివి :
1. ఆకస్మిక దాడుల నివారణపై ఒప్పందం.
2. సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిన ప్రకారం 'వార్సా' 'నాటో' రాజ్యాలమధ్య నిర్యుద్ధ సంధి
3. అణ్వస్త్రాల విస్తృతి నిరోధించడంపై ఒప్పందం.

మాస్కో ఒప్పందానికి తూర్పు, జర్మనీ పరిగణన సమస్యకు ఎట్టి విధమైన సంబంధం లేదని పశ్చిమ జర్మనీకి ఈ విషయంలో పూర్తి హామీ యివ్వబడుతుందని లార్డ్ హోం ఈ సందర్భంలో స్పష్టపరిచారు.

బాపట్లతాలూకాలో రోడ్ల అభివృద్ధికి రు. 30 లక్షలు

నిరుటికంటె ఎక్కువ మంజూరు కాగలదని మంత్రి శ్రీ మీర్ అహ్మద్ ఆలీఖాన్ ప్రకటన

బాపట్ల, ఆగస్టు 10:—బాపట్ల తాలూకాలోని రోడ్ల దుస్థితినిగమనించి, ప్రభుత్వం ఈరోడ్ల అభివృద్ధికి నిరుటికంటె 30 లక్షలరూపాయలు హెచ్చుగా మంజూరుచేసిందని, అవసరమైతే మరి కొంత సహాయంకూడా చెయ్యగలదని రహదార్ల శాఖామంత్రి శ్రీ మీర్ అహ్మద్ ఆలీఖాన్ యిక్కడ వక్కాణించారు.

తనకు, కార్మికశాఖామంత్రి శ్రీ బి.వి. గురుమూర్తికి మునిసిపల్ కౌన్సిల్ పౌరసన్మానం చేసిన సందర్భంలో శ్రీ మీర్ అహ్మద్ ఆలీఖాన్ పైని పేర్కొన్న విషయం తెలియజేశారు. ఆయన యింకా ఇలాచెప్పారు:

"మూడవ ప్రణాళికలో మన రాష్ట్రంలోని రోడ్ల అభివృద్ధికి ఆరుకోట్ల రూపాయలు మంజూరుచెయ్యబడినవి. ఈ డబ్బు రోడ్లనునిర్మించడానికైనా చాలదు. కనుక యింకా హెచ్చు మొత్తం మంజూరు చెయ్యవలసిందని యూనియన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

"చీరాల ఓడరేవు కూడ త్వరలో అభివృద్ధి కాగలదు. అంతట ఈ ప్రాంతమంతా సౌభాగ్యంతో కలకల్లాడగలదు."

బాపట్ల–హైదరాబాద్ బస్సు సర్వీసు

మంత్రు లిరువురు రోడ్డు ట్రాన్స్‌పోర్టు బస్సుడిపో నెలకొల్పడానికి అనువైన స్థలం కోసం వివిధ ప్రాంతాలను పరిశీలించారు. పలువురు ప్రముఖులు మంత్రులను కలుసుకొని బాపట్లనుంచి హైదరాబాద్‌కు నేరుగా బస్సు సర్వీసు ఏర్పాటుచెయ్యవలసిందని కోరారు. అది సాధ్యంకాని పక్షంలో హైదరాబాద్ నుంచి పొన్నూరు వరకు నడుపుతున్న బస్సులను చీరాల వరకు పొడిగింపవలసిందని అర్థించారు.

పౌరసన్మానసభకు చెయిర్మన్ శ్రీ కె. భావన్నారాయణ అధ్యక్షత వహించారు. ఆయనే మంత్రులకు సన్మానపత్రాలు సమర్పించారు. గుంటూరు జిల్లా పరిషత్ వైస్ చెయిర్మన్ శ్రీ షేక్ గాలిబ్ సాహెబ్ మంత్రులను సభికులకు పరిచయం చేశారు.

శ్రీ భావన్నారాయణ కంకటపాలెం మీదుగా బాపట్లనుంచి పర్చూరుకు, బాపట్లరేవునుంచి చీరాల ఓడరేవుకు సముద్రతీరాన 4½ మైళ్ళ పొడవునరోడ్డు వేయించవలసిందని కోరారు.

మంత్రి శ్రీ గురుమూర్తి తనప్రసంగంలో బాపట్ల—పర్చూరు రోడ్డును పరిశీలించి ప్రణాళికలో చేర్పిస్తానని చెప్పారు.

నూటపది విద్యార్థి వేతనాలు

వ్యవసాయ, పశుసంక్షేమ శాస్త్రాలలో డిగ్రీలుపొందినవారికి

మద్రాసు, ఆగస్టు 10:— వ్యవసాయ, పశుసంక్షేమ శాఖలలో పరిశోధనలు జరిపే నిమిత్తం నూటపది విద్యార్థి వేతనాలు ఇవ్వబడతాయని భారత వ్యవసాయ పరిశోధన మండలి ప్రకటించింది.

వ్యవసాయ శాస్త్రంలో వివిధ శాఖలకు ముప్పది సీనియర్ ఫెలోషిప్పు, పశుసంక్షేమ శాస్త్రంలో పిహెచ్. డి. డిగ్రీలున్నవారికి పది హేను ఫెలోషిప్పు ఉన్నాయి. వ్యవసాయ ఫెలోషిప్పు నెలకు రెండువందల రూపాయలు, పశు సంక్షేమ ఫెలోషిప్పు నెలకు రెండు వందలయాభై రూపాయలు ఇస్తారు.

వ్యవసాయ శాఖలో ఎం. ఎస్‌సి., ఎం. వి. ఎస్ సి. డిగ్రీ పొందినవారికి ఒక్కొక్కరికి నెలకు రు. 150 లు ఇచ్చే 30 వేతనాలు, పశుసంక్షేమ శాఖలో నెలకు రు. 200 లు ఇచ్చే 35 వేతనాలు ఒసంగబడతాయి.

స్వర్ణకారుల సహాయ సంఘం సిఫారసు చేసిన పథకాలు

అమలుపరచాలని పరిశ్రమల మంత్రికి ప్రతినిధివర్గం అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 10:—

స్వర్ణకారులకు పునరావాస సౌకర్యాల వ్యవహారాలు పరిశీలించడానికి నియమించబడిన సంఘం సిఫారసుచేసిన పథకాలను అమలుపరచడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పరిశ్రమలమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్యను స్వర్ణకారుల ప్రతినిధివర్గం అభ్యర్థించింది.

బంగారం కంట్రోలు నిబంధనలు అమలుపరచడంవల్ల రాష్ట్రంలో వృత్తిలేకుండా పోయిన స్వర్ణకారుల ప్రతినిధివర్గం శ్రీ డి. ఎస్. ప్రకాశరావు నాయకత్వాన స్వర్ణకారుల పునరావాస కమిటీ అధ్యక్షుడు శ్రీ గురుమూర్తిని సందర్శించి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు. ప్రతినిధివర్గంలో ముప్ఫదిమందిసభ్యులున్నారు.

ఆ విజ్ఞాపనపత్రంలో ఈ అంశాలను ఉదహరించారు:— స్వర్ణకారుల పునరావాస కమిటీ 51 లక్షల రూపాయలు ఖర్చయ్యే పథకాలను కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం రు. 21 లక్షలను మాత్రం మంజూరు చేసింది.

మిగిలిన మొత్తాన్ని కూడా కేంద్రం మంజూరు చేస్తుంది గనుక ఆ మొత్తాన్ని సర్దుబాటు చేయవలసిదిగా ప్రతినిధివర్గం అభ్యర్థించింది.

వృత్తిలేకుండా పోయిన స్వర్ణకారులకేగాక, యోగ్యతలనుబట్టి వారిపిల్లలకు కూడా వృత్తి కల్పించడంలో ప్రాధాన్యం ఇవ్వాలని ప్రతినిధివర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. వీరి విషయంలో ఉద్యోగంలో చేరడానికి నిర్ణయించిన వయఃపరిమితి 35 సంవత్సరాలవరకు పొడిగించాలని ప్రతినిధివర్గం కోరింది.

లఘుపరిశ్రమల, కుటీర పరిశ్రమల పథకాన్ని మరికొన్ని పట్టణాలకు, గ్రామాలకు తయారు చేయాలనీ, సహకార సంఘాల పథకాలు అమలు పరచినప్పుడు వాటాధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలనీ, వ్యక్తులకు అప్పులు మంజూరు చేయడానికి పెట్టుబడికి నిర్ణయించిన మొత్తాన్ని రు. 10 లక్షల నుంచి రు. 20 లక్షలకు హెచ్చించాలని ప్రతినిధివర్గం సూచించింది.

ఈ ప్రతిపాదనలను శ్రీ గురుమూర్తి అంగీకరించారు. వాటిని సాధ్యమైనంత తొందరలో అమలుపరుస్తానని వాగ్దానం చేశారు.

తెలంగాణా బస్తీల అభివృద్ధి పథకం

డాక్టర్ చెన్నారెడ్డిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 10:— తెలంగాణాలో బస్తీల అభివృద్ధికి ఉద్దేశించిన పథకానికి ప్లానింగ్ పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నిన్న ఆర్ట్సుకాలేజిలో ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి వైస్–ఛాన్సెలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

భూగోళశాఖ విద్యార్థులు, అధ్యాపకులు ఈ పథకాన్ని అమలుపరుస్తారు.

ఈ పథకాన్ని ఆచరణయోగ్యంగా చేయడానికి కొంతమంది విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ల సహాయాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం యోచిస్తున్నదని మంత్రి చెప్పారు.

ప్రభుత్వం ఈ పథకానికి పూర్తి సహాయం చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

శ్రీ క్షేత్రయ్య త్రిశతి వర్ధంతి కార్యక్రమం

ఇల్లెందు, ఆగస్టు 9:— శ్రీ క్షేత్రయ్య త్రిశతి వర్ధంతి మహోత్సవములు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవ సభ ఇల్లెందు ఆగస్టు 13—14 తేదీలలో శ్రీ ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక ఏకాడమీవారి ఆదేశాదరాభిమానముల పురస్కరించుకుని ఇల్లెందు పరిషత్తు హైస్కూలు ఆవరణలో జరుపబడును. 13—8—63 ఉదయం గం. 9 నుండి 12 వరకు శ్రీ క్షేత్రయ్య జీవితం గురించి. శ్రీ కల్లూరి వెంకటసుబ్రహ్మణ్య దీక్షితుల ఉపన్యాసము. సాయంత్రం గం.4 నుండి 6 వరకు కవి సమ్మేళనము, యింకా సంగీతకచేరిలు వుండును 14—8—1963 బుధవారం సాయంత్రం 5 నుండి 7—30 గంటల వరకు శ్రీ పెమ్మరాజు సూర్యారావు(బి. ఏ.), ప్రొఫెసరు గారిచే శ్రీ క్షేత్రయ్యగారి పదగానము, పాటకచేరీ, ప్రభుత్వ సంగీత కాలేజి, విజయవాడ యింకా హరికథలు వగైరా వుండును.

ఆంధ్ర నట విదుషీమణికిసన్మానం

గుడివాడ, ఆగస్టు 9:— స్థానిక శ్రీ వేంకటేశ్వర కళామందిరంలో సినీనటుడు శ్రీ కె. రఘురామయ్య అధ్యక్షతను ఆంధ్ర నట విదుషీమణి శ్రీమతి పువ్వుల అనసూయకు గుడివాడ కళాసమితి సన్మానం గావించారు.

సన్మాన సభలో రంగస్థల నటులు శ్రీ పీసపాటి నరసింహమూర్తి గుడివాడ పట్టణ రసయుతుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. యస్. ఆర్. ఆంజనేయులు సన్మానితురాలి ప్రతిభా విశేషములను కొనియాడారు. శ్రీ పి. ఆర్. దాసు స్వాగతం చెప్పారు. కళాసమితి ఉపాధ్యక్షురాలు శ్రీమతి కోమలి సన్మానితురాలికి నూత్న వస్త్రములు, శ్రీ నటరాజ రజత విగ్రహమును సమర్పింపగా కళాసమితి కార్యదర్శి శ్రీ బి. నారాయణరావు సన్మానపత్రం సమర్పించారు. శ్రీమతి కోమలి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

కావేరి, కృష్ణానది జలాల వినియోగంపై పరిశీలనకు సంఘం

ఏర్పాటు చేయాలని మైసూరు మాజీమంత్రి సూచన

బెంగుళూరు, ఆగస్టు 10:— కావేరి, కృష్ణానదీ లోయల అభివృద్ధి ప్రాంతాలలో ఏర్పాటు చేసుకున్న పథకాలకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక అంశాలన్నిటినీ పరిశీలించి, ఒక బృహత్ ప్రణాళికద్వారా ఈ రెండు నదుల పరివాహక ప్రాంతాలలోని జలాలను మైసూరు తన హక్కులరీత్యా సద్వినియోగ పరచుకునే నిమిత్తం రాష్ట్రంలోని ప్రసిద్ధ సాంకేతిక నిపుణులతోను, ప్రస్తుత చీఫ్ ఇంజనీర్లతోను, పదవీ విరమణ చేసిన ఇంజనీర్లతోను ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని మైసూరు మాజీ మంత్రి శ్రీ హెచ్. యం. చెన్నబసప్ప నిన్న ఇక్కడ సూచించారు.

శ్రీ చెన్నబసప్ప నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కావేరి, కృష్ణానదీ జలాలను సద్వినియోగం చేసుకోడంలో ఏ ఒక్కరూ కూడా రాజకీయ ప్రయోజనాలను ఆశించరాదని, తాము సూచించిన విధంగా సంఘాన్ని నియమించి, దాని సలహాలను ప్రభుత్వం స్వీకరించాలని, ఎట్టి రాజకీయాలకూ తావు ఇవ్వకుండా ఆ సలహాల ప్రకారం పని సాగించాలని తెలియచేశారు.

కమ్యూనిస్టుపార్టీ ఆందోళనఉద్యమాలు

యుద్ధకృషికి అడ్డుతగలడానికేనని శ్రీ దేశపాండే విమర్శ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 10:— దేశరక్షణకు చేస్తున్న యుద్ధ సన్నాహాలకు అంతరాయం కలిగించడానికి, శత్రువు దాడి చేయడానికి సిద్ధంగా నున్నప్పుడు సరిహద్దు రాష్ట్రాలలో అలజడి రెచ్చగొట్టేటందుకు కమ్యూనిస్టుపార్టీ వివిధ రూపాలలో, ఏదో ఒక సమస్యపై ఆందోళనలు ప్రారంభిస్తున్నదని అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ వి. జి. దేశపాండే నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

నిర్బంధ పొదుపు పథకం, నానాటికి పెరుగుతున్న ధరలు మొదలగు సమస్యలపై ప్రతిపక్షాలు తలపెట్టిన ఆందోళనపట్ల తనపార్టీ దృక్పధాన్ని ఆయన స్పష్టపరిచారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ సమస్యలపై ఎప్పుడైనా తనపార్టీ ఆందోళన సాగిస్తే సాగించవచ్చు నన్నారు. అయితే ఈ సమయంలో ఆందోళనకు అవకాశం ఉండకూడదని ప్రకటించారు.

తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి, దేశ సమైక్యతను భద్రతను కాపాడడానికి, దేశంలో సన్నాహాలు చేయడానికి మారుగా కాంగ్రెస్‌పార్టీ అంతర్వివాదాలలో మునిగిపోవడం సమయానికి తగినటుల ఆపార్టీ సంచరించడంలేదని నిరూపిస్తుందని ఆయన విమర్శించారు.

దేశ భద్రతకు భంగం కలిగించే చర్యకు దిగవద్దని ఆయన జాతీయవాదు లందరికీ విజ్ఞాపన చేశారు.

శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు మృతికి విజయవాడ వర్తకసంఘాల సంతాపం

విజయవాడ, ఆగస్టు 6 :— విజయవాడ గ్రెయిన్ మర్చంట్సు అసోసియేషన్, కనకదుర్గా గ్రౌండ్ నట్ ఆయిల్ మర్చంట్స్‌అసోసియేషన్, విజయవాడ రంగు, రసాయనిక వర్తకసంఘం, మాన్యుఫాక్చరర్సు రిప్రజెంటేటివ్ అసోసియేషను (ఆంధ్రప్రదేశ్), స్థానిక ఆంధ్ర ప్రొడ్యూస్ రవాణాదార్ల సంఘం, స్థానిక గుమాస్తాల సంఘం, స్థానిక చిల్లర కిరాణా వర్తక సంఘం. బెజవాడ కమర్షియల్ అసోసియేషన్, స్టేషనరీ అండ్ ఫాన్సీగుడ్సు సంఘం, విజయవాడ బియ్యం వర్తకుల సంఘం శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు మృతికి సంతాప తీర్మానాలు చేసినవి.

జంటనగరాలమధ్య ప్రత్యేక రైలుసర్వీసు

హైదరాబాద్, ఆగస్టు 10:— జంట నగరాలమధ్య 329 పూనా — సికింద్రాబాద్ (డౌన్) ప్యాసింజరు బండిలో ప్రయాణించేవారికి ఇబ్బంది కలుగకుండ ఉండేనిమిత్తం ఆ బండి ఆలస్యంగా వచ్చినరోజులలో ప్రత్యేక రైలు సర్వీస్ జంటనగరాలమధ్య ఏర్పాటు చేయబడుతుంది.

ఆ సర్వీసు క్రింద నడిచే బండి, ఖైరతాబాద్, హుస్సేన్‌సాగర్ జంక్షన్, జేమ్స్‌స్ట్రీట్ స్టేషన్ల వద్ద నిర్ణీత వేళలకే ఆగుతుంది.

నిర్బంధ పొదుపునకు నిరసన

హైదరాబాద్, ఆగస్టు 10:— నిర్బంధ పొదుపు పథకం, బస్సురేట్ల హెచ్చింపుపట్ల నిరసన తెలియజేస్తూ నిన్న రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఈశ్వరీబాయ్ గవర్నర్‌కు, రెవిన్యూమంత్రికి విజ్ఞాపనను సమర్పించారు. అధికపన్నుల విధింపులో, బీదప్రజల వెన్నెముక విరిగిపోగల ప్రమాదం గలదని చెప్పారు.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 10:—

వెండి 1 కిలోగ్రాం	235—00
" బిళ్లల 10 గ్రాములు	2—40

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	77—00
సుపీరియర్	79—00
వేరుశనగనూనె ఎక్సైజు పన్నుతో మద్రాసు గోడవును వద్ద	181—00
తిరుపుత్తూరు ఆముదపుఎక్సుపెల్లర్ మద్రాసు గోడవున్	143—00
కొబ్బరినూనె	48—00
రాజా ఆకోని	47—25
వేరుశనగ కేక్	30—37

దొమ్మీచేసి ధాన్యం అపహరణ

15 మంది ముద్దాయిలకు కఠినఖైదు

బందరు, ఆగస్టు 9:— తుంగలవారి పాలెం ధాన్యం దొంగతనం కేసులో తీర్పు చెపుతూ, ఆగస్టు 7న శ్రీ సి. రంగనాయకులు అసిస్టెంట్ సెషన్సుజడ్జి, నిందితులు ఏడుగురిలో తుంగల రామచంద్రయ్య, తుంగల వెంకటేశ్వర్లును విడుదలచేసి మిగతా, అందె చిన్నబసవయ్య, తుంగల నాగేశ్వరరావు, యిూ సుబ్బారావు, యిూ వెంకట్రామయ్య, నీలకంఠపు వీరరాఘవయ్య అనే అయిదుగురుముద్దాయిలకు తలామూడుసంవత్సరాలు కఠినఖైదు విధించారు.

శ్రీ వక్కపట్ల బాబూరావు (అడ్వకేటు, దివితాలూకా వక్కపట్లవారిపాలెం) తన తాలూకు తుంగలవారిపాలెం ప్రాంత 10 ఎకరాల వరిపొలంలో 1962 డిసెంబరు 18 రాత్రి నూర్పిన ధాన్యంబస్తాలలో నింపి, కావలివారి అజమాయిషీలో ఉంచి ఉండగా, ముద్దాయిలు మరికొందరి మద్దతుతో పొలంలో ప్రవేశించి కావలవార్ని బెదిరించి, కొట్టి 50 బస్తాల ధాన్యం కాజేశారన్నది కేసు. వీరిపై ఐ. పి. సి. 395 క్రింద చార్జి దాఖలు చేయబడింది.

శ్రీ జి. ఎస్. ప్రకాశరావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసు నడిపారు. శ్రీ ఎ. సుబ్బారావు, శ్రీ బి. వెంకట్రామయ్య ముద్దాయిల వాదం నిర్వహించారు. (మ. ఎ.)

శిశుహత్య కేసులో ముద్దాయి విడుదల

రాజమండ్రి, ఆగస్టు 9:—శిశుహత్యచేశాడనీ, 1 నుంచి 5 ఫిర్యాదీలను గాయపరచాడని నేరారోపణతో ఏడిది రాములు అనే మోసేసు పైన వచ్చిన కేసును సెషన్సు జడ్జి శ్రీ బి. ఎన్. రామమోహనరావు 5 వ తేదీన త్రోసివేసి ముద్దాయిని విడుదల చేశారు.

కేసు వివరాలు: ఒకటవ ఫిర్యాదీ ఖండవల్లి సుబ్బారావు యింటికి వెళ్ళి కళ్ళెపుల్లలను అతని కుటుంబంలో వున్నవారిమీద ముద్దాయి విసరగా, అందులో ఒకకట్టె సుబ్బారావు భార్యకును ఆమె చంకలోవున్న శిశువునకును తగలగా శిశువు మరణించిందనేది కేసు ఆరోపణ.

సుబ్బారావు ఆతని సోదరులు కత్తులు కర్రలు పుచ్చుకొని తనపైబడి తీవ్రంగా తన్ను గాయపరుస్తుండగా, యింకవేరేమార్గంలేక తాను తన చేతులోవున్న కట్టెను, తన ఆత్మరక్షణార్థం విసిరానని ఆకట్టె శిశువుకు తగిలితే తగిలివుండవచ్చునని, చేయాలనే ఉద్దేశంతో తానే నేరం చేయలేదనీ ముద్దాయి అన్నారు.

ముద్దాయి వాదాన్ని కోర్టు అంగీకరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి. ఎల్. ఎన్. రెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. శ్రీయుతులు యం. వి. వి. ఎస్. ఆర్. శర్మ, కె. భుజంగరావు ముద్దాయి వాదం నడిపారు. (మ. ఎ.)

బందిపోటు దొంగలకు కఠిన శిక్ష

కాకినాడ, ఆగస్టు 9:— ఇటీవల పలుమారు సామర్లకోట—పెద్దాపురంమధ్య బాటసారులపై దౌర్జన్యంచేసి ధనం అపహరించిన బందిపోటు దొంగల గుంపును గత ఆదివారం పెద్దాపురంలో పోలీసులు వ్యూహంపన్ని పట్టుకున్నారు.

ఆదివారంరాత్రి ఒకరు పెద్దాపురంనుంచి సామర్లకోటకు రోడ్డుమీద వెడుతున్నారు. ఆకస్మికంగా కొందరు దుండగులతనిని చుట్టుముట్టారు. వారు అతనిని దోచుకోబోతున్న సమయంలో పోలీసుల జట్టు వచ్చి, కలుగజేసుకొని, దొంగలను అరెస్టుచేసింది.

పట్టుబడినవారిలో పి.గంగయ్య, ఎన్.రాముడు జి. సూర్యారావు, యం. యాగులయ్య, ఎ. కరకట్లయ్య, యం. ఆదెయ్య.

వీరిని మేజిస్ట్రేటువద్ద హాజరు పెట్టగా ఆయన వీరిలో ఒక్కొక్కరికి మూడు మాసాలు కఠినశిక్ష విధించారు.

స్పెషల్‌డ్యూటీ సబిన్‌స్పెక్టర్ శ్రీ డి.ఎన్. రామారావు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు అజమాయిషీని ఈవ్యూహంపన్నారు.

సుమారు 2,067 అడుగుల ఎలెక్ట్రిక్ తీగెను దొంగిలించిన ఆరుగురికి రాజమండ్రి రైల్వే ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి ఆరువారాలు కఠిన శిక్ష విధించారు.

వీరిని అరెస్టుచేసినది పెద్దాపురం పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీసి. దేవదాసం.

పొన్నూరులో చక్కెర కార్డులు

పొన్నూరు, ఆగస్టు 9:— పొన్నూరు — నిడుబ్రోలు పట్టణాలలో ఈనెలనుండి పంచదార కొనుగోలు నిమిత్తం "గుర్తింపు కార్డు" విధానం అమలులోనికి తీసుకొని రావడంతో, గత మూడునెలలుగా పంచదార పంపిణీపై చెలరేగిన విమర్శలు — వాద ప్రతివాదాలు సమసిపోయినవి. ఈ క్రొత్త విధానమువలన మేడలలో నుండేవారినుండి — గుడిసెలలో నుండే బీదవాని వరకు పంచదార "సమం"గా దొరికే గ్యారంటీ ఉంది. స్థానిక రెవెన్యూ అధికారులు అతిస్వల్పకాలంలో, జనాభా వివరాలు సేకరించి, ఈ కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఈ క్రొత్త విధానాన్ని ప్రజలు పూర్తిగా సమర్థిస్తున్నారు. జంట పట్టణాలలో అందరికీ కార్డులు అందచేయబడినవి. (మ. ఎ.)



20-9-1963 నిడదవోలునుండి
24 వ పర్యాయం సంపూర్ణ దక్షిణ దేశ యాత్రలు 40 రోజులు
శ్రీ రామా యాత్రా సర్వీసు
విజయదశమికి మైసూరు, కార్తీక మాసమున కావేరీ నదీస్నానం, దీపావళికి మధురై, ఎన్నో నవీన యాత్రలు, ఆదరాభిమానములతో సేవించుట, మధురమైన భోజనము, మంచి పడక ఏర్పాట్లు మా విశిష్టత.
పిన్నమరాజు వెంకటసుబ్బరాజు,
పోడూరు (వయా) మార్టేరు, ప. గో. జిల్లా.





Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

మనిషిని భోంచేసిన ఏనుగు

కాన్పూర్, ఆగస్టు 11— మొన్న రాత్రి ఇక్కడ ఒక మదపు టేనుగు ఒక వ్యక్తిని తొండంతో పట్టుకొని లేపి చుట్టి చుట్టి కిళ్ళ లాగా నోట్లో దోపుకుంది. అవ్యక్తి ఏనుగు నోట్లోనే మరణించాడు. అతనిపేరు సంత్‌రాం. వయస్సు 45 సంవత్సరాలు. ఈ సంఘటన జరిగినప్పుడు మావటివాడు తప్పతాగి తూగుతున్నాడు. పోలీసులు మావటివానిని, ఏనుగును అరెస్టు చేశారు.

ఢిల్లీ పై రాష్ట్ర ఉద్యోగుల మోజు!

ఢిల్లీ, ఆగస్టు 11— ఢిల్లీ నగరంపై విదేశస్థులకేకాక దేశంలోనే వివిధ రాష్ట్రాల ఉద్యోగులకు కూడా మోజుగా ఉన్నది. ఇక్కడికి ఒకసారి వచ్చిన ఉద్యోగులు తరచు ఇక్కడనే ఉంటారు. వచ్చినప్పుడల్లా ఒక పట్టాన వదలి వెళ్లరు. రాష్ట్రంలోని వివిధ రాష్ట్రాల భవనాలలో ఉంటున్న ఆయా రాష్ట్రాల ఉద్యోగులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారాభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను" — అని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ మైసూరు భవనానికి శంకుస్థాపన చేస్తూ అన్నారు.

సంపుటి: 26 — సంచిక: 221 ★ చిత్తూరు: సోమవారం 12-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

కాంగ్రెసును పునరుజ్జీవింపచేసేందుకు 50 మంది పెద్దలు అవసరం

ఢిల్లీ కాంగ్రెసు సభలో శ్రీ శాస్త్రి వివరణ

'లక్ష్యసాధనకు అహర్నిశలు కృషిచేయవలసి ఉంటుంది'

ఢిల్లీ, ఆగస్టు 11— కాంగ్రెసు సంస్థను పటిష్ఠంచేసి పునః జవసత్వాలు కలిగించేందుకు దాదాపు 40, 50 మంది కాంగ్రెసు పెద్దలు కావలసి ఉంటారని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ చెప్పారు.

కామరాజ్ ప్రతిపాదనను ఆమోదించిన అఖిలభారత కాంగ్రెసు తీర్మానాన్ని ఆయన ప్రస్తావిస్తూ, లక్ష్యసాధనకు వారు (అలాంటి పెద్దలు) అహర్నిశలు పాటుపడవలసి ఉంటుందని పేర్కొన్నారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ, సంస్థను పటిష్ఠం చేసేందుకు కాంగ్రెస్ పెద్దలు కొందరు మంత్రి పదవులు వదలిపెట్టి పార్టీ కార్యక్రమం చేపట్టడం అవసరమైనదని చెప్పారు. దేశంలోని కాంగ్రెసు కర్తలు సునందు టివెప్పై, పార్టీని ప్రభుత్వాన్ని బలహీనపరిచేందుకు దేశంలో వెలుపలనుండి జరుగుతున్న ప్రయత్నాలను ఎదుర్కోవాలని సలహా యిచ్చారు.

ఆంతరంగికంగా, వెలుపల నుండి దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రమాదాలను ప్రతిఘటించేందుకు స్వాతంత్ర్య సిద్ధికి పూర్వం ఉండిన తన త్యాగశీలాన్ని కాంగ్రెసుసంస్థ పునరుద్ధరించాలని చెప్పారు.

నిన్నటితో సమాప్తమైన అఖిల భారత కాంగ్రెసు సమావేశం చారిత్రిక సంఘటన అని పేర్కొన్నారు. ఈ సమావేశం కాంగ్రెసు సంస్థలో కొత్త భావోద్దీపన సృష్టించి, కాంగ్రెస్ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభించినట్లు శ్రీ శాస్త్రి వివరించారు.

ఈ కాంగ్రెసు సమావేశం లోగడ, స్వాతంత్ర్య సిద్ధికి పూర్వం తాము అలవాటు పడిన పథంలాంటిదని చెప్పారు.

కాంగ్రెసు నాయకులు పదవులను పట్టుకొని వ్రేలాడడం లేదని, పార్టీ శ్రేయస్సు కోసం దేశ శ్రేయస్సు కోసం వారు వారి మంత్రి పదవులను త్యజించగలరని ఈ సమావేశం స్పష్టంచేసిందని కూడా అన్నారు.

అమెరికా సెనేట్ సభ్యుడు శ్రీ కెఫావర్ మృతి

వాషింగ్టన్, ఆగస్టు 11— అమెరికా సెనేట్ సభ్యుడు శ్రీ ఎస్టెస్ కెఫావర్ నిన్న ఇక్కడ హృద్రోగంవల్ల మరణించారు.

డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడైన శ్రీ కెఫావర్‌కు ప్రస్తుతం 60 సంవత్సరాలు. వీరు 1948 నుండి తమ స్వంత రాష్ట్రమైన టెన్నెస్సీ నుండి సెనేట్ సభ్యుడుగా ఎన్నికవుతూ వచ్చారు. 1956లో వీరు ఉపాధ్యక్ష పదవికి పోటీచేసి ఓడిపోయారు. రిపబ్లికన్ సభ్యుడు శ్రీ నిక్సన్ అప్పుడు గెలిచారు.

చిత్రజగత్తు!



'ఈ డాక్టర్ దగ్గరికి ఒక్క రోగి కూడా వచ్చినట్టు కనిపించదుకదా.... కారు ఎలా మెంటెయిన్‌చేస్తున్నాడో?..

'ఆయన రోగాలకి మందులిచ్చే డాక్టర్ కాదు: రోగం లేనివాళ్ళకి... వుందని సర్టిఫై చేసేవాడు!...

బొంబాయిలో భవనం కూలి 8 మంది మృతి

ఏడుగురికి తీవ్రగాయాలు వందమంది నిరాశ్రయత

బొంబాయి, ఆగస్టు 11—మధ్య బొంబాయిలోని బైకుల్లా ప్రాంతంలో నేటి తెల్లవారుజామున ఒక నాలుగంతస్తుల భవనంలో కొంత భాగం కూలిపోగా ఎనిమిదిమంది మరణించారు. ఏడుగురికి తీవ్రంగా గాయాలు తగిలాయి. సుమారు వందమంది నిరాశ్రయులైనారు.

ఈ మేడ 60 సంవత్సరాల క్రితం కట్టినది. విపరీత వర్షాలవల్ల నాని కూలిపోయింది. అందులోనివసించేవారందరూ గాఢమైన నిద్రలో వుండగా ఈ ప్రమాదం జరిగింది. గోడలు విరిగి మీదపడగా చాలామంది లోపల చిక్కుకుపోయారు.

అగ్నిమాపక దళంవారు, హోంగార్డు సిబ్బంది ఈ వార్త చేరిన వెంటనే అక్కడకు వెళ్లారు. శవాలను, గాయపడ్డవారిని బయటకు తీశారు.

బీహార్‌లో ఆచార్యభావే ప్రవేశం

ఇక ఒరిస్సాలో పాదయాత్ర

కలకత్తా, ఆగస్టు 11— పశ్చిమ బెంగాల్‌లో 307 రోజుల పాదయాత్ర అనంతరం ఆచార్య వినోబాభావే చింద్రా? గ్రామం వద్ద బీహార్‌లోకి నిన్న ఉదయం ప్రవేశించారు.

ఆయీపూరాలో మొదటి బసచేశారు.

పశ్చిమ బెంగాల్ మంత్రులు శ్రీయుతులు చారుచంద్ర మహాంతి, శ్యామాదాస్ భట్టాచార్య సరిహద్దులో భూదాన నాయకునికి వీడ్కోలు ఇచ్చారు.

బీహార్ మంత్రులు, సర్వోదయ నాయకులు స్వాగతం చెప్పారు.

ఆచార్య భావే ఆగస్టు 13 నుంచి ఒరిస్సాలో పాదయాత్ర ప్రారంభిస్తారు.

కసెంగా పట్టణం కాంగో సేనల వశం

తిరుగుబాటుదారుల ఓటమి

ఎలిజబెత్‌విల్లీ, ఆగస్టు 11— కటాంగా మాజీ సాయుధ దళాలకు చెందిన తిరుగుబాటుదారుల నుండి కసెంగా పట్టణాన్ని కాంగో జాతీయ సైన్యాలు నిన్న పునఃస్వాధీనపరచుకున్నాయని నిన్న రాత్రి ఇక్కడ కాంగో వర్గాలవారు చెప్పారు.

కసెంగా పట్టణాన్ని తిరుగుబాటుదారుల నుండి తిరిగి స్వాధీనపరచుకొనడానికై కాంగో జాతీయ సైన్యానికి చెందిన మూడు పటాలాలను అక్కడికి పంపించడం జరిగింది. కసెంగా పునఃస్వాధీనం చేసుకొనడంలో తమకు ఏమంత పెద్ద కష్టాలు కలుగలేదని ఆ సైనిక పటాలాలనుండి ఇక్కడికిచేరినవార్తలు తెలియజేశాయి.

ప్రముఖ కాంగ్రెసు పెద్దలకు ఉద్వాసనచెప్పే యత్నం

అధికారపక్ష చర్యలే తగాదాకు మూలకారణమని వివరణ

హైదరాబాదు, ఆగస్టు 11— చాలమంది కాంగ్రెసు ప్రముఖులను రాష్ట్ర కాంగ్రెసు సంస్థలోనికి ప్రవేశించకుండా అధికార పక్షంవారు చేసిన యత్నాల ఫలితంగా, రాష్ట్ర కాంగ్రెసు తగాదాలకు మూల కారణమైనవని జిల్లా కాంగ్రెసు ఎన్నిక నిర్వాహకులు శ్రీ ఓంకారలాల్ (నిజామాబాద్) శ్రీ సోహన్ లాల్ (నెల్లూరు) అన్నారు.

ఈ పరిస్థితుల దృష్ట్యా రాబోవు ఎన్నికలు చాల నిష్పక్షికంగా జరుపాలని తాము కృషి చేస్తున్నట్లు వారన్నారు.

శ్రీ ఓంకారలాల్ ఆగస్టు 8న జరిగిన నిజామాబాద్ జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరైనారు. జిల్లా కాంగ్రెసు కార్యకర్తలతో సమాలోచనలు జరిపారు. కాంగ్రెస్ సంస్థ శ్రేయస్సు దృష్ట్యా అందరూ ఐకమత్య భావం కలిగి వ్యవహరించాలని జిల్లా కాంగ్రెసు నాయకులకు వారు ఒక విజ్ఞప్తి చేశారు. ఈ చర్చలలో జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎ. హెచ్. హనుమంతరెడ్డి, శాసనసభ్యుడు డాక్టర్ కె. వి. రెడ్డి, శ్రీ జి. రాజారాం, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ కాంగ్రెసు తగాదాను గురించి వివరిస్తూ తాను ఒక లేఖను దేశీయాంగశాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యకు పంపానని వారన్నారు.

ఈ ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర కాంగ్రెస్‌కు సంబంధించిన అన్ని వర్గాలవారు రాష్ట్ర, జిల్లా ఎన్నికల నిర్వాహకులతో సహకరిస్తేనే కాని ఎన్నికలు సాఫీగా జరిపించటం దుస్సాధ్యమని వారన్నారు.

శ్రీ సోహన్‌లాల్‌ను ప్రథమంలో మహబూబ్‌నగర్ జిల్లాకు నియమించారు. కాని తర్వాత నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు. నెల్లూరు జిల్లాకు సంబంధించిన సహాయ ఎన్నిక నిర్వాహకులను నియమించే విషయమై జిల్లా కాంగ్రెసు కార్యవర్గంతో సమాలోచనలు జరుపటానికి వెళ్తున్నానని వారన్నారు.

గుంటూరు జిల్లా ఎన్నిక నిర్వాహకుడు శ్రీ హెచ్. ఎస్. భోసలే చేసిన ప్రకటనలోని విషయాలు వాస్తవమేననీ మెదక్ జిల్లా ఎన్నిక నిర్వాహకుడు శ్రీ సూర్యనారాయణజోషి అన్నారు. ఎన్నికలు నిష్పక్షికంగానే జరుగగలవనీ, ఏలాటి అక్రమ విధానాలకు తావుండదనీ వారన్నారు.

ఈ ఎన్నికల వ్యవహారాలు, తమ నిరర్ధక్య ధర్మం, ప్రత్యేకించి ఎన్నికలు జరిపించటానికి బయటివారిని రప్పించవలసిన కారణాలు తమకు పూర్తిగా అవగాహనమైనవనీ, ఈ ఎన్నికలు సాఫీగా జరుగటానికి శక్తివంచన లేకుండా కృషి చేయగలమనీ, ప్రస్తుతం సహాయ నిర్వాహకులు, పోలింగ్ ఉద్యోగుల నియామకాలు జరుగుతున్నవనీ వారన్నారు. "ఆంధ్రమిత్రులకు మాపై ఏలాటి అనుమానాలు కలుగకుండా ఈ ఎన్నికలను జరిపిస్తాము" అని కూడా వారన్నారు.

రాజ్యాంగంలోని 'ఎస్టేటు' నిర్వచనం మార్పుతారట

రాష్ట్ర భూ సంస్కరణల దృష్ట్యా పరిశీలనకై ఉపసంఘం ఏర్పాటు

ఢిల్లీ, ఆగస్టు 11— వివిధ రాష్ట్రాలకు సంబంధించిన భూ సంస్కరణల చట్టాల దృష్ట్యా భారత రాజ్యాంగం 31 (ఎ) అంశంలోని 'ఎస్టేట్' అన్న పదాన్ని 17 వ సవరణ చట్టంలో కొంత సవరించే నిమిత్తం పార్లమెంటు కాంగ్రెసు సభ్యులతో కూడిన ఒక ఉపసంఘం ఏర్పాటైనది.

ఈ విషయమై ఈ రోజు ప్రధాని శ్రీ నెహ్రూ నాయకత్వాన సమావేశమైన పార్లమెంటరీ కాంగ్రెసుపక్ష కార్యవర్గ సమావేశంలో కొంతకాలం చర్చలు జరిగిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు.

ఈ ఉపసంఘం గత మే 6 న లోక్‌సభలో ప్రతిపాదించిన 17 వ రాజ్యాంగ సవరణ చట్టంలోని అంశాలను పరిశీలిస్తుంది. ఇందుకుతోడుగా ప్రథమంలో వివిధ రాష్ట్రాల పార్లమెంటు సభ్యులతో సంప్రతించి, ఆ తర్వాత అందుకు సంబంధించిన మంత్రులతో కూడా చర్చలు జరుపనున్నారు.

ఈ ఉపసంఘంలో కేంద్ర ప్రణాళికలమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ ఎ. పి. జైన్, శ్రీ మహావీర్ త్యాగి, శ్రీ సురేష్ దేశాయ్, శ్రీ జి. ఎస్. పతక్, శ్రీ ఎస్. డి. పాటిల్, శ్రీ రవీంద్రవర్మ వున్నారు.

భారత రాజ్యాంగ 17 వ సవరణ చట్టాన్ని రాబోవు పార్లమెంటు సమావేశాలలో సెలెక్టు సంఘానికి ప్రతిపాదించనున్నారు.

భారత రాజ్యాంగంలోని 31 (ఎ) అంశం మేరకు 'ఎస్టేటు' అన్న పదాన్ని రైత్వారీ పట్టా భూములకు కూడా అన్వయించవలెనన్న ఈ సవరణను రూపొందించారు. ఈ శాసనం కేరళలోని మలబార్, తిరువాన్కూరుల ప్రాంతాలకు సంబంధించిన ఎస్టేట్ల నిర్వచనానికి భిన్నంగా వున్నందున కేరళ భూసంస్కరణల చట్టాన్ని కేరళ హైకోర్టు త్రోసిపుచ్చినది.

నౌకల రవాణా చార్జీల హెచ్చింపు

భారతవాణిజ్యానికి దెబ్బఅని కాంగ్రెసు సభ్యుల అలజడి

ఢిల్లీ, ఆగస్టు 11— పశ్చిమ దేశాలకు భారతదేశం రేవుల నుండి దిగుమతి అయ్యే సరుకులపై నౌకల రవాణా చార్జీలు ఆగస్టు 1వతేదీ నుండి ఏక పక్షంగా నూటికి పన్నెండున్నర వంతులు హెచ్చించటానికి భారత—బ్రిటన్‌ల మధ్య జరిగిన ఒడంబడికవల్ల భారత దేశ విదేశ వాణిజ్యం బాగా దెబ్బతినగలదని, నేటి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆందోళన వెలుబుచ్చారు.

సమావేశానికి ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించారు.

విదేశాలలో తీవ్రమైన పోటీ ఉన్న భారత దేశపు సరకుల విషయంలో ఈ రవాణా ఛార్జీ హెచ్చింపు ముఖ్యంగా చాలా విచారదాయకం అని అదపి సమావేశంలో భావించారు.

నౌకా రవాణా చార్జీల విషయం సమగ్రంగా పరిశీలించిన స్వతంత్ర సంఘం "ఇండియన్ మారిటైమ్ ఫ్రైట్ కమీషన్" చేసినసూచనలను కూడా భారత—బ్రిటన్ సమావేశంలో లక్ష్యం చేయకపోవటం శోచనీయమని కాంగ్రెసు పార్లమెంటరీ కార్యవర్గ సమావేశం నివారం వెలిబుచ్చింది.

భారత ప్రభుత్వం నెలకొల్పిన 'మారిటైమ్ ఫ్రైట్ కమిషన్' నౌకలలో రవాణా చార్జీలు నూటికి ఏడున్నర వంతులకన్నా హెచ్చించరాదని, పోటీకి నిలువలేని సరకులైన ఇత్తి బట్టలు, గానుగపిండి, మొదలైన వాటిలో ఈ హెచ్చింపు కూడా ఉండరాదని సిఫార్సు చేసింది.

విదేశ వాణిజ్యానికి కష్ట నష్టాలు కలుగకుండా తగిన చర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నామని కార్యవర్గం ప్రకటించింది.

సమావేశంలో కేంద్ర రవాణా మంత్రి శ్రీ జగ్జీవనరాం, నౌకాశాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్, అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షా లు పాల్గొన్నారు. రవాణా చార్జీల హెచ్చింపు విషయమై చర్చించేందుకు శ్రీ రఘునాథ్‌సింగ్ చేసిన ప్రతిపాదనపై నేటి కార్యవర్గ సమావేశం జరిగింది.

కేరళ ఉద్యోగికి కత్తిపోట్లు!

ఒక కార్మికుని అఘాయిత్యం

తిరువేంద్రం, ఆగస్టు 11— కేరళ పబ్లిక్ వర్క్స్ శాఖ సూపరింటెండెంట్ శ్రీ కె. ఆర్. మాధవన్ నాయర్‌ను ఒకకార్మికుడు నిన్న పెక్కు సార్లు పొడిచి తీవ్రంగా గాయపరిచినట్లు శ్రీ నాయర్ ఆసుపత్రిలో మరణించినట్లు పోలీసులు తెలిపారు.

ఈ అఘాయిత్యం జరిపిన కార్మికుని నగరం సమీపంలో ఒక చోటికి ఇటీవల బదిలీ చేశారట. శ్రీ నాయర్‌ను పొడిచిన తక్షణమే ఆతను పారిపోయినాడు. పోలీసులు గాలిస్తున్నారు.

సిరియానుండి అట్టాసి బహిష్కరణ

కైరో రేడియోవార్త

కైరో, ఆగస్టు 11— సిరియా సైనిక విప్లవ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ లోవీ ఎల్ అట్టాసిని సిరియా నుండి బహిష్కరించి, ప్రవాసం పంపించడం జరిగిందని కైరో రేడియో నిన్న తెలియజేసింది.

శ్రీ అట్టాసి తరువాత సిరియా అధ్యక్షుడు ఆయిన జనరల్ అమిన్ ఎల్ హాఫిజ్ ఆ దేశాల ప్రకారం శ్రీ అట్టాసిని సిరియానుండి ఐరోపాకు పంపించివేయడం జరిగిందని అది వివరించింది.

అయితే సిరియా అధికార వర్గాలవారెవ్వరూ ఇంకా ఈ వార్త విషయమై ఏ మాటా చెప్పలేదు. ఆలాగే లోవీ ఎల్ అట్టాసి అనేపేరుగల ప్రయాణికుడు బీరట్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం మీదుగా ప్రయాణం చేసినట్లు ఏలాటి ధ్రువీకరణ లభించడం లేదు.

ఆగస్టు 20 న బెల్‌గ్రేడ్‌కు నికితా కృశ్చేవ్ ప్రయాణం

మాస్కో, ఆగస్టు 11—ఆగస్టు 20 న రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ యుగోస్లావియాకు వెళ్తారని రష్యా వార్తాసంస్థ టాస్ నిన్నరాత్రి ప్రకటించింది.

శ్రీ కృశ్చేవ్ ఈ పర్యటనను అధికారరీత్యా కాకుండా "విశ్రాంతి యాత్ర రూపంలో" సతీసమేతంగా జరుపుతున్నారని తెలియజేసింది. అయితే రష్యా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘంలోని ఒక కార్యదర్శి శ్రీ యూరి ఆంద్రోపోవ్ ఈ పర్యటనలో శ్రీ కృశ్చేవ్ వెంట ఉంటారని వెల్లడించింది.

బ్రిటన్ స్వీడన్ ప్రధానుల సమావేశం

స్టాక్‌హోం, ఆగస్టు 11— బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, స్వీడన్ ప్రధాని శ్రీ టేజ్ ఎర్లాండర్ నిన్న ఇక్కడ సమావేశమై ఐరోపాదేశాల ఆర్థిక సంబంధాలను మరింత సన్నిహితం చేసే సమస్యను గురించి, సమితిలోని పరిస్థితిని గురించి చర్చలు జరిపారని నిన్న మధ్యాహ్నం ఇక్కడ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.

పత్రికల్లో కాంగ్రెస్ వాదుల పెట్టుబడి

అ. భా. కాంగ్రెస్‌కు తెలియచేయాలని ప్రతిపాదన

ఢిల్లీ, ఆగస్టు 11—కాంగ్రెస్ కార్యవర్గం నిన్న చర్చించిన ఒక ప్రతిపాదన క్రింద, వార్తాపత్రికలలో డబ్బు సంబంధమైన ఐక్యం కలిగిన కాంగ్రెసు వాదులు ఆ సంగతిని అఖిల భారత కాంగ్రెస్‌సంఘానికి తెలియజేయవలసిఉంటుంది.

ఈ సూచనకు సాధారణ మద్దతు కలదని చెబుతున్నారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉండిన కాలంలో తీసుకున్న నిర్ణయానుసారం మంత్రులు వారి సొంపరి రాబడిని అఖిల భారత కాంగ్రెసు సంఘానికి వెల్లడించవలసి ఉన్నది.

చిత్తూరు జిల్లాకాంగ్రెస్ ఎన్నికల కార్యక్రమం

తిరుపతి, ఆగస్టు 11—చిత్తూరు జిల్లాలోని కాంగ్రెసు ఎన్నికలకార్యక్రమంఈ క్రిందివిధంగానిర్ణయించటం జరిగింది. మండల కాంగ్రెసు సంఘాలకు అభ్యర్థి పత్రాలు ఆగస్టు 16 వ ఉదయం 10 నుంచి సాయంకాలం 3 గంటల లోగా దాఖల్ చేయాలి. ఈ అభ్యర్థి పత్రాల పరిశీలన సాయంకాలం5 గంటలకు జరుగుతుంది. ఆగస్టు 17 వ ఉపసంహరించుకోవచ్చు. ఎన్నికలు 1 ,19, 20 తేదీలలో ఏదోఒక దినం జిల్లా ఎన్నిక నిర్వాహకుడు నిర్ణయించే మేరకు జరుగుతవి.

జిల్లా, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలకు సంబంధించిన అభ్యర్థి పత్రాలు ఆగస్టు 22 న సమర్పించాలి. ఆదేరోజు సాయంకాలం 5 గంటలకు పరిశీలన జరుగుతుంది. ఆగస్టు 23 న ఉపసంహరణలు ఆగస్టు 27నఎన్నిక జరుగుతుంది.

శ్రీనగర్‌కు జనరల్ చౌదరి రాక

శ్రీనగర్, ఆగస్టు 11—భారత సైన్యాధిపతి జనరల్ చౌదరి నిన్న ఇక్కడకు చేరారు. లెఫ్టినెంట్ జనరల్ బిక్రంసింగ్, ఇతర ఉన్నత సైనిక ఉద్యోగులు వారికి విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

రంగూన్, ఆగస్టు 11— ఆంగ్ల భాషలో ఒకటి, బర్మా భాషలో ఒకటి మొత్తం రెండు వార్తా పత్రికలను ప్రచురిస్తూ ఉండాలని బర్మా ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ పత్రికలకు సంపాదకులుగా ఉండబోయేవారి పేర్లను కూడా అప్పుడే గజెట్‌లో ప్రచురించింది.

అణ్వాస్త్ర ఒప్పందానికి 104 దేశాలు సుముఖం

వాషింగ్టన్, ఆగస్టు 11—ప్రపంచంలోని మొత్తం 114 దేశాలలో 104 దేశాలు పాక్షిక అణ్వాస్త్ర పరీక్షల నిషేధం ఒడంబడికకు సుముఖంగా ఉన్నాయని తాము గ్రహించామని అమెరికా అధికార వర్గాలవారు చెప్పారు.

కమ్యూనిస్టుచైనా, ఆల్బేనియా, ఉత్తర వియత్నాం దేశాలు మాత్రం ఈ ఒడంబడికను బహిరంగంగా వ్యతిరేకించడం జరిగింది.

ఇంతవరకూ మాస్కో, వాషింగ్టన్, లండన్ నగరాలలో మొత్తం 41 దేశాలు ఈ ఒడంబడికపై సంతకాలు చేశాయి. ఇంకా 30 దేశాలు సంతకం చేస్తామని ప్రకటించి ఉన్నాయి.

త్వరలో నెహ్రూకు మంత్రుల రాజీనామాల సమర్పణ

ఆగస్టు 20 తేది మళ్లీ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఏర్పాటు

ఢిల్లీ, ఆగస్టు 11— అధికారంలో ఉన్న కాంగ్రెస్ పెద్దలు పార్టీ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్న చరిత్రాత్మక తీర్మానాన్ని నిన్న కాంగ్రెస్ సభ ఆమోదించడంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు త్వరలో వారి రాజీనామాలను లాంఛనంగా ప్రధాని నెహ్రూకు సమర్పిస్తారని భావించబడుతున్నది.

ఢిల్లీకి వచ్చివున్న ముఖ్యమంత్రులు శనివారం సాయంత్రం శ్రీ నెహ్రూతో 65 నిమిషాలు సమావేశం జరిపారు. ఈ సందర్భంగా తీర్మానంలోని వివిధ విషయాలను చర్చించారు. శ్రీ నెహ్రూను వారి రాజీనామాల సమర్పణకు ముఖ్యమంత్రులు సమ్మతి తెలియజేస్తే, శ్రీ నెహ్రూ త్వరగా నిర్ణయాలు తీసుకోవాలని అభ్యర్థించారు.

ఏ ఏ రాజీనామాలను అంగీకరించవలసిందీ ఆగస్టు 20తేదీ నాటికి శ్రీ నెహ్రూ నిర్ణయిస్తారని భావిస్తున్నారు. ఆరోజున కార్యవర్గం మళ్లీ సమావేశమై ఈ విషయం(రాజీనామాలు) మీద తత్సంబంధమైన వ్యవహారాలమీద తుది నిర్ణయాలు తీసుకుంటారు.

పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ ఎడ్వర్డ్ గోబర్ట్, హిమాచలప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. పర్మార్‌తో సహా 14గురు ముఖ్యమంత్రులు ప్రధాన మంత్రిని కలుసుకొని, తర్వాత కార్యవర్గ సమావేశానికి హాజరైనారు.

హాజరుకాని పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా తంతివార్తద్వారా వారి రాజీనామా సూచనలు అందజేశారు.

కాంగ్రెస్ సభ ఆమోదించిన తీర్మానం కాశ్మీర్‌కు కూడ వర్తిస్తుందని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. కె. షా ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పూర్తిగా పార్టీ కార్యక్రమం చేపట్టే ముఖ్యమంత్రులను పార్లమెంటరీ సంఘంలో చేర్చే నిమిత్తం దానిని పునర్నిర్మాణం చేయాలని కార్యవర్గం నిన్న నిశ్చయించింది. కార్యవర్గ సమావేశం 90 నిముషాల సేపు జరిగింది.

తీర్మానం ప్రతిపాదించిన శ్రీ కామరాజ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ 'తీర్మానాన్ని త్వరగా అమలు జరుపాలని కోరుతున్నాను' అని చెప్పారు. అందువల్లనే ఆగస్టు 20వతేదీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఇలా చెప్పారు: నేటి ఉదయం ముఖ్య నిర్ణయం— దానిని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాము. అందువల్ల నేడు శుభప్రదమైన రోజు.

కార్యవర్గ నిర్ణయం

శ్రీ నెహ్రూతో ముఖ్యమంత్రుల సమావేశం తర్వాత నిన్న కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై, కాంగ్రెసు సభ తీర్మానం ఫలితంగా ఉత్పన్నమైన ప్రశ్నలను గురించి చర్చించారు.

సంస్థకు సంబంధించిన సంస్కరణలు, కాంగ్రెసు వాదుల ఆరోపణలపై దర్యాప్తు, నిధుల వసూళ్లను గురించి నిబంధనల తయారీకి మూడు సంఘాలు నియమించాలని కార్యవర్గం నిశ్చయించింది.

రాజీనామాలను శ్రీ నెహ్రూ పరిశీలించిన మీదట పై మూడు సంఘాలకు సభ్యులను నియమిస్తారు.

కోసీనది వరద విజృంభణ

దాల్వా ప్రాంతంలో కొంత మునక

పాట్నా, ఆగస్టు 11—నేపాల్‌లోని దాల్వా ప్రాంతంలో కొంతభాగం కోసీనది వరదలవల్ల మునిగిపోయినట్లు నిన్నరాత్రి చేరినవార్తవల్ల తెలిసింది. అయితే కోసీనది గట్టుకు గండిపడలేదు. గట్టుమీదనుంచి వరదనీరు పొర్లుతున్నది.

ఎప్పటికప్పుడు నివాసాలను ఖాళీచేసి వెళ్లేందుకు సిద్ధంగా వుండాలని అక్కడి గ్రామాల ప్రజలను హెచ్చరించడం జరిగింది. ఆ గట్టుకు గండిపడటం జరిగితే బీహారులోని దర్భాంగా, సహర్సా జిల్లాల్లోని సుమారు 25 గ్రామాలు, నేపాల్‌లోని సప్తారీ జిల్లాలో కొన్ని గ్రామాలు వెంటనే మునిగిపోతాయనీ, ఆ గ్రామాల ప్రజలందరినీ పంపించివేయవలసివుందని బీహారు ప్రభుత్వ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ బైద్యనాథ్ మహాతా తెలియజేశారు. అవసరానికి 20 పడవలను సిద్ధంగా వుంచినట్లువారు చెప్పారు.

చుంబి లోయ ప్రాంతంలో చైనా సైనిక సమీకరణ

టిబెట్‌లో యుద్ధ విమానదళ శక్తి హెచ్చింపు

గాంగ్‌టోక్, ఆగస్టు 11— సిక్కింను ఆనుకొని ఉన్న చుంబి లోయలో చుట్టుప్రక్కల చైనా తన సేనల కేంద్రీకరణను సంపుటితం చేసుకుంటున్నట్లు ఇచ్చట విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

కొంతకాలంగా సరఫరాల గిడ్డంగులు కొత్త రహదారులు సైనికవాడల నిర్మాణం సాగుతున్నది.

ఈ ప్రాంతంలోని చైనా సమీకరణ, క్రిందటి ఏడాది సెప్టెంబరు—అక్టోబరు మధ్య సమీకరణ కన్నా ఆందోళనకరమైన పరిమాణంలో ఉన్నట్లు తెలుస్తున్నది. టిబెట్‌లోని చైనా సేనలను కూడా గొప్పగా హెచ్చించినట్లు ఆ వర్గాలు పేర్కొన్నవి.

చైనావారు టిబెట్‌లో వైమానిక దళశక్తిని కూడా వృద్ధిచేసినట్లు, కాని యుద్ధ విమాన దళాన్ని సంసిద్ధస్థితిలో ఉంచడం వారికిచిక్కుగా ఉన్నట్లు కూడా ఆ వర్గాలు చెప్పినవి. ప్రతిఒక్క యుద్ధ విమానాన్నీ సంసిద్ధ స్థితిలో ఉంచేందుకు మామూలు సిబ్బందిగాక కనీసం 3 శకటాలు, విస్తారంగా పెట్రోలు మొదలగు ఇంధనం సరఫరా అవసరం.

నేపాల్-టిబెట్ సరిహద్దులో చైనా సైనిక సంరంభంవృద్ధి

పిథోరాఘర్, ఆగస్టు 11—నేపాల్—టిబెట్ సరిహద్దు సమీపంలోని తక్లాకోట్ వద్ద చైనావారు తమ సైనిక సంరంభాన్ని వృద్ధిచేసినట్లు ఇటీవలం టిబెట్‌ను పోయివచ్చిన నేపాల్ భోటియా వ్యాపారులు చెప్పారు.

తక్లాకోట్‌కు తూర్పుగా 25 మైళ్ళదూరంలో వున్న ఖోజర్నాథ్ గొంపావద్ద చైనా వారు కొత్తగా సైనిక కేంద్రం నెలకొల్పినట్లు, అక్కడ 2 వేలు చైనా సేనలు ఉన్నట్లు తెలిసిందని భోటియా వ్యాపారులు చెప్పారు.

తిన్‌కార్, కాంగూలా కనుమల సమీపంలోని హిలుసు గ్రామాలలోని నేపాలీ ప్రజలతో చైనా వారు స్నేహం చేసుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది.

సరిహద్దు సేనల నిర్మాణంలో అమెరికా అదనపు సహాయం

మొత్తం 9 పార్వతీయ సైన్యదళాల ఏర్పాటుకు తోడ్పడుతుందట

(ఆంధ్రప్రభ ప్రతినిధి) వాషింగ్టన్, ఆగస్టు 11—

భారతదేశం సరిహద్దు రక్షణకై ఏర్పరచనున్న పార్వతీయ సైనిక దళాల ఏర్పాటుతో, మొదట తాము హామీ ఇచ్చిన ఆరు దళాలతో పాటు మరి మూడు సైనికదళాలు, మొత్తం తొమ్మిదింటిని సజ్జీకృతం చేయటంలో అమెరికా సహాయపడనున్నట్లు వాషింగ్టన్ ఈవినింగ్‌స్టార్ పత్రిక ఢిల్లీ విలేఖరి నిన్నటి పత్రికలో తెలిపారు.

భారతదేశం సరిహద్దు రక్షణకు మొత్తం 15 నుంచి 17 వరకు సైనిక దళాలను తయారు చేసుకొంటున్నది. పాశ్చాత్య నిపుణుల అంచనాల ప్రకారం చైనా సైన్యం 150 డివిజన్లు అంటే మొత్తం 25 లక్షల సైనికులకు పైన ఉన్నా, హిమాలయ సరిహద్దున భారతదేశంపై యుద్ధానికి ఏ డెబ్బది డివిజన్లను మించి పంపలేదట.

అమెరికా ఇంత వరకూ 'నిస్సావ్'లో కెన్నెడీ ఇచ్చివున్న హామీలకు మించి 10 కోట్ల డాలర్లు అదనంగా భారతదేశంలో ఖర్చుపెట్టి ఉన్నదని ఈవినింగ్ స్టార్ పత్రిక తెల్పింది.

62869 వేల డాలర్ల గోధుమలు

అమెరికానుంచి కొనుగోలు సదుపాయం

వాషింగ్టన్, ఆగస్టు 11—భారతదేశం పబ్లిక్ లా 480 పథకం క్రింద అమెరికా నుంచి 62869 వేల డాలర్ల విలువగల గోధుమలు కొనుక్కొనడానికి అనుమతి ఇస్తూ అమెరికన్ వ్యవసాయశాఖ రెండుఉత్తరువులు జారీ చేసినది.

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైన్లుగల మా 1964 ఫొటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజెంట్లు కావలెను. మంచి కమీషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయుండి:

Sri Vadamalavan Offset Printers, Sivakasi.

నోటిఫికేషన్

హోమియోపతి బోర్డు 'బి' తరగతి పరీక్షలు 1963 అక్టోబరు 12, 13 తేదీలలో జరుపడానికి ఉద్దేశింపబడింది. దరఖాస్తు ఫారములకు, ఇతర వివరములకు, తగినంత స్టాంపు అంటించిన కవరు పంపుతూ 20—8—63 లోగా హైదరాబాద్—2 నాంపల్లి, బోర్డు రిజిస్ట్రారుకు వ్రాసుకొనండి.

రిజిస్ట్రారు,
హైదరాబాద్, 7—8—63.



ప్రణాళికా సంఘానికి ఆహారశాఖకు పేచీ

సంఘం ప్రతినిధి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 10—

ఆహార పదార్థాల పంపిణీలో రేషనింగ్ ప్రవేశ పెట్టే విషయమై ప్రణాళికా మంత్రి శ్రీ నందాకు, ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు మధ్య ఎప్పుడూ వివాదం ఏర్పడలేదని ప్రణాళికా సంఘం ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

ప్రణాళికా సంఘం పూర్తి కంట్రోలు, రేషనింగ్ ప్రవేశ పెట్టాలని ఎప్పుడూ వాదించలేదని, నిజానికి కొన్ని నిర్దిష్ట షరతులపై లైసెన్సులను జారీచేయడం ద్వారా టోకు వ్యాపారాన్ని సమర్థవంతంగా క్రమబద్ధం చేయాలనే ప్రణాళికా సంఘం వాదిస్తూ వచ్చిందని ప్రతినిధి చెప్పారు.

వారు ఇంకా ఇలా వివరించారు: "నిత్యావసర వస్తువుల ధరలు నిలకడగా ఉండేటట్లు చేయడానికి ప్రణాళికా సంఘం ...చించిన ముఖ్యమైన ఉపాయం ఏమంటే దేశీయ ఉత్పత్తి నుంచి తగినన్ని ఆహార ధాన్యాలను సేకరించి నిల్వలు పోయడం. ఇందుకొరకై రవాణా సౌకర్యాలు లేకుండా మారుమూలాల ఉన్న మిగులు ప్రాంతాలలో ఆహారధాన్యాల కొనుగోలు కేంద్రాలను విరివిగా నెలకొల్పాలని సూచించడం జరిగింది.

"అన్నింటికంటే బియ్యం విషయమే పెద్ద సమస్య గనుక మిగులు రాష్ట్రాలనుంచి 20 లక్షల టన్నుల బియ్యం సేకరించి నిల్వ చేయాలని ప్రణాళికా సంఘం సూచించింది. అలాచేస్తే ధరలు పెరిగే సూచనలు కనుపించినప్పుడు నిల్వలను పెక్కు చౌకదుకాణాల ద్వారా వినిమయదారులకు సహకార దుకాణాల ద్వారా విపణిలోనికి విడుదలచేయ వచ్చును.

"ఈ నిల్వల వల్ల మరొక ప్రయోజనం కూడా ఉంది. ధరలు పడిపోయే స్థితిలో రైతులకు నష్టం కలుగకుండా సమంజసమైన కనీసధర గిట్టుబాటు అయ్యే అవకాశం ఉంటుంది.

"ఆహార వ్యవసాయశాఖ ఇంతవరకు దేశంలోని నిల్వలను సేకరించడానికి ప్రయత్నిస్తోంది. దీనివల్ల పెక్కు ప్రాంతాల్లో వడ్లధర పంటలు చేతికి వచ్చిన తరువాత బాగా పడిపోయాయి. రైతులకు నష్టం వచ్చే స్థాయికి ధరలు పడిపోయాయి.—అందుచేత ప్రభుత్వం బియ్యానికీ వడ్లకు కూడా కనీస ధరను నిర్ణయించడం మంచిదనీ, రవాణా సౌకర్యాలు లేనిమారుమూల ప్రాంతాలలో రైతులనుంచి నేరుగా వడ్లు కొనాలని ప్రణాళికా సంఘం భావిస్తున్నది. దీనికోసం పథకం తయారుచేయడానికి ఆహార వ్యవసాయశాఖ ఇటీవలనే అంగీకరించింది.

"ప్రస్తుత సంవత్సరంలో ప్రణాళికాసంఘం సూచించినట్లు 14 లక్షల టన్నుల బియ్యం నిల్వలను సేకరించ గలిగివున్నట్లయితే, బియ్యం ధరలను అదుపులో పెట్టడం చాలా సులభమై ఉండేది.

"ఆహార విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి, తగినన్ని నిల్వలు ఏర్పరచుకోడానికి వీలుగా దేశంలో ఉత్పత్తి పెంచాలని ప్రణాళికా సంఘం వాదిస్తూ వచ్చింది. 'పిఎల్ 480' క్రింద చేసుకునే దిగుమతులపై మనం ఆధారపడటం కనీస పరిమితిలో మాత్రమే ఉండాలని సంఘం అభిప్రాయపడుతున్నది. ఆహారధాన్యాల వ్యాపారంలో అక్రమలాభాలు ఆర్జించడాన్ని, చీకటిబజారు వర్తకాన్ని పూర్తిగా అణచివేయడానికి అత్యవసర వస్తువులచట్టం క్రింద, రక్షణ చట్టం క్రింద నిబంధనలను వర్తింపచేయడానికి ప్రభుత్వం వెనుదీయకూడదని ప్రణాళికా సంఘం వాదించింది.

"మరీ తీవ్ర పరిస్థితిలో తప్ప మామూలుగా పూర్తి కంట్రోలు, రేషనింగ్ ప్రవేశపెట్టడం మంచిది కాదు. కాని వర్తకులలో సంఘ విద్రోహ చర్యలు జరిపే వారిపై తీవ్ర చర్యలు తీసుకోవకపోవడానికి కారణమేమీ కనిపించడం లేదు."

ప్రభుత్వన్యాయవాది శ్రీ వెంకిటరెడ్డి రాజీనామా

అనంతపురం, ఆగస్టు 9—అనంతపురంలో ప్రభుత్వన్యాయవాదిగా గత 5 సంవత్సరాలుగా పనిచేస్తుండిన శ్రీ ఎ. వెంకటరెడ్డి తమ ఉద్యోగానికి రాజీనామా యిచ్చిన ఫలితంగా కొందరు మిత్రులమే వీడ్కోలుసభ ఏర్పాటు చేశారు. వారిస్థానే నియుక్తులైన శ్రీ కె. వందాపాణను స్వాగతం చెప్పారు.

శ్రీ పి. సోమనాథరావు స్వాగత వచనాలు పలికారు. శ్రీ ఎ. వెంకటరెడ్డి కృషిని గురించి ప్రభుత్వ న్యాయవాదులు శ్రీ కె. వి. వేమారెడ్డి, శ్రీ కె. హనుమంతరావు, తదితరులు ఉపన్యసించారు. శ్రీ కె. ప్రసన్నరావు వందన సమర్పణ చేశారు. (ప. ఎ)

కడప పట్టణ సహకార బ్యాంకు

కడప, ఆగస్టు 9—కడప పట్టణ సహకార బ్యాంకు సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో వసూలు కానున్న నిర్బంధ పొదుపు డిపాజిట్లు మొత్తాన్ని సహకారసంఘాలలోనే నిల్వచేయాలని కోరుతూ కేంద్ర సహకార బ్యాంకు చేసిన తీర్మానం పట్ల ఈ సమావేశంలో హర్షాన్ని వెలిబుచ్చారు. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ధనం గ్రామీణ పరపతి పనులకు వినియోగించుకోవటం చాలా శ్రేయస్కరమనీ, ఇదేవిధంగా పట్టణాలలోని నిర్బంధ పొదుపు ద్రవ్యాన్ని పట్టణాలలోని బ్యాంకులలోనే నిల్వచేసే దానికి రాష్ట్ర ఆర్థిక, సహకార శాఖ మంత్రి కృషిచేయాలనీ కోరుతూ మరొక తీర్మానం చేశారు.

బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. (ప.ప.)

చంద్రమండల యాత్రికుల ఆహారం

"అలగే" అన్న కొత్తపదార్థం తయారీ

ఢిల్లీ, ఆగస్టు 10—

ఈమధ్యనే అమెరికన్ అధ్యక్షుడు కెన్నడీ అమెరికా, పది సంవత్సరాలలోగా మానవుని చంద్రమండలానికి పంపగలదని ఆశిస్తున్నామన్నారు. ఈ చంద్రమండలి యాత్రికులు తమ యాత్రలోనూ, చంద్రమండలంలోనూ ఏ విధమైన ఆహారం తీసుకుంటుదన్న విషయం చాలామందిని బాధిస్తున్న సమస్య. ఈ విషయం గురించి పశ్చిమ జర్మనీలో బేడ్‌గోడ్స్‌బర్గ్ విమానయాన ఔషధ పరిశోధనవారు చాలా కాలంగా పరిశోధనలు జరుపుతున్నారు.

వీరు తయారు చేయబోయే ఆహారపదార్థానికి "అలగే" అని పేరు పెట్టారు. దాని చంద్రమండల యాత్రికుడు దీనినే అన్ని వేళల తీసుకోవల్సి ఉంటుంది. చంద్రమండలం చూచి రావడానికి ఎంతకాలం పడుతుందో చెప్పలేము. అందుకనే ప్రయాణంచేసే అంతరిక్షయానంలో యాత్రికుడికి కావల్సిన నీరు ప్రాణ వాయువు, తిండి ఏర్పాటు చేసుకోవాలి. టన్నుల కొద్దీ వీటిని తీసుకు వెళ్ళడం కష్టం అందుకనే తీసుకువెళ్ళిన వాటిని అనేకసార్లు వాడవల్సి వస్తుంది. ఉపయోగించిన తరువాత కలుషితమైన ప్రాణవాయువునీ, ఇతర పోషణ సామగ్రిని తిరిగి శుభ్రపరుచుకోడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. "అలగే" అన్న యీ పదార్థంతో కలుషితమైన ప్రాణవాయువుని, నీటిని కూడా శుభ్రపరుచుకోడానికి వీలవుతుంది. అంతరిక్షయానంలో మూరు లిట్లర్ల "అలగే" కూడా తీసుకు వెడితే సాధారణంగా మనిషి జీవించడానికి కావల్సిన మంచినీటిని, ప్రాణవాయువు మాత్రమే కాకుండా సుమారు అయిదు వందలు మొదలు ఆరువందల గ్రాముల పొడి ఆహార పదార్థాన్నికూడా తయారు చేయవచ్చు.

ప్రస్తుతం ఊహాగానంగా ఉన్న యీ పథకాన్ని కార్యరూపంలోకి తీసుకురావడానికి అనేక యితర సమస్యలు పరిష్కరించవల్సివస్తోంది. వీటిలో ముఖ్యమైన సమస్య యీ పదార్థం ఉత్పత్తికి కావల్సిన విద్యుచ్ఛక్తి ఎలాగ లభిస్తున్నది. బేడ్‌గోడ్స్‌బర్గ పరిశోధనాలయంలో యీ ఉత్పత్తికి 'వియోవ్‌లైట్లు'ని ఉపయోగించారు. కాని అంతరిక్షయానంలో యీ రకం శక్తి లభించదుగనుక, శాస్త్రజ్ఞులు దీనికోసం విస్తరణం అణు విచ్ఛిన్నయంత్రంతో పరిశోధనలు సాగిస్తున్నారు. సూర్యరశ్మివల్ల పని జరగదన్న సంగతి కనిపెట్టారు. అంతరిక్ష యాత్రికుడు శరీరంనుంచి వెలువడిన కల్మష పదార్థాల శుభ్రపర్చి "అలగే" అని పిలవబడే ఈ నాచు మొక్కకి ఎరువుగా వుపయోగించవచ్చునని అనుకుంటున్నారు. కాని దీనివల్ల వెలువడే విష వాయువులవల్ల "అలగే" జీవించి మానవుడికి కావల్సిన ఆహారానికి ఉపయోగిస్తుందా? అన్న విషయం ఇంకా తేలలేదు ఇదికాకుండా ఒక్క "అలగే" తింటూ చంద్రమండల యాత్రికుడు ఎంతకాలం ఉండగలడన్నది కూడా సమస్యే. అలగే గురించి యింకా ఎన్నో విషయాలు తెల్సుకోవల్సి ఉంది. దీనితోపాటు, "అలగే" సరిగా ఎదుగుతున్నదీ లేనిదీ కనిపెట్టడానికి ఒక జీవశాస్త్రవేత్తని కూడా ప్రయాణంలో తీసుకు వెళ్ళాలని వీరి అభిప్రాయం.

ప్రభుత్వ టంకశాల ఉద్యోగి ఆత్మహత్య

ఉద్యోగ నిర్వహణ సామర్థ్యం తగ్గడమే కారణమట

కలకత్తా, ఆగస్టు 9—ఆలీపూర్‌లోని భారత ప్రభుత్వటంకశాలలోని రసాయనిక విభాగంలో సూపరింటెండెంట్‌గా ఉండిన శ్రీ ఎస్. మిత్రా మొన్న సాయంకాలం తమ కార్యాలయంలో మరణించి ఉండడం కనిపించింది.

కొంతకాలంగా శ్రీ మిత్రా రక్తపుపోటు వ్యాధివల్ల బాధ పడుతూ ఉండినట్లు తమకు తెలిసిందని పోలీసులు చెప్పారు.

శ్రీ మిత్రా మరణించడానికి ముందుగా పోలీసులకు ఒక లేఖ వ్రాసి అది తన జేబులో పెట్టుకొని ఉండినాడనీ, అందులో తనకు తన ఉద్యోగాన్ని నిర్వహించే సామర్థ్యం లేకుండా పోయినందున తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని తెలియజేశాడని తెలుస్తోంది.

ప్రస్తుతం 45 సంవత్సరాల వయసుగల శ్రీ మిత్రా 1943 లో ఈ టంకశాలలో చేరారు. వీరిని డిప్యూటీ చీఫ్ ఆఫీసరుగా పదవికి వేయాలని ఇటీవల సిఫారసు చేయడం కూడా జరిగింది.

శ్రీ మిత్రాకు భార్య, ఒక కుమారుడూ, ఇద్దరు కూతుళ్లూ ఉన్నారు.

తిమ్మసముద్రం గ్రామ సమష్టిసేద్య క్షేత్రం

జిల్లా ఉద్యోగుల తనిఖీ

అనంతపురం, ఆగస్టు 10—కళ్యాణదుర్గం తాలూకా తిమ్మసముద్రం గ్రామంలోని సమిష్టి వ్యవసాయ క్షేత్రానికి సంబంధించిన పునరావాస కార్యక్రమాలను సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు, పబ్లిక్‌వర్క్సుశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లావ్యవసాయశాఖ ఉద్యోగి తనిఖీ చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన భూమిని చదునుచేసి, భూములులేని రైతులకు పునరావాసం కల్పించే విషయమై చర్చలు జరిపారు.

ఈ కేంద్రాలలో పునరావాస కార్యక్రమం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రూ 540 వేలు మంజూరు చేసింది. 2 వేల ఎకరాలను సాగులోనికి తీసుకువచ్చి 230 మందికి జీవనోపాధి కల్పించనున్నారు.

ఈ వ్యవసాయ క్షేత్రానికి సంబంధించిన వివిధ పథకాలపై పై ఉద్యోగులు వేరు వేరుగా నివేదికలు సమర్పించనున్నారు. (మ. ఎ)

'తంతి తపాలా ఉద్యోగులు పొదుపు చేయలేరు'

వేతనం రూ. 500 మించనివారికి నిర్బంధ పొదుపు వర్తించరాదని చిత్తూరులో విజ్ఞప్తి

చిత్తూరు, ఆగస్టు 11—

అఖిలభారత తంతితపాలా ఉద్యోగుల సంఘం ట్రాఫిక్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘం చిత్తూరు శాఖల సంయుక్త సమావేశాల ఇటీవల సమావేశమై నెల వరి రూ 500 వేతనం మించని ఉద్యోగులను నిర్బంధ పొదుపు పథకం నుంచి విముక్తులను చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలోని జాతీయ తంతితపాలా ఉద్యోగుల సమాఖ్య సలహాపై ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు.

ఉభయ సంఘాలలోనూ మూడవ తరగతి ఉద్యోగులు సమావేశంలో పాల్గొన్నారు.

తంతితపాలా ఉద్యోగుల నిర్బంధ పొదుపు పథకం క్రింద డబ్బు చెల్లించలేరనీ, ప్రభుత్వం పునరాలోచన జరిపి నెలసరి రూ. 6 వేలుపైన వేతనం తీసేవారికి మాత్రమే నిర్బంధ పొదుపు చట్టం వర్తించేటట్లు ఉత్తర్వులు జారీచేయాలనీ కోరారు.

జీవన వ్యయం

ఈ క్రింది సమస్యలపై తీర్పు యివ్వడానికై ప్రభుత్వం ఒక మధ్యవర్తిని నియమించాలి:

1. జీవన వ్యయ ప్రమాణంలో 125 పాయింట్లు పెరుగుదల మేరకు వేతన ప్రమాణాన్ని సమంచేసే సమస్య.

2. 125 పాయింట్లు పైన అయితే ప్రతి మూడు నెలలకూ జీవన వ్యయం 5 పాయింట్లు పెరిగే పక్షంలో వేతన ప్రమాణాన్ని అర్హతలను బట్టి ఈ పెరుగుదలతో సమం చేయడానికై అనుసరించవలసిన సూత్రాన్ని మొదటి వేతనాల సంఘం సిఫారసు ప్రకారం ఆరు నెలలకొకసారి సమీక్షించాలన్న సమస్య.

పై రెండు తీర్మానాలనూ కార్యదర్శి శ్రీ వై. వెంకటప్పనాయుడు ప్రతిపాదించారు. సభ ఏకగ్రీవంగా ఆమోదించినది.

నిర్బంధ పొదుపువల్ల ఉద్యోగులకు యిబ్బందులను గురించి శ్రీయుతులు పి. ప్రభాకర్, వై. అప్పల రాజు మాట్లాడారు. సంఘ అధ్యక్షుడు శ్రీ జి. కృష్ణ అధ్యక్షత వహించారు. శ్రీ వెంకటప్పనాయుడు వందన సమర్పణ చేశారు.

విరామ వేళల్లో పిల్లలు పొలం పనులు చేయాలి

క్యూబా వ్యవసాయదారుల సంఘం తీర్మానం

హవానా, ఆగస్టు 10—క్యూబా వ్యవసాయ రంగంలో ఏర్పడిన కార్మికుల కొరతను పరిష్కరించడానికై క్యూబా బాల బాలికలు ఇకమీదట పాఠశాలనుండి ఇళ్లకువచ్చినతరువాత, పాఠశాలకు వెళ్లకముందు తమ తల్లిదండ్రులకు తోడ్పడుతూ ఉండాలని నిన్న ఇక్కడ ప్రభుత్వ నాయకత్వం క్రిందగల జాతీయ సన్నకారు రైతుల సంఘం తీర్మానించింది.

కార్మిక కొరతను తీర్చడానికై పొలం పనులలో స్త్రీలనూ పిల్లలనూ ప్రవేశ పెట్టడం అవసరమనీ, సక్రమమనీ ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

చెమ్ముమియా పేటలో మహిళా శిక్షణ కేంద్రం

కడప, ఆగస్టు 9—పెండ్లిమర్రి సమితికి సంబంధించిన చెమ్ముమియాపేటలో జరిగిన మహిళా కార్యకర్తల శిబిరానికి జిల్లాకలెక్టర్ సతీమణి శ్రీమతి జయసుందరేశన్ అధ్యక్షత వహించారు. శ్రీమతి లాల్ ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న వారందరూ గ్రామాలలో మహిళా సంక్షేమ కార్యక్రమాల పట్ల హెచ్చుగా కృషిచేయాలని శ్రీమతి సుందరేశన్ హితవు చెప్పారు.

సంఘసేవలో ఆసక్తి చూపుతున్న మహిళలకు ఈలాంటి సదవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి శ్రీమతి లాల్ అభినందనలు తెలియజేశారు. కడపమహిళా సంక్షేమశాఖ ఉద్యోగి శ్రీమతి జాన్సీలక్ష్మీభాయ్ స్వాగతం చెప్పారు. బ్లాకుడెవలప్‌మెంటు ఉద్యోగి వై. కృష్ణమూర్తి అతిథులకు కృతజ్ఞత తెలియజేశారు. ఇక్కడి వైద్యశాల వైద్యురాలు శ్రీమతి అన్నపూర్ణ, శ్రీమతి రాజ్యం నాగరాజన్ ఉపన్యసించారు.

ఈ శిక్షణ కేంద్రంలో అభ్యర్థులకు వివిధ రకాలైన సాంఘికసంక్షేమ కార్యక్రమాలలో తర్ఫీదు యిచ్చారు. ఈ తర్ఫీదు కార్యక్రమం 14 రోజులు జరిగింది. ఈ సమావేశానికి పరిసర గ్రామాలనుంచి పలువురు మహిళలు వచ్చారు.

కాంగ్రెసులో జీవశక్తి ఇంకా మిగిలేఉంది

అఖిలభారత కాంగ్రెసుసంఘ తీర్మానంపై నెహ్రూ వ్యాఖ్య

ఢిల్లీ, ఆగస్టు 11—

"ఇట్టి అపూర్వ తీర్మానం కాంగ్రెసు చేసిందంటే, కాంగ్రెసులో ఇంకా ప్రాణం, చైతన్యాలు సజీవంగా మిగిలే ఉన్నాయని విశదమౌతున్నది" అని ప్రధాని నెహ్రూ నిన్నటి కాంగ్రెస్ సమావేశంలో ప్రముఖుల రాజీనామా తీర్మానంపై ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు.

(ప్రధాని నెహ్రూ మంత్రుల రాజీనామాపై నిర్ణయ బాధ్యతను స్వీకరిస్తూ చేసిన ప్రసంగ భాగాలను నిన్న కొంత ప్రచురించారు. మిగిలిన భాగాన్ని ఇక్కడ పొందుపరుస్తున్నాం —సం)

తనపై కాంగ్రెసు కార్యవర్గం ఉంచిన గురుతరబాధ్యత విషయమై ఇలా అన్నారు: "నా భారమైన బాధ్యత నాపై పెట్టారు. నేనుగాని, మరెవరుగాని దీనిని సంతృప్తికరంగా నిర్వహించగలమోలేదో నాకు తెలియదు. ఎందరో వ్యక్తులు వాస్తవానికి సంస్థలో ప్రతిఒక్కరూ కూడా సన్నిహితంగా సహకరిస్తే తప్ప ఇది నిర్వహించటం సాధ్యంకాదు. ఈ బాధ్యత వహించటానికి కొంత ఉత్సాహపడుటలో సందేహం లేనే, ఉన్నా, నా మిత్రులూ సహచరులూ, ఇందరు నేను తప్పని చేయాలని చాలా కుతూహలంతో ఉండటంవలన ఈ బాధ్యత వహించక తప్పించుకోటం ఉచితంకాదని నాకు అనిపించి స్వీకరించాను. ఆభారం స్వీకరించాకకూ నేను సహజంగా ఇందువల్ల సంభవించే కష్టనష్టాలన్నిటినీ ఎదుర్కోవలసి వచ్చింది. నాకు సముచితమని తోచిన విధానంలో, సహచరులు మిత్రులు సలహాలతో నేను ఆచరణల క్రమంలో తప్పదు. కాని ప్రస్తుతం పరికించి చూచుకొంటాంటే ఈ భారం వహించటం నాకు సులభంగా గాని, ప్రీతికరంగా గాని కనిపించటంలేదు." అని నెహ్రూ అన్నారు.

"కాంగ్రెసు నేడు చేసిన తీర్మానం ఇన్నాళ్ళ దాకా నుండి పేర్కొనబ వచ్చును. కాని అంతమాత్రంతో చాలదు. సక్రమమార్గంలో వారు ముందుకు నడిచేందుకు తగిన చర్యలను కూడా తీసుకోవలసి ఉంటుంది. ఏదో ఉద్దేశంతో ఒకసారి మొదలు ఇంక ఏ ఆదర్శంతో ఆపని చేశామో ఆ లక్ష్యాన్ని కూడా విస్మరించి చప్పగా ఊర్కోటం చాలా దురదృష్టకరంగా పరిణమించగలదు" అని హెచ్చరించారు.

కాంగ్రెసు రాజీనామా చేయమంటేచేయవలసిందే

కాంగ్రెసు సంస్థను సక్రమంగా నడిపించటమూ, దేశ పరిపాలన సక్రమంగా నిర్వహించటం అన్న ద్వంద్వబాధ్యత కాంగ్రెసు వారిపై వున్నది. కాంగ్రెసువారిలో చాలామందిని పాలకవర్గానికి ప్రజలు తమ ప్రతినిధులుగా ఎన్నుకొన్నారంటే కాంగ్రెసు సంస్థ ఏ ఆదర్శాలకు కట్టుబడిఉందో ఆ లక్ష్యాలను ఆమోదించబట్టి ప్రజలు ముఖ్యంగా వారిని ఎన్నుకొన్నారు. అంటే మనం ఈనాడు ప్రభుత్వంలో ఉన్నామంటే, మనసూత్రసంస్థ కాంగ్రెసే దానికి ముఖ్యకారణం. అట్టి సందర్భంలో, మనం ప్రభుత్వంలో ఉండరాదని సంస్థ ఏనాడైనా నిర్ణయించినట్లయితే ఆ అంతటితో ఆ విషయం నిష్పేచీగా అంతమయినట్లే. వీరారు (కాంగ్రెసు కార్యవర్గం) గనుక ప్రధానిగా నేను పదవీ విరమణ చేయాలని కోరితే, కాదని నేను ప్రజల వాత్సాను చేసూర్చుకొంటానని ఎన్నికలు జరగాలని కోరవీలేదు. నా ప్రధాని పదవి అంతితో అఖరైపట్లే. మనంపూర్తిగా సంస్థపై ఆధారపడి ఉన్నవాళ్ళమే.

ఇటు సంస్థను అటు ప్రభుత్వాన్ని కూడా సక్రమంగా ఉన్నతిస్థాయిలో నిలుపవలసి ఉంది. కాంగ్రెసు ఆదర్శాలను ప్రణాళికలను ఆచరణలో పెట్టడంలో కాంగ్రెసు సంస్థా, కాంగ్రెసు ప్రభుత్వమూ కూడా సహకరించవలసి ఉంది. ఈపని జరగకుంటే, వ్యక్తిగతంగా మన గుణగణాలను చూచికాక, మనసంస్థ ఆదర్శాలను నమ్మి మనకు ఓటు ఇచ్చిన ప్రజానీకానికి ద్రోహం చేసిన వారమౌతాము.

ప్రముఖ కాంగ్రెసు నాయకులు మంత్రి పదవులకు రాజీనామా ఇచ్చి, సంస్థ నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నులు కావాలన్న సూచన మంచిదనటంలో సందేహం లేదు.

ప్రస్తుతం కాంగ్రెసు వారిలో సంస్థలో ఉద్యోగాలపైకన్నా పరిపాలనలో మంత్రి పదవులపై వ్యామోహం ఎక్కువవటం దృష్ట్యా ఈ ప్రతిపాదన చాల మంచిదే." అని నెహ్రూ వివరించారు.

కొన్ని ప్రతిపక్షాలు ప్రదర్శనల్లో పొడసూపుతున్న 'ఫాసిస్టు' విధానాలను కాంగ్రెసు కొంతంగా ఎదుర్కోవలసి ఉన్నదని నెహ్రూ హెచ్చరించారు.

"మన ఆదర్శాలేమిటో ఏ లక్ష్యంకోసం కృషి చేస్తున్నామో మనం స్పష్టంగా తెలుసుకొని సమైక్యతతో పనిచేసినప్పుడే మనం ఆపని చేయగలం.

"మనకు పనిచేసే అలవాటు తప్పిపోయిందనేది అసలు నిజం. పనిఅంటే, సంస్థలో పని గ్రామస్థాయిలో మనాల మధ్యకి వెళ్లి చెయ్యవలసిన కృషి అని భావం.

కాంగ్రెసు సమావేశం చేసిన తీర్మానం ఎవరో ఒక సభ్యులు అకస్మాత్తుగా సమావేశంలో చేసిన సూచన కాదు. ఇందులో కాంగ్రెసు సంస్థకు తెలియచెప్పకుండా చేసిన తెరవెనుక భాగవతం ఏమీలేదు. అఖిల భారత కాంగ్రెసు కమిటీయే కార్యాచరణ నిర్ణయానికి అత్యున్నత అధికార సంస్థ. తీర్మానం సూచించిన విషయాలను కొన్నివారాలుగా చూచాయగా సంప్రదించుతూనే ఉన్నారు. ఇదే సూచన కార్యవర్గానికి చేసి, ఇప్పుడు ఈ సమావేశానికి నిర్ణయార్థం తెలియపరిచారు" అని నెహ్రూ వివరించారు.

కాంగ్రెసు వారందరిలో అప్పుడప్పుడు ప్రతిక్షణ ఉండాలనీ ప్రతి క్షణ లేకుంటే సంస్థ నీరస పడుతుందనీ నెహ్రూ అన్నారు.

కాంగ్రెసు దేశాని అధీనంలో ఉంచుకోలేకపోవచ్చును. కాని కాంగ్రెసు ప్రభావం మాత్రం దేశంపై ఉంటుంది. కాంగ్రెసువారు ప్రతి క్షణంతో ప్రవర్తిస్తేనే ఇది సాధ్య మవుతుంది. అలాకాక వారిలోవారు తమలోతాము తగాదా పడుతూ సంస్థను ఎవరికి వారు ఇటూ అటూ లాగుతూ మాశాము పేరేపించసాగితే, సంస్థ నాశనానికి దోహదిస్తుంది. కాంగ్రెసు సంస్థ సభ్యుల సంఖ్య ఎంత ఎక్కువగా ఉన్నదనేది ముఖ్యంకాదు. సంస్థలో ఎట్టి వ్యక్తులున్నారనేది ముఖ్యం.

పూర్వంకాంగ్రెసులో తక్కువ మంది సభ్యులే ఉన్నా! ప్రజలకు కాంగ్రెసు అంటే "ఆదర్శాలకు సచ్ఛీలానికి ప్రతీక" అన్న అభిప్రాయం ఉండేది. అందుచేతనే కాంగ్రెసు మహాశక్తివంతములైన ఉద్యమాలను ప్రారంభించి జయప్రదంగా నడపగల్గింది.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుకు మచ్చ

"దురదృష్టవశాత్తు ఈనాడు ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు మంచిపేరు తెచ్చుకోలేకుండా ఉన్నది. 1920 ల ప్రాంతాల్లో నేను ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంలో ఉండేవాడిని అప్పుడు సుశిక్షితమైన సంస్థగా ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు వ్యవహరించింది. అప్పట్లో ఎవ్వరూ ఏనాడుమించి రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శిగా గాని అధ్యక్షుడుగా గాని ఉండరాదని నిబంధన ఉండేది. అధ్యక్షులు నిత్యం మారిపోతూ ఉంటే ఎవరు అధ్యక్షుల్లో జ్ఞాపకం ఉంచుకోవటమే కష్టంగా ఉండేది. అధ్యక్షుడుగాని కార్యదర్శిగాని ఎవరు కావాలన్నా వివాదమే ఉండేదికాదు. కార్యవర్గమే పద్యాధికారులతో లెక్కకు వచ్చేది. అప్పుడు కేవలం తీర్మానాలు చేసి ఊర్కోటం ఉండేదికాదు. ఉత్తరప్రదేశ్‌అంటే వ్యాపించయున్న రాష్ట్రంలో తనను రైతులలో ఎంతపలుకుబడి ఉందో కార్యవర్గం సరిగా అంచనా వేసుకొని ఉండేది. లక్షలాది ప్రజలను ఆటూ ఇటూచేసి 'పన్నుల నిరాకరణోద్యమం' ప్రారంభించి సాగించాం. అప్పుడు మేము కొట్లాటలతో కేవలం చర్చల సభగా మిగలలేదు. యుద్ధరంగంలోపర్యటించేముందు ముందు 'ఈదినం. ఈనాడు ప్రతిచిన్న విషయంలో, అధికారం, పదవి, ఇత్యాదులన్నిటిలో కొట్లాడుకోటం. చాలా బాధాకరంగా అనిపిస్తున్నది. అలోజిల్లా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడెవరో ఎవరికీ పట్టలేదు. ఏ చిక్కు లేకుండా ఒకరి తర్వాత ఒకరు అధ్యక్షులయ్యేవారు. కేవలం ఆదర్శ భక్తి తప్ప వ్యక్తిభక్తి ఉండేదికాదు.

అప్పుడు యు. పి. లో కాంగ్రెసు ఎలా ఉండేదో దేశంలో ఇతర రాష్ట్రాలలో కూడా కాంగ్రెసు అలా అంత విజాయితీతోనూ ఉండేది. కాని ఇటీవల సంవత్సరాలలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఒక్కరే పెక్కు సంవత్సరాలు ఉంటూ వస్తున్నారు. పూర్వం బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిరించి, వారు వ్యవహరిస్తూనే వారన్న మాట నిజమే. దేశంలో మరొక పరిణతమైన సంస్థ లేనిమాట నిజమే. అలోజిల్లా కాంగ్రెసు సంఘటితమైన సంస్థగా అలా వ్యవహరించింది. అని నెహ్రూ జ్ఞాపకం చేశారు.

ప్రతిపక్షాలపై విమర్శ

స్వాతంత్ర్యం లభించిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా, కేవలం సంఖ్యాబలం మాత్రానికే కాక, అటు అంగీకరించటానికి గాని కాదవటానికి గాని, వాదనకు సక్రమమైన పథకాలతో అభివృద్ధి చెందిన ప్రతిపక్షం ఏదీ లేకపోవటం విపరీతంగా ఉందని, సగౌరవంగానే నిర్వహించుకొంటున్నాము.

వీధులలో వ్యతిరేక ప్రదర్శనలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. ప్రతిపక్షాల ప్రతికూల ప్రదర్శనలకు ఆధారమల్లా "ఇది చెడుగా ఉంది, అది చెడుగా ఉందని" విమర్శించటం మాత్రమే కార్యక్రమంగా ఉంటుంది.

ప్రజల అభిమానం చూరగొనలేకపోయేటప్పటికి, "కాంగ్రెసు కుళ్ళిపోయింది, మంత్రులు అవినీతి పరులయ్యారు", అంటూ చెప్పిన మాటలే తిరిగి చెప్తూ కేకలు వేస్తున్నారు. ఇంతకన్నా వీరి మెదడులో ఇతర ఆలోచనలే రాకపోవటం ఆశ్చర్యకరంగా ఉన్నది" అని నెహ్రూ విమర్శించారు.

"కాంగ్రెసు ప్రభుత్వం కారణంగానే గత సంవత్సరం ఈశాన్య సరిహద్దువద్ద మన సైన్యాలు అపజయాల పాలైనవని ప్రతిపక్షాలవారు విమర్శిస్తున్నారు. ఈ మహాశయులకు యుద్ధ తంత్ర విజ్ఞానం ఈషణ్మాత్రం కూడాలేదు. అపజయాలకు జయాలకు, కారణాలేమిటో కూడా వీరికి తెలియదు. అసలు వీరిలో చాలమంది తుపాకి పట్టినవారుగాని చివరికి ఎలా ఉంటుందో చూచినవారుగాని లేరు.

ఎంత తక్కువ తెలిస్తే అంత ఎక్కువగా గొంతు చించుకొని విమర్శించటం మాత్రం చేస్తారు. ప్రజానాయకులమని చెప్పుకొనే వీరి బాధ్యతారహిత ప్రసంగాలు చూస్తే ఒక్కొక్కప్పుడు జుగుప్స కల్గుతుంది.

దేశం విషాద సంఘటనలకు గురిఅయింది. దీనికి అందరమూ సమానంగా బాధ్యులమే. ప్రభుత్వానికి బాధ్యత ఉన్నమాట వాస్తవమే. కాని ఆ విషయాన్ని ఈ విధంగా పార్టీ స్వప్రయోజనాలకు దుర్వినియోగం చేసుకోవటం, అవమానకరమూ అసహ్యకరమూ కూడా. దానివల్ల ఆ పార్టీకున్న గౌరవం కాస్తాకూడా నశిస్తుంది.

దేశంలోని విచ్ఛిన్న శక్తులు, కాంగ్రెసుపైన కన్నా కూడా ఈ పార్టీలపైననే ఎక్కువ ప్రభావం సాగిస్తున్నవి. వారంతా కాంగ్రెసును ద్వేషించటానికి మాత్రమే ఏకం కాగలరు. ద్వేషపూరిత ఆవేశాలు ప్రాతిపదికగా బయలు దేరినవారికి నిర్మాణాత్మక పథకం అంటూ ఏదీ లేకుండాపోతుంది.

ఇప్పుడిక కాంగ్రెసు నాయకులపై కాంగ్రెసు వారిపై నీరు ఆరోపణలు ప్రారంభించి రాజకీయ రంగం మార్చుకొన్నారు. రాజకీయ రంగంలో కాంగ్రెసు నెదిర్చి నిలిచేందుకు వారి కెక్కడా ఆస్కారం కనబడలేదు. ఇక నైతిక రంగంలోకి దిగి కాంగ్రెసువారి శీలాలను అల్లరులతో కేకలతో మాపమాపి, కాంగ్రెసులో ప్రతివారూ అవినీతి పరులే అన్న హంగామా ప్రారంభించారు.

ప్రతిపక్షాలకు సామర్థ్యం లేదు. బాధ్యత లేదు. ఆటీవల ప్రత్యక్షంగా సభ్యతకూడా కోల్పోయి తూ ప్రవర్తిస్తున్నారు. వీరికి ఓటివెట్టి ఎలా వ్యవహరించుకోవాలో పాఠాలు చెప్పలేము. అలా చేసినా కొంత బాగానేఉండు నేమో. కానివారు ఎట్టి తంత్రాలకు దిగినా మనం సభ్యత కోల్పోరాదు. కాంగ్రెసు పూర్వం నాగరికవిధంలో తన బలం ప్రదర్శించుకొన్నది. ఇప్పుడూ అలాగే చేసేందుకు పథ్యమార్గం ఉన్నది" అని నెహ్రూ అన్నారు.

బయటి ప్రమాదం

దేశం వెలుపలినుండి రాగల ప్రమాదాలను వివరిస్తూ, ఇటు చైనా, అటు పాకిస్తాన్ల బెడద ఉండనే ఉన్నదనీ, పరిస్థితుల ప్రాబల్యం వల్ల తమలో పరస్పరం ఏమాత్రం సామ్యంలేకపోయినా, భారతదేశంపై తగాదాలో ఈ యిద్దరూ ఏకమయి మనపై ఒత్తిడిచేస్తే, తమ స్వప్రయోజనాలు సాధించుకోవచ్చునని భావించటం విపరీతమనీ నెహ్రూ అన్నారు.

"ఢిల్లీ వీధులలో నేడు వినిపించే నినాదాలా ప్రదర్శనలలా సరిహద్దున చైనాతో యుద్ధంలో కాని, అంతవరకువస్తే కాశ్మీర్ సరిహద్దువద్ద గాని మనము ఏమాత్రం బలపరచజాలవు." అని నెహ్రూ అన్నారు.

భారతదేశ ప్రాతిపదిక శాంతి తాటస్థ్య విధానాలను వివరించి సమస్యలను పరిష్కరించుకోటంలో భారతదేశం ఈ లక్ష్యాలను వదలరాదని తమ ఈ దృక్పథంవల్లనే ఒకటి రెండుసార్లు పెద్దపెట్టున ప్రపంచయుద్ధం రాకుండా నివారితమైనదన్న విషయం జ్ఞాపకం ఉంచుకోవాలనీ నెహ్రూ చెప్పారు.

"చైనా పాకిస్తాన్లను ఈ విధానంతోనే మన భూ భాగాల రక్షణకు ఎదుర్కొంటాము. ప్రపంచమంతటా ఎక్కడనైనా యుద్ధం ద్వారాకాక శాంతి మార్గాన్నే పరిష్కారాలు కుదరాలని మన లక్ష్యం. శాంతియుతం అన్నమాత్రాన దురాక్రమణకు లొంగిపోము. మనయావచ్ఛక్తితోనూ దేశ రక్షణకు పోరాడి తీరుతాం" అని నెహ్రూ అన్నారు.

ప్రపంచ రాజకీయ స్వరూపం

ప్రపంచ రాజకీయ స్వరూపం అతివేగంతో మారిపోతున్నదనీ, పూర్వపు యుద్ధ కూటాలు నాటితో అంతరిస్తున్నవనీ నెహ్రూ వివరించారు. తాటస్థ్య విధానం మనకు మంచిదనీ, తాటస్థ్యం అంటే సైనిక కూటాలలో చేరకపోవటమనీ తెలిపారు.

"సైనిక కూటాలు అంతరిస్తున్నాయి. రష్యా చైనాల మధ్య తగాదా చాలదూరం పోయింది. పాశ్చాత్య కూటమి కూడా అంత సంఘటితంగా లేదు. అందులో కొందరి విధానాలు మరికొందరికి నచ్చటంలేదు. రష్యా అమెరికా మెల్లిగా మెల్లిగా శాంతి ముఖంగా సర్దుబాట్లకు సన్నిహితంగా కదిలి వస్తున్నాయి.

మాస్కోలో అణ్వస్త్ర విసర్జనకి సాక్షికపు ఒడంబడిక కుదరటం అతి చారిత్రాత్మకమైన సంఘటనా విశేషం. ఇట్టి ఒడంబడిక కావాలని నిమిది సంవత్సరాలకు పూర్వమే సమితిలో భారతదేశం కోరింది. ఈనాడు ఆకోర్కె ఫలించడంతో ఒడంబడికపై భారతదేశంకూడా సంతకం చేసింది. ఇట్టి ఒడంబడిక జరిగినందుకు సహజంగానే మనం ఆనందిస్తున్నాం" అని నెహ్రూ అన్నారు.

ఈనాడు దేశాన్నలుముకున్న ప్రముఖ సమస్య దేశ దారిద్ర్యమనీ, దారిద్ర్యమంచి తక్కిన అన్ని చెడుగులూ ఉత్పన్నమౌతున్నాయనీ, రక్షణ వ్యయం పెరిగిపోవటంతో, ఈబాధ మరింత ఎక్కువైనదని నెహ్రూ వివరించారు. కాని రక్షణ వ్యయం భరించటం అత్యవసరమని చెప్పారు. దీని నంతనూ జయించాలంటే, ఐక్యత ఉండి మన ఆదర్శాలకూ లక్ష్యాలకూ అనుగుణంగా ప్రణాళికలను ఆచరించుకొంటూ, సర్వప్రతి పక్షాలను ఎదిరిస్తూ ఏమాత్రం చలించకుండా నిలవటం అవసరమని నెహ్రూ హెచ్చరించారు. ప్రధాని నెహ్రూ ఉపన్యాసానంతరం సమావేశం ముగిసింది.

ఢిల్లీ కోర్టు కోరికకు హాంకాంగ్ తిరస్కృతి

భారతీయ కోటీశ్వరుని అప్పగించడానికి నిరాకరణ

ఢిల్లీ, ఆగస్టు 10—హాంకాంగ్‌లో స్థిరపడిన ఒక భారతీయ కోటీశ్వరుని, అతని భార్యనుపట్టి అప్పగించవలసిందిగా ఢిల్లీ న్యాయస్థానం కోరిన కోరికను హాంకాంగ్ అధికారులు తిరస్కరించారు.

రేవు సుంకాల చట్టాన్ని, విదేశ మారకం నిర్బంధాల చట్టాన్ని ఉల్లంఘించినట్లు, కుట్ర చేసినట్లు ఈ దంపతులపై ఆరోపించడం జరిగింది. హాంకాంగ్ అధికారుల తిరస్కృతిని విదేశాంగ శాఖద్వారా ఢిల్లీ న్యాయస్థానానికి తెలియపరచడం జరిగింది. కోటీశ్వరుడు జూపిటర్ కార్పొరేషన్ (హాంకాంగ్) కు చెందిన జగత్ నారాయణ్ జైస్వార్. అతని భార్య భారతీయ స్త్రీ.

సింగపూర్‌లో నివాసం ఏర్పరచుకున్న ఎన్.పి. పటేల్‌ను, అతని భార్యను కూడా అప్పగించవలసిందిగా ఢిల్లీ న్యాయస్థానం కోరింది. సింగపూర్ అధికారులు ఇంకా ఈ విషయం ఆలోచిస్తున్నారు.

ఢిల్లీ పోలీసులకు పతకాలు

ఢిల్లీ, ఆగస్టు 10—ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ఐదుగురు ఉద్యోగులకు వారి సేవకు ప్రశంసగా పోలీసు పతకాలను నేటి ఉదయం బహూకరించారు.

రేడియో

(మంగళవారం, ఆగస్టు 13)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

406.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా, 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా, 7—15 ప్రస్తుతాంశం, 7—20 హిందూస్థానీ సంగీత శిక్షణ, 7—30 సుగమ సంగీత్, 7—45 రాగమంజరి, 8—00 ఆం. వా, 8—15 విజయవాడ రిలే, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12.10 పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, పిపిగిరి, 1—00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1—30 వాద్యగోష్ఠి, 1—40 హిం. వా, 1—50 తె. వా, 2—10 ఉర్దూలో వార్తలు, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 సుగమసంగీత్ 6—30 నగరవాణి సంగీత సాహిత్య సామరస్యం 7—00 తె. వా, 7—15 కన్నడ (శ్రోతలకు 7—45 రేడియో వార్తావాహిని, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్, 9—00 ఆం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 మువ్వగోపాల రూపకం (హిందీ) రచన: వి. రామమూర్తి 'రేణు' సమర్పణ: సంధ్యావందనం శ్రీనివాసరావు (ఢిల్లీనుండి రిలే), 10—30 ఆం. వా, 10—35 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12.10 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్, 2—00 వాతావరణ సూచన, ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్, సాయంత్రం: 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—20 సాహిత్య వందని (విజయవాడనుండి రిలే), 9—25 విరామ సంగీతం. 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా, 6—45 భక్తిరంజని: అన్నమాచార్యుల కీర్తనలు పోలేటి వెంకటేశ్వర్లు, ఎస్. వి. రమణమూర్తి, డి. పాండురంగరాజు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా, 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం—కదంబ కార్యక్రమం, 7—30 బడేగులాం అలీఖాన్, 8—00 ఆం. వా, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 వద వాద సుబ్బయ్య: వయొలిన్, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే), 12—10 భారతదేశం: వైజ్ఞానికం, 12.20 వాద్య సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 వనితావాణి స్త్రీల కార్యక్రమం, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—40 హిం. వా, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి (ప్రత్యుత్పాదక పద్ధతులు దరి దాని ఉపయోగములు రూపకం (ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్యసంధిని సాహిత్య కార్యక్రమం, 8—00 పాంచజన్యం రూపకం, 8—30 కల్పాంత శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా, 9—30 అఖిలభారత సంగీత రూపక కార్యక్రమం మువ్వగోపాల సమర్పణ: సంధ్యావందనం శ్రీనివాసరావు హిందీరచన: వి. రామమూర్తి 'రేణు' (ఢిల్లీనుండి రిలే), 10—30 ఆం. వా, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—35 విరామ సంగీతం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 వాతావరణ సూచన గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు సాయంత్రం: క్షేత్రయ్య పదాలు ఎస్. శ్రీనివాసరావు, 6—00 విరామ సంగీతం, 7—30 చిత్రగానం, 7—45 కె. వి. నారాయణస్వామి ఎమ్. చంద్రశేఖరన్: వయొలిన్ గురువాయూర్ దొరై: మృదంగం, 8—55 విరామ సంగీతం, 9—00 సంగీత మాల, 9—15 దేశభక్తి పాటలు (హిందీ), 10—00 సంగీతామృతం వెంకైవైద్యనాథ భాగవతర్, 10—30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా, 1—40 గీతమంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం.వా 6—20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6—35 ఎస్. శ్రీనివాసరావు, 7—00 తె. వా, 7—15 గోటువాద్యం, 9—00 ఆం. వా, 9—30 మువ్వగోపాల (నవవిధ నాయికలను చిత్రించు సంగీత రూపకం) కూర్పు. నిర్వహణ: రచన మూర్తి 'రేణు' సంధ్యావందనం శ్రీనివాసరావు 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)

కేరళ బంగారం పనివారి సత్యాగ్రహం

కొట్టాయం, ఆగస్టు 10—కేరళ బంగారం పనివారి సంఘం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలోనూ ఆగస్టు 19 నుంచి సత్యాగ్రహం ప్రారంభించాలని నిశ్చయించినది. ఈ సంఘంలో 125 వేల మంది సభ్యులు ఉన్నారు.

అంగోలాలో తిరుగుబాటు దారుల శిబిరాల ధ్వంసం

లిస్బన్, ఆగస్టు 11 - జూలై 31 నుండి ఆగస్టు 7 వరకు పోర్చుగీసు సాయుధ దళాల వారు అంగోలాలో తిరుగుబాటుదారులకు చెందిన 10 శిబిరాలను ధ్వంసం చేశారని లువాండాలోని పోర్చుగీసు అధికారులు ప్రకటించినట్లు తెలిసింది.

ద. ఆఫ్రికాలో 23 మంది నీగ్రోలకు ఉరిశిక్ష

కోక్‌స్టాడ్, ఆగస్టు 11— దక్షిణాఫ్రికా జాతీయులైన ఐదుగురు శ్వేత జాతీయులను హత్య చేసిన నేరానికిగాను నిన్న ఇక్కడ 23 మంది నీగ్రోలను ఉరిశిక్ష విధించారు.

విచారణ కాలంలో ఏడుగురు నీగ్రోలను నిర్దోషులుగా వదిలిపెట్టడం జరిగింది.

ఈ సంవత్సరము మంచి పెద్ద పంట !

ఈ వ్యవసాయదారుని దూర దృష్టివలన మంచి ఫలితములు లభించినవి! పంటలు ఇప్పుడు బాగున్నవి; మునుపటి సంవత్సరముకన్న ఫలసాయము ఎక్కువైనది. అతడు ఆధునిక వ్యవసాయ పద్ధతులలో నమ్మకమున్న వాడు. అతడు మంచి విత్తనములను వాడతాడు—మరియు వాటితో సమానముగా ముఖ్యమైన ఎరువులు, రాలీజ్ వారిచే తయారుచేయబడినవి, వాడతాడు. రాలీజ్ 'చెట్టు బ్రాండ్' ఎరువులు ఎంతో నమ్మకమైనవి మరియు ఎంతో సులభముగా దొరకును. ఎల్లప్పుడు రాలీజ్ వారి ప్రతినిధి సహాయపడుటకు సిద్ధముగా నున్నారు !

RALLIS TREE BRAND FERTILIZERS

రేలీస్ ఇండియా లిమిటెడ్

భారతదేశ మంతటా

RFY-46 TEL

పిల్లల కడుపునొప్పులు త్వరలో నివారించును



గ్రైపానిల్ (గ్రైప్ మిక్చర్)

'టువనాల్' వారి ప్రొడక్టు

మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్,

రిజిష్టర్డు ఆఫీసు: మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్‌బజారు, కలకత్తా-1.

బొంబాయి, మద్రాసు, న్యూఢిల్లీ, విజయవాడ, శ్రీనగర్, పాట్నా, కాన్పూరు, జైపూర్ సిటీ, జబల్‌పూరు, హైదరాబాద్, గౌహతి, ఎర్నాకులం, కటక్, చండీఘర్, బెంగుళూరు, అహమ్మదాబాద్.

G/P/3

మీ శిరోజములకు క్రొత్త శోభ

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్

శిరోజములను మృదువుగాను, సొగసుగాను వుంచుతుంది



శిరోజములను మొదట పైకి పెట్టిగా దువ్వి ఎడమచేతితో పట్టుకోండి. ఎడమచేతిపైన కుడి చేతిని వుంచి శిరోజములను పైకి నవరదీసి కుడివైపుకు మలిపెట్టి చుట్టగా చుట్ట చెదర కుండా పిన్ను గుచ్చవలెను. మిగతా శిరోజములను మలి పెట్టి ఆ చుట్ట చుట్టూ కుడి వైపుకు చుట్ట చివరలను చుట్ట క్రిందకు దోపవలెను.

స్వస్తిక్ హెయిర్ స్టయిల్ 'కల్పన'



స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

Shilpi SOM. 25 Tel

సమష్టి నాయకత్వం ఏర్పాటు చేయాలి

కాంగ్రెసు రహస్య సమావేశంలో నెహ్రూకు మహావీర్ త్యాగి విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 11—

కాంగ్రెస్ రహస్య సమావేశంలో నిన్న శ్రీ మహావీర్ త్యాగి ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ, ఇతరులు 'విప్లవాత్మక చర్య' తీసుకొని, సమష్టి నాయకత్వం నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు.

ద్వితీయశ్రేణి నాయకత్వం నిర్మించనందుకు శ్రీ నెహ్రూను ఆయన విమర్శించారు.

శ్రీ కామరాజ్ ప్రతిపాదనపై కార్యవర్గ తీర్మానాన్ని శ్రీ త్యాగి బలపరుస్తూ యిలా ప్రసంగించారు:

ఈ తీర్మానం కాంగ్రెస్ 'రోగి'కి టానిక్‌గా పనిచేస్తుంది కాని, కాంగ్రెస్ జబ్బుల నివారణకు పనిచేయదు. కామరాజ్ ప్రతిపాదన నిస్సందేహంగా కార్యకర్తలలో ఉత్సాహం సృష్టిస్తుంది. కాని బహుశా వారి ప్రాథమిక లోపం కొనసాగవచ్చు.

ఈ చర్య అంతా లేకుండా కార్యవర్గ నిర్ణయాన్ని నరాసరి అమలు జరిపిఉంటే బాగుండేది. ఆ పద్ధతి ప్రజల్లో ఆసక్తి కలిగించి ఉండేది.

శ్రీ నెహ్రూ ఒక్కరిపై మితిమీరిన బాధ్యత పెట్టుతున్నామని భయంగా ఉన్నది. ఇది ఆయన్ను క్రుంగదీస్తుంది.

పండిట్‌జీపై మీరు బరువైన బాధ్యత పెట్టారు. ఈ నిర్ణయంపై వివాదాలు, గుసగుసలు ఉండవచ్చు. కాబట్టి ఆయనకు అలాంటి బాధ్యత అప్పగించటంతోపాటు ఆయన నిర్ణయాలను ఆక్షేపించరాదని, అలాచేసే వారికి మద్దతు యివ్వరాదని కూడా నిర్ణయించడం చాలా అవసరం.

అధిష్టానవర్గం అని పేర్కొంటున్న వారి ప్రతిష్ఠ తగ్గుతుంది.

ప్రస్తుత నాయకత్వానికి బదులుగా మరో నాయకత్వం లోపించింది. ద్వితీయశ్రేణి నాయకత్వం నిర్మించనందుకు ప్రజలు జవహర్లాల్ నెహ్రూను నిందిస్తారు. నేడు నాయకులకు ప్రజలకు మధ్యదూరం ఎక్కువ అవుతుంది. ఆలస్యంలేకుండా ఈ పరిస్థితిని సర్దుబాటు చేయాలి.

కాబట్టి శ్రీ నెహ్రూ ఇతరులు విప్లవాత్మక చర్యతీసుకొని సమష్టి నాయకత్వం నెలకొల్పాలి.

తీర్మానాన్ని ఆలస్యంలేకుండా అమలు జరపాలి. లేనిఎడల సంస్థకు ఆది ముప్పు కలిగిస్తుంది. పూర్తిగా పార్టీ కార్యక్రమం చేపట్టే వారిలో తర్వాత నిస్పృహ కలగకుండా ఉండేవిధంగా వారిని ఉపయోగపెట్టుకొనేటట్లు నాయకత్వం శ్రద్ధ తీసుకోవాలి.

శ్రీ వల్లూరి బసవరాజు (ఆంధ్ర) మాట్లాడుతూ కార్యక్రమం ప్రయోజకత్వం కన్నా వ్యక్తుల సామర్థ్యానికి కార్యవర్గం విశేషప్రాధాన్యం యిచ్చిందని అన్నారు. సంస్థ జవసత్వాలు పునరుద్ధరణ కార్యక్రమం మొదట తయారుచేసిఉంటే బాగుండేదని చెప్పారు. అయినప్పటికీ అఖిల భారత కాంగ్రెస్ సంఘం త్వరలో సమావేశమై అలాంటి కార్యక్రమం తయారుచేయవలెనని కోరారు.

మంత్రుల రాజీనామావల్ల కల్లోలంరాదు

శ్రీ కామరాజ్ తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడిన మీదట శ్రీ యస్. కె. పాటిల్ దానిని బలపరుస్తూ, రాజీనామా యివ్వగలమని సూచించిన వారు బాధ్యతనుండి పారిపోతున్నట్లు భావించడం తప్పు అని పేర్కొన్నారు. వాస్తవానికి మంత్రి పదవుల నుండి వైదొలగడం ద్వారా వారు మరింత గొప్ప బాధ్యతను స్వీకరించ బోతున్నట్లు చెప్పారు.

ఈ తీర్మానం చారిత్రాత్మక మైనదని, కాంగ్రెసు చరిత్రలో ఆది ముఖ్యస్థానం వహిస్తుందని అన్నారు.

శ్రీ పాటిల్ యింకా యిట్లా ప్రసంగించారు: నేడు కాంగ్రెసును పటిష్టం చేయడం ఒక్కటే ప్రశ్నకాదు. ప్రజలకు మేలుచేయగల సంస్థ దేశంలో కల్లా కాంగ్రెస్ ఒక్కటే కావడం వల్ల కాంగ్రెస్‌ను పటిష్టం చేయడం ద్వారా పరిపాలనను పటిష్టం చేసేందుకు సహాయ పడినవారము అవుతాము.

కేంద్రంలో, రాష్ట్రాలలో కొందరుమంత్రులు అధికారం నుండి వైదొలగడంలో పరిపాలనా సామర్థ్యానికి నష్టం కలుగకుండా జాగ్రత్త వహించాలి.

మంత్రుల రాజీనామా వల్ల కల్లోలం రాదు. ప్రభుత్వాన్ని ప్రతిపక్ష దయాదాక్షిణ్యాలకు వదలిపెట్టి ప్రతి ఒక్కరు రాజీనామా పెట్టడంలేదు. ఈ విషయంలో భ్రమలు పెట్టుకోవద్దు. పార్టీని, ప్రభుత్వాన్నికూడా పటిష్టమైన మార్గాలలో నడిపేందుకు మనం కృత నిశ్చయంతో ఉన్నాము.

నాయకులకు నాయకుడు శ్రీ నెహ్రూ

ప్రధాని మంత్రిపదవినుండి వైదొలగే ఆలోచన కూడదు. జాతిశ్రేయస్సుదృష్ట్యా ఆయన ప్రభుత్వాధినేతగా కొనసాగడం అవసరం.

శ్రీ నెహ్రూ నాయకులకు నాయకుడు. 16 ఏండ్లుగా కాంగ్రెస్ అవిచ్ఛిన్నంగా అధికారం చెలాయిస్తున్నప్పటికీ దేశంలో భీభత్సం కలగక పోవడానికి శ్రీ నెహ్రూ నాయకత్వం కారణం.

అధికారం అవినీతి పాలుచేస్తుంది. మనం అసాధారణ వ్యక్తులమని లేదా దేవదూతలమని నేను చెప్పడం లేదు. కాని మనం యింత సుదీర్ఘ కాలం పాటు అధికారం అనుభవించనందువల్ల దేశంలో వినాశం సంభవించలేదు. ఇందుకు అనేక ప్రతిబంధకాలు ఉన్నవి. వాటిల్లో కల్లా అత్యంత పటిష్టమైనది, శక్తివంతమైనది శ్రీ నెహ్రూ నాయకత్వం.

కాంగ్రెసువాదులకు ఆయన కేవలం ప్రధాన మంత్రికాదు. స్వాతంత్ర్య సంస్థాపకులలో, నిర్మాతలలో ఆయన ఒకరు. ప్రధాన మంత్రి కావడం వల్ల ఈ దేశంలో ప్రజలు ఆయన్ను ప్రేమించడం లేదు. స్వాతంత్ర్యసిద్ధి తర్వాత ఆయన ప్రధాని అయ్యారు. ఆయన జీవితం అంటూ ప్రజలు ఆయన్ను ప్రేమిస్తున్నారు.

మనం మన మార్గం తెలుసుకొని ముందుకు పురోగమించే నిమిత్తం శ్రీ నెహ్రూ గాంధీజీతో బాటు జాతికి వెలుగు చూపారు.

ప్రధాన మంత్రిపదవినుండి దిగితే ప్రభుత్వం ఏమవుతుంది?

పరిపాలనలో నీతి నిజాయతీ నెలకొల్పనది ఆయన ఒక్కరే. దేశం అన్ని చిక్కులను గడిచి గట్టెక్కేవరకు ఆయన ఆ పదవిలో వుండాలని మన ప్రార్థన.

నేను 43 ఏండ్లుగా కాంగ్రెస్‌లో సభ్యుడుగా సామాన్య కార్యకర్తగా ఉంటున్నాను. ఇంతటి చరిత్రాత్మక సందర్భం మరొకటి నాకు గుర్తు లేదు.

నీతి నిజాయతీకి పేరు సంపాదించిన శ్రీ కామరాజ్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడం సముచితంగాఉన్నది. ఆయన్ను అభినందిస్తున్నాను.

తీర్మానంలో ఉద్దేశించిన పనికి సభ్యులు అంకితం కావాలి. మన తరం వారు స్వాతంత్ర్య భారతానికి పునాదులు వేసినట్లు ముందు తరంవారు నమోదుచేస్తారు.

తీర్మానం త్వరగా అమలు జరపాలి

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ మాట్లాడుతూ తీర్మానానికి అందరూ కాంగ్రెసు వాదులు పూర్తి మద్దతు కలదని ప్రకటించారు. కాంగ్రెస్ పుష్కలంగా ఉన్నప్పుడే చైనా ప్రమాదాన్ని ఎదుర్కొంటూ, దేశ ఆర్థిక స్తోమతును వృద్ధిచేసుకునే వీలు ఉంటుంది.

ప్రతిపక్షాలకు దురదృష్టవశాత్తు నిర్దుష్ట కార్యక్రమం లేదు—తగిన శక్తి కూడా లేదు. కాంగ్రెస్‌ను కూలదోయడమే వారి లక్ష్యం. ఈ తీర్మానాన్ని త్వరగా అమలుజరుపక పోతే దాని ఉద్దేశ్యం మారుతుంది.

భారత చరిత్రకు చిహ్నం—నెహ్రూ

శ్రీ యు. ఎన్. ఢేబర్ (గుజరాత్) కాంగ్రెస్ వారు నేడు అతి చిక్కు పరిస్థితిని ఎదుర్కొంటున్నారని, వారికి సహాయపడడమే తీర్మానం ఉద్దేశమని చెప్పారు. అత్యంత కార్యవాది అయిన శ్రీ కామరాజ్ సూచించిన అత్యంత ఆచరణ యుక్తమైన చర్య ఇది అని పేర్కొన్నారు.

శ్రీ త్యాగి విమర్శను ప్రస్తావిస్తూ, శ్రీ నెహ్రూపై గొప్పభారం వేసిన మాట నిజమేనని అన్నారు. కాని చరిత్ర సృష్టించే వ్యక్తులు కొందరు ఉంటారని, శ్రీ నెహ్రూ భారత చరిత్రకు చిహ్నమని పేర్కొన్నారు.

ఆయన కాంగ్రెసుకు, దేశానికి గర్వకారణం. ఆయన కేవలం అడిగితే చాలు—ప్రజలు వారి ప్రాణాలు కూడా త్యాగం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ముందు వైపుకు ఒక పక్రమ చర్య తీసుకున్నట్లు సంతృప్తి చెందుతున్నామని, దీనివల్ల మరో పక్రమ చర్య తీసుకోవడం జరుగుతుందని శ్రీ ఢేబర్ చెప్పారు. శ్రీ నెహ్రూ నిర్ణయాలకు కట్టుబడిఉండాలని కార్యవర్గ సభ్యులు యావన్మంది నిశ్చయించినట్లు పేర్కొన్నారు.

శ్రీ కె. హనుమంతయ్య (మైసూరు) ప్రసంగిస్తూ తీర్మానం ఉదాత్తమైనదని, శ్రీ కామరాజ్ దానిని ప్రతిపాదించడంతో విషయానికి ప్రాధాన్యం సమకూరినట్లు చెప్పారు. నీతి నిజాయతీసామర్థ్యం పరిపాలనకు గీటురాయిగా ఉండాలని అన్నారు.

శ్రీ సి. యం. స్టీఫెన్ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రతిపక్షాల ప్రచారాన్ని ఖండించారు.

కామరాజ్ సూచనవల్ల కేంద్రంలో మార్పులు

వెంటనే జరగరాదని ప్రధాని అభిప్రాయమట

(ఆంధ్రప్రభ రాజకీయ విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 11—శ్రీ కామరాజ్ పథకానికి అఖిల భారత కాంగ్రెస్ సంఘం నుండి నిన్న అసరమైన ఆమోదం పొందినమీదట, ఆ ప్రతిపాదనకు నిర్దుష్ట స్వరూపం యిచ్చే కృషిలో శ్రీ నెహ్రూ ఇప్పుడు నిమగ్నమైనారు.

కాని, మంగళవారం నుండి ప్రారంభం అవుతున్న పార్లమెంటు సమావేశం తర్వాత కాని కేంద్ర మంత్రివర్గంలో మార్పులు చేయరాదని శ్రీ నెహ్రూ అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది.

అనగా 5,6 వారాల మధ్యకాలంలో, మంత్రి పదవుల నుండి ఎవరు వైదొలగడానికి అనుమతించాలి అనేవిషయంపై శ్రీ నెహ్రూ తన సహచరులతో సంప్రదించి నిర్ణయం తీసుకొనేందుకు వీలులభిస్తుంది. ఈ సందర్భంలో, పరిపాలన అవసరాలకు, రాజకీయ అవసరాలకు మధ్య సమత్వం పాటించవలసిన అవసరాన్ని కూడా గుర్తుంచుకుంటారు.

ఇప్పటికే కొందరు కేంద్రమంత్రులు ఔదార్యంగా వారి రాజీనామాలను ప్రధాన మంత్రికి సమర్పించారు.

మిగతా వారిలోకొందరిని వచ్చే కొన్ని రోజుల్లో వారు రాజీనామా సమర్పించినా లేకపోయినా—పదవి వదలిపెట్టి పార్టీ పనిచేయవలసిందిగా కోరవచ్చునని తెలుస్తున్నది.

మొదట రాజీనామాలు సూచించిన వారిలో శ్రీ లాల్‌బహాదూర్ శాస్త్రి, శ్రీ యస్. కె.పాటిల్, శ్రీ జగ్జీవనరాం ఉన్నారు. ఈ ముగ్గురిని కాపోయినా కనీసం వారిలో ఇద్దరిని పార్టీ కోసం విడుదల చేస్తారు. అయినప్పటికీ పార్లమెంటు సమావేశం ముగిసేవరకు అలాంటి వారిని విడుదల చేయరు.

కామరాజ్ పథకంపట్ల చూపిన పట్టుదల కాంగ్రెసుసభ్యులు అనేకులకు, కొందరు మంత్రులకు కూడా ఆశ్చర్యం కలిగించింది.

పార్టీ పనికి తన సహచరులైన పెద్దలలో ఎవరిని బదిలీ చేయాలనే విషయంలో శ్రీ నెహ్రూ నిర్ణయంపై చాలఆధారపడి ఉంటుంది. ప్రచారం ఒత్తిడి తప్పదు. పెద్ద నాయకులలో ప్రతి ఒక్కరూ మంత్రి పదవి త్యజించడానికి సముత్సాహం ఆసక్తి చూపడం లేదు.

శ్రీ నిజలింగప్ప భావం

బెంగుళూరు, ఆగస్టు 11—కాంగ్రెస్ ప్రత్యేక సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చిన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేవలం మంత్రి పదవికి రాజీనామా యివ్వడం వల్ల కాంగ్రెస్ పరిస్థితి మెరుగు పడదని ఒక ప్రశ్నకు సమాధానంచెప్పారు. అలాంటి చర్య వల్ల, అగ్రస్థాయి నుండి అన్ని స్థాయిలలో కూడా త్యాగం చేసేందుకు సిద్ధంగా ఉన్నవారు సేవాసక్తులు ఉన్నట్లు ఒక వాతావరణం ఏర్పాటు అవుతుందని చెప్పారు.

తన విషయంలో నాయకుడుగా శ్రీ నెహ్రూ కోరిన ప్రకారం సంతోషంగా నడచుకుంటామని వివరించారు.

ముఖ్యమంత్రులలో చాల మంది అనేక సంవత్సరాలపాటు సంస్థలో పనిచేసిన వారని అన్నారు. సంస్థ తరపున కాంగ్రెస్ వాదులు చేయవలసిన పనిలో మంత్రి పదవి ఒక భాగమేనని పేర్కొన్నారు. సేవచేయడంకోసమే మంత్రి పదవిని అంగీకరించినట్లు చెబుతూ, కాని కొందరు మంత్రి పదవి కొంత ఎక్కువ అని భావిస్తారని శ్రీ నిజలింగప్ప వివరించారు.

శ్రీ సేన్ సూచన

కలకత్తా, ఆగస్టు 11—పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న కాంగ్రెసు అధ్యక్షుడికి ఒక తంతివార్త పంపుతూ ముఖ్యమంత్రి పదవి నుండి రాజీనామా చేసేందుకు అనుమతించే పక్షంలో పూర్తికాలాన్ని సంస్థ కోసం వినియోగించగలమని సూచించారు.

తంతివార్త పత్రాలను ప్రధాని నెహ్రూకు, పార్లమెంటు సభ్యుడు శ్రీ అతుల్యఘోష్‌కు, పశ్చిమ బెంగాలు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. సిన్హాకు కూడా పంపారు.

కమ్యూనిస్టు పార్టీ 'కొత్త ముసుగు'

ఢిల్లీ, ఆగస్టు 10—కమ్యూనిస్టు పార్టీ కొత్త ముసుగు వేసుకొని ఆందోళనలను కొనసాగిస్తున్నదనీ, ఈ ఆందోళనల లక్ష్యం శత్రువు సరిహద్దులలో పొంచి వున్న సమయంలో రక్షణ కృషిని భగ్నం చేయుడానికై ప్రజల దృష్టిని మరొక వైపుకు మరల్చడమేననీ అఖిల భారత హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ వి. జి. దేశ్‌పాండే నిన్న ఇక్కడ విమర్శించారు.

ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు సాగించవలసిన సమయం ఇది కాదని శ్రీ దేశ్‌పాండే అన్నారు.

మంచి అభిరుచి కలిగి యుండండి....

....న్యూట్రిన్ కొనండి

Nutrine Sweets

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు-ఆం.ప్ర.

సోల డిస్ట్రిబ్యూటర్లు: ప్యూరిటన్ ట్రేడింగ్ కం. ప్రైవేట్ లిమిటెడ్, మర్కెంటైల్ చేంబర్స్, గ్రహాంరోడ్డు, బల్లార్డ్ ఎస్టేట్స్, బొంబాయి-1.

హైదరాబాద్ & సికింద్రాబాద్‌లకు ఏజంట్లు: మెసర్స్. ఇ. ఎ. గఫర్ అండ్ సన్

సిద్దియంబర్ బజార్, హైదరాబాద్ అం. ప్ర.

సబ్ డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్. బొల్లం భూమయ్య అండ్ కం., మంచిర్యాల్ ★ మెస్సర్స్. మదన్‌లాల్ మోహన్‌లాల్, కామారెడ్డి ★ మెస్సర్స్. మూసా అబ్దుల్లా మూమర్, నిజామాబాద్ ★ మెస్సర్స్. నరేంద్రుల శంకరయ్య అండ్ సన్స్, కొత్తగూడెం ★ మెస్సర్స్. శ్రీ విష్ణు కలర్ కంపెనీ, వరంగల్.

క్రొత్త

ప్రోటెక్స్ అన్నింటికి పనికివచ్చే టాల్కం పౌడరు. కుటుంబములోని వారందరూ వాడుటకు దివ్యమైనది





చక్కని సువాసన, సర్వప్రయోజనకరమైన మేలు రకం టాల్కు కలది ప్రోటెక్స్. స్నానాల తరువాత, ఎండ రోజులలోను కుటుంబంలో ప్రతి వారు వ్రాసుకోడానికి ఆదర్శ ప్రాయమైనది. అతి తక్కువ, చవక ధరకు పెద్ద డబ్బా నిండా వచ్చే ప్రోటెక్స్ కొనుక్కోండి.

ప్రోటెక్స్

అన్నింటికి పనికివచ్చే టాల్కం పౌడర్

PTP-6-7 TEL.

పేకాడేవారు అన్నిచోట్ల పాప్యులర్ పేకలనే ఎన్నుకొంటారు

క్లబ్బులలోను, యింటివద్ద మరియు ప్రతిచోట పేక ఆడే ఆటగాళ్లు లక్షలాది మంది చాల ఏళ్ల నుండి పాప్యులర్ పేకలంటే యిష్టపడుతున్నారు. ఎందుకంటే, పాప్యులర్ పేకలు మేలురకపు కోర్డులతో ఆకర్షణీయమైన డిజైనులలో ముక్కలు జారేలా సున్నటి ఫినిష్‌తో తయారు చేయబడ్డాయి.

POPULAR

నేడే ఒక పాప్యులర్ పేకను కొనండి.

పాప్యులర్ ఫైన్ ఆర్ట్ లిథో వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్

133-ఎ, వర్లీ, సాంతాక్రజ్ (ఈస్ట్) బొంబాయి-55

ఇప్పుడు
కుట్టటం
సులభమయింది



'V' మూతిరిగాని, గుండ్రని మెడగాని ఉన్న రొకా సైజు 30", 32", 34", 36", 38", 40"

ఉషా ప్యాటర్న్స్

ఇంటింటా
కుట్టటం
ఉషాయే అల
వాటు చేసింది

ఒక ప్యాటర్న్ ఖరీదు 75 న.పై.

జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31.

ఏజంట్లు: మెస్సర్స్. ఉషా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.

మీకు కావలసిన
ఎగ్జాస్ట్ ఫాన్లు
ఎఫ్. హెచ్. పి. మోటార్లు
బెంచ్ గ్రైండర్లు
పాలిషర్లు
ఎయిర్ కంప్రెసర్లు
వెల్డింగ్ మరియు
ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్విప్‌మెంటు
ఆటో అలారంలకు

ఈ అడ్రసుకు వ్రాయండి:
మెకలెక్ ఇండస్ట్రీస్
15—8—429, ఫీల్‌ఖానా
హైదరాబాద్, ఆం. ప్ర.
టెలిఫోన్: 42587

జేమ్స్ ఫిన్లే అండ్ కం. లిమిటెడ్, ఏజన్సీ డిపార్టుమెంట్, బొంబాయి—1 కి డిస్ట్రిబ్యూటర్లు.
డిస్ట్రిబ్యూటర్ లేక టౌన్ స్టాకిస్టుషిప్‌కు దరఖాస్తులు కోరబడుచున్నవి.
A.A.

కార్బోరండమ్ యూనివర్సల్ అబ్రేసివ్‌ల
అమ్మకపు ఏర్పాట్లలో
మార్పు

తమ సుప్రసిద్ధమైన బాండెడ్ అబ్రేసివ్ ఉపకరణాలను తామే అమ్మటకు ఇప్పుడు మద్రాసులో కార్బోరండమ్ యూనివర్సల్ బ్రాంచి ఏర్పాటుకావింపబడింది
అన్ని వర్తకులు (వ్యాపారిక మరియు వినియోగిక) దయచేసి ఈ చిరునామాకు వ్రాయండి:
కార్బోరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్సు (2వ అంతస్తు)
362, ఎస్ప్లనేడు — మద్రాసు-1
టెలిఫోను: 21437
వ్యాపారం సాగే ప్రదేశాలు:
గ్రైండింగ్ చక్రాలు, ఇంకా ఇతర బాండెడ్ అబ్రేసివులకు:
మద్రాసు, పాండిచెరీ, కేరళ, మైసూరు రాష్ట్రాలు
ఆంధ్రా కోస్తా మరియు రాయలసీమలోని భాగము
ఇన్ని సంవత్సరాలుగా తమ బాండెడ్ అబ్రేసివుల పంపిణీలో అమూల్య సహాయంచేసిన మెస్సర్స్ విలియం జాక్స్ & కంపెనీ లిమిటెడ్, మద్రాసు వారికి కార్బోరండమ్ యూనివర్సలువారు ఎంతో కృతజ్ఞులు.

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 52/53 జహాంగీర్ స్ట్రీటు, మద్రాసు-1 టెలిఫోను: 29141 (6 లైనులు) కర్మాగారం: తిరువత్తియూరు

కీళ్లవాతమూ, వాతపునొప్పులు అలసట, నిస్త్రాణ...

స్లోన్స్ బాంతో
ఆ బాధను
దూరం
చేసుకొనండి

మధ్య మధ్య స్లోన్స్ లినిమెంట్ ఉపయోగించండి. మీరు చేయవలసిందల్లా కాస్త రాసుకొనడమే. దాని మృదువైన వెచ్చదనం మీకు సత్వర ఉపశాంతినిస్తుంది.



స్లోన్స్ బాం
"ఒక సీసా అనేక చికిత్సలు"
వార్నర్ లేంబర్ట్ ఫార్మస్యూటికల్ కంపెనీ (మితబాధ్యతలతో యు. ఎస్. ఎ.లో స్థాపితము)

విజ్ఞానంలో 12 ఏళ్లు వెనకబడిఉన్నాం

అనువాదాలు తక్కువ కావడం కారణమని శ్రీ కబీర్ వివరణ

మద్రాసు, ఆగస్టు 11— **అనుభవం, విజ్ఞానం ప్రాతిపదికగా సమబుద్ధిని, సమష్టి దృక్పథాన్ని అలవరచుకొనడం ద్వారా భారతప్రజలలో భావ సమైక్యతను సాధించవచ్చుననీ, ఈ సాధనలో భాషానువాదం అత్యంత ఉపయుక్తమైనదనీ కేంద్ర శాస్త్ర పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నిన్న ఇక్కడ అన్నారు.**

తమిళ ప్రచురణల సంస్థ, దక్షిణ భాషా పుస్తక సంస్థ సంయుక్తంగా అనువాద రచనలపై నిర్వహిస్తున్న సదస్సును ప్రారంభిస్తూ వారు పైవిధంగా అన్నారు.

భారతీయ భాషలలో ఒకభాషలోని గ్రంథాలను మరొక భాషలోనికి అనువదించడం భావ సమైక్యతకు ఎంతో దోహదం చేయగలదని వారు అన్నారు. దేశంలో అనేకభాషలున్నప్పటికీ ఒక సమష్టి సాహిత్య ప్రాతిపదికపై యావద్భారతదేశపు ఆదర్శాన్ని ప్రకటితం చేయవచ్చునని వారు తెలియజేశారు.

శ్రీ కబీర్ ఇంకా ఇలా ప్రసంగించారు: "భారతీయ గ్రంథాలను విదేశీయులు అనువదించడం 8వ శతాబ్దం నుంచి జరుగుతున్నది. కాని విదేశీ భాషల గ్రంథాలను మనం చెప్పుకోతగినంతగా అనువదించలేదు. ఇక ఒక భారతీయ భాషనుంచి మరొక భారతీయ భాషలోకి అనువాదాలు మరీ తక్కువగా ఉన్నాయి. మొత్తం మీదచూస్తే మనం విజ్ఞానంలో 12 సంవత్సరాలు వెనుకబడి ఉన్నాము.

"అసలు సమస్య ఏమిటంటే తగినంత మంది అనువాదకులు లేకపోవడం. అనువాదకులకు ఒక రకం శిక్షణ యివ్వడం అవసరమనుకుంటాను. అనువాదకుడు తాను అనువదిస్తున్న గ్రంథంతో తాదాత్మ్యత పొందాలి. పాఠ్య పుస్తకాలను మాత్రమే అనువదించడం వల్ల అట్టే ప్రయోజనం లేదు. భారతీయ శాస్త్రజ్ఞులు భారతీయ భాషల్లో విజ్ఞాన శాస్త్రాన్ని గురించి పుస్తకాలు వ్రాయాలి."

మద్రాసు విద్యా మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం అధ్యక్షత వహించారు. మద్రాసు ప్రభుత్వం నిర్వహిస్తున్న తమిళ ప్రచురణల సంస్థ డిగ్రీ పరీక్షలకు వెళ్ళే విద్యార్థులకోసం పాఠ్య పుస్తకాలను అనువదించడానికి పూనుకొన్నదనీ, కాగితం కొరత చాలా యిబ్బందిగా ఉన్నదనీ వారు చెప్పారు. విదేశీ పుస్తకాలను అనువదించడానికి గ్రంథస్వామ్యం కొనుక్కోడానికి ఈ విషయంలో కేంద్ర మంత్రులు సహాయం చేయాలని వారు కోరారు.

అణ్వస్త్ర ఒప్పందంపట్ల శ్రీ కబీర్ హర్షం

అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి అగ్రరాజ్యాలు కుదుర్చుకొన్న ఒప్పందం శాంతికి రహదారి అనీ, మానవజాతి ఎదుర్కొంటున్న సమస్యకు ఇది పరిష్కార మార్గమనీ శ్రీ హుమయూన్ కబీర్ నిన్న ఇక్కడ 'జ్ఞాన భవన'నికి శంకుస్థాపనచేస్తూ అన్నారు. ఇది టాగూర్ అకాడమీ ఆధ్వర్యంలో గల అంతర్జాతీయ సాంస్కృతిక కేంద్రం. టాగూర్ సామ్యవాద అంతర్జాతీయ తత్వాన్ని చాటిన వ్యక్తిఅనీ, యుద్ధోన్మాదపూరితమైన జాతీయతత్వంవల్ల వచ్చే ప్రమాదాలను ఆయన ఊహించారనీ శ్రీ కబీర్ అన్నారు.

అణ్వస్త్ర పరీక్ష నిషేధ ఒడంబడికను గురించి ప్రస్తావిస్తూ, చైనా ఇప్పటికైనా తన సంకుచిత దృక్పథాన్ని, మూర్ఖత్వాన్ని గుర్తించి, ఋజుమార్గాన్ని అనుసరించగలదని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ఉత్సవంలో శ్రీ భక్తవత్సలం కూడా పాల్గొన్నారు. ఈ కేంద్రం 'దక్షిణాది శాంతినికేతనం'కాగలదని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతకు ముందు శ్రీ కబీర్ మద్రాసు సంగీత నాటక సంఘాన్ని సందర్శించారు.

బర్మాలో ప్రతిపక్ష నాయకుల అరెస్టు

ప్రభుత్వశాంతి చర్యలను నిరోధిస్తున్నట్లు ఆరోపణ

రంగూన్, ఆగస్టు 10—బర్మాలోని నియంతృత్వ వ్యతిరేక ప్రజా స్వాతంత్ర్య పక్షానికి చెందిన అధ్యక్ష ఉపాధ్యక్షులతో సహా మొత్తం 11 మందిని నిన్న బర్మా విప్లవ ప్రభుత్వం వారి శాంతి రక్షణకు చర్యక్రింద అరెస్టుచేశారు.

కరెన్ రాష్ట్రానికి స్వపరిపాలనాధికారం ఇవ్వాలని తిరుగుబాటుచేసిన వారి నాయకులతో ప్రభుత్వం జరుపుతున్న రాజీ ప్రయత్నాలను ఈ 11 మంది నిరోధిస్తున్నారనీ ఆరోపించడం జరిగింది. వీరిని మూడు నెలల కాలం ఇక నిర్బంధంలో నుండి వదలరని కూడా విప్లవ ప్రభుత్వ ...ల వారు చెప్పారు.

అరెస్టయిన వారందరూ బర్మా మాజీప్రధాని శ్రీ నూకు సన్నిహితులుగానూ, సహచరులుగానూ ఉన్నారు. క్రితంలో జనరల్ నేవిన్ సైనిక విప్లవం ద్వారా శ్రీ నూ ప్రభుత్వాన్ని కూలద్రోసి శ్రీ నూను నిర్బంధించడం జరిగింది.

బోర్నియో దీవుల్లో సమితి పరిశీలన

సెప్టెంబరు 7 నాటికి పూర్తి అవుతుందట

కౌలాలంపూర్, ఆగస్టు 11— బోర్నియో, సారావాక్ దీవులలో సమితి బృందాలు తమ పరిశీలనా కార్యక్రమాన్ని వచ్చే వారాంతంలోగా ప్రారంభించి, సెప్టెంబరు 7వ తేదీ నాటికి పూర్తి చేయగలుగుతాయనీ, ఈ పనికిగాను మలయా ప్రభుత్వం సమితికి 15 రోజుల కాలవ్యవధిని ఇచ్చిందనీ ఇక్కడ ఉన్నతాధికార వర్గాలవారు వెల్లడించారు.

ఆ దీవులలో సమితి బృందాలకు తగిన వసతులు కల్పించడానికి తాను అంగీకరిస్తున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం నిన్న ఒక ప్రకటన చేసింది.

మలయాసియా సమాఖ్యలో చేరే విషయమై ఆ దీవులలోని ప్రజల అభిప్రాయాన్ని అంచనా కట్టడమే సమితి పరిశీలక బృందాలు అక్కడ నిర్వహించ వలసిన కర్తవ్యంగా ఉంటుంది.

భారత సంస్థలకు స్వీడన్ సహాయం

ఢిల్లీ, ఆగస్టు 10—భారత స్వీడన్ దేశాల మధ్య కుదిరిన ఒక ఒప్పందాన్ని అనుసరించి ఢిల్లీలో అఖిల భారత వైద్యశాస్త్ర సంస్థకు, కలకత్తాలోని అణుశాస్త్ర సంస్థకు స్వీడన్ 3 లక్షల రూపాయలు విలువచేసే శాస్త్ర పరికరాలను ఇస్తుంది.

భారత ట్యునీషియా వాణిజ్య సంప్రదింపులు

ట్యునీస్, ఆగస్టు 10—ఒక వాణిజ్య ఒడంబడికను రూపొందించుకొనే విషయమై నేడు ఇక్కడ భారత ట్యునీషియా ఉద్యోగులు తమ రెండవ దఫా సంప్రదింపులను ముగించారు.

రష్యా-చైనాలమధ్య సిద్ధాంత విభేదాలు

భారత కమ్యూనిస్టు పార్టీపై ఏలాటి ప్రభావం లేదట

నెల్లూరు, ఆగస్టు 11— రష్యా, చైనా దేశాలు తమ ఆశయ సిద్ధికి సంబంధించిన సిద్ధాంతాలపై పరస్పర విభేదాలు కలిగివున్నా ఈ విభేదాల ప్రభావం భారత కమ్యూనిస్టు పార్టీపై ఏవిధంగానూ కన్పించదని రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య ఒక ప్రకటన చేశారు.

నెల్లూరు పట్టణ కమ్యూనిస్టుల సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ సుందరయ్య ఈ క్రింది విధంగా అన్నారు: అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించినంతవరకూ చైనాను సమాన గౌరవంతో పాటించాలని, తమకు కూడా విశాల భూ భాగం, సహజ సంపదలు వున్నవనీ చైనా వాదిస్తున్నది. కానీ రష్యా చైనాను అనుబంధ సంస్థగానే చూస్తున్నది.

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా చైనా చుట్టుపట్ల దేశాలన్నీ చైనాపై విరుద్ధభావం చూపుతున్నపుడు, చైనా హెచ్చుగా తన సైన్యాలను, సాయుధ సంపత్తిని పెంచుకొంటున్నది. ఇటువంటి పరిస్థితుల్లో, రష్యా, చైనాను అలక్ష్యంచేస్తూరావటమే కాకుండా ఇటీవల జరిగిన అణ్వస్త్ర ఆయుధ నిషేధ ఒడంబడిక సందర్భంలో చైనాను పూర్తిగా గుర్తించనేలేదు.

ప్రపంచంలోని పెట్టుబడిదారి వ్యవస్థను తొలగించటానికి భారత కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న కృషికి పై రష్యా చైనా తగాదాలు ఏ విధంగానూ అడ్డురావు. ప్రజాబలంలో కమ్యూనిస్టుపార్టీ హెచ్చుగా తమ పలుకుబడిని పెంచుకోగలదని ఆశిస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం చేస్తున్న నిర్బంధ చర్యలకు కమ్యూనిస్టు పార్టీ బెదరదు. మేము దేశభక్తులమని చెప్పుకోవటానికి ముఖ్యమంత్రి మాకు ఏలాటి యోగ్యతాపత్రాలు, యివ్వవలసిన అవసరం లేదు.

శ్రీ సుందరయ్య అభిప్రాయాలను పునరుద్ఘాటిస్తూ పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య కూడా ఉపన్యసించారు.

పెకింగ్ వీధులలో వాననీటి వరదలు

పెకింగ్, ఆగస్టు 10—15 గంటల కాలం కుండపోతగా కురిసిన వానలవల్ల నిన్న పెకింగ్‌లోని వీధులలో నీరు వరదలు కట్టింది. పుట్టమిద్దెలు కూలిపోయాయి. ఇళ్లలో మోకాటిలోతు నీరు నిలిచింది.

రాయ్‌పూర్‌లో స్వర్ణ నియంత్రణోల్లంఘన

రాయ్‌పూర్, ఆగస్టు 10—స్వర్ణనియంత్రణపై నిరసన తెలియజేసే నిమిత్తం ఇక్కడ 200 మంది బంగారం పని వారు 24 వస్తువుల బంగారం ముక్కలను జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు సుత్తితో కొట్టి బాహాటంగా స్వర్ణ నియంత్రణ ఉల్లంఘించారు. పోలీసులకు ముందుగా తెలిసినప్పటికి ప్రయోజనం లేకపోయినది.

సిక్కిం పరిపాలనలో భారత ఉద్యోగి సహాయం

గాంగ్‌టక్, ఆగస్టు 10—సిక్కిం పరిపాలనా కార్యాలయంలో పనిచేసే నిమిత్తం భారత ఉద్యోగి ఒకరిని పంపడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని సిక్కింలో భారత రాజకీయ వ్యవహారాల ఉద్యోగి శ్రీ శివహరాంసింగ్ తెలిపారు.

భారత ఉద్యోగి సెప్టెంబరులో సిక్కింకు రావచ్చని శ్రీ సింగ్ అన్నారు.

భారత ప్రభుత్వం కుడి పక్షానికి మొగ్గుతోందట

శ్రీ డాంగే హెచ్చరిక: మొరార్జీ పాటిల్ ఫాసిస్టు ధోరణులను పురికొల్పుతున్నారని ఆరోపణ

ఢిల్లీ, ఆగస్టు 11— **భారతప్రభుత్వం 'వాయిస్ ఆఫ్ అమెరికా'తో కుదుర్చుకున్న ఒప్పందం, సంయుక్త విమాన విన్యాసాంకై అమెరికా బ్రిటన్లతో కుదుర్చుకున్న ఒప్పందం కేవలం చాపల్యాన్ని మాత్రమే సూచించడంలేదనీ, భారతదేశం కుడిపక్షం వైపు మొగ్గుతున్నట్లు స్పష్టమవుతున్నదనీ భారతకమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు.**

వారు ఇంకా ఇలా చెప్పారు: "ప్రభుత్వపు చర్యలను ఇలాగే సాగనిస్తే తటస్థ విధానానికి దూరమై దేశం చివరికి అమెరికా బ్రిటన్ కూటమిలో స్థిరపడుతుంది.

"ఈ రెండు ఒప్పందాలను కుదుర్చుకున్నందుకు అభిశంసిస్తూ పార్లమెంటులోని కమ్యూనిస్టు పక్షం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతుంది. అయితే "అభివృద్ధి నిరోధకులైన" ఇతర కుడి పక్షాలు ప్రతిపాదించే అవిశ్వాస తీర్మానాలకు కమ్యూనిస్టు పార్టీ ప్రతిపాదించేదానికి తేడావుంది. ఇంతర పక్షాలు నెహ్రూకు వ్యతిరేకంగా, నెహ్రూ రాజీనామాకోసం ప్రయత్నిస్తున్నాయి. మేము అది కోరటంలేదు. ప్రభుత్వంలో ప్రమాదకరమైన కుడి పక్షపు ముఠా ఒకటి వుంది. అది ప్రభుత్వపు మూల విధానాలనే భగ్నం చేయడానికి ప్రయత్నిస్తున్నది. మేము ప్రతిఘటిస్తున్నది. ఆ ముఠాశక్తినే. "దేశంలో ఫాసిస్టు ధోరణి పెరుగుతున్నదని శ్రీ నెహ్రూ ఇటీవల అన్నారు. అట్టి ధోరణులను పురికొల్పేవారు ప్రభుత్వంలోనే వున్నారని నేను అనుకుంటున్నాను. ప్రభుత్వంలో అన్నీ వుంచుకుని వాటికోసం ఎక్కడో వెతకడం దేనికి?

ఆలా పురికొల్పేవారిపేర్లు చెప్పవలసిందిగా విలేఖరులు వత్తిడి చేయగా ఉదాహరణకు శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ పాటిల్ ఆ కోవకే చెందుతారని శ్రీ డాంగే చెప్పారు. శ్రీ పాటిల్ అనుసరిస్తున్న ఆహార విధానం ప్రణాళికా సంఘపు విధానానికి విరుద్ధంగా, వర్తకులకు అనుకూలంగా వుందని వారు చెప్పారు.

పాశ్చాత్యులతో సంయుక్త విమాన విన్యాసాలకు కుదుర్చుకున్న ఒప్పందానికి శ్రీ నెహ్రూయే బాధ్యులని తనకు గట్టిగా నమ్మకం కలిగితే శ్రీ నెహ్రూ రాజీనామా ఇవ్వాలని వాదించడానికి ఏమాత్రం వెనుదీయనని శ్రీ డాంగే అన్నారు.

జెర్సీలో ఒక నీగ్రో బాలిక హత్య

ఇద్దరు శ్వేతజాతీయులపై నేరారోపణ

జెర్సీ, ఆగస్టు 11—నిన్న ఇక్కడ ఒక జాత్యంతర ఘర్షణ సందర్భంలో తుపాకి ప్రేల్చి 14 సంవత్సరాల వయసుగల ఒక నీగ్రో బాలిక మృతికి కారణమైనందుకుగాను ఇద్దరు శ్వేత జాతీయులపై హత్యా నేరాన్ని ఆరోపించడం జరిగింది.

నిన్న ఇక్కడ నీగ్రోలూ శ్వేత జాతీయులూ ఒకరిపై ఇంకొకరు రాళ్ళు రువ్వుకొని విరమించుకున్న అనంతరం ఈ శ్వేత జాతీయు లిద్దరూ ఒక తుపాకిని తీసుకొనివచ్చి దానితో కాల్పులు జరిపారనీ ఫలితంగా నీగ్రో బాలిక మరణించిందనీ తెలిసింది.

కరోలినా రాష్ట్రంలో 150 మంది నీగ్రోల అరెస్టు

గత రెండు రోజులలోనూ కరోలినా రాష్ట్రంలోని గోల్డ్స్‌బరో, విలియంస్‌టన్ నగరాలలో మొత్తం 150 మంది నీగ్రో ప్రదర్శకులను పోలీసులు అరెస్టు చేశారు.

న్యూయార్కులోని బ్రోంక్స్ కక్షేవద్ద అయిదు వారాలుగా పికెటింగ్ జరిపిన సామరస్యవాదులు నిన్న తమ పికెటింగ్‌ను ఉపసంహరించుకున్నారు. వీరు కోరినట్లు హోటల్ సిబ్బందిలో శ్వేతేతరులను ఇంకా ఎక్కువగా చేర్చుకొనడానికి ఈహోటల్ నిర్వాహకులు అంగీకరించారు.

సిక్కింలో 12 మంది టిబెటన్లు అరెస్టు

గాంగ్‌టక్, ఆగస్టు 10—సిక్కింలోకి ఇటీవల ప్రవేశించిన 12 మంది టిబెటన్లను రక్షణ సైనికులు అరెస్టుచేసి సిక్కిం పోలీసులకు అప్పచెప్పారు.

టిబెట్‌లో కష్టాలు భరించలేక పారిపోయి వచ్చినట్లు ఈ టిబెటన్లు తెలిపారు.

పడవ బోల్తాకొట్టి ఒక జాలరి మృతి

అలెప్పే, ఆగస్టు 11— అలెప్పేతీరం నాటుపడవ ఒకటి నిన్న బోల్తా కొట్టగా ఒకజాలరి సజీవంగా జలసమాధి అయినాడు.

పడవలోని మిగతా 10 మందిలో కొందరు ఈదుకొంటూ ఒడ్డుకు చేరుకోగలిగారు. కొందరిని ఒడ్డునవున్న ఇతర జాలరులు రక్షించారు.

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ కాలెండర్లు బుక్‌చేయుటకు అనుభవముగల ఏజెంట్లు కావలెను. ఎస్. ఎం. పండిత్, వి. కె. బరస్కర్, పి. కొండయరాజు రామలింగం వగైరాలచే వేయబడిన 125 కు పైబడిన ఉత్తమ డిజైన్లు కలవు. వివరములకు: **Jothi Art Calendars, Sivakasi.**

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. దివ్యమైన డిజైన్లు, ఆకర్షణీయమైన కమిషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి: **Shivaji Calendar Manufacturing Company, Post Box No. 103, Sivakasi.**

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమిషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి: **The National Trading Corporation, Post Box No. 103, Sivakasi.**

1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లు మనోహరమైన డిజైన్లలో వివిధ రకముల అపూర్వమైన సేకరణ మావద్ద కలదు. అనుభవము గల ఏజెంట్లు మాత్రమే కావలెను. దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి. **Jupiter Trading Company, Sivakasi.**

అప్పులు

వేము తాకట్టు లేకుండ డబ్బు ఏర్పాటు చేసెదము. నెలసరివాయిదాలలో తీర్చవచ్చును. వివరములకై ఇంగ్లీషులో వ్రాయండి: **Citizen Traders, (A.P.) Bombay-54**

మెషినరీ

స్ప్రే పెయింటింగుకు, పెట్రోలు బంకులకు మరియు కర్మాగారములకు ఉపయోగించు ఎయిర్ కంప్రెస్సర్లు రెడీ స్టాకునుండి దొరకును. సంప్రదించండి: షా ఇంజనీరింగ్ కో, 334/1, తంబుచెట్టివీధి, మద్రాసు—1.

EDUCATIONAL

ఆంధ్ర మెట్రిక్.... శార్థపారతి ట్యుటోరియల్ కాలేజిచే కొత్త సిలబస్ ప్రకారం భారత దేశ చరిత్ర (ఇంగ్లీషు మీడియం) కు ప్రశ్నలుజవాబులు రు.2-50. ప్రతులు పిటిసి పబ్లికేషన్సు, 158, బిగ్‌స్ట్రీట్, ట్రిప్లికేన్, మద్రాసు—5., పి.టి. బెల్, మద్రాసు—1వద్ద లభించును. బుక్‌సెల్లర్లకు మంచి కమీషను.

టెండరు

తుమ్మపాల పంచాయతి

తుమ్మపాల పంచాయతి ఏరియాలోని యీ క్రింద వివరించిన రోడ్లకు సిమ్మెంటురోడ్లు వేయుటకు సీలువేసిన టెండర్లు 20—8—63 సాయంత్రము 4—00 గంటలవరకు పంచాయతి కార్యనిర్వాహకోద్యోగిగారిచే గాని, వారి అనుమతి పొందినవారిచే గాని తీసుకొనబడి అదే దినము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల ఎదుట తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. కొత్తపేట జైశ్రీ మార్కెట్టునుండి పంచాయతి లైబ్రరీవరకు సిమ్మెంటు రోడ్డు వేయుటకు.
   ఎస్టిమేటు మొత్తం రు. 9000—
   డిపాజిట్టు రు. 180—00
2. తుమ్మపాలవీధి చదకంపట్టునుండి హరిజనపేట నుయ్యివరకు సిమ్మెంటు రోడ్డు వేయుటకు.
   ఎస్టిమేటు మొత్తం రు. 7500—
   డిపాజిట్టు రు. 150—00
3. గవరపేట గంగాలమ్మ పుట్టవద్దనుండి శివాలయంవరకు సిమ్మెంటు రోడ్డు వేయుటకు.
   ఎస్టిమేటు మొత్తం రు. 16000—
   డిపాజిట్టు రు. 320—00
4. చినబాబుగారి యింటివద్దనుండి బ్రాహ్మణవీధిగుండా విష్ణ్వాలయంవరకు సిమ్మెంటు రోడ్డు వేయుటకు.
   ఎస్టిమేటు మొత్తం రు. 14300—
   డిపాజిటు రు. 286—00

టెండరుదార్లు తమ టెండరులో సిమ్మెంటు పంచాయతీవారు సప్లయి చేసినచో ఏ రేటో, వారే సిమ్మెంటు తెచ్చుకొని వేయుటకు ఎంత రేటో వివరముగా తెలుపవలెను. సబ్ గ్రేడ్ వర్కు అయిన తరువాత 3% ఎడిషనల్ సెక్యూరిటీ తీసుకొనబడును.

(సం) చదరం కన్నయ్యనాయుడు.
కార్యనిర్వాహకోద్యోగి—ఇన్—చార్జి.

నోటీసు

కావలి సబ్ జడ్జి కోర్టులో
S. C. No. 111 of 1962

వాది: జమ్మిగుంపుల పిచ్చయ్య నాయుడు
ప్రతివాది: మన్నారు జమ్మన్న ఉరఫ్ యర్ర జమ్మన్నగారి పెద్ద జమ్మన్న—
ప్రతివాదికి దావా నోటీసు —

వాది యీ నెంబరుకు ప్రోనోటు బాకీ నిమిత్తము నీమీద దావా చేసియున్నాడు. గనుక నీకుగల ఆక్షేపణలు వాయిదా అయిన తేది 30—8—63 పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెల్పుకోవలెను. లేనియెడల ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

టి. రామమూర్తి.
వాది అడ్వకేటు.

నోటిఫికేషన్

చీరాల మునిసిపాలిటి

చీరాల మునిసిపల్ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలో నియమిత స్కేలులో పనిచేయుటకు అర్హతగల మేలు సర్జెంగు అర్థుర్లనుండి మరియు ఫిమేలు సర్జెంగు అర్థుర్లనుండి 21—8—63 తేదిలోపల దరఖాస్తులు కోరబడినవి. దరఖాస్తుదారులు ఆయుర్వేద, సిద్ధ, యునాని లేక హోమియోపతి ఆసుపత్రిలోగాని, డిస్పెన్సరీలోగాని ఒక సంవత్సరము ట్రయినింగు పొంది, [illegible] 25 సంవత్సరములు లోపుగ యుండవలెయును. వారు జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫీసులో వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకొని రిజిస్ట్రేషన్ నంబరు తెలుపవలెయును.

కమీషనర్.

కావలెను

పేరుగాంచిన ఇన్స్యూరెన్సు, ఫైర్ పర్సనల్ పాలిసి, పనివారి పరిహారం, ఫైడెలిటి గ్యారంటీ, వ్యక్తిగత అపాయములు, జబ్బు, హెల్త్ ఇన్స్యూరెన్సు వగైరా వ్యాపారంచేసే ఒక టారిఫ్ ఇన్స్యూరెన్సు కంపెనీకి ఇండియాలో ప్రతి వాణిజ్య కేంద్రంలోను మంచి షరతులమీద మేనేజీరియల్ మరియు ఫీల్డు వర్కర్ల ఉద్యోగములకు తగిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇన్స్యూరెన్సు వ్యాపారంలోగల అనుభవమును తెలుపుతూ దిగువ అడ్రసుకు దరఖాస్తులు పంపండి.

బాక్సు నం. 1930,
కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ.

కార్లయొక్క, లక్కులయొక్క పెట్రోలు యింజన్ల విషయం బాగా తెలిసిఉండి, కనీసము 15 సం. ల ప్రాక్టికల్ అనుభవం కలిగివున్న మెకానిక్, పెట్రోల్ సర్వీస్ స్టేషన్‌కు కావలెను. అర్హతలు, అనుభవమునుబట్టి జీతం ఇవ్వబడును. వివరములకు: పి. బి. నం. 14, విజయవాడ—1.

పుస్తకములు

1964 FIVE PANDITS NOTES

ఆంధ్రా పి. యు. సి. అండ్ 7 వ ఫారం తెలుగు ఫుల్ నోట్సు 3—50, ఆంధ్రా పి.యు.సి. అండ్ 7 వ ఫారం ఇంగ్లీషు ఫుల్ నోట్సు 2—50, 7 వ ఫారం హిందీ నోట్సు 1—25, రాజనీతి నోట్సు 1—00, వికార్ ఆఫ్ వేక్‌ఫీల్డు నోట్సు 1—00, పైవి అన్నియు ద్వితీయ ముద్రణము పొంది సిద్ధముగా ఉన్నవి.

ఎస్. ఎస్. ఎల్. సి. ఇంగ్లీషు ఫుల్ నోట్సు 2—50. ఎస్. ఎస్. ఎల్. సి. తెలుగు నోట్సు స్టాకు లేదని తెలుపుటకు విచారించుచున్నాము. 10 ప్రతులకు తక్కువ కాని క్యాష్ ఆర్డర్లకు మాత్రమే పంపగలము. తక్కువకాపీలు కొనువారు తముకు దగ్గర బుక్‌స్టాలులో కొనగోరెదము.

బి. వి. అండ్ కో, రాజమండ్రి-2.

వేలము ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా దువ్వ గ్రామములో వేంచేసియున్న శ్రీ ముత్యాలమ్మ మరియు శ్రీ మహాలక్ష్మమ్మ వార్ల దేవస్థానము తాలూకు ఆర్. ఎస్. నం. 833 యు 10—60 ట్లు భూమిలోనువ్వు యీనాతు వరిస్యము (స్టాండింగ్‌క్రాపు) 29—8—63 తేదీ సాయంకాలము గం. 3 లకు హిందూమత దేవాలయ ధర్మాదాయముల ఏలూరు అసిస్టెంట్ కమీషనరువారి సమక్షమున సదరు దేవస్థానపు ధర్మకర్తగారిచే దువ్వ గ్రామములో సదరు అమ్మవార్ల దేవస్థానమువద్ద బహిరంగవేలము జరుపబడును. పాటలో పాల్గొనువారు పాటకుముందు రు. 100—లు ధరావత్తు కట్టవలెను. ఇతర షరతులు పాటకాలమందు తెలియపర్చబడును.

దువ్వ, నూకల రామకృష్ణారావు,
6—8—63. ధర్మకర్త.

అమ్మకము

సినిమా ప్రొజెక్టర్లు జి. కె. 18 సామగ్రి అంతయు పరిపూర్ణ స్థితిలోయున్నవి. వివరములకు ప్రొప్రైటరు, శ్రీ వెంకటేశ్వర టాకీసు, విజయనగరము అని వ్రాయవలెను.

టెండరు నోటీసు

మునిసిపల్ ఆఫీసు, బాపట్ల

బాపట్ల మునిసిపాలిటీ 17 వ వార్డులోని జమ్ముడిసెట్టివారిపాలెంలో రీడింగు రూము నిర్మించుటకు సీలువేసినటెండర్లు 19—8—63 సాయంత్రము 4 గంటలకు మునిసిపల్ ఆఫీసులో శ్రీ కమిషనరుగారిచే గాని, వారి అధికారము పొందబడినవారిచే గాని టెండర్లు తీసుకొనబడును. టెండరు వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో ఖుద్దునగాని వ్రాతపూర్వకముగాగాని తెలుసుకొనవచ్చును.

(సం) పి. యస్. రాజశేఖరన్,
కమీషనర్.

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50. పోస్టేజి అదనం **A. S. MONEY & CO. (P), 24, Veerasami Pillai St., Madras-1.**

వివిధ నగరాల్లో ప్రతిపక్షాల ప్రదర్శనలు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యలకు నిరసన

ఢిల్లీ, ఆగస్టు 11— కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధచర్యలపట్ల నిరసనగా నిన్న లక్నో, అలహాబాద్, బొంబాయి, నాగపూర్, తిరువనంతపురం నగరాలలో ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, జనసంఘం, కమ్యూనిస్టుపార్టీలు ప్రదర్శనలు, ఊరేగింపులు, సభలు జరిపాయి.

అవాంఛిత పరిస్థితిని తొలగించాలని కోరుతూ సోషలిస్టు, ప్రజాసోషలిస్టు, జనసంఘం పార్టీలు నిన్న లక్నోలోనూ, అలహాబాదులోనూ ఊరేగింపులు జరిపాయి. సోషలిస్టుపార్టీ లక్నో జిల్లా లోని వివిధ ప్రాంతాలనుంచి వెయ్యిమంది గ్రామీణులు పోసపేపి జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజీనామాలు చేయాలని, వాటి విధానాలు విఫలమైనాయి గనుక మధ్యంతర ఎన్నికలు జరపాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు. రక్షణ నిబంధన క్రింద అరెస్టు చేసినవారందరినీ విడుదల చేయాలని, నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించాలని, రాష్ట్ర ప్రభుత్వం భూమి శిస్తుపై విధించిన సర్‌ఛార్జీని రద్దు చేయాలని కూడా వినతి పత్రాల్లో పేర్కొన్నారు. ప్రజాసోషలిస్టు పార్టీ నాయకత్వాన కొందరు ప్రదర్శకులు ఒక కోరికల పత్రాన్ని లక్నో అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌కు సమర్పించారు.

కమ్యూనిస్టుపార్టీ కూడా రాష్ట్రంలో నిరసన దినం జరిపింది. కాని లక్నోలో ప్రదర్శనలు ఏమీ జరపలేదు. తాలూకా, జిల్లా కేంద్రాల్లో మాత్రమే ప్రదర్శనలు జరిపారు.

అలహాబాదులో జనసంఘం, ప్రజాసోషలిస్టు, సోషలిస్టుపార్టీ ప్రదర్శకులు పార్టీ జెండాలు పుచ్చుకుని కలెక్టరు కార్యాలయంముందు ప్రదర్శనలు జరిపారు.

విదర్భ ప్రాంతంలో ప్రదర్శనలు

విదర్భ ప్రాంతం (మహారాష్ట్ర)లోని ఎనిమిది జిల్లాల్లోనూ నిన్న వివిధ ప్రతిపక్షాలు నిరసన ప్రదర్శనలూ, ఊరేగింపులూ జరిపాయి. ఒక్క నాగపూర్ నగరంలోనే 4 ఊరేగింపులు జరిగాయి. విద్యలో ఉపకార వేతనాలు, మినహాయింపులు మున్నగువాటిని తొలగించరాదని కోరుతూ ఒక ఊరేగింపు జరిగింది. నిరుద్యోగ సమస్య, భూమిలేని రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ఉద్దేశంతో భారతీయ రిపబ్లికన్‌పార్టీ ఒక ఊరేగింపు జరిపింది. సువర్ణ నియంత్రణవల్ల నిరుద్యోగులైన స్వర్ణకారులు ఒక ఊరేగింపు జరిపారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా సోషలిస్టుపార్టీ మరొక ఊరేగింపు జరిపింది.

పోలీసులను ఎదిరించి కలెక్టర్ కార్యాలయంలో ప్రవేశించడానికి ప్రయత్నించిన సోషలిస్టుపార్టీ కార్యకర్తలు 14 మందిని అరెస్టు చేశారు. ముందు జాగ్రత్త కోసం 112 మంది "సంఘ విద్రోహుల"ను పోలీసులు మొన్నరాత్రి అరెస్టు చేశారు.

బొంబాయిలో ఊరేగింపులు

బొంబాయిలో నిన్న సోషలిస్టు, ప్రజాసోషలిస్టు, జనసంఘం పార్టీల నాయకత్వంక్రింద కార్మిక సంఘాలు నిర్బంధ పొదుపు పథకంపట్ల నిరసనగా ఊరేగింపు జరిపాయి. ధరల పెరుగుదలను అరికట్టాలనీ, కరువు భత్యాన్ని పెంచాలనీ కూడా వారు నినాదాలు చేశారు. బట్టల మిల్లుల పనివారు, వివిధ పారిశ్రామిక సంస్థల పనివారు, రేవు కార్మికులు, పారిశ్రామిక కార్మికులు, బ్యాంకు ఉద్యోగులు (రిజర్వు బ్యాంకుతోసహా), బీమా సంస్థల ఉద్యోగులు, వ్యాపార సంస్థల గుమస్తాలు ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపు పొడవు ఒక మైలు వుంది. మూడు ప్రతిపక్షాల కార్మిక సంఘాల నాయకులతో ఏర్పడిన కార్యాచరణ సంఘం—నిర్బంధ పొదుపు పథకాన్ని రద్దు చేయాలని, కరువు భత్యం పెంచాలని కోరుతూ ఆగస్టు 20 వ తేదీన సమ్మె జరపాలని నిశ్చయించింది.

తిరువనంతపురంలో

తిరువనంతపురంలో నిన్న ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీలవారు ప్రభుత్వ సచివాలయం ఎదుట ప్రదర్శనలు జరిపారు. నిషిద్ధ ప్రాంతంలో ప్రవేశించిన 292 మంది పార్టీ నాయకులను, సభ్యులను పోలీసులు నిన్న ఉదయం నిర్బంధంలోకి తీసుకున్నారు. నిన్న సాయంత్రం వారందరినీ విడుదల చేశారు. బస్సు ఛార్జీలను పెంచినందుకు నిరసనగా ఈ ప్రదర్శనలు జరిపారు. ఈ రెండు పార్టీలపట్ల సానుభూతి చూపాలని నగరంలో పెక్కు దుకాణాలు మూసివేశారు.

దండకారణ్య - బొలంగిర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

Tender Notice No. KB/45/63 Dt. 7-8-63

వాల్తేరులో కొత్త మార్షలింగ్ యార్డు సందర్భమున సింహాచలం వాల్తేరు మధ్య 18 యూనిట్లు టైపు—1 ఒక అంతస్థువి, 7 యూనిట్లు టైపు 2 ఒక అంతస్థువి, 12 యూనిట్లు టైపు—1 జంట అంతస్థులవి క్వార్టర్సు ఇంకను చిల్లర పనులు నిర్మించుటకు అనుభవముకల కంట్రాక్టర్లనుంచి నిర్ణీతఫారములలో సీల్డు టెండర్లు 14—9—63 మ. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు సా. 3—30 గం. కు దిగువ సంతకందారు ఆఫీసులో తెరవబడును. టెండరు ధరావతుసొమ్ము రు 2,462.

కంట్రాక్టు షరతులు వగైరాలతో పై పనికి టెండరు ఫారములు 13—9—63వరకు ఆఫీసు రోజులలో దిగువ సంతకందారు ఆఫీసునుండి పొందవచ్చును. ఇందుకుగాను రు 5 (అయిదు రూపాయలు) (వాపసు చేయబడదు) చీఫ్ కాషియర్ డి. బి. కె. రైల్వే (ప్రాజెక్టులు వాల్తేరు, (ఆర్. ఎస్.)కు స్వయంగాగాని, మనీ ఆర్డరుద్వారాగాని చెల్లించి సదరు రశీదును డాక్యుమెంట్లు పొందుటకొరకు ఈ ఆఫీసుకు పంపవలెను.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు,
వాల్తేరు, (ఆర్. ఎస్.)

గోతులు త్రవ్వుకొనే రాజకీయ వేత్తలు

చైనా పొంచిఉన్నా కీచులాట ఆపివేయలేదని విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 10— సరిహద్దులో చైనా కమ్యూనిస్టు సైన్యాల సమీకరణ జరుగుతున్న సమయంలో రాజకీయ వేత్తలు కీచులాడుకొంటూ ఒకరి కొకరు గోతులు త్రవ్వుకొనడం విచారించవలసిన విషయమని ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుసేన్ నిన్న ఇక్కడ విమర్శించారు.

ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ డా॥ హుసేన్ ఇంకా ఇట్లా అన్నారు: ''ఈ విపత్కర సమయంలో అల్పమైన కలతలను మరిచి శత్రువును ఎదుర్కొనడానికి ప్రతి ఒక్కరు సిద్ధంకావాలి.

''చైనా బెడద ఇప్పట్లో తీరేదికాదు. ఎప్పుడూ ఉంటుంది. భారతజాతి ధైర్య స్థైర్యాలతో, దృఢ విశ్వాసముతో సమైక్యంగా ఎదుర్కోవాలి. చైనా బలమైన శత్రువు. నిత్య జాగరూకతతో వ్యవహరిస్తేనే కానీ స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకొనలేము''.

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ మాట్లాడుతూ ప్రధాని శ్రీ నెహ్రూ విధానాలు దేశానికి అనుసరణీయమనీ, అందరూ బలపరచాలనీ విజ్ఞప్తి చేశారు.

దేశానికి నాయకుడుగా శ్రీ నెహ్రూను గాంధీజీ ఎన్నిక చేశారని, శ్రీ నెహ్రూ జీవించి ఉన్నంతకాలం వారి స్థానంలోకి మరొకరు రాలేరని, శ్రీ నెహ్రూయే విజయమైన నాయకుడని ప్రశంసించారు.

శోభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ అష్టమి
1963 ఆగస్టు 12, సోమవారం
బహుళ అష్టమి రా. 10—48 గం. వరకు
భరణి: ప. 1—37 గం. వరకు
వర్జ్యం: ప. 1—3 ల 2—34 కు.

కాశ్మీర్ ఉపఎన్నికల్లో మహాసభ గెలుపు

శ్రీనగర్, ఆగస్టు 11—కాశ్మీర శాసనసభకు జరిగిన 2 ఉప ఎన్నికలను పాలక పక్షం—కాశ్మీర్ జాతీయ మహాసభ గెలుచుకున్నది.

శ్రీనగర్ నగరంలోని అమీర కదల్ నియోజకవర్గ ఉప ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఎం. యువ్. ఒరేషి అభ్యర్థిపత్రాలను ఎన్నికల అధికారి నిరాకరించడంతో, మహాసభ అభ్యర్థి శ్రీ మాం మహమ్మద్ శాదు పత్రికు ఎన్నికైనట్లు ప్రకటించారు.

దక్షిణతాలూకా భాన్‌సాహెబ్ నియోజకవర్గం నుండి మహాసభ అభ్యర్థి శ్రీ గులాం అహమ్మద్ మీర్ పోటీలేకుండా ఎన్నికైనారు.

శ్రీ జోవేద్‌కు నిద్రమాత్రలు ఎక్కువగా తిన్నప్రమాదం

అక్బర్పూర్, ఆగస్టు 11— డాక్టర్ వార్డు నిర్దోషిగా నిరూపించగల సాక్ష్యం తనవద్ద ఉన్నదని ఇటీవల ప్రకటించిన జాదరి శ్రీ జోవేద్ నిద్ర మాత్రలు ఎక్కువగా తిన్న ఫలితంగా జనించిన రుగ్మతకుగాను నిన్న ఇక్కడి ఆసుపత్రిలో చేర్చారు. తిరిగి ఈ రోజున ఆసుపత్రినుండి విడుదల చేశారు.

కౌలాలంపూర్‌కు సింగపూర్ ప్రధాని రాక

కౌలాలంపూర్, ఆగస్టు 10— మలయాసియా నిర్మాణాన్ని గురించి మలయా ప్రధాని శ్రీటుంకు అబ్దుల్ రహమాన్‌తో సంప్రదింపులు జరపడానికై సింగపూర్ ప్రధాని శ్రీ లీక్వాన్ యూ నిన్న విమానంలో ఇక్కడికి వచ్చారు.

మలయాసియా సమాఖ్యను ఆగస్టు 31 నాటికి నిర్మించి తీరాలని, ఈ తేదిని వాయిదా వేయరాదని శ్రీ లీ అభిప్రాయం.

వైద్య విద్యలో వగ్గటి క్రీడానైపుణ్యం స్థాయికాదు

హైకోర్టులో రిట్ దావా దాఖల్

తిరుపతి, ఆగస్టు 11—వైద్య కళాశాలల్లో సీట్ల రిజర్వేషన్‌కు సంబంధించిన విధానాలు చట్ట సమ్మతం కావని విద్యార్థి శ్రీ కె. భూపాల్ జగదీశ్ చంద్రబోస్ (మైనరు) తరపున అతని తండ్రి, శ్రీ కొదండరామనాయుడు (తిరుపతి) దాఖలుచేసిన రిట్ దరఖాస్తును రాష్ట్ర హైకోర్టు దాఖలు చేసుకున్నది.

ఆంధ్రప్రాంతంలోని 4 వైద్యకళాశాలల్లో విద్యార్థులను సెలెక్టుచేసే కార్యక్రమాన్ని నిర్వహించిన గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాలు అనుసరించిన విధానం సరికాదని తెలియజేస్తూ ఈ రిట్‌దావా దాఖలుచేశారు.

ఈ రిట్ దావా తీర్పు తనకు అనుకూలంగా వుండేటట్లయితే నాలుగు వైద్య కళాశాలల్లో ఒక సీటు తనకు ప్రత్యేకించవలసిందిగా అర్జీదారు తరపున విజ్ఞప్తి చేయటం జరిగింది.

అర్జీదారుడైన విద్యార్థి విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాలలో పి.యు.సి. చదువుకొన్నారు. వైద్య కళాశాలలో సీటుకై దరఖాస్తు చేసుకొన్నారు. విశ్వవిద్యాలయాల పరీక్షలలో మార్కులను బట్టి విద్యార్థులను ఎన్నుకోవలసి ఉంది. కాని మొమ్మవ్యయు ఎం.బి.బి.యస్. కోర్సు విద్యార్థుల సెలెక్షన్‌కు సంబంధించిన నిబంధనల లోని 2,3,4 అంశాలబట్టి కొన్ని రిజర్వేషన్లు చేయవలసి ఉంది. 3వ అంశం ప్రకారం క్రీడలు, ఇతర కార్యకలాపాలలో నైపుణ్యం కలిగిన వారికి రిజర్వేషన్ ఇవ్వాలి. 4 (ఎ) ప్రకారం షెడ్యూలు కులాలకు 16 శాతం ఇందులో 5 సీటు ఇతర రక్షిత వారికి ప్రత్యేకించాలి. 4 (బి) ప్రకారం సాంఘిక విద్యా రంగాలలో వెనుకబడిన తరగతులకు 25 శాతం కేటాయించాలి.

అర్జీదారునకు భౌతిక, వృక్ష శాస్త్రాలలో 77 శాతం మార్కులు వచ్చినవి. కానీ 72.5 శాతం మార్కులు వచ్చిన వారిని సెలెక్టు చేసుకొన్నారే కాని, అర్జీదారుని సెలెక్టు చేసుకోలేదు. ప్రభుత్వ నిబంధనలను బట్టి మొత్తం మార్కులలో 20 మార్కులు తరుగుగా కన్పిస్తున్నదని అర్జీదారుడు వాదించాడు.

వెనుకబడిన తరగతులకు, క్రీడలు, ఇతర కార్యకలాపాలలో నైపుణ్యం కలవారికి సీట్లు రిజర్వుచేయటం చట్ట విరుద్ధంగానూ, రాజ్యాంగానికి భిన్నంగానూ ఉన్నదని అర్జీదారుడు ఫిర్యాదుచేశాడు. ప్రస్తుత నిబంధనల వల్ల అర్జీదారునికి రాజ్యాంగరీత్యా సంక్రమించిన సమానత్వ హక్కులు హరింపబడినవి. క్రీడలలో నైపుణ్యం పొందిన ఆటకాడు, వాగ్ధాటి కలవాడు గొప్ప డాక్టర్ కాగలరన్న భావం సరికాదు. కావున ఈ విధానాన్ని త్రోసిపుచ్చేటట్లు అర్జీదారుడు మార్కులను బట్టి సెలెక్టు కావటానికి అర్హతలు ఉన్నవి.

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల లోని 3వ గ్రూపు మొత్తం మార్కులలో చాల తేడావున్నది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థులు జాతీయ సైనిక శిక్షణ అర్హతల కారణంగా అధికపోతారని ఒక సబ్జెక్టు తోసివేయటం జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పై సబ్జెక్టును తోసివేయకపోవటమేకాకుండా ఎన్. సి. సి. విద్యార్థులకు అదనంగా 5మార్కులు యిస్తూ వచ్చారు.

విద్యార్థులసెలెక్షన్ జాబితా ఇంకా ప్రచురించ లేదని తెలుస్తున్నది. (ము.వి.)

కాశ్మీర్ సంభాషణలు రేడియో ఒప్పందం

పార్లమెంటులో ప్రధాని ప్రకటనలు చేసే సూచన

ఢిల్లీ, ఆగస్టు 11—వచ్చే మంగళవారం—13 తేదీ పార్లమెంటు వర్షాకాల సమావేశం ప్రారంభమైనప్పుడు కాశ్మీరు తత్సంబంధమైన వ్యవహారాలపై విఫలమైన భారత—పాకిస్తాన్ సంభాషణలను గురించి ప్రధాని నెహ్రూ ఒక ప్రకటన చేస్తారని భావిస్తున్నారు.

మరుసటి రోజు—14 తేదీ అమెరికా రేడియో ట్రాన్స్‌మిటర్ విషయమై భారత—అమెరికా ఒప్పందంపై కూడా ప్రధాని ఒక ప్రకటన చేయవచ్చునని తెలుస్తున్నది.

ప్రభుత్వ ఆర్థిక విధానం ఇతర విధానాలపై అసమ్మతిగా అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన సన్నాహాల నిమిత్తం పార్లమెంటు లోని ప్రతిపక్షాలు రేపు, ఎల్లుండి సమావేశాలు జరుపుతున్నవి.

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించాలని సంకల్పించినట్లు ఇదివరకే ప్రకటించిన కమ్యూనిస్టుపార్టీ విమర్శలకు ప్రధానంగా వైమానిక శిక్షణకు పాశ్చాత్య సహాయం, అమెరికా రేడియోతో ఒప్పందం ఆధారం ఉంటాయి.

పార్లమెంటు కాంగ్రెసు పక్షం 12 తేదీ సోమవారం సమావేశం అవుతుంది. పార్లమెంటు సమావేశం ప్రారంభం అయినప్పటినుండి కొన్నిరోజులపాటు రాజకీయ కుస్తీలతో కూడిన ఉద్రేక పూరితమైన ఘడియలు వుండగలవని భావిస్తున్నారు.

లోక్‌సభ మొదటి రెండు రోజుల్లో చర్చ ముగియని బిల్లులు పరిశీలిస్తారు.

రాజ్యసభ మొదట ఎగుమతుల బిల్లుమీద, తర్వాత బోస్ సంఘం నివేదికమీద చర్చ జరుపుతుంది.

1963—64 సంవత్సరంలో రైల్వేల కేంద్ర ప్రభుత్వ అదనపు ఖర్చులను మంజూరు కోసం సమావేశం మొదటి రోజున సమర్పిస్తారు.

ఆఫ్రికాలోని స్పెయిన్ వలసలు

స్వపరిపాలనాధికారం ఇవ్వడానికి నిర్ణయం

సాన్‌సెబాస్టియన్, ఆగస్టు 11—ఆఫ్రికా ఖండంలో తన వలస ప్రాంతాలుగా ఉన్న రియోమునిని, ఫెర్నాండోపో ప్రాంతాలకు స్వపరిపాలనాధికారాన్ని ఇవ్వాలని నిన్న స్పెయిన్ మంత్రివర్గం నిశ్చయించింది.

ఈ విషయమై ఒక పథకాన్ని రూపొందించి దాన్నిపరిశీలించిఆమోదించడానికై పార్లమెంటుకు సమర్పించాలని కూడా స్పెయిన్ మంత్రి వర్గం నిశ్చయించింది.

నెర్విటాల్

నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.
8 ఔ సీసా 5—75 పోస్టేజి 1—75
ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.



ఒక సంవత్సరం గ్యారంటీ
మీ సేద్యానికి మేలైన ఇంజను.
లిస్టర్ మరియు పెట్టర్.
ఒకే ఒక నమ్మకమైన చోటు.
డీజెల్స్ స్పేర్స్ సర్వీస్,
8/9, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు-1.

అహా...

ఎంత బాగుగా నున్న పరిశుభ్రతయో
కోలినోస్ మరతకమైన మరగు వల్లనే!

చురుకైన జీవితమును గడిపే జనులు కోలినోస్ సూపర్ వైట్ ఎన్ను కుంటారు ... ఎందుకనగా, కోలినోస్ యందుగల నురుగును గరిగించే దర్శ మాత్రమే దంతక్షయం మరియు నోటిదుర్గంధం కారిమండి పర్వరావంత తీంతుమ. కనుక కోలినోస్ సూపర్ వైట్ నే మీ టూత్ పేస్టుగా వాడుడు తృతతైత నమ్మికతో విశ్వరంగా వుండండి.

కోలినోస్‌తో చిరునవ్వులు-నమ్మికైన చిరునవ్వులు

లేక, చురుకైన క్లోరోఫిల్ యొక్క జలదరింపే పరిశుభ్రత మీకు కావలెనంటే ఇటు అడగండి.
క్రొత్త ఫార్ములాలో కోలినోస్ క్లోరోఫిల్.

దంతక్షయమును అరికట్టుట మీ శ్వాసను దుర్గంధరహిత మొనర్చుట. మీ పళ్లను తెల్లగాచేయుట.

GEOFFREY MANNERS & CO. LIMITED

హెచ్చరిక నోటీసు

నాగలి ముందువైపు — నాగలి వెనుకవైపు
పేటెంట్ రిజిష్టరు నం. 73681.

ఇందుకు సంబంధించిన వారందరికీ ఇందుమూలముగ తెలియజేయునేమన, ఈ నాగలి, పైన చూపబడియున్నట్లు ఇండియన్ పేటెంట్స్ అండ్ డిజైన్స్ యాక్టు, 1911, క్రింద భారత ప్రభుత్వంచే, నం. 73681 పేటెంట్ క్రింద ఈ మా క్లయింటు పేర రిజిష్టరు చేయబడియున్నది:

వెల్లనాయగం మాణిక్యం థేవర్,
(ఎ. ఎం. థేవర్),
"బోస్ నాగళ్ళు" తయారు చేయువారు,
మేలూర్ (మధురై జిల్లా)

పై నాగలి డిజైనుకూడ డిజైను రూల్సు క్రింద రిజిష్టరు చేయబడియున్నది.

ఇందుమూలమున నోటీసు ఇచ్చునదేమన, ఏ ఇతర వ్యక్తి, లేక ఫరము, లేక కంపెనీచే గాని, యావత్తు ఇండియన్ యూనియన్‌లో ఎచ్చటగాని పై నాగలికి యదాతథమైన, లేక మోసగించు విధమున దీనిని పోలియుండు ఏ రకపు నాగలినిగాని ఉపయోగించుట పేటెంట్ మరియు డిజైన్ రిజిస్ట్రేషను క్రింద పై డిజైను నాగలిని ఉపయోగించుటకు పై మా క్లయింట్లకుగల చట్టబద్ధమైన ఏకైక హక్కును భంగపరచడమగును; మరి, మా క్లయింట్లు అట్టి వ్యక్తి, ఫరము లేక కంపెనీ మీద లా ప్రకారము తగు చర్యలు — సివిల్ లేక క్రిమినల్ లేక రెండు విధముల — వెంటనే తీసికొనగలరు, మరియు ఇందుకగు ఖర్చులు, గుణపాతకమును వచ్చు పరిహారముకూడ రాబట్టుకొనగలరు.

ఎల్. ఆర్. స్వామి,
(ట్రేడ్‌మార్క్స్, డిజైన్స్, పేటెంట్, & కాపీరైట్ రిజిస్ట్రేషన్ ఏజంటు),
తేనాంపేట, మద్రాసు—18, ఫోన్: 72629.

PARAMOUNT.

ఆంధ్ర విశ్వవిద్యాలయము:
ఇంజనీరింగ్ కాలేజి
ఇంజనీరింగులో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు

ఇంజనీరింగులో ఎం. ఇ. డిగ్రీ నిమిత్తం రెండు సంవత్సరముల పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ, ఇంజనీరింగు కాలేజిలో 1963 సెప్టెంబరు నుంచి దిగువ సబ్జెక్టులలో ప్రారంభింపబడును.

ఇంజనీరింగు బ్రాంచి:	కోర్సులు:
సివిల్ ఇంజనీరింగు	స్ట్రక్చరల్ ఇంజనీరింగు, పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు.
ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్	ఎలక్ట్రికల్ మెషినరి, పవర్ సిస్టములు.
మెకానికల్ ఇంజనీరింగు	మెషిన్ డిజైను.

దరఖాస్తులు పై కోర్సులకు ఈ యూనివర్సిటీ బి. ఇ. డిగ్రీపరీక్షగాని, దానికి సమానమైనదిగా పరిగణింపబడిన పరీక్షగాని ప్యాసయిన అభ్యర్థుల నుంచి వాల్తేరు, యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాలుకు 21—8—63 గాని అంతకులోపుగా గాని చేరులాగున కోరబడుచున్నది.

దరఖాస్తులలో దిగువ విషయములు తెలియపరుస్తూ విశాఖపట్టణం—3, ఆంధ్ర యూనివర్సిటీ, యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాలుపేర, డ్రా చేసిన రు. 10—ల క్రాసు చేయబడ్డ పోస్టల్ ఆర్డరు జతపరిచి పంపవలెను.

1. పూర్తిపేరు, అడ్రెసు.
2. తండ్రిపేరు, అడ్రెసు.
3. జాతి.
4. ఆంధ్ర యూనివర్సిటీ ఏరియాలోని జిల్లాకు చెందినట్లు నేటివిటీ సర్టిఫికెట్టు.
5. పుట్టిన తేదీ—1—9—63 తేదీనాటికి వయస్సు.
6. జాతి, మతము, కులము.
7. తండ్రి సాలీనా ఆదాయం.
8. అన్ని సంవత్సరములకు, సబ్జెక్టువారీగా, బి. ఇ. డిగ్రీకోర్సు ఒక్కొక్క సంవత్సరంలో వచ్చిన మార్కుల సర్టిఫైడ్ కాపీలు—ఇచ్చిన డిగ్రీ తరగతి.

సెలెక్టు అయిన అభ్యర్థులు, గవర్నమెంటుచే యివ్వబడినప్పుడు, ఇంజనీరింగులో పోస్టు గ్రాడ్యుయేటు చదువుకు స్కాలర్‌షిప్పులకు అర్హులగుదురు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు.
ప్రిన్సిపాల్,
యూనివర్సిటీ కాలేజీలు, వాల్తేరు.

అమ్మోఫాస్

20% నత్రజని
20% ఫాస్ఫారికామ్లము

విశాఖపట్టణములో
కోరమండల్ ఫర్టిలైజర్ లిమిటెడ్
వారిచే త్వరలో తయారు చేయువరకు
దిగుమతి చేసి

ఫర్టిలైజర్ డిపార్ట్‌మెంట్
వారిద్వారా రైతులకందరకూ పంపిణీ
చేయ నిశ్చయించినారు

50 సంవత్సరములకు పైగా మాకు వ్యవసాయముతో ఉన్న సంబంధమును
ఇందుమూలముగా యింకా పెంచుకొనగలమని సంతసించుచున్నాము

వివరములకు:

ఇ. ఐ. డి. - ప్యారీ లిమిటెడ్

ఫర్టిలైజర్ డిపార్టుమెంటు, పోస్టు బాక్సు నెం. 12, మద్రాసు-1.
లేక
ఫర్టిలైజర్ డిపార్టుమెంటు, 66 రాష్ట్రపతిరోడ్, బాక్సు నెం. 53, సికింద్రాబాద్



దయతో అంగీకరించారు

వెల్డింగ్ ఎక్విప్‌మెంటు, ఎలెక్ట్రోడ్స్ ట్రాన్సుఫార్మర్ల ఉత్పత్తికి కలకత్తాలోని ఫ్యాక్టరీలు కాక, బొంబాయి, దుర్గాపూర్, ఖిలాయ్, రౌర్‌కెలా, మద్రాసులలో నెలకొల్పబడుతున్న అనేక గ్యాస్ ఫ్యాక్టరీలలో ఇది ఒకటి. మా అనుబంధ సంస్థ, ఏషియాటిక్ ఆక్సిజెన్ అండ్ యాసిటిలిన్ కంపెనీ లిమిటెడ్, ఇదివరకే కలకత్తా, ఖిలాయ్, బరౌని, దుర్గాపూరులలో తన గ్యాస్ ఫ్యాక్టరీలద్వారా ఈ పరిశ్రమకు సహాయ పడుతున్నది.

ఏషియాటిక్ ఆక్సిజన్ లిమిటెడ్

8 డల్‌హౌసి స్క్వేర్ ఈస్ట్, కలకత్తా - 1

దేశరక్షణలోను, పరిశ్రమలలోను గ్యాస్ ప్రముఖ పాత్ర వహిస్తోంది

Printed and Published by S. V. Swamy, B.A. on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్ల ద్వారా పదేశాలలో		పోస్టుద్వారా
	రు. న.పై.	రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౮౦౨౦౪౦

సంపుటి : 28 సంచిక : 221 విజయవాడ 12-8-1963 సోమవారం 6 పేజీలు 8 న.పై.

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

ANDHRA PRADESH NEWSPAPERS Abid Road, Hyderabad-A.P.

Regd. No. A-4

త్రాగుబోతు జ్ఞాపకశక్తి

న్యూయార్కు, ఆగస్టు 11:— తప్పతాగాడనే నేరారోపణతో ఒకవ్యక్తిని నిన్న డిట్రాయిట్ కోర్టులో పోలీసులు హాజరుపెట్టారు. జడ్జి అతనినిచూచి, "త్రాగిన నేరానికి ఈ కోర్టులో నిన్ను ఇదివరలో ఎన్నిసార్లు హాజరుపరిచారో సరిగా చెప్పగల్గితే నిన్ను విడిచిపెట్టి వేస్తా" నని అన్నారు. వెంటనే నిందితుడు (వయస్సు 58ఏళ్ళు) తడుముకోకుండా "ఓ చెప్పలేకేమి? 240 సార్లు" అని చెప్పాడు. పాతరికార్డులను చూడగా అతడుచెప్పినది నిజమని తేలింది. జడ్జి అతనికి శిక్షను తగ్గించారు.

పర్వతయుద్ధదళాల నిర్మాణంలో ఇండియాకు అమెరికా సహాయం

అదనంగా మరిమూడు డివిజన్లను సమకూర్చడానికి తోడ్పడుతున్నట్టు వాషింగ్టన్ పత్రిక వార్త

ఆదిలో వాగ్దానం చేసినదానికంటె భారతదేశం సహాయార్థం కెన్నెడీప్రభుత్వం 10 కోట్లడాలర్లు అధికంగావెచ్చించినట్టు వివరణ

(ఆంధ్రప్రభ ప్రత్యేకప్రతినిధి) వాషింగ్టన్, ఆగస్టు 11:—

పర్వతయుద్ధ దళాలను నిర్మించుకొనే విషయంలో భారతదేశానికి మరింత హెచ్చుసహాయ సహకారాలను అందచేయడానికి అమెరికా ప్రభుత్వం సంకల్పించినట్టు "వాషింగ్టన్ ఈవెనింగ్ స్టార్" పత్రిక ఢిల్లీ విలేఖరి పంపిన సమాచారాన్నిబట్టి తెలియవస్తున్నది.

భారతదేశానికి ఆరుపర్వత యుద్ధదళాలను నిర్మించి పెట్టడానికి బ్రిటన్‌తో కలిసి గత యేడాది అమెరికా వాగ్దానం చేసింది. ఇప్పుడు వీటికి అదనంగా భారతదేశం మరొక మూడు పర్వతయుద్ధదళాలు నిర్మించుకొనడానికి అవసరమైన సహాయాన్ని అందజేయడానికి అమెరికా యోచిస్తున్నట్లు ఈ పత్రిక అందజేసిన సమాచారం తెలుపుతున్నది.

దీనిఫలితంగా ఇండియా నిర్మించ సంకల్పించిన 15, లేక 17 డివిజన్ల పర్వతయుద్ధ దళాలోను 9 డివిజన్లు తప్పనిసరిగా సమకూరగలవు.

చైనాకు 25 లక్షలకు మించిన సైన్యం ఉన్నప్పటికీ (మొత్తం 150 డివిజన్లు) ఇండియాపై పోరాటంలో ఏడులేక ఎనిమిది డివిజన్లకు మించిన సైన్యాన్ని వినియోగించడానికి అవకాశంలేదని సైనిక నిపుణులు భావిస్తున్నారు.

భారతదేశానికి సైనిక సహాయంనిమిత్తం అమెరికా ఇప్పటికే లోగడ 'నాసౌ' సమావేశంలో చేసిన వాగ్దానాన్ని మించి దాదాపు 100 మిలియన్ల డాలర్లు ఖర్చుపెట్టిందని 'వాషింగ్టన్ ఈవెనింగ్ స్టార్' పత్రిక అంచనా.

స్వామి భక్తి

కాన్పూర్, ఆగస్టు 11:—

నిన్న ఇక్కడకూలీబజారులో ఏనుగు ఒకటి తన తొండంతో ఒకమనిషిని చంపి నోటిలో పొముపుకుని కబళించడానికి ప్రయత్నించిన విచిత్ర ఉదంతం తెలియవచ్చింది.

మావటి వాడొకడు తన ఏనుగును తోలుకుని వచ్చి ఒకచోటనిలిపి తాను సారా సేవిస్తున్నాడట. అంతలో అక్కడ విద్రపోతున్నసంతరావ్ (వయస్సు 45) లేచి ప్రక్కనే ఉన్న ఏనుగునుచూచి ఉలికిపడి, అక్కడికి ఏనుగును తీసుకుని వచ్చినందుకు మావటి వానిని తిట్టడం ప్రారంభించాడు. వెంటనే ఆ ఏనుగు సంతరావ్‌ను తొండంతోపట్టి ఉండ చుట్టినట్టుచుట్టి నోటిలోకి పోనిస్తున్నది. ఏనుగు నోటిలోనే సంతరావ్ ప్రాణంవిడిచాడు. మావటివానికి ఒడలు కంపరమెత్తి ఏనుగును ఎక్కి, తక్షణమే ఉడాయించాలని చూచాడు. కాని జనం గుంపుకూడి రాళ్ళువిసరడంతో అతను ఆగిపోవలసివచ్చింది.

పోలీసులు ఏనుగును, మావటివానిని తమస్వాధీనంలోకి తీసుకున్నారు.

గుంటూరుజిల్లాకు అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసరు

హైదరాబాద్, ఆగస్టు 11 :— గుంటూరు జిల్లాలోని 26 పి. సి. సి. నియోజక వర్గాలకూ జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ హెచ్. ఎస్. కౌశక్ ఈ క్రిందివారిని అసిస్టెంటు రిటర్నింగు ఆఫీసర్లుగా నియమించారు. శ్రీ పెదమల్లు మల్లికార్జునరావు, యల్లమంద, శ్రీ కె. సూర్యనారాయణరెడ్డి (వినుకొండ), శ్రీ కందుల కోటిరెడ్డి (పిడుగు రాళ్ళ), శ్రీ జాస్తి వాసుదేవరావు (గురజాల), శ్రీ వై. సాంబశివశాస్త్రి (నర్సారావుపేట), శ్రీ జొన్నల శివారెడ్డి (మంగళగిరి), శ్రీ పచ్చల కోటేశ్వరరావు (తాడికొండ), శ్రీ మోపర్తి సాంబశివరావు (ప్రత్తిపాడు), శ్రీ గనే శ్రీనివాసరావు (గుంటూరు), శ్రీ యడ్ల సాంబయ్య (పత్తేపల్లి), శ్రీ నిమ్మగడ్డ వెంకటసుబ్బారావు (శిరిపురం), శ్రీ సిహెచ్. శివరామయ్య (దొడ్లేరు), శ్రీ రంగారావు (అద్దంకి), శ్రీ పరుచూరి లలితా ప్రసాదరావు (రాజాపేట), శ్రీ వాడెళ్ళ భవానీశంకరరావు (తెనాలి), శ్రీ రాళ్ళపల్లి కోటేశ్వరరావు (దుగ్గిరాల), శ్రీ శిఖరం శంకరరావు (అమృతలూరు), శ్రీ సూర్యదేవర హనుమంతరావు (వల్లభాపురం), శ్రీ తంగ వెంకటేశ్వరరావు (రేపల్లె), శ్రీ నిమ్మగడ్డ వెంకటరామయ్య (కూచినపూడి), శ్రీ కొల్లా సుబ్బారావు (పెదనందిపాడు), శ్రీ గొర్ల బసవయ్య (చీరాల), శ్రీ మాతలపాటి సుబ్బారావు (పొన్నూరు), శ్రీ గుంటూరు వెంకటరావు (బాపట్ల), శ్రీ డి. వెంకటరావు, (అమ్మనబ్రోలు) శ్రీ గోలి ముత్యాలు (ఒంగోలు),

జిల్లా రిటర్నింగు ఆఫీసరు మరొక 10మందిని కూడా రిజర్వులో ఉండడానికి వీలుగా నియమించారు. వారు శ్రీయుతులు పిసపాటి లక్ష్మణదాసు, వసంత వెంకటేశ్వరరావు, కురుగంటి సీతారామశాస్త్రి, ముక్తి నూతలపాటి హనుమంతరావు, దివి కోటేశ్వరరావు, పరిచూరి కృష్ణమూర్తి, రాయవరం వున్నయ్య, కొన్న రాజా బ్రహ్మానందం, తేళ్ళ రంగారావు, దాడి వెంకటరావు.



విజయవాడలో ఆదివారంనాడు జరిగిన ఆర్. టి. సి. సూపర్‌వైజర్ల సంఘవార్షిక సమావేశం సందర్భంలో తీయబడినచిత్రం. దీనిలో రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ చైర్మన్ వైస్—అడ్మిరల్ ఆర్. డి.కటారి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వి. రామారావు, సూపర్‌వైజర్లసంఘం అధ్యక్షుడు శ్రీ వి. సాంబశివరావుగార్లను చూడవచ్చు.

పార్టీ సేవకై పదవీ పరిత్యాగం

—: x :—

పార్లమెంటు వచ్చే సమావేశంతర్వాత గాని కేంద్రంలో ప్రధాని నెహ్రూ ఎట్టి మార్పులు ప్రకటించక పోవచ్చు

(ఆంధ్రప్రభ ప్రత్యేకవిలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 11:—

పార్టీసేవకై ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పదవీ పరిత్యాగం చెయ్యాలన్న కామరాజ్ పథకాన్ని ఆచరణలో పెట్టే విషయంపై ఏ. ఐ. సి. సి. నుంచి తగు అధికారాలు స్వీకరించిన అనంతరం ప్రధాని నెహ్రూ ఇప్పుడు దానికొక నిర్దిష్టమైన రూపం ఇవ్వడాన్ని గురించి శ్రద్ధతో పరిశీలిస్తున్నారు.

అయితే, ఆగస్టు 13 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు వచ్చే సమావేశం ముగిసిన తర్వాత కాని, కేంద్రమంత్రివర్గంలో శ్రీ నెహ్రూ ఎట్టి మార్పులు తలపెట్టక పోవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

దీనివల్ల సభా కార్యక్రమానికి మధ్యలో ఎట్టి విధమైన అంతరాయం ఏర్పడకుండా చేసుకోవడమేకాక, పార్టీ సేవకై కేంద్రమంత్రివర్గం నుంచి వైదొలగడానికి ఎవరెవరికి అవకాశం యిచ్చేదీ తన సహచరులతో చర్చించడానికి ప్రధాని నెహ్రూకు తగినంత వ్యవధి కూడా ఉంటుంది.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ఇటు పరిపాలనా కార్యక్రమాలకు, అటు పార్టీ అవసరాలకు దెబ్బ తగులని విధంగా ఈ మార్పులు జరగాలి.

కేంద్ర మంత్రులలో కొందరు ప్రధాని నెహ్రూకు అప్పుడే తమరాజీనామాలను సమర్పించి ఉన్నారు కూడా. అయితే, పదవీ పరిత్యాగానికి తమ సంసిద్ధతను తెలియజేయడమే తప్పించి ప్రస్తుతానికి వాటికి అంతగా విలువలేదనే చెప్పుకోవాలి. తుది నిర్ణయం ప్రధాని నెహ్రూపై ఆధారపడి ఉంటుంది.

వచ్చే కొద్ది రోజులలో మరి కొందరు మంత్రులు కూడా రాజీనామాలు సమర్పించవచ్చు. ఒకవేళ అటువంటిది జరిగినా, జరుగకపోయినా, ఏ. ఐ. సి. సి. తీర్మానం దృష్ట్యా, పార్టీ సేవకై తమ పూర్తి కాలాన్ని వినియోగించడానికి మంత్రివర్గం నుంచి వైదొలగవలసిందిగా ప్రధాని నెహ్రూ తన ఇష్టం వచ్చిన వారిని కోరవచ్చు.

పదవీ పరిత్యాగానికి శ్రీ నెహ్రూతో సహా సంసిద్ధత ప్రకటించిన మంత్రుల తొలిజాబితాలో ముగ్గురు సీనియర్ మంత్రులుకూడా ఉన్నారు. శ్రీ నెహ్రూ రాజీనామా యివ్వడానికి వర్కింగ్ కమిటీగాని, ఏ. ఐ. సి. సి. గాని అనుమతించని విషయం పాఠకులకు విదితమే. దేశశ్రేయస్సు దృష్ట్యా ప్రధాని నెహ్రూ యింకా పదవిలో ఉండాలన్న తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి. నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది.

రాజీనామాలు సమర్పించిన కేంద్రమంత్రులలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ జగ్జీవనరాంగార్లు ఉన్నారు. వీరిలో ఆధమం యిద్దరిని పార్టీ సేవకై శ్రీ నెహ్రూ వినియోగించవచ్చునని భావించబడుతున్నది.

"చరిత్రాత్మకమైన నిర్ణయం"

ఏ. ఐ. సి. సి. తీర్మానంపై శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అభివర్ణన

న్యూఢిల్లీ, ఆగస్టు 11:— కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న ఇక్కడ 'మైసూరుహౌస్'కొత్తభవనానికిశంకుస్థాపనోత్సవంలో ప్రసంగిస్తూ "మంత్రిపదవులను విచ్చికంగా విసర్జించి పార్టీసేవకై తమ పూర్తికాలాన్ని వినియోగించవలసినదిగా కాంగ్రెసువాదులకు విజ్ఞప్తిచేస్తూ అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ నిన్నచేసినతీర్మానం చరిత్రాత్మకమైనదని" అభివర్ణించారు.

'నేటి ఉదయం మేము అత్యంత ప్రధాన

(మిగతా 4 వ పేజీలో)

చుంబీ లోయలో చైనీస్ సేనలు

—పెద్దపెట్టున కేంద్రీకరణ

గాంగ్‌టక్, ఆగస్టు 11:—

సిక్కింకు ఆనుకునివున్న చుంబీలోయలోను, దాని చుట్టుపక్కలను చైనీస్‌సేనలు కేంద్రీకరించబడుతున్నట్లు ఇక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

సైనికావసర వస్తువుల గిడ్డంగుల నిర్మాణం, కొత్తరోడ్లు, సిపాయిలు ఉండడానికి శాలల నిర్మాణం కొంత కాలంనుంచీ ఇక్కడ కొనసాగుతున్నది.

ఈ ప్రాంతంలో చైనీస్‌సేనల కేంద్రీకరణ, గతసంవత్సరం సెప్టెంబరు, అక్టోబరునెలలో కంటే చాలా భారీఎత్తున జరుగుతున్నట్లు చెప్పబడుతున్నది. టిబెట్‌లో కూడా చైనీస్ సేనలు చాలా అధికసంఖ్యలో కేంద్రీకరించబడినట్లు తెలుస్తున్నది.

టిబెట్‌లో కూడా చైనీస్ తమవైమానిక దళప్రాబల్యాన్ని ఇనుమడింపజేశారని, విమాన దళాలను భారీఎత్తున కేంద్రీకరించారని పైన పేర్కొన్న విశ్వసనీయవర్గాలవారు వెల్లడించారు.

పిదోర్‌ఘర్, ఆగస్టు 10 :— నేపాల్—టిబెట్ సరిహద్దు సమీపంలోని తక్లాకోట్ వద్ద చైనీస్‌సైనిక కేంద్రీకరణ ఉధృతంగా జరుగుతున్నట్లు ఇటీవల టిబెట్‌వెళ్లి వచ్చిన నేపాల్‌లోని భోటియా వ్యాపారస్థుల వలన తెలుస్తున్నది.

గోదావరికి వరద సూచన

అధికార్ల హెచ్చరిక

(మన విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 11 :— ఇక్కడి ధవళేశ్వరం వద్ద ఆనకట్టపైన ఏమి దేడుగుల ప్రమాణానికి గోదావరి వరదనీరు పెరుగటంతో వరద హెచ్చరికను అధికార్లు చేశారు.

ధవళేశ్వరం నుంచి పురుషోత్తమపట్నం, వరకు ఉన్న 26 మైళ్ళ గోదావరి గట్టుకు నిఘావారిని తక్షణం ఏర్పాటుచేసి, టెలిఫోను సౌకర్యాలు కూడా వెంటనే ఏర్పాటు కావించవలసిందని పి. డబ్ల్యుడి. శాఖకు వరద నిరోధక శాఖ ఉద్యోగి శ్రీ పి. ఎం. మోహన్ సందేశ మిచ్చారు.

నదీ దిగువ ప్రాంతాలనుంచి వస్తున్న వార్తల దృష్ట్యా వరద యింకా పెరిగే అవకాశం కనిపిస్తున్నందున వరద నిరోధక సామగ్రి సరంజామను ఆయత్త పరచుకుని సిబ్బందితో సంసిద్ధంగా వుండాలని రెవిన్యూ అధికార్లను కూడా శ్రీ మోహన్ కోరారు.

ధవళేశ్వరంఆనకట్టపైన నీటిమట్టం ఉ. గం 6 లకు అ. 8.9 లు వుంది. రైల్వేబ్రిడ్జివద్ద అ. 54 లు వుంది.

ఢిల్లీ, ఆగస్టు 11:— నిర్బంధ సైనికశిక్షణప్రారంభమయిన సందర్భంలో దేశమంతటా ఆగస్టు 15 నుండి జాతీయ విద్యార్థి సైనికుల ప్రదర్శనలు జరుగగలవు. ఈ ప్రదర్శనలలో 12 లక్షలమంది విద్యార్థులు పాల్గొంటారు.

ఆగస్టు 14 వ తేదీన ఢిల్లీలో జరిగే ప్రదర్శనలో 14 వేలమంది విద్యార్థులు పాల్గొంటారు. కలకత్తా, బొంబాయి నగరాలలో కూడా ప్రదర్శనలను నిర్వహిస్తారు. ఉత్తర ప్రదేశ్‌లో 250, పంజాబు రాష్ట్రంలో 160, ఆంధ్రప్రదేశ్‌లో 90 ప్రదర్శనలను ఏర్పాటు చేస్తారు.

టిటో ఆహ్వానానికి కృశ్చేవ్ అంగీకారం

మాస్కో, ఆగస్టు 11:— సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఆగస్టు 20 వ తేదీన యుగోస్లావియాకు పర్యటనార్థం వెళ్ళగలరని 'టాస్' నిన్నరాత్రి ప్రకటించింది.

శ్రీ కృశ్చేవ్‌వెంట ఆయనసతీమణి, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ యూరీ ఆండ్రొపోవ్, ఇతర సోవియట్ నాయకులు కూడా వెళతారు.

ఈ పర్యటన కేవలం విశ్రాంతి యాత్రగా వర్ణించబడింది.

సిద్ధాంత సమరంలో చైనాకు బద్ధశత్రువైన మార్షల్ టిటో ఆహ్వానాన్ని శ్రీ కృశ్చేవ్ అంగీకరించడం సోవియట్ యూనియన్ ప్రస్తుతం అనుసరిస్తున్న శాంతియుత సహజీవన విధానాన్ని పట్టుదలతో కొనసాగించాలన్న దానికి ప్రత్యక్షమైన తార్కాణమని పశ్చిమ రాజ్యాల పరిశీలకులు వ్యాఖ్యానం చేశారు.

ఆయుధాల కొనుగోలుకు రక్షణనిధి వినియోగం

ఢిల్లీ, ఆగస్టు 11:— జాతీయ రక్షణనిధికి వసూలయిన మొత్తంలో ఎక్కువ భాగాన్ని రక్షణ పరికరాలను ఖరీదు చేయడానికి వినియోగిస్తారు. రక్షణనిధినుండి 27,2700000 రూపాయలను ఆయుధాలను కొనడానికి ఉపయోగించాలని నిర్ణయించినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఇదికాక 35 లక్షల రూపాయలను సైనికులు, వారి కుటుంబాలకు తగిన సౌకర్యాలను కల్పించడానికి వినియోగిస్తారు.

సరిహద్దు పోరాటంలో మరణించిన సైనికుల కుటుంబాలకు, గాయపడిన వారికి సహాయం నిమిత్తం కొంత ఖర్చు పెడతారు. దేశంలోని విద్యా సంస్థలలో 1000 రైఫిల్ శిక్షణ కేంద్రాలను నెలకొల్పడానికి కూడా రక్షణ నిధి కేటాయించారు.

భారత సంగీతకళకు క్షేత్రయ్య శాశ్వతసేవ

—: x :—

త్రిశత వర్ధంత్యుత్సవాలు ప్రారంభిస్తూ కేంద్రమంత్రి శ్రీ గోపాలరెడ్డి భక్త్యంజలి

న్యూఢిల్లీ, ఆగస్టు 11 :—

భారతీయ సంగీత కళాప్రపంచంలో విస్తుల విశ్వల జాజ్వల్యమానమై ధ్రువతారకగా క్షేత్రజ్ఞుని దివ్యస్మృతి వెలుగొందగలదని శతాబ్దులుగా ఆ మహావాగ్గేయకారుని పదకవితా పరస్పతి భారతీయ సంగీత ప్రపంచమును సుసంపన్నము గావించినదని ఆకాశవాణిపక్షమున శ్రీ క్షేత్రజ్ఞుని త్రిశతవర్ధంతి మహోత్సవాలను ప్రారంభిస్తూ కేంద్ర రేడియో సమాచారశాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి జోహార్లు అర్పించారు.

డాక్టర్ గోపాలరెడ్డి నేటిరాత్రి 8—30కు ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుంచి ప్రసంగిస్తూ క్షేత్రయ్య దక్షిణ భారత వాగ్గేయకారులలో అగ్రగణ్యులలో ఒకడని పేర్కొన్నారు. దక్షిణ భారతమంతటా క్షేత్రజ్ఞుని పదాలు లబ్ధప్రతిష్ఠములై బహుళ ప్రచారము పొందినవని శాస్త్రీయ సంగీతాభ్యుదయంపై వాటికిగల ప్రభావం అనన్యమని డాక్టర్ రెడ్డి అభిభాషించారు. నేటికీ ఆయన పదాలకు అద్వితీయ ప్రభావం కలదన్నారు.

పదమనే పేరున వర్ధిల్లిన సంగీత రీతిని సంతరించడంద్వారా క్షేత్రయ్య అనితర లభ్యమైన స్థానాన్ని పొందగలిగాడని, కర్ణాటక సంగీతంలో నృత్యనాటకాదులతో సంబంధం కలిగిన వాగే య విశిష్టమే పదమనే పేరున ప్రవర్తిల్లినదని డాక్టర్ గోపాలరెడ్డి వివరించారు.

జానపద హృదయ కుసుమ సురభిళమైన ఆయన భావసంపద పారమ్య మందుకొనడమే కాక సంగీత స్వరమేళవంలో స్వాభావికత, సహజత్వము కలిపి క్షేత్రజ్ఞుని పదాలకు రసపుష్టి చేకూర్చినవని ఆయన వక్కాణించారు.

'క్షేత్రయ్య పదాలలో మధుర పద్ధతికి చెందిన భక్తిరసం అంతర్వాహినిగా ఉన్నది. పరమాత్మ సంలీనం కోరుకునే ప్రత్యగాత్మ హృదయ స్పందనం ప్రతిపదంలోను కదంత్రొక్కుతూ వుంటుంది. ఈ విషయంలో ఔత్తరాహికులైన జయదేవ, విద్యాపతుల సాదవారితులే క్షేత్రజ్ఞునికి మార్గదర్శకమ్మైన వనవచును' అని కేంద్ర మంత్రి అభిభాషించారు.

'వివిధ సంప్రదాయిక సాహితీ రీతులపైన, లలిత కళలపైన క్షేత్రజ్ఞునికి గల అధికార ముద్ర ఆయన పద కవితలో పరిమళిస్తూ ఉంటుంది. విస్తృత పాండితీ పరిపాకం, సాధనా ప్రవణతవలన క్షేత్రయ్య అనుసరించని, అనుసరించి ఆదరించని వాగ్గేయ రీతిలేదు. ఆయన కవితాతత్త్వ దృష్టి అనుమాన పరిశోధనా శక్తులు ఆయన ప్రతిపదలులోను తళుకు హత్తి, సొగసులు వయుగారాలు ఒలికించినవి' అని డాక్టర్ గోపాలరెడ్డి క్షేత్రయ్య అమరమూర్తికి అంజలి ఘటించారు.

ఆల్ ఇండియా రేడియో క్షేత్రజ్ఞుని త్రిశత వర్ధంత్యుత్సవ సందర్భంగా వారం రోజులపాటు కృష్ణాష్టమి పర్వదినం కలిసి వచ్చే రీతిని వివిధ రసాత్మక కార్యక్రమాలు ఏర్పాటు చేసింది.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఈ ఉత్సవాలకు నేటిరాత్రి ప్రారంభోత్సవం చేస్తూ ఢిల్లీ కేంద్రంనుంచి ప్రసంగించారు.

ఆల్ ఇండియా రేడియో కేంద్రాలన్నీ ధ్వని అనుప్రసారం చేసినవి.

చిత్రజగత్తు!

'అరగంటనుంచీ తలుపు కొడుతూ వుంటే-ఇక్కడేవుండి. పలకవేం?....'

"ఇదిగో......మా ఆవిడేదో చెబుతోందిగా! అంచేత వినిపించలా!..."

రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును పరిశీలించడానికి ఉపసంఘం ఏర్పాటు

—కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 :—

భారత రాజ్యాంగంలో 31-ఎ సూత్రంలోని 'ఎస్టేట్' పద నిర్వచనాన్ని సవరిస్తూ, కొన్ని రాష్ట్రప్రభుత్వాలు తలపెట్టిన భూసంస్కరణల అమలుకు అవకాశం కల్పించడానికి ఉద్దేశించిన 17 వ రాజ్యాంగ సవరణబిల్లులోని అంశాలను పరిశీలించడానికి కాంగ్రెస్ పార్లమెంటుసభ్యులతో ఒక ఉపసంఘం నెలకొల్పబడింది.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం నేడు ఈవిషయంపై చర్చజరిపి ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయించింది. ప్రధాని నెహ్రూ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాజ్యాంగం 17 వ సవరణబిల్లులోని వివిధాంశాలను ఈ ఉపసంఘం వివిధ రాష్ట్రాల పార్లమెంటుసభ్యులతో కలిసి పరిశీలిస్తుంది. ఈ విషయంతో సంబంధం కలిగిన వివిధ మంత్రిత్వ శాఖలతో కూడా ఉపసంఘం చర్చలు జరుపుతుంది.

లోకసభలో మేనెల 6వ తేదీన ఈ సవరణ బిల్లు ప్రవేశపెట్టబడింది.

ప్లానింగ్‌మంత్రి శ్రీ జి. ఎల్. నందా, ఆహార వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌తో పాటు ఉపసంఘంలో శ్రీ ఎ. పి. జైయిన్, శ్రీ మహావీరత్యాగి, శ్రీ సురేష్‌దేశాయ్, శ్రీ జి. ఎస్. పాఠక్, శ్రీ ఎస్. డి. పాటిల్, శ్రీ రవీంద్రవర్మ సభ్యులుగా ఉంటారు.

రాజ్యాంగం 17 వ సవరణబిల్లు పార్లమెంటు వచ్చేసమావేశంలో సెలక్ట్‌కమిటీ పరిశీలనకు నివేదించ బడవచ్చునని భావించబడుతున్నది.

భారతరాజ్యాంగంలో 31 ఎ సూత్రంలోని 'ఎస్టేట్' పదనిర్వచనాన్ని సవరించి రైత్వారీ సెటిల్‌మెంటుక్రిందగల భూములను, భూసంస్కరణల చట్టాలలో వాడుకలుగా రివాజు ప్రకారం పేర్కొనబడినఇతరభూములను 'ఎస్టేట్' నిర్వచనంక్రింద తీసుకురావడం ఈ బిల్లులక్ష్యం. కేరళ వ్యవసాయభూసంస్కరణల చట్టాన్ని మలబార్, తిరువాన్కూర్‌లలోని ఎస్టేట్ భూములకు తప్ప ఇతరభూములకు వర్తింపచెయ్యడం చెల్లనేరదని కేరళ హైకోర్టు తీర్పుచెప్పడాన్ని పురస్కరించుకొని ఈ సవరణబిల్లు ప్రవేశపెట్టబడింది.

భారతదేశంపై ఒకేసారి చైనా పాకిస్తాన్‌లు దాడిచేసే ప్రమాదం

—: x :—

సరిహద్దుపొడవునా చైనీస్‌సేనలుమ్మమ్మరంగా మోహరింపబడినట్లు శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11:—

భారత సరిహద్దుల పొడవునా, టిబెట్‌లోను చైనీస్ సేనలు గత అక్టోబర్‌లో కంటె చాలా హెచ్చుసంఖ్యలో ముమ్మరంగా మోహరింప బడినవని చైనా, పాకిస్తాన్‌లు కలసికటుగా ఒక్కసారి దెబ్బతీసే అవకాశం లేకపోలేదని ప్రధాని నెహ్రూ నేడు తమను కలుసుకొన్న ప్రముఖ పార్లమెంటు సభ్యులకు తెలియజేశారు.

ఈ సేనల మోహరింపు చైనీస్ తిరిగి దాడి జరపడానికి నాంది అయినా కావాలి లేదా ఒత్తిడి ఎత్తులో భాగమైనా కావాలి అని శ్రీ నెహ్రూ సూచించారు.

పార్లమెంటు సభ్యులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ చైనీస్ అంతర్యమేమిటో తెలుసుకొనడం చాలా కష్టమన్నారు. ప్రస్తుతం వారితో సిద్ధాంత సంఘర్షణలో వున్న రష్యనులకు సైతం చైనీస్ ఉద్దేశ్యాలేమిటో అంతుపట్టడంలేదన్నారు.

తూర్పు రంగంలో మెక్‌మోహన్ రేఖకు దగ్గరగా చైనీస్ సేనలు సమీకరింపబడినవని ఇరవై కిలోమీటర్ల నిస్సైనిక మండలంలో గస్తీ కేంద్రాలు నెలకొల్పారని అక్కడనుంచి వారు తరలి వెళ్ళవలసి వున్నారని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

భారత భూభాగంలోకి చైనీస్ చొచ్చుకువస్తే వారిని అక్కడనుంచి తుడిచిపెట్టడానికి అవసరమైన చర్యలన్నీ సైనికంగా తీసుకున్నట్లు ప్రధాని ప్రకటించారు.

చైనా విమానదాడులు జరిగే పక్షంలో త్రిప్పి కొట్టడానికి వీలుగా ముఖ్యనగరాలవద్ద పారిశ్రామిక కేంద్రాలదగ్గర 'రాడార్' లు అమరుస్తున్నట్లు శ్రీ నెహ్రూ వెల్లడించారు.

సోవియట్‌యూనియన్‌లో భూతలింగం ప్రతినిధివర్గం జరిపిన చర్చలు సంతృప్తికరంగానే వున్నవని సోవియట్ సహాయం విస్తృతంగా లభించగలదనే తాము భావిస్తున్నామని ఆయన వివరించారు.

పాకిస్తాన్ చైనాతో చేతులు కలుపలేదట

శ్రీ భుట్టో ప్రకటన

రావల్‌పిండి, ఆగస్టు 11:— పాకిస్తాన్ చైనాతో చేతులు కలిపిందని, భారత సరిహద్దుల పై సేనలు సమీకరించిందని చేయబడిన 'ఆరోపణలు' కేవలం అభాండాలనీ, ఎట్టి పరీక్షకు అవి నెగ్గలేవనీ పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో గతరాత్రి అత్యవసర మంత్రివర్గ సమావేశానంతరం ప్రకటించారు.

కాశ్మీర్ సమస్యను గూర్చి వారు చర్చించినట్లు తెలుస్తున్నది. ఉద్రిక్త పరిస్థితులు కల్పించే ఎట్టి చర్యలకు పాకిస్తాన్ పాల్పడలేదని శ్రీ భుట్టో వివరించారు. ఎట్టి ఆవాంతరా న్నైదుర్కొనడానికైనా పాకిస్తాన్ సిద్ధమేనని, అయితే పరిస్థితులు క్షీణించడానికిగాని, కవ్వింపు

[మిగతా 3 వ పేజీలో]

మా నాయనగారు

శ్రీ పొట్లూరి వేంకటాచార్యులు

తే 3—8—63 ది శనివారం రాత్రి 9 గం. కు గుడివాడ మా స్వగృహంలో పరమపదించినారని తెలియపర్చుటకు చింతిల్లుచున్నాము.

ఇట్లు,
పొట్లూరి సత్యనారాయణ,
పి. ఎస్. ఆర్. అంజనేయులు.

గ్రామసీమకు మంచినీటి సరఫరా పథకాలు

ప్రణాళికలో నిర్దిష్ట కేటాయింపు లేదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 11:– తృతీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామసీమలో మంచినీటి సరఫరా పథకాలకు నిర్దిష్ట కేటాయింపు లేకపోవడం విషాదకరమని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

స్థానిక త్రైమాస పత్రిక "మిర్రర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" పారిశ్రామిక సంచికలో మంత్రి వ్రాసిన వ్యాసం ప్రకటింపబడినది. తృతీయ ప్రణాళికకు వేలకోట్ల రూపాయల పెద్ద మొత్తం ఖర్చుచేయబడుతున్నప్పటికీ గ్రామాలలో మంచినీటి సరఫరా పథకాలకు నిర్దిష్ట కేటాయింపు జరుగలేదన్నారు.

"దాదాపు అన్ని రాష్ట్రాలలోను చాలా గ్రామాలలో ఇప్పటికీ గ్రామవాసులకు మంచినీటి సరఫరా లేదు. ఇతరత్రా అవసరమైన మంచినీటి సంగతి చెప్పనక్కరలేదు. ఏది ఏమైనప్పటికీ అభివృద్ధి పథకాలు అమలుపరచినా పెద్ద పెద్ద మొత్తాలు ఖర్చుపెట్టినా ఇప్పటికీ ప్రజల ప్రాథమిక అవసరాలు తీరలేదని చెప్పడం వాస్తవంగా ఉంటుంది. స్థానిక అభివృద్ధి పనులకు కేటాయించిన మొత్తంనుండి మంచినీటి సరఫరా పథకాలకు ఖర్చుచేయాలని వాదించడం పరిస్థితి అనివార్యమని అర్థంచేసుకోలేదనే చెప్పవలసి ఉంటుంది. మంచినీటి సరఫరా సౌకర్యం ఉన్న గ్రామాలు రోడ్లు, స్కూళ్లు, పాఠశాలలు కావాలని కోరుతూ ఉంటాయి. ఇక ఇతర గ్రామాలకు మంచినీటి సౌకర్యం కలుగజేయడం ఎలా సంభవం?

అందుచేత ప్రజల ప్రాథమిక అవసరమైన మంచినీటి సరఫరా పథకాల విషయాన్ని ప్రణాళికా సంఘం సభ్యులు పరిశీలించవలసిన సమయం ఆసన్నమైనది. గ్రామసీమలో మంచినీటిసరఫరా పథకాలకు నిర్దిష్ట మొత్తం కేటాయించాలి" అని మంత్రి ఆ వ్యాసంలో వివరించారు.

ఏయే రాష్ట్రానికి ఏయే సౌకర్యాలు అవసరమో ఆ రాష్ట్ర ప్రభుత్వాలకే తెలుస్తుందని అందుచేత ఆయా రాష్ట్రకార్యక్రమాలను రూపొందించుకునే అవకాశాలు రాష్ట్రప్రభుత్వానికి కలుగజేయాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

కిర్లంపూడి చక్కెరమిల్లు కార్మికుల సత్యాగ్రహం

నిన్నటినుండి పిఠాపురంలో ప్రారంభం

కాకినాడ, ఆగస్టు 11:– లోగడ పనిచేస్తున్న 'సీజనల్' కార్మికులను తప్పించి కొత్తవారిని ఆ యా పనులలో చక్కెరమిల్లు యజమానులు నియమించినందుకు నిరసనగా కిర్లంపూడి చక్కెర మిల్లు కార్మికులు నిన్నటినుంచి సత్యాగ్రహం ప్రారంభించారు.

రోజు కొకరు చొప్పున యీ సత్యాగ్రహంలో ఒకరి తరువాత ఒక కార్మికుడు చేరగలడని తెలుస్తున్నది.

విరంగిపురం మిల్లుకు ఎదురుగా నిన్న ఒక కార్మికుడు కూర్చుని సత్యాగ్రహాన్ని ఉపక్రమించాడు.

కార్మిక తగాయిదాల చట్టంను అనుసరించి చేయబడిన ఒప్పందపు షరతు భగ్నంచేయడం యీ చక్కెరమిల్లు యజమానులకు పరిపాటైపోయిందని పిఠాపురం కార్మికసంఘం ఆరోపించింది.

తాజావార్త

కాకినాడ, ఆగస్టు 11:– రీజినల్ అసిస్టెంటు లేబరుకమిషనర్ కృషివలన, చక్కెర మిల్లుయజమానులు తాత్కాలికంగా క్రొత్తవారిని చేసుకొనే ప్రతిపాదన విరమించి, ఆగస్టు 14 వ తేదిని సంయుక్త సమావేశం, తుదినిర్ణయార్థం జరపటానికి నిర్ణయించినందుకు కార్మికసత్యాగ్రహం విరమించబడిందని 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో నేడు ఆంధ్రప్రదేశ్ చక్కెర కార్మిక ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ ఉప్పమిల్లి నరసింహారావు అన్నట్లు తాజా వార్త అందింది.

సిటీబస్సు, రిక్షాడ్రయివర్ల మధ్య గలాటా

ప్రమాద నివారణకు పోలీసుల అప్రమత్తత

(మన విలేఖరి)

విశాఖపట్నం, ఆగస్టు 11:– ఇక్కడ రిక్షావాళ్ళకు సిటీబస్సువాళ్ళకు మధ్య లేచిన ఒక సంఘటన ఫలితంగా పట్టణప్రజలకు బస్సు సౌకర్యం, రిక్షా సౌకర్యం కూడా లేకుండా పోయింది.

యివాళ 21 బస్సులు రోడ్డుప్రక్కనే నిలిచిపోగా రిజర్వు పోలీసువారు మాత్రం వాటిని యివాళ దీక్షతో కాపలాకాస్తూ, విపరీత ప్రమాదాలకు దారితీయకుండా అప్రమత్తతతో నిఘా వుంటున్నారు.

ఇక రిక్షాలు 100 — 150 వరకూ కాస్త ఖాళీ దొరికిన చోటల్లా నిలిపివేయబడినాయి. ఉభయవర్గ ఆవేశాలు ఉపశమించబడిపోయిన కోసం నాయకుల రాకకోసం దారికెదురు చూస్తున్నారు.

నిన్నరాత్రి ఈరెండువర్గాలకు గొప్ప గలాటా జరుగబోగా సమయోచితంగా పోలీసు ఇన్‌స్పెక్టరు హనుమంతరావు తన సిబ్బందితో ప్రమాదం నివారించినట్లు తెలుస్తున్నది.

మొదట సిటీబస్సు డ్రైవరు ఒకరు నిన్న మధ్యాహ్నం రిక్షాబండి లాగేవాడి ఒకనినికొట్టాడు. తాత్కాలికంగా ఆ రిక్షాడ్రైవరు వెనుకకు తగ్గి తర్వాత తన తోటివారితో అతడు దారికాసివుండి, రాత్రి గం. 8–30 ల ప్రాంతంలో ఆ బస్సును అటకాయించి డ్రయివరును కొట్టినట్లు తెలియవచ్చింది. దీనితో

(మిగతా 7 వ కాలంలో)

అనువాదాల ద్వారా భావసమైక్యతా సాధన

కేంద్రమంత్రి ప్రొఫెసర్ కబీర్ వివరణ

మద్రాసు, ఆగస్టు 11:– అనుభవ, పరిజ్ఞానాల ప్రాతిపదికగా మేధావంతులందరూ ఒకే విధమైన దృక్పథం అలవరచుకోడంద్వారా భారతప్రజలలో భావసమైక్యతను సాధించవచ్చునని కేంద్ర శాస్త్రీయ పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నిన్న ఇక్కడ వక్కాణించారు.

ఒక భారతీయభాషనుండి మరొక భారతీయ భాషలోకి గ్రంథాలు అనువదించడం ఇట్టి భావసమైక్యతా సాధనకు ప్రధానమైన చర్య అని కూడా ఆయన పేర్కొన్నారు.

అమెరికా ప్రచురణల సంఘం దక్షిణ భాషల గ్రంథ ప్రచురణల సంస్థ సంయుక్త ఆధ్వర్యాన "అనువాదరచనలపై గోష్ఠి"కి ప్రొఫెసర్ కబీర్ నిన్న యిక్కడ ప్రారంభోత్సవంజరిపారు. ఈగోష్ఠి మూడు రోజులపాటు జరుగుతుంది.

భారతదేశం భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విభజింపబడినప్పటికీ ఆ ప్రాంతీయ సాహిత్య రచనలద్వారా సువిశాల భారతదేశ ఆదర్శమే సిద్ధించగలదని శ్రీ కబీర్ తమ ప్రారంభోపన్యాసంలో వక్కాణించారు.

క్రీ. పూ. 8 వ శతాబ్దం నాటినుంచి కూడా భారతీయ భాషలనుంచి గ్రంథాలను ఇతరదేశాల వారు అనువదించుకున్నారని అయితే, విదేశ భాషలలోకి భారతీయ గ్రంథాలు చెప్పుకోతగ్గంతగా అనువదించబడలేదని ఆయన వివరించారు.

ఒక భారతీయ భాషనుంచి మరొక భారతీయ భాషలోకి అనువదించబడిన గ్రంథాలు కూడా దాదాపు పూజ్యమేనని, తత్ఫలితంగా జ్ఞానంలో మనం ఒక శతాబ్దకాలం వెనుకబడి ఉన్నామని, ఆయన వివరించారు.

ప్రధానమైన సమస్యల్లా తగినంతమంది అనువాదకులు లేకపోవడమేనని, అనువాదకులకు ఒక విధమైన శిక్షణ యివ్వడానికి ప్రయత్నం జరగాలని ప్రొఫెసర్ కబీర్ సూచించారు.

శాస్త్రవేత్తలు శాస్త్రజ్ఞానంపై వివిధ భారతీయ భాషలలో గ్రంథాలు రచించడం అవసరమని ఆయన సలహా యిచ్చారు.

ఈ సభకు మద్రాసు విద్యామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం అధ్యక్షత వహించారు.

భవనం కూలి ఎనిమిదిమంది దుర్మరణం

బొంబాయిలో దుర్ఘటన

బొంబాయి, ఆగస్టు 11:– సెంట్రల్ బొంబాయిలో నేటి ఉదయం భైకుల్లా ప్రాంతంలోని పెద్దభవనం ఒకటి కూలిపోయి ఎనిమిది మంది చనిపోయినట్లు పోలీసులు ప్రకటించారు. చనిపోయిన వారిలో ఒకస్త్రీ, ముగ్గురు పిల్లలుకూడా ఉన్నారు.

తెల్లవారుజామున 3 గంటలకు ఈ ప్రమాదం సంభవించిందని పోలీసులు అన్నారు. భవనంలో ఒకభాగం కూలిపోయింది.

ప్రమాదవార్త తెలిసిన వెంటనే పోలీసులు హోంగార్డులు, ఫైర్‌బ్రిగేడ్ దళాలవారు అక్కడికిపోయి శిథిలాలమధ్య చిక్కుకుపోయి ఉన్న 15 మందిని బైటికితీశారు. అయితే వారిలో ఏడుగురు ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మధ్యలో చనిపోయారు. పోలీసులు తర్వాత ఒకబాలుని శవాన్ని కూడా బైటికి తీశారు.

నిర్బంధ ఎన్. సి. సి. శిక్షణ పథకం

ఆగస్టు14న హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 11:–నిర్బంధ ఎన్.సి.సి. శిక్షణ పథకానికి ఆగస్టు 14న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్‌లో ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్సులో కవాతు కార్యక్రమం ఏర్పాటుచేస్తారు.

రాష్ట్రంలో మిగిలినచోట్ల ఈ పథకం ఆగస్టు 15న ప్రవేశపెట్టబడుతుంది.

కో-ఆపరేటివ్ బ్యాంకుల డిపాజిట్లకు ఇచ్చిన గ్యారంటీ ఉపసంహారణ

రాష్ట్రప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 11:– ఆంధ్ర స్టేట్ కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ విజయవాడ, హైదరాబాద్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ (హైదరాబాద్) లలో ఫిక్స్‌డ్ డిపాజిట్లకు రాష్ట్రప్రభుత్వం యిచ్చిన గ్యారంటీలను ఉపసంహరించుకున్నది.

1963 మార్చి నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఈ బ్యాంకులలోని ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మాటికి 5 శాతం వడ్డీని గ్యారంటీ ఇచ్చింది. నేడు వెలువడిన ప్రభుత్వ గెజెట్‌లో ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ ఉపసంహరించబడినట్లు ప్రకటించబడింది.

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవడ్డీ రేటును గ్యారంటీ యివ్వడం అభ్యంతరం తెలిపినందున రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలూ, కేంద్ర ప్రభుత్వాలూ, జారీచేసే రుణాలకు 4 శాతం వడ్డీ యిస్తారు.

ఐతే యిదివరకు చేసిన డిపాజిట్లకు మాత్రం ఈ గ్యారంటీ వర్తిస్తుంది.

జంటనగరాలలో ఇస్మాయిలీల ఉత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 11:–మౌలానాహాజరత్‌ఆలీ 49వ వారసుడైన ప్రిన్స్‌కరీం ఆగాఖాన్, ఇస్మాయిలీ తెగ నాయకత్వాన్ని స్వీకరించి ఆరు సంవత్సరాలు అయిన సందర్భంగా జంటనగరాలలోని ఆగాఖాన్ ఇస్మాయిలీకౌన్సిల్ ఆధ్వర్యాన ఇస్మాయిలీ తెగ వారులంతా నిన్న ఉత్సవాలు చేసుకున్నారు.

వందలాది ఇస్మాయిలీలు నిన్న ఉదయం జమాయత్ ఖానావద్ద చేరి ప్రార్థనలు జరిపారు.

ఈ సందర్భంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్, ఇస్మాయిలీలకు ఏర్పాటుచేసిన మొట్ట మొదటి ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.

ఆరోగ్యాభివృద్ధి కేంద్రాలు ఎక్కువగా స్థాపించవలసిన అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. ప్రభుత్వం అలాంటి సంస్థలకు తగిన సహాయం ఇస్తుందన్నారు.

'ఆరోగ్యకేంద్రం' గౌరవ కార్యదర్శి శ్రీ బద్రుద్దీన్ స్వాగతం చెప్పారు.

టిక్కెట్టులేని ప్రయాణీకులకు జరిమానాలు

మంగళగిరి, ఆగస్టు 10:– విజయవాడ గుంటూరుమధ్య టిక్కెట్టు లేకుండా రైళ్ళలో ప్రయాణముచేస్తున్న 18 మందిని రైల్వే పోలీసువారు, (తాడేపల్లి) టిక్కెట్టుకలెక్టర్లు పట్టుకొని మంగళగిరి క్యాంపులోవున్న రైల్వే మేజిస్ట్రేటు శ్రీ ఇ. కోటిరెడ్డి ఎదుట హాజరుపరచగా రు 2–ల నుంచి రు 17–ల వరకు జుల్మానాలు విధించారు. (మ. వి)



దీ జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

G.E.C.

TRADE MARKS GEC AND OSRAM OWNED BY THE GENERAL ELECTRIC COMPANY LIMITED OF ENGLAND. REGISTERED USER–THE GENERAL ELECTRIC COMPANY OF INDIA PRIVATE LIMITED.

GEC,G/454

స్కూలు నిమిత్తం రు. 20 వేలు ఖరీదుచేసే భవనం దానం

(మన విలేఖరి)

కాకినాడ ఆగస్టు 11:– రాజమండ్రిలోని జవకాలువ్య వంశమునకు చెందిన స్వామి కాలువ్యానంద యిక్కడ ఉంటున్న భవనాన్ని స్థానిక మునిసిపాలిటీకి మిడిల్‌స్కూలు ప్రారంభించే నిమిత్తం దానంచేశారు.

ఈ భవనం రు. 20,000 ఖరీదు చేస్తుంది. ఈ స్కూలు పాలకవర్గంలో డాక్టరు బి. వెంకట్రామ సుబ్రహ్మణ్యేశ్వరరావు (స్పెషల్ ఆఫీసరు) వున్నారు.

ఈ స్కూలుకు తగిన భవనం లేక ఇంతవరకు శ్రమపడవలసి వచ్చింది. కానీ, యీ దానం ఆ కొరత తీర్చింది.

ఈ స్కూలుకు స్వామిజీ పేరు పెట్టారు.

నాయుడుపేట సమితి అధ్యక్షునిపై అవిశ్వాసం

తీర్మానం ఆమోదం

గూడూరు, ఆగస్టు 11:– నాయుడుపేట పంచాయతీ సమితి ప్రత్యేక సమావేశాన్ని మొన్న నాయుడుపేటలో గూడూరు ఆర్. డి. ఓ. శ్రీ మొయినుద్దీన్ పిర్జాదా చేశారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం నాయుడు పై వచ్చిన విశ్వాస రాహిత్యతీర్మానం పై సమావేశం ఓటుచేయగా 46 సభ్యులకు 31 మంది తీర్మానానికి అనుకూలంగా వోటువేసినందున విశ్వాసరాహిత్య తీర్మానం నెగ్గింది.

భారత కమ్యూనిస్టుపార్టీ వ్యవహారాలలో చైనీస్ జోక్యం

—శ్రీ డాంగే నిశిత విమర్శ

(మన విలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 11:– భారత కమ్యూనిస్టుపార్టీ వ్యవహారాలలో అనవసరంగా జోక్యం కల్పించుకుంటున్నందుకు, చైనీస్ కమ్యూనిస్టులను మొట్టమొదటిసారిగా నేడు ఇక్కడ భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే విమర్శించారు.

శ్రీ డాంగే మాస్కోనుంచి ఇటీవలనే తిరిగివచ్చారు.

నేడిక్కడ జరిగిన పత్రికావిలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ 'భారతకమ్యూనిస్టుపార్టీని చైనా నిర్బంధిస్తున్నదని' ప్రచారం చేస్తున్నదని, ఇండియాపై చైనా జరిపిన దురాక్రమణను భారత కమ్యూనిస్టుపార్టీ ఖండించినప్పటినుంచి శ్రీ డాంగే మీదా ఆరోపణలు పెట్టి భారతకమ్యూనిస్టులను విమర్శిస్తూ, తెలివి సిద్ధాంతవాదులను, సివిల్ సర్వీసులను పార్టీలను పదవులనుండి తొలగించాలని కోరుతున్నదని శ్రీ డాంగే అన్నారు.

ఇతరవిషయాలలో జోక్యంచేసుకోవడానికి ప్రయత్నించడం ఒకటైతే, అందులో విజయం సాధించడం మరొకటి అని చెప్పుతూ ఖండించుకుభారతకమ్యూనిస్టులు ఉపయోగపడతారని వారు అనుకుంటున్నారేమోననకు తెలియదనీ, జాతీయసమితి తీర్మానాన్ని వ్యతిరేకించే వారిపట్ల తీవ్రంగా పరిగణింపబడగలదని భారతకమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు హెచ్చరిక చేశారు.

రేపు 13 న ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశంలో కేంద్రమంత్రివర్గంనుంచి మితవాదవర్గానికిచెందిన ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, ఆహార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను తొలగించవలసిందని ప్రధానమంత్రిని కమ్యూనిస్టుపార్టీ తీర్మానంతో కోరుతున్నదని, శ్రీ నెహ్రూ వైదొలగాలనే ప్రజాసోషలిస్టుపార్టీ కోరుతున్నదని శ్రీ డాంగే వివరించారు.

ఆహారరంగంలో శ్రీ పాటిల్ అంగీకరించిన అభివృద్ధిని సాధించలేకపోయారని, అలాగే శ్రీ మురార్జీ దేశాయ్ ప్రజావ్యతిరేకపన్నులద్వారా ఆర్థికరంగంలో విఫలులైనారని శ్రీ డాంగే పేర్కొన్నారు.

శ్రీ డాంగే వ్రాతమూలకంగా ఒక ప్రకటనను ఈ విషయంపై పత్రికావిలేఖరులకు పంచిపెట్టారు. తర్వాత ఆయనను 'ప్రావ్దా'లో భారతకమ్యూనిస్టుపార్టీ వ్యవహారాలలో చైనా జోక్యంచేసుకుంటున్నదని ప్రచురింపబడిన వ్యాసంపై విలేఖరులు అనేకప్రశ్నలువేశారు.

ఇటీవల తన మాస్కోపర్యటనను గురించి ప్రశ్నించగా తాను సోవియట్ నాయకులతో వివిధ అంతర్జాతీయ సమస్యలపై చర్చలు జరిపానని శ్రీ డాంగే అన్నారు.

చైనా తిరిగి భారతదేశంపై దాడిజరుపుతుందా అని ప్రశ్నించగా ఆవిషయం తనకు తెలియదన్నారు.

వాయిస్‌ఆఫ్ అమెరికా ఒప్పందంపై విమర్శ

'వాయిస్ ఆఫ్ అమెరికా'తో ఒప్పందం చేసుకోవడం—అమెరికా, బ్రిటిష్‌ప్రభుత్వాలతో సంయుక్త వైమానిక విన్యాసాలు జరుపడానికి ఒప్పందం చేసుకోవడం ఇవన్నీ మితవాద పక్షాలవైపు మొగ్గు చూపడమే కాగలదని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే విలేఖరుల గోష్ఠిలో విమర్శించారు.

భారత అభివృద్ధి నిరోధకులపై 'ప్రావ్దా' నిశితవిమర్శ

మాస్కో, ఆగస్టు 11:– భారతదేశంలోని అభివృద్ధి నిరోధకశక్తులు, ప్రస్తుతం అమలులో వున్న అభ్యుదయకర విధానాలనుండి దేశాన్ని మరల్చడానికి ఇటీవల తమకృషిని తీవ్రతరం చేసినవని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' నిన్న విమర్శించింది. "ఇండియాలో అభివృద్ధి నిరోధకుల ఎత్తుగడలు" అనుశీర్షిక క్రింద 'ప్రావ్దా' పెద్దవ్యాసాన్ని ప్రచురించింది. 'ప్రావ్దా'లో భారతదేశాన్ని విమర్శిస్తూ ఇంత పెద్దవ్యాసాన్ని ప్రకటించడం మిక్కిలి అరుదు.

శ్రీ నెహ్రూ ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థవిధానం, ప్రణాళికాబద్ధ విధానాన్ని 'ప్రావ్దా' బలపరచింది. ఇండియాలో అభివృద్ధి నిరోధకశక్తులు మొదటినుండి తటస్థ విధానానికి వ్యతిరేకమని ప్రజలలో ఈ విధానాలకు బాగా పలుకుబడి వున్నందున ఇటీవల కొన్నిసంవత్సరాలవరకు కూడా అభివృద్ధినిరోధక వర్గాలవారు ఈవిధానాలను విమర్శించుటకుసాహసించ లేకపోయారని 'ప్రావ్దా' వివరించింది.

భారత అభివృద్ధినిరోధక శక్తులకు చైనా ఇండియా సరిహద్దు సంఘర్షణ చక్కని అవకాశాన్ని కలిగించినవని సరిహద్దు సంఘర్షణవల్ల ఏర్పడిన ఉద్రిక్తపరిస్థితిని ఉపయోగించుకొని తమబలాన్ని అభివృద్ధి పరచుకోవచ్చునని అభివృద్ధి నిరోధకశక్తులు ఆశించినవని 'ప్రావ్దా' విమర్శించింది.

కొలంబో ప్రతిపాదనలను ఇంతవరకు చైనా ఆమోదించక పోవడాన్ని భారత అభివృద్ధి నిరోధకులు వినియోగించుకొన్నారని, దేశంలో సైనికబలాన్ని పెంచాలని విస్తృతప్రచారం సాగిస్తున్నారని 'ప్రావ్దా' పేర్కొన్నది.

శ్రీ రాజగోపాలాచారి నాయకత్వాన వున్న స్వతంత్రపార్టీని, చైనీస్ కమ్యూనిస్టుపార్టీ నాయకులను 'ప్రావ్దా' ఒకేసారి విమర్శించడం విచిత్రంగా వుంది. భారతకమ్యూనిస్టుపార్టీలో చీలికలు సృష్టించడానికి చైనాపార్టీ చేస్తున్న ప్రయత్నాలను 'ప్రావ్దా' నిశితంగా ఖండించింది.

కాశ్మీర్‌పై మధ్యవర్తిత్వానికి పశ్చిమదేశాలకొత్తప్రతిపాదనలు

బ్రిటన్, అమెరికా రాయబారులతో అయూబ్‌ఖాన్ చర్చలు

రావల్పిండి, ఆగస్టు 11:– పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ అయూబ్‌ఖాన్ నిన్న బ్రిటిష్ హైకమిషనర్ సర్ మారిస్‌జేమ్స్‌తో చర్చలు జరిపారు.

దీనికిముందు మూడురోజులక్రితం క్వెటాలో ఆయన అమెరికన్‌రాయబారి శ్రీ మెక్‌నాటీతో 70 నిమిషాలసేపు సంభాషణలు జరిపారు.

ఈ సమావేశానికి ప్రత్యేక కారణం ఏమీలేదని అమెరికారాయబారి ప్రకటించినప్పటికీ, కాశ్మీర్‌పై మధ్యవర్తిత్వానికి సంబంధించి పశ్చిమ రాజ్యాలు ఇటీవల కొత్తగా చేసిన ప్రతిపాదనలను గురించి వారిరువురు చర్చించి ఉంటారని అభిజ్ఞవర్గాలవారు అనుకుంటున్నారు.

బ్రిటిష్ హైకమిషనర్ సర్‌మారిస్‌జేమ్స్ మూడురోజుల క్రిందట కరాచీలో పాకిస్తాన్ విదేశాంగ శాఖకార్యదర్శిని కలిసికొని సంభాషణలు జరిపారు.

ఇది ఇలా ఉండగా పాకిస్తాన్ మంత్రివర్గం నిన్న సాయంత్రం అత్యవసరంగా సమావేశమై అర్థరాత్రివరకు చర్చలు సాగించింది. ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

విశ్రాంతి నిమిత్తమై మూడురోజులక్రితం రావల్పిండినుంచి స్వగ్రామానికి వెళ్ళిన విదేశాంగమంత్రి శ్రీ భుట్టో ఆకస్మికంగా రాజధానికి తిరిగి రావడంవల్లను, కరాచీనుంచి విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి మరి ఇద్దరు అధికారులుకూడా రాజధానికిచేరుకొనడంవల్లను ఈ సమావేశానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

బొంబాయిలో బస్సులు, విమానాల రాకపోకలకు అంతరాయం

భారీ వర్షాలవల్ల

న్యూఢిల్లీ, ఆగస్టు 11:– బొంబాయి పట్టణంలోను, పరిసర ప్రాంతాలలోను కుండపోతగా వర్షం కురిసిన కారణంగా బస్సులు, విమానాలు, నౌకల రాకపోకలకు నేటి ఉదయం తీరని అవరోధాలు ఏర్పడ్డాయి. గగనంలో మబ్బులు క్రమ్మి వాతావరణం మసక మసకగా ఉన్నందువల్ల శాంటాక్రజ్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలు షెడ్యూలు ప్రకారం సకాలంలో జరుగలేదు. బొంబాయి నుంచి ఢిల్లీకి వెళ్లే బోయింగ్ విమానాన్ని నిన్న నిలిపివేశారు. నేటి ఉదయం అది ప్రయాణం కొనసాగించింది. బొంబాయికి వచ్చేవి, అక్కడనుంచి వెళ్ళే విమానాలు దాదాపు గంట ఆలస్యంగా నేడు బైల్దేరాయి.

పశ్చిమకోస్తా అంతటా తుఫాను ప్రమాదాన్ని గూర్చి రేవులలోని నౌకల నిర్వాహకులకు నిన్న తిరిగి హెచ్చరికలు చెయ్యబడ్డాయి.

కుటుంబ నియంత్రణ వైద్యశాలలు

తాలూకాస్థాయిలోకూడా నెలకొల్పాలని సూచన

హైదరాబాద్, ఆగస్టు 11:– కుటుంబనియంత్రణ వైద్యశాలలు తాలూకా స్థాయిలో కూడా నెలకొల్పవలసిన అవసరమున్నదని రాష్ట్ర కుటుంబనియంత్రణ సంఘంఅధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతాగుప్త నిజామాబాద్ జిల్లా సమావేశంలో బుధవారం ప్రసంగిస్తూ వక్కాణించారు.

గ్రామీణప్రాంతాలలో ప్రచారకార్యక్రమాన్ని సంఘంకార్యకర్తలు, స్వచ్ఛందసంస్థలు పూనుకోవాలని ఆమె సూచించారు.

నల్గొండజిల్లాలో పరిశ్రమ స్థాపనకై విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 11:– నల్గొండ జిల్లాలో ఒక పరిశ్రమను ప్రభుత్వ రంగంలో స్థాపించడానికి గల అవకాశాలను పరిశీలించవలసిందిగా శ్రీ ... రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆర్. టి. సి. పనివారల యూనియన్ కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 11:– కమ్యూనిస్టులు ఆగస్టు నెల జీతాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేసినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పోరేషను పనివారు నిర్బంధ పొదుపు పథకంలో చేరినందుకు ఏ.పి.ఆర్.టి.సి. సిబ్బంది, పనివారల యూనియన్ (ఇన్‌టక్) కార్యదర్శి శ్రీ కె. రామస్వామి అభినందనలు తెలియజేస్తూ ఒక ప్రకటన చేశారు.

ముషీరాబాదులోని సెంట్రల్ వర్కుషాపు పనివారలలో నూటికి 80 మంది స్టోర్సు సెక్షన్ లోనూ, ఆఫీసులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులలో అందరూ ఆగస్టు జీతాలు రోజువారీ జీతాలు తీసుకున్నారని శ్రీ రామస్వామి ప్రకటించారు.

మహబూబ్‌నగర్‌లో ఎస్.టి.ఓ.ల గృహనిర్మాణ ప్రయత్నాలు

హైదరాబాద్, ఆగస్టు 11:– మహబూబ్ నగర్‌లో 'ఎస్. టి. ఓ. ల హోం' నిర్మాణానికి సబ్‌ట్రెజరీ ఆఫీసర్లు రు. 2 వేలు విరాళంగా ఇచ్చారు. జిల్లా కలెక్టరు శ్రీ జి. చిన్నారెడ్డి రు. 3,300–80 లు మంజూరు చేశారు.

పారిశ్రామికాభివృద్ధిలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాల ప్రాముఖ్యం

రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 11:– దేశ పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ ప్రయివేటురంగాలు రెండూ ఒకేవిధంగా పెంపొందాలని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నిన్న ఇక్కడ వక్కాణించారు.

హోటల్ బృందావన్‌లో "మిర్రర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" పారిశ్రామిక సంచికకు మంత్రి ఆవిష్కరణ మహోత్సవం జరిపారు. రాష్ట్ర ప్రణాళికాభివృద్ధి పరిశీలనపై వెలువడే త్రైమాస పత్రిక ఈ ప్రత్యేక సంచికను ప్రచురించింది.

రాష్ట్రంలోని అన్ని ఆధారాలను సక్రమరీతిలో వినియోగించాలని, అప్పుడే పారిశ్రామికరంగంలో వాంఛించిన ఫలితాలు చేకూరగలవని మంత్రి తెలియజేశారు.

"గ్రామ పెద్దపరిశ్రమలపై ఆధారపడడం మంచిదికాదు. కుటీరపరిశ్రమలను కూడా అభివృద్ధిచేయాలి. అప్పుడే గ్రామసీమ భాగ్యవంతం కాగలదు. ప్రణాళికా పథకాలు ఎలా అమలుపరుస్తున్నది, వాటి అమలువలన ఏయే ఫలితం లభించినదీ సమీక్షించడం అవసరం. ఏ అభివృద్ధికైనాసరే సమీక్ష అవసరం. ఈ పత్రిక ఆ ప్రయోజనాన్ని సాధిస్తున్నది. విద్యావంతులకు ఈ సమీక్షలు అవసరం. ఆయా విషయాలను ఈ పత్రికలో చదువుకుని చదువురాని వారికి ఆవిషయాలను వారుతెలియజేయాలి. స్వాతంత్ర్యం సిద్ధించి పదహారుసంవత్సరాలైనప్పటికీ ఇంకా గ్రామసీమలలో నిరక్షరాస్యత ఉండడం విచారకరం.

రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి కావాలనే విషయాన్ని గ్రహించి పరిశ్రమల సత్వరాభివృద్ధికి గట్టికృషిచేయాలనుకున్నాము. కొద్దిసంవత్సరాలలో మన పరిశ్రమలకు సరిపోయే విద్యుచ్ఛక్తిని సమకూర్చుకోగలం. అప్పుడు మనం నిరుద్యోగ సమస్యను సాధించగలం. ఇతర రాష్ట్రాలవలె పారిశ్రామికంగా మనరాష్ట్రం అభివృద్ధికాగలదు. డాక్టర్‌ధర్మతేజవంటి ప్రముఖపారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వస్తున్నారు" అని మంత్రి వివరించారు.

ఈ సమావేశానికి డాక్టర్ జయంతి ధర్మతేజ అధ్యక్షత వహించారు. బొగ్గు, ఇనుము, సున్నపురాయి ఇనుము ఖనిజం మొదలగు ముడిపదార్థాలు రాష్ట్రంలో విరివిగా కలవని, వాటిని ఉపయోగిస్తే రాష్ట్రం త్వరగా పారిశ్రామిక రంగంలో అభివృద్ధి కాగలదనీ, భాగ్యవంతులు తమడబ్బును పరిశ్రమలలో పెట్టుబడి పెట్టాలనీ, విదేశాలలో వలె కార్పొరేట్ వ్యవస్థలను నెలకొల్పడానికి ప్రయత్నించాలనీ డాక్టర్ సూచించారు.

రెవిన్యూమంత్రి, డాక్టర్ ధర్మతేజ కోరుపురూ ఈ పత్రిక ప్రతివారం వెలువడాలని సూచించారు. అప్పుడు ఎక్కువగా ఉపయోగపడగలదని చెప్పారు.

శ్రీ పంచాయతీ ... స్వాగతం చెప్పారు. శ్రీ జి. రామకృష్ణ వేదిక సమర్పించారు. శ్రీ ఎం. ఎ. ఖాన్ మొయిన్ అభినందనలు తెలిపారు.

శ్రీ అశోక్‌సేన్‌పై చర్యకు పశ్చిమ బెంగాల్ శాసనసభ్యుల విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 11:– పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీపైన ఆ కమిటీ అధ్యక్షుడు శ్రీ అతుల్యఘోష్‌పైనా 'బసుమతి' బెంగాలీ దినపత్రికలో నిరాధారాలైన వ్యాసాలు వ్రాసినందుకు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్ పై తగిన చర్య తీసుకోమని కోరుతూ, పశ్చిమ బెంగాల్ శాసనసభ కాంగ్రెసు సభ్యులు ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

బర్మా ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలికి కొత్త అధ్యక్షుడు

రంగూన్, ఆగస్టు 11. ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి కార్యవర్గం శ్రీ థాకిన్ చౌంగ్ గాలేను ప్రెసిడెంటుగా ఎన్నుకున్నది. ఇదివరకు ఈపదవిని ప్రెసిడెంటుగా వున్న ఉ–బాస్వే మిలిటరీ ప్రభుత్వం బుధవారంనాడు వైస్ ప్రెసిడెంట్ ఉ–క్యావైన్ మరి పదిమంది నాయకులతో నిర్బంధంలోకి తీసుకున్నది.

పార్టీ కార్యక్రమాన్ని ప్రజాస్వామ్య విధానం పాటించుటకు తోడ్పడి కొనసాగించడానికి కార్యవర్గం తీర్మానించింది.

చౌక డిపోలస్థాపనకు ప్రభుత్వంఇచ్చినహామీ

అమలు జరుపుటకు వ్యవధి యివ్వాలని శ్రీ డాంగే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 11:– దేశంలో జీవనవ్యయ ప్రమాణాన్ని తగ్గించడానికై ఫ్యాక్టరీలలో చౌకడిపోలను నెలకొల్పగలమని పరిశ్రమ యజమానులు, ప్రభుత్వం యిచ్చిన హామీ అమలు జరుపడానికి తగిన వ్యవధి యివ్వాలని సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయేకు వ్రాసిన లేఖలో శ్రీ డాంగే సూచించారు.

ప్రభుత్వం తన హామీని అమలు జరుపుటలో విఫలమైనచో సమ్మెను ప్రారంభించవచ్చునని, అంతవరకు వేచియుండటం మంచిదని శ్రీ డాంగే ఆ లేఖలో సూచించారు.

300 మందికి పైగా కార్మికులు ఉన్న ప్రతి పరిశ్రమలోనూ చౌకడిపోలు ఏర్పాటు చెయ్యాలని త్రైపాక్షిక సంఘం చేసిన సూచనను ప్రస్తావించి ఈ సూచనను అమలు జరిపే పక్షంలో దేశంలో ధరలు తగ్గగలవని శ్రీ డాంగే తన లేఖలో వివరించారు. శ్రీ డాంగే తన లేఖలో దేశవ్యాప్తంగా అధికధరలకు నిర్బంధ పొదుపు పథకానికి వ్యతిరేకంగా ఆందోళనను ప్రస్తావించారు.

శ్రీనగర్, ఆగస్టు 11:– భారత సర్వసేనాని జెనరల్ జె. యన్. చౌధురి నిన్న ఇక్కడకు వచ్చారు. ఆయనకు విమానాశ్రయంవద్ద కోర్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ తదితర సైనికోద్యోగులు స్వాగతంచెప్పారు.

మలేసియాపట్ల బోర్నియోప్రజల వైఖరి

తెలుసుకునేందుకు సమితికి బ్రిటన్ అనుమతి

లండన్, ఆగస్టు 11:– "మలేసియా సమాఖ్య"ఏర్పాటుపై బ్రిటిష్‌ఉత్తరబోర్నియో సారావాక్ ప్రజలఅభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ఐక్యరాజ్య సమితికి సౌకర్యాలు కలుగజేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించినట్లు కామన్వెల్తు సంబంధాల కార్యాలయం ప్రకటించింది.

విశాఖరేవులో త్రిశూల్, తల్వార్ యుద్ధనౌకల ప్రదర్శన

విశాఖపట్నం, ఆగస్టు 9:– జలాంతర్గామి విధ్వంసక నౌకలు, 'త్రిశూల్', 'తల్వార్' అనేవి యిక్కడిరేవులో వున్నాయి. వీటిని స్కూలు, కాలేజీ విద్యార్థులు, విద్యార్థినులు విరివిగా దర్శిస్తున్నారు.

ఈ రెండు నౌకలు భారత నౌకాదళానివి. జలాంతర్గాములను విధ్వంసంచేసే ఆధునాతన ఆయుధాలు యీ నౌకలలో అమర్చబడివున్నాయి.

ఇక్కడనుంచి యీ నౌకలు కలకత్తా వెడతాయి.

రాష్ట్రనర్సులసంఘం తీర్మానం

హైదరాబాద్, ఆగస్టు 11:– రాష్ట్ర నర్సుల సంఘం కేంద్ర కమిటీ నిన్న ఇక్కడ సమావేశమై సెక్యూరిటీ నిబంధనను రద్దుచేస్తూ ఉత్తర్వులను జారీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాఖ డైరెక్టరును అభినందిస్తూ, ఒకతీర్మానం ఆమోదించింది.

స్థానిక బ్రాంచి నిధులకై షెటం ప్రదర్శనము ఒకదానిని ఏర్పాటు చేయాలనికూడా కార్యవర్గం తీర్మానించింది.

రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ అసిస్టెంటు డైరెక్టరు (నర్సింగ్) కుమారి ఇ. డి. సెక్వర్ న్యూజిలాండ్ పర్యటనకు వెడుతున్న సందర్భంగా రాష్ట్ర నర్సులసంఘం నిన్న ఘనంగా వీడ్కోలు ఇచ్చింది.

అంబర్ చరఖా పట్ల ఖైదీల శ్రద్ధ

హైదరాబాద్, ఆగస్టు 11:– అంబర్ చరఖాపట్ల జెయిళ్లలో ఖైదీలు ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నారని, నూలు వడికి రోజుకు రూపాయవరకు ప్రతిఖైదీ సంపాదించుకొనగలడని చెంచల్‌గూడా సెంట్రల్ జెయిలులో అంబర్ పరిశ్రమాలయానికి నిన్న శ్రీ వి. ఎల్. మెహతా ప్రారంభోత్సవంచేస్తూ తెలియజేశారు. రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమలబోర్డు ఆధ్వర్యంలో ఇది ఏర్పడింది.

అక్టోబరు 15వ తేదీనుంచి ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 11:–ఎస్. ఎస్. ఎల్.సి. పరీక్షలు 1963 అక్టోబరు 21తేదీకి బదులు అక్టోబరు 15వ తేదీ మంగళవారం ప్రారంభమవుతాయని ప్రభుత్వ పరీక్షల కమిషనర్ ప్రకటిస్తున్నారు.

[4 వ కాలం తరువాయి]

మొత్తం బస్సులన్నీ రిక్షాలతో సాటు నిలిచిపోయాయి.

ఇరువర్గాల మధ్యసామరస్యసాధనకు అధికారులు యత్నిస్తున్నారు.

రిక్షావాళ్ళకుబస్సులవాళ్ళకుమధ్య యిట్టి గలాటా జరుగుతూ వుండటం యిక్కడ కొత్త కాదు.

బ్యాంకు మేనేజరుకు సన్మానం

కాకినాడ, ఆగస్టు 11:– స్థానిక సూర్యకళామందిరంలో బరోడా బాంకు (మద్రాసు) రీజనల్ మేనేజరు శ్రీ జి.వి.దేశపాండేకు ఘనంగా సన్మానం జరిగింది. స్థానికంగానూ సామర్లకోటలోను వున్న ప్రసిద్ధవర్తకసంస్థలు బ్యాంకులవారు పురప్రముఖులు యీసన్మాన సభకు హాజరయ్యారు.

వీడ్కోలు

మోటారువెహికల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. యస్.శేఖరు ఏలూరు బదిలీఅయిన సందర్భంలో ఆయనను శ్రీ భమిడిపాటి సత్యనారాయణ మూర్తి తమగృహంలో సన్మానించారు. ఈసందర్భములో జరిగినసభకు శ్రీ సుందరరావు (ఆర్.టి.ఓ.) అధ్యక్షతవహించారు.

శ్వేత జాతీయులపై నీగ్రో బాలిక హత్యానేరం

న్యూయార్క్, ఆగస్టు 11:– జాతి విభజన విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళన సందర్భంగా తుపాకి కాల్చి 14 సంవత్సరాల నీగ్రో బాలికను హత్య చేశారని, ఇరువురు శ్వేతజాతీయులపై హత్యానేరం మోపబడింది.

అంతకు ముందు నీగ్రోలతో ఘర్షణ జరిగినదని, ఈ ఇరువురు తిరిగివచ్చి తుపాకి కాల్చారని, పోలీసులు చెప్పారు.

డెట్రాయిట్‌లో నీగ్రో నాయకుడు జేమ్సు డెలరియో పోలీసులకు తన యింటిముందు మండుతున్న 'క్రాసు'ను పెట్టారని ఫిర్యాదు చేశాడు.

'ప్రతిజ్ఞాభేరి' రాష్ట్రపతికిఅంకితం

హైదరాబాద్, ఆగస్టు 11:– కవిశేఖర జోషువ కవితను తెలుగులో వ్రాసిన 'ప్రతిజ్ఞాభేరి' అనే గ్రంథాన్ని ఇటీవల రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌కు అంకితం ఇచ్చారు.

దొంగకు నాలుగునెలలు కఠినశిక్ష

విజయవాడ, ఆగస్టు 11:– చేతి గడియారం దొంగిలించిన నేరంపై హరిజను (20) డనువానికి జుడిషియల్ సెకండుక్లాసు మేజిస్ట్రేటు నాలుగు నెలలు కఠినశిక్ష విధించారు.

హరిజనుడు పోలీసులకు దొరకగా అరెస్టుచేశారు. ఈ అరెస్టు వలన అతనివద్ద యిదివరలో జరిపిన దొంగతనాలకు సంబంధించిన రు. 3000 ల విలువ గల వస్తువులు దొరికాయి.

శ్రీ శోభకృతునామసంవత్సరం

శ్రావణ బహుళ అష్టమి

(శ్రీకృష్ణ జన్మాష్టమి)

1963 ఆగస్టు 12, సోమవారం

బహుళ అష్టమి రా. 12–00 వరకు

భరణి ఉ. 3–51 వరకు

వర్జ్యం రా.–1 మొదలు 4–30 వరకు

విజయవాడలో ఆదివారంనాడు క్షేత్రయ్య వార్షికోత్సవాలకు శ్రీ విస్సా అప్పారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, వార్ల వెంకటేశ్వరరావు కూడా ఈ చిత్రంలో వున్నారు.

సంగీత, సాహిత్య, అభినయాలు సంతరించుకున్న క్షేత్రయ్య పదరచనా విశిష్టత

త్రిశత వర్ధంత్యుత్సవాల సందర్భంగా విజయవాడ సభలో విద్వత్కవుల జోహార్లు

విజయవాడ, ఆగస్టు 11:—

ప్రసిద్ధ వాగ్గేయకారుడు, పదకర్తలలో అగ్రగణ్యుడు అయిన క్షేత్రయ్య ఆంధ్రుడు కావడం ఆంధ్రులందరికి గర్వకారణమని, మువ్వగోపాలదేవుని భక్తాగ్రగణ్యుడు, మహనీయుడు అగు క్షేత్రజ్ఞుని త్రిశత వార్షిక వర్ధంత్యుత్సవాలు ఆంధ్రదేశమంతటా అమితోత్సాహంతో వారంరోజులపాటు జరుపుకోడానికి ఏర్పాట్లు కావించబడడం ఎంతైనా సంతోషదాయకమని నేటి సాయంత్రం ఇక్కడ క్షేత్రయ్య సారస్వత సమావేశానికి అధ్యక్షతవహిస్తూ శ్రీ విస్సా అప్పారావు వక్కాణించారు.

క్షేత్రయ్య పదములు నాట్యానుకూలత గలవి పేర్కొంటూ శ్రీ విస్సా అప్పారావు క్షేత్రయ్యకు పూర్వంకాని, అతర్వాతకాని నాట్యానికి సంపూర్ణంగా అనుకూలించే రచనలు లేవన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

క్షేత్రజ్ఞుని త్రిశతవార్షిక వర్ధంత్యుత్సవాల సందర్భంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పక్షాన నేటి సాయంత్రం ఇక్కడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో ఈసభ ఏర్పాటు చేయబడింది.

పలువురు ప్రసిద్ధ పండితులు, విద్వాంసులు, విమర్శకులు, వక్తలుగా పాల్గొన్న ఈ సభకు క్షేత్రయ్య పదములకై ప్రత్యేకంగా పరిశ్రమించిన ప్రసిద్ధులు శ్రీ విస్సా అప్పారావు అధ్యక్షత వహించారు.

ఆయన తమ ప్రసంగంలో క్షేత్రయ్య పదములు ఎలా నాట్యానుకూలత కలవో చర్చిస్తూ నాట్య ప్రకాశాన్ని గురించి విపులంగా వివరించారు.

శృంగార రసానుభూతిని కలిగించే రచనలు, పద్యాత్మకములు, గేయాత్మకములు అని రెండు విధాలని చెప్పారు. గాథా సప్తశతి, అమరుకము వంటి కావ్యాలకంటె, అష్టపదులు, పదములు అనే సంగీత రచనలు అభినయానుకూలంగా ఉండి మిక్కిలి ఆనందాన్ని కలిగించగలవని, ఇట్టి సంగీత రచనలలో మొదటిది జయదేవ మహాకవి అష్టపదులలో రచించిన గీత గోవింద కావ్యమని, అందుచాలవరకు విప్రలంభశృంగారం వర్ణింపబడినదని, అయితే అది అలౌకికము, మధుర భక్తిపూరితము అయిన శృంగారమని ఆయన విపులీకరించారు.

"తరవాత 15వ శతాబ్దిలో సంకీర్తనా పితామహుడైన తాళ్ళపాక అన్నమాచార్యులు తెలుగు భాషలో శృంగార సంకీర్తనలు, పదములు వేలకొలది రచించారు. తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి శృంగార పదాలు ఇవే. ఇవి శ్రీ వెంకటేశ్వరస్వామికి అంకితములై అలౌకిక మధుర భావలతో నిండి ఉంటాయి" అని ఉద్ఘాటించారు. శ్రీ విస్సాఅప్పారావు, అన్నమయ్య శృంగార పదరచన ఎట్లుండవలెనో నిర్ణయం చేశారని, బాగా పరిశీలించినట్లయితే ఆయన పదాలు అభినయయోగ్యములై ఉంటాయని తెలియజేశారు. అయితే ఈ పదాలు ఏలపాడాలో ఈనాడు అంతగా తెలియడంలేదని, ఇది గొప్పలోటు అని, ఏమైనా కొన్ని పదాలను ఏరి, వాటిని స్వరపరిచి ప్రచారంలోకి తేవలసిన అగత్యంకలదని ఆయన నొక్కివక్కాణించారు.

అన్నమాచార్యులు అనంతరం 150 ఏండ్లకు పదకవితా చక్రవర్తి క్షేత్రయ్య శృంగార రసభరితములైన పదాలను పెక్కింటిని రచించారని, దివ్యమైన, అలౌకికమయిన శృంగారాన్ని ఆయన ఈలోకానికి తీసుకునివచ్చారని చెప్పారు. జనసామాన్యానికి అనుభవంలోగలశృంగారమంతా ఈపదములలో వర్ణితమై తేటతెలుగులో, వాడుకభాషలో, లలితంగా రచింపబడడంవల్ల ఈపదములు బహుళ వ్యాప్తికాంచినవని తెలియజేశారు.

ఈ పదములు చాలవరకు త్రిపుట, చాపుతాళములలో రచించబడడంవల్ల నృత్యానికి, అభినయానికి అత్యంత అనుకూలములై శోభిల్లుతున్నవి, స్త్రీ స్వభావమందలి సౌకుమార్యాన్ని, వైవిధ్యాన్ని ఇంత సొంపుగా చిత్రింపబడిన రచనలు మరెక్కడా లేవని, వివిధ పాత్రల మనోవృత్తులు, హావభావములు ఎంతో సహజంగా ఒక్కొక్క అవస్థలో, ఒక్కొక్క సన్నివేశంలో జీవచైతన్యంతో తొణికిసలాడేటట్లు కళ్ళ ఎదుట ప్రత్యక్షమగునట్లు ఈ పదములు చిత్రించబడినవని శ్రీ అప్పారావు వివరించారు. 'వాక్యం రసమయం కావ్యం' —అను న్యాయాన్నిబట్టి క్షేత్రయ్య పదములన్నీ ఖండకావ్యములే అని చెప్పవచ్చునని ఆయన అన్నారు. క్షేత్రయ్య సంగీతవేత్త, నాట్యవేత్త, అనుభవజ్ఞుడు మహాకవి కావడంవల్లనే ఇట్టి రచనలు చేయగలిగినారని తెలియజేశారు. ఈ పదాలను ఆయన తానేపాడి, ఆడి, అభినయించి వానిలోని రసానందాన్ని సహృదయులైన సభ్యులకు అందించి విజయరాఘవుని కొలువుకూటాన్ని సమ్మోహితం చేయగలిగినారని అలా అన్నారు. అనాటినుండే అభినయకళ నూతనాధ్యాయం ప్రారంభమైందని పేర్కొన్నారు.

అయితే సాహిత్య, సంగీత, నాట్య, అలంకార శాస్త్రాలలో అసమానమైన గొప్పతనం కల క్షేత్రయ్య పదములలో క్రమేణాక్షీణదశ ఏందుకు వచ్చిందో, వాటి ప్రచారం ఏల కొరవడిందో విజ్ఞులు విమర్శించి తెలుసుకోడం ఎంతైనా నేడు అవసరమని ఆయన సూచించారు.

సాహిత్య అకాడమీ, ఆకాశవాణి క్షేత్రయ్య ఉత్సవాలు జరపడం ఎంతైనా సంతోష దాయకమని అన్నారు.

జయంతికాదు వర్ధంతి

ఇపుడు మనం జరుపుకొంటున్నవి క్షేత్రయ్య వర్ధంత్యుత్సవాలు కాని జయంత్యుత్సవాలు కావని క్షేత్రయ్య దివంగతులై ఇప్పటికి 300 సంవత్సరాలు అయిందని శ్రీ అప్పారావుగారు విస్పష్టం చేశారు. అలాగే మువ్వలోని స్వామి గోపాలదేవుడు కాని వేణుగోపాలస్వామి కాదని ఆయన తెలియ జేశారు.

సభా ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ తరపున శ్రీ వార్ల వెంకటేశ్వరరావు వక్తలకు, సభికులకు స్వాగతం ఇచ్చారు.

దక్షిణాది భాషలను, సంస్కృతిని, సమైక్య పరిచేది శాస్త్రీయ కర్ణాటక సంగీతమని, అది ఎక్కువగా తమిళనాడులో ఉండిపోయిందని ఆయన తెలియజేశారు. అన్నమయ్య రచనలలో సాహిత్య విలువలు హెచ్చుఅని, అలాగే త్యాగయ్య కీర్తనలలో సంగీత విలువలు హెచ్చుగా ఉంటాయని, అయితే క్షేత్రయ్య పదములలో సంగీత, సాహిత్యాలు సమపాళంలో సమ్మిళితమై గోచరిస్తవని శ్రీ వెంకటేశ్వరరావు వక్కాణించారు.

క్షేత్రయ్య—తెలుగు పదకవిత్వం

పండితులు, సుప్రసిద్ధ విమర్శకులు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ ప్రసంగిస్తూ క్షేత్రయ్య పదకవిత్వాన్ని గురించి, పదకవిత్వానికి గల అంగములను గురించి వాటి విశుద్ధ స్వరూపములను గురించి వివరించారు. తెలుగు పద కర్తలలో అన్నమాచార్యుడు, క్షేత్రయ్య సుప్రసిద్ధులని ఆయన పేర్కొన్నారు.

పదము అనే శబ్దాన్ని గురించి, దాని వ్యుత్పత్తి అర్థాలను గురించి శ్రీ శర్మ విపులీకరించారు. రాగ, తాళబద్ధమై, భక్తి లేక శృంగార రసభరితమైనది పదమని తిలవడం ఇటీవల సంప్రదాయమైందని ఆయన అన్నారు. రాగ తాళములను రెంటినీ కలిపి రమణీయమొనర్చుటే పదముల లక్ష్యమని ఆయన వక్కాణించారు.

"పల్లవి, అనుపల్లవి, చరణం— వీటి ఉత్తరోత్తర క్రమంలో పదంలోని పాదాలు నిర్మించుకోడం జరుగుతుంది. కవితా దృష్టితో చూస్తే పదరచన చాలా చిక్కుగా కనుపిస్తుంది. పదరచనలో తాళనియమం స్ఫుటంగా చూపవలసి ఉంటుంది. తరవాత గణవిభజన, మాత్రలను ఎక్కడ విరచవలసినది కష్టంగా ఉంటుంది. రాగ తాళముల బిగువును పాటించవలసి ఉంటుంది.

నాద, కాలములు రెండూ పదకవితకు ప్రాణం. పద్యకవితను, పదకవితను ఒకే దృష్టితో చూడరాదు. పద్యకవిత ఒక పెద్ద అడవి వంటిది. పదకవిత ఒక చక్కని తోటవంటిది" అని శ్రీ అనంత కృష్ణశర్మ వివరించారు.

ద్విపద, రగడ, అక్కర, మొదలగునవి పదముల పరిణామమేనని పద కవితలో పెద్దచిక్కులుకలదు కనుకనే దానివలయం పరిమితమని ఆయన తెలియజేశారు.

రాగానికి సంకేతం లేదని, అర్థంలేని ఒకా వొకా అనుభవాన్ని ప్రసాదించే విచిత్ర విషయమే రాగమని ఆయన అన్నారు. సాధారణమైన మాటలే పదకవితలో రాగతాళములతోటి బంధించేటప్పటికి వాటికి ఎక్కడలేని విశిష్టత సిద్ధిస్తుందని శ్రీ శర్మ వాక్రుచ్చారు.

పదముల సంగీత సాహిత్య స్వరూపాలను శ్రీ శర్మ సోదాహరణముగా వివరించారు. ప్రాచీన కాలంనుండి పదరచన ఎట్లు వివిధదశలలో వ్యాప్తిచెందుతూ వచ్చినదీ చారిత్రకాంశాలతో ఆయన తెలియజేశారు. తెలుగు పదకర్తలు పదకవితలో ఎలా పరిశ్రమించింది తెలియజేశారు. పద స్వరూపాన్ని నిర్ణయించేది ప్రధానంగా తాళమేనని ఆయన పేర్కొన్నారు.

18వ శతాబ్దంలో స్వతంత్ర గానకళా రీతులు ఉద్భవించాయని, క్షేత్రయ్యకు పదకవితలో అన్నమయ్య వరవడి అని సాహిత్య ప్రధానంగానే క్షేత్రయ్య పదరచనసాగించారని, అయితే గాయకులు వాటిని పాడి అందరి సంగీతరమ్యతను అభిమానించారని శ్రీ శర్మ వివరించారు.

క్షేత్రయ్య పదములను కొన్నిటిని శ్రీ అనంత కృష్ణశర్మ పాడి, వాటి విశిష్టతను వ్యక్తపరిచారు.

క్షేత్రయ్య—సంగీతం అనువిషయంపై శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు ప్రసంగిస్తూ పదకవితలోని సంగీత సంప్రదాయాలను గురించి తెలియజేశారు. తెలుగులో పదకవిత ఎలా వ్యాప్తి కాంచినదీ వివరించారు.

కొన్ని పదాలను శ్రీ రజనీకాంతరావు సంప్రదాయ సిద్ధంగా పాడి వినిపిస్తూ, అవి నృత్యానికి అనుకూలంగా ఉండడమే కాక వాటిలోని సంగీత విశిష్టతను వ్యక్త పరిచారు.

క్షేత్రయ్య శృంగారం

క్షేత్రయ్య —శృంగారం అనువిషయంపై శ్రీ దివాకర్ల వెంకటావధాని సుదీర్ఘమైన ప్రసంగం చేశారు.

క్షేత్రయ్య పదములు సంగీత, సాహిత్య, అభినయముల మేళవింపుఅని, కనుక దృశ్య కావ్యములుగా అవి మన్ననలు పొందినవని, అందువల్లనే పదవాఙ్మయంలో వాటికి విశిష్టత చేకూరిందని శ్రీ వేంకటావధాని వక్కాణించారు.

తంజావూరు నాయకరాజుల కాలంలో శృంగార రసప్రధానములైన కావ్యములు, ప్రబంధాలు ఎట్లు విశేషంగా రచింపబడినదీ ఆయన వివరించి చెప్పారు. క్షేత్రయ్య పదాలు శృంగార రసప్రధానములని, నాయికానాయకుల విరహ వేదనను పెక్కుచోట్ల ఆయన పదాలలో ఎంతో రమణీయంగా పాదిగారని అన్నారు. సంభోగ, విప్రలంభాదులలో గల శృంగార భేదాలన్నీ క్షేత్రయ్య పదాలలో గోచరిస్తాయని తెలియజేశారు. శృంగారంతోపాటు మధురభక్తిగల పట్టాలు కూడా అనేకం క్షేత్రయ్యలో కలవని శ్రీ అవధాని సోదాహరణలతో పేర్కొన్నారు.

ఈ సందర్భంలో క్షేత్రయ్య పదాల ద్వితీయ ముద్రణలను కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ఆవిష్కరించారు.

వక్తలకు ప్రతి ఒక్కరికి రు. 116—చొప్పున సాహిత్య అకాడమీ తరపున ఉపాధ్యక్షులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ బహూకరించి సన్మానించారు.

అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ఆహ్వానితులకు, సభికులకు కృతజ్ఞతా వందనాలు, సమర్పించారు

శ్రీమతి అన్నాబత్తుల వెంకటరత్నం (ముమ్మిడివరం) క్షేత్రయ్య పదాలను పాడి అభినయించి చూపడంతో సభముగిసింది.

రాష్ట్రానికి సంజీవరెడ్డి నాయకత్వం అవసరం

ఎ. ఐ. సి. సి. తీర్మానాన్ని ముఖ్యమంత్రి పట్ల వర్తింపచేయరాదని రాష్ట్రమంత్రుల సూచన

హైదరాబాద్, ఆగస్టు 11:—

పార్టీ సేవనిమిత్తం, ప్రముఖ కాంగ్రెస్‌నాయకులు పదవీ పరిత్యాగం చేయాలని ఎ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానం పట్ల ఇక్కడి కాంగ్రెస్‌నాయకులు, కొందరు మంత్రులు హర్షాన్ని వెలిబుచ్చారు. కాని ఈ తీర్మానాన్ని అమలుజరుపుటలో కొన్ని మినహాయింపులు అవసరమని, కొన్ని రాష్ట్రాలలోని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించడం మంచిదని వీరిలో చాల మంది భావిస్తున్నారు.

రాష్ట్రంలోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా శ్రీ సంజీవరెడ్డి రాజీనామా యివ్వడానికి సంసిద్ధతను వెలిబుచ్చినప్పటికీ, ముఖ్యమంత్రి పదవి నుండి ఆయనను కదల్చడం క్షేమకరం కాదని వీరు సూచిస్తున్నారు.

కాని ఎ. ఐ. సి. సి. తీర్మానంవల్ల రాగల పరిణామాలను వూహించడం సాధ్యంకానందున కొందరు మంత్రులు ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

ఎ. ఐ. సి. సి. తీర్మానం ధైర్యసాహసాలతో కూడిన చర్య అని ప్లానింగ్ మంత్రి శ్రీ చెన్నారెడ్డి వ్యాఖ్యానించారు. "ప్రజలలోకాంగ్రెస్‌పట్ల పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగించడానికి కేంద్రంలోను, రాష్ట్రాలలోను ప్రముఖ నాయకులు దేశసేవకు పూనుకోడానికి ఈ తీర్మానం దారి కల్పిస్తున్నది. ప్రజా సంస్థలకు అధిక ప్రాధాన్యం యివ్వాలని ఈ తీర్మానం స్పష్టం చేస్తున్నది. రాష్ట్ర వ్యవహారాలను చూడవలసిన బాధ్యతకూడా వున్నందున కొన్ని సందర్భాలలో మినహాయింపులు అవసరం. పరిపాలనలో నిజాయితీ, సామర్థ్యాలను ప్రదర్శించినవారు ప్రభుత్వంలో వుండడం క్షేమకరం." అని అన్నారు శ్రీ చెన్నారెడ్డి. శ్రీ సంజీవరెడ్డి ఇదివరకే రెండుసార్లు పార్టీ సేవ నిమిత్తం పదవులను వదలుకొన్నారని, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఆయన అధికారంలో వుండడం క్షేమకరమని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ఎ. ఐ. సి. సి. తీర్మానం కాంగ్రెస్ సంస్థ పునరుజ్జీవనానికి తీసికొన్న సాహసోపేతమైన చర్య అని వ్యాఖ్యానించారు. కాని పరిపాలనలో అనుభవంగల వ్యక్తులు అవసరమని ఇదివరకే కాంగ్రెస్ సంస్థకు శ్రీ సంజీవరెడ్డి చాలకాలం సేవచేసినందున, ఈ తీర్మానం అమలు జరుపునపుడు ఆయన విషయంలో మినహాయింపు అవసరమని విజ్ఞప్తి చేశారు.

మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు ఎ. ఐ. సి. సి. తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ ముఖ్యమంత్రి పదవికి శ్రీ సంజీవరెడ్డి రాజీనామా యివ్వడానికి అంగీకరించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్ర నాయకత్వాన్ని, ప్రభుత్వాన్ని నిర్వహించడానికి ఆయనకంటె ముఖ్యులెవరూ లేరని అన్నారు. శ్రీ సంజీవరెడ్డి వెనుక ఒకసారి ముఖ్యమంత్రి పదవిని వదలుకొన్నపుడు రాష్ట్రములో అనైక్యత ప్రబలిందని అన్నారు.

"ప్రస్తుతం రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టుల పనికొనసాగుతూ, వాటినుండి రైతులు తగిన ప్రయోజనాలను పొందడానికి శ్రీ సంజీవరెడ్డి వుండడం అవసరం. ఈ పరిస్థితులలో ముఖ్యమంత్రి పదవిని వదలిపెట్టడానికి మూడున్నర కోట్ల తెలుగు ప్రజలు ఎంతమాత్రం అంగీకరించరు" అని స్పష్టం చేశారు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య.

నాయకత్వంలో మార్పు తగదు

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు ఇప్పుడున్న నాయకత్వంలో మార్పులు వింత మాత్రం తగవని, రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ సంజీవరెడ్డి నాయకత్వం ప్రస్తుత పరిస్థితులలో చాల అవసరమని రవాణామంత్రి శ్రీ గురుమూర్తి విజ్ఞప్తిచేశారు.

దేశంలోని ఇతర ప్రముఖ కాంగ్రెస్ నాయకులతో పోల్చినపుడు ప్రభుత్వంలో కంటె పార్టీ సేవకు శ్రీ సంజీవరెడ్డి ఇదివరకే ఎక్కువ కాలాన్ని వినియోగించారని, అందుచేత ఎ. ఐ. సి. సి. తీర్మానం ఆయనకు వర్తింపచేయరాదని ప్రదేశ్ కాంగ్రెస్ ఆర్గనైజర్ శ్రీ శీలం సిద్ధారెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి పదవినుండి శ్రీ సంజీవరెడ్డిని కదల్చడం మంచిది కాదని వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అన్నారు.

నాయకులు ప్రజలకు మార్గదర్శకులు కావాలి

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు ఈ సందర్భంలో ఒక ప్రకటన చేస్తూ పార్టీ సేవకు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పదవులను వదలుకోవడం శుభ సూచకమని, ప్రస్తుతం అధికారంకోసం ప్రాకులాడుతున్నవారికి వీరు తీసికొన్న చర్య మార్గదర్శకం కాగలదని అన్నారు. శ్రీ పెమ్మరాజు వెంకటరావు యింకా యిలా అన్నారు:

"పార్టీకి పటిష్టం చేయడానికి ఇది చాల ముఖ్యమైన చర్యఅని నేను భావిస్తున్నాను. దీనితోపాటు పార్టీ నిబంధనలలో మార్పులు చేయడంవల్ల, కాంగ్రెస్ సభ్యులను చేర్చుకొనుటలోను, ఎన్నికలలోను జరిగే లోపాలను సరిదిద్దడానికి వీలవుతుంది. ఈ చర్యవల్ల పార్టీపట్ల ప్రజల విశ్వాసం పెంపొందగలదు."

"ఎ. ఐ. సి. సి. సూచించిన విధంగా ప్రధాని పదవికి శ్రీ నెహ్రూ రాజీనామా యివ్వడం తగదు. దేశంలో పరిపాలనను నిర్వహించవలసిన బాధ్యత శ్రీ నెహ్రూపైనే వుంది. దేశంలోని అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు రాజీనామాలను సమర్పించడానికి ముందుకు రాగలరని స్పష్టమవుతున్నది. ఇప్పటికే చాలమంది రాజీనామాలను సమర్పించడానికి ముందుకు వచ్చి యిందుకు సంతోషంగా వుంది."

ఎ. ఐ. సి. సి. తీర్మానంవల్ల పార్టీ ప్రతిష్ఠ పెరిగిందని, అధికారం కొరకు ప్రాకులాడుతున్న వారికి ఇది హెచ్చరికవంటిదని కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య అన్నారు. ఎ. ఐ. సి. సి. తీర్మానాన్ని అమలు జరపాలని, దేశంలో సమర్థులైన వారు చాలమంది వున్నందున, ప్రభుత్వ నిర్వహణకు కొందరు చాల అవసరమనే భావాన్ని వదలుకోవాలని అన్నారు.

రాష్ట్ర నాయకత్వం నుండి శ్రీ సంజీవరెడ్డి తప్పుకోడానికి ప్రజలు అంగీకరించరని, ఈ పరిస్థితులలో ముఖ్యమంత్రి పదవిని శ్రీ సంజీవరెడ్డి వదలుకొన్నచో ప్రజలు ఆందోళన చేయగలరని కాంగ్రెస్‌పార్టీ చీఫ్‌విప్ శ్రీ యమ్. వి. యస్. సుబ్బరాజు ప్రకటించారు.

రాష్ట్రానికి శ్రీ సంజీవరెడ్డి సమర్థవంతమైన పరిపాలనా వ్యవస్థను సమకూర్చారని శాసనసభలోను, పార్టీలోను, సమైక్యతను సాధించగలిగారని, కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరించడానికి ముఖ్యమంత్రి పదవిని వదలుకొన్నపుడు రాష్ట్ర పరిపాలన స్తంభించిపోయిందని శ్రీ సుబ్బరాజు అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన్ని వదలుకోవడం సాధ్యంకాదని ఆయన స్పష్టం చేశారు.

భుట్టో ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

చర్యలకుగాని తాము పూనుకోవలేదని శ్రీ భుట్టో వక్కాణించారు.

గత కొన్నివారాలుగా భారత ప్రభుత్వం భారతీయులను, ప్రపంచ ప్రజలను మోసగించే విధంగా పాకిస్తాన్ సేనలు సమీకరించిందని దుష్ప్రచారం సాగిస్తున్నదని శ్రీ వాతో చేయబడి కలిపించిందని అభూత కల్పనలు చెబుతున్నదని ఆయన ఆరోపించారు.

కాగా భారత సేనలే సరిహద్దుపై మోహరింపబడుతున్నవన్నారు. ప్రపంచ శాంతికిగాని, పొరుగువారితో స్నేహానికిగాని ఇట్టి దుష్ప్రచారాలు దోహదం కాజాలవని ఆయన వివరించారు.

ఏజంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులుగల మా 1964 ఫొటో ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజంట్లు కావలెను. మంచి కమీషను. ఇంగ్లీషులో వ్రాయుండి.

Sri Vadamalayan Offset Printers, SIVAKASI.

మీకు కావలసిన
ఎగ్జాస్ ఫాన్లు
ఎఫ్. హెచ్. పి. మోటార్లు
బెంచ్ గ్రైండర్లు
పాలిషర్లు
ఎయిర్ కంప్రెసర్లు
వెల్డింగ్ మరియు
ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్విప్‌మెంటు
ఆటో అలారంలకు

ఈ అడ్రసుకు వ్రాయండి:
మెకలెక్ ఇండస్ట్రీస్
15—8—429, ఫీల్‌ఖానా
హైదరాబాద్, ఆం. ప్ర.
టెలిఫోన్: 42587

జేమ్స్ ఫిన్లే అండ్ కం. లిమిటెడ్, ఏజన్సీ డిపార్టుమెంట్, బొంబాయి—1 కి డిస్ట్రిబ్యూటర్లు.

డిస్ట్రిబ్యూటర్ లేక టౌన్ స్టాకిస్టుషిప్‌కు దరఖాస్తులు కోరబడుతున్నవి.

A.A.



పిల్లల కడుపునొప్పులు త్వరలో నివారించును

గ్రైపాసిల్ (గ్రైప్ మిక్చర్)

కొటు వచనాలో జారి యాగో తత్వ

మార్టిన్ అండ్ హారిస్ (ప్రైవేట్) లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్‌బజారు, కలకత్తా-1.

బొంబాయి, మద్రాసు, న్యూఢిల్లీ, విజయవాడ, శ్రీనగర్, పాట్నా, కాన్పూరు, జైపూర్ సిటీ, జలంధరు, హైదరాబాద్, గౌహతి, ఎర్నాకులం, కటక్, చండీగర్, బెంగుళూరు, అహమ్మదాబాద్.

అమ్మోఫాస్

20% నత్రజని

20% ఫాస్ఫారికామ్లము

విశాఖపట్టణములో

కోరమండల్ ఫర్టిలైజర్ లిమిటెడ్

వారిచే త్వరలో తయారు చేయువరకు

దిగుమతి చేసి

ఫర్టిలైజర్ డిపార్ట్‌మెంట్

వారిద్వారా రైతులకందరకూ పంపిణీ

చేయ నిశ్చయించినారు

Parry's

50 సంవత్సరములకు పైగా మాకు వ్యవసాయముతో ఉన్న సంబంధమును ఇందుమూలముగా యింకా పెంచుకొనగలమని సంతసించుచున్నాము

వివరములకు:

ఇ. ఐ. డి. - ప్యారీ లిమిటెడ్

ఫర్టిలైజర్ డిపార్టుమెంటు		ఫర్టిలైజర్ డిపార్టుమెంటు
పోస్టు బాక్సు నెం. 12	లేక	66 రాష్ట్రపతిరోడ్, బాక్సు నెం. 53
మద్రాసు-1.		సికింద్రాబాద్



ఒక సంవత్సరం గ్యారంటీ
మీ సేద్యానికి మేలైన ఇంజను.
లిస్టర్ మరియు పెట్టర్.
ఒకే ఒక నమ్మకమైన చోటు.
డీజెల్స్ స్పేర్స్ సర్వీస్,
8/9, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు-1.

ఇప్పుడు
కుట్టటం
సులభమయింది

ఉషా ప్యాటర్న్
ఒక ప్యాటర్న్ ఖరీదు 75 న.పై.

ఏజంట్లు: మెస్సర్స్ ఉషా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్,
120, అర్మీనియన్ వీధి, మద్రాసు-1.

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

వేరు తాకట్టు లేకుండ అప్పు ఏర్పాటు చేయబడును. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:
Citizen Traders, (A.P.), Bombay-54.

ఏజంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్లు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.
The National Trading Corporation, Post Box No. 103, Sivakasi.

ఆఫ్‌సెట్ క్యాలెండర్లు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. దివ్యమైన డిజైన్లు ఆకర్షణీయమైన కమీషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:
Shivaji Calendar Manufacturing Company, Post Box No. 103, Sivakari

1964 ఆఫ్‌సెట్ కాలెండర్లు మనోహరమైన డిజైన్లలో వివిధ రకముల అపూర్వమైన సేకరణ మావద్ద కలవు. అనుభవము గల ఏజంట్లు మాత్రమే కావలెను. దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి.
Jupiter Trading Company, Sivakasi.

ఆఫ్‌సెట్ కాలెండర్లు బుక్ చేయుటకు అనుభవము గల ఏజంట్లు కావలెను. ఎస్. ఎం. పండిత్, వి. కె. బరన్కర్, సి. కొండయరాజు, రాములింగం వర్మలవారిచే వేయబడిన 125 కు పైబడిన ఉత్తమ డిజైన్లు కలవు. వివరములకు:
Jothi Art Calendars, Sivakasi.

మెషినరీ

ప్రెస్సింగులకు, పెట్రోలు బంకులకు మరియు కర్మాగారములకు ఉపయోగించు ఎయిరు కంప్రెస్సర్లు రెడీస్టాకుమండి దొరకును. సంప్రదించండి. షా ఇంజనీరింగ్ కో, —334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1

EDUCATIONAL

ఆంధ్ర మెట్రిక్....పార్థసారధి ట్యుటోరియల్ కాలేజీవే కొత్త సిలబస్ ప్రకారం భారత దేశ చరిత్ర (ఇంగ్లీషుమీడియం) కు ప్రశ్నలు జవాబులు— రు. 2/50. ప్రతులు పీకాక్ పబ్లికేషన్స్, 158, బిగ్‌స్ట్రీట్, ట్రిప్లికేన్, మద్రాసు—5. పి. టి. కెట్, మద్రాసు—1 వద్ద లభించును. బుక్‌సెల్లర్లకు మంచికమీషను.

నోటిఫికేషన్

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

దిగువ తెలిపిన రాబోవు పరీక్షలు వాటియెదుట చూపిన తేదీలలో జరుగును. ఈ పరీక్షకు దరఖాస్తులు పెట్టుకున్న అభ్యర్థులు, తాము సెలెక్టు చేసుకున్న సెంటర్లకు, పరీక్షలు ప్రారంభమయ్యే తేదీకి మూడురోజులు ముందుగా వెళ్ళి సరైన ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్లు చూపించి, స్వయంగా వారి హాల్‌టిక్కెట్లను తెచ్చుకొనవలెను.

మెట్రిక్యులేషన్, ప్రీ—యూనివర్సిటీ, బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం. (ఎస్.ఆర్.) అండ్ (ఒ.ఆర్.) పరీక్షలు: 9 సెప్టెంబరు '63.
ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ప్రెలిమినరీ) మరియు భాషాప్రవీణ కోర్సుకు అడ్మిషన్ టెస్టు: 9 సెప్టెంబరు '63.
ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ఫైనల్): 14—9—63.

(సంతకము)
కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు. 6—8—63.

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50. పోస్టేజి అదనం. A. S. MONEY & CO. (P), 24, Veerasami Pillai St., Madras-1.

వ్యాపార ప్రకటన

కుటీర పరిశ్రమలలో రు. 500/— లు పెట్టుబడిచేసి నెలకు రు. 300/— ల నుంచి రు. 400/— ల వరకు సంపాదించండి. ఉచిత వివరములకు:
INDUSCO (C) BOX 1858, DELHI-6.

నోటీసు

విజయవాడ డి॥ మునసబు కోర్టులో
A2 OS 6/1952 EP 69/1963

మానికొండ వెంకటలక్ష్మీనరసింహారావు —వాది
వర్సు వెంకటేశ్వరరావు,
అబ్కారి సర్కిల్ ఇన్‌స్పెక్టరు—ప్రతివాది

ఈ నెంబరులో ప్రతివాదికి సేల్ నోటీసు నిమిత్తం ది 27—8—63 వాయిదా అయియున్నది. ఆక్షేపణలున్న వాయిదా రోజున పగలు 11 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై మనవి చేసుకొని యెడల ఎక్సుపార్టీ చేసెదంకు పుత్తర్వు లివ్వబడును.

సి. చక్రవర్తి,
వాది తరఫు అడ్వొకేటు.

టెండరు నోటీసు

శ్రీ మహారాజా అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్సు అండ్ సైన్సు, ఫోర్టు, విజయనగరం వారి హక్కు భుక్తములలో నున్నటువంటిన్ని విశాఖపట్టణము జిల్లా భీమునిపట్నం తాలూకా చిప్పాడ గ్రామంలో నున్నటువంటిన్ని సుమారు యె. 60—00 లు విస్తీర్ణము గలదిన్నీ అయిన జీడితోట ఫలసాయము పది సంవత్సరముల కాలపరిమితికి కవుల హక్కులను టెండర్లద్వారా యివ్వబడునుగాన, టెండర్లు పంపకోరువారు తేల్ల కాగితముపై టెండరు వ్రాసి అందుతో దరావతుగా రు. 200 లు విజయనగరంలోనున్న ఏ షెడ్యూలు బ్యాంకు పైనను చెక్కును జతపరచి, సొసైటీ ఆఫీసునకు 31—8—1963 ది నాటికి పంపవలెను. ఇతర వివరములను సొసైటీ వారి ఆఫీసునుండి తెలుసుకొనవలెను.

టెండరు

విశాఖపట్టణం మునిసిపాలిటీ

దిగువ అంటుటకు నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు 25—8—63 సా. 3 గం. వరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడి ఆరోజు సా. 3—30 గం.కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. ఒక్కొక్క సెట్టుకు టెండరు డాక్యుమెంట్లు మునిసిపల్ ట్రెజరీలో రు. 3—06 చెల్లించి 15-8-63 తేదీన మునిసిపల్ యింజనీరు నుండి పొందవచ్చును.

1. యెండాడలో జాలరుల కాలనీకి వాటర్ సప్లయి ఎక్స్‌టెన్షన్ నిమిత్తం ఉపయోగమునకు జి. ఐ. పైపులు, స్పెషల్సు సప్లయి చేసి డెలివరీ చేయుట.
డిపాజిట్ మొత్తం రు. 300—
ఎస్టిమేటు మొత్తం రు. 7,100—
డెలివరీ చేయుటానికి గడువు—ఒకనెల.

(సం) ఎస్. కే. శ్రీహరి,
కమీషనర్.



"అక్రమంగా ప్రవేశించిన పాక్ ముస్లింలను ఖాళీ చేయించాలి"

కేంద్రప్రభుత్వానికి జనసంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 11:— ఇండియాలో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీ ముస్లింలనందరినీ వెంటనే ఇక్కడనుంచి ఖాళీ చేయించమని కోరుతూ అఖిలభారత జనసంఘం కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై తీర్మానించింది.

దాదాపు పది లక్షలమందికి తక్కువ కాకుండా పాకిస్తానీ ముస్లిములు అస్సాంలోనికీ, రెండున్నర లక్షలమంది 'త్రిపుర'రాష్ట్రంలోనికీ గత కొద్ది సంవత్సరాలలోనూ ప్రవేశించారనీ, ఇది భారత భూభాగాన్ని ఆక్రమించడానికి పాకిస్తాన్ పన్నిన దీర్ఘకాల ప్రణాళిక అనీ, జనసంఘం కార్యవర్గం తన తీర్మానంలో పేర్కొన్నది.

కొంతమంది పాకిస్తానీ ముస్లింలు పశ్చిమ బెంగాలులోనికి కూడా అక్రమంగా ప్రవేశించారని జనసంఘం తీర్మానంలో తెలియజేసింది.

జనసంఘం, కేంద్రప్రభుత్వమే భారత—పాకిస్తాన్ సరిహద్దుల రక్షణ వ్యవహారాలను నేరుగా నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది.

నమ్మక ద్రోహులను, సరిహద్దులలో అక్రమంగా ప్రవేశించేవారినీ, అందుకు ప్రోత్సహించే వారినికూడా ఏరిపారవేయాలని జనసంఘం విజ్ఞప్తి చేసింది.

పాకిస్తాన్ నుంచి వెళ్ళగొట్టబడిన హిందువులు పునరావాసానికి కావలసిన భూమిని స్వాధీనపరచవలసినదిగా పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరవలని కేంద్రప్రభుత్వానికి జనసంఘం తన తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

రాజ్యాంగంలోని 370 వ ఆర్టికిల్‌ను తొలగించడం ద్వారా జమ్ము, కాశ్మీర్ రాష్ట్రానికి గల ప్రత్యేకప్రతిపత్తి నితొలగించమనికూడాజనసంఘం కార్యవర్గం కేంద్రప్రభుత్వానికివిజ్ఞప్తి చేసింది.

పాకిస్తాన్‌తో కాశ్మీరు సమస్యపై ఇకముందు చర్చలు జరుపవలసిన అవసరం లేదని, కూడాకార్యవర్గం తన తీర్మానంలో సూచించింది.

ప్రభుత్వ పరిపాలనలో పెరిగిపోతున్న లంచగొండి తనాన్ని, అవినీతిని రూపుమాపేందుకు తగిన చర్యలు తీసుకోమని కేంద్ర ప్రభుత్వానికి కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

పార్టీసేవకై పదవీ పరిత్యాగం

[1 వ పేజీ తరువాయి]

మైన నిర్ణయం గైకొన్నాము. ఇది మా అందరికీ శుభప్రదమైన నరోజు" అని అన్నారు ఆయన.

శంకుస్థాపనోత్సవానికి హాజరైనవారిలో దక్షిణాదిరాష్ట్రాలకుచెందినముగ్గురుముఖ్యమంత్రులు శ్రీ కామరాజ్, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ నిజలింగప్పగార్లుకూడా ఉన్నారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"తీర్మానానికి మూలకారకులైన శ్రీ కామరాజ్‌నాడార్ మనమధ్యఉండడంనిజంగా యెన్నా అలోఅదృష్టం. ప్రస్తుతం మనం ఎక్కడైతే ఉన్నామో అక్కడ ఉన్నంతకాలం విరక్తంగా వరకు మనవిద్యుక్తధర్మాన్ని నిర్వర్తించాలి. పదవులు పరిత్యజించాలని ఒక నిర్ణయం గైకొని నప్పటికీ మనవిద్యుక్త ధర్మాన్ని మనం నిర్వర్తించక తప్పదు. అధికారస్థానం నుంచి బైటికి వచ్చేవరకు ఆదేవిధంగా మన బాధ్యతను నిర్వర్తిస్తాము.

"అయితే ఎవ్వరు బైటికివచ్చేదీ ప్రధాని నెహ్రూ నిర్ణయించాలి. ఏ. ఐ. సి. సి. ఆయనకు అధికారం ఇచ్చింది. ఇక్కడ హాజరైనవారమందరం ప్రధాని నెహ్రూకు లాంఛనంగా మన అప్పటి రాజీనామాలను సమర్పించాము. తుది నిర్ణయం ఆయనే గైకొనాలి. ఇంతకుమించి దీన్నిగురించి మాట్లాడడం నాకు ఇష్టంలేదు."

ముఖ్యమంత్రులలో ఎందరు పార్టీ నిర్మాణాన్ని స్వీకరిస్తారు?

ఆగస్టు 20 నాటికి నెహ్రూ తుది నిర్ణయంచేయవచ్చునని నిజలింగప్ప సూచన

(మన విలేఖరి)

బెంగుళూరు, ఆగస్టు 11:— రాష్ట్ర ముఖ్యమంత్రులలో ఎవరుపార్టీ నిర్మాణాన్ని చేపట్టేదీ, ఎవరుయథాప్రకారం ముఖ్యమంత్రిత్వాన్ని కొనసాగించేదీ ప్రధాని నెహ్రూ వర్కింగ్ కమిటీ తిరిగి సమావేశమయే నాటికి—అంటే ఆగస్టు 20 వ తేదీనాటికి—తుదినిర్ణయం గైకొనడం జరుగవచ్చునని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు ఇక్కడ విలేఖరులగోష్ఠిలో అన్నారు.

ఏ. ఐ. సి. సి. ప్రత్యేకసమావేశంలో పాల్గొని శ్రీ నిజలింగప్ప నేటి ఉదయమే ఢిల్లీనుంచి తిరిగివచ్చారు. పదవులకు రాజీనామా ఇచ్చి పార్టీ నిర్మాణాన్ని చేపట్టడానికి (యోహోదాలో నైనా సరే) సంసిద్ధత తెలియజేస్తూ తమతోపాటు ఇతరరాష్ట్రాల ముఖ్యమంత్రులు చాలామంది ప్రధాని నెహ్రూకు లేఖలు సమర్పించారని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

ఆయా ముఖ్యమంత్రుల పరిస్థితిని విడివిడిగా పరిశీలించి తుదినిర్ణయం చేసేబాధ్యత ప్రధాని నెహ్రూకు వదిలిపెట్టబడిందని ఆయన చెప్పారు.

"ముఖ్యమంత్రులంతా పార్టీ కార్యక్రమాన్ని చేపట్టడానికి సంసిద్ధత ప్రకటించారు. వారిలో చాలామంది పార్టీలో చాలాకాలం పనిచేసి వచ్చిన వారే. మంత్రిపదవి అనేది పార్టీతరఫున మేము చెయ్యవలసిన పనిలో ఒక భాగంగాతప్ప మరొకటి కాదు" అని అన్నారు ఆయన.

ఏ. ఐ. సి. సి. చేసిన తీర్మానం ఖచ్చితంగా అమలుపర్చబడుతుందా, లేక కాగితంమీదనే ఉండిపోతుందా అని ఒకవిలేఖరి ప్రశ్నించగా "వేచి చూడండి, మీకే తెలుస్తుంది" అని శ్రీ నిజలింగప్ప సమాధానం చెప్పారు.

శాసనమండలి ఎన్నికల పిటిషన్‌పై ఆగస్టు 13 న తీర్పు

హైదరాబాద్, ఆగస్టు 11:— శాసనమండలికి శ్రీ ఎస్. మాలకొండారెడ్డి మరి 9 మంది సభ్యుల ఎన్నికను సవాలుచేస్తూ, శ్రీ హైదా వెంకటనారాయణ దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌పై తీర్పు ఆగస్టు 13 న ప్రకటిస్తారు.

రంగూన్, ఆగస్టు 11:— ఇంగ్లీషులోనూ, బర్మీస్‌లోనూ, దినపత్రికలను ప్రకటించడానికి [illegible]

రాజీనామాకు శ్రీ చాలిహా సంసిద్ధత

షిల్లాంగ్, ఆగస్టు 11:— ఏ. ఐ. సి. సి. తీర్మానం మేరకు పార్టీ సేవ నిమిత్తం ముఖ్యమంత్రి పదవిని వదలుకోడానికి తాను సంసిద్ధంగా వున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ప్రధానికి టెలిగ్రామ్ పంపారు.

ఏ. ఐ. సి. సి. సమావేశానికి ఇతర పనుల ఒత్తిడివల్ల హాజరు కాలేదని, కాని ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పదవులను వదలుకోవాలన్న సూచనను ఆమోదిస్తున్నానని టెలిగ్రామ్‌లో శ్రీ చాలిహా పేర్కొన్నారు.

ఆదివారంనాడు విజయవాడలో జరిగిన బెజవాడ మెడికల్ అసోసియేషన్ వార్షికోత్సవానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రశాఖ అధ్యక్షుడు డాక్టర్ టి. కనకరాజు ప్రారంభోత్సవం జరిపారు. నూతన అధ్యక్షురాలు డాక్టర్ (శ్రీమతి) సరోజినీ రామారావు, గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చలపతి నాయుడు, డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు (యం. యల్. ఏ.) కూడా ఈ చిత్రంలో వునారు.

విజయవాడలో కొత్తఆస్పత్రి నిర్మాణం

త్వరితగతిని ప్రారంభించాలని బెజవాడ మెడికల్ అసోసియేషన్ తీర్మానం

(ఆంధ్రప్రభ విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 11:— విజయవాడలో నూతన ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరితగతిని ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ బెజవాడ మెడికల్ అసోసియేషన్ 33 వ వార్షికోత్సవ సమావేశం తీర్మానించింది. విజయవాడ పట్టణంలో పారిశుధ్య పరిస్థితి అధ్వాన్నంగా వున్నదని, అధికారులు పారిశుధ్య పరిస్థితిని మెరుగు పరచడానికి వెంటనే చర్యలు తీసికోవాలని మరొక తీర్మానం ఆమోదింపబడింది.

పట్టణంలో నేరాల సంఖ్య పెరుగుతున్నందుకు ఆందోళన ప్రకటిస్తూ పోలీసులు తగిన చర్యలు తీసికోవాలని కోరుతూ సమావేశంలో మూడవ తీర్మానాన్ని ఆమోదించారు.

అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పదవీ విరమణ చేస్తున్న డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు గారు సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు, అతిథులకు స్వాగతం చెప్పారు. రాష్ట్రంలోని ఎనిమిది వైద్య కళాశాలలలోని ఎనిమిదివందల సీట్లకు 35 వేల దరఖాస్తులు వచ్చినవని. కనీసం మరొక 50 శాతం సీట్ల సంఖ్యను ప్రభుత్వం పెంచాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కనకరాజుగారు వార్షికోత్సవాలకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రైవేట్ ప్రాక్టీసు సాగిస్తున్న డాక్టర్లు కూడా వైద్యసంగంలో పరిశోధనలకు తోడ్పడవచ్చునని, పెద్ద సంస్థలలోవలె పరిశోధన పరికరాలు లేనప్పటికీ ప్రైవేట్ డాక్టర్లు కూడా తమకు పరిశోధనలకు తోడ్పడడానికి వీలున్నదని డాక్టర్ కనకరాజు అన్నారు. వైద్య ఆరోగ్య శాఖలను చక్కగా నిర్వహించడానికి డిప్యూటీ మంత్రిగా ఒక డాక్టర్‌ను నియమించడం అవసరమని డాక్టర్ కనకరాజు సూచించారు.

గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ చలపతినాయుడు వార్షికోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అంతకుముందు జరిగిన సర్వసభ్య సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష పదవికి శ్రీమతి సరోజినీ రామారావును ఎన్నుకొన్నారు, ఉపాధ్యక్షుడుగా డాక్టర్ బి. వి. రంగారావు, కార్యదర్శులుగా డాక్టర్ యస్. యస్. శాస్త్రి, డాక్టర్ కె. యస్. రావు, కోశాధికారిగా డాక్టర్ పి. రామకృష్ణ రావుగారు ఎన్నికయ్యారు.

ప్రమోషన్‌లకు సమర్థత కూడా చాలా ముఖ్యం

ఆర్. టి. సి. సూపర్‌వైజర్ల సమావేశంలో వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి ప్రసంగం

విజయవాడ, ఆగస్టు 11 :— ప్రమోషన్‌కు సీనియారిటీ ఒక్కటే చూడకూడదనీ, సమర్థత, అందరినీ కూడదీసుకువచ్చే శక్తి, మొదలైన గుణాలను కూడా పరిశీలించాలనీ, రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషను అధ్యక్షుడు వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి నేడు యిక్కడ పేర్కొన్నారు.

సీనియారిటీకి ఒక్కదానికే ప్రాధాన్యం యిస్తే అసమర్థతకు దోవతీసి కార్పొరేషన్‌కే తుదకు ముప్పు వాటిల్లగలదని ఆయన హెచ్చరించారు. కావలసింది సరైనాయకత్వం, సమర్థత అన్నారు. వీటివలన సత్ఫలితాలు చేకూరగలవన్నారు.

ఆర్. టి. సి. సూపర్‌వైజర్ల సంఘం ఏర్పడిన మొదటి సర్వసభ్య వార్షిక సమావేశంలో ఆయన నేటి ఉదయం ప్రసంగించారు. సమావేశం ఫిలిం చేంబర్ ఆవరణలో జరిగింది.

ఇంతవరకు కార్పొరేషను సాధించిన అభివృద్ధి కార్యక్రమాలను శ్రీ కటారి సమీక్షించారు.

"శకటాల సంఖ్య 250 నుండి నేడు 2000 కు హెచ్చింది. రవాణా ఎలా జరుగుతున్నదీ పరిశీలించి లోపాలను కనిపెట్టి తగు సిఫారసులు చేయడానికి జాతీయ ఉత్పత్తి మండలిని నేను ఆహ్వానించాను. ఈ సంఘం సభ్యులు జాతీయ ఉత్పత్తి మండలి బృందానికి ఉపయోగకరమైన సూచనలు చేయవలసిందిగా కోరుతున్నాను. అలాసహకరించిన పక్షంలో ఆ బృందం సముచితమైన సలహాలను రవాణా సమర్థతతో నిర్వహించడానికి వీలు కలుగుతుంది. ప్రయాణీకులకు ముందుముందు హెచ్చు సౌకర్యాలు చేకూరగలవు. ఇటువంటి సంఘాలు అటు పనివారలకు, ఇటు కార్పొరేషనుకు సహాయకారి కాగలవు. హక్కులతోపాటు బాధ్యతలను కూడా గమనించడం ముఖ్యం. బాధ్యతలను విడి హక్కులకోసమే పోరాడేధోరణి నేడు దేశంలో కనుపించడం విషాదకరం" అని శ్రీ కటారి వివరించారు.

ఆర్. టి. సి. లో సూపర్‌వైజర్లు, ప్రముఖ పాత్ర వహిస్తున్నారనీ, వారిలోసమర్థతతోకూడిన నాయకత్వం అవసరమనీ, ప్రజాసేవను వారు ఆదర్శంగా పెట్టుకుని సమర్థతతో, మర్యాదగా మెలగవలెనని, శ్రీ కటారి ఉద్బోధించారు.

రోడ్డు రవాణా మరింత సమర్థతతో నిర్వహించడానికి సలహాలను ఆ యా అధికారులకు అందజేయాలనీ, వాటిని వెంటనే పరిశీలిస్తానని ఆయన తెలియజేశారు.

సంఘాధ్యక్షుడు శ్రీ వి. సాంబశివరావు అతిథులకు స్వాగతం చెప్పారు. వివిధ జిల్లాలనుంచి వచ్చిన 250 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వి. పి. రామారావుకూడా సమావేశంలో మాట్లాడారు.

కార్యదర్శి శ్రీ కొండలరావు నివేదిక సమర్పిం[illegible]

నెర్వటాల్

నరముల బలహీనతకున్నూ, రక్త పోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.
8 ఔ సీసా 5_75 పోస్టేజి 1_75
ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.

శ్రీ గిరిజా గైడ్సు
శ్రీ గిరిజా గణిత బోధిని
శ్రీ గిరిజా ఇంగ్లీష్ రీడర్
ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యేకముగా కూర్చుచేయబడ్డాయి!
శ్రీ గిరిజా పబ్లికేషన్సు,
మెయిన్ బజార్, విజయవాడ-1.
ప్రభుత్వ ప్రచురణలను విరివిగ సప్లయి చేయు సంస్థ.

కార్బొరండమ్ యూనివర్సల్ అబ్రేసివ్‌ల

అమ్మకపు ఏర్పాట్లలో

మార్పు

తమ సుప్రసిద్ధమైన బాండెడ్ అబ్రేసివ్ ఉపకరణాలను తామే అమ్ముటకు ఇప్పుడు మద్రాసులో కార్బొరండమ్ యూనివర్సల్ బ్రాంచి ఏర్పాటుకావింపబడింది
అన్ని చర్యలు (వ్యాపారిక మరియు విచారణలు)
దయచేసి ఈ విధివాముతి వ్రాయండి:
కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్సు (2వ అంతస్థు)
362, ఎస్‌ప్లనేడు — మద్రాసు-1
టెలిఫోను: 21437
వ్యాపారం సాగే ప్రదేశాలు:
గ్రైండింగ్ చక్రాలు, ఇంకా ఇతర బాండెడ్ అబ్రేసివులకు:
మద్రాసు, పాండిచెరీ, కేరళ, మైసూరు రాష్ట్రాలు
ఆంధ్రా కోస్తా మరియు రాయలసీమలోని భాగము
ఇన్ని సంవత్సరాలుగా తమ బాండెడ్ అబ్రేసివుల పంపిణీలో అమూల్య సహాయంచేసిన మెస్సర్స్ విలియం జాక్స్ & కంపెనీ లిమిటెడ్, మద్రాసు వారికి కార్బొరండమ్ యూనివర్సలువారు ఎంతో కృతజ్ఞులు.

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 52/53 జహాంగీర్ స్ట్రీటు, మద్రాసు-1 టెలిఫోను: 29141 (3 లైనులు) కార్ఖానా: తిరువత్తియూరు

ఈ సంవత్సరము మంచి పెద్ద పంట!

ఈ వ్యవసాయదారుని దూర దృష్టివలన మంచి ఫలితములు లభించినవి! పంటలు ఇప్పుడు బాగున్నవి; మునుపటి సంవత్సరముకన్న పలసాయము ఎక్కువైనది. అతరు ఆధునిక వ్యవసాయ పద్ధతులలో నమ్మకమున్నవారు. అతరు మంచి విత్తనములను వాడతారు—మరియు వాటితో సమానముగా ముఖ్యమైన ఎరువులు, రాలీస్ వారిచే తయారుచేయబడినవి, వాడతారు. రాలీస్ 'చెట్టు బ్రాండ్' ఎరువులు ఎంతో నమ్మకమైనవి మరియు ఎంతో సులభముగా దొరకును. ఎల్లప్పుడు రాలీస్ వారి ప్రతినిధి సహాయపడుటకు సిద్ధముగా మున్నారు!

RALLIS TREE BRAND FERTILIZERS
రేలీస్ ఇండియా లిమిటెడ్
భారతదేశ మంతటా

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు అబ్‌స్ట్రాక్టు

ధర్మాదాయములు — కృష్ణాజిల్లా—విజయవాడ టౌన్—తాలూకా — శ్రీమతి కాంచనపల్లి కనకాంబ ట్రస్టు — అవకతవక నిర్వహణ— ప్రిలిమినరీ నోటిఫికేషన్ ప్రకటింపబడింది— ఆక్షేపణలు పరిశీలింప బడినవి — 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూ మతధర్మాదాయ దేవాదాయముల చట్టం నిబంధనలు వర్తింపచేయడానికి తుది నోటిఫికేషన్—ఉత్తరువులు జారీచేయబడినవి.

హోం (ఎండోమెంట్సు - 1) డిపార్టుమెంటు

జి. ఓ. ఎమ్. ఎస్. నం. 1048

తేది 30—5—63.

అపెండిక్సు

నోటిఫికేషన్

ధర్మాదాయములు — కృష్ణాజిల్లా—విజయవాడ టౌన్ — శ్రీమతి కాంచనపల్లి కనకాంబ ట్రస్టు — అని వ్యవహరింపబడే ధర్మాదాయ నిర్వహణలో అవకతవకలు కలవని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు విదితమైనందువల్లను,

సదరు ధర్మాదాయసంస్థ సక్రమంగా నిర్వహింపబడటం లేదని ప్రభుత్వం అభిప్రాయపడుటకు తగిన కారణము లున్నందువల్లనూ,

1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూమత ధర్మాదాయ సంస్థల చట్టం సెక్షన్ 3 సబ్‌సెక్షను (1) నిబంధనల ప్రకారం యిదివరకు ఒక నోటీసు ప్రకటింపబడినందువల్లనూ,

సదరు నోటీసు సంబంధించి చేరిన ఆక్షేపణలు, సూచనలు, ప్రభుత్వం పరిశీలించి, సదరు ఆక్షేపణలు చెల్లనేరవని నిర్ణయించినందువల్లనున్నూ,

సదరు ధర్మసంస్థ నిర్వహణ శ్రేయస్సు దృష్ట్యా 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూ మతాదాయ దేవాదాయ చట్టం (అక్టు 19 ఆఫ్ 1951) నిబంధనలను, దాని క్రింద చేయబడిన రూల్సును పై ధర్మసంస్థకు వర్తింపజేయవలసిన అవసరం ఏర్పడినట్లు ప్రభుత్వంసంతృప్తిచెందినందువల్లనున్నూ,

సదరు చట్టం సెక్షను 3 సబ్‌సెక్షను (1) మూలంగా సంక్రమించిన అధికారం ననుసరించి పైనతెలిపిన ధర్మసంస్థకు పై చట్ట నిబంధనలను దాని క్రింద చేయబడిన రూల్సును ఆంధ్రప్రదేశ్ గవర్నరు యిందుమూలమున వర్తింపజేస్తున్నారు.

షెడ్యూలు

1. 20—9—58 తరువాత శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి మేనేజింగ్‌ట్రస్టీ అయిన ట్రస్టుమ జప్తుపరచేట్లు, 15—10—57 తేదీన శ్రీ కోసరాజు బ్రహ్మయ్య, వెల్లటూరు మంచి రు. 7000—లు శ్రీ రావెళ్ల ప్రకాశరావునుంచి రు 9000 — అప్పుతీసుకొని, అనవసర ప్రయోజనంకోసం, మేనేజింగుట్రస్టీ, ఉద్దేశ్యపూర్వకంగా ట్రస్టును అప్పులలో ముంచివేశారు.

2. 3—3—1956 తేదీ వీలునామా ప్రకారం, ట్రస్టుకు చెందిన రు 24,500 — ముఖవిలువగల కనకాంబ పెయింట్స్ అండ్ వార్నిషెస్ ప్రైవేట్ లిమిటెడ్ తాలూకు 245 షేర్లను మేనేజింగుట్రస్టీ భార్య శ్రీమతి ముండూరు కనకమ్మకు ఎగ్జిక్యూటిక్సువలన ఆమె సజీవముగా ఉన్నప్పుడే అమ్మివేయబడినట్లు చెప్పబడుచున్నది. అయితే అందుకు పత్రరూపేణా ఎట్టిసాక్ష్యాధారము లభించుటలేదు.

3. ట్రస్టు ఆస్తిలో ఒక అయిటం అయిన విజయవాడలోని కవి తిలక ప్రింటింగ్ ప్రెస్సు, ఎగ్జిక్యూటిక్సువలన ఆమెసజీవముగా ఉన్నప్పుడే తిరుపతిలో తన స్వంతసోదరి కుమారునకు అమ్మివేయబడినట్లు చెప్పబడుచున్నది. అయితే అందుకు పత్రరూపేణా ఎట్టిసాక్ష్యాధారము లభించుటలేదు.

4. 3—3—56 తేదీ వీలునామా ప్రకారం ట్రస్టు ఆస్తిలో ఒక అయిటం అయిన రు 6070 — ఆంధ్ర ఇండస్ట్రియల్ సిండికేట్ నుండి రావలసి వున్నది. ఈ సంస్థ మేనేజింగుట్రస్టీ సిహెచ్. భావమరదుల యాజమాన్యముక్రింద నిర్వహింప బడుతున్నది. ఈ సొమ్ము ట్రస్టీలచే యింతవరకు ట్రస్టుకు రాబట్టుకొన బడలేదు. ఈ అప్పు 20-9-58 తేదీనాటికి రావలసిన బాకీగా లేదని, ఎగ్జిక్యూటిక్సు ఆమెబ్రతికి వున్నప్పుడే వసూలుచేసుకొని ఉండవచ్చునని చెప్పబడుతున్నది. ఇందువల్ల ట్రస్టుకు రు 6070 —లు నష్టం ఏర్పడింది.

5. పై ఎగ్జిక్యూటిక్సు ఆమె బ్రతికి వున్నప్పుడే సదరు అప్పు వసూలుచేసుకొన్నట్లు మేనేజింగుట్రస్టీ ఎట్టిసాక్ష్యాధారము చూపలేక పోయినాడు.

6. ట్రస్టుఆస్తిలో ఒక అయిటం అయిన రు. 28,000 అప్పు ఆంధ్ర యింజనీరింగ్ కంపెనీ నుంచి రావలసి ఉన్నది. ఈ కంపెనీ మేనేజింగు ట్రస్టీ (సిహెచ్. వెంకటరెడ్డి), యాజమాన్యం క్రింద నిర్వహింపబడుతున్నది. ఈ సొమ్మున్నూ 3-3-56 తేదీ వీలునామాప్రకారం ట్రస్టు ఆస్తిలో మరి ఒక అయిటంమున్నూ, బాకీదారు అయిన అనగా సిహెచ్. వెంకటరెడ్డి అనగా మేనేజింగు ట్రస్టీ, ఆర్థిక దుస్థితి దృష్ట్యా, ఎగ్జిక్యూటిక్సు వలన ఆమె జీవితకాలంలో వదులుకొనబడినట్లు చెప్పబడుతున్నది. అయితే, ఆవిధంగా పత్రరూపేణా ఎట్టి సాక్ష్యాధారమూ లభించుటలేదు.

7. ట్రస్టు లెక్కలలో రు. 20,500 బిల్డింగు ఖాతా క్రింద ఖర్చు వ్రాయబడి ఉంది. రు. 5000 కెనరా బ్యాంకింగ్ అండ్ సిండికేటు లిమిటెడ్ నుంచి రు. 7,000, శ్రీ కె. బ్రహ్మయ్య నుంచి, రు. 9,000, శ్రీ ఆర్. ప్రకాశరావునుంచి అప్పు తెచ్చి బిల్డింగుల నిర్మాణమునకు ఇంప్రూవ్‌మెంటుకుఖర్చుచేయబడినట్లు చెప్పబడింది.అయితే ఇంత సొమ్ము ఏ విధంగా ఖర్చు చెయ్యబడిందీ ట్రస్టు తాలూకు ఏ బిల్డింగులకు ఇంప్రూవ్‌మెంట్సు చేయబడింది, కొత్త బిల్డింగులు ఏవి నిర్మింపబడింది, ఎందుకొరకు వ్యయం చేయబడిందీ అందుకు సంబంధించిన ఖర్చు వివరములు లెక్కలు ఆడిటు చేసిన ఆడిటరుకు గాని, విజయవాడ హెచ్. ఆర్. సి. ఇ. డిప్యూటీ కమిషనరుకు గాని లభింపచేయబడలేదు.

8. తిరుమల శ్రీనివాస త్రిలింగ మహా విద్యాపీఠం అను పేరుతో వ్యవహరింపబడుతున్న 'కాంచనపల్లి కనకాంబ ట్రస్టు'లో పూజలు జరుపుటకు గురు జయంతి, తదితర ఉత్సవములు జరుపుటకై, శ్రీ పి. పి. రామానుజరావుకు ముఖ్యముగా సొమ్ము చెల్లింపబడింది. చేసిన ఖర్చుల వివరములు ఆడిటరుకు గానీ, విజయవాడ డిప్యూటీకమిషనరుకుగానీ, లభింపచేయబడలేదు.

9. వీలునామా నియమ నిబంధనలకు విరుద్ధంగా ట్రస్టీలు ట్రస్టు ఆస్తి అయిన ఎన్. టి. ఎస్. నం. 510 మరియు 51 లబ్బీపేట, విజయవాడ టౌన్, మార్కెట్ ధర రు. 10,000 లకు మేనేజింగ్ ట్రస్టీ భార్యఅయిన శ్రీమతి ముండూరు కనకమ్మకు అన్యాక్రాంతం చేయబడింది. సదరు కనకమ్మగారు సదరు స్థలంలోని విశేషభాగం మొత్తం రూ. 56,000 ప్రతిఫలమునకు అమ్ముకొని, ట్రస్టు నష్టంమీద, రు 46,000 లాభం చేసుకున్నది.

10. ఎన్.టి.ఎస్. నం. 511లోని స్థలంలో మిగతా భాగం నందలి అనేక బిల్డింగులు యిప్పుడు ట్రస్టుకు ప్రయోజనకరంగా లీజుకు యివ్వబడి ఉండలేదు. ఇదివరకు ఇవి లీజుకు యివ్వబడి, వాటిమీద సుమారు రు. 1500 నెలసరి అద్దె మొత్తం లభించేది.

11. వీలునామాలో ఒక వాక్యం ఉన్నది. "ఈ 3—3—56 తేదీ తరువాత నాచే సేకరింపబడు యితర ఆస్తులు కూడా నా ట్రస్టు ఆస్తుల క్రింద చేర్చబడవలెను" అని వ్రాయబడి ఉంది. ఎగ్జిక్యూటిక్స్ తనంతతానే కవితిలక ప్రింటింగ్ ప్రెస్సును,కనకాంబ పెయింట్స్ అండ్ వార్నిషెస్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్లను, అమ్మివేసిందనీ, ఆంధ్ర ఇండస్ట్రియల్ సిండికేట్ లిమిటెడ్ నుంచి రావలసిన అప్పును వసూలు చేసుకున్నదనీ, మేనేజింగుట్రస్టీ చెబుతున్నాడు, ఆమె 3-3-56 తరువాతను, మరణానికి ముందున్నూ ఎట్టి ఆస్తులను సేకరించిఉండలేదని చెప్పబడుతున్నది. మరణశాసనంలోని అనుబంధం ప్రకారం బ్యాంకులలో ఉన్న సొమ్ము, ప్రోనోటు బాకీలు శ్రీ రామానుజరావుకు యివ్వబడవలసిందని వ్రాయబడి ఉన్నది. కానీ, ట్రస్టీలు సదరు అనుబంధమును లీగల్‌గాను చెల్లనిదిగాను పరిగణించలేదు. అయినప్పటికీ సదరు అనుబంధమును రద్దుచేయించడానికి చట్టప్రకారం ఎట్టి చర్య తీసుకొనబడి ఉండలేదు. దానికిఫలితంగా ట్రస్టుకు దాదాపు లక్షరూపాయల నష్టం సంభవించింది.

12. ఎగ్జిక్యూటిక్సు చనిపోయిన తరువాత ఆమె ఉత్తర క్రియలకు, పెద్దకర్మకు అయిన ఖర్చు రు. 850 లు. 3—3—56 తేదీ వీలునామాలో ఎగ్జిక్యూటిక్స్ సదరు ఖర్చులకుగాను తాను ఇతర ఏర్పాట్లను చేసుకున్నట్లు చెప్పిఉన్నప్పటికీ, ట్రస్టు లెక్కలలో సదరు ఖర్చులు, ఇమా ఖర్చుల క్రింద వ్రాయబడి ఉన్నవి.

(అసలు ప్రతి)

మావరింటెండెంటు.

ప్రజాస్వామ్య పక్షాలతో యుద్ధసంఘం

పి. ఎస్. పి. అధ్యక్షుని సూచన

కాకినాడ, అగస్టు 10:— 'నేడు చైనావల్ల రానున్న ప్రమాదాన్ని అరికట్టడానికి ప్రతి భారతీయుని సంఘటితపరచి వారి సహకారంతో సన్నద్ధపరచడానికి మన జాతీయ ప్రభుత్వం సత్వరం పూనుకోవాలని రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ కాతా జనార్దనరావు విస్సు యిక్కడన్నారు.

నేడు విపరీతంగా ధరలు పెరిగిపోవడానికి కారణమైన చీకటిబజారునుకక్షిణంలరికట్టాలని, పదేపదే తాను వల్లిస్తూవచ్చిన 'సోషలిజం'ను ప్రధానమంత్రి నెహ్రూ వెంటనే అమలులో పెట్టాలని అప్పుడే ప్రజలలో నిజమైన చైతన్యం రాగలదనీ, అట్టి ప్రజాచైతన్యం లేనిదే ప్రపంచం అంతా మనకు బాసటయై నిలిచినా, శత్రువును నిర్జించడం సంభవం కానేరదనికూడా శ్రీ జనార్దనరావు వక్కాణించారు.

సామాన్య పరిస్థితులపట్ల కూడ విశ్వాసం ప్రకటించి, ప్రజాస్వామ్య సూత్రాలయందు విశ్వాసముండే వారినందరితోను యుద్ధసంఘం ఒకటి వెంటనే ప్రభుత్వం యేర్పరచాలనికూడా పి. ఎస్. పి. అధ్యక్షుడు సూచించారు.

ప్రజాస్వామ్య సిద్ధాంతాలను పాటించే పార్టీ ఏదైనా నేడు చైనా సవాల్‌ను ఎదుర్కొనవలసిన సమయం ఆసన్నమైనదని కూడ శ్రీ జనార్దనరావు పలికారు.

మావద్ద సేల్స్‌మన్‌గా పనిచేసిన శ్రీ సి. వి. కృష్ణమూర్తి ది 1—8—63 నుండి మా సర్వీసులో లేరు. కావున మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు యిందుమూలముగా తెలియజేయడమైనది. మాకుకాని, మాకంపెనీలకుకాని, ఇవ్వవలసిన బాకీలు నేరుగా పంపవలెను. అన్యథా జరిగినయెడల మేము బాధ్యులము కామని యిందు మూలముగా ప్రకటించుచున్నాము.

ప్రభాకర్ ఏజన్సీస్,
బ్రాహ్మణ వీధి, విజయవాడ —1

నోటిఫికేషన్

2—8—63 తేదీ నోటిఫికేషనుకు పొడిగింపుగా, ప్రజలకు యిందుమూలమున తెలియపరచున దేమనగా కృష్ణా, గుంటూరు జిల్లాలలో 1—10—63 మొదలు 30—9—64 వరకు కల్లు షాపుల అమ్మకం హక్కు ఆయా కలెక్టర్ల ఆఫీసులలో కలెక్టరుచేగాని, ఆయన నామినీచేగాని, ఆయా జిల్లా యెదుట తెలిపిన తేదీలలో ఉ. 11 గం. కు వేలం వేయబడును.

కృష్ణాజిల్లా—28, 29, అగస్టు '63.
గుంటూరుజిల్లా 30, 31 అగస్టు '63.

2. షాపులు తెరవబడు ప్రదేశముల గురించిన వివరములు, పాటపెట్టదలచిన వారు అనుసరించవలసిన షరతులు పైనగల కలెక్టర్ల ఆఫీసులలోను, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్, గుంటూరు, డిస్ట్రిక్టు ప్రొహిబిషన్ ఆఫీసర్లు, డివిజనల్ ఆఫీసర్లు, తహశీలుదార్ల ఆఫీసులలోను ఆఫీసు వేళలలో తెలుసుకొనవచ్చును.

కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్,
డిప్యూటీబోర్డ్, ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్,
హైదరాబాద్, 6—8—63.

ప్రాచీన భారతంలో రాజనీతి

బందరురోటరీలో ప్రసంగం

(మన విలేఖరి)

బందరు, అగస్టు 10:— స్థానిక కో ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకుహాలులో మొన్న జరిగిన రోటరీ సమావేశంలో ఆంధ్ర జాతీయ కళాశాల ప్రాచ్యభాషా విభాగాధ్యక్షుడు శ్రీ భాగవతుల కుటుంబరావు, — 'ప్రాచీన భారతంలో రాజనీతి' ని గూర్చి ప్రసంగించారు. శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి అధ్యక్షత వహించారు.

పూర్వ రాజనీతి పద్ధతులను వివరిస్తూ ప్రస్తుతాన్ని పోల్చి చూచుకునే పని శ్రోతలకు వదలివేశారు.

ఆదిలో, రాజ, రాజ్య వ్యవస్థ లేదనీ, సమాజంలోనివారు కొన్నిధర్మాలకు, కట్టుబాట్లకులోబడి సంచరించే వారనీ, క్రమేపీ రాజు పాలన అవసరం వచ్చిందనీ, వంశపారంపర్య రాజు ఏర్పడటానికి పూర్వం రాజుల ఎన్నిక పద్ధతి వుండేదనీ, వారు అనుసరించటానికి అనువుగరాజ్యాంగాలు రూపొందింప బడేవని, చట్టనిర్మాణ సభలు — నేడు మనం ఎరుగున్న మాదిరివే ఆనాడు విరివిగా వుండేవని శ్రీ రావు అన్నారు. వేదాది గ్రంథాలలోని పెక్కు సామ్య పదాలను ఆయన ఉదహరించారు.

భౌజ్యం, స్వారాజ్యం, వైరాజ్యం, రాష్ట్రిక భేదాలతో రాజ్యాంగాలు ఉన్నట్లు కనిపిస్తవనీ, నైతిక ఆధ్యాత్మిక ధర్మ సమ్మతమైన బ్రహ్మశక్తి, సైనిక ధర్మయుతమైన క్షాత్రము సహకరించి రాజ్యాంగాలు సర్వసమ్మతంగా ఆనాడు నడిపేవారనీ శ్రీకుటుంబరావు వివరించారు. ధర్మదూరులగు రాజులు—నాయకుల ఉనికివల్ల దేశరిష్టాలు సంభవిస్తాయని చరకంలో వ్రాయబడి వున్నదనీ, చెబుతూ, ధర్మపథము వీడిన రాజులను గూర్చి వేదముల నుండి, మను ధర్మశాస్త్రమునుండి, బౌద్ధవాఙ్మయమునుండి, దేశ చరిత్రనుండి పెక్కు ఉదాహరణలను ఆయన యిచ్చారు. రాజు పన్నులను తేనెటీగవలె సేకరించవలెనే గానికట్టెలు కొట్టువానివలె కాదని శ్రీ రావు వక్కాణించారు. రాబడిలో 6 వ వంతు రాజు పన్ను వసూలు చేయు అధికారము వాడు గలదన్నారు. ధర్మరాజు ఉన్న దేశము సుభిక్షమే నన్నారు.

అశ్వపతి యనురాజు తానియ్యబోయిన ధనమును నిరాకరించిన ముని బాలునితో "నా దేశములో అహితాగ్నులు కానివారు, విద్యలేనివారు, మద్యం తాగేవారు, స్వైరవృత్తిగల పురుషులు వ్యభిచారిణులు లేరే, ఏలోపము జూచి నాదానము పుచ్చుకోవ్వవయ్యా ' అని దీమాతో నిలదీసి అడుగగలిగాడు. ఏదీ యీనాడు ఒక్క విషయంలో అట్లా మాట్లాడగలిగే పాలకులేరీ, అని శ్రీ రావు సవాలు చేశారు.

పాలకులకు స్వంత ధనం అంటూ ఉండకూడదంటానికి అశోకుని ఉదాహరణగా చెప్పారు. అశోకుడు కుక్కుటారామ మనే విహారానికి బొక్కసమునుండి దానము చేయదలిచాడు. కాని మంత్రి మండలి అడ్డు తగిలారు. అయితే యీదేశానికి యీశ్వరు దెవరయ్యా! అని ప్రశ్నించాడు. మీరే! స్వామీ అన్నారు మంత్రులు. రాజ్య బొక్కసమ్నుండి ఒక్క ఆరామానికి ధనం యివ్వలేని నేను యీశ్వరుణ్ణా నా స్వంతంగా వున్న అర్ధ ఉసిరికాయంత బంగారం మాత్రమే యివ్వగలిగాను. ఇదీ నా స్థితి అన్నాడు అశోకుడు.

'తమ ఆస్తిపాస్తుల పట్టిక యివ్వటానికి తటపటాయించే నేటి పాలకు లెక్కడ నాటివారెక్కడ' అన్నారు.

శ్రీ తాడేపల్లి బసవయ్య వందనా లర్పించారు.

జరుగువానిపాలెం హత్యలకేసులో ముద్దాయి విడుదల

బందరు, అగస్టు 9:— శ్రీ వి. ఆర్. చలపతిరావు జిల్లా సెషన్సుజడ్జి, జరుగువానిపాలెం (దివితాలూకా) ముగ్గురి కూనికేసులో, ఈ నెల 5వ తేదీని తీర్పు చెప్పారు. ముద్దాయిపై 302 క్రింద మోపిన మూడువార్జీలలో అనుమానానికి తావిస్తూ నేరమురుజువుకాలేదంటూ ముద్దాయి అప్పికట్ల వెంకటసుబ్బయ్యను విడుదలచేశారు.

తన భార్య ముదెమ్మకు,తనసోదరునకు అక్రమ సంబంధమున్నట్లు అనుమానించి ముద్దాయిగత మార్చి 20 రాత్రి భార్యను, కుమార్తెలైన అమ్మగారు (వయస్సు8), అప్పమ్మ (వయస్సు 5) లను గడ్డపలుగుతో పొడిచి చంపెనన్నది నేరారోపణ.

తనముందున్న సాక్ష్యసరంజామాయావత్తూ సమీక్షించి జడ్జిగారు ముద్దాయి తన భార్యను అనుమానించినట్లు, సాక్ష్యము లైటు పడలేదనీ, అటు భార్యనుగాని, ఇటు ముద్దు బిడ్డలనుగాని చంపటానికి ప్రబలకారణం కనిపించలేదనీ అన్నారు. పరిస్థితులు తర్కించిన మీదట ముద్దాయిపై కేసు సహేతుకమైనసందేహానికి అవకాశంలేకుండా రుజువుకాలేదని ముద్దాయిని విడుదల చేశారు.

శ్రీ జి. ఎస్. ప్రకాశరావు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసు నడిపారు. శ్రీ పి. రామశేషయ్య, శ్రీ ఎస్. సత్యనారాయణ రావు ముద్దాయిపక్షాన హాజరైనారు. (మ. వి.)

శ్రీ పొట్లూరి వెంకటాచార్యులు మృతి

గుడివాడ, అగస్టు 7 :— స్థానిక ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తలు ప్రజాసేవకులు శ్రీ పొట్లూరి వెంకటాచార్యులు గుడివాడలో తమ నివాసగృహమందు 3 వ తేదీ రాత్రి 9గంటలకు హృద్రోగంవల్ల స్వర్గస్థులైనారు. ఈయనవయస్సు 52 సంవత్సరాలు. ఈయనకు భార్య, నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు కలరు. ఈయన1933వ సంవత్సరంలోసత్యాగ్రహంచేసి జైలుకు వెళ్ళినారు. నాటినుండి కాంగ్రెసుసంస్థయందే ఉండి, ప్రజాసేవయే పరమావధిగా తమ జీవితమును గడిపినారు.

గుడివాడ పంచాయితీ సమితి ప్రెసిడెంటు శ్రీ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు మొదలు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఘంటా కృష్ణమూర్తి, గుడివాడమున్సిపలుచైర్మను శ్రీకొగంటి రాజశేఖరయ్య, శ్రీమతి వల్లభనేని కమలకుమారి (ఎం. ఎల్. సి.) శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, శ్రీ తాతినేని జనార్దనరావు, మొదలగు పుర ప్రముఖులు, మిత్రులు, బంధువులు శ్రీ వెంకటాచార్యుల భౌతిక దేహాన్ని కడసారి దర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. (మ. వి.)

ఆంధ్ర ఫిల్ము వాణిజ్యమండలి కొత్త అధ్యక్షుడు శ్రీ దారా సత్యనారాయణ

కాంగ్రెస్‌పార్టీ తీసుకుంటున్న చర్య

నియంతృత్వానికి త్రోవతీస్తుందని రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, అగస్టు 11:— కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గాలలో ఉన్న ప్రముఖకాంగ్రెస్‌వాదు లందరూ తమ పదవులకు రాజీనామా ఇచ్చి కాంగ్రెస్ సంస్థకు సేవచేయడానికై సంసిద్ధులు కావాలని కాంగ్రెస్‌పార్టీ చేసిన నిర్ణయం, ఇందుకు వారుతీసుకుంటున్న చర్య ఇండియాలో నియంతృత్వ పరిపాలన ఏర్పడటానికే త్రోవ తీయగలదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారి తమభయాందోళనలను వ్యక్తపరిచారు.

ఇలాంటి చర్యను అమలుపరచడంవలన దేశంలో కాంగ్రెసే ప్రభుత్వము , ప్రభుత్వమే కాంగ్రెస్ అన్న అభిప్రాయం ఏర్పడగలదని, పోలీసు అధికారులు, సైనికాధికారులు సంయుతం కాంగ్రెస్‌వారికి గులాములై, సలాములుచేస్తూ వారి ఉత్తర్వులను అనుసరించ గలరని రాజాజీ వ్యాఖ్యానించారు. దీనివలన పార్టీకి, ప్రభుత్వానికి భేదం అనేది లేకుండా పోయి భారతదేశంలో త్వరలోనే చైనా, సోవియట్ రష్యలలో పరిస్థితులవంటి పరిస్థితులు తలఎత్తగలవని ఆయన తెలియజేశారు.

నిన్న ఉదయం మా ప్రతినిధి రాజాజీతో ఇంటర్వ్యూచేసి, కాంగ్రెస్‌పార్టీ చేకొంటున్న తాజా చర్యలను గురించి అనేకప్రశ్నలు అడగ్గా, అందుకు ఆయన సమాధానా లిస్తూ, తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఇటీవల కాంగ్రెస్ పొందిన పరాజయాలు విషయంలోను, కాంగ్రెస్ మంత్రివర్గాలలో ఏర్పడిన చీలికల విషయంలోను చర్యతీసుకోడానికే కాంగ్రెస్ ప్రస్తుతపథకం ఉద్దేశించబడినప్పటికీ, దీని మూలంగా దేశంలో పార్టీ పరిపాలన అనేది ఏర్పడి, నియంతృత్వానికి త్రోవతీయగలదని తామభయపడుతున్నామని ఆయనతెలియజేశారు.

"చైనా, రష్యలలో పార్టీకి ప్రభుత్వానికి భేదంలేదు. కాంగ్రెస్ ప్రస్తుత ప్రతిపాదన మూలంగా ప్రభుత్వ పరిపాలనలో సమర్థులైన పార్టీసభ్యులను, పార్టీపరిపాలనలోకి మార్చివేయడం జరుగుతుంది. ఇవి రెండూ ఒకటే నన్నట్లు, ఒకటేసంస్థ అయినట్లు అభిప్రాయం ఏర్పడుతుంది. ఇది చాలా ప్రమాదకరం.

"జనరల్ ఎన్నికలముందు కాంగ్రెసుమంత్రులు రాజీనామా చేయాలని నేను కోరుతున్నమాట నిజమే. అది అన్నిపార్టీలకూ, న్యాయమూ, మేలుకూడా. అప్పుడు మెజారిటీగలపార్టీ, శాసనసభలకు ఎన్నికలకై తమ వ్యక్తులను నిర్ణయించుకుని వారిని మంత్రులయేటట్లు చేయడంద్వారా, కాక, పార్టీ నిర్మాణంకోసం తన మనుష్యశక్తి కూడగట్టుకునే ఏర్పాట్లు చేసుకోగలుగుతుంది. కాని ఇప్పుడు కాంగ్రెస్ తీసుకోబోతున్న చర్య వలన అపరిస్థితి తల్లక్రిందు లవుతుంది"—అని వివరించారు రాజాజీ.

కాంగ్రెస్‌పార్టీ అంతరంగిక వ్యవహారాలపై తమకెలాంటి ఆసక్తిలేదని, అయితే పార్టీకి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే ఇట్టి చర్య దేశక్షేమానికి తగినదని రాజాజీ తెలియజేశారు.

సభలు, పారిశ్రామిక, కళా వైజ్ఞానిక ప్రదర్శనలు

గుంటూరు దసరాపండుగ రోజులలో ఏర్పాటు

గుంటూరు, అగస్టు 10 :— బాపూజీ సేవా సంఘం కార్యవర్గం సంఘ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశమై రానున్న దసరా పండుగ రోజులలో గుంటూరు జిల్లాలోని సాంఘిక సంస్థల వ్యవస్థాపకులు, కార్యకర్తల మహాసభలను జరుపడానికి తీర్మానించారు.

ఈ సభలను పురస్కరించుకుని పారిశ్రామిక, వైజ్ఞానిక కళాప్రదర్శనాన్ని భారీఎత్తున ఏర్పాటుచేయడానికి, గుంటూరు జిల్లా ఆయా రంగాలలో సాధించిన పురోగమనాన్ని తెలియజేసే ఒక సావనీరును ప్రకటించడానికి, బాపూజీ సేవా సంఘం తీర్మానించారు.

ఈ మహోత్సవాలను పురస్కరించుకొని ఘనంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించారు.

ఒంగోలుకు గుండ్లకమ్మ నీరు సరఫరా

ఒంగోలు, అగస్టు 10:—

ఒంగోలుకు సమీపమునగల గుండ్లకమ్మ నదినుండి, ఒంగోలులో రంగారావు చెరువుకు పంపుల ద్వారా నీరు తోడి నింపుచున్నారు. యీ పంపు చెయ్యబడిన నీరు చెరువులోనే శుభ్రపరచబడుచున్నది.

ఒంగోలులో గల నీటి యిబ్బంది దృష్ట్యా, ఒంగోలు మునిసిపాలిటీ పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు డిపార్టుమెంటును కోరగా, ఆ డిపార్టుమెంటుచే పై చర్య తీసుకొనబడుచున్నది.

నిరుటి సంవత్సరం కూడ మే నెల నుండి అక్టోబరు వరకు, గుండ్లకమ్మనుండి ఒంగోలు రంగారావు చెరువుకు నీరు పంపుల ద్వారా సప్లయి చెయ్యబడింది. యిందుకు సుమారు రు. 350 రూపాయలు ఖర్చుపెట్ట బడింది.

మార్కెట్ కమిటీలకు సమగ్ర బిల్లు

వచ్చే అసెంబ్లీసమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు వ్యవసాయమంత్రి ప్రకటన

హైదరాబాద్, అగస్టు 11 :— వచ్చే శాసనసభలో మార్కెట్ కమిటీల సమగ్రబిల్లు ప్రవేశపెట్టబడుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి గురువారంనాడు భోనగిరిలో జరిగిన జిల్లా మార్కెట్ కమిటీల చైర్మన్ల సమావేశంలో అన్నారు.

చైర్మన్లు ఈ బిల్లులో గల సవరణలు పరిశీలించి తమ సూచనలు యివ్వాలని మంత్రి తమ ప్రసంగములోఅన్నారు. రాష్ట్రంలోరూ.350 కోట్లు విలువగల ఆహారపంటలు పండుతున్నాయని, రు. 150 కోట్లు మార్కెట్ కేంద్రాల ద్వారా అమ్మబడుతున్నాయనీ, శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

జిల్లా మార్కెట్ కమిటీల చేర్మన్లు రైతుకు వారు ఉత్పత్తి చేసిన పంటలకు న్యాయమైన ధర గిట్టేటట్లు చూడాలని వ్యవసాయమంత్రికోరారు.

అంతకు ముందు భోనగిరి మార్కెట్ కమిటీ చైర్మను ఆహ్వానసంఘం అధ్యక్షుడూ అయిన శ్రీటి. లక్ష్మారెడ్డి స్వాగతంచెప్తూ, 1930 నాటి హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ చట్టం మార్చవలసిన అవసరం ఎంతైనా కల దన్నారు.

పంచాయతీ రాజ్ సంస్థలకూ,మున్సిపాల్టీలకూ మాదిరిగానేమార్కెట్‌కమిటీలకుకూడా 'మండలి' ని ఏర్పాటు చేయాలని సూచించారు.

మార్కెట్ కమిటీల కార్యకలాపాలు వివరించేందుకు ఒక మాసపత్రికను ప్రకటించడం అవసరమని కూడా శ్రీ లక్ష్మారెడ్డి సూచించారు.

రాష్ట్రప్రభుత్వ మార్కెటింగ్ శాఖ డైరెక్టరు శ్రీకె. సుబ్బారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో 247 మార్కెట్ కేంద్రాలు వున్నాయనీ, అక్కడ మార్కెట్ కమిటీలు పనిచేస్తున్నాయనీ చెప్పారు.

శ్రీ కె. నాగేంద్రరావు అభినందనలు తెలిపారు.

* * *

గురువారంనాడు జరిగిన భోనగిరి పంచాయతీ సమితి సమావేశంలో మాట్లాడుతూ, ఉత్పత్తిని పెంచడానికి ప్రతివారూ కష్టపడి పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ఉద్బోధించారు.

రాజానగరం సమితి అభివృద్ధి పనులకు ధనం మంజూరు

రు 1,88,321

రాజానగరం, అగస్టు 10:— తూర్పుగోదావరిజిల్లా రాజానగరం పంచాయతీసమితి స్థాయీ సంఘాలు, సర్వసభ్యసమావేశాలు, సమితి అధ్యక్షులు శ్రీ పద్మిముత్యాలరావు (ఎం. ఎల్. ఏ) అధ్యక్షతన 7 వ తేదీన, రాజానగరంలో జరిగాయి.

ఈ సమావేశాలలో గ్రామీణ నీటిసరఫరా పథకంక్రింద, రు 85,000 లు, వ్యవసాయం, రవాణా పథకంక్రింద రు 20,000 లు సమాజాభివృద్ధి నిధులనుంచి కేటాయించబడినాయి. పూర్వపుజిల్లాబోర్డురోడ్ల నిర్వహణకు, రు. 66,716 లు, సమితి ఏరియాలోని మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తుకు రు 16,605 లు మంజూరుచేస్తూ ఏకగ్రీవంగా తీర్మానింపబడింది.

సమితి ఏరియాలోని మరొక ఆరుకేంద్రాల "కేర్" సంస్థ సహకారంతో ఈ సంవత్సరం వెయ్యిమంది ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు, మధ్యాహ్నభోజనసౌకర్యాలను విస్తృతపరచే ప్రతిపాదనను సమితి ఆమోదించింది.

తర్వాత రాజమండ్రి సహకారసంస్థల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఓ. బాపినీడు సమితిసభ్యులను సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ అల్పవ్యవధి ఋణ ఆవశ్యకతను, సేవాకార్యకలాపాలను వివరించారు. మేలుజాతి విత్తనాలు, వ్యవసాయ పరికరాలు/ఎరువులు నిమిత్తం, సాంద్రవ్యవసాయ సాఫల్యానికి, సకాలంలో సేవాసహకారసంస్థలు రైతులకు తోడ్పడాలని ఆయన అన్నారు.

కాకినాడ ప్లాంట్‌ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ బి. శేషావతారం ఉపన్యసిస్తూ క్రిమికీటకాల బారినుంచి పంటలను పరిరక్షించేందుకు, సాంద్ర వ్యవసాయ సాఫల్యానికిగాను అన్నిపంచాయతీలు సహకారసేవాసంస్థలు స్ప్రేయర్లను, క్రిమిసంహారక మందులను కొని వుంచుకోవాలని కోరారు. తెల్లకంకి పట్టకుండా వరిపంటను పరిరక్షించుకొనేందుకు ప్రతి పంచాయతీ, సహకారసంస్థ పుష్కలంగా "ఎన్‌డ్రిన్" నిల్వచేసుకొని వుండడం ఎంతైనా అవసరమని కూడా ఆయన సూచించారు.

సమితి ఏరియాలో ఏప్రిల్‌నుంచి ఈ నాలుగు నెలలపాటు జరిగిన అభివృద్ధి కార్యకలాపాలను బి. డి. ఓ. శ్రీ తంత్రవహి జోగిరాజు వివరించారు. (మ. వి)

మహ్మద్ జయంత్యుత్సవంలో అన్నదానం

మంగళగిరి, అగస్టు 10:— ప్రవక్త మహమ్మదు జన్మదినోత్సవం 4 వ తేదీన జనాబ్ యస్.యం. హబీబ్ షేఖుఉమ్మా సాహెబు అధ్యక్షతను జరుపబడెను. అంజుమన్—ఏ—హిమాయత్ ఇస్లామియా సంఘమువారి యాజమాన్యమున గతనెలరోజులనుంచి ఖురాన్ చెప్పించబడెను.

సుమారు రెండువేలమందికిపైగా అన్నదానం అంజుమన్‌వద్ద చేయబడింది. (మ. వి)

ఒంగోలు కౌన్సిల్ సమావేశం

ఒంగోలు, అగస్టు 10:— స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం యీమధ్య సమావేశమయి 1962—63 వ సంవత్సరం పరిపాలనా నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించింది. సమావేశానికి చైయిర్మన్ శ్రీ వరదా నారాయణరావు అధ్యక్షత వహించారు.

పరిపాలనా నివేదికను శ్రీ జి. శేషేంద్రశర్మ ప్రవేశపెట్టారు.

ఈ సంవత్సరం మున్సిపాలిటీ ఆదాయం పద్దు క్రింద రు. 13,75,430 లు ఖర్చుపద్దు క్రింద రు. 35,15,600 —లు చూపబడింది.

రేడియో

మంగళవారం – ఆగస్టు 13
శక 1885 శ్రావణ 22

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉ: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా.,7—15 ప్రసూతాంశం, 7—20 హిందుస్థానీ సంగీత శిక్షణ,7—30 సుగంసంగీతం,7—45రామాయణం,మ:11—40 ఉన్నత పాఠశాలలకు కవుల కావ్యాలు: శివాజుడు ఉదాహరణాత్మక ప్రసంగం,12—30 కార్మికుల కార్యక్రమము, 1—30 వాద్యగోష్ఠి, 1—50తె. వా.,2—00 హైదరాబాద్‌వివిధ, 2—20 హైదరాబాద్ బి వళి, 6—00స్థానిక ప్రకటనలు, 6—05 గ్రాం. వా.,6—20సుగం సంగీత్,6—30 నగరవాణి సంగీత సాహిత్య సామరస్యం క్షేత్రయ్య పదం: అర్ధరివాలి:పారా ప్తం ప్రా: విస్సా అప్పారావుతో పరిచయం, సంగీతం: ఎమ్. జగన్నాథరావు క్షేత్రయ్యపదాలు వి. ఆర్. దవం ,7—00 తె. వా.,7—45 రేడియో వార్తావాహిని, 8—00 శ్రోతలుకోరిన పాటలు, 8—30 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్.

హైదరాబాద్ – బి 89.42 మీ

11—40 హైదరాబాద్ ఎ వళి,12—10 ఎస్. ఎల్. ఎస్.శాస్త్రి: వయొలిన్,12—30 హైదరాబాద్ ఎ వళి,2—00వాతావరణసూచన, ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి:వయొలిన్, 6—00 హైదరాబాద్ ఎ వళి 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—25 విరామ సంగీతం.

విజయవాడ – 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35ప్రసార విశేషాలు, 6—40 అం. వా,6—45 భక్తి రంజని:అన్నమాచార్య కీర్తనలు, వోలేటి వెంకటేశ్వర్లు ఎమ్. వి.రమణమూర్తి ఓ. పాండురంగ రాజు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా.,7—15 నేటి విశేషం, 7—20 చతురంగ కదంబ కార్యక్రమము,7—30బడేగులాం అలీఖాన్, 8—00 అం. వా., 8—15దేశభక్తి గేయాలు, 8—30 వడలివాడ సుబ్బయ్య:వయొలిన్,11—30 లఘుగానము, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12—10భారతదేశం వైభవం,12.—20 వాద్య సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 వనితావాణి స్త్రీలకార్యక్రమమువువ్వగోపాల కరుణశ్రీసంగీత రూపకంనుండి మంచి మర్యాద—ఎవరైనా మన యింటికొచ్చి నప్పుడు ప్రసంగము, 1—30ఫిల్మ్ సంగీతం, 1—50తె.వా., 6—00స్థానికప్రకటనలు, 6—05 గ్రాం. వా.,6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి ప్రత్తిలో యెరువులు:—దాని ఉపయోగములు రూపకం, 7—00 తె. వా.,7—15 గ్రామస్థుల కార్యక్రమం,7—30 సాహిత్యవంచని సాహిత్య కార్యక్రమము సమకాలీన సాహిత్యము—మన ప్రసంగము కొండముది శ్రీరామచంద్రమూర్తి, 8—00 పాంచజన్యం రూపకం, 8—30 కల్పలత శ్రోతలుకోరిన పాటలు.

పాలకొండలో శిల్పపారిశ్రామిక సంఘం స్థాపన

పాలకొండ, అగస్టు 10 :— పాలకొండ గ్రామం శిల్ప పారిశ్రామికులు భాసూరు వారి మ్యాకులలో సమావేశమైనారు. సభకు పట్టణములోని శిల్ప పారిశ్రామికు లందరు హాజరైనారు. శ్రీ పండూరు చక్రధరాచారి సభకు అధ్యక్షత వహించారు.

పనులు కోల్పోయిన స్వర్ణకారులకు యితర పనులు కల్పించుటకు ప్రభుత్వ సహాయమును అర్థించుటకు , తదితర విధముల వీరి పురోభివృద్ధికి యితర శిల్ప పారిశ్రామికుల అభివృద్ధికి పాటుపడుటకు పాలకొండ పట్టణ శిల్ప పారిశ్రామిక సంఘము ఏర్పాటు చేయబడింది.

దిగువ పేర్కొన్న సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు : శ్రీ మారోజు కామేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ జవ్వాది కామేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ లావేటి జోగారావు, సహాయ కార్యదర్శి: శ్రీ మురుమళ్ళ వీరభద్రాచారి.ఏడుగురు సభ్యులు.

జగన్నాథపురం భవన ప్రారంభోత్సవం

జగన్నాథపురం, అగస్టు 10 :— కంచికచర్ల పంచాయతీ సమితి జగన్నాథపురం గ్రామంలో సమితి ప్రాథమిక పాఠశాల భవనానికి కంచికచర్ల బ్లాకు డెవలెపుమెంటు ఆఫీసరు శ్రీ డి. చింతాలు 5వ తేదీని ప్రారంభోత్సవం చేశారు. జగన్నాథపురం పంచాయతీఅధ్యక్షులు శ్రీ తుమ్మ ప్రకాశరెడ్డి అధ్యక్షతనసభజరిగింది. గ్రామస్తులనుద్దేశించి శ్రీ డి. చింతాలు ప్రసంగించారు. ఈ కార్యక్రమమునకు పంచాయతీ విస్తరణాధికారి శ్రీ ఎ. పున్నయ్య సోషల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజరు శ్రీ కె. సాంబిరెడ్డి హాజరైనారు.

భీమవరంలో పంచదార పంపకం

భీమవరం, అగస్టు 10 :— భీమవరం తాలూకాలో మేజరు పంచాయతీలకు , మున్సిపాలిటీకి, పంచదార ఆగస్టు 3 వ తేదీ వరకు 355 బస్తాలు యివ్వడ మైనది.

4 ఆగస్టు నుంచి 19 వ తేదీ వరకు మిగిలిన సగం మంజూరు చెయ్యబడింది.

తహసీల్దారు శ్రీ గోపాలరాజు విజ్ఞప్తి ఫలితంగా కలెక్టరు 23 బస్తాలు హెచ్చు వినియోగదారుల నిమిత్తం అదికంగా శాంక్షను చేయుటం జరిగింది.

మేజరు పంచాయతీలనుంచి పరిశ్రమల వారినుంచి పంచదార సరిపోవడంలేదని విజ్ఞప్తులు వస్తున్నాయి.

నెలకు 900 బస్తాలు కలెక్టరు మంజూరు చేస్తే, ఈ తాలూకాలో సక్రమంగా వర్తులకు సంతృప్తి కరంగా పంచదార పంపకం చేసేందుకు వీలుంటుందని కిరాణా వర్తకసంఘం కార్యదర్శి శ్రీ సుంకర యుసులయ్య జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేస్తున్నారు.

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు-ఆం.ప్ర.

ప్రైరిటన్ ట్రేడింగ్ కం. ప్రైవేట్ లిమిటెడ్,
మర్కెంటైల్ చేంబర్స్, గ్రాహంరోడ్డు, బల్లార్డ్ ఎస్టేట్స్, బొంబాయి-1.
హైదరాబాద్ & సికింద్రాబాద్ లకు ఏజంట్లు :
మెస్సర్స్. ఇ. ఎ. గఫర్ అండ్ సన్
సిద్ధియంబర్ బజార్, హైదరాబాద్ ఆం. ప్ర.
సబ్ డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్. బొల్లం భూమయ్య అండ్ కో., మంచిర్యాల్ ★ మెస్సర్స్. మదన్‌లాల్ సోహన్‌లాల్, కామారెడ్డి ★ మెస్సర్స్. మూసా అబ్దుల్లా మూసర్, నిజామాబాద్ ★ మెస్సర్స్. నరేంద్రుల శంకరయ్య అండ్ సన్స్, కొత్తగూడెం ★ మెస్సర్స్. శ్రీ విమ్మ కంట్ కంపెనీ, వరంగల్.

హెచ్చరిక నోటీసు



పేటెంట్ రిజిస్టరు నం. 73681.

ఇందుకు సంబంధించిన వారందరికీని ఇందుమూలముగ తెలియజేయునదేమన, ఈ నాగలి, పైన చూపబడియున్నట్లు ఇండియన్ పేటెంట్స్ అండ్ డిజైన్స్ అక్టు, 1911, క్రింద భారత ప్రభుత్వంచే, నం. 73681 పేటెంట్ క్రింద ఈ మాక్లయింట్ల పేర రిజిస్టరు చేయబడియున్నది:

వెల్లనాయగం మాణిక్యం థేవర్,
(వి. ఎం. థేవర్),
"కోనీ నాగళ్ళు" తయారు చేయువారు,
మేలూర్ (మధురై జిల్లా)

పై నాగలి డిజైను కూడ డిజైను రూల్సు క్రింద రిజిస్టరు చేయబడియున్నది. ఇందుమూలముగ హెచ్చరిక ఇవ్వబడేమనగా, ఏ ఇతర వ్యక్తి, లేక ఫరము, లేక కంపెనీచే గాని, యీవస్తు ఇండియన్ యూనియన్‌లో ఎక్కడైనా పై నాగలికి యథాతథమైన లేక మోసగించు విధముగ దీనిని పోలియుండు ఏ రకపు నాగలినిగాని ఉపయోగించుట పేటెంట్ మరియు డిజైన్ రిజిస్ట్రేషను క్రింద పై డిజైను నాగలిని ఉపయోగించుటకు పై మా క్లయింట్లకుగల చట్టబద్ధమైన ఏకైక హక్కును భంగపరచడమగును; మరి, మా క్లయింట్లు అట్టి వ్యక్తి, ఫరము లేక కంపెనీ మీద లా ప్రకారము తగు చర్యలు — సివిల్ లేక క్రిమినల్ లేక రెండు విధముల — వెంటనే తీసికొనగలరు, మరియు ఇందుకగు ఖర్చులు, గుణపాఠకముగు నష్టపరిహారముకూడ రాబట్టుకొనగలరు.

ఎల్. ఆర్. స్వామి,
(ట్రేడ్‌మార్క్స్, డిజైన్స్, పేటెంట్, & కాపిరైట్ రిజిస్ట్రేషన్ ఏజంటు),
తేనాంపేట, మద్రాసు—18, ఫోన్: 72629.

PARAMOUNT.

క్రొత్త

ప్రొటెక్స్ అన్నింటికి పనికివచ్చే టాల్కం పౌడరు. కుటుంబములోని వారందరూ వాడుటకు దివ్యమైనది



చక్కని సువాసన, సర్వ ప్రయోజనకరమైన మేలు రకం టాల్క్ కలది ప్రొటెక్స్. స్నానాల తరువాత, ఎంత రోజులలోను కుటుంబంలో ప్రతి వారు వ్రాసుకోడానికి ఆదర్శ ప్రాయమైనది. అతి తక్కువ, చవక ధరకు పెద్ద డబ్బా నిండా వచ్చే ప్రొటెక్స్ కొనుక్కోండి.

ప్రొటెక్స్

అన్నింటికి పనికివచ్చే టాల్కం పౌడర్

PTP: 6-7 Telg



దయతో అంగీకరించారు

వెల్డింగ్ ఎక్విప్‌మెంటు, ఎలెక్ట్రోడ్స్ ట్రాన్సుఫార్మర్ల ఉత్పత్తికి కలకత్తాలోని ఫ్యాక్టరీలు కాక, బొంబాయి, దుర్గాపూర్, భిలాయ్, రౌర్‌కెలా, మద్రాసులలో నెలకొల్పబడుతున్న అనేక గ్యాస్ ఫ్యాక్టరీలలో ఇది ఒకటి. మా అనుబంధ సంస్థ, ఏషియాటిక్ ఆక్సిజెన్ అండ్ యాసిటిలిన్ కంపెనీ లిమిటెడ్, ఇదివరకే కలకత్తా, భిలాయ్, బరౌని, దుర్గాపూరులలో తన గ్యాస్ ఫ్యాక్టరీలద్వారా ఈ పరిశ్రమకు సహాయ పడుతున్నది.

ఏషియాటిక్ ఆక్సిజన్ లిమిటెడ్

8 డల్‌హౌసి స్క్వేర్ ఈస్ట్, కలకత్తా - 1

దేశరక్షణలోను, పరిశ్రమలలోను గ్యాస్ ప్రముఖ పాత్ర వహిస్తోంది

Printed and Published by S. V. SWAMY, B.A. on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATA SESHIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802577

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 222 ★ చిత్తూరు: మంగళవారం 13-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

కెన్యాలో కన్యాశుల్కం: పెళ్ళికూతురు ధర 90 మేకలు

నైరోబీ, ఆగస్టు 12—కెన్యాలో పెళ్లి కూతుళ్ల ధరలను తగ్గించడానికి, విడాకులు, వ్యభిచారాలను తగ్గించడానికి ఒక సంస్థ ఏర్పడింది. దీని పేరు కెన్యా కన్యాశుల్క సంస్కరణోద్యమ సంస్థ. ఇది ఇటు మగపిల్లలను గన్న తల్లిదండ్రులకు, అటు ప్రభుత్వానికి కూడా సహకారం అందచేస్తుంది. కెన్యాలో పెళ్ళికూతుళ్ల ధరలు జాతి కొక రకంగా వున్నాయి. అన్నిటికంటే పెద్ద ధర 90 మేకలు, 9 ఆవులు. వీటిని పెళ్ళికూతురి తండ్రికి సమర్పించుకోవాలి. కెన్యా న్యాయశాఖ మంత్రి క్రింటే ఏడు 12 ఆవులు ఇచ్చి ఒక అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు.

పశువుల దొమ్మవ్యాధి నిర్మూలనకు నత్తల సంహారం

ఢిల్లీ, ఆగస్టు 12—పశువులకు దొమ్మ వ్యాధి కారకులైన నత్తగుల్లల సంహారానికి రాష్ట్రంలోని జన్నవాడ చెర్వులో ఒక నూతన కీటకాన్ని కనుగొన్నారు. ఈ జలచరాలు చెర్వులలో కొత్త నీరు వచ్చినప్పుడు హెచ్చుగా కన్పిస్తున్నవి. తమ రెండు కాళ్లతో నత్తగుల్లను పట్టుకొని తమ కొండెలో నత్తగుల్ల శరీర భాగాన్ని పొడిచి చంపగలశక్తి వీటికి వున్నది. వీటిలోని నత్తగుల్లలు పశువులకు సంబంధించిన దొమ్మ వ్యాధి క్రిములను ప్రసారం చేస్తున్నవి.

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలు నిరవధికంగా వాయిదా

సభ్యత్వాల రద్దు ముఖ్య కారణమని వివరణ

శ్రీ శాస్త్రితో సంప్రదింపులపై శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 12

రాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వాలపై అప్పీళ్ళ విచారణకు వచ్చిన శ్రీ బన్సీలాల్ లక్షలకొద్ది సభ్యత్వాలను త్రోసిపుచ్చిన కారణంగా రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలు నిరవధికంగా వాయిదాపడినవని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఢిల్లీనుంచి తిరిగివచ్చి ఒక ప్రకటన చేశారు.

తీసివేసిన సభ్యులందరినీ తిరిగి నమోదు చేసేలాగు చూస్తామనీ, ఎన్నికలను వాయిదా వేయాలని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో సంప్రదించిన తర్వాత నిర్ణయాలు జరిగినవనీ వారన్నారు.

లక్షలకొద్ది ప్రాథమిక సభ్యులకు సభ్యత్వం లేకుండా ఎన్నికలు జరిపించడం సరికాదనీ, శ్రీ బన్సీలాల్ తీసివేసిన వారందరినీ తిరిగి యథావిధిగా చేర్చుకోవటం జరుగుతుందనీ వారన్నారు.

ఈ రోజు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికూడా ఢిల్లీనుంచి హైదరాబాదుకు తిరిగి వచ్చారు. రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలు వాయిదా పడినట్లు తాను విన్నానని వారన్నారు. రాష్ట్ర పరిశీలన సంఘం అధికారాలు కలిగి ఉండి కూడా శ్రీ బన్సీలాల్ 150 వేలమంది సభ్యులను జాబితానుంచి తీసివేయడం అన్యాయమని వారన్నారు. తీసివేసిన సభ్యులను ఏ వర్గానికి చెందినవారైనా విధిగా తిరిగి నమోదుచేయాలని వారన్నారు. పరిస్థితి ఇట్లా ఉండగా లక్షలకొద్ది సభ్యులను తీసివేయడం సరికాదని ముఖ్యమంత్రి అన్నారు.

ఇక్కడ సభ్యత్వ జాబితాలపై అప్పీళ్లను విచారించే నిమిత్తం శ్రీ బన్సీలాల్‌ను ఇక్కడికి పంపిన విషయం శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి తెలియదట. వారీవిషయమై తమ విశ్వాసాన్ని వ్యక్తపరచినట్లు ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర ఎన్నికల నిర్వాహకుడు శ్రీ తులసీదాస్ జాధవ్ షోలాపూర్‌నుంచి మహారాష్ట్ర కాంగ్రెసు ప్రతినిధిగా వోటుచేసి వోడినందున, వారికి అసంతృప్తి వర్గాల పట్ల కొంత సానుభూతి ఉండటం సహజమేనని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

జిల్లా ఎన్నికోద్యోగుల నియామకం విషయంలో కూడా శ్రీ జాధవ్ చాల త్వరపడ్డారనీ, సహాయ నిర్వాహకుల ఏర్పాటు కూడా మాకు చాల ఆశ్చర్యాన్ని కలిగించిందనీ వారన్నారు.

ఇక్కడ నిష్పక్షికంగా ఎన్నికలు జరిపించడానికి వచ్చిన జిల్లా ఎన్నికోద్యోగులు వాదోపవాదాలకు దిగుతూ శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి పేరును వాడుకోటం అనుచితంగా ఉన్నదని వారన్నారు.

ఈ విన్యాసాలు, ప్రకటన పట్ల అధికార పక్షాలు హెచ్చుగా ఉత్సాహాన్ని వెలిబుచ్చారు. మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నివాస గృహం నిండా ఈ రోజు మంత్రులు, శాసన సభ్యులు, ప్రముఖకాంగ్రెసు వాదులు గుమిగూడారు.

రాష్ట్రంలోని కాంగ్రెసు సంస్థల ఎన్నికలు నిరవధికంగా వాయిదా పడినట్లు రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు జిల్లా కాంగ్రెసు సంఘాలన్నింటికీ, రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ఉద్యోగికి వర్తమానాలు పంపారు.

ప్రస్తుత కాలనిర్ణయం దృష్ట్యా ఎన్నికలు జరిపించే వీలు కనిపించడం లేదనీ, నూతన కార్యక్రమాన్ని నిర్ణయించి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సమ్మతించేటట్లు కొత్తగా ఎన్నికలు జరుగుతవనీ రాష్ట్ర కాంగ్రెసు ప్రచార కార్యదర్శి శ్రీ శీలం సిద్దారెడ్డి తెలియజేశారు.



ఢిల్లీలో శుక్రవారంనాటి అఖిలభారత కాంగ్రెసు సమావేశంలో వేదికపై ఆసీనులై ఉన్న శ్రీయుతులు మొరార్జీదేశాయ్, వై. బి. చవన్, సి. సుబ్రహ్మణ్యం, జగ్జీవన్‌రాం, దర్బారాసింగ్‌లు

చైనాతో చేయి కలపలేదు

పాకిస్తాన్‌మంత్రి బుకాయింపు

రావల్పిండి, ఆగస్టు 12—భారతదేశంపై దుష్టబుద్ధి తలంపుతో చైనాతో పాకిస్తాన్ చేయి కలిపినదనీ, సరిహద్దులో సైన్యాలను సమీకరిస్తున్నదన్న ఆరోపణలు నిరాధారమైన అబద్ధాలని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టో అన్నారు.

పాకిస్తాన్ మంత్రి మండలి మొన్న రాత్రి అత్యవసర సమావేశం జరిపినది. కాశ్మీర్ సమస్యపై చర్చించినట్లు తెలుస్తున్నది.

భారతదేశం పాకిస్తాన్‌పై ఇటీవల దుష్ప్రచారం చేస్తున్నదనీ, భారతదేశమే సరిహద్దులో సైన్యాలను సమీకరిస్తున్నదనీ అన్నారు. పాకిస్తాన్ శాంతి మార్గాన్నే అనుసరిస్తున్నదట.

రాజమండ్రి, ఆగస్టు 12—ఈ ఏడు కూడా గోదావరి నదీతీర ప్రాంతంలో వరదల ప్రమాదం హెచ్చుగా సంభవించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం కూనవరం, భద్రాచలం, దొమ్మగూడెం తాలూకాలకు హెచ్చరిక చేసింది.

పంజాబు సభాపతి రాజీనామాకు సిద్ధం

చండీఘర్, ఆగస్టు 12—పంజాబు శాసనసభ సభాపతి శ్రీ ప్రబోధ్‌చంద్ర, కాంగ్రెస్ సంస్థలో కృషిచేసేందుకు సభాపతి పదవికి తను రాజీనామా యీయ సిద్ధంగా ఉన్నట్టు ప్రధాని నెహ్రూకు తెలియచేశారు.

ఎ. ఐ. సి. సి. తీర్మాన దృష్ట్యా తానిట్లు చేశాననీ, అసలు రెండునెలలు పూర్వమే సభాపతి పదవికి రాజీనామా యిచ్చి సంస్థలో పనిచేయ దలచినట్లు ప్రధాని నెహ్రూకు వ్రాసి ఉన్నాననీ కూడా శ్రీ చంద్రా విలేఖరులకు తెలిపారు.

మంత్రుల రాజీనామాల తీర్మానంపై రాష్ట్ర మంత్రుల నాయకుల హర్షం

రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా శ్రీ సంజీవరెడ్డికి మినహాయింపు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 12—

కాంగ్రెసు సంస్థను బలపరిచే నిమిత్తం పాత కాంగ్రెసు వారందరూ మంత్రిపదవులకు రాజీనామాయిచ్చి సంస్థలో సేవ చేయాలన్న తీర్మానాలపట్ల రాష్ట్ర మంత్రులు, కొందరు కాంగ్రెసు నాయకులు తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

కాని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాజీనామా యిస్తానని యిదివరకే తెలియజేసినా, మన రాష్ట్ర ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా వారికి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

వారీ క్రింది విధంగా తెలియజేశారు:— ప్రముఖులుగావున్న కాంగ్రెసువారందరూ మంత్రిపదవులకు రాజీనామాలు యిచ్చి కాంగ్రెసు సంస్థలో కృషి చేయుటం లాభదాయకంగానే వుంటుంది. కాని ఈ నియమం అందికి వర్తింప జేయరాదు. ప్రస్తుత మన రాష్ట్రం పరిస్థితులు ఇతర రాష్ట్రాలకన్నా కొంత భిన్నంగా వున్నవి. ఈ కారణంగా పై నియమాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిపరకూ మినహాయింపు యివ్వాలని కోరుతున్నాము.

"ఈ తీర్మానంలోని ముందు, వెనుకలు యోచించే సంపూర్ణంగా అర్థం కావడంవున, ఏ విధంగానూ వ్యాఖ్యానించలేకున్నాము' అని మరి కొందరు మంత్రులు అన్నారు.

రాష్ట్ర ప్రణాళికల మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు. కేంద్ర కార్యవర్గంచేసిన ఈ తీర్మానం చాల హర్షించదగినది. ఈ తీర్మానం అమలు జరుగుటం వల్ల కేంద్ర రాష్ట్రాలలోని ప్రముఖ ముఖ్యమంత్రులు కాంగ్రెసు సంస్థపట్ల ప్రజలకు తిరిగి విశ్వాసం జనింపజేయటానికి వీలున్నది. ఇందుకు ప్రజలలో విరివిగా ప్రచారం సాగవలసివుంది. ఇదివరకే చాలమంది ప్రముఖులు తమ మంత్రిపదవులకు రాజీనామాయిస్తామని వెల్లడిచేయుటం చాల హర్షదాయకమైన విషయం. కాని రాష్ట్ర వ్యవహారాలకు సంబంధించిన బాధ్యతలను నిర్వహించటంలో కూడా మనం హెచ్చు జాగ్రత్త చూపవలసి వున్నందున పై తీర్మానానికి సంబంధించినంతవరకూ కొన్ని మినహాయింపులు అవసరమై వున్నవి.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తమ మంత్రి పదవిని ఇదివరకే రెండుసార్లు త్యజించి సంస్థ శ్రేయస్సుకు పాటుపడ్డారు. ప్రస్తుత మన రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా వారు యిదే విధంగానే వుండవలసినఅవసరం హెచ్చుగా వున్నది.

"పరిపాలన భారం వహిస్తున్నవారందరూ కాంగ్రెసు సంస్థ ప్రచారానికిపూనుకుంటే, పాలక బాధ్యతను ఎవరు స్వీకరిస్తారు. శ్రీ సంజీవరెడ్డి యిదివరకే చాలకాలం కాంగ్రెసు సంస్థలో పనిచేశారు. వారి నాయకత్వాన రాష్ట్రం హెచ్చుగా అభివృద్ధి చెందినది" అని పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య అన్నారు.

"మంత్రి పదవికి రాజీనామా యిస్తానని శ్రీ సంజీవరెడ్డి చెప్పుతున్నవారి తర్వాత ఈ బాధ్యతను నిర్వహించటానికి హెచ్చు నైపుణ్యంగల వ్యక్తి మరొకరు కావాలి. వారు యిటీవల ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చిన కారణంగా రాష్ట్ర కాంగ్రెసులో కలతలు చెలరేగినవి. ప్రస్తుతం మనరాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమం ఎడతెరపి లేకుండా సాగుతున్నందున, శ్రీ సంజీవరెడ్డిని రాజీనామా యివ్వకుండా చూడాలి" అని పట్టణ పాలకశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అన్నారు.

"ప్రస్తుత మన రాష్ట్ర నాయకత్వంలో ఏ విధంగానూ మార్పులు రాకుండా చూడాలి. శ్రీ సంజీవరెడ్డి సేవ రాష్ట్రానికి హెచ్చుగా అవసరమై వున్నది" అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అన్నారు.

"ఇతర కాంగ్రెసు నాయకులతో పోల్చి చూచుకొన్నప్పుడు శ్రీ సంజీవరెడ్డి పరిపాలనా అందరికన్నా, కాంగ్రెసు సంస్థలోనే హెచ్చుగా పనిచేస్తూవచ్చారు. కావున కేంద్ర కాంగ్రెసు తీర్మానం ఎంత హర్షదాయకమైన శ్రీ సంజీవరెడ్డి అన్వయింపకుండా చూడాలి. వారి నాయకత్వం రాష్ట్రానికి చాల అవసరం" అని రాష్ట్ర కాంగ్రెసు ప్రచార కార్యదర్శి శ్రీ శీలం సిద్దారెడ్డి అన్నారు.

ఇదే విధంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి అన్నారు.

అధికారకాముకులకు మంచి గుణపాఠం

రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:—కాంగ్రెసు నాయకుల్లో చాలమంది మంత్రి పదవులకు రాజీనామా యిచ్చి, సంస్థలో సేవ చేయటం చాల లాభదాయకమైన చర్య. ఈ తీర్మానం పదవులు కావాలని ప్రాకులాడే కాంగ్రెసువారికి మంచి గుణపాఠం నేర్పగలదు. అందులో ఫరూకాబాదు, రాజ్‌కోట ఎన్నికలవల్ల మాకు కలిగిన అనుభవాన్నిబట్టి ఇటువంటి తీర్మానాలు చర్యలు అనివార్యమైనవి. దాని వల్ల కాంగ్రెసు సంస్థ హెచ్చుగా బలపడగలదు. ఇంతేకాక పార్టీ నియమావళిలో ఏకీరీ సభ్యత్వ గొడవ లేకుండా చేయుటానికి కూడా చాల ఉపకరిస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొనటానికి వీలున్నది.

ప్రధాని శ్రీ నెహ్రూ తన పదవికి రాజీనామా యివ్వరాదని కేంద్ర కాంగ్రెసు చేసిన తీర్మానం చాల ఉచితంగానే ఉన్నది. కాని ఇప్పుడు ముఖ్యమంత్రులందరూ తమ పదవులకు రాజీనామా యివ్వటానికి ముందుకు రావాలి. ఈ విధంగా ఇదివరకే చాలమంది రాజీనామా యిస్తామని ముందుకు రావటం హర్షదాయకమైన విషయం.

శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:—అధికార కాముకులకు మంచి గుణపాఠం నేర్పటానికి కేంద్రం చేసిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. దాని వల్ల సంస్థ గౌరవం పెరుగుతుంది. మంత్రివర్గంలో పదవులకన్నాసంస్థ అభివృద్ధి చాల ప్రధానంగా గుర్తించాలి.

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలు, తీర్మానాలకు హెచ్చు ప్రాధాన్యం యివ్వవలసివుంటుంది. దేశంలో నైపుణ్యం కలవారు చాలమంది వున్నారు. ఒక వ్యక్తి పదవిని నిర్వహించటానికి, మరొక వ్యక్తి అసాధ్యుడని చెప్పడం సత్యదూరం కాగలదు.

శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రాన్ని వదలిపోవటానికి ఆంధ్ర ప్రజలు సమ్మతించరనీ, ఇందుకు ప్రజలందరూ ఆందోళన చేయాలనీ కాంగ్రెసు పార్టీ ప్రధాన విప్పు శ్రీ ఎం. వి. యస్. సుబ్బరాజు అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి రాజీనామా శ్రీ నెహ్రూకు సమర్పణ

కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్: ముఖ్యమంత్రిగా బ్రహ్మానందరెడ్డి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 12—

తన ముఖ్య మంత్రి పదవికి రాజీనామాయిస్తూ, రాజీనామా పత్రాన్ని ప్రధాని శ్రీ నెహ్రూకు సమర్పించావనీ, ఆగస్టు 20 లోగా దానిపై అంతిమనిర్ణయం జరగగలదనీ, కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ కామరాజ్ నియుక్తుడు కాగలడనీ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు.

శ్రీ సంజీవరెడ్డి స్థానే పార్టీ నాయకుడుగా ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని ఎన్నుకుంటారని అభిజ్ఞవర్గాలవల్ల తెలుస్తున్నది.

ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన శ్రీ సంజీవరెడ్డి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఈ క్రింది విధంగా అన్నారు: నేను యిదివరకే నా రాజీనామా పత్రాన్ని శ్రీ నెహ్రూకు ఆగస్టు 4 న సమర్పించాను. నా రాజీనామా పత్ర భవితవ్యాన్ని గురించి ఢిల్లీలోని పెద్దలకే వదలివేశాను. నేను రాజీనామా పత్రాన్ని సమర్పించినప్పుడు అక్కడ ఒక్క బ్రహ్మానందరెడ్డితప్ప ఎవ్వరూ లేరు.

దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించటానికి కాంగ్రెసు పెద్దలు ముందుకు రావాలని చాలకాలంగా భావిస్తూనే ఉన్నాము. శ్రీ కామరాజ్ ప్రతిపాదనలతో ఈ అభిప్రాయానికి ఒక రూపం వచ్చింది. తను కూడా రాజీనామా చేయుస్తున్నట్లు శ్రీ కామరాజ్ హైదరాబాదులోనే ప్రధాని శ్రీ నెహ్రూకు తెలియజేశారు. కాని ఈ విషయాన్ని అప్పుడు చాల గోప్యంగా వుంచుతూ వచ్చారు.

చాలమంది కాంగ్రెసు ప్రముఖులు ముఖ్యమంత్రి పదవులను నిర్వహిస్తున్నందున సంస్థ జాగోగులను గురించి హెచ్చుకాలం పనిచేయలేకున్నారు. ముఖ్యమంత్రులకు ఎప్పుడూ ఫైళ్లను చూడటంతప్ప వేరే కన్పించదు. రోజూ 1 గంటకన్నా హెచ్చుగా కాంగ్రెసు సంస్థను గురించి ఆలోచించటానికి వీలుండదు. ముఖ్యమంత్రులకు కాంగ్రెసుపార్టీ కార్యక్రమం ఒక స్వల్పకాలిక చర్యగా మాత్రమే ఉన్నది.

ప్రధాని శ్రీ నెహ్రూ కొందరు ముఖ్యమంత్రులను సమష్టిగానూ, మరి కొందరు ముఖ్యమంత్రులను వ్యక్తిగతంగానూ కలుసుకుంటూ వచ్చారు. నేను వ్యక్తిగతంగానే శ్రీ నెహ్రూను కలుసుకొని చర్చలు జరిపాను. ప్రస్తుతం ప్రధాని శ్రీ నెహ్రూవద్ద రాష్ట్ర, కేంద్ర మంత్రుల రాజీనామాలు 40కిపైగా వున్నవి. అందరి రాజీనామాలు అంగీకరిస్తారని ఇప్పుడే చెప్పడానికి వీలులేదు. రాజీనామా చేసిన వారిలో కాంగ్రెసు పార్టీలో పనిచేయటానికి ఎందరు అర్హులో ఆలోచించి నిర్ణయాలు జరుగును. ఈ సమస్యకు సంబంధించిన అన్ని విషయాలు

(మిగతా 2 వ పేజీలో)

చైనా పాకిస్తాన్ కలిసి దాడిచేసే అవకాశం

నెహ్రూ అనుమానం: రక్షణ సన్నాహాలపై అభయం

ఢిల్లీ, ఆగస్టు 12—

చైనా, పాకిస్తాన్‌లు చేతులు కలిపి ఒకేసారి భారతదేశంపై దాడిచేసే అవకాశాలు లేవనడానికి వీలులేదని ప్రధాని శ్రీ నెహ్రూ వివిధ ప్రతిపక్షాల నాయకులతో నిన్న ఇక్కడ మాట్లాడుతూ అనుమానం వెలిబుచ్చారు.

వివిధ ప్రశ్నలకు జవాబు లిస్తూ శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు: "చైనా అభిమతం ఏమిటో తెలుసుకోవడం కష్టం. కమ్యూనిస్టు సిద్ధాంతంలో విరోధియైన రష్యా కూడా చైనా ఉద్దేశాలు ఏమిటో పసిగట్ట లేకపోతున్నది.

అక్టోబర్‌లోకంటె ఎక్కువ విరోధిసైన్యాలు

"టిబెట్‌లోనూ, ఉత్తరసరిహద్దులోనూ చైనా సైన్యాల సమీకరణ గత అక్టోబర్‌లోకంటె ఇప్పుడు ఎక్కువ భారీఎత్తున జరుగుతున్నది. అంటే తిరిగి దాడి జరపడానికి కిది నాంది కావచ్చు. లేక భారతదేశంపై వత్తిడి తీసుకువచ్చే రాజకీయ తంత్రం కావచ్చు.

"తూర్పు వైపున చైనా సైన్యాలు మెక్‌మాహన్ రేఖకు అంటిపెట్టుకొని స్థావరాలు నెలకొల్పుకొన్నాయి. 20 కిలోమీటర్లమందలం లోపలనే ఈ స్థావరాలు ఉన్నాయి.

"అయితే చైనావారు తక్షణమే దాడి జరుపుతా రనడానికి వీలులేదు. వర్షాకాలంలో సైనిక చర్యలు అసాధ్యం. కాని సరిహద్దులో రకరకాల వదంతులు వ్యాపిస్తున్నాయి. బహుశా వీటిని పుట్టించేవారు కూడా చైనావారే కావచ్చు.

భారతదేశం సంసిద్ధం

"ఏ సమయంలో దాడి జరిగినా సరే త్రిప్పికొట్టడానికి భారత రక్షణ సైన్యాలు అవసరమైన ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉన్నాయి.

"చైనా విమానాలు దాడిచేసే పక్షంలో ముందుగానే పసిగట్టి ఎదుర్కొనడానికై దేశంలోని అన్ని ముఖ్య నగరాలవద్ద, పారిశ్రామిక కేంద్రాలవద్ద రాడార్ సౌకర్యాలను కల్పించుకొన్నాము.

"విమానాల యుద్ధం విషయంలో చైనావారికి రెండు లోపాలు ఉన్నాయి. మొదటిది టిబెట్‌లో విమాన యుద్ధ సన్నాహాలు చేయలేదు. విమానాల దాడి జరిగితే సింకియాంగ్ నుంచి కాని, పెకింగ్‌నుంచి కాని జరగాలి. చైనా ఏ యుద్ధం చేసినా స్థానికంగానే జరుగుతుంది. ప్రపంచ యుద్ధానికి దారితీయలేదు. భారీఎత్తున దాడి చేసేవారే అంతులేని చిక్కులలో ఇరుక్కొంటారు.

"ఏ పరిస్థితిని ఎదుర్కొనడానికైనా భారతదేశం సిద్ధం. భారతదేశ సంసిద్ధతను ప్రభుత్వమే కాక మిత్రదేశాలు కూడా అంచనా వేశాయి."

90 నిమిషాలు జరిగిన ఈ గోష్ఠిలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్, స్వతంత్రపార్టీ, జనసంఘ్, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు నాయకులు, కాంగ్రెసు సభ్యులు పాల్గొన్నారు.

కొలంబో రాజ్యాలనుంచి జవాబు ఏమీలేదనీ, చైనా కొత్త దాడి ప్రయత్నాలను గురించి భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు వారికి ఎరుకపరుస్తున్నదనీ ప్రధాని తెలిపారు.

భారతదేశ వాదాన్ని తేలికచేస్తూ పెకింగ్‌లో సింహళం రాయబారి చేసిన వ్యాఖ్యానాలపై సింహళ ప్రభుత్వం వివరణం వెలిబుచ్చినదని కూడా శ్రీ నెహ్రూ తెలిపారు.

రక్షణ సన్నాహాలపై శ్రీ నెహ్రూ హామీ ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంటులో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నాలను ఆపుజేసినట్లు లేదు.

బొంబాయిలో పనివారి సమ్మె

42 మంది అరెస్టు: 300 మంది నిర్బంధం

బొంబాయి, ఆగస్టు 12—బొంబాయిలో సమ్మె చేస్తున్న పురపాలక ఉద్యోగులలో 42 మందిని భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు. పురపాలిక సంస్థల వద్ద తచ్చాడుతున్న మరొక 300 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

పురపాలక ఉద్యోగుల సంఘం ఆదేశాన్ని పురస్కరించుకుని గడచిన అర్ధరాత్రినుంచి ఈ సమ్మె ప్రారంభమయింది. మొత్తం పురపాలక ఉద్యోగుల సంఖ్య 31 వేలు. వీరిలో అధిక సంఖ్యాకులు సమ్మెలో పాల్గొంటున్నారు. నేటి ఉదయం 11—30 గంటలవరకు— పనికి హాజరుకానివారి సంఖ్య ఖచ్చితంగా తెలియలేదు. కాని ఉద్యోగుల సంఘం మాత్రం తమ సమ్మె నూటికి నూరుపాళ్ళు జయప్రదమైనట్లు చెబుతున్నది.

వీధులు ఊడ్చేవారు పనికి హాజరు కాకపోవడంతో నగరంలో అప్పుడే చికాకు, గలీజు ప్రారంభమయింది.

వీటి సరఫరా ఆస్పత్రులు మొదలయిన అత్యవసర సంస్థలలో పనివారు మానివేయడం వల్ల ఆ పనుల్లో మహారాష్ట్ర హోంగార్డులను నియమించారు. పరిస్థితిని జాగ్రత్తగా గమనించి వుంటున్నట్లు ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ పి. కె. సావంత్ నేటి ఉదయం చెప్పారు. శాంతికి భంగం కలిగే సంఘటనలేమీ జరగలేదనీ, పరిస్థితి శాంతియుతంగా వుందనీ పోలీసులు చెప్పారు.

బొంబాయిలో ఇప్పటికి వారంరోజులుగా ఎడతెరిపిలేకుండా కుండపోతగా వర్షం కురుస్తున్నది. వర్షాలు ఇలాగే కురుస్తుంటే మురుగు నీటిపారుదల, పారిశుద్ధ్యం పెద్ద సమస్యలుగా ఏర్పడగలవు. ఈ సమ్మె చాలా "దురదృష్టకరమైనది" అని మేయరు శ్రీ బందూక్‌వాలా అన్నారు. నగరాన్ని శుభ్రంగా వుంచడంలో ప్రజలు తోడ్పడాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆయుధాల కొనుగోలుకు రూ. 2727 లక్షలు

రక్షణనిధినుంచి కేటాయింపు: సైనిక సంక్షేమానికి రు. 35 లక్షలు

ఢిల్లీ, ఆగస్టు 12—

జాతీయ రక్షణ నిధిలో అధిక భాగం రక్షణ సామగ్రి కొనుగోలుకు ఖర్చుచేస్తారు. ఇందుకు రూ 2727 లక్షలు ప్రత్యేకిస్తున్నట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించినది.

వివిధ పద్దుల క్రింద రక్షణ నిధినుంచి మొత్తం రూ. 28 కోట్లు ఖర్చు చేయడానికి అనుమతి లభించినది.

రక్షణసామగ్రి తరవాత సైనికులు సైనిక కుటుంబాల సంక్షేమానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు. ఈ పద్దు క్రింద రూ. 35 లక్షలు ప్రత్యేకించారు. కేంద్ర పౌరసంఘం ద్వారా ఈ ధనాన్ని ఖర్చుచేస్తారు.

రక్షణ నిధి ధనాన్ని ఇంకా యుద్ధంలో మరణించినవారు, వికలాంగులు అయినవారి కుటుంబాలకు సహాయం చేయడానికీ, చైనాలో భారత యుద్ధఖైదీలకు ఆహారం బట్టలు పంపడానికీ, నిధుల వసూలుకు సంబంధించిన ఇతర అత్యవసర ఖర్చులకూ, విద్యార్థులకు తుపాకి పట్టడంలో శిక్షణ ఇవ్వడానికై విద్యాసంస్థలలో ప్రత్యేక సదుపాయాలు చేయడానికీ, సరిహద్దులో సైనికుల వినోదానికి విందులు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి కూడా వినియోగిస్తారు.

రక్షణ నిధి క్రింద వచ్చిన బంగారాన్ని బంగారు నగలను ఉపయోగించే విషయమై సలహా ఇవ్వడానికి గ్వాలియర్ మహారాణి అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. చరిత్రాత్మకమైన విలువ ఉన్న వాటిని ప్రదర్శనశాలలో పెట్టుతారు. బంగారం పరిమాణం విలువకంటే ఎక్కువధర వచ్చే పక్షంలో కొన్ని నగలను వేలం అమ్ముతారు.

ప్రభుత్వ కలాపాల్లో అలస్యం తగ్గింపు

అవినీతి నివారణకు నెహ్రూ సూచన

పాట్నా, ఆగస్టు 12— ప్రభుత్వ కార్యకలాపాలలో ఆలస్యాల నివారణ ద్వారా అవినీతిని కొంత తగ్గించవచ్చని ప్రధాని శ్రీ నెహ్రూ సూచించారు.

బీహారు అవినీతి నిర్మూలన సమ్మేళన సమావేశకర్త, భారత్ సాధుసమాజ్ కార్యదర్శి స్వామి హరినారాయణానంద్‌కు వ్రాసిన లేఖలో శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా పేర్కొన్నారు: "అవినీతిని మనం ఆక్షేపించి ప్రయోజనం లేదు. దాని నిర్మూలనకై మనమే ఆచరణయోగ్యమైన కార్యక్రమాలను రూపొందించి అమలు జరపాలి. ఈ కార్యక్రమాలకు సత్ఫలితం కావడానికి ప్రభుత్వోద్యోగులు, ప్రజలు సహకరించాలి. ప్రభుత్వ కార్యకలాపాలను త్వరితగా జరిపిస్తూ ఉంటే అవినీతికి అవకాశాలు తగ్గిపోతాయి.

కరాచీ సమీపంలో రైలుకు బస్సు ఢీ

12 మంది మృతి: 20 మందికి గాయాలు

కరాచీ, ఆగస్టు 12—నిన్న ఇక్కడ ఒక ప్రయాణికుల బస్సు ఒక రైలు ఇంజన్‌తో ఢీకొనడంవల్ల కొందరు స్త్రీలతో సహా మొత్తం 12 మంది మరణించడం, 20 మంది గాయపడడం జరిగింది.

కరాచీకి ఒక లైన్ క్రాసింగువద్ద ఈ ప్రమాదం జరిగింది. రైలు ఇంజను ఢీకొన్న వెంటనే బస్సు ముక్కలయ్యి కొట్టింది. ఫలితంగా ముగ్గురు ప్రయాణికులు అక్కడే కుప్పకూలి పడి మరణించారు. తొమ్మిదిమంది ఆస్పత్రిలో మరణించారు.

చిత్రజగత్తు!



'నేను మీ సినిమాకి రాసినంత బాగా...ఏ సినిమా గురించీ మా పత్రికలో రాయలా!...'

చాలా థాంక్స్! ఇవాళో రేపో... దాదాపు డబ్బులన్నీ తిరిగొచ్చేస్తాయి! ఓ- ప్రింట్ తీసుకువెళ్ళి డబ్బులు చేసుకోండి!...'

ఏండుగా ప్రవహించే కాంతివంతమైన

ఐరిస్ సిరాలు

రిసర్చి కెమికల్ లేబొరేటరీస్

బెంగుళూరు—12 మద్రాసు—20

మెస్సర్స్.
జాన్‌బేకర్ & సన్స్,

ఆ సైనీస్

కిల్లిక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

"లైట్ హౌస్"

బ్రాండ్ ఉక్కు ఆకురాళ్ళు

తయారుచేయువారు

మెకలెక్ ఇండస్ట్రీస్

15-8-429, ఫీల్‌ఖానా

హైదరాబాద్, ఆం. ప్ర.

టెలిఫోన్: 42587

ను ఆంధ్రప్రదేశ్ అంతకు అధికారముపొందిన సాకీసులుగ నియమించినటు ప్రకటింప సంతసించుచున్నారు.

జిల్లా, టౌన్‌వారి డీలర్‌షిప్‌కు దరఖాస్తులు అధికారము పొందిన స్టాకిస్టులకు పంపవలెను

A.A.

సి. పి. డబ్ల్యు. డి., నాగపూర్

హైదరాబాద్‌లో సి. టి. ఐ. కి హాస్టల్ బిల్డింగు (ఫస్ట్ ఫేజ్) నిర్మించటానికి నాగపూర్, సి. పి. డబ్ల్యు. డి. నాగపూర్ సెంట్రల్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిచే ఇండియా ప్రెసిడెంటు తరఫున సీల్డు ఐటెం రేటు టెండర్లు అప్రూవు కాబడి, అర్హులైన సి. పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లనుంచి, పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. ఎస్. లైన్ల అప్రూవు లిస్టులో నున్న వారినుంచి 21—8—63 న. 3 గం.ల వరకు కోరబడుచున్నవి. ఎస్టిమేటు ఖరీదు రూ. 5,66,220 — టెండర్లు అదే రోజు సా. 3—30 గం. లకు తెరువబడును. ధరావతు సొమ్ము రూ. 13,906 — ట్రెజరీలో రశీదు రూపంలో లేదా బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిటు [illegible] టెండరులతో పంపవలెను. షరతులు, టెండరు ఫారములు నాగపూర్, సి. పి. డబ్ల్యు. డి. నాగపూర్ సెంట్రల్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారి ఆఫీసునుండి గాని, హైదరాబాద్, సుల్తాన్ బజార్, సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్ సెంట్రల్ సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్‌గారి ఆఫీసునుండి గాని రూ. 16 లు (పోస్టు ఖర్చులదు) చెల్లించి ఆఫీసు రోజుల్లో మ. 3 గం. లలోపుగ 19—8—63 వరకు పొందవచ్చును. పైన తెల్పిన ప్రకారము ధరావతు సొమ్ము డిపాజిటు లేకుండ పంపు టెండర్లు వెంటనే నిరాకరింపబడును. DA-XI(773)63.

ఉత్తరప్రదేశ్ మంత్రుల రాజీనామా

శ్రీ శాస్త్రితో శ్రీ త్రిపాఠీ ప్రభృతుల మంతనాలు

ఢిల్లీ, ఆగస్టు 12—ఉత్తర ప్రదేశ్‌లో పదిమందుగురు మంత్రులు రాజీనామాలు సమర్పించినందువల్ల ఏర్పడ్డ విషమ పరిస్థితి నివారణకు నేడు తిరిగి కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో, ఉత్తర ప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ శ్రీ చతుర్భుజ శర్మలు విడివిడిగా కలుసుకొని సంప్రదింపులు జరిపారు. శ్రీ త్రిపాఠీ, శ్రీమతి ఇందిరాగాంధీని కూడా కలుసుకొన్నారు.

ఉత్తరప్రదేశ్ మాజీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఉపాధ్యాయ కూడా నిన్న శ్రీ శాస్త్రితో చర్చలు జరిపారు. అఖిల భారత కాంగ్రెసు సమావేశానికై ఇచటికి వచ్చిన ఉత్తర ప్రదేశ్ మంత్రులందరూ నేటిరాత్రి తిరిగి లక్నో వెళ్ళారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్త, లక్నోకు బయలుదేరి వెళ్ళేముందు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కూడా కలుసుకొన్నారు.

నిన్న మధ్యాహ్నం లక్నో చేరుకొన్న శ్రీ గుప్తా, సాయంత్రం లక్నోలో, ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ విశ్వనాథ దాసును కలుసుకొన్నారు.

అనంతరం లక్నో విలేఖరులతో ప్రసంగంలో మంత్రుల రాజీనామాలు స్వీకరించారా అన్న ప్రశ్నకు జవాబుచెప్తూ, "వారి రాజీనామా పత్రాలు నా వద్దనే ఉన్నాయి. ఇంకా ఏమీ నిర్ణయించలేదు." అన్నారు.

"పదిమందుగురు మంత్రులతోనూ మీరు తిరిగి సంప్రదింపులు ప్రారంభిస్తారా?" అని అడుగగా "ఏమౌతుందో చూద్దాం" అనిమాత్రం జవాబు చెప్పారు.

పదమూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల రాజీనామాల విషయం విలేఖరులు ప్రశ్నించగా "అంతరంగ ప్రధాని నెహ్రూతో రాజీనామా లియ్యటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపాం. ఏదో ముఖ్యమంత్రులను, సీనియరు మంత్రులను, కాంగ్రెసుసంస్థలో పనిచేయమంటే, వారందరూ అలా చేస్తారు" అని శ్రీ గుప్తా జవాబు చెప్పారు.

ఉత్తరప్రదేశ్ గవర్నరులను శ్రీ గుప్తా కలుసుకొనటంలో విశేషమేమైనా ఉన్నదా అని ప్రశ్నించగా మామూలుగా [illegible] మాత్రమే వారిని సంప్రదించటం జరిగిందని తెలిపారు.

శోభకృత్ నామ సంవత్సరం
శ్రావణ బహుళ నవమి
1963 ఆగస్టు 13, మంగళవారం
బహుళ నవమి: రా. 10—44 గం. వరకు
కృత్తిక: ప. 1—50 గం. వరకు
వర్జ్యం: ప. 1—8 ల 2—39 క్క.

ఆంధ్రపత్రిక

1963 ఆగస్టు 13, మంగళవారం

పాకిస్తాన్ పన్నాగాలు

భారత దేశంపై ఒకేసారి చైనా పాకిస్తాన్‌లు దాడిచేసే ప్రమాదం లేకపోలేదని ప్రధాని నెహ్రూ ప్రముఖ పార్లమెంటు సభ్యులతోడి గోష్ఠి సందర్భంలో వ్యాకుచ్చారు. మన సరిహద్దు పొడవునా యిటీవల చైనా పాకిస్తాన్‌లు తమ సైన్యాల నెక్కువగా మోహరించి ఉంచడమే యీ విధంగా అనుమానించడానికి కారణమయింది.

చైనా గత అక్టోబరు దాడి సందర్భంలో చేసిన సైనిక సన్నాహాల కంటే, ఎక్కువ తీవ్ర స్థాయిలో యిప్పటి సన్నాహాలు జరుగుతున్నాయి. సరిహద్దు రేఖకు 20 కిలోమీటర్ల వరకూ నిస్సైనిక మండలంగా ఉంచగలనన్న తన మాటను చైనా యిప్పుడు పాటించదలచుకోలేదని స్పష్టపడిపోయింది. భారత ఆకాశ పరిధిలోనికి చైనీస్ విమానాలు కూడా ఎడనెడ చొచ్చుకొని రావడం జరుగుతూ ఉన్నది. ఇదంతా వట్టి బెదిరింపుగా లెక్కవేసుకోడానికి అవకాశ మున్నప్పటికీ అట్లని మనం బేపరాకుగా ఉండడానికి వీలులేదుదా.

పాకిస్తాన్ విషయంలో కూడా యిట్టి జాగరూకతనే మనం వహించక తప్పదు. తాను భారత దేశానికి ప్రమాదం కల్పించ నుద్దేశిస్తూ, భారతదేశమే తనకు ప్రమాదం తెచ్చిపెట్టబోతున్నదని యాగీ చెయ్యడం చైనాకుపలెనే పాకిస్తాన్‌కు కూడా మొదటి నుంచీ బాగా పరిపాటి అయిపోయింది. ఇటి పరిసితిలో మన రక్షణకోసం ఏ యేర్పాట్లు చేసుకున్నా, అవి తమపై దాడికొరకు చేస్తున్నట్లే వాటి రాద్ధాంతం. ఈ మాయవేషాలు మనంనే కాదు, లోకాన్ని కూడా యిక ఎన్నడూ మభ్యపెట్టజాలవు.

చైనా భారతదేశంపై యీ సారి దండెత్తిరావడం అతిసాహసమే అవుతుంది. కాని, తనకు అన్ని విధాలా అండగాఉండే రష్యాను సైతం ధిక్కరించడానికి సాహసించిన చైనా, తానున్న ఉన్మత్త స్థితిలో యింకా ఎట్టి సాహసానికి ఒడిగట్టినా ఆశ్చర్యపడవలసిన పనిలేదు. తన బాగు నెంతం తాను చూచుకోలేని ఆ ఉన్మాదావస్థలో చైనా, భారత దేశంమీదికి తిరిగి దండెత్తి వస్తే, అదే సమయంలో తాను కూడా ఎత్తివచ్చి కాశ్మీరును కబళించవచ్చునని, పాకిస్తాన్ దురాలోచన అయినట్టు కనిపిస్తుంది.

ప్రక్రమంగాగాని అక్రమంగా గాని ఏదో ఒకరీతిగా తాను ఆశించిన భూభాగాన్ని ఆక్రమించుకుంటే, ఆపైన అదే కాలక్రమేణా తనకు దఖలు పడిపోతుందని పాకిస్తాన్ అంచనా కావచ్చు. 'ఆజాద్ కాశ్మీర్' అనే భూభాగాన్ని తా నిప్పుడు ఆ విధంగానే దక్కించుకొని ఉన్నది గదా. లడఖ్‌లో దురాక్రమణను చైనా ఆ దురుద్దేశ్యంతోనే జరిపింది. ముందు ఆక్రమించి కూర్చుంటే, అటు తర్వాత తనను అక్కడనుంచి కదల్చడం ఎవ్వరికీ తరంకాదనీ, క్రొత్త భూభాగాలను సంపాదించుకోడానికి అదే ఉత్తమ మార్గమనే ఆలోచన చైనాకు పలెనే, పాకిస్తాన్‌కు కూడా ఉండడంలో విడ్డూరం ఏమీ లేదు. అటి అవకాశంకోసం అది యిప్పుడు ఎదురుచూస్తూ ఉండడం సహజమే.

లోగడ అక్టోబరులో చైనా దండయాత్ర జరిపినప్పుడు యీ 'ఛాన్సు'ను పోగొట్టుకున్నానని పాకిస్తాన్ ఒకవేళ పస్తాయిస్తూ ఉండవచ్చు. కాని, అప్పుడు తాను కాశ్మీర్ నాక్రమిస్తే అమెరికా ఏమంటుందో నన్న భయం దానికి ఉన్నదని చెప్పక తప్పదు. ఇప్పుడా భయాన్ని అది వదలిపేసుకున్నట్లు పలు సందర్భాలనుబట్టి ఊహించవచ్చు. చైనా ఉపద్రవాన్నెదుర్కొడానికి భారతదేశం అమెరికా నాశ్రయించిన సందర్భంలో నైనా అమెరికా తనకు కాశ్మీరును సంపాదించి పెట్టగలదని పాకిస్తాన్ ఆశించింది. ఆ ఆశ యిప్పుడు నిరాశకాగా యిక చైనాతో చేతులు కలిపితే తప్ప తనకోర్కె నెరవేరే అవకాశం లేదని అది గట్టిగా నిశ్చయించుకొన్నట్లు సుస్పష్టం.

కాని, యీ నారి త్రొక్కుడం తన చేటుకే కారణమౌతుందని అది గ్రహించడంలేదు. కాశ్మీర్ సమస్యపై చర్చల సందర్భంలో భారతదేశం ఎంతో పరసంగా ప్రవర్తించిందని అమెరికా గుర్తించింది. విరిన వెజరి పూని చర్చలను విఫలం చేసింది పాకిస్తానే. మధ్యవర్తిత్వంద్వారా అమెరికా చేయబూనిన ప్రయత్నానికి కూడా పాకిస్తాన్ కలిసి రాలేదు. చైనాతో చేతులు కలిపి జబరదస్తీగా కాశ్మీరును కబళించే దురుద్దేశ్యంతోనే ఉంది.

కనీసం తన క్రొత్త మిత్రుని కోర్కె తీర్చడంకోసమైనా చైనా తిరిగి భారతదేశంపై దండయాత్ర ప్రారంభం చెయ్యవచ్చు. అటు చైనా దండయాత్ర ప్రారంభంకాగా యిటు యుద్ధ విరమణ రేఖ నతిక్రమించి కాశ్మీరును ఆక్రమించడానికి పాకిస్తాన్ ప్రయత్నించవచ్చు. మొదట దురాక్రమణ జరిపినది భారతదేశమేనని యాగీచేసే ఎత్తుగడ ఒకటి ఉండనే ఉన్నది కదా! తరువాత ఏమైనాకానీ, ముందు పని జరిగిపోతుంది. కాశ్మీరు తన చేతిలోకి వస్తుందని దాని ఉబలాటం కావచ్చు.

చైనా, పాకిస్తాన్‌ల పన్నాగం ఎలాంటిదైనప్పటికీ మనం దాని నెదుర్కొడానికి సిద్ధమై ఉండవలసినదే. ప్రధాని నెహ్రూ చెప్పినదానినిబట్టి తగిన సన్నాహాలతో మన సైన్యాలు సిద్ధంగా ఉన్నాయనే ధైర్యంగా ఉండవచ్చు. అమెరికా మొదలైన పాశ్చాత్య రాజ్యాల సహాయ సంపత్తులే కాక, రష్యా మొదలైన కమ్యూనిస్టుకూటంలోని రాజ్యాల తోడ్పాటు కూడా యీ పోరాటంలో మనకు అక్కరకు రాగలదనే మా విశ్వాసం.

శ్రీ సంజీవయ్య ప్రభుత్వ ఉత్తర్వు వమ్ముకారాదు

వెనుకబడిన వర్గాలవారి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 12—శ్రీ సంజీవయ్య ప్రభుత్వానికి సంబంధించిన కాల ప్రవేశసు ప్రమోషన్ ఉత్తర్వులు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వమ్ము చేయరాదని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర వెనుకబడిన వర్గాల సర్వపక్ష సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. వాసప్ప, భారతీయ ఆదిమజాతుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అర్జున కుమార్, [illegible] సభ్యుడు శ్రీ ఎం. నానాజీ ఒక సంయుక్త ప్రకటన చేశారు.

వారి క్రింది విధంగా అన్నారు:—శ్రీ సంజీవయ్య ప్రభుత్వంచేసిన ప్రభుత్వ ఉత్తర్వు సరికాదని, పై ఉత్తర్వును అమలు జరుపరాదని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 9 న ఒక ఉత్తర్వు జారీ చేసింది. ఈ మూలను ఉత్తర్వు ఫలితంగా షెడ్యూలు వర్గాల కేటాయింపు 18 శాతంనుంచి 15 శాతంకు, వెనుకబడిన తరగతుల కేటాయింపు 41 శాతంనుంచి 25 శాతానికి దిగజారిపోవు. దానివల్ల పై తరగతులవారందరికీ విద్యా సంస్థలు, ఉద్యోగాలలో ప్రాధాన్యం తరిగిపోతున్నది.

సంజీవయ్య ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం అన్ని రకాల నియామకాలు, ఇతర కేటాయింపులో జనాభా ప్రాతిపదికగా షెడ్యూలు కులాలకు 15 శాతం, గిరిజన వర్గాలకు 3 శాతం, వెనుకబడిన తరగతులకు 38 శాతం, మిగతా కులాలవారికి 44 శాతం కేటాయింపులు జరుగాలి.

ప్రత్యేక కేటాయింపులకు సంబంధించిన స్థానాలకు అర్హతగల ఉద్యోగులు దొరకనట్లు 2 ఏండ్లు వాటిపై స్థానాలను ఖాళీగా వుంచాలి. ఉద్యోగ ప్రమోషన్‌లకు కూడా పై ఉత్తర్వు అన్వయిస్తుంది.

సమస్యలకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించి చర్చించే నిమిత్తం త్వరలోనే రాష్ట్ర వెనుకబడిన వర్గాల సర్వపక్ష సంఘ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నామని వారన్నారు.

ప్రభుత్వం తీసుకున్న ఈ మూలను చర్యలవల్ల రాష్ట్రమంతటా ప్రజలు ఆందోళన చేస్తూ ప్రతిఘటించాలని వారన్నారు.

సంజీవరెడ్డి రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

పరిశీలించి, అంతిమ నిర్ణయాలు చేయటానికి శ్రీ నెహ్రూకు కేంద్ర కాంగ్రెసు సంఘం అధికారం యిచ్చింది. ప్రస్తుత సరిహద్దు తగాదా ఫలితంగా కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులలో ఏలాటి మార్పులు ఉండవు.

కాంగ్రెసు సంస్థ చాల వరకూ బలపడటానికి ప్రముఖ కాంగ్రెసు వాదుల సేవ చాల వరకూ అవసరమై వున్నమాట వాస్తవమే. కాని ఈ ముఖ్యమంత్రుల్లో ఎందరు పనికి వస్తారన్న విషయం యింకా గుర్తుకు రావటం లేదు. వాస్తవానికి పై 40 మందికి పార్టీలో స్థానం ఇప్పటానికి వీలులేకున్నది.

రాష్ట్రాలువద్దనే వారిని ముఖ్యమంత్రులను చేయరు

ఈ మార్పుల ఫలితంగా ముఖ్యమంత్రుల స్థానే యితర నియామకాలకు ప్రజాస్వామ్య పద్ధతులు వుండనే ఉన్నవి. అనవసరంగా ఎవరిని గానీ ఒక రాష్ట్రంపై రుద్దటం జరుగదు. ఒక ముఖ్యమంత్రి రాజీనామా చేయటం అంటే మంత్రివర్గం పూర్తిగా రద్దు అయినదన్నమాట. వారిస్థానే కాంగ్రెసు శాసనసభ పక్షం పార్టీ నాయకుడుగా మరొకరిని ఎన్నుకోవాలి. ఎన్నికైన వ్యక్తి ఇతర మంత్రులను ఎన్నుకుంటారు. వేరే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వుండాలని కొందరు ప్రకటనలు చేశారు. ఈ వ్యవహారం ఏమంత లాభదాయకం కాదు. దేశక్షేమం దృష్ట్యా అవసరమనితోస్తే ఏలాటి త్యాగాలకైనా అందరూ పూనుకోవాలి. శ్రీ కామరాజ్ తమ రాష్ట్రంలో శాసన సభ్యుడుగానే ఉంటారు. వారు మంత్రి వర్గంలో లేకున్నా రాష్ట్ర పాలనపై ఆసక్తి లేనట్టుగా ఎవ్వరూ భావించనవసరం లేదు.

రాజీనామా యివ్వాలని ఏ ముఖ్యమంత్రిపై గానీ బలవంతాలు చేయలేదు. అందరు స్వేచ్ఛాయుతంగానే రాజీనామాలు యిచ్చారు.

రాష్ట్ర పాలక రంగానికి, కాంగ్రెసు సంస్థకు మధ్య పెద్దగా అఘాతం ఏర్పడినమాట వాస్తవమే. ఇందుకు చాల కారణాలు ఉన్నవి. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యివ్వటం చాల మందికి దుఃఖంగా ఉన్నదని కొందరు అంటున్నారు. ప్రముఖ కాంగ్రెసువారు ఎన్నటికిగాని ఆ విధంగా భావించరు. శ్రీ కామరాజ్ ప్రతిపాదనల ఫలితంగా కాంగ్రెసు సంస్థలోని విభేదాలు పూర్తిగా నశించిపోతవి.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కేంద్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలలో పాల్గొనే నిమిత్తం ఆగస్టు 18న ఢిల్లీకి వెళ్ళనున్నారు.

శ్రీ సంజీవరెడ్డి రాజీనామాను విధిగా స్వీకరించటం జరుగుతుందని దృఢంగా తెలియవచ్చింది. భవిష్యత్తు పార్టీ నాయకుడుగా రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వుంటారని, వారి పేరును శ్రీ సంజీవరెడ్డి ప్రతిపాదిస్తారని తెలుస్తున్నది. ఈ రోజు ఈ వార్త తెలిసిన తోడనే శ్రీ బ్రహ్మానందరెడ్డి గృహం ముందు చాలమంది పెద్దగా గుమిగూడారు. శ్రీ సంజీవరెడ్డి రాజీనామాకు ప్రధాని శ్రీ నెహ్రూ ఇదివరకే తమ సమ్మతి తెలియజేస్తూ భవిష్యత్తు నాయకుణ్ణి గురించి ప్రతిపాదించమని శ్రీ సంజీవరెడ్డిని కోరినట్టు మరొక వర్గంనుంచి వస్తున్నవార్తలనుబట్టి తెలుస్తున్నది.

విజయలక్ష్మి పండిట్ రైలుకు చిన్న ప్రమాదం

బొంబాయి, ఆగస్టు 12—మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్న రాత్రి రైలులో నాగపూరుకు వెళ్తుండగా, ఆమె ప్రయాణం చేస్తున్న ప్రత్యేక బోగీకి ప్రమాదం సంభవించింది. శ్రీమతి విజయలక్ష్మికి ఏమీగాయాలు తగలేదు.

ఇక్కడకు 40 మైళ్ళ దూరంలోగల కాసరా వద్ద ఈ ప్రమాదం జరిగింది. రైలులో ఇద్దరు పరిచారికలకు, గవర్నరు పరివారంలోని మరొక వ్యక్తికి స్వల్పమైన గాయాలు తగిలాయి. వారికి వెంటనే ప్రథమ చికిత్స చేశారు.

శ్రీమతి విజయలక్ష్మి ప్రయాణం చేస్తున్న బోగీని కలకత్తా మెయిలుకు తగిలించారు. ఆమె తన ప్రయాణం కొనసాగించారు.

వాషింగ్టన్‌కు డీన్ రస్క్ రాక

మాస్కో, బాన్ పర్యటన లాభించినట్లు ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 12—మాస్కోనుండి బాన్ మీదుగా అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు.

ఈ పర్యటన "చాలా ప్రయోజనకరమైనదిగా" ఉండిందని శ్రీ రస్క్ ఇక్కడి విలేఖరులకు చెప్పారు.

రష్యాలో తనకు చాలా ఆదరంతో కూడిన స్వాగతం లభించి ఉండిందని కూడా శ్రీ రస్క్ చెప్పారు. అయితే అక్కడ తాను సంతకం చేసి వచ్చిన అణ్వస్త్ర ఒప్పందం విషయమై విలేఖరులతో చర్చించడానికి నిరాకరిస్తూ, ఈ విషయమై సెనేట్ విదేశీ వ్యవహారాల సంఘం ఎదుట తాను రేపు (ఆగస్టు 12 న) సమగ్ర పరీక్షకు నిలువవలసి ఉన్నదని చెప్పారు.

అణ్వస్త్ర ఒప్పందంపై సంతకంచేసే విషయమై తాము అనుకూల వైఖరిని అవలంబిస్తామని పశ్చిమ జర్మనీ ప్రకటించడానికి కారణం మీరు మొన్న బాన్ నగరంలో ఏమైనా హామీ నివ్వడమేనా? అని ప్రశ్నించగా శ్రీ రస్క్, ఈ విషయాన్ని గురించి కూడా సెనేట్ విదేశీ వ్యవహారాల సంఘంలో వివరంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు.

అణ్వస్త్ర ఒప్పందంపై సంతకాలు చేయాలి

ఆఫ్రికా దేశాలకు సమైక్యతాసంస్థ సిఫారసు

డాకర్, ఆగస్టు 12—ఆఫ్రికా సమైక్యతా సంస్థకు చెందిన మంత్రివర్గ మండలి నిన్న తమ సభ్య దేశాలన్నిటినీ మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై సంతకాలు చేయవలసినదిగా కోరింది.

నిన్నటితో ముగిసిన తన సమావేశంలో ఈ మంత్రివర్గ మండలి ఒక తీర్మానం చేస్తూ, అణ్వస్త్ర నిరాయుధీకరణ సాధనకై ప్రయత్నిస్తున్నందుకుగాను అణ్వస్త్ర రాజ్యాలవారిని అభినందించింది. అయినా మాస్కో ఒడంబడికను ఆధారంగా పెట్టుకొని సంపూర్ణ అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని సాధించాలని కోరింది.

జయప్రకాశ్ రాజకీయతత్వం

నాగపూరు, ఆగస్టు 12— నేను రాజకీయాల నుంచి ఎప్పుడూ విరమించుకోలేదు. కొన్ని వర్గాల ప్రజలు, పత్రికలు నన్ను సరిగా అర్థం చేసుకోలేదు. నేను 'పార్టీరాజకీయాలు' అధికార రాజకీయాలు" మాత్రం వదిలి పెట్టాను. సర్వోదయ కార్యక్రమం కూడా రాజకీయాలే"—అని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

ప్రశ్న: ఎన్నికలలో పోటీ చేస్తారా?

శ్రీ జయప్రకాశ్: ఎన్నికలలో పోటీ చేయటం అంటే అధికారరాజకీయాలలో చేరడమన్నమాట. నాయకులంతా ప్రభుత్వంలో ప్రవేశించనక్కరలేదు. అధికారంలో లేనివారికి కూడా ఈ దేశంలో చేయవలసిన పని చాలా ఉన్నది. ప్రతి పని ప్రభుత్వమే చేయగలదనుకోడం తప్పు.

రాష్ట్ర ప్రణాళికకు కేంద్ర అదనపు పద్దులు

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశాభావం

హైదరాబాదు, ఆగస్టు 12—కేంద్రం రాబోయే రాష్ట్ర వాటాక్రింద రూ. 1½ కోట్లు లభ్యంకాగలదని, రాష్ట్ర విద్యుచ్ఛక్తి ప్రణాళికల క్రింద అదనపు పద్దులు మంజూరు చేయుటయేకాకుండా 4 వ ప్రణాళికా పథకాల సన్నాహాలకై అదనపు పద్దుల కేటాయింపు జరుగగలదని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన తోడనే వారు క్రింది విధంగా ప్రకటన చేశారు: మన రాష్ట్రానికి రావలసిన వాటా ధనాన్ని గురించి కేంద్రానికి సవిమర్శ చేయటం జరిగింది. త్వరలోనే మంజూర్లు జరుగగలవని ఆశిస్తున్నాను. రాష్ట్రాలు పెట్టిన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల క్రింద కేంద్రం ఆర్థికంగా పద్దులు మంజూరు చేయగలదని ఆశిస్తున్నాను. విద్యుచ్ఛక్తి ఉత్పత్తిపై తృతీయ ప్రణాళికా ఫలితాలన్నీ ఆధారపడి వున్నవియును, అదనపు పద్దుల కేటాయింపు జరుగగలదని ఆశిస్తున్నాను. 4 వ ప్రణాళికకు సంబంధించిన కొన్ని పద్దులను 3 వ ప్రణాళికలోనే కేంద్రం మంజూరు చేస్తుందని కూడా ఆశిస్తున్నాను.

సాగర్ నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు రూ. 10 కోట్లు ఖర్చు చెయ్యనుండుటు శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులనిర్మాణ కొంత క్లిష్టతరం కాగలదని, శ్రీశైలంకు రూ. 8 కోట్లు, పోచంపాడు ప్రాజెక్టుకు రూ. 4 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం యిదివరకే మంజూరు చేసింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలన్న ప్రతిపాదన ఈనాటికే కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కూడా రాష్ట్ర ప్రభుత్వంపై పడటం చాల యిబ్బందిగా వున్నది. 3 పెద్ద ప్రాజెక్టులను ఏకకాలంలో నిర్వహించటం చాల కష్టంగా వుంటుంది.

సంపాదకునకు లేఖలు: అవాంతర పరిస్థితి: కమ్యూనిస్టులు

ఆర్యా,

ఆత్యయిక పరిస్థితిని యింకా కొనసాగించటమేమిటి? చైనా తన సైన్యాన్ని ఉపసంహరించుకొన్నది కదా? అని కొందరు మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఆత్యయిక పరిస్థితి యిలాగే కొనసాగితే ప్రత్యక్ష చర్యకుపూనుకొంటామనికొందరు కమ్యూనిస్టులు బెదిరిస్తున్నారు. ప్రభుత్వం ఆత్యయిక పరిస్థితిని కొనసాగించాలా—వద్దా అన్న సందేహమే అక్కర్లేదు. మేధావుల దృష్టితో ఎలా ఉన్నా, కమ్యూనిస్టుల దృష్టితోన్ని మాత్రం దూరదృష్టిగల ఏ రాజకీయవాది కాని సమర్థించడు. భారత కమ్యూనిస్టులలో చాలామంది చైనా దురాక్రమణను సమర్థించేవారున్నారు. పీడిత ప్రజా విమోచనానికి కమ్యూనిజమే మూలమని, కమ్యూనిజం వ్యాప్తికి చైనా దురాక్రమణే శరణ్యమని నమ్మేవారు భారత కమ్యూనిస్టులలో చాలామంది ఉన్నారు. ఒకప్రక్క భారత ప్రభుత్వ అంతర్జాతీయ విధానాన్ని, ప్రభుత్వ చర్యను సమర్థిస్తూనే, మరో ప్రక్క ప్రజలలో—ముఖ్యంగాకార్మిక వర్గాలలో ప్రభుత్వ విధానంపై కాలుదువ్వే ప్రవృత్తిని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అటువంటప్పుడు ఆత్యయిక పరిస్థితిని ఏకాలంలో సడలించినా కమ్యూనిస్టుల దుశ్చర్యలకు దోహదం చేసినట్లవుతుంది. ఒకప్రక్క చైనా దురాక్రమణ బెడద పూర్తిగా తొలగలేదు. మరో ప్రక్క పాకిస్తాన్ యుద్ధం వస్తేకానీ గడిచేటట్టు లేదు. కమ్యూనిస్టు చైనా ఎప్పుడు ఏం చేస్తుందో మనకెవరికీ తెలియదు. మన సరిహద్దుల్లో చైనా అపారంగా సైన్యాన్ని పెంపొందిస్తున్నట్లు వార్తలందుతున్నాయి. కమ్యూనిస్టు చైనా దురాక్రమణ ఆశయం కమ్యూనిజం వ్యాప్తేనని విస్మరించకూడదు. చైనా దురాక్రమణను నిరోధించకపోతే ఆసియాలో కమ్యూనిస్టు చైనాదే పైచెయ్యి కాగలదు. తద్వారా కమ్యూనిజం విశ్వవ్యాప్తి చెందగలదు. అప్పుడు ప్రజాస్వామ్యం నామరూపాలు లేకుండా తుడిచివేయబడుతుంది. ఈ సత్యాన్ని దృష్టిలో పెట్టుకొనే అమెరికా, బ్రిటన్ మొదలగు పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాలు మనకు అన్నివిధాలా సహాయం చేయడానికి ముందుకురావడం. అటువంటప్పుడు భారత కమ్యూనిస్టు లక్ష్యాలన్ని గురించి ఆలోచించ వలసినదే ఉంది. కమ్యూనిజం వ్యాప్తి కమ్యూనిస్టు చైనా దురాక్రమణ ధ్యేయమైతే భారత కమ్యూనిస్టులు సహాయపడతారు. అటువంటప్పుడు చైనా కమ్యూనిస్టు సిద్ధాంత వ్యామోహపరులనందరినీ ఒక కంట కనిపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై నున్నది. అవసరమైతే భారత కమ్యూనిస్టు పార్టీనే నిషేధించవలసి యున్నది. కమ్యూనిస్టులకు స్వదేశమని గాని, స్వంత వాదాలని గాని లేవు. వారికి కమ్యూనిస్టు సిద్ధాంతమే ధ్యేయం, ప్రాణం, సర్వస్వమూను. కమ్యూనిజం వ్యాప్తికై వారు ఏమైనా చేస్తారు. అవసరమైతే తల్లి, తండ్రి, భార్య, బిడ్డలనే విచక్షణ లేకుండా ప్రవర్తిస్తారు. ఎప్పటికైనా, ఏ కాలానికైనా పీడిత ప్రజావిమోచనానికి కమ్యూనిజమే శరణ్యమని, మార్క్సు లెనిన్ ప్రవచనాలే ఆచరణీయాలని నమ్మే బుద్ధిమంతులు కమ్యూనిస్టులు. ప్రపంచ పురోగతితో తమ సిద్ధాంతాలను సవరించుకొని, సంస్కరించుకోవాలన్న భావనే రాదు వారికి. అటువంటి ఆటవిక మనస్తత్వం వారిది. అటువంటి కమ్యూనిస్టుల కోర్కె మన్నించవలసిన అవసరం ప్రభుత్వానికుండకూడదు. ఇక పోతే మేధావుల సంగతి: వారికి పరిస్థితులను విపులంగా వివరిస్తే ఆ అభిప్రాయాన్ని మార్చుకొంటారు. భారత ప్రభుత్వ మీ కమ్యూనిస్టు పటాటోపానికి బెదరక కమ్యూనిస్టు చైనా బెడద పూర్తిగా తొలగిపోయేవరకు ఎంతకాలమైనా ఈ ఆత్యయిక పరిస్థితిని కొనసాగించవలసినదేనని మనవిచేయుచున్నాను.

ఇట్లు,
బంగారు రామిరెడ్డి, (ఉరవకొండ)

రక్షణనిధికి నాటక సమాజాల తోడ్పాటు

ఆర్యా!

కానున్నది కాకమానదన్నట్లు, కొనసాగుచున్నట్లు కనిపిస్తున్న ధర్మాధర్మముల సమరం కొనసాగకమానదు. ఏది ఏమైనా ముందుచూపుతో మన జాగ్రత్తలో మన ముందుటన్ని విధాల శ్రేయస్కరం.

దేశం నలుమూలలనుండి ఎందరో యువకులు రక్షణ దళాలలో చేరి స్వాతంత్ర్య పరిరక్షణకోసం కృషి చేస్తున్నారు. వాడ వాడలనుండి ప్రజలు అంతస్తులను మరచి రక్షణనిధికి ధన కనక వస్తువాహనాలను కడు సంతోషంతో సమర్పించి జాతీయ దృఢ సమైక్యతకు దారిబాట వేస్తుంటే, తమ దేశభక్తిని, అకుంఠితాభిమానాన్ని చాటుకొన్నారు— చాటుకొంటున్నారు. రక్షణ నిధి పోగుచేయు విషయంలో అన్ని రంగాలవారితోపాటు కళా రంగంలోనివారూ ఎంతో కృషి చేసారనటంలో అతిశయోక్తి లేదు. ముఖ్యంగా బొంబాయి, మద్రాసు ఫిలింతారలు తీసుకొన్న శ్రద్ధాసక్తులు శ్లాఘనీయమైనవి. పోతే నాటకరంగానికి సంబంధించినంతవరకు పెక్కు కళాకారులు అక్కడక్కడ చక్కటి నాటకాలు, నాటికలను ప్రదర్శించి రక్షణనిధికి ఉడుత భక్తిని చూపుతున్నారు. [illegible] మన తెలుగు దేశంలో వృత్తి సమాజాలు, అమెచ్యూర్ నాటక సమాజాలు కొన్నున్నాయి. రక్షణనిధి విషయంలో కొన్ని నాటక సమాజాలు [illegible], కొన్ని కొంతవరకు శ్రద్ధ చూపాయి. ఏమాత్రం పట్టించుకోని నాటక సమాజాలూ కొన్ని కొన్ని లేకపోలేదు. ఇటువంటి సమాజాలకు ప్రదర్శనల కనువైన అనుకూలాలు అమరియుండకపోవచ్చు. కనుక ఇప్పటికైనా రక్షణనిధి నిమిత్తం ప్రతి నాటకసమాజమును విధిగా తమ తమ అనుకూలాన్ని బట్టి ఆయా స్థలాల్లో రెండేసి నాటకాలైనా ప్రదర్శించి ఎక్కువ నిధి సేకరణలో తోడ్పడాలి. ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కవోని ప్రజల ఉత్సాహం నాటక సమాజాల ఈ కృషివల్ల మెండైనా ప్రోత్సాహకరంగా ఉండగలదు.

ఇట్లు,
పరిశేపల్లి లక్ష్మీనారాయణ,
(సంతకల్లు)

ఆంధ్రవిశ్వవిద్యాలయ పరీక్షల ఫలితాలు

సహకారం, గ్రామీణవిజ్ఞానంలో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా

వాల్తేరు, ఆగస్టు 12—ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు గత జూన్, జూలై మాసాలలో జరిపిన ఈ క్రింది పరీక్షలకు సంబంధించినంత వరకూ క్రింద ఉదహరించిన నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించటం జరిగింది:

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: 1577 78 80 81 82 84 85 86, 7.

తృతీయశ్రేణి: 1576 83 88.

1 వ గ్రూపుమాత్రం: 1590 91.

2 వ గ్రూపుమాత్రం: 1593 మాత్రం.

3 వ గ్రూపుమాత్రం: లేరు.

ఎం. బి. బి. ఎస్. ఆఖరు పరీక్ష

1 వ పార్టు

ఆప్తాల్మాలజీ అండ్ ఇ. ఎన్. టి. రోగాలు: 36 44 47.

2 వ పార్టు

ప్రివెంటివ్ అండ్ సోషియల్ మెడిసిన్: 5 6 7 8 16 17 18 19 20 21 39 40 46 56 57.

మెడిసిన్: 5 9 11 13 50 51 52 58 59 60 61.

సర్జరీ: 5 8 14 15 23 24 25 26 27 38 40 41 42 51 55 65 66 67 68.

ఆబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ: 7 11 12 13 15 29 30 31 32 33 34 35 36 41 52 54 55 69 70 71 72

సంగీత ప్రవేశపరీక్షలు

సంగీత ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు క్రింది తరగతులలో చేరటానికి అర్హులు. కొందరు రెండు తరగతులకు అర్హత కలిగి వున్నందున రెండు పర్యాయములు వారి నెంబర్లు ప్రకటించారు.

విద్యాప్రవీణ

సాహిత్య: 3 5 6 9 10 12 17.

వ్యాకరణ: 17.

న్యాయ: 11.

వేదాంత: 11.

జ్యోతిష: లేరు.

ఆయుర్వేద: లేరు.

మీమాంస: 11.

భాషా ప్రవీణ

తెలుగు: 3 5 6 9 10 12 17.

18—వ నెంబరు ఫలితం నిలుపుచేయుట జరిగింది.

రాష్ట్రంలో నిర్బంధ సైనిక శిక్షణకు ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 11— రాష్ట్రంలో నిర్బంధ సైనిక శిక్షణ కార్యక్రమానికి ఆగస్టు 14న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. మిగతా ప్రాంతాల్లో ఆగస్టు 15న ప్రారంభోత్సవాలు జరుగుతవి. ఈ ప్రారంభోత్సవ సందర్భంలో [illegible] విద్యార్థి సైనిక దళాలు పాల్గొంటవి.

మండపేట కోటూరుకు విద్యుచ్ఛక్తి సరఫరా

ఆర్యా!

ప్రభుత్వపు పంచవర్ష ప్రణాళికలలో ప్రతి గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడగలదన్న సూక్తి యిప్పుడు జరుగుతున్న మూడవ పంచవర్ష ప్రణాళిక సైతం ముగియనున్నప్పటికీ యింతవరకు అమలులోనికి రాలేదు. ఇలాంటి [illegible] పంచుకొన్న గ్రామాలలో మా గ్రామం. బహుశా అటువంటి అభివృద్ధి కార్యక్రమాల జాబితాలోనే మా గ్రామం పేరు తుడిచిపెట్టి వుండగలదని భావించవలసి వస్తున్నది. జనాభావేసి పన్నులు వసూలు చేయుడంవరకే ప్రభుత్వం అభివృద్ధి దశలోనికి అడుగుపెట్టినట్లు మీరే నివారించుకోండి అటుంది ప్రభుత్వం.

వ్యవసాయ విషయములు యిచ్చి పుచ్చుకోవటం వంటివి మేమే సహకరించుకొంటాము. కాని అణుయుగ మహాద్వారములో నిల్చిన్న మేము విద్యుచ్ఛక్తిని వేయుమని ఎవరిని ప్రార్థించాలటం?

[illegible] దక్షిణ దిశలో [illegible] 22 నెం. [illegible] అని ప్రభుత్వం పన్నులు పట్టుకొను, మండపేట కోటూరు అని ప్రజా వాడుకలోను వెలసియున్న ది గ్రామం.

7వ మైలులోనున్న తాలూకా కేంద్రమైన మండపేటనుండి విద్యుచ్ఛక్తిని యీ గ్రామానికి సరించడంతో సుమారు 20 గ్రామాలకు పైగా యీ సహాయాన్ని అందుకోగలవు.

ఇటు అరవ ప్రాంతం అటు మైసూరు ప్రాంతం దగ్గరగా వుండుటవలన ఆయా సరిహద్దు గ్రామాలు వెన్నెలు విరిసినట్లు వున్నా మాకుండే చీకటి తెరలు నిలయమైన [illegible] కాలం వెళ్ళబుచ్చుతున్న మా గ్రామసులు.

ఇప్పటి అవాంతర పరిస్థితులలో రైతులకు యిటువంటి కోర్కెలు కోరరాదనే అంశాన్ని అందరూ ఒప్పుకొంటాము. కాని దేశ ఆర్థికానికి పునాదియైన రైతుకు వ్యవసాయం ముఖ్యం. వ్యవసాయానికి ఆధునిక పద్ధతులు మరీ ముఖ్యం. ఆధునిక పద్ధతులతో వుత్పత్తిని పెంచి దేశ అవాంతర పరిస్థితిని చిరునగవుతో ఎదుర్కొను ఉత్సాహవంతులైన రైతులకు విద్యుచ్ఛక్తి మరీ మరీ ముఖ్యం. కాబట్టి ప్రభుత్వం వెంటనే మా గ్రామానికి విద్యుచ్ఛక్తిని అందించుటకు తగినవైన చర్యలు తీసుకోవలసినదిగా మనవి చేస్తున్నాను.

ఇట్లు,
ఎస్. రామాంజులు నాయుడు,
(అశోక యువజన సంఘం) మం. కోటూరు.

[illegible] వీణ

"ప్రయాణ వల్లకాట" అన్నారు పెద్దలు. జూంటి ప్రాయంలో ఉన్నవానికి కనున్నా కానరావని వారి భావం.

"ప్రాయంలో కాసేయన్నవాడు దేశాలు కానరావు" అన్నది ఆ భావం తెల్పే ముతక సామెత.

వయసున్నా, ప్రాయమున్నా కేవలం [illegible] పుట్టామా తెలిపేవే, అయినా దాని యౌవ్వనానికి పర్యాయపదంగా వాడటం కలదు.

[illegible] జీవితంలో నడుమగా చెప్పుకొనేది అదేనన్న భావంలోనే అలా అలవాటు చేశారు!

మీ వయస్సెంత? అన్నప్పుడు మీరు పుట్టి ఎన్నేళ్ళయిందనే అర్థం.

కాని, అతడు వయస్సులో ఉన్నాడన్నప్పుడూ, ప్రాయంలో ఉన్నాడన్నప్పుడూ ఆ పై వస్తిన అర్థమే.

నిజానికి ఆ వయస్సులోనే ఛలాకీ ఎంత వయసుంటే మేమిటి? ఎవరు పట్టించుకుంటారు?

వయోధర్మాలనుబట్టే బాల్యం, యౌవ్వనం కౌమారం, వృద్ధత్వం అని మన పెద్దలు వాటిని బాగా విభజించినారు.

"శైశవే అభ్యస్త విద్యానాం, యౌవనే విషయైషిణాం, వార్ధకే మునివృత్తీనాం, యోగేనాంతే తనుత్యజాం" అన్నాడు కాళిదాసు.

రఘువంశంవారిని గురించే అన్నా మామూలుగా అలాఉంటే బాగుంటుందనుకున్నారాయన, అనేది!

బాల్యంలో చదువు సాములూ, యౌవనంలో విషయ సుఖానుభవం, వృద్ధాప్యంలో మునివృత్తి, చివరకు యోగంతో తను త్యాగం.

• • • •

అప్పటి రకాలే మారుపోతున్నట్లే, అన్ని ఋతుధర్మాలూ అవీ మారిపోతున్నట్లే ఈ వయో ధర్మాలూ మారిపోతున్నట్లున్నవి.

మన లెక్కలు తప్పి, కాలం తప్పి, మిగతా [illegible] తప్పి, ఎలా అయితేనేం వసంతం వసంతంలో రాదు, వానాకాలం వానరాదు, ఎండలే ఎప్పుడూ గుండెలు మండిస్తుంటాయి.

ఎప్పుడో ఒక మారు యాదృచ్ఛికంగా ఏమైనా సరిపోవాయనుకోండి.

అలాగే కొందరను [illegible] వయస్సులో కొందరు ఉసూరుమని కాళ్ళు అరజాపివేసి కూచుంటారు.

వృద్ధాప్యంలో కృష్ణా రామా అనుకోవలసిన సమయంలో కొందరు విషయ లంపటులవుతారు.

అసలు చిన్నతనంలోనే కొందరు అరితేరిన పెద్దాళ్ళలా శౌర్యం వెలార్చుతారు.

కొందరు అన్ని వయస్సులలోనూ చెక్కు చెదరకుండా ఉంటూ త్రిశంకులైపోయి, ఎప్పుడూ ఏ వయస్సెంతో అని ఎదుటివారిని సంశయపు [illegible] చేస్తూ ఉంటారు.

కొందరు [illegible] పదేళ్ళ వయస్సు పండిపోయినట్లు కనపడ్తారు.

మరి కొందరు ఇరవై యేళ్ళు చూడకున్నా, ఆ [illegible] చూసినట్లే మినమిన లాడుతూ ఉంటారు.

ఏకొద్ది వయస్సులో ఇక ముందుకుపోమంటూ [illegible] వయోగుర్తే పోతారేమో తెలియదు.

• • • •

ఇ కొందరు అతి త్వరగా ప్రాయం పండించుకోవడానికి, మరికొందరలా కాయ నాటుగానే ఉండిపోవడానికి ఒక్కొక్కరు ఒక్కొక్క కారణం చెప్తారు.

ఏవో పౌష్ఠిక పదార్థాలలో ఏవేవో కొరవడడం, [illegible] పాళ్ళలో తిని తిండి లేకపోవడం వయస్సు త్వరగా [illegible] అంటారు.

ఏవో దిగుళ్ళూ, బెంగలూ, బాధలూ, జీవితంలో ఏ సంతృప్తి లేకపోవడం, బోలెడు ఆశలున్నా ఒకటి తీరకపోవడం, రేపేమిటన్న ప్రశ్న మనస్సులో వేధిస్తుండడం ఇలాంటి మానసిక కారణాలే ఇందుకు హేతువులని అంటారు.

అయినా శరీరంలో ఏవో పాత జీవనజాలం [illegible] కొత్తవి వానిస్థానే మొలుస్తూ ఉంటాయనీ, అది రాను రాను తగ్గిపోగా వార్ధక్యం పంపై పడుతుందనీ, అందుకు అవన్నీ అరిగి పొరిగి కంతరాళంలో లీనమైపోతాయనీ అనడం కద్దు.

ఏమయినా వయసును ఏదో ఒకచోట [illegible] ఆవవచ్చునేమో కాని, అసలు దాని గమనాన్నే అరికట్టడం ఆ భిషకులకు [illegible] సాధ్యపడుటున్నట్లు లేదు.

అయితే ఆ లక్ష్యంతో అనేకంగా పరిశోధనలు జరుగుతూనే ఉన్నవి.

ఎప్పుడో అది విజయం సాధించవచ్చునన్న ఆశా ఉన్నది.

• • • •

ఇదేమో కొంత అన్నపానాదులకు అవస్థ పడకుండ, ఆహార విహారాదుల్లో సంయమనాన్ని పాటిస్తూ, అనవసర వేదనల పాలుకాకుండా, [illegible] ఏదో ఒక మహోత్తమ కృషిలో నిమగ్నులై ఉంటున్న వారిలో చాలా మంది ముదిమి [illegible] కానబడవలసిన వయసులోనూ [illegible] ప్రాయంలో ఉన్నట్లే ఉంటున్నారు.

మొన్న డెబ్బై యేళ్ళు నిండిన శ్రీ గిరిగరు సందర్భంలో మాట్లాడుతూ ఇప్పటికీ తనకు [illegible] వచ్చినట్లే తోచదన్నారు. 'పందెం— ఎవరైనా పదే నాతోపాటు నడిచి చూడండి' అన్నారు కూడా.

అలా కొందరు మాత్రం వయో ధర్మాలకు అతీతులుగా ఉండిపోతున్నారు.

మన ప్రధానిలాంటి వారెందరలా ప్రాయంలోనే [illegible] లేరేమో?

మరి ఇందుకు ఏమి [illegible] కిటుకు చెప్పే వారూ ఉన్నారు.

కాని ఒకరి చిట్కా ఒకరికి పనిచేసేటట్టు లేదు.

ఎవరి కనువైన దానిని వారు అనుసరించి, సర్వం నడిప్రాయంలోనే అలా ఉండిపోయేట్టు చూచుకుంటే చాలానుకోవచ్చునేమో?

దిగులు పడిపోయే వారు [illegible] ముందే ముదుసలులు కాక తప్పదు.

అందువా జీవితంలో ఆనందానికి నోచుకోకా, ఆకలి తీర్చుకోలేకా అలమటించేవారు పుట్టు ముసళ్ళు ఎంత చిట్కా పనిచేస్తుంది గనుకా?

—విశ్వం.

రేడియో

(బుధవారం, ఆగస్టు 14)

తెలుగులో వార్తలు :
ఉదయం 7: మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8: మధ్యాహ్నం 1-30;
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: పింహగిరి నరహరి వచనాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 హెచ్. ఎస్. గురురాజారావ్, 7—45 కమలాబాయ్ పోతదార్, ఖయాల్, 8—00 ఆం. వా., 8—15 క్షేత్రయ్య పదాలు: ఎమ్. బాలమురలీకృష్ణ, 8—30 క్షేత్రయ్య పదాలు వి. ఎస్. లక్ష్మీనారాయణన్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలు కొలంబో రాజ్యాలసేవ చర్చ, బృందగానం, నేటి పరిస్థితి, 12—10 పాఠశాలలు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1—00 మహిళాసమాజం—స్త్రీల కార్యక్రమం 1—30 కమలాబాయ్ పోతదార్: ఖయాల్, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 కన్నడ (శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 ఆదాన్ ప్రదాన్, ఆంధ్ర భాషకే విద్యావతి: క్షేత్రయ్య ప్రసంగం (హిందీ), రామమూర్తి 'రేణు', 8—00 ప్రేమలో చైతన్యము నాటిక, 8—40 రాష్ట్రపతి సందేశము (ఉర్దూ), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 10—00 నాటిక (ఉర్దూ), 10—15 కమలాబాయ్ పోతదార్: ఖయాల్, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 లయవిన్యాసం, 2—00 వాతావరణ సూచన, వి. ఎస్. లక్ష్మీనారాయణ, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 క్షేత్రయ్య పదాల సాహితీ సంపద, ప్రసంగము డా. డి. వెంకటావధాని, 7—45 హెచ్. ఎస్. గురురాజాచార్, 8—40 రాష్ట్రపతి సందేశం (తెలుగు), 9—25 విరామ సంగీతము, 10—00 సంగీతామృతం జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లతో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం—కదంబ కార్యక్రమం, 7—30 కవిరాయని జోగారావు: వీణ, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12—10 భారతదేశము: చైనాభూతం రూపకం, 12—20 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళాసమాజం (హైదరాబాదు నుండి రిలే), 1—30 ఫిల్మ్ సంగీతము, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 క్షేత్రయ్య పదాల సాహిత్య సంపద, ప్రసంగం డా. డి. వెంకటావధాని, (హైదరాబాదు నుండి రిలే), 7—45 రణదుందుభి సంగీత రూపకం, 8—00 నాటిక, 8—40 రాష్ట్రపతి సందేశము (తెలుగు), 9—00 ఆం. వా., 9—50 పదాలు: నిలయవిద్వాంసులు, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతము, 7—30 ఎస్. వి. వరాహస్వామి: గోటు వాద్యం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం: 8—50 వాద్య సంగీతము, 9—00 ధర్మపురం కిపి. స్వామినాథన్ (9—30 నుండి 10—30 వరకు షీర్కు వేవ్ పై గూడా), 9—45 తిరువెంగాడు సుబ్రహ్మణ్యపిళ్లై: నాదస్వరం, వేదారణ్యం వేదమూర్తి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 వాద్య గోష్ఠి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి 1—50 తె. వా. 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—50 కదంబం, 7—00 తె. వా., 7—15 బుంద గానం. 7—30 ధర్మపురి పి. స్వామినాథన్, 7—45 క్షేత్రయ్య పదాల సాహితీ సంపద, డా. డి. వెంకటావధాని, 9—00 ఆం. వా., 10—00 పాశ్చాత్య సంగీతం, 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

క్రీడాలోకం:

భారత్‌లో ఎం. సి. సి. పర్యటన

పోటీల కార్యక్రమం

ఢిల్లీ, ఆగస్టు 11—ఇక్కడ నేడు జరిగిన క్రికెట్ బోర్డు కార్యవర్గ సభలో యిటుపైన జరిగే క్రికెట్ పోటీలలో విదేశాల నుండి ఉద్యోగ బౌలర్లను భారతీయుల శిక్షణ నిమిత్తం నియమించుకునే విషయమై దీర్ఘచర్చ జరిగి విశేష అనుభవంగల ఉద్యోగ బౌలర్లు, లింద్వాల్, స్టాథామ్, ట్రూమన్, డబ్ల్యూ. హాల్ వంటి వారిని శిక్షణాచార్యులుగాను, బౌలర్లుగాను నియమించుకోవాలని తీర్మానించారు. ఒకవేళ పైన తెలిపిన వారు లభించని పక్షంలో అంతటి సామర్థ్యాలు కలిగిన యితరులను నియమించ కోటానికి బోర్డు అనుమతించింది.

ఎం. సి. సి. పర్యటన

బోర్డు కార్యవర్గంవారు భారతదేశంలో ఎం. సి. సి. పర్యటన కార్యక్రమాన్ని కూడా నేడు విడుదల చేసింది. యం. సి. సి. జట్టు రాబోవు సంవత్సరం జనవరి 1 తేదీ బొంబాయికి అరుదెంచి 9 వారాలపాటు భారతదేశంలో పర్యటిస్తుంది. ఆ జట్టు అయిదు టెస్టు పోటీలు మద్రాసు, కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, కాన్పూరులలో ఆడుతుంది.

తొలిటెస్టు మద్రాసులో జనవరి 11, 12, 13, 15, 16 తేదీలలోను ఆ తరువాత టెస్టులు కలకత్తాలో (జనవరి 24, 25, 26, 28, 29). బొంబాయిలో (ఫిబ్రవరి 5, 6, 8, 9, 10), ఢిల్లీలో (ఫిబ్రవరి 14, 15, 16, 18, 19). కాన్పూరులో (ఫిబ్రవరి 26, 27, 29, మార్చి 1, 2,) తేదీలలో జరుగుతాయి.

ఈ పోటీలుగా, (ఎం. సి. వారు 5 మొదటి తరగతి పోటీలు కూడా బోర్డు అధ్యక్షుని జట్టుతో బెంగుళూరు (జనవరి 4, 5, 6,) హైదరాబాదు దక్షిణ మండలం జట్టుతో (జనవరి 7, 8, 9,) నాగపూరులో తూర్పు మధ్య మండలాల సంయుక్త జట్టుతో (జనవరి 18, 19, 20) అహ్మదాబాదులో పశ్చిమ మండల జట్టుతో (ఫిబ్రవరి 1, 2, 3). జలంధర్‌లో ఉత్తర మండలం జట్టుతో (ఫిబ్రవరి 22, 23, 24) తేదీలలో ఆడతారు.

ఇవేగాక దేశరక్షణ నిధి సహాయార్థం బొంబాయిలో మార్చి 6, 7, 8, తేదీలందు పోటీ ఆడటానికి కూడా తమ ఆటగాళ్లకు అనుమతి యివ్వటానికి సహా ఎం. సి. సి. బోర్డు అంగీకరించి ఉంది.

ఈ రక్షణనిధి సహాయ పోటీకి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు. ఇటలీ ఆస్ట్రేలియా, వెస్టు ఇండీస్ దేశాల ఆటగాళ్లు సహా పాల్గొంటారు.

కడపటి రెండు టెస్టు పోటీలు జరిగేటప్పుడు యం. సి. సి. అధ్యక్షుడు శ్రీ జి. ఆలెన్, కార్యదర్శి శ్రీ బి. గ్రిఫిత్‌లు భారతదేశంలో ఉంటారని భారత క్రికెట్‌బోర్డు కార్యదర్శి శ్రీ చిన్నస్వామి చెప్పారు.

జర్మనీనాయకులతో రస్క్ సంప్రదింపులు

జర్మనీ ప్రయోజనాలను సంరక్షించినట్లు వివరణ

బాన్, ఆగస్టు 11—రష్యాతో జరిపిన సంప్రదింపులలో తాను పశ్చిమ జర్మనీ ప్రయోజనాలను పూర్తిగా సంరక్షించానని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న ఇక్కడ పశ్చిమ జర్మనీ ప్రధాని డాక్టర్ కాన్రాడ్ అడినోవర్‌కూ, యితర జర్మనీ నాయకులకూ చెప్పారు. పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై పశ్చిమ జర్మనీ త్వరగా సంతకం చేస్తుందని తాను ఆశిస్తున్నానని కూడా తెలిపారు.

శ్రీ రస్క్ నిన్న మాస్కోనుండి ఇక్కడికి వచ్చి, ఇక్కడ 22 గంటలకాలం ఉండి, మాస్కో, లెనిన్‌గ్రాడ్, గాగ్రాలలో మొత్తం ఒక వారం రోజులు రష్యా అధికారులతో తాను జరిపిన సంప్రదింపులను గురించి ఇక్కడి అధికారులకు తెలియజేశారు. శ్రీ రస్క్ ఇక్కడికి రావడంలోని ఉద్దేశం కూడా అదే.

ఈ సంప్రదింపుల సందర్భంలో శ్రీ రస్క్ పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై సంతకంచేసినంత మాత్రాన పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తూర్పు జర్మనీని గుర్తించినట్లు కాజాలదని అమెరికా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు విశదపరిచారని కూడా తెలిసింది.

అంతేకాకుండా ఈ ఒడంబడిక విషయంలో రాజకీయ వ్యవహారాలను గురించి పశ్చిమ జర్మనీ చెందుతున్న ఆందోళనను నిర్మూలించడానికై తాను అమెరికా పార్లమెంటులోని సెనేట్‌సభకు చెందిన విదేశీ వ్యవహారాల సంఘం ఎదుట ఒక సమగ్రమైన ప్రకటనను చేస్తానని కూడా శ్రీ రస్క్ వాగ్దానం చేశారు.

నిన్న ఇక్కడికి రాగానే శ్రీ రస్క్ పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి గెర్హార్డ్ ష్క్రోడర్ ఇంటికి అతిథిగా వెళ్ళి అక్కడే భోజనం చేశారు. భోజనాల సందర్భంలోనూ, ఆటుపిమ్మట కూడా ఈ విదేశాంగమంత్రి లిద్దరూ తమ సహాయకులతో కలిసి సంప్రదింపులు కొనసాగించడం జరిగింది.

ఆటుపిమ్మట శ్రీ రస్క్ పశ్చిమ జర్మనీ ప్రధాని డాక్టర్ అడినోవర్, ఉపప్రధాని శ్రీ లుడిగ్ ఎర్హార్డ్, విదేశాంగమంత్రి శ్రీ ష్క్రోడర్‌లతో ప్రత్యేకంగా 90 నిమిషాల కాలం సంప్రదింపులు జరిపారు. 90 నిమిషాల తరువాత ఈ నలుగురూ తమ సహాయకులను కూడా ఈ సంప్రదింపులలోనికి పిలిపించుకున్నారు.

శ్రీ రస్క్‌కు సహాయకులుగా ఈ సంప్రదింపులలో అమెరికా రాయబారి శ్రీ జార్జి మాక్‌ఘీ, ప్రత్యేక సహాయకోద్యోగి శ్రీ లెవెల్లిన్ థాంప్సన్, ఆయుధాల అదుపు, నిరాయుధీకరణ సంస్థ ముఖ్యోద్యోగి శ్రీ విలియం ఫోస్టర్, న్యాయ సలహాదారుడు శ్రీ అబ్రాం బాయెస్, విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ ఆవెరెల్ హారిమన్ ఫిల్ఫ్ పాల్గొన్నారు.

ఈ సమావేశానికి పూర్వం శ్రీ రస్క్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, అణ్వస్త్ర ఒప్పందం విషయమై బయలుదేరిన సమస్యలలో చాలా భాగం సమస్యల విషయమై తాము తమ చర్చలలో "పూర్తిగా జాగ్రత్త వహించగలమని తాను దృఢంగా విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

ఈ ఒడంబడికను అంతర్జాతీయ రంగంలో తూర్పు జర్మనీ స్థాయిని పెంచడానికి ఉపయోగించడం జరగవచ్చునని పశ్చిమ జర్మనీ ఆందోళన చెందుతూ ఉంది.

ఇంతకూ తూర్పు జర్మనీని ఈ ఒడంబడిక మీద సంతకం పెట్టడానికి అనుమతించినంత మాత్రాన దానిని సార్వభౌమాధికారంగల ఒక రాజ్యాంగం గుర్తించినట్లు కాజాలదనీ, అలాగే జర్మనీ న్యాయంగా రెండు భాగాలుగా విభజింపబడిందనే రష్యా వాదాన్ని కూడా అంగీకరించినట్లు కాజాలదని శ్రీ రస్క్ విశదీకరించారు.

ఈ ఒడంబడికపై తూర్పు జర్మనీ సంతకం చేసినంతమాత్రాన ఈ ఒడంబడికపై సంతకం చేసిన ఇతర రాజ్యాలు దాన్ని గుర్తించినట్లు కాజాలదని నిరూపించడానికి అమెరికా ఉద్యోగులు అంతర్జాతీయ న్యాయ సూత్రాలనుండి కొన్ని పూర్వపు సంఘటనలను నిదర్శనంగా ఉటంకించి చూపారు.

ఇకపోతే ఈ ఒడంబడికను సవరించే నిమిత్తం భవిష్యత్తులో ఏదైనా సమావేశం జరిగినప్పుడు తూర్పు జర్మనీ అందులో పాల్గొనదానికి ప్రయత్నిస్తే, తూర్పు జర్మనీ గుర్తింపు పొందని దేశం కనుక, అట్టి గుర్తింపు పొందని దేశాన్ని అందులో పాల్గొన నివ్వకుండా అమెరికా (ఆ ఒడంబడికపై సంతకాలు చేసిన దేశాలలో ఒక ప్రధాన దేశంగా) నిరోధిస్తుందని కూడా అమెరికా అధికార వర్గాల వారు చెప్పారు.

రక్షణ ఉద్యోగుల హామీ

విపత్తులో జాతికి మద్దతు

ఆగ్రా, ఆగస్టు 11— సరిహద్దులో ప్రమాదాన్ని ఎదుర్కొనడానికై జాతికిపూర్తి మద్దతు ఇస్తామని అఖిల భారత రక్షణ ఉద్యోగుల సమాఖ్య కార్యాచరణ సంఘం నిన్న ప్రమాణస్వీకారం చేసినది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అధ్యక్షతన కార్యవర్గం రెండు రోజులు సమావేశమయినది. రక్షణ ఉద్యోగుల కోర్కెలను పరిశీలించినది.

నిర్బంధ పొదుపుపై నిరసన తెలియజేస్తూ ఆదాయం పన్ను చెల్లించే వారికి మాత్రమే నిర్బంధ పొదుపు పథకం వర్తించాలని సూచించినది.

వార్షిక సమావేశం నవంబరు 15న జరుగుతుందని సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. జోషి ప్రకటించారు.

ఐక్య ఆంధ్రసంఘ వార్షిక సమావేశం

నూతన కార్యవర్గం ఏర్పాటు

హుబ్లీ, ఆగస్టు 12— యునైటెడ్ ఆంధ్ర అసోసియేషన్ వార్షిక సభ ఆగస్టు 6 న నియంత్రము ఆంధ్ర హైస్కూల్‌నందు సంఘ ప్రధాన ప్రచారకుడు, సమావేశకర్త అయిన శ్రీ జె. ఎల్. చెల్లి అధిపత్యములో జరిగెను. శ్రీ చెల్లి తమ ఉపన్యాసములో సంఘముయొక్క ఉద్దేశ్యములు, ఆవసర విలిత్తం మనము చేయవలసిన ముఖ్య విధులను గురించి నొక్కి వక్కాణించిరి. మరియు పోయిన సంవత్సరం హైస్కూలు కొరకు పడిన కష్టములను చెప్పి సంఘ సభ్యులందరు ఐక్యముతో సంఘమునకు తోడ్పడ విన్నవించుకొనిరి. మరియు సంఘ సభ్యులు కానటువంటివారు కల్పించిన కష్టాలను గురించి చెప్పి, వీటన్నిటిని సాధించవలెనన్న దైవ సహాయమేకాని మరి మానవులవల్ల కాదనిరి. అంతేకాక సభ్యులందరు సంఘము మరియు హైస్కూల్సుయొక్క బాగోగుల కొరకు తోడ్పడ ప్రార్థించుచున్నాము అనిరి. సభ్యులందరు ఏకగ్రీవముగా తోడ్పడెదమని తెలిపిరి. స్కూల్ భవనాలను విస్తరించుటకు సంఘమునకు వ్యతిరేకముగా పనిచేయువారల విషయము సంఘ సభ్యత్వమునుండి తొలిగించినవారి విషయము, తగిన చర్య తీసుకొనుటకు ప్రధాన ప్రచారకునకు అధికార మిచ్చారు. అధ్యక్షుడు శ్రీ కట్టా జోసెఫ్ తమ ఉపన్యాసమందు సంఘమునకు చేయవలసిన పనులు చాల వున్నవి కనుక సభ్యులందరు ఐక్యముతో కృషిచేయవలెనని కోరిరి. సంవత్సరపు జమాఖర్చులను చదివి వినిపించగా సహాసభ ఆమోదించెను. నూతన కార్యకర్తలుగా 63—64 సంవత్సరమునకు ఈ క్రిందివారిని ఎన్నుకొనిరి: శ్రీ కట్టా జోసెఫ్ (అధ్యక్షుడు), శ్రీ బి. దేవదానము (ఉపాధ్యక్షుడు), శ్రీ పి. రత్నము (ప్రధాన కార్యదర్శి), శ్రీ కొండయ్య నాయుడు (కోశాధికారి) మరియు శ్రీ జె. జోబు జావ్, కె. సామెవెల్‌జాను, (సహాయ కార్యదర్శులు) ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి. మరియు కమిటీ మెంబర్లను కూడ ఎన్నుకొనిరి. రాబోవు స్వాతంత్ర్యదినము వైభవోపేతంగా జరిపించవలెనని తీర్మానించిరి. అట్లు రంగారెడ్డి వందనల సమర్పణ చేశారు.

కసెంగా పట్టణంలో పోరు జరగలేదు

తిరుగుబాటుదారులు ఉపసంహరించుకున్నారట

ఎలిజబెత్‌విల్లి, ఆగస్టు 12—ఇక్కడికి ఈశాన్య దిశ 144 మైళ్ల దూరంలో ఉన్న కసెంగా పట్టణానికి కాంగో జాతీయ సైనిక పటాలాలు మూడు మొన్న మధ్యాహ్నం చేరు కున్నాయనీ, అయితే అక్కడ తిరుగుబాటుదారుల ప్రతిఘటన లేనందుంతో ఆ సైనిక పటాలాలు ఆ పట్టణాన్ని సులభంగా ఆక్రమించుకున్నాయనీ కాంగో ప్రభుత్వంలోని కటాంగా వ్యవహారాల మంత్రి శ్రీ జోసెఫ్ ఇలియో నిన్న ఇక్కడ వెల్లడించారు.

అయితే ఆ పట్టణంలో ఉండిన అల్ప సంఖ్యాకులైన యూరోపియన్ల పరిస్థితికి సంబంధించిన వార్తలేవీ వెంటనే తమకు తెలియలేదని కూడా శ్రీ ఇలియో చెప్పారు.

కసెంగా పట్టణాన్ని నాలుగు రోజుల క్రితం స్వాధీనం చేసుకొని ఉండిన తిరుగుబాటుదారులు (కటాంగా మాజీ సైనికదళాలవారు) మొత్తం రెండువేలమంది ఆ పట్టణాన్ని పునఃస్వాధీనం చేసుకొనడానికై కాంగో సైన్యాలు వస్తున్నట్లు తెలుసుకొని ముందుగానే తమ ఆయుధాలనూ, ఇతర సామాగ్రిని అంతటినీ తీసుకొని పశ్చిమ దిశగా ఉపసంహరించుకున్నారని ఒక సైనికోద్యోగి వెల్లడించారు.

తిరుపతి క్రికెట్టు

తిరుపతి, ఆగస్టు 11—తిరుపతిలో ఈరోజు క్రికెట్టుపోటీ శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ కళాశాల జట్టుకు, ఇంజనీరింగ్ కళాశాల జట్టుకు జరిగింది. యూనివర్శిటీ కళాశాల జట్టుకు ఆంధ్రరాష్ట్ర క్రికెట్టు ఆటకాడు రామమూర్తి ఆడి 50 పరుగులు చేసినారు. అలనితో శివశంకరయ్య చక్కగా ఆడి 56 పరుగులు చేశారు. ఇంజనీరింగ్ జట్టు అందరూ 57 పరుగులకే అవుటు అయారు. యూనివర్శిటీ కళాశాల జట్టు 4 వికెట్లకు 135 పరుగులు సాధించి, ఇంజనీరింగ్ కళాశాల జట్టును వోడగొట్టినారు.

నేతాజీజట్టుపై ఈస్టు ఏషియాటిక్ గెలుపు

మద్రాసు, ఆగస్టు 11—ఉత్తరార్థంలో చివరి సమయంలో అవుట్‌సైడ్ జయకుమార్ సాధించిన ఏకైక గోలు కారణంగా ఈస్టు ఏషియాటిక్ జట్టు నేడు ఎం. యు. సిపుట్‌బాల్ పోటీలో నేతాజీ స్పోర్ట్సుక్లబ్ జట్టును వోడించింది. నేతాజీజట్టు ఆటగాళ్లు ప్రజ్ఞతో ఆడినారుగాని దురదృష్టవశాత్తూ పోటీ గెలుపజాలక పోయారు.

ఈస్టు ఏషియాటిక్:— జ్ఞాన ప్రకాశం పెరల్, గజేంద్రన్, క్లాడియస్, కృష్ణన్, స్వామియప్పన్, జయకుమార్, ఆరుముగం, చంద్రన్, ముత్తువేలు, వైద్యలింగం.

నేతాజీజట్టు:—శివషణ్ముగం, జయరాజ్, చిట్టిబాబు, తిలక్, కన్నభిరామ్, పకిరి, పయాస్, మోహనరంగం, స్టాన్లీ, ఖాదర్, దేవనిధి.

రెఫరీ: రహీం.

బోర్నియోలో సంపూర్ణ ప్రజావాక్య సేకరణ

అవసరమని సమితికి మలయా ప్రతిపక్షాల విజ్ఞప్తి

కౌలాలంపూర్, ఆగస్టు 12—మలయేషియా సమాఖ్యను స్థాపించక పూర్వమే, ఆ విషయమై బ్రిటిష్ బోర్నియో, సింగపూర్‌లలో సంపూర్ణమైన ప్రజాభిప్రాయ సేకరణను అసలు జరపాలని మలయా, సింగపూర్‌లలోని ప్రతిపక్షానికి చెందిన నాయకులు నిన్న ఒక విజ్ఞప్తి చేశారు.

ఈ నాయకులు తమ ఈ విజ్ఞప్తిని ఒక సంయుక్త సందేశం రూపంలో మలయా ప్రధాని శ్రీ అబ్దుల్ రహమాన్‌కూ, ఇండోనేషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నోకు, ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు శ్రీ మకపాగల్‌కూ, సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌కూ పంపించారు.

ఆ ప్రాంతాల ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొనడానికి ప్రజావాక్య సేకరణ ఒక్కటేసరియైన మార్గమని సూచిస్తూ, దాన్ని అమలు జరపడానికి ముందుగా ఆ ప్రాంతాలలోని రాజకీయ వ్యవహారాలను నాయకులుగా కొనసాగనివ్వాలని చేయాలనీ, జైళ్లలో ఉన్న ప్రతిపక్షాల వారి నందరిని విడుదల చేయాలని వీరు తమ విజ్ఞప్తిలో కోరారు.

బొంబాయి పురపాలక ఉద్యోగుల సమ్మె

కరువుభత్యం పెంచనందుకు నిరసన

బొంబాయి, ఆగస్టు 12—

బొంబాయి పురపాలక ఉద్యోగులు గడిచిన అర్ధరాత్రినుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. పురపాలక ఉద్యోగుల సంఘం ఆదేశాన్ని పురస్కరించుకుని వీరు అర్ధరాత్రినుంచి పని నిలిపి వేశారు. కరువు భత్యాన్ని 25 శాతం పెంచాలన్నది వీరికోరిక.

రాత్రి పనికి హాజరు కావలసివున్న 2 వేల మంది ఉద్యోగులలో చాలామంది పని నిలిపి వేశారని సంఘం తెలియచేసింది. నగర పాలక సంఘం అధికారులు ఖచ్చితంగా సంఖ్యావివరణ తెలియజేయలేదు కాని చాలామంది పని మానివేసినట్లు మాత్రం ధ్రువపరిచారు. వివిధ పురపాలక సౌకర్యాలను "అత్యవసర సౌకర్యాలు"గా ప్రకటిస్తూ భారత రక్షణ నిబంధనల క్రింద రాష్ట్ర ప్రభుత్వం మొన్న ఉత్తర్వు జారీ చేసింది. అరు గంటలు ముందుగా తెలియచేయకుండా సమ్మె చేయరాదని విశదీకరిస్తూ నిన్న మరొక ఉత్తర్వు జారీచేసింది. ఈ ఉత్తర్వు ఈ రోజు ఉదయం 6 గంటలకు అమల్లోకి వస్తుంది.

అర్ధరాత్రి అందరికంటే, ముందుగా పని విరమించినవారు ఆస్పత్రులలోని నౌకర్లు, ఆయాలు. నిన్న రాత్రి 11 గంటలనుండి ప్రారంభమయ్యే షిఫ్టుకు వారు హాజరుకాలేదు.

ఇతర కార్యాలయాలలోని కావలివారలు తాళం చెవులను పై అధికారులకు అప్పగించి వెళ్లి పోయారు. గుమాస్తాలకు ఈ సమ్మె వర్తించదని పనివారి సంఘం తెలిపింది.

ఊరేగింపులపై నిషేధం

ఈ రోజు ఉదయం 6 గంటలు మొదలు కొని నగరంలో ఊరేగింపులు జరపరాదనీ, ఐదు గురికంటే ఎక్కువమంది సమావేశంకారాదనీ నిషేధిస్తూ బొంబాయి పోలీసు చట్టంక్రింద పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిషేధం రెండువారాలు అమల్లో వుంటుంది పెళ్లి ఊరేగింపులకు, అంత్యక్రియల ఊరేగింపులకు ఈ నిషేధం వర్తించదు.

బొంబాయి పురపాలక ఉద్యోగుల సంఖ్య 30 వేలకు పైగావుంది. వీరిలో ఎందరు సమ్మెలో పాల్గొంటారో ఈ రోజుగానీ ఖచ్చితంగా తెలియదు.

రాజీప్రయత్న వైఫల్యం

మొన్న రాత్రి ఉద్యోగుల సంఘానికి మహారాష్ట్ర అంతరంగిక శాఖమంత్రి శ్రీ పి. కె. సావంత్‌కు జరిగిన చర్చలు విఫలం కావడంతో సమ్మె నిర్ణయం జరిగింది.

పనివారి కోరికలను ఆమోదించడానికి గల ఆర్థికమైన చిక్కులను పరిశీలించడానికి కొంత వ్యవధి కావాలని పురపాలక సంఘ అధికారులు కోరినట్లు శ్రీ సావంత్ చెప్పారు. తమ కోరికలను తెలియజేసి ఇప్పటికి రెండు నెలలు అయిందనీ, ఇంత వరకు ఏమీ తేల్చకుండా జాప్యం చేశారని సంభాషణల్లో ఉద్యోగుల బృందానికి నాయకత్వం వహించిన శ్రీ మధులిమాయే చెప్పారు.

ఉద్యోగులు తమ సమ్మె నిర్ణయాన్ని పునః పరిశీలించుకోవాలని మహారాష్ట్ర ప్రభుత్వం మొన్న రాత్రి పురపాలక ఉద్యోగుల సంఘం నాయకులకు విజ్ఞప్తి చేసింది. సమస్య పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గాలను అనుసరించాలని ప్రభుత్వ ప్రకటన సూచించింది.

పురపాలక సంఘ కమిషనర్‌తో చర్చలు జరిపి పరిష్కారం కదుర్చుకోవాలనీ, అప్పటికీ ఫలితం లేకపోతే ప్రభుత్వం కల్పించుకొని మరి కొన్ని మార్గాలను సూచించగలదని ప్రకటన పేర్కొన్నది.

కార్మిక ఉద్యమాన్ని స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకోటానికి ప్రయత్నిస్తూ ప్రభుత్వాన్ని బలహీనపరచడానికి ఏ రాజకీయ పార్టీయైనా ప్రయత్నిస్తే ప్రభుత్వం చర్య తీసుకోగలదని ప్రకటన హెచ్చరించింది.

ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం—బొంబాయి పురపాలక సంఘానికి చెందిన వివిధ పౌర సౌకర్యాలను "అత్యవసర సౌకర్యాలు ప్రకటిస్తూ నిన్న భారత రక్షణ నిబంధనల క్రింద ఒక ప్రకటన జారీ చేసింది. నీటి సరఫరా, మురుగునీటిపారుదల, రవాణా, ఆరోగ్యం, కార్ఖానాలు—ఈ ప్రకటన క్రింద వస్తాయి. ఈ శాఖలలోని పనివారు చట్టాన్ని పాటించాలనీ, సమంజసమైన కారణం లేకుండా పనికిరాకుండా మానివేయకూడదని ప్రకటన ఆదేశించింది.

ఎవరెవరురాజీనామాచేయాలో ఇంకా తేలలేదు

వివిధ రాష్ట్రాలలో పరిస్థితులు ఆలోచించవలసి ఉంటుందని శ్రీ శంకర్ వ్యాఖ్య

తిరువనంతపురం, ఆగస్టు 12—

"ప్రభుత్వాధికారాలలో ఉన్న ముఖ్యమంత్రులు ఇతర పెద్ద మంత్రులలో ఎవరెవరు మంత్రి పదవులకు రాజీనామాలు చేసి కాంగ్రెసు సంస్థ కృషిలో పూర్తిగా నిమగ్నులుకావాలో ప్రధాని నెహ్రూ నిర్ణయించి కొద్దిరోజులలో వెల్లడించవచ్చును" అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ ఢిల్లీలో కాంగ్రెసు సమావేశానికి హాజరై నిన్న సాయంత్రం ఇచటికి తిరిగి రాగానే విమానాశ్రయంలో విలేఖరులతో అన్నారు.

కాంగ్రెసు తీర్మానం అమలుపరచేముందు వివిధ రాష్ట్రాలలో పరిస్థితులను సమగ్రంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుందని శ్రీ శంకర్ అన్నారు.

ఆగస్టు 20 న ఢిల్లీలో జరుగనున్న కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి తాను తిరిగి వెళ్తానని శ్రీ శంకర్ చెప్పారు.

మీకు ఏ పని ఇష్టం?

"మీకు పరిపాలన పనిలో ఉండాలని ఉందా, లేక సంస్థ నిర్మాణ కృషిలో పనిచేయాలని ఉందా, ఏది కోరుకొంటారు" అని విలేఖరు అడిగిన ప్రశ్నకు, తనకు రెండూ సమాన ప్రాముఖ్యంగల పనులేననీ, విభేదం ఏమీలేదనీ శ్రీ శంకర్ అన్నారు.

ప్రస్తుతం ఉత్తర సరిహద్దు పరిస్థితులను గూర్చి ప్రశ్నించగా, కొత్త వార్తలు ఏమీలేవు గాని, పరిస్థితి ఉన్నంతలో ఎప్పటంత ప్రమాదకరంగానూ ఉండనే ఉన్నది" అని జవాబు చెప్పారు.

కేరళ భూసంస్కరణల బిల్లు విషయంలో కొంపెనీ, ప్రణాళికా సంఘ అధ్యక్షుడు శ్రీ గుల్జారీలాల్ నందాకు పరిశీలనార్థం అందచేశామనీ, ఈ విషయం శ్రీ నెహ్రూ శ్రీ శాస్త్రితో కూడా సంప్రదించామనీ, వచ్చే శాసన సభ సమావేశంలో (సెప్టెంబరు 11 నుండి ప్రారంభం) ఈ బిల్లు ప్రవేశపెట్టవచ్చునని కేరళ ముఖ్యమంత్రి విలేఖరులకు వివరించారు.

3 వ ప్రణాళిక మంచినీటి పథకాలు

అన్ని గ్రామాలను గుర్తిస్తామని ఆర్థికమంత్రి వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 11—తృతీయ ప్రణాళికలో దేశం మొత్తంమీద అమలు జరుగుతున్న గ్రామీణ త్రాగునీటి సరఫరా కార్యక్రమాల క్రింద 10,000 కోట్ల ఖర్చు చేస్తున్నందున దేశంలోని ఏ గ్రామాన్ని కూడా అలక్ష్యం చేయటం జరుగదని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. కానీ, ఈనాటికీ కొన్ని గ్రామంలో త్రాగునీటి వసతులు శూన్యంగా వుండటం చాల విచారకరమైన విషయమనీ, గత 15 ఏండ్లుగా ఈ కార్యక్రమం క్రింద కోట్లకొద్ది ధనం ఖర్చుచేసినా ఈ ప్రాథమిక వసతిని అన్ని గ్రామాలలోనూ ఏర్పాటు చేసుకోలేకపోవడాన్ని బట్టిచూస్తే, మన ప్రణాళికల్లోనే ఏదో లోపం వున్నట్లు గుర్తించాలని వారన్నారు.

ఈ గ్రామీణ త్రాగునీటి సరఫరా పథకాలకు స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పద్దులనుంచి ధనం ఖర్చు చేయవలసి వుప్పుదనీ, కావున ప్రణాళికావేత్తలు ఈ సమస్యను గురించి తీవ్రంగా యోచించాలని వారన్నారు.

జాతీయ ప్రణాళికలకు సంబంధించిన వసతులను చేకూర్చటంలో రాష్ట్రాల కృషిపై వనితాలు ఆధారపడి వున్నదనీ, వెనుకబడిన ప్రాంతాలను హెచ్చుగా అభివృద్ధి చేసుకోవటమే మన ప్రధాన లక్ష్యమని వారన్నారు.

దేశంలోని ప్రజలందరికీ తగినవైన అవకాశాలు కల్పించి, మానవశక్తిని పూర్తిగా వినియోగం చేసుకోవటానికి అందరూ కృషి చేయాలని వారన్నారు.

ఉపాధ్యాయ వర్గాల్లో పరివర్తన అవసరం

మంత్రి శ్రీ శ్రీమాలీ హితవు

భోపాల్, ఆగస్టు 12— ఉపాధ్యాయులందరూ భావితరాలవారి శ్రేయస్సును కాంక్షిస్తూ హెచ్చు ఆసక్తి చూపవలసి వున్నదనీ, వారందరూ పాఠశాల యాజమాన్యాలవల్ల చూపుతున్న ఆసక్తి విద్యార్థులపై చూపవలెననీ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ శ్రీమాలీ అన్నారు.

రాష్ట్ర విద్యాశాఖల ఉన్నతోద్యోగుల సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ శ్రీమాలీ ఈ క్రింది విధంగా అన్నారు: దేశంలో విద్యాస్థాయి పెద్ద ఎత్తున దిగజారిపోతున్నదని చేస్తున్న ఆరోపణతో నేను ఏకీభవించలేను. దేశంలోని అన్ని రంగాలలోనూ అభివృద్ధి కృషి ఏకధాటిగా సాగుతున్నది. ఇందుకు వివిధ రకాల పునర్నిర్మాణ కార్యక్రమాలు అమలుజరుగుతున్నవి. విద్యాసంస్థలు హెచ్చుగా సత్వరం అభివృద్ధి చెందటానికి వికేంద్రీకరణ విధానాలను అమలు జరపాలి. ఇందుకు విజ్ఞతగల ఉపాధ్యాయుల కొరత హెచ్చుగా వుండటం అందరూ గమనించాలి.

వ్యవసాయ శాస్త్రాలపై ఉదయపూరులో చర్చలు

వ్యవసాయం, పశువైద్యం, హోంసైన్సు, ఇదితర శాస్త్రాలను గురించి త్వరగా అభివృద్ధి చేసే నిమిత్తం ఆగస్టు 17 నుంచి ఉదయపూరులో 5 రోజులపాటు ప్రత్యేకంగా చర్చలు జరుగనున్నవి. ఈ చర్చలలో పై విద్యలకు సంబంధించిన విస్తరణ కేంద్రాల ప్రధాన అధ్యాపకులుగావున్న సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొంటారు. ఈ చర్చలకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రస్తుత విస్తరణ కార్యక్రమాలు, విస్తరణ సంస్థలు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయోత్పత్తిని పెంచే విషయమై తీసుకొనవలసివున్న భవిష్యత్తు చర్యలను గురించి చర్చలు జరుగుతవి.

దేశంలోని వ్యవసాయ కళాశాలల్లో ఫోర్డు సంస్థ సహాయంతో విస్తరణ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగింది. ద్వితీయ ప్రణాళికాకాలంలో స్థాపించిన 5 విస్తరణ కేంద్రాలు హెచ్చుగా అభివృద్ధి సాధించగలిగినందున త్వరలో కొత్తగా 35 కేంద్రాలను స్థాపించాలని కేంద్రం అభిప్రాయపడుతున్నది.

ఈ విషయాలన్నింటిపైన ఉదయపూరు సమావేశంలో చర్చలు జరగగలవు.

మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ముద్రణ శాస్త్రాల లైసెన్సు కోర్సులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకై గుర్తింపు మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ప్రింటింగ్, ప్రెస్, ఆటోగ్రాఫ్, ఇదితర కోర్సులకు సంబంధించిన లైసెన్సులన్నీ భవిష్యత్తులో కేంద్రం గుర్తిస్తుంది.

క్షేత్రయ్య దక్షిణాది సంగీత ప్రముఖుడు

మంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రశంస

ఢిల్లీ, ఆగస్టు 12— భారతీయ సంగీత ప్రాముఖ్యాన్నీ, ఔన్నత్యాన్నీ యుగయుగాలుగా బాహ్య ప్రపంచానికి క్షేత్రయ్య చాటి చెప్పగలిగారనీ, వారు దక్షిణాది సంగీత విద్వాంసులలో ముఖ్యులనీ కేంద్ర సమాచార శాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

ఢిల్లీలోని ఆకాశవాణి కేంద్రం నుంచి క్షేత్రయ్య తృతీయశతవార్షికోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ గోపాలరెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు: తెలుగుభాషలో క్షేత్రయ్య పదాలు దక్షిణాది రాష్ట్రాలన్నింటిలోనూ చాల ప్రచారం కలవి. వారి రచనలు ప్రాచీన సంగీతాభివృద్ధికి హెచ్చుగా తోడ్పడినవి. ఈ నాటికీ క్షేత్రయ్య రచనల ప్రాధాన్యం తరుగ లేదు. కర్ణాటక సంగీతంలో నృత్య నాట్యాలకు మూలమైన 'పదాల' రచనలో క్షేత్రయ్యను మించినవారు ఎవ్వరుగానిలేరు. ఈ పదాలలోని గేయ సాహిత్యం పాడటానికి అనువుగా ఉండటమే కాకుండా వాస్తవికతను కండ్లకు కట్టినట్లు చిత్రించటంలో క్షేత్రయ్య ప్రతిభకు ఎవరూ సాటిరారు. క్షేత్రయ్య తన పదాలలో ప్రాచీన కళకు సంబంధించిన హెచ్చు అంశాలను చొప్పిస్తూ వచ్చారు.

శ్రీ క్షేత్రయ్య తృతీయ శతవార్షికోత్సవాల సందర్భంలో భారత ఆకాశవాణి కేంద్రం వారు ప్రత్యేక కార్యక్రమాలను 1వారం పాటు ప్రసారం చేయనున్నారు.

సరోజిని మహిళామండలి ప్రథమ వార్షికోత్సవం

ప్రజాసేవపేర గృహాన్ని అలక్ష్యం చేయరాదని హితవు

తిరుపతి, ఆగస్టు 12—చంద్రగిరి పంచాయతీ సమితి యాజమాన్యమున సూర్యనారాయణపురంలోని సరోజిని మహిళామండలి ప్రథమ వార్షికోత్సవం గత ఆదివారం జరిగింది. తిరుపతి ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి రాజరత్నమ్మ అధ్యక్షత వహించారు.

శ్రీమతి రాజరత్నమ్మ ఉపన్యసిస్తూ, స్త్రీలు తమ బాధ్యతను గుర్తించి వ్యవహరించా లన్నారు. స్త్రీల హక్కులనుగూర్చి పురుషులు గుసగుసలాడుతున్నారనియు, కాని బాధ్యతలను గూర్చి స్త్రీలు ఎక్కువగా ఆలోచించాల్సిన దన్నారు. ప్రతి స్త్రీ తమ ఇంటిని చక్కబరచుకొనుట, పిల్లలను క్రమశిక్షణతోనూ, ఆరోగ్యవంతంగానూ పెంచుటలో బాధ్యత ఎంతో ఉన్నదన్నారు. కేవలం ప్రజాసేవయని చెప్పుకొంటూ ఇంటిని అలక్ష్యం చేయడం దేశభక్తి కాదన్నారు. "స్త్రీలు అందరితో స్నేహితాన్ని పెంచవలసినది. ఇతర స్త్రీని చూచి మాయింటి ఆయన జీవితం ఎంత అని అడగడం కూడదు." మనస్సును నొప్పికల్గించేమాట్లను స్త్రీలు మానవలసింది. తమ పెనిమిటి జీతమునకు సరిగ్గా తమ ఖర్చులను చేయవలసినది. ఇతరులతో పోల్చి మాట్లాడకూడదు" అన్నారు.

మహిళామండలి కార్యదర్శి శ్రీమతి టి. విజయలక్ష్మి వార్షిక నివేదికను చదివారు.

ఈ సందర్భంలో ద్వితీయ గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము కూడ మూడు రోజులపాటు జరిగింది. దానికి తిరుపతి కాటన్‌మిల్సు మేనేజరు శ్రీ ఎం. వెంకటసుబ్బయ్య ప్రారంభోత్సవం చేశారు.

చంద్రగిరి పంచాయతీ సమితి బ్లాక్ అభివృద్ధి ఆఫీసర్ శ్రీ ఎం. సత్యనారాయణ ఉపన్యసిస్తూ, ఈ ప్రాంత అభివృద్ధి పనులలో శ్రీ వెంకటసుబ్బయ్య కృషిని ప్రశంసించారు.

తిరువాపూరు బాలానంద సంఘం, చంద్రగిరి బాలానంద సంఘం వినోదకార్యక్రమాలలో పాల్గొన్నారు.

ముఖ్య సేవిక కుమారి ఏ. పుష్ప వందన సమర్పణ చేశారు. (ప. ఏ)

మొరదాబాద్, ఆగస్టు 16—"గంగాసంఘం" భక్తులు ప్రార్థనలు ఆలపించి, బీటలు వారిన పొలాల్లో వర్షాలు కురిపించినందుకుగాను ఇక్కడ చౌరాసీఘంటా దేవాలయంలో శివునికి గడచిన రెండు రోజుల్లో 1008 పాత్రల గంగాజలంతో అభిషేకం చేయించారు. దీనితోపాటు శివుని 1008 తామరపూలతో పూజకూడ చేశారు.

ఈజిప్టులో కొన్నివేలమంది ఖైదీల విడుదల

కైరో, ఆగస్టు 12— ఈజిప్టు 11 వ విప్లవ దినం నాడు దేశంలో కొన్నివేల మంది ఖైదీలను విడుదల చేయడం జరిగిందని అంతరంగిక శాఖోద్యోగి ఒకరు నిన్న ఇక్కడ వెల్లడించారు.

అయితే విడుదల చేసిన ఈ ఖైదీలలో అందరూ తమ శిక్షను సగానికి పైగా అనుభవించి, సత్ప్రవర్తన కలిగి ఉన్నట్లు రుజువు చేసుకున్నవారేనని కూడా తెలిపారు.

తిరుమల గర్భగృహము నుండి పాము

తిరుపతి, ఆగస్టు 12—తమిళ భాషలో వెలువడిన కరపత్రంలో తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి గర్భగుడినుండి ఒక పాముపచ్చి పుద్దుడుగామారి, దేవాలయాధికారులకు కొన్ని ఉపదేశములు చేసి తిరిగి పామై గర్భగృహము లోనికి వెళ్లినట్లు ప్రచురించిన వార్తలు సత్యదూరమని అధికారులు ప్రకటిస్తున్నారు. (ప. ఏ)

నెహ్రూ రాజీనామా చేయాలనే పట్టు

శత్రువుల పక్షం గడపటమే అని శ్రీ శాస్త్రి విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 12— శ్రీ నెహ్రూ ప్రధాని పదవికి రాజీనామా చేయాలని పట్టుపట్టే ప్రతిపక్ష నాయకులు దేశ శత్రువుల పక్షాన్నే నిక్కుతూపోయే మార్గానికే త్రోవ తీస్తున్నారని, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్నటి ఢిల్లీప్రదేశ్ కాంగ్రెసుకార్యకర్తలసమావేశంలో విమర్శించారు. "రెండునెలలు మంచి దేశాన్ని సరిగా నడిపించ గల ఒక్క ప్రతిపక్షంయినా దేశంలో లేదు. వారిలో వారికున్న రాజకీయ విభేదాలే వారికి అడ్డు వస్తాయి. అందుచేత సోషలిస్టు సాంఘిక ఆశయముతోనా దేశాన్ని నడిపించగల ఏకైక పక్షం దేశంలో కాంగ్రెసు ఒక్కటే" అని శ్రీ శాస్త్రి వివరించారు.

ప్రతిపక్షాలు కాంగ్రెసునుగాని, నెహ్రూ నాయకత్వాన్నిగాని నిరసనపరచి భంగపరచ చూస్తే ధైర్య సాహసాలతో వారిని ఎదుర్కోటం ప్రతి ఒక్క కాంగ్రెసు సభ్యుని విధ్యుక్త ధర్మమని హెచ్చరించారు.

సర్వ ప్రమాదాలనూ ఎదుర్కోనేందుకు కాంగ్రెసువారు తమలో తాము కొట్లాటలు మాని ఐకమత్యంతో నిలవాలని అన్నారు. "ఈ స్వల్ప విషయాలన్నిటినీ అధిగమించి దేశాన్ని ముందుకు నడిపించేందుకు మనం సన్నద్ధులం కావాలి." అని శ్రీ శాస్త్రి ప్రబోధించారు.

కర్నూలు జిల్లాలో హెచ్చుగా నేరాలు

జిల్లాకాంగ్రెసు సంఘ విచారం

హైదరాబాదు, ఆగస్టు 11— కర్నూలు జిల్లాలో హెచ్చుగా నేరాలు సంభవిస్తూండటాన్ని గురించి జిల్లా కాంగ్రెసు కార్యవర్గం తమ విచారాన్ని వెలిబుచ్చింది. ఈ విషయమై గత శాసనసభ సమావేశాల సందర్భంలో సభాపతి సూచనప్రాయంగా చేసిన హెచ్చరికవల్ల పరిస్థితులు చాల వరకూ ఆశాజనకంగా పరిణమించినవి. ఇందుకు కార్యవర్గం సభాపతికి కృతజ్ఞత తెలియజేసినట్లు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య తెలియజేశారు.

గత రెండు మాసాలుగా కర్నూలు, ద్రోణాచలం తాలూకాలలో హత్యలసంఖ్య విపరీతంగా పెరిగినందువ శాంతిభద్రతలు నశించి భయోత్పాతమైన వాతావరణం నెలకొంది. ఇటీవల జమ్మిపాటు గ్రామం (కర్నూలు తాలూకాలో) రెండు హత్యలు జరిగినవనీ, కొందరు సంఘ విరుద్ధమైన చర్యలకు ఒడిగట్టుకొని ద్రోణాచలం తాలూకాలోని ఒక గ్రామంలో 6 వందల ఫలవృక్షాలను నరికి వేశారనీ వారన్నారు.

ఈ విధంగా జిల్లాలో చెలరేగుతున్న అక్రమ చర్యలను అరికట్టడానికి ప్రభుత్వ వర్గాలు తీవ్రంగా చర్యలు తీసుకోవాలని కార్యవర్గ సమావేశంలో ఒక తీర్మానం చేశారు.

కర్నూలు జిల్లాలో అక్రమంగా నేరాలు జరుగుతున్నవనీ, వరకు చాల కోరతగా ఉన్నందున కార్ఖుల ద్వారా అందరికీ చక్కెర లభ్యమయ్యేలాగు చూడాలనీ శ్రీ వెంకటసుబ్బయ్యని ఒక విజ్ఞప్తి చేశారు.

రాబోవు 5 సంవత్సరాల వరకూ కర్నూలు, కడప కాల్వ ఆయకట్టు భూములపై అభివృద్ధి పన్ను మినహాయించాలని, ఇటీవల బస్సు చార్జీలను పెంచినందున ప్రజలు చాల ఆందోళన చెందుతున్నారనీ వారన్నారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ఉపసంహరించుకోగలదని తాను ఆశిస్తున్నట్లు శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య తెలియజేశారు.

వివాహం

తిరుపతి. ఆగస్టు 11—చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షులు శ్రీ డి. వెంకట్రామిరెడ్డి సోదరుడు చి: వెంకటాచలంరెడ్డికిని పాలవాక్యం శ్రీ యల్. వెంకటసుబ్బారెడ్డి కుమార్తె సౌ: సులోచనకును శ్రీ వెంకట్రామిరెడ్డి చెల్లెలు సౌ: రామనాథమ్మకును శ్రీ వెంకట సుబ్బారెడ్డి కుమారుడు చి: దశరథరామిరెడ్డికిని, వివాహమహోత్సవం శుక్రవారంనాడు తిరుచానూరులో జరిగింది.



ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజి అట్టా
వాడండి.
తయారుచేయువారు:
ఈస్టుకోస్టు ఫ్లోర్‌మిల్సు (ప్రై) లిమిటెడ్,
తాడేపల్లి.

20-9-1963 నిడదవోలునుండి
24 వ పర్యాయం సంపూర్ణ దక్షిణ దేశ యాత్రలు 40 రోజులు
శ్రీ రామా యాత్రా సర్వీసు
విజయదశమికి మైసూరు, కార్తీక మాసమున కావేరీ నదీస్నానం, దీపావళికి మధురై, ఎన్నో పవిత్ర యాత్రలు, ఆదరాభిమానములతో సేవించుట, మధురమైన భోజనము, మంచి పడక ఏర్పాట్లు మా విశిష్టత.
పిన్నమరాజు వెంకటసుబ్బరాజు.
పోడూరు (వయా) మార్టేరు, ప. గో. జిల్లా.

జర్మెక్స్
అన్ని రకాల చర్మ వ్యాధులకు



ఎగ్జిమా. ఎనుగు దురద, తామర, మొటిమలు. ఉడుకు బొబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.
ఏజంట్స్: ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.

ఏ పెన్ అయినా బాగా వ్రాస్తుంది

పైలట్ సిరాతో

తయారుచేసినవారు :
ది పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు : కాథలిక్ సెంటర్
అర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1

JWT/PP/I/2169

జలుబు మరియు జ్వరచిహ్నములనుంచి
సత్వర, మరియు
పూర్తి నివారణకు
'ఆస్ప్రో'

'ఆస్ప్రో'లోవున్న శక్తివంతమైన ఔషధము కంటె నిరపాయముగా బాధను నివారించువది మరొకటి లేదని వైద్యశాస్త్రము రుజువుచేసినది. 'ఆస్ప్రో' ఒక పరిశుద్ధ ఔషధం కావడం మూలంగా, ప్రపంచమంతా, లక్షలాది మంది బాధితులకు, సత్వర బాధ నివారణకు నిత్యం వైద్యులు ఉపయోగిస్తున్నారు. 'ఆస్ప్రో'లో హానికరమైన ఔషధములు లేవు. దీనిని సురక్షితముగా ఎంత కాలమైనా సేవించవచ్చును. ఎల్లప్పుడూ 'ఆస్ప్రో'ను దగ్గఱ ఉంచుకోండి.

'ఆస్ప్రో'
అన్నిటికన్న
సురక్షితమైనది, గుణకారి

నికొలాస్‌వారి తయారు — నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ ఇండు

A.G.161.TEL.



శనివారంనాడు ఢిల్లీ "దౌత్యవర్గాల" పేటలో "మైసూరు భవనానికి" శంకుస్థాపన చేసిన అనంతరం భవనం నమూనాను శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి పరిశీలిస్తున్నారు. శ్రీయుతులు నిజలింగప్ప, సి. సుబ్రహ్మణ్యం, కామరాజనాడార్, సంజీవరెడ్డి శ్రీ శాస్త్రికి కుడివైపున వరుసగా ఉన్నారు

నాగార్జున కొండ: దాని ప్రాచీనవైభవం

ఆంధ్రదేశము పేరెన్నిక గన్న క్షేత్రాలలో నాగార్జునకొండయొకటి. ఇక్కడ వర్ధిల్లిన సంస్కృతి ప్రముఖ స్థానాన్ని అందుకున్నది. క్రీ. శ. రెండు మూడు శతాబ్దాల వరకు దేశాంతరాలలో కూడా విరుద్ధమైనాయి. ప్రతిష్ఠను గడించుకొన్న ఈ ప్రాంతపు విలువ సుమారు 1926 వ సంవత్సరమువరకు ఆంధ్రులకు అందుబాటులోనే వుండిపోయింది.

1926 వ సంవత్సరంలో సూర్యారావు వెంకటరామయ్య అనే మాచర్ల ఉపాధ్యాయుడు నాగార్జున కొండపైకి వాహ్యాళికి వెళుతుండగా అతనికి కొన్ని ప్రాచీన శిథిలాలు కనిపడ్డాయి. ఆ విషయాన్ని ఆయన మద్రాసు ప్రభుత్వానికి తెలియజేశారు. అప్పుడు తెలుగు ఎపిగ్రాఫికల్ అసిస్టెంటుగావున్న శ్రీ రంగస్వామి సరస్వతి గారిని పరిశోధనార్థం పంపారు. ఆయన రిపోర్టు పైన ప్రాంతీయ పురాతత్వశాఖ డైరెక్టరు గారైన లాంగ్‌హర్స్ట్‌గారిని కూడ అక్కడకు ప్రభుత్వం పంపింది. ఈయన పదినాలుగు అక్కడ సాలంకృతంగా పరిశోధనలు సాగించారు. ఆ పరిశోధనల ఫలితంగానే మనకు నాగార్జునకొండ ప్రాచీన వైభవానికి సంబంధించిన ఎన్నో విశేషాలు తెలిశాయి.

ఇక్ష్వాకు రాజుల రాజధాని పేరుకు విజయపురి. నాగార్జున కొండపైన విఖ్యాత బౌద్ధ క్షేత్రము విశ్వవిద్యాలయం వలన వుండడంచేత ఆ రాజధాని నగరమున్నా సిరిసంపదలతో తులతూగే విజయపురి అలంకారంగా వుండడంచేత ఈ బౌద్ధక్షేత్రమున్నా అపూర్వవైభవంతో శోభించాయి. క్రీ. శ. 117--138 సంవత్సరాలలో జీవించిన హేడ్రియన్ అనే రోము దేశ రాజుయొక్క బంగారు నాణాలు ఈ నాగార్జున కొండ శిథిలాలలో లభ్యమయినాయి. ఆసియా మైనరు మొదలైన ప్రాంతాల ప్రజలు కూడా ఇక్ష్వాకుల పాలనాకాలంలో వ్యాపార కార్యాల కోసం విజయపురిని సందర్శించేవారు.

శ్రీ క్రొవ్విడి రామం

ఉండా, విక్రమశిలవంటి బౌద్ధ విశ్వవిద్యాలయంగా నాగార్జునకొండ బౌద్ధ విశ్వవిద్యాలయాన్ని రూపొందించడానికి నాటి ఇక్ష్వాకు రాజవంశీయులు, అక్కడ నివసించిన బౌద్ధ సన్యాసులు నిరంతరమూ కృషి చేసేవారు. నాగార్జున కొండ ప్రక్కనుండే విజయపురికి సముద్రయానానికి వీలుగా, నదీతీరంనుండి వచ్చిన వాడరేవులు నీరసముగా దింపడానికి అనువుగా వుండే ఒక పెద్ద కట్టడం యొక్క శిథిలాలను కూడా పురాతత్వశాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ కట్టడాన్ని వార్ఫ్ అని ఇంగ్లీషులో పిలుస్తారు. నాగార్జున కొండవద్ద కృష్ణ నదీతీరాన ఈ కట్టడం 250 అడుగుల పొడవున్నూ, 50 అడుగుల వెడల్పున్నూ, నీటి మట్టానికి 6 అడుగుల ఎత్తున్నూ వుండేటట్లుగా నిర్మించబడింది. ప్రాచీనకాలంలో ఈ ప్రదేశంనుండి పెద్ద పెద్ద పడవలు జలమార్గము మీదుగా నడిచేవి. పడవలు ఆగేందుకు కట్టడానికి వాడబడిన చంద్రకాంత శిలలు, ఆ కట్టడానికి వాడిన రాళ్ళు ఇప్పుడు కూడా కనిపిస్తాయి. ఈ కట్టడం గురించి యితర దేశస్తులు వ్రాసిన గ్రంథాలలో కూడా ప్రస్తావించబడింది.

నాగార్జునకొండ సమీపానగల సింహళ విహారంలో బౌద్ధ భిక్షువులున్నారు. బుద్ధుని అవశేషాలతో కూడిన స్తూపమున్నూ వున్నవి. సింహళ సంప్రదాయానికి చెందిన ఈ విహారాలలోని బౌద్ధభిక్షువులు వెంట వీరిని బోధి వృక్షాన్ని పెంచుతారు.

ఈ శిథిలాల వెంట బోధివృక్షం యొక్క అవశేషాలు కూడా కనుగొనబడ్డాయి. ఇక్కడ పరిశోధకులు ఈ ప్రాంతంలో కొంతకాలం సింహళంనుంచి వచ్చి యిక్కడ స్థిరపడిన బౌద్ధ సన్యాసులకు కేటాయించబడి వుండవచ్చునని భావిస్తున్నారు. బౌద్ధ భిక్షువులు నివసించే గదులు సంఘారామాలు అంటారు. ఒక్కొక్క బౌద్ధభిక్షువుకు ఒక ప్రత్యేక గది వుండేది. ప్రతి గదికి అనుబంధంగా స్నానశాల కూడా ఏర్పాటు చేయబడింది. ఆరోగ్యశాఖకు సంబంధించిన వైద్యశాలలు పాటించడానికి ఈ ప్రాంతంలో వుండే బౌద్ధ భిక్షువులకు మంచి అవకాశం వుండేది. ఇదిగాక ప్రతి సంఘారామంలోనూ ఒక పెద్ద మండపం వుండేది. బౌద్ధ సన్యాసులందరూ సమావేశమై చర్చలు జరుపుకొనడానికి, లేదా వారి ఆచార్యుల ప్రసంగాలు వినడానికి యీ మండపాలు ఎక్కువగా ఉపయోగపడేవి. పర్వదినాలలో అరిసెట్టి గోష్ఠులకు సామాన్య ప్రజానీకానికి కూడా ఇక్కడ ప్రవేశం లభ్యమయ్యేది. ప్రతి సంఘారామంలోనూ సన్యాసుల నివాసగృహాలతోపాటు చైత్యము ఆరాధన మందిరము కూడా వుండేవి. నాగార్జునకొండవద్ద మహాసాంఘిక శాఖకు చెందిన బౌద్ధ భిక్షువులు వుండేవారు. వీరు మొదట పైశాలి నివాసులు. మొదలయిన ప్రాంతాలలో బయలుదేరి వర్షాకాల చేసుకుంటూ ప్రయాణించి ఆంధ్రదేశానికి వచ్చి కొండకు నాగార్జునకొండవద్ద సరిహద్దులో స్థిరపడి వుండొచ్చని చరిత్రకారులు భావిస్తున్నారు. హీనయానశాఖకు చెందిన సింహళ బౌద్ధులున్నూ వీరున్నూ కలిసిమెలిసి మెలిగేవారు. అందుచేత ఈ ప్రాంతంలో నానా విభిన్నశాఖలకు చెందిన బౌద్ధులందరూ సోదరులవలెనే హాయిగా సంచరించేవారు. నాగార్జునాచార్యులు వారు ఈ కొండకి సమీపానగల శ్రీపర్వతంమీద నివసించేవారని పూర్వులు చెబుతారు. శ్రీ పర్వతంమీద రెండు చిన్న ప్రాచీన దేవాలయాలు, రెండు పురాతనములయిన బావులు కనబడతాయి. నాగార్జున లోయ అంతా ప్రాజెక్టు నిర్మాణ సందర్భంలో జలమయమయిపోతే, ఆ పరిస్థితిలో యిక్కడ లభ్యమయిన అవశేషాలు శ్రీపర్వతంమీద భద్రపరుస్తారు.

నాగార్జునకొండ స్తూపకళా సాంప్రదాయమే అమరావతి మొదలయిన ప్రాంతాలలో విస్తరించినదని శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు పేర్కొన్నారు.

నాగార్జునకొండ స్తూపములు ఒక మహానిర్మాణం. ఇది మహా చైత్యమని శాసనాలలో వర్ణించబడి వుంది. ఈ నిర్మాణం బౌద్ధుల ధర్మ చక్రపు నమూనాపైన నిర్మితమై వుండవచ్చునని శ్రీ మల్లంపల్లివారు ఊహిస్తున్నారు. ప్రాకార శోభను వర్తులముగా తీసుకోవచ్చు. ప్రదక్షిణ మార్గము చక్రముయొక్క ఆకులు, పర్యంతరేఖ చక్రపు నడి గుర్తు.

బుద్ధ దేవునియొక్క ఒక చిన్న ఎముక సహా గల ఒక బంగారపు పెట్టెలో భద్రపరచబడివుంది. ఆ పెట్టెను స్తూపాకారం కలిగిన వెండిపెట్టెలో ఉంచారు. ఆ వెండి పెట్టెను ఒక మట్టి పాత్రలో భద్రపరచి, దానిని పురస్కరించుకొని యీ మహాచైత్యాన్ని నిర్మించారు. బుద్ధుని అవశేషాన్ని "ధాతు" అని పిలుస్తారు. బుద్ధుల, ప్రత్యేక బుద్ధుల లేక చక్రవర్తుల జ్ఞాపకార్థము స్తూప నిర్మాణం జరగాలని బుద్ధభగవానుల ఆదేశం. నాగార్జున కొండవద్ద లభ్యమైన మహాచైత్యంయొక్క చుట్టుకొలత సుమారు 106 అడుగులు. ఈ చైత్యం దగ్గర "ఆయక" అనే పేరుగల వేదిక వుంది. దాని పొడవు 26 అడుగులు. ఈ ఆయకాన్ని ఆనుకొని 5 స్తంభాలు వున్నాయి. ఒక్కొక్క స్తంభముపైన బుద్ధునియొక్క జన్మ, మహాభినిష్క్రమణ, సంబోధి, మొదలయిన విషయాలు తెలియజేసే శిల్పాలున్నాయి. ఈ బౌద్ధ క్షేత్రాన్ని అభివృద్ధి చేసిన ఇక్ష్వాకు వంశీయులైన రాజులు సంబంధించిన దాన శాసనాలు కూడా యిక్కడ కనబడతాయి. ఈ చైత్యంలో వుండే ప్రదక్షిణపథం 13 అడుగుల వెడల్పు వుంది. ఈ మండపంలో ప్రదక్షిణం చేసే భక్తులకు యీ నాటి కళాకృతులు స్ఫుటంగా కనబడతాయి. స్తూప గర్భము యొక్క ఉపరితలంపై బుద్ధుని జీవితంలో ఎంతో సుందరంగా రూపొందించబడ్డాయి. నాగార్జున కొండపైన రూపొందించబడిన బుద్ధ దేవుని జన్మానికి సంబంధించిన జాతక కథ కొంత విశేషం కూడా వుంది. బుద్ధుడు పుట్టగానే దేవతలు వచ్చినట్లు ఒక జాతక కథ చెప్పబడి వుంది. ఆ కథ ననుసరించి నాగార్జునకొండలోని శిల్పాలు, దేవతలు బుద్ధదేవుని పాదములకు నమస్కరిస్తున్నట్లు చిత్రించారు. అశ్వఘోషుని బుద్ధచరిత్ర ననుసరించి యిక్కడ అనేక శిల్పాలున్నాయి. బుద్ధుని తండ్రి శుద్ధోదనునికి సంబంధించిన గాథ కూడా యిక్కడ చిత్రించబడింది. 500 అడుగుల పైగా వున్న అపూర్వ చిత్రకళతో కూడిన శిలాఫలకాలను పురావస్తు శాఖవారు సేకరించారు.

నాగార్జునకొండ లోయ పరిశోధనలో శ్రీ వి. ఆర్. రామచంద్ర దీక్షితులు మొదలైన శ్రీ ఎ. ఘోష్ వంటి మేధావులు పాల్గొన్నారు. శిల్పకళ, బౌద్ధ మతం, ప్రాకృత భాష ఆంధ్ర దేశ చరిత్రలో సువర్ణాధ్యాయంతో లిఖితమయ్యేందుకు అవకాశాలున్నాయి. కృష్ణానది ఒడ్డున వున్న ఈ ప్రాంతంలో అనేక విహారాలు, చైత్యాలు, మండపాలు, బౌద్ధ స్తూపాలు వున్నాయి. ఒకప్పుడు అనాడు వివిధదేశాలనుండి వచ్చిన యాత్రికులతోను, విద్యార్థులతోను కళకళలాడుతూ వుండేది. ఇక్కడి సీమలను "శాంతి కోట" అని పిలిచారు. క్రీ. శ. ప్రారంభంలో ఈ సీమ అత్యంత ప్రాభవాన్ని అనుభవించింది. సింహళంనుంచి, చైనానుంచి ఇండియాకు వచ్చిన బౌద్ధ యాత్రికులు ఈ ప్రాంతాన్ని దర్శించకుండా వెళ్ళేవారు కాదు. ఇక్కడి ఒక మహా చైత్యమని కనుగొనబడింది. ఈ మ్యూజియంలో భారత ప్రభుత్వ పర్యాటకశాఖ ప్రచురించిన 'నాగార్జునకొండ' అనే గ్రంథములున్నా, మల్లంపల్లివారి వ్యాసాలున్నూ నాకు తోడ్పడ్డాయి. నిర్మాణం పూర్తి అయిన తరువాత ప్రాజెక్టు సరస్సులో నాగార్జునకొండ స్తూపం ఒక ద్వీపంగా నిలవనుంది.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 12—

వెండి 1 కిలోగ్రాము	రు. 236 00
చిల్లర ధర 10 గ్రాములు	రు. 2—40

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా

కొత్త పంట	రు. 76—00
కోటు	రు. 77—00
మేలు రకం	రు. 79—00

వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద మంకలతోసహా రేటు రు. 181—00

1964 జనవరి వాయిదా రు. —

(పామకం)

ఆముదం బజారు రేటు, తిరువత్తూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర రు. 143 00

సేలం కనుములు హంసమార్కు

16-6 కిలోగ్రాముల డబ్బా 1కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
గ్రాముల డబ్బా నువ్వులనూనె ఎస్. ఎస్.	రు. 48 25
రాజా, ఆర్ఫో	రు. 47—50
సెనగపప్పు 72 కిలోగ్రాముల బస్తా పెద్దకొత్త రకం	రు. 30—50

డాక్టర్ ఎం. ఎస్. మణియంకు వీడ్కోలు

హొడపల్లి, ఆగస్టు 9—హొడపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యుడు డాక్టర్ ఎం. ఎస్. మణియం రేణిగుంటకు బదిలీ అయిన సందర్భంలో బ్లాకు సిబ్బంది వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. కుమారి ప్రమీలా సుందరన్ ప్రార్థనా గీతం పాడారు. ఉపాధ్యక్షుడు శ్రీ కె. వి. రెడ్డి అధ్యక్షత వహించారు.

డాక్టర్ మణియంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బి. డి. ఒ. పి. ఆర్. వేణుగోపాల్, సాంఘిక విద్యా ప్రచారకుడు శ్రీ జి. రామకృష్ణయ్య, సహకార విస్తరణ ఉద్యోగి శ్రీ వి. కె. అరుణాచలం, పరిశ్రమల విస్తరణ ఉద్యోగి శ్రీ పి. శేషారెడ్డి, ప్రోగ్రెస్ అసిస్టెంటు శ్రీ ఎస్. అబ్దుల్‌సుభాన్, వ్యవసాయ విస్తరణ ఉద్యోగి శ్రీ ఎస్. వెంకటరావు, ఆరోగ్యశాఖ విస్తరణ ఉద్యోగి శ్రీ జి. వెంకటసుబారెడ్డి, జి. మహమ్మద్‌గౌస్ ఉపన్యసించారు.

డాక్టర్ మణియం అందరికీ యథోచితంగా కృతజ్ఞత తెలియజేశారు. ముఖ్య సేవిక శ్రీమతి ఎన్. సి. బాలమణినాయుడు వందన సమర్పణ చేశారు.

పంచాయతీల విస్తరణ ఉద్యోగి శ్రీ వి. హరిరావు గుంటూరుజిల్లా కార్యాలయానికి బదిలీ అయిన సందర్భంలో విందు ఏర్పాటైనది.

గాంధీగ్రామంలో ప్రత్యేక శిక్షణకై ఎన్నుకొన బడిన గ్రామస్థాయీ కార్యకర్త శ్రీ ఇ. చెంగల్‌శెట్టి గౌరవార్థం సభలో విందు ఏర్పాటైనది.

జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

గేట్ 1 డ్రాఫ్ట్స్‌మెన్ 6 మంది కావలెను: జీతం: రు.150—5—175—6—205—8—7—240, అప్పటి నియమాలు ఎలవెన్సులు. క్లాసిఫికేషన్: క్లాస్ 3—నాన్‌గెజిటెడ్—టెక్నికల్. వయస్సు: 25 సంవత్సరములు దాటి యుండకూడదు. షెడ్యూల్డు కులములు/తెగలకు 5సంవత్సరములవరకును, తూర్పు పాకిస్థాన్ నుంచి వచ్చిన నిర్వాసితులకు వయసు 45 సంవత్సరముల వరకును, మాజీ సైనికోద్యోగులకు రూల్సు ప్రకారమును సడలింపబడును. అర్హతలు: (1) మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష ప్యాసై యుండవలెను. (2) పరిగణింపబడిన ఏ ఇన్‌స్టిట్యూట్‌నుంచి గాని డ్రాఫ్ట్స్‌మెన్ షిప్‌లో డిప్లమా లేక సర్టిఫికెట్, లేక అంటమైన కలాస్వతమైన డ్రాయింగులు, ఫోటో లిథో డ్రాయింగులు, మాథెమాటికల్ డ్రాయింగులు, వివిధ స్కేళ్ళ మీద టోపోగ్రాఫికల్ మ్యాపుల కేలిబ్రేట్, స్కేల్ ప్రకారము జియలాజికల్ మ్యాపుల పెంచుట, తగ్గించుటలలో డ్రాయింగులు. అనుభవము: 3 సంవత్సరముల ప్రాక్టికల్ అనుభవము. పని చేయు వలసిన చోటు: సాధారణముగ దక్షిణ ప్రాంతమైన మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రము, కేరళ, గుజరాత్ సర్కిళ్ళు—ఇండియన్ యూనియన్‌లో ఎక్కడనైనను పని చేయుటకు సిద్ధపడి యుండవలెను.

ప్రొబేషన్: 2 సంవత్సరములు.

షెడ్యూల్డు కులముల / తెగల అభ్యర్థులకు మూడ్రవ తరగతి మామూలుగా నివసించు చోటుకు దగ్గరలోవున్న రైల్వే స్టేషనునుంచి, లేక బయలుదేరిన స్టేషనునుంచి ఏది దగ్గరైతే అక్కడినుంచి, ఇంటర్వ్యూ చెయ్యవలసిన చోటుకు దగ్గర దారిన రాను, పోను సింగిల్ 3వ తరగతి ప్యాసెంజరు ఛార్జీ యివ్వబడును. అయితే రైలుమీద ప్రయాణముచేసిన దూరము ఒక్కొక్కవైపు 50 మైళ్ళు పైబడి యుండవలెను. ప్రయాణ ఖర్చు సక్రమమార్గమున దరఖాస్తు చేయవలెను. తమ యజమాని వద్ద నుండి "అభ్యంతరము లేదు" అను సర్టిఫికెటును హాజరు పెట్టవలెను.

ఇతర వాటితోబాటు వయసు, విద్య, సాంకేతిక అర్హతలు, అనుభవములకు సంబంధించిన సర్టిఫికెట్ల ఎటెస్టు చేయబడిన కాపీలను, షెడ్యూల్డు కులముల/తెగల అభ్యర్థుల విషయమున అభ్యర్థి షెడ్యూల్డు కులములకు/తెగలకు చెందిన వాడని అధికారపరచబడిన ఆఫీసర్లచే జారీ చేయబడిన సర్టిఫికెట్లను చేర్చి దరఖాస్తులను డైరెక్టర్, సదరన్ రీజియన్ జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్—28 (ఆం. ప్ర.) కు తారీకు 19—8—1963 నాటికి చేరునట్లు పంపవలెను. DA-VII(26)/63.

తెలుగు ఫిలిం పత్రికా రచన

హిందూపురంలో శ్రీ ఇంటూరికి సన్మానం

హిందూపురం, ఆగస్టు 9— స్థానిక మాసపత్రిక 'సినీసుందరి' సంపాదకుడు శ్రీ పాల్యం చంద్రమౌళి బృందం ఆధ్వర్యాన తెలుగు ఫిలిం పత్రికా రచన రజతోత్సవం జరిగింది. శ్రీ చాగంటి రామారావు అధ్యక్షత వహించారు.

ఉపన్యాసానంతరం శ్రీ చంద్రమౌళి స్వాగతం చెప్పి, ప్రధాన అతిథి శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావుగారు, శ్రీ ఎం. సీతారామశాస్త్రులగారు పుష్పహారాలంకృతులను చేశారు.

సమావేశం జయప్రదం కావాలని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య, సినీతారలు శ్రీమతి రాజసులోచన, సహారి గిరిజ, శ్రీమతి రాజశ్రీ, శ్రీయుతులు రావునాల, మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి మున్నగువారి శుభాకాంక్షలు శ్రీ దాసి మూర్తినాథ్ చదివారు.

అధ్యక్షుడు ఇలా ప్రసంగించారు: వ్యాపార సూత్రాలు, నైతిక విలువలు అనే రెండూ అవసరం. వినోదంతోపాటు విజ్ఞానాన్ని, చక్కని సందేశాన్ని బోధించే ఉత్తమ చిత్రాల నిర్మాణంకై చిత్ర నిర్మాతలు, కళాకారులు, సాంకేతిక నిపుణులు కృషి చేయాలి. చిత్ర నిర్మాతలకు, కళాకారులకు, సాంకేతిక నిపుణులకు తగు సలహా ఇచ్చే బాధ్యత ఫిలిం పత్రికా రచయితలది.

శ్రీ చంద్రమౌళి ఆనంతరం శ్రీ ఇంటూరిని పరిచయం చేస్తూ, ఉత్తరీయం, ఫల, పుష్ప, చందన, తాంబూలాదులతో సత్కరించారు.

శ్రీ ఇంటూరి ఇలా ప్రసంగించారు: "కీ. శే. గూడవల్లి రామబ్రహ్మంగారి ఆధ్వర్యాన 1930 లో 'చిత్రకళ' అనే పత్రికను నిర్వహించారు. స్వాతంత్ర్యోద్యమంలో నాయకుల జీవితం, కాంగ్రెసు పార్టీ నాయకుల సందేశం రాయడానికి రాజకీయ పితామహులు శ్రీ కళ్ళూరి సుబ్బారావు ప్రభృతులు ఎన్నోరకాలుగా ఉద్యమం నడిపారు. జాతీయ భావాలు కల రోజులవి. అప్పటి నుండి సినిమారంగంతో సహవాసంచేస్తూ వచ్చిన వారిలో ఈ సభకు వచ్చి శ్రీరాములు ఒకరు. అనేక చిత్రాలకు సహాయ దర్శకుడుగా పనిచేసే భాగ్యం నాకు లభించింది. కీ. శే. రామబ్రహ్మం నాకు గురుతుల్యులు. వారి ఆధ్వర్యాన ఉత్తమ చిత్రాలు వెలువడినవి. రైతుబిడ్డ, మాలపిల్ల, పంతులమ్మ, నవజీవనం (అపవాదం) లాంటి ఉత్తమ చిత్రాలు నిర్మించారు. చిత్రరంగంలో లోటుపాట్లు ఉంటవి. అలాంటి లోపాలను ఎత్తి చూపడం పత్రికా రచయితల బాధ్యత. 'సినిమా' అనే పక్షపత్రికను మద్రాసు నుండి వెలువడ చేస్తున్నాను. పత్రికా నిర్వహణ చాలకష్టం, ఖర్చు, బాధ్యతలతో కూడినది. పాఠకుల అభిరుచిని మనసులో ఉంచుకొని, సినీ నిర్మాతలకు లోటు రానివ్వక పత్రికల నిర్వహించిన నాడే సినావాళ్యముయొక్క నైతిక విర్యాదలు పెంపొందగలవు. శ్రీ చంద్రమౌళి 'సినీసుందరి' స్థానిక మాసపత్రికగా వెలువడం, ఈ రజతోత్సవ కార్యక్రమాన్ని చేపట్టి పూర్తిచేయడం కొనియాడదగినది. దాక్షిణ్యం, చిత్తశుద్ధి, ఆత్మశుద్ధి అనే మూడింటిని పెంపొందించుకోవాలి. రజతోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సంచికను ప్రత్యేకమైన రచనలతో, పాఠకుల అభిప్రాయాలతో, పెద్దల శుభాకాంక్షలతో అందంగా తయారుచేసిన నాకు అంకితం ఇవ్వడం సంతోషం కలిగిస్తున్నది. ప్రాచీన విజ్ఞానంలో వివిధ రసికభూతులున్నాయి. పోతన, అల్లసాని పెద్దన్న రచనలు ఇంటింటా ముద్రింపదగినవి. నైతిక ఆధ్యాత్మిక మర్యాదలు ముఖ్యం."

'పత్రికలు వాని ప్రాముఖ్యం' అనే అంశంపై జరిపిన వ్యాస రచనపోటీలలో గెలుపొందిన పాఠశాలల విద్యార్థులకు బహుమతులుగా పుస్తకాలు పంచిపెట్టారు.

శ్రీ చంద్రమౌళి వందన సమర్పణ చేశారు.

ప్రొద్దుటూరు టోకు జవుళి వ్యాపారుల నూతనకార్యవర్గం

ప్రొద్దుటూరు, ఆగస్టు 11—ప్రొద్దుటూరు టోకు జవుళి వ్యాపారస్థుల సర్వసభ్య సమావేశము యిటీవల శ్రీ కొప్పరపు సుబ్బారావు అధ్యక్షతన సమావేశమై, యీ క్రింది నూతన కార్య నిర్వాహక వర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

శ్రీ కొప్పరపు సుబ్బారావు (అధ్యక్షుడు), శ్రీ వామా సత్యనారాయణ (కార్యదర్శి), శ్రీ ఎం. ఒబులరెడ్డి (సహాయ కార్యదర్శి మరియు కోశాధికారి), శ్రీ అగ్గారపు సుబ్బారాయుడు, శ్రీ అల్లం సుబ్బారావు, శ్రీ అంబటి గంగయ్య, శ్రీ వుప్పు చిన్న నారాయణ, శ్రీ గాధ శెట్టి సుబ్బరాయుడు మరియు శ్రీ డి. కె. మద్దిరాయుడు (కార్యవర్గ సభ్యులు). (ము.వి.)

బందిపోట్లపై గాలింపు

3 రాష్ట్రాల్లో ఒకేసారి హఠాత్తుగా దాడులు

ఆగ్రా, ఆగస్టు 11—మూడు సరిహద్దు రాష్ట్రాలలో బందిపోట్ల స్థావరాలపై పోలీసులు ఈ ఉదయం ఒకేసారి హఠాత్తుగా దాడిచేశారు. వివరాలను పోలీసు కేంద్ర కార్యాలయం రహస్యంగా ఉంచినది.

పట్టుబడుతున్నప్పటికీ పోలీసు దాడులు సిరంతరంగా జరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.

ఇటీవలగా పిలిపించిన కొత్త సాయుధ పోలీసుల దళాలు ఐదు కూడా ఈ దాడులలో పాల్గొనడానికి వెళ్ళాయి.

ఉపాయ ముందు నిర్వీర్యత చేయడం వల్ల ఈ దాడులు బందిపోట్ల ముఠాలకు మరీ అధైర్యాన్ని కలిగించాయి.

మనుబాద్ గ్రామంపై పోలీసులు 'సామూహిక' మొత్తు ధాటిని బందిపోటులనే అనుమానంతో ఐదుగురిని అరెస్టుచేసి వారినుంచి దూరాన్ని తుపాకులు, రెండుకుపాకుల వంటి పోలీసు ఆయుధాలు స్వాధీన పరచుకొన్నారు.

చైనా నాయకులపై డాంగే ఆరోపణ

భారత కమ్యూనిస్టు వ్యవహారాల్లో జోక్యం

ఢిల్లీ, ఆగస్టు 11— భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవహారాల్లో చైనా కమ్యూనిస్టులు జోక్యం కలిగించుకొంటున్నారని శ్రీ ఎస్. ఎ. డాంగే ఈ రోజు మొదటిసారిగా బహిరంగంగా ఆరోపించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ, చైనా దురాక్రమణను ఖండిస్తూ ప్రచురణ చేయడంతో చైనా వారు భారతీయ కమ్యూనిస్టులను 'డాంగే ముఠా' అని ఎత్తిపొడవటం, ఖండించడం ప్రారంభించారని, నిజమైన మార్క్సిస్టులు, లెనినిస్టులు ఒక వర్గంగా రూపొందాలని విజ్ఞప్తి చేయడం పెట్టారని శ్రీ డాంగే విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "జోక్యం చేసుకోడానికి ప్రయత్నించడం వేరు, ప్రయత్నంలో నెగ్గటం వేరు. చైనా ప్రయత్నానికి సిద్ధంగా ఉన్నప్పటికీ భారత కమ్యూనిస్టులు విజయవంతమౌతారని వారు భావిస్తున్నారు. ఏమైనప్పటికీ చైనా దురాక్రమణపై భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి తీర్మానాన్ని విడుదల చేయడంతో చైనా తీవ్ర విషయంగా పరిగణించడం జరుగుతుంది."

రష్యా నాయకులతో తాను జరిపిన అంతర్జాతీయ వివాదాలను గురించి సిద్ధాంత సంబంధమైన వివాదాలను గురించి వాటి పరిష్కార మార్గాలను గురించి చర్చించినట్లు శ్రీ డాంగే చెప్పారు. (శ్రీ డాంగే కొద్ది రోజుల క్రితమే మాస్కోనుంచి తిరిగి వచ్చారు).

చైనా మళ్ళీ భారతదేశంపై దాడి చేస్తుందో లేదో తనకు తెలియదని ఆయన చెప్పారు.

తిండి గింజల టోకు వర్తకులు

లాభపరిమితి విధించనున్న బెంగాల్ ప్రభుత్వ ఉత్తర్వు

కలకత్తా, ఆగస్టు 11—బియ్యం, గోధుమ జొన్నల టోకు వర్తకుల పరిమితిని నిర్ణయిస్తూ భారత రక్షణ నిబంధనల క్రింద ఉత్తరువులు జారీ చేయాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిశ్చయించినది.

చిత్తూరు బహుళార్థసాధక పాఠశాల సారస్వత సంఘం

చిత్తూరు, ఆగస్టు 11— చిత్తూరులోని జిల్లా పరిషత్తు బహుళార్థ సాధక పాఠశాలలో ఆంధ్రభాష సారస్వత సంఘ ప్రారంభోత్సవం యిటీవల జరిగింది. చిత్తూరు ప్రభుత్వ కళాశాల ఆంధ్రభాష ప్రధాన అధ్యాపకుడు శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేశారు. నాటి ఆంధ్రభాష అభ్యుదయంపట్ల జరిగిన లాభాలను గురించి వివరించారు. సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. వెంకటాచలరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కె. కె. మూర్తి వందనసమర్పణ చేశారు.

సేన్ పత్రికలలో ఘోష్‌పై విమర్శ

బెంగాల్ శాసనసభ్యుల ఫిర్యాదు

కలకత్తా, ఆగస్టు 11— కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్‌సేన్‌కు చెందిన బెంగాలీ దినపత్రిక 'బసుమతి'లో పశ్చిమ బెంగాల్ కాంగ్రెసుపైన శ్రీ అతుల్యఘోష్ పైన 'నిందా పూర్వకమైన తీవ్ర విమర్శలను' పట్టించుకోనకుండా ఊరుకోన్నందుకు వారిపై తగు చర్య తీసుకోవాలని ప్రధాని శ్రీ నెహ్రూకు పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు శాసన సభ్యులు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

కొంతకాలంక్రితం ఈ పత్రిక శ్రీ ఘోష్‌ను విమర్శిస్తూ సంపాదకీయం వ్రాసినది. సంపాదకీయంలో శ్రీ ఘోష్‌ను అవమానపరిచే భావ ఉపయోగించారని శాసన సభ్యుల ఆరోపణ.

కమ్యూనిస్టుల రాష్ట్రవ్యాప్తితో చర్యలను విరమించాలని ప్రజలకు పిలుపునిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు ఇటీవల ఒక తీర్మానం చేసినది. దీనిపై 'బసుమతి' పత్రిక 'ఇదా కార్యక్రమం?' అనే శీర్షిక క్రింద సంపాదకీయం వ్రాసినది. కాంగ్రెసువారి ఏకైక నినాదం 'కమ్యూనిస్టును ఎదిరించండి'— అని వ్యాఖ్యానించింది. ఈ నినాదమయినా పాతపాటే గాని కొత్తది కాదని సంపాదకీయం విమర్శించినది. "చైనా కమ్యూనిస్టుల ప్రమాదం దాపురించిన సమయంలో (భారత) కమ్యూనిస్టులను అణచివేయడానికి ప్రయత్నాలేవి?" అని శ్రీ పి. సి. సేన్ వంటి 'వివేకవంతులు' కాంగ్రెసు వారిని ప్రశ్నించినది.

ప్రదేశ్ కాంగ్రెసు సమావేశానంతరం పత్రికా ప్రతినిధులకు అధ్యక్షుడు ఒక ప్రకటన చేశారు. ఆయన కొత్త లక్ష్యాలు, కొత్త రకం కార్యక్రమం అవసరమని శ్రీ ఘోష్ మాత్రమే పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడారని పత్రిక వ్రాసింది. ఆయన 'నేను ఒక సమావేశం' అని శ్రీ ఘోష్ జవాబిచ్చారని పత్రిక పేర్కొన్నది.

'బసుమతి' పత్రిక సంపాదకీయాలు కొన్ని ఎడిషన్లలో సరిచూపబడలేదని, ప్రధాని నెహ్రూకు శ్రీ అతుల్యబాబు (శ్రీ ఘోష్) పంపినట్లు కూడా పత్రిక ఆరోపించింది.

కొత్తగా 8 సహకార వినిమయ సంఘాలు

రాష్ట్రప్రభుత్వ మంజూరు

అనంతపురం, ఆగస్టు 11—50 వేలకు పైగా 1 లక్ష జనాభాకు లోపుగా వున్న 8 పురపాలక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం వినిమయ సహకార సంఘాలను మంజూరు చేసింది. ఈ సహకార సంఘాలన్నింటిలోనూ అన్ని రకాల సరుకులు విక్రయిస్తూ ధరలను అదుపులో పెట్టడానికి ప్రయత్నిస్తున్న కృషి జరుగుతుంది.

ఇటువంటి సహకార వినిమయ సంఘాలను సుదీర్ఘంగా ప్రభుత్వం మంజూరు చేసింది. రెండవ దఫాగా ఈ పర్యాయం 8 పురపాలక సంస్థలకు ప్రభుత్వం వినిమయ సంఘాలను మంజూరు చేసింది. ఈ రెండవ జట్టుతో అనంతపురం పురపాలక సంఘాన్ని చేర్చించారు.

ప్రతి వినిమయ సంఘానికి 10 విభాగాలు ఉంటవి. మూలధనం రూ. 120 వేలు. ఈ సంఘాలు రిజిస్ట్రారు కావడానికి ముందు సంఘ వ్యవస్థాపకులు రూ. 10 వేలు వసూలు చెల్లించాలి. ప్రతి సంఘానికి కావలసిన వాటాధనం రూ. 1 లక్ష రూపాయలు వుండాలి. ఈ వాటాధనం క్రింద ప్రభుత్వం ధనం మంజూరు చేస్తుంది. ఇందుకు తోడుగా ప్రభుత్వం రు. 2 లక్షల వరకు ఋణ వసతి, గిడ్డంగుల నిర్మాణానికి రూ. 1 లక్ష. ఇందులో 75 శాతం ఋణం, మిగతా 25 శాతం సబ్సిడీగా ఇవ్వనున్నారు. ఈ సంస్థల నిర్వహణకు అవసరమైన సిబ్బంది ఖర్చుల క్రింద 3 నుంచి 5 ఏండ్లకు రూ. 10 వేలు సబ్సిడీగా యిస్తారు. ప్రాథమిక వినిమయ సంఘాలు 50 నుండి సభ్యులతో, రూ. 2400 వాటాధనంతో ప్రారంభించవచ్చు.

ఈ సంఘాల ఏర్పాటుకై డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ సి. హనుమంతరావు ఈ మాసంలో ప్రయత్నాలు చేస్తారు.

దేశం మొత్తం మీద 200 సహకార వినిమయ సంఘాలు 4 వేల విభాగాలు కలిగి కేంద్రం ఏర్పాటుచేస్తున్నది. మన రాష్ట్రంలో సహకార వినిమయ సంఘాలు 25 ఏర్పాటుచేయగలవు. (ము.వి.)

నాగలాపురం ఉన్నత పాఠశాల

నాగలాపురం, ఆగస్టు 10—జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘ ప్రారంభోత్సవం చిత్తూరు ప్రభుత్వ కళాశాల ప్రధాన ఆంధ్ర అధ్యాపకుడు శ్రీ జి. ఎస్. ఎస్. ఆచార్య అధ్యక్షతన జరిగింది. ప్రదన్నయిన శ్రీ సంపత్‌రాఘవ సుందరాచారి ప్రారంభోపన్యాసం ఇచ్చారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. ఎస్. వరదాచారి స్వాగతం చెప్పారు. శ్రీ సుందరాచార్యులు తమ పదవిలో చేసే విద్యార్థులకు యిస్తున్న మెలకువ గురించి ప్రధానోపాధ్యాయుడు ప్రశంసించారు.

ఆహ్వాన పంచకాన్ని తో స్వాగతం చెప్పి తర్వాత అధ్యక్షుడు సారస్వతాన్ని గురించి మాట్లాడారు.

కార్యదర్శి గత సమావేశ కార్యక్రమం వివరించి సమర్పించారు.

పిదప శ్రీ సుందరాచారి ఇట్లా మాట్లాడారు: "మనం తెలుగువారము. తెలుగు మాట్లాడటానికి వాయిదానికి వెనుక ఉండరాదు. తెలుగు చదువుకు, వ్రాయుటు మాట్లాడుటయూ సన్నద్ధులై ఉన్నవాడే, నిజమైన తెలుగువాడు. విద్యార్థులట్టివాడు కావాలి, నిజమయిన తెలుగువాడు కాడు." పిదప అధ్యక్షుని అభ్యర్థనపై ఆ సాయుధప్రాయంనుంచి, కీలకపథ పుట్టం గానం చేశారు.

అధ్యక్షుడు, విద్యార్థులు ప్రాచీన గ్రంథాలతో పరిచయం కలిగించుకోవాలని, ముఖ్యంగా చిత్రలేఖనం వారి రచనలు ప్రతి వారూ చదవాలని అన్నారు. ప్రాచీన సంస్కృతిని, విజ్ఞానాన్ని పరిశీలించి వినిబెట్టి ప్రయత్నించాలన్నారు. వేదాలు, ఇతిహాసాలు మన పవిత్ర గ్రంథాలని వాటి ప్రాశస్త్యాన్ని తెలుసుకోవటం హిందు జాతి విధి అని చెప్పారు.

తెలుగుపండితుడు శ్రీ కె. చెంగల్‌రాజు వందన సమర్పణ చేశారు.



ఓహో! ఎంత హితకరమైన హాయి గొలుపుతుంది! లైఫ్‌బాయ్ నురుగులో స్నానం. లైఫ్‌బాయ్! మురికిలోగల క్రిములను కరిగివేస్తుంది. లైఫ్‌బాయ్ వల్ల కుటుంబములో అందరి జీవితం... ఆరోగ్యవంతం!

ఎక్కడ
లైఫ్‌బాయ్ ఉన్నదో
అక్కడ ఆరోగ్యము ఉన్నది

L. 38-83 TL — హిందుస్థాన్ లివర్ ఉత్పత్తి

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు నం. 2/63-64 కు సవరణ

సిబ్బంది క్వార్టర్ల ఎలెక్ట్రిఫికేషన్

టెండరు నం. & డివిజన్	స్టేషను	సిబ్బంది క్వార్టర్లు టైప్ I	టైప్ II	టైప్ III	టైప్ IV	ధరావతు సొమ్ము, తెరువబడు తేదీ
ESQ/9/63-64 —ఆద్రా	భాగా	200	50	1	—	రు. 4,280/— —26—8—63.
	మొహుదా	200	100	7	—	
	బరకప్పూర్	36	12	2	—	
	పురూలియా	100	30	6	—	
ESQ/12/63-64 —బిలాస్‌పూర్	బిలాస్‌పూర్	566	114	2	1	రు. 6,225/— —31—8—63.
	రాయపూర్	12	72	—	—	
	షహడోల్	131	62	1	—	
	భిలాయ్	52	21	2	2	
	రాయగఢ్	6	14	4	—	
	చంపా	19	6	1	—	
ESQ/13/63-64 —నాగపూర్	నాగపూర్	758	10	—	—	రు. 4,290/— —31—8—63.
	చింద్వారా	42	32	—	—	

టెండరు డాక్యుమెంట్లు ఆయా టెండర్లు తెరువబడు రోజుకు క్రితపు రోజువరకును అమ్మివేయబడును.

ఇతర వివరములు, నిబంధనలు టెండరు నోటీసు నం. 2 లో ఇంతకుపూర్వము ప్రకటింపబడినవి వర్తించును.

చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

ఆర్ స్పాక్టు

ధర్మాదాయములు — కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా — (శ్రీమతి కాంచనపల్లి జనకాంబ (ట్రస్టు — అవకతవక నిర్వహణ — (పెరిమినరీ నోటిఫికేషన్ (ప్రకటింపబడిన — అక్షేపణల పరిశీలించి జరిగిన — 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూ మతధర్మ దేవాదాయముల చట్టం విజంధనలు వర్తింపచేయుటకు అదే నోటిఫికేషన్—ఉత్తర్వులు జారీచేయబడినవి.

జోం (రెవెన్యూ మెంట్సు - 1)

డిపార్టుమెంటు

జి. ఓ. యమ్. నం. 1048

తేది 30—5—63.

అపెండిక్సు

నోటిఫికేషన్

ధర్మాదాయములు — కృష్ణాజిల్లా — నూజివీడు లాల్ — శ్రీమతి కాంచనపల్లి జనకాంబ (ట్రస్టు — అని వ్యవహరింపబడే ధర్మాదాయ విశ్వాసంలో అవకతవకలు కలవని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు నివేదింపబడినందువల్లను,

సదరు ధర్మాదాయసంస్థ వక్రమముగా నిర్వహింపబడుటం లేదని ప్రభుత్వం అభిప్రాయపడుటకు తగిన కారణము ఉన్నందువల్లనూ,

1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూమత ధర్మాదాయ సంస్థల చట్టం సెక్షన్ 3 సబ్ సెక్షను (1) నిబంధనల ప్రకారం ఇంతవరకు ఒక నోటీసు ప్రకటింపబడినందు వల్లనూ,

సదరు నోటీసు సంబంధించి చేరిన అక్షేపణలు, సూచనలు, ప్రభుత్వం పరిశీలించి, సదరు అక్షేపణలు చెల్లనేరవని నిర్ణయించినందువల్లనూ,

సదరు ధర్మసంస్థ నిర్వహణ (శీయన్ను గ్రూప్ 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) హిందూ మతధర్మ దేవాదాయ చట్టం (అక్టు 19 ఆఫ్ 1951) నిబంధనలు, దాని క్రింద చేయబడిన రూల్సును పై ధర్మ సంస్థకు వర్తింపజేయవలసిన అవసరం ఏర్పడినట్లు ప్రభుత్వంసంతృప్తి చెందినందువల్లనున్నూ,

సదరు చట్టం సెక్షను 3 సబ్ సెక్షను (1) మూలంగా సంక్రమించిన అధికారం ననుసరించి పై నతెలిపిన ధర్మసంస్థకు పై చట్ట విబంధన లను దానిక్రింద చేయబడిన రూల్సును ఆంధ్రప్రదేశ్ గవర్నరు యిందుమూలమున వర్తింపచేస్తున్నారు.

షెడ్యూలు

1. 20—9—58 తరువాత శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి మేనేజింగ్ట్రస్టీ అయిన ట్రస్టును జక్కపరచుట్ల, 15—10—57 తేదిన శ్రీ కొవ్వూరు ... మంచి రు. 7000—లు శ్రీ [illegible] ప్రకారం మంచి రు. 9000 — అప్పుతీసుకొని, తనఖా ప్రతముల ద్వారాన్ని, మేనేజింగుట్రస్టీ, ఉద్దేశ్య పూర్వకంగా ట్రస్టుకు నష్టంతో ముంచివేశాడు.

2. 3—3—1956 తేది విలునామా ప్రకారం, ట్రస్టుకు చెందిన రు 24,500 — మొత్తం ... కనకాంబ సెంట్రల్ అండ్ వార్త్నెస్ ... కంపెనీ లిమిటెడ్ ... లో 248 షేర్లు మేనేజింగుట్రస్టీ భార్య శ్రీమతి మండూరు కనకమ్మకు ట్రస్టు ... ఆమె ... ఉన్నప్పుడే అమ్మివేయబడినట్లు చెప్పబడు తున్నది. అయితే అందుకు ప్రత్యామ్నాయం ఎట్టిసాక్ష్యాధారము లభించుటలేదు.

3. ట్రస్టు ఆస్తిలో ఒక అయిటం అయిన విజయవాడలోని ... (ప్రింటింగ్ ప్రెస్సు) ... ట్రస్టు ... ఆమెనజీవనమాగా ఉన్నప్పుడే ఆమెనజీవితో ఆమె స్వంతదారి కుమారునకు అమ్మి వేయబడినట్లు చెప్పబడుతున్నది. అయితే అందుకు ప్రత్యామ్నాయం ఎట్టిసాక్ష్యాధారము లభించుటలేదు.

4. 3—3—56 తేది విలునామా ప్రకారం ట్రస్టు ఆస్తిలో ఒక అంశం అయిన రు 6070 — ఆంధ్ర ఇండస్ట్రియల్ సిండికేట్ నుండి రావలసి వున్నది. ఈ సంస్థ మేనేజింగుట్రస్టీ మామ, భావమరదుల యాజమాన్యం క్రింద నిర్వహింపబడుతున్నది. ఈ మొత్తం ట్రస్టీ ... ట్రస్టుకు రాబట్టుకొనబడలేదు. ఈ అప్పు 20-9-58 తేదినాటికి రావలసిన బాకీగా లేదని, ఎగ్జిక్యూటివ్ ట్రస్టు ఆమె బతికి వున్నప్పుడే వసూలుచేసుకొని ఉండవచ్చునని చెప్పబడుతున్నది. కారణంవల్ల ట్రస్టుకు రు 6070 —లు నష్టం ఏర్పడింది.

5. పై ఎగ్జిక్యూట్రిక్సు ఆమె బతికి వున్నప్పుడే సదరు అప్పు వసూలు చేసుకొన్నట్లు మేనేజింగుట్రస్టీ ఎట్టిసాక్ష్యాధారము చూపలేక పోయినాడు.

6. ట్రస్టుఆస్తిలో ఒక అంశం అయిన రు. 28,000 అప్పు ఆంధ్ర ఇంజనీరింగ్ కంపెనీ నుంచి రావలసి ఉన్నది. ఈ కంపెనీ మేనేజింగు ట్రస్టీ (సిహెచ్. వెంకటరెడ్డి), తదితరుల యాజమాన్యం క్రింద నిర్వహింపబడుతున్నది. ఈ విలునామా 3-3-56 తేది విలునామా ప్రకారం ట్రస్టు ఆస్తిలో ఇది ఒక అయిటమున్నూ, దాని దారు అయిన అనగా సిహెచ్. వెంకటరెడ్డి అనగా మేనేజింగు ట్రస్టీ, అర్థిక దుస్థితి దృష్ట్యా ఎగ్జిక్యూట్రిక్సు ఆమె జీవితకాలంలో వసూలు కొనబడినట్లు చెప్పబడుతున్నది. అయితే, ఆ విధంగా ప్రత్యామ్నాయం ఎట్టి సాక్ష్యాధారమూ లభించుటలేదు.

7. ట్రస్టు, రెక్కలలో రు. 20,500 విత్తం కు ఖాతా క్రింద ఖర్చు వ్రాయబడి ఉంది. రు. 5000 నెలా బ్యాంకింగ్ అండ్ ఫైనాన్సింగ్ లిమిటెడ్ నుంచి రు. 7,000, శ్రీ కె. [illegible] నుంచి, రు. 9,000, శ్రీ ఆర్. [illegible] అప్పు తెచ్చి బిల్డింగుల నిర్మాణమునకు ఇంప్రూవ్ మెంటుకుఖర్చు చేయబడినట్లు చెప్పబడింది. అయితే ఇంత సొమ్ము ఏ విధంగా ఖర్చు చెయ్యబడింది ట్రస్టు తాలూకు ఏ బిల్డింగులకు ఇంప్రూవ్ మెంట్సు చేయబడింది, కొత్తబిల్డింగులు ఏవి నిర్మించ బడింది, ఎందుకొరకు వ్యయం చేయబడింది అందుకు సంబంధించిన ఖర్చు వివరములు లెక్కలు ఏమి అడిటరుకు గాని, విజయవాడ

రాయచోటిలో కెనరాబ్యాంకు

డాక్టర్ తిప్పారెడ్డిచే ప్రారంభం

కడప, ఆగస్టు 8—రాయచోటిలో నూతనం స్థాపించిన కెనరాబ్యాంకింగ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డాక్టర్ ఆర్. తిప్పారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశానికి స్థానిక వ్యాపారి శ్రీ కె. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. బ్యాంకు డివిజనల్ మేనేజర్ శ్రీ టి. ఎస్. నాగర్కర్ స్వాగతం చెప్పారు. వారి ఉపన్యాసాన్ని శ్రీ వి. హనుమంతరావు అనువదించారు.

ఈ ప్రాంతంలో బ్యాంకుల అవసరం చాలా అత్యవసరంగా ఉన్నందున ఈ సంస్థ చాల త్వరగా అభివృద్ధి చెందగలదని డాక్టర్ తిప్పారెడ్డి అన్నారు.

- ఈ సంస్థ చేస్తున్న వివిధరకాల సేవల్ని గురించి అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి వివరించారు. శ్రీ వి. కె. మూర్తి వందన సమర్పణ చేశారు. గ్రామ ప్రాంతాల్లో ఇటువంటి సంస్థలు ఎంతవరకో రెండింటిని వ్యాప్తమ స్థాపించడం జరిగిందని, ప్రథమంలో జనగామ పల్లెలో స్థాపించామని బ్యాంకు మేనేజరు తెలియజేశారు. ఈ ప్రాంతంలో సాలీనా దా 40 లక్షల విలువగల వేరుశనగ పండుతున్నందున ఈ బ్యాంకువల్ల రైతులకు చాల లాభదాయకముని కూడా చెప్పినారు. (మ. వి)

మావద్ద సేల్సుమన్‌గా పనిచేసిన శ్రీ పి. జి. కృష్ణమూర్తి ది 1—8—63 నుండి మా సర్వీసులో లేరు. కావున మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు యిందుమూలముగా తెలియ చేయడమేమనగా, మాకుకాని, మాకంపెనీకుకాని, ఋణపడిన బాకీలు నేరుగా పంపవలెను. అట్లుగా జరిగినయెడల మేము బాధ్యులము కామని యిందు మూలముగా ప్రకటించుచున్నాము.

ప్రభాకర్ ఏజెన్సీస్,

బ్రాహ్మణ వీధి, విజయవాడ—1

నోటిఫికేషన్

2—8—63 తేది నోటిఫికేషనుకు సవరణగా, ప్రజలకు యిందుమూలమున తెలియపరచునది ఏమనగా కృష్ణా, గుంటూరు జిల్లాలో 1—10—63 నుండి 30—9—64 వరకు సారాయి ... అమ్మకం హక్కు ఆ యా జిల్లా కలెక్టరుగారుల ఆఫీసులలో ... ఆయా జిల్లాల యెదుట తెలిపిన తేదీలలో ఉ. 11 గం. కు వేలం వేయబడును.

కృష్ణాజిల్లా—28, 29, ఆగస్టు '63.

గుంటూరుజిల్లా 30, 31 ఆగస్టు '63.

2. షాపులు తెరవబడు ప్రదేశముల గురించి వివరములు, పాటపెట్టబడిన షాపు ఇతర ... కలెక్టర్ల ఆఫీసుల లోను, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్, గుంటూరు, ... ఆఫీసర్లు, ... ఆఫీసుల వేళలలో తెలుసుకోవచ్చును.

కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్,

డిప్యూటీ కమిషనర్, ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్,

హైదరాబాద్, 6—8—63.

హెచ్. ఆర్. సి. ఇ. డిప్యూటీ కమీషనరుకు గాని లభింపచేయబడలేదు.

8. తిరుమల ... విజ్ఞాన పీఠం ... అను పేరుతో వ్యవహరింపబడుతున్న 'కాంచనపల్లి జనకాంబ ట్రస్టు'లో పూజలు జరుపుటకు గుడి ... ఉత్సవములు జరపడానికి, శ్రీ సి. వి. రామానుజాచార్యుల మొత్తంగా సొమ్ము చెల్లింపబడింది. దీనిన ఖర్చుల వివరములు అడిటరుకు గాని, విజయవాడ డిప్యూటీకమీషనరుకుగాని, లభింపచేయబడలేదు.

9. విలునామా నియమ నిబంధనలకు విరుద్ధంగా ట్రస్టీలు ట్రస్టు ఆస్తి అనగా ఎస్. టి. ఎస్. నం. 510 మరియు 51 ఎల్పిపేట, విజయవాడలోన్, హామిల్ దర రు. 10,000 లకు మేనేజింగ్ట్రస్టీ భార్యఅయిన శ్రీమతి మండూరు కనకమ్మకు అన్యాక్రాంతం చేయబడింది. సదరు కనకమ్మగారు సదరు స్థలంలోని విశేషభాగం మొత్తం రూ. 56,000 ప్రతిఫలమునకు అమ్ముకొని, ట్రస్టు నష్టంమీద, రు 46,000 లాభం చేసుకున్నారు.

10. ఎస్.టి.ఎస్. నం. 511లోని స్థలంలో మిగతా భాగం వందలి అనేక బిల్డింగులు ఉన్నవుడు ట్రస్టుకు ప్రయోజనకరంగా లీజుకు యివ్వబడి ఉండలేదు. ఇదివరకు ఇవి లీజుకు ఇవ్వబడి, వాటిమీద సుమారు రు. 1500 వసూలు అద్దె మొత్తం లభించేది.

11. విలునామాలో ఒక వాక్యం ఉన్నది. "ఈ 3—3—56 తేది తరువాత నాచే సేకరించబడు యితర ఆస్తులు కూడా నా ట్రస్టు ఆస్తుల క్రింద చేర్చబడవలెను" అని వ్రాయబడి ఉంది. ఎగ్జిక్యూట్రిక్సు తనంతతానే కలిగిఉన్న (ప్రింటింగ్ ప్రెస్సును, జనకాంబ సెంట్రల్ అండ్ వార్త్నెస్ ట్రస్ట్ వెస్ట్ లిమిటెడ్ షేర్లను, అమ్మివేసిందని, ఆంధ్ర ఇండస్ట్రియల్ సిండికేట్ లిమిటెడ్ నుండి రావలసిన అప్పుమ వసూలు చేసుకున్నదని, మేనేజింగుట్రస్టీ చెబుతున్ననూ, ఆమె 3-3-56 తరువాతను, మరణానికి ముందున్నూ ఎట్టి ఆస్తును సేకరించి ఉండలేదని చెప్పబడుతున్నది. మరణ కొసనంలోని అనుబంధం ప్రకారం బ్యాంకులో ఉన్న సొమ్ము, ప్రోనోటు బాకీలు శ్రీ రామానుజాచార్యులకు యివ్వబడవలసిందని వ్రాయబడి ఉన్నది. కాని, ట్రస్టీలు సదరు అనుబంధమును లీగల్ గాను చెల్లదగినదిగాను పరిగణించలేదు. అయినప్పటికీ సదరు అనుబంధమును రద్దుచేయించడానికి చట్ట ప్రకారం ఎట్టి చర్య తీసుకొనబడి ఉండలేదు. దానికిఫలితంగా ట్రస్టుకు దాదాపు ఆర్థికనష్టం సంభవించింది.

12. ఎగ్జిక్యూట్రిక్సు మరణానంతరం తరువాత ఆమె ఉత్తర క్రియలకు, పెద్దకర్మకు అయిన ఖర్చు రు. 850 లు. 3—3—56 తేది విలునామాలో ఎగ్జిక్యూట్రిక్సు సదరు ఖర్చులకుగాను దాని ఇతర ఏర్పాట్లను చేసుకున్నట్లు, చెప్పబడుతున్నట్టి, ట్రస్టు రెక్కలలో సదరు ఖర్చులు, ఖర్చుల క్రింద వ్రాయబడి ఉన్నవి.

(ఆజ్ఞ ప్రతి)

సూపరింటెండెంటు.

నాటక ప్రదర్శనలలో సంగీత ప్రాధాన్యం

ఆచార్య లక్ష్మీకాంతం వివరణ

తిరుపతి, ఆగస్టు 11—తిరుపతి శ్రీ వెంకటేశ్వర నాటకకళా పరిషత్తువారు నిర్వహించు నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు గత నెల 26 వ తేదినుండి ఈ నెల 4 వ తేదివరకు జరిగినవి. ఈ నెల 5 వ తేది తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కళాశాల ఆంధ్రభాషా ధ్యక్షులు ఆచార్య పింగళి లక్ష్మీకాంతం అధ్యక్షత వహించి బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ యన్. వచ్చిదానందం ప్రార్థనాగీతం పాడారు. శ్రీ కె. వి. నరసింహాచార్యులు స్వాగతము పల్కి శ్రీ లక్ష్మీకాంతం నాటక కళకు చేసిన సేవను వివరించారు. శ్రీ అల్లాడి రామకృష్ణ వార్షిక నివేదిక సమర్పించారు.

ఆచార్య లక్ష్మీకాంతంగారు ఉపన్యసిస్తూ యిట్లన్నారు: "వళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు తాము వ్రాసిన నాటకాలను వారి శిష్యులచే ప్రదర్శింప చేయడం వాడుక. అందువల్ల వారి శిష్యులలో నొకరు గనుక నేను కూడ వేషం వేసి నటించే అవకాశం కలిగినది. వారు ఏ ఊరిలో శతావధానం చేస్తారో ఆ ఊరిలోనే, నాటకం వూచే వేయించేవారు. శ్రీ శాస్త్రిగారు తమ శిష్యులకు కవిత్వంలోనే గాక నటనలో కూడ తర్ఫీదు యిచ్చారు. చక్కగా పద్యాలు చదివే దానివల్ల సాహిత్య పాటాన్ని తూ. చ. తప్పకుండ చెప్పే దానికి తోడ్పడింది. ఒక దఫా రాజమండ్రిలో నాటకానికి ధర్మరాజు వేషంవేసే శిష్యుడు రాలేక పోయాడు. అప్పుడు శ్రీ శాస్త్రిగారు నన్ను ఆ వేషం వేయమన్నారు. ధరించి వేశాను. అదే నా ప్రథమ నాటకం. దానివల్ల యింతను తిక్కన భారతాన్ని పఠింపు చేయుటకు యింత కొంచెం తోడ్పడటమైనది. నా సాహిత్య కృషికి వర్ధకముకు అధిక ఉత్సాహం ఏర్పడింది. మరి అవసరమైన సన్నుడు అబద్ధాలు చెప్పవద్దనికూడ చెప్పుకొన్నాను.

నేను 1912 నుండి 1927 వరకు సిల నాటకాలల్లో వేషం ప్రతిష్టలకు భంగం రాకుండ నాటకాలలో వేషం వేశాను. ఆ ప్రాంతంలో నాకు 'ధర్మరాజు' అని కూడ పేరు. చాలమంది నన్ను ప్రశంసించేవారు. ఆ కాలంలో వేషం వేసేవారిని ఒక విధంగా చూసేవారు. కాని వళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు తమ శిష్యులచే వేయిస్తున్నారంటే ఒక స్థాయి ఏర్పడినది. మరియు చదువుకొన్నవారు వేస్తున్నారంటే కాస్త కొంత గౌరవం వచ్చింది. మంతా భాషసేవకుగానే నాటకాలు వేశాము. పద్యాలు చెప్పేందుకు రాగాలనే వేసేలు వేశాము.

గుంటూరులో శ్రీ హరిప్రసాద్ 'హరిశ్చంద్ర' నాటకం చూశాను. ఆయన చాల బాగా నటించేవారు. వారు సిపాయిరం మొదలగు నాటకాలలో బాగా వేసేవారు. బాల అద్భుతంగా నటించేవారు. ఆ రోజుల్లోనే నాటకాలలో పాటలు, పద్యాలు కూడ. సీనం వరకు నాటకాలే వేయాలనే వాదం బయలుదేరింది. 'లోక ధర్మాణి' అన్నట్లు, వివిధ అభిప్రాయాలు ఉండేవి. ఆంధ్ర నాటక కళా పరిషత్తువారు వచన నాటకాలను ప్రోత్సహించుటకు బయలు దేరారు. నన్ను ఒకసారి పరిషత్తుకు అధ్యక్షత వహించవలసి శ్రీ కాళ్లకూరి నాగేశ్వరరావు గారు కోరారు. నేను పద్యాలుండవలసినదే పక్షానికి చెందినవాణ్ణి. కాని ఆంధ్ర నాటకకళా పరిషత్తు కూడదనే వాదాన్ని బలపరుస్తున్నారు. అందువల్ల నేను అధ్యక్షత వహించడం మంచిది 'కాదు' అని చెప్పాను. 'తెలిసే నిమ్మ అప్పోనిమ్మన్నాను' అన్నారు నాగేశ్వరరావు. నేను అధ్యక్షత వహించి నాటకాలలో పద్యములు, పాటలు ఏటి పాత్రను స్పష్టంగా తెలియజేశాను. పద్యాలు చెప్పేటిరు, అభినయంతో చెప్పేవట్ల, రసప్పి విపనవారు గ్రహించి ఆనందమో, అభినవమో, హేనుకూలితో ప్రకటిస్తారు. పద్యం, పాట, పాడేటప్పుడు భావాలు కలుగనేసేపెట్టాలుండ వలసినది. శ్రుతితో కలిపి స్పష్టంగా అర్థమయ్యేటట్లు ద్రష్టముపకు తగినట్టు చెప్పవలసినది.

సాంఘిక నాటకాలలో ఎక్కువగా వాస్తవికత ప్రకటించవలసి యున్నది. నేను కూచిపూడి వారి "ఉషా పరిణయం" అను నాటకాన్ని విజయవాడలో ఒకప్పుడు చూశాను. 7, 8 వేల ప్రజలు చూశారు. ఉదయం 4 గంటలవరకు నాటకం జరిగింది. నిశ్శబ్దంగా ఒకరు కూడ మొదటినుండి కదపటానికు లేచిపోలేదు. నేను ప్రశ్నించాను ఎందుకు వీరు ఇంత నిశ్శబ్దంగా ఉంటారని. వారు చెప్పలేకపోయారు. వారు నాటకాన్ని చూస్తూ, ఆనుభవిస్తున్నారు. విషయం ఎట్లని వారికే తెలియదు.

శకుంతల నాటకంలో శకుంతలను కణ్వమహర్షి శిష్యులు దుష్యంతునివద్దకు తీసుకొనిపోయి స్వీకరించండి అని తెలియజేస్తారు. అప్పుడు దుష్యంతుడు 'నేను ఆమెను పూర్వం వివాహమాడానా?' అంటాడు. దీనిని ఎంతో గంభీరంగాను, దీనంగాను చెప్పవలసినది. ఈ వచనాన్ని చెప్పుట ఎంతో కష్టము. ఒక రాజు ఒక స్త్రీని స్వీకరించవలసినదని ఒక మహర్షి శిష్యులు వచ్చి చెప్పునప్పుడు ఏదో ఒక జట్కావాని మాదిరి ప్రవర్తించడం జరుగునాని రాజుకు పరిస్థితి ఏర్పడినప్పుడు అతని మనస్సులో ఎటువంటి ఆలోచన ఏర్పడి అతని అంతస్సుకు. వాడకు తగినట్లుగా ప్రవర్తించవలసినది కదా. అందువల్ల ఈ పరిస్థితిలో దుష్యంతుడు ఎట్లు ప్రవర్తించాలో నిరూపించుటకు వచనాన్ని చక్కగా చెప్పవలసి ఉంటుంది. శకుంతల అట్టి పరిస్థితిలో ఎట్లు ప్రవర్తించాలో బాగా చెప్పి నటించడం.

భరతుడు నాట్య శాస్త్రం వ్రాసే కాలం నుండి కూడా ఈ వాదన వుంటున్నది. పాత్రను రసాస్వాదం చేసుకొని నటించాల లేదా అని, వేషం వేసేవారు ఆ వేషంలోని పాత్రను అట్టే నటించాలా లేదాయని వాదం ఉంటూ వున్నది. కప్పులో పోసినాలుపోసిన కప్పు పాలను త్రాగదు. కాని కప్పుకు కొంత వేడి కలుగుతుంది. అంతే యింత విద్యాస్తే అంత రసాస్వాదంగా ఉంటుంది. భయుడు వేషం వేసేవాడు భయుడు కాదు; నిజంగా భీముడైతే కీచకుణ్ణి చంపాలి కదా! ఆకాలంలో తోలు బొమ్మలాట నాటకం వేసే వారు. ...

(గు. వి.)

వారు. దాన్ని పఠించేవారు నూలు తోలుబొమ్మలకు కట్టి ఏ బొమ్మకు ఎప్పుడు ఏమి చేయాలో చెప్పించేట్ల అదిరించేవారు. అందువల్లనే సూత్రధారి అని నాటకం పఠించేవారికి పేరువచ్చింది. నిజ రాజలపేషం వేయుటకట్టరాని రాజదాసుడు కాదు. వేషం వేసేవాడు ప్రేక్షకులను యేడ్పించవచ్చు- ఆతను నిజంగా యేడవకూడదు. వీరు యేడుస్తుండగానే వారు ప్రేక్షకుల నుండి కాఫీ అడుగుతుంటాడు. అందువల్ల నాటకాలలో పద్యాలు, పాటలు వుండినదానివల్ల కళకు ఎటువంటి లోటు వుండదు".

పిమ్మట శ్రీ లక్ష్మీకాంతం బహుమతులు పంచిపెట్టారు.

'రామదాసు...లు' రంగమునుండి ఇవ్వబడిన ఏకపాత్రాభినయ పోటీలో 'సుబ్బి' గారికి (కొల్లూరు) ప్రథమ, శ్రీ ఆర్. సత్యనారాయణ (చీరాల)కు ద్వితీయ బహుమతులు యివ్వబడినవి.

పౌరాణిక, చారిత్రక నాటకములలో ప్రథమ బహుమతి: అనంతపురం శ్రీ ఆంధ్ర నాటక కళా సమితివారు ప్రదర్శించిన 'సత్యహరిశ్చంద్ర'.

ద్వితీయ బహుమతి: తిరుపతి ఉమాశంకర్ కళామందిర్ ప్రదర్శించిన "ఆవాడు".

నాటికలలో ప్రథమ బహుమతి: నెల్లూరు విజయా ఆర్ట్సు థియేటర్సువారు ప్రదర్శించిన 'ప్రతీకారం'.

ద్వితీయ బహుమతి: సాదిరిపేడు శ్రీ శారద గాన కళామండలివారు ప్రదర్శించిన 'అమర త్యాగి'.

సాంఘిక నాటకాలలో ప్రథమ బహుమతి: మద్రాసు హనుమంతరావు ఆర్ట్సు అకాడమీ వారు ప్రదర్శించిన 'కప్పలు'.

తృతీయ బహుమతి వెంకటగిరి ప్రొగ్రెసివ్ ఆర్ట్సు థియేటర్సువారు ప్రదర్శించిన 'నవ రంగం'.

సాంఘిక నాటికలలో ప్రథమ బహుమతి: విజయవాడ ఆర్ట్సు (డ్రమాటిక్ అసోసియేషన్ వారు ప్రదర్శించిన "పరిష్కృతి".

ద్వితీయ బహుమతి: కొత్తూరు శ్రీ వెంకటేశ్వర కళాసమితివారు ప్రదర్శించిన "కళాకారులు".

గొప్ప నటీనటులకు సంగీతానికి బహుమతులు యివ్వబడినవి. ఈ పరిషత్ నిర్వహణను శ్రీ ఎ. ఎస్. ఆర్. మూర్తి, శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ రామమోహన్‌రావు, శ్రీ వి. నాగరాజు, శ్రీ పులికంటి కృష్ణారెడ్డి తమ అభిప్రాయాలను సూచనలు చేసిరి.

కార్యదర్శి శ్రీ ఓ. కె. భట్, ఉపయుక్తులకు కృతజ్ఞతలు సమర్పించిరి. (వా. పు.)

హృదయ వ్యాధులకు పడక పనికిరాదు

ప్రపంచ ఆరోగ్యసంస్థ నిపుణుల సలహా

జినీవా, ఆగస్టు 11—గుండెలో పోటు జబ్బుగల రోగులు లేదా గుండెపోటు వచ్చి తగ్గగానే పక్కమీదనే విశ్రాంతి తీసుకునే పద్ధతి మంచిది కాదని మామూలుగా నిపుణులు చెబుతున్నారు. హృదయ వ్యాధికి మానసికంగాను, శారీరకంగానూ కూడ మంచి చికిత్సగా పని చేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు నివేదిక ప్రకటించారు. ఎక్కువ కాలం పడకవేస్తే అనవసరపు ఆందోళన, నిరాశ వల్ల జబ్బు మరింత ఎక్కువవుతుంది. హృదయ వ్యాధికి ఎక్కువ లక్ష్యం పెట్టకుండా మామూలు పనులలో కులాసాగా ఉండ చూడటమే మంచి చికిత్స అని వీరు సలహా యిచ్చారు.

రాష్ట్ర కేంద్ర సహకార బ్యాంకులకు ఋణ పూచీకత్తు

ప్రభుత్వ ఉపసంహరణ

హైదరాబాదు, ఆగస్టు 11— హైదరాబాదు, విజయవాడలలోని కేంద్ర సహకార బ్యాంకులు 1963 మార్చిలో ప్రజలనుండి సేకరించుకొన్న ఋణాలపై రక్షణ కాలం పక్షాన ప్రభుత్వం యిచ్చిన పూచీకత్తు ఉపసంహరించుకొంటూ ఒక అధికార ప్రకటన జరిగింది. సహకార బ్యాంకుల అభివృద్ధికి ప్రభుత్వేతర సంస్థలను, వ్యక్తులను ప్రోత్సహించే నిమిత్తం 3 ఏండ్లపాటు ప్రభుత్వం ప్రభుత్వం ఈ పూచీకత్తు యిచ్చింది.

కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నుంచి 4 లక్షల కాలంవర్ధిలకు ఋణాలు సేకరిస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కాలం పక్షానికి పూచీకత్తు ఇవ్వటం సరికాదని రిజర్వు బ్యాంకు అక్షేపణ తెలియజేసిన మూలంగా ఈ పూచీకత్తు ఉపసంహరించుకోవలసి వచ్చింది. కాని బ్యాంకులలో వ్యక్తులు ఉన్న డిపాజిట్లకు ప్రభుత్వం పూచీ ఉంటున్నదని కూడా ఈ ప్రకటనలో తెలియజేయటం జరిగింది.

మదనపల్లిలో చక్కెర కొరత

మదనపల్లి, ఆగస్టు 11—మదనపల్లిలో తిరిగి చక్కెరకు కొరత ఏర్పడింది. వారానికి ప్రతి కుటుంబానికి అర్ధ కె. జి. యిస్తున్నది కూడా ఈ నెల 1 తేదినుండి యీవరకు యివ్వలేదు. లైసెన్సుదారులు మాత్రము తన విధి ప్రకారము చిల్లర వ్యాపారులకు కోటాలు యిచ్చివేశారు. 5 వ తేదీలోపలనే తీసుకొనవలని కూడా యిచ్చారు. కాని టోకు గిడ్డంగిలో మాత్రము చక్కెర స్టాకు లేదట. లైసెన్సుదారులు టోకు గిడ్డంగిలో చక్కెర స్టాకు విచారించినదే ఏలా చిల్లర వ్యాపారులకు కోటా ఎట్లా యిచ్చారో తెలియడం లేదు. ప్రజలకు మాత్రం చక్కెర 9 వ తేదినాటికి కూడా యిచ్చిన అర్ధ కి. లో కూడా దొరకక చాల కటకట పడుతున్నారు. (కు. వి.)

పంజాబు పాఠశాలల్లో మహిళలకే ప్రాధాన్యం

రాబోవు సంవత్సరం నుంచి నూతన ఉత్తర్వులు అమలు

చండీఘర్, ఆగస్టు 11— పంజాబు రాష్ట్రంలోని 14 వేల ప్రాథమిక పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులుగా మహిళలనే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించుకొన్నది. రాబోవు సంవత్సరం నుంచీ ఈ నియమాలు అమలులోనికి వస్తాయి.

ప్రభుత్వ యాజమాన్యంలో నిర్మాణ శిక్షణ, ప్రాంతీయ విద్యాశాఖ ఉద్యోగుల సమావేశంలో ఈ తీర్మానాలు జరిగినవి.

ప్రస్తుతం పంజాబు రాష్ట్రంలోని పాఠశాలల్లో 14 వేల మంది మహిళా ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వారికి తోడు ఈ ఏడు 4 వేల మంది మహిళలను ఉపాధ్యాయులుగా నియమించనున్నారు. ఈ రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లోనూ సహవిద్యను ప్రవేశపెట్ట నున్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు అనుబంధముగా వున్న ప్రాథమిక పాఠశాలల్లో కూడా సహ విద్యా విధానం ప్రవేశపెట్టాలని తీర్మానించుకొన్నారు. ఈ కార్యక్రమం అంతా అంచెలవారీగా అమలు జరుపుతారు.

పారిశ్రామిక రంగంలో సమన్వయ కృషి సాధన

ప్రైవేటు, ప్రభుత్వ పరిశ్రమలు ఒకేవిధంగా పనిచేయాలట

హైదరాబాదు, ఆగస్టు 11— పారిశ్రామిక రంగంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర పరిశ్రమలు ఒకే విధంగా పనిచేయవలసి పారిశ్రామికాభివృద్ధి సాధించటానికి వీలుకాదని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ మామిళ్ల రాజమంద్రారెడ్డి అన్నారు.

రాష్ట్ర పారిశ్రామిక సంఘ 'మిర్రర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' వు ఆవిష్కరిస్తూ, రాష్ట్రంలోని అభిరకాల వనరులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొనగలిగినపుడే మన రాష్ట్రం అభివృద్ధి చెందగలదని చెప్పారు. పెద్ద పెద్ద పరిశ్రమలను గురించి ఆలోచించుటయేగాక చిన్న పరిశ్రమలను గురించి కూడా యోచించాలని, ప్రభుత్వ కార్యక్రమం అంతా ప్రణాళికా పూర్వకంగా జరగాలని వారన్నారు. ఇందుకు, పత్రిక ... పారిశ్రామిక రంగానికి సంబంధించిన విజ్ఞానాన్ని హెచ్చుగా ... మంత్రి అన్నారు. రాష్ట్ర పారిశ్రామిక అవకాశముల ... పురోభివృద్ధి ... రెండు సంవత్సరాలుగా ఈ పత్రిక ... ప్రజలకు ... వారన్నారు.

ఈ సమావేశానికి డాక్టర్ జయంతి ధర్మతేజ అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా హెచ్చు అభివృద్ధి సాధించటానికి అనువైన ఆర్థికసంపద అపారంగా ఉన్నదని వారన్నారు.

శ్రీ హరిదాసుగం స్వాగతం చెప్పారు. శ్రీ జి. రామకృష్ణ నివేదిక సమర్పించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ వర్తక విభాగ అధ్యాపకులు శ్రీ గోవిందరావు, శ్రీ కె. కేశవరావు ఉపన్యసించారు.

రోగులకు తిండిలేదు ప్రొద్దుటూరు ఆస్పత్రిలో

ప్రొద్దుటూరు ఆగస్టు 11—సిరంజ్ ప్రభుత్వ ఆస్పత్రి, తిండివనికి తిండి సరఫరా చేయనిదానివల్ల ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులు, అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

కాంట్రాక్టు అమోదించబడని కారణాన గత ఏప్రిల్ నుండి రోగులకు అన్నం సరఫరా చేయటం నిలిపివేయబడినది. కాని ఆస్పత్రి అధికారులు "బి" మరియు సిందు మాత్రం యిస్తున్నారు.

సాధారణంగా కరువుగట్టిన వీరికి చికిత్స పొందు నిమిత్తం ఆస్పత్రిలో చేరుతున్నారు. చేతిలో డబ్బు కాని ... ఉన్న ఆహారం కూడ ... పెనంనుండి ముంటెలోనికి పరిస్థితి ... రోగులకు ... "ఆహారం" సరఫరా చేయడం ... సంపాదించడమే ... ఆస్పత్రి రోగులు తినడం ఆరోగ్యమునకు కారణంగా ఉంటున్నది.

స్థానిక ఆస్పత్రి అధికారులు యొక్క, అధికారులు నిర్లక్ష్యత, ఈ ... ఈ దుస్థితికి కారణంగా వున్నట్లు చెప్పబడుతున్నది.

అధికారులు రోగులకు మూసినవులగా వరిగిచండి వారికి అన్నం సరఫరా చేయుటకు తక్షణ చర్యలు గైకొనబడగలరని ఆశించబడుతున్నది.

గద్వాలలో దేశభద్రతకై శ్రీ రామజపం

గద్వాల, ఆగస్టు 9— కృష్ణా అగ్రహారంలో శ్రీ మాధవాశ్రమంలో ... దిలీపుల ... దిన వ్యాసపూర్ణిమ నుండి శ్రీ దాసుకోటి శేషాచార్యులు ప్రారంభించారు. ... జపాలు, ... యజ్ఞాలు కొనసాగిస్తున్నారు.

నగరంలో ప్రధాన వీధులలోని మందిరాలలో భజన సంకీర్తనం ద్వారా శ్రీరామనామ జపాలు చేయించి రికార్డు చేస్తున్నారు. ఇప్పటి కల్పిన సంఖ్య సుమారు 10 లక్షల వరకు ఉన్నది. అశాంతిగోనం ఉత్సాహంగా సాగుతున్నారు. శ్రీ దాసుకోటి ప్రాసవారికి ఈ సందర్భం ... దాసుకోటి పుష్పాలు ఉచితంగా ఇస్తున్నారు. ఇతర ప్రాంతాలవారు కూడా రామనామార్చన్న సర్వత్రా వ్యాప్తిచేసే దేశ భద్రతకు ప్రార్థించవలయునని ప్రార్థించు చున్నారు.

హిమాలయ సంఘర్షణపై రష్యన్ పత్రిక తొలి ప్రచురణ

అణ్వస్త్ర ఒడంబడికపై చైనా వ్యతిరేకత సహా సర్వ చైనీయ చర్యలపై విమర్శ

మాస్కో, ఆగస్టు 11—"అమెరికా హోం" అను సోవియట్ మాసపత్రిక హిమాలయ సరిహద్దున చైనీయ సేనల సోవరించి చైనా పాకిస్థాన్లు భారతదేశంపై దండెత్తటానికి పిలుపునుటం, అణ్వస్త్ర నిషేధపు టొడంబడిక్కై చైనా విపరీత వైఖరిను భారతీయ అమెరికన్ పత్రికలనుండి ఉదాహరిస్తూ మావో ట్సెటుంగ్‌ను విమర్శిస్తూ అమెరికన్ పత్రికలు చేసిన వ్యంగ్య చిత్రాలను తొలిసారిగా ప్రకటించటం, పలువురు కొంత ఆశ్చర్యపరిచింది.

సోవియట్ పత్రికలు వీటిలో కూడా హిమాలయ సరిహద్దున చైనా సేన సోవారింపు ప్రసక్తం కావటం ఇదే మొదటిసారి. పాశ్చాత్య పత్రికలనుండి కమ్యూనిస్టు నాయకులను వెక్కిరించే వ్యంగ్య చిత్రాలను సోవియట్ పత్రికలు పునర్ముద్రించటం కూడా ఇదే తొలిసారి.

అణ్వస్త్ర నిషేధపు టొడంబడికను వ్యతిరేకించినందుకు పాశ్చాత్య పత్రికలలో చికాగో, మావో ట్సెటుంగ్‌ను విమర్శిస్తూ వేసిన వ్యంగ్య చిత్రాలను ఆగస్టు 10 వ తేదీన ప్రచురితమైన 'అమెరికా హోం' పత్రిక ప్రకటించింది. హిమాలయ సరిహద్దున చైనా సేనల కరణపై 'విదేశ వార్తలు' అన్న శీర్షిక క్రింద సంఘర్షణ గాథ మూలము" అన్న ఉప శీర్షిక ఉంచి, అమెరికన్ భారతీయ పత్రికలనుండి భాగాలను ప్రచురించారు. భారతదేశానికి వ్యతిరేకంగా చైనా పాకిస్థాన్ల కూడుపుటాకి విషయంపై వ్యాసభాగాన్ని కూడా ప్రచురించారు.

పత్రిక 32 పుటలలో 13 పుటలు, పాశ్చాత్య పత్రికలనుండి అణ్వస్త్ర నిషేధపు టొడంబడిక్కై చైనా వ్యతిరేకతను విమర్శించిన వ్యాసాలను ప్రకటించారు.

ఈ అమెరికా హోం పత్రిక 2,50,000 ప్రతులు అమ్ముడుతున్నది. సోవియట్ రచయితలుకూడా దీనిని చదువుతున్నారు.

హిరోషిమాలో ఇటీవల జరిగిన అణ్వస్త్ర నిషేధ శాంతి సమావేశంలో చైనీయ ప్రతినిధులు అవలంబించిన వివాద మార్గము దుయ్యబట్టారు. తమ దేశాలపై నా వినాశం మాడవిడాశినమాశేశానికి ప్రతినిధులుగా హాజరైన వారిని కీలుబొమ్మలుగా వాడుకొని సోవియట్ రష్యా, తదితర అంతర్జాతీయ శాంతి ఉద్యమాలను తీవ్రంగా విమర్శిస్తూ సమావేశాన్ని భంగపరచటానికి చైనా ప్రయత్నించిందని ఆరోపించారు.

కావలి—నెమళ్లగుంది రస్తా ఏర్పాటు చేయాలి

శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 11— నెల్లూరు జిల్లాలోని కావలి ... నుండి నెమళ్లగుంది మార్గంలో ఒక రస్తా వేయవలసిన కాలువ కావలసినదిగా శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి, ఉపరితల నిర్మాణశాఖ మంత్రి శ్రీ మాల్ ఆపార్టెస్ అలీఖాన్‌కు ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ఈ విధంగా నూతన రస్తా ఏర్పాటు కావటం వల్ల, వాస్తవికంగా ... విస్తృతమైన ... ప్రాంతాలను ... ఏర్పాటు ... నూతన ... పరిశ్రమల ... దారి ... 5 గ్రామ పంచాయితీలు తాలూకా ప్రజలకు సంబంధాలు హెచ్చుగా పెంపొందా వుండునని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ 5 పంచాయితీలకు 3 లక్షల వర్షాధార భూములు, ... పెన్నారునది ... ఈ ... వినియోగాలు హెచ్చుగా అవకాశం కాలదని చెప్పారు.

ఈ నూతనరస్తా నిర్మాణానికి కడప, నెల్లూరు పరిషత్తు సంఘాలు కూడా సహాయం అందిస్తాయని, ఈ పంచాయతీ ప్రజలు చెప్తా ... చేసిన విజ్ఞప్తిని పరిశీలించాలని శ్రీ సుబ్బారెడ్డి కోరారు.

జనతాల్ ... మొత్తంమీద నిర్మాణం ... తాలూకా ... ఈ ... మీదుగా ... చేయగలరని మంత్రి శ్రీ పి. వి. సుబ్బారెడ్డిని కోరుతూ మరొక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ప్రస్తుతం ఈ తాలూకాలో సిసిలేటు ఆ... సందేపల్లి, ... తుమ్మలవాడు ... చంద్రవళ్లివారు ... ప్రభుత్వ ... వారన్నారు.

శ్రీ గోరా శ్రీశైలంతు రాక

శ్రీశైలం ఆగస్టు 11— గోరా ఆగస్టు 3 న విజయంశం శ్రీశైలం ప్రాజెక్టుకు సతీసమేతంగా విచ్చేశారు. 4వ ఉదయం ప్రాజెక్టు స్థలాన్ని చూశారు. అక్కడ జరుగుతున్న పనులను శ్రద్ధగా పరిశీలించారు. సాయంత్రం 6 గంటలకు ప్రాజెక్టు ఉద్యోగుల సభలో "నవతరంలో ఎలాపెంచుకోవాలి?" అనే విషయంపై స్పష్టంగా ఉపన్యసించారు.

నూతనవులలో ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం పెంపొందించుటకు నాస్తిక విధానమే తగినదన్నారు. గాంధీ వినబా అస్తికత్వాలు, సవిశ్వాసులు ... వీటియాచరించి వారు చెప్పారు. ... ఎంత ... నాస్తికులుగా పరిగణించబడి ... ఏర్పరచబడ్డారని చెప్పారు.

నూతనముగా మత్తుంగా లెంగు ... సాక్ష్యం ... తోంది, ఒకటి ... పెద్దలు, ... ప్రజలు ... గమనించవలెనని చెప్పారు. ... ఉన్న నిత్య వ్యక్తులను ... కాని ... అనావశ్యకమైన ... ఇది ఎంతమాత్రము ... చెప్పారు. సమావేశంలో ... ఆవశ్యమై ... పూర్తిగా ... కులం, మతం, ... కాకుండా ... కావాలని అన్నారు.

కైవార్మి, ముతాల్మీ, ప్రభుత్వాన్ని ... నష్టపరచుకుంటుంటున్నారుని, మనం ఏర్పడే ... వారికి ... దాని ... ప్రభుత్వములకు ... కాటం ... అవసరం ... అనుభవాలు ఎన్నో ... ప్రసంగించారు. ...

ఆగస్టు 5 శ్రీశైలం ... దేవాలయ ... మదపాలను ... వెళ్లారు.

మద్యనిషేధ చట్టంక్రింద 5 మాసాల కఠినశిక్ష

ప్రొద్దుటూరు, ఆగస్టు 11—స్థానిక జడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ వి. కృష్ణమూర్తి, ... అనుబంధ సుబ్బారాయుడికి మద్య నిషేధ చట్టం క్రింద 5 మాసముల కఠినశిక్ష విధించవలసిందిగా తీర్పు చెప్పారు.

ఈ నెల 2వ తేదిన సుబ్బారాయుడు ఒక బండిలో ... సుమారు 600 బుడ్లు సారాయి తీసుకొని వెళ్లుచుండగా, ... సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ ఎ. వి. ... బండిని పట్టుకొని పట్టుబడింది ... (మ. వి.)

బెంగాల్‌లో మొత్తం 3 వేల మంది స్వర్ణకారులు అరెస్టు

కలకత్తా, ఆగస్టు 11— స్వర్ణ నియంత్రణ ... ఉద్యమం క్రింద నిన్న ఇక్కడ 600 మందికిపైగా బంగారం పనివారు ... భవన్ ముందు అరెస్టు అయినారు.

మొత్తం 17 రోజుల ప్రదర్శనలో 3 వేల మంది అరెస్టు అయినారు.

లవాంగ్ ప్రభాంగను తటస్థం చేయాలి

లావోస్ ప్రధాని నోవన్నా ప్రతిపాదన

వియంటియన్, ఆగస్టు 11— లావోస్ రాజధాని నగరమైన లువాంగ్ ప్రభాంగ్ "తటస్థ" నగరంగా రూపొందించి, లావోస్ ప్రభుత్వాన్ని "స్వాతంత్ర్యం" ... ప్రధాని నోవన్నాఫూమా ప్రతిపాదించారని ఇక్కడి దౌత్య వర్గాలవారు చెప్పారు.

గత ఏప్రిల్ 1 నుండి ప్రారంభమైన ... తిరుగుబాటు ... పరిస్థితి ... తటస్థ ... శ్రీ సోవన్నా ఫూమా ... సైన్యం నాయకులు ... ప్రధాని సోవన్నా ఫూమా ... సందేశం రూపంలో ఈ ప్రతిపాదన చేశారని దౌత్య వర్గాలవారు వివరించారు.

శ్రీ సోవన్నా ప్రతిపాదన ప్రకారం లువాంగ్ ప్రభాంగ్ నగరంలోని లావోస్ సైనిక దళాలు ఉపసంహరించుకొని ... "తటస్థ" నగరంగా రూపొందించటం జరుగుతుంది.

ఎర్నాకుళంలో అఖిల కేరళ హిందీ సదస్సు

ఎర్నాకుళం, ఆగస్టు 11—దక్షిణ భారత హిందీ ప్రచార సభ కేరళ శాఖ ఆధ్వర్యాన సెప్టెంబరు 7, 8 తేదీలలో ఎర్నాకుళంలో అఖిల కేరళ హిందీ సదస్సు జరుగుతున్నది. ...

నేపాల్ రాజు భారతదేశ ప్రయాణం

ఖాట్మండు, ఆగస్టు 10—నేపాల్ రాజు మహేంద్ర ఆగస్టు 17 న భారతదేశానికి వెళ్తారు. భారత దేశంలో వారం రోజులు ఉంటారు. ... కాశీ దేవాలయ ... పర్యటన ... ఒక భాగం.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

భవాని జంబుకాలాలు, గద్వాలాయి యిచ్చట ... పంపబడును. R. CHIDHAIA PANDARAM SONS, BHAVANI, P.O. (VIA) ERODE, S.I.

ప్రైవేట్ స్టేట్ బి. ఎ., బి. ఇడి. ... ఆగస్టు 17 వ తేదిలోగా ... దరఖాస్తులు ... గుంటూరు జిల్లాకు ...

టెండర్లు

తెనాలి మునిసిపాలిటీ

తెనాలి మునిసిపాలిటీవారిచే ... (... వారి వీధి)లో ... 31—3—1964 వరకు ... టెండర్లు శ్రీ కమీషనరుగారిచే 17—8—63 సాయంత్రము 3—0 గం. వరకు మునిసిపల్ ఆఫీసులో ... సాయంత్రము గం. 4—0 లకు ...

గుంటూరు జిల్లా, ... 7—5—63 నం తెనాలి ... నోటిఫికేషను ... ధరావత్తు — రు. 150—00 లు చెల్లించి, టెండరు దాఖలు చేయవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పని వేళల యందు ...

(సం) యస్. యం. మూర్తుజా,

కమీషనరు.

సామర్లకోట మునిసిపాలిటీ

ది 16—8—1963 వ తేది సాయంకాలము 5 గం.ల వరకూ సామర్లకోట మున్సిపల్ కమీషనర్‌గారిచే ఈ క్రింది వుదహరించిన సామానులు సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పని వేళలందు తెలుసుకొనవచ్చును.

1. 3 అడుగుల పొడుగు ఆర్. సి. సి. పైపులు, 6 అడుగుల పొడుగుగల 15 నెంబర్లు, 3 అడుగుల పొడుగుగల 3 నెంబర్లు, డిపాజిట్టు రు. 75—

డిపాజిట్టు లేని పరికరములు:

2. హెడ్ లాంపులు (సింగిల్ అండ్ డబుల్)—2
3. స్ప్రింగ్ (సింగిల్ అండ్ డబుల్)—2
4. ... (సింగిల్ అండ్ డబుల్)—2
5. ... కండెన్సర్ సెట్—2

డిపాజిట్టు రు. 50—

కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు,

కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు.

శ్రీ మహారాజా ఆఫ్ నారాయణ ... ఆఫ్ ... అండ్ ... విజయనగరం ... వారి ... తాలూకా ... గ్రామంలో ... సుమారు ఎ. 60—00 ల విస్తీర్ణంగల ... వరి ... సంవత్సరముల ... టెండర్ల ద్వారా యివ్వబడును గాన, టెండర్లు పంపదలచినవారు సీల్డుకవరుపై టెండరు ... రు. 200 లు ... డిపాజిట్టుగా ... చెల్లించి ... ముందు 31—8—1963 వ తేదికి పంపవలెను. తదితర వివరములను ... ఆఫీసు నుండి తెలుసుకొనవలెను.

EDUCATIONAL

ఆంధ్ర మెట్రిక్.... పార్టుపరీక్షలకు ... క్రొత్త సిలబస్ ప్రకారం భారత దేశ చరిత్ర (ఇంగ్లీషు మీడియం) వెల ... రు.2-50. ప్రతులు ... పబ్లిషర్సు, 158, ... మద్రాసు—... ఏజంట్లకు మంచి కమీషను.

మెషినరీ

'... —1, ... ఎస్. 01 ... అటోమేటిక్ ... ఇండియాలో తయారు చేయబడిన మోటారు మరియు ... తో పూర్తి ... వెల రు. 900/— సంప్రదించండి: ... ఇంజనీరింగ్ కో, 334/1 ... మద్రాసు—1.

ప్రకటన

కృష్ణాజిల్లా, దివితాలూకా పెద్దకళ్ళేపల్లి గ్రామ కాపురస్తులు నా భర్తగారైన ఏలేశ్వరపు వెంకట రామావధానులుగారు చనిపోయినందున వారి తాలూకు స్థిర, చరాస్తులన్నింటియందు నాకు హక్కులు వుండగా ... వారి దత్తత కుమారుడు వెంకట శివానందేశ్వర శర్మ తాను ఏక్తైక వారసుడనని అన్యాక్రాంతములు చేయుటకు ప్రయత్నము చేయుచున్నట్లు తెలియుచున్నందున, ఎవ్వరునూ మోసపోవద్దని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఏలేశ్వరపు రాజేశ్వరి (అనే) రాజ్యలక్ష్మి,

విజయవాడ—2.

టెండరు నోటీసు

వాల్తేరులోని ఆంధ్రయూనివర్సిటీ హాస్టలుకు ఈ దిగువ వ్రాసిన సామానులు 1—9—63 నుండి 29—2—64 వరకు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కావలయును. సదరు టెండర్లు 19—8—63 తేది మధ్యాహ్నం 4 గంటలలోగా దాఖలు చేయవలెను. వివరములు హాస్టల్ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

1. వరుగుడు బియ్యం, 2. పాలు, 3. నెయ్యి, 4. బియ్యము, 5. పప్పురాలు, 6. పప్పులు, సిర్పి, చింతపండు, ... సామానులు ..., 7. మాంసము, కోడి, చేపలు, కోడిగుడ్లు, 8. ... కూరగాయలు, 9. ఇంగ్లీషు కూరగాయలు, 10. ..., 11. పండ్లు.

వార్డన్.



శుక్రవారంనాడు ఢిల్లీ ఏ. ఐ. సి. సి. సమావేశానికి శ్రీ కామరాజనాడార్, జ్ఞానీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్‌తో కలిసి వస్తున్నారు

బంజర్ల పంపిణీపై ప్రభుత్వ ఉత్తర్వులు

శివాజమీదార్లకు రక్షణ కల్పించాలని శ్రీ నంజప్ప విజ్ఞప్తి

పలమనేరు, ఆగస్టు 12—

రాష్ట్రంలో బంజర్ల పంపిణీ కార్యక్రమాలను గురించి ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వు ఫలితంగా శివాజమీదార్లకు హెచ్చుగా నష్టం వాటిల్ల నున్నదని తెలియజేస్తూ శాసన సభ్యుడు శ్రీ కె. నంజప్ప ఈ క్రింది విధంగా ఒక ప్రకటన చేశారు.

బంజరు భూముల పంపకములో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నూతన విధానం ఆచరణలో పెట్టుటకు పూర్వము ఆలోచించవలసిన ప్రముఖ సమస్యలు కొన్ని వున్నవి. ప్రస్తుతం కేటాయించుటకు వీలైన భూములు మొత్తం పైనికుంకు యివ్వవలయునన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు ఉచితమే. కాని యీ విషయములో రాజకీయ బాధితులకు మాత్రం మినహాయింపు యిస్తామని చెపుతూ అనేక సంవత్సరాలుగా అష్టకష్టములకు లోబడి స్వాధీనానుభవములో పెట్టుకొని సాగు చేస్తున్న నిరుపేదలైన శివాజీమీ రైతులను మినహాయించక పోవడం విచారకరమైన విషయం. కనీసము గత ఐదు సంవత్సరాలుగా బంజరు భూములను అనుభవిస్తూ, సర్కారు శిస్తు వగైరా సక్రమంగా చెల్లిస్తూ గవర్నమెంటు లెక్కలకెక్కిన పేద రైతులకు వారి అనుభవలో వున్న విస్తీర్ణములను ప్రభుత్వం వారి నిర్ణీత లెక్కమేరకు అనగా 2½ ఎకరముల తరినాని, లేక 5 ఎకరముల కుష్కీ భూమిగాని లేనిసన్నకారు రైతులకు కూడా బంజరు భూములు మంజూరు చేసేలాగు ప్రభుత్వ ఉత్తర్వును సవరణ చేయవలయునని కోరుచున్నాను. లేనియెడల చాల మంది అర్హతగల పేదరైతులు భరించరాని కష్టములకు గురికాక తప్పదు.

ఈ విషయంలో ప్రభుత్వం తప్పనిసరిగా పునరాలోచన చేసి పేదలైన శివాజమీదార్లకు న్యాయము కలుగచేస్తారని ఆశిస్తున్నాను.

తమిజుద్దీన్ ఖాన్ అనారోగ్యం

ఢక్కా, ఆగస్టు 12—నిన్న రావల్పిండిను విమానంలో ఇక్కడి సైనిక ఆసుపత్రికి తీసుకొనివచ్చిన పాకిస్థాన్ జాతీయ శాసన సభ అధ్యక్షుడు మౌల్వి తమిజుద్దీన్ ఖాన్ ఆరోగ్యం నిన్న కొంచెం మెరుగయిందని తెలిసింది.

పాండురోగం, శ్వాసకోశ వ్యాధి తీవ్రరూపం దాల్చటంవల్ల వీరిని నిన్న విమానంలో ఇక్కడకు తీసుకొనిరావడం జరిగింది.



రేడియో ఒప్పందంపై ప్రభుత్వ ఆంతరంగిక విషయాలు

ప్రధానిచే ప్రతిపక్షాలకు వెల్లడి!

ఢిల్లీ, ఆగస్టు 12—

'వాయిస్ ఆఫ్ అమెరికా' ఒప్పందంపై ప్రభుత్వ ఆంతరంగిక విషయాలను ప్రధాని శ్రీ నెహ్రూ, ప్రతిపక్షాల నాయకులను నమ్మి నిన్న ఇక్కడ వెల్లడిచేశారు. ఈ ఒప్పందాన్ని గురించిన పూర్తి వివరాలను సమాచారశాఖ తనకు కానీ విదేశాంగశాఖ కార్యదర్శికి [illegible] తెలియజేయలేదని శ్రీ [illegible] ప్రకటించారు.

"ఈ ఒడంబడిక జరుగవలసిన పద్ధతిలో జరగలేదు. సమాచారశాఖ ఉన్నతోద్యోగులు ఆ మంత్రితోమాత్రం చెప్పి ఈ ఒప్పందాన్ని గురించిన సంప్రదింపులు జరిపారు. మంత్రిమండలికి తెలియపేసి ఆమోదం పుచ్చుకోలేదు. మాయీలు ప్రకారం కార్యదర్శుల సంఘం చర్చించలేదు. ఈ విషయాన్ని నాకు ముక్కముక్కలుగా కొంతవరకుమాత్రం తెలియజేశారు. ఈ ఒప్పందం వల్ల మన తటస్థ విధానానికి భంగంరాకుండా సవరణలు చేయడానికై సంప్రదింపులు జరుగుతున్నాయి" అని శ్రీ నెహ్రూ వివరించారు.

మంత్రిమండలితో చెప్పకుండా ప్రభుత్వ శాఖలు స్వంతంగా ఇటువంటి పనులు చేసిన సంఘటనలు ఇంకా ఎన్ని ఉన్నాయని స్వతంత్ర పార్టీ నాయకుడు ఆచార్య రంగా ప్రశ్నించగా ప్రధాని జవాబివ్వలేదు.

రూజ్వెల్టు వస్తువులకు గిరాకీ లేదు

వేలంపాటులో 300 డాలర్లు గిట్టుబాటకాని సందర్భం

హైడ్‌పార్కు, న్యూయార్కు, ఆగస్టు 12—అమెరికా మాజీ అధ్యక్షుడు కీ. శే. ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్టుకూ, వారి సతీమణి ఎలీనారూ చెందిన వస్తువులను మొన్న ఇక్కడ వేలం వేయగా 300 డాలర్లకు ఎక్కువైన ధన మాత్రమే గిట్టుబాటయింది.

ప్రఖ్యాతమైన "ఎఫ్. డి. ఆర్." పొడి అక్షరాలతో కూడిన రెండు చెక్క పెట్టెలను వేలం వేయగా రెండు డాలర్ల చిల్లర మాత్రమే లభించింది. ఇంకొక పెట్టె మూడు డాలర్లకు అమ్ముడుపోయింది.

ఈ వేలం ఫలితాలు చాలా తక్కువగా ఉంటాయనటం చాలా నిరుకు కలిగించాయని వేలం వేసిన వ్యక్తి చెప్పాడు. అటు పిమ్మట నిగిలిన వస్తువులకు సమంజసమైన ధరను నిర్ణయించడానికై అక్కడ చేతిఉండిన మనుషులు పిల్లి అరుపు తోనూ, టాట్ టాట్‌తోనూ నిరసించారు.

వేలంపాట సరిగా ఎక్కనందున కారణంగా ఈ వేలంలోనుండి రూజ్వెల్టుకు చెందిన కొన్ని విలువైన వస్తువులను ఉపసంహరించుకొనడం జరిగింది.

బర్మా ప్రతిపక్షం నూతన అధ్యక్షుడుగా మాంగ్‌గేల్

రంగూన్, ఆగస్టు 11— బర్మాలో నియంతృత్వ వ్యతిరేక ప్రజా స్వాతంత్ర్య పక్షానికిచెందిన కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై శ్రీ బాథిన్‌మాంగ్‌గేలును నూతన అధ్యక్షుడుగా ఎన్నుకొని, ప్రజాస్వామ్య విధానాలలో తమ పార్టీ కార్యక్రమాన్ని కొనసాగించాలని నిశ్చయించింది.

మొన్న ఈ పార్టీకి చెందిన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులతో సహా మొత్తం 11 మంది నాయకులను ప్రభుత్వం అరెస్టు చేసింది.

ప్రథమ చికిత్స శిక్షణ కేంద్రం

తిరుపతి, ఆగస్టు 12—తిరుపతి ప్రాథమిక ఉపాధ్యాయ యూనియన్ ఆధ్వర్యమున గత శనివారంనాడు 'ప్రథమచికిత్స' శిక్షణ తరగతులకు ప్రారంభోత్సవం చేయబడెను. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సి. ఎన్. గురువారెడ్డిగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ చంద్రహాసిగారు స్వాగతం తెల్పిరి. డాక్టర్ ఎన్. వి. రామకృష్ణన్ ఉపన్యసించిరి. (మ. వి)

తిరుపతి, ఆగస్టు 12—తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవం సెప్టెంబరు 21వ తేదీ నుండి 29వ తేదీవరకు జరుపబడును. 25వ తేదీ గరుడోత్సవం. 28 వతేదీ రథోత్సవం. దేవస్థానమువారు వచ్చు యాత్రికుల సౌకర్యార్థము తగు ఏర్పాట్లు చేయుచున్నారు.

తూ. జర్మనీ సరిహద్దు సైనికుల కష్టాలు

350 మంది పశ్చిమ బెర్లిన్‌కు పరారు

బెర్లిన్, ఆగస్టు 11— తూర్పు పశ్చిమ బెర్లిన్‌లను విడదీస్తూ గోడ నిర్మించినప్పటినుండి ఇంతవరకూ 350 మందికి పైగా తూర్పు జర్మనీ సరిహద్దు గస్తీ సైనికులు పశ్చిమ బెర్లిన్‌లోనికి పారిపోయి వచ్చారని పశ్చిమ బెర్లిన్ సమాచారశాఖ ఉద్యోగి నిన్న ఇక్కడ వెల్లడించారు.

తూర్పు బెర్లిన్‌లోని పౌరులు తమపట్ల అనాగ రవృష్టిని ప్రసరిస్తూ ఉండినారని, అందువల్ల అక్కడ తమకు ఏదో విధోరంగా ఉన్నట్లుగా ఉండిందని యువకులైన ఈ సరిహద్దు గస్తీ సైనికులు చెప్పారని కూడా ఆ ఉద్యోగి వెల్లడించారు.

విదేశాంగ మంత్రుల సమావేశం

డాకర్, ఆగస్టు 12—సమితిలోని ఆఫ్రికా దేశాల బృందం అభివృద్ధిని గురించి చర్చించే నిమిత్తం ఆఫ్రికా సమైక్యతా సంస్థలోని 32 సభ్యదేశాల విదేశాంగ మంత్రులూ 1964 జనవరిలో నైజీరియా రాజధాని నగరమైన లాగోస్‌లో సమావేశంకావాలని సమైక్యతాసంస్థకు చెందిన మంత్రివర్గ మండలి సమావేశంలో నిర్ణయించడం జరిగింది.

ఆర్థిక ఆహార విధానాల ప్రతిఘటనోద్యమం

కేంద్రమంత్రులను తొలగించడానికి కార్మికులు ఆందోళన జరపాలని శ్రీ డాంగే విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 12—

కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక ఆహార విధానాలను ప్రతిఘటించడానికీ, ఆ శాఖల మంత్రులను తొలగించడానికీ ఆందోళన సాగించవలసిందని అఖిల భారత కార్మిక మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఏ. డాంగే నిన్న ఢిల్లీ కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీకి చెందిన వంద కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ వారు పై విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ధరల పెరుగుదలను, పన్నులను, నిర్బంధపొదుపు పథకాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని కార్మికులు భారీ ఉద్యమం ప్రారంభించాలని సభ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. బ్యాంకులను, పెట్రోలు కంపెనీలను, విదేశ వాణిజ్యాన్ని జాతీయం చేయాలని కూడా ఆందోళన చేయాలని తీర్మానం పేర్కొన్నది.

శ్రీ డాంగే పైనాయుద్ధ కాంక్షను ఖండిస్తూ భారతదేశంలోని అభివృద్ధి నిరోధకులు అమెరికా సామ్రాజ్యవాదులతో చేతులు కలుపుతూ తమ స్వార్థప్రయోజనాలకోసం నేటి పరిస్థితిని వుపయోగించుకుంటున్నారని అన్నారు. ఈ 'అభివృద్ధి నిరోధకులు' ప్రభుత్వంలోని అగ్రస్థానాలలో తమ ఉనికిని పటిష్ఠం చేసుకుంటున్నారనీ, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ పలుకుబడిని వుపయోగించుకుంటున్నారనీ, వీరి వత్తిడులకు ప్రభుత్వం క్రమంగా లొంగిపోతున్నదనీ శ్రీ డాంగే అన్నారు. ఈ అభివృద్ధి నిరోధక తత్వాన్ని అంతంచేసే కర్తవ్యం కార్మిక వర్గానిదేనని కూడా వా రన్నారు.

ఢిల్లీలో వివిధ రాష్ట్రాల భవనాలు

ఆయా రాష్ట్రాల శిల్పం కన్పించాలని శ్రీ శాస్త్రి సూచన

ఢిల్లీ, ఆగస్టు 11—ఇక్కడి మైసూరు భవనానికి దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న శంకుస్థాపన చేస్తూ, భవనం నమూనాను అత్యాధునికంగా తయారు చేసినప్పటికీ అసలు భవన స్వరూపంలో మైసూరు శిల్ప, మైసూరు సంస్కృతి ప్రతిబింబించేట్లు నిర్మిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

ఢిల్లీలో నిర్మించే వివిధ రాష్ట్రాల భవనాలలో ఆయా రాష్ట్రాల ప్రత్యేక శిల్పాలు విశేషంగా కనపించాలని దేశీయాంగమంత్రి సూచించారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రభృతులనేకులు హాజరయినారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప అధ్యక్షత వహించారు.

మైసూరు భవనాన్ని 1.21 ఎకరాల స్థలంలో నిర్మిస్తారు. నాలుగు అంతస్తులు ఉంటాయి. నిర్మాణ వ్యయం 638 వేలు అవుతుందని అంచనా.

శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ భవన నిర్మాణంలో మైసూరు శిల్పం ఉంటుందని హామీ ఇచ్చారు. శ్రీ శాస్త్రి త్యాగనిరతి (మంత్రి పదవికి పరిత్యజించడానికి సమ్మతి)ని ప్రశంసించారు.

వివిధ విషయాలలో కేంద్ర ప్రభుత్వం మైసూరు ప్రభుత్వానికి దోహదం చేస్తున్నదని మైసూరు మంత్రి శ్రీ వి. పాటిల్ కృతజ్ఞత తెలిపారు.

స్కోప్లేలో మళ్లీ భూకంపం

బెల్‌గ్రేడ్, ఆగస్టు 12—గత జులై 26 న వచ్చిన భూకంపం ఫలితంగా పగుళ్ళు వారి, సగం విరిగిపడి ఉండిన ఇళ్ళ గోడలూ, భవనాల గోడలూ మొన్న మళ్ళీ తయిదు డిగ్రీల ప్రమాణంలో సంభవించిన భూకంపంవల్ల పూర్తిగా కూలిపోయాయని తెలిసింది.



Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802041

సంపుటి : 28 సంచిక : 222 విజయవాడ 13-8-1963 మంగళవారం 6 పేజీలు 8 న.పై.

★ ★ Regd. No. A-4

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

ANDHRA PRADESH NEWSPAPER STALL Abid Road, Hyderabad-A.P.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	రూ. న.పై.	పోస్టుద్వారా రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

చైనాలో లైసెన్సు పొందిన హంతకులు'

హాస్టన్, ఆగస్టు 12:— కొందరు చైనీస్ సాంకేతిక శిక్షణ నిపుణులు కొందరు కలకత్తాలో అప్పుడు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్న డాక్టర్ బి. సి. రాయ్‌ని కలుసుకున్నారు. "ప్రపంచంలో ఏదేశంలోనూ లేనంతమంది డాక్టర్లు మా చైనాలో ఉన్నారు"—అని ఆయనతో డంబాలు పలికారు వారు. డాక్టర్ రాయ్ విస్తుపోయి "మీ దేశంలో వైద్యశాస్త్రం ఎంతకాలం చదువు కుంటారు?"—అని ప్రశ్నించగా "ఒక ఏడాది మాత్రమే!" — అన్నారు. "అయితే మీరు తయారుచేస్తున్నది డాక్టర్లను కాదు, లైసెన్సు పొందిన హంతకులను" అని వారి ముఖాన్నే చెప్పేశారు డాక్టర్ రాయ్.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలు నిరవధికంగా వాయిదా

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ నిర్ణయం చేసినట్టు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

—: x :—

శ్రీ బన్సీలాల్ చర్యద్వారా రద్దు అయిన సభ్యత్వాల పునరుద్ధరణ జరగగలదని వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 12:—

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంస్థ ఎన్నికలు నిరవధికంగా వాయిదా పడినవి" అని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ ఉదయం ఢిల్లీనుంచి తిరిగి వచ్చారు.

ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాల పర్యవేక్షణకై వర్కింగ్ కమిటీచే నియమించబడిన శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి పైనిర్ణయాన్ని తీసుకున్నారని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

సంస్థ ఎన్నికలలోని తాజాపరిణామాలు, ప్రధానంగా లక్షలాది సభ్యత్వం రద్దుదృష్ట్యా, ఈనాటి వాతావరణంలో ఎన్నికలు జరగడం అసంభవమనే విషయం విస్పష్టమేనని శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికాప్రతినిధులకు తెలియజేశారు.

శ్రీ బన్సీలాల్ చర్యద్వారా రద్దయిన సభ్యత్వాలు, వాటంతటవే పునరుద్ధరించబడగలవన్నారు.

సంస్థ ఎన్నికల వాయిదా వదంతి విషయమై ప్రశ్నించగా, "నేనూ అలానే విన్నాను" అని ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీనుంచి ఆయనతిరిగివచ్చారు.

శ్రీ బన్సీలాల్ లక్షలాది సభ్యత్వాన్ని రద్దు చేయడంపట్ల ముఖ్యమంత్రి ఆశ్చర్యాన్ని వ్యక్త పరిచారు. ప్రదేశ్ వడపోతసంఘమే బాగా వ్యవహరించిందని, ఏవర్గానికి చెందిన సభ్యత్వాన్ని వారురద్దుచేయలేదని అన్నారు. వర్గాలతో ప్రమేయంలేకుండా, సభ్యత్వాలన్నీ ఆమోదించబడడం మంచిదని తానుభావిస్తున్నానన్నారు.

అర్థరహితమైన కారణాలతో కొన్నిలక్షల సభ్యత్వాన్ని శ్రీ బన్సీలాల్ రద్దుచేసినప్పుడు, కాంగ్రెసు పనిచేయడం ఎలా అనిప్రశ్నించారు.

సభ్యత్వాల అప్పీళ్లను విచారించడానికి శ్రీ బన్సీలాల్‌ను పంపడంపై శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆశ్చర్యాన్ని వ్యక్తపర్చారని శ్రీ సంజీవరెడ్డి వెల్లడిచేశారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల నిర్వహణకు వచ్చిన రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాధవ్ షోలాపూర్‌లో మధ్యప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలలో ఓడిపోవడం జరిగిందని ప్రస్తావనవశాత్తు శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శ్రీ జాధవ్ "ప్రతికూలపక్షం"వైపు మొగ్గుచూపడం సహజమేనని ఆయన పేర్కొన్నారు. (నవ్వు)

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి తెలవకుండానే హైదరాబాద్‌కు శ్రీ బన్సీలాల్ వచ్చి ఉండవచ్చునని ఆర్థికమంత్రి వూహిస్తున్నానన్నారని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

కొత్త పి. సి. సి. ఎన్నికయే వరకు ప్రస్తుత పి. సి. సి. యే కొనసాగగలదని ఆర్థికమంత్రి చెప్పారు.

సంస్థ ఎన్నికలలో ఈ సంఘటన అపూర్వమైనదిగా భావిస్తున్నారు. డి. ఆర్. ఓ. ల నియామకం విషయంలో అధికారపక్షం అసంతృప్తి చెంది ఉన్నది. పి. ఆర్. ఓ. ల నియామకం మరింత ఆందోళనకు కారణమైనది.

డి. ఆర్. ఓ. లు బహిరంగంగా పత్రికలలో వివాదానికి దిగడంతో సమస్యను మరింత క్లిష్టతరం చేయడం జరిగింది.

"ఇతర ప్రాంతాలనుంచి సంస్థ ఎన్నికల నిర్వహణకై వచ్చిన డి. ఆర్. ఓ. లు వారికి తోచినట్లుగా శ్రీ లాల్‌బహదూర్ పేరును ప్రస్తావిస్తూ రావడం అనుచితమైనచర్య" అని ప్రదేశ్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెసువాది ఒకరన్నారు.

ఎన్నికల వాయిదాపట్ల అధికారపక్షం ఎంతగానో హర్షాన్ని వెలిబుస్తున్నది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి అధికార నివాసం మంత్రులతో, ప్రముఖకాంగ్రెసువాదులతో శాసనసభ్యులతో కిటకిట లాడుతున్నది.

చిత్రజగత్తు!

"హలో బ్రదర్, కొత్తఫ్యాషనా...?"
"కాదుగురూ, కొత్త సినిమా చూసొస్తున్నా!"

ఇంఫాల్ రేడియో కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో ఏర్పాటుచేసే ఆకాశవాణి కేంద్రం స్వాతంత్ర్యదినోత్సవం నాటినుంచి ప్రారంభంకాగలదు.

ఆంధ్ర కాంగ్రెస్ వర్గాల మధ్య సమైక్యసాధనకు శ్రీ చవన్ నియామకం

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం చర్య

న్యూఢిల్లీ, ఆగస్టు 12:—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లోని పరస్పర వ్యతిరేకకూటములమధ్య సామరస్యాన్ని సాధించేనిమిత్తం కాంగ్రెస్ అధిష్ఠానవర్గం రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్‌ను నియమించింది.

పార్టీ ఎన్నికల విషయమై ఎట్టి అంవాతరాలు, వైమనస్యాలు ఏర్పడకుండా చూచేనిమిత్తం కూడా శ్రీ చవన్‌ను నియమించారు.

ఏ. ఐ. సి. సి. చరిత్రాత్మక తీర్మానం దృష్ట్యా ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌సంస్థ ఎన్నికలు వాయిదాపడిన సంగతి పాఠకులకు తెలుసు. నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం ఆగస్టు 16 వ తేదీని ప్రారంభం కావలసింది.

డి. సి. సి. లకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి తంతి

హైదరాబాద్, ఆగస్టు 12:—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంస్థ ఎన్నికలు నిరవధికంగా వాయిదా పడినవని అన్ని జిల్లా కాంగ్రెసు సంఘాలకు, ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు, డి. ఆర్. ఓ లకు నేడు తంతిద్వారా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు తెలియపర్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఆర్గనైజర్ శ్రీ శీలం సిద్దారెడ్డి ఎన్నికల కార్యక్రమం ప్రకారంఎన్నికలు ఇక జరగదన్నారు. తిరిగి ఎన్నికలు ఎప్పుడు జరగాలో శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నిర్ణయించేవరకు, ఎన్నికల కార్యక్రమం ఏమీ అమలు జరుగదన్నారు.

ఢిల్లీకి హుటాహుటిని రాజాజీ పయనం

మద్రాసు, ఆగస్టు 12:— స్వతంత్రపార్టీ నాయకులు శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారిగారు నేడు ఇక్కడనుంచి విమానంలో ఢిల్లీ వెళ్లారు.

మీనంబాకం విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ 'పార్లమెంటులో మా పార్టీ వహించవలసిన పాత్ర సంగతి ఆలోచించి వారికి సహాయపడే నిమిత్తం ఢిల్లీ వెడుతున్నాను. కాంగ్రెస్ మంత్రులను 'యజ్ఞం' చేస్తున్నట్లు విపరీతంగా ప్రచారితమవుతున్న సంఘటనల తాలూకు వాతావరణం కూడా పరిశీలించవలసిఉంది' అని రాజాజీ వివరించారు.

తూర్పుపాకిస్తాన్‌లో స్టీమర్‌లాంచి ప్రమాదం

50 మంది మునిగిపోయినటు వార్త

డాకా, ఆగస్టు 12:— తుపానువాతనంక్రాంతి సెరాజ్ గంజ్ వద్ద జమునానదిలో స్టీమర్‌లాంచి మునిగిపోయినందున ఇంతవరకు 50 మంది ప్రయాణికులు మునిగిపోయినట్లు తెలిసింది. ఈ స్టీమర్ లాంచిలో 150 మంది ప్రయాణికులు వున్నారని తెలుస్తున్నది.

కాని ఇంతవరకు అనధికార వార్తలుమాత్రమే అందాయి. ఇది ఎంతవరకు నిజమో తెలుసుకొనడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. విపరీత వర్షాలవల్ల, డాకా పరిసర ప్రాంతాలు జలమయం కావడం జరిగింది.



గత శనివారంనాడు ఢిల్లీలోని రాయబారులపేటలో మైసూరు హౌస్‌కు శంకుస్థాపన జరిపినపిదప, కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఆ భవనం నమూనాను ఆసక్తితో తిలకిస్తున్నదృశ్యం. శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ సంజీవరెడ్డిగార్లను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

ఏ. ఐ. సి. సి. నిర్ణయానికి ముందే ప్రధానికి రాజీనామా సమర్పణ

—: x :—

ఢిల్లీనుంచి తిరిగిరాగానే ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 12:—

ముఖ్యమంత్రి పదవికి తన రాజీనామా పత్రాన్ని ప్రధాని నెహ్రూకు సమర్పించానని, దానిపై ఎట్టి నిర్ణయం గైకొనేదీ ఆ బాధ్యత ఆయనకే వదిలిపెట్టబడిందని, ఆగస్టు 20 వ తేదీనగాని, లేక అంతకు ముందుగాని ప్రధాని నిర్ణయం వెల్లడికాగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ఇక్కడ ప్రకటించారు.

శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీనుంచి నేడే ఇక్కడికి తిరిగి వచ్చారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గాంధి మహాత్ముడు క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించిన చరిత్రాత్మకమైన దినం ఆగస్టు 9 వ తేదీని రాత్రి 7—30 గంటలకు రాజీనామా పత్రంపై సంతకం చేశానని, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి తప్పించి ఆ సమయంలో తనవద్ద మరెవరూ లేరని ముఖ్యమంత్రి అన్నారు.

దేశానికి మార్గదర్శకత్వం వహించవలసిన బాధ్యత కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులకు అప్పగించబడిందని, కొంతకాలం క్రిందట ఢిల్లీలో అంకురార్పణజరిగి, ఇటీవలతిరిగి హైదరాబాద్‌లో చర్చించబడిన కామరాజ్ పథకానికి ఢిల్లీలో ఇప్పుడు తుదిరూపం ఇవ్వబడిందని ముఖ్యమంత్రి చెప్పారు.

తాను, కామరాజ్‌నాడార్ ఉభయులం రాజీనామా ఇవ్వడానికి ముందరే నిశ్చయించుకున్నాను, ప్రధాని నెహ్రూ ఇటీవల హైదరాబాదుకు వచ్చినప్పుడు ఆ విషయాన్ని ఆయనకు తెలియజేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. అయితే ఈవిషయం రహస్యంగా ఉంచబడిందని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌ను పటిష్ఠతరం చేయడం అత్యంత ప్రధానమైన విషయం. ఢిల్లీలో జరిగిన నిర్ణయం ఫలితంగా సీనియర్‌కాంగ్రెస్ నాయకులు కొందరు పదవులను పరిత్యజించి పార్టీ సేవకై తమ పూర్తి కాలాన్ని వినియోగించ వలసి ఉంటుందని ఆయన అన్నారు.

"నిజం చెప్పవలసివస్తే ముఖ్యమంత్రులుకుగాని, సీనియర్ కాంగ్రెస్ మంత్రులకు గాని పార్టీ సేవకై తగినంత కాలాన్ని వినియోగించడానికి అవకాశం చిక్కడంలేదు. ఫైళ్లమీద సంతకాలు పెయ్యడం, లేదా రోజువారీ ఆఫీసు 'రొటీన్' చూసుకోవడంతో కాలం గడిచిపోతూ ఉంది. పార్టీపని అనేది 'పార్ట్‌టైమ్' పనిగా మారిపోయింది. నిజంగా ఇది ఎంతైనా శోచనీయమైన విషయం" అని అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

ప్రధాని నెహ్రూ ఢిల్లీలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను సమిష్టిగా కలిసికొన్నారని, వారిలో కొందర్ని విడివిడిగా కలిసికొన్నారని ముఖ్యమంత్రి చెప్పారు. విడివిడిగా కలిసికొన్న వారిలో తానుకూడా ఒకడినని, కామరాజ్ పథకంపై శ్రీ నెహ్రూ తమతో చర్చలు జరిపారని ముఖ్యమంత్రి వివరించారు.

కాంగ్రెస్ సంస్థ ప్రధానఘట్టంలో కామరాజ్ పథకం అత్యంత ప్రధానమైన ఒక ఘట్టాన్ని సూచిస్తున్నది. తాను కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేసిన రోజులలో పదేళ్లు పదవిలో ఉన్న కాంగ్రెస్ వాదులు రాజీనామా ఇవ్వాలని సూచించానని, శ్రీ కామరాజ్‌పథకం దానికి ఒక 'ముందడుగు' అని ముఖ్యమంత్రి అన్నారు.

కేంద్ర మంత్రులలోగాని, రాష్ట్ర మంత్రులలోగాని ప్రధాని చేతుల్లో ప్రస్తుతం 30 లేక 40 రాజీనామాలు ఉన్నాయి. అంతే శ్రీ నెహ్రూ వాటిని అన్నిటినీ ఆమోదిస్తారనికాదు. పార్టీ సేవకై వారిని ఎక్కడ, ఎప్పుడు వినియోగించుకొనడానికి వీలుపడుతుందనేది ప్రధాని నిర్ణయం.

శ్రీ నెహ్రూకు ఏ. ఐ. సి. సి. పూర్తి అధికారాలు ఇచ్చినమాట నిజమే. అయితే పార్టీ కార్యక్రమంలోకి వివర్ని ఆహ్వానించేది ఒక నిర్ణయానికి రావడానికి ముందు అనేక విషయాలను ఆయన పరిశీలించవలసి ఉంటుంది.

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, ఆగస్టు 12:— రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఈనెల 18న న్యూఢిల్లీ వెడతారు. ఆగస్టు 19 న అక్కడ జరిగే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశాలకు ఆయన హాజరు అవుతారు.

నాగపూర్, ఆగస్టు 12:— అవాంఛనీయమైన షరతులు మినహాయించి 'వాయిస్ ఆఫ్ అమెరికా'తో చేసుకున్న ఒప్పందాన్ని పునఃపరిశీలించవలసిందని కేంద్ర ప్రభుత్వానికి సర్వసేవా సంఘం కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

హైదరాబాదు వద్ద ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటర్ల ఫ్యాక్టరీ

—: x :—

నెలకొల్పే అవకాశం కలదని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాదు ఆగస్టు 12—

హైదరాబాదు సమీపంలో ఆరుకోట్ల రూపాయల పెట్టుబడితో ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటర్ల ఫ్యాక్టరీని స్థాపించే అవకాశం గలదని రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య నేడు ప్రకటించారు. హైదరాబాదు బాలనగర్ వద్ద ఏసియాటిక్ ఆక్సిజన్ ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన సమయంలో జరిగినసభకు అధ్యక్షత వహిస్తూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు.

ఇటీవలనే రష్యన్ సాంకేతిక నిపుణులు ఫలక్‌నామా భవనం సమీపంలోని మైదానం ప్రాంతాన్ని దర్శించారు. ఢిల్లీనుండి అందిన తాజాసమాచారాన్ని బట్టి ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటర్ల ఫ్యాక్టరీవిషయంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యంయివ్వనున్నట్లు తెలిసిందని అన్నారు.

ఆక్సిజన్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తూ ప్రస్తుతం వున్న పరిశ్రమల అభివృద్ధిపై నూతనంగా పరిశ్రమల స్థాపనకు అవకాశం వుండగలదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. పారిశ్రామిక వేత్తలకు న్యాయమైన సదుపాయాలు ప్రభుత్వం సమకూర్చగలదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా అధికోత్పత్తి అవసరమని నొక్కి చెప్తూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకు రావలసిందని పారిశ్రామికవేత్తలను శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు. నూతన పరిశ్రమల స్థాపనతో పాటు కార్మికులకు సదుపాయాలు సమకూర్చాలని, లాభాలలో కార్మికులకు న్యాయంగారావలసిన వాటా ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ కొత్త సాగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆసక్తిని ప్రదర్శిస్తున్నందున, పారిశ్రామిక రంగంలో రాష్ట్రం పురోభివృద్ధిని సాధిస్తున్నదని, భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, మందుల ఫ్యాక్టరీతోపాటు హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ కూడా రాష్ట్రంలో నెలకొనగలదని వెల్లడిచేశారు. నూతన పరిశ్రమలకు అవసరమైన విద్యుచ్ఛక్తి, నీటిసరఫరా విషయంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న చిక్కులను ప్రస్తావించి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

(మిగతా 3 వ పేజీలో)

సంజీవరెడ్డి పదవిని పరిత్యజించడం సంభవమట

—: x :—

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా బ్రహ్మానందరెడ్డిపేరునుఆయనేప్రతిపాదిస్తారట

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 12:—

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడి తన పదవినుంచి వైదొలగనున్నారని నేడిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

"ఆంధ్రలో ఒకప్పుడు ప్రధానమంత్రి పర్యటించిన అనంతరం నన్నుకాంగ్రెసు అధ్యక్షునిగా చేయడం సంభవించింది. తిరిగి శ్రీ నెహ్రూ ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించారు. . . ." అని వాక్యాన్ని పూర్తిచేయకుండానే, పత్రికా ప్రతినిధులతో కలిసి శ్రీ సంజీవరెడ్డి విరగబడి నవ్వారు.

కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీనాయకుడుగా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కాగలరని, వారిపేరును శ్రీ సంజీవరెడ్డి ప్రతిపాదించగలరని తెలుస్తున్నది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి బలకు కాంగ్రెసువాదులు విరివిగా వస్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డి రాజీనామాను ప్రధానమంత్రి అప్పుడే ఆమోదించారని, వారిస్థానంలో ముఖ్యమంత్రి కావలసిన వారిపేరుకూడా శ్రీ రెడ్డి సూచించారని చెప్పబడుతున్నది.

సుస్థిరమైన రాష్ట్రాలన్నిటిలో మద్రాసు ప్రధానమైనదని, ఆతర్వాత ఆంధ్రప్రదేశ్ రాగలదని శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

కేంద్రంలో సంజీవరెడ్డి చేరే అవకాశం

హైదరాబాద్‌లో వదంతి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 12:— ముఖ్యమంత్రిపదవి వదలుకునేముందు రాష్ట్రంలో సుస్థిర పరిపాలన కొనసాగడానికి వీలుగా తగిన ఏర్పాట్లు చేయడానికై శ్రీ సంజీవరెడ్డికి పూర్తి స్వేచ్ఛ యివ్వబడిందని ఇక్కడ ఒక వదంతి వ్యాపించింది.

కేంద్ర మంత్రివర్గంలో చేరేముందు కాంగ్రెస్ సంస్థలో ఆయన పనిచేయగలరని ఈ సందర్భంలో చెబుతున్నారు. శ్రీ సంజీవరెడ్డి భవిష్యత్తుపై వ్యాపించిన వూహాగానాలలో ఇది ఒకటి.

పదవులను పరిత్యజించే ముఖ్యమంత్రుల పేర్లు

20 న నెహ్రూ ప్రకటిస్తారని శ్రీ కామరాజ్ వెల్లడి

మద్రాసు, ఆగస్టు 12:— రాష్ట్ర ముఖ్యమంత్రులనుంచి పార్టీ సేవకు జీవితాలను అంకితం చేయవలసిన వారి పేర్లను, వర్కింగ్ కమిటీ సమావేశం తర్వాత, ఈనెల 20 న ప్రధానమంత్రి నెహ్రూ విడుదల చేస్తారని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజా నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

పార్టీ సేవకై, అలా ముఖ్యమంత్రి పదవులను పరిత్యజించ వలసినవారిస్థానే, ఆ పదవులను స్వీకరించవలసిన వారి పేర్లు కూడా అప్పటికి నిర్ణయించ బడగలవని శ్రీ కామరాజా పేర్కొన్నారు.

ఏ. ఐ. సి. సి. సమావేశానికి హాజరై ఈ ఉదయం ఢిల్లీనుంచి మద్రాసు ముఖ్యమంత్రి ఇక్కడకు తిరిగివచ్చారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్ కూడా ఢిల్లీ నుంచి వచ్చారు. కాంగ్రెసు సంస్థను పటిష్ఠవంతం చేసే కార్యక్రమాన్ని రూపొందించడానికి ఆగస్టు 20 న వర్కింగ్ కమిటీ సమావేశం కాగలదన్నారు.

అగ్రనాయకులు సంస్థ కార్యక్రమాన్ని చేపట్టడంపై రాజాజీ చేసిన ప్రకటనను, శ్రీ శంకర్ ఖండించారు.

శ్రీ నెహ్రూ అనేకమంది ముఖ్యమంత్రుల, కేంద్ర మంత్రుల రాజీనామాలను అంగీకరించనున్నట్లు శ్రీ కామరాజ్ తెలియజేశారు.

ఆగస్టు 20 వ తేదీని ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రు

[మిగతా 3 వ పేజీలో]

ఆంధ్రప్రభ

స్వాతంత్ర్యదినోత్సవ సంచిక

15-8-63 వ తేదీ ఆంధ్రప్రభ స్వాతంత్ర్య దినోత్సవ సంచిక వివిధ వ్యాసములతోను, చిత్రములతోను సర్వాంగ సుందరంగా 16 పేజీలలో వెలువడుతుంది.

ఒక కాపీ 15 నయాపైసలు

పాఠకులు తమకు కావలసిన కాపీలకు మా ఏజంట్లవద్ద ముందుగా రిజర్వు చేసుకొనవలసిందిగా కోరబడుతున్నారు.

మేనేజరు
ఆంధ్రప్రభ, విజయవాడ.



చైనా ఏకాకితనంపట్ల శ్రీ సుందరయ్య ఆవేదన — నెల్లూరు వార్త

ఏజంట్లు కావలెను

మా 1964 కొత్త క్యాలెండర్లకు ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు కావలెను. సాదా ప్రతములు అధికము. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి.
JUPITOR LITHO PRESS,
P.B. 78, SIVAKASI.

పేరు బాగా కారును

ఐరిస్ ఇంకులు

శ్రీనర్సి కెమికల్ లేబరేటరీస్

బెంగుళూరు—12 మద్రాసు—20

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పోర్టు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

కాడరేవు రేవుపద్ద "ఏయిర్ ప్రాజెక్టు కట్టుట—ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్"—కోరిం సీలు తీయు పనులకు టెండరుఫారములు అమ్ము కొనము 5—9—63 తేదీవరకు పొడిగింపబడినది. సీలువేసిన టెండర్లు స్టేటుపోర్టు ఆఫీసరువారి కార్యాలయమునందు, కాకినాడలో —9—63 తేదీ మధ్యాహ్నము 3 గం. వరకు తీసుకొనబడును.

స్టేటుపోర్టు ఆఫీస్, స్టేట్ పోర్టు ఆఫీసరు,
కాకినాడ ఆంధ్రప్రదేశ్.

సి.పి.డబ్ల్యు.డి. నాగపూర్

హైదరాబాద్‌లో సి. టి. ఐ. కి వసతి భవనము (ఇన్‌స్ట్రక్టర్లు) నిర్మించుటానికి నాగపూర్, సి. పి. డబ్ల్యు. డి. నాగపూర్ సెంట్రల్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారిచే ఇండియా ప్రెసిడెంటు తరపున సీల్డు అయిటం రేటు టెండర్లు ఆహ్వానించబడి, అర్హులైన సి. పి. డబ్ల్యుడి కంట్రాక్టర్లనుంచి, పి. డబ్ల్యుడి, రైల్వేలు, ఎమ్. ఇ. యస్. వంటి ప్రభుత్వ శాఖలలో పనిచేసిన వారినుండి 21—8—63 సా. 3 గంటల వరకు కోరబడుచున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 5,56,220 — టెండర్లు ఆదేరోజు సా. 3—30 గంటలకు తెరువబడును. ధరావతు సొమ్ము రు. 13,906—లు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేసి రసీదు చలానును టెండరుతో సంపవలెను. షరతులు, టెండరు ఫారములు నాగపూర్, సి. పి. డబ్ల్యుడి, నాగపూర్ సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారి ఆఫీసునుంచిగాని, హైదరాబాద్, సుల్తాన్‌బజార్, సి.పి.డబ్ల్యు.డి, హైదరాబాద్ సెంట్రల్ సబ్‌డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్‌గారి ఆఫీసునుంచిగాని రు 15 —లు (వాపసు ఇవ్వబడదు) చెల్లించి ఆఫీసు రోజులలో ను 3 గంటలలోపున 19—8—63 వరకు పొందవచ్చును. పైన తెలిపిన ప్రకారము ధరావతు సొమ్ము డిపాజిటు లేకుండ పంపు టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

DA-XI (773)/63

జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

డ్రాఫ్ట్సుమెన్ గ్రేడ్ 1: 6 మందికావలెను జీతం: రు 150—5—175—6—205—ఇబి—7—240 ఇంకా మామూలు ఎలవెన్సులు. క్లాసిఫికేషన్: క్లాస్ 3—నాన్‌గెజిటెడ్ టెక్నికల్. వయస్సు: 25 సంవత్సరములు దాటి యుండకూడదు. షెడ్యూల్డు కులములకు/తెగలకు 5 సంవత్సరములవరకును, తూర్పుపాకిస్తాన్ నుండి వచ్చిన నిర్వాసితులకు వయస్సు 45 సంవత్సరముల వరకును, మాజీ సైనికోద్యోగులకు రూల్సు ప్రకారము సడలింపబడ వచ్చును.

అర్హతలు: (1) మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష ప్యాసై వుండవలెను. (2) గుర్తింపబడిన ఏ ఇన్‌స్టిట్యూట్‌నుంచిగాని డ్రాఫ్ట్స్‌మన్‌షిప్‌లో డిప్లమా లేక సర్టిఫికెట్, లేక అందమైన కళాన్వితమైన డ్రాయింగులు, ఫోటో లితో డ్రాయింగులు, మాథెమాటికల్ డ్రాయింగులు, వివిధస్కేళ్ళకు టొపోగ్రాఫికల్‌మాప్స్ ఫెయిర్, స్కేల్ ప్రకారము జియలాజికల్ మాప్‌లు పెంచుట, తగ్గించుటలలో ట్రెయినింగు. అనుభవము: 3 సంవత్సరములు ప్రాక్టికల్ అనుభవము. పనిచేయవలసినచోట్లు: సాధారణముగ దక్షిణప్రాంతమైన మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రము, కేరళ, గుజరాత్ సర్కిళ్ళు—ఇండియన్ యూనియన్‌తో ఎక్కడైనను పనిచేయుటకు సిద్ధపడి యుండవలెను. ప్రొబేషన్: 2 సంవత్సరములు.

షెడ్యూల్డు కులముల/తెగల అభ్యర్థులకు మాత్రము అభ్యర్థి మామూలుగా నివసించు చోటుకు దగ్గరలోవున్న రైల్వేస్టేషన్ నుండి, లేక బయలుదేరిన స్టేషన్‌నుంచి ఏది దగ్గరైతే అక్కడినుంచి, ఇంటర్వ్యూ చెయ్యవలసినచోటుకు దగ్గరదారిని రానుపోను సింగిల్ 3 వ తరగతి ప్యాసెంజరు ఛార్జి ఇయ్యబడును. అయితే రైలుమీద ప్రయాణముచేసిన దూరము ఒకొక్కవైపు 50 మైళ్ళు పైబడియుండవలెను. ప్రభుత్వోద్యోగులు తమ అధికారులద్వారా దరఖాస్తు చేయవలెను. తమ యజమాని వద్దనుండి "అభ్యంతరములేదు" అను సర్టిఫికేటును హాజరు పెట్టవలెను.

ఇతర వాటితోబాటు వయసు, విద్య, సాంకేతిక అర్హతలు, అనుభవములకు సంబంధించిన సర్టిఫికెట్లు ఎటెస్టు చేయబడిన కాపీలను, షెడ్యూల్డు కులముల/తెగల అభ్యర్థుల విషయమున అభ్యర్థి షెడ్యూల్డు కులముల/తెగలకు చెందినవాడని అధికారయుత ఆఫీసర్లచే జారీచేయబడిన సర్టిఫికెట్లను చేర్చి దరఖాస్తు అను డైరెక్టర్, సదరన్‌రీజియన్, జియొలాజికల్‌సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్—28 (ఆం. ప్ర)కు వారికి 19—8—1963 నాటికి చేరునట్లు పంపవలెను.

DA- VII (26)/63.

రోమ్, ఆగస్టు 12:— మాస్కోలో అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై జరిగిన సంధికి ఒడంబడికపై సంతకంచేయడానికి జోర్డాన్ ప్రభుత్వం నిర్ణయించినట్లు నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

శ్రీ శోభకృతునామసంవత్సర శ్రావణ బహుళ నవమి

1963 ఆగస్టు 13, మంగళవారం

బహుళ నవమి రా. 9—34 వరకు

కృత్తిక ప. 2—12 వరకు

వర్జ్యం తె.5—9

మనం చేసిన మహాపాతకం

మన దేశీయులు చేసిన మహాపాతకం జనసామాన్యాన్ని ఉపేక్షించడం. మనదేశపు అధఃపతనానికి గల కారణాలలో అదొకటి. ఈ దేశపు జన సామాన్యానికి మంచి విద్య ఇచ్చేవరకూ, వ్యక్తిని సంరక్షించే వరకు ఎటువంటి రాజకీయాల వల్లనైనా ప్రయోజనం లేదు.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 13, మం

పాకిస్తాన్ పన్నాగాలు

భారతదేశంపై ఒకసారి చైనా పాకిస్తానులు దాడిచేసే ప్రమాదం లేకపోలేదని ప్రధానిశ్రీనెహ్రూ ప్రభృతులు పార్లమెంటు సభ్యులతోడి గోష్ఠి సందర్భంలో వ్రాశారు. మన సరిహద్దు పొడవునా ఇటీవల చైనా పాకిస్తానులు తమ సైన్యాలనెక్కువగా మోహరించి వుంచడమే, ఈ విధంగా అనుమానించడానికి కారణమయింది.

చైనా గత అక్టోబరు దాడి సందర్భంలో చేసిన సైనికసన్నాహాలకంటె ఎక్కువ తీవ్రస్థాయిలో ఇప్పటి సన్నాహాలు జరుగుతున్నాయి. సరిహద్దురేఖకు వెనుక 20 కిలోమీటర్ల వరకూ నిస్సైనిక మండలంగా వుంచగలనన్న తన మాటను చైనా ఇప్పుడు పాటించ దలచుకోలేదని స్పష్టపడిపోయింది. భారతఆకాశ పరిధిలోనికి చైనీస్ విమానాలు కూడా ఎడనెడ చొచ్చుకొని రావడం జరుగుతూవున్నది. ఇదంతా వటి బెదిరింపుగా లెక్కవేసుకో దానికి అవకాశ మున్నప్పటికీ అట్లని మనం బేపరవాగా వుండడానికి వీలులేదుగదా.

పాకిస్తాన్ విషయంలో కూడా ఇట్టి జాగరూకతనే మనం వహించక తప్పదు. తాను భారతదేశానికి ప్రమాదం కల్పించ నుద్దేశిస్తూ, భారతదేశమే తనకు ప్రమాదం తెచ్చిపెట్టేటట్టున్నదని యాగీ చెయ్యడం చైనాకువలెనే పాకిస్తానుకుకూడా మొదటినుంచీ బాగా పరిపాటి అయిపోయింది. ఇట్టి పరిస్థితిలో మన రక్షణకోసం ఏ ఏర్పాటులు చేసుకున్నా అవి తమపై దాడికోరకుచేస్తున్నవేనని వాటి రాద్ధాంతం. ఈ మాయ వేషాలు మనలనే కాదు, లోకాన్ని కూడ ఇక ఎన్నడూ మభ్యపెట్టజాలవు.

చైనా భారతదేశంపై ఈసారి దండెత్తి రావడం అతి సాహసమే అవుతుంది. కాని, తనకు అన్నివిధాలా అండగా వుండే రష్యాను సైతం ధిక్కరించడానికి సాహసించిన చైనా తానున్న ఉన్మత్త స్థితిలో ఇంకా ఏటి సాహసానికి ఒడిగట్టినా ఆశ్చర్యపడవలసిన పనిలేదు. తన బాగు సైతం తాను చూచుకోలేని ఆ ఉన్మాదావస్థలో చైనా భారతదేశంమీదికి తిరిగి దండెత్తివస్తే అదే సమయంలో తానుకూడా ఎత్తివచ్చి కాశ్మీరును కబళించవచ్చునని పాకిస్తాన్ దురాలోచన అయినట్లు కనిపిస్తుంది.

సక్రమంగాగాని అక్రమంగాగాని ఏదో ఒక రీతిగా తాను ఆశించిన ఈ భాగాన్ని ఆక్రమించుకుంటే అప్పైన ఆదే కాలక్రమేణా తనకు దఖలు పడిపోతుందని పాకిస్తాన్ అంచనా కావచ్చు. "ఆజాద్ కాశ్మీర్" అనే భూభాగాన్ని తానిప్పుడు ఆ విధంగానే దక్కించుకొని వున్నదిగదా. లడఖ్‌లో దురాక్రమణను చైనా ఆ దురుద్దేశ్యంతోనే జరిపింది. ముందు ఆక్రమించి తా ర్పు ఆ హే. అటు తర్వాత తనను అక్కడనుంచి కదల్చడం ఎవరికీ తరం కాదనీ, క్రొత్త భూగాలను సంపాదించుకోడానికి అదే ఉత్తమ మార్గమనే ఆలోచన చైనాకు వలెనే పాకిస్తానుకుకూడా వుండడంలో విడూరం ఏమీ లేదు. అట్టి అవకాశం కోసం అది ఇప్పుడు దురాశతో ఎదురుచూస్తూ వుండడం సహజమే.

లోగడ అక్టోబరులో చైనా దండయాత్ర జరిపిన ప్పుడు ఈ "ఛాన్సు" తాను పోగొట్టుకున్నానని పాకిస్తాన్ ఒకవేళ పశ్చాత్తాపిస్తూ వుండవచ్చు. కాని అప్పుడు తాను కాశ్మీరు నాక్రమిస్తే అమెరికా ఏమంటుందో నన్నభయం దానికి వున్నదని చెప్పక తప్పదు. ఇప్పు డా భయాన్ని అది వదలివేసు కున్నట్టు సందర్భాలను బట్టి వూహించవచ్చు. చైనా ఉపద్రవం ఎదుర్కోడానికి భారతదేశం అమెరికాను ఆశ్రయించిన సందర్భంలో చైనా అమెరికా తనకు కాశ్మీరును సంపాదించిపెట్టగలదని పాకిస్తాన్ ఆశించింది. ఆ ఆశ యిప్పుడు నిరాశకాగా ఇక చైనాతో చేతులు కలిపితే తప్ప తనకోర్కె నెరవేరే అవకాశం లేదని అది గట్టిగా నిశ్చయించుకొన్నట్టు సుస్పష్టం.

కాని, ఈ దారిత్రొక్కడం తనచేటుకే కారణ మౌతుందని అది గ్రహించడంలేదు. కాశ్మీరు సమస్యపై చర్చల సందర్భంలో భారతదేశం ఎంతో సరసంగా ప్రవర్తించిందని అమెరికాగుర్తించింది. విరసపైఖరి పూని చర్చలను విఫలంచేసింది పాకిస్తానే. మధ్యవర్తిత్వంద్వారా అమెరికా చేయబూనిన ప్రయత్నానికికూడా పాకిస్తాన్ కలిసిరాలేదు. చైనాతో చేతులుకలిపి జబర్దస్తీగా కాశ్మీరును కబళించే దురుద్దేశంతోనే వుంది.

కనీసం తన క్రొత్తమిత్రుని కోర్కె తీర్చడం కోసమైనా చైనా తిరిగి భారతదేశంపై దండయాత్ర ప్రారంభం చెయ్యవచ్చు. అటు చైనా దండయాత్ర ప్రారంభంకాగా ఇటు యుద్ధ విరమణ శ్రేణి నతిక్రమించి కాశ్మీరును ఆక్రమించడానికిపాకిస్తాన్ ప్రయత్నించవచ్చు. మొదట దురాక్రమణ జరిపినది భారతదేశమేనని యాగీచేసే ఎత్తుగడ ఒకటి ఉండనేఉన్నదికదా. తరువాత ఏమైనాకానీ ముందు పని జరిగిపోతుంది. కాశ్మీరు తనచేతిలోకి వస్తుంది అని దాని బులబాటం కావచ్చు.

చైనా పాకిస్తానుల పన్నాగం ఎలాంటిదైనప్పటికీ మనం దాని నెదుర్కోడానికి సిద్ధమై వుండవలసినదే. ప్రధాని నెహ్రూ చెప్పినదానిని బట్టి తగిన సన్నాహాలతో మన సైన్యాలు సిద్ధంగా వున్నాయనే ధైర్యంగా వుండవచ్చు. అమెరికా మొదలైన పాశ్చాత్య రాజ్యాల సహాయసంపత్తులే కాక రష్యా మొదలైన కమ్యూనిస్టుకూటంలో రాజ్యాల తోడ్పాటు కూడా ఈ పోరాటంలో మనకు అక్కరకు రాగలదనేమాట నిశ్చయం.

కేంద్రంవాగ్దానం చేసిన సహాయం బకాయిలు

త్వరలో రు. 1.5 కోట్లు విడుదల కాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 12:—

కేంద్ర సహాయంలో బకాయిపడిన రు 1.5 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయగలదని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఇచ్చిన అప్పుపై 1970 వరకూ వడ్డీని వసూలుచేయవద్దని కోరుతూ దాఖలుచేసిన విజ్ఞప్తి పరిశీలనలో వున్నదనీ, వడ్డీని కేంద్రప్రభుత్వం రద్దుచేయగలదనే నమ్మకం తనకుగలదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు కేంద్రం ఆదనపుసహాయం ఇవ్వగలదని కూడా ఆర్థికమంత్రి తెలియజేశారు. తృతీయప్రణాళిక ఎక్కువగా విద్యుచ్ఛక్తి అభివృద్ధిపై ఆధారపడి వున్నందున విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయనచెప్పారు.

చతుర్థప్రణాళికలో కేటాయించినసొమ్ము సాధారణంగా తృతీయప్రణాళికలోనే కేంద్రప్రభుత్వం విడుదలచేయవచ్చునని ఆయన చెప్పారు.

అదనంగా తలపెట్టిన శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులతోబాటు, ఏడాదికి రు 10 కోట్లు సహాయంపొందుతూవున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టును నిర్వహించగలస్థితిలో రాష్ట్రం వున్నదా అని ప్రశ్నించగా 'కొంత ఆందోళన వున్నమాట వాస్తవమే' అని ఆర్థికమంత్రి జవాబుచెప్పారు.

రాష్ట్రప్రభుత్వం ఇంతకుముందే శ్రీశైలం ప్రాజెక్టుకు రు 8 కోట్లు, పోచంపాడుకు రు 4 కోట్లు కేటాయించిందనీ నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం పదేపదే కోరుతూ వున్నదనీ ఈ విజ్ఞప్తి ఇంకా కేంద్రప్రభుత్వ పరిశీలనలో కలదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు రాష్ట్రప్రభుత్వం నిర్వహించడం "స్వంతబరువు"కాబట్టనికూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వానికి గల ఆర్థికవనరులతో మూడు పెద్దప్రాజెక్టులు నిర్వహించడం కష్టసాధ్యమని కూడా ఆయన అన్నారు.

"ఇండియా-పాకిస్తాన్‌లను ఒకే రాటకు కట్టడానికి వీలు లేదు"

భుట్టో ఆక్రోశం

రావల్పిండి, ఆగస్టు 12:— కాశ్మీర్‌సమస్య పరిష్కారాన్ని సాధించడానికి అమెరికా ప్రభుత్వం ఆంక్షలు విధించదలచిన సందర్భంలో పాకిస్తాన్ భారతదేశంతో జమకట్టి చూడరాదని పాక్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టో నిన్న ఇక్కడ అన్నారు.

కాశ్మీర్‌సమస్య పరిష్కారానికై జరిగేకృషిలో ఎట్టివిధమైన అభివృద్ధి కానరాకపోయినా ఇండియా, పాకిస్తాన్‌లకు అందజేసే సహాయాన్ని తగ్గించవలసినదిగా సిఫార్సుచెయ్యడానికి మొన్నకాడ హౌసుని అమెరికా ప్రజాప్రతినిధులసభ విదేశవ్యవహారాలసంఘం ఇటీవల చేసిన సూచనను వ్యాఖ్యానిస్తూ శ్రీ భుట్టో పైవిధంగా అన్నారు.

"ఇండియా, పాకిస్తాన్‌లను ఒకేరాటకు కట్టడానికి వీలులేదు. ధర్మానికి, అధర్మపక్షానికి మధ్య, శాంతియుత పరిష్కారాన్నికోరేవారికీ, దాన్ని వ్యతిరేకించేవారికి మధ్యవ్యత్యాసం చూపెట్టాలి" అని అన్నారు శ్రీ భుట్టో.

పాకిస్తాన్ కోరేది న్యాయమని, కాశ్మీర్ ప్రజలకు న్యాయంచేకూర్చేవిధంగా సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని కోరుతున్నదనీ ఇండియా అనుసరిస్తున్నపైఖరి దీనికి పూర్తిగా విరుద్ధమైనదని ఆయన అన్నారు.

పార్టీసేవకై పదవుల పరిత్యాగం

యు. పి. ముఖ్యమంత్రి శ్రీ గుప్త వివరీకరణ

లక్నో, ఆగస్టు 12:—ఢిల్లీలో ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరై తిరిగివచ్చిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్త నిన్న సాయంకాలం ఇక్కడ గవర్నర్ శ్రీ విశ్వనాథ దాస్‌ను కలుసుకున్నారు.

వివిధ ప్రతినిధుల పక్ష మంత్రులు రాజీనామా విషయంలో ఇంకా ఎట్టి నిర్ణయం తీసుకోలేదని ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

వారితో తిరిగి చర్చలు జరుపుతారా అని ప్రశ్నించగా, "అనుమానంలేదు ఆలోచిస్తాను" అని శ్రీ గుప్త అన్నారు.

రాజీనామా చేయడానికి పదమూడుమంది ముఖ్యమంత్రులు వ్యక్తపర్చిన సంసిద్ధత విషయాన్ని గురించి ప్రస్తావించి, ప్రధానికి తమ సంసిద్ధతను తెలియజేశామని, కాంగ్రెసు సేవకై ఎవరిని వెళ్ళమంటే వారు వెడతారని శ్రీ గుప్త అన్నారు.

గవర్నర్‌ను మర్యాదకోసం కలుసుకున్నామని అన్నారు.

సమన్వయంలేని అకాడమీల కార్యక్రమాలు

లేఖలు:

అయ్యా!

సుప్రసిద్ధ ఆంధ్ర వాగ్గేయకారుడు, పదకర్త అయిన క్షేత్రయ్య త్రిశత వర్ధంత్యుత్సవాలు ఆంధ్రదేశ మంతటా వారంరోజులపాటు జరుపుకోడానికి ఏర్పాట్లు కావించబడడం ఎంతైనా ముదావహం. ఇందుకు ఆంధ్రులు గర్వించదగ్గ సందర్భంలో సందేహంలేదు.

ఈ సందర్భంగా విజయవాడలో నిన్న రెండు సభలు జరిగాయి. ఆంధ్రదేశానికి కూడలిగా ఉంటున్న విజయవాడ పట్టణంలో ఇలాంటి సంగీత సాహిత్య సభలు జరగడం అందరికీ ఎక్కువ సంతోషదాయకం.

నిన్న సాయంత్రం ఇక్కడ రైస్‌మిల్లర్సు అసోసియేషన్ హాలులో క్షేత్రయ్య సారస్వత సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. పలువురు విద్వాంసులు, కవులు, విమర్శకులు ఈ సభలో పాల్గొన్నారు. సంగీత సాహిత్య ప్రియులు అందరికీ ఈ సభ అమిత ఆనందాన్ని కలిగించింది. అయితే ఇదే సమయంలో ఇక్కడ రామమోహన గ్రంథాలయ హాలులో మరొక సభ జరిగింది. ప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారి ఆధ్వర్యాన జరిగిన సభ ఇది. ఈ సభలో కూడా ప్రసంగాలు, వాటకచేరీలు జరిగాయి. కాని ఇలా క్షేత్రయ్య వర్ధంత్యుత్సవాల కు సంబంధించిన రెండు సభలు ఒకే నగరంలో ఒకే సమయంలో ఏర్పాటు చేయడంవల్ల ఒక సభకు వెళ్ళినవారుమరొక సభకు వెళ్ళే అవకాశంలేకుండా పోయింది. ఇది సంగీత సాహిత్య ప్రియు లందరికీ కొంతఆశాభంగాన్ని కలిగించినదని చెప్పక తప్పదు.

కానీ, ఈ రెండు సభలు ఏర్పాటు చేసినది ప్రభుత్వం ఆధ్వర్యం క్రింద నడుస్తున్న సంస్థలైన ప్రదేశ్ సాహిత్య, సంగీత నాటక అకాడమీలు. వారు ఒకరి నొకరు సంప్రతించుకుని రెండుసభలు రెండురోజులలోనో, లేక రెంటికీ కొంత విరామం ఇచ్చో ఏర్పాటు చేసి ఉంటే ఇలాంటి ఇబ్బంది ఉండేదికాదు. మరి ఇలా ఎందుకు జరిగిందో తెలియడంలేదు. పైగా ఒకే లక్ష్యసిద్ధికై ఒకే కోవలో కృషిచేస్తున్న సంస్థలు ఇలా అసమన్వయంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయడంవల్ల అవికూడా పోటీ పడుతున్నవా అన్న అభిప్రాయం ప్రజలకు కలగడానికి అవకాశం ఇస్తున్నవి.

కనుక ఇట్టి సంస్థలు కార్యక్రమాలు ఏర్పాటు చేసేటప్పుడు ఇకముందైనా జాగ్రత్త వహించి అభిమాన ప్రజలకు ఇట్టి ఇబ్బంది కలిగించకుండా చూస్తారని ఆశిస్తున్నాను.

విజయవాడ, 12—8—63, — మురళి.

పార్లమెంటు స్వతంత్రపార్టీ ఉపనాయకునిగా శ్రీ మసానీ ఎన్నిక

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— పార్లమెంటులోని స్వతంత్రపార్టీ సభ్యులు నేడిక్కడ సమావేశమై రాజకోటనుంచి పార్లమెంటుకు జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన శ్రీ ఎం. ఆర్. మసానీని తమపార్టీ ఉపనాయకుడుగా ఎన్నుకొన్నారు.

రాజ్యసభలో స్వతంత్రపార్టీకి శ్రీ దయాభాయ్ పటేల్ నాయకుడుగాను, శ్రీ ఎం. రత్నస్వామి ఉపనాయకుడుగాను వ్యవహరిస్తారు.

చైనా తప్పటడుగులు

ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక లూనిటా తీవ్ర విమర్శ

రోమ్, ఆగస్టు 12—

మాస్కోలో కుదిరిన అణ్వస్త్ర పరీక్షల నిషేధఒప్పందాన్ని వ్యతిరేకించడంలో చైనీస్ కమ్యూనిస్టులు హద్దులు దాటిపోయారని ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'లూనిటా' నిన్న తీవ్రంగా విమర్శించింది.

లూనిటా పత్రిక డైరెక్టర్, పార్టీ డైరెక్టరేట్ సభ్యుడైన శ్రీ మేరియో అలికటా సాశరకులు వ్రాసిన లేఖలకు సమాధానం ఇస్తూ చైనీస్ కమ్యూనిస్టుపార్టీ ఇంతవరకు చేసిన తప్పులన్నీ ఏకరుపుపెట్టారు. భారతదేశంపట్ల అప్పుడు అభిప్రాయాలుగల వ్యక్తులు చైనీస్‌పార్టీలో ఇంకా ఉన్నారని పేర్కొన్నారు.

శ్రీ అలికటా తమ సంపాదకీయంలో ఇంకా ఇలా అన్నారు:

"ఈవిషయాన్ని ఇంతకు ముందే మేము చెప్పాము. తిరిగి ఈరోజున కూడా మళ్ళీ చెపుతున్నాము. ఇలా చెప్పడంద్వారా ఒక సామ్రాజ్యవాద దేశాన్ని మేము బలపరుస్తున్నట్లుగా చెయ్యబడిన అర్థరహితమైన ఆరోపణలను మేము లక్ష్యపెట్ట దలచుకోలేము.

"క్యూబా ప్రతిష్టంభన సందర్భంలో చైనా పూర్తిగా తప్పటడుగు వేసింది. తర్వాత జరిగిన సంఘటనలు ఈవిషయాన్ని నిరూపించాయి.

"అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధి విషయంలో చైనీస్ వైఖరి గతంలో చేసిన తప్పులన్నిటిని మించిపోయింది. బ్రిటిష్ కమ్యూనిస్టునాయకులు పేర్కొనినట్లు అట్టి వైఖరి వూహించజాలనిది కూడా."

గాంగ్‌టాక్-సిల్‌గురి రహదారిపై అంతరాయం

గాంగ్‌టాక్, ఆగస్టు 12:— గత రెండు రోజులుగా కుంభవృష్టిగా వర్షం కురుస్తున్నందున గాంగ్‌టాక్ — సిల్‌గురి రహదారిపై 20 వ మైలువద్ద ఒక కొండ చరియ విరిగిపడి, తత్కారణంగా రహదారిపై రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది.

ఒక ప్రయాణికుడు ఈ అవరోధాన్ని ఎలాగో దాటేసిపోవాలని ప్రయత్నించగా అతను కూలిన కొండచరియతో చిక్కుకుని, వాహనీటి ప్రవాహంలో పడి కొట్టుకొనిపోయాడు.

విద్యుచ్ఛక్తి సరఫరాకై మద్రాసుకు ఆంధ్రప్రదేశ్ అభ్యర్థన

మద్రాసు, ఆగస్టు 12:— రాష్ట్రవిద్యుచ్ఛక్తి గ్రిడ్‌నుంచి విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా మద్రాసు ప్రభుత్వాన్ని ఆంధ్రప్రభుత్వం అభ్యర్థించింది.

మద్రాసు పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ మద్రాసు అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మద్రాసు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖ అందినదని తెలియజేశారు. ఆంధ్ర అభ్యర్థనను పరిశీలించడం జరుగుతున్నదనికూడా ఆయన అన్నారు.

ఇండియా దక్షిణకొరియాలమధ్య విమానం పార్శిల్ సర్వీసు

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— ఇండియా — దక్షిణ కొరియాలమధ్య ఆగస్టు 15 నుంచి విమానం పార్శిల్ సర్వీసును ప్రారంభిస్తున్నారు. ఈ సర్వీసులు హాంకాంగ్ మీదుగా నిర్వహిస్తారు.

పిల్ల సర్కస్ వాళ్ళ నాన్నే చేయించాలి...

సినిమాలు చూడటానికి వెళ్ళడంవసమస్యవచ్చినప్పుడు... చాలామందికి "పిల్లలగొడవ" ఒకటి వచ్చిపడుతుంది. వాళ్ళు సినిమా అనగానే ముందే బయలుదేరతారు. తీరా హాల్లోకి వెళ్ళిన తర్వాత, రకరకాల గల్లంతులు చేస్తూవుంటారు. అందువల్ల తల్లులు పిల్లలతో ఫిలిములు చూడటానికి వెళ్ళడ మంటే—ఎంతో విసుక్కుంటారు.

ఇలాటి సందర్భాలలో అల్లులచేసే నిర్వచనాలు ఎంతో తమాషాగా వుంటాయి. కొన్ని ప్రవగానాలు చూద్దాం...

"ఈ దండుసువేసుకొని ఆ పిలిముకి వెళ్ళడం కంటె అడవికిపోతే ఎంతోనయం... గుట్టకి ఒకట్టి, పుట్టకు ఒక దాన్నివదిలి... ఏ చెట్టు క్రిందో పడి నిద్రపోవచ్చు"—

"అయ్యోరామ! పిల్లతో సినిమాకు వెళ్ళి కూర్చున్నప్పటినుంచి మొక్కుబడి, మాటాల్లా ... ఎంత నోరునొక్కినా పూరుకోరు...మమ్మల్ని సరిగ్గా ప్రక్కవాళ్ళనుకూడా చూడనివ్వరు...వినివ్వరు... పైగా అవతలవాళ్ళచేత మాటలు పడాలి... టిక్కెట్టుకొని ఎక్కడలేని అవస్థపడుతూ కూర్చోవాలి... ఈ మూడుగంటల్లోవుండవలసిందే గాని బైటికిపోతే వట్టిది. వట్టికోతులు, కొండముచ్చులు... వీళ్ళచేత వాళ్ళనాన్న సర్కస్ చేయించవలసిందేగాని నా వల్లకాదు...

"సినిమాలుచూసి ఎన్నాళ్ళయిందమ్మా! తొలికాసుపుముందు చూచిందే తుదిచిత్రం... మళ్ళీ హాల్లో అడుగుపెడితే ఒట్టుపెట్టు...ఆంధ్రప్రభ వారపత్రికలో పెద్దకథలు చదవడం, పూరుకోవడం... రేడియోవాళ్ళు వాళ్ళపుణ్యమా అంటూ, అప్పుడప్పుడూ సంక్షిప్తంగా ఫిలిములు వినిపిస్తున్నారు, అవి వినడం... వేషాలు వూహించుకోవడం."

—ఇలాటి నిర్వచనాలూ, వైరాశ్యాలూ అనేకం వింటూవుంటాం. కొనుపాపం, పిల్లల్ని క్కునాళ్ళకు వినోదం ఇక్కడ కుదురుతాయి?... అందుకనే పెద్దలంటారు "తల్లి ఇల్లువదిలితే పిల్లలు గుర్తుతప్పుతారు" అని.

అమ్మా! నాన్న నీ భర్తకామా...

నిజానికి పిల్లలు సినిమాలలో, నాటకాలలో చేసే తమాషాలు చాలావుంటాయి... వచ్చిన కొంచెంసేపటికే వాళ్ళవిరుచుకోవడం, ఇంటికి వెడతాననడం మొదలుపెడతారు.

"అడుగో చూడువాన్నా... గుర్రంవస్తోంది చానివీమాద హీరో వస్తున్నాడు"—

"హీరో ఎవరు?..."

"ఇందాక రాలా?. ఆ అమ్మాయితో పాట పాడాడు? ఆ అబ్బాయి..."

"ఎందుకుపాడాడు!..."

"అలా పాడుతారు!... ఇకవూరుకోవాన్నాడకు... చూడు."

"గుర్రం రాలేదేం?...."

"వస్తుంది చూస్తూవుండు..."

ఇంతలో సినిమాలో హీరోయిన్ విరహవేదన పడటం... కన్నీళ్ళు పెట్టుకోవడం సీను వస్తుంది. పిల్లవాడికది నచ్చదు.

"ఎందుకే ఆ అమ్మాయి ఏడుస్తోంది?"

"అది ఏడవడంకాదు..."

"కాదంటా వేం... కళ్ళవెంట నీళ్ళువస్తున్నాయిగా..."

"వస్తాయిరా!..."

"ఎందుకొస్తాయే... చెప్పవే!..."

"వాళ్ళాయన కనిపించలేదనిరా కన్నీను నాయనా"...

"వాళ్ళాయన ఎక్కడున్నాడు?..."

"ఎక్కడికో వెళ్ళాడట..."

"ఆయనంటే ఎవరే!..."

"భర్త..."

"నీభర్త నాన్నకాదా?..."

"కొనుకే పూరుకో!... ప్రశ్నలు వెయ్యకూడ దిక్కడ!"

"ఏంవేస్తే!..."

"బయటికి పంపేస్తారు..."

"పంపించ మనవే... ఇంటికిపోదాం"

"బాగానేవుంది... టిక్కెట్టుకొన్నది ఇంటికి పోవడానికేనా!..."

"మరి ఆ అమ్మాయి ఏడుస్తోందిగా..."

"ఆపేస్తుందిగాని... నువ్వుబాగుడు ఆపెయ్యి..."

"మరి అమ్మా! నాన్న ఆఫీసుకి వెళ్ళినప్పుడు నువ్వు ఏడవ్వేం?..."

"నోరుమూయ్యి... ఆఫీసువెడితే ఏడవట మేమిటి?..."

"మరి ఎక్కడికి వెడితే ఏడుస్తావు?"

"ఒరేయ్! అపుతావా లేదా నీ సోది.

బుగలకు వార్నిష్ వేస్తుంది

ఇంతలోరెత్తాపంటే పూరుకోను... ఏడుపు ప్రశ్నలూ మొప్పమ్మా. ఏరక్కపోయి వచ్చాను"

"మరి గుర్రమేది?..."

"గుర్రంలేదు... గాడిదా లేదు... ఇలా వాళ్ళో తలపెట్టుకుని నిద్రపో... వెళ్ళేప్పుడు లేపుతాను."

"వెళ్ళేప్పుడుకాదు... గుర్రంరాగానే లేపు."

"అలాగేలే ఇలా పడుకో..."

కుర్రవాణ్ణి బలవంతంగా వొళ్ళోకి లాక్కుని విప్పుకోడుతుంది.మధ్యమధ్య 'గుర్రంవచ్చిందా!' అని లేస్తూవుంటాడు. 'ఇంకారాలా నిద్రపో' అంటుందామె... వాడు బలవంతంగా లేచి కూర్చుని "గుర్రం రాలేదే" అని బిగ్గరగా ఏడవడం మొదలు పెడతాడు. వాణ్ణి చరచరా వరండాలోకి ఈడ్చుకుపోయి... బుగ్గలకు వార్నిష్ వేస్తుంది... ఇక ఆపేను ఎలా ముగుస్తుందో చెప్పడంమాత్రం కష్టం.

కొందరుపిల్లలు—సినిమా మొదలుపెట్టగానే— "ఆకలేస్తోందే" అని గోలపెడతారు.

"ఇప్పుడేం ఆకలిరా! వచ్చేటప్పుడు... మూడు రొట్టెలు తింటివి—గ్లాసుడు బోర్నవిటా తాగితివి—ఇంకా ఆకలేమిట్రా?..."

"ఏమోనే! ఆకలేస్తోందే!..."

"వాక్కుండా కూర్చో... ఇక్కడేం దొరకవు..."

"ఎట్లాగే! కడుపులో ఆకలేస్తోందే!..మాడవే 'ఏంచూడను? కడుపుగుమ్మడికాయల్లే వుంటే..."

"ఉన్నా వేస్తోందే!..."

"పోకు... ఉన్నావస్తుంది... తిన్నావస్తుంది... కాసేపువూరుకోడకు... కథ ఎక్కువగావుంది..."

"కథబాగా లేదే!... ఏవన్నాపెట్టవే!..."

"ఏంపెట్టను! ఇంకా కొంచెంసేపుఇలాగే వానా వంటే—రెండుచెంపకాయలు పెడితే... ఏడ్చి ఏడ్చి నిద్రపోతావు!..

నీ నడకచూచి హంసలు చస్తున్నాయి

ఇంతలో ప్రక్కవారు కల్పించుకొని "కొట్టకమ్మా! పిల్లలు అట్లాగే అడుగుతారు... ఏదో నచ్చచెప్పాలి... లేదా సంజపెట్టాలి.." అని సలహాయిస్తారు.

"ఆసంగతి మాకుతెలుసు. వాడు ఆకలైఅడగడంలేదు... సినిమాతోపాటు ఇలా అంటున్నాడు..."

"తోపనివాళ్ళను ఎందుకు తీసుకురావడం?" అని మరి ఒకళ్ళప్రశ్న.

"ఎందుకా?... నాకు ఇంట్లోతోడుక!" అంటుందా ఇల్లాలు విసుగ్గా.

"పోనీ అలా బైటికి తీసుకుపోయి ఏమన్నా కొనిపెట్టకూడదటమ్మా" అని ఇంకోళ్ళసలహా.

"మానవజాతీమా అక్కర్లేదు... వాడి ఏడుపువాడు ఏడుస్తాడు మీరూరుకోండి" అని ఆమెగారుకోపంగా సమాధానం చెపుతుంది.

"ఆ అబ్బాయి ఏడుపు ఆ అబ్బాయిని ఏడవనిస్తే... మాకువినపడవద్దుటమ్మా!... మంచి మంచి డైలాగులు పోయాయి... పైగా వట్టివి కావు... హీరో హీరోయిన్‌అవి"—

"దానికి వన్నేంచేయమంటారు? వాళ్ళు మళ్ళీవస్తారు?..."

"వస్తేమాత్రం ఆసంభాషణ తిలావస్తాయి?"

"అవి. కాకపోయినాసగం సినిమా అయ్యేదాకా అలాటివే వస్తాయి... నిన్నుప్రేమిస్తున్నాను... హృదయం ఇస్తున్నాను... అంటుందావిడ... నీకళ్ళలో వెన్నెలవుంది. నీమాటలో సంగీతం వుంది. నువ్వునడుస్తూంటే హంసలు సిగ్గుపడి చచ్చిపోతున్నాయి" అంటా డాయన. ఇంతేగా అని ఆ ఇల్లాలు సినిమా రచనలోగల టెక్నిక్ అంతా చెప్పేస్తుంది.

ఇదివరకు వేషాలేసిందేమో

"ఇదంతా చెప్పుకోస్తూందేమిటి! పిల్లాణ్ణి ఏడిపించ వద్దంటే?" అని ఒకావిడ సణుక్కుంటుంది. ఆవిడకు కొంచెం ఆవతలవున్న ఆవిడ "ఏమో! ఇదివరకు కొన్నాళ్ళు వేషాలేసిందేమో" అంటుంది.

"ఇలా టావిడ వేషాలేస్తే ఈపాటికే లేచిపోదుం" అంటుంది మరో అమ్మాయి...

మళ్ళీ తిరిగి ఆవిడ దగ్గిరకొస్తేవాడు "ఆకలో" అంటూవుంటాడు. తల్లికి ఎక్కడలేనికోపం వస్తుంది. వాడిబుగ్గలు మెలివేస్తూ "ఎప్పుడు తీరుతుందిరా నీ ఆకలి?" అంటూవుంటుంది.

ముందువరసలోకూర్చున్న యువకుడొకడు— "నాగార్జునసాగర్ పూర్తి అయ్యాక" అంటాడు.

ఇదంతా జరిగేసరికి సినిమాలో రెండురీళ్ళు దాదాపు నడిచిపోతుంది" ఆకుర్రాడుమాత్రం పూరుకోడు?—

"ఎలాపోతుందిరా నీ ఆకలి?"...

"చాక్‌లెట్ పెడితే పోతుంది" అంటూవాడు కుర్రాడు, తన కసీసుపుకోర్కెను బైటపెడుతూ..

"అయితేరా, రెండుకొని ముఖాన పడేస్తాను" అంటూ ఆవిడ బైటికి తీసుకుపోతుంది....

గుమ్మందాకా వెళ్ళేసరికి హీరో హీరోయిన్‌ల డ్యూయెట్టు ప్రారంభిస్తారు. ఆవిడ పటుక్కున వెనుక్కుతిరుగుతుంది... వాడుకొంగుపట్టుకు లాగుతూవుంటాడు. ఆవిడ విదిలించుకొని వింటూ వుంటుంది. పాటబ్యాక్‌గ్రౌండు సంగీతం కన్న వాడి ఏడుపు ఎక్కువస్థాయిలో వుంటుంది. పళ్ళుపటపటా కొరుకుతూ వాడి నోరుమూసి పాటవింటూ వుంటుందామె.

మొత్తంమీద నాలుగైదు చెంపపెట్లతో ... డ్యూయెట్టుపూర్తి అవుతుంది. ఆతర్వాతో రెండు చాక్‌లెట్లుకొని పెడుతుంది.

ఇలాటి తమాషాలు మీరికొన్నిటిని ఇంకొసారి వ్రాస్తా.

—రావూరు

"వయసుపిల్లకాడ" అన్నారు పెద్దలు.

మాంచిప్రాయంలో ఉన్నవానికి కన్నూమిన్నూ కానరాదు వారి భావం.

"మీసాలు కొనేటప్పుడు దేశాలు కావలెను" అన్నదీ ఆ భావంతెల్పే మెుతక నానుడే.

వయస్సన్నా, ప్రాయమన్నా కేవలం మనం పుట్టిన కాలం పుట్టినప్పుడే తెలిపేదే అయినా దానిని యౌవనానికి పర్యాయపదంగా వాడడం కలదు.

అసలు మన జీవితంలో వయసునా చెప్పుకోగలది ఆదేనన్న భావంలోనే ఆలా అలవాటు చేశారేమా!

మీ వయస్సెంత? అన్నప్పుడు మిరు పుట్టి ఎన్నేళ్ళయిందనే అర్థం.

కానీ, అతడు వయస్సులో ఉన్నాడన్నప్పుడూ, ప్రాయంలో ఉన్నాడులే అన్నప్పుడూ ఆ పై చెప్పిన అర్థమే.

నిజానికి ఆ వయస్సు మళ్ళిం తర్వాత నింత వయసయితే నేమిటి? ఎవరు ప్రశ్నిస్తారు?

వయోధర్మాలనుబట్టి బాల్యం, యౌవనం, కౌమారం, వృద్ధాప్యంఅని మన జీవితం నాలుగు దశలుగా విభజించినారు.

"శైశవేభ్యస్త విద్యానాం, యౌవనే విషయైషిణాం, వార్ధకే మునివృత్తీనాం, యోగేనాంతే తనుత్యజాం" అన్నాడు కాళిదాసు.

రఘువంశంవారిని గురించేఅన్నా మామూలుగా అలాఉంటే బాగుంటుందనుకున్నారాయన, అవునా!

బాల్యంలో విద్యాభ్యాసమూ, ప్రాయంలో విషయసుఖానుభవం,వృద్ధాప్యంలో మునివృత్తీ తుదకు యోగంతో తను త్యాగం.

• • •

అన్ని రకాలనీ మారుపోతున్నట్లే, అన్ని యుగధర్మాలూ, అవీ మారిపోతున్నట్లే, ఈ వయో ధర్మాలూ మారిపోతున్నట్టున్నవి.

మన లెక్కలు తప్పో, కాలంతప్పో, మిగతా పరిసరాలతప్పో, ఎలా అయితేనేం మనంతం మనం తంటాలొరాదు, వాపకారున వానరాదు. ఎండలే ఎప్పుడూ గుండెలు మండిస్తుంటాయి.

ఎప్పుడో ఒక వూరు యాదృచ్ఛికంగా ఏమైనా పరిపోతాయనుకోండి.

అలాగే కొందరు తీకొనవలసిన వయస్సుకో కొందరు ఉపారుపని కాళ్ళు ఆరజాపివేసి కూచుంటారు.

వృద్ధాప్యంలో కృష్ణా రామా అనుకోవలసిన కాలంలో కొందరు విషయలంపటు లవుతారు.

అసలు చిన్నతనంలోనే కొందరు ఆరితేరిన లోకజ్ఞులలో లౌక్యం వెలార్చుతారు.

కొందరు అన్ని వయస్సులలోనూ చెక్కు చెదరకుండాఉంటూ త్రిదశులైపోయి, ఎప్పుడూ వీరి వయస్సెంతో అని ఎదుటివారిని సంశయ గ్రస్తులయ్యేలా చేస్తూ ఉంటారు.

కొందరు రెండుమూడేండ్లలోనే పడేళ్ళ వయసు పండిపోయినట్టు కానవస్తారు.

మరికొందరు ఇరవై యేళ్ళు చూడకున్నా, ఆ క్రితం చూచినట్లే మిసమిసలాడుతూ ఉండిపోతారు.

వీరొక వయస్సులో ఇకముందుకుపోకుంటూ భీష్మించుకొని వార యోగులై పోతారేమోతెలియదు.

• • •

ఇలా కొందరు అతి త్వరగా ప్రాయం పండించుకోవడానికీ, మరికొందరలా, కాతు వాటుగానే ఉండిపోవడానికీ ఒకొక్కరు ఒకొక్క కారణం చెప్తారు.

ఏవో పోషక పదార్థాలలో ఏవేవో కొరవడడం, తగినన్నిపాళ్ళలో తగినంతతిండిలేకపోవడం వగైరా త్వరగా తల నెరిసిపోతేస్తుండనీ అంటారు.

ఏవో దిగుళ్ళూ, బెంగలూ, బాధలూ, జీవితంలో ఏ సంతృప్తీ లేకపోవడం, బోలెడు ఆశలున్నా ఒకటే తీరకపోవడం, రేపేమిటన్న ప్రశ్న అనుక్షణం వేధిస్తుండటం, ఇలాంటి మానసిక కారణాలే ఇందుకు హేతువులనీ అంటారు.

అయినా శరీరంలో ఏవో పాత జీవకణాలు నశిస్తూ కొత్తవి వానిస్థానే మొలుస్తూ ఉంటాయనీ,అది రాను రాను తగ్గిపోగా వార్ధక్యం తలపై పడుతుందనీ, తుదకు అవన్నీ తిరిగిసారగి అంతరాళంలో లీనమైపోతాయని అనడం కద్దు.

ఏమయినా వయసుకు ఏదో ఒకచోట మరి కాస్సేపు ఆపవచ్చునేమో కాని, అసలు దాని గమనాన్నే అరికట్టడం ఆ త్రిదశులకు తప్ప మిగత వారి కింకా సాధ్యపడుతున్నట్టు లేదు.

అయితే ఆలక్ష్యంలో అనేకంగా పరిశోధనలు జరుగుతూనే ఉన్నవి.

ఎప్పుడో అవి విజయం సాధించవచ్చునన్న ఆశాఉన్నది.

• • •

ఇప్పుడేమా కొంత అన్నపానాదులకు అవస్థలేకుండా, ఆపార విహారాదుల్లో సంయమాన్ని పాటిస్తూ, అనవసర వేదనల పాలుకాకుండా,అనుక్షణం ఏదో ఒక మహోత్తమ కృషిలో నిమగ్నులై ఉంటున్నవారిలో చాలామంది ముదిమి వస్తుంలుగా కానరావలసిన వయసులోనూ చెదరకుండా ప్రాయంలో ఉన్నట్లే ఉంటున్నారు.

మొన్న డెబ్బైయేళ్ళు నిండిన శ్రీ గిరిగారు మదరాసులో మాట్లాడుతూ ఇప్పటికీ తమకు ముసలితనం వచ్చినట్లే తోచదన్నారు.'పందెం—ఎవరైనా సరే నాతోపాటు నడిచి చూడండి' అన్నారు కూడా.

అలా కొందరు మాత్రం వయో ధర్మాలకూ అతీతంగా ఉండిపోతున్నారు.

మన ప్రధానిలాంటివారెందరలా ప్రాయాన్నలా ఆపివేసి చకచకా పనులు చేసుకుపోతుండడంలేదు.

మరి ఇందుకు సవాలక్ష కిటుకులను చెప్పేవారూ ఉన్నారు.

కాని ఒకరి చిట్కా ఒకరికి పనిచేసేటట్లు లేదు.

ఎవరి కనువైన దానిని వారు అనుసరించాలి.

కాస్త ఆనడిప్రాయంలోనే ఆలా ఉండిపోయేట్లు మాచుకుంటే చాలానులేవక్కాబట్టవచ్చునేమో?

దిగులు పడిపోయేవారు మటుకు పద్యాన్నే ముందే ముసుకులు కాక తప్పదు.

అయినా జీవితంలో అందానికి నోచుకోక, ఆకలి తీర్చుకోలేకా అనదలైనవారు పుట్టు ముసళ్ళు. వారి కేటిట్యానవిచేస్తుది గనుకా ?

"ఎన్నికల వాయిదాపై పి. సి. సి. ప్రకటన చెల్లనేరదు"

గుంటూరు, హైదరాబాదు, నెల్లూరు డి. ఆర్. వో. ల ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 12:— ఎ. ఐ. సి. సి. నుండి అధికారయుతమైన ప్రకటన రానందున, రాష్ట్రంలో ఎన్నికలను వాయిదా వేస్తూ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈలు వ్రాయడం కాంగ్రెస్ నిబంధనావళికి విరుద్ధమని గుంటూరు, పశ్చిమగోదావరి, నిజామాబాదు, హైదరాబాదుపట్టణం, నెల్లూరు రిటర్నింగ్ ఆఫీసర్లయిన శ్రీయుతులు కౌశల్, ఫతేసింగ్ ఓంకార్‌లాల్, మసురేర్కార్, సోహన్ లాల్ ప్రకటన చేశారు.

ఎ. ఐ. సి. సి. తో సంప్రతించిన పిమ్మట ఎన్నికల కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ మాత్రమే మార్పులు చేయగలరని ప్రస్తుత విషయ పరిస్థితిలో ప్రదేశ్ కాంగ్రెస్‌కు నిర్ణయించేసే అధికారం లేదని వీరు స్పష్టంచేశారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సరిహద్దు పరిస్థితి దృష్ట్యాను, ఉద్రిక్త రాజకీయ వాతావరణం దృష్ట్యాను కొందరు ముఖ్యమంత్రులను ప్రస్తుతస్థానాలనుంచి తొలగించక పోవడం కూడా జరుగవచ్చు.

పార్టీని గురించి పెద్ద ఆందోళన పడవలసిన అగత్యం లేదని అంతా అంగీకరించినదే. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రులను పార్టీ కార్యక్రమంలో ఏవిధంగా వినియోగించుకోవచ్చునన్నది పరిశీలించవలసిన విషయం. మొత్తం 40 మందిని పార్టీ కార్యక్రమంలోకి తీసుకోవడానికి వీలు పడదుకదా! అదేవిధంగా సీనియర్ కాంగ్రెస్ వాదులు తిరిగి పి. సి. సి. అధ్యక్ష పదవులను, లేక రాష్ట్రస్థాయిలో మరే ఇతర పార్టీపదవిని స్వీకరించడానికి అంగీకరించక పోవచ్చు.

రాష్ట్రాలలో ముఖ్యమంత్రిగా బలవంతంగా ఎవర్నీ రుద్దడం జరగదని ముఖ్యమంత్రి ఈ సందర్భంలో నొక్కి వక్కాణించారు. అది ప్రజాస్వామ్య పద్ధతిలోనే జరుగుతుంది. శ్రీ నెహ్రూ పుట్టుకతో ప్రజా స్వామ్యవాదికనుక మామూలు ప్రజాస్వామ్య పద్ధతికి భిన్నంగా ఆట్టేనియామకం జరుగడాన్ని ఎన్నటికీ అంగీకరించరు.

ముఖ్యమంత్రి రాజీనామాఇస్తే మొత్తం మంత్రివర్గం అధికారంనుంచి వైదొలగుతుంది. లెజిస్లేచర్‌పార్టీ అప్పుడు కొత్త నాయకుని ఎన్నుకొంటుంది. ఆయన అప్పుడు కొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేస్తాడు. ప్రస్తుత మంత్రులనే ఆయన తిరిగి ఎన్నుకోవచ్చు.

లేదా పూర్తిగా కొత్తవారిని ఎన్నుకోవచ్చు. ఈ విషయంలో పార్టీ నాయకుడికే పూర్తి స్వేచ్ఛ ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి వివరించారు.

శ్రీ సంజీవరెడ్డి ఉదాత్తగంభీర స్వరంతో మాట్లాడుతూ కాంగ్రెస్ సంస్థ పునరుజ్జీవనం మనందరికీ ప్రాణప్రదమైనసమస్యఅని, దాదాపు అనేక దశాబ్దాలుగా తమ జీవితాలను దాని కోసం అంకితం చేశామని, దాని పునరుద్ధరణకై అవిశ్రాంతంగా కృషిచేయ్యడమే తమ పరమలక్ష్యమని ఉద్ఘాటించారు.

ప్రత్యేకించి ఒకముఖ్యమంత్రిని పదవినుంచి తొలగించడానికి వీలులేదని కోరుతూ వ్యక్తిగతం కొందరు సభ్యులు చేసిన ప్రకటనలను ముఖ్యమంత్రి తోసి పుచ్చారు.

"పదవులకన్న దేశసేవ, పార్టీసేవ మాకు ప్రాణ ప్రదమైనది" అని అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనేక మంది ప్రధానినెహ్రూకు సమర్పించిన రాజీనామాలే దీనికి ప్రత్యక్ష తార్కాణమని, పదవులకు అంటిపెట్టికోవాలనే ఆకాంక్ష వారికి సుతరామూలేదని దీనివల్ల బుజువుకాగలదని శ్రీ సంజీవరెడ్డి వక్కాణించారు.

ఈ నూతన పరిణామానికి మూలకారకుడైన కామరాజ్ నాడార్‌కు శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భంలో జోహార్లుసమర్పించారు. శ్రీ కామరాజ్ నాడార్ తమ స్వంతరాష్ట్రంలోనే ఉండగలరని, శాసనసభ్యుడుగా ఆయన పదవిని కొనసాగించగలరని ముఖ్యమంత్రి సూచించారు. అధికార బాధ్యతలనుంచి ఆయన తప్పుకొనడమంటే పరిపాలనా వ్యవహారాలపట్ల ఆయనకు ఆసక్తి లేదనుకోవడానికి వీలులేదని, ఏ విధంగా జరిగినా పరిపాలనలో ఆయనకు బాధ్యత ఉంటుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

సోషలిజం కాంగ్రెస్ సిద్ధాంతమని, ఇకముందు కూడా ఈ విధానాన్ని అనుసరించగలమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. కొంతమంది ముఖ్యమంత్రులనుండి బలవంతంగా రాజీనామాలను స్వీకరించడం జరిగిందని వ్యాపించిన వదంతులను ఖండిస్తూ, బలవంతంగా రాజీనామా చేయవలసిందని ఏ ముఖ్యమంత్రిపైన వొత్తిడి చేయలేదని, కాంగ్రెస్ సంస్థపట్ల సీనియర్ నాయకులందరకు బాధ్యత కలదని శ్రీ సంజీవరెడ్డి స్పష్టం చేశారు.

ప్రభుత్వానికి, ప్రజల మధ్య అగాధం ఇటీవల పెరుగుతున్నమాట నిజమేనని అంగీకరిస్తూ శ్రీ సంజీవరెడ్డి యిలా అన్నారు.

"దీనికి కారణాలు అనేకం ఉన్నాయి: ముఖ్యంగా పదవులపట్ల కాంగ్రెస్ వారికిగల వ్యామోహం, అధికారం వున్నందువల్ల రాష్ట్రంలో లభించే ప్రతిష్ఠ, పలుకుబడి, హోదా కొంతవరకు కారణమని చెప్పాలి. దీనివల్ల కాంగ్రెస్ సంస్థ ప్రాధాన్యత తగ్గింది. ఈ పరిస్థితి ఎప్పటికీ, ఏ పరిస్థితులలోనూ వుండరాదు."

కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలపై శ్రీ రాజాజీ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించడానికి శ్రీ సంజీవరెడ్డి నిరాకరించారు. రాజాజీ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చడంలో తప్పులేదని, పాలక సంస్థలో వున్న పరిస్థితి ప్రభావం ప్రభుత్వ వ్యవస్థపై వుండగలదని అన్నారు.

పాలకపక్షంలో ఏమి జరుగుతున్నదీ తెలుసుకొనడానికి ప్రతిపక్షాలు ప్రయత్నించడం సహజమేనని, ఇదేవిధంగా హోంశాఖ దేశానికి సంబంధించినది కాబట్టి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం అందులో ఏమి జరుగుతున్నదీ తెలుసుకోడానికి ప్రయత్నించడం కూడా సహజమేనని అన్నారు.

స్వతంత్రపార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీ వంటి సంస్థలలో ఏవైనా మార్పులు జరిగితే, ఆ మార్పులు ఎవరి దృష్టిని ఆకర్షించవని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవినుండి తన్ను కదపరాదని శ్రీ చెన్నారెడ్డి ప్రభృతులు చేసిన ప్రకటనలను విలేఖరులు దృష్టికి తీసికొనిరాగా, ప్రకటనలు గురించి తనకేమీ తెలియదని, కాని ప్రతి వ్యక్తికి తన అభిప్రాయాన్ని ప్రకటించే స్వేచ్ఛ కలదని అన్నారు.

"రాజీనామాల విషయంలో నిర్ణయించే బాధ్యత నాయకునిపైన వుంది. కాని ఢిల్లీలో రాజీనామా యిచ్చి, తిరిగి పదవిలోకి రావడానికి దొడ్డిదారిన ప్రయత్నిస్తే, రాజీనామా యివ్వడంవల్ల లభించిన ప్రతిష్ఠ యావత్తూ మంటగలసి పోతుంది" అని అన్నారు ముఖ్యమంత్రి.

కామరాజ్ ప్రతిపాదన అమలు జరుగునపట్ల కాంగ్రెస్‌లో గ్రూపులు అంతరించి పోగలవా అని ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి యిలా అన్నారు:

"సాధారణ పరిస్థితులలో ఇది జరగాలి. కాని ఆయినా వ్యక్తుల దృష్ట్యా ఇది ఆధారపడి వుంటుంది. అసంతృప్తి ఎరువయిన కాంగ్రెస్‌వాదు పున్నంతకాలం గ్రూపులు తప్పక వుంటాయి. కాంగ్రెస్ వాదులందరకు ఉద్యోగాలు, పదవులు ఎలా లభిస్తాయి! దేశంలో కాంగ్రెస్ కార్యకర్తలందరకు ప్రధాని ఎక్కడనుండి ఉద్యోగాలను యివ్వగలరు?" (నవ్వు).

గోదావరి, కృష్ణా లింకు కాల్వల త్రవ్వకం సమస్య

రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై శ్రీ తెన్నేటి విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 12:— గోదావరి కృష్ణ నదులనుండి రెండు లింకుకాలువలు త్రవ్వడానికి గల అవకాశాలను గురించి పరిశీలించే నిమిత్తం కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్ ఏర్పాటుచేసిన రెండు సంఘాలు సాగించే పనిలో రాష్ట్రప్రభుత్వం సహకరించడంపట్ల నేషనల్ డెమొక్రాట్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు తమ ఆశ్చర్యాన్ని వ్యక్త పరిచారు.

'ఆంధ్రప్రభ' విలేఖరితో మాట్లాడుతూ శ్రీ తెన్నేటి విశ్వనాథం, గుల్హాతీకమిషన్ సూచించిన ఈ రెండులింకుకాలువలత్రవ్వకం, గోదావరిలోనే నీరుతక్కువగా ఉన్నందున సాధ్యంకాదని రాష్ట్రప్రభుత్వం అభిప్రాయపడిందని తెలియజేశారు. ఈవిషయంలో ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఉన్న డాక్టర్ కె. యల్. రావు అభిప్రాయాలను రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిందని అన్నారు.

ఈవిషయమై ఉపేక్షాభావంతో ఉండడం గుల్హాతీకమిషన్ విషయంలో లాగానే, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకే భంగకరం కాగలదని శ్రీ తెన్నేటి రాష్ట్రప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇజ్రాయిల్‌ను ఎదుర్కొనుటకు ఈజిప్టు సేనల సంసిద్ధత

ప్రెసిడెంట్ నాసర్ ప్రకటన

కయిరో, ఆగస్టు 11:— ఇజ్రాయిల్‌ను బలపరచేవారిని ఎదుర్కొనుటకు ఈజిప్టు సాయుధబలాలు సర్వసన్నద్ధం అవుతున్నవని ప్రెసిడెంట్ నాసర్ నేడు ప్రకటించారు. యెమెన్ పోరాటంలో పాల్గొని తిరిగి వచ్చిన 1500 మంది సైనికులకు అలెక్జాండ్రియాలో స్వాగతం చెపుతూ సామ్రాజ్యవాద పతనం జరిగేవరకు అరబ్ రిపబ్లిక్ విషయంలో నిరాయుధీకరణ అంటూ వుండదని నాసర్ అన్నారు.

సిరియాలో బాత్ పార్టీ చర్యలను నాసర్ తీవ్రంగా ఖండించారు. సిరియన్ ప్రజలలో బాల్‌పోరి భీతావాన్ని సృష్టించిందని ఆయన అన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒడంబడిక గురించి ముందుగానాకుతెలియదు

శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 11:— వాయిస్ ఆఫ్ అమెరికాతో ఒప్పందం గురించి తనకుగాని, విదేశాంగ శాఖ కార్యదర్శికిగాని ముందుగా తెలియదని ప్రధాని నెహ్రూ నేడు ప్రతిపక్షపార్టీల నాయకులకు తెలియజేశారు. కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ సీనియర్ ఉద్యోగులు ఈ ఒడంబడిక కుదుర్చుకోడానికి సంప్రతింపులు కొనసాగించారని, ఈసంప్రతింపులను గురించి సమాచార శాఖ మంత్రికి తెలుసునని ప్రధాని పేర్కొన్నారు.

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. టి. కృష్ణమాచారి వెంట విదేశాలకు వెళ్ళారని, అందుచేత ఒడంబడిక వివరాలు గురించి విదేశాంగశాఖకు తెలియదని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు. వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని కుదుర్చు కొనుటలో మామూలు పద్ధతిని అనుసరించలేదని అన్నారు.

మంత్రివర్గం ఆమోదానికి ఈ ఒడంబడిక ప్రతిని పంపలేదని, కనీసం కార్యదర్శుల కమిటీలో గాని దీనిని పరిశీలించలేదని, శ్రీ నెహ్రూ వెల్లడిచేశారు. ఒడంబడికను సవరించడానికి సంప్రతింపులు జరుగుతున్నవని, తటస్థ విధానానికి భంగకరంగా వున్న అంశాలను ఒడంబడిక నుండి తొలగించడానికి ప్రయత్నం జరుగుతున్నదని ప్రకటించారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒడంబడికపై ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు నేడు తీవ్రంగా విమర్శించారు. కేంద్ర సమాచారశాఖ మంత్రివర్గానికి తెలియకుండా యిలాంటివను లను అనేకంచేసి వుండవచ్చునని శ్రీ రంగా విమర్శించారు.

శ్రీ సుందరయ్య ప్రసంగంపై పరిశీలన తరువాత చర్య

తీసుకోగలమని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 12:— చైనా విధానాలను సమర్థిస్తూ నెల్లూరులో ఇటీవల కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య చేసిన ప్రసంగాన్ని పరిశీలించి ప్రభుత్వం తగిన చర్య తీసికోగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రకటించారు. ఢిల్లీనుండి రాగానే ముఖ్యమంత్రి దృష్టికి విలేఖరులు శ్రీ సుందరయ్య ప్రసంగాన్ని తీసికొనిరాగా, ఢిల్లీలో వుండగా ఈ ప్రసంగం వివరాలు పత్రికలలో వెలువడలేదని, అందుచేత ప్రభుత్వం పరిశీలించిన తరువాత తగిన చర్య తీసికోగలమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

జైళ్ళనుండి కమ్యూనిస్టులను విడుదలచేసినప్పుడు జాతీయ వ్యతిరేక శక్తులుగా, చైనాకు అనుకూలంగా వ్యవహరించకుండా దేశభక్తులుగా ప్రజల మన్నన పొందగలరని ప్రభుత్వం ఆశించిందని ముఖ్యమంత్రి వివరించారు.

తమ దేశభక్తి విషయంలో ముఖ్యమంత్రి నుండి సర్టిఫికెట్లు పొందడానికి సిద్ధంగా లేమని శ్రీ సుందరయ్య చేసిన వ్యాఖ్యను ప్రస్తావించి, చైనా అనుకూలులో లేక జాతీయ వ్యతిరేకులో నిర్ణయించేవారు ప్రజలేనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఇటీవల నెల్లూరులో మాట్లాడుతూ చైనాపట్ల రష్యా అన్యాయంగా వ్యవహరించిందని శ్రీ సుందరయ్య విమర్శించిన విషయం తెలిసినదే.

శ్రీ కామరాజ్ ప్రకటన

[1 వ పేజీ తరువాయి]

అందరూ హాజరుకానున్నారని రాజీనామాలపై ప్రధాని తమ నిర్ణయాలను ఆ సమావేశంలో ప్రకటించగలరని శ్రీ కామరాజ్ ప్రకటించారు.

ఇది ఇలా ఉండగా వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశాలు ఏర్పాటుచేసి కొత్త నాయకుని ఎన్నిక, నూతన మంత్రివర్గ నిర్మాణాలు జరుగవలసి ఉన్నవని ఇదంతా ఈ నెలాఖరుకల్లా పూర్తి అయిపోవాలని శ్రీ కామరాజ్ అన్నారు.

రాజీనామా చేసిన మంత్రులు తమ శాసనసభా సభ్యత్వాలకు రాజీనామా యివ్వవలసినవసరం లేదని శ్రీ నెహ్రూ భావిస్తున్నారని, 'కామరాజ్ పథకం' మూలాన ఉపఎన్నికల ప్రసక్తి రానేరాదని ఆయన వివరించారు.

మద్రాసు శాసన సభ్యులు కామరాజ్ పథకానికి విభిన్న ఉద్దేశ్యాలు ప్రకటిస్తున్నారు. శ్రీ కామరాజ్ నాయకత్వంలో మద్రాసు రాష్ట్రపాలన మృదువుగా జరుగుతున్నదని ఆయన రాజీనామావల్ల సమస్యలు ఉత్పన్నం కాగలవని కొందరు భావిస్తున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రత్యేకంగా తపాలబిళ్ళలు

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవంనాడు చైనీస్ దురాక్రమణ ప్రతిఘటనకై జరుగుతున్న జాతీయ రక్షణ కృషికి సంకేతంగా రెండు ప్రత్యేకమైన తపాలా బిళ్ళలు విడుదల కానున్నాయి. 1 రూపాయి స్టాంపు, 15 నయా పైసల స్టాంపు విడుదల కాగలవు. ఇవి 4.06 సెంటిమీటర్ల పొడవు 2.41 సెంటిమీటర్ల వెడల్పు వుంటాయి. రూపాయి స్టాంపు గోధుమరంగు, 15 నయాపైసల స్టాంపు ఆలివ్ ఆకుపచ్చరంగుతోను ఉండి అశోక సింహ స్తంభం నీటిరంగు ముద్రకలిగి ఉంటాయి.

38 ముఖ్య నగరాలలో దేశమంతటా వీటిని పోస్టు ఆఫీసులలో విక్రయిస్తారు.

క్షేత్రయ్య పదాలపై ప్రచారావశ్యకత

విజయవాడ, ఆగస్టు 11:— ప్రజలలో క్షేత్రయ్య పదకవిత మాధుర్యాన్ని వివరిస్తూ ప్రచారం జరగాలని రామమనోహర లైబ్రరీలో ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీఆధ్వర్యాన శ్రీ కనకదుర్గా కళాసమితి వారు ఏర్పాటుచేసిన క్షేత్రయ్య త్రిశత వర్ధంత్యుత్సవ సభలో ప్రసంగిస్తూ శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ) విజ్ఞప్తి చేశారు. ఇప్పటికీ క్షేత్రయ్య పదాలను సేకరించవలసి వుందని దీనికి కృషి అవసరమని ఆయన అన్నారు.

ఇతర పదకవులు శృంగార, భక్తి, రస మార్గాలలో నిష్ణాతులు కాగా క్షేత్రయ్య ఈ మూడు పద్ధతులను తన పద కవితలో మేళవించగలిగారని, శ్రీ పాపయ్యశాస్త్రిగారు ప్రశంసించారు.

అంతకుముందు శ్రీ కనకదుర్గ కళాసమితి అధ్యక్షుడు శ్రీ సి. చక్రవర్తి ప్రసంగించారు. ఆ తరువాత శ్రీ ఓలేటి వెంకటేశ్వర్లు సంగీత కచేరి జరిగింది.

'చరిత్రను సృష్టించిన ఆగస్టు'

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 12:— ఆగస్టునెల అనేకవిధాలా చిరస్మరణీయమైన మాసమని, పార్టీసేవ నిమిత్తం ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పదవీపరిత్యాగం చేయాలన్న చరిత్రాత్మకనిర్ణయం ఈనెలలోనే తీసికోబడిందని శ్రీ సంజీవరెడ్డి నేటి సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

హైదరాబాదు సమీపంలో బాలనగర్‌వద్ద ఏసియాటిక్ ఆక్సిజన్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తూ అధికారాన్ని వదలుకోవాలని చెప్పడం తేలికయినా అది అంత తేలికయినపని కాదని ముఖ్యమంత్రి అన్నారు. ఆగస్టునెలలో అనేక చరిత్రాత్మక నిర్ణయాలను తీసికోవడం జరిగిందనిచెపుతూ శ్రీ సంజీవరెడ్డి యిలా అన్నారు:

"ఆగస్టునెలలో అనేక నిర్ణయాలు అమలు జరిగాయి. ఈనెలలో దేనిని ప్రారంభించినా దానికి ప్రత్యేక ప్రాధాన్యం వుంటుంది. ద్వితీయ ప్రపంచ సంగ్రామం కూడా ఆగస్టునెలలోనే ప్రారంభమయింది. మహాత్మాగాంధీజీ 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని ఈనెలలోనే ప్రారంభించారు."

"ఇదేనెలలోనే కొద్దిరోజుల క్రిందట ఢిల్లీలో చరిత్రను సృష్టించాం. క్విట్‌ఇండియా ఉద్యమాన్ని మహాత్మాగాంధీజీ ప్రారంభించిన ఆగస్టు 9 వ తేదీన పార్టీ సేవనిమిత్తం ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పదవీపరిత్యాగం చేయాలని నిర్ణయం తీసికున్నాం. అయితే ఎంతమంది మంత్రులు పదవులను వదలుకొంటారో వేచిచూడాలి? పదవులను ఐచ్ఛికంగా మాత్రమే వదలుకోవాలని ఎ. ఐ. సి. సి. తీర్మానం స్పష్టం చేస్తున్నమాట నిజమే అయినా ఏమిజరుగుతుందో చూడాలి."

రాష్ట్రానికి శ్రీ సంజీవరెడ్డి నాయకత్వం

అవసరమని మంత్రి మీర్ అహమ్మద్ ఆలీఖాన్ ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 12:— పార్టీసేవ నిమిత్తం ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పదవీ పరిత్యాగం చేయాలని ఎ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అధికారంలో వుండడం ప్రజల అభిమతమని గృహ నిర్మాణ మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ ప్రకటించారు.

శ్రీ సంజీవరెడ్డి పరిపాలనాదక్షతగల వ్యక్తి అని హిందువులు, ముస్లిములు అందరు ఆయన పట్ల సమాదరణ కలిగివున్నారని శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ అన్నారు.

ఏలూరులో దొంగ సరకుల స్వాధీనం

విజయవాడ, ఆగస్టు 12:— డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ వి. యస్. లాథర్ నాయకత్వాన సెంట్రల్ ఎక్సైజు సిబ్బంది వారు, ఏలూరులో ఇటీవల దాడిచేసి అయిదువేల రూపాయలు ఖరీదుచేసే దొంగ గడియారాలు, పైలెట్ పెన్నులు, స్వాధీనపరచుకున్నారు.

ఇదేసమయంలో ఒక స్థానిక నగల వర్తకుని దుకాణంలో 200 గ్రాముల బంగారపు ఆభరణాలను స్వాధీనపరచుకోవడం జరిగింది. ఈసమయంలోనే నాలుగువేల రూపాయలు ఖరీదు చేసే పొగాకు, ఇతర వస్తువులను స్వాధీనపరచుకున్నారు.

విజయవాడ లారీప్రమాదంలో ఒకరి మృతి

విజయవాడ, ఆగస్టు 12:— విజయవాడలో నేటి మధ్యాహ్నం జరిగిన లారీ ప్రమాదంలో 55 సంవత్సరాల వ్యక్తి మరణించాడు. మరణించిన వ్యక్తి ఎవరో ఇంతవరకు గుర్తుపట్టలేదు. అమ్మకం నిమిత్తం గులాబీ మొక్కలను తీసికొని వెడుతుండగా లారీ గుద్దుకొని అతను మరణించాడు.

నిడుదవోలు వైపు సరకులతో లారీ వెడుతూవుండగా ఈ దుర్ఘటన జరిగింది. పోలీసులు ఈ సంఘటనను దర్యాప్తు చేస్తున్నారు.

ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిటర్లు

(1 వ పేజీ తరువాయి)

ఎక్కువ డబ్బును కేటాయించామని శ్రీ లక్ష్మీనరసయ్య వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో బయటివారు పరిశ్రమలను స్థాపించడంపట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు భావిస్తున్నారని, ఈ అభిప్రాయం సరికాదని శ్రీ లక్ష్మీనరసయ్య అన్నారు.

మద్రాసు, తదితర రాష్ట్రాలనుండి పరిశ్రమల స్థాపనకు ముఖ్యమంత్రి, తాను, చాలమంది పారిశ్రామికవేత్తలను ఆహ్వానించామని, వీరిలో చాలమంది తమ ఆహ్వానాన్ని అంగీకరించారని కూడా ఈ సందర్భంలో పరిశ్రమల మంత్రి వెల్లడిచేశారు.

ఆక్సిజన్ ఫ్యాక్టరీ స్థాపన జరుగుతున్న ప్రాంతం ఒకప్పుడు నిర్మానుష్యమైన అటవీ ప్రాంతమని, ప్రస్తుతం ఇక్కడ నెలకొంటున్న పరిశ్రమలు పూర్తిగానే 50 వేలమంది ప్రజలు నివసించే పట్టణం ఆవిర్భవించగలదని అన్నారు.

హైదరాబాదు నగరం నలువైపుల పరిశ్రమలను అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని, నగరం నలువైపుల వున్నవారికి ఉద్యోగాల విషయంలో న్యాయం కలిగించడం తమఆశయమని మంత్రి వివరించారు. ఆక్సిజన్ ఫ్యాక్టరీని స్థాపిస్తున్న శ్రీ జలాన్ ఆయన మిత్రులను శ్రీ లక్ష్మీనరసయ్య అభినందించారు.

అంతకుముందు ఏసియాటిక్ ఆక్సిజన్ ఫ్యాక్టరీ అధ్యక్షుడు శ్రీ బి. యల్. జలాన్ ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తూ ప్రసంగించారు. 40 లక్షల రూపాయలు పెట్టుబడితో ప్రారంభించిన ఈ ఫ్యాక్టరీ మూడు నాలుగు నెలలలో పూర్తికాగలదని శ్రీ జలాన్ ప్రకటించారు. హైదరాబాదు నగరం చుట్టూ అను ఫ్యాక్టరీలను నెలకొల్పడం తమ ఆశయమని ఆయన అన్నారు.

ఉద్రిక్త వాతావరణంలో పార్లమెంట్ సమావేశం

కాంగ్రెస్ సభ్యులు నిగ్రహంతో నిరుద్రేకంగా వ్యవహరించాలని శ్రీ నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— రేపు ప్రారంభంకానున్న పార్లమెంటు వర్షాకాలపు సమావేశం "ఉద్రిక్తంగా" ఉండగలదని, ప్రతిపక్షాల తీవ్రవిమర్శలకు, ఎత్తుగడలకు ఉద్రేకపడకుండా నిగ్రహంతో గౌరవప్రదంగా కాంగ్రెస్‌పక్ష సభ్యులు వ్యవహరించడం అవసరమని ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో హెచ్చరించారు.

మెజారిటీపార్టీ సభ్యులుగా హుందాగా ప్రవర్తించి గౌరవప్రదమైన ప్రవర్తనతో మార్గదర్శకంగా కాంగ్రెస్ సభ్యులు వ్యవహరించి ప్రతిపక్షాల విమర్శలను సరిఅయిన పంథాలో ఎదుర్కోవాలని శ్రీ నెహ్రూ సూచించారు.

ప్రభుత్వంపట్ల ప్రతిపక్షాలు ప్రతిపాదించదలచిన అవిశ్వాస తీర్మానాల విషయం ప్రస్తావించి ఏ విషయంలోను ఏకాభిప్రాయంలేని ఈ పక్షాలన్నీ కాంగ్రెస్‌ను వ్యతిరేకించే నిమిత్తం ఏకం కావడం చిత్రంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ విడివిడిగా తమకు నిర్దిష్ట ప్రణాళికలు, కార్యక్రమాలు ఉన్నట్లు నాటక మాడుతున్నవని కాంగ్రెస్‌ను వ్యతిరేకించడంతప్ప వీటికి మరొక కార్యక్రమం లేదని శ్రీ నెహ్రూ విమర్శించారు. అవకాశం వచ్చినప్పుడల్లా 'సోషలిజం' అంటూ ప్రకటించే పార్టీలు మత వర్గ పక్షాలు చేతులు కలుపుతూనే వున్నవన్నారు.

ఒకేమాటగా నిగ్రహంతో నిరుద్రేకంగా కాంగ్రెస్ సభ్యులు ఈ విమర్శలను ఎదుర్కోవాలన్నారు.

'దుర్భాషలకు, కేకలకు, కోపోద్రేకాల ప్రదర్శనకు పార్లమెంటును తావుగా వసనం చేయరాదు' అని శ్రీ నెహ్రూ హితవు చెప్పారు. 'మన ప్రవర్తనలోనే మన బలగౌరవాలు ఉండగలవు' అన్నారు.

నిర్బంధపొదుపు పథకంపై బొంబాయి హైకోర్టులో పిటిషన్

విచారణకు సమ్మతి

బొంబాయి, ఆగస్టు 12:— నిర్బంధ పొదుపు పథకం రాజ్యాంగ విరుద్ధమని కొలాబాజిల్లాలోని వర్కుషాపు ఉద్యోగి శ్రీ విష్ణు నరహర్ జోగ్లేకర్ దాఖలు చేసుకొన్న రిట్‌పిటిషన్‌పై విచారణకు బొంబాయి హైకోర్టు నేడు అంగీకరించింది. రాజ్యాంగం 14, 19 నిబంధనలకు నిర్బంధ పొదుపు పథకం విరుద్ధమని శ్రీ జోగ్లేకర్ తన రిపిటీషన్‌లో స్పష్టంచేశారు.

శ్రీ జోగ్లేకర్‌కు ప్రస్తుతం నెలసరి జీతం 130 రూపాయలు. నిర్బంధ పొదుపు పథకంవల్ల ఆయన జీతంలో నెలకు అయిదు రూపాయల వరకు కోత విధించవలసి వుంటుంది. రాజ్యాంగ విరుద్ధమైన నిర్బంధ పొదుపు బిల్లును ఆమోదించే హక్కు పార్లమెంటుకు ఎంతమాత్రం లేదని పిటిషన్‌లో శ్రీ జోగ్లేకర్ వివరించారు.

కేంద్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

లోకసభలో కమ్యూనిస్టేతరపక్షాల నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటిస్తూ తీర్మానం ప్రతిపాదించడానికి లోకసభలోని కమ్యూనిస్టేతర పక్షాలన్నీ నిశ్చయించుకున్నాయి. తీర్మానం ఆచార్య కృపలానీ పేర ప్రతిపాదింపబడుతుంది.

చెరకుధరల నిర్ణయం సమస్య

కేంద్రమంత్రి శ్రీ పాటిల్‌కు ఆంధ్రరైతుల రాయబారం

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చెరకు ఉత్పత్తిదార్లు కొందరు నేడు కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను కలుసుకుని తమకుగల ఇబ్బందులను తెలియజేస్తూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

పంచదార ఫ్యాక్టరీలు 1958—59 నుంచి 1960—61 సంవత్సరాల మధ్య తమవద్ద కొన్న చెరకుకు అదనపు ధర నిర్ణయించడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసినసంఘం 1958,—59, 1959—60 సంవత్సరాలకు మాత్రమే వివరాలను అడిగిందని దానివల్ల ఉత్పత్తిదార్లకు నష్టం రాగలదని రాయబారవర్గం మంత్రిగారికి విజ్ఞప్తి చేసింది.

వీరు వ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్‌ను కూడా కలుసుకున్నారు. ఈ రాయబార వర్గంలో ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదార్ల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. భావనాచారి, పిఠాపురం చెరకు ఉత్పత్తి దార్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. కొండలరావు, సామర్లకోట చెరకు ఉత్పత్తిదార్ల సంఘం కార్యదర్శి శ్రీ వెన్నా సూర్యారావుగార్లు వున్నారు.

రాజకీయ బాధితులకు ప్రభుత్వోద్యోగాలు

మద్రాసు మంత్రి వివరణ

మద్రాసు, ఆగస్టు 12:— జాతీయ కాంగ్రెస్ నిర్వహించిన స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న రాజకీయ బాధితులు ప్రస్తుతం ఏపార్టీకి చెందినప్పటికీ, అవసరమైన యోగ్యతలు ఉంటే ప్రభుత్వోద్యోగాల విషయంలో కొన్ని సదుపాయాలను పొందగలరు.

ఆ "త్యాగుల" పిల్లలకు, మనుమలకు, మనుమరాండ్రకు కూడా ఈ సదుపాయాలు వర్తింపు చేయదలచామని ఆర్థికమంత్రి శ్రీ భక్తవత్సలం నేడిక్కడ అసెంబ్లీలో ప్రకటించారు.

నర్మదానది విజృంభణ

జబల్‌పూర్, ఆగస్టు 12:— గత 48 గంటలలోనూ కురిసిన విపరీత వర్షాలు కారణంగా నర్మదానదిలో నీటిమట్టం విన్న హఠాత్తుగా పెరిగింది.

ఇక్కడకు 12 మైళ్ల దూరంలో గల తిల్వారా ఘాట్ వంతెన, జబల్‌పూర్ — నాగపూర్ రహదారి వరదనీటిలో మునిగిపోయాయి. ఇందువల్ల ఆమార్గంలో రాకపోకలకు అంతరాయం కల్గింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 12:—

క్రితం క్లోజింగ్	33.16
నేట ఓపెనింగ్	33.10

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్,
రిజిష్టర్డు ఆఫీసు: మచిలీపట్టణం.
నోటీసు
మా గుంటూరు (అగ్రహారం) బ్రాంచి 10-8-63 నుంచి
గుంటూరు గ్రాండ్ ట్రంక్ రోడ్డు
(ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సు ప్రక్కన)
మద్ది మాన్షన్స్
మొదటి అంతస్తుకు మార్చబడి, అచట పనిచేయుచున్నది.
Telephone: 68 Telegram: ANDHRABANK
కె. ఎస్. దత్, ఛైర్మన్. బి. ఆర్. భగవత్, జనరల్ మేనేజరు.

జలుబు మరియు జ్వరచిహ్నములనుండి సత్వర, మరియు పూర్తి నివారణకు
'ఆస్ప్రో'
'ఆస్ప్రో'లోవున్న శక్తివంతమైన ఔషధము కంటె నిరపాయముగా బాధను నివారించునది మరొకటి లేదని వైద్యశాస్త్రము రుజువుచేసినది 'ఆస్ప్రో' ఒక పరిశుద్ధ ఔషధం కావడం మూలంగా, ప్రపంచమంతా, లక్షలాది మంది బాధితులకు, సత్వర బాధ నివారణకు నిత్యం వైద్యులు ఉపయోగిస్తున్నారు. 'ఆస్ప్రో'లో హానికరమైన ఔషధము లేదు, దీనిని సురక్షితముగా ఎంత కాలమైనా సేవించవచ్చును. ఎల్లప్పుడూ 'ఆస్ప్రో'ను దగ్గఱ ఉంచుకోండి.
'ఆస్ప్రో'
అన్నిటికన్న సురక్షితమైనది, గుణకారి
నికొలాస్‌వారి (N) తయారు నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు
A.G.161.TEL.



ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్, మిర్యాలగూడ
టెండరు నోటీసు

నాగార్జునసాగర్ ఎడమగట్టు కాలవకు సంబంధించిన దిగువపనికి సీల్డు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి, ఇంజనీరింగ్ ఫరములనుంచి కోరబడుతున్నవి. వివరములుగల టెండరు నోటీసు, షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు, ప్లానులు నల్గొండజిల్లా, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ కెనాల్‌సర్కిల్, పి. డబ్లియు. డి., సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసునుంచి పొందవచ్చును. ఇందుకుగాను, రు. 24—48 అమ్మకంపన్ను సహా, బ్యాంకు డ్రాఫు ద్వారా, పే అండ్ అకౌంట్సు ఆఫీసర్, విజయపురి నార్తు పేర ఆఫీసు రోజులలో ఉ. 11 గం. నుంచి సా. 4—30 గం. వరకు, 28—8—63 వరువాత, చెల్లించవలెను.

టెండరు డాక్యుమెంట్ల సప్లయికి సదరు బ్యాంకు డ్రాఫు తో దరఖాస్తులు, ఈ ఆఫీసుకు 27—8—63 లోగా చేరవలెను. టెండరు షెడ్యూల్సు ఖరీదు క్రింద బ్యాంకు డ్రాఫు లేకుండ పంపే దరఖాస్తులు నిరాకరింపబడును.

టెండరు 12—9—63 సా. 3 గం. వరకు తీసుకొనబడి ఆదేరోజు సా. 4 గం. కు తెరవబడును.

వరుస నం.	పనిపేరు.	పనిపూర్తి చేయ వలసిన కాలం	2½% వంతున ధరావతు సొమ్ము	కంట్రాక్టు సిస్టం
1.	సి. హెచ్. 154.00 వద్ద, టన్నెల్ ఎగ్జిట్ పోర్టల్ వద్ద, ఎడమకాలవమీద హెడ్ రెగ్యులేటరు నిర్మాణం.	18 నెలలు	రు. 79,612	అంశం

టెండర్లు పెట్టదలచువారు దిగువ వివరములను సమకూర్చవలెను.

1. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు.
2. టెండరుదారు స్వాధీనములో మంచి స్థితిలోవున్న మెషినరీ జాబితా.
3. టెండరుదారు పూర్తిచేసిన పనుల జాబితా, పనుల విలువ, పూర్తిచేసిన కాలము.
4. టెండరుదారువద్ద పనిచేస్తున్న సాంకేతిక పనివారి జాబితా

టెండరుడాక్యుమెంట్ల ఖరీదుక్రింద చెల్లించే సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

ఆర్. జి. బోర్‌గాంకర్,
సూపరింటెండింగ్ ఇంజనీర్:
పి. డబ్లియు. డి. ఎన్. ఎస్. కెనాల్సు సర్కిల్, మిర్యాలగూడ.

సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసం మందు

రిజిష్టర్డు చిత్రకూట కొండ మూలిక 3—9—63. పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్మునడిపం దగ్గు, పూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు యింగ్లీషులో వ్రాయండి. Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

EDUCATIONAL

ఆంధ్ర మెట్రిక్....పార్థసారధి ట్యుటోరియల్ కాలేజీచే కొత్తసిలబస్ ప్రకారం భారత దేశ చరిత్ర (ఇంగ్లీషుమీడియం) కు ప్రశ్నలు జవాబులు— రు. 2/50. ప్రతులు పిటిసి పబ్లికేషన్స్, 158, బిగ్‌స్ట్రీట్, ట్రిప్లికేన్, మద్రాసు—5. పి. టి. జెల్, మద్రాసు—1 వద్ద లభించును. బుక్‌సెల్లర్లకు మంచికమిషను.

అమ్మకము

మూడులు PM 10 'స్పెక్'—1" జర్మనీ తయారు ఆటోమేటిక్ పంపుసెట్టు ఇండియాలో తయారుచేయబడిన మోటారుమరియు ప్రెషరుటాంకు, పరికరములతో పూర్తి సెట్టు వెల రు. 900— సంప్రదించండి.
షా ఇంజనీరింగ్ కో.,
334/1. తంబుచెటి వీధి, మద్రాసు—1.

టెండరు ప్రకటన
ఉయ్యూరు పంచాయతీ

కృష్ణాజిల్లా వుయ్యూరుగ్రామ పంచాయతీ వారిచే నిర్వహింపబడు మాతాశిశు సంరక్షణాలయమునకు (మెటర్నటీ సెంటరు) కావలసిన మందులు, పరికరములు సప్లయి చేయుటకు గాను సీల్డు టెండర్సు కోరబడుతున్నవి. సదరు టెండర్లు 21—8—63 తేదీ సాయంత్రం 3 గంట్లకు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారిచేగాని వారివల్ల అర్హతు పొందిన వారిచేగాని తీసుకోబడును. అదే రోజు సాయంత్రం 4 గంటలకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు కండిషనుల తదితర వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనవచ్చును. టెండరు దారుడు రూ. 100— డిపాజిట్టు కట్టవలెను.

(సం) వి. రామారావు,
ప్రెసిడెంటు మరియు
ఎగ్జిక్యూటివు ఆఫీసరు, ఇన్‌చార్జి.

నోటిఫికేషన్

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

దిగువ తెలిపిన రాబోవు పరీక్షలు వాటియెదుట చూపిన తేదీలలో జరుగును. ఈ పరీక్షలకు దరఖాస్తులు పెట్టుకున్న అభ్యర్థులు, తాము సెలెక్టు చేసుకున్న సెంటర్లకు, పరీక్షలు ప్రారంభమయ్యే తేదీకి మూడురోజులు ముందుగా వెళ్లి తమ ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్లు చూపించి, స్వయంగా వారి హాలుటిక్కెట్లును తీసుకొనవలెను.

మెట్రిక్యులేషన్, ప్రీ-యూనివర్సిటీ, బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం. (ఎస్.ఆర్.) అండ్ (ఒ.ఆర్.) పరీక్షలు : 9 సెప్టెంబరు '63.
ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ప్రెలిమినరీ) మరియు భాషాప్రవీణ కోర్సుకు అడ్మిషన్ టెస్టు : 9 సెప్టెంబరు '63.
ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ఫైనల్) : 14—9—63.

(అనుమతిని)
కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు. 6—8—63.

కావలెను

ఎస్.వి.ఎస్. హైస్కూలు, పొన్నూరు

బి.ఏ. బిఇడి. శిక్షలు (2) విద్యా ప్రవీణ (3) భాషా ప్రవీణ కావలెను. దరఖాస్తులు కరెస్పాండెంటుకు 22—8—63 గాని అంతకు లోపుగా గాని చేరవలెను.

కరస్పాండెంటు.

టెండరు నోటీసులు
తాడేపల్లి గూడెం మునిసిపాలిటీ

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ కన్సెర్వెన్సీ ట్రాక్టరు ఏ. పి. డబ్ల్యు. 2446 నకు సెల్ఫ్ స్టార్టరు, 12 వోల్టుల బేటరీ సరికొత్తవి వేయుటకు ది. 26—8—63 తేదీన సాయంత్రం 4—00 గంటలవరకు సీల్డు టెండర్లు మ్యునిసిపల్ కమీషనరువారిచే తీసుకొనబడును. టెండరు పెట్టదలచినవారు మునిసిపాలిటీకి టెండరు ధరావత్తు రు. 50—00 లు కట్టవలెను. యితర వివరములు మ్యునిసిపల్ ఆఫీసు పనివేయుకాలములో తెల్సుకొనవచ్చును.

(సం) పి. బాలకృష్ణారావు,
కమీషనరు.

బెండపూడి పంచాయతీ సమితి

తూర్పు గోదావరి జిల్లా బెండపూడి పంచాయతీ సమితి వారిచే ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివు యింజనీరు వారి యొద్ద అప్రూవు కాబడిన టెండరు దారులనుండి 26—8—63 తేదీ సాయంత్రము 4 గంటల వరకు కోరబడు చున్నవి. మిగిలిన వివరములకు పంచాయతీ సమితి ఆఫీసుకు వ్రాసుకొనవలెను.

1. బెండపూడి గ్రామములో సమితి ఆఫీసు బిల్డింగు కట్టుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 49000—
   టెండరు డిపాజిట్టు రు. 1225—
2. సమితి ఆఫీసు బిల్డింగు వద్దనూయి త్రవ్వుట
   ఎస్టిమేటు మొత్తం రు. 3000—
   టెండరు డిపాజిట్టు రు. 75—
3. కృత్రిమ పశు గర్భధారణ కేంద్రము కట్టుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 6000—
   టెండరు డిపాజిట్టు రు. 150—

(సం) వి. పెదకాపు,
మండల వికాసాధికారి, బెండపూడి.

నిడుబ్రోలు పంచాయతీ,
గుంటూరు జిల్లా

నిడుబ్రోలు పంచాయతీలోని ఈ దిగువ ఉదహరించిన రోడ్లు పని చేయుటకు మరియు 1963—64 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుటకు సీల్డు వేయబడిన టెండర్లు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని లేక వారిచే అనుమతి పొందిన వారిచేగాని 20—8—63 వ తేదీ సాయంత్రం 4—0 గంటలవరకు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. సదరు టెండర్లు, ఆదేరోజు సాయంత్రం 4—30 గం. లకు తెరువబడును. తదితర వివరములు ఆఫీసు పనివేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

కాలేజీ రోడ్డు రెండవ బిట్టుకు మెటలు వేయుట. ఎస్టిమేటు రు. 5000—
డిపాజిట్టు రు. 250—
1963—64 సంవత్సరమునకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు.
డిపాజిట్టు రు. 25—

(సం) యం. నాగేశ్వరరావు, బి. కాం.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కేంద్ర మంత్రివర్గంలో మార్పులను గురించి నెహ్రూ మౌనముద్ర
—మంత్రుల సందిగ్ధావస్థ

(ఆంధ్రప్రభ రాజకీయ విలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 12:—

ఉత్తమ భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి ప్రధాని నెహ్రూ తుది నిర్ణయం వెలువడేవరకు కేంద్ర మంత్రులలో దాదాపు సగంమంది వచ్చే కొద్దిరోజులలోను దారితెన్ను తోచక సందిగ్ధావస్థలో సతమతం కాక తప్పదు. రాష్ట్ర ముఖ్యమంత్రుల పరిస్థితికూడా ఇంచుమించు ఇదేవిధంగా ఉంటుంది. నిజంగా ఇది బాధకరమైన విషయమే.

మంత్రి పదవులను విసర్జించవలసినదిగా శ్రీ నెహ్రూ అందర్నీ కోరకపోవచ్చు. అలా కోరడానికి వీలులేదుకూడా. అందరూ తప్పుకుంటే, అసలు సమస్యేలేదు! దాని ఫలితంగా అనిశ్చితపరిస్థితి మరింత ఎక్కువై మంత్రిపదవులలో ఎవరు ఉండేదీ, ఎవరు వెళ్లిపోయేదీ తేలక వూహాగానాలు విరివిగా సాగిపోతున్నాయి.

రాబోయేమార్పులనుగురించి మంత్రి వర్గానికి లేదా హైకమాండుకు సన్నిహితులని చెప్పబడేవారు సైతం ఖచ్చితంగా ఏదీ చెప్పలేకపోతున్నారు.

ఈ అనిశ్చితస్థితి వారిలోకూడా స్పష్టంగా కానవస్తూ ఉంది.

కేంద్రమంత్రులతోసహా సీనియర్ కాంగ్రెస్ నాయకులుచాలామంది రెండు విభిన్నమైన అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

ప్రధానినెహ్రూ దీన్ని అవకాశంగా తీసుకొని మామూలు పద్ధతిలో బైటికి పంపించడానికి వీలులేని సీనియర్ మంత్రులను మాత్రమే గాక, జూనియర్ మంత్రులలోకూడా కొందర్నివదల్చుకొనడానికి ప్రయత్నించవచ్చునని కొందరు అంటున్నారు.

ఇకపోగా, రెండవ అభిప్రాయం ఏమిటంటే ప్రధానినెహ్రూ అంత తీవ్ర తరమైన చర్య తీసుకొక పోవచ్చునని, పరిపాలనా ప్రయోజనాలదృష్ట్యా అట్టిచర్య తీసుకొనడం వాంఛనీయంకూడాకాదని, బహుశా స్వల్పంగా తగుమాత్రమైన మార్పులేమైనా జరుగవచ్చునని మరొక వర్గంవారు అంటున్నారు.

ఇది ఇలా ఉండగా ప్రధాని నెహ్రూమాత్రం తన మనస్సులో ఉన్న ఉద్దేశాన్నిగురించి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రికి, శ్రీ కామరాజ నాడార్‌కు తప్పించి ఇతరులెవరికీ ఇంతవరకు ఒక్కమాట కూడా చెప్పడం లేదు.

రాజకీయంగా దేశంలో శ్రీ కామరాజనాడార్ పరువు ప్రతిష్ఠలు ఇప్పుడు పరాకాష్ఠనందుకున్నాయి. ఆయన ఇష్టపడినట్లయితే కాంగ్రెసు అధ్యక్షపదవిని వెంటనే ఆయనకు పట్టం కట్టవచ్చు.

ప్రధానినెహ్రూ తన మంత్రివర్గంలో పెద్ద మార్పులుచేసినా, లేక లాంఛనంగా స్వల్పమైన మార్పు లేవో చేసినా ఎవరో కొందరు కొత్త వ్యక్తుల్ని మాత్రం మంత్రివర్గంలోకి తీసుకోక తప్పదు. ప్రధానమైన పోర్టుఫోలియోలు తప్పనిసరిగా చేతులు మారవలసివస్తుంది.

ప్రధానినెహ్రూకు ఇదే అన్నిటికన్న గడ్డు సమస్య.

ప్రత్యేకించి ఆర్థికశాఖను, హోమ్‌శాఖను కొత్తవారికి అప్పగించవలసివస్తే శ్రీ నెహ్రూ తప్పనిసరిగా చిక్కు పరిస్థితిని ఎదుర్కొనవలసి ఉంటుంది. ఇదే విధంగా వివాదాలతో సతమతమౌతున్న రాష్ట్రాలముఖ్యమంత్రులకు పార్టీ కార్యక్రమాన్ని అప్పగించే సందర్భంలోకూడా చిక్కు పరిస్థితులు ఎదురౌతాయి.

శ్రీ మురార్జీ దేశాయి నిన్న జగ్గాత్రి ప్రాంతంలో పర్యటన నిమిత్తమై వెళ్లారు. శ్రీ పాటిల్ ఎక్కడికీ వెళ్లకుండా తమ స్వగృహంలో ప్రశాంతంగా గడిపారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఇల్లు మామూలుగా వచ్చేపోయే పార్టీ నాయకులతో కోలాహలంగా ఉంది.

ప్రధాని నెహ్రూ మౌనముద్ర ధరించారు.

'సోమరితనం, స్తబ్ధత విడనాడి దేశరక్షణకు పరిశ్రమించండి'
ఆచార్య భావే ఉద్బోధ

వారణాసి, ఆగస్టు 12:— ప్రజలు సోమరితనాన్ని స్తబ్ధతను విడనాడి, దేశరక్షణను పటిష్ఠంచేయడానికి శమవిధులను సక్రమంగా నిర్వహించాలని ఆచార్య వినోబా భావే విజ్ఞప్తి చేశారు.

భూదాన్ వారపత్రికలో శ్రీ భావే ఒకవ్యాసం వ్రాస్తూ, భారత—చైనా సంఘర్షణ ఫలితంగా భారతదేశం యావత్తూ ఒక్కసారిగా జాగృతమైందని తెలియజేశారు. ఇప్పుడు యుద్ధం జరగడంలేదని, అయితే సంధికూడా జరగలేదని, కనుక వివాదం ఇప్పటికి అలాగే ఉన్నదని ఆయన తమవ్యాసంలో వివరించారు. అందువల్ల ప్రజలు ఏమాత్రం ఏమరుపాటుతో ఉండక, సోమరితనాన్ని, స్తబ్ధతను విడనాడి దేశరక్షణను పటిష్ఠం చేయడానికి పరిశ్రమించాలని ఆయన కోరారు.

ఇండియాలో పరిస్థితి ప్రస్తుతం ఆందోళనను కలిగిస్తున్నదని, దేశం తనకాళ్లపై తాను నిలవబడడమేకాక, ప్రతిగ్రామమూ కూడా స్వయంసమృద్ధం కావలసిన అగత్యం కలదని శ్రీ భావే వివరించారు. అప్పుడే మనం చైనీస్ దురాక్రమణను ఎదుర్కోగలమని ఆయనకోరారు.

ఢిల్లీకి సోమాలీ ప్రధాని ఆగమనం
ప్రధాని ప్రభృతులచే ఘనస్వాగతం

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— సోమాలీ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ అబ్దిరషీద్‌అలీ షెర్మార్కే అధికారహోదాలో 4 రోజులపాటు పర్యటించే నిమిత్తం నేడు ఇక్కడికి విచ్చేసిన సందర్భంలో ఆయనకు ఘనస్వాగతం ఇవ్వబడింది.

సోమాలీ రిపబ్లిక్ ప్రధానికి పాలం విమానాశ్రయంవద్ద ప్రధానినెహ్రూ స్వాగతంఇచ్చారు. విమానాశ్రయంవద్ద హాజరైన నవారిలో న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్, సమాచారశాఖ మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి, వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో, విదేశవ్యవహారాలడిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, ఇంకా దౌత్య ప్రతినిధులు ఉన్నారు.

సోమాలీ ప్రధాని విమానందిగగానే శ్రీ నెహ్రూ ఆయనతో కరస్పర్శ కావించి స్వాగతం ఇచ్చారు. ఢిల్లీ డిప్యూటీ మేయరు చౌధరి దేవ్‌రాజ్ ఆయనకు పుష్పమాలవేసి స్వాగతం పలికారు.

సోమాలీ ప్రధాని ఇక్కడ ఉన్న సమయంలో రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని, ఉపరాష్ట్రపతిని కలుసుకుంటారు. భారత స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొంటారు.

తిరిగి ఆయన ఇక్కడనుంచి కరాచీకి వెడతారు.

హత్యా సందర్భంలో 8 మంది అరెస్టు
గుంటూరులో కేసు

(మన విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 12:— వేతిగడియారాలు అపహరించారనే నేరారోపణలో అయిదుగురు చిన్న వాండ్రను, పోలీసులు అరెస్టుచేసి చోరీ ఆస్తి స్వాధీనంచేసుకొన్నారని పోలీసుసూపరింటెండెంటు శ్రీ సి. యం. రాధాకృష్ణ నాయరు పత్రికా ప్రతినిధులతోయిక్కడ అన్నారు.

ఇక్కడి బ్రాడీపేటలోని బట్టలదుకాణంలో జరిగిన చోరీ ఆస్తికూడా స్వాధీనంచేసుకొని గుట్టుపల్లి అబ్రహాం అనే గజదొంగను అరెస్టు చేశారనికూడ ఆయనఅన్నారు.

గతమాసంలో పట్టపగలు యావట్నంలో మెల్లి ప్రకాశం హత్య చేయబడ్డాడు. ఈ సందర్భంలో ఎనమండుగురు అరెస్టుచేయబడ్డారని కూడా శ్రీ నాయరువచించారు.

పోలీసు సంక్షేమ సంఘం రు 1,500 లు వరకు గ్రాంటును పోలీసు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల పిల్లలవిద్య నిమిత్తం మంజూరు చేసిందని ఆయనఅన్నారు.

పోలీసు కుటుంబ సంక్షేమసంఘం, ఆధ్వర్యంలో పోలీసు కుటుంబాలకుచెందిన 60మంది స్త్రీలు కుట్టుపని నేర్చుకొంటువ్వారని, పట్టణ హోము గార్డులకు వలసిన యూనిఫారములను వీరే కుట్టారనికూడా ఆయన అన్నారు.

220 ఉండే రెండు కంపెనీల హోము గార్డులు తరిఫీదుఅందుకొంటున్నారని, ప్రభుత్వం తరిఫీదుకాలం 3నుంచి 6 మాసాలకు పొడిగించిందని కూడా సూపరింటెండెంటు వక్కాణించారు.

సినిమా హాలులలో పోగ్రతాగుతున్నందుకు 5గురు మందిపైన, వ్యభిచార గృహాలు నడుపుతున్నందుకు ఇద్దరిపైన కేసు దాఖలు చేయబడినాయనికూడా ఆయన వచించారు.

పదవిని త్యజించడానికి పంజాబ్ స్పీకర్ సంసిద్ధత

చండీఘర్, ఆగస్టు 12:—పార్టీ సేవకైతన పదవిని త్యజించడానికి తాను సిద్ధంగా ఉన్నానని పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ప్రబోధ్‌చంద్ర ప్రధాని నెహ్రూకు లేఖవ్రాశారు.

పార్టీకి సేవచేయాలనే తనవాంఛనుగురించి శ్రీ నెహ్రూకు రెండు నెలల్క్రితం కూడా వ్రాశామన్నారు.

విశాఖకు 14 వ తేదీని గవర్నర్ ఆగమనం

విశాఖపట్టణం, ఆగస్టు 12:— గవర్నర్ శ్రీ శ్రీనగేశ్ పర్యటన కార్యక్రమంలో కొన్ని మార్పు లున్నవి.

గవర్నర్ యిక్కడికి శ్రీకాకుళంనుంచి కారులో 14 వ తేదీసాయంకాలం రాగలరు. ఇతర కార్యక్రమాలతోపాటు గవర్నర్ స్వాతంత్ర్యదినోత్సవంనాడు ఉదయం 11 గంటలకు మెడికల్ కాలేజీగ్రౌండ్సులో క్రికెట్‌లీగ్ ఆటలపోటీలకు ప్రారంభోత్సవంచేస్తారు.

[8 వ కాలం తరువాయి]

సులభంగా అర్థమయ్యే శైలిలో చిన్న పుస్తకాలు వెలువడాలని సూచించారు.

మారుతున్న భారతీయసమాజంలో ప్రాచీన విలువలు కాపాడుకోడం ఎంతైనా అవసరమని ఆయన నొక్కివక్కాణించారు. తులసీదాస్‌వంటి పరమభక్తాగ్రేసరులు దేశసంస్కృతిని కాపాడడానికి అపారమైనసేవ కావించారని డాక్టర్ శ్రీమాలి తెలియజేశారు.

తులసీసమితి పోషకులలో ఒకరగు శ్రీ పటాస్కర్ ప్రసంగిస్తూ, రామాయణం తొలుతసంస్కృతంలో రచించబడిందని, అయితే అది ఇప్పుడు మనం మాట్లాడే భాషకాదని, తులసీదాస్ రామాయణ మహాకావ్యాన్ని సాధారణ ప్రజలభాషలో మధురాతిమధురంగా రచించారని, అమూల్యమైన రచనలు ఈనాటికీ ఇతరులచే పఠించబడుతున్నవని వివరించారు.

క్షేత్రయ్యా!

క్షేత్రయాఖ్యమ్ము సర్వసంగీత భరత
యోగ విజ్ఞాన సమరస ముజ్జ్వలాఖ్య
పరమశృంగార ముపనిష ద్భావగోప్య
హేల మాశ్రిత మొవ్వ గోపాలమెంతు.

గో గోపీజన మోహనైకమురళీ గోబృందబృందావన
శ్రీ గాంభీర్యము పొంగిపోయినది నీ చిత్తమ్ములో యోగవి
ద్యాగమ్యమ్మగు నాదమై పలికె క్షేత్రయ్యా! అఖండాత్మవి
ద్యా గోపాలక చక్రవర్తివి కదయ్యా! నీకు పుష్పాంజలుల్.

గోపిక లొక్కరొక్కరుగ గ్రోలిన గోపకిశోరచంద్రలీ
లాపరిపూర్ణబింబము కళల్ పదునాఱు పదారువేలునౌ
గోపిక లీ వొకండవయి కోలితివ య్యనుభూతియేకదే
చూపితి నీ పదాభినయసుందరవీథులవెంట క్షేత్రయా!

క్షేత్రజ్ఞుండవ నాంధ్రనామక కళాక్షేత్రంబులందెల్ల నీ
వై త్రయ్యంతవిపంచిపై పలుకు నయ్యైరాగ భావమ్ములన్
చిత్రింపించితి చిత్కళల్ కులుకు నీ శ్రీవాక్కులో రాధికా
నేత్రానందము రూపుకట్టినదిరా నీ విప్రలంభమ్ములన్.

శృంగార మ్మది పొంగి యుజ్జ్వలతరశ్రీ నొంది నీజావళీల్
సింగారించుకొనెన్ బదాభినయముల్ చిచ్చంద్రికల్ పర్వి యం
దంగాంగిత్వము నొందె కృష్ణసఖులం దాలంబనమ్మైరి త
త్సంగీత మ్మది బ్రహ్మగీత మదె యద్వైతంబురా క్షేత్రయా!

—విద్వాన్ కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు

ఎ.ఐ.సి.సి. నిర్ణయం ఎలా అమలు జరుగుతుందో వేచిచూడాలి
కాంగ్రెస్ తీర్మానంపై శ్రీ జయప్రకాశ్ వాఖ్య

నాగపూర్, ఆగస్టు 12:—

శ్రీ సీనియర్ కాంగ్రెస్‌వాదులు తమ మంత్రిపదవులకు రాజీనామాలిచ్చి, సంసకు సేవచేయాలని అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ చేసిన తీర్మానంపట్ల సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తమ హర్షాన్ని వెలిబుచ్చారు. అయితే ఈ నిర్ణయం ఎలా అమలు జరుగుతుందో వేచి చూడాలని అన్నారు.

ఇక్కడ ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్, "ఏమైనప్పటికీ ఇది ఎలా అమలు పరచబడుతుందోచూడాలి. అనేక సంవత్సరాలబట్టీ నేను ఇదే సిద్ధాంతంపై సూచనలు చేస్తూ వచ్చాను. కాని ఏమీ జరగలేదు" అని తెలియజేశారు. ఈ నిర్ణయంలో రకరకాలచిక్కులు, ప్రమాదాలు ఉన్నవని, కనుక ఫలితాలు ఏమిటో మనం వేచి ఉండి చూడాలని ఆయన చెప్పారు. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ప్రతిపాదనను తాము అభినందిస్తున్నామని అన్నారు.

ఏమైనప్పటికీ ఎ. ఐ. సి. సి. తీర్మానం, వాస్తవమైన సంక్షోభం నుండి ప్రజల దృష్టిని మళ్లించ బోవడంలేదని, కొందరు అగ్ర నాయకులు ప్రజలలోకి వెళ్లి పనిచేయడం జరిగితే, ప్రజాస్వామ్యసోషలిజానికి అనుకూలమైన వాతావరణాన్ని వారు సృష్టించవచ్చునని ఆయన తెలియజేశారు.

ఈ నిర్ణయం తాలూకు ఫలితం ఏమైనప్పటికీ అధికారంలో ఉన్నవారు, అధికారం వెలవల ఉన్నవారిని తక్కువ హోదాలో ఉన్నట్లు భావించరాదని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

రాజకీయాలనుండి తామెన్నడూ విరమించలేదని, కొందరు ప్రజలు, పత్రికలు కూడా తమను తప్పుగా అర్థంచేసుకున్నవని ఆయన చెప్పారు. పార్టీ రాజకీయాలు, పదవీవ్యామోహంతో కూడిన రాజకీయాలను మాత్రమే తాము త్యజించామని అయితే 'సర్వోదయ రాజకీయాలలో' ఉండిపోయామని, ఒక విధంగా చూస్తే సర్వోదయ కృషి అయిన భూదాన, గ్రామదాన ఉద్యమాలుకూడారాజకీయ స్వభావం కలవేనని వివరించారు.

ఆంధ్ర యూనివర్శిటీ పరీక్షా ఫలితాల
పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమాకో ఆపరేషన్, రూరల్ స్టడీస్

WALTAIR, Aug. 12
Following is the provisional list of register numbers of successful candidates at the undermentioned examinations held in June-July, by the Andhra University.

Post-Graduate Diploma in Co-operation and Rural Studies

FIRST CLASS: Nil.
SECOND CLASS: 1577 78 80 81 82 84 85 86 87.
THIRD CLASS: 1576 83 88.
PASSED IN GROUP I: 1590 91.
PASSED IN GROUP II: 1593 only.
PASSED IN GROUP III: Nil.

Final M.B.B.S.

PART — I
Ophthalmology and E.N.T. Diseases: 38 44 47.
PART II
Preventive and Social Medicine: 5 6 7 8 16 17 18 19 20 21 39 40 46 56 57.
Medicine: 5 9 11 13 50 51 52 58 59 60 61.
Surgery: 5 8 14 15 23 24 25 26 27 38 40 41 42 51 55 65 66 67 68.
Obstetrics and Gynaecology: 7 11 12 13 15 29 30 31 32 33 34 35 36 41 52 54 55 69 70 71 72.

M.L. Degree

Mr. A. Ramakrishna Rao is 'declared qualified' for the M.L. Degree in International Law by the syndicate of Andhra University.

జైపూర్, ఆగస్టు 12:— రాబోయే రాజస్థాన్ అసెంబ్లీ సమావేశంతో విశ్వాసరాహిత్య తీర్మానం ప్రవేశపెట్టడానికి యునైటెడ్ పోప్స్ వర్గం నిర్ణయించింది.

ఆఫ్రికా సమైక్యతా సంస్థ మంత్రిమండలి సమావేశం పరిసమాప్తి
విదేశాంగమంత్రులు వచ్చే జనవరిలో సమావేశంకావడానికి నిర్ణయం

డాకర్, ఆగస్టు 12:— ఆఫ్రికాసమైక్యతా సంస్థలోని 32 దేశాల విదేశాంగమంత్రులు వచ్చే జనవరిలో లాగోస్‌లో సమావేశంకావడానికి నిర్ణయమయింది. మిత్రరాజ్యసమితిలో ఆఫ్రికన్ దేశాలు సాధించిన ప్రగతిని గురించి వీరు సమీక్షిస్తారు.

ఆఫ్రికా సమైక్యతాసంస్థ మంత్రిమండలి సమావేశంలో నిన్న ఈ నిర్ణయం గైకొనబడింది. గతపదిరోజులుగా ఇక్కడ జరుగుతున్న మంత్రిమండలి సమావేశం నిన్నటితో ముగిసింది.

వచ్చే సెప్టెంబరులో ప్రారంభం కానున్న మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో దక్షిణాఫ్రికాలో జాతివివక్షణ నిర్మూలనానికి సంబంధించి మిత్రరాజ్యసమితిలో ఆఫ్రికన్‌దేశాలు సాధించిన కృషిని గురించి విదేశాంగ మంత్రులు తమసమావేశంలో సమీక్షిస్తారు. మిత్రరాజ్యసమితిలో ఆఫ్రికన్‌దేశాలకు ఉన్నత స్థానాన్ని సంపాదించడాన్ని గురించి, భద్రతా సంఘంలో ఆఫ్రికన్‌దేశాలకు శాశ్వతస్థానాన్ని కల్పించడాన్ని గురించి కూడా సమావేశం చర్చిస్తుంది.

బొంబాయిలో మున్సిపల్ పారిశుద్ధ్య పనివారి సమ్మె

బొంబాయి, ఆగస్టు 12:— తమ డియర్‌నెస్ అలవెన్సులో 25 శాతం హెచ్చింపునుకోరుతూ (మున్సిపల్ మజ్దూర్ యూనియన్) బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య పనివారు, ఇతర శానిటరీ సిబ్బందీ పనిలోకి రానందున నగరంలో ఎక్కడి పనులు అక్కడ స్తంభించిపోవడం ప్రారంభించింది.

నగరంలోని 31 వేలమంది పారిశుద్ధ్య పనివారలలోనూ ఎక్కువ మెజారిటీ సమ్మెలో పాల్గొన్నారని అధికారవర్గాలు తెలియజేయగా సోషలిస్టుల ఆధిపత్యం క్రిందగల యూనియన్‌వారు ఈ సమ్మె నూటికి నూరుపాళ్లు విజయవంతం అయిందని ప్రకటించింది.

నేటి ఉదయం 42మంది మున్సిపల్ పనివారిని అరెస్టు చేశారు. పరిస్థితి ప్రశాంతంగా వుంది.

విశాఖపట్నంలో రిక్షా, బస్సు సమ్మెవిరమణ

(మన విలేఖరి)

విశాఖపట్నం, ఆగస్టు 12:—సిటీ బస్సులు, రిక్షాలు నిన్న సాయంత్రం గం 7—30లనుండి యథాప్రకారంగా నడుస్తున్నాయి.

మోటారు కార్మిక, రిక్షా కార్మిక సంఘాల మధ్య, రాజీని.ఎ. పి.ఎ.ఎల్. టి.యు. సి.కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు, శ్రీ ఇలపకుర్తి సత్యనారాయణ (ఎం. ఎల్. ఏ)కుదిర్చారని తెలుస్తున్నది.

ఇక్కడ రిక్షా బండ్లు ప్రయువరుకు సిటీ బస్సు ప్రయువరుకు మధ్య గలాటాజరిగి, మొన్నటినుంచి, పట్నంలో బస్సులు, రిక్షా బండ్లు తిరగటం ఆగిపోయిన సంగతి పాఠకులకు విదితమే.

రామాయణం, భగవద్గీతలపై సులభశైలిలో చిన్న గ్రంథాలు
వెలువడాలనితులసీదాస్‌జయంత్యుత్సవాలు ప్రారంభిస్తూ డాక్టర్ శ్రీమాలి సూచన

భోపాల్, ఆగస్టు 12—

మూడు రోజులపాటు జరుగుతున్న 'తులసీదాస్ జయంతి సమారోహ'కు నిన్న ఇక్కడ కేంద్ర విద్యామంత్రి శ్రీ కె. యల్. శ్రీమాలి ప్రారంభోత్సవం జరిపారు.

అఖిలభారత తులసీసమితివారు ఏర్పాటుచేసిన ఈ ఉత్సవాలలో దేశం నలుమూలలనుండీ ప్రసిద్ధ హిందీ విద్వాంసులువచ్చి పాల్గొంటున్నారు.

నిన్న జరిగిన ప్రారంభోత్సవానికి మధ్యప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ మిశ్రీలాల్ గంగ్వాల్ అధ్యక్షతవహించారు.

రాష్ట్రగవర్నర్ శ్రీ హెచ్.వి. పటాస్కర్, సమితి అధ్యక్షులు, విద్యామంత్రిఅయిన శ్రీ శంభూనాథ్ శుక్లా మున్నగు ప్రముఖులు ప్రసంగాలుచేశారు.

డాక్టర్ శ్రీమాలి ఉత్సవాలను ప్రారంభిస్తూ యువపాఠకులు బాగా చదువుకుని ఆనందించడానికి వీలుగా రామాయణంపైన, భగవద్గీతపైన

[మిగతా 4 వ కాలంలో]

ఖిక్కవోలు పంచాయతీ
టెండరు నోటీసు

తూర్పుగోదావరిజిల్లా ఖిక్కవోలు పంచాయతీలో యీ దిగువ నుదహరించిన పనులకు ఈ పంచాయతీలో రిజిష్టరు కాబడిన కంట్రాక్టరుదార్లనుండి 22—8—63 గురువారము సాయంకాలము గం 4 లు వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును. ఆదే సాయంకాలము గం 4—30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున సీల్డుకవర్లు తెరువబడును. ఇతరవివరములు పంచాయతీ కార్యాలయము పనివేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనుల వివరము	ఎస్టిమేటువిలువ రూపాయలలో	చెల్లించవలసిన ధరావతు. రూపాయలలో
1.	1 వ వార్డులో పెద్దకాలువగట్టునవున్న శ్రేటీను రిపేర్సు	2400—00	120—00
2.	ఖిక్కవోలుపంచాయతీ ఏరియాలోని రోడ్లరిపేర్సు (క్రింద నుదహరించిన రోడ్డుమినహా)	1500—00	75—00
3.	1 వ వార్డులో గుర్రాల రాములువీధిలో రోడ్డు రిపేర్సు	370 00	20—00
4.	సిమ్మెంటుతూరలు సప్లయ్‌చేయుట కొలతలు 6'—0" × 1'—0" = 25; 3'—0" × 1'—0" = 10		50—00
5.	5 గాలన్ల కెపాసిటీగల, గాల్వనైజుడు 20 గేజి రేకుతో తయారుకాబడిన మైలడ్రమ్ములు 36		25—00
6.	సిమ్మెంటుడస్టుబిన్నులు కొలతలు 3'—0" ఎత్తు, 3'—0" వెడల్పు—6		10—00

నోటు: (4,6 ఐటములకు గవర్నమెంటువారిచే అప్రూవలు పొందిన కంపెనీలనుండి మాత్రమే టెండర్లు తీసుకొనబడును)

(సం) కె. సత్యనారాయణ, బి. ఏ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

గుంటూరు మునిసిపాలిటీ
టెండరు నోటీసు నం. 5/63-64 తేది 10-8-63

దిగువపనులకు సీల్డు టెండరు 24—8—63 సా. 3 గం. వరకు, కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుచే తీసుకొనబడి అదేరోజు సా. 4 గం. కు కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుచేగాని ఆయనవల్ల అధికారం పొందిన ఏయితర వ్యక్తిచేగాని, హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

టెండరు షెడ్యూల్సు ఆయా పనుల ఎదుట తెలిపిన ఖరీదు చెల్లించి, 22—8—63 సా. 5 గం. వరకు ఆఫీసువేళలలో మునిసిపల్ ఇంజనీరు ఆఫీసునుంచి పొందవచ్చును.

టెండర్లను పూర్తిచేసే ముందు టెండరుదారులు జనరల్ టెండరు నోటీసు షరతులను చూచుకొనవలెను.

ఎట్టికారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని అన్నిటెండర్లుగాని నిరాకరించుటకు కౌన్సిలుకుగాని కంట్రాక్టు కమిటీకి గాని అధికారముకలదు.

వ. నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం రు.	డిపాజిట్టు రు.	షెడ్యూలు ఖరీదు రు. న.పై.
1.	మురహరి సత్రంలో మెటర్నిటీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల ఆఫీసుకు మరమ్మతులు	1300	65	1—02
2.	జి. ఎన్. టి. రోడ్డుప్రక్కన రామిరెడ్డిపేట ఒకటవలైనులో వంతెన నిర్మాణము	2200	110	1—02
3.	కొరిటిపాడులో శ్రీ కరసాని బాలకోటిరెడ్డి యింటిముందు సందుకు మరమ్మతులు	800	40	1—02
4.	శ్రీసత్యనారాయణగుడివీధి జి. ఎన్. టి. రోడ్డు జంక్షనువద్ద, 10 వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టరు ఆఫీసుకు మరమ్మతులు	700	35	1—02
5.	నార్తు సెక్షనుకు 1963—64 సం. కు ప్యాచ్‌మెటీరియల్సు సప్లయి	10,000	500	5—10
6.	సౌత్‌సెక్షనుకు 1963—64 సం. కు రోడ్లకు ప్యాచ్‌రిపేర్సు నిమిత్తం మెటీరియల్సు సప్లయి.	8000	400	4—08

సి. వి. వరుదు,
మునిసిపల్ ఇంజనీరు,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు (ఇన్‌చార్జి)

ఆగ్నేయ రైల్వే
టెండరు నోటీసు నం. 2/63-64 కు సవరణ
సిబ్బంది క్వార్టర్ల ఎలెక్ట్రిఫికేషన్

టెండరు నం. & డివిజన్	స్టేషను	టైప్ I	టైప్ II	టైప్ III	టైప్ IV	ధరావతుసొమ్ము, తెరువబడు తేదీ
ESQ/9/63-64 —ఖుర్దా	భాగా	200	50	1	—	రు. 4,280/— —26—8—63.
	మొహుడా	200	100	7	—	
	బరంపూర్	36	12	2	—	
	పురూలియా	100	30	6	—	
ESQ/12/63-64 —బిలాస్‌పూర్	బిలాస్‌పూర్	566	114	2	1	రు. 6,225/— —31—8—63.
	రాయపూర్	12	72	—	—	
	షహడోల్	131	62	1	—	
	భిలాయ్	52	21	2	2	
	రాయగఢ్	6	14	4	—	
	చంపా	19	6	1	—	
ESQ/13/63-64 —నాగపూర్	నాగపూర్	753	10	—	—	రు. 4,290/— —31—8—63.
	చింద్వారా	42	32	—	—	

టెండరు డాక్యుమెంట్లు, ఆయా టెండర్లు తెరువబడు రోజుకు క్రితపు రోజువరకును జారీచేయబడును.

ఇతర వివరములు, నిబంధనలు టెండరు నోటీసు నం. 2 లో ఇంతకుపూర్వము ప్రకటించబడినవి తర్వాతను.

చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్.

రేడియో

బుధవారం - ఆగస్టు 14
శక 1885 శ్రావణ 23

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 హెచ్. ఎస్. గురురాజాచార్, 7—45 కమలాబాయి పోత్‌దార్: ఖయాల్, 8—15 క్షేత్రయ్య పదాలు: ఎమ్. బాలమురళీ కృష్ణ, 8—30 క్షేత్రయ్య పదాలు: వి. ఎస్. లక్ష్మీనారాయణన్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళా సమాజం, 1—30 కమలాబాయి పోత్‌దార్: ఖయాల్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వెలె, 2—20 హైదరాబాద్ బి వెలె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వెలె, 8—00 ప్రేమలో చైతన్యము: నాటిక, 10—15 కమలాబాయి పోత్‌దార్: ఖయాల్, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వెలె, 7—45 ప్రసార సమాప్తి, 8—00 హైదరాబాద్ ఎ వెలె, మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వెలె, 12—10 లయవిన్యాసం, 12—30 హైదరాబాద్ ఎ వెలె, 2—00 వాతావరణ సూచన, వి. ఎస్. లక్ష్మీనారాయణన్, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వెలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 క్షేత్రయ్య పదాలు సాహితీ సంపద, 7—45 హెచ్. ఎస్. గురురాజాచార్, 8—00 హైదరాబాద్ ఎ వెలె, 8—40 రాష్ట్రపతి సందేశం: తెలుగు, 9—25 వివాహసంగీతం, 10—00 సంగీతామృతం, జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 10—30 హైదరాబాద్ ఎ వెలె, 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నటవిశేషం, 7—20 చతురంగం, 7—30 కురారయని జోగారావు: వీణ, 8—15 హైదరాబాద్ వెలె, 8—30 హైదరాబాద్ వెలె, మధ్యాహ్నము: 11—30 రాష్ట్రగానము, 11—40 ఉన్నత పాఠశాలలకు, 12—10 భారతదేశము: స్వేచ్ఛాభూతము రూపకము, 12—20 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళాసమాజం, 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థులకార్యక్రమము, 7—30 క్షేత్రయ్య పదాల సాహితీ సంపద ప్రసంగం, 7—45 రణదుందుభి: సంగీత రూపకం, 8—00 నాటిక, 8—40 రాష్ట్రపతి సందేశం, 9—50 వీణ: నిలయ విద్వాంసులు, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం. 7—30 ఎస్. వి. వరాహస్వామి: గోటువాద్యం, 8—00 మధురగీతం మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు స్త్రీలకు, 1—30 గానమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రము: 5—30 వి. పంజాలం, 8—00 వి. పంజాలం, 8—50 వాద్యసంగీతం, 9—00 ధర్మపురం పి. స్వామినాథన్ 9—30 అపూర్వ కీర్తనై: మరుతువక్కుడి రాజగోపాల అయ్యర్, 9—45 తిరువెంగాడు సుబ్రహ్మణ్యపిళ్లై, వాద్యస్వరం, వేదారణ్యం వేదమూర్తి,

మద్రాస్ బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వెలె, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమము, 12—30 మద్రాస్ ఎ వెలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 2—10 మద్రాస్ ఎ వెలె, సాయంత్రము: 6—50 కదంబం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 ధర్మపురం పి. స్వామినాథన్, 7—45 క్షేత్రయ్య పదాల సాహితీ సంపద ప్రసంగం: డా. డి. వెంకటావధాని, 8—00 హైదరాబాద్ వెలె.

ఆదిలాబాద్, ఖమ్మంమెట్టు మున్సిపాల్టీల ఎన్నికల పిటీషన్లు

హైదరాబాద్, ఆగస్టు 12: ఆదిలాబాద్ జిల్లాజడ్జి శ్రీ పి. వెంకటరమణయ్య, ఖమ్మం జిల్లాజడ్జి శ్రీ డి. గోవిందరాజులు నాయుడుగార్లను ఆదిలాబాద్, ఖమ్మంమెట్టు మున్సిపాల్టీలలో వచ్చే ఎన్నికల పిటీషన్లు విచారించడానికి ఎన్నికల ట్రిబ్యునల్సుగా ప్రభుత్వం నియమించింది.

నిర్బంధ పొదుపు పథకానికి నిరసన

తపాలాసిబ్బంది సభలు

భీమవరం, ఆగస్టు 10:— భీమవరం స్థానిక తంతి తపాలా కార్మికుల సమాఖ్య వారు గ్రామోద్యోగుల సంఘభవనంలో శ్రీ ఎ. మల్లికార్జునరావు అధ్యక్షతను సమావేశమయ్యారు. ఆకాశాన్నంటుతున్న ధరలనుగూర్చి, చాలీచాలనిజీతాలతో సతమతమవుతున్న ఉద్యోగుల సాధకబాధకాలనుగూర్చి, నిర్బంధపుపొదుపునుగూర్చి శ్రీయుతులు యు. పండరీనాథ్, యస్. వాగేశ్వరరావు, పి. బాలకృష్ణారావు, యం. పేర్రాజు, యం. వి. చలపతిరావు మాట్లాడారు.

ప్రధానమంత్రి, హోం, ఆర్థిక, కార్మిక మంత్రులను ఉద్దేశించి, ప్రస్తుతపు నిర్బంధపు పొదుపును రు. ఆరువేల ఆదాయం గలవారికి పరిమితంచేయాలని తీర్మానించారు. మరియొక తీర్మానంద్వారా వెంటనే పూర్తి కరువుభత్యం పెంచమని అర్థిస్తూ, తగినచర్యలు తీసికొనుటకుగాను "మధ్యవర్తి నియామకం" చేయుంచి, ఉద్యోగుల సంక్షేమాన్ని కాపాడాలని కోరారు.

ఒంగోలులో—

ఒంగోలు, ఆగస్టు 10:— కేంద్రప్రభుత్వ తంతితపాలా యూనియన్ ఆదేశానుసారం మొన్న సాయంకాలము హెడ్‌పోస్టాఫీసు ఆవరణములో శ్రీ ఆళ్ళ వెంకటసుబ్బయ్య (పోస్టల్ యూనియన్ 3 వ క్లాసు అధ్యక్షుడు) అధ్యక్షతన ఇక్కడ సమావేశం జరిగింది. డా. బి. వి. యల్ నారాయణ (యం. ఎల్. ఎ.) శ్రీ జి. కె. యం. ఆర్య (కార్యదర్శి) ఉపన్యసించిన తదుపరి క్రింది తీర్మానము ఆమోదింపబడింది.

నిర్బంధ డిపాజిట్లు పథకమునుండి, సంవత్సరమునకు ఆరువేల రూపాయలకు తక్కువ జీతము గల కేంద్ర ఉద్యోగులను మినహాయించవలసినదిగా ప్రభుత్వమును కోరారు. కరవుభత్యం, కంపెన్‌సేషన్‌ల విషయంలో 125 పాయింట్ల వరకు, విచారించుటకు మధ్యవర్తిని నియమించి రేటు, పద్ధతి మరియు క్యాంటన్, మొదటి పే కమిషన్ రికమెండేషనుల ననుసరించి నిర్ణయించవలసినదిగా ప్రభుత్వమును కోరారు.

శ్రీ జి. కె. యం. ఆర్య వందన సమర్పణ గావించారు.

కాకినాడలో

కాకినాడ, ఆగస్టు 10:— స్థానిక తంతి, తపాలా శాఖవారు నిర్బంధపొదుపు పథకానికి నిరసనగా 8వ తేదీని యిక్కడ వూరేగింపు ప్రదర్శనలు జరిపారు.

జాతీయ తంతితపాలా సిబ్బంది సంఘం ఆదేశానుసారం యీ ప్రదర్శనలు జరిగాయి.

ఈ సందర్భంలో స్థానిక సోమయాజుల పార్కులో బహిరంగసభ జరిగింది. ఈ సభకు శ్రీ సి. వి. కె. రావు అధ్యక్షత వహించారు.

నిర్బంధ పొదుపు పథకాన్ని ప్రభుత్వం వెంటనే రద్దుపరచాలని, కరవుభత్యం నిర్ణయం మధ్యవర్తి నిర్ణయానికి విడువాలని సమావేశం అభ్యర్థించింది.

దినదినం పెరిగిపోతున్న అత్యవసర వస్తువుల ధరలదృష్ట్యా మధ్యతరగతి ప్రజలు నిర్బంధ పొదుపు పథకానికి తట్టుకోజాలరని శ్రీయుతులు బి. వి. రమణమూర్తి, పి. వి. సుబ్బారావు గట్టిగా చెప్పారు. కార్యదర్శి శ్రీ జి. జి. ఆర్. ఆంజనేయులు కృతజ్ఞత చెప్పారు. (మ. ఏ)

గొల్లవానితిప్పలో మత్స్యపరిశ్రమ కేంద్రం

సి. ఎ. డి. ఫారం కృషికి డైరెక్టరు మణి ప్రశంస

భీమవరం, ఆగస్టు 10:—మత్స్యశాఖ డైరెక్టరు శ్రీ జి.వి. ఎస్. మణి యిక్కడ సమీపమందున్న గొల్లవాని తిప్పలోని సి. ఎ. డి. ఫారంను చూశారు. అధునాతన పద్ధతులలో మత్స్య కేంద్రాన్ని స్థాపించి పెంపకం కార్య కలాపాలను సాగిస్తున్నందుకు ఫారం అధికార్లను ఆయన అభినందించారు. అనధికారవర్గాలు స్థాపించిన ప్రప్రథమ మత్స్యకేంద్రం యిదే అని కూడ ఆయన వక్కాణించారు.

డాక్టరు యం. ఎస్. శాస్త్రి ఫారం మేనేజరు డైరెక్టర్ శ్రీ సి. హెచ్. ఆర్. భవేజీ శ్రీ మణికి స్వాగతం చెప్పి ఫారంలో జరుగుతున్న కార్యకలాపాలన్నీ చూపారు.

సాయంత్రం స్థానికకాలేజీ శ్రీ మణికి విందు చేసింది. ఈ సందర్భంలో అక్కడ జరిగినసభకు లెక్చరర్ శ్రీ డి. ఎ. సోమయాజి అధ్యక్షత వహించారు. మత్స్యపరిశ్రమాభివృద్ధికి దేశంలోజరుగుతున్న కార్యకలాపాలను గురించి ఆయన ప్రసంగించారు.

శ్రీ బి. కె. శర్మ వందన సమర్పణ కావించారు. (మ. ఏ)

శ్రీ పి. వి. జి. రాజు

హైదరాబాద్, ఆగస్టు 12:—రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ పి.వి. జి. రాజు ఆగస్టు 13 న మద్రాసు వెళ్లి, ఆగస్టు 16న రాజధానికి తిరిగి వస్తారు. మద్రాసులో జరిగే దక్షిణ భాషా పుస్తక ప్రచురణ సంస్థ స్వాతకోత్సవంలో పాల్గొని 'గ్లింప్సెస్ ఆఫ్ వరల్డు హిస్టరీ' తెలుగు అనువాద గ్రంథాన్ని ఆయన ఆవిష్కరిస్తారు.

పెద్దాపురం సర్వోదయ ఆశ్రమాన్ని (అనాధ బాలబాలికల శరణాలయం) యువజనకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాజా కన్నబాబు, శ్రీ బచ్చు రామమోహనరావుగార్లు సందర్శించిన సందర్భంలో తీసిన ఫొటో

తెలుగునాడు

విజయవాడ

స్థానిక గిరిరాజ ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలకు విద్యార్థులలోని రెండు వర్గాలు పెద్దయెత్తున ప్రచారాలు ప్రారంభించినవి. అసెంబ్లీ, మున్సిపాలిటీ ఎన్నికలవలె అభ్యర్థులు చాలా డబ్బు ఖర్చుచేశారట. దిగువ పేర్కొన్నవారు ఎన్నుకోబడ్డారు: అధ్యక్షులు శ్రీ ఓం, లాకార్యదర్శి శ్రీ బి. కిషన్‌రావు, ఆర్ట్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఉమామహేశ్వరరావు, సైన్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. సేతురాం, కామర్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ భారత్ భూషణ్.

* * *

విజయవాడ రోటరీక్లబ్బు సమావేశం రోటేరియన్ శ్రీ బచ్చు భాయి అధ్యక్షతన జరిగింది. ఉస్మానియా యూనివర్శిటీ కో ఆర్డినేషన్ ఆఫీసరు శ్రీ డి. కృష్ణారావు మన భాషా సమస్యలపై ఉపన్యసించారు. వంద రూపాయలు ఖరీదు చేసే ఇంగ్లీషు పుస్తకాలను ప్రెసిడెంటు ఉపాధ్యాయుల సహాయార్థం రోటరీక్లబ్ యిచ్చింది. వీటిని శ్రీ డి. కృష్ణారావు స్వీకరించారు.

తాడేపల్లిగూడెం

దివ్యజ్ఞానసమాజంలో సభ్యులుగా చేరడం అంటే ప్రతివారిలో సోదరత్వం అంకురింపజేసుకునేందుకు ప్రతిజ్ఞచేయడమే. ఆ సోదరభావము మన అందరిలోనూ పెరగటానికి బుద్ధిస్థాయిని పెంపొందింప జేసుకోవాలి. శుద్ధచైతన్యంగా వున్న ఆత్మకు ఈ అనుభూతులను పట్టి జన్మలు కలుగుతుంటాయి" అని శ్రీ పోచు వెంకటరత్నం (తెలుగుదివ్యజ్ఞాన సంఘంకార్యదర్శి) యిటీవల మూడురోజులపాటు యిక్కడ జరిగిన దివ్యజ్ఞాన అధ్యయన శిబిరం (దారా కృష్ణారావుగారి యింట్లో)కు అధ్యక్షతవహిస్తూ అన్నారు. (మ. ఏ)

* * *

లలితకళాసమితి 42 వ కార్యక్రమంగా బొంబాయి సోదరీమణులు కుమారిలు సరోజ, లలితలచే గాత్రకచ్చేరి ఆదివారంరోజు జరిగింది. శ్రీయుతులు తిరుపతి సర్వారావు (తాడేపల్లిగూడెం) జంధ్యాల జనార్దనశాస్త్రి (తణుకు) వాయులీనం, మృదంగాలతో సహకరించారు.

భీమవరం

భీమవరం కిరాణావర్తకులు శ్రీ బొండాడ సూరయ్య అధ్యక్షతను సంఘకార్యాలయంలో సమావేశమై, వణిక్ప్రముఖులు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు మృతికి సంతాపం తెలియచేసి సానుభూతి వారి కుటుంబమునకు తెలియచేస్తూ తీర్మానించారు. (మ. ఏ)

పెదమక్కెన

ఫిరంగిపురం పంచాయితీసమితి ఏరియాలో మొన్న పెదమక్కెన గ్రామంలో గుంటూరుజిల్లా పశువైద్యశాఖాధికారి డాక్టరు కె. నారాయణరావు గ్రామీణ పశువైద్యశాలకు యిటీవల ప్రారంభోత్సవం చేశారు. భారతదేశం పశుసంపదలో ప్రపంచంలో తృతీయస్థానం ఆక్రమించినదని, పశుసంపదను మనము శ్రద్ధతో అభివృద్ధి చెయ్యాలని ఆయన చెప్పారు. బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ యం. సీతారామిరెడ్డి జెండా ప్రతిష్ఠ చేశారు. సభకుసమితి ప్రెసిడెంటు శ్రీ పొద్దులకోటిరెడ్డి అధ్యక్షత వహించారు. పలువురు మాట్లాడారు.

పాలచర్ల

తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ పంచాయితీలోని పాలచర్ల గ్రామంలో, ఆగస్టు 6వ తేదీన స్థానిక గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం, రక్షణ, శాసన బ్యాంకుల సభ్యులచే శ్రమదానంతో మంచినీటి కోనేరునుంచి హరిజనవాడకు మట్టిరోడ్డు నిర్మించబడింది. ఈ శ్రమదాన కార్యక్రమానికి పాలచర్ల పంచాయితీ అధ్యక్షుడు శ్రీ రావిపాటి విష్ణుమూర్తి, దళపతి శ్రీ గంగిసెట్టి సూర్యనారాయణ ఆధ్వర్యం వహించారు. కోరుకొండ సమితి సాంఘిక విద్యావ్యవస్థాపకోద్యోగి శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి, విద్యావిస్తరణాధికారి శ్రీ బొబ్బిలి జనార్దనరావు శ్రమదాతలను అభినందించారు. (మ. ఏ.)

ఉత్తమ సంగీతానికి బహుమతి ప్రదానం

కాకినాడ, ఆగస్టు 11:— ఇక్కడ అన్నదాన సమాజం భవనంలో కాకినాడ సంగీత అకాడమీ లఘుసంగీతంలో పోటీలు నిర్వహించింది. శ్రీయుతులు మునుగంటి రామమూర్తి (గానకళ సంపాదకుడు) విద్వాన్ పోపెపు వెంకటరత్నం శ్రీ జి. వి. ఎస్. రాజు నిర్ణాయకులుగా ఉన్నారు.

బహుమతిప్రదానసభకు మెడికల్ కాలేజీప్రిన్సిపాలు డాక్టర్ పి. రామచంద్రరావ్ అధ్యక్షత వహించారు.

మెడికల్ కాలేజీ డైరెక్టరు డాక్టర్ ఎం. వి. కృష్ణారావు బహుమతులు పంచారు.

పోటీలలో చాలామంది విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ కె. మురళీకృష్ణ, (పి. ఆర్. కాలేజి) కుమారి వి. రామలక్ష్మి (మున్సిపల్ గరల్సు స్కూలు) కుమారి సి. హెచ్. లక్ష్మి (ఐ.టి.ఐ) లకు రజిత పతకాలు బహూకరింపబడినాయి.

మూడవ సంవత్సరం యం. బి. బి. ఎస్. చదువుతున్న శ్రీ ఎస్. అప్పారావుకు ప్రథమ బహుమతి, ఐ. టి. ఐ. లో చదువుతున్న కుమారి వి. ప్రజావతికి ద్వితీయ బహుమతి (వెండికప్పులు) వచ్చాయి.

సభకు వచ్చిన వారిని ఈ పోటీల నిర్వాహకుడు శ్రీ మరువాడ రామమోహన్ స్వాగతం చెప్పారు. శ్రీ రమణశ్రీ (ఆంధ్ర కళాపరిషత్తు) వందన సమర్పణ చేశారు. (మ. ఏ.)

పశ్చిమగోదావరిజిల్లా కాంతిమహాసభ నూతనకార్యవర్గం

నిడదవోలు, ఆగస్టు 9:— ఈనెల 6 వ తేదీని జరిగిన అయిదవ పశ్చిమ గోదావరి జిల్లా కాంతిమహాసభలో నూతన సంవత్సరమునకు ఈ దిగువ కార్యవర్గమును ఎన్నుకొనడమైనది.

అధ్యక్షుడు: డాక్టరు దుగ్గిరాల రాజశేఖరరావు, ఉపాధ్యక్షులు: శ్రీ బుద్ధరాజు ఆంజనేయరాజు, శ్రీమతి వీరమాచనేని విమలాదేవి, శ్రీ చిట్టూరి సుబ్బారావు, (ఎం. ఎల్. సి.) శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం, ప్రధానకార్యదర్శి: డాక్టరు బి. వి. ఎల్. ఎన్. రాజు (నిడదవోలు), కార్యదర్శులు శ్రీ టి. వి. ఎస్. శర్మ, శ్రీ టి. వి. రత్నం, శ్రీ కె. బలరామరాజు, కోశాధికారి: శ్రీ కొంపెల్ల కామేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు: డాక్టరు సోమరాజు, దంతులూరి జగపతిరాజు, కె. శ్రీరాములు, గోపరాజు వెంకటానందం, బొండాడ సూరయ్య. ఎం. వి. ఎస్. కవర్ని, ఉజ్జిని వెంకన్న, కె. బుచ్చిరాయుడు, డాక్టరు కె. ఎస్.ఎస్. రాజు, ఉపాధ్యక్షులలో మరొకరిని కోఆప్టు చేసుకోవడానికి అధ్యక్షులకు అధికార మివ్వడమైనది. (మ. ఏ.)

ఫిరంగిపురం హైస్కూలు సారస్వతసంఘం

ఫిరంగిపురం, ఆగస్టు 8 :— ఫిరంగిపురం సెంటుఆను పాల హైస్కూలులో విద్యార్థుల సారస్వత సంఘానికి మొన్న ప్రారంభోత్సవం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. శివరయ్య నాయుడు, సభకు అధ్యక్షత వహించారు. విద్వాన్ శ్రీ వల్లికొండ రంగయ్య స్వాగత వచనాలు పలికిన పిదప కార్యదర్శి డి. రామప్ప కార్యదర్శి నివేదిక చదివి సమర్పించారు.

నరసరావుపేట ఎస్. ఎస్. కళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు శ్రీ టి. ఎస్. ఆర్. కృష్ణమూర్తిశాస్త్రి తెలుగు సారస్వతము వందలి సౌందర్యమును గురించి ముచ్చటించారు. పాఠశాల విద్యార్థి నాయకుడు వందన సమర్పణచేశారు.

పాఠశాలకు భవన దానం

రాజానగరం, ఆగస్టు 10:— తూర్పుగోదావరిజిల్లా కోరుకొండ పంచాయతీ సమితికి చెందిన మధురపూడి పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ తిరుమలనాథుని సూర్యం సమితి ప్రాథమిక పాఠశాల ఉపయోగార్థం—తన భవనాన్ని ఒక దానిని పంచాయతీ సమితికి విరాళంగా యిచ్చారు.

కోరుకొండసమితి బి. డి. ఒ. శ్రీ కొలవెకోటను సూర్యనారాయణమూర్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టరు పి. సీతారామయ్య, ఎస్. ఐ. ఒ. శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి, ఆగస్టు 9వ తేదీన మధురపూడి వెళ్లి, పంచాయతీ అధ్యక్షుని దాతృత్వాన్ని కొనియాడారు. (మ. ఏ.)

కాకినాడలో సంగీత నాట్య విద్యాలయం

కాకినాడ, ఆగస్టు 9:— ఇక్కడ, సాంప్రదాయ నాట్య, సంగీత విద్యాలయంకు స్థానిక శ్రీ సుందరమణి సర్వీసుగిల్డు వర్ధనీహాలులో మొన్న శ్రీమతి వై. సావిత్రీదేవి ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడి శారద సంగీత విద్వన్మండలి యీ విద్యాలయాన్ని నడుపుతుంది.

ఈ సందర్భంలో శ్రీమతి వై. సావిత్రీదేవి అధ్యక్షతన సభజరిగింది. కుమారి బి. లక్ష్మీకుమారి ప్రార్థన, శ్రీ పైడిమర్రి వెంకటేశ్వర్లు వేదప్రవచనం జరిగాయి.

శ్రీయుతులు మునుగంటి వెంకట్రావు, టుగ్గా పాపయ్య శాస్త్రి కర్ణాటసంగీతాన్ని గురించి ఉపన్యసించారు.

అటుపిమ్మట సంగీత సభ జరిగింది. కంజర శ్రీ గరిగిపాటి శ్రీరామమూర్తి, మృదంగం శ్రీ గద్దె సుబ్బారావు, వయొలిన్ శ్రీ టి. అనంతాచార్యులు, వేణువు శ్రీ ఎస్. పి. ఆర్. సారథి, వాయించారు. శారద సంగీత విద్వన్మండలి ఆశయాల మండలి అధ్యక్షురాలు శ్రీమతి ప్రయాగ శారదాదేవి సభకు నివేదించారు. (మ. ఏ.)

నుదురుపాడు పంచాయితీకి బహుమతి ప్రదానోత్సవం

నుదురుపాడు, ఆగస్టు 10 :— ఫిరంగిపురం పంచాయితీ సమితి లో 1962—63 సంవత్సరానికి ఉత్తమ పంచాయితీగా ఎన్నుకోనబడిన నుదురుపాడు పంచాయితీకి బహుమతి ప్రదానోత్సవం జరిగింది. పంచాయితీ సర్వసభ్య సమావేశంలో ఫిరంగిపురం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పొద్దుల కోటిరెడ్డి పంచాయితీ అధ్యక్షులు శ్రీ వప్పుల వెంకటరెడ్డి వెయ్యి రూపాయల చెక్కు బహూకరించారు.

ఈ పంచాయితీలో యిటీకే మూరుపాళ్ళు పన్నులు వసూలు ఐక్యా గ్రమయేజీ నిర్మాణము పంచాయతీ భవన నిర్మాణము, రోడ్ల నిర్మాణము, కంపోస్టు ఎరువు తయారు, జనాను పరిసారు వాటులు, ప్రాథమికఆరోగ్యకేంద్రస్థాపన, వయోజన విద్యా పాఠశాలల నిర్వహణ, పిల్లల పార్కు, గ్రంథాలయ స్థాపన, మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు జరుపబడినవి.

ఫిరంగిపురం బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎం.సీతారామిరెడ్డి నుదురుపాడు పంచాయితీ ప్రెసిడెంటును అభినందించారు.

హైదరాబాద్‌లో అఖిలభారత చేతిపరిశ్రమలబోర్డు సమావేశాలు

హైదరాబాద్, ఆగస్టు 12:—అఖిలభారత చేతిపరిశ్రమలబోర్డు 24వ సమావేశం ఆగస్టు 17, 18 తేదీలలో ఇక్కడ జరుగుతుంది.

ఆగస్టు 17న బోర్డు సమావేశానికి జూబిలీ హాలులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవంచేస్తారు.

బోర్డు ఛైర్మన్ శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ అధ్యక్షతవహిస్తారు.

హైదరాబాద్, ఆగస్టు 12:— వ్యవసాయపరపతి సంఘాలకు కోస్తాటికి పెరుబాకీలరిజర్వు పద్దు క్రింద ఆంధ్రప్రాంతానికి రు 86,615లు, తెలంగాణాకు రు 95,273లు గ్రాంటులుగా మంజూరుచేయడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించింది.

కమ్యూనల్ జి. ఓ. ఉపసంహరణ

వెనుకబడిన తరగతుల నాయకుల నిశిత విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 12:— శ్రీ సంజీవయ్య నాయకత్వాన పనిచేసిన మంత్రివర్గం జారీ చేసిన "కమ్యూనల్ జి. ఓ." ను, రాష్ట్ర ప్రభుత్వం అమలుపర్చనందుకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. నాగప్ప, భారతీయ నిమ్నజాతుల లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ అర్జున్‌కుమార్, శ్రీ ఎమ్. నానాదాస్ నిన్న విమర్శించారు.

"కమ్యూనల్ జి. ఓ."ను అమలుపర్చరాదని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆదేశం ఫలితంగా విద్యాసంస్థలు, ఉద్యోగాలవిషయంలో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ జాతుల సీట్లు 18 శాతం నుంచి 15 శాతంకు, వెనుకబడినవారి సీట్లు 41 శాతంనుంచి 25 శాతంకు తగ్గగలవని ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమస్యనంతా కూలంకషంగా చర్చించడానికి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ కార్యవర్గ-సమావేశాన్ని ఏర్పాటు చేయదలిచామన్నారు. ప్రభుత్వ చర్యపట్ల నిరసనగా పెద్దఎత్తున ఆందోళనను ప్రారంభించి, నిరసన సభలు ఏర్పాటు చేయాలని కోరారు.

కర్నూలు జిల్లాలో నేరాల పెరుగుదల

కటుదిట్టమైన చర్యలకై డి. సి. సి. అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 12:— కర్నూలు జిల్లాలో నేరాలు పెరగటంపట్ల జిల్లాకాంగ్రెసు కార్యవర్గం 9న ఆందోళనవ్యక్తపర్చింది. అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకటసుబ్బయ్య గత అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ అదుపులో ఇచ్చిన హెచ్చరిక మంచి ప్రయోజనాన్ని సాధించిందన్నారు.

జిల్లాలో పెరుగుతున్న నేరాలపరిస్థితిని అదుపులో పెట్టడానికి గట్టి చర్యలు తీసుకోవాలని డి.సి.సి., అధికార్లను కోరింది.

జిల్లాలో చక్కెర కొరతనుగురించి కూడ శ్రీ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. కె.సి. కాల్వక్రింద భూములనుంచి అభివృద్ధిపన్ను వసూలును అయిదేళ్ళు వాయిదా వేయాలని సూచించారు.

శ్రీమన్నారాయణ జియ్యంగారి జన్మదినోత్సవం

రాజమండ్రి, ఆగస్టు 11:—శ్రీమన్నారాయణ జియ్యంగారి 54వతిరునక్షత్రం (జన్మదినోత్సవం) మొన్న సాయంకాలం రామానుజకూటంలో శ్రీ పరాశర సుదర్శన భట్టార్‌స్వామి అధ్యక్షతను జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘం తరఫున ధర్మవైద్యశాల కొకదానికి ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ నాగేశ్వరరావు, శ్రీ జియ్యంగార్ స్వాతంత్ర్యపోరాటంలో చిత్తశుద్ధితో పాల్గొన్న దేశభక్తులని స్వరాజ్యం వచ్చినతరువాత సన్యాసాశ్రమం స్వీకరించి అనేక క్రతువులను వివిధ స్థలాలలో జరిపిస్తు ధర్మవైద్యశాలలనుస్థాపిస్తూ అటు ఆధ్యాత్మిక ప్రచారానికి ఇటు ఆరోగ్య దానానికి పాటుపడుతున్నారనీ మనం దేశభక్తిలోనూ సంఘసేవలోనూ అటువంటి వారిని అనుకరించాలనీ ఉద్బోధించారు.

శ్రీయుతులు వి. జగన్నాథాచార్యులు, ఆత్కూరి సూర్యారావు, తిరుమల కందాళై రామానుజాచార్యులు కూడా స్వామి జియ్యంగారి జీవిత విశేషాలను ప్రస్తుతించారు.

డాక్టర్ ఎస్. సి. కృష్ణమాచారి వందన సమర్పణ గావించారు. (మ. ఏ.)

శ్రీ కమ్ముల మాణిక్యాలరావు మృతి

ఏలూరు, ఆగస్టు 6:—ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు సంస్థాపకులలో ఒకరైన శ్రీ కమ్ముల మాణిక్యాలరావు ఆదివారం ఉదయం మరణించారు.

సాయంత్రం 6 గంటలకు జిల్లా కాంగ్రెసు భవనంలో పట్టణయువజన కాంగ్రెసు ఆధ్వర్యాన సంతాపసభ జరిగింది. సభకు శ్రీ శీర్ల బ్రహ్మయ్య అధ్యక్షతవహించారు. శ్రీ మాళే వెంకటనారాయణ, శ్రీ కొప్పుల సత్యనారాయణ, శ్రీ కొమ్మా రామచంద్రరావు, శ్రీ ముండూరి పార్వతీశం, శ్రీ నక్కా చినవెంకయ్య, శ్రీ మాళే కృష్ణారావు ఉపన్యసించారు. సంతాప తీర్మానం జరిగింది.

శ్రీకాకుళంజిల్లా జనుములపంటదార్ల సంఘ కార్యవర్గం హైదరాబాద్‌లో 5 న వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. బలరామరెడ్డిని కలుసుకొని, వారి సాధక బాధకాలనుగురించి విజ్ఞాపనను అందజేసినప్పటి చిత్రం


ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజి బ్రాండ్
మైదా సూజి అట్టా
వాడండి.
తయారుచేసినవారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (ప్రై) లిమిటెడ్,
తాడేపల్లి.

జర్మెక్స్
అన్ని రకాల చర్మ వ్యాధులకు
ఎగ్జిమా, ఏనుగు దురద్దు, తామర, మొటిమలు, ఉరుకు బొబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.
లిటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.

ఏ పెన్ అయినా బాగా వ్రాస్తుంది
పైలట్ సిరాతో

తయారుచేసినవారు:
ది పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: కాతలిక్ సెంటర్,
అర్మేనియన్ స్ట్రీట్, మద్రాసు-1
JWT/PP/1/2189



ఎక్కడ
లైఫ్‌బాయ్ ఉన్నదో
అక్కడ ఆరోగ్యము ఉన్నది
L. 38-83 TL
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి.

Shilpi SOH. 25 Tel
మీ
శిరోజ
ములకు
క్రొత్త శోభ
స్వస్తిక్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్
శిరోజములను మృదువుగాను, సొగసుగాను వుంచుతుంది
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

'చైనాను ఎదుర్కోడానికి సర్వశక్తులను కేంద్రీకరించాలి'

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గ తీర్మానం

ఢిల్లీ, ఆగస్టు 12:— చైనీస్ ప్రమాదాన్ని ఎదుర్కొనుటకై దేశంలో సర్వశక్తులను కేంద్రీకరించడానికై సాంఘిక, ఆర్థికరంగాలలో విప్లవాత్మకమైన మార్పులు అవసరమని ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయవర్గం పునరుద్ఘాటించింది. రెండురోజులనుండి జరుగుతున్న ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం సమావేశం పరిపాద్దు పరిస్థితిపై ఆమోదించిన తీర్మానంలో పాకిస్తాన్, చైనాలు బెదిరింపులు సాగిస్తున్నందున పరిస్థితి ప్రమాదకరంగా తయారయినదని హెచ్చరిక చేయబడింది.

తటస్థ విధానం సరియైనదే అయినప్పటికీ, అమెరికా, రష్యాలతో సహా అన్నిదేశాలనుండి సహాయాన్ని స్వీకరించడానికి వెనుదీయరాదని ప్రజాసోషలిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది.

వాయిస్ ఆఫ్ అమెరికాలో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని ప్రస్తావించి, ఈ సంఘటన విదేశాంగ విధానానికి, తటస్థ విధానానికి ప్రతిష్ఠను కలిగించలేదని తీర్మానంలో ప్రజాసోషలిస్టు పార్టీ స్పష్టంచేసింది.

పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న విశ్వాస రాహిత్య తీర్మానాన్ని పార్లమెంటరీ గ్రూపు పరిశీలనకు పంపాలని నిర్ణయించారు. అంతకు ముందు శ్రీ నాథ్‌పాయ్‌ను ఉపాధ్యక్షుడుగా, శ్రీ సురేంద్రనాథ్ ద్వివేదిని కోశాధికారిగా ఎన్నుకొన్నారు.

కరాచీ లెవెల్ క్రాసింగ్‌వద్ద బస్సు ప్రమాదం

12 మంది మృతి

కరాచీ, ఆగస్టు 12:— ప్రయాణీకులున్న ఒకటి రైల్వే ఇంజన్‌తో 'ఢీ' కొన్న కారణంగా జరిగిన ప్రమాదంలో 12 మంది మరణించారు. అందులో చాలామంది స్త్రీలు. ఈ ప్రమాదంలో మరో 20 మంది ప్రయాణీకులకు గాయాలు తగిలాయి.

ఈ ప్రమాదం కాపలాదారులేని లెవెల్ క్రాసింగ్‌వద్ద జరిగింది.

బస్సు ఇంజన్‌కు గుద్దుకుని మూడుసార్లు బోల్తాపడింది. అక్కడికక్కడే ముగ్గురు ప్రయాణీకులు మరణించారు. మిగిలిన 9 మంది ఆస్పత్రిలో మరణించారు.

పదవులను పరిత్యజించే కాంగ్రెసువాదుల నిరయం

ద్రవిడఖజగం నాయకుడు శ్రీ రామస్వామినాయకర్ విమర్శ

మద్రాసు, ఆగస్టు 12:— ఏ. ఐ. సి. సి. తీర్మానానుసారం పార్టీసేవకై, పదవులను త్యజించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రులు నిర్ణయించుకోవడం "కేవలం పిచ్చివనిగా" ద్రవిడ ఖజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ అభివర్ణించారు.

వెల్లలాపూరులో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ప్రస్తుత పరిస్థితిలో అట్టి చర్య అనవసరమని శ్రీ నాయకర్ అన్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెసుకు సంభవించిన పరాజయాలు దృష్ట్యా, ప్రజలలో అధికారపక్షంపట్ల విశ్వాసాన్ని కోల్పోయినట్టు భావించరాదని, కాంగ్రెసు పార్టీపట్ల ప్రజల విశ్వాసం చెక్కుచెదరలేదని ఆయన పేర్కొన్నారు. ఒక ముఖ్యమంత్రి రాజీనామా చేసేపక్షంలో ఆ ఖాళీని ఎవరు భర్తీ చేస్తారని, అది అనేక తగాదాలకు దారితీయవచ్చని అన్నారు.

అధికారంలో ఉన్న కొందరు అవాంఛనీయ వ్యక్తుల బెడద వదిలించుకోడానికి ఈ నిర్ణయం జరిగినట్టు తాను భావిస్తున్నానని, నిజంగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినట్టే అధికార పక్షం భావిస్తున్న పక్షంలో "రిఫరెండం" తీసుకోవచ్చని శ్రీ నాయకర్ సూచించారు.

మెస్సర్స్. జాన్‌వేకర్ & సన్స్,
అస్సైనీస్
కిల్లిక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
"లైట్‌హౌస్"
బ్రాండ్ ఉక్కు ఆకురాళ్ళు
తయారుచేయువారు
మెకలెక్ ఇండస్ట్రీస్
15-8-429, ఫీల్‌ఖానా
హైదరాబాద్. ఆం. ప్ర.
టెలిఫోన్: 42587
ను ఆంధ్రప్రదేశ్ అంతకు అధికారముపొందిన స్టాకిస్టులుగ నియమించినట్లు ప్రకటింప సంతసించుచున్నారు.
జిల్లా, టౌన్‌వారీ డీలర్‌షిప్‌కు దరఖాస్తులు అధికారము పొందిన స్టాకిస్టులకు పంపవలెను.
A.A.

ఇండియాలో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ ముస్లిమ్‌లు

తగు చర్య తీసుకోవాలని జనసంఘం విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 12:— భారతదేశంలో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ ముస్లిమ్‌లపై తీసికోవలసిన చర్యలు గురించి అఖిల భారత జనసంఘం జాతీయ సమితి ఒక తీర్మానాన్ని రెండు సవరణలతో కలిపి ఆమోదించింది. అస్సాంలోకి ఇటీవల కొద్ది సంవత్సరాలలోనే పదిలక్షలమంది పాకిస్తాన్ ముస్లిమ్‌లు ప్రవేశించినందున ప్రెసిడెంట్ పరిపాలనను ప్రవేశపెట్టాలని తీర్మానానికి ప్రతిపాదించిన మొదటి సవరణ సూచిస్తున్నది.

పాకిస్తాన్‌నుండి ఇండియాకు వచ్చే హిందూ శరణార్థుల పునరావాసం నిమిత్తం తగిన భూమిని, నష్టపరిహారాన్ని పాకిస్తాన్‌నుండి సంపాదించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ మరొక సవరణ ప్రతిపాదించబడింది.

కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన రాజ్యాంగంలోని 370 నిబంధనను తొలగించాలని కోరుతూ మరొక తీర్మానాన్ని ఆమోదించారు. జనసంఘం జాతీయ సమితి సమావేశం రెండురోజులపాటు జరుగుతుంది.

సైనికశాఖలో విద్యార్థులకు ఉద్యోగాలు

త్వరలోనే దేశమంతటా ఇంటర్వ్యూ బృందాల పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— విద్యార్థులకు సైనికశాఖ ఉద్యోగాల విషయం వివరంగాతెలియజెప్పడానికి సలహాఇవ్వడానికి కొన్ని బృందాలు త్వరలోనే దేశమంతటా పర్యటించనున్నాయి. ఇందులో ఒక బృందం ఇంజనీరింగ్ విద్యార్థులను సైన్యంలో కమిషన్ ఉద్యోగాలకుఎన్నికచేస్తుంది. తక్కిన బృందాలు ప్రాథమిక ఇంటర్వ్యూ బోర్డులుగా పనిచేస్తాయి.

హైద్రాబాద్ టానరీస్ పునరుద్ధరణ కార్యక్రమం

చర్మపరిశ్రమ సలహాబోర్డు అధ్యక్షుని వివరణ

హైదరాబాద్, ఆగస్టు 12:—రాష్ట్ర చర్మపరిశ్రమ సలహాబోర్డు ఏర్పాటుచేసిన ఉపసంఘం 'హైదరాబాద్ టానరీస్ లిమిటెడ్‌ను అంచెలవారీగా పునరుద్ధరించాలని సిఫారసుచేసింది. ఈ సంస్థ చాలా కాలంగా పనిచేయకుండావున్నది.

ఈ సంస్థను పూర్తిగా అభివృద్ధి చేయడం వెంటనే సాధ్యపడదని, ముందుగా అక్కడ వున్న యంత్రాలను బాగుచేసి 'బార్క్‌సోల్‌టానింగ్' పనిని చేపట్టనున్నట్లుగా రాష్ట్రచర్మ పరిశ్రమ సలహాబోర్డు చైర్మన్ శ్రీ వి. రామారావు ఆంధ్రప్రభ విలేఖరికి తెలియజేశారు.

ఎన్. సి. సి. కి 15 వేల బూట్ల సరఫరాకు నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 12:— 15,000 బూట్లను ఎన్. సి. సి. కి రెండునెలలలో సరఫరా చేయడానికి నిన్న ఇక్కడ జరిగిన సెక్రెటేరియట్ ఉన్నతస్థాయి సమావేశం నిర్ణయించింది. మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు. శ్రీ వి. రామారావు, శ్రీ వి. కె. రావు, శ్రీ బి. ఎల్. వోట్స్, ఎన్. సి. సి. ఎయిర్—కమాండోర్ శ్రీ సత్యనారాయణ ప్రభృతులు హాజరైనారు. ఈ సరఫరా పనిని పర్యవేక్షించడానికి శ్రీ వోట్స్ అధ్యక్షతన ఉపసంఘాన్ని నియమించారు.

శ్రీ వి. రామారావు అధ్యక్షతన 10 వ తేదీన జరిగిన మరొకసమావేశంలో బూట్లను తయారుచేసేవారు చాలామంది పాల్గొన్నారు. శ్రీ జనార్దన్‌రావు, శ్రీ ఆంద్రూస్, శ్రీ హుస్సేన్ ప్రభృతులు మాట్లాడారు.

హైదరాబాద్ చర్మకార సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. యల్లయ్య వందనసమర్పణ చేశారు.

చిత్రకళా ప్రదర్శనం

హైదరాబాద్, ఆగస్టు 12:— రవీంద్ర భారతిలో శ్రీ సూర్యప్రకాశ్ పెయింటింగ్‌ల ప్రదర్శనానికి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ ఎమ్.పి.పాయ్ నిన్న ప్రారంభోత్సవంచేశారు. చిత్రకారుని ప్రతిభను ఆయన శ్లాఘించారు.

శ్రీ సూర్యప్రకాశ్ సమాచారశాఖ చిత్రకారుడు. లలితకళా అకాడమీ బహుమతిని పొందారు. హైద్రాబాద్ ఆర్ట్‌సొసైటీ బంగారుపతకాన్ని బహూకరించింది. ఈ ప్రదర్శనంలో 26 పెయింటింగ్‌లు ఉంచారు. ఆగస్టు 16 వరకు ప్రతి దినం సాయంకాలం 4 నుంచి 7 గంటలవరకు ప్రదర్శన ఉంటుంది.

'ఆకాశరామన్న' నాటకప్రదర్శనం

విశాఖపట్నం, ఆగస్టు 12:— ఇక్కడి తెలుగు లిటిల్ థియేటర్‌వారు మొన్నరాత్రి "ఆకాశరామన్న" నాటకం ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసకు పాత్రులయినారు.

నాటక రచయిత శ్రీ బెల్లంకొండ రామదాసు. నాటకంలో కథానాయకుని పాత్ర ధరించినవారు, నాటకం డైరెక్టు చేసినవారు శ్రీ కె. వెంకటేశ్వరరావు. ఒక యువకుడు తాను పోలీసుఇన్‌స్పెక్టర్ జనరల్‌నని చెప్పుకుంటూ పొరుగూరు వెళ్ళి ఉద్యోగులను, ప్రముఖులను మోసగించడం, అతడు వూరువిడిచి వెళ్ళిపోయిన తరువాత మోసం జరిగిందని పంచితులు గ్రహించడం ఈ నాటకంలోని ఇతివృత్తం.

ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామి తెలుగు లిటిల్ థియేటర్ అధ్యక్షుడు.

హైదరాబాద్, ఆగస్టు 12:— ఆంధ్రప్రదేశ్ గవర్నరు స్వంతవాడకానికి ఉపయోగించుకునే మోటారుకార్లకు 1963 వ సంవత్సరపు మోటారుశకటాల పన్నుచట్టం వర్తించకుండా మినహాయిస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.



వాటర్‌టౌన్ (మెసాచుసెట్స్) లోని పెర్కిన్స్ అంధ విద్యార్థుల పాఠశాలలో ఒక ఏడాదిపాటు శిక్షణ పొందడానికి ఫుల్‌బ్రైట్ స్కాలర్‌షిప్ పొందిన మద్రాసు అంధ విద్యార్థి శ్రీ జి. జయరామన్. ఆయన టైపు చేస్తున్న దృశ్యాన్ని పై చిత్రంలో చూడవచ్చు

నాటకాలలో సంగీతానికి స్థానం

తిరుపతి ఉత్సవాలలో శ్రీ పింగళి లక్ష్మీకాంతం ఉపన్యాసం

తిరుపతి, ఆగస్టు 12:— తిరుపతి శ్రీ వెంకటేశ్వర నాట్యకళా పరిషత్తువారు నిర్వహించే నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు గత నెల 26వ తేదినుండి ఈ నెల 4వ తేదీవరకు జరిగినవి. 5వ తేదీ తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ కళాశాల ఆంధ్రభాషాధ్యక్షులు ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతం అధ్యక్షత వహించి బహుమతులు పంచిపెట్టిరి.

శ్రీ కె. వి. నరసింహామూర్తి సభికులకు స్వాగతంపలికి శ్రీ లక్ష్మీకాంతం నాటకకళకు చేసిన సేవను జ్ఞప్తికి తెచ్చారు. శ్రీ అల్లాడి రామకృష్ణ వార్షిక నివేదిక చదివారు.

శ్రీ లక్ష్మీకాంతం తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి తాము వ్రాసిన నాటకాలను వారి శిష్యులచే ప్రదర్శింప చేయడం వాడుక. అందువల్ల వారి శిష్యులలో ఒకడనయిన నేను కూడ వేషంవేసి నటించే అవకాశం కలిగినది. వారు ఏపూరిలో శతావధానంచేస్తారో అవూరిలోనే మాచేనాటకంవేయించేవారు. శ్రీ శాస్త్రిగారు తమ శిష్యులను కవిత్వంలోనేగాక నటనలోకూడ తర్ఫీదుచేశారు. చక్కగా పద్యాలుచదవడం సాహిత్య పాఠాన్ని తూ. చ తప్పకుండ చెప్పడానికి తోడ్పడింది.

"ఒకదఫా రాజమండ్రిలో నాటకానికి ధర్మరాజు వేషంవేసే శిష్యుడు రాలేకపోయాడు. అప్పుడు శ్రీ శాస్త్రిగారు నన్ను వేయమన్నారు. వేశాను. అదే నా ప్రథమ నాటకం. దానివల్ల యింకా తిక్కన భారతాన్ని పరిశ్రమ చేయుటకు దోహదం కలిగింది. కృషికి ప్రోత్సాహం కలిగింది. మరి అవసరమైనప్పుడు అబద్ధాలు చెప్పవచ్చునని కూడ నేర్చుకొన్నాను."

"నేను 1912వ సంవత్సరం నుంచి1927వ సంవత్సరం వరకు పేరు ప్రతిష్ఠకు భంగం రాకుండా నాటకాలలో వేషంవేశాను. ఆ ప్రాంతంలో నాకు 'ధర్మరాజు' అని పేరుకూడ. చాలమందివచ్చి ప్రశంసించేవారు. ఆ కాలంలో వేషం వేసేవారిని ఒక విధంగా చూసేవారు. కాని, చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రిగారు తమ శిష్యులచే వేయిస్తున్నారంటే ఒక గౌరవంవచ్చినది. చదువుకొన్నవారు చేస్తున్నారంటే కళకు కొంతగౌరవం వచ్చింది. మేమంతా భాషాసేవకులముగానే నాటకాలు వేశాము. పద్యాలు చెప్పేందుకు చేతకావాలనే వేషాలు వేశాము.

"గుంటూరులో శ్రీ హరిప్రసాదరావు హరిశ్చంద్ర నాటకం చూశాను. ఆయన చాలాబాగా నటించేవారు. వారు వేణీ సంహారం మొదలగు నాటకాలలోకూడా వేసేవారు.

"ఆ రోజులలోనే నాటకాలలో పాటలు, పద్యాలు కూడదు. కేవలం వచన నాటకాలే వేయాలనే వాదం బయలుదేరింది. "లోకోభిన్నరుచి:" అన్నట్లు వివిధ అభిప్రాయాలు వుండేవి. ఆంధ్ర నాటక కళాపరిషత్తువారు వచన నాటకాలను ప్రోత్సహించుటకు బయలుదేరారు.' నన్ను ఒకమారు పరిషత్తుకు అధ్యక్షత వహించమని శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావుగారు కోరారు. నేను పద్యాలుండవలసినదనే పక్షానికి చెందినవాణ్ణి. కాని, ఆంధ్ర నాటక కళా పరిషత్తు పద్యాలు కూడదనే వాదాన్ని బలపరుస్తున్నది. అందువల్ల నేను అధ్యక్షత వహించడం మంచిదికాదు అని చెప్పాను. 'తెలిసే నిన్ను ఆహ్వానిస్తున్నాను' అన్నారు నాగేశ్వరరావుగారు. నేను అధ్యక్షతవహించి నాటకాలలో పద్యాలు పాటల పాత్రను స్పష్టంగా తెలియజేశాను. పద్యాలు చెప్పేతీరు అభినయంలో చెప్పేపట్ల రసాన్ని, వినేవారు గ్రహించి ఆనందమో, అభిమానమో, సానుభూతితో ప్రకటిస్తారు. పద్యం, పాట, భావం, రసం కలిగించేలాగపాడాలి. శ్రుతితో కలసి స్పష్టంగా అర్థమయ్యేటట్లు దృశ్యమునకు తగినట్లు చెప్పవలసినది.

సాంఘిక నాటకాలు

"సాంఘికనాటకాలలో యెక్కువగా వాస్తవికతను ప్రకటించవలసివున్నది. నేను కూచిపూడి వారి," ఉషాపరిణయం" నాటకాన్ని విజయవాడలో ఒకప్పుడుచూశాను. ఏడెనిమిది వేల మంది ప్రజలు చూశారు.

"వారు నాటకాన్నిచూస్తూ అనుభవిస్తున్న విషయం యెట్లని వారికే తెలియదు. నేను వచనాన్ని మాత్రం అనుభవిస్తాను. నేను పద్యం, పాటను, రచిస్తాను అని వుండదు. వచనం చెప్పుతున్నప్పుడే మనస్సులోని వేదననుగాని, అనుభూతిని, ఆనందాన్నిగాని ప్రేక్షకులు అనుభవించేటట్లు ఉండాలి.

"భరతుడు నాట్యశాస్త్రం వ్రాసేకాలం నుండికూడ ఈవాదం వున్నది, పాత్రను రసస్ఫూర్తిదంచేసుకొని నటించాలా,లేదా అని. వేషం వేసేవారు ఆ వేషంలోని పాత్రను అట్లే నటించాలా లేదాయని వాదం వుంటూ వున్నది. కప్పులో వేడిపాలుపోసిన, కప్పు పాలనుత్రాగదు. కాని కప్పుకు కొంతవేడి కలుగుతుంది. అలాగే యెంత విగ్రహాస్తే అంత రసాస్వాదం వుంటుంది. భీముడువేషం వేసేవాడు భీముడుకాడు, నిజంగా భీముడయితే కీచకున్ని చంపాలికదా!

"నాటకాలలో పద్యాలు, పాటలువుండిన,దాని వల్ల కళకు యెటువంటి లోటులుండవు".

బహుమతులు

పిమ్మట శ్రీ లక్ష్మీకాంతం బహుమతులు పంచిపెట్టారు.

'రామదాసు జైలు' రంగమునుండి యువ్వబడిన ఏకపాత్రాభినయపోటీలో' సుభశ్రీ' గారికి (కొల్లూరు) ప్రథమ శ్రీ ఆర్. సత్యనారాయణ (చీరాల) ద్వితీయ బహుమతి యువ్వబడినది.

పౌరాణిక, చారిత్రక నాటకాలలో ప్రథమ బహుమతి: అనంతపురం శ్రీ ఆంధ్రనాటక కళా సమితివారు ప్రదర్శించిన'సత్య హరిశ్చంద్ర'.

ద్వితీయ బహుమతి. తిరుపతి ఉమాశంకర్ కళామందిర్ ప్రదర్శించిన "అనాదు".

నాటికలలో ప్రథమ బహుమతి:నెల్లూరు విజయా ఆర్ట్సు థియేటర్సువారు ప్రదర్శించిన "ప్రతీకారం" ద్వితీయ బహుమతి:పాదిరివేడు శ్రీ శారదాగాన కళామండలివారు ప్రదర్శించిన "అమరత్యాగి".

సాంఘిక నాటకాలలో ప్రథమ బహుమతి: మద్రాసు హనుమంతరావు ఆర్ట్సు అకాడమివారు ప్రదర్శించిన "కప్పలు"

ద్వితీయ బహుమతి: వెంకటగిరి ప్రోగ్రసివ్ ఆర్ట్సు థియేటర్సు వారు ప్రదర్శించిన "చదరంగం".

సాంఘిక నాటకాలలో ప్రథమ బహుమతి: వియవాడ ఆర్ట్సు డ్రమెటిక్ అసోసియేషన్‌వారు ప్రదర్శించిన"పరిష్కృతి".

ద్వితీయ బహుమతి:కొల్లూరు శ్రీ వెంకటేశ్వర కళాసమితివారు ప్రదర్శించిన "కళాకారులు"

ఘనంగా నటించిన పటీ నటులకు, సంగీతానికి బహుమతులు యువ్వబడినవి.

ఈ పరిషత్ నిర్వహణను గూర్చి శ్రీ జి. యస్. ఆర్. మూర్తి, శ్రీ సుబ్బశ్రీ, శ్రీరామమోహన్‌రావు, శ్రీ వి. నాగరాజు, శ్రీ పులికంటి కృష్ణారెడ్డి కొన్ని సూచనలు చేశారు. (మ. ప)

నెల్లూరులో చక్కెరమిల్లు స్థాపనకు సన్నాహం

(మన విలేఖరి)

నెల్లూరు, ఆగస్టు 12:— ఇక్కడ కో ఆపరేటివు చక్కెరమిల్లు స్థాపించే విషయంలో తానుపలసిన సమస్తసదుపాయాలను చేయ కలనని ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు.

ఆయనకడకు గూడూరు మున్సిపల్ చైర్మన్ శ్రీపొన్నలూరు కోటిరెడ్డి, శ్రీయుతులు కూకాటి కోదండ రామరెడ్డి, కొండారు వెంకటరెడ్డి దివిరెడ్డి కోదండ రామరెడ్డి యీ సందర్భంలో రాయబారం వెళ్ళారు.

చక్కెరమిల్లును, నూలుమిల్లును నెల్లూరులో ప్రయివేటురంగంలో ప్రారంభించే ప్రయత్నం రైతులుదీక్షతో ప్రయత్నించాలని, చిత్తూరు, నంద్యాలలో కో ఆపరేటివు చక్కెర మిల్లులను ప్రభుత్వం ప్రారంభించ నున్నదని కూడ శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

నెల్లూరులో కో ఆపరేటివ్ చక్కెరమిల్లు స్థాపించేవిషయంలో వలసిన కార్యక్రమాలు వెంటనే చూడవలసిందని, అభ్యర్థిస్తూ, హైదరాబాద్‌లోని రాష్ట్ర కో ఆపరేటివురిజిస్ట్రారుకు కంపెనీ రిజస్టరు చేయవలసిందని కోరుతూ నెల్లూరు రైతులు శ్రీ పొన్నలూరు కోటరెడ్డి నాయకత్వాన దరఖాస్తు పంపారు. చక్కెర మిల్లు ప్రారంభించేందుకు అవసరమైన రు. 25 లక్షలు, నిర్ణీతకాలంలో సేకరింపగలమని కూడ రైతులు హామీయిచ్చారు.

నెల్లూరుచుట్టూ 40 మైళ్ళప్రాంతంవరకు చెరకుపంట కనుకూలమైన భూవివసతులు వున్నాయనీ, నెల్లూరులో మిల్లు కట్టడానికనుకూలమైన స్థలం, సదుపాయాలుకూడ వున్నవని రైతులు అన్నారు.

నిజామాబాద్‌లో స్వర్ణకారుల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 12:—నిజామాబాద్‌లోని స్వర్ణకారులు ఇటీవల సమావేశమై 'పునరావాసంఘం' తయారుచేసిన పథకాలను అమలు జరుపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సువర్ణ కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. గోవిందాచారి మాట్లాడుతూ నిర్వాసులైనస్వర్ణకారులంతా ఐకమత్యంతోవుంటే తమ కష్టాలను తొలగించుకోడానికి సమర్థవంతంగా కృషి జరుపవచ్చునన్నారు.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 12:—

వెండి 1 కిలోగ్రాం	236—00
" చిల్లర 10 గ్రాములు	2—40

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	77—00
సుపీరియర్	79—00
వేరుశనగనూనె ఎక్స్‌ట్రా పన్నుతో మద్రాసు గోడవున వద్ద	181—00
తిరుపుత్తూరు ఆముదమువిత్తులు మద్రాసు గోడవున్	143—00
కొబ్బరినూనె	48—25
రాజా ఆరోని	47—50
వేరుశనగ కేక్	30—50

మహారాష్ట్ర గవర్నరు ప్రయాణం చేసే రైలుపెట్టెకు ప్రమాదం

బొంబాయి, ఆగస్టు 12:— మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ప్రయాణంచేస్తున్న ప్రత్యేకరైలుపెట్టెకు ఇక్కడకు 40 మైళ్ళ దూరంలోగల కాసారా వద్ద నిన్నరాత్రి కొద్దిగా ప్రమాదం సంభవించినట్లు సెంట్రల్ రైల్వేఅధికారులకు సమాచారం అందినది.

శ్రీమతి పండిట్‌కు ఏవిధమైన ప్రమాదం జరగలేదు. ఆమె తనప్రయాణాన్ని యథాప్రకారం కొనసాగించడానికి వీలుగా ప్రత్యేకరైలు పెట్టెను కలకత్తా మెయిలుకు తగిలించారు. ఇరువురుప్రయాణీకులకు, గవర్నరు సిబ్బందిలో ఒకరికి కొద్దిగా గాయాలు తగిలాయి.

నిన్నరాత్రి 9—30 గంటలకు కాసారా రైల్వేస్టేషన్‌లో ప్రత్యేకరైలుపెట్టెకు కలకత్తా మెయిలుఇంజను హఠాత్తుగా గుద్దుకోవడం వల్ల ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాద కారణాలను దర్యాప్తుచేస్తున్నారు.

శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నాగపూర్‌తో జరిగే స్వాతంత్ర్యదినోత్సవాలలో పాల్గొనడానికి వెడుతున్నారు.

మెదక్‌లో సువర్ణ కార్మికసంఘం ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 12:— శంకరంపేటలో జరిగిన ఒక సమావేశంలో మెదక్ సువర్ణ కార్మిక సంఘం ఏర్పాటు చేసుకున్నారు. శ్రీ బాలకృష్ణాచారి అధ్యక్షుడుగానూ, శ్రీ లక్ష్మసతాచారి ఉపాధ్యక్షుడుగాను, శ్రీ సి. ఎల్. చారి కార్యదర్శిగానూ ఎన్నికైనారు.

కొయ్యలగూడెం, ఆగస్టు 11:— జంగారెడ్డిగూడెం రాజరాజేశ్వరీ టాకీసులో మెడికల్ అసోసియేషన్ సమావేశం డాక్టరు టి. నారాయణరెడ్డి (డి. ఎం. ఓ) గారి అధ్యక్షతను జరిగినది. శ్రీ డాక్టర్ పి. వ్యాఘ్రేశ్వరుడు (ఎం. ఎస్) గారు జాయింటు.,ట్యూబరు క్లోజెస్‌ను గురించి విపులంగా ఉపన్యసించిరి. డాక్టర్ పి. కామేశ్వరరావు (కార్యదర్శి) గారి వందన సమర్పణతో సభ ముగిసినది.

కాంగ్రెసు సేవాదళ్ వలంటీర్ల బృందం

అంబాలా, ఆగస్టు 12:— దేశయాత్రకు సైకిళ్ళపై బయలుదేరిన కాంగ్రెసు సేవాదళ్ వలంటీర్ల బృందం నిన్న సాయంకాలం ఇక్కడకు చేరుకున్నారు. కాంగ్రెసు సేవాదళ్ "జ్యోతి"ని కూడా వారు తీసుకు వెడుతున్నారు.

ఈ బృందం నాయకుడు ఆంధ్రప్రదేశ్ వాస్తవ్యుడు శ్రీ నారాయణ వారి పర్యటన ఉద్దేశాలను సభలో వివరించారు. ఇక్కడనుంచి ఛండీఘర్‌కు వెడతారు.

తప్పిపోయినది

"సీత" పేరుగల 9 సం. వయస్సు, చామనచాయ 3 అ. ఎత్తు, కుడికన్నుమెల్ల, కుడిచెవి కుట్టిన పెద్దబెజ్జం, గొంతుక్రింద కమ్మకాకలవల్ల మాచిన గుర్తుగల ఆడపిల్ల 10 వ తేదీన విజయవాడలో తప్పిపోయినది. వివరములు తెలిపి వప్పగించిన వారికి రు 50/—లు బహుమతి యువ్వబడును.

సోమ్రం అమ్మణ్ణి.

శ్రీపానకాలస్వామి మెట్లవద్ద, పోస్టు, మంగళగిరి గుంటూరుజిల్లా.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3.
Editor: NEELAMRAJU VENKATA SESHIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

పాకిస్తాన్‌కు చైనా వైమానిక ఉద్యోగబృందం ప్రయాణం

పెకింగ్, ఆగస్టు 13— చైనా పౌరవిమానశాఖ డిప్యూటి డైరెక్టర్ శ్రీ షిన్‌టు నాయకత్వాన పౌర విమానయాన ప్రతినిధిబృందం ఒకటి నిన్న పెకింగ్‌నుండి బయలుదేరి పాకిస్తాన్ వెళ్ళింది. పాకిస్తాన్ ప్రభుత్వ ఆహ్వానంపైననే ఈ బృందం పాకిస్తాన్‌కు వెళ్ళింది.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౮౦౨౫౭౮

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

స్వాతంత్ర్య దినోత్సవ సంచిక

ఆంధ్రప్రభ స్వాతంత్ర్య దినోత్సవ సంచిక ఆగస్టు 15 న సుప్రసిద్ధ రచయితల సాహిత్య రాజకీయ వివిధ వ్యాసానుబంధంతో 16 పుటలకు తక్కువగాకుండా అందంగా వెలువరిస్తున్నాము. ప్రతిక వెల 15 నయాపైసలు మాత్రమే.

— మేనేజరు
ఆంధ్రప్రభ, చిత్తూరు.

సంపుటి: 26 — సంచిక: 223 ★ చిత్తూరు: బుధవారం 14-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

నెహ్రూ ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానానికి తొలిసారిగా అనుమతి

లోక్‌సభలో కృపలానీ ఏకవాక్య తీర్మానానికి 72 మంది మద్దతు

వచ్చేవారం చర్చకు ఏర్పాటు: కమ్యూనిస్టు తీర్మాన నిరాకరణ

(ఆం. ప్ర. ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 13—

17 ఏండ్లలో తొలిసారిగా ప్రధాని నెహ్రూ నాయకత్వం క్రింది కేంద్ర మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మాన ప్రతిపాదనకు నేడు లోక్‌సభ అనుమతించింది. కారణాలు పేర్కొనకుండా ఆచార్య జె. బి. కృపలానీ ఒకే ఒక వాక్యంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని కమ్యూనిస్టులు మినహా 72 మంది ప్రతిపక్ష సభ్యులు-స్వతంత్రులు బలపరిచారు.

లోగడ రెండు దఫాలు అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టడం జరిగింది. కాని వాటికి అవసరమైన 50 మంది సభ్యుల మద్దతు లభించలేదు.

నేడు తీర్మానానికి సభవారి అనుమతి లభించినమీదట సభాపతి మాట్లాడుతూ, ప్రభుత్వంతో సంప్రదించిన తర్వాత వచ్చేవారం అవిశ్వాస తీర్మానంపై చర్చకు తేదీ నిర్ణయిస్తామని ప్రకటించారు.

అంతకుముందు కమ్యూనిస్టువర్గ అవిశ్వాస తీర్మానానికి అవసరమైన 50 సభ్యుల మద్దతు లభించనందువల్ల సభాపతి అనుమతి నిరాకరించారు. ఈ తీర్మానాన్ని 35 మందిమాత్రం బలపరచారు.

అమెరికా రేడియోతో ఒప్పందం, సంయుక్త వైమానిక విన్యాసాలు, ధరల పెరుగుదలను అరికట్టలేకపోవడం బ్యాంకులను విదేశీ చమురు కంపెనీలను ఎగుమతి—దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయకపోవడం హెచ్చుపన్నులు నిర్బంధ పొదుపు పథకం కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకరణ అవిశ్వాసానికి కారణాలుగా తీర్మానంలో పేర్కొన్నారు.

ఆచార్య కృపలానీ తీర్మానాన్ని బలపరిచిన స్వతంత్రులలో కొందరు ముందు కమ్యూనిస్టు తీర్మానాన్ని బలపరిచారు.

ప్రమాణ స్వీకారం తర్వాత తొలిచర్యగా ఆచార్య కృపలానీ సభాపతి అనుమతిపై అవిశ్వాస తీర్మానానికి సభవారి అనుమతికోరే నిమిత్తం లేచి నిలుచున్నారు. ఇంతలోకి కమ్యూనిస్టు సభ్యులు, కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఆ తీర్మానానికి అవకాశం ఇవ్వరాదని ఆక్షేపించారు.

కాని సభాపతి ఆక్షేపణను త్రోసిపుచ్చుతూ సభవారి అనుమతి కోరేందుకు ఆచార్య కృపలానీకి అనుమతి యిచ్చారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా మాట్లాడుతూ, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే విషయం తెలియచేసిన సమయంలో ఆచార్య కృపలానీ సాంకేతికంగా సభ్యుడు కాద కాబట్టే ఆయన తీర్మానానికి అవకాశం యిచ్చే వీలులేదని చెప్పారు. సభాపతి నిర్ణయానుసారమే ఆయన ప్రమాణస్వీకారం చేసేవరకు సభ్యుడుగా పరిగణించే వీలులేదని అన్నారు.

శ్రీ హిరేన్ ముఖర్జీ మాట్లాడుతూ నేటి ఉదయం డా. రా. లోహియా ప్రమాణ స్వీకారానికి ముందు కొన్ని మాటలు చెప్పదలచినప్పుడు, ప్రమాణం స్వీకరించేవరకు ఆయనను సభ్యుడుగా పరిగణించే వీలులేదని అలా ఆయన సభ్యుడి హక్కులను వినియోగించుకునే వీలులేదని నిర్ణయించినట్లు చెప్పారు.

సభాపతి సమాధానమిస్తూ, అయినప్పటికీ ప్రశ్నలు ప్రతిపాదించడం లేదా తీర్మానాలు ప్రవేశపెట్టడంచేసినట్లు తెలియచేయడం మొదలగు విషయాలలో సభ్యులకు వారి ప్రత్యేక హక్కులను వినియోగించే హక్కు కలదని వివరించారు. సభ ఆచారం ఇదేనని అన్నారు. సభ్యుడు మాట్లాడేందుకు అనుమతించడం, అలని ఇతర ప్రత్యేక హక్కులను వినియోగించుకోడానికి అవకాశమివ్వడం మధ్య తేడా కలదని కూడ అన్నారు.

అంతకుముందు, కమ్యూనిస్టులు మినహా ఇతర ప్రతిపక్షాల నాయకులు పంపి ఉండిన తీర్మానాలను వారు ఉపసంహరించ... ఆచార్యకృపలానీతీర్మానాన్ని ఆమోదించిన మీదట సభాపతి ప్రధాని నెహ్రూతో సంప్రదించారు. ఈ తీర్మానం విషయమై ప్రభుత్వంతో ప్రతిపక్షాలతో సంప్రదించి వచ్చేవారం చర్చకు తేదీ నిర్ణయించే బాధ్యతను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి అప్పగించవచ్చునని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఆచార్య కృపలానీ ఏకవాక్య తీర్మానంలో 'ప్రస్తుత మంత్రి మండలిలో ఈ సభవారికి విశ్వాసంలేదని ప్రకటిస్తున్నారు' అని మాత్రమే పేర్కొనడం జరిగింది.

కమ్యూనిస్టుల తీర్మానాన్ని శ్రీమతి రేణు చక్రవర్తి, స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ పేరిట పంపారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చకు కనీసం 5 రోజులు కేటాయించాలని ప్రతిపక్ష సభ్యులకోరారు.

ప్రతిపక్షాలమధ్య అంగీకారం

నిన్న ఇచ్చట కమ్యూనిస్టులు మినహా పార్లమెంటులోని వివిధ ప్రతిపక్షాలు స్వతంత్రులు సమావేశం జరిపి, ఆచార్య కృపలానీ ఒకే వాక్యంగా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.

జనసంఘ్, సోషలిస్టు పార్టీ, స్వతంత్ర పార్టీ, రిపబ్లికన్‌పార్టీ, ద్రావిడమున్నేట్ర కళగం, ప్రజాసోషలిస్టు పార్టీ, సమైక్య అభ్యుదయవాదుల పక్షం, ముస్లింలీగ్ ప్రతినిధులు ఆచార్య కృపలానీతో సహా కొందరు స్వతంత్రులు ఈ సమావేశానికి హాజరైనారు.

నిన్నటివరకు ప్రజాసోషలిస్టు, జనసంఘ్, సోషలిస్టుపార్టీలు వేర్వేరుగా అవిశ్వాస తీర్మానాలు పంపిఉండినవి. వాటికిపోటిగా సోషలిస్టు సభ్యుడు శ్రీ రాంసేవక్ యాదవ్ పంపినఏకవాక్య తీర్మానం.

లోక్‌సభ:

పంటలు వచ్చేవరకూ బియ్యానికి ఇబ్బంది

మరి రెండుమూడునెలలవరకూ కష్టాలు తప్పవని పాటిల్ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 13—

దేశంలో బియ్యం సరఫరా పరిస్థితి, కొత్తపంట చేతికి అందే వరకూ రెండు మూడు నెలలు, కష్టసాధ్యంగా ఉండక తప్పదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కే. పాటిల్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

బియ్యం ధరలు పెరిగిపోవటంపై వరుసగా సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ప్రభుత్వం దేశమంతటా చౌకడిపోలో సక్రమంగా ఒకే ధరలకు బియ్యం అమ్మకం జరిగేటట్లు ఏర్పాటులు చేసినదనీ, కాని బజారులో బియ్యం ధరల హెచ్చు తగ్గుల విషయం, కొత్తపంట వచ్చేదాకా తానేమీ బాధ్యత వహించననీ శ్రీ పాటిల్ చెప్పారు.

చక్కెర పరిస్థితిపై కూడా సభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు.

దేశంలో చక్కెర విషయం చాలా భ్రష్టంగా ఉన్నదనీ చక్కెర అల్లరిపాలైనదని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ చేసిన ఆరోపణలకు, చక్కెర విషయంలో అపవాదులూ అల్లరులూ ఏమీలేవనీ, అందుచేత విచారణకు ఒక సంఘాన్ని నియమించవలసిన పనిలేదని శ్రీ పాటిల్ అన్నారు.

ఇప్పటి పార్లమెంటు సమావేశంలోనే ఆహార పరిస్థితిపై చర్చకు వ్యవధి ఇస్తామని సభాపతి శ్రీ హుకుంసింగ్ సూచిస్తున్నా కూడా, బియ్యం ధరలు పెరిగిపోవటం చక్కెర కరువుపై సభ్యుల ప్రశ్నల వర్షం కురుస్తూనే ఉన్నది.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హిరేన్ ముఖర్జీ ప్ర. సో. ప. సభ్యుడు శ్రీ హేంబారువాలు ఆహార మంత్రి ప్రకటనకు అభ్యంతరం చెప్పూ తీవ్రంగా విమర్శించారు. పంటలు వరకూ ప్రభుత్వం బియ్యాన్ని బజారుకు విడుదల చేయజాలదని అంటానికి అభ్యంతరం చెప్పూ, చౌక ధరల నదుపు చేస్తామని ప్రభుత్వం హామీ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. ప్రభుత్వం ధరల నదుపు చేయటానికి సామర్థ్యంలేదని అంగీకరించినట్లవుతోందని శ్రీ హేంబారువా విమర్శించారు.

ప్రభుత్వం ధరల నదుపు చేయలేకపోవటం విషయం, అనుబంధ ప్రశ్నల ద్వారా చర్చించేందుకు వీలులేదని సభాపతి కలుగజేసుకొని అన్నారు.

"మంత్రి చేసిన ప్రకటన ఏదైనా, ప్రభుత్వం ఇచ్చి ఉన్న హామీలతో పొసగని పక్షంలో, సభ్యులు ఇతరత్రా చర్చించేందుకు విధానాలున్నాయి. అప్పుడే కొందరు సభ్యులు ఈ విషయం ప్రశ్నించ సిద్ధంగా ఉన్నారు" అని సభాపతి మందలించారు.

శ్రీ పి. సి. బారువాతో సహా 27 మంది సభ్యులు, వరి అస్సాంలోనే, అస్సాం, పశ్చిమ బెంగాలు, ఆదిశర పరిసర ప్రాంతాలలో బియ్యం దొరకటంలేదని ఒక ప్రశ్నను సమర్పించారు.

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ షిండే సమాధానం ఇస్తూ, సంవత్సరం మొదటి మూడు నెలలు గడిచిన తర్వాత ఈ ప్రాంతాలలో బియ్యం నిల్వలు అంతంతమాత్రం తగ్గాయని, ఈ రాష్ట్రంలో 1962—63 పంట తక్కువవటమే ఇందుకు కారణమని వివరించారు. బియ్యం, గోధుమ రెండింటిని కూడా తక్కువ ధరలకు ('సబ్సిడీ విధానంలో') ప్రజలకు సరఫరా చేసే చౌక డిపోలను చాల స్థాపించామని చెప్పారు. ఆహార ధాన్యాలు నిల్వగాని, అధిక లాభాలకు అమ్మటంగాని చేసే వర్తకులను తీవ్రంగా శిక్షించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు కూడా ఇచ్చినట్లు తెలిపారు.

సాధారణంగా ఎక్కువపంట ఉండే మధ్యప్రదేశ్, ఒరిస్సాలలో ఈ సంవత్సరం 15 లక్షల టన్నుల మేరకు వరి ఉత్పత్తి పడిపోయినదనీ, ఈలోసం పూరించటానికి మంత్రితంత్రాలేమీ లేవనీ, అందుచేత తిరిగి పంట వచ్చేవరకూ కొంత కష్టం అనుభవించవలసిందేనని ఆహార మంత్రి శ్రీ పాటిల్ జవాబు చెప్పారు.

అయితే కొరత ప్రాంతాలకు ప్రభుత్వం నిల్వలనుండి బియ్యం విడుదలచేసే విషయం ఆలోచిస్తామనీ, బియ్యం దొరికితే బియ్యం లేకుంటే గోధుమలూ సరఫరా, తిండికిలేకుండా ఎవరూ మాడకుండా మాత్రం చూస్తామని శ్రీ పాటిల్ అన్నారు.

దక్షిణ రాష్ట్రాలలో ఆహార ధాన్యాల ధరలు అసలు పెరగనేలేదని శ్రీ పాటిల్ అన్నారు. తూర్పు రాష్ట్రాలు అస్సాం, బెంగాల్‌లలోమాత్రం ధరలు పెరుగుతూ వచ్చాయనీ, గత కొద్దివారాలుగా ఇవి కూడా స్థిరపడే సూచన కనబడుతున్నదని శ్రీ పాటిల్ అన్నారు.

టోకు ధరలకూ, చిల్లర ధరలకూ ఎక్కడా సామ్యం ఉండటంలేదని మరొక సభ్యుడు ప్రశ్నించగా, "ఎక్కువ చౌకదుకాణాలు ప్రారంభించటమే దీనికి మందు" అని శ్రీ పాటిల్ జవాబు చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో బియ్యం ఫ్యాక్టరీలనుండి ప్రభుత్వం పూర్తిగా బియ్యం సేకరించిందా అని అడుగగా, అక్కడ ధాన్యం ఉత్పత్తి పదిలక్షల టన్నులు లగ్గిసందువల్ల సాధ్యంకాలేదని ఆహార ఉపమంత్రి శ్రీ థామస్ సమాధాన మిచ్చారు.

ప్రస్తుతం దేశంలో ఏడున్నర లక్షల టన్నుల చక్కెర నిల్వలో ఉన్నదని, రెండు మూడు నెలల్లో మరో 60 కక 80 వేల టన్నులు సేకరించగలమనీ శ్రీ థామస్ తెలిపారు. ఇందులో ఎదున్నర లక్షల టన్నులు విదేశాల ఎగుమతికి కేటాయించి, మిగిలినది దేశంలో వాడకానికి విడుదల చేస్తారు.

శ్రీ అల్లూరికి అస్వస్థత

2 రోజులుగా స్మారకంలేదట

హైదరాబాదు, ఆగస్టు 13—భారత కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అస్వస్థతగా ఉన్నందున చికిత్సకై ఇటీవల ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చేరారు. వారి పరిస్థితి కొంత ఆందోళనకరంగా ఉన్నదని వైద్యులు చెప్పారు. ఆగస్టు 7న వారు వైద్యపరీక్షకై ఆసుపత్రిలో చేరారు. రక్తప్రసారం రాను రాను తగ్గుతున్నట్లు డాక్టర్లు చెప్పారు. వైద్యులు చేస్తున్న చికిత్సలను కూడా గుర్తించే పరిస్థితి కన్పించనందున రెండు రోజులుగా కృత్రిమ రక్తప్రసారం ఏర్పాటు చేశారు. దానివల్ల తిరిగి గుండె దడ పెరిగినట్లు కన్పించింది. ప్రాణవాయువు పరికరం ప్రక్కనే ఉన్నది. శ్రీ అల్లూరికి ఇంకా స్మారకం రాలేదు.

ఈ వార్త విన్నతోడనే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ప్రత్యేక విమానంలో హైదరాబాదుకు బయలుదేరారు. వారు ఈ రోజు సాయంకాలానికి హైదరాబాదు చేరుకోవచ్చు.

శ్రీ అల్లూరి వద్ద అతని అల్లుడు శ్రీ రాగోపాలరాజు ఉన్నారు. వారిని చూడడానికి పలువురు మంత్రులు, కాంగ్రెసు పెద్దలు ఎడతెరిపి లేకుండా వస్తున్నారు.

లోక్‌సభ కొత్త సభ్యుల ప్రమాణస్వీకారం

కృపలానీ లోహియా మసానీతోబాటుమొత్తం5 గురు

ఢిల్లీ, ఆగస్టు 13—

ముగ్గురు ప్రతిపక్షనాయకులు ఆచార్య కృపలానీ, డాక్టర్ రాంమనోహర్ లోహియా, శ్రీ యం. ఆర్. మసానీతోబాటు మొత్తం 5 గురు కొత్త సభ్యులు నేడు లోక్‌సభలో హర్షధ్వానాల మధ్య ప్రమాణం స్వీకరించారు.

వీరు ముగ్గురు వరుసగా అమ్రోహా ఫరూకాబాద్, రాజ్‌కోట ఉప ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నికైనారు.

ప్రమాణం స్వీకరించిన మిగతా ఇద్దరు కాంగ్రెసు సభ్యులు. వారిలో శ్రీమతి శాంకుమారిదేవి మధ్యప్రదేశ్‌లోని రాయ్‌పూర్ నుండి ఎన్నికైనారు. రెండో సభ్యుడు శ్రీ రాజ్‌దేవ్‌సింగ్ ఉత్తరప్రదేశ్‌లోని జాన్‌పూర్ ఉపఎన్నికలో జనసంఘ్‌నాయకుడు శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయను ఓడించి ఎన్నికైనారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా కొత్త సభ్యులలో ఒక్కొక్కరిని సభకు పరిచయం చేసినప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ప్రమాణ స్వీకారానికి ముందు కొన్ని మాటలు చెప్పేందుకు డాక్టర్ లోహియా సభాపతి అనుమతి కోరారు. కాని సభాపతి ఆ అభ్యర్థనను నిరాకరిస్తూ, సభ్యులకు మాత్రమే మాట్లాడే హక్కు కలదనీ, ప్రమాణం స్వీకరించనిదే డాక్టర్ లోహియాను సభ్యుడుగా పరిగణించే వీలులేదనీ వివరించారు. ప్రమాణస్వీకారం తర్వాత ఆయన తన హక్కును ఉపయోగించుకోడానికి స్వేచ్ఛ లభిస్తుందని చెప్పారు.

రాజ్యసభ: రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో మాజీ ఆహారమంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం స్థానంలో రాజ్యసభ నాయకులుగా ఆసీనులయ్యారు.

మద్రాసు, పుదుచ్చేరినుండి రాజ్యసభకు కొత్తగా ఎన్నిక అయిన శ్రీ చెంగల్వరాయన్, శ్రీ పి. అ[illegible]లు కూడా నేడు రాజ్యసభలో స్థానాలు ఆక్రమించారు. వీరిద్దరూ తమిళంలోనే ప్రమాణ స్వీకారాలు చేశారు.

అణ్వాస్త్ర ఒప్పందానికి ప. జర్మనీ సుముఖం

త్వరలో సంతకం చేయాలని మంత్రివర్గ నిర్ణయం

బాన్, ఆగస్టు 13—

పాక్షిక అణ్వాస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై పశ్చిమ జర్మన్ సంతకం చేయాలని నిశ్చయించుకుంది.

అయితే ఈ ఒడంబడికలో తూర్పు జర్మనీ స్థాయిని గురించి అమెరికా విదేశాంగ మంత్రి ఒక ప్రకటన చేసే వరకూ, తను విదేశాంగ మంత్రి డాక్టర్ గెర్హార్డ్ ష్రోడర్ లండన్‌కు వెళ్ళి బ్రిటన్ విదేశాంగ మంత్రి లార్డ్ హ్యూంతో సంప్రదింపులు జరిపేవరకూ తాము ఈ నిశ్చయాన్ని గురించి ఏలాటి అధికార ప్రకటనా చేయకూడదని ఒక షరతును కూడా దీనికి జతచేశారు.

తూర్పు జర్మనీ ఒక ప్రత్యేక దేశంకాదు

తాము దాన్ని గుర్తించమని డీన్‌రస్క్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 13—రష్యా ఆక్రమణ క్రింద ఉన్న తూర్పు జర్మనీని ఒకదేశంగా గానీ, దానికి జాతీయ సార్వభౌమాధికారంగల ఒక అధికారం ఉన్నట్లు గానీ, అక్కడి అధికారాన్ని ఒక ప్రభుత్వంగాగానీ అమెరికా గుర్తించదనీ, అలా గుర్తించే ఉద్దేశం కూడా అమెరికాకులేదనీ అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న ఇక్కడ సెనేట్ విదేశీ వ్యవహారాల సంఘ సమావేశంలో ఒక ప్రకటన చేశారు.

అణ్వస్త్ర ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా తూర్పు జర్మనీ అధికారులు ఈ వాస్తవిక పరిస్థితులను మార్చజాలరని కూడా శ్రీ రస్క్ నొక్కిచెప్పారు.

అణ్వస్త్ర ఒప్పందాన్ని ఆమోదించాలనికోరే తీర్మానం విషయమై ఈ సమావేశంలో చర్చను ప్రారంభిస్తూ శ్రీ డీన్ రస్క్ ఇలా అన్నారు: "ఈ ఒప్పందంపై తూర్పు జర్మనీ అధికారులు మాస్కోలో సంతకం చేస్తారు. ఆ విషయం రష్యా ప్రభుత్వం మనకు తెలియజేస్తుంది. అయితే మనం దాన్ని అంగీకరించము. అంగీకరించే ఉద్దేశం కూడా మనకులేదు.

అటువిమ్మట ఒడంబడిక ఫలితాలను గురించి ప్రసంగిస్తూ శ్రీ రస్క్, ఇది యుద్ధంలో అణ్వస్త్రాల ఉపయోగాన్ని నిరోధించేదిగా లేదనీ, ఇకపోతే శాంతియుత ప్రయోజనాలకు జరిపే అణుశక్తి ప్రేలుడులను కూడా అణ్వస్త్ర పాటవ పరీక్షలవలెనే నిషేధిస్తున్నదనీ వివరించారు. అయినా దీనివల్ల భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను నిషేధించడం జరగలేదు కనుక శాంతియుత

(మిగతా 2 వ పేజీలో)

పాకిస్తాన్ ద్వేషబుద్ధితో ఉన్నన్నాళ్లు రాజీపడే అవకాశం లేదు

ఇంతవరకూ ఇస్తామన్న సౌకర్యాలన్నీ ఉపసంహరిస్తున్నట్లు నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 13—

"పాకిస్తాన్, భారతదేశంపట్ల అకారణ ద్వేషబుద్ధితో వ్యవహరింప సాగినన్నాళ్ళూ, రాజీపడే అవకాశాలు చాల స్వల్పమే" అని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో భారత పాకిస్తాన్ మంత్రుల మధ్య జరిగిన చర్చలపై ఒక ప్రకటన చేస్తూ చెప్పారు.

డిసెంబరు 1962 నుండి మే 1963 వరకూ ఉభయ దేశాల మంత్రులమధ్య జరిగిన సంప్రదింపులలో కాశ్మీర్ తదితర సంబంధిత విషయాలలో భారతదేశం ప్రత్యేక సౌకర్యాలను పాకిస్తాన్‌కు ఇచ్చేందుకు చేసిన సూచనలన్నింటినీ, ఇక చర్చించే అవకాశం లేకుండా ఉపసంహరించి వేస్తున్నట్లు కూడా ప్రధాని వెల్లడించారు.

"పాకిస్తాన్‌తో ఎలాగైనా రాజీపడదామన్న హృదయపూర్వకమైన వాంఛతో భారత ప్రభుత్వం, అమెరికా కార్యదర్శి శ్రీ డీన్ రస్క్, బ్రిటిష్ కామన్వెల్తు మంత్రి శ్రీ డంకన్ శాండీస్‌లు గత మేమాస ప్రారంభంలో భారతదేశానికి వచ్చినప్పుడు, భారత పాకిస్తాన్‌లు పరస్పరం అంగీకరించిన వ్యక్తులెవరైనా మధ్యవర్తులుగా ఉండటానికి అంతకుముందు నిరాకరించి ఉన్నా కూడా రాజీ కావాలన్న వాంఛలో భారతదేశం తాను సిద్ధమేనని సూచించి ఉన్నది.

కాని పాకిస్తాన్ అసంభవమైన గొంతెమ్మ కోర్కెలు కోరుతూ మొండిపట్టు సాగిస్తూ వచ్చింది. జూన్‌నెల మొదటి వారంలో పాకిస్తాన్ అధ్యక్షుడు సార్‌గోధాలో ప్రసంగిస్తూ "అట్టి విధానం అవలంబించినందువల్ల ప్రయోజనం ఏమీ ఉండదని అన్నారు. ఇతర పాకిస్తాన్ నాయకులు ఎటూ పొసగని అసంభవపు కోర్కెలన్నీ భారతదేశానికి ఈ సమయంలో ఆయుధాల సరఫరాలో ఆపాలనీ, ఇత్యాది ప్రలాపాలు సాగిస్తూ వచ్చారు" అని నెహ్రూ వివరించారు.

సంయుక్త రక్షణ సూచనబండారం

"పాకిస్తాన్ భారతదేశంతో కలిసి సంయుక్త రక్షణకు ఒడంబడిక చేసుకోవాలంటూ కొంత కాలం క్రింద చేసిన సూచన, కేవలం ప్రచార డాంబికంకోసం చేసిన ఎత్తుగడ మాత్రమేనని పాకిస్తాన్ నాయకుల ప్రకటనవల్ల బైటపడిపోయింది" అని నెహ్రూ స్పష్టంచేశారు.

"కాశ్మీర్ సమస్య సుముఖంగా పరిష్కారమైనా కూడా చైనాదాడినుండి రక్షించేందుకు భారతదేశానికి సహాయం రావటం కాని, చైనాతో తన మైత్రి చెడగొట్టుకోటం కాని పాకిస్తాన్ ఏనాటికీచేయజాలదు" అని పాకినాయకులు ప్రకటించారు.

ఈనాడు పాకిస్తాన్ లక్ష్యమల్లా ఒక్కటే. ఏదోవిధంగా భారతదేశాన్ని దూషణపాలు చేయుటం సర్వవిధాలా భారతదేశాన్ని నష్టపరచటం, మాత్రమే పాకిస్తాన్ తన లక్ష్యంగా పెట్టుకొన్నది. మనం చైనాను ఎదుర్కొనే బలం సేకరించి నిల్వటాన్ని పాకిస్తాన్ చూచి సహించలేదు. మనం చైనా దాడికి లొంగిపోయి నిరసపడిపోవాలనే పాకిస్తాన్ కోర్కె. భారతదేశానికి ఆయుధ సహాయం చేయటానికి కాశ్మీర్ సమస్యకూ సంబంధం లేదన్నమాట వారు చెవికెక్కించుకోదలచలేదు.

పాకిస్తాన్‌తో మన సమస్యలను సహేతుకంగా, వాస్తవికదృక్పథంతో పరిష్కరించుకోటానికి ఏనాడూ మనం సిద్ధంగానే ఉన్నామని ఎప్పటికప్పుడు పాకిస్తాన్‌కు స్పష్టపరుస్తూనే వచ్చాం. ఇకముందు కూడా అదే వైఖరిలో ఉంటామని స్పష్టంచేశాం.

కాశ్మీర్ లోయను విభజించటం గాని, అంతర్జాతీయ ఆధిపత్యానికి అప్పచెప్పటంగాని, కాశ్మీర్‌పై ఉభయుల ఆధిపత్యంగాని సూచనమాత్రంగా మనం ఆలోచించే అవకాశం కూడా ఎంతమాత్రమూలేదు.

ఎప్పటికైనా కాశ్మీర్ సమస్య పరిష్కారం

(మిగత 2 వ పేజీలో)

నేపాల్‌లో నదిఒడ్డునేల కూలి మూడు గ్రామాలు నాశనం

150 మంది గ్రామస్థులు సజీవసమాధి

ఖాట్మండూ, ఆగస్టు 13—

నేపాల్ "ప్రథమ పశ్చిమ" జిల్లాలో శనివారం రాత్రి నది ఒడ్డున నేలకూలి వచ్చి మూడు గ్రామాలను నాశనంచేసివేచింది. దాదాపు 150 మంది గ్రామస్థులు మట్టిలో అడుగున సజీవంగా సమాధి అయిపోయారని నేపాల్ అంతరంగిక మంత్రి శ్రీ ఖడ్గ బహదూర్ నిన్న ప్రకటించారు.

శనివారం రాత్రి బాగా ప్రొద్దుపోయినతర్వాత జరిగిన ఈ సంఘటనలో 31 ఇళ్ళు మట్టిలో కప్పుడిపోయాయనీ, ఆ యిండ్లలో 150 మంది నిద్రావస్థలో ఉన్నారనీ మంత్రి తెలిపారు. ఇంతవరకు నల్గురిని మాత్రం మట్టిలోనుంచి బైటికి తీయగలిగారు. కాని, వీరిస్థితి ప్రమాదకరంగానే ఉన్నది. సైనిక, రక్షకభటదళాలు తక్కినవారిని కూడా తీయగలిగేందుకు పనిచేస్తున్నాయి.

చిత్రజగత్తు!



'అరగింటనుంచి తలుపు కొడుతూ వుంటే-ఇక్కడేవుండి, పలకవేం?...'
'ఇదిగో...... మా ఆవిడేదో చెబుతోందిగా! అంచేత వినిపించలా!...'

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1,500 రూపాయల బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శోభకృతులోకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూర్వక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400

మూడవ బహుమతి 300

రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100

దీపావళి కథల పోటీ నిబంధనలు:

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకప్రక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ పత్రిత వార పత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్థం కానివి త్రిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని త్రిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది — 1963 అక్టోబరు 1

యూనివర్సల్ స్క్రూస్



అడిషనల్ ఫస్ట్ మున్సిఫ్‌వారి కోర్టు, బెంగళూరు.

O.S. No. 338|1962.

వాది :— బి. రాజరత్నంశెట్టి అండ్ సన్స్, బెంగళూరు — 2.

ప్రతివాదులు :—
1. ఎం. ఏ. సాబ్జాన్.
2. కె. ఖాన్.
3. ఎం. నజీరుద్దీన్.

కమ్మర్షియల్ ఏజన్సీస్‌లోని భాగస్తులందరు, తిమ్మనచెర్ల పోస్టు, గుంతకల్లు, అనంతపురం జిల్లా.

ప్రతివాదులకు :—

పై చెప్పబడిన కేసు మీపైన రు. 600/- మరియు వడ్డీ, కోర్టు ఖర్చులకు దాఖలు చేయబడినది. ఈ కేసు ప్రతివాదుల హాజరు కొరకై 22—8—1963 తేదీ, ఉదయం 11—00 గం.కు నిర్ణయింపబడినది. మీరు పై కనుపరచిన తారీఖున హాజరు కానియెడల, ఏకపక్షము తీర్మానింపబడును.

కోర్టువారి ఉత్తర్వు ప్రకారము,
(సం) ఎన్. ఎస్. రంగరాజన్,
వాది తరపున న్యాయవాదులు.

కోల్‌మైన్స్ వెల్‌ఫేర్ వర్క్సు, ధన్‌బాద్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారు దిగువతెల్పిన వాటికి టెండర్లు కోరుచున్నారు:—

(ఏ) ఆంధ్రప్రదేశ్‌లో రామగుండం వద్ద సిబ్బంది క్వార్టర్లతో రీజనల్ ఆసుపత్రి నిర్మాణము (రీజనల్ ఆసుపత్రి నిర్మాణము). ఎస్టిమేటు ఖరీదు రు. 2,66,064/—.

(బి) పైన తెల్పినట్లు, కాని (7 నం.ల 'G' టైపు క్వార్టర్ల నిర్మాణము). అంచనా ఖరీదు రు. 50,834 —.

(సి) పైన తెల్పినట్లు, కాని (2 నం.ల 'E' టైపు క్వార్టర్ల నిర్మాణము). ఎస్టిమేటు ఖరీదు రు. 26,358/—.

(డి) పైన తెల్పినట్లు, కాని (4 నం.ల 'F' టైపు క్వార్టర్ల నిర్మాణము). ఎస్టిమేటు ఖరీదు రు. 36,280 —.

(ఇ) పైన తెల్పినట్లు, కాని (12 నం.ల 'H' టైపు క్వార్టర్ల నిర్మాణము). ఎస్టిమేటు ఖరీదు రు. 41,292 —

(ఎఫ్) ఆంధ్రప్రదేశ్ కోల్‌ఫీల్డ్సులోని మైనర్స్ ఇన్‌స్టిట్యూట్ సిబ్బందికి విశేషపు క్వార్టర్ల నిర్మాణము (బెల్లంపల్లి వద్ద 2 ఎం. పి. ఐ. లో 6 క్వార్టర్లు). ఎస్టిమేటు ఖరీదు. 43,134/—.

(జి) పైన తెల్పినట్లు, కాని (యెల్లెందువద్ద ఎం. పి. ఐ. లో 3 క్వార్టర్లు). ఎస్టిమేటు ఖరీదు రు. 21,567/—.

(హెచ్) పైన తెల్పినట్లు, కాని (కొత్తగూడెం వద్ద వివిధమైన ఎం. పి. ఐ. లో 12 క్వార్టర్లు) ఎస్టిమేటు ఖరీదు రు. 86,268/—.

(ఐ) ఆంధ్రప్రదేశ్ కోల్‌ఫీల్డులో నం. 5 ఇంక్లైన్‌వద్ద 'రుద్రంపూర్' సిబ్బంది క్వార్టర్లతో మల్టీపర్పస్ ఇన్‌స్టిట్యూట్ బిల్డింగు నిర్మాణము. ఎస్టిమేటు ఖరీదు. రు. 40,811 —.

(జె) పైన తెల్పినట్లు, కాని గౌతంఖానీ వద్ద (నం. 9 & 10 ఇంక్లైన్). ఎస్టిమేటు ఖరీదు రు. 40,811/—.

(కె) పైన తెల్పినట్లు, కాని మందమర్రి వద్ద. ఎస్టిమేటు ఖరీదు రు. 40,811 —.

(ఎల్) పైన తెల్పినట్లు, కాని గోదావరి ఖానీ వద్ద (రామగుండం). ఎస్టిమేటు ఖరీదు రు. 40,811/—.

టెండరు ఫారము ఖరీదు:— 1వ అయిటమునకు రు. 10/- ఇతరవాటికి ఒక్కొక్కటికి రు.5/- ఇతర వివరములకు 10—8—1963 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

DA: VI(36)|63.

మద్రాసువిద్యుచ్ఛక్తికి ఆంధ్ర అభ్యర్థన

నీటిసరఫరాకు ముడిపడలేదని మంత్రి వెల్లడి

మద్రాసు, ఆగస్టు 12—మద్రాసు రాష్ట్రం 'ఎలక్ట్రిసిటీ గ్రిడ్' నుండి ఆంధ్ర రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వాన్ని కోరినట్లు, మద్రాసు విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, నేడు శాసనసభలో శ్రీ ఎ. కె. సుబ్బయ్య (కాం) ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మద్రాసు ముఖ్యమంత్రికి ఈ విషయంలో ఒక ఉత్తరం వ్రాశారు, ఆంధ్రరాష్ట్రం కోర్కె విషయం ఆలోచిస్తున్నామని మంత్రి వివరించారు.

"విద్యుచ్ఛక్తి సరఫరా చేసే పక్షంలో మద్రాసు కు ప్రతిఫలంగా మద్రాసుకు నదీ జలాలను ఇస్తామని ఆంధ్ర ముఖ్యమంత్రి ఏమైనా చెప్పారా?" అని శ్రీ సుబ్బయ్య ప్రశ్నించగా లేదని మంత్రి జవాబు చెప్పారు.

శ్రీ శక శుభనామ సంవత్సరం
శ్రావణ బహుళ దశమి
1963 ఆగస్టు 14, బుధవారం
బహుళ దశమి: రా. 6—43 గం వరకు
రోహిణి: ప. 11—11 గం. వరకు
వర్జ్యం: ప. 4—34 ల 6—6 కు.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 14, బుధవారం

రాష్ట్ర పథకాలకు కేంద్ర సహాయం

మహాయాలు అభ్యుదయ కార్యక్రమాల నొకవంక నిర్వహిస్తూనే వేరొకవంక కోట్లకొలది రూపాయలను ఏటేటా ఖర్చు చేయవలసివచ్చే పెద్ద ప్రాజెక్టులను మూడింటిని ఏక కాలంలో నిర్మించుకొంటూ రావడం యే రాష్ట్రప్రభుత్వానికైనా నిజానికి కడుంగడు కష్టసాధ్యమే. నాగార్జునసాగరం, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణం పత్ఫలించి కేంద్ర ప్రభుత్వామోదంతో ఉపక్రమించి కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం యిట్టి దుస్సాధ్యమైన పనినే తలకెత్తుకొన్నది.

మోయతాని బరవులు మోసే బరిలు మనకుంటే ఏ చిక్కూ ఉండేదికాదుగదా అని ఎవరైనా అడుగవచ్చు. కాని, అలా మనకోడం ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ సాధనప్రయత్నాన్నే విరమించుకోడమవుతుంది. రాష్ట్ర శ్రేయస్సుకోరేవారెవ్వరూ ఆ పనికి అంగీకరించరు. ఆంధ్రప్రదేశ్ సత్వరాభివృద్ధికి యీ మూడు ప్రాజెక్టులూ పునాదులనదగినట్టివి. ఎలాగైనా కష్టపడి వీటిని నిర్మించుకోడం అత్యంతావశ్యకం.

నాగార్జునసాగరం ప్రాజెక్టు వాస్తవానికి అఖిలభారత ప్రాధాన్యంగల ప్రాజెక్టు. జనాభా అతివేగంగా వృద్ధిపొందుతున్న భారతదేశంలో వరిపంట కొరత నివారించడానికి యీ ప్రాజెక్టు ఎంతగానో సహాయకారి అవుతుంది. కృష్ణవేణిపాటి మహానది నీటిని సద్వినియోగానికి తెస్తూ లక్షలకొలది ఎకరాల సారవంతమైన భూమిలో వరి పంటలు పండించి పోయడానికి అనుకూలమైన యిట్టి ప్రాజెక్టులు భారతదేశంలో కడు కొలది మాత్రమే. కనుకనే దీని నిర్మాణం యథార్థానికి కేంద్రప్రభుత్వమే స్వయంగా చేపట్టి ఉండవలసినది.

భాక్రానంగల్, దామోదరలోయ ప్రాజెక్టులు అవిధంగా నిర్మాణమౌతున్నవి కావా? నాగార్జునసాగర్ ప్రాజెక్టును కూడా అలాగే నిర్వహించవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని చాలకాలంనుంచీ కోరుతూ ఉన్నది. కాని, అప్పురూపంలో ధన సహాయం అంది వ్వడం తప్ప కేంద్రం యింతవరకేమీ చెయ్యలేకపోయింది. ఈ తీసుకునే అప్పుకు వడ్డీ చెల్లించుకోవలసిన బాధ్యత యిప్పుడు రాష్ట్రప్రభుత్వంపైన ఉన్నది.

ప్రాజెక్టు నిర్మాణానికై ఏటా రు. 10 కోట్లు రాష్ట్రాదాయం లోంచి కేటాయిస్తూ ఉన్న రాష్ట్ర ప్రభుత్వం యీ వడ్డీని కూడా చెల్లించుకోవాలంటే చాలకష్టమే. అందుచేత యీ వడ్డీ రాయితీ చేయవలసిందనికూడా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతూ ఉన్నది. ప్రాజెక్టును చేపట్టవలసిందన్న దరఖాస్తూ, వడ్డీని రాయితీ చేయవలసిందన్న దరఖాస్తూ— ఈ రెండూ యింకా కేంద్ర ప్రభుత్వంవద్దే పడిఉన్నాయని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు. మరి, కేంద్రం అనుగ్రహం వాటిపై ఎప్పటికి ప్రసరిస్తుందో తెలియదు.

దేశరక్షణ కార్యక్రమాలనేకం తలపెటిన కేంద్రప్రభుత్వానికి యీ ప్రాజెక్టును చేపట్టే వెసులుబాటు ఎలా ఉంటుందని వితర్కించుకోనక్కరలేదు. దేశప్రజకు అత్యంత ముఖ్యమైన ఆహారోత్పత్తికి తోడ్పడే ప్రాజెక్టు దేశరక్షణ కార్యక్రమంలో అంతర్భాగమే. దీని ప్రాధాన్యం గుర్తించడమంటూ జరిగితే కేంద్రప్రభుత్వం పథకాలను తదనుగుణంగా సర్దుబాటు చేసుకోడం ఏమంత కష్టం కాబోదు.

నాగార్జునసాగరం ప్రాజెక్టు భారాన్ని కేంద్రప్రభుత్వం వహించడంవల్ల ఏటా ఒక పదికోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వానికి కలిసివస్తుంది. నాగార్జునసాగరం ప్రాజెక్టుకు తోడు శ్రీశైలం ప్రాజెక్టుకు రు. 8 కోట్లు, పోచంపాడు ప్రాజెక్టుకు రు. 4 కోట్లు కేటాయించవలసివచ్చిన రాష్ట్రప్రభుత్వానికి ఇది ఎంతగా సహాయకారి అవుతుందో వివరించవలసిన పనిలేదు. కనుక కేంద్రప్రభుత్వం యీ పరిస్థితులన్నీ సాకల్యంగా విచారించి దేశహితకరమైన నిర్ణయం త్వరలో చెయ్యగలదని ఆశిస్తున్నాము.

కేంద్రప్రభుత్వం తాను లోగడ బకాయిపడ్డ రు. 1½ కోట్ల సహాయాన్ని త్వరలో అందివ్వగలదని ఆర్థికమంత్రి చెప్పారు. ప్రణాళిక విజయానికి విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల సత్వర నిర్వహణావశ్యకతను గుర్తించి వాటి కొరకు అదనపు సహాయం రాష్ట్రప్రభుత్వాలకు చేయనున్నదని కూడా తెలియజేశారు. సంతోషమే. కాని, నాగార్జున సాగరం ప్రాజెక్టు సత్వర నిర్మాణం ద్వారా ఆహార ధాన్యాల అధికతరోత్పత్తికి సైతం తగిన దోహదం కేంద్ర ప్రభుత్వం చేయగలిగితేతప్ప అటు దేశానికీ యిటు రాష్ట్రానికీకూడా చక్కని ప్రయోజనాలు ఒనగూడనేరవు.

మతంకోసం ఆత్మార్పణ

వియత్నాంలో మూడవ బౌద్ధసన్యాసి సజీవదహనం

సైగాన్, ఆగస్టు 13—హ్యూ పట్టణంలో నిన్న రాత్రి ఇంకొక బౌద్ధ సన్యాసి సజీవ దహనానికి సాహసించి మతంకోసం ఆత్మార్పణ చేశాడని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. దక్షిణ వియత్నాం ప్రభుత్వ మత విధానానికి నిరసనగా జరిగిన సజీవదహనాలలో ఇదిమూడవది. క్రితంలో మొదట సైగాన్‌లోను, ఆటుపిమ్మట హ్యూ పట్టణంలోనూ ఇట్టి సంఘటనలు జరిగి ఉన్నాయి.

నిన్న రాత్రి ఇక్కడ ఒక అందమైన 18 సంవత్సరాల బౌద్ధ బాలిక కూడా ప్రభుత్వ విధానానికి నిరసనగా ఒక గొడ్డలితో తన ఎడమ చేతిని నరికి వేసుకుంది. ఈ సంఘటన అనంతరం స్పృహ తప్పిపడిన ఆ బాలిక ప్రక్కన మూడు జాబులు ఉండినాయనీ, అందులో ఒకటి దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ దియెంకూ, ఇంకొకటి వియత్నాంలోని బౌద్ధులకూ మూడవది ఆ బాలిక కుటుంబానికీ వ్రాసినవిగా ఉండినాయనీ ఒక బౌద్ధ సన్యాసి చెప్పారు.

ఆ జాబులలో ఆ బాలిక "బౌద్ధమతంకోసం తానే స్వబుద్ధితో ఈ చిన్న త్యాగానికి" పూనుకున్నానని తెలియజేసిందని కూడా బౌద్ధ సన్యాసి చెప్పారు.

ఫ్రాన్సులో విమాన ప్రమాదం

16 మంది మృతి: ఆర్గురికి గాయాలు

లియాన్స్, (ఫ్రాన్స్), ఆగస్టు 13— తుపానులో చిక్కుకొని ఒక వైకౌంట్ విమానం నిన్న ఇక్కడికి సమీపంలోని ఒక పొలంలో పడిపోగా అందులో ఉండిన మొత్తం 16 మందికి గాను మూడు సంవత్సరాల వయసుగల ఒక బాలిక మాత్రం బ్రతికి బయట పడగలిగింది.

ఈ విమానం ఒక పొలంలోని ఒక ఇంటి భాగానికి గుద్దుకొనడం జరిగిందనీ, ఫలితంగా విమాన భాగాలు చెల్లాచెదురై పొలంలోనూ, దాని ప్రక్కనున్న ద్రాక్షతోటలలోనూ పడిపోయాయనీ విమానయానాలశాఖ ఉద్యోగులు చెప్పారు.

ఈ ప్రమాదం ఫలితంగా పొలంలోని ఇంటిలో ఉండిన ఒక యువకుడు కూడా మరణించాడు. ముగ్గురు గాయపడ్డారు.

ఈ ప్రమాదంలో మరణించకుండా బ్రతికి బయటపడగలిగిన మూడేండ్ల బాలికకు ఎల్సామైమన్ పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

డా. మిత్రా మృతి

కలకత్తా, ఆగస్టు 13—ప్రఖ్యాత భారత శాస్త్రజ్ఞుడు, జాతీయ సంస్థ ఆచార్యుడు డా. ఎస్. కె. మిత్ర నేడు దక్షిణ కలకత్తాలో తన స్వగృహంలో మరణించారు. కొద్దికాలంగా డా: మిత్ర అనారోగ్యంతో ఉంటూవచ్చారు. వీరి వయస్సు 73 సంవత్సరాలు.

నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కావటం అంటూ ఉంటే, అది శాంతియుతంగా ఇప్పటికి కాశ్మీర్ సాధించిన సుస్థిరతను గాని అభ్యుదయాన్ని గాని భంగపరచేది కాకుండా భారత పాకిస్తాన్‌ల ప్రజల మధ్య స్నేహభావం పెంపొందించేదిగా ఉండాలనే విషయం సుస్పష్టం.

ఇలా కానినాడు ఎట్టి రాజీ పరిష్కారంలో కూడా అర్థంఏమీలేదు" అని నెహ్రూ వివరించారు.

పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలు

పాకిస్తాన్ కోరిన కోరికలలో కొన్ని ఎంత అవాస్తవికంగా అసంబద్ధంగా ఉన్నవో వివరిస్తూ, "పాకిస్తాన్‌కు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం అంతా రావాలట. భారతదేశానికి కేవలం అతి ఔదార్యంతో దక్షిణపు కొసను, కథూవాజిల్లాలో లెక్కకురాని కొద్ది భూభాగంమాత్రం దయదల్చి వదులుతారట" అని నెహ్రూ వెల్లడించారు.

"ఇంతకన్నా కూడా ఆశ్చర్యకరమైన విషయం లడఖ్ విషయంలో చైనా దాడినుంచి లడఖ్‌ను భారతదేశం రక్షించుకోవలసిన అవసరం ఉండని తెలిసినవారు గాన, చైనాతో భారతదేశం ఆ విషయం పరిష్కరించుకొనేదాకా ఆరు నెలలో సంవత్సరమో మనకు వ్యవధి ఇచ్చి, ఆ తర్వాతే కాశ్మీర్ లోయలో ఆ ప్రాంతం విషయం తాము భారతదేశంతో పరిష్కారం కుదుర్చుకొంటామని పాకిస్తాన్ సూచించటం !

"అంటే భారతదేశం తన జనాన్ని డబ్బునూ వ్యయంచేసి, లడఖ్‌లో చైనీయులతో యుద్ధం చేసి మహత్తర త్యాగాలన్నీ చేసి లడఖ్‌ను రక్షించుకొన్నాక, పాకిస్తాన్‌కు అనన్యంగా లడక్‌తో సహా కాశ్మీర్‌లోయనంతనూ ధారపోయాలన్నమాట.

"పాకిస్తాన్ చేసిన మరొక సూచన—కాశ్మీర్ లోయను 'అంతర్జాతీయం' చేయాలని, ఇందులో కూడా ఆరు నెలలు వ్యవధి ఇచ్చి, అచటి ప్రజల అభిప్రాయం ఏదోవిధంగా సేకరించాలట. మునుపూర్వం వదలివేసుకొన్న పాతజనాభిప్రాయ సేకరణ సూచనకు ఇది కొత్తరూపం. సమితి నిబంధనలను కూడా పాటించనక్కరలేకుండా పాకిస్తాన్ తన కోర్కె చెల్లించుకొనేందుకు సూచన" అని నెహ్రూ విమర్శించారు.

సుకర్నోకు నెహ్రూ అభినందన సందేశం

జకార్తా, ఆగస్టు 13—ఇటీవల మనీలా జరిగిన మహేరాజ్యాల అగ్రనాయక సమావేశం విజయవంతమైనందుకు గాను ఇండొనేషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నోను అభినందిస్తూ భారత ప్రధాని నెహ్రూ ఒక సందేశం పంపించారని "అంతారా" వార్తాసంస్థ నిన్న తెలియజేసింది.

కాంగ్రెసుసభ నిర్ణయం ప్రజాస్వామ్య బద్ధంకాదు

—శ్రీ గాడ్గిల్ విమర్శ

బొంబాయి, ఆగస్టు 13—ఇటీవలి అఖిల భారత కాంగ్రెస్ సమావేశంవల్ల కలిగిన ఫలితం అల్పమని, సమావేశం సూచించిన నివారణోపాయాలు ఏమాత్రం సరిపోవని సందర్భశుద్ధి రహితమైనవని పంజాబ్ మాజీ గవర్నర్ శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నిన్న యిచ్చట పేర్కొన్నారు.

మీ కుమారుడికి కొత్త పెంటెన్ పెన్ ఇవ్వడం ద్వారా వ్యాకరణంలో అతడికి వృద్ధిచేయలేరు; అని శ్రీ గాడ్గిల్ ఒక ప్రకటనలో చెప్పారు.

కేంద్రంలో రాష్ట్రాలలో మంత్రివర్గాల పునర్నిర్మాణం విషయమై ఆయన ఇష్టపడినవిధంగా చర్యలు తీసుకునేందుకు ప్రధాన మంత్రికి అధికారం యిస్తూ కాంగ్రెస్ సమావేశం చేసిన తీర్మానం ప్రజాస్వామ్యబద్ధమైనదికాదనిఅన్నారు

రాష్ట్రాల విషయంలో రాజ్యాంగ చట్ట ప్రకారం ప్రధాన మంత్రి అలాంటి అధికారాలు చెలాయించేందుకు వీలుగా గురించి తను సందేహిస్తున్నట్లు శ్రీ గాడ్గిల్ వెల్లడించారు. ముఖ్యమంత్రి అధిక సంఖ్యాబలం కలిగిన పార్టీ ఎన్నుకున్న నాయకుడు. ఆయన ఆయన మంత్రివర్గం శాసన సభకు బాధ్యులు. వెలుపలి వ్యక్తి లేదా సంస్థ ఆయన (ముఖ్యమంత్రి) రాజీనామా లేదా ఆయన మంత్రులలో ఎవరి రాజీనామా అయినా కోరడానికి రాజ్యాంగ రీత్యా హక్కులేదని వివరించారు.

ప్రధాన మంత్రికి అలాంటి అధికారాలు ఇవ్వడంద్వారా దేశం ముందున్న సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ఫిబ్రవరిలో బడ్జట్ ప్రవేశపెట్టినప్పటినుండి ధరలు నూటికి 40 పాళ్లు పెరిగినవి. అవినీతి త్వరితంగా పెరుగుతున్నది. అక్కడ యిక్కడ ఒక మంత్రిని తొలగించడం లేదా ఆయన రాజీనామా యివ్వడం వల్ల ఫలితం ఉండదని శ్రీ గాడ్గిల్ వివరించారు.

కాంగ్రెస్ సమావేశ తీర్మానం ప్రస్తుత ఆచారాన్ని కేవలం క్రమబద్ధం చేస్తున్నదని చెప్పారు.

ఏ కాంగ్రెస్ అధ్యక్షుడు లోగడ ప్రధానితో నిమిత్తం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించి ఉండలేదు, అలా వ్యవహరించే వీలులేదు. కొంతకాలం క్రిందట ఒక మాజీ అధ్యక్షుడు చెప్పినట్లు, కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రధాన మంత్రి రబ్బరు ముద్రగా ఉండవలసి ఉన్నది.

రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు కాంగ్రెస్ సంస్థపై ఆధిపత్యం వహిస్తున్నారు. అలాంటి పరిస్థితులలో కొందరు వెలుపలికి రావడం లేదా కొందరు లోపల ప్రవేశించడం వల్ల సమస్య పరిష్కారం కాదు. ప్రభుత్వానికీ సంస్థకు సరియైన సంబంధాలను సహేతుకంగా నిర్ణయించడం అసలు సమస్య అని శ్రీ గాడ్గిల్ వివరించారు.

కాంగ్రెసును క్షుణ్ణంగా ప్రక్షాళనం చేయడం అవసరం. ఓటిపడల అది పెరిగిపోయింది. విద్యుదాఘాతం వంటి చికిత్స చేసేందుకు ప్రధాన మంత్రి జీవితంలో ఆయనకు అవకాశం లభించింది. ఆయన పౌరుషం ఆర్థిక కార్యక్రమాన్ని మరింత త్వరితంగా అమలు జరపాలి. లేనిఎడల పరిస్థితులు దుర్భరంగా ఉండగలవని శ్రీ గాడ్గిల్ హెచ్చరించారు.

అణ్వస్త్ర ఒప్పందం

(1 వ పేజీ తరువాయి)

విధానంలో అణ్వస్త్ర శక్తిని పెంపొందించుకొనడానికి ఇది అడ్డురావడంలేదని చెప్పారు.

ఈ ఒడంబడిక వల్ల అమెరికా భద్రతకు ఏలాటినష్టం ఉండదని వొక్కి చెబుతూ, "భవిష్యత్తులో ఎటువంటి సవాలునైనా ఎదుర్కొనడానికి మనం సిద్ధంగా ఉండాలి...భూగర్భఅణ్వస్త్ర పరీక్షలను కొనసాగించడమే అమెరికా విధానంగా ఉంటుంది. అది మన భద్రతకు అవసరం" అని కూడా ప్రకటించారు.

ఈ ఒడంబడికను ఎవరైనా ఉల్లంఘిస్తారా అనే విషయమై అమెరికా జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉంటుందనీ, అవసరమైతే ఏ క్షణంలోనైనా భూగర్భేతర అణ్వస్త్ర పరీక్షలను కూడా పునఃప్రారంభించడానికి సిద్ధంగా ఉంటుందనీ చెప్పారు.

పది సంవత్సరాలలోపల ఒక అణ్వస్త్రశక్తిని నిర్మించుకొనగల సామర్థ్యంగల దేశాలలో చాలా భాగం ఈ ఒడంబడికకు కట్టుబడి ఉంటామని ప్రకటించి ఉన్నాయనీ, దీనివల్ల వాతావరణంలో అణుధూళి కాలుష్యం అభివృద్ధి తగ్గిపోగలదనీ తెలియజేశారు.

అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించే నిమిత్తం రష్యాతో ప్రారంభించే ఏ నూతన సంభాషణమైనా ముందుగా అట్లాంటిక్ కూటమి సభ్యదేశాలతో సంప్రదించిన పిమ్మటనే ప్రారంభిస్తామని శ్రీ రస్క్ హామీనిచ్చారు. హఠాత్తుగా ఏలాటి దాడులూ జరగకుండా నిరోధించే నిమిత్తం కొన్ని ఆదుపు కేంద్రాలను స్థాపించే ప్రతిపాదన విషయమై మాస్కోతో జరిపే సంప్రదింపులు "నిష్ఫలం" కావని తాము భావిస్తున్నామని కూడా అన్నారు.

లండన్‌తో మొత్తం 43 దేశాల సంతకం

లండన్‌లో నిన్న మళ్ళీ ఏడుదేశాలు అణ్వస్త్ర ఒప్పందంపై సంతకాలు చేయడంతో ఇంతవరకూ దానిపై మొత్తం 43 దేశాలు సంతకం చేసినట్లయింది.

నిన్న లండన్‌లో దీనిపై సంతకం చేసిన దేశాలలో ఐస్‌లాండ్, మలయా, స్వీడన్, లావోస్, ట్రినిడాడ్, టొబాగో, ట్యునీషియా జోర్డాన్‌లు ఉన్నాయి.

మాస్కోలో నిన్న దీనిపై లావోస్, స్వీడన్, ఐస్‌లాండ్, కాంగోదేశాలు సంతకం చేయడంతో మొత్తం 37 దేశాలు సంతకం చేసినట్లయింది.

బర్మా అల్జీరియాలు సంతకం చేస్తాయి

అణ్వస్త్ర ఒప్పందంపై సంతకం చేయవలసినదిగా బర్మా ప్రభుత్వం లండన్, వాషింగ్టన్, మాస్కోలలోని తమ రాయబారులకు ఆదేశించింది. వీరు ఆగస్టు 14 న సంతకం చేస్తారని తెలిసింది.

త్వరలోనే అల్జీరియా కూడా దీనిపై సంతకం చేస్తుందని నిన్న అల్జీర్స్ నగరంలోని అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

శాంతియాత్రలో ముందడుగు అణ్వాస్త్ర ఒప్పందం

భారత సోమాలీ ప్రధానుల హర్షం

ఢిల్లీ, ఆగస్టు 13—అణ్వాస్త్ర పరీక్ష నిషేధానికి అమెరికా, రష్యా, బ్రిటన్‌లు ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందంపట్ల సోమాలియా ప్రధాని డాక్టర్ అబ్దీరషీద్ అలీషెర్మార్కే, ప్రధాని నెహ్రూ నిన్న రాత్రి హర్షం వ్యక్తం చేశారు. శాంతి సాధనకు ఇది ఒక ముందడుగు అని వారన్నారు.

సోమాలీ ప్రధాని గౌరవార్థం తాను చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ భారతదేశం అణ్వస్త్రాల నిర్మాణం యుద్ధ నిర్మూలనకోసం చేసుకోవలసిన ప్రయత్నాలకు, దాని ప్రతిఫలంగా శాంతి ద్రుష్టిమాత్రం అనుకుంటామని అన్నారు.

"మేము సమస్యలను, మా వివాదాలను శాంతియుతమైన పద్ధతుల ద్వారానే పరిష్కరించుకోడానికి ప్రయత్నిస్తాము. ఎందుచేతనంటే ఇతర పద్ధతులు సక్రమమైనవి కావు" అని శ్రీ నెహ్రూ చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షా నిషేధ ఒప్పందం గురించి ప్రస్తావిస్తూ—ఇది ఇంకా ఇతర సమస్యలకు దారితీయగలదనీ, చివరకు సంపూర్ణ నిరాయుధీకరణ సాధ్యంకాగలదనీ వారు అన్నారు. ప్రపంచదేశాలు తమ జనాభాల ప్రజల శ్రేయస్సుకు, ఇతర ప్రజల సహాయం చేయడానికి ఉపయోగించవలసిన అవసరం కూడా ఉన్నదన్నారు.

డా. షెర్మార్కే మాట్లాడుతూ, ఏ దేశంగానీ నిజంగా యుద్ధాన్ని కోరుతున్నట్లు తాను భావించడంలేదనీ, ప్రస్తుతం ప్రపంచ యుద్ధం తప్పే ప్రమాదం కూడా వున్నట్లు తాను అనుకోవడంలేదనీ చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షా నిషేధ ఒప్పందం గురించి వస్తూనే రెండు గొప్ప ప్రభుత్వాల అధ్యక్షుల (అమెరికా, రష్యా) అసలు ఏదో ఒక ఒప్పందం చేసుకుంటూ కుదిరించి కనుక మిగిలిన నవనవీన శాంతి సాధనకు సహాయపడగలదనీ, అందుచేతనే ఈ ఒప్పందాన్ని అంగీకరించడంలో భారత ప్రభుత్వానికి లక్ష్యమేమీ కనిపించలేదని శ్రీ షెర్మార్కే అన్నారు.

ప్రధాని నెహ్రూ ఆఫ్రికాదేశాల పునర్జన్మ కాబోయే ప్రస్తావిస్తూ 20 వ శతాబ్దంలో అత్యంత గణనీయమైన విషయం ఇది అన్నారు. "ఆఫ్రికాలో స్వాతంత్ర్య సమరాన్ని మేము హర్షిస్తున్నాము. ఆ ఉద్యమం జయప్రదం కావాలని మేము కాంక్షిస్తున్నాము" అని శ్రీ నెహ్రూ అన్నారు.

విమానాశ్రయంలో స్వాగతం

ఢిల్లీ, ఆగస్టు 12—సోమాలీ ప్రధాని డాక్టర్ అబ్దీరషీద్ అలీషెర్మార్కే నేడు ఇక్కడకు చేరారు. ప్రధాని నెహ్రూ, న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్, సమాచారమంత్రి శ్రీ గోపాలరెడ్డి, వాణిజ్యమంత్రి శ్రీ కనుంగో, విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజేశ్వరదయాళ్, ఇతర రాయబార ప్రముఖులు వారిని విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు.

సోమాలీ ప్రధాని నాలుగురోజులపాటు దేశంలో అధికార హోదాలో పర్యటిస్తారు.

డాక్టర్ అలీషెర్మార్కే విమానంనుంచి దిగగానే శ్రీ నెహ్రూ ఎదురువెళ్లి వారితో కరచాలనం చేశారు. ఢిల్లీ డిప్యూటీ మేయరు వారి మెడలో పూలమాల వేశారు. తర్వాత డాక్టర్‌షెర్మార్కే సైనిక వందనం స్వీకరించారు.

సైనిక వందనం కాగానే వారు ప్రధాని నెహ్రూతో కలసి రాష్ట్రపతి భవనానికి కారులో వెళ్ళారు. దారి పొడుగునా వీధులు జెండాలతో అలంకరించి ఉన్నాయి.

డాక్టర్ అలీషెర్మార్కే ఒక వారంరోజులు చైనాలో పర్యటించిన తర్వాత ఆగస్టు 10న మాస్కోకు చేరారు. మాస్కోనుంచి ఇక్కడ వచ్చారు. సోమాలీ సమాచారమంత్రి వ్యవసాయం, తంతితపాలాశాఖల ప్రధానోద్యోగులు కూడా వారివెంట వచ్చారు.

డాక్టర్ షెర్మార్కే రాష్ట్రపతితోనూ ఉపరాష్ట్రపతి తోనూ ప్రధాని శ్రీ నెహ్రూ తోనూ చర్చలు జరుపుతారు. స్వాతంత్ర్యదినోత్సవంలో పాల్గొంటారు. ఆగ్రానుంచి ప్రయాణమై తాజ్‌మహల్‌ను సందర్శిస్తారు

సాటిలేని నాయకుడు నెహ్రూ:

కైరో పత్రిక ప్రశంస

కైరో, ఆగస్టు 13—ఉత్తర సరిహద్దులో చైనా సేనల సమీకరణతో భారత రాజనౌకను తుపాను ప్రమాదం గండాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధాని నెహ్రూ అధికారంలో ఉండవలెనని పట్టుబట్టి ఉంచిన భారత కాంగ్రెసు పార్టీని కైరో పత్రిక 'అల్ అహ్రాం' నిన్న ప్రశంసించింది.

ప్రధాన మంత్రిపదవి నుండి నైరాశ్యం చెంది శ్రీ నెహ్రూ సంసిద్ధంగా ఉన్నట్లు వచ్చిన వార్తలపై ఆ పత్రిక సంపాదకీయంలో వ్యాఖ్యానిస్తూ, భారతదేశంలో ప్రజలను తన నాయకత్వం క్రింద సమీకరించి, ఆదుకునే సమున్నతశక్తి స్వాతంత్ర్యసమరం సంబంధించినట్టి సంపాదించుకున్న శ్రీ నెహ్రూ ఒక్కరే సాటిలేని వ్యక్తి అని ప్రశంసించింది.

శ్రీ నెహ్రూ రాజీనామా చేసిన పక్షంలో ఏర్పడే ఖాళీని భర్తీచేయడానికి శ్రీ నెహ్రూ వంటి శక్తిసంపన్నమైన మరొక వ్యక్తి లేరు కూడా అని ఆ పత్రిక పేర్కొన్నది.

భారతదేశానికి శ్రీ నెహ్రూ సజీవచరిత్ర. శ్రీ నెహ్రూ జీవించినంతకాలం అది సజీవంగా ఉంటుంది. దేశం పట్ల తన బాధ్యతను నిర్వహించ వలసిన రీతిగా నిర్వర్తించలేదని అనుకొను ఆయన భావించినప్పుడు తప్ప శ్రీ నెహ్రూ కేవలం చరిత్రగా మారరు అని వ్రాసింది.

సుబేదార్ జోగీందర్ సింగ్ విగ్రహం

ఫిరోజ్‌పూర్, ఆగస్టు 12—ఇక్కడికి 34 మైళ్ళదూరంలో ఉన్న మోగాలో సుబేదార్ జోగీందర్‌సింగ్ విగ్రహ స్థాపనకు ప్రతిష్టించగలరని అధికార రీత్యా నేడు ప్రకటించారు.

సుబేదార్ జోగీందర్ సింగ్ జన్మస్థలం ఫిరోజ్‌పూర్ జిల్లాలోని మహాకాలక్ గ్రామం. చైనా దురాక్రమణలో శౌర్య సాహసాలను ప్రదర్శించి సైనికులకు పరమవీర్ చక్ర పురస్కారం లభించినందుకు పరమవీర్ చక్రాన్ని ప్రభుత్వం (మృతుడైన అనంతరం) ఇచ్చింది.

రేడియో

(గురువారం, ఆగస్టు 15)

తెలుగులో వార్తలు : ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం

ఆంగములో వార్తలు : ఉదయం 8; మధ్యాహ్నం 1-30. రాత్రి 9 గం,

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 వందేమాతరం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 8—00 ఆం. వా., 8—10 ప్రస్తుతాంశం, 8—15 విజయవాడ వలె, 8—30 చతుర్విధ కవితా ప్రదర్శన (విజయవాడ నుండి రిలే), మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం 'స్వేద బిందు' రూపకం రచన: దేవులపల్లి వెంకటకృష్ణ శాస్త్రి, స్వాతంత్ర్య గేయాలు, 1—00 స్త్రీలకు (ఉర్దూ), 1—30 జాతీయ గీతాలు, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా., 2—30 విశ్వభారతి రూపకం, 3—00 విరామ భారతం సంగీత నాటిక, రచన: టి. ఆర్. ఆర్. రాజు సమర్పణ: ఎస్. జె. రావు, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 చహల్ పహల్ ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 మరాఠీ శ్రోతలకు, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 విరామ సంగీతము, 8—45 గంగూనాయ్ హంగల్, కుమార్ గంధర్వ, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 స్వతంత్రతా పుకార్ సంగీత రూపకం, 10—00 బాలాసాహెబ్‌పూంఛ్‌వాలే: ఖయాల్, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 1—00 వేణువు: నిలయవిద్వాంసుడు, 2—00 వాతావరణ సూచన, వేణువు: నిలయవిద్వాంసుడు, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 నగరంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవాలపై రేడియో సమీక్ష, 7—30 స్వాతంత్ర్య దినోత్సవ సందేశము డా. ఎన్. సంజీవరెడ్డి (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి), 8—45 లలిత సంగీతము, 9—25 విరామ సంగీతము, 10—00 జైత్రయాత్ర సంగీత రూపకము (విజయవాడ నుండి రిలే), 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 వందేమాతరం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: మాతృవదనం, రచన: వెంకట పార్వతీశ్వర కవులు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 8—00 ఆం. వా., 8—15 నేటి విశేషం, 8—15 అష్టావధానం: సి. వి. సుబ్బన్న శతావధాని, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 షేక్ చిన మౌలాసాహెబ్: నాదస్వరం, ఈమని రాఘవయ్య డోలు, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, స్వతంత్ర భారతి రూపకం, 2—30 విశ్వభారతి రూపకం (హైదరాబాదు నుండి రిలే), సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 రాజధాని నగరంలో స్వాతంత్ర్యోత్సవ వేడుకలపై రేడియో సమీక్ష (హైదరాబాదు నుండి రిలే), 7—30 స్వాతంత్ర్య దినోత్సవ సందేశము డా. ఎన్. సంజీవరెడ్డి (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి), 9—00 ఆం. వా., 9—30 స్వతంత్రతా పుకార్ సంగీత రూపకం మూలం: నరేంద్రశర్మ (హైదరాబాదు నుండి రిలే), 10—00 జైత్రయాత్ర సంగీత రూపకం, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 8—00 మధురగీతం, 8—30 టి. ఎస్. సౌందరరాజన్, మధ్యాహ్నం: 12—30 మహిళామండలి—స్త్రీల కార్యక్రమం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—45 ఎ. శాంత, 3—00 హైదరాబాదు నుండి రిలే, సాయంకాలం: 5—30 ఎస్. కె. స్వామినాథశర్మ, 7—45 పాడుకయజ్ఞనం, 8—15 గీతమంజరి, 8—40 వాద్య సంగీతం 9—00 తిరువేంద్రం ఎస్. ఎస్. మణిభాగవతార్ (9—30 నుండి 10—30 వరకు షార్టువేవ్‌పై కూడా), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 సంగీతరూపకం, 8—00 ఆం. వా., 8—10 గీతయుగళం, మధ్యాహ్నం: 11—00 రుద్రభారతి సంగీత రూపకం (కన్నడం), 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 3—00 దేశీయా సంగీత చిత్రం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—35 టి. కె. రామచంద్రన్ 7—00 తె. వా., 7—15 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 7—40 విరామ సంగీతము, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా., 9—30 సంగీతంలా పుకార్ (హైదరాబాదు నుండి రిలే), 10—00 సంగీతామృతం, 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మోహిత్య వీణ

ఏనో అనుకున్న ఆదాయం రాకపోతే ఆ వస్తువులను విధ్వంసం చేయనైనా చేస్తాంగాని, అడిగిన ధరకు ఇస్తామా అనేతత్వం అనాదిగా వర్తకంలో ఉన్నదేమో తెలియదుగాని, రాన్రానూ అది బలుతాపుల ప్రదర్శితం కాసాగింది.

ఒకప్పుడు కేవలం అనుకున్నంత ధర పలకలేదనే కసికొద్దీ, కొన్ని సుసంపన్న దేశాలలో సరుకును సగానికి సగం పాడుచేసేవారు.

అందుతో ఆ వస్తువు తగినంత దొరకక పోయేసరికి, గిరాకీ హెచ్చేది.

అలాకాకపోతే, ఉన్నసరుకు సంతటినీ గబగబా ఎంతైనాసరే పెట్టి కొనివేయడం జరిగేది. దానిని కొంతకాలం దాచేసరికి పద్దన్నా గిరాకీ హెచ్చేది.

అలా ధర బాగా పలుకుతున్నప్పుడే దానిని విడుదలచేయడం జరుగుతుంది.

ఇలా రకరకాలా ధరలను పెంచడానికి ఎత్తులు వేయడం అలవాటైనది.

దానినే రకరకాలుగా, దేశ కాల పాత్రానుగుణంగా కొలదిమార్పులు, కూర్పులు, చేర్పులుజరిపి అనువర్తింప జేస్తూ ఉంటారు.

* * * *

హాలెండులో విపరీతంగా పెద్ద దిక్కుడు కాయలు పండినవట.

బజారులో ఆ వచ్చి కాయలకు గిరాకీ కనిపించలేదట.

కనీసం ఇంతైనా ఉండాలని వారనుకున్న ధరకూడా పలకలేదట.

అందుకని రెండుపందలా యాభై టన్నుల కాయలను వారు ధ్వంసం చేశారట.

గంగలో పోశారో, అగ్నిసాత్కారం చేశారో ఏదో ఒకటి చేశారు.

ఇది ఈ వారం ముచ్చట.

అలాగే పోయిన వారం పదహారు లక్షల దోసకాయలను ధరపలకలేదని పాడుచేసినేరు.

ఈఉదంతం "డచ్చిహార్టీ కల్చరల్ ఆక్షన్సు"కు చెందిన కేంద్ర కార్యాలయం వారు ప్రకటించారు.

బజారులో విరివిగా కూరగాయలు ప్రస్తుతం కనిపించడమే ధర తగ్గడానికి కారణమట!

* * * *

ఒకప్పుడు కాఫీగింజలూ, గోధుమలూ, పత్తి ఇలాంటివి కూడా మరీ ధనవంతమైన పైదేశంలలో ధరలు పడిపోకుండా నిల్పుకొనడంకోసం, అలా వర్తకంలో ఎక్కువ లాభాలు సంపాదించడం కోసం సముద్రంలోపడవేసేవారని చదువుకున్నాం.

రకరకాలుగా, రకరకాల వస్తువులను మార్చి మరో రకం వస్తువులను సృష్టించే శాస్త్రీయ విజ్ఞానం పెరిగాక వీనిని అటు మళ్లించడమేనా జరుగుతున్నది.

ఏమైనా అదే వస్తువులను ధర తగ్గినప్పుడు అలాగే తమ్ముదాం కొని అనుకోవడం జరగదు.

మరి సమృద్ధిగా ఉన్నా, లేకున్నా జనం ఎక్కువ ఖరీదు పెడితేగానీ సరుకు దొరకని స్థితిని ఎలాగో ఒక లాగున వీరు కల్పిస్తున్నారు.

ఏవో ఆరోజు దాటితే పాడైపోయే వస్తువులనే కాదు, ఎన్నాళ్ళున్నా మరింత పదునెక్కే వానినీ ఇలా నేలపాలు చేయడం జరుగుతున్నది.

* * * *

నిజానికి ఎక్కువగా బజారులో సరుకుండన్నా ఎవరికి సంతృప్తి ?

కాస్త తక్కువధరలో వస్తువులు చిక్కుతున్నా, అందుకూ చేత కాసూ పీసం లేని వారు కావలసినంతమంది.

అసలు మనదేశంవంటి వానిలో నయితే ఇక చెప్పనవసరం లేదు.

పోనీ ధర హెచ్చితే ఆ పదార్థాలను పండించే వారికైనా అది ముట్టుతుందనే భరవసా లేదు.

సామాన్యంగా పంట పండించిన మామూలు రైతు తనపంటను కల్లంలోనే అమ్ముకోవలసిన దురవస్థలో వుంటాడు.

అప్పుడేమో ఎంతకయినా అతను అమ్మక తప్పని స్థితి.

ఆ పంట అనాతో తాను పాతికో పరకో ఎక్కడో తెచ్చుకొని ఉంటాడు.

ఇవన్నీ నెత్తిమీదికి వచ్చి ఎంత కైనా తెగ నమ్మక తప్పని పరిస్థితిని కల్పిస్తాయి.

మరి నడుమ వర్తకులాకొని, ఆ తర్వాత అని కంట కనబడకుండా బిగించి, ఒక్కసారి ఆ ధర పైకి వెళ్లిపోయేలా చేస్తారు.

ఏ కలిగిన రైతో తప్పా కొన్నాళ్లయినా పంటను నిల్వచేసుకోనూ లేదు.

ఇలా హెచ్చినదంతా మధ్య దళారులకే వెడుతుంది?

* * * *

ఏ రాపితా అటు పండించినవారికీ గిట్టుబాటు కాదు.

మరి కొనేవారికి అంతకంటే పరుసంగా దొరకదు.

నడుమంతరాన కొందరి బొక్కసాలు నిండడంకోసం ఏవేవో జరుగుతాయి.

వానిలోని భాగాలుగానే సరుకు కనబడకుండా దాచివెయ్యడం, సరుకును అమాంతం పాడుచెయ్యడం వగైరాలు వస్తాయి.

మరి ఆ సరుకు మొగంచూచే తాహతు కూడా లేని అనేక లోకం అలాచూస్తూనే ఉంటే, వృథాగా ఇలా నేలపాలు చెయ్యడం ఎలా నాగరకమో మనవంటి సామాన్యులకు బోధపడదు.

సరుకు తగినంత ఉత్పత్తి జరిగితే వచ్చినా ధరలు తగ్గుతాయనడం కేవలం ఊహాగానమే కదా ఇలా టి వార్తలు బోధపడు.

ఎంత తయారైనా పరిస్థితి మారేట్టు లేదు.

ఈ లోకవర్తకులోనే ఏదో లోపం ఉండాలి మరి!

కాకపోతే ఒకవేపు దొరక్క నశ్శేవాళ్ళుచస్తుంటే మరోకవైపు ధర పలకలేదని పాడుచేసేవారు పొడుచేస్తుంటే—ఈ విపరీత స్థితి ఎందువల్ల ఏర్పడుతున్నది అనుకోవాలి?

ఇవంతా మామూలు మనుష్యులకు అర్థంకాని లక్షణం.

దాని పోకడలు, రాకడలు అరచేయుకొని ఎక్కడో ఉన్న కుబేరులు రహస్యం రాసు పెట్టుకొని ఈ నాటకమంతా ఆడిస్తూ ఉంటారు.

ఆ లీలామానుష జన్మాలు ఆడిస్తాడు.

ఈ లీలా మానుష విగ్రహాలు అందులో మనం అంతర్నాటకం ఆడిస్తున్నారు.

మనం వట్టి బొమ్మలమైపోతున్నాం!

—విశ్వం.

మద్రాసు పౌరుల చిరకాల వాంఛితం నెరవేరింది

నేడే బ్రహ్మాండమైన ప్రారంభము

రాత్రి 8 గం.లకు బ్రహ్మాండమైన, ఉత్సాహకరమైన, నిర్విరామమైన ప్రదర్శనమును రంగురంగుల స్పాట్-లైట్లలో సర్కసు చరిత్రలో ప్రప్రథమంగా ప్రవేశ పెట్టుచున్నాము.

ప్రతిదినం 2 ఆటలు సా. 6-30 గం. & రా. 9-30 గం.లకు

శని ఆదివారాలు 3 ఆటలు,

సా. 3 గం., 6-30 గం. & రా. 9-30 గం.లకు

రేట్లు: బాక్సు సీటు రు. 5/-, రిజర్వుడు తరగతి రు. 3/50, మొదటి తరగతి రు. 2.50, రెండవ తరగతి రు. 1/50, గాలరీ 0-80 న.పై.

2వ తరగతి, గాలరీ మినహా అన్ని తరగతులకు ఉ. 9 గం. నుండి మ: 12 గం. వరకు సర్కస్ ఆఫీసువద్ద అడ్వాన్సు బుకింగు.

THY-51-TEL

హమామ్ మెరుగ కోసం కుటుంబము వాడించే సబ్బు-హమామ్ టాటా ఉత్పత్తి

ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ లిమిటెడ్

స్టేషన్ రోడ్., అహమ్మద్‌నగర్

ప్రాంతీయ డిస్ట్రిబ్యూటరు:

మెస్సర్స్. దుర్గా డ్రగ్ స్టోర్సు,

వాగ్గేశ్వరరావు పేటలు రోడ్డు, గాంధీనగరం, పత్తిపుల్లా పేట, కృష్ణా జిల్లా.

సంగ్రహ ప్రకటనలు

నోటిఫికేషన్

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

దిగువ తెల్పిన రాబోవు పరీక్షలు వాటిఎదుట చూపిన తేదీలలో జరుగును. ఈ పరీక్షలకు దరఖాస్తులు పెట్టుకున్న అభ్యర్థులు తాము సెలెక్టు చేసుకున్న సెంటర్లకు పరీక్షలు ప్రారంభమయ్యే తేదీకి మూడు రోజులు ముందుగా వెళ్లి సరైన ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్లు చూపించి, స్వయంగా వారి హాలుటిక్కెట్లను తెచ్చుకొనవలెను.

మెట్రిక్యులేషన్, ప్రీ-యూనివర్సిటీ, బి. ఏ., బి. ఎస్‌సి., బి.కాం. (ఎన్.ఆర్)అడ్ (ఓ.ఆర్.) పరీక్షలు: 9 సెప్టెంబరు 63.

ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ప్రిలిమినరీ), మరియు భాషాప్రవీణ కోర్సుకు అడ్మిషన్ టెస్టు: 9 సెప్టెంబరు 63.

ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ఫైనల్) 14—9—63.

(అనుమతిని)

కే. వి. గోపాలస్వామి,

రిజిస్ట్రార్.

యూనివర్సిటీఆఫీసు, వాల్తేరు, 6—8—63.

టెండర్లు

విశాఖపట్నం మునిసిపాలిటీ

దిగువ అయిటమునకు విర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు 25—8—63 సా. 3 గం. వరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడి అదే రోజు సా. 3—30 గం.కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. ఒక్కొక్క సెట్టుకు టెండరు డాక్యుమెంట్లు మునిసిపల్ ట్రెజరీలో రు. 3—06 చెల్లించి 15-8-63 తేదీన మునిసిపల్ ఇంజనీరునుండి పొందవచ్చును.

1. ఎండాడలో జాలరుల కాలనీకి వాటర్ సప్లయి ఎక్స్‌టెన్షన్ నిమిత్తం ఉపయోగము నకు జి. ఐ. పైపులు, స్పెషల్సు సప్లయి చేసి డెలివరీ చేయుట.

ఎస్టిమేటు మొత్తం రు. 7,100—

డిపాజిట్ మొత్తం. రు. 300—

డెలివరీ చేయడానికి గడువు—ఒకనెల.

(సం) ఎస్. కే. శ్రీహరి,

షర్ కమీషనర్.

శ్రీ మహారాజా అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్సు అండ్ సైన్సు, ఫోర్టు, విజయనగరం వారి హక్కు భుక్తములలో నున్నటువంటిన్నీ విశాఖపట్నముజిల్లా భీమునిపట్నం తాలూకా చిప్పాడ గ్రామంలో నున్నటువంటిన్నీ సుమారు య 60—00 లు విస్తీర్ణము గలదిన్నీ అయిన జీడితోట ఫలసాయము పది సంవత్సరముల కాలపరిమితికి కవుల హక్కులను టెండర్ల ద్వారా యివ్వబడును గాన, టెండర్లు పంపకోరువారు తెల్లకాగితముపై టెండరు వ్రాసి అందుతో ధరావతుగా రు. 200 లు విజయనగరంలోఉన్న ఏ షెడ్యూలు బ్యాంకు పైనను చెక్కును జతపరిచి, సొసైటీ ఆఫీసునకు 31—8—1963 ది నాటికి పంపవలెను. ఇతర వివరములను సొసైటీవారి ఆఫీసు నుండి తెలుసుకొనవలెను.

టెండరు నోటీసు

పంచాయతీ సమితి, సంజామల

సంజామల గ్రామములో క్రొత్తగా కట్టబడిన ఆఫీసర్ల వసతి గృహములకు, కాంపౌండు గోడ కట్టుటకు 26—8—63 తేదీ సాయంకాలపు 4 గంటలోపల సీలువేసిన టెండర్లు సంజామల బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరుగారిచే స్వీకరించబడును. పనివిలువ సుమారు రు. 6,000. ప్రతి టెండరు రు. 150—00 లు ధరావతుకు గాను ఒకచలానును కోవెలకుంట్ల సబ్ ట్రెజరీలో (కర్నూలు జిల్లా) సంజామల సమితినిధికి చెల్లించి జతపరచి పంపవలెను. టెండరు షెడ్యూలు; మరి ఇతర వివరములు 20-8-63 వ తేదీనుండి ఆఫీసు పనిచేయు కాలములో రు. 2—04 న. పై. చెల్లించి పొందవచ్చును. టెండర్లు 26—8—63 తేదీ సాయంత్రము 5 గంటలకు బి. డి. ఓ. గారిచే తెరువబడును.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్.

ఆటో మొబైల్సు

పెర్కిన్స్ పి 6, తాతా మెర్సిడీస్, ఫోర్డ్, చెవ్రొలెట్, డాడ్జి ట్రక్కుల విడి భాగాలు రెడీ స్టాకునుండి దొరకును. సంప్రదించండి: షా ఇంజనీరింగ్ కో 334/1, లింగచెట్టి వీధి, మద్రాసు—1.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. దివ్యమైన డిజైన్లు, ఆకర్షణీయమైన కమిషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:

Shivaji Calendar Manufacturing Company, Post Box No. 103, Sivakasi.

EDUCATIONAL

ఎం. ఏ., బి. ఏ., బి. కాం., బి. ఎల్., 64 కు మా నూతనమైన, మిక్కిలి పొదుపైన "సర్వీస్—స్కీము"తో కూర్చొనండి — చదువుకు సహాయముతోబాటు ఎన్‌రోల్‌మెంటుకు తోడ్పాటు. ప్రాస్పెక్టసుకు 75 న. పై. ఎ. ఒ. ద్వారా పంపండి. కాంతి ట్యుటోరియల్స్, హనుమాన్‌పేట, విజయవాడ—3.

వ్యాపార ప్రకటన

కుటీర పరిశ్రమలలో రు. 500/— లు పెట్టుబడిచేసి నెలకు రు. 300/— ల నుంచి రు. 400/— ల వరకు సంపాదించండి. ఉచిత వివరములకు:

INDUSCO (C) BOX 1858, DELHI-6.

గోదావరీ నదీజలాలను కృష్ణలోనికి తరలింపు

కాల్వల త్రవ్వకానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించరాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 13—గోదావరి నదీ జలాలను కృష్ణలోనికి తరలించే విషయమై గులాటీ సంఘం చేసిన రెండు ప్రతిపాదనలను గురించి త్వరపడి సాగించాలని కేంద్ర జల విద్యుత్ సంఘం చేసిన సూచనలకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించరాదని శాసనసభ ప్రజాస్వామ్య పక్ష నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక విజ్ఞప్తి చేశారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ తెన్నేటి ఈ క్రిందివిధంగా అన్నారు:— గోదావరి నదిలో ఖాళీనీసంత నీరు లేదు. ఈ నదీజలాలను మరొక నదిలోనికి తరలించవలసిన అవసరం ఉత్పన్నంకాలేదు. ఈ విషయంలో ప్రస్తుతం కేంద్ర నీటి పారుదల శాఖమంత్రిగా వున్న డాక్టర్ కె. యల్. రావు అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వం పాటించాలని కోరుతున్నాను. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమైన అలక్ష్యం చూపినా, రాష్ట్ర శ్రేయస్సుకే భంగకరంకాగలదు. ఈ విషయంలో గులాటీ సంఘం తనకు కల్గిన అనుభవాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. 1952 లో సీ సంఘం చేసిన సిఫార్సుల రీత్యా గోదావరి నది జలాల తరలింపు ఉచితమైన అంతంగా పాటించరాదు.

గోదావరి నదీ డెల్టా ప్రాంతంలోని ప్రధాన పంటకు ప్రస్తుతం సంపూర్ణంగా నీరు లభ్యం అవుతున్నదా? అన్న విషయం పరిశీలనగా విచారణ జరుగాలి. గోదావరి నదీతీరం, పశ్చిమ కనుమల్లోని కృష్ణా పరీవాహక ప్రాంతం విస్తీర్ణంకన్నా చాల తక్కువగానే వున్నది. క్షామ కాలంలో కృష్ణాతీర ప్రాంతంకన్నా పంట రాబడి కూడా గోదావరీతీర ప్రాంతంలో చాలా తక్కువగానే వున్నది. ఇంతేకాక 1899—1960 లెక్కలను బట్టిచూస్తే గోదావరి నదీ జలాలను కృష్ణలోనికి తరలించటం ప్రమాదకరంగా కన్పిస్తున్నది.

ఇంతేకాక కృష్ణ నదిలోని ఆఖరు ఆనకట్టు విజయవాడకు 35 మైళ్ల దూరంలో పులిచింతలవద్ద వున్నది. ఈ ప్రాజక్టు వల్ల పరీవాహక ప్రాంతం 6400 చదరపు మైళ్లు. ఇందులో 25 శాతం నేడు వర్షాభావ శాతం నీరు వస్తూ ఉండంగానే సంభవిస్తున్నది. ఈ నీటి దృష్టి చూచినపుడు, ప్రస్తుత నీటి ప్రవాహం డెల్టా ప్రాంత అవసరాల్లో 90 శాతానికి కూడా సరిపోవటం లేదు.

కృష్ణ నదిలోనికి అదనపు జలాలను తరలించే నిమిత్తం గోదావరిలో అవసరమైనంతనీరు లేదని రాష్ట్ర ప్రభుత్వం మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాల ప్రతినిధులకు సమాధానంగా యిదివరకే తెలియజేసివున్నది. ఈ సమస్యపై రాష్ట్ర ఇంజనీర్లుకూడా తమ అభిప్రాయాలు వ్యక్తపరచివున్నారు.

పై రెండు నదుల తీరభూములకు సంబంధించిన నీటి అవసరాలను గులాటీ సంఘం సరిగా లెక్కవేయకుండానుండా 306 టి. యం. సి. నీరును గోదావరినుంచి కృష్ణలోనికి తరలించవచ్చని గులాటీ సంఘం చేసిన సిఫార్సులు పరికావు. ఈ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రాపదికాన్యాల త్రవ్వకాలకు సంబంధించిన వీళ్ల పరిశీలనకు సమ్మతించరాదు.

జార్ఖండ్ పార్టీకి మంత్రిపదవి

నెలాఖరులోగా నిర్ణయం: బీహార్ ముఖ్యమంత్రి వివరణ

(ఆం.ప్ర. ప్రతినిధి)

పాట్నా, ఆగస్టు 13—ఈ నెలాఖరులోగా జార్ఖండ్ పార్టీ నుండి ఒకరికి మంత్రిగా తన మంత్రివర్గంలోకి తీసుకుంటామని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద్‌ఝా నిన్న ధృవపరిచారు.

కాని, ఆగస్టు 20 తేదీ ఢిల్లీలో కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగిన మీదట మాత్రమే ఎవరిని తీసుకొనేది వెల్లడిస్తామని చెప్పారు.

కాంగ్రెస్‌తో విలీనం కావాలని జార్ఖండ్‌పార్టీ గతేడాది నిశ్చయించింది.

కాంగ్రెస్ రహస్య సమావేశంలో పాల్గొని ఢిల్లీ నుండి యిప్పటికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అధిష్ఠాన వర్గానికి తన రాజీనామా సమర్పించి, పూర్తిగా పార్టీ కార్యక్రమం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు సూచించామని వెల్లడించారు.

కాంగ్రెస్ సభ తీర్మానాన్ని గురించి తన మంత్రివర్గ సహచరులతో చర్చిస్తామని శ్రీ ఝా చెప్పారు.

కాంగ్రెసు పార్టీలో సంస్కరణలు

జయప్రకాశ్ హర్షం

నాగపూర్, ఆగస్టు 12—కాంగ్రెసు పెద్దలు మంత్రి పదవులను పరిత్యజించి పార్టీని పటిష్ఠం చేయడానికి కృషి చేయాలని అఖిల భారత కాంగ్రెసు చేసిన తీర్మానం పై శ్రీ జయప్రకాశ్ నారాయణ్ హర్షం వెలిబుచ్చారు. "అయితే ఈ కొత్త సంస్కరణలు ఎట్లా అమలు జరుగుతాయో చూడాలి. చాలాకాలంగా చేసే సూత్రాన్ని సూచిస్తూ వచ్చాము. కాని ఏమీ జరగలేదు. ఈ నిర్ణయంవల్ల కొన్ని చిక్కులు ఆవడలు కూడా ఉండవచ్చు. ఫలితాలు ఎట్లా ఉంటాయో చూడాలి" అని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

త్రిపురలో కమ్యూనిస్టుప్రాబల్యం

జనసంఘ్ అధ్యక్షుని హెచ్చరిక

ఢిల్లీ, ఆగస్టు 12—"త్రిపురా రాష్ట్రంలో మూడింట రెండు వంతులు కమ్యూనిస్టుల ప్రభావంలో ఉన్నది. దాదాపు వీరంతా పెకింగ్ అనుకూలురే. వీరు "లాల్ (ఎర్ర) సేవాని పేరుతో 50 వేలమంది కార్యకర్తలతో ఒక సంస్థను ఏర్పాటు చేశారు. వీరిలో 10 వేలమంది మాజీ సైనికులు. చైనా 'విముక్తి సైన్యం'తో చేతులు కలపడానికి అవకాశంకోసం వీరు ఎదురు చూస్తున్నారు.—అని జనసంఘ్ అధ్యక్షుడు ఆచార్య దేవప్రసాద్ ఘోష్ పార్టీ సర్వసభ్య సమావేశంలో నిన్న మాట్లాడుతూ హెచ్చరించారు.

భారత సైన్యంలో సంఖ్యనూ సామర్థ్యాన్నీ కూడా పెంచడానికై చర్యలు తీసుకోవాలని శ్రీ ఘోష్ విజ్ఞప్తి చేశారు.

రక్షణ శక్తిని పెంచుకొనే విషయంలో ఇటువంటి విధానంపై పిడివాదం అడ్డురాకూడదని అవసరమైనంత ఆయుధ సామగ్రిని మిత్ర దేశాల నుంచి తెచ్చుకోవాలని అన్నారు.

చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనే విషయంలో ప్రధాని విధానాలు స్పష్టంగా లేవని విమర్శించారు.

అస్సాంలో రాష్ట్రపతి పరిపాలన అవసరం

నేటి సమావేశంలో ఈ తీర్మానాలు చేశారు: అస్సాంలో రాష్ట్రపతి పరిపాలను ప్రవేశపెట్టాలి. కచ్ రన్‌లో సరిహద్దును మూసివేయాలి. పాకిస్తాన్ నుంచి అక్రమంగా వచ్చి ఉన్న అస్సాంలో నివసిస్తున్న వారిని కాశ్మీర్‌పై పాకిస్తాన్‌తో ఇక సంప్రదింపులు జరపకూడదు. ఇంగ్లీషు ఆధిపత్యం తగ్గించి ప్రాంతీయ భాషలకు ప్రాముఖ్యం ఇవ్వాలి.

స్వర్ణనియంత్రణ, పన్నులు, ధరల నియంత్రణ వల్ల ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం సడలుతున్నదని శ్రీ ఘోష్ అభిప్రాయపడ్డారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 13—

వెండి 1 కిలోగ్రాము	రు. 234—50
చిల్లర ధర 10 గ్రాములు	రు. 2—35

మా నె ధ ర లు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా	
వేసవి పంట	రు. 76—00
బోల్డు	రు. 78—00
మేలు రకం	రు. 79—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద సుంకంతోసహా రెడీ	రు. 182—00
1964 జనవరి వాయిదా	రు. 172—00
(ఆముదం) ఆముదం బజారు రేటు, తిరువత్తూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	రు. 143—00
సేలం ఉమలము హాంసమార్కు 16-6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
గోగ్రాముల డబ్బా నమ్ముతోసహా ఎస్. ఎస్.	రు. 48—25
రాజా, ఆరోప్	రు. 47—50
సెనగపప్పు 72 కిలోగ్రాముల బస్తా పెల్లక్సర్ రకం	రు. 30—50

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 13—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 229—50
ఆముదాల జూన్	—
సెప్టెంబరు	158—00
మార్చి 1964	163—25
వేరుశనగ ఎక్స్‌ప్రెస్ రకం	382—50
వేరుసెనగ జూలై	—
జనవరి 1964	217—25
వేరుశనగ నూనె రెడీ	19—00
అవిసెగింజలు సెప్టెంబరు	37—12
మార్చి 1964	36—37
పత్తిగింజలు	—
వేరు సెనగ రెడీ	47—75
అవిసెగింజల రెడీ	36—50
అవిసెనూనె రెడీ	15—20
ఆముదాల రెడీ	31—00
దిగ్విజయ్ (పత్తి) ఆగస్టు	704—00
మార్చి	700—75

న్యూయార్క్ పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 12—

నేటి ప్రారంభ ధర	33—10
నేటి ముగింపు ధర	33—22

ముఖ్యమంత్రుల రాజీనామా మీదట కొత్త మంత్రివర్గాలు

నెలాఖరులోగా ఏర్పాటు సంభవం

మద్రాసు, ఆగస్టు 13—

అఖిలభారత కాంగ్రెస్ తీర్మానం సారం పూర్తిగా పార్టీ కార్యక్రమం చేపట్టేనిమిత్తం ముఖ్యమంత్రులు పదవినుండి విరమించే రాష్ట్రాలలో నెలాఖరుకు కొత్త మంత్రివర్గాలు ఏర్పడగలవని ఆశిస్తున్నారు.

కాంగ్రెసు రహస్య సమావేశంలో పాల్గొని నిన్న యిప్పటికి తిరిగి వచ్చిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆగస్టు 20 తేదీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రులు వారివారి వారివారి రాష్ట్రాలలోని పరిస్థితిని గురించి ప్రధాని నెహ్రూకు తెలియచేస్తారని చెప్పారు. ఆ తర్వాత శ్రీ నెహ్రూ ఏ ఏ ముఖ్యమంత్రులు రాజీనామా యిచ్చి కార్యక్రమం చేపట్టవలసింది నిర్ణయిస్తారు.

అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు అనేకమంది కేంద్రమంత్రులు రాజీనామా చేయడానికి ముందుకు వచ్చినట్లు శ్రీ కామరాజ్ చెప్పారు.

ప్రధాన మంత్రి తుది నిర్ణయం మీదట ముఖ్యమంత్రులు పదవినుండి విరమిస్తున్న రాష్ట్రాలలో శాసనసభ కాంగ్రెసు పక్ష సమావేశాలు జరిగి కొత్త నాయకులను ఎన్నుకుంటారు.

మంత్రి పదవులనుండి రాజీనామా యిచ్చేవారు వారి శాసన సభ సభ్యత్వాలకు లేదా పార్లమెంటు సభ్యత్వాలకు రాజీనామా యివ్వవలసిన అవసరంలేదని శ్రీ కామరాజ్ వివరించారు.

ఈ కొత్త ప్రయత్నంలోని ఉద్దేశాన్ని శ్రీ కామరాజ్ వివరిస్తూ, ఆ విధంగా రాజీనామా పెట్టే కాంగ్రెసు పెద్దలు వారి కాలాన్ని పూర్తిగా పార్టీ కార్యక్రమానికి వినియోగిస్తారని అన్నారు. ప్రభుత్వంలోఉన్నప్పుడు వారు ఆ విధంగా పని చేయలేరని చెప్పారు. వారు కార్యరంగంలో ప్రవేశించడంవల్ల కాంగ్రెసు కార్యకర్తలలో కొత్తగా ఉత్సాహం కలుగుతుంది. ఈ నాయకులు ప్రభుత్వ విధానాలను ప్రజలకు మరింత చక్కగా విడమరిచి చెప్పవచ్చు. కాంగ్రెస్ కార్యకర్తలకు ముమ్మరమైన శిక్షణ యిచ్చే అవకాశం కూడా ఉంటుందని శ్రీ కామరాజ్ భావిస్తున్నారు.

కార్యవర్గ సమావేశంలో పాల్గొనే నిమిత్తం శ్రీ కామరాజ్ 19 తేదీ మళ్ళీ ఢిల్లీకి పోతున్నారు.

ముఖ్యమంత్రిగా శ్రీ భక్తవత్సలం

శ్రీ కామరాజ్ పదవీ విరమణతో ప్రస్తుత ఆర్థికమంత్రి శ్రీ యం. భక్తవత్సలం ముఖ్యమంత్రి కావచ్చునని "ఆంధ్రప్రభ" విలేఖరి వ్రాస్తున్నారు.

ఇటీవల ఢిల్లీకి వెళ్ళిన సందర్భంగా శ్రీ కామరాజ్ తన ఆలోచనలను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గ సభ్యులకు తెలియచేశారట.

శ్రీ కామరాజ్ అఖిల భారత బాధ్యతలు స్వీకరించే బదులు తన రాష్ట్రంలో పనిచేస్తూ, సాధారణంగా దక్షిణాదిలో కాంగ్రెస్ వ్యవహారాలను చూస్తుండవచ్చునని తెలుస్తున్నది. 1957 నుండి రాష్ట్రంలో ద్రావిడ మున్నేట్రకజగం బలం గొప్పగా పెరిగినందువల్ల, తమిళనాడులో కాంగ్రెస్ కార్యక్రమాలపట్ల పూర్తి కాలాన్ని వినియోగించాలని శ్రీ కామరాజ్ సంకల్పం.

కామరాజ్ పథకంలోని మరికొన్ని వివరాలు

శ్రీ కామరాజ్ తోబాటు ఒరిస్సా, రాజస్థాన్, పంజాబ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా పదవులను రాజీనామాచేయవచ్చునని తెలుస్తున్నది దక్షిణాదిలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్‌మాత్రం పదవుల్లో ఉంటారని భావిస్తున్నారు.

కొన్ని రాష్ట్రాలను ఒక జట్టుగా చేసి 4,5 గురు పెద్ద నాయకుల ఆధ్వర్యం క్రింద ఉంచాలని శ్రీ కామరాజ్ పథకం సూచిస్తున్నది. ఇందుకోసం దేశాన్ని 4,5 మండలాలుగా విభజిస్తారు. నాయకులు వారి అధీనం క్రింది ప్రాంతాలలో ఎక్కువకాలం పార్టీ కార్యక్రమానికి వినియోగిస్తారు.

పునర్నిర్మాణంచేసే కాంగ్రెస్ పార్లమెంటరీ సంఘంలో శ్రీ నెహ్రూ మినహా మంత్రులు ఎవ్వరూ ఉండరని తెలుస్తున్నది. రాష్ట్రాలలో అంతరంగిక చిక్కులు కలిగే ప్రమాదం కనిపించినప్పుడు పార్లమెంటరీ సంఘ సభ్యులు తక్షణం అప్పటికి వెళ్ళి చిక్కుల పరిష్కారంలో సహాయపడాలని కూడా ఉద్దేశించారు.

అస్సాం మంత్రుల రాజీనామాల సమర్పణ

షిల్లాంగ్, ఆగస్టు 13— ప్రస్తుతం ఇప్పటికి వచ్చిఉన్న అస్సాం మంత్రులు, ఒక సహాయమంత్రి మరొక ఉపమంత్రి నిన్న వారి రాజీనామాలను ముఖ్యమంత్రి శ్రీ విమలప్రసాద్ చాలిహాగు సమర్పిస్తూ పూర్తిగా పార్టీకోసం పాటు పడాలని కోరుతున్నట్లు వెల్లడించారు.

కాంగ్రెసు రహస్య సమావేశానికి హాజరు కాలేకపోయిన శ్రీ చాలిహా గత ఆదివారం తంతి వార్తద్వారా తన రాజీనామాను ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షునికి తెలియ చేశారు.

మిగతా మంత్రులు రాజధానికి తిరిగి వచ్చిన తర్వాత వారి రాజీనామాలు సమర్పిస్తారు.

కుష్ఠువ్యాధుల డాక్టరుగారి రాక!!!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ

గ్రంధే రఘురామగుప్తగారు

ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు:

హైదరాబాదు, ఆదవాని, బళ్లారి, అనంతపురం, బెంగుళూరు.

14-8-63 బుధవారం పగలు 1 గం. నుండి 15-8-63 గురువారం పగలు 12 గం. వరకు
రూం. నెం. 17, శంకర్‌షేర్ హోటల్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, చమన్‌దగ్గర, హైదరాబాద్.

17-8-63 శనివారం పగలు 12 గం. నుండి సా. 5 గం. వరకు
కేరళ కేఫ్ లాడ్జింగ్, ఆదవాని.

18-8-63 ఆదివారం ఉ. 10 గం. నుండి సా. 5 గం. వరకు
రూం. నెం. 14, గార్డన్ హోటల్, ఆదవాని బస్‌స్టాండువద్ద, బళ్ళారి-2.

19-8-63 సోమవారం ఉ. 8 గం. నుండి సా. 5 గం. వరకు
శాంతినివాస్ రిటైరింగ్ రూమ్స్, అనంతపురం.

21-8-63 బుధవారం ఉ. 8 గం. నుండి సా. 6 గం. వరకు
రూం. నెం. 27, తాజమహల్ హోటల్, గాంధీనగరం. ఫోన్ నెం. 2422.
బెంగుళూరు — 9.

బొల్లి, మేహపుచ్చలు, మేహపొడలు, మేహగ్రంధులు, పక్షవాతము, బోదలు, సెగ్గి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి. డయాబెటిస్ (చక్కెరవ్యాధి), సుఖవ్యాధులు, పరిణామశూలలు, (కడుపు నొప్పులు) సన్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును. కేటలాగులు కోరికపై ఉచితముగ పంపబడును.

సూచన:— డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే సప్లయి చేయబడదు. ఔషధమునకై పూర్తి సైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిష్టరు చేసికొని, వరుస సంఖ్యలో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రదించుటకు రుసుము రు. 5/— లు

పోతరోగులకు సలహా ఉచితము.

గమనిక:— ఔషధములు తీసికొనగోరువారు, డాక్టరుగారికి పూర్తి సైకము చెల్లించి తీసికోవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు, డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగ చెల్లించిన, మిగత సైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి. గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసికోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ ఇవ్వబడవు.

ఫోన్ నెం. 22.
టెలిగ్రామ్: 'LEPSIN'
మార్కాపురం,
కర్నూలు జిల్లా, (ఏ.పి.)

ఇట్లు,
మేనేజర్.
అమరజ్యోతి ప్రాడక్ట్సు,
పి. బి. నెం. 26.

మా నాయనగారు

శ్రీ పొట్లూరి వేంకటాచార్యులు

తే 3—8—63 ది శనివారం రాత్రి 9 గం. కు గుడివాడ మా స్వగృహంలో పరమపదించినారని తెలియపర్చుటకు చింతిస్తున్నాము.

ఇట్లు,
పొట్లూరి సత్యనారాయణ.
పి. ఎస్. ఆర్. అంజనేయులు.

మీరు పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీని త్రాగినప్పుడు ఎక్కువ ఆనందమును పొందుదురు!

ఎందుచేతనంటే, దాని రుచి, సువాసన సంతృప్తి కరముగా నుండును.

పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీ రుచి వేరు. జీర్ణమునకు సహాయపడు చికరీ దానిలో వున్నది .... కాఫీలో బాగా కలియును .... ఆనందకరమైన, పుష్టాహ్లాదమిచ్చు కాఫీని తయారుచేయును.

మీరుకూడ పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీని త్రాగండి!



అమూల్యమైన ఉచిత బహుమానముల కొరకై మీ కూపనులను తీసుకొనుట మరువకండి — చిన్నపిల్లల పుస్తకములనుండి 30 పీస్ డిన్నర్ సెట్ వరకు ఏదైనా.

PCY-4



టవర్ బ్రాండ్

కొయ్య స్క్రూలు ఎక్కువగా అమ్ముడుపోడానికి ముఖ్యకారణాలు

(1) ఈ స్క్రూల హెడ్, స్లాటు మెషినులో నిర్దుష్టంగా తయారు చేయబడ్డాయి
(2) ప్రత్యేకమైన తీగ వాడటంవల్ల, ఇవి వంగవు, విరిగిపోవు.
(3) ఏ రకం కొయ్యలోనైనా గట్టిగా పట్టుకొనడానికి శాస్త్రీయంగా థ్రెడ్ కోయబడింది.
(4) ఎప్పటికీ త్రుప్పు పట్టవు.

శ్రేష్ఠమైన సామగ్రితో తయారుచేయబడినవి. ఉత్పత్తి సమయంలోను, ప్యాకింగు సమయంలోను, అన్ని ఘట్టాలలో మొదటినుంచి చివరవరకు, బాగా పరీక్షచేయబడి తనిఖీ చూడబడినవి. ప్రతి టవర్ బ్రాండ్ ప్యాకెట్టులోని ప్రతి స్క్రూ, మీ తాళపు ఫిట్టింగులు, కీళ్ల మంచి బలంగాను, నమ్మకంగాను బిగింపబడినవని మీకు గ్యారంటీ ఇస్తుంది

భద్రతకు నాణ్యమైన స్క్రూలు వాడండి — టవర్ బ్రాండ్ వాడండి.

టవర్ బ్రాండ్



ఈ పేరే మీకు గ్యారంటీ.

తయారుచేసినవారు:
సదరన్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్.
6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
డీలర్ షిప్‌కు వ్రాయండి.

SIC.G. 276

శ్రీ గిరిజా గైడ్సు
శ్రీ గిరిజా గణిత బోధిని
శ్రీ గిరిజా ఇంగ్లీష్ రీడర్
ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యేకముగ కూర్చుచేయబడ్డాయి :
శ్రీ గిరిజా పబ్లికేషన్సు,
మెయిన్ బజార్, విజయవాడ-1.

ప్రభుత్వ ప్రచురణను విరివిగా నమ్ము చేయు సంస్థ.

SUVARNA

FHY-52 TEL

హమామ్-సొగసైన అద్భుతమైన మన సబ్బు



సొరింత బాగా వుంచునది, కుటుంబము వాంఛించే సబ్బు - హమామ్ టాటా ఉత్పత్తి

మంత్రుల రాజీనామావల్ల రాష్ట్ర ఎన్నికలు వాయిదా

ఆంధ్ర వ్యవహారాల రాజీకై రక్షణమంత్రి శ్రీ చవన్ సమ్మతి

ఢిల్లీ, ఆగస్టు 13—సంస్థ (శియమ్స్)ప్రిస్ట్ పెద్దలు, కాంగ్రెసు కొందరు ముఖ్యమంత్రులు [illegible] మంత్రులు రాజీనామాలు ఇవ్వాలని ఇటీవల కేంద్ర కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానం పలితంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలను నిరవధికంగా వాయిదా వేయుటం జరిగిందని తెలుస్తున్నది. ఈ విధంగా వాయిదా పడకుంటే ఆగస్టు 16న అభ్యర్థి పత్రాలు స్వీకరించవలసి ఉండేది.

కాంగ్రెసు ఎన్నికలను గురించి ఆంధ్రప్రదేశ్ లోని ఉభయ వర్గాల మధ్య తీవ్ర విభేదాలు, [illegible] ఏర్పడటం, ఈ వ్యవహారం పరిశీలన శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నియమించబడ్డ [illegible] విదితమే.

పార్టీ ఎన్నికలకు సంబంధించి సంభవించదగ్గ [illegible] ఏర్పాటు, [illegible] అభిప్రాయభేదం [illegible]. ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయ వర్గాల మధ్య రాజీ [illegible] రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్‌ను సంప్రదింపులు కన్పిస్తున్నది.

కేంద్ర కాంగ్రెసు అధికార రీత్యా ప్రకటించలేదు

రాష్ట్రంలోని ఎన్నికలు నిరవధికంగా వాయిదా పడినట్లు కేంద్ర కాంగ్రెసు సంఘం నుంచి ఇంత వరకూ ఏలాటి అధికార ప్రకటన [illegible] కేంద్రం అధికార రీత్యా ప్రకటించేంత వరకూ రాష్ట్ర కాంగ్రెసు [illegible] భావిస్తున్నారు. [illegible] శ్రీ హెచ్. ఎన్. కౌల్, శ్రీ [illegible] ఒక సమావేశం ఏర్పాటు చేశారు.

ఎన్నికలు వాయిదా వేయవలసిన అవసరం [illegible] ప్రకటించటానికి రాష్ట్ర కాంగ్రెసు ఏలాటి [illegible] తెలుస్తున్నది.

రాష్ట్ర కాంగ్రెసులోని ఉభయ వర్గాల మధ్య రాజీ కుదుర్చే నిమిత్తం శ్రీ వై. బి. చవన్ తమ సమ్మతిని తెలియజేశారు.

ఎన్నికలు వాయిదా వేసే విషయమై శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఉభయ వర్గాలతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు. కాంగ్రెసు సంస్థలో రాజీ ఏర్పడే విషయమై ఉభయ వర్గాలు తమ ఆసక్తిని వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

అఖిల భారత అధ్యాపక సభ

యు. జి. సి. జీతాలను వెంటనే అమలు చేయాలని తీర్మానం

పాట్నా ఆగస్టు 12—అఖిల భారత విశ్వవిద్యాలయ, కళాశాలా అధ్యాపకుల ఫెడరేషన్ ఇచట నిన్న సాయంత్రం సమావేశంలో దేశమంతటా విశ్వవిద్యాలయాల అధ్యాపకులకు, యూనివర్సిటీ గ్రాంట్సుకమిషన్ తాము సిఫారసు చేసిన రివైజ్డు జీతాల స్కేళ్ళను ఇక జాప్యం లేకుండా అమలు చేయించవలసిందని కోరుతూ తీర్మానించారు.

కొన్ని రాష్ట్రాలలో విశ్వవిద్యాలయ, కళాశాల అధ్యాపకులకు, శాసనసభ సభ్యత్వాలకు నిలచే అధికారం తొలగించి, వస్తుతః వారికిగల హక్కులను" తీసివేస్తున్నందుకు ఉపాధ్యాయులు తమ ఆందోళన వెలిబుచ్చారు.

ఉత్తర ప్రదేశ్‌లో విశ్వవిద్యాలయాధ్యాపకులకు పఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టినందుకు బీహార్‌లో విశ్వవిద్యాలయాధ్యాపకులకు "నిత్య వ్యవహార నిబంధనలను" ప్రవేశపెట్టదలచినందుకూ సమావేశంలో తీవ్రమైన అభ్యంతరాన్ని వెలిబుచ్చారు.

క్రీడాలోకం

వెస్టు ఇండీస్ జట్టుకు తొలి ఇన్నింగు ఆధిక్యత

యార్క్‌షయరుతో పోటీ

షెఫీల్డు, ఆగస్టు 12—వెస్టుఇండీస్ పర్యటనకు వేడిక్కడ యార్క్‌షయరు జట్టుతో పోటీలో 9 వికెట్లు నష్టానికి 358 పరుగులు సంపాదించి తొలి ఇన్నింగు ఆధిక్యతను పొందారు. యార్క్‌షయరు జట్టు తమ 1వ ఇన్నింగులో 260 పరుగులు గావించింది.

నేటి ఆటలో వర్రు, రాడ్రిగ్యూస్ కలిసి తొలి వికెట్ భాగస్వామ్యంలో విశేష పరుగులు సాధించి తమ ప్రజ్ఞను ప్రదర్శించ గలిగారు. రాడ్రిగ్యూస్ 7 పరుగులలతో సెంచరీని సాధించడం తప్పారు. వర్రు వేర్స్‌తో 77 పరుగులు గావించారు.

వెస్టుఇండీస్ తొలి ఇన్నింగు 9 వికెట్లకు 358. యార్క్‌షయరు 1వ ఇన్నింగు 260.

థామస్ కప్ ఆటగాళ్లకు తర్ఫీదు

హైదరాబాదులో శిబిరం

హైదరాబాదు, ఆగస్టు 12—రాబోవు నెల ప్రారంభంలో న్యూజీలాండు నందు దక్షిణాఫ్రికా జట్టుతో థామస్ కప్ పోటీలు ఆడే భారత ఆటగాళ్ళు యిక్కడ ఆగస్టు 16 నుండి ఒక వారం రోజులపాటు తర్ఫీదు శిబిరంకు హాజరవుతారు.

నాందునతేకర్, టి. ఎన్. సేత్, సి. డి. దేవదాస్, దిపుఘోష్, రామన్‌ఘోష్‌లు కలిసిన జట్టుకు అమృతలాల్ దివాన్ తర్ఫీదు యిస్తారు. రిజర్వులుగా ఎన్నికైన దినేష్‌ఖన్నా, సురేష్ గోల్‌సతిష్‌భాటియాలు కూడా ఈ శిబిరములో పాల్గొంటారు.

ఈ జట్టుకు ఆతిథ్యమొసగుచున్న ఆంధ్ర ప్రదేశ్ బాడ్మింటన్ సంఘం వారు మేటి ఆటగాళ్ళు పాల్గొనగల కొన్ని ప్రదర్శన పోటీలను ఏర్పాటు చేస్తున్నారు.

భారత బాడ్మింటన్ జట్టు ఆగస్టు 21వ తేదీని యిక్కడ నుంచి బొంబాయి వెళ్లి అక్కడ నుంచి న్యూజీలాండుకు విమానంలో వెళ్తారు. దక్షిణాఫ్రికాతో పోటీలు అయ్యాక భారత ఆటగాళ్ళు న్యూజిలాండు, ఆస్ట్రేలియా, తాయిలాండు, మలయాలలో టోర్నమెంట్లలో పాల్గొని అక్టోబరు తొలి రోజుల్లో స్వదేశానికి తిరిగి వస్తారు.

మెర్డెకా ఫుట్‌బాల్‌లో జపాను గెలుపు

కౌలాలంపూర్, ఆగస్టు 12—ఇక్కడ మెర్డెకా ఫుట్‌బాల్ టోర్నమెంటులో నేడు జపాన్ దక్షిణ వియత్నాంను 5—1 గోలులతో తొలి పోటీలో ఓడించింది. జపాను విరామ సమయానికి 2—0 గోలులతో పైచేయిగా ఉండింది.

ఫార్మోసా రిపబ్లిక్ ఆఫ్ చైనా జట్టు పేరుతో ఆడి మలేసియా జట్టును మరో పోటీలో 3—2 గోలులతో ఓడించింది.

ఐ. ఎఫ్. ఏ. షీల్డు ఫుట్‌బాల్

కలకత్తా, ఆగస్టు 12—ఆగస్టు 23వ యిక్కడ ప్రారంభం కాగల ఐ ఎఫ్ ఏ షీల్డు ఫుట్‌బాల్ పోటీలకు ఢక్కా (తూర్పు పాకిస్తాన్) నుండి రెండు జట్లతో సహా 43 జట్లు పోటీచేస్తున్నవి.

బయటప్రాంతాలనుండి వచ్చిన జట్లు: ఇ. యం. ఇ. సెంటర్ (సికింద్రాబాదు), ఆంధ్ర పోలీసు (రన్నర్సు అప్), సెంట్రల్ రైల్వే (బొంబాయి), సెలగార్‌క్లబ్ (గోవా), ఢిల్లీ కంబైన్డు, మైసూరుజట్టు, పంజాబు పోలీసు, ఆర్టిలరీ సెంటర్ (నాసిక్), టర్ఫన్ క్లబ్ (గౌహతి), కటక్‌కంబైన్డు, విక్టోరియా స్పోర్టింగ్ (ఢక్కా), మహ్మడన్ స్పోర్టింగ్ (ఢక్కా), త్రిపురజట్టు.

ముఖర్జీకి రెండు బిరుదులు

ఇక్లెల్‌హోడెన్, (స్విట్జర్లాండు), ఆగస్టు 12—భారత ఆటకాడు జయదీప్ ముఖర్జీ [illegible] అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటు సింగిల్సు [illegible] బిరుదులు ఆదివారం నాడు గెలుచుకున్నాడు.

సింగిల్సు ఫైనలులో ఆయన జర్మనీకి చెందిన [illegible] (బ్రిటన్) 4—6, 6—1, 6—2తో ఓడించాడు. [illegible] ఫైనల్సులో [illegible] తో కలిసి [illegible], హిల్డెబ్రాండ్ [illegible] (ఆస్ట్రేలియా) 6—3, 6—4, 10—12, 6—4 తో ఓడించాడు.

ఫైనలుకు హెవిట్ చేరిక

హాంబర్గు టెన్నిస్

హాంబర్గు, ఆగస్టు 12—ఆస్ట్రేలియా ఆటకాడు బాబ్ హెవిట్ పశ్చిమ దేశస్థుడు ఫెడ్ [illegible] జర్మన్‌లాన్ టెన్నిస్ సెమిఫైనల్సులో 6—4, 6—2, 6—1 తో ఓడించి ఫైనలు [illegible].

హెవిట్ ఫైనలులో మార్టిన్‌ముల్లిగన్‌ను [illegible]. ముల్లిగన్ [illegible] 7—5, 6—3, 6—3తో గెలిచాడు.

రైల్వే ఫెడరేషన్ వార్షిక సమావేశం

పాట్నా, ఆగస్టు 12—అఖిల భారత రైల్వే ఫెడరేషన్ వార్షిక సమావేశం సెప్టెంబరు 28 నుండి అక్టోబరు 1 వరకూ ఇక్కడ జరుగగలదని నేడు తెలిసింది.

బిన్నీవారు మాత్రమే సమర్పింపకల్గుతున్నారు అనేక రకరకాల అందమైన బట్టలను



బీవితో బయలుదేరుతూ (ఎడమనుంచి కుడివైపు) సింఫొనీ మరియు అర్టిలిన్, అసలు సిల్కు చీర మరియు వార్సిటీ

ప్రతి సంవత్సరము బిన్నీ పంపము ఈ క్రింది 8౦ మిలియను మీటర్ల పైబడి బట్టను ఉత్పత్తిచేసి అమ్ముతుంది :

నూలు షర్టింగులు	మేఫెయిర్, కాంకరర్, గ్రాండెల్లా, లక్టోలిన్, పింపనీ, గోల్డు స్టాండర్డ్, కారోలిన్, మొకోలిన్ మరియు సురెల్లా
నూలు సూటింగులు	కాన్సరల్, గాబర్డీన్ డ్రిల్, టొరల్లో, మీడియమ్ మరియు ఫైన్ టస్సూరులు.
మడతలుపోని బట్ట మరియు సూటింగులు	ఫియస్టా, హనావా మరియు పెట్రిటీ.
"బకోలిన్" (డిప్‌డ్రైబట్టలు)	పపైర్, సఫారీ
ఉన్ని/నూలు	కాట్స్‌వాల్ మరియు అంగోలా.
టెరిలీన్/నూలు	సూటింగ్
'టెరిలీన్'/ఉన్ని	వార్సిటీ సూటింగ్.
రెయాన్/నూలు	ఆర్టిలిన్ మరియు రవీరా సూటింగులు.
అద్భుతమైన శిల్కులు	జార్జెట్, షిఫాన్ మరియు మృదువైన శిల్కు చీరలు, షర్టింగులు, ధోవతులు మరియు అంగ వస్త్రములు.
ఇంట్లో కావలసిన బట్ట	దుప్పట్లు, టెర్రీ తువ్వాళ్లు, హక్ బాక్ తువ్వాలు గుడ్డ మరియు సర్వియెట్లు.
సాధారణ ఉపయోగానికి బట్ట	చలువచేసిన, కాకీ & రంగు డ్రిల్లులు పెట్యూలర్ షర్టింగు, కేస్‌మెంట్ బట్ట, కేబిల్‌కార్డ్, బెడ్‌ఫర్డ్ కార్డ్, మూవా, లాంగ్ క్లాత్, H9 రగ్గు మరియు కాన్వాస్.
బిన్‌టెక్స్ చేనేత బట్టలు	షర్టింగులు, చీరలు, లుంగీలు, స్పన్ శిల్కు, తువ్వాళ్లు, దుప్పట్లు, పర్నిషింగ్ బట్టలు, బిల్ల గుడ్డలు, చేతిగుడ్డలు కేస్‌మెంట్ బట్ట వగైరా.

ముఖ్య సూచన : జాగ్రత్తతో ఉతుకుతే రంగు దిగక బట్టలు మన్నుతాయి — ఉడక పెట్టవద్దు — రెంటికి అపాయము.

BINNY'S FABRICS
BINNY & CO.(MADRAS)LTD.

మీకు కావలసిన బిన్నీ బట్టలు మరియు బిన్‌టెక్స్ చేనేత బట్టలు మాలిసుమతిపొంది ఈ సైన్ బోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టులవద్ద కొనండి.

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్, ది బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్కు మిల్స్ కంపెనీ లిమిటెడ్, బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి కాం



కారోలిన్ — ఎప్పుడూ అందంగా కన్పించే షర్టింగ్



జాతీయ దుస్తులకు పాశ్చాత్య శైలికూడా ఉత్తమమైనది, హనావా.



అసలు సిల్కు షర్టింగ్ విలాస జీవితపు లక్షణము

మెత్తని, నీరు త్వరగా పీల్చుకొనే, రంగు దిగని బిన్‌టెక్స్ టవల్స్.

బిన్నీ - బట్టలకు పెట్టినదిపేరు

BWT/BY/217B

టెండరు నోటీసు
పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు నాగార్జునసాగర్ కాలువ సర్కిల్, సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారిచే (హిల్ కాలని, విజయపురి సౌత్) వారి ఆఫీసునందు 16—9—63 తేది సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును.

వరుస నెం.	పనిపేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు	కాలపరిమితి
1.	నాగార్జునసాగర్ కుడి కాలువ మై. 35—7—330 వద్ద బాక్సు రకపు అండర్‌టన్నల్ కట్టుట	రూ. 14,800	18 మాసములు
2.	నాగార్జునసాగర్ కుడికాలువ సి. హెచ్. 1160 వద్ద 'సోక్లాను వంతెన కట్టుట.	4,300	18 మాసములు

3. చేసిన పని విలువనుండి 7½%శదుపరి సెక్యూరిటీ డిపాజిట్టుగా బిల్లులనుండి పట్టుకొనబడును.
4. ఒక్కొక్కసెటు టెండరు ఫారముల ఖరీదు సేల్సుటాక్సుతోసహా రు. 35—70 (ముప్పది అయిదు రూపాయల డెబ్బది నయాపైసలు).
5. టెండరు ఫారములకు దరఖాస్తు 6—9—63 తేదీ లోపుగా పంపవలెను.
6. టెండరు ఫారములు 9—9—63 తేది తరువాత ఇవ్వబడును.
7. కాంట్రాక్టు ఫారం లంప్‌సమ్.
8. టెండరు ఫారముల ఖరీదు పే అండ్ అక్కౌంట్స్ ఆఫీసర్, నెం. 3. హైదరాబాదు వారిపేర ఇండియా లేక హైదరాబాదు స్టేట్ బ్యాంకీం బ్రాంచీలలో చెల్లించి సదరు డ్రాఫ్టు టెండరు ఫారముల దరఖాస్తుతో పంపవలెను.

[సం] ఎన్. వి. చలపతిరావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్.

తులసీదాస్ జయంతి సమారోహం
భోపాల్‌లో డాక్టర్ శ్రీ మాలిచే ప్రారంభం

భోపాల్, ఆగస్టు 12—కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీ మాలి నిన్న ఇక్కడ తులసీదాస్ జయంతి సమారోహానికి ప్రారంభోత్సవం చేశారు. ఇది మూడు రోజులు జరుగుతుంది. దేశమంతటి నుంచి పెద్దలు వస్తున్నారు. హిందీ పండితులు పాల్గొంటారు.

మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ మిశ్రీలాల్ గంగ్వాల్ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్, రాష్ట్ర విద్యామంత్రి ప్రసంగించారు.

పిల్లలకోసం సులభగ్రాహ్యమైన శైలిలో రామాయణం, భగవద్గీతలను ప్రచురించవలసిన అవసరం ఉందని శ్రీ శ్రీమాలి సూచించారు. సరికొత్తగా రూపొందుతున్న భారతీయ సమాజంలో పూర్వ మర్యాదలను పాటించవలసిన అవసరం ఉందని కూడా వారన్నారు.

సంగ్రహ ప్రకటన
ఫైనల్ వేలము నోటీసు

ఆదోని సబ్‌జడ్జి కోర్టులో
I.A. No. 26/61 in O.S. 28/61.

హెచ్. సీతారామిరెడ్డి.... అర్జీదారు (1 ప్రతివాది)
VS—
ఎన్. నాగిశెట్టి పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ హెబ్బట్టం నరసింహయ్య...రెస్పాండెంటు (వాది)

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడ మేమనగా యీ దిగువ కనుపరచిన ఆస్తులు ఆదోని సబ్ కోర్టులో 23—9—63 తేదీ ఉదయం 11 గ. నుండి 5 గం. వరకు బహిరంగముగా వేలము వేయబడును. కొనదలచినవారు వేలములో పాల్గొనవచ్చును.

(1) కర్నూలు జిల్లా ఆదోని గ్రామములో మాధవరం రోడ్డు పైనుండు 19/94 మునిసిపల్ నెంబరు గల శ్రీ హెచ్. సీతారామిరెడ్డి అండ్ కంపెనీ ఆయిల్‌మిల్లులోని యావత్తు మెషనరీ సామానులున్నూ వగైరా ఒకేలాటున వేలము వేయబడును. (మెషనరీ వగైరాకు తగిన సీలులో ఉన్నది.)

(2) పై ఆయిల్‌మిల్లుకు సంబంధించిన యావత్తు కట్టడములున్నూ, ప్లాను దాఖలా 1, 2, 6 ప్లాట్లు ఒకేలాటునను, ప్లానుదాఖలా 3, 4, 5 ప్లాట్లు విడివిడిగానున్నూ, ప్లాట్లు 7, 8 రెండు ఒకే లాటునను (వీటికి ద్వారము సమ్మోహిరాస్తాగుండా) వేలము వేయబడును.

(3) పై ఆస్తులు కోర్టువారి 23-4-63 తేదీ ఉత్తరువు మేరకు రిసీవరు గారిచే 30—6—63 తేదీన వేలము వేయబడినవి. 23—9—63 తేది కోర్టువారిచే ఫైనల్ అమ్మకము వేయబడును.

ఆదోని, (స) సయ్యద్ మహమ్మద్,
6—8—1963 తేది. సబ్‌జడ్జి, ఆదోని.

హైదరాబాదులో విద్యుత్ ట్రాన్స్‌మీటర్ల కర్మాగారం
రష్యా సాంకేతిక సహాయంతో స్థాపించనున్నట్లు మంత్రి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 13—**రష్యా సాంకేతిక సహాయంతో రూ. 6 కోట్ల ఖర్చుతో హైదరాబాదువద్ద విద్యుత్ ట్రాన్సిమీటర్ల కర్మాగారం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య తెలియజేశారు.**

హైదరాబాదు వద్ద ఏర్పాటు చేయనున్న ఏషియాటిక్ ఆక్సిజన్ కర్మాగారానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. మంత్రి డాక్టర్ శ్రీ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు. దేశంలో విద్యుత్ ట్రాన్సిమీటర్ల కర్మాగార స్థాపన విషయమై రష్యా నిపుణులు ఇటీవల పలు ప్రాంతాలు పరిశీలించారనీ, ఈ విషయంపై ఢిల్లీనుంచి వచ్చిన వార్తలనుబట్టి చూస్తే హైదరాబాదు ప్రాంతానికి హెచ్చుగా ప్రాధాన్యం ఇచ్చేలాగు కన్పిస్తున్నదని మంత్రి అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పని చేస్తున్న పరిశ్రమలు చక్కగా అభివృద్ధి చెందటం నూతన పరిశ్రమల స్థాపనకు దోహదం చేయగలవనీ, పారిశ్రామిక వేత్తలందరికీ ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు చేకూర్చగలదనీ, ప్రస్తుత అత్యవసర పరిస్థితుల దృష్ట్యా పరిశ్రమలన్నీ అధికోత్పత్తిని సాధించాలని వారన్నారు. పారిశ్రామిక వేత్తలందరు హెచ్చుగా కష్టించి అధికోత్పత్తిని సాధిస్తూ, అదనపు రాబడిని కార్మికులమధ్య పంపిణీ అయ్యేలాగు చేయాలని ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి అన్నారు.

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి పట ముఖ్యమంత్రి హెచ్చు శ్రద్ధ చూపుతున్నందున పారిశ్రామిక రంగంలో హెచ్చుగా అభివృద్ధి సాధించగలుగుతున్నామని, రాష్ట్రేతరులు మన రాష్ట్రంలో పరిశ్రమల స్థాపించరాదని, కొందరు అపోహలు లేవదీశారని, ఇటువంటి అపోహలకు తావియ్యరాదని పరిశ్రమల మంత్రి తెలియజేశారు.

హైదరాబాదు పట్టణం నలువైపుల నూతన పరిశ్రమలు స్థాపించబడేలాగు రాష్ట్ర ప్రభుత్వం హెచ్చుగా కృషి చేస్తున్నదని, హైదరాబాదు పట్టణంలో ఆక్సిజన్ కర్మాగార స్థాపనకు పూనుకొన్న శ్రీ జలాల్ ప్రభృతులు అభినందనీయులని వారన్నారు.

ఈ కర్మాగార స్థాపనకు రూ. 40 లక్షలు ఖర్చు కాగలదని 3, 4, మాసాలలో పనిపూర్తి కాగలదనీ ఆక్సిజన్ కర్మాగార అధ్యక్షుడు శ్రీ బి. యల్. జవాన్ తెలియజేశారు.

ఈజిప్టులో లఘు పరిశ్రమల జాతీయం
500 సంస్థలు ప్రభుత్వ సంఘాల స్వాధీనం

కైరో, ఆగస్టు 13—ఈజిప్టులో మొత్తం 500 లఘు పరిశ్రమలను జాతీయం చేస్తున్నట్లు ప్రకటించడం, నిన్న ఈజిప్టు ... జరిగింది కైరో వార్తాపత్రిక "అల్ అహ్రాం" ప్రకటించింది.

రబ్బరు, చర్మం, వస్త్రాలు, రంగులు నిర్మాణ సామగ్రి మొదలైన వాటికి చెందిన ఈ లఘు పరిశ్రమలు యింతవరకూ కొన్ని విదేశీయుల యాజమాన్యం క్రిందనూ, కొన్ని ఈజిప్టు జాతీయుల యాజమాన్యం క్రింద ఉండినాయని ఆ వార్తాపత్రిక తెలియజేసింది.

ఈ లఘు పరిశ్రమలను జాతీయం చేసే విషయమై గత బుధవారంనాడు అలెగ్జాండ్రియాలో జరిగిన మంత్రివర్గ ఆలోచనా సమావేశంలో నిర్ణయించడం జరిగిందని కూడా "అల్ అహ్రాం" వెల్లడించింది.

వ్యక్తి ఆదాయాలను అదుపులో పెట్టే శాసనాలు

అలెగ్జాండ్రియాలో జరిగిన మంత్రివర్గ ఆలోచనా సమావేశంలో కొన్ని "నూతన సోషలిస్టు శాసనాలు" కూడా ఆమోదించడం జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి పత్రికలవారికి చెప్పారు.

వ్యక్తిగత ఆదాయాలను, వ్యక్తిస్వామ్యంలో వుండే ఆస్తుల పరిమితులను పెంచుతూ, వ్యక్తిస్వామ్యంలో వ్యాపార వ్యవహారాలపైన ఆంక్షలు విధిస్తూ, వాటి కొన్ని నిర్ణీతమైన ఉద్యోగాలకే పరిమితం చేసే ఈ నూతన శాసనాలను ఏ క్షణంలోనైనా అమలు జరపవచ్చునని కూడా వారు చెప్పారు.

భారత పాకిస్థాన్ వాణిజ్య చర్చలు

ఢిల్లీ, ఆగస్టు 12—భారత పాకిస్థాన్‌ల మధ్య వాణిజ్య సంబంధాలపై సంప్రదింపులు ఆగస్టు 22న కరాచీలో ప్రారంభమవుతాయి.

అంతర్జాతీయ వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. వోరా నాయకత్వాన భారత ప్రతినిధి బృందం ఒకటి ఆగస్టు 21న బయలుదేరి కరాచీ వెళ్తున్నది.

1960 మార్చిలో ఉభయదేశాల మధ్య చేసుకొన్న వాణిజ్య ఒడంబడిక ఇప్పటికి రెండు సార్లు పొడిగించగా ఆగస్టు 20 తో పూర్తి కానున్నది. పూర్వపు ఒడంబడిక ఎట్లా సాగినదీ, తిరిగి ఒడంబడిక చేసుకోగల అవకాశాలెట్లున్నదీ, ఈ చర్చలలో పరిశీలిస్తారు.

సి. పి. డబ్ల్యు. డి. నాగపూర్

హైదరాబాద్‌లో ఇండియన్ సెంట్రల్ ఆయిల్ సీడ్సు కమిటీయొక్క క్లాసు IV సిబ్బందికి 16 నం.ల టైప్ I క్వార్టర్ల నిర్మాణమునకు నాగపూర్, సి. పి. డబ్ల్యు. డి., నాగపూర్ సెంట్రల్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారు ఇండియా ప్రెసిడెంటు తరపునఅయిటం రేటు టెండర్లను అప్రూవు కాబడిన, అర్హులైన సి. పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లనుంచి, స్టేట్ పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. ఎస్., రైల్వేల అప్రూవుడ్ జాబితాలోనున్న కంట్రాక్టర్లనుంచి 21—8—1963 సా. 3 గం.ల వరకు తిరిగి కోరుచున్నారు. ఎస్టిమేటుఖరీదు రు.56,766/- ధరావతు సొమ్ము రు. 919/—.

టెండర్లు ఆదేరోజు సా. 3—15 గం.లకు తెరువబడును. ధరావతు సొమ్ము గవర్నమెంటు ట్రెజరీలోగాని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని చెల్లించి ఆ చలానును టెండరుతో పంపవలెను. షరతులు, టెండరు ఫారములు వారి ఆఫీసునుంచిగాని, హైదరాబాద్, సుల్తాన్‌బజార్, సి. పి. డబ్ల్యు. డి., హైదరాబాద్ సెంట్రల్ సబ్ డివిజన్ అసిస్టెంటు ఇంజనీరు ఆఫీసునుంచి గాని ఆఫీసు రోజులలో మ. 3 గం.లవరకు రు. 5/—లు (వాపసు చేయబడదు) చెల్లించి 19—8—1963 వరకు పొందవచ్చును.

పైన తెల్పిన ప్రకారం ధరావతు సొమ్ము డిపాజిటు లేకుండ వచ్చు టెండర్లు వెంటనే నిరాకరించబడును.

DA-XI(787)/63.

సి. పి. డబ్ల్యు. డి. నాగపూర్

నాగపూర్, సి. పి. డబ్ల్యు డి. నాగపూర్ సెంట్రల్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు దిగువతెల్పిన వాటికి టెండర్లు తీసుకొను తేదివి 26—8—63 వరకు పొడిగించినారు:—

1. హైదరాబాద్‌లో ఇండియన్ సెంట్రల్ ఆయిల్ సీడ్సు కమిటి సిబ్బందికి 28 నం. ల టైప్ II (ఎ) క్వార్టర్ల నిర్మాణము. ఎస్టిమేటు ఖరీదు: రు. 1,61,192/—. ధరావతు సొమ్ము 4,030/—.

2. హైదరాబాద్ (ఆం. ప్ర.)లో 50 కె. డబ్ల్యు. ఎం. డబ్ల్యు. ట్రాన్స్‌మిటింగ్ స్టేషను బిల్డింగ్ నిర్మాణము. ఎస్టిమేటు ఖరీదు రు. 1,01,503/—. ధరావతు సొమ్ము: రు. 2,538/—.

3. వరంగలులో (సి. టి. టి. గ్రూపు) సెంట్రల్ వేర్ హౌస్ (3500 టన్నుల కెపాసిటీ) నిర్మాణము. ఎస్టిమేటు ఖరీదు: రు. 2,23,299/ ధరావతు సొమ్ము రు. 5582/—.

టెండరు డాక్యుమెంట్లు, నాగపూర్, సి. పి. డబ్ల్యు. నాగపూర్ సెంట్రల్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి వద్దనుంచిగాని, హైదరాబాద్, సుల్తాన్‌బజార్, సి. పి. డబ్ల్యు. డి, హైదరాబాద్ సెంట్రల్ సబ్—డివిజన్ అసిస్టెంట్ ఇంజనీరుగారి వద్దనుంచిగాని 1, 2 అయిటములకు రు. 10/—ల చొప్పున, 3 వ అయిటమునకు రు. 15 —లు చెల్లించి 24—8—63 వరకు పొందవచ్చును. ఇతర షరతులలో మార్పులేదు.

DA-XI(782)/63.





జాండు
కాంఫో-కోడి-పసాకా
దగ్గు మందు







THY-53 TEL.

ఖని సువాసన మనోహరమైనది కుటుంబము వాంఛించే సబ్బు -హమామ్- టాటా ఉత్పత్తి

సింహళంలో ఫెడరల్ పార్టీ ఉద్యమం

కొలంబో, ఆగస్టు 12—సింహళంలో 'సింహళభాష' ఒకదానినే గుర్తిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును అక్టోబరు 1 లోగా ఉపసంహరించుకొని తమిళ్ మాట్లాడే వారి హక్కులను కాపాడకపోతే శాసనోల్లంఘనోద్యమం ప్రారంభిస్తామని సింహళ ఫెడరల్ పార్టీ ప్రకటించినది.

నేడే చూడండి!
అందాల ఆంధ్రతార జమున నటించిన సంగీత, హాస్య రస డిటెక్టివ్ చిత్రం...
ఏ. జి. ఫిలింస్
ఏక్ రాజ్
జమున..కిషోర్ కుమార్ ప్రాణ్..లలితా పావర్
సంగీతం: చిత్రగుప్త
దర్శకత్వం: శక్తిసామంత్
ప్రీమియర్
*

TARAKA

మ్యాటినీతో ప్రారంభం
రోజుకు 3 ఆటలు.
ఆది, పండుగలు-4 ఆటలు.
విజయవాడ-అలంకార్
నెల్లూరు-న్యూటాకీస్ పిక్చర్ ప్యాలెస్

పార్లమెంటు సమావేశం 'సంకటం' కావచ్చు

ప్రతిపక్షాలను నిగ్రహంతో హుందాగా ఎదుర్కోవాలని శ్రీ నెహ్రూ హెచ్చరిక

ఢిల్లీ, ఆగస్టు 13—

పార్లమెంటు వర్షఋతు సమావేశం అధికారపక్షానికి 'సంకటం'గా ఏర్పడవచ్చుననీ, ప్రతిపక్షాల విమర్శలకు, దుయ్యబట్టుటలకు కాంగ్రెసు సభ్యులు ఆవేశపడకూడదనీ ప్రధాని నెహ్రూ నిన్న హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

వర్షఋతువు సమావేశ సందర్భంగా జరిగిన పార్లమెంటు కాంగ్రెసు పక్షం సమావేశంలో శ్రీ నెహ్రూపై హెచ్చరిక చేశారు. కాంగ్రెసు అధిక సంఖ్యాక పక్షం కనుక హుందాతనంతో ప్రవర్తించి, ప్రతి పక్షాల విమర్శలను ప్రశాంత ధోరణిలో ఎదుర్కోవాలని వారు చెప్పారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా ప్రసంగించారు: "ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఏ సిద్ధాంతంపైనా ఏకీభవించలేని ఈ భిన్న ప్రతిపక్షాలు కాంగ్రెసుకు వ్యతిరేకంగా చేతులు కలపడం విడ్డూరం.

కాంగ్రెసుపై దాడికి అందరూ ఒకటే

"ప్రతి పక్షాలకు విభిన్న కార్యక్రమాలు విభిన్న సిద్ధాంతాలు ఉన్నట్లుగా పైకి కనిపించినా కాంగ్రెసును వ్యతిరేకించడంలో మాత్రం అవి అన్నీ ఒకటే. సామ్యవాదంలో విశ్వాసం వున్నట్లు చెప్పుకొంటున్న పార్టీలు, మత ప్రాతిపదికగల పార్టీలుకూడా సమయం దొరికినప్పుడల్లా, కాంగ్రెసుపై దాడి చేయడానికి ఏకమవుతున్నాయి.

నిగ్రహంమీదనే బలం ఆధారపడి వుంటుంది

"కాంగ్రెసు సభ్యులు కోపోద్రిక్తులు కాకుండా నిగ్రహంతో, హుందాతనంతో ఈ పరిస్థితిని ఎదుర్కోవాలి. పార్లమెంటును మనం ఒక అసభ్యభాషా నిలయంగా చేయకూడదు. కోపం తెచ్చుకోవడంవల్ల, ఆవేశంతో అరవడంవల్ల ప్రయోజనం లేదు. మన ప్రవర్తన మీదనే మన గౌరవం, మనబలం ఆధారపడి ఉంటాయి.

"పార్లమెంటు సమావేశంలోని మొదటి కొద్ది రోజులలోనే భారత—పాకిస్తాన్ చర్చ, పైన చైనా సైనిక సమీకరణపైన వాయిస్ ఆఫ్ అమెరికా" ఒప్పందంపైన, సంయుక్త విమాన విన్యాసాలపైన, శ్రీ మాలవీయ రాజీనామాపైన ప్రకటనలు చేస్తాను.

చైనా—పాకిస్తాన్ సంయుక్త దండయాత్ర

"ఇక చైనా—పాకిస్తాన్లు రెండూ కలిసి దాడి చేసే విషయం— సరిహద్దులో సైన్యాలను సమీకరించడంలో చైనావారి ఉద్దేశం ఏమిటో నేను ఖచ్చితంగా చెప్పలేను. కాని దేశంలో ఇవాళ, రేపట్లో జరిగే ప్రమాదాలనేగాక, సుదూర భవిష్యత్తులో ప్రమాదాలను కూడా ఎదుర్కొనేందుకు సన్నిద్ధమై ఉండాలి. పాకిస్తాన్తో స్నేహసంబంధాలు నెరపాలని మనం ఎంత ప్రయత్నిస్తున్నాగానీ, పాకిస్తాన్ మనపట్ల శత్రుత్వం వహిస్తున్నది. భారతదేశం పాకిస్తాన్తో శాంతిగా ఉండాలని కోరుతున్నంత మాత్రాన పాకిస్తాన్ కోరే గొంతెమ్మ కోరికలను అంగీకరించబోదు.

"సరిహద్దులో మనకు చైనా బెడద వున్నట్లు తెలుసుకొని పాకిస్తాన్ ఈ పరిస్థితిని తన స్వార్థానికి ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నది. మనను బెదరించడానికి చూస్తున్నది. కాని మనం భయపడి లొంగిపోయేదిలేదు. మన దేశాన్ని చిక్కుల్లో పెట్టడంలో చైనా పాకిస్తాన్లు ఏకం కావచ్చు. కనుక దేశం ఈ రెండింటినీ ఒకేసారి ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలి.

వర్షఋతు సమావేశం

రేపు ప్రారంభం కాబోయే పార్లమెంటు సమావేశం చాలా ముఖ్యమైనది. చాలా ఆసక్తిదాయకంగాకూడా ఉంటుంది. అయితే ఈ సమావేశం 'సంకటం'గా ఏర్పడవచ్చును. ఎందుకంటే ప్రతి పక్షాలు అలా చేయాలని కుంటున్నాయి. ఒక్క కాంగ్రెసుకేకాదు దేశానికికూడా ఇది పరీక్షాసమయం. కాంగ్రెసువారు ఈ పరిస్థితిని ధైర్యంతో, హుందాతనంతో ఎదుర్కోగలరని ఆశిస్తున్నాను.

ప్రతిపక్షాల వ్యక్తిదూషణ

"ప్రతి పక్షాలు ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేయడానికి బదులు ఆధార రహితమైన అవినీతిఆరోపణలు చేయడం, వ్యక్తిగతమైన విమర్శలు చేయడం ప్రారంభించాయి. ప్రతి పక్షాలు ఏవైనా నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తే కాంగ్రెసు సంతోషంతో స్వీకరిస్తుంది. కాని ప్రభుత్వ విధానాలకు, సిద్ధాంతాలకు విరుద్ధమైన ప్రతిపాదనలు చేస్తే కాంగ్రెసు ఆమోదించదు.

రాజకీయరంగంలో ఫాసిస్టు ధోరణులు

"ఇటీవల కాలంలో భారతరాజకీయ రంగంలో ఫాసిస్టు ధోరణులు కనిపించుచున్నాయి. వాటిని ఇంకా పెరగనిస్తే దేశానికి తీవ్రమైన హాని జరుగుతుంది.

"సోమాలీ ప్రధాని డాక్టర్ షెర్మార్కే భారతదేశాన్ని సందర్శించడానికి రావడం ముదావహం. వారు ఇటీవల చైనాను సందర్శించినప్పుడు అక్కడి అధికారులు వ్యక్తం చేసిన భారత వ్యతిరేక భావాలతో ఏకీభవించడానికి నిరాకరించారు. భారతదేశం తమ మిత్రదేశమనీ, భారత—చైనా వివాదంలో తాము జోక్యం చేసుకోదలచుకోలేదనీ వారు చైనావారికి స్పష్టీకరించారు.

కాంగ్రెసుచరిత్రలో నూతనాధ్యాయం

కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికి గత వారాంతంలో అఖిల భారత కాంగ్రెసు సమావేశంలో ఆమోదించిన తీర్మానం భారత చరిత్రలో అపూర్వమైనది. అసాధారణమైనది. ఈ తీర్మానంతో కాంగ్రెసు చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమయింది. 'కామరాజ్ ప్రతిపాదన' కాంగ్రెసును గాడిలో నుంచి పైకి తీసుకురావడానికి ఉపయోగపడగలదు. సంస్థను పటిష్ఠం చేయడానికి అనుభవజ్ఞులైన కాంగ్రెసు పెద్దలు పదవులకు రాజీనామా చేయాలన్న ప్రతిపాదన చేసినందుకు శ్రీ కామరాజ్ అత్యంత ప్రశంసనీయులు. ఈ ప్రతిపాదనను కాంగ్రెసు కార్యవర్గం వెంటనే ఆమోదించింది. మద్రాసురాష్ట్ర కాంగ్రెసులో వర్గవిభేదాలు లేవు. ద్రావిడ మున్నేట్రకజగం సవాలును శ్రీ కామరాజ్ ఎంతో వివేకంతో ఎదుర్కొన్నారు. అటువంటి సమర్థులే సంస్థ పటిష్ఠతకోసం పదవులకు స్వస్తి చెప్పారు.

"కామరాజ్ ప్రతిపాదనను అమల్లో పెట్టే గురుతరభారం నామీదపడింది. అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు కాంగ్రెసు పక్ష సభ్యులు కూడా ఈ భారంలో భాగం పంచుకుంటే తప్ప నేను ఆట్టే చేయగలిగేది ఏమీ ఉండదు."

శ్రీ నెహ్రూ గంటసేపటికిపైగా మాట్లాడారు. మొదట హిందీలోనూ, తర్వాత ఇంగ్లీషులోనూ మాట్లాడారు.

అంతకు ముందు పార్లమెంటు పార్టీ శ్రీ పన్నాలాల్ సహోగీ, శ్రీ రంగారావు, మేజర్ కె. ఖాన్ల మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానం చేసింది.

భారతదేశంలో మంగోలియా రాయబారి

ఢిల్లీ, ఆగస్టు 12—భారతదేశంలో మంగోలియా రిపబ్లిక్ రాయబారిగా శ్రీ సోమదిన్ ఒస్సండాంబాను నియమించినట్లు నేడు ప్రకటించారు.

శ్రీ ఒస్సండాంబా వయస్సు 48. 1956 లో మంగోలియా రాయబార ఉద్యోగాలలో చేరారు. 1960 నుండి మంగోలియా శాంతి సౌహార్ద సంస్థల నిర్వాహక సంఘాధ్యక్షులుగా ఉన్నారు.

ఎందువల్ల బర్కిలీ* సిగరెట్లు బహు మంచివి?
వరుస క్రమంలో నాలుగవది



సిగరెట్లకు ముందు టిస్యూ కాగితం, తర్వాత తగరపు రేకువంటి మెటల్ ఫాయిల్ చుట్టి, అటుపిమ్మట అట్టపెట్టెలలో పెట్టినందున తాజాదనం, కమ్మదనం. సువాసన అలాగే వుండగలవు. ఇంత జాగ్రత్తగా బర్కిలీ సిగరెట్లను పెట్టెలలో పెట్టి మీకు చేరేటట్టు చేయడం జరుగుతున్నందున అవి కమ్మని రుచి కలిగివుండి. ధారాళంగా పొగనిచ్చి, సర్వదా ఉత్సాహం కలిగించగలవు.

కమ్మని రుచి
ధారాళమైన
పొగ



* ప్రతి బర్కిలీ సిగరెట్టుపెట్టెమీదవున్న నక్షత్రం మార్కు, ఇవి ప్రఖ్యాతమైన డబ్ల్యు. డి. & హెచ్. ఒ. విల్స్ వారి నాణ్యత కలిగివున్నవనడానికి గ్యారంటీ.

BKC-18 TE

పూర్తిగా-త్వరగా
మీ మెషినులను శుభ్రపరచుకొనండి
వుల్ఫ్ పోర్టబుల్ బ్లోయరు-టైపు ఎన్ డబ్లుయు బి లో వినియోగించండి

వుల్ఫ్ పోర్టబుల్ ఎలక్ట్రిక్ బ్లోయరు నిమిషమునకు 60 ఘనపుటడుగుల గాలిని గంటకు 220 మైళ్ళ నాజిల్ వేగముతో వదలిపెట్టి...మీ మెషినులను పూర్తిగా, త్వరగా శుభ్రపరచి ... మీ సామగ్రిని సంవత్సరముల తరబడివుంచును.

మరియు వ్యాక్యూము పద్ధతిని శుభ్రపరచును

వుల్ఫ్ ఎలెక్ట్రిక్ బ్లోయరు పక్షను సాధన మమర్చినప్పుడు ప్రత్యేకముగా ఎక్కువ సమర్థతతో శుభ్రపరచు పరికరమగును. పెద్ద పనులకు వాడుటకై ఎక్కువశక్తిగలిగి ఉత్పత్తి కాలమును తగ్గించి ఖర్చు తగ్గించి మెషీను ఆగిపోవుటను నివారించును.

పరిశ్రమల మొదటి ఎన్నిక

వుల్ఫ్
ఎలెక్ట్రిక్ బ్లోయరు



ఇండియాలో తయారు చేయువారు: వాలి వుల్ఫ్ లిమిటెడ్
ప్రత్యేక డిస్ట్రిబ్యూటర్లు: రాలీజ్ ఇండియా లిమిటెడ్
బొంబాయి: పోస్టు బాక్సు 166 • కలకత్తా: పోస్టు బాక్సు 198 • మద్రాసు: పోస్టు బాక్సు 153 జి.పి.ఒ. • న్యూ ఢిల్లీ: పోస్టు బాక్సు 714

RWY-33.TEL

పనుచిగుళ్ల బాధలు మరియు దంతక్షయం సందర్భాలలో ఫోర్హన్స్ టూత్పేస్టు యొక్క ఆశ్చర్యకరమైన ఫలితాలు



అయాచితమైన యోగ్యతా పత్రముల వల్ల ఋజువైనవి*

* "ఈ యోగ్యతా పత్రములను జాప్రేమేనర్స్ అండ్ కం., లిమిటెడ్ వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

నాకు వ్యక్తత కలిగినప్పటినుంచీ ఫోర్హన్స్ వాడు చున్నాను. క్షమించాలి, నిజంగా, నిత్యం దానిని వాడుచున్న నా తలిదండ్రులనుంచి పితార్జితంగా. దాని మంచి దివ్యమైన సుగుణాన్ని తెలుసుకున్నాను. మెరయుచుండే నా పళ్లను కనపరచుట నాకెంతో వరదా ఈ ఫలితం ముఖ్యంగా ఫోర్హన్స్ను విడువ కుండా నిరంతరం వాడుచుండుట వల్ల కలిగినదే అని నొక్కి వక్కాణించ గలను.
జె.ఎమ్. కలకత్తా

మీ ఫోర్హన్స్ టూత్పేస్టును వాడుట వల్ల ఘోరమైన పనుచిగుళ్లబాధా విముక్తుడ నైతినని మీకు తెలుపుట నా విధ్యుక్త ధర్మం అని భావించుచున్నాను. ఇప్పుడు నేను మీ ఫోర్హన్స్ను నిత్యంవాడుచున్నాను. ఇంతకుముందు నేను ఎంతో బాధ పడినటువంటి పనుచిగుళ్ల నొప్పులు, ఉబ్బిన పనుపుచిగుళ్లు, అసహ్యకరమైన నోరు, ఈ అవస్థలు ఇప్పుడే మాత్రమూ లేవు అని ఎంతో సంతసముతో తెలుపుచున్నాను. భగవతానుగ్రహంవల్ల ఫోర్హన్స్ సర్వదా వర్ధిల్లుగాక అని నా కోరిక.
హెచ్.ఆర్.ఎస్ బొంబాయి

అనేక టూత్ పేస్టులనువాడి చూచిన తరువాత నా 50 వ. ఏట, ఫోర్హన్స్ అత్యుత్తమమైనదని గ్రహించి గత 20 ఏళ్ల నుంచీ దానిని వాడుచున్నాను. ఫలితం. అత్యద్భుతం. నా 72 వ. ఏట చక్కని వరుసతో నా పళ్లు గట్టిగాను ఆరోగ్య వంతంగాను వుండుటకు కారణం ఫోర్హన్స్ మహిమయే.
జి.ఎన్. మద్రాస్

ఫోర్హన్స్
ఒక దంత వైద్యునిచేత తయారు చేయబడిన టూత్ పేస్టు



సంపూర్ణ సమ్మేళనం కోసం
ఫోర్హన్స్
ద్విగుణచర్యగల
టూత్ బ్రష్

T. 33 TEL

అధిక భారాలను అవలీలగా అంది చేరవేయటానికై అవధి కిమించినశక్తి



పటిష్టమైన టి.ఎమ్-బీ 110 హెచ్.పి. డీసెల్ యింజన్ ఘనమైన్మోన్నతాలనుసైతం అధిగమించి అవలీలగా బరువులను చేరవేయటానికి అవసరమైన శక్తినుత్పాదిస్తుంది. బలాఢ్యమై, శక్తియుతమైనటి.ఎమ్-బీ కష్టతరమైన పనిని నమ్మకంగా చేయటానికి నిర్మింపబడింది. ఎట్టి వాతావరణం లోనైనా దుర్గమ ప్రదేశాల వెంబడి టి.ఎమ్-బీలు సరకులను రవాణా చేయటానికి వీలుగా, ప్రతి భాగం నాణ్యంగా తీర్చిదిద్దబడింది. ఇంజన్ అవసరానికి మించి వేడెక్కిపోకుండా ఉంచటానికి అపూర్వమైన "హీట్ ఎక్స్ఛేంజర్" అమర్చబడింది; అనావశ్యమైన భారాన్ని తొలగించి బలిష్టమైనా, లఘుతంగా ఉండేట్లు "చెసిస్" నిర్మితమైంది. డీసెల్ ఆయిల్ ఖర్చు తగ్గించి, దృఢమైన టి.ఎమ్-బీ యజమానులకు లాభాలను అందిస్తూ చేసే సేవ పరిపూర్ణం. అంతేకాదు; దేశ వ్యాప్తమైన 132 టి.ఎమ్-బీసర్వీస్ సెంటర్లు వారి యీ పెట్టుబడిని కంటిని రెప్పలా చూస్తూ ఉంటాయి...

టాటా ఇంజనీరింగ్ లోకోమోటివ్ కంపెనీ లిమిటెడ్
హెడ్డు ఆఫీసు: 148, మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి 1

టాటా
మెర్సిడిస్-బెంజ్

TJ105 TEL

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య   ౮౦౨౦౪౨

★ ★   Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 223   విజయవాడ 14-8-1963 బుధవారం   6 పేజీలు 8 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజంట్ల గుండా ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.పై.	రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
సంవత్సరానికి	31—00	34—00

Andhra Pradesh Newspaper Stall, Abid Road, Hyderabad-A.P.

అందమే ఆనందం

న్యూయార్క్, ఆగస్టు 13:— స్త్రీలకు అందమే ఆనందం. దాన్ని పరిపోషించుకొనడానికి దోహదం చేసే చిట్కాలను గురించి చర్చించే నిమిత్తం ఇటీవల ఇక్కడ బ్రహ్మాండమైన సభ ఒకటి జరిగింది. దేశ దేశాలకు చెందిన అనేక వందలమంది సుందరీమణులు ఈ మహాసభకు హాజరైనారు. విచిత్రమైన విషయం ఏమిటంటే, సౌందర్య పోషణకు ప్రకృతి అందించే సహజద్రవ్యాలను వాడడమే ఉత్తమమని, ఔషధాలు, స్నో, పౌడర్, తదితర కృత్రిమ రసాయనిక ద్రవ్యాల వలన ఆరోగ్యం చెడిపోవడం అలావుంచి అసలు వున్న అందానికే ముప్పు సంభవించవచ్చునని వారంతా అంగీకరించారు.

కాశ్మీర్ వివాదంపై ఇండియా ప్రతిపాదనల ఉపసంహరణ

పాకిస్తాన్ శత్రు వైఖరి ఫలితంగా ఈ చర్య తీసుకున్నట్లు లోకసభలో శ్రీ నెహ్రూ ప్రకటన

చైనాతో చేతులు కలిపి భారతదేశానికి అన్ని విధాల హానికలిగించడమే నేటి పాకిస్తాన్ లక్ష్యమని ప్రధాని ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 13 —

కాశ్మీర్‌పై ఇటీవల జరిగిన సంభాషణలలో పాకిస్తాన్‌కు ఔదార్యంగా చేస్తూ వచ్చిన ప్రతిపాదనలు ఇకలేనట్లేనని, ఈ ప్రతిపాదనలు ఉపసంహరింపబడినట్లు భావించాలని ప్రధాని నెహ్రూ లోకసభలో ప్రకటించారు.

భారతదేశంపట్ల పాకిస్తాన్ అకారణంగా శత్రుత్వం వహిస్తున్నంతకాలం ఆదేశంతో పరిష్కారావకాశాలు అంతగా లేవని ప్రధాని నెహ్రూ తన ప్రకటనలో స్పష్టంచేశారు.

కాశ్మీర్ సమస్యపైన, దానికి సంబంధించిన ఇతరసమస్యలపైన 1962 డిసెంబరులుగా యతూ, 1963 మేవరకూ భారత—పాకిస్తాన్ మంత్రులమధ్య జరిగిన సంభాషణ వివరాలను ప్రధాని తమప్రకటనలో తెలియజేశారు.

పాకిస్తాన్‌తో న్యాయంగాను, సమానమైన ప్రతిపత్తితోను సమస్యను పరిష్కరించుకోడానికి ఇండియా ఎంతగానో అభిలషించిందని, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్, బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాలమంత్రి శ్రీ డంకన్ శాండిస్ మేనెలమొదట్లో ఇండియాను సందర్శించినప్పుడు, ఉభయులకు సమ్మతమైన ఒకమధ్యవర్తిద్వారా సమస్యను పరిష్కరించుకోడానికి కూడా సంసిద్ధంగా ఉన్నామని ఇండియా వారిద్దరికీ సూచించినదని, అంతకుముందు ఇట్టిప్రతిపాదనకు ఇండియా, నిరాకరించిందని ప్రధాని నెహ్రూ తమప్రకటనలో వివరించారు.

"అయినప్పటికీ కూడా పాకిస్తాన్ ఇంకా అసాధ్యమైన గొంతెమ్మకోరికలు కోరుతూ వచ్చింది జూన్ మొదటివారంలో పాకిస్తాన్ ప్రెసిడెంట్ సంగ్లోధావద్ద మాట్లాడుతూ, ఇట్టివిధానాలు అవలంబించడంవల్ల ప్రయోజనం ఉండదని అంగీకరించారు కాని ఇతర పాకిస్తాన్ ప్రతినిధులుమాత్రం అసాధ్యమైన షరతులను సూచించడం ఎప్పుడూ లేదు. సంభాషణలు జరుగుతున్న కాలంలో ఇండియాకు ఆయుధ సరఫరా నిలిపివేయాలనివారు 'కాలవ్యవధి'ని కోరుతూ వచ్చారు" అని వ్రాకున్నారు శ్రీ నెహ్రూ.

భారత, పాకిస్తాన్‌లమధ్య సమస్పర్ధక్షణ ఏర్పాట్లు చేసుకోవాలని కొంతకాలంక్రితం పాకిస్తాన్ చేసిన ప్రతిపాదన కేవలం ప్రచారపు ఎత్తుగడయేనన్న విషయం పాకిస్తాన్ నాయకుల ప్రకటనలనుబట్టి పూర్తిగా విస్పష్టమైందని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

"కాశ్మీర్‌సమస్య సామరస్యంతో పరిష్కరించుకో బడినప్పటికీ చైనాకు వ్యతిరేకంగా ఇండియా రక్షణకై పాకిస్తాన్ సహాయంచేయడంగాని లేదా పెకింగ్‌తోగల తనస్నేహసంబంధాలను మార్చుకోడంగాని పాకిస్తాన్ జరుపబోదని పాకిస్తాన్ నాయకులు బాహాటంగా ప్రకటించారు" అని ఉద్ఘాటించారు శ్రీ నెహ్రూ.

ఇండియాకు హానికలిగించడం, ఇండియాకు అన్ని విధాలా నష్టం కలిగించడం—ఇదొక్కటే నేడు పాకిస్తాన్ లక్ష్యమని ప్రధాని ప్రకటించారు.

"మనం తగినంత బలంతో చైనాను ఎదుర్కోడానికి సన్నద్ధులం కావడం చూస్తుంటే పాకిస్తాన్‌కు కన్నెర్రగా ఉంది. మనం ఇలా బలం సంపాదించుకోవడం వారికిష్టం లేదు. చైనీస్‌ను ఎదుర్కోవడంలో మనం దుర్బలంగా, నిస్సహాయముగా ఉంటే చూడాలని పాకిస్తాన్ అభిలాష. ఇండియాకు జరుగుతున్న ఆయుధ సహాయానికి కాశ్మీర్‌కు ఏమీ సంబంధంలేదని చెపితే వారి కదిరుచించడం లేదు" అని ప్రధాని విస్పష్టం చేశారు.

పాకిస్తాన్‌తో తనకు గల సమస్యలన్నిటిని సహేతుకంగా, వాస్తవదృక్పథంతో పరిష్కరించుకోడానికే ఇండియా ఇంతకుముందు ప్రయత్నిస్తూ వచ్చింది. ఇప్పుడూ ఎప్పుడూ కూడా అలాగే ప్రయత్నిస్తుంది. అయితే కాశ్మీర్ లోయను విభజించడానికి లేదా కాశ్మీర్‌ను సమష్టి యాజమాన్యంక్రిందగాని లేదా అంతర్జాతీయకరణకుగాని— అలాంటి ప్రతిపాదనలకు ఎంతమాత్రం సమ్మతించబోమని ఇండియా స్పష్టం చేసింది. పరిష్కారం అంటూ కుదిరితే అది శాంతియుతంగానే, ఇంతవరకు సాధించిన అభ్యున్నతికి, సుస్థిరతకు భంగంకలుగకుండానే కుదరాలి. భారత, పాకిస్తాన్ ప్రజలమధ్య మైత్రి పటిష్ఠం కావాలి. ఇవేవీ లేకుండా పరిష్కారం అనే దానికి అర్థం లేదు"—అని ప్రధాని నెహ్రూ వివరించారు.

స్నేహసంబంధాల నిమిత్తం ఇండియా చేస్తున్న ప్రయత్నాలను అవకాశంగా తీసికొని పాకిస్తాన్ గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నదని, ఇకముందు పాకిస్తాన్‌కు ఈ అవకాశం యివ్వరాదని భారత ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రధాని స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య చర్చలు విఫలం కావడం విచారాన్ని కలుగజేస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితిని గురించి, పాకిస్తాన్‌తో వివాదాల పరిష్కారానికై మరొక అవకాశంకొరకు ఎదురుచూడవలసి వుందని అన్నారు.

చర్చలలో పాకిస్తాన్‌కు ఔదార్యంగా చేస్తూ వచ్చిన ప్రతిపాదనలను ఉపసంహరించుకొన్నట్లు ప్రకటించినప్పటికీ, ఆ ప్రతిపాదన లేమిటో శ్రీ నెహ్రూ వెల్లడిచేయలేదు. ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమణలోవున్న 33 వేల చదరపు

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'అమ్మా ... అమ్మా, ఆ అబ్బికీనా జేబులోవున్న నయాపైసాలన్నీ ఇచ్చేస్తే...!పాట ఆపేస్తాడా?'

పార్టీసేవకై పదవీపరిత్యాగానికి రాష్ట్రాలలో మంత్రుల ముందంజ

కలకత్తా, ఆగస్టు 13 —

పార్టీ సేవనిమిత్తం ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పదవులను వదలుకోవాలని ఎ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానాన్ని అమలు జరపడానికి వివిధ రాష్ట్రాలలో చాలమంది మంత్రులు ముందుకు వస్తున్నారు. బెంగాల్, కేరళమంత్రు లందరు తమ పదవులను వదలుకోడానికి సంసిద్ధతను తెలియజేశారు.

నేటి మధ్యాహ్నంజరిగిన బెంగాల్‌మంత్రివర్గం సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌కు మంత్రులందరు తాము రాజీనామా యివ్వడానికి సిద్ధంగా వున్నట్లు తెలియజేశారు.

ఆతరువాత విలేఖరులతో మాట్లాడుతూ మంత్రులు రాజీనామా యివ్వాలన్న సమస్య ఉదయించలేదని, ముఖ్యమంత్రిగా రాజీనామా యివ్వడానికి తాను సంసిద్ధతను వెలిబుచ్చానని, తన రాజీనామావల్ల మంత్రివర్గం రద్దుకాగలదని శ్రీ పి. సి. సేన్ అన్నారు రాజీనామాలపై నిర్ణయాలను చేయవలసిన బాధ్యత ప్రధానిపై మాత్రమే కలదని ఆయన అన్నారు.

పంజాబ్‌లో

చండీఘర్, ఆగస్టు 13:—పార్టీ సేవనిమిత్తం పదవులను వదలుకోవాలని ఎ. ఐ. సి. సి. ఇటీవల ఆమోదించిన తీర్మానాన్ని పురస్కరించుకొని పంజాబుకు చెందిన ఆరుగురు మంత్రులు రాజీనామా యివ్వడానికి తమ సంసిద్ధతను తెలియజేశారు. ముఖ్యమంత్రి శ్రీ ప్రతాపసింగ్ కైరాసుకు వీరు తమ రాజీనామా పత్రాలను అందజేశారు.

వీరుకాక ముఖ్యమంత్రి కైరాన్, ప్లానింగ్ మంత్రి శ్రీ దర్బారాసింగ్ ఆగస్టు 10వ తేదీన ఢిల్లీలో ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరయిన సందర్భంలోనే రాజీనామాకు సంసిద్ధతను ప్రకటించారు. మంత్రుల రాజీనామా లేఖలను ప్రధాని నెహ్రూకు పంపగలనని శ్రీ కైరాన్ విలేఖరులకు తెలియజేశారు.

బీహార్‌లో

పాట్నా, ఆగస్టు 13:— బీహార్ మంత్రులు తొమ్మిదిమందిలోను ఏడుగురు ముఖ్యమంత్రి శ్రీ వినోదానందఝాకు కలసిరాజీనామా చేయడానికి సంసిద్ధతను ప్రకటించారు. నేటి సాయంత్రం జరిగిన మంత్రివర్గ సమావేశంలో పార్టీ సేవకై పదవులు వదలుకోడానికి వీరు సిద్ధంగా వున్నట్లు తెలియజేశారు.

నేటి సమావేశానికి హాజరుకాని ఇద్దరు మంత్రులు శ్రీ యస్. సి. తుబిడ్, శ్రీ భోలాపర్‌స్వాన్ కూడా రాజీనామా చేయడానికి అంగీకరించవచ్చు.

ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పదవులు వదలుకొని పార్టీ సేవకు అంకితం కావాలని ఎ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానంపట్ల కాంగ్రెస్ వర్గాలవారు హర్షాన్ని వెలిబుచ్చారు.

కేరళలో

త్రివేండ్రమ్, ఆగస్టు 13:— కేరళలోని ఎనిమిదిమంది మంత్రులు పార్టీ సేవ నిమిత్తం మంత్రిపదవులను వదలుకోడానికి సంసిద్ధతను ప్రకటించారు. నేడు జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ నిర్ణయం తీసికున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ శంకర్ ప్రధాని నెహ్రూకు మంత్రివర్గ నిర్ణయాన్ని తెలియజేస్తారు.

పదవులనుండి ఏయే మంత్రులు తప్పుకోవాలో ప్రధాని నిర్ణయించిన తరువాత గవర్నర్‌కు రాజీనామాలను అందజేయగలరని మంత్రివర్గ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

కయిరో, ఆగస్టు 13:— కయిరోలోని భారత రాయబారి అజీజ్ హుసేన్ అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసబ్రీని రెండుసార్లు కలుసుకొని సరిహద్దులలో చైనీస్ సేనల కేంద్రీకరణ కొత్తగా ఏర్పడిన ప్రమాదపరిస్థితిని గురించి చర్చించారు.

ఆంధ్రప్రభ
స్వాతంత్ర్యదినోత్సవ సంచిక

15-8-63 వ తేదీ ఆంధ్రప్రభ స్వాతంత్ర్య దినోత్సవ సంచిక వివిధ వ్యాసములతోను, చిత్రములతోను సర్వాంగ సుందరంగా 16 పేజీలలో వెలువడుతుంది.

వెల కాపీ 15 నయాపైసలు

పాఠకులు తమకు కావలసిన కాపీలకు మా ఏజంట్లవద్ద ముందుగా రిజర్వు చేసుకొనవలసిందిగా కోరబడుతున్నారు.

మేనేజరు
ఆంధ్రప్రభ, విజయవాడ.



ప్రధాని నెహ్రూతో సోమాలి ప్రధాన మంత్రి

శ్రీ అల్లూరి ఆరోగ్యస్థితి ఆందోళనకరం

హైదరాబాద్, ఆగస్టు 13:—

అఖిలభారత కాంగ్రెసు కమిటీ మాజీ కార్యదర్శి, రాష్ట్ర మాజీ పబ్లిక్‌వర్క్స్‌శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆరోగ్యపరిస్థితి "చాలా ఆందోళనకరంగా" ఉన్నది.

ఉస్మానియా ఆస్పత్రిలో శ్రీ రాజు చికిత్స పొందుతున్నారు.

గుండె, మూత్ర పిండానికి సంబంధించిన వ్యాధితో ఆయన బాధపడుతున్నారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య, రాష్ట్ర ఇతర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ గౌతులచ్చన్న తదితరులుఆసుపత్రికి వెళ్లి శ్రీ అల్లూరిని సందర్శించారు. వీరి ఆరోగ్య స్థితిని గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు తెలియజేశారు.

ఆగస్టు 7వ తేదీన వీరు ఆసుపత్రిలోచికిత్స కోసం చేరారు. శరీరంలో నెత్తురువాలాతక్కువగా ఉంది. గత రెండు రోజులనుంచి డాక్టర్లు శరీరంలోకి నెత్తురు ఎక్కిస్తున్నారు. గుణం కనిపించడం లేదు. నేటి ఉదయండాక్టర్లు గ్లూకోజ్ శరీరంలోకి ఎక్కించారు. అంతట రక్తపుపోటు హెచ్చి పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. డాక్టర్లు ప్రాణవాయువు (ఆక్సిజన్)సిద్ధంగాఉంచారు.

శ్రీ అల్లూరి ఇంకా స్పృహలేని స్థితిలోనేఉన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ప్రత్యేక విమానంలో ఇక్కడికి వస్తున్నారు.

వారి అల్లుడు శ్రీ రాజగోపాలరాజు శ్రీఅల్లూరికి పరిచర్యలు చేస్తున్నారు.

1958 లో క్షయ వ్యాధితో శ్రీ అల్లూరి బాధపడుతున్నట్లు అనుమానించబడి, క్షయ ఆస్పత్రిలో చికిత్స పొంది, వియన్నాకు కూడా వెళ్లారు.

ఆంధ్ర కాంగ్రెసు రాజకీయాలలో మూడు దశాబ్దాలకు పైబడి ఆయనకు సన్నిహితసంబంధం ఉన్నది. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో అసమాన ప్రతిభను, శక్తిసామర్థ్యాలను ప్రకటించిన వ్యక్తి. చాలాకాలం రాజకీయ రంగంలో శ్రీ సంజీవరెడ్డికి కుడిభుజంగా ఉంటూవచ్చారు. వాగ్ధాటిలో, ఉద్యమాలను నిర్మించడంలో ప్రతిభావంతుడైన వ్యక్తి. లోగడ శ్రీ సంజీవరెడ్డి ముఖ్య మంత్రి పదవిని వదలి, కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరించిన సమయంలో ఆయనతో, శ్రీ అల్లూరి తెగతెంపులు చేసుకొని, అప్పటినుంచి శ్రీ సంజీవరెడ్డికి "బద్ధ శత్రువు" అయారు.

శ్రీ అల్లూరి చాలాకాలంగా అస్వస్థత కారణంగా ఆస్పత్రులలో ఎక్కువ కాలం గడుపుతూ వస్తున్నారు.

తొలివార్తలు

హైదరాబాద్, ఆగస్టు 13:— శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆరోగ్య పరిస్థితి రాత్రి 7 గంటలకు కూడా "చాలా ఆందోళనకరంగా" ఉన్నదని నేటిరాత్రి ఇక్కడ ఆంధ్రప్రభ ప్రతినిధికి డాక్టర్ బి. కె. నాయక్, డాక్టర్ ఎస్. రామచంద్రరావు తెలియజేశారు.

మూత్ర పిండాలు సరిగా పనిచేయడం లేదని, పరిస్థితి "ఆందోళనకరంగా" ఉన్నదని, ఆయన స్పృహలేని స్థితిలోనే ఉన్నారని డాక్టర్ రామచంద్రరావు చెప్పారు.

మందులు ఏమైనా పనిచేస్తాయేమో చూడడానికి ఇంకా యత్నిస్తున్నామని డాక్టర్ నాయక్ చెప్పారు.

శ్రీ అల్లూరి ఆరోగ్య పరిస్థితి రాత్రి 9—30 గంటలకు కూడా ఆందోళనకరంగానే ఉన్నది. ఆయన ఇంకా స్పృహలేని స్థితిలోనే ఉన్నారు.

తాజా వార్త

శ్రీ అల్లూరి ఆరోగ్యపరిస్థితి ఈ మధ్యాహ్నం కంటె, కొద్దిగా మెరుగైనట్టు ఈ రాత్రి 11—35 గంటలకు డాక్టర్ నాయక్, డాక్టర్ రామచంద్రరావు తెలియజేశారు.

ఆరోగ్యపరిస్థితిపై ఏ సంగతైనా స్పష్టంగా చెప్పడానికి, మరికొంతకాలం పరిస్థితిని వేచి చూడవలసి ఉంటుం దన్నారు.

గౌహతివద్ద ప్రేలుడులో 32 మంది మరణం

గౌహతి, ఆగస్టు 13:— గౌహతికి తొమ్మిది మైళ్ల దూరంలో గార్భరంగ పోలీసుస్టేషన్‌కు చెందిన మందుగుండు సామగ్రి ప్రేలినఫలితంగా 32 మంది మరణించారు. చనిపోయినవారిలో ఆరుగురు పోలీసులు. 15 మంది పనివారు, ఒక హవల్దార్, ముగ్గురు డ్రైవర్లు, ఒక హోవర్‌సీర్ వున్నారు.

మూడు లారీలనుండి మందుగుండు సామగ్రిని దింపుతున్న సమయంలో ఈ ప్రేలుడు సంభవించింది.

చైనీస్ కేంద్రీకరణపై శుక్రవారం ప్రధాని ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 13:— శుక్రవారంనాడు సరిహద్దులలో చైనీస్ సేనల కేంద్రీకరణపై ప్రధాని నెహ్రూ ఒక ప్రకటన చేస్తారు.

ఈవారంలో ప్రధాని నెహ్రూ పార్లమెంటులో అనేక ముఖ్య ప్రకటనలు చేయనున్నారు.

రాజ్యసభ నాయకుడుగా శ్రీ వై. బి. చవన్

న్యూఢిల్లీ, ఆగస్టు 13:— మాజీ ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్‌మహమ్మద్ ఇబ్రహీం బదులుగా రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో సభానాయకస్థానాన్ని స్వీకరించారు.

మద్రాసు, ప్రమమ్మేటంనుంచి కొత్తగా ఎన్నిక అయిన శ్రీ టి. చెంగల్వరాయన్, శ్రీ పి. అబ్రహాంలు కూడా నేడు ప్రమాణ స్వీకారం చేసి రాజ్యసభలో తమస్థానాలు స్వీకరించారు.

పతాకావిష్కరణ ఉత్సవం బహిష్కరణకు శ్రీ రంగానిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 13:— స్వాతంత్ర్య దినోత్సవం నాడు జరిగే పతాకావిష్కరణ మహోత్సవాన్ని బహిష్కరించడానికి ఆచార్య రంగా నిర్ణయించుకొన్నారు. ప్రభుత్వం తరఫున సైనిక బలాలనుండి వందన స్వీకారం కావిస్తూ, పతాకావిష్కరణ చేయవలసినది ప్రెసిడెంట్ మాత్రమేనని పార్లమెంటులో మెజారిటీపార్టీ నాయకుడుగా వున్నంతకాలం ప్రధాని పదవిలో వుండగలరని, అందువేత ప్రధాని పతాకావిష్కరణ చేయరాదని ఇటీవల రాజాజీ చేసిన ప్రకటనకు అనుగుణంగా ఆచార్య రంగాగారు ఈ నిర్ణయానికి వచ్చారు.

వ్యక్తిగత హోదాలో మాత్రమే తాను ఈ నిర్ణయం చేసినట్లు శ్రీ రంగా ప్రకటించారు.

దేశంలో బియ్యం ధరల పెరుగుదల

లోకసభలో తీవ్రమైన చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 13:—

దేశంలో బియ్యం సరఫరాచెయ్యడంలో వచ్చే ఒకటిరెండునెలలలో అంటే కొత్తపంట వచ్చేవరకు, కొన్ని కష్టాలను తప్పక ఎదుర్కొనవలసిఉంటుందని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీపాటిల్ నేడు లోకసభలో ప్రకటించారు.

బియ్యం ధరల పెరుగుదలపై వేసిన అనేక అనుబంధ ప్రశ్నలకు శ్రీ పాటిల్ సమాధానమిస్తూ ఒకేధరకు బియ్యాన్ని దేశమంతటా పంపకం చేసేందుకు ప్రభుత్వం చౌక దుకాణాలను ఏర్పాటుచేసినదని చెప్పారు. ఇక మార్కెట్‌లో బియ్యం ధరల హెచ్చు తగ్గులకు, కొత్తపంట వచ్చేవరకు తాను బాధ్యుడను కాజాలనన్నారు.

పంచదార పరిస్థితిని గురించి కూడా సభ్యులు చాలా ప్రశ్నలు వేశారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ చేసిన ఆరోపణను మంత్రి ఖండించారు. పంచదార పరిస్థితిపై ఎట్టి ఫిర్యాదుకు ఆధారం లేదనీ, అందువలన విచారణ కమిషన్‌ను నియమించవలసిన అవసరం లేదనీ మంత్రి వివరించారు.

పంచదార కొరత

ఆహార పరిస్థితి పై ఈ సమావేశంలో చర్చ జరుగుతుందని స్పీకరు శ్రీ హుకుంసింగ్ తెలియజేసినప్పటికె పంచదార దొరకడంలేదనీ, బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయనీ అనేక ప్రశ్నలను సభ్యులు వేశారు.

మార్కెట్‌లో ధరల పెరుగుదలను గురించి మంత్రి చేసిన ప్రకటనకు శ్రీ ముఖర్జీ (కమ్యూనిస్టు) శ్రీ హేంబారువా (పి. ఎస్. పి.) ఆక్షేపణ తెలియజేశారు. "ధరలను అదుపులోపెట్టలేక పోయానని మంత్రి తన అసమర్థతను ప్రకటిస్తున్నారని" శ్రీ హేంబారువా వ్యాఖ్యానించారు.

ఈవిషయాన్ని అనుబంధ ప్రశ్నలద్వారా చర్చించకూడదని స్పీకరు కలుగజేసుకుని తెలియజేశారు. ప్రభుత్వ విధానాలతో ఒక మంత్రిచేసిన ప్రకటన అనుగుణంగా లేనిచో సభ్యులు కొన్ని మార్గాలను అవలంబించాలన్నారు.

అస్సాం, పశ్చిమ బెంగాల్, తదితర పరిసర ప్రాంతాలలో బియ్యం కొరతను గురించి శ్రీ పి. సి. బారువా ఇంకో 26 మంది సభ్యులు ఒక ప్రతిపాదనను ప్రవేశ పెట్టారు.

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సిండే సిద్ధం చేసుకువచ్చిన సమాధానమిస్తూ 1962—63 పంటలు సరిగా లేనందున ఈ ప్రాంతాలకు బియ్యం సరఫరా ఈ సంవత్సరం మొదటి మూడు నెలల అనంతరం తగ్గినదని చెప్పారు.

చౌక దుకాణాలద్వారా బియ్యం, గోధుమలు సరఫరా చేయబడుతున్నాయనీ, చౌక దుకాణాలను అవసరమైన ప్రాంతాలలో ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసినదనీ, అక్రమ వ్యాపారాన్ని అరికట్టడానికిచర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇవ్వబడినదనీ, ఈ ప్రాంతంలో ధరలు స్థిరపడిన లక్షణాలు కొన్ని వారాలనుంచి కనుపిస్తున్నాయనీ ఆయన వివరించారు.

కేంద్రమంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానం

కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల తరఫున ఆచార్య కృపలానీచే లోకసభలో ప్రతిపాదన; 19 వ తేదీన తీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 13:—

కేంద్రమంత్రివర్గంపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ గత 17 సంవత్సరాలలోను తొలిసారిగా నేడు లోకసభలో ఒక తీర్మానం చర్చకు అంగీకరించబడింది.

అవిశ్వాసతీర్మానంపై 19 వ తేదీన చర్చ జరపడానికి నిర్ణయించబడింది. తీర్మానంపై చర్చకు మొత్తం 15 గంటల కాలాన్ని కేటాయించారు.

పార్లమెంటు కార్యక్రమ నిర్ణయ సలహా సంఘం నేటి మధ్యాహ్నం సమావేశమై తీర్మానంపై రెండురోజులపాటు చర్చ జరగాలని నిర్ణయించింది. ఆగస్టు 21 నాటికి తీర్మానంపై చర్చ పూర్తి అవుతుంది.

ప్రతిపక్షాలకు చెందిన కొందరు సభ్యులు 25 గంటలవరకు కాలాన్ని కేటాయించాలని కోరారు. తీర్మానంపై శ్రీ కృపలానీ చర్చను ప్రారంభించిన తరువాత ఇతర ప్రతిపక్షాల నాయకులు ప్రభుత్వంపై కొన్ని ప్రత్యేక ఆరోపణలను ప్రవేశపెట్టి ప్రసంగిస్తారు.

ఇటువంటి తీర్మానం గతంలో రెండు సందర్భాలలో ప్రవేశపెట్టబడిందిగాని, కనీసం కావలసిన 50 మంది సభ్యుల మద్దత్తు దానికి లభించలేదు.

నిర్దిష్టమైన కారణాలు పేర్కొనకుండా కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ఒక్కొక వాక్యంతో ప్రతిపాదించిన నేటి తీర్మానాన్ని ఆచార్య జె. బి. కృపలానీ సభలో ప్రవేశపెట్టారు. 72 మంది సభ్యులు తీర్మానాన్ని సమర్థించారు.

తీర్మానంపై వచ్చేవారంలో చర్చ జరుపవచ్చునని ప్రధాని నెహ్రూ సూచించారు. చర్చకు అధమం అయిదు రోజులైనా కేటాయించాలని ప్రతిపక్షాలవారు కోరారు.

దీనికి ముందు కమ్యూనిస్టుపార్టీ తరఫున శ్రీమతి రేణుకా చక్రవర్తి ప్రవేశపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానానికి కనీస సభ్యుల మద్దత్తు లభించకపోవడంవల్ల అనుమతి నిరాకరించబడింది. కమ్యూనిస్టుపార్టీ తీర్మానంలో ప్రభుత్వంపై విశ్వాసరాహిత్యానికి ఉమ్మడి సైనిక విన్యాసాలు, వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం, ధరల పెరుగుదలను నిరోధించడంలో ప్రభుత్వ వైఫల్యం, బ్యాంకుల జాతీయకరణ సమస్య ప్రధాన కారణాలుగా పేర్కొనబడ్డాయి.

ఆచార్య కృపలానీ పేరుతో కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఇండిపెండెంట్ సభ్యులతో సహా కమ్యూనిస్టేతర ప్రతిపక్ష సభ్యులంతా సమర్థించారు.

ఇండిపెండెంట్ సభ్యులలో కొందరు కమ్యూనిస్టుపక్షం ప్రతిపాదించిన తీర్మానాన్ని కూడా సమర్థించారు.

సభాధ్యక్షుని అనుమతి గైకొని ఆచార్య కృపలానీ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి లేవగానే (ప్రమాణ స్వీకారానంతరం ఆయన చేసిన తొలి చర్య అదే) కమ్యూనిస్టుసభ్యులు కొన్ని సాంకేతిక కారణాలపై తీర్మానాన్ని ప్రతిపాదించడానికి వీలు లేదని అభ్యంతరాలు ప్రకటించారు.

అయితే స్పీకర్ వాటిని త్రోసిపుచ్చి తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి కృపలానీకి ఆయన అనుమతి ఇచ్చారు.

తీర్మానానికి నోటీసు ఇచ్చిన సమయంలో ఆచార్య కృపలానీ లోకసభసభ్యుడు కాదు కనుక దానికి అనుమతి ఇవ్వడానికి వీలులేదని శ్రీ ఇంద్రజిత్‌గుప్తా (కమ్యూనిస్టు) వాదించారు. స్పీకర్ రూలింగ్ ప్రకారం ప్రమాణ స్వీకారం చేసే వరకు ఆయనను సభ్యుడుగా పరిగణించడానికి వీలులేదని ఆయన అన్నారు.

శ్రీ హిరేన్‌ముఖర్జీ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారానికి ముందు నేటి ఉదయం డాక్టర్ లోహియా ప్రసంగించడానికి లేవగా, ప్రమాణ స్వీకారం జరిగేవరకు ఆయనను సభ్యుడుగా పరిగణించబడడానికిగాని, సభ్యుడుగా ఆయన తన హక్కులను ఉపయోగించుకొనడానికి గాని వీలు లేదని స్పీకర్ రూలింగ్ ఇచ్చిన విషయాన్ని పేర్కొన్నారు.

స్పీకర్ దానికి సమాధానం చెపుతూ ప్రశ్నలు, తీర్మానాలను నోటీసులు ఇవ్వడం వరకు సభ్యులు తమ హక్కులను వినియోగించుకొనవచ్చునని, ఇదే ఆచారంగా వస్తున్నదని అన్నారు. ఒక సభ్యునికి ప్రసంగించడానికి అనుమతిని ఇవ్వడానికీ, అతనికిగల ఇతర హక్కులను వినియోగించుకొనడానికి అనుమతి యివ్వడానికి వ్యత్యాసం కలదని స్పీకరు వివరించారు.

దీనికి ముందు కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు విడివిడిగా నోటీసు ఇచ్చిన తమతమ తీర్మానాలను ఉపసంహరించుకున్నాయి.

ఆచార్య కృపలానీ తీర్మానాన్ని అనుమతించినతర్వాత స్పీకరు ప్రధాని నెహ్రూతో కొద్ది నిమిషాలు సంప్రతించారు. ఈ విషయంపై ప్రభుత్వంతోను ప్రతిపక్షాలవారితోను, సంప్రదించి వచ్చేవారంలో తీర్మానం చర్చకు ఒక తేదీని నిర్ణయించవలసిందిగా పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిని కోరవచ్చునని శ్రీనెహ్రూ స్పీకరుకు సూచించారు.

శ్రీ కృపలానీ ప్రవేశపెట్టిన తీర్మానం ఒకే ఒక

(మిగతా 3 వ పేజీలో)

సేల్సుటాక్సు పత్రిక

స్థా: '62] (రాష్ట్ర వ్యాపితమైన తెలుగు పక్షపత్రిక) [రిజిష్టర్డు

(ఎడిటర్: యం. ఉదయభాస్కరరావు)

సేల్సుటాక్సు చట్టమునకు సవరణలు మార్పులు, వ్యాపార సంబంధమైన ఇతర విషయములు తెలుసుకోవాలంటే, నేడే చందాదార్లుగా చేరండి. సం. చందా: రు. 5—50, అర్థ సం. రు. 3—00 (పోస్టేజితో). ఏజంట్లు లేనిచోట్ల సమర్థతగల ఏజంట్లు కావలయును. చందాలు పంపుటకు, అన్ని వివరములకు:- మేనేజరు, సేల్సుటాక్సు పత్రిక 4 వ లైను, బ్రాడీపేట, గుంటూరు—2. అని వ్రాయండి.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డాం)
టెండరు నోటీసు

నెం. 3/సిఎల్/63-64. తేది 9-8-63

దిగువ పనికి సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నెం. 1, నాగార్జునసాగర్ డాం, హిల్‌కాలనీ, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచ్చే, 18—9—63 సా. 4 గం. వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంటు లేదా ఏ ఇతర స్టేట్ రిజిష్టర్డు (ఎ) తరగతి కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి అదేరోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండరు అంగీకరించు ఆధారిటి ఎట్టి కారణములు తెలుపకుండనే, ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు పూర్తి హక్కు కలిగి యుండును.

టెండరు షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్సు ఆఫీసు 'ఆఫీసునుండి, ఆఫీసు వేళలలో 20—8—63 నుండి సెట్టు 1 కి రు. 10—20 న. పై. చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

1. నాగార్జునసాగర్ డాం ఎత్తు చేయుటకు అక్కడక్కడ రబుల్ మేసనరీ వేయుట.

ధరావతు సొమ్ము డిపాజిట్టు మొత్తం రు. 10,000.

కంట్రాక్టు కాల పరిమితి : ఒక సంవత్సరం

కంట్రాక్టు స్వభావం : నెం. 2 ఫారం (పీస్‌వర్కు).

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. దివ్యమైన డిజైన్లు ఆకర్షణీయమైన కమిషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:

Shivaji Calendar Manufacturing Company, Post Box No. 103, Sivakasi

అమ్మకము

పెర్కిన్స్ P4, టాటా మెర్సిడీస్, ఫోర్డ్, చెవ్రలెట్, డాడ్జిట్రక్కుల విడిభాగాలు రెడీ స్టాకునుండి దొరకును. సంప్రదించండి:

షా ఇంజనీరింగ్ కో.,
334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

PERSONAL

ఎట్టిదృష్టి దోషమైనా, దృష్టి పరీక్షణ యంత్రంతో కనుగొనబడి సరైన కళ్ళజోడు ఇవ్వబడును. శిక్షకుడు వి. శ్రీనివాసన్, డి. ఒ. ఎస్‌సి., గారిచే చూడబడును. ఆంగ్లో అమెరికన్ ఆప్టికల్ కం., 68, కమర్షియల్ వీధి. బెంగుళూరు—1. ఫోన్ 4229.

EDUCATIONAL

ఎం. ఏ., బి. ఏ., బి. కాం., బి. ఎల్., '64కు మా నూతనమైన, మిక్కిలి సాయపడు "సక్సెస్‌ప్లాన్స్" తో కూర్చొనండి — పరువుకు సహాయముతోబాటు ఎన్‌రోల్‌మెంటుకు తోడ్పాటు. (ప్రాస్పెక్టసుకు 75 న. పై. ఎం. ఓ. ద్వారా పంపండి. కాంతి ట్యుటోరియల్స్, హనుమాన్‌పేట, విజయవాడ—3.

కావలెను

పూర్తి అర్హతలుగల సీనియర్, జూనియర్ తెలుగు పండితులనుండియు, ప్రాథమిక ఉపాధ్యాయులనుండియు, సోషల్ స్టడీస్ బి. ఇడి. లనుండియు 18—8—63 వ తేది వరకు ఈ క్రింది అడ్రసుకు దరఖాస్తులు కోరబడుచున్నవి. నకలు దరఖాస్తులు డి. ఇ. ఓ. బాపట్లకు పంపవలయును."

Address: The Correspondent, S.K.V.S. High School, Veleru (Via) Repalle, Guntur (Dt.).

నోటీసు

బాపట్ల సబార్డినేటు జడ్జీ (డిస్ట్రిక్టు తెలిగేటు) వారి కోర్టులో
ఓ. పి. 51/63

ముద్దన సత్యనారాయణ — పిటీషనరు.

1. ముద్దన ఆదినారాయణరావు, 2. ముద్దన మల్లికార్జునరావు, 3. గోరంట్ల పుష్పవతి, 4. ముద్దన కృష్ణమూర్తి, 5. ముద్దన పార్వతీదేవి, 6. ముద్దన హరిబాబు, 7. ముద్దన రాజేంద్రప్రసాద్, 8. ముద్దన విమలాదేవి, 9. ముద్దన పున్నమ్మ, 10. ముద్దన సంజమ్మ, — రెస్పాండెంట్లు.

గుంటూరుజిల్లా బాపట్లతాలూకా వేటపాలెం గ్రామవాసి లేటు ముద్దన శేషయ్య పేరిట స్టేటు బ్యాంకులో ఉన్నవుంచిన మొత్తం 59—2 తులాల విలువగల ఒక గజ్జల వడ్డాణం, ఒక జాతు దండ రెండు కాళ్లపట్టీలు (బంగారు ఆభరణాలు) కు సంబంధించిన లెటర్స్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్ కొరకు పిటీషనరు పిటీషను దాఖలు చేసుకొని యున్నారు. సదరు పిటీషన్ 16—8—63 వ తేదీకి వాయిదా వేయబడియున్నది. అభ్యంతరాలున్నవారు ఆనాడు పుదయం 10-30 గంటలకు కోర్టుకు హాజరై తెల్పుకొన వలసినదిగా తెల్పడమైనది.

పసుపులేటి కోటేశ్వరరావు,
అడ్వకేట్, బాపట్ల.

శ్రీకాకుళంలో గవర్నర్ జనరల్ శ్రీనగేశ్

(శ్రీకాకుళం, ఆగస్టు 13:—గవర్నర్ జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేష్ యిక్కడికి నిన్న వచ్చారు. ఆయనకు ఆముదాలవలస రైలుస్టేషన్‌లో పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. నారాయణమూర్తి (యం. యల్. సి.) స్వాగతమిచ్చి, పుష్పగుచ్ఛం బహూకరించారు. గవర్నరు కలెక్టరుతో కలసి మోటారు కారుతో శ్రీకాకుళం ఇన్‌స్పెక్షన్ బంగళాకు వెళ్లారు. (మ. వి.)

శ్రీ శోభకృత్‌నామసంవత్సర

శ్రావణ బహుళ దశమి
1963 ఆగస్టు 14, బుధవారం
బహుళ దశమి రా. 7—16 వరకు
రోహిణి ప. 12—38 వరకు
శేష వర్జ్యం ఉ. 6—39 వరకు
వర్జ్యం సాయంత్రం 5—54 మొదలు 7—24 వరకు

అంటరానితనం

అంటరానితనము పాటించు పద్ధతి హిందూ ధర్మము కాదు. అది సనాతన ధర్మమునకు విరుద్ధమైన ఒక మూఢవిశ్వాసము. అనాదిగా జాతికెంతో చెరుపు దీనివలన కలిగింది.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 14, బుధవారం

రాష్ట్రపథకాలకు కేంద్ర సహాయం

మామూలు అభ్యుదయ కార్యక్రమాల నౌకవంక నిర్వహిస్తూనే వేరొకవంక కోట్లకొలది రూపాయలను ఏటేటా ఖర్చు చేయవలసివచ్చే పెద్ద ప్రాజెక్టులను మూడింటిని ఏక కాలంలో నిర్మించుకుంటూ రావడం ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనా నిజానికి కడుంగడు కష్టసాధ్యమే. నాగార్జునసాగరం, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణం సంకల్పించి కేంద్రప్రభుత్వామోదంతో ఉపక్రమించి కొనసాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం ఇట్టి దుస్సాధ్యమైన పనినే తలకెత్తుకొన్నది.

మోయరానిబరువులు మోసే పనులు మానుకుంటే ఈ చిక్కు వుండేదికాదు గదా అని ఎవరైనా అడుగవచ్చు. కాని, అలా మానుకోడం ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ సాధన ప్రయత్నాన్నే విరమించుకోడమౌతుంది. రాష్ట్రశ్రేయస్సు కోరేవారెవ్వరూ ఆ పనికి అంగీకరింప జాలరు. ఆంధ్రప్రదేశ్ సత్వరాభివృద్ధికి ఈ మూడు ప్రాజెక్టులూ పునాదులవదగినట్టివి. ఎంతైనా కష్టపడి వీటిని నిర్మించుకోడం అత్యంతావశ్యకం.

నాగార్జునసాగరం ప్రాజెక్టు వాస్తవానికి అఖిలభారత ప్రాధాన్యంగల ప్రాజెక్టు. జనాభా అతివేగంగా వృద్ధిపొందుతున్న భారతదేశంలో వరిపంట కొరత నివారించడానికి ఈ ప్రాజెక్టు ఎంతగానో సహాయకారి అవుతుంది. కృష్ణవేణి వంటి మహానది నీటిని సద్వినియోగానికి తెస్తూ లక్షలకొలది యెకరాల సారవంతమైన భూమిలో వరి పంటలు పండించి పోషకానికి అనుకూలమైన ఇట్టి ప్రాజెక్టులు భారతదేశంలో కడు కొలది మాత్రమే. కనుకనే దీనినిర్మాణం యథార్థానికి కేంద్రప్రభుత్వమే న్యాయంగా చేపట్టివుండవలసినది.

భాక్రానంగల్, దామోదర లోయ ప్రాజెక్టులు ఆ విధంగా నిర్మాణమౌతున్నవి కావా? నాగార్జునసాగర్ ప్రాజెక్టును కూడా అలాగే నిర్వహించవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని చాలకాలం నుంచీ కోరుతూ వున్నది. కాని, అప్పురూపంలో ధనసహాయం అందివ్వడం తప్ప కేంద్రం అంతవరకేమీ చెయ్యలేకపోయింది. ఈ తీసుకొనేఅప్పుకు వడ్డీచెల్లించుకోవలసిన బాధ్యత ఇప్పుడు రాష్ట్రప్రభుత్వంపైన వున్నది.

ప్రాజెక్టు నిర్మాణానికై ఏటా రు. 10 కోట్లు రాష్ట్రాదాయంలోంచి కేటాయిస్తూవున్న రాష్ట్రప్రభుత్వం ఈ వడ్డీని కూడా చెల్లించుకోవాలంటే చాలకష్టమే. అందుచేత ఈ వడ్డీ రాయితీ చేయవలసిందని కూడా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరుతూ వున్నది. ప్రాజెక్టును చేపట్టవలసిందన్న దరఖాస్తు, వడ్డీని రాయితీ చేయవలసిందని ఉన్న దరఖాస్తు — ఈ రెండూ ఇంకా కేంద్రప్రభుత్వం వద్ద పడివున్నాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు. మరి, కేంద్రం అనుగ్రహం వాటిపై ఎప్పటికి ప్రసరిస్తుందో తెలియదు.

దేశరక్షణ కార్యక్రమం అనేకం తలపెట్టిన కేంద్రప్రభుత్వానికి ఈ ప్రాజెక్టును చేపట్టే వెసులుబాటు ఎలా వుంటుందని విమర్శించుకోనక్కరలేదు. దేశ ప్రజకు అత్యంత ముఖ్యమైన ఆహారోత్పత్తికి తోడ్పడేప్రాజెక్టు దేశరక్షణ కార్యక్రమంలో అంతర్భాగమే. దీని ప్రాధాన్యం గుర్తించడమంటూ జరిగితే, కేంద్రప్రభుత్వ పథకాలను తదనుగుణంగా సర్దుబాటు చేసుకోడం ఏమంత కష్టం కాబోదు.

నాగార్జునసాగరం ప్రాజెక్టు భారాన్ని కేంద్రప్రభుత్వం వహించడంవల్ల ఏటా ఒక పదికోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వానికి కలిసివస్తాయి. నాగార్జునసాగరం ప్రాజెక్టుకు తోడు శ్రీశైలం ప్రాజెక్టుకు రు 8 కోట్లు, పోచంపాడు ప్రాజెక్టుకు రు 4 కోట్లు కేటాయించవలసివచ్చిన రాష్ట్రప్రభుత్వానికి ఇది ఎంతగా సహాయకారి అవుతుందో వివరించవలసిన పనిలేదు. కనుక కేంద్రప్రభుత్వం ఈ పరిస్థితులన్నీ సాకల్యంగా విచారించి, దేశహితకరమైన నిర్ణయం త్వరలో చేయగలదని ఆశిస్తున్నాము.

కేంద్ర ప్రభుత్వం తాను లోగడ బకాయిపడ్డ రు 1½ కోట్ల సహాయాన్ని త్వరలో అందివ్వగలదని ఆర్థికమంత్రి చెప్పారు. ప్రణాళికా విజయానికి విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల సత్వర నిర్వహణావశ్యకతను గుర్తించి, వాటి కొరకు అదనపు సహాయం రాష్ట్రప్రభుత్వాలకు చేయనున్నదని కూడా తెలియజేశారు. సంతోషమే. కాని, నాగార్జునసాగరం ప్రాజెక్టు సత్వర నిర్మాణంద్వారా ఆహార ధాన్యాల అధికతరోత్పత్తికి చైతన్యం తగిన దోహదం కేంద్రప్రభుత్వం చేయ గలిగితే తప్ప అటు దేశానికీ, ఇటు రాష్ట్రానికీకూడ చక్కని ప్రయోజనాలు ఒనగూడ నేరవు.

డాక్టర్ ఎస్. కె. మిత్రా మృతి

కలకత్తా, ఆగస్టు 13:— ప్రముఖశాస్త్రవేత్త డాక్టర్ ఎస్. కె. మిత్రా దక్షిణకలకత్తాలోని తమగృహంలో నేటి మధ్యాహ్నం మరణించారు. ఆయన వయస్సు 73 సంవత్సరాలు.

హైదరాబాద్, ఆగస్టు 13:— 1963 జూలై నెలలో సింగరేణి బొగ్గుగనుల నుంచి 2,84,670.9 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది గతసంవత్సరం జూలై నెలలో అక్కడ 2,42,893 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది.

శృంగారరసంలో మధుర భక్తిని ఒలికించిన క్షేత్రయ్య

మొవ్వలో జరిగిన త్రిశతవర్ధంత్యుత్సవంలో ప్రముఖుల జోహార్లు

మొవ్వ, ఆగస్టు 13:— కృష్ణాజిల్లా మొవ్వ గ్రామంలో సుప్రసిద్ధ మొవ్వ గోపాల పదకర్త క్షేత్రయ్య త్రిశత వార్షిక వర్ధంతి ఉత్సవాలను నిన్న ఉదయం ఆరోగ్యశాఖామాత్యులు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ ప్రారంభించారు. ఉత్సవం శ్రీ మొవ్వగోపాలస్వామి ఆలయ ప్రాంగణాన జరిగింది. తెల్లవారు ఝామున మొవ్వ గోపాలస్వామి సుప్రభాతసేవ, అనంతరం స్వామి నగర సంకీర్తన జరిగాయి. అమురాలపల్లి వెంకటపతి బృందం నాదస్వరం వినిపించారు.

ఉదయం సభాధ్యక్షులు శ్రీ నోరి నరసింహశాస్త్రి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన నడుపబడుతున్నా యీ ఉత్సవాలను శ్రీ బందా కనకలింగేశ్వరరావు అధ్యక్షులుగా నిర్వహించారు. అధ్యక్షులు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు.

"కృష్ణాష్టమి పుణ్యదినమున కృష్ణాతీరంలో పవిత్ర మొవ్వగోపాలస్వామిసన్నిధిని ఈ రోజు కృష్ణధ్యానం చేయగలిగినందుకు సంతోషిస్తున్నాను. వరదయ్య అనే పేరు కలిగి క్షేత్రయ్య అన్న బిరుదునామం సంపాదించిన వాగ్గేయకారుని వర్ధంతి జరుపుకుంటున్నాము. ఆయన పరమపదించి 300 సంవత్సరాలు అయింది. క్షేత్రయ్యకవులు మాత్రమే కాదు, విశిష్టపదకవులు, సంగీత పాటకులూ, నటులూను. ఈ మూడూ సమ్మేళనం చేసిన వాగ్గేయకారులు ఈ పదాలకు ఆయన ఉపాసించిన గోపాలదేవుడు ఆలంబనమైనాడు.

"రసికి ఆరాధనకాడదు. త్యాగయ్య వివరకు సమన్వయించిన కారణంగా వారికి ఆరాధనే చేయాలి. క్షేత్రయ్యవంటి భక్తునకు యోగికి, జయంతియే జరపాలి."

మంత్రి శ్రీ శివరామప్రసాద ప్రారంభిస్తూ ప్రసంగించారు:

"క్షేత్రయ్య త్రిశత వర్ధంతిని ప్రారంభించడానికి నన్ను ఆహ్వానించినందుకు కృతజ్ఞుడను. చాలాకాలందాకా క్షేత్రయ్య మొవ్వ గ్రామస్థుడనిగాని, ఆయన పదాలు వ్రాశారనిగాని చాలామందికి తెలియదు. కాని, ఇటీవల పరిశోధనలనుబట్టి ఆయన జన్మస్థలం మొవ్వ అనీ, గోపాలముద్రాంకితపదాలు కొన్నివేలు ఆయన వ్రాశారని తేలింది. దానికి ఇక్కడకంటె దక్షిణాదిన తంజావూరు మొదలైనచోట్ల ఎక్కువ ఆధారాలు దొరికినట్లును, వాటినిబట్టి క్షేత్రయ్య చరిత్ర కొంత గ్రహించడానికి అవకాశమేర్పడినట్లును, శ్రీ విస్సా అప్పారావుగారు ఒకసారి చెప్పినారు. క్షేత్రయ్య జన్మస్థలమైన మొవ్వ నా జిల్లాలోనిది కావటం నాకు గర్వకారణం.

"ఇప్పుడు ఆంధ్రనాటక అకాడమీవారు క్షేత్రయ్య త్రిశతి వర్ధంతి చెయ్యడం ఎంతో ప్రశంసించదగిన విషయం. దర్బారులో భరతనాట్యానికి ప్రసిద్ధి కెక్కిన కూచిపూడిలోను భాగవతులు క్షేత్రయ్య పదాలు అభినయించి వాటికి ఎంతో ప్రచారం తెచ్చారు. క్షేత్రయ్య ఏ స్థలంలో ఆయన ఏదో అధికరించి పదాలు వ్రాశారో ఆ గోపాలస్వామివారి సమక్షంలో ఈ వర్ధంతిని నాటక అకాడమీవారు జరపడం ఆ వర్ధంత్యుత్సవాలను ప్రారంభించే అవకాశాలు నాకు లభించడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఈ ఉత్సవాలు ప్రారంభింపబడినట్లు నేనింతటితో ప్రకటిస్తూ విరమిస్తున్నాను."

మధ్యాహ్న కార్యక్రమం హైస్కూలులో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు నిర్వహించారు.

ఆయన ఇలా చెప్పారు:

"మొవ్వగ్రామంలో ప్రాచీనులు, శ్రోత్రియులు ఆనాడు గడుగ్గాయిగా, అనన్యుడుగా ఎంచుకున్న వరదయ్య అనబడే క్షేత్రయ్య ఏకాంతచేత యీనాడు యింతగా యావదాంధ్ర మన్ననలు పొందగలిగిన వాగ్గేయకారుడుగా అంగీకరింప బడుతున్నాడు. ఈ ఉత్సవాలు దిగ్విజయంగా జరుపుకోవటంలో గల విశిష్టతనుగూర్చి ఈ గోష్ఠిలో ప్రాసంగికులు చెబుతారు"

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ ఇలాచెప్పారు:

"ఆధ్యాత్మికతత్వం భక్తి—దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం, కృష్ణగోపాలభక్తం— నానావిధమైన గోపికావిరహము — దానివలన ఉన్నుగుసవి క్షేత్రయ్య పదాలకు పీఠాలమైనవి. భాగవతార్థాన్ని వారు భావించిన విధంవేరు. భక్తుడు నిత్యవిరహుడుగా వుంటాడు. నాయికగా భావిస్తాడు. జీవునకు నిత్యవిరహము విప్రలంభము. నాయిక ఉండదని విరహమ్మిళితమైన సభావముతో కామశాస్త్రమునందలి ఆధ్యాత్మిక తత్త్వము యీ పదములందు మిళితమై ఉండదగును. యోగబంధానుసరణకు మార్గము కూడ కానవచ్చును. రసభావయుతమైన చేతన, ప్రజ్ఞ కనిపిస్తుంది."

శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి: క్షేత్రయ్య పదాలు శృంగారరసమైనవి. దానివల్ల క్షేత్రయ్య గొప్పతనాన్ని శంకించనవసరంలేదు. క్షేత్రయ్యపద రచనకు కారణం, ప్రయోజనమూను, పండితుడు పదాలే ఏల వ్రాయాలి? కూచిపూడి ప్రభావం వీరిమీద అధికమైవుంది. సానివాడ పూరిప్రక్కనే వుండేది. ఆనాటిసానులు వైదుష్యముగలవారు. వారి ఉపయోగార్థం యీ పదాలు రచించి ఉండవచ్చు. కామశాస్త్రం, అలంకార శాస్త్రలక్ష్యం మనసులో వుంచుకొని సాని సంఘంద్వారా ప్రచారం నిమిత్తం గోపాలస్వామి నాయకుడుగా రచించారు. సాహిత్య ప్రయోజనం, అల్పంగానే వుంది. యీ పదం పల్లె నాట్యం ప్రబలింది.

శ్రీ విస్సా రాజశేఖరం: క్షేత్రయ్యపదాలు, సంగీత సామరస్యం. క్షేత్రయ్యపదాల పరిచయం వేయుపడగలలో, శ్రీ విస్సా అప్పారావుగారి వివరణ గ్రంథం చేతికందింది. క్షేత్రయ్యను ఇంతకాలం నిలబెట్టింది పదాలలోని సాహిత్యమే. కొంత సంగీతమూ ఉంది. ఆ పదాలను నిలబెట్టింది లలితమైన నవలాలు, అతిలలితమైన సంగీతం, లలితాతిలలితమైన శృంగారం మేళవించిన పదాలలో. విటరాయుడు విష్ణుభక్తుడైతాడా? భక్తుడుకాడని నేననుకోవటంలేదు. ఆత్మసాధన, సాధనాన్ని శిల్పాన్ని మనం తీసుకోవాలి. దక్షిణాది సంగీతానికి కావలసినముఖాల రాగాలనే ఆ పదాలలో ఉపయోగించాడు. వివరలో తాము రచించిన పదమొకటి పదివారు.

శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య: క్షేత్రయ్యయే కల్పవృక్షరూపం. భగవత్ సృష్టిలో మొదట ఆవిర్భవించినది శబ్దం. అందుండి సృష్టి వ్యష్టి మొ. ఓంకార నాదం — క్షేత్రయ్య పదాలలో శృంగారంపాలు ఎక్కువ అంటారు. ప్రపంచం శృంగారమయం. శృంగారం సృష్టికి మూలం. శృంగారం పరిహరిస్తే ప్రపంచమే లేదు. అయితే శృంగారం పరిమితిలో మలుచుకోవడంలోవుంది మన నేర్పు.

క్షేత్రయ్య వాఙ్మయ మహాసముద్రం.— మన సాహిత్యసృష్టిలో ఏమైనా ఆర మత్యుతో ఉండాలి.

శ్రీ కంచికూరి రామభద్రరావు: క్షేత్రయ్య సాహిత్యం జీవితంలో ప్రతి అంశంలోనూ శృంగారం ఉపాసించేవారము. శృంగారం, దేశ, కాల, పాత్రలనుబట్టి ఉంటుంది. క్షేత్రయ్య విశిష్టత సన్నివేశాలను సృష్టించడంలో వున్నది. రస హృదయాలలో స్పందింప జేస్తుంది. అట్టి సాహిత్యాన్ని వారు తమ పదాలలో పాడిగారు. ప్రతిమలూ, ప్రతిభావమూ ఏటిపర్ణనా — వూహించిన ప్రయోజనాన్ని సిద్ధించడానికి దోహదమిస్తున్నవి. సర్వత్రా వ్యాప్తమై ప్రచారంలోవుండటానికి కారణం సాహిత్యపటిష్ఠతమే.

శ్రీ నోరి నరసింహశాస్త్రి: క్షేత్రయ్య పదాలలో శృంగారం. పచ్చి శృంగారం— అసభ్యమా? అతడు దేశదేశాలు, ఆస్థానాలు దర్శించి ఆయా ప్రాంతాల రచించిన పదాలాలివి. ఆకాలంలో అవన్నీ స్వీకరించినవని సరిత్తించాలి. శృంగారంలో పచ్చి — అనేది లేదు. శృంగారానికి— కాలాన్నిబట్టి గణన వుంటుంది. సన్నివేశాలు రసవంతంగా చెప్పటంలోనే యీ పదాల విశిష్టత వుంది. అనసూదర్ల బ్రహ్మస్వరూపం — యీ దేహంలోనే వున్నదంటారు.

శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ: క్షేత్రయ్య సంగీతం — ఆంధ్రుల సంగీత విశిష్టత— క్రమపరిణామమే క్షేత్రయ్య పదాలు ప్రజాహృదయసీమాయాత్రకమైనవే, ప్రచారంతో శాశ్వతమైనవి.

గోష్ఠిలో పాల్గొన్న పండితుల ప్రసంగాలపై అధ్యక్షులు సమీక్షించారు. చివరకు శ్రీ అనంత కృష్ణశర్మ ప్రసంగించారు.

గోష్ఠిలో పాల్గొనిన పండితులకు శ్రీమతి లక్ష్మీకాంతమ్మకు పసుపు కుంకుమ, చీరయు, మిగతావారికి శాల్వలను బహూకరించారు. (మ.వి.)

ఏలూరులో

ఏలూరు, ఆగస్టు 13:— రాష్ట్ర సంగీత నాటక అకాడమీసూచననుసరించి స్థానిక శిల్పాగరాజగానసభలో క్షేత్రయ్య త్రిశత వర్ధంతి 11వ తేదిని జరిగింది. సభకు జిల్లాజడ్జి శ్రీ ఎన్. వెంకటరావు అధ్యక్షతవహించారు. అకాడమీ కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు ప్రారంభోత్సవం జరిపారు.

కావ్యప్రధానంగా ప్రాదుర్భవించిన పద్ధతి క్రమంగా శృంగారభక్తియై ఆపై సభగపదారాధనకు మార్గమైన మధురభక్తిగా రూపొందినదనీ శృంగారభక్తి శంకరాచార్యునికి పూర్వంనుంచీ అమలులో వున్నదని, శ్రీరామకృష్ణ పరమహంస అంతవాడు దీనిని అనుకరించినవాడని శ్రీ సూర్యచంద్రరావు అన్నారు.

సాహిత్యంలోనే కాక రాగ భావాలలో కూడా క్షేత్రయ్య పదాలు వన్నె కెక్కినవనీ, ఆయన రచించిన 4వేల పదాలకు మూడువందలుమాత్రమే మనకు లభ్యం అవుతున్నాయని కూడా ఆయన వచించారు. ఈ పదాలు సంగీత ప్రధానాలైనా నాట్యానికి కూడా అనుకూలమైనవని ఆయన వచించారు.

సనాతన కళాసాంప్రదాయవికాసానికి రాష్ట్ర అకాడమీ కృషిచేస్తున్నదనీ, చెబుతూ స్థానిక సభ చేస్తున్న ఉత్తమ కృషిని ఆయన అభినందించారు.

అన్నావేరి ప్రభావంచేత, అనతికాలంలోనే వేలాది పదాలను రచిస్తూ, తంజావూరు, మధుర, గోల్కొండలాది (రాజా స్థానాలను, దర్శించి చేసిన క్షేత్రయ్య చిరస్మరణీయుడని శ్రీ ఎన్. వెంకటరావు వచించారు.

క్షేత్రయ్య పదాలు, పశుప్రాయమైన కామవృత్తి ప్రధానాలు కావు. అవి భావశృంగారమయాలు. శృంగారాన్ని ప్రధానంగావరించి, ప్రజలలో భక్తి రసాన్ని వెద జల్లిన పుణ్యాత్ముడాతడు. గురుగంభీర భావజలతతో, మధుర మధురాతి రాగస్వపుణితో, సిద్ధ అభినయరీతులతో, భక్తిలోసారస్యంతో సుభాలించి, సొగసుకార్యలు తోగిగిరిసివి క్షేత్రయ్య పదాలు అని శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి వ్యాఖ్యానించారు.

శ్రీ సూర్యచంద్రరావును నూతన వస్త్రాలతో సభ సత్కరించింది.

కుమారి ఎస్. కనకదుర్గ బృందం (విజయవాడ) నాట్యప్రదర్శనం జరిగింది.

సభ కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు కృతజ్ఞత చెప్పారు.

తక్కువఖర్చుతో త్వరితగతిని బొకారో నిర్మాణానికి అవకాశం

దస్తూర్ కంపెనీ పథకంపై ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 13—

బొకారోవద్ద నెలకొల్ప సంకల్పించుకొన్న 40 లక్షల టన్నుల ఉత్పత్తిశక్తిగల ఉక్కుకర్మాగారాన్ని తక్కువ వ్యయంతో, త్వరితగతిని-ఇప్పటినుంచి ఏడు సంవత్సరాలలోగా ఏర్పాటు చేయదగు అవకాశాలు కలవని ఉక్కువ్యవహారాలలో భారతప్రభుత్వం సలహాదారులైన మెస్సర్స్ దస్తూర్ అండ్ కంపెనీవారు తెలియజేసినట్లు భావించబడుతున్నది.

ఈ కంపెనీవారు సూచించిన పథకం, అమెరికా ఉక్కు నిపుణుల బృందం తమ నివేదికలో సూచించిన పథకానికి ఇంచుమించు దగ్గరగా ఉన్నట్లు తెలుస్తున్నది.

బొకారో ప్రాజెక్టు విషయమై మెస్సర్సు దస్తూర్ అండ్ కంపెనీవారు ఇప్పటికే ఒక తుది నివేదికను ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రిత్వ శాఖకు అందజేశారని, ఇప్పుడా నివేదికను మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని తెలియవచ్చింది.

అంతేకాక ఈ ప్రాజెక్టు నిర్మాణానికై అమెరికా నిపుణులు అంచనా వేసిన వ్యయంకంటె మెస్సర్సు దస్తూర్ అండ్ కంపెనీ వారు అంచనా వేసిన వ్యయం చాలా తక్కువ అని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి విదేశమారక ద్రవ్యరూపంలోనేడాబ్బు వెయ్యిమిలియన్ డాలర్ల వ్యయం కాగలదని అమెరికా నిపుణులు అంచనా వేయగా, దస్తూర్ అండ్ కంపెనీవారు అంతకంటె చాలా తక్కువ వ్యయంతోనే ప్రాజెక్టును నిర్మించవచ్చునని సూచించారని అధికార వర్గాలవారు తెలియజేస్తున్నట్లు భావించబడుతున్నది. అందువల్ల ఈ కంపెనీవారు అందజేసిన నివేదికపట్ల అమెరికా అధికారాలు మిక్కిలి ఆసక్తిని ప్రకటిస్తున్నారని, దీనికి సంబంధించిన వివిధ అంశాలను భారత ప్రభుత్వం నుండి తెలుసుకో గోరుతున్నారని తెలుస్తున్నది.

అయితే అమెరికా అధికారులు ఈ ప్రాజెక్టు విషయమై ఇలా మరొకసారి వివరాలను కోరడంలో ఉద్దేశం, మరొకసారి సర్వే జరపాలని మాత్రం కాదని, బొకారో విషయమై ముడిపన్నుల పరిస్థితిలో వివరాలను మరొకసారి పరిచయించుకునే నిమిత్తమే వారిలా కోరుతున్నారని ఉక్కు మంత్రిత్వ శాఖవర్గాలవారు పేర్కొంటున్నారు.

అమెరికా నిపుణులు మరొకసారి సాంకేతిక పరిశీలన జరపాలనే దానికి ఉక్కుమంత్రిత్వశాఖ తెలియ జేసిన అభ్యంతరాన్ని ప్రధాని నెహ్రూ కూడా ఆమోదించారని, కనుక వారు మరొకసారి సర్వే చేయుటమనే సమస్య లేదని తెలుస్తున్నది.

సమితి ప్రతినిధివర్గానికి విజయలక్ష్మి పండిట్ నాయకత్వం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 13:—దీర్ఘకాలం విరామం తర్వాత మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తిరిగి ఈ యేడాది మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి భారతప్రతినిధివర్గ నాయకురాలుగా వెళుతున్నారు.

జనరల్ అసెంబ్లీకి ఉపాధ్యక్షపదవి డాక్టర్ జకీర్‌హుస్సేన్‌ను పంపడానికిగల అవకాశాలను పరిశీలించిన పిమ్మట శ్రీమతి పండిట్ నియామకం ఆమోదించబడింది. రాజ్యాంగ మర్యాదకు సంబంధించిన కారణాలదృష్ట్యా శ్రీ జకీర్ హుస్సేన్‌ను పంపే ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించింది.

శ్రీమతి పండిట్‌నాయకత్వాన జనరల్ అసెంబ్లీకి ఈ యేడాదివెళ్లే ప్రతినిధివర్గంలో రాజ్యసభ సభ్యుడు శ్రీ జి. ఎస్. పాథక్, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వంలో విద్యాశాఖామంత్రి శ్రీ జి. ఎమ్. సదిక్‌గార్లుకూడా చేర్చబడవచ్చు. శ్రీ జి. ఎస్. పాథక్ లోగడ అనేకసందర్భాలలో సమితిజనరల్ అసెంబ్లీకి ప్రతినిధిగా వెళ్లారు.

జనరల్ అసెంబ్లీలో పాకిస్తాన్ తిరిగికాశ్మీర్ సమస్యను చర్చకు ప్రతిపాదించవచ్చునని భారత ప్రభుత్వం భావించడమే ప్రతినిధివర్గంలో శ్రీ జి. ఎమ్. సదిక్‌ను చేర్చవచ్చుననుకోవడానికి కారణంగా చెప్పుకోవచ్చు.

ప్రతినిధివర్గానికి శ్రీమతి పండిట్‌ను నాయకురాలిగా ఎన్నుకొన్నందువల్ల మహారాష్ట్రకు తాత్కాలిక గవర్నర్‌గా ప్రభుత్వం మరొక వ్యక్తిని నియమించవలసివుంటుంది. అయితే శ్రీమతి పండిట్ జనరల్అసెంబ్లీ సమావేశంపూర్తి అయ్యేవరకు న్యూయార్క్‌లో ఉండకపోవచ్చునని అనుకుంటున్నారు.

బౌద్ధ ధర్మరక్షణకు బాలిక త్యాగం

సైగాన్, ఆగస్టు 13:—

దక్షిణవియత్నాంలో ఒక అమ్మాయి ప్రెసిడెంట్ నిగోడిన్‌డీమ్ అనుసరిస్తున్న మతవిధానాలకు నిరసనగా, ఒక పెద్దకత్తితో తన ఎడమచెయ్యి తెగకొట్టుకున్నది.

ఈ అమ్మాయి 18 సంవత్సరాల విద్యార్థిని. ఇలా, చెయ్యివిరగగొట్టుకున్న కారణంగా ఆమె, రక్తపుమడుగులో స్పృహతప్పుకుండా పడి ఉండగా కనుగొన్నారు. ఆ అమ్మాయి దగ్గర 3 ఉత్తరాలు కూడా కనుపించాయని, బౌద్ధులు అనుభవిస్తున్న దారుణ హింసలకు తాను ఈ చిన్నత్యాగం చేస్తున్నానని ఆ పిల్ల తనలేఖలో ప్రెసిడెంట్ నిగోడిన్‌కు తెలియజేసిందని బౌద్ధ ప్రతినిధి ఒకాయన వెల్లడించారు.

దక్షిణవియత్నాంలో, బౌద్ధులను అణచివేయడానికి దారుణమైన విధానాలు అనుసరించబడుతున్నాయి.

మాస్కో ఒప్పందంపై త్వరలోనే అల్జీరియా సంతకం

అల్జీర్సు, ఆగస్టు 13:— అణ్వస్త్ర పరీక్షల నిషేధసంధిపై లండన్, మాస్కో, వాషింగ్టన్‌లలో అల్జీరియా ప్రభుత్వం త్వరలోనే సంతకం చేయగలదని అభిజ్ఞవర్గాలవారు నిన్న ఇక్కడ వెల్లడించారు.

పాత హైదరాబాద్ బస్తీ అభివృద్ధి

శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ అధ్యక్షతను శాశ్వతకమిటీ ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 13:—

భవనాలు, కమ్యూనికేషన మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ అధ్యక్షతను పాత బస్తీ అభివృద్ధికి ఒక శాశ్వతకమిటీ ఆదివారం నెలకొల్పబడినది.

ఆదివారంరాత్రి మంత్రి భవనంలో జరిగిన పాతబస్తీ ప్రతినిధుల సమావేశంలో ఈ ఏర్పాటు జరిగింది.

మూసీనది ఉత్తరప్రక్క పాతబస్తీని విస్మరించి కొత్తనగరంలోనే అన్ని సౌకర్యాలను నెలకొల్పాలనే ప్రభుత్వధోరణిని సమావేశంలో కొంతమంది విమర్శించారు. పాతబస్తీలో బీదవారు అనేకమంది ఉన్నారనీ, అక్కడ యథార్థానికి ఒక్క పరిశ్రమకూడా లేదనీ ఆ సభ్యులు వివరించారు.

శ్రీ కిషన్‌భరాత్, శ్రీ మహమ్మదభాదర్ ఖాన్, కమిటీ ఉపాధ్యక్షులుగా, శ్రీ అక్బరాలీ సహారీ కార్యదర్శిగా, శ్రీ బి. రంగారావు సంయుక్త కార్యదర్శిగా, శ్రీ మహమ్మద్ ఆలీబేగ్ కోశాధికారిగా ఎన్నిక అయారు. నగరం నుండి ఎన్నిక అయిన లెజిస్లేటర్లు, పాతబస్తీ మునిసిపల్ కౌన్సిలర్లు ఈ కమిటీలో ఎక్స్—అఫీషియో సభ్యులుగా వ్యవహరిస్తారు. వీరుగాక సమావేశంలో ఇంకో పదకొండుమంది సభ్యులుగా ఎన్నిక అయారు.

పాతబస్తీ అభివృద్ధికి నిధులు వసూలు చేయడానికి సమావేశం నిర్ణయించింది. ఈ కమిటీ ఆగస్టు 18 వ తేదీన తిరిగి సమావేశం అవుతుంది. పాతబస్తీని అభివృద్ధి చేసేందుకు ఏయేచర్యలు తీసుకోవాలి, ముఖ్యమంత్రి స్వర్ణోత్సవాల సందర్భంగా విరాళంగా యివ్వబడిన మూడువేల ఒక వందరూపాయలు వినియోగించాలి, ఏ మార్గంలో నిధులు వసూలుచేయాలి మొదలగు విషయాలను ఆ సమావేశంలో చర్చిస్తారు.

ఉపసంఘం ఏర్పాటు

ముగ్గురుసభ్యులతో కూడిన ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడినది. శ్రీ రంగారావు, శ్రీ అక్బరాలీ సహారీ, శ్రీ సయ్యద్ మహమ్మద్ ఈ కమిటీలో సభ్యులు. అభివృద్ధి కమిటీ ఎలా వ్యవహరించాలో సూచించే నిబంధనావళిని ఈ ఉపసంఘం రూపొందిస్తుంది.

పాతబస్తీలో ప్రజల ఆర్థికాభివృద్ధికి కమిటీ కొన్ని పథకాలను రూపొందిస్తుందని శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ ఆంధ్రప్రభ విలేఖరికి తెలియజేశారు.

అక్కడి పిల్లలకు విద్యాసౌకర్యాలను ఏర్పాటు చేసే విషయాన్నిగూడా ఈ కమిటీ పరిశీలించి తగుఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. ప్రస్తుతం ఆ ప్రాంతం చాలా వెనుకబడి ఉన్నదని, పరిశ్రమలు గాని, మంచి కళాశాలలుగాని అక్కడ లేవని ఆయన పేర్కొన్నారు. అచటి ప్రజలు చాలా బీదవారన్నారు. పండుకారి ప్రజలు తిండికి కూడా లేక మాడుతునారని చెప్పారు. ఈ పరిస్థితిని ముఖ్యమంత్రి, తదితర మంత్రులు స్వయంగా చూచారని కూడా ఆయన చెప్పారు.

ఊరక భావాలు ప్రకటించినంత మాత్రంతో సమస్య పరిష్కరింపబడదనీ, పరిస్థితిని చక్కబరచడానికి సంయుక్తంగా ఆలోచించి మార్గాలను అన్వేషించాలని ఆయన పేర్కొన్నారు.

నిర్దిష్టప్రతిపాదనలను కమిటీ సిఫారసుచేసినప్పుడు వాటిని అమలుపరచడానికి ప్రభుత్వం పూనుకుని సహాయపడగలదని మంత్రి తెలియజేశారు.

కేంద్రహోంశాఖ రాజకీయ బాధితులకు ఇచ్చే గ్రాంటులు

కమ్యూనిస్టులకుకూడా లభించాయని రాజ్యసభలో శ్రీలాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 13:— రాజకీయబాధితులకు ఆర్థికసహాయం చేయడానికి తనవద్దగల గ్రాంటును కేవలం కాంగ్రెసువాదులకే పంపిణీ చేయబడుతున్నదనడంలో ఏమాత్రం నిజంలేదని కేంద్ర హోంశాఖమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఈ గ్రాంటు పొందినవారిలో అనేకమంది కమ్యూనిస్టులుకూడా వున్నారని ఆయన చెప్పారు.

అంతకుముందు హోంశాఖ ఉపమంత్రి మాట్లాడుతూ ఆర్థికసహాయంకోసం రాజకీయ బాధితులుపెట్టుకున్న దరఖాస్తులు మామూలుగా రాష్ట్రప్రభుత్వాలకు వారిస్వంత పథకాలను అనుసరించి సహాయంచేయమని కోరుతూ పంపించబడతాయని చెప్పారు.

ఇందుకోసం హోంమంత్రివద్దగల ప్రత్యేక గ్రాంటునుంచి చిన్నచిన్న మొత్తాలు రొఖ్ఖం రూపంలో రాష్ట్రప్రభుత్వం సిఫారసులు, దరఖాస్తుదారుని బాధ్యతలు ఇతరపరిస్థితులనుబట్టి ఇస్తూవుంటారనికూడా హోంశాఖ ఉపమంత్రి చెప్పారు.

ధన్‌బాద్‌లో టాక్సీడ్రైవర్ల సమ్మె

విద్యార్థుల ప్రవర్తనకు నిరసనగా

ధన్‌బాద్, ఆగస్టు 13:— కొందరు టాక్సీ డ్రైవర్లపై ఒక విద్యార్థుల గుంపు అక్రమంగా ప్రవర్తించినందుకు నిరసనగా ధన్‌బాద్, ఝరియాలోని టాక్సీలు, బస్సులు మూడువందలకు పైగా నిన్న నిలిపివేయబడ్డాయి.

విద్యార్థులు షహరాన్‌పూర్‌లో కొందరు టాక్సీ డ్రైవర్లపై చేయిచేసుకోవడమేగాక కొన్ని దుకాణాలను కూడా పాడుచేశారు.

హైదరాబాద్, ఆగస్టు 13:—కల్తీనెయ్యి అమ్మాడనే ఆరోపణపై శ్రీ సి. కందస్వామి అనే నేతివర్తకునికి నగర ఆరవమేజిస్ట్రేట్ రు 200లు జరిమానా విధించారు.

రఘువీరకు రాజ్యసభ జోహార్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 13 :— భారతీయ జనసంఘం అధ్యక్షుడు డాక్టర్ రఘువీర, శ్రీ పన్నాలాల్ సరోగి గార్ల మృతికి నేడు రాజ్యసభసభ్యులు తమ గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ రెండు నిమిషాలపాటు మౌనం వహించారు.

మార్కెట్ వీణ

ఏదో అనుకున్న ఆదాయం రాకపోతే ఆ వస్తువులను విధ్వంసం చేయనైనా చేస్తారుగాని, అడిగిన ధరకు ఇవ్వరు. ఈ అనౌచిత్యం అనాదిగా వర్తకంలో ఉన్నదేమో తెలియదుగాని, తాజాగామా అది పలుతావుల ప్రదర్శితం కాసాగింది.

ఒకప్పుడు కేవలం అనుకున్నంత ధర పలకలేదనే కసికొద్దీ, కొన్ని సుసంపన్న దేశాలలో సరుకును సగానికి సగం పాడుచేసేవారు.

అందులో ఆ వస్తువు తగినంత దొరకక పోయేసరికి, గిరాకీ హెచ్చేది.

అలాకాకపోతే, ఉన్నసరుకు సంతటినీ గుటగుటా ఎంతైనాసరే పెట్టి కొనివేయడం జరిగేది.

దానిని కొంతకాలం దాచేసరికి పద్దన్నా గిరాకీ హెచ్చేది.

అలా ధర బాగా పలుకుతున్నప్పుడే దానిని విడుదలచేయడం జరుగుతుంది.

ఇలా రకరకాలా ధరలను పెంచడానికి ఎత్తులు వేయడం అలవాటైనది.

దానినే రకరకాలుగా, దేశకాల పాత్రానుగుణంగా కొలది మార్పులు, కూర్పులు, చేర్పులు జరిపి అనువర్తింప జేస్తూ ఉంటారు.

హోటెలెందులో ఏకేటిరిగా పెద్ద చిక్కుడుకాయలు పండినవట.

బజారులో ఆ చిక్కుడుకాయలకు గిరాకీ కనిపించ లేదట.

కనీసం ఇంతైనా ఉండాలని వారనుకున్న ధరకూడా పలకలేదట.

అందుకని రెండువందల యాభై టన్నుల కాయలను వారు ధ్వంసం చేశారట.

గంగలో పోశారో, అగ్నిసాత్కారం చేశారో ఏదో ఒకటి చేశారు.

ఇది ఈ వారం ముచ్చట.

అలాగే పోయిన వారం పదహారు లక్షల టొమేటాయలను ధర పలకలేదని పాడుచేసివేశారు.

ఈ ఉదంతం "పబ్లిషార్ట్ కల్చరల్ ఆక్వర్సు" కు చెందిన కేంద్ర కార్యాలయం వారు ప్రకటించారు.

బజారులో విరివిగా కూరగాయలు ప్రస్తుతం కనిపించడమే ధర తగ్గడానికి కారణములట!

ఒకప్పుడు కాఫీగింజలూ, గోధుమలూ, పళ్ళు వంటివి కూడా మరీ తుచ్ఛమైన పైదేశాలలోధరలు పడిపోకుండా నిల్వకోసం కోసం, అలా వర్తకంలో ఎక్కువ లాభాలు సంపాదించడం కోసం సముద్రంలో పడవేసేవారని చదువుకున్నాం.

రకరకాలుగా, రకరకాల వస్తువులను మార్చి మరో రకం వస్తువులను సృష్టించే శాస్త్రీయ విజ్ఞానం పెరిగాక వీనిని అటు మళ్ళించడమేనా జరుగుతున్నది.

ఏమైనా అదే వస్తువులకు ధర తగ్గినప్పుడు అలాగే అమ్మడాం పోనీ అనుకోవడం జరగదు.

తుది సమృద్ధిగా ఉన్నా, లేకున్నా అవి ఎక్కువ ఖరీదు పెడితేనేసి సరుకు దొరకని స్థితిని ఎలాగో ఒక లాగున వీరు కల్పిస్తున్నారు.

ఏదో ఆశాజ దాటితే పాడైపోయే వస్తువులైతే కాదు, ఎన్నాళ్ళున్నా మరింత పదునెక్కే వానినీ ఇలా నేలపాలు చేయడం జరుగుతున్నది.

నిజానికి ఎక్కువైనా బజారులో సరుకుండక్కా ఎవరికి నష్టమో ?

కాస్త తక్కువధరలో వస్తువులు చిక్కుతున్నవన్నా, అందుకూ చేత కాసూ పీసం లేని వారు కావలసినంతమంది.

అసలు మనదేశంవంటి వానిలో పయితే ఇక చెప్పనవసరం లేదు.

పోనీ ధర హెచ్చితే ఆ పదార్థాలను పండించే వారికైనా అది ముట్టుతుందనే భరవసా లేదు.

సామాన్యంగా పంట పండించిన మామూలు రైతు తనపంటను కళ్లంలోనే అమ్ముకోవలసిన దురవస్థలో వుంటాడు.

అప్పుడేమో ఎంతకయినా అతను అమ్మక తప్పని స్థితి.

ఆ పంట ఆసరాతో తాను పొతికో పక్కో ఎక్కడో తెచ్చుకొని ఉంటాడు.

ఇవన్నీ నెత్తిమీదికి వచ్చి, ఎంతకైనా తెగనమ్మక తప్పని పరిస్థితిని కల్పిస్తాయి.

మరి నడుమ వర్తకులిలా కొని, ఆ తర్వాత అవి, కంట కనబడకుండా బిగించి, ఒక్కసారి ఆ ధర పైకి వెళ్ళిపోయేలా చేస్తారు.

ఏ కలిగిన రైతో తప్ప కొన్నాళ్ళఖునా పంటను నిల్వచేసుకోనూ లేదు.

ఇలా హెచ్చినదంతా మధ్య దళారులకే వెడుతుంది ?

ఏతావతా అటు పండించినవారికి గిట్టుబాటు కాదు.

మరి కొనేవారికి అంతకంటే సరసంగా దొరకదు.

నడుమంతరాన కొందరి బొక్కసాలు నింపడంకోసం ఏవేవో జరుగుతాయి.

వానిలోని భాగాలుగానే సరుకు కనబడకుండా దాచివెయ్యడం, సరుకును అమాంతం పాడుచెయ్యడం వగైరాలు నడుస్తాయి.

మరి ఆ సరుకు మొగంచూసే తాహతు కూడా లేని ఆపద లేని అలవరిమానే ఉంటే, వృథాగా ఇలా నేలపాలు చెయ్యడం ఎలా నాగరకమో మనవంటి సామాన్యులకు బోధపడదు.

సరుకు తగినంత ఉత్పత్తి జరిగితే పర్యవ్యా ధరలు తగ్గుతాయనడం కేవలం వూహాగానమే అన్నది ఇలాంటి వానివల్ల బోధపడుతుంది.

ఎంత తయారైనా పరిస్థితి మారేట్టు లేదు.

అస లీ పద్ధతిలోనే ఏదో లోపం ఉండాలి మరి!

కాకపోతే ఒకవేపు దొరక్క చచ్చేవాళ్లువున్నంటే మరోపక్క ధర పలకలేదని పాడుచేసేవారు పాడుచేస్తుంటే— ఈ విపరీతస్థితి ఎందువల్ల ఏర్పడుతున్నది దమకోవాలి ?

ఇదంతా మామూలు మనుషులకు అర్థంకాని అర్థనీతి.

దాని పోకడలు, రాకడలు అర్థంచేసుకొని ఎక్కడో ఉన్న కుబేరు లెవరో సాధ్యం తాడు పట్టుకొని ఈ నాటకమంతా ఆడిస్తూంటారు.

ఆ లీలామానుష విగ్రహుడు జగన్నాటకం ఆడిస్తుంటారు.

ఈ లీలా మానుష విగ్రహాలు అందులో మరో అంతర్నాటకం ఆడిస్తున్నారు.

మనం వట్టి బొమ్మలమైపోతున్నాం !

—పక్కం

నీరు
మానవజాతికి ప్రాణావసరం



రాధాకృష్ణ బోరింగ్ మెషీన్
మీ నీటి సమస్యలను సులభంగా, శీఘ్రంగా పరిష్కరించటానికి తోడ్పడుతుంది.
మా మెషీన్ రాతినేలనైనా 6" మందం వరకు డ్రిల్లు చేయగలదు. బోర్ చేయగలదు.
అమ్మకానికి, అద్దెకు లభించును.
వివరాలకు వ్రాయండి:
శ్రీ రాధాకృష్ణ ఇండస్ట్రీస్
కృష్ణరాయపురం, కోయంబత్తూరు-6.

రేడియో

గురువారం — ఆగస్టు 15
శక 1885 శ్రావణ 24

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం: 6—30 వందేమాతరం, కార్యక్రమ వివరణ, 6—35 భక్తి ముక్తావళి, 7—00 తె. వా., 8—10 ప్రస్తుతాంశం, 8—15 విజయవాడ ఎ కేం, — మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, స్వరబిందు రూపకం, రచన: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, స్వాతంత్ర్య గేయాలు, 1—30 జాతీయ గీతాలు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి కేం, 2—20 హైదరాబాద్ బి కేం, 2—30 విశ్వభారతి: రూపకం, 3—00 విక్రాంత భారతం సంగీత నాటిక, రచన: బి. ఆర్. ఆర్. శాస్త్రి, సమర్పణ: ఎమ్. జె. రావు, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ ఓ.ఐ.కె, 7—45 రాగం తానం పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8—40 వివిధ సంగీతం, 8—45 నగరబాయ్ హాంగల్ కుమార్ గంధర్వ, 9—30 స్వతంత్రతాపూర్తి సంగీత రూపకం, 10—00 బాలా సాహెబ్ పూంఛ్‌వాలే: ఖయాల్.

హైదరాబాద్ — బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ కేం, 1—00 వేణువు: నిలయ విద్వాంసుడు, 1—30 హైదరాబాద్ ఎ కేం, 2—00 వాతావరణ సూచన, వేణువు: నిలయవిద్వాంసుడు, 2—30 హైదరాబాద్ ఎ కేం, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ కేం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, బాలచంద్రుడు ఒగ్గు కథ, పి. లక్ష్మీకాంత మోహన్: బృందం, 7—00 తె. వా., 7—15 నగరంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవాలపై రేడియో సమీక్ష, 7—30 స్వాతంత్ర్య దినోత్సవ సందేశము డా. నీలం సంజీవరెడ్డి (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి) 7—45 హైదరాబాద్ ఎ కేం, 8—45 లలిత సంగీతం, 9—25 వివిధ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ కేం, 10—00 శ్రీ త్యాగరాజ సంగీత రూపకం, (విజయవాడనుండి రిలే).

విజయవాడ — 357.1 మీ

ఉదయం: 6—30 వందేమాతరం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, వ్యాఖ్యానం: రచన: వెంకట పార్వతీశ్వర కవులు, 6—55 భక్తి ముక్తావళి, 7—00 తె. వా., 8—10 నేటి విశేషం, 8—15 ఆహ్వానం, పి. వి. సుబ్బన్న శతావధాని, మధ్యాహ్నం: 1—00 షేక్ చినమౌలా సాహెబ్: నాదస్వరం, తిరుమల రాఘవయ్య: డోలు, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, స్వతంత్రభారతి రూపకం, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—30 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం డా. ఎన్. సంజీవరెడ్డి (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి) 9—30 స్వతంత్రతా పురాక్ సంగీత రూపకము: మూలం: సరేంద్రశర్మ, (హైదరాబాద్ నుండి రిలే), 10—00 శ్రీత్యాగరాజ సంగీత రూపకం.

మద్రాస్ — ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 8—00 మధురగీతం, 8—30 టి. ఎస్. సౌందరరాజన్, మధ్యాహ్నం: 1—30 మహిళామండలి శ్రీలకార్యక్రమము, దేశంకోసం నాటిక రచన: జి. సుందరమ్మ, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—45 ఏ. శాంత, 3—00 హైదరాబాద్ నుండి రిలే, సాయంత్రము: 5—30 ఎస్. కె. స్వామినాథ పిళ్ళై, 8—15 గీతమంజరి, 8—40 వాద్య సంగీతం, 9—00 తిరువేంగడం ఎస్. ఎస్.

మణిభాగవతార్, 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ — బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ కేం, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 సంగీత రూపకం, 8—10 వీణా యుగళం, 8—30 మద్రాస్ ఎ కేం, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమము, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 3—00 రేడియో సంక్షిప్త చిత్రగీతం, సాయంత్రము: 6—35 టి. కె. రామచంద్రన్, 7—00 తె. వా., 7—15 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 7—40 వివిధ సంగీతం, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 10—00 సంగీతామృతం, 10—35 ప్రసార సమాప్తి.

'దక్షిణ భారత చరిత్ర సమదృష్టితో రచించాలి'

నెల్లూరుసభలో శ్రీ. యం. రామారావు అభిభాషణ

నెల్లూరు, ఆగస్టు 12:— శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో హిస్టరీడిపార్టుమెంటు అధిపతి డాక్టర్ యం. రామారావు దక్షిణాపథ చరిత్ర సమదృష్టితో రచింపబడలేదని శనివారమిక్కడ ఉపన్యసిస్తూ విమర్శించారు.

చరిత్ర పాఠ్య పుస్తకాలు రచించినవారిలో చాలామంది ఉత్తరాదివారు కావడమే అందుకు ప్రధానకారణమని ఆయన అన్నారు. ఆయన వి. ఆర్. కాలేజి విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ పైని పేర్కొన్న అభిప్రాయం ప్రకటించారు.

దక్షిణ భారతంలోని అద్భుత శిల్పసంపద, నాగార్జునసాగర్ చారిత్రక పరిశోధనలవల్ల దక్షిణాపథంలో మహోజ్వల, వైభవ వారసత్వ పరిస్థితులున్నట్లు నిదర్శనాలు కనబడినవని చెప్పారు.

చరిత్ర పరిశోధకులు సమగ్ర దృష్టి అలవరచుకోవాలని ఆయన పదించారు. కాలగతిని వారు గమనించడం ముఖ్యమని కూడా ఆయన చెప్పారు. వారు అభ్యుదయ పరంపరను, వివిధ ఉద్యమాలను పరిశీలించాలన్నారు. చైనావారి దాడినిబట్టి హిమాలయాలు ఇండియాకు పెట్టని గోడ అని, ప్రకృతి సిద్ధమైన కుడ్యమని, అవిరాట అత్యంతాలని పూర్వులనుకునేవారు యుక్ చెల్ల నేరదని ఆయన చెప్పారు.

నెల్లూరు వి. ఆర్. కాలేజి ప్రిన్సిపల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి అతిథికి స్వాగతమిచ్చారు.

శ్రీ వాసుదేవశాస్త్రి అభయంకర్ శత వార్షికోత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 12:— ప్రస్తుత విధానాలేగనుక కొనసాగినట్లయితే శాస్త్రాల చక్కగా బోధించే విద్వాంసులకొరత ఏర్పడగలదని ఉస్మానియాయూనివర్సిటీ రీడరు శ్రీ ఖిలం పర్ల రంగాచార్యులు నేడిక్కడ అన్నారు.

ఆంధ్రా ఓరియంటల్ కాలేజీలో జరిగిన శ్రీ వాసుదేవశాస్త్రి అభయంకర్ శతవార్షికోత్సవాలు—శిరంగాచార్యులు అధ్యక్షత వహిస్తూ సంస్కృతం, శాస్త్రాలు సంప్రదాయపద్ధతిని చదవాలని, విద్యార్థులకు ప్రోత్సాహకరమైన ఉపకారవేతనాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

హైస్కూళ్లలోనూ, కళాశాలలలోనూ పండితులను సమానంగా చూడాలని ఆయన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పండితులను ప్రోత్సహించడానికి తగినచర్యలు వెంటనే తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

సంస్కృత భాషాప్రచారిణీసభ, ఆంధ్రా ఓరియంటల్ కాలేజి, విజ్ఞానవర్ధనీ పరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంక్రింద ఈ సభ జరిగింది. శ్రీ డి. జి. పాఠే, శ్రీ వాసుదేవశాస్త్రి, శ్రీ ఇ. వి. వి. రాఘవాచారి, శ్రీ పి.జి. లాక్ష్మీపట్టాభులు ప్రసంగించారు.

'పూర్వ వైభవ స్మరణతో తృప్తిపడక, కృషితో ప్రగతి సాధించాలి'

యువకులకు మంత్రి ఏ. సి. సుబ్బారెడ్డి ప్రబోధం

నెల్లూరు, ఆగస్టు 12:— "ఇతిహాసం మనప్రాచీనవైభవాన్ని సంస్మరించుకొంటూ గర్వపడుతూ కాలాన్నిపడంతగదు. మనకుమనం మనప్రజ్ఞను నిరూపించుకొని, సంఘటితశక్తితో దేశరక్షణకుకృషి సల్పు విడువకుండా సాగించాలి" అని ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మొన్నసాయంకాలం ఇక్కడ యువజన కాంగ్రెస్ దినోత్సవసభలో ఉద్బోధించారు.

సభ కో ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకులో జరిగింది. శాసనసభ్యుడు నెల్లూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

నెల్లూరుజిల్లా యువజనకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎల్. పి. కృష్ణారెడ్డి మంత్రికి స్వాగతం పలికారు.

మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి తన ఉపన్యాసంలో దుర్మార్గులయిన చైనీయుల దెబ్బకు దానికి మనం సిద్ధులం కావాలని చెప్పారు. ప్రజాసేవావ్యాసక్తి విద్యయువవిజ్ఞానం కలిగించి యువకులు దేశానికి నాయకత్వం వహించడానికి, త్యాగంచెయ్యడానికి సంసిద్ధులు కావాలని ప్రబోధించారు.

పశ్చిమ కృష్ణాజిల్లా భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షుని నియామకం

విజయవాడ, ఆగస్టు 12:— ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షులు శ్రీ మండలి నరసింగరావు (ఎం. ఎల్. సి.) పశ్చిమ కృష్ణాజిల్లా భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షులుగా శ్రీ దుగ్గిరాల సత్యనారాయణరావు ను 63—64 సంవత్సరమునకు నియమిస్తూ చార్జి తీసుకొనవలసినదిగా ఉత్తరువులు జారీచేసినారు.

నిర్బంధ పొదుపు పథకానికి నిరసన

పిఠాపురం, ఆగస్టు 12:— ప్రభుత్వనిర్బంధ పొదుపు ఉద్యమానికి కిర్లంపూడి సుగర్ మిల్లు పనివారి వేతనాలనుండి డబ్బు తగ్గించినందుకు నిరసనగా మిల్లులోని కార్మికులు, ఉద్యోగులు, జీతం ఒకరోజు ఆలస్యంగా తీసుకున్నారు. ప్రతినెల 7వ తేదీన తీసుకునేవారు. ఈ నెల 8వ తేదీన తీసుకున్నారు. (పి. ఏ.)

ఇసుకపల్లిలో హరిజనదినోత్సవం

పిఠాపురం, ఆగస్టు 12:— పిఠాపురం పంచాయతీ సమితి ఆధ్వర్యాన హరిజన దినోత్సవం జూలై 30వ తేదీని ఇసుకపల్లి గ్రామంలో జరిగింది. సమితి అభివృద్ధి అధికారి శ్రీ డి. నారాయణమూర్తి, సమితి అధికారులు, హరిజనోద్ధరణ, గ్రామీణారక్షణ, దళము, శ్రామిక బ్యాంకులు గురించి, ప్రసంగించారు. గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ వడింపల్లి వీర సూరపురాజు, గృహాలంకరణ, ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. (పి. ఏ.)

బస్సుక్రిందపడి ఒకని మరణం

మంగళగిరి, ఆగస్టు 12:— మంగళగిరి గుంటూరుమధ్య 10వతేదీ ప్రొద్దుటంకు రోడ్డున కంతేరు సమీపమున తిరుపతి దేవస్థానం బస్సు క్రిందబడుకు పడి మరణించాడు. ఇతని వయస్సు 50 ఏళ్ళు.

తాడికొండ పోలీసువారు పంచాయతీ జరిపి శవాన్ని పరీక్ష నిమిత్తం గుంటూరు జనరల్ హాస్పిటలుకు పంపి దర్యాప్తు చేస్తున్నారు. (పి. ఏ.)

జాండు
కాఫో - కోడి - పకాసా
దగ్గు మందు

దాని సువాసన మనోహరమైనది కుటుంబము వాడదగిన సబ్బు - హమామ్ - టాటా ఉత్పత్తి

ఎందువల్ల బర్కిలీ సిగరెట్లు బహు మంచివి?
శతన క్రమంలో నాలుగవది



సిగరెట్లకు ముందు టిష్యూ కాగితం, తర్వాత తగరపు రేకువంటి మెటల్ ఫాయిల్ చుట్టి, అటుపిమ్మట అట్టపెట్టెలలో పెట్టినందున తాజాదనం, కమ్మదనం, సువాసన అలాగే వుండగలవు. ఇంత జాగ్రత్తగా బర్కిలీ సిగరెట్లను పెట్టెలలో పెట్టి మీకు చేరేటట్లు చేయటం జరుగుతున్నందున అవి కమ్మని రుచి కలిగివుంటవి. ధారాళంగా పొగనిచ్చి, సర్వదా ఉత్సాహం కలిగించగలవు.

కమ్మని రుచి ధారాళమైన పొగ



35 న.పై.
70 న.పై.

✲ ప్రతి బర్కిలీ సిగరెట్టుపెట్టెమీదవున్న నక్షత్రం గుర్తు, ఇది ప్రఖ్యాతమైన డబ్ల్యు. డి. & హెచ్. ఒ. విల్స్ కంపెనీ తయారుచేసినదని గ్యారంటీ.

BKC-1876

మద్రాసు పౌరుల చిరకాల వాంఛితం నెరవేరింది
నేడే బ్రహ్మాండమైన ప్రారంభము
రాత్రి 8 గం.లకు బ్రహ్మాండమైన, ఉత్సాహకరమైన, నిర్విరామమైన ప్రదర్శనమును రంగురంగుల స్పాట్-లైట్లలో సర్కసు చరిత్రలో ప్రథమంగా ప్రవేశ పెట్టుచున్నాము.

ప్రతిదినం 2 ఆటలు సా. 6-30 గం. & రా. 9-30 గం.లకు
శని ఆదివారాలు 3 ఆటలు,
సా. 3 గం., 6-30 గం. & రా. 9-30 గం.లకు
రేట్లు: బాక్సు సీటు రు. 5-, రిజర్వుడు తరగతి రు. 3/50, మొదటి తరగతి రు. 2/50, రెండవ తరగతి రు. 1/50, గాలరీ 0-80 న.పై.
2వ తరగతి, గాలరీ మినహా అన్ని తరగతులకు ఉ. 9 గం. నుండి మ. 12 గం. వరకు సర్కసు ఆఫీసువద్ద అడ్వాన్సు బుకింగు.

గెలవండి రూ.35,000

ఎవరెడీ టార్చి పోటీలో పాల్గొనండి మీరు గెలువవచ్చును

పోటీ ముగింపు తేదీ నవంబరు 5, 1963

మీరు ఏమి చేయాలో యీ దిగువ తెలుపబడినది: మీరిప్పు డిబ్బుకు "ఎవరెడీ" టార్చి అధిక విలువ విచ్చువనుటకు 12 కారణాలను ఎంట్రీ ఫారంలో తెల్పినాము. వీటిలోని 8 కారణాలను తీసుకొని ప్రాముఖ్యతనుబట్టి వాటిని వరుసగా వ్రాయండి.

నియమ నిబంధనలు

1. [illegible]
2. ఆగస్టు 15, 1963 నుండి నవంబరు 5, 1963 వేకు గల క్యాష్ ...
3. [illegible]
4. [illegible]
5. [illegible]
6. [illegible]
7. [illegible]
8. [illegible]
9. [illegible]
10. [illegible]
11. [illegible]
12. [illegible]

మీ ఎంట్రీలను యీ విలాసమునకు పంపండి:
"ఎవరెడీ" టార్చి కంటెస్ట్
పోస్టు బాక్సు నెం. 360, మద్రాసు - 1

ఎంట్రీ ఫారంలు రిజిస్టర్డ్ "ఎవరెడీ" టార్చి డీలర్లవద్దనుకూడా లభించును.

ఎంట్రీ ఫారం

1. దాని పోకస్ చాలా శక్తివంతమైనది — కిల్ల కాంతినిచ్చును
2. మీకు కావలసినప్పుడు వెలిగించుకోవచ్చును
3. ఏ ఇబ్బంది లేకుండా చాలా కాలం పనిచేయును
4. శ్రేష్టమైన రిప్లెక్టర్ అమర్చబడి వుంది
5. మీరిచ్చు డబ్బుకంటె హెచ్చు విలువ నిచ్చును
6. ప్రయాణంలో వీలుగా తీసుకుపోయే వీలు గల్గి
7. ప్రపంచ ఖ్యాతి గడించిన "ఎవరెడీ" స్విచ్ అమర్చబడి వుంది
8. ప్రతి టార్చితో "ఎవరెడీ" బ్యాటరీ వుంటుంది
9. ఆక్సిజిరెన్ ప్రపంచంలోని ఓ అమోఘమైన "ఎవరెడీ" టార్చి ఫ్యాక్టరీలో తయారుచేయబడింది
10. "ఎవరెడీ" వారు కడకటాల టార్చిలను తరచుమైన ధరలకు అందజేయుచున్నారు
11. "ఎవరెడీ" టార్చి చాలాకాలం వర్రమైనది, నాణ్యమైనది, బాగా పనిచేయును
12. దానిని "ఎవరెడీ" వారు తయారుచేసారు. అనగా ప్రపంచంలోకెల్లా టార్చి తయారీలో విశేష అనుభవజ్ఞులు

ఈ ఎంట్రీ ఫారాన్ని పూర్తిచేయటం చాలా సులభం. మాకు 12వ కారణం (దానిని "ఎవరెడీ" వారు తయారుచేసారు. ప్రపంచంలోకెల్లా టార్చి తయారీలో విశేష అనుభవజ్ఞులు) అతి ముఖ్యమైనదిగా తోచుచున్నది. అందువల్ల దిగువనున్న 1వ గడిలో 12వి వ్రాయుచున్నాము. ప్రాముఖ్యతననుసరించి మీ కారణం 2వదని మీకు తోచిన దానిని 2వ గడిలో వ్రాయండి. అలా 4వదిగాని ప్రాముఖ్యతననుసరించి 2వ కారణమని తోచిన 2వ గడిలో వ్రాయండి. అలాగే మిగతా కారణాలు వ్రాసి 9 గళ్ళు పూరించండి.

ప్రాముఖ్యత క్రమము

1st	2nd	3rd	4th	5th	6th	7th	8th	9th
12								

FOR OFFICE USE ONLY

పేరు (పెద్ద అక్షరములు) ....
చిరునామ (పెద్ద అక్షరములు) ....
డీలరు పేరు (పెద్ద అక్షరములు) ....
చిరునామ (పెద్ద అక్షరములు) ....



అల్విన్ 8.1 ఘ.అ. రెఫ్రిజిరేటర్; ఫిలిప్స్ మెయిన్స్ రేడియో; బెంగాల్ పాటరీస్ డిన్నర్ సెట్టు; 4 ఉపయోగపడు ఒమేగా చేతి గడియారం; ఒక కెటిల్, ఒక హాట్ ప్లేటుతో సహా ఒక క్రీస్టన్ ఎలక్ట్రిక్ కుకింగ్ రేంజ్; నాలుగు 56" స్వీప్ ఇండియా సీలింగ్ పంకాలు.
మరియు మీరు అభ్యసించిన ఏ హాల్ స్టేషన్‌కైనా వెళ్ళి గదుల వసతి ... విమాన ప్రయాణం ... రూ. 500.
లేదా రూ.10,000 రొక్కం

హిమాలయ్ రెఫ్రిజిరేటర్; 4 ఉపయోగపడు ఒమేగా చేతి గడియారం; ఒక 56" స్వీప్ ఇండియా సీలింగ్ పంకా; ... రికార్డు ప్లేయరుతో కలిపివున్న ట్రాన్సిస్టర్ రేడియో; ఉషా కుట్టు మెషిన్ (ఉషా మోటార్); బెంగాల్ పాటరీస్ టీ సెట్; ... స్టవ్ అల్యూమినా
లేదా రూ.4,000 రొక్కం



ఫిలిప్స్ పెర్ఫెక్టిన రేడియో, క్రీస్టన్ ఎలక్ట్రిక్ గోడ గడియారం (12" వ్యాసం); ఇంపీరియల్ ఎలక్ట్రిక్ ఇస్త్రీపెట్టె; రాలీ సైకిల్; ఉషా కుట్టు మెషిన్; సింగిల్ డైలర్.
లేదా రూ.1,000 రొక్కం

ఇవిగాక ఒక్కొక్కటి రూ. 10/- విలువచేసే 2000 యితర బహుమతులున్నవి.

JWTUE 1604

నేడే
చూడండి!
అందాల ఆంధ్రతార
జమున నటించిన
సంగీత, హాస్య రస
డిటెక్టివ్ చిత్రం...
ఏ. జి. ఫిలింస్
పక్‌రాజ్
జమున..కిషోర్‌కుమార్
ప్రాణ్..లలితా పావర్
సంగీతం: చిత్రగుప్త
దర్శకత్వం. శక్తిసామంత్
ప్రీమియర్
*

TARAKA
మ్యాటినీతో ప్రారంభం
రోజుకు 3 ఆటలు.
ఆది. పండుగలు-4 ఆటలు.
విజయవాడ-అలంకార్
నెల్లూరు-న్యూటాకీస్ పిక్చర్ ప్యాలెస్

యూనివర్సల్ స్క్రూస్


అడిషనల్
ఫస్ట్ మున్సిఫ్‌వారి కోర్టు,
బెంగళూరు.

O.S. No. 338/1962

వాది :—
ఓ. రాజరత్నంశెట్టి అండ్ సన్స్,
బెంగళూరు — 2.

ప్రతివాదులు :—
1. ఎం. ఏ. సాబ్జాన్.
2. కె. ఖాన్.
3. ఎం. నజీరుద్దీన్.
కమ్మర్షియల్ ఏజన్సీస్‌లోని భాగస్తులందరు, తిమ్మనచెర్ల పోస్టు, గుంతకల్లు, అనంతపురం జిల్లా.

ప్రతివాదులకు :—
పై చెప్పబడిన కేసు మీపైన రు. 600/- మరియు వడ్డీ, కోర్టు ఖర్చులకు దాఖలు చేయబడినది. ఈ కేసు ప్రతివాదుల హాజరు కొరకై 22—8—1963 తేది, ఉదయం 11—00 గం.కు నిర్ణయింపబడినది. మీరు పైకనుపరచిన తారీఖున హాజరు కానియెడల, ఏకపక్షము తీర్మానింపబడును.

కోర్టువారి ఉత్తర్వు ప్రకారము,
(సం) ఎస్. ఎస్. రంగరాజన్,
వాది తరఫున న్యాయవాదులు.

రాష్ట్రంలో బాలికలకు ఎన్.సి.సి. రైఫిల్ దళం

త్వరలోనే ఏర్పాటుచేస్తున్నట్లు డైరెక్టర్ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 13:— రాష్ట్రంలోని బాలికలకు త్వరలోనే రెండు ఎన్. సి. సి. రైఫిల్ దళాలు ఏర్పాటుచేస్తున్నారు. ఇందులో 4,800 కేడెట్లు వుంటారు.

ఎన్. సి. సి. డైరెక్టరు ఎయిర్ కమొడోర్ పి. సత్యనారాయణ పత్రికలవారితో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఈ పథకాన్ని ఆమోదించాయనీ, 2,400 కేడెట్లుగల ఒక దళం హైదరాబాద్‌లోనూ, రెండవది గుంటూరులోనూ వుంటాయని చెప్పారు.

ఈ దళాలలోని కేడెట్లకు బోధకులుగా పనిచేసేవారిని ప్రైవేటుగా పరీక్షలకు హాజరు అయ్యేందుకు అనుమతి ఇచ్చినందుకు ఉస్మానియా యూనివర్సిటీ అధికారుల చర్యను ఆయన ప్రశంసించారు.

ఎన్. సి. సి. ని నిర్బంధం చేయకముందు కూడా రాష్ట్రంలో ఎక్కువమంది చేరుతూ వచ్చారని ఎయిర్ కమొడోర్ సత్యనారాయణ అన్నారు.

బాలికలను కళాశాలలనుంచి ఎన్. సి. సి. దళాలలోకి తీసుకుని 'రైఫిల్ ప్రయోగం' లో శిక్షణ ఇవ్వబడుతుందని ఎన్. సి. సి. డైరెక్టరు చెప్పారు.

రాష్ట్రంలో ఎన్. సి. సి. నిర్బంధ పథకం 90 కేంద్రాలలో ఆగస్టు 14, 15 తేదీలలో ప్రారంభించ బడుతుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్సులో ఈ పథకానికి ప్రారంభోత్సవం చేస్తారని అందులో 7 వేలమంది కేడెట్లు పైగా పాల్గొనవచ్చునని ఆయన చెప్పారు.

ఇతర జిల్లాలలో ఈ పథకాన్ని జిల్లాకలక్టర్లు, ఇతర అధికార్లు ప్రారంభిస్తారు.

విశాఖపట్టణంలో రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్. ఎమ్. శ్రీనగేష్ ప్రారంభిస్తారు.

ఎన్. సి. సి. వల్ల, జాతీయ క్రమశిక్షణా పథకం దెబ్బతినే ప్రమాదం ఏదైనా వున్నదా అని ప్రశ్నించగా అలాంటిది ఏదీ వుండదనీ, ఏమైనప్పటికీ న్యూఢిల్లీలోని ఉన్నత అధికార్లు ఈవిషయంలో ఏదైనా సర్దుబాట్లు అవసరమేమో పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు.

నిర్బంధ పొదుపు పథకాన్ని పూర్తిగా సవరించడం అవసరం

ప్రభుత్వానికి పి. యస్. పి. అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 13:— నిర్బంధపొదుపు పథకాన్ని సవరించాలని, అధికారపక్షంలోని సభ్యులపై తేబడిన ఆరోపణలను విచారించడానికి ఉన్నతాధికార ట్రిబ్యునల్‌ను ఒకదానిని నియమించాలని ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం భారతప్రభుత్వాన్ని గట్టిగా కోరింది.

ఈవిషయమై పి. యస్. పి. జాతీయ కార్యవర్గం ఒక తీర్మానంచేస్తూ, రైతులను, ఆదాయపుపన్ను పరిమితికి తక్కువ ఆదాయం కలవారిని నిర్బంధ పొదుపుపథకంనుండి మినహాయించాలని, పథకాన్ని పూర్తిగా సవరించాలని తెలియజేసింది.

అధికారపక్షంలోని సభ్యులపై తేబడిన అవినీతి, లంచగొండితనం ఆరోపణలను విచారించడానికి ఒక ఉన్నతాధికార ట్రిబ్యునల్ నియమించడం అవసరమనికూడా కార్యవర్గం మరొక తీర్మానంలో సూచించింది.

ఒరిస్సా, కేరళ, పంజాబ్ రాష్ట్రాలలోని సీనియర్ కాంగ్రెస్‌నాయకులు ఆయా ముఖ్యమంత్రులపైన, వారిసహచరులపైన వివిధరకాల అవినీతి ఆరోపణలు తీసుకొచ్చారని, ఉన్నతాధికార ట్రిబ్యునల్ ద్వారా వాటిని విచారించడం ఎంతైనా అవసరమని పార్టీ తన తీర్మానంలో స్పష్టంచేసింది.

విజయవాడ, శ్రీ లీలామహల్‌లో
15-8-63 నుండి (రోజూ 3 ఆటలు)
15 న ఉ॥ 9.30, మ॥ 1.00 ఆటలు కూడా కలవు
వాల్ట్ డిస్నీవారి
ది యాబ్సెంట్ మైండెడ్ ప్రొఫెసర్
త్వరలో శ్రీ లీలామహల్‌లో
వైజాగ్, గుంటూరు, నెల్లూరు
SUVARNA.

THY-53 TEL.

మరింత తాజాగావుంచునది. కుటుంబము వాంఛించే సబ్బు - హమామ్ టాటా ఉత్పత్తి

15-8-63 నుండి ప్రప్రథమ విడుదల! ఉదయం ఆటతో ప్రారంభము
విజయవాడ - శ్రీ సరస్వతీలో — నెల్లూరు - శ్రీ వెంకటేశ్వరలో

ఉత్తమ్ చిత్రవారి
బిన బాదల బర్సాత్
★ బిస్వజిత్ ★ ఆశాపరేఖ్ ★ మహమూద్ ★ నిషీ
డైరెక్టర్ : జ్యోతిస్వరూప్. మ్యూజిక్ : హేమంతకుమార్.
డిస్ట్రిబ్యూటర్సు: (ఆంధ్ర) పద్మా పిక్చర్సు, (సీడెడ్) పూర్ణా పిక్చర్సు (ప్రై) లి.

బిన్నీవారు మాత్రమే సమర్పింప గలుగుతున్నారు అనేక రకరకాల అందమైన బట్టలను


త్రీవితో బయలుదేరుతూ (ఎడమనుంచి కుడివైపు) సెంఫాని మరియు అర్‌లిన్, అసలు సిల్కు చీర మరియు వార్సిటీ

JWT/BY/2178

ప్రతి సంవత్సరము బిన్నీ సంస్థ ఈ క్రింది 85 మిలియను మీటర్ల పైబడి బట్టను ఉత్పత్తిచేసి అమ్ముతూంది :

నూలు షర్టింగులు	మే ఫెయిర్, క్రాంకరర్, గ్రాండెల్లా, అస్ట్రాలిన్, సింపసీ, గోల్డు స్టాండర్డ్, కొరోలిన్, మొకోలిన్ మరియు సురెల్లా.
నూలు సూటింగులు	కాన్‌సర్, గాబర్డిన్ డ్రిల్, టొరుల్లో, మీడియమ్ మరియు ఫైన్ [illegible].
మడతబడిపోని బట్ట మరియు సూటింగులు	ఫియస్టా, హనావా మరియు సెరెనిటీ
"బిక్రలిన్" (డ్రిప్‌డ్రై బట్టలు)	సఫైర్; సహారి
ఉన్ని/నూలు	కాట్స్‌వాల్ మరియు అంగోలా.
'టెరిలీన్'/నూలు	సూటింగ్
'టెరిలీన్'/ఉన్ని	వార్సిటీ సూటింగ్.
రెయాన్/నూలు	అర్లిన్ మరియు రఫీరా సూటింగులు.
అసలైన సిల్కులు	జార్జెట్, షిఫాన్ మరియు మృదువైన సిల్కు చీరలు, షర్టింగులు, దోవతులు మరియు అంగవస్త్రములు.
ఇంట్లో కావలసిన బట్ట	దుప్పట్లు, టెర్రీ తువ్వాళ్లు, హక్‌బాక్ తువ్వాలు గుడ్డ మరియు సర్వియెట్లు.
సాధారణ ఉపయోగానికి బట్ట	చలువచేసిన, ఖాకీ & రంగు డ్రిల్లులు సెల్యులర్ షర్టింగు, కేస్‌మెంట్ బట్ట, కేబిల్‌కార్డ్, బెడ్‌ఫర్డ్‌కార్డ్, సూవా, లాంగ్‌క్లాత్, H9 రగ్గు మరియు కాన్వాస్.
బిన్‌టెక్స్ చేనేత బట్టలు	షర్టింగులు, చీరలు, లుంగీలు, స్పన్ సిల్కు, తువ్వాళ్లు, దుప్పట్లు, పర్నిషింగ్ బట్టలు, బల్ల గుడ్డలు, చేతిగుడ్డలు, కేష్‌మెంట్ బట్ట వగైరా.

ముఖ్య సూచన : జాగ్రత్తతో ఉతుకుతే రంగు దిగక బట్టలు మన్నుతాయి - ఉడక పెట్టవద్దు - రెంటికి అపాయము.

BINNY'S FABRICS
మీకు కావలసిన బిన్నీ బట్టలు మరియు బిన్‌టెక్స్ చేనేత బట్టలు మాఅనుమతిపొంది ఈ సైన్ బోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టులవద్ద కొనండి.

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్,
ది బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్కు మిల్సు కంపెనీ లిమిటెడ్. బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారికా


కొరోలిన్ — ఎప్పుడూ అందంగా కన్పించే షర్టింగ్

జాతీయ దుస్తులకు పాశ్చాత్య శైలికికూడా ఉత్తమమైనది, హనావా

అసలు సిల్కు షర్టింగ్ విలాస జీవితపు లక్షణము


మెత్తని, నీరు త్వరగా పీల్చుకొనే, రంగు దిగని బిన్‌టెక్స్ టవల్స్.

బిన్నీ-బట్టలకు పెట్టినదిపేరు

Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Editor: NEELAMRAJU VENKATA SESHIAH.

Public Relations

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR



ఆంధ్రప్రభ

చక్కని సువాసనకు ప్రసిద్ధిగాంచిన
మస్తాన్ దర్బార్ బత్తీలను ఉపయోగించండి

తయారుచేయువారు:- మైసూరు-బి. అగర్‌బత్తి వర్క్సు సికింద్రాబాద్
కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఏజంట్: శ్రీ కృష్ణా అండ్ కో,
పార్కు రోడ్, విజయవాడ-1. NAVIN.

802579

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 224 ★ చిత్తూరు: గురువారం 15-8-1963 ★ 18 పేజీలు — వెల: 15 న. పై. (విమానం ద్వారా 18 న. పై.)

సభ్యత్వ జాబితాలపై శ్రీ బన్సీలాల్ తీర్పుకు మార్పుండదు

ఎన్నికలు నిరవధికంగా వాయిదా పడలేదని వెల్లడి

కొత్త ముఖ్యమంత్రుల నిర్ణయం ఇప్పుడే వీలుకాదని ప్రకటన

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 14—

రాష్ట్ర సభ్యత్వ జాబితాలపై శ్రీ బన్సీలాల్ తీర్పుకు మారుండదనీ, డిసెంబర్ 1న కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక జరగనున్నందున సెప్టెంబర్ 15 లోగా అన్ని రాష్ట్రాలలోనూ ఎన్నికలు విధిగా పూర్తి కావాలనీ, రాష్ట్ర వర్గతమని చెప్పినందున రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలు వాయిదాపడిన... కాని నిరవధికంగా వాయిదావేశామన్న విషయం వాస్తవం కాదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఒక ప్రకటన చేశారు.

అన్ని రాష్ట్రాల వ్యవహారాలను తానే చూచుకొంటున్నాననీ, రాజీనామా యిచ్చిన ముఖ్యమంత్రుల స్థానే ఇతర నియామకాలు మారిన పరిస్థితులను బట్టి ఆలోచిస్తామనీ వారన్నారు.

భారత కాంగ్రెసు సూజీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును చూడటానికి శ్రీ సంజీవయ్య ఈ రోజు ఉదయం ఢిల్లీ నుంచి హైదరాబాదుకు వచ్చారు. వారు వినోబా ఆశ్రయంనుంచి నేరుగా ఉస్మానియా ఆస్పత్రికి వెళ్ళారు ... కాలం గడిపారు. వీరి వెంట శాసనసభ్యులు, కాంగ్రెసు నాయకులు (శ్రీయుతులు: వి. బి. రాజు, పిడతల రంగారెడ్డి, కొండా లక్ష్మణ్, ఎస్. బి. పి. పట్టాభిరామారావు, రాష్ట్ర ఎన్నికల ఉద్యోగి శ్రీ తులసీదాస్ జాధవ్) వచ్చారు. వారికి

(మిగతా 2 వ పేజీలో)

భవనం కూలి 8 గురి మృతి

19 మందికి గాయాలు

బొంబాయి, ఆగస్టు 14— పెక్కు బంట్రోతు కుటుంబాలు కాపురముంటున్న మూడంతస్తుల పెద్ద భవంతిలో లోపలి భాగం కూలిపోగా మూడు నెలల ఒక శిశువుతోసహా మొత్తం ఎనిమిదిమంది మరణించారు. 19 మందికి గాయాలు తగిలాయి.

కూలిన భవనం శిధిలాల క్రింద ఇంకా కొందరు —ఎక్కువగా స్త్రీలు పిల్లలు ఉంటారని అనుమానం.

శిధిలాలలోనుంచి ఇద్దరి ఆర్తనాదాలు వినిపించగా సహాయ దళాలు వారిని బయటకు తీశారు. గుండెపగులు పూడుకుపోయి అరుస్తున్న మరొకనిని కూడా రక్షించారు. అగ్నిమాపక దళాలు, పోలీసులు, హోంగార్డు దళాలు కూడా సహాయం చేయడానికి వచ్చారు. సహాయ చర్యలలో పెద్ద పెద్ద పరికరాలు ఉపయోగిస్తే భవనంలోని మిగతా భాగం కూడా కూలిపోయే పరిస్థితిలో ఉండటంవల్ల సహాయ చర్యలకు ఇబ్బందిగా ఉన్నది. అదీకాక కూలిన భాగం లోపల ఉన్నది. చుట్టూతా వరుస భవనం బలహీనంగా ఉన్నది.

ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ భవనాల ఉపమంత్రి డా. ఆర్. జకారియాతో కలిసి నిర్వాసితులైన వ్యక్తుల బాధితులన్నూ పరామర్శించి ప్రభుత్వానికి చెందిన మెజస్టిక్ హోటల్‌లో వీరికి తాత్కాలిక వసతి కల్పించారు.

ఢిల్లీలో ప్రభుత్వ వ్యతిరేక అనుకూల ప్రదర్శనలు

ప్రతిపక్షాలకు కాంగ్రెసుకు 2 గంటలసేపు హోరాహోరీగా నినాదాల యుద్ధం

ఢిల్లీ, ఆగస్టు 14—

కమ్యూనిస్టులు మినహా ఇతర ప్రతిపక్షాలు నేటి ఉదయం పార్లమెంటు భవనం ఎదుట భారీ ఎత్తున నిరసన ప్రదర్శన జరిపాయి. ఈ ప్రదర్శనకు వ్యతిరేకంగా స్థానిక కాంగ్రెసు సంఘం మరొక ప్రదర్శన జరిపింది.

నిర్బంధ పొదుపు పథకాన్ని, ధరల పెరుగుదలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు ప్రదర్శన జరపగా, ప్రభుత్వ విధానాలను పూర్తిగా సమర్థిస్తూ స్థానిక కాంగ్రెసు సంఘం ప్రదర్శన జరిపింది. రెండు ప్రదర్శనలు ఒకేసారి పోటీగా జరిగాయి.

సుమారు 20 వేల మంది ప్రజలు నెహ్రూ వ్యతిరేక నినాదాలు, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ రామలీలా మైదానంనుంచి పార్లమెంటు భవనానికి మూడుమైళ్ళ పొడుగునా పూరేగింపు సాగించారు. "నెహ్రూ! ధరలను అదుపులో పెట్టు లేదా పదవినుంచి నిష్క్రమించు" అనీ, "నిర్బంధ పొదుపు పథకాన్ని రద్దుచేయాలి" అనీ, "సరిహద్దులను రక్షించలేని ప్రభుత్వానికి పరిపాలించే హక్కు లేదు" అనీ వ్రాసిన బోర్డులను పుచ్చుకుని వారు పూరేగింపు సాగించారు.

ప్రతిపక్షాల ప్రదర్శకులు ఇంకా వీధులలో పూరేగుతూ వుండగానే, కాంగ్రెసు జెండాలు పట్టుకుని, ప్రభుత్వాన్ని సమర్థించే నినాదాలు చేస్తూ 5 వేలమందికిపైగా ప్రజలు పార్లమెంటు భవనం ఎదుట గుమిగూడారు. కాంగ్రెసు విధానాల పట్ల ప్రజల సంతృప్తికి చిహ్నంగా ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఈ ప్రదర్శనను నిర్వహించింది.

తర్వాత ప్రతిపక్షాల ప్రదర్శకులు కూడా పార్లమెంటు భవనం ఎదుట చేరారు. దరిమిలా రెండు గంటలసేపు ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శకులు, అనుకూల ప్రదర్శకులు ఎడతెరిపిలేకుండా నినాదాలు చేశారు.

ఉదయం 11 గంటలకు పార్లమెంటు సభా కార్యక్రమం ప్రారంభమయ్యే వేళకు ఇరువర్గాలు ఎదురుబొదురుగా వున్న రెండు ద్వారాలవద్దకు వచ్చి చేరాయి. ద్వారాలను మూసివేసి పోలీసుల కాపలా ఏర్పాటు చేశారు. అందుచేత ప్రదర్శకులు లోపలికి వెళ్లడానికి వీల్లేకపోయింది. ప్రతిపక్షాల ప్రదర్శకులు పార్లమెంటు వీధిపైనే పుగల

(మిగత 2 వ పేజీలో)

బ్రాజావిల్లీలో అల్లరులు

జైలుగేట్లు పగులగొట్టి ఖైదీల విడిపింపు

బ్రాజావిల్లీ, ఆగస్టు 14—మాజీ ఫ్రెంచి కాంగో రాజధాని బ్రాజావిల్లీలో నిన్న వేలకొద్ది జనం ప్రదర్శనలు సాగిస్తూ, ప్రభుత్వ సంస్కరణలకై ఉద్యమంలో జైలు తలుపులు పగులగొట్టి ఖైదీలందరినీ విడిపించివేశారు.

పోలీసులు ప్రదర్శకులపై చాలాసార్లు తుపాకి కాల్పులు సాగించి, ఆఫ్రికన్‌పేటలకు జనాన్ని వెనక్కు తరిమివేస్తూ వచ్చారు. కాని పరిస్థితి ఇంకా చాలా బీభత్సంగానే ఉన్నది.

ఆఫ్రికన్లు ఉండే పేటలకు పూర్వార్గాల ఆఫ్రికన్‌లు అడ్డుగోడలు కట్టి వాటివెనుకనుంచి పోలీసులతో పోరాడసాగారు. మరొక ఆఫ్రికన్ పేటలో మూడుచోట్ల రోడ్లకు అడ్డులు కట్టి కారులను ఆపి పాడుచేయసాగారు.

సాయుధ ప్రభుత్వ సైనికులు, యుద్ధ శకటాలలో జోరుగా రోడ్లకు అడ్డుకట్టిన అడ్డంకులను పగలకొట్టుకొంటూ ముందుకు పోయారు. తక్కినచోట్ల అడ్డుకట్టడాలను కూడా సైనికులు ధ్వంసంచేసి ఆఫ్రికన్ పేటలలో ప్రవేశించి జనాన్ని అదుపులోకి తెచ్చారు. కాని తుపాకి కాల్పులేవీ వినరాలేదు.

జైలువద్ద ప్రదర్శకులు జైలుగేటు పగులగొట్టి లోపల ప్రవేశించేసరికి పోలీసుల కాల్పును తగులబెట్టి లోపలికిపోయి ఖైదీలను విడిపించారు.

శ్రీ అల్లూరి పరిస్థితి కొంత నయం

హైదరాబాదు, ఆగస్టు 14—కేంద్ర కాంగ్రెసు సూజీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఆరోగ్యం కొంత నయంగా కన్పిస్తున్నదని వారికి చికిత్స చేస్తున్న వైద్యులు డాక్టర్ బి. కె. నాయక్, డాక్టర్ రామచంద్రరావు రాత్రి 11—35 గంటలకు ఒక ప్రకటన చేశారు.

ఈ విషయంలో నిఖరంగా ఏమీచెప్పలేకున్నామనీ, కొంతవరకు పరిశీలించి చూడాలనీ వైద్యులు అన్నారు.

డాక్టర్ బి. కె. నాయక్, డాక్టర్ రామచంద్రరావు శ్రీ అల్లూరిని 1 గంటకాలం పరీక్షించిన తర్వాత పై ప్రకటన చేశారు.

గౌహతివద్ద ప్రేలుడు: 32 మంది మరణం!

పోలీసు మందు సామగ్రి గోదాములో దుర్ఘటన

గౌహతి, ఆగస్టు 14—

ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలోని గర్భారంగాలో రాష్ట్ర పోలీసు మందుసామగ్రి గోదాములో నిన్న సాయంత్రం ప్రేలుడు సంభవించి 32 మంది మరణించారు. మూడు లారీలతో వచ్చిన మందుసామగ్రిని గోదాములోకి చేర్చుతూ ఉండగా ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తున్నది.

మరణించినవారిలో 16 మంది కార్మికులు, 6 గురు పోలీసులు, ఒక హవల్దార్, ముగ్గురు డ్రైవర్లు, పబ్లిక్‌వర్క్సుశాఖ ఓవర్సీర్ ఒకరు, ఉద్యోగులు ముగ్గురు, సిబ్బంది ముగ్గురు ఉన్నట్లు కామరూప్ పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు.

నిన్న సాయంత్రం 4 గంటలకు మూడు లారీలతో మందుసామగ్రి, ప్రేలుడు సామగ్రి వచ్చినాయి. మందుసామగ్రిని లారీలనుంచి దించి గోదాములోకి చేర్చుతుండగా ఈ ప్రేలుడు సంభవించి ఉండాలనీ, ఈ పనిని నిర్వహిస్తున్నవారందరూ ఒకరుకూడా మిగలకుండా మరణించడంవల్ల ప్రమాదం ఏవిధంగా జరిగినదీ వివరించేవారులేరనీ సూపరింటెండెంట్ తెలిపారు.

ప్రేలుడులో గోదాము, మూడు లారీలు, సాయుధ పోలీసుల బస నిర్మించిన ఒక శిబిరం పూర్తిగా భస్మమైపోయినాయి.

ప్రమాదస్థలమంతా అంధకారబంధురమైపోయినది. అరమైలు దూరంనుంచి చూస్తే మిమ్ములు చుట్టుకొనే పొగ, నాల్కలు చాచే మంటలుతప్ప మరేమీ కనుపించదు.

మొత్తం ఒక చదరపుమైలు ప్రాంతం ఈ ప్రేలుడువల్ల దెబ్బతిన్నది. 200 అడుగుల దూరంలో ఉండి మెటుపు సిపాలు వేసి చూస్తే వ్యక్తుల పుర్రెలు, అవయవాలు కనుపించాయని పోలీసులు తెలిపారు.

మొదట ఒక పెద్ద ప్రేలుడు తరవాత చాలాసార్లు పెద్ద ప్రేలుడులు వినిపించాయనీ అయితే తన ఇంటికి ఒక మైలు దూరంలో మాత్రం ఉన్న పోలీసు సామగ్రి గోదాము ప్రేలిపోతున్నదని ఊహించలేకపోయాననీ గ్రామస్థుడు ఒకరు తెలిపారు.

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి ఒకరు ప్రమాద స్థలంవద్దకు వెళ్లి చూడగా వృక్షాలు వేళ్లతోసహా కూలిపోయి, కొమ్మలు విరిగి రోడ్డుపై విరజిమ్ముకొన్న దృశ్యాలు కనుపించాయి. ప్రమాదస్థలంలోని అధికారంలో ఇంకా మెరుపులు కనుపిస్తూనే ఉన్నాయి. మధ్య మధ్య చిన్న చిన్న ప్రేలుడులు అక్కడ వెంకొన్న స్మశాన కాంతిని భగ్నం చేస్తున్నాయి.

సమీపంలోని చిన్న చిన్న గ్రామాలలోని ప్రజల పరిస్థితిని విచారించి సహాయం చెయడానికై పోలీసు దళాలను పంపారు. ఈ గ్రామాలలో కూడా కొందరు మరణించి ఉండవచ్చని అనుమానం.

ప్రేలుడు వార్తను మొదటగా ప్రమాద స్థలానికి ఐదుమైళ్ళ దూరంలో ఉన్న సైకిల్లు కర్మాగారం మేనేజర్ శ్రీ ఆర్. ఎస్. అగోదియా గౌహతి పోలీసు స్టేషన్‌కు టెలిఫోన్ చేశారు. ప్రేలుడు సమయంలో భూకంపం వచ్చినట్లు ఫ్యాక్టరీ భవనమంతా పూగిపోగా పనివారంతా భయభ్రాంతులై బయటకు పరుగెత్తినారనీ, ఇంతలో ఒకవ్యక్తి వచ్చి ప్రమాదం గురించి తెలియచేశాడని మేనేజర్ వివరించారు.

అగ్నిమాపక శకటాలు, అంబులెన్స్ కార్లు, పోలీసు కార్లు ప్రమాద స్థలానికి అరమైలు దూరంలో నిలిచిపోవలసి వచ్చినది. ప్రేలుడులు ఆగిపోయేదాకా సహాయ చర్యలు ప్రారంభించడానికి వీలులేదు.

సెలవు

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ఆగస్టు 15 గురువారం సెలవు. కావున ఆగస్టు 16 వ తేది శుక్రవారం 'ఆంధ్రప్రభ' వెలువడదు.

—మేనేజరు.

లోక్‌సభ:

"వాయిస్ ఆఫ్ అమెరికా" ఒప్పందంపై చర్చలు

ప్రాథమిక లక్ష్యాలకు విరుద్ధంగా నిర్ణయం జరగదని నెహ్రూ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 14—

"వాయిస్ ఆఫ్ అమెరికా"-ఒప్పందంపై అమెరికన్ ప్రభుత్వ అధికారులతో చర్చలు సాగుతున్నవనీ, భారతప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకొన్నా, మన ప్రాతిపదిక లక్ష్యాలకు అది అనుగుణంగా ఉండితీరాల్సిందేననీ ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

అధికశక్తి సంపన్నమైన ట్రాన్స్‌మిటర్‌ను పెట్టించుకొనే నిమిత్తం 'వాయిస్ ఆఫ్ అమెరికా'తో చేసుకొన్న ఒప్పందంపై నేడు లోక్‌సభలో నెహ్రూ ఒక ప్రకటన చేశారు.

"వాయిస్ ఆఫ్ అమెరికా'తో ఒప్పందం కుదుర్చుకొన్న వెంటనే తిరిగి చూచుకొంటే, భారత సమగ్ర విధానానికి అన్వయించని కొన్ని విషయాలు అందులో ఉన్నవని, అది అలాగే సాగిస్తే భారత— అమెరికా సంబంధాల విషయం స్వదేశంలోనే వివాదాలు బయలుదేరటమేకాక చైనా రేడియో దుష్ప్రచారానికి కూడా అవకాశం కల్గవచ్చునని తెలిసివచ్చింది.

వెంటనే మా ప్రభుత్వం ఈ విషయం అమెరికా ప్రభుత్వంతో సంప్రదించ ప్రారంభించింది. ఈ చిక్కులను ఎలా అధిగమించవచ్చునన్న విషయం ప్రస్తుతం చర్చలో ఉన్నది.

ఒకటిరెండుసార్లు ఈ విషయంలో నాతో సంప్రదించారు. కాని ఏ పరిస్థితిలోనూ సమగ్రంగా నేను అంతా పరిశీలించే అవకాశం కల్గలేదు. అయితే సూక్ష్మంగా ఈ విషయం ఒడంబడికకు పూర్వమే తెలిపి ఉన్న మాట నిజమే. ఆ రీత్యా నేను దీనికి బాధ్యత వహించి తీరవలసిందే అని ప్రధాని నెహ్రూ అన్నారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగానంతరం ప్రశ్నలకై చాలామంది సభ్యులు నిలబడ్డారు. సభాపతి సర్దార్ హుకుంసింగ్ స్థితిలో తాను ప్రశ్నలను అనుమతించటంలేదని, నిన్న ప్రభుత్వంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం విషయం తేలేదాకా ప్రశ్నలకు అనుమతించననీ చెప్పారు. అవిశ్వాస తీర్మానం చర్చలో ఈ

(మిగతా 2 వ పేజీలో)

సేల్సుటాక్సు పత్రిక

స్థా: '62] (రాష్ట్ర వ్యాపితమైన తెలుగు పక్షపత్రిక) [రిజిస్టర్డు
(ఎడిటర్: ఎం. ఉదయభాస్కరరావు)

సేల్సుటాక్సు చట్టమునకు సవరణలు, మార్పులు, వ్యాపార సంబంధమైన యితర విషయములు తెలుసుకోవాలంటే నేడే చందాదార్లుగా చేరండి. సం. చందా: రు. 5—50, అర్ధ సం. రు. 3—00 (పోస్టేజితో). ఏజెంట్లు లేనిచోట్ల సమర్థతగల ఏజెంట్లు కావలయును. చందాలు పంపుటకు, అన్ని వివరములకు:— మేనేజరు, సేల్సుటాక్సు పత్రిక, 4 వ లైను, బ్రాడీపేట, గుంటూరు—2 అని వ్రాయండి.

వ్యాపారస్థులకు శుభవార్త

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్, కాకినాడ.

★ రెగ్యులర్ పార్శిలు లారీ సర్వీసు

★★ తణుకు మరియు మార్టేరు

కేంద్రములలో శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లి., వారి పార్శిలు లారీ సర్వీసు

ది 15-8-1963 న బ్రాంచి ఆఫీసులకు ప్రారంభోత్సవము

మా రెగ్యులర్ పార్శెలు సర్వీసు హైదరాబాద్‌నుండి కటక్ వరకు వ్యాపించి ఇప్పటికే 56 వ్యాపార కేంద్రములలోని వ్యాపారస్థులకు సదుపాయములు కలిగించుచున్నది. 15—8—63 నుండి పశ్చిమ గోదావరి జిల్లాలోని ముఖ్య వ్యాపార కేంద్రములయిన తణుకు మరియు మార్టేరులలో మా పార్శెలు బుక్కింగు మరియు డెలివరీ ఆఫీసులను ప్రారంభించగలమని తెలుపుటకు సంతోషించుచున్నాము.

సహృదయులైన మా ఖాతాదారులు, శ్రేయోభిలాషులు, అభిమానులు మమ్ములను ప్రోత్సహించెదరని ఆశిస్తున్నాము.

ఇట్లు,

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్.

మా అసోసియేట్సు:

1. మెసర్సు సదర్న్ రోడ్‌వేస్ ప్రయివేటు లిమిటెడ్ మధుర.
2. ,, మహాలక్ష్మి ట్రాన్సుపోర్టు ప్రయివేట్ లి., బొంబాయి.
3. ,, బరోడా గూడ్సు ట్రాన్సుపోర్టు సర్వీసు, బరోడా.
4. ,, సౌత్ యీస్టరన్ కేరియర్సు, కలకత్తా.

ఏజంట్లు కావలెను

సుప్రసిద్ధులైన చిత్రకారులచే చిత్రించబడిన బొమ్మలుగల 1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. మంచి కమీషను. 15 న.పై. స్టాంపు పంపుచు ఉత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

RAVIRAJ COLOUR PRINTERS,
Post Box 57, SIVAKASI.

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర



కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-4
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

స్పెషల్
కేమెల్
ఇంక్

కేమ్లిన్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి 16 కలకత్తా 1

శూలహరిణి



పరిణామ శూలలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. ఈ వ్యాధి ఎన్ని సంవత్సరముల నుంచి యున్నను, ఎంత సోడాఉప్పు సేవించి యున్నను, ఏ వయస్సులో ఉన్నను బాగు చేయబడును. ఆపరేషన్ అవసరము లేదు.

15 రోజుల మందు ఖరీదు రు. 20/— ముందుగా రు. 5/— అడ్వాన్సు పంపాలి.

అనుభవ వైద్యశాల,
హెడ్ ఆఫీసు: నెల్లూరు—2.

SWASTIK



ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు వెల ... వెల రు. 25/— మెంటల్ ... వెల రు. 8 —
రాజవైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా
... ఉన్మాద్ చికిత్సాలయము,
చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్
హైదరాబాద్—ఆం. ప్ర.

కాంగ్రెస్ సేవాదళ అత్యవసర బృందాలు

గౌహతి, ఆగస్టు 13—ఉత్తర సరిహద్దులలో పనిచేయటానికి అస్సాం, మణిపూర్, త్రిపురలలో 92 అత్యవసర బృందాలను కాంగ్రెసు సేవాదళం రూపొందించినట్లు తెలిసింది. ఈ బృందాలకు గెరిల్లా యుద్ధంలోనూ, తుపాకి కాల్పులలోనూ, అగ్నిమాపక చర్యలలోనూ శిక్షణ ఇచ్చారు. ఈ బృందాలు సరిహద్దుల్లో పంచమాంగ దళాల చర్యలపై ఒక కంట కనిపెట్టి వుంటూ సమాచారం అందిస్తూ వుంటాయి.

అభివృద్ధి పనుల పరిశీలక సంస్థ

ఢిల్లీ, ఆగస్టు 12— అభివృద్ధి కార్యక్రమాల పరిశీలక సంస్థకు ప్రధాని శ్రీ నెహ్రూ రేపు (ఆగస్టు 13) ప్రారంభోత్సవం చేస్తారు. దేశంలో లభ్యమయ్యే పరిమితమైన నిధులు, అవకాశాలలోనే సాధ్యమైనంత ఎక్కువ అభివృద్ధిని సాధించే నిమిత్తం సలహాలు ఇచ్చే నిపుణులు ఈ సంస్థలో పనిచేస్తారు.

శోభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ ఏకాదశి
1963 ఆగస్టు 15, గురువారం
బహుళ ఏకా: శి: రా. 4—58 గం. వరకు
మృగశిర: ప. 10—7 గం. వరకు
వర్జ్యం: రా. 6-16 ల 7—49 గం. కు.

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 15, గురువారం

ఆగస్టు 15

భారతదేశం స్వతంత్రమై నేటికి సరిగా పదహారు సంవత్సరాలయింది. వాస్తవానికి ఇది గొప్ప ఉత్సవం చేసుకోవలసిన రోజే. క్రిందటి సంవత్సరం వరకూ అలా ఉత్సవాలే జరుపుకున్నాము. కాని, ఈ సంవత్సరం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దేశం ఒక మహోపద్రవాన్ని ఎదుర్కోవలసివచ్చిన తరుణంలో వేడుకలకు తావెక్కడ. వచ్చిన విపత్తును విజయవంతంగా ఎదుర్కోడానికై సమధికోత్సాహంతో దృఢదీక్ష వహించడమే నేటి ఉత్సవ సందర్భంలో మనం నిర్వర్తించవలసిన ముఖ్యకార్యక్రమం.

'భాయి భాయి' అంటూ మనతో చెలిమి నటిస్తూనే చైనా మిత్రద్రోహాని కొడిగట్టి, మన ఉత్తర సరిహద్దులో వేలకొలది చదరపు మైళ్ల భూభాగాన్ని కబళించడమే కాక, తన సైనిక బలాధిక్యతచే జబర్దస్తీగా స్వకీయేచ్ఛను చెలింపుకొనగోరి గడచిన అక్టోబరులో హఠాత్తుగా మనపై దాడికూడా జరిపింది. ఇంతటి విశ్వాస ఘాతుకత నెన్నడూ ఊహించక, శాంతి ప్రియత్వంతో మిలిటరీ బలాన్ని పెంపొందించుకోడంపట్ల అశ్రద్ధ వహించిన మనం, ఈ సాయుధ సంఘర్షణలో విపరీతంగా దెబ్బతినక తప్పలేదు. కాని, మన ఆత్మశక్తి మాత్రం అప్రతిహతంగానే నిలిచి, శత్రువుకు ఎనలేని ఆశాభంగం కలిగించింది. పట్టరాని ఉక్రోషంతో ఆ ఆశాభంగం యింకెన్నో పిచ్చిగంతులు వేయిస్తూ ఉన్నది కూడా.

ఏ సైనికకూటాలలోనూ చేరనొల్లక, ఎల్లదేశాలతోనూ మైత్రిపాటిస్తూ మనం యిన్నాళ్ళుగా చేస్తూవచ్చిన శాంతిసాధన చైనాపట్ల విఫలమే అయినా, ఇతరదేశాలపట్ల సఫలమే అయిందని యీ సంకటసమయంలో మనకు వచ్చిపడిన సహాయ సంపత్తులు స్పష్టంగా ఋజువుచేశాయి. అడిగిందే తడవుగా వెనుకముందులాడక ఆయుధాది సహాయం ఉరికించిన అమెరికా బ్రిటన్ మొదలైన పాశ్చాత్య రాజ్యాలు మనకు చేసిన మేలు ఎన్నటికీ మరువలేము. సైనిక కూటమి దృష్ట్యా చైనా తోటిదే అయినా రిష్యా కూడా ఈ సందర్భంలో తొలుతకొంత తటపటాయించినా, పిమ్మట సువిశ్వయబుద్ధితో మనకు సహాయసంపత్తులందివ్వడానికి ముందుకురావడం మన అలీనవిధానం సాధించిన విజయమే.

బయటినుంచి సహాయం యిలా మనకు ఒక్కుమ్మడిగా వచ్చి పడడమేగాక, దేశ ప్రజలంతా ఏ అంతర్భేదాలు లేక ఒక్కటిగా ప్రధాని నెహ్రూ నాయకత్వం క్రింద నిలబడడం కూడా చైనాకు బెదురు కల్పించిందని చెప్పక తప్పదు. శాంతి ప్రియత్వంపేరిట చైనా అంతటా నెమ్మదిగా తిరోగమిస్తూనే తన పూర్వపు దుష్టబుద్ధిని విడనాడక, తాను విధించిన షరతుల ప్రకారం మనలను సంప్రతింపులకు రప్పించుకోవాలని చాలాతంటాలు పడింది. మధ్యవర్తులుగా వచ్చిన కొలంబో సభ రాజ్యాల ప్రతిపాదనలను సైతం, అది సన్నం కోచంగా త్రోసిపుచ్చడంతో దాని కుటిలనాటకం లోకానికి బాగా వెల్లడి అయిపోయింది.

తనకు అన్ని విధాలా అండగా ఉండదగిన రష్యాను సైతం ధిక్కరించి చైనా, ఈ విపరీతపు పోకడలన్నీ పోతున్నదంటే ఒడలు తెలియని ఉన్మాదస్థితిలో ఉన్నదనే చెప్పాలి. ఈ అవసరలో అది తన శ్రేయస్సు సైతం తాను చూసుకోకుండా ఎటి జగత్ప్రళయం తెచ్చిపెట్టినా ఆశ్చర్యపడవలసిన పనిలేదు. కనుకనే, ఏక్షణాన తిరిగి భారతదేశంపై దాడి ప్రారంభించినా ఎదుర్కోడానికి సకల సన్నాహాలూ మనం చేసుకొంటున్నాము. వేర్వేరు పరిమాణాలలో అమెరికా, బ్రిటన్, రష్యా మొదలైన రాజ్యాల సహాయ సంపత్తులు మనకు లభిస్తున్నాయి. చైనా యీసారి దండెత్తివస్తే, మనం ఒకటిగా నిస్సహాయ స్థితిలో లేమనీ, ఒంటరిపాటు ననుభవించేది చైనాయేననీ లోకానికి ప్రత్యక్షంగా ఋజువయ్యే మాట నిశ్చయం.

అయితే, ఒక్క పాకిస్తాన్ వైఖరి మాత్రం యీ సందర్భంలో చాలా అస్తవ్యస్తంగా ఉండేటట్టుంది. భారతదేశం చైనా ఒత్తిడిలో ఉన్న సమయంలోనే, కాశ్మీరును ఎలాగైనా కాజెయ్యాలని దాని దురాశ. ఇందుకోసం ఎన్ని పెడదారులైనా త్రొక్కుతున్నది. తనకు సభ్యత్వంగల పాశ్చాత్య సైనికకూటాల లక్ష్యానికి విరుద్ధంగా చైనాతో చేతులు కల్పడానికి కూడా సిద్ధపడింది. దాని ధోరణులు బ్రిటన్ అమెరికాలకు కూడా తీవ్రమైన ఆశాభంగం కలిగించాయి. కాశ్మీర్ సమస్య పరిష్కారమైనా సరే తాను చైనాతో తగాదా పెట్టుకోబోయేది లేదని అది చేస్తూ వచ్చిన ప్రకటనలు వట్టి సంకుచిత స్వార్థంతో కూడినవనే నిజతత్వాన్ని లోకానికి బాగా వెల్లడిచేస్తున్నాయి.

కాశ్మీరు సమస్యా పరిష్కారానికై భారతదేశం యిటీవల జరిపిన సంప్రతింపుల సందర్భంలో, ఎంత సరసంగా ప్రవర్తించిందీ బ్రిటన్, అమెరికాలు సైతం గుర్తించాయి. యుద్ధ విరమణ రేఖలో తగిన సర్దుబాటులద్వారా సమస్యా పరిష్కారానికి భారతదేశం సంసిద్ధత చూపగా, ఒక చిన్న జిల్లా తప్ప కాశ్మీరంతా తనకే దక్కాలని పట్టుబట్టడమేకాక, లడఖ్ రక్షణకోసం చైనాతో జరిగే పోరుతో తనకు సంబంధం లేదనీ, ఆ పోరాటం భారతదేశం కొనసాగించడానికి కాశ్మీర్ లోయద్వారా దారి శాశ్వతంగా యివ్వవచ్చుననీ ప్రతిపాదించిన పాకిస్తాన్ అంతర్యమేమిటో యిప్పుడెల్లరికీ విశదమే.

ప్రధాని నెహ్రూ అందుచేతనే, మొన్న లోక్‌సభలో ఈ విషయం ప్రస్తావిస్తూ పాకిస్తాన్ వైఖరి భారతదేశంపట్ల పూర్తిగా ద్వేషపూరితంగా ఉన్నది కనుక, కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై లోగడ భారతదేశం పక్షాన చేయబడిన ప్రతిపాదనలన్నీ ఉపసంహరించుకోబడినట్లేనని ప్రకటించారు. వాటికి కట్టుబడి ఉండవలసిన బాధ్యత యిక భారతదేశానికి లేదు. చైనాతో చేతులు కలిపి పాకిస్తాన్ తాను కూడా భారతదేశానికి ఎట్టి చిక్కులు తెచ్చిపెట్టడానికి సిద్ధపడినా, వాటినన్నింటినీ ఎదుర్కోడానికికూడా భారతదేశం తయారుగా ఉండవలసిందే.

చైనా పాకిస్తానుల దుష్టతంత్రాలను యీ విధంగా ఒక్కసారే ఎదుర్కోవలసిరావడం చాల కష్టంతో కూడిన పనే. అయినప్పటికీ ధీరత్వంతో ఎదుర్కొని విజయం సాధించక తప్పదు. ప్రజలు, ప్రజానాయకులు, ఎల్లరూ ఒక్కటిగా నిలిచి త్యాగపరాయణులై ప్రదర్శిస్తూ దేశసేవ చేయవలసిన సందర్భమిది. ఈ అవసరం గుర్తించడంవల్లనే కాంగ్రెసు త్యాగమార్గాన మరల పునరుజ్జీవితం చెయ్యడానికి కొక మహా ప్రయత్నం ప్రారంభమయింది. కాంగ్రెస్ నాయకులెల్లరూ చిత్తశుద్ధితో యీ మహోద్యమంలో పాల్గొని యీ విషమ పరీక్షాసమయంలో తమ బాధ్యతను అమోఘంగా నిర్వర్తించగలుగుదురుగాక యని ఆశిస్తున్నాము.

పంటలు పెంచాలి
శ్రీ సంజీవరెడ్డి సందేశం

హైదరాబాదు, ఆగస్టు 14—వ్యవసాయోత్పత్తులను పెంచటమే నేటి పరిస్థితులలో ప్రధాన ధ్యేయం అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి సందేశం:—చరిత్రలో ఒక కీలక ఘట్టానికి చేరుకున్నాము. చరిత్రలో ఒక మహా బెడదగా పరిణతుడైన, నీతి నియమరహితుడైన, ద్రోహబుద్ధి అయిన చైనావాడు మనం కష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని హరించటానికి ఉద్యుక్తుడైనాడు. ఈ భయంకరమైన బెడదను ఎదుర్కొనటానికి ప్రజలందరూ తమ శక్తియుక్తులనూ, ధైర్య సాహసాలనూ కూడగట్టుకుని, ఏకమై, మన జాతీయ పతాక ఛాయలో నిలబడాలి. ఏదో కొంత ప్రదేశాన్ని ఆక్రమించటమే శత్రువుయొక్క లక్ష్యమనుకోరాదు. మన జీవన సరళిని, మన ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి, మనలను దోచి వేసుకొనటమే శత్రువు లక్ష్యం. అందువలన మన అందరికీ రెండు బాధ్యతలు కలుగుతున్నాయి. మన రక్షణ శక్తిని వృద్ధిచేసుకుని, నిలబెట్టుకోవాలి. మన జీవన సరళిని ఆర్థిక వ్యవస్థను సురక్షితం చేసుకుని అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించటానికి తగుపూనిక కావాలి. ఈ సమయంలో మనదేశ రక్షణకై ఎంత చేసినా చాలదు—ఎంత చిన్న కృషి చేసినా అది ప్రధానమే అవుతుంది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంతంలో ఉన్న ధాన్యాగారం. మనం వ్యవసాయోత్పత్తులను ఇంకా వృద్ధి చేసుకోవాలి. ఈ రీత్యా దేశ రక్షణకు దోహదం చేయాలి. దేశ రక్షణకు ఆహార రంగంలో తగు శక్తిని కలిగించాలి. అందువలన మనం మన కర్తవ్య నిర్వహణకై ఈ స్వాతంత్ర్య దినోత్సవంనాడు పునరంకితులమవుదాము." (మ. ని.)

వాయిస్ ఆఫ్ అమెరికా
(1 వ పేజీ తరువాయి)

విషయంకూడా చర్చకువస్తే, తద్విత ప్రశ్నలను త్రోసివేస్తానని అలాకాక చర్చపూర్తిగా రానిచేత, తర్వాత చర్చకు అనుమతిస్తానని సభాపతి అన్నారు.

అస్సాం త్రిపురాలలో పాకిస్తానీల ప్రవేశం

అస్సాం పాకిస్తాన్‌లలో ప్రవేశించిన పాకిస్తాన్ ప్రవాహాన్ని తిప్పికొట్టవలసిన అవసరం ఇటీవల ఏమంత ఎక్కువగా కల్గలేదని చెదురుగా కొద్ది మందిని మాత్రమే అటకాయించి పంపిస్తూ రావలసి వచ్చిందని, ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో శ్రీ హేంబారువా ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

అక్రమంగా భారత భూభాగంలో ప్రవేశించినవారికి అధికారరీత్యా విచారణ అనంతరం వెనక్కు పొమ్మందిగా ఉత్తర్వులిచ్చారని ప్రతిసంగా కొన్నివేల మంది వెనక్కు వెళ్లి పోయారని ప్రధాని నెహ్రూ వివరించారు. మరికొందరు నోటీసు ఇస్తారన్న భయంతో ముందే తరలిపోయారని చెప్పారు.

అంతకుముందు అంతరంగిక మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, ఇంతవరకూ పాకిస్తాన్ నుండి అక్రమంగా దేశంలో ప్రవేశించినవారి సంఖ్య దాదాపు రెండున్నర లేక మూడు లక్షల వరకూ ఉండవచ్చునని సభకు వెల్లడించారు.

ఈ సంవత్సరం మార్చి నెలలో అస్సాం అంతటా 3362 మంది పాకిస్తానీలు అక్రమంగా ఉన్నట్లు తెలుసుకొన్నారని, వీరిలో కొందరు పట్టుబడగా, కొందరు కొద్ది నెలల తరువాత అస్సాంలో ఉన్నట్లు తెలిసిందనీ, అంతరంగిక శాఖ సహాయమంత్రి శ్రీ హజా ... తెలిపారు.

సరిహద్దుల పహరా గస్తీ చర్యలను ఇనుమడింపచేశామని, పాకిస్తాన్ ప్రవాహం ఆపేందుకు ఇవేగాక అక్రమంగా ఇక్కడ ఉన్నవారిపై వ్యాజ్యాలు సాగించి వెనక్కు పంపించుట మొదలైన మరికొన్ని చర్యలను ప్రభుత్వం తీసుకొంటున్నదని తెలిపారు.

కటాంగా కొత్త అధ్యక్షుడు

ఎలిజబెత్‌విల్లి, ఆగస్టు 14—కాంగోలో కొత్తగా ఏర్పడిన తూర్పు కటాంగా రాష్ట్ర శాసనసభ కటాంగా అధ్యక్షునిగా (మోయిసే త్షోంబే స్థానంలో) కాంగో జాతీయ సభకు కొనాకాట్ ప్రతినిధి శ్రీ ఎడ్వర్డ్ బూలాండ్వేను ఎన్నుకున్నది.

ఈ పదవికి పోటీగా నిలచిన ఇద్దరిలో ఒకరైన జీన్ బాప్టిస్టీ కిబ్వేకు 8 వోట్లు వచ్చాయి. బూలాండ్వే 13 వోట్లతో నెగ్గారు.

శ్రీ బన్సీలాల్ తీర్పుకు మార్పు వుండదు
(1 వ పేజీ తరువాయి)

రాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. పి. చెంగల్‌రాయనాయుడు, రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ ..., శ్రీ పెమ్మరాజు వెంకటరావు స్వాగతం చెప్పారు.

తాను తిరిగి ఆగస్టు 17న రాత్రి ఢిల్లీకి వెళ్తానని శ్రీ సంజీవయ్య చెప్పారు.

శేషాద్రి అతిథి భవనంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య ఈ క్రింది విధంగా అన్నారు: సభ్యత్వ జాబితాలపై కేంద్ర కాంగ్రెసు ప్రత్యేక ప్రతినిధి శ్రీ బన్సీలాల్ చేసిన తీర్పుకు మార్పులు ఉండవు. వారి నిర్ణయం అంతిమంగా తీసుకోవటం తప్ప వేరే మార్గాలంటూ జరగవు.

ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పట్టణాభివృద్ధిశాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ప్రాంతాలుగా వున్న గుంటూరు జిల్లాలో లక్షలాది ప్రాథమిక సభ్యులను తీసివేసిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ సంజీవయ్య ఇంకా ఈ క్రింది విధంగా అన్నారు: ఆంధ్ర కాంగ్రెసు ఎన్నికల వాయిదాను గురించి కేంద్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథరావు చంద్రికీ చేసిన ప్రకటన ప్రధానంగా వున్నది. వ్యవహార పరిష్కారానికి ఉభయ వర్గాల నాయకులు విధిగా వెళ్లి పరస్పరం చర్చించుకోవాలని ప్రకటన చేయటం జరిగింది.

సభ్యత్వ జాబితాలపై త్రిసభ్య సంఘం చేసిన సిఫార్సులను గురించి పలువురు సభ్యులు కేంద్ర కాంగ్రెసుకు ఫిర్యాదులు పంపారు. ఈ ఫిర్యాదుల విచారణకై కేంద్రం ఒక ప్రత్యేక ఉద్యోగిని పంపింది. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రతినిధి చేసిన తీర్పుకు మార్పు ఉండదు.

పంజాబు, ఆంధ్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, కేరళ రాష్ట్రాలకు సంబంధించిన తగాదాలను పరిష్కరించటానికి సంపూర్ణ అధికారం యిస్తూ పార్లమెంటరీ బోర్డు తీర్మానించింది. ఉత్తరప్రదేశ్ వాదులు స్వేచ్ఛాయుతంగా ఒక నిర్ణయానికి రావటానికి అందుకు అభినందిస్తున్నాను. అన్ని రాష్ట్రాల వారూ నేనే స్వయంగా చూచుకొంటున్నాను. అవసరమైతే ఆయా తగాదాలకు సంబంధించిన నాయకులను ఢిల్లీకి రమ్మని శ్రీముఖం జారీచేస్తాము.

ఆంధ్ర వ్యవహారాలకు సంబంధించినంతవరకూ శ్రీ చంద్రికీ చేసిన ప్రకటనను ప్రస్తావించటంవల్ల ఇతరంగా నేను ఏలాటి వ్యాఖ్యానాలు చేయదలచుకోలేదు. ఉభయ పక్షాల మధ్య రాజీ కుదుర్చాలన్న సంకల్పంతోనూ, ఎన్నికలు ఏకగ్రీవంగా జరిపించాలన్న తలంపుతోనూ రాష్ట్ర ఎన్నికలను కొద్దికాలం వరకూ వాయిదా వేశాము. అంతేతప్ప నిరవధికంగా వాయిదా పడినవని చెప్పడం సరికాదు. ఈ వ్యవహారంలో కొంత కృషి తీసుకోవాలని రక్షణమంత్రి శ్రీ చవాన్‌ను కోరాము. అందుకు వారు సమ్మతించారు.

అవసరమైతే ఆంధ్రలోని ఉభయ పక్షాల నాయకులనూ ఢిల్లీకి పిలిపించి విచారిస్తాను. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పలు రాష్ట్రాలలో ఎన్నికల తగాదాలు పూర్తిగా పరిష్కరింపబడే సూచనలు వున్నందుకు సంతోషిస్తున్నాను.

సీత, ప్రముఖ కాంగ్రెసు వాదులందరూ పదవులకు రాజీనామా యిచ్చి సంస్థ శ్రేయస్సుకు కృషి చేయాలన్న తీర్మానాన్ని అసలు జరుపడం వల్ల భవిష్యత్తులో హెచ్చు మేలు చేకూరుతున్నది. ఇందుపై శ్రీ రాజాజీ చేసిన వ్యాఖ్యానంతో నేను ఏకీభవించలేకున్నాను. కొందరు మంత్రులు దిగి పోటమేకాక, ఒక ప్రత్యేక కార్యార్థమై పదవులకు రాజీనామా యిస్తూ సంస్థలో పనిచేయనున్నారు.

కాంగ్రెసు సంస్థ బలపడేలాగు కృషి చేసే నిమిత్తం సుమారు 40 మందికిపైగా పాత కాంగ్రెసువాదులు, ముఖ్యమంత్రులు, మంత్రుల సేవ అవసరమై ఉన్నది. ఇప్పుడు రాజీనామా చేసిన వారందరినీ ఏ విధంగా వినియోగించవలెనో పూర్తిగా శ్రీ నెహ్రూకు వదిలి వేయటం జరిగింది. రాజీనామా యిచ్చిన ముఖ్యమంత్రులస్థానే ఎవరిని నియమించాలి? అన్న అంశంపై ఏలాటి తీర్మానాలు ఇప్పుడే జరుగవు. కొందరు పదవులనుంచి కదిలినప్పుడు, మారిన పరిస్థితుల దృష్ట్యా, అన్నిరకాల అంశాలు పరిశీలించి నిర్ణయాలు చేయటం జరుగుతుంది.

డిసెంబర్ 1న కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక విధిగా జరగాలి. ఇందుకు సంబంధించిన కార్యక్రమం త్వరలో విడుదల కానున్నది. ఈలోగా సెప్టెంబరు 15కల్లా అన్ని రాష్ట్రాలలోనూ ఎన్నికలు పూర్తి కావాలి. తగాదాల ఫలితంగా రాజీ కుదర్చాలన్న ఆశతో కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు వాయిదా పడినవి. ఈ వాయిదా కాలపరిమితి ఒక వారం రోజులు మాత్రమే. నిరవధికంగా వాయిదా పడినవనటం వాస్తవం కాదు. ఆంధ్ర ఎన్నికలు నిరవధికంగా వాయిదా పడినవన్నమాట వాస్తవంకాదు. కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చంద్రికీ జారీ చేసిన ప్రకటనలో ఆ పదంలేదు. ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటానికి అవసరమైన సర్దుబాట్లకై కొంత కాలవ్యవధితో వాయిదా వేయటం జరిగింది. ఆగస్టు 20న కేంద్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలు ముగిసిన వెంటనే నేను కొన్ని రాష్ట్రాలలో పర్యటించనున్నాను.

ఎన్నికల వాయిదాకు అసలు కారణం వేరు

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలు వాయిదాపడిన కారణాలను గురించి వివరిస్తూ రాష్ట్ర ఎన్నికల ఉద్యోగి శ్రీ తులసీదాస్ జాదవ్ ఈ క్రింది విధంగా అన్నారు:—ప్రస్తుత కాంగ్రెసు నూతన తీర్మానం ఫలితంగా చాలమంది పదవుల్లో వున్న ప్రముఖులు రాజీనామాలు చేయనున్నందున, ఈ మార్పుల దృష్ట్యా నూతన పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికలు జరిపించాలన్న సంకల్పంతో ఎన్నికలను మరికొంతకాలం వాయిదా వేశామే కాని నిరవధికంగా వాయిదా పడలేదు.

ఉభయ వర్గాల మధ్య రాజీ ప్రయత్నించాలని రక్షణ మంత్రి శ్రీ చవాన్ పూనుకోవలసి ఉంది. ప్రస్తుతం పనిచేస్తున్నరాష్ట్ర ముఖ్యమంత్రులు తమ పదవులకు రాజీనామాలు యిచ్చి కాంగ్రెసు సంస్థలో చేరనున్నందున, రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ఫలితంగా విభేదాలు పెంపొందేకన్నా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిపించాలని తీర్మానించుకోవటం జరిగింది.

ఉభయవర్గాలమధ్య రాజీ కుదర్చటం లాభదాయకమని నేను ఇటీవల ఢిల్లీకి వెళ్ళినపుడు శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రితో ఒక సూచన చేశాను. ఇందుపై లాల్‌బహదూర్ శాస్త్రి ఉభయవర్గాల నాయకులను పిలిచి ఢిల్లీలో చర్చలు సాగించారు. కానీ అప్పుడు పరిస్థితులు చాలవరకూ కుదురనందున రాజీ సాధ్యంకాక పోయింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారనున్నందున ఈ తగాదాలు ఎందుకు కొనసాగాలి అని అందరూ భావిస్తున్నారు.

ప్రస్తుతానికి ఎన్నికలు వాయిదా పడినందున జిల్లా ఎన్నికలోద్యోగులు ఆయా జిల్లాలకు వెళ్లకుండా తమ స్వస్థానాలకు వెళ్లమని ఇదివరకే అందరినీ కోరాము. నూతన కార్యక్రమ నిర్ణయాలు జరిగేంతవరకూ ప్రస్తుత ఎన్నికల కార్యక్రమం స్తంభించినట్లే భావించాలి.

ఉభయవర్గాల మధ్య రాజీకృషిలో శ్రీ చవాన్ చర్యలు తీసుకొనవలసి వుంది. బహుశా వారు హైదరాబాదుకు రావడమో, ఉభయవర్గాల నాయకులను ఢిల్లీకి రమ్మని పిలవటమో జరుగుతుంది.

కాంగ్రెసు నాయకుల మధ్య విభేదాలు వుండవచ్చు. కానీ త్వరపడి పత్రికా ప్రకటనలు చేయరాదన్న అధిష్ఠానవర్గ నియమానికి అందరూ కట్టుబడి వుండాలి. అందరూ రాజీకృషి ఫలించటానికి కృషిచేయాలి. ఈ విషయంలో శ్రీ బ్రహ్మయ్య చేసిన ప్రకటనను ఉదహరిస్తున్నాను.

భారతదేశానికి అమెరికా ఆయుధాలు
నాసా ఒప్పందం పరిమితి మించి సహాయం

ఢిల్లీ, ఆగస్టు 14— నాసా ఒడంబడికలో నిర్ణయించిన గరిష్ఠపరిమితిని మించి భారత దేశానికి ఆయుధ సహాయం చేయవలసిన ఆవశ్యకతను అమెరికా గుర్తించినదని ఆర్థిక-రక్షణ సమన్వయ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రకటించారు.

అమెరికా, బ్రిటన్ కెనడాలలో తన పర్యటనను గురించి శ్రీ కృష్ణమాచారి సవివరిస్తూ ఇంకా ఇట్లా అన్నారు: బ్రిటన్‌కూడా ఈ అవసరాన్ని గుర్తించినది. నాసా ఒప్పందంలో ఏర్పరిచిన పరిమితిని మించి అదనంగా ఎంత సహాయం చేయాలో ఇంకా నిర్ణయించవలసి ఉన్నది. నాసా ఒడంబడిక మేరకు సరఫరాలను బ్రిటన్ త్వరితంగా పంపుతున్నది. బ్రిటన్‌కు చెందిన విమానాల భాగాలను అదనంగా పంపుతున్నది.

సైనిక సహాయం విషయంలో కెనడా కూడ సహకరిస్తుందని విశ్వసించవచ్చును.

"కామన్వెల్తుదేశాలలో ఈ ఆవశ్యకం గుర్తింపబడినది.

3 దశలలో అమెరికా సహాయం

అమెరికా ఆయుధ సహాయం మూడు దశలలో లభిస్తుంది. మొదటి దశ: ఇప్పటికే పంపిన సరఫరాలు. దారిలో ఉన్న సరఫరాలు.

రెండవ దశ: ప్రస్తుతం చర్చలో ఉన్న వివిధ రకాల ఆయుధ సామగ్రి.

మూడవదశ: సైనిక సామగ్రి సహాయ కార్యక్రమాన్ని అమెరికా కాంగ్రెసు (పార్లమెంటు) వచ్చే ఆగస్టు—సెప్టెంబరు నెలలలో ఆమోదించిన తరువాత ఈ దశ క్రింద అదనపు సహాయాన్ని నిర్ణయిస్తారు.

"మూడు దేశాల నుంచీ రక్షణ సామగ్రి సహాయాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించుకొంటూ క్రమంగా సహాయాలు అందేందుకై ప్రయత్నాలను సన్నగిల్లకుండా చేసుకోవాలి—దేశంలోని సంస్థలు, విదేశాలలోని రాయబార సంస్థలను పటిష్ఠం చేసుకోవాలి.

"అమెరికా అధ్యక్షుడు కెన్నెడీని కలుసుకొన్నప్పుడు చైనా విపత్తు—అందులో అంతర్లీనమైన రాజకీయ లక్ష్యాలను గురించి మాట్లాడాను. భారత—పాకిస్తాన్ సంబంధాలను గురించి కూడా చర్చించుకున్నాము. శ్రీయుతులు డీన్ రస్క్, హారిమన్ ప్రభృతులు ప్రముఖులను కూడా కలుసుకున్నాను. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుణ్ణి కలుసుకొని భారతదేశానికి ఆర్థిక సహాయ కార్యక్రమాలపై చర్చించాను.

"మనదేశంలోనే రక్షణసామగ్రి ఉత్పత్తికై యంత్రాలు ఇస్తామనీ, మన సిబ్బందికి సాంకేతిక శిక్షణ ఇస్తామనీ కూడా అమెరికా నాయకులు హామీ ఇచ్చారు.

రంగస్థలంపై వీరమరణం

కోట, ఆగస్టు 14—ఇక్కడ ఒక కళాశాల రంగస్థలంపై జరిగిన భారత—చైనాయుద్ధంలో చైనా సైనికపాత్రధారి మరణాన్ని నటించడానికి బదులు నిజంగానే మరణించవలసి వచ్చింది. భారత సైనికుని పాత్ర ధరించిన వ్యక్తి ఖాళీ తుపాకి అనే వుద్దేశంతో ప్రేల్చగా దురదృష్టవశాత్తూ అందులో నిజంగా గుండు వుంది. ఫలితంగా చైనీయుని పాత్ర ధరించిన విద్యార్థి మరణించాడు.

పార్లమెంటు ముందు ప్రదర్శనలు
(1 వ పేజీ తరువాయి)

ద్వారంవద్ద చేరారు. కాంగ్రెసు ప్రదర్శకులు విజయ్‌చౌక్ వైపుగల ప్రవేశ ద్వారంవద్ద చేరారు.

ప్రతిపక్షాల ప్రదర్శనను జనసంఘం, పంజాబ్ యునైటెడ్ ఫ్రంట్, స్వతంత్రపార్టీ (పంజాబ్), ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, అకాలీదళం (తారాసింగ్ పక్షం), రిపబ్లికన్‌పార్టీ నిర్వహించాయి. ఈ పార్టీల ప్రతినిధులు ఊరేగింపుకు నాయకత్వం వహించారు. వీరిలో అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్, పంజాబ్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేవీలాల్, శ్రీ బల్‌రాజ్ మధోక్, సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రామ్ నారాయణ్‌సింగ్ వున్నారు.

ప్రభుత్వ అనుకూల ప్రదర్శకుల ఊరేగింపుకు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు మీర్ ముష్తాక్ అహమ్మద్, ఢిల్లీ డిప్యూటీ మేయర్ శ్రీ దేశ్‌రాజ్, పార్లమెంటు సభ్యులు శ్రీ బ్రహ్మప్రకాశ్, శ్రీ శివచరణ్ గుప్తా, కుమారి శాంతా వశిష్ట, శ్రీ సంతోష్‌సింగ్ నాయకత్వం వహించారు.

ప్రతిపక్ష ప్రదర్శకులను ఉద్దేశించి శ్రీ మసానీ, శ్రీ అటల్ బిహారీ వాజపాయీ, డాక్టర్ రాం మనోహర్ లోహియా, శ్రీ దయాభాయ్ పటేల్ ప్రసంగించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన వాస్తవం కాదు

హైదరాబాదు, ఆగస్టు 14—ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాలను గురించి అధిష్ఠానవర్గం అన్నిరకాల అంశాలు క్షుణ్ణంగా పరిశీలించకుండా మూలమైన కొన్ని ప్రధాన అంశాలపై మాత్రమే చర్చలు జరిపినదని అసంతృప్తి వర్గానికి సంబంధించిన ఒక ప్రతినిధి అన్నారు. రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలను గురించి నిన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రకటన ఆశ్చర్యకరంగా వున్నదని, కాంగ్రెసు వ్యవహారాలకు సంబంధించినంతవరకూ నాయకులు త్వరపడి పత్రికా ప్రకటనలు చేయరాదని మాత్రమే అధిష్ఠానవర్గ సూచించిందనీ వారన్నారు.

అధిష్ఠానవర్గ నాయకులైన శ్రీయుతులు వి. బి. రాజు, పిడతల రంగారెడ్డి, కొండాలక్ష్మణ్, ఎస్. బి. పి. పట్టాభి రామారావు తదితరులు ఈరోజు ఢిల్లీనుంచి హైదరాబాదుకు వచ్చారు.

ఢిల్లీలో పాకిస్తాన్ కొత్త రాయబారి

ఢిల్లీ, ఆగస్టు 14—భారతదేశంలో పాకిస్తాన్ రాయబారిగా శ్రీ ఎం. అర్షద్ హుస్సేన్ నియమితులైనట్లు విదేశాంగశాఖ నిన్నరాత్రి ప్రకటించింది. 1956 లో శ్రీ హుస్సేన్ భారతదేశంలో పాకిస్తాన్ ఉపరాయబారిగా వున్నారు.

ఇంతవరకు పాకిస్తాన్ రాయబారిగావున్న శ్రీ ఆగా హిలాలిని బ్రిటన్‌కు రాయబారిగా నియమించారు.

వార్తాపత్రికలపై శ్రీ గోపాలరెడ్డి విమర్శ
ప్రాంతీయసమాచారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచన

ఢిల్లీ, ఆగస్టు 14—వార్తాపత్రికలు ప్రజల శ్రేయస్సును—ముఖ్యంగా గ్రామీణ ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకోవాలని సమాచార ఆకాశవాణిశాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ పత్రికా రచన శిక్షణాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ప్రముఖ దేశభక్తుడు, పత్రికా రచయిత అయిన గణేశ్‌శంకర్ విద్యార్థి పేరిట ఈ సంస్థను నెలకొల్పారు.

వార్తాపత్రికలలో రాజకీయాలు తప్ప ఏమీ వుండటంలేదనీ, భారతీయ సంస్కృతిని గురించి సాహిత్యాన్ని గురించి వాటిల్లో ఏమీ కనిపించడంలేదనీ శ్రీ గోపాలరెడ్డి అన్నారు. కనీసం వార్తాపత్రికలలో స్థానమే వుండటంలేదని వారన్నారు.

కొన్ని వార్తాపత్రికలు—ముఖ్యంగా దేశభాషా పత్రికల అమ్మకం గడచిన మూడు సంవత్సరాలలో రెట్టింపు అయిందనీ, ఇందుకుగల రహస్యం ఏమిటో పరిశీలించవలసివుందనీ ఆయన అన్నారు.

ప్రజలకు తమ ప్రాంతాన్ని గురించి, తమ జిల్లా, తమ రాష్ట్రాన్ని గురించి తెలుసుకోవాలని కోరికగా వుంటుందనీ, రాజకీయాలను గురించి, ప్రపంచ వ్యవహారాలను గురించి వారికి అంతగా ఆసక్తి వుండదనీ, అందుచేత స్థానిక ప్రజలకు అవసరమైన సమాచారానికి హెచ్చు ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ గోపాలరెడ్డి సూచించారు.

కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

కేంద్ర నేర పరిశోధన సంస్థ దర్యాప్తులు

ఢిల్లీ, ఆగస్టు 14—ఇటీవల ఏర్పడిన కేంద్ర నేరపరిశోధన సంస్థకు చెందిన అవినీతి నిరోధ విభాగం 1963 ఏప్రిల్ 1 నుంచి 1963 జూన్ 30 వ తేదీవరకు గజెటెడ్ ఉద్యోగులకు సంబంధించిన 62 కేసులను చేపట్టింది. పెక్కు సంస్థలపైనా, వ్యక్తులపైనా గల కేసులను కూడా ఈ విభాగం దర్యాప్తు చేస్తున్నది. ఈ కేసుల్లో సిరాజుద్దీన్ కంపెనీపై కూడా ఒకటి. హోంవ్యవహారాలశాఖలో మంత్రి నిన్న రాజ్యసభలో ఈ సమాచారం తెలియజేశారు.

మాణిక్యవీణ

స్త్రీ పురుష విచక్షణలేకుండా పదహారేళ్లంటే మనకు పరువపు ప్రాయంలో పడుతున్నట్టే లెక్క.

బాల్యం గడిచీ గడవకా, యౌవ్వనం వచ్చీ రాకా ఉన్న సంధి దశగానూ కొందరు భావించవచ్చు.

కానీ దాదాపు బాల్యం దాటినట్టే అందరూ భావిస్తారు.

ప్రాయం వచ్చినట్టే అనుకొనడానికి అంతగా వెనుదీయరు.

అదే జాతి జీవితంలో అంత చెప్పుకోదగిన వయస్సు కాదు.

యుగాలకు యుగాలే నెమ్మదిగా త్రోసుకొనిపోయే దేశాల కిదొక లెక్కలోని వయస్సు కాదు.

అయినా, అనేకకారణాలతో అప్పటికే పరిణతమై ఉండీ, పర ప్రభుత్వం పాదు పాలన కెరయై పలుబాములు బడిన జాతి తిరిగి స్వతంత్రమైనప్పుడు, పదహారేళ్లు అలా గడిచిపోయినప్పుడు అదీ అంత తక్కువ సమయంగా భావించవీలులేదు.

పాత వయస్సంతా వట్టి బాల్యం ఎలాగూ కాదు.

మైల పట్టిన అద్దం తుడిచివేసినట్టుగా ఒక్కమారు జాతి జాతి నిర్మలమై ధగధగలాడిపోవలసింది.

అలా మెరిసిపోతుందనే అందరూ భావించారు.

* * * *

మరి, కొన్నివందల యేళ్ళు, లోకమంతా గబగబా ముందుకు తోసుకొని వెడుతున్నప్పుడు మగతలోపడి ఉండినామేమో, తటాలున కనులు విచ్చుకున్నా అంత వెంటనే విస్పష్ట దృష్టి అలవడ లేదేమో!

అన్నాళ్లలో ఒకవిధమైన పరాశ్రయ కొంత విశృంఖలస్వేచ్ఛాలోలురము మొద్దుబారచేసిందేమో, టకీమని సునిశితంగా యోచించే పాటవం సులువుగా లభ్యం కాలేదేమో!

అంతకాలం మన యిల్లు మనం కట్టుకోనున్న ఉబలాటం మాటు మణగి, ఆక్రమించుకున్న వారిని అదలించడంలోనే నిమగ్నులమయ్యామేమో, వెను వెంటనే అందుకు తగ్గ బడి తెగువ మనసున మేల్కొన్నట్టు లేదు.

ఏమైనా అదొంత నెమ్మదిగా నైనా, అదొంత మనక మనకగానైనా వెలికి వచ్చింది.

ఆలస్యంగానైనా సరే, మిగతా అన్ని దేశాలనూ అందుకొని పోవలెనన్న ఆందోళన విరియసాగింది.

అటో ఇటోగానైనా వెనుకటి జడత్వం వదలించుకొని, ఒకానొక విశిష్టమైన స్ఫూర్తితో పురోగమించాలన్న సంకల్పం పొడుకొన్నది.

* * * *

కాని సంకల్ప మాత్రంతో సర్వం సిద్ధమయ్యే కాలమ్మూ కాదిది; మనమంత సిద్ధసంకల్పులమూ కాదు.

కనుకనే తొలినుంచీ కలగాపులగంగా, ఉన్న కొన్ని కలుపు మొక్కలను తొలగించడం, కొత్త పైరును నాటడం, అందుకై బోదులు త్రవ్వుకొనడం, దున్ని దుక్కి చేయడం—అన్నీ ఏకకాలంలో చేసుకొనక తప్పలేదు.

ఈ కోలాహలంలో కొన్ని తప్పటడుగులు పడడంలో ఆశ్చర్యం లేదు.

ఈ తొడ త్రొక్కిడిలో కొంత ఏమరుపాటూ అసంభవం కాదు.

ఈ గొడవలో కొంత ఏదారంటే ఆ దారనే విభిన్న భావ సంఘర్షణలూ, విపరీతాలు కావు.

వాటినన్నింటినీ తట్టుకొని, ఒక విధమైన కృత్యాద్యవస్థ గడచి, నిజమైన నిర్మాణ క్రియా పరతకు నాందీవాచనం పలక గల దశలో చేరుకున్నామని మాత్రం ఇప్పుడు భావించవచ్చును.

ఉన్నదంతా ఇప్పుడే.

సంయమనం, సహనం, సంకల్పస్థిరత్వం, సవ్యక్రియాశీలత్వం కూడకట్టుకుని ముందుకు దూకవలసిన తరుణమిది.

ఇప్పటికి సాధించినదేదో చెప్పుకొని సంతృప్తి చెందడం నడియేటిలోనివరకు వచ్చి, నదీతరణం పూర్తి అయినట్టు సంతృప్తి చెందడమే కాగలదు.

అట్లని ఇంతవరకు జరిగినదేమీ లేదనుకొని నిరాశానిస్పృహలకు లోనుగావడం సగం కొండ నెక్కి క్రిందికిచూచి గడగడలాడిపోయి వెనుదిరగదలచే వెకిలితనే.

అటు సాధించినదానితో జబ్బలు చరచడమూ కాదు, ఇటు ముందున్నది మునళ్ల పండుగ అని బిత్తర పోవడమూ కాదు, రెంటికిలోనుగాని చిరస్థిర క్రియా పరత ఒక్కటే దరిచేర్చగలసాధనం.

ఈనాడు మనం మనలోని లోపాలను వెలనాడుకునేందుకు జంకకూడదు.

అలాగే ముందడుగు వేయడానికున్న ఆటంకాలనుతెలుసుకొనేందుకు సంకోచించనూకూడదు.

* * * *

క్రతో కాలమో అని, దొరికినంత సెత్తనంతోనే, జరిగినన్నాళ్ళే చాలునని దండుకొనే మనస్తత్వం చీడపురుగులాంటిదని విస్పష్టం చేసుకొనడం మన కర్తవ్యం.

అధికార వ్యామోహంతో అంతటికీ మూలమైన ప్రజాయోగక్షేమ చింతకే దూరంకావడం క్షమార్హం కాని నేరమని మనం గుర్తించడం మన విధి.

జరిగినదానితోనే జనమేదో భూతల స్వర్గంలో పుణ్యానుభవం పొందుతున్నారని భావించడం ఆత్మ వంచన.

నేటి జన జీవన గమనం అసిధారావ్రతంగా సాగుతున్నదని గమనించకపోవడం పొరబాటు.

క్రమక్రమంగా సుఖమయం కావలసిన మనుగడ అలా కాలేనని అలమటిస్తున్న జనాన్ని, సాధించిన వాని జాబితాతోనే సంతృప్తి పరచగలమనుకోవడం బాలిశం.

అయిన జనం నానాబాధలకు లోనవుతున్నా రన్నది సుస్పష్టం.

అభివృద్ధి ఎన్నిరంగాలలో సాగుతున్నా అది [illegible]

అందువల్లనే అగ్గల కెక్కుతున్న జీవనవ్యయంతోపాటు, వాడి వచ్చే ఆదాయం పెరగనందువల్లనే [illegible] నిజం.

వాస్తవాన్ని గుర్తించి, పందురుతున్న వారి గుండెలకింత పూరట కల్పించే తీరున విధివిధానాల సరిచేయడం ఒక్కటే మార్గం.

"న్యాయః పంథా విద్యతే అయనాయ"

—విశ్వం.

నిర్బంధ పొదుపు పథకాన్ని సమూలంగా మార్పు చేయాలి

పాలకపక్ష సభ్యులపై అవినీతి విచారణకు ఏర్పాటు: ప్రజాసోషలిస్టు కార్యవర్గ తీర్మానాలు

ఢిల్లీ, ఆగస్టు 13—

నిర్బంధ పొదుపు పథకాన్ని సవరించాలని, పాలకపక్ష సభ్యులపై వచ్చే అవినీతి ఆరోపణలను గురించి విచారణ చేసేందుకు ఉన్నతాధికార న్యాయ నిర్ణయ సంఘం నియమించాలని ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం కోరింది.

లాభసాటికాని భూవసతి కలిగిన రైతులను, రాబడి పన్ను పరిమితికి లోబడిన రాబడికలిగిన వారిని నిర్బంధ పొదుపు పథకం నుండి మినహాయించే నిమిత్తం ఆ పథకాన్ని సమూలంగా మార్పు చేయవలెనని కార్యవర్గం ఒక తీర్మానంలో కోరింది. ఉద్యోగులు రక్షణ కృషికి యితోధికంగా తోడ్పడేందుకు వీలుగా వారు చెల్లించే ప్రావిడెంట్‌ఫండు రేటును హెచ్చించాలని కూడా సూచించింది.

ఈ మార్పులవల్ల కలిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు లాభాలవాటాలపై పరిమితి విధింపు, అదనపు లాభాలను నిర్బంధంగా పరిశ్రమలకు పెట్టుబడి పెట్టడం వటి పద్ధతులు సూచించారు.

ఉన్నతాధికార అవినీతి నిరోధక న్యాయ నిర్ణయసంఘం నెలకొల్పాలని మళ్లీ ఒకదఫా పార్టీ కోరుతూ, అలాంటి ఆరోపణలను గురించి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు లేదా హైకోర్టు హోదా కలిగిన స్వతంత్ర న్యాయ నిర్ణయ సంఘాలు విచారణ జరపాలని మరొక తీర్మానంలో కార్యవర్గం కోరింది.

పాలకపక్ష సభ్యులు జరిపే విచారణ 'కప్పిపుచ్చు'గా ఉంటుందని, స్వతంత్రమైన విచారణకు బదులుగా కాజాలదని తీర్మానంలో విశదీకరించారు.

ఒరిస్సా కేరళ పంజాబ్ రాష్ట్రాలలో కాంగ్రెస్ పెద్దలు కూడా ముఖ్యమంత్రుల మీద, ఇతర మంత్రుల మీద ఏవో రకాలైన అవినీతి ఆరోపణలు తెచ్చినట్లు పేర్కొంటూ, ఈ పరిస్థితులు ప్రజల్లో గాఢమైన అసంతృప్తి కలిగించి, ప్రభుత్వ పరిపాలనా నీతి నిజాయితీల ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా సడలింపజేసినట్లు ప్రకటించారు. అయినప్పటికీ ఈ వ్యవహారాలను నిక్కమైన న్యాయపరిశీలనకు నివేదించడానికి పాలకపక్షం నాయకులు ఏలాంటి ప్రయత్నం చేయలేదని కూడా చెప్పారు.

మరొక తీర్మానంలో కార్యవర్గం బర్మా ప్రముఖ సోషలిస్టు నాయకుల అరెస్టుకు నిర్ఘాంతపోయినట్లు ప్రకటించారు.

చైనా నెదుర్కోడానికి ఏకోన్ముఖ కృషి

చైనా సవాలును ఎదుర్కోడానికి భారత జాతి శక్తిని ఏకోన్ముఖం చేయడానికి వీలుగా సాంఘిక—ఆర్థిక విధానాలలో మూల మట్టంగా మార్పులు తీసుకు రావాలని ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నిన్నటి సమావేశంలో తీర్మానం చేసింది.

కార్యవర్గ సమావేశం నిన్న ప్రారంభమయింది. ఈరోజుకూడా జరుగుతుంది. ఇప్పుడు పాకిస్తాన్ కూడా చైనాతో చేరటం వల్ల దేశానికి విదేశీ దాడుల ప్రమాదం మరింత పెరిగిందని తీర్మానం పేర్కొన్నది. అలీనవిధానం సూత్రికంగా మంచిదేనని, అయితే భారత దేశం రక్షణ బలాన్ని పెంపొందించుకోడానికి ఆర్థికాభివృద్ధికి, అమెరికా 'రష్యా'లతో సహా అన్నిదేశాల సహాయం పొందాలని తీర్మానం పేర్కొన్నది.

"వాయిస్ ఆఫ్ అమెరికా" ఒప్పందంవల్ల మన విదేశాంగ విధానం ప్రతిష్ఠ పెరగడంగానీ, అమెరికాతో సంబంధం పెరగడంగానీ జరగలేదని తీర్మానం సూచించింది.

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించే విషయం సమావేశం పరిశీలించింది. ఈ విషయాన్ని పార్లమెంటులోని తమ పక్షంతో సంప్రదించాలని నిశ్చయించారు. శ్రీ గంగాశరణ్ సిన్హా అధ్యక్షతన 9 మంది సభ్యులతో ఒక పార్లమెంటరీ సంఘాన్ని కార్యవర్గం నియమించింది.

పొగకు ఉక్కిరి బిక్కిరై ఇద్దరి బాలుర మృతి

బెంగుళూరు, ఆగస్టు 12—నిన్న ఇక్కడ ఒక రజకుని దుకాణంలో ఇద్దరు బాలురు చచ్చిపడి కనిపించారు. వీరిలో ఒకని వయస్సు 17 సంవత్సరాలు, మరొకని వయస్సు 20. వారు మొన్నరాత్రి తలుపులు మూసి పడుకుని, ఇస్త్రీ పెట్టెలోని నిప్పును ఆర్పడం మరిచిపోయారనీ, పొగకు ఉక్కిరి బిక్కిరై మరణించారని చెబుతున్నారు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉ. ప్రదేశ్ మంత్రివర్గ ప్రతిష్టంభన

పరిష్కార అవకాశాలు శూన్యం

లక్నో, ఆగస్టు 14—రాజీనామాల విషయమై నలుగురు అసంతృప్త మంత్రుల వైఖరిలో మార్పు లేనందువల్ల ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ ప్రతిష్టంభన పరిష్కారానికి అవకాశాలు శూన్యంగా కనుపిస్తున్నవి.

ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త నిన్న నలుగురు అసంతృప్త మంత్రులు శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీ చరణ్‌సింగ్, శ్రీ చతుర్భుజ శర్మ, శ్రీ గోవింద సహాయ్‌తో వరుసగా సంభాషణలు జరిపారు. కాని ఫలితం శూన్యం.

మొత్తం 8 మంది అసంతృప్త మంత్రులు రాజీనామాలు సమర్పించారు.

శ్రీ గుప్త తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, రాజీనామాలకై పునరాలోచనకు వారికి తను వ్యవధి యిచ్చినట్లు చెప్పారు. పనిచేయడం వారికి ఇష్టం లేనిఎడల తను వారిని అందుకోసం నిర్బంధం చేయజాలమని అన్నారు.

ఈలోగా అసంతృప్త మంత్రులు వారిలోవారు సంప్రదింపులు జరిపారు.

అసంతృప్తవర్గ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నలుగురు అసంతృప్త మంత్రులతో సంభాషణలు జరిపినప్పటికీ, రాజీనామాలు ఉపసంహరించుకోరాదనే వైఖరిని మార్చుకోవడానికి కారణం కనుపించడంలేదని వివరించారు.

బుధవారం మంత్రివర్గ సమావేశానికి హాజరు కావాలని అసంతృప్త మంత్రులు నిర్ణయించుకున్నారు.

షెర్మార్కే - నెహ్రూ సంభాషణలు

చైనా ప్రస్తుత వైఖరిపై నెహ్రూకు వివరణ

ఢిల్లీ, ఆగస్టు 13—సోమాలియా ప్రధాని డాక్టర్ షెర్మార్కే నిన్న మధ్యాహ్నం ప్రధాని నెహ్రూను కలుసుకుని 75 నిమిషాలసేపు సంభాషించారు. సోమాలి సమాచార మంత్రి శ్రీ అలీమహమ్మద్ హిరేవే, భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ కూడా చర్చలలో పాల్గొన్నారు.

భారతదేశంతో సంఘర్షణకు సంబంధించి చైనా వైఖరి ప్రస్తుతం నికరంగా ఎలావుందో సోమాలి ప్రధాని ఈ సందర్భంలో శ్రీ నెహ్రూకు వివరించినట్లు తెలుస్తున్నది. (శ్రీ షెర్మార్కే ఇటీవల పెకింగ్ సందర్శించారు.)

నిన్న సాయంత్రం శ్రీ నెహ్రూ పార్లమెంటు కాంగ్రెసు పక్ష సమావేశంలో మాట్లాడినదాన్నిబట్టి చూస్తే, శ్రీ షెర్మార్కే వివరణ పూర్తిగా ఏకీభవించతగినదిగా కనిపించినట్లు లేదు.

రాష్ట్రకాంగ్రెసు తగాదాల రాజీకై సన్నాహాలు

రాజీ షరతులు సంస్థవరకే పరిమితం: శ్రీ బ్రహ్మయ్య వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 14—

రాష్ట్ర కాంగ్రెసులోని ఉభయ వర్గాలమధ్య రాజీ కుదిర్చే నిమిత్తం తాను, ముఖ్యమంత్రి కృషిచేయటానికి ఆసక్తి చూపుతున్నామనీ, ఈ రాజీ వ్యవహారం కేవలం సంస్థ కార్యకలాపాలవరకే పరిమితంగా వుండాలనీ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలను గురించి శ్రీ బ్రహ్మయ్య మొన్న రాత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితో సంప్రదింపులు జరిపి నిన్న సాయంకాలం హైదరాబాదుకు వచ్చారు. పత్రికా ప్రతినిధులతో వారీ క్రింది విధంగా అన్నారు:— రాజీ ప్రతిపాదనలన్నీ సంస్థ కార్యకలాపాల వరకే పరిమితంగా ఉండాలని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి చెప్పారు. ఉభయ వర్గాల మధ్య రాజీ నిర్వహమన్న భావంతో వారు రక్షణమంత్రి శ్రీ చవాన్‌ను ఇక్కడికి పంపనున్నారు.

రక్షణమంత్రికి ప్రతి నిమిషం చాల విలువైనదిగా వున్నది. వారిని ఇక్కడికి రప్పించి వారి కాలాన్ని వృధాచేయదలచుకోలేదు. ఇక్కడున్న వారందరూ తమ తమ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునేపట్ల, అధిష్ఠానవర్గంకూడా ఆశీర్వదిస్తుంది. ఉభయ వర్గాల మధ్య రాజీ కుదరాలన్న విషయంపై ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికూడా చాలా ఆసక్తి చూపుతున్నారు.

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల వాయిదా విషయమై ఇటీవల కొందరు జిల్లా ఎన్నికోద్యోగులు కేంద్ర కాంగ్రెసు నుంచి ఏలాటి వర్తమానం లేదని ప్రకటనలు చేశారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుపటానికి ఇక్కడికి వచ్చిన వారు ఇటువంటి ప్రకటనలు చేయటం సరికాదు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలేమీ జరుగకుండా చూడాలి.

ఈ వ్యవహారాన్ని పరిదిద్దుకునే నిమిత్తం ఆగస్టు 20 తర్వాత నేను రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నాను. రాబోవు ఎన్నికలను గురించి కూడా చర్చలు జరిపి, నూతన కార్యక్రమాలపై నిర్ణయాలు చేయనున్నాము. ఇందుకు ప్రథమంలో అధిష్ఠానవర్గం, ముఖ్యులైన నాయకులతో చర్చలు జరుపవలసి వుంది.

ఇక్కడ రాష్ట్ర ఎన్నికల నిర్వాహకుడుగా శ్రీ తులసీదాస్ జాధవ్‌ను నియమించటం, కేంద్ర కాంగ్రెసు ప్రతినిధి శ్రీ ఒప్పిలాల్ 150 వేల సభ్యత్వాలను త్రోసిపుచ్చటం చాల విచారకరంగా వున్నది. నకిలీ సభ్యత్వాల ప్రసక్తి వచ్చినట్లు, ఆ సమస్య ఆంధ్ర రాష్ట్రానికే ప్రత్యేకంగా కాకుండా దేశంమొత్తంపై విచారణ జరిపించాలి.

శ్రీ తులసీదాస్ జాధవ్ తన కార్యాలయాన్ని గాంధీభవన్‌కు మార్చుమని ఎన్ని పర్యాయాలు విజ్ఞప్తి చేసినా సమ్మతించలేదు. ఎన్నికలను గురించి పత్రికా ప్రకటనలు ఏమీ చెయ్యలేదు. కాని శ్రీ జాధవ్ అడుగడుగునా త్వరపడి పత్రికా ప్రకటనలు చేస్తూ వచ్చారు. ఈ పరిస్థితుల ఫలితంగా శ్రీ శాస్త్రి ఎన్నికలను నిరవధికంగా వాయిదా వేశారు. ఇందుపై కేంద్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథరావు చండ్రికి ఒక ప్రకటనకూడా చేయనున్నారు.

లక్షణం తంతిద్వార అన్ని జిల్లాలకు ఈ పర్యవసానాన్ని తెలియజేయటంలో రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చొక్కారావు చర్య సమర్థనీయంగానే వున్నది. శ్రీ జాధవ్ ఇక్కడికి వచ్చినప్పటినుంచీ, వారికి జిల్లా ఎన్నికోద్యోగులకు ఇంటి సరఫరా రు. 15 వేలు ఖర్చు చేయటం జరిగింది. ఇది తా ప్రజాధనం. అనవసరంగా దుబారాచేయటానికి ఎవరికి హక్కులేదు.

శ్రీ జవహర్‌లాల్ చట్ట సమ్మతం కానందున పై సభ్యులందరినీ తిరిగి నమోదు చేసుకోటం జరుగుతుంది.

ఎన్నికలు వాయిదా వేయటానికి ఏలాటి ఒడంబడికలు, ప్రత్యేక చర్చలు జరుగలేదు. శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కూడా అటువంటి హామీలను మా వద్ద కోరలేదు. అటువంటి ప్రసక్తి ఏమిగాని ఉత్పన్నించలేదు. త్వరగా రాజీ కుదుర్చటమే నా ఆశయం.

బొంబాయి పనివారి సమ్మె కొనసాగింపు

పురపాలక సంస్థల్లో పనులకు అంతరాయం

బొంబాయి, ఆగస్టు 13—బొంబాయిలో పురపాలక సంస్థల పనివారు నిన్న కూడా సమ్మె కొనసాగించారు. నగర వీధులలో చెత్త చెదారం, మురికి పేరుకుపోయాయి. మురుగునీటి కాల్వల్లో నీరు నిలిచిపోయింది. ఆస్పత్రులు మొదలయిన ఇతర సంస్థల్లో కూడా పని స్తంభించిపోయింది.

గడిచిన ఆరు సంవత్సరాలలో బొంబాయి పురపాలక సంస్థల పనివారు సమ్మె చేయడం ఇది నాల్గవసారి. సోషలిస్టుపార్టీ ఆధ్వర్యంగల పురపాలక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ సమ్మె జరుగుతున్నది.

ఊరేగింపులు, సమావేశాలపై నిషేధం పెట్టడంతో పనివారు నిన్న ప్రదర్శనలు ఏమీ జరపలేదు.

ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్, అంతరంగిక మంత్రి శ్రీ నిసాల్, కార్మికమంత్రి శ్రీ ఎం. జి. మానే నిన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఈ సమ్మెను కేవలం శాంతిభద్రతలకు సంబంధించిన విషయంగా పరిగణించి వ్యవహరించ దలచుకున్నట్లు చెప్పారు. నగరంలో కార్యకలాపాలు స్తంభించిపోతే జాతీయ భద్రతకు భంగం కలుగుతుంది కనుక భారత రక్షణ నిబంధనల క్రింద ఉత్తర్వులు చేయవలసి వచ్చిందని వారు చెప్పారు. ప్రజా సేవకై సంఘ సేవకులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

చైనా బెడద పట్ల జనసంఘ ఆందోళన

ప్రభుత్వ ఆర్థిక విధానాలపై విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 13—ఉత్తర పరిహద్దుల్లో చైనా సైన్యాల సమీకరణ పట్ల భారతీయ జనసంఘం సర్వసభ్య మండలి నిన్న ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ప్రజలు కూడా అత్యంత జాగరూకతతో వర్తించాలని విజ్ఞప్తి చేస్తూ మండలి తీర్మానం చేసింది. సైనిక సహాయం ఎవరు చేసినా స్వీకరించాలన్న ప్రభుత్వ విధానాన్ని మండలి సమర్థించింది. సంయుక్త విమాన విన్యాసాలను కూడా తీర్మానం సమర్థించింది.

ప్రభుత్వం ఆర్థిక, పారిశ్రామిక విధానాలను తీర్మానం విమర్శించింది. ధరలను అదుపులో పెట్టాలనీ, నిర్బంధ పొదుపు పథకాన్నీ, సువర్ణ నియంత్రణాన్ని ఉపసంహరించాలనీ తీర్మానం కోరింది.

మా ఖాతాదార్లకు, అభిమానులకు ఎల్లరకును స్వాతంత్ర్య దినాభినందనలు

తంతి: THIYAGAM — పో. బా. నం. 551

ఎస్. ఎస్. అండ్ ఎం. మాయాండి నాడార్,

క్రొత్త, పాత గన్నీలు, హెస్సియన్ గుడ్డ, హెస్సియన్ సంచులు, జ్యూట్ ధారముల టోకు, చిల్లర వ్యాపారులు

హెడాఫీసు: 24, కల్యాణపురం రోడ్డు, మద్రాసు—13 ఫోన్: 51501

బ్రాంచి ఆఫీసు: 110, ఆదియప్ప నాయకన్ వీధి, మద్రాసు—1 ఫోన్: 31638



ఉత్తమైనది. సువాసన గలది

తూఫాన్

కేసరియా పత్తీ నం. 86

రిజిస్టర్డు నం. 176758

తాంబూలంలో చర్వణానికి మిక్కిలి గిరాకీ గల పొగాకు అనుకరణలను చూసి మోసపోకండి – కొనేముందు ట్రేడ్ మార్కును గమనించండి.

నల్‌గూరాం కాశీనాథ్

పర్‌ఫ్యూమర్స్, లాల్పూరా వారణాసి.



DHANA

ధనా మోటార్లు & పంపుసెట్లు

మేము అన్ని రకముల పంపుసెట్లను మోటార్లను తయారు చేసెదము.

ధనా ఇంజనీరింగ్ ఇండస్ట్రియల్స్

అంగాపూరి వీధి, పొల్లాచి పో. ఆ., కోయంబత్తూరు జిల్లా.

భావి సౌభాగ్య సాధనకు బద్ధ కంకణులము

"ఇంకను ఎక్కువ సౌభాగ్యప్రదమైన భవిష్యత్తుకు ప్రతిన ఈ పదునారవ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున నాజూకైన వాయిల్ చీరలను తయారు చేసే ఖటావ్ కంపెనీ వారు జాతిని, వీరాగ్రేసరులైన మన జవాన్లను అభినందిస్తున్నారు. జాతీయ రంగంలో మేము కృషిచేయడానికి, నిర్విరామంగా కృషిచేస్తూనే వుండడానికి ఈ 15 వ ఆగస్టున ప్రతిన పూనుతున్నాము. ఎందువల్లననగా, పనిచేయడములోనే ఇంకను సౌభాగ్యప్రదమైన భావి భవిష్యత్తు, శాంతియుత జీవనము ఆధారపడివున్నవి. జాతి ఉజ్జ్వల భవిష్యత్తుతో, ఆశావిశ్వాసాలతో శుభ సౌభాగ్యములు పొందగలుగునని మేము గాఢంగా నమ్ముతున్నాము."

ఖటావ్ వాయిల్సు

విజయ కంకణులు కండి—
అధికంగా ఉత్పత్తి చెయ్యండి.
అధికంగా ఆదా చెయ్యండి.

ఖటావ్ మెకంజీ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లి., మిల్సు: బైకుల్లా, బొంబాయి ఆఫీసు: లక్ష్మీ బిల్డింగ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి—1.

SISTA'S-KMB-323

"దారపుగాకు రైతులకు" నూతన సందేశం



20 సం॥ల అనుభవముతో ఎంతో శ్రమించి
తక్కువ బొగ్గు కాలుటకై
నూతన పద్ధతులతో "బి" మరియు "వి" తెరువు పొయ్యిలు తయారుచేసితిమి.
వాటికి అన్నిరకముల విడిసామానులు ఎల్లప్పుడు దొరుకును.
భారత్ మెకానికల్ వర్క్సు
హాస్పిటల్ రోడ్, పి. బి. నెం. 515 :: హనుమాన్‌పేట, విజయవాడ-3.
మేనేజింగ్ పార్ట్నర్: కొమ్మారెడ్డి శివరామకృష్ణయ్య, బి. కాం.

వ్యవసాయ మితవ్యయం ప్రారంభానికి
ఉర్సుస్



సి-825 మార్కు II డీసెల్ ట్రాక్టరు
వాతావరణం ఎట్లావున్నా, ఉర్సుస్ ట్రాక్టరు ప్రారంభించే పని అదే. రోజున.
యజమానికి లభించే అద్భుత ఫలితాలలో ఇది ఒకటి. నమ్మకమైన డీసెల్ మరు అనా తీటరుకు ఎక్కువ తావి జరగటం. సేద్యానికి సంబంధించిన అన్నిపనులలో ఉర్సుస్ డబ్బు ఆదాచేస్తుంది.
మీ పొలంలో ప్రదర్శనకు లోకల్ డీలరును అడిగండి.



ఫారం ఎక్విప్‌మెంట్
ఎస్కో-ఫారం ఎక్విప్‌మెంట్
శాశ్వతంగా లోపరహితమైన పనితనానికి, డిజైనుకు ఎస్కార్ట్సు గ్యారంటీ ఇస్తుంది.

ఎస్కార్ట్సు లిమిటెడ్,
అగ్రికల్చర్ డివిజన్ (సేల్స్ అండ్ సర్విస్)
18/4, మథుర రోడ్డు, ఫరీదాబాద్
(పంజాబు)

"ఉర్సుస్" ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, సర్వీసింగుకు— మరియు అన్ని ట్రాక్టర్లకు అనగ ఉర్సుస్ [ట్రాక్టర్లకు, ఫర్గూసన్ ట్రాక్టర్లకు] స్పేరుపార్ట్సు మొదలగువాటికి ఎస్కార్ట్సు కంపెనీ ఏజంట్లు.
లక్ష్మీ ఇంజినీరింగ్ కార్పొరేషను,
నం. 3-4-423/బి. నారాయణగూడ,
హైదరాబాదు.
A.A.



మైకో స్పార్క్ ప్లగులని వాడండి
ఆదాచేయ ఆలోచించడి!
మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్
బెంగుళూరు
దక్షిణ ప్రాంతం నుంచి వ్యాపార భోగట్టాలన్నీ దిగువ వారికి పంపండి.
మెస్సర్స్. మోటార్ ఇండస్ట్రీస్ కం. లిమిటెడ్ 1/155, మౌంట్ రోడ్డు, మద్రాసు—2;
మెస్సర్స్. ప్రీమియర్ ఏజెన్సీస్. 141 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.

ఉద్యోగుల వేతనాలపై సివిల్ కోర్టుల జప్తు చర్య

60, 80 సెక్షన్‌లను సవరిస్తూ రాజ్యసభలో బిల్లు ప్రతిపాదన

ఢిల్లీ, ఆగస్టు 14— ఉద్యోగుల వేతనాలలో ప్రథమ రూ. 100, ఆపై సగంవరకూ జీవనాంశానికి సంబంధించిన డిగ్రీలు తప్ప తదితర డిగ్రీలలో సివిల్ న్యాయస్థానాలు వేతనాలను జప్తుచేయరాదని సివిల్ ప్రొసీజర్‌కోడ్ 60 వ సెక్షన్‌ను సవరిస్తూ శాసనశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ రాజ్యసభలో ఒక బిల్లు ప్రతిపాదించారు.

రూ. 100, ఆపై సగం, రూ. 50 వరకూ డిగ్రీలకు సంబంధించినంతవరకూ ఉద్యోగుల వేతనాలను సివిల్ న్యాయస్థానాలు ఎక్జిమెషన్ జరుపరాదు. కానీ జీవనాంశానికి సంబంధించిన డిగ్రీలు మాత్రం అమలు జరుపవచ్చు.

ఇందుకు తోడుగా ప్రభుత్వ ఉద్యోగుల వేతనంలో ఇచ్చే కరువుబత్తెమును డిగ్రీల అమలుకై జప్తు చేయరాదని, 1949 లో ప్రభుత్వం ఒక ఉత్తర్వు చేసింది. కానీ ప్రస్తుతం కరువు బత్తెమును, ప్రాథమిక అన్నీ నిలిపివేస్తూ నూతన వేతనాలు నిర్ణయమైనందువ, 1949లో చేసిన ఉత్తర్వువల్ల హెచ్చు అపార్థాలకు దారి తీయనున్నది. కావున ఉద్యోగుల వేతనంలో జప్తు చేయరాదని మొత్తం రూ. 100 నుంచి రూ. 150 కి పెంచవలసి వచ్చింది.

సెక్షన్ 80 కింద ప్రభుత్వానికి ఎదురు పార్టీగా నిర్ణయించే సివిల్ వ్యాజ్యాలన్నీ జమ్ము, కాశ్మీరు ప్రభుత్వాలకు కూడా వర్తింపజేస్తూ మరొక సవరణ ప్రతిపాదించటం జరిగింది.

ఎగుమతి సరకులవాణిజ్యమునకును సంబంధించిన సరకు సవరణ బిల్లుపై రాజ్యసభలో అసంపూర్ణంగా చర్చలు జరిగినవి. ఈ సవరణ బిల్లును లోక్‌సభ యిదివరకే ఆమోదించింది. ఎగుమతి సరకులలో నాణ్యత చాల అవసరమని పలువురు సభ్యులు ఉపన్యసించారు.

రష్యాలోని భారతీయ పారిశ్రామిక ప్రదర్శనం ఫలితంగా భారతీయ ఎగుమతి వ్యాపారం వృద్ధి చెందేకన్నా, ఉభయ దేశాల స్నేహ సంబంధాలు వృద్ధి చెందగలవని శ్రీ దయాభాయ్ పటేల్ అన్నారు.

పౌరులోని కార్మికులు ఉద్యోగులలో స్థాయి దిగజారిన, ఉద్యోగ హోదా తగ్గినా, వారు అప్పులు చేసుకొనే అధికారాలు కల్పిస్తూ, భారీ నౌకాశ్రయ అర్బు ఒకదానిని లోక్‌సభలో ప్రతిపాదించారు.

భారతీయ జనసంఘ అధ్యక్షుడు డాక్టర్ రఘువీర స్మారకార్థం రాజ్యసభలో 1 నిమిషంపాటు నిశ్శబ్దంగా ప్రార్థనలు జరిగినవి.

కీ. శే. డాక్టర్ రఘువీర మృతి సంతాపాన్ని తెలియజేస్తూ వారి కృషిని అధ్యక్షుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్ కొనియాడారు.

ఉద్యోగాలలో జాతి విచక్షణ

నీగ్రోల సత్యాగ్రహం: 27 మంది అరెస్టు

ఎలిజబెత్, (న్యూజెర్సీ), ఆగస్టు 14— నిన్న ఇచట ఒక భవన నిర్మాణ స్థలంవద్ద నీగ్రో ప్రదర్శకులకూ పోలీసులకూ సంఘర్షణ జరిగి చేతులూ చేతులూ కలుపుకొని బురదలో పొర్లాడటం జరిగింది. పోలీసులు 27 మందిని అరెస్టు చేశారు.

పనులు ఇవ్వటంలో నీగ్రోలపట్ల విచక్షణ చూపిస్తున్నందుకు నిరసనగా ప్రదర్శకులు పునాది పనులకువాడే సిమెంటు మిక్సర్ బండిని పనిచేయకుండా బురదలో అడ్డంగా పడుకొని అటకాయించారు.

వారిని బలవంతాన పట్టి భవనంకు ఆవలలో పోలీసులకూ ప్రదర్శకులకూ బురదలో పెనుగులాటలు సాగాయి. ఇద్దరు పోలీసులకూ పలువురు ప్రదర్శకులకూ గాయాలు తగిలాయి. నీగ్రోలు పోలీసు వానులో ఎక్కటానికి నిరాకరించగా, బలవంతాన నల్గురు పురుషులనూ ఒక 18 ఏండ్ల బాలికనూ పోలీసులు మోసుకొని తీసుకు రావల్సి వచ్చింది.

సత్యాగ్రహం జరుపటంలో స్తంభాలపైకి ఎక్కి కూర్చున్న ఒక నీగ్రో యువతిని యువకుల్ని దింపితే కాని రావటానికి పోలీసులు నిచ్చెనలు వేసుకొని వారిని బలవంతంగా దింపి క్రిందికితెచ్చి వానులో పడవేశారు.

పుత్నాం విల్లీలో ఖైదీల తిరుగుబాటు

పుత్నాంవిల్లీ, ఇండియానా, ఆగస్టు 13— ఇక్కడి ఖైదీల వ్యవసాయ క్షేత్రంలో ఒక ఖైదీ నిమోనియా జ్వరంవల్ల మరణించగానే నిన్న దాదాపు 500 మంది ఖైదీలు ఆ ఖైదీకి వైద్య సౌకర్యం సరిగా సమకూర్చి ఉండలేదని ఆరోపిస్తూ తిరుగుబాటు చేశారు.

అయితే పోలీసులు వీరిపై కాల్పులు ప్రారంభించి ఒకటిన్నర గంటలో ఈ తిరుగుబాటును అణచివేయగలిగారు. ఖైదీలలో పలువురు గాయపడ్డారు.

గంగోత్రి యాత్రలో మోటారు సౌకర్యం

లక్నో, ఆగస్టు 12—వచ్చే సంవత్సరంనుండి గంగోత్రియాత్రికులు యాత్రలో మరొక 18 మైళ్ళదూరం కాలినడక అవసరం లేకుండా మోటారుకారు మీద వెళ్ళేందుకు అనువుగా హృషీకేశ్—ఉత్తర కాశీ బస్సు రహదారిని మరొక 18 మైళ్ళు భాటియారీ వరకూ రోడ్డు నిర్మిస్తారని తెలుస్తోంది.

పాలస్తీనా విముక్తికై ఈజిప్టు సేన సంరంభంట

నాసర్ ప్రకటన

కైరో, ఆగస్టు 12—ఇజ్రేలీయు, దాని మద్దతుదారులైన సామ్రాజ్యవాదులు పాలస్తీనాలో జరిగిన అవమానాన్ని ప్రతీకారం తీర్చుకొనటానికై ఈజిప్టు సైనికదళాలు సమాయత్తమై ఉన్నాయని ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్ నిన్న అలెగ్జాండ్రియాలో ప్రకటించారు.

ఏమెన్‌నుండి తిరిగివచ్చిన 1500 మంది ఈజిప్టు సైనికులకు నిన్న అలెగ్జాండ్రియాలో 21 తుపాకులను ప్రేల్చడం ద్వారా, నౌకా సైరన్‌లను మోగించడం ద్వారా స్వాగతం చెప్పిన సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ నాసర్ సామ్రాజ్యవాదానికీ, దాని తుచ్ఛులైనవారికీ గోరీ కట్టి, దళిత ప్రజల హక్కులను పునరుద్ధరించి న్యాయాన్ని స్థాపించే వరకూ సమ్యుక్త అరబ్ రిపబ్లిక్ (ఈజిప్టు) సంపూర్ణ విరామం విధానం అంగీకరించదని కూడా వెల్లడించారు.

అటుపిమ్మట సిరియాలోని బాత్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, దాని నాయకులను "నియంతలు" వెంటాడి, వారి సిరియా ప్రజలను భయపెట్టి తమ అధికారాన్నీ కాపాడుకొంటున్నారని అన్నారు.

"అన్ని అరబ్ దేశాలలోని ప్రజల హక్కుల సమీకరణ పునరుద్ధరించడం మీ కర్తవ్యం" అని కూడా శ్రీ నాసర్ తన సైనికులకు ప్రబోధించారు.

వివిధ రాష్ట్రమంత్రుల రాజీనామా సూచనలు

పాట్నా, ఆగస్టు 14—కాంగ్రెస్ ప్రత్యేక సమావేశంలో ఆమోదించిన తీర్మానానుసారం బీహార్ ముఖ్యమంత్రి మరో 6 గురు మంత్రులు రాజీనామా యిచ్చి పార్టీ కార్యక్రమం చేపట్టడానికి నిన్న మంత్రివర్గ సమావేశంలో సంసిద్ధత ప్రకటించారు.

వారి రాజీనామా సూచనలను ప్రధాని నెహ్రూకు పంపుతారు.

మిగతా ఇద్దరు మంత్రులు కూడా అలాంటి సూచన చేయగలరని భావిస్తున్నారు.

తిరువనంతపురం: కేరళ మంత్రివర్గంలోని 7 గురు సభ్యులు కూడా వారి రాజీనామా సూచనలను ముఖ్యమంత్రి శ్రీ శంకర్‌కు అందజేశారు.

నిన్న మంత్రివర్గ సమావేశం తర్వాత శ్రీ శంకర్ ఈ విషయం పత్రికా ప్రతినిధులకు తెలుపుతూ, వారి సూచనలను ప్రధాన మంత్రికి పంపగలమని అన్నారు.

శ్రీ శంకర్ కిందటి వారం ఢిల్లీలోనే ప్రధాన మంత్రికి తన విషయమై అలాంటి సూచన చేశారు.

చండీఘర్: పంజాబ్ మంత్రులు 6 గురు నిన్న వారి రాజీనామా సూచనలను ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ ఖైరాన్‌కు అందజేశారు. మిగతా ఇద్దరు—ముఖ్యమంత్రితోసహా—కాంగ్రెస్ సభ సందర్భంలోనే అలాంటి సూచన చేశారు. మంత్రుల సూచనలను త్వరలో ప్రధాన మంత్రికి పంపుతామని శ్రీ ఖైరాన్ చెప్పారు.

కలకత్తా: పశ్చిమ బెంగాలు మంత్రులు అందరు వారి రాజీనామా సూచనలను నిన్న మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌కు అందజేశారు.

శ్రీ సేన్ తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మంత్రుల రాజీనామా ప్రసక్తి లేదని, ముఖ్యమంత్రిగా తను రాజీనామా సంసిద్ధత వెల్లడించామని చెప్పారు. తనజీరాజీనామా ఇవ్వవలసిందని కోరినపడల మంత్రులు అందరు అధికారంనుండి వైదొలుగుతారని అన్నారు.

ఎన్. సి. సి. లో విద్యార్థుల చేరిక

ఐచ్ఛికంగా ఉండాలని శ్రీ జయప్రకాశ్ సూచన

నాగపూర్, ఆగస్టు 13—ఎన్. సి. సి. లోనికి విద్యార్థులను చేర్చుకోవడం ఐచ్ఛికంగా జరగాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న విలేఖరులతో అన్నారు.

"ఒకవేళ దీనిని నిర్బంధం చేసినప్పటికీ కనీసం—మనస్సాక్షిగా వ్యతిరేకించేవారినైనా దీనుంచి మినహాయించాలి. పాశ్చాత్య దేశాల్లో చాలా సంవత్సరాలు ఈవిధంగానే చేశారు" అని ఆయన అన్నారు.

హైటీపై దాడిచేసిన ప్రవాసుల సంపూర్ణ నాశనం

పోర్ట్—ఆ. ప్రిన్స్ ఆగస్టు 13—గతవారం హైటీపై దాడిచేసిన ప్రవాసులను 'పూర్తిగా ధ్వంసం' చేసినట్లు హైటీ అధ్యక్షుడు శ్రీ ఫ్రాంకోయిస్ దువేలియర్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

3 వ ప్రణాళికలోనే బొకారో కర్మాగారం

రాజ్యసభలో శ్రీ సుబ్రహ్మణ్యం హామీ

ఢిల్లీ, ఆగస్టు 13—బొకారో ఉక్కు కర్మాగారానికి సహాయం విషయమై అమెరికా ఇంతవరకు ఇచ్చినట్టి వైన సూచన ఏమీ చేయలేదని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు. అమెరికా సహాయం చేసినా, చేయకపోయినా ఈ కర్మాగారాన్ని తృతీయ ప్రణాళికలో ప్రారంభించడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు.

ఇది విదేశీ సహాయంతో ముడిపడిన విషయం. అయినప్పటికీ కార్యక్రమం అమలు జరపడంలో ఏమాత్రం జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, కొన్నిచోట్ల నుంచి ఆశించిన సహాయం అందకపోయినాగానీ పనిని నెరవేర్చగలమని ఆశిస్తున్నామనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

అయితే తృతీయ ప్రణాళికా కాలంలో బొకారో కర్మాగారంలో ఉక్కు ఉత్పత్తి చేయడం సాధ్యంకాదనీ, ప్రస్తుతం దీని స్థాపనకు అవసరమైన ప్రాథమిక చర్యలు తీసుకుంటున్నామనీ ఆయన స్పష్టీకరించారు. కర్మాగారం స్థాపనకు కాలపరిమితి నిర్ణయించలేమనికూడా వారు చెప్పారు.

అమెరికా ఇంకా ఈ కర్మాగారం పై నివేదికను పరిశీలిస్తున్నదని, తుది నిర్ణయం ఇంకా తెలియజేయలేదని ఆయన చెప్పారు.

రాజ్యసభలో శ్రీ అర్జున్ అరోడా, శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి, డాక్టర్ సుబ్బారావు ప్రశ్నలకు సమాధానంగా శ్రీ సుబ్రహ్మణ్యం పై సమాచారం తెలియజేశారు.

జపాన్ ఉక్కు పారిశ్రామిక సంస్థలు బొకారో కర్మాగార నిర్మాణానికై ముందుకు వచ్చిన మాట నిజమేనని వారు చెప్పారు.

దేశంలో పండితుల కరువు ఏర్పడే ప్రమాదం

శ్రీ రంగాచార్యుల విచారం

హైదరాబాదు, ఆగస్టు 13—దేశంలో వివిధ ప్రాచీన శాస్త్రాలను బోధించగల ప్రముఖులైన పండితుల కొరత రాను రాను హెచ్చగనున్నదని, కొద్ది కాలానికి పండితులే అలభ్యం కాని పరిస్థితి ఏర్పడుతుందని ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకుడు శ్రీ చెంచర్ల రంగాచార్యులు అన్నారు.

సంస్కృతం, శాస్త్రాల అధ్యయనం, ప్రాచీన పద్ధతుల్లోనే జరగాలనీ, ఇందుకు సంస్కృత విద్యార్థులందరికీ ప్రభుత్వం ఉపకార వేతనాలు మంజూరు చేయాలనీ వారన్నారు. పండితుల వేతనాలు కళాశాల, ఉన్నత పాఠశాలల అధ్యాపకుల వేతనాలకు సమానంగానూ ఉన్నట్టుండాలనీ, పండితుల పరిస్థితులు బాగుచేసే నిమిత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేకూర్చాలనీ లేకపోతే దేశంలో పండితుల వర్గం క్షీణించగలదనీ వారన్నారు.

శ్రీ వాసుదేవశాస్త్రి రచనలను గురించి శ్రీ డి. బి. పద్, శ్రీ ఇ. వి. వి. రాఘవాచారి, తదితరులు ఉపన్యసించారు.

సంప్రదింపులకై నాసర్‌కు టిటో ఆహ్వానం

కైరో, ఆగస్టు 13—సంప్రదింపుల నిమిత్తం యుగోస్లేవియాలోని బ్రియోనికి ఆగస్టు నెలాఖరునో, సెప్టెంబరు ప్రారంభంలోనో రావలసిందిగా ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను యుగోస్లేవియా అధ్యక్షుడు శ్రీ టిటో ఆహ్వానించారనీ, దీనికి శ్రీ నాసర్ అంగీకరించారనీ విశ్వసనీయంగా తెలిసింది.

అయితే నాసర్ ఏ రోజున వెళ్తారో ఇంకా తెలియడంలేదు. ఆగస్టు 20 న యుగోస్లేవియాకు వస్తున్న రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ అక్కడే ఉంటుండగానే శ్రీ నాసర్ అక్కడికి వెళ్తారో లేక శ్రీ కృశ్చేవ్ తిరిగి వెళ్లిన పిమ్మట వెళ్తారో ఇంకా తెలియటంలేదు.

నేటాల్ భారతీయ శతాధిక వృద్ధు

డర్బన్, ఆగస్టు 14— భారతదేశంలో జన్మించి దాదాపు నూరు సంవత్సరాల క్రితమే నేటాల్‌ను నివాసదేశంగా చేసుకొన్న శ్రీ పొన్ను సింహాద్రినాయుడు తన 105 వ ఏట మొన్న డర్బన్‌లో తన స్వగృహంలో దేహం చాలించారు.

వీరికి ఏడుగురు కుమారులు, తొమ్మిదిమంది కుమార్తెలు, 74 మంది మనుమలు మనుమరాండ్రు, 34 మంది మునిమనుమలు మునిమనుమరాండ్రు ఉన్నారు.

భారత రష్యాల స్నేహం దృఢమైనది

రష్యా ఉపప్రధాని శ్రీ నోవికోవ్ వివరణ

మాస్కో, ఆగస్టు 13—"భారత రష్యా దేశాల మధ్య దృఢమైన స్నేహ బంధం ఉన్నదనీ ఆర్థిక తదితర రంగాలలో ఈ రెండుదేశాల సహకారం ప్రవర్ధమానమవుతున్నదనీ ప్రపంచానికంతటికీ తెలుసు" అని రష్యా ఉపప్రధాని శ్రీ ఇగ్నాటినోవికోవ్ చెప్పారు.

నిన్న ఇక్కడ భారత జాతీయ ప్రదర్శనలో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ ఏర్పాటు చేసిన ఒక విందులో పాల్గొని ప్రసంగిస్తూ శ్రీ నోవికోవ్ సహజీవనం పైపుగా భారత రష్యాలు ఒకేవిధంగా పురోగమిస్తున్నాయన్నారు.

"సహజీవనం అనేది చాలా సులభమైన పదం. అయితే ఆ మాటను పలుకడం ప్రపంచంలోని చాలా దేశాలకు కష్టంగా ఉండేది. కానీ నేడు ఆ మాటను మా మిత్రులేకాకుండా సామ్రాజ్యవాదులు ప్రతినిధులు కూడా పలువురు పలుకుతున్నారు" అని కూడా శ్రీ నోవికోవ్ చెప్పారు.

అటుపిమ్మట శ్రీ నోవికోవ్ "భారత రష్యాల మధ్యగల విడదీయరాని స్నేహాన్ని" అభినందిస్తూ, ఈ రెండుదేశాల స్నేహసహకారాలు ఇంకా ఎక్కువగా పెంపొందగలవని తాము ఆశిస్తున్నామన్నారు.

"భారత ఆర్థికాభివృద్ధికి మేముచేసే సహాయాన్ని మా భారత మిత్రులు తెలుసుకొనగలరని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము" అని కూడా అన్నారు.

ఈ విందుకు రష్యా ఉపమంత్రులూ, మంత్రులూ ఇంకా కొందరు హాజరయ్యారు.

విందుచివరన శ్రీ కౌల్ రష్యా విదేశీవాణిజ్య వ్యవహారాల మంత్రి శ్రీ నికొలాయ్‌పాటొలిచేవ్ ఒక అక్రోటుచెట్టుతో చేసిన పెట్టెను, శ్రీమతి పాటొలిచేవ్‌కు ఒక పట్టుశాలువ బహూకరించారు.

ఇసుక దిబ్బకు ఢీకొని గూడ్సు ఇంజను బోల్తా

ఇంజను పనివారుముగ్గురిమృతి

కలకత్తా, ఆగస్టు 13—యూరు రైల్వే స్టేషనుకు ఇక్కడికి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న మధ్యంగ్రామ్ రైల్వేస్టేషను సమీపంలో నిన్న ఉదయం ఒక గూడ్సు ఇంజను ఇసుక దిబ్బకు ఢీకొని బోల్తా పడటంతో ఇంజన్‌లో పనివారు ముగ్గురు చనిపోయారని రైల్వే అధికారుల వలన తెలుస్తోంది.

స్టేషనులో రెండవ లైనుకు గూడ్సురైలును మారుస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవరు, బొగ్గువేసేవాళ్ళు ఇద్దరూ కూడా ఇంజన్‌లో చిక్కుకొని పోయారు.

గార్డుకు కూడా గాయాలు తగిలి గండు వైద్య సహాయ అనుపత్రిలో చికిత్సకు చేర్చారు. గూడ్సు పట్టాలకు అడ్డంగా పడినందున మధ్యాహ్నం వరకు స్థానిక రైల్వే రాకపోకలకు అడ్డంకి గల్గింది.

విశ్వవిద్యాలయ అధ్యాపకులు

ఉపకార వేతనాలు

తిరుపతి, ఆగస్టు 9—విశ్వవిద్యాలయ కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకుడు శ్రీ ఆర్. వి. శివరామిరెడ్డి హార్వార్డ్ నావల్ హిస్టరీ మ్యూజియంలో రిసర్చి అసిస్టెంటుగా 2 ఏండ్లు పనిచేయటానికి విశ్వవిద్యాలయం సమ్మతించింది. వారక్కడ డాక్టర్ ఆఫ్ సైన్సెస్ డిగ్రీని సంపాదించడానికి పరిశ్రమ చేస్తారు. వారు మూడవారికి రూ. 1500 వేతనంలో నియుక్తులైనారు.

అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్రానికి సంబంధించిన పోస్ట్‌డాక్ రిసర్చి సంపాదించటానికి పరిశ్రమ చేయటానికి వెళ్తున్న విశ్వవిద్యాలయ కళాశాల అధ్యాపకుడు శ్రీ ఎం. సత్యనారాయణకు 3 ఏండ్ల సెలవు మంజూరు అయినది.

వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య అభ్యసించే నిమిత్తం చరిత్ర అధ్యాపకుడు శ్రీ కె. రామయ్యకు అనుమతి యిచ్చారు.

డబ్ల్యు. ఎస్. మాథ్యూ పిట్స్ ఫెలోషిప్‌పై పరిశోధన చేయుటకు ఆంగ్లభాష అధ్యాపకుడు శ్రీ టి. కృష్ణారావుకు డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీకి మంజూరు చేశారు.

వైద్య శాస్త్రానికి సంబంధించిన పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా, డిగ్రీ పరీక్షలు, ఆగస్టు 12, ఆగస్టు 16 వ వాయిదా పడినవి. 1962—63లో ఈ కోర్సులు కొంత ఆలస్యంగా ప్రారంభించినందున ఈ విధంగా చేయవలసి వచ్చింది.

విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర విభాగానికి సంబంధించిన నూతన ప్రవర్తనంత పథకానికి కేంద్ర వ్యవసాయశాఖవారు అనుమతి యిచ్చారు. ఈ అనుమతి కాలపరిమితి 3 ఏండ్లు.

ఎం. ఎ. తెలుగు పరీక్షలో ఉన్నతంగా ఉత్తీర్ణులైనవారికి ఒక బంగారు పతకాన్ని ఏర్పాటు చేసే నిమిత్తం శ్రీమతి టి. ఎన్. అనసూయా దేవి (మదనపల్లి) విరాళంగా యిచ్చిన రూ. 5 వేలను విశ్వవిద్యాలయంవారు ఆమోదిస్తూ తెలియచేశారు.

కేంద్ర హిందుస్థానీ ప్రచారసభవారు మంజూరు చేసిన రిసర్చి ఉపకార వేతనాన్ని స్వీకరించటానికి జంతుశాస్త్ర విభాగ డెమాన్‌స్ట్రేటర్ శ్రీ ఆర్. రామమూర్తికి అనుమతి యివ్వటం జరిగింది.

విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయ సంఘం వారు మంజూరుచేసిన రిసర్చి ఉపకార వేతనాన్ని స్వీకరించే నిమిత్తం వృక్షశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ శ్రీనివాసన్‌కు అనుమతి యివ్వటం జరిగింది.

వివిధ శాస్త్రాలకు, భాషలకు సంబంధించిన గ్రంథాలు కొనే నిమిత్తం విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘంవారు రూ. 9100 మంజూరు చేశారు.

మద్రాసులోని దక్షిణ భాషా గ్రంథాలయ సంస్థ విశ్వవిద్యాలయంవారు రూ. 1000 మంజూరు చేశారు.

విశ్వవిద్యాలయ ప్రాచ్య కళాశాల ఉపాధ్యాయులు 24 మందికి శిక్షణ పొందే నిమిత్తం అనుమతి యివ్వటం జరిగింది. (ప. ని.)

నిర్బంధ పొదుపుపై తంతి తపాలాసిబ్బంది వైముఖ్యం

కడప సమావేశంలో తీర్మానాలు

కడప, ఆగస్టు 13—కేంద్రం అమలు జరిపిన ప్రభుత్వోద్యోగుల నిర్బంధ పొదుపు ఉద్యమంవల్ల కేంద్ర ప్రభుత్వ సిబ్బంది హెచ్చు యిబ్బందులను ఎదుర్కొంటూ వస్తున్నారు. కడపలో ఇటీవల జరిగిన తంతి, తపాలాశాఖ 3, 4 తరగతులు సిబ్బంది సమావేశంలో తీర్మానాలు చేశారు. ఈ సమావేశానికి శ్రీ ఎస్. సి. గంగిరెడ్డి అధ్యక్షత వహించారు. నిర్బంధ పొదుపు ఉద్యమాన్ని తీవ్రంగా విమర్శిస్తూ పలువురు వ్యక్తులు ఉపన్యసించారు. ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా చిన్నకారు ఉద్యోగులు హెచ్చుగా యిబ్బంది పడుతున్నారనీ, ఈ పరిస్థితుల్లో ఉద్యోగులు హెచ్చుగా ఋణబాధకు గురి అవుతున్నందున పొదుపు చేయటానికి ఏలాటి ఆస్కారం కల్పించటంలేదనీ, పరిస్థితులు చాల క్లిష్టంగా వున్నా ప్రావిడెంటు ఫండు నిధి క్రింద ఉద్యోగులు 6 శాతం చెల్లించటం జరుగుతున్నదనీ దానికితోడుగా నిర్బంధపొదుపు డిపాజిట్లు మరికష్టంగా వున్నవనీ తెలియజేశారు.

శ్రీయుతులు ఎన్. గోపాలకృష్ణయ్య, ఎస్. ఎ రాజన్, తదితరులు ఉపన్యసించారు.

సంవత్సరానికి రూ. 6 వేలు లోపుగా వేతనాలు పుచ్చుకొనే వర్గాలకు ఈ నిర్బంధ పొదుపు పథకం అన్వయించకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని తీర్మానించారు.

హైదరాబాదులో టెలిగ్రాఫ్ శిక్షణ నిమిత్తం వెళ్తున్న శ్రీ గోపాలకృష్ణయ్య, శ్రీ శ్రీనివాసన్ పానే, శ్రీ సత్యనారాయణమూర్తి, శ్రీ ఎం. నాగయ్యను, కార్యదర్శి, కోశాధికారిగా ఈ సమావేశంలో ఎన్నుకొన్నారు.

శ్రీ గోపాలకృష్ణన్ వందన సమర్పణచేశారు.

దక్షిణ వియత్నాంలో గెరిల్లాలతో యుద్ధం

సైగాన్, ఆగస్టు 14—దక్షిణ వియత్నాంలో లాక్‌తిన్‌వద్ద మొన్న ఒక ప్రభుత్వ దళంపై వియత్నాంగ్ కమ్యూనిస్టు విప్లవ సైన్యాలు దాడిచేయగా ప్రభుత్వ సేనలు వారిని వెనుకకు తరిమివేయటంలో 14 మంది వియత్నాంగ్ సైనికులు చనిపోయారనీ, 60 మంది గాయపడ్డారనీ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ప్రభుత్వ సైన్యాలలో 7 గురు చనిపోయారని 23 మంది గాయపడ్డారని నల్గురు కనపడటంలేదని తెలిపారు. లాక్‌తిన్ వియత్నాంలో ఎత్తయిన పీఠభూమి మండలంలో ఉన్నది.

వియత్నాంగ్ సైన్యాలు ఆగస్టు 7—11ల మధ్య మూడు కీలక గ్రామాలపై దాడిచేశాయని, గ్రామాలలో ఇద్దరు చనిపోయారనీ 16 మంది గాయపడ్డారనీ 5 మంది కనపడటం లేదనీ కూడా వీరు తెలిపారు. కమ్యూనిస్టుల నష్టాలు తెలియలేదట.

భారత సరిహద్దు తగాదాలో చైనాకు బర్మీయుల మద్దతు

సోషలిస్టు దేశాన్ని బలపర్చటం కమ్యూనిస్టుల ధర్మమని థాకిన్‌సో వ్యాఖ్య

రంగూన్, ఆగస్టు 14— బర్మా రెడ్ ఫ్లాగ్ — కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ థాకిన్‌సో, భారత చైనా సరిహద్దు వివాదంలో చైనా సోషలిస్టు దేశం గనుక కమ్యూనిస్టులు చైనా వాదాన్ని బలపర్చటం తమ సిద్ధాంతమనీ, నియమ ప్రకారం తాము కమ్యూనిస్టులను బలపరచవలసి ఉంటుందనీ విలేఖరులకు వివరించారు.

బర్మాలో శాంతి స్థాపనకై 'రెడ్‌ఫ్లాగ్' కమ్యూనిస్టు నాయకులను సంప్రదింపులకు బర్మా ప్రభుత్వం పిలిపించినమీదట థాకిన్‌సో ఇటీవల వచ్చి ఉన్నారు.

సోవియట్ ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలను థాకిన్‌సో తీవ్రంగా విమర్శించారు. మాస్కోలో కుదుర్చుకొన్న అణ్వస్త్రపరీక్షల పాక్షిక ఒడంబడిక విషయం ఏమి వ్యాఖ్యానించటానికి కమ్యూనిస్టు నాయకుడు నిరాకరించారు. నేడు బర్మా ప్రభుత్వం కూడా ఒడంబడికపై సంతకం చేస్తున్నది.

అంతర్జాతీయంగా శాంతిని సాధించటానికి బర్మా సహాయ తీసుకోవలసిన దేశాలలో పాకిస్తాన్ ముఖ్యంగా ఒకటని థాకిన్‌సో అన్నారు. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, ఇండొనేషియా, సోవియట్ రష్యా, కమ్యూనిస్టు చైనాలను ఈ జాబితాలో చేర్చారు.

బర్మాలో సౌభ్రాతృత్వ శాంతి స్థాపనకై విశాల పక్ష సమావేశం ఏర్పరచాలని నేడు ప్రభుత్వ నాయకుడు జనరల్ నేవిన్‌తో తను చేయనున్న చర్చలలో సూచిస్తానని థాకిన్‌సో అన్నారు.

కృశ్చేవ్‌కు థాంట్ ఆహ్వానం

అగ్రనాయకుల సమావేశం జరపాలని ప్రతిపాదన

న్యూయార్కు, ఆగస్టు 13— వచ్చే నెలలో ప్రారంభం కానున్న సమితి సర్వసభ్య మండలి సమావేశానికి హాజరయ్యే నిమిత్తం న్యూయార్కుకు వచ్చి, అక్కడ ఉండగానే ఒక అగ్రనాయకుల సభలో పాల్గొనవలసినదిగా సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ రష్యా ప్రతినిధి శ్రీ నికితా కృశ్చేవ్‌ను ఆహ్వానించారని "న్యూస్ వీక్" అనే ఒక అమెరికా వారపత్రిక నిన్న తెలియజేసింది.

ఇటీవల మాస్కోలో ఉన్న సమయంలో శ్రీ థాంట్ ఈ సూచనలను చేశారనీ, అయితే శ్రీ కృశ్చేవ్ వీటిని ఆమోదించడంగానీ, నిరాకరించడంగానీ జరుగలేదనీ ఆ పత్రిక తెలియజేసింది.

అంతేకాకుండా ప్రతి సంవత్సరం సమితి సర్వసభ్య మండలి సమావేశం జరిగే సమయాలలో అగ్రనాయకుల సమావేశాలు కూడా జరుపుతూ ఉంటే వాటివల్ల, అంతర్జాతీయ రంగంలోని తీవ్రతను సడలించడానికి వీలవుతూ ఉంటుందని కూడా శ్రీ థాంట్ సూచించినట్లు ఆ పత్రిక తెలిపింది.

రేడియో ఒప్పందాన్ని సవరించాలి

సర్వసేవాసంఘు విజ్ఞప్తి

నాగపూర్, ఆగస్టు 13—'వాయిస్ ఆఫ్ అమెరికా'తో కుదుర్చుకున్న ఒప్పందంలో అవాంఛనీయమైన అంశాలను తొలగిస్తూ దానిని సవరించాలని సర్వసేవా సంఘం కార్యవర్గం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

కార్యవర్గం సేవాగ్రాంలో సమావేశమై చేసిన తీర్మానంలో పై విజ్ఞప్తి చేసింది. ఈ ఒప్పందాన్ని తొందరపడి, తగినంత పరిశీలించకుండా కుదుర్చుకున్నారనీ, ఇది భారత తటస్థ విధానాన్ని దెబ్బ తీస్తుందనీ తీర్మానం పేర్కొన్నది.

నిర్బంధ పొదుపు పథకంపై కార్యవర్గం మరొక తీర్మానం చేసింది. ఈ పథకం ప్రజల స్వాతంత్ర్యంపై దురాక్రమణ అనీ, దీనివల్ల ప్రజలకు కలిగిన అసంతృప్తి సమైక్యతకు భంగం కలిగించగలదనీ ఈ తీర్మానం పేర్కొన్నది. మొత్తంమీద రక్షణకోసం తీసుకున్న చర్యలన్నీ, సామాన్య పర్యాటలను, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా వున్నాయని తీర్మానం పేర్కొన్నది.

క్షీణిస్తున్న దేశ ఆర్థిక పరిస్థితి పట్ల కార్యవర్గం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వానికి పొదుపుచేత కాకపోవటంవల్ల పన్నులు పెరగడం, ధరలు పెరగడం జరుగుతున్నదని కార్యవర్గం అభిప్రాయపడింది.

అహింసా విధానంతో సాంఘిక ఆర్థిక పరిణామాలు తీసుకురావడానికి ఏర్పాటయ ఉద్యమం కృషి చేస్తున్నదని తీర్మానం పేర్కొన్నది.

అణ్వస్త్ర పరీక్షా నిషేధ ఒప్పందం పట్ల కార్యవర్గం సంతృప్తి ప్రకటించింది.

ఇంజనీరింగ్ అటవీ వైద్యశాఖ జాతీయ సర్వీసు

లోక్ సభలో బిల్లు ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 14— **నీటిపారుదల, రస్తాలు, భవనాలు, విద్యుచ్ఛక్తికి సంబంధించిన ఇంజనీర్లు, వైద్య, అటవీ శాఖలకు సంబంధించిన సిబ్బందికి జాతీయ సర్వీసును ఏర్పాటుచేస్తూ ప్రతిపాదించిన జాతీయ సర్వీసు సవరణ బిల్లును లోక్ సభ ఆమోదించింది.**

ఈ బిల్లును దేశీయాంగ శాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఎం. హజార్నవిస్ ప్రతిపాదించారు. విద్యాశాఖకు కూడా ఇటువంటి జాతీయ సర్వీసును ఒక దానిని ఏర్పాటు చేయనున్నామనీ, ఈ విషయమై త్వరలోనే నిర్ణయాలు జరగనున్నవనీ, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని వారన్నారు. పై 3 సర్వీసులను దేశం మొత్తంపైన వినియోగం చేయటంవల్ల వివిధ రాష్ట్రాలకు సంబంధించిన నిపుణుల అనుభవాలను అందరు సద్వినియోగం చేసుకోవటానికి అవకాశం కల్గిందని వారన్నారు.

ఈ స్థానాలన్నింటికీ రాష్ట్ర సర్వీసునుంచి ఎంతశాతం ప్రమోషన్లు ఇవ్వవచ్చో ఇంత వరకూ తెలియటంలేదని వారన్నారు. ఈ స్థానాలలో 25 నుంచి 50 శాతం స్థానాలు రాష్ట్రాలకు ప్రత్యేకించాలని తీర్మానించటం జరిగింది. ఈవిధంగా భారత సర్వీసు ఏర్పాటు చేయటంవల్ల రాష్ట్ర ప్రభుత్వాల పలుకుబడి తగ్గదనీ, దానివల్ల జాతీయ సమైక్యత సాధ్యమనీ మంత్రి అన్నారు.

ఇటువంటి చర్యలవల్ల రాష్ట్ర ప్రభుత్వాల పలుకుబడి కొంతవరకు హరించిపోగలదని శ్రీ కె. వాసుదేవనాయర్ (కేరళ), శ్రీ విసుపాల్‌సింగ్ (ఉత్తరప్రదేశ్) అన్నారు.

ఈ నూతన సర్వీసు ఫలితంగా జాతీయ సమైక్యత బలపడేకన్నా, అనవసరమైన దుబారా ఖర్చులు హెచ్చుగా అవుతవని మరొకరన్నారు. విద్యారంగంలో కూడా జాతీయ సర్వీసు అవసరమని శ్రీ ఫ్రాంక్ ఆంథోని అన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలల అంచనాలు సంపూర్ణం

దేశంలోని ఇంజనీరింగ్ కళాశాలలకు సంబంధించిన సీట్ల పెంపు విషయంలో తృతీయ ప్రణాళికా అంచనాలు 1964 కు పూర్తికాగలవని కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ అన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల సీట్ల సంఖ్య గత 5 ఏండ్లుగా 16 వేలనుంచి 1963 కు 18 వేలకు పెరిగినవనీ, 1964 కల్లా 20 వేలకు పెరగగలవనీ మంత్రి అన్నారు.

లోక్‌సభలో సాంకేతిక విద్యాసంస్థల సవరణ చట్టంపై జరిగిన చర్చకు సమాధానం చెప్తూ వారు క్రిందివిధంగా అన్నారు: సాంకేతిక విద్యాసంస్థల విస్తరణ త్వరపడి చేయటం ఆచరణీయంకాదు. ప్రస్తుతం దేశంలో అధ్యాపకుల కొరత హెచ్చుగా వున్నందున, తృతీయ ప్రణాళికా కార్యక్రమం అంచెలవారీగా అమలుజరపవలసి వుంది. రూ. 400 వేతనం పుచ్చుకొనే ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకుల వేతనం రూ. 3 వేలవరకూ పెరిగే అవకాశాలు కల్పించటం భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా వున్నవని వారన్నారు.

ప్రభుత్వేతర సంస్థలకు కూడా అన్నిరకాల హంగులు వుండే పట్ల నూతనంగా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని వారన్నారు.

భారత సాంకేతిక విద్యామండలి చేసిన సిఫార్సులకు అనుగుణంగా ఈ సవరణ చట్టం రూపొందించాలని మంత్రి అన్నారు.

భారత సరిహద్దులపై ప్రధాని నెహ్రూ ప్రకటన

భారతీయ సరిహద్దుల్లో చైనా సైన్యాల సమీకరణను గురించి ఆగస్టు 16 వ పార్లమెంటు ఉభయ సభలలోనూ ప్రధాని శ్రీ నెహ్రూ ఒక ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

బ్రిటన్‌లోని భారతీయ గ్రంథాలయంశాలాకు భారత, పాకిస్తాన్‌ల సమిష్టి విజ్ఞప్తికి బ్రిటన్ ప్రభుత్వం గత మార్చి 15 వ పంపిన సమాధానాన్ని సభలో వెల్లడించటానికి మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నిరాకరించారు.

చక్కెర ధరల నిర్ణయం

1963—64 కు 9.4 శాతం రసం కలిగిన చెరకుపై మణుగుకు రూ. 1—62 న.పై. చెల్లించాలని కేంద్రప్రభుత్వం తీర్మానించింది. పూర్వంవలె 9.8 శాతం రసం వుండాలన్న ప్రతిపాదనలు త్రోసిపుచ్చటం జరిగిందని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. థామస్ తెలియజేశారు. దానివల్ల చెరకు ధరలు మణుగుకు 6 నయాపైసలు పెరగగలవని వారన్నారు.

ఈ ధరలు చక్కెర కర్మాగారాల ప్రాతిపదికగా జరిగినవనీ, చక్కెర రాలుబడిబట్టి చెరకు సరఫరా ఆధారపడి వున్నదనీ మంత్రి అన్నారు.

ప్రస్తుతం దేశంలోని రసాయనిక ఎరువుల ధరలను పెంచే అభిప్రాయం ప్రభుత్వానికి లేదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ రాం సుభాగ్‌సింగ్ తెలియజేశారు. ధరలను పెంచే ప్రతిపాదనలు ప్రస్తుతం మార్కెటింగ్ మండలి పరిశీలనలో వున్నదనీ, ఈ వ్యవహారంపై అంతిమ నిర్ణయాలు చేయబోయే ముందు ప్రణాళికా మండలి కేంద్ర ఆర్థికశాఖలతో సంప్రదింపులు జరపవలసి వస్తున్నదనీ మంత్రి తెలియజేశారు.

లోక్ సభ స్వతంత్రపార్టీకి శ్రీ మసానీ ఉపనాయకుడు

ఢిల్లీ, ఆగస్టు 13—లోక్‌సభలోని స్వతంత్ర పార్టీకి శ్రీ ఎం. ఆర్. మసానీ నిన్న ఉపనాయకుడుగా ఎన్నికైనారు. నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా.

శ్రీ మసానీ ఇటీవల రాజకోట ఉపఎన్నికలో లోక్‌సభకు ఎన్నికైనారు.

రాజ్యసభలో స్వతంత్రపార్టీకి శ్రీ దయాభాయ్‌పటేల్ నాయకుడు. శ్రీ యం. రత్నస్వామి ఉపనాయకుడుగా వ్యవహరిస్తారు.

లోక్‌సభ పార్టీకి శ్రీ ప్రతాప్‌కేసరిదేవ్, సర్దార్ కపూర్‌సింగ్ కార్యదర్శులుగా ఉంటారు. రాజ్యసభ పార్టీకి శ్రీ లోక్‌నాథ్ మిశ్రా కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

తిరుపతిలో కృతి సమర్పణ ఉత్సవం

తిరుపతి, ఆగస్టు 14—శ్రీ శంకరంబాడి సుందరాచారికృత సుందర భారత కావ్యాన్ని ఆగస్టు 15 గురువారం సాయంత్రం 6 గంటలకు శ్రీ త్యాగరాజమందిరంలో శ్రీ సముద్రాల రామానుజాచార్యులకు అంకితమిస్తారు. శ్రీ పింగళి లక్ష్మీకాంతం అధ్యక్షుడు. శ్రీయుతులు చిత్తూరు నాగయ్య, ముదిగొండ లింగమూర్తి, జి. ఎన్. ఎస్. ఆచార్య, కనకమేడల వేంకటేశ్వరరావు, రాఘవులుశెట్టి, చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మ, వి. ఎస్. వెంకటనారాయణ ప్రసంగిస్తారు.

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 16)

తెలుగులో వార్తలు : ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు : ఉదయం 8; మధ్యాహ్నం 1-30; రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని శ్రీ తాళ్ళపాక పెదతిరుమలాచార్య కీర్తనలు, 6—55 సూక్తిముక్తావళి: ఖరావ్—ఏ—షరీఫ్ 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 గాంధీమార్గము, 7—30 క్షేత్రయ్య పదాలు: నేతి శ్రీరామశర్మ, వాద్య బృందము సహ, 7—45 పి. ఎస్. హొటేకర్: వయొలిన్, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి పాటలు: వి. వసంత బృందం, 8—00 వి. బి. నీలారాయ్: వీణ, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాటశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 పాటశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—40 హిం. వా. 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 మరాఠీ శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 గాంధీపద్ (హిందీ), 7—45 ఎస్. పినాకపాణి: క్షేత్రయ్య పదములు (మద్రాసు నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 క్షేత్రజ్ఞ సంగీత మాగజైన్ కార్యక్రమం, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 నేతి శ్రీరామశర్మ, 2—00 వాతావరణ సూచన, నేతి శ్రీరామశర్మ, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి రూపకం (విజయవాడ నుండి రిలే) 9—25 విరామ సంగీతము, 9—30 లలిత సంగీతము, 9—45 వి. బి. నీలారాయ్: వీణ, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వ., 6—45 భక్తిరంజని హైదరాబాదు నుండి రిలే, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 గాంధీమార్గము (హైదరాబాదు నుండి రిలే), 7—30 ఎస్. కనకం, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు (హైదరాబాదు నుండి రిలే), మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాటశాలలకు వీని వెనుక చరిత్రవుంది: నక్షత్రాలు ప్రసంగము, 12—10 భారతదేశం : చైనాభూతం, 12—20 లలిత సంగీతము, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి—స్త్రీల కార్యక్రమము, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి రూపకము, 7—45 ఎస్. పినాకపాణి: పదములు (మద్రాసు నుండి రిలే), 9—00 ఆం. వా., 9—30 క్షేత్రజ్ఞ మాగజైన్ కార్యక్రమము (మద్రాసు నుండి రిలే), 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—00 గాంధీ అంజలి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాటశాలలకు, 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాటశాలలకు 2—30 విరామ సంగీతము, 2—45 పాటశాలలకు (తెలుగు), గురుదేవుడు, రామానుజ ప్రసంగము ఎ. విశ్వేశ్వరరావు, నూతన చైతన్యము గాంధీజీ ప్రసంగం ఎస్. ఆర్. చందూర్ సాయంకాలం: 5—30 ఎస్. జానాంబాల్, 7—45 క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవము, ఎస్. పినాకపాణి, పి. కుప్పుస్వామి: వయొలిన్, ఎ. వేంకటేశ్వరరావు: మృదంగం, 8—55 విరామ సంగీతం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, (9—30 నుండి 10—30 వరకు షార్టువేవ్‌పై గూడా), 9—30 క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవము సంగీత మాగజైన్ కార్యక్రమం, 10—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—35 ఎస్. జ్ఞానాంబాల్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 జయభేరి రూపకం (విజయవాడనుండి రిలే), 9—00 ఆం. వా, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

(శనివారం ఆగస్టు 18)

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రస్తుతాంశం, 7—20 సంగీత శిక్షణ, 7—30 బృందగానం, భక్తిసంగీతం: ఆర్. జానకీదేవి బృందం, 7—45 దేశభక్తి పాటలు (హిందీ), 8—00 ఆం. వా., 8—15 విజయవాడ వశి, 8—30 విజయవాడ వశి, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 రేడియో శాశాల (విజయవాడ నుండి రిలే), 1—30 లలిత సంగీతం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా., 3—30 బాలానందం పిల్లల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 నవరస్ ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గీత్, 7—20 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7—45 గ్రీన్ పిస్టల్ డాక్యుమెంటరీ రూపకం, 8—00 ప్రసంగం (ఉర్దూ), 8—10 విరామ సంగీతం, 8—15 క్షేత్రజ్ఞ ప్రసంగం విస్సా అప్పారావు, 8—40 విరామ సంగీతం, 8—45 పరిచయమ్ర్తం, 9—00 ఆం. వా., 9—15 ఉం. వా., 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం, 11—00 ఆం. వా., 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 2—00 వాతావరణ సూచన, క్లారినెట్: విలయ విద్వాంసుడు, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగం (విజయవాడ నుండి రిలే), 8—00 రాగలక్షణ: కల్యాణి, 9—25 విరామ సంగీతం, 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 హరికథ శంకరరావు నరసింహశాస్త్రి, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—30 పదములు: ఆకాశవాణి వాద్య బృందం, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాదు నుండి రిలే), 1—00 రేడియో కళాశాల కదంబ కార్యక్రమం, 1—30 గానసుధ, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 దేశరక్షణ మన కర్తవ్యం ప్రసంగం, 7—40 విరామ సంగీతము, 8—00 ఫిల్మ్ సంగీతం, 8—15 క్షేత్రజ్ఞ ప్రసంగం విస్సా అప్పారావు, 8—40 లలిత సంగీతము, 9—00 ఆం. వా., 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం. క్షేత్రయ్య పదాలు (ఢిల్లీ నుండి రిలే) 11—00 ఆం. వా., 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతము, 7—30 ఎస్. పి. హంసదమయంతి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 రంగనాయకి వరదరాజన్, సాయంకాలం: 5—30 టి. పి. శివశంకరన్: వేణువు, 7—30 ఎ. శ్రీనివాస రాఘవన్ చిత్తూరు గోపాలకృష్ణన్: వయొలిన్, తంజావూరు నారాయణస్వామిపిళ్లె: మృదంగం, 9—00 చిత్రగానం) 9—30 నుండి 10—30 వరకు షార్టువేవ్‌పై గూడా). 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం. 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 సుప్రభాతం—సంస్కృత కార్యక్రమం, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—30 కార్యక్రమ వివరణ, 6—35 టి. పి. శివశంకరన్: వేణువు, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 ఎస్. పి. హంసదమయంతి, 9—00 ఆం. వా., 9—45 పాశ్చాత్య సంగీతము, 11—00 ఆం. వా., 11—05 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే).

శ్రీ డి. సూర్యనారాయణ రావుకు వీడ్కోలు

అనంతపురం, ఆగస్టు 13—కళ్యాణదుర్గం సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసు శ్రీ డి. సూర్యనారాయణరావు గత 2 సంవత్సరాలుగా బ్లాకు ప్రాంత అభివృద్ధికి హెచ్చుగా సేవచేసిన కారణంగా వారి బదిలీ సందర్భంలో సమితి సిబ్బంది వీడ్కోలు ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ వి. పి. చౌదరి అధ్యక్షత వహించారు.

శ్రీ సూర్యనారాయణరావు కృషిని కొనియాడుతూ శ్రీయుతులు వి. వి. చౌదరి, ఇమాన్ ఖాన్, భీమసేన్‌రావు తదితరులు ఉపన్యసించారు. అతర్వాత శ్రీ రావు గౌరవార్థం విందు జరిగింది. ఇదేవిధంగా సమితికి సంబంధించిన వివిధ సంస్థలు శ్రీ సూర్యనారాయణరావుకు వీడ్కోలు చెప్పినవి. (మం. వి.)



పవిత్రమైన ఈ స్వాతంత్ర్య దినాన భారత దేశమంతటా చేనేత పరిశ్రమలోను తత్సంబంధమైన ఇతర పరిశ్రమలలోను ప్రత్యక్షంగా గాని పరోక్షంగాగాని పని చేస్తున్న 150 లక్షల మంది ప్రజలు తమ నిర్విరామమైన కృషివలన ఉత్పత్తిని పెంపొందించి దేశ రక్షణ కృషిని బలపరచటానికి దీక్షపూనుచున్నారు.

హుందాయైన అందమైన రంగురంగుల **కో-ఆప్‌టెక్స్ చేనేత వస్త్రాలు**

భారత దేశమంతటా ఉన్న 309 అమ్మకపు యూనిట్లన్నిటిలో అమ్మబడుచున్నవి

తమిళ నాడు (మద్రాసు స్టేట్)
హాండ్‌లూం వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
ఎగ్మూరు, మద్రాసు-8

టెండరు ప్రకటన

ఇందుమూలమున సర్వజనులు తెలియగలందులకు ప్రకటించునదేమన, దిగువ డిపోలో ఉన్న దిగువ సల్పిన రకముల, మొత్తముల కలప దక్షిణ కూర్గు డివిజన్, హొమ్మారు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు గారిచేగాని వారిచే అధికారపరచబడిన ఏ ఇతర ఆఫీసరుగారిచేగాని బహిరంగ వేలమున అమ్మబడును.

డిపో స్థానము	అమ్మకపు తేదీ, స్థలము	అమ్మకమునకు ఉన్న మొత్తము
కూర్గు కలప డిపో, హొమ్మారు	1963, ఆగస్టు 26, సోమవారం, 27, మంగళవారం, 28, బుధవారం. అమ్మకము ప్రతిదినము ఉ. 10 గం.లకు ప్రారంభింపబడును.	(1) టేకు 40,000 ఘ. అ. లు
		(2) బీటె 8,000 ఘ. అ. లు
		(3) హొన్నె 15,000 ఘ. అ. లు
		(4) మర్ది 30,000 ఘ. అ. లు
		(5) నంది 10,000 ఘ. అ. లు
		(6) ఇతర రకములు 25,000 ఘ. అ. లు
		(7) సైజులు 8,000 ఘ. అ. లు

గమనిక : సిన్‌మెంట్ రకపు బీటె ఏదియు అమ్మకమునకు లేదు.

గమనిక:
1. మొత్తములు ఇంచుమించుగ ఉండును.
2. అమ్మకపు షరతు, నిబంధనల వివరములు మామూలుగనె యుండును. వివరములు గల ప్రకటన కాపీని, దరఖాస్తుపైన దక్షిణకూర్గు డివిజన్, హొమ్మారు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగారి వద్దనుండి ఆఫీసు దినములలో ఆఫీసు వేళలందు పొంద వచ్చును.
3. బాకీ పడినవారి (Defaulters) కలపకూడ తిరిగి అమ్మబడును.
4. బాకీపడినవారు అమ్మకములో పాల్గొనుటకు అనుమతింపబడరు.
5. అమ్మకములో మొదటిసారిగ పాల్గొనువారు తాము సాధారణముగ నివసించుచున్న లేక ఆస్తి కలిగియున్న చోట్లపైన జూరిడిక్షన్ కలిగియున్న తహసిల్దార్, గ్రామ పంచాయత్ చైర్మన్, తాలూకా బోర్డు, మ్యునిసిపాలిటీ, ప్రకటిత ప్రదేశముల ప్రెసిడెంటు వద్ద నుండి ఐడెంటిఫికేషన్ సర్టిఫికేటును పొంది దానిని అమ్మకమును నడుపు ఆఫీసరుగారి ముందుగాని వారిచే అధికారపరచబడిన ఏ ఇతర ఆఫీసరుగారి ముందుగాని హాజరు పెట్టవలెను.

(సం.) డి. జి. పెన్లే,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
దక్షిణ కూర్గు డివిజన్.

మా ఖాతాదార్లకు, హితైషులకు ఎల్లరకు హృదయపూర్వక స్వాతంత్ర్య దిన శుభాకాంక్షలు

ట్యూబ్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్,
6, అర్మీనియన్ వీధి, మద్రాసు—1.
ఫోన్ : 24840 పోస్టు బాక్సు నం. 223 గ్రంథి : PANTUB

పోల్ ఏజంట్లు (దక్షిణప్రాంతం): గాల్వనైజ్డ్ మరియు నలుపు కళింగ ట్యూబులకు మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక కేరళ, పుదుచ్చేరి సేటకు

డిస్ట్రిబ్యూటర్లు: —తెల్ల సిమెంటు (వేంబనాడ్) కు మద్రాసు, ఆంధ్ర, బెంగుళూరు, పుదుచ్చేరికి.

సోల్ సెల్లింగ్ ఏజంటు (దక్షిణ దేశం).
గవర్నమెంట్ సెరామిక్ సెంటర్, వృద్ధాచలం శానిటరీ వేర్ & స్పెషల్ కు

ఇండియాలో సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
ట్యూబ్ సప్లయర్స్ లిమిటెడ్, మద్రాసు
తయారుచేసిన
"గమ్మా" ల్యాంప్‌లకు

పరమానందము

గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తియని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి తోణికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!



గొల్లభామ మార్కు
పూర్తి మీగడగల తియ్యని గడ్డ పాలు
NESTLÉ
నెస్సల్ ఉత్పాదన

స్వాతంత్ర్య శుభాకాంక్షలు



శుద్ధ వెన్న బిస్కట్లు

పరిశుద్ధమైన వెన్నతో చెయ్యబడ్డ బిస్కట్లు ఇవి మాత్రమే

దాలిమా బిస్కట్లు మీకు అదృష్టాన్ని తేవచ్చు
మీకు కొన్ని కార్టన్ ఒక బహుమతి కూపన్ ఉండవచ్చును. దాన్ని మాకు పంపండి. మేము మీ కొక భారత ప్రభుత్వపు రూ. 5/-ల ప్రైజుబాండును కేవలం ఉచితంగా పంపుతాము. అది మీకు రూ. 7,500/-ల వరకు గెలిచిపెట్టవచ్చును.

పాటియాలా బిస్కట్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లి., రాజ్‌పుర (పంజాబ్)

1. డిస్ట్రిబ్యూటర్లు : మెస్సర్స్. త్రైన్ ట్రేడింగ్ కార్పొరేషన్, 39, పెద్దచెట్టివీధి, తిరుచ్చి—8 (ద. ఇండియా). ఏరియా : తంజావూరు, తిరుచ్చి, రామనాడ్, మదురై, తిరునల్వేలి, నార్త్ ఆర్కాట్ జిల్లాలు.
2. స్టాకిస్టులు : మెసర్స్. కాంతి కమర్షియల్ ఏజన్సీస్, మయూరం (తంజావూరుజిల్లా), మద్రాసు. ఏరియా : తంజావూరు జిల్లా.
3. స్టాకిస్టులు : మెస్సర్స్. షాషైన్ మక్ బాటాకీ త్రైన్, జనరల్ మర్చంట్సు, 71, తూర్పు ఆవనిమూల వీధి, మదురై ఏరియా : మదురై (మద్రాసు). (మద్రాసు).
4. స్టాకిస్టులు : మెస్సర్స్. షాహోగాలాల్ చంగన్ రాజ్ అండ్ కంపెనీ జనరల్ మర్చంట్సు పేటపేట, సేలం ఏరియా : సేలం జిల్లా. (మద్రాసు).

ఆనుషంగిక అభ్యుదయము



మానవజాతి సంస్కృతి ఉదయించిన నాటినుండి లలితమైన శిల్పంలో లోహపు పనులలో నిగూఢమైన కళాకౌశలాల్లో ఉత్కృష్ట కళాఖండములైన దంతపు పనులలో తమ సమున్నతమైన కళానైపుణ్యాన్ని కౌశలాన్ని ప్రకటించి ప్రసిద్ధిచెందింది. నవ్య భారతదేశానికి ఈ మహాప్రసాదంకంటె ఆధునిక సాంకేతికానుగ్రహం కావాలి. దేశానికి సాంకేతిక విజ్ఞాన రహస్య జిజ్ఞాస అవసరము.

విదేశీయ సాంకేతిక విజ్ఞాన రహస్య జిజ్ఞాసతో భారతదేశపు హస్తలాఘవాన్ని మేళవించి 14 సంవత్సరాలక్రితం మురుగప్ప & సన్సువారు ప్రపంచ ప్రఖ్యాతిచెందిన ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ యు.కె. వంటి కంపెనీలే గాక వాటి అనుబంధ సంస్థలయొక్కయు సహాయ సౌహార్దాలతో ఒక ఉత్పత్తి ఘంటకు శంకుస్థాపన చేశారు. నేడు టి.ఐ. ఆఫ్ ఇండియా సంఘమువారి ఉద్యమంలో స్టీల్‌స్ట్రిప్ రోలింగ్, ట్యూబ్ తయారీ, సైకిళ్ళ ఉత్పత్తి, సైకిళ్ళకు కావలసిన విడి భాగాలు మరియు ఇండస్ట్రియల్ చెయిన్స్ తయారుచేస్తారు.

... ఈ ఆనుషంగిక వ్యవస్థ ప్రగతికై అభ్యుదయ దేశాలతో మన దేశమైత్రిని విశదీకరిస్తూంది.

TI

ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు

ఈ సంస్థలకు స్వంతదారులు: టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, ట్యూబ్ ప్రోడక్ట్స్ ఆఫ్ ఇండియా, ది రైట్ సాడిల్స్ ఆఫ్ ఇండియా, టి.ఐ. మెటల్ సెక్షన్స్. అనుబంధ సంస్థలు: టి.ఐ. డైమండ్ చెయిన్స్ లిమిటెడ్. టి.ఐ. మిల్లర్ లిమిటెడ్.

JWT/TI/200

క్రీడాలోకం

వెస్టు ఇండీస్‌కు ఇన్నింగు విజయం

యార్కుషయరు చేతుల్లో ఓటమికి ప్రతిక్రియ

షెఫీల్డు, ఆగస్టు 13—వెస్టు ఇండీస్ పర్యటకులు తాము మేహాసంలో యార్కుషయరు చేతుల్లో బడసిన ఓటమి ప్రతిక్రియగా నేడు యార్కుషయరు జట్టును ఒక ఇన్నింగు రెండు పరుగుల తేడాతో ఓడించింది. వెస్టు ఇండీస్ పర్యటకులు కౌంటీ జట్టు చేతుల్లో ఆ ఓటమి ఒక్కటే తమ పర్యటనలో బడశారు.

వెస్టు ఇండీస్ జట్టు 9 వికెట్లకు 358 పరుగులు సాధించి ఇన్నింగును మూసుకొన్న తరువాత యార్కుషయరు జట్టు 98 పరుగులు తక్కువగానే నేడు తమ 2 వ ఇన్నింగు మొదలుపెట్టి 96 పరుగులకే అందరూ వెంగిపోయారు. వాళ్ళ కడపటి 5 గురు ఆటగాళ్ళు లంచికి తరువాత 17 నిమిషాలలో వెంగిపోవడం జరిగింది.

యార్కుషయరు 260 మరియు 96.

వెస్టు ఇండీస్ జట్టు 9 వికెట్లకు 358 (డిక్లేర్డు)

స్పోర్టింగ్ యంగ్ స్టర్సుకు గెలుపు

ఎం. యు. సి. ఫుట్‌బాల్

మద్రాసు, ఆగస్టు 13—స్పోర్టింగ్ యంగ్ స్టర్సు జట్టు నేడిక్కడ ఎస్ప్లనేడ్‌లో టి. ఐ. సైకిల్సు జట్టును 3—0 గోలులతో ఓడించి ఎం. యు. సి. ఫుట్‌బాల్ రెండవ వరుస చేరుకుంది. విజేతల తరపున మాధవన్ రెండుగోలులు గోపాల్ ఒకగోలు సాధించారు.

మెడికల్ జట్టుపై లయోలా గెలుపు

కళాశాలల టెన్నిస్

మద్రాసు, ఆగస్టు 13—కళాశాల టెన్నిస్‌లో లయోలా కాలేజి మద్రాసు మెడికల్ కాలేజిని 3—0 పోటీలతో ఓడించింది.

దక్షిణాది చరిత్రపై ఉత్తరాది చరిత్రకారుల నిర్లిప్తం

నెల్లూరు, ఆగస్టు 13- భారతీయ చరిత్రకారులందరూ ఉత్తరాదివారుగానే వుస్తుండటం, దక్షిణప్రాంత చరిత్రను నిర్లక్ష్యభావంతో ఉపేక్షాపూర్వకంగానే రచిస్తూ వచ్చారని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ చరిత్ర అధ్యాపకుడు డాక్టరు ఎం. రమారావు అన్నారు. శ్రీ వి. ఆర్. కళాశాల అధ్యాపకుల సమావేశంలో ఉపన్యసిస్తూ నాగార్జునసాగర్‌వద్ద బయల్పడిన పురాతన వస్తువులవల్ల దక్షిణాది ప్రాచీన నాగరికత వ్యక్తమవుతున్నదనీ, దక్షిణాది బహుముఖ అభివృద్ధికి ఈ ప్రాచీనశిలలు నిదర్శనాలని వా రన్నారు.

చరిత్రకారులందరూ అంతరంగిక పరిస్థితులపై చాల హెచ్చు ఆసక్తి చూపుతూ, నూతన మార్పులకు అనుగుణంగా వ్యవహరిస్తూ రావాలని వారన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుబ్బారెడ్డి స్వాగతం చెప్పారు. (మం. ఏ.)



సోమవారం పాలంవిమానాశ్రయంలో, భారతదేశానికి అతిథిగా వచ్చిన సోమాలీ ప్రధాని డా. అబ్దీరషీద్ అలీషెర్మార్కేకు ప్రధాని నెహ్రూ స్వాగతం ఇచ్చారు

సోమాలియా ప్రధానికి ఢిల్లీలో పౌరసన్మానం

ఉభయదేశాల మైత్రి వర్ధిల్లాలని నెహ్రూ షెర్మార్కేల ఆకాంక్ష

ఢిల్లీ, ఆగస్టు 14—

అంతర్జాతీయ విషయాలపైనా, భారత సోమాలియా దేశాల మైత్రీ సంబంధాలపైనా తాము ఒకరి అభిప్రాయాలను మరొకరు చక్కగా అవగాహన చేసుకున్నట్లు ప్రధాని డాక్టర్ అబ్దీ రషీద్ అలీషెర్మార్కే, ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ తెలియజేశారు.

సోమాలియా ప్రధానికి నిన్న సాయంత్రం జరిగిన పౌర సన్మానంలో వారు పై విధంగా ప్రకటించారు.

ఉభయులకు ఆసక్తిగల విషయాలను, ప్రపంచ వ్యవహారాలను తాను శ్రీ నెహ్రూతో చర్చించినట్లు శ్రీషెర్మార్కే చెప్పారు. భారతదేశం తన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోడానికి ఎట్టి సవాలునైనా, బెదిరింపునైనా ఎదుర్కొంటుందనీ, అయితే మిత్రదేశాలన్నిటితోనూ శాంతిసౌహార్ద విధానాలనే అనుసరిస్తుందనీ శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో తెలియజేశారు.

ఈ సన్మానం ఎర్రకోటలో జరిగింది. మేయరు నూరుద్దీన్ ఈ సందర్భంలో సోమాలీ ప్రధానికి భారతీయ కుటీర శిల్పాల నమూనాలను కొన్నింటిని బహూకరించారు.

డాక్టర్ షెర్మార్కే ఇలా ప్రసంగించారు: "నేను భారతదేశం వచ్చిన ఈ కొద్ది కాలంలోనే మాదేశంపట్ల మీ ప్రజలకు గల స్నేహసౌహార్ద భావాలను గుర్తించగలిగాను. మన దేశాలమధ్య సంబంధాలు చిరకాలం వాటివి. ఆఫ్రికాలోని భారతీయులను మేము మా సోదరులుగా భావిస్తాము.

"ఆఫ్రికాలో స్వాతంత్ర్య సమరాన్ని భారతదేశం గట్టిగా సమర్థిస్తున్నది. మీదేశం మాకు అందజేస్తున్న సహాయానికి సహకారానికి కృతజ్ఞులం. శాంతి వర్ధిల్లు గాక. భారత, సోమాలియా దేశాలు వర్ధిల్లుగాక."

శ్రీ నెహ్రూ ఇలా ప్రసంగించారు: "ఇటీవలి ప్రపంచ చరిత్రలో అత్యంతగణనీయమైన సంఘటనలలో ఆఫ్రికాపునర్వికాసం ఒకటి. ఇంకా పలాయి ప్రభుత్వాల పాలన క్రిందవున్న ఆఫ్రికాదేశాలు త్వరలో స్వాతంత్ర్యం పొందగలవని ఆశిస్తున్నాను. ఆఫ్రికా స్వాతంత్ర్యోద్యమంపట్ల భారతదేశానికి పూర్తి సానుభూతి ఉంది.

"ఆఫ్రికా దేశాలు స్వాతంత్ర్యం పొందటం ఆఫ్రికాకేకాక ప్రపంచమంతటికీ శ్రేయస్కరం. మా దేశానికి ఆఫ్రికాకు మధ్య మహాసముద్రాలున్నాయి. సముద్రాలు దేశాలను, ప్రజలను విడదీస్తాయి. సంబంధాలు కల్పించేవి సముద్రాలే. ఆఫ్రికాకు పొరుగువారమన్నట్లుగా మేము భావిస్తాము.

"ఆఫ్రికాదేశాల ఆర్థికాభివృద్ధికి సహాయం చేయాలనిభారతదేశంకోరుతున్నది.సోమాలియాలో వైద్యులకు చాలా కొరతగా వుందనీ, భారతదేశం నుంచి వైద్యులను తాము కోరుతున్నామని సోమాలీ ప్రధాని వాతో చెప్పారు. భారతదేశంలో విద్యాభ్యాసంకోసం తమ విద్యార్థులను ఇక్కడకు పంపగోరుతున్నామని కూడా వారు చెప్పారు. ఈ విషయంలో మనం చేయగలిగింది ఏమి వున్నాసరే సంతోషంగా చేయగలమని నేను హామీ ఇచ్చాను."

ప్రణాళికాసంఘంతో సోమాలీ ప్రధాని చర్చలు

సోమాలీ ప్రధాని నిన్న ప్రణాళికా సంఘాన్ని కలుసుకుని తమదేశపు ప్రణాళికలలోని ప్రధానాంశాలను వివరించారు. తమ దేశానికి ఇంజనీర్లు, డాక్టర్లు, వ్యవసాయ నిపుణులు, పశుపోషణ నిపుణులు, ప్రణాళికా నిపుణులు మున్నగు సాంకేతిక సిబ్బంది అవసరం చాలా ఎక్కువగా వుందని వారు చెప్పారు.

సోమాలియాకు భారత ప్రణాళికా సంఘం అన్నివిధాలా సహాయం చేయగలదని ప్రణాళికా సంఘం సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు హామీ ఇచ్చారు.

శ్రీషెర్మార్కే తమ దేశపు ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రతిని ఒకదాన్ని సమర్పించారు. దానిపై ప్రణాళికా సంఘపు అభిప్రాయాలను వారు కోరారు.

సోమాలీ ప్రధాని నిన్న ఇక్కడ ఓఖ్లా పారిశ్రామికవాడను కూడా సందర్శించారు.

చైనాలో మావో రచనల ప్రచారం

ఒక పెద్ద ఉద్యమంగా కొనసాగుతున్న వైనం

పెకింగ్, ఆగస్టు 12—చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మావోసేటుంగ్ రచనలను ప్రజలలో బాగా ప్రచారంచేసే నిమిత్తం ప్రస్తుతం చైనాలో ఒక పెద్ద ఉద్యమం కొనసాగుతూ ఉంది.

చైనాలో "వ్యక్తి ప్రచారం" ఏదీలేదని ఇటీవల చైనాకమ్యూనిస్టుపార్టీ చేసినప్రకటనకూ దీనికీ ఎక్కడా పొందిక కుదరడంలేదు.

అతివిశాలమైన చైనా దేశంలోని వివిధ ప్రాంతాలలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యం క్రింద జరిగే సభలలో మావోసేటుంగ్ రచనలను చదవవలసిన ఆవశ్యకతను గురించి పార్టీ ఉద్యోగులు చేసే ప్రసంగాలను పెకింగ్ వార్తాపత్రికలు ప్రచురించడం జరిగింది.

ఒక్క క్రినివ్ రాష్ట్రంలోనే మావోసేటుంగ్ రచనలను చదివించే ఏకైకలక్ష్యంతో ప్రత్యేకంగా 2900 యువజన బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆరువెలల క్రిందట మొదట పల్లెప్రాంతాలలో ప్రారంభమైన ఈ ఉద్యమం నేడు పట్నవాసాలకు కూడా ఎగ్రబాకింది.

శ్రీ సత్యచరణ్ మృతికి రాజ్యసభ సంతాపం

ఢిల్లీ, ఆగస్టు 14—ఉత్తరప్రదేశ్‌కుచెందిన రాజ్యసభ సభ్యుడు శ్రీ సత్యచరణ్ నిన్న గుండెపోటువల్ల ఉన్నట్టు మరణించారు. ఆయన వయస్సు 56 ఏండ్లు.

నిన్న ఉదయం గుండెపోటు వచ్చిన వెంటనే ఆయనను వెల్లింగ్టన్ ఆస్పత్రికి తీసుకొని పోయారు. అప్పుడు ఆయనకు ప్రాణవాయువు సహాయం ఏర్పాటు చేశారు.

నిన్న మధ్యాహ్నం 3 గంటలు దాటినమీదట శ్రీ సత్యచరణ్ మరణించారు.

ఈ వార్త తెలియగానే రాజ్యసభ సమావేశం వాయిదాపడింది.

రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి, కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు స్వర్గీయ సత్యచరణ్ యింటికి వెళ్లి పరామర్శించి వచ్చారు.

1907 లో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన సత్యచరణ్ ఆగ్రా విశ్వవిద్యాలయ సెనెట్ సభ్యుడుగా, అఖిల భారత కాంగ్రెస్ విదేశీశాఖ కార్యదర్శిగా పనిచేశారు. తర్వాత వెస్ట్ఇండీస్‌లో భారత కమీషనర్‌గా కూడా పనిచేశారు.

1960 లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనారు. వక్తగా సత్యచరణ్ మెప్పుపొందారు. ఆయన పార్లమెంటు కాంగ్రెస్‌పక్ష కార్యవర్గంలో సభ్యుడు కూడా.

విదేశాలలో విస్తారంగా పర్యటించారు. అనేక గ్రంథాలు రచించారు.

ఆయనకు భార్య, ముగ్గురు కుమాళ్ళు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

సమితికి భారత ప్రతినిధివర్గం

నాయకురాలుగా శ్రీమతి విజయలక్ష్మి

(ఆం.ప్ర. రాజకీయ విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 13—10 ఏండ్లను సుదీర్ఘ వ్యవధి తర్వాత మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభకు పోజరయ్యే భారత ప్రతినిధి వర్గానికి నాయకురాలుగా మళ్లీ సమితిలో ప్రవేశిస్తారు.

ఉప రాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్‌ను నాయకుడుగా పంపే అవకాశాన్ని పరిశీలించిన మీదట నాయకత్వానికి శ్రీమతి విజయలక్ష్మి నియామకాన్ని ఆమోదించడం జరిగింది. డాక్టర్ జకీర్ హుస్సేన్‌ను పంపే ప్రతిపాదనరాజ్యాంగ ఔచిత్య సంబంధమైన కారణాలవల్ల విరమించారు.

కాశ్మీరు ప్రతిపత్తిపై సమితిలో చర్చ సంభవం కాబట్టి, వివాదంలో తలదూర్చవలసిన అవకాశం రాగల బాధ్యతను ఉపరాష్ట్రపతికి అప్పగించడం కూడదని ప్రభుత్వం భావించినట్లు తెలుస్తున్నది.

ఈ ఏడాది భారత ప్రతినిధి వర్గంలో రాజ్యసభ సభ్యుడు శ్రీ జి. ఎస్. పథక్, కాశ్మీర్ విద్యాశాఖ లడక్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ ఇతరులూ ఉంటారని తెలుస్తున్నది. శ్రీ పథక్ లోగడ అనేక దఫాలు సమితికి ప్రతినిధిగా వెళ్లి వచ్చారు.

శ్రీ సాదిక్‌ను ప్రతినిధివర్గంలో చేర్చడంవల్ల, సర్వ ప్రతినిధి సభలో పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను ప్రస్తావించవచ్చునని భారతదేశం భావిస్తున్నది. ఆ విధంగా చేస్తామని పాకిస్తాన్ ఇదివరకు బెదిరించి ఉన్నది కూడా.

భారత ప్రతినిధి వర్గానికి శ్రీమతి విజయలక్ష్మిని నాయకురాలుగా నిర్ణయించడంతో ప్రభుత్వం మహారాష్ట్రకు తాత్కాలిక గవర్నర్‌ను నియమించవలసి ఉన్నది. కాని సర్వ ప్రతినిధి సభ జరిగినంతకాలం ఆమె న్యూయార్కులో ఉండక పోవచ్చు.

స్వతంత్ర భారతదేశం తరపున సమితికి పోజరైన తొలి భారత ప్రతినిధి వర్గానికి ఆమె నాయకత్వం వహించారు. ఆ తర్వాత ఇతర బాధ్యతల మూలాన, శ్రీ కృష్ణమీనన్ ప్రకటించిన హక్కుల వల్ల ఆమె మళ్లీ నాయకత్వం వహించలేదు. కాని 1953 లో శ్రీమతి విజయలక్ష్మి సమితి అధ్యక్షురాలుగా ఎన్నికైనారు.

శ్రీకృష్ణమీనన్ 10ఏండ్లపాటు అవిచ్ఛిన్నంగా భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు. రక్షణ మంత్రిగా ఉండికూడా, కిందటి ఏడాది చైనా వారు దండయాత్రకు సిద్ధపడి ఉండగా ఆయన భారత ప్రతినిధి వర్గ నాయకుడుగా న్యూయార్కుకు వెళ్లారు.

కాంగ్రెసు సిద్ధాంతాల ప్రబోధం

సైకిళ్లపై 11 మంది కార్యకర్తల యాత్ర

అంబాలా, ఆగస్టు 12—కాంగ్రెసు ఆదర్శాలను ప్రబోధిస్తూ దేశమంతటా యాత్ర చేయడానికై కాంగ్రెసు సేవాదళ్ కార్యకర్తలు 11 మంది సైకిళ్లపై మొన్న ఢిల్లీలో బయలుదేరి నిన్న ఇక్కడకు చేరుకొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ 40 వ సంవత్సరం గుర్తుగా మండే జ్యోతి ఒకదానిని వారు వెంట తీసుకువచ్చారు. అంబాలా ప్రజలు పెక్కుమంది స్వాగతం చెప్పారు.

కార్యకర్తల గౌరవార్థం కాంగ్రెసు భవనంలో విందు జరిగింది.

ఈ బృందానికి నాయకుడు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి శ్రీ నారాయణ్ మాట్లాడుతూ ఇట్లా అన్నారు: "సైకిళ్లపై మేము దేశంలో 6 వేల మైళ్లు ప్రయాణించేప్రజలను కలుసుకొని ప్రధాని శ్రీ నెహ్రూ విధానాలపై ప్రజలలో దురభిప్రాయాలను తొలగిస్తాము. డిసెంబరు 26 తో పూరీలో మా యాత్ర పూర్తి అవుతుంది."

పూరీలో డిసెంబరు 26 వ కాంగ్రెసు సమావేశం జరుగుతుంది.

యాత్రాబృందం ఈ ఉదయం చండీఘర్ వెళ్లారు.

ఆంధ్ర రైతు సోదరులకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మా శుభాకాంక్షలు

అత్యవసర పరిస్థితులలో ఆహారోత్పత్తికి, ఎక్కువ వలసాయమునకు తోడ్పడును

రష్యన్ డీసెల్ ట్రాక్టర్లు

(సరికొత్త మోడలు) రెడీస్టాకునుండి డెలివరి

బైలారస్ MTZ 5L 50–55 H.P.

మావద్ద అన్నిరకముల రష్యన్ ట్రాక్టర్లు

డి.టి. 14 బి 14 నుంచి 20 H. P. డి.టి. 28-28 నుండి 32 H. P., MTZ 5L బైలారస్ 50 నుంచి 55 H.P. అమ్మకమునకు రెడీస్టాకునుండి లభ్యమగునని ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున శుభాకాంక్షలతో ఆంధ్ర రైతు సోదరులకు సంతోషపూర్వకముగా తెలియజేయుచున్నాము.

ప్రతి ట్రాక్టరుతో ఒక సెట్ స్పేర్సు, టూల్సు ఉచితముగా ఇవ్వబడును.

ట్రాక్టరుకు కావలసిన అన్నిరకముల పనిముట్లు, ట్రయిలర్లు సరసమైన ధరలకు సప్లయి చేయబడును.

స్పేరుపార్టుసుకు - సర్వీసింగుకు గ్యారంటీ కలదు.

నవభారత్ అగ్రికల్చరల్ & కమర్షియల్ కార్పొరేషన్

ఫోన్: 1199 — పోస్టు బాక్సు నెం. 365 — గ్రామ్సు: AGRICULT.

ప్రకాశం రోడ్, విజయవాడ - 2.

బ్రాంచి: సుబేదార్‌పేట, నెల్లూరు. ఫోన్ నెం. 220.

సబ్ డీలర్లు: నవోదయ భారత్ కిసాన్ ఇండస్ట్రియల్ సర్వీస్, కాకినాడ.

రైతు అండ్ కో., హైదరాబాద్.

శ్రీకాకుళం. కడపలలో సర్వీసింగ్ స్టేషను గలవు.

M. P. NA-1.

ఫోన్: 32396 పర్యూసన్ పర్వ వలన తంతి: 'Necklace'

పనివేళలలో తాత్కాలికపు మార్పు

1963, ఆగస్టు 16, 17 & 19 — ఉ. 9–30 నుంచి మ. 12–30 వరకు, మ. 2–00 నుంచి సా. 5–00 వరకు

1963, ఆగస్టు 20 — ఉ. 9–30 నుంచి మ. 12–30 వరకు మాత్రమే.

1963, ఆగస్టు 21 & 22 — ఉ. 9–30 నుంచి మ. 12–30 వరకు, మ. 2–00 నుంచి సా. 5–00 వరకు.

1963, ఆగస్టు 23 — సంవత్సరాది అగుటచే సెలవు.

బాపాలాల్ అండ్ కంపెనీ

వజ్రముల వర్తకులు, మాన్యుఫాక్చరింగ్ జ్యుయలర్లు

రత్తన్ బజార్. మద్రాసు – 3.

రోజంతా ఉత్సాహముగా ఉండుటకు

సాతె డ్రింకింగ్ చాకొలెట్‌ను త్రాగండి



సాతె బిస్కట్ అండ్ చాకొలేట్ కంపెనీ లి., పూనా-2

SBC-202TEL

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్,

రిజిష్టర్డు ఆఫీసు: మచిలీపట్టణం,

నోటీసు

మా గుంటూరు (అగ్రహారం) బ్రాంచి 10-8-63 నుంచి గుంటూరు గ్రాండ్ ట్రంక్ రోడ్డు (ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సు ప్రక్కన) మద్ది మాన్షన్స్ మొదటి అంతస్తుకు మార్చబడి, అచట పనిచేయుచున్నది.

Telephone: 68 Telegram: ANDHRABANK

కే. ఎస్. దత్, చేర్మన్. టి. ఆర్. భగవత్, జనరల్ మేనేజరు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన మా ఖాతా దార్లకు, అభిమానులకు ఎల్లరికిని మా శుభాకాంక్షలు.

మంచి సువాసనగల

గణేశ దర్బార్ బత్తి
పుష్పలలా రోస్ దర్బార్ బత్తి
హరినాథ్ దర్బార్ బత్తి
పుష్పలలా అగర్ బత్తి

బ్రాంచ్ పి.బి.నం 641, బెంగళూరు-2

ది న్యాషనల్ ఫ్లాగ్ పర్‌ఫ్యూమరి వర్క్స్, పి.బి.నం. 4, చింతామణి(మైసూరు స్టేట్)

టెలిగ్రాం: "PALAYKATCO" ఫోన్: 23040

నాణ్యతలో అత్యుత్తమమైనదని అందరిచేతను కొనియాడబడినది

మా సంగు మార్కు

తైలి, షర్టింగు, చోలీ, చేతి రుమాలు

PALAYAKAT COY., LTD. MADRAS

80 80

REGD. TRADE MARK

ది మద్రాస్ పలయకాట్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్,

"సంగు నిలయం"

31, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.

CHARI



సేఫ్ ఎంత భద్రమైనది?

స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్

కాపుదల భద్రత కాదు. మీ విలువైన వస్తువుల భద్రతకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ వారి సేఫ్టీ వాల్టును ఉపయోగించండి.

హెడ్డాఫీసు: ఏవెన్యూ రోడ్డు, బెంగుళూరు—9

ముఖ్యకేంద్రాలలో బ్రాంచీలు

జనరల్ మానేజర్: ఎ. కృష్ణమూర్తి.

రాష్ట్ర చెరకు సాగు రైతుల ఇబ్బందులు

కేంద్రమంత్రి శ్రీ పాటిల్‌కు విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 13— రాష్ట్రంలోని చెరకు సాగు రైతులు తమ ఇబ్బందులను గురించి కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. చెరకుకు అదనపు ధరలు నిర్ణయించే నిమిత్తం ఏర్పాటైన సలహాకారమండలి 1958-60కి సంబంధించిన లెక్కలను మాత్రమే కోరిందనీ, ఈ సంవత్సరాలలో చెరకు రాబడి చాల తక్కువగా ఉన్నదనీ, ఈ లెక్కలవల్ల రైతులకు గిట్టుబాటు ధరలు లభ్యం కావనీ, 1961—62లో చెరకు రాబడి హెచ్చుగా వున్నదనీ, కావున చెరకు ధరల నిర్ణయంలో గత సంవత్సరాల లెక్కలు ప్రాతిపదికగా తీసుకోవాలని పై సంఘాన్ని ఆదేశించాలనీ వారు కోరారు.

1958—59, 1961—62 లెక్కల ప్రకారం చక్కెర కర్మాగారాలు రైతులకు ధరలు చెల్లించాలని 1962 నవంబర్ 1న కేంద్రం ఉత్తర్వులు జారీచేసింది.

చక్కెర కర్మాగారాలకు సరఫరా చేస్తున్న చెరకులోని సారాన్ని బట్టి ధరలు నిర్ణయించాలనీ, రైతులకు కర్మాగారాలవారు హెచ్చుగా మినహాయింపులు ఇవ్వాలనీ కోరారు. వారు కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ రాంసుభగ్‌సింగ్‌ను కూడా కలుసుకున్నారు.

ఈ రాయబార వర్గంలో రాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. భావనాచారి, పిఠాపురం చెరకు ఉత్పత్తిదార్ల సంఘ అధ్యక్షుడు శ్రీ కె. వి. కొండలరావు, సామర్లకోట చెరకు ఉత్పత్తిదార్ల సంఘ అధ్యక్షుడు శ్రీ వి. సూర్యారావు వున్నారు.

రూర్కేలా కర్మాగారం విస్తరణ కార్యక్రమం

శ్రీ సి. సుబ్రహ్మణ్యంచే ప్రారంభోత్సవం

రూర్కేలా, ఆగస్టు 12—కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రూర్కేలా ఉక్కు కర్మాగారం విస్తరణను లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు. పంచర్షిని పురస్కరించుకుని నాల్గవ ఉక్కు-కొలిమి నిర్మాణానికి పునాది (ఉత్సవం) ప్రారంభమయింది.

విస్తరణ కార్యక్రమం 1966 సంవత్సరానికి పూర్తి అవుతుంది. ఆ తర్వాత ఈ కర్మాగారం సంవత్సరానికి 18 లక్షల టన్నుల ఉక్కు దిమ్మలను ఉత్పత్తి చేయగలదు. ఈ కార్యక్రమానికి 130 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. దీనిలో 56 కోట్ల రూపాయలు విదేశీమారకం రూపంలో ఖర్చు అవుతుంది. ఈ విదేశీ మారకంలో ఎక్కువ భాగం పశ్చిమ జర్మనీ ఇచ్చే 40 కోట్ల అదనపు ఋణం నుంచి తీసుకుంటారని కర్మాగారం జనరల్ మేనేజర్ తెలియజేశారు.

దొంగనోట్ల నేరం ఆగస్టు 19 కి వాయిదా

మద్రాసు, ఆగస్టు 13— అంతర్రాష్ట్ర దొంగనోట్ల నేర విచారణ ఆగస్టు 19 కి వాయిదా వేస్తూ సెషన్సు న్యాయమూర్తి శ్రీ గనేశన్ ఉత్తర్వు చేశారు. నిన్న ఈ నేరానికి సంబంధించిన ముద్దాయిలను న్యాయస్థానంలో హాజరుపరుస్తూ, వారిపై గల ఆరోపణలను వివరించటం జరిగింది.

ఈ నేరంలో సుభాన్, మరి 17 మంది ముద్దాయిలుగా వున్నారు. ఈ నేరంపై 8 వ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు ప్రాథమిక విచారణ జరిపించి సెషన్సుకు సమర్పించారు.

ఈ నేరంలో ముద్దాయిల వాఙ్మూలాలు, తదితర అంశాలు రికార్డు కాబోయేముందుగా ముద్దాయిల తరఫున చేసిన అక్షేపణ అంశాలపై త్వరలో నిర్ణయాలు జరగాలని కొందరు ముద్దాయిలకు సంబంధించిన న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు.

సైగాన్‌లో కర్ఫ్యూ

బౌద్ధ సన్యాసి ఆత్మార్పణంపై ప్రభుత్వ రక్షణ సన్నాహం

సైగాన్, ఆగస్టు 14—బౌద్ధ సన్యాసి సజీవంగా మంటలలో ఉరికి మతంకై ఆత్మ త్యాగం చేసుకొన్న అనంతరం నిన్న వియత్నాం అధికారులు పదిగంటలపాటు కర్ఫ్యూ ఉత్తర్వును అమలు జరిపి సైనిక శకటాలను, సైన్యాలను హ్యూనగరం అంతటా బందోబస్తుగా నిలిపినట్లు తాజావార్తలవల్ల తెలుస్తున్నది.

పగోడా (బౌద్ధాలయం) కు వెళ్ళే మార్గాలలో సైనికులు దారులు అటకాయించి జనాన్ని అటు నగరంలోనికి పోనీయకుండా ఆపివేశారు. కాని నిన్న మధ్యాహ్నానికే దాదాపు 2000 మంది జనం బౌద్ధాలయం చుట్టూ మూగారు. బౌద్ధ సన్యాసులలో నాయకులు ఆత్మత్యాగంచేసిన సన్యాసి దేహాన్ని హ్యూ ముఖ్య దేవాలయంవద్దకు తీసికొని పోవటానికి అనుమతి కోరగా అధికారులు నిరాకరించారు. సన్యాసి మృతదేహం బౌద్ధమత కేంద్రంలో కప్పబడి దేవాలయంముందు అట్లే పడి ఉన్నది.

బస్సు ఇంటికి ఢీకొని ముగ్గురి మృతి

కలకత్తా, ఆగస్టు 13—హౌరా జిల్లా శిబిపురం ప్రాంతంలో రోడ్డు ప్రక్కనే ఉన్న ఒక ఇంటికి బస్సు ఢీకొని ప్రమాదంలో 9 ఏళ్ల బాలికతో సహా ముగ్గురు మరణించారు.

పోలీసు కథనం ప్రకారం హౌరా స్టేషనుకు వస్తున్న ఈ బస్సు, ముందు రోడ్డు ప్రక్క పేవ్‌మెంటు మీదికి ఎక్కి, ఒక మనిషిమీదుగా పోయి అతను చనిపోయాడుట. అటు తప్పించే ప్రయత్నంలో బస్సు తిరిగి ఇంటికి ఢీకొని ఇంటి యజమానీ, తొమ్మిది ఏళ్ల బాలికా మరణించారట. బస్సు డ్రైవరును అరెస్టు చేశారు.

ప్రపంచంలో నిరక్షరాస్యులు

మూడోవంతు భారత దేశంలో వున్నారట

ఢిల్లీ, ఆగస్టు 14—ప్రపంచంలోని నిరక్షరాస్యులలో 1/3 భాగం భారతదేశంలో ఉన్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్. కె. యల్. శ్రీమాలి రాజ్యసభలో తెలియజేశారు.

దేశంలో నిరక్షరాస్యతను తొలగించటానికి నిర్బంధ ప్రాథమిక విద్య, వయోజన విద్య కార్యక్రమం చాల చురుకుగా అమలుజరుగాలనీ, ఇందుకు అవసరమైనన్ని అధిక వనరులు కొంత లోపంగా ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ లోటును నివారించే నిమిత్తం స్వచ్ఛంద సంస్థలు హెచ్చుగా విద్యాభివృద్ధి కార్యక్రమాలలో కృషి చేయాలనీ, ఈ కృషిలో మహారాష్ట్ర ప్రభుత్వం చాల గర్వించదగిన అభివృద్ధిని సాధించిందనీ, ఈ రాష్ట్రంలో స్వచ్ఛంద సంస్థలు హెచ్చుగా గ్రామాలలో విద్యాభివృద్ధికి పూనుకొన్నవనీ మంత్రి అన్నారు.

దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించే సంకల్పంలో హెచ్చుగా ధనం కేటాయించాలని ప్రణాళికా మండలిని కోరాలని కేంద్ర ఉప మంత్రి శ్రీమతి సౌందరం రామచంద్రన్ అన్నారు.

సోవియట్ ఆసియా భాగంపై చైనా హక్కు

'కరెంటు' పత్రిక ప్రకటన అబద్ధమని చైనా ఖండన

పెకింగ్, ఆగస్టు 14—సోవియట్ ఆసియా భూభాగంలో కొంతభాగం పీపుల్సు చైనాకు చెందినదిగా ప్రకటించిన దేశపటం, రష్యాతో పూర్వపు ఒడంబడికల వల్ల పోగొట్టుకొన్న భూభాగం విషయంలో సమయంరాగానే ఒడంబడిక అన్నిటినీ చైనా రద్దుచేసుకొంటుందంటూ ప్రకటించిన వ్యాసం చైనా అధికార వార్తా సంస్థయే అందించిందన్న వార్తను ఖండిస్తూ చైనా అధికారవార్తాసంస్థ "హిసిన్‌హువా" నిన్న లాంఛనప్రాయంగా ఒక ప్రకటన చేసింది.

ఆ వ్యాసం దేశపటాలు కూడా మొదటిసారిగా జూన్ 8 వ బొంబాయి ఆంగ్ల వారపత్రిక 'కరెంటు' పత్రిక ప్రకటించినదనీ ఇవి కేవలం పచ్చి అబద్ధాలు, ఫోర్జరీ కల్పనలనీ చైనా వార్తాసంస్థ తెల్పింది.

'కరెంటు' పత్రిక వ్యాసంలో రష్యాతో పూర్వపు చైనా ప్రభుత్వం చైనా భూభాగం వదులుకొంటూ అసమంగా చేసుకొన్న ఒడంబడికలను ప్రస్తుత కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం రద్దుచేసుకొని నిరాకరించి తిరిగి కొత్త ఒడంబడికలు గాని, పాత వాటిలో సవరణలు గాని చేసుకోవటానికి చూస్తున్నదని వ్రాసి ఉన్నట్లు చైనా వార్తాసంస్థ తెలిపింది.

"చైనా ప్రభుత్వం పాత ఒడంబడికలను పరిశీలించి, వాటిని గుర్తించి, రద్దు చేసుకొని, సంస్కరించుకొటమో లేక కొత్త ఒడంబడికను తయారు చేసుకోటమో ఒడంబడిక షరతులను బట్టి ఆలోచిస్తుంది అనిమాత్రమే ప్రకటించి ఉంది.

'కరెంటు' పత్రిక "గుర్తించి" అన్న పదం బదులు, "నిర్మూలించేసి" అన్న మాటను ఉపయోగించి "తోసివేసి" అని కొత్తమాటను చేర్చి అర్థాన్ని విపరీతంగా తారుమారు చేసింది.

'కరెంటు' పత్రిక ప్రకటించిన దేశపటంకూడా అమెరికన్ "న్యూస్‌వీక్" వారపత్రిక మార్చి 25 ప్రకటించిన దేశపటాన్నే వాడకాని పోలి ఉన్నది. దీనినిబట్టి అసలు ఈ దొంగ పటాలు, కల్పిత వార్తా కూడా అసలు ఎక్కడ పుట్టుకొని వచ్చాయో స్పష్టమౌతూనే ఉన్నది" అని చైనా అధికార వార్తా సంస్థ వ్యాఖ్యానించింది.

ఎగువ కృష్ణ ప్రాజెక్టుకు త్వరలో కేంద్ర అనుమతి

మైసూరు ప్రభుత్వ ఆశాభావం

బెంగళూరు, ఆగస్టు 14—రూ.100 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న ఎగువ కృష్ణా ప్రాజెక్టుకు రాబోవు అక్టోబరు మాసంలో ప్రధాని శ్రీ నెహ్రూ శంకుస్థాపన చేయకముందే కేంద్రం తమ సాంకేతిక అనుమతి తెలియజేయగలదని మైసూరు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ తెలియజేశారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించినకొన్ని వివరాలు తెలియజేయవలసిందిగా కేంద్ర జల విద్యుత్ మండలి కోరిందనీ 2 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం సమాధానాన్ని పంపనున్నదనీ, కేంద్రంతో చర్చలు జరిపే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం తమ నీటి పారుదల శాఖ ఇంజనీరును పంపవలెనని కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి ఒక సూచన చేశారని శ్రీ పాటిల్ అన్నారు.

ఈ ప్రాజెక్టు ఫలితంగా నారాయణపూరు, ఆల్మట్టి వద్ద రెండు ఆనకట్టలు కట్టి 340 టి.యం.సి. నీటిని నిల్వచేస్తూ, 12 లక్షల ఎకరాలు సాగులోనికి తీసుకురానున్నామనీ, దాని వల్ల క్షామప్రాంతాలైన బిజాపూరు, గుల్బర్గా, రాయచూరు ప్రాంతాలు హెచ్చుగా సాగులోనికి రాగలవనీ మంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రథమ దశ పనులకు రూ. 47.50 కోట్లు ఖర్చు కాగలవనీ, 533 వేల ఎకరాలు సాగులోనికి వస్తుందని మంత్రి అన్నారు.

అల్జీరియా సభాపతిగా అబ్బాస్ రాజీనామా?

అల్జీర్సు, ఆగస్టు 14—ప్రముఖ అల్జీరియన్ విప్లవ నాయకుడు ఫెర్హత్ అబ్బాస్ అల్జీరియా జాతీయ పార్లమెంటు సభాపతిగా తన పదవికి రాజీనామా చేయ నిర్ణయించినట్లు విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది. శుక్రవారంనాటికి అధికారరీత్యా ఈ వార్త ధృవపడగలదు.

అల్జీరియా స్వాతంత్ర్య సమరకాలంలో ప్రవాసంలో ఉన్న తాత్కాలిక జాతీయ విప్లవ ప్రభుత్వానికి ఫెర్హత్ అబ్బాస్ చాలకాలం ప్రధానిగా వ్యవహరించారు.

పశ్చిమ నేపాల్ దుస్సంఘటన

మహేంద్రాకు రాష్ట్రపతి సానుభూతి సందేశం

ఢిల్లీ, ఆగస్టు 14—పశ్చిమ నేపాల్‌లో నదీతీరాన భూమి కూలిపోయి 150 మంది భూమిలో కప్పడిపోయిన దుస్సంఘటనపై రాష్ట్రపతి డా: రాధాకృష్ణన్ నిన్న నేపాల్ రాజా మహేంద్రాకు పంపిన సానుభూతి సందేశంలో "నేపాల్‌లో ఒడ్డునేల కూలిపోయిన వార్త విని చాలా విచారించాము. దుస్సంఘటనవల్ల బాధితులైన నేపాల్ ప్రజలకూ, మాకూ మా సానుభూతి తెలియజేస్తున్నాం" అని తెలిపారు.

ఇప్పటికి 16 మంది దేహాలు లభ్యం

ఖాట్మండూ, ఆగస్టు 14—శనివారంరాత్రి పశ్చిమ నేపాల్‌లో త్రిశూలీవద్ద నదిఒడ్డున నేల కూలిపోయి గ్రామాలు మట్టిలో కూరుకొనిపోవటంలో సజీవంగా సమాధి అయిపోయిన 150 మందిలో 16 గురి దేహాలు నిన్నరాత్రి వరకూ లభించినట్లు రాజధాని త్రిశూలీనుండి అధికారులవద్దనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తోంది.

ఈ ప్రమాదంలో మొత్తంమీద ఒక్కమంది చనిపోయారనీ, లక్షా పదిహేనువేల రూపాయల ఆస్తి నష్టమైపోయిందనీ అధికారవర్గాలవల్ల తెలుస్తున్నది.

ఒడ్డు విరిగి మన్ను ప్రవాహంలో కొట్టుకు రావటంలో మూడు గ్రామాలు దెబ్బతిన్నవట.

బాధితులకు ఆహారం, వస్త్రాలు, తదితర అవసర వస్తువులు శీఘ్రంగా చేరవేస్తున్నట్లు వార్త తెలిపింది.

త్రిశూలీ ఆస్పత్రికి గాయపడినవారిని చాలమందిని నిన్న అంతా చేరుస్తూనే ఉన్నారు. త్రిశూలీలోని సైనికులూ, పోలీసులూ, యువజనులూ అందరూ కూడా సహాయార్థం ప్రమాదం జరిగిన చోటికి వెళ్ళారు.

శ్రీ సేన్ 'కాంగ్రెస్ వ్యతిరేక చర్యలు'

ప్రధానికి బెంగాలీ కాంగ్రెస్ వారిచే లేఖ సమర్పణ

ఢిల్లీ, ఆగస్టు 14—కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్ 'కాంగ్రెస్ వ్యతిరేక కార్యకలాపాల'ను గురించి ప్రధానమంత్రి దృష్టికి తీసుకొని వచ్చినట్లు తెలుస్తున్నది.

ఇటీవల జరిగిన కాంగ్రెస్ ప్రత్యేక సమావేశం సందర్భంగా బెంగాలు కాంగ్రెస్‌వాదులు కొందరు—కొందరు మంత్రులతోసహా శ్రీ సేన్‌కు సన్నిహిత సంబంధం ఉన్న ఒక కలకత్తా దినపత్రికలోని వ్రాతలను ప్రధాన మంత్రి దృష్టికి తీసుకొని వస్తూ శ్రీ నెహ్రూకు ఒక లేఖ అందజేశారని తెలుస్తున్నది.

ఆ పత్రికలోని వ్రాతలను గురించి ప్రధాన మంత్రి తర్వాత శ్రీ సేన్‌తో మాట్లాడినట్లు కూడా తెలిసింది.

ఢిల్లీలోని బెంగాలీ కాంగ్రెస్ విషయజ్ఞులు ఈ విషయమై అవునని లేదా కాదని చెప్పడానికి నిరాకరించారు. కాని కలకత్తాలోని ఒక బెంగాలీ దినపత్రిక కొంతకాలంగా, శ్రీ అతుల్య ఘోష్ నాయకత్వంకింది అధిక సంఖ్యాక వర్గానికి వ్యతిరేకంగా ప్రచారపూరితమైన వ్రాతలు ప్రకటిస్తున్నట్లు వారు ధృవపరిచారు.

కిందటి దఫా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో, వార్తాపత్రికలతో సంబంధం కలిగిన కాంగ్రెస్‌వాదులు ఆ పత్రికలలో కాంగ్రెస్ వ్యతిరేక వ్రాతలకు అవకాశ మిస్తారని ఒక ప్రతిపాదన చేసినట్లు తెలుస్తున్నది. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని కూడా ప్రతిపాదనలో సూచించారు.

కొందరు ముఖ్యమంత్రులు ఈ ప్రతిపాదనకు సుముఖత ప్రకటించినట్లు తెలిసింది. కాని ఏలాంటి నిర్ణయం తీసుకోలేదు.

త్వరలో 5 నదులకు అభివృద్ధి మండలాలు

దక్షిణాది నదులను గురించి యోచిస్తున్నారని ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 14— (1) [illegible], (2) [illegible], (3) మహీ, (4) బియాస్, (5) [illegible] నదులకు నదీ మండలాలు ఏర్పాటు చేయాలని కేంద్రం తీర్మానించుకొన్నది.

(1) కృష్ణా గోదావరి, (2) యమున, (3) భాగీరథి, (4) కావేరి, (5) నర్మద, నదులకు నదీ మండలాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నవి.

ఈ నదీ మండలాలన్నింటిమధ్య సమన్వయం ప్రసాదించే నిమిత్తం ఒక కేంద్రకార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలని తీర్మానించుకొన్నారు.

ఈ నదీ మండలాలు సహకార సంస్థలుగా పనిచేస్తూ, అన్ని అంతర్రాష్ట్ర నదుల తీర ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తవి.

ఈ నదీ మండలి అన్నింటికీ ఒకే అధ్యక్షుడు వుంటాడు. ప్రతి నదీ మండలానికి ఆయా రాష్ట్రాల ప్రధానఇంజనీర్లు సభ్యులుగావుంటారు. ఆయా నదుల తీర ప్రాంతాలకు సంబంధించిన సాంకేతిక సమాచారాన్ని ఈ నదీ మండలాలు సేకరిస్తవి. ఇందుకు ఈ సంవత్సర ఖర్చులు రు.6 లక్షలుగా వుంటుందని అంచనా.

అణ్వస్త్ర ఒడంబడికపై లండన్‌లో 40 దేశాల సంతకం

లండన్, ఆగస్టు 14—అణ్వస్త్ర పాటవ పరీక్షా నిషేధపు ఒడంబడికపై లండన్‌లో ఇంతవరకూ 40 దేశాల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఇసాయిల్, బర్మా, పాకిస్తాన్‌లు నేడు సంతకాలు చేయనున్నవి.

1968 నాటికి చంద్ర మండల యాత్ర

అమెరికాచే పథకం తయారీ

హౌస్టన్, ఆగస్టు 12—1968 నాటికి ఒక రోదసీ యాత్రికుల బృందాన్ని చంద్రమండలంలో దించాలని అమెరికా రోదసీ యాత్రల కేంద్రం పథకాలు వేస్తున్నదని "హౌస్టన్" క్రానికల్ అనే ఒక దినపత్రిక నిన్న ఇక్కడ ప్రచురించింది.

చంద్రమండలంలో మూడునుఆరునెలలు నివసించడానికి వీలు కలిగించే ఆహార పానీయములూ, సాధనాలనూ తయారుచేసి పెట్టవలసినదిగా దేశంలోని కర్మాగారాలకు ఒక విజ్ఞప్తి చేయడం ద్వారా ఈ రోదసీ యాత్రల కేంద్రం తన పథకాలను బయలు పరచడం జరిగిందని "హౌస్టన్ క్రానికల్" తెలిపింది.

1970లో చంద్రమండలంలో శాశ్వత మానవ నివాస కేంద్రాలను స్థాపించడానికి నాందిగా మొదట 1968లో చంద్రమండలానికి తాము పంపించదలచిన ఇద్దరు మనుషులతో కూడిన ఒక చంద్రమండల నివాస కేంద్రానికి కావలసిన సామగ్రిని తయారు చేసి పెట్టవలసినదిగా ఈ రోదసీయాత్రల కేంద్రం దేశంలోని కర్మాగారాలకు విజ్ఞప్తి చేసిందని ఈ వార్తాపత్రిక వివరించింది.

అంతేకాకుండా చంద్రమండలంలో ఆరు నెలల కాలం 18 మంది మనుషులకు నివాసాన్ని కల్పించగల ఒక శాశ్వత కేంద్రాన్ని నిర్మించడానికి కూడా తగు సాధనాలను తయారుచేసి పెట్టగల కర్మాగారంబంటూ ముందుకు రావాలని ఈ రోదసీయాత్రల కేంద్రం తన విజ్ఞప్తిలో తెలియజేసిందని "హౌస్టన్ క్రానికల్" ప్రచురించింది.

అరబ్ విమాన ప్రమాదంలో మృతులు

కెయిరోకు 7 శరీరాల తరలింపు

బొంబాయి, ఆగస్టు 14—సంయుక్త అరబ్ 'కామెట్' విమాన ప్రమాదంలో మరణించిన అరబ్ రిపబ్లిక్ జాతీయులు ఏడుగురి శరీరాలను న్యూయార్కుకు వెళ్ళే ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానంలో కెయిరోకు నిన్న ఉదయం పంపారు. కామెట్ విమానం జూలై 28 న బొంబాయి తీరంలో అరేబియా సముద్రంలో పడిపోయి సిబ్బంది ఎనిమిది మందితోసహా అందరు మొత్తం 63 మంది మరణించారు.

కెయిరోకు పంపిన 7 శరీరాలలో నాలుగింటిని గుర్తించారు. వీటిలో ఒకటి విమానాన్ని నడిపిన కెప్టెన్ ఎం. ఎం. శౌకి. మరొకటి బొంబాయిలో అరబ్ రిపబ్లిక్ ఆర్థిక వ్యవహారాల సహాయకుడు శ్రీ ఫారూగ్ మస్తాఫాది.

అనంతపురం నాటక బృందానికి సత్కారం

అనంతపురం, ఆగస్టు 13—ఇటీవలం శ్రీ వెంకటేశ్వర నాటక కళా పరిషత్తు (తిరుపతి) వారు ఏర్పాటు చేసిన నాటక పోటీలలో హరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శించి ప్రథమ బహుమతి పొందిన అనంతపురం నాటకకళాసమితి బృందానికి స్థానిక ప్రజలు సత్కారం చేశారు. ఈ సమావేశానికి శ్రీ ఎన్. ఆర్. జడ్డి అధ్యక్షత వహించారు.

ఈ నాటక పోటీలలో స్థానిక నాటక బృందం వారు అనంతపురం ప్రాంతానికి హెచ్చు గౌరవం చేకూర్చగలిగారని, శ్రీయుతులు పి. ఎస్. శర్మ, సుబ్బారావు, వెంకటాచలపతి, తదితరులు ఉపన్యసించారు. ఈ బృందంలో హరిశ్చంద్ర పాత్రధారి శ్రీ అల్లాబకష్ అభినందనీయులని పలువురు అన్నారు.

ప్రజలు చేసిన సత్కారానికి నాటక బృందం తరఫున శ్రీ అల్లా ఒక కృతజ్ఞత తెలియజేశారు. ఆంధ్ర నాటక కళా పరిషత్తువారు ఇటీవల ఏర్పాటు చేసిన [illegible] పోటీలలో వనకు ప్రథమ బహుమతి వచ్చిందని వారన్నారు. (మ.వి).

హైదరాబాదులో ప్రాంతీయ కార్మిక శిక్షణ కేంద్రం

హైదరాబాదు, ఆగస్టు 13—హైదరాబాదులో కార్మికులకు స్వల్పకాలిక శిక్షణ, తర్ఫీదు యిచ్చే నిమిత్తం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయవలెనని తీర్మానించుకొన్నారు. ఈ కేంద్రంలో కార్మికులకు 3 వారాలపాటు స్వల్పకాలిక శిక్షణ ఇవ్వటం జరుగుతుంది.

పారిశ్రామిక శాంతి ఒప్పందాలను తప్పకుండా అమలు జరుపడం, ధరల స్థిరీకరణకు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవడం తదితర అంశాలలో కార్మికులకు తర్ఫీదు యిచ్చే నిమిత్తం ప్రతినెలలో ఉపాధ్యాయ వర్గాలకు శిక్షణ గరుపటం జరుగుతుంది.

ఇందుకు తోడుగా వివిధ పారిశ్రామిక కేంద్రాలలో కార్మిక విజ్ఞాన కేంద్రాలను నిర్వహించాలని 50 మంది కార్మిక ఉపాధ్యాయుల సమావేశంలో తీర్మానించుకొన్నారు. ఈ సమావేశం ప్రాంతీయ కార్మిక శిక్షణ శాఖ డైరక్టర్ శ్రీ ఎస్. ఏ. ఎం. మూస్వీ అధ్యక్షతన జరిగింది.

జాతీయ పర్వదినాలైన ఆగస్టు 15, జనవరి 26, అక్టోబర్ 2 న కార్మిక ఉపాధ్యాయులందరూ ప్రత్యేక దుస్తులు ధరించాలని తీర్మానించుకోవటం జరిగింది.

శ్రీ కొండూరు గోపాలయ్య మృతి

తిరుపతి, ఆగస్టు 13—తిరుపతి శ్రీ వేంకటేశ్వర హయ్యర్ సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా చాలకాలము పనిచేసి రిటైరైన శ్రీ కొండూరు గోపాలయ్య నిన్నటి దినం మద్రాసులో చనిపోయారని తెల్పుటకు మిక్కిలి విచారించుచున్నాము. శ్రీ గోపాలయ్య ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయులు. తిరుపతి పట్టణ అభివృద్ధి విషయంలో అధిక శ్రద్ధ వహించి సేవ చేసినారు. ఆయన వయస్సు 61. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 14—

వెండి 1 కిలోగ్రాము	రు. 234—50
విక్కెర ధర 10 గ్రాములు	రు. 2—35

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా	
వేసవి పంట	రు. 76—00
ఖరీఫ్	రు. 78—00
మేలు రకం	రు. 79—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ రు. దారువద్ద మంటకంతోసహా రెడీరు.	182—50
1964 జనవరి వాయిదా (నామకం)	రు. 172—00
ఆముదం బజారు రేటు, తిరువత్తూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	రు. 143—00
సేలం కనుములు హంసమార్కు 16.6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
కిలోగ్రాముల డబ్బా పన్నుతోసహా ఎమ్. ఎస్.	రు. 48—25
రాజా అరోప్	రు. 47—50
3 సెనగపిట్టు 72 కిలోగ్రాముల బస్తా వెల్లకేస్ట్ రకం	రు. 31—50

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 14—

వెండి కికి ఒక కిలోగ్రాము	రు. 232—00
ఆముదాలు జూన్	—
సెప్టెంబరు	158—25
మార్చి 1964	—
వేరుశనగ ఎక్స్పెల్లర్ రకం జనవరి	379—00
వేరుసనగ జూలై	—
జనవరి 1964	217—37
వేరుశనగ నూనె రెడీ	19—00
అవిశగింజలు సెప్టెంబరు	37—06
మార్చి 1964	36—50
పత్తిగింజలు	—
వేరుసెనగ రెడీ	48—25
అవిశగింజలు రెడీ	36—87
అవిశనూనె రెడీ	15—30
ఆముదాలు రెడీ	31—12
జరిల్లా ప్రత్తి ఆగస్టు	707—00
మార్చి	702—75

న్యూయార్కు పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 13—

నేటి ప్రారంభ ధర	33—15
నేటి ముగింపు ధర	33—45

కొండంపట్టు గ్రామంలో పోలీసు కాల్పులు

వెల్లూరు, ఆగస్టు 14—మూలూరు పేటకు 4 మైళ్ల దూరంలో వున్న కొండంపట్టు గ్రామంలో ఒక అల్లరిమూకపై పోలీసులు కాల్పులు సాగించవలసి వచ్చింది. ఈ గ్రామంలో మద్య నిషేధశాఖ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ లక్ష్మీనారాయణ తన సిబ్బందితో వెళ్లి 10 మంది ముద్దాయిలను పట్టుకొన్నారు. ఈ కారణంగా 100 మంది గ్రామస్థులు వారిపై రాళ్ళు రువ్వుతూ, ముద్దాయిలను విడుదల చేయించటానికి ప్రయత్నించారు. ఈ పరిస్థితుల ఫలితంగా సబ్ ఇన్స్పెక్టరు ఆత్మరక్షణకై తన చేతి తుపాకిని రెండుసార్లు పేల్చవలసి వచ్చింది. ఈ కాల్పుల ఫలితంగా అదృష్టవశాత్తు ఎవరికి గానీ గాయాలు సంభవించలేదు. ఈ అల్లరిమూక మద్య నిషేధ సిబ్బందినుంచి దొంగసారా నేరం తాలూకు రికార్డు దౌర్జన్యంగా లాగుకొని వెళ్లారు. గ్రామస్థులు రాళ్లు రువ్విన ఫలితంగా 6 గురు మద్య నిషేధశాఖ పోలీసులు గాయపడ్డారు. పట్టుబడిన 10 మంది ముద్దాయిలు పారిపోయారు. ఈ నేరాలపై పోలీసులు నేరాన్ని రిజిష్టరు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

రాష్ట్రంలో 4800 కేడెట్ల ఏర్పాటుకు సన్నాహం

హైదరాబాదు, ఆగస్టు 13—రాష్ట్రంలో స్త్రీ, పురుషులకు సంబంధించిన విద్యార్థి సైనిక దళాల సంఖ్యను 4800 కి పెంచటానికి తీవ్రంగా ఏర్పాట్లు జరుగుతున్నవని, ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమ్మతి తెలియజేశాయని రాష్ట్ర విద్యార్థి సైనిక శిక్షణ విభాగ డైరెక్టరు శ్రీ పి. సత్యనారాయణ తెలియజేశారు. 2400 దళాలకు సంబంధించిన ఒక పటాలాన్ని హైదరాబాదులోనూ, మరొక పటాలాన్ని గుంటూరులోనూ ఏర్పాటుచేయటం జరుగుతుందని వారన్నారు.

సైనిక దళాల అధ్యాపకులు సైనికంగా పరీక్షలకు కూర్చునే వసతిని ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు కల్పించారనీ, జాతీయ సైనిక శిక్షణ కార్యక్రమంపట్ల ఆంధ్రప్రదేశ్ లో హెచ్చుగా ఆసక్తి చూపుతున్నారనీ వారన్నారు.

ఆగస్టు 15 న విశాఖపట్నంలో జరుగనున్న ఎన్. సి. సి. విన్యాసాలను గవర్నరు శ్రీ [illegible] ప్రారంభోత్సవం చేస్తారని వారన్నారు.

పుత్తూరు సహకార నూలుమిల్లు ప్రతినిధుల సమావేశం

తిరుపతి, ఆగస్టు 13— పుత్తూరు సహకార నూలుమిల్లు ప్రతినిధుల సమావేశం రేపు పుత్తూరులో జరుగుతుందని సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఇ. సుబ్బరామయ్య తెలియజేశారు. ఈ సమావేశంలో చేనేత కార్మికులు, సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని, అందరికీ ఆహ్వానాలు పంపడం జరిగిందనీ వారన్నారు. ఈనూలుమిల్లు స్థాపనకు అవసరమైన ప్రాథమిక నిబంధనావళిపై చర్చలు జరుగగలవనీ, స్థానిక సహకార బ్యాంకులు తదితర సంస్థల ప్రతినిధులకు కూడా ఆహ్వానాలు పంపాలని వారన్నారు. (మ.వి)

APC-432

fact is fact for CHAMPION is best

అకలాది ప్రజలు ఛాంపియన్ పెన్‌లు & బాల్ పెన్‌లు కోరుకొంటున్నారు.

ఎందుకని?

అవి మెత్తగా వీళంబుగా వ్రాస్తవి గనుక మరియు సిరా కక్కనివి, అద్భుతనవి గనుక. ఏరుకొనడానికి నాణ్యమైనవి అనేక రకాలు ఉన్నవి.

మీరు నూ...

ఛాంపియన్ పెన్‌లు & బాల్ పెన్‌లు కొనుగొనండి.

ప్రయోజనానికి ప్రమోదానికి ఎల్లరూ కోరుకొంటున్నవి.

GI

తయారీదారులు:
గుజరాత్ ఇండస్ట్రీస్
ప్రైవేట్ లిమిటెడ్ (బొంబాయి 2.)

కొత్త మర్ఫీ



మోడెల్ టిపి/టియు 0552

ఆల్‌వేవ్ • 3 బ్యాండ్ • పియానో-కి స్విచ్ • ఏసి అండ్ ఏసి/డిసి

• ధర రు. 330/–

ఎక్సైజ్ డ్యూటీ సహా. అమ్మకం పన్ను మరియు ఏవైనా తదితర స్థానిక పన్నులు అదనం

* మహారాష్ట్రలో తప్ప భారత దేశమంతటాగల ధర

murphy radio

మర్ఫీ రేడియో మీ గృహానికి ఆనందాన్నిస్తుంది!

NATIONAL MRI 23963-A

అశోక్ మహల్

రాజమండ్రిలో

15-8-63

మ్యాట్నీతో ప్రారంభం

మెట్రో గోల్డ్విన్ మేయర్ విలియం వైలర్స్

బెన్ హర్

(టెక్నికలర్ సినిమా స్కోప్)

ప్రతిరోజూ 2 ఆటలు

శని, ఆదివారములు 3 ఆటలు

18.8.63, 25.8.63 తేదీలలో ఉదయం గం 9 లకు ఆటకలదు



ELEPHANT BRAND

బిర్లా జూట్ తివాసీలు

అందానికి మరియు ఉపయోగానికి

తయారుచేసినవారు:
బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,
జూట్ కార్పెట్సు & వెల్వింగ్సు డిపార్టుమెంటు,
14, రాధా బజార్ నందు, కలకత్తా—1. ఫోన్: 22-4465. తంతి: JUTWEAVER

ఆంధ్ర, మద్రాసు, కేరళకు సెల్లింగ్ రిప్రెజెంటెటివ్‌లు:
మోహన్ ట్రేడ్ ప్రమోటర్స్,
గాంధీనగర్, విజయవాడ—3. తంతి: PROMOTERS ఫోన్: 457.
42, లింగిచెట్టి వీధి, మద్రాసు—1 తంతి: JUTEMAT ఫోన్: 73718



స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున

వర్తక, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలవారికి మా శుభాకాంక్షలు!

అటు మద్రాస్, మైసూర్, ఇటు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా స్టేటువరకు ఈ క్రింది బ్రాంచీలద్వారా యం. జి. బ్రదర్సు, హెచ్. ఓ. ఎమ్మిగనూరు లారీ సర్వీస్ అసోసియేటుగా త్వరితముగా, అతి జాగ్రత్తగా, సకాలములో మీ సరకుల రవాణాను చేయగలమని సంతోషపూర్వకంగా తెలియజేయుచున్నాము.

—: బ్రాంచీలు :—

మద్రాస్ (ఫోన్: 32368), గుంటూరు (ఫోన్: 1014), ఏలూరు (ఫోన్: 235), తాడేపల్లిగూడెం (ఫోన్: 85), తణుకు (ఫోన్: పిపి 48), నిడదవోలు (ఫోన్: పిపి. 60), భీమవరం, మార్టేరు, పాలకొల్లు, రాజమండ్రి హెచ్. ఓ. (ఫోన్: 180), అమలాపురం, రాజోలు, ద్వారపూడి, అనపర్తి, సామర్లకోట, కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు, తుని, అనకాపల్లి (ఫోన్: 164) విశాఖపట్నం, విజయనగరం (ఫోన్: 180) గరివిడి, చీపురుపల్లి, రాజాం, పాందూరు, శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, టెక్కలి, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం, బరంపురం,

మా అసోసియేట్సు యం. జి. బ్రదర్సు, హెచ్. ఓ. ఎమ్మిగనూరు వారి బ్రాంచి ఆఫీసులు:

ఆదోని, అనంతపూర్, ఆత్మకూరు, ఆలూరు, బెంగుళూరు, బళ్లారి, చిక్‌బళ్లాపూర్, చిలకలూరిపేట, చిత్తూరు, కడప, కంబం, ధర్మవరం, ద్రోణాచలం, గిద్దలూరు, గుత్తి, గూడూరు, గుంటకల్, గుంటూరు, హిందూపూర్, హాస్‌పేట, హైదరాబాదు, జమ్మలమడుగు, కదిరి, కాళహస్తి, కళ్యాణదుర్గ, కావలి, కోడుమూరు, కర్నూలు, మడకశిర, మదనపల్లి మద్రాస్, [illegible], ముళకలచెరువు, నందికొట్కూరు, నంద్యాల, నరసరావుపేట, నెల్లూరు, ఒంగోలు, పలమనేరు, పమిడి, పావగడ, పెనుకొండ, ప్రొద్దుటూరు, [illegible], రాయదుర్గ, సికింద్రాబాదు, తాడిపత్రి, తిరుపతి, ఉరవకొండ, వెల్లూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ, [illegible], చింతామణి, రాయచోటి, మహబూబునగర్, చీరాల, విజయవాడ.

భారత మోటారు పార్సిల్ సర్వీస్

గ్రామ్: పార్సిల్ (రిజిష్టర్డు) ఫోన్: 180

హెడ్డాఫీస్: రాజమండ్రి

TARAKA

సరసమైన చార్జి మరియు సకాలములో
రవాణాకు

యం. జి. బ్రదర్సు

లారీ సర్వీసు ద్వారా

ఈ క్రింద కనబరచిన కేంద్రములకు మీ సరకులు పంపండి.

హైద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, మద్రాసు, కోయంబత్తూరు సేలం, మధురై, ఈరోడు, తంజావూరు, తిరుచ్చి, బరంపురం, విజయనగరం, మరియు ఈ మధ్యగల యితర 165 ముఖ్యపట్టణములకు

హెడ్ ఆఫీస్: ఎమ్మిగనూరు (కర్నూలు జిల్లా)

మా అసోసియేట్సు:

M/s. హిందూస్తాన్ ట్రాన్సుపోర్టు, కోయంబత్తూరు

M/s. శ్రీ వెంకటేశ్వర ట్రాన్సుపోర్టు, హసన్

M/s. భారత్ మోటార్ పార్శెల్ సర్వీసు, రాజమండ్రి

జమునా నదిలో పొగబోడ మున్క

40 మంది మరణించినట్లు అనధికారవార్త

ఢక్కా, ఆగస్టు 13—గత శనివారం నాడు సేరాగాన్ సమీపంలో 150 మంది ప్రయాణికులతో కూడిన ఒక పొగవోడ జమునా నదిలో మునిగిపోగా కనీసం 40 మంది నదిలో పడి కొట్టుకొని పోవడం జరిగిందని తెలిసింది.

అయితే అధికారులు ఈ వార్తలను ఇంకా దృఢ పరచలేదు. ఈ వార్త నిజానిజాలు తెలుసుకొనడానికై దర్యాప్తు కొనసాగుతున్నదని వారు చెప్పారు. సేరాగాన్ ఇక్కడికి దాదాపు 100 మైళ్ళ దూరంలో ఉంది.

ఇది ఇలా ఉండగా శీతలాఖ్య, బూరిగంగా నదులు గట్లుదాటి ప్రవహిస్తూ, నారాయణగంజ్ పట్టణంలోనూ, ఢక్కా నగరంలోనూ గల దిగువ ప్రాంతాలను నీటితో నింపివేశాయనీ, దీనివల్ల కొన్నివేలమంది ప్రజలకు బాధలు ఏర్పడ్డాయనీ తెలిసింది.

సింగపూర్‌కు సమితి పురోగామిబృందం రాక

మలయా ప్రధాని ప్రకటన

కౌలాలంపూర్, ఆగస్టు 12—మలయాసియా సమాఖ్య విషయంలో బోర్నియో సారవాక్ ప్రజల అభిప్రాయాలను అంచనావేసే కర్తవ్యాన్ని నిర్వహించడానికై సమితి ప్రధాన కార్యదర్శి బృందానికి సంబంధించిన పురోగామిబృందం నేడు సింగపూర్ చేరుకున్నటని మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ నేడు ఇక్కడ పార్లమెంటులో ప్రకటించారు.

బోర్నియో, సారవాక్ ప్రాంతాలలోనికి సమితి బృందాలు త్వరలో ప్రవేశించగలవని కూడా టుంకు చెప్పారు.

1963 జూలై 8న లండన్‌లో కుదుర్చుకున్న మలయాసియా ఒడంబడికను అమోదించ వలసిందిగా కోరే తీర్మానం విషయమై పార్లమెంటులో ప్రసంగిస్తూ టుంకు, ఈ ప్రజాభిప్రాయ పరిశీలన కార్యక్రమాన్ని సమితి కార్యదర్శి వెంటనే ప్రారంభిస్తే, ఈ కార్యక్రమం ఈ నెలాఖరులోగా, లేదా అటుపిమ్మట కొద్ది కాలానికే పూర్తి కాగలదని కూడా అన్నారు.

ఒకవేళ ఈ కార్యక్రమం సకాలంలో పూర్తి కాని పక్షంలో మలయాసియా సమాఖ్య నిర్మాణంలో కొంత ఆలస్యం జరుగుతుందనీ, అయినా ఆసియాలో శాంతికోసం, పరిసర రాజ్యాల సుహృద్భావంకోసం ఈ కొద్ది రోజుల ఆలస్యాన్ని తాము అంగీకరించక తప్పదనీ టుంకు ప్రకటించారు.

ఈ ప్రజాభిప్రాయ పరిశీలన విషయంలో తాను తన కర్తవ్యాన్ని సాధ్యమైనంత తక్కువ కాలంలో పూర్తి చేస్తానని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ హామీ యిచ్చి ఉన్నారని కూడా టుంకు చెప్పారు.

ఈ కర్తవ్యనిర్వహణలో శ్రీ థాంట్‌తో పూర్తిగా సహకరించడానికి బ్రిటిష్ ప్రభుత్వం బోర్నియో, సారవాక్ ప్రాంతాల ప్రభుత్వాలు అంగీకరించాయనీ అన్నారు.

దీని మూలంగా మలయాసియా నిర్మాణ కాల నిర్ణయ పట్టికలో ఏదైనా కొద్దిగా ఆలస్యం జరిగినా సింగపూర్ ప్రధాని శ్రీ లీ కువాన్ యూ, ఉత్తర బోర్నియో, (భవిష్యత్) ప్రధాని శ్రీ డొనాల్డ్ స్టీఫెన్స్‌లకు ఏలాటి అభ్యంతరంలేదని, ఇందుకుగాను వారికి తాను కృతజ్ఞత ప్రకటిస్తున్నానని టుంకు తెలియజేశారు.

40 నిమిషాలకాలం టుంకు చేసిన ఈ ప్రసంగాన్ని శ్రీ డొనాల్డ్ స్టీఫెన్స్ కూడా ప్రేక్షకుల స్థానంలో కూర్చుని విన్నారు.

విద్యాసంస్థలలో నిర్బంధ సైనికశిక్షణ

యువకుల్లో శీలం క్రమశిక్షణ అవసరమని రాష్ట్రపతి విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 6—

దేశవ్యాప్తంగా అన్ని కళాశాలలలోనూ, విశ్వవిద్యాలయాలలోనూ నేటినుంచీ నిర్బంధ సైనిక శిక్షణ అమలు జరిపారు. విస్తీర్ణమైన శరీర సౌష్ఠవంగల విద్యార్థులందరికీ నిర్బంధంగా సైనిక శిక్షణ ఇస్తారు. ఈ పథకం సత్ఫలవంతంకావాలని ఆశిస్తూ రాష్ట్రపతి, ప్రధాని, రక్షణమంత్రి ప్రభృతులు సందేశాలు పంపారు.

రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సందేశం: శీలం, క్రమశిక్షణ జాతి పటిష్టతకు ప్రధానాధారాలు. విద్యార్థులు శీలాన్ని పెంచుకొనడానికి, క్రమశిక్షణను అలవరచుకొనడానికి ఈకొత్త శిక్షణ దోహదం చేస్తుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం దేశంలోని వివిధ సమస్యలను ఎదుర్కొనడానికి యువజనుల అండ అవసరం. ఈ పథకం విజయవంతం కావాలని నా ఆశ.

శాంతిప్రియులు తుపాకి పట్టవలసిన పరిస్థితి

ప్రధాని శ్రీ నెహ్రూ సందేశం "నిర్బంధ సైనికశిక్షణను నేడు అమలుజరపడంతో జాతీయ విద్యార్థి సైనిక శిక్షణ కార్యక్రమంలో ఒక కొత్త దశ ప్రారంభమైనది. చైనా దురాక్రమణవల్ల ఉద్రేక పూరితులయిన ప్రజలు భారతదేశ భవితవ్యానికి శిరామరక్షగా తీసుకొంటున్న అనేక నిర్ణయాలలో ఇది ఒకటి.

"మనది సైనిక తత్వంకాదు. సైనిక తత్వ ప్రధానమైన ప్రభుత్వాన్ని నిర్మించుకోవాలనే కోరిక కూడా మనకు లేదు. కానీ మనదేశానికి మన స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకూ విపత్తు సంభవించినప్పుడు మనం తుపాకి చేపట్ట వలసివస్తుంది. ఎన్ని కష్టాలు ఎదురయినా స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోవాలి. స్వాతంత్ర్యమే లేకపోతే మన జీవితాలే నిరర్థకమవుతాయి.

"నా తరంవారికి ఎదురయిన సవాలు విదేశీ పరిపాలనం. మహాత్మా గాంధీ నాయకత్వాన కత్తి కానీ తుపాకీ కానీ చేపట్టకుండానే ఆ సవాలును సాఫల్యవంతంగా ఎదుర్కొనగలిగాయి. అపూర్వమైన ఆ మహా ఉద్యమంలో పాల్గొన్న మాకు అదొక వింత అనుభవం.

"ఇప్పుడు మనకు మరొక సవాలు ఎదురయినది. ఇది ఇంకా తీవ్రమైనది. క్లిష్టమైనది. భారతదేశ తత్వానికే ఇది ఒక పెద్ద సవాలు. దీనిని ఎదుర్కొనవలసినది నేటి యువతరంవారు. దేశాన్ని సమైక్యపరచుకోవాలి. పరస్పరం సహకరించుకోవాలి. అన్ని రంగాల్లో కష్టించి పనిచేసి సత్వర సమగ్ర సర్వతోముఖాభివృద్ధిని సాధించాలి. దారిద్ర్యాన్ని తొలగించాలి. సమతను నెలకొల్పాలి.

"యువతీ యువకులకు సైనిక శిక్షణ చాలా అవసరం. అవసరమైతే కదన రంగానికి కూడా కదలి వెళ్ళవచ్చును. ఇంతకంటే ముఖ్యంగా క్రమశిక్షణ, అభయం, సమతా దృక్పథంలో పరస్పర సహకారం అలవరచుకొని జీవితాలను సార్థకం చేసుకొనడం ఈ నిర్బంధ సైనికశిక్షణ ధ్యేయం. యువకులను విజయమైన పౌరులుగానూ, స్వతంత్ర భారత సైనికులుగానూ తీర్చిదిద్దే ఈ పథకం సత్ఫలవంతం కావాలని నా ఆకాంక్ష.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ సందేశం: "నిర్బంధ సైనిక శిక్షణ రక్షణశాఖకు అవసరమైన ఉద్యోగులను ఇస్తుందని ఆశిస్తున్నాను. కళాశాల విద్యార్థులు మొత్తం 9 లక్షల మందికి ఇచ్చే ఈ శిక్షణ మన భూమిపై దురాక్రమణదార్లకు బుద్ధిచెప్పే నాయకులను ఇస్తుందని ఆకాంక్షిస్తున్నాను. జాతీయ విద్యార్థి సైనిక శిక్షణ నిజమైన లక్ష్యం ఇదే.

"పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, విదేశాలకు చెందిన విద్యార్థులు ఈ పథకం క్రిందకు రారు.

"విద్యార్థి సైనిక శిక్షణ ఉద్యోగుల కొరతను తీర్చే నిమిత్తం ప్రభుత్వం మాజీ సైనికులను పిలిపించినది. గత కొద్ది మాసాలలోనే దాదాపు 3 వేలమంది ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. ప్రత్యేక శిక్షణ శిబిరాలను నిర్వహించారు.

"విద్యార్థి సైనిక శిక్షణ పథకాన్ని రాజ్యాంగం క్రింద 15 సంవత్సరాలక్రితం ప్రవేశపెట్టాము. విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు గత ఫిబ్రవరిలో సమావేశమయినప్పుడు ఈ సైనిక శిక్షణ నిర్బంధం చేయాలని నిశ్చయించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాయి."

దేశంలో సైనిక శిక్షణ పట్ల హెచ్చు ఆసక్తి

విదేశీయులకు తగ్గమని ముఖ్యమంత్రి ఆశాభావం

హైదరాబాదు, ఆగస్టు 14—దేశంలో లక్షలు జరుగుతున్న సైనిక శిక్షణ పట్ల హెచ్చుమంది యువకులు లండోపతండాలుగా ముందుకు వస్తున్నందున, భారతదేశం ఏ నాటికీ విదేశీయుల దండయాత్రలకు లోనుకాదన్న భరోసా కల్గుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

జాతీయ సైనిక శిక్షణ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ ఈ క్రింది విధింగా అన్నారు. ఈ రోజునుంచీ 50 వేల మంది విద్యార్థులు సైనిక శిక్షణ ఉర్పొందుతున్నందుకు సంతోషిస్తున్నాము. ఈ శిక్షణ పొందుతున్న విద్యార్థులందరూ మన జాతీయపతాక గౌరవాన్ని నిలబెట్టడానికి కృషిచేయాలి. ఈ శిక్షణవల్ల విద్యార్థులలో క్రమశిక్షణ పొందుతున్న ఈ క్రమ శిక్షణ భవిష్యత్తు జీవితానికి హెచ్చుగా ఉపయోగపడగలదు.

ఈ శిక్షణ గరువుతున్న అధ్యాపకు లందరూ శిక్షణ శుద్ధితో తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తూ పోవాలి. ఈ రోజు వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ఈ రోజు సైనిక శిక్షణ కార్యక్రమాల ప్రారంభోత్సవం చాలా హర్షించదగిన విషయం.

ఈ సందర్భంలో పలువురు పంపిన శుభ సందేశాలను సైనిక శిక్షణ శాఖ డైరెక్టరు కమాండర్ సి. సత్యనారాయణ చదివారు.

ఈ సమావేశానికి ధార్మిక మంత్రులు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఉదితరులు వచ్చారు.

ఈ రోజు బెంగుళూరులో ఏర్పాటైన సైనిక శిక్షణ కార్యక్రమంలో 50 వేల మంది విద్యార్థులు తాము రక్షణ దళాలలో సేవచేస్తామని శపథంచేశారు.

కలకత్తాలో జరిగిన విన్యాసాలలో 6 వేల మంది విద్యార్థి సైనికదళాలు రక్షణదళాలలో చేరి దేశానికి సేవ చేస్తామని శపథం చేశారు.

సిక్కిం రాజదంపతులు

కలకత్తా, ఆగస్టు 13—సిక్కిం రాజదంపతులు విస్సార్త్రి ఢిల్లీనుండి ఎ. ఐ. యస్. విమానంలో కలకత్తా వచ్చారు. గాంగ్‌టాక్‌కు తిరిగి వెళ్లేముందు కొద్ది రోజులపాటు కలకత్తాలో ఉంటారని తెలుస్తున్నది.

ప్రభుత్వచక్కెర విధానం

ప్రజాసోషలిస్టు కార్యవర్గం ఆందోళన

ఢిల్లీ, ఆగస్టు 14—

గత కొన్ని ఏండ్లుగా ప్రభుత్వం అనుసరిస్తున్న చక్కెర విధానంపై ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం ఒక తీర్మానంలో ఆందోళన ప్రకటించింది.

3 రోజుల కార్యవర్గ సమావేశం విస్సటితో ముగిసింది.

ప్రభుత్వ విధానంవల్ల చక్కెర ఉత్పత్తి చాల తగ్గిపోయిందనీ, వివరీతమైన ధరలు చెల్లించినప్పటికీ వినిమయదారులకు సరిపోయే చక్కెర లభించలేదనీ తీర్మానంలో పేర్కొన్నారు. అంతేగాక లాభాలు ఆర్జిస్తుండిన విదేశీ మార్కెట్లను భారతదేశం కోల్పోతున్నదని కూడా చెప్పారు.

మళ్లీ పాత తప్పులు చేయకుండా ఉండేందుకు, అవసరాలకు అనుగుణంగా చక్కెర ఉత్పత్తి చేసేందుకు మేలుగు చెరుకుకు రూ. 2 కనీస ధరగా నిర్ణయించాలని కార్యవర్గం కోరింది.

మరొక తీర్మానంలో జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలపట్ల, తత్ఫలితంగా జీవన వ్యయం పెరుగుదలపట్ల కార్యవర్గం ఆందోళన వెల్లడించింది.

అనంతపురం జిల్లాకు 500టన్నులబియ్యం

అనంతపురం, ఆగస్టు 12—అనంతపురం జిల్లాలోని ఆహార ధాన్యాల కొరతను నివారించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 500 టన్నుల బియ్యాన్ని మంజూరు చేసింది. ఈ సరకును జిల్లా మార్కెటింగ్ సంఘంవారు వివిధ ప్రాంతాలకు పంపిణీ చేయవలసివుంది. ఈ ప్రాంతంలో ఆహార ధాన్యాల కొరత హెచ్చుగా వున్నందున చౌక దుకాణాలను మూసివేయాలన్న ప్రతిపాదనను వాయిదా వేసుకోవటం జరిగింది. ఆహార ధాన్యాల ధరలు రాను రాను పెరుగుతున్నందున హెచ్చుగా చౌక దుకాణాలు కావాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రస్తుతం జిల్లా మార్కెటింగ్ సంఘం పద్ద సరుకులేదు. ఒక్క అమెరికా బియ్యంతప్ప మిగతా ఏ సరకైనా కొంటామని చెప్పుతున్నారు.

అనంతపురంలో నూతనంగా ఏర్పాటైన సహకార సంఘంవారు జిల్లానుంచి వరి దిగుమతి చేసుకొని, బియ్యం చేయించి, జప్తి స్వామి ధరకు రూ. 5 తక్కువగా సభ్యులందరికీ యిస్తున్నారు. ఈ గిడ్డంగివారు తమ సభ్యులకు 6 మాసాలకు సరిపోయే సరకు దిగుమతి చేసుకొన్నారు.

అనంతపురం ప్రాంతంలో చక్కెర కొరత ఈనాటికీ యథావిధిగా వున్నది. పట్టణాలు మినహాయించి, పల్లెలలో వ్యాపారులు చక్కెర కార్డులు ఇంతవరకూ యిచ్చినట్లు కిన్పించదు.

'సరిహద్దు పరిణామాలను పూర్తిగా గుర్తించాము'

పార్లమెంటు సభ్యులకు శ్రీ చవన్ ప్రకటన: రక్షణ ఏర్పాట్లపై వివరణ

ఢిల్లీ, ఆగస్టు 14—

రక్షణ వ్యవహారాలపై పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ మాట్లాడుతూ, చైనా-భారత సరిహద్దులో పరిణామాలను తను పూర్తిగా గుర్తించినట్లు చెప్పారని తెలుస్తున్నది.

ఉత్తర సరిహద్దు పరిస్థితిని సభ్యులకు పరిశీలనాత్మకంగా వివరించి చెబుతూ, సరిహద్దు పొడవునా చైనా సేనల కేంద్రీకరణ క్రిందటి ఏడాదికన్నా ఎక్కువ అని, గత కొన్ని మాసాలుగా చైనావారు భారత సరిహద్దుకు సమీపంలో రాకపోకల సౌకర్యాలను, వస్తుసామగ్రి నిల్వలను వృద్ధి చేసుకున్నారనీ, చైనావారు మళ్లీ నిస్సైనిక మండలంలో ప్రవేశించినట్లు చెప్పారని తెలుస్తున్నది.

ఆరు పర్వతయుద్ధదళాల నిర్మాణం విషయంలో పురోభివృద్ధి సంతృప్తికరంగా ఉన్నట్లు కూడా రక్షణ మంత్రి చెప్పారట.

ఆయుధ కర్మాగారాల ఉత్పత్తి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు. 100 కోట్ల స్థాయి చేరుకోవడం సంభవమని ప్రకటించారు. కిందటి ఏడాది ఉత్పత్తి రు. 60 కోట్లనుండి ఇది గొప్ప ముందంజ అని చెప్పారు.

సంయుక్త వైమానిక విన్యాసాలపై ఇటీవలి ఒప్పందం పూర్వగాథను సభ్యులకు శ్రీ చవన్ వివరిస్తూ, ఈ విన్యాసాల ద్వారా నిపుణులు భారతదేశానికి వచ్చి భారత వైమానికులకు శిక్షణ యిచ్చే వీలుంటుందని పేర్కొన్నారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతం విచారణ నివేదిక ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని చెప్పారు. కాని ఆ విషయమై ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ఒక ప్రకటన చేయగలమని ఆశిస్తున్నట్లు తెలియచేశారు.

కాన్పూర్ విమాన ఉత్పత్తి కేంద్రంలో ఆవ్రో—748 విమానాల తయారీ కొనసాగించాలని ప్రభుత్వం చేసిన నిశ్చయాన్ని శ్రీ చవన్ ధ్రువపరిచినట్లు తెలుస్తున్నది.

ఢిల్లీకి రాజాజీ రాక

రాజకీయ వాతావరణ పరిశీలన నిమిత్తం

ఢిల్లీ, ఆగస్టు 14—స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి మొన్నరాత్రి మద్రాసునుంచి ఇక్కడకు చేరారు. వారు ఇక్కడ ఒక వారం రోజులుంటారు. ఇదేచట ఒక సమావేశంలో "ఇటీవలి ఉపఎన్నికలు నేర్పిన పాఠాలు" అనే విషయంపై ఉపన్యసిస్తారు.

రాజ్యాంగం 17వ సవరణ బిల్లును గురించి వారు రాజకీయ నాయకులతో చర్చలు జరుపుతారు.

రాజాజీ మొన్న మద్రాసు విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ పార్లమెంటులోని తమ పక్షానికి సూచనలు, సలహాలు ఇవ్వడానికి అందుబాటులో ఉండే నిమిత్తం తాను ఢిల్లీకి వెళ్లుతునట్లు చెప్పారు. కాంగ్రెస్ మంత్రుల యుద్ధం (త్యాగం) వల్ల ఏర్పడే వాతావరణం ఎలా ఉంటుందో గమనించడం కూడా తన ఉద్దేశమని ఆయన చెప్పారు.

విజయవాడలో క్షేత్రయ్య శతవార్షికోత్సవం

విజయవాడ, ఆగస్టు 12—రాష్ట్ర సంగీత నాటక అకాడమీవారి ఆధ్వర్యంలో విజయవాడలోని రామమోహన గ్రంథాలయంలో క్షేత్రయ్యశత వార్షికోత్సవం జరిగింది. ఈ ఉత్సవాలను కనకదుర్గ కళాసమితివారు ఏర్పాటుచేశారు. 'కరుణశ్రీ' జంధ్యాల పాపయ్య శాస్త్రి మాట్లాడుతూ, క్షేత్రయ్య పదాల్లో ప్రాచీన సంగీత గొప్పతనం కలదని అన్నారు. కావున ఈ పదాలకు 'కవిత త్రివేణి' అంటారని వారన్నారు. ఆకాశవాణి కేంద్రంవారు ప్రసారం చేయనున్న కార్యక్రమాలలో క్షేత్రయ్య రచనలకు సంబంధించిన వ్యాఖ్యానాలకు కూడా ప్రత్యేకించి ఒక కార్యక్రమం ఏర్పాటు చేయటం ఉచితమని శ్రీ శాస్త్రి అన్నారు.

ఆలీసబ్రీతో హుస్సేన్ చర్చలు

సరిహద్దులో చైనా కొత్త ప్రమాదంపై వివరణ

కైరో, ఆగస్టు 14—భారత సరిహద్దులపై చైనావారు తెచ్చిపెట్టిన కొత్త ముప్పును గురించి భారత రాయబారి శ్రీ అజిం హుస్సేన్ సమైక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీ సబ్రీతో వరుసగా 2 దఫాలు సమావేశం జరిపారు.

అధ్యక్షుడు నాసర్‌తో కలిసి అలెగ్జాండ్రియాలో మకాం చేస్తున్న శ్రీ సబ్రీని కలుసుకునే నిమిత్తం భారత రాయబారి సోమవారం రాత్రి కారులో అచ్చటికి వెళ్లి, భారత ఉత్తర సరిహద్దులో చైనా సేనల కొత్త సంరంభాన్ని గురించి శ్రీ సబ్రీకి తెలియచేశారు.

3 రోజుల క్రిందట భారత రాయబారి ఒక దఫా శ్రీ సబ్రీని కలుసుకున్నారు.

మీ పొట్టకు చల్లదనమును చేకూర్చుటకు

పైత్యము గుండెల్లో మంట విరోచన బద్ధకము మాన్పుటకు



బి.ఐ. మిల్క్ ఆఫ్ మెగ్నీసియా

శీఘ్ర పైత్యనాశిని, నెమ్మదైన విరోచనకారి



పెద్దలకు పిల్లలకు గూడా మంచిది

బెంగాల్ ఇమ్యూనిటి కంపెనీ లిమిటెడ్

మీ పొలంలో పాతు ఉంది

మీ పొలంలో ఫాస్ఫేటు కొరతను భర్తీచేస్తే ఫలసాయం తగినంతగా పెరుగుతుంది. కొఠారీవారి 'గుఱ్ఱము' మార్కు సూపర్‌ఫాస్ఫేటు తప్పనిసరిగా కావలసిన ఫాస్ఫేటు మూల పదార్థాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కువగా పుష్టిని కల్గించే పదార్థాలు చేరి ఉండడంచేత ఇది మొక్కల వేళ్ళకు బలాన్ని కల్గించడానికి, మొక్కలు త్వరగా ఏపుగా పెరగడానికి, ఫలసాయం అనేక రెట్లు పెరగడానికి వహకరిస్తుంది.

కొఠారీవారి సూపర్‌ఫాస్ఫేటు రేణువులుగా దొరుకుతుంది. ఇది గడ్డకట్టనివ్వదు. నిర్భయంగా నిల్వ చేయవచ్చు. నాగటిచాలులో సులువుగా చేరి వృధాగా ఎగిరిపోనీయకుండా సమంగా చల్లడానికి వహకరిస్తుంది.

కొఠారీవారి 'గుఱ్ఱము' మార్కు సూపర్‌ఫాస్ఫేటుతో మీ పొలంలోని అదనపు సౌభాగ్యాన్ని అనుభవించండి

తయారీ:
బ్లూ మౌంటెన్ ఎస్టేట్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
ఓరియంటల్ బిల్డింగ్స్, అర్మీనియన్ స్ట్రీటు, మద్రాసు-1

JWT-KS-BM-2169

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసులు

నిడుబ్రోలు పంచాయతీ,

గుంటూరుజిల్లా

నిడుబ్రోలు పంచాయతీలోని ఈ దిగువ ఉదహరించిన రోడ్డు పని చేయుటకు మరియు 1963—64 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుటకు సీల్డు వేయబడిన టెండర్లు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని లేక వారిచే అనుమతి పొందినవారిచే గాని 20—8—63 వ తేది సాయంత్రం 4—0 గంటలవరకు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4—30 గం. లకు తెరువబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

కాలేజీ రోడ్డు రెండవ బిట్టుకు మెటలు వేయుట. ఎస్టిమేటు రు. 5000—

డిపాజిట్టు రు. 250—

1963—64 సంవత్సరమునకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు.

డిపాజిట్టు రు. 25—

(సం) యం. నాగేశ్వరరావు, బి. కాం.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

బెండపూడి పంచాయతీసమితి

తూర్పుగోదావరిజిల్లా బెండపూడి పంచాయతీ సమితివారిచే ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ యింజనీరువారి యొద్ద అప్రూవ్ కాబడిన టెండరుదారులనుండి 26—8—63 తేదీ సాయంత్రము 4 గంటలవరకు టెండర్లు కోరబడుచున్నవి. మిగిలిన వివరములకు పంచాయతీ సమితి ఆఫీసుకు వ్రాసుకొనవలెను.

1. బెండపూడి గ్రామములో సమితి ఆఫీసు బిల్డింగు కట్టుట.
ఎస్టిమేటు మొత్తం రు. 49000—
టెండరు డిపాజిట్టు రు. 1225—

2. సమితి ఆఫీసు బిల్డింగువద్ద నూయి త్రవ్వుట.
ఎస్టిమేటు మొత్తం రు. 3000—
టెండరు డిపాజిట్టు రు. 75—

3. కృత్రిమ పశు గర్భధారణ కేంద్రము కట్టుట.
ఎస్టిమేటు మొత్తం రు. 6000—
టెండరు డిపాజిట్టు రు. 150—

(సం) బి. పెదకాపు,
మండల వికాసాధికారి, బెండపూడి.

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ కన్సర్వెన్సీ ట్రాక్టరు ఎ. పి. డబ్ల్యు. 2446 నకు సెల్ఫ్ స్టార్టరు, 12 వోల్టుల బేటరీ సరిచేయుటకు టెండర్లు వేయుటకు ది. 26—8—63 తేదీన సాయంత్రం 4—00 గంటలవరకు సీల్డు టెండర్లు మునిసిపల్ కమీషనరువారిచే తీసుకొనబడను. టెండరు పెట్టదలచినవారు మునిసిపాలిటీకి టెండరు ధరావత్తు రు. 50—00 లు కట్టవలెను. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

(సం) పి. బాలకృష్ణారావు,
కమీషనరు.

టెండరు ప్రకటన

ఉయ్యూరు పంచాయతీ

కృష్ణాజిల్లా ఉయ్యూరు గ్రామ పంచాయతీ వారిచే నిర్వహింపబడు మతాశిశు సంరక్షణాలయమునకు (మెటర్నిటీ సెంటరు) కావలసిన మందులు, పరికరములు సప్లయి చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు 21—8—63 తేదీ సాయంత్రం 3 గంటలకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని, వారివల్ల ఆర్డరు పొందినవారిచే గాని తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం 4 గంటలకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు కండిషనులు, తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. టెండరు దారుడు రూ. 100— డిపాజిట్టు కట్టవలెను.

(సం) వి. రామారావు,
ప్రెసిడెంటు మరియు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఇన్‌చార్జి.

నోటీసు

విజయవాడ డి. మునసబు కోర్టులో

A3 OS 6|1952 EP 69|1963

మానికొండ వెంకట లక్ష్మీనరసింహారావు—వాదిపర్చు వెంకటేశ్వరరావు,

అబ్కారి సర్కిల్ ఇన్‌స్పెక్టరు —ప్రతివాది

ఈ నెంబరులో ప్రతివాదికి సేల్ నోటీస్ నిమిత్తం ది 27—8—63 వాయిదాలయి యున్నది. ఆక్షేపణలువున్న వాయిదా రోజున పగలు 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై మనవి చేసుకోవి యెడల ఎక్స్‌పార్టీ చేసి వేలంకు ఉత్తర్వు లివ్వబడును.

పి. చక్రవర్తి,
వాది తరపు అడ్వొకేటు.

అమ్మకము

మంచి భూములు విక్రయించబడును. పుత్తూరు తాలూకా ఈశ్వరాపురం గ్రామం (రామసముద్రం సమీపం) అరక్కోణంనుండి రేణిగుంటకు పోవు సివిల్ రోడ్డులో దాదాపు 28—6 నుండి 29—1 మైలు రాళ్ళకు మధ్య రోడ్డుకు యిరు పార్శ్వములలో సుమారు 14 ఎకరములుగల నా పట్టా భూములను, బావిని రూ. 20,000 రూపాయలకు విక్రయించబడును. ఇందు అనేక విధములైన కర్మాగారములు నిర్మించ క్షేమమైనది.

కావలసినవారు శ్రీ పి. ఎస్. కుమారస్వామి మొదలియారును 5/46, గోవిందరాజ మొదలి వీధి, రేణిగుంటలో విచారింపుడు.

పుస్తకములు

చదవండి!! ఆనందించండి!!!

స్వాతంత్ర్యోత్సవ శుభ సమయాన ఆంధ్ర పాఠకులకు అపూర్వమైన కానుక! ప్రముఖ గేయకవుల ఆశీస్సులతో వెలువడింది!!!! "భావతరంగాలు" (గేయసంపుటి) వెల రు. 1—00. రచన: తంగెళ్ల పాండురంగశర్మ. ప్రతులకు: శర్మా పబ్లికేషన్స్, 10/70—పార్కురోడ్: : విజయవాడ—1.

రు. 50/— లకు ట్రాన్సిస్టర్

తయారుచేయు పద్ధతి, రేడియో ఇంజనీరింగ్ పూర్తి కోర్సును నేర్చుకొనండి. 600 పటములు. వెల. రు. 10/— వి. పి. పోస్టేజి రు. 2/—
RAJCO (AP) Box 1494, Delhi

1964 FIVE PANDITS NOTES

ఆంధ్రా పి. యు. సి. అండ్ 7 వ ఫారం తెలుగు ఫుల్ నోట్సు 3—50, ఆంధ్రా పి.యు. సి. అండ్ 7 వ ఫారం ఇంగ్లీషు ఫుల్ నోట్సు 2—50, 7 వ ఫారం హిందీ నోట్సు 1—25, రాజకీయ నోట్సు 1—00, వికాల్ ఆఫ్ వేక్‌ఫీల్డు నోట్సు 1—00, పైవి అన్నియు ద్వితీయ ముద్రణము పొంది సిద్ధముగా ఉన్నవి.

ఎస్. ఎస్. ఎల్. సి. ఇంగ్లీషు ఫుల్ నోట్సు 2—50. ఎస్. ఎస్. ఎల్. సి. తెలుగు నోట్సు స్టాకు లేదని తెలుపుటకు విచారించుచున్నాము. 10 ప్రతులకు తక్కువ కాని క్యాష్ ఆర్డర్లకు మాత్రమే పంపగలము. తక్కువకాపీలు కొనువారు తమకు దగ్గర బుక్‌స్టాలులో కొనగోరెదము.

బి. వి. అండ్ కో, రాజమండ్రి-2.

ఏజెంట్లు కావలెను

"అర్ధరాత్రి మద్దెల దరువు"

అను ప్రణయ కథల సంపుటిని అమ్మేందుకు గాను అన్నిచోట్లా సమర్థులైన ఏజంట్లు కావలెను. వివరములకు: ది పాపులర్ పబ్లిషింగ్ కో., పి. బి. నెం. 228, గుంటూరు—2.

ఆఫ్‌సెట్ కాలెండర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజెంట్లు కావలెను. ఎస్. ఎం. పండిట్, వి. కె. బరన్కార్, సి. కొండయరాజు రామలింగం వగైరాలచే వేయబడిన 125 కు పైబడిన ఉత్తమ డిజైన్లు కలవు. వివరములకు:
Jothi Art Calendars, Sivakasi.

ప్రకటన

లక్ష్మీ మోటారు డ్రైవింగ్, మెకానికల్ ట్రైనింగ్ స్కూలు, ఆఫీసర్సులైను, చిత్తూరు ఏ. పి.

త్వరపడండి! మా స్కూలునందు 3 నెలలో డ్రైవింగ్, మైనర్ మెకానిజం నేర్పించి గవర్నమెంటు లైసెన్సు తీసి యివ్వబడును. 3 నెలలకు ఫీజు రూ. 175—.

వివరములకు రెండు 10 న. పై. స్టాంపులు పంపించవలెను. వి. జె. చార్లెస్,
మేనేజింగ్ డైరక్టరు.

మెషినరీ

8 SGW వెల్డింగు కడ్డీలు (Welding Rods) రెడీ స్టాకునుండి దొరకును. సంప్రదించండి: షా ఇంజనీరింగ్ కో, 334/1 తంబుచెట్టివీధి, మద్రాసు—1.

EDUCATIONAL

ప్రయివేటుగా ప్యాసవండి

మెట్రిక్ లేకుండ ప్రీ—యూనివర్సిటీ—ప్రీ—యూనివర్సిటీ లేకుండ ఇంటర్మీడియెట్—సంవత్సరాలు కలిసివచ్చును. బి.ఏ., ఎం. ఏ., బి.కాం., బి. ఎల్., ప్రాస్పెక్టస్ రు. 1/—
Patni's Classes, Laxmi Rd., Poona-2.

నోటిఫికేషన్

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

దిగువ తెల్పిన రాబోవు పరీక్షలు వాటియెదుట చూపిన తేదీలలో జరుగును. ఈ పరీక్షలకు దరఖాస్తులు పెట్టుకున్న అభ్యర్థులు తాము సెలెక్టు చేసుకున్న సెంటర్లకు పరీక్షలు ప్రారంభమయ్యే తేదీకి మూడు రోజులు ముందుగా వెళ్లి, సరైన ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్లు చూపించి, స్వయంగా వారి హాలుటిక్కెట్లను తెచ్చుకొనవలెను.

మెట్రిక్యులేషన్, ప్రీ—యూనివర్సిటీ, బి. ఏ., బి. ఎస్‌సి., బి.కాం., (ఎస్.ఆర్.) లేక (ఓ.ఆర్.) పరీక్షలు: 9 సెప్టెంబరు 63.
ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ప్రిలిమినరీ), మరియు భాషాప్రవీణ కోర్సుకు అడ్మిషన్ టెస్టు: 9 సెప్టెంబరు 63.
ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ఫైనల్) 14—9—63.

(అనుమతిని)
కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రార్.

యూనివర్సిటీఆఫీసు, వాల్తేరు, 6—8—63.

ఉబ్బసంమందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 3—9—63 పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, దొమ్మురుదిశం, దగ్గు, పూసిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి:
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

కావలెను

ఎస్.బి.ఎస్. హైస్కూలు, పొన్నూరు

బి. ఏ. బి. ఇడి. లెక్కలు (2) విద్యా ప్రవీణ 3 భాషా ప్రవీణ కావలెను. దరఖాస్తులు కరస్పాండెంటుకు 22—8—63 గాని అంతకు లోపుగా గాని చేరవలెను.

కరస్పాండెంటు.

తప్పిపోయినది

"హిర" పేరుగల 9 సం. వయస్సు, చామనచాయ 3 అ. ఎత్తు, కుడికన్నుమెల్ల, కుడిచెవి కుట్టిన పెద్ద బెజ్జం, గొంతుక్రింద కమ్ముకాలుమచ్చ, వాదిన గుర్తులుగల అమ్మాయి 10 వ తేదీన విజయవాడలో తప్పిపోయినది. వివరములు తెలిపి వప్పగించిన వారికి రు 50/—లు బహుమతి యివ్వబడును.

పొన్నం అమ్మిశెట్టి,
(శివకాశిస్వామి మెట్లవద్ద, పొన్నా, మంగళగిరి గుంటూరుజిల్లా.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్, మిర్యాలగూడ

టెండరు నోటీసు

నాగార్జునసాగర్ ఎడమగట్టు కాలవకు సంబంధించిన దిగువపనికి సీల్డు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి, యింజనీరింగ్ శాఖనుంచి కోరబడుచున్నవి. వివరములుగల టెండరు నోటీసు, షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు, ప్లానులు నల్లగొండజిల్లా, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ కెనాల్సర్కిల్, సి. డబ్ల్యు. డి., సూపరింటెండింగ్ యింజనీరు ఆఫీసునుంచి పొందవచ్చును. ఇందుకుగాను, రు. 24—48 అమ్మకంపన్ను సహా, బ్యాంకు డ్రాఫ్టు ద్వారా, పే అండ్ అకౌంట్సు ఆఫీసర్, విజయపురి వారు, పేర ఆఫీసు టైములో ఉ. 11 గం. నుంచి సా. 4—30 గం. వరకు, 28—8—63 వరువాత, చెల్లించవలెను.

టెండరు దాక్యుమెంట్ల వన యిక వరకు బ్యాంకు డ్రాఫ్టు తో దరఖాస్తులు, ఈ ఆఫీసుకు 27—8—63 లోగా చేరవలెను. టెండరు షెడ్యూల్సు ఖరీదు క్రింద బ్యాంకు డ్రాఫ్టు లేకుండ వంపే దరఖాస్తులు నిరాకరింపబడును.

టెండరు 12—9—63 సా. 3 గం. వరకు తీసుకొనబడి ఆదేరోజు సా. 4 గం. కు తెరవబడును.

వరుస నం.	పనిపేరు	పనిపూర్తిచేయ వలసిన కాలం	2½% వంతున ధరావతు సొమ్ము	కంట్రాక్టు స్వభావం
1.	సి. హెచ్. 154.00 వద్ద, టన్నెల్ ఎగ్జిట్ పోర్టల్‌వద, ఎడమకాలవమీద హెడ్ రెగ్యులేటరు నిర్మాణం.	18 నెలలు	రు. 79,612	[illegible]

టెండర్లు పెట్టదలచినవారు దిగువ వివరములను సమకూర్చవలెను.

1. ఫిక్సంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు.
2. టెండరుదారు స్వాధీనములో మంచి స్థితిలోవున్న మెషినరీ జాబితా.
3. టెండరుదారు పూర్తిచేసిన పనుల జాబితా, పనుల విలువ, పూర్తిచేసిన కాలము.
4. టెండరుదారువద్ద పనిచేస్తున్న సాంకేతిక పనివారి జాబితా.

టెండరుడాక్యుమెంట్ల ఖరీదుక్రింద చెల్లించే సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

ఆర్. జి. బోర్‌గాంకర్,
సూపరింటెండింగ్ యింజనీర్:
సి. డబ్ల్యు. డి. ఎన్. ఎస్. కెనాల్సు సర్కిల్, మిర్యాలగూడ.

చిక్కవోలు పంచాయతీ

టెండరు నోటీసు

తూర్పుగోదావరిజిల్లా చిక్కవోలు పంచాయతీలో యీ దిగువ వుదహరించిన పనులకు ఈ పంచాయతీలో రిజిస్టరు కాబడిన కంట్రాక్టరుదార్లనుండి 22—8—63 గురువారము సాయంకాలము గం 4 ల వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును. అదే సాయంకాలము గం 4—30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున సీల్డు కవర్లు తెరువబడును. ఇతరవివరములు పంచాయతీ కార్యాలయము పనివేళలందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనుల వివరము	ఎస్టిమేటువిలువ రూపాయలు	చెల్లించవలసిన ధరావతు రూపాయలు
1.	1 వ వార్డులో పెద్దకాలువగట్టునవున్న శ్మశానము రిపేర్లు	2400—00	120—00
2.	చిక్కవోలుపంచాయతీ ఫెరియాలోని రోడ్లరిపేర్లు (క్రింద వుదహరించిన రోడ్లుమినహా)	1500—00	75—00
3.	1 వ వార్డులో గుర్రాల రాముటివీధిలో రోడ్డు రిపేర్లు	370 00	20—00
4	సిమ్మెంటుతూరల వ్యన్(?)వేయుట కొలతలు 6'—0" x 1'—0" = 25; 3'—0" x 1'—0" = 10		50—00
5.	5 గాలన్ల కెపాసిటీగల, గ్యాల్వనైజుడ 20 గేజి రేకుతో తయారుకాబడిన మైలుడబ్బాలు 36		25—00
6	సిమ్మెంటుడస్టుబిన్నులు కొలతలు 3'—0" ఎత్తు, 3'—0" వెడల్పు—6		10—00

నోటు (4,6 ఐటుటములకు గవర్నమెంటువారిచే అప్రూవలు పొందిన కంపెనీలనుండి మాత్రమే టెండర్లు తీసుకొనబడును)

(సం) కె. సత్యనారాయణ, బి. ఏ.,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు.

గుంటూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు నం. 5 63-64 తేది 10-8-63

దిగువపనులకు సీల్డు టెండరు 24—8—63 సా. 3 గం. వరకు, కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుచే తీసుకొనబడి ఆదేరోజు సా. 4 గం. కు కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుగాని ఆయన వల్ల అధికారం పొందిన ఏయితర వ్యక్తిచేగాని, హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. టెండరు షెడ్యూల్సు ఆయా పనుల ఎదుట తెలిపిన ఖరీదు చెల్లించి, 22—8—63 సా. 5 గం. వరకు ఆఫీసువేళలలో మునిసిపల్ యింజనీరు ఆఫీసునుంచి పొందవచ్చును.

టెండర్లను పూర్తిచేసే ముందు టెండరుదారులు జనరల్ టెండరు నోటీసు షరతులను చూచుకొనవలెను.

ఎట్టికారణములు తెలుపకుండనే ఏటెండరుగాని అన్నిటెండర్లుగాని నిరాకరించుటకు కౌన్సిలుకుగాని కంట్రాక్టు కమిటీకి గాని అధికారముకలదు.

వ. నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం రు.	డిపాజిట్టు రు.	షెడ్యూలు ఖరీదు రు. న.పై.
1.	మురహరి సత్రంలో మెటర్నిటీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల ఆఫీసుకు మరమ్మతులు	1300	65	1—02
2.	జి. ఎన్. టి. రోడ్డు ప్రక్కన రామిరెడ్డిపేట ఒకటవలైనులో వంతెన నిర్మాణము	2200	110	1—02
3.	కొరిటిపాడులో శ్రీ కరసాని బాలకోటిరెడ్డి యింటిముందు సందుకు మరమ్మతులు	800	40	1—02
4.	శ్రీనివాసరావుగుడిపేట జి. ఎన్. టి. రోడ్డు జంక్షనువద్ద, 10 వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టరు ఆఫీసుకు మరమ్మతులు	700	35	1—02
5.	వార్డు పెళ్ళనుకు 1963—64 సం. కు ప్యాచ్‌మెటీరియల్సు సప్లయి	10,000	500	5—10
6.	పాత్ పెళ్ళనుకు 1963—64 సం. కు రోడ్లకు ప్యాచ్‌రిపేర్లు నిమిత్తం మెటీరియల్సు సప్లయి	8000	400	4—08

పి. వి. వరదు,
మునిసిపల్ యింజనీరు,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు (ఇన్‌చార్జి)

పశువైద్య కళాశాల విద్యార్థి సంఘం

కర్నల్ మురారిచే ప్రారంభం

తిరుపతి, ఆగస్టు 13— తిరుపతిలో ఆంధ్ర పశువైద్య కళాశాల విద్యార్థి సంఘాన్ని ఆంధ్ర పశు పోషణశాఖ మాజీ డైరెక్టర్ కర్నల్ మురారి మొన్నటి దినము ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులునాయుడు అధ్యక్షత వహించారు.

స్వాతంత్ర్యానంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. ఎన్. [illegible] స్వాగతము చెప్పుతూ కర్నల్ మురారి ఆంధ్రపశువైద్యశాఖకు చేసిన సేవ, శ్రీ గోవిందరాజులునాయుడు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చేసిన సేవను కొనియాడిరి. కర్నల్ మురారి మునుపటి [illegible] ఇంగ్లాండులో విద్యాభ్యాసము [illegible] కోవలసివచ్చిందని [illegible] చెప్పారు.

కర్నల్ మురారి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడినప్పుడు తాను పశువైద్యశాఖకు డైరెక్టరుగా ఉన్నానని, కొన్ని [illegible] రాష్ట్రం ఏర్పడినప్పుడు కొద్ది [illegible] పశువైద్య శాఖ వుండెడిది. నేను ఒక సీనియర్ ఐ. సి. యస్. ఆఫీసర్ వద్దకు వెళ్లి సలహా అడిగాను. అటువంటి ఆఫీసర్లను సంప్రదించి ఆక్కడనుంచి సగం మందితో రిక్రూట్ చేయమని [illegible] కాని నేను ఆ ఆలోచనగాని [illegible] ఆంధ్రరాష్ట్రానికి పశువైద్య కళాశాల ఏర్పాటు చేయవలెనని వయత్నం చేశాను. భారత వ్యవసాయ, పరిశోధన మండలివారు తమకు సహాయం చేస్తామని [illegible] ప్రభుత్వముతో చెప్పి, [illegible] ఆంధ్ర ప్రభుత్వము [illegible] కావలసిన సహాయం చేయుటకు [illegible] వున్నామని తెలిపిరి. ఇట్లు ఆంధ్రరాష్ట్రంలో ప్రత్యేకంగా పశువైద్యకళాశాల ఏర్పడింది.

[illegible] ప్రారంభం చేయాలని [illegible] నుంచి ఆ ఫారంను గుంటూరు లోని ఫారంతో [illegible] ప్రభుత్వాన్ని కోరితిని. ప్రభుత్వ [illegible] గుంటూరుకు [illegible] చేయవలెనని ఉత్తర్వు వేశారు. వెంటనే ప్రయత్నం చేయుచున్నాము. ప్రభుత్వము వారు [illegible] ఉత్తర్వును రద్దు [illegible] భయంపై ఇట్లు రెండు సంస్థలు [illegible] కల్గినవి.

ఒంగోలు పశుజాతిని యితర ప్రదేశాలకు పంపకూడదని ఉత్తర్వు చేసిన్లు తెలియుచున్నది. ఇది ఆ జాతి అభివృద్ధికి [illegible] బయటి దేశంలో ఒంగోలుజాతి మంచి పేరు వున్నది. [illegible] ఆ జాతి [illegible] రైతులు మంచి [illegible] వుండం చేసే ఆ [illegible] పెంచుతారు. [illegible] పెంచరు. అందువల్ల కొద్ది కాలంలో ఆ జాతి నశించును. ప్రభుత్వంవారు ఆలోచించి అట్టి ఉత్తర్వును [illegible] వలసినదిగా కోరుతున్నాను. [illegible] ప్రారంభించాలనివారు [illegible] అనిరి.

శ్రీ గోవిందరాజులునాయుడుగారు మాట్లాడుతూ "[illegible] విందించుకోవడం కన్నా, ఒక [illegible] ప్రశంసించుకోవడం మంచిది (నవ్వు). కర్నల్ మురారి, ఆంధ్రపశువైద్య కళాశాల విషయంలో అవలంబించినవిధానాన్ని నేనువేరే విషయంలో అవలంబించి విఫలుడైనాను. వారు [illegible] ఎవరిని [illegible] మరొకరు [illegible].

[illegible] అన్ని కళాశాలలున్నవి. ఇది [illegible] ఉపయోగకరమేకాని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేస్తుండుట, ఈ కళాశాల వ్యవసాయ కళాశాల ఆ విశ్వవిద్యాలయానికి అనుబంధం [illegible]. ఈ విశ్వవిద్యాలయ స్థాపన ధ్యేయము అభినంద అభిలషించుచునే ఉన్నాను. కాని [illegible] ఎట్లా వున్నదో యింకను తెలియకున్నది."

ప్రతియొక్కరు జాతీయత శిక్షణ మంచి, ముఖ్యంగా వారందరు చదువువల్ల ఏర్పడే సంస్కారం దృష్టిలో పెట్టుకొని దేశాభివృద్ధికి తోడ్పడవలసినది"

శ్రీ సి. హెచ్. [illegible] వందనసమర్పణ చేశారు.

ప్రపంచ బాలభటుల వార్షిక విన్యాసాలు

మారథాన్ గ్రీస్, ఆగస్టు 11— ప్రపంచ బాలభటుల 11వ జంబూరి మెుక 25 ఏండ్ల [illegible] ప్రారంభం అయినట్లు, వర్షియన్లను వోడించిన మారథాన్ సమభూమిలో నేడు ముగిసింది.

గ్రీసుదేశం ప్రధాన బాలభటుడు క్రౌన్ ప్రిన్సుకాన్‌స్టాంటైన్ 10 రోజులుగా సాగిన ఈ జంబూరి యీనాడు ముగిసినట్లు ప్రకటించారు. 85 దేశాల నుండి విచ్చేసిన బాలభటులు మళ్లీ బాలభటుల ప్రతిజ్ఞను తీసుకొని, జంబూరి పాట పాడిన పిమ్మట జంబూరి అగ్ని గుండాన్ని ఆర్పివేశారు.

14000 బాలభటులలో అధిక సంఖ్యాకులు గ్రీసులో కొద్ది రోజులు వినోదంగా విహార క్షేత్ర స్థలాలను, పురాతన చరిత్ర ప్రసిద్ధ స్థలాలను దర్శిస్తూ కాలం గడుపుతారు వాళ్ల నాయకులలో పలువురు ఆగస్టు 13 నుండి 18 వరకు రోడ్సులో జరుగబోయే 19 ప్రపంచ బాలభటుల మహాసభకు హాజరు కాగలరు.

మరో జంబూరి 1967 లో అమెరికాయందు జరుగగలదని క్రౌన్‌ప్రిన్సు ప్రకటించాడు.

వార్డ్ నేరవిచారణపై బ్రిటన్ ప్రజల అసంతృప్తి

లండన్, ఆగస్టు 13—డాక్టర్ స్టీఫెన్ వార్డ్ నేర విచారణ విషయమై ఒక పరిశీలన జరిపించాలని బ్రిటన్ లేబర్‌పార్టీ ముఖ్యోద్యోగి అలిన్ బాకన్ మొన్న బ్రిటిష్ ఆంతరంగికశాఖ మంత్రి శ్రీ హెన్రీ బ్రూక్ ను కోరారు.

ఈ నేర విచారణ విషయమై బ్రిటన్ ప్రజలలో చాలా అసంతృప్తి ప్రబలి ఉన్నట్లు సూచించే జాబులు అనేకం తనకు వచ్చాయని కూడా మిస్ బాకన్ తెలియజేశారు.

'అంగోలా పోర్చుగల్ సృష్టి అది లేనిదే ఇది లేదు'

అక్కడి జాతీయతకూడా తమదేనని సాలాజార్ వాదం

లిస్బన్, ఆగస్టు 14—

"అంగోలా పోర్చుగల్ సృష్టి. పోర్చుగల్ వినా అంగోలాకు బ్రతుకు లేదు. అంగోలాలో వేళ్లు పాతుకొనిఉన్న జాతీయత పోర్చుగల్ జాతీయత తప్ప అంగోలా జాతీయత కానే కాదు" అని పోర్చుగల్ ప్రధాని డా. ఆంటోనియో సాలాజార్ నిన్న పోర్చుగల్ రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రపంచమంతటా 'అంగోలాకు స్వాతంత్ర్యం' ఈయాలని బయల్దేరిన వివాదానికి జవాబిస్తూ అంగోలాలో పోర్చుగీసువారు తప్ప ఇతర అంగోలా వివాసులెవ్వరూలేరని అన్నారు.

అంగోలా, మొజాంబిక్‌లు రెండూ పోర్చుగల్‌లో అంతరంగిక భాగాలే అన్న తమ ప్రభుత్వ వాదాన్ని సాలాజార్ తిరిగి రెట్టించి చెప్పారు.

ఆఫ్రికన్ దేశాలు తమ పరిసరాలపై యుద్ధం సాగిస్తామని బెదిరింపులు సాగిస్తే పోర్చుగల్ తనకున్న సర్వశక్తి సామర్థ్యాలతోనూ వారిని ఎదిర్చి తన వలస రాజ్యాలను రక్షించుకొంటుందని సాలాజార్ అన్నారు.

మొజాంబిక్ కూడా అంతే!

మొజాంబిక్ పోర్చుగల్‌లో ఉండకుండా బయటికిపోయేటట్లయితే చారిత్రకంగానూ భౌగోళికంగానూ కూడా అలాగే "మొజాంబిక్" అనేది లేకుండా పోతుంది" అని సాలాజార్ హెచ్చరించారు.

ఉద్రేకాలతో నిండు నూమావేశం పోర్చుగల్‌కు వ్యతిరేకంగా చేసిన తీర్మానాన్ని ఖండించి, కొన్ని పశ్చిమదేశాలు, కమ్యూనిస్టు దేశాలు కూడా చేతులు కలిపి ఉండకపోతే కేవలం ఆఫ్రికన్ దేశాలు మాత్రమే పంకర్పించి తమపై ఆంక్షలు పెట్టటానికి సామర్థ్యం ఉండేదికాదని సాలాజార్ అన్నారు.

"ఆఫ్రికాలో రెండు ప్రపంచాల మహా సంఘర్షణకు సిద్ధంగా ఎదురుబదురై నిలిచాయి. ఆ సంఘర్షణకు మిమ్మల్ని వంకజెట్టే విమిత్త మాత్రులుగా చేసి, అవకాశాన్ని వినియోగించు కొంటున్నారు.

ఈ పరిస్థితుల లేనిపోతేరా పోర్చుగల్ పంచ విధానంపై తద్భిన్నాంతంకూడా ప్రభావాన్ని మానశేవు. మాకు ఎవరు శత్రువులో మమ్మల్ని ముట్టడించటానికి చూస్తున్నవారెవరో వారిపట్ల మా అభిప్రాయాలలో కించిత్తు భయమూర్పు లేదు" అని సాలాజార్ అన్నారు.

శ్రీ సుందరయ్య ప్రకటనపై ముఖ్యమంత్రి మౌనం

ఆగస్టు మాసానికి చారిత్రాత్మిక ప్రాధాన్యం కలదని వివరణ

హైదరాబాదు, ఆగస్టు 13—నైనా దురాక్రమించగా నెప్పార్లలో, ఇటీవల శ్రీ పి. సుందరయ్య చేసిన ప్రకటనను పంపూర్ణంగా పరిశీలించవిదే తానేమీ చెప్పజాలనని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

కమ్యూనిస్టులను ప్రభుత్వ నిర్బంధం నుంచి విడుదల చేసినా, వారి కార్యకలాపాలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తూనే ఉంటుందని వేను ముదివరకే తెలియజేశానని వారన్నారు.

కమ్యూనిస్టులు దేశభక్తులు ముఖ్యమంత్రి యోగ్యతాపత్రాలు యివ్వవలసిన అవసరం [illegible] సమాధానం చెప్పుతూ, కమ్యూనిస్టుల నైనా సానుభూతి పరులా? వేరా? అన్న విషయమై ప్రజలే యోగ్యతా పత్రాలు జారీ చేయగలరని వారన్నారు.

రష్యా, నైనా దేశాలు తమ పరస్పర ఆశయాలకు సంబంధించిన సిద్ధాంతాల విషయంలో విభేదాలు పడుతున్నప్పటికీ, ఈ వివాదం ప్రభావం భారత కమ్యూనిస్టు ప్రభావాలపై ఏ విధం కాను లేని శ్రీ సుందరయ్య ఇటీవల విశాఖలో ప్రకటించిన విషయం నీటు [illegible] అనిరు. అభ్యుద్దేశ్యం ప్రయోగాల విషయ విషయంలో రష్యా, నైనాపట్ల విశ్వాసం చూపక పోవటమేకాకుండా శ్రీ సుందరయ్య అన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో రష్యాపట్ల, నైనాకు కూడా సమాన స్థాయి వుండాలని, నైనా రష్యాకు ఉపగ్రహంగా వ్యవహరించవలసిన అవసరం లేదని శ్రీ సుందరయ్య అన్నట్లు ప్రకటించటం జరిగింది.

చారిత్రాత్మకంగా ఆగస్టు మాసానికి ఒక ముఖ్య ప్రాధాన్యం కలదని, ప్రముఖ కాంగ్రెస్ నాయకులందరూ పదవులను విడనాడి సంస్థ శ్రేయస్సుకై కృషి చేయాలని ఇటీవల కేంద్ర కాంగ్రెసు తీర్మానించిందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఇక్కడికి 10 మైళ్ల దూరంలో వున్న నాగార్జునసాగర్ లో స్థాపించనున్న ఏషియాటిక్ అఫ్రికన్ విద్యాలయానికి శంకు స్థాపన చేస్తూ ముఖ్యమంత్రిపై విధంగా అన్నారు.

రూర్కేలాలో గ్యాస్ ఉత్పత్తి కర్మాగారం

రూర్కేలా, ఆగస్టు 13—ఇక్కడి రసాయనిక ఎరువుల కర్మాగారానికి గ్యాస్ సప్లయి కొరతను భర్తీ చేయడానికై ఒక గ్యాస్ ఉత్పత్తి కర్మాగారాన్ని స్థాపించే ఏర్పాట్లు చేస్తారని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ విలేఖరులతో చెప్పారు.

నిర్బంధ పొమువుపై బొంబాయిలో దావా

రాజ్యాంగవిరుద్ధమని వాదం

బొంబాయి, ఆగస్టు 12—ఇక్కడకు ఏసీ [illegible] ఉద్యోగి శ్రీ విష్ణు వరహరి [illegible] ర్ నిర్బంధ సొమువు పథకం రాజ్యాంగం 14 సూత్రం, 19వ సూత్రాలకు విరుద్ధమని [illegible] చేసిన రిట్ దరఖాస్తును బొంబాయి హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ పటేల్, శ్రీ కాంతావాలా ఆమోదించారు.

శ్రీ వోకేస్మూరీవు వేసిన రూ. 136 వేతనం వస్తుంది. యజమానులు ఇందులో రూ. 5 నిర్బంధ పొమువు క్రింద తగ్గించి పెట్టుకొంటున్నారు.

ఈ దావాపై హైకోర్టు తీర్పునిచ్చేవరకు భారత ప్రభుత్వం, యజమానులు సమాధానం చెప్పుకోవాలి.

అభిజ్ఞ పత్రాలు లేని పాకిస్తానీల అరెస్టు

కలకత్తా, ఆగస్టు 13—కలకత్తా పశ్చిమ భాగంలో, అభిజ్ఞపత్రాలు గాని ప్రయాణ పత్రాలుగాని లేని పాకిస్తానీయులను పదిమందిని అరెస్టు చేశారు. కలకత్తా పోలీసులు మొన్నరాత్రి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. [illegible] పంచి దొంగతనంగా వచ్చిన రెండు [illegible] సేడియారాం పిపిపద్ద అరెస్టయ్యాయట.

దిబ్రూఘర్‌లో ఏడుగురు పాకిస్తానీయుల అరెస్టు

వేరొయాయి ప్రయాణపత్రాలు లేకుండా భారతదేశంలో సంచరిస్తూ, దిబ్రుఘర్ పట్టణంలో మొహన్‌ఘాట్ ప్రాంతంలో పని చేస్తున్న కృషిలో [illegible] ఏడ్గురు పాకిస్తానీయులను దిబ్రుఘర్ పోలీసులు అరెస్టు చేశారు. ఏదే పోలీసు పట్టం క్రింద విచారణకు పంపించారు.

అసంతుష్ట మంత్రులతో మళ్లీ శ్రీ గుప్తా చర్చలు

రాజీనామాలు యిచ్చినవారి వైఖరి మారలేదని వార్త

లక్నో, ఆగస్టు 13— మంత్రివర్గ ప్రస్తుత పరిస్థితులను గూర్చి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్తా నిన్న మళ్లీ అసంతుష్ట మంత్రులతో సంభాషణలు జరిపారు.

రైల్వేమంత్రి శ్రీ గోవిందసహాయ్ నిన్న మధ్యాహ్నం శ్రీ గుప్తాను కలుసుకుని ప్రస్తుత ప్రతిష్టంభనను గురించి చర్చించారు.

ఆ తర్వాత పత్రికా ప్రతినిధులు శ్రీ సహాయ్‌ని కలుసుకొని, ముఖ్యమంత్రి శ్రీ గుప్తాతో తాను గంటసేపు మాట్లాడినట్లు మాత్రం చెప్పారు.

అగ్రస్థాయి నాయకులు చెబుతున్న ప్రకారం, ఈనెల 1తేది ముఖ్యమంత్రికి రాజీనామాలు సమర్పించిన 8 మంది, అసంతుష్ట వర్గ మంత్రుల వైఖరిలో మార్పు లేదు.

లోగడ శ్రీ గుప్తా అసంతుష్ట వర్గ మంత్రులలో శ్రీ కమలాపతి త్రిపాఠి శ్రీ చరణసింగ్‌తో సంభాషణలు జరిపి ఉన్నారు.

పత్రికా ప్రతినిధులు ప్రశ్నలకు అసంతుష్ట వర్గానికి చెందిన అగ్ర నాయకుడు సమాధానమిస్తూ, రాష్ట్రంలో ప్రతిష్టంభన చాలా కాలం కొనసాగలేదని అన్నారు. చర్యలు తీసుకొనడానికి సంపూర్ణ అధికారం కలిగిన ముఖ్యమంత్రి వెలుపుటేందువల్ల మంత్రుల రాజీనామాలపై ఆయన ఎందువల్ల తుది నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నించారు.

కనేది శ్వేతకన్యలు—పెంచేవి నల్లవారు!

శ్వేతేతరుని ఆరోపణ—శ్వేతప్రభుత్వం తిరస్కార

కేప్‌టౌన్, ఆగస్టు 12—ఆఫ్రికాలో శ్వేతజాతి స్త్రీలకు పుట్టే పిల్లలను రంగు (మిశ్రమ) జాతి దంపతులు పెంచుకుంటున్నారని ఆరోపిస్తూ శ్వేతేతర జాతియ వార్తాపత్రిక ఒకటి ఒక వ్యాసం ప్రచురించింది. ఈ వార్తకు ఆధారం ఏమిటో తెలియజేయాలని పోలీసులు అడిగారు. పత్రికా సంపాదకుడు శ్రీ మైక్ నార్టన్ తిరస్కరించగా ఆగస్టు 7 వ తేదీన ఆయనను జైల్లో పెట్టారు. మొన్న మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఈసారి కూడా శ్రీ నార్టన్ ఆ వార్తకు ఆధారం చెప్పడానికి నిరాకరించారు. మరొక 8 రోజులు ఆయనను జైల్లో వుంచవలసిందిగా మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుచ్ఛక్తి శాఖ

ప్రభుత్వ చీఫ్ ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, పో. బ. నెం 259, సోమాజిగూడ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు, 9 జూలై 1963

ప్రకటన

సూపర్‌వైజర్లు, ఎలెక్ట్రీషియన్లు, వైర్‌మెన్లకు కాంపిటెన్స్ సర్టిఫికెట్లను ఇచ్చేందుకు లైసెన్సింగ్ బోర్డు ప్రతి ఆరు నెలలకు ఒక పర్యాయం పరీక్షలు నిర్వహిస్తున్నది. ఈ పరీక్షలకు హాజరుకాదలచే అభ్యర్థులకు ప్రత్యక్ష శిక్షణ గరపడానికి తగు వసతులు గల ఫర్ములు పబ్లిక్‌వర్క్సుశాఖ 29—5—1963 తేదీన జారీచేసిన 1217 వ నెంబరు జి. ఒ. ఎం. ఎస్. నిబంధనల మేరకు హైదరాబాదులోని ప్రభుత్వ చీఫ్‌ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో తమ పేరును రిజిస్టర్ చేయించుకోవడం అవసరం.

ప్రభుత్వశాఖలు, రైల్వేలు గల ఎలెక్ట్రికల్ కంట్రాక్టర్లు కానటువంటి ఫర్ములు దరఖాస్తు ఫారం కొరకు వ్రాయవచ్చు. కోరినవారికి దరఖాస్తులను సరఫరా చేస్తారు. ప్రతిదరఖాస్తు వెంట రిజిస్ట్రేషన్ ఫీజ్ క్రింద రు. 10—లను ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలో "మేజర్ హెడ్ XIII ఇతర పన్నులు, డ్యూటీలు, మైనర్ హెడ్: బి. ఎలెక్ట్రిసిటీ డ్యూటీల చెల్లింపులు.' వివరాలు: ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్‌లో ఫర్ముల రిజిస్ట్రేషన్ కొరకు ఫీజ్ అనే పద్దుకు చెల్లించి చలాను అసలు ప్రతిని పంపించాలి. ఈ రు. 10 ల ఫీజు రిజిస్ట్రేషన్ రిన్యూవల్‌కొరకు ప్రతి సంవత్సరం చెల్లించవలసి ఉంటుంది.

ఎస్. ఏ. ఖాదర్,
ప్రభుత్వ చీఫ్ ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పోర్టు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

వాడరేవు రేవువద్ద పియర్ ప్రాజెక్టు కట్టుట—ప్రిలిమినరీ యిన్వెస్టిగేషన్—బోరింగులు తీయు పనులకు టెండరుఫారములు అమ్మకాలము 5—9—63 తేదీవరకు పొడిగించబడినది. సీలువేసి టెండర్లు స్టేటు పోర్టు ఆఫీసరువారి కార్యాలయమునందు, కాకినాడలో 6—9—63 తేది మధ్యాహ్నము 3 గం. వరకు తీసుకొనబడును.

స్టేట్‌పోర్టు ఆఫీసు, స్టేట్ పోర్టు ఆఫీసు.
కాకినాడ. ఆంధ్రప్రదేశ్.

సంగ్రహ ప్రకటనలు

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50. పోస్టేజి అదనం A. S. MONEY & CO. (P), 24, Veerasami Pillai St., Madras-1.

ఔషధములు

క్షయసంజీవి

క్షయ అండ్ దగ్గు వ్యాధులకు ప్రత్యేక చికిత్స 15 దినములలో గుణము చూపును. వివరములకు: డా. ఎం. భాష్యకార్లు, బ్రాహ్మణవీధి, పోస్టాఫీసు ఎదుట, విజయవాడ—1.

రాయల్ ఫర్నిషింగ్ కంపెనీ

ఫోన్: 4404

36, డికెన్సన్ రోడ్డు, బెంగుళూరు-1

ఇప్పుడు స్టాకులో హెచ్చుగ ఉన్నవి.

వడకగది పెట్టెలు, డ్రాయింగ్‌గది పెట్టెలు, భోజనపుగది పెట్టెలు, ఇతర గృహోపయోగపు

ఫర్నిచరు

నిపుణులైన మా పనివారిచే తయారు చేయబడినవి

ఆంధ్రదేశానికి సోల్ ఏజంట్లు:

డన్‌లో పిల్లో పరుపులు, కుషన్లు ఇంకను ఇతర డన్‌లప్ పాడక్ట్సులు అన్నిటైజులలో.



ఒక ముఖ్యమైన ప్రకటన

ఇండియాలో తయారుచేయబడిన అత్యుత్తమమైన చికోరీ

సన్ బ్రాండ్

శుద్ధమైన చికోరీ



[illegible] డీలర్లు, ప్రెంచి కాఫీ ఉత్పత్తిదార్లు అవసరాలు తీర్చేందుకు మేము 1963 అక్టోబరు మొదలు 1964 సెప్టెంబరువరకు ఒక సంవత్సరంపాటు మా 'సన్ బ్రాండ్ ప్యూర్ చికోరీ' ని కంట్రాక్టు పద్ధతి మీద సప్లయి వెయ్యటానికి తీర్మానించియున్నాము.

మేము చికోరీని వెంటనే వరుసమైన తేదీలకు క్రమంగా సప్లయి చెయ్యగలం. వివరాలకు, ఇండెంట్ ఫారాలకు వ్రాయండి. ఇండెంటు ఫారాలు మాకు చేరవలసిన ఆఖరు తేది 31-8-63. మాదగ్గర పరిమితమైన ఉత్పత్తి మాత్రమే ఉంది. కాబట్టి, మా డీలర్లు, ఖాతాదార్లు తమకు కావలసినవాటికై త్వరపడగోరుతున్నాము. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

RATNAM FOODSTUFF SUPPLY COMPANY
POST BOX No. 103, ఫోన్: 481,
TUTICORIN-2 (SOUTH INDIA).

సుందర వనితల సౌందర్య రహస్యం!

మలబార్ గ్లోరీ సబ్బు.

సౌందర్యంగా వుండుటకు రహస్యం ఇప్పుడు మీకు తెలుసు మలబార్ గ్లోరీ సబ్బు మీ చర్మానికి కోమలమైనది..దాని మృదువైన, మీగడవంటి నురుగు మరియు మనోహరమైన సువాసన మీ చర్మ సౌందర్యానికి ప్రకాశమాన మెరుపును గలిగించును!

వెజిటబుల్ సోప్ వర్క్స్, క్యాలికట్
పోస్టు బాక్సు నం. 3254, బొంబాయి-3

ఐ.ఎస్.ఐ. వివరణ ప్రకారం తయారు చేయబడినది

Alpers-VS. 336 TL

స్వాతంత్ర దినోత్సవ అభివందనములు!



పోలకట్టి [illegible]: ది ఓరియంటల్ కార్బోనిక్ యాసిడ్ గ్యాసు ఇండస్ట్రీసు, కొప్పరావూరు, గుంటూరు జిల్లా

[illegible] ఆంధ్రప్రదేశ్: నేషనల్ గ్యాసు బాటిల్ కంపెనీ, బొంబాయి.

[illegible] సైకిల్ [illegible]: సెన్ అండ్ పండిట్ లిమిటెడ్ వారి రాలీ రాబిన్‌హుడ్ సైకిల్సు, T.I.&M. సేల్సువారి హెర్క్యులెస్, ఫిలిప్స్ సైకిల్సు

ఇంకా అన్ని రకముల సైకిల్సు, సైకిల్ సామానులు, సోడాగ్యాసు, సోడాబుడ్లు, మెషినులు ఎసెన్సులు, సోడాకు సరసమైనధరలకు హోల్‌సేలుగాను, రిటైలుగాను విక్రయించబడును.

రిపేరింగ్ గ్యారంటీగా చేయబడును.





ది ఓరియంటల్ ఫొటోగ్రాఫిక్ & సైకిల్ స్టోర్సు

పార్కురోడ్-విజయవాడ-1. ఫోన్ నెం. 728. గ్రాము: CONVEYANCE

బ్రాంచి: O.P. & C. స్టోర్సు, బస్సుస్టాండు దగ్గర-గుంటూరు. ఫోన్ నెం. 531

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజి అట్టా వాడండి.
తయారుచేసినవారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (ప్రై) లిమిటెడ్, తాడేపల్లి.
సంధ్యాల నుండి మార్కాగోదావరకుగల వియిటర్‌గేకి సెల్లింగ్ ఏజెంట్లు:
షా ఈశ్వర్‌లాల్ వాడిలాల్,
పి. ఓ. బాక్స్. 138. విజయవాడ.

విజయవాడ, శ్రీ లీలామహల్‌లో
15-8-63 నుండి (రోజూ 3 ఆటలు)
15 న ఉ॥ 9.30. మ॥ 1-00 ఆటలు కూడా కలవు
వాల్ట్ డిస్నీవారి
ది యాబ్సెంట్ మైన్డెడ్ ప్రొఫెసర్
త్వరలో శ్రీ లీలామహల్‌లో
వైజాగ్, గుంటూరు, నెల్లూరు
SUVARNA

1963 లో భారత్‌కు సహాయం

10,520 లక్షల డాలర్లకు హెచ్చింపు

పారిస్, ఆగస్టు 14—

1963 సంవత్సరానికి భారత దేశానికి ఇచ్చే సహాయాన్ని 10,520 లక్షల డాలర్లకు హెచ్చించాలని భారత సహాయక బృందం నిశ్చయించినట్లు, పునర్నిర్మాణం – అభివృద్ధి అంతర్జాతీయ బ్యాంకు ఐరోపా కార్యాలయం నిన్న ప్రకటించింది.

బ్యాంకు తరపున జారీచేసిన ఒక ప్రకటనలో ఈ ఏడాదికి—అనగా భారతదేశ మూడో ప్రణాళికలో మూడో ఏడాదికి మొత్తం 9150 లక్షల డాలర్ల సహాయం మంజూరు చేయవలెనని సహాయక బృందం సభ్యులు జూన్‌లో నిశ్చయించినట్లు, ఆస్ట్రియా జర్మనీ ఇటలీ జపాన్ అమెరికా అంతర్జాతీయ బ్యాంకు ఎక్కువ సహాయం చేయడంవల్ల లోగడ నిశ్చయించిన సహాయ మొత్తాన్ని 10,520 లక్షల డాలర్లకు హెచ్చించినట్లు వివరించారు.

సహాయక బృందంలో బెల్జియం కెనడా ఫ్రాన్సు నెదర్లాండ్స్ బ్రిటన్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ కూడా సభ్యులు.

ఈ ఏడాదికి యిచ్చే సహాయంలో, సగానికి పైగా దీర్ఘకాల గ్రాంట్లు లేదా నామమాత్రపు వడ్డీతో కూడిన అప్పులుగా ఉంటుంది. మిగతా సహాయంలో 1500 లక్షల డాలర్లు పోను మిగతా మొత్తం 15 ఏండ్లు అంతకుపైబడిన వ్యవధిలో తిరిగి చెల్లించే దీర్ఘకాల ఋణాలుగా ఉంటుంది.

అంతేగాక ఈ ఏడాది సహాయంలో దాదాపు అయిదింట రెండువంతులు నిర్దుష్టమైన పథకాలతో సంబంధంలేని సహాయంగా యిస్తారు. పేనివల్ల భారతదేశం తన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన దిగుమతులకోసం ఆ సహాయాన్ని వినియోగించే వీలుకలుగుతుంది.

ఆర్థికాభివృద్ధిని గమనించేందుకు, భారతదేశ 4 వ పంచవర్ష ప్రణాళిక ధోరణిని చర్చించే నిమిత్తం భారత సహాయక బృందం ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతంలోగా మళ్లీ సమావేశం అవుతుంది.

పోర్చుగీస్ గినియాలో విప్లవ కేంద్రంపై దాడి

లిస్బన్, ఆగస్టు 14— పోర్చుగీసు ప్రభుత్వ సైన్యాలు ఉత్తర గినియాలో మిన్నాబాపద్ద విప్లవకారుల రహస్య కేంద్రంపై దాడి జరిపినవి, భూతల సైనిక దళాలు వాయు వైమానిక సైనిక సహాయంతో విప్లవకారుల స్థావరాన్ని చుట్టుముట్టగా విమాన సైనికులు మరతుపాకుల కాల్పులతో విప్లవకారులను రూపుమాపివేశారని, పోర్చుగల్‌వియస్ వార్తా సంస్థ తెలిపింది.

భారత – ట్యునీషియా కొత్త వాణిజ్య ఒడంబడిక

ట్యూనిస్, ఆగస్టు 14—భారత ట్యూనిషియా ప్రభుత్వాలు 1960 అక్టోబరు 5న చేసుకున్న వాణిజ్య ఒడంబడికను విస్తరిస్తూ, కొత్త ఒడంబడికపై నిన్న భారత ట్యునీషియన్ ప్రతినిధులు సంతకాలు చేశారు.

కొత్త ఒడంబడిక ప్రకారం, ట్యునీషియా భారతదేశానికి, ఫాస్ఫేట్లు, సాదరసం, సీసం, కార్క్, మొదలైన సరకులు ఎగుమతిచేస్తుంది. వీనికి బదులుగా భారత ప్రభుత్వం తన దేశం నుండి పొగాకు,తేయాకు, మిరియాలు, మోటారు పంపులు, గోనుబస్తాలు, ఇతర నేతవస్త్రాలు ట్యునీషియాకు పంపిస్తుంది.

ట్యునీషియా ప్రణాళికా కార్యదర్శి శ్రీ బేబిర్ మేదే, భారత విదేశీ వాణిజ్యాధికారి, శ్రీ దేతన్‌లు ఒడంబడికపై సంతకాలు చేశారు.


అపురూపాలను మించిన అందం·
సాన్ఫొరైజ్డ్ పాప్లిన్‌లు:
కోర్డ్ డ్రింక్, బ్లూ బర్డ్, ఎవర్ బ్రైట్, గుడ్ గ్రేస్.
పర్దింగులు:
స్ట్రయిప్, డోబీ, చెక్స్ పైజమా.
ధోవతులు:
రాజా స్పెషల్, రాణి స్పెషల్, ప్లాటినమ్, కామరాజ్.
సూటింగ్‌లు:
గబర్డిన్.
వోవెన్ కలర్డ్ బుట్టాస్
ప్రింట్స్:
ప్రింటెడ్ లాన్‌లు, వాయిల్స్, పాప్లిన్స్.
స్క్రీన్ ప్రింట్ సారీస్
లెనో బుట్టాస్‌లలో 2x2 ఫ్యాన్సీ
ఫుల్ వాయిల్స్
'SANFORIZED'
Arvind Quality FABRICS
అరవింద్ మిల్స్ లిమిటెడ్
అహమ్మదాబాద్


శుభసందేశం
వి.యస్.యస్.ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ వారి..
సుత్తమ తెలుగు చిత్రం

జ్ఞానేశ్వర్
మా రాబోవు తెలుగు చిత్రాలు
గోపాలకృష్ణ
తుకారాం
అమృత్‌మంథన్
వి.యస్.యస్.ఫిలిమ్స్, గాంధీనగర్, విజయవాడ.3

15-8-63 నుండి ప్రప్రథమ విడుదల! ఉదయం ఆటతో ప్రారంభము
విజయవాడ - శ్రీ సరస్వతీలో — నెల్లూరు - శ్రీ వెంకటేశ్వరలో

శశధర్ చిత్రవారి
బిన బాదల బర్సాత్
★ బిస్వజిత్ ★ ఆశాపరేఖ్ ★ మహమూద్ ★ నిషి
డైరెక్టర్: జ్యోతిస్వరూప్. మ్యూజిక్: హేమంతకుమార్.
డిస్ట్రిబ్యూటర్సు: (ఆంధ్ర) పద్మా పిక్చర్సు, (సీడెడ్) పూర్ణా పిక్చర్సు (ప్రై)లి.

నేడే చూడండి

రాజలక్ష్మి ప్రొడక్షన్స్ వారి
RAJALAKSHMI PRODUCTIONS
మహోజ్వల చలనచిత్రము
ఈస్ట్‌మన్ కలర్ దృశ్యములలో
బందిపోటు
ఎన్.టి.రామారావు రాజనాల నాగయ్య గుమ్మడి రేలంగి రమణారెడ్డి వంగర కృష్ణకుమారి ఇ.వి.సరోజ గిరిజ మీనాకుమారి
దర్శకుడు విఠలాచార్య నిర్మాతలు సుందర్‌లాల్ నహతా, డూండీ
పాటలు మహారథి సంగీతం ఘంటసాల కె. కృష్ణారావు. కెమెరా రవికాంత్ ఎడిటింగ్ ప్రకాష్

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

చక్కని సువాసనకు ప్రసిద్ధిగాంచిన
మస్తాన్ దర్బార్ బత్తీలను ఉపయోగించండి
తయారుచేయువారు:- మైసూరు-ఐ. అగర్‌బత్తి వర్క్స్ సికింద్రాబాద్
క్రిష్ణా, గుంటూరు జిల్లాలకు ఏజంట్: శ్రీ కృష్ణా అండ్ కో,
పార్కు రోడ్, విజయవాడ-1. NAVIN.

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 80243

సంపుటి : 28 సంచిక : 224 విజయవాడ 15-8-1963 గురువారం 18 పేజీలు 15 న.పై.

★★ Regd. No. A-4

రేడియేటరు రిపేర్లకు
సంప్రదించండి
ఎ. బాషా
రేడియేటరు స్పెషలిస్టు
స్టేషన్‌రోడ్డు, విజయవాడ-1
బ్రాంచి : విజయవాడ-2
సంతృప్తికరమైన సర్వీసును పొందండి!
NAVIN.

'ఆధునిక రాజ్యంగా దేశాన్ని తీర్చిదిద్దడానికి ప్రజల సుదృఢదీక్ష'

ఎంతైనా అవసరమని స్వాతంత్ర్యదినోత్సవసందర్భంగా రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

—: x :—

పదవీవ్యామోహం, ముఠా తగాదాలు ప్రబలిన నేటిపరిస్థితిలో జాతినైతికశక్తిని పెంపొందించడం అత్యంత ముఖ్యమని హెచ్చరిక



న్యూఢిల్లీ, ఆగస్టు 14'—

భారతదేశం తన మహోన్నత లక్ష్యసాధనకు కృషి చేయవలసినది చాల కలదని, ప్రజలు దృఢదీక్షతో, సమైక్యతతో వ్యవహరించాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ 16 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా భారత ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

దృఢ దీక్షతో కృషిచేసే పక్షంలో ప్రజలు సహకార మార్గంలో పనిచేస్తూ ముందుకు సాగిపోవుటకు వీలయిన ఆధునిక రాజ్యంగా దేశాన్ని రూపొందించుటకు అవకాశం గలదని ఈ సందర్భంలో డాక్టర్ రాధాకృష్ణన్ స్పష్టంచేశారు.

దేశప్రజల నుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ వ్యవసాయ, పారిశ్రామిక, సాంఘిక, ఆర్థిక రంగాలలో దేశం సాధించిన విజయాలను రాష్ట్రపతి సమీక్షించారు.

చైనా పాకిస్తాన్‌లతో ఏర్పడిన విభేదాలను ప్రస్తావించి, స్నేహపూర్వక వాతావరణంలో ఆ దేశాలతోగల విభేదాలను పరిష్కరించుకోవడమే ఇండియా లక్ష్యమని శ్రీ రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు.

ప్రస్తుతం దురదృష్టవశాత్తూ దేశంలో పెచ్చుపెరిగిన ముఠాతగాదాలు, వ్యక్తిగత ద్వేషాలు, అధికారంకొరకు కీచులాటలు దేశాభివృద్ధి సాధనకు ఆటంకంగా పరిణమించినందున 'జాతి నైతిక, శక్తిస్తోమతలను' పెంపొందించడం అవసరమని ప్రజలకు రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు. శాసన సభలలోను, బహిరంగసభలలోను అప్పుడప్పుడు జరుగుతున్న అల్లర్లు, సంఘటనలు దేశానికి ఏవిధంగాను గౌరవ ప్రతిష్ఠలను సమకూర్చబోవని అన్నారు.

రష్యా, అమెరికా, బ్రిటన్‌ల మధ్య ఇటీవల కుదిరిన అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ సంధి, సుస్థిర శాంతిసాధనకు నాంది కాగలదని, అగ్రరాజ్యాలమధ్య సహకారాన్ని పెంపొందించినచో వసుధైక ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోగల అవకాశం కలదని రాష్ట్రపతి వివరించారు.

23 న వర్కింగ్ కమిటీ సమావేశం

ఢిల్లీ, ఆగస్టు 14:— పార్టీ సేవ నిమిత్తం పదవులను ప్రముఖ కాంగ్రెస్ నాయకులలో ఎవరు విసర్జించవలసినది నిర్ణయించడానికై, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం 23 వ తేదీన జరుగుతుంది. 20 వ తేదీన వర్కింగ్ కమిటీ సమావేశం జరగాలన్న నిర్ణయాన్ని 23 వాటికి వాయిదా వేశారు.

లోకసభలో 19 వ తేదీనుండి 21 వరకు ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానంపై చర్చ జరుగనున్నందున వర్కింగ్ కమిటీ సమావేశం వాయిదాపడింది. విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చ ముగిసేవరకు మంత్రివర్గం నుండి ఎవరు విసర్జించవలసినది నిర్ణయించరాదని, ముందుగానే రాజీనామాలను నిర్ణయిస్తే ప్రతిపక్షాలు తమ ప్రచారానికి వినియోగించవచ్చునని భావిస్తున్నారు.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను పార్టీ సేవ నిమిత్తం మంత్రిపదవులను ఎవరు వదలుకోవలసినది నిర్ణయిస్తూనే, కాంగ్రెస్ సంస్థను పటిష్ఠం చేయడానికి వర్కింగ్‌కమిటీ ఒక కార్యక్రమాన్ని కూడా రూపొందించగలదని తెలుస్తున్నది.

సెలవు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15 వ తేదీ గురువారం మా కార్యాలయానికి సెలవు. 16 వ తేదీ "ఆంధ్రప్రభ" వెలువడదు. పునర్దర్శనం ఆగస్టు 17 వ తేదీ శనివారం.

—మేనేజర్

శ్రీ అల్లూరి ఆరోగ్య పరిస్థితి

హైదరాబాద్, ఆగస్టు 14:—

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఉస్మానియా ఆస్పత్రిలోని తన పడకపై రాత్రి 11—30 గంటలకు కూర్చున్నారు. ఆయన ప్రక్కన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య కూర్చున్నారు. ఆగదిలో డాక్టర్ నాయక్, డాక్టర్ రామచంద్రరావు కూడా వున్నారు.

శ్రీ అల్లూరి కొన్ని విషయాలపై శ్రీ సంజీవయ్యతో ముచ్చటించారు.

మిగతా 3 వ పేజీలో)

జైత్ర యాత్ర

ఎ.ఐ.సి.సి. ప్రతినిధి శ్రీ బన్సీలాల్ నిర్ణయాలలో మార్పు ఉండబోదు

—: x :—

వివిధరాష్ట్రాల కాంగ్రెసువాదులలో విభేదాలు పరిష్కరించడానికి జరుగుతున్న కృషిపై హైదరాబాద్‌లో శ్రీ సంజీవయ్య వివరణ

హైదరాబాద్, ఆగస్టు 14:—

ప్రదేశ్ కాంగ్రెస్ వడపోతసంఘం నిర్ణయాలపై వచ్చిన అప్పీళ్లను విచారించిన తర్వాత ఎ. ఐ. సి. సి. ప్రతినిధి శ్రీ బన్సీలాల్ తీసుకున్న నిర్ణయాలు తుది నిర్ణయాలేననీ వాటిని మార్పు చేయడం జరగదనీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

శ్రీ బన్సీలాల్ 1.5 లక్షల మంది సభ్యత్వం, అందులో ఎక్కువగా గుంటూరు జిల్లాకు చెందిన వారి పేర్లను రద్దుచేసిన విషయం పాఠకులకు విదితమే. ఈ పేర్లలో ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగార్ల పేరుకూడా వున్నాయి.

ఎ. ఐ. సి. సి. మాజీ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును చూడటానికి శ్రీ సంజీవయ్య నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. శ్రీ సంజీవయ్య విమానాశ్రయం నుంచి సరాసరి ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లి శ్రీ అల్లూరిని పరామర్శించారు. అక్కడ ఆయన అరగంటసేపు వున్నారు.

అటువిమీదట లేక్‌వ్యూ అతిథి గృహంలో జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ జగన్నాథరావు చంద్రకీ ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాలపై చేసిన ప్రకటన చాలా స్పష్టంగా వున్నదని

(మిగతా 3 వ పేజీలో)

అణ్వస్త్రపరీక్షల నిషేధసంధిపై మరొక ఆరు దేశాలు సంతకం

వాషింగ్టన్, ఆగస్టు 14 :— అణ్వస్త్ర పరీక్షలు పాక్షికంగా నిషేధిస్తూ మాస్కోలో జరిగిన ఒప్పందం నకలుపై వాషింగ్టన్‌లో నిన్న ఇరాక్, సిరియా, జమైకా, నికరాగ్వా, కోస్టారికా, స్పెయిన్ దేశాలు సంతకం చేశాయి.

"కాంగ్రెస్ ఎన్నికల వాయిదాకు కారణం"

—: x :—

ఎ.ఐ.సి.సి. తీర్మానమేనని ఢిల్లీనుండి రాగానే శ్రీ జాదవ్ ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 14:—

పార్టీసేవ నిమిత్తం ప్రధాన కాంగ్రెస్ నాయకులు పదవులను విసర్జించాలని ఎ.ఐ.సి.సి ఇటీవల ఆమోదించిన తీర్మానం ఫలితంగా ఏర్పడిన నూతన పరిస్థితుల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ఎన్నికలు వాయిదా వేయడం జరిగిందని ఢిల్లీనుండి రాగానే ప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాదవ్ నేడు ప్రకటించారు.

రాష్ట్ర కాంగ్రెస్‌లో వివిధ వర్గాలమధ్య రాజీని సాధించడానికి సంప్రతింపులు ప్రారంభించవలసిన బాధ్యత శ్రీ వై. బి. చవన్‌పై కలదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రులందరు తమ పదవులకు రాజీనామా యిచ్చినందున, కొన్ని రాష్ట్రాలలో పరిపాలన బాధ్యతలను కొత్తవారు స్వీకరించనున్నారు.

(మిగతా 3 వ పేజీలో)

రేలంగి చిత్ర మందిర్, తాడేపల్లిగూడెం

కృతజ్ఞత

ది 1.8.1963 న లవకుశ 125 వ దినోత్సవ సభకు అధ్యక్షత వహించిన శ్రీ బి. నాగిరెడ్డి (వాహిని, విజయ స్టూడియో అధినేత) షీల్డు పంచిపెట్టిన భమిరియా డిస్ట్రిబ్యూటర్సు శ్రీభట్, ఆహ్వానము అంగీకరించి దయచేసిన నిర్మాత శంకరరెడ్డి, దర్శకులు శ్రీయుతులు సి. పుల్లయ్య, సి. యస్. రావు, నటీనటులు శ్రీమతి అంజలీదేవి, సూర్యకాంతం, శ్రీయుతులు సర్వశ్రీ యన్. టి. రామారావు, రేలంగి, కాంతారావు, రమణారెడ్డి, కుమారి గిరిజ, చిరంజీవులు నాగరాజు, సుబ్రమణ్యంగార్లకు, ఆహ్వానం అంగీకరించి విచ్చేసిన ఆహ్వానితులకు, శుభాకాంక్షలు తెలియజేసినవారికి, అన్నివిధముల సహకరించిన మిత్రులందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తున్నాము

తాడేపల్లిగూడెం, 12-8-1963. భవదీయుడు, రేలంగి సత్యనారాయణబాబు.

వ్యాపారస్థులకు శుభవార్త

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్, కాకినాడ.

★ రెగ్యులర్ పార్సిలు లారీ సర్వీసు

★★ తణుకు మరియు మార్టేరు

కేంద్రములలో శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లి., వారి పార్సిలు లారీ సర్వీసు

ది 15-8-1963 న బ్రాంచి ఆఫీసులకు ప్రారంభోత్సవము

మా రెగ్యులర్ పార్శెలు సర్వీసు హైదరాబాద్‌నుండి కటక్ వరకు వ్యాపించి ఇప్పటికే 56 వ్యాపార కేంద్రములలోని వ్యాపారస్థులకు సదుపాయములు కలిగించుచున్నది. 15—8—63 నుండి పశ్చిమ గోదావరి జిల్లాలోని ముఖ్య వ్యాపార కేంద్రములయిన తణుకు మరియు మార్టేరులలో మా పార్శెలు బుక్కింగు మరియు డెలివరీ ఆఫీసులను ప్రారంభించగలమని తెలుపుటకు సంతోషించుచున్నాము.

సహృదయులైన మా ఖాతాదారులు, శ్రేయోభిలాషులు, అభిమానులు మమ్ములను ప్రోత్సహించెదరని ఆశిస్తున్నాము.

ఇట్లు,

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్.

మా అసోసియేట్సు :

1. మెసర్స్ సదర్న్ రోడ్‌వేస్ ప్రయివేటు లిమిటెడ్, మధుర.
2. ,, మహాలక్ష్మి ట్రాన్సుపోర్టు ప్రయివేట్ లి., బొంబాయి.
3. ,, బరోడా గూడ్సు ట్రాన్సుపోర్టు సర్వీసు, బరోడా.
4. ,, సౌత్ యీస్టరన్ కేరియర్సు, కలకత్తా.

చిత్రజగత్తు!



'స్వాతంత్ర్య దినోత్సవంనాడు కూడా పచ్చడిమెతుకులేనా?'

'చీరకొనమనిఅడిగితే...స్వాతంత్ర దినోత్సవం ఆడంబరంలేకుండా జరుపుకోవాలి అని మీ రే గా చెప్పారు! అప్పుడే మర్చిపోయారా?....

శాలహరిణి

పరిణామ బాలలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పై వ్యాధి ఎన్ని సంవత్సరములనుంచి యున్ననూ, ఎంత సోడావున్న సేవించి యున్నను, ఏ వయస్సులో యున్ననూ బాగుచేయబడును. ఆపరేషన్ అవసరం లేదు.

15 రోజుల మందు ఖరీదు రు 20/— ముందుగా రు. 5-/ అడ్వాన్సు పంపాలి.

అనుభవ వైద్యశాల,
హెడ్ ఆఫీసు: నెల్లూరు—2

Swastik.

స్పెషల్
కేమెల్
ఇంక్

Pratibha 432A
కేమ్లిన్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి 16 : కలకత్తా 1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుచ్ఛక్తి శాఖ

ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరు కార్యాలయం, ప. వ. శాఖ, 259, సోమాజీగూడ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు, 9 జూలై 1963

ప్రకటన

సూపర్వైజర్లు, ఎలక్ట్రీషియన్లు, వైర్మెన్లకు కాంపిటెన్సీ సర్టిఫికెట్లను ఇచ్చేందుకు లైసెన్సింగ్ బోర్డు ప్రతి ఆరు నెలలకు ఒక పర్యాయం పరీక్షలు నిర్వహిస్తున్నది. ఈ పరీక్షలకు హాజరు కాదలిచే అభ్యర్థులకు ప్రత్యక్ష శిక్షణ గరపడానికి తగు వసతులు గల ఫర్ములు పబ్లిక్వర్క్సు శాఖ 29—5—1963 తేదీన జారీచేసిన 1217 వ నెంబరు జి. ఒ. ఎం. ఎస్. నిబంధనల మేరకు హైదరాబాదులోని ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరు కార్యాలయంలో తమ పేరును రిజిస్టరుచేయించుకోవడం అవసరం.

ప్రభుత్వ శాఖలు, లైసెన్సు గల ఎలక్ట్రికల్ కంట్రాక్టర్లు కానటువంటి ఫర్ములు దరఖాస్తు ఫారం కొరకు వ్రాయవచ్చు. కోరిన వారికి దరఖాస్తు ఫారం సరఫరా చేస్తారు. ప్రతి దరఖాస్తు వెంట, రిజిస్ట్రేషను ఫీజు క్రింద రు. 10—లను ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలో "మేజర్ హెడ్ XIII ఇతర పన్నులు, డ్యూటీలు, మైనర్ హెడ్: బి. ఎలక్ట్రిసిటీ డ్యూటీల చెల్లింపులు.

వివరాలు: ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరేటులో ఫర్ము రిజిస్ట్రేషను కొరకు ఫీజు అనే పద్దుకు చెల్లించి చలాను అసలు ప్రతిని పంపించాలి. ఈ రు. 10 ల ఫీజును రిజిస్ట్రేషను రిన్యూవల్ కొరకు ప్రతి సంవత్సరం చెల్లించవలసివుంటుంది.

ఎస్. ఏ. ఖాదర్,
ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరు.



లక్షలాది ప్రజలు ఛాంపియన్ పెన్లు & బాల్ పెన్లు కోరుకొంటున్నారు. ఎందుకని?

అవి మెత్తగా ఏకధాటిగా వ్రాస్తవి గనుక మరియు సరా తక్కువవి, ఉపయోగపడనవి గనుక. ఎంపికకోనడానికి నాణ్యమైనవి అనేక రకాలు ఉన్నవి.

మీకేను న్నూ

ఛాంపియన్
పెన్లు & బాల్ పెన్లు
కొనుకొనండి.

ప్రయోజనానికి ప్రమోదానికి ఎల్లరూ కోరుకొంటున్నవి.

G.I

ఉత్పత్తిదార్లు:
గుజరాత్ ఇండస్ట్రీస్
ప్రైవేట్ లిమిటెడ్ (బొంబాయి-2.)

ఇంకను వ్యాపార వివరములకు:
గుజరాత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,
4—1—704, జాంబాగ్ రోడ్డు,
హైదరాబాద్కు వ్రాయండి.

శ్రీ శోభకృతనామసంవత్సర
శ్రావణ బహుళ ఏకాదశి
1963 ఆగస్టు 15, గురువారం
బహుళ ఏకాదశి సా. 5—10 వరకు
మృగశిర ప. 11—15 వరకు
శేష వర్జ్యం ఉ.6—39 వరకు
వర్జ్యం రా. 7—15 మొదలు 8—47 వరకు

భారత జాతీయాదర్శం

త్యాగము, సేవ — ఇదే భారతజాతీయాదర్శ స్వరూపం. ఈ మార్గంలోనే దేశాన్ని బలపరచవలసి వున్నది. అలా బలపరచగలిగినవాడు శేషించినది తనంతటు తానే నెగ్గగలడు.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 15, గురువారం

ఆగస్టు 15

భారతదేశం స్వతంత్రమై నేటికి సరిగా పదహారు సంవత్సరాలయింది. వాస్తవానికిది గొప్ప ఉత్సవం చేసుకోదగిన రోజే. క్రిందటి సంవత్సరం వరకూ అలా ఉత్సవాలే జరుపుకున్నాము. కాని, ఈ సంవత్సరం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దేశం ఒక మహోపద్రవాన్ని ఎదుర్కోవలసి వచ్చిన తరుణంలో వేడుకలకు తావెక్కడ! వచ్చిన విపత్తును విజయవంతంగా ఎదుర్కోడానికై సమధికోత్సాహంతో దృఢదీక్ష వహించడమే నేటి ఉత్సవ సందర్భంలో మనం నిర్వర్తించవలసిన ముఖ్య కార్యక్రమం.

భాయీభాయి అంటూ మనతో చెలిమి పాటిస్తూనే చైనా మిత్రద్రోహాని కొడిగట్టి మన ఉత్తర సరిహద్దులో వేలకొలది చదరపు మైళ్ల భూభాగాన్ని కబళించడమే కాక తన సైనిక బలాధిక్యతచే జబర్దస్తీగా స్వకీయేచ్ఛను చెల్లించుకొనగోరి కడచిన అక్టోబరులో హఠాత్తుగా మనపై దాడికూడా జరిపింది. ఇంతటి విశ్వాసఘాతుకత నెన్నడూ ఊహించక శాంతిప్రియత్వంతో మిలిటరీ బలాన్ని పెంపొందించుకోడం పట్ల అశ్రద్ధవహించిన మనం ఈ సాయుధ సంఘర్షణలో విపరీతంగా దెబ్బతినక తప్పలేదు. కాని, మన ఆత్మశక్తిమాత్రం అప్రతిహతంగానే నిలిచి శత్రువుకు ఎనలేని ఆశాభంగం కలిగించింది. పటరాని ఉక్రోషంగా ఆ ఆశాభంగం ఇంకెన్నెన్నో పిచ్చిగంతులు వేయిస్తున్నది కూడా!

ఏ సైనికకూటాలలోనూ చేరనొల్లక, ఎల్ల దేశాలతోనూ మైత్రి పాటిస్తూ మనం ఇన్నాళ్లుగా చేస్తూవచ్చిన శాంతిసాధన చైనా పట్ల విఫలమే అయినా, ఇతర దేశాలపట్ల సఫలమే అయిందని ఈ సంకటసమయంలో మనకు వచ్చిపడిన సాయసంపత్తులు స్పష్టంగా రుజువుచేశాయి. అడిగినదే తడవుగా వెనుకముందులాడక ఆయుధాది సహాయం ఉరికించిన అమెరికా, బ్రిటన్ మొదలైన పాశ్చాత్యరాజ్యాలు మనకు చేసినమేల్లు ఎన్నటికీ మరువలేము. సైనికకూటదృష్ట్యా చైనాతోటిదే అయినా రష్యాకూడా ఈ సందర్భంలో తొలుత కొంత తటపటాయించినా పిమ్మట సునిశ్చయబుద్ధితో మనకు సహాయసంపత్తు లందివ్వడానికి ముందుకురావడం మన అలీన విధానం సాధించిన విజయమే.

బయటినుంచి సహాయం ఇలా మనకు ఒక్కుమ్మడిగా వచ్చిపడడమేకాక, దేశప్రజ అంతా ఏ అంతర్విభేదాలూ లేక ఒక్కటిగా ప్రధాని నెహ్రూ నాయకత్వం క్రింద నిలబడడంకూడా చైనాకు బెదురు కల్పించిందని చెప్పక తప్పదు. శాంతిప్రియత్వంపేరట చైనా అంతట నెమ్మదిగా తిరోగమిస్తూనే తన పూర్వపు దుష్టబుద్ధిని విడనాడక తాను విధించిన షరతుల ప్రకారం మనలను సంప్రతింపులకు రప్పించుకోవాలని చాలా తంటాలు పడింది. మధ్యవర్తులుగావచ్చిన కొలంబో సభరాజ్యాల ప్రతిపాదనలను సైతం అది నిస్సంకోచంగా త్రోసిపుచ్చడంతో దాని కుటిల నాటకం లోకానికి బాగా వెల్లడి అయిపోయింది.

తనకు అన్నివిధాలా అండగా ఉండదగిన రష్యానుసైతం ధిక్కరించి చైనా ఈ విపరీతపు పోకడలన్నీ పోతున్నదంటే ఒడలుతెలియని ఉన్మాదస్థితిలో ఉన్నదనే చెప్పాలి. ఈ అవస్థలో అది తన శ్రేయస్సునైతం తాను చూచుకోకుండా ఎట్టి జగత్ప్రళయం తెచ్చిపెట్టినా ఆశ్చర్యపడవలసినపని లేదు. కనుకనే, ఏ క్షణాన తిరిగి భారతదేశంపై దాడి ప్రారంభించినా ఎదుర్కోడానికి సకలసన్నాహాలు మనం చేసుకుంటున్నాము. వేర్వేరు పరిమాణాలలో అమెరికా, బ్రిటన్, రష్యా మొదలైన రాజ్యాల సహాయసంపత్తులు మనకు లభిస్తున్నాయి. చైనా ఈసారి దండెత్తివస్తే మనం ఒంటరిగా నిస్సహాయస్థితిలో లేమనీ, ఒంటరిపాటు సనుభవించేది చైనాయేననీ లోకానికి ప్రత్యక్షంగా రుజువయ్యేమాట నిశ్చయం.

అయితే, ఒక్క పాకిస్తాన్ వైఖరిమాత్రం ఈ సందర్భంలో చాలా అస్తవ్యస్తంగా వుండేటట్లుంది. భారతదేశం చైనా ఒత్తిడిలో ఉన్న సమయంలోనే కాశ్మీరును ఎలాగైనా కాజెయ్యాలని దాని దురాశ. ఇందుకోసం ఎన్ని పెడదారులైనా త్రొక్కుతున్నది. తనకు సభ్యత్వంకల పాశ్చాత్య సైనికకూటాల లక్ష్యానికి విరుద్ధంగా చైనాతో చేతులు కలపడానికికూడా సిద్ధపడింది. దానిధోరణులు బ్రిటన్ అమెరికాలకుకూడా తీవ్రమైన ఆశాభంగం కలిగించాయి. కాశ్మీర్ సమస్య పరిష్కారమైనా సరే తాను చైనాతో తగాదా పెటుకోబోయేది లేదని అది చేస్తూవచ్చిన ప్రకటనలు పట్టి సంకుచితస్వార్థంతో కూడిన దాని నిజతత్వాన్ని లోకానికి బాగా వెల్లడి చేస్తున్నాయి.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై భారతదేశం ఇటీవల జరిపిన సంప్రతింపుల సందర్భంలో ఎంత సరసంగా ప్రవర్తించిందీ బ్రిటన్ అమెరికాలు సైతం గుర్తించాయి. యుద్ధవిరమణ రేఖలో తగిన సర్దుబాటులద్వారా సమస్యాపరిష్కారానికి భారతదేశం సంసిద్ధతచూపగా ఒక చిన్న జిల్లాతప్ప కాశ్మీరంతా తనకే దక్కాలని పట్టుపట్టడమే కాక లడఖ్ రక్షణకోసం చైనాతో జరిగే పోరుతో తనకు సంబంధం లేదనీ, ఆ పోరాటం భారతదేశం కొనసాగించడానికి కాశ్మీర్ లోయద్వారా దారి తాత్కాలికంగా ఇవ్వవచ్చుననీ ప్రతిపాదించిన పాకిస్తాన్ ఆంతర్యమెట్టిదో ఇప్పు డెల్లరికీ విశదమే.

ప్రధాని నెహ్రూ అందుచేతనే మొన్న లోకసభలో ఈ విషయం ప్రస్తావిస్తూ పాకిస్తాన్ వైఖరి భారతదేశంపట్ల పూర్తిగా ద్వేషపూరితంగా ఉన్నది కనుక కాశ్మీరు సమస్యా పరిష్కారానికై లోగడ భారతదేశం పక్షాన చేయబడిన ప్రతిపాదనలన్నీ ఉపసంహరించుకో బడినట్లేనని ప్రకటించారు. వాటికి కట్టుపడివుండవలసిన బాధ్యత ఇకభారతదేశానికిలేదు. చైనాతో చేతులుకలిపి పాకిస్తాన్ తానుకూడా భారత దేశానికి ఎట్టి చిక్కులు తెచ్చిపెట్టడానికి సిద్ధపడినా, వాటినన్నిటినీ ఎదుర్కోడానికికూడా భారతదేశం తయారుగా వుండవలసినదే.

చైనా పాకిస్తానుల దుస్తంత్రాలను ఈవిధంగా ఒక్కసారే ఎదుర్కోవలసిరావడం చాల కష్టంతో కూడినపనే అయినప్పటికీ ధీరత్వంతో ఎదుర్కొని విజయం సాధించక తప్పదు. ప్రజలు, ప్రజానాయకులు ఎల్లరూ ఒక్కటిగానిలిచి త్యాగసాహసాలు ప్రదర్శిస్తూ దేశసేవ చేయవలసిన సందర్భ మిది. ఈ అవసరం గుర్తించడం వల్లనే కాంగ్రెసును త్యాగమార్గాన మరల పునరుజ్జీవితం చెయ్యడానికొక మహాప్రయత్నం ప్రారంభమయింది. కాంగ్రెసు నాయకులెల్లరూ చిత్తశుద్ధితో ఈ మహోద్యమంలో పాల్గొని ఈ విషమపరీక్షాసమయంలో తమ బాధ్యతను అమోఘంగా నిర్వర్తించగలుగుదురు గాక యని ఆశిస్తున్నాము.

కాంగ్రెస్ కొత్త అధ్యక్షుని ఎన్నిక

డిశంబరు 1 నాటికి జరుగుతుందని హైదరాబాద్లో సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 14:— కాంగ్రెసు సంస్థ కొత్త అధ్యక్షుని ఎన్నిక డిశంబరు 1 వ తేదీకి జరుగగలదని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్య నేడిక్కడ అన్నారు. ఎన్నిక కార్యక్రమం త్వరలోనే ప్రకటించబడ గలదని కూడా ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెసు సంస్థ ఎన్నికలు పూర్తిగా వాయిదా వేయలేదనీ, అవసాటయు ఎ. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథరావు పత్రికకు తన ప్రకటనలో ఉపయోగించలేదని ఆయన చెప్పారు.

ఇరువర్గాల మధ్య సామరస్యం కుదిరేందుకు గాను, ఏకగ్రీవంగా ఎన్నికలు జరపడానికి వీలుగా కొన్నిరోజులు వాయిదా వేయబడ్డాయని ఆయన వివరించారు.

రూర్కేలా విస్తరణ పథకం

రూర్కేలా, ఆగస్టు 13:— రూర్కేలా ఉక్కు కర్మాగారం విస్తరణకుగాను, నాల్గవ బ్లాస్ట్ ఫర్నేస్ (మరకొలిమి) పునాదుల త్రవ్వకాలకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవం జరిపారు.

ఈ విస్తరణ కార్యక్రమం 1966 నాటికి పూర్తి కాగలదు. ఇది పూర్తి అయినప్పటినుంచి ఫ్యాక్టరీలో ఏడాదికి 1.8 మిలియన్ టన్నుల ఉక్కు కడ్డీలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఏర్పడుతుంది. ఈ కార్యక్రమం క్రింద మొత్తం రు. 130 కోట్లు వ్యయం అవుతుంది. ఈ మొత్తంలో రు. 56 కోట్లు విదేశమారకద్రవ్యం రూపంలో కర్మాగార పరికరాలక్రింద, సివిల్ పనులక్రింద వ్యయపరచవలసి వస్తుందని తెలుస్తున్నది.

బాగ్దాద్లో ఇద్దరు సైనికాధికారులకు శిక్షలు

బాగ్దాద్, ఆగస్టు 13:— బాగ్దాదుకు సమీపంలోగల అల్ రషీద్ సైనిక శిబిరాన్ని ఆక్రమించుకోవటానికి తిరుగుబాటుదార్లు కొందరు జూలై 3 వ తేదీన పన్నిన కుట్రసమాచారాన్ని తెలిసికూడా అధికారులకు తెలియజేయలేదన్న నేరంపై సైనిక న్యాయస్థానం నిన్న ఇక్కడ ఒక కార్పొరల్కు మరణశిక్ష విధించింది. ఇదేనేరంపై మరొక వారంట్ ఆఫీసర్కు న్యాయస్థానం యావజ్జీవకారాగార శిక్ష విధించింది.

కాబోవు పౌరునికి కర్తవ్యబోధ
—చిత్రం: మారేమండ శ్రీనివాసరావు

స్వాతంత్ర్య పరిరక్షణకు సంసిద్ధులు కావాలి

నిర్బంధ సైనిక శిక్షణ అమలుసందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి సందేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14:— కళాశాలలలో, విశ్వవిద్యాలయాలలో శరీర శక్తిగల పురుష విద్యార్థులందరికీ ఉద్దేశించిన నిర్బంధ సైనిక శిక్షణ పథకానికి ఆగస్టు 14 న లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ సందేశాలు అందజేశారు.

రాష్ట్రపతి తమసందేశంలో ఇలా పేర్కొన్నారు:

"కళాశాలలలో, విశ్వవిద్యాలయాలలో ఎన్. సి. సి. శిక్షణ, దృఢకాయులైన యువకులందరికీ నిర్బంధంగా ఇస్తున్నందుకు నేనుసంతోషిస్తున్నాను. ఒక జాతి భవిష్యత్తు వంతం కావాలంటే శీలసంపద, క్రమశిక్షణ ప్రాథమిక అవసరాలు. ఈ నూతన శిక్షణ పథకం మనయువకుల శీలసంపదను పెంపొందించి, క్రమశిక్షణ వారికి అలవడునటుల చేయాలి. నేడుదేశానికి ఎన్నో సమస్యలు ఎదురయాయి. వాటిని ఎదుర్కొని పరిష్కరించడానికి మనయువకులశక్తిసామర్థ్యాలు ఎంతైనా అవసరం. ఈ కొత్త పథకం జయప్రదం కాగలదని నేను ఆకాంక్షిస్తున్నాను."

ఎన్. సి. సి. కొత్తరూపం

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తమ సందేశంలో ఇలా తెలియజేశారు:

"కళాశాలలలోను, విశ్వవిద్యాలయాలలోను, నిర్బంధ సైనిక శిక్షణ పథకం దృఢకాయులైన యువకు లందరికీ ప్రవేశపెట్టడంతో ఎన్. సి. సి ఒక నూతనరూపం పొందుతున్నది. చైనా దురాక్రమణ ప్రజలలో కలుగజేసిన చైతన్య ఫలితమే ఈ కొత్త పథకం. ముందు ఇటువంటి దురాక్రమణ జరుగకుండా ఉండడానికి ప్రజలు ఇలా సన్నాహాలు చేస్తున్నారు.

మనం యుద్ధోన్మాదులం కాదు. సైనిక సన్నాహాలకు ప్రాధాన్యం కల్పించే పరిస్థితిని నెలకొల్పాలనుకోవడంలేదు. అయితే మన దేశానికి, మన స్వాతంత్ర్యానికి ప్రమాదం సంభవించనున్నప్పుడు మనం ఆయుధధారులమై శతఘ్నులు తుపాకులు పుచ్చుకుని మనదేశ రక్షణకు, మన స్వాతంత్ర్య రక్షణకు సిద్ధపడగలిగి ఉండాలి. ఎన్ని త్యాగాలనైనా చేసి మనదేశ గౌరవ ప్రతిష్ఠలను కాపాడగలిగే సమర్థతను మనం సముపార్జించాలి. వీటిని పోగొట్టుకుని మనం జీవించడం దేనికి?

మహాత్మా గాంధి నాయకత్వాన నాతరంలో ప్రజలు ఇండియానుంచి పరాయి ప్రభుత్వాన్ని పారద్రోలగలిగారు. కత్తులు, కటారులు పుచ్చుకుని కాదు. శాంతియుతంగా తమ ఆశయాన్ని సాధించగలిగారు. ఆ స్వాతంత్ర్య మహాపోరాటంలో పాల్గొన్నవారిఅనుభవాలువిచిత్ర విచిత్రమైనవి.

ఇప్పుడు దేశానికి మరొక సవాల్ ఎదురైనది. కొన్ని అంశాలలో ఈ సవాల్ మరీ క్లిష్టమైనది. కష్టమైనది.

భారత ప్రతిభకే ఇదొక గొప్ప సవాల్. ఈ తరం భారతీయులే ఈ సవాల్ను గట్టిగా ఎదుర్కోవాలి. దీనిని ఎదుర్కోనడానికి అనేక మార్గాలున్నాయి.

దేశ సమైక్యతను నెలకొల్పడం. మనం ఏ రంగంలో కృషిచేస్తున్నా సహకారభావంతో మాతృదేశాన్ని పటిష్ఠవంతం చేయడం. తద్వారా దేశ ఆర్థిక పరిస్థితి బలపడి దారిద్ర్యం, సమాజంలో హెచ్చు తగ్గులు తొలగిపోగలవు.

సైనిక శిక్షణ యువతీ యువకులందరికీ మంచిదే. అవసరమైతే యుద్ధ రంగంలో వారు ప్రవేశించవలసివస్తుంది. వీటి అన్నిటికంటె ఈ శిక్షణలో నేర్చుకోవలసిన ముఖ్య విషయం ఒకటికలదు. క్రమశిక్షణ అలవరుచుకోవాలి. నిర్భీతితో మెలగాలి. అందరం సముఖమనే భావంతో సహకరించే దృక్పథాన్ని కలిగి ఉండాలి. ఉన్నత ఆశయ సాధనకు జీవితాన్ని అంకితం చేయాలి.

ఎన్. సి. సి. ఉద్యమం మెప్పుకోతగినంతగా ఇప్పటికే బలపడినందుకు సంతసిస్తున్నాను. ఇకముందు మరింత బలపడగలదు."

భారత వైమానికులకు రష్యన్ నిపుణుల శిక్షణ

త్వరలోనే మాస్కో నుంచి ఒక బృందం రానున్నట్టు వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 13— కొన్ని రకాల ఆయుధాలను, సైనిక సామగ్రిని వినియోగించే విషయంలో భారత రక్షణసిబ్బందికి తర్ఫీదు ఇవ్వడానికి గాను సోవియెట్ యూనియన్ నుంచి 12 మంది సభ్యులతో కూడిన ఒక శిక్షణబృందం త్వరలోనే ఇక్కడికి రానున్నది.

ఈ బృందంలో సాంకేతిక నిపుణులు కూడా కొందరు ఉంటారు.

భారత రక్షణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు విమానధారులకు గురికాగల ప్రధాన పట్టణాలకు చుట్టూరా రాకెట్లు, (ఎక్కువ భాగం భూమినుంచి ఆకాశంలో విమానాలను ధ్వంసం చేసే రాకెట్లు) తదితర ఆయుధ తంత్రాంగాన్ని నెలకొల్పే కార్యక్రమాన్ని కూడా ఈ బృందం నిర్వహిస్తుంది.

ఇటీవల మాస్కోలో రష్యన్ అధికారులతో జరిపిన చర్చలలో ఈ శిక్షణ బృందాన్ని పంపే విషయం చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది. ఈ బృందం ఏవిధంగా పనిచేసేదీ, భారత సిబ్బందికి ఎక్కడ శిక్షణ ఇచ్చేదీ వివరాలు ఇంకా రూపొందించబడలేదు. —నాఫెన్

హైదరాబాద్, ఆగస్టు 13:— మహబూబ్ నగర్ జిల్లా ఆత్మకూర్ బ్లాకులో పదునెనిమిది గ్రామాలు, బిజ్నపల్లి బ్లాకులో 24 గ్రామాలు, కొల్లాపూర్ బ్లాకులో 17 గ్రామాలు సాంద్ర వ్యవసాయ పథకం అమలుపరచడానికి ఎన్నుకోబడ్డాయి.

'వాయిస్ ఆఫ్ అమెరికా' ఒప్పందంపై నెహ్రూ హామీ

ఎట్టి నిర్ణయం జరిగినా ప్రభుత్వ విధానాలకు అనుగుణంగానే ఉండగలదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 14:— 'వాయిస్ ఆఫ్ అమెరికా' ఒప్పందంలోని అంశాలపై అమెరికన్ అధికారులతో చర్చలు కొనసాగుతూనే ఉన్నవని. "దీనిపై భారత ప్రభుత్వం ఎట్టి నిర్ణయం గైకొన్నా తప్పనిసరిగా అది మన మౌలిక విధానాలకు అనుగుణ్యంగానే ఉండగలదని" ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు.

భారతదేశంలో శక్తివంతమైన ట్రాన్స్మిటర్ను నెలకొల్పే విషయంపై 'వాయిస్ ఆఫ్ అమెరికా'తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని గురించి ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ఒక ప్రకటన చేస్తూ పైవిధంగా స్పష్టం చేశారు.

ఒప్పందంపై సంతకం జరిగిన తర్వాత భారత ప్రభుత్వ విధానానికి అది అనుగుణ్యంగా లేదనే విషయం వెనువెంటనే స్పష్టమయిందని దానికి సంబంధించిన ప్రయత్నాలను ఇంకా కొనసాగించి నట్లయితే ఇండియా, అమెరికాదేశాల మధ్య స్నేహ సంబంధాలను రచ్చకెక్కించడమే గాక, పెకింగ్ రేడియో సాగిస్తున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని సమర్థవంతంగా ఎదుర్కోనడంలో మన ప్రధాన లక్ష్యంకూడా దెబ్బ తినవచ్చునని శ్రీ నెహ్రూ వివరించారు.

భారత ప్రభుత్వం ఈవిషయాలను అమెరికన్ అధికారులకు తెలియజేసిందని, పైన పేర్కొన్న ఇబ్బందులను తొలగించే విషయంపై ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నవని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఈ ఒప్పందంపై రెండు మూడు సందర్భాలలో నన్ను సలహా అడగడం జరిగింది. కాని ఏదశలో కూడా నేను పూర్తి వివరాలలోకి వెళ్ళలేదు. సంతకానికి ముందు ముక్తసరిగా నాకు కొన్ని విషయాలుమాత్రం చెప్పారు. ఆ దృష్ట్యా ఈ ఒప్పందానికి నేను బాధ్యత వహించవలసి ఉంటుంది" అని అన్నారు శ్రీ నెహ్రూ.

ప్రధాని నెహ్రూ తమ ప్రకటనను పూర్తి చెయ్యడంతోనే సభ్యులు అనేకమంది ప్రశ్నలు అడగడానికి లేచారు.

అయితే స్పీకర్ హుకుమ్సింగ్ అందుకు అనుమతించలేదు. సభలో నిన్న ప్రవేశపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానానికి సంబంధించిన వ్యవహారం ముగిసేవరకు ఎట్టి ప్రశ్నలను అనుమతించదలుచుకోలేదని ఆయన స్పష్టం చేశారు.

శ్రీయుతులు త్రిదిబ్కుమార్ చౌదరి, ఎ. కె. గోపాలన్ (కమ్యూనిస్టు) శ్రీ హేమ్బరువా (పి. ఎస్. పి.) శ్రీమతి ఎస్. బెనర్జీ (ఇండిపెండెంట్) విడివిడిగా ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలను పురస్కరించుకొని ప్రధాని నెహ్రూ నేడు ఈ ప్రకటన చేశారు. విశ్వాస రాహిత్య తీర్మానంపై సోమవారంనాడు చర్చలు జరిగే సందర్భంలో ఈ విషయంపై చర్చ జరుపవచ్చుననీ స్పీకర్ అన్నారు.

ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ లోకసభలో నిన్న ప్రవేశపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానంలో 'వాయిస్ ఆఫ్ అమెరికా' ఒప్పందం విషయం పేర్కొనబడలేదని, కాబట్టి దానిపై విడిగా చర్చ జరగాలని కోరారు.

'దేశరక్షణకు ప్రతిపౌరుడు బాధ్యత వహించాలి'

శ్రీకాకుళం పౌరసన్మాన సభలో గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీనగేశ్ ప్రబోధం

శ్రీకాకుళం, ఆగస్టు 14:— "ఆత్యయిక పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రతిపౌరుడు నడుము బిగించాలి. చైనా దాడి ప్రారంభమైనప్పుడు ఆంధ్ర ప్రజలు ప్రదర్శించిన దేశభక్తి, త్యాగశీలం ప్రశంసింప తగినవి" అని గవర్నర్ జనరల్ ఎస్. ఎం. శ్రీనగేశ్ తనకిక్కడ జరిగిన పౌర సన్మానసభలో అభిభాషించారు.

సభ ప్రభుత్వం ఆర్ట్సుకాలేజీహాలులో జరిగింది. మునిసిపల్ చెయిర్మన్ శ్రీ యం. రామారావు, కమిషనర్ గవర్నర్కు స్వాగతమిచ్చి కౌన్సిలర్లను ఆయనకు పరిచయంచేశారు.

చెయిర్మన్ గవర్నర్కు సమర్పించిన సన్మానపత్రంలో దిగువ విషయాలు పేర్కొనబడినవి:

"శ్రీకాకుళం పట్టణానికి రైలుస్టేషన్ లేకపోవడం పెద్దకొరతగావుంది. ఈ పట్టణం అభివృద్ధికి రైలుస్టేషన్ ముఖ్యావసరం. పాత కళింగరేవుపట్టణంవరకు ఆముదాలవలస రైల్వే లైను పొడిగించాలి.

"ఈ పట్టణం నాగావళితీరాన వున్నది. కనుక వరదబెడద ఈ పట్టణానికి వుంటున్నది. వరదప్రమాదం పట్టణానికి లేకుండా కట్టకట్టడం చాలా ముఖ్యం".

గవర్నర్ తనసమాధానంలో శ్రీకాకుళం మునిసిపాలిటీని అభినందించారు. ముఖ్యమైన రెండంశాలుతప్ప ఈ మునిసిపాలిటీ కోర్కెలేవీ కోరకపోవడం అభినందింపతగ్గ విషయమన్నారు. మునిసిపాలిటీ సూచించిన ఈ రెండుముఖ్య విషయాలను ప్రభుత్వానికి నివేదిస్తానన్నారు. ఆత్యయికపరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రతిపౌరుడు నడుముబిగించాలని, చైనాదాడి ప్రారంభమైనప్పుడు ఆంధ్రప్రజలు ప్రదర్శించిన దేశభక్తి, త్యాగశీలం ప్రశంసనీయమని అన్నారు.

వ్యవసాయ పరిశోధన కేంద్రం సందర్శన

గవర్నర్ ఎ. డి. సి. కెప్టెన్, కలెక్టర్ శ్రీ ఎన్. కె. మురళీధరరావు, పోలీసుసూపరింటెండెంటు శ్రీ హనుమంతనాయుడుతో కలిసి రాగోలులోని వ్యవసాయ డిమాన్స్ట్రేషన్ పరిశోధన కేంద్రం చూశారు. ఈ కేంద్రం యిక్కడికి మూడుమైళ్ల దూరంలోవుంది. డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జి. వి. రత్నం గవర్నర్కు స్వాగతమిచ్చి, జిల్లావ్యవసాయశాఖాధికారి శ్రీ పిచ్చయ్యను ఆయన సిబ్బందిని పరిచయంచేశారు. ఫారంలోని వివిధ భాగాలను ఆయన గవర్నర్కు చూపి, అక్కడ జరుగుతున్న కృషిని తెలియజేశారు. బియ్యం, జొన్నలు, మేలురకంవిత్తనాలు—వీటివిషయమై అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు ఆయన గవర్నర్కు చూపారు.

పరిశోధన కేంద్రం ఆఫీసర్ శ్రీ పి. అప్పారావు ఈ జిల్లాలో గోగునైరా నారపంట చాలా ముఖ్యమని చెప్పారు. ఏటా లక్షయకరాలలో ఈ పంట పండింపబడుతున్నది. ప్రత్తి, జొన్న, చోడి, కొబ్బరి మొదలయిన పంటల పరిశోధన గురించి గవర్నర్ అడిగి తెలుసుకున్నారు.

అనాథ నిలయం

తరువాత గవర్నర్ శ్రీ నగేశ్ అనాథనిలయానికి వెళ్లిచూశారు. అక్కడ ఆయనకు గిల్డ్ ఆఫ్ సర్వీసుకార్యదర్శులు శ్రీ సి. ఎస్. శాస్త్రి, శ్రీ టి. వి. శివరావు స్వాగతమిచ్చారు. వారాయనకు అనాథశరణాలయం చూపారు. ఈ సంస్థకు వెయ్యిరూపాయలు విరాళమిచ్చిన శ్రీ తవిటయ్య (యం. యల్. ఏ)ను, రెండువందలరూపాయల విలువగలబట్టలు విరాళమిచ్చిన శ్రీ నరసయ్యను శ్రీ శాస్త్రి గవర్నర్కు పరిచయంచేశారు. బట్టలను గవర్నర్ అనాథనిలయంలోని బాలబాలికలకు పంచిపెట్టారు. వారిని గవర్నర్ ఆశీర్వదిస్తూ ధైర్యోత్సాహాలతో నడుచుకోవలసినదని ప్రోత్సాహవాక్యాలు పలికారు. శ్రీ జి. వి. లక్ష్మణరావు వందన సమర్పణచేశారు.

పిమ్మట గవర్నర్ జిల్లాస్కౌటుభవనానికి వెళ్లారు. అక్కడ ఆయనకు విద్యాశాఖాధికారి కె. బాపయ్య, జిల్లాస్కౌటుకమిషనర్, జిల్లా గరల్ గిల్డ్ కమిషనర్ కుమారి సత్యవల్లి స్వాగతమిచ్చారు. అనంతరం గవర్నర్ ఆర్ట్సుకాలేజీకి వెళ్లారు. అక్కడ ప్రిన్సిపాల్ శ్రీ రాజమన్నార్ స్వాగతమిచ్చారు. ఎన్. సి. సి. కేడెట్లు లెఫ్టినెంట్ శ్రీ ఎ. వెంకటేశ్వరరావు నాయకత్వాన గార్డ్ ఆఫ్ ఆనర్ యిచ్చారు. కాలేజీకోసి సీనియర్ అధ్యాపకులు గవర్నర్కు పరిచయంచెయ్యబడ్డారు.

అటనుంచి గవర్నర్ జిల్లాకోర్టుకు మోటారులో వెళ్లారు. జిల్లాజడ్జి శ్రీ బి. భాస్కరరాజు స్వాగతమిచ్చి, జుడిషల్ ఆఫీసర్లను పరిచయం చేశారు. న్యాయవాదసంఘంకూడా గవర్నర్కు స్వాగతమిచ్చింది. సంఘం అధ్యక్షుడు శ్రీ సి. నరసింహం స్వాగతపత్రం చదివారు. ఈసంఘంలో నూరుమంది సభ్యులున్నప్పటికీ బార్ రూమ్ అనేది లేదని, బార్ రూమ్ లేని బార్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్లోకెల్ల యిదేనని ఆయన స్వాగతపత్రంలో పేర్కొన్నారు. బార్ రూమ్కు 20 వేలరూపాయలు మంజూరు చేయవలసిందని ఆయనకోరారు. ఈ సొమ్ము ఒకప్పుడు మంజూరై, వినియోగించుకొనక పోవడంచేత, మురిగిపోయిందని పేర్కొన్నారు.

గవర్నర్ తన సమాధానంలో లాయర్లు దేశానికి శ్రేయస్ట్రస్ట్ అనీ, ఆత్యయిక పరిస్థితి నెదుర్కొనడంలో లాయర్లు ప్రముఖపాత్ర వహించాలని చెప్పారు. కార్యదర్శి శ్రీ కె. నారాయణరావు వందన సమర్పణ చేశారు.

శ్రీమతి రాజసులోచన, సుకుమారి, శశికళ (మద్రాసు వాస్తవ్యులు) నృత్యప్రదర్శనం ప్రభుత్వబాలికోన్నత పాఠశాల భవననహాయార్థం రామకృష్ణ థియేటర్లో ఏర్పాటుచెయ్యబడింది. ఘనంగాజరిగిన ఈ ప్రదర్శనానికి గవర్నర్ హాజరైనారు. కలెక్టర్ శ్రీ మురళీధరరావు వందన సమర్పణచేశారు.

యు. పి. మంత్రివర్గ సంక్షోభం

ప్రతికూలవర్గంతో ముఖ్యమంత్రి సంప్రతింపులు

లక్నో, ఆగస్టు 13:— ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త ప్రతికూలవర్గంవారితో తిరిగి సంప్రదింపులను ప్రారంభించారు.

కార్మికశాఖ మంత్రి శ్రీ గోవిందసహాయ్, ముఖ్యమంత్రిని కలుసుకుని ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభాన్ని గురించి చర్చించారు.

శ్రీ సహాయ్ పత్రికా విలేఖరులు కలుసుకోగా, తాను ముఖ్యమంత్రితో ఒక గంట సేపు మాట్లాడాననీ, కాని, పత్రికలకు ఏ విషయమూ చెప్పేందుకు లేదనీ అన్నారు.

రైలుఇంజనుతో మోటారువాన్ ఢీ

క్లీనరుమృతి, డ్రయివరుకు గాయాలు

విజయవాడ, ఆగస్టు 14:— ఇక్కడి సత్యనారాయణపురంవద్ద వున్న లెవెల్ క్రాసింగ్వద్ద, మోటారువాన్తో రైలుఇంజను గతరాత్రి గం. 9—30 లకు ఢీకొన్నది.

మోటారువాన్ క్లీనరు షేకు బాషా వెంటనే మరణించాడు.

ఈ లెవెల్ క్రాసింగుకు కాపలా ఎవరూలేరు. రైల్వేఅధికారులు ప్రమాదస్థలంవద్దకు వెంటనేపోయి మోటారువాన్ క్లీనరును, డ్రయివరును రైల్వే ఆస్పత్రికి హుటాహుటిని తరలించారు. డ్రయివరుకు స్వల్పంగా గాయాలు తగిలాయి.

క్లీనరు కుటుంబానికి రు 500 లు భృతి రైల్వేడివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పి. ఆర్. చోప్రా తక్షణం మంజూరుచేశారు.

ఇంజను ఏటు నడుస్తున్నదీ దానిలైట్ల తీవ్రకాంతిచేత, కార్ డ్రయివరు జాడకట్టలేకపోయినందువల్లా ప్రమాదం సంభవించిందని తెలుస్తున్నది.

ఇంజన్ తాకిడికి వ్యాన్ 100 గజాలదూరంలో పడింది. క్లీనరు మరణించాడు.

బాలభారతి కార్యక్రమం

విజయవాడ, ఆగస్టు 14:— స్వాతంత్ర్య దినోత్సవం నాడు విజయవాడలోని బాలభారతి (గవర్నరుపేట రహమాన్పార్కు పక్క) ప్రారంభోత్సవం సాయంకాలం 5 గంటలకు జరుగుతుంది. సభకు డాక్టర్ జి. ఎస్. రాజు (శాసనమండలి డిప్యూటీ చైర్మన్) అధ్యక్షతవహిస్తారు. విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. ఆదినారాయణ స్కూలుకు ప్రారంభోత్సవం చేస్తారు. మున్సిపల్ చైర్మన్ జనాబ్ ఎస్. ఎం. ఖుద్దూస్ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు. డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (ఎం. ఎల్. ఏ.) డాక్టర్ కె. అప్పమాంబ ప్రసంగిస్తారు.

బ్రిటన్, అమెరికాల ఆయుధ సహాయం

అవకాశాలు హెచ్చుగా కలవని లోకసభలో శ్రీ టి. టి. కె. ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) ఢిల్లీ, ఆగస్టు 14:— పాశ్చాత్య రాజ్యాలనుండి ఆయుధ సహాయానికి అవకాశాలు హెచ్చుగా కలవని లోకసభలో కేంద్ర రక్షణ, ఆర్థికవ్యవహారాల సమన్వయశాఖమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటించారు.

అమెరికా సహాయం గురించి ప్రస్తావించి, బహమాస్ సమావేశంలో యిచ్చిన వాగ్దానం దాదాపు అమలుజరిగినందున అదనంగా సహాయానికి తిరిగి చర్యలు తీసికోవలసిన అవసరం కలదని, ఆయన అన్నారు.

బహమాస్ సమావేశంలో ఆయుధ సహాయానికి విధించిన పరిమితిని అధిగమించడానికి అమెరికనులు ప్రయత్నిస్తున్నారని, ఇది ప్రత్యేకంగా గమనించవలసిన విషయమని శ్రీ కృష్ణమాచారి పేర్కొన్నారు. ఆయుధాల సహాయం విషయంలో ఆయా సైనిక పరికరాల సరఫరాకు విడివిడిగా చర్యలు తీసికోవడం అమెరికా అభిమతమని అన్నారు.

భారతదేశానికి సైనిక సహాయం చేయడం అవసరమని అమెరికా గుర్తించిందని చెపుతూ శ్రీ కృష్ణమాచారి తన ప్రకటనలో ఇంకా యీ విధంగా అన్నారు:

"అమెరికా సహాయం మూడు దశలలో అందే అవకాశం వుంది. ఇందులో మొదటిదశలో అందవలసిన సహాయం దాదాపు పూర్తి అయింది. రెండవదశక్రింద సరఫరా చేయవలసిన ఆయుధాలు గురించి సంప్రతింపులు జరుగుతున్నాయి. ఆగస్టు సెప్టెంబరు నెలలలో విదేశాలకు సైనిక సహాయం కేటాయింపులను అమెరికా కాంగ్రెస్ సభ ఆమోదించిన తరువాత మూడవదశ క్రింద చేయవలసిన సహాయం గురించి వివరాలను తయారు చేస్తారు."

"బ్రిటన్‌కు సంబంధించినంతవరకు బహమాస్ సమావేశంలో ఆయుధ సహాయానికి విధించిన పరిమితి మించి సహాయం చేయడానికి వివరాలను తయారు చేయవలసి వుంది. కాని బహమాస్ ఒడంబడిక క్రింద నిర్ణయించినకోటా మేరకు ఆయుధ సహాయాన్ని త్వరితగతిని పూర్తి చేయడానికి చర్యలు తీసికుంటున్నారు"

"పాశ్చాత్య దేశాలతో సంప్రతింపులు కొనసాగించడానికి మనం ఏర్పాట్లు చేసుకోవాలి. దీని నిమిత్తం ఇండియాలోను, విదేశాలలోను సంప్రతింపుల వ్యవహారాలను చూసే సంస్థలను బలపరచడం అవసరం."

గత మే, జూన్ నెలలలో అమెరికా, బ్రిటన్, కెనడా దేశాలలో జరిపిన తన పర్యటన గురించి శ్రీ కృష్ణమాచారి ఈ ప్రకటన చేశారు. కెనడా సహాయ, సహకారాలు ఇండియాకు లభించగలవన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

శత్రువు అకస్మాత్తుగా దాడిజరిపినప్పుడు వెంటనే ఎదుర్కొనడానికి అవసరమైన సాయుధ బలాలకు ఆయుధాలు అమెరికా నుండి వెంటనే లభించగలవని ఆశిస్తున్నట్లు శ్రీ కృష్ణమాచారి తన ప్రకటనలో వివరించారు.

దేశమాతపిలుపు

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హితవు

హైదరాబాదు ఆగస్టు 14:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దిగువ సందేశం ఇచ్చారు:

"మనం ఈనాడు చరిత్రయొక్క క్లిష్టమైన ఘట్టంలో వున్నాం. కష్టార్జితమైన మన స్వాతంత్ర్యానికి, చరిత్రలో ఎంతో అపఖ్యాతిపాలైన విశ్వాసఘాతుకుడు, నీతిబాహ్యుడు అయిన శత్రువువల్ల ప్రమాద పరిస్థితి ఏర్పడింది. మన జీవిత కాలపు ఈ సవాలును ఎదుర్కోవడానికి అందరూ సంఘటితమై తమశక్తిసామర్థ్యాలను, ధైర్య సాహసాలను సంపూర్ణంగా ప్రదర్శించి, ఈ కఠిన పరీక్షను ఎదుర్కోవలసిందిగా దేశమాత తన యావన్మంది ప్రజలకు పిలుపునిస్తున్నది.

"కేవలం సరిహద్దుల దురాక్రమణ మాత్రమే శత్రువు లక్ష్యం కాదు. మన జీవన విధానాన్ని విచ్ఛిన్నంచేయడం, మన ఆర్థికవ్యవస్థను కుంటుపర్చడం అంతిమంగా జాతిని నిర్వీర్యం చేయడమే అతని ఉద్దేశమని నేను భావిస్తున్నాను. అందువల్ల [illegible] ద్విముఖమైన పవిత్ర బాధ్యతను నిర్వర్తించాలి. ఒకవైపు రక్షణ చర్యలకై ఇతోధికంగా కృషిచేస్తూనే మరొకవైపు మన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికై అభివృద్ధి పథకాలను నిరాటంకంగా అమలుపర్చడానికి కృషిచేయాలి. అంతేగాక మన జీవన విధానాన్ని పరిరక్షించుకోవాలి.

"యీ విపత్కర పరిస్థితిలో ఎవరు ఎంత స్వల్ప విరాళాలు ఇచ్చినా వాటిని రక్షణ కృషికై చేస్తున్నదిగానే పరిగణించాలి. అదేవిధంగా ఎవరు ఎంత అధికంగా యిచ్చినా ఘనంగా భావించరాదు. దక్షిణదేశ ధాన్యాగారంగా ప్రఖ్యాతిగాంచిన ఆంధ్రప్రదేశ్, ఆహారోత్పత్తిని పెంపొందించడం ద్వారా ఆహార రంగంలో జాతీయ రక్షణ కృషిగా తనవంతు బాధ్యతను నిర్వహించ కలుగుతుంది.

అందువల్ల మనముందున్న బృహత్తరమైన యీ కార్యభారాన్ని వహించడానికి మనస్ఫూర్తిగా నేడు మరోసారి దీక్షవహిద్దాము." —జైహింద్

ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14:— భారత రాజధాని నగరంలో స్వాతంత్ర్య దినోత్సవాలు క్రిందటి రాత్రి ప్రారంభమయాయి. చిత్రకళాసంఘం సాంస్కృతిక కార్యక్రమాలు నిన్నరాత్రి ఈ సందర్భంగా జరిగాయి. ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ఈ కార్యక్రమానికి హాజరయారు.

శ్రీ అల్లూరి ఆరోగ్యం

(1 వ పేజీ తరువాయి)

శ్రీ అల్లూరి ఆరోగ్య పరిస్థితి నిన్నటికంటె కొద్దిగా మెరుగైనదని, క్రమేణా పరిస్థితి చక్కబడుతున్నదని డాక్టర్ నాయక్, డాక్టర్ రామచంద్రరావు ఈరాత్రి 11—30 గంటలకు తెలియజేశారు.

శ్రీ అల్లూరి ఇప్పుడు స్పృహలో ఉన్నారని, కొంత ద్రవఆహారాన్ని నోటిద్వారా స్వీకరించగలిగారని డాక్టర్లు పేర్కొన్నారు.

మందులు పనిచేస్తున్నవని చెప్పారు.

శ్రీ అల్లూరిని నేటిరాత్రి చివరసారి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, శ్రీ ఎన్. బి. పి. పట్టాభిరామారావు, శ్రీ పిడతల రంగారెడ్డి కలుసుకున్నారు. వారితో శ్రీ అల్లూరి కొంతసేపు మాట్లాడారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజును ఉస్మానియాఆస్పత్రిలో ఈ సాయంకాలం ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి చూచివచ్చారు.

అతిత్వరలోవిడుదల!
50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పర్షియాదేశపు వీరోచిత చరిత్రాత్మక హిందీచిత్రం!
రుస్తుంసొహ్రాబ్
పృథ్వీరాజ్..ప్రేమ్‌నాథ్..సురయ్యా..ముంతాజ్
ప్రపంచమల్లయోధుడు గోల్డ్‌స్టీన్ *
ఆంధ్రావిడుదల: శ్రీరామాపిక్చర్స్, విజయవాడ-3.
NAVIN

విజయవాడ సంగీతకళాశాలలో క్షేత్రయ్య పదాభినయం చేసిన కుమారి కనకదుర్గ. ఇరువైపుల వున్నవారు శ్రీ పసల సూర్యచంద్రరావు, నీలంరాజు వెంకటశేషయ్య గార్లు

నెల్లూరులో పట్టుకున్న చక్కెర లారీలు

విడుదల చేసినట్టు వార్త

మద్రాసు, ఆగస్టు 14:— నెల్లూరులో ఆగస్టు 8 వ తేదీన అధికార్లు స్వాధీనపర్చుకున్న తొమ్మిది లారీల చక్కెర విడుదల చేయబడింది. ఈసరుకు మద్రాసు నగరానికి ఉద్దేశించబడిందని మద్రాసులోని అధికార్లు నివేదించినమీదట పై చర్య తీసుకోబడింది..

పుయ్యూరు నుంచి వస్తున్న చక్కెర లారీలను కలెక్టర్ ఆదేశాల ప్రకారం అనుమానంపై నిలిపివేయడం జరిగింది.

సంజీవయ్య వివరణ

(1 వ పేజీ తరువాయి)

అందులో ఇరువర్గాల నాయకులు ప్రతిష్టంభనను తొలగించడానికి పరస్పరం ప్రయత్నించాలని స్పష్టంగా తెలియ చేయబడిందనీ ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసులో వడపోత సంఘాల నిర్ణయాలపై వివిధ రాష్ట్రాలనుంచి కూడా ఎ. ఐ. సి. సి. కి ఫిర్యాదులు అందాయని, ఎక్కడైతే అవసరమని తోస్తుందో అక్కడకు ఎ. ఐ. సి. సి. తన ప్రత్యేక ప్రతినిధులను పంపి ఫిర్యాదులను పరిశీలించమని కోరుతుందనీ, అలాగే ఆంధ్రప్రదేశ్‌కు కూడా తన ప్రతినిధి పంపడం జరిగిందనీ, ఎ. ఐ. సి. సి. ప్రతినిధుల నిర్ణయాలు తుది నిర్ణయాలేననీ ఆయన పేర్కొన్నారు.

ఆగస్టు 2 వ జరిగిన పార్లమెంటరీ బోర్డు సమావేశం పంజాబ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, కేరళ మొదలైన రాష్ట్రాలలోని కాంగ్రెసు వాదులలో వచ్చిన తగాదాలను పరిశీలించడానికి తనకు అధికారం ఇచ్చిందనీ, తాను ఉత్తర ప్రదేశ్ నాయకులతో మాట్లాడాననీ, వారి తగాదాలు పరిష్కారం కాగలవనే ఆశ తనకు కలదని ఆయన చెప్పారు.

ఇతర రాష్ట్రాల తగాదాలను కూడా తాను తీసుకుంటాననీ అవసరమైతే చర్చలకు ఇరువర్గాల వారినీ ఢిల్లీకి పిలవడం జరుగుతుందనీ శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలను గురించి అడగ్గా తన కార్యదర్శి చేసిన ప్రకటనకుమించి ఏమీ చెప్పనన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని ఇరువర్గాల మధ్యా సామరస్యం సాధించడానికే 'సంస్థ' ఎన్నికలు వాయిదా వేసినట్లు ఆ ప్రకటనలో స్పష్టంగా తెలియజేయబడిందన్నారు. ఈ విషయంలో తోడ్పడమని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్‌ను కోరినట్లు ఆయన దానికి అంగీకరించినట్లు శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఇందుకోసం అవసరమైతే ఇరువర్గాలవారినీ ఢిల్లీకి రమ్మనమనవచ్చునని ఆయన సూచించారు.

వివిధ రాష్ట్రాలలోని వర్గాల మధ్యగల విభేదాలు పరిష్కారం అయే సూచనలు కనిపిస్తున్నాయనీ ఇది చాలా సంతోషకరమైన విషయమనీ శ్రీ సంజీవయ్య అన్నారు.

కాంగ్రెసు సంస్థ కార్యక్రమాలలో పాల్గొనడానికి వీలుగా ఉన్నత పదవులను నిర్వహిస్తున్న కాంగ్రెసు మహా నాయకులంతా రాజీనామా చేయాలని ఎ. ఐ. సి. సి. ఇటీవల ఆమోదించిన తీర్మానం గురించి అడగ్గా ఈ తీర్మానం ద్వారా మంచి ఫలితాలు చేకూరగలవన్నారు.

ఈ విషయంలో రాజాజీ భావాలతో తాను ఏకీభవింపజాలనన్నారు.

లంచగొండితనం అవినీతి ఆరోపణలు విచారించడానికి, కాంగ్రెసు సంస్థ కార్యక్రమాలను అమలు జరపడానికీ, నిధుల సేకరణకూ, ఎ. ఐ. సి. సి. నియమింపదలచిన మూడు కమిటీల సభ్యుల పేర్లు ఆగస్టు 20 తర్వాతగాని ఖరారు చేయబడవని ఆయన చెప్పారు.

అధికార పదవులను వదిలిపెట్టి, కాంగ్రెసు సంస్థకై కృషి చేయగలవారి పేర్లను ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆరోజున ప్రకటించగలరు.

కాంగ్రెసు సంస్థకు 40 లేక 50 మంది కాంగ్రెసు అగ్రనాయకుల సేవలు కావలసి వుంటుందనీ, వారిలో ముఖ్యమంత్రులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులూ వుండగలరనీ ఎవరెవరు ఎలా ఈ పనికి నియమింపబడేదీ అంతా ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు పూర్తిగా వదిలివేయబడిందని శ్రీ సంజీవయ్య చెప్పారు.

అధికారం వదిలిపెట్టే ముఖ్యమంత్రుల స్థానంలో ఎవర్ని నియమించేదీ ఇంకా నిర్ణయం కాలేదని కూడా ఆయన చెప్పారు.

ఈ సమస్యలు చారిత్రాత్మక తీర్మానం, మారుతున్న పరిస్థితులు దృష్టిలో వుంచుకుని పరిశీలించడం జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

శ్రీ సంజీవయ్యతోబాటు ప్రతికూలవర్గ నాయకులు శ్రీయుతులు వి. బి. రాజు, పిడతల రంగారెడ్డి, కొండా లక్ష్మణ్, ఎన్. బి. పి. పట్టాభి రామారావు, ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ తులసీదాస్ జాధవ్, కూడా ఢిల్లీ నుంచి వచ్చారు.

వారికి పి. సి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. పి. చంగల్రాయనాయ్డు, కార్యదర్శులు జే. చొక్కారావు, పెమ్మరాజు వెంకటరావు గారలు స్వాగతం చెప్పారు.

శ్రీ సంజీవయ్య ఆగస్టు 16 వ గాని 17 వ గాని ఢిల్లీ వెడతారు.

క్షేత్రయ్య పదాలు

సభ్యమైనవాటినే అభినయించాలని శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య సూచన

విజయవాడ, ఆగస్టు 13:— పదకర్తలలో సాటిలేనివాడనదగిన క్షేత్రయ్య పదాలలో అసభ్యమైనవి కొన్ని కలవనీ, శాస్త్రదృష్టిచే ఒకవేళ అవి సమర్థనీయములే అయినా దేశకాల పాత్రల పాటింపు లేకుండా సర్వత్రా ప్రదర్శనీయములు కావనీ ఆంధ్రప్రభ ఎడిటర్ శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య నేడిక్కడ ప్రభుత్వ సంగీత కళాశాలలో జరిగిన క్షేత్రయ్య త్రిశతవర్ధంతి ఉత్సవ సభకు అధ్యక్షతవహిస్తూ చెప్పారు. సభలలో అట్టి పదాలను నిషేధించడం సముచితమని అన్నారు.

వెనుకటి రోజులలో వేశ్యాంగనలు బహిరంగ సభలలో వీటిని అభినయం చేసేవారు. నేడా జాతి లేదు. ప్రస్తుతం కులస్త్రీలే నాట్యప్రదర్శనలను నిర్వహిస్తున్నారు. అందుచేత, శృంగార పదాభినయంలో సభ్యతాసభ్యతలను పాటించడం నేడు మరింత అవసరమని కూడా వారన్నారు.

పదకవితా పితామహుడుగా ఎన్నదగిన మహానీయుడు అన్నమయ్య. అయినా, సంగీత, సాహిత్య అభినయకళల సరససమ్మేళనమునకు క్షేత్రయ్య అసమానుడు.

ఈయనపదాలను ఇతరభాషలలోనికి అనువదించడానికి ఒకమాత్రానూ అలవికాదు. తిరిగి అంతటి వాడే ఆపనికి పూనుకోవాలి. ఇట్టి ఉత్తమ వాగ్గేయకారుని త్రిశత వార్షికోత్సవములు నిర్వహించడానికి పూనుకున్న ఆంధ్రప్రదేశ్, సాహిత్య, సంగీత నాటక అకాడమీలవారేమి, నేటి సభనేర్పాటుచేసిన ప్రభుత్వ సంగీత కళాశాల నిర్వాహకులేమి అభినందనీయులు.

శ్రీ ఎన్. రాజశేఖరం వందనసమర్పణ చేసినపిదప కుమారి వర్రా కనకదుర్గ నాట్య ప్రదర్శనం జరిగింది.

కుమారి కనకదుర్గ తాను నేర్చుకున్న విద్యను ప్రదర్శించడమేగాక, ఆమెలో కల్పనాశక్తి కూడా ఉన్నదని, ఆమెలో ఆంగిక, సాత్త్విక, వాచిక అభినయాలు సరసమైన రీతిలో సమ్మేళనం పొంది చాలా సహజంగా ఉంటవని, అట్టిది అజన్మసిద్ధంగా ఏర్పడవలసిన విశేషమని శ్రీ వెంకటశేషయ్యగారు అన్నారు.

చెరకు ధరపై ప్రభుత్వ నిర్ణయం

శ్రీ థామస్ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 13:— 1963—64 లో 9.4 శాతం పంచదార దిగుబడికి అనుగుణంగా చెరకుధర మణుగుకు 1—65 రూపాయల ధర వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1962—63 లో 9.8 శాతం పంచదార దిగుబడికి అనుగుణంగా మణుగు చెరకుధర 1.62 రూపాయలుగా నిర్ణయించబడిది.

శ్రీ యశ్‌పాల్‌సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ థామస్ చెరకుధర వివరాలను గురించి ప్రకటించారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 14:— రాజ్యసభసభ్యుడు శ్రీ సత్యచరణ్ మృతిపట్ల సంతాపసూచకంగా నేడు రాజ్యసభలో సభ్యులు ఒక నిమిషంసేపు మౌనంవహించారు.

పార్లమెంటు ఎదుట కాంగ్రెస్, ప్రతిపక్షాల జంట ప్రదర్శనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14:— నేటి ఉదయం పార్లమెంటు ఎదుట రెండు ప్రదర్శనలు పెద్దఎత్తున జరిగాయి. ఇందులో ఒకటి కమ్యూనిస్టేతర రాజకీయ పక్షాలు నిర్వహించాయి. ఈ ప్రదర్శకులు అధిక ధరలు, నిర్బంధ డిపాజిట్ పథకం వ్యతిరేకించగా, స్థానిక కాంగ్రెసుసంస్థ నిర్వహించిన రెండవ ప్రదర్శనలో పాల్గొన్న ప్రదర్శకులు కాంగ్రెసు ప్రభుత్వ విధానాలను బలపరిచారు.

ఈ ప్రదర్శనలు రెండూ ఒకసారే జరిగాయి. రామలీలా మైదానంనుంచి 20 వేలమంది ప్రజలు పెద్ద వూరేగింపులో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ బయలుదేరి వచ్చారు. ప్రదర్శకులు "ధరలను అరికట్టాలి లేదా నెహ్రూ రాజీనామా చేయాలి' "నిర్బంధ పొదుపు పథకం రద్దు చేయాలి, 'దేశసరిహద్దులను రక్షించలేని ప్రభుత్వం అధికారంలో వుండతగదు" అనే నినాదాలు వ్రాసిన అట్టలను ధరించారు.

ప్రతిపక్షాలకు చెందిన ప్రదర్శకులు వూరేగింపు కొనసాగుతుండగా కాంగ్రెసు జెండాలు ధరించిన 5 వేల మంది ప్రజలకు పైగా ప్రభుత్వ విధానాలను పూర్తిగా బలపరిచే నినాదాలు చేసుకుంటూ వూరేగారు. ఈ ప్రదర్శనను ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు, ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలకుగల ఏకీభావాన్నితెలియజెప్పేందుకు లాంఛనప్రాయంగా ఏర్పాటుచేసింది.

పార్లమెంటు భవనం ఎదుట ఈ రెండు వర్గాలకు చెందిన ప్రదర్శకులూ రెండుగంటలసేపు నినాదాలు చేశారు.

పార్లమెంటు కార్యక్రమం ప్రారంభం అయే సమయానికి సరిగా 11 గంటలప్పుడు వారు ఒకదానికి ఎదురుగా ఒకటి వున్న పార్లమెంటు భవనం గేట్లువద్దకు వచ్చారు.

ఉక్కు టోపీలను ధరించిన వెయ్యిమంది పోలీసులకు పైగా అక్కడ కావలా వున్నారు. పార్లమెంటు భవనం చుట్టూ కూడా కావలా వుంచబడింది. ప్రతిపక్షాలకు చెందిన ప్రదర్శకులు పార్లమెంటు వీధిలోనూ, కాంగ్రెసుకు చెందిన ప్రదర్శకులు విజయ చౌక్‌లోనూ వున్నారు.

ప్రతిపక్షాల ప్రదర్శనను జనసంఘ్, పంజాబ్ ఐక్య సంఘటన, స్వతంత్రపార్టీ, పంజాబ్ ప్రజా సోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, అకాలీదళం (తారాసింగ్ వర్గం), రిపబ్లికన్ పార్టీలు ఏర్పాటు చేశాయి.

ఈ ప్రదర్శనకు అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్, దేవీదయాళ్, బాలరాజ్ మధోక్, రాజ్‌నారాయణ్‌సింగ్ ప్రభృతులు నాయకత్వం వహించారు.

కాంగ్రెసుజెండాలతో 20 మోటార్‌సైకిళ్లు రెండవ ప్రదర్శన ముందు నడిచాయి.

ఈ ప్రదర్శకులకు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మీర్ ముస్తాక్ అహ్మద్, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయరు శ్రీ దేశ్‌రాజ్ శ్రీయుతులు బ్రహ్మ ప్రకాశ్, శివచరణ్ గుప్త, కుమారి శాంతాసిన్హ, సంతోష్‌సింగ్ మొదలైన పార్లమెంటు సభ్యులు నాయకత్వం వహించారు.

శ్రీ జాదవ్ ప్రకటన

[1 వ పేజీ తరువాయి]

దున, ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలలో వివిధవర్గాల మధ్య తగాదా కొనసాగడం మంచిది కాదని, ఏకగ్రీవంగా ఎన్నికలను నిర్వహించడం ఉత్తమమని శ్రీ జాధవ్ అన్నారు.

ఢిల్లీకి పోయినసారి వెళ్లినప్పుడే ప్రదేశ్ కాంగ్రెస్‌లో ఇరువర్గాల మధ్య సమైక్యతను సాధించడానికి ప్రయత్నించాలని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి సూచించారని ఆతరువాత రెండువర్గాల నాయకులను ఢిల్లీకి పిలిపించి హోం మంత్రి సంప్రతింపులు జరిపిన విషయం తెలిసినదేనని శ్రీ జాధవ్ వివరించారు. హోంమంత్రి సంప్రతింపులు జరిపినప్పటికీ సమైక్యత సాధ్యం కాలేదని, అప్పట్లో పరిస్థితి అనుకూలంగా లేకపోవడమే కారణమని శ్రీ జాధవ్ అన్నారు.

"ఎ. ఐ. సి. సి. తీర్మానందృష్ట్యా నూతన పరిస్థితి ఏర్పడినందున తగాదాలు ఎందుకు కొనసాగించడం అనవసరమని కాంగ్రెస్‌వాదులు భావిస్తున్నారు. ఎ.ఐ.సి.సి. సమావేశం సమయంలో ప్రదేశ్ కాంగ్రెస్‌లోనిరెండువర్గాలనాయకులు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని తిరిగి కలుసుకున్నారు. ఆతరువాత ప్రదేశ్ కాంగ్రెస్‌లో సమైక్యతను సాధించవలసిందని శ్రీ చవన్‌ను కోరడం జరిగింది. అందుచేతనే ఏకగ్రీవంగా ఎన్నికలను నిర్వహించడానికై ప్రస్తుతం ఎన్నికలను వాయిదా వేశారు" అని అన్నారు శ్రీ జాధవ్.

ఎన్నికలను వాయిదా వేసినట్లు జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లందరకు తెలియజేశామని, ఇక వారందరు తమ రాష్ట్రాలకు వెళ్లిపోవచ్చునని ఆయన అన్నారు. ఎన్నికల నిర్వహణకు నూతన కార్యక్రమాన్ని రూపొందించేవరకు ఇప్పుడు తయారు చేసిన ఎన్నికల కార్యక్రమం అమలు జరగదని ప్రకటించారు.

రాష్ట్ర కాంగ్రెస్‌లో సమైక్యతను సాధించడానికి చొరవతీసికోవలసిన బాధ్యత శ్రీ చవన్‌పై కలదని, శ్రీ చవన్‌కు హైదరాబాదుకు వచ్చే అవకాశం కలదని, లేదా రెండు పక్షాల నాయకులను ఢిల్లీకి పిలిపించవచ్చునని శ్రీ జాధవ్ సూచించారు.

"కాంగ్రెస్‌వాదులకు తమలో తమకు భేదాభిప్రాయాలు వుండవచ్చు. కాని ఎ. ఐ. సి. సి. ఆదేశానుసారం చీటికిమాటికి పత్రికలకు ప్రకటనలను యివ్వడంద్వారా రచ్చకెక్కరాదు. రాజీని సాధించడమే తమ లక్ష్యంగా కాంగ్రెస్‌వాదులు భావించాలి" అని అన్నారు శ్రీ జాధవ్. ఈ సందర్భంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య ప్రకటనను శ్రీ జాధవ్ ఉదహరించారు.

తెనాలి, ఆగస్టు 14:— ఇక్కడి వాహట్ చౌకు సబుపోస్టాఫీసు వాహట్ మెయిన్‌రోడ్డులోని శ్రీ వేల్పుల గంగయ్య విశాలభవనంలోకి మార్చబడింది.

త్వరలో ఐదు రివరు బోర్డులు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 13:— అయిదు "రివర్ బోర్డులను" త్వరలో కేంద్ర ఇరిగేషన్ శాఖ ఏర్పాటు చేయబోతున్నది. (1) మహానది (2) తాపి (3) మాహి (4) సట్లెజ్ — బియాస్ — రావి (5) చెనాబ్.

(1) కృష్ణా—గోదావరి (2) యమున (3) అజయ్—భాగీరథి (4) కావేరి (5) నర్మదా నదులకు "రివర్ బోర్డులు" ఏర్పాటు చేసే ప్రతిపాదనలను పరిశీలిస్తున్నారు.

సాంకేతిక సహాయం, పరిపాలనా సమన్వయం నిమిత్తం ఒక కేంద్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేయదలిచారు.

ప్రారంభంలో బోర్డు లన్నిటికీ ఒకే అధ్యక్షుడు ఉంటారు. ప్రతి బోర్డులో ఆయా రాష్ట్రాల చీఫ్ ఇంజినీర్లు ఉంటారు.

ఈ ఏడాదికి దాదాపు ఆరులక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనావేశారు.

హైద్రాబాదు-మచిలీపట్నం రాత్రి బస్సుసర్వీసులో మార్పు

హైద్రాబాద్ ఆగస్టు 13:— గుడివాడ, పామర్రుల మధ్య రోడ్డు బాగా లేనందున హైదరాబాదు, మచిలీపట్నాల మధ్య ప్రారంభించదలచిన రాత్రి బస్సు సర్వీసులో కొంత మార్పు చేశారు.

ఈ రోడ్డు బాగుపడేవరకు గుడివాడ, పామర్రుల మధ్య బస్సు ప్రయాణంవుండదు, హైదరాబాదు నుండి సరాసరి మచిలీపట్నానికి విజయవాడ, పామర్రుల మీదుగానే బస్సులు ప్రయాణం చేయగలవు. ఈ మార్పు ఫలితంగా ఇంతకుముందు నిర్ణయించినట్లు మచిలీపట్నానికి ఉదయం 6—30 గంటలకు కాక 5—18 గంటలకే బస్సు చేరుకోగలదు. హైదరాబాదు నుండి మామూలుగా రాత్రి ఎనిమిది గంటలకు బస్సు బయలుదేరుతుంది. మచిలీపట్టణం నుండి బస్సు బయలుదేరుకాలం తొమ్మిది గంటలకు నిర్ణయించారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 14:—

నిన్నటి క్లోజింగ్	33.45
నేటి ఓపెనింగ్	33.50

కొత్త మర్ఫీ

మోడెల్ టిఏ/టియు 0552
ఆల్‌వేవ్ • 3 బ్యాండ్ • పియానో-కి స్విచ్ • ఎసి-అండ్ [illegible]
• ధర రు. 330/—
సేల్స్ డ్యూటీ సహా. అమ్మకం పన్ను మరియు ఏవైనా ఇతర స్థానిక పన్నులు అదనం
• మహారాష్ట్రలో తప్ప భారత దేశమంతట [illegible]
murphy radio
మర్ఫీ రేడియో మీ గృహానికి [illegible]
NATIONAL MRI [illegible]


ELEPHANT BRAND
బిర్లా జూట్ తివాసీలు
అందానికి మరియు ఉపయోగానికి
తయారుచేసినవారు:
బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,
జూట్ కార్పెట్సు & వెబ్బింగ్సు డిపార్టుమెంటు,
14, రాధా బజార్ సందు, కలకత్తా—1. ఫోన్: 22-4465. తంతి: JUTWEAVE
ఆంధ్ర, మద్రాసు, కేరళకు సెల్లింగ్ రిప్రెజెంటేటివ్‌లు:
మోడరన్ ట్రేడ్ ప్రమోటర్స్,
గాంధీనగర్, విజయవాడ—3. తంతి: PROMOTERS ఫోన్: 457.
42, లింగిచెట్టి వీధి, మద్రాసు—1 తంతి: JUTEMAT ఫోన్: 73718

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున
వర్తక, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలవారికి మా శుభాకాంక్షలు!
అటు మద్రాస్, మైసూర్, ఇటు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా స్టేటువరకు యీ క్రింది బ్రాంచీల ద్వారా యం. జి. బ్రదర్సు, హెచ్. ఓ. ఎమ్మిగనూరు లారీ సర్వీస్ అసోసియేట్సుగా త్వరితముగా, అతి జాగ్రత్తగా, సకాలములో మీ సరకుల రవాణాను చేయగలమని సంతోషపూర్వకంగా తెలియజేయుచున్నాము.
—: బ్రాంచీలు :—
మద్రాస్ (ఫోన్: 32368), గుంటూరు (ఫోన్: 1014), ఏలూరు (ఫోన్: 235), తాడేపల్లిగూడెం (ఫోన్: 85), తణుకు (ఫోన్: పిపి 48), నిడదవోలు (ఫోన్: పి.పి. 60), భీమవరం, మార్టేరు, పాలకొల్లు, రాజమండ్రి హెచ్. ఓ. (ఫోన్: 180), అమలాపురం, రాజోలు, ద్వారపూడి, అనపర్తి, సామర్లకోట, కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు, తుని, అనకాపల్లి (ఫోన్: 164) విశాఖపట్నం, విజయనగరం (ఫోన్: 180) గరివిడి, చీపురుపల్లి, రాజాం, పొందూరు, శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, టెక్కలి, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం, బరంపురం,
మా అసోసియేట్సు యం. జి. బ్రదర్సు, హెచ్. ఓ. ఎమ్మిగనూరు వారి బ్రాంచి ఆఫీసులు:
ఆదోని, అనంతపూర్, ఆత్మకూరు, ఆలూరు, బెంగుళూరు, బళ్ళారి, చిక్‌బళ్లాపూర్, చిలకలూరిపేట, చిత్తూరు, కడప, కంబం, ధర్మవరం, ద్రోణాచలం, గిద్దలూరు, గుత్తి, గూడూరు, గుంటకల్, గుంటూరు, హిందూపూర్, హాస్‌పేట, హైదరాబాదు, జమ్మలమడుగు, కదిరి, కాళహస్తి, కళ్యాణదుర్గ, కావలి, కొడుమూరు, కర్నూలు, మడకశిర, మదనపల్లి మద్రాస్, మార్కాపూర్, ములకలచెరువు, నందికొట్కూరు, నంద్యాల, నరసరావుపేట, నెల్లూరు, ఒంగోలు, పలమనేరు, పమిడి, పావగడ, పెనుకొండ, ప్రొద్దుటూరు, రాయచూరు, రాయదుర్గ, సికింద్రాబాదు, తాడిపత్రి, తిరుపతి, ఉరవకొండ, వెల్లూరు, ఎమ్మిగనూరు, పాటికొండ, యాదికి, చింతామణి, రాయచోటి, మహబూబునగర్, చీరాల, విజయవాడ.
భారత మోటారు పార్శిల్ సర్వీస్
గ్రామ్: పార్శిల్ (రిజిష్టర్డు) ఫోన్: 180
హెడ్డాఫీస్: రాజమండ్రి

అస్సాం మంత్రుల రాజీనామాలు

షిల్లాంగ్, ఆగస్టు 13:— రాష్ట్ర రాజధానిలోగల అస్సాం మంత్రివర్గంలోని సభ్యులు, ఒక స్టేట్ మంత్రి తమ రాజీనామా పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహాకు నిన్న అందజేశారు. వారంతా కాంగ్రెస్ సంస్థ అభివృద్ధికై పనిచేయడానికి సిద్ధంగా-వున్నామని ముఖ్యమంత్రికి చెప్పారు.

శ్రీ చాలిహా ఏ. ఐ. సి. సి. సమావేశానికి రకరకాంతరాలవల్ల వెళ్ళలేక పోయారు.

ఆయన తన రాజీనామాను ప్రధాన మంత్రికీ, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యకూ ఆదివారంనాడు పంపించారు. ఏ. ఐ. సి. సి. నిర్ణయానుసారం, కాంగ్రెసు సంస్థ కార్యక్రమాలను నిర్వహించడానికి సిద్ధంగా వున్నానని ఆయన తెలియజేశారు.

రాజధానిలో లేని ఇతర మంత్రులు, డిప్యూటీ మంత్రులు ఇక్కడకు తిరిగి వచ్చిన వెంటనే తమ రాజీనామాలను సమర్పిస్తారని తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు రష్యా వాగ్దానం చేసిన సహాయం

మహమ్మద్ షోయిబ్ అసంతృప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 14:— సోవియట్ యూనియన్ పాకిస్తాన్‌కు వాగ్దానం చేసిన సహాయం చెప్పుకోతగినంతగా లేదని పాకిస్తాన్ ఆర్థికమంత్రి మహ్మద్‌షోయిబ్ క్వెట్టాలో జరిగిన ఒకసమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

ఐతే సహాయం ఎక్కడనుంచి వచ్చినా స్వీకరించడానికి పాకిస్తాన్ సిద్ధంగావున్నదని కాని అలాంటి సహాయానికి నిర్బంధాలు ఏవీ వుండరాదని ఆయన అన్నారు.

ఇటీవల ఏర్పడిన అంతర్జాతీయపరిస్థితుల వల్ల పాకిస్తాన్‌కు పరసహాయంలో ఏమైనా మార్పువున్నదా అని ప్రశ్నించగా అలాంటిది ఏదీ ఇంతవరకూ జరగలేదని ఆయన చెప్పారు. 'తార్‌బెలా'డాం పాకిస్తాన్ నిర్మించడానికి

రష్యాలో ముగ్గురికి మరణ దండన

వస్తువులు దొంగిలించి అమ్ముకున్న నేరానికి

మాస్కో, ఆగస్టు 13:— స్త్రీలు ధరించే స్వెట్టర్లు, జాకెట్లు దొంగిలించి, వాటిని అక్రమంగా అమ్ముకున్న నేరానికి ముగ్గురు వ్యక్తులకు మరణదండన విధించబడింది. ఈ ముగ్గురిలో ఒకతను ఒకఫ్యాక్టరీ చీఫ్ అకౌంటెంట్

'యుక్రేనియన్ ప్రావద' వార్తాపత్రిక తాజా సంచికలో, దొంగతనాలు చేస్తూ లంచాలు పుచ్చుకుంటున్న ఒక 'ముఠా'ను కోర్టువారు విచారించారని, ముగ్గురు నేరస్థులకు ఒక్కొక్కరికి 15 సంవత్సరాల చొప్పున శిక్ష విధించబడిందని తెలియజేయబడింది.

నిర్మాయించుకున్నదని శ్రీ షోయిబ్ అన్నారు. సింధునదిలో యథ ఒడంబడికలోనే 'డాం' నిర్మాణం చేర్పబడివున్నదని ఐతే అప్పుడు దాని పేరును మాత్రం ప్రత్యేకంగా పేర్కొనలేదని ఆయన వివరించారు.

ఎగుమతి వ్యాపారాభివృద్ధిపై రాజ్యసభ సభ్యుల సూచనలు

—: x :—

బిల్లుపై మంగళవారం జరిగిన చర్చ వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14:— ఎగుమతి వ్యాపారం అభివృద్ధి చేయడానికి రూపొందించిన బిల్లుపై నిన్న రాజ్యసభలో కొంతవరకు చర్చ జరిగింది. ఈ బిల్లును లోగడ లోకసభ ఆమోదించింది.

మధ్యప్రదేశ్‌నుంచి ఎన్నికైన జనసంఘం సభ్యుడు శ్రీ పి. ఎం. లోర్ని(?) మాట్లాడుతూ ఎగుమతి వ్యాపారాభివృద్ధికి ఇలాంటి బిల్లు అవసరమే నన్నారు. ఆయన ఈ బిల్లు నిబంధనలలో అధికారులకు ఎక్కువ అధికారం ఇవ్వడాన్ని విమర్శించారు.

చిన్న వ్యాపారస్థులకు ఎగుమతుల సౌకర్యాలు కలుగ చేయాలన్నారు. రాజస్థాన్‌నుంచి ఎన్నికైన శ్రీ ఎన్. సి. కాస్లీవాల్ మాట్లాడుతూ బిల్లును బలపరిచారు. ఎగుమతి చేసే వస్తువుల నాణ్యతను అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉత్తరప్రదేశ్ నుంచి ఎన్నికైన శ్రీ అర్జున్ అరోరా మాట్లాడుతూ బిల్లులోని అంశాలు సరిగా లేవన్నారు. ఈ అంశాలను దేశంలో వినియోగించే వస్తువులకు ఎందుకు వర్తింపచేయలేదో కారణం తెలియజేయమని కోరారు. గుజరాత్‌నుంచి ఎన్నికైన కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ సురేష్‌దేశాయ్ మాట్లాడుతూ ఎగుమతులు పెంపొందించడానికి ఈ బిల్లు అవసరమని ఒడలకు, సరుకు ఎక్కించే సమయంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టగలదని ఆశిస్తున్నానన్నారు.

మైసూరుసభ్యుడు శ్రీ డి. పి. కర్మార్కర్ (కాం) మాట్లాడుతూ భారతదేశం ఎగుమతులు తగినంతగా అభివృద్ధి చెందాయని, వస్తువుల నాణ్యత కూడా పెరిగిందని అన్నారు. ప్రతిపక్షం వారు అతిశయోక్తులు చెప్పకూడదన్నారు. దేశంలో ఉపయోగించుకునే వస్తువుల నాణ్యతను అభివృద్ధిచేయడానికి ఇండియన్ స్టాండర్డ్సు ఇన్‌స్టిట్యూట్ విజయం సాధించిన దన్నారు. వస్తువుల నాణ్యాన్ని పరిరక్షించడానికి తగిన అంశాలు ఈ బిల్లులోలేవని శ్రీ ఆరోరా అనడంలో అర్థం లేదన్నారు.

పంజాబ్ సభ్యుడు శ్రీ దివాన్ చమన్‌లాల్ మాట్లాడుతూ రష్యాలో ఏర్పాటుచేసినటువంటి ప్రదర్శనలను వివిధదేశాలలో ఏర్పాటుచేయడం అవసరమని అని భారతీయ వస్తువుల ఎగుమతుల అభివృద్ధికి తోడ్పడగలదని అన్నారు.

శ్రీమతి సీతాపరమానంద్ కూడా ప్రసంగించిన తర్వాత సభ బుధవారంనాటికి వాయిదా పడింది.

ఒరిస్సా రాష్ట్రంలో వినోబాభావే పర్యటన ప్రారంభం

శ్రీ బిరేన్ మిత్రా ప్రభృతుల స్వాగతం

జాగిపొద, ఆగస్టు 14:— ఆచార్య వినోబా భావే పాదయాత్ర జరుపుతూ నిన్న ఒరిస్సా రాష్ట్రంలో ప్రవేశించారు. ఆయనకు నిన్న ఉదయం సువర్ణరేఖ నది గట్టుమీద ఇక్కడకు 28 మైళ్ళ దూరంలోగల టీహార్, ఒరిస్సా నరిహద్దు వద్ద ప్రముఖ సర్వోదయ నాయకుడు ఆచార్య హరిహర్, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్ర ప్రభృతులు అనేకులు ఆచార్య వినోబా భావేకు ఘనమైన స్వాగతం చెప్పారు. అక్కడకు చేరిన ప్రజాసమూహం 'సంత్ వినోబాకీ జై' అనే నినాదాలు చేశారు.

1955 వ సంవత్సరంలో ఆచార్య భావే ఒరిస్సాలో రెండు నెలలు పర్యటించి భూదానం క్రింద ఒకటిన్నర లక్షల భూమిని సంపాదించారు. ఆయనకు 800 గ్రామాలు గ్రామదానంగా లభించాయి.

ఆచార్య భావే ఇప్పుడు ఒరిస్సాలో నాలుగు నెలలపాటు వుంటారని భూదాన కార్యాలయం ద్వారా తెలిసింది.

అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థకు రాక్ ఫెల్లర్ సహాయం

రెండు లక్షల డాలర్లు మంజూరు

న్యూఢిల్లీ, ఆగస్టు 14:— అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థకు రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ 2,00,000 డాలర్ల గ్రాంటును మంజూరు చేసినట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

ఈ సొమ్ము 1966 వరకూ శిక్షణకేంద్రానికి కావలసిన ఆదనపుబోధనా పరికరాలు, ఇటీవల పూర్తి అయిన క్లినికల్‌సైన్సు లేబరేటరీలకు ఉపయోగిస్తారు. 1958 నుంచి దీనితో ఇంతవరకు రాక్‌ఫెల్లర్ సంస్థ ఒకమిలియన్ డాలర్లను ఈ సంస్థకు గ్రాంటుగా ఇచ్చింది.

రాక్‌ఫెల్లర్‌సంస్థ వైద్యనిపుణుడు సభ్యులు 1958 నుంచి న్యూఢిల్లీలోవుంటూ కార్యక్రమం మొదలైన విషయాలపై సలహాలు ఇస్తున్నారు.

శ్రీ కన్నంవార్ రాజీనామా

బొంబాయి, ఆగస్టు 13:— ప్రభుత్వంలో పనిచేస్తున్న నాయకులు కాంగ్రెసు సంస్థ కార్యక్రమాన్ని చేపట్టాలని ఏ. ఐ. సి. సి. తీర్మానించిన వెంటనే తాను తన రాజీనామాను ప్రధానమంత్రికి సమర్పించానని, బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

రాష్ట్ర కాంగ్రెసులో తాను ఏపదవిని నిర్వహించ గలరో తెలియజేయమని కోరగా ఇందుకు ఒక ఉపసంఘం ఏర్పాటు అయిందని దాని నిర్ణయాలను తాను శిరసావహించ గలనని ఆయన చెప్పారు.

కాలేజీ విద్యార్థి ఆత్మహత్య

బాపట్ల, ఆగస్టు 14:— వారుమంజీ మదనమోహనరావు (18) అను బాపట్ల కాలేజి ఆఫ్ ఆర్ట్సు అండ్ సైన్సు విద్యార్థి (వరసాయ పాలెం వాస్తవ్యుడు) నిన్న ఉదయం "ఎండ్రిన్" త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆ విద్యార్థి మరణ సంతాపంగా కాలేజీకి సెలవిచ్చారు.

క్షేత్రయ్య జీవిత ప్రశస్తి

హరికథరూపంలో కాలక్షేపం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 14:— క్షేత్రయ్య త్రిశత వర్ధంతి ఉత్సవము కృష్ణాష్టమి నాడు వారంనాడు స్థానిక లలితకళా సమితి ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ పెద్దింటి సూర్యనారాయణ దీక్షితదాసు (నర్సాపురం) క్షేత్రయ్య జీవితచరిత్ర, శృంగారం, తెలుగు నుడికారం, పదములు సమ్మిళితం చేసి (హరికథ పద్ధతిలో) సుమారు రెండున్నర గంటలసేపు కాలక్షేపం చేశారు. లలితకళాసమితి వారికి శ్రీ దీక్షితదాసు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీయుతులు పీరా భీమేశ్వరరావు టి. వరదరామరాజు సహకరించారు.

రు 600 దొంగసొత్తుతో సహా ముగ్గురి అరెస్టు

శ్రీకాకుళం, ఆగస్టు 14:— శ్రీకాకుళం పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ బి. రేవతిరావు సబ్‌ఇన్‌స్పెక్టర్లు శ్రీ చలమయ్య, శ్రీ అప్పలాచార్యుల సహాయంతో ముగ్గురు గజదొంగలను పట్టుకున్నారు.

వేముల పుల్లేశు, ఖరిసిల్లి యల్లయ్య, పల్లపు పోసిగాడు అనేక దొంగతనాలలో కలరని తెలియుచున్నది. షుమారు 600 రు విలువగల ఆస్తిని కూడా స్వాధీనం చేసుకుని యీ దొంగలను శ్రీకాకుళం మునుసబుకోర్టు అందజేశారు. (ఏ.పి.)

రేడియో

శుక్రవారం — ఆగస్టు 16
శక 1885 శ్రావణ 25

హైదరాబాదు — ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తి రంజని, తాళ్ళపాక పెదతిరుమలాచార్య కీర్తనలు, 6—55 సూక్తిముక్తావళి ఖురాన్—ఇ—షరీఫ్, 7—00 తె. వా., 7—10 పంచాంగం, 7—20 గాంధీమార్గము, 7—30 క్షేత్రయ్య పదాలు, నేతి శ్రీరామశర్మ, వాద్యబృందము సహా, 7—45 పి. ఎస్. ఫాటక్ : వయొలిన్, 8—15 దేశభక్తి గీతాలు. 8—00 ఏ. బి. నీలాద్రిరావు : వీణ, మధ్యాహ్నము 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 7—00 తె. వా., 7—45 ఎస్. పినాకపాణి : క్షేత్రయ్య పదాలు, (మద్రాసునుండి రిలే) (రిలే 9—30 క్షేత్రజ్ఞసంగీత మాగజైన్ కార్యక్రమము (మద్రాసునుండి రిలే).

హైదరాబాదు — బి 89.42 మీ

మధ్యాహ్నం : 12—10 నేతి శ్రీరామశర్మ, 2—00 వాతావరణ సూచన, నేతి శ్రీరామశర్మ, సాయంత్రము : 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—45 హైదరాబాద్ ఎ వలె, 9—25 వినాయ సంగీతం, 9—30 లలితసంగీతం, 9—45 ఏ.బి. నీలాద్రిరావు : వీణ, 10—30 హైదరాబాద్ ఎ వలె

విజయవాడ — 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి 7-00 తె.వా., 7-15 నేటి విశేషం, 7-30 ఎస్. కనకం, మధ్యాహ్నము : 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, వీనివెనుక వచ్చేదుంది. పక్ష్యరాలు : ప్రసంగము కథానిక, 12—10 భారతదేశం — చైనాభూతం 12—20 లలిత సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి స్త్రీల కార్యక్రమము, 1—50 తె. వా., సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము గ్రామీణ వ్యవసాయగోష్ఠి, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, బావగారి కబుర్లు, 7—30 జయభేరిరూపకము, 7—45 ఎస్. పినాకపాణి : పదములు (మద్రాసునుండి రిలే) 9—30 క్షేత్రజ్ఞ మాగజైన్ కార్యక్రమము (మద్రాసునుండి రిలే).

మద్రాస్ — ఎ 416.7 మీ

ఉదయం : 6—45 మంగళగానం, 7—00 గాంధీ అంజలి, 6—మధురగీతం, మధ్యాహ్నము : 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 2—10 ఉన్నతపాఠశాలలకు, 2—20 విరామ సంగీతం, 2—45 పాఠశాలలకు, (తెలుగు) గురుదేవుడు, రామానుజ ప్రసంగము, నూతన చైతన్యము గాంధీజీ ప్రసంగము, సాయంత్రము 5—35 ఎస్. జ్ఞానాంబాళ్ 7—45 క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవము, ఎస్. పినాకపాణి, పి. కుప్పుస్వామి : వయొలిన్, ఎ వెంకటేశ్వరరావు : మృదంగం, 8—55 విరామ సంగీతం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం (9—30 నుండి 10—30 వరకు విశాఖపట్నం కూడా) 9—30 క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవము, సంగీత మాగజైన్ కార్యక్రమము సమర్పణ టి. శంకరన్. 10—30 వాతావరణ సూచన.

మద్రాస్ — బి 211.3 మీ

ఉదయం : 6—45 మద్రాసు ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, మధ్యాహ్నము : 12—30 మద్రాసు ఎ వలె, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాసు ఎ వలె, సాయంత్రము : 6—35 ఎస్.జ్ఞానాంబాళ్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—45 మద్రాసువివరా

మరొక కొత్త మోడల్ యుటోస్-2 సూపర్ రుమేనియా ట్రాక్టర్ 1963



40/45 హార్స్‌పవర్ నాలుగు సిలెండర్ల డీసెల్ ఇంజన్ సెల్ఫు స్టార్టరుతో. శక్తివంతమైన గేర్ పైపు, హైడ్రాలిక్‌తో బుల్‌డోజింగు, 4 టన్నుల తెప్పేసిటీ ట్రెయిలర్ టిప్పింగు చేయుటకు వీలుగా అమర్చబడినది. రెండు స్పీడు బెల్టు పుల్లీ. 10 ముందు, 2 వెనుక గేర్సు, డేంజరు, ఆటోమేటిక్ టరన్ సిగ్నల్స్, హెడ్‌లైట్స్, అవర్ మీటరులతో, ఒక సెట్టు కంప్లీటు టూల్స్, అవసరమైన స్పేర్సు, అదనపు ఖర్చు లేకుండా ట్రాక్టరుతో యివ్వబడును.

—: డిస్ట్రిబ్యూటర్లు :—

అన్నపూర్ణ కమర్షియల్ కార్పొరేషన్

స్టేషన్ రోడ్డు : : గుంటూరు-1

Telegrams: 'ANN…' Phone: 998. 456

స్పేరు సామానులు సిద్ధముగా నున్నవి.

SUVARNA

ప్రకటన

యిందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా: తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా రాజానగరం గ్రామ కాపురస్థులు లేటు పన్నాల రంగనాయకులుగారి భార్య (1) వెంకటరత్నంగారున్ను, (2) మర్ల వరిశింహంగారి భార్య శీతాదేవిగారున్ను, రావూరి చిట్టి సుబ్రహ్మణ్యంగారి కుమార్లు (3) శేషావతారం (4) శ్రీరామచంద్రమూర్తిగార్లు నలుగురు ఏకమ్మైతై ది 4—5—1952 సం. రం. తేదీని కుటుంబ శ్రేయస్సు నిమిత్తం, మధ్యవర్తుల సలహా మేరకు ఆ తర్వాత లేటు రంగనాయకులుగారి ఆస్తిగురించి, రంగనాయకులుగారి అభిప్రాయము ప్రకారం కుటుంబములోనున్న తగాయిదాలు పరిష్కరించుకొని సేఫుటీ ఆరేంజిమెంటు దస్తావేజా వ్రాసుకొని రిజిస్ట్రీ చేసుకొని యున్నారు. సదరు దస్తావేజా రీత్యా, దస్తావేజా షెడ్యూలుదాఖలా 'ఏ' షెడ్యూలు ఆస్తులు 1 వ ఆసామీ దాన విక్రయాధికారములు లేకుండా, ఆమె జీవితకాలం అనుభవించగలందులకున్ను, ఆమె అనంతరం 2 వ ఆసామీకి పసుపుకుంకుమ క్రింద, 3, 4 ఆసాములకు సగమున్ను, చెందవలెనని వ్రాసుకొని యున్నారు. దరిమిలాను ది 29—1—1963 సం. రం. తేదీని మాతల్లిగారైన 2 వ ఆసామీ మర్ల శీతాదేవిగారు మాకు యీ దిగువ షెడ్యూలుదాఖలా ఆస్తిలోఆవగా పన్నాల వెంకటరత్నంగారి అనంతరంమాతల్లిగారికిదఖలైన (vested remainder) అనిర్దిష్టపు సఖమున్ను, మా యిద్దరికిన్ని చెరిసఖము దానపట్టాంరీత్యా దఖలుపరచి రిజిస్ట్రీ చేయించి యిచ్చియున్నారు. సదరు ఆస్తియందు పన్నాల వెంకటరత్నమ్మగారికి జీవితాంతపు హక్కు (Limited interest) మాత్రమే కలదు. సదరు (Limited interest) తప్ప యితరులు ఎవ్వరికి షెడ్యూలు దాఖలా ఆస్తుల యందు ఏవిధమైన హక్కులున్ను లేవు. షెడ్యూలు దాఖలా ఆస్తులు సదరు పన్నాల వెంకటరత్నమ్మగారి వద్దగాని, తదితరులు ఎవ్వరివద్దనైనాగాని తాకట్టులుగాని, క్రయములుగాని క్రయ అగ్రిమెంట్లుగాని, వివిధమయిన అన్యాక్రాంతములు గాని, ఎవరు ఎవ్వరు పొందినను, అవి మమ్ములను బైండ్ చేయవనిన్నీ, చెల్లనేరవనిన్నీ, యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా వెంకటాపురం గ్రామంలోని ఎస్. నెం. 16 పూరా యి. 4—76 ట్లులో మయిం యి. 1—78 ట్లు, ఎస్. నెం. 17 కు పూరా 4—88 ట్లులో మయిం యి. 1—78 2/3 ట్లు, ఎస్. నెం. 71/1, యి. 0—99 ట్లు, ఎస్. నెం. 71/3 యి. 0—09 ట్లు, ఎస్. నెం. 14/2 యి. 0—12 ట్లు, ఎస్. నెం. 75/1 యి. 0—78 ట్లు, ఎస్. నెం. 78/2 యి. 1—39 ట్లు, ఎస్. నెం. 18/1 యి. 2—70 ట్లు, ఎస్. నెం. 19, యి. 18—20 ట్లు, నరేంద్రపురం గ్రామం తాలూకు ఎస్. నెం. 37/1 యి. 1—29 ట్లు, ఎస్. నెం. 37/4 యి. 1—40 ట్లు, వెలుగుబంద గ్రామంతాలూకు ఎస్. నెం. 269/1 యి. 9—37 ట్లు, ఎస్.నెం. 192 యి. 2—81 ట్లు, ఎస్. నెం. 276/1 యి. 2—54 ట్లు, జగన్నాథపురం అగ్రహారంలోని ఎస్.నెం. 8/2 యి. 5—63 ట్లు, కొవ్వూరు గ్రామం తాలూకు ఎస్. నెం. 3 కు, యి. 5—24 ట్లు, మొత్తం యి. 62—37 2/3 ట్లు, పదకొన్నులయందు మా యిరువురి తాలూకు అనిర్దిష్టపు 1/2 వంతు అందలి నీటి వసర్లు, వీధి, నిక్షేపములు, మామూలు మార్గములు యీజ్‌మెంటు హక్కులు వగైరా మాతాలూకు భూములు.

1. కపిలవాయి అన్నపూర్ణ వ్రాలు,
2. కొంపల్లి రాజరత్నం వ్రాలు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభసమయమున హృదయపూర్వక అభినందనలు

నాణ్యతకు ! మన్నికకు !! సరసమైన ధరలకు !!!



మీయొక్క ఆధునిక గృహములకు, ఆఫీసులకు మరియు ఆస్పత్రులకు కావలసిన స్టీల్ ఫర్నిచర్ సామానులు

తయారు చేయువారు :

శ్రీ వెంకటేశ్వర ఐరన్ వర్క్సు,

(ప్రొ॥ కె. నాగయ్య సన్)

సత్యనారాయణపురం, విజయవాడ-3.

ఏలూరు పట్టణములో "అనుజా ఏజెన్సీస్" (స్టేషన్ రోడ్, పవర్‌పేట) ను ఏజెంట్లుగా నియమించినామని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

SUVARNA

మా ఖాతాదార్లకు, హితైషులకు ఎల్లరకు హృదయపూర్వక స్వాతంత్ర్య దిన శుభాకాంక్షలు

ట్యూబ్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్,

6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.

ఫోన్ : 24840 పోస్టు బాక్సు నం. 223 తంతి : PANTUB

సోల్ ఏజంట్లు (దక్షిణప్రాంతం) : గాల్వనైజ్డ్ మరియు నలుపు

కళింగ ట్యూబులకు మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి స్టేట్లకు

డిస్ట్రిబ్యూటర్లు : —తెల్ల సిమెంటు (వేంబనాడ్) కు మద్రాసు, ఆంధ్ర, బెంగుళూరు, పుదుచ్చేరికి.

సోల్ సెల్లింగ్ ఏజంట్లు (దక్షిణ స్టేట్లు).

గవర్నమెంట్ సెరామిక్ సెంటర్, వృద్ధాచలం శానిటరీ వేర్ & స్పెషల్సుకు

ఇండియాలో సోల్ సెల్లింగ్ ఏజంట్లు :

ట్యూబ్ సప్లయర్స్ లిమిటెడ్, మద్రాసు

తయారుచేసిన

"గమ్మా" ల్యాంపులకు



సంగ్రహ ప్రకటనలు

MEDICAL

తెల్లజుట్టు ఏవయసువారికైనా ఒకరాత్రిలో సహజమైన నలుపురంగుకుమారుతుంది. దిగువవారికి వ్రాయండి: Gemini Traders (28-M) Box 1607, Delhi.

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్నతరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13— ఇంగ్లీషులో రు. 12—50 పోస్టేజి రు. 1-61 COTTAGE INDUSTRY, (P.N. 39) P.B. 1262, Jumna Raod, Delhi.

రు. 50/-కు ట్రాన్సిస్టర్

తయారుచేయు పద్ధతిని రేడియో ఇంజనీరింగ్ పూర్తిగా కోర్సును నేర్చుకోండి. 600 పేజీలు. వెల రు. 10—లు. వి.పి. పోస్టేజి రు. 2—. RAJCO (AF) BOX 1494, DELHI

చదవండి !! ఆనందించండి !!!

స్వాతంత్ర్యోత్సవ శుభ సమయాన ఆంధ్ర పాఠకులకు అపూర్వమైన కానుక! ప్రముఖ గేయ కవుల ఆశీస్సులతో వెలువడింది!!! "భావతరంగాలు" (గేయ సంపుటి) వెల : రు. 1—00. రచన: బంగెళ్ళ పాండురంగశర్మ. ప్రతులకు : శర్మా పబ్లికేషన్స్, 10/70— పార్కురోడ్ : : విజయవాడ—1.

1964 FIVE PANDITS NOTES

ఆంధ్రా పి. యు. సి. అండ్ 7 వ పారం తెలుగు ఫుల్ నోట్సు 3—50, ఆంధ్రా పి. యు. సి. అండ్ 7 వ పారం ఇంగ్లీషు ఫుల్‌నోట్సు 2—50, 7 వ పారం హిందీ నోట్సు 1—25 లాజిక్స్ నోట్సు 1—00, వికార్ ఆవేకీఫీల్డు నోట్సు 1—00, స్కై అన్నియు ద్వితీయ ముద్రణము పొంది సిద్ధముగా ఉన్నవి.

ఎస్. ఎస్. ఎల్. సి. ఇంగ్లీషు ఫుల్ నోట్సు 2—50 ఎస్.ఎస్.ఎల్.సి. తెలుగు నోట్సు స్టాకులేదని తెలుపుటకు విచారించు చున్నాము. 10 ప్రతులకు తక్కువ కాని క్యాష్ ఆర్డర్లకు మాత్రమేపంపగలము. తక్కువప్రతులు కొనువారు తమకు దగ్గర బుక్ స్టాలులో కొనగోరెదము.

వి. వి. అండ్ కో, రాజమండ్రి-2.

అమ్మకము

Order Machinery Tools

RGW వెల్డింగు కడ్డీలు (Welding Rods) రక్షిస్టాకుయుండి దొరకును. సంప్రదించండి.

షా ఇంజనీరింగ్ కో.,
334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

3 అంతస్తుల మేడ అమ్మబడును. విజయవాడ—1, శివాలయంవీధి, గోల్డుహార్కెటు సెంటరుకు దగ్గర డోరు నెం. 11—49—153 గలది చ. గ. 90. కోట పురుషోత్తమరావు.

హైదరాబాద్,రెడ్‌హిల్సువద్ద సుమారు రెండు ఎకరాల స్థలంమీద రెండు అంతస్తులమేడ అన్నిసౌకర్యములతో వెంటనే అమ్మకమునకు, స్వాధీనమునకు, సిద్ధంగా ఉన్నది. వివరములకు, 34248, జి. ఎం. హౌసు, విశోభర్ ఫ్లాటులెల్, హోటలుమైదు ఏరువు విచారించండి.

నోటీసు

విశాఖపట్నం సబు కోర్టులో ఓ. ఎస్. 34/63.

…కుమ్మునాదాన్ సతీశ్ — వాది. చిట్టుకున్ను అన్నామలై మొదలియారు—ప్రతివాది ప్రతివాదికి దావా నోటీసు—2వ నోటీసు.

పైవాదికి ప్రతివాదివల్ల రావలసిన, సెటిల్మెంటు బాకీలున్నట్లు బాకుతున్నా, ప్రతికల్పటిల్లకు బాకీ యున్నా, ఇతరీపోను బాకు మొత్తం — రు 9149—32 లు వసూలు నిమిత్తం వాది పై నంబరున దావా దాఖలుచేసి, సదరు దాకీని యీ ప్రతివాదితాలూకు విశాఖ స్థిరమున్న ప్రథమ జప్తు పిటిషను కూడా దాఖలుచేసి యున్నారు. సదరు దావాయున్ను ప్రథమ జప్తు పిటిషను కూడా ప్రతివాదికి నోటీసు నిమిత్తం తే 16—8—63 దీకి వాయిదా వేయు యున్నది. గాన ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణ ఉన్నయెడల సదరు తే 16—8—63 దీని పగలు 11 గంటలకు హాజరయి ముందుగా చెప్పుకోవలెను. లేనియెడల ప్రతివాది ఏకపక్షముగా తీర్మానించడమగును.

విశాఖపట్నం, లంక వెంకటేశ్వర్లు
15—8—63. వాది వకీలు.

ఔషధములు

క్షయ సంజీవి

క్షయ అండ్ దగ్గు వ్యాధులకు ప్రత్యేకచికిత్స 15 దినములలో గుణము చూపును. వివరములకు :— డా. ఎం. భాస్కరరావు, బ్రాహ్మణ వీధి, పోస్టు ఫీసువిదురు, విజయవాడ—1.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండరు బుక్ చేయుటకు అనుభవము గల ఏజంట్లు కావలెను. ఎస్. ఎం. పండిట్, ఏ. కె. బరాస్కర్, సి. కొండయరాజు, రామలింగం వర్షనాలచే వేయబడిన 125 కు పైబడిన ఉత్తమ డిజైన్లు కలవు. వివరములకు: Jothi Art Calandars, Sivakasi.

"అర్థరాత్రి మద్దెల దరువు"

ఆను ప్రణయ కథల సంపుటిని అమ్మేందుకు గాను, అన్నిచోట్లా సమర్థులైన ఏజెంట్లు కావలెను. వివరములకు: ది పాపులర్ పబ్లిషింగ్ కో., పి. బి. నెం. 228, గుంటూరు—2.

వైద్యము

ఆయుర్వేద చికిత్స

పక్షవాతమెర్లకు-ఉబ్బసమెర్లకు-ఒంటి పిల్లలకు అనారోగ్యాలకు ప్రత్యేక చికిత్స. వివరాలకు 50న.పై. పంపండి.

శ్రీ ఈశ్వరాయుర్వేద నిలయం, తూరంగి, కాకినాడ తాలూకా. తూ.గో.జిల్లా.

EDUCATIONAL

ప్రయివేటుగా ప్యాసవండి.

మెట్రిక్ లేకుండ ప్రీ—యూనివర్సిటీ—ప్రీ-యూనివర్సిటీ లేకుండ ఇంటర్మీడియేట్—సంవత్సరాలు జరిపినవ్వను. బి.ఏ., ఎం. ఏ., బి. కాం., బి. ఎల్., ప్రాస్పెక్టస్ రు. 1/— Patni's Classes, Laxmi Rd., Poona-3.

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు, రు. 2—50. పోస్టేజి అదనం. A. S. MONEY & CO. (P), 24, Veerasami Pillai St., Madras-1.

ప్రకటనయి

రెక్స్ మోటారు డ్రైవింగ్, మెకానికల్ ట్రైనింగ్ స్కూలు, ఆఫీసర్సులైను, చిత్తూరు, ఏ. పి.

ఆర్యా! మా స్కూలునందు 3 నెలలలో డ్రైవింగ్, మైనర్ మెకానిజం నేర్పించి గవర్నమెంటు లైసెన్సు తీసి యివ్వబడును. 3 నెలలకు ఫీజు రూ. 175 —.

వివరములకు రెండు 10 న. పై. స్టాంపులు పంపించవలెను. పి. జె. చార్లెస్, మేనేజింగ్ డైరెక్టర్.

శ్రీతమ్మ యిండస్ట్రియల్ స్కూలు,
వాకాడు.

మా యిండస్ట్రియల్ స్కూలులో బాలికలకు "కత్తిరింపు, కుట్టుపని, యెంబ్రాయిడరీ" పనులు నేర్పుటకుగాను, పూర్తి అర్హతలు గల్గిన, అనుభవముగల ఒక ఉపాధ్యాయిని కావలెయును. పై పుద్యోగమును కోరువారు, వారము రోజుల లోపల, తగిన సర్టిఫికెట్లుతోటి, యీ క్రింది అడ్రసుకు దరఖాస్తు పంపుకోవలెయును.

యస్. బాలకృష్ణారెడ్డి, సెక్రెటరి, హరిజన విద్యార్థి పునరుద్ధారక సంఘం, వాకాడు, నెల్లూరుజిల్లా.

వేలం నోటీసు

గుంటూరు మునిసిపాలిటి.

గుంటూరు మునిసిపాలిటీచే క్రొత్తగా నిర్మింపబడిన ఫ్రూట్ అండ్ ఫ్లవర్‌మార్కెటులోని పెద్దకొట్టు (1 వ నెంబరు)న్ను, చిన్నకొట్లు పన్నెండున్నూ, అద్దెకు ఉండేవాక్కు ది 29—8—'63 తేది గురువారము ఉదయము 9 గంటలనుండి మునిసిపల్‌ఆఫీసు ఆవరణములో శ్రీ కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలమువేయబడును. పాటలకు సంబంధించిన షరతులు, వివరములు, ఆఫీసుపనివేయువేళలలో తెలుసుకొనవచ్చును. కొట్లును గురించిన షరతులు లోగడ 4—7—'63 తేదిగల నోటిఫికేషనులో ప్రచురింపబడినవి.

సి. వి. వరుదు,
కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు, యిన్‌చార్జి.

కావలెను

శ్రీ సింహాచలందేవస్థానంలో జప్పు డ్రైవర్ పోస్టు ఒకటియున్నూ, స్టెనోటైపిస్టు పోస్టు ఒకటియున్నూ ఖాళీలుయున్నవి. సదరుపోస్టులకు అనుభవము కలిగిన ఆసాములు దరఖాస్తులు యీ నెలాఖరులోగా పంపవలెను. ఇంటర్వ్యూకు పిలిచినచో ఖర్చులు దరఖాస్తుదారులే భరించవలెను.

డ్రైవర్‌పోస్టుకు జీతం కరువుభత్యంకలిపి రూ 80—5—125.

స్టెనోటైపిస్టుకు జీతం కరువుభత్యంకలిపి రూ 125 —

కార్యనిర్వాహకాధికారి,
సింహాచలం, వాల్తేర్ ఆర్. ఎస్.

కాళీపట్నం ఓరియంటలు హైస్కూలులో బి. ఇ.డి. (సోషలు) అసిస్టెంటు, సంస్కృత పండితుడు(నేడు 1 పదవు, గ్రేడు 2 సంస్కృత పండితుడుపదవు, తెలుగుపండితుడు (ఉభయ భాషాప్రవీణ) పదవు ఖాళీలు యున్‌స్ట్రక్టరు (హయ్యరుగ్రేడు) పదవు, కావలెయును. అర్హులైనవారు 31—8—63 తేదీలోగా దరఖాస్తు యీ క్రింద అడ్రస్సుకు పంపవలెను. రిక్వైరు అయినవారున్నూ, అపాయింటు పొందువారున్నూ విద్యుకూడా దరఖాస్తు చేయవచ్చును. సంస్కృత ఓల్డు స్కాలర్లుకూడా దరఖాస్తు చేయవచ్చును. గవర్నమెంటుస్కేల్సు యివ్వబడును. దరఖాస్తు కాపీ ఓరియంటలు స్కూల్సుయిన్‌స్పెక్టరుగార్కి విజయవాడకుకూడా పంపవలెను.

ప్రెసిడెంటు అండ్ కరస్పాండెంటు,
ఓరియంటలు హైస్కూలు, కాళీపట్నం
నర్సాపురం తాలూకా, పశ్చిమ గోదావరిజిల్లా.

గుడివాడ అడిషనల్ డిస్ట్రిక్టు మునసబువారి కోర్టులో

ఓ. ఎస్. 156/63.

1. తింగంనేని వెంకటరత్నం.
2. గుంటూరురంగారావు.

1, 2 వారలు స్వయంగాను పామలపాడు హైలెవల్ ఛానల్ క్రింద సాగుకాబడుతున్న తమిరిశ గ్రామంతాలూకు భూములుగల రైతు లందరితరపునన్నూ

3. లోయ లక్ష్మణరావు.
4. లోయ వెంకటేశ్వరరావు

3, 4 వారలు స్వయంగాను, పి. ఆర్. ఎస్. ఛానల్‌క్రింద సాగుకాబడుచున్న వాగవరప్పాడు గ్రామ భూములుగల రైతులందరి తరపునున్నూ —వాదులు

మరియు

1. గుండపనేని వెంకటరత్నం.
2. కాపూరు లక్ష్మణరావు.
3. రావివెంకట్రామయ్య.
4. సజ్జా శేషగిరిరావు.
5. కాపూరి వెంకటప్పయ్య
6. మూల్పూరి వెంకటరత్నం (డయిడ్)

1 నుండి 6 స్వయంగానున్నూ, పి. ఆర్. ఎస్. ఛానల్‌క్రింద సాగుకాబడుచున్న దోనపాడు గ్రామభూములుగల రైతులందరి తరపునున్నూ

7. వంగపాటి రామిరెడ్డి.
8. మరిరెడ్డిషణ్ముఖారెడ్డి.
9. పూనూరు వెంకటస్వామిరెడ్డి.
10. వంగపాటి బకిరిరెడ్డి.

7 నుండి 10 స్వయంగానున్నూ పి. ఆర్. ఎస్. ఛానల్ క్రింద సాగుకాబడుచున్న జనార్దనపురం గ్రామంతాలూకు భూములుగల రైతులందరి తరపునయున్నూ

11. కొండపల్లికృష్ణారెడ్డి.
12. యీ దశరథరామిరెడ్డి.
13. కొల్లారెడ్డి రామానుజరెడ్డి.
14. మలిరెడ్డి పున్నారెడ్డి.

11 నుండి 14 వారలు స్వయంగానున్నూ పి. ఆర్. ఎస్. ఛానల్‌క్రింద సాగుకాబడుచున్న లింగవరం గ్రామం తాలూకు భూములుగల రైతులందరి తరపునయున్నూ—ప్రతివాదులు

ప్రకటన

పి. ఆర్. ఎస్. ఛానల్‌క్రింద సాగుకాబడుచున్న భూములుతాలూకు తమిరిశ రైతుల తరపున 1, 2 వాదులు అ. ఏ. 1150/63 నెంబరులోనున్నూ, వాగవరప్పాడు గ్రామ రైతుల తరపున అ. ఏ. 1191/63 నెంబరులో 3, 4 వాదులున్నూ వైయందురుదావాను దోనపాడు రైతుల తరపున ఐఏ 1193/63 నెం. లు 1 నుండి 6 ప్రతివాదులున్నూ జనార్దనపురం రైతులతరపున ఐఏ 1192/63 నెం. లు 7 నుండి 10 ప్రతివాదులున్నూ, లింగవరం గ్రామరైతుల తరపున ఐఏ 1190/63 నెం. లు 11 నుండి 14 ప్రతివాదుల నిమిత్తమున్నూ రిప్రజెంటేటివ్ కెపాసిటీలో దాఖలుచేసి దావా వ్యవహారములు దోరినారు. కనుక సదరువిధముగా రిప్రజెంటేటివ్ కెపాసిటీలో దావా దాఖలుచేసి ప్రతివాదులుకూడా రిప్రజెంటేటివ్ కెపాసిటీలో న్యాయ కాదుటకు ఎవరికైనా అభ్యంతరములు ఉండేయెడల పైకోర్టువారికి వాయిదా తేదిలోపల ది 28—8—63 తేదిన తెలియపర్చుకొనవలెను.

(సం) తుమ్మలపల్లి రాజగోపాలరావు,
పిటీషనర్ల త. న అడ్వకేటు.

ఆగమ, శిల్ప, భారత వ్యాస, విద్వత్‌సదస్సు

మధురలో కామకోటి పీఠాధిపతుల ఆధ్వర్యంలో నిర్వహణ

మధుర, ఆగస్టు 12:— ఇక్కడకు సమీపమందున్న నాథనుకోడ్డులో వున్న నారాయణపురంలో యీనెల 16 వ తేదీనుంచి 21 వరకు ఆగమ, శిల్ప, వ్యాస, విద్వత్ సదస్సు జరుగనున్నది. ఈ సదస్సుకు కామకోటి పీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్య అధ్యక్షం వహిస్తారు.

సప్తీలయం, ధార్మికనిష్ఠ యుగయుగాలనుండి ప్రజలకు రామాయణ భారత భాగవతాలు ఉద్బోధిస్తూ వున్నాయి. భీష్మ, ధర్మపుత్రాది మహాపురుషుల కథలను, విల్లుపాట్లు, బొమ్మలాట్లు, నిజాహ్‌ఆట్టమ్, కరగాట్టమ్ వంటి కళలద్వారా ప్రచారం చేయబడుతూ వచ్చాయి. ఇట్టి కళోపాసకులను ఆహ్వానించి, వారిచే ప్రదర్శనలనిప్పించి, ఆట్టివారిని సత్కరించడమే యీసదస్సుఆశయం.

ప్రతి రాత్రి యీ సదస్సు సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయి. బుర్రకథ (ఆంధ్ర), ఒట్టన్‌తుల్లాన్ (కేరళ), యక్షగానం (మైసూర్), యీ కార్యక్రమాలలో ముఖ్యమైనవి.

ఆలయ పరిరక్షణకు పూజాదికములకు ఆగమ, శిల్పశాస్త్రాలు చాలా అవసరం. కనుక యీ శాస్త్రపారంగతుల సమావేశం కూడ యీ సదస్సులో జరుగుతుంది. పరస్పర భావ ప్రకటనకు చర్చకు యీ సమావేశం వీరికి వీలుకల్పించగలదు.

మన పత సాంస్కృతిక సత్సాంప్రదాయాలలోను, గ్రామీణ కళలలోను, లలితకళాదులలోను ఆసక్తి కలవారంతా యీ సదస్సులో పాల్గొని, ఆ సత్సాంప్రదాయ పరిరక్షణకు తోడ్పడవచ్చును.

కార్యక్రమం

16—8—63: శివ ఆగమ, వైఖానసఆగమ, పాంచరాత్ర ఆగమ, 'సువాదిస్' యింకా శిల్పశాస్త్రం, సువాదిస్‌లను మీనాక్షి ఆలయంనుంచి నారాయణపురంలోని సదస్సు ప్రదేశం వరకు అందమయిన ఏనుగులపై భజనలతోను, మంగళవాద్యములతో సు పూరేగింపు సదస్సు ప్రదేశానికి పూజ్యపాదుల ఆగమనం, ప్రార్థన, సంఘవాద్యం, స్వాగతపత్ర సమర్పణ, పూజ్యపాదులచే సదస్సుకు ప్రారంభోత్సవం.

17—8—63: ప్రార్థన,శివ ఆగమంగూర్చి ప్రసంగాలు, చర్చలు, భక్తి గేయాలు 'శృంగారశీల' గురించి కుమారి పద్మావతి ఉపన్యాసం, ఆగమాల ప్రసంగాలు, భారతోపన్యాసాలు, బుర్రకథ, విలుపాట.

18—8—63: ప్రార్థన, పాంచరాత్ర ఆగమాలపై చర్చలు, భక్తి గేయాలాపన, పాంచరాత్ర ఆగమంపై ప్రసంగాలు, భక్తిగేయాలు భారతోపన్యాసం, కరగాట్టం, బొమ్మలాట్టం.

19—8—63: ప్రార్థన, వైఖానస ఆగమంపై చర్చలు, వైఖానస ఆగమం గురించి ఉపన్యాసాలు, భారతోపన్యాసం, తోలుబొమ్మలాటం: ఒట్టన్ తుల్లాల్.

20—8—63: ప్రార్థన, శిల్పశాస్త్రాలపై చర్చలు, ప్రసంగాలు, భారతోపన్యాసం, హరికథ(?) నృత్యం, బొమ్మలాట్టం.

21—8—63 తిరుమురై చర్చలు, జగద్గురు శంకరాచార్యుల ఉపన్యాసం, భారతోపన్యాసం, విల్లుపాట్టు, యక్షగానం వుంటవి.

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

తెలుగుజాతి పురోగతికి దివ్వెలెత్తిన దేశభక్తికవిత్వం

దేశభక్తికి మూలం స్వధర్మం. మనిషి దేహసౌష్ఠవం ప్రత్యంగ వికాసంపై ఆధారపడివుంది. అలాగే ఒకదేశం సర్వాంగీణ స్ఫూర్తి ఆదేశంలోని నదులూ, కొండలూ, చెట్లూ, మృత్తికా మున్నగు వాటిమీద ఆధారపడివుంది. వేదకాలంనాటి ఋషులు పాడుకొన్న నదీసూక్తం, పృథ్వీసూక్తం మొదలైనవి దేశమాత బాహిరస్వరూప కీర్తనంయొక్క లక్షణాలు. వీటిలో ఆ ఋషులతపశ్శక్తి అంతర్గర్భితంగావుంది. దేశంలో తృణకాష్ఠజల సమృద్ధిఉన్నపుడే ఆధ్యాత్మికశక్తి వికసించడానికి వీలుంటుంది. దీనిని గుర్తించే నాటి ఋషులుపృథివ్యాదులను స్తుతించారు. భారతదేశంకర్మభూమి. కర్మాచరణకు దేశభక్తిమూలసత్త్వమని మనఋషులు గుర్తించారు. 'జననీ జన్మభూమిశ్చస్వర్గాదపి గరీయసీ' అన్న ప్రాచీనసూక్తి ఈ విషయాన్నే వ్యక్తంచేస్తుంది. ఆధునిక కవులు గానంచేసిన దేశభక్తికవిత్వం మాత్రం జాతీయభావన నుంచి పుట్టిందే.

ఆధునికాంధ్ర కవిత్వంలో దేశభక్తి రెండు పాయలుగా ప్రవహించింది. ఒకటి భారత జాతీయాభిమానసంబంధి, రెండవది ఆంధ్రాభిమాన సంబంధి. ఈ రెండు పాయలు వెలువడేముందు దేశంలోని స్థితిగతులివి.

1905 కు ముందుగా భారతదేశంలో జాతీయోద్యమం బలపడలేదు. ఆంధ్రదేశీయుల మనస్సులలో జాతీయాభిమానం అంకురస్థితిలో మాత్రం ఉండేది. ఆంగ్ల ప్రభుత్వం 1905లో వంగదేశాన్ని రెండు ముక్కలుగా చేయడంతో భారతీయుల గుండె భగ్నమన్నది. అటు వంగదేశంలో చెలరేగిన ఆందోళనాగ్నిశిఖలతో ఇటు ఆంధ్రదేశం అట్టుడికిపోయింది. బిపినచంద్ర

డాక్టరు సి. నారాయణరెడ్డి

పాల్‌గారు కలకత్తానుంచి బయలుదేరి బరంపురం, విశాఖపట్టణాల మీదుగా ఆంధ్రదేశంలోని రాజమండ్రి, విజయవాడ, బందరు, నెల్లూరు మున్నగు ముఖ్యపట్టణాల్లో తెల్లదొరల దౌర్జన్య కాండకు నిరసనగా ఇచ్చిన ఉపన్యాసాలు, వాటి తెలుగు అనువాదాలూ, ఆంధ్రప్రజల్లో అంతవరకే రగులుతున్న జాతీయోద్యమజ్వాలల్ని మరింత రెచ్చగొట్టాయి. రాజమహేంద్రవర సభలో చంద్రపాల్‌గారి ఉపన్యాసం విని ఉద్రిక్తులై చిలకమర్తివారు చదివిన—

"భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియబట్టి"

అనే పద్యం సభను ఉత్సాహతరంగిత మొనర్చింది. ఆ పద్యప్రభావం అంతటితోనే తీరలేదు. ఆంధ్రదేశంలో ఆనాడు వ్యాప్తిలోవున్న అన్ని పత్రికల కెక్కింది. హరికథలలో దూరింది. ఆంధ్రుల జిహ్వాగ్రాలమీదతాండవించింది. బంకించంద్రుడు లేవనెత్తిన 'వందేమాతరం' నినాదం చంద్రపాల్ గారి పర్యటనతో ఆంధ్రదేశమంతట స్ఫూర్తితో ఝంఝాగతిలో వ్యాపించింది. మిల్లుగుడ్డల బహిష్కారం, నేతబట్టల స్వీకారం ముమ్మరించాయి. దేశంలోని నలుమూలలా దేశభక్తి గీతాలూ, నాటకాలూ, హరికథలూ వ్యాపించాయి. దిగవల్లి వెంకట శివరావుగారన్నట్లుగా "స్త్రీలూ పురుషులే కాదు, చిన్నపిల్లలూ, తుదకు గోరువంకలు గూడ 'వందేమాతరం, మందేరాజ్యం' అని పలుకుట పరిపాటియైనది."

చిలకమర్తివారి 'భరతఖండంబు' అన్నపద్యం తెలుగులో భారతజాతీయోద్యమ సంబంధమైన తొలి రచనయని చెప్పవచ్చు. ఈ పద్యంతోనే భారతజాతీయోద్యమ కవిత్వానికి బీజావాపన జరిగింది. రాయప్రోలు ప్రభృతులు జరిపిన దోహదంతో అది వర్ధిల్లింది. 1907 మేనెలలో నాటి ప్రభుత్వం లాలా లజపతిరాయ్‌ని బంధించి బర్మాలో నిర్బంధించింది. అందుకు నిరసనగా ఆంధ్రదేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో విద్యార్థులు సమ్మెలుచేశారు. 'వందేమాతరం' పతకాలను ధరించి 'వందేమాతరం' ధ్వజాలను చేత పట్టుకొని వీధులగుండా ఊరేగింపులు తీశారు. ఈ సంఘటనతో జాతీయోద్యమ వహ్నికి ఆజ్యం పోసి నట్లయింది. దేశీయుల్లో కలిగిన ఈ సంచలనాన్ని చిలకమర్తివారు ఆవేశపూరితమైన రీతితో కవితాబద్ధం చేశారు.

"చెరసాలల్ పృథుచంద్రశాలలె యగున్,
చేదోయి గీలించున
య్యురదండల్ విరిదండ లయ్యెడును,
హేయంబైన చోడంబలే
పరవాన్నంబగు, మోటు కంబళులు
దాల్పన్ పట్టుసెల్లాలగున్
స్థిరుడై యేసరు డాత్మదేశమును
భక్తింగొల్చు సర్వానికిన్."

ఈ పద్యంలో జాతీయభావ స్ఫులింగం చిటపటలాడి పోవడం గమనింపదగింది. జాతీయభావాన్ని చాటుగా కాకుండ సూటిగా ప్రబోధించి, ఆంగ్ల ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించిన మొట్టమొదటి జాతీయకవి చిలకమర్తివారే. వీరి తర్వాతా, రాయప్రోలువారికి పూర్వం మంగిపూడి వెంకటశర్మ మున్నగుకవులు జాతీయకవిత్వాన్ని రచించారు. చెన్నాప్రగడ భానుమూర్తిగారు 'భారత ధర్మదర్శనము'లో పారతంత్ర్య దుస్థితినీ, దేశంలోని ఆర్థికహైన్యతనూ చక్కగా చిత్రించారు. మంగిపూడి వారు 'భరతమాత' అనే శీర్షికతో భారతదేశ ప్రాచీనౌన్నత్యాన్ని గానం చేశారు. 1912 లోనే వీరు మాతృభూమికీ తనకూ వున్న అనుబంధాన్ని ఇలా చిత్రించారు:

"వెలగి నేను విదేశ సీమలయందు
బహు సుందరోద్యానవనముల యందు
విహరించుచున్నను, వేవేగమునను
నా జన్మభూమికి నన్ను గొంపోవ
వాయువునకు నేను స్వాగతంబిడుదు" (1)

1. ఆంధ్రపత్రిక ఉగాదిసంచిక 1911—12

ఈ పంక్తులకు మూలప్రభావం 'జననీజన్మభూమిశ్చ' అన్నసూక్తి. అయినా ఇవి గోల్డ్‌స్మిత్ వ్రాసిన "wherever I roam whatever realms to see my heart untravelled fondly turns to thee"2

2. DESERTED VILLAGE

[మిగతా 6 ఏ పేజీలో]

విజయపతాకం

అదుగో మన విజయపతాకం
అదుగో మన వీరపతాకం
దిగంతముల విరిసిందదుగో
దృగంతముల మెరిసిందదుగో॥

మువ్వన్నెల మేలుపతాకం
ముల్లోకము లేలు పతాకం
యువభారత పూజ్యపతాకం
నవభారత రాజ్యపతాకం॥

స్వాతంత్ర్యం మించు పతాకం
చైతన్యం పంచు పతాకం
దేశానికి నవ సందేశం
లోకానికి నూత్నాలోకం॥

త్యాగారుణ కరుణపతాకం
రాగోజ్జ్వల తరుణపతాకం
త్రివర్ణములు మెరయుపతాకం
సువర్ణములు గురియుపతాకం॥

—శ్రీ కరుణశ్రీ



రాధామాధవులు

—కుమారి కనకల భారతి

నవసమాజ నిర్మాణం ఏ మార్గంలో?

రచన: శ్రీమతి రాజ్యం సిన్హా

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి పదహారేళ్ళు నిండాయి. చిరకాలం దాస్యంలో క్రుంగిన దేశం మళ్లీ బాగుపడడానికి పలబై ఏడు నుంచి ప్రయత్నాలు చేసుకుంటున్నాము. జీవితంలోని అన్ని రంగాలలోను విప్లవం తీసుకు రావడానికి చేసే ఈ ప్రయత్నాలనే పునర్నిర్మాణమని నవసమాజ నిర్మాణం అని అంటున్నాము. ఈ నిర్మాణం మూల ఉద్దేశం ఏమిటి?, దానికి అనుసరించే మార్గాలు ఏమిటి—ఇవి ముఖ్యమైన ప్రశ్నలు. దారిద్ర్యాన్ని రూపుమాపి సుసంపన్నమైన దేశ నిర్మాణమే మనకు ప్రధానమా? లేక నైతికంగా ఆధ్యాత్మికంగా సాంస్కృతికంగా మానవునిలో మార్పు తీసుకురావడం ప్రధానమా? రెండూనూ అని నా సమాధానం.

మనదేశ పునర్నిర్మాణానికి సంబంధించినంత వరకు ప్రజాస్వామ్య, సామ్యవాదం ఇవి రెండూ లక్ష్యాలుగా చెప్పబడ్డాయి. ఈ లక్ష్యాలు స్పష్టంగా లేవని కొంతమంది ప్రముఖుల అభిప్రాయం. ఈ అభిప్రాయం సమంజసమైనదే. ప్రజాస్వామ్యం సామ్యవాదం చాలారకాలు. ప్రపంచంలోని వేరువేరు దేశాలలో తలొక రీతిగా వీటిని ఆచరణలో పెడుతున్నారు, నిర్వచిస్తున్నారు. ప్రపంచములో మూడవ వంతున్న కమ్యూనిస్టు దేశాలు తాముసోషలిస్టులమని చెప్పుకుంటున్నారు. తిరిగి వీరిలో చైనా కమ్యూనిజంవేరు, రష్యా కమ్యూనిజంవేరు. అమెరికన్ ప్రజాస్వామ్యం, నారి "లైసఫేర్" సిద్ధాంతం వెనుకబడ్డ మన దేశానికి సరిపోతుందా? అందుచేత ప్రజాస్వామ్యం, సామ్యవాదం మన ధ్యేయాలనుకోవడంతో సరిపోదు. మనజాతీయ సాంప్రదాయం ఆచారాలను దృష్టిలో పెట్టుకుని ప్రపంచదేశాల అనుభవాలను ఆకళింపు చేసుకుని మనం ముందుకుపోవాలి.

రష్యన్ సామ్యవాదం రాబడి వ్యత్యాసాలను తగ్గించింది. దారిద్ర్యాన్ని నిర్మూలించింది చాలవరకూ. కాని ఇవన్నీ వ్యక్తిస్వాతంత్ర్యాన్ని అరికట్టాయి. మానవులను కించపరుస్తున్నది సోవియెట్ పరిపాలన అని విమర్శించిన పాస్టర్నాక్‌ను సోవియెట్ అధినేతలు నోబెల్ బహుమానం పొందనివ్వలేదు. డెబ్బైకోట్ల జనాభా గల చైనా దేశంలో ప్రజలవ్యక్తిగత జీవితంపై కంట్రోలు చాలా పెడదారి త్రొక్కింది. కమ్యూన్లద్వారా కుటుంబ సంబంధాలను కూడా నిర్మూలిస్తున్నారు.

మనదేశంతో చైనా ఘర్షణ ప్రారంభించినప్పటినుండీ చైనాకు సత్యం, సహనంవంటి సద్గుణాలంటే ఎంత గౌరవముందో రుజువయింది. సోవియెట్ రష్యాతో భేదాభిప్రాయం వచ్చినంతమాత్రాన క్రుశ్చేవ్‌ను "పిరికి ఎలుక" అనిపిలిచారు.

తూర్పు జర్మనీలో సహజీవన విధానంయొక్క సౌందర్యాన్ని నేడు మనం తిలకిస్తున్నాము. ఆ దేశాన్ని విడిచి పశ్చిమ జర్మనీకి పారిపోవాలనుకునే మానవులను కాల్చిచంపడమే వాళ్ల విధానం. పరిపూర్ణ భావదాస్యం ఒకరకంగా, మానవ ప్రకృతికే విరుద్ధం. అందుకే జార్జి ఆర్వెల్ "1984" అనే గ్రంథంలో 'ఆకాశంకూడా మేం నిర్ణయించినప్పుడు చేరువగానూ, లేనప్పుడు దూరంగానూ ఉండాలి' అంటాడు వ్యంగ్యంగా. ఎంత హేయమైన భావదాస్యం?

సోష(?)లిస్టు దేశాలసంగతివదలి ప్రజాస్వామ్యదేశాల విషయం ఆలోచిస్తే పటం ఎలావుంది? అమెరికా, సైన్సులో టెక్నాలజీలో అన్ని విషయాలలోను ఎంతగానో అభివృద్ధి చెందిన దేశం. భౌతిక సంపద బాగా వున్నదేశం ప్రతి ఇంట్లో టెలివిజన్ ఇద్దరిలో ఒకరికి కారు ఉన్న ఆ దేశంలో ప్రతి 17 మందిలో ఒకరికి మానసిక ఆందోళనవచ్చే నరాలజబ్బు. అక్కడ నేరాలు పెరుగుతున్నాయి. బానిసత్వాన్ని నిర్మూలించడానికి యుద్ధంజరిగి రెండు వందల సంవత్సరాలు గడిచినా జనాభాలో పదివంతు లున్న నీగ్రోలు ఇంకా తమ హక్కులకోసం సమానత్వంకోసం పోరాడుతున్నారు. రాబడిలో వ్యత్యాసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.

బ్రిటన్లో గౌరవనీయ తరగతికి చెందినవారి జీవితాలు ఏదారి పోతున్నాయో తెలుసుకోడానికి ప్రొఫ్యూమోఉదంతంచాలు. "పెట్రోలుతస్కుతున్న శకటానికి గార్డు వార్డు" అన్నాడు నా మిత్రుడు ఒక కవి.

అల్జీరియావంటి చిన్నదేశం అనవూన త్యాగాలు చేసినతర్వాతనే స్వాతంత్ర్యమిచ్చింది ఫ్రాన్సు "ప్రజాస్వామ్య రాజ్యం".

సోషలిస్టు, ప్రజాస్వామ్యదేశాలని చెప్పుకుంటున్నవాటి చరిత్రలు చూచినతర్వాత వాటి లోపాలను సరిదిద్దుకుని మన లక్ష్యాలను గురించి స్పష్టంగా ఆలోచించుకోవడం మంచిది. ప్రజాస్వామ్యం, సామ్యవాదం కేవలం భౌతిక సంపద పైనే దృష్టి కేంద్రీకరిస్తున్నాయి.

మానవుని సౌఖ్యానికి భౌతిక సంపదకూ అస్తమానం ముడిపెట్టడం పొరపాటు. అంతులేని కోరికలు విషాదానికే దారితీస్తాయి. ముఖ్యమైన భౌతికావసరాలను హద్దులలో వుంచుకోగలిగి నిరాడంబరమైన జీవితాన్ని గడపగలిగినవాడే సుఖాన్ని అనుభవించగలడు. ప్రేమ సత్యం, సహనం, త్యాగం, ఈ గుణాలే సుఖాన్ని ప్రసాదించగలవు.

ప్రతివ్యక్తీ తన జీవిత మార్గాన్ని అన్వేషించుకోవాలి.

ఇవాళ మనదేశంలో వివిధ అభివృద్ధి రంగాలలో ప్రభుత్వ కార్యకలాపాల సంరంభం ఎక్కువగానుంది కాబట్టి అధికారంలో ఉన్నవర్గాలను అంటిపెట్టుకున్నవారికి ప్రాపకం ఉన్నవారికి ఆటవిడుపు. ఒక దృక్పథంలోంచి చూస్తే ప్రతి రంగంలోనూ అభివృద్ధి గోచరిస్తుంది. దుకాణాలనుండి విద్యాలయాలవరకు అన్ని సంఖ్యలో అభివృద్ధి చెందాయి. బహిరంగసభలు, సమా

(మిగతా 3 వ పేజీలో)

అమ్మోఫాస్

20% నత్రజని
20% ఫాస్ఫారికామ్లము

విశాఖపట్టణములో
కోరమండల్ ఫర్టిలైజర్ లిమిటెడ్
వారిచే త్వరలో తయారు చేయువరకు
దిగుమతి చేసి

Parry's

ఫర్టిలైజర్ డిపార్ట్‌మెంట్
వారిద్వారా రైతులకందరకూ పంపిణీ
చేయ నిశ్చయించినారు

50 సంవత్సరములకు పైగా మాకు వ్యవసాయముతో ఉన్న సంబంధమును
ఇందుమూలముగా యింకా పెంచుకొనగలమని సంతసించుచున్నాము

వివరములకు:
ఇ. ఐ. డి. - ప్యారీ లిమిటెడ్

ఫర్టిలైజర్ డిపార్టుమెంటు, పోస్టుబాక్సు నెం. 12, మద్రాసు-1.
లేక
ఫర్టిలైజర్ డిపార్టుమెంటు, 66 రాష్ట్రపతిరోడ్, బాక్సు నెం. 53, సికింద్రాబాద్

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు!

రాజ్యం పిక్చర్స్ — నర్తనశాల — దర్శకత్వం: కె. కామేశ్వరరావు
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ — పునర్జన్మ — దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ
ఆర్.కె. ఫిలింస్ — సంగమ్ — హిందీ — కలర్‌లో — నిర్మాత. దర్శకుడు: రాజ్‌కపూర్
శ్రీ శంభూ ఫిలింస్ — పూజాఫలం — దర్శకత్వం: బి.యన్.రెడ్డి
రిపబ్లిక్ ప్రొడక్షన్స్ — బొబ్బిలియుద్ధం — నిర్మాత. దర్శకుడు: సీతారాం
విక్రమ్ ప్రొడక్షన్స్ — జగన్నాథ — కలర్‌లో — నిర్మాత. దర్శకుడు: బి.యస్.రంగా
భరణి పిక్చర్స్ — ప్రొడక్షన్ నెం. 17 — దర్శకత్వం: రామకృష్ణ
అన్నపూర్ణా పిక్చర్స్ — ప్రొడక్షన్ నెం. 10 — దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

విజయవాడ.. గుంటకల్ — నవయుగ ఫిలింస్ — సికింద్రాబాద్...

NVKK

వ్యాసమహాముని వర్షావర్ణనము

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

సాహిత్యములలోకెల్ల అతివిశాలమైనది సంస్కృత సాహిత్యము. అది సాహితీ సంపదలకు పెన్నిధి. ఆ సాహిత్యములో వ్యాసుని రచనలు అధికసంఖ్యాకములుగా ఉన్నవి. వ్యాసుని అనంతరము సహస్రాబ్దాలు గడచినను ఆయన రచనలకు ఈడైన సాహితీసంపద నేటిదాక ప్రపంచ సాహిత్యములలో వెలువడలేదన్నచో అతిశయోక్తి కాజాలదు. కనుకనే ఒక మహాలంకారిక శిరోమణి "లోకములో వ్యాస వాల్మీకి ప్రభృతులు ఏ మాత్రమే ఇద్దరో ముగ్గురో కవులు వెలసినారు" అని చెప్పెను. కాళిదాసాదులను గూడా ప్రభృతి శబ్దముచేతనే గణనచేసెను. కనుక వ్యాస వాల్మీకులు భారతజాతీయకవుల నకెల్లను. విశేషించి పద్యరచనలో వ్యాసుడు అందరికన్న మించినాడనవచ్చును. ఆయన భారతజాతి సంస్కృతికే మూలస్తంభమైనవాడు. ఆయన అవతరించకున్నచో మన వేదములు, దర్శనములు, శాస్త్రములు, పురాణేతిహాసములు ఒకటనేల, భాషకు సంబంధించిన ప్రతిశాఖలోను ఉదాత్తగ్రంథములు మనకు లేకుండెడివి. దుర్గమగహనములుగానున్న చతుర్వేదములను విభజించి ఆయన వేదవ్యాస బిరుదమును పొంది, అది ఆయనకు సుప్రసిద్ధ నామముగానే వాడుకలోకి వచ్చినది. వ్యాసుడు కవి, దార్శనికుడు, తత్త్వజ్ఞుడు నైన బ్రహ్మర్షిపుంగవుడు, ఆయన తన శిష్య ప్రశిష్యులద్వారానే కాక, స్వయముగాకూడా ప్రపంచమంతటను భారతీయ సంస్కృతిని ప్రచారము చేసెను. ఇరాను దేశములో ధర్మ ప్రచారమునకు వ్యాసుడు పర్యటన చేసినట్లు "జెండ్‌అవెస్తా" గ్రంథములో ఉల్లేఖింపబడినది.

వ్యాసమహర్షి తాను గ్రహించిన ప్రతి వస్తువును ఎంతో సుందరముగా వర్ణించినాడు. నిజముగా ఆ మహర్షి ఉల్లేఖించని విషయముకాని, వస్తువుకాని ప్రపంచములోనే లేదనవచ్చును. "బాణోచ్ఛిష్టమిదం జగత్" అని అనుచుందురు కాని, "వ్యాసోచ్ఛిష్టమిదం జగత్" అనినయెడల సమంజసముగాను, సముచితముగాను ఉండును. వ్యాసుని విశాల సాహిత్యములో ప్రతివస్తువుగూడ అతి విచిత్రముగా వర్ణితమై యున్నది. వ్యాసుని వంటి బ్రహ్మర్షిపుంగవులే కవులగుటకు అర్హులు కావుననే "నా నృషిః కురుతే కావ్యం" అను నానుడి ప్రచారములోనికి వచ్చినది. కవి త్రికాలవేది కావలెగనుక అతనికి ఋషిత్వము అవసరము. అట్టి మహర్షులు రచించిన జాతీయ రచనలగు భారత రామాయణాదులలో చెప్పబడిన విషయములు నేడును ప్రజాసామాన్యమునకు సాంఘిక, సాంస్కృతిక, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక జీవనములలో నిత్యము అనుసరణీయములు, ఆచరణీయములుగా నున్నవి.

వేదవిభజనము తరువాత వేదాంతముల సంకలనమును ఈ బహుశ్రుతుడైన వ్యాస విద్వాంసుడు చేసినాడనవచ్చును. వేదమంత్రములలో బీజరూపముగ నిహితములై యున్న బ్రహ్మవిద్యను వేదాంతములు ప్రకటించుచున్నవి. వివిధ సూక్తములలోను స్తుతిపరములైన మంత్రములలోను అస్ఫుటముగా ప్రతిభాసించుచున్న బ్రహ్మవిద్యను వ్యాసుడు చెల్లాచెదరుగానున్న ముత్యములను ఒక సూత్రములో కూర్చినట్లుగా తన బ్రహ్మసూత్రములలో కూర్చెను. ఆ సూత్రము నేటికిని సరస్వతికి కంఠహారముగా ప్రకాశించుచున్నది. నిగమాగమములకు మానవీయ సంస్కారమును ఇచ్చినంత మాత్రముతో వ్యాసుని మానసము పూరకుండలేదు. ఆ తరువాత ఆయన "వైదికధర్మములు, ఉపాసనా తత్త్వములు" ఈ రెంటిని విశదపరచి, జ్ఞానాన్వయతరూపమును ధరించి ప్రపంచమునకు వేదాంతదర్శనమును ప్రసాదించినాడు. సామాన్య జనులను ఉద్ధరింప దలచిన వ్యాసుడు పురాణ నిర్మాణములో నిమగ్నుడైనాడు. వైదిక కాలమునుండి వెలసిన ఆఖ్యానకములు, యజ్ఞాదుల ప్రసంగములు మొదలుకొని శత్రువిధ్వంసనాదులైన భీషణకార్యములలోను, వ్యవసాయము, స్వదేశ విదేశ వాణిజ్యములవంటి కార్యములలోను ఆయన కృషి సలిపినట్లు పురాణములవలన తెలియుచున్నది. సూత మాగధాదులైన సహస్రసంఖ్యాక మానవులును, వివిధ జాతులును ఆయన రచించిన జాతీయ ఆఖ్యానకములనుగానముచేయుచు జీవికనుగడుపుకొనుచు భారతవిఖ్యాతిని దిగ్దిగంతములలో వ్యాపింపజేసినారు. అట్టి జనసామాన్యోపయోగకరములైన ఆఖ్యానకాదులను వ్యాసుడు తన పురాణములలో మూర్తీభవింపజేసినాడు. గాథలను, సూక్తులను, నారాశంసల సముదాయమును వ్యాసభగవానుడే పురాణముల స్వరూపములో మార్చినాడు. పురాణ నిర్మాణమునకు పూర్వము అవి లోకప్రచారములోను, వాడుకలోను ఉండినవి. జనసామాన్యముకొరకు ఆ మహర్షి రచించిన పురాణగ్రంథములలో శ్లోకములు ఐదులక్షలకు మించి యున్నవి. ఈవిధముగా జనహిత కార్యములను చేయుచు వ్యాసభగవానుడు తనను తాను మరచి కృష్ణ ద్వైపాయన స్వరూపమునుండి వ్యాసుడుగా మారిపోయినాడు. తద్రచిత మహాభారతమే ఒక లక్షగ్రంథములు గలది.

ఆధునిక విమర్శకులు, పూహాపోహలలో కొట్టుకొనుచు మహాభారతము వ్యాసుని రచనయని అంగీకరించుట లేదు. ఈ భావము ప్రాచ్య పాశ్చాత్య పండితు లందరిలోను కన్పట్టుచున్నది. భాష, శైలి మొదలగువాటిలో వైవిధ్యము కనపడుటవలన వ్యాసుని వివిధ రచనల విషయములో విమర్శకులకు ఇట్టి భ్రాంతి కలుగుచున్నది. నిజముగా విచారించినచో, ఇట్లు భ్రాంతులైన విమర్శకులు, సాహిత్యములోని అనేక రసములు, వాదములు, ప్రసంగానుకూల పద్ధతులు మొదలైనవాటి చిత్రణములలో ప్రయోగింపబడిన వివిధ రచనా శైలులలోని వైవిధ్యమును చూచి యిట్టి భేదాభిప్రాయమును వ్యక్తపరచి యుండురు. నేటి కవులు, విశేషించి భారతీయ కవులు తమకు సాక్షాత్తుగా లోకములో కనపడుచుండు పరిస్థితుల మార్పులను అనుసరించి వాటితోపాటే తమ భాషను, భావములను, శైలిని ఆశ్చర్యజనకముగా వివిధరీతులలో మార్చుచుండుట మనము కనుచుందుము. వ్యాసకవి కూడ కలిద్వాపరయుగ సంధిలో, అథవా, యుగ సంక్రమణ కాలములో అవతరించినాడు. ఆయన ఆదికాలములో భారతదేశము వేలకొలది రాజుల యేలుబడిలో ఉండి, వివిధ రాజ్యములుగా విభజింపబడియుండెను. ఆ కాలములో కృష్ణభగవానుడు శస్త్రమును, వ్యాస భగవానుడు శాస్త్రమును ఆశ్రయించి ఆరెంటి ద్వారా వారు ఒక అఖండ భారత నిర్మాణమును చేసినారు. అందువలననే వ్యాసుని రచనలలో వైవిధ్య దర్శనము స్వాభావికమై కనపడుచున్నది. అట్టి రచనా వైవిధ్యము ఆయన వర్షావర్ణనములో కూడ కనపడుచున్నది. కొన్ని చోట్ల ఆయన వర్షర్తువులో పరిశుద్ధమైన ప్రకృతిని వర్ణించెను. మరికొన్ని చోట్ల వివిధాలంకార శోభితముగాను, భావపరిపుష్టముగాను, ఉత్తమ సాహిత్యరీతులలో వర్ణించెను. చివరకు భాగవత పురాణములో వ్యాసుడు మనకు వయోవృద్ధుడైన తత్త్వోపదేశకుడుగా వర్షర్తు వర్ణనములో గోచరించును. తత్త్వోపదేశకమైన ఉత్తమ కవితయే మానవజీవితమునకు శ్రేయస్కరమని ఆయన అభిప్రాయపడినట్లు భాగవతమువలన తెలియుచున్నది.

వ్యాసుని తొలిరచన మహాభారతము అని భావింపబడుచున్నది. ఆ తరువాతనే ఆయన అష్టాదశ పురాణములను రచియించెను. కడపటిది భాగవత పురాణ రచన. కనుకనే, తొలి రచన అగు మహాభారతములో వర్షర్తువర్ణన సందర్భమున వ్యాసుడు బాలుడుగా శుద్ధప్రకృతిని వర్ణించినాడు. రెండవ రచనలగు విష్ణు పురాణాదులలో యువకుడుగా రసాలంకార భావ గుంఫితమైనసుందర సాహిత్య రీతులలో వర్ణించెను. చివరకు వృద్ధావస్థకు వచ్చిన వాడుగా భాగవతములో వర్షాగమము తత్త్వోపదేశకముగా వర్ణించినాడు. ఈ మూడు విధములైన వర్ణనలు బట్టి ఈమూడు రచనలు ఆయన బాల్య యౌవన వార్ధకావస్థలను సూచించుచున్నవనవచ్చును.

మహాభారతములో ఆయన, వర్షాఋతువులో పరిశుద్ధమైన ప్రకృతిని ఈ క్రింది విధముగా వర్ణించినాడు.

"నిదాఘాన్తకరః కాలః సర్వభూత సుఖావహః
తత్రైవ వసతాం తేషాం ప్రావృట్ సమభిపద్యత
ఛాదయన్తో మహాఘోషాః ఖం దిశశ్చ బలాహకాః
ప్రవవర్షుర్దివారాత్రం అసితాః సతతం తదా
తపాత్యయే నికేతాశ్చ శతశోఽథ సహస్రశః
అపేతార్కప్రభా జాతాః సవిద్యుద్విమల ప్రభాః
విరూఢశష్పా ధరణీ మత్తదంశా సరీసృపా
బభూవ పయసా సిక్తా శాన్తా సర్వమనోరమా
నస్మ ప్రజ్ఞాయతే కించిత్ అంభసా సమవస్తృతే
సమం వా విషమం వాఽపి నద్యో వా స్థావరాణి చ
క్షుబ్ధతోయా మహావేగాః శ్వసమానా ఇవాఽశుగాః
సిన్ధవం శోభయాంచక్రుః కాననాని తపాత్యయే
నదతాం కాననాన్తేషు శ్రూయన్తే వివిధాః స్వనాః
వృష్టిభిః శ్చిద్యమానానాం వరాహప్లవగస్థితాం
చాతకాః శిఖినశ్చైవ పుంస్కోకిలగణైః సహ
మత్తాః పరిపతన్తి స్మ దర్దురాశ్చైవ దర్పితాః"

అనగా:—రాజ్యచ్యుతివలన అతిదుఃఖితులై పాండవులు ప్రతిజ్ఞాపాలనకొరకు అడవులలో నిరంతరము తిరుగవలసివచ్చినప్పుడు వేసవిలో కన్న వర్షఋతువులో అతి సుఖమును, ఆనందమును అనుభవించినారు. గ్రీష్మకాలాంతములో సర్వజనసుఖదాయకమైన వర్షర్తువు వచ్చినది. అతి గంభీరముగా మేఘములు ఉరిమినవి. ఎడారులలోను, పర్వత గుహలలోను గలిగిన ప్రతిధ్వనివలన మేఘగర్జనము ద్విగుణీకృతమై తీవ్రమగుచున్నది. ఆకాశమంతయు మేఘావృతమైనది. దిక్కులెక్కడవో దాగియున్నవి. మేఘములు మనోహరశ్యామసుందరములుగాకుండా భీషణసర్పములవలె దివారాత్రము వర్షించుచున్నవి. గ్రీష్మపు వేడిమి నిశ్శేషముగా నశించినది. లక్షలాది గృహములలో జనులు ఆనందతరంగముల నోలలాడుచున్నారు. సూర్యతేజస్సు తిరోహితమైపోయినది అప్పుడప్పుడు విద్యుత్కాంతి మెరయుచు కన్నులకు మిరుమిట్లు గొలుపుచున్నది. పచ్చికలతో నేల మరకతమయముపలె కన్పట్టుచున్నది. నలువైపుల జలమే కన్పించుచు పకృతి కాంతిసౌందర్య శోభితమై తోచుచున్నది. అక్కడక్కడ వనపక్షులు, సర్పములు ఉన్మత్తములై తిరుగుచున్నవి.

నాలుగు దిక్కులు, భూమి జలమయముగానే కన్పడుటచేత మిట్టపల్లములు తెలియక ఏకాకారముగా గోచరించుచున్నది. నేలపై ప్రవహించున్న నదులు, అంబరము నొరయుచున్న పర్వతములు జలగర్భములోదాగి ప్రకృతియంతయు జలమయమైనది. అతివేగముగా ప్రవహించుచున్న నదులలో క్షోభించిపైకెగసిన తరంగములు చూపరులకుభయవిభ్రాంతులను గొలుపుచున్నవి. శరగమనమువలె జలప్రవాహము అతితీవ్రముగా సాగుచున్నది. ఇట్లు అతిభయంకరముగా ప్రవహించుచున్నను నదులు వనశోభను ద్విగుణీకృతము, త్రిగుణీకృతమొనర్చుచున్నవి.

అత్యధిక వర్షముల కారణముగా, మృగవరాహాది వన్యపశువులు, పక్షుల రాకపోకలు స్థగితములైనందువల్ల వాని వివిధ చమత్కారధ్వనులు వినపడుచున్నవి. నిరంతర జలధారలలో చాతకములు, మయూరములు, కోయిలలు, ఆనందడోలికల నూగుచు కిలకిలారావములు, కేకారములు చేయుచున్నవి. ఈ ఋతువులో మండూకముల దర్పితధ్వనులమాట చెప్పనవసరమే లేదు. ఇట్లు ఆనందదాయకమైన వర్షఋతువు, అడవులలో ఇడుముల గుడుచుచూ తిరుగాడుచున్న పాండవులకు సుఖానందములగూర్చినదని వ్యాస భగవానుడు పై పద్యములలో వర్ణించెను.

వ్యాసుడు మహాభారతములో, వర్షాకాలమునందలి నైసర్గిక పకృతి శోభను పై పద్యములలోసుందరముగా వర్ణించి, పురాణములలో వర్షావర్ణనము మనోహర సాహిత్యరీతిలో చేసినట్టు ఈ క్రింది విష్ణుపురాణ శ్లోకములవలన స్పష్టమగుచున్నది.

"ప్రావృట్కాలస్తతోఽతీవమేఘౌఘస్థగితాంబరః
బభూవ వారి ధారాభిరైక్యం కుర్వన్ దిశామివ
ప్రరూఢనవశష్పాఢ్యా శక్రగోపాఽచితా మహీ
తథా మారకతీవాఽసత్ పద్మరాగ విభూషితా
ఊహురున్మార్గవాహీని నిమ్నగామ్భాంసి సర్వతః
మనాంసి దుర్వినీతానాం ప్రాప్య లక్ష్మీం నవామివ
న రేజేఽసితశ్చంద్రో నిర్మలో మలినైర్ఘనైః
సద్వాదివాదో మూర్ఖాణాం ప్రగల్భాభిరివోక్తిభిః
నిర్గుణేనాపి చాపేన శక్రస్య గగనే పదం
అవాప్యతావివేకస్య నృపస్యేవ పరిగ్రహే
మేఘపృష్ఠే బలాకానాం రరాజ విమలా తతిః
దుర్వృత్తే వృత్తచేష్టేవ కులీనస్యాతిశోభనా
న బబంధాంబరే స్థైర్యం విద్యుదత్యంతచంచలా
మైత్రీవ ప్రవరే పుంసి దుర్జనేన ప్రయోజితా"

అనగా:—శ్రీకృష్ణ భగవానుడు తనమిత్రులతోపాటు గోవులను మేపుటకై అడవికిబయలు దేరెను. గోకులము నుండి కొలది దూరము వెళ్లగానే వర్షామేఘములు ఆకాశము నలువైపుల అలము కొనెను. నిరంతర వర్షధారలచే నాల్గు దిక్కులు ఒకటిగా తోచెను. పచ్చికలచే పచ్చనైన నేలపైన పరువబడినట్లున్న ఎర్రని ఆరుద్రపురుగులవలను, మరకతమయభూమిపై పద్మరాగముల ముగ్గులు తీర్చ బడినట్లుగా కనబడుచున్నది. దుష్టులు నడుమంత్రపు సిరిచేత పెద్దతోవల బట్టి తిరుగుచున్నట్లుగా నదీనదములు అతిగా ప్రవహించుచు దారి తప్పిపోవుచున్నవి. ఉత్తమ విద్వాంసుని యుక్తియుక్తమైన చతురవాదము మూర్ఖుల ప్రగల్భకటు వచనములచేత మరుగు పడుచున్నట్లుగా స్వచ్ఛమైన చంద్రబింబము మేఘావృతమై శోభాహీనముగా కను పడుచున్నది. అవివేకియైన రాజదర్బారులో గుణహీనునికిస్థానములభించినట్లుగా, ఇంద్రధనుస్సు గుణహీనమైనను (నారిలేనిదైనను) ఉన్నతాకాశమున స్థానము కల్పించుకొనినది. నల్లని మేఘ పంక్తుల ననుసరించి సాగుచున్న కొంగలపంక్తులు దుష్టులవెంటబడి తిరుగుచున్న సత్పురుషుల చేష్టలవలె కన్పడుచున్నవి. చంచలమైన విద్యుత్తు ఆకాశములో ఉత్తమునితో దుర్జనుడు చేయుమైత్రివలె, ఎక్కడగూడ స్థిరముగా నిలిచియుండుటలేదు.

వర్షాకాలములో మార్గములు తృణగుల్మములచేత ఆచ్ఛాదితములైనందున ధనవంతులైన మూర్ఖుల వ్యర్థప్రలాపములవలె అస్పష్టములై యున్నవి. మత్తమయూరముల నర్తనముల చేతను, మదహారిణముల హొయలింపులచేతను, వనములు, ఉపవనములు హృదయాకర్షణము చేయుచున్నవి.

ఇట్లు ఆనందదాయకమైన వర్షాఋతువులో బలరామకృష్ణులు తమమిత్రులతోపాటు వనములో హాయిగా సంచరించుచుండిరి.

పై విధముగా విష్ణుపురాణములో వర్షర్తువును సుందరసాహిత్యరీతిలో వర్ణించి వ్యాసుడు వేదాంత తత్త్వోపదేశకుడుగా వర్షావర్ణనములో గోచరించును. సత్యము, సుందరమునైన వర్షర్తువును శివస్వరూపముగా, అనగా లోకహితకారిగా చేయదలచి అందులో సఫలమనోరథుడైనట్లు ఆయన భాగవతపురాణములోని యీ క్రింది వర్షావర్ణనమువలన స్పష్టమగుచున్నది.

"సాంద్రనీలాంబుదైః వ్యోమ సవిద్యుత్స్తన యిత్నుభిః
అస్పష్టజ్యోతిరాచ్ఛన్నం బ్రహ్మేవ సగుణంబభౌ
తటిత్వంతో మహామేఘాః చండశ్వసన వేపితాః
ప్రీణనం జీవనం హ్యస్య ముముచుః కరుణా ఇవ
తపఃకృశా దేవమీఢా ఆసీద్వర్ష్మీయసీ మహీ
యథైవ కామ్యతపసస్తనుస్సంప్రాప్య తత్ఫలం
నిశాముఖేషు ఖద్యోతాస్తమసా భాంతి న గ్రహాః
యథా పాపేన పాఖండాః న హి వేదాః కలౌ యుగే
శ్రుత్వా పర్జన్యనినదం మండూకాః వ్యసృజన్ గిరః
తూష్ణీం శయానాః ప్రాక్ యద్వత్ బ్రాహ్మణాః నియమాత్యయే
క్షేత్రాణి సస్యసంపద్భిః కర్షకాణాం ముదందదుః
ధనినాముపతాపం చ దైవాధీనమజానతాం"

అనగా:—సుందరలలితలీలలతోను, విద్యుత్తు యొక్క అతిచంచల కళలతోను శోభించుచున్న నీలమేఘముతో ఆవృతమైన స్వచ్ఛాకాశము నిర్గుణపరబ్రహ్మము లీలావశముచేత సగుణబ్రహ్మమైనట్లుగా భాసిల్లుచున్నది. గాలిచే చలించుచు, మెరుపులచే శోభిల్లుచున్న మహానీలమేఘములు, ప్రపంచమునకు సంతృప్తిని గలిగించు జీవనరూపజలదానము చేయుచుండుటను చూడగా భగవంతుడు ప్రపంచముపై దయావృతమును వర్షించుచున్నాడా అనునట్లు, భావుకులకు గోచరించుచున్నది. సూర్యతాపముచేత తపించి కృశీభూతమై యున్నభూమి వర్షాకాలములో జీవనమును (జలమును) పొంది పరిపూర్ణమై యుండుటను జూడగా, కామనతో తపస్సుచేయుచున్న తపస్వియొక్క కృశించిన శరీరము తపఃఫలమును పొందినప్పుడు పరిపుష్టమైనట్లుగా భాసిల్లుచున్నది. కలియుగములో పాషండులు, నాస్తికులు ప్రబలుచు వేదజ్ఞానము ఎక్కడగూడ గోచరించనట్లుగా వర్షాఋతు సాయంసమయములలో మిణుగురుపురుగులు విశేషముగా ప్రకాశించుచున్నవేకాని, నక్షత్రములు కనపడుటలేదు. మౌన నియమాదులు ముగించిన తరువాత బ్రాహ్మణులు వేదఘోషము చేయుచున్నట్లు, ఇంతదాకవలుకకుండా ఉండిన మండూకములు, వర్షాకాల మేఘగర్జనము వినగనే, అరచుటకు మొదలుపెట్టినవి. వర్షాఋతువులో అధికముగా సస్యములు పండి ఆస్తికులైన కర్షకులకు మహానందమును కలిగించినవి. "భాగ్యము దైవాధీనము" అను సత్యమును గుర్తెరుగని ధనమదాంధులకు మాత్రము, సస్య సంపద్దర్శనముచేత సంతాపము కలిగినది. మరియు:—

"జలస్థలౌకసః సర్వే నవవారినిషేవయా
అబిభ్రద్రుచిరం రూపం యథా హరినిషేవయా
సరిద్భిస్సంగత స్సింధు శ్చుక్షుభే శ్వసనోర్మిమాన్
అపక్వయోగినశ్చిత్తం కామాక్తం గుణయుగ్యథా"
గిరయో వర్షధారాభిః హన్యమానా న వివ్యథుః
అభిభూయమానా వ్యసనైః యథాధోక్షజచేతసః
న రరాజోడుపశ్ఛన్నః స్వజ్యోత్స్నా రాజితైర్ఘనైః

అనగా:- నవీనజీవనమును (జలమును) సేవించి (పొంది) జలచర, స్థలచరజంతువులన్నియు శ్రీమహావిష్ణుసేవచేత పురుషులకు సుందరరూపము ప్రాప్తించిన విధమున, సౌందర్యశోభితములై విరాజిల్లెను. అపరిపక్వ యోగియొక్క సకామచిత్తము, రజోగుణబంధనము చేత క్షోభిల్లినట్లుగా, వర్షాఋతువులో సముద్రము నదులసంగమముచేత, కాముకునివలె నిట్టూర్పులు విడుచుచు ఉత్తుంగతరంగములచేత క్షోభిల్లెను. శ్రీహరి చరణారవిందములయందు తమచిత్తమును లగ్నముచేసిన మహాభక్తులు వ్యసనములచే అభిఘాతులు కానివిధమున, వర్షర్తువులో పర్వతములు వర్షధారలచే పీడింపబడుచున్నప్పటికిని బాధపడలేదు. తన ప్రకాశముచేతనే భాసమానమైన అహంకారముచేత ఆవృతమై ఆత్మ తనను స్పష్టముగా ప్రకాశింపజేయజాలని విధమున, చంద్రికచే ప్రకాశితములైన మేఘములచే ఆచ్ఛాదింపబడిన చంద్రుడు వర్షాఋతు

(మిగతా 6 వ పేజీలో)



'మహాభినిష్క్రమణము' —శ్రీ మారేమండ శ్రీనివాసరావు

జోహారు!
(భారత జాతీయపతాక నిర్మాతకు)

జాతీయతమ్ము నల్గడల జాటగ జాలిన దివ్య చిహ్నమౌ
కేతనమున్ సృజించి—చిరకీర్తిగడించిన, దేశభక్తుడా!
నీ తొలిజన్మపుణ్యము గణింపగనేటికి నేడు విశ్వవి
ఖ్యాతినిగొన్న నీ కృషి అనంత తపఃఫలమన్న జెల్లదా!

భారత కాంతభూరుల స్వభావము లార్జన ప్రభావముల్
తీరిచి దిద్దనేర్చిన కృతీ! సుకృతమ్మున నీ భవమ్ము మం
దారముగాగ మారినది-ధన్యతనందిన దీ స్వతంత్రయౌ
భారతి పాదయుగ్మములపై నవరోచుల జిల్కరించుచున్.

నీ కృషి బాపుజీ హృదయనీరజమున్ గదలించి హైందవ
శ్రీకి చిరంతనమ్మగు విశిష్టతగూర్చెను-భారతప్రజా
నీకము నిల్చి గెల్చినది నిక్కము నీదు పతాక నీడలో
కాకలుదీఱి-విశ్వహితకాంక్షను జాతికి బంచిపెట్టుచున్.

సులలిత భావనావిభవ శోభల గుల్కెడి కేతనమ్ము నూ
హాలవెలయించి యీయగలయట్టి మహాత్ముడు తెల్గుగడ్డపై
నిలుచుట దోసమా! యని మనీషి యొకానొక రన్నమాట యాం
ధ్రుల గరగించె నిర్మమతతో దరియించిన ధన్యజీవుడా!

తాపక ధీబలమ్మునకు శాత్త్రివికశక్తికి దేశభక్తికిన్
చేవలుదేలు విశ్వహిత చింతకు-బ్రహ్మరథంబుబట్టినన్
పూవుల బాజలన్ నలిపి పొంగిన-నిత్యము సంస్మరించినన్
బావుకమండనా! ఋణము బాయగజాలునె, జాతియెన్నడేన్!

తుష్టిని తేమిలో మమతతో దిలకించెడి భాగ్యశాలివై
స్పష్టమొనర్చినాడవు ప్రశస్త సమస్త శుభాశయమ్ములన్
దృష్టికిదెచ్చి-భవ్య భవదీయ తపమ్ము ఫలించె గేతన
స్రష్టః జోహారు యుష్మదజరామరశాశ్వత కీర్తిమూర్తికిన్.

అంగారతుల్య మగు-రా
జ్యాంగమ్మున స్వేచ్ఛగోరి-అహరహము వ్యథన్
గ్రుంగెడి దేశీయులపై
సింగళి వెంకయ్య! నీవు పిండితివి సుధల్.

—శ్రీ బృందావనం రంగాచార్యులు

హాస్యరస ప్రధానమైన అపూర్వ పద్యకావ్యం పండుగ కట్నము

శ్రీ బలిజేపల్లి రాఘవరావు

విజయనగర సంస్థానం సంగీత సాహిత్య పోషణలో నాటి విద్యానగరానికి దీటుగా నిల్చింది. కీ. శే. గురజాడ అప్పారావుగారు మొదలుగాగల మహామహు లెందరో ఆ సంస్థానాన్ని అలంకరించి అలరారేరు. వారిలో కీ. శే. భోగరాజు నారాయణమూర్తిగా రొకరు. కీ. శే. నారాయణమూర్తిగారు ఇరవయ్యో శతాబ్ది పూర్వార్ధంలో విజయనగర సంస్థానాస్థానకవిగా వుండేవారు. బహుముఖప్రజ్ఞావంతులు, భాషాకోవిదులు ! వీరు వ్రాసిన అనేక గ్రంథాలలో ఒకటి "పండుగ కట్నము". ఇది హాస్యరస ప్రధానమైన పద్యకావ్యము. తెలుగులో హాస్యరస ప్రధానమైన పద్యకావ్యం నవ్యరీతులలో తొలిసారి వ్రాసిన ఘనత కీ. శే. భోగరాజువారిదే ననడం అతిశయోక్తి కాదేమో !

ఈ కావ్యంలోని కథావస్తువు అతి సామాన్యమైనది. శరభరాజువేలోభికి 'సీత' అనే కుమార్తె వుంటుంది. ఆమెను మేనల్లుడైన రామచంద్రుని కిచ్చి వివాహం చెయ్యమంటుం దతని యిల్లాలు. కాని, లోభి దాని కంగీకరించడు. సీత మనోవ్యథ పాలవుతుంది. ఆ వ్యాధి నివారణకు తప్పనిసరిగా మేనల్లుని పిలువవలసి వస్తుంది. వ్యాధి తగ్గిన పిమ్మట శరభరాజు భార్య యుక్తిగా కుమార్తెను మేనల్లునకిచ్చి వివాహం చేయిస్తుంది ! ... అతి సూక్ష్మమయిన యీ కథను నారాయణమూర్తిగారు మిగుల నేర్పుతో కావ్యంగా వ్రాసేరు!

కావ్యారంభంలోని వర్ణనలుగూడ హాస్యరసపరంగానే సాగించేరు. ఉదాహరణ కీ క్రింది పద్యం చూడండి.

"కానుకగొప్ప యిల్లుని మొగమ్ము
గతిన్ గలువలు హసింప, నే
కానుకలేని యిల్లుని మొగమ్ము
గతిన్ ముకుళించె బద్మముల్,
అపు నది నైజ మొక్క నిలయమ్మున
బట్టి సమాన ధర్మముల్ !
పూనియు నిట్లు గౌరవము నొందును
సాధువు పాటివారిలోన్."

కూతురికి పదమూడేండ్లు దాటిపోతున్నాయని ఆరాటపడి వివాహం చెయ్యమని అడుగుతుంది తల్లి. ఆమె తన కుమార్తెను మేనల్లునికిచ్చి వివాహం చెయ్యమంది. కారణం యేమంటే మేనల్లుడికి కట్న కానుకలు అంతగా నివ్వనక్కరలేదని ఆమె ఉద్దేశ్యం! ఇతరుల కెవరికైనా పిల్లనిస్తే యివ్వవలసిన కట్న కానుకల జాబితా నిలా చెప్పిం దామె.

"దియ్యాలట ! యెమ్మెలట !
వెయ్యినూట పదియార్లు విసుగూనకయే
పొయ్యాలంట ! బైస్కిళ్లును
నియ్యాలట! యల్లుడౌ డెవ్వడి యాసల్!"

ఆ కాలంలో వెయ్యినూట పదహార్లు గొప్ప కట్నం ! కట్నాల ఆశను అపహాస్యంచేస్తూ వ్రాసిన పద్యం యిది ! కాని వాటికన్న పదింతలు పెరిగిం దీ నాడు వరకట్న పరిణామం ! ఈనాడు దీన్ని యేవిధంగా అపహసించి వుండేవారో ?

ఏదోవిధంగా మేనల్లుడికి పిల్ల నివ్వడానికి భర్తని ఒప్పించాలని ఆ యిల్లాలు తాపత్రయమ్ము, కట్న కానుక లియ్యక్కర్లేదంటే ఆ లోభి యిష్టపడతాడని భ్రమపడిం దామె ! కాని, మేనల్లుడికి ఆస్తిపాస్తులు లేవని వెనుకాడతా డా లోభి ! తాను చూసిన వేరొక సంబంధం గూర్చి యిలా చెప్తాడు:

"పిన్నాడ కామరాజని
యున్నాడొక చిన్నివాడయోగ్యుడు కాడి
మున్నను వొక్కడె, తమ్ముల
నన్నలులే రాస్తియెల్ల సతనిదె సుమ్మీ !"

అని తన నిశ్చయాన్ని తెలియజేస్తాడు. ఆ చిన్నవానికి షష్టిపూర్తి అయిపోయింది! పైగా రోగిష్టి ! కాని దమ్మిడీ ఖర్చులేకుండా పిల్లపెళ్లి అయిపోతుందిగదా అని ఆశ పడ్డాడు శరభరాజు ! తల్లి కిది యిష్టం లేదు. కూతురు మనోవ్యథతో మంచ మెక్కింది ! ఎంతకీ జబ్బు తిరుగుముఖం పట్టకపోవడంతో "దొరసానిని" వైద్యానికి పెట్టాడు. శరభరాజు గృహవర్ణన చూడండి !

"బుడ్డిదీపపుపొగన్ బూజుపట్టిన పట్టు
వ్రేలగట్టిన చాందినీలుగాగ
రేకులూడిన తాటియాకు చాపతి నేల
బరచిన రత్నకంబళులుగాగ
చెదపుర్వు లల్లిన చెదలు గోడలుకెల్ల
జిత్తరువుల భాతి చెన్నుమీర
కుసులుజారిన నుల్కకుక్కి మంచంబులే
యట దూగుటుయ్యాలలగుచు దనర
గబ్బిలమ్ముల రెక్క లబ్బురంపడజేయు
వింజామరమ్ములై రంజిలంగ
నలుదెసల గ్రమ్ముకొనిన దోమల రవమ్ము
సొగసుకత్తెల సంగీతముగ జెలంగ
వరలు నాగరియెల్ల శరభరాజ
రాజశబ్దము మిగుల సార్థక మొనర్చె!"

ఆవిధంగా వున్న శరభరాజు గృహం అతని రాజశబ్దాన్ని సార్థకం చేసిందని రచయిత అపహాస్యం చేసేరు ! కానీ, కీ. శే. నారాయణమూర్తిగారు దీన్ని వ్రాయడంలో ఎంతనేర్పు ప్రదర్శించాలో, సీతపరిస్థితిని కరుణారసంముప్పిరిగొన్నట్లు చిత్రించడంలో కూడా అంతకు రెట్టింపు కౌశల్యం చూపేరు! ఉదాహరణ కీ క్రిందిపద్యం చూడండి!

"కంటకావృత భీమ కాననాంతరసీమ
గొమరారు కేతకీ కుసుమ మట్లు
కడు హైన్యమున భూమిగర్భాన బ్రువ్వన్న
గతి నడంగిన మేటి రతనమట్లు
హిమజాలకైవాల నముదయమ్మునజిక్కి
పంకనిర్మగ్నమౌ పద్మమట్లు
రాహుగ్రస్త రాకాసుధాకరు

(మిగతా 6 వ పేజీలో)

మా
పదిమంది
అగ్రశ్రేణి
ఖాతాదారులు



యునైటెడ్ కింగ్‌డమ్,
అమెరికా సంయుక్త రాష్ట్రాలు,
కెనడా, జర్మనీ, బెల్జియం,
వెస్ట్ ఇండీస్, నైజీరియా,
సియెరాలియోన్, సైప్రస్ మరియు
సూడాన్ దేశాలు అన్నీ కలిసి
జనవరి నుండి డిశెంబరు 1962 వరకు
3,706,700 జతల జోళ్ళను
బాటా ఇండియా ఎగుమతి చేశారు.
Bata

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును
స్టాకిస్టులు: మాంగిలాల్ హస్తిమల్, విజయవాడ

Tel Grams: GREEN Tel Phone: 60, 329, 297
శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు ప్రయివేటు లిమిటెడ్.
రిజిష్టర్డు ఆఫీసు : కాకినాడ
"మైకో" లైసెన్సు బాష్ డిస్ట్రిబ్యూటర్సు అండ్ సర్వీస్ ఏజెంట్సు
బ్రాంచీలు:
బందరు రోడ్డు, విజయవాడ-2. Phone No. 1308
పౌడార రోడ్డు, విశాఖపట్టణం. Phone No. 546



మావద్ద మరియు విజయవాడ, విశాఖపట్నం బ్రాంచీలలో మెర్సిడిస్ బెంజ్, వైకోమెటోస్, మైకోలేలెండ్, పెర్కిన్సు సి. ఎ. వి. మొదలుగాగల ప్యుయిల్ ఇంజక్షను పంపులు ప్రత్యేకానుభవముగల పనివారలతో ఫవర్ కాలిబ్రేషను, ఆటోమైజర్సు సర్వీసింగు, నాజిల్సు రీకండిషన్ చేయబడును. వీటికి సంబంధించిన స్పేరు పార్టులు మావద్దనుండి లిస్టురేట్ల ప్రకారము సప్లయి చేయగలవారము.

రమణీయ కావ్యశిల్ప నిలయం రమభద్రాంబ రఘునాథాభ్యుదయం

శ్రీ అప్పల్ల సోమేశ్వర శర్మ

క్రీస్తుశకం 1625 సంవత్సరం ప్రాంతం. చోళదేశపురాజధాని నాడు తంజావూరు. రాజ్యపాలుడు నాయకవంశమణి శ్రీ రఘునాథనాయకుడు. లక్ష్మీసరస్వతులు ఇద్దరూ పురణప్రీతిమయిన పరస్పరవైరాన్ని విడిచిపెట్టి, రాజీపడి ఆరాజ్యమందంతటా ముచ్చటగా విహారంసాగించే రోజు లవి. ప్రజానీకం "ధర్మప్రభు"వని ప్రశంసించుకుంటూ హాయిగా భాగ్యభోగ్యాలను అనుభవిస్తూ గుండెలమీద చేతులు వేసుకుని నిద్రిస్తూ ఉండే సమయమది. "యథా రాజా తథా ప్రజా" అన్న సూక్తిని అక్షరాలా అవుననిపించిన మధుర క్షణాలు అవి.

ఒకనాడు రఘునాథనాయకుడు లక్ష్మీవిలాసమే అయిన తన లక్ష్మీ విలాస ప్రాసాదంలో కొలువుతీర్చేడు. కొమ్ములు తిరిగిన కవిపండితులు కలకలలాడుతున్నారు. మహామహీమలు హేవాకాలు విరజిమ్ముతున్నారు. గాయనీమణులు, నాట్యకత్తెలు, విదుషీమతల్లికలున్నూ పరశ్శతంగా పరిఢవించుతున్నారు. అంతలో రఘునాథుని పెదవులమీద వో చిరునవ్వు మెరిసింది. అందరూ గమనించేరు. "ఏమిటా" అనుకున్నారు. అడగడానికి ఎవరూ సాహసించలేదు. ఇంతలో రఘునాథుని గంభీర కంఠమే వినిపించింది: "ఒక చిన్న సమస్య—సంస్కృతంలో — సహృదయు లెవరయినా పూరించండి" అని. "చిత్తం చిత్తం మహాప్రసాదం" అన్నా రందరూ. ప్రభువులు సమస్య ఇచ్చేరు."కిం తే సంతాన పాదపా యుంతే" —ఇదీసమస్య. కానిపూరించడం సులభం కాలేదు. చితుకు చితుకు మంటున్నాయి అందరి ముఖాలున్నూ. "పూరించలేరా?" అన్న భావరేఖ నాయకుని ముఖంపై స్ఫురించింది. వెంటనే ఒక రమణీయమైన కంఠం, ఒక మధురమైన ధ్వని వినిపించింది:

"కతి కతి న క్షితిపతయః
కింతే రఘునాథనాయకాయుంతే!
భువి బహవః కిల తరవః కింతే
సంతాన పాదపాయంతే"

రాజు లెందరు లేరు? వారందరు రఘునాథునితో సమానులా? వృక్షము లెన్ని లేవు? అవన్నీ కల్పవృక్షానికి సాటి రాగలవా?

ఎవరో సమస్యను పూరించేరు. ఎవ రది? రఘునాథుని నాయికామణియే! రామభద్రాంబ, ఆమె రామభద్రకరుణా కటాక్షలబ్ధ సార్వభౌమ, అష్టభాషా విశారద, చతుర్విధ కవితాను ప్రాణిత, సాహిత్య సామ్రాజ్య భద్రపీఠారూఢయున్నూ. ఆమె పూరించవలసిందే కాని ఆమె ముందు అన్యులకు సాధ్యమా? సభఅంతా "సెహబాస్" అన్నది.

ఆదీ రామభద్రాంబసామర్థ్య మంటే! ఆమె సామర్థ్యాతిశయాన్ని ఆమె గురువుగారే స్వయంగా ప్రశంసించేరు:

ఘటికా శతగ్రంథ ఘటనోత్కట నవీన
పాండిత్య గరిమలు భళి యనంగ,
ఓష్ఠ్యనిరోష్ఠ్యాది కోద్దామ రసగర్భ
సంపద్భృమోనని సన్నుతింప,
మాకంద మంజరీ మధురమరీ మాధుర్య
రచనావిశేష మౌరాయనంగ,
పరిహృతేతర యుక్తి భాగ నూతన కథా
చాతుర్య ధుర్యత సన్నుతింప.
అయ్యదినముల రామభద్రమ్మవారు
నేడు కృష్ణాజి కవితల నేర్పు మెరసి
వినికి సేయుటలెల్ల మిపునత గాదె
కవిపినుతచర్య చెంగల్వ కాళనార్య.

ఇవి కాళనార్యుని రాజగోపాలవిలాసంలో విజయరాఘవ నాయకుడు (రఘునాథుని కుమారుడు) అన్నమాటలు.

ఈ సమస్యా పూరణాత్మకం ఒక మహాకావ్యానికి నాంది అయింది. ఈ క్షణంలోనే రామభద్రాంబ "రఘునాథాభ్యుదయము" అనే మహాకావ్యాన్ని రచించడానికి సంకల్పించింది. ఎందుచేతనంటే, సరిగా అవి రఘునాథుడు శత్రువుల నోడించి, దిగ్విజయంచేసి తిరిగివచ్చి, జగీయమానుడై పౌరుషాలతో రాజ్యాన్ని ఏలుతున్న రోజులు. కళాసాహిత్య విజ్ఞానగోష్ఠి తప్ప మరోచింతే అక్కరలేని రోజులు. రామభద్రాంబ సంకల్పించడ మేమిటి? అచిరకాలంలోనే "రఘునాథాభ్యుదయం" రంజిత సహృదయమై ప్రకాశించింది.

ఈ కావ్యం పండ్రెండు సర్గలు. కొంచెం సుమారుగా తొమ్మిదివందల శ్లోకాలున్నాయి. అవన్నీ రసగుళికలే. "చోళదేశ వర్ణనం, తంజావూరు వర్ణనం, రఘునాథవంశచరితం, రఘునాథుని శౌర్యధైర్య సాహసాలను, వైభవాలను విశేషంగా నిరూపించడం"—అన్నవి సంగ్రహంగా ఇందులోని విషయాలు. ఇవన్నీ అన్యూనానతిరిక్తంగా ప్రతిపాదించబడ్డాయి. వీటి వివరాలను, ముఖ్యంగా సొగసులను ముస్ముందు భావించుకుందాము.

ఈ కావ్యానికి ముఖ్యంగా మూడు విధాలుగా వైశిష్ట్యం ఉంది. సమకాలిక చారిత్రిక మహావ్యక్తిని నాయకుడుగా స్వీకరించడం ఒకటి. కావ్యంలోనిసంఘటనలన్నీ, (చోళతంజాపుర వర్ణనలు, చోళగపరంగి పాండ్యాదివిజయం, చంద్రగిరి రాజకుటుంబ హత్యలు, జగ్గరాజును ధూళిగలపడం, ఆస్థాన వైభవాలు మొదలయినవి) పరమ సత్యాలని, కల్పనలు కావని [illegible] పూర్తిగా రుజువు కావడం రెండవది. అన్నింటినీ మించి యిది ఒక ఆంధ్రరమణీమణి మృదుమధురహస్తశిల్పం కావడం మూడవది. ఈ మూడూ పొందిక కావడం సామాన్యంగా సంభవించదు.

ఇక ఈ కావ్యంలోని కొన్ని పింతలను, శిల్ప సౌందర్యాన్ని పరిశీలిద్దాము. ప్రారంభంలోనే రఘునాథనాయకుడు ఉద్దండకవిపండితుడనీ, ఆతని సహాయమే తన శిల్పానికి పునాది అనీన్నీ కవయిత్రి చెప్పుకుంది:

'రసప్రధానాన్ రఘునాథనేతుః
ప్రబంధభేదా స్మను భావయంత్యాః
ప్రాబ్యార్మితానేకకవిప్రబంధ
ప్రస్తావనాయాం ప్రభవే స్మతిః కిమ్.
(1—9)

రసజీవితాలయిన రఘునాథప్రబంధాలను భావిస్తేచాలు. కవిత్వం ఉట్టిపడుతుంది. ప్రాచీనకవిప్రబంధలను చూడనే అక్కరలేదు—అని తాత్పర్యము.

'శబ్దార్థయో ర్మర్మసమగ్రధనం
వశంవదం యస్య వదంతి సర్వే
కృతి స ఏవాత్ర కృతో సహాయః
వాచో విభుః శ్రీ రఘునాథ నాథః!'

రఘునాథుడు శబ్దార్థ రహస్యాలను సమగ్రంగా ఎరిగినవాడు. ఆతడే ఈ కృతినిర్మాణంలో నాకు సహాయుడు.

దీనినిబట్టి రఘునాథుని సాహిత్యసామ్రాజ్యాన్ని గూడ మనం ఊహించుకోవచ్చు.

చోళదేశం, తంజావూరు మొదలయినవాని వర్ణనలు ఉత్కటభావనాపరిపూర్ణములయి, స్వభావోక్త్యాయలను విడవకుండా, మాధుర్యాన్నీ, మనోరంజకతను పుంజుకుని కళ్ళకు 'సినీ దృశ్యాలు' వలెనే గోచరిస్తాయి. ఉదాహరణకు ఒకటి, రెండు:—

'కుచావృతి ర్నాత్ర కులాంగనానా
మాచార ఇత్యాత్మనితర్కయిత్వా
సహ్యాత్మజా యత్ర తథా స్వయం చ
ప్రకాశ్య చక్రస్తనభార మాస్తే'(1—16)

చోళదేశంలో కులస్త్రీలకు స్తనావరణం ఆచారం కాదు. ఈవిషయాన్ని గమనించి కావేరికూడా తన చక్రస్తనభారాన్ని (చక్రవాకలు లేక సుళ్ళు) కప్పుకోకుండానే ఉంచివేసింది.

ఇక్కడ 'సాంకేతికావరణకూడా' సూచితమయింది.

'అత్యంతయో ర్వైకిరసః ఉదోస్యా
వ్యస్తిప్రసూతి ర్గగనం ప్రసూజవమ్
ఇతీవ యత్రేక్షణం ధునితే
ప్రాయేణ రంభా ఫలప్రతదంభాత్,'
(1—35)

చెరకుకు మొదటా చివరా రుచి ఒకటి కాదు. ఆకు కత్తి వంటిది. పువ్వు లేనే లేదు. "ఇదేమి గొప్ప" అని అరటిచెట్టు కదలుచున్న ఆకులనే మిషతో చెరకుచెట్టును ఆక్షేపిస్తూనే ఉంటుంది.

రమ్యమైన కల్పనలు, చెరకుతోటల అరటితోటల వర్ణనలు ఈ సందర్భంలో ఉన్నాయి.

'ఉదారతః కిం ప్రదడయనాం
వాసంతికాం పుష్ప [illegible] నర్త్య
భృంగాంగనాః శోభనగీతజాతం
విస్మృత్య తే యత్ర నవీకరసం'
(1—50)

పుష్పవతి అయిన స్త్రీ ముట్టూచేరి పుణ్యస్త్రీలు పాటలు పాడడం ప్రదడచారం. [illegible] పుష్పవతి అయిన వాసంతీలత చుట్టూ చేరి, భృంగాంగనలు గీతలు ఆలపిస్తూ ఉంటాయి.)

'సహిపానసంకేతలతాగృహేషు
సంశ్లేషభాజః [illegible] యూనః
గర్భోపగాఢం [illegible] యుదంతః
తాంబూలవల్ల్యాశ్చ లతాశ్రయంతే'
(1—56)

దగ్గరగావున్న పొదరిండ్లలో యువతీయువకులు కొందరు ఆలింగనాలు చేసుకోవడం చూచి, కైపెక్కి పోకచెట్లు, తాంబూలపుతీగలున్నూ ఒండొరులను కౌగిలించుకుంటూ ఉంటాయి.

'అంభోభి రవూర్ణ నిజాలవాలాః
[illegible]
కేరద్రుమాః స్వాదుఫలం శిరంతో
యస్యాం భజంతే జలయంత్రభావమ్.
(1—63)

కొబ్బరిచెట్లపాదులలో నీరు నిండావుంది. ఉడతలు పై భాగంలో కాయలను కొరకగా నీరుపైకి చిమ్ముతున్నది. కాగా ఆ దేశంలో కొబ్బరిచెట్లే జలయంత్రాల్లాగ ప్రకాశిస్తున్నవి.

ఈ విధంగా చోళదేశంలోని ప్రత్యేకతలైన వరిపొలాలు, చెరకుతోటలు, అరటితోటలు, పోకచెట్లు, తాంబూలం తీగలు, కొబ్బరిచెట్లు ఎంతో సుందరంగా వర్ణించబడ్డాయి.

'నాగార్జునకొండ శిల్పం' —శ్రీ మారేమండ శ్రీనివాసరావు

రెండవసర్గలో తంజావూరు వర్ణనం చాలా అపురూపంగా ఉంటుంది:

సతతం రఘునాథసార్వభౌమే,
ప్రశీతాచారపరే ప్రజా యదీయాః
నియమా న్న పరిత్యజంతి నిత్యాన్
ధరణౌ భూపతిరేవ ధర్మహేతుః(2—50)

తంజావూరునాయకుడయినరఘునాథచక్రవర్తి ధర్మబద్ధుడు. ఆచార సంపన్నుడు. అతణ్ణి ఆదర్శంగా పెట్టుకుని ప్రజలందరూ ఆచార సంపన్నులే అయినారు. — ఈ విధంగా రఘునాథుడిక్కడ పరిచయంచేయబడ్డాడు.

మూడవసర్గ మొదలు పదకొండవసర్గవరకు రఘునాథుని దినచర్య, వంశవర్ణనం, చంద్రగిరి రాజు, నేపాలరాజున్ను తమ శత్రువులను పారద్రోలడానికి రఘునాథుని సాయాన్ని కోరడం, రఘునాథుని యుద్ధయాత్ర, చోళగపరంగ్యాది సర్వశత్రునిబర్హణం, దిగ్విజయం, చక్కని కథాగమనంతో, శబ్దార్థసౌష్ఠవంతో, మెలకువలతో, జిగిబిగులతోను నిర్వహించబడ్డవి. అంశాలన్నీ చారిత్రకసత్యాలని యిదివరకే అనుకున్నాంగదా!

పదకొండు, పండ్రెండు సర్గలలో రఘునాథుడు దిగ్విజయానంతరం రాజధానికి రాగానే జరిగిన వేడుకలు వర్ణించబడి, రఘునాథునికి సమర్పించబడ్డ శుభాశంసనంతో కావ్యం ముగుస్తుంది. ఈ సర్గలలోని సన్నివేశాలవల్ల నాడు రఘునాథుని ఆస్థానంలో విదుషీమణులెందరో ఉన్నట్లు విశదం అవుతుంది:—

(1) తతః సతాసాం ధరణీపురందర
చతురిభోద్దామ కవిత్వ చాతురీమ్
అశేష భాషాను గుణప్రపంచిత
ప్రబంధ సందర్భ విశేష పాటవమ్(11—23)

(2) సముప్రధానం శతలేఖినీ సమ
ప్రకల్పిత నానావిధ పద్యపూరణమ్
సలీలజాగ్రద్ఘటికాశతోచిత
క్రమాష్టభాషాకవితా విజృంభణమ్.
(11—24)

(3) కవిప్రణీతాఖిల కావ్య నాటక
ప్రబంధ తత్త్వ ప్రతిపాదన క్రమమ్
కణాద శేషాదిమకల్పితశ్రుత
ప్రగల్భ గూఢార్థ వివాద పాటవమ్'
(11—25)

అఖిల పాండిత్య మండితలు, కవిత్వమర్మజ్ఞలు, కళాపూర్ణులు అయిన సుందరుల కళాపాటవాన్ని రాజు పరిశీలించినాడు.

నాయకరాజులు స్త్రీ విద్యను, లలితకళలను ప్రోత్సహించినట్లు—పోషించినట్లు వేరే నిదర్శనాలు అక్కరలేదు. ప్రకటించబడ్డ — ప్రకటించబడవలసిఉన్న, ఆయుగానికి చెందిన వివిధవిషయక గ్రంథజాలమే పెద్ద సాక్ష్యం.

ఇక రామభద్రాంబ కవితావిభవాన్ని ఉద్దేశించి కొన్ని మాటలు: పైన ఉదాహరించిన శ్లోకాలు సహృదయులకు కొంత అనుభూతిని అందించే ఉంటాయి. మాధుర్యం, ఓజస్సు, ప్రసాదం అనే మూడుగుణాలూ పెనవేసుకుని అంతటా నవ్యతా దర్శనమిస్తాయి. శబ్దార్థాలు రససిద్ధాలయి అహమహమికగా వచ్చి కూర్చుంటాయి. ద్రాక్షాపాకం సాధారణం అయినా చోళదేశం అవడంచేత కొంత కొబ్బరిపాకంకూడ కలిసింది. హిమాలయ శృంగాలంటి భావపరంపరలు కనిపిస్తూ ఉంటాయి. ఉత్ప్రేక్షకు ఉన్నతస్థానం అమర్చబడింది. కోపంవచ్చి ఉపమ మూలమూలల దాక్కుంది. వీరశృంగారాలు అంబారీ ఎక్కినవి. ఈవిధంగా ఈ కావ్యంలోని కవితాసుందరి రామగా, భద్రాంబగా, మధురవాణిగా దరహాసవీచికలను ప్రసరింపజెస్తూ ఉంటుంది.

భారతీయులకు చరిత్రగ్రంథాలు లేవని ఒక అపవాదు ఉంది. పాశ్చాత్యదేశాల పద్ధతిలో దేశాల, తత్పాలకులు, వారి కృత్యాలు మొదలయిన అంశాలతో, యథాతథంగా కాలనిర్ణయ పట్టికలతోను వెల్లివిరిసేగ్రంథజాలం ప్రత్యేకంగా లేదని దాని తాత్పర్యం. కాని ఆ అపవాదుకు అపవాదాలు ఉన్నా యనేది నిర్వివాదం. పురాణాలు ఒకవిధంగా చూస్తే చరిత్రగ్రంథాలేగదా! అయితే అక్కడ చరిత్ర అంతా కవిత్వపు తెరలలోనుండీ, సంప్రదాయాల సందులనుండీ, అంతరార్థాల మరుగులనుండీ మెరుపులాగ కనబడి, ఆపైని భారతీయుల అర్థంకానివారికి అగమ్యగోచరం అయిపోతూ ఉంటుంది. కాని "రాజతరంగిణీ" మొదలయిన గ్రంథాలలో యీ చిక్కులేమీ లేదు. అవి స్పష్టంగా చరిత్రకే ప్రాముఖ్యాన్నిచ్చినవి. 'అవి సముద్రాలా?' అంటే ఆసంగతి వేరు, చరిత్ర వానిలో ఉంది అనేదే మనం అనుకుంటున్నది. ఇక "రఘునాథాభ్యుదయం" వంటి కావ్యాలు [illegible] చరిత్రకావ్యాలే అనిపించుకుంటాయి. అయితే [illegible] కవిత్వంలోనే అనే ఆహారంగల భారతీయుల కట్టే చరిత్రకావ్యాలలో కవిత్వాంశం బింకంగా ఉండక తప్పదు. చరిత్రప్రధానం అయిన కావ్యాలన్నిటిలోను "రఘునాథాభ్యుదయం" ఎన్నదగింది. అభ్యుదయకాముకులకు, అభ్యుదయవాదులకున్ను "అభ్యుదయం అంటే ఇదిరా అబ్బాయీ" అని చెయ్యెత్తిచూపగలిగే సత్తా గలిగిఉంది. అందులోనూ ముఖ్యంగా ఉన్నతవిద్యాభ్యాసం చేస్తున్న నారీమణులు చదివి తమ జాతి గొప్పదనాన్ని వేనోళ్ళచాటవలసిన సంపత్తి గల ప్రబంధం ఇది.

అయితే మన ఆదరం చాలా గొప్పది లెండి. డాక్టరు కృష్ణస్వామి అయ్యంగారు "సోర్సెస్ ఆఫ్ విజయనగర్ హిస్టరీ" అనే గ్రంథం మూలంగా ఈ గ్రంథవిషయాన్ని బయటపెట్టేవరకూ దీన్ని అముద్రితగ్రంథభాండారంలో భద్రంగా ఉంచుకున్నాం. క్రీ. శ. 1934 లో మదరాసు విశ్వవిద్యాలయంవారు ప్రప్రథమంగా ప్రకటించి నప్పటినుంచి ముద్రితగ్రంథభాండారంలో ముద్దుగా దాచుకుంటున్నాం, గడియగడియకు చేయివేస్తే పాడవుతుందని. విద్వాంసుల విషయమే యిట్లుంటే సామాన్యజనతసంగతి వేరే చెప్పనక్కరలేదు. "డాంకలో శవాల్"ను రుచి మరిగిన జనం ఇటుపక్క మళ్ళడం మాటలా మరి! అసంభవం!

సరే. ఏది ఎలా ఉన్నా రామభద్రాంబ రఘునాథాభ్యుదయం రమణీయ కావ్యశిల్పనిలయం. కవితాసుందరీ విజయం. సహృదయచర్వణా విషయం. చివరను మరొక్క విషయం. రఘునాథుని కుమారుడు విజయరాఘవ నాయకుడు తెలుగులో క్రీ. శ. 1630 ప్రాంతంలో ఒక రఘునాథాభ్యుదయాన్ని రచించేడు. అకావ్యానికి కూడా రామభద్రాంబ కావ్యమే ఒరవడి కావడం ఆమెకు ఘనవిజయం."

నవసమాజ నిర్మాణం ఏ మార్గంలో ?

(1 వ పేజీ తరువాయి)

వేశాలు, సాంస్కృతికమండలులు—ఎటుచూసినా సంఖ్యాభివృద్ధి కనపడుతుంది. కాని ఆ నిష్పత్తిలో విలువల చైతన్యం మాత్రం కనబడదు.

గ్రామంలో హైస్కూలుండడం ముఖ్యం. పరికరాలుగాని, ఉపాధ్యాయుల అర్హతలుగాని ఎవరికీ అక్కరలేదు.

చదువుకోవడంకంటే, కాపీకొట్టయినాసరే ఇంకా పసందైన పద్ధతులు అవలంబించినాసరే పరీక్ష నెగ్గడం ముఖ్యం. "స్నొబరీ"కోసం చదువు పెత్తందారీకోసం, ధనార్జనకోసం రాజకీయాలు. తత్ఫలితంగా ధనార్జనకు ఉన్న విలువ డబ్బుకు ఉన్నశక్తి ఇవాళ ఇంక దేనికీ లేవు.

ఈ దృష్టి మారాలంటే, నైతికంగా, ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా మానవులలో మార్పు తీసుకురావాలి. అందుకు విద్యార్థిదశనుండి పునాదులు వేయడానికి కృషి చేయాలి.

మన భవిష్యత్తుకు పునాదులు మన విశిష్ట సాంప్రదాయాలకు అనుగుణంగా వేసుకుందాం. నైతిక విలువల అవసరం గురించి ఇవాళ ప్రబోధం జరగాలి "మనిషే మన లక్ష్యం" "మానవుని విజయమే" మన లక్ష్యం.

రవీంద్రుడు చెప్పిన జాతీయతా, గాంధీజీ బోధించిన నైతిక విలువలూ మనకు కావాలి. "ఎక్కడ మనస్సుకు భయంలేదో, ఎక్కడ వాక్కులు సత్యగర్భంలో నుంచి దొలుచుకొని పొడుచుకుని వస్తాయో, ఎక్కడ శిరస్సు గౌరవంవల్ల ఉన్నతవో, ఎక్కడ వివేక విజ్ఞాన ధారలు శుష్క సంప్రదాయా చారాలనే ఇసుకలో ఇంకిపోవో, ఎక్కడపాడుగదులూ ఇరుకు టరలూలేవో, ఎక్కడ దుర్వారమైన కర్మ [illegible] సంతతముక్తమై అభ్యుదయ మార్గంలో హిస్తుందో, అక్కడికి ఆ స్వర్గంలోనికి దేశాన్ని మేలుకొలుపు, నీ దయా హస్తంతో యునా కొట్టి లేపు" అని అంటారాయన.

"బుద్ధ దేవప్రతి" అనే మరో గీతంలో బోధి వృక్ష చ్ఛాయలో మేలుకొన్న వెలుగు అజ్ఞానపు తెరలను చీల్చివేసింది. స్వచ్ఛమూ, నిశితమూ, నిర్భయమూ అయిన ఆ విజ్ఞానమూ మేధస్సూ మన సోమరి మనస్సులకు కొంత చైతన్యము ఇవ్వాలి" అని ఆక్రోశిస్తాడు.

'దేశ దేశనందితకరీ, మంద్రిత తవభేరీ' అన్న ఉజ్జ్వల గీతంలో ఎంతకర్కశంగా విద్రాణమైన ఈ దేశాన్ని ప్రబోధిస్తాడు.

గాంధీజీ చెప్పిన నైతిక విలువలగురించి నేను రాయడం అనవసరం. అవి లోకానికి తెలుసు. [illegible] అంటారు. ఆగస్టు 15, [illegible] మనముండే నైతిక దృక్పథం మనకు ఇవాళ ఫుంటేచాలు. ఆదే పదివేలు.

శివ కవులు - హరిహర కవులు

శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ

ఇది తిక్కన సోమయాజిని గురించి కాదు, ఇది వీరశైవాన్ని గురించి, హరిహరాద్వైతాన్ని గురించి, శివకవుల్నిగురించి, హరిహరకవుల్ని గురించి, తదుద్యమ కర్తృత్వం వహించిన మహాపురుషుల్ని గురించి—

శైవం అతిప్రాచీనమైనా వీరశైవం 12 వ శతాబ్దంలో దక్షిణదేశమంతటా ఝుంఝుమారుతంగా వ్యాపించింది. కన్నడదేశం ఆ ఉద్యమానికి కేంద్రస్థానం. బసవేశ్వరుడు దానికి అవతరించిన కర్త. వీరశైవం జైన బౌద్ధాది అవైదికమతాలను, అద్వైతమతాన్ని దేశమంతటా ఉన్మూలించింది. మల్లికార్జున పండితాది నిష్ఠాగరిష్ఠ శైవ బ్రాహ్మణులనుంచి అంత్యజులవరకు యావత్ప్రజానీకమూ వీరశైవాన్ని స్వీకరించారు. రావిపాటి త్రిపురాంతకుడు, యథావాక్కుల అన్నమయ్య, పాల్కురికి సోమనాథుడు యిత్యాది కవులు అవలంబించారు. ప్రతాపరుద్రాది చక్రవర్తులు శిరసావహించారు. అంటే అది వీరశైవమతశక్తి సంపూర్ణమైనకాల మన్నమాట. అద్వైతాద్యన్యమతాలకు నిలువనీడలేని కాలమన్న మాట. 12 వ శతాబ్దం అంతా వీరశైవం జాజ్వల్యమానంగా వెలిగిపోయింది. అయితే మళ్ళీ 13 వ శతాబ్దంలో మనకు తెనుగుదేశంలో వైదికమతవిజృంభణ వీరశైవమతచ్యుతి కనుపిస్తుంది. ఆ తర్వాత నేటిదాక వీరశైవం నామమాత్రావశిష్టం అయిపోయింది.

అయితే అంత ఉచ్ఛదశకు పోయిన వీరశైవం, వంద సంవత్సరాల్లో నశించిందనీ, ఆ తర్వాత మళ్ళీ వైదికమతం కొనసాగిందనీ చరిత్రలో కనుపిస్తుందేగానీ ఎందుచేత ఆ పరిణామం వచ్చిందో దానికి కర్త ఎవరో వివరించదు. దేశమంతటా వెల్లివిరిసిన ఒక మతం అంతరించిపోవడమూ మరొకమతం రావడమూ చరిత్రలో సామాన్య సంఘటనా? రాజకీయసంఘటనలకే విలువ యివ్వడం సంప్రదాయమైన చరిత్ర పేజీల్లో దీనికి స్థానం లభించలేదు.

అద్వైత పునఃప్రతిష్ఠాపనకు కర్త లెవరు అని చూస్తే ఇద్దరే కనుపిస్తున్నారు—తిక్కన సోమయాజి, విద్యారణ్యస్వామి. లోకానికి తెలిసి మరెవ రున్నారు? ఆంధ్ర కర్ణాట దేశాల్లో వారిద్దరిస్థానం అద్వితీయం.

తిక్కనసోమయాజి మహాకవి మాత్రుడుగా చూడడం అనే పొరపాటు పరిపాటి అయింది. ఆయన ఒక మహాపురుషుడు. అద్వైతం తెనుగుదేశానికి ఆయన పెట్టిన భిక్ష. యావద్భారతదేశంలోనూ శంకరుడు అద్వైతాన్ని అతిపూర్వమే స్థాపించాడు. కానీ దక్షిణదేశంలో వీరశైవం దాన్ని పెట్టనిబెట్టుకున్న తర్వాత కన్నడదేశంలో విద్యారణ్యస్వామి, తెలుగుదేశంలో తిక్కన సోమయాజి పూనుకుని అద్వైతాన్ని పునఃప్రతిష్ఠించారు. అయితే ఈనాడు విద్యారణ్యుడ్ని మహమ్మదీయ ప్రతిఘటనార్థం స్థాపించిన విజయనగరసామ్రాజ్య కర్తగానో, మంత్రిగానో భావించడమూ, తిక్కనసోమయాజిని మనుమసిద్ధి మంత్రిగానో, భారతకర్తగానో భావించడమూ జరుగుతూఉంది. అది పూర్ణ సత్యం కాదు.

గ్రంథసామగ్రికి, చారిత్రిక విషయాలకు సర్వంగా విలువకడితే తిక్కనసోమయాజిస్థానం శంకరాది ఆచార్యపురుషపరంపరకు చెందినదిగా ద్యోతకం అవుతుంది. రెండు మూడు శతాబ్దాల పర్యంతం కవులు ఆయన గీచినగీటు దాటలేదు. హరిహరనాథ తత్త్వంలోగానీ, వ్యవహార భాషావలంబనలోగానీ కేతన, మారన, ఎర్రన, నాచన సోమనాథుడు, కొరవి గోపరాజు, జైనరాజు వెంకటనాథుడు యిత్యాది కవులు తిక్కన సోమయాజిని అక్షరాలా అనుసరించారు. శ్రీనాథుని కాలంనుంచీ తత్సమ పద గుంఫనమైన నన్నయశైలి ప్రబలమైనప్పటికీ ఆంధ్రసాహిత్యంలో తిక్కన మహనీయత శాశ్వతంగా నిలిచిపోయింది. ఇప్పటికీ నెల్లూరు మండలంలో కవిత్వం అభ్యసించేవారు తిక్కన విరాటపర్వం పల్లిస్తూ ఉంటారు. ఇది కవిలోకంలో మాట. జనశ్రుతితోపాటు సోమదేవరాజీయము, సిద్ధేశ్వర చరిత్రము తిక్కనకు రాజలోకంలో ఉన్న స్థానాన్ని విశదీకరిస్తాయి. ఆంధ్రమహీమండలం మూడువంతులు పైగా ఏకభోగంగా ఏలిన గణపతిదేవ చక్రవర్తి తనదర్శనార్థం వచ్చిన తిక్కన సోమయాజిని సపరివారంగా ఊరి పొలిమేరదగ్గరే కలుసుకుని స్వాగతంచెప్పి తీసుకునివచ్చి సకల సత్కారాలు చేసి కొన్నాళ్ళు తన ఆస్థానంలో ఉంచుకొని గురుపీఠమిచ్చి ఆయనవలన భారతార్థాలు విని అగ్రహారాలు యిచ్చి పూజించాడట. తిక్కన కోరికను శిరసావహించి సైన్యసమేతంగా నెల్లూరు మండలం వెళ్ళి అక్కడ జయ్యనలను పారద్రోలి వారు స్థాపించుకున్న రాజ్యాన్ని తిరిగి మనుమసిద్ధికి ఇప్పించాడట. ఒక సార్వభౌముడు ఇంతపని చేశాడంటే తిక్కనను కేవలం ఒక మహాకవిమాత్రుడ్నిగా చూచేవా? మహాకవి అయితే అందలమెక్కించవచ్చు, అగ్రహారాలివ్వవచ్చు, మదకరీంద్రముమీద కేలూత యొసగి ఎక్కించుకోవచ్చు. కానీ సైన్యాలతో వెళ్ళి యుద్ధాలుచేస్తారా! అధునికచరిత్రకారులు ఏవో క్షుద్రమైనకారణాలు చెపుతారుగానీ అవి సహజసిద్ధం కావు, పాశ్చాత్య శేముషీముషీరస్పర్శదక్షములే. తిక్కనస్థానం మహాకవిశబ్దానికి అతీతం. కాకతీయ సార్వభౌముడే అంత విస్మయుడయితే తిక్కనకు అదితర రాజలోకం ఎంత విధేయంలో వహించుటయున్. ఒకప్పుడు యూరప్‌లో పోపుకు ఎట్లాంటిస్థానం ఉండేదో అట్లాంటిదే తిక్కనస్థానం అని తాత్పర్యం. ఈ విధంగా కవులు, చక్రవర్తులు కొలిచిన మహాపురుషుడ్ని ప్రజలు దేవుడుగా పూజించి వుంటారని నిశ్శంకగా చెప్పవచ్చును.

తెలుగుదేశంలో తిక్కనకు యింత అద్వితీయమైన అగ్రస్థానం రావడానికి హేతు వేది? తిక్కనమహనీయమూర్తిని స్మరిస్తే వెంటనే గోచరించేవి మూడు విషయాలు—1. హరిహరనాథుడు, 2. తెలుగుభాష, 3. తెలుగు పద్యం. ఈ మూడు పరికరాల ద్వారా ఆయన తెలుగు దేశంలో వీరశైవవాదాలన్నిటినీ అద్వైతమతాన్ని పునఃప్రతిష్ఠితం చేశాడు. అందుచేత సాహిత్యం ఆయనకు సాధనమాత్రమే.

రమ్యమైన భావాలు రమ్యమైన శబ్దాలతో చెపుతూ అందులో అర్థాలంకారాలు శబ్దాలంకారాలు, గుణములు, రీతులు యిత్యాది విషయాలు చూచుకుంటూ మురిసిపోతూ ఉండడం వ్యామోహులకవుల లక్షణం. వారి ఆశయం అంతవరకే. కానీ కొందరుకవులు ఆమ్రాలంలో తృప్తిపడరు. వారిఆత్మ ఎంతబృహత్తరం అంటే అది కేవలం సాహిత్యపరిధులకు పరిమితంగాక ఆ హద్దులు అతిక్రమించి దేశమంతటా విస్తరించి విజృంభించి ఒక విశ్వరూపం ధరిస్తుంది. వారు సాహిత్యలోకంలో కారణజన్ములు, సాహిత్యలంపటులుగారు. ఒకకార్యసాధనకోసం చేపట్టిన సాధనమాత్రమే వారికి సాహిత్యం. సంస్కృతంలో వ్యాసవాల్మీకి శంకరులు, తెలుగులో పాల్కురికి సోమనాథుడు, తిక్కన, పోతన అట్లా కనుపిస్తారు. కల్లోలసముద్రంలో మునిగిపోతున్న భూచక్రాన్ని ఉద్ధరించడానికి ఆది వరాహం తన కోరలమీదనిల్పినట్లుగా ఈ మహాపురుషులంతా లోకసముద్ధరణకోసం సాహిత్యాన్ని ఒక పట్టిష్ఠసాధనంగా వాడారు. ఆదిశంకరుల వాఙ్మయం ఎంత జగన్మోహనంగా ఉంటుంది. అయినా

(మిగతా 4 వ పేజీలో)

మా ఖాతాదారులకు హృదయపూర్వక స్వాతంత్ర్యదిన అభినందనలు





మా ఖాతాదారులకు హృదయపూర్వక స్వాతంత్ర్యదిన అభినందనలు



దీనిని మీ స్వాతంత్ర్య దిన దృఢ సంకల్పంగ చేసుకోనండి

మీ కొరకు నిలవచేసుకొని - ఇండియాకు కూడ సహాయపడండి

మీ నిలవలు, ఎంత స్వల్పమైనవి అయినా, జాతి నిర్మాణ మహత్తర కృషికి, దేశం స్వయం సమృద్ధి చేయడానికి, ఆర్థికంగా సుస్థిరంగాను, పటిష్ఠంగాను గావించుటకు, సహాయకారిగా మిక్కిలి నుపకరించును.

పంజాబ్ నేషనల్ బ్యాంకు, దేశ వ్యాప్తంగా నెలకొల్పబడివున్న 428 బ్రాంచి ఆఫీసులద్వారా మీకు సేవింగ్ అకౌంటు సౌకర్యాలను కల్పిస్తుంది. ఈ బ్యాంకు జాతీయోద్యమమునకు తోడ్పడుటలో సగర్వమైన సంప్రదాయంగల జాతీయబ్యాంకు.

మావద్ద నిలవచేయండి

పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్,

అధునిక భారత బ్యాంకింగులో అది ప్రాచీనమైన పేరు

దేశమంతటా 428 ఆఫీసులు కలవు.



అభినందనములతో
ఇండస్ట్రియల్ ఆక్సిజన్ కంపెనీ (ప్రై) లి.,
43 సాసూన్ రోడ్, పూనా-1.
ఆక్సిజెన్, నైట్రోజెన్, అసెటిలెన్
తయారుచేయువారు. కర్మాగారము నిర్మాణములో ఉన్నది.
38 (ఏ) వాడ్‌గాన్ షెరీ, నగర్‌రోడ్డు అవతలి ప్రక్క, పూనా.

ఎంపైర్

Empire
మెలోసోనిక్ టోన్ కలిగిన ఒకే ఒక రేడియో
మాడెల్ ఆర్‌యు 6
వెల రు. 220/-
(ఎక్సైజు & పన్ను అదనము)
[ఇంకను, ఇతర మాడెల్స్ పూర్తి శ్రేణి - ఏసి. ఏసి డిసి. ట్రాన్సిస్టర్ & బ్యాటరీవి - మావద్దలభించును.]
మద్రాసు, ఆంధ్ర & కేరళకు డిస్ట్రిబ్యూటర్లు:
మద్రాస్ ఏజన్సీ
16, జనరల్ పాటర్సు రోడ్డు, మద్రాసు-2.
తయారుచేసినవారు: ఎంపైర్ ట్రేడింగ్ కంపెనీ, ఢిల్లీ-6
PARAMOUNT.

RH ఆర్, ఎచ్ బారు సబ్బులో...
కొత్తవాటివలె శుభ్రంగాను, కాంతిగాను వుంటాయి!

మీ బట్టలను ఆర్.ఎచ్. బారు సబ్బుతో మెలకువగాను, పూర్తిగాను, ఉతకండి, పొంగి వచ్చే, శుద్ధమైన సమృద్ధియగు సాని నురగ, త్వరలో, పూర్తిగా మురికిని తొలగించును.
ఆర్.ఎచ్. బారు సబ్బు తో ఉతుకు నప్పుడు బట్టలను బాదక్కర్లేదు, కొట్టక్కర్లేదు. మురికి మరకను బాగుగా పోగొట్టును. అది సున్నితమైన బట్టలకు సురక్షితమైనది కూడా!
ఉతుకుటలో అలసటను, శ్రమను తగ్గించునది
RH
ఆర్ ఎచ్ బారు సబ్బు
రవి వెజిటబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్, దావణగెరి

శివ కవులు- హరిహర కవులు

(3 వ పేజీ తరువాయి)

మహాకవి అంటావా? ఆచార్యు డంటాను. వ్యాస వాల్మీకులవరకులు ఎంత లోకోత్తర కావ్య సంపద! కానీ వారిని మహాకవు లనము, మహర్షు లంటాము. తిక్కన సోమయాజివిషయంకూడా అంతే. ఇదే నేను ప్రధానంగా చెప్పదలచుకున్నది. అసలు తిక్కనపాత్ర ఆంధ్రచరిత్రలో పునర్నిర్ణయింపబడాలి.

మనసాహిత్యవేత్తలు ఆయన్ని కవిమాత్రుడుగా పరిగణించడంచేత నన్నయతో పోల్చి ఆయనకు విలువకడతారు. కానీ అది పొరపాటని నామనవి. ఆయన్ని సోమనాథుడితో పోల్చి విలువకట్టాలి. ఎందుచేతనంటే, పాల్కురికి సోమనాథుడు ఏ ఉద్యమాన్ని ప్రచారం చేయడానికి అవతరించాడో, దేనికోసం సాహిత్యాన్ని చేపట్టాడో ఆ ఉద్యమాన్ని హతంచేయడానికి తిక్కన అవతరించాడు. దానికోసం సాహిత్యం చేపట్టాడు. వీరశైవమూ, హరిహరాద్వైతమూ రెండూ వైదికమతాలే. రెండూ వేదాన్ని ప్రమాణంగా అంగీకరిస్తాయి. కానీ రెండూ పరస్పరవిధ్వంసయత్నం చేశాయి. పాల్కురికిసోమనాథుడు పరశురామావతారమైతే, తిక్కన సోమయాజి శ్రీరామావతారం.

అయితే నన్నయభట్టును "అందాదిదొడంగి మూడుకృతు లాంధ్రకవిత్వవిశారదుండు విద్యాదయితుండు" అన్నాడుగదా తిక్కన, భారతరచన అక్కడ్డించే చేశాడుగదా, ఆయన కోవలో వెళ్ళిన వాడ్నిఆయనతోగాక పాల్కురితో పోల్చడ మేమిటి అనవచ్చును. కానీ ఈ విషయంనునిశితంగా పరిశీలించాలి. నన్నయనుగురించి క్లుప్తంగానే చెప్పాడు, తనకథ ఎక్కువగా చెప్పుకున్నాడు తిక్కన. భారతం వేదమతానికి జీవగ్ర కనుక తిక్కనకూడా నన్నయలాగే భారతాన్ని ఆశ్రయించాడు. కానీ భారతరచన చేపట్టడంలో నన్నయ కారణంవేరు తిక్కన కారణంవేరు, నన్నయ ఆనాడు కర్మమార్గప్రతిపాదకమ్మైన వేద మతాన్ని పోషించడానికి భారతం వ్రాస్తే, తిక్కన ఆనాడు ప్రజోపద్రవకరమ్మైన వీరశైవాన్ని అణచివేసి అద్వైత మత ప్రతిష్ఠాపన చేయడానికి భారతరచన చేపట్టాడు. అందుచేతనే నన్నయ "తే వేద త్రయమూర్తయః" అని త్రిమూర్తి స్తోత్రం చేస్తే, తిక్కన హరిహరాద్వైతప్రతిపాదకమ్మైన హరితత్త్వస్తుతి చేశాడు. అందుచేత తిక్కన సోమయాజిని నన్నయభట్టుతో గాక పాల్కురికితో పోల్చడం సమంజసంగా ఉంటుంది. పైగా పాల్కురికితో ప్రతిస్పర్ధించే తిక్కన భారతాన్ని వ్రాశాడని నా ఊహ.

పాల్కురికి సోమనాథుడు తిక్కన సోమయాజుల సంఘర్షణ రెండు ఉద్యమాల సంఘర్షణ. తత్సంఘర్షణాహేతూదయప్రకారం ఎట్లాగంటే—

బసవేశ్వరుడు కర్తగా కర్నాటకదేశంకేంద్రంగా 12 వ శతాబ్దమధ్యంలో ఉద్భవించిన వీరశైవ మతం మహమ్మదీయమతంలాగా దౌర్జన్యపద్ధతి నవలంబించి వ్యాపించజూచింది. దాని సిద్ధాంతం శివజీవైక్యప్రతిపాదకం. కొంతవరకూ రామానుజాచార్యులవారి విశిష్టాద్వైతాన్ని అనుసరిస్తూ మోక్షదశలోమాత్రం శివజీవైక్యాన్ని ప్రతిపాదిస్తుంది. చరిత్రను జాగ్రతగా పరిశీలిస్తే ఇది భక్తిమార్గం ప్రధానంగా దేశంలో మొదటిసారిగా బయలుదేరిన వైష్ణవమతానికి ప్రతిధ్వనిగా వచ్చిందే కానీ అన్యము కాదు. కొందరు అతిబుద్ధిప్రబుద్ధులు స్వప్రయోజనార్థం మూఢమని వారు చెప్పే వైదికమతాచారాలను ద్వేషించి అవ్వాశయంకోసం అలమటిస్తున్న ప్రజానీకం కోసం వీరశైవం వచ్చిందని చెపుతారు. అంటే హింసాత్మకమ్మైన యజ్ఞయాగాదులను విరసించి బౌద్ధం బయలుదేరినట్లని కూడా వారు ఉపమానం తెస్తారు. ఈ ప్రయత్నం చరిత్రగతికి అపార్థం చెప్పడమే. వైష్ణవమతం భక్తిమార్గంతో ప్రజలనాకర్షించి వ్యాప్తిచెందుతూ ఉండగా దానికి "రియాక్షన్"గా వీరశైవం వచ్చింది. వీరశైవానికి "రియాక్షన్"గా హరిహరాద్వైతం వచ్చింది. అది చరిత్ర. తొలుత శంకరానంతరం దేశంలో ఉన్నది అద్వైతమే. అద్వైతం భక్తిమార్గరహితం గనుక భక్తిమార్గసహితమ్మైన వైష్ణవం ప్రజాకర్షకమ్మై ప్రబలం కాగలిగింది.

వీరశైవ సిద్ధాంతం ఎట్లా ఉన్నా బసవడి చేతులలో అది అతివాదంగా పరిణమించింది. సాధుమార్గం ఉజ్జగించి దౌర్జన్యరూపం ధరించింది. సోమనాథుడి గ్రంథాల్లో బాహుళంగా కనుపించే ప్రకారం ప్రధానంగా దానిలక్షణాలు చెపుతాను: ఒకటి—బ్రాహ్మణనింద. "పూలకుక్కలు, "అని" వేదభర్రాకాంతు లనగబడిన బ్రాహ్మణగార్దభంబులతోడ" అని, "కొండెంబు చెప్పు నా కుక్కల జెండి, నాలుకల్ గోసి సున్నము పాలబూసి, పోలవేచిన యుమ్ము పోయింతు నోళ్ళ" అని, "శివుసిపాద గొలదు గలదన్న నాయరకాలెత్తి వాని వదనంబు దన్నుదు" అని నానావిధాలుగా నిందిస్తాడు. ఈ బ్రాహ్మణనింద కులద్వేషంచేత చేసిందని ఆధునికులు కొందరి భ్రాంతి. అది కాదు వాస్తవము. ఆ నాటి బ్రాహ్మణులు అద్వైతులు. అందుచేత బ్రాహ్మణనింద అద్వైతనింద అని తెలుసుకోవాలి. బ్రాహ్మణనింద కులద్వేష ప్రేరితమే అయితే వీరశైవుల్లో చాతుర్వర్ణ్యవ్యవస్థ ఉండేది కాదు. వీరశైవుల్లో వర్ణాశ్రమధర్మాలు ఉండేవి. వీరశైవుల్లో మహాపురుషులైన పండితత్రయమని ప్రసిద్ధిపొందిన శ్రీపతి పండితుడు, పండితారాధ్యుడు, శివలెంక మంచన్న నిష్ఠాగరిష్ఠులైన బ్రాహ్మణులు. అందుచేత వీరశైవుల బ్రాహ్మణనింద కులద్వేషప్రేరితమనే వాదం ఆధునికుల భ్రాంతి.

రెండవది సూటిగా చేయబడిన అద్వైతనింద—ఇది అతిప్రధానం. ఆనాడు వైజానిక వర్గంలో ఏకైక సిద్ధాంతంగా ప్రామాణిక స్థానం పొంది సుప్రతిష్ఠితమ్మై ఉన్న మతాన్ని ధ్వంసంచేయడానికి పూనుకొని చేసిన నింద అద్వైతనింద. "శివ కేశవుల కైక్య మన్నాడు నంత్యజుడు" అని, "శివునకు విష్ణునకు నభేదంబుపల్కు నజ్ఞానియు పతితుండు" అని వివిధ రీతులుగా నింద జరిగింది. మూడవ లక్షణం—మతవ్యాప్తి కోసం ఖడ్గధారణ. బసవ పురాణంలో బసవేశ్వరుడి వివాహాలంకరణ—

"పొలగరుద్రాక్ష భూషలుదాల్చి, సారమై లింగపసాయితంబునెడి, పేరను గల్గు కఠారంబు గట్టి", అని వర్ణిస్తాడు. రెండు లక్షలకుపైగా ఖడ్గధారులైన వీరమాహేశ్వరులు కళ్యాణకటకంలో మతం కోసం సర్వదా సిద్ధంగా ఉండేవారట. వీరశైవులు దొంగతనం చేసినా హత్యలు చేసినా వారిని పాపమంటదట. ఇట్లాంటి దౌర్జన్యపద్ధతితో అన్య మతస్థులను తెగటార్చి లింగపసాయిత మనే ఖడ్గంతో మతవ్యాప్తి సాధించారు. కొన్ని శతాబ్దాల తపః ఫలితంగా మహర్షులు సాధించి లోకాని కిచ్చిన అద్వైత భాండాన్ని విచ్ఛిన్నం చేశారు. ప్రజల్లో రాగద్వేషాలు రెచ్చగొట్టారు. ప్రశాంతవాతావరణం అంతరించి ఒకానొకప్రళయాంధకార ధూమం దేశాన్ని ఆవరించింది. ఆ సమయాన ఈ మహావిపత్తునుంచి లోకాన్ని రక్షించడానికి అటు కన్నడదేశంలో విద్యారణ్యస్వామి ఇటు తెనుగు దేశంలో తిక్కన సోమయాజి పూనుకున్నారు. ఇద్దరి మహనీయతా సమానస్కంధంలో ఉంటుంది.

ఇద్దరూ రాజ్యప్రతిష్ఠాపకులే. విద్యారణ్యుడు విజయనగరప్రతిష్ఠాపకుడయితే తిక్కన మనుమసిద్ధిరాజ్య ప్రతిష్ఠాపకుడు. ఇద్దరూ మంత్రిపదవి నిర్వహించినవారే. ఇద్దరూ అద్వైత మతోద్ధారకులే. విద్యారణ్యుడు "సర్వజ్ఞస్సహి మాధవః" అని ప్రశస్తి పొందాడు. తిక్కనకూడా సర్వజ్ఞుడే, కవిబ్రహ్మ, పరమత ఖండనప్రజ్ఞాధురీణుడు. గణపతిదేవచక్రవర్తి సభలో అన్య మతస్థులతో వాదోపవాదాలు చేసి వారినిఓడించి అద్వైతాన్ని స్థాపించారు. ఈ పని పూర్వం శంకరుడే చేశాడు. అంటే అద్వైత మత పునరుద్ధరణకు మళ్ళీ శంకరుడే తిక్కన సోమయాజిగా అవతరించాడేమో! మొదటినుంచీ వీరశైవ మతావలంబులై ప్రతాపరుద్రాది శైవపరమ్మైన నామధేయాలుధరించిన కాకతీయ ప్రభువులు ఈయన మూలంగానే అద్వైతులయినారనుకో వచ్చును. గణపతిదేవుడు అద్వైతమతావలంబి అని ఆయన కూతురు గణపాంబా శాసనము చెపుతుంది. విద్యారణ్యుడు వేదభాష్యము, పరాశరమాధవీయము, సర్వదర్శన సంగ్రహము శంకరవిజయము యిత్యాద్యనేక మహనీయ గ్రంథాలు వ్రాశాడు. ప్రస్థానత్రయంలోని విషయజాలాన్ని లలితీకరించి ఆయన వ్రాసిన పంచదశి యావద్వేదాంత బిక్షువులకు ఏకైకాశ్రయము. అయితే తిక్కనసోమయాజి సర్వధర్మాలకు ఆలవాలమ్మైన భారతాన్ని రచించి విద్యారణ్యుడు చేసిన ఆ యావత్తు పనిని సాధించినవాడైనాడు. కానీ విద్యారణ్యుడి అద్వైతమతోద్ధరణకార్యము విస్మరించి చారిత్రకులు ఆయన విజయనగరప్రతిష్ఠాపన మాత్రం చెపుతారు. ఆయన జీవితంలో ప్రథమ ఘట్టం వీరశైవ ప్రతిఘటన, అద్వైత మతోద్ధరణ, రెండవ ఘట్టం మహమ్మదీయ ప్రతిఘటన, విద్యానగర స్థాపన. మరొకముఖ్యమ్మైన సంగతి—ఒకేఉద్యమంలోపాల్గొన్నారనిచెప్పారు, నాద్రిప్రతిభా సమానతను పోల్చారు, తిక్కన విద్యారణ్యులు సమకాలికులా అని ప్రశ్నించవచ్చు. విస్తారం అవుతుందన్నభీతిచేత వివరాలు ఇవ్వడంలేదుగానీ నా పరిశీలన వారు భిన్నకాలికులు కారని విశదంచేసింది. ఒక వేళ తిక్కన విద్యారణ్యునికంటె కించిదధికవయస్కుడు కావచ్చును. జిజ్ఞాసువులు మరింత సమగ్రమయిన పరిశోధనచేసి పునర్నిర్ణయం చేయడానికి అర్హమ్మైన విషయం ఇది.

తెనుగు దేశంలో తిక్కన వీరశైవాన్ని ఢీకొనడంచేత పాల్కురికి సోమనాథుడికీ, తదుద్యమానికీ, తద్వాఙ్మయానికి ప్రతిద్వంద్వి అయ్యాడు. విద్యారణ్య తిక్కనలకున్నపాటి కాల సంబంధం పాల్కురికి తిక్కనల కుంది. తిక్కనకంటె పాల్కురికి బహూకించవద్యయోధికుడుకావచ్చునని నా ఊహ.

ఈనాడు వీరశైవం నామమాత్రావశిష్టంగా ఉండడం, అద్వైతంసర్వత్రా ప్రబలంగాఉండడం చూస్తే ఆ పోరాటంలో వీరశైవం ఓడిపోయి, అద్వైతం గెలిచిందను కోవాలి. పాల్కురికి ఓడిపోయి తిక్కన గెలిచాడనుకోవాలి. దానికి కారణాలు పరిశీలిస్తాను.

పాల్కురికి, ఆయన నాయకత్వంక్రిందవచ్చిన తదితర శివకవులు సంస్కృతాన్ని దూషించి జాను తెనుగును దేశి కవితను చేపట్టినప్పటికీ తమ రచన లన్నీ తత్సమ పద బంధురంగానే చేశారు. జాను తెనుగును సోమనాథుడు తేట తెనుగు, తిక్కని తెనుగు అన్నాడు. శ్రీ చిలుకూరి నారాయణరావుగారు జాను చతుర శబ్దభవం అంటాడు. చదురు, చదును, జాను ఈ విధంగాశబ్ద పరిణామం అని చెప్పాడు. కర్నాట లాక్షణికులు ఈ జాను తెనుగు మార్గాన్నే సమసంస్కృతోక్తి అంటారు. అంటే జాను తెనుగును అవలంబించి శివకవులు నూటికి 50 పాళ్ళు సంస్కృతం వాడారు. కానీ తిక్కన నూటికి 10పాళ్ళు సంస్కృతం, 85 పాళ్ళు తెనుగూ వాడారు. ఆయన వ్యవహారాంధ్ర భాషను గ్రంథరచనకు తీసుకున్నాడు. అంటే స్వభాషాభినివేశంలో తిక్కన శివకవుల కంటె అతివాదిగా నడచాడు. అందుచేత ఆయన ఆంధ్రావళికి మరింత సన్నిహితుడయ్యాడు.

రెండవది—తిక్కన ఛందస్సు విషయంలో మూర్ఖత్వం చూపలేదు. ఒక చక్కటి ఆకర్షణీయమ్మైనగమనం ఉండడమేకావాలి ఏ ఛందస్సు అయితే ఏమి అనే వివేకదృష్టితో వృత్తాలు జాతులు తీసుకున్నాడు. కానీ సోమనాథుడు మూర్ఖపద్ధతి నవలంబించి మార్గ కవితను దూషించాడు. ద్విపదాచ్ఛందస్సును దేశికవితను ఏకైక మార్గంగా నిర్దేశించాడు. అన్య వృత్తాలతో పోల్చితే ద్విపదాచ్ఛందస్సుకున్నశక్తిహీనత ఆ వాఙ్మయానికి సంక్రమించి దాని ఆయుఃక్షీణతకు కారణమయింది. గౌరన ద్విపదలో ఎంత మహనీయమ్మైన కవిత చెప్పలేదు. కానీ అల్పశక్తి యుక్తమ్మైన ద్విపదలో చెప్పడంచేత అంతలోకోత్తర కవితా సంపద తగినంత మన్నన గడించుకోలేక అడుగున పడి పోయింది.

వీరశైవోద్యమంలో మరొక బలహీనత—సోమనలో కన్నడ సాహిత్య సంప్రదాయాల ప్రభావాలు ఎక్కువ. సోమనమిశ్రసమాసాలు—పుడమీశ, పాడవీశ (ఇదినన్నెచోడునిలో గూడా ఉంది) షోడశపండువు, శూలకుట్టు, బ్రహ్మపురులు—ఇది కర్నాట సంప్రదాయం. కన్నడపదంతో సమాసాలు చేయడం— శివద్రోహరగండడు.—చౌళవాళిక యిత్యాద్యన్య విశేషాలు వున్నాయి.

తెనుగు భారతి కన్నడ భారతి గర్భంనుంచి ఉదయించింది. ఆనాడు రెండు విధాల తెనుగు భాష ఉండేదని గ్రంథాలు సూచిస్తున్నాయి. ఒకటి కన్నడసంప్రదాయబంధురమ్మైనతెనుగు, రెండవది కన్నడ సంప్రదాయ విముక్తి పొందిన తెనుగు. మొదటిది పూర్వాంధ్రము, రెండవది నవీనాంధ్రము. సోమనాథాది శివకవులదిపూర్వాంధ్రము, తిక్కనాదులది నవీనాంధ్రము. వీరశైవమతం కన్నడ దేశీయమవడంచేత తన్మతకర్తలు కన్నడులు అవడంచేత వారి సూక్తులు, బోధలు, రచనలు కన్నడంలో ఉండడం చేత ఆ మతానికి కన్నడానికి ఒక విధమ్మైన తాదాత్మ్యం ఉంటుంది. వైష్ణవాదిమతాల విషయంలో యింతే. అందుచేతతన్మతస్థులు అన్యదేశస్థులైనా అన్య భాషీయులైనా తన్మత మూలస్థాన భాష మీద గౌరవం ఉంటుంది. అందుచేత శివకవులు తమ వాఙ్మయానికి కన్నడ భాషా సంప్రదాయధరితమైన పూర్వాంధ్రాన్నే స్వీకరించారు. పూర్వాంధ్రము ఆనాటి గ్రాంథిక భాష. నవీనాంధ్రము ఆనాటి వ్యవహారికభాష. అందుచేత సోమనాథుల కంటె తిక్కనాదులు ప్రజలకు సన్నిహితులయినారు. తిక్కన తెనుగు భాష తెనుగు దేశంలో ఒకప్రత్యేక అభినివేశంతో ఆవేశంతో ఎలుగెత్తిన కంఠము. వైదికులకు సంస్కృతభాషలాగా, వైదిక వ్యతిరేకులయిన బౌద్ధాదులకు పాళిలాగే, వీరశైవులకుపూర్వాంధ్రము వీరశైవేతరులయిన అద్వైతులకునవీనాంధ్రముసాహిత్యభాషఅయినది.

మరొకటి—సోమనమతమూ, వాఙ్మయమూ మూఢ విశ్వాస ప్రేరితము. తిక్కన మతము వాఙ్మయము జ్ఞానసంపన్నం. వీరశైవం ఒక తాత్కాలిక ఆవేశపు పొంగు. అద్వైతం సాధుమార్గము ఒకశాశ్వత ధర్మప్రతిపాదకము. అందుచేత అది విసర్జ బలోపేతము.

ఈ విధంగా భాష, ఛందస్సు, మతము బలహీనమవడంచేత, అజ్ఞాన దూషితం అవడంచేత వీరశైవము తద్వాఙ్మయము, తన్నాయకుడైన సోమనాథుడు అపజయం పొందాడు. తిక్కన భాష, ఛందస్సు, మతము, జ్ఞాన సమ్మతం అవడంచేత ఆయన పక్షం జయించింది. ఇవీ, తిక్కన, సోమనల జయాపజయాలకు కారణాలు.

వీరశైవానికి ప్రతిద్వంద్విగా హరిహరాద్వైతం వచ్చింది, పాల్కురికి సోమనాథుడికి ప్రతిద్వంద్విగా తిక్కనసోమయాజి వచ్చాడు. శివకవులకు ప్రతిద్వంద్వులుగా హరిహర కవులు వచ్చారు. మన వాఙ్మయాన్ని 11 శతాబ్దాంతంనుంచి 16వ శతాబ్దంవరకు రెండుగావిభాగించవచ్చును. ఒకటి 12శ. నుంచి 13శ.వరకు వ్యాపించిన శివకవుల యుగం, రెండవది 13శ. నుంచి 16శ. వరకువ్యాపించిన హరిహరకవుల యుగం. శివకవులకు నాయకుడు పాల్కురికి సోమనాథుడు, హరిహర కవులకు నాయకుడు తిక్కన సోమయాజి. పండితారాధ్యుడు, రావిపాటి త్రిపురాంతకుడు, పాల్కురికి సోమనాథుడు, యథావాక్కుల అన్నమయ్య, నన్నె చోడుడు, పిడుపర్తి సోమన యిత్యాదులు శివకవులు. శ్రీనాథుడు, ధూర్జటి శివకవులైనా పాల్కురికి కోవకుచెందినవారు కారు. ఇక హరిహరకవులు— తిక్కన, కేతన, మారన, నాచన సోముడు, ఎఱ్ఱన, కొరవి గోపరాజు, బైచరాజు వెంకటనాథుడు యిత్యాదులు. కేతన మారనలు హరిహరనాథస్తవం చేయక పోయినా వీరు తిక్కనకు సర్వవిధాలా సన్నిహితులవడంచేత హరిహరకవుల కోవకు చెందిన వారుగానే గణింపవచ్చును. విక్రమార్క చరిత్రాదిని జక్కన— శ్రీగౌరీ కుచనిల మౌక్తిక మణిశ్రేణీ విభూషాప్రణిప్రాగల్భ్యంబులు

(మిగతా 6 వ పేజీలో)

మహాబలిపురం శిల్పం: ఏనుగు - (లినోకట్ చిత్రం)
—శ్రీ బేలూరి రాధాకృష్ణ

పతాకగీతం

కన్నులనిండా చూడరే - కల
కంఠములెత్తి పాడరే-
మిన్ను నీలిసీడా - ము
వ్వన్నెల జండా ఆడా-

ఎన్ని మూగగుండెలు ఏడ్చీ
ఎంత కొత్తనెత్తురు ఓడ్చీ
కలలుగన్న కన్నులపండుగ
వెలిగె మహాత్ముల తపస్సుపండగ

భారతిసౌఖ్యవు మునివాకిటిలో
ఆరక వెలిగే అమరదీపమూ
ఇరులచెరచురుగు దెసలకౌసలకును
ఏగి వెలుగు చూపిన దీపము-

భారతజాతికి హృదయమిదే
స్వతంత్రలక్ష్మికి ప్రాణమిదే
విరిసి పతాకమ్మెగసెనహో!
మెరసి వన్నె మిన్నొరసెనోహో!

—శ్రీ ఇంద్రగంటి భానుమూర్తి

రిజిస్టర్డు
వైద్యరత్నం పి. ఎస్. వారియర్
ఆర్యవైద్యశాల
కొట్టాకల్ (కేరళ స్టేట్)
స్థాపితము: 1902.
హెడ్డాఫీసు: కొట్టాకల్.
ట్రేడ్ మార్కు. ఫోన్ నం. 44. (తిరూర్ ఎక్స్‌చేంజి)
బ్రాంచీలు:

1. కోళికోడు	(ఫోన్ నం. 2155)		కల్లై రోడ్డు.
2. తిరూర్	(ఫోన్ నం. 31)		స్టేషన్ రోడ్డు.
3. పాల్‌ఘాట్	(ఫోన్ నం. 104)		వడక్కాంతార.
4. ,,		సేల్సు డిపో	జి. బి. రోడ్డు.
5. ఎర్నాకులం	(ఫోన్ నం. 674)		మహాత్మా గాంధి రోడ్డు.
6. తిరువనంతపురం	(ఫోన్ నం. 3924)		స్టాచు రోడ్డు.
7. ఈరోడ్డు	(ఫోన్ నం. 172)		మునిసిపల్ బస్‌స్టాండు ఎదుట.
8. ఆల్వాయి		సేల్సు డిపో	పాలెస్ రోడ్డు.

కొట్టాకల్ హెడ్డాఫీసులోను, బ్రాంచిలలోను శుద్ధమ్మైన ప్రామాణికమగు ఆయుర్వేద ఔషధములు, అనుభవజ్ఞులైన వైద్యసలహా లభించును. కొట్టాకల్‌లో మా చీఫ్ ఫిజిషియన్ పోస్టుద్వారా వైద్యసలహా యివ్వగలడు. తొట్టిస్నానం, శరీరమర్దనం మొదలైన ప్రత్యేక చికిత్సలు మా చీఫ్ ఫిజిషియన్ పర్యవేక్షణక్రింద మా
గోల్డెన్ జూబిలీ నర్సింగ్ హోంలో చేయబడును.
మిగతా వివరములకు:
మేనేజింగ్ ట్రస్టీ, ఆర్యవైద్యశాల, కొట్టాకల్.

పరిపూర్ణమైన విశ్వాసంతో
ఐ. ఇ. డబ్ల్యు
పంకాలు
కొనుక్కోండి
The India Fans
విస్తృతమైన ప్రాంతానికి గాలిని వీచగలందులకు, తక్కువ విద్యుచ్ఛక్తితో నడపడానికి, తప్పులు పెట్టకుండా ఏళ్ళ తరబడి పనిచేయడానికిగాను ఖచ్చితమైన ప్రమాణాల ప్రకారం శాస్త్రీయంగా నిర్మించబడినవి ఇండియా ఫ్యానులు.

★ ఇండియా
★ రోటాన్
★ విహాలా
★ విహాలా స్పీడ్‌మాస్టర్
★ రంజిత్ డీలక్స్
★ కేబుల్ ★ శివ
★ పెడస్టల్
ది ఇండియా ఎలెక్ట్రిక్ వర్క్సు లిమిటెడ్
(ఇండియా ప్రభుత్వం యాజమాన్యం క్రింద నిర్వహించబడు)
హెడ్ ఆఫీసు: కలకత్తా-34
మద్రాసు ఆఫీసు: 101/102, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
ఢిల్లీ, బొంబాయి, కాన్పూరు, పాట్నాలలో బ్రాంచీలు
PRO/IEW-34TE


ఎన్ని మైళ్లు నడిచినా ఎప్పటివలె నిరాటంకమైన నడక. ఎందుకనగా, చక్కగా పనిచేసే పేర్చిన భాగములతో పాటు, నార్టన్, సైకిల్ ప్యార్టీ దారు అందరికీ ముఖ్యంగా, కావలసిన అగత్యతలను సంతృప్తిగా సమకూర్చుచూ అత్యుత్తమంగా నిర్మించబడినది.
మైళ్లు ఎన్నో మైళ్లు లెక్కలేనన్ని మైళ్లు
గుర్తుంచుకోండి, నార్టన్ భారతదేశమందు సైకిల్ నిర్మాణంలో అత్యంత అనుభవీయుంచేత నిర్మించబడినది
నార్టన్
అత్యుత్తమ సైకిల్
నిర్మాతలు: హింద్ సైకిల్స్, లి., బొంబాయి.
అతి తృప్తికరమైన బ్రేకులు, పోర్కు, హేండిల్ బార్ ●
శ్రమ లేకుండా త్రొక్కవచ్చును ●
నమ్మకమైన బ్రేకులు ●
వెలపరి వాయిదాలలో కూడ దొరకును.

స్వాతంత్ర్య దినోత్సవ తరుణాన ఎల్లరకును మా హృదయపూర్వకాభినందనలు.
స్థాపితము: 1911 ప్రజలు, పోషకులు గమనించండి! ఫోన్: 32128
ఇప్పుడు దిగువ తెల్పిన ధరలలో అమ్మబడుచున్నవి!
కరీమ్ బీడీలు (కె. బి.) (పెద్ద సైజు)
1. డిస్ట్రిబ్యూటర్ల వద్ద: 24000 (కె. బి.) బీడీల సంచి 1 కి రు. న్యా. పై. 160-00
2. టోకుదార్ల వద్ద: 1000 బీడీలు 6-75
3. చిల్లర వర్తకులవద్ద: 25 బీడీల కట్ట 1 కి 0-19

కరీమ్ జూనియర్ బీడీలు (కె. జె.)
1. డిస్ట్రిబ్యూటర్లవద్ద: 30000 (కె. జె.) బీడీల సంచి 1 కి రు. న్యా. పై. 150-00
2. టోకుదార్ల వద్ద: 1000 బీడీలు 5-06
3. చిల్లర వర్తకులవద్ద: 25 బీడీల కట్ట 1 కి 0-15
తయారు చేయువారు:
ఎ. అబ్దుల్ కరీమ్ & కంపెనీ,
కరీమ్ బీడీ ఫ్యాక్టరీ & ప్రెస్, మద్రాసు-21.
మా డిస్ట్రిబ్యూటర్లు:
1. తూర్పు గోదావరి జిల్లాకు: మెస్సర్స్. వి.వి.ఎస్. మూర్తి & కం., కరీం బీడీ డిస్ట్రిబ్యూటర్లు, రాజమండ్రి.
2. ప. గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు: మెస్సర్స్. మానేపల్లి గంగయ్య, మహమద్ ఫజల్ & కం., కరీం బీడీ డిస్ట్రిబ్యూటర్లు, తాడేపల్లిగూడెం.
3. పార్వతీపురం, బొబ్బిలి & సాలూరు (శ్రీకాకుళం జిల్లా)లకు: మెస్సర్స్. చక్కా సూర్యనారాయణ పన్, కరీం బీడీ డిస్ట్రిబ్యూటర్లు, పార్వతీపురం.
4. విశాఖ జిల్లాకు: మెస్సర్స్. హాజీ అబ్దుల్ రహమాన్, హాజీ అబ్దుల్లా, కరీం బీడీ డిస్ట్రిబ్యూటర్లు, విజయనగరం.
5. శ్రీకాకుళం జిల్లాకు: మెస్సర్స్. హాజీ అబ్దుల్ రహీం, హాజీ అబ్దుల్లా, కరీం బీడీ డిస్ట్రిబ్యూటర్లు, ఆముదాలవలస.
6. అనంతపురు, బళ్లారి జిల్లాలకు: మెస్సర్స్. అన్నా సత్యనారాయణ చెట్టి అండ్ బ్రదర్స్, కరీం బీడీ డిస్ట్రిబ్యూటర్లు, తిమ్మనచర్ల.
7. కర్నూలు, కడప జిల్లాలకు: మెస్సర్స్. కొంగా తిరుపాలయ్య చెట్టి, మెయిన్ బజారు, కర్నూలు.
8. ఒరిస్సా, గంజాం జిల్లాలకు: మెస్సర్స్. రజాక్ లైన్ & అయిల్ మిల్స్, కరీం బీడీ డిస్ట్రిబ్యూటర్లు, బర్హాంపూర్.
అనుకరణలను చూచి మోసపోకండి
PARAMOUNT.

గ్రామ్స్: "TYPEWRITER"　　ఫోన్: 1065.
THE LOTUS
TYPEWRITER & GENERAL AGENCIES,
ప్రకాశం రోడ్డు : : గవర్నరుపేట
విజయవాడ - 2.
Jaykay పోర్టబుల్ టైపురైటర్లు, డూప్లికేటర్లుకు
కృష్ణా, గుంటూరు, నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఏజంట్లు
RAO'S TYPEWRITER MART
ప్రకాశం రోడ్డు : : గవర్నరుపేట
విజయవాడ - 2
HALDA టైపురైటర్లకు
కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఏజంట్లు
SUVARNA

మా ఖాతాదారులకు హృదయపూర్వక స్వాతంత్ర్యదిన అభినందనలు

ఫోన్: 2935　SF　గ్రామ్స్: పౌండ్రి
MONO BLOCK SET

ఎస్.ఎఫ్.మోనో బ్లాక్ సెట్లు ధాన్య ఉత్పత్తి రంగంలో ప్రథమ శ్రేణికి చెందినవి.
ప్రత్యేక విశేషములు:
★ తక్కువ ఎలక్ట్రిక్ పవరు
★ దీర్ఘకాలం మన్నిక
★ నమ్మకమైన పనితనము-పొదుపు
సుబ్బయ్య పౌండ్రీ
పాప్పనాయకన్ పాళయం, కోయంబత్తూరు-1

రోజూ తొడిగే దుస్తులు
సన్‌లైట్ వల్ల
ఎంత తెలుపో
ఎంత కాంతియో

రోజూ తొడిగే దుస్తులు. ఎంతో కొత్తగాను, ఎంతో శుభ్రంగాను మరియు తెల్లగాను, కాంతిగాను వున్నవి... సన్‌లైట్‌తో వుతుకుట వల్లనే. మీ ఇంట్లో బట్టలన్నిటినీ వుతుకుటకు సన్‌లైట్ వాడండి.
సన్‌లైట్ ఉత్తమ నురగనిచ్చే శుద్ధమైన సబ్బు
హిందూస్థాన్ లీవర్ తయారీ　S. 33-X38 TL

కర్షకుల సాంప్రదాయిక విజ్ఞానం

శ్రీ నేదునూరి గంగాధరం

వర్షాన్నిగూర్చి, వ్యవసాయమును గురించి మన ప్రాచీనులు సంస్కృతాంధ్రములలో పెక్కు గ్రంథాలు రచించారు - అందు కొన్ని ముద్రితాలు, కొన్ని అముద్రితాలు, మరికొన్ని అలభ్యాలు- వరాహమిహిరాచార్యుని బృహత్సంహిత, బలరామకృషి, పరాశర కృషి, ఉత్పలగంధి, మేఘమాల, వర్షఫణి, షష్పబంధము - ఇవి సంస్కృతము. రెడ్డిమతిశాస్త్రము, సస్యానందము - ఇవి తెలుగు. మన రైతుల స్వానుభవాలు పై గ్రంథములందలి శాస్త్రాలకు సరిపోతున్నాయి.

అఖిల ప్రపంచానికి ఆహారం జీవనాధారం. ఆహారానికి వర్షమాధారం. కనుక వర్షాన్నిగూర్చి, మనరైతులు అనుశ్రుతంగా చెప్పే కొన్ని సూచనలు మనం తెలుసుకోవడం ఆవశ్యకము. ఇవి ఆశ్చర్యం గొలుపుతాయి.

కార్తె శబ్దము కృత్తికా శబ్దభవము. సూర్యుడు కృత్తికా నక్షత్ర మందుండు కాలమని భావం. మూడు వేలసంవత్సరాలకుపూర్వం కృత్తికా నక్షత్రమే మొదటి నక్షత్రంగా గణించేవారు. కృత్తిక మొదటి నక్షత్రమగుటవల్లనే, సూర్యుడు ప్రవేశించిన నక్షత్రము కార్తె అను పేర వ్యవహరింపబడుతున్నది. సూర్యుడు అశ్వనిలగాయితు రేవతివరకుగల యిరువది యేడు నక్షత్రము లందు నొకొక సంవత్సరములో సంచారంచేస్తాడు. సూర్య సంచార నక్షత్రకాలమునకే కార్తె అంటారు. యిరువది యేడు కార్తెలలో రైతులు ముఖ్యంగా మృగశిర కార్తెనుండి అనూరాధ కార్తెవరకు గణించుకొంటూ ఫలితాలను నిర్ణయిస్తారు.

భరణిని ''డొల్ల కత్తెర'' అనియునూ, కృత్తికను ''అగ్ని కత్తెర'' అనియూ, రైతులు వాడుకగాచెప్పుకొంటారు. కృత్తికకార్తెకధిపతిఅగ్ని. అందువలన యీకార్తెలో నూతన గృహ నిర్మాణంగాని, ప్రాతయిళ్లపై కప్పునేతలుగాని, జరిగించరు. జరిగించితే, అగ్నిబాధలు కల్గుతాయి. కృత్తికలో తొలకరి ప్రారంభమవుతుంది. నైరుతిఋతుపవనాలు ప్రవేశమవుతాయి.—

వానకార్తెలు

''మృగశిర చిందిస్తే, ముసలి యెద్దు రంకె వేస్తుంది''అని సామెతవుంది. ఈ కార్తెలో వానలు లేకపోతే, ఆయిదుకార్తెలు. అనగా మఖ కార్తెవరకును వానలుండవు. ఆరుద్రకార్తెలో చినుకులులేక ఉరుములు మాత్రమే విస్తారంగా వుంటే ఆరువదిదినాలు పర్యంతము వానలుండవు. ''ఆరుద్రలో వర్షంవస్తే, ఆరుకార్తెలు కురుస్తాయి'' అనేసామెత. ఆశ్లేషలో చినుకులు విశేషం. ''ఆశ్లేషవాన అరికాలుతేమ'' అనులోకోక్తి. ''మఖఉరిమినమదురుమీది కఱ్ఱైనపండుతుంది'' మఖ పుబ్బ కార్తెలు ఉరుములతోకూడి వాన లేకుంటే రాబోయే కరువుకు సూచన అంటారు. పుబ్బ కార్తెలో వర్షాలుంటే, తరువాతకూడా వర్షాలుంటాయి. దీనికి యీసామెత చెప్పుతారు: ''పుబ్బరేగినా బూతురేగినా నిలువదు'' ఉత్తరకార్తెయే, నైరుతి ఋతుపవనాలకూ, ఈశాన్య ఋతుపవనాలకూ సంధికాలం. ఉత్తర కార్తెలో వానలూ, ఉరుములూవుంటే ముందు ముందు కూడా వర్షాలుంటాయి. ''ఉత్తర ఉరిమి కురిసినా పాము తరిమి కరిచినా తిరుగదు'' ''ఉత్తరచూచి ఎత్తరగంప'' ఈసామెతలుఉత్తర కార్తె మహాత్మ్యను చాటుతున్నాయి. మఖ పుబ్బ ఉత్తర కార్తెలలోవానలు లేకపోతే కాటకం వస్తుంది.

హస్త కార్తెలో ఈశాన్య ఋతు పవనాలు ఆరంభమవుతాయి.'' హస్తమీ అతివానకాలము వస్తేమీ గొల్లభోయుల్లారా! చల్ల పిడతల్లోని డబ్బులుతీసి శాలలువేయించండి'' ఈసామెత, మేకలూ గొర్రెలూ, తమకు కొట్టాలు కట్టమని గొల్లవారితో చేసుకొనే మొరలను సూచిస్తుంది. ''చిత్తచిత్తగించి, స్వాతిచల్లగమూచి, విశాఖవిసరి కొట్టకుంటే పిసానికి పుట్టెడు పండుతాను'' అన్నదట జొన్నచేను. ''స్వాతివానకు సముద్రాలు నిండుతాయి.'' ''విశాఖకురిసిన విషం కొట్టుకొని పోతుంది.'' ఈసామెతభావం, ఈకార్తెలోని వాన దేహారోగ్యానికి మంచిదని వాకొంటుంది. ''అనూరాధకురిసిన మనోరోగాలంతరిస్తాయి'' ఈ కార్తె కర్షకులకు హర్షాన్ని కల్గిస్తుంది. ''జ్యేష్ఠ చెడకురుస్తుంది., మూల ముణుగ కురుస్తుంది.'' ''మూలవాన ముంచకతీరదు.'' ఈ రెండు కార్తెలవానలూ పంటలకు నష్టాన్నికల్గిస్తాయి. ఇంతటితో వానలు నిలిచి పోతాయి. మంచు పడడం ప్రారంభిస్తుంది.

ప్రకృతి-ఫలితాలు

''వానరాకడ: ప్రాణంపోకడ: ఎవ్వరికీ తెలియదు'' ఈ లోకోక్తిని తరుచుగా ఉదహరిస్తారు మన పెద్దలు. కాని, రైతులు ప్రకృతిచిహ్నాలను గుర్తించి వర్షాన్నిగూర్చి తమ స్వానుభవాలను వివరిస్తూ వుంటారు. వారి గోప్యం సరిపోయూనేవున్నది.

''చంద్రునిచుట్టూ ఉండే పరివేషం విశాలమైనకొద్దీ, త్వరలో వర్షాలువస్తాయనే సూచన'' అని రైతులనుచున్నారు. ఆపరివేషం యిరుకైతే బహుకాలంగడచినగాని వానలు రావంటారు.'' ''తెల్లవారుపూట ఆకాశం ఎర్రబారితే శీఘ్రంగా వర్షం వస్తుంది. సాయంకాలం ఆకాశం ఎర్రబడితే వానవుండదు. పరివేషం పెద్దదైతే పగటి వానయూ, ఇనుళ్లు (రెక్కల పురుగులు) బయలుదేరితే జడివానయూ కురుస్తుంది'' అని చెప్పుచున్నారు కర్షకులు. సాయంకాలం వర్షింప నారంభించిన వాన యెడ్తేననూ నిలువదట—

చీమలు గ్రుడ్లు కరచుకొని బయటపడి మెట్టకు ఎక్కుతూవుంటే వాన మిక్కుటంగా వస్తుందట. ''మిడి యెండ వెంబడినే జడివాన'' ఎండతీక్షణంగాకాస్తే, వెంటనే జడివానవస్తుందని ఈరైతుసూక్తి చెప్పుతుంది. ఆకుచిలుక నేలకు సమీపంగా ఎగురుతూ వుంటే, తప్పకుండా వర్షం వస్తుందట.

మంచుపడితే వానరాదట, ఇనుళ్లుబయులు దేరినా, చెదలు బారులుకట్టినా, వానవస్తుందట. మెరుము వెంటనే వానవుంటుందనియూ, ఉత్తర దిక్కున నలుపు వానకుగుర్తనియూ రైతులంటుంటారు. మబ్బు సాగనుగానుండి ఎడమవైపు నుంచి కుడివైపునకు పోవుచూ ఒకచోటగుమిగూడితే తక్షణం వర్షించునట.

సువృష్టికి సూచనలు

ఉడిపి ఈశాన్య ప్రాగ్దిశలనుండి మందమారుతం వీచిననూ, సూర్యచంద్ర మండలాలను చుట్టి పరివేషాలు స్వచ్ఛమై, దట్టమై ఉండిననూ మేఘాలు పెద్దవై ప్రకాశవంతాలై దిట్టముగా వుండిననూ, అవి సూచ్యగ్రములవలెగాని, ఖడ్గాలవలెగాని, ఉండి ఎర్రవారిననూ, ఆకాశం కాకి గుడ్డు రంగు కలదైననూ, చంద్రుడూచుక్కలూ నిర్మలములై తెల్లగా కనుపించిననూ, సంధ్యాకాలమందు యింద్రధనుస్సువేసినచో, ఆ సమయమునందు ఉరుములు మెరుములు కొద్దిగానుండిననూ, ప్రతిసూర్యుడు మనోహరంగా కనబడిననూ, తూర్పు ఈశాన్య ఉత్తర దిక్కులందు పక్షులూ, జంతువులూ, గుమిగూడియుంపుగా పాడుచుండిననూ, వృక్షాలు చక్కగాపెరుగుతూవుండిననూ, గోవులూ, జనములూ, ఆనందభరితా వున్ననూ, మీదికి సువృష్టికల్గునని చెప్పుచున్నారు.

ఈ సూచనలు ఫలవంతమగు మేఘగర్భోత్పత్తికి చిహ్నాలు.

వర్షమూ-వ్యవసాయము

వర్షంవలన లోకమంతా జీవిస్తుంది. కావున అది అమృతోపమానమైనది. సంపన్నమగు వర్షం వలన వ్యవసాయం ఫలిస్తుంది. వ్యవసాయం చక్కగా ఫలిస్తే ప్రజలు సుఖంగా జీవిస్తారు. వర్షాలు సరిగా వర్షించకపోతే, వ్యవసాయం బాగుగా ఫలించక కరువు కాటకాలు ఏర్పడతాయి. వర్షాఅస్థిగతులను గుర్తించి రైతులు సేద్యాలు చేస్తే పంటలు సమృద్ధిగా పండి దేశం సుభిక్షంగా వుంటుంది.

ఈ వర్షానిగూర్చినట్లే, భూమి, పశువులు, పనిముట్లు, విత్తనాలు, సేద్యం, సస్యసంరక్షణ మొదలైన వ్యవసాయకార్య కలాపాలలో రైతుల సంప్రదాయక విజ్ఞానం చాలావున్నది.

పండుగ కట్నము

(2 వ పేజీ తరువాయి)

నిస్తేజ చంద్రికా నిచయమట్లు....''

ఇంతవరకూ గురుగంభీర పదజాలంతో ప్రాచీన కవుల ప్రబంధ రచనా వైఖరిలో సాగిన పద్య రచన ఒక్కసారిగా హాస్యరసంతో ఎలా నిండిపోతుందో చూడండి!

''మాసి భరియింపరాని దుర్వాసనగల
మాసికల బొంతపై గుక్కిమంచమందు
లేశముము దనువుపై స్మృతిలేక పడిన
కన్నకూతురి నరసె వా కన్నతండ్రి!''

పై పద్యాన్నిబట్టిచూస్తే భోగరాజువారి శైలికి హాస్య, కరుణ రసాలు రెంటినీ చిత్రించడంలో గల సమాన ప్రతిభ అవగత మౌతుంది! గంభీర పదసముదాయంతో సుదీర్ఘ సమాసభూయిష్టమై సాగిన పద్యం ఒక్కసారి అతి సామాన్యంగా అలతి యలతి పదసముదాయంతో నిండి, పఠితల హృదయాలకు ఉల్లాసాన్ని జాలిని, కలిగిస్తాయి!

సీత జ్వరతీవ్రతనుగూర్చి దొరసాని వ్యక్తపరచిన అభిప్రాయాలను చెప్పే పద్యాల్లో ఇంగ్లీషు పదాలనుగూడా నేర్పుతో వాడేరు రచయిత! ఇది పాత్రపోషణకు వారు తీసుకున్న శ్రద్ధ కొక ఉదాహరణ! ఆమెది మనోవ్యాధి యని, అది తగ్గాలంటే మేనల్లుని పిలవాలని దొరసాని సలహాయిచ్చే సమయంలో వ్రాసిన పద్యం ఒక మచ్చుతునక!

''పాస్టాఫీసున పోస్టుచేయు డొక
జాబున్ రేపు, వా మాటలన్
టెన్సుంజేయగవచ్చు, 'స్టెడ్డిమోడియేట్లీ'
యంచు వైరిమ్ము టే
బె స్టన్నింటను వైరు చూచుకొనుచున్
వేవేగ మేల్ ట్రైనులో
నే స్టార్టైనత, డారణాలేకద
మా కమ్మైన పేస్టైనవో!''

పై పద్యం మనోల్లాసాన్ని కలిగించడంలోనే గాక పాత్రోచితసంభాషణపట్ల రచయిత చూపిన శ్రద్ధాసక్తులకు ఒక చక్కని ఉదాహరణగా నిలుస్తుంది. సాధారణమైన మాటలనే పద్యంలో పొందుపరచి తమ ప్రజ్ఞను చాటేరు రచయిత! దొరసాని సలహాను పర్యాలోకనంచేస్తూ కూర్చున్న శరభరాజును వర్ణిస్తూ వ్రాసిన పద్యం చూడండి!

''ఆ కాళ్లూడిన బొక్కిబల్లపయి
దా నా చాపపై గోనెపై
నేకాంతంబుగ మేనువాల్చి తనలో
నేమేమొ చింతించుచున్
మూకల్మూగెడు దోమలం దరు
మకొంచున్ నిద్ర యున్నాటయే
కీ కీరీతిగ న మ్మహాత్ముడు
వితర్కింపంగజొచ్చెన్ మతిన్!''

ఈ పద్యాన్ని చదువుతూవుంటే ''అల వైకుంఠ పురంబులో ... ...'' అన్న పద్యం జ్ఞప్తికొస్తుంది. కాని హాస్యరసప్రధానమైన యీ పద్యంలో వ్యంగ్యంగా శరభరాజు తర్యాదికాలను చిత్రించేరు! అవిధంగా తయునించిన శరభరాజు ఒక్క అరణాలు ఖర్చుపెట్టి వైరిమ్మని చెప్పిన మాటలు తల్చుకొని యిలా గనుకుంటాడు!

''అరణాలంట! వైరంట! అవుర యెంత
జడుపులే కన్న దా దొరసానిగుంట?
దాని యబ్బ గడించిన ధనము దాచి
యుంచినట్లులె మాటాడుచున్న దిచట!

అరణాలు మనకు చాల తక్కువ ఖర్చు. కాని శరభరాజువంటి లోభాగ్రేసరునికి ఆ డబ్బు ప్రాణసమానం! అందుకే అరణాలు ఖర్చుపెట్టి వైరివ్వడానికి యిష్టపడక ఒక కానీ కార్డుతో పని జరపడానికి ఎలాగో తెగించి నిశ్చయించాడు శరభరాజు! ఆ రోజుల్లో కార్డు ఖరీదు కానీయే! ఒక చిన్న కార్డుమీద చిన్న అక్షరాలతో ఎన్ని సంగతులైనా యిరికించగల తనప్రజ్ఞను తలంచుకొని గర్వపడతాడు! కలెక్టరు కచేరీ గుమాస్తా దగ్గర సంపాదించి తెచ్చిన పాత అగ్గిపెట్టెలో పెట్టి గూట్లో దాచినసంగతి జ్ఞప్తికిరాగా బుడ్డి దీపం సాయంతో వెతకడానికి పూనుకుంటాడు. ఆ గూట్లో చెయ్యి పెట్టగానే అతన్ని తేలు సన్మానిస్తుంది! అప్పుడు శరభరాజు స్థితిని వర్ణిస్తూ వ్రాసిన పద్యం చూడండి!

అలిం బిడ్డ నతండు లోభియయు యు
త్పాపత్సముద్రమ్మునన్
గూలంజేసిన కూళ యంచు శితలాం
గూ లాగ్రశూలమ్మునన్
ప్రేలం దే లటు గుట్టు దుర్భర విషో
ద్వేలానల జ్వాలలన్
గేలల్ రేగి దహింపగా దొడగె డ
క్కాలాల నాళంబులన్!''

అలుబిడ్డల నా లోభి పీడించడంవల్లనే ఆ తేలు అతన్ని శిక్షించిందని, అది అతనికి సరియైన శిక్ష యని గ్రంథకర్త తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అంతేగాక, శరభరాజును కనికరించలేదు.

పద్యరచనలో తమకుగల నేర్పును అడుగడుగునా ప్రదర్శించారు శ్రీ భోగరాజు వారు. సంక్రాంతి వర్ణనల సందర్భంలో వ్రాసిన పద్యం చూడండి!

అత్తవా రిడు కట్న మందవచ్చు నటంచు
గ్రొత్తయల్లుడు చంక్రగుడ్డు కొనగ
వచ్చియు రానట్టి వయసువచ్చిన జాలు
తనకాంతు సరయంగ ద్వరపడంగ
ఉల్లమ్ముబెగ్గిల్ల నల్లురాక దలంచి
లోభిమామగుండె లొటుకు మనగ
అప్పడాల్ వడియాలు ఒప్పులాదిగగూర్చు
పనులలో నత్తలు మునిగితేల
వచ్చె వచ్చెను సంక్రాంతి వచ్చెననుచు
''బండుగు ప్రయత్నములు చేసికో''డటంచు
నెల్లకడలను జాటుచు నేగుదెంచె
మానసరాజంబయిన పుష్యమాస మంత!

ఈ వర్ణనలు చేస్తున్నప్పుడుగూడ రచయిత తన సహజసిద్ధమైన వ్యంగ్యధోరణి మానలేదు. తమ నేర్పును అన్నివేళలా చూపుతూ పద్య రచనలో తమకుగల కౌశల్యాన్ని నిరూపించుకున్నారు.

ఈ గ్రంథంలో వ్యంగ్యపూరితమైన సంభాషణలూ, సన్నివేశాలూ కోకొల్లలుగా వున్నాయి! సీత జ్వరం తీవ్రంగా నున్న రోజుల్లో శరభరాజుకో ఉత్తరం వస్తుంది. అది చూసి అతడు నిట్టూరుస్తూ, తన అల్లుడు మరణించేడని విచారిస్తాడు! మేనల్లుడేమోనని అనుమానిస్తుంది అతని భార్య! విచారించినమీదట తెల్సుస్తుంది తను అల్లుడుగా చేసుకుందా మనుకున్న కామరాజు చనిపోయాడని, అందుకే శరభరాజు విచారిస్తున్నాడనీను! అదివిని నవ్వుతూ ఆ యిల్లాలు అంటుంది:

''అనుటయు బక్కున నగి య
వ్వనజానన పల్కు ''నేమి వచ్చెనొ? యా!
మన కామరాజు తాతా
చనిపోయెను! పాప ముతడు క్షయరోగి కదా!

అతడు చనిపోతే తమ కో సమస్య తీరిందని సంతోషిస్తుందా యిల్లాలు. సొంతఅల్లుడు చనిపోయినట్లు విచారిస్తాడు లోభాగ్రేసరుడు! భార్యనిచూసి మండలిస్తూ కోపంతో అంటాడు:

''తాతా పాపము చనెనని
నాతో బరిహాస మటనె? నా యెదుటనటే
నీ తైతెక్కలు? చాలును
లే! తొలగుము! పొమ్ము! సిగ్గు లేని ఖిలండి!

అంటూ భార్యను నిందిస్తాడు. ఈ సన్నివేశంలో పఠితలకు శరభరాజుమీద జుగుప్స కలిగినా, అతని ప్రవృత్తికి జాలి కలుగక తప్పదు! ఆ లోభికి తన కుమార్తె పెండ్లికి డబ్బు ఖర్చయిపోతుందిగదా అన్న బెంగ పట్టుకుంటుంది! ఆ భయం అతన్ని యుక్తాయుక్త వివేచనజ్ఞానశూన్యుణ్ణిగా చేస్తుంది.

హాస్యరసప్రధానమైన పద్యాలను వ్రాయడంలో ఎంత నేర్పు చూపించారో, కరుణరస ప్రధానమైన పద్యాలను వ్రాయడంలోగూడా అంతకు రెట్టింపు కౌశల్యం చూపించారు! రామచంద్రుడు వచ్చినప్పటికి సీతపరిస్థితిని వర్ణిస్తూ వ్రాసిన పద్యం యిందుకు మంచి తార్కాణం:

''ఘన రోగాంధ తమోనివృత్తియగు
భాగ్యంబెల్ల చేకూరగా
గమలన్ బాష్పతరంగ సంఘము లసం
ఖ్యాకంబులై మీరగా
ననురాగాంబుధి హృత్తటిన్ గడచి
మిన్నంటంగ నుప్పొంగగా
గనియెన్ బాలిక రామచంద్రముఖ
రాకాచంద్రబింబం బటన్.''

ఈ రకమైన పద్యరచనలో రచయిత పఠితల తమ నేర్పు చూపించేరు. మేనల్లుడు రావడానికి డబ్బు యెలా అతనికి వచ్చిందోనని శరభరాజుకి అనుమానం వస్తుంది! భార్యని నిలవేసి అడగ్గా ఆమె తన మెడలోని నానులోగల జాను తాకట్టుపెట్టి డబ్బు పంపినట్లు చెప్తుంది. దాంతో ఆ మానవాధముడు జారి యొక్కింతయైన లేక ... ...

''గొడ్డుం గొడ్డెడివానికన్నను గడుం
గ్రూరాత్ము డైనాడు వే
దుడ్డుం గైకొని దయ్య మూనినట్లు గిం
తుల్ వేయుచున్ లేక మే
యుద్దున్ లేకయె చచ్చునో బ్రతుకునో
యన్ శంకయున్ లేక తా
గొడ్డుం జావదినట్లు బాదె మహో!
కోపించి సాధ్వీమణిన్!''

దయనీయమైన యీ సన్నివేశచిత్రణ అతి నేర్పుతో జరిగింది. శరభరాజులోభత్వ మెంతటి నీచమైనదో పఠితలకు అవగత మవుతుంది! రామచంద్రుని రాకవల్ల సీత కోలుకుంటుంది! తిరిగిశరభరాజు తనప్రయత్నాలు ప్రారంభిస్తాడు. పిల్లకి సంబంధాలు చూడమని బంధువులకి ఉత్తరాలు వ్రాస్తాడు. తల్లిమాత్రం మేనల్లుడిమీద ఆశ చంపుకోలేదు! పండుగ కేమైనా కట్న మివ్వవలసివుంటుందని మేనల్లుడితో ''చదువుపోవున మరల వచ్చెదవుగాన బను'' మని చెప్తాడు శరభరాజు! వెళ్ళవద్దంటుంది అత్తగారు.

ఇంతలో మరో చిత్రమైన సంఘటన జరుగుతుంది. వీధిలోకి వెళ్ళిన శరభరాజు శంకరస్వామిని శిష్యసమేతంగాచూసి, భిక్ష యివ్వబడుతుందేమోనని వెనుతిరిగి పారిపోయి వస్తాడు ఇంటికి. ఎవరు వచ్చినా తా నింటవద్ద లేనని చెప్పమంటాడు భార్యని. ఆ సందర్భంలో శరభరాజు భార్యతో యిలా గంటాడు:

''కొట్టి తినంచు నాపయిని
గోపము మానుము మానకున్నచో
గొట్టుము వీపుగూడ నను
గోపము చెందను నంతెకాని నా
గుట్టును బైటబెట్టకుము
కొంప కనర్థము వచ్చు నిన్నికన్
గొట్టుము గొట్ట నెన్నడును
గోపము జెందను దిట్ట వింతయున్.

ఈ సందర్భంలో ఆ లోభి మనస్తత్వ చిత్రణ అతిరమ్యంగా జరిగింది! కావలిస్తే తనని తిరిగి కొట్టి తనపై కోపం తీర్చుకోమంటాడు భార్యని! అంతేగాని ఆ స్వామికి తా నింట్లో వున్న సంగతి చెప్పవద్దని బ్రతిమాలుకుంటాడు. ఈ సన్నివేశం అత్యంత రమణీయంగా నవ్వుపుట్టించేలా వుంటుంది.

రెండు మూడు దినాలు శరభరాజు తలుపులు మూసుకుని ఇంట్లో కూర్చుంటాడు. అప్పుడా యిల్లాలు మేనల్లునితో యోచించి బహుచక్కని యుక్తి పన్నుతుంది. ఆ రోజుల్లో రజస్వలానంతర వివాహం మహాపాతకంగా పరిగణించేవారు. అలాంటి వివాహం చేసినవారిని సంఘంలోంచి వెలివేసేవారు! అది అధారంచేసుకుని ఆ యిల్లాలు తన కుమార్తె వివాహం కాకుండానే రజస్వల అయిందని చెప్తుంది. అంచేత తమకు సంఘంలో వెలితప్పదని గోల పెడుతుంది! ఈ గుట్టు రట్టుకాకుండా చూస్తే ఏదో బాధపడి రెండుమూడు దినాల్లో మంచి సంబంధం చూసి పెళ్ళిచేస్తానంటాడేగాని మేనల్లుడి కిచ్చి పెళ్ళిచేస్తానని అప్పటికీ అనడు శరభరాజు! కానీ, ఆ యిల్లాలు దీనికి తగినయుక్తి ముందే ఆలోచించింది! ''ఆ పిల్ల నతని కివ్వకపోతే మేనల్లుడు శంకరస్వామికి చెప్పి తమకి ఆంక్ష పెట్టిస్తాడు. దాంతో బోలెడు డబ్బు ఖర్చుగాక తప్పదంటుంది! దాంతో దయ్యమూనినవిధాన లేశమున్ మేనిస్పైన్ జ్ఞానమదిలేక యూరకే గంతులిడుచు శరభరాజు ఇలా గంటాడు.

''వేళే? వేలకు వేలటే? నిజముగా
వెచ్చించి జీవించు టె
ట్లే? లేదే యిక నే యుపాయమును?
వేళే? వేళే యటం
చాలీలన్ మదివ్రాలి పల్కుచు నా లో
భాగ్రేసరుం డంత దా
నేలన్ వ్రాలెను మూర్ఛచెందిన గతిన్
నిట్టూర్పులం బుచ్చుచున్.

డబ్బుకి, అతని ప్రాణానికి లంకె! డబ్బు ఖర్చవుతుం దనగానే అతడు మూర్ఛిల్లి ప్రాణాలు

(మిగతా 6 వ పేజీలో)


ఎక్సైడ్ బ్యాటరీలు మిగతావి ఆగిపోయిన తరువాత కూడా పనిచేస్తూనే వుంటాయి

ఎక్సైడ్
మీ స్థానిక ఏజంటు:
జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, మద్రాసు
బ్రాంచిలు: బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్.

మీరు ప్రమాదాలను ఆపలేరు
అయితే, గాజు పెంకులు ఎగిరి మీమీద పడకుండ మిమ్ము మీరు కాపాడుకొనవచ్చును


'సేఫెక్సు' సేఫ్టీగ్లాసును మీకారుకు అమర్చుకుంటే, ముక్కలు ఎగిరి మీమీద పడకుండ మీకు మాటికి నూరుపాళ్ల రక్షణ కలుగును — అది స్ప్లింటర్‌ప్రూఫ్. కనీసం మీ విండ్‌షీల్డుకైనా దానిని తప్పక అమర్చండి.
సిద్ధంగా దొరకును: పంచిన లామినేటెడ్ సేఫ్టీ విండ్‌స్క్రీనులు 'అంబాసిడర్' మరియు 'ఫియట్' కార్లకు లభించును.
మేము ఇంకను టెంపర్డ్ గ్లాస్, అద్దములు, వెల్డింగ్‌గ్లాస్ తయారుచేయుదుము.
హిందూస్థాన్ సేఫ్టీ గ్లాస్ వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్.
7 చిత్తరంజన్ అవెన్యూ, కలకత్తా—12: ఫోన్: 23—9002


కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ గారి
దివ్యమైన
మూడు
ఔషధములు
నాణ్యతలో సాటిలేనివి అమోఘంగా పనిచేసి
శీఘ్రమే గుణము నిచ్చును


వసంత కుసుమాకర రసం
అమూల్యమైన ఓషధులుగల అతి శ్రేష్ఠమైన ఆయుర్వేద ఔషధం. మేహవ్యాధులకు అమోఘంగా పని చేస్తుంది. మధ్య వయస్కులు వృద్ధులు సేవించిన ధాతుపుష్టి, బలము చేకూరును.
సిద్ధ మకరధ్వజం
ఆయుర్వేద మందులలో గొప్ప పేరు. మెదడుకు, నరములకు బలము, పుష్టిచేకూర్చు దివ్యౌషధం దీనిని సేవించిన యువకుల్లా చురుగ్గా ఉత్సాహంగా పనిపాటులు చేయగలరు.
చ్యవనప్రాశ
అన్ని ఊపిరితిత్తుల జబ్బులకు, ఆకలిలేమి, నిస్సత్తువ, అనారోగ్యం, తూకం తగ్గిపోవుట మొ॥ వాటికి అమోఘంగా పనిచేస్తుంది. పునరారోగ్య వంతులగుదురు. పిన్నలు, పెద్దలు, వృద్ధులుకూడా ఆరోగ్య మెలాగున్నా సేవించిన ఆరోగ్యాన్ని కోలుకొందురు.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిడ్. కలకత్తా-1
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్ అక్మి ట్రేడ్ ఏజన్సీస్, పల్లిపాటివారివీధి, విజయవాడ—1.

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి
ఐ. ఎస్. ఐ. మార్కు కలిగినది
భారతదేశంలో తయారు చేయువారు:
పెన్ పార్కర్ కంపెనీ లిమిటెడ్
వెల 32
ది పార్కర్ పెన్ కంపెనీ తర్ఫున

మా ఖాతాదారులకు హృదయపూర్వక స్వాతంత్ర్యదిన అభినందనలు

వీనస్ బనియన్లు
TRADE MARK
వీనస్ నిట్టింగ్ కంపెని, తిరుపూరు.
ఏజంటు: శ్రీ యస్. వి. సుబ్బారావు. శ్రీనివాసా టెక్స్‌టైల్స్,
పెదనన్, కృష్ణా జిల్లా.

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులను శక్తివంతముగా పనిచేయు
రింగోజోన్
ఆయింట్‌మెంట్ లేక లోషను

జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13


ఉచితం ఉచితం ఉచితం
మావద్ద కొన్న, సమకూర్చబడ్డ ఇంజన్లు లిస్టర్ లేక పెట్టర్ ఏవి గాని ఇంజనుగాని భాగములు గావి దోషముగలట్టివిగ ఋజువయితే మేము ఉచితముగ తిరిగి వేసిపెట్టగలము.
డీజెల్స్ స్పేర్స్ సర్వీస్,
8/9, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు-1.

INTRODUCING
POLAR
CYCLE


డబుల్ ట్యూబింగ్ ఫోర్కు కలిగిన బైసికిల్
ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనేపట్-ఢిల్లీ వద్ద

మీకు నచ్చిన పరిమళము


జాస్మిన్
టాయిలెట్ సబ్బు
బొంబాయి సోప్ ఫ్యాక్టరీ, బొంబాయి-8
ఎ. ఎల్. సౌత్ ఇండియా ట్రేడింగ్ కంపెనీ,
శివాలయం వీధి, విజయవాడ. టెలిఫోన్ నం. 2328.

వ్యాసమహామునిపర్వావర్తనము

(2 వ పేజీ తరువాయి)

వులో స్వయముగా ప్రకాశించుటలేదు.

మరియు:

''మేఘాగమోత్సవాత్ హృష్టాః ప్రత్యనందన్ శిఖండినః
గృహేషుతప్తా నిర్విణ్ణా యథా చ్యుతజనా గమే
సరస్వశాంతరోధస్సు న్యాషురంగాపి సారసాః
గృహేష్వశాంతకృత్యేషు గ్రామ్యా ఇవ దురాశయాః
జలౌఘైర్నిరభిద్యంత సేతవో వర్షతీశ్వరే
పాఖండినామసద్వాదైః వేదమార్గాః కలౌ యథా
వ్యముంచన్ వాయుభిర్నున్నాః భూతేభ్యోథామృతం ఘనాః
యథాశిషో విశ్వతయః కాలేకాలే ద్విజేరితాః''

అనగా:— మేఘము ప్రపంచహితముకొరకే ముందుకుసాగినప్పటికిని, అతిచంచల ప్రవృత్తిగల విద్యుత్తు మేఘమును ఆకర్షించి తనవానిగా చేసికొనజాలకపోయినది సత్యమే—ఎందుకనగా కాముకులు ఎప్పుడునీనాడా, గుణవంతుడైన పురుషుని వశపరచుకొన జాలదుకదా! ఇండ్లలోనే సంసార బంధములచే తపించుచున్న విరక్తపురుషులు, తమగృహములకు హారిభక్తులు వచ్చినప్పుడు అతిసంతుష్టులైనట్లే, మేఘాగమనోత్సవము ప్రసన్నములైన మయూరములు, అంతటను నృత్యములు చేయుచున్నవి. గ్రామ్యపురుషులు శాంతిసౌఖ్యములులేని యిండ్లలోనే దురాశాపరులై మురుగుచు పడియుండునట్లుగానే, వర్షాధిక్యము చేత జలాశయములన్నియు తీరములొరసికొని క్షోభించుచు ఇరుకైనప్పటికిని, సారసపక్షులు మాత్రము ఆ జలాశయములలోనే పరిభ్రమించుచు ఉన్నవి. పాషండనాస్తికుల దుర్వాదములు, వేదమార్గములను ఉచ్ఛిన్నములు చేసినట్లుగానే వర్షాప్రవాహములు మార్గములలో అంతటను వంతెనలను ఛేదించుచున్నవి. నీతికోవిదులైన బ్రాహ్మణులచే ప్రేరేపింపబడినరాజులు ప్రజాహిత కార్యములను చేసినట్లుగానే పవనప్రేరితములైన మేఘములు భూమిపైన అమృతమును వర్షించుచున్నవి.

ఈవిధముగా, పక్వఫలభరితములైన వనప్రదేశములలో గోగోపాల మండలీసహితుడై కృష్ణభగవానుడు వర్షాకాలములో మహానందభరితుడై సంచరించినాడు.

ఇట్లు భగవత్తత్త్వపరమైన భాగవతపురాణములో వ్యాసభగవానుడు వర్షాగమవర్ణన మూలముగా ప్రపంచమునకు తత్త్వోపదేశమునుచేసినాడు.

ఇట్టిసర్వాంగశోభితమైన రచనాచాతుర్యము గలవాడు గనుకనే, వ్యాసమహర్షినిగూర్చి ప్రాచీన మహర్షులు, విద్వాంసులు, త్రిమూర్తులకన్న ఆయన విశిష్టుడని చెప్పి ఆయనను పరబ్రహ్మ స్వరూపునిగా గూడ అభివర్ణించినట్లు, పూర్వకాలమునుండి సంప్రదాయసిద్ధముగా ప్రచారములోనున్న యీక్రింది శ్లోకమువలన తెలియుచున్నది.

''అచతుర్వదనో బ్రహ్మ, ద్విబాహురపరో హరిః,
అఫాలలోచనశ్శంభుః, భగవాన్ బాదరాయణః''

అనగా:—బాదరాయణుడు (వ్యాసుడు) ''చతుర్ముఖత్వ, ద్విబాహుత్వ, ఫాలలోచనత్వములు'' అనువికారస్వరూపములేని సృష్టి, స్థితి, లయ కర్తయైన పరబ్రహ్మస్వరూపుడని తాత్పర్యము.

వెయ్యేల, వ్యాసభగవానుడు భారతీయ సంస్కృతికి, సంస్కృతసాహిత్యమునకు సర్వస్వము.

పండుగ కట్నము

(5 వ పేజీ తరువాయి)

పోయిన ట్లయిపోయాడు! ఇంచుమించు పిచ్చివాడై పోయాడు. అతని పరిస్థితిని అతి రమ్యంగా వర్ణించారు రచయిత! ఆ యిల్లాలు వన్నిన ఈ యుక్తి కా లోభాగ్రేసరుడు లొంగక తప్పలేదు! ప్రాణంపోయినా లెక్కచెయ్యడుగాని, డబ్బు పోవడానికి మాత్రం అంగీకరించడు! దీనివల్ల అతనికి లొంగిరాక తప్పలేదు. చివరకు అల్లుణ్ణి చూసి ... ...

''మారుపలుకవేమోయి!
యనుమానము జెందకుమోయి! కన్యనింకేరి కొసంగనోయి! పర
మేశ్వరుసాన వచింతునోయి! నీ
కొరినినాడె పెండ్లి యొన
గూర్చెదనీపయి, దప్పదోయి! నే
గోరినయట్లు పన్ ధనము
గొల్పడనీయకుమోయి! యల్లుడా!''

అని ప్రతినాలుకుంటాడు. ఆ మాటకోసమే యెదురు చూస్తున్న అల్లుడూ, అత్తగారూ ఆనందిస్తారు. పండుగనాడు సీతకు కట్టనిచ్చిన బట్టల్ని గురించి రచయితయిలా వ్రాసేరు:

''సీత బాలసారె చేసినప్పుడు తన
యత్తవారొసంగినట్టి చాపు
పురుగుకొరుక మిగుల చిరుగులువడ బెట్టె
తీసి తీయలేక తీసి యొసగె!''

చివరకు శుక్రవారం నాడే ఈ పండుగ తీర్చిన భర్తతో నా యిల్లాలు ఇల్లునకు కట్నం ఏమీ ఇవ్వలేదని అంటే, అతడు జా చెప్పిన జవాబిది!

''పండుగనాడు దేనిపయి
సీకు ఒసంగెదనో! వేలు లక్షలున్
నిండినయట్లు దేనిని
విత్తము సంతస మొందుచుండు వా
యండజయాన నా ఓసరు
పాసిన సీతను ముద్దుగుమ్మ నీ
పండుగనా డొసంగెదను
బండుగు కట్నముగా గ్రహింపుమా!''

అంతేగాని ధనరూపేణగాని, వస్తురూపేణగాని కానుక నియ్యనంటాడు! అతని తత్వాన్ని గ్రహించిన మిగిలినవారుకూడా అదే పదివే లనుకుంటారు.

అతిసామాన్యమైన యీ కథను యెక్కడా ఔచిత్యం చెడకుండా హాస్యరసభరితమైన సన్నివేశాలను చిత్రిస్తూ, పాంచారు రచన! పాత్రోచితమైన సంభాషణలనూ, మనస్తత్వాలనూ అనుసరించినసన్నివేశాలను చిత్రీకరించారు సిద్ధహస్తులు కీ. శే. నారాయణమూర్తిగారు.

ఆనాడీ గ్రంథం సుప్రసిద్ధమైనది! ఇందులోని ప్రతిపద్యం నాటివారంతా కంఠస్థంచేశారనడం అతిశయోక్తికాదేమో! కానీ, నేడీ గ్రంథం కానరాకుండా పోయింది! ప్రసిద్ధమైన యీ గ్రంథాన్ని పునర్ముద్రించి ప్రచారంలోకి తీసుకురావలసిన బాధ్యత సాహిత్యోపాసకులపైనుంది. ఈ బాధ్యత సాహిత్య అకాడమీవారు వహించడం భావ్యమేమో! ఇలాంటి కావ్యాన్ని మరచిపోవడం నిజంగా శోచనీయమే. సాహిత్య అకాడమీవారు దీని పునర్ముద్రణకు తగిన యేర్పాట్లు చేస్తారని ఆశిస్తాను. కనీసం దీని కాపీలను జాగ్రత్త చెయ్యడంలోనైనా తగు శ్రద్ధ చూపుతారని ఆశిస్తాను.

స్వతంత్ర భారతి

పదునారేడుల నవ్యయౌవనదళా ప్రారంభ సౌందర్య సంపద యావద్ధరిత్రీవశీకృత శతాబ్దానేక పూజాఫల ప్రదమౌచున్ పరతంత్రతాంత శుభవేళా సర్వసంపత్సుభాభ్యుదయమ్మై నయనాభిపర్వమయి యొప్పున్ దేశ మందెల్లెడన్.

అలఘుత్యాగ తపఃప్రసాదిత మమూల్యమ్మైన స్వాతంత్ర్యము జ్వల జాతీయత కాలవాలము, సమస్తైశ్వర్యసారమ్ము, నిర్మలశీలమ్మును నిర్విరామకృషియున్ ప్రత్యేకలక్ష్యమ్ములై సలుపంగావలె దేశరక్షణకు దీక్షాధారణ మ్మెల్లరున్.

స్ఫురితోత్తుంగ తరంగ హస్తముల సంభోరాశిముస్పార్శ్వముల్ నిరతం బుండగ రక్షః ఉత్తరదిశన్ నీహారశైలమ్ము సుస్థిరమై పెట్టని గోడగా నిలువ నీ దేశంబు మాదంచు మత్సరబుద్ధిన్ జనుదెంచు దుష్టజనులన్ వై సీయులన్ గెంటరే.

ప్రతినేత్రోద్గతబాష్పమున్ దుడుచుచే బాపూజి ఆదర్శమజ్ఞతయున్ రోగదరిద్రతాసమతలే శత్రుల్ సమాజోన్నతి ప్రతికించున్ గురుతించి పాటుపడి యీ దేశమ్మునన్ వాసియుద్ధతి నిర్మూలనమందుం బొనర్పవలె విద్యావంతులౌ నెల్లరున్.

అనఘర్షి ప్రతిపాదితార్యమత ధర్మాచారముల్ కల్గి, జీవనదీ వర్ధిత సస్యసంపదలతో బంగారమే పండగా ఘనిజై శ్వర్యమునన్ ప్రపంచమున ముఖ్యస్థానమేపొంది సున్నసలంగాంచు స్వతంత్రభారతి కమూల్య ప్రాభవమ్మొందెడిన్.

— శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి

సుదూర హిమాలయములు - (లినోకట్ చిత్రం)

—శ్రీ వేలూరి రాధాకృష్ణ

దేశభక్తి కవిత్వం

(1 వ పేజీ తరువాయి)

అప్పః పంక్తులకు చాలా దగ్గరగా ఉన్నవి.

ఈయేడు వీరు 'ఆంధ్రభారతి'లో ప్రచురించిన ఒక ఖండకావ్యంలో దేశమాతపట్ల తనకున్న అపారభక్తిని ఈవిధంగా వెల్లడించారు:

'నా స్వకీయంబిది నాజన్మభూమి
యదియంచు మనసార నెన్నడుగాని
యొకసారి తలపోసి యుల్ల ముప్పొంగ
హర్షింపనట్టి హతాత్ముండు కండె.
మునుపు తానెందుండి పుట్టెనో యట్టి
దుమ్ములోపలికిని దుఃఖింపబడకె
కీర్తింపబడకె శ్లాఘింపగాబడకె
గౌరవింపబడకె క్రమ్మరబోవు.'

ఈ చరణాలు ఇంగ్లీషుకవిత్వంలో దేశభక్తికి పేరుగాంచిన వాల్టరుస్కాట్ వ్రాసిన క్రింది పంక్తులకు ప్రతిబింబాలో అన్నట్లున్నవి.

"Breathes there the man
with soul so dead
who never to himself hath said,
This is my own, my native land,
shall go down
To the vile dust, from hence
he sprung
Unwept, unhonour'd, and
unsung".3

3. Lay of the last Minstrel అనే సుదీర్ఘగీతంలో—

చిత్రమేమిటంటే మంగిపూడి వారికి ఇంగ్లీషు భాషా వాసనే లేదట. ఇంతకూ వీరు ఎవరి ద్వారానైనా ఆంగ్లమూలంలోని భావాన్ని గ్రహించి వ్రాశారో లేక 'సంవాదిన్యోమేధావినాం బుద్ధయః' అన్నసూక్తిని సార్థకంచేశారో చెప్పలేము.

మొత్తానికి జాతీయాభిమాన కవితారేఖలు మంగిపూడి మున్నగువారి రచనల్లో తొంగి చూస్తున్నట్లు స్పష్టమైంది. అయితే చిలకమర్తి రచనల్లోని తీవ్రత వీటిలోలేదు. సంప్రదాయసిద్ధంగా మాతృదేశ సంకీర్తనంతోనే సరిపోయినది. రాయప్రోలు వారి రచనల్లో చిలకమర్తి వారి భావతీవ్రత, ఉద్యమస్ఫూర్తి రెండూ చోటు చేసుకున్నవి. 1915 లో గోఖలే నిర్యాణ వార్తవినగానే రాయప్రోలువారిలో పొంగులెత్తిన భావోర్మికలు జాతీయకవిత్వానికి దారితీసినవి. అంతకుముందేవారు తృణకంకణాది కావ్యాలతో నవ్యకవిత్వానికి పాదులువేశారు. గోఖలేను స్మరిస్తూ వారువ్రాసిన పద్యాల్లో ఆంగ్లప్రభుత్వ నిరసనం స్ఫుటంగా కనిపిస్తుంది.

మచ్చుకొకటి:

''దొరలందగించిన బిరుదుమోజాన ద్రుళ్లి
నాయకధర్మంబు బాయలేదు
ప్రభువుల విశ్వాసపదమెక్కి దుర్నీతి
ప్రజలపక్షము భంగపరుపలేదు
స్వార్థలోభమున కపట నాటకములాడి
తల్లికడుపు చెడదలపలేదు
సమయనీతి త్యజించి సంక్షోభ విడివడ
కలహ కవాటముల్ కదపలేదు.
నీతిచాతుర్యమును స్వతనియమయిన
దేశసేవన దీక్షయు దీర్చినావు
యోగివోలెను ఫల నిస్పృహుండవగుచు
మేలు కళ్ల సహించి గోపాలకృష్ణ''

ఇంకొకపద్యంలో రాయప్రోలువారు 'భస్మ సుప్తవహ్ని లతికమాద్రి మార్చడిన యీ మహదార్యకుమారపాలి మేల్కొలిపితి దేశపూజ కొరకున్'అని గోఖలేగారి దేశసేవాతృష్ణాన్ని కీర్తించారు.

ఈవిధంగా ప్రారంభమైన వీరి జాతీయాభిమానం 'జన్మభూమి' వంటి కావ్యఖండికల్లో పరాకోటి నందుకున్నది. 1920—25 వరకు వీరితోపాటు ఎందరో నవ్యకవులు శ్రుతికలిపి భారతజాతీయోద్యమాన్ని కావ్యరూపంలో చిత్రించారు. 1916—20 లమధ్య జరిగిన హోంరూలు ఉద్యమం యువకవుల్లోని జాతీయ భావప్రకటనకు కాహమున అందించింది. రష్యానెదిరించి విజయంసాధించిన జపాను ఆనాటి తెలుగుయువకుల్లో నవోత్తేజం కలిగించింది. జపాను ప్రాచ్యదేశం కావడంవల్ల ఈ ఉత్తేజం ప్రత్యక్షంగా పనిచేసింది. నాటి యువకవుల ఆంగ్లవిద్యా సంపర్కంవల్ల అమెరికా, రష్యా మున్నగుదేశాలు స్వాతంత్ర్యంకోసం జరిపిన ఉద్యమాల గురించి చదివి తమలోని జాతీయ భావాలకు పదునుపెట్టుకున్నారు. భారతజాతీయోద్యమవీచికి పాశ్చాత్యచరిత్ర పఠనం ఒక బలవత్తరమైన కారణమనిఅంగీకరింపక తప్పదు.

తెలుగులో వెలువడిన జాతీయకవిత్వం మీద ఈ ప్రభావాలతోపాటు రవీంద్రుని జాతీయగీతాల ప్రభావంగూడా బాగా పనిచేసింది. 1905 లోనే రవీంద్రుడు వంగదేశంలో పొంగులెత్తిన స్వదేశీ ఉద్యమంతో ఉద్విగ్నుడై మాతృదేశంపట్ల తనప్రగాఢభక్తిని ఇలా వెల్లడించాడు.

'Blessed am I that I am born to this land and that I had the luck to love her'.

1912 లో 'ధర్మసంగీత్' అన్నశీర్షికతో వ్రాసిన 'జనగణమన అధినాయక జయహే' అనే గేయంలో భారతదేశంయొక్క అఖండవైభవాన్ని కీర్తించాడు. భారతదేశంలోని నదులనూ, పర్వతాలనూ స్మరించాడు.

'Touched by golden rays of thy love India wakes up and bends her head at thy feet'.

అని భారతీయుల్లో కలుగుతున్నజాతీయభావ జాగృతిని వ్యక్తంచేశాడు. 1917 లో కలకత్తాలో జరిగిన భారతజాతీయ కాంగ్రెసుసభలో రవీంద్రుడు 'India's prayer' అనే గేయాన్ని స్వయంగా గానం చేశాడు. ఈగేయంప్రధానంగా మానవోద్యమానికి సంబంధించిన దయినా దీంట్లోవున్న 'Make us strong that our worship may flower in love, and bear fruit in work'

వంటి చరణాల్లో జాతీయోద్యమకృషికి సంబంధించిన ఛాయలు స్ఫురిస్తున్నవి. భారతజాతీయోద్యమ కవిత్వం ఆంధ్రదేశంలో వెల్లివిరియడానికి దేశంలోని ఉద్యమాలతోపాటు, రవీంద్రుని జాతీయగేయాలుగూడా కొంతవరకు ఉపకరించాయని చెప్పవచ్చు. (సశేషం).

సరిహద్దులను సంరక్షిస్తున్న మన యోధులు

నిరంతర అన్వేషణ, అత్యంత జాగరూకత, ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనే సంసిద్ధత, మన సుదీర్ఘమైన, దుర్గమమైన సరిహద్దులను కాపలాకాస్తున్నసైనికుల ప్రధాన విధిబాధ్యతలు.

లడఖ్, నీఫా, తదితర ప్రాంతాలు దుర్గమమైనవైనా వారు జంకరు. ఐదువేల అడుగుల నుంచి పద్దెనిమిది వేల అడుగుల ఎత్తుగల ప్రాంతాలుగాని, కొరుక్కుతినే చలిగాలి,మంచు, వర్షం, కీకారణ్యాలు, దారితెన్నులేని పర్వతాలు వారిని అడ్డపెట్టవు.

జవాన్లను ఆ ప్రాంతాలకు పంపే ముందే వారికి అక్కడి పరిస్థితులు అలవాటు అయ్యేందుకు శిక్షణయిస్తారు. దూరదూరంగా విసిరేసినట్లున్న స్థావరాలలో చెక్కు చెదరకుండా నిలబడగలగడానికి వారి పట్టుదల, స్థిర సంకల్పం, శరీరధారుఢ్యం, సహనశక్తి ప్రధానకారణాలు.

దేశంలోని వివిధ ప్రాంతాలకుచెందిన గ్రామాలనుంచి కొత్తగా తీసుకున్న రిక్రూట్లకు వివిధ రెజిమెంటల్ కేంద్రాలలో ఆరునెలలు శిక్షణ పొందిన మీదటే సకల హంగులుకల సైనికులవుతారు. యుద్ధరంగశిక్షణ, ఆయుధశిక్షణ శిబిర జీవిత శిక్షణయిస్తారు. అంతటితోఆగరు. ప్రత్యేకంగా కొందరిని ఎంచి, వారికి అభ్యాసాలు యుద్ధ తంత్రం మొదలైనవాటిలో శిక్షణ యిచ్చి కరుకు జీవితానికి అలవాటుచేసి, నిర్వహించవలసిన బాధ్యతలను బోధిస్తారు.

ఇంత కఠినమైన శిక్షణకుతోడు వినోదకాలక్షేపంకూడా వుంటుంది. లోపల ఆడే ఆటలు, బహిరంగ ప్రదేశాలలో ఆడే ఆటలు వుంటాయి. ఆకాశవాణి సాయుధదళాల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. జవాన్లకు రేడియోసెట్లు యిస్తారు. ముందు ప్రాంతాలలో ఫిల్ము ప్రదర్శనలు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. వార్తాపత్రికలు, బొమ్మల పత్రికలు, వారికోసం విమానాలలో పంపుతారు. కట్టుదిట్టమైన, సమర్థమైన తపాలా సర్వీసు వుంది. ఉత్తరాలకు ఉత్తరాలు వ్రాస్తూ జవాబులు పొందుతూ వుండవచ్చు. వీలైనప్పుడు వార్షిక శెలవు మంజూరు చేస్తారు.

సైనిక శాఖ మన జవాన్లకు సర్వవిధాలా సహాయపడుతూ వుంటుంది.

శివకవులు

(4 వ పేజీ తరువాయి)

కృష్ణ పాండుర తను ప్రౌఢిం బ్రతిష్ఠించదేజోగణ్యుండయియొప్పు శ్రీహరిహరేశుం''డన్నారు. పోతే యితర కవుల గురించి నా హరిహరనాథ వ్యాసాల్లో పూర్వమే చెప్పాను.

వెనక చెప్పిన కారణాల చేత శివకవులసాహిత్యం వందఏండ్లలోపుగానే అంతరించి పోగా హరిహర కవుల సాహిత్యం శాశ్వతంగా నిలిచిపోయింది. కొందరు పండితులు శివకవులను పూర్వకర్మకోసం సమాధుల్లోనుంచి లేవదీసి నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నారుగాని అది నిష్ఫలము. శివకవుల సాహిత్యం సాహిత్యం కాదు. విభూతిమహిమ. రుద్రాక్షమహిమ, అనుభవసారము, బసవరగడ ఇల్లాంటి రచనల్లో సాహిత్యం కోసం అన్వేషించడం ఎడారిలో మంచినీటి కోసం పరుగులెత్తడం వంటి దవుతుందని నా మనవి. ఆ రచనలకు ముమ్మట, భామహ, దండి ప్రభృతుల అలంకారిక మానదండాలను వర్తింపజేస్తే వాటి గతి ఏమవుతుంది. తాను ఉద్దండుణ్ణని ప్రదర్శించడానికి సోమనాథుడు వృషాధిపశతకాదుల్లో శాబ్దిక గారడీలు భాష కుస్తీలు చేస్తే చేయవచ్చుగాక కానీ ఆ రచనలన్నీ కావ్యాత్మలేని కళేబరాలే. నన్నెచోడుడు లాంటి ఒకరిద్దర్ని మినహాయిస్తే శివకవుల రచనా సమూహంలో సాహిత్యపు పాళ్ళు అల్పం. వారి మతంలోజ్ఞానపు పాళ్ళు అంతకంటె అల్పం. అందుచేత ఆ వాఙ్మయం అల్పాయుష్కమై వందయేండ్లకే మృతమై విస్మృతమై పోయింది.



మంచి ప్రకాశమునకు
బిల్లీ
బూట్ పాలిష్
మరియు
బూట్ క్రీం

పాతుసుగారి 'బాలసంజీవిని' (Regd)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డా. పిల్లా పాపయ్యా పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణ మాడా వీధి, మైలాపూరు, మద్రాసు—4. ఫోను: 71354
బ్రాంచి: 7. సారంగపాణి కోవెల తూర్పు వీధి, కుంభకోణం.
అన్ని మందుల షాపులలోను దొరకును.

సారిడన్ 'రోష్'
వేసుకోండి
నొప్పిని పోగొట్టును, సేదదేర్చును,
నవోత్సాహమును కలిగించును

ఒకే సారిడన్ బిళ్ల చాలును
ఒక బిళ్ల ఖరీదు 13 నయా పైసలు
నొప్పులనుండి త్వరితముగా ఉపశమనమును పొందుటకు సారిడన్ వేసుకోండి. తలనొప్పి, పంటినొప్పి, ఒంటినొప్పి, మామూలు అస్వస్థతలకు సారిడన్ దివ్యమైనది. సారిడన్ త్వరితముగా, నిరపాయముగా మరియు నిశ్చయముగా పనిచేస్తుంది. మీరు ఒకే బిళ్ల వేసుకొంటే సరిపోతుంది పిల్లలకు ½ నుండి ½ బిళ్ల వరకు చాలును.
'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్
JWT-VT 4793

నేషనల్ టానరీ
తయారీలు
మేలైన విలువకు
క్రోమ్ అప్పర్
తిరిగి టాన్ చెయ్యబడ్డ రంగు వేయబడ్డ
సోల్
కష్టై మరియు ఇన్‌వార్


DETAILS FROM:
SEN & PANDIT PRIVATE LTD.
INDUSTRIAL PRODUCTS DIVISION
MERCANTILE BUILDINGS, LALL BAZAR, CALCUTTA I.

మా ఖాతాదారులకు హృదయపూర్వక స్వాతంత్ర్యదిన అభినందనలు.

ఐ ఎస్ ఐ మార్కుగల ఝున్‌ఝున్ ఇన్‌సెక్టిసైడ్స్
బి. హెచ్. సి., డి. డి. టి., ఎండ్రిన్, మలాథియన్, పరాథన్, క్లోరోడేన్, లిండేన్, జినేబ్‌ల మిశ్రమములు.
సరైన స్పెసిఫికేషన్లు కలిగినవి.
ఉత్తమమైన విధమున మిశ్రమము చేయబడినవి. సరసమైన ధరలకు అమ్మబడుచున్నవి.
ప్రతినిధులు లేని ప్రాంతాలలో డీలర్లు కావలెను
వివరములకు వ్రాయండి:
జీమో ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌సెక్టిసైడ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
ఆఫీసు: 308/9, లింగిచెట్టి వీధి, మద్రాసు-1. ఫ్యాక్టరీ: తిరువతియూర్, మద్రాసు-19.
ఫోన్: 24573 (ఆఫీసు), 51275 (ఫ్యాక్టరీ), తంతి: "JHUNJHUN"
విజయవాడలో మా బ్రాంచి: భారతీ నివాస్, గాంధీనగర్.
గుంటూరులో డీలర్లు: శ్రీ గోపాలకృష్ణ మెన్యూర్ డిపో, పట్నం బజార్, గుంటూరు.
తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు: భాస్కర కార్పొరేషన్, తాడేపల్లిగూడెం.
Charl

ఉత్తమమైన నాణ్యతగల గుడ్డలు

అత్యంతాధునికమైన పద్ధతులలో ఉత్పత్తి చేయబడుచున్న మా వస్త్రములు ఉత్తమమైనవి. మిక్కిలి మన్నికైనవిగ విచక్షణాపరులైన కొనుగోలుదార్లచే ఎల్లప్పుడూ గుర్తింపబడినది.

మా సరుకులలో లాంగ్‌క్లాత్-మల్లు గాడాలు-ధోవతులు-తుండుగుడ్డలు వగైరా ఉన్నవి.

ఇవిగాక 20 నుంచి 80 నెంబర్లలో ప్రశస్తమైన పురిగల నూళ్ళు కూడ హోంకులలోను, కోన్లలోను లభిస్తున్నవి

ది సోమసుందరం మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్,
పోస్టుబాక్సు 134, కోయంబత్తూరు-1
ఏజంట్లు:—
మెస్సర్స్. సాయి ఏజన్సీస్,
వెంకటగిరి టౌన్,
నెల్లూరు జిల్లా.

వెస్టన్ హార్డ్ బోర్డులు

...మానవ కుటుంబానికి
బోర్డులలో ఉత్తమమైనవి వెస్టన్ హార్డ్ బోర్డులు!

కొయ్యలో ప్రకృతి సిద్ధంగా ఉండే జిగురు పదార్థం—లిగ్నిన్—ను బలిష్టమైన బంధనసాధనంగా ఏర్పడేట్లు చురుకుపరిచే ఒక ఆర్ద్ర రసాయనిక విధానంతో తయారు చేయబడిన బోర్డులు ఇవి మాత్రమే.

WIP

ది వెస్టరన్ ఇండియా ప్లైవుడ్స్ లిమిటెడ్
సుఖజీవనానికి మంచి సౌకర్యములు
బలియపటం (కేరళ స్టేట్)
హైదరాబాద్ డిపో: 1 వ అంతస్థు, ఖర్మన్‌బిల్డింగ్, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్ (దక్కన్).
ఏజంటు: వెస్టరన్ బోర్డ్సు అండ్ ప్లైవుడ్స్, రైల్వే ఆసుపత్రి దగ్గర, విజయవాడ-3 (ఆం. ప్ర.).

సమయస్ఫూర్తిరూపంలో నటుల పొరపాట్లను సరిదిద్దే వాక్స్వాతంత్ర్యం

శ్రీ స్థానం నరసింహారావు

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఆంధ్ర నాటక రంగానికి అంతక్రితమే స్వాతంత్ర్యం వచ్చింది. అది సక్రమ విధానంలో ప్రకటింపబడిన నటుల వాక్స్వాతంత్ర్యం. భారత స్వాతంత్ర్యం శీఘ్రగతికై ఏవిధంగా ప్రణాళికాభివృద్ధిని పొందుతూ వచ్చిందో, ఆ విధంగానే నాటక ప్రదర్శనాల్లోని పొరపాట్లను సరిజేసుకొనే నటుల విజ్ఞానం సమార్జిత స్వాతంత్ర్య సమయస్ఫూర్తిగా వర్ధిల్లుతూ వచ్చింది.

నాటక ప్రదర్శనాల్లో అప్పుడప్పుడు పొరపాట్లు ఉత్పత్తిల్లుతూ వుంటాయి. ఇవి ఆ సంఘీయుల అతిశ్రద్ధవల్లగాని, అశ్రద్ధవల్లగాని సంభవిస్తూ వుంటాయి. వాటిని ఆ నాటక కథానుగుణ్యంగా నటులు సరిదిద్దుకొంటూ వుంటే, ఔచిత్యానికి భంగం కలగకుండా వుంటుంది. రసస్ఫూర్తికి కూడా దోహదమవుతూ వుంటుంది. వాటిని ఉపేక్షించడం గాని, విస్మరించడంగాని జరిగితే అది నటుల లోకజ్ఞానానికే గొడ్డలిపెట్టులాంటి దవుతూ వుంటుంది. సాధ్యమైనంతవరకూ వాటిని సరిదిద్దుకోవలసిన బాధ్యత పాత్రధారుల విజ్ఞాన స్వాతంత్ర్య సమయస్ఫూర్తిపై ఎంతైనా ఆధారపడి వుంటుంది.

ఇలాంటి పొరపాట్లు నా నాటక రంగ జీవితంలో కొన్ని జరిగాయి. వాటిని ఏవిధంగా సవరించుకోవలసి వచ్చిందో మచ్చునకు మూడింటిని ఉదహరిస్తాను.

ఒకనాడు అనకాపల్లిలో కృష్ణ తులాభారం నాటకాన్ని ప్రదర్శిస్తున్నాం. అందులో నేను సత్యభామగానూ, కె. గోవిందరావు రుక్మిణిగానూ నటిస్తున్నాం. చివరి రంగంలో త్రాసులో కూర్చున్న కృష్ణుణ్ణి, రుక్మిణి వచ్చి, భక్తితో ఒక్క తులసీ దళంవేసి తూస్తుంది. వెంటనే ఆ త్రాసు పైకిలేస్తుంది. ఇందులకు అలవాటు పడిన పద్ధతిని ఆచరణలో పెట్టాం. అదేమంటే — కృష్ణుడు కూర్చున్న త్రాసుయొక్క దండెకు చివరభాగంలో ఒక సన్నని ఉక్కు తీగెను కట్టించాం. దాన్ని రంగస్థలం పైభాగానికి తీసుకెళ్ళి, అక్కడ ఒక కప్పీ చక్రం ద్వారా సైడ్‌వింగ్‌లోనికి దిగజార్చి, నలుగురు బలాఢ్యులు ఒకే పర్యాయం క్రిందికి గుంజితే, కృష్ణుడు కూర్చున్న త్రాసు పైకి లేస్తుంది. ఈ పద్ధతి నాటక ప్రారంభానికి ముందే సరిగ్గా వున్నదో లేదో అని చూచుకొన్నాం. అప్పటికది బాగానే వుంది. కాని, ఆ చివర రంగంలో మాత్రం మేమనుకొన్నట్టుగా జరగలేదు. ఏమైందంటే, —

రుక్మిణి తులసీదళం పుచ్చుకొని, భక్తి భావంతో "ఫలమో ఘనరసంబో, పత్రమో, పుష్పమో గొనుచు భక్తి నిన్ను గొలుచు వారికీవు వశుడవగుటయే సత్యమేని, ఈ తులసీ దళము నిన్ను తూచుగాక," అని పద్యం చదివి, కృష్ణుడు లేని రెండవ తక్కెడలో వుంచింది. కాని, మా ఏర్పాటు ప్రకారం కృష్ణుడున్న త్రాసు పైకి లేవలేదు. ప్రేక్షకులు నవ్వుతున్నారు. రంగస్థలం మీదున్న నటులుమంతా నిలువు గ్రుడ్లు వేసుకొని పైకి చూస్తున్నాను. కారణం తెలియక, వటనలో ఆరాటం పడుతూన్నట్టుగా నేనొక సైడ్‌వింగ్ వద్దకు వెళ్లాను. క్రిందకు లాగబడే తీగె పైనున్న కప్పీ చక్రం ప్రక్క సందులో ఇరుక్కొనిపోయిందనీ, ఒకరు ప్రక్క స్తంభం పైకెగ ప్రాకి, సరిజేస్తున్నాడనీ, చెవులో వూదాడు ప్రాంప్టర్. అది సరి అయ్యేప్పటికి అయిదారు నిమిషాలు పట్టేట్టు తోచింది. ఈ ఆలస్యాన్ని కప్పేందుకు నాకో ఆలోచన తట్టింది. చప్పున రుక్మిణి వేషధారి వద్దకు వెళ్లాను. "అక్కా! మన భర్తకు ఇటువంటి స్థితి పట్టిందిగదా అన్న ఆవేదనలో నీ ధ్యానము నిలుకడ తప్పినట్లుంది. మరల ఈమారు నీ మనస్సును భక్తియందే లగ్నం చేసుకొని త్రాసునందు తులసీ దళము నుంచుము తల్లీ!" అని పైకి అని, రహస్యంగా ఆ పద్యాన్నే మరల చదవమని చెవులో చెప్పాను.

అతడు మరల "ఫలమో ఘనరసంబో" అంటూ ఆ పద్యాన్నే చదవడం మొదలు పెట్టాడు. పద్యంలో ఒక పాదం అయిందో లేదో, పైన కప్పీలో ఇరుక్కున్న తీగె సరిచెయ్యబడిందిగాబోలు, పైవాడు క్రిందివారికి లాగెయ్యమని సైగజేశాడు. క్రిందవాళ్ళు నలుగురూ పట్టి బలవంతంగా తీగను క్రిందికి గుంజేశారు. త్రాసులో తులసీదళం పడకముందే త్రాసు పైకిలేచిపోయింది. రుక్మిణి ఇంకా పద్యం చదువుతూనేవుంది. పూర్తి అయిన తరువాత, మూసిన కన్నులను తెరచి, దళం వేయబోతూండగా, చప్పున నే నాతని చెయ్యి పట్టుకొని ఆపి, "అక్కా! ఇప్పుడు నీ నిశ్చల భక్తిభావంవల్ల త్రాసులో దళం పడకుండానే తక్కెడ పైకి లేచిపోయింది. ఇక దళమేపడితే మన కృష్ణుడే మనకు దక్కకుండా పైకెగసి పోతాడేమో గనుక ఆ పని చెయ్యవద్దు" అని వారించాను. ఈ కమ్మిక పుస్తకంలో లేని మాటలే. కాని, అపద్ధర్మంగా అలా అనవలసి వచ్చినందులకు అటు కవికి ఇటు ప్రేక్షకులకూ క్షమాపణ చెప్పుకొన్నాను.

మరొకమారు ఒక చిత్రం జరిగింది. అదొక రసాభాసం. దాన్ని మరొక రసాభాసంతో సమర్థించుకోవలసివచ్చింది.

తెనాల్లో ఓమారు రోషనార నాటకాన్ని ప్రదర్శిస్తున్నాం. అందులో నేను రోషనార పాత్రను నటిస్తూన్నాను. ఆ కథాభాగంలో ఔరంగజేబ్ యొక్క కుమారుడు మొ ఆజీమ్ దక్కన్‌కు రాజ ప్రతినిధిగా వుంటూన్న కాలం. ఆతణ్ణి వశ్యం జేసుకోడానికి, శివాజీ సూరత్ సొరబుడ్డనూ, ఇరువురు నాట్యం జేసే స్త్రీలనూ నజరానాగా పంపిస్తాడు.

ఆ రోజుల్లో ఆంధ్ర నాటక రంగాన పురుషులే స్త్రీ వేషాలు ధరిస్తూ వుండేవారు. బసవలింగం అనే పేరుగల ఒక ప్రసిద్ధ నాట్యకారుడూ, మరొక పురుషుడూ స్త్రీ వేషాలు ధరించి, ఆ మొ ఆజీం రంగంలో నాట్యం జేస్తూ వుంటారు. మొ ఆజీం సారా త్రాగిన మైకంలో సంతోషిస్తూ తూలుతూవుంటాడు. శివాజీ ప్రేమను కోలుపోయి అతనిపై పగపట్టిన రోషనార, హీరా జవ్వా అనేవాని సహాయంతో పురుష వేషాన ఆ దర్బారుకు వచ్చి, అక్కడి వారినందరినీ బంధిస్తుంది. ఇది ఆ రంగంలోని కథా గమనం.

ఆ విధంగా నాట్యం జేస్తూన్న ఆ ఇద్దరు పురుషుల్లో ఒక స్త్రీ వేషధారి పెట్టుకొన్న విగ్గుకు జడ బరువై వెనక్కు దిగజారింది. అతని తల ముందున్న క్రాపింగు జుట్టు ముందుకొచ్చేసింది. ఇది అతనికి తెలియలేదు. నృత్యం జేస్తూనే ఉన్నాడు. జనం నవ్వుతున్నారు. అల్లరి ఎక్కువైంది. కారణం చాయగా చూస్తున్న నేను గ్రహించాను. ఇంకా ఏది నిమిషాలకుగాని నా రోషనార వేషం రంగస్థలానికి రాకూడదు. కాని, ఈలోగానే రాక తప్పిందిగాదు. రివ్వున రంగస్థలానికి వచ్చేశాను. ముందు ఆ నాట్యాన్ని ఆపేశాను. ఆ జారిపోతూన్న మొగవాని విగ్గును పట్టుకొని పూర్తిగా లాగేశాను. తల క్రాపింగు, చీర కట్టుతో అతడు బిత్తరబోయి నిలబడ్డాడు. జనం మరింతగా నవ్వుతూన్నారు ఆ దృశ్యాన్ని చూస్తూ. అప్పుడు హీరా జవ్వాను పిలిచాను. "చూచితివా హీరా జవ్వా! శివాజీ ఎంత మోసకారియో? నిజమైన స్త్రీ నాట్యకత్తెలను పంపినట్లుయితే తన జాతికే గౌరవభంగమని మగవారలకు ఆడ వేషములను కట్టించి పంపించినాడు!" అని వానిని చూపి, రెండోవాడు బసవలింగం జడ పట్టుకొని, "ఏమిరా! నీవూ మగవాడవేగదా" అని గద్దించాను. వాడికి ఏం సమాధానం చెప్పాలో తోచలేదు. "ఔను" అని చెప్పుమని రహస్యంగా అందించాను. వాడు ఔనని చెప్పాడు. వానిని క్షమించానని చెప్పి, ఆ యిరువురినీ ఖైదు చెయ్యమని హీరా జవ్వాకు చెప్పి, లోనికి పంపించేశాను. అలాంటి రసాభాసాన్ని మరొక రసాభాసంజేసి కప్పుకోవలసి వచ్చింది.

ఒక పర్యాయం క్రొత్తగా కాళిదాసు నాటకం ప్రాక్టీసు జేసి, అదే మొదటి నాటకంగా గుంటూర్లో ప్రదర్శిస్తూన్నాం. అందులో నేను విద్యాధరి పాత్రను ధరించి నటిస్తున్నాను. ఈ విద్యాధరితో బాల్యం నుంచీ చదువుకొన్న మంత్రి కొడుకు కళాధరుడనేవాడు విద్యాధరిని వివాహం చేసుకోవలసిందని ఎప్పి కోరుతూ వుంటాడు ఆ రంగంలో. విద్యలో ఆమెను జయించిన వానినే వివాహం చేసుకొంటానుగాని కేవలం ఏకోయుండవిల్ల చేసుకోను అని విద్యాధరి అంటుంది. ఈవిధమైన అయిష్టపు సంభాషణ ఏది నిమిషాలపాటు నడుస్తుంది. ఆమె అంగీకరించదు. ఈ సందర్భంలో నానోట అనూహ్యంగా ఒక పొరపాటు మాట దొర్లింది. ఏమంటే, — అంతక్రితం కొన్నేండ్లనుంచీ నేను సారంగధర నాటకంలో చిత్రాంగిగా నటిస్తూ వచ్చాను. ఆ అలవాటు చొప్పున ఆ కళాధరుణ్ణి 'సారంగధరా!' అని సంబోధించాను. జనం గొల్లుమన్నారు. ఈలలూ సగ్గైరాలు వేసి నవ్వడం, గోల చెయ్యడం సాగించారు. నాకు మతిపోయినట్లయింది. ఆ గోలంతా బాగా రెండు నిమిషాలపాటు సాగింది. తెప్పరిల్లుకొన్నాను. ఆలోచన తట్టింది. అటు జనాన్నీ, ఇటు కళాధరుణ్ణీ చూస్తూ, "ఏమిటయ్యా కళాధరా! నిన్ను సారంగధరా అని పిలిచినందుకే తెల్లబోయితివా! నేను పొరపాటున అనలేదు. కావలయునని యే అంటిని. దీని అంతరార్థమునే గ్రహింపలేని నాడు నన్ను వివాహ మెట్లాడగలవు? వినుము చెప్పెదను." ఈ మాటలంటూండగా జనం నిశ్శబ్దమయ్యారు. "షోడశ కళలను ధరించిన చంద్రునకు కళాధరుడని పేరుగలదు. అతడు ప్రేమికులను మరింతగా పులకితులను జేయుచుండును. గనుక, అతని బింబంలో సారంగం (లేడి) అనే మచ్చ ఏర్పడివుంది. నీవు ఇష్టములేని వారిని సహితము బాధింతువు గనుక ఆ మచ్చతో నిన్ను సంబోధించిన సమంజసమని "సారంగధరా!" అని యంటిని. ఇప్పుడు గ్రహించితివా నామాట పొరపాటుగానిదని?" అని అలా అన్నాను. ఈ సమయస్ఫూర్తికి హాలు దద్దరిల్లిపోయినట్లుగా కరతాళధ్వనులు మ్రోగాయి. ఆనాటి నాటక ప్రదర్శనాల్లో మాకు లభించిన వాక్స్వాతంత్ర్యం ఈవిధమైన సమయస్ఫూర్తితో మా పాత్ర తత్త్వాల పొరపాట్లకు మన్నింపు సందిస్తూ వుండేది.

జయ భారతాంబ!

యస్యా గర్భాత్ప్రసూతాః కుశికజకలశప్రోద్భవాద్యామునీంద్రాః
యస్యా గర్భాత్ప్రభూతాః సరసకవివరా వ్యాసవాల్మీకిముఖ్యాః
యస్యా గర్భాత్సుజాతా జనకనృపసుతా ద్రౌపదీ ముఖ్యసాధ్వ్యః
తస్యాః ప్రాదుర్భవేయు ర్భరతభువ ఉదాత్తత్త్వపూర్ణాః సువీరాః ॥

యస్యాః సర్వోచ్చశీర్షే లసతి హిమగిరి ప్రాంశుశృంగం కిరీటం
యస్యాః కాశ్మీరభూమిః స్ఫుటనిటలతటే రమ్యకాశ్మీరరేఖా
యస్యాః కంఠే చ హారో విమలసురనదీ, గౌతమీ హేమకాంచీ
తస్యాః శ్రేయోఽస్తుమాతుః శుభభరతభువ స్తోయధిక్షాళితాంఘ్ర్యాః ॥

యస్యాం సత్యవ్రతనువరితైః స్థాపితం రామరాజ్యం
యస్యాం గీతా ప్రకటితదిశా వర్తితం ధర్మరాజ్యం
యస్యాం హింసావిరహిత పథే నార్జితం చ స్వరాజ్యం
తస్యాం భూయా ద్భరతభువి నః సర్వకాలే సుభిక్షమ్ ॥

ఆంధ్ర్యాది పుత్రీ పరిభూషితాంకే
గీర్వాణవాణీ లస దాన్యపద్మే
వసుంధరా హృత్కమలస్వరూపే
జీయాః సదా శ్రీ భరతాంబికే త్వమ్ ॥

మాతా రక్షతు జన్మభూమి రనిశం వందామ హేమాతరం
మాత్రాప్రేమహృదా ముదా శుభతతి ర్దీయేత మాతేనమః
మాతుర్నో పరదైవతం భువి సదా మాతుర్జయః ప్రార్థ్యతే
మాతర్యేవ వసంతి సర్వమనుజా మాతః! శుభే! పాహినః ॥

— వే. వేం. న్య. అప్పారావు

నేటి భారతీయుల ముఖ్య కర్తవ్యం

(8 వ పేజీ తరువాయి)

చున్నారు. ఇట్టి దుర్భర పరిస్థితులను గాంచిన పూజ్య వినోబాజీ "ఎటుచూచినను-చిచ్చుపెట్టు వారేగాని, దానిని చల్లార్చువారు కలికమునకైనను గన్పింపకున్నారు" అని తన యావేదనమును వెలిబుచ్చిరి. రాజకీయవేత్తలు తాము చెడి పరులను చెరచుచున్నారు. తమ పతనముతో దేశ పతనముగూడ దాపురింపజేయుచున్నారు. తమ స్వార్థమును చక్కబెట్టుకొనుటకు కుల తత్వములను లేవనెత్తుచున్నారు. మత రాజకీయముల నాశ్రయించుచున్నారు. ప్రాంతీయాభిమానముల బురికొల్పుచున్నారు. భాషా విభేదములను రెచ్చగొట్టుచున్నారు. సంఘమును అల్లకల్లోల వాతావరణమున ముంచివైచుచున్నారు. జాతి ఐక్యతను విచ్ఛిన్న మొనర్చుచున్నారు. ఇంతియేగాదు, ఈ దుష్టశక్తులు మన విద్యాలయముల కెగ ప్రాకుచున్నవి. ఆడంబర జీవితములు, అవినీతి మన విద్యాలయములయందును వ్యాప్తి నొందుచున్నవి. క్రమశిక్షణము క్షీణించుచున్నది. శీలము వమ్మైపోవుచున్నది. జాతీయత కుంటువడుచున్నది. సంస్కృతి చచ్చుచున్నది. ఆచార్యులకును, విద్యార్థులకును మధ్య యొక పెద్ద యగాధ మేర్పడుచున్నది. కలుషీకృత వికార వాతావరణము కాపురము చేయుచున్నది. ప్రేమ చచ్చుచున్నది. భక్తి భ్రష్టమగుచున్నది. విశ్వాస మడుగంటుచున్నది. గౌరవము కుంటువడుచున్నది. సామరస్యము నశించిపోవుచున్నది. సహనము క్రుంగిపోవుచున్నది. చూడుడు! "ఆధునిక కాలమున నైతిక పాటవమునేల గలిసిపోవుచున్నది. అధిక సంఖ్యాకులగు, విద్యార్థులయందును, ఆచార్యులయందును నైతిక విలువలు భిగితలు తప్పినవి. చేవ చచ్చినది. ఇక మన పాలకులో పెక్కురు తృష్ణ, స్వార్థము, ద్వేషము మున్నగు వాని పిడికిళ్ళలో చిక్కుకొనుచున్నారు. కళాశాలలును, విశ్వవిద్యాలయములును, మేము సందర్శించిన తరుణమున జాతి శీలమును, క్రమశిక్షణమును సంరక్షించి వికసింపజేయు అత్యవసర కృషి యెంతయు నావశ్యకరమను విషయము విస్పష్టమైనది.

"University Education Commission."

ఆంగ్ల ప్రభుత్వము నస్తమింప కృషిని సాగించిన కాలమున, మనయందు దేశభక్తి బాగుగ కాపురము చేసినది. జాతీయైక్యత గాఢముగ హత్తుకొన్నది. కాని, మన దురదృష్టమో యన, స్వాతంత్ర్యానంతరము కుల తత్వములు, ప్రాంతీయ దురభిమానములు, భాషా విభేదములు, స్వార్థ పరత్వము మున్నగు సంకుచిత భావములు మనమనస్సులపై స్వారి జేయుచున్నవి. మన జీవితములపై పెత్తనముల సాగించుచున్నవి. భాషా రాష్ట్రములను నిర్మించు తరుణమున మనము వెలిబుచ్చిన సంకుచిత భావములు, కావించిన దౌర్జన్య పూరిత చర్యలు మనకుగల అధికార వాంఛా దురహంకారమునే బట్టబయలు గావించినది. ఇక హిందీ జాతీయ భాషయనగనే ప్రాంతీయ భాషాభిమాన నెపముతో ఆంగ్ల భాషను వీడ జాలని వ్యామోహముతో మనము లేవనెత్తిన దుమారము నేటికిని మన నయనముల యెదుట వికటాట్టహాసములను గావించుచునే యున్నదిగదా! ఉత్తర దక్షిణ భారతములను ప్రాంతీయ విభేదములను జొప్పెట్టి రగుల్కొల్పిన చిచ్చు యింకను చల్లారలేదుగదా!

"భారత జాతీయత మన యందింకను పురోగమము బడయవలసిన స్థితియుండే యున్నది. సంకుచిత మత తత్వములను ప్రాంతీయ దురభిమానములను వర్ధిల్లజేయుచున్న శక్తుల నెదిర్చి, నిర్మూలించుటకును, జాతీయతను ఆదర్శవంతముగ వికసింపజేయుటకును, యింకను జాతీయత బాగుగ వర్ధిల్లుటకును మనయందు వేరులు గాఢముగ బాతుకొనవలెను."

"States Reorganisation Commission."

ఇట్టి వ్యాధులకు కారణములనరసి వానిని నిర్మూలించు మార్గములను నిర్మింపనిచో, మన ప్రయాణం వ్యర్థమగును. మన దేశ మధోగతిపాలగును. నేడట చూచినను జాతిని విభజించుచున్నట్టియు, విచ్ఛిన్న మొనర్చుచున్నట్టియు,సంకుచితవికారభావసంకలనమేజీవితదృక్పథమునందు పరస్పర వైరుధ్య భావస్పందనములే.

మహాత్ముడు జూపెట్టిన ఉత్తమాశయములను త్రోసిపుచ్చితిమి. ఆ మహాత్ముడు మన కందించిన నిర్మాణ కార్యక్రమములను నీట ముంచితిమి. సహజములు, సౌష్ఠవవంతములు, దారిద్ర్య నిర్మూలనములు, సుఖదాయకములు నగు మహాత్ముని కార్యకలాపములను కాలదన్నితిమి. సర్వ విషయముల పాశ్చాత్యుల ననుకరించుచుంటిమి. వారినుండి యరువు దెచ్చుకొన్న భావములతో, విధానములతో యంత్రాగారములను స్థాపించుచుంటిమి. ఆర్థిక ప్రణాళికల నమలు జరుపుచుంటిమి. వారి యడుగు జాడల పయనించుచుంటిమి. మన విశ్వ విద్యాలయములు ఆంగ్ల విశ్వవిద్యాలయముల నుండి తీయబడిన చైతన్య రహిత చిత్రపటములే! (Photographs) ఇందు మౌలికము మృగ్యము. సహజత్వము నాస్తి. అనుకరణము మిన్న. మన విద్యా ప్రబోధనములు, రాజకీయ ఆర్థిక విధానములు, సంఘసంస్కరణములు, 'తు. చ.' తప్పక వారి ననుకరించుచు సాగింపబడుచున్నవి. మన పూర్వార్జిత ప్రజ్ఞానమును, సంస్కృతిని, సత్సంప్రదాయములను అవివేకముగ తిరస్కరించుచుంటిమి. నిరంతరము పరుల ననుకరించు జాతికీ, తన్నీసడించుకొను జాతికీ అభివృద్ధిగాని, వికాసముగాని కలలోని వార్త. నేటి మన జీవిత విధానము మన విశ్వ విద్యాలయముల కొక కొరకరాని గడ్డు సమస్యగ పరిణమించినది. ఇవి బోధించుచున్న విద్యా విధానము నొక్కమాటలో చెప్పవలెనన్న, అది 'విజాతీయము' 'అభారతీయము' అని నిస్సందేహముగ నుడువవచ్చును. చూడుడు! "ఒక శతాబ్దమునకు పైగా నీ దేశమున వ్యాప్తమగుచున్న విద్యా విధానమున కాపాదింపబడు దోషములలో నతి ప్రధానమైన దోషము 'భారతి తన గతమును విస్మరించినది' అనుటయే. ఇది మన విద్యార్థులకు తమ సంస్కృతికి సంబంధించిన విజ్ఞానము నొసగదు. అందువలన వీరిలో కొందరకు మనకు విత్తనములు లేనేలేవనియును, మరి కొందరకు మనకున్న మూలములు మన చుట్టునున్న యీ ప్రపంచమునకు భిన్నముగ నున్న వేదో యొక లోకమునకు సంబంధించినవేయనియును తలంపు గలిగినది."

University Education Commission.

ఆధునిక విజ్ఞాన సంపన్నులము, నవనాగరికులము అని విర్రవీగు మన దేశీయుల చిత్తప్రవృత్తి యిట్టి దుస్థితిలో నున్నది. వంశానుగతఉత్తమాశయములుగాని,సత్సంప్రదాయములుగాని వీరికి గిట్టవు. మన భక్తి విశ్వాసములను వెక్కిరింతురు. అవహేళన మొనర్తురు. వీరికి పాశ్చాత్యుల భావములు పరమపావనములు. వారి వేషభాషలు నాగరిక లక్షణములు. వారిననుకరించుటయే యభివృద్ధి. ఇట్టి విద్యావిధానమును మన బాలబాలికల కొసంగుచు వారిని వట్టి భద్రులుగ మన విశ్వవిద్యాలయములు ముద్రలు వైచుచున్నవి. వీరిది యభివృద్ధిగాదు, వికృత మగుటవు. వికాసముగాదు, వికార శక్తుల విదళితము.

"శ్రేయాన్ స్వధర్మో విగుణః
పరధర్మా త్స్వనుష్ఠితాత్" — గీత

బాగుగ నాచరించు పరధర్మము కంటెను, ననుపూర్తిగనైనను నాచరించు స్వధర్మముమేలు. భౌతిక శాస్త్రములు వెలువరించుచున్న ఆశ్చర్యకరములగు విషయములు మన పూర్వ భావముల నావరించినవి. తత్ఫలితముగ భౌతికమునకు పట్టము గట్టుచుంటిమి. కుప్పతిప్పలుగ భౌతిక సంపదను ప్రోగుచేసుకొని తహతహలాడుచుంటిమి. భోగమయ జీవితమునకు వశమైతిమి. మత్తు పానీయముల తీర్థములుగ సేవించుచుంటిమి. ఇట్లు ఆహార విహారములయందు, వేషభాషల యందు, పాశ్చాత్య నాగరికత తన పెత్తనమును నిరంకుశముగ సాగించుచున్నది.రాజకీయముగ స్వతంత్రుల మని సగర్వముగ చాటుకొనుచున్నను పాశ్చాత్యానుకరణమే మనల పెనుభూతముగ నావరించి దానికి దాసులుగ నొనర్చినది. ఈ దుస్థితి నుండి మన విశ్వవిద్యాలయములు, ప్రభుత్వములును విముక్తులు గావలెను. ఈ విషమావస్థను విసర్జింపవలెను. సహజమును, సరళమును నగు మన స్వధర్మమును గమనింపవలెను. మన సంస్కృతిని గీర్తింపవలెను. ఇట్టి దృక్పథముతో, దృఢ సంకల్పముతో మన కార్యకలాపములను స్థిరముగ పాదుకొల్పవలెను. మన సంస్కృతిని, మన సత్సంప్రదాయములను ఆదరించిఅనుసరించుటయే మనసహజకర్తవ్యము.

మన ప్రాచీనులు భౌతికమును నిరాకరింపలేదు. దానికి సముచిత స్థానము నొసగిరి. అన్న వస్త్రములను విరివిగ యుత్పన్నము గావించిరి. మనదేశము అన్నపూర్ణయని ప్రఖ్యాతికి దెచ్చిరి. గాని దయా విహీనముగ వీనిని విపణివీథులయందు విక్రయించు వ్యాపారశాలగ మాత్రము గావింపలేదు. భౌతికమును ఆధ్యాత్మికము వంకకు మరల్చిరి. నీతి శీలముల పునాదులతో సంస్కృతి నాగరికతలను సంవర్ధిల్లజేసిరి.మానవకల్యాణమును,విశ్వశాంతినిచేకూర్చిరి.

గత పదునారు సంవత్సరములుగ మన స్వరాజ్య రథమును మన పెద్దలే నడుపుచున్నను, మన దేశ స్థితి యిట్టి విషమావస్థయందే యుండుట విషాదకరము. చిత్తశుద్ధితో స్వతంత్ర దీక్షను దీసికొను యీ సమయమున ప్రతి భారతీయుడును ఆత్మపరీక్ష గావించుకొనుట అత్యంత వాంఛనీయము. ఇట్టి పరీక్షను గావించుకొని త్యాగమూర్తులుగ దేశమునకు తమ నిష్కామసేవల నందింతురు గాక! అందునను చైనా పాకిస్థానములు మన కొనర్చుచున్న విపత్తులనుండి మన దేశమును సంరక్షించి మన మాతృభక్తిని వీరులవలె ప్రకటించి అనుష్ఠించుట ప్రతి భారతీయునకును కనీస ధర్మము. అప్పుడే మన మాతృదేవి తన నిజతేజస్సు నుద్దీపింపజేసి ప్రజలకు సుఖమును, ప్రపంచమునకు శాంతిని చేకూర్చు తన దివ్య సందేశము నందించును.

విటమిన్లు కలిసిన ఆదర్శప్రాయమైన ఆహారపానీయము
ఇది ఆరోగ్యకరము
పుష్టికరము
రుచికరము
ఆహ్లాదకరము

సిరిటోన్
సిరిస్ వారి ఉత్పత్తి
సిరిఫార్మా, సిరినగర్, విజయవాడ-7.

మా ఖాతాదార్లెల్లరకు స్వాతంత్ర్యదిన శుభాకాంక్షలు
మంజుల కన్ఫెక్షనరీ లిమిటెడ్
(రిజిస్టర్డు ఆఫీసు: హాస్పేట, బళ్ళారిజిల్లా)
337, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 21234)
మా ప్రత్యేక తయారీలను చవి చూచారా?
లేకపోతే ఇప్పుడు చూడండి.
లాక్టో బాన్‌బాన్‌లు, బట్లర్స్ నట్‌లు, కార్డమం డ్రాప్‌లు వగైరా.

ఈ 17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన మా ఖాతాదారకు, అభిమానులకు ఎల్లరకు మా హృదయపూర్వకాభినందనలు.
సుగంధ కళాకారుని ఒక అమోఘ కళాసృష్టి!
నంది డైమండ్ అగరవత్తులు
మధురమోహకమగు సుగంధముతో మీ మనసునకు ఆనందము కలిగించును
బి.వి. అశ్వత్థయ్య & బ్రదర్సు
ఫోన్ 4363
నగర్తపేట, బెంగళూరు.2.
Brightfields

అమ్మకము

మద్రాసు—కలకత్తా హైవేమీద, మద్రాసుకు 50 మైళ్ళ దూరంలో, ఆంధ్రప్రదేశ్, సూళూరుపేటవద్ద, మిక్సెడ్ మరియు గ్రాన్యులేటెడ్ ఎరువులు తయారుచేసేయూనిట్ 2.15 యకరముల భూమితోను, బిల్డింగు (నిర్మాణం ఏరియా 4,860 చ. అ. లు,) దిగువ కొత్త మెషినరీతోను అమ్మబడును.

1. బిరిచ్ మిక్సర్ — గ్రాన్యులేటరు — 20 హా. ప. మోటారుతో.
2. రోటరీ డ్రయివరు — 10 హా. ప. మోటారు వగైరాతో.
3. డి సింటిగ్రేటర్సు — మోటార్సుతో.
4. సీవింగ్ మెషిన్.
5. బ్లోయర్ — 3 హా. ప. మోటారుతో.
6. ఇతరఅయిటములు అనగా, వెయింగ్ స్కేలు, వీల్‌బారోస్, సూయింగ్ మెషిన్ వగైరా.

యూనిట్‌మొత్తం అంతటికే గాని, భూమి, బిల్డింగులు, మెషినరీకి విడివిడిగాగాని ఆఫర్లు 31—8—63 వరకు తీసుకొనబడును.

మిగతా వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయండి:
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్,
పో. బా. నం. 165, హైదరాబాద్-1. [ఆం.ప్ర.]

వేడి, దుమ్ము, చోరీ నుంచి రక్షణ



స్వస్తిక్ రోలింగ్ షట్టర్లు, నిలువు ... షట్టర్లు, గాలి ఆడే రోలింగ్ గ్రిల్‌లు, గేర్ మరియు ఎలక్ట్రిసిటీతో పనిచేసే రోలింగ్ షట్టర్లు, కొలాప్సిబుల్ గేట్లు, కొత్తమాదిరి షట్టర్ గేట్లు వగైరా
తయారు చేయువారు:



స్వస్తిక్ ఉన్నచోట రక్షణ ఉంటుంది

స్వస్తిక్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్సు (రిజిస్టర్డు)
సెంట్రల్ రైల్వే స్టేషనుకు ఎదురుగ, బొంబాయి—12. పో. బా. నం. 6008 ఫోన్: 62041 నివాసము: 473521 తంతి: "SWASTIKROL." ★ డిస్ట్రిబ్యూటర్లు: శ్రీ జయరాం ఐరన్ వర్క్సు, దక్షిణ ఆవనిమూల వీధి, మదురై. శ్రీ బాలకృష్ణన్ ఐరన్ వర్క్సు, 91, దక్షిణ ఆవనిమూల వీధి, మదురై. శ్రీ జయలక్ష్మి ఐరన్ వర్క్సు, 47, వప్పన్‌కినాతు వీధి, మదురై. మైసూరు, మద్రాసు స్టేట్లకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: విజయ ట్రేడింగ్ కంపెనీ, 306, సుబేదార్‌సత్రం రోడ్డు, బెంగుళూరు—9. తంతి: "SUPERSTEEL" పోస్టుబాక్సు 800 ఫోన్: 5350 & 72650, మరియు 310/311, లింగిచెట్టి వీధి, మద్రాసు—1. తంతి: "ROLL-SHUTTER."

త్వరలో ప్రారంభం!
శ్రీ వెంకటేశ్వర థియేటర్సు
గుడివాడ
ఆధునిక సౌకర్యములతో కూడిన అందమైన సినిమా హాలు.

ఆత్మపరీక్షాపూర్వక నిష్కామ సేవాదీక్ష నేటి భారతీయుల ముఖ్యకర్తవ్యము

వంశానుగతముగ మనదేశము ఆధ్యాత్మికమును—ఆత్మానుభూతిని పరమ లక్ష్యముగ సంక్రమించుకొన్నది. శీలమును పునాదిగ నిడుకొని, సత్సంప్రదాయములను స్థాపించుకొన్నది. సహనమును, ప్రేమమును సహజ విలక్షణములుగ సంవర్ధిల్ల జేసికొన్నది. ఇట్టి ఉత్తమాదర్శములను, చైతన్యవంతములగు సత్యాహింసలను, సాధనములుగ నిడుకొని కాంగ్రెసు మహా సంస్థకు నాయకత్వమును వహించి గాంధి మహాత్ముడు పారతంత్ర్యమును పారద్రోలెను. బానిసగనున్న దేశమునకు స్వరాజ్య భిక్ష నిడెను.

మనదేశము స్వరాజ్యమును స్థాపించుకొన్నది.

శ్రీ కల్లూరి చంద్రమౌళి

ప్రజాపాలనావిధానము నామోదించినది. సౌష్ఠవవంతముగ రాజ్యాంగ నిర్మాణము గావించుకొన్నది. తన ప్రతినిధుల నెన్నుకొని, వారిచే ప్రభుత్వములను నిర్వహింపజేయుచున్నది. నాటి నుండి నేటికిని కాంగ్రెసు మహా సంస్థకు చెందిన, ప్రతినిధులే మనకు పాలకులుగ నున్నారు. వీరు మన మాతృదేశమును సౌష్ఠవవంతముగను, ప్రతిష్ఠావంతముగను, సర్వాంగ సుందరముగను పరిణతికి దెత్తుమను శపథమును గావించినను, స్వతంత్ర భారత సాంఘిక దేహమున క్రమ క్రమముగ కొన్ని వ్యాధులు ఉత్పన్నములై ప్రజలను పీడించుచున్నవి.

అధికారమును హస్తగత మొనర్చుకొనగనే కాంగ్రెసు ప్రభుత్వములు ప్రణాళికలను నిర్ణయించినవి. తదనుగుణముగ కార్యకలాపములను సాగించుచున్నవి. ప్రభుత్వములను నిర్వహించుచున్న కాంగ్రెసు నాయకులలో కొందరు ఉత్తమ దేశభక్తులును, ప్రజాసేవకులును లేకపోలేదు. కాని సాముదాయకముగ నడువవలెనన్న గాంధి మహాత్ముని నీతిమంతములును, నిర్మాణ వంతములునగు ఉత్తమ విధానములను విస్మరించిరి. వీనిని దిగజార్చి పెడదారులను బట్టుచున్నారు. అధికార వ్యామోహము, ఆర్థిక తృష్ణ హద్దులమీరి యాకసము నంటుచున్నవి. నీతి శీలములకు విలువ నీడలేని ప్రమాదము తటస్థించుచున్నది. మన నాయకులు, పాలకులు కుటిల రాజనీతిని, కుచ్చిత విధానములను ఉండగ నిడుకొని, ఏదోవిధముగ ధనార్జనమునకును, అధికారమునకును తమ శక్తి యుక్తులను వినియోగించుచున్నారు. భౌతికములకును, భోగలాలస జీవితములకును వశులగుటచే, 'ధనికులకే గౌరవము', 'అధికారమున్నవారికే అగ్రస్థానము' అను వ్యామోహము వీరి నావరించినది. ప్రేమమును పారద్రోలి కామముతో కాట్లాడుచున్నారు. ఉపన్యాస వేదికలయందు, పత్రికల ప్రకటనములందు బాహాటముగ ఉన్నత భావములను, సేవా త్యాగములను ప్రకటనము లొనర్చుచు, చేతలయందు తద్విన్నముగ సంచరించుచున్నారు. భోగలాలసత స్వార్థమును ప్రబలించుచున్నది. నీతి క్రమముగ క్షీణించుచున్నది. ఆర్థిక తృష్ణ, అధికార మమకారము, వేరు పురుగులవలె శీలమును శిథిల మొనర్చుచున్నవి. ధర్మమును, న్యాయమును దగ్ధ మొనర్చుచున్నవి. ఉత్తమ జీవిత విలువలను పూడ్చిపెట్టుచున్నవి. మన ఎన్నికలనేగాంచుడు! ప్రజల సమ్మతులను బడయుటకు అభ్యర్థులు పడరాని పాట్లు బడుచున్నారు. ప్రత్యక్షముగనో, పరోక్షముగనో లంచముల నిచ్చుచున్నారు. కల్లు, సారాయములను ద్రాగించుచున్నారు. ఆశలను పురికొల్పుచున్నారు. ఆకర్షణములను చూపెట్టుచున్నారు. దౌర్జన్యములను గావించుచున్నారు. ఇంటింట చీలికలను పెట్టు

(మిగతా 7 వ పేజీలో)

17వ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున అందరికీ మా శుభాభివందనాలు!
ఎ.జి. ఫిలిమ్స్ వారి మహాభారత్ ఈస్ట్‌మన్ కలర్ చిత్రం డైరెక్షన్: బాబూభాయి మిస్త్రీ
ఈగల్ ఫిలింస్ షికారీ ఈస్ట్‌మన్ కలర్ రాగిణీ... అజిత్... కె.ఎన్. సింగ్..
పుష్పాపిక్చర్స్ వారి చిత్రలేఖ ఈస్ట్‌మన్ కలర్ మీనాకుమారి..అశోక్‌కుమార్..ప్రదీప్‌కుమార్
గీతాంజలీ పిక్చర్స్ వారి కోహరా వహీదా...బిస్వజిత్ సంగీతం: హేమంతకుమార్
ఎస్.జె. ఫిలిమ్స్ వారి సాంజ్ ఔర్ సవేరా మీనాకుమారి...గురుదత్ సంగీతం: శంకర్ జైకిషన్
అప్నా హువా పరాయె మాలాసిన్హా * మనోజ్...శశికళ సంగీతం: శంకర్ జైకిషన్
ముకుల్ పిక్చర్స్ వారి రాజా ఆగష్టు 23 విడుదల (మూడు కేంద్రాలలో) విజయచౌదురి జగదీప్...హెలెన్ అద్భుత శైత కుక్క - గుర్రం
విజయవంతముగా ప్రదర్శించబడుచున్న చిత్రాలు: తాజ్‌మహల్, మేరీసూరత్ తేరీ ఆంఖే, షేర్ ఖాన్, హరియాలీ ఔర్ రాస్తా, త్యాగయ్య, మాయాలోకం
పూర్ణా ప్రొడక్షన్స్ అధినేత: జి. బ్రహ్మాజీ, రాయలసీమకు: హాలోఫిలిం డిస్ట్రిబ్యూటర్స్
విశాఖపట్నం(H.O) విజయవాడ(B.O) గుంతకల్



సస్య భూమి - సమర భూమి

సస్యభూమిలో శాంతరసలాస్యం. సమర భూమిలో భీభత్సతాండవం. ఇంత వ్యత్యాస్తం మరి ఏరెంటిలోనూ కనబడదు. సస్యభూమికీ, సమరభూమికి సంబంధం ఏమిటి అని మీరు అనవచ్చు. వాటికి చాలా సంబంధం ఉంది - కాదు సాన్నిధ్యమే ఉంది ఈనాడు. సమర భూమిలోని సైనికుని సింహ నాదం సస్య భూమిలోని కర్షకునికి వినబడుతోంది. సస్య భూమిలోని కర్షకుని సాధువాదం సమరభూమి లోని సైనికునికి వినబడుతోంది. ఒకరికొకరు ఓజస్సును అందించుకుంటున్నారు.



ఆత్యయిక పరిస్థితి కారణంగా, వ్యవసాయికోత్పత్తికి మరింత ప్రాధాన్యం వచ్చింది. వర్తమాన **(1963-64)** సంవత్సరానికి మన రాష్ట్రంలో కృషి కార్యక్రమాలకు గాను వ్యయం నూటికి ఏభయి వంతులు హెచ్చింపబడింది. ముఖ్యమైన పంటలన్నింటికీ పాకేజి పథకం అమలు జరపడానికి నిశ్చయింపబడింది.

ప్రణాళికాబద్ధమైన ప్రగతి
రక్షణ సన్నాహంలో అంతర్భాగం

న. పౌ. సం. శా. ఆం. ప్ర.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
డి.బి.యస్. ప్రొడక్షన్స్... దాగుడుమూతలు డైరెక్షన్: ఆదుర్తి సుబ్బారావు
బాబూ మూవీస్... మూగమనసులు డైరెక్షన్: ఆదుర్తి సుబ్బారావు
నాగార్జున ఫిలిమ్స్... ప్రొడక్షన్ నెం.2 డైరెక్షన్: బాపు వాణిశ్రీ
కృష్ణసాయి ఫిలిమ్స్... ప్రొడక్షన్ నెం.5 దర్శకత్వం: శ్రీధర్
కృష్ణసాయి ఫిలిమ్స్... పెంచినప్రేమ డైరెక్షన్: కృష్ణన్ పంజు
విజయవంతంగా నడుస్తున్న చిత్రాలు
బాబూ మూవీస్... మంచిమనసులు డైరెక్షన్: ఆదుర్తి సుబ్బారావు
వాసవి ఫిలిమ్స్... అనుబంధాలు డైరెక్షన్: రామకృష్ణ
చిత్రాలయా దిల్ ఏక్ మందిర్ డైరెక్షన్: శ్రీధర్
శ్రీ
SREE FILMS
విజయవాడ.. గుంతకల్.. సికింద్రాబాద్......

కొచ్చిన్‌వద్ద నూనెశుద్ధి కర్మాగారం

ఢిల్లీ, ఆగస్టు 13:— కొచ్చిన్ సమీపంలో ప్రభుత్వరంగంలో వాలుగవ నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పడానికి ఈ నెలాఖరులోగా ఒక కంపెనీని నెలకొల్పగలమని రాజ్యసభలో మానెగనుల మంత్రి శ్రీ అలగేశన్ వెల్లడిచేశారు.

కంపెనీ ఏర్పాటయిన వెంటనే నూనెశుద్ధి కర్మాగార నిర్మాణం ప్రారంభం కాగలదని అన్నారు.

మంచినీటి బావులకు రు 27 వేలు మంజూరు

భద్రాచలం, ఆగస్టు 13:— భద్రాచలం పంచాయతీసమితిస్థాయీ సంఘం శ్రీన్నింటి రామమోహనరావు(అధ్యక్షులు) అధ్యక్షతన జరిగింది.

రు 27,000లు మంచినీటి బావులకు 10,000భూముల మరమ్మత్తులకు,20,000 ఎరువుల అప్పులకు, రు 500 గోదావరి వరదల సమయంలో అత్యవసర పరిస్థితులకు, రు 500 మందులు సరఫరాకు మంజూరు చేశారు.

9 లక్షలమంది బాలురకు నిర్బంధ సైనిక శిక్షణ

భారతదేశపు యువకుల చరిత్రలో ఈ ఏడు స్వాతంత్ర్యదినోత్సవాన్ని సువర్ణాక్షరాలతో లిఖించవలసివుంది. ఎందుకంటే, ఈ రోజున మనం దేశంలో విశ్వ విద్యాలయాల, కళాశాలల లోని బాలురకు ఎన్. సి. సి.(జాతీయ సైనిక విద్యార్థి దళం) శిక్షణ నిర్బంధం చేసే పథకాన్ని ప్రారంభిస్తున్నాము.

1963 ఆగస్టు 15 నుంచి శరీరసౌష్ఠవం గల 9,00,000 మందికిపైగా మన యువకులు ... సైనిక విద్యార్థి దళ సభ్యులై ... సైనిక శిక్షణను పొందగలరు.

పార్లమెంటు చట్టాన్ననుసరించి 1948లో ఏర్పాటుచేయబడిన ఈ జాతీయ సైనికవిద్యార్థి దళ చరిత్రలో దీంతో నూతన అధ్యాయం ప్రారంభమౌతుంది.

క్రిందటేడు మన ఉత్తర సరిహద్దులపైన చైనీయులు దుర్మార్గంగా దండయాత్ర జరపటం, అందువల్ల దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించబడిన తర్వాత ఎన్. సి.సి.ని పెంపొందించవలసిన ఆవశ్యకత అధికమైంది. 1963 ఫిబ్రవరిలో భారతీయ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు బొంబాయిలో సమావేశమై చేసిన సిఫారసుల ప్రకారం విశ్వ విద్యాలయాలు,కళాశాలలు అన్నింటిలోను నిర్బంధ ఎన్. సి.సి. శిక్షణను ప్రవేశపెట్టాలని నిశ్చయించారు.

ఆరంభంలో ఈ పథకం పట్టభద్రులు కానట్టి శరీర సౌష్ఠవం గల పురుష విద్యార్థులకు అనువర్తిస్తుంది. ఈ పథకాన్ని హైస్కూల్ విద్యార్థులకు కూడా వర్తింపచేసే విషయాన్ని ఆ తర్వాత పరిశీలిస్తారు.

విద్యార్థులవిద్య, సాంస్కృతిక, క్రీడా కార్యకలాపాలకు అడ్డురాకుండావుండేట్లు ఈ పథకాన్ని విశ్వ ప్రణాళికలో జతచేయటమే, దీని లోని ప్రత్యేక లక్షణం. విశ్వ విద్యాలయాలు, కళాశాలలు పనిచేసే కాలంలో రోజుకు రెండు గంటలచొప్పున వారంలో రెండు రోజులలో ఈ శిక్షణ యివ్వబడుతుంది. బోధనకు వినియోగపడే పరికరాలను, బోధనా సిబ్బందిని పూర్తిగా వినియోగించుకొనటానికిందువల్ల వీలవుతుంది.

ఈ అత్యవసర పరిస్థితి ముందుగూడా, సాయుధ బలాలలో తీసుకుని ఆఫీసర్లలో ... ఈ ఎన్.సి.సి.యే సమకూరుస్తున్నది. భవిష్యత్తులో యిది యింత కన్నా ఎక్కువ మందిని సమకూర్చవచ్చును.

బోధకుల కొరతను తీర్చటం

ఎక్కువమంది విద్యార్థులు శిక్షణ పొందుటంచేత బోధకులు అధికంగా అవసరమౌతారు. నిర్బంధ ఎన్.సి.సి. శిక్షణను ప్రవేశపెట్టటం వల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనటానికి,'బి' 'సి' సర్టిఫికెట్లను పొందిన ఎన్.సి.సి. కేడెట్లను శిబిరాలకు వారిని పూర్తికాల పద్ధతిన ... నిశ్చయించారు. ప్రస్తుతం సేవ చేస్తున్న సీనియర్ కేడెట్లను గూడా, రోజుకు కొంతకాలం పనిచేసే పద్ధతిన, విద్యార్థులకు బోధించటానికిగాను వినియోగించుకుంటారు.

నిర్బంధ ఎన్.సి.సి. శిక్షణగురించి మొదటిసారి ప్రకటన చేయబడినప్పటినుంచీ, కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన ఉపాధ్యాయులు ఎక్కువమంది ఎన్. సి. సి. ఆఫీసర్లుగా శిక్షణపొందటానికి ముందుకు వస్తున్నారు. ఈ విషయంలో వారు చూపుతున్న ఉత్సాహం ప్రోత్సాహకరంగా వుంది. క్రిందటి కొన్ని మాసాలలో 6000 మంది ఎన్.సి.సి.ఆఫీసర్లు,కాంప్టీలోను (మహారాష్ట్ర) ఆఫీసర్ల శిక్షణ శాలలోను, పురందర్‌ఘడ్ (పూనా సమీపంలో) ఎన్.సి.సి.శిబిరంలోను శిక్షణపొందారు. ఎన్ సి సి ప్రాదేశిక శిబిరాలలో గూడా శిక్షణ ఇవ్వబడింది.

జె. సి. ఒ. ,ఎన్. సి. ఒ. బోధకులు సుమారు 8000 మంది అక్కరవుతారు. తగిన మాజీ సైనికులను, ఎన్నికచేయబడిన మాజీ కేడెట్ పట్టభద్రులను నియమించటంద్వారా ఈ కొరతను తీర్చటమైంది.

విశ్వ విద్యాలయాలు మాత్రమే విద్యార్థులను ఈ నిర్బంధ ఎన్.సి.సి. శిక్షణ పొందవసరం లేకుండా నివారించగలవు. ప్రత్యేక కారణాలు వున్నప్పుడే ఇలా నివారించడం జరుగుతుంది. తీవ్రంగా సైనిక శిక్షణనుపొందటానికి తగని విద్యార్థులకు ఏదోరూపంలో శరీర వ్యాయామం ప్రవేశపెట్ట బడుతుంది.

పట్టభద్రులకై ఉన్నతవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు, భారతదేశంలో చదువుతున్న విదేశీ విద్యార్థులకు ఈ నిర్బంధ ఎన్.సి.సి. శిక్షణ అనువర్తించదు.

ఎన్ సి సి అభివృద్ధి

పార్లమెంటు చట్టాన్ననుసరించి 1948లో ఈ జాతీయ సైనిక విద్యార్థిదళం యేర్పాటు చేయబడింది. 1948—49లో దీనిలో సభ్యుల సంఖ్య 38,000 వుండగా 1962—63 అంతానికి అది 10,67,600కు పెరిగింది. వీరిలోసీనియర్ డివిజన్‌కు చెందినవారు 1,41,000 మంది, ఎన్. సి. సి. రైఫిల్స్‌కు చెందినవారు 6,97,400 మంది జూనియర్ డివిజన్‌కు చెందినవారు 1,88,250 మంది, బాలికల విభాగానికి చెందినవారు 40,950. మంది వున్నారు.

విద్యార్థులలో సచ్ఛీలం, సౌభ్రాతృత్వం నాయకత్వలక్షణాలను పెంపొందించటమే ఈఎన్.సి.సి. ప్రధాన లక్ష్యమైవుంది. విద్యావంతులైన యువకులలో దేశరక్షణవిషయంలో అధికోత్సాహాన్ని పెంపొందింపచేయటం, సాయుధబలాలకొరకు ఆఫీసర్ల రిజర్వును యేర్పాటుచేయటం ఇదే దీని ప్రధాన ఆదర్శం.

వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులకు వర్తింపచేయటానికై ఎన్. సి. సి. జూనియర్ డివిజన్లు,సీనియర్ డివిజన్ల కింద విభజింపబడింది. ఈ డివిజన్లుగూడా సైన్యం, నౌకాదళం,విమాన దళం విభాగాలకింద విభజింపబడినాయి. పాఠశాలలో పదిమూడు 13నుంచి 18½ సంవత్సరాలలోపు వయస్సున్నవారు ఈ జూనియర్ డివిజన్‌లో ప్రవేశించవచ్చును. 26సంవత్సరాల లోపు వయస్సున్న కళాశాల, విశ్వవిద్యాలయాల విద్యార్థులు సీనియర్ డివిజన్‌లో ప్రవేశించవచ్చును.

ఈ ఎన్. సి.సి.లోని కేడెట్లకు విస్తృత ప్రాతిపదికపై శిక్షణయిస్తారు. ఉదాహరణకు చెప్పాలంటే, బాలుర సీనియర్ డివిజన్‌లోని సేనా విభాగంలో ఆర్మర్డ్ యూనిట్, అశ్వికదళ యూనిట్, పదాతిదళ యూనిట్, సిగ్నల్స్ యూనిట్, ఎలెక్ట్రికల్, మెకానికల్ యూనిట్లు, ఇంజనీరింగ్ యూనిట్, మెడికల్ యూనిట్ వున్నాయి. ఇదే విధంగా నౌకాదళ, విమానదళ విభాగాలలో ఈ రెండు సర్వీసుల తాలూకు వివిధ శాఖలలో శిక్షణ సౌకర్యాలు కలుగ జేయబడినాయి.

అవసర పరిస్థితి యేర్పడితే పురుషులు నిర్వహించే సిగ్నలింగ్, మ్యాప్‌రీడింగ్ మొదలైన విధులను కొన్నింటిని విజయవంతంగా నిర్వహింప గలిగేట్లుగా బాలికల శిక్షణ రూపొందించబడింది. నర్సింగ్‌లోగూడా వీరికి శిక్షణ యివ్వబడుతుంది.

శ్రీ వై. బి. చవన్
[రక్షణ శాఖ మంత్రి]

ఆఫీసర్ల శిక్షణా యూనిట్లను ప్రవేశపెట్టడం, 1959లో జరిగిన పెద్ద అభివృద్ధి. సీనియరు డివిజనుకు చెందిన ప్రత్యేకంగా ఎన్నిక చేయబడిన కేడెట్లను వారు సాయుధ బలాలలో ప్రవేశించి పనిచేయటానికిగాను తీవ్రంగా శిక్షణ యివ్వటమే దీని లక్ష్యం. ఈ ఆఫీసర్ల శిక్షణా యూనిట్లలో మొత్తం 750 మంది సభ్యులు వుండాలని నిశ్చయించబడింది. ఈ కోర్సును మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలి.

ఎన్. సి. సి. రైఫిల్స్

ఎన్. సి. సి. రైఫిల్స్‌అన్న కొత్తపథకాన్ని 1960లో ప్రవేశపెట్టారు. భారత సైన్యంలోని రైఫిల్ రెజిమెంట్ల పద్ధతిలో ఈ పథకం రూపొందించబడింది. అత్యవసర పరిస్థితి ఏర్పడిన తర్వాత ఎన్. సి.సి. రైఫిల్ సంఖ్యను 4,00,000 పైగా పెంచాలనీ, ఆ విధంగా కళాశాలలు, విశ్వ విద్యాలయాలలో శరీర సౌష్ఠవంగల విద్యార్థు లందరినీ (పురుషులు) దీని కిందకు తీసుకురావాలని నిశ్చయించబడింది.

నిర్బంధ ఎన్. సి. సి. శిక్షణ ప్రవేశపెట్టబడినందువల్ల యికముందు అభివృద్ధి ఎన్. సి. సి. రైఫిల్స్‌లోనే ముఖ్యంగా జరుగుతుంది. కాబట్టి సీనియర్ ఎన్. సి. సి. రైఫిల్స్ శిక్షణార్థుల సంఖ్య 9,00,000కు పెంచుతుందని అంచనా వేయబడింది.

కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో దాదాపు 12,00,000 మంది విద్యార్థులు వున్నారని అంచనా వేశారు.

ఈ ఎన్. సి. సి. అభివృద్ధి పథకానికి చాలా ఖర్చు అవుతుంది కాబట్టి తక్కువగా ఖర్చు అయ్యే మరోదాన్ని— జాతీయ యువకుల ఉద్యమ రూపంలో—దీనిస్థానే యేర్పాటుచేయాలని 1952 లో భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఈ జాతీయ యువకుల ఉద్యమాన్నే ఆ తర్వాత అగ్జిలరీ కేడెట్‌కోర్ (సహాయ సైనిక విద్యార్థి దళం) అన్నారు. 13నుంచి 16 సంవత్సరాలలోపల వయసుగల బాలురు, బాలికలు ఈ సహాయ సైనిక విద్యార్థి దళంలో ప్రవేశించవచ్చును. ఎన్. సి.సి. స్థాయిలో దీనిలో శిక్షణ యివ్వబడక పోయినప్పటికీ దీనిలో ప్రాథమిక ఆయుధ శిక్షణ, యుద్ధ నిర్వహణలో శిక్షణ యివ్వబడుతుంది.

ముఖ్యమైన నిర్ణయం

నిర్బంధ ఎన్.సి.సి. శిక్షణ పథకాన్ని ప్రవేశపెట్టటంలో మనం ఒక ముఖ్యమైన నిర్ణయాన్ని చేశాము. పాఠశాలలలో ని బాలురకు వర్తింప చేయటానికి ముందుముందు యిట్టి పథకాలను మరికొన్నింటిని ప్రవేశపెట్ట గలమని ఆశిస్తున్నాను.

సాయుధ బలాలకు ముందు ముందు ఎక్కువగా అవసరమయ్యే ఆఫీసర్లు ఈ యువకుల నుంచి అభ్యపడగలరు.

క్రిందటి 15 సంవత్సరాలలోను ఎన్.సి.సి లో ప్రజలు చూపిన ఉత్సాహాన్నిబట్టిచూస్తే ఈ నిర్బంధ సైనిక శిక్షణ పథకంలో గూడా యువకులు, వారి తల్లిదండ్రులు, అధికోత్సాహాన్ని ప్రదర్శించ గలరని విశ్వసించవచ్చును.

దురాక్రమణ ప్రతిఘటనకు భారతప్రజల సమరోత్సాహం

మన ఉత్తర సరిహద్దులపై క్రిందటి అక్టోబరులో కమ్యూనిస్టు చైనా ఘోర దురాక్రమణ జరపడంతో, భారతజాతి యావత్తూ ఏకమై, దేశ స్వాతంత్ర్యాన్నీ, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోడానికి సంసిద్ధంగా వున్నదని లోకానికి నిరూపింపబడింది. పేదలు, ధనవంతులూ, పెద్దలూ, చిన్నలూ దేశ రక్షణకోసం శక్తి వంచనలేకుండా తోడ్పడడానికి స్వచ్ఛందంగా ముందుకువచ్చారు.

జాతీయ రక్షణనిధికి విరాళాలు ఉవ్వెత్తునవారి జాబితా పరిశీలిస్తే, సంఘంలోని అన్ని సంస్థల వారూ, జమీందార్లనుంచి రోడ్ల కాలిబాటల మీదకాపురాలుండేవారి వరకూ, దేశ రక్షణకు మన జవాన్ల సంక్షేమానికి విరివిగా విరాళాలిచ్చారు. ఆ విరాళాలు నగదు రూపంలోనూ, వస్తురూపంలోనూ ఉడుతా భక్తితో సమర్పించారు. కొందరు డబ్బు, మరికొందరు బంగారం యిస్తే, మరికొందరు గొడ్డూ గోదా, గడ్డి, కోళ్లు యిచ్చారు.

పేద ప్రజలు, స్తోమతులేనివారు కూడ రక్షణనిధికి విరాళాలీయడంలో యితరుల కెంతమాత్రం తీసిపోలేదు. దేశప్రజలందరూ, సమధికోత్సాహంతో, తమశక్తి కొలదీ సహాయపడ్డారు. మహారాష్ట్రంలోని ఒక కుగ్రామంలో ఒక అంధ భిక్షకుడు రూ 5.25 రూపాయలు రక్షణ నిధికి విరాళం యివ్వడం చూస్తే, ప్రజలలో దేశభక్తి ఎంత వుప్పెత్తుగా పరవళ్లు తొక్కుతున్నదో తేటతెల్లమవుతున్నది.

ఇట్టి అపూర్వగాథ లెన్నో వున్నాయి. అవి వింటుంటే ఆనందాతిశయంతో మనఒళ్లు పులకరిస్తుంది. కేరళలోని వెడుమంగాడు గ్రామంలో ఒక బీద హరిజన స్త్రీ ప్రతిరోజూ గడ్డి కోసుకుని, అది అమ్ముకుని జీవయాత్ర చేస్తున్నది. ఆ స్త్రీ ఒక రోజునకోసిన ఒక గడ్డిమోపు రక్షణ నిధికి విరాళంగా యిచ్చింది. ఆ గ్రామానికి వచ్చినరాష్ట్ర హరిజన సంక్షేమ మంత్రికి ఆ గడ్డిమోపును బహూకరించగా దానినివేలంవేస్తే రూ 2500 లభించాయి.

మద్రాసు రాష్ట్రంలోని ఈరోడ్డుకుచెందిన 60 సంవత్సరాల యాచకుడు, తాను రోజా దాచుకున్న కొంత మొత్తంతో కొనుక్కున్న కోడి పెట్టను మద్రాసు ముఖ్యమంత్రికి రక్షణ విరాళంగా సమర్పించాడు. ఆయన 60మైళ్లు కాలినడకను ప్రయాణంచేసి, ముఖ్యమంత్రికి ఆ కోడి పెట్టను బహూకరించాడంటే, అతని లోని దేశభక్తికాంక్షే ప్రధాన కారణం. ఆ కోడి పెట్టను వేలంవేస్తే 100 రూపాయలు వచ్చాయి.

అలహోర మునిసిపలు ఆఫీసులోకి ఒక అంధ భిక్షుకి వెళ్లి 20 రూపాయలు రక్షణ నిధికి విరాళం యిచ్చింది.

మధ్య ప్రదేశ్‌లోని రాయపూర్‌లోగల బ్రహ్మపురిలోని పేద ప్రజలు యింటికి గుప్పెడు బియ్యం చొప్పున 40 కిలో గ్రాములబియ్యం పోగుచేసి విరాళంగా యిచ్చారు.

ఈ క్లిష్ట పరిస్థితిలో దేశ ప్రజల వదాన్యతకూ, దేశభక్తికీ మచ్చు తునకలవి. మరొక విశేషగాథ.

పంజాబులోని బుల్ధానా జిల్లాకు చెందిన ఒక సైనికుని భార్య ఇద్దరు సంతానంతో తన గ్రామంనుంచి 22 మైళ్లు కాలినడకను బస్తీకి వెళ్లి తనవద్దగల 18 గ్రాముల బంగారం,810 గ్రాముల వెండి, జాతీయ రక్షణనిధికి విరాళంగా యిచ్చింది.

ఉత్తర ప్రదేశ్‌లో నేత కేంద్రంగా ప్రసిద్ధి చెందిన మాయిమాలోని శతవృద్ధు అయిన ఒక ముస్లిం స్త్రీ తన మనుమడి ద్వారా పొరుగు గ్రామానికి వచ్చిన ప్రధానమంత్రి శ్రీనెహ్రూకు తన బంగారు గాజులను కానుకగా పంపింది. వార్ని దేశ రక్షణకు ఒక ముదుసలి స్త్రీ త్యాగానికి యిది ప్రబల నిదర్శనం.

మరణానంతరం కూడ రక్షణనిధికి తోడ్పడిన ఒక వృద్ధురాలి వితరణ ఎన్నటికీ మరువరానిది. గఢ్వాల్‌లోని ఒక 80 ఏళ్ల స్త్రీ తాను మరణించిన తర్వాత అంత్యక్రియలకు ధనం పాడు చేయకుండా, ఆ మొత్తం రక్షణ నిధికి విరాళంగా యివ్వమని తన కొడుకుని కోరింది. మాతృవాక్య పరిపాలకుడైన ఆ కుమారుడు పవిత్రమైన ఆమె తుది కోర్కెను మన స్ఫూర్తిగా నెరవేర్చాడు.

భూషణదానం

రక్షణనిధికి ఆభరణాల సమర్పణకు అంకురార్పణచేసింది ఉత్తరప్రదేశ్‌లోని డెహ్రాడూన్. అక్కడి యిద్దరు మహిళలు తమ సర్వాభరణాలనూ రక్షణ నిధికి విలువు దోపిడీయిచ్చి, చైనా దురాక్రమణ నైదొలగేవరకూ ఆభరణాలు ధరించమని ప్రతిజ్ఞ చేశారు.

అరవై రెండేళ్ల వృద్ధవనిత విరాళంగా యివ్వడానికి ఏమీలేక, చైనా వారిని పారదోలేంత వరకూ ఒంటిపూటతిని, రెండో పూట తిండి దేశానికి ఆదా చేస్తానని శపథం చేసింది.వీరమాత శ్రీమతి హర్బాంకార్ తన ఏకైక పుత్రుణ్ణి యుద్ధంలోకి పంపి సంతృప్తిపడక 60 భిగాల తనయావదాస్తినీ రక్షణ నిధికి యిచ్చింది. దురదృష్టవశాత్తూ ఆమె కుమారుడుసుధాగర్‌సింగ్ నేఫా యుద్ధంలో వీరస్వర్గ మలంకరించాడు.

బాలల విరాళాలు

పాఠశాలలోని బాలలు సైతం రక్షణనిధికి విరాళాలు యిచ్చారు. మధ్యప్రదేశ్‌లోని ఒక ప్రాథమిక పాఠశాలకు చెందిన కొందరు బాలలు ఆదివారంనాడు, పొలంలో కూలిపనిచేసి వచ్చిన 27 రూపాయలూ సైనికుల సంక్షేమం నిమిత్తం చాచా నెహ్రూకు విరాళంగా యిచ్చారు.

మానేశ్వర్‌లోని ఒక పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న పన్నెండేళ్ల విద్యార్థి ఒక కంట్రాక్టరువద్ద ఒక రోజంతా రాళ్లు కొట్టి వచ్చిన కూలిని రక్షణ నిధికి విరాళంగాయిచ్చాడు.

జవాన్ల సంక్షేమం : ప్రజల ప్రథమ కర్తవ్యం

దేశ రక్షణకూ, జవాన్ల సంక్షేమానికీ, ప్రజల తోడ్పాటుకు పైవన్నీ కొన్ని ఉదాహరణలు మాత్రమే. రక్షణ నిధికి రూ 55—7 కోట్ల నగదు, 21,85,739 గ్రాముల బంగారం లభించాయి.

జవాన్లు, వారి కుటుంబాల సంక్షేమం నిమిత్తం దేశమంతటా అనేక సంఘాలు పనిచేస్తున్నాయి. కంబళ్లు, ఉన్ని దుస్తులు, పుస్తకాలు, మేగజీనులు, భక్ష్యభోజ్యాలు, ట్రాన్సిస్టర్లు మొదలైన వాటిని సేకరించి ఈ సంఘాలు జవాన్లకు పంపుతున్నాయి.

రక్తపు బ్యాంకులు దేశమంతటా వున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి జవాన్ల కోసం రక్తదానం చేస్తున్నారు. సినీ కళాకారులు సంగీత విద్వాంసుల బృందాలు యుద్ధ రంగంలోని సైనిక శిబిరాలకు వెళ్లి వారికి వినోదం కలిగిస్తున్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలూ జవాన్ల కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయి. జవాన్లను ఉద్దేశించి పంపిన సందేశంలో ప్రధానమంత్రి నెహ్రూ చెప్పినట్లుగా "40 కోట్ల భారతీయులు యుద్ధ రంగంలోని ప్రతి జవానుకూ అండగావున్నారు."

కరీంనగర్ హత్యకేసు

హైదరాబాదు, ఆగస్టు 13:— హత్యానేరానికి దాసరి పోచిగ, మరో ఇద్దరికి కరీంనగర్ సెషన్సు జడ్జి విధించిన యావజ్జీవ కారాగారవాస శిక్షను హైకోర్టు డివిజన్ బెంచి ఖాయపరిచింది.

ఈ కేసులో ఇరువురు ముద్దాయిలను హైకోర్టు విడుదల చేసింది.

ఇండియా రక్షణ నిబంధనలు

రాష్ట్రపతి తీర్పు చెల్లుబడికాగలదని మైసూరు హైకోర్టు ఉత్తర్వు

బెంగుళూరు, ఆగస్టు 13:— రాష్ట్రపతి 1962 నవంబరు 3, 11 న, రాజ్యాంగంలోని 359 వ సూత్రంప్రకారం, జారీచేసిన ఉత్తర్వు చెల్లుతుందని మైసూరుహైకోర్టు ఫుల్‌బెంచి నిన్న తీర్పుచెప్పింది.

రాజ్యాంగంలోని 21, 22 సూత్రాల ననుసరించి సంక్రమించే హక్కులను అమలుపరచ వలసిందిగా ఏకోర్టునైనాసరే అర్థించే హక్కును సస్పెండుచేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు పైన ఉదహరించిన తేదీలలో జారీచేశారు.

హైకోర్టు ఫుల్‌బెంచిలో ఆఫీషియేటింగ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ హెచ్. హొంబెగౌడ, న్యాయమూర్తి శ్రీ ఏ. ఆర్. సోమనాథ్‌అయ్యర్, న్యాయమూర్తి శ్రీ ఎం. సదాశివయ్య ఉన్నారు.

క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 491 సెక్షను ప్రకారం దాఖలుచేసిన నాలుగుపిటిషన్లలో తెలివరాజ్యాంగ అంశాలపై న్యాయమూర్తులుపైన ఉదహరించిన తీర్పుచెప్పారు. 1962 నవంబరు 3 న రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వులో నిర్దేశించిన కాలంలో కోర్టులో ఈ పిటిషన్లు క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 491 వ సెక్షన్‌క్రింద అర్జీదార్లు దాఖలుచేయకూడదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 491 వ సెక్షను క్రింద హైకోర్టులో పిటిషన్ పెట్టుకునే హక్కుకలదని ఇటీవల అలహాబాద్ హైకోర్టు ఇచ్చినతీర్పుతో ఫుల్‌బెంచి వ్యతిరేకిస్తూ తీర్పు చెప్పింది.

భారతదేశంలో నిరక్షరాస్యుల సంఖ్య

ప్రపంచంలోని నిరక్షరాస్యులలో మూడవవంతు వున్నట్లు వెల్లడి

న్యూ ఢిల్లీ, ఆగస్టు 13:— ప్రపంచంలోని నిరక్షరాస్య జనాభాలో మూడవ వంతు భారత దేశంలోనే కలదని రాజ్యసభలో శ్రీ దివాన్ చమన్‌లాల్ ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి శ్రీ కె. యల్. శ్రీమాలి తెలియజేశారు. ప్రాథమిక విద్యావ్యాప్తితో దేశంలో అక్షరాస్యుల సంఖ్య త్వరిత గతిని పెంపొంద గలదని విద్యాపథకాలను అమలు జరపడానికి వున్న చిక్కులలో డబ్బు కొరత ప్రధానమని విద్యామంత్రి వివరించారు.

నిరక్షరాస్యత నిర్మూలనలో సాంఘిక సేవా సంస్థలు ప్రధానపాత్ర నిర్వహించాలని, మహారాష్ట్రలో సాంఘిక సేవా సంస్థల ద్వారా అనేక గ్రామాలలో విద్యావ్యాప్తి జరిగిందని డాక్టర్ శ్రీ మాలి అన్నారు.

నిరక్షరాస్యత నిర్మూలనకు ఎక్కువ డబ్బును కేటాయించవలసిందని ప్లానింగ్ కమిషన్‌ను ఒప్పించడానికి విద్యాశాఖ ఎంతో ప్రయత్నించిందని డిప్యూటీ మంత్రి శ్రీమతి సౌందరం రామచంద్రన్ తెలియజేశారు.

నౌగాంగ్‌లో వరదపరిస్థితి

గౌహతి, ఆగస్టు13:— గత రెండురోజులుగా కాలోంగ్‌నదికి ఉధృతంగా వరదలు వచ్చాయి. ఈ వరదలవల్ల నౌగాంగ్ పట్టణంలో వరద పరిస్థితి మరీ అధ్వాన్నం అయింది. కొత్తగా నదిలో నీటిమట్టం పెరిగినందువల్ల ఇదివరకు గతనెలరోజులుగా నీటిలో మునిగివున్న ప్రాంతాలగాక మరికొన్ని ప్రాంతాలు కూడా నీట మునిగాయి.

కలకత్తా, ఆగస్టు 13:— హౌరాలో నిన్న ఉదయం జరిగిన ఒక బస్సుప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు.

కొత్త మోడల్స్ ఫిలిప్స్



2 బాండ్ల కరెంట్ మోడల్ బి2సి17యు రు. 230/-

4 బాండ్లు వైట్ ప్లాస్టిక్ కేబినెట్ మోడల్ బి4సి29టి రు. 415/-

4 బాండ్లు వుడెన్ కేబినెట్ మోడల్ బిఆర్ 519టి రు. 195/-

... ఫిలిప్స్

... రేడియో!

ఈ రోజే కొని ఆనందించండి.

మోడర్న్ ఆటో స్టోర్సు,
విజయవాడ—1
బ్రాంచీలు: గాంధీనగర్, విజయవాడ—3. పోస్టాఫీస్‌రోడ్, గుడివాడ.
... పేట విజయవాడ—2.

17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున
మా ఖాతాదారులకు హృదయపూర్వక అభినందనలు

బృందావన్

ఉత్తమమైన శాకాహార
బోర్డింగ్ - లాడ్జింగ్ - రెస్టారెంటు

కాంపౌండ్ సేషన్ రోడ్డు — హైదరాబాద్ — ఫోన్ : 4ుు81

ఇల్లు విడిచినతరువాత ఇంటిలోమాదిరి ఆదరణ

CONFIDENCE.

టెలిగ్రాం : "PALAYKATCO" ఫోన్ : 23040

ప్రాశ్చాత్యలో అత్యుత్తమమైనదని అందరిచేతను కొనియాడబడినది

మా సంగు మార్కు

లైలు, షర్టింగు, పోలీ, చేతి రుమాలు

PALAYAKAT COY., LTD. MADRAS MADRAS

80 80
REGD. TRADE MARK

ది మద్రాస్ పలయకాట్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్,
"సంగు నిలయం"
31, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.

CHARI

మీ పొట్టకు చల్లదనమును చేకూర్చుటకు



పైత్యము
గుండెల్లో మంట
విరోచన బద్ధకము
మాన్పుటకు

బి.ఐ. మిల్క్ ఆఫ్ మెగ్నీషియా

పత్వర పైత్యనాశిని, నెమ్మదైన విరోచనకారి

పెద్దలకు పిల్లలకు గూడా మంచిది

బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ లిమిటెడ్

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజీ అట్టా
వాడండి.
తయారుచేయువారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్స్ (పి) లిమిటెడ్,
తాడేపల్లి.

ఒక ముఖ్యమైన ప్రకటన



ఇండియాలో తయారుచేయబడిన అత్యుత్తమమైన చికోరి

సన్ బ్రాండ్
శుద్ధమైన చికోరి

... డీలర్లు, ... కాఫీ ఉత్పత్తిదార్ల అవసరాలను తీర్చేందుకు మేము 1963 అక్టోబరు మొదలు 1964 సెప్టెంబరువరకు ఒక సంవత్సరంపాటు మా 'సన్ బ్రాండ్ ప్యూర్ చికోరి' ని కంట్రాక్టు పద్ధతి మీద సప్లయి చెయ్యటానికి తీర్మానించియున్నాము.

మేము చికోరిని నెలనెలా సరసమైన రేట్లకు క్రమంగా సప్లయి చెయ్యగలం. వివరాలకు, ఇండెంట్ ఫారాలకు వ్రాయండి. ఇండెంటు ఫారాలు మాకు చేరవలసిన ఆఖరు తేది 31-8-63. మావద్ద పరిమితమైన ఒన్నిక మాత్రమే ఉంది. కాబట్టి, మా డీలర్లు, ఖాతాదార్లు తమకు కావలసినవాటికై త్వరపడగోరుతున్నాము. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

RATNAM FOODSTUFF SUPPLY COMPANY
POST BOX No. 103, ★ ఫోన్ : 481,
TUTICORIN-2 (SOUTH INDIA).

స్వాతంత్ర్యోత్సవ శుభసమయాన
చేనేత వస్త్రధారులు అభిమానులందరికీ

'కోప్ ఫాబ్రిక్స్' శుభాకాంక్షలు

'కోప్ ఫాబ్రిక్స్' చేనేత వస్త్రాలు
కుటుంబములో అందరికీ తగినవి.

పక్కా రంగులు,
ఎక్కువ మన్నిక
సరసమైన ధరలు

నాజూకైన నూతన డిజైనులో చీరెలు, జాకెటుగుడ్డలు
నాణ్యమైన ధోవతులు, దుప్పట్లు, షర్టింగులు
చలువచేసి క్యాలండరు చేయబడిన
తువ్వాలు, లాంగ్‌క్లాత్, చెక్ షర్టింగులు వగైరాలు

ఆంధ్రప్రదేశ్ అంతటను. యితర రాష్ట్రాలలోనూ మా విక్రయశాలలు గలవు.

రూపాయికి 5 న. పై. రిబేటు.

ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్,
విజయవాడ-3.

ఆంధ్ర రైతు సోదరులకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా
మా శుభాకాంక్షలు



అత్యవసర పరిస్థితులలో ఆహారోత్పత్తికి. ఎక్కువ వ్యవసాయమునకు తోడ్పడును

రష్యన్ డీసెల్ ట్రాక్టర్లు

సరికొత్త మోడలు
రెడీస్టాకునుండి డెలివరి

బైలారస్ MTZ 5L 50–55 H.P.

మావద్ద అన్నిరకముల రష్యన్ ట్రాక్టర్లు

డి. టి. 14 బి 14 నుంచి 20 H. P. డి.టి. 28-28 నుంచి 32 H. P., MTZ 5L బైలారస్ 50 నుంచి 55 H.P. అమ్మకమునకు రెడీస్టాకునుండి లభ్యమగునని ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున శుభాకాంక్షలతో ఆంధ్ర రైతు సోదరులకు సంతోషపూర్వకముగా తెలియజేయుచున్నాము.

ప్రతి ట్రాక్టరుతో ఒక సెట్ స్పేర్లు, టూల్సు ఉచితముగా ఇవ్వబడును.

ట్రాక్టరుకు కావలసిన అన్నిరకముల పనిముట్లు, ట్రయిలర్లు సరసమైన ధరలకు సప్లయి చేయబడును.

స్పేరుపార్టులకు - సర్వీసింగుకు గ్యారంటీ కలదు.

నవభారత్ అగ్రికల్చరల్ &
కమర్షియల్ కార్పొరేషన్

ఫోన్ : 1199 — పోస్టు బాక్సు నెం. 365 — గ్రామ్సు : AGRICULT
ప్రకాశం రోడ్, విజయవాడ - 2.

బ్రాంచి : సుబేదార్‌పేట, నెల్లూరు ఫోన్ నెం. 220.
సబ్ డీలర్లు : నవోదయ భారత్ కిసాన్ ఇండస్ట్రియల్ సర్వీస్, కాకినాడ.
రైతు అండ్ కో., హైదరాబాద్.
శ్రీకాకుళం జిల్లాలో సర్వీసింగ్ సౌకర్యము గలవు.

M. P. MA-1.

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ.సికిందరాబాదు.ఏలూరు.బరంపురం.బెంగుళూరు

ప్రభుత్వోద్యోగుల అవినీతి ఆరోపణపై విచారణ

రాజ్యసభలో మంత్రి వెల్లడించిన వివరాలు

ఢిల్లీ, ఆగస్టు 13:— 1963 ఏప్రిల్ 1 నుండి 1963 జూన్ 30 నాటివరకు 62 మంది గెజిటెడ్ ఆఫీసర్లపై వచ్చిన ఆరోపణలను పరిశీలించడానికి ఇటీవల ఏర్పాటుచేసిన అవినీతి నిరోధకశాఖవారు నిర్ణయించారు.

వీరు పరిశీలిస్తున్న కేసులో సిరాజుద్దీన్ వ్యవహారంతో సంబంధంవున్న ఆఫీసర్ కేసు కూడా వుంది.

దేశంలోని అనేక ప్రైవేటుసంస్థలు, వ్యక్తులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కూడా పరిశీలనకు అవినీతి నిరోధకశాఖవారు నిర్ణయించినట్లు రాజ్యసభలో హోంశాఖ సహాయమంత్రి వెల్లడిచేశారు.

క్విలన్‌లో స్వర్ణకారుల ప్రదర్శనం

క్విలన్, ఆగస్టు 13 :— కొర్కెల దినోత్సవం సందర్భంగా స్వర్ణకారులు నిన్న సాయంత్రం ఇక్కడ ప్రదర్శనలు జరిపారు.

ప్రభుత్వ ఆర్థిక ఆహార విధానాలపట్ల నిరసనగా ఆందోళన

ఢిల్లీ ట్రేడ్‌యూనియన్ కార్మికులకు డాంగే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 12:— ప్రభుత్వం అనుసరిస్తున్న అభ్యుదయ నిరోధకమైన ఆర్థిక ఆహారవిధానాలను మార్పించడానికై ఆర్థిక ఆహారమంత్రులను మంత్రివర్గంనుండి వైదొలగేటట్లు చేయడానికి ఆందోళన సాగించాలని ఢిల్లీ ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలను అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీ యస్. ఏ. డాంగే కోరారు.

ఢిల్లీకి సంబంధించిన 100 ట్రేడ్‌యూనియన్‌సంస్థల తాలూకు ప్రతినిధులు సుమారు వెయ్యిమంది పాల్గొన్న సభలో శ్రీ డాంగే ప్రసంగించారు. ఈ సంస్థలక్రింద దాదాపు 80 వేలమంది సభ్యులు ఉన్నారు.

ధరలపెరుగుదలపట్ల, పన్నుల విధింపు, నిర్బంధ పొదుపువథకం, మున్నగువాటిపట్ల వ్యతిరేకతను తెలుపుతూ ప్రజాఉద్యమాన్ని కొనసాగించాలని సభవారు ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించారు.

హైదరాబాద్ కార్పొరేషన్ భవనం అద్దె హెచ్చింపు

స్థాయీసంఘం చర్యకు సభ్యుల తీవ్రవిమర్శ

హైదరాబాద్, ఆగస్టు 14:— హైదరాబాద్ మునిసిపల్‌కార్పొరేషన్ సికింద్రాబాద్ కార్యాలయా ఉన్న భవనాలకు స్థాయీ సంఘం అద్దె హెచ్చించినందుకు కార్పొరేషన్ సభ్యులు నిన్న తీవ్రంగా ఆ చర్యను నిరసించారు.

రు 385 లనుండి నెలకు రు 1200 లకు అద్దె హెచ్చింపబడినది. బకాయి చెల్లించనందుకు ఆవరణనుండి కార్పొరేషన్ కార్యాలయాలను తొలగించవలసినదిగా యజమాని రెంటుకంట్రోలరుకు అర్జీదాఖలు చేయగా బకాయిక్రింద సర్వసభ్యసమావేశం అనుమతి పొందకుండానే 42 వేలరూపాయల మొత్తం చెల్లింపబడినది.

శ్రీ నసీరుద్దీన్ (యు. సి. పి.) స్థాయీ సంఘంచర్యలను తీవ్రంగా విమర్శించారు. అంత పెద్దమొత్తాన్ని యజమానికి చెల్లించారా అనే సందేహాన్ని ఆయన వ్యక్తంచేశారు.

భవనంనుంచి కార్యాలయాలు తొలగింపబడకుండా ఉండేందుకు యజమానితో రాజీపడవలసివచ్చి అద్దెను 1960 అక్టోబరునుంచి హెచ్చించడానికి స్థాయీసంఘం నిర్ణయించినదని సికింద్రాబాద్ డివిజన్ అడిషనల్ కమిషనర్ శ్రీ ధర్మరాజబహదూర్ వివరించారు.

ఆరోగ్యశాఖ కార్యాలయాలున్న భవనంలోకి తాత్కాలికంగా ఆ కార్యాలయాన్ని తరలించడానికి ఈలోపల చర్యలు తీసుకోబడుతున్నాయని చెప్పారు.

అద్దె హెచ్చించడానికి గల కారణాలను పరిశీలించడానికి అయిదుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటుచేయవలసిందిగా మేయర్‌కు శ్రీ నసీరుద్దీన్ సూచించారు.

శ్రీరామమూర్తినాయుడు (కాంగ్రెస్) శ్రీ డి. గోస్వామి (సోషలిస్టు), శ్రీ జె. పి. జైస్వాల్ (యు. సి. పి.) శ్రీ సలాఉద్దీన్ ఒవైసీ (మజ్లిస్) శ్రీ డి. ఎన్. శాస్త్రి (ఇండిపెండెంటు) చర్చలో పాల్గొన్నారు. స్థాయీసంఘం చేసిన నిర్ణయాన్ని విమర్శించారు.

డిప్యూటీమేయర్ శ్రీ జయాచారి సమావేశానికి అధ్యక్షత వహించారు.

దక్షిణ వియత్నాంలో మరో బౌద్ధభిక్షువు ఆత్మాహుతి

సైగాన్, ఆగస్టు 13:—సైగాన్‌కుఉత్తరంగా 400 మైళ్ళలో గల హ్యూ లో రాత్రి ఒక బౌద్ధ భిక్షువు తనకై తాను మంటలో దూకి మరణించాడని ఇక్కడ విశ్వసనీయవర్గాలవారు వెల్లడించారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న మత విధానాలపట్ల నిరసనగా యిటీవల కొలది రోజులలో ఈవిధంగా ఆత్మాహుతి చేసుకున్న బౌద్ధభిక్షువులలో ఇతను మూడవ వాడు.

కాథలిక్ మతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వం బౌద్ధమతాన్ని అణచివేయడానికి ప్రయత్నిస్తున్నదని బౌద్ధులు ఆరోపించారు.

మైసూర్‌రాష్ట్రంలోని 'ఎగువ కృష్ణా పథకం'

అక్టోబరులో ప్రధాని శంకుస్థాపన చేయవచ్చునట

బెంగుళూరు, ఆగస్టు 13:— ఉత్తర మైసూరు ప్రాంతంలోని, 12 లక్షల ఎకరాలకు ఉపయోగపడే 'రు. 100 కోట్ల ఎగువ కృష్ణా పథకానికి' అక్టోబర్‌లోగా ప్లానింగ్‌కమిషన్ ఆమోదం లభించవచ్చు.

మైసూర్ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ ఇటీవల ఢిల్లీలో కేంద్ర ఇరిగేషన్‌మంత్రి డాక్టర్ కె. ఎల్. రావును కలుసుకున్నప్పుడు హామీ ఇచ్చారట.

అక్టోబర్‌లో ఈ ప్రాజెక్టుకు ప్రధానినెహ్రూ శంకుస్థాపన చేయవచ్చు.

ఎగువకృష్ణా ప్రాజెక్టు తృతీయ ప్రణాళికలో చేర్చబడలేదు.

రెండవ టెలిఫోన్ ఫ్యాక్టరీ

బెంగుళూరులోనే నెలకొల్పే అవకాశం

ఢిల్లీ, ఆగస్టు 13:— దేశంలో నెలకొల్పనున్న రెండవ టెలిఫోన్ ఫ్యాక్టరీ ఇప్పుడు బెంగుళూరులోవున్న టెలిఫోను ఫ్యాక్టరీలో భాగంగానే వుండగలదని తెలుస్తున్నది. లోకసభలో శ్రీ పి. కున్‌హన్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ భగవతి యిచ్చిన సమాధానాన్నిబట్టి ప్రభుత్వ వైఖరి తెలుస్తున్నది.

రెండవ టెలిఫోను ఫ్యాక్టరీని తమ రాష్ట్రంలో ఏర్పరచాలని కేరళ ప్రభుత్వం కోరినప్పటికీ, బెంగుళూరులోనే ఇప్పుడున్న ఫ్యాక్టరీవద్ద దీనిని నెలకొల్పడం లాభసాటి కాగలదని ప్రభుత్వం భావిస్తున్నట్లు శ్రీ భగవతి తెలియజేశారు.

హైదరాబాద్, ఆగస్టు 12:—మల్లేపల్లిలోని ఒక జూదగృహంపై దాడిచేసి నగర పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. పాన్నయ్య శనివారం నాడు 18 మందిని అరెస్టుచేశారు. పోలీసులు రు 280 లు కూడా ఈ సందర్భంలో అక్కడ స్వాధీనం చేసుకున్నారు.


ఆఖరి శ్వాసవరకు స్వాతంత్ర్య జ్యోతిని చేబట్టియుంటాము
పవిత్రమైన ఈ స్వాతంత్ర్య దినాన భారత దేశమంతటా చేనేత పరిశ్రమలోను తత్సంబంధమైన ఇతర పరిశ్రమలలోను ప్రత్యక్షంగా గాని పరోక్షంగాగాని పని చేస్తున్న 150 లక్షల మంది ప్రజలు తమ నిర్విరామమైన కృషివలన ఉత్పత్తిని పెంపొందించి దేశ రక్షణ కృషిని బలపరచటానికి దీక్షవూనుచున్నారు.
హుందాయైన అందమైన రంగురంగుల
కో-ఆప్‌టెక్స్ చేనేత వస్త్రాలు
భారత దేశమంతటా ఉన్న 309 అమ్మకపు యూనిట్లన్నిటిలో అమ్మబడుచున్నవి
తమిళ నాడు (మద్రాసు స్టేట్)
హాండ్‌లూం వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
ఎగ్మూరు, మద్రాసు-8
ELEGANT/CO-1

రాయల్ ఫర్నిషింగ్ కంపెనీ
ఫోన్ : 4404
36, డికెన్సన్ రోడ్డు, బెంగుళూరు—1
ఇప్పుడు స్టాకులో హాజరుగ ఉన్నవి.
పడకగది సెట్లు, డ్రాయింగ్‌గది సెట్లు, భోజనపుగది సెట్లు, ఇతర గృహోపయోగపు
ఫర్నిచరు
నిపుణులైన మా పనివారిచే తయారు చెయ్యబడ్డవి
దిగువవాటికి సోల్ ఏజంట్లు :
డన్‌లో పిలో పరుపులు, కుషన్లు ఇంకను ఇతర డన్‌లప్ పడక్కుల అన్ని సైజులలో.


రోజంతా ఉత్సాహముగా ఉండుటకు
సాఠె డ్రింకింగ్ చాకొలెట్‌ను త్రాగండి


సాఠె బిస్కట్ అండ్ చాకొలేట్ కంపెనీ లి., పూనా-2
SBC-202TEL

రాజస్థాన్‌లో పార్టీసేవకై కొందరు మంత్రుల సంసిద్ధత

జైపూర్, ఆగస్టు 12:— రాజస్థాన్‌లో కాంగ్రెసు సంస్థను పటిష్ఠవంతంచేయడానికి, పరిపాలనా నిర్వహణను మరింతగా మెరుగుపర్చడానికి మార్గాలను అన్వేషించేందుకై నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి సుఖాడియా జనాంతికసమావేశాన్ని ఏర్పాటు చేశారు. మంత్రులు, రాష్ట్రకాంగ్రెసు అగ్ర నాయకులు హాజరై చర్చలు జరిపారు.

ఏ. ఐ. సి. సి. చరిత్రాత్మక తీర్మానాన్ని శ్రీ సుఖాడియా వివరిస్తూ, కాంగ్రెసు వాదులు స్వల్పమైన, సంకుచితమైన విభేదాలను విస్మరించి సంస్థ ప్రతిష్ఠకై పనిచేయడం ఎంతైనా అవసరమని విజ్ఞప్తి చేశారు.

ఆర్థికమంత్రి, పబ్లిక్‌వర్కుసమంత్రి పార్టీకి సేవచేయడానికి వారి సంసిద్ధతను తెలియజేశారు.

పార్టీ సేవకై తమ కాలాన్ని వినియోగించవలసిన అవసరంపై వ్యవసాయమంత్రి కూడా చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశ నిర్ణయాలను గురించి చర్చించి, తుది నిర్ణయానికి రావడానికి త్వరలో మరొక సమావేశం జరుగగలదని ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

గణపేశ్వరం దేవాలయాల ధర్మకర్తల నియామకంపై వివాదం

రిట్ పిటిషను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 13:— కృష్ణాజిల్లాలోని దివితాలూకాకు చెందిన గణపేశ్వరంలోని దేవాలయాలకు ధర్మకర్తల నియామకానికి రూపొందించిన పథకాలు ప్రభుత్వ ఒత్తిడి ఫలితమని పార్లమెంటరీ సభ్యుడు, వంశపారంపర్య ధర్మకర్త అయిన శ్రీ మండలి వెంకటస్వామి పెట్టుకున్న రిట్‌పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్‌నాయర్ కొట్టివేశారు. గణపేశ్వరంలోని సంగమేశ్వరస్వామి, శ్రీ గణపేశ్వరస్వామి దేవాలయాలకు శ్రీ మండలి వెంకటస్వామి వంశపారంపర్య ధర్మకర్త.

1960 మార్చిలో దేవాదాయశాఖ అసిస్టెంటు కమిషనర్ గణపేశ్వరాన్ని దర్శించి దేవాలయాల రికార్డులను పరిశీలించిన తరువాత అదనంగా నలుగురు ధర్మకర్తలు, ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియామకానికి పథకాన్ని తయారు చేశారు. అసిస్టెంటు కమిషనర్ చర్య చెల్లనేరదని దేవాదాయశాఖ కమిషనర్‌కు విజ్ఞప్తి పంపుతూ, హైకోర్టులో శ్రీ మండలి వెంకటస్వామి రిట్ పిటిషన్లు దాఖలుచేశారు.

అదనంగా ధర్మకర్తల నియామకానికై పథకాలను తయారు చేయుటలో అసిస్టెంటు కమిషనర్ స్వతంత్రంగా వ్యవహరించలేదను అంశం బుజువు కాలేదని, అందుచేత రిట్‌పిటిషన్లను కొట్టివేస్తున్నానని న్యాయమూర్తి ప్రకటించారు.

పిటిషనర్‌దారుని తరఫున న్యాయవాదులు శ్రీ వి. భుజంగరావు, శ్రీ యస్. వెంకటరెడ్డి, ప్రభుత్వం తరఫున శ్రీ పి. రామచంద్రారెడ్డి వాదించారు. మరొక పిటిషనర్‌దారుని తరఫున శ్రీ జి. భాస్కరరావు వాదించారు.

"ఎరువుల ధర పెంచే ఆలోచనలేదు"

లోకసభలో వ్యవసాయ మంత్రి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 13:— వ్యవసాయోత్పత్తులను పెంపడం ముఖ్యంకాబట్టి ఎరువులధరను పెంచాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదని లోకసభలో వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ ప్రకటించారు.

శ్రీ రామేశ్వర తాంతియా, శ్రీ టి. ఆర్. పాలాలానే అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఎరువుల మార్కెటింగ్ కార్పొరేషన్‌ను నెలకొల్పాలన్న ఆలోచన ఇంకా పరిశీలనలో గలదని డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ తెలియచేశారు.

భారతీయ జనసంఘం తీర్మానాలు

న్యూఢిల్లీ ఆగస్టు 13: —భారతదేశ ఉత్తర సరిహద్దులలో చైనా విశేషంగా తన సేనలను కేంద్రీకరిస్తున్నందుకు భారతీయ జనసంఘం జాతీయ సమితి తన తీవ్ర ఆందోళనను ప్రకటించింది.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వమూ, ప్రజలూ కూడా జాగరూకులై వుండాలని భారతీయ జనసంఘం విజ్ఞప్తి చేసింది.

అమెరికా, బ్రిటన్‌లతో సంయుక్తంగా వైమానిక విన్యాసాలు జరిపేందుకు కుదుర్చుకున్న ఒప్పందానికి భారతీయ జనసంఘం తన హర్షాన్ని ప్రకటించింది.

ఈ సమావేశానికి శ్రీ దేవప్రసాద్‌ఘోష్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశం భారత ప్రభుత్వానికి చైనాతో దౌత్య సంబంధాలను రద్దు చేసుకోమని కూడా విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వం ఖర్చులో చాలా తగ్గించుకోవాలని కూడా మరొక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

"భారత వ్యవసాయ రైతులకు" నూతన సందేశం.


20 సం॥ల అనుభవముతో ఎంతో శ్రమించి
తక్కువ బొగ్గు కాలుటకై
నూతన పద్ధతులలో "బి" మరియు "సి" టైపు ఫొయ్యిలు తయారుచేసితిమి.
వాటికి అన్నిరకముల విడిసామానులు ఎల్లప్పుడు దొరుకును.
భారత్ మెకానికల్ వర్క్సు
హాస్పిటల్ రోడ్, పి. బి. నెం. 515 : : హనుమాన్‌పేట, విజయవాడ-౨.
మేనేజింగ్ పార్ట్నర్ : కొమ్మారెడ్డి శివరామకృష్ణయ్య, బి. కాం.

పంచాయతీ సమితి కార్యాలయము, పెనుగొండ

(పశ్చిమ గోదావరి జిల్లా)

టెండరు నోటీసు

ROC BI-3920-63

ఈ క్రింద నుదహరింపబడిన పనులకు సీలు వేయబడిన టెండర్లు కోరడమైనది. సదరు టెండర్లు పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు గాని, వారి అనుమతి పొందినవారిచే గాని, ది 30—8—63 సం. రం తేదీ శుక్రవారం సాయంకాలము గం. 4 లకు హాజరు అయిన టెండరుదారుల సమక్షమునగాని, వారి ఏజంట్ల సమక్షమునగానీ తెరవబడును. డిపాజిట్టు లేని టెండర్లు, యీ సమితిలో రిజిష్టరుకాని కాంట్రాక్టర్ల టెండర్లు చెల్లబడవు. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము.	ఎస్టిమేటు మొత్తము	కట్టవలసిన ధరావత్తు
1.	సత్యవరం విలేజిరోడ్డు రిపేరు చేయుట.	రు. 3,300—00	రు. 165—00
2.	కొయ్యేటిపాడు విలేజిరోడ్డు రిపేరుచేయుట.	రు. 5,000—00	రు. 250—00
3.	పేకేరు విలేజిరోడ్డు రిపేరుచేయుట.	రు. 5,000—00	రు. 250—00

(సం) యం. వి సూర్యారావు.
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, పెనుగొండ.

బొంబాయి మున్సిపల్ కార్మికుల సమ్మె

మంగళవారంనాడు 22 మంది అరెస్టు

బొంబాయి, ఆగస్టు 13:— గత రెండు రోజులుగా జరుగుతున్న బొంబాయి మున్సిపల్ పనివారి సమ్మె సందర్భంగా నేటి ఉదయం 22 మందిని అరెస్టుచేశారు.

ఇంతవరకూ వివిధ నిబంధనలక్రింద ఈ సందర్భంగా అరెస్టయినవారి సంఖ్య 320.

అనేకమంది వాలంటీర్లు, బొంబాయి కాంగ్రెసుకమిటీ ఆధ్వర్యాన గల సివిల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులూ నేడు 'అత్యవసర' పనులు చూశారు.

ఈ సమ్మె ఇప్పట్లో ముగిసే ఆశ కనిపించడం లేదు. సమ్మె ప్రశాంతంగా జరుగుతున్నదని పోలీసులు చెప్పారు.

బోండంపట్టు గ్రామంలో ప్రొహిబిషన్ పోలీసు కాల్పులు

నెల్లూరు, ఆగస్టు 14:— సూళ్ళూరుపేటకు నాలుగుమైళ్ళదూరంలో వున్న బోండంపట్టు గ్రామంలో అరాజకంగా ప్రవర్తించిన మూకను చెదరగొట్టడానికి ప్రొహిబిషన్ పోలీసులు సోమవారం కాల్పులు జరిపారు.

దాదాపు వందమంది గ్రామస్థులు ప్రొహిబిషన్ పార్టీపైన రాళ్ళు రువ్వారు. అంతకు ముందు అరెస్టుచేయబడిన పదిమందిని విడిపించారు. దొంగసారా పీపివద్ద దొరికి నందున ప్రొహిబిషన్ పోలీసులు ఆ పది మందిని అంతక్రితం అరెస్టుచేశారు.

మూకలో ఎవరికీ గాయాలు తగలలేదు. ప్రొహిబిషన్ సిబ్బందిలో ఆరుగురికి రాళ్ళు రువ్వడంవల్ల దెబ్బలు తగిలాయి.

కేసుకుసంబంధించిన రికార్డునుకూడా పోలీసులనుంచి మూక లాక్కుంది.

కేసురిజిస్టరుచేశారు. దర్యాప్తు జరుగుతున్నది.

ఏ. ఐ. సి. సి. నిర్ణయంపై శ్రీ గాడ్గిల్ విమర్శ

బొంబాయి, ఆగస్టు 13:— న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన ఏ. ఐ. సి. సి. సమావేశంలో తీసుకున్న నిర్ణయం లెక్కలోకి తీసుకోతగినది కాదని పంజాబ్ మాజీ గవర్నర్ శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికి అందులో సూచించిన మార్గాలు అసంగతంగా వున్నాయని ఆయన అన్నారు.

ఏ కుమారునికి ఒక కొత్త కలం కొనిపెట్టడమువల్ల అతడి వ్యాకరణజ్ఞానాన్ని అభివృద్ధి చేయలేరని ఆయన అన్నారు.

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ గల మంత్రి వర్గాలను ప్రధానిమంత్రి ఇష్టం వచ్చినట్లు మార్చడానికి ఇచ్చిన అధికారం ప్రజాస్వామికమైనదికాదని ఆయన అన్నారు.

రాజ్యాంగాన్ని అనుసరించి రాష్ట్రాలమంత్రివర్గాలను మార్చే అధికారం ప్రధానమంత్రికి వున్నదో, లేదో తనకు సందేహంగా వున్నదని శ్రీ గాడ్గిల్ అన్నారు.

ముఖ్యమంత్రిని శాసన సభలో గల పెద్దపార్టీ ఎన్నుకుంటుంది. అయినా, ఆయన మంత్రివర్గమూ కూడా ఆ శాసన సభకు బాధ్యులై వుంటారు. అంతేకాని బయటవుండే ఒకవ్యక్తిగాని, సంస్థగాని ముఖ్యమంత్రిని గాని, ఆయన సహచరులను గాని రాజీనామాచేయుమనే అధికారం లేదని ఆయన వివరించారు.

రక్షణ నిధి దుర్వినియోగం

వరంగల్ కలెక్టర్‌కు ఫిర్యాదులు

వరంగల్, ఆగస్టు 13:— రక్షణనిధిలో పెద్దమొత్తాలు దుర్వినియోగం చెయ్యబడినట్లు కలెక్టర్‌కు మూడుఫిర్యాదులు వచ్చినవని వరంగల్‌జిల్లా రక్షణసంఘం కార్యదర్శి శ్రీ ఆదినారాయణరెడ్డి యిక్కడ తెలియజేశారు.

దుర్వినియోగం చెయ్యబడిన సొమ్ము వేల రూపాయలలో నున్నదట. నరసంపేట తాలూకా చంద్రుగొండ గ్రామం పట్వారీ 3,500 రూపాయలు దుర్వినియోగం చేసినట్లు ఆరోపింపబడింది. ఇది కాక యింకా యిద్దరిపై ఫిర్యాదులు వచ్చినవని ఆయన అన్నారు.

నిన్నజరిగిన వరంగల్ జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో రక్షణనిధికి పోతుగల్ గ్రామంలో మూడుకండ్లధాన్యం సేకరింపబడినట్లు తెల్పియజేయబడింది. కాని, ఈ ధాన్యం రక్షణనిధికి జమకట్టబడలేదట. ఖిలాసాపూర్‌లో 50 రూపాయలు రక్షణనిధికి సేకరింపబడినదట. కాని రక్షణనిధికి జమకట్టబడలేదట.

ఈ ఫిర్యాదుల విషయమై విచారణ చేస్తానని కలెక్టర్ చెప్పారు.

సుప్రీంకోర్టుచే సిరాజుద్దీన్ అప్పీలు త్రోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 14:— కలకత్తాకు చెందిన సిరాజుద్దీన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు మహ్మద్ సిరాజుద్దీన్ కలకత్తా హైకోర్టు తన సంస్థకు చెందిన కొన్ని పత్రాలను తిరిగి ఇవ్వడాన్ని నిరాకరిస్తూ ఇచ్చిన తీర్పుపై చేసుకున్న అప్పీలును సుప్రీంకోర్టు నిన్న తిరస్కరించింది.

సిరాజుద్దీన్ సంస్థ తాలూకు కొన్ని పత్రాలను 1959 లో ప్రభుత్వం స్వాధీనం చేసుకుని చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కోర్టు స్వాధీనంలో వుంచింది.



ఆదాచేయ ఆలోచించండి !
మైకో స్పార్క్ ప్లగ్గులని వాడండి
MCPA TEL
మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్
బెంగుళూరు
దక్షిణప్రాంతంనుంచి వ్యాపార లోగట్టాలన్నీ దిగువవారికి పంపండి.
మెసర్స్. మోటార్ ఇండస్ట్రీస్ కం. లిమిటెడ్, 1/155 మౌంట్‌రోడ్డు, మద్రాసు—2.
మెసర్స్. ప్రీమియర్ ఏజన్సీస్, 141, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్.


SB/1
సేఫ్ ఎంత భద్రమైనది?
స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్
కాపుదల భద్రత కాదు. మీ విలువైన వస్తువుల భద్రతకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ వారి సేఫ్టీ వాల్టును ఉపయోగించండి.
హెడ్డాఫీసు : ఎవెన్యూ రోడ్డు, బెంగుళూరు—9
ముఖ్యకేంద్రాలలో బ్రాంచీలు
జనరల్ మానేజర్ : ఎ. కృష్ణమూర్తి.

సికిందరాబాద్‌లోని ఒక క్లబ్‌పై పోలీసుల దాడి

హైదరాబాద్, ఆగస్టు 13:— లా అండ్ ఆర్డర్ పోలీసు డిప్యూటీ కమీషనర్ శ్రీ టి. పాన్నయ్యనాయకత్వాన కొందరుపోలీసుఅధికారులు పోలీసులు సికిందరాబాద్‌లోని ఒక క్లబ్‌పైదాడి చేసి జూదం ఆడుతున్న ఆరోపణపై 13మందిని అరెస్టు చేశారు. పోలీసులు కొన్ని పేకలను రు 375లురొఖ్ఖాన్నిస్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్, ఆగస్టు 13:— పిటీషన్ల కమిటీ (2వసమావేశం) ఈనెల16వ తేదీ4—30 గంటలకు అసెంబ్లీ భవనాలలోని కమిటీగదిలో సమావేశం అవుతుందని స్టేట్ లెజిస్లేచర్ అసిస్టెంటు సెక్రటరీ తెలియజేశారు.

కాకినాడ, ఆగస్టు 11 :— రీజనల్ ట్రాన్సుపోర్టు ఆఫీసరు శ్రీ హైదరాలీఖాన్ యిక్కడనుండి కర్నూలు బదిలీ అయిన సందర్భంలో శ్రీ ధర్మకోట వెంకన్న మఠ్ఠా సోదరులు లారీ యజమానులు యింకా యితర మిత్రులు ఆయనకు విందుచేసి వీడ్కోలు సభ జరిపి, సత్కరించారు. శ్రీయుతులు రఘుణశ్రీ, శ్రీహవిజా ప్రభృతులు సన్మానితుని ఉత్తమ గుణాలను ప్రస్తావించారు. (మ.వి.)

65 గ్రాముల బంగారం స్వాధీనం

ఏర్రుపాలెం, ఆగస్టు 13 :— పాతనగలను మార్చి 14కేరట్లుకుమించి ఆభరణాలు చేస్తూండగా మధిర రేంజి సెంట్రల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. వి. సుబ్రహ్మణ్యం నవీన్‌స్పెక్టర్ శ్రీ పి. రాజరత్నం పట్టుకున్నారు.

తాటికొండ నరసింహాచారి, ఇనుగుర్తి రామలింగయ్య, అనే స్వర్ణకారులనుంచి సిరిపురం అన్నాంగాడెం, (మధిర తాలూకా) స్వాధీనం చేసుకున్న ఈ బంగారం 65 గ్రాములు.

ఏజంట్లు కావలెను

సుప్రసిద్ధులైన చిత్రకారులచే చిత్రించ బడిన బొమ్మలుగల 1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. మంచి కమిషను. 15 న.పై. స్టాంపు పంపుచు ఉత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

RAVIRAJ COLOUR PRINTERS,
Post Box 57, SIVAKASI.

హయ్యర్ సెకండరీ పరీక్షల తేదీల మార్పు

హైదరాబాద్, అగస్టు 13:— హయ్యర్ సెకండరీ, మల్టీపర్పస్ స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ పబ్లిక్ పరీక్షలు(ఆంధ్ర)లోగడ ప్రకటించినట్లు అక్టోబరు 21 సోమవారం, 1963నుంచి గాక, అక్టోబరు 15మంగళవారం నుంచి ప్రారంభంఅవుతాయని సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు జాయింట్ సెక్రటరీ ప్రకటించారు.



ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి నూతన కార్యవర్గం

ఆంజనేయ క్యాంపు ఫర్నిచర్ వర్క్సు

ప్రొ: జి. హనుమంతరావు
నర్సరావుపేట

మా వద్ద క్యాంపు కాట్లు, ఈజీ చైర్లు, ఫోల్డింగ్ టేబిల్లు ఆఫీసు ఫర్నిచర్ సకాలములో సరసమైన ధరలకు అందజేయబడును. క్యాటలాగ్ ఉచితముగా పంపబడును.



ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు :
మర్కంటైల్ డిస్ట్రిబ్యూటర్సు, తెనాలి.

ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ లిమిటెడ్
స్టేషన్ రోడ్., అహమ్మద్‌నగర్

ప్రాంతీయ డిస్ట్రిబ్యూటరు:
మెస్సర్స్. దుర్గా డ్రగ్ స్టోర్సు,
వాసిరెడ్డి వెంకటాద్రి రోడ్డు, గాంధీనగరం, విజయవాడ-3, కృష్ణాజిల్లా.

అడివి బాపిరాజు పేర బందరులో కళాసంస్థ ప్రారంభం

—రసాభిజ్ఞుల ప్రశంసలు

(పురవిలేఖరి) బందరు, అగస్టు 13:— రాజమండ్రిలో ప్రిన్సిపాల్ ఓ. జె. కూల్డ్రే అభిమానవిద్యార్థిగా, సహాయనిరాకరణోద్యమవీరుడుగా, బందరులో కళావిద్యార్థిగా, ఆంధ్రజాతీయ కళాశాల ప్రిన్సిపాలుగా బందరు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ ముట్నూరి కృష్ణారాయ దర్బారు అంతేవాసిగా, కళా తపస్విగా కీర్తిచంద్రికల వెదజల్లుకొనిన అడివి బాపిరాజు స్మృతి చిహ్నంగా యిక్కడ లలితకళాపాఠశాలను ప్రారంభించారు.

ఈ ఉద్యమానికి శ్రీకంచి వాసుదేవరావు (చుక్కాని ఎడిటర్) అధ్యక్షులు. శ్రీ కె. ఆర్. కె. మోహన కార్యదర్శి. ఈ సంస్థ సహాయార్థం ఉదయం 'ఇదేమిటి' నాటకం అంబికా సిస్టర్సుచే పుత్తడిబొమ్మ పూర్ణమ్మ గేయ నాటిక ప్రదర్శనములు జరిగాయి.

శ్రీ బాపిరాజు పేర నెలకొల్పబడడానికి లలితకళా పాఠశాలకన్న మిన్నయైనది లేదని వారు నిర్ధరించి అందుకుపూనుకొన్నారు. ఈ ఉద్యమములో శ్రీతురగా వెంకట్రావు(గవర్నమెంటు ప్లీడరు) యింకా ఎందరో పెద్దలు ఉత్సాహ ప్రోత్సాహములు కల్పించి చేయూత నిచ్చారు.

ఈ ఉత్సవంలో పాల్గొనడానికి ప్రత్యేకంగా శ్రీ ఆదుర్తి సుబ్బారావు, శ్రీమతి సావిత్రీ గణేశన్ ఇక్కడకు వచ్చారు.

ప్రారంభోత్సవం శ్రీమినర్వాటాకీసుహాలులో మొన్న సాయంత్రం 3 గంటలకు ప్రారంభమయింది. మంత్రి శ్రీ యార్లగడ్డ శివరామ ప్రసాదు అధ్యక్షత వహించారు. తమకు ఆసుపత్రులు, ఆరోగ్యము తప్ప కళలు, కవిత్వాలు విషయం అంతగా తెలియదని మంత్రి చమత్కరించి, బాపిరాజుగారు కళాతపస్విగా వారి కీర్తి విన్నామని, వారిపేర స్థాపిస్తున్న లలితకళ పాఠశాల, ఆదర్శాల వ్యాప్తికిక్రృషిచేస్తూ, చిరకాలం వర్ధిల్లాలని తమ శుభాశీస్సులను అందజేశారు. శ్రీ ఆదుర్తి సుబ్బారావు(ప్రఖ్యాత సినీడైరెక్టరు) పాఠశాలా ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ బాపిరాజు సర్వతోముఖ ప్రజ్ఞా విశేషాలను గూర్చి బహుధా వర్ణించారు. అతను గీచిన గీటుయే చిత్రమై అతను పల్కిన పలుకే కవిత్వమైంటన్న శ్రీ విశ్వనాథవారి వాక్యాన్ని జ్ఞప్తికి తెచ్చారు. అడివివారి వర్ణచిత్రాలు, రేఖాచిత్రాల ప్రశస్తిని పొగిడారు. సింహళంకు మిషన్ వెళ్ళి వారు సేకరించిన బౌద్ధ చిత్రకళా ఖండాలను గురించి ప్రస్తావించారు.

సర్వతోముఖ ప్రజ్ఞా ధురీణుడైన బాపిరాజు నవలలను గుణవిశేషాలతో వరుసగా పేర్కొన్నారు. వారి పాటలను మధ్యమధ్య పాడారు.

వాల్ లోక మాస్టర్ ఆఫ్ ఆర్ట్సు అనీ, వారికి వారే ఒక విశ్వవిద్యాలయమనీ అన్నారు. ఆయనను ఆంధ్రా టాగూర్ అనటాన్ని తాను సహించ నన్నారు. సదా బాపిరాజు బాపిరాజే. అదొక శక్తిస్వరూప మని స్తుతించారు. బందరు శ్రీకృష్ణరాయ జమ్మూమసీదు దర్బారులో రాటు తేలిన ఆణిముత్యములలో బాపిరాజు ఒక రన్నారు.

వీరిపేర లలితకళా పాఠశాల బందరులో నెలకొల్పడంలోని ఔచిత్యాన్ని ఆయన మెచ్చారు. ఉచితంగా చిత్రలేఖనం నేర్పుతామన్నది సరి కాదని హెచ్చరిస్తూ, యథాశక్తి గురుదక్షిణ పుచ్చుకో వచ్చు — పుచ్చుకోవాలె నన్నారు శ్రీ ఆదుర్తి.

బాపిరాజు చిత్రపటాన్ని శ్రీమతి సావిత్రి ఆవిష్కరించారు. ఆ కళా తపస్వి చిత్రపటాన్ని ఆవిష్కరించటం తన అదృష్టమన్నదామె. తన జీవితంలో యీ రోజు మరపురాజాలనిదిన మన్నది. బెంగాలువారు టాగూరును వలె తమిళులు సుబ్రహ్మణ్య భారతినివలె ఆంధ్రులు తమవారిని గౌరవించడం ఇంకా నేర్వాలంటూ శ్రీ బాపిరాజు పేర ఒక ట్రస్టు ఏర్పడి వారి జీవిత ధ్యేయాల సాధనకు అర్థకృషి జరగటం అవసరమని ఆమె అన్నారు.

మంత్రివర్యులకు, అతిథు లిద్దరకూ అహ్వాన సంఘం పక్షాన శ్రీ కె. ఆర్. కె. మోహన్ సన్మాన పత్రాలను, సావిత్రీ సుబ్బారావులకు ప్రత్యేకంగా లిఖించిన వారి చిత్రాలను అందజేశారు. మంత్రికి మినర్వా పాలకవర్గం సన్మానపత్రం అందజేసింది.

శ్రీ సుబ్బారావు, శ్రీమతి సావిత్రులకు మినర్వా పాలకవర్గ పక్షాన మహిళా సేవామండలి పక్షాన శ్రీమతి కృష్ణవేణి, లైఫ్‌ఇన్సూరెన్సు సిబ్బంది లలితకళాశాల సన్మానపత్రా లందజేశారు.

తన కీ గౌరవం ప్రథమంగా తన జన్మస్థానం (కృష్ణాజిల్లాలో) కలగటానికి గర్విస్తున్నాననంటూ తాను శాయశక్తులా సాంఘికసేవచేస్తానని శ్రీమతి సావిత్రి పలికారు.

శ్రీ ఆదుర్తి తనకు యిచ్చిన స్వాగతానికి కృతజ్ఞత తెలుపుతూ, అచిరకాలంలో వీలైతే బందరులోనే లయన్సుక్లబ్బు సభ్యుడనై సేవా కార్యక్రమాలలో పాల్గొన ముత్సహిస్తున్నా నన్నారు.

కార్యదర్శి శ్రీ కోకా నారాయణస్వామి వందనా లర్పించారు.

శ్రీమతి సావిత్రీ గణేశన్‌కు స్థానిక లేడీస్ రిక్రియేషన్ క్లబ్ కూడా స్వాగతసత్కారం సమర్పించింది.

నాటకప్రదర్శనం

బందరు, అగస్టు 12:— శ్రీ అడవి బాపిరాజు మెమోరియల్ స్కూల్ ఆఫ్ ఆర్ట్సు ప్రారంభోత్సవ సందర్భంగా ఈసంస్థకు ఆర్థికసహాయార్థం మినర్వాహాలులో 'ఇదేమిటి' నాటకం విజయవాడ నవ్యకళామండలి వారిచే ప్రదర్శింపబడింది.

నటపరిచయోత్సవానికి శ్రీ ఆదుర్తి సుబ్బారావు అధ్యక్షత వహించగా శ్రీమతి సావిత్రిగణేశన్ పారితోషికమందించారు. ప్రధాన పాత్రధారి శ్రీ వెంకటేశ్వరరావు (ప్రసాద్ పాత్ర)కు తమ సినిమాలలో ప్రవేశమిస్తానని శ్రీ ఆదుర్తి వాగ్దానం చేశారు.

శ్రీమతి సావిత్రి — నాటకసమాజాలవారు మంచి నాటకాలు ప్రదర్శిస్తూ మంచి నటులను సినిమా రంగానికి అందజేయాలని కోరారు.

శ్రీ కె. ఆర్. కె.మోహన్ వందనాలర్పించారు.

స్వాతంత్ర్య దినోత్సవం

కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ల చిట్టి విజ్ఞప్తి

విజయవాడ, అగస్టు 13:— అగస్టు 15 స్వాతంత్ర్య పర్వదినాన్ని మహోత్సవంగా వాడవాడలా జరపాలని కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ల చిట్టి నేడొక విజ్ఞప్తి చేశారు.

పూజ్య బాపూజీ నాయకత్వాన కాంగ్రెసు మహాసంస్థ ఆధ్వర్యాన లక్షలాది భారత ప్రజానీకపు త్యాగ ఫలితంగా భారత స్వాతంత్ర్యం 1947 అగస్టు 15 న సిద్ధించింది. యావత్ భారత ప్రజానీకానికే కాక ప్రపంచ పీడిత ప్రజానీకానికి పర్వదినం. 1963 అగస్టు 15 నాటికి 16 సంవత్సరాలు నిండి, 17 వ సంవత్సరంలో అడుగు పెడుతున్నాము. ఈ పదునారేండ్లలో మన ప్రియతమ నాయకుడు పండిత నెహ్రూ నాయకత్వాన ప్రపంచ శాంతికి కృషి చేస్తూ దేశంలో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడానికి కాంగ్రెసు ప్రభుత్వాలు అవిరళకృషి చేస్తున్నవని ప్రకటనలో వివరించబడింది.

ఈ సమయంలో ఆకస్మికంగా మన సరిహద్దులపై చైనా కమ్యూనిస్టు ముష్కరులు దాడిచేశారు. ఈనాటికి సైన్యాలను కేంద్రీకరిస్తున్నారు. దేశ రక్షణ, సరిహద్దుల భద్రత ఈనాడు మన ప్రథమ కర్తవ్యం. ఎన్ని త్యాగాలైనా చేసి మన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలి. నెహ్రూ ప్రభుత్వాన్ని బలపర్చాలి. చైనా సైనికులను తరిమికొట్టేదాక, విశ్రమించబోమని శపథం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

సత్యవాడలో మిడిల్‌స్కూలు ప్రారంభం

సత్యవాడ, అగస్టు 13:—తణుకు తాలూకా సత్యవాడగ్రామంలో 10వ తేదీని పరిషద్ మాధ్యమిక పాఠశాలప్రారంభోత్సవం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు చేశారు. ఈ సందర్భంలో సభకు శ్రీ కర్రి పుల్లయ్య నాయుడు అధ్యక్షతవహించారు.

1, 2, 3ఫారాలలో 150మంది విద్యార్థులు చేరారు. సత్యవాడ, చిలకపాడు, వేలివెన్ను, కాల్దరి, వట్లూరు గ్రామములకు ఈ స్కూలు అత్యంతోపయోగకరమని పరిషత్ అధ్యక్షుడు అన్నారు.

శ్రీమతి పెన్మెత్స సూర్యకాంతమ్మ విందు చేశారు. (మ. వి.)

లయన్స్‌క్లబ్

బందరు, అగస్టు 13 :—శ్రీమతి సావిత్రీగణేశన్‌ను శ్రీ సుబ్బారావును నిన్న బందరులయన్సు క్లబ్బువారు ఆహ్వానించారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ దాలిపర్తి సుబ్బారావు అధ్యక్షత వహించగా, సీనియర్ లయన్ శ్రీ ముదుమూరు శేషగిరిరావు అతిథుల నెరుకపరిచారు.

శిల్పవిద్యా గ్రంథాల సరఫరాకై అభ్యర్థన

భద్రాచలం, అగస్టు 13:— స్వర్ణకారుల సంఘం యిచ్చట శ్రీ గణపతిస్థపతిగారి అధ్యక్షతన సమావేశమై రానున్న సంవత్సరమునకుకార్యవర్గమును ఎన్నుకున్నారు. శ్రీయుతులు శ్రీ వి. విశ్వనాథం(అధ్యక్షులు),మందరపు వీర్రాజు (ఉపాధ్యక్షులు), బెజ్జంకి అప్పారావు(ప్రధానకార్యదర్శి), మందరపు సూర్యనారాయణ(కోశాధికారి), మరి పదిమంది కార్యవర్గ సభ్యులు.

స్వర్ణకారుల పిల్లలకు ఉచిత విద్యాసౌకర్యములు, చేతి పనులకు గ్రాంటులు, వ్యవసాయ ఉత్పత్తికి బంజరు భూములు, శిల్ప పనులునేర్చుకొను విద్యార్థులకు గౌరవవేతనములు, శిల్పవిద్యా గ్రంథములు సప్లయి చేయుటకై ప్రభుత్వాన్ని సమావేశంలో కోరారు.

సుమారు 150మంది స్వర్ణకారులు హాజరైనారు.

బస్సురూటు మార్చాలని టెక్కలి వర్తకసంఘం విజ్ఞప్తి

టెక్కలి, అగస్టు 12:— ఇక్కడ 9వ తేదీని జరిగిన వర్తకసంఘ సమావేశంలో ప్రతి బస్సు నౌపడా రైలుస్టేషన్‌కు పోయి సిమ్మట ఆటు నౌపడా రోడ్డువైపు యిటు టెక్కలి దిశకు వెళ్ళునట్లు బస్సు రూట్లు మార్చ వలసిందిగా కోరుతూ తీర్మానించారు.

రైలు దిగి టెక్కలి చేరగోరే ప్రయాణీకులు మిగుల శ్రమపడుతున్న సంగతి అధికారులకు తెలియజెయ్య బడింది. ప్రస్తుతము రాజపురం—టెక్కలి, పలాస — టెక్కలి, మందసా — టెక్కలి, నౌపడా స్టేషన్ తప్పించి పోవుచున్నవి. వాని మార్గము స్టేషనుకు మరలించిన అరమైలు మాత్రము ఎక్కువవుతుంది.

మద్రాసు దిశకు పోయే ఉత్తరాలు తుదిసారిగా ఉదయము క్లియరెన్సు టెక్కలిలో ఏర్పాటు చేయవలసిందని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

శ్రీ ఖజానా కోదండరావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ మహ్మద్ అహ్మద్ హసన్ జాఫ్రి కృతజ్ఞత చెప్పారు. (మ. వి.)

అష్టావధానం

కాకినాడ, అగస్టు 13:—'సాహిత్యలహరి' ఆధ్వర్యాన మొన్న ఉదయం స్థానిక దివ్యజ్ఞాన సమాజ మందిరంలో పి. ఆర్. ప్రభుత్వ కళాశాల సంస్కృతోపన్యాసకులు శ్రీ పేరాల భరతశర్మఅష్టావధానం చేశారు.

శ్రీ బండారుతమ్మయ్య అవధానానికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి, సామవేదం శ్రీరామమూర్తి, జ్ఞానానందకవి, నేమాని శ్రీరామశాస్త్రి, గండికోట జోగినాథం, యన్. టి. పి. రాఘవాచార్యులు, కనకదండి గోపాలకృష్ణశాస్త్రి, వడ్డాదిసత్యనారాయణమూర్తి పృచ్ఛకులుగా వ్యవహరించారు.

సాహిత్య లహరి కార్యదర్శి శ్రీరామకృష్ణ భరద్వాజ శ్రీ శర్మను నూతన వస్త్ర ములతోనూ, పండిత శాలువతోనూ సత్కరించారు.

అష్టావధాన ప్రారంభంలో "సాహిత్యలహరి" ఉపాధ్యక్షులు శ్రీకొమ్మూరి వేణుగోపాలరావు సదస్యులకు స్వాగతం చెప్పారు.

కో-ఆపరేటివ్ స్టోర్సులో 98 బస్తాల అమోనియా గల్లంతు

రిజిష్ట్రారుచే రికార్డుల స్వాధీనం

ఇరగవరం, అగస్టు 13 :— తణుకు తాలూ ఇరగవరం గ్రామ కో—ఆపరేటివ్ స్టోర్సులోను సొసైటీలోను డబ్బు దుర్వినియోగపరచబడినదని, సుమారు రు. 30,000 సరుకు సొమ్ము కనబడుట లేదని ఈ జూన్ నెలలో 31 టన్నుల అమ్మోనియాను యిరగవరం గ్రామ రైతులకు అమ్మకుండా ఎవ్వటనో అమ్మివేసి, గ్రామరైతుల పేర్లు వ్రాశారనే ఆరోపణలతో గ్రామ రైతు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ వంక సత్యనారాయణ ఫిర్యాదు చేశారు.

అందుపై భీమవరం డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ శామ్యూల్‌రాజు 7 వ తేదీని ఇరగవరం గ్రామం వచ్చి సొసైటీ స్టోర్సులను నిర్వహిస్తున్న శ్రీ మంగిన అప్పారావు, శ్రీమేడపాటి వెంకటరెడ్డి గారు సంజాయిషీ తీసుకుని రికార్డులను తనిఖీచేసి, ప్రైమ ఫేసి కేసుగలదని ప్రకటించిరికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

స్టాకు అమ్మకం రిజిస్టరులు తనిఖీ చేయుగా 98 స్వర బస్తాల అమ్మోనియా వగైరా ఎరువులు తరుగు కనబడుతోందని రైతుల పేర వ్రాసిన బిల్లులపై రైతుల సంతకములు లేవని, సరుకు తెచ్చిన రోజుకన్న ముందు రోజున వ్రాసిన బిల్లులు కలవని చెప్పారు.

సొసైటీ స్టోర్సులను నిర్వహిస్తున్న శ్రీ గంధం సుబ్బారావు విచారణ సమయంలో గ్రామంలోలేరు. పిటీషనర్ల తరఫున అనేకమంది రైతులు వచ్చి సాక్ష్యమిచ్చారు. (మ. వి.)

మంగళగిరి, అగస్టు 12:— కృష్ణా కెనాల్ పెదవడ్లపూడి మధ్య రైల్వేలైను ప్రక్క ఒక శవం పడివుండినట్లు వార్తతెలిసి మంగళగిరి పోలీసు వెళ్ళి దర్యాప్తుచేసి శవమును పరీక్షనిమిత్తము హాస్పిటల్‌కు తీసుకు వచ్చారు. శవంపై గాయాలు కలవట. (మ. వి.)

టెండరు ప్రకటన

ఇందుమూలమున ఎల్లరకును తెలియగలందులకు ప్రకటించునదేమన, దిగువ డిపోలో ఉన్న దిగువ తెల్పిన రకములు, మొత్తముల కలప దక్షిణ కూర్నూ డివిజన్, హన్సూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు గారిచేగాని వారిచే అధికారపరచబడిన ఏ ఇతర ఆఫీసరుగారిచేగాని బహిరంగ వేలమున అమ్మబడును.

డిపో స్థానము	అమ్మకపు తేది, టైము	అమ్మకమునకు ఉన్న మొత్తము
కూర్గు కలప డిపో, హన్సూరు	1963, అగస్టు 26, సోమవారం, 27, మంగళవారం, 28, బుధవారం. అమ్మకము ప్రతిదినము ఉ. 10 గం.లకు ప్రారంభించబడును.	(1) టేకు 40,000 ఘ. అ. లు
		(2) బీటి 8,000 ఘ. అ. లు
		(3) హొన్నె 15,000 ఘ. అ. లు
		(4) మద్ది 30,000 ఘ. అ. లు
		(5) నంది 10,000 ఘ. అ. లు
		(6) ఇతర రకములు 25,000 ఘ. అ. లు
		(7) సైజులు 8,000 ఘ. అ. లు

గమనిక : షిప్‌మెంట్ రకపు బీటీ ఏదియు అమ్మకమునకు లేదు.

గమనిక: 1. మొత్తములు ఇంచుమించుగ ఉండును.
2. అమ్మకపు షరతు, నిబంధనల వివరములు మామూలుగనె యుండును. వివరములు గల ప్రకటన కాపీని, దరఖాస్తుపైన దక్షిణకూర్గు డివిజన్, హన్సూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగారి వద్దనుండి ఆఫీసు దినములలో ఆఫీసు వేళలందు పొందవచ్చును.
3. బాకీ పడినవారి (Defaulters) కంపకూడ తిరిగి అమ్మబడును.
4. బాకీపడినవారు అమ్మకములో పాల్గొనుటకు అనుమతించబడరు.
5. అమ్మకములో మొదటిసారిగ పాల్గొనువారు తాము సాధారణముగ నివసించుచున్నచోట ఆస్తి కలిగియున్న చోట్లపైన జూరిడిక్షన్ కలిగియున్న తహసిల్దార్, గ్రామ పంచాయత్ చైర్మన్, తాలూకా బోర్డు, మ్యునిసిపాలిటీ, ప్రకటిత ప్రదేశము ప్రెసిడెంటు వద్ద నుంచి ఐడెంటిఫికేషన్ సర్టిఫికేటును పొంది దానిని అమ్మకమును నడుపు ఆఫీసరుగారి ముందుగాని వారిచే అధికారపరచబడిన ఏ ఇతర ఆఫీసరుగారి ముందుగాని హాజరు పెట్టవలెను.

(సం.) డి. జి. వెస్లే,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
దక్షిణ కూర్గు డివిజన్.

పరమానందము

గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి కొనికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!



గమనిక : డబ్బా మూతను పూర్తిగా తీయండి. లోపల పాలను గాజు జాడీ లోకో గిన్నె లోకో వంచండి.

గొల్లభామ మార్కు
పూర్తి మీగడగల తియ్యని గడ్డ పాలు
NESTLÉ
నెస్సల్ ఉత్పాదన
JWT-NP 2658(B)

స్వాతంత్ర దినోత్సవ అభివందనములు!





సోల్ డిస్ట్రిబ్యూటర్సు : ది ఓరియంటల్ కార్బోనిక్ యాసిడ్ గ్యాసు ఇండస్ట్రీసు, కొప్పురావూరు, గుంటూరు జిల్లా

సోల్ డిస్ట్రిబ్యూటర్సు ఆంధ్రప్రదేశ్ : నేషనల్ గ్లాసు బాటిల్ కంపెనీ, బొంబాయి.

ఆథరైజ్డు సైకిల్ డీలర్సు : సెన్ అండ్ పండిట్ లిమిటెడ్ వారి రాలీ, రాబిన్‌హుడ్ సైకిల్సు, T.I.&M. సేల్సువారి హెర్క్యులెస్, ఫిలిప్స్ సైకిల్సు

యింకా అన్ని రకముల సైకిల్సు, సైకిల్ సామానులు, సోడాగ్యాసు, సోడాబుడ్లు, మెషినులు ఎస్సెన్సులు, పౌడర్సు సరసమైనధరలకు హోల్ సేలుగాను, రిటైలుగాను విక్రయించబడును.
రిపేరింగ్ గ్యారంటీగా చేయబడును.

ది ఓరియంటల్ ఫొటోగ్రాఫిక్ & సైకిల్ స్టోర్సు

పార్కురోడ్-విజయవాడ-1. ఫోన్ నెం. 728. గ్రాము: CONVEYANCE
బ్రాంచి: O.P. & C. స్టోర్సు, బస్సుస్టాండు దగ్గర-గుంటూరు. ఫోన్ నెం. 531

రుచైనది, సువాసన గలది

తుఫాన్

కేసరియా పత్తి నం. 36

రిజిస్టర్డు నం. 176758

తాంబూలంలో చర్వణానికి మిక్కిలి గిరాకీ గల పొగాకు; అనుకరణలను చూచి వెంగపోకండి - కొనేముందు ట్రేడ్ మార్కును గమనించండి.

సల్‌గూరాం కాశీనాథ్

వర్తకులు, లాల్పుర వారణాసి.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఈ క్రిందివాటికి స్టాకిస్టులు :

Payen TALBROS GUARANTEED GASKETS — "పేయన్‌టాల్ బ్రస్" గాస్కెటు యూనిట్లు

Kirloskar — "కిర్లోస్కర్" తన్‌వాల్వు బేరింగులు

SuperSeal — "సూపర్‌సీల్" ఆయిల్ సీల్సు

WELLWORTHY — "వెల్వర్తీ" పిస్టన్సు, రింగ్సు అండ్ సిలిండరు లైనర్సు

WI — వీలు యిండియా (డన్‌లప్) వీల్ డిస్కులు

అన్నిరకములైన మోటారు సామానులు మా వద్ద లభించును.

భారత్ ఆటో మొబైల్సు

ఫోన్ : 2388 గ్రామ్ : BHARATANTO

రాజగోపాలాచారి వీధి - విజయవాడ-2.

హెడ్ ఆఫీసు :

పైనీర్ ఆటోమొబైల్సు, ట్రంకురోడ్, గుంటూరు.

భారత-చైనా సరిహద్దు వివాదం :

పెకింగ్ విధానాలపై 'ప్రావ్దా' తీవ్ర విమర్శ

మాస్కో, ఆగస్టు 14 :— భారత-చైనా సరిహద్దు వివాదాన్ని సాధ్యమైనంత తొందరగా సంప్రదింపులద్వారా పరిష్కరించుకోడానికి నిరాకరిస్తూ సరిహద్దులో ఉద్రిక్తతను మరింత రెచ్చగొట్టడానికి చైనా ప్రయత్నిస్తున్నదని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నిన్న ఖండించింది.

"అణ్వస్త్ర యుద్ధం, ప్రపంచ మానవాళి" అనే శీర్షిక క్రింద ఒక వ్యాసాన్ని ఆ పత్రిక ప్రకటించింది.

నూతన సమాజాన్ని సృష్టించడానికి అణ్వస్త్ర యుద్ధం ఉపయోగపడుతుందని చైనా వాదిస్తున్నదనీ సరిహద్దు సందర్భంగా భారతదేశంతో వచ్చిన వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి చైనా ప్రయత్నించక పోవడానికి కారణం ఆ దేశ విధానమేనని, అందుచేతనే అణ్వస్త్రపాటవ పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికపై సంతకం చేయడానికి తిరస్కరించడమేగాక క్యూబా ప్రతిష్టంభనను తొలగించి మరొక ప్రపంచ మహాయుద్ధం రాకుండా తప్పించి నందుకు రష్యాను చైనా దూయబట్టుతున్నదనీ ప్రావ్దా విమర్శించింది.

భారత — చైనా సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించక సరిహద్దులో ఉద్రిక్తతను చైనా రెచ్చగొట్టుతున్నదని స్పష్టంగా మొట్టమొదటసారి ప్రావ్దా ఖండించినదనీ, ఈ ఖండన, రష్యా తన తటస్థ విధానాన్ని మార్చి ఇండియావైపు మొగ్గుతున్నటుల సూచిస్తున్నదనీ అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా చైనా అంగీకరించడానికి నిరాకరించినందున ఇండియాలో అభివృద్ధి నిరోధకశక్తులు యుద్ధసన్నాహాలుచేయవలసిందిగా కోరుతున్నాయనీ, పశ్చిమ దేశాలతో మరింత సన్నిహిత సంబంధం నెలకొల్పుకో వలసిందిగా ప్రచారం సాగిస్తున్నాయనీ మూడురోజుల క్రిందట ప్రావ్దా ఒక వ్యాసం ప్రకటించింది.

సరిహద్దు వివాదం ఇండియాలో అభివృద్ధి నిరోధక శక్తులకు ఒక వరంపంటిదని ఆ పత్రిక అభివర్ణించింది.

నిన్నటి వ్యాసంలో ప్రావ్దా ఒక అడుగు ముందుకు వెళ్లింది. సరిహద్దు వివాదాన్ని చైనా మరింత రెచ్చగొట్టుతున్నదని ఆ పత్రిక ఖండించింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికపై చైనా సంతకం చేయకపోవడం వల్ల ఆ దేశం శాంతికి పెద్ద ప్రమాదంగా తయారైనదనీ, యుద్ధ ప్రియులకూటంలో చైనా చేరినదనీ, ఈ విధానంచేత కమ్యూనిజం మంచిది కాదని హెచ్చు ప్రచారం చేయడానికి అవకాశం కలిగినదనీ, ఈ పరిణామాలకు చైనా తనను తానే నిందించుకోవలసి ఉంటుందనీ ఏది ఏటుల ఉన్నా సహజీవన ప్రాతిపదికపై కమ్యూనిస్టు ఉద్యమం తప్పక నడుస్తుందనీ, ప్రావ్దా వివరించింది.

శ్రీ అర్షద్ హుస్సేన్

ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్‌గా నియామకం

కరాచీ, ఆగస్టు 14:— ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్‌గా శ్రీ అర్షద్‌హుస్సేన్‌ను నియమించారు. శ్రీ హుస్సేన్ ఇప్పుడు సోవియెట్‌లో పాకిస్తాన్ రాయబారిగా వుంటున్నారు.

ప్రస్తుతం ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్‌గావున్న శ్రీ అగాహిలాలీ స్థానంలో శ్రీ హుస్సేన్‌ను నియమించారు. శ్రీ హిలాలీ బ్రిటన్‌లో పాకిస్తాన్ హైకమిషనర్‌గా నియమింపబడ్డారు.

వేల్పూరులో మిడిల్ స్కూలు ప్రారంభం

తణుకు, ఆగస్టు 13:— తణుకు తాలూకా వేల్పూరు గ్రామంలో వేల్పూరు పూర్వ విద్యార్థి సంఘం కృషితో, గ్రామస్థుల సహకారంతో పరిషత్ మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవము 10వ తేదీని పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడుచే గావించబడినది.

1,2,3 తరగతులలో 100మంది వరకువిద్యార్థులుచేరారు. వేల్పూరు గ్రామం 15,000జనాభా కలిగిమేజర్ పంచాయతీగావున్నది. ప్రారంభోత్సవ సభకు శ్రీ పెనుమర్తి వెంకట్రామన్న అధ్యక్షతవహించారు. బిల్డింగుకమిటీ అధ్యక్షుడు శ్రీ ఆరుమిల్లి వెంకటరత్నం శ్రీ బాపినీడుకు సన్మానపత్రం సమర్పించారు.

శ్రీయుతులు కర్రి పుల్లయ్యనాయుడు, కొమ్మూరి వేణుగోపాలరావు, అనిసింగరాజు శ్రీరామమూర్తి, శ్రీమతి సూర్యకాంతమ్మ, పాఠశాలకు శుభాకాంక్షలుచెపుతూ ప్రసంగించారు.

పూర్వవిద్యార్థిసంఘం ప్రెసిడెంటు శ్రీ గుణ్ణం శేషగిరిరావు వందన సమర్పణ కావించారు. (స. వి)

అగ్నిప్రమాదంలో 8 ఇళ్లు నష్టం

పోరంకి, ఆగస్టు 14:— విజయవాడకు ఆరుమైళ్ల దూరంలోగల పోరంకి గ్రామంలో మంగళవారం సాయంకాలం ఎనిమిదిఇళ్ళు అగ్నిప్రమాదానికి గురిఅయినవి. ఇంటివద్ద ఎవరు లేని సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సుమారు ఆరువేలరూపాయలనష్టం జరిగినట్లు అంచనా వేయబడింది.

హైదరాబాద్, ఆగస్టు 13:— కోదాడ పంచాయతీ సమితి ఆర్థిక, పన్నుల కమిటీ ఇటీవల సమావేశమై అనంతగిరినుంచి శాంతినగర్‌కు రోడ్డు నిర్మించడానికి రు. 9,080 లు మంజూరు చేసింది.



రిన్‌టాన్ తాంబూల మాత్రలు

వడిశము, కఫము, అజీర్ణము, వికారము హరించు; శ్రేష్టమైన సువాసన గలవి.......

యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్, మదరాస్-7

స్వాతంత్ర్య శుభాకాంక్షలు



Dalima

శుద్ధ వెన్న బిస్కట్లు

పరిశుద్ధమైన వెన్నతో చెయ్యబడ్డ బిస్కట్లు ఇవి మాత్రమే

దాలిమా బిస్కట్లు మీకు అదృష్టాన్ని తేవచ్చు

మీరు కొన్నె కార్టన్ ఒక బహుమతి కూపన్ ఉండవచ్చును. దాన్ని మాకు పంపండి. మేము మీ కొక భారత ప్రభుత్వపు రు. 5/-ల ప్రైజుబాండును కేవలం ఉచితంగా పంపుతాము. అది మీకు రు. 7,500/-ల వరకు గెలిచిపెట్టవచ్చును.

పటియాలా బిస్కట్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లి., రాజ్‌పుర (పంజాబ్)

1. ఏక ఏజన్టు/స్టాకిస్టు : మెస్సర్స్. జైన్ ట్రేడింగ్ కార్పొరేషన్, 39, పెద్దచెట్టివీధి, తిరుచ్చి—8 (ద. ఇండియా). ఏరియా : తంజావూరు, తిరుచ్చి, రామనాడ్, మదురై, తిరునల్వేలి, నాగర్‌కోయిల్ జిల్లాలు.
2. స్టాకిస్టులు : మెసర్స్. శాంతి కమర్షియల్ ఏజన్సీస్, మయూరం (తంజావూరుజిల్లా), మద్రాసు. ఏరియా : తంజావూరు జిల్లా.
3. స్టాకిస్టులు : మెస్సర్స్ షాసైన్ మల్ జూటాజీ జైన్, జనరల్ మర్చంట్సు, 71, తూర్పు అవనిమూల వీధి, మదురై (మద్రాసు). ఏరియా : మదురై (మద్రాసు).
4. స్టాకిస్టులు : మెస్సర్స్. షాసోగాలాల్ చంగన్ రాజ్ అండ్ కంపెనీ, జనరల్ మర్చంట్లు, పేటపేట, సేలం (మద్రాసు). ఏరియా : సేలం జిల్లా.



ఇంకను ఎక్కువ సౌభాగ్యప్రదమైన భవిష్యతుకు ప్రతిన

ఈ పదునారవ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున, నాజూకైన వాయిల్ చీరలను తయారుచేసే ఖటావ్ కంపెనీవారు, జాతిని పీర్యాగేసరులైన మన జవాన్లను అభినందిస్తున్నారు. జాతీయరంగంలో మేము కృషిచేయడానికి, నిర్విరామంగా కృషిచేస్తూనే ఉండటానికి ఈ 15 వ ఆగస్టున ప్రతిన పూనుతున్నాము... ఎందువల్లననగా, పనిచేయడంలోనే ఇంకను సౌభాగ్యప్రదమైన భవిష్యత్తు, శాంతియుత జీవనము ఆధారపడి ఉన్నవి. జాతి, ఉజ్జ్వల భవిష్యత్తుతో, ఆశావిశ్వాసాంతో శుభ సౌభాగ్యములు పొందగలుగునని మేము గాఢంగా నమ్ముతున్నాము.

ఖటావ్ వాయిల్సు

విజయసిద్ధికి ప్రతినపూనండి. అధికంగా ఉత్పత్తిచేయండి అధికంగా నిలవ చేయండి

ఖటావ్ మెకంజీ స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ లి.,

S.STA'S-KMS-329

ఫోన్: 32396 పర్యూషన్ పర్వ పలన తంతి: 'Necklace'
పనివేళలలో తాత్కాలికపు మార్పు
1963, ఆగస్టు 16, 17 & 19 — ఉ. 9-30 నుంచి మ. 12-30 వరకు, మ. 2-00 నుంచి సా. 5-00 వరకు
1963, ఆగస్టు 20 — ఉ. 9-30 నుంచి మ. 12-30 వరకు మాత్రమే.
1963, ఆగస్టు 21 & 22 — ఉ. 9-30 నుంచి మ. 12-30 వరకు, మ. 2-00 నుంచి సా. 5-00 వరకు.
1963, ఆగస్టు 23 — సంవత్సరాది అగుటచే సెలవు.
బాపాలాల్ అండ్ కంపెనీ
వజ్రముల వర్తకులు, మాన్యుఫాక్చరింగ్ జ్యుయలర్సు
రత్నాల బజార్. మద్రాసు - 3.




DHANA
ధనా మోటార్లు & పంపుసెట్లు
మేము అన్ని రకముల పంపుసెట్లను మోటార్లను తయారు చేసెదము.
ధనా ఇంజనీరింగ్ ఇండస్ట్రియల్స్
అంగప్పురి వీధి, పొల్లాచి పో. ఆ., కోయంబత్తూరు జిల్లా.


అనుషంగిక అభ్యుదయము

మానవజాతి సంస్కృతి ఉదయించిన నాటినుండి లలితమైన శిల్పంలో లోహపు పనులలో నిగూఢమైన కళాకౌశలాల్లో ఉత్కృష్ట కళాఖండములైన దంతపు పనులలో తమ సున్నితమైన కళానైపుణ్యాన్ని కౌశలాన్ని ప్రకటించి ప్రసిద్ధిచెందింది. నవ్య భారతదేశానికి ఈ మహాప్రసాదంకంటె ఆధునిక సాంకేతికానుగ్రహం కావాలి. దేశానికి సాంకేతిక విజ్ఞాన రహస్య జిజ్ఞాస అవసరము.
విదేశీయ సాంకేతిక విజ్ఞాన రహస్య జిజ్ఞాసతో భారతదేశపు హస్తలాఘవాన్ని మేళవించి 14 సంవత్సరాలక్రితం మురుగప్ప & సన్స్‌వారు ప్రపంచ ప్రఖ్యాతిచెందిన ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ యు.కె. వంటి కంపెనీలేగాక వాటి అనుబంధ సంస్థలయొక్కయు సహాయ సౌహార్దాలతో ఒక ఉత్పత్తి సంస్థకు శంకుస్థాపన చేశారు. నేడు టి.ఐ. ఆఫ్ ఇండియా సంఘమువారి ఉద్యమంలో స్టీలుస్ట్రిప్ రోలింగ్, ట్యూబ్ తయారీ, సైకిళ్ళ ఉత్పత్తి, సైకిళ్ళకు కావలసిన విడి భాగాలు మరియు ఇండస్ట్రియల్ చెయిన్స్ తయారుచేస్తారు.
...ఈ అనుషంగిక వ్యవస్థ ప్రగతికై అభ్యుదయ దేశాలతో మన దేశమైత్రిని విశదీకరిస్తూంది.
TI
ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు
ఈ సంస్థలకు స్వంతదారులు: టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, ట్యూబ్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఇండియా, ది రైట్ సాడిల్స్ ఆఫ్ ఇండియా, టి.ఐ. మెటల్ సెక్షన్స్. అనుబంధ సంస్థలు: టి.ఐ. డైమండ్ చెయిన్స్ లిమిటెడ్. టి.ఐ. మిల్లర్ లిమిటెడ్.

'గ్రామసీమలలో వైద్య సేవకు డాక్టర్లు ముందు రావాలి'

మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ ప్రబోధం

బందరు, ఆగస్టు 12:— పల్లెసీమల్లో వైద్య సేవ చెయ్యడానికి డాక్టర్లు చొరవతో ముందుకు రావాలని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ బందరుతాలూకా గూడూరు పంచాయతీ సమితి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి శంకుస్థాపన చేస్తూ ప్రబోధించారు.

ఈ సభకు శ్రీ ఎస్. వి. జి. వరదాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీ పిన్నెంటి పమిడేశ్వరరావు (యం. యల్. ఏ.) పతాకారోహణ చేశారు.

అధ్యక్షులు శ్రీ వరదాచార్యులు ఇలా చెప్పారు: "1958 లో ఖిళ్ళడ బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ చిన్నకోట వెంకటేశ్వరరావు యీ సంస్థ స్థాపన విషయమై నాతో ప్రస్తావించారు. నేను రు. 10,000 — విరాళమివ్వగలనని చెప్పాను. గూడూరులో పెట్టటం సమంజసమని యీ స్థలాన్ని సూచించాము. కొంత ప్రభుత్వవిరాళం సెం. 44,స్థలం కొంత రైతుల (గారిపర్తి వెంకటసుబ్బయ్య) విరాళం లభించింది.

"అనంతరం స్వర్గీయ శ్రీ కె. వి. రమణయ్య-నాయుడు ప్రోత్సాహంతో యీ పూనికకు పునాది పడింది. ఆయన చరమ దశలో చివరి రోజున సైట్ స్థలం రిజిస్ట్రీ జరిగింది. 1959 లో నా వంతు రు. 10,000 — ట్రెజరీలో జమకట్టినాను. అనంతరం కొన్ని అభ్యంతరాలు జాప్యాలు జరిగాయి. నా విరాళాన్నిబట్టి యీ సెంటరుకు నాపేరు పెట్టవలసి వుంది. అది నెరవేర్చవలసిన భారం ప్రభుత్వంమీద వుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవి. షరతు చెల్లించకపోతే డబ్బు రిఫండుకోరే హక్కు నాకు గలదు. రాజాగారిజన్మస్థానము యీ గూడూరు, ఈ ఆరోగ్య కేంద్రం వారిచే శంకుస్థాన చేయడం సముచితం".

పంచాయతీ సమితి స్వాగత పత్రాన్ని శ్రీ బి. నిరంజనరావు అధ్యక్షులు అందజేశారు. గూడూరు పంచాయతీపక్షాన స్వాగతపత్రమును యూపిని వీరరాఘవరావు అధ్యక్షులు చదివారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం "ఈ రోజున వేదఘోషతో, శాస్త్రప్రకారం శ్రీ రాజావారిచే శంకుస్థాపన జరగటంతో ఇక నిర్విఘ్నంగా సాగుతుందని ఆశించవచ్చు. రూల్సుకు అనుకూలంగా 2 ఎకరాల భూమి, రు. 10,000 — సమకూరిందిగనుక, ఇక జాప్యం లేకుండా భవన నిర్మాణం వగైరా పనులు పూర్తికాగలవు. పంచాయతీ రాజ్యం వ్యవస్థ ఏర్పడిన అనంతరం అనధికారులే మీముందు నిత్యమూ తిరుగుతూ ప్రజోపయోగ కార్యక్రమాలు సాగించటం చూస్తున్నారు.

"త్వరలో ఈ కేంద్రం పరిపూర్ణత చెంది మీకు సేవచేయగలదని ఆశిస్తున్నాను. బందరు ప్రభుత్వ ఆసుపత్రిపై రద్దీ తగ్గగలదే గాని ఇట్టి సంస్థలు ఎన్నిటికైనా తావువున్నది. బందరులో లయన్సు క్లబ్ రోటరీక్లబ్ వంటి ప్రజాహిత సంస్థలు పెక్కువిధాలుగా విరాళాలతో ఆస్పత్రులకు తోడ్పడుతున్నా యింకా ఎందరికైనా పని వున్నది" అని ఆయనచెప్పారు.

శ్రీ నిరంజనరావు మాట్లాడుతూ యీ ప్రాంతాల సమస్యలు మురుగుపోక, పంటసేరు రాక సదుపాయాల విషయమై సమగ్ర పరిశీలనకు తోడ్పడాలని కోరారు.

ఈ సంస్థను గూర్చిన ప్రాథమిక సంకల్పం, 1958 నుండి నేటివరకూ జరిగిన కార్యక్రమాలను, జరిగినకృషినీ శ్రీ రావు తెలియచేశారు. ఈ కేంద్రం భవన నిర్మాణమై డాక్టర్ నియమింపబడి, జీపు వగైరా సమస్త పరికరాలతో నెలకొల్పబడడానికి మంత్రి తోడ్పడాలని కోరారు.

శ్రీ పమిడేశ్వరరావు స్థానిక శాసనసభ్యుడు తన ప్రసంగంలో రైతుసమస్యలు—పీటవనరులు, డ్రెయినేజి, కావలసిన అభివృద్ధిని గూర్చి ప్రస్తావించారు.

శ్రీ నాయుడు నాగేశ్వరరావు (మున్సిపల్ కౌన్సిలర్ బందరు) మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల అవసరాలు, సమితులఆధ్వర్యాన జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గూర్చిచెప్పారు.

శ్రీ బృందావనం నారాయణాచార్యులు—(ఆయుర్వేద వైద్యులు, గూడూరు) రేవుపట్టణంగా వుంటున్న నాటినుండీ స్థల పురాణాన్ని వివరించారు. రాజాగారు, ఆరోగ్యమంత్రిగా వుంటూ వారి పితామహ మాతామహులకు ప్రీతిపాత్రమైన ఆయుర్వేద పద్ధతి వైద్యవ్యాప్తికి చేయూత నివ్వాలని కోరారు.

మంత్రి శ్రీ శివరామప్రసాద్ తమ ప్రసంగంలో ఇలా చెప్పారు:

"నేని రోజు యీ ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేయడం నా అదృష్టమనుకుంటాను. కారణం గూడూరు నా జన్మస్థానం. ప్రాతిపదికతో కృషిచేసిన శ్రీ రమణయ్య నాయుడు లేకపోవటం విచారకరం. చాలా సమితులలో ప్రైమరీ హెల్తు సెంటరును గూర్చి తగాదాలు వస్తూన్నవి. ఇక్కడ సమిష్టిగా యీ ఏర్పాటుకు కృషి జరుగుతున్నందుకు అభినందిస్తున్నాను. ప్రాథమిక కేంద్రం బాధ్యతలు గురుతరమైనవి. రోగాలు రాకుండాచూడ్డం, వస్తే నివారించటమూ అనే రెండుబాధ్యతలుఉండటంచే ఆరోగ్య కేంద్రం ఎక్కువ ఉపయోగకారి. 200 వరకూ డాక్టర్ కొరత వున్నది. డాక్టర్లు గ్రామాలలో సేవచేయడానికి చొరవ చూపాలి, ఇక్కడ నియమింపబడే డాక్టరుకు చికాకు కలిగించక సహకరించాలని కోరుతున్నాను. ఆతని విధ్యుక్త ధర్మాలతో జోక్యం పెట్టుకొనుట ప్రజలకు మంచిది కాదు. పేరు పెట్టడం విషయంలో తగాదాను గూర్చి పరిశీలించి శ్రీ వరదాచార్యులు పేరు పెట్టడానికి కృషిచేస్తాను. పీటవనరులు వగైరా సమస్యలపై తోటి మంత్రికి నచ్చచెప్పి సాయ పడగలను".

శ్రీ వరదాచార్యులు ముగింపు ప్రసంగంలో రాజాగారి హామీకి కృతజ్ఞత తెలిపారు. నా పేరు పెట్టాలని పట్టుదల ఎందుకు అంటే ప్రభుత్వం చెప్పినమాట, షరతు నెరవేర్చుకోవటమే నా ధ్యేయము. పేదితే సంస్థకు నాపేరు పెట్టండి, లేదా అసలు పేరే వద్దు అంటూ ముగించారు.

శ్రీ వీర్రాఘూరి నాగభూషణాచార్యులు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు వందనసమర్పణచేశారు. (మ. వి.)

తెలుగునాడు

రంగంపేట

తూర్పు గోదావరిజిల్లా, రంగంపేటలో 10వ తేదీన, స్థానిక పంచాయతీబోర్డు సభ్యుడు శ్రీ మేడిసెట్టి రామమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో పంచాయతీ విస్తరణాధికారి శ్రీ పి. ఎస్. వెంకట్రావు ప్రసంగిస్తూ గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం, రక్షణ గ్రామీణ బ్యాంకుల ప్రాముఖ్యం గురించి చెప్పారు. స్త్రీ—పురుషులందరూ పోటీలో సభ్యులుగా చేరి స్వయంకృషితో దేశాభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు. అప్పటికప్పుడే సభలో 100 మంది గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం రక్షణ గ్రామీణ బ్యాంకులలో సభ్యులుగా చేరారు. దళపతి శ్రీ పిలూరి వెంకట నారాయణ వందనసమర్పణ చేశారు. (మ. వి.)

ఖమ్మం

ఖమ్మంజిల్లా గిరిజన సలహాసంఘం ఏర్పడింది. శ్రీ యం. అసదుల్లా సయీద్ కలెక్టరు (అధ్యక్షులు), భద్రాచలం గిరిజన డిప్యూటీ డైరెక్టరు (కార్యదర్శి), శ్రీయుతులు కె. వి. రామారావు (అశ్వారావుపేట), జలగం వెంగళరావు(ఖమ్మం), మహమ్మద్ తాశీలు(కూసువరం), శీలం సిద్ధారెడ్డి, కోటపున్నయ్య, శ్రీమతి వాణీ రమణారావు, శివశాస్త్రి, అందరు జిల్లా అధికార్లు సభ్యులుగా వున్నారు. (మ. వి.)

వేలివెన్ను

తణుకు తాలూకా వేలివెన్ను గ్రామంలో 7వ తేదీ రాత్రి రైతుసంఘ ఆధ్వర్యమున శ్రీ చిట్టూరి వెంకట్రావు అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు సంకు అప్పారావు, వి. వి. యస్. శర్మ నిర్బంధపొదుపు పథకాన్ని, అధికపన్నులను ప్రజలు వ్యతిరేకించవలసినదిగా ఉద్బోధించారు. రైతులు నిర్బంధపొదుపు పథకాన్ని, వ్యతిరేకించుటకు తమ సంసిద్ధత ప్రకటించారు. శ్రీ ఈర్పిన సుబ్బారావు అభివందనగోలర్పించారు. (మ. వి.)

తణుకు

తణుకు రోటరీక్లబ్ 10—8—63 సాయంత్రము తణుకు మెడికల్ అసోసియేషన్ హాలులో రొటేరియన్ డాక్టర్ జి. సోమరాజు అధ్యక్షతను సమావేశమయింది. రొటేరియన్ వి. విశ్వేశ్వరరావు "ప్రపంచ శాంతికి దేశభక్తి మార్గము" అను అంశంపై ప్రసంగించిరి. శ్రీ ముళ్ళపూడి రాయుడు అభివందనములు అర్పించిరి.

తణుకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యమున అఖిలభారత యువజన కాంగ్రెస్ 8 వ వార్షికోత్సవము తణుకు క్లబ్‌లో 9 వ తేదిని శ్రీ పంచెద్దు సుబ్బారావుగారిధ్యక్షతను జరిగినది. సంగీత పోటీలు జరిగినవి. స్త్రీలలో లంక శకుంతల, తాతాబత్తుల శ్రీదేవిగార్లకున్నూ, సి. హెచ్. సుబ్బారావు, యుంగువ భీమేశ్వరరావు గార్లకు పురుషులలోను, ప్రథమ ద్వితీయ బహుమతులు యిచ్చిరి. శ్రీయుతులు యర్రమిల్లి నరసింహారావు, బొద్దాని తుంబన్న, కాట్రగడ్డ రాజులు యువకుల కర్తవ్యాన్ని గూర్చి ప్రసంగించారు. (మ. వి.)

విజయవాడ

పటమటలంక కోదండ రామాలయ ధర్మకర్త, ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు శ్రీ అవనిగడ్డ సత్యనారాయణస్వామి మరణమునకు సంతాపము ప్రకటించే నిమిత్తం సభ ఆంధ్రప్రదేశ్ అగ్నికులక్షత్రియసంఘ ప్రధాన కార్యదర్శి డాక్టరు అవనిగడ్డ నాగభూషణం అధ్యక్షతను జరిగినది. విజయవాడ పట్టణ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అవనిగడ్డ హనుమంతరావు ప్రసంగించారు. శ్రీ కన్నా వెంకటేశ్వరరావు, డాక్టరు వల్లభుని నాగేశ్వరరావు, నడకుదిటి అప్పారావు వర్మ, నడకుదిటి వెంకటేశ్వరరావు, డాక్టరు ఎ. పి. రంగా, ఎల్. వి. రాఘవయ్య, ఎ. సుబ్బారావు, శ్రీ సత్యనారాయణస్వామి మాట్లాడిన పిదప సంతాపతీర్మానం చేశారు.

ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం

బందరు, ఆగస్టు 12:— ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థిసంఘం ఈయేటి కార్యక్రమాలకు శ్రీ వేటూరి కామేశ్వరరావు (అడిషనల్ సెషన్సు జడ్జి, కృష్ణాజిల్లా) ప్రారంభోత్సవం చేశారు.

ప్రిన్సిపాలు శ్రీ మేదలి శివకామయ్య సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కామేశ్వరరావు తెలుగులో తమ ప్రసంగంలో పాశ్చాత్యతత్త్వవేత్తలనుండి, మనువు మున్నగు ప్రాచ్యస్మృతి కర్తలనుండి పెక్కు ఉదాహరణలిస్తూ విద్యార్థుల ప్రవర్తనా క్రమం ఎలా వుండాలో నిర్ధారించారు.

జాతీయగీతంలోని 'సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం సస్యశ్యామలాం అనే వాక్యాల ప్రాశస్త్యం పేర్కొంటూ దేశ స్వాతంత్ర్యం సముపార్జనా సంరంభంలో అందరితోపాటువిద్యార్థులనూ చదువులను వీడి త్యాగాలు చేయమన్నారనీ, స్వాతంత్ర్యం వచ్చిన దరిమిలా యీనాడు సాగుతున్న ఆర్థిక స్వావలంబనా సంరంభంలో మన నాయకులకు బాసటగా నిలచి, పైజాతీయగీత వాక్యాలు ఫలించేలాగ కృషిచేయాలన్నారు. యువకులు విద్యార్థి దశలో ఆలసత్వానికి తావీయక, నియమ, నిగ్రహాలు పాటించి తాము పూనిన శాఖలో ప్రావీణ్యం సంపాదించి ఉత్తమ భావిపౌరులుగా పరిఢవిల్లాలని కోరారు.

విద్యార్థి కార్యదర్శి వందనా లర్పించారు.

టెక్నీషియన్ల కోర్సు ముగింపు

ఈ వారారంభంలో ఎ. జె. కె. ఇండస్ట్రియల్ స్కూలులో నడిపిన ఎమర్జన్సీ టెక్నీషియన్ల కోర్సు—8 మాసాలకో ముగిసిన సందర్భమున అమంత్రణోత్సవం జరిగింది.

స్థానిక సివిల్ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. టి. జ్ఞాన ప్రకాశం, అమంత్రణోపన్యాసమిస్తూ, తమ వృత్తిలో నిజాయితీ పై అధికారుల యెడల వినయసంపత్తి కలిగి మెలగమని హితవొసంగారు.

ఇండస్ట్రియల్ స్కూలు కరస్పాండెంట్ శ్రీ ఆర్. ఓ. ఎల్. నరసింహమూర్తి, స్వాగతం చెప్పారు ప్రధానాతిథికి.

రెండు సంవత్సరాల కోర్సు సీనియర్ డ్రాఫ్ట్స్‌మన్, క్రొత్తగా చేరుతూన్న జూనియర్లుకు, స్వాగతం వేడుకలు ఏర్పాటుచేశారు. (మ. వి.)

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం సహకార భూమి తనఖా బ్యాంకు డైరెక్టర్ల సమావేశం శ్రీ కడియాల రాజగోపాలరావు (అధ్యక్షుడు) అధ్యక్షతన జరిగింది. సుమారు రు. 54,000—లు అప్పు దరఖాస్తులను మంజూరు చెయ్యడమైనది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (సహకార భూమి తనఖా బ్యాంకు సబ్ రిజిస్ట్రారు భీమవరం) స్థానిక సబ్‌రిజిస్ట్రారు శ్రీ జి. రామారావునుండి చార్జి తీసుకున్నారు. శ్రీ రామారావు గోదావరం బదిలీ అయింది.

విశాఖపట్టణం

విశాఖ కల్చరల్ ఫోరం సభ్యులు ఆదివారం విశాఖ ట్యుటోరియల్ కాలేజీలో సమావేశమైనారు. ఫోరం అధ్యక్షుడు శ్రీ డి. వి. సుబ్బారావు (అడ్వొకేటు), సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని అమెరికన్ హిస్టరీ విజిటింగ్ ప్రొఫెసర్ లూయిస్ ఎ. ఆర్. ఏట్ అమెరికాలోని ప్రముఖ గ్రంథకర్తల, రాజనీతివేత్తల సార్వత్రికృషిని గురించి ఉపన్యసించారు. శ్రీ ఏట్ సతీమణి కూడా సమావేశానికి హాజరైనారు.

"వివేకానందుని మానసిక వైపరీత్యాలు!"

అమెరికాకు వెడుతున్న శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి ప్రకటన

తెనాలి, ఆగస్టు 14 :— అమెరికాలో పర్యటనకు ఆ ప్రభుత్వంచే ఆహ్వానింపబడినజర్నలిస్టు, న్యాయవాది శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిని స్థానిక న్యాయవాదసంఘం సన్మానించింది. సందర్భంలో శనివారం సబ్‌కోర్టులో జరిగిన ఈ సభకు గుంటూరు జిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి అధ్యక్షత వహించారు.

అమెరికాలోని న్యాయశాఖలకు చెందిన సంస్థలను, పత్రికాకార్యాలయాలను పరిశీలించేనిమిత్తం రెండు మాసాలు పర్యటించడానికి ఆ ప్రభుత్వం శ్రీ గోపాలకృష్ణమూర్తిని ఆహ్వానించింది.

సభికులకు న్యాయవాదసంఘం అధ్యక్షులు శ్రీ చింతమనేని శివరామయ్య చౌదరి స్వాగతం పలికారు.

శ్రీ గోపాలకృష్ణమూర్తి అమెరికాలో పర్యటించనున్నందుకు అభినందిస్తూ, శ్రీయుతులు వై. వెంకటరావు, జి. రంగనాయకులు, బి. కనకసుందరశర్మ, (అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్) ఎస్. మల్లికార్జునరావు, జి. రాజేశ్వరరావు, సుబ్బారావు మరి కొందరు ప్రసంగించారు.

శ్రీ ఎం. జాన్ పద్యాలు చదివారు. కార్యదర్శి శ్రీ డి. రాజేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

శ్రీ గోపాలకృష్ణమూర్తి సమాధానమిస్తూ తాను హిందువుగా జన్మించినందుకు సిగ్గుపడుతున్నా నన్నారు. ఈ మాట చెప్పుకోడానికి సిగ్గుపడ్డంలేదన్నారు. తనకు మతమనేది లే దన్నారు. భారతీయుడనుగా కూడా తాను అమెరికా వెళ్ళడంలే దన్నారు. చచ్చిపోయినపూర్వపు ఔన్నత్యాన్ని కీర్తించడంకోసం భారతదేశాన్ని గురించి భారతీయులను గురించి అబద్ధాలు చెప్పడానికి సిద్ధపడజాలనని ఆయన వక్కాణించారు. వివేకానందునిగూర్చి తన్ను అక్కడివారు అడిగేపక్షంలో ఆయనలోని లోపాలను, మానసిక వైపరీత్యాలను గురించి ఏమీ దాచకుండా చెప్పదలచుకున్నా నన్నారు.

సెన్‌క్లబ్ వారు, వెనుకబడిన తరగతులసంఘం వారు శ్రీ రెడ్డిబత్తుల రామిరెడ్డి, జిల్లాకోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కన్నెగంటి నాయకత్వాన మరికొందరు శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తికి సన్మానం చేశారు.

అమెరికా పర్యటన ముగిసిన పిదప ఇంగ్లండులో అయిదు రోజులు పర్యటించవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వం శ్రీ గోపాలకృష్ణమూర్తిని ఆహ్వానించింది. ఆయన ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, ఇటలీ, హాలెండ్, డెన్మార్క్, స్విట్జర్లాండ్, యుగస్లావియా కూడా వెళ్ళదలచుకున్నారు.

ఆయన బొంబాయినుంచివాషింగ్టన్‌కు 15 వ తేదీని విమానంలో వెడతారు.

సభలు — సమావేశాలు

బందరు రోటరీ క్లబ్ ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవంనాడు పిల్లలకు తుండ్లు, ఆటవస్తువులు, టాయిలెట్ సామానులు ప్రభుత్వ హెడ్ క్వార్టర్సు ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, మిఠాయిలు పంచిపెడతారు.

ఆత్యయిక పరిస్థితిలో ఉపాధ్యాయుల కర్తవ్యం

గుడివాడ సభలో సూచనలు

గుడివాడ, ఆగస్టు 13:— గుడివాడ పంచాయతీ సమితి ప్రాథమికోపాధ్యాయుల సమావేశం మున్సిపల్ హైస్కూలులో యిటీవల జరిగింది. సమావేశమునకు సమితి అధ్యక్షులు శ్రీ అద్దెపల్లి వెంకట సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. తూర్పు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. నాగేశ్వరరావు సభను ప్రారంభిస్తూ, ఉపాధ్యాయులు ప్రస్తుత ఆత్యయిక పరిస్థితులలో చేయవలసిన విధులను గురించి చెప్పారు. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కరేటి సీతారామయ్య చైనా దురాక్రమణను గురించి, స్వచ్ఛంద సేవాదళములు, రక్షణబ్యాంకులనుసమర్థతతో నిర్వహించుటకు ఉపాధ్యాయులు తోడ్పడ వలసిన విధానమును గురించి ప్రసంగించారు.

ఉపాధ్యాయుల యిబ్బందులను, కవీపవు కోర్కెలను సానుభూతితో పరిశీలించగలమని సమితి అధ్యక్షులు ఉపాధ్యాయులకు హామీయిస్తూ, ప్రాథమిక పాఠశాలలను ఆదర్శవంతముగా నడుపుటకు తోడ్పడవలసినదిగా అర్థించారు. సమితి సిబ్బంది, శ్రీయుతులు యం. రాఘవయ్య, యస్. ఖ. బి. యం. యల్. నారాయణప్ప, సమితి విద్యాశాఖాధికారి పుపాధ్యాయుల తరపున శ్రీయుతులు జనార్దనరావు, కె. పి. రామయ్య, డి. శామ్యూల్, యం. డేవిడ్ ముచ్చటించారు.

రక్షణదళాలు, రక్షణ బ్యాంకులు

గుడివాడ పంచాయతీ సమితిలో యిప్పటికి 4400 మంది సభ్యులుగా వాలంటీరు దళములలో 3000 మంది సభ్యులు, రక్షణ బ్యాంకులలో తమ పేర్లను నమోదు చేయించారు. జూలై నెల ఆఖరుకురక్షణబ్యాంకులలో రు1245 లు నిలవయున్నది. అత్యవసర కమిటీ అధ్యక్షులు అందరూ రక్షణబ్యాంకుల నిధులలో పోస్టాఫీసులలో సేవింగ్సు ఎక్కౌంటులను ప్రారంభించుటకు తీర్మానించారు.

కడపజిల్లా కాంగ్రెసు సభ్యత్వం

హైదరాబాద్, ఆగస్టు 12:— కడపజిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి కడపజిల్లాలో కాంగ్రెసు సభ్యత్వం సంఖ్య 13,125 అని నేడిక్కడ ప్రకటించారు.

హైదరాబాద్, ఆగస్టు 13 :— నిజామాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ నటరాజన్ ఎక్సైజ్ నగర్‌లో గురువారం కుటుంబ నియంత్రణ సంఘం శాఖకు ప్రారంభోత్సవం జరిపారు.

మా ఖాతాదార్లకు, అభిమానులకు ఎల్లరకును స్వాతంత్ర్య దినాభినందనలు
తంతి: THIYAGAM పో. బా. నం. 551
ఎస్. ఎస్. అండ్ ఎం. మాయాండి నాడార్,
క్రొత్త, పాత గన్నీలు హెస్సియన్ గుడ్డ, హెస్సియన్ సంచులు, జ్యూట ధారముల టోకు, చిల్లర వ్యాపారులు
హెడాఫీసు: 24, అర్మేనియం రోడ్డు, మద్రాసు-13 ఫోన్: 51501
బ్రాంచి ఆఫీసు: 110, అదియప్ప నాయకన్ వీధి, మద్రాసు-1 ఫోన్: 31638


సరసమైన చార్జి మరియు సకాలములో రవాణాకు
యం. జి. బ్రదర్సు
లారీ సర్వీసు ద్వారా
ఈ క్రింద కనుబరచిన కేంద్రములకు మీ సరుకులు పంపండి.
హైదరాబాద్, విజయవాడ, బెంగుళూరు, మద్రాసు, కోయంబత్తూరు సేలం, మదురై, ఈరోడు, తంజావూరు, తిరుచ్చి, బరంపురం, విజయనగరం, మరియు ఈ మధ్యగల యితర 165 ముఖ్యపట్టణములకు
హెడ్ ఆఫీస్: ఎమ్మిగనూరు (కర్నూలు జిల్లా)
మా ఏజెంట్లు:
M/s. హిందూస్తాన్ ట్రాన్సుపోర్టు, కోయంబత్తూరు
M/s. శ్రీ వెంకటేశ్వర ట్రాన్సుపోర్టు, హసన్
M/s. భారత్ మోటార్ పార్సెల్ సర్వీసు, రాజమండ్రి

వ్యవసాయ మితవ్యయం ప్రారంభానికి

ఉర్‌సుస్
సి-325 మార్కు II డీసెల్ ట్రాక్టరు:
వాతావరణం ఎట్లావున్నా, ఉర్‌సుస్ ట్రాక్టరు ప్రారంభించే పని అదే.
యజమానికి లభించే అద్భుత ఫలితాలలో ఇది ఒకటి. నమ్మకమైన డీసెల్ పవరు అయినా లీటరులు ఎక్కువవని జరగటం. పేద్యానికి సంబంధించిన అప్పనములో ఉర్‌సుస్ డబ్బు ఆదాచేస్తుంది.
మీ పొలంలో ప్రదర్శనకు లోకల్ డీలరును అడగండి.
Esco

ఫారం ఎక్విప్‌మెంట్
ఎస్కోఫారం ఎక్విప్‌మెంట్
యూనిట్లు లోప రహితమైన సామగ్రిక పనితనానికి, డిజైనుకు ఎస్కార్ట్సు గ్యారంటీ ఇస్తుంది.
ఎస్కార్ట్సు లిమిటెడ్, అగ్రికల్చర్ డివిజన్ (సేల్స్ అండ్ సర్విస్) 18/4, మథురా రోడ్డు, ఫరిదాబాద్ (పంజాబు)
"ఉర్‌సుస్" ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, సర్వీసింగుకు— మరియు అన్ని ట్రాక్టర్లకు అనగ ఉర్‌సుస్ [ట్రాక్టర్లకు, ఫర్గూసన్ ట్రాక్టర్లకు] స్పేరుపార్ట్సు మొదలగువాటికి ఎస్కార్ట్సు కంపెనీ ఏజంట్లు.
లక్ష్మీ ఇంజినీరింగ్ కార్పొరేషను,
నం. 3-4-423/5, నారాయణగూడ,
హైదరాబాదు.
A.A.

అపురూపాలను మించిన అందం

సాన్ఫొరైజ్డ్ పాప్లిన్లు: గోల్డ్ డ్రింక్, బ్లూ బర్డ్, ఎవర్ బ్రైట్, గుడ్ షైన్.
షర్టింగులు: స్ట్రైప్, డాబీ, చెక్స్ పైజమా.
ధోవతులు: రాజా స్పెషల్, రాణీ స్పెషల్, ప్లాటినమ్, కామరాజ్.
సూటింగ్‌లు: గబర్డిన్. వోవెన్ కలర్డ్ బుట్టాన్
ప్రింట్స్: ప్రింటెడ్ లాన్‌లు, వాయిల్స్, పాప్లిన్స్. స్క్రీన్ ప్రింట్ సారీస్. లినో బుట్టాలలో 2x2 ఫ్యాన్సీ ఫుల్ వాయిల్స్

SANFORIZED
Arvind Quality Fabrics
అరవింద్ మిల్స్ లిమిటెడ్
అహమ్మదాబాద్

కానుకొలను ప్రొడక్షన్సు వారి
అడ్రసు మార్పు
మా ఆఫీసు హైదరాబాదునుండి 61 బి, కల్పక మహల్,
ఉస్మాన్ రోడ్, టి. నగర్,
మద్రాసు-17 కు మార్చబడినది.
హెడ్డాఫీసు: కె. వి. సుబ్రహ్మణ్యం,
మచిలీపట్నం. ప్రొప్రయిటరు.

17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున
మా ఖాతాదారులందరికి హృదయపూర్వక అభినందనలు
శ్రీ దుర్గా విలాస్
అబిద్ రోడ్డు : : హైదరాబాద్
ఉత్తమమైన మాంసాహార హోటల్.
ఎయిర్ కూలర్సుతో ఇటీవలనే అభివృద్ధిపరచబడింది.
CONFIDENCE

సరిహద్దులో అప్రమత్తత

పరిస్థితిని శ్రద్ధతో గమనిస్తున్నామని రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 14:— ఇండియా—చైనా సరిహద్దులో సంభవిస్తున్న పరిణామాలను శ్రద్ధతో గమనిస్తున్నామని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ నిన్న పార్లమెంటు సలహాసంఘం ఇష్టాగోష్ఠి సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఉత్తర సరిహద్దులో పరిస్థితిని వివరిస్తూ సరిహద్దు పొడుగునా చైనీస్ సేనల కేంద్రీకరణ గత యేడాదికంటె చాలా హెచ్చుస్థాయిలో జరిగిందని, గడిచిన కొద్ది నెలల్లోను భారత సరిహద్దుకు చాలా చేరువలో చైనావారు ఆయుధ గిడ్డంగులను కూడా నిర్మించుకుంటూ వచ్చారని, రహదారులను కూడా నిర్మించుకున్నారని శ్రీ చవన్ వివరించినట్లు తెలుస్తున్నది. అన్నిటికన్న ప్రధానమైన విషయం ఏమిటంటే తమంత తామై ప్రకటించిన విస్సైనికమండలంలోనికి కూడా చైనావారు తిరిగి ప్రవేశించారు.

ఆరు పర్వత యుద్ధ దళాలను నిర్మించడానికై రక్షణశాఖ సాగిస్తున్న కృషి సంతృప్తికరంగా కొనసాగుతున్నదని శ్రీ చవన్ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి 100 కోట్ల రూపాయల మేరకు పెరగవచ్చునని కూడా ఆయన చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి 60 కోట్ల రూపాయల మేరకు మాత్రమే ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ లో నిర్బంధ ఎన్. సి. సి. పథకం అమలు

: x :

చారిత్రాత్మక సంఘటన అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అభివర్ణన

హైదరాబాద్, ఆగస్టు 14:— సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్బంధ ఎన్. సి. సి. శిక్షణ పథకానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రారంభోత్సవం జరిపారు.

దాదాపు ఆరువేల అయిదువందల మంది విద్యార్థి సైనికులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఎన్. సి. సి. డైరెక్టరు, ఎయిర్ కమొడోర్ సత్యనారాయణ సైనికులచేత ఎన్. సి. సి. ప్రమాణం స్వీకరింపజేశారు.

ముఖ్యమంత్రి వివిధ విభాగాలను సందర్శించారు. సైనిక వందనాన్ని స్వీకరించారు.

దేశమంతటా నిర్బంధ ఎన్. సి. సి. శిక్షణ పథకాన్ని ప్రవేశపెట్టడం చారిత్రాత్మక సంఘటన అని విద్యార్థి సైనికుల నుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సరిహద్దులలో ప్రమాదం రానున్న సమయంలో ప్రతి ఒక్కరు దానిని ఎదుర్కొనడానికి సంసిద్ధులవటం ముఖ్యమన్నారు.

నేడు విద్యార్థి సైనికుల ముఖాలలో తాను చూచిన సముచితోత్సాహం, దేశం ఎన్నటికీ దురాక్రమణ దారునకు లొంగదని, రుజువు చేస్తున్నదని వక్కాణించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి, రక్షణమంత్రి అందజేసిన సందేశాలను డైరెక్టరు చదివి వినిపించారు.

భార్యను హత్యచేసి, ఆత్మహత్య చేసుకొన్న యువకుడు

నెల్లూరు, ఆగస్టు 14 :— ఇక్కడికి సమీపములో గల ఒకూటూరు పాలెమువారిలో యువదంపతులు దుర్మరణం పొందిన వార్త వచ్చింది. దాసరి నరియన్న (25) తనభార్య లక్ష్మమ్మ అనే నరియమ్మ (18) గొంతు కోసి చంపివేశాడు. ఆదివారం అర్ధరాత్రి తన యింటిలో నిద్రపోతుండగా గొంతు పిసికి చంపివేశాడు. వెంటనే అతడు ఉరి పోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మరునాడు అతని తండ్రికి ఈ వార్త తెలిసింది. అతడు వచ్చి తలుపులు బద్దలుకొట్టి లోపలకు ప్రవేశించాడు. కొడుకు శవం త్రాడుకు వ్రేలాడుతున్నది. కోడలు నేలమీద చచ్చి పడివున్నది.

నెల్లూరు రూరల్ పోలీసువారు గ్రామం పంచాయితీ ప్రెసిడెంటు శవ పంచాయితీ జరిపారు. రెండు శవాలను నెల్లూరులోని ప్రభుత్వ హాస్పిటల్‌కు పరీక్ష నిమిత్తం పంపారు. నరియన్న వ్రాసిన చీటీ ఒకటి పోలీసువారికి దొరికింది. ఆ చీటీలో తనకు, భార్యకు కొంతకాలంగా స్పర్థలు ఉన్నవని, ఆదివారం రాత్రి సహితం కలహించుకున్నామని వ్రాసివుంది.

తాజ్‌మహల్ గ్రూప్ ఆఫ్ హోటల్సు
సికింద్రాబాద్ - హైదరాబాద్
మేనేజిమెంటు
తమ హృదయపూర్వక స్వాతంత్ర్య దిన అభినందనలను
అసంఖ్యాకమైన మిత్రులకు. అభిమానులకు ఖాతాదారులకు
అందజేస్తూ, వారి నిరంతర ఆదరాభిమానములను ఆకాంక్షిస్తున్నారు.

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భాన మా ఖాతాదారులకు, అభిమానులకు
ఎల్లరకును మా శుభాకాంక్షలు.
మంచి సువాసనగల
గణేశ దర్బార్ బత్తి
పుష్పలీలా రోస్ దర్బార్ బత్తి
హరినాథ్ దర్బార్ బత్తి
పుష్పలీలా అగర్ బత్తి
బ్రాంచ్.
పి.బి.నం. 641.
బెంగళూరు-2
ది న్యాషనల్ ఫ్లాగ్ పర్‌ఫ్యూమరి వర్క్స్
పి.బి.నం. 4, చింతామణి (మైసూరు స్టేట్)

శుభసందేశం
వి.యస్.యస్. పిక్చర్స్ వారి
పుత్తమ తెలుగు చిత్రం

జ్ఞానేశ్వర్
మా రాబోవు తెలుగు చిత్రాలు
గోపాలకృష్ణ
తుకారాం
అమృత్‌మంథన్
వి.యస్.యస్. ఫిలిమ్స్, గాంధీనగర్, విజయవాడ.3.

అశోక్ మహల్
రాజమండ్రిలో
15-8-63
మ్యాట్నీతో ప్రారంభం
మెట్రో గోల్డెన్ మేయర్
విలియం వైలర్స్
బెన్ హర్
(టెక్నికలర్ సినిమా స్కోప్)
ప్రతిరోజూ
2 ఆటలు
శని, ఆదివారములు
3 ఆటలు
18-8-63, 23-8-63 తేదీలలో
ఉదయం గం 9 లకు ఆటకలదు

17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో
అందరికీ మా హృదయపూర్వక శుభాకాంక్షలు!
★
అతిత్వరలో

షణ్ముఖ్ ఫిలిమ్సు వారి
ఏక్ దిల్ సౌ అఫ్సానే
రాజకపూర్, వహీదారెహ్మాన్ మొదలగువారు
సంగీతం: శంకర్, జైకిషన్
నిర్మాత, దర్శకత్వం: ఆర్. సి. తల్వార్

సందీప్ చిత్రావారి
ఆజ్ ఔర్ కల్
అశోక్‌కుమార్, సునీల్‌దత్, నందా, తనూజ్ మొదలగువారు
సంగీతం: రవి
నిర్మాత అండ్ దర్శకత్వం: వసంత జోగ్‌లేకర్

మా రాబోవు యితర చిత్రాలు:

నందా ప్రొడక్షన్స్‌వారి
దేవానంద్ నటించిన
తీన్ దేవియన్
సంగీతం: యస్. డి. బర్మన్
దర్శకత్వం: అమర్ జీత్

యస్. సి. ఫిలిమ్స్ సమర్పించు
ఐరన్ మాన్ (ధారాసింగ్)
ధారాసింగ్, జీవన్, నిషి మొదలగువారు
దర్శకత్వం: కేదార్ కపూర్

హాలిడే ఇన్ రంగూన్
అశోక్‌కుమార్, [illegible], [illegible], [illegible] మొదలగువారు నటించినది.
సంగీతం: చిత్రగుప్త — దర్శకత్వం: నానుభాయిభట్.

ఫౌలద్
[illegible] దారాసింగ్, [illegible],
[illegible] మరియు [illegible]

థీఫ్ ఆఫ్ బాగ్దాద్
నటవర్గం:
[illegible] మరియు హెలెన్ మొదలగువారు

వెరైటీ పిక్చర్సు
గాంధీనగరం : : విజయవాడ-3
రేవతి

నేడే చూడండి

రాజలక్ష్మి ప్రొడక్షన్స్‌వారి
RAJALAKSHMI PRODUCTIONS
మహోజ్జ్వల చలనచిత్రము
ఈస్ట్‌మన్ కలర్ దృశ్యములతో
[illegible]
బందిపోటు
ఎన్.టి.రామారావు రాజనాల నాగయ్య గుమ్మడి రేలంగి రమణారెడ్డి వంగర కృష్ణకుమారి ఇ.వి.సరోజ గిరిజ మీనాకుమారి
దర్శకుడు విఠలాచార్య నిర్మాతలు సుందర్ లాల్ నహతా, డూండీ
మాటలు పాటలు మహారథి సంగీతం ఘంటసాల కళ కృష్ణారావు. కెమెరా రవికాంత్ ఎడిటింగ్ ప్రకాష్

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATA SESHIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

File Copy
Dept. of Information and Public Relations, A.P.

ANDHRA PRABHA, CHITTOOR



ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

నదినీటి మీదుగా నడచివెళ్ళిన వృద్ధ బౌద్ధ మాత

సైగాన్, ఆగస్టు 16— శ్రీమతి త్రాన్ తేవాంగ్ అనే 82 సంవత్సరాల వృద్ధ బౌద్ధమాత బుద్ధదేవుని ప్రార్థించి ఆయన ఆశీస్సుతో కొన్నివందల గజాల వెడల్పున్న, ఒక్కొక్కచోట 30 నుండి 40 గజాల వరకూ లోతున్న మెకాంగ్ నది జలాన్ని దుమావామాత్రం నీటిలో దిగినట్లు కన్పడుతూ, నది ఈవలి ఒడ్డునుంచి ఆవలి ఒడ్డువరకూ నడిచి వచ్చిందని ప్రత్యక్షసాక్షులు ప్రకటించారు.

సంపుటి: 26 — సంచిక: 225 ★ చిత్తూరు: శనివారం 17-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

పూర్వంకన్నా హెచ్చుగా సరిహద్దున చైనా సేనల సమీకరణ

సైనిక స్థావరాలు చాలా మరింత ఇవతలగా నిర్మించినట్లు లోక్ సభలో ప్రధాని నెహ్రూ వెల్లడి

కొలంబో సూచనలే కాక తమ మాటకూడా తప్పారని వ్యాఖ్య

"భారత-చైనా సరిహద్దున నిస్సైనిక మండలంగా ప్రకటించిన ప్రాంతంలో అధికసంఖ్యాకంగా సైనిక స్థావరాలను నిర్మించి, శత్రుచర్యలకు దిగుతూ, సరిహద్దు ప్రాంతాలలో వేగులపనులు సాగిస్తూ చైనావారు కొలంబో ప్రతిపాదనలను ఉల్లంఘించటమే కాక తమకు తాముగా ఏకపక్షంగా చేసిన నిర్యుద్ధ ప్రకటనను కూడా ఉల్లంఘించారు."

ఢిల్లీ, ఆగస్టు 16— ప్రధాని నెహ్రూ నేడు లోక్ సభలో సరిహద్దున ముమ్మరంగా చైనా సేనల పేకరణపై ఒక ప్రకటన చేశారు. ఈనాడు మన సరిహద్దురేఖ పొడుగునా ఉన్న చైనా సైన్యాల బలగం అకారణంగా మనపై 1962 అక్టోబరులో దాడిచేసిన నాటి కన్నా ఎక్కువగా ఉన్నదని వివరించారు.

ప్రధాని నెహ్రూ లోక్ సభకు సమర్పించిన ప్రకటనలో, "చైనా సేనలు ఇలా పెంపొందించటమేకాక సైన్యాలను కొంత ముందుకు జరుపుతూ, భారత సరిహద్దుకు అత్యంతసమీపంలో కన్నాకూడా వస్తుపేతంగా ఉరికి బలీయమైన సైనిక స్థావరాలను, శిబిరాలను ఏర్పరుచుకోటం కూడా జరిగిందని వివరించారు.

"గత కొద్ది మాసాలలో సరిహద్దున భారత సరిహద్దుకు సమీపంగా బారకాసుల నిర్మాణాలు, ఫిరంగులు నిలిపే స్థావరాలు, మందుగుండు గిడ్డంగులు, విమాన స్థావరాలు, గత అక్టోబరు కన్నా చాలా ఎక్కువగా నిర్మిస్తూ, చైనా సైన్యాలు చాలా సన్నాహంలో ఉన్నవి.

రోడ్ల నిర్మాణం, భూగర్భంలో మంచి టెలిఫోన్ తంతితీగెలు అమరికలూ, ఒకదానికొకటి అందుబాటుగా వరుసగా భూగర్భంలోనే కందక మార్గాలు, ఇత్యాదులన్నీ చైనీయులు చాలా ఎక్కువగా ఇటీవల మన సరిహద్దు సమీపంలో నిర్మిస్తూ వచ్చారు.

భూతలంపైనా, ఆకాశంలోనూ కూడా చైనా భూతలవైమానిక సైనికులు భారత ప్రాంతాలలోకి ముఖ్యంగా ఇటీవలి మాసాలలో చాలా ఎక్కువసార్లు వేగుల చర్యలపై చొచ్చుకువస్తూ వచ్చారు.

ఈ సన్నాహాలన్నీ కూడా చైనీయులు భారత ఉత్తర సరిహద్దు సమీపంలో బలీయంగా నిలిచి, శాశ్వతంగా ఈ ప్రాంతీయ సంక్షుభితస్థితిలో ఉండేటట్లు చేయప్రయత్నిస్తున్నట్లు స్పష్టపరుస్తున్నాయి.

బలీయంగా సుస్థిరమొనర్చిన ఈ అగ్రశ్రేణి స్థావరాలను భారతదేశంపై మరొక దాడికి ఆధారాలుగా చేసుకొని ముందుకు చొచ్చుకొని వచ్చేందుకు కూడా చైనీయులు ప్రయత్నిస్తూ ఉండవచ్చును.

చైనీయుల అభిప్రాయమేమిటో తెలుసుకోటం దుర్గ్రాహ్యంగానే ఉన్నదికానీ, ఈ సైనిక సన్నాహాలు చైనా చేస్తున్న ఈ కోలాహలం అంతా, భారతదేశంపట్ల మిత్ర చర్యలు కావని మాత్రం స్పష్టంగా తెలుస్తున్నది" అని ప్రకటనలో తెలిపారు.

కొలంబో రాజ్యాలకు చైనా చేసిన ఆరోపణ

"భారత సరిహద్దున చైనా యుద్ధ సన్నాహాల వివరాలన్నిటినీ, కొలంబో సమావేశ దేశాల ప్రభుత్వాలకు తెలిపాను.

జూలై 17వ తేదీన చైనా ప్రభుత్వం పెకింగ్ లోని కొలంబో సమావేశ రాజ్యాల దౌత్యాధికారులకు అందజేసిన ఒక లేఖలో, "భారతదేశం సైనికంగా తమను రెచ్చగొట్టున్న" వివరాలంటూ కొన్ని ఆరోపణలను తెలిపినట్లు తెలుస్తుంది. ఇది వారి మామూలు అలవాటు ప్రకారం, తాము భారతదేశంపై తిరిగి దాడి చేయటాన్ని సమర్థించుకొనే దృష్టితో ముందే ఒక మిషి కల్పించి చూపటం క్రొత్తమేమీ. కేవలం ఆత్మరక్షణకై తీవ్రమైన చర్య తీసుకోవలసి వచ్చిందని 'నిరూపించడానికే' చైనా మామూలుగా వచ్చేదే కావచ్చును" అని శ్రీ నెహ్రూ ప్రకటనలో వ్యాఖ్యానించారు.

చైనాతో సరిహద్దు తగాదాను శాంతంగా పరిష్కరించుకోవాలన్న భారత ప్రభుత్వ వాంఛను పునరుక్తం చేస్తూ, చైనా, బుద్ధిమరలి తిరిగి శాంతిపథం పట్టవచ్చునన్న ఆశను నెహ్రూ వెల్లడించారు.

"గత అక్టోబరు, నవంబరు నెలల్లో ఆకారణంగా పెద్ద పెట్టున మన సరిహద్దుపై చైనా చేసినదాడి సందర్భం గుర్తులో ఉంచుకొని, ఈ యుద్ధప్రయత్నాలన్నిటి భావాన్ని మనం సమంగా అవగాహన చేసుకొని, వాస్తవిక పరిస్థితులను గ్రహించి, ఒడుదుడుకులు పడకుండా, గంభీరంగా సుదృఢనిశ్చయంతో, మన రక్షణ సన్నాహాలలో మనం ఉండి, మన భూభాగంపై ముందు ముందు ఎట్టి దాడి జరిగినా, దానిని సమర్థవంతంగా ఎదుర్కొని త్రిప్పికొట్టి మన భూభాగాన్ని రక్షించుకునేందుకు సన్నద్ధులమై ఉండాలి" అని ప్రధాని నెహ్రూ తన ప్రకటనలో తెలిపారు.

రాజ్యసభలో కూడా ఇట్టి ప్రకటననే ఒక దానిని నేడు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ చేశారు.

సరిహద్దు పరిస్థితిపై ప్రధాని ప్రకటన

నివారణకు లోక్ సభలో డాక్టర్ లోహియా విఫలయత్నం

ఢిల్లీ, ఆగస్టు 16—సరిహద్దు పరిస్థితిపై ప్రధాన మంత్రి లోక్ సభలో తన ప్రకటన చేయకుండా నివారించేందుకు సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాంమనోహర్ లోహియా నేడు విఫలయత్నం చేశారు.

కాంగ్రెస్ సభ్యుల అడ్డువవాళ్ళ గోల అవమ్మతిమధ్య డాక్టర్ లోహియా మాట్లాడుతూ, అవిశ్వాస తీర్మానాన్ని సభవారు పర్యాలోచించేవరకు ప్రధానమంత్రి ప్రకటనకు అవకాశమివ్వరాదని చెప్పారు.

ఆ ప్రకటనవల్ల అవిశ్వాస తీర్మాన ఉద్దేశం, అనగా ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు లాభదాయకమైన విధానానికి సంబంధించిన ప్రాథమిక ప్రశ్నలపై సవివరమైన చర్చకు అవకాశం—తల్లక్రిందులు కావచ్చునని అన్నారు.

ఉపసభాపతి శ్రీ కృష్ణమూర్తిరావు, డాక్టర్ లోహియా సూచనను త్రోసిపుచ్చుతూ, ఈ రోజు చేసే ప్రకటన వాస్తవానికి ముందు జరగబోయే చర్చకు సహాయపడుతుందని, వాస్తవంలో సభ్యుల కోర్కెలను పురస్కరించుకొని ప్రధాన మంత్రి సభవారికి యిచ్చిన హామీ కారణంగా ప్రకటన చేస్తున్నారని వివరించారు.

ముఖ్యమంత్రి తప్ప మరే మంత్రీ రాజీనామా ఇవ్వలేదేమి?

శ్రీ బ్రహ్మయ్య ప్రశ్న: తగాదాలు బజారున పడరాదని శ్రీ జాదవ్ హితవు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16— ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తప్ప ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెసు వంశ అభివృద్ధికై మరే మంత్రి రాజీనామా ఇవ్వకపోవటం శుభ సూచకంగా లేదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గాంధీభవనంవద్ద జరిగిన పతాకోత్సవంలో విచారం వెల్లడించారు.

రాష్ట్రాన్ని కాంగ్రెసు కార్యక్రమాల కోసం మూడు ప్రాంతాలుగా చేసి, ఒక్కొక్క ప్రాంతాన్ని ఒక్కొక్క నాయకుని నియమిస్తారని, శ్రీ కామరాజ్ ప్రతిపాదన ఫలితంగా కాంగ్రెసులో ఐక్యత్వం వృద్ధికాగలదని శ్రీ నెహ్రూ నాయకత్వం క్రింద బలమత్యం సిద్ధిస్తుందని శ్రీ బ్రహ్మయ్య ఆశించారు.

ఈ ఏడాదికూడా నగరంలో ఉత్సవం బ్రహ్మాండంగా జరిగినది కాని మామూలుగా చేసే విద్యుద్దీపాలంకరణలు లేవు.

సైన్యం, పోలీసుదళం, అగ్నిమాపకదళం, విద్యార్థి సైనికదళం, సికింద్రాబాదు పెరేడ్ మైదానంలో శ్రీ సంజీవరెడ్డికి గౌరవాభివందనం చేశారు. పోలీసు ఉద్యోగులకూ, అగ్నిమాపక దళంవారికీ రాష్ట్రపతి మంజూరు చేసిన పతకాలను శ్రీ సంజీవరెడ్డి బహూకరించారు. సబ్ ఇన్ స్పెక్టర్ కె. శే. సూర్యనారాయణ (విశాఖపట్నం)కు మంజూరుచేసిన పతకాన్ని వారి భార్య స్వీకరించారు. శ్రీ సూర్యనారాయణ కొద్ది వెలల క్రిందటనే మరణించారు. శ్రీమతి సూర్యనారాయణను, శ్రీ సంజీవరెడ్డి అభినందించారు. ఈ పతకాల ప్రదానం చాలా హుందాగా జరిగింది. ఈ అవాంతర పరిస్థితులలో ప్రజలు అనుసరించవలసిన మార్గాన్ని గురించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

రామకోటలో ప్రదేశ కాంగ్రెసు ఎగ్జిక్యూటివ్ శ్రీ తులసీదాస్ జాదవ్ పతాకావిష్కరణ జరిపి ఇట్లా ప్రసంగించారు:—ప్రజలు తమ ఆదాయాలలో 80 శాతంకంటే ఎక్కువగా ఖర్చు చేయరాదు. మిగిలిన ధనాన్ని దేశంకోసం, తమ బిడ్డల కోసం నిలవజేయాలి. కాంగ్రెసు వారి తగాదాలు బజారున పడరాదు. భార్యాభర్తలు తమ ఇంటిలో ఏపేచీలు పడినా పడవచ్చు. కానీ ఆపేచీలు బజారున పడితే, ఆ కుటుంబం నాశనమవుతుంది. అట్లాగే పార్టీ తగాదాలు బజారున పడరాదు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు నాపట్ల చూపుతున్న ఆదరానికి సంతసించాను. అన్ని జిల్లాలూ తిరిగాను. శ్రీకాకుళం జిల్లా వాలా వెనకపడి ఉన్నది. దాని అభివృద్ధికై ఏదైనా చేయాలి."

శ్రీ అల్లూరి ఆరోగ్యం

హైదరాబాదు, ఆగస్టు 16—అఖిల భారత కాంగ్రెసు మాజీ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఆరోగ్యం నిన్న కొంత మెరుగైనట్లున్నది. ఇక ఆందోళన అవసరంలేదు. ప్రస్తుతం శ్రీ రాజు ఆరోగ్యస్థితి బాగా ఉన్నదని ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు డా. ఎస్. రామచంద్రరావు, డా. బి. కె. నాయక్ చెప్పారు.

శ్రీ రాజు మొన్నటినుంచీ ద్రవాహారం తీసుకోగలుగుతున్నారు. శ్రీయుతులు దామోదరం సంజీవయ్య, పిడతల రంగారెడ్డి, పట్టాభిరామారావు వాలాసేపు శ్రీ రాజుతో గడిపారు. రెవిన్యూ మంత్రి శ్రీ వాశిల రామచంద్రారెడ్డి, హిందుస్థానీ సంఘ నాయకుడు శ్రీ బి. ఎస్. మహదేవ్ సింగ్ కూడా వచ్చి చూశారు. (స. ని.)

ఒక బౌద్ధసన్యాసిని సజీవదహనం

ప్రభుత్వ విధానానికి నిరసనగా ఆత్మార్పణ

సైగాన్, ఆగస్టు 16—ఇక్కడికి ఈశాన్యంగా 200 మైళ్ళ దూరంలో గల ఖాన్ హోవా రాష్ట్రంలో నిన్న ఒక బౌద్ధ సన్యాసిని ప్రభుత్వ మత విచక్షణ విధానానికి నిరసనగా సజీవ దహన చర్యకు సాహసించి ఆత్మార్పణ చేయడం జరిగింది.

బౌద్ధ సన్యాసినులు ఇట్టి చర్యకు సాహసించడం ఇదే మొదలు. క్రితంలో ముగ్గురు బౌద్ధ సన్యాసులు ఇలాగే సజీవ దహనం ద్వారా ఆత్మార్పణ చేశారు.

నిన్న ఈ సాహసానికి పూనుకొనిన బౌద్ధ సన్యాసిని పేరు దియూహ్యాంగ్ అని తెలిసింది. ఈమె భౌతికకాయాన్ని వెంటనే అధికారులు స్వాధీనం చేసుకుని తామే అంత్యక్రియలు జరిపించడం ద్వారా, ప్రదర్శనలను అరికట్టడం జరిగింది.

అటు పిమ్మట ఆ రాష్ట్ర రాజధాని నగరమైన న్యాత్రాంగ్ లో ఒకచిన్న ప్రదర్శన జరిగింది. అయితే ఏలాటి తీవ్ర సంఘటనలూ ఏర్పడలేదని తెలిసింది.

ఈ ప్రదర్శకులు బౌద్ధ సన్యాసిని భౌతికకాయాన్ని తమకు అప్పజెప్పాలనీ, మత సామరస్యం విషయమై గత జూన్ 16న బౌద్ధనాయకులతో ప్రభుత్వం కుదుర్చుకున్న అంగీకారంలోని వాగ్దానాలను వెంటనే అమలు జరపాలనీ కోరారు.

హ్యూ పట్టణం వద్ద తీవ్రమైన ఘర్షణ

సైగాన్ కు 400 మైళ్ళ దూరాన గల హ్యూ పట్టణంవద్ద మొన్న అక్కడి బౌద్ధ ప్రదర్శకులకూ, పోలీసులకూ తీవ్రమైన ఘర్షణ జరిగింది. మొత్తం 20 మంది గాయపడ్డారు. అందులో అయిదుగురి పరిస్థితి తీవ్రంగానున్నట్లు తెలిసింది.

భారత్ కు అమెరికా రడార్ సామగ్రి రవాణా ప్రారంభం

కొద్దిరోజుల్లో మొదటియంత్ర స్థాపన శిక్షణ విన్యాసాలు

ఢిల్లీ, ఆగస్టు 16— అమెరికా- బ్రిటన్- ఆస్ట్రేలియా వైమానిక దళాలున్ను, భారత వైమానిక దళం కలిసి జరుపబోతున్న సంయుక్త వైమానిక రక్షణ విన్యాసాలకు సన్నాహంగా ప్రత్యేక విమానాలలో అమెరికా రాడార్ యంత్రాలు తత్సంబంధమైన పరికరాలు భారతదేశానికి రావడం ప్రారంభం అయింది.

హవాయి, కాలిఫోర్నియా వాషింగ్టన్ కు ఈశాన్యంగా ఉన్న రాష్ట్రంలోని స్థావరం నుండి అమెరికా సైనిక విమాన రవాణాశాఖకు చెందిన బ్రహ్మాండమైన రవాణా విమానాలు, మొట్టమొదటి సంచార రడార్ యంత్ర స్థాపనకోసం 120 టన్నులకు మించిన వస్తు పరికరాలను ప్రత్యేకంగా తీసుకొని వచ్చినవి.

ఆస్ట్రేలియా అమెరికాలోని ఒక డిపోనుండి ఆ విమానాలు ప్రపంచం చుట్టూ ఏసందోపల శాంతిమహాసముద్రం ప్రయాణం చేశాయి.

భారతదేశంపై చైనా దండయాత్ర జరిగిన కొద్దిరోజుల్లో, గొలిదిక అమెరికా సహాయాన్ని కలకత్తాకు చేర్చే నిమిత్తం గత నవంబరులో ఏర్పాటుచేసిన ప్రత్యేక రవాణాలాగే ప్రస్తుత రవాణా ఏర్పాటుచేశారు.

సంయుక్త వైమానికవిన్యాసాలలో భాగంగా ఆధునిక రాడార్ యంత్రాల నిర్వహణలో భారత వైమానిక దళ సాంకేతిక సిబ్బంది శిక్షణ నిమిత్తం అమెరికా యిస్తున్న సంచార రాడార్ యంత్రాలతో ఒకదానికోసం ఇప్పుడు వస్తుసామగ్రి రవాణా ప్రారంభం అయింది.

భారత వైమానిక దళ నిపుణులతో కలిసి పనిచేసే నిమిత్తం రడార్ యంత్రాల స్థాపన నిర్వహణ శిక్షణకు సంబంధించిన అమెరికా వైమానిక దళ నిపుణులు శీఘ్రంగానే భారతదేశానికి వస్తారు. ... యంత్ర సామగ్రితోబాటు అదనంగా సాంకేతిక సిబ్బంది కూడా వస్తారు.

అధికార పత్రికా ప్రకటన ప్రకారం కొన్ని రోజుల్లో, మొదటి రాడార్ యంత్ర స్థాపన జరిగి, భారత సాంకేతిక సిబ్బందితో కలసి సంయుక్త శిక్షణకు విన్యాసాలకు సిద్ధంగానుంటుం దని భావిస్తున్నారు.

ఆదేశకు వస్తు సామగ్రి రవాణాచేస్తున్న విమానాల లాంటి సి—130 హెర్క్యులీస్ టర్బో—ప్రాప్ రకం విమానాలు రెండు, సి—124 మూడు అంతస్థుల గ్లోబ్ మాస్టర్ రకం విమానాలు మూడు, భారీ రవాణాకు అమెరికా సరికొత్తగా నిర్మించిన రెండు టర్బో—ప్రాప్ సి—133 రకం విమానాలు రెండు ఈ సామగ్రిని తీసుకొని వచ్చినవి.

శిక్షణ చర్యలను గురించి ఇటీవల ఢిల్లీలో భారత వైమానికదళ నిపుణులకు, అమెరికా—బ్రిటన్ నిపుణులకు మధ్య సాంకేతిక చర్చలు జరిగినవి.

బొకారో ఉక్కు మిల్లుకు అమెరికా సహాయం

ప్రభుత్వ యాజమాన్యం కారణంగా నిరాకరణ

ప్రమాదకరమని గాల్ బ్రైత్ హెచ్చరిక

న్యూయార్కు, ఆగస్టు 16— పరిశ్రమలపై ప్రభుత్వ యాజమాన్యం ప్రశ్నమీద భారతదేశానికి అమెరికా సహాయం నిరాకరించడం ఉభయదేశాలమధ్య సంబంధాలకు శాశ్వతంగా నష్టం కలిగించి, భారతీయ వ్యక్తిస్వామ్య పరిశ్రమల భవిష్యత్తుకు ముప్పు కలిగిస్తుందని భారతదేశంలోని అమెరికా మాజీ రాయబారి ఆచార్య జె. కె. గాల్ బ్రైత్ హెచ్చరించారు.

ఇర్పులకు సంబంధించిన పార్లమెంటు ఉపసంఘం ముందు శ్రీ గాల్ బ్రైత్ సాక్ష్యమిస్తూ ఆ విధంగా చెప్పారు. ఉపసంఘం ఇప్పుడు రహస్య సమావేశాలు జరుపుతున్నది.

ఈలోగా ఉపసంఘాధ్యక్షుడు శ్రీ జార్జి ఆండ్రూస్ (డెమొక్రాటిక్ పార్టీ—అలబామా) యథార్థం చైటపెట్టారు.

భారతదేశం ఉత్పత్తి చేసే ఉక్కుకన్నా చౌకధరకు అమెరికా ఆదేశానికి ఉక్కు రవాణా చేయవచ్చునని, అలాంటి ఏర్పాటు అమెరికా ఉక్కు పరిశ్రమలో తగినంత పనిలేని లోటును తీర్చి, ఇప్పటి ఉక్కు ఉత్పత్తి చేసే భారతదేశానికి పంపే వీలుంటుందని శ్రీ ఆండ్రూస్ చెప్పినట్లు లాంగ్ ఐలెండ్ పత్రిక ప్రకటించింది.

చాలకాలంగా విదేశాలకు సహాయాన్ని వ్యతిరేకిస్తున్న శ్రీ ఒటోపాస్ మన్ సూచనపై ఒక పరిశీలక బృందం ఏర్పాటుచేశారు.

బొకారో కర్మాగారంకోసం భారతదేశానికి సహాయం ఇవ్వకుండా ఆపివేసేందుకు తగిన సాక్ష్యం సేకరించడం ఉపసంఘ లక్ష్యం. కనీసం గత పది సంవత్సరాలలో శ్రీ ఆండ్రూస్ విదేశ

(మిగతా 2 వ పేజీలో)

మధులిమాయ్ తో సహా 150 మంది అరెస్టు

బొంబాయి మున్సిపల్ సమ్మె 5-వ రోజున తొలిసారిగా రక్షణ నిబంధనల ప్రయోగం

బొంబాయి, ఆగస్టు 16— సోషలిస్టుల ఆధిపత్యం క్రింది బొంబాయి మునిసిపల్ మజ్దూర్ సంఘ నాయకుడు శ్రీ మధులిమాయ్ ను నేటి ఉదయం భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు.

కరువుభత్యం 25 శాతం పెంచాలని కోరుతూ ప్రారంభించిన నగరపాలక సిబ్బంది సమ్మె 5-వ రోజున నేడు దాదాపు 150 మందిని—వీరిలో 100 మందికి పైగా మునిసిపల్ కార్మికులు—పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

శ్రీ లిమాయ్ సోషలిస్టుపార్టీ జాతీయసంఘ సభ్యుడు.

సిబ్బందిని పనులకు వెళ్ళకుండా అడ్డగించినందుకు ఆయనను నేటి ఉదయం మధ్య బొంబాయిలో అగ్నిగిడివద్ద అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు.

(మిగతా 8 వ పేజీలో)

చిత్రజగత్తు!



'స్వాతంత్ర్య దినోత్సవంనాడు కూడా నవ్వటి మెరుకులేనా?'

'చీరకొనమని ఆడిగితే...స్వాతంత్ర్య దినోత్సవం ఆడంబరంలేకుండా జరుపుకోవాలి' అని మీరేగా చెప్పారు! అప్పుడే మర్చేపోయారా:...

కామరాజ్ పథకం క్షుణ్ణంగా ఆలోచించినదికాదు

అయినప్పటికి కాంగ్రెసు దానిని అమలుజరపాలని శ్రీ ధేబర్ వివరణ

రాయచూర్, ఆగస్టు 16— కామరాజ్ పథకం లోతుగా, క్షుణ్ణంగా ఊహించి ఆలోచించినది కాకపోయినప్పటికీ, కాంగ్రెస్ దానిని అమలుజరిపి పార్టీని దృఢతరం చేయవలెనని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ఖాదీ-గ్రామీణ పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ చెప్పారు.

ఈ పథకాన్ని గురించి కాంగ్రెస్ తీవ్రంగా ఆలోచించి అమలు జరపని ఎడల అది పొరపాటు అవుతుందని అన్నారు.

నిన్న ఇక్కడ శ్రీ ధేబర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించిన సందర్భంగా ఆ విధంగా చెప్పారు.

కాంగ్రెస్ కార్యకర్తలు చిత్తశుద్ధిగా పనిచేసి, వారి స్థానిక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరారు.

శ్రీ పాటిల్ ఆశాభావం

బొంబాయి, ఆగస్టు 16—శ్రీ కామరాజ్ పథకం కాంగ్రెసు చరిత్రలో ఒక ప్రముఖ ఘట్టమై ఉంటుందని కాంగ్రెసు సంస్థకూ, ప్రజలకూ మధ్య ఆటంకాలను తొలగిస్తుందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఆశాభావం వెలిబుచ్చారు.

స్వాతంత్ర్యదినం సందర్భంగా బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మంత్రి పదవిలో ఉండేకంటే కాంగ్రెసునంస్థ ద్వారా ప్రజాసేవ చేయాలని తమ కోరుకొంటున్నట్లు శ్రీ పాటిల్ తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ భానుశంకర్ యాగ్నిక్ అధ్యక్షత వహించారు.

తన ఆహార విధానాన్ని సమర్థించుకొంటూ ఇకముందు సంవత్సరాలలో ఫలితాలు విస్తుందని శ్రీ పాటిల్ అన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం వాయిదా

లోక్ సభలో అవిశ్వాసతీర్మానం దృష్ట్యా 23 తేదికి ఏర్పాటు

ఢిల్లీ, ఆగస్టు 16— పార్టీ పనులకోసం ఎవరు అధికార పదవులనుండి విరమించుకోవాలనే విషయంపై తుది నిర్ణయం తీసుకొనేందుకు ఈ నెల 20 వ తేదీ ఇక్కడ జరుగవలసిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం 23 వ తేదీకి వాయిదా పడింది.

ఆగస్టు 19,20,21 తేదీల్లో లోక్ సభలో ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం చర్చకు వస్తున్నందువల్ల కార్యవర్గ సమావేశాన్ని 3 రోజులపాటు వాయిదా వేశారు.

అవిశ్వాస తీర్మాన ఫలితం తెలిసేవరకు, పదవులనుండి మంత్రుల విరమణపై ఏలాంటి నిర్ణయం తీసుకోవని భావిస్తున్నారు. కాని పక్షంలో ప్రతిపక్షాలు ఏలాంటి రాజీనామా లను ఆశాజనకంగా వాటిని ఒత్తిడిగా పొందుపరచగా పేర్కొంటారు.

కేంద్రంలో, రాష్ట్రాల్లో పార్టీపనికోసం ఎవరు మంత్రిపదవులనుండి వైదొలగవలసినదీ నిర్ణయించడమేగాక, కాంగ్రెసు పునరుజ్జీవనానికి కార్యవర్గం ఒక పథకం కూడా తయారు చేస్తుంది. (స. ని.)

రేలంగి చిత్ర మందిర్, తాడేపల్లిగూడెం

కృతజ్ఞత

తే 1-8-1963 వ లవకుశ 125 వ దినోత్సవ సభకు అధ్యక్షత వహించిన శ్రీ బి. నాగిరెడ్డి (వాహిని, విజయ స్టూడియో అధినేత) చిత్రం పంపిణీదారైన భరిరియా డిస్ట్రిబ్యూటర్సు శ్రీరతిలాల్, ఆహ్వానము అంగీకరించి దయచేసిన నిర్మాత శంకరరెడ్డి, దర్శకులు శ్రీయుతులు సి. పుల్లయ్య, సి. యస్. రావు, నటీనటులు శ్రీమతి అంజలీదేవి, సూర్యకాంతం, శ్రీయుతులు సర్వశ్రీ యన్. టి. రామారావు, రేలంగి, కాంతారావు, రమణారెడ్డి, కుమారి గిరిజ, చిరంజీవులు నాగరాజు, సుబ్రమణ్యంగార్లకు, ఆహ్వానం అంగీకరించి విచ్చేసిన ఆహ్వానితులకు, శుభాకాంక్షలు తెలియజేసినవారికి, అన్నివిధముల సహకరించిన మిత్రులందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తున్నాము.

తాడేపల్లిగూడెం,
12-8-1963.

భవదీయుడు,
రేలంగి సత్యన్నారాయణబాబు.

ధూమపాన ఆచారం

ఎదటివారికి యిచ్చిన తర్వాత...



మిత్రులతో గూడియున్నప్పుడు సిగరెట్లను మీరు ఒకటి ముట్టించేముందు ఇతరులకిచ్చుట పరోపకార మర్యాద. మీ ప్యాకెట్ తెరచి నాజూకుగా ముందు కందించుట సరియైన విధానం. ఇతరులు కాముచూడే రకములు మీ కిచ్చునప్పుడు వాటిని ఆశించి కుండుట మంచి మర్యాద.

ధూమపానమునకు, ఆరోగ్యానికి మంచి అహ్లాదకరమైనది **పనామా**



గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-24.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17

ఆగ్నేయ రైల్వే

టెండర్లు తెరువబడు తేదీ పొడిగించబడినది

(1) తిలారు, (2) పిప్పరుపల్లి స్టేషన్లవద్ద మట్టి పని, బ్రిడ్జిల పొడిగింపు, ఇతర వివిధపనులు చేయుటకు సంబంధించిన టెండరు నోటీసు నం. 5—వి/63 ఈ పత్రికలో ఇటీవల ప్రకటింపబడినది. ఈ టెండరు తెరువబడు తేదీ ఇందుమూలముగ 19—8—63 వరకు పొడిగింపబడినది.

టెండరు ఫారములు దిగువ తెల్పినవారి ఆఫీసు నుండి 19—8—63 ఉ. 12—00 గంటల వరకు పొందవచ్చును.

ఇతర షరతులు. నిబంధనలలో మార్పు లేదు.

ఇంజనీర్—ఇన్—చీఫ్ (కన్‌స్ట్రక్షన్)
బిలాస్‌పూర్.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు

నం. 3/సిసి 1/63—64. తేదీ 9—8—63.

దిగువ పనికి సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నం. 1, నాగార్జునసాగర్ డాం, హిల్ కాలనీ, నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 18—9—63 సా. 4 గం. వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంటు లేదా ఏ ఇతర స్టేట్ రిజిస్టర్డు (ఏ') తరగతి కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి అదే రోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండరు అంగీకరించు అథారిటీ ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరు గాని, అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు పూర్తి హక్కు కలిగియుండును.

టెండరు షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్లు ఆయన ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో 20—8—63 నుంచి సెట్టు 1 కి రు. 10—20 న. పై. వంతున పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

1. నాగార్జునసాగర్ డాం ఎత్తు చేయుటకు అక్కడక్కడ రబుల్ మేసనరీ వేయుట.

ధరావతు సొమ్ము డిపాజిట్టు. మొత్తం రు. 10,000.

కంట్రాక్టు కాల పరిమితి: ఒక సంవత్సరం.
కంట్రాక్టు స్వభావం: కే. 2 పీరం, (పీస్‌వర్కు).

గౌహతి ప్రేలుళ్లలో 34 మంది మృతి

ప్రమాద కారణాల దర్యాప్తుకు ఏర్పాట్లు

గౌహతి, ఆగస్టు 16—ఇక్కడకు సమీపంలోని నర్సింగావద్ద పోలీసుశాఖ మందు సామగ్రి గోదాములో ఆగస్టు 13 న ప్రేలుడులో మరణించినవారి సంఖ్య మొత్తం 34 అని తేలినది.

పబ్లిక్‌వర్క్సుశాఖ సిబ్బంది సమోదు పుస్తకం ప్రకారం ప్రేలుడు జరిగినప్పుడు గోడామువద్ద పలుగురు పోలీసులు, ఒక హవల్దార్‌కాక, వ్రడంగి ఒకరు, డ్రైవర్లు ముగ్గురు, డ్రైవర్లకు సహాయకులు ముగ్గురు, చౌకిదార్ ఒకరు, ముగ్గురు సెపాహులు, ఓవర్‌సీర్ ఒకరు, కార్మికులు 17 మంది ఉన్నారు.

ప్రమాదస్థలంలో ఉన్న ఒక్కరూ బతికలేదు. ముఖ్యమంత్రి శ్రీ బిమలా ప్రసాద్ ప్రమాదస్థలాన్ని చూడటానికి వచ్చారు. ప్రమాద వార్త 'హృదయాన్ని కదిలివేసింద'ని అన్నారు.

కేంద్ర ప్రేలుడు పదార్థాల నిపుణుడు కలకత్తానుంచి వచ్చారు. ప్రమాద కారణాలు దర్యాప్తు చేసే నిమిత్తం విస్ఫోటయంత్రం తెచ్చారు.

జిల్లా మేజిస్ట్రేట్ స్థాయిలో దర్యాప్తు కాక కేంద్ర ప్రభుత్వం కూడా ప్రేలుడుల చీఫ్ ఇన్‌స్పెక్టరు ద్వారా ప్రత్యేకమైన దర్యాప్తు జరిపిస్తుందని ఆస్సాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. ఎన్. కిద్వాయ్ తెలిపారు.

ఈ ప్రమాదం విధ్వంసక చర్య ఫలితం మాత్రం కాదని శ్రీ కిద్వాయ్ అన్నారు.

భూతలింగం బృందం ఢిల్లీకి తిరిగిరాక

కార్యసిద్ధిపై ప్రశ్నలకు సమాధానం నిరాకరణ

ఢిల్లీ, ఆగస్టు 16—ఆర్థిక—వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ యస్. భూతలింగం నాయకత్వం క్రింది ఉద్యోగులబృందం విదేశ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చింది.

దాదాపు నెల రోజులపాటు విదేశ పర్యటన జరిపిన ఈ బృందం రక్షణ సామగ్రి కొనుగోలు నిమిత్తం మాస్కోలో, ప్రేగ్‌లో సంప్రదింపులు జరిపారు.

తమ పని పూర్తి చేసుకున్న పిదప బృందం తిరిగి వచ్చినట్లు శ్రీ భూతలింగం చెప్పారు.

వెళ్ళినపని ఫలప్రదం అయిందా అనే ప్రశ్నలకు జవాబు ఇవ్వడానికి ఆయన నిరాకరించారు.

శ్రీ భూతలింగంతోబాటు విదేశాలకు కాశ రక్షణశాఖ కార్యదర్శి శ్రీ యం. జి. కౌల్, రక్షణశాఖ ఉద్యోగి మరొకరు ఇతరులు తిరిగి వచ్చారు. ... క్రిందటివారం తిరిగి వచ్చారు.

శోభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ త్రయోదశి
1963 ఆగస్టు 17, శనివారం
బహుళ త్రయోదశి: ప. 2—19 గం. వరకు
పునర్వసు: ఉ. 8—49 గం. వరకు
వర్జ్యం: ప. 4—48 ల 6—24 గం. కు.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 17, శనివారం

ఇదికాదు తరుణం

పార్లమెంటులోని కొందరు ప్రతిపక్షులవారు ఏకమై కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడమేమి, లోక్‌సభలో ఆ తీర్మానం చర్చకు రాబోవడమేమి భారత పార్లమెంటు చరిత్రలో ఓంప్రథమమని చెప్పవచ్చు.

ఆచార్య కృపలానీ పేరుతో మొన్న ప్రవేశపెట్టబడిన యీ తీర్మానాన్ని ప్రజా సోషలిస్టు, సోషలిస్టు, స్వతంత్ర, జనసంఘం, ద్రవిడమున్నేట్రకజగం పార్టీలవారు చేరి మొత్తం 72 మంది సభ్యులు బలపరచడంచేత పైవారం లోక్‌సభలో ఆ తీర్మానం చర్చకు రానున్నది.

కనీసం 50 మంది సభ్యులు ప్రతిపాదనను బలపరచే పక్షంలో ఎప్పుడైనా, ఎవ్వరైనా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు. అది చర్చించబడనూ వచ్చు. చట్టరీత్యాగాని, అన్యథాగాని అందుకు ఆక్షేపణ లేదు. అయితే, ప్రస్తుత తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తీరూ, దాని సమయమూ మాత్రం గమనించదగినవి.

ఏ కారణంపై గాని, ఏ కారణమూ పేర్కొనకుండానే గాని అవిశ్వాస తీర్మానాలు ప్రతిపాదించేందుకు ప్రతిపక్షాలకు హక్కున్న మాట వాస్తవమే. అయితే, ప్రభుత్వాన్ని ఓడించి, తద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకొనడమే సాధారణంగా విశ్వాస రాహిత్య తీర్మానాల ముఖ్యోద్దేశం.

కమ్యూనిస్టుపార్టీ స్వయంగా ప్రతిపాదించదలచిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 50 మంది సభ్యులు కూడా సభలో లేకపోవడంచేత ఆ తీర్మానం అసలు చర్చకు రావడానికే అవకాశం లేకపోయింది.

కాగా, కమ్యూనిస్టులను మినహాయించి, పై సుదహరించిన పార్టీలవారంతా ఏకమైనప్పటికీ వారి తీర్మానం నెగ్గే అవకాశాన్నిగానీ, అధికారం వారి పరమయ్యే పరిస్థితినిగానీ ఎన్నటికీ ఊహించలేము. అందుచేత యీ విశ్వాసరాహిత్య తీర్మానం కేవలం లాంఛన ప్రాయమనే చెప్పాలి.

ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రతిపక్షాల సభ్యులు రెండుమూడు రోజులు దీర్ఘోపన్యాసాలు చెయ్యవచ్చు. సభలో తీవ్ర వాదోపవాదాలు చెలరేగవచ్చు. ఉద్రేకంచేత కొందరు సభ్యులు వ్యక్తిదూషణకు సైతం పూనుకొనవచ్చు. ఆ విధంగా కొంత గాలి దుమారం సృష్టించడానికి వీలున్నదే గాని, అంతకంటె విశేషంగా సాధించదగిన దేమీ ఉండదు.

తీర్మానం నెగ్గే అవకాశమూ, అధికారం చేజిక్కే అవకాశమూ లేకపోతే పోయె, కనీసం తీర్మానాన్ని బలపరిచిన పార్టీలలో ఏమాత్రమైనా ఐకమత్యత ఉన్నదా అంటె అదే సున్న. ప్రజా సోషలిస్టులకూ, స్వతంత్రపార్టీవారికీ సాపత్యమెక్కడ? సోషలిస్టులకూ, జనసంఘానికీ పోలిక లేమున్నాయి? జనసంఘానికీ ద్రవిడ మున్నేట్ర కజగానికీ సంబంధ మేమిటి? ఈ పంచకూళ కషాయాన్ని ఏకసూత్రంతో బంధించేది కాంగ్రెస్‌పై ద్వేషమొక్కటే ననడం సత్యదూరంకాదు.

తాను ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానంలో ఆచార్య కృపలానీ కారణాలను వేటినీ పేర్కొనలేదు. ఇటీవల లోక్‌సభకు జరిగిన ఉపఎన్నికల ఫలితాలు, నిర్బంధ పొదుపు ఉద్యమం, బంగారం కంట్రోలు, ధరల పెరుగుదల, 'వాయిస్ ఆఫ్ అమెరికా' వ్యవహారం మొదలైన సమస్యలను తన ప్రతిపాదనకు కారణాలుగా ఆయన పేర్కొనవచ్చు.

అయితే, పై సమస్యలన్నీ పార్లమెంట్‌లో చర్చనీయాలు కావచ్చు గాని, ప్రస్తుత పరిస్థితులలో యిపేపీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి తగినకారణాలుకావు.

గత అక్టోబరులో ఇండియా సరిహద్దులపై చైనా జరిపిన దురాక్రమణ నేటికీ కొనసాగుతూనే ఉన్నదికాని, ఉపసంహరించబడలేదు. విశేషించి, ఇటీవల మన ఉత్తర సరిహద్దులలో చైనీస్ సేనల సమీకరణ మరింత అధికం కావడం కూడా సంభవించింది.

నేడు భారత ప్రధాని లోక్‌సభలో చేసిన తాజా ప్రకటన ననుసరించి శాంతియుత పరిష్కారానికి మనం చేసిన ప్రతిపాదనలకు చైనా సుముఖతను సూచించలేదు సరికదా వెనుకటికంటె ఆందోళనకరమైన క్రొత్త పరిస్థితులు ఉదయించాయని కూడా తెలుస్తున్నది.

అక్టోబరు మాసంలోకంటె అధికసంఖ్యాక సైన్యాలను మన సరిహద్దులపై కేంద్రీకరించడమేమి, క్రొత్త సైనిక స్థావరాలను నెలకొల్పడమేమి, రోడ్లు నిర్మించడమేమి, మన ప్రాంతంపైకి తమ విమానాలను పంపి అతిక్రమణ చర్యలను జరపడమేమి — యివన్నీ చైనా దురుద్యోగానికి ప్రబల తార్కాణాలు.

అధికతమమైన ఆయుధబలంతో మన సరిహద్దులపై మోహరించిఉన్న చైనా సేనలు తిరిగి ఏక్షణాన దండయాత్ర కుద్యమిస్తుందో ఎవ్వరూ చెప్పజాలరు. ఇందుకుతోడు ఈసారి పాకిస్తాన్ కూడా మనలను వంచించడానికే చైనాతో చేతులు కలపడానికి సిద్ధంగా ఉన్నది.

అందుచేత దేశంలోని రాజకీయ పక్షాలన్నీ రానున్న మహాప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వాన్ని బలపరచవలసిన సమయం తప్ప, అర్కరకు మాలిన అవిశ్వాస తీర్మానాల ద్వారా ప్రభుత్వాన్ని దుయ్యబట్ట వలసిన తరుణం యిదికాదు.

భారత-చైనా తపాలా ఒప్పందం

ఢిల్లీకి పెకింగ్ హెచ్చరిక

హాంగ్‌కాంగ్, ఆగస్టు 16— ఉభయ దేశాల మధ్య తపాలా ఏర్పాట్లను భారతదేశం గౌరవించాలని లేదా గౌరవించకపోవడం మూలంగా ఏర్పడగల పర్యవసానాలకు పూర్తిగా బాధ్యత వహించాలని చైనా నిన్న కోరినట్లు నవచైనావార్తాసంస్థ ప్రకటించింది.

చైనా తపాలా—తంతి వార్తలశాఖ ప్రతినిధి ఒక ప్రత్యేక ప్రకటన జారీచేస్తూ, చైనా—భారత సరిహద్దులో చూశితసివద్ద క్రమంగా తపాలా మార్పిడిద్వారా భారతదేశం ఒప్పందాన్ని పాటించాలని చైనా కోరుతున్నట్లు పేర్కొన్నారు.

ఉభయదేశాల మధ్య తపాలా మార్పిడి ఒప్పందాన్ని భారతదేశం ఇప్పటిలాగే ఉల్లంఘించడం కొనసాగించిన యెడల, ఏర్పడగల పర్యవసానాలకు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ప్రకటించారు.

1959 ఒప్పందం క్రింద వారానికి రెండు దఫాలు చూశితస్‌వద్ద తపాలా మార్పిడికి ఉభయ దేశాలు అంగీకరించినట్లు ఆయన చెప్పారు.

విపరీతంగా మంచు కురవడం మూలాన భారతదేశంనుండి చూశితస్‌వరకు ప్రయాణానికి వీలుగా లేదనే సాకుతో భారతదేశం ఒప్పందాన్ని గౌరవించలేదని అన్నారు.

విపరీతంగా మంచు కురిసిన తర్వాత కూడా భారత భూభాగంలోని నాథులావద్దనుండి చూశితస్‌వరకు ప్రయాణానికి చాల వీలుగా ఉంటుందని, సాకులు, అందువలన భారతదేశం బాధ్యతను తప్పించుకోజాలదని పేర్కొన్నారు.

"దేశరక్షణకై ఐక్యతతో నిరంతరకృషి సల్పండి"

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఎర్రకోట బురుజులనుండి ప్రధాని నెహ్రూ ప్రబోధం

ఢిల్లీ, ఆగస్టు 16—

"ఏ కాలో మీకుగల తగాదాల నన్నిటిని సమయింప జేసుకొని దేశ రక్షణకై సమైక్యతతో నిర్విరామ కృషి సల్పండి"

అని నిన్న 16 వ స్వాతంత్ర్య దినోత్సవ ఉదయకాలంలో ఎర్రకోట బురుజులపై నిలిచి ప్రధాని నెహ్రూ భారత ప్రజను ప్రబోధించారు.

"మన సరిహద్దున ప్రస్తుతం ప్రత్యక్షంగా కాల్పులతో యుద్ధం జరగకపోయినా, ఏ క్షణాన ఏం జరిగినా ఎదుర్కొనేందుకు మనం సర్వదా సిద్ధంగా ఉండాలి అని ప్రధాని నెహ్రూ హెచ్చరించారు. నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"మన సరిహద్దున ప్రమాదం ఇంకా అట్టే ఉన్నదని నేను మీకు జ్ఞాపకం చేస్తున్నాను. ఆ ప్రమాదం గడిచిపోలేదు. అక్కడ అట్టే ఉన్నది. ఈ విషయంలో నిర్లక్ష్యంతో గాని నిర్లిప్తతతో గాని వ్యవహరించటం ఆత్మహత్యాసదృశం.

గత అక్టోబరులో చైనాదాడి చేసినప్పుడు భారత ప్రజలలో గలిగిన సజీవ చైతన్యాన్ని, అంతరంగిక కల్లోలాలు కలహాలు భంగపరచటం నాకు బాధ కల్గిస్తున్నది.

మన దేశరక్షణ మన ప్రప్రథమ కర్తవ్యం అనే మాటను మనం ఒక్క క్షణం కూడా మర్చిపోయేందుకు వీలులేదు. దేశం పతనమైతే మన మందరం కూడా నేల కూలిపోతాం'' "ఐక్యత", "మహత్తర కృషి దీక్ష'' అనేవి నేడు భారతీయులలో ప్రతి ఒక్కరికి జప మంత్రాలు కావాలి.

భారతదేశంలో వృద్ధులు యువకులు, బాలురు స్త్రీలు యావన్మందీ ప్రతి ఒక్కరూ కూడా ఏమి మాట్లాడినా ఏమిచేసినా నేను చేసే పని నా దేశాన్ని బలపరుస్తున్నదా, లేక నీరసపరుస్తున్నదా అని ప్రశ్నించుకోవాలి. మీ చర్యలన్నిటికీ, ఈ ప్రశ్నయే గీటురాయి కావాలని నా కోరిక.

మన రాజకీయ దృక్పథాలు ఏ విధంగా ఉన్నా దేశ రక్షణ విషయంలో మాత్రం ఎట్టి అభిప్రాయభేదమూ ఎవరికీ ఉండటానికి వీలులేదు. భారతదేశ రక్షణ విషయంలో భారతీయులముగా మనలో ప్రతి ఒక్కరమూ మనదేశంపట్ల మనకు గల బాధ్యతను తీవ్రంగా గుర్తించి, ఐక్యతతో అందరం కలిసి కృషి చేయవలసిందే.

ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధ అభిప్రాయాలు కలిగిఉండేందుకు హక్కు ఉన్న మాట నిజమే. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు కూడా ప్రజలకు హక్కు ఉన్నది. కాని ఏ హక్కు అయినా వ్యక్తి ధర్మాలు సరిగా నెరవేర్చిన మీదటే లభిస్తుందని మాత్రం జ్ఞాపకం ఉంచుకోవాలి. ఈనాడు భారతీయుడైనవానికి దేశాన్ని బలపర్చటంకన్నా విద్యుక్తధర్మం మరేది ఉంటుంది?

భారతజాతి కౌమారదశ

భారతజాతి కౌమారదశ పసిడి జాతి. వయస్సు ఇప్పటికి 16 సంవత్సరాలు మాత్రమే. అందుచేత సహజంగానే కొన్ని ఇతర దేశాలంత బలీయంగా భారతదేశం ఉండకపోవచ్చును. కాని మనది స్వతంత్రజాతి! స్వతంత్ర జాతిగానే ఉండదలచుకొన్నాం. తలెత్తుకొని ప్రపంచంలో ప్రతిష్ఠ అని దృఢనిశ్చయంతో ఉన్నాం. ప్రపంచంలో ఎంతటి బలీయమైన జాతీ కూడా మనను వంచలేదు'' అని నెహ్రూ అనగానే ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

నిన్న ఉదయం ఢిల్లీ ఆకాశం కొంత మేఘావృతంగానే ఉన్నది. అంతకుముందే కొద్ది వర్షం కురిసింది. ప్రధాని నెహ్రూ ముందు రాజఘాట్‌లో మహాత్మా గాంధీ సమాధివద్ద అంజలి సమర్పించి, అచటినుండి ఎర్రకోటకు వచ్చారు.

లాహోర్ సింహద్వారంవద్ద ప్రధాని నెహ్రూగారు దిగగానే రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్, ఢిల్లీ మేయర్ నూర్ ఉద్దీన్ అహ్మద్, రాజస్థాన్ ఢిల్లీల సర్వసేనాని జనరల్ కె. భగవత్‌సింగ్‌లు ప్రధానికి స్వాగత మిచ్చారు.

ప్రధాని అచటినుండి కోట దిగువన వందనవేదికవరకు నడిచివెళ్ళి, మూడు సైన్యాల సైనికుల సైనిక వందనం స్వీకరించారు.

ప్రధాని జాతీయ పతాకావిష్కరణం చేస్తుంటే 31 ఫిరంగులు మ్రోగించారు. సైనికులు జాతీయ గీతం మేళతాళాలతో ఆలాపన చేశారు.

సోమాలియా ప్రధాని డా. అబీద్ రషీద్ షెర్మార్కీ, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, విదేశ రాయబారుల వారు, తదితర పుర ప్రముఖులూ, స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్నారు.

కోట బురుజుపై ప్రధాని నెహ్రూ తిరిగి ప్రత్యక్షం కాగానే చక్కగా ఎండ కూడా రావటంతో ప్రజలు కోలాహలంగా నెహ్రూను అభినందించారు.

"ప్రియ సహోదరులారా! భారతీయులారా! ఈనాడు స్వాతంత్ర్య దిన వార్షికోత్సవం జరుపుకొనేందుకై మనం ఇచట సమావేశమయాం.

పదహారు సంవత్సరాలక్రితం మొట్టమొదటిసారి మనం ఇలా ఇచట సమావేశమైన సంఘటన, మన ప్రియమైన జాతీయ కేతనం ఇచట తొలిసారిగా గాలిలో ఎగిరిన దృశ్యం మాకు జ్ఞాపకానికి వస్తూ ఉండిఉంటుంది.

అప్పుడు అనేక మహత్తర త్యాగాలుచేసి కొత్తగా సంపాదించుకొన్న స్వాతంత్ర్యంతో మనం కొంత ఉన్మత్తులమై ఉన్నాం. కాళరాత్రి గడిచిపోయి సూర్యోదయమైనట్లుయి, ఆ ఉషోదయానికి స్వాగత మిచ్చాం.

కాని ఆ వెంటనే, దేశ విభజనవల్ల మొదటి ఆఘాతాన్ని మనం అనుభవించాం. మత కలహాలు, కాందిశీక ప్రవాహాల వార్తలు మనని తల్లడిల్లజేసినట్లు చేశాయి. కాని ఏమైనా ఆ విపత్కర పరిస్థితి నెదుర్కొని క్రమంగా పరిస్థితులను అదుపులోకి తెచ్చుకొని వచ్చాం.

ఆ తర్వాత మహాత్మాగాంధి హత్య సంభవించింది. ఆ సమయంలో మహాత్మా గాంధీని పోగొట్టుకున్నా ఈ జాతికి ఘోరమైన శిక్ష మరేదీ ఉండబోదు. కాని ఏదున్నా చేతులు ముడుచుకొని కూర్చోకుండా మనం ఆయన ఉపదేశాలను జ్ఞప్తికి తెచ్చుకొని స్మరించుకొంటూ, జాతి అభివృద్ధి మంచి ప్రపంచాన్నిరక్షించగలదన్న ఆశను వెల్లడించారు.

శిశువులకు సందేశం

ఆ తర్వాత పెద్ద సంఖ్యగా చేరిన బాలబాలికల నందరినీ ఉద్దేశించి "మీ రింకా ఎంతో జీవితాన్ని చవి చూడవలసి ఉన్నది. ప్రపంచం శీఘ్రగమనంతో మారిపోతోందని, ముందు ముందు ఇంకా ఎన్నో ఉద్రేకపూరితమైన పరిస్థితులు సంభవించగలవని గుర్తించి, ఎట్టి పరిస్థితులలైనా ఎదుర్కొనేందుకు ధైర్య స్థైర్యాలు, శక్తులను మీరు అలవరచుకోవాలి" అని అన్నారు.

రక్షణ వ్యయం పెరిగిపోయినందువల్ల విధిగా పన్నులు ఎక్కువ విధించవలసి వచ్చినదని నెహ్రూ వివరించారు. "ఈనాడు మనకు ఇష్టంలేని ఎన్నో పనులు మనం చేయవలసి ఉన్నది. పన్నులు పెంచటం ఎవరికీ సంతోషకరం కాదు. అయినామే మరి చేయకతప్పదు'' అని అన్నారు.

"మన ముందున్న మహోత్తమ కర్తవ్యం దేశ రక్షణ. మన రక్షణ శక్తులను బలీయం చేసుకోవటం. దీనికై ఎంతటి కష్టనష్టాలనైనా మనం భరించాలి. ఈ కృషిలో మనం సర్వనాశనమయినా లెక్క చేయరాదు. వ్యక్తులుగా మనకు ఏ కష్టనష్టాలు సంభవించినాసరే భారతదేశం మాత్రం సజీవంగా నిలవాలి" అని నెహ్రూ హర్షధ్వానాలమధ్య హెచ్చరించారు.

యుద్ధ కాలాలలో ఇతర దేశాలు భరించిన భారాలను ఉదహరించి, ఇప్పుడు వాటితో పోలిస్తే మనదేశంలో పన్నుల పెంపు అంత ఎక్కువ కాదని అన్నారు.

ఆత్మగౌరవం చెడని శాంతి కావాలి

చైనాతో యుద్ధం మనం కోరుకొన్నది కాదు. మనపై అవాంఛితంగా వచ్చిపడ్డది. మనది శాంతికాముక జాతి కాని శాంతి అంటే పరులకు పాదాక్రాంతం కావటంలేదు. ఆత్మ గౌరవప్రదమైన శాంతినే మనం వాంఛిస్తున్నాము.

ప్రజలు తమకు తామే సుశిక్షితులు కావాలి. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడూ కూడా కొంత సైనికునివలె సుశిక్షితుడు కావాలని నేను కోరుతున్నాను. మందులుగా వచ్చిన పెద్ద మూకపెద్ద మూకకన్నా, కొద్దిమంది ఉన్న ఒక చిన్న సైన్యం సమర్థంగా పని చేయగల్గుతున్నదంటే సైనికులు సుశిక్షితులయి ఒకరి అడుగులో మరొకరి అడుగు కలిపి ముందుకు సాగకలగటమే కారణం. పౌరులు కూడా ఈ గుణం అలవరుచుకోవాలి.

చైనాతో నేటి సంఘర్షణలో భారతదేశం విజయవంతంగా పైకి రాగలదని నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉన్నది. ఈ సంఘర్షణవల్ల మనకు కావలసిన బలమూ, ఆత్మవిశ్వాసమూ కూడా లభిస్తాయి'' అని నెహ్రూ అన్నారు.

ప్రజలు తమపై తాము ఆధారపడటం అలవర్చుకోవాలి అని నెహ్రూ సలహా యిచ్చారు. "ఇతరులవద్దనుంచి సహాయం తీసుకోవచ్చును. కాని ప్రథమంగా మన కాళ్ళమీద మనం నిలబడగలటం నేర్చుకోవాలి. ఇతరులపై ఆధారపడి ఉండే జాతి నశించిపోవటానికి ఎంతోకాలం పట్టదు'' అని నెహ్రూ వివరించారు.

భారతదేశానికి సహాయం చేసిన దేశాలకు కృతజ్ఞత తెలిపారు. వారిచ్చే ఆయుధాలకన్నా వారి సానుభూతికి ఎక్కువ విలువ ఇస్తున్నామని చెప్పారు.

పంచవర్ష ప్రణాళికలు విధాయకంగా అమలు జరగాలని, అందుకు దేశ ప్రజలందరూ సహకరించాలని అన్నారు. ఇవి కేవలం ప్రజలకై ప్రణాళికలే కాక ప్రజలు ఆచరణలో పెట్టే ప్రణాళికలు కావాలన్నారు.

"జైహింద్'' నినాదంతో ప్రధాని నెహ్రూ ప్రజల జైహింద్ ప్రతి నినాదాలమధ్య తమ ఉపన్యాసం ముగించారు.

ఆత్మగౌరవం... దేశ ఆర్థిక స్వరూపం మారింది

నిర్మాణ కృషిలో సంపూర్ణంగా నిమగ్నులము కావలసిన సమయాన్ని పోగొట్టుకొంటున్నాం'' అంటూ నెహ్రూ తన ఉపన్యాసం ప్రారంభించారు.

దేశ ఆర్థిక స్వరూపం మారింది

"గత దశాబ్దంలో భారతదేశ ఆర్థిక స్వరూపం చాల మారిపోయింది. కొత్త కర్మాగారాలు, నదులకు కొత్త ఆనకట్టలు, కొత్త ప్రాజెక్టులు, దేశ అభ్యుదయ కృషిని చాటుతూ దేశమంతటా వెలిశాయి. ఒక్కసారి దేశం నలుమూలాలా చూచివచ్చినవారి కెవరికైనా ఇది స్పష్టంగా కనబడుతుంది.

కాని అభ్యుదయ కార్యక్రమ కృషిలో నిమగ్నులము, ఏ స్వతంత్ర జాతి కూడా విస్మరించరాని కొన్ని ప్రాథమిక సూత్రాలను మనం విస్మరించాం. స్వాతంత్ర్యం శాశ్వతం మనలో ఉండిపోయేదే అన్న స్తబ్ధ భావం మనలో జీర్ణించిపోయింది. స్వాతంత్ర్యం నిత్య జాగరూకతతో శ్రద్ధగా అహర్నిశలు రక్షించుకోవలసిన పెన్నిధానం అన్న విషయం మనం మరచిపోయాం. ఒకసారి స్తబ్ధత ఆవరించిన జాతి స్వాతంత్ర్యాన్ని కోల్పోతుందన్న విషయం విస్మరించాం.

ప్రపంచ శాంతి కావాలని ధ్వజం ఎత్తాం. కాని శాంతి, బలపరాక్రమాలు నిత్య జాగరూకతలకు సహచరి అన్న విషయం మనకు జ్ఞప్తిలో లేకపోయింది.

చైనా దాడివల్ల సుగుణం

చైనా మనపై చేసిన దాడి మన హృదయాలను గాయపరచింది. దేశాన్ని చాల నష్టపరిచింది. కాని మనకు అవసరమైన వాస్తవిక దృక్పథాన్ని, జాగ్రత్తను మనలో మేల్కొల్పింది. మనలో మనకున్న వివాదా లన్నిటినీ విస్మరించి, ఏకజాతిగా, శత్రు దురాక్రమణను అరికట్టేందుకు కోట గోడవలె అందరం ఏకమై నిలిచాము.

చైనా దాడి వార్త వినగానే భారతీయులందరూ జాతీయ కేతనం అండకు ఎలా ముందు కురికి వచ్చారో మీకు తెలిసేఉంది. దేశ సేవ చేస్తామని తమ ఆస్తి, ధనం, దేహం, రక్తం, సర్వం త్యాగం చేస్తూ ముందుకురికారు.

అందరికన్నా తక్కువ ఆస్తిపరులే అందరికన్నా ఎక్కువ ధనం దేశానికి అర్పించారు. ఇది మనకు ధైర్యమిచ్చి, మన దీక్షా సంకల్పాలను దృఢతర మొనర్చి, మనకు స్థైర్యం చేకూర్చింది.

ఆనాడు ఎట్టి స్వార్థబుద్ధి కూడా లేకుండా ప్రజలు అంత త్వరగా దేశమాత పిలుపు విని ముందుకు రావటం ఎంతో ధైర్యోత్సాహాల నిచ్చింది. ఆనాడు పరస్పర వైరుధ్యాలన్నీ సమసిపోయి ఐక్యజాతిగా భారత ప్రజ నిలిచింది.

ప్రజలసహాయం లేనిదే సైన్యం ఏమీ చేయలేదు

ఈనాడు భారతదేశాన్ని బలీయంచేసే కృషికి ప్రభుత్వం పూనుకొన్నది. చేయవలసిన పనులన్నీ చేస్తూనే ఉన్నది. కాని పురజనుల అండలేనిదే కేవలం సైన్యం ఒక్కటే తన ధర్మాన్ని సరిగా నిర్వహించలేదని ప్రజలు గుర్తించాలి.

అసలు 'రక్షణ' అన్న మాటకు అర్థం మీరందరూ తెలుసుకోవాలని కోరుతున్నాము. సైనికశక్తిని బలీయం మొనర్చాలని సామాన్యంగా అందరూ ఎరిగినదే. ఆ పని చేస్తూనే ఉన్నాం. కాని "రక్షణ" అంటే మన ఆర్థిక వ్యవస్థను కూడా బలీయం చేసుకోవాలని అర్థం.

మన పొలాలలో కర్మాగారాలలో ఉత్పత్తి బాగా పెరగాలి. లేకుంటే మన సైన్యాలకు మునుపరిగ్గా అండగా నిల్వటం కష్టం. ఆర్థికాభ్యుదయం, సైనికశక్తి పరస్పర సన్నిహిత సంబంధంకల విషయాలు.

చైనా దురాక్రమణవల్ల నేర్చిన గుణపాఠాలను ప్రజలు మరచిపోతే దుర్గతి పాలుకావలసి వస్తుందని హెచ్చరిస్తున్నాను. తమను తాము రక్షించుకొనే శక్తిసామర్థ్యాలను పెంపొందించుకొనే జాతి స్వాతంత్ర్యం అనుభవించటానికి, స్వతంత్రంగా ఉండటానికి హక్కును పోగొట్టుకొన్నదవుతుంది.

సైన్యాలను బలీయం చేసుకోటంలో జాతి అభ్యుదయపథంలో ఇతర విషయాలను విస్మరించరాదు. మన ప్రజలు ఆర్థిక సంపద్సమృద్ధి చేకూర్చుకోవాలి. అందరికి సమాన జీవనావకాశాలు చేకూర్చుకోవాలి. భావిని ప్రజలు బతుకుల బతికిన మన జాతీయతాన్ని విద్యావంతులను చేసి భావిపౌరుల దుష్ఫలితాలను రూపుమాపుకోవాలి. కాని ఇది ఏం చేయాలి అన్నామనుసాస్వతంత్రులం అయితేనే చేసుకోగలం.

ఈనాడు భారత ప్రజలపై శాంతి యుద్ధ కాలాల కృషి బాధ్యత ఏకకాలంలో వహించవలసిన ద్విగుణీకృత భారం ఉన్నది'' అని నెహ్రూ ప్రబోధించారు.

ప్రపంచ పరిస్థితి

నేటి ప్రపంచ పరిస్థితిని గురించి చెప్తూ, మానవజాతి ఇంకా ఎన్నో పెద్ద పెద్ద ఆపదలను, ప్రమాదాలను గడచిరావలసిఉన్నా, ఇటీవల మానవాళి మనుగడకు కొన్ని శుభ సూచకాలే గోచరించినవని అన్నారు. మాస్కోలో జరిగిన అణ్వస్త్ర నిషేధపు పాక్షిక ఒడంబడిక అట్టి శుభ సూచకాలలో ఒకటని వివరించారు. అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం దీనితో మొదటటం రూపుమాపే యుక్త పోయినా, సరియైన మార్గం ఒక అడుగు ముందుకు వేయటంగా పర్ణించారు.

అణ్వస్త్ర పరీక్షలను నిరసించిన ప్రప్రథమ దేశాల్లో భారతదేశం ఒకటని వివరించారు. మాస్కో ఒడంబడిక సార్వత్రిక నిరాయుధీకరణకు ప్రాతిపదికమైన అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం...

గాల్‌బ్రైత్ సూచన

(1 వ పేజీ తరువాయి)

లకు సహాయంపై ఒక్కసారి కూడా అనుకూలంగా వోటుచేయలేదు. ఇత సభ్యులలో అధిక సంఖ్యాకులు బొకారో మిల్లుకు వ్యతిరేకులు.

'న్యూయార్క్ టైమ్స్' పత్రిక ప్రచురించిన వార్త ప్రకారం శ్రీ గాల్‌బ్రైత్ రూస్క ఉపసంఘ సమావేశంలో సాక్ష్యమిస్తూ, అర్థిక వ్యవస్థలోని ఉత్పాదక సాధనాలలో కొంతభాగంపై ప్రభుత్వ యాజమాన్యం భారత ప్రజలకు గాఢ విశ్వాసంతో కూడిన విషయమని, ఆ విశ్వాసాన్ని సూటిగా సవాలు చేయడం వల్ల వ్యక్తి యాజమాన్యం క్రింది పారిశ్రామిక రంగానికి హాని మాత్రం కలిగించవచ్చునని పేర్కొన్నారు.

లోగడ భారతదేశానికి ఇచ్చిన సహాయాన్ని శ్రీ గాల్‌బ్రైత్ విమర్శిస్తూ, తనకు ముందు భారతదేశంలో అమెరికా రాయబారులుగా పనిచేసిన వారిలో కొందరు దేశాభ్యుదయంలో భారతదేశ ఉక్కు అవసరాలను అలక్ష్యం చేసినట్లు నిందించారు.

అమెరికా, రష్యా సహాయంలో తేడా

అనేక ఉపయుక్తమైన పథకాలకోసం అమెరికా భారతదేశానికి సహాయం చేస్తున్న సంగతిని ఆయన గుర్తించారు. కాని ఆ సహాయం వివిధ రకాలుగా ఉన్నందువల్ల, భిలాయ్ ఉక్కు కర్మాగారానికి సహాయపడిన రష్యా కలిగించిన ప్రభావం అమెరికా సహాయం కలిగించలేకపోయిందని అన్నారు.

బొకారో ఉక్కు కర్మాగారానికి భారతదేశ పెట్టుబడిదారులు సరిపోయే పెట్టుబడి పెట్టగలరని చెప్పడం మిథ్య అని శ్రీ గాల్‌బ్రైత్ పేర్కొన్నారు.

భారతదేశంలో, పశ్చిమ జర్మనీలో, అమెరికాలో ఉక్కు కర్మాగారానికి పెట్టుబడి పెట్టగల పెట్టుబడిదారులు ఉన్నారని చెప్పడం కూడా మిథ్యఅని, ఒకవేళ ఉన్నప్పటికీ వారి సహాయం భారతదేశానికి చాల బరువుగా ఉంటుందని వివరించారు.

అమెరికా భారతదేశానికి సహాయంచేయని యెడల,రష్యాసహాయం లేనిదే బొకారో కర్మాగార స్థాపన అసంభవమని, రష్యా సహాయంచేసే అవకాశాలు సందేహాస్పదమని భావిస్తున్నట్లు శ్రీ గాల్‌బ్రైత్ పేర్కొన్నారు.

అమెరికా రేడియోతో ఒప్పందం రద్దుకు భారతదేశం నేడుచేస్తున్న ప్రయత్నం, బొకారోకు సహాయం యివ్వడంలో అడ్డువస్తున్న చిక్కులలో ఒకటిగా పేర్కొనేందుకు ప్రయత్నిస్తున్నారని, కాని చాల ముందుగానే సహాయానికి వ్యతిరేకత విస్పష్టరూపం దాల్చినట్లు వివరించారు. రేడియో ఒప్పందంపై సంతకాలు జరగడానికి లేదా దానిని గురించి ఇప్పుడు గుసగుసలు ప్రారంభానికి కనీసం వారం రోజులు ముందుగానే సెనేట్ విదేశ వ్యవహారాల సంఘంలో వ్యతిరేకత ఉన్నట్లు ఒక పత్రిక ప్రకటించినట్లు, పునః పరిశీలనకు వ్యవధి లభించేవరకు బొకారో పథకాన్ని ఆమోదించవద్దని విదేశ వ్యవహారాల సంఘానికి శ్రీ డేవిడ్ బెల్ హామీ యిచ్చినట్లు పేర్కొన్నారు.

ఇంఫల్ రేడియో కేంద్రం ప్రారంభం

ఢిల్లీ, ఆగస్టు 16—ఇంఫల్‌లో సమగ్రమైన ఒక కొత్త రేడియో కేంద్రం నిన్న స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రారంభమైనదిమొదటి స్వాతంత్ర్యదిన సందేశాలు ప్రసారం చేశారు.

ఈ రేడియో కేంద్ర స్థాపన సాంస్కృతికంగా ఒక ముఖ్య సంఘటన అని కేంద్ర సమాచార మంత్రి డా. బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

లోక్‌సభ:

మాస్కోలో భారతీయ వాణిజ్య ప్రదర్శనం

రు. 11 కోట్ల బేరం అప్పుడే రష్యా ఇచ్చినట్లు షా వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 16—

మాస్కోలో భారత వాణిజ్య ప్రదర్శన ఫలితంగా ఇప్పటికే పదకొండు కోట్ల రూపాయల మేరకు రష్యా భారతదేశం సరకులకై బేరాలు ఇచ్చినట్లు అంతర్జాతీయ వాణిజ్య శాఖమంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోక్‌సభలో వెల్లడించారు.

శ్రీ యస్. పాల్‌సింగ్ ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ వివరాలు తెల్పగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

నాసిరకం సరకులు మాత్రం మన వర్తకులు మాస్కోకు పంపకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుందా అని శ్రీ జి. జి. స్వెల్ ప్రశ్నించగా, ప్రామాణికమైన నాణ్యంలేని సరుకులేవీ పంపకుండా మేలిసరకును మాత్రమే పంపేటట్లు తప్పక జాగ్రత్త తీసుకుంటామని మంత్రి సమాధానం చెప్పారు.

మాస్కో వాణిజ్య ప్రదర్శనల వల్ల విదేశీ వాణిజ్యాభివృద్ధికి గల ప్రభావాన్ని అప్పుడే అంచనా వేయడం కష్టమని, తూర్పు యూరోప్ దేశాల విదేశాంగ మంత్రులను వాణిజ్య మంత్రులను కూడా మాస్కో ప్రదర్శనకు ఆహ్వానించామని, మంగోలియా ప్రధాని కూడా ప్రదర్శన చూచారని షా వివరించారు.

ఇంతవరకూ 15 లక్షల మంది ప్రజలు ప్రదర్శనను తిలకించారని, ఆగస్టు 19 వరకూ ప్రదర్శన సాగుతుందని, ప్రదర్శనకోసం 26 మంది ప్రభుత్వోద్యోగులూ, 185 మంది పారిశ్రామికులూ వ్యాపారస్థులూ, మాస్కో వెళ్లారని శ్రీ షా వివరించారు.

ఈ ప్రదర్శన డాక్యుమెంటరీ రంగుల చిత్రాన్ని తీయటానికి అమెరికన్ కంపెనీకి అప్పచెప్పారన్నమాటను శ్రీ షా ఖండించారు. సోవియట్ నిపుణుల సహాయంతో, భారతీయులే 2000 అడుగుల రంగు చిత్రాన్ని డాక్యుమెంటరీ చిత్రంగా తీస్తున్నట్లు తెలిపారు.

బొకారోకు అమెరికా సహాయం సమస్య

బొకారో ఉక్కు కర్మాగారానికి అమెరికా సహాయంచేసే విషయం ఇంకా అమెరికా కాంగ్రెస్ సభ పరిశీలనలోనే ఉన్నదని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, నేడు లోక్‌సభలో శ్రీ హామీదాదీ ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

అమెరికా సహాయం విషయం నిర్ణయానికి ఒక గడువేదీ పెట్టలేదని, గడువుపెట్టడం మంచిది కాదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. "ఈ విషయంలో తాను అమెరికా ప్రతినిధులను ఇటీవల సంప్రదించానని, ఈ విషయం అమెరికా కాంగ్రెసు పరిశీలనలో ఉన్నదని వారు చెప్పారు.'' అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

బొకారో కర్మాగారానికి అమెరికా సహాయంతో నిమిత్తంలేని స్థలసేకరణ, నీరు విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యాలకు సన్నాహాలు ఇత్యాదులన్నీ ప్రభుత్వం యిప్పటికే చేపట్టినదని, ఉపమంత్రి శ్రీ పి. సి. సేథీ అంతకుముందు శ్రీ యశ్‌పాల్ సింగ్ ప్రశ్నకు సమాధానంలో వివరించారు.

బొకారోకు సహాయం విషయంలో ఇతర దేశాలు వేటిని సంప్రదించలేదని తెలిపారు.

విశాఖపట్నం, ఆగస్టు 15—గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ శ్రీకాకుళంనుంచి కారులో ఇక్కడ చేరి పఠాంకోటకు చేసుకున్నారు. (మ. మ.)

మానసిక వీణ

"కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకోండి'' అనే సర్వరోగ సంజీవని మంత్రంలా వినబడుతూ ఉంటుంది.

ముక్కు నొప్పొచ్చినా, కన్నునొప్పొచ్చినా అన్నిటికీ విశ్రాంతి అవసరమనడం అలవాటైపోతున్నది.

మరి అన్నిటికంటె సున్నితమైన గుండెకే జబ్బు వస్తే, మీ రిక కదలా మెదలకుండా తల్పగతులు కావడ మొక్కటే మార్గమనడం గబాలున వస్తే సలహా.

తలకుమించిన పనిచేస్తే అప్పు ప్రమాదకు గురవవారు పదేపదే విలవిలలాడుతూనే ఉన్నారు.

పిడ్డాస్తమానం లెక్కలాడించితేగానీ పొట్టలాడలేని వారలా లేచిందిమొదలు ఎత్తిపడపడం వాల్చకుండా పనిచేస్తూనే ఉన్నారు.

వారికి వస్తున్నవన్నీ విశ్రాంతి కోరే వ్యాధులైనా వారి కా సలహా ఇష్టపడాలేరు. అది వినే పరిస్థితులా వారికి లేవు.

అంతయినా వారికంటె, మరీ తేలిక పనులు, మరీ కొద్ది సేపు చేస్తున్నవారిలోనే నానా జబ్బులూ ప్రవేశించడం, వారికి "విశ్రాంతి సత్యం''చెప్పడం ఎందుకు జరుగుతున్నది మరి?

* * * *

ఏ పనీలేకుండా గొళ్ళు గిల్లుకుంటూ కూర్చోవడం విశ్రాంతికాదు.

పైగా అది శాపమని ఆలోచనలకు తావిస్తుంది.

ఏమీతోచని పరిస్థితికి దారితీసి మనసును కకావికలు చేస్తుంది.

తన అస్తిత్వం బుజువు చేసుకొనే వీలుకూడా లేక అలాంటి నిర్వ్యాపారి మనోవ్యాధులకు ఆటపట్టు అవుతాడు.

ఒకవేపు దిగులూ, బుగులూ ఒకవేపు పచ్చ జామీలు పట్టడం వీటితో అతనాడు నిజంగానే కొన్నాళ్ళకు రోగగ్రస్తుడవుతాడు.

మరి కావలసినంత పనిచేస్తున్నా, ఆ పని కాగానే ఏ క్షణమైనా చాలు కొందరు పరమోత్తమ విశ్రాంతిని అనుభవించగలుగుతారు.

పని లేన్నిఉన్నా, తీరుబడి ఎంత తక్కువ ఉన్నా, పరిపూర్ణ విశ్రాంతి అన్నది మానసికంగా అనుభవించగలగడం ఒక కళ.

ఆ కాసేపూ హాయిగా ఏ పిల్లలతోనో ఆడుకోవడం, ఏ అందమైన వానినో చూడడం, ఏ ఆనందప్రదమైన వానినో చదవడం, ఏ మంచి పరిసరాలుగలచోటో నిర్మలంగా కూర్చుండడం ఇలాంటివాటితోనే విశ్రాంతిని సాధించుకోవచ్చు.

నిర్వ్యాపారతకూ విశ్రాంతికీ అసలు సంబంధం లేదు.

* * * *

జబ్బువాల సమావేశమైన ప్రపంచ ఆరోగ్య సంస్థ వారిప్పుడొక విషయం వెల్లడించారు.

హృదయ వ్యాధు లున్నవారు ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా తమ తమ మామూలు పనులలో నిమగ్నులు కావడం మంచిదని వారు తేల్చారు.

గుండె జబ్బుకు చికిత్సేదో చేసుకున్న తర్వాత త్వరలో కార్యశీలురు కావడంవల్ల మానసికంగా, శారీరకంగా కూడా మంచిదని వా రన్నారు.

ఊరకే మంచాన పడిఉండడం విశ్రాంతి అనుకోవడం చెడుగు మనూ అన్నారు.

మామూలుగా తాము పనిచేసుకొనిపోతుంటే ఎంత శక్తి వెచ్చించవలసి వస్తుందో, అంతే ఇంటనే ఉన్నా, మరే తోటలోనో షికారులతో గడిపినా అంత శక్తి వినియోగించక తప్పవన్నారు.

* * * *

నే నేమీ చేయలేకపోతున్నానే, నే నెందుకూ పనికిరాకపోతున్నానే అనే భావం మనిషిని క్రుంగదీస్తుంది.

పైగా అలా చేతులు కట్టుకొని కూర్చుండడంతో అనుక్షణం తన జబ్బును గురించిన జ్ఞాపకం మనసును వేధిస్తుంది.

ఊరకే ఉండలేక ఏదో చిరాకుపడడం, ఏదో ఒకందుకు ఇంటిలోవారిని కేకలు వెయ్యడం, ఎందుకో ఎక్కడెక్కడి భయంకర సంఘటనలో జ్ఞాపకం తెచ్చుకోవడం—ఇలాంటి అనవసరశక్తి వ్యయకారులైన పనులతో అతను మరింత విశ్రాంతిహీనతనే సంపాదించుకుంటాడు.

అందుకనే ఏదో ఒకపనిలో—తనకు అనువైనపనిలో మునిగిపోతే ఇలాంటి అనవసరాలోచనలు రావు. అనవసర మనోవైకల్యాలు పుట్టవు.

పనిలోనే నిజమైన విశ్రాంతి చిక్కించుకోగల చేవ అరుదుగానైనా కొందరిలో ఉంటుంది.

అంతలేకున్నా ఏ కాసేపైనా వరే పూర్తిగా శరీరాన్నీ, మనసునూ కూడా అలా గాలికి వదిలి అన్నిటినీ మరచి విశ్రాంతి ననుభవించే అలవాటైనా సంపాదించుకోవాలి.

అదేమంత అసాధ్యంకాదు.

* * * *

శ్రీలాంటి సాధనలో భాగాలుగానే మనవారు శవాసనాదులనూ, ప్రాణాయామాదులనూ ఏర్పరచినారు.

అవి మానసికంగా ఆధునికులు చెప్పే అభ్యాసాలకంటె బలమైనవి కూడా.

రాజయోగాదులలో ఎన్నో ఇలాంటివి, అటువంటి విషయజ్ఞులు తమ పరంపరలో కొన్ని కొన్ని విధివిధానాలతో, నియమాలతో ప్రచురతరవరిపరివ్యాప్తి పండించడం అనాదిగా పరిపాటి అయినది.

అవన్నీ వేదాంతులకేకాదు, ముముక్షువులకే కాదు, సామాన్య మనశ్శరీర నైర్మల్యం కోరే వారందరికీ అపూర్వ ప్రయోజనం కలిగించేవే.

ఒక్క క్షణమైనాసరే అన్నిటినీ మరచి, అన్నిటి నడుమనే ఉన్నా నిర్మలంగా, నిర్మమంగా, నిశ్చింతన్నస్థితిలోపలి ఉండిపోగల నేర్పులు మన పెద్దలు తెలుసుకుని ఆనాడూ, ఈనాడూ కూడా చాలానే చెప్పారు.

అలాంటి వానితోనో, కాక ఏ మనసు నాకరించే ఏ సౌందర్య దర్శనంలోనో విహ్వలిత సంచరమనుకోవడంతోనో ఎలాగో విశ్రాంతి పొందుకోవాలి.

పని మానివేయడంతో వచ్చేది విశ్రాంతి కాదు మరి!

శరీరానికే కాదు, మనసుకూ విశ్రాంతి కావాలి!

—విశ్వం.

టెండరు నోటీసు

పులిచెర్ల పంచాయతీ సమితి, పులిచెర్ల, చిత్తూరు జిల్లా.

చంద్రగిరి తాలూకా పులిచెర్ల పంచాయతీ సమితి ఏరియాలో ఈ క్రింద వివరించిన పనులను పూర్తిచేయుటకు సీలువేసిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసినవారిచే 24-8-63 సాయంత్రం 4—30 గంటల వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4—30 గం.లకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ధరావతులేని టెండర్లు అంగీకరింపబడవు. ఈ సమితిలో రిజిస్టర్డు కంట్రాక్టరులే టెండరు వేయవలయును. ఈ సమితిలో రిజిస్టరుచేసుకొనగోరు కంట్రాక్టర్లు రూ. 25/—లు "పులిచెర్ల పంచాయతీ సమితి పద్దుకు" కట్టి రిజిష్టరు చేసుకొనవలయును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

Sl. No.	Name of work.	Estimated value.	Nature of contract.	Cost of Tender Form.	E.M.D.	S.D.	Time for completion.
1.	2	3.	4.	5.	6.	7.	8.
1.	Maintenance of Ithepalli Rangampet Road 0/0 to 2/0 ..	7,600.00	Percentage Basis	2.04	190.00	190.00	up to Mar. 1964
2.	-do- 2/0 to 4/0.	4,100.00	„	2.04	103.00	103.00	„
3.	Maintenance of D.P. Road 0/0 to 5/0 ..	4,150.00	„	2.04	104.00	104.00	„
4.	Maintenance of D.P. Road 5/0 to 9/0 ..	6,800.00	„	2.04	170.00	170.00	„
5.	Maintenance of D.P. Road 9/0 to 13/0 ..	9,200.00	„	2.04	230.00	230.00	„
6.	Maintenance of P.N. Road 13/0 to 17/1 ..	11,650.00	„	2.04	291.00	291.00	„

(Sd.) S. KRISHNASWAMI RAO,
Block Development Officer,
Pulicharla. 13-8-63.

మరొక కొత్త మోడల్ యుటోస్-2 సూపర్ రుమేనియా ట్రాక్టర్ 1963

40/45 హార్స్‌పవర్ నాలుగు సిలెండర్ల డీసల్ యింజన్ సెల్ఫ్ స్టార్టరుతో, శక్తివంతమైన గేర్ సైపు, హైడ్రాలిక్‌తో బుల్‌డోజింగు, 4 టన్నుల కెపాసిటి ట్రెయిలర్ టిప్పింగు చేయుటకు వీలుగా అమర్చబడినది. రెండు స్పీడు బెల్టు పుల్లి, 10 ముందు, 2 వెనుక గేర్లు, డేంజరు, ఆటోమేటిక్ టరన్ సిగ్నల్స్, హెడ్‌లైట్స్, అవర్ మీటరుతో, ఒక సెట్టు కంప్లీటు టూల్స్, అవసరమైన స్పేర్సు, అదనపు ఖర్చు లేకుండా ట్రాక్టరుతో యివ్వబడును.

—: డిస్ట్రిబ్యూటర్లు :—

అన్నపూర్ణ కమర్షియల్ కార్పొరేషన్

స్టేషన్ రోడ్డు : : గుంటూరు-1

Telegrams: 'ANNAPOORNA' Phone: 998, 456

స్పేరు సామానులు సిద్ధముగా నున్నవి.

SUVARNA

లక్ష్యసిద్ధికై సమైక్య పురోగమనం

రాష్ట్రపతి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

ఢిల్లీ, ఆగస్టు 16—

మన ధ్యేయసాధనకై దేశం అభివృద్ధిపథంలో ఇంకా సుదీర్ఘ యాత్ర చేయవలసి ఉన్నదనీ, ప్రజలు సమైక్యంగా పురోగమించి, ఈ లక్ష్యాన్ని సాధించి, జీవితాలను సార్థకం చేసుకోవాలనీ రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న 16 వ స్వాతంత్ర్య దినవార్షికోత్సవ సందేశం ఇస్తూ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి సందేశాన్ని ఆకాశవాణిలో ప్రసారం చేశారు.

డా. రాధాకృష్ణన్ ఇంకా ఇట్లా అన్నారు. స్వతనిశ్చయంతో కృషి చేస్తే దేశాన్ని సహనాగరిక రాజ్యంగా తీర్చి దిద్దుకోవచ్చును. ఈ ఆధునిక రాజ్యంలో ప్రజలు సహకార విధానంలో పనిచేసి దేశాన్ని అభివృద్ధి చేసుకొంటారు.

చైనా పాకిస్తాన్‌లతో శాంతియుతపరిష్కారాలు

పొరుగుదేశాలు చైనా పాకిస్తాన్‌లతో వివాదాలను స్నేహభావంతో శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే భారతదేశం కోరుకొంటున్నది. కానీ ఎటువంటి ఎటువచ్చినా దేశ రక్షణ శక్తిని మనం పటిష్టం చేసుకోవాలి. జాతి పటిష్టతకు సమైక్యత, స్థిరత్వం మూలాధారాలు. దురదృష్టంకొద్దీ దేశంలో వర్గవిభేదాలు, సంఘర్షణలు, వ్యక్తిగతమైన వైరుధ్యాలు, ముఠాతత్వాలు, అధికారంకోసం ప్రాకులాట ఎక్కువయి పోయినాయి. దేశాభివృద్ధికి ఇవి పెద్ద అటంకాలు. దేశ శ్రేయస్సును గొడ్డలిపెట్టు.

బహిరంగ సభలలోనేగాక శాసన సభలలో కూడా అవాంఛనీయమైన సంఘటనలు మన ప్రతిష్టకు భంగం కలిగిస్తాయి. వీటన్నిటినీ ఇకనైనా నివారించాలి.

"స్వాతంత్ర్యం వచ్చిన తరవాత మన ప్రజల ఆర్థిక సాంఘిక ప్రమాణాల అభివృద్ధికై కృషి చేస్తున్నాము. కొత్త విలువలు కొత్త ప్రమాణాలు నెలకొల్పి దేశానికొక కొత్త స్వరూపాన్నిస్తున్నాము. ఈ ప్రయత్నంలో ఇంతవరకూ మనం సాధించిన అభివృద్ధి చరిత్రాత్మకము.

పాతవాసనలు ఇంకా పూర్తిగా వదలలేదు!

"అంతిమ ధ్యేయాన్ని చేరుకోవాలంటే మనం ఇంకా సుదీర్ఘ యాత్ర చేయవలసి ఉన్నది.

"కొద్దిమంది శ్రేయస్సుకోసం అనేకులు అనంతంగా త్యాగాలు చేయాలనే నిష్ఠుర భావాన్ని కలిగిన పాతవాసనలు ఇప్పటికీ పూర్తిగా వదలలేదు. ఈ ఆశ్వాసాన్ని పూర్తిగా నిర్మూలించినప్పుడే మనం సాంఘిక ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని రూపొందించుకొనగలము. ప్రజలలో కొత్త ఆశలు ఒక విప్లవంలాగే పెల్లుబుకుతున్నాయి. ఈ విప్లవాన్ని సత్వరంగా కొనసాగించని పక్షంలో నిస్పృహ అసంతృప్తి, ద్వేషభావాలకు దారితీస్తుంది. ఇవి సమాజానికి మంచిదికావు. ఆరోగ్యకరమైన ఈ పరిణామాలకు అవకాశం ఇవ్వకుండా సమాజాన్ని పునర్నిర్మించుకొనడమే మన ప్రధానవిధానాలక్ష్యం.

"ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి వ్యవసాయక, పారిశ్రామికోత్పత్తులు వృద్ధి చేసుకొంటున్నాము. రోడ్లు నిర్మించుకొంటున్నాము. పాఠశాలలు, సాంకేతిక పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు నెలకొల్పుకొంటున్నాము. వైద్యం, గృహవసతి సౌకర్యాలను విరివిగా కల్పించుకొంటున్నాము.

"మన దేశంలో 70 శాతం మంది ప్రజలకు వ్యవసాయం ప్రధాన వృత్తి. ఏటేటా జాతీయ ఆదాయంలో 80 శాతం వ్యవసాయ పరిశ్రమల ద్వారానే వస్తున్నది. పారిశ్రామికోత్పత్తిని కూడా ఇంకా ఎంతగానో పెంచుకోవలసి ఉన్నది. నినాదాలవల్ల అభివృద్ధి సాధ్యం కాదు. కృతనిశ్చయంతో కృషిచేయాలి.

'అంతర్జాతీయ రంగంలో స్వేచ్ఛా రాజ్యాల సౌభాతృత్వానికై మనం కృషిచేస్తున్నాము. కళ సాహిత్య విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధికై సహకరించడానికి ప్రతి దేశానికీ అవకాశం ఉంటుంది.

"దారిద్ర్యం, నిరుద్యోగం, నిరాయుధీకరణ ఆదిగల సమస్యల వల్ల ఆందోళన చెందవలసిన పని లేదు. మానవుడు చరిత్రకు బద్ధుడు.కాదు. తానే చరిత్రను సృష్టించగలడు."

స్వాతంత్ర్య దినోత్సవాలు

దేశరక్షణకై ప్రమాణ స్వీకారాలు

ఢిల్లీ, ఆగస్టు 16—స్వాతంత్ర్య దినోత్సవాలు నిన్న దేశమంతటా జరిగాయి. దురాక్రమణదార్లనుంచి దేశరక్షణకై ప్రమాణస్వీకారం ఈ ఏటి ఉత్సవాలలో ముఖ్యంగా గుర్తించవలసినది.

శ్రీ నెహ్రూ బాపూజీ సమాధిని సందర్శించి, ఎర్రకోటకు వెళ్ళి జాతీయ పతాకోత్సవంలో పాల్గొన్నారు. ఉత్తర సరిహద్దులో ప్రమాదం ఇంకా తీరలేదనీ ప్రజలు కృతనిశ్చయంతో సమైక్యంగా ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మొగల్ ఉద్యానవనంలో నిన్న సాయంత్రం విందుచేశారు.

కలకత్తా: పశ్చిమ బెంగాల్‌లో 2 వేల మంది ఖైదీలను విడుదలచేశారు.

గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు పోలీసు దళాల, విద్యార్థి సైనిక దళాల వందనాన్ని స్వీకరించారు. నిర్బంధ సైనిక శిక్షణకు ప్రారంభోత్సవం చేశారు.

మద్రాసు: గవర్నర్ శ్రీ విష్ణురాంమేధీ నిన్న సాయంత్రం విందుచేశారు. మేయర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

శ్రీ కామరాజ్ ఒక బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెసు సంస్థ అభివృద్ధికి కృషిచేసే నిమిత్తం సీనియర్ మంత్రులు పదవీ విరమణ చేసే నిర్ణయాన్ని ప్రశంసించారు. స్వతంత్రపార్టీని గురించి విమర్శించి ధనికవర్గాలకు మాత్రమే ప్రజాస్వామ్యాన్ని పరిమితం చేయాలని ఈ పార్టీ ప్రయత్నిస్తున్నదని అన్నారు.

బొంబాయి: మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి నిర్బంధ సైనిక శిక్షణకు ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థి సైనికుల వందనాన్ని స్వీకరించారు. ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ యువకులకు కర్తవ్యాన్ని ప్రబోధించారు.

తిరువేంద్రం: కేరళ గవర్నర్ మాట్లాడుతూ ప్రజలు సమైక్యంగా నిలిచి దేశాన్ని రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు, విద్యార్థి సైనికుల వందనాన్ని స్వీకరించారు. సైనిక వందనాన్ని ముఖ్యమంత్రి శ్రీ శంకర్ కూడా స్వీకరించి ఉపన్యసించారు.

బెంగుళూరు: మైసూరు తాత్కాలిక గవర్నర్ శ్రీ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

జైపూర్, రాజస్థాన్ గవర్నర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసులు విద్యార్థి సైనికులు క్రమశిక్షణదళం అభ్యర్థుల వందనాన్ని స్వీకరించారు. ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్‌సుఖాడియా ప్రస్తుత విపత్తులో ప్రజల కర్తవ్యం ప్రబోధంచేశారు.

భోపాల్: మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ పటాస్కర్ నిర్బంధ సైనిక శిక్షణను ప్రారంభించారు. పోలీసులు, విద్యార్థి సైనికుల వందనాలను స్వీకరించారు.

సోమాలీ ప్రధానిచే పతాకోత్సవ సందర్శన

కరాచీ ప్రయాణం

ఢిల్లీ, ఆగస్టు 16—సోమాలీ ప్రధాని డా. అబ్దీ రషీద్‌షేర్‌మార్కే ఢిల్లీనుంచి నిన్నరాత్రి బయలుదేరి వెళ్ళి కరాచీ చేరుకొన్నారు. పాకిస్తాన్‌లో ఆరు రోజులు ఉంటారు.

సోమాలీ ప్రధానికి భారత ప్రధాని శ్రీ నెహ్రూ, వాణిజ్యమంత్రి శ్రీ ఇబ్రహీం ప్రభృతులు పాలం విమానాశ్రయంలో వీడ్కోలు ఇచ్చారు. సోమాలీ ప్రధాని నిన్న ఉదయం ఎర్రకోటలో పతాకోత్సవాన్ని చూచారు. ఆగ్రాకువెళ్ళి తాజ్ మహల్‌ను సందర్శించారు.

రేడియో

(ఆదివారం, ఆగస్టు 18)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం

ఇంగ్లీషులో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె, 7—20 విజయవాడ వలె, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం, 7—45 జ్యోత్స్నావత్యే: ఖయాల్, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి పాటలు, ఎమ్. చిత్తరంజన్: బృందం, 8—30 జ్యోత్స్నావత్యే: ఖయాల్, 8—45 పిల్లలకు పాటలు (ఉర్దూ), 9—00 బచ్చోంకేలియే, మధ్యాహ్నం: 12—00 చిత్రజగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సుగం సంగీత్, 2—10 ఉ. వా., 2—20 బాలవినోదం—పిల్లల కార్యక్రమం, 3—00 తరుణభారతి (విజయవాడ నుండి రిలే), సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 నగరవాణి నగరంలోని శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 మెహిఫిల్—ఇ—షేర్: స్వీయకవిత (ఉర్దూ), షైరత్ బదయూని, 7—30 ప్రసంగం (ఉర్దూ), 7—40 విరామ సంగీతము, 8—00 చిత్రసీమ, 8—30 ఢిల్లీ నుండి రిలే, 8—45 జ్యోత్స్నావత్యే: ఖయాల్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

89.42 మీటర్లలో ఉదయం: 8—30 చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్ళై వారి నాగస్వరం వయొలిన్, కొలంక వెంకటరాజు: మృదంగం, మధ్యాహ్నం: 2—10 ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, సాయంకాలం. 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 వాద్యగోష్ఠి, నిలయవిద్వాంసుడు, 7—45 చైనా—నిన్న—నేడు చైనా ప్రపంచ రాజ్యాలు (శ్రీ ఎస్. రాఘవన్ ఆంగ్ల ప్రసంగమునకు తెలుగు, 7—55 విరామ సంగీతము, 8—45 లలిత సంగీతము, 9—25 విరామ సంగీతం, 9—45 సంగీతామృతం ఎమ్. చంద్రశేఖరన్: వయొలిన్, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని తరంగాలు వోలేటి వెంకటేశ్వర్లు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి (హైదరాబాదు నుండి రిలే), 7—45 త్యాగరాజకృతి సమారాధనయుం: ఎస్. ఎస్. బాల సుబ్రహ్మణ్యశర్మ, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—30 పాలవెల్లి—పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12—30 ఎమ్. చంద్రశేఖరన్: వయొలిన్, 1—00 రంగవల్లి (హైదరాబాదు నుండి రిలే), 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, 3—00 తరుణభారతి యువజనుల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సుజద్ద సంగీతం, 7—45 ప్రసంగం (హైదరాబాదు నుండి రిలే), 8—00 గత వారంలో జరిగిన క్షేత్రయ్య శతవార్షికోత్సవములపై ప్రత్యేక రేడియో సమీక్ష, 8—30 ఢిల్లీ నుండి రిలే, 8—40 ఫిల్మ సంగీతము, 9—00 ఆం. వా., 9—25 ఈనెలపాట, 9—45 లలిత సంగీతం, ఎమ్. ఎస్. రామారావు, 10—00 ఎమ్. చంద్రశేఖరన్: వయొలిన్, 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 ఈ మానవు పాట, 7—30 చిత్రగానం, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—నా00 హిందూస్థానీ సంగీతం, విస్మార్ హుస్సేన్‌ఖాన్, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—25 శ్యామల ఆర్. జయరామన్, సాయంకాలం: 5—30 సులోచన, 7—30 ఎన్. ఎమ్. నారాయణన్, 8—00 సులోచన, 8—30 ఢిల్లీ నుండి రిలే, 8—55 విరామ సంగీతం, 9—00 ఎన్. ఎమ్. నారాయణన్ (9—30 నుండి 10—30 వరకు షార్టు వేవ్‌పై కూడా), 9—45 పితృన్ ఉపన్యాసం – కృపాచందవారి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 శివలూర్ సుబ్రహ్మణ్య అయ్యర్, 8—00 ఆం. వా., 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 3—00 వరూర్ కె. రాధామణి, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన,

మధులిమాయే అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

ఈలోగా, కరువుభత్యం 25 శాతం పెంచాలని కోరుతూ గత ఆదివారం అర్ధరాత్రి నుండి సమ్మె ప్రారంభించిన 30,000 మంది నగరపాలక సంఘ కార్మికులకు మునిసిపల్ కమీషనర్ తుది హెచ్చరికచేస్తూ, నేడు—సమ్మె 5 రోజు న పనుల్లోకి రావలసిందని లేదా బర్తరఫ్ అవుతారని తెలియజేశారు. అంతేగాక జీతం కోల్పోతారని, ప్రావిడెంట్‌ఫండుకు నగరపాలక సంఘం చెల్లించే వాటాకూడా కోల్పోతారని, నివసిస్తున్న ఇండ్ల నుండి వెళ్ళగొట్టబడతారని, బొంబాయి పోలీసు నిబంధనల క్రింద శిక్షకు గురి అవుతారని కూడా హెచ్చరించారు.

సమ్మె ప్రారంభం అయిన తరువాత తొలిసారిగా మునిసిపల్ కమీషనర్ తుది హెచ్చరికను కాదని సమ్మెచేస్తున్న వారిలో 107 మంది కార్మికులను నిర్బంధించే నిమిత్తం పోలీసులు నేడు దేశరక్షణ నిబంధనల అధికారం ఉపయోగించారు.

క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్‌లోని 151—వ సెక్షన్ క్రింద మరో 12 మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

నేటి అరెస్టులకు అనుమతిగా 28 మంది—వీరితో ముగ్గురు స్త్రీలు—నేడు మధ్య బొంబాయిలో పోలీసు కమీషనర్ నిషేధాజ్ఞను ఉల్లంఘించి ఉద్యమం ప్రారంభించారు. వారినందరినీ అరెస్టుచేసి నిర్బంధంలో ఉంచారు.

మునిసిపల్ కమీషనర్ తుది హెచ్చరికను పురస్కరించుకొని అనేకమంది నేడు తిరిగి పనుల్లోకి వచ్చినట్లు నగరపాలకసంఘ వర్గం పేర్కొన్నది.

విస్తమజ్దూర్ సంఘ అగ్రనాయకులు శ్రీ బి. ఆర్. దండావతే (ప్రధాన కార్యకర్త) శ్రీ జగన్నాధ్ జాధవ్ (ఉపాధ్యక్షుడు) శ్రీ ప్రభాకర్‌మోరే (బొంబాయి కార్మిక సంఘ నిర్మాత)ను రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు.

గత 4 రోజులలో పోలీసులు దాదాపు 370 మందిని అరెస్టు చేశారు. వీరిలో చాలామంది సమ్మెచేస్తున్న సిబ్బందిలో దళపతులు.

గత ఆరుఏండ్లలో మజ్దూర్ సంఘం ప్రారంభించిన సమ్మెలలో ఇది నాలుగవది.

శ్రీ నెహ్రూకు సింహళం ప్రధాని వర్తమానం

ఢిల్లీ, ఆగస్టు 14—సింహళంలో శారదా పిత్యంలేనివారి విషయమై ప్రధాని శ్రీమతి బండారనాయకేనుంచి ప్రధాని నెహ్రూకు ఒక వర్తమానం చేరినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేశారు.

స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—35 శ్రోతలు కోరిన పాటలు, 7—00 తె. వా., 7—15 వాద్య సంగీతం, 7—45 డిబాష్ వీడు, 8—30 ఎన్. ఎల్. గానసరస్వతి వీణ, 9—00 ఆం. వా., 9—45 పాశ్చాత్య సంగీతం, 10—35 ప్రసారసమాప్తి, జనగణమన.

ఇల్లు కట్టండి, ఫాన్ పెట్టండి!



అవును, మీ గృహాన్ని అధునికం చెయ్యటానికి ఒక సొగసైన ఫాన్‌ను నేడే మావద్దనుంచి ఎంపుకొనండి.

ఓరియంట్, ఉషా, క్రాంప్టన్, జయిత్లియు & రాలిన్ మొ॥

మేము వివిధమైన టేబిల్, సీలింగ్ ఫాన్లను మిక్కిలి సరసమైన ధరలకు ఇవ్వగలం.

దయచేసి వ్రాయండి:

అధికారము పొందిన డీలర్లు కేంద్ర

జె. హజారీమల్ అండ్ కం.,
ఎలక్ట్రికల్ సామాన్ల టోకు అమ్మకందార్లు,
126, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు—1.
పో. బా. 2830 తంతి: "HAZARI" ఫోన్: 32866.

VP

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఈ క్రిందివాటికి స్టాకిస్టులు:

Payen TALBROS GUARANTEED GASKETS — "పేయన్ టాల్ బ్రస్" గాస్కెటు యూనిట్లు

Kirloskar — "కిర్లోస్కర్" తిన్‌వాల్వు బేరింగులు

SuperSeal — "సూపర్‌సీల్" అయిల్ సీల్సు

WELLWORTHY — "వెల్వర్థీ" పిష్టన్లు, రింగ్సు అండ్ సిలిండరు లైనర్లు

WI — వీలు యిండియా (డన్‌లప్) వీల్ డిస్కులు

అన్నిరకములైన మోటారు సామానులు మావద్ద లభించును.

భారత్ ఆటో మొబైల్సు

ఫోన్: 2883 గ్రామ్స్: BHARATANTO

రాజగోపాలాచారి వీధి - విజయవాడ-2.

హెడ్ ఆఫీసు:

పైనీర్ ఆటోమొబైల్సు, ట్రంకురోడ్, గుంటూరు.

పరమానందము

గొల్లభామ మార్కు గట్టి పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి తొణికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గట్టి పాలు విశిష్టమైనవి!

గొల్లభామ మార్కు
పూర్తి మీగడగల తియ్యని గట్టి పాలు

NESTLÉ

నెస్సల్ ఉత్పాదన



హాయినిచ్చే స్లిప్పర్లు

గంటల తరబడి పాదాలను అలరించి వుంటాయి. ఇప్పుడింక మెత్తగా నడుపాయంగా వుండే బాటా స్లిప్పర్లను తొడుక్కోండి. మూడు విధాల మీకు నడుపాయాన్నిస్తాయి. చల్లగా హాయిగా వుంటోంది. యీ సోలువల్ల త్వరగా నడవగలరు. సులభంగా శుభ్రం చేసుకోవచ్చును.

Bata

కొత్త మోడల్స్ ఫిలిప్స్

2 బాండ్ల కౌంటర్ మోడల్ బి2ఎ17యు రు. 330/-

4 బాండ్లు వైట్ ప్లాస్టిక్ కేబినెట్ మోడల్ బి4ఎ29టి రు. 415/-

4 బాండ్లు వుడెన్ కాబినెట్ మోడల్ బి5ఎ19టి రు. 695/-

గ్యారంటీగా పనిచేయుటకు ఫిలిప్స్ ప్రసిద్ధిపొందిన రేడియో! ఈరోజే కొని ఇంటిల్లిపాది ఆనందించండి.

మోడరన్ ఆటో స్టోర్సు,
విజయవాడ—1
బ్రాంచిలు: గాంధీనగర్, విజయవాడ—3. పోస్టాఫీస్‌రోడ్, గుడివాడ. (ఇంకా) గవర్నర్‌పేట, విజయవాడ—2.

17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున
మా ఖాతాదారులకు హృదయపూర్వక అభినందనలు

బృందావన్
ఉత్తమమైన శాకాహార
బోర్డింగ్ - లాడ్జింగ్ - రెస్టారెంటు
నాంపల్లి స్టేషన్ రోడ్డు
హైదరాబాద్ ఫోన్: 43381

ఇల్లు విడిచినతరువాత ఇంటిలోమాదిరి ఆదరణ

CONFIDENCE

"ఎవరెడీ" హల్లర్ జవెల్లు
R.22; R.16; A.22; D.21; S.P.4
అమెరికన్ కార్బన్ స్టీలు షీట్లతో తయారు చేసి నవీన పద్ధతులలో పుల్‌టెంపరు ఇవ్వబడినది
ఇవి జవెల్లు 1000 బస్తాల బియ్యం వరకు గ్యారంటీగా పని చేయును.
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: విక్టరి ట్రేడర్సు
కార్యాలయవీధి..... విజయవాడ-1
MOHAN / NAVIN

ఆంజనేయ క్యాంపు ఫర్నిచర్ వర్క్సు
ప్రొ: జి. హనుమంతరావు
నర్సరావుపేట



మా వద్ద క్యాంపు కాట్లు, ఈజీ చైర్లు, ఫోల్డింగ్ టేబిల్లు ఆఫీసు ఫర్నిచర్ సకాలములో పరసమైన ధరలకు అందచేయబడును. క్యాటలాగ్ ఉచితముగా పంపబడును.

శ్రీ వేంకటేశ్వర నాట్యకళాపరిషత్‌వారు నిర్వహించిన పౌరాణిక, చారిత్రాత్మక నాటక పోటీలలో ద్వితీయ బహుమతి పొందిన తిరుపతి ఉమాశంకర్ కళామందిర్‌వారు "ఆనాడు" అను నాటకాన్ని ప్రదర్శించారు. (ఎడమనుంచి కుడికి): శ్రీ వి. కృష్ణమూర్తి, శ్రీ సి. శ్రీనివాసమూర్తి, శ్రీ ఏ. కె. ఎస్. ప్రసాద్, శ్రీ సుమంతసేనన్, కుమారి సరోజ

శ్రీ వేంకటేశ్వర నాట్యకళా పరిషత్తు (తిరుపతి) నిర్వహించిన నాటక పోటీలలో "సత్యహరిశ్చంద్ర" నాటకమును ప్రదర్శించి ఉత్తమ నాటక ప్రదర్శనగా ప్రథమ బహుమతి నొందిన శ్రీ ఆంధ్రనాటక కళా సమితి అనంతపురం బృందము. కూర్చున్నవారిలో యెడమనుండి మూడవవారు హరిశ్చంద్ర పాత్రధారి శ్రీ ఎం. అల్లాబక్ష్

బొంబాయిలో పనివారి సమ్మె

ఇప్పటికి మొత్తం 346 మంది అరెస్టు

బొంబాయి, ఆగస్టు 14— నగరంలో సమావేశాలపైనా, ఊరేగింపులపైనా విధించిన నిషేధాన్ని ఉల్లంఘించినందుకుగాను నిన్న ఉత్తర బొంబాయిలోని కామ్‌గార్ మైదానంవద్ద 16 మందిని అరెస్టు చేశారు. వీరిలో నలుగురు స్త్రీలు కూడా ఉన్నారు. పురపాలక సంస్థల పనివారిసమ్మె సందర్భంగా నిషేధాజ్ఞ జారీ చేయడం జరిగింది.

తాము శాంతియుతంగా సమ్మె జరుపుతూంటే రాష్ట్ర ప్రభుత్వం రెచ్చగొట్టే విధంగా చర్యలు తీసుకొంటున్నదనీ, అందుకే ఈ విధంగా నిషేధాన్ని శాంతియుతంగా ఉల్లంఘిస్తున్నామనీ పనివారి సంఘం కార్యదర్శి శ్రీ దండావతే చెప్పారు.

రెండవనాటి సమ్మెలో నిన్న మరొక 25 మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ఇంతవరకు సమ్మె సందర్భంగా అరెస్టు అయిన వారిసంఖ్య 346. సమ్మె ఫలితంగా వీధులలో చెత్తాచెదారం పేరుకుపోయాయి. మురుగు నీటి కాల్వలలో నీరు నిలిచిపోయింది.

యజమాని-ఉద్యోగి సౌహార్ద సంబంధాలు

పారిశ్రామికాభివృద్ధికి మూలమని దేశాయ్ వివరణ

అంబాలా, ఆగస్టు 13— యజమానులకు, పనివారికి మధ్య సౌహార్ద సంబంధాలను నెరవడం ద్వారా పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేయవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

యమునానగర్‌లో ఒక ఉత్సవంలో ప్రసంగిస్తూ వారు పై విజ్ఞప్తి చేశారు. రక్షణ అవసరాలకోసం ఇక్కడి కార్మికులు అదనంగా కృషి చేస్తున్నందుకు ప్రశంసిస్తూ భారతదేశంలోని ఇతర ప్రాంతాల కార్మికులు కూడా ఇలాగే కృషి చేస్తే దేశం చైనా సవాలును ఇంకా గట్టిగా ఎదుర్కోగలదని వారు అన్నారు.

పంజాబులోని చిన్న, పెద్ద పరిశ్రమలను చూస్తుంటే దేశ భవిష్యత్తుపై తన విశ్వాసం పెరుగుతోందని శ్రీ దేశాయ్ అన్నారు.

అంతకుముందు లోహపరిశ్రమాభివృద్ధి సంఘం సమావేశంలో మాట్లాడుతూ విదేశ మారకం సంపాదించగల సరకులను ఎక్కువగా ఉత్పత్తి చేయాలని వారు సూచించారు.

ప్రిన్సిపాలుపై క్రమశిక్షణ చర్య

రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు

మద్రాసు, ఆగస్టు 14—ప్రస్తుతం పాల్ఘాట్‌లోని మురుగప్ప పాలిటెక్నిక్ ప్రిన్సిపాలుగా ఉన్న శ్రీ ఆర్. ఎస్. సుబ్రహ్మణ్యం వెంకట సైదాపేటలో కేంద్ర వ్యవసాయ ఇంజనీరింగ్ స్టోర్సు పాలనాధికారులలో ఒకరై ఉండినప్పుడు 1949 1954 సంవత్సరాల కాలంమధ్య ఆ కేంద్రంలో ఉండిన వస్తువులు కొరవడిన కారణాన ప్రభుత్వానికి ఏర్పడిన నష్టం మొత్తం భర్తీ చేసేందుకు ఆయన చెల్లించవలసిన రు. 6240 దామాషా మొత్తాన్ని వసూలుచేస్తూ ఆరు నెలల పాటు ఆయన జీతం పెంపుదలను సహ ఆపు చేస్తూ మద్రాసు వ్యవసాయ డైరెక్టరు జారీ చేసిన ఉత్తరువుపై శ్రీ సుబ్రహ్మణ్యం హైకోర్టులో దావా వేశారు. హైకోర్టు న్యాII కే. శ్రీనివాసన్ యీ దావాను అనుమతిస్తూ ఈ వాదికి ప్రత్యేకంగా ఆ స్టోర్సు కాపలా అధికారాన్ని వప్పజెప్పు ప్రాతిపూర్వకమైన నియామక ఉత్తరువు స్పష్టంగా ఏదీ లేనందువల్ల సరియైన సాక్ష్యాధారాలు లేకుండా శిక్ష విధించడం న్యాయం కాజాలదని న్యాయమూర్తి వ్యవసాయ డైరెక్టరు ఉత్తరువును కొట్టేశారు.

భోజనశాలలో పాగబాంబుప్రయోగం

బర్మింగ్‌హాంలో ఆరుగురికి ప్రమాద పరిస్థితి

బర్మింగ్‌హాం, ఆలబామా, ఆగస్టు 16— నీగ్రోలకు కూడా భోజనం టిక్కెట్లు అమ్మడానికి ఇటీవలనే అంగీకరించిన ఒక హోటల్‌లోనికి నిన్న ఒక శ్వేతజాతీయుడు ఒక బాష్పవాయువు బాంబును ప్రయోగించిన ఫలితంగా కనీసం ఆరుగురిని ఆసుపత్రికి తీసుకొని వెళ్ళడం జరిగింది.

ఈ పొగవల్ల స్పృహతప్పిన పలువురు వ్యక్తులు హోటల్ బయట రోడ్డు ప్రక్కన పేవ్‌మెంటు మీదపడి ఉండగా తాను చూసినట్లు ఒక విలేఖరి తెలియజేశాడు.

లడఖ్‌లో పరిపాలనా వ్యవస్థ

ప్రభుత్వ ప్రతినిధి వివరణ

శ్రీనగర్, ఆగస్టు 13—ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో మాదిరి పరిపాలనా వ్యవస్థ నేఫాలో కూడా ప్రవేశపెట్టాలని కొన్ని పత్రికలు చేసిన సూచన ఆచరణసాధ్యమైనది కాదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

లడక్ ప్రాంతం జమ్మూ—కాశ్మీర్‌రాష్ట్రంలో అంతర్భాగమనీ, అరాష్ట్రంలోని మిగతా ప్రాంతాల ఆర్థిక సాంఘిక సమస్యలు, లడక్ సమస్యలు వేరు కావనీ, లడక్ ప్రజలు పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతులకు, పరిపాలనకు అలవాటుపడ్డవారనీ వారు చెప్పారు. లడక్ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషి ఒకదాని కొకటి దోహదం చేసేవిగా వున్నాయనీ, ఖర్చును కేంద్రం, రాష్ట్రం కూడా పంచుకుంటున్నాయనీ వారు

క్రీడాలోకం:

భారత బాడ్మింటన్ జట్టు పర్యటన

దక్షిణాఫ్రికాతో థామస్‌కప్ పోటీ

బొంబాయి, ఆగస్టు 15—రాబోవు మాసంలో న్యూజీలాండ్ తటస్థ దేశంకోర్టులలో దక్షిణాఫ్రికాతో థామస్ కప్ పోటీలో పాల్గొనే భారత బాడ్మింటన్ జట్టు, యింతకు ముందెన్నడూ జరగని గొప్ప అధికార పర్యటన కూడా నిర్వహిస్తుంది.

ఆస్ట్రేలియన్ మండలం లోపల ఈ థామస్ పోటీలు భారత జట్టుకును, దక్షిణాఫ్రికా జట్టుకును న్యూజీలాండు పట్టణ క్రైస్ట్ చర్చిలో సెప్టెంబరు 6, 7 తేదీలలో జరుగుతవి.

భారతజట్టు యీ క్రింది ఆటగాళ్లను కలిగి ఉంటుంది. ఎస్. ఎం. పటేల్, టి. ఎన్. సేథ్, దినేష్‌ఖన్నా, సి. డి. దేవరాస్, దీపుఘోష్, రమన్‌ఘోష్. ఈ ఆటగాళ్లు, సురేష్‌గోస్ అనే రిజర్వు ఆటకాడు హైదరాబాదులో ఫతేలాల్ దివాన్ ఆధ్వర్యాన జరిగే 6 రోజుల శిక్షణ కార్యక్రమానికి హాజరయేటానికి రేపు హైదరాబాదుకు ఎగురుతారు. భారత బాడ్మింటన్ సంఘ కార్యదర్శి శ్రీ యస్. ఆర్. ఛాండాక్ మేనేజరుగా వెంట తీసుకొని భారత బాడ్మింటన్ జట్టు ఆగస్టు 24 వతేదీన బొంబాయి నుండి విమానంలో బయల్దేరి సిడ్నీ (ఆస్ట్రేలియా) న్యూజీలాండ్ ఉత్తరానికి వెళ్లనున్నారు.

ఈ జట్టు థామస్ కప్ పోటీల అనంతరం న్యూజీలాండు ఆస్ట్రేలియా, మలయా, థాయ్‌లాండ్‌లలో పర్యటించి టోర్నమెంటులు, స్నేహపూర్వక పోటీలు అధికారయుత పోటీలలో పాల్గొంటారు.

పచ్చయప్ప జట్టుపై బి అండ్ సి మిల్సు గెలుపు

మద్రాసు, ఆగస్టు 14—ఎం. యు. సి. రజతోత్సవ ఫుట్‌బాల్ పోటీలో బి. అండ్ సి మిల్సు జట్టు పచ్చయప్ప ఫుట్‌బాల్ జట్టుపై 5—0 గోలులతో తొలిపరుగు యింటి చిట్టా వోడించింది.

మిల్సుజట్టు ఎక్కువ సంఖ్య గోలుతేడాతో విజయం పొందినప్పటికీ వాళ్ల ఆటస్థాయి మాత్రం సామాన్యంగానే ఉండింది. తొలి అరగంటలో విరామసమయానికి కొంతసేపు ముందుగా శ్రీనివాసన్ తొలిగోలు మిల్సు తరపున సాధించాడు. ఉత్తరార్థంలో మిల్సు జట్టు మరి 4 గోలులు వేసింది.

క్రైస్తవ కళాశాలకు నాల్గవ విజయం

మద్రాసు, ఆగస్టు 14—కళాశాల హాకీ పోటీలలో మద్రాసు క్రైస్తవ కళాశాల జట్టు ఏ.పి. కాలేజీ జట్టును 3—0 గోలులతో ఓడించి వరుసగా నాల్గవ విజయాన్ని సాధించింది.

మోహనప్ప, రవికుమార్, వివి యస్ వర్మాండేవ్ యీ గోలులు సాధించారు, పార్కు టవునులో మద్రాసు మెడికల్ జట్టు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ టీక్నికల్ గోలుతో గెలిచింది. సెంటర్ ఫార్వర్డు ఉదయసింగ్ యీ గోలు సంపాదించాడు.

రెండవ అరగంటలో రెండు గోలులు సాధించి ప్రెసిడెన్సీ జట్టు ఇంజనీరింగ్ జట్టును 2—1 గోలులతో వోడించింది. ప్రెసిడెన్సీ జట్టు విరామం వేళకు ఒకగోలు ఆసమైనప్పటికీ ధైర్యం పడకుండా ఆడి పోటీని గెలుచుకుంది.

లయోలా, న్యాయకళాశాల జట్ల మధ్య జరిగిన ఆట ఉభయ పక్షాలు చెరి ఒకగోలు వేసినందువల్ల డ్రా అయింది.

శ్రీ వేంకటేశ్వర పాఠశాల సారస్వత సమావేశం

తిరుపతి, ఆగస్టు 12—గత శనివారం తిరుపతి శ్రీ వెంకటేశ్వర హయ్యర్ సెకండరీ పాఠశాల సారస్వత సమావేశములకు శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ కొండ సహదేవశాస్త్రి ప్రారంభోత్సవం చేసిరి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. వి. నారాయణరావు అధ్యక్షత వహించిరి.

శ్రీ శాస్త్రి తమ ఉపన్యాసంలో సారస్వత సమావేశములు చక్కటి వాగ్ధాటిని కలిగించుటకును, భాష ప్రవచనమునకు తోడ్పడునియు, విద్యార్థులెల్ల సమావేశములందు పాల్గొని జ్ఞానం, విధియములు పెంపొందించుకొనవలసినియు, హితవు చెప్పారు.

సీనియర్ తెలుగు విద్వాన్ శ్రీ కొర్లగుంట కృష్ణయ్య శ్రీ శాస్త్రిని పరిచయం చేశారు.

విద్వాన్ శ్రీ టి. వెంకటకృష్ణయ్య వందన సమర్పించిరి. (ఎం. వి)

పురపాలక సంఘ సభ్యుని సేవకు సత్కారం

తిరుపతి, ఆగస్టు 12—తిరుపతి పురపాలక సంఘ 12వ వార్డు సభ్యుడు శ్రీ టి. వి. నారాయణరెడ్డి తమ వార్డులో స్వల్పకాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినారని ఆవార్డు ప్రజలు గత ఆదివార సాయంత్రం సన్మాన సభ ఏర్పాటు చేసిరి. డా: పి. టి. జగన్నాథరావు అధ్యక్షత వహించిరి.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి. ఎన్. సురవారెడ్డి, జిల్లాకాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ కె. ఆదికేశవులునాయుడు శ్రీ అల్లాడి రామకృష్ణన్, శ్రీ వి. రఘునాథరెడ్డి, శ్రీ ఎం. రామకృష్ణయ్య, శ్రీ నారాయణరెడ్డి సేవను కొనియాడిరి.

శ్రీ నారాయణరెడ్డి కృతజ్ఞత తెలియజేస్తూ, ప్రజాసేవ చేసే అవకాశం ప్రజలిచ్చినందుకు తమ శక్తికొలది యింకా సేవ చేస్తా

డి ఫిన్‌లే గ్రూప్ ఆఫ్ మిల్సు

సంగ్రహ ప్రకటనలు

కావలెను

పూర్తి అర్హతలుగల సీనియర్, జూనియర్ తెలుగు పండితులుమండియు, డ్రాయింగు ఉపాధ్యాయులుమండియు, పోస్ట్ గ్రాడ్యుయేట్ బి. ఇడి మండియు 18—8—63 వ తేది వరకు ఈ క్రింది అడ్రసుకు దరఖాస్తులు కోరబడుచున్నవి: సకల దరఖాస్తులు డి. ఇ. ఒ. ద్వారా పంపవలయును.

Address: The Correspondent, S.K.V.S. High School, Voleru (Via) Repalle, Guntur (Dt.).

శ్రీ సింహాచలం దేవస్థానంలో బస్సు డ్రైవర్ పోస్టు ఒకటియున్నూ, స్టెనో టైపిస్టు పోస్టు ఒకటియున్నూ ఖాళీలు యున్నవి. పదరు పోస్టులకు అనుభవము కలిగిన అపేక్షలు దరఖాస్తులు యీ నెలాఖరులోగా పంపవలెను. ఇంటర్వ్యూకు పిలిచినచో ఖర్చులు దరఖాస్తుదారులే భరించవలెను.

డ్రైవర్ పోస్టుకు జీతం, కరువుభత్యం కలిపి రూ. 80—5—125.

స్టెనో టైపిస్టుకు జీతం, కరువుభత్యం కలిపి రూ. 125—

కార్యనిర్వాహణాధికారి,
సింహాచలం, వాల్తేర్ ఆర్. ఎస్.

కొలిపట్నం ఓరియంటల్ హైస్కూలులో బి. ఇడి. (పోస్టర్) అసిస్టెంటు, సంస్కృత పండితుడు గ్రేడు 1 ఒకరు, గ్రేడు 2 సంస్కృత పండితుడు ఒకరు, తెలుగు పండితుడు (ఉభయ భాషా ప్రవీణ) ఒకరు, ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్ (హయ్యర్ గ్రేడు) ఒకరు కావలయును. అర్హులైనవారు 31—8—63 తేదిలోగా దరఖాస్తు యీ క్రింది అడ్రసుకు పంపవలెను. రిటైరు అయినవారున్నూ, అన్ ట్రెయిండ్ గ్రాడ్యుయేట్లు కూడా దరఖాస్తు చేయవచ్చును. సంస్కృత ఓల్డ్ స్కాలర్సుకూడా దరఖాస్తు చేయవచ్చును. గవర్నమెంటు స్కేల్సు యివ్వబడును. దరఖాస్తు కాపీ ఓరియంటల్ స్కూల్సు ఇన్‌స్పెక్టర్‌గారికి విజయవాడకుకూడా పంపవలెను:

ప్రెసిడెంట్ అండ్ కరస్పాండెంట్,
ఓరియంటల్ హైస్కూలు, కొలిపట్నం,
నర్సాపురం తాలూకా, పశ్చిమ గోదావరిజిల్లా.

అప్పులు

మేము తాకట్టు లేకుండ, నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకై ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి:

Citizen Traders (A.P.), Bombay-54.

అమ్మకము

3 అంతస్తుల మేడ అమ్మబడును. విజయవాడ—1, శివాలయంవీధి, గోల్డు మార్కెట్ సెంటరున, డోరు నెం. 11—49—153 గంది. మ. గ. 90. కోట పురుషోత్తమరావు.

హైదరాబాద్, రెడ్‌హిల్స్‌వద్ద సుమారు రెండు వేల చ. గ. ల స్థలంమీద రెండు అంతస్తుల మేడ అన్ని సౌకర్యములతో వెంటనే అమ్మకమునకు, స్వాధీనమునకు సిద్ధంగా ఉన్నది. వివరములకు, 34248, ఓ. ఎం. హసన్, నిలోఫర్ హాస్పిటల్, పోలీసుస్టేషన్ ఎదుట విచారించండి.

వైద్యము

ఆయుర్వేద చికిత్స

పచ్చకామెర్లకు—ఉబ్బు కామెర్లకు—వంటి పిల్లల అవానకు ప్రత్యేక చికిత్స, వివరాలకు 50 న. పై. పంపండి.

శ్రీ ఈశ్వరాయుర్వేద నిలయం,
తూరంగి, కాకినాడ తాలూకా, తూ. గో. జిల్లా.

MEDICAL

తెల్లజుట్టు ఏ వయసువారికైనా ఒక రాత్రిలో సహజమైన నలుపురంగుకు మార్చండి.దిగువవారికి వ్రాయండి: Gemini Traders (28-M). Box 1607, Delhi.

టెండరు నోటీసు

అనంతపురం జిల్లా, హిందూపురం తాలూకా, గోరంట్ల గ్రామ పంచాయితీకి ఈ క్రింద కనపరచిన లైటింగు సామానులు సప్లయిచేయుటకుగాను సీల్డు టెండర్లు 22—8—1963 తేది సాయంకాలము 4 గంటల వరకు తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమునందు తెలుసుకొనవచ్చును.

వీధిలాంతర్లు సైజు 12"×10" ప్రక్క అద్దములు పిటింగులతో సహా 25 లాంతర్లు
బర్నర్లు నం. 2. (షకంట్ ఇంగ్లీషు మేడ్) 25 బర్నర్లు
అయిలు టాంకులు. నం. 2 బర్నర్లకు సరిపోవునవి. 25 టాంకులు
చిమ్నీలు ఓగేలు నం. 2 బర్నర్లకు సరిపోవునవి. 4 డజన్లు
ప్రక్క అద్దములు సైజు 12"×10" 2 డజన్లు
వత్తి 3"/4 నం. 2 బర్నర్లకు సరిపోవునది. 1 డజను
డిపాజిట్టు. రు. 50—

కె. సుబ్బరాయుడు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఏజెంట్లు కావలెను

రిష్టువాచీలు, గుండీలు, స్టేషనరీ వస్తువులకు ఏజంట్లు కావలెను.
INDIA BUTTON COMPANY,
Bara Bazar, Calcutta-7.

ఉబ్బసం మందు

రిజిస్టర్లు చిత్రకూట కొండ మూలికా 3—9—63 పూర్ణిమనాడు సాధుపాయనం (క్షీరం)లో తీసికుంటే ఉబ్బసం, దొమ్మువడిశం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైనవి నివారణమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి: Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O. Chitrakot U.P.

ప్రకటనలు

గజేంద్రగడ్ (మైసూరు స్టేట్)లో ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, క్రీమాఅబు తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు మిస్టర్ బలరామ్‌ఖిగిరిరావు, స్టూడెంట్సుమార్టు, జగత్ మెయిన్‌రోడ్డు, గుల్‌బర్గావారి నా ఏజంటుగా 15—8—63 నుండి నియమించినాము.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ లిమిటెడ్, చిత్తూరు.

శిరమ్ము యుంతస్ట్రియల్ స్కూలు, వాకాడు.

ఈ యిండస్ట్రియల్ స్కూలులో బాలికలకు "కత్తిరింపు, కుట్టుపని, యెంబ్రాయిడరీ" పనులు నేర్పుటకుగాను, పూర్తి అర్హతలు గలిగి, అనుభవముగల ఒక ఉపాధ్యాయిని కావలయును. పై ఉద్యోగమును కోరువారు, వారము రోజుల లోపల, తగిన సర్టిఫికెట్లు తోటి, యీ క్రింది అడ్రసుకు దరఖాస్తు పంపుకోవలయును.

యన్. బాలకృష్ణారెడ్డి, సెక్రెటరీ,
హరిజన విద్యార్థి పున్నారక సంఘం, వాకాడు,
నెల్లూరుజిల్లా.

గుడివాడ అడిషనల్ డిస్ట్రిక్టు మునసబువారి కోర్టులో
ఓ. ఎస్. 156/63

1. లింగంనేని వెంకటరత్నం.
2. గంటాలంగారావు.

1, 2 వారలు వ్యయంగాను సాయంపాడు రైట్‌స్కైడ్ ఛావల్ క్రింద సాగుకాబడుతున్న తమిరిశ గ్రామంతాలూకు భూములుగల రైతు అందరితరఫునున్నూ
3. బోయ లక్ష్మణరావు.
4. బోయ వెంకటేశ్వరరావు
3, 4 వారలు వ్యయంగాను, కే. ఆర్. ఎస్. ఛావల్ క్రింద సాగుకాబడుచున్న వానదలస్వాడు గ్రామ భూములుగల రైతులందరి తరపునున్నూ —వాదులు

మరియు

1. గుండవనేని వెంకటరత్నం.
2. కావూరు లక్ష్మణరావు.
3. రావివెంకట్రామయ్య.
4. వల్లా కుసిరిరావు.
5. కావూరి వెంకటప్పయ్య
6. మూల్పూరి వెంకటరత్నం (మయిన్)

1 నుండి 6 వ్యయంగానున్నూ, పి. ఆర్. ఎస్. ఛావల్ క్రింద సాగుకాబడుచున్న దోసపాడు గ్రామభూములుగల రైతులందరి తరఫునున్నూ
7. వంగపాటి బాపిరెడ్డి.
8. మలిరెడ్డిషణ్ముఖరెడ్డి.
9. భూమారు వెంకటస్వామిరెడ్డి.
10. వంగపాటి బసిరెడ్డి.

7 నుండి 10 వ్యయంగానున్నూ కే. ఆర్. ఎస్. ఛావల్ క్రింద సాగుబడుచున్న జనార్దనపురం గ్రామంతాలూకు భూములుగల రైతు అందరి తరపునయున్నూ
11. కొండపల్లికృష్ణారెడ్డి.
12. యీ దశరథరామిరెడ్డి.
13. కొల్లారెడ్డి రామానుజరెడ్డి.
14. మలిరెడ్డి పున్నారెడ్డి.

11 నుండి 14 వారలు వ్యయంగానున్నూ పి. ఆర్. ఎస్. ఛావల్ క్రింద సాగుకాబడుచున్న లింగవరం గ్రామం తాలూకు భూములుగల రైతులందరి తరపునయున్నూ—ప్రతివాదులు

ప్రకటన

పి. ఆర్. ఎస్. ఛావల్ క్రింద సాగుకాబడుచున్న భూములుతాలూకు తమిరిశ రైతుల తరఫున 1, 2 వాదులు ఐ. ఎ. 1150/63 నెంబరులోనున్నూ, నాగవరప్పాడు గ్రామ రైతుల తరఫున ఐ. ఎ. 1191/63 నెంబరులో 3, 4 వాదులున్నూ పైనెంబరుదావాను దోసపాడు రైతుల తరపున ఐ 1193/63 నెం. రున 1 నుండి 6 ప్రతివాదులున్నూ జనార్దనపురం రైతులతరపున ఐ 1192/63 నెం. రున 7 నుండి 10 ప్రతివాదులున్నూ, లింగవరం గ్రామరైతుల తరపున ఐ 1190/63 నెం. రున 11 నుండి 14 ప్రతివాదుల మీదనున్నూ రిప్రజెంటేటివ్ కెపాసిటీలో దాఖలుచేసి దావా పరిష్కారములు కోరినారుకనుక వదరునిధముగా రిప్రజెంటేటివ్ కెపాసిటీలో దావా దాఖలుచేసి ప్రతివాదులుకూడా రిప్రజెంటేటివ్ కెపాసిటీలో స్యూ కావడుటకు ఎవరికైనా అభ్యంతరములు ఉండేయెడల పై కోర్టువారికి వాయిదా తేదీలోపల 28—8—63 తేదీన తెలియపర్చుకొనవలెను.

(సం) తుమ్మలపల్లి రాజగోపాలరావు,
పిటీషనర్లు త. క. అడ్వకేటు.

వేలం నోటీసు

గుంటూరు మునిసిపాలిటి

గుంటూరు మునిసిపాలిటీచే క్రొత్తగా నిర్మింపబడిన ఫ్రూట్ అండ్ ఫ్లవర్ మార్కెటులోని పెద్ద కొట్టు (1 వ నెంబరు) న్నూ, చిన్న కొట్లు పన్నెండున్నూ అద్దెకు ఉండే హక్కు ది 29—8—'63 తేది గురువారము ఉదయము 9 గంటలనుండి మునిసిపల్ ఆఫీసు ఆవరణములో శ్రీ కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలము వేయబడును. పాటలకు సంబంధించిన షరతులు, వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును. కొట్లను గురించిన షరతులు లోగడ 4—7—'63 తేదిగల నోటీసులలో ప్రచురింపబడినవి.

పి. వి. వరదు.
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్, ఇన్‌చార్జి.

ఆటో మొబైల్సు

పెర్కిన్స్ పి 6, లాండా మెర్సిడిస్, ఫోర్డు, షెవ్రొలెట్, డాడ్జి ట్రక్కుల విడిభాగాలు రెడీ స్టాకునుండి దొరకును. సంప్రదించండి షా ఇంజనీరింగ్ కో 334/1, లింగు చెట్టివీధి, మద్రాసు—1.



ప్రకటన

యింతమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా: తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా రాజానగరం గ్రామ కాపురస్తులు కేటు పన్నాల రంగనాయకులుగారి భార్య (1) వెంకటరత్నంగారున్ను, (2) మర్ల నరసింహంగారి భార్య శీతాదేవిగారున్ను, రావూరి చిట్టి సుబ్రహ్మణ్యంగారి కుమార్తెలు (3) శేషావతారం (4) శ్రీరామచంద్రమూర్తిగార్లు నలుగురు ఏకపక్షంగా ది 4—5—1952 సం. రం. తేదీని కుటుంబ శ్రేయస్సు నిమిత్తం, మధ్యవర్తుల సలహా పెందబడిన అప్పట్లో, కేటు రంగనాయకులుగారి ఆస్తి గురించి, రంగనాయకులుగారి అభిప్రాయము ప్రకారం కుటుంబములోనున్న తగాయిదాలు పరిష్కరించుకొని ష్రెపరీ అరేంజిమెంటు దస్తావేజ వ్రాసుకొని రిజిష్టరీ చేసుకొని యున్నారు. సదరు దస్తావేజ రీత్యా దస్తావేజ షెడ్యూలుదాఖలా 'ఏ' షెడ్యూలు ఆస్తులు 1 వ ఆసామీ దాన విక్రయాధికారములు లేకుండా, ఆమె జీవితకాలం అనుభవించవలెనదులకున్ను, ఆమె అనంతరం 2 వ ఆసామీకి సగమున్ను, 3, 4 ఆసాములకు సగమున్ను, చెందవలెనని వ్రాసుకొని యున్నారు. తరిమిలాను ది 29—1—1963 సం. రం. తేదీని ఏతత్పూర్వమైన 2 వ ఆసామీ మర్ల శీతాదేవిగారు మాకు యీ దిగువ షెడ్యూలుదాఖలా ఆస్తిలో అనగా పన్నాల వెంకటరత్నంగారి అనంతరంహక్కుల్గారికిదఖలైన (vested remainder) అవిర్భక్తపు షఖమున్ను, మా యిద్దరికిన్ని చెరిసగము దానపట్టా రీత్యా దఖలుపరచి రిజిష్టరీ చేయించి యిచ్చియున్నారు. సదరు ఆస్తియందు పన్నాల వెంకటరత్నమ్మగారికి జీవితకాలపు హక్కు (Limited interest) మాత్రమే కలదు. సదరు (Limited interest) తప్ప యితరులు ఎవ్వరికి షెడ్యూలు దాఖలా ఆస్తుల యందు ఏవిధమైన హక్కులున్ను లేవు. షెడ్యూలు దాఖలా ఆస్తులు సదరు పన్నాల వెంకటరత్నమ్మగారి వద్దగాని, తదితరులు ఎవ్వరివద్దనైనాగాని తృణాలుగాని, క్రయములుగాని క్రయ అగ్రిమెంట్లుగాని, ఏవిధమయిన అన్యాక్రాంతములు గాని, ఎవరు ఎప్పుడు పొందినను, అవి మమ్ములను బైండ్ చేయవనిన్ని, చెల్లనేరవనిన్నీ, యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా వెంకటాపురం గ్రామంలోని ఎస్. నెం. 16 పూరా. యి. 4—76 ట్లులో మయిం యి. 1—78 ట్లు, ఎస్. నెం. 17 రు పూరా 4—88 ట్లులో మయిం యి. 1—78 2/3 ట్లు, ఎస్. నెం. 71/1, యి. 0—99 ట్లు, ఎస్. నెం. 71/3 యి. 0—09 న్లు, ఎస్. నెం. 14/2 యి. 0—12 ట్లు, ఎస్. నెం. 75/2 యి. 0—78 ట్లు, ఎస్. నెం. 78/2 యి. 1—39 ట్లు, ఎస్. నెం. 18/1 యి. 2—70 ట్లు, ఎస్. నెం. 19, యి. 18—20 ట్లు, నరేంద్రపురం గ్రామం తాలూకు ఎస్. నెం. 37/1 యి. 1—29 ట్లు, ఎస్. నెం. 37/4 యి. 1—40 ట్లు, వెలుగుబంద గ్రామంతాలూకు ఎస్. నెం. 269/1 యి. 9—37 ట్లు, ఎస్. నెం. 192 యి. 2—81 ట్లు, ఎస్. నెం. 276/1 యి. 2—54 ట్లు, జగన్నాథపురం అగ్రహారంలోని ఎస్. నెం. 8/2 యి. 5—63 ట్లు, కొవ్వూరు గ్రామం తాలూకు ఎస్. నెం. 3 రు, యి. 5—24 ట్లు, మొత్తం యి. 62—37 2/3 ట్లు, పదరాస్తులయందు మా యిరుపురి తాలూకు అవిర్భక్తపు 1/2 వంతు అందలి నీటి వసర్లు, నిధి నిక్షేపములు, మామూలు మార్గములు యీజ్‌మెంటు హక్కులు వగైరా మాతాలూకు భూములు.

1. కపిలవాయి అన్నపూర్ణ వ్రాలు,
2. కొలపలి బాలరత్నం వ్రాలు.

పంచాయతీ సమితి కార్యాలయము, పెనుగొండ

(పశ్చిమ గోదావరి జిల్లా)

టెండరు నోటీసు

ROC BI-3920-63

ఈ క్రింద సుదహరింపబడిన పనులకు సీలు వేయబడిన టెండర్లు కోరడమైనది. సదరు టెండర్లు పంచాయతీ సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని, ది 30—8—63 సం. రం తేదీ శుక్రవారం సాయంకాలము గం. 4 లకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షమునగాని, వారి ఏజంట్లు సమక్షమునగాని తెరవబడును. డిపాజిట్టు లేని టెండర్లు, యీ సమితిలో రిజిష్టరుకాని కాంట్రాక్టర్ల టెండర్లు చెల్లబడవు. యితర విషయములు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము.	ఎస్టిమేటు మొత్తము	కట్టవలసిన ధరావత్తు
1.	నత్తవరం విలేజిరోడ్డు రిపేరు చేయుట.	రు. 3,300—00	రు. 165—00
2.	కొయ్యేటిపాడు విలేజిరోడ్డు రిపేరుచేయుట.	రు. 5,000—00	రు. 250—00
3.	పేకేరు విలేజిరోడ్డు రిపేరుచేయుట.	రు. 5,000—00	రు. 250—00

(సం) యం. వి. సూర్యారావు,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, పెనుగొండ

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్, మిర్యాలగూడ
టెండరు నోటీసు

నాగార్జునసాగర్ ఎడమగట్టు కాలువకు సంబంధించిన దిగువపనికి సీల్డు టెండర్లు రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి, యింజనీరింగ్ ఫారములనుండి కోరబడుతున్నవి. వివరములుగల టెండరు నోటీసు, షెడ్యూల్సు, స్పెసిఫికేషన్సు, ప్లానులు నల్గొండజిల్లా, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ కెనాల్‌సర్కిల్, పి. డబ్ల్యు. డి., సూపరింటెండింగ్ యింజనీరు ఆఫీసునుండి పొందవచ్చును. ఇందుకుగాను, రు. 24—48 అమ్మకంపన్ను సహా, బ్యాంకు డ్రాఫ్టు ద్వారా, పే అండ్ అకౌంట్సు ఆఫీసర్, విజయపురి వారి పేర ఆఫీసు వేళలలో ఉ. 11 గం. నుండి సా. 4—30 గం. వరకు, 28—8—63 వరువాత, చెల్లించవలెను.

టెండరు డాక్యుమెంట్లు పొందుటకై సదరు బ్యాంకు డ్రాఫ్టుతో దరఖాస్తులు, ఈ ఆఫీసుకు 27—8—63 లోగా చేరవలెను. టెండరు షెడ్యూల్సు ఖరీదు క్రింద బ్యాంకు డ్రాఫ్టు లేకుండ పంపే దరఖాస్తులు నిరాకరింపబడును.

టెండరు 12—9—63 సా. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు సా. 4 గం. కు తెరవబడును.

వరుస నెం.	పనిపేరు.	పనిపూర్తిచేయ వలసిన కాలం	2½% వంతున ధరావతు సొమ్ము	కంట్రాక్టు విస్తం
1.	సి. హెచ్. 154.00 వద్ద, టన్నెల్ ఎగ్జిట్ పోర్టల్‌వద్ద, ఎడమకాలువమీద హెడ్ రెగ్యులేటరు నిర్మాణం.	18 నెలలు	రు. 79,612	అంతం

టెండర్లు పెట్టదలచినవారు దిగువ వివరములను సమకూర్చవలెను.

1. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు.
2. టెండరుదారు స్వాధీనములో మంచి స్థితిలోవున్న మెషినరీ జాబితా.
3. టెండరుదారు పూర్తిచేసిన పనుల జాబితా, పనుల విలువ, పూర్తిచేసిన కాలము.
4. టెండరుదారువద్ద పనిచేస్తున్న సాంకేతిక పనివారి జాబితా

టెండరుడాక్యుమెంట్లు ఖరీదుక్రింద చెల్లించే సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

ఆర్. జి. బోర్‌గాంకర్,
సూపరింటెండింగ్ యింజనీర్:
సి. ఆర్ యు. డి. ఎస్. ఎన్. కెనాల్సు సర్కిల్, మిర్యాలగూడ.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 16—

వెండి 1 కిలోగ్రాము	రు. 234—50
చిల్లర ధర 10 గ్రాములు	రు. 2—35

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల ఇస్తా, కొవిపంట	రు. 77—00
జోళ్ళు	రు. 78—00
మేలు రకం	రు. 80—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ ము దామువద్ద ముంతం తోపహారికిరు.	183—50
1964 జనవరి వాయిదా	రు. 173—00

(నామకం)

ఆముదం బజారు రేటు, తిరుపత్తూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర రు. 143—00

సేలం కమలము హంసమార్కు

16-6 కిలోగ్రాముల డబ్బా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
కిలోగ్రాముల డబ్బా పన్నుతోసహా ఎస్. ఎస్.	రు. 48—25
రాజా, ఆరోన్	రు. 47—50
వేరుసెనగపిట్టు 72 కిలోగ్రాముల ఇస్తా ఎక్స్‌పెల్లర్ రకం	రు. 31—50

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 16—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 232—00
ఆముదాలు జూన్	—
సెప్టెంబరు	158—25
మార్చి 1964	163—00
వేరుశనగ ఎక్స్‌పెల్లర్ రకం జనవరి	380—00
వేరుశనగ జూలై	—
జనవరి 1964	218—37
వేరుశనగ మూని రెడీ	19—25
అవిశగింజలు సెప్టెంబరు	37—25
మార్చి 1964	36—40
పత్తిగింజలు	—
వేరుసెనగ రెడీ	48—50
అవిశగింజలు రెడీ	37—00
అవిశనూనె రెడీ	15—30
ఆముదాలు రెడీ	31—25
జరిల్లా ప్రత్తి ఆగస్టు	709—50
మార్చి	704—50

కుటుంబ ఆత్మహత్యా ప్రయత్నం

జబల్పూరు, ఆగస్టు 13—ఇక్కడికి 60 మైళ్ళ దూరంలో ఉన్న కాట్ని గ్రామంలో ఒక కుటుంబంలో ముగ్గురూ ఆత్మహత్యకు ప్రయత్నించారన్న నేరంపై పోలీసులు అరెస్టుచేశారు.

ఏవో గృహకలహాల వల్ల ముందు ఇంటి ఇల్లాలు నూతిలో ఉరికిందట. ఆమె వెనుకనే ఆమెభర్త, వయస్సువచ్చిన కుమారుడూ కూడా నూతిలో ఉరికారట. ఇరుగుపొరుగువారు వెంటనే పరుగెత్తివచ్చి ముగ్గురినీ నూతిలోనుండి బైటికి తీశారు. స్త్రీని రక్షించడానికై తామిద్దరూ నూతిలో ఉరికినట్లు తండ్రికొడుకులు చెప్పారు. ఇంతలో పోలీసులు అక్కడికి వచ్చి, వారు ఘర్షణమాటలు నమ్మనట్యంగా ఏదని చెప్పి, వారు ముగ్గురినీ అరెస్టుచేసి తీసుకొని వెళ్లి ఆత్మహత్యకు ప్రయత్నించారని నేరారోపణ చేశారు. (ఎ. పి)

కానుకొలను ప్రొఫెక్షన్సు వారి

అడ్రసు మార్పు

మా ఆఫీసు హైదరాబాదునుండి 61 బి, కల్పక మహల్, ఉస్మాన్ రోడ్, టి. నగర్, మద్రాసు-17 కు మార్చబడినది.

బ్రాంచి: మచిలీపట్నం. — కె. వి. సుబ్రహ్మణ్యం, ప్రొప్రయిటరు.

17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున మా ఖాతాదారులందరికి హృదయపూర్వక అభినందనలు

శ్రీ దుర్గా విలాస్

అబిడ్ రోడ్డు :: హైదరాబాద్

ఉత్తమమైన మాంసాహార హోటల్.

ఎయిర్‌కూలర్సుతో ఇటీవలనే అభివృద్ధిపరచబడింది.

CONFIDENCE



శత వార్షికోత్సవ సంవత్సరం 1863—1963

ఈ బ్రాండ్ కొనండి

పెంటిరకం జిప్‌ఫాజెనర్స్

★ సరిగా ఒక శతాబ్దం ప్రసిద్ధి గాంచిన అంతర్జాతీయ సంస్థచే తయారుచేయబడినవి.
★ ప్రపంచంలో గొప్ప పైకేకె జిప్పర్ ఫ్యాక్టరీ, జపాన్‌వారి సాంకేతిక సహకార సహాయంతో చేయబడినది.
★ మా ఎయిర్‌కండిషండ్ ఫ్యాక్టరీలో మిక్కిలి ఆధునిక ఆటోమాటిక్ మెషిన్సు మాత్రమే వాడబడుతున్నవి.
★ దిగుమతి చేయబడ్డ శ్రేష్ఠమైన ముడి సామగ్రి వాడబడుతూ, మా ఎగుమతులద్వారా విదేశ ద్రవ్య మారకం ఆర్జింపబడుతున్నది.

కియాన్ గ్యాన్ కంపెనీ కలకత్తా ప్రైవేట్ లి.,
4, రాబర్ట్ రోడ్, ఎంటలి, కలకత్తా-28.

దక్షిణ భారత ఏజెంట్లు:
కె. ఆర్. అండ్ కంపెనీ
నం. 16 శృంగారవీధి, మొదటి అంతస్తు, లోన్‌స్క్వేర్, మద్రాసు—1.

KKG 11

శృంగారరసంలో మధుర భక్తిని ఒలికించిన క్షేత్రయ్య

మొవ్వలో జరిగిన త్రిశతవర్ష వర్ధంత్యుత్సవంలో ప్రముఖుల జోహార్లు

మొవ్వ, ఆగస్టు 15—కృష్ణాజిల్లా మొవ్వ గ్రామంలో సుప్రసిద్ధ మొవ్వ గోపాల పదకర్త క్షేత్రయ్య త్రిశత వార్షిక వర్ధంతి ఉత్సవాలను నిన్న ఉదయం ఆరోగ్యశాఖామాత్యులు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ ప్రారంభించారు. ఉత్సవం శ్రీ మొవ్వ గోపాలస్వామి ఆలయ ప్రాంగణాన జరిగింది. తెల్లవారుజామున మొవ్వ గోపాలస్వామి సుప్రభాతసేవ, అనంతరం స్వామి నగర సంకీర్తన జరిగాయి. ఆముదాలపల్లి వెంకటపతి బృందం నాదస్వరం వినిపించారు.

ఉదయం సభాధ్యక్షులు శ్రీ నోరి నరసింహశాస్త్రి, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్వర్యాన నడుపబడుతూన్న యీ ఉత్సవాలను శ్రీ బండా కనకలింగేశ్వరరావు అధ్యక్షులుగా నిర్వహించారు. అధ్యక్షులు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"కృష్ణాష్టమీ పుణ్యదినమున కృష్ణా తీరంలో పవిత్ర మొవ్వ గోపాలస్వామి సన్నిధిని ఈ రోజు కృష్ణ ధ్యానం చేయగలిగినందుకు సంతోషిస్తున్నాను. వరదయ్య అనే పేరుకలిగి క్షేత్రయ్య అన్న బిరుదు నామం సంపాదించిన వాగ్గేయకారుని వర్ధంతి జరుపుకుంటున్నాము. ఆయన పరమపదించి 300 సంవత్సరాలు అయింది. క్షేత్రయ్య కవులు మాత్రమే కాదు. విశిష్ట పదకవులు, సంగీత పాటకులు, నటులూను. ఈ మూడూ సమ్మేళనం చేసిన వాగ్గేయకారులు. ఈ పదాలకు ఆయన ఉపాసించిన గోపాలదేవుడు ఆలంబనమైనాడు.

"వీరికి ఆరాధన కూడదు. త్యాగయ్య వివరకు వస్వసించిన కారణంగా వారికి ఆరాధనే చేయాలి. క్షేత్రయ్య వంటి భక్తునకు యోగికి, ఆయం తయే జరపాలి."

మంత్రి శ్రీ శివరామప్రసాద్ క్రింది విధంగా ప్రసంగించారు:

"క్షేత్రయ్య త్రిశత వర్ధంతిని ప్రారంభించడానికి నన్ను ఆహ్వానించినందుకు కృతజ్ఞుడను. చాలాకాలం దాకా క్షేత్రయ్య మొవ్వ గ్రామస్థుడని గాని, ఆయన పదాలు వ్రాశారని కాని చాలామందికి తెలియదు. కాని, ఇటీవలి పరిశోధనలను బట్టి ఆయన జన్మస్థలం మొవ్వ అని, గోపాల ముద్రాంకిత పదాలు కొన్ని వేలు ఆయన వ్రాశారని తేలింది, దానికి ఇక్కడకంటె దక్షిణాదిన తంజావూరు మొదలైన చోట్ల ఎక్కువ ఆధారాలు దొరికినట్లున్నవాటినిబట్టి క్షేత్రయ్య చరిత్ర కొంత గ్రహించడానికి అవకాశమేర్పడినట్లును, శ్రీ విస్సా అప్పారావుగారు ఒకసారి చెప్పారు. క్షేత్రయ్య జన్మస్థలమైన మొవ్వ నా జమీందారీలోనిది కావటం నాకు గర్వకారణం.

"ఇప్పుడు ఆంధ్ర నాటక అకాడమీవారు క్షేత్రయ్య త్రిశతి వర్ధంతి చెయ్యడం ఎంతో ప్రశంసింపదగిన విషయం. దగ్గరలో భరతనాట్యానికి ప్రసిద్ధి కెక్కిన కూచిపూడిలోని భాగవతులు క్షేత్రయ్య పదాలు అభినయించి వాటికి ఎంతో ప్రచారం తెచ్చారు. క్షేత్రయ్య జన్మస్థలంలో ఆయన ఏదేని అధికరించి పదాలు వ్రాశారో ఆ గోపాలస్వామివారి సమక్షంలో ఈ వర్ధంతిని నాటక అకాడమీవారు జరపడం ఆ వర్ధంత్యుత్సవాలను ప్రారంభించే అవకాశాలు నాకు లభించడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఈ ఉత్సవాలు ప్రారంభింపబడినట్లు వే వింత టితో ప్రకటిస్తూ విరమిస్తున్నాను."

మధ్యాహ్న కార్యక్రమం గోష్ఠిలో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు నిర్వహించారు. ఆయన ఇలా చెప్పారు:

"మొవ్వ గ్రామంలో ప్రాచీనులు, శ్రోత్రియులు ఆనాడు గడుస్తూయిగా, అవిభక్తుయిగా విలసిల్లుతున్న వరదయ్య అనబడే క్షేత్రయ్య ఏ కారణంచేత యీనాడు యింతగా యావదాంధ్ర మన్ననలనుపొందగలిగిన వాగ్గేయకారుడుగా అంగీకరింపబడుతున్నాడు. ఈ ఉత్సవా శ్రీ విధంగా జరుపుకోవటంలోగల విశిష్టతను గూర్చి ఈ గోష్ఠిలో ప్రాసంగికులు చెబుతారు."

శ్రీ ఇమ్మలమడక మాధవరామశర్మ ఇలా చెప్పారు:

"ఆధ్యాత్మిక తత్వం భక్తులు —దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం, కృష్ణ గోపాలతత్వం— నానా విధమైన గోపికావిరహము — రాసకేళులు మున్నగునవి క్షేత్రయ్య పదాలకు మూలమైనవి. భాగవతార్థాన్ని వారు భావించిన విధం వేరు. భక్తుడు నిత్యవిరహుడుగా ఉంటాడు. నాయికగా భావిస్తాడు. జీవునకు నిత్యవిరహము విప్రలంభము. నాయిక యెడలి విరహమిశ్రమమైన భావములే కామశాస్త్రమునందలి ఆధ్యాత్మిక తత్వము యీ పదములందు మిశ్రమమై ఉండ దగును. యోగబంధానుసరణకు మార్గముకూడ కావవచ్చును. రసభావయుతమైన చేతన, ప్రజ్ఞ కనుపిస్తుంది."

శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి: క్షేత్రయ్య పదాలు శృంగార రసమైనవి. దానివల్ల క్షేత్రయ్య గొప్పతనాన్ని శంకించ నవసరంలేదు. క్షేత్రయ్య పదరచనకు కారణం, ప్రయోజనమూను, పండితుడు పదాలే ఏల వ్రాయాలి? కూచిపూడి ప్రభావం వీరిమీద అంకితమై ఉంది. సానివాడ ఊరిప్రక్కనే ఉండేది. ఆనాటి సానులు వైదుష్యము గలవారు. వారి ఉపయోగార్థం యీ పదాలు రచించి ఉండవచ్చు. కామశాస్త్రం, అలంకార శాస్త్ర లక్ష్యం మనసులో ఉంచుకొని సానిసంఘం ద్వారా ప్రచారం నిమిత్తం గోపాలస్వామి నాయకుడుగా రచించారు. సాహిత్య ప్రయోజనం అల్పంగానే ఉంది. ఈ పదంవల్ల నాట్యం ప్రబలింది.

శ్రీ శిష్ట్లా శాఖశేఖరం: క్షేత్రయ్య పదాలు, సంగీత సామర్థ్యం. క్షేత్రయ్య పదాల పరిచయం వేయబడగలలో, శ్రీ విస్సా అప్పారావుగారి విమర్శా గ్రంథం చేతి కందింది. క్షేత్రయ్యను యింత కాలం నిలబెట్టింది పదాలలోని సాహిత్యమే. కొంత సంగీతమూ ఉంది. ఆ పదాలను నిలబెట్టింది లలితమైన మాటలు. అతిలలితమైన సంగీతం, లలితాతిలలితమైన శృంగారం మేళవించిం దీపదాలలో. విటరాయుడు విప్పు భక్తుడౌతాడా? భక్తుడు కాడని నే ననుకోవటం లేదు. ఆత్మసాధన, సాధనానైశిల్పాన్ని మనం తీసుకోవాలి. దక్షిణాది సంగీతానికి కావలసిన గమకము, భావానుకూలరాగాలనే తన పదాలలో ఉపయోగించాడు. చివరలో తాము రచించిన పదమొకటి చదివారు.

శ్రీ ఆయ్యంకి వెంకటరమణయ్య: క్షేత్రయ్యయే శబ్దస్వరూపం. భగవత్ సృష్టిలో మొదట ఆవిర్భవించినది శబ్దం. అందుండి సర్వసృష్టీను. హోంకార వాదం — క్షేత్రయ్య పదాలలో శృంగారం పాలు ఎక్కువ అంటారు. ప్రపంచం-శృంగారమయం. శృంగారం సృష్టికి మూలం. శృంగారం పరిహరిస్తే ప్రపంచమే లేదు. అయితే శృంగారం పరిమితితో మలచుకోవడంలోనే వుంది మన నేర్పు. క్షేత్రయ్య వాజ్మయం మహోన్నతం. మన తాహతునుబట్టి మనకు అర్థమవుతూ ఉంటవి.

శ్రీ కందుకూరి రామభద్రరావు క్షేత్రయ్య సాహిత్యం—జీవితంలో ప్రతి అంకంలోనూ శృంగారం ఉపాసించేవారము. శృంగారం, దేశ, కాల, పాత్రలనుబట్టి ఉంటుంది. క్షేత్రయ్య విశిష్టత, సన్నివేశాలను సృష్టించడంలో ఉన్నది. రసవ్యాఖ్యాలలో స్పందింపజేస్తుంది. అట్టి సాహిత్యాన్ని వారు తమ పదాలలో పాడిగారు. ప్రతిమలూ, ప్రతిభావమూ పటిష్ఠమై — ఊహించిన ప్రయోజనాన్ని సిద్ధించటానికి దోహదమిస్తున్నది. సర్వత్రా వ్యాప్తమై ప్రచారంలో వుండటానికి కారణం సాహిత్య పటిష్ఠతయే.

శ్రీ నోరి నరసింహశాస్త్రి: క్షేత్రయ్య పదాలలో శృంగారం. పచ్చి శృంగారం— అసభ్యమా? ఆతడు దేశదేశాలు, ఆ స్థానాలు దర్శించి ఆయా ప్రాంతాల రచించిన పదజాలాలివి. ఆకాలంలో అవన్నీ గణనీయమైనవని గుర్తించాలి. శృంగారంలో పచ్చి — అనేది లేదు. శృంగారానికి — కాలాన్నిబట్టి గణన ఉంటుంది. సన్నివేశాలు రసవంతంగా చెప్పటంలోనే యీ పదాల విశిష్టత ఉంది. ఆనందం బ్రహ్మస్వరూపం— ఈ దేహంలోనే ఉన్నదంటారు.

శ్రీమతి తుమ్మకూరి లక్ష్మీకాంతమ్మ: క్షేత్రయ్య సంగీతం—ఆంధ్రుల సంగీత విశిష్టత—క్రమపరిణామమే క్షేత్రయ్య పదాలు ప్రజాహృదయ పీఠాశ్రయులుగానే ప్రపంచంలో శాశ్వతమైనవి.

గోష్ఠిలో పాల్గొన్న పండితుల ప్రసంగాలపై అధ్యక్షులు సమీక్షించారు. చివరకు శ్రీ అనంత కృష్ణశర్మ ప్రసంగించారు.

గోష్ఠిలో పాల్గొనిన పండితులకు, శ్రీమతి లక్ష్మీకాంతమ్మకు పసుపు కుంకమ, చీరయు మిగతావారికి శాల్వలును బహూకరించారు. (ప.వి.)

పద్మజానాయుడుచే పులులకు నామకరణం

కలకత్తా, ఆగస్టు 14— పశ్చిమ బెంగాల్ గవర్నర్ పద్మజానాయుడు నేడు ఇక్కడి జంతు ప్రదర్శన శాలను సందర్శించి, రెండు తెల్లపులులకు నామకరణం చేశారు. ఒక పులికి 'హిమాద్రి' అనీ, రెండోదానికి 'షీలాద్రి' అనీ ఆమె పేర్లు పెట్టారు.

ఈ పులుల వయస్సు మూడు సంవత్సరాలు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వీటిని 96 వేల రూపాయలకు రీవా మహారాజునుంచి కొన్నది. వీటిని ఆగస్టు 12వ ఇక్కడకు తీసుకువచ్చారు. ఈ రెండూ మగపులులే.

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

సోమవారం నుండి 3 రోజులు చర్చ

ఢిల్లీ, ఆగస్టు 14— లోకసభలో అవిశ్వాస తీర్మానంపై చర్చకు 3 రోజులు కేటాయించినట్లు తెలుస్తున్నది.

సభలోని వివిధ ప్రతిపక్షాల తరఫున కమ్యూనిస్టులు మినహా— ఆచార్య కృపలానీ నిన్న అవిశ్వాసతీర్మానం ప్రవేశపెట్టారు.

వచ్చే సోమవారం 19నతేదీ ఈ తీర్మానంపై చర్చ ప్రారంభం కావచ్చునని భావిస్తున్నారు.

భారత ప్రభుత్వం—అమెరికా రేడియో సంస్థ జరిగిన ట్రాన్స్‌మిటర్ ఒప్పందంపై ఒక ప్రకటన చేయవలసినట్లు ప్రధాని నెహ్రూ నిన్న లోకసభలో చెప్పారు. అందువల్ల ట్రాన్స్‌మిటర్ ఒప్పందంపై చర్చించాలని కోరుతూ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలను సభాపతి శుక్రవారం వరకు వాయిదా వేశారు.

అనేక విషయాలపై తీర్మానాలు ప్రవేశపెట్టబడినట్లు సభ్యులవద్దనుండి విస్తారంగా నోటీసులు అందినట్లు సభాపతి వెల్లడించారు.

ఈ వారంలో తాను వివిధ విషయాలపై అనేక ప్రకటనలు చేయదలచినట్లు శ్రీ నెహ్రూ చెప్పారు.

ఆ ప్రవారం నిన్న కాశ్మీర్ సంభాషణలపై ప్రధాని ప్రకటన చేశారు. తర్వాత చైనా—భారత సరిహద్దు సమస్యమీద చైనా సేన కేంద్రీకరణను గురించి ప్రకటన చేశారు.

హైదరాబాదు కారాగారంలో అంబరుచరఖా కేంద్రం

హైదరాబాదు, ఆగస్టు 11—హైదరాబాద్ కేంద్ర కారాగారంలో 40 మంది మహిళా ఖైదీలకు అంబరు చరఖాలో తర్ఫీదు ఇవ్వటానికి ఒక కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రానికి ఖాదీమండలి మాజీ అధ్యక్షుడు శ్రీ వి. ఎల్. మెహతా ప్రారంభోత్సవం చేశారు.

ఈ చరఖా తర్ఫీదు పరితంగా మహిళలు కాస్త కూడు సంపాదించుకోవటానికి ఆస్కారం వున్నదని మహిళ అందరు హృదయపూర్వకంగా ఈ కార్యక్రమాన్ని అభ్యసించాలని దానివల్ల ఖైదీలు చాలవరకూ సంస్కరింప బడుతారనీ శ్రీ మెహతా అన్నారు. కొంత కష్టపడి పని చేస్తే రోజుకు రూ. 1 వరకూ సంపాదించవచ్చునీ కారాగారాలనుంచి విడుదలయిన తర్వాత దానివల్ల తమ జీవితాన్ని గడుపుకోవచ్చునీ వారన్నారు.

ఈ కేంద్రం రాష్ట్ర ఖాదీ మండలి ఆధ్వర్యంలో నిర్వహింపటం జరుగుతుంది.

రష్యా గూఢచారికి యావజ్జీవ శిక్ష

న్యూయార్కు, ఆగస్టు 16—రష్యా గూఢచారిగా పనిచేసిన నేరానికిగాను అమెరికా నౌకా వ్యవహారాల నిపుణుడు నెల్సన్—సి—డ్రమ్మొండుకు నిన్న ఇక్కడి న్యాయస్థానంలో యావజ్జీవ శైదు విధించారు.

34 సంవత్సరాల వయసుగల ఈ నీగ్రో వ్యక్తిని రష్యా ఉద్యోగుల వెంట రహస్య సమాచార పత్రాలు మోసుకొని వెళ్తుండగా పట్టుకోవడం జరిగింది. అటుపిమ్మట విచారణ జరిపి జూలై 19 న నేరస్థుడుగా నిరూపించారు.

ఇక్కడి కేంద్ర న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీ థామస్ ఎఫ్. మర్ఫీ నిన్న ఈయావజ్జీవ శిక్షను డ్రమ్మొండుకు విధించారు.



ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
మర్కంటైల్ డిస్ట్రిబ్యూటర్సు, తెనాలి.

స్వాతంత్ర్యోత్సవ శుభసమయాన చేనేత వస్త్రధారులు అభిమానులందరికీ

'కోప్ ఫాబ్రిక్స్' శుభాకాంక్షలు

'కోప్ ఫాబ్రిక్స్' చేనేత వస్త్రాలు

కుటుంబములో అందరికీ తగినవి.

పక్కా రంగులు,
ఎక్కువ మన్నిక
సరసమైన ధరలు

నాజూకైన నూతన డిజైనులో చీరెలు, జాకెటుగుడ్డలు
నాణ్యమైన ధోవతులు, దుప్పట్లు, షర్టింగులు
చలువచేసి క్యాలండరు చేయబడిన
మల్లులు, లాంగ్‌క్లాత్, చెక్ షర్టింగులు వగైరాలు

ఆంధ్రప్రదేశ్ అంతటను, ఉత్తర రాష్ట్రాలలోనూ మా విక్రయశాలలు గలవు.

రూపాయికి 5 న. పై. రిబేటు.

ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్,
విజయవాడ-3.

స్వాతంత్ర్య దినోత్సవ శుభసమయమున హృదయపూర్వక అభినందనలు

నాణ్యతకు ! మన్నికకు !! సరసమైన ధరలకు !!!



మీయొక్క ఆధునిక గృహములకు, ఆఫీసులకు మరియు ఆస్పత్రులకు కావలసిన స్టీల్ ఫర్నిచర్ సామానులు

తయారుచేయువారు:

శ్రీ వెంకటేశ్వర ఐరన్ వర్క్సు,

(ప్రొ: జి. నాగయ్య సన్)

సత్యనారాయణపురం, విజయవాడ-3.

ఏలూరు పట్టణములో "అనుజా ఏజెన్సీస్" (స్టేషన్ రోడ్, పవర్‌పేట) ను ఏజెంట్లుగా నియమించినామని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

SUVARNA



మెర్రిట్ మీ సమీపంలో ఉన్న ఆథరైజ్డ్ సింగర్ షాపులో దొరుకుతుంది

ఈ ఏడాది మామూలు ఉత్సవం కాదు

దేశరక్షణకు ప్రతిజ్ఞ -శ్రీ బ్రహ్మయ్య సందేశం

హైదరాబాదు, ఆగస్టు 16— ఈ ఏడాది జరిపే స్వాతంత్ర్య దినోత్సవాలు మామూలుగా జరిపే ఉత్సవాల లాంటివి కావనీ, చైనా దురాక్రమణ దృష్ట్యా దేశరక్షణకై ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవలసిన దినమనీ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య-ఒక సందేశంలో పేర్కొన్నారు: చైనా దురాక్రమణదారును ఎదుర్కొనటంలో, సరిహద్దుల రక్షణ కృషిలో ప్రాణాలను త్యాగం చేసిన వీరులకు జోహార్లు అర్పించవలసిన దినమని కూడా శ్రీ బ్రహ్మయ్య చెప్పారు.

వారు ఇంకా ఇట్లా అన్నారు: కాంగ్రెసులో ప్రధాన నాయకులు పదవులను త్యజించి, సంస్థ కోసం కృషిచేయాలని కాంగ్రెసు చేసిన తీర్మానం కాంగ్రెసుచరిత్రలోనేగాక, దేశ చరిత్రలో కూడా ప్రధానఘట్టం. పదహారుఏళ్లపాటు జరిగిన ప్రగతిని, శ్రీ నెహ్రూ నాయకత్వ ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అంతరవలోకనం చేసుకొని, ఈ తీర్మానాన్ని చేశారు. పదవులు ప్రధానం కావనీ, తాము ఏ త్యాగమైనా చేయగలమనీ, శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని బలీయం చేయగలమనీ కాంగ్రెసువారు వ్యక్తం చేశారు. శ్రీశైలం, పోచంపాడు మన రాష్ట్రాభివృద్ధికి పునాదులు—వాటికి శ్రీ నెహ్రూ క్రిందటి నెల పునాదులు వేశారు. శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన సుస్థిరప్రభుత్వం సాగుతున్నది. కాంగ్రెసువారు ఐకమత్యంతో, అభివృద్ధికై కృషిచేస్తూ, దేశరక్షణకై తోడ్పడతామని ప్రతిజ్ఞపూనాలి. (మ. వి.)

ఉత్తర పర్వతాలలో భారత సేన నిఘా

చవన్ ప్రశంస: సైనిక కుటుంబాల శ్రేయస్సుపై హామీ

ఢిల్లీ, ఆగస్టు 16— ఉత్తర సరిహద్దులోని హిమాలయాల అత్యున్నతమైన ప్రాంతాలలోకికూడా భారత సైనికులు వెళ్లి నిఘా వేసినారనీ, సైన్యాలు ఇంత ఎత్తులోకి చేరుకొనడం మానవ చరిత్రలోనే అపురూపమనీ రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ ప్రశంసించారు. సైనిక కుటుంబాలను ప్రభుత్వం కనిపెట్టి ఉంటుందని హామీ ఇచ్చారు.

ఆకాశవాణి సైనిక కార్యక్రమంలో మాట్లాడుతూ రక్షణశాఖ ఉద్యోగులకూ, సిబ్బందికీ శ్రీ చవన్ స్వాతంత్ర్యోత్సవ దిన సందేశాన్ని ఇచ్చారు.

చైనా దురాక్రమణదార్లతో పోరాటంలో భారత సైనికులు, వైమానికదళం చూపించిన ధైర్య స్థైర్యాలు వారి వీరోచిత చర్యలను ప్రశంసించారు. మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

రక్షణమంత్రి సందేశంలో ఇంకా ఇట్లా పేర్కొన్నారు: "సైనికులకూ, ఉద్యోగులకూ నా శుభాకాంక్షలు. నేటి స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యం ఉన్నది. ఉత్తర దిశలో పొరుగుదేశం ఒక సంవత్సరంగా సైనిక దురాక్రమణ జరుపుతున్నది. పోరాటం ముగిసి తొమ్మిది నెలలయినా సరిహద్దులో భారీఎత్తున శత్రుసైన్యాల మోహరింపు కొనసాగుతూనే ఉన్నది.

"ఒకసారి మోసపోయాం కాబట్టి ఇక మనం నిత్య జాగరూకతతో మెలగుతూ శత్రువుల దాడిని త్రిప్పికొట్టడానికి సంసిద్ధంగా ఉండాలి.

"నేను రక్షణ మంత్రి పదవిని స్వీకరించిన తరవాత సరిహద్దు ప్రాంతాలను చాలావరకు చూచాను. మీలో (సైనికులు) చాలా మందిని కలుసుకొన్నాను. మిగిలి ఉన్న ప్రాంతాలకు కూడా వీలయినంత త్వరలో వస్తాను.

మీ భుజస్కందాలపై మోపిఉన్న బాధ్యతను నిర్వహించడం ఎంత కష్టమో స్వయంగా చూచాను.

"గత పోరాటంలో మీ వీరోచిత చర్యలను గురించి విని ప్రశంసించాము, గర్వించాము. ప్రభుత్వంలో మేమంతా, మీ ప్రజలు మీపై ఆశలు పెట్టుకొన్నారు. మీ కుటుంబాలు, మీ తల్లిదండ్రులు, మీ సోదరీ సోదరులంతా మీ ఆందోళనను మేమూ పంచుకొంటాము. మీరు మీ కుటుంబాల శ్రేయస్సును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలందరూ కనిపెట్టి ఉంటారు.

"మనదేశానికి ఏటువంటి ఆపద రానీయనని మీతరఫున నేను ప్రజలకు హామీ ఇస్తున్నాను".

కొలంబోలో తపాలా సిబ్బందిసమ్మె

ఒకి ఉద్యోగిని తీసివేయించే నిమిత్తం

కొలంబో, ఆగస్టు 16—ఇక్కడి తపాలా శాఖకు చెందిన దాదాపు రెండువేలమంది సిబ్బంది నిన్న ఉదయం సమ్మె చేయడంతో నగరంలోని తపాలా కార్యక్రమాలన్నీ ఎక్కడివక్కడ నిలిచిపోయాయి.

ప్రస్తుతమున్న స్థలాన్నుండి ఒక సీనియర్ ఇన్‌స్పెక్టరును తొలగించాలని కోరుతూ ఒక వారం రోజుల నుండి తంతి వార్తాహరులు కొనసాగిస్తున్న సమ్మెకు సానుభూతి సూచకంగా నిన్న ఈ సమ్మెలో పాల్గొన్న రెండువేలమంది సిబ్బందిలో తపాలా బంట్రోతులు, క్లైర్కులు, బట్వాడా ఉద్యోగులు, వార్తాహరులు, కార్యాలయాల్లోనూ, బయట పనిచేసే బంట్రోతులూ ఉన్నారు.

రెండు రోజుల్లోగా ప్రభుత్వం ఈ సమస్య పరిష్కరించకపోతే ఈ సమ్మె దేశవ్యాప్తంగా ప్రారంభమవుతుందని తంతి తపాలా శాఖ సిబ్బంది సంఘం ఉద్యోగి ఒకరు చెప్పారు.

వియత్నాంలో 13 మంది ప్రభుత్వ సైనికుల మృతి

సైగాన్, ఆగస్టు 16—దక్షిణ వియత్నాంలో మొన్న కమ్యూనిస్టు గెరిల్లాల దాడుల మూలంగా ప్రభుత్వ సైన్యానికి చెందిన 13 మంది మరణించడం, 23 మంది తప్పిపోవడం జరిగిందని నిన్న ఇక్కడ ప్రకటించారు.

జపాన్‌లో పెద్ద భూకంపం

టోకియోలోని భవనాలు గజగజలాడిన సంఘటన

టోకియో, ఆగస్టు 16—గణించ తగిన ఒక పెద్ద భూకంపం నిన్న టోకియోలోని భవనాలను ఒక్కవూపు వూపింది.

అయితే దీనివల్ల నష్టాలు ఏర్పడినట్లు వార్తలేవీ ఇంకా రాలేదు.

భారత కాలమానం ప్రకారం నిన్న ఉదయం పదకొండు గంటలవలకై అయిదు నిమిషాలకు జపాన్ కాలమానం ప్రకారం సాయంత్రం మూడు గంటల పది హేను నిమిషాలకు ఈ భూకంపం సంభవించింది.

టోకియోకు ఉత్తరాన 125 మైళ్ల దూరంలో ఉన్న ఫుకుషిమా ప్రాంతం ఈ భూకంపానికి కేంద్రంగా ఉండిందని టోకియోలోని వాతావరణ పరిశీలక సంస్థ ప్రకటించింది.

ఫుకుషిమాలో ఈ భూకంపం ఏడు డిగ్రీల స్కేలుపై నాలుగు డిగ్రీల ప్రమాణంలో గుర్తించ బడిందనీ, ఇదే టోకియో నగరంలో ఏడు డిగ్రీల స్కేలుపై రెండు డిగ్రీల ప్రమాణంలో గుర్తించ బడిందనీ, ఇది ఒక పెద్ద భూకంపంగా పరిగణించడం జరిగిందని వాతావరణ పరిశీలక సంస్థ తెలియజేసింది.

స్కోప్జే భూకంపానికంటె ఏడురెట్లు పెద్దది

ఉప్సాలా—స్వీడన్, ఆగస్టు 16—స్కోప్జే భూకంపానికంటె ఏడురెట్లు పెద్దదైన ఒక భూకంపం సంభవించినట్లు నిన్న ఇక్కడి భూకంపాల పరిశీలక సంస్థలోని యంత్రం గుర్తించింది.

ఈ భూకంపానికి జపాన్ ప్రాంతం కేంద్రంగా ఉండవచ్చునని విశ్వసించడం జరుగుతూ ఉంది. గ్రీన్విచ్ కాలమానం ప్రకారం ఆరుగంటల ఇరువై రెండు నిమిషాలకు, భారత కాలమానం ప్రకారం ఉదయం 11 గంటల 52 నిమిషాలకు ఈ భూకంపం సంభవించినట్లు గుర్తించడం జరిగింది.

భారత్‌లో రేడియో ట్రాన్స్‌మిటర్ స్థాపన

ఇంకా చర్చల్లో ఉన్నట్లు అమెరికా ఉద్యోగి వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 16— భారతదేశంలో రేడియో ట్రాన్స్‌మిటర్ యంత్ర నిర్మాణం విషయం ఇంకా అమెరికా, భారత ప్రభుత్వాల మధ్య చర్చలో ఉన్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి నిన్న పేర్కొన్నారు.

ట్రాన్స్‌మిటరు నిర్మాణంకోసం చేసుకున్న ప్రస్తుత ఒప్పందం భారత దేశ సాధారణ విధానానికి అనుగుణంగా లేదని భారత ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించేందుకు ఆయన నిరాకరించారు.

టాజ్‌మహల్ గ్రూప్ ఆఫ్ హోటల్సు
సికింద్రాబాద్ - హైదరాబాద్
మేనేజిమెంటు
తమ హృదయపూర్వక స్వాతంత్ర్య దిన అభినందనలను అసంఖ్యాకమైన మిత్రులకు, అభిమానులకు ఖాతాదారులకు అందజేస్తూ, వారి నిరంతర ఆదరాభిమానములను ఆకాంక్షిస్తున్నారు.

17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో
అందరికీ మా హృదయపూర్వక శుభాకాంక్షలు!
★
అతి త్వరలో

అల్వార్ పిలిమ్సు వారి ఏక్ దిల్ సౌ అఫ్సానే రాజకపూర్, వహీదారెహ్మాన్ మొదలగువారు సంగీతం: శంకర్, జైకిషన్ నిర్మాత, దర్శకత్వం: ఆర్. సి. తల్వార్	పంచ్‌దీప్ చిత్రవారి ఆజ్ ఔర్ కల్ అశోక్‌కుమార్, సునీల్‌దత్, నందా, తనూజ్ మొదలగువారు సంగీతం: రవి నిర్మాత అండ్ దర్శకత్వం: వసంత జోగ్‌లేఖర్

మా రాబోవు యితర చిత్రాలు:

నవంద ప్రొడక్షన్స్‌వారి దేవానంద్ నటించిన తీన్ దేవియన్ సంగీతం: యస్. డి. బర్మన్ దర్శకత్వం: అమర్ జీత్	యన్. సి. పిలిమ్సు సమర్పించు ఐరన్ మాన్ (ధారాసింగ్) ధారాసింగ్, జీవన్, నిషి మొదలగువారు దర్శకత్వం: కేదార్ కపూర్

హాలిడే ఇన్ రంగూన్
అశోక్‌కుమార్, శైలేష్‌కుమార్, రాగిణి, ఆగా మొదలగువారు నటించినది.
సంగీతం: చిత్రగుప్త. — దర్శకత్వం: నానుభాయిభట్.

ఫౌలద్ నటవర్గం: ధారాసింగ్, కింగ్‌కాంగ్, వాడి ఆయూబ్ మరియు మినూముంతాజ్	థీఫ్ ఆఫ్ బాగ్దాద్ నటవర్గం: రంజన్ మరియు హెలెన్ మొదలగువారు

వెరైటీ పిక్చర్సు
గాంధీనగరం : : విజయవాడ-3
రేవతి



Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

★ ★ Regd. No. A-4

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

సంపుటి : 28 సంచిక : 225 విజయవాడ 17-8-1963 శనివారం 6 పేజీలు 8 న.పై.



నదిని నడిచి దాటిన నారీమణి

సైగాన్, ఆగస్టు 16:—

ఒక 82 ఏళ్ళ వృద్ధ వృద్ధురాలు గ్రామ ప్రజలందరి ఎదుట కొన్ని చోట్ల చాలా లోతుగావున్న నామూంగ్ నదిని నడిచి దాటి ఆశ్చర్యం కలిగించిందని స్థానిక పత్రికలు ప్రకటించాయి. బుద్ధుని ఆశీర్వాదబలం తనకుగలదని చెబుతున్న త్రాన్ థి కాంగ్ అన్న ఈ వృద్ధురాలు ఈసారి మైళ్ళున్నర వెడల్పున్న విన్ లాంగ్ నది దాటుతానని అన్నదట.

భారత సరిహద్దుకు మరింత దగ్గరగా చైనీస్ సేనల మోహరింపు

బారకాసుల, శిబిరాల, రోడ్లనిర్మాణం జోరుగా సాగుతున్నట్లు లోకసభలో నెహ్రూ ప్రకటన

—: x :—

ఆందోళన కలిగిస్తున్న సరిహద్దుపరిస్థితి దృష్ట్యా రక్షణకృషి తీవ్రంచెయ్యాలని ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 16—

చైనీస్ అధికారులు కొలంబో ప్రతిపాదనలకు భిన్నంగా వ్యవహరించడమేగాక నిస్సైన్య మండలంలో పెక్కు సైనిక స్థావరాలను నెలకొల్పుకొన్నారనీ, సరిహద్దు ప్రాంతాలలో ముందుకు చొచ్చుకువస్తూ కవ్వింపు గస్తీచర్యలకు పూనుకొనడం ద్వారా తమకుతామై చేసిన ప్రకటననే ఉల్లంఘించారని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో పేర్కొన్నారు.

ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తున్నదనికూడా ఆయన అన్నారు.

టిబెట్‌కు కొంత సైన్యాలను పంపించి, సరిహద్దు పొడుగునా తమ సేనలను బలపరచుకొన్నారనికూడా శ్రీ నెహ్రూ అన్నారు.

"1962 అక్టోబరులో కవ్వించకుండానే పెద్ద యెత్తున దండయాత్ర జరిపినప్పుడు వున్నబలాల కంటే యిప్పుడు మన సరిహద్దు పొడుగునా చైనీస్ సేనలు అధికంగా ఉన్నవని ప్రధాని వక్కాణించారు.

ఈ సైన్యాలను బలపరచుకొనడమే కాక, మరొక కొత్త పరిణామంకూడా ఏర్పడ్డదనీ, గత అక్టోబరులో ఉన్నప్పటికంటే తమ సైనిక శిబిరాలు సైనిక స్థావరాలు భారత సరిహద్దులకు యిప్పుడు మరింత దగ్గరగా చైనీస్ ఏర్పాటు చేసుకొనడమే ఆ కొత్త పరిణామమనీ ఆయన అన్నారు.

గత కొలది మాసాలలోను బారకాసులు శతఘ్ని స్థావరాలు, గిడ్డంగులు, విమానాశ్రయాలు, భారత సరిహద్దులకు చేరువగా తొందరగా నిర్మించబడుతూ వున్నవని ఆయన అన్నారు.

సరిహద్దు ప్రాంతాలలో కందకాలలో ఉండే వారికి టెలిఫోను వార్తలు అందడానికి వీలుగా భూగర్భంలో టెలిఫోన్ లైన్ల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం చురుకుగాకొనసాగుతున్నదని, ముఖ్యంగా గత కొలది మాసాలలోను, భారత వ్యోమతలంలోను, సరిహద్దులలోను, చైనీస్ చొచ్చుకు రావడం ఎక్కువగా జరుగుతున్నదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఉద్రిక్త పరిస్థితిని శాశ్వతంగా కొనసాగించే అభిప్రాయం తోనే అదనంగా గొనివచ్చిన బలాలతో భారత సరిహద్దుకు వుత్తరంగావున్న తమ స్థావరాలను చైనీస్ బలపరచుకొంటున్నట్లు ఈ చర్యలు సూచిస్తున్నవని ప్రధాని అన్నారు. అంతేకాక తాము బలపరచుకొన్న ఈ అగ్రస్థావరాలను ఇండియాపై మరొకసారి దండయాత్ర జరుపడానికి ఉపయోగించుకొనడానికే వారు ఆలోచిస్తూ ఉండవచ్చుననికూడా ఆయన అన్నారు.

చైనీస్ ఏ అభిప్రాయంతో యీ చర్యలన్నీ సాగిస్తున్నారో చెప్పటం కష్టమనీ, అయితే, ఈ సైనిక కేంద్రీకరణ చైనీస్ ప్రభుత్వం తీసుకొంటున్న ఇతర చర్యలు స్నేహపూర్వకమైన చర్యలు కావని మట్టుకు చెప్పవచ్చునని ఆయన అన్నారు.

"జులై 17 వ తేదీని చైనీస్ ప్రభుత్వం కొలంబో సభ్య రాజ్యాల ప్రతినిధులకు ఇండియా కవ్వింపుచర్యలని ఆరోపిస్తూ, ఒక మెమోరాండాన్ని అందజేసినట్లు మాకు తెలియవస్తున్నది. లోగడ చైనీస్ అనుసరిస్తూ వచ్చిన పద్ధతులకు అనుగుణంగానే ఆత్మరక్షణకోసం ఎవరు ముట్టడులు జరుపుతున్నారు" మని సమర్థించుకొనడం కోసమే ఈ మెమోరాండాన్ని అందజేసి వుండవచ్చు.

చైనాతో వచ్చిన సరిహద్దు విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనడమే ఇండియా అభిలాష అని పునరుద్ఘాటిస్తూ, చైనా ఇతర దేశాల సలహాలను మన్నించి శాంతియుత విధానాలకు కట్టుబడగలదనే ఆశిస్తున్నాము అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

"కవ్వించకుండానే గత అక్టోబరులో చైనీస్ జరిపిన భారీ ముట్టడులదృష్ట్యా, ఈ కొత్త దురాక్రమణ పరిణామాలను మనం గమనించాలి. పరిస్థితిని నిదానంగా ఎదుర్కోవాలి. మన సరిహద్దులకు సంభవించదగు కొత్త ముట్టడుల ప్రమాదాన్ని తొలగించుకొనడానికి మన రక్షణ సన్నాహాలను తీవ్రం చెయ్యాలి." అనికూడా శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

కొత్త శ్వేతపత్రం

సరిహద్దు పరిస్థితిపై శ్రీ నెహ్రూ నేడు ప్రకటన చెయ్యడానికిముందు 1963 జనవరి నుంచి జులై 23 వరకు నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలు మెమోరాండములో కల తొమ్మిదవ శ్వేతపత్రాన్ని తాము సభ్యులముందు వుంచుతున్నానని శ్రీ నెహ్రూ అన్నారు.

సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి ఇండియా చేసిన సూచనలకు చైనా ప్రత్యుత్తరమీయలేదనీ, సరిహద్దు పొడుగునా కొత్తగా సంభవిస్తున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నవనికూడా శ్రీ నెహ్రూ అన్నారు.

భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ రాజ్యసభలో యిదే ధోరణిలో ఒక ప్రకటన చేశారు.

'...తిరపతినుంచి వచ్చి బాకీ మొత్తం యిచ్చేస్తానన్నావుగా!...'
'అప్పటికి తిరుపతి సంగతితెలీదు కాబట్టి అలా చెప్పాను...

అల్లూరి ఆరోగ్యం

శుక్రవారంనాటి పరిస్థితి

హైదరాబాద్, ఆగస్టు 16:— శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆరోగ్యం క్రమంగా అభివృద్ధి చెందుతున్నదని, ఉస్మానియా ఆసుపత్రిలో ఆయనకు చికిత్స చేస్తున్న వైద్యులు నేడు ప్రకటించారు.

ఆయనను చూడడానికి ఎవర్నీ రానీయకపోయినప్పటికీ అనేకమంది ఆయనగదిలోకి వస్తున్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య, ఇతర ప్రతికూలవర్గం నాయకులు ఆయనను నేడు కలుసుకున్నారు.

అమెరికా, బ్రిటన్‌ల ఆయుధాల సరఫరా

—: x :—

1964 మార్చి నాటికి చాలవరకు పూర్తి కాగలదని రాజ్యసభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16:—

అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే నిమిత్తం ఇండియా సాయుధ దళాలకు అవసరమైన ఆయుధాలు, మందుగుండు సామగ్రి, తదితర రక్షణ పరికరాలు అమెరికా, బ్రిటన్‌ల నుండి చాలావరకు 1964 మార్చి నాటికి అందగలవని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

రక్షణ మంత్రి శ్రీ చవన్ రాజ్యసభలో ఒక ప్రకటనచేస్తూ, అమెరికా, బ్రిటన్‌లు మనకు ఎంత మొత్తం విలువగల ఆయుధ సరఫరాలు అందజేస్తామని వాగ్దానం చేసిందీ, ఎంత మొత్తం విలువకల సరఫరాలు మనకు అందినదీ ప్రజాక్షేమం దృష్ట్యా వెల్లడించడం ఉచితంకాదని తెలియజేశారు.

హెలికాప్టర్లు, రవాణా విమానాలు వాయిదాల ప్రకారం చెల్లించే పద్ధతిపై సరఫరా చేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించిందని, అలాగే వాయిదాల ప్రకారం డబ్బు చెల్లించే పద్ధతిపై మందుగుండు సామగ్రి యుగొస్లేవియా సరఫరా చేయగలదని రక్షణమంత్రి తమ ప్రకటనలో వివరించారు.

వివిధ దేశాలనుండి ఇంతవరకు మనకు అందిన రక్షణ సహాయాన్ని గురించి ఆయన ప్రకటనలో విపులీకరించబడింది.

రు. 23.5 మిలియన్‌ల విలువ మేరకు ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఉన్ని దుస్తుల్ని సరఫరా చేయడానికి ఆస్ట్రేలియా వాగ్దానం చేసింది. ఇంతవరకూ ఆదేశంనుండి మనకు రు. 14.15 మిలియన్‌ల మేరకు సరఫరాలు అందాయి.

కెనడా రు. 20.27 మిలియన్‌ల ఖరీదు చేసే సరఫరాలు పంపడానికి అంగీకరించింది. అందులో రు. 11.4 మిలియన్‌ల మేరకు సరఫరాలు మనకు అందాయి.

16 కారిబూ విమానాలు కొనడానికిగాను 12.5 మిలియన్ డాలర్ల మేరకు ఋణ సౌకర్యం కలిగించడానికి కూడా కెనడా ప్రభుత్వం అంగీకరించింది.

రు. 20 మిలియన్‌ల మేరకు విమానాలు ఉచితంగా సహాయం చేయడానికి ఫ్రాన్స్

(మిగతా 8వ పేజీలో)



ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గురువారం సికింద్రాబాద్ పెరేడ్‌గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్యదినోత్సవ విన్యాసాలను తిలకిస్తున్నప్పటిచిత్రం

యావద్భారతదేశంలో స్వాతంత్ర్యదినోత్సవాలు

—: x :—

చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి రక్షణకృషితోబాటు ఆర్థికాభివృద్ధినికూడ సాధించాలని నాయకుల ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 16:—

ఆసేతుహిమాచలం 16 వ స్వాతంత్ర్య దినోత్సవాలు వైభవోపేతంగా నిన్న జరిగాయి.

ప్రజలందరూ దేశాన్ని దురాక్రమణనుంచి రక్షించుకోడానికి ప్రతిజ్ఞ తీసుకున్నారు.

అనేక విశ్వవిద్యాలయాలలోనూ, కళాశాలలలోను నిర్బంధ ఎన్. సి. సి. పథకం ప్రారంభించబడింది.

సైనికదళాలు, పోలీసులు కవాతుప్రదర్శనలు నిర్వహించారు. విద్యాసంస్థలలో ఆటలపోటీలు నిర్వహించబడ్డాయి. పిల్లలకు మిఠాయిలుపంచి పెట్టారు. కొన్ని ప్రాంతాలలో ఖైదీలను విడుదల చేశారు.

రాష్ట్రపతి విందు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగారాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మొఘల్ గార్డెన్స్‌లో నిన్న సాయంత్రం గొప్పవిందు ఏర్పాటుచేశారు.

సోమాలి ప్రధాని డాక్టర్ అబ్దిరషీద్ఆలీ షెర్మార్కుకూడా ఈ విందుకు హాజరైనారు. ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సోమాలిప్రధానిని అతిథులందరికీ పరిచయం చేశారు.

సుమారు 4 వేలమంది ఈ విందుకు హాజరైనారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్, కేంద్ర మంత్రులు పార్లమెంటు సభ్యులు, దౌత్యప్రతినిధులు, అధికారులు పలువురు ఈ విందుకు వచ్చారు.

షిల్లాంగ్‌లో

చైనీస్‌దురాక్రమణను ప్రతిఘటిస్తూ ఆసువులు బాసిన ముగ్గురు యోధుల కుటుంబాలకు రాష్ట్ర గవర్నరు శ్రీ విష్ణుసహాయ్, అవార్డులను బహూకరించారు.

జైపూర్‌లో

రాష్ట్రగవర్నరు డాక్టర్ సంపూర్ణానంద్ ప్రభుత్వ సెక్రటేరియేట్‌వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పోలీసు, ఎన్. సి. సి., సైనిక దళాలసభ్యులు సంయుక్తంగా సమర్పించిన కవాతుప్రదర్శనను తిలకించారు.

ఆతర్వాత వివిధ పాఠశాలలకుచెందిన బాల, బాలికలు వ్యాయామ ప్రదర్శనలు జరిపారు.

దేశ రక్షణకు కృషిచేయగలమని అంతా దీక్ష పూనాలని గవర్నరు తమ ప్రసంగంలో ఉద్బోధించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా తన సందేశంలో ప్రజలు సంఘటితంగానూ కృతనిశ్చయంతోనూ దేశంలో ఏర్పడిన విపత్కరపరిస్థితిని ఎదుర్కోవాలన్నారు.

బొంబాయిలో

ప్రతియేడూవలెనే ఈ సంవత్సరం కూడా మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా టౌన్‌హాలులో నిన్న సాయంత్రం గొప్పవిందు ఏర్పాటు చేశారు.

టౌన్‌హాలు ఎదుట మునిసిపల్ మజ్దూర్ యూనియన్ సభ్యులు 30వేలమంది ప్రదర్శనలు జరుపడానికి ప్రయత్నించారు. (బొంబాయి) మునిసిపల్ కార్పొరేషన్ పనివారుసమ్మెసాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

టౌన్‌హాలు చుట్టూ పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు జరిగింది.

టౌన్‌హాలులో సమావేశం జరుగుతున్న గంటసేపూ ఎలాంటి ప్రదర్శనలు జరుగలేదు.

"శేటౌన్ హాలుకు కొన్ని గజాలదూరంలో గల స్నానఘాం ఫెస్ వద్ద నిపేటాజ్ఞలను ధిక్కరించి'ముదారా ఖర్చును తగ్గించాలి'అని నినాదాలు

(మిగతా 3 వ పేజీలో)

ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కోడానికి నేఫాలో సేనల సంసిద్ధత

రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16:— సరిహద్దులో ఎట్టి విషమపరిస్థితి సంభవించినాసరే ఎదుర్కోడానికి ఈశాన్య సరిహద్దురంగంలో (నేఫా)సేనలు సంసిద్ధంగా ఉన్నవని, పర్వత యుద్ధాలలోను, అరణ్య పోరాటాలలోను కూడా వారికి శిక్షణ ఇవ్వబడిందని నేడు రాజ్యసభలో శ్రీ యం. రత్నస్వామి అడిగిన ప్రశ్నకు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ తెలియజేశారు.

ఇండియా భూభాగంలో పాకిస్తానీయులచే కందకాల త్రవ్వకం

రాజ్యసభలో ప్రధాని ధృవీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16:— పథారియా రిజర్వు అడవి సమీపాన దుమాబారి గ్రామానికి ఎదురుగా ఇండియాకు చెందిన ప్రాంతంలో, తూర్పు పాకిస్తానీయులు బంకర్లు, కందకాలు నిర్మించారని నేడిక్కడ రాజ్యసభలో ప్రధానమంత్రి నెహ్రూ ధృవపర్చారు.

ఇండియా నిరసన తెలియజేసినప్పటికివారు ఉపసంహరించనప్పుడు, ఆ ప్రాంతం నుంచి తూర్పు పాకిస్తాన్ సాయుధ సిబ్బందిని తరిమివేయడానికి ప్రభుత్వం ఎందుకు బలప్రయోగాన్ని వినియోగించలేదని అనేకమంది సభ్యులు ప్రశ్నించారు.

బలప్రయోగాన్ని గురించి సభ్యులు అంత తేలికగా మాట్లాడరాదని శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ విషయంలో ఆ ప్రాంతం భారత భూభాగమనే మనం భావిస్తున్నాము. పాకిస్తాన్ అభిప్రాయంప్రకారం, ఆ ప్రాంతంలోని కొంత భాగం వివాదాస్పదంగా ఉన్నది. అందువల్ల చర్చలు జరిగినవి. కాని, పాకిస్తాన్ ఏమంతగా సహకార ధోరణిని కనబర్చలేదన్నారు.

అస్సాం సరిహద్దు ప్రాంతంలో కొన్ని ప్రదేశాలలో పాకిస్తానీయులు కందకాలు త్రవ్వడం సంభవం కావచ్చుని, అట్టివనిని ఇండియాసైన్యాలు చేస్తున్నట్లు అతిశయోక్తితో కూడిన ఆరోపణలను వారు చేస్తున్నారని శ్రీ నెహ్రూ ఒక సభ్యునికి తెలియజేశారు.

అక్టోబర్ 1 న శ్రీ ఛాగ్లా పదవీవిరమణచేసే సూచన

లండన్, ఆగస్టు 16:— లండన్‌లోని ఇండియా హైకమిషనర్ శ్రీ ఛాగ్లా అక్టోబర్ ఒకటిన పదవీ విరమణచేసి, ఇండియాకు తిరిగి వెడతారని నేడిక్కడ ఇండియా హౌస్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

శ్రీ ఛాగ్లా వ్యక్తిగతమైన కారణాలవల్ల తిరిగి వెళ్లబోతున్నారు. లండన్‌లో శ్రీ ఛాగ్లా పదవీ నిర్వహణ గడువుకు ముందుగానే ఆయన పదవీ విరమణ చేయడాన్ని "తలవని తలంపుగా" ఇండియా పత్రికలు అభివర్ణించినవి.

ఇండియా కేంద్ర మంత్రివర్గంలో ఆయన పదవిని చేపట్టవచ్చనే వార్తలు "కేవలం ఊహాగానాలుగా" ఆ ప్రతినిధి అభివర్ణించారు.

కాశ్మీర్‌పై మధ్యవర్తిత్వ ప్రతిపాదనల పట్ల ఇండియా వైఖరి

రాజ్యసభలో శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16:— కాశ్మీర్ పై మధ్యవర్తిత్వానికి ఏట్టే ప్రతిపాదన వచ్చినా మూడు రోజులక్రిందట లోక్‌సభలో తాను చేసిన ప్రకటనకు అనుగుణంగా వుండితీరాలని ప్రధాని నెహ్రూ రాజ్యసభలో నేడు ప్రకటించారు.

అమెరికా, బ్రిటన్‌లనుండి మధ్యవర్తిత్వంపై ఖచ్చితమైన ప్రతిపాదనలు రాలేదు. అందుచేత లోక్‌సభలో ప్రకటించిన విధానానికి అనుగుణంగా వ్యవహరించాలని శ్రీ నెహ్రూ అన్నారు.

పాకిస్తాన్‌కు ఔదార్యవంతంగా చేసిన ప్రతిపాదనలు ఉపసంహరింపబడినట్లు చేసిన ప్రకటనను ప్రస్తావించి, కాశ్మీర్ భూభాగం విషయంలో చేసిన సూచనలకు ఇది వర్తింపగలదని, కానీ, నిర్ణయించవలసి ఉన్న ప్రతిపాదన మాత్రమే ఇప్పటికీ ఉన్నదనీ స్పష్టం చేశారు.

ఢిల్లీకి శ్రీ సంజీవయ్య పయనం

హైదరాబాద్, ఆగస్టు 16:— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య నేటిరాత్రి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

పదవీ పరిత్యాగానికై హోం మంత్రి పట్టుదల

—: x :—

ఆ స్థానానికి శ్రీ స్వరణ్ సింగ్‌ను ప్రధానమంత్రి నిర్ణయించవచ్చునట

(మన రాజకీయ విలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 16:—

పార్టీ సేవకై తమ పదవులను పరిత్యజించడానికి సంసిద్ధతను వ్యక్తపరుస్తున్న కేంద్ర సీనియర్ మంత్రులందరిలో, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఎక్కువ పట్టుదలతో ఉన్నట్టు కనిపిస్తున్నది.

ప్రధానమంత్రికి తన రాజీనామాను సమర్పించానని చెప్పడం మినహా శ్రీ శాస్త్రి మరేమీ చెప్పడానికి సుముఖంగా లేనప్పటికి,ఆయనకు కొన్ని గట్టి మనోగతాభిప్రాయాలు ఏవో ఉన్నట్లు సూచన ప్రాయంగా తెలుస్తున్నది.

శ్రీ శాస్త్రి నిర్వహిస్తున్న హోమ్ శాఖకు సంబంధించిన సీనియర్ అధికార్లకు ఆ శాఖ విషయంలో మార్పు జరగవచ్చని తెలియు

(మిగతా 3 వ పేజీలో)



విజయవాడలో స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా జరిగిన ఎన్. సి. సి. కేడెట్ల విన్యాసాలు



ఆగ్నేయ రైల్వే
టెండర్లు తెరువబడుతేదీ పొడిగింపబడినది

(1) తిలారు, (2) పిపురుపల్లి స్టేషన్లవద్ద షుట్టింపని, బ్రిడ్జీల పొడిగింపు, ఇతర పనులను చేయుటకు సంబంధించిన టెండరు నోటీసు నం. 5— వి పి / 63 ఈ పత్రికలో ఇటీవల ప్రకటింపబడినది. ఈ టెండరు తెరువబడు తేది ఐదుమూలముగ 19—8—63 వరకు పొడిగింపబడినది.

టెండరు ఫారములు దిగువ తెల్పినవారి ఆఫీసు నుండి 19—8—63 మ. 12—00 గం. ల వరకు పొందవచ్చును.

ఇతర షరతులు, నిబంధనలలో మార్పులేదు.

ఇంజనీర్-ఇన్-చీఫ్ (కన్‌స్ట్రక్షన్)
బిలాస్‌పూర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
టెండరు నోటీసు

విజయవాడలో కృష్ణా డివిజనుకు (బి) గుంటూరులో గుంటూరు డివిజనుకు, టైర్ల రీట్రెడింగ్, రీ కాపింగుకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. ఖాళీ టెండరు ఫారములు మా పర్చేజి ఆఫీసరు (జనరల్) ముషీరాబాద్, హైదరాబాద్, —20. నుంచి, పై (ఏ) మరియు (బి) అంశములకు రు. 5— పంపుచు 1963 ఆగస్టు 19, 24 తేదీల మధ్య పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లు 3—9—63 మ. 2—30 గం. వరకు తీసుకొనబడి అదేరోజు సా. 3 గం. కు తెరువబడును.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ముషీరాబాద్, హైదరాబాద్.

దక్షిణ రైల్వే
నోటీసు

గుంటూరు రైల్వే స్టేషనులో పండ్లు, పూవులు, బీడీలు, సిగరెట్లు, వగైరా, సోడా వగైరా పానీయములు, బిస్కత్తులు, కన్ఫెక్షనరీ, పాన్ బీడాలు అమ్మడానికి లైసెన్సీలుగా ఉండగోరు వారినుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. కంట్రాక్టు కాలపరిమితి 3 సం. లు.
2. సాలీనా లైసెన్సు రుసుము రు. 5,500 ఇది రైల్వేవారి నిర్ణయం ప్రకారం అప్పుడప్పుడు సవరించబడుచుండును.
3. సెక్యూరిటీ డిపాజిట్టు రు. 5,500 లైసెన్సు రుసుముతో చెల్లించవలెను. సెక్యూరిటీ డిపాజిట్‌మీద వడ్డీ యివ్వబడదు. కంట్రాక్టు తృప్తికరంగా నెరవేర్చిన తరువాత ఇది వాపసు చేయబడును.
4. నీటికి, ఎలెక్ట్రిసిటీకి వాడుకున్నంతమేరకు రైల్వేవారిచే నిర్ణయింపబడిన రేటు ప్రకారం ఛార్జీలు అదనంగా చెల్లించవలెను.
5. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు దరఖాస్తుతో జతపరచి పంపవలెను. లేనియెడల దరఖాస్తులు పరిశీలింపబడవు.
6. దరఖాస్తుదారు షెడ్యూల్డు కులానికి, తెగకు చెందిన విషయమున్నా, లేదా షెడ్యూల్డు కులం, లేదా తెగకు సంబంధించిన కోఆపరేటివ్ సొసైటీకి చెందిన విషయమున్నా, లేదా, నిజమైన పనివారి (కేటరింగు)కు సంబంధించిన టిక్కెట్టు కోఆపరేటివు సొసైటీకు చెందిన విషయమున్నా, విస్పష్టంగా దరఖాస్తులో తెలుపవలెను.
7. దరఖాస్తులు 31—8—63 సా. 5 గం. వరకు తీసుకొనబడును.
8. దరఖాస్తుగల కవరు మీద "గుంటూరు రైల్వే స్టేషనువద్ద ప్లాట్‌ఫారం స్టాలు కంట్రాక్టుకు" అని సూపర్ స్క్రయిబ్‌చేసి, సీలుచేసి, విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) అడ్రెసుకు పంపవలెను.
9. అసంపూర్తి వివరములు పంపినచో ఆ దరఖాస్తుదారులను అనర్హులుగా చేయును.
10. ఇంకను వివరములు కావలసినచో దయచేసి గుంటూరు స్టేషనుమాస్టరు నుండి తెలుసుకొనండి.

డివిజనల్ సూపరింటెండెంటు,
డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసు,
(కమర్షియల్)
విజయవాడ 13—8—63

నాణ్యమైన వస్త్రాల ఉత్పత్తికి కంట్రోలు నిబంధనలు
లోకసభచే బిల్లు ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 15:— వస్త్ర పరిశ్రమలో నాణ్యమైన వస్త్రాలను తయారుచేయడానికి వీలుగా కంట్రోలు నిబంధనలు ప్రవేశపెట్టడానికి అనుమతించే బిల్లును లోకసభ నిన్న ఆమోదించింది. ఈ బిల్లు అనుసరించి అప్పీరకాల వస్త్రాల వాణ్యాన్ని నిర్ణయించడానికి ఒక కమిటీని ఏర్పాటుచేస్తారు.

వస్త్రపరిశ్రమలను తనిఖీ చేసే అధికారాలు ఈ కమిటీకి వుండగలవు. చర్చకు సమాధానమిస్తూ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెడుతున్నందుకు వస్త్రపరిశ్రమ ప్రతినిధులు అందరు హర్షాన్ని వెలిబుచ్చారని అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా ప్రకటించారు.

మైసూరు మంత్రుల రాజీనామాలు సమర్పణ

బెంగుళూరు, ఆగస్టు 15:— పరిశ్రమల మంత్రి శ్రీ మల్లప్ప మినహా మైసూర్ మంత్రివర్గంలోని మంత్రులందరు వారి రాజీనామాలను ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకు నిన్న ఇక్కడ మంత్రివర్గ సమావేశంలో సమర్పించారని ముఖ్యమంత్రి ప్రకటించారు. శ్రీ మల్లప్ప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అందువల్ల ఈ సమావేశానికి రాలేదు.

ఈ రాజీనామాలను ప్రధానమంత్రికి పంపుతున్నామని శ్రీ నిజలింగప్ప తెలియజేశారు.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర
శ్రావణ బహుళ త్రయోదశి
1963 ఆగస్టు 17, శనివారం
బహుళ త్రయోదశి ప. 1—51 వరకు
పున: ఉ. ప. 9—19 వరకు
వర్జ్యం సా. 5—10 మొదలు 6—44 వరకు

నిజమైన విద్య

పదజాలమును ప్రోగుచేయునది కాదు నిజమైన విద్య. ప్రజ్ఞను వర్ధిల్లజేయునది, మేలైన దానిని సరిగా నిశ్చయించు నేర్పు వ్యక్తులకు నేర్పునది—ఇదే నిజమైన విద్య.

—శ్రీ వివేకానంద.

1963 ఆగస్టు 17, శనివారం

ఇది కాదు-తరుణం!

పార్లమెంటులోని కొందరు ప్రతిపక్షాలవారు ఏకమై కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడమేమి, లోకసభలో ఆ తీర్మానం చర్చకు రాబోవడమేమి భారత పార్లమెంటుచరిత్రలో ఓం ప్రథమం.

ఆచార్య కృపలానీ పేరుతో మొన్న ప్రవేశపెట్టబడిన ఈ తీర్మానాన్ని ప్రజాసోషలిస్టు, సోషలిస్టు, స్వతంత్ర, జనసంఘం ద్రవిడమున్నేట్రకళగం పార్టీల వారు చేరి మొత్తం 72 మంది సభ్యులు బలపరిచినందుచేత సోమవారం లోకసభలో ఆ తీర్మానం చర్చకు రానున్నది.

కనీసం 50 మంది సభ్యులు ప్రతిపాదనను బలపరిచే పక్షంలో ఎప్పుడైనా, ఎవ్వరైనా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు; అది చర్చించబడనూ వచ్చు. చట్టరీత్యాగాని, అన్యథాగాని అందుకు ఆక్షేపణ లేదు. అయితే, ప్రస్తుత తీర్మానాన్ని ప్రవేశపెట్టినతీరూ, దాని సమయమూ మాత్రం గమనించదగినవి.

ఏ కారణంపైగానీ, ఏ కారణమూ పేర్కొనకుండానే గానీ అవిశ్వాస తీర్మానాలను ప్రతిపాదించేందుకు ప్రతిపక్షాలకు హక్కున్నమాట వాస్తవమే. అయితే, ప్రభుత్వాన్ని ఓడించి తద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకొనడమే సాధారణంగా విశ్వాసరాహిత్య తీర్మానాల ముఖ్యోద్దేశం.

కమ్యూనిస్టుపార్టీ స్వయంగా ప్రతిపాదించదలచిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 50 మంది సభ్యులుకూడా సభలో లేకపోవడంచేత ఆ తీర్మానం అసలు చర్చకురావడానికే అవకాశం లేకపోయింది.

కాగా, కమ్యూనిస్టులను మినహాయించి పైనుదహరించిన పార్టీలవారంతా ఏకమైనప్పటికీ, వారి తీర్మానం నెగ్గే అవకాశాన్నిగానీ, అధికారం వారిపరమయ్యే పరిస్థితినిగానీ ఎప్పటికీ ఊహించలేము. అందుచేత, ఈ విశ్వాసరాహిత్య తీర్మానం కేవలం లాంఛనప్రాయమనే చెప్పాలి.

ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రతిపక్షాల సభ్యులు రెండు మూడురోజులు దీర్ఘోపన్యాసాలు చెయ్యవచ్చు. సభలో తీవ్రవాదోపవాదాలు చెలరేగవచ్చు. ఉద్రేకంచేత కొందరు సభ్యులు వ్యక్తిదూషణకు సైతం పూనుకొనవచ్చు. ఆ విధంగా కొంత గాలి దుమారం సృష్టించడానికి వీలున్నదేగాని, అంతకంటె విశేషంగా సాధించదగినదేమీ ఉండదు.

తీర్మానం నెగ్గేఅవకాశమూ, అధికారం చేజిక్కే అవకాశమూ లేకపోతే పోయె; కనీసం తీర్మానాన్ని బలపరిచిన పార్టీలలో ఏమాత్రమైనా ఏకవాక్యత ఉన్నదా అంటే అదీ సున్న. ప్రజాసోషలిస్టులకు స్వతంత్ర పార్టీవారికి సాపత్యమెక్కడ? సోషలిస్టులకు జనసంఘానికి పోలికలేమున్నాయి? జనసంఘానికి ద్రవిడమున్నేట్రకళగానికి సంబంధమేమిటి? ఈ పంచకూళ్ళకషాయాన్ని ఏకసూత్రంతో బంధించేది కాంగ్రెసుపై ద్వేషమొక్కటే అనడం సత్యదూరం కాదు.

తాను ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానంలో ఆచార్య కృపలానీ కారణాలను వేటినీ పేర్కొనలేదు. ఇటీవల లోకసభకు జరిగిన ఉపఎన్నికల ఫలితాలు, నిర్బంధపొదుపు ఉద్యమం, బంగారం కంట్రోలు, ధరల పెరుగుదల, 'వాయిస్ ఆఫ్ అమెరికా' వ్యవహారం మొదలైన సమస్యలను తన ప్రతిపాదనకు కారణాలుగా ఆయన పేర్కొనవచ్చు.

అయితే, పై సమస్యలన్నీ పార్లమెంటులో చర్చనీయాలు కావచ్చుగాని, ప్రస్తుతపరిస్థితులలో ఇవేవీ ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదించడానికి తగినకారణాలు కాజాలవు.

గత అక్టోబరులో ఇండియా సరిహద్దులపై చైనా జరిపిన దురాక్రమణ నేటికీ కొనసాగుతూవున్నదేకాని, ఉపసంహరించబడలేదు. విశేషించి, ఇటీవల మన ఉత్తర సరిహద్దులలో చైనీస్‌సేనల సమీకరణ మరింత అధికం కావడంకూడా సంభవించింది.

నేడు భారతప్రధాని లోకసభలోచేసిన తాజా ప్రకటననుసరించి, శాంతియుత పరిష్కారానికి మనంచేసిన ప్రతిపాదనల పట్ల చైనా సుముఖతను సూచించలేదు సరికదా, వెనుకటికంటె ఆందోళనకరమైన క్రొత్త పరిస్థితులు ఉదయించాయనికూడా తెలుస్తున్నది.

అక్టోబర్ మాసంలో కంటె అధికసంఖ్యాక సైన్యాలను మన సరిహద్దులపై కేంద్రీకరించడమేమి, క్రొత్త సైనికస్థావరాలను నెలకొల్పడమేమి, రోడ్లు నిర్మించడమేమి, మన ప్రాంతంపైకి తమ విమానాలను పంపి అతిక్రమణ చర్యలను జరపడమేమి, ఇవన్నీ చైనా దురుద్దేశానికి ప్రబల తార్కాణాలు.

అధికమైన ఆయుధబలంతో మన సరిహద్దులపై మోహరించి వున్న చైనాసేనలు తిరిగి ఏ క్షణాన దండయాత్ర వుద్యమిస్తాయో ఎవ్వరూచెప్పజాలరు. ఇందుకుతోడు ఈ సారి పాకిస్తాన్‌కూడా మనలను వంచించడానికి, చైనాతో చేతులు కలపడానికి సిద్ధంగా వున్నది.

అందుచేత, దేశంలోని రాజకీయపక్షాలన్నీ రానున్న మహాప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వాన్ని బలపరచవలసిన సమయంతప్ప, అక్కరకు మాలిన అవిశ్వాస తీర్మానాల ద్వారా ప్రభుత్వాన్ని దుయ్యబట్టవలసిన తరుణం ఇది కాదు.

దేశరక్షణకై ప్రజలు ఎంతటి త్యాగాలకైనా, వెనుదీయరాదు
స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 16:—

ప్రస్తుతం మన మాతృదేశ సరిహద్దులవద్ద పోరాటం జరుగకపోయినంత మాత్రాన, ప్రజలు, ప్రమత్తతతో వుండరాదని, ఎప్పుడు ఎట్టి విపత్తు తలఎత్తినప్పటికీ దానిని ఎదుర్కొనడానికి సర్వసన్నద్ధులు కావాలని, ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా చరిత్రాత్మకమైన రెడ్‌ఫోర్టువద్ద మహాసభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

మన మాతృదేశ సరిహద్దులవద్ద తలఎత్తిన విపత్తు తొలగిపోలేదని, ప్రమాదం మరింత తీవ్రమైనదని, ఎట్టి ఉపద్రవం వచ్చిపడినప్పటికీ ప్రజలు దానిని ప్రతిఘటించడానికి ఆయత్తం కావాలని, అట్టి ఉపద్రవకర పరిస్థితులలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపినప్పటికీ అది ఆత్మహత్యాసదృశం కాగలదని ఆయన హెచ్చరించారు.

గత అక్టోబరులో చైనీస్ సైనికులు మన సరిహద్దులను అతిక్రమించి విరుచుకు పడినప్పుడు తమ మాతృదేశ రక్షణకై ప్రజలు చూపిన అకుంఠిత దీక్షను సంకల్ప బలాన్ని, ధైర్య సాహసాలను చూచి తాను పులకితుడనయ్యానని, కాని అటుపిమ్మట ఇప్పుడు ప్రజలలో కానవస్తున్న విభేదాలు కలహాలు తనకెంతో బాధ కలిగిస్తున్నవి, ఆయన అన్నారు.

దేశానికి ఆపద సంభవించిన ప్రస్తుత పరిస్థితులలో ప్రతి భారతీయుడు తన గురుతర బాధ్యతను గుర్తించి కర్తవ్య నిర్వహణలో సదా దృష్టిని న్యస్తం చేయాలని, నిరంతరం "అప్రమత్తత" "అకుంఠిత కార్యదీక్ష" అవే తన లక్ష్యంగా భావించాలని ఆయన ఉద్బోధించారు.

తాను తలపెట్టిన కార్యం దేశానికి క్షేమమా, కాదా? ఈ పనివల్ల దేశం పురోగమిస్తుందా? లేదా? అని ప్రతివ్యక్తి తనను తాను ప్రశ్నించుకొని దేశహిత కార్యాచరణకు దీక్ష వహించాలని దేశక్షేమానికి, దేశసౌభాగ్యానికి దోహదపడే కార్యాన్ని మాత్రమే మనం ఆచరించాలని, మనం చేస్తున్న పని మంచిదో కాదో, చెప్పడానికి ఇదే గీటురాయి అని ఆయన అన్నారు.

ఆయన ఇంకా యిలా ఉద్బోధించారు:

"మన రాజకీయాభిప్రాయాలు, లేదా యితర అభిప్రాయాలు విభిన్నమైనవి కావచ్చును. దేశాన్ని రక్షించుకునే అవసరం వచ్చినప్పుడు అభిప్రాయభేదాలకు తావు లేదు. దేశరక్షణ విషయంలో ప్రజలందరి అభిప్రాయాలు ఒకటే కావాలి. భారతీయులమంతా ఒకే కంఠంతో నినదించాలి. ప్రస్తుత సమయంలో దేశంపట్ల మనకుగల బాధ్యతలు మహత్తరమైనవని మనం గుర్తించాలి. ఏకైక భావంతో, ఏకైక లక్ష్యంతో చెట్టాపట్టాల్ కట్టుకొని ప్రజలందరు పురోగమించాలి. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు కలిగివుండడానికి ప్రజలకు హక్కువున్నమాట నిజమే. భిన్నాభిప్రాయాలను కలిగివుండడానికే కాదు, ప్రభుత్వాన్ని విమర్శించడానికైతం ప్రజలకు హక్కువుంది. అయితే మనం ఒక్క విషయాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలి. మన కర్తవ్యాన్ని, మన బాధ్యతలను నిర్వహించిన పిమ్మటనే మనకు ఈ హక్కు కలుగుతుంది.

భారతదేశం ప్రస్తుతం ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకున్నది. ఆపద ముంచుకు వస్తున్న ప్రస్తుతసమయంలో మన మాతృదేశాన్ని కాపాడుకొనడంకంటె మనకు మహత్తర కర్తవ్యం మరొకటి లేదు."

స్వతంత్ర భారతదేశం ముక్కుపచ్చలారని ముద్దుబిడ్డవంటిదని, మనకు స్వాతంత్ర్యం వచ్చి పదహారు సంవత్సరాలే అయిందని, కనుక, ఇంతకు ముందే ఎన్నేళ్ళక్రితమో స్వాతంత్ర్యం పొందిన దేశాలవలె మనదేశం, అంతటి బలసత్త్వాన్ని కూడగట్టుకొనలేకపోయినదని, కాని మనది స్వతంత్రదేశమని, తన స్వాతంత్ర్యాన్ని తాను నిలబెట్టుకొందుకు భారతదేశం కృతనిశ్చయమై వున్నదని, ఒకరికి తలవంచకుండా స్వతంత్రంగా జీవించడానికి మనం బద్ధకంకణులమై వున్నామని, ప్రపంచంలో ఏ శక్తి మనల్ని లొంగదీయజాలదని, ఆయన ఉద్ఘాటించగా, ప్రజలు హర్షధ్వానాలు కావించారు.

మన మాతృదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొనడానికి మనం యిచ్చట సమావేశమయ్యామని పదహారు సంవత్సరాలక్రితం దేశ స్వాతంత్ర్యం ప్రకటింపబడిన మొదటిరోజున ఇచ్చటనే ఇదే ప్రదేశంలో మన ప్రియతమ పవిత్ర జాతీయ పతాకం నీడలో మనం సమావేశమై, మహత్తర త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించినందుకు పులకరించిన హృదయాలతో ఒకరి నొకరం పలకరించుకున్నామని, అంధకారబంధురమైన రాత్రి గడిచి, నిర్మలమైన, స్వచ్ఛమైన నిసర్గసుందరమైన ఉషఃకాంతులు ఉదయించినందుకు, స్వాతంత్ర్య భానోదయ కిరణాలు ప్రసరించి, వెలుగులు వెదజల్లుతున్నందుకు, మన హృదయం పల్లవించి, పరవశమైనామని, ఆ మహోజ్జ్వలఘట్టాన్ని పులకిత హృదయంతో ఆహ్వానించామని, ప్రధాని నెహ్రూ ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జ్ఞాపకం తెచ్చుకొని, ఇలా అన్నారు.

"కాని, దేశం వెంటనే రెండు ముక్కలుగా విభజింపబడి, మన హృదయం గాయపడింది. మత సంఘర్షణలు తలఎత్తాయి. ప్రజలు ఆస్తిపాస్తులకాక, నిలువడానికి నీడలేక తాము నివసిస్తున్న ప్రాంతాలనుంచి మరొక ప్రాంతానికి తరలిపోవలసి వచ్చింది. గాయపడిన మన హృదయాన్ని యిది మరింత గాయపరచింది. అయితేనేమి, ఎలాగో ఒకలాగ పరిస్థితిని తట్టుకొని నెమ్మది నెమ్మదిగా కష్టాలను దాటుకుంటూ వచ్చాం.

ఈ ఆపద దాటి ఒడ్డున పడుతున్నా మనుకునే సరికి మరొక ఆపద వచ్చిపడింది. అది గాంధీజీ హత్య. మన దేశానికి అంతకంటె దారుణమైన శిక్ష మరొకటి లేదు. ఈ శిక్షను అనుభవించి మనం మహాత్ముని ఉపదేశాలను జ్ఞాపకం తెచ్చుకొని మననం చేసుకుని, నిర్విరామంగా కూర్చొనక మన దేశాభ్యున్నతిని సాధించాలని శపథం తీసుకున్నాము."

స్వాతంత్ర్యానంతరం దేశంలో వచ్చిన మార్పులను గురించి ప్రస్తావిస్తూ, గత పదేండ్లకాలంలో దేశం చెప్పుకోతగినంతగా మార్పు చెందినదని, క్రొత్త క్రొత్త ఫ్యాక్టరీలు, ప్రాజెక్టులు, నిర్మింపబడి, నూతన పరిణామాలకు చిహ్నంవలె భాసిస్తున్నవని, దేశంలో ఎక్కడకు వెళ్ళినా నూతన పరిణామాలు, పరిణామాల ప్రభావం ప్రత్యక్షంగా గోచరిస్తూనే వుంటుందని, కాని, దేశాభ్యున్నతిని సాధిస్తున్నప్పటికీ స్వతంత్ర దేశానికి ఆయువుపట్టులైన కొన్నిసూత్రాలను మనం విస్మరిస్తున్నామని, చెబుతూ, ఆయన ఇలా హెచ్చరించారు.

"స్వాతంత్ర్యం వచ్చిందికదా, ఇక అది మన చేతుల్లోనుంచి జారిపోదని, మనం ఎలావున్నా అది శాశ్వతంగా వుండిపోతుందనుకుంటున్నాము. ఇది కేవలం భ్రమ. స్వాతంత్ర్య మనేది ప్రాణప్రదంగా కాపాడుకొనవలసిన శిశువు వంటిది. రాత్రి, పగలు, నిరంతరం రక్షించుకొనవలసిన సౌభాగ్యం వంటిది. దేశానికి ఒకసారి వచ్చిన స్వాతంత్ర్యం స్థిరంగాఉంటుందనే భ్రమతో మనం నిర్లక్ష్యంచేస్తే, అది హరించుకు పోతుంది. ప్రతి స్వతంత్రదేశం ఈ విషయాన్ని నిత్యం జ్ఞాపకం పెట్టుకోవాలి. మనం ప్రపంచశాంతి కావాలని ఎలుగెత్తి చాటుతున్నాము. కాని, ప్రపంచశాంతి పతాకాన్ని ధరించిన మనం, శాంతిఅనేది నిరంతర అప్రమత్తతవల్ల సాధింపబడుతుందనే వాస్తవాన్ని విస్మరించకూడదు."

చైనా దురాక్రమణను గురించి ప్రస్తావిస్తూ దీనివల్ల మన కెంతో హాని, నష్టమూ సంభవించాయని, కాని, "తస్మాత్ జాగ్రత్త" అనే చైతన్యం కూడా దీనివల్ల కలిగిందనీ, దీనితో ప్రజలు తమ విభేదాలను విస్మరించి ఐక్యమై నిలబడ్డారని, దేశాన్ని రక్షించుకొనడానికి దీక్షవహించారని పేర్కొంటూ ఆయన ఇలా అన్నారు:

"తమ దేశంపై చైనీస్ సైనికులు దురాక్రమణ జరిపారనే వార్త విన్నంతనే ప్రజల హృదయాలు ఉడుకెత్తిపోయాయి. దేశభక్తి ఉప్పొంగింది. తమ దేశాన్ని రక్షించుకొనడానికి, ప్రజలు జాతీయ పతాకం క్రింద సంఘటితమయ్యారు. దేశరక్షణకు ఎంతటి త్యాగానికైనా వెనుదీయబోమని ధైర్యసాహసాలతో ముందుకు వచ్చారు. తమ రక్తాన్ని ధారపోసి స్వాతంత్ర్యాన్ని, దేశాన్ని కాపాడుకొనడానికి ఉరకలు వేశారు. ప్రజల పౌరుషం, దేశభక్తి, ధైర్యసాహసాలు, త్యాగనిరతి, మనకు జవసత్త్వాల నిచ్చింది. ప్రజలు దేశాన్ని రక్షించుకొనడానికి ఉక్కు మనుష్యులవలె, కంచుకోటలవలె నిలబడ్డారు. మాతృదేశంకంటె మించినదేదీ లేదనేభావం వెల్లివిరిసి తమ ధనాన్ని, సర్వస్వాన్ని, చివరకు రక్తాన్నిసైతం ధారపోయడానికి ప్రజలు ముందుకువచ్చినప్పుడు హృదయం జలదరిస్తుంది. ప్రజలు తమ అభిప్రాయ భేదాలను విస్మరించారు. అందరూ ఐక్యంగా నిలబడ్డారు. దురాక్రమణను ప్రతిఘటించడానికి ముందుకు వచ్చారు."

దేశ రక్షణను పటిష్ఠం చేయడానికి ప్రభుత్వం తన దృష్టిని కేంద్రీకరించినదని, అవసరమైన రక్షణచర్యలన్నీ తీసుకొనబడగలవని, ప్రజలు సహాయపడనిదే సైనికులు తమ బాధ్యతలను సరిగా పూర్తిగా నిర్వర్తించజాలరని ఆయన పేర్కొన్నారు.

రక్షణ అనగా, సైనిక దళాలను పటిష్ఠం చేయడం అనే అర్థం వున్నప్పటికీ ఆర్థిక ప్రాతిపదికను సైతం పటిష్ఠం చేయడమనికూడా అర్థం చెప్పుకోవాలని, ఫ్యాక్టరీలతో, పొలాలలో, ఎక్కువ ఉత్పత్తిని సాధించక పోయినట్లయితే, సైనిక బలాన్ని పెంపొందించుకోవడం కష్టమని ఆర్థికాభ్యున్నతి, సైనికబలం, ఈ రెండూ ఒకదాని కొకటి అనుబంధించి ఉన్నవని ఆయన అన్నారు.

సరిహద్దు వద్ద ప్రమాదం పొంచివున్నది అని మనం ప్రజలకు చెబుతున్నామంటే మనదేశంపై ముట్టడి తప్పక జరుగుతుందని అర్థంకాదని, కాని సరిహద్దు అవతల వున్న పరిస్థితులనుబట్టి దురాక్రమణ ఎప్పుడు జరిగినా జరుగవచ్చునని, ఆయన పేర్కొన్నారు.

ప్రపంచ పరిస్థితులను గురించి ప్రస్తావిస్తూ, ఇకముందు అనేక మహాప్రమాదాలను మానవజాతి ఎదుర్కొనవలసిన పరిస్థితి ఉన్నప్పటికీ, ఇటీవల, హర్షదాయకమైన అభిలషించదగిన సంఘటనలు జరిగినవని, అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధపు ఒడంబడికపై మాస్కోలో సంతకాలు జరగడం శుభశకునమని, అణ్వస్త్ర యుద్ధప్రమాదం తొలగకపోయినప్పటికీ, అట్టి ప్రమాద నివారణకై ఈ ఒడంబడిక ఒక మెట్టువంటిదని, ఆయన అన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధించాలని భారతదేశం మొట్టమొదట ఎలుగెత్తి ప్రకటించినదని, మాస్కో ఒప్పందం నిరాయుధీకరణకు అణ్వస్త్ర యుద్ధప్రమాద నివారణకు మార్గం సుగమం కావించినదని, ఆయన పేర్కొన్నారు.

సభలో నిలబడి తన ఉపన్యాసం వింటున్న పిల్లలవంక ప్రధాని నెహ్రూ చెయ్యెత్తిచూపుతూ "మీకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉన్నది. ప్రపంచం శీఘ్రగతిని పురోగమిస్తున్నదని, మార్పుచెందుతున్నదని, మీరు జ్ఞాపకం పెట్టుకోవాలి. భవిష్యత్‌లో మహోజ్జ్వల సంఘటనలు జరుగుతున్నాయి. వాటికోసం మీరు ఉద్విగ్న హృదయంతో నిరీక్షించండి. ఎట్టి పరిస్థితి వచ్చినప్పటికీ దానిని ఎదుర్కొవడానికి మీరు సంసిద్ధంగా కావాలి" అన్నారు.

ప్రమాదాలను ఎదుర్కొనలేక, వాటిని చూసి భయపడే ఏ దేశమైనా బలహీనపడిపోతుందని, ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొని వాటిని అధిగమించాలని, ఆయన అన్నారు.

క్రొత్త పన్నులను గురించి ప్రస్తావిస్తూ, దేశరక్షణకు అదనంగా ధనం కావలసి వచ్చినందుకు మనకు అయిష్టమయినప్పటికీ, కొన్ని కష్టాలను భరించక తప్పదని, పన్నులు వేయడం ఎవరికీ సంతోషకరంగా ఉండదని, కాని, వాటిని విధించక తప్పని పరిస్థితులు ఉత్పన్నమైనవని, దేశరక్షణకు దేనినైనా త్యజించడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని, వ్యక్తిగతంగా మనకు ఎన్ని కష్టాలు వచ్చినప్పటికీ దేశాన్ని నిలబెట్టడంకోసం మనం వెనుకంజ వేయరాదని ఆయన ఉద్ఘాటించారు.

ఇతరదేశాల ప్రజలు యుద్ధాలు తటస్థించినప్పుడు ఎన్ని యిక్కట్లు పడ్డారో ఎన్ని బాధలు అనుభవించారో గుర్తుంచుకోవాలని, అప్పుడే ఈ క్రొత్త పన్నులను భరించడానికి అవసరమైన శక్తి మనకుకూడుతుందని, ఈ పన్నులభారం మనం కావాలని కోరి తెచ్చుకున్నది కాదనీ, చైనా దురాక్రమణవల్ల ప్రజలు వీటిని భరించక తప్పని పరిస్థితి వచ్చిందని చెప్పుతూ ఇలా అన్నారు:

"మనది శాంతికాముకదేశం. అయితే, ఒకరికి దాసోహమనడంవల్ల శాంతి లభించదు. శాంతిని అభిలషిస్తున్నామంటే మనం ఒకరికి లొంగిపోతామని కాదు. మనకు శాంతి కావాలి. కాని, అది గౌరవంతో కూడుకొని ఉండాలి. మన దేశంలో ప్రతిపౌరుడు సైనికునివలె భావించాలి. ప్రతి వ్యక్తి సైనికునికి ఉండే క్రమశిక్షణ నేర్చుకోవాలి. క్రమశిక్షణగల సైనికులు కొద్దిసంఖ్యలో ఉన్నప్పటికీ క్రమశిక్షణలేని వేలాది ప్రజలకంటె సమర్థవంతంగా పనిచేయగలుగుతున్నారు. దీనికి కారణం క్రమశిక్షణ. ప్రజలే క్రమశిక్షణతో మెలగిన సైనికులవలె అడుగులు వేస్తూ, పురోగమించాలి."

చైనాతో ప్రస్తుత సంఘర్షణవల్ల భారతదేశం మరింత శక్తివంతం కాగలదని, ఈ సంఘర్షణ మనలను ధీరులను కావించగలదని, ప్రజలకు మరింత విశ్వాసాన్ని, శక్తిని యివ్వగలదని, తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

బొంబాయి మున్సిపల్ కార్మికుల సమ్మె
మధులిమాయె అరెస్టు: కార్మికులకు అల్టిమేటమ్

హైదరాబాద్ ఆగస్టు 16:— బొంబాయి మున్సిపల్ మజ్దూర్ యూనియన్ నాయకుడు శ్రీమధులిమాయెను దేశరక్షణచట్టం నిబంధనల క్రింద నేటి ఉదయం పోలీసులు అరెస్టుచేశారు. శ్రీమధులిమాయె సోషలిస్టుపార్టీ కేంద్రసంఘం సభ్యులు.

ఆయన సెంట్రల్ బొంబాయిలోని అగ్రిపాడవద్ద కార్మికులు పనిలోకి వెళ్ళకుండా అడ్డగిస్తున్నందున అరెస్టుచేసినట్లు పోలీసులు తెలియజేశారు.

ఇది ఇట్లా ఉండగా గత ఆదివారంనాటి నుంచి సమ్మెకొనసాగిస్తున్న 30 వేల మంది మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ కమిషనర్ నేడు పనిలో ప్రవేశించవలసినదిగా కోరుతూ అల్టిమేటం ఇచ్చారు.

మున్సిపల్ కార్మికులు తమ డియర్‌నెస్ అలవెన్సులో నూటికి 25 శాతం పెంచమనికోరుతూ సమ్మె ప్రారంభించారు.

చౌ ఎన్-లైకి నెహ్రూ జవాబు
ఆయుధ విసర్జన సమస్యపై

న్యూఢిల్లీ, ఆగస్టు 16:— సంపూర్ణ ఆయుధ విసర్జన సమస్యపై ఒడంబడికకు విశ్వమైన కృషి జరిగినపుడు ప్రపంచ రాజ్యాల అధినేతలందరు ఆయుధవిసర్జన సాధనపై చర్చనిమిత్తం సమావేశం కావడం ప్రయోజనకరం కాగలదని ప్రధాని శ్రీ నెహ్రూ, చైనీస్ ప్రధాని శ్రీ చౌ ఎన్—లై ఆగస్టు 2 వ తేదీని వ్రాసిన లేఖకు సమాధానంగా ఆగస్టు 14 వ యిచ్చిన జవాబులో పేర్కొన్నారు.

అన్ని రాజ్యాల నాయకులు అణ్వస్త్రాలపూర్తి నిషేధంపైన, విధ్వంసనపైన చర్చ జరపాలనే చైనీస్ ప్రధాని సూచించారు.

దురాక్రమణ ప్రతిఘటనకు పంజాబీల దృఢదీక్ష
ఢిల్లీలో శ్రీ కైరాన్ నాయకత్వాన లక్షమంది ప్రదర్శనకు నిర్ణయం

చండీఘర్, ఆగస్టు 14:— ప్రధాని నెహ్రూ నాయకత్వాన్ని బలపరుస్తూ, చైనీస్ దురాక్రమణ ప్రతిఘటనకు పంజాబు ప్రజలు కృతనిశ్చయులై వున్నారని తెలియజేయడానికి, సెప్టెంబరులో ఢిల్లీలో లక్షమంది ప్రజలతో జరిగే బ్రహ్మాండమైన ప్రదర్శనకు తాను నాయకత్వం వహించడానికి నిర్ణయించుకొన్నట్లు పంజాబు ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ ప్రకటించారు.

పంజాబు రాష్ట్రంలోని అన్నివర్గాలనుండి ప్రదర్శనలో పాల్గొనడానికి ప్రజలను సమీకరించుటకు ప్రదేశ్ కాంగ్రెస్ సన్నాహాలు చేస్తున్నదని విలేఖరుల సమావేశంలో శ్రీ కైరాన్ వెల్లడిచేశారు. ఢిల్లీలో జరిగే ఊరేగింపులో పంజాబు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, పార్లమెంటు, శాసనసభల సభ్యులు పాల్గొనాలని విజ్ఞప్తి చేయబడింది.

కేంద్ర మంత్రుల విదేశప్రయాణాల ఖర్చు
మే, జూన్ మాసాలలోనే రు. 115000 ఖర్చయినట్లు వెల్లడి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 14:— ఈ సంవత్సరం, మే, జూన్ నెలలలో 11 మంది కేంద్ర మంత్రులు విదేశాలలో పర్యటించారని, ఈ ప్రయాణాలవల్ల 115000 రూపాయలు ఖర్చయినవని లోకసభలో తెలియజేయబడింది. విదేశాలలో పర్యటించిన వారందరిలోను శ్రీపాటిల్‌కు ఎక్కువ ఖర్చయింది. అమెరికా, బ్రిటన్, జపాన్ దేశాలలో శ్రీ పాటిల్ పర్యటనవల్ల 46307 రూపాయలు ఖర్చయింది. ఆతరువాత అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా ప్రయాణాలకు 26088 రూపాయలు ఖర్చయినట్లు తేలింది.

విదేశ పర్యటనలో పాల్గొన్న మంత్రులలో శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీ కబీర్, శ్రీమతి లక్ష్మీమీనన్, శ్రీ గోపాలరెడ్డి, శ్రీ అలగేశన్, శ్రీ దినేశ్‌సింగ్, శ్రీమతిసుశీలానయ్యర్ వున్నారు.

ఆంధ్రరాజధానిలో స్వాతంత్ర్యదినోత్సవాలు
దేశ రక్షణకు ప్రతిన బూనాలని ముఖ్యమంత్రి ప్రభృతుల ఉద్బోధ

(ఆంధ్రపత్రిక విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 16:—

దేశమంతటితోపాటు ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులోకూడా నిన్న 16 వ స్వాతంత్ర్య దినోత్సవాలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

ఎట్టి ఆట్టహాసం లేకుండా నిరాడంబరంగా జరిగిన ఈ ఉత్సవాలలో దేశ స్వాతంత్ర్య రక్షణలో ప్రజలకు గల దృఢదీక్ష వ్యక్తమయింది.

సికింద్రాబాదులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉదయం పెరేడ్ గ్రౌండ్సులో సైనిక వందనాన్ని స్వీకరించారు. సైనిక ప్రదర్శనలో త్రివిధ బలాలకు చెందిన సైనికులు, రిజర్వు పోలీసులు, జాతీయ విద్యార్థి సైనిక దళానికి చెందిన సీనియర్ సభ్యులు, యన్. సి. సి. బాలికల డివిజన్‌కు చెందిన సీనియర్‌సభ్యులు పాల్గొన్నారు. ఆంధ్రప్రాంతం కమాండర్ జి. యస్. సంధూతో కలసి సైనిక ప్రదర్శనను ముఖ్యమంత్రి తిలకించారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ భారతదేశం మేల్కొన్నదని, ఒక అంగుళంమేర భూభాగాన్ని కూడా శత్రువులకు విడిచిపెట్టడం జరుగదని ఉద్ఘాటించారు. చైనీస్ దురాక్రమణను ప్రస్తావించి, ప్రతి పౌరుడు తగిన శిక్షణ పొంది దురాక్రమణ ప్రతిఘటనకు సంసిద్ధంగా వుండాలని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఏళ్ళు గడచే కొద్దీ స్వాతంత్ర్య పరిరక్షణ బాధ్యతకూడా ఎక్కువవుతున్నదని, వ్యవసాయక, పారిశ్రామిక రంగాలలో అధికోత్పత్తిని సాధించడం ముఖ్యమని సూచించారు.

ప్రధాని నెహ్రూ దేశానికి నాయకుడుమాత్రమే కాక, యావత్ ప్రపంచానికి మహానాయకుడని, యుద్ధానికి ఆయన విముఖుడని, సహజీవన సిద్ధాంతంలో విశ్వాసంగల శాంతికాముక దేశానికి ఆయన నాయకుడని శ్రీ సంజీవరెడ్డి ప్రశంసించారు.

ఉత్తర సరిహద్దులలో ఏర్పడిన ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎట్టి ఆవాంతర పరిస్థితి వచ్చినా ఎదుర్కొనుటకై సాయుధబలాలకు అవసరమైన ఆయుధాలను అన్నిటిని సమకూర్చాలని భారతప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి అన్నారు.

దేశ స్వాతంత్ర్య రక్షణకు ప్రతి పౌరుడు ప్రతిజ్ఞ పూనాలని, సరిహద్దు రక్షణ బాధ్యతలో నిమగ్నులైవున్న సైన్యానికి 40 కోట్ల ప్రజల అండదండలుకలవని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. సైనిక ప్రదర్శనలో పాల్గొన్నవారి నైపుణ్యాన్ని శ్రీ సంజీవరెడ్డి ప్రశంసించారు.

ఆ తరువాత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పోలీసు అధికారులకు ప్రెసిడెంట్ పతకాలను ముఖ్యమంత్రి బహూకరించారు.

గాంధిభవన్‌లో

సికింద్రాబాదు పెరేడ్ గ్రౌండ్సులో సైనిక ప్రదర్శన తరువాత గాంధి భవన్‌లో జరిగిన జాతీయ పతాక వందన మహోత్సవం చాల ముఖ్యమైనది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య, రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ చెన్నారెడ్డి ప్రభృతుల సమక్షంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

ప్లానింగ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, ఆర్. బి. వి. ఆర్. ఆర్. కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ చైనా దురాక్రమణ అందరకు పెద్ద సవాల్ వంటిదని, ప్రజలు అందరూ ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనుటకు సిద్ధంగా వుండాలని ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ కుటీర వాసుల సంఘం కేంద్రమయిన పంజగుట్టలో దేవాదాయశాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ప్రసంగిస్తూ చైనీస్ దురాక్రమణ ప్రతిఘటనకై ఎట్టి త్యాగాల కయినా సిద్ధంగా వుండాలని సూచించారు. మునిసిపల్ కార్పొరేషన్ భవనంపై మేయర్ శ్రీమతి కుముదినీదేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ చైనీస్‌దురాక్రమణ దృష్ట్యా ప్రజలలోసమైక్యత అవసరమని మేయర్ విజ్ఞప్తి చేశారు. సుల్తాన్ బజార్‌లోని రావ్ కోటవద్ద ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్‌ఆఫీసర్ శ్రీ తులసీదాస్ జాదవ్ ప్రసంగిస్తూ ప్రజలు తమ ఆదాయంలో నూటికి 20 వంతులు దేశానికి పిల్లలకు ఖర్చుపెట్టాలని సూచించారు. ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ బహిరంగ సభలో ప్రసంగించడం ఇదే మొదటిసారి. కాంగ్రెస్‌వాదులలో వివాదాలు రచ్చకెక్కకుండా చూడవలసిన బాధ్యత ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరయిన తనపై ఉన్నదని అన్నారు. గత ఆరునెలలుగా ఆంధ్రప్రజలు తనపట్ల ఆదరాభిమానాలు ప్రదర్శించినందుకు కృతజ్ఞత తెలియజేశారు.

ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ మహదేవ్‌సింగ్, శ్రీ రాజబహదూర్‌గౌడ్, మున్సిపల్ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ గోవిందాచారి శర్మ కుల సభలలో ప్రసంగించారు. ముషీరాబాదులోని రోడ్డు రవాణా కార్పొరేషన్ కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవోపేతంగా జరిపారు.

ఆంధ్ర యువతీ మండలి కార్యాలయంవద్ద శ్రీమతి రాజకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెడ్‌క్రాస్ సంఘం, మహిళా సేవాసమాజ్ కార్యాలయాలలో జరిగిన ఉత్సవాలకు కూడా శ్రీమతి రాజకుమారి హాజరయ్యారు.

రవీంద్ర భారతిలో రాత్రి నవ్యనాటక సమితివారు 'అల్లూరి సీతారామరాజు' నాటకాన్ని ప్రదర్శించారు.

సంఘసేవకై పదవుల పరిత్యాగం
చరిత్రాత్మక సంఘటన అని శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, ఆగస్టు 14:— సంఘసేవ నిమిత్తం రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రంలోని కొందరు సీనియర్ మంత్రులు తమ పదవులను పరిత్యజించే క్రొత్త ప్రతిపాదన దేశచరిత్రలోనే అపూర్వ సంఘటన యని నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి చెప్పారు.

గాంధి మెడికల్ కాలేజి విద్యార్థులు, సిబ్బంది సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పదవుల పరిత్యాగానికి సంబంధించిన ప్రతిపాదన చరిత్రాత్మకమైన ఆగస్టు నెలలో జరిగినదని సమాజ శ్రేయస్సుకు విశ్వశాంతి సాధనకు నడుం కట్టి పనిచేయడానికి, పదవీ వ్యామోహానికి స్వస్తి చెప్పడానికి ఈ నిర్ణయం ఎంతగానో తోడ్పడగలదని అన్నారు.

రక్షణనిధినిమిత్తం రు.12,001 చెక్కును కళాశాలవిద్యార్థులు, సిబ్బంది కలిసి ముఖ్యమంత్రికి సమర్పించారు.

అధికారాన్ని త్యజించి, సంఘసేవ చేయుటానికి ముందంజవేయడం విప్లవాత్మకమైన సంఘటనకాగలదన్నారు. ఇది ఇండియా సాంప్రదాయాలకు అనుగుణంగానే ఉన్నదని పేర్కొన్నారు.

ఈనాడు విదేశ దురాక్రమణను ప్రతిఘటించడానికి దేశంలో సర్వశక్తులను కేంద్రీకరించడానికి ప్రధానంగా విద్యార్థులు ప్రముఖ పాత్ర వహించవలసిఉంటుందని చెప్పారు.

స్వార్థత్యాగాన్ని అలవర్చుకుని, దేశసేవకై వైద్య విద్యార్థులు సంసిద్ధం కావాలని ఆయన సూచించారు.

ప్రతి జిల్లాలో అన్ని హంగులు గల ఒక ఆసుపత్రిని కనీసం ఏర్పాటు చేయాలనుకొంటున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

ఆరోగ్యమంత్రి శ్రీ శివరామ ప్రసాద్ అధ్యక్షతవహించారు.

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మూర్తి స్వాగతం చెప్పారు. విద్యార్థుల తరపున యూనియన్ అధ్యక్షుడు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి సేవలను ప్రస్తుతిస్తూ డాక్టర్ తిరుమల రావు పద్యం చదివారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ రామదేవ్‌సింగ్ నివేదిక చదివారు. వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. ఆర్. వి. స్వామి వందన సమర్పణ చేశారు.

కరాచీ, ఆగస్టు 16:— సోమాలియా ప్రధాని డాక్టర్ అబ్దీ షెర్మార్కే పాకిస్తాన్‌ను ఆరురోజులపాటు సందర్శించే నిమిత్తం నిన్న రాత్రి ఇక్కడకు వచ్చారు.

అమెరికా నుండి రాడార్ పరికరాల రవాణా ప్రారంభం

ఢిల్లీ, ఆగస్టు 16:— ఇండియాతో సమష్టి వైమానిక విన్యాసాలకు అవసరమైన రాడార్ పరికరాలు, ఇతర ఆయుధాలు విమానాలతో రావడం ప్రారంభమయింది. అమెరికా రవాణా విమానాలు ఇప్పటికే 120 టన్నుల పరికరాలను ఢిల్లీకి చేరవేశాయి.

అక్టోబరులో చైనీస్ దురాక్రమణ జరిగిన తరువాత పెద్ద ఎత్తున అమెరికన్ రవాణా విమానాలతో ఆయుధాల చేరవేత జరిగిన పద్ధతిలోనే ఉమ్మడి విన్యాసాలకు అవసరమైన ఆయుధాల, రాడార్ పరికరాల సరఫరా ప్రారంభమయినది. అమెరికానుండి దాదాపు 10 వేల మైళ్ళదూరం ఆయుధ పరికరాలను ఈ రవాణా విమానాలు మోసుకు వచ్చాయి.

రాడార్ పరికరాల వినియోగంలో భారత విమానదళం నిపుణులకు శిక్షణ ఇవ్వడానికి, ఉమ్మడి విన్యాసాలలో ఒక దశానికి అవసరమైన పరికరాలను అమెరికా అప్పుడే సరఫరా చేసింది.

రాడార్ కేంద్రాలను నెలకొల్పుటకు అవసరమైన అమెరికన్ నిపుణులు అప్పుడే ఢిల్లీ చేరుకున్నారు. త్వరలోనే అదనంగా రాడార్ పరికరాలతో పాటు మరికొందరు అమెరికన్ నిపుణులు రానున్నారు.

కొద్ది రోజులలో కొన్ని కేంద్రాల స్థాపన జరిగి ఉమ్మడి విన్యాసాలకు సిద్ధంగా వుండగలవని అధికార రీత్యా ప్రకటించబడింది.

సి—130 తరగతికి చెందిన బ్రహ్మాండమైన రెండు రవాణా విమానాలు రాడార్ పరికరాలను, ఆయుధాలను తీసికొనివచ్చాయి. ఈరకం విమానాలు లడక్ ప్రాంతానికి సైన్యానికి అవసరమైన సరకులను తీసికొని వెడుతున్న విషయం తెలిసినదే.

ఉమ్మడి విన్యాసాలకు సంబంధించిన సాంకేతిక సంభాషణలు ఇటీవలనే ఢిల్లీలో ఇండియా, అమెరికా, బ్రిటన్ దేశాల నిపుణుల మధ్య జరిగాయి.

కుచింగ్‌లో చైనీయుల అరెస్టు

కుచింగ్, ఆగస్టు 16:— మిత్రరాజ్య సమితి పరిశీలక బృందం వచ్చేసమయంలో మలేయేసియా విద్రోహాలపట్ల జరిగిన అనుకూల ప్రదర్శనలకు పోలీసులతో సంఘర్షణలకు సిద్ధమైన 13 మంది చైనీయులను అరెస్టు చెయ్యబడ్డారు.

దేశంలో స్వాతంత్ర్య దినోత్సవాలు

[1 వ పేజీ తరువాయి]

చేసినందుకు ఇరువురు కార్యకర్తలను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

ముఖ్యమంత్రి ఏర్పాటు చేసినవిందులో దౌత్య కార్యాలయాల ప్రతినిధులు, మంత్రులు శాసన సభ సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు వెయ్యిమంది పుర ప్రముఖులూ హాజరైనారు.

మద్రాసులో

సెంటుజార్జి కోటమీద రాష్ట్ర గవర్నర్ శ్రీ విష్ణురాంమేధీ నిన్న ఉదయం జాతీయ పతాకం ఆవిష్కరించటంతో నగరంలో స్వాతంత్ర్య దినోత్సవాలు ప్రారంభమైనాయి.

అంతకు ముందు ఆయన భారత వైమానిక శాఖ వారి గౌరవ వందనం స్వీకరించారు.

అధికార ఉత్సవంలో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర అధికార్లు, సైనిక దళాధిపతులూ, పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్పోరేషన్‌లో వివిధ హైస్కూళ్ళు,కళాశాలల విద్యార్థులకు ఏర్పాటుచేసిన నిర్బంధ ఎన్.సి.సి. పథకానికి రాష్ట్ర గవర్నరు, ప్రారంభోత్సవం చేశారు.

కార్పోరేషన్ భవనాలపై మేయరు జాతీయ పతాకం ఆవిష్కరించారు. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణస్వామి నాయ్డు సత్యమూర్తి భవనంపై జాతీయపతాకం ఆవిష్కరించారు.

కలకత్తాలో

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ కలకత్తా ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసంగిస్తూ జాతీయ సమైక్యతా సాధనకు ప్రజలు దీక్షపూనాలని విజ్ఞప్తి చేశారు.

గాంధీఘాట్‌లో జరిగిన ప్రార్థనా సమావేశంతో కలకత్తాలో స్వాతంత్ర్య దినోత్సవాలు ప్రారంభమైనాయి. రాష్ట్ర గవర్నరు తరఫునా, మంత్రివర్గ సభ్యులూ, ఇతర సంస్థల తరఫున పూలమాలలు సమర్పించారు.

జాతీయ అత్యవసర పరిస్థితి కారణంగా మామూలుగా జరిగే 'పెరేడ్'ను రద్దు చేశారు.

పశ్చిమ బెంగాల్, కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన పెద్ద సమావేశంలో మాతృదేశ రక్షణకు ప్రజలు ప్రతిజ్ఞ తీసుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సేన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ అతుల్యఘోష్ ప్రభృతులు ప్రసంగించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎల్. శివ్లా అధ్యక్షత వహించారు.

శ్రీనగర్‌లో

జమ్మూ — కాశ్మీర్ — సదర్—ఇ—రియాసత్ డాక్టర్ కరణ్‌సింగ్ సైనికదళం, పోలీసులు ఎన్. సి. సి. కాడెట్లు, సమర్పించిన సంయుక్త విన్యాసాలను తిలకించి గౌరవవందనం స్వీకరించారు.

చైనా, పాకిస్తాన్‌ల ప్రమాదాన్ని ఏకకాలంలో ఇండియా ఎదుర్కొంటున్నదనీ, ఐకమత్యంతో దురాక్రమణను ఎదుర్కోవాలనీ, శ్రీ కరణ్‌సింగ్ అన్నారు.

జమ్ము, అనంతనాగ్, బారాముల, లే మొదలైన చోట్ల కూడా జాతీయ పతాకాల ఆవిష్కరణోత్సవాలు జరిగాయి.

తిరువనంతపురంలో

కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి క్విలన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ విన్యాసాలను తిలకించారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ, శక్తివంతమూ, సౌభాగ్యవంతమూ అయిన దేశాన్ని నిర్మించడానికి ప్రజలంతా సమైక్యంగా కృషి చేయాలన్నారు.

నార్వే సహాయంతో ఏర్పాటుచేసిన క్షయవ్యాధి చికిత్సా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

తిరువనంతపురంలో జరిగిన సైనిక విన్యాసాలను 10వేలమంది ప్రజలు తిలకించారు. ఈ ప్రదర్శనలు యూనివర్శిటీ స్టేడియంలో జరిగాయి.

ముఖ్యమంత్రి శ్రీ ఆర్.శంకర్ గౌరవవందనం స్వీకరించారు.

కొట్టాయం, అలెప్పీ, త్రిచూర్ మొదలైన ప్రాంతాలలో కూడా స్వాతంత్ర్య దినోత్సవ ప్రదర్శనలు జరిగాయి.

ఇంఫాల్‌లో

'మణిపురి'రాజధాని ఇంఫాల్‌లో ముఖ్యమంత్రి శ్రీ కె. సింగ్ 'పోలో' మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అన్ని సబ్ డివిజన్‌లలోనూ స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి.

లక్నోలో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు అన్ని తమ విభేదాలను విస్మరించి చైనా దురాక్రమణను విజయవంతంగా ఎదుర్కోవాలని యు. పి. రాష్ట్ర గవర్నరు శ్రీ విశ్వనాథదాస్ విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

యు. పి. ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త కూడా ఈ సభలో ప్రసంగించారు.

భువనేశ్వర్‌లో

ఒరిస్సా రాష్ట్రం అంతటా స్వాతంత్ర్య దినోత్సవాలు అతి వైభవంగా జరిగాయి.

రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో ముఖ్యమంత్రి శ్రీ విజయానంద పట్నాయక్, సైనిక దళం, పోలీసు, హోంగార్డు దళాలు ప్రదర్శించిన విన్యాసాలను తిలకించారు.

కటక్‌లో జరిగిన ఉత్సవాలలో ఉపముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్ర పాల్గొన్నారు.

బెంగుళూరులో

మైసూరు తాత్కాలిక గవర్నరు శ్రీనిట్టూరు శ్రీనివాసరావ్ పెరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గౌహతిలో

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా స్టేడియం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశాన్ని ఆర్థికంగా పటిష్టవంతం చేయాలని ప్రజలను ఉద్బోధించారు.

నగర మంతటా స్వాతంత్ర్య దినోత్సవాలు అతి వైభవంగా జరిగాయి.

నాగభూమిలో ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవం అమిత ఉత్సాహంతో జరుపుకున్నారు.

నాగభూమి మంత్రిమండలి అధ్యక్షుడు శ్రీ షీలూ ఆవ్ కోహిమాలో జరిగిన సైనికప్రదర్శనను తిలకించి, జాతీయపతాకం ఆవిష్కరించారు.

తిరుగుబాటుదార్లు అంతా అజ్ఞాతవాసంనుంచి బయటకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల నడవడిని తీర్చిదిద్దే యన్.సి.సి. శిక్షణ

ఆంధ్రయూనివర్సిటీలో విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ ప్రారంభిస్తూ గవర్నర్ ఉద్బోధ

విశాఖపట్నం, ఆగస్టు 16:— ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆవరణలో యన్. సి. సి. ఆధ్వర్యాన విద్యార్థుల నిర్బంధ సైనిక శిక్షణకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్, జనరల్ యన్. యం. శ్రీ నగేష్ నేటి ఉదయం ప్రారంభోత్సవం జరిపారు.

గవర్నర్ ఇక్కడికి విచ్చేసిన పిమ్మట నౌకాదళ కేడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా విశ్వవిద్యాలయ విద్యార్థులకు సైనిక శిక్షణ నిర్బంధం చేయవలసిన అగత్యం ఏర్పడిందని, ఈ కార్యక్రమం అమలుపరచడానికి రాష్ట్రంలో విద్యాసంస్థలు సమధికోత్సాహంతో ముందుకు రావడం తనకెంతో ఆనందం కలిగిస్తున్నదని గవర్నర్ తెలియజేశారు. విద్యార్థులకు సైనిక శిక్షణ నిర్బంధం చేయాలని రాష్ట్రంలోని 3 విశ్వవిద్యాలయాలు తీర్మానం చేయడాన్ని గవర్నర్ శ్రీనగేష్ ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో చక్కటి క్రమశిక్షణకు నాంది కాగలదని చెపుతూ, విద్యార్థులు ఉత్సాహంతో ముందుకు రావాలని, శక్తికొలదీ ఈ కార్యక్రమంలో కృషిచేయాలని కోరారు.

అంతకుముందు వైస్‌ఛాన్సెలర్ డాక్టర్ ఎ. యల్. నారాయణ గవర్నర్‌కు స్వాగతం ఇచ్చారు. యన్. సి. సి. శిక్షణ, విద్యార్థుల నడవడిని తీర్చిదిద్దగలదని ఆయన పేర్కొన్నారు.

భారత నౌకాదళానికి చెందిన కమాండర్ యం. పి. బల్లాల్ విన్యాసాలు జరుపుతున్న విద్యార్థి దళాలచేత హిందీలో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ ఉత్సవం జయప్రదం కావాలని కోరుతూ రాష్ట్రపతి, ప్రధాని, రక్షణ మంత్రి ప్రభృతుల నుండి సందేశాలు వచ్చాయి.

యన్. సి. సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ యన్. విశ్వనాథం అధ్వర్యాన విద్యార్థి దళాల విన్యాసాలు జరిగాయి.

విశ్వవిద్యాలయ కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీ జి. గోపాలరావు వందన సమర్పణ కావించారు.

రక్షణమంత్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

వాగ్దానం చేసింది.

ఇటలీ, న్యూజిల్యాండుల నుంచి కానుకలుగా మనకు పంపబడిన ఉన్ని దుస్తులను గురించి, రు. 40 లక్షల విలువగల శీతాకాలపు దుస్తులను పశ్చిమ జర్మనీ మనకు పంపిన విషయాన్ని గురించి రక్షణ మంత్రి ప్రకటన తెలియజేసింది.

సుమారు ఒకలక్ష డాలర్ల విలువగల రాగి కడ్డీలు సరఫరా చేయడానికి రొడీషియా అంగీకరించిందని, ఈ మొత్తం తిరిగి మనం వాయిదాల ప్రకారం చెల్లించవలసి ఉంటుందని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

హోంమంత్రిపట్టుదల

(1 వ పేజీ తరువాయి)

వచ్చినట్టు, కొందరు శ్రీ శాస్త్రివద్దకు వెళ్ళి, రాజీనామాను ఉపసంహరించాలని నచ్చజెప్పినట్టు కూడా వినవస్తున్నది.

విశ్వసనీయవర్గాలద్వారా తెలియ వచ్చిన సమాచారం ప్రకారం, హోంశాఖకు శ్రీ లాల్ బహదూర్ స్థానే, సర్దార్ స్వరణ్‌సింగ్‌ను శ్రీ నెహ్రూ నిర్ణయించవచ్చని భావిస్తున్నారు.

శ్రీ పాటిల్, శ్రీ జగ్జీవన్‌రామ్‌లు పదవీ త్యాగం జేసే పక్షంలో, వారిస్థానే రాగలవారి పేర్ల విషయంలో ఇంతవరకు ఎట్టి వదంతులు వినిపించడంలేదు.

శ్రీ పాటిల్ పదవీ విరమణ చేయవలసి ఉండేపక్షంలో, శ్రీ మురార్జీ దేశాయ్ ని వదులుకోడానికి ప్రధాన మంత్రి సిద్ధపడతారనుకోవడంలేదు. శ్రీ దేశాయ్ తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రధాన మంత్రికి లేఖ వ్రాశారు.

ప్రస్తుతం లండన్‌లో హైకమిషనర్‌గా ఉన్న శ్రీ చాగ్లా కేంద్ర మంత్రివర్గంలో చేర్చుకోబడవచ్చునే వార్త ధృవపర్చబడలేదు.

అయితే, శ్రీ చాగ్లా ఇండియాకు తిరిగి రావాలని ఆత్రత చెందుతున్న సూచనమాత్రం వినవస్తున్నది.

ఇండియా-సోమాలీలమధ్య మరింత సాన్నిహిత్యం

ఉభయదేశాల ప్రధానమంత్రుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16:— ఇండియా, సోమాలీ రిపబ్లిక్‌లమధ్య నెలకొనిఉన్న సన్నిహిత స్నేహసంబంధాలు మరింతగా దృఢతరంకావడానికి ఉభయదేశాలు దృఢ నిశ్చయంతో ఉన్నవని ఇండియా, సోమాలీ రిపబ్లిక్ ప్రధాన మంత్రుల సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది.

సోమాలీ, ఇండియాల మధ్య అనేక రంగాలలో సహకారానికి అవకాశం ఎంతైనా కలదని ఉభయదేశాల ప్రధాన మంత్రులు గుర్తించడం జరిగింది. సోమాలీ రిపబ్లిక్ అవసరాలను సాధ్యమైన మేరకు తీర్చడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించింది.

ప్రపంచ శాంతిసాధన, అంతర్జాతీయ ఉద్రిక్తతలను తగ్గించడం ఈనాడు అవశ్యంగా జరగాలని ఉభయ దేశాల ప్రధాన మంత్రులు గుర్తించారు. అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం ఒప్పందంపై సంతకాలు జరిగినందుకు హర్షాన్ని వెలిబుచ్చారు.



గణనీయమైన సేవచేసినందుకు ప్రెసిడెంట్ పతకాలను పొందిన రాష్ట్ర పోలీసు అధికారులు

ప్రతికూల పక్ష మంత్రుల రాజీనామాలపై చర్చ

యు. పి. ముఖ్యమంత్రి నిర్ణయం

లక్నో, ఆగస్టు 16:— ఎనిమిదిమంది ప్రతికూలపక్షం మంత్రులు సమర్పించిన రాజీనామాలపై చర్యతీసుకోడానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త నిర్ణయించారు.

మంత్రులు శ్రీ త్రిపాఠి, శ్రీ చరణ్‌సింగ్, శ్రీ చతుర్భుజశర్మ, శ్రీ గోవింద్‌సహాయ్‌లకు వ్రాసిన లేఖలో పై విషయాన్ని సూచన ప్రాయంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు పంపిన లేఖలో తనపై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకోవాలని ఈ మంత్రులకు శ్రీ గుప్త సూచించినట్టు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. తనపట్ల విశ్వాసం ఉన్నదా, లేదా అని కూడా ప్రశ్నించారట.

ఈ సందర్భంగా కాంగ్రెసు అధిష్ఠానవర్గంలోని ఒక ప్రముఖ సభ్యుని నుంచి ఆయనకు అనుమతి లభించినదని సన్నిహిత వర్గాలద్వారా తెలియవచ్చింది.

శ్రీ గుప్త లేఖలోఆయనధోరణి ఏమీ మారిన సూచన లేదని ప్రతికూలపక్షం అభిప్రాయపడుతున్నది.

శ్రీ గుప్త మంత్రివర్గంనుంచి వైదొలగడానికే వారు కృతనిశ్చయులై ఉన్నట్టు ప్రతికూలపక్షం మంత్రులు సమాధానం ఇవ్వగలరని భావించబడుతున్నది. అప్పుడు వారి రాజీనామాలను అంగీకరించక తప్పనిసరిపరిస్థితి ఉలెత్తవచ్చు.

చైనీస్‌చే భారత వియత్తలం అతిక్రమణ

తగు చర్యలకై ఆదేశాలిచ్చినట్లు రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16:— ఇతర విమానాలు మన గగన పరిధిని ఉల్లంఘించే సందర్భాలలో వాటి విషయమై తగు చర్యలు తీసుకోవలసిందిగా మన విమాన దళాలకు కచ్చితమైన ఉత్తర్వులు ఇవ్వబడినవని, అయితే వాటిని తాము వెల్లడించజాలమని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో శ్రీ యం. యస్. గురుపాదస్వామికి సమాధానమిస్తూ తెలియజేశారు.

గత నవంబరు 21 లగాయతూ చైనీస్ విమానాలు 12 సార్లు భారత గగన పరిధిని అతిక్రమించాయని, అన్ని తడవలూ మనం ఆక్షేపణలు తెలియజేశామని వాటిలో తొమ్మిదింటికి మాత్రమే చైనీస్ సమాధానం పంపుతూ తమ విమానాలు మన గగన పరిధిని ఉల్లంఘించలేదని తెలియజేశారని రక్షణ మంత్రి సభవారికి ఎరుకపరిచారు.

ఒక్కొకపర్యాయం చైనీస్ విమానాలు మన వియత్తలాన్ని అతిక్రమించి 40, 50 మైళ్ళ వరకూ చొచ్చుకుని రావడం జరిగిందని, అయితే ఇవి వేగంగా జరిగిపోవడంవల్ల, వాటిని నిరోధించడానికి అవకాశం లేకపోయిందని మంత్రి పేర్కొన్నారు.

ఈ ఉల్లంఘన సంఘటనలు పన్నెండులోను పదకొండు ఈ సంవత్సరం మార్చి 15 నుండి ఆగస్టు 1 మధ్య జరిగినవేనని ఆయన తెలియజేశారు.

ఈ సంవత్సరం ఏప్రిల్—జూన్ నెలలమధ్య చైనీస్ సేనలు 9 సార్లు అక్రమంగా భారత భూభాగంలోనికి చొచ్చుకుని వచ్చినవని, ఈ 9 సంఘటనలలోను 5 లడఖ్‌లోను, ఒకటి లాంగ్జూకు దక్షిణంగా నేఫాలోను, తక్కిన 3 సిక్కింలోని నాథులా వద్దను జరిగినవని రక్షణమంత్రి వెల్లడించారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంధి

సంతకం పెట్టడానికి బాన్ నిర్ణయం

బాన్, ఆగస్టు 16:—మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధసంధిపై సంతకం పెట్టడానికి పశ్చిమజర్మనీ నిర్ణయించినట్టు నేడిక్కడ మంత్రివర్గ సమావేశం పూర్తికావడంతోనే ప్రకటించబడింది.

న్యూఢిల్లీ, ఆగస్టు 16:—స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని తంతి తపాలా శాఖ ముద్రించిన రెండు రూపాయల 15 నయాపైసల కొత్త స్టాంపులను నిన్న యిక్కడ కేంద్ర మంత్రి శ్రీ జగ్జీవనరాం విడుదల చేశారు. రక్షణమంత్రి శ్రీ చవన్ పోస్టాఫీసుకు వచ్చి కొత్త స్టాంపులను కొనుక్కున్నారు.

చైనీస్ లెక్కప్రకారం భారత యుద్ధఖైదీలు

రాజ్యసభలో రక్షణమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16:— చైనీస్ ప్రభుత్వము తమ స్వాధీనంలో ఉన్నట్లు చెప్పబడే మన సైనిక సిబ్బంది యావత్తూ తిరిగి భారతదేశానికి వచ్చిందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో శ్రీ ఎ. డి. మణికి సమాధాన మిస్తూ తెలియజేశారు.

శ్రీ యస్. సి. కాస్లీవాల్ ప్రశ్నకు సమాధానమిస్తూ రక్షణమంత్రి ఇంకా చైనీస్ నిర్బంధంలో ఉన్నవారు గాని లేదా యుద్ధభూమిలో మనకు దొరికిన శవాలు మనం గుర్తించినవారుగాని—వీరందరితోసహా కలుపుకొని మరణించినవారి సంఖ్య 1363 మంది అని వారిలో 1316 మంది సైనిక సిబ్బందికి, 47 మంది అస్సాం రైఫిల్స్ సిబ్బందికి చెందినవారని వెల్లడించారు. కనుపించకుండా పోయినవారు, జాడతెలియనివారు మొత్తం 894 మంది అని, వీరిలో 771 మంది సైనికులు, తక్కిన 123 మంది అస్సాం రైఫిల్స్ సిబ్బందికి రిజర్వుదళాలకు చెందినవారు అని రక్షణమంత్రి వివరించారు.

వేరొక సభ్యుని ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి, విచారించగా భారత యుద్ధఖైదీలను చైనావారు బాగానే చూచినట్లు తెలియవచ్చిందని అన్నారు.

చైనా కమ్యూనిస్టుదేశంగా పరిగణింపబడబోదు

శ్రీ డాంగే ప్రకటన

బొంబాయి, ఆగస్టు 16:—భారత దేశ భద్రతకు ముప్పు తెచ్చిపెట్టే మూడు శక్తులలో చైనా ఒకటని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే నిన్న ఇచ్చట మధ్యబొంబాయిలో కార్మికులసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధపట్ల వ్యతిరేకతతో సహా పెక్కు సోషలిస్టు విధానాలను చైనా వ్యతిరేకిస్తున్నదని, భారతదేశంవంటి తటస్థ దేశాలపట్ల శత్రుభావాన్ని ప్రదర్శిస్తున్నదని, ఇకముందు ఈ విధానాలనే, చైనా అనుసరించినట్లయితే అది ఎంతమాత్రం కమ్యూనిస్టు దేశంగా పరిగణింపబడజాలదని శ్రీ డాంగేస్పష్టంగా పేర్కొన్నారు.

భారత దేశానికి సోవియట్ యూనియన్, అమెరికా కాపిస్తున్న సహాయాన్ని గురించి ప్రస్తావిస్తూ అమెరికా కొన్ని షరతులతో సహాయపడుతున్నదని, రష్యా అట్టి షరతులు విధించకుండా సహాయం అందజేస్తున్నదని,ఆయన అన్నారు. చైనా, అమెరికా, భారతదేశంలోని పెట్టుబడిదారీ వర్గం, భారతదేశ భద్రతకు ప్రమాదకరంగా పరిణమించాయని అన్నారు.

అమెరికాపై చైనీస్ ఆరోపణ

హాంగ్‌కాంగ్, ఆగస్టు 16:— కొరియన్ సైనిక సరిహద్దు రేఖ పొడవునా, నిస్సైనిక మండలంలో అమెరికా దళాలు కవ్వింపు చర్యలకు దిగుతూ యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నవని చైనీస్ విదేశాంగ మంత్రి మార్షల్ చెన్—యీ నిన్న అమెరికాపై ఆరోపించారు.

ఈ విషయాన్ని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

కొరియా 18 వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా ఉత్తర కొరియా తాత్కాలిక దౌత్య ప్రతినిధి జంగ్ టాంగ్—కూకు పెకింగ్‌లో ఇచ్చిన స్వాగత విందులో ప్రసంగిస్తూ మార్షల్ చెన్—యీ తీవ్రంగా ఆరోపించారు.

బొంబాయిలో చెక్ జెట్ విమానానికి ప్రమాదం

బొంబాయి, ఆగస్టు 16:—చెకోస్లొవాక్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ప్రయాణీకుల జెట్ విమానం ఒకటి నేటి మధ్యాహ్నం ఇక్కడ శాంటాక్రజ్ విమానాశ్రయంలో నిల్చిఉండగా మంటలంటుకొని ఒక గంటసేపటిలో భస్మమైపోయింది.

ఈ విమానం నేటి సాయంత్రం ప్రాగ్‌కు తిరుగు ప్రయాణం చేయవలసివున్నది. విమానాశ్రయంలో ప్రయాణానికి తగు ఏర్పాట్లు చేయడానికి బయలుదేరవలసిన సమయానికి ముందుగా ఈ ప్రమాదం సంభవించింది.

మంటలు కనిపించడంతోనే దానిలో వున్న వైమానికులు బయటకు ఉరికివేశారు. ఎవరూ గాయపడలేదు.

పోలీసు పతకాల బహూకరణ

హైదరాబాద్, ఆగస్టు 15:— అవినీతి వ్యతిరేక బ్యూరో డైరెక్టర్ శ్రీ ఎస్. విజయ రంగనాయుడుకు గణనీయమైన సేవకు ప్రెసిడెంట్ పోలీసు, ఫైర్‌సర్వీస్ పతకం బహూకరించబడింది.

ఈ క్రింది పోలీసు ఆఫీసర్లకు కూడా పోలీసు పతకాలు బహూకరించబడినవి.

అఫీషియేటింగ్ డి. వై. ఎస్. పి. శ్రీ కె. శ్రీరామారావు, అఫీషియేటింగ్ డి.వై. ఎస్. పి. శ్రీ పి. ఎస్. లక్ష్మణసింగ్, నల్గొండ, యాంటీ కరప్షన్ బ్యూరో పోలీసు ఇనస్పెక్టర్ శ్రీ వి. వెంకటనరసింహారావు, సి. ఐ. డి. స్పెషల్ బ్రాంచి అఫీషియేటింగ్ పోలీసు ఇనస్పెక్టర్ శ్రీ కె. డేవిడ్, విశాఖనార్త్ అఫీషియేటింగ్ పోలీసు ఇనస్పెక్టర్ శ్రీ కె. వి. సూర్యనారాయణరాజు, సి. ఐ. డి. క్రైమ్‌బ్రాంచి సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. వి. రంగరావు, నెల్లూరు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సి. యల్లమంద, స్పెషల్ పోలీసు శాఖ ఇనస్పెక్టర్ శ్రీ పి. శ్రీరామమూర్తి.

నెహ్రూ ప్రసంగానికి అభ్యంతరాలు

లోకసభలో లోహియా విఫలయత్నం

న్యూఢిల్లీ, ఆగస్టు 16:— సరిహద్దు పరిస్థితిపై భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో ప్రకటన చెయ్యకుండా అడ్డు పడడానికి సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా నేడు విఫల ప్రయత్నం చేశారు.

కాంగ్రెస్ సభ్యులు ఆక్షేపణలు తెలుపుతున్నప్పటికీ వినక ఆయన లోకసభముందున్న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే వరకు ప్రధాని ఈ ప్రకటన చెయ్యడానికి అనుమతించరాదన్నారు.

సభ్యులకు చేసిన వాగ్దానానికి అనుగుణంగానే శ్రీ నెహ్రూ ఈ ప్రకటన చేస్తున్నారంటూ డిప్యూటీ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తిరావు శ్రీ లోహియా సూచనను తిరస్కరించారు.

ప్రధాని నెహ్రూకు సిరిమావో లేఖ

లంకభారతీయుల సమస్యపై

న్యూఢిల్లీ ఆగస్టు 15:— 'లంకభారతీయుల సమస్యపై సింహళప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే వద్దనుంచి ఇండియా ప్రధాని శ్రీ నెహ్రూకు నిన్న ఒకలేఖ అందినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కొన్నాళ్లక్రిందట ఈసమస్యపై ఇండియా ప్రభుత్వం వ్రాసినలేఖకు ఇది సమాధానం అయివుండవచ్చునని అనుకుంటున్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 16:—ఇంఫాల్‌లో అన్ని హంగులూ గల రేడియోకేంద్రం స్థాపించడం దేశంలో ఎంతో సాంస్కృతిక ప్రాధాన్యతకలవిషయమని కేంద్ర రేడియో సమాచారశాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

'పార్టీ సేవకు సీనియర్ మంత్రులు ముందుకురావాలి'

సంజీవరెడ్డి వొక్కరే రాజీనామా యివ్వడం సముచితంకాదని శ్రీ బ్రహ్మయ్య సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 16:—

ఎ. ఐ. సి. సి. తీర్మానం దృష్ట్యా కాంగ్రెస్‌ను పటిష్ఠం చేయడానికి సీనియర్ మంత్రులు రాజీనామాయివ్వడం మంచిదని, శ్రీ సంజీవరెడ్డి తప్ప ఇతరమంత్రులు రాజీనామా యివ్వకపోవడం బాగాలేదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య నిన్న ఇక్కడ అన్నారు.

రాష్ట్ర మంత్రులు శ్రీ బ్రహ్మానంద రెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ చెన్నారెడ్డి ప్రభృతుల సమక్షంలో గాంధీభవన్‌వద్ద జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ బ్రహ్మయ్య పై సూచన చేశారు.

ఎ. ఐ. సి. సి. తీర్మానం దృష్ట్యా రాష్ట్ర కాంగ్రెస్‌ను పటిష్టం చేయడానికి తీసికోవలసిన చర్యలు గురించి నాలుగురోజులపాటు జరిగిన చర్చలలో పాల్గొన్న తరువాత శ్రీ బ్రహ్మయ్య కాంగ్రెస్‌ను శక్తివంతంచేయడానికి కొన్ని సూచనలు చేశారు.

భవిష్యత్తులో కాంగ్రెస్‌ను పటిష్టం చేయడానికై రాష్ట్రాన్ని రెండు లేక మూడు మండలాలుగా విభజించడం అవసరమని, ప్రతిమండలంలోని కాంగ్రెస్ సంస్థ వ్యవహారాలను చూసే బాధ్యతను ఒక నాయకునకు అప్పగించాలని శ్రీ బ్రహ్మయ్య సూచించారు.

శ్రీ కామరాజ్‌నాడార్ పథకాన్ని అమలు జరపడం ద్వారానే కాంగ్రెస్‌ను శక్తివంతంచేయడం సాధ్యంకాగలదని, ప్రధాని నెహ్రూ నాయకత్వాన కాంగ్రెస్‌వాదులలో సమైక్యతను సాధించవచ్చునని ఆశిస్తున్నానని శ్రీ బ్రహ్మయ్య పేర్కొన్నారు.

పార్టీ సేవనిమిత్తం శ్రీ సంజీవరెడ్డి ఇదివరకే రెండుసార్లు మంత్రిపదవిని త్యాగంచేశారని, తిరిగి ఈసారి పార్టీ సేవనిమిత్తం ముఖ్యమంత్రి పదవిని వదలుకోమని చెప్పడం సముచితంకాదని శ్రీ బ్రహ్మయ్య అన్నారు. శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన రాష్ట్రం అన్ని రంగాలలో పురోగమిస్తున్నదని, ప్రధాని నెహ్రూ ఇటీవలనే శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిని కొనసాగుతున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు వివరించారు.

శ్రమదానంతో మురుగు కాల్వల త్రవ్వకం

పటమటలంక, ఆగస్టు 13:— 11 వ తేదీని యిక్కడ శ్రమదానం జరిగింది. ఇందు 12 మంది గ్రామస్థులు పాల్గొన్నారు. 20 గజాల పొడువునమురుగునీటి కాల్వ త్రవ్వినారు. గ్రామంలో శైబజరీ సెంటరు,2 వీధులు పూడ్చి చెత్తను యెరువుగా భద్రపరినారు.

పిమ్మట శ్రీ శృంగవరపు రామమోహనరావు అధ్యక్షతను గ్రామసభ జరిగినది. లోగడ అనుకున్న ప్రకారం యీ సమావేశంలో "పౌరులు— విద్యార్థులు — క్రమశిక్షణ" ను గురించి పలువురు ఉపన్యసించారు. కొందరు విద్యార్థులుకూడ ఉపన్యసించారు.

ఇండియా—టునీసియా వాణిజ్య విస్తృతి

ట్యూనిస్, ఆగస్టు 14 :— ఇండియా — ట్యునీసియా దేశాలమధ్య 1960 అక్టోబరు 5 వ తేదీన జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని మరింత విస్తృతంచేస్తూ ఉభయదేశాల మధ్య నిన్న ఇక్కడ అధికారపత్రాలపై సంతకాలు జరిగాయి.

ఎమ్. ఇడి. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 14:— 1963 మార్చిలో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ ఎమ్. ఇడి. పరీక్షలో క్రింది రిజిస్టర్ నెంబర్ల విద్యార్థులు రెండవ డివిజన్‌లో ఉత్తీర్ణులైనట్టు ప్రకటించబడింది :

నెంబర్లు : 6, 9.

రష్యానుండి ఆయుధాల సరఫరా

మాస్కోలో భూతలింగం చర్చలు ఫలించినట్లు వార్త

మాస్కో, ఆగస్టు 14:— రష్యానుండి ఆయుధాల కొనుగోలుకై మాస్కోకు వెళ్లిన శ్రీ భూతలింగం ప్రతినిధివర్గం సాగించిన చర్చలు ఫలించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. మూడు వారాలనుండి మాస్కోలో సంప్రతింపులు సాగించిన భూతలింగం ప్రతినిధివర్గం నేడు ఇండియాకు బయలుదేరారు.

మాస్కో చర్చలు ఫలప్రదం కావడంవల్ల ఇప్పుడు రెండు దేశాల మధ్యవున్న స్నేహసంబంధాలు దృఢతరమయినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. దేశస్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకొనడానికి ఇండియా సాగిస్తున్న కృషిని, సోవియట్ యూనియన్ సరిగా అవగాహన చేసుకొన్నదనడానికి ఇది సూచన అని అన్ని దేశాలతోను స్నేహసంబంధాలు పెట్టుకొని తటస్థ విధానాన్ని కొనసాగించాలన్న భారతదేశ వైఖరిని రష్యాబలపరుస్తున్నదనుటకు ఇది నిదర్శనమని పరిశీలకులు భావిస్తున్నారు.

ఆంధ్రనుండి ఉప్పుడుబియ్యం ఎగుమతికి లైసెన్సులు

రైస్‌మిల్లర్లకు, వర్తకులకు యివ్వాలని ఉత్తరువు

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 14:— 1963 లో కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ధాన్యసేకరణలో సహకరించిన రైస్ మిల్లర్లు, ధాన్యం వర్తకులకు ప్రభుత్వం నిర్ణయించే కోటాల మేరకు ఉప్పుడు బియ్యానికి పశ్చిమబెంగాల్‌కు ఎగుమతి చేయడానికి లైసెన్సులు యివ్వాలని ధాన్యం సేకరణ అధికారులకు ప్రభుత్వం ఆదేశించింది.

భారత ప్రభుత్వం ఉప్పుడు బియ్యం ఎగుమతికి అప్పుడప్పుడు కోటాలను నిర్ణయించగలదు. దీనికి అనుగుణంగా లైసెన్సులను జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ కొత్త కార్యవర్గం

బొంబాయి, ఆగస్టు 14:— శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షుడుగా ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మిస్తూ నేడు బొంబాయిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

శ్రీయుతులు బి. రామచంద్రారెడ్డి, జె. చంద్రమౌళి, సి. ఎల్. నరసింహారెడ్డి, రామచంద్రరావ్ దేశ్‌పాండేలు ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. శ్రీ పి. రామకృష్ణారెడ్డి, శ్రీ ఐ. ఎల్. ఎన్. శాస్త్రిసంయుక్త కార్యదర్శులుగాఉంటారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, ఆగస్టు 16:—

నిన్నటి క్లోజింగ్	33.47
నేటి ఓపెనింగ్	33.45

హైదరాబాద్‌కు కొత్త రెవిన్యూ సర్కిల్ ఏర్పాటు

రాష్ట్రమంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 15:— హైదరాబాద్ నగరం, సికింద్రాబాద్ కాన్టోన్‌మెంట్, ఈ ఉభయనగరాలకు అనుకొనివున్న కొన్ని పరిసర ప్రాంతాలకు హైదరాబాద్ తాలూకా రెవిన్యూ సర్కిల్‌ను సృష్టించడానికి రాష్ట్రమంత్రి వర్గం నిర్ణయించింది.

ఎంతోకాలంగా జంటనగరాలు, పరిసర ప్రాంతాలు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉంటున్నవి.

ప్రభుత్వ భూములు ఆక్రమణల విషయంలో ప్రభుత్వానికి తెలియజేయబడింది. ఈ సందర్భంగా దావాలు వేయడంకూడా సంభవించింది.

జంటనగరాలలో ప్రభుత్వ భూమి ఏమిటో నిర్ణయించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒకసంఘాన్ని ఏర్పాటు చేసింది. అయితే, దీనికి కొంతకాలం పడుతుంది.

ఈలోగా, ప్రభుత్వం మరొక రెవిన్యూ సర్కిల్‌ను సృష్టించింది. హైదరాబాద్‌తూర్పు, హైదరాబాద్ పడమట సర్కిల్‌లు యధాతథంగా కొనసాగుతవి. కొత్తగా ఏర్పాటయే సర్కిల్‌కు మూడవ తాసిల్దార్‌ను వేస్తారు.

కార్పొరేషన్ పనుల నిమిత్తం ప్రభుత్వం పంపిన ఉద్యోగుల పెన్షన్‌వంటివాటికై కార్పొరేషన్ చెల్లించవలసిన పన్నెండున్నరశాతం వాటాలాలూకు బకాయిలను త్రోసివేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయ ఫలితంగా కార్పొరేషన్ కు రు. 7 లక్షలు మేరకు లాభం కలుగుతుంది.

బొంబాయిలో ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ నిర్మించే భవనానికై ఒకలక్ష రూపాయలను విరాళంగా ఇవ్వడానికి మంత్రివర్గం నిర్ణయించింది.

ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ పనివారల సహకార పరపతి సంఘానికి అప్పు ఇవ్వడానికి, ఆంధ్రప్రదేశ్ సహకార ఎపెక్స్ బ్యాంకుకు ఒకలక్ష రూపాయలకు ప్రభుత్వం పూచీపడింది.

తెలంగాణలోని వ్యవసాయపనులకు పెట్టుబడి పెట్టడానికై ఆంధ్రప్రదేశ్ సహకారబ్యాంకుకు రు. 5 కోట్ల అప్పుపెట్టడానికి రిజర్వుబ్యాంకుకు ప్రభుత్వం పూచీపడింది.

మంత్రివర్గం ఈనెల 29 వ గాని, 30వ గానీ తిరిగి సమావేశమవుతుంది. అవసరమైతే పని ఏమైనావుంటే, ఆగస్టు 22న మంత్రివర్గ అత్యవసర సమావేశం జరుగుతుంది.

దాల్మియా—జైన్ సంస్థలపై దర్యాప్తు

రాజ్యసభలో మంత్రి కనుంగో ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 15:— దాల్మియా, జైన్ సంస్థలపై బోస్ కమిషన్ రిపోర్టు పరిశీలన తరువాత ప్రభుత్వం తీసికొంటున్న చర్యలను గురించి రాజ్యసభలో నిన్న పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానందకనుంగో వివరించారు. స్పెషల్ పోలీసు శాఖవారు ఈ కంపెనీల వ్యవహారాలను తిరిగ పరిశీలిస్తున్నారని, రెండు మూడు నెలల్లో ఈ దర్యాప్తు పూర్తి కాగలదని ఆయన అన్నారు.

బోస్ కమిషన్ సూచనమేరకు కంపెనీ చట్టంలోని లోపాలను తొలగిస్తూ బిల్లును త్వరలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టగలమని శ్రీ కనుంగో వెల్లడిచేశారు.

బోసు కమిటి నివేదికలో ఉదహరించిన రీతిగా దేశంలో ప్రముఖ పారిశ్రామికసంస్థలు, కంపెనీలలో జరిగే అవకతవకలు అక్రమాలను పరిశీలించడానికి శాశ్వతంగా ఒక కమిషన్‌ను ఏర్పరచాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గోవిందన్ నాయర్ సూచించారు. దాల్మియా, జైన్ సంస్థలను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనపరచుకోవాలని కూడా ఈ సందర్భంలో శ్రీ నాయర్ మరొక సూచన చేశారు. దేశంలోని పెద్ద పారిశ్రామిక సంస్థలు, కంపెనీలపట్ల ప్రభుత్వం మెత్తగా వ్యవహరిస్తున్నదని ఆయన విమర్శించారు.

ASP/IF-91



ది ఫిన్‌లే గ్రూప్ ఆఫ్ మిల్స్

కార్మికులు విభేదాలు విస్మరించాలి

శ్రీ జోషి హితవు

కోయంబత్తూర్, ఆగష్టు [illegible] — ప్రస్తుతం దేశం విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నది, కార్మికులు తమ విభేదాలను విస్మరించి ఐక్యం కావాలని, ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. యం. జోషి నిన్న యిక్కడ కార్మికుల సభలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

కష్టపడి తెచ్చుకొన్న స్వాతంత్ర్యాన్ని ఎన్నిత్యాగాలకైనా వెనుదీయక నిలబెట్టుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. దేశంలో రెండు ప్రణాళికలు అమలు జరిగినప్పటికీ కార్మికుల పరిస్థితిని బాగుపరచడంలో కాంగ్రెస్‌పార్టీ విఫలమైనదని, ప్రజలు మరింత పన్నుల భారాన్ని మోయవలసి వచ్చిందని, కాంగ్రెసు [illegible] చేతలలో పెట్టుకొన్న పెట్టుబడిదారీ వర్గం అదనపు పన్నులను భరించాలే తప్ప దానిని భరించవలసినది పేదలు కాదని ఆయన అన్నారు.

కళాకారులకు రైల్వే కన్సెషన్‌లు ఇవ్వాలి

శ్రీ కోరాడ విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగష్టు 16:— కళాకారులకు కూడా, విద్యార్థులకు వలెనే రైల్వే కన్సెషన్‌లు ఇవ్వాలని ప్రముఖ కళాకారుడు నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

రైల్వే కన్సెషన్ల ఉపసంహరణ వల్ల కళాకారులకు పెద్ద దెబ్బ తగిలిందని, ప్రదర్శనల ద్వారా వారికి వచ్చే సొమ్ములో చాలాభాగం రైలు చార్జీల క్రిందే సరిపోతున్నదని ఆయన అన్నారు.

భారత సంగీతసభ ఆధ్వర్యాన ఆయన బొంబాయిలో ఒక ప్రదర్శనను ఇచ్చారు.

ఇండియా తృతీయ ప్రణాళికకు సహాయం

105 కోట్ల డాలర్ల మేరకు వెచ్చించడానికి సహాయకదేశాల సంఘం నిర్ణయం

పారిస్, ఆగష్టు 15:— తృతీయ ప్రణాళిక నిర్వహణకుగాను 1963 లో భారతదేశానికి అందచేసే సహాయాన్ని 105.2 కోట్ల డాలర్ల మేరకు పెంచ పెంచడానికి ఇండియా సహాయకదేశాల సంఘం నిర్ణయించినట్లు అభివృద్ధిపునర్నిర్మాణ వ్యవహారాలకు సంబంధించిన అంతర్జాతీయ బ్యాంకు యూరపియన్ కార్యాలయం ప్రకటించింది.

"ఇండియా సహాయకదేశాల సంఘం" భారత దేశానికి ఈ యేడాది (తృతీయ ప్రణాళిక తృతీయ సంవత్సరంలో) 91.5 కోట్ల డాలర్ల సహాయాన్ని అందజేయ్యడానికి గత జూన్ నెలలో నిర్ణయించిందని, అయితే జపాన్, జర్మనీ, ఇటలీ, ఆస్ట్రియా, అమెరికా దేశాలు, ప్రపంచ బ్యాంకు మరింత హెచ్చు విరాళాలను ఇవ్వడానికి అంగీకరించినందువల్ల ఈ సహాయం 105.2 కోట్ల డాలర్ల మేరకు పెంచబడిందని ఆ ప్రకటనలో వివరించబడింది.

ఇండియా సహాయక దేశాల సంఘంలోని మిగతా సభ్యదేశాల పేర్లు ఇవి: బెల్జియమ్, కెనడా, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, బ్రిటన్ —అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ.

ఈ యేడాది అందజేసే సహాయంలో ఎక్కువ భాగం దీర్ఘకాలిక గ్రాంటులు, లేదా స్వల్ప వడ్డీలపై ఋణాలరూపంలో ఉంటుంది. మిగతా సొమ్ము దీర్ఘకాలిక ఋణాలరూపంలో ఉంటుంది. దీన్ని 15 సంవత్సరాలలో లేక అంతకు పైబడి వాయిదాలలో చెల్లించాలి.

మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ యేడాది అందజేసే సహాయంలో దాదాపు అయిదింట రెండువంతుల సొమ్ము నిర్దిష్టమైన పథకాలకు వినియోగించాలనే షరతులేవీ లేకుండా ఇవ్వబడుతుంది. భారతదేశం ఈ సొమ్మును తనకు అవసరమైన దిగుమతులకు వినియోగించుకోవచ్చు.

మద్రాసులో నూతన మంత్రివర్గం

సెప్టెంబరు మొదటివారంలో ఏర్పడగలదని కామరాజ్ ప్రకటన

మద్రాసు, ఆగష్టు 16 :— సెప్టెంబరు మొదటివారంలో మద్రాసులో నూతన మంత్రివర్గం ఏర్పాటు కాగలదని ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్ నిన్న ప్రకటించారు. సెక్రటేరియట్‌లో మంత్రివర్గ సమావేశం తరువాత విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనడానికై 22 వ తేదీన ఢిల్లీకి బయలుదేరి వెళ్ళగలనని శ్రీ కామరాజ్ అన్నారు. 23 వ తేదీన ఢిల్లీలో వర్కింగ్ కమిటీ సమావేశం జరుగుతుంది.

త్వరలో శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశాన్ని ఏర్పాటుచేసి పార్టీ నాయకత్వానికి రాజీనామా యివ్వగలనని శ్రీ కామరాజ్ అన్నారు. నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి తాను రూపొందించిన పథకం గురించి శ్రీ కామరాజ్ వివరించారు.

కడుపులో శూలకు తాళజాలక ఆత్మహత్య

(మన విలేఖరి)

నెల్లూరు, ఆగష్టు 16:— ఇక్కడి స్టోను హౌస్‌పేటలోని చెట్టిగుంటలో వుంటున్న వెంకటేశ రమణయ్య అనే యానాది, కడుపులో శూలకు తట్టుకోలేక కోడూరు—నెల్లూరు బస్సుక్రింద పడి నిన్న ఆత్మహత్య చేసుకున్నాడు.

తన యింటికి సమీపమందున్న ఒకవంట కాల్వలోపడి మొన్నరాత్రి అతడు మరణించబోగా భార్య, సోదరుడు అతనిని వారించి రక్షించారు. నవాబుపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పుల్బర్ట్‌యూలూ రాజీనామా

బ్రజవిల్ కాంగో ప్రెసిడెంట్

బ్రజ్జవిల్, ఆగష్టు 16 :— బ్రజ్జవిల్ కాంగో ప్రెసిడెంట్ పుల్‌బెర్ట్‌యూలూ తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మూడు రోజులపాటు సాగిన దౌర్జన్యపూరితమైన ప్రదర్శనలకు పిమ్మట తన పదవికి నిన్న రాజీనామా యిచ్చారు.

ఈ పూర్వపు ఫ్రెంచికాంగో తృతీయ వార్షికోత్సవం నాడే ఈ సంఘటన జరిగింది.

కాంగోలీస్ సైన్యమే దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పడేంతవరకు పరిపాలనాధికారం నిర్వహించగలదని ప్రకటించబడింది.

రాజీనామా వార్త ప్రకటించబడిన తర్వాత ప్రెసిడెంట్ ప్రాసాదం వెలుపల గూడివున్న ప్రదర్శకులు సుమారు 5,000 మంది హర్షధ్వానాలు చేస్తూ, ఆఫ్రికన్ పేటకు తిరిగి వెళ్ళారు.

రాజీనామా వార్తను ఆయన టెలిఫోన్‌లో ప్రెసిడెంట్ డిగాల్‌కు తెలియజేశారు.

ఏకపక్ష ప్రభుత్వ స్థాపనకు శ్రీ యూలూ చేసిన ప్రయత్నంఫలితంగానే ప్రస్తుత కల్లోలం రేగింది.

శ్రీ మట్సుకోటాగాని, మాయీ బాడిబాట్‌గాని కొత్త ప్రభుత్వానికి నాయకుడు కావచ్చునని అనుకొంటున్నారు.

మాస్కోలో భారత స్వాతంత్రోత్సవాలు

మాస్కో, ఆగష్టు 15:— సహజీవనం శాంతి సాధన విషయంలో సోవియెట్‌యూనియన్, ఇండియాలమధ్య స్నేహభావం, సహకారం ఇతోధికంగా పెరగడం ఎంతైనా అవసరమని నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో సోవియెట్ వక్తలు నొక్కివక్కాణించారు.

భారత స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ఈ సభను సోవియెట్—ఇండియన్ కల్చరల్ సొసైటీ ఏర్పాటు చేసింది. భారతరాయబారి శ్రీ కౌల్ కూడా మాట్లాడారు.

ఈ రోజున మరొకసభ ఏర్పాటుచేయబడింది.

ఆంధ్రప్రదేశ్ లా కమిషన్ కార్యక్రమం

హైదరాబాద్, ఆగష్టు 16 :— 1963 జులై ఆఖరుకు ఆంధ్రప్రదేశ్ లా కమిషన్ 18 నివేదికలను ప్రభుత్వానికి అందచేసింది.

ఈ నివేదికలలో అనేక ముఖ్యాంశాలు భూమిశిస్తు, పోలీసు, సహకారసంఘాలు, మున్సిపాల్టీలు, గ్రామ పంచాయతీలు, అడవులు, మొదలైన విషయాలకు సంబంధించినవి వున్నాయి.

లా కమిషన్ ఇప్పుడు పట్టణం, గ్రామాలకు సంబంధించిన ప్లానింగ్, కోర్టుఫీజు, దావాల మదింపు, గిడ్డంగులు, ఆయుర్వేదం, హోమియోపతివైద్యుల రిజిస్ట్రేషన్ మొదలైన చట్టాలను పరిశీలిస్తున్నది. ఈ చట్టాలను సవరించి పటిష్టవంతం చేస్తుంది.

న్యాయసంఘాలు, వ్యక్తులు, ఇతర పబ్లిక్ ప్రైవేటు సంస్థలు తమ సూచనలను రాష్ట్ర ప్రభుత్వ సెక్రటేరియట్ ఎదుట గల లా కమిషన్ కార్యాలయానికి సెప్టెంబరు 5 వ తేదీలోగా పంపవచ్చును.

మద్రాసు, ఆగష్టు 11 :— ఢిల్లీలో గల స్త్రీ శాను ఎడ్యుకేషనల్ అసోసియేషను కు ఒక లక్ష రూపాయలను గ్రాంటుగా యివ్వడం సమంజసమేనని నిన్న శాసనసభలో మద్రాసు రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం సప్లిమెంటరీ వద్దుపై జరిగిన చర్చకు జవాబిస్తూ ప్రకటించారు.

స్వాతంత్ర్య పరిరక్షణకు దీక్షపూనండి

శ్రీ గొట్టిపాటిబ్రహ్మయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగష్టు 15:— మన పరిహద్దులపై చైనీస్ దురాక్రమణను దృష్టిలో నిడుకొని ప్రధానంగా ఈసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని మనం జరుపుకోవాలని, అనవసర ఆడంబరాలకు తావివ్వకుండా ఉత్సవాలు జరుపుకొంటూ, ఆగష్టు 15 న స్వాతంత్ర్య పరిరక్షణకై ప్రతిజ్ఞ తీసుకోవాలని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తమ సందేశంలో విజ్ఞప్తిచేశారు.

చైనీస్ దురాక్రమణ దార్లను ఎదుర్కొని, స్వాతంత్ర్య రక్షణకై తమ అసువులను కోల్పోయిన మృతవీరులకు మనం జోహార్లర్పించాలని కోరారు.

కాంగ్రెసు అగ్రనాయకులు పదవులను పరిత్యజించి, పార్టీ సేవ చేయాలన్న ఏ. ఐ. సి. సి. తీర్మానం కాంగ్రెసు చరిత్రలోనే కాకుండా, దేశ చరిత్రలోనే అపూర్వసంఘటనఅని, కాంగ్రెస్ సంస్థను పటిష్టవంతం చేయుడానికి శ్రీ కామరాజ్ తీర్మానం ఉద్దేశించబడిందని, దేశానికి నెహ్రూ నాయకత్వం అవసరమని రుజువు చేసిందని, విభేదాలను విస్మరించి కాంగ్రెసు వాదులందరు నెహ్రూ నాయకత్వాన్ని బలపర్చి తీరాలని స్పష్టీకరించిందని ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి శంకుస్థాపనచేశారని, మనముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన మన రాష్ట్రంలో సుస్థిర పరిపాలన సమకూర్చిందని అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావడానికి కాంగ్రెసు వాదులందరూ సమైక్యంగా కృషిచేయాలని, దేశస్వాతంత్ర్య పరిరక్షణకై దీక్షపూనాలని శ్రీ బ్రహ్మయ్య విజ్ఞప్తి చేశారు.

కలకత్తా ఆంధ్రసంఘం, నూతన కార్యవర్గం

కలకత్తా, ఆగష్టు 14:— కలకత్తా ఆంధ్రసంఘం సర్వసభ్య సమావేశంలో 63—64 సంవత్సరానికి ఈ దిగువసభ్యులుగల కార్యవర్గంను ఏకగ్రీవంగా 4 వ తేదీని సమావేశము ఎన్నుకొన్నారు. శ్రీయుతులు జయంతి సత్యనారాయణ (అధ్యక్షుడు), వి. ఎస్. ప్రసాదరావు (ఉపాధ్యక్షుడు), వి. వి. కె. విశ్వేశ్వరరావు కార్యదర్శి, మెట్టా ఆంజనేయులు (కోశాధికారి), పారనంది రవీంద్రనాథ్ (సహాయకార్యదర్శి) జయంతి కృష్ణమూర్తి, సి. హెచ్. ప్రకాశరావు, పి. రామమోహనరావు, వై. రామవరావు, జె. కె. ఎ. పి. స్వామి, ఎన్. పూర్ణచంద్రరావు (సభ్యులు).

యాటంబాంబు రహస్యం వెల్లడించనందుకు రష్యాపై చైనా ఆగ్రహం

పెకింగ్, ఆగష్టు 16:— తమకు యాటంబాంబు నమూనాను యివ్వడానికి అణ్వస్త్ర నిర్మాణ విధానాన్ని వెల్లడించడానికి 1959 జూన్‌లో విరాకరించినందుకు చైనా నిన్న శ్రీ కృశ్చేవ్‌ను నిందించింది.

న్యూచైనా న్యూస్ ఏజన్సీ ద్వారా చైనీస్ ప్రభుత్వ ప్రతినిధి ఒకప్రకటన చేస్తూ ఈ విధంగా అన్నారు.

"సెప్టెంబరులో శ్రీ ఐసెన్ హోవర్‌తో సంభాషణలకై శ్రీ కృశ్చేవ్ వెళ్లినప్పుడు అమెరికాకు కానుకగానే యిది జరిగింది" అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలపై ఒడంబడిక కుదరగలసూచన లవలేశమైనా కనిపించని సమయంలోనే యిది జరిగింది. సోవియట్ ప్రభుత్వం చైనాకు, తనకు మధ్య 1957 అక్టోబరు 15వ తేదీన జాతీయరక్షణపై నూతన సాంకేతికసహాయానికి సంబంధించి చేసుకొన్న ఒడంబడికను చించివేసింది."

"చైనా తన అణ్వస్త్ర నిర్మాణం విషయంలో రష్యా సహాయంపై ఆధారపడకుండా వుండడానికి చాల కాలం క్రితమే నిశ్చయించుకొంది" అని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

7000మాటలుగల ఈ ప్రకటనను అన్ని పత్రికలు ప్రకటించాయి.

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై జరిగిన త్రైపాక్షిక ఒడంబడికపట్ల చైనా ప్రాతికూల్యాన్ని విమర్శిస్తూ, సోవియట్ ప్రభుత్వం 12 రోజుల క్రింద చేసిన ప్రకటనకు జవాబిస్తూ తిరిగి ఆ ఒడంబడికను విమర్శించడమేగాక చైనా ఎన్నో కొత్త నిందారోపణలను చేసింది.

సోవియట్ విధానాలను యింతకుముందు కంటె మరింత తీవ్రంగా చైనా విమర్శించినట్లు కనిపిస్తుంది "అని పాశ్చాత్య దౌత్యమంత్రులు అన్నారు.

ఈ ఒడంబడికను సమర్థిస్తూ రష్యా చేసిన ప్రకటన ఎంతమాత్రం సహేతుకంగాలేదనికూడా చైనీస్ ప్రభుత్వం అన్నది.

అమెరికాతో కలసి సోవియట్ నాయకులు చైనాపై 'ఆగ్రహంతోపళ్లు పటపటకొరుకుతున్నారు'అని చైనా తెగడ నిందించింది. అంతేకాదు శ్రీ కృశ్చెవ్‌పదవీచ్యుతుడుకావించబడవచ్చునని కూడా సూచించింది. దీని మీద అణ్వస్త్ర యుద్ధ ప్రేరేపకులతో చైనా చేతులు కలపడంతోనే యిది సమానం అంటూ రష్యా చైనీస్ ఆరోపణలను తిరస్కరించింది.

నిన్నటి ప్రకటనలో సోవియట్ నాయకులు అణ్వస్త్రాల విషయంలో గుత్తాధికారాన్నికోరడమేగాక ఆ విషయంలో మాట్లాడే హక్కుమరెవరికీ లేదని వాదించేటట్లే కనిపిస్తున్నారని చైనా అన్నది.

ఈవిషయంలోసోవియట్ నాయకులువిమర్శిస్తూ పరిమితంగానైనా అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి పాశ్చాత్య రాజ్యాలు చేసిన సూచనలను శ్రీ కృశ్చెవ్‌తో యితర సోవియట్ నాయకులు చేసిన ప్రకటనలను చైనీస్ ప్రతినిధిచే ఉదహరించారు.

జులై 25న సోవియట్ నాయకులు ఆకస్మాత్తుగా తమ వైఖరిని మార్చుకొని భూగర్భపరీక్షలు మినహా మిగిలినవాటి నిషేధానికి బ్రిటన్, అమెరికాలు చేసిన సూచనలను అంగీకరించారని అమెరికన్ సామ్రాజ్య విధానంమారలేదనీ, సోవియట్ నాయకులే మారారనీ కూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

చైనాపట్ల రష్యా, పాశ్చాత్యరాజ్యాల వైఖరిలో మార్పు అవసరం

బ్రిటిష్ తత్వవేత్త రస్సెల్ సూచన

లండన్, ఆగష్టు 16:— మాస్కోలో ఇటీవల కుదిరిన అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ సంధిపట్ల హర్షాన్ని వెలిబుచ్చుతూనే, కమ్యూనిస్టు చైనాపట్ల రష్యా, పాశ్చాత్యరాజ్యాల వైఖరి సరిగా లేదని బ్రిటిష్ తత్వవేత్త రస్సెల్ ప్రకటించారు. లండన్ 'టైమ్స్' పత్రికకు వ్రాసిన లేఖలో "రష్యా, అమెరికాలు తనకు వ్యతిరేకంగా అణ్వస్త్ర పరీక్షల ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు చైనా భావిస్తున్నదని, పెకింగ్‌కు ఈ అభిప్రాయం వున్నంతకాలం ప్రపంచశాంతికిప్రమాదకరమని" రస్సెల్ హెచ్చరిక చేశారు.

చైనాను హీనంగా చూస్తున్నంత కాలం పెకింగ్ వైఖరిలో మార్పు వుండదని, చైనాపట్ల రష్యా, పాశ్చాత్య రాజ్యాల వ్యతిరేక వైఖరిలో మార్పు జరిగినప్పుడే చైనా వైఖరి కూడా మారగలదని అన్నారు. పాశ్చాత్య రాజ్యాలు, రష్యా వైఖరిలో మార్పు రానిపక్షంలో, త్వరలోనే చైనా అణ్వస్త్రాలను సమకూర్చుకొనగలదని రస్సెల్ హెచ్చరిక చేశారు.

పాట్నా, ఆగష్టు 16:— ప్రభుత్వ కార్యకలాపాలలో ఇంగ్లీషుభాషను కొనసాగించే విషయమై బీహారురాష్ట్రానికిసంబంధించినంతవరకూ వరకూ వేరేబిల్లు ప్రవేశ పెట్టవలసిన అవసరం లేదని బీహార్ ప్రభుత్వం కేంద్ర హోంశాఖకు తెలియజేసింది.

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

రిస్టువాచీలు, గుండీలు, స్టేషనరీ వస్తువులకు ఏజంట్లు కావలెను.

INDIA BUTTON COMPANY, Bara Bazaar, Calcutta-7.

కావలెను

పూర్ణానంద విలాస్ ధర్మసత్రంకు కోర్టు వ్యవహారములు, అకౌంట్సు తెలిసిన గుమస్తా కావలెను. వివరములకు :
కోతా సుబ్బారావు, మేనేజింగ్ ట్రస్టీ, పూర్ణానందపేట, విజయవాడ—3.

అమ్మకము

పెర్కిన్స్ P6, టాటా మెర్సిడిస్, ఫోర్డు, షెవర్లెట్, డాడ్జి ట్రక్కుల విడిభాగాలు రెడీ స్టాకునుండి దొరకును. సంప్రదించండి:
షా ఇంజనీరింగ్ కో., 334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 3—9—63. పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం దగ్గు, పూసిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు యింగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

ప్రకటన

చెల్లూరుగ్రామ పంచాయతీ

తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా, చెల్లూరు గ్రామ పంచాయతీకి ఈ దిగువ అయిటములు సప్లయిచేయుటకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ది 29—8—63 తేదీ మధ్యాహ్నం 3 గం. ల వరకు సీలుచేసిన టెండర్లు తీసికొనబడును. సదరు సీల్డు టెండర్లు ఆదేరోజున మధ్యాహ్నం 4 గం. లకు తెరువబడును. అయిటము ఎదురుగా చూపబడిన మొత్తము డిపాజిట్టుచేసి టెండర్లు పెట్టవలెను. డిపాజిట్టులేని టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే నిరాకరించబడును. వివరములు పంచాయతీ ఆఫీసులో అడిగి తెలుసుకొనవచ్చును.

1. ఒంటెద్దుచే లాగబడు చెత్తబండి (రబ్బరు టార్సు)సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 25—లు
2. ఒక టేకు బీరువా. డిపాజిట్టు రు. 10—లు

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

టెండరు నోటీసులు

వెంకటాపురము పంచాయతీ సమితి

ఖమ్మంజిల్లా వెంకటాపురము పంచాయతీ సమితి కార్యాలయమునకు 4000 బంగినపల్లి, 1000 చెరుకురసము, 1000 గోవా, 1000 కలక్టరు, 1000 పంచదారకలశము, వెరశి 8000 గజము ఎత్తుగల అంటుమామిడి మొక్కలు సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు 20—8—63 సాయంత్రము 4 గంటలలోగా యీ దిగువ సంతకము చేసినవారివద్ద రు. 25— ధరావత్తు చెల్లించి దాఖలు చేయవలయును.

(సం) ఆ. సూర్యనారాయణ, బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు, వెంకటాపురము పంచాయతీ సమితి, ఖమ్మం జిల్లా.

తాడేపల్లి పంచాయతీ, గుంటూరుజిల్లా.

ఈ దిగువ తెల్పిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే ది 24—8—63 తేదీన సాయంకాలము 3 గంటల వరకు పంచాయతీ ఆఫీసునందు స్వీకరించబడును. టెండర్లు ఆదేరోజు సాయంకాలం 3—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారములు, ఫారము 1 టికి రూ. 1—00 చెల్లించి పొందవచ్చును.

పనుల వివరము: (1) జి. ఎస్. టి. రోడ్డు ప్రక్క బస్సు స్టాపువద్ద పేసింజరు షెడ్డు నిర్మాణము. ఎస్టిమేటు విలువ: రూ. 2,800— లు. టెండరు డిపాజిట్టు రూ. 140— లు (2) ఒక వరలబావి, రెండు సిక్క తొట్లు ఏర్పాటు చేయుట. ఎస్టిమేట్లు విలువ రూ. 2150— లు టెండరు డిపాజిట్టు రూ. 110— లు. (3) 3 రోడ్డుపనులు ఎస్టిమేట్లు విలువ రూ. 850— లు. టెండరు డిపాజిట్టు రూ. 50— లు. (4) స్టీలు కుర్చీలకు కొటేషనులు ఆదేరోజు సాయంకాలం 4 గంటల వరకు తీసుకొనబడును.

(సం) సి. రాఘవరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

అప్పులు

వేలము తాకట్టు లేకుండ, నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకై ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

CITIZEN TRADERS (A.P.), BOMBAY-54

టెండరు నోటీసు

పంచాయతీ సమితి, సంజామల

సంజామల గ్రామములో క్రొత్తగా కట్టబడిన ఆఫీసర్ల వసతి గృహములకు, కాంపౌండుగోడ కట్టుటకు 26—8—63 తేదీ సాయంకాలము 4 గంటల లోపల సీలువేసిన టెండర్లు సంజామల బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గారిచే స్వీకరింపబడును. పనివిలువ సుమారు రు. 6,000. ప్రతి టెండరు రు. 150—00 లు ధరావతుకు గానుకచలానును కోవెలకుంట్ల సబ్ ట్రెజరీలో (కర్నూలు జిల్లా) సంజామల సమితినిధికి చెల్లించి జతపరచి పంపవలెను. టెండరు షెడ్యూలు, మరిఇతర వివరములు 20—8—63 వ తేదీనుండి ఆఫీసు పనిచేయు కాలములో రు. 2—04 న. పై. చెల్లించి పొందవచ్చును. టెండర్లు 26—8—63 తేదీ సాయంత్రము 5గంటలకు బి. డి. ఓ. గారిచే తెరువబడును.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు

అమ్మకము

వంచి భూములు విక్రయించబడును. పుత్తూరు తాలూకా ఈశ్వరాపురం (గ్రామం (రామసముద్రం సమీపం) అరక్కోణంనుండి రేణిగుంటకు పోవు సివిల్ రోడ్డులో దాదాపు 28—6 నుండి 29—1 మైలు రాళ్ళ కు మధ్య రోడ్డుకు యిరు పార్శ్వములలో సుమారు 14 ఎకరములుగల నా పట్టా భూములను, బావిని రూ. 20,000 రూపాయలకు విక్రయించబడును. ఇందు అనేక విధములైన [illegible] నిర్మించ శక్యమైనది.

కావలసినవారు శ్రీ సి. ఎస్. కుమారస్వామి మొదలియారును 5/46, గోవిందరాజ మొదలి వీధి, రేణిగుంటలో విచారింపుడు.

కావలెను

శ్రీ సింహాచలందేవస్థానంలో ఒక్క డ్రైవర్ పోస్టు ఒకటియున్నూ, స్టెనోటైపిస్టుపోస్టు ఒకటియున్నూ కాళీలుయున్నవి. సదరుపోస్టులకు అనుభవము కలిగిన అసామీలు దరఖాస్తులు యీ నెలాఖరులోగా పంపవలెను. ఇంటర్వ్యూకు పిలిచినచో ఖర్చులు దరఖాస్తుదారులే భరించవలెను.

డ్రైవర్‌పోస్టుకుజీతం కరువుభత్యంకలిపి రూ 80—5—125.

స్టెనోటైపిస్టుకు జీతం కరువుభత్యంకలిపి రూ 125 —

కార్యనిర్వాహకాధికారి, సింహాచలం, వాల్తేర్ ఆర్. ఎస్.

ఫైనల్ వేలము నోటీసు

ఆదోని సబ్ జడ్జి కోర్టులో

I.A. No. 26/61 in O.S. 28/61.

హెచ్. సీతారామిరెడ్డి ... అర్జీదారు (1 ప్రతివాది)

—VS—

ఎస్. నాగిశెట్టి పవర్ ఆఫ్ అటార్నీహోల్డర్ హెబ్బట్టం నరసింహయ్య... రెస్పాండెంటు (వాది)

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట యేమనగా యీ దిగువ కనపరచిన ఆస్తులు ఆదోని సబ్ కోర్టులో 23—9—63 తేదీ ఉదయం 11 గం. నుండి 5 గం. వరకు బహిరంగముగా వేలము వేయబడును. కొనదలచినవారు వేలములో పాల్గొనవచ్చును.

(1) కర్నూలుజిల్లా ఆదోని గ్రామములో మాధవరం రోడ్డుపైనయుండు 19/94 మునిసిపల్ నెంబరు గల శ్రీ హెచ్. సీతారామిరెడ్డి అండ్ కంపెనీ ఆయిల్ మిల్లులోని యావత్తు మెషినరీ సామానులున్నూ వగైరా ఒకేలాటున వేలము వేయబడును. (మెషనరీ నడుపుకొనతగిన స్థితిలో ఉన్నది.)

(2) పై ఆయిల్ మిల్లుకు సంబంధించిన యావత్తు కట్టడములున్నూ, ప్లాను దాఖలా 1, 2, 6 ప్లాట్లు ఒకే లాటునను, ప్లానుదాఖలా 3, 4, 5 ప్లాట్లు విడివిడిగానున్నూ, ప్లాట్లు 7, 8 రెండు ఒకేలాటునను (పిటికి ద్వారము సమ్మోహిరప్స్ గుండా) వేలము వేయబడును.

(3) పై ఆస్తులు కోర్టువారి 23—4—63 తేదీ ఉత్తరువు మేరకు రిసీవరు గారిచే 30—6—63 తేదీన వేలము వేయబడినవి. 23—9—63 తేదీ కోర్టువారిచే ఫైనల్ అమ్మకము చేయబడును.

ఆదోని, 6—8—1963 తేదీ. (సం.) సయ్యద్ మహమ్మద్, సబ్‌జడ్జి, ఆదోని.

నోటిఫికేషన్

C.R. NO: 18097/Ex/63-1.1
Dated: 12—8—1963.

6—8—63 తేదీ నోటిఫికేషనుకు సక్కిసవరణగా ప్రజలకు యిందుమూలమున తెలియపరచుట యేమనగా, కృష్ణాజిల్లాలో 1-10-63 నుండి 30—9—64 వరకు తీసికల్లు షాపుల వేలం కార్యక్రమం దిగువ తెలిపిన ప్రకారం జరుగును.

28, 29 ఆగష్టు 63 : బందరు (చిలకలపూడి)
2, 3, సెప్టెంబరు 1963 : విజయవాడ

తీసికల్లు షాపులు, కృష్ణా కలెక్టరుచేగాని, ఆయన పరోక్షములో ఆయన నామినీచే గాని, పై తేదీలలో ఉ. 11 గం. లకు వేలం వేయబడును.

2. బందరు, విజయవాడలలో వేలంజరుగుషాపుల గురించిన వివరములు, షాపులు తెరువబడు ప్రదేశముల గురించిన వివరములు, పాట పెట్టదలచినవారు అనుసరింపవలసిన షరతులవగైరా కృష్ణా కలెక్టరు ఆఫీసులోను, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్, గుంటూరు, డిస్ట్రిక్టు ప్రొహిబిషన్ ఆఫీసరు కృష్ణా, కృష్ణా జిల్లాలోని రివిన్యూ డివిజనల్ ఆఫీసర్లు తహశీల్దార్ల ఆఫీసులలోను లభించును. వాటిని ఆఫీసు వేళలలో తెలుసుకొనవచ్చును.

కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్,
రివిన్యూబోర్డు, ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్,
హైదరాబాద్ 12—8—63.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం) టెండరు నోటీసు

నం. 4/సిసి1/63—64. తేది 13—8—63

దిగువ పనికి సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ యింజనీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నం. 1 నాగార్జునసాగర్ డాం, హిల్ కాలనీ, విజయపురి నార్తు పోస్టు, నల్లగొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 18—9—63 సా. 4 గం. వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంటు, లేదా ఏ ఇతర స్టేట్, రిజిస్టర్డు (ఏ) తరగతి కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి, ఆదేరోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండరు అంగీకరించు అధారిటీ ఎట్టి కారణములు తెలుపకుండానే ఏ టెండరుగాని, అన్ని టెండర్లు గాని, నిరాకరించుటకు పూర్తిహక్కు కలిగి యుండును.

టెండర్లు, షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్లు, ఆయన ఆఫీసు నుండి ఆఫీసు వేళలలో 20—8—63 నుంచి సెట్టు 1కి రు. 10-20 న. పై. వంతున పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

గ్రానైట్ రబుల్ (నల్లరాయి మురం) తయారుచేసి సప్లయి చేయుట.

ధరావత్తు సొమ్ము డిపాజిట్టు
మొత్తం 10,000 యూనిట్లకు రు. 7,500.
కంట్రాక్టు కాలపరిమితి : ఒక సంవత్సరం.
[illegible]

ఆంధ్రప్రదేశ్ హైవేసుడిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు నం. 32

సూపరింటెండింగ్ ఇంజనీరువారి ఆఫీసు, హైవేసు, ఏలూరు.

తే. 4—9—63 తేదీ బుధవారం సాయంకాలము 3—30 గం. వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, హైవేసు, ఏలూరువారి ఆఫీసులో యీ దిగువ నుదహరింపబడిన పనికి సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ఆ రోజు సాయంకాలమునవే 3—40 గం. లకు టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు తే. 21—8—63 నుండి 3—9—63 వరకు ఆఫీసు పనిచేయు దినములలో యీ క్రింద నుదహరింపబడిన టెండరు ఖరీదు ఆ డివిజను ఇంజనీరువారిపేర 3 అదర్ రెమిటెన్సెస్‌కు ట్రెజరీ చలానాకట్టి దరఖాస్తు పెట్టినవారలకు యివ్వబడును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. లంప్సం పద్ధతిమీద కంట్రాక్టు నిర్ణయించబడును.

ఏ టెండరైనను కారణము తెలుపకయే నిరాకరించబడవచ్చును.

స్పెషలు రిపేర్సు, నిడుబ్రోలు చందోలు రోడ్డు ఎం. 19/5 టు 23/0
ఇంజనీరువారు : డివిజనల్ ఇంజనీర్, హైవేసు, గుంటూరు.
టెండరు షెడ్యూలు ఖరీదు : 15—30
ప్రథమ ధరావతు సొమ్ము : రు. 5,000
పనిపూర్తిచేయు కాలము : 6 నెలలు.

(సం) ఎ. ఆర్. సత్యనారాయణరావు, సూపరింటెండింగు ఇంజనీరు., హైవేసు, ఏలూరు.

ఎం. ఎస్. రామయ్య కాలేజి ఆఫ్ యింజనీరింగ్
బెంగుళూరు-12.

కాలేజీలో యింకను ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకొనుటకు అనుమతి యివ్వబడినందున, ఫస్టు ఇయర్‌కు కొన్ని సీట్లు దొరకును. ఇదివరకే దరఖాస్తులు పంపిన అభ్యర్థులు స్వయంగా వెంటనే కాలేజీలో విచారించండి.

ప్రిన్సిపాల్.

శత వార్షికోత్సవ సంవత్సరం
1863—1963

ఈ బ్రాండ్ KG కొనండి
మేలిరకం జిప్‌ఫాజెనర్స్



★ సరిగా ఒక శతాబ్దం సుస్థిరతగల అంతర్జాతీయ సంస్థచే తయారుచేయబడినవి.
★ ప్రపంచంలో గొప్ప పైకేకే జిప్పర్ ఫ్యాక్టరీ, జపాన్‌వారి సాంకేతిక సహకార సహాయంతో చేయబడినది.
★ మా ఎయిర్‌కండిషన్డ్ ఫ్యాక్టరీలో మిక్కిలి ఆధునిక ఆటోమాటిక్ మెషిన్లు మాత్రమే వాడబడుతున్నవి.
★ దిగుమతి చేయబడ్డ శ్రేష్ఠమైన ముడి సామగ్రి వాడబడుతూ, మా ఎగుమతులద్వారా విదేశద్రవ్య మారకం ఆర్జింపబడుతున్నది.

కియాన్ గ్వాన్ కంపెనీ కలకత్తా ప్రైవేట్ లి.,
4, రాబర్ట్ రోడ్, దండం, కలకత్తా-28.
దక్షిణ భారత ఏజెంట్లు :
కె. ఆర్. అండ్ కంపెనీ
నం. 16 స్ప్రింగర్‌వీధి, మొదటి అంతస్తు, లోన్‌స్క్వేర్, మద్రాసు—1

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్, మిర్యాలగూడ

టెండరు నోటీసు

నాగార్జునసాగర్ ఎడమగట్టు కాలవకు సంబంధించిన దిగువపనికి సీల్డు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి, యింజనీరింగ్ ఫరములనుంచి కోరబడుతున్నవి. వివరముగల టెండరు నోటీసు, షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లు, ప్లానులు నల్లగొండజిల్లా, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ కెనాల్‌సర్కిల్, పి. డబ్ల్యు. డి., సూపరింటెండింగ్ యింజనీరు ఆఫీసునుంచి పొందవచ్చును. ఇందుకుగాను, రు. 24—48 అమ్మకంవన్ను సహా, బ్యాంకు డ్రాఫ్టుద్వారా, పే అండ్ అకౌంట్సు ఆఫీసర్, విజయపురి వార్తు పేర ఆఫీసు రోజులలో ఉ. 11 గం. నుంచి సా. 4—30 గం. వరకు, 28—8—63 వరువాత, చెల్లించవలెను.

టెండరు డాక్యుమెంట్ల సప్లయికి పదరు బ్యాంకు డ్రాఫ్టుతో దరఖాస్తులు, ఈ ఆఫీసుకు 27—8—63 లోగా చేరవలెను. టెండరు షెడ్యూల్సు ఖరీదు క్రింద బ్యాంకు డ్రాఫ్టు లేకుండ పంపే దరఖాస్తులు విరాకరింపబడును.

టెండరు 12—9—63 సా. 3 గం. వరకు తీసుకొనబడి ఆదేరోజు సా. 4 గం. కు తెరవబడును.

వరుస నం.	పనిపేరు.	పనిపూర్తిచేయవలసిన కాలం	2½% వంతున ధరావతు సొమ్ము	కంట్రాక్టు స్వస్థం
1.	పి. హెచ్. 154.00 వద్ద, టన్నెల్ ఎగ్జిట్ పోర్టల్‌వద్ద, ఎడమకాలవమీద హెడ్ రెగ్యులేటరు నిర్మాణం.	18 నెలలు	రు. 79,612	అవసం

టెండర్లు పెట్టదలచినవారు దిగువ వివరములను సమకూర్చవలెను.

1. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు.
2. టెండరుదారు స్వాధీనములో మంచి స్థితిలోవున్న మెషినరీ జాబితా.
3. టెండరుదారు పూర్తిచేసిన పనుల జాబితా, పనుల విలువ, పూర్తిచేసిన కాలము.
4. టెండరుదారువద్ద పనిచేస్తున్న సాంకేతిక పనివారి జాబితా

టెండరుడాక్యుమెంట్ల ఖరీదుక్రింద చెల్లించే సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

ఆర్. జి. బోర్‌గాంకర్,
సూపరింటెండింగ్ యింజనీర్:
పి. డబ్ల్యు. డి. ఎన్. ఎస్. కెనాల్సు సర్కిల్, మిర్యాలగూడ.



రేడియో

ఆదివారం – ఆగస్టు 18
శక 1885 శ్రావణ 27

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—55 భక్తి ముక్తావళి, 7—00 తె. వా. 7—30 అమరవాణి, సంస్కృత కార్యక్రమము, కాళిదాసు వ్య రాజనీతిదర్శనం ప్రసంగం శ్రీ లక్ష్మీకాంతయ్య, 7—45 జ్యోత్స్న పత్యే ఉయాల్, 8—15 దేశభక్తి పాటలు, ఎం. చిత్తరంజన్ బృందం, 8—30 జ్యోత్స్న పత్యే ఉయాల్, మధ్యాహ్నము : 12—30 చిత్రజగత్ 1—00 రంగవల్లి, స్త్రీలకార్యక్రమం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక యుగం సంగీత్, 2—20 బాలవినోదం, బావగారి స్వాతంత్ర్యదినోత్సవము, సాయంత్రము 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 ప్రస్తుతాంశం, 6—20 నగరవాణి నగరంలోని శ్రోతలకు, 7—00 తె. వా., 7—40 వివిధసంగీతం, 7—45 హైదరాబాద్ బివళి, 8—00 చిత్రసీమ, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—45 జ్యోత్స్న పత్యే యాల్, 9—45 హైదరాబాద్ బివళి.

హైదరాబాద్ – బి 89.42 మీ

ఉదయం : 8—00 హైదరాబాద్ ఎ వళి, 8—30 చిత్తూర్ సుబ్రహ్మణ్యపిళ్ళె, నోరి నాగభూషణం : వయొలిన్, కోలంక వెంకటరాజు: మృదంగం, మధ్యాహ్నం : 12—30 హైదరాబాద్ ఎ వళి, 2—10 ఎ. కె. సి. నటరాజన్ : క్లారినెట్, 2—20 హైదరాబాద్ ఎ వళి, సాయంత్రము : 6—00 హైదరాబాద్ ఎ వళి, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థులకార్యక్రమం, 7—30 వాద్యగోష్ఠి : నిలయ విద్వాంసులు, 7—45 చైనా నిన్న — నేడు చైనా—ప్రపంచ రాజ్యాలు శ్రీ ఎస్. రాఘవన్, ఆంగ్ల ప్రసంగమునకు తెలుగు 7—55 వివిధ సంగీతం, 8—00 హైదరాబాద్ ఎ వళి, 8—45 లలిత సంగీతం, 8—55 హైదరాబాద్ ఎ వళి, 9—25 వివిధ సంగీతం, 9—45 సంగీతామృతం, ఎం. చంద్రశేఖరన్ : వయొలిన్.

విజయవాడ – 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, తరంగాలు, వోలేటి వెంకటేశ్వర్లు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—45 త్యాగరాజకృతి సమారాధనం, ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 పాలవెల్లి, పిల్లల కార్యక్రమం, సోమరి సోము నాటిక, మధ్యాహ్నము : 12—30 ఎం. చంద్రశేఖరన్ : వయొలిన్, 1—50 తె. వా., 3—00 తరుణవాణి, యువజనులకార్యక్రమం, ప్రస్థానం : నాటిక, రచన : డా. ఎస్. వి. జోగారావు, బృందగానం, సాయంత్రము 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, ధర్మ గోపన్న సంగీత రూపకం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, బావగారి కబుర్లు, 7—30 సుబ్బన్న సంగీతం, 8—00 గతవారంలో జరిగిన క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవములపై ప్రత్యేక రేడియో సమీక్ష, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—40 ఫిల్ము సంగీతం, 9—25 ఈ నెల పాట, 9—45 లలిత సంగీతం, ఎం. ఎస్. రామారావు, 10—00 ఎం. చంద్రశేఖరన్ : వయొలిన్.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం : 6—45 మంగళగానం, 7—05 ఈ వారపుపాట, 7—30 చిత్రగానం, మధ్యాహ్నము : 12—30 కీర్తనమాల, 1—00 హిందుస్థానీ సంగీతం, విస్మార్ హుస్సేన్‌ఖాన్, 1—30 గానమంజరి, 2—25 శిర్కాళి ఆర్. జయరామన్, సాయంత్రము : 5—30 సులోచన, 7—30 ఎస్. ఎం. నారాయణన్, 8—00 సులోచన, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—55 వివిధ సంగీతం, 9—00 ఎస్. ఎం. నారాయణన్ (9—30 నుండి 10—30 వరకు షిఫ్ట్ వేవ్ పై కూడా) 9—45 పిత్తన్ ఉపన్యాసం కృపానందవారి.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం : 6—45 మద్రాసు ఎ వళి, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 శీవలూర్ సుబ్రహ్మణ్య అయ్యర్, మధ్యాహ్నము : 10—45 ఆటవిడుపు, పిల్లల కార్యక్రమం, కబీర్ : నాటిక, విశ్వమంతలో మన వెంత కథ, 1—00 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 3—00 వరార్ కె. రాధామణి, సాయంత్రము 6—35 శ్రోతలు కోరిన పాటలు, 7—00 తె. వా., 7—15 వాద్యసంగీతం, 7—45 దుబాష్ పీడు, 8—30 ఎస్. ఎల్. గానసరస్వతి : వీణ,

నటుని మృతి

ఏలూరు, ఆగస్టు 13:— ఏలూరు వాస్తవ్యులు, ప్రముఖ రంగస్థల నటులు, రచయిత, నిర్మాత, రేడియో, సినిమా నటులు శ్రీ తెర్లి అప్పారావు ఈనెల 7 వ తేదీన తెల్లవారుజామున 2—30 గంటలకు రాజమండ్రిలో ఆకస్మాత్తుగా హృద్రోగంవలన మరణించారని తెలియజేయడానికి చాలా విచారిస్తున్నాము.

శ్రీ అప్పారావు వయసు 55 సంవత్సరాలు. 48 సంవత్సరాల క్రితం అంటే వారి 7వ ఏట నాటకరంగంలో ప్రవేశించారు. 1940 లో ఏలూరులో 'కృష్ణా థియేటర్స్' అను సంస్థను స్థాపించి అనేక ఉత్తమ స్థాయి ప్రదర్శనలను ఆంధ్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో యిచ్చారు.

వీరు వ్రాసిన నాటకాలలో మైరావణ, షాజహాన్, విశ్వామిత్ర, భూతలస్వర్గం, మనభూమి, ముఖ్యమైనవి. ఇందు మైరావణ నాటకం మంచి ప్రచారం పొంది, అనేకమందిచేత ప్రదర్శింపబడుతున్నది.

తన జీవిత సర్వస్వం కళారంగానికి ధారపోసి, 48 సంవత్సరాలు కళాసేవచేసి, సుమారు 5,500 ప్రదర్శనలలో పాల్గొని, రంగస్థలాభివృద్ధికై అవిరళ కృషిచేసిన యీ కళామూర్తి అస్తమయం ఆంధ్రులకు, రంగస్థలానికి తీరని లోటు. భగవంతుడు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించుగాక!

తణుకు తాలూకా వేల్పూరులో మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవ సమయంలో 10 వ తేదీని తీయబడిన చిత్రం. ఉపన్యసిస్తున్నవారు శ్రీ పెనుమర్తి వెంకట్రామన్నగారు

భద్రాచలం ఏజన్సీలో తంతిసౌకర్యాలు

ఇతోధికం కాగలవని డైరెక్టరు ప్రకటన

(మన విలేఖరి)

భద్రాచలం, ఆగస్టు 14 :— తంతిశాఖ డైరెక్టరు శ్రీ శ్రీనివాసన్ భద్రాచలం ఏజన్సీలో తంతి టెలిఫోను సౌకర్యాలు ఎక్కువ చేయుటకు కృషి జరుగుతున్నట్లు యిక్కడ చెప్పారు.

భద్రాచలం, రాజమండ్రి మధ్యగల ప్రస్తుతపు వైర్‌లెస్ సౌకర్యాల కాలపరిమితి ఎక్కువ చేయగల మన్నారు. గోదావరి వరదల కాలంలో 24 గంటలు వరద మట్టములు తెలుపుటకై తెరువబడుకాలంలోకూడా ప్రజలనుండి వచ్చు (ట్రంకుకాల్సు) ఆమోదించుచున్న ఆదేశాలు యిస్తున్నా మన్నారు (లోగడ ప్రజలనుంచి వచ్చు ట్రంకు కాల్సు ఆమోదించేవారు కాదు.)

ప్రస్తుతపు రాజమండ్రి, భద్రాచలం మధ్య కెనాల్ ట్రంకు లైనును ప్రజల ఉపయోగార్థం ధానిలు ఒకదానిని త్వరలో నెలకొల్పు ఏర్పాట్లు జరుగు నన్నారు.

భద్రాచలం, కొత్తగూడెం ల మధ్య గల టెంపరరీ ట్రంకులైను సరియగు పరిస్థితులలో ఉండేటట్లు ఏర్పాట్లు తీసుకొనుచున్నా మన్నారు. (ఇది నెలకు 20రోజులు పనిచేయుటలేదు ప్రస్తుతం.)

గోదావరిపై బ్రిడ్జి పూర్తి అయిన వెంటనే పక్కని ట్రంకులైను రాగలదని ఆయనన్నారు.

భద్రాచలం డివిజనులో యితర ముఖ్యగ్రామాలకు ట్రంకు సౌకర్యములు పెంచుట గూర్చి మాట్లాడుతూ, త్వరలో వివరాలు సేకరించబడగలవన్నారు.

భద్రాచలం, ఖమ్మం (జిల్లా ముఖ్యపట్టణం) ల మధ్య తంతి సౌకర్యముల గూర్చి మాట్లాడుతూ ప్రస్తుతమున్నట్లు రాజమండ్రి, విజయవాడ మార్గంద్వారాగాక, భద్రాచలంనుండి ట్రంకు లైను ద్వారా తంతులు పంపునట్లు డైరెక్టరు ఆదేశాలు యిచ్చెద మన్నారు.

ఇదేవిధంగా ఖమ్మం కలెక్టరేటునుండి కొత్తగూడెం వెళ్ళు తంతి చుట్టు తిరిగి సికిందరాబాదుద్వారాగాక నరాసరి వెళ్ళుటకు ఆదేశాలు యిచ్చెద మనికూడ అన్నారు.

అర్బనుబ్యాంకు సహకార పరపతిసంఘంగా మార్పు

భద్రాచలం, ఆగస్టు 13:— స్థానిక అర్బనుబ్యాంకు సర్వసభ్య సమావేశం బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కోటగిరి కొండలరావ్ అధ్యక్షతను సమావేశమయింది. సహకార డిప్యూటీరిజిస్ట్రార్ ఆదేశాలప్రకారం అర్బనుబ్యాంకును పరపతి సంఘంగా మార్చుటకు ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

సర్వీసు సహకార పరపతి సంఘం ఆశయాలను సహకార సబురిజిస్ట్రారు శ్రీ పి. బి. యస్.వి. నరసింహాచార్యులు తెలియజేశారు.

వ్యవసాయాభివృద్ధికి యీ సర్వీసు సహకార పరపతిసంఘాలు ఆయువుపట్టు అన్నారు. (మ. వి.)

నూజివీడు మందులషాపు యజమాని మృతి

నూజివీడు, ఆగస్టు 13:— స్థానిక మందుల షాపు యజమాని శ్రీ యిరప వెంకట శ్రీనివాసరావు 10 వ తేది రాత్రి హఠాత్తుగా మరణించారు. వీరికి భార్య, అయిదుగురు పిల్లలు వున్నారు.

శ్రీ వెంకట శ్రీనివాసరావు మరణానికి సంతాప సూచకంగా స్థానిక మందుల షాపులు, సైకిల్ షాపులు మూసివేసి వారి కుటుంబానికి తమ సానుభూతి తెలియజేశారు.

బందరులో కమ్యూనిస్టు సభ

బందరు, ఆగస్టు 13:— అఖిలభారత ... కమ్యూనిస్టు పార్టీ అధికారులు, అధికపక్షాలకు వ్యతిరేకంగా సేకరిస్తున్న సంతకాల ఉద్యమాని కనుగుణంగా ప్రచారంనిమిత్తం నెన్న రాత్రి పార్కులో బహిరంగసభ జరిపారు.

సభకు శాసన సభ్యులు శ్రీ గుంటూరి బాపనయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ సీలం రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ, ప్రభుత్వం వహించే ప్రజావ్యతిరేక విధానాలను కమ్యూనిస్టుపార్టీ విమర్శించుటమేగాక అందుకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా సూచిస్తున్నదని, పార్టీ నిర్వహించుతున్న కార్యక్రమాలన్నీ పార్లమెంటరీ సంప్రదాయంలో శాంతియుతంగా జరుపుతున్నప్పటికీ ప్రభుత్వం తమ మొండిపట్టు విడనాడటంలేదు. నిర్బంధపొదుపు ఉద్యమం దోపిడికి సాధనమని శ్రీ రాజశేఖరరెడ్డి పర్కొన్నారు (మ. వి.)

పైడిగాం ప్రాజెక్టు పని సంపూర్తి

4,500 యకరాలకు విరివిగా నీరు సరఫరా

శ్రీకాకుళం, ఆగస్టు 14 :— శ్రీకాకుళం జిల్లాపరిషత్తుఆఫీసులోఒకటి రెండవ స్థాయి సంఘాల సమావేశం జరిగాయి. కలెక్టరు శ్రీ ఎస్. కె. మురళీధరరావు అధ్యక్షత వహించారు. పరిషత్‌చైర్మన్ శ్రీ వి.కృష్ణమూర్తినాయుడు, జిల్లా అధికారులు, సభ్యులు హాజరయ్యారు.

పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆగస్టు 15 వ తేదీకి రు. 5,10,000 ఖర్చుగల పైడిగాం ప్రాజెక్టు పూర్తిఅవుతుంది. 4,500 ఎకరాలకు నీరు సరఫరా కాగలదని చెప్పారు.

నరసన్నపేట బ్లాకులో గృహనిర్మాణ పథకం క్రింద మంజూరు చేయబడిన ధనం గృహనిర్మాణం క్రింద ఉపయోగించబడనిచో ఆ డబ్బును వెంటనే వసూలుచేయవలసినదని కలెక్టరు ఉత్తర్వులు జారీచేశారని తెలియపర్చారు. మంచినీటి బావులనిమిత్తం మంజూరైన రు.82,500 లో రు. 10,531 లు ఖర్చుచేయబడ్డాయని స్థానిక అభ్యుదయ కార్యక్రమాలక్రింద ప్రభుత్వం మంజూరు చేసిన అయిదు లక్షలు చాలవని పదిలక్షలు యిప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరామనికూడ తెలియపర్చారు.

పంటలకు నీరుఅందించే550నూతులు అవసరమని,అందుకుగాను ఈసంవత్సరానికి రు.56,980 లు అప్పు మంజూరు చేయబడిందనియాయన అన్నారు. దీనితో 3 ఎలక్ట్రిక్ మోటార్లు, 25 ఆయిల్ యింజన్లు కొనుక్కోవచ్చును, 550 నూతులు త్రవ్వకానికి అయిదు లక్షలు మంజూరుచేయబడినది, కొంత అప్పు, కొంత విరాళం రూపంలో రైతులకు అందించబడుతుందని ఆయన వక్కాణించారు. కాని, నూతుల నిర్మాణం ద్వారా దృష్టికరమైన పంటలు పండకుండా ఉన్నాయని ప్రభుత్వం కొత్తపథకం 2000 అప్పు, 750 విరాళం నుయ్యి బాగా త్రవ్వబడిందని తెలుసుకున్న తర్వాత యివ్వబడుతుందనీ, కాని మొదటి వాయిదా మాత్రం దేనిక్రింద ధనం అప్పు తీసుకొనబడిందో దానిక్రిందఖర్చుపెట్టబడాలనికూడా విశదీకరింపబడింది.

మంజూరయిన ధనంలో కొంత శాతం గిరిజనులు,షెడ్యూల్డు తరగతులవారి సంక్షేమానికి ఖర్చు చేయాలని, ఈ ధనం అన్ని సమితులకు సరిసమానంగా పంచబడదనీ, నీటి సౌకర్యం లేని చోట్ల నూతులు లేనిచోట్ల ఈ ధనం కొంత అధనంగా ఉపయోగింపబడుతుందనీ తెలియజేయబడింది. బీదరైతుల సహాయం మరొక ప్రక్క అధికతర పంటలు పండించేటట్లు చేయుడం ఈ ద్విముఖ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టరు చెప్పారు. (మ.వి.)

కోరుకొండ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్‌కు వీడ్కోలు

రాజానగరం,ఆగస్టు 13:— తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ పంచాయతీ సమితి బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కలవకొలను సూర్యనారాయణమూర్తి రెవెన్యూశాఖకు బదిలీఅయి వెడుతున్న సందర్భంగా ఆగస్టు 10 వ తేదీన, కోరుకొండలో, సమితి అధ్యక్షులు శ్రీ పుల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన వీడ్కోలుసభ జరిగింది.

సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ శ్రీ ... సూర్యనారాయణమూర్తి ప్రసంగిస్తూ బి. డి. ఓ. శ్రీ సూర్యనారాయణమూర్తి పరిపాలనా దక్షతను కొనియాడుతూ సిబ్బంది తరఫున ఆయన కృతజ్ఞతను తెలియజేశారు. పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ పి. ఎం. శర్మ బి. డి. ఓ. ఆదర్శాన్ని అనుసరిస్తామన్నారు.

తమకు ఇచ్చిన సహకారానికి శ్రీ సూర్యనారాయణమూర్తి సమితి అధ్యక్షునికి, సిబ్బందికి కృతజ్ఞత తెలిపారు. కొత్త బి. డి. ఓ. శ్రీ సి. హెచ్. అర్జయ్య సమితి సభ్యులను సిబ్బందిని పూర్తి సహకారమివ్వవలసినదిగా కోరారు. శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి (ఎస్. ఇ. ఓ.) వందన సమర్పణ చేశారు. (మ. వి.)

పెద్దాపురం చతురంగపోటీల ఫలితాలు

పెద్దాపురం, ఆగస్టు 13:— డాక్టర్ ఎ. యస్.బాపిరాజు (మున్సిఫ్ కోర్టు బెంచి ప్రెసిడెంట్) ప్రారంభోత్సవం చేసిన శ్రీ కాలెపు గంగయ్య మెమోరియల్ చతురంగ పోటీలు 11 వ తేదీని ముగిసినవి. ప్రథమ బహుమతి శ్రీ చందన కోటేశ్వరరావు, ద్వితీయ బహుమతి శ్రీ కంభంపాటి రామం (ఇరువురూ పెద్దాపురం వారే) గెల్చుకున్నారు. ప్రముఖ క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. శ్రీ మల్యాల జయరామయ్య అధ్యక్షతన జరిగిన సభలో పెద్దాపురం పురపాలకసంఘాధ్యక్షులు శ్రీ ముప్పన రావునారావు విజేతలకు వెండి కప్పులు బహూకరించారు.

రక్షణకృషితోపాటు ఆర్థికాభివృద్ధి అవసరం

డాక్టర్ చెన్నారెడి ప్రసంగం

హైదరాబాద్,ఆగస్టు 15:ప్రస్తుతందేశంలో ఏర్పడిన అత్యవసరపరిస్థితి దృష్ట్యా ఒకవైపు దేశ రక్షణ శక్తిని అభివృద్ధి చేసుకుంటూ మరొకవైపున ఆర్థికాభివృద్ధిని సాధించవలసివుంటుందని రాష్ట్ర ప్రణాళికాశాఖమంత్రి శ్రీ ఎం.చెన్నారెడ్డి మంగళవారంనాడు ఇక్కడ ఆర్. బి. వి. ఆర్. కళాశాలలో ఏరిగిన అంతర కళాశాల సమావేశంలో అన్నారు.

'ఎక్స్ట్రాకరిక్యులర్ ఉపన్యాసాలను ఏరుసగా ఈ కళాశాల కామర్సుశాఖఏర్పాటుచేసింది.వాటికి డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంలో మాట్లాడుతూ చైనావాలా వ్యాప్తవానికి మన ఆర్థిక విధానంమీదనే గాని, సరిహద్దుల మీద కాదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో పన్నుల విధానం పట్ల ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళన అర్థంలేని దన్నారు.

ప్రొఫెసర్ వి. వి. రామనాథం మంత్రికిస్వాగతం చెప్పారు.

శ్రీమతి ఎం. ఎ. జస్వాలా మొదటి ఉపన్యాసం యిచ్చారు.

హరిదాసుకు సన్మానం

వత్సవల్లి, ఆగస్టు 13:— రెండు నెలలకు పైగా మహాభారతమును హరికథగా శ్రీ విశ్వనాథుని వెంకటేశ్వర్లు భాగవతార్ గానంచేస్తున్నారు. శ్రీ హరిదాసుకు రు. 1316 దక్షిణగా భక్తులు యిచ్చారు. వర్తకసంఘ కార్యదర్శి శ్రీ ... హరిదాసుకు, హారతిపాటు పీటలు, తలా వారికి నూతన వస్త్రాలు బహూకరించారు.

వరంగల్ పరిషత్ కృషికి అసంతృప్తి

సర్వసభ్య సమావేశంలో విమర్శ

(మన విలేఖరి)

వరంగల్, ఆగస్టు 14:— వరంగల్ జిల్లా పరిషత్తు సర్వసభ్యసమావేశం శ్రీ పి. ధర్మారెడ్డి అధ్యక్షతను మొన్న జరిగింది. సభ్యులవతవిశాల పరిసమాప్తి, స్థాయీసంఘ తీర్మానాలు, 1962—63 సాలు జమాఖర్చులు వగైరా విషయాలు సమావేశం చర్చించింది.

మహబూబాబాద్ — కొరివిరోడ్డు జంక్షన్ నిర్మాణార్థం రు 52 వేలు, ములుగుసమితిలోని వేల్పూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రభవన నిర్మాణంకు రు51,500—లు, ములుగుపంచాయతీసమితి భవన నిర్మాణార్థం రు. 55 వేలు, ఉపాధ్యాయులజీతాల బకాయిల తీర్పు నిమిత్తం రు 253—35 లు, చింతలపల్లి నుంచి సంగంవరకు రోడ్డుకు కంకర వేసేనిమిత్తం రు. 59,500—లు యీ సమావేశం మంజూరు చేసింది.

చక్కెర పంపకం చాలా అసంతృప్తికరంగా వున్నదని, జనగాంలో కొందరు వర్తకులు చక్కెరను చీకటిబజారులో విక్రయిస్తున్నారనీ, శాసన సభ్యుడు శ్రీ యస్. యతిరాజారావు, జనగాం పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ నరసిములు ఇంకా పెక్కురుసభ్యులు తీవ్రంగా విమర్శించారు.

కార్డులవిధానం అమలుజరుపబడిన అనంతరం చక్కెర సరఫరాచక్కగానే జరుగుతున్నదని యింకా తృప్తికరంగా వుండేందుకు కృషిజరుగ కలదని జిల్లాకలెక్టరు శ్రీ కె. సుబ్బారావు అన్నారు.

మరొక వారంవరకు వర్షాలు పడకపోయినట్లయిన మహబూబాబాద్ తాలూకాలో పంటలు బాగా దెబ్బతింటాయనీ, జిల్లామొత్తంమీద వర్షం తక్కువగానే వున్నదని కూడా కలెక్టరు వచించారు. వాతావరణం విషయమైన వివరాలు సేకరించబడుతున్నవనికూడా ఆయనఅన్నారు.

గ్రామ పంచాయతీల స్తబ్ధత

జిల్లాలోని 560 గ్రామపంచాయతీలలోను మూరుపరకు కేవలం చైతన్య శూన్యంగా వున్నాయని, మూడువందల గ్రామాలలో పంచాయతీలు పన్నులే వసూలుచెయ్యలేదని జిల్లాపంచాయతీ ఆఫీసరు వక్కాణించారు.

మిగాంతు రు. 8 లక్షలు వుండగా రు 3.50 లక్షలుమాత్రమే పంచాయతీలలో పన్నువసూళ్లు జరిగాయి అని కూడ ఆయన వచించారు.

1962—63 సాలు పరిషత్తు పరిపాలనా నివేదికను గురించి ప్రసంగిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు ఏంతమాత్రం తృప్తికరంగా లేవని శాసనసభ్యులు శ్రీయుతులు ఎస్. ఎతిరాజారావు, మోహనరావు, రాఘవులు వక్కాణించారు. పీటపై జరిగిన అజమాయిషీ కూడ అసంతృప్తికరంగా వున్నదని వారన్నారు. తెలంగాణా రీజినల్ కమిటీ సిఫారసులలో కేటాయించిన రు 12.5 లక్షలు పూర్తిగా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చింప బడనందుకు ఆక్షేపన తెలియచేశారు.

రోడ్లవిషయంలో పనిముమ్మరంగా సాగలేదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంగీకరించారు.

రాజకీయకారణాలవలన, పరిషత్తు ఉపాధ్యాయుల బదిలీలు జరుగుతున్నాయనే మాట యథార్థంకాదని శ్రీ ధర్మారెడ్డి వచించారు.



ఉపాధ్యాయినుల ఇక్కట్ల నివారణ ఆవశ్యకత

రాష్ట్ర మహిళా పరిషత్తు అధ్యక్షురాలికి విజ్ఞప్తి

ఖమ్మం, ఆగస్టు 14:— రాష్ట్ర మహిళా విద్యాపరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి అమ్మన్న రాజా ఇటీవల ఖమ్మం వచ్చేశారు. స్థానిక ప్రభుత్వ బాలికా పాఠశాలను సందర్శించి, అక్కడి విషయాలను తెలుసుకొన్నారు. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి వై. యస్. సరస్వతి పాఠశాల నిర్వహణలోని ఇబ్బందులను తెలిపారు.

అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి ఏర్పాటు చేసిన ప్రత్యేకసభలో శ్రీమతి అమ్మన్న రాజా ప్రసంగించారు. మహిళా విద్యావ్యాప్తికి మనం ఐహికోద్యమ స్ఫూర్తిని నిర్విరామంగా కొనసాగించాలని అందుకు మీరంతా దోహదం చేయాలని కోరారు.

జిల్లా కలెక్టరు ఈ సభకు అధ్యక్షత వహించారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జె. వెంగళరావు లేడీటీచర్ యొక్క ఇబ్బందులను, ముందు ముందు గైకొనవలసిన చర్యలను గూర్చి ప్రసంగించారు. (మ. ఏ.)

రు. 17 వేలు ఖరీదైన కర్పూరం అక్రమ రవాణా

పార్సిల్ ట్రాన్స్‌పోర్టులో పట్టుబడినట్టు వార్త

రాజమండ్రి, ఆగస్టు 14:— రాజమండ్రి సెంట్రల్ ఎక్సైజు ఇన్స్‌పెక్టర్ శ్రీ కె. అవధానిరావు స్థానిక ఉద్యోగుల సహకారంతో ఇచటి ఒక పార్సెల్‌లారీ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో 17 వేల రూపాయల ఖరీదైన కర్పూరాన్ని, దాల్చిన చెక్కనీ మొన్నఆదివారంనాడు పట్టుకుని స్వాధీనం చేసుకొన్నారు.

లైఫ్ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ జోనల్ మేనేజరు శ్రీ హెచ్. బలరామారావు విశాఖపట్టణంలో జరగబోవు ఎల్. ఐ. సి. బ్రాంచి మేనేజర్ల మహాసభలో పాల్గొనుటకు నెటి ఉదయం మెయిలులో మద్రాసునుంచి వెడుతున్న సందర్భంగా డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఏజంట్లు పలువురు వారిని కలుసుకొన్నారు.

రాజమండ్రి ప్రెస్‌క్లబ్బు అధ్యక్షులు శ్రీ మద్దూరి హనుమంతరావుగారి ఒక ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ రామారావుగారు రాజమండ్రిలో ఎల్. ఐ. సి. భవననిర్మాణం ఈ సంవత్సరంలోనే ప్రారంభం కాగలదని చెప్పారు.

బొకారోకు సహాయాన్ని నిరాకరించడం తగదు

అమెరికా కాంగ్రెస్ ఉపసంఘం సమావేశంలో గాల్‌బ్రైత్ హెచ్చరిక

న్యూయార్క్, ఆగస్టు 16:—

పరిశ్రమలపై ప్రభుత్వ యాజమాన్యం కిలదన్న నెపంతో భారత దేశానికి ఆర్థికసహాయాన్ని అమెరికా నిరాకరించే పక్షంలో రెండు దేశాల సంబంధాలకు శాశ్వతహాని సంభవించడమేకాక ఇండియాలో ప్రయివేటురంగానికి తీరనినష్టం కలుగగలదని డిల్లీలో ఇటీవలవరకు అమెరికన్ రాయబారిగా పనిచేసిన గాల్‌బ్రైత్ హెచ్చరికచేశారు.

కాంగ్రెస్‌సభ అప్రోప్రియేషన్ ఉపసంఘంలో ప్రసంగిస్తూ గాల్‌బ్రైత్ ఈ హెచ్చరిక చేశారు. బొకారో ఉక్కు కర్మాగారానికి అమెరికా సహాయం గురించి దృష్టిలో పెట్టుకొని ఆయన ఈవిధంగా అన్నారు.

కాని ఇండియాలో ఉక్కు కర్మాగార నిర్మాణం పట్ల అమెరికా వైఖరి ఏమిటో ఈ కాంగ్రెస్ సభ ఉపసంఘం అధ్యక్షుని మాటలలో వెల్లడయింది. భారతదేశంలో ఉక్కు ఉత్పత్తికి సహాయం చేయడంకంటె చవుకధరకు ఆదేశానికి అమెరికా ఉక్కును ఎగుమతి చేయవచ్చునని, తద్వారా ప్రస్తుతం అమెరికా ఉక్కు పరిశ్రమలో ఏర్పడిన నిరుద్యోగ పరిస్థితిని కొంతవరకు తగ్గించవచ్చునని ఈ ఉపసంఘం అధ్యక్షుడు జార్జి ఆండ్రూస్ చెప్పినట్లు 'లాంగ్ ఐలండ్‌స్టార్' పత్రిక ప్రకటించింది.

విదేశ సహాయ కార్యక్రమాలు గురించి సమాచారాన్ని సేకరించడానికి ఉపసంఘాన్ని నియమించారు. బొకారో కర్మాగార స్థాపనకు సహాయాన్ని నిరాకరించడానికి అవసరమైన సమాచారాన్ని సేకరించడమే ఈ ఉపసంఘం లక్ష్యం. అప్రోప్రియేషన్ ఉపసంఘంఅధ్యక్షుడుఆండ్రూస్ గత పది సంవత్సరాలలో విదేశ సహాయ కార్యక్రమాలన్నిటిని వ్యతిరేకించినవ్యక్తి. ఉపసంఘం సభ్యులలో చాలమంది బొకారో నిర్మాణానికివ్యతిరేకులు. అమెరికా ఉక్కు పరిశ్రమ కార్పొరేషన్, కార్మికుల ప్రతినిధులను కలుసుకోడానికి ఈ ఉపసంఘం నిర్ణయించింది.

అర్థిక రంగంలో కొంతభాగం ప్రభుత్వ రంగంలో ఉండాలని భారత ప్రజలు విశ్వసిస్తున్నారని భారత ప్రజల ఆశయాలకు వ్యతిరేకంగా ఎట్టి నిర్ణయం జరిగినా అది ప్రైవేట్ రంగానికే హాని కలిగించగలదని గాల్‌బ్రైత్ హెచ్చరికచేశారు. గతంలో ఇండియాకు అందజేసిన సహాయాన్ని విమర్శిస్తూ, ఆదేశంలో ఉక్కు ఉత్పత్తి ఆవశ్యకతను గుర్తించలేదని అన్నారు. భారత దేశంలో అనేకప్రాజెక్టులకు, పథకాలకు అమెరికా సహాయం చేస్తున్నప్పటికీ అనేక కార్యక్రమాలకు సహాయం విస్తరించ బడినందున భిలాయ్ కర్మాగారం నిర్మాణంవల్ల రష్యావలె భారత ప్రజల దృష్టిని అమెరికా ఆకర్షించలేక పోయిందని అన్నారు.

బొకారో ఉక్కు కర్మాగార స్థాపనకు అవసరమైన పెట్టుబడి ఇండియా ప్రైవేట్ రంగంలోనే లభించగల దనుకోవడం పొరపాటని గాల్‌బ్రైత్ స్పష్టం చేశారు. అమెరికా ఉక్కు పరిశ్రమకు సహాయం చేయాలనే లక్ష్యంతోనే బొకారోకు సహాయాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు.

ఇండియా, పశ్చిమ జర్మనీ, అమెరికాల నుండి ప్రైవేట్ రంగంలో పెట్టుబడి లభించి నప్పటికీ అది ఇండియాకు భరించరాని విధంగా వుండగలదని అన్నారు. బొకారో నిర్మాణానికి అమెరికా సహాయపడని పక్షంలో, రష్యా ముందుకు వస్తేతప్ప ఈ కర్మాగారస్థాపన సాధ్యం కాదని తాను భావిస్తున్నట్లు గాల్‌బ్రైత్ తెలియజేశారు.

బొకారో కర్మాగారానికి సహాయాన్ని వ్యతిరేకిస్తున్నవారు వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం విషయంలో ఇండియా వైఖరిని సాకుగా ఉపయోగించు కొంటున్నట్లు తెలుస్తున్నది. ఈ ఏడాది బొకారోకు సహాయం విషయమై నిర్ణయించబోయేది విదేశ సహాయ కార్యక్రమాల నిర్వాహకుడు డేవిడ్‌బెల్ సెనేట్ విదేశ వ్యవహారాల కమిటీకి హాజరు యిచ్చారు.

ప్రతిపక్షాల సమ్మె నిర్ణయానికి వ్యతిరేకంగా బొంబాయిలో ప్రదర్శన

బొంబాయి, ఆగస్టు 16:—ఆగస్టు 20వ తేదీన బొంబాయిలో సార్వత్రిక సమ్మెను నిర్వహించడానికి ప్రతిపక్షాలు చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, ప్రదేశ్ కాంగ్రెస్‌ల తరఫున ఊరేగింపు జరిగింది.

జనసంఘం, ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టు పార్టీల ఆధ్వర్యాన సమ్మె జరపాలని నిర్ణయించబడింది. ఈ సమ్మెలో పాల్గొనడానికి కమ్యూనిస్టులు కూడా నిర్ణయించారు.

'దేశరక్షణ, ఆర్థికాభివృద్ధి, నేటి మన ముఖ్య కర్తవ్యం'

విశాఖపట్టణంలో గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీనగేశ్ స్వాతంత్ర్యదినోత్సవ ప్రబోధం

విశాఖపట్టణం, ఆగస్టు 16:—

"భారతదేశ చరిత్రలోని నేటి క్లిష్టసమయంలో సర్వవిధాలా ప్రభుత్వాన్ని బలసంపన్నం చేయడం ప్రతివ్యక్తి పవిత్ర ధర్మం. సకల విభేదాలను అతీతించడం, దుబారాఖర్చు మానడం, దేశ సమైక్య భావాన్ని పరిపోషించడం ఈ పరిస్థితిలో అత్యంతముఖ్యం" అని గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీనగేశ్ యిక్కడ నిన్న స్వాతంత్ర్య దినోత్సవంలో భారత నౌకాదళాధికారులు ఏర్పాటుచేసిన విన్యాసాల ప్రదర్శనంలో ఉద్బోధించారు.

ఈ విన్యాసాలు ఉదయం పోలీసు మైదానంలో జరిగినవి.

గవర్నరు తన సందేశములో ఇలా చెప్పారు: "చైనావారు మరల మన దేశంపై దాడి చెయ్యడానికి ఆయత్తపడుతున్నట్టు వస్తున్న వార్తలనుబట్టి మనం వేయిజాగ్రత్తలతో మాతృదేశ రక్షణకు సన్నద్ధులం కావలసినదే. కాని, ఆ ప్రయత్నంతోపాటు ఆర్థికాభివృద్ధికి కూడా దీక్షతో కృషిసాగించడం చాలా అవసరం."

గవర్నర్ నౌకాదళాధిపతులు ఏర్పాటు చేసిన విన్యాసాలును తిలకించారు. ఆ విన్యాసాలు లెఫ్టినెంటు కమాండర్ టి. ఎస్. విరిడి (భారతనౌకాదళం)నాయకత్వాన జరిగినవి. గవర్నర్ సైనిక వందనం స్వీకరించారు.

గవర్నరు మైదానానికి రాగానే నౌకాదళం జాతీయగీతం బ్యాండుపై ఆలాపించగా, ఆయన జాతీయ త్రివర్ణ పతాకవందనం చేశారు.

గవర్నర్ నౌకాదళాధిపతులను, నౌకా దళాన్ని అభినందించారు.

ఈ ఉత్సవకార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు గాక ప్రజలు కూడా చాలామంది హాజరైనారు.

యోగ్యతాపత్రాల బహూకరణ

గణనీయమైన సేవచేసిన రెడ్‌క్రాస్‌వర్కర్లకు గవర్నర్ మెరిట్ సర్టిఫికెట్లు బహూకరించారు. పిమ్మట ఆయన జిల్లా క్రికెట్ టీముకు ప్రారంభోత్సవం చేశారు. ఇది విశాఖపట్టణంజిల్లా క్రికెట్ అసోసియేషన్ యాజమాన్యాన ఆంధ్రమెడికల్ కాలేజీ గ్రౌండ్సులో ఏర్పాటు చెయ్యబడింది.

గవర్నరు టీముకు టాస్ వచ్చింది. గవర్నర్ ఇన్నింగ్స్ ప్రారంభించారు.

సాయంకాలం గవర్నమెంట్‌హౌస్ ఆవరణలో జరిగిన తేనేటి విందుకు గవర్నరు హాజరైనారు.

చేనేతసహకారసంఘ ఉద్యోగుల నేషనల్ యూనియన్ కాంగ్రెస్ కొత్త కార్యవర్గం

విజయవాడ, ఆగస్టు 13:— ఆంధ్రచేనేత సహకారసంఘం ఉద్యోగుల నేషనల్ యూనియన్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం యూనియన్ అధ్యక్షులు శ్రీ ప్రగడ కోటయ్య అధ్వర్యాన యూనియన్ ఆఫీసులో మొన్న జరిగింది. సమావేశానికి పలుప్రాంతములనుండి పెక్కుమంది ప్రతినిధులు వచ్చారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ రావూరి మస్తానయ్య తన నివేదికను సమర్పించగా ఏకగ్రీవంగా ఆమోదించారు. తర్వాత యూనియన్ జమాఖర్చులను ఆమోదించడమైనది. క్రొత్త సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షులు, శ్రీ జి. మల్లికార్జునుడు ఉపాధ్యక్షులు, శ్రీ పిన్నూరి మస్తానయ్య కార్యదర్శి, శ్రీరాములు, శ్రీరామమూర్తి సహాయకార్యదర్శులు, శ్రీ కె. శ్రీరామమూర్తి కోశాధికారి, తదితరులు సభ్యులు.

పంచాయతీరాజ్ సిబ్బందికి ప్రావిడెంటుఫండ్ సౌకర్యం

కల్పించాలని అభ్యర్థన

(మన విలేఖరి)

రాజానగరం, ఆగస్టు 14:— తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం, రంగంపేట పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ యూనియన్‌ల సంయుక్త ఆధ్వర్యాన ఆగస్టు 11 వ తేదీన, పెద్దాపురంలో సభ జరిగింది. జిల్లా యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎం. గోపాలం అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కల్పిస్తున్న అన్నిసౌకర్యాలను స్థానిక సంస్థలలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా కలుగజెయ్యాలని పదవీ విరమణ అనంతరం ఈ ఉద్యోగులకు కూడా "ప్రావిడెంట్‌ఫండ్" సౌకర్యాన్ని ఏర్పాటుచేయాలని సమావేశం ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. సి. హెచ్. శర్మ, కార్యదర్శి శ్రీ ఎం. సత్తిరాజు ప్రసంగిస్తూ ప్రతిఒక్కరూ తమ తమ ఆధీన సంస్థలలో స్వచ్ఛందంగా సభ్యులుగా చేరి, జిల్లా పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ యూనియన్‌ను పటిష్ఠం చేయవలసినదిగా కోరారు.

తర్వాత పెద్దాపురం సమితి యూనియన్ ఎన్నికలు జరిగాయి. శ్రీయుతులు ఎం. వి. సత్యనారాయణ (అధ్యక్షుడు), ఎస్. వీరభద్రరావు (కార్యదర్శి), ఎం. చంటిబాబు, డి. వెంగళరావు, కె. భాస్కరరావు సభ్యులు.

రంగంపేట సమితి ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు జరిగాయి. శ్రీయుతులు డి. వి. రామారెడ్డి (అధ్యక్షుడు), ఎస్. గంగాధరం (కార్యదర్శి), బి. సత్యనారాయణ, ఎస్. సత్యనారాయణ, రాజు సభ్యులు. (మ. వి.)

యలమంచిలిలో వానలకోసం రైతుల ఆందోళన

యలమంచిలి, ఆగస్టు 13:— మృగశిర కార్తె ప్రవేశించి నేటికి రెండు నెలలు పైగా అయినది. ఇంతవరకూ తాలూకాలో సరైన వర్షాలు లేవు. పరివిత్తనములుపోసి నెల పదిహేను రోజులైనది. సరియైన పదునులేక కొన్ని విత్తనాలు మొలకలెత్తలేదు. మొలిచిన సంగోరు కూడా వర్షాలులేక ఎండిపోతున్నవి. కాలమానం మరి వారంరోజులిట్లే ఉన్నచో ఆకుమళ్ళు పూర్తిగా ఎండిపోగలవు. శారద పరివాహదులు పూర్తిగా ఎండిపోయినవి.

ఈనెల తే. 20దీలోగా సైవను వర్షము కురిసిన సుమారు సంగోరు ప్రాంతమైనను వూడ్పు అగుటకు అవకాశము ఉండగలదు. మెట్టు పంటలు గంటి, జొన్న కూడా పూర్తిగా దెబ్బతిన్నవి. మూతి ఆధారపుగల చెరకుతప్ప మిగిలినది కూడా పాలభాగము పోయినది. రైతులు ఆకసంవైపు రెప్పవాల్చక చూస్తున్నారు. (మ. వి.)

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 16:—

వెండి 1 కిలోగ్రాము	234—50
" చిల్లర 10 గ్రాములు	2—35

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బద్దలు	78—00
సుపీరియర్	79—00
వేరుశనగనూనె ఎక్సైజు పన్నుతో	
మద్రాసు గోడవున్ బద్ద	133—00
తిరుపత్తూరు ఆముదమునెక్సువల్లరి	
మద్రాసు గోడవున్	143—00
కొబ్బరినూనె	48—25
రాజా ఆరాని	47—50
వేరుశనగ కేక్	31—50

గరివిడి ఫెర్రో ఎల్లోయిస్ కార్మికులసమ్మె విరమణ

శ్రీకాకుళం, ఆగస్టు 12:— ఇక్కడకు సమీపమందున్న గరివిడిలోని ఫెర్రో ఎల్లోయిస్ కార్పొరేషన్ కార్మికులు యిప్పటికి 23 రోజుల నుంచి సాగిస్తున్న సమ్మె, యూనియన్ ప్రెసిడెంటుగా శ్రీ కె. ఎస్. శాస్త్రి ఎన్నికయినందువలన, విశాఖ రీజినల్ లేబరు అసిస్టెంటు కమిషనరు, శ్రీకాకుళం లేబరు ఆఫీసరు కృషివలన విరమింపబడింది. (ఏ. పి.)

హాస్టలు నిమిత్తం కాలేజీ విద్యార్థుల అభ్యర్థన

శ్రీకాకుళం, ఆగస్టు 14:— ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎల్. బుల్లెయ్య శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాల సందర్శించి విద్యార్థుల సమావేశంలో మాట్లాడారు. ప్రిన్సిపాల్ శ్రీ రాజమన్నారు అధ్యక్షత వహించారు. విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ బి.వి. అప్పలనాయుడు స్వాగతపత్రం సమర్పించారు. హాస్టల్ నిర్మాణం సత్వరం జరిగించాలని ఆయన కోరారు. కార్యదర్శి శ్రీ వి. రామకృష్ణారావు ధన్యవాదసమర్పణ చెప్పారు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు 17

నోటిఫికేషన్

విజయవాడలో 1963—64 లో మవుల్డర్లకు ప్రొడక్షన్—కం—ట్రెయినింగు సెంటరులో శిక్షణ పొందే నిమిత్తం దరఖాస్తులు కోరబడుతున్నవి.

1—9—63 నుండి 11 నెలల వరకు మవుల్డింగు, కాస్టింగులో 12 మంది అభ్యర్థులకు శిక్షణ యివ్వబడును. సెలక్టు అయిన అభ్యర్థులకు శిక్షణ కాలంలో ఒక్కొక్కరికి రు. 30— స్టయిఫెండు యివ్వబడును.

అర్హతలు: అభ్యర్థులు మంచి శరీరపుష్టి కలిగివుండి, 18, 25 సం.ల మధ్య వయస్సు కలిగి వుండవలెను. తెలుగు వ్రాయను, చదువను తెలిసి వుండవలెను. ఇంకను హెచ్చు అర్హతలు కలిగి వుండి ఈ పని చేస్తున్న కుటుంబములకు చెందినవారికి ప్రాధాన్య మివ్వబడును.

పూర్తి వివరములతో దరఖాస్తులు అసిస్టెంటు డైరెక్టర్, ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, విజయవాడ—2కు 22—8—63 సా. 5 గం. లోగా చేరవలెను. అభ్యర్థులు విజయవాడకు తమ స్వంత ఖర్చులతో టెస్టుకు, ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

దరఖాస్తులలో తెలుపవలసిన వివరములు:

1. అభ్యర్థి పేరు, అడ్రెసు.
2. పుట్టినతేదీ.
3. తండ్రిపేరు, వృత్తి, లేదా పని.
4. సాధారణ విద్యార్హతలు.
5. ఈ పనిలో యిదివరకుగల ఏదైనా అనుభవము.

షరా:—ఏ సందర్భంలోనైనా దరఖాస్తులను హైదరాబాద్, ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరు అడ్రెసుకు పంపగూడదు.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు

నం. 3/సిసి1/63-64. తేది 9-8-63

దిగువ పనికి సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ యింజనీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నం. 1, నాగార్జునసాగర్ డాం, హిల్‌కాలనీ, నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే, 18—9—63 సా. 4 గం. వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంటు లేదా ఏ ఇతర స్టేట్ రిజిస్టర్డు (ఏ) తరగతి కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి అదేరోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండరు అంగీకరించు అధారిటీ ఎట్టి కారణములు తెలుపకుండనే, ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు పూర్తి హక్కు కలిగి యుండును.

టెండరు షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్లు ఆయన ఆఫీసునుంచి, ఆఫీసు వేళలలో 20—8—63 నుంచి సెట్టు 1 కి రు. 10—20 న. పై. వంతున పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

1. నాగార్జునసాగర్ డాం ఎత్తు చేయుటకు అక్కడక్కడ రబుల్ మేసనరీ వేయుట.

ధరావతు సొమ్ము డిపాజిట్టు మొత్తం రు. 10,000.

కంట్రాక్టు కాల పరిమితి : ఒక సంవత్సరం

కంట్రాక్టు స్వభావం : కే. 2 ఫారం (పీస్‌వర్కు).

చేతి పనులు

మీ కుపయోగించే వెన్నో ఉన్నాయి

ఈ క్రింద వివరించినవన్నీ అతి చౌకగా చాల సులభంగా, మీకు మీరే స్వంతంగా తయారు చేసుకొనే అతి తేలికపద్ధతులు "చేతిపనులు" అనే తెలుగు పుస్తకంలో పూర్తిగా ఉన్నాయి. ప్రతివారికి చాల సులభంగా అర్థంఅయేలా విడమర్చి వ్రాయబడ్డాయి.

పరిమళాలు: గులాబి అత్తరు, మల్లెల అత్తరు, సంపెంగ అత్తరు, పువ్వుల అత్తర్లు, చలవ నిమ్మనూనె, అగరు నూనె, పువ్వుల నూనెలు, తామరపువ్వు నూనె, నిమ్మపువ్వు నూనె, మల్లెల తలనూనె, మంచి సెంట్లు, పువ్వుల సెంట్లు, గులాబి పన్నీరు, మంచి హేరాయిలు, వేసలైనులు, అగరు వత్తులు

ఆరోగ్యపాకాలు: ఆకలి పుట్టించేవి, మంచి ఆరోగ్యానికి, రుచి పుట్టించేవి, దప్పి ఆపేవి, పైత్య హరానికి, వాత హరానికి, రక్తవృద్ధికి, మంచి బలానికి, జబ్బుపడిన తేర్పేవి, ఉత్సాహాన్నిచ్చేవి, అశ్వగంధ పాకం, రత్నపురుష, మంచి షర్బత్తులు

దంతరక్షణ: చిగుళ్ళ రక్తంకట్టేవి, దుర్వాసన పోపేవి, పంటిపోటికి, దంతాల గట్టికి, మంచి పండ్లపొడులు, వివిధటూత్‌పేస్టులు, చిగుళ్ళ బలానికి

విలాసానికి: శరీర తేజస్సుకి, శిరోజాలు పెంచేవి, పెదిమెల రంగు, శిరోజాల రంగు, మంచి ఫేస్ పౌడర్లు, మంచి స్నోలు, వివిధ సబ్బులు, మంచి సబ్బు, బట్టల సబ్బులు, మొటిమలకు, అందమైన తిలకాలు, శోభి పొందుటకు, తామర పోగొట్టేవి, తాంబూల మాత్రలు, అయిస్‌క్రీంలు, వార్నీషులు, అందాన్నిచ్చేవి, బట్టతలకు, వేడి తగ్గించేవి, మంచి వంట జిగురు, పురుగుల నశింపుకు, పురుగుల కాట్లకు, ముఖవిలాసిని, కంటికి కాటుక, చర్మ తెలుపుకు, చీమలు పోవుటకు, నల్లుల నశింపుకు, రకరకాల సిరాలు

దీపావళిసరుకులు: టపాకాయలు, రవ్వ మతాబులు, ముత్యాల మతాబులు, తెల్ల మతాబులు, పువ్వువత్తులు, చిచ్చుబుడ్లు, ఎగిరే నక్షత్రాలు, బాణాసంచా

రోగనివృత్తికి: శరీర నొప్పులకు, బలహీనతకు, గుండెజబ్బుకు, రక్తపోటుకు, సామాన్య జ్వరం, విషపడిశం, అతిమూత్రం, అజీర్ణానికి, తలనొప్పికి, నడుం నొప్పికి, మూల శంఖకు, కడుపునొప్పికి, మలబద్ధం, కురుపులకు, కాళ్ల విపాలకు, మలేరియాకు, సిరసం పోగొట్టేవి, గాయాలు మాన్పేవి, నోటిపూతకు, పాముకాటుకు, తేలు కాటుకు, కీటకకాట్లకు, విషాల విరుగుళ్ళు, శరీరపుష్టికి

ఈ పైవన్నీ, యింకా ఎన్నోరకాలు, "చేతిపనులు" అనే తెలుగు పుస్తకంలో సులువుగా చేసుకొనే పద్ధతులున్నాయి. వాటికి కావలసినవన్నీ బజారులో సులభంగా దొరికేవే. ప్రతిదీ చేసి చూచి వ్రాయబడింది. ఇంటింట అతిముఖ్యంగా ఉండతగిన పుస్తకం. మీ నిత్య జీవితాని కుపయోగించేవి ఎన్నో ఉన్నాయి. కావలసిన ప్రతిది అతి చౌకగా తయారు చేసుకోవచ్చు. రచన : **ఏ. ఎస్. మూర్తి**, యం. ఏ., ధర: రూ. 3—50. పేకింగు మరియు పోస్టుఖర్చులు ఒక రూపాయి ఉచితం. వ్రాయాలనుకొంటూనే మర్చిపోక వెంటనే వ్రాయండి. **దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు, ఆంధ్రదేశ.** ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీకు ఒక పుస్తకం పంపబడును.

పరమానందము

గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి తొణికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించ పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!





Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATA SESHIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

భారతదేశప్రఖ్యాతిగాంచిన ...
కంచి ధర్మవరం బెంగుళూరు బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

రాజకీయాల్లో పడేరు జాగ్రత్త!
-నెహ్రూ హెచ్చరిక

ఢిల్లీ, ఆగస్టు 17—ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ ఒక పాఠశాలకు హాజరై, కాసేపు రాజకీయాలను మరచి విశ్రాంతి పొందారు. ఆయన ఇలా అన్నారు: "ప్రజలు రాజకీయాల వెర్రినుంచి బయటపడాలి. సమాజం అనే శరీరానికి రాజకీయాలు పుండు వంటివి. పరిపూర్ణారోగ్యంగల సమాజం కళల కోసం ఎక్కువ శ్రద్ధవహిస్తుంది. రాజకీయాలకు అట్టే ప్రాముఖ్యం ఇవ్వదు. సాంఘిక జీవనంలో రాజకీయాల ప్రభావం అట్టే లేకుండా ప్రజలు జాగ్రత్తపడాలి."

సంపుటి: 26 — సంచిక: 226 ★ చిత్తూరు: ఆదివారం 18-8-1963 ★ 10 పేజీలు — వెల: 13 న. పై. (విమానం ద్వారా 16 న. పై.)

శ్రీ మాలవీయా మంత్రిగా తప్పు ఏదీ చేయలేదని శ్రీ నెహ్రూ విశ్వాసం

రాజీనామాకు కారణం సంప్రదాయ మర్యాద

న్యాయమూర్తి నివేదికలో 2 అంశాలు అనుకూలంగా లేవు

ఢిల్లీ, ఆగస్టు 17—

మంత్రిగా శ్రీ కే. డి. మాలవీయా నిష్పాక్షికతకూ, నిజాయితీకీ విరుద్ధంగా ప్రవర్తించినట్లు తనకు అనుమానం ఏదీలేదని ప్రధానమంత్రి లోక్‌సభలో చెప్పారు. 1960 నుంచి వివిధ శాఖల పైన మాలవీయా ఆధిపత్యం వహించి జాతికి అత్యున్నతమైన సేవచేసినారనీ, వారి పాత్ర ప్రశంసనీయమైనదనీ, పార్లమెంటరీ ప్రభుత్వ సంప్రదాయాల ననుసరించి శ్రీ మాలవీయా ఇచ్చిన రాజీనామాను తాను ఆమోదించినాననీ శ్రీ నెహ్రూ చెప్పారు.

అంతకుముందు శ్రీ మాలవీయా తనపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవనీ, తన అంతరాత్మ కలుషం కాలేదనీ, అయినా పార్లమెంటరీ సంప్రదాయాలపట్ల గౌరవంతో తాను రాజీనామా చేసినాననీ, మంత్రిగా తాను ఎవ్వరిపట్లా ప్రత్యేకాభిమానం చూపలేదని ప్రకటించారు.

శ్రీ మాలవీయా ఇట్లా ప్రకటించారు:—నా రాజీనామాను గురించి ప్రకటన చేయటంలో రెండు మూడు అంశాలపై నేను ఏదీ బహిర్గతం చేయలేని స్థితిలో ఉన్నాను. సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ దాస్ విచారణ చేయటానికి అనుసరించిన పద్ధతిని గురించి చెప్పలేను. అది రహస్యమైనది. విచారణలో నేను న్యాయవాదిని తెచ్చుకొనడానికి శ్రీ దాసు అనుమతించలేదు. ఈ విషయమై ప్రత్యక్షంగా ఎరిగిన కొందరు పెద్దలను శ్రీ దాసు సాక్ష్యం ఇవ్వటానికి ఒప్పుకోలేదు. విచారణ ఎంత శీఘ్రంగా జరిగినప్పటికీ, ఈ విచారణలో నా తరఫున వివరాలు చెప్పించుకునే వీలులేకపోయింది. పైగా శ్రీ దాసు తయారుచేసే నివేదికను పార్లమెంటులో చర్చించరాదనీ, అది ప్రధాన మంత్రికి ఇచ్చే సలహా వంటిదేననీ ప్రధాన న్యాయమూర్తి విధించిన షరతు ఉండనే ఉన్నది. అందువలన నేను వివరాలు ఏవీ చెప్పలేను. నా అంతరాత్మ నిష్కల్మషంగా ఉన్నదని చెప్తున్నాను. నేను నిర్దోషిననీ, నిష్పక్షికంగా వ్యవహరించాననీ చెప్తున్నాను. నేను ఎవరిపట్లా గూడా ప్రత్యేకాభిమానం చూపలేదు. (ఒక ప్రతిపక్ష సభ్యుడు:—ప్రశ్నించవలసిన అంశం) గత కొలది నెలలుగా జరుగుతున్న సంఘటనలు నాకు విచారం కలిగిస్తున్నాయి. విశాల దృష్టితో నేను సంయమనం పాటించవలసి ఉన్నది. ఈ ఆధారరహితమైన ఆరోపణలు వెలువడగానే నేను రాజీనామా ఇచ్చాను. శ్రీ దాసు నివేదికను గురించి తెలియకముందే నా రాజీనామాను ఆమోదించవలసినదిగా కోరినాను. పార్లమెంటులో మనం అనుసరించే మర్యాదలపట్ల గౌరవంతో ప్రజలు మనలను ధర్మకర్తలుగా ఎన్నుకొని ఆ మర్యాదలను పాటించ గోరుతున్నారు కాబట్టి రాజీనామా చేశాను."

"ఈ ఆరోపణలు నిరాధారాలు అని నాకు తెలుసు. నా తప్పు ఉన్నట్లయితే ఒక్క రోజు కూడా ఈ సభలో సభ్యత్వాన్ని గూడా ఉంచుకునేవాడిని కాను. ఎవరు ఏమి అన్నప్పటికీ, ప్రజా ప్రతినిధిగా ఇక్కడ ఉండటమే అన్ని పదవులకంటే గొప్పపదవి. మంత్రిగా నేను అనుసరించిన విధానాలలో రహస్యం ఏదీలేదు. విధానాల ఆచరణలోనూ, లక్ష్యసాధనలోనూ నేనుచేసిన కృషిని గురించి సిగ్గుపడవలసినదేదీలేదు. అటువంటి కృషి సాగాలనే విశ్వసిస్తున్నాను. అటువంటి కృషి సాఫల్యానికై నా కృషిని పునరంకితం చేసుకుంటున్నాను. మంత్రిగా ఈ సభవారి విశ్వాస సహాయాలను అనుభవించాను. సభవారికి నేను కృతజ్ఞుడను. సభాపతికి కృతజ్ఞుడను."

శ్రీ నెహ్రూ ప్రకటన

శ్రీ నెహ్రూ ఇట్లా ప్రకటించారు:—సిరాజుద్దీన్ కంపెనీ పద్దుల పుస్తకాలలో కానవచ్చిన కొన్ని అంశాలను గురించి విచారించటానికి ఒక న్యాయమూర్తి పేరును సూచించవలసినదిగా ప్రధాన న్యాయమూర్తిని అభ్యర్థించాను. న్యాయమూర్తి శ్రీ ఎస్. కె. దాస్ పూనుకున్నారు. ఆ విషయమై నేను తగు నిర్ణయాలకు రావటం కోసమై మాత్రమే శ్రీ దాసు సహాయపడ్డారని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. విచారణ రహస్యంగా సాగవలసి వచ్చింది. ప్రభుత్వంవద్ద ఉన్న కాగితాలను శ్రీ దాసుకు అందుబాటులో ఉంచారు కదా. న్యాయవాదులు ఎవ్వరూ తన విచా

(మిగతా 4 వ పేజీలో)

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఎర్రకోట బురుజులపై జాతీయ పతాకావిష్కరణ మొనర్చి అశేష జనానీకాన్ని ప్రబోధిస్తున్న నెహ్రూ

మా విమానం మీ సరిహద్దు దాటితే ప్రేల్చివేయండి

భారత ఆరోపణకు చైనా మొండి సమాధానం

పెకింగ్, ఆగస్టు 17—

చైనా విమానం ఒకటి జూలై 4 వ తేదీన భారత సరిహద్దును ఉల్లంఘించి చొచ్చుకు వచ్చిందని భారత దేశం చేసిన ఆరోపణను చైనా తిరస్కరించినట్లు నిన్న నవ చైనా వార్తాసంస్థ తెలిపింది. భారత ఆరోపణను ఖండిస్తూ చైనా విదేశాంగశాఖ ఆగస్టు 13న భారత రాయబార కార్యాలయానికి ఒకపత్రాన్ని అందజేసింది.

ఆ పత్రంలో చైనా ఇలా పేర్కొన్నది: "భారతదేశం తన భూభాగంలో ప్రవేశించిన గుర్తు తెలియని విమానాన్ని ప్రేల్చివేయాలి. లేదా క్రిందికి దిగేటట్లు చేయాలి. ఆలా చేస్తే ఆ విమానం ఏ దేశానిదో తెలుస్తుంది.

"భారత ప్రభుత్వం చేసిన ఆరోపణ పచ్చి అబద్ధం. చైనా విమానం ఏదీ ఆ విధంగా భారత సరిహద్దును ఉల్లంఘించలేదు. భారత ప్రభుత్వం ఈమధ్య చైనా విమానాలు తమ ఆకాశంలో ప్రవేశిస్తున్నాయంటూ లేనిపోని వదంతులు ప్రచారం చేస్తున్నది. ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని తారుమారు చేయడానికి, చైనా భూభాగంలోకి భారత విమానాలు చొచ్చుకు వస్తున్న విషయాన్ని కప్పిపుచ్చుకోడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇది ఒకటి."

భారతదేశంలోని చైనా సాంస్కృతిక సంస్థలనూ, వాటిల్లోని సిబ్బందినీ భారత అధికారులు ఇబ్బందులు పెడుతూ, బెదిరిస్తూ వున్నారని చైనా ఆరోపించినదట.

భారత ఉత్తర సరిహద్దుల్లో చైనావారిని మూకుమ్మడిగా అరెస్టు చేస్తున్నారని, ఇటీవల తిరిగివచ్చిన మూడవ జట్టు చైనీయుల బృందం తెలియజేసిందట.

వ్యభిచార వృత్తి ఉండితీరాలి

తైవాన్ శాసనసభలో పురుషపుంగవుల వాదం

తైపే, ఆగస్టు 17—16 సంవత్సరాల లోపు కన్యలు వ్యభిచారవృత్తిలో దిగరాదని తైవాన్ రాష్ట్ర శాసన సభలో మహిళా సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చలో స్త్రీలు 16 మంది అనుకూలంగానూ పురుషులు 16 మంది వ్యతిరేకంగానూ వోటు చేశారు. ఉపసభాపతి హ్యూ చైనేనే అనుకూలంగా వోటువేసి తీర్మానం నెగ్గించారు.

పురుష సభ్యుడు చౌవ్‌చుంగ్‌క్యాంగ్ తీర్మానానికి ప్రతికూలంగా వాదిస్తూ, చాలమంది కన్యలు వ్యభిచారవృత్తి ఆధారంగా దారిద్ర్యంలో మ్రగ్గుతున్న పెద్ద పెద్ద కుటుంబాలను పోషిస్తున్నట్లు తనకు స్వయంగా తెలుసుననీ, స్త్రీ సభ్యులు తన వెంటవస్తే నిదర్శనం చూపిస్తాననీ సవాలు చేశాడు.

ఇది స్త్రీలను అవమానపరచటమే అని కుమారి హాంగ్ కూహ్యూ వాదిస్తూ, "మేమువచ్చి చూడటానికి సిద్ధమే. కాకుంటే తమ భార్యలను, కుమార్తెలను కూడా తీసుకొనిరావాలి" అని ఎదురు సవాలు చేశారు.

చైనా రాయబారి కార్యాలయం చర్య

ఢిల్లీ, ఆగస్టు 17—రష్యా కమ్యూనిస్టుపార్టీకి చైనా కమ్యూనిస్టుపార్టీ పంపిన లేఖ ప్రతులను భారతదేశంలో పంచిపెట్టినందుకు భారత ప్రభుత్వం చైనా రాయబారి కార్యాలయానికి అసమ్మతి ప్రకటించింది.

రాజ్యసభలో శ్రీ ఖాడేకర్ ప్రశ్నకు సమాధానంగా ప్రధాన మంత్రి ఈ విషయం చెప్పారు.

అణ్వస్త్ర ఒప్పందంపట్ల నేపాల్ తాటస్థ్యం

లండన్, ఆగస్టు 17—మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపట్ల నేపాల్ ప్రభుత్వం సుముఖంగా ఉన్నదనీ, అయితే దానిపై సంతకం చేయడానికి మాత్రం తాము ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసి ఉంటుందనీ లండన్‌లోని నేపాల్ రాయబారి శ్రీ కాళీ ప్రసాద్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ ఒప్పందం విషయంలో రష్యా, చైనాల మధ్య సిద్ధాంత సంబంధమైన అభిప్రాయ భేదాలు ఏర్పడిఉన్నాయని సూచిస్తూ, దీని మూలంగా తమ దేశం ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసి ఉంటుందని అన్నారు.

చైనా భారతదేశాలతోసహా ప్రపంచంలోని అన్ని దేశాలతోనూ స్నేహ సంబంధాలు కలిగి ఉండడమే తమ ప్రభుత్వ విధానమని చెప్పారు.

ఫ్రెంచి కాంగోలో నూతన ప్రభుత్వం

నాయకుడుగా అల్ఫోన్సే మసంబా

బ్రాజావిల్లి, ఆగస్టు 17—

దేశంలోని కార్మిక సంఘాల నిరసన ప్రదర్శనలకు లొంగిపోయి ఫ్రెంచి కాంగో అధ్యక్షుడు శ్రీ ఫుల్బర్ట్ యూలో మొన్న తన పదవికి రాజీనామా ఇచ్చిన అనంతరం మొన్నరాత్రి శ్రీ అల్ఫోన్సే మసంబా నాయకత్వం క్రింద ఎనిమిదిమంది సాంకేతిక నిపుణులతో కూడిన ఒక నూతన ప్రభుత్వాన్ని ఇక్కడ సూత్రప్రాయంగా ఏర్పాటుచేయడం జరిగింది.

అయితే శ్రీ యూలో ప్రభుత్వ పతనానికై కృషిచేసిన కార్మిక సంఘాల వారెవరూ ఈ నూతన ప్రభుత్వంలో లేరు.

నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఒక ప్రకటనచేస్తూ, రాజకీయ నేరస్థులుగా ప్రకటింపబడిన వారికీ, 1963 ఆగస్టు 15కు పూర్వం, రాజకీయ కార్యక్రమాలలో పాల్గొన్నందుకు జైలులో పడినవారికీ అందరికీ సార్వత్రిక క్షమను ప్రసాదించింది.

ఫ్రెంచి కాంగోలోని ఈ నూతన ప్రభుత్వం అక్కడ ఒక నూతన రాజ్యాంగం రూపొంది, ఒక క్రొత్త ప్రభుత్వం ఏర్పడేవరకూ బహుశా మూడు నెలల కాలం మాత్రం అధికారంలో ఉంటుందని బెల్జియం కాంగోలోని అధికార వర్గాలవారు భావిస్తున్నట్లు రాయిటర్ విలేఖరి ఒకరు లియోపాల్డ్‌విల్లీనుండి వ్రాశారు. అంతేకాకుండా కాంగో నదిమీదుగా బ్రాజావిల్లికి జరిగే రాకపోకలను కూడ లియోపాల్డ్‌విల్లీ ప్రభుత్వం నిలిపివేసింది.

గత నాలుగురోజులుగా దేశంలో ఏర్పడిన పరిస్థితిని సరిచేయడానికిగాను దేశంలోని పెద్దలందరితోను తమ ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతుందని శ్రీ మసంబా ఒక ప్రకటన చేశారు.

ఈ నూతన ప్రభుత్వపు ప్రాథమిక చర్యలు దేశంలోని పరిపాలనా, సైనిక, న్యాయశాఖలలోని అన్ని ముఖ్య పదవులలోనూ కాంగో జాతీయులనే నియమించాలన్న లక్ష్యంతో కూడినవిగా ఉన్నాయి.

ఈ నూతన ప్రభుత్వ స్థాపనతో దేశంలోని కార్మిక సంఘాలు తమ సమ్మెనూ, ప్రదర్శనలనూ విరమించుకున్నాయి. పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నాయి.

అక్టోబరు 1 తేదీ చాగ్లా పదవీ విరమణ

మంత్రిపదవి స్వీకరిస్తారనే వార్తలపై ఖండన

లండన్, ఆగస్టు 17—లండన్‌లోని భారత హైకమీషనర్ శ్రీ యం. సి. చాగ్లా వచ్చే అక్టోబరు 1 తేదీ తన పదవినుండి విరమించుకొని భారతదేశానికి తిరిగి పోతారని హైకమీషనర్ కార్యాలయ ప్రతినిధి నిన్న యిచ్చట చెప్పారు.

స్వంత కారణాలపై శ్రీ చాగ్లా తిరిగి పోతున్నారని కూడా చెప్పారు.

లండన్‌లో శ్రీ చాగ్లా పదవీకాలం గడువుకన్నా ముందుగా సమాప్తి కావడం ఊహించని విషయమని భారతీయ వర్గాలు పేర్కొన్నారు.

శ్రీ చాగ్లా మంత్రి పదవి స్వీకరించబోతున్నారనే వార్తలు కేవలం ఊహాగానాలని ప్రతినిధి చెప్పారు.

అరేబియాలో బానిసల విముక్తి

జెద్దా, ఆగస్టు 17—సౌదీ అరేబియాలోని మధ్య ప్రాంతంలోగల బానిసల నందరినీ వారి యజమానులకు ధర చెల్లించడం ద్వారా ప్రభుత్వం కొన్నదని నిన్న ఇక్కడి సమాచారశాఖ ప్రకటించింది.

ఈ విషయమై సౌదీ అరేబియా రాజు శ్రీ సౌద్‌కు సోదరుడుగా, ర్యాద్ ప్రాంతం గవర్నరుగా ఉన్న ఎమీర్ అబ్దెల్‌అజీజ్ చేసిన ఒక ప్రకటనను ఇక్కడి సమాచారశాఖ తన ప్రకటనలో ఉటంకించింది.

బానిసల విముక్తికి గాను అక్కడి యజమానులు ఇంతవరకూ 1682 మంది బానిసలకు పరిహారాన్ని కోరడం జరిగిందని కూడా ఆ ప్రకటనలో తెలిపారు. బానిసల విముక్తికిగాను ఇంతవరకూ సగటున ఒక్కొక్క బానిసకూ 16250 రియాల్ నాణెములను (దాదాపు 1159 పౌనులను) పరిహారంగా చెల్లించడం జరిగిందని కూడా అందులో వెల్లడించారు.

బొంబాయి విద్యుత్-రవాణా సిబ్బంది సానుభూతిసమ్మె

బస్సులు ట్రాముల నడక బంద్: రక్షణ పేరట సమ్మె నిషేధం

బొంబాయి, ఆగస్టు 17—

బొంబాయి నగరపాలక సంఘ సిబ్బంది సమ్మెకు సానుభూతిగా నగరపాలక సంఘ యాజమాన్యం క్రింది బొంబాయి విద్యుత్‌సరఫరా — ట్రాంబండ్ల సంస్థ సిబ్బంది 22,000 మందిలో నూటికి 95 మందికి పైగా శుక్రవారం అర్ధరాత్రినుండి సమ్మె ప్రారంభించారు.

హింద్ మజ్దూర్ పంచాయత్‌కు అనుబంధంగా ఉన్న వివిధ కార్మిక సంఘాలు నిన్న రాత్రి అత్యవసర సమావేశం జరిపి, నగర పాలక సంఘ సిబ్బంది సమ్మె—కఠినం అవుతున్న ప్రభుత్వ విధానం—సోషలిస్టు పార్టీ అగ్రనాయకుల అరెస్టు—సమ్మెను నడిపిస్తున్న మునిసిపల్ మజ్దూర్ యూనియన్ నాయకుల అరెస్టు విషయాలను పరిశీలించిన మీదట, విద్యుత్‌సరఫరా—ట్రాంబండ్ల సంస్థ సిబ్బంది సమ్మె ప్రారంభించాలని కోరారు.

కాని కార్మికులు యీ నిర్ణయం తీసుకున్న 2 గంటలలోగా ప్రభుత్వం భారత రక్షణ నిబంధనల క్రింద ఒక హెచ్చరిక ప్రకటనచేస్తూ విద్యుత్ సరఫరా—ట్రాంబండ్ల సంస్థ సిబ్బంది సమ్మెను నిషేధించారు.

నేటి వేకువజామున పై సంస్థ కార్మిక సంఘ నాయకులు 5 గురిని రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించారు. ఇంకా అనేకులను అల్లర్లు కలిగించినందుకు, కార్మికులను రెచ్చగొట్టినందుకు మొదలగు కారణాల మీద ఇతర చట్టాల క్రింద బొంబాయిలోని వివిధ ప్రాంతాలలో అరెస్టు చేశారు.

నేటి బొంబాయి నగరంలో పై సంస్థ

(మిగతా 4 వ పేజీలో)

గుజరాత్ మంత్రుల రాజీనామాలు

అహమ్మదాబాద్, ఆగస్టు 17—గుజరాత్ ప్రభుత్వంలో మంత్రులూ, ఉపమంత్రులూ యావన్మందీ నిన్న ముఖ్యమంత్రి శ్రీ జీవరాజ్ మెహతాకు రాజీనామాలు సమర్పించారు. 'కామరాజ్ ప్రతిపాదన'ను అనుసరించి కాంగ్రెసుపార్టీ అభివృద్ధికి కృషి చేయడానికై వారు రాజీనామాలు ఇచ్చారు. శ్రీ జీవరాజ్ మెహతా తన రాజీనామాను శ్రీ నెహ్రూకు అఖిల భారత కాంగ్రెసుసమావేశ సందర్భంలోనే సమర్పించారు.

చైనాదాడి ఎదుర్కొనేందుకు సిక్కిం సిద్ధంగా ఉన్నది

మహారాజకుమార్ నంగ్యాల్ ప్రకటన

గాంగ్‌టోక్, ఆగస్టు 17—"మా హిమాలయ రాజ్యం సరిహద్దుల మీదుగా చైనా కనుక దాడిచేయ తలపెట్టితే వారిని ఎదుర్కొనేందుకు మేము సిద్ధంగా ఉన్నాము" అని సిక్కిం మహారాజ కుమార్ పాల్డెన్ థోండప్ నంగ్యాల్ భారతదేశంలో పదిరోజుల పాటు పర్యటించి వచ్చిన అనంతరం నిన్న విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

"సమర్థంగా దేశరక్షణ జరగాలంటే దేశాన్ని రక్షించే సైన్యాలకూ రక్షింపబడే ప్రజలకూ మధ్య అతిసన్నిహిత సహకారం ఉండటం అత్యవసరం. మాకు ఇక్కడ ఆ సౌకర్యం నిండుగా ఉన్నది" అని తెలియజేశారు.

సిక్కిం సైనికులు ఇప్పుడు సరియైన ఆయుధాలు ఇతర యుద్ధ సరంజామా కల్గి ఉన్నారనీ, సైనిక సాంప్రదాయాల ప్రకారం వారికి సైనిక [illegible] త్వరలో [illegible] మహారాజకుమార్ అన్నారు.

సిక్కింలో రాజకీయ పాలక విధానాల మార్పు

"సిక్కింలో రాజకీయమైన పరిపాలక మార్పులు ఏమైనా ఇప్పట్లో సంభవించే అవకాశం ఉన్నదా?" అన్న విలేఖరుల ప్రశ్నకు సిక్కిం ప్రజలు [illegible] తాను త్వరలో అందుకు అంగీకరించగలనని మహారాజకుమార్ అన్నారు.

"చైనా దాడి జరిగివుండకపోతే, ఈ శీతాకాలంలోనే సిక్కింలో సార్వత్రిక ఎన్నికలు జరిపేఉద్దేశం. ఈ శీతాకాలంలోనే ఎన్నికలకు అవకాశం కల్గుతుందని ఆశిస్తున్నాను" అని నంగ్యాల్ అన్నారు.

భారత ప్రభుత్వంతో కలిసి రక్షణ చర్యలు

ఇటీవల హిమాలయ సరిహద్దుల చైనా సేనలను అధికంగా కేంద్రీకరించడం, [illegible] ప్రమాద హెచ్చరికగా [illegible] భారత సిక్కిం ప్రభుత్వాలు, చైనాదాడిని ఎదుర్కొనేందుకు [illegible] చేస్తున్నాయని సిక్కిం రాజకుమార్ అన్నారు. అయినా పరిస్థితులు బాగున్నవి, సిక్కింలో [illegible] ఆశిస్తున్నాను. అంతేకాక [illegible]

(మిగతా 2 వ పేజీలో)

మీనంబాకంవద్ద చైనా సైనిక విమానం?

ఢిల్లీ, ఆగస్టు 17—

రాజ్యసభలో

ప్రశ్న:- చైనా సైనికులు ఉన్న విదేశ విమానం ఒకటి మీనంబాకం (మద్రాసు) లో మొన్న దిగడం, విమానాశ్రయ సిబ్బంది సహాయం చేయడం నిజమేనా?

ప్రశ్నలన్నిటికీ రక్షణమంత్రి జవాబు లిస్తున్నారు. ఈ ప్రశ్న వినిపించగానే ప్రధాని లేచి— "చైనాకూ, దీనికీ సంబంధం లేదు. ఏదో విపత్కర పరిస్థితిలో ఉన్న వేరే విమానం అయి ఉండాలి. విషయమేమిటో తెలుసుకొందాము. విపత్కర పరిస్థితిలో ఉన్న విమానం ఎక్కడయినా దిగడం సహజం" అని జవాబిచ్చారు.

చిత్రజగత్తు!

'...తిరుపతినుంచి వచ్చి బాకీ మొత్తం యిచ్చేస్తానన్నావుగా!...'
'అప్పటికి తిరుపతి సంగతితెలీదు కాబట్టి అలా చెప్పాను!...'

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజీ అట్టా వాడండి.
తయారుచేసినవారు:
ఈస్టుకోస్ట్ ఫ్లోర్‌మిల్లు (ప్రై) లిమిటెడ్, తాడేపల్లి.
నంద్యాల నుండి మార్కాగోదావరివరకుగల మీటర్‌గేజికి సెల్లింగ్ ఏజెంట్లు:
షా ఈశ్వర్‌లాల్ వాడిలాల్,
పి. ఓ. బాక్సు 138. విజయవాడ.

నేడే చూడండి!



కౌసల్య ప్రొడక్షన్సు వారి
మంచిరోజులు వస్తాయి
నిర్మాతలు: బావనారాయణ-P.C. బాలకృష్ణరాజు

ఆరోగ్యంతో కళకళలాడే చిన్నారిపాపలు

ప్లానిటాబ్ కు కృతజ్ఞులు

PLANITAB OVULES

నమ్మకము * సులభము * తక్కువ ఖర్చు
మీ డాక్టరును లేక ఎఫ్. పి. క్లినిక్‌లను సంప్రదించండి.

HIND CHEMICALS LTD., KANPUR

సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసం మందు

రిజిస్టర్డు. చిత్రకూట కొండ మూలికి 3—9—63 పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, దొమ్ముపడిశం, దగ్గు, ఊపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి: Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

ప్రకటనలు

గుల్‌బర్గా (మైసూరు స్టేట్)లో ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, స్క్రీనులను తన స్వంత బాధ్యతపై విక్రయించుటకు మిస్టర్ బలరామ్ శేషగిరిరావు, న్యూస్‌పేపర్ ఏజెంట్, జగత్ మెయిన్‌రోడ్డు, గుల్‌బర్గా వారిని మా ఏజంటుగా 15—8—63 నుండి నియమించినాము.
సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ లిమిటెడ్, చిత్తూరు.

ఏజెంట్లు కావలెను

చుక్కటేబులుగుడ్డలు 100 X 50" రు.10/— టోపీ 3 గ. X 27" రు. 7/50. ఆమోదింపబడకపోతే డబ్బు వాపసు చేయ్యబడును. ఏజెంట్లు కావలెను. Moti Textiles, Ludhiana.

రు. 200/— లు సంపాదించండి

మా "కాశ్మీర్ బ్యూటీ" చేనేత చీరెలు అమ్మకాలతో మీ తీరికకాలంలో రు. 200 —లు గడించండి. VERMA & CO., (SAF), Matia Mahal, DELHI-6.

ఆఫ్‌సెట్ కాలెండర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజెంట్లు కావలెను. ఎస్. ఎం. పండిట్, ఏ. కె. బరద్కర్, సి. కొండయరాజు రామలింగం వర్ణచిత్రాలచే వేయబడిన 125 క్రొత్త పైబడిన ఉత్తమ డిజైనులు కలవు. వివరములకు: Jothi Art Calendars, Sivakasi.

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషను. వెలలు 50% తగ్గింపబడినవి. వివరాలకు: AJANTA ART CALENDAR MFG CO. Post Box No. 255, MADRAS-1.

మా 1964 క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. చాల తక్కువ రేట్లు అందమైన డిజైన్లు. వ్రాయండి.
SIVAKASI CALENDAR CO., P.B. 1775, MADRAS-1

మా భవాని సిల్కు, కాటన్ జంపకానాలకు, లుంగీలు మాయని బెడ్‌షీట్లకు, సిల్కు గుడ్డలకు ఆర్డర్లు సేకరించుటకు కమీషన్ పద్ధతిపై ఏజెంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి:
KUMARESAN TEXTILES. P.B. No. 61, Bhavani P.O. (via) Erode.

EDUCATIONAL

ప్రయివేటుగా ప్యాసవండి

మెట్రిక్ లేకుండ ప్రీ—యూనివర్సిటీ—ప్రీ—యూనివర్సిటీ లేకుండ ఇంటర్మీడియెట్—సంవత్సరాలు కలిసివచ్చును. బి.ఏ., ఎం. ఏ., బి.కాం., బి. ఎల్., ప్రాస్పెక్టస్ రు. 1/— Patni's Classes, Laxmi Rd., Poona-2.

వైద్యము

నత్తియుందా? డా. సూరత్కర్ "ఆంటి. స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros., 480, Shanwarpeth, Poona-2, ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

భారత ప్రాంతంలో పాకిస్తాన్ పతాకం!

కరీంగంజ్, ఆగస్టు 17— కరీంగంజ్ సరిహద్దు వద్ద భారత భూభాగం లతీటిల్లా ప్రాంతంలో పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 14) నాడు పాకిస్తాన్ జాతీయ పతాకాన్ని లాంఛనప్రాయంగా ఎగురవేశారని నిన్న ఇక్కడకు వార్త వచ్చినది.

లతీటిల్లా ప్రాంతం వివాదమండలంలో ఉన్నది. పరిష్కరించుకునే వరకూ ఈ ప్రాంతాన్ని "యథాస్థితి" (భారత భూభాగంగా) లోనే ఉంచడానికి పాకిస్తాన్ అస్సాం ప్రభుత్వాల మధ్య ఒడంబడిక కుదిరినది.

శోభకృతునామ సంవత్సరం
శ్రావణ బహుళ చతుర్దశి
1963 ఆగస్టు 18, ఆదివారం
బహుళ చతుర్దశి: ప. 1—28 గం. వరకు
పుష్యమి: ఉ. 8—42 గం. వరకు
వర్జ్యం: రా. 9—38 ల 11—15 గం. కు.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 18, ఆదివారం

పవిత్ర ధర్మం

ఎన్. సి. సి. (నేషనల్ కేడెట్ కోర్) అనే పేరుతో 1948 లో ప్రారంభింపబడిన జాతీయ సైనిక విద్యార్థిదళ శిక్షణ యీ ఆగస్టు 15 నుంచి శరీర సౌష్ఠవం లోపించని కళాశాలల విద్యార్థు లందరకు నిర్బంధం చెయ్యబడడంవల్ల దేశం మొత్తంమీద కళాశాలల్లో విద్య నభ్యసించే 9 లక్షల మంది యువకు లికముందు యీ శిక్షను పొందగలుగుతారు.

ఆరంభంలో యీ పథకం కళాశాలల విద్యార్థులకు మాత్రమే పరిమితం చెయ్యబడింది. హైస్కూళ్ల విద్యార్థులకు కూడా దీనిని వర్తింపచేసే విషయాన్ని అధికారులు ముమ్ముందు ఆలోచిస్తారు.

ఐచ్ఛికంగా ప్రారంభమైన ఎన్. సి. సి. ఉద్యమం గత పదిహేను సంవత్సరాలలో లక్షల కొలది విద్యార్థులను ఆకర్షించి, ప్రజామోదాన్ని పొందడం చేత కొత్తగా ప్రవేశపెటబడిన నిర్బంధ శిక్షణ కూడా తరుణవయస్కులైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను విరివిగా ఆకర్షించగలదనడానికి సందేహం లేదు.

విద్యార్థుల ప్రధాన కర్తవ్యమైన చదువుకు, వారి సాంస్కృతిక క్రీడాకలాపాలకు అడ్డురాకుండునట్లు పాఠ్య ప్రణాళికతో యీ పథకాన్ని జతపరచడం చేతనేమి, రోజుకు రెండుగంటల చొప్పున వారంలో రెండు రోజులలో మాత్రమే శిక్షణ గరపబడడంవల్లనేమి దీనినిగురించి ఎవ్వరికీ ఆక్షేపణ ఉండనక్కరలేదు.

విద్యార్థి దశలోనే యువజనులు సైనిక శిక్షణ పొందడం యేనాడైనా అభిలషణీయమే. విశేషించి దేశం దురాక్రమణకు లోనైన ప్రస్తుత పరిస్థితులలో అది మరింత అవసరమని చెప్పవలసిన పని లేదు.

విద్యార్థుల శారీరక సంపదను పెంపొందించడంతోబాటు, వారి శీలాన్ని, సౌభ్రాత్రాన్ని, నాయకత్వ లక్షణాలను వృద్ధిపరచడం, దేశరక్షణకు సర్వవిధాల సాయపడేటట్టు వారిని తయారు చెయ్యడం యిందలి ముఖ్యోద్దేశ్యం.

సైనిక వృత్తి చేపట్టిన యేకొదిమందినో మినహాయిస్తే విదేశీయుల పరిపాలనలో జనబాహుళ్యానికి సైనిక శిక్షణ పొందే అవకాశమే లేకపోయింది. విద్యావంతులు, ఉన్నత వర్గాలవారు దానికి మరింత దూరమైనారు. బ్రిటిష్ పాలకు లవలంబించిన రాజనీతి విధాన ఫలితంగా మన ప్రజలకు తుపాకి చేపట్టే యోగ్యత కూడా లోపించింది. శారీరక బల సంపదలతోబాటు ప్రజల శౌర్య ప్రతాపాలుకూడా అడుగంటసాగినవి.

స్వతంత్ర భారతదేశంలో తరుణ వయస్కులందరికీ నిర్బంధ సైనిక శిక్షణ విధానమే విధాయకం. ఆర్థిక లోపంచేగాని, తదితర ఆటంకాలవల్లగాని వెంటనే అటి సార్వజనీన సైనిక శిక్షణ సాధ్యం కాకపోవచ్చు. కనీసం విద్యార్థులకైనా యిప్పుడు యిట్టి శిక్షణ విధానాన్ని నిర్బంధించడం మెచ్చదగిన విషయం.

ఇతర దేశాలలోకంటె మన దేశంలోని కళాశాలలలో, పాఠశాలలలో విద్య నభ్యసించే విద్యార్థులకు అణకువ, ఐకమత్యం, క్రమశిక్షణ, కార్యదీక్షలు తక్కువని, అందుచేతనే మన విద్యాసంస్థలలో తరచుగా సమ్మెలు, అల్లరులు తలెత్తుతున్నాయనీ మన నాయకులు ఆందోళన చెందడం కద్దు.

ప్రస్తుతం ప్రవేశపెట్టబడిన నిర్బంధ జాతీయ సైనిక విద్యార్థి శిక్షణ వల్ల యీ లోపం కొంత వరకైనా రహితం కావచ్చు. దేహసౌష్ఠవంతోపాటు విద్యార్థుల దేశభక్తి, సహనశక్తి, క్రమశిక్షణ, కలిసికట్టుతనాలు విరివిగా పెంపొందడానికి వీలున్నది.

ఇంతికూ నేటి యువతీయువకులేకదా రేపటి భారత పౌరులు. ఈనాటి విద్యార్థిలోకంనుంచేకదా భవిష్యద్భారత నాయకు లుద్భవించవలసి ఉన్నారు. అయినప్పుడు యిప్పటినుంచే చదువుతోబాటు విద్యార్థులకు యీ సుగుణాలనుకూడా అలవడజేయడం అనవసరమని ఎవరనగలరు?

అన్నిటిమించి నిన్న యీ సందర్భంలో ప్రధాని శ్రీ నెహ్రూ వక్కాణించినట్టు "దేశ స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకొనడం ప్రతి భారతీయుని పవిత్రధర్మం. తన మాతృభూమిని కాపాడు కొనలేనివాడు స్వాతంత్ర్యం అనుభవించడానికి తగడు."

జాతీయ సైనిక విద్యార్థి దళంలో తర్ఫీదు పొందడంవల్ల ప్రతియువకుడూ మాతృదేశ సంరక్షణకు అట్టి అర్హతను పొందగలుగుతాడు. ఆత్మగౌరవం గల జాతికి యింతకంటె కోరదగిన దేమున్నది?

సంగ్యాల్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సంఘటిత ఐకమత్యంగాని, దేశభద్రతకుగాని భంగం కానిపరిస్థితిలో మాత్రమే ఎన్నికలు జరుగగలవని వివరించారు. సాధ్యమైనంత త్వరలో ప్రజలు ఎన్నుకొన్న మంత్రివర్గం పరిపాలనలోకి రావాలని తనకోరిక అని తొండప్ వెల్లడించారు.

ప్రభుత్వం అనేది కేవలం ప్రజలకొరకైనది. ఆచరణలో పెట్టేందుకు పరిపాలనమాత్రమైన యంత్రాంగం మాత్రమే. ప్రజల కోరికలను నెరవేర్చేందుకు మేము ప్రయత్నిస్తున్నాం.

సిక్కిం దివాన్‌గా శ్రీ ఆర్. యన్. హల్దీపూర్

భారత సరిహద్దు పరిపాలకోద్యోగి శ్రీ ఆర్. ఎన్. హల్దీపూర్‌ను, సిక్కిం పరిపాలకోద్యోగిగా పనిచేయ ఇచ్చేందుకు భారతప్రభుత్వం అంగీకరించినదనీ దివాన్ పదవినుండి విరమించుకొంటున్న శ్రీ బాలేశ్వర్ ప్రసాద్ ఉంటూ వచ్చిన పరిపాలనాధికారాలన్నీ, వారికి ఉంటాయి, శ్రీ హల్దీపూర్ ఉద్యోగాన్ని ఏ పేరుతో పిలిచేది ముందు ముందు నిర్ణయించగలమని మహారాజకుమారి వెల్లడించారు.

క్రింది స్థాయిలలో ఉన్న, సిక్కిం న్యాయశాఖను ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్‌ను వేరువేరుగా విభజించే కార్యక్రమం దాదాపు ముగిసినట్లు సిక్కిం మహారాజకుమారి తెలిపారు.

అమెరికా వైమానికునికి రష్యన్ పలెవారి రక్ష

అట్లాంటిక్ సముద్రంలో జరిగిన సంఘటన

ఓటిస్ విమాన స్థావరం, (మెసచుసెట్స్) ఆగస్టు 17—నిన్న ఒక అమెరికా వైమానికుడు ఆరువేల అడుగుల ఎత్తునుండి అననిసరి ప్రమాద పరిస్థితిలో తన ఎఫ్—86 జెట్ విమానంలో నుండి అట్లాంటిక్ సముద్రంలోనికి దూకగా ఆ వైమానికుని రష్యాకు చెందిన ఒక చేపల పడవ రక్షించిందని తెలిసింది.

కేప్‌కోడ్ ప్రాంతాన్నుండి జరుగుతూ ఉండిన వాయువ్య విన్యాసాల ఫలితంగా ఈ వైమానికుడు కెప్టెన్ హాగ్ లావెర్లి ప్రయాణం చేస్తూఉండిన విమానం ఒడి రెక్క ఎగిరిపోయిందనీ, దానితో విమానం ప్రేలిపోయిందనీ, అప్పుడు కెప్టెన్ లావెర్లి ప్రమాదాన్నిగుర్తించి విమానం ప్రేలకముందే సాహసించి క్రిందికి దూకడం జరిగిందని తెలిసింది.

అలా క్రిందికి దూకిన కెప్టెన్ లావెర్లి ఆరవేల అడుగుల ఎత్తునుండి అట్లాంటిక్ సముద్రంలో ప్రయాణం చేస్తూఉండిన 300 రష్యన్ చేపల పడవల మధ్యన వచ్చి పడగా అందులో ఒక పడవ కెప్టెన్ లావెర్లిని రక్షించిందనీ, అటుపిమ్మట అమెరికా తీరరక్షణ నౌక వెళ్లి కెప్టెన్ లావెర్లిని తిరిగి అమెరికా భూభాగానికి తీసుకొని వచ్చిందనీ, అక్కడనుండి హెలికాప్టర్‌లో ఓటిస్ వైమానిక స్థావరానికి చేరవేయడం జరిగిందని తెలిసింది.

కాశ్మీర్‌పై పాకిస్తాన్‌కు భారత్ సూచనలు

ఉపసంహరణపై కెన్నెడీకి ప్రధాని నెహ్రూ లేఖ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

వాషింగ్టన్, ఆగస్టు 16—కాశ్మీర్‌పై పాకిస్తాన్‌కు సూచించిన ప్రత్యేక సౌకర్యాలను ఏ పరిస్థితులక్రింద భారతదేశం విధిగా ఉపసంహరించుకోవలసి వచ్చిందీ వివరిస్తూ ప్రధాని నెహ్రూ పంపిన లేఖను అధ్యక్షుడు కెన్నెడీకి అందజేసినట్లు తెలుస్తున్నది.

వాస్తవంలో శ్రీ నెహ్రూ ఆగస్టు 13 తేదీ పార్లమెంటులో ప్రకటనచేసే ముందుగానే ఆ లేఖ కెన్నెడీకి అందినది.

ప్రధాని నెహ్రూ లేఖ యింకా ముందుగా ప్రకటించడం మాత్రమే ఆశ్చర్యమని ఇప్పటి రాజకీయ అభిజ్ఞ పరిశీలకులు చెప్పారు.

వాస్తవానికి చైనా—పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందంపై సంతకాలు జరిగిన వెంటనే భారతదేశం పాకిస్తాన్‌తో సంభాషణలు ఆపివేసి ఉండవలసిందని వారు భావిస్తున్నారు.

అమెరికా ప్రభుత్వోద్యోగులు కాశ్మీర్‌పై అవాస్తవిక విధానంలో ఇరుక్కొనిపోయిఉన్నట్లు పరిశీలకులు ప్రత్యేకంగా చెప్పారు. పాకిస్తాన్ సాహసోపేతమైన కమ్యూనిస్టు వ్యతిరేక మిత్రదేశంగాను, భారతదేశం తటస్థదేశంగాను [illegible] సమస్యకొరకు అమెరికావారు కాచుకొని ఉండిన సమయంలో ఆ విధానం రూపొందించబడినదని అన్నారు.

చైనా—పాకిస్తాన్ మధ్య కొత్త ప్రణయ ప్రారంభంతో అది అంతా అర్థరహితంగా మారింది.

అయినప్పటికీ ప్రత్యామ్నాయ విధానం లేని మూలాన, విశ్వాసం కొరవడిన దోరణిలో అమెరికా శ్రీ నెహ్రూ చెప్పినట్లు విధానం ప్రకటించవచ్చునని భావిస్తున్నారు.

ఈలోగా, విమానయాన ఒప్పందంపై సంతకాలు చేసే నిమిత్తం 4 గురు సభ్యులతో కమ్యూనిస్టు చైనా ప్రతినిధివర్గం కరాచీకి వచ్చినట్లు "న్యూయార్క్ టైమ్స్" పత్రిక ప్రకటించింది.

ఈ ఒప్పందంక్రింద ప్రయాణాలకు పాకిస్తాన్ అమెరికాలో తయారుచేసిన విమానాలను ఉపయోగిస్తుంది కాబట్టి, అమెరికా ఆ ఒప్పందాన్ని విమర్శించినట్లు కూడా ఆ పత్రిక వ్రాసింది.

పశ్చిమ నేపాల్‌లో దుస్సంఘటన

మరికొన్ని వివరాలు

ఖాట్మండు, ఆగస్టు 16—త్రిశూలీవద్ద గత శనివారం ఒక కొండ అంచులు విరిగి నదిలో కూలిపోయిన ప్రమాదంలో మొత్తం 150 మంది మరణించినట్లు ఉద్యోగుల అంచనా.

200 మందివరకూ మరణించి ఉండవచ్చని ప్రాంతీయ ప్రజల అంచనా.

తొమ్మిదిమంది మాత్రం గాయాలతో బతికి బయటపడినారు. కొండలో దాదాపు సగంభాగం విరిగి నదీ ప్రవాహంలో పడిపోయినట్లు వీరు తెలిపారు.

గాయపడినవారిని భారత సహాయంతో నిర్మించే త్రిశూలి ప్రాజెక్టుకు చెందిన ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో కూడా కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

కొండపై ఉన్న మూడు గ్రామాలలో ఒక గ్రామం నామమాత్రం కూడా మిగలకుండా కొట్టుకుపోయినది.

సహాయ దళాలు ఇప్పటికి 50 శవాలను వెలికితీశారు. వీటిలో ఎనిమిదింటిని నదీ ప్రవాహంనుంచి, మిగతా వాటిని కొండ శిథిలాలనుంచి బయటకు తీశారు.

ప్రమాదం వార్త ఆదివారం నాటికి గాని త్రిశూలి బజారుకు అందలేదు. సహాయదళాలు ప్రమాద స్థలాన్ని సోమవారం చేరుకొన్నాయి.

సహాయ మంత్రి శ్రీ రాజేశ్వర దేవకోట ప్రమాద స్థలానికి వెళ్లి సహాయ చర్యలు జరిపిస్తున్నారు.

మిగతా శరీరాలకై గాలిస్తున్నారు.

కరాచీ మాస్కోల మధ్య విమానయానాలు

ఏర్పాటు చేసుకొనడానికి పాక్ రష్యాల అంగీకారం

రావల్పిండి, ఆగస్టు 16—మాస్కో కరాచీలమధ్య పరస్పర విమానయానాలను ఏర్పాటు చేసుకొనడానికి రష్యా పాకిస్తాన్‌లు సూత్రప్రాయంగా ఒక అంగీకారాన్ని కుదుర్చుకున్నాయని "పాకిస్తాన్ టైమ్స్" వార్తాపత్రిక నేడు తెలియజేసింది.

రాయబార స్థాయిలో జరిపిన సంప్రదింపుల ఫలితంగా ఈ అంగీకారం కుదిరిందనీ, ఇక ఈ విషయమై వివరాలను తయారుచేయడానికి ఉభయ దేశాల పౌర విమానయానాల శాఖల ఉద్యోగులు సమావేశం కానున్నారనీ ఆ పత్రిక తెలిపింది.

కరాచీనుండి టాష్కెంట్‌మీదుగా మాస్కోకు విమానయానాలు ప్రారంభమైతే అప్పుడు పాకిస్తాన్ ప్రయాణీకులు ఇప్పటివలె ఢిల్లీకి రాకుండానే మాస్కోకు వెళ్లడానికి వీలవుతుంది.

ఇది ఇలా ఉండగా పాకిస్తాన్‌నుండి చైనాలోని కాంటోన్, షాంఘైలమీదుగా జపాన్ ముఖ్య పట్టణమైన టోకియోకు విమానయానాలను ఏర్పాటుచేసే పథకం వివరాలను ప్రస్తుతం పాకిస్తాన్, చైనా ప్రభుత్వాల ఉద్యోగులు తయారుచేస్తున్నారు.

పెరూ ఈక్వెడార్‌లలో భూకంపం

లిమా, పెరూ, ఆగస్టు 17—మొన్న పెరూలో సంభవించిన పెద్ద భూకంపం ఫలితంగా ఈక్వెడార్‌లోని గ్వాయాక్విల్ తదితర పట్టణాలలో కూడా భూమి తీవ్రంగా కంపించింది.

అయితే నష్టానికి సంబంధించిన వార్తలేవీ ఇంకా వెలువడలేదు.

చైనాకు అణ్వస్త్ర రహస్యాలు వెల్లడించే ఒడంబడిక

1959 లో రష్యా రద్దుచేసుకున్నదని చైనా ప్రభుత్వ ఆరోపణ

పెకింగ్, ఆగస్టు 16—ఒక అణుబాంబును తయారుచేయడానికి సంబంధించిన సాంకేతికసమాచారాన్ని రెండేళ్లలో చైనాకు సరఫరా చెయ్యడానికి అంగీకరిస్తూ చేసుకున్న ఒక ఒడంబడికను రష్యాప్రభుత్వం 1959 లో రద్దుచేసిందని చైనా నిన్న ఆరోపించింది.

తన పేరు బయటపెట్టకుండా ఒక చైనా ప్రభుత్వోద్యోగి ఒక ప్రకటనచేస్తూ ఈ ఆరోపణ చేశారు. అంతేకాకుండా చైనా చాలాకాలం క్రిందటనే రష్యాపై ఆధారపడడం విరమించుకొని తానే స్వయంగా అణ్వస్త్రాలను అభివృద్ధి చేసుకొంటున్నదని తెలిపారు.

మాస్కో అణ్వస్త్ర నిషేధ ఒప్పందాన్ని స్వీకరించేందుకుగాను చైనాను నిర్బంధిస్తూ 12 రోజుల క్రితం రష్యా ప్రభుత్వం చేసిన ప్రకటనకు సమాధానంగా చైనా ప్రభుత్వం ఈ ప్రకటనను చేసింది. మొత్తం ఏడువేల పదాలతో కూడిన ఈ ప్రకటనను నిన్న చైనాలోని అన్ని వార్తాపత్రికలూ ప్రచురించాయి.

ఈ మాటల ప్రకటనలో చైనావారు మాస్కో అణ్వస్త్ర నిషేధ ఒప్పందానికి తమ వ్యతిరేకతను పునరుద్ఘాటిస్తూ, ఈ ఒడంబడికను సమర్థిస్తున్నందుకు రష్యాపై లెక్కలేనన్ని ఆరోపణలు చేశారు.

దేశ భద్రతకు మూడు విరోధశక్తులు

చైనా ఒకటని శ్రీ డాంగే వివరణ

బొంబాయి, ఆగస్టు 16— భారతదేశ భద్రతకు ముప్పుకల్గిస్తున్న మూడు విరోధశక్తుల్లో చైనా ఒకటని కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే పేర్కొన్నారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంతోసహా ఇతర సోషలిస్టు విధానాలపట్ల చైనా తన వ్యతిరేకతను కొనసాగిస్తూ, భారతదేశం వంటి తటస్థదేశాలపట్ల తాను ప్రదర్శిస్తున్న వైఖరిని మార్చుకొనేంతవరకు చైనా కమ్యూనిస్టుదేశం కాకుండాపోతుందని ప్రకటించారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మధ్య బొంబాయిలో శ్రీ డాంగే కార్మిక సభలో ప్రసంగిస్తూ భారత జాతీయ [illegible] ముప్పుకల్గిస్తున్న మిగతారెండుశక్తులు అమెరికా, భారతపెట్టుబడిదారీవర్గం అని పేర్కొన్నారు.

భారతదేశానికి రష్యా, అమెరికా యిచ్చే సహాయం మధ్యతేడాను వివరిస్తూ, రష్యా యిచ్చే సహాయానికి ఏలాంటి షరతులు లేకపోగా, అమెరికా తాను యిచ్చే సహాయాన్ని భారతదేశ అంతరంగిక రాజకీయ వ్యవహారాల్లో జోక్యంచేసుకొనేందుకు సాధనంగా ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

అమెరికా ప్రయత్నాలకు భారతీయ పెట్టుబడిదారీవర్గం ప్రోత్సాహం యిస్తున్నట్లు శ్రీ డాంగే నిందించారు.

అమెరికాతో రేడియో ఒప్పందానికి దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులు, ప్రభుత్వంలోని అభివృద్ధి నిరోధక శక్తులు యిచ్చిన మద్దతు, భారతదేశ సార్వభౌమాధికార విధ్వంస ప్రయత్నాలకు ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు.

ఈ ఒప్పందం సందర్భంగా జరిగిన లోపాన్ని బహిరంగంగా అంగీకరించడంలో ప్రధాని ధైర్యాన్ని, ఆ పొరబాటును తొలగించేందుకు ఆయన ఇప్పుడు ప్రయత్నిస్తున్నందుకు శ్రీ డాంగే మెచ్చుకున్నారు.

లోక్‌సభలో ప్రజాస్వామిక ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం శ్రీ నెహ్రూపై ఉద్దేశించినదని, కమ్యూనిస్టుల అవిశ్వాస తీర్మానం అభివృద్ధి నిరోధశక్తుల ముప్పును స్పష్టం చేసేందుకు, ప్రభుత్వ అభివృద్ధి నిరోధక విధానాలను ఖండించేందుకు ఉద్దేశించినదని వివరించారు. కాని ఈ వ్యవహారంలో శ్రీ నెహ్రూ కూడా అభిశంసనకు గురిఅయిన ఎడల అది కేవలం సందర్భవశాత్తు జరిగేదని అన్నారు.

ఆగస్టు 20 తేదీ బొంబాయి కార్మిక సంఘర్షణ సమితి తలపెట్టిన బంద్ ప్రదర్శన సమ్మెను తను, తన పార్టీ చివరవరకు బలపరచవలసి ఉంటుందని శ్రీ డాంగే అన్నారు.

భేరీలాల్‌కు 18నెలల జైలు శిక్ష

క్రిందికోర్టుతీర్పును ఖాయం చేస్తూ హైకోర్టు ఉత్తర్వు

మద్రాసు, ఆగస్టు 16—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ కుమారుడైన డా. యస్. గోపాల్‌ను తీవ్రంగా గాయపరచిన నేరంపై, భేరీలాల్‌పై క్రిందికోర్టు తీర్పును ఖాయంచేస్తూ, ఖైదులో మూడు సంవత్సరాల కఠినశిక్షను మాత్రం 18 నెలలు కఠిన శిక్షకూ తగ్గిస్తూ మద్రాసు హైకోర్టు నేడు తీర్పు చెప్పింది. చెంగల్పట్ న్యాయస్థానంలో భేరీలాల్‌కు మూడు సంవత్సరాలు జైలు కఠినశిక్షను విధించగా, హైకోర్టులో భేరీలాల్ అపీలు చేసుకున్నమీదట నేడు శిక్షను కొంత తగ్గిస్తూ ఈ తీర్పు చెప్పారు.

అలహాబాద్‌లో ఒక లక్షాధికారి హత్య

అలహాబాద్, ఆగస్టు 16—నగరంలో లక్షాధికారి, ప్రముఖ భూస్వామి లాలా ద్వారకాప్రసాద్ తన పడక గదిలో మొన్న చచ్చి పడిఉన్నారు. ఇనుపపెట్టెలో నగలు, ధనంలేవు. ఇంటిబంట్రోతు పోలీసులకు ఫిర్యాదుచేశాడు.

బందిపోట్లు భూస్వామిని రాళ్లతోకొట్టి చంపి దోచుకుపోయారని పోలీసుల అనుమానం.

సరిహద్దులో పాక్ కాపలా కేంద్రాలు

దృఢతరం చేస్తున్నారని శ్రీ ఛాలిహా ప్రకటన

గౌహతి, ఆగస్టు 16—అస్సాం—తూర్పు పాకిస్తాన్ సరిహద్దుపై అన్ని కాపలా కేంద్రాలను పాకిస్తాన్ దృఢతరం చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వానికి ఖచ్చితమైన సమాచారం అందినట్లు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా నిన్న ఇచ్చట చెప్పారు.

ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, సరిహద్దు పొడవునా పాకిస్తాన్ ఎన్నోచోట్ల బంకరాలు, సైనిక ఆశ్రయాలు నిర్మిస్తున్నట్లు కూడా రాష్ట్రప్రభుత్వానికి వార్తలు అందినట్లు చెప్పారు.

పాకిస్తాన్ నేరుగా సరిహద్దుకు సేనలను తరలించక పోయినప్పటికీ, ప్రత్యేకం సిల్హట్ లాంటి పట్టణాలలో వారు ఆయుధ సేనలను ఉంచినట్లు శ్రీ చాలిహా వెల్లడించారు.

సరిహద్దు నిర్ణయంలో పురోగమనం విషయమై ప్రశ్నించగా, కొన్ని స్వల్ప విభేదాలున్నా అస్సాం—తూర్పు పాకిస్తాన్ మధ్య సరిహద్దు నిర్ణయ కార్యక్రమం సజావుగా కొనసాగుతున్నట్లు శ్రీ చాలిహా పేర్కొన్నారు.

గోలపారా — గారోకొండల ప్రాంతంలో అస్సాం—తూర్పు పాకిస్తాన్ సరిహద్దు నిర్ణయం జరిగిపోయింది. కాశీ కొండల ప్రాంతంలో 2 చోట్ల మినహా సరిహద్దు నిర్ణయం సంతృప్తికరంగా సాగుతున్నది. కచార్ ప్రాంతంలో లతీటిల్లా, డిబిర్ కొండ ప్రాంతంలోసరిహద్దు నిర్ణయం జరగవలసి ఉన్నదని ముఖ్యమంత్రి వెల్లడించారు.

రెండవ ప్రపంచయుద్ధ వీరులకు జోహార్లు

16 ఏండ్లతరువాత జపాన్‌లో మొదటిసారిగా ప్రార్థనలు

టోకియో, ఆగస్టు 16—పదునెనిమిదేండ్ల క్రిందట రెండవ ప్రపంచ యుద్ధంలో మరణించిన 310 వేల మంది జపాన్ యోధులు, ఉద్యోగుల సంస్మరణార్థం నిన్న మొదటిసారిగా జపాన్ ప్రభుత్వం ఒక నిమిషం కాలం మౌనంగా ప్రార్థనలు జరిపించింది.

దేశవ్యాప్తంగా జరిగిన ఈ ప్రార్థనలను జపాన్ చక్రవర్తి శ్రీ హిరోహితో దంపతులు, ప్రధాన మంత్రి శ్రీ హాయాతోఇకేడా, వారి మంత్రివర్గ సభ్యులూ మొదట ప్రారంభించారు.

అయితే మత వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం కలిగించుకొనరాదన్న రాజ్యాంగ నిషేధానికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఈ ప్రార్థనలనుఏర్పాటు చేసిందని ఆరోపిస్తూ జపాన్ సోషలిస్టు పార్టీ ఈ ప్రార్థనలలో పాల్గొనలేదు.

సమితినిధికి విరాళాలు ఇవ్వాలని థాంట్ విజ్ఞప్తి

సమితి, ఆగస్టు 16— కాంగోలోని సమితి పౌర వ్యవహారాల నిర్వహణ ఖర్చుల నిధికి విరాళాలను కోరుతూ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ ప్రపంచంలోని వివిధ దేశాలతోపాటు భారతదేశానికి కూడా ఒక విజ్ఞప్తిని చేశారు.

ఈ నిధికి ప్రపంచంలోని దేశాలన్నీ కలిసి ఎంత ధనాన్నిఇస్తే తాను ఒక్కటీ దానికి సమానంగా విరాళమిస్తానని అమెరికా ప్రకటించడం జరిగింది.

దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు కార్మికులమధ్య సమైక్యత

—శ్రీ జోషి విజ్ఞప్తి

కోయంబత్తూరు, ఆగస్టు 16—నేడు సంక్షోభకరమైన దేశ స్వాతంత్ర్యానికి ముప్పు వచ్చిన నేటి విషమ పరిస్థితిలో కార్మికులు ఐకమత్యంగా సమైక్యం కావాలని ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి నిన్న విజ్ఞప్తి చేశారు.

కోయంబత్తూరు జిల్లా వస్త్ర కార్మికుల సంఘం ఉత్సవ సందర్భంగా రెండోరోజు మహాసభకు నిన్న శ్రీ జోషి అధ్యక్షత వహిస్తూ, ఎన్ని త్యాగాలు అయినా చేసి కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలని అన్నారు.

రెండు పంచవర్ష ప్రణాళికలు అమలు జరిగి మూడో ప్రణాళికపూర్తిగా అమల్లో ఉన్నప్పటికీ, కార్మికుల స్థితిగతులను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వృద్ధి చేయలేకపోయిందని చెప్పారు. ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతివారు పెరిగిన పన్నుల భారంతో ఆక్రందిస్తున్నారని చెప్పారు.

నేడు కాంగ్రెస్‌పై ఆధిపత్యం వహిస్తున్న పెట్టుబడిదారీవర్గం అధిక పన్నులను భరించాలి గాని, పేద కార్మికులు కాదు. నేటి స్థితికి యథార్థమైన సోషలిస్టు సమాజం ఒక్కటే విరుగుడు అని పేర్కొన్నారు.

ధరల పెరుగుదలకు, నిర్బంధపొదుపు పథకానికి కాంగ్రెసు ప్రభుత్వాన్ని శ్రీ జోషి తీవ్రంగా విమర్శిస్తూ, దీనికంతా పాలకుల దుష్పరిపాలన కారణమని చెప్పారు. అందువల్ల అప్పుడప్పుడు ప్రదర్శనలు, సమ్మెలు జరపడం ద్వారా ఆందోళనం కలిగించాలని అన్నారు.

ఈ సందర్భంలో ఆగస్టు 20 తేదీ బొంబాయిలో తలపెట్టిన సార్వజనీన సమ్మెను సమర్థించారు. ప్రభుత్వం సమ్మెను అణచివేయవచ్చునుగాని, న్యాయంకోసం పోరాడే కార్మికుల అంతరాత్మను అణచలేదని అన్నారు. దేశరక్షణ ప్రశ్న వచ్చినప్పుడు అందరమూ కలిసి పని చేస్తామని పేర్కొన్నారు.

కామరాజ్ ప్రతిపాదన కొత్తఎత్తు అని పేర్కొంటూ, ప్రజలు దానికి మోసపోరాదని శ్రీ జోషి చెప్పారు. ఆ పథకం ప్రకారం మొదట మంత్రిపదవినుండి తప్పుకోవలసింది ప్రధాన మంత్రి అని చెప్పారు. అవకాశం యిచ్చిన యెడల యువజనులు ఎక్కువగా ఉపయోగపడగలరని అన్నారు.

కాంగ్రెసు వేళ్లవద్దనే కుళ్లిపోయిందని చెప్పారు.

హింద్ మజ్దూర్ సభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. సి. సి. ఆంతోనీపిళ్లె ప్రసంగిస్తూ [illegible] చట్టాన్ని శాశ్వతంగా రద్దు చేయాలనీ, [illegible] స్థిరీకరణ నిమిత్తం ఆందోళన చేయడం, బొంబాయిలో లాగ దక్షిణ భారతదేశంలో మజ్దూర్‌సభ నాయకత్వం వహిస్తుందని, ప్రభుత్వం ఎవ్వరైనా నిరోధిస్తే కార్మికులు నిర్బంధ పొదుపు పథకాన్ని పూర్తిగా బహిష్కరిస్తారని చెప్పారు.

వస్త్ర పరిశ్రమకు రెండో వేతన సంఘం కోసం ఇప్పటినుండి ఆందోళన చేయాలని కార్మికులను కోరారు.

ఫ్రెంచి కాంగోలో ప్రదర్శకుల విజయం

సైన్యానికి అధికారమిస్తూ అధ్యక్షుడుయూలోరాజీనామా

బ్రాజావిల్లి, ఆగస్టు 16— తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో మూడు రోజులుగా హింసాత్మక ప్రదర్శనలు చేసిన తర్వాత ఫ్రెంచికాంగో అధ్యక్షుడు శ్రీ ఫుల్బర్ట్ యూలో నిన్న తన పదవికి రాజీనామా యిచ్చారు.

1960 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందిన ఫ్రెంచి కాంగోకు నిన్న నాలుగవ స్వాతంత్ర్యోత్సవం.

శ్రీ ఫుల్బర్ట్ యూలో రాజీనామా ఇచ్చినట్లు తెలియచేస్తూ వెలువడిన ప్రకటనలో దేశానికి ఒక నూతన రాజ్యాంగాన్నీ, నూతన ప్రభుత్వాన్నీ ఏర్పాటుచేసే వరకూ పరిపాలనాధికారాన్ని జాతీయ సైన్యానికి అప్పజెప్పడం జరిగిందని తెలిపారు.

ఫ్రెంచి సైనికుల సంరక్షణలో ఉన్న అధ్యక్ష భవనం ఎదుట నిన్న ఉదయం నుండీ దాదాపు అయిదువేలమంది ప్రదర్శన కొనసాగిస్తూ ఉండగా ఈ ప్రకటన వెలువడింది.

ప్రస్తుతం దేశ పరిపాలనాధికారం పూర్తిగా సైన్యాధికారి కెప్టెన్ మోజాబకాని ఒక్కని చేతిలోనే ఉన్నదని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

అధ్యక్షుడు శ్రీ ఫుల్బర్ట్ యూలో రాజీనామా వార్తను కెప్టెన్ [illegible] కాంగో రేడియోనుండి నిన్న ప్రకటించారు.

అధ్యక్షుడు శ్రీ యూలో దేశంలో ఏకపార్టీ రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేయడానికై చేసిన ప్రయత్నాలే ఈ కల్లోలానికంతటికి కారణం.

మొదట ఈ ప్రయత్నాలలో శ్రీ యూలో తో సహకరించడానికి దేశంలో కార్మిక సంఘాలు చాలా ముందుకు వచ్చాయి. అయితే గురువారం శ్రీ యూలో దేశంలో "ఏకైక రాజకీయ సమాఖ్యం" ఏర్పడే వరకూ ఏలాటి రాజకీయ సమావేశాలూ జరుపరాదని నిషేధిస్తూ ఉత్తరువు జారీ చేయడంతో కార్మికసంఘాలు దీనికి ఎదురు తిరిగి నిరసన ప్రదర్శనలు ప్రారంభించి, జైళ్లపై దాడులు జరిపి, ఖైదీలను విడిపించి నానాగందరగోళంచేశాయి. ఈ సంఘటనలో నలుగురు వ్యక్తులు మరణించడం, 15 మంది గాయపడడం జరిగింది.

అప్పుడు శ్రీ యూలో దేశంలో 15 రోజుల పాటు అపాయకర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించి, ఉధృతమైన కర్ఫ్యూ విధించారు.

అయితే నిన్న కర్ఫ్యూను రద్దు చేసినట్లు ప్రకటించగానే మళ్లీ ప్రదర్శనలు ప్రారంభమై అధ్యక్షుని రాజీనామాకు దారితీశాయి.

మండలహళ్లిలో గ్రామ వైద్యాలయం

గ్రామసేవకదళంచే నిర్మాణం

హైదరాబాదు, ఆగస్టు 16— అనంతపురంజిల్లా రొళ్ల పంచాయతి సమితిలోని మండలహళ్లి గ్రామంలో, గ్రామ సేవకదళం, ప్రభుత్వ సహాయం కోరకుండానే, గ్రామీణ వైద్యాలయ భవనాన్ని నిర్మించారు. ఈ భవన ప్రవేశోత్సవం, సిద్ధ గంగస్వామి (మైసూరు రాష్ట్రం) జరిపారు. బొమ్మగుండనహళ్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎ. నారాయణగౌడ్ ఈ భవనానికి కావలసిన పరికరాన్నీ విరాళంగా ఇచ్చారు. (ప. వి.)

కలకత్తా ఆంధ్రసంఘం

కలకత్తా, ఆగస్టు 14—కలకత్తా ఆంధ్రసంఘం సర్వసభ్య సమావేశంలో ఈ క్రింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకైనది:—అధ్యక్షులు శ్రీ జయంతి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ ఐ. ఎస్. ప్రసాదరావు, కార్యదర్శి: శ్రీ వి. వి. కె. శ్వేశ్వరరావు, కోశాధిపతి: శ్రీ మెట్టా ఆంజనేయులు, సహాయకార్యదర్శి: శ్రీ పి. నంది సేంద్రదవార్, సభ్యులు:—సర్వశ్రీ జయంతి పున్నమూర్తి, పి. హెచ్. ఎస్. ప్రకాశరావు, పి. రామమోహనరావు, వై. రాఘవరావు, జె. కె. ఎ. పి. స్వామి, ఎన్. పూర్ణచంద్రరావు.

అవినీతి ఎలాపుండంటే, నీతినాటం చేపట్టి అనడం అతిసులభం.

ఏ నేరమైనా సరే చేయకపోతే ఎలా జరగదు.

కాని ఊరికే నీరలా చేయకూడదంటే, వారు కిమ్మనకుండా అనుసరించేట్టయితే ఏనాడో లోకం నాశమే అయిఉండును.

ఏవో కొన్ని మంచివికావని చెప్పడం తొలినుంచీ జరుగుతునే ఉన్నది.

ఏవో చేయగూడదని పనడం అనాదిగా నడుస్తూనే ఉన్నది.

అయినా జనం వానికి లొంగుతూనే ఉన్నారు.

అందుకనే అలా నోటితో నిషేధించడంపోయి శాసనంతో నిషేధించడం వచ్చింది.

ఆ శాసనాన్ని అమలు జరిపే యంత్రాంగం, సిబ్బందీ ఏర్పడుతూ వచ్చింది.

అంతకూ మించి ఏంజరిగినా శిక్షించే నెరవులూ వెలసినవి.

అయినా అవినీతి పూర్తిగా నిర్మూలితం కాలేదు.

అంతేగాక కొన్నిరకాల అవినీతులు ఇరుగుపొరుగువారిపై ఆధారపడి ఉంటున్నవి.

లంచగొండితనం, ఇష్టారాజ్యం చేసేవాడా పుణ్యపెంటూరు.

అలాటి వాలానే ఉన్నవి.

మరి ఏవో నీరు సహరించకపోతే సరి అన్నా జనం అదేపో నిరాధారమార్గమనుకోరు.

అలా ఇష్టానుసరిచ్చే పరిస్థితులు ఏర్పడనంతా మాడాలి కదా?

* * * *

ఆ! ప్రధాని నెహ్రూ అన్నారు.

"కేవలం ఖండిస్తే చాలదు. ఈ వేదగు నెలా నిర్మూలించాలో యోచించి, కొన్ని నిర్దిష్ట చర్యలకు దిగకొవాలి" అన్నారాయన.

అందుకాయన చెప్పిన ఉపమార్గం: "ప్రభుత్వ వ్యవహారాలు చురుకుగా సాగేటట్టు చేస్తే, ఈ అవినీతికి చోటిచ్చే అవకాశం" లేకుండా చేయడం.

అలా ఆ "అవినీతి బాగా తగ్గుతుంది" అన్నారాయన.

నిజమే, ఇలాంటి దేనినైనా ఆ అవినీతికి అవకాశం తగ్గిస్తుంది.

అది కూడా ప్రధానినివారణోపాయమే కదా?

ముఖ్యంగా దానవార్యాలన్నిటా, నెలకొను వ్యవహారాలన్నిటా విపరీతమైన జాప్యం కానవస్తుంది.

ఏదో ఒక కాగితం ముక్క నేరువరి ఎవరినో ఉద్దేశించి వ్రాసినా అదలా వెళ్లదు.

అదో పెద్ద మజిలీలు చేయాలి.

దానికో నిర్దిష్టమైన మార్గం ఖరరుచేసి ఉన్నారు.

ఆ మార్గంలో దిక్కులెనంతమంది కళ్లలో పడాలి.

అంతమందీ అందులో తమ చేవ్రాళ్లు చేయాలి.

ఒకొక్కరూ ఏదో వ్రాయాలి.

అంతేకాక, ఇందుకోసమని అది ఒకొక్క మజిలీలో వారి వారి వోపికనుబట్టి ఎన్ని నిద్రలైనా చేయాలి.

మరి ఇంతా గడచి అక్కడికి మూలవిగ్రహం దగ్గరకు వెడితే, దీనిని విచారించవలసిందంటూ తిరుగుముఖం పట్టాలి, ఆ కాగితం.

వరిష తతంగం జరిగి, ఇన్ని మజిలీలూ దాటి తొలితావు చేరేసరికే అది ఏ అంశం ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్న వాని వోపిక కాస్తా నశిస్తుంది.

పైగా అదలా విచారణకు ప్రాతిపదికవేసినా ఆ తర్వాత జరగవలసిందేంటని?

ఇదంతా పూర్వ రంగమేకదా మరి!

* * * *

మరి ఇలా ఉన్నప్పుడు, ఎవరో ఒకరు కాస్త దనిని గబగబా నడిపించాలనని ఆశించవచ్చు.

అలా నడవడానికి కేవో కిటుకులున్నవనీ ఎవరో చెప్పి చెవి వాల్చవచ్చు.

అసలీ దారిబాటలో కాక, మరో అడ్డదారో వెడితే కాలం కలిసివస్తుందని సంపాస్తే ఊకొట్టనూవచ్చు.

అలాటివాడు విధిగా తమవేవు న్యాయం లేదని భావించేవారే కానక్కరలేదు.

అందుతో నిమిత్తం లేకుండానే జాస్తి తన సరంజామే ఈ వ్యవహారం ముగియాలని అర్థాంగీకారం, మరి "ఇరుసునే కందెన పెట్టక ఏడ్చేవ్వరు బండియైనా పారదు నుమతీ" అనసంటే ఏమంటాం?

ఇలాంటివాటిని నీరు ఇవ్వకపోతే సరి అనే బాధవుంది.

అయాతే ప్రధాని అన్నారు.

మరి ఈ పనులే గబగబా పడిపడం జరిగితే, ఏదో ఒకటి త్వరలో తేలుస్తుంటే ఇలా ఏదో దారిని పట్టవలసిన అవసరం తగ్గి తీరుతుంది.

ఒకచోట కాగితం నిద్రను చేయడం బలిసిన కొద్దీ ఈ తైలవిక్షేపణశక్తి పెరుగుతుంది.

అదే వేగిరపడు అటూ ఇటూ కూడా జరుగు అవకాశం ఉండదు. కనీసం తక్కువగానైనా ఉంటుంది.

ఇలాంటివేదో చేయాలి మరి.

* * * *

మంత్రి అవినీతిపరులు కాదని తేలిన అన్నదిసరే.

కాని అటులా అయ్యే అవకాశం ఇవ్వకూడదన్న భావమే ఇంతగా ధర్మార్థశాస్త్రాల విస్తృతికి కారణమైనది.

సాధ్యమైనంతలో అటులా మారాలసిన అవసరం, అవకాశం లేకుండా పరిస్థితులను మార్పడం అవసరమనే దిద్దులేవన్ని సిద్ధాంతాలూ, ప్రవచనాలూ, విస్తారాలూ ఉన్నవి.

ఇంత రాజ్యాంగం, ఇన్ని దొరతనాలు, ఇంత సిబ్బంది ఇన్నైరా అవసరమైనవీ అందువల్లనే.

అందుకనే సాధ్యమైనంతలో పట్టి అవినీతి సందనలతోనో, శుష్కనీతి ప్రవచనాలతోనో కాక, ఇలాంటివో కొన్నైనా చేస్తూపోవాలి.

అంటుకేదో ఒక గట్టి ప్రయత్నం ఎంతటిదైనా సరే ఆరంభం కావాలి.

ఆ ప్రయత్నం ఎంత త్వరగా, ఎంత చిత్తశుద్ధితో, ఎంత వజ్రసంకల్పంతో ఆరంభమైతే అంతగా, అల్పమైనదైనా అపార ప్రయోజనకారి అయితీరుతుంది.

—విశ్వం.



లోక్‌సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారాలు చేయటానికి ముందు సభాప్రాంగణంలో ప్రతిపక్షాల నాయకులు ఆచార్య కృపలానీ, డా॥ రాంమనోహర్ లోహియా, శ్రీ ఎం. ఆర్. మసానీలు

'అనవసరంగా ప్రభుత్వానికి ఇచ్చిన అధికారాలు పోవాలి'

కొందరు మంత్రుల రాజీనామా నాటకం

కాంగ్రెసు జబ్బు కుదర్చదని రాజాజీ వ్యాఖ్య

ఢిల్లీ, ఆగస్టు 16— "కాంగ్రెసుకు పట్టిన వ్యాధికి చికిత్స చేయాలంటే తమ ప్రభుత్వంలో ప్రభుత్వానికిచ్చిన అనవసరపు అధికారాలన్నిటినీ పెకలించాలి. అంతేగాని కొందరు మంత్రులు రాజీనామాలు చేసి పార్టీ నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నులు అవుతారంటూ ప్రచార పూర్వకంగా నాటకం ఆడినంతమాత్రాన కాంగ్రెసు బాగుపడజాలదు" అని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి మొన్న ఇచట స్థానిక స్వతంత్ర పార్టీ ఏర్పరచిన బహిరంగసభలో విమర్శించారు.

"కాంగ్రెసు చికిత్సకు అసాధ్యమైన వ్యాధితో బాధపడుతున్నది. ఈ వ్యాధికి కారణం, ప్రస్తుతం ఏదీ కూడా చేయ్యలేని దురధికారాలు కాంగ్రెసు ప్రభుత్వం చేపట్టటమే. కేవలం పైపై పొరపాట్లు, ప్రచార పూర్వకమైన వేష మార్పులు ఈ వ్యాధిని కుదర్చజాలవు.

కాంగ్రెసు పార్టీ తనకోసం ప్రభుత్వంలో అపారమైన అధికారాలను చేపట్టుతూ వచ్చింది. ప్రజల ఆర్థిక జీవనంతో కలుగజేసుకోవటంతో పార్టీలోనే చీలికలు, ముఠాలు, పోటీలు, అవినీతి పెరిగిపోతూ వచ్చాయి. ఒకసారి ఈ అధికారాన్ని వదులుకోగలిగితే కాంగ్రెసులో ఈ అంతఃకలహాలన్నీ తీరిపోతాయి". అని రాజాజీ అన్నారు. ఇదే సభలో ఆచార్య కృపలానీ, ఆచార్యరంగా, శ్రీ యం. ఆర్. మసానీలు కూడా ప్రసంగించారు.

కామరాజ్ పథకాన్ని విమర్శిస్తూ రాజాజీ ఇలా అన్నారు. "కాంగ్రెసు మంత్రులు అధికారం స్వీకరించినప్పుడు, దేశంకోసం కృషి చేస్తే తప్ప పార్టీకోసంకాదని ప్రమాణాలు చేశారు. ఇప్పుడీ పనికేవలం ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వ ఉద్యోగ విరమణచేశారు, ప్రభుత్వంలో తమ ప్రాబల్యం ఇంకా ఉన్న అండనూచుకొని ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు చేపట్టినట్లుంది.

తమ ప్రధానిమాత్రం చెక్కు చెదరకుండా అధికారంలో ఉండేట్లు అన్ని విధాలా జాగ్రత్త పడి, తద్వారా తాము మంత్రి పదవులు వదిలినా కూడ, ఆయన ద్వారా ప్రభుత్వంలో తమకు ఇతోధికప్రభావం చెలాయించుకొనేందుకు అవకాశం మాత్రం ఉండేటట్లుగా ఏర్పరచుకొన్నారు. పైగా ఎప్పుడుపడితే అప్పుడు ప్రధాని ద్వారా తాము తిరిగి తమ మంత్రి పదవులు చేపట్టే వీలుకూడా వారికి ఉండనే ఉంటుంది.

కాంగ్రెసు చేసిన దుష్పరిపాలనకు శిక్షగా ప్రజలు కాంగ్రెసును అధఃపాతాళానికి త్రొక్కి వెయ్యటంచుకోటం గమనించి, అలా జరుగకుండా పార్టీని నిలబెట్టేందుకు ఒకపెద్ద ప్రయత్నం మాత్రంగానే నాకిది గోచరిస్తుంది" అని రాజాజీ అన్నారు.

కాంగ్రెసు వ్యాధిపీడితమయింది. చాలా దుస్థితిలో ఉంది. ఇట్టి వ్యాధిగ్రస్థుడు ప్రభుత్వ బాధ్యత వహించటం నేను సహించను.

ప్రధాని నెహ్రూ కాంగ్రెసు రుగ్మతకు మూల కారణమేదో విషయం తీవ్రంగా ఆలోచించాలి. జబ్బు ఉన్నదని ఆయన అంగీకరిస్తున్నారు. పార్టీ మేలుకోరి కాంగ్రెసు ప్రభుత్వానికి అంట గట్టిన అతిఅధికారాన్ని ఆయన వదిలించి వేయాలి. ఇది కాంగ్రెసు పార్టీ కేగాక, దేశానికి, దేశ ఆర్థికాభివృద్ధికి కూడ మేలని శ్రీ నెహ్రూ గ్రహించాలి. ఇదివారు వినకపోతే ఇక వినవలసిన వారు ప్రజలే' అని రాజాజీ అన్నారు.

ప్రతిపక్షాలన్నీ ఏకమై ప్రభుత్వాన్ని ఓడగొట్టేందుకు కృషి చేయాలని శ్రీ రాజాజీ ఆచార్య కృపలానీ, ఆచార్య రంగా ప్రభృతులు సభికులను హెచ్చరించారు.

ఆచార్య కృపలానీ హెచ్చరిక

"అప్పు విస్తృతాలమూ, నిజాయితీగల్గి సమర్థుల ఉప్పు మంచి ప్రభుత్వాన్ని చేకూర్చటమే అవసరమని" ఆచార్య కృపలానీ అన్నారు. ఈ సందర్భం ప్రతిపక్షాలన్నీ ఐక్యతతో కృషి చేస్తే సిద్ధిస్తుందని అన్నారు.

వివిధ పక్షాలమధ్య ఆదర్శ విభేదాలు, సిద్ధాంత విభేదాలు ఉన్నప్పటికీ కేవలం మధ్య మార్గమే, తమ అందరికీ సామాన్య ఆదర్శం ప్రజాస్వామ్యమేననీ వివరించారు. ఇక విభేదాలేవైనా ఉంటే ప్రత్యక్షంగా ఆచరణలో చేపట్టవలసిన విధానాలపై రాజకీయ విభేదాలు మాత్రమేననీ, వీటిని క్రమంగా సర్దుబాటు చేసుకోవచ్చునని, ఆచార్య కృపలానీ అన్నారు.

డేనిష్ విమానం కూలి 12 మంది మృతి

కోపెన్‌హాగెన్, ఆగస్టు 14—కాటాలినా ఆంఫిబియన్ విమానం ఒకటి గత శనివారం నాడు, కిఫెడ్-లేకెస్‌ఫిడ్ కొండలలో కూలిపోవటంతో అందులో ఉన్న డేనిష్ సైనికులు, అద్దురు డేనిష్ పౌరులు మొత్తం 12 మంది మరణించినట్లు, గ్రీన్‌లాండ్ లోని డేనిష్ సైనిక కార్యాలయం నేడు ప్రకటించింది.

విమానం ముక్కలు కొండప్రక్కల అంతటా పడి ఉన్నాయనీ, విమానంలో ఎవరైనా ప్రాణాలతో బతుకుటపడిఉండగల అవకాశంలేదని తెలిపారు.

భారత్ బలవృద్ధిపై పాక్ ఆందోళన

అన్ని విధాల సహేతుకమని అయూబ్ ఖాన్ ప్రకటన

రావల్పిండి, ఆగస్టు 14—భారతదేశం పాకిస్తాన్‌ను ఇప్పటికే ప్రథమశత్రువుగా పరిగణించడంవల్ల వృద్ధి అవుతున్న భారతదేశ శక్తి సంపన్నతపై పాకిస్తాన్ కలత చెందిఆందోళన పడడం అన్ని విధాల సహేతుకమని పాకిస్తాన్ అధ్యక్షుడు స్వాతంత్ర్యదిన సందేశంలో చెప్పారు.

"యుద్ధమే లక్ష్యించిన ఏజి సమను మన ఉన్నత సంప్రదాయాల ప్రకారం పృథ్వి హరిస్తాము" అని కూడా చెప్పారు.

విస్తారమైన ఆయుధ సంపద కలిగిన దేశాలు, హీనమైన చిన్నచిన్న పొరుగు దేశాలను ఆక్రమించుకోడానికి సంకోచించవని చరిత్ర చాటుతున్నట్లు అయూబ్ పేర్కొన్నారు. హిందువుల ఆధిపత్యం క్రింది ప్రస్తుత భారతీయ నాయకత్వం ఆఫ్ఘనిస్తాన్ నుండి ఇండోనేసియావరకు సామ్రాజ్యం స్థాపించాలని కోరుతున్నట్లు కూడా చెప్పారు.

ఇటీవలివరకు పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శిగా ఉండి ప్రస్తుతం సమైక్య అరబ్ రిపబ్లిక్‌లో పాకిస్తాన్ రాయబారిగా ఉంటున్న శ్రీ యస్. కె. దెహ్లవి. వారం క్రిందట ఒక ప్రకటన చేస్తూ, సోమాలియా నుండి ఇండోనేసియా వరకు భూ భాగాన్ని కలుపుకునే నిమిత్తం భారతదేశం పశ్చిమ సరిహద్దును విస్తరింపచేయాలని కోరుతున్నట్లు చెప్పారు.

భారత-చైనా యుద్ధంపై అయూబ్ అభిప్రాయం

స్వాతంత్ర్య వార్షికోత్సవ సందర్భంగా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ బుధవారం పాకిస్తాన్ రేడియోద్వారా ప్రసంగిస్తూ, భారత చైనాదేశాల మధ్య తీవ్రమైన యుద్ధం జరిగే అవకాశంలేదని చెప్పారు.

ప్రకృతి సిద్ధమైన హిమాలయ పర్వత శ్రేణుల అవరోధం, యుద్ధం ఉభయులకు వినాశకరమని ఉభయపక్షాలగ్రహింపు అందుకు కారణమని పేర్కొన్నారు.

ప్రపంచంలోని అన్ని దేశాలతో, ముఖ్యంగా ఇరుగుపొరుగు దేశాలతో శాంతియుతంగా జీవించాలని పాకిస్తాన్ ప్రయత్నించినట్లు అయూబ్‌ఖాన్ వివరించారు.

ఈ సందర్భంలో పాకిస్తాన్—చైనా సరిహద్దు ఒప్పందం, ఆఫ్ఘనిస్తాన్‌తో దౌత్య సంబంధాల పునరుద్ధరణ, ఇరాన్‌తో సరిహద్దు పరిష్కారం సంఘటనలను పేర్కొన్నారు.

దురదృష్టవశాత్తూ కాశ్మీర్ పై భారతదేశంతో పాకిస్తాన్ శాంతియుత పరిష్కారానికి రాలేకపోయిందని చెబుతూ, జానిసిద్ధంలోని కాశ్మీర్ ప్రజల శ్రేయస్సుకు పాకిస్తాన్ తన ప్రయత్నాలను విరమించక పోవడంవల్ల పెరుగుతున్న గొప్పదేశం (భారత్) ఆగ్రహానికి గురైనట్లు అయూబ్ పేర్కొన్నారు.

సభాపతిగా అబ్బాస్ రాజీనామా

నియంతృత్వానికి కొత్త రాజ్యాంగం దారి అని విమర్శ

అల్జీర్స్, ఆగస్టు 17—అల్జీరియా జాతీయ శాసనసభ సభాపతి శ్రీ ఫెర్హాట్ అబ్బాస్ తమ పదవికి రాజీనామా ఇచ్చినట్లు శుక్రవారంనాడు ఇక్కడ బహిరంగంగా ప్రకటించారు.

ఈ విషయమై జాతీయ శాసనసభ సభ్యులకు ఒక జాబు వ్రాస్తూ శ్రీ అబ్బాస్ అల్జీరియా నూతన రాజ్యాంగానికి నిరసనగా తాను ఈ రాజీనామా ఇస్తున్నట్లు తెలిపారు.

అల్జీరియా ప్రభుత్వమూ, జాతీయ విముక్తి ఉద్యమ రాజకీయ సంస్థా కలిసి రూపొందించిన ఈ నూతన రాజ్యాంగం దేశాధ్యక్షునే దేశానికి, ప్రభుత్వానికి, పార్టీకి కూడా నాయకుడుగా చేస్తూ అధికారా లిస్తున్నదనీ, అట్టి పరిస్థితిలో వాస్తవానికి ప్రజాస్వామ్యం అనేది ఏదీ ఉండదనీ, అప్పుడు ప్రజా ప్రతినిధులనబడేవారు వట్టి తోలు బొమ్మలుగా మాత్రం ఉండవలసి ఉంటుందని శ్రీ అబ్బాస్ వివరించారు.

అస్సాం—పాకిస్తాన్ సరిహద్దు గస్తీ

షిల్లాంగ్, ఆగస్టు 13—అస్సాం—పాకిస్తాన్ సరిహద్దు 600 మైళ్ళ పొడుగునా గస్తీ ఏర్పాట్లకు గానూ అయ్యే యావత్తు ఖర్చు భరించడానికి కేంద్రం అంగీకరించిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి చెప్పారు. దీనికి ఏటా దాదాపు 80 లక్షల రూపాయలు ఖర్చవుతుంది.

భారత కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవన యత్నం

నూతనదశ ఆవిర్భావానికి చిహ్నమని 'టైమ్స్' వ్యాఖ్య

లండన్, ఆగస్టు 14—భారత కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవన పథకం, భారత జాతీయ జీవనంలో నూతనదశ ఆవిర్భావానికి మరొక సూచన అని 'టైమ్స్' పత్రిక పరిగణించింది.

దాని స్వరూపం ఎలా ఉండేదీ ప్రస్తుతానికి ఊహాతీతమైన సంగతి. కాని, శ్రీ నెహ్రూ తన ప్రభావం గట్టిగా ప్రసరింపచేసిన భారతదేశం భవిష్యత్ బాధ్యతలను వహించే నిమిత్తం కొత్త శక్తి ప్రదర్శించాలని గ్రహించినట్లు మాత్రం చెప్పవచ్చునని ఆ పత్రిక ప్రకటించింది.

కేంద్ర రాష్ట్ర మంత్రివర్గాలనుండి మూకుమ్మడిగా రాజీనామాలు కోరడం ద్వారా, ఆయన (ప్రధాని) సమ్మతిమీద పాలకపక్షాన్ని మార్పు చేయబోతున్నారు. రాజీనామాలు యిచ్చిన మంత్రుల స్థానాలలో యువకులు ప్రవేశించడం వీలుఅవుతుంది. పదవీ త్యాగులు పార్టీ పునర్నిర్మాణంలో పాల్గొంటారు.

పునరుజ్జీవనంకోసం చేస్తున్న ఈ ప్రయత్నం, పునరుద్ధరణ లోపలినుండి బయలుదేరవలెనని కనీసం అంగీకరిస్తున్నట్లు 'టైమ్స్' వ్రాసింది.

హ్యూపట్టణంలో సైనిక శాసనం

బౌద్ధుల సమ్మెను అరికట్టే నిమిత్తం

సైగాన్, ఆగస్టు 16— ఇక్కడికి 400 మైళ్ళదూరానగల హ్యూ పట్టణంలో నేడు సైనిక శాసనాన్ని ప్రకటించారు.

ప్రాంతీయాధికారులు తమపట్ల అక్రమంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపిస్తూ అక్కడిబౌద్ధులు ఒక సంపూర్ణమైన సమ్మెను ప్రారంభించగానే అక్కడ సైనిక శాసనాన్ని ప్రకటించడం జరిగిందని తెలిసింది. ఈ సమ్మెను అక్కడి ప్రజలలో నూటికి తొంభైమంది అనుసరిస్తున్నారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

ఇంకొక సన్యాసి సజీవ దహనం

సైనిక శాసనాన్ని ప్రకటించడానికి మునుపు హ్యూ పట్టణంలోని ముఖ్యమైన బౌద్ధారామం ఎదుట ఈరోజు ఉదయం ఒక బౌద్ధ సన్యాసి ప్రభుత్వ మత విచక్షణ విధానానికి నిరసనగా సజీవ దహనానికి సాహసించి ఆత్మార్పణ చేశాడని అధికారయుతులైన బౌద్ధ వర్గాలవారు చెప్పారు.

గత రెండు నెలలనుండి ఇలా ప్రభుత్వ విధానానికి నిరసనగా సజీవ దహనానికి సాహసించిన బౌద్ధ సన్యాసి లోకంలో ఈ సన్యాసి ఐదవవాడు.

చైనా పాకిస్తాన్‌లు కలిసి దాడి

పంజాబ్ ముఖ్యమంత్రి అనుమానం

జుల్లుందూర్, ఆగస్టు 16— చైనా పాకిస్తాన్‌లు చేతులుకలిపి ఒకేసారి భారత దేశంపై దాడిచేసే అవకాశాలు ఉన్నాయని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాపసింగ్ కైరాన్ అనుమానం వెలిబుచ్చారు.

ఆకాశవాణిలో నిన్న రాత్రి మాట్లాడుతూ శ్రీ కైరాన్ ఇంకా ఇట్లా అన్నారు:"ప్రజలు ఏకమత్యంగా నిలిస్తేనేకాని దేశ రక్షణ సాధ్యం కాదు. చైనావారు అధికార తృష్ణతో మన సౌభాగ్యాలపై కన్నువేశారు. స్వాతంత్ర్యం కోసం రక్తాన్ని కార్చగల వారికి స్వాతంత్ర్యం ఉంటుంది. దేశరక్షణలో చావుబతుకులు రెండూ హర్షదాయకమే."

4 గురు బాలికల ఉమ్మడి ఆత్మహత్య

అల్మోరా, ఆగస్టు 16—అల్మోరా జిల్లా రాణిఖేట్ సబ్ డివిజన్‌లో మారుమూలన ఉన్న ఆరోగ్రామానికి చెందిన నలుగురు బాలికలు వరదల్లో ఉప్పొంగే కొండ వాగులోకి దుమికి ఆత్మహత్య చేసుకున్నట్లు నిన్న ఇక్కడికి వర్తమానం చేరింది.

వీరు నలుగురు ఆత్మహత్యకు ఒప్పందం చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఒక మోకుతో నలుగురు ఒకటిగా చుట్టుకొని కొండవాగులోకి దుమికారు. ఇతర వివరాలు తెలియలేదు.

ఆస్సాం-ఈశాన్య ప్రాంతాన్ని రక్షించి తీరుతాము

లోక్‌సభలో ప్రధాని శ్రీ నెహ్రూ హామీ

ఢిల్లీ, ఆగస్టు 17—ప్రధాని నెహ్రూ నిన్న సరిహద్దులో చైనా సేనల సమీకరణపై లోక్‌సభలో ప్రకటనచేసినమీదట ప్రతిపక్ష ప్రజా సోషలిస్టు సభ్యులు కొన్ని ప్రశ్నలు అడిగారు.

భారతదేశం తన పౌరాధికారాన్ని ఈశాన్య సరిహద్దు ప్రాంతానికి విస్తరింపజేసినప్పటికీ అప్పటు భారత దేశ సైనిక కేంద్రాలు లేకపోవడంవల్ల, భారతప్రభుత్వానికి ఈశాన్య సరిహద్దుప్రాంతాన్ని, అస్సాంను రక్షించే ఆలోచన ఉన్నదా అని శ్రీ హేంబారువా ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ సాయుధసేనలు ఎప్పుడు ఎక్కడ ఉండాలి అనే విషయమై తను మాట్లాడజాలమని అన్నారు. అది రక్షణ సలహాదారులు, సైనిక ఉన్నతోద్యోగులు నిర్ణయించవలసిన విషయమని చెప్పారు. కాని అస్సాంను ఈశాన్య సరిహద్దు ప్రాంతాన్ని తప్పక రక్షిస్తామని పేర్కొన్నారు.

శ్రీ హెచ్. వి. కామత్: ఏ పక్షంగంటలోనైనా భారీ దండయాత్రగా పరిణమించగల విధంగా చైనా ముప్పు హెచ్చుతున్నది. దీనిని ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం సాయుధ సేనలు కిందటనికన్నా ఎక్కువ సంసిద్ధంగా ఉన్నట్లు ప్రధాన మంత్రి హామీ యివ్వగలరా?

శ్రీ వాజ్‌పేయి: కొత్త దాడులను ఎదుర్కొనేందుకు మనం సంసిద్ధంగా ఉండవలెనని ప్రధాన మంత్రి చెబుతున్నారు. అనగా, ప్రస్తుత చలి కాలం ముగిసేంతవరకు ప్రభుత్వం ఏలాంటి కొత్తచర్య తలపెట్టడంలేదనిఅర్థమా?

శ్రీ నెహ్రూ: అది సైనిక యుక్తులకు సంబంధించిన విషయం.

రాజ్యసభలో చర్చకోసం ప్రతిపక్ష సభ్యుల అభ్యర్థన

రాజ్యసభలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్, చైనా సేనల కేంద్రీకరణపై ప్రధాన మంత్రి ప్రకటన చదివి వినిపించిన మీదట ప్రతిపక్ష సభ్యులు చర్చ జరగాలని కోరారు.

సభలో చర్చ నిమిత్తం త్వరలో తేదీనిర్ణయించాలని శ్రీ గంగాశరణ్‌సిన్హా (ప్రజా సోషలిస్టు) శ్రీ ఎం. ఎన్. గోవిందన్ నాయర్ (కమ్యూనిస్టు) శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయ్ (జనసంఘ్) అధ్యక్షుడిని కోరారు.

మొదట ఈ విషయాన్ని ప్రభుత్వంతో చర్చించి సభకు తెలియచేస్తామని అధ్యక్షుడు డాక్టర్ జకీర్‌హుస్సేన్ చెప్పారు.

నేపాల్, భూటాన్ సరిహద్దు వెంబడి, సరిహద్దు తూర్పు పశ్చిమ రంగాలలో చైనా సేనల కేంద్రీకరణలోని నిగూఢ భావాలను ప్రభుత్వం వివరించాలని శ్రీ ఎ. డి. మణి (స్వతంత్రుడు) కోరారు. నేపాల్‌లో గణనీయమైన భూభాగం చైనా ప్రాంతంగా పేర్కొంటూ చైనాప్రభుత్వం భూగోళపటాలు ప్రచురించిందని అన్నారు. నేపాల్ సరిహద్దులో చైనా సేనల కేంద్రీకరణను వారు ప్రకటించిన హక్కుకు సంబంధం ఉన్నదా అని ప్రశ్నించారు.

రక్షణమంత్రి సమాధానమిస్తూ, దానిపై ఎవరికి తోచినట్లు వారు అర్థంతీయవచ్చునని అన్నారు.

అస్సాం గవర్నర్ సలహాదారుడు లోగడ చెప్పిన ప్రకారం చైనావారు అంతర్జాతీయ సరిహద్దు రేఖను దాటిన సంగతిని ప్రధానమంత్రి ప్రకటనలో ప్రస్తావించలేదని శ్రీ వాజ్‌పేయ్ చెప్పారు.

రక్షణమంత్రి సమాధానమిస్తూ, పరిశీలన కోసం చైనా వారు ముందుకు చొచ్చుకొని వచ్చిన విషయాన్ని ప్రకటనలో ప్రస్తావించారని, ఆ చర్యలు జరిపిన మీదట నిజమని ఇటీవల ధృవపడినట్లు పేర్కొన్నారు.

9-వ శ్వేతపత్రం సమర్పణ

1963 జనవరినుండి జూలై వరకు భారత చైనా ప్రభుత్వాల మధ్య నడిచిన పత్రాలు, విజ్ఞప్తులు, లేఖలతో కూడిన 9—వ శ్వేతపత్రాన్ని ప్రధానమంత్రి నిన్న లోక్‌సభకు సమర్పించారు.

శ్వేతపత్రంలోని విషయాలు సరిహద్దుతగాదా, సరిహద్దు సమస్యలు, సంఘటనలు, ఆకాశ మండలి అతిక్రమణ, భారతదేశంలోని చైనా ప్రతినిధులు చైనా జాతీయులపట్ల అమర్యాద, చైనాలోని భారతప్రతినిధులు జాతీయుల ఆదరణ, దౌత్య ప్రతినిధి కార్యాలయం, వ్యాపార ప్రతినిధి కార్యాలయాల మూసివేతకు సంబంధించినవి.

బ్రిటిష్ ఆంగ్విలాలో క్యూబా వ్యతిరేక గెరిల్లాలు

హవానా, ఆగస్టు 16—క్యూబాకు ఉత్తర దిశనగల బ్రిటిష్‌వారి ఆంగ్విలా ద్వీపాన్నుండి బయలుదేరి క్యూబాపై పోరు సన్నాహముండి, కాస్ట్రో వ్యతిరేకులకు చెందిన రెండు గెరిల్లా బృందాలను క్యూబా తీరం గస్తీదళాలవారు అరెస్టు చేశారని మొన్న హవానా రేడియో తెలియజేసింది.

ఆంగ్విలా ద్వీపం పరిసరాలలోనుండి క్యూబా వ్యతిరేక కార్యకలాపాలకు తోడ్పాటునిచ్చేందుకు ఈ విప్లవ వ్యతిరేకులకు అనుమతి నిస్తున్నందుకుగాను బ్రిటన్‌కు క్యూబా విప్లవ ప్రభుత్వం తన నిరసనను తెలియజేయనున్నదని కూడా క్యూబా విదేశాంగ శాఖ ఒక ప్రకటన చేసింది.

పెరూప్రాంతంలో పెద్ద భూకంపం

అమెరికా భూకంప పరిశీలక సంస్థల వెల్లడి

న్యూయార్కు, ఆగస్టు 16— అమెరికాలోని భూకంప పరిశీలక యంత్రాలు నిన్న ఒక పెద్ద భూకంపాన్ని గుర్తించాయి. దీనికి బహుశా పెరూ కేంద్రంగా ఉంటుందని భావించడం జరుగుతూ ఉంది.

ఈ భూకంపం గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం 17 గంటల 33 నిమిషాలకు, అంటే భారత కాలమానం ప్రకారం రాత్రి 11 గంటల మూడు నిమిషాలకు సంభవించిందని మెసాచుసెట్స్ రాష్ట్రంలోని బోస్టన్ కళాశాలలోని భూకంప పరిశీలక యంత్రం గుర్తించింది.

ఈ భూకంపం పెరూ-ఈక్వెడార్ దేశాల సరిహద్దులలో సంభవించినట్లు తాము విశ్వసిస్తున్నామని ఆ కళాశాలలోని భూకంపశాస్త్ర వేత్త తెలియజేశారు.

లాపాజ్ నగరంవద్ద కొండలు విరిగి పడ్డాయి

లాపాజ్, బొలీవియా, ఆగస్టు 16— నిన్న ఇక్కడ ఒక పెద్ద భూకంపం వచ్చి నాలుగు సెకెండ్ల కాలంఉండింది. లాపాజ్‌నగరం వెలుపల దీని ఫలితంగా కొన్నిచోట్ల కొండలు విరిగి పడడం, కొన్ని చోట్ల భూమి పగుళ్ళువారడం జరిగింది.

చిలీలోక పెరూ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని బయలు దేరినటువంటి భూకంపం ఫలితంగానే ఇక్కడ ఈ భూకంపం సంభవించిందని తాము భావిస్తున్నామని సాన్‌కాలిక్స్‌టోలోని భూకంప పరిశీలక కేంద్రం ఉద్యోగి ఒకరు చెప్పారు.

సరిహద్దు తగాదాపై భారతదేశ వైఖరి

సమైక్య అరబ్ రిపబ్లిక్‌కు సుస్పష్టం చేయాలని ఆదుర్దా

కైరో, ఆగస్టు 16— కైరోలోని భారత రాయబారి మహమ్మద్ అజీముస్సేన్ గత 2 వారాలలో సమైక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ ఆలీ సబ్రీతో వరుసగా సంభాషణలు జరిపినట్లు తెలిసింది.

వారి సంభాషణలు భారత సరిహద్దు పరిస్థితికి సంబంధించినవని భారతీయ వర్గాలు చెప్పినవి. సరిహద్దు తగాదా పరిష్కారంకోసం కొలంబో తటస్థ రాజ్యాలు తయారు చేసిన ప్రతిపాదనలపై సంప్రదింపులు జరిపిన వారిలో శ్రీ సబ్రీ ఒకరు.

సంభాషణల సందర్భంగా భారత రాయబారి, సరిహద్దు సమస్యపై ఢిల్లీ పెకింగ్ మధ్య నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాల నకళ్ళను శ్రీ సబ్రీకి సమర్పించినట్లు తెలుస్తున్నది.

దాపరికం అంటూ ఏమీ లేకుండా తన వైఖరిని పూర్తి సంతృప్తిగా సుస్పష్టంగా సమైక్య అరబ్ రిపబ్లిక్‌కు తెలియచేయాలని భారతదేశం ఆదుర్దాగా ఉన్నట్లు భారత వర్గాలు పేర్కొన్నవి.

రక్షణకృషిపై తపాలాబిళ్ళ

సైనికులకు కృతజ్ఞతా సూచనగా జారీ

ఢిల్లీ, ఆగస్టు 16— రక్షణ కృషిని సూచించే తపాలా బిళ్ళలజారీ కార్యక్రమం క్రింద మొదటి రెండు తపాలా బిళ్ళలను—రు. 1 విలువైనది ఒకటి, 15 నయాపైసల విలువైనది ఒకటి—కేంద్ర తంతితపాలా మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం పార్లమెంటు వీధి పోస్టాఫీసులో జారీ చేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూ సందేశం పంపుతూ ఈకొత్త తపాలా బిళ్ళలను జారీ చేయడం ద్వారా వీరులు, త్యాగమూర్తులు అయిన సైనికులకు ప్రభుత్వం, ప్రజలు కృతజ్ఞత తెలుపుకొంటున్నారని పేర్కొన్నారు.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈ ఉత్సవానికి వచ్చి కొత్తతపాలాబిళ్ళలు కొన్నారు.

శ్రీ సంజీవయ్య ఢిల్లీకి పయనం

హైదరాబాదు, ఆగస్టు 17—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న రాత్రి హైదరాబాదునుండి విమానంలో ఢిల్లీకి వెళ్ళారు.

రేడియో

(సోమవారం, ఆగస్టు 19)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాతకార్యక్రమవివరణ, 6—40 ఆం.వా., 6—45 భక్తిరంజని: శ్రీ శ్రీరంగం మల్లికార్జున సుప్రభాతం, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతం, 7 20 ఈమాసపు పాట, 7—45 జి. అంజనేయులు: వీణ, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి పాటలు: ఎస్. విజయలక్ష్మి బృందం, 8—30 మంచాల జగన్నాథరావు : వీణ, మధ్యాహ్నం: 11—40 మార్గదర్శిక పాటకొలు (విజయవాడనుండి రిలే), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 మంచాల జగన్నాథరావు: వీణ, 1—30 లలిత సంగీతం: మల్లిక్. పి. వి. సుబ్బులక్ష్మి, 1—40 హి. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తావనం, 6—20 సర్గం కదంబకార్యక్రమం (హిందీ), 7—00 తె.వా., 7—15 ట్యాపికిట్, 9—00 ఆ.వా., 9—15 ఉ. వా., 9—30 వీరపూజ (విజయవాడనుండి రిలే), 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 జి. అంజనేయులు: వీణ, 2—00 వాతావరణ సూచన, గాత్ర కదంబం, జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. ఎల్. వసంతకుమారి, ఎస్. బాల మురళీకృష్ణ, సాయంత్రం : 6—30 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 టి. ఆర్. మహాలింగం: వేణువు, మారెళ్ల కేశవరావు: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, కె. ఎస్. కృష్ణమూర్తి : ఘటం, 8—40 టి. ఆర్. మహాలింగం: వేణువు, 9—25 విరామ సంగీతం, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

57.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం—కదంబ కార్యక్రమం, 7—30 అన్నవరపు రామస్వామి: వయొలిన్, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు (హైదరాబాద్‌నుండి రిలే), 8—30 రాష్ట్రగానము, 12—10 భారతదేశం: చైనా ఘాతం, 12—20 లలిత సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 అన్నవరపు రామస్వామి: వయొలిన్, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—40 హిం.వా., 1—50 తె.వా., 2—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంగీత కచేరి (హైదరాబాద్‌నుండిరిలే) 8—40 సంగీత కచేరి (హైదరాబాద్ నుండి రిలే), 9—00 ఆం. వా., 9—25 వీరపదం, 9—30 వీరపూజ (వేంకట పార్వతీశ్వర కవుల నవల ఆధారంగా) రచన: బందా కనకలింగేశ్వర రావు, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—40 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 పద్మా వరదన్: వీణ, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం : 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం.వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రం: 5—30 పద్మావరదన్: వీణ, 8—00 కమలాగోష్ఠి, 8—40 వాద్య సంగీతం, 8—55 విరామ సంగీతం, 9—00 కదంబం, 9—15 ఫక్ బహార్ రూపకం (హిందీ). (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్ పై కూడా), 9—30 బెకోట్లు నారాయణ అయ్యంగార్: వీణ, నాగూర్ అంబిలయ్యర్: మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె.వా., 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం.వా., మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం. 1—00 కదంబం, 1—30 ఆం.వా., 1—40 గీతమంజరి, 1—50 తె.వా., 2—00 మధుర గీతం, సాయంత్రం: 5—30 హిందూస్థానీసంగీతం, 6—00 ఆం. వా. 6—20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6—35 కమలాగోష్ఠి, 7—00 తె. వా., 7—15 సంగీత మాల, 7—30 అక్కొలసుబ్బ కృతులు: జానమ్మా డేవిడ్, 7—50 శ్రోతల పరిచయము, శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—00 శ్రోతలు కోరిన పాటలు 8—33. డి. కె. జయరామన్, 9—00 ఆం. వా., 9—30 వీరపూజనాటిక (విజయవాడనుండిరిలే) 10— 5 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

19 .5 మీటర్లలో: వివిధభారతి (రిలే).

స్కోప్జేలో మళ్ళీ భూకంపం

బెల్‌గ్రేడ్, ఆగస్టు 17—స్కోప్జే నగరంలో నిన్న ఉదయం మళ్ళీ ఒక పెద్ద భూకంపం సంభవించిందనీ, అయితే కొత్తగా నష్టమేదీ ఏర్పడలేదని బెల్‌గ్రేడ్ రేడియో తెలియజేసింది.

tik-20 టిక్-20 నల్లులను చంపును



కాల్గేట్ టూత్ బ్రష్
మీ దంతములను ఎక్కువ శుభ్రపరుచునట్లుగా శక్తివంతముగా తయారైనది !
4 సైజులు: ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు
★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి
అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును !

TB G/15 7

మాతృభూమి సేవకు....
నేడు, రేపు ప్రతిరోజూ... యుద్ధంలో గాని లేదా శాంతి సమయంలోగాని హీరో సైకిల్ సామ్రాజ్యానికి సేవచేస్తున్నవి, ప్రస్తుతం 150000 హీరో సైకిళ్ళు రోడ్లపై నడుస్తున్నాయి.
హీరో
మేలు సైకిళ్లు

హీరో సైకిల్ పరిశ్రమలు లూధియానా

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1,500 రూపాయల బహుమతులు

ప్రతి ఏడాదివలెనే ఈ సంవత్సరంకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలని మా పూర్తి విశ్వాసంతో కోరవలసినదిగా ఆశిస్తున్నాము.

మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400
మూడవ బహుమతి 300
రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100

దీపావళి కథల పోటీ నిబంధనలు :

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజుతో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకవైపున్నే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీ' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి తిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని తిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ: 1963 అక్టోబరు 1

RAILWAY SERVICE COMMISSION, MADRAS

EMPLOYMENT NOTICE No. 9|63|9|9

APPLICATIONS are invited for the following posts in the categories mentioned below.

FOR SOUTHERN RAILWAY

CATEGORY I: LECTURER (MECHANICAL) — Scale: Rs. 370-475. (Grant of higher initial start in pay will be considered in deserving cases). 2 Posts. (1 Post reserved for Scheduled Tribe). **Age:** Between 21 and 35 years (i.e. candidates must not have been born earlier than 2-9-1928 and later than 1-9-1942), subject to relaxation, vide para 5 below. The upper age limit is also relaxable in the case of candidates with higher qualification and experience. **Qualification:** (a) For the post reserved for ST.: M.Sc., or B.Sc., (First Class) with Physics as main and Chemistry and Mathematics as subsidiary subjects. Should possess teaching experience in any recognised Institution for at least two years. (b) For the other Post: Degree in Mechanical Engineering. (At least Second Class). Should have two years' workshop experience. Experience in Teaching desirable.

II. APPRENTICE DRAFTSMAN 'B' (ELECTRICAL): Scale: Rs. 205-280. (Stipend: Rs. 150/- p.m. during first year and Rs. 155/- p.m. during second year of training). 3 Posts. (2 reserved for Scheduled Castes). **Age:** Between 18 and 23 years (i.e. candidates must not have been born earlier than 2-9-1935 and later than 1-9-1945). **Qualification:** Passed Matriculation or equivalent examination with Diploma in Electrical/Mechanical Engineering. **Other conditions:** Candidates selected should furnish a Cash security deposit of Rs. 100/-. Women are equally eligible and are invited to apply.

III. APPRENTICE ASSISTANT DRAFTSMAN (ELECTRICAL): Scale: Rs. 150-240. (Stipend: Rs. 150/- p.m. during training period of one year.) 6 Posts (2 reserved for Scheduled Castes). **Age:** Between 20 and 30 years (i.e. candidates must not have been born earlier than 2-9-1933 and later than 1-9-1943). **Qualification:** Passed Matriculation or equivalent examination with Diploma in Draftsmanship (Electrical). Candidates possessing diploma in Electrical Engineering will be preferred. **Other conditions:** Candidates selected should furnish a cash security deposit of Rs. 100/-. Women are equally eligible and are invited to apply.

IV. MONO KEY BOARD OPERATOR: Scale: Rs. 130-212. 2 Posts. (1 Post reserved for Scheduled Castes). **Age:** Between 18 and 30 years (i.e. candidates must not have been born earlier than 2-9-1933 and later than 1-9-1945). **Qualification:** Passed Matriculation or equivalent examination. Candidates should be capable of giving output according to the standard rates on all types of work involved, should have sound working knowledge of the mechanism and adjustment of the Key Board and have a minimum of 2 years' experience as Key Board Operator. Candidates possessing a professional certificate will be preferred.

V. SUB-INSPECTOR GRADE II (BAND MASTER) — (RPF): Scale: Rs. 130-212. (Stipend: Rs. 130/- p.m. during training period of one year). 1 Post (reserved for Scheduled Castes). **Age:** Between 19 and 40 years (i.e. candidates must not have been born earlier than 2-9-1923 and later than 1-9-1944), relaxable in the case of suitable candidates. **Qualification:** Passed Intermediate or equivalent examination. (In the case of ex-Police and Military Personnel with previous experience, academic qualification may be waived but they should be able to read, write and converse in English freely and also know any one of the South Indian languages or to read and write Hindi.) Candidates should be able to orchestrate music to various instruments and play Cornet or Clarinet. Candidates with experience as a Band Master in any Band Unit will be preferred. **Minimum Physical Standard:** Height: 5' 4"; Chest Measurement: 32"-34".

VI. PROBATIONARY ACCOUNTS CLERK, GRADE I—Scale: Rs. 130-300. (Stipend: Rs. 130/- p.m. during training period of six months). 77 Posts. (14 reserved for Scheduled Castes) in the Divisions—Madras: 35 (5 for SCs); Vijayawada: 4 (1 for SCs); Guntakal: 4 (1 for SCs); Hubli: 5 (1 for SCs); Mysore: 4 (1 for SCs); Tiruchirapalli: 16 (3 for SCs); Madurai: 5 (1 for SCs); and Olavakkot: 4 (1 for SCs); **Age:** Between 18 and 25 years (i.e. candidates must not have been born earlier than 2-9-1938 and later than 1-9-1945) **Qualification:** Degree of a recognised University. Preference will be given to those who have obtained First or Second Class in M.A./M.Sc./M.Com./Honours Degree or equivalent qualification. **Other conditions:** Candidates selected will be on probation for one year during which period they will receive training on prescribed courses. On completion of training, they should appear in the first Departmental (Appendix II A) examination and, on passing the same, they will be eligible to be granted pay at Rs. 150/- p.m. The passing of the examination is a condition precedent to their confirmation as Clerk Grade I as also for their fitness for promotion. Women are equally eligible and are invited to apply.

FOR INTEGRAL COACH FACTORY

VII. HORTICULTURAL INSPECTOR—Scale: Rs. 205-280. 1 Post (reserved for Scheduled Castes). **Age:** Between 25 and 40 years (i.e. candidates must not have been born earlier than 2-9-1923 and later than 1-9-1938) **Qualification:** Degree or Diploma in Agriculture of a recognised university or school with Diploma in Horticulture granted by any recognised Institute or Horticultural Society or Fellowship of Royal Horticultural Society. Candidates must have at least 5 years experience in maintenance of gardens/nurseries in Public or recognised private enterprises. Ability to control and supervise gardeners, knowledge of various gardening operations and experience in flower shows, etc. will be additional qualification.

VIII. PHOTOSTAT MACHINE OPERATOR: Scale: Rs. 110-180. 1 Post (reserved for Scheduled Castes) **Age:** Between 18 and 25 years (i.e. candidates must not have been born earlier than 2-9-1938 and later than 1-9-1945). **Qualification:** Passed Matriculation or equivalent Examination. Candidates must be able to operate Photostat Machine efficiently. Must have knowledge of other document reproduction methods and Photography.

IX. PROBATIONARY ACCOUNTS CLERK, GRADE I—Scale: Rs. 130-300. (Stipend: Rs. 130/- p.m. during training period of six months) 4 Posts. (1 Post reserved for Scheduled Castes) Age, qualification & other conditions: Same as prescribed for Category VI above.

Note:

i Candidates who have appeared for the Degree/Diploma examination the passing of which would render them eligible for Categories I, II, III and VII may also apply. Applications of such candidates will, at the discretion of the Commission, be considered provisionally, subject to their furnishing, before 24-9-63, proof of having passed the examination.

ii The qualification and/or experience specified for each of the above categories is the minimum, and the Commission may give preference to candidates having better qualification and/or experience.

iii If SC candidates with the requisite qualifications and/or experience are not available for Categories II, III, IV, V, VII and

(Continued on next column)

(Continued from previous column)

VIII and if ST candidate with the requisite qualification and/or experience is not available for Category I, the same will, at the Commission's discretion, be relaxed if the candidates are otherwise qualified and found suitable. If, however, such SC/ST candidates also are not available, qualified candidates belonging to 'Other' Communities will be considered for Categories I, II, III, V, VII, VIII; and for Category IV, suitable raw matriculates belonging to SC community may be considered.

iv Candidates for CATEGORY VI should choose ONLY ONE DIVISION in which they desire to be appointed. They should clearly indicate the Division so chosen on the front page of Application Form. However, candidates selected are liable to be posted to Divisions other than the Division chosen by them, in the exigencies of service.

2. Candidates selected are eligible for Allowances as admissible under the Rules.

3. The number of vacancies is provisional and may vary according to exigencies.

4. Selected Trainees/Apprentices will not be allowed to withdraw from training except for any reasons which are beyond their control and, if selected for appointment against working posts on completion of training/apprenticeship, they will have to serve the Railway Administration for a minimum period of 5 years, if required by the Administration. Failure to satisfy these conditions will entail the Trainees/Apprentices refunding to the Administration the cost of training/apprenticeship. They will be required to produce an Indemnity Bond and one security to this effect before commencing training/apprenticeship.

5. The upper age limit, as on 1-9-1963, is relaxable (a) by 5 years for (i) Scheduled Castes and Scheduled Tribe candidates and (ii) for candidates of the former French Settlements in India who have been receiving their education through the medium of French for Categories I and IV to IX but upto the age limit of 30 years for Categories II and III; (b) upto 30 years for Categories II and III and upto 40 years for Categories I and IV to IX for Reservists and bona fide displaced persons from Pakistan and unliberated areas of Jammu and Kashmir; (c) upto the extent of war service and subsequent military service in continuation of war service rendered, if accompanied by certificates issued by Gazetted Officers or Magistrates for War Service candidates for Categories I and IV to IX but upto the age limit of 30 years only for Categories II and III; (d) by 3 years for repatriates from Ceylon who are Indian Citizens if accompanied by a certificate to that effect from the High commission for India in Ceylon for categories I and IV to IX but upto the age limit of 30 years for Categories II and III; and (e) according to extant orders for serving Class III and Class IV Railway employees (i.e. excluding CASUAL LABOURERS). Candidates entitled to any of these or other relaxation in age MUST indicate their claim to that effect against 'AGE' on the first page of the Application Form.

6. Applications should be submitted only on the PRESCRIBED FORM of any of the RAILWAY SERVICE COMMISSIONS obtainable in person, from important Railway stations on payment of RUPEES TWO (50 nP for SCs and ST and Displaced Persons). Forms are NOT stocked and sold in the Commission's office at Madras.

7. Free Railway Passes will be issued to (1) SC/ST candidates and (2) candidates belonging to 'Other' Communities possessing Degree in Mechanical Engineering and applying for unreserved post for Category I for their journeys when called for Test/Interview.

8. Candidates must attach to their applications (i) one untouched passport size copy of their recent photograph, duly signed by them, (ii) a statement showing details of present and previous service and experience, (iii) a self-addressed and stamped 15 nP envelope for communicating the results of their candidature, (iv) another self-addressed unstamped envelope of oblong size 9" x 4" for despatch of admission certificates and (v) all copies of the requisite certificates, duly ATTESTED, as specified in the Application Form. (No postal stamp is required to be affixed on the printed card/sheet provided in the Application Form nor is it required to be filled in as one 15 nP envelope is to be sent for communicating the results, vide (iii) above).

9. Candidates who wish to apply for more than one category must submit separate applications, complete in all respects, for each category. The number of this Employment Notice and the particular category for which the application is being sent MUST be superscribed on the Application as also on the cover containing the application.

10. In supersession of the relevant instructions printed on the application form, persons already in Government (including Railway) Service, permanent or TEMPORARY, MUST apply through proper channel. If they anticipate unavoidable delay in their applications submitted through proper channel reaching the Commission's office before the closing date, they may submit their applications on the prescribed form to the Commission direct before the closing date, simultaneously bringing this fact to the notice of their employers. Their applications will be considered provisionally by the Commission, SUBJECT TO THE CONDITION THAT THEY WILL BE ADMITTED TO THE TEST/INTERVIEW ONLY ON PRODUCTION OF A 'NO OBJECTION CERTIFICATE' FROM THEIR EMPLOYERS.

11. The Application should reach the SECRETARY, RAILWAY SERVICE COMMISSION, CATHEDRAL ROAD, MADRAS-6 before 5-30 p.m. on 9-9-1963. In the case of persons residing in Andaman and Nicobar Islands, however, their applications may reach the Commission before 5-30 p.m. on 24-9-1963.

12. Candidates are advised to study the instructions in this Notice along with those printed on the Application Form carefully, before filling in the Form. Applications (a) not properly filled in, (b) containing erasures, alterations, over-writings, etc. (c) filled in DIFFERENT ink or (d) submitted not in compliance with any of the instructions WILL be rejected. ANY FORM OF CANVASSING WILL DISQUALIFY A CANDIDATE.

E-7501.

క్రీడాలోకం:

థామస్ కప్ భారత జట్టుకు తర్ఫీదు

ఆర్థికమంత్రిచే మకాము ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 17—థామస్ కప్ పోటీలలో పాల్గొనే భారత జట్టుకు శిక్షణ మకాము ... ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడ ... ప్రారంభోత్సవం జరిపారు.

హైదరాబాదు ఆదర్శమైన వాతావరణము ఉన్నట్లే శిక్షణ కార్యాలకు విశేషంగా తగిఉన్నదని ఆటగాళ్ళు దానిని సంతోషము పుభించగలరని తాము ఆశిస్తున్నామని శ్రీ రెడ్డిగారు చెప్పారు.

భారత జట్టు సర్వత్రా విజయం సాధించగల్గనని తన ఆకాంక్షనూ, క్రీడా రంగంలో ఆటగాళ్ళు కీర్తిప్రతిష్టలు పొందాలని శ్రీ రెడ్డిగారు జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు.

థామస్ కప్ భారత జట్టు మేనేజరు శ్రీ ఎస్. ఆర్. వర్మ శిక్షణ మకాము నిమిత్తం ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ సంఘం మంచి ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. ఆటగాళ్ళు తమ శక్తి కొలది ప్రతిభను పోటీలలో ప్రదర్శించి తమ దేశ గౌరవాన్ని కాపాడుకోగలరని అన్నారు.

రాష్ట్ర బాడ్మింటన్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎల్. ఎస్. గుప్త అతిథులకు స్వాగతం చెప్పారు.

ఆపైన కొన్ని ప్రదర్శన పోటీలు జరిగాయి.

వెస్టుఇండీస్, నార్తాంప్టన్ పోటీ డ్రా

వర్షంమూలాన అంతరాయం

నార్తాంప్టన్, ఆగస్టు 16—ఇక్కడ వెస్టుఇండీస్, నార్తాంప్టన్ జట్ల మధ్య జరిగిన మూడురోజుల క్రికెట్ పోటీ చివరిరోజు వర్షం మూలాన ఆటకు అంతరాయం కలిగి డ్రా అయింది.

నార్తాంప్టన్ జట్టు గురువారం రెండోరోజు వెస్టుఇండీస్ కంటే 350 పరుగులు ఆ రెండవ ఇన్నింగ్సు వికెట్లు ... ఉండి ఆధిక్యతలో ఉన్నారు.

స్కోర్లు:—వెస్టుఇండీస్ 107. నార్తాంప్టన్షయరు 223, మళ్ళీ 4 వికెట్లకు 234.

ఆర్ట్సు కాలేజిపై ఆఫీసర్సు క్లబ్ గెలుపు

చిత్తూరులో క్రికెట్ పోటీ

చిత్తూరు, ఆగస్టు 16—ఇక్కడ మెసానిక్ గ్రౌండ్సులో ఆదివారం జరిగిన క్రికెట్ పోటీలో ఆఫీసర్సు క్లబ్ జట్టు ప్రభుత్వ ఆర్ట్సు కాలేజి జట్టును 56 పరుగుల తేడాతో ఓడించింది.

విజేతల తరపున శ్రీ కే. ఏ. అన్సారి 30, ఆ. వి. సంపత్ రావు 27 పరుగులు సాధించారు. కాలేజి జట్టులో ఆడిన వి. ఎస్. బాబురావు 22 పరుగులు సంపాదించి 25 పరుగులకు 5 వికెట్లను పడగొట్టారు.

ఆఫీసర్సు క్లబ్ 127 (కే. ఏ. అన్సారి 30, ఆ. వి. సంపత్ రావు 27 వి. ఎస్. బాబురావు 25 పరుగులకు 5 వికెట్లు) ప్రభుత్వ ఆర్ట్సు కాలేజి జట్టు 71 (వి. ఎస్. బాబురావు 22. ... 15 పరుగులకు 4 వికెట్లు. కే. ఏ. అన్సారి 18 పరుగులకు 4 వికెట్లు.)

లా విద్యార్థి గుప్తా అవుటుగాక 108

మద్రాసు, ఆగస్టు 16—కళాశాలల క్రికెట్ పోటీలో న్యాయకళాశాల జట్టు వెటర్నరీ కళాశాలతో ఆడి ... పోటీ మానివేయడం జరిగింది. లా కాలేజి 8 వికెట్లకు 320 పరుగులు చేసి ఇన్నింగ్సు ముగించుకుంది. (జి. ఎస్. గుప్తా అవుటుగాక 108 వాసుదేవన్ 36 ... 37, ... 39, ... 94 పరుగులకు 5 వికెట్లు).

వెటర్నరీ జట్టు ఆడటం.

ఇంజనీరింగ్ కాలేజి మద్రాసు టెక్నాలజి ఇన్స్టిట్యూట్ జట్టును 9 వికెట్లతోను, వివేకానంద జట్టు టి.పి.టి. ప్రింటింగ్ స్కూలును 7 వికెట్లతోను, లయోలా పి. ఎస్. జి. ఇన్స్టిట్యూట్ పైన ... గెలిచాయి.

ప్రేమ్‌జిత్‌లాల్ ఓటమి

న్యూపోర్టు, ఆగస్టు 16—భారత టెన్నిస్ ఆటగాడు ప్రేమ్‌జిత్‌లాల్ న్యూపోర్టు కాసినో లాన్ టెన్నిస్ టోర్నమెంటు మూడవ వరుస పోటీలో డన్ డెల్ (మెరిలాండ్) చేతిలో 6—2, 6—2 తో నేడు ఓడిపోయాడు.

యం. యు. సి. ఫుట్ బాల్

మద్రాసు, ఆగస్టు 16—యం.యు.సి. ఫుట్ బాల్ రెండవ వరుస పోటీకి హాజరు కావలసిన ... రాకపోవటంతో స్పోర్టింగ్ యూనియన్ జట్టు ఆట ఆడవలసిన అవసరం లేకుండా మూడవ వరుసను చేరుకుంది.

ఫాండ్సేచే 30 మైళ్ల సైకిలు పోటీ గెలుపు

బెంగుళూరు, ఆగస్టు 16—జాతీయ జూనియర్ చాంపియన్ ఆర్. ఫాండ్సే ఇక్కడ 30 మైళ్ల సైక్లింగ్ పోటీని ఒక గంట 38 నిమిషాల 3 క్షణాలలో గెలిచాడు. ద్వితీయ స్థానం సంపాదించిన మైసూరు రాష్ట్ర సైక్లిస్టుల సంఘం ... ఎం. బి. దుగ్గల్, యూ. ఆలియ స్టీవ్ రెండు మూడు స్థానాలను ఆక్రమించి పోటీలో ... నారు.

10 మైళ్ల సైకిలు పోటీలో కే. ఎం. హెచ్. ఖాన్ 39 నిమిషాల 50 క్షణాలలో పథకమును గెలిచాడు. కే. మొయినుద్దీన్, వి. కపూర్ లు రెండు మూడు స్థానాలు ఆక్రమించారు.

సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. జయకర్ ట్రోఫీని పంచి పెట్టారు.

శ్రీ నెహ్రూ విశ్వాసం

(1 వ పేజీ తరువాయి)

రణలో హాజరు కావాలని న్యాయమూర్తి శ్రీ దాసు నిర్ణయించుకున్నారు. అనేక అంశాలపై శ్రీ మాలవీయాకు అనుకూలంగా నివేదికలో పేర్కొన్నారు. కొన్ని అంశాలు అనుకూలంగా లేవు. జూన్ 10న శ్రీ దాసు తన నివేదికను నాకు అందజేశారు. ఆ నివేదిక రకమునుపే తాను రాజీనామా చేస్తానని శ్రీ మాలవీయా నాకు చెప్పారు. వారి రాజీనామాను అంగీకరించాను. నిష్పక్షికంగా, విజయానికి విరుద్ధంగా ఉంటున్నప్పటికీ, నేను పార్లమెంటుకి సభ్యుడైనా ... గౌరవంతో ఆ రాజీనామాను ఆమోదించాను. చాలా విచారంతో ఈ నిర్ణయం చేశాను. శ్రీ దాసు నివేదికను అనేక కారణాల దృష్ట్యా నేను సభవారి ముందు ఉంచలేదు. ఈ నివేదికను బహిర్గతం చేయరాదనీ, అది పార్లమెంటులో చర్చించరాదనీ, అనే షరతులపైనే న్యాయమూర్తి ద్వారా విచారణ సాధ్యమయింది. ప్రధాన మంత్రిగా నా బాధ్యతను నిర్వర్తించటంలో నాకు సహాయపడటానికే ఈ రహస్య నివేదిక తయారుచేయటం జరిగింది. న్యాయమూర్తి నివేదికను చర్చించటం కూడా వారి పదవికి మర్యాద చేసినట్లు కాదు. పైగా కొన్ని అభియోగాలు న్యాయస్థానాలలో విచారణకు రానున్నవి—చర్యలు జరుగుతున్నాయి. ఈ స్థితిలో ఈ న్యాయమూర్తి నివేదికను బయటపెట్టరాదని అనుకుంటాం."

సమగ్ర విచారణ జరగటం అవసరం

శ్రీ కృపలానీ, శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ ఈ విషయమై సమగ్ర విచారణ జరగాలనీ, అప్పుడుగాని, వ్యవహారం అంతా స్పష్టం కాదని అన్నారు.

శ్రీ వాజ్‌పేయ్:—సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఇట్లా వ్యక్తిగతంగా విచారణ జరపటం సముచితమేనా?

శ్రీ హేంబరువా:—బహిరంగంగా న్యాయవిచారణ జరగాలి.

శ్రీ నెహ్రూ:—కొందరు సాక్షులను పిలవటానికివీలులేక పోయింది. దీనికి కారణం, వేరే న్యాయస్థానంలో విచారణ జరుగుతూ ఉండటం. అటువంటి వారిని, ఈ విచారణకు పిలవటం ఉచితం కాదు. న్యాయస్థానంలో విచారణానంతరం తగు చర్యలు తీసుకుంటాం. కాని శ్రీ మాలవీయాకు సంబంధించినంతవరకూ మరే చర్యా అవసరమని నేను అనుకోను.

శ్రీ ద్వివేది:—శ్రీ దాసు సమర్పించిన నివేదికలోని 70 పేరా గ్రాఫులలో, నాలుగైదు పేరా గ్రాఫులలో మాత్రమే వ్యక్తిగతమైన విశేషాలున్నాయనీ, అందువలన ఆ నివేదికను వెల్లడించలేదని తెలుస్తున్నది. ఆ నాలుగైదు అంశాలనూ మినహాయించి, ప్రచురించవచ్చును గదా?

శ్రీ నెహ్రూ:—నివేదికను బహిరంగం చేయటానికి ప్రధాన న్యాయమూర్తి ఒప్పుకోలేదని ముందే చెప్పాను. మళ్లీ అడిగారు. కానీ న్యాయమూర్తి శ్రీ దాసు అందుకు ఒప్పుకోలేదని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు—దానికి కారణం నివేదికలో చాలాభాగం ముఖ్యమైన సిఫార్సులు ఉండటమే.

డాక్టర్ లోహియా:—ఆరు ఆరోపణలలో రెండు ఆరోపణలు శ్రీ మాలవీయాకు వ్యతిరేకంగా ఉన్నవని ప్రధాని చెప్పటం వలన, కుతూహలం హెచ్చు అవుతున్నది. అందువలన ప్రమాదం పెరిగింది.

శ్రీ కృపలానీ:—ఇది శ్రీ మాలవీయా ప్రవర్తనపైన కళంకం అవుతుందా? అయితే ఈ విషయమై తగు దర్యాప్తు జరిపించి, న్యాయం కలుగజేస్తారా? లేకుంటే, దీనిలో ఏదో ఉన్నదనీ, దానిని కప్పిపెట్టటానికే, ఈ రాజీనామాను ప్రధాని ఆమోదించారని ప్రచారం అవుతుంది. పైగా తన తరపున న్యాయవాది హాజరుకావడానికి న్యాయమూర్తి ఒప్పుకోలేదని శ్రీ మాలవీయా చెప్పారు. అందువలన శ్రీ మాలవీయాపై కళంకం లేకుండా మాసుకోవటం అవసరం అవుతుంది కదా. శ్రీ మాలవీయా శ్రేయస్సుకోసమే విచారణ జరగాలి.

శ్రీ ఎన్. జి. రంగా:—ప్రధాన మంత్రికి శ్రీ మాలవీయా నిజాయితీపైన విశ్వాసం ఉన్నది. మరి వారి రాజీనామాను ఎందువలన ఆమోదించారు? శ్రీ దాసు నివేదిక ఫలితంగా ఈ రాజీనామాను ఆమోదించారా? లేక శ్రీ మాలవీయా కొన్ని ప్రమాణాలను అనుసరించి వ్యవహరించలేదని వారి రాజీనామాను ఆమోదించారా?

శ్రీ కామత్:—ఇట్లా ఒక న్యాయమూర్తిచే వ్యక్తిగతంగా విచారణ జరిపించడం న్యాయం కాదు. అందువలన, ఈ ... నివేదికను సభవారికి అందజేయాలి.

శ్రీ నెహ్రూ:—లభించిన కాగితాలూ, సాక్ష్యాలను బట్టి శ్రీ దాసు ఈ విచారణ జరిపినారని, వాటిని ఆధారం చేసుకుని కొన్ని నిర్ణయాలకు వచ్చినారనీ, ముందే చెప్పాను. కాగితాలూ, అన్ని సాక్ష్యాలూ వారు స్వీకరించారు. ముఖ్యసాక్షులు, అసలు అభియోగాలలో సాక్ష్యులుగా ఉన్నారు కాబట్టి, వారిని పిలవటం ఉచితం కాదనుకున్నారు. అందువలన నివేదిక, మొదట లభించిన సాక్ష్యాన్ని ఆధారం చేసుకుని తయారైనది. వారి నిర్ణయాలు ఆరు—వాటిల్లో, రెండు మాలవీయాకు ప్రతికూలంగా ఉన్నాయి. అందువలన, శ్రీ మాలవీయా నిష్పక్షిక ప్రవర్తనకు కళంకం లేదని నేను విశ్వసించాను. ఈ రాజీనామా బలవంతంగా యిప్పించినది కాదు. ఆరోపణలు వెలువడకముందే శ్రీ మాలవీయా రాజీనామా చేశారు. తర్వాత, శ్రీ దాసు నివేదిక రాకముందే రాజీనామా ఇచ్చారు. ఈ నివేదికాంశాలు అంత్యనిర్ణయాలు కావు. ఈ వ్యవహారంపై బహిరంగ విచారణ సాధ్యం కాదు. కొన్ని అభియోగాలు ... న్యాయస్థానాల విచారణలో ఉన్నాయి. ఈ విచారణ ఫలితాలు ఎట్లా ఉంటాయో చూస్తాము. వేచిఉండి, అవసరమైనప్పుడు చర్య తీసుకుంటాము. కాని శ్రీ మాలవీయాకు సంబంధించినంతవరకూ, మరే చర్య అవసరమని నేను అనుకోను.

ఢిల్లీ, ఆగస్టు 17—స్కోప్జీ భూకంపంలో మరణించినవారి కుటుంబాలకు, యుగోస్లావియా ప్రజలకు సంతాప సానుభూతులు తెలియజేస్తూ ప్రధాని నెహ్రూ పంపిన సందేశానికి యుగోస్లావియా అధ్యక్షుడు టిటో కృతజ్ఞత తెలియజేశారు. శ్రీ టిటో నుంచి నిన్న శ్రీ నెహ్రూకు సందేశం వచ్చింది.

రవాణా సిబ్బంది సానుభూతి సమ్మె

(1 వ పేజీ తరువాయి)

ప్రతిరోజూ దాదాపు 980 బస్సులు, 40 ట్రాములు నడుపుతున్నది.

సమ్మె నాటికి నూరుపాళ్లు విజయవంతం అయినట్లు హింద్ మజ్దూర్ పంచాయత్ ప్రతినిధులు నేటి ఉదయం చెప్పారు. సంస్థ ఉద్యోగులు మాత్రం ఆ మాట నిజం కాదని అన్నారు. కాని ఎంతమంది పనుల్లోకి వచ్చింది చెప లేదు. నేటి ఉదయం 10 గంటలకు దక్షిణ బొంబాయిలో దాదాపు 50 బస్సులు మామూలు సిబ్బందితో నడుస్తున్నవని అధికారవర్గం పేర్కొన్నది.

కాని గంట తర్వాత సంస్థ ఉన్నతోద్యోగి మాట్లాడుతూ నాటికి 90 మంది సిబ్బంది పనులకు హాజరు కాలేదని, అందువల్ల కొన్ని ముఖ్యమార్గాలలో నామకార్థంగా బస్సులు నడప దలచుకున్నట్లు చెప్పారు.

ప్రతిరోజూ ఈ సంస్థ బస్సులలో సగటున మొత్తంమీద 17,50,000మంది ప్రయాణం చేస్తారు.

సానుభూతి సమ్మెవల్ల పై సంస్థకు చెందిన రవాణాభాగంలో 11 వేల మంది, కార్ఖానా సిబ్బంది 5,000, గుమాస్తాలు 3 వేలమంది, విద్యుత్ సరఫరా విభాగం సిబ్బంది 2 వేలమంది, నౌకర్లు కావలాదారులు 1000 మంది పనులకు హాజరు కాలేదు.

మరికొన్ని అరెస్టులు

ఈ లోగా నగర పాలక సంఘ సిబ్బంది సమ్మె నడుస్తున్న మునిసిపల్ మజ్దూర్ సంఘ ప్రతినిధి మాట్లాడుతూ నేటి ఉదయం సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ విఠల్ మహాత్రే తో సహా 35 మంది కార్మికులను వారి ఇండ్ల నుండి అరెస్టు చేసినట్లు చెప్పారు. కాని అధికారపూర్వకంగా ఈ వార్త వెంటనే ధృవపడలేదు.

నగర పాలక సంఘ సిబ్బందిలో పనులకు తిరిగి వచ్చే వారిసంఖ్య పెరిగినట్లు సంఘ అధికారులు చెప్పారు. నగరంలోని పౌర ఆస్పత్రులు దాదాపు మామూలుగా పనిచేస్తున్నవని కూడా చెప్పారు.

నేటి మధ్యాహ్నం వరకు 6 రోజులుగా సాగిన సమ్మె సందర్భంగా 700కు పైగా అరెస్టులు జరిగినవి.

మునిసిపల్ మజ్దూర్ సంఘ నాయకులను అరెస్టు చేయడంతో హింద్ మజ్దూర్ పంచాయత్ సమ్మెకు నాయకత్వం చేపట్టింది.

బస్సు రవాణా బంద్ కావడంతో బొంబాయిలోని 4 వేల టాక్సీలకు నేటి ఉదయం గిరాకీ ఏర్పడింది. కాని టాక్సీసిబ్బంది సంఘం కూడా హింద్ మజ్దూర్ పంచాయత్ నాయకత్వం క్రింద ఉన్నది. ఈ సంఘం నేటి మధ్యాహ్నం సమావేశమై నగర పాలక సంఘ సిబ్బంది సమ్మెకు ఎలా సహాయపడటం అని ఆలోచించారు.

బస్సుప్రయాణీకులసౌకర్యం కోసం నగర శివార్లలో నేటి ఉదయం అదనంగా 31 రైళ్లు నడిపినవి. రైల్వేలు తగిన ఏర్పాట్లు చేశారు.

కొన్నిచోట్ల లారీల వారు స్వల్ప ఛార్జీలతో ప్రయాణీకులను తీసుకొని పోతున్నారు.

సానుభూతి సమ్మెను 4 రోజులు—అనగా 20 తేదీ అర్ధరాత్రివరకు జరపాలని విద్యుత్ సరఫరా—ట్రాంబండ్ల సంస్థ కార్మిక సంఘం నిశ్చయించింది.

ప్రభుత్వం క్రూరమైన తన విధానాలను కొనసాగించే ఎడల ఇతర కార్మికులు కూడా సమ్మె చేసే విషయం ఆలోచించ వలసి ఉంటుందని హింద్ మజ్దూర్ పంచాయత్ ప్రతినిధి చెప్పారు.

నిన్న బొంబాయి మజ్దూర్ సంఘర్షణ సమితి అత్యవసర సమావేశం జరిపి కొత్త అరెస్టులు, ప్రభుత్వ వైఖరి ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని సమీక్ష చేసింది. ఈ సమితి ఆగస్టు 20 తేదీ బొంబాయి అంతటా లాంఛనంగా ఒక రోజు సమ్మె జరుపుతుంది. ప్రజాసోషలిస్టు నాయకత్వం క్రింది హింద్ మజ్దూర్ సభ, సోషలిస్టు నాయకత్వం క్రింది హింద్ మజ్దూర్ పంచాయత్, జనసంఘ నాయకత్వం క్రింది భారతీయ మజ్దూర్ సంఘ్, స్వతంత్ర వామపక్ష సమైక్య కార్మిక సభ సమితిలో సభ్యులు. నగర పాలక సంఘం సిబ్బంది సమ్మెను వీరు బహిరంగంగా బలపరిచారు. అంతే గాక పోలీసు నిషేధాజ్ఞలను లాంఛనంగా ఉల్లంఘించారు.

కార్మిక నాయకులకు జామీను నిరాకరణ

నిన్న మొన్న అరెస్టు చేసిన సోషలిస్టు కార్మిక నాయకులు శ్రీ మధులిమాయే ప్రభృతులు 5 గురికి న్యాయాధికారులు జామీను నిరాకరించినట్లు మహారాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ పి. కె. సావంత్ చెప్పారు. నిన్న అరెస్టుచేసిన వారిని ఆగస్టు 22 వరకు, మొన్న అరెస్టు చేసిన వారిని 20 తేదీ వరకు నిర్బంధంలో ఉంచాలని ఉత్తర్వు చేశారు.

పనుల్లోకి తిరిగి రాదలచిన కార్మికులకు రక్షణ ఇచ్చే నిమిత్తం కిర్కినుండి ప్రత్యేక సాయుధ పోలీసు దళాలను రప్పించినట్లు శ్రీ సావంత్ వెల్లడించారు.

ఆగస్టు 20 తేదీ బొంబాయి నగరంఅంతటా సాధారణ సమ్మె జరిపించేందుకు ఏర్పడిన మజ్దూర్ సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి నిన్న పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, సాధారణ సమ్మె తేదీ లోగా నగర పాలక సంఘ సిబ్బంది సమ్మె పరిష్కారం గురించి చర్చించే నిమిత్తం ప్రభుత్వం త్రైపాక్షిక సమావేశం ఏర్పాటుచేయాలని కోరారు.

మహారాష్ట్ర కార్మిక మంత్రికి తాను ఈ మాట చెప్పినట్లు వెల్లడించారు.

మైసూరు పారిశుద్ధ్య సిబ్బంది సమ్మె

మైసూరు, ఆగస్టు 17—తమ కోర్కెలు తీర్చనందున నిన్నటి నుండి ఇక్కడి పారిశుద్ధ్య మేస్త్రీలు 24 మంది, 900 మంది పనివాళ్ళు, పాకీపనివారు నిరవధిక సమ్మె ప్రారంభించారు.

ఆ తర్వాత వీధులు వూడ్చేవారు శాంతియుతంగా ఉత్సవం జరిపారు.

కరువుభత్యం హెచ్చించాలని పురపాలకసంఘ అధ్యక్షులను చేసిన విజ్ఞప్తిని ... వారు ... చేయుచున్నారు.

రేడియో ఒప్పందం వెనక జరిగినకథ

శ్రీగోపాలరెడ్డిచే మొదటి సారిగా వివరాల వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 17—

'వాయిస్ ఆఫ్ అమెరికా'తో కుదుర్చుకున్న ఒప్పందంలో వివాదాస్పదమైన కొన్ని అంశాలను సమాచార ఆకాశవాణి శాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డి ప్రప్రథమంగా నిన్న తన శాఖకు చెందిన పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘ సమావేశంలో వెల్లడించారు.

ఈ విషయం చర్చనీయాంశాలలో లేకపోయినప్పటికీ, సమావేశంలో హెచ్చుభాగం ఈ ఒప్పందాన్ని గురించే చర్చించారు. ఈ ఒప్పందం వెనక జరిగినకథ అంతా చెప్పితేగానీ మరొక విషయంపై చర్చించేదిలేదని సభ్యులు నిరాకరించారు. ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని గుట్టుగా వుంచుతున్న తీరుపై ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ గంగా శరణ్ సిన్హా తీవ్రంగా విమర్శించారు.

ఈ ఒప్పందంలో మూడు ముఖ్యమైన షరతులున్నట్లు శ్రీ గోపాలరెడ్డి చెప్పారు. ఒకటి ఈ ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పడం, నిర్వహించడం భారతీయ సిబ్బంది చేయాలి. రెండు—వాషింగ్టన్‌లో నిర్వహించే కార్యక్రమాలను మాత్రమే 'వాయిస్ ఆఫ్ అమెరికా' ఈ ట్రాన్స్‌మిటర్ ద్వారా పునఃప్రసారం చేయాలి. మూడు ప్రసారాలను ఆగ్నేయాసియా దేశాలకు ఆయా భాషల్లో నిర్వహించాలి. భారతదేశంనుంచి ప్రసారం చేస్తున్నట్లు ప్రకటన చేయకూడదు.

ఇది వెయ్యి కిలోవాట్ల శక్తిగల మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్. కోటి రూపాయలు చెల్లించిన మీదట దీనిని ఇచ్చారు. ఇది భారత ప్రభుత్వపు అదుపు అజమాయిషీలో ఉంటుంది. కార్యక్రమాల వత్తిడి ఎక్కువగా ఉండేవేళల్లో, రోజుకు మూడు గంటలు "వాయిస్ ఆఫ్ అమెరికా" దీనిని ఉపయోగించుకుంటుంది. మిగతా వేళల్లో ఆకాశవాణి ఉపయోగించుకుంటుంది.

భారత కార్యక్రమాలను ఈ ట్రాన్స్‌మిటర్ నుంచి అన్ని వైపులకు ప్రసారం చేస్తారు. పాకిస్తాన్‌ను ఉద్దేశించి ఏమీ ప్రసారం చేయరు. ఎందుకంటే దీనికి ఇప్పుడున్న ట్రాన్స్‌మిటర్లే చాలు.

చైనా దురాక్రమణ జరిపిన వెంటనే భారత ప్రభుత్వం చైనా ప్రచారాన్ని ప్రతిఘటించడానికి శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ అవసరమని భావించిందనీ, చైనావద్ద మొత్తం 30 వేల కిలోవాట్ల శక్తిగల ట్రాన్స్‌మిటర్లు వున్నాయనీ భారతదేశపు ట్రాన్స్‌మిటర్ల శక్తి మొత్తం 1600 కిలోవాట్లు మాత్రమేననీ శ్రీ గోపాలరెడ్డి చెప్పారు. క్రిందటి మార్చి నెలలో 'వాయిస్ ఆఫ్ అమెరికా' డైరెక్టర్ ఢిల్లీకి వచ్చిన సందర్భంలో మొదటగా ఈ ప్రతిపాదన చేశారనీ, అప్పుడు ఈ విషయం ఆకాశవాణి డైరెక్టర్ జనరల్‌తో సంప్రదించవలసిందిగా ఆయనకు చెప్పడం జరిగిందనీ శ్రీ రెడ్డి తెలియజేశారు.

విదేశీ రేడియో ప్రసార సంస్థలతో కార్యక్రమాల మార్పిడికి ఏర్పాట్లు ఇంతవరకు మూడే ఉన్నాయనీ, వాటిలో 'వాయిస్ ఆఫ్ అమెరికా' కూడా ఒకటనీ వారు చెప్పారు. కార్యక్రమాల అంశాలను పరిశీలించి, మనకు అభ్యంతరంలేని వాటిని మాత్రమే ఎంచుకుని పునః ప్రసారం చేయవచ్చుననీ, ఫలానాచోటు నుంచి వీటిని పునః ప్రసారం చేస్తున్నట్లు ప్రకటించేదిలేదనీ ఆయన స్పష్టం చేశారు.

సిరాజుద్దీన్ అప్పీలుకు అనుమతి నిరాకరణ

ఢిల్లీ, ఆగస్టు 14—పంజాబ్ హైకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా శ్రీ మహమ్మద్ సిరాజుద్దీన్ అప్పీలు చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిన్న నిరాకరించింది. 'సిరాజుద్దీన్ అండ్ కంపెనీ'కి కొన్ని పత్రాలను తిరిగి ఇవ్వాలని కోరుతూ పంజాబ్ హైకోర్టు ఉత్తర్వు చేసింది.

1959 లో ఈ కంపెనీనుంచి స్వాధీనం చేసుకున్న కొన్ని పత్రాలు ... ఆధీనంలో వున్నాయి.

కడపనుంచి కొత్త బస్సు సౌకర్యాలు

కడప, ఆగస్టు 17—కడపనుంచి శ్రీశైలానికి శ్రీశైలం దేవస్థానంవారు ఆగస్టు 10 నుంచి బస్సులు నడుపుతున్నారు. కడపలో ఉదయం 10—30 కు బయలుదేరిన బస్సు, శ్రీశైలానికి సాయంత్రం 6 కు చేరుతుంది. శ్రీశైలంలో ఉదయం 8 కి బయలుదేరి కడపకు సాయంత్రం 5 కు చేరుకుంటుంది. ఆగస్టు 12 నుంచి బెంగుళూరుకు బస్సు రవాణా ప్రారంభమయింది. కడపలో ఉదయం 6 కు బయలుదేరిన బస్సు, బెంగుళూరుకు మధ్యాహ్నం 2 కు చేరుకుంటుంది. (ఆం. వి.)

శ్రీ వేంకటేశ్వర ప్రథమ ఎం. బి. బి. ఎస్. ఫలితాలు

తిరుపతి, ఆగస్టు 17—శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం జూలైలో నిర్వహించిన ప్రథమ ఎం. బి. బి. ఎస్. రెండవ పార్టు (కొత్త నిబంధనలు) పరీక్షా ఫలితాలు:—

అనాటమీ, ఫిజియాలజీ కెమిస్ట్రీ: 1 నుంచి 5 7 నుంచి 16 18 19 21 నుంచి 28 29 నుంచి 4...

సారవాక్కు సమితి పరిశీలకుల రాక

పోలీసులతో మలయాసియా వ్యతిరేకుల ఘర్షణలు

కూచింగ్, ఆగస్టు 16—మలయాసియాలో సారవాక్ ప్రాంతాన్ని చేర్చే విషయమై ఇక్కడి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొనే నిమిత్తం సమితి పరిశీలక బృందం నేడు ఇక్కడికి రానున్నది. ఇక్కడి మలయాసియా వ్యతిరేక వర్గాలవారు ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనల సందర్భంలో పోలీసులకూ చైనీయులకూ ఘర్షణలు జరిగాయనీ, పలువురు చైనీయులు స్వల్పంగా గాయపడ్డారనీ, 13 మంది చైనీయులను పోలీసులు అరెస్టు చేశారనీ తెలిసింది.

ఈ సమితి బృందం ఇక్కడికి వచ్చిన సమయంలో ఇక్కడ ఏలాటి బహిరంగ సమావేశాలూ, ప్రదర్శనలూ జరపకూడదని, సారవాక్ ప్రభుత్వం మున్ను ఒక నిషేధాన్ని ప్రకటించింది.

మార్కెట్ ధరలు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 17—

వెండి 1 కిలోగ్రాము రూ. 235—00
చిల్లర ధర 10 గ్రాములు రూ. 2—35

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా
కొత్త వంట రూ. 77—00
ఐల్సు రూ. 78—00
మేలు రకం రూ. 80—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ దాసువద్ద మొంకంతో తూకరికి రూ. 184—00
1964 జనవరి వాయిదా రూ. 174—00
(వాయిదా)
ఆముదం బజారు రేట్లు, తిరుత్తన్నూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర రూ. 143—00
సేలం కమలము హూండవార్కు
16-6 కిలోగ్రాముల డబా 1 కి రూ. 26—00
కొబ్బరినూనె ఒక టిన్ను 16—06
కిలోగ్రాముల డబా వనస్పతి
ఎస్. ఎస్. రూ. 48—25
రాజా, అరేవ్ రూ. 47—50
పెసలు 72 కిలోగ్రాముల బస్తా
పెల్లకోర్ రకం రూ. 31—50

న్యూయార్కు పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 16—
నేటి ప్రారంభ ధర 33-45
నేటి ముగింపు ధర 33—38

ఎం. ఎస్. రామయ్య కాలేజి ఆఫ్ యింజనీరింగ్

బెంగుళూరు-12.

కాలేజిలో యింకను ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకొనుటకు అనుమతి యివ్వబడినందున, ఫస్టు ఇయర్‌కు కొన్ని సీట్లు దొరకును. ఇదివరకే దరఖాస్తులు పంపిన అభ్యర్థులు స్వయంగా వెంటనే కాలేజీతో విచారించండి.

ప్రిన్సిపాల్.

మూలవ్యాధి ఇంక సమస్య కాదు

కొత్త నివారణ పదార్థము, దురద, మంట, మరియు నొప్పిని నివారించి మొలలను అణచివేయుచున్నది అని బాధితులు తెలుపు చున్నారు.

ప్రపంచ ఖ్యాతి గాంచిన రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఒక కొత్త ఔషధ పదార్థమును కనిపెట్టినది. అది నొప్పి లేని కొత్త విధానమున మొలలను అణచివేసి మూలవ్యాధిని నివారించుచున్నది. అది విస్మయాత్మకంగా దురదను, మంటను పోగొట్టి, ఎగిరిన మొలలను వేగంగా కరిగింపచేయును, ఆ సమయమున మందే మొలలను అణగిపోవును.

శాస్త్ర పరిశోధకులలో ఆశ్చర్యకరమైన పరిశీలనలు ఈ పదార్థమును ... — 10..20 ఏళ్ళ ... మందియు ... ఈ అద్భుత నివారణ అనేక మాసములవరకు ...

... 'మూలవ్యాధి ఇంక సమస్య కాదు' ...

ఈ కొత్త ప్రశంసనీయమైన కొత్త నివారణ ఔషధ పదార్థము (బయోడైన్®) ఇది వెంటనే మొలలను వేగంగా నివారించి. ఆరోగ్యవంతమైన కండరములు పునర్ వృద్ధిని ఫలితమిస్తుంది. ఇది ప్రిపరేషన్ హెచ్.® అనే ఆయింట్‌మెంట్ రూపంలో లభించుచున్నది. ప్రిపరేషన్ హెచ్. చిరిగిన మొలలను అణచివేయుటలో పాటు నొప్పి లేకుండా కరిగించి శుభ్రపరచును. మూలవ్యాధికి ముఖ్యకారణమైన అంటును నిరోధించును.

ఉచిత పుస్తకం

మీరు మూల వ్యాధివల్ల బాధపడుతున్న యెడల "ప్రిపరేషన్ హెచ్" ... ఉచిత పుస్తకం కొరకు నేడే ఈ చిరునామాకు వ్రాయండి: డిపో. ... మేనర్స్ అండ్ కం., ... పోస్టు బాక్స్ నం. 576, బొంబాయి-1

ప్రిపరేషన్ హెచ్®

ఆయింట్‌మెంటు మందు షాపుల్లో.

టెండరు నోటీసు

గంగాధరనెల్లూరు పంచాయతీ సమితి

గంగాధర నెల్లూరు పంచాయతీ సమితిలోని క్రింద తెలిపిన పనులు నిర్వహించుటకుగాను సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్లవద్దనుండి గంగాధరనెల్లూరు పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగారిచే కోరబడుచున్నవి. సదరు టెండర్లు 29—8—63 తేదీ పగటుంకాలము 4 గంటలవరకు తీసుకొనబడి, అదేరోజు సాయంకాలము 5 గంటలకు టెండరర్ల యెదుట గాని, వారిచే అధికారము పొందబడిన ఏజెంట్ల యెదుటగాని, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లేక అధికార మివ్వబడిన యితరులచే గాని తెరువబడును. టెండరు ఫారము పొందగోరువారు నిర్ణీత పైకము సరియగు అమ్మకపు పన్ను సమితి పద్దుకు చెల్లించిన, చెలాను జతపరచిన దరఖాస్తు ద్వారా సమితి కార్యాలయములో పని చేయు అన్ని రోజులలోను పొందవచ్చును. సదరు పైకము ఎట్టి పరిస్థితులలోను వాపసు చెల్లించబడదు.

టెండర్లు తీసికొనుటకు నిర్ణయించబడిన తేదీ అసాధారణ సెలవు రోజు అయినచో మరుసటి రోజు యథావిధిగా పై చెప్పిన కాలములో తెరువబడును.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌వారికి కారణము తెలుపకనే ఏ ఒకటి లేక మొత్తం టెండర్లను నిరాకరించుటకు అధికారము గలదు.

అమ్మకపు, రాబడి పన్నులు పూర్తిగా చెల్లించినటుల తెలుపు సర్టిఫికెట్లు జతపరచి పంపవలెను.

ప్రతి టెండరర్ ఎర్నెస్టుమనీ డిపాజిట్టు పైకమును క్రింద తెలిపిన పనులకు వాటి వాటి ఎదురుగా తెలిపినమేరకు సమితి పద్దుకు చెల్లించిన ట్రెజరీ చెలాను లేక నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గారి పేరున నమోదు కాబడినవి జతపరచి పంపవలయును. వేరువేరు పనులకు వేరువేరు చెలానులను పంపవలెను. బ్యాంకు డ్రాఫ్టులు, చెక్కులు ఎట్టి పరిస్థితులలోను చెల్లబడవు.

పనుల నెంబరు	పని పేరు	టెండరు దరఖాస్తు వెల	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు	పూర్తిచేయుటకు నిర్ణయించిన తేదీ	కంట్రాక్టు విధము	ఎస్టిమేటు విలువ
1	2	3	4	5	6	7
1.	100 గొల్లపల్లి గ్రామం చెంగల్‌రెడ్డి కుంటకు మరమ్మతు.	5—10	70—00	31—3—1964	ఎల్. ఎస్.	2,700
2.	అనంతాపురం గ్రామం కుర్చివేడు చెరువుకు మరమ్మతు.	5—10	135—00	31—3—1964	„	5,400
3.	రెంబం గ్రామం ఎర్రప్ప చెరువు పునరుద్ధరణ.	5—10	125—00	31—3—1964	„	5,000
4.	నారగల్లు గ్రామం నంజీవిరాయని చెరువు పునరుద్ధరణ.	5—10	70—00	31—3—1964	„	2,700
5.	ఆగుంద్రం పాస్సి రోడ్డు 3½ మైలు వరకు మరమ్మతు చేయుట.	5—10	190—00	31—4—1964	„	7,500

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్,
గంగాధర నెల్లూరు.

ఆంధ్రప్రభ కళా సాహిత్య విజ్ఞాన వేదిక

గాంధీపథం
ప్రభాకర్‌జీ డైరీ నుంచి

తులసీ పూజ

ఆశ్రమంలో పాయిఖానాలు శుభ్ర పరచటమనేది ఒక పవిత్ర కార్యంగా భావించబడుతూ ఉండేది. అవి అక్కడ రెండు వరుసలుగా ఉన్నాయి. ఉత్తరపువరుస, [illegible] ఉపయోగించుకుంటారు. ఒక రోజు ఒక వరుసను, రెండవ రోజు రెండవ వరుసను ఇలా బాగు చేస్తారు. ఒక వరుస శుభ్రపరిచేనాడు రెండవ వరుస ఉపయోగంలో ఉంటుంది. పీపాలో బొగ్గు పద్ధతి అనుసరించి పెట్టారు. ప్రతి అరలో రెండు బాల్టీలుంటాయి. ఒకటి, 'ఒకటికి', రెండవది 'రెంటికి', జల్లించిన మట్టి ప్రక్కన ఉంటుంది. దానితో దాన్ని కప్పుతారు.

బాపూజీ కుటీరంలోని పాయిఖానాను శ్రీజరీ అని పిలుస్తారు. కదా? అక్కడలయన పత్రికలు, పుస్తకాలు చదువుతారు. ఇదే అలవాటు ఆశ్రమ వాసులు కూడా నేర్చుకొన్నారు. వాళ్ళూ, పత్రికలూ, పుస్తకాలూ పట్టుకు వెళ్తారు కొందరు.

క్రొత్తగా ఆశ్రమానికి వచ్చినవాళ్లకు — వాళ్ళు పెద్దలుకానీ పిన్నలుకానీ — మొదట పాయిఖానాల పారిశుద్ధ్యం పని ఇస్తారు. ఇది ఒకపరీక్ష! ఆశ్రమానికివచ్చేవారి అంతస్సులను పరీక్షించే గీటురాయి. బాపూజీకి ఈపని ప్రియతమమైనది. 'సబర్మతినుండి సేవాగ్రాం దాకా!' వారీ పని స్వయంగా చేస్తుండేవారు, తక్కినవారితో పాటు. సేవాగ్రాంలో కొన్ని సంవత్సరాలపాటు చేశారు. అప్పుడప్పుడు ప్రార్థన సమావేశాల లోనూ, ఇతర సమావేశాలలోనూ, పాయిఖానాల నేవిధంగా వాడవలసిందీ మొదలైన వివరాలను ఆశ్రమవాసులద్వారా అందరికీ తెలియపరుస్తుంటారు.

యువకుడైన డాక్టర్ ఓం ప్రకాశ్‌గుప్త (యం. ఏ., ఎల్. ఎల్. బి (డి.లిట్) బెనారస్ విశ్వ విద్యాలయంనుండి సరాసరి ఆశ్రమానికి వచ్చారు, ఆకాలంలో. గాంధీజీని అడిగి, సఫాయి పనిలో తర్ఫీదుపొంది, తాను చేస్తూ, ఇతరుల చేత చేయిస్తూ ఉండేవాడాయన. ఇలా పని చేస్తూ ఉండగా ఆయనకొక ఆలోచన తట్టింది.

ప్రతిఇంటిలోను తులసిమొక్క వేస్తారు. తులసిపూజ చేస్తారు. పాయిఖానాను దూరంగా పెడతారు. ఎందుచేత? అదేదో హేయమనే తాత్పర్యంతో నేరదా అలా చేస్తారు? ఆశ్రమంలో రెండు పాయిఖానాల వరుసల మధ్య తులసి మొక్కనునాటి, దానిని పూజా ప్రదేశంగా రూపొందించా లనే ఆలోచన ఆయనకు స్ఫురించింది. ఈ ఆలోచనను ఆయన ఆశ్రమవాసులలో వెదజల్లాడు.

వారిలో దానికి స్థానం దొరకలేదు సరికదా తిరస్కారం, వ్యతిరేకత ఎదురైనవి.

ఆ రోజులలో బాపూజీ ఆశ్రమంలోనే ఉన్నారు. శ్రీగుప్త తన ఆలోచనను బాపూ

[మిగతా 7 వ పేజీలో]

కలకండ కవితతో కలకాలం నిలిచే కవి గౌరన

శ్రీశైల భ్రమరాంబికా
దయామృత రస బిందువు
కవి హృదయాకాశంలో చిందింది—
శంకర కటాక్ష కిరణ రేఖ
ఆ అమృత బిందువును సోకి
రమణీయ కవితా సురచాప
వక్రరేఖయై మెరిసింది—

ఆ కవి — గౌరన

ఆ కావ్యం — హరిశ్చంద్రోపాఖ్యానం.

ఇతడు శ్రీనాథ యుగానికి చెందినవాడు. ఒక శతాబ్దిలో కొందరు కవులు పుడతారు. ఒక్కొక్కడు మాత్రం అప్పటి వరకూ వచ్చిన మార్గాలలో ఏదో ఒక దానికి చెంది ఆ త్రోవలోనే ఒదిగిపోడు. తానుగా నిలబడతాడు. రచనా శిల్పాదులన్నింటిలోనూ ప్రత్యేకవ్యక్తిత్వంలో ఒక క్రొత్త త్రోవ తొక్కుతాడు

శ్రీ ఇంద్రగంటి భానుమూర్తి

క్రొత్త గొంతువిప్పుతాడు. అందరిలోనూ విడిగా వెలుగుతూ ప్రతిభావంతుడుగా నిలుస్తాడు. అలాంటి వాడు ఈ గౌరన.

ఇతని కాలం విలక్షణమైంది. ప్రతిభావంతులైన కవులీకాలంలో రచన సాగించారు. రాబోయే ప్రబంధయుగానికి మార్గదర్శకంగా ఆనాటికి ఉన్న ప్రబంధస్వరూపానికి చక్కని రూపురేఖలు తీర్చి దిద్ది ప్రబంధ రచనకు స్పష్టత నిస్తూ రచనలు చేసిన శ్రీనాథమహాకవి ఉన్నాడు. జక్కన, అనంతుడు, పినవీరన ప్రభృతులు ఉన్నారు.

అనువాద రీతిలో, వృత్తాల ఎత్తుగడలో, సీస రచనలో, వృత్త రచనలో వాని విరుపులలో, పదాల పోహళింపులో క్రొత్త తెరువులు వేసి యుగ పురుషుడుగ నిలిచాడు శ్రీనాథుడు. రచనా వస్తువునెన్నుకోవడములోనూ, ప్రాబంధికరచనా విధానంలోనూ ప్రత్యేక వ్యక్తిత్వంతో రచన చేశారు అనంతాదులు. వీరందరూ తమ గ్రంథాలను పద్య గద్యాలతో ప్రబంధ పద్ధతిని రచించారు. అందరూశక్తి మంతులైనకవులే. కాని వీరుచేసింది ప్రబంధ పద్ధతి రచన. శ్రీనాథ మహాకవి మహాప్రతిభావంతంగా ఈ పద్ధతిరచన చేసి ఉండడంవల్లఆయన ప్రభావం వీరందరి మీదా ఏదో రకంగాపడింది. సీస రచనలో, వర్ణనా విధానంలోనో, సంస్కృతవాఙ్మయంలోని సుందర కావ్య ఖండాలను తమ గ్రంథాల లోకి స్వేచ్ఛానువాదంచేసికోవడంలోనో, ప్రయోగ వైచిత్రిలోనో, తెలుగు పలుకుబడి, లోకోక్తి—వీనిని వాడే పద్ధతిలోనో ఆ మహాకవిచాయ ఏదో విధంగా నిరివిమ్మిదికి వచ్చేసింది. ఈ విషయాన్ని గౌరన గుర్తించాడు. ఆకాలంలో, ఆమార్గంలో రచన చేసిమెరగడంకన్నా మరియొక మార్గాన్ని ఎన్నుకొని ఆ రచనా విధానంలో తన ప్రత్యేక వ్యక్తిత్వ ముద్రవేసి తానుగా విడిగా నిలబడాలను కొన్నాడు. పద్య గద్య వాసన లేని దేశి ఛందస్సు ద్విపదను దీనికి అనువుగా ఎన్నుకొన్నాడు. ద్విపద అన్నపదం సంస్కృతంగావచ్చుగాని ఇది తెలుగుల స్వంత ఆస్తి. తెలుగుల పాలిటి అనుష్టుప్పు. దేశి ఛందస్సును గ్రహించినప్పుడు, తెలుగు నుడికారం తెలుగు పలుకు పొందిక, జాతీయము, చిన్న చిన్న మాటలతో అర్థ గౌరవయుక్త రచన—దానికి ఆయువుపట్టని గౌరన గమనించాడు. ఆ హృదయాన్ని తన ద్విపద కిచ్చి రచన సాగించాడు. పురాణ ద్విపదలు, రంగనాథ రామాయణం, పల్నాటి వీరచరిత్ర—ఇన్ని వచ్చినవి. కాని రచన [illegible] ద్విపదకే తలమానికమైనాయనుకుసు.

కావ్యవస్తువు

శ్రీనాథమహాకవితో ఢీకొనాలని, తన ప్రత్యేకత, వ్యక్తిత్వంచూపించాలని గౌరన ఊహాగా కనపడుతుంది. శ్రీనాథమహాకవి పట్టిన వస్తువులలోవాడైన అడితప్పని నలరాజును గ్రహించి శృంగారనైషధంపడితే, గౌరన కూడా వడుక్కొనే వస్తువులోవాడే అయిన హరిశ్చంద్రుణ్ణి ఎన్నుకొని హరిశ్చంద్రోపాఖ్యానం చేశాడు.

ఇతని కావ్య వస్తువు ఆ హరిశ్చంద్రుని కథ. స్కాంద పురాణ హరిశ్చంద్ర కథఇతని హరిశ్చంద్రోపాఖ్యానానికి మూలం. హరిశ్చంద్రకథ ప్రత్యేక కావ్యంగా తెనుగులో మొదటవచ్చింది ఇదే. దీని తరవాత వచ్చిన శరభకవి, శంకరకవి మొదలైన వారి హరిశ్చంద్రోపాఖ్యానాలన్నీ ఇతని అడుగు జాడలనే అనుసరించాయి. సంస్కృతంలో ఈ కథ ఋగ్వేదానికి చెందిన ఐతరేయబ్రాహ్మణంలోఉంది. ఆ కథకీ దీనికీ పోలిక లేదు. అందులోనిహరిశ్చంద్రుడుసత్యవ్రతుడుకాడు. మార్కండేయ పురాణంలోనూఉంది ఈ కథ. దానికి, ఇతని కథలోని పేర్లకీ, కొన్ని సంఘటనలకీ తేడా లున్నాయి. అన్నింటికలిపి స్కాందపురాణ గత కథే ఇతని హరిశ్చంద్రోపాఖ్యానానికి మూలం. కావ్య వస్తువుని ఎన్నుకోవడంలో కూడా గౌరన తన ప్రత్యేకత నిలబెట్టుకొన్నాడు. పాత్ర చిత్రణానికి, రసచిత్రణానికి,వర్ణనాలంకారాది చిత్రణాలకన్నింటికీ మేలైనకథఇది. పాత్ర రసచిత్రణలకు చక్కని సంఘటనలు గల కథ. శిథిలత్వం లేకుండా ఓగువుగా చక్కగసాగుతుంది. తనకాలపు కవులందరికంటె కూడా కావ్య వస్తువు గ్రహించడంలో మేలైన వస్తువునెన్నుకొన్నాడు. కావ్య వస్తువు నెన్నుకోడంలో ఇతని కాలపు ఇతర కవులరకరకాలుగా ఎన్నుకొన్నారు. అనంతుడు రకరకాల కథల్నెగుచ్చి లూర్తి భోజరాజ పర్వటుల గోష్ఠితో కథలన్నీ వచ్చేటట్లుగా చేశాడు. భోజరాజీయమన్నదిది. జక్కన విక్రమార్కుడు కేంద్రంగా అతని సాహస కృత్యాలు తెలిపే రకరకాల కథలు కూర్చి విక్రమార్క చరిత్ర చేశాడు. కొంతమంది సంస్కృత కావ్య నాటకాలను వస్తువుగా స్వీకరించారు. పురాణ ఖండాలను స్వీకరించారు. వీరిలో చాలమంది వస్తుదృష్టికన్నా కవితా చమత్కృతి మీద దృష్టి ఎక్కువగా ఉంచి రచన సాగించినట్లు తోస్తుంది.

పాత్ర చిత్రణం

తెలుగు గడ్డమీద ఊపిరిపీలుస్తూ మసలే నవజీవన మూర్తుల్లా ఉంటాయి గౌరనపాత్రలు. తెలుగు ఊళ్లల్లో ఎదురయ్యే అప్పులవాళ్ళకానికి వారు పేరు నక్షత్రకుడు. పరమకోపి ఎవరైనా ఉంటే 'వాడో విశ్వామిత్రుడయ్యా'అంటాడు తెలుగు వాడు. అంతటి సజీవమైన పాత్రలు అతడివి.

ఇతడు పాత్ర చిత్రణంలో అవలంబించే పద్ధతులు—(1) పాత్ర బాహ్యమూర్తిని గుణగణాలను వర్ణనాత్మకంగా కళ్లకి కట్టేటట్లు చిత్రించడం. (2) పాత్ర మనస్తత్వాన్ని వ్యక్తిగత లక్షణాలను సంఘటనలలో, సంభాషణలలో కొట్టవచ్చినట్లు నిరూపించడం. (3)కథలోని పాత్రల చేతనే అందులోనివ్యక్తుల వ్యక్తిత్వాలను చిత్రింప జెయ్యడం. జాతి సంప్రదాయంతో, ఆభాష యొక్క నుడికారంతో,పలుకుబడిలో పాత్ర చిత్రణంచేస్తే ఆ పాత్ర పాఠకుడి మనస్సుకు దగ్గరగా వస్తుంది. కంటిఎదుట సజీవంగా నిలుస్తుంది. గౌరన అట్లాచేశాడు.

"తనువెల్ల సత్యంబు, తలపెల్ల గరుణ
పనులెల్ల ధర్మంబు, పలుకెల్ల ప్రియము.
బొంకు నాలుకకు జేర్పుట కాని వావి.

హరిశ్చంద్రమూర్తిని ఐదు ముక్కల్లో, మన ఎదుటబెట్టాడు. అతండెంతటి సత్యస్వరూపుడో, ఎంతటి కరుణామూర్తో, ధార్మికుడో, బొంకు అంటే అతని దృష్టిలో ఎట్టిదో మనకు కథలో సంఘటనాత్మకంగా నిరూపిస్తాడు. హరిశ్చంద్రుడు సత్యంకోసం పడిన పాట్లనన్నిటినీ అతిసహజంగా వివరిస్తాడు. మానవ మనస్సు పలు బలహీనతలతో కూడుకొన్నది. మనో దౌర్బల్యాన్ని అతిక్రమించి మనిషి నిలబడగలిగినా డాతడు ఉత్తమమానవమూర్తి కాగలడు. హరిశ్చంద్రుడుకూడా ఈ సత్య వ్రతపరీక్షలో కొన్ని కొన్ని సమయాల్లో బేలవడిపోతుంటాడు. అలాటి బలహీన పరిస్థితుల్లో అతని ఇల్లాలు అతనికిమానసికధైర్యంఇచ్చిప్రోత్సహిస్తుంటుంది. సత్యవ్రతపరీక్షలో వచ్చే ఒడిదుడుకులన్నిటిలోనూ నడుస్తూ, బలహీనసమయాలను నెట్టుకొంటూ సత్యవ్రతంకోసం పలుపాట్లుపడ్డ ఉత్తమమానవమూర్తిగా హరిశ్చంద్రుణ్ణి చిత్రించాడు. శ్రీనాథుని కవితాదర్శనంలో ఆయన పాత్రలు, వ్యక్తిత్వాలు మునిగిపోతుంటాయి. ఆయన కవితావైభవంపైపై పాఠకుని మనస్సు మొగ్గిపోతూంటుంది. గౌరన పాత్రచిత్రణంలో కూడా ప్రత్యేకశ్రద్ధ చూపించి పాత్రమూర్తులను కళ్లకి కడతాడు. అన్నివైపులా సమదృష్టితో శ్రద్ధ తీసికొంటా డీకవి.

ఇక చంద్రమతి—(అగ్నిలో ఉరికేముందు)

మదిలోన, వాక్కున, మరి చేతలందు
వదలక పతిభక్తి వరలుదునేని
... ...
పరమశీతలుడవై ప్రాణదానంబు
గరుణనై తొలుత నక్షత్రకున కొసగి
మునినాథుఋణమున మునిగిపోకుండ
మనుజేశు గొడుకును మరికావు'

మనుసట్టి ఉత్తమఇల్లాలు ఈమె. సత్యవ్రతపరీక్షలో అడుగడుగునా చంద్రమతిని నిజమైన అర్ధాంగిగా చిత్రించాడు గౌరన. చంద్రమతే లేకపోయినట్లయితే విశ్వామిత్రుని మహేంద్రజాలంలో విభ్రాంతుడై హరిశ్చంద్రుడు అడితప్పేవాడేమో అనిపిస్తుంది.పతిశీల, ధీరహృదయ క్షమామూర్తి, గంభీరమానస, ఆర్య గృహిణి ఇతని చంద్రమతి. ఈ అష్టకష్టాలలోనూ హరిశ్చంద్రుడికి తల్లిగా, భార్యగా, నెచ్చెలిగా, మంత్రి, అయి—లాలించింది. సేవించింది, సేదదేర్చింది, ఆలోచనలు చెప్పి సత్పథంలో నడిపించింది. ఈమె మహాపతివ్రత. ఆ విషయాన్నిగురించి కవి మాటాడడు. దావాగ్నిసంఘటనలో ఆమె శీలౌన్నత్యాన్ని పాఠకుడే గుర్తించి అద్భుతపడేటంత సొగసుగా చిత్రిస్తాడు కవి. ఆ సంఘటన చూసిన పరమశత్రువు విశ్వామిత్రుడే నోరారా పతిభక్తి ఔన్నత్యాన్ని కీర్తించి ఆమె పతిభక్తి ముందు తన తపశ్శక్తి నిర్వీర్యం అనుకొంటాడు. ఆమె ప్రాతివ్రత్యపువన్నెకు విశ్వామిత్రుణ్ణి గీటురాయి చేస్తాడు కవి.

విశ్వామిత్రుడు—

'మల కల తపసి'—హరిశ్చంద్రునిదృష్టిలో.
'కపట నాటకుడు'—చంద్రమతి మాట.
'కుటిల కౌశికు తీవ్ర కోపాగ్ని శిఖల
బెటబెట ప్రేలక ప్రిదిలిపోవదమె'
—నక్షత్రకుడు.
'కడగి ఏనుగుమీద కంచంబు పెట్టి
కుడువగా జూచు కక్కూర్తిగాడు'
—ప్రజలమాట.

హరిశ్చంద్ర చంద్రమతులలాగేకథలోనిప్రముఖ వ్యక్తి ఇతడు. ఋషియైన ఈయనలోఉండే రాజసం, మొండి పట్టుదల, ఆవేశయుతమైన క్రోధం, తొందరపాటుతనం, ఇన్నింటిని మించి అంతర్వాహినిగా సాగే వసిష్ఠునిమీది ఎనలేని కోపం—వీని నన్నింటిని వసిష్ఠ విశ్వామిత్రుల కలహంలో, వారిసంభాషణంలో, ప్రతిజ్ఞల్లో, మిగిలిన కథాసంఘటనల్లో అతిసహజంగాచిత్రింపుకొంటూ వెడతాడు. విశ్వామిత్రపాత్రవిషయంలో ఆయన మనస్తత్వచిత్రణంతోను, గుణగణాలచిత్రణంతోనే విశ్వామిత్రుని మన కళ్లకి కట్టేటట్లు చిత్రిస్తాడు. రామాయణ విశ్వామిత్రుడు బ్రహ్మర్షిత్వాన్ని సాధించి సత్వమూర్తి అయిన మహనీయుడు. వసిష్ఠుని ఆశ్రమానికి అతిథిగావచ్చి, గోవుకోసం తగవుపడి వెళ్లిపోయి వసిష్ఠునిలా ఋషికావడంకోసం యత్నించేసే తొలిదశలలోని రాజసప్రవృత్తిగల విశ్వామిత్రుణ్ణే గ్రహించి గౌరన తెలుగుల మనస్సుకు హత్తుకునేలా నృష రూప చిత్రణం చేశాడు. ఇక్కడ. వసిష్ఠుడు—కలహంలోనూ, ఇంకొక్క చోటా మాత్రమే వచ్చినా, వసిష్ఠ మహర్షిని పురాణప్రసిద్ధమైన సత్వమూర్తిగా, బ్రహ్మర్షిగా చిత్రించాడు. "కులసతి దాసిన, గొడుకుహోయినను, తలమీద వచ్చిన...''వసిష్ఠ విశ్వామిత్ర కలహంలో వసిష్ఠమహర్షి అన్న ఈ మాటలుచదవగానే 'ఋషీణాం పున రాద్యానాం వాచమర్థో నుధావతి'అన్న సూక్తిజ్ఞప్తికివస్తుంది. మహర్షు లమోఘవాక్కు లన్న విషయాన్నిచటు వ్యంగ్యపరచడమేకాక భావికథా సూచనం కూడా చేశాడు కవి.

నక్షత్రకుడు—'ఉదరేమ కీసుగుతోడిబాగరవము
నీను, నేడు ముఖమున నెత్తురు గ్రామి
తోసి, గుబ్బ పరుపక కొలికికి రావు.
పట్టి సత్తపి నిన్ను ప్రజలు పిక్కించ
చుట్టుమోయించెద సర్వథా చూడు'

(మిగతా 8 వ పేజీలో)

"విశ్రాంతి"
—చిత్రకారుడు : వెలటూరి పూర్ణానందశర్మ

ఖజురాహో శిల్పం —వేలూరి రాధాకృష్ణ

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ:

సాహిత్యవేత్తలకు సహాయ సన్మానాలు

కొంతమంది అకాడమీలో సభ్యత్వం దొరకడమే ఒక గౌరవంగా భావిస్తే కొందరు సభ్యులయినందువల్ల సంస్థ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయని అకాడమీ భావించవచ్చును. అయితే సభ్యత్వ సంఖ్య అరవైమూడుకు పరిమితం కావడంవల్లా, తదితర కారణాలవల్లా రాష్ట్రంలోని ఉద్దండు లందరికీ సముచితస్థానాలు కల్పించడం వీలుకాదు.

"బాగా చెప్పుకోదగ్గ గొప్ప రచనలు చేసిన వ్యక్తికి రచయితల సేవను గుర్తించడానికి, పారితోషికాలిచ్చి సత్కారాలు చేయాలి" అనేది

రచన:
ఆరుద్ర

అకాడమీ ఆశయాలలో ఒకటి. దీనిని ఈ ఆరేళ్ళ లోనూ అకాడమీవారు ఏవిధంగా నెరవేర్చారో పరిశీలించాలి. ఇప్పటికి అకాడమీవారు అయిదుగురు రచయితలకు సహాయం చేశారు.

పల్లెపదాలూ, సామెతలూ, నుడికారాలూ సేకరించడానికి రమారమి జీవితమంతా ధారపోసి ఒంటిచేతిమీదుగా ఎంతో పాటుపడుతున్న శ్రీ నేదునూరి గంగాధరంగారికి అకాడమీవారు వెయ్యి నూటపదహార్లు ఇచ్చిసత్కరించారు. ఇదిహర్షించదగ్గ మంచిపని. గంగాధరంగారి కృషిని గుర్తించినా, వారి సంకలనాన్ని పూర్తిగా అకాడమీవారు వినియోగించుకొననందుకే మనం బాధపడాలి. అకాడమీవారు ఏర్పరచిన ఒక ఉపసంఘంలో గంగాధరంగారిని సభ్యులుగా నియమించినా ఏ కారణంచేతనో ఆయన సేకరించిన సామెతలలో సగంభాగాన్ని కూడా వాడుకొనే అవకాశాలు రాక అకాడమీవారు ప్రచురించిన సామెతల పుస్తకం జనమ్ము గనిసాసే వుంది. ఒక సారస్వత సేవకుడి సహాయాన్ని తాము పొందలేకపోయినా అతనికి కొంత సహాయం చేసినందుకు అకాడమీ వారిని మనం అభినందించాలి.

ఉత్తమ గ్రంథాలు వెలువడాలంటే సముచిత మన్న పోటీపెట్టి ఎన్నికైన పుస్తకాలకి రెండేసి వేల రూపాయలు బహుమానం యివ్వాలని అకాడమీవారు నిశ్చయించుకున్నారు. 'తెలుగుభాష లోని ఛందోరీతులు' అనే విషయంపై ఒక ఏడాది పోటీ పెట్టారు. అందులో ముగ్గురు పాల్గొన్నారు. గిడుగు సీతాపతిగారి పుస్తకానికి రెండు వేల రూపాయలు బహుమాన మిచ్చారు. మిగతా యిద్దరి పుస్తకాలూ బహుమానానికి అనర్హమైనా ప్రకటించదగినవని అకాడమీవారు భావించి చెరొక వెయ్యిరూపాయలూ పుస్తక ప్రచురణ నిమిత్తం ఇచ్చారు. ఆ ధనసహాయంతో రావూరి దొరస్వామిశర్మగారూ, సంపత్కుమారాచార్యగారూ తాము వ్రాసిన 'తెలుగు భాషలోని ఛందోరీతులు' ప్రకటించగలిగారు. బహుమానం పొందిన గ్రంథంకన్నా ఈ రెండూ కొన్ని విషయాలలో మెరుగని కొందరు పండితులు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి అభిప్రాయాలు రావడం ఎంత సహజమైనా ప్రకటనార్హమైన పుస్తకాల నిమిత్తం అకాడమీ వారు ధనసహాయం చేయడం ప్రశంసనీయమే.

సంస్థను సంస్థాపించాక ప్రప్రథమంగా అకాడమీవారు పెట్టిన పోటీ విషయం 'నన్నిచోడుని కవిత్వం'. ఆ శీర్షికతో గ్రంథం వ్రాసి వేదం వెంకటరాయశాస్త్రిగారు బహుమానం పుచ్చుకున్నారు. తిమ్మావఝల కోదండరామయ్యగారూ మొదలైనవారు 'కవిరాజ శిఖామణి'వంటి గ్రంథాలను స్వంతంగా ప్రచురించారు. నన్నిచోడుని పరప్రయోగాలకొన్ని అకాడమీవారే ప్రచురించారు. ఈ మహాకవి గురించి ఎవరెన్ని పరిశోధనలుచేసి, వ్యాసాలూ, గ్రంథాలూ ప్రకటించినా ఇంకా ప్రచురించవలసినది ఎంతో వున్నదని అకాడమీవారు భావిస్తున్నట్టుంది. అందుకే 'నన్నిచోడుని కుమారసంభవంపై విమర్శనాత్మకమైన పరిశీలన' ప్రకటించడానికి వేదాల తిరువేంగళాచార్యులగారికి అకాడమీవారు వెయ్యిరూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఇది కూడా హర్షించదగ్గ విషయమే.

పోతే హిందీలో మైథిలీశరణ్ గుప్త రచించిన 'కిసాన్' అనే కావ్యానికి 'హాలికుడు' అని శ్రీపతి పామేశ్వరీజీవిగారు తెనుగుసేత చేశారు. ఆ గ్రంథాన్ని ప్రకటించడానికి అకాడమీ వారు మూడువందల రూపాయలు మంజూరు చేశారు.

(మిగతా 8 వ పేజీలో)

శంకరోక్తిలలిత గీతాతత్త్వము

రచన:
శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, భగవద్గీతలనుమూటికిప్రస్థానత్రయమనిపేరు. ఉపనిషత్తులు వేదములకు అంతిమభాగములయి నందున వీనిని వేదాంతములనియు అనుచున్నారు. ఈ ఉపనిషత్తులు జగత్తును, జగత్తుయొక్క మూలకారణమును, జీవుని, ఈశ్వరుని—ఆ జీవేశ్వరులకుగలసంబంధమును, బంధము, మోక్షము మొదలగు శాస్త్ర్యాంశములను వివరించుచున్నవి. ఉపనిషత్తులలోని తత్త్వవిద్యకు బ్రహ్మవిద్య యనియు పేరు ఉన్నది. ఉపనిషన్మంత్రముల అర్థమును విశదీకరించునట్టివే బ్రహ్మసూత్రములు. ఈ బ్రహ్మసూత్ర గ్రంథము ఉత్తరమీమాంస, బ్రహ్మమీమాంస, శారీరకమీమాంస అనియు అందురు. బ్రహ్మసూత్ర ప్రణేత బాదరాయణుడు. భగవద్గీత భారతాంతర్గతమగు తత్త్వగ్రంథము. ఈ మూడు గ్రంథములకు ద్వైత, విశిష్టాద్వైత, అద్వైత పరములుగా భాష్యము లున్నవి. శంకరాచార్యుల వారు ఈ ప్రస్థానత్రయమునకు అద్వైత పరముగా భాష్యములు వ్రాసినారు. ప్రస్థానత్రయహృదయము అద్వైతార్థప్రతిపాదనమే అని శంకరుల సిద్ధాంతము. ఆ సిద్ధాంతమునే శంకరులు తాము వ్రాసిన సర్వగ్రంథములలోను ప్రతిపాదించియున్నారు."గీతాశాస్త్రమను సమస్తవేదార్థసారసంగ్రహభూతమైనది, దుర్విజ్ఞేయమగు నర్థము కలది. దీనిని సరిగా అర్థముచేసికొనలేనివారికోసము నేను సంక్షేపముగా వివరణము చేయుచున్నాను" అని శంకరులు ఉపోద్ఘాతములో వ్రాయుచ్చియున్నారు. శాంకరదృష్టినిబట్టి గీతాతత్త్వమెట్లు వివృతమైనదో ఈవ్యాసములో సంగ్రహముగా తెలిసికొందము.

ఉపనిషత్తు లని ప్రసిద్ధి వడసిన వేదాంతములలో ఏ పరమార్థము రహస్యముగను, దురవగాహముగను, విపులముగను ప్రస్తావింపబడినదో ఆ అర్థమునే సంగ్రహముగను, సంపూర్ణముగను, సులభముగనుబోధించుట గీతావ్రాతకుద్దేశ్యము. కృష్ణగోపుడు ఉపనిషత్తు లనెడి గోవులనుండి పిదికినదే గీతాక్షీరము కావున, ఉపనిషదర్థప్రతిపాదకమే గీత యనుట సుప్రసిద్ధము (సర్వోపనిషదో గావః.......).

కావుననే కృష్ణయోగీంద్రుడు క్రొత్తగా తా నీ యర్థమును ఉపదేశించుట లేదనియు, సృష్ట్యాదికాలముననే తాను ఈ యోగమును సూర్యునకు ఉపదేశించినట్లును, ఆ సూర్యుడు మనువునకును, అతడు ఇక్ష్వాకువునకును ఉపదేశింపగా, పరంపరాప్రాప్తమగు దీనిని రాజర్షులు ఎరింగియున్నారనియు, నాలుగవ యధ్యాయమునందు ఆరంభముననే నుడివియున్నాడు. అత్యుత్తమమగు నీ బ్రహ్మవిద్య క్షత్రియ పరంపరాప్రాప్తమనుటకు ఛాందోగ్యోపనిషత్తుకూడా ప్రమాణమై యొప్పుచున్నది.

"తద్ధేతద్బ్రహ్మా ప్రజాపతయ ఉవాచ
ప్రజాపతి ర్మనవే మనుః ప్రజాభ్యః"
—ఛాందోగ్యము 3 అధ్యా. 11ఖండము.

కృష్ణచంద్రుడు దీనిని అపూర్వముగా ప్రకాశింపజేయలేదు కావుననే—కాలక్రమమున నష్టప్రాయమైన ఆ సనాతనయోగమునే తానిపుడు సృష్టిమొనర్చినాడు కావుననే ఇదికృష్ణకర్తృకమై "కృష్ణగీత" కాక భగవత్కర్తృకమగు భగవద్గీతయైనది. భగవంతునిచే గానము చేయబడినదికదా భగవద్గీత. ఈ భావము "పరమార్థజ్ఞానము అవినాశియు, సనాతనమును" అనుటకు గూడ తోడ్పడుచున్నది. భూత భవిష్య ద్వర్తమాన కాలములం దున్న మానవకోటిసంతరణమునకు ఏ జ్ఞానవిజ్ఞానములు ఆవశ్యకములో, ఆ జ్ఞానవిజ్ఞానముల భాండారము శాశ్వతమైనదై పరగి సకల జగన్నాథుడగు భగవానునిచే గానము చేయబడుట సర్వులకు అభీష్టము. ఇయ్యది కృష్ణగీతయో, విష్ణుగీతయో, బ్రహ్మగీతయో, శివగీతయో అగుచో దానిపై కొందరకు అనురాగమును, కొందరకు ద్వేషమును, మరికొందరకు ఔదాసీన్యమును కలుగవచ్చును. అట్లుకాక, సర్వబ్రహ్మండముల సృష్టిస్థితిలయములకు కారణభూతమైన శక్తికి ఏభగవచ్ఛబ్దము యుక్తమో, అట్టి భగవచ్ఛబ్దముచే చెప్పదగినమహాశక్తిచే ఈ యర్థము గానముచేయబడెననుట సమంజసము కాదా! కావుననే గీత విశ్వజనీనమైన మానవసంతారక తత్త్వగ్రంథమగు మహాభాగ్యమునకు నోచుకొన్నది, సర్వమానవులచేతను పరమారాధ్యముగా ఆరాధింపబడుచున్నది.

ఉపనిషత్తుల సారమే గీతలలో ప్రవచింపబడినదని చెప్పికొంటిమిగావున, ఉపనిషత్తుల యర్థమును సూత్రప్రాయముగానైనను తెలిసికొన్నగాని, వానిసారమేయగు భగవద్గీతలోని యభిప్రాయము మనకు బోధపడదు. కాబట్టి ముందు ఉపనిషత్తుల యభిప్రాయమునుగూర్చి యించుక పర్యాలోచింతము.

జీవుడు సచ్చిదానంద స్వరూపుడేయైనను అనాద్య విద్యాసంబంధముచేత శరీరాదులే తా నను కొని, స్వస్వరూపమును మరచి ఆత్మవిస్మృతి పాలైనాడు. ఇట్లు ఆత్మస్వరూపమును మరచిన ఆ జీవుడు తన స్వరూపమును ఏ దేహాది జడ వర్గమే యను భ్రాంతికి లోనాయెనో, ఆ శరీరమును, దాని సంబంధముచే ఏర్పడు పుత్రమిత్ర కళత్ర బాంధవాదులను మనవారనుకొనుట మును. ఆ సర్వస్వమును సాటిలేనిదానిగా జెనికొనుచుండు నానావిధములగు సుకృత దుష్కృత కర్మములను జేయుచు, ఆ కర్మఫలములను అనుభవించుటకొరకై అనేకజన్మముల నెత్తుచు సంసారచక్రమున బడి తిరుగుచున్నాడు.

జీవునకు గలిగిన దేహాత్మభ్రాంతిరూపమగు నీ యజ్ఞానమును నిద్రతో పోల్పవచ్చును. నిదురించువ్యక్తి పలురీతులైన కలలను గాంచును, అందు తనకు గలుగు సుఖదుఃఖములకు భేదమోదములనందునట్లే, అవిద్యాకామకర్మములచే బద్ధుడైన జీవుడును కలవంటిదేయగు జగమునలో మునిగి, అహంకార మమకారము లనెడి త్రాళ్లచే గట్టబడి తన సంస్కారములకు తగినరీతిగా సుఖదుఃఖములను గుడుచుచున్నాడు. స్వప్నజగమునలో తన్నుదొరువువాని మేల్కొలిపి "ఆకలియు, కలలోనిసుఖదుఃఖములునుయథార్థములుకావనియు, అవి, భ్రాంతిసిద్ధములనియు" బోధించినగాని, ఆతడు జాగ్రత్ప్రపంచమునకు వచ్చి, తన స్వరూపము నెరింగి, దానికి దగిన కార్యములనొనర్పజాలనట్లు, అజ్ఞాన నిద్రలోనున్నవాడును దివ్యప్రబోధముచేత మేల్కొలుపబడి, స్వస్వరూపోపదేశమునందినగాని, అవిద్యా కామకర్మ వాసనలనుండియు, అహంకార మమకారములనెడి పాశములనుండియు విడువబడి స్వతంత్రుడై ఆత్మోచిత కార్యక్రమమును ఆరంభింపజాలడు. ఈ విధమగు మేల్కొల్పును పొడి, జగత్స్వప్నమునుండి జీవుని మేల్కొలిపి పారమార్థికప్రపంచములోనికి ఉద్ధరించి, సచ్చిదానందఘనమగు నాతని దివ్యస్వరూపమును జూపి,దుఃఖదూరమును,నిరుపద్రవమును, నిత్యబుద్ధముక్తస్వభావమును నగు స్థితిలోనికి తెచ్చుట వేదాంతములయొక్క హృదయము.

ఉపనిషత్తులలోని గంభీరమగు నీ దివ్యప్రబోధమే "ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్యవరాన్నిబోధత!"— లెండు, మేల్కాంచుడు, పెద్దలచెంగట కరిగి జ్ఞానసిద్ధి నందుడు—అను రూపమున వినబడుచున్నది. ఈప్రబోధము మానవుని ఆధ్యాత్మ విద్యాసంపాదనమునకు పూనవలసినదని హెచ్చరిక చేయుచున్నది. దీని తరువాత మరియొక ప్రబోధము దేశికోత్తమునిది.

దేహము, ఇంద్రియములు, ప్రాణము, మనసు, బుద్ధి, అహంకారము—అను ప్రాకృతిక జడ వస్తువులు "నీవు" కావనియు, దృశ్యములును, సవికారములును, చంచలములును అగు ఈ శరీరేంద్రియ సాధన సామగ్రిని ప్రకాశింపజేయు సచ్చిదానంద లక్షణమును, దృగ్రూపమును, నిర్వికారమును, నిశ్చలమును నగు ఆత్మయే నీవనియు, "తత్త్వమసి" యను మహావాక్యముచేత స్వస్వరూపోపదేశము చేయబడుచున్నది. సద్గురువు చేయు నీ మహోపదేశముచేత జీవుని అనాద్య విద్యాంధకారము పటాపంచలుకాగా, దేహాత్మ భ్రాంతిని వదలి అఖండాద్వితీయ నిత్య పరిపూర్ణ పరబ్రహ్మమే తానని యెరింగి, అపరోక్షానుభూతిని బడసి, బ్రహ్మవేత్తయై బ్రహ్మమై జీవుడు ప్రకాశించును. ఇట్టి స్థితిలో, ఆతని కర్మలన్నియు బ్రహ్మాత్మైక్యజ్ఞాన మనెడు నగ్నిచేత దగ్ధములుకాగా, కర్మబంధములు నశించి, జన్మజరామరణములను పొందు సంసారచక్రము నుండి విడివడి నిత్య నిరతిశయ నిర్వికార చైతన్య జ్యోతియై యాతడు వెలుగొందగలడు.

జీవుడు పొందు నీ పరమార్థస్థితినే అసత్తులోనుండి సత్తులోనికి, తమస్సులోనుండి జ్యోతిలోనికి, మృత్యువులోనుండి అమృతములోనికి చేయు ప్రయాణమనవచ్చును. దీనినే ఉపనిషద్వాణి—

"అసతో మా సద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యో ర్మా అమృతం గమయ"

అని పలుకుచున్నది.

భగవద్గీత

ఉపనిషత్తులలోని యీ గంభీర భావము పదునెనిమిది యధ్యాయములుగల గీతలలో, ఏడు వందల శ్లోకములలో మృదుమధురమగు భాషాశైలితో ప్రవచింపబడినది.అనగాసర్వోపనిషత్తుల సారమగు "తత్త్వ మసి" మహావాక్యార్థమును భగవద్గీత బోధించుచున్నదని ఆచార్యపరంపరా విశ్వాసము. "తత్త్వ మసి" అను మహావాక్యములో మూడుపదము లున్నవి. వానినే "తత్, త్వమ్, అసి" అందురు. గీతలలోని పదునెనిమిదధ్యాయములను మూడు భాగములు చేసినచో, ఒక్కొక్కభాగము ఆరధ్యాయములగును. ఆరేసి అధ్యాయములుగల ఈ మూడు భాగములకు ప్రథమషట్కము, ద్వితీయషట్కము, తృతీయ షట్కము అని పేర్లు. ఇందు అర్జునవిషాద యోగము మొదలు ఆత్మసంయమయోగమువరకు గల ఆరధ్యాయములలో 'త్వం' పదముయొక్క అర్థము వివరింపబడినది. విజ్ఞానయోగము మొదలు భక్తియోగాంతము వరకు గలద్వితీయషట్కములో 'తత్'పదార్థము ప్రవచింపబడినది. కడపటి ఆరధ్యాయములందును— 'అసి' పదార్థము తేటతెల్లమొనర్పబడినది. ఉపనిషత్తుల అడుగుజాడలలో పయనించిన గీతకు మూడు షట్కములందును మూడుపదముల యర్థమును బోధించి, అధికారులగు ముముక్షువులకు ఆత్మజ్ఞానమును గలిగించుట ముఖ్యోద్దేశ్యము. ఈ భావమును సాధకుడు గ్రహించుటకును, తత్సిద్ధిని బడయుటకును గూడ కావలసిన సాధన సంపత్తిని సూచించుటలోను, భక్తిజ్ఞాన కర్మయోగ మార్గములను ప్రవచించుటలోను గీతాగ్రంథము నూతనమును, సులభమును నగు విశిష్ట కావ్యశైలిని పరిగ్రహించినది. ఇంత పరిమిత శ్లోకసంఖ్యలో, ఇన్ని రహస్యములను, ఈ విధముగ బోధించిన గ్రంథము విశ్వతత్త్వసారస్వతమునందే యపూర్వమని చెప్పవచ్చును.

శంకరులది జ్ఞానమార్గము. కర్మలుగాని, భక్తిగాని జ్ఞానమునకుగాని సాధనమాత్రములని ఆయన సిద్ధాంతము. అంతఃకరణశుద్ధి సంపాదన యోగ్యతకు ఇవి జ్ఞానమునకే సాధనమని శంకరులు తలంచినారు. ఇందుకు ఆయన పలు ఉపనిషత్తులనుండి అనేకప్రమాణములను భాష్యగ్రంథములందు ఉదాహరించియున్నారు.

[మిగతా 6 వ పేజీలో]

విశ్వనాథ కవితా ప్రతిభ

డాక్టరు దివాకర్ల వెంకటావధాని

ఈయే డాంధ్ర వాఙ్మయమున జాతీయబహుమానము కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి కొసంగబడిన విషయ మాంధ్రలోకమునకంతకు బరమానందప్రదమై యలరారినది. నిజమునకు శ్రీ సత్యనారాయణగా రాంధ్రుల హృదయ క్షేత్రముల జిరకాలమునకు బూర్వమే కవితాసామ్రాజ్య పట్టాభిషిక్తులై యఖండ గౌరవ సమ్మానము లందినారు. అందుచే నీయే డీ బహుమానము వారి కొసంగబడుటలో ప్రజలయు ప్రభుత్వమువారి యొక్కయు సభిప్రాయములకు జక్కని యైక్యము సమకూరినది. ప్రభుత్వమువా రేర్పరుచుకొన్న కొన్ని నియమముల ననుసరించి విశ్వనాథ సద్వ్యాఖ్యరలకే బహుమానము ప్రకటింపబడెనను నిజమున కది వారి సర్వ వాఙ్మయమునకును సంబంధించినదే. ఆధునిక కవిపుంగవులలో వారు చేపట్టినన్ని ప్రక్రియలను చేపట్టినవా రింకొకరు లేరు, చేపట్టినను వానియం దంత శిల్పపాటవమును ప్రదర్శించినవారు లేరు. వారి రచనలలో వైవిధ్య మెంత యున్నదో వైశిష్ట్య మంత యున్నది. మహాకావ్యములు, ఖండకావ్యములు, గేయకావ్యములు, నవలలు, నాటకములు, కథానికలు, విమర్శలు— అవి యివి యననేల— అంధ్ర వాఙ్మయమందున్న అన్ని ప్రక్రియలను వా రవలంబించిరి, అవలంబించి యన్నింటి నతి ప్రతిభామహితముగా నిర్వహించిరి. కీ. శే. బసవరాజు అప్పారావుపంతులుగారు చెప్పినట్లు పట్టినదెల్ల బంగారము చేయగల ప్రతిభాసంపన్నులు వారు. నే నిప్పుడు వారి కవితాప్రతిభను దిఙ్మాత్రముగా బ్రదర్శించుటకు యత్నింతును.

శ్రీ సత్యనారాయణగారి కావ్యములలో నిశెల్ల బరిమాణము చేతనేకాక గుణగణముచేతను ముందెన్నదగినది శ్రీమద్రామాయణకల్పవృక్షము. దీనికి గల్పవృక్షమను పేరు సార్థకమైనది. కల్పవృక్ష మడిగినవారికెల్ల కోరికలగూర్చునట్లీది సహృదయులకు కావ్యసంబంధి సకల సౌందర్యములం జూరయిచ్చును. అనువాదములు కావి యాంధ్రరామాయణములలో శ్రీమద్రామాయణకల్పవృక్షమున కున్న స్థాన మత్యున్నతమైనది. కవిగారి గృహనామమునుబట్టి దీనికి విశ్వనాథ రామాయణ మనియు బ్రతీతి కలిగినది.

ఇంతకుబూర్వమే తెలుగున రామాయణములు పెక్కుండ మరల నీరామాయణ మేలయని ప్రశ్నించుకొని శ్రీ కవిగారు చక్కని సమాధానములు చెప్పియున్నారు. అందు "తలచిన రామునే తలచెద నేనను నాభక్తి రచనలు నావిగాన" యను నది మిక్కిలి ప్రశంసనీయమైనది. రాముని యందు వారికిగల భక్తివిశేష మింతింతనరానిది. "జాగదవన్న నేమి యన స్వప్నముసుప్తులగూడ రామనామగ్రహణం బైనావదయనమానవజిహ్వలు చేయు" నని వారు ఖండితముగా జెప్పజాలుట యా భక్తి విశేషముచేతనే. కవులెవ్వరు వ్రాసినను రామాయణమందలి కథ యొక్కటిగానే శవ్వడవచ్చును. కాని వారిరచనలందుమాత్రము వైలక్షణ్యము గోచరింపకపోదు. ఈ విషయమునే శ్రీ కవిగారు "కవి ప్రతిభలోన నుండును గావ్యగత శతాంశములలోన దొంబదియైన పా"ళ్లని చక్కగా వ్యక్తము చేసియున్నారు. కవుల ప్రతిభలలో దారతమ్య ముండును. అట్లే వారి రచనలలోగూడ దారతమ్యము గోచరించును. తండ్రిగారి యానతియు, జీవుని వేదనయు రెండు నేకమై శ్రీ కవిగారిచే వారి సకలోహ వైభవమునకు బట్టుగొమ్మయైన శ్రీరామకథను వ్రాయించినవి.

కావ్యమునకు శరీర మితివృత్తము. కావ్యాంగములలో నిది చాల ముఖ్యమైనది. ఇతరాంగములు దీనిపైనే యాధారపడియుండును. కథకథనము గొప్పకళ. దీనియందు నన్నయ యందె వేసిన చేయి. అతని భారతమందలి కథాకవితార్థ యుక్తిని లోనారసి యానంద పారవశ్యమునందిన వారిలో శ్రీకవిగా రగ్రగణ్యులు. వారు కథాకథన శిల్పమును శ్రీమద్రామాయణకల్పవృక్షమున జెక్కుచోట్ల వెదజల్లియున్నారు. కథాకథన రీతులు పెక్కు తెరగుల నుండును. అన్ని కథలను ఒకేరీతిగా జెప్పుట శిల్పమార్గము కాదు. పాత్రలను వేశాదుల ననుసరించి కథలను భిన్నభిన్న మార్గముల జెప్పవలయును. ఈ మార్గము లన్నింటను శ్రీ కవిసమ్రాట్టులు కృతహస్తులు. వారు కథజెప్పుచు నడుమ నడుమ దానిని వినుచున్నవారిచే కథాకథనమందలిశిల్పవిశేషమునుగూర్చి వ్యాఖ్యానము చేయించుచుందురు. ఆ వ్యాఖ్యానమువందలి కళామర్మముల నెరుంగుట కెన్నోవిధముల తోడ్పడుచుండును.

రామాయణ బాలకాండమున విశ్వామిత్రుడును, జనకపురోహితుడైన శతానందుడును జెప్పిన యుపాఖ్యానములు కొన్ని యున్నవి. విశ్వామిత్ర కథితములలో గంగావతరణమును, శతానంద కథితములలో మేనకా విశ్వామిత్రమును ముఖ్యములైనవి. యాగసమాప్త్యనంతరము విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో మిథిల కరుగుచు శోణానదీతీరమున విడిసెను. శ్రీరాముడు విశ్వామిత్రునిముందు కూర్చుండి యా ప్రదేశమును గూర్చి యడుగుచు,

"తపములు కల్గ నేమొ యరు
దారమహాత్ములు కల్గ నేమొ యా
కృపయును గల్గ నేమొ మరి
యే బుషులందున నే రసోల్బణా
యుపమముగా గథాకథన
ముండదు మీవలెనాకు జెప్పు డాయుపు"

అని యర్థించెను. విశ్వామిత్రుడు రసోల్బణానుపమముగా గథ చెప్పునని శ్రీరాముని వ్యాఖ్యానము. తరువాత విశ్వామిత్రుడు చెప్పిన గాధజనన వృత్తాంతము నిజముగా నట్లేయుండును.

రాముడు విశ్వామిత్రుని గంగావతరణ వృత్తాంతము చెప్పుమని యడుగ నతడు వెంటనే దానిని జెప్పక ముందు కుమారస్వామి వృత్తాంతముచెప్పి,

"అడిగిన దేదొ చెప్పకుమె
యా యితర మ్మఖిలమ్ము చెప్పవా
యుడుగక యట్లె వింటుడి
యుందురు శ్రోతలు నిద్దియాయుమ
గడుసరియౌ కథాకథన కౌశ"

మని కథాకథనము గడుసుదనముతో జేయు పద్ధతి సూచించెను. అడిగినది వెంటనే చెప్పివేయకదానితో సంబంధముగల యింకొక వృత్తాంతమును మొదలుపెట్టినచో దప్పిపిగిన విషయము చెప్పు టెట్లు చప్పునో యను తలంపున శ్రోతలుత్కంఠతతో వినుచుందురు.

విశ్వామిత్రుడు చెప్పిన గంగావతరణ వృత్తాంతము విని లక్ష్మణుడు సాగరుల పట్టుదలను ప్రశంసించెను. అప్పుడు మేల్కొనియున్న బుషులు —

"ఏమి సాగరుల్! వార లదేమి ప్రభులు!
ఏమికథ! యేమిచెప్పుట! యేమిసొగసు"

అని యగ్గించి మరల నిద్రించిరి. బుషులు వ్యాఖ్యానించినట్లు విశ్వామిత్రుడుచెప్పిన సాగరుల కథ యత్యంత సౌందర్యోపేతముగా నుండును. ఇంద్రుడు దితిగర్భము చీల్ప నామె ముందు కోపించియు దరువాత నతని క్షమించెను. శ్రీరాముడీకథ విని విశ్వామిత్రునితో,

"మునిభ్రుశౌశ్వుని విద్య లిచ్చినది ఘనము
మునిపతీ! యీకథ లిచ్చెప్పినది ఘనము"

యని ప్రశంసాపూర్వకముగా బల్కెను. అనన్యసాధ్యములైన యస్త్రవిద్య లిచ్చినప్పటికంటె రాముని కా కథలు వినుచున్నయప్పుడే యెక్కువ యానందము కలిగెనట. విశ్వామిత్రుని కథాకథనవైఖరి యంత మనోజ్ఞమైనది.

శతానందుడు విశ్వామిత్రుడు తపోమహత్త్వముచే బ్రహ్మర్షియైనవిధ మెరిగింప నీని రాముడు లక్ష్మణునితో,

"ఈ బుషు లెవ్వరు చెప్పిన
సారకథాకథన మొక్కచాయనె నడచున్
వీరంతర్గర్వమ్ములు బహు
ధారాపీత సూక్ష్మతర కథాంశులు సుమ్మీ"

యని బుషుల కథాకథన కౌశలమును బొగడెను. "వత్సా! అన్ని యంశములను జెప్పినట్టి తీరు వేరు మేనకకథ తీరు వేరుగాదే" యని సూచించెను. లక్ష్మణుడవునని యంగీకరించెను. విశ్వామిత్రుడు చెప్పిన యితర కథల తీరునకును శతానందుడు చెప్పిన మేనకకథ తీరునకును బేధమున్నదని కవిగారు చెప్పినమాట యెంతో సత్యము.

మేనకా విశ్వామిత్రము శృంగార రసభరితమైనకథ. ఇందు నాయకుడు ముని, నాయిక యప్సర. విశ్వామిత్రుడు పదిసంవత్సరములు శృంగారైకతత్పరుడై కాలము పుచ్చియు దానికి పూర్తిగా దాసుడై భ్రష్టుడుకాలేదు. తనస్థితి సింహావలోకనముచేసికొని యా తపస్సునుండి జైటబడెను. సాహసాస్యలట్టు చేయుట యసంభవము. దోషము తనదేకాని మేనకది కాదని, యాతడు గ్రహించెను. పైగా దాను స్వతంత్రుడు, మేనక యింద్రుని యదుపాజ్ఞలలోనిది. అందుచే నతడామెను శపింపలేదు.

"కోరి ప్రత్యక్ష మన్మథ గురువవైతి
కోరక పరోక్ష వైరాగ్య గురువవైతి
లంజియా యెంత క్రిందికి గుంజినావొ
యంతపైకిని జనుమార్గ మరసినావు."

యని ప్రకటించి "నవ్వుకుమువ్వె నాడుకత నా మీయుప్సరః పాలితోగాని చెప్పి" యని పరిహాసముచేసి, "తాను గావుమకోసివేసినట్లు బలరితో జెప్పు"మని సందేశము చెప్పి విడిచిపుచ్చెను. తనకథఃపతనము కలిగించిన యామె నాకసుమన కెత్తినా డతడు. వైరాగ్యమునదయించిన విమ్మటగూడ స్వదోషసంజనితమైన సంతాపమునెడ నతడు చూపిన యుక్కటిక మన్నెరువుకలిగించును. శతానందుడు చెప్పిన యాకథ యత్యంత రమణీయము.

ఆ యా కథసందర్భములపట్ల శ్రీ సత్యనారాయణగారు వ్రాయు సంభాషణలు మిక్కిలి సహజములై మెప్పుటగొల్పుచుండును. వారికైరి సందర్భ సన్నివేశములనుబట్టి ప్రయోజనమును బట్టి పరివర్తనముండుచుండును. వారి సంభాషణలు జాతీయములై లోకమందు శిష్టులైన ప్రౌఢులొనరించు చమత్కారయుత సంభాషణలను దలపించుచుండును. యజ్ఞము చూడ వచ్చిన రోమపాద జటాయువులతో దశరథుడు కావించిన సంభాషణము, జనకుడు విశ్వామిత్ర దశరథులతో గావించిన సంభాషణము, రామపరశురాముల సంభాషణము ఇందుకు దృష్టాంతములు. ఈ సంభాషణలు కవిగారి లోకజ్ఞతకు, రసికతకు, సంవాద రచనా ప్రాగల్భ్యమునకు బట్టుకొమ్మలై దృశ్యకావ్య కళాసంపదను బుడికి పుచ్చుకొనుచుండును. విశ్వామిత్రుడు తపమునరించుచుండగా వసంతర్తువు వచ్చెను. అప్పుట "వసంత సఖశోభవచ్చె సమరసహేళి" అని కవిగారి వాక్యము. ఈ యుపమానము తపోభంగ మొనరింప రానున్న మేనక యాగమనమును నాటకీయపద్ధతిని సూచించుచున్నది.

శ్రీ సత్యనారాయణగారు రామాయణమును జెక్కు వర్ణనలు కావించియుండిరి. ఈ వర్ణనలు వారి సూక్ష్మ పరిశీలనమును, భావనాపటిమను సూచించుచుండును. ఎడనెడ వారుకావించు ఋతువర్ణనము అద్భుతములై యకాలమునందుగూడ బతితల కా యా బుతు సౌందర్యములు చూరలిచ్చుచుండును. రాణులు గర్భము ధరించిన పిమ్మట నారవనెలయందు దశరథుడు వారికి సీమంతములు కావించెను. అట వింపుక శ్లేషతోగూడిన యా సీసమున్నది.

ఏర్పాటసారంభ వైభవం బొలసినం
త బయోధరాగ్రములుల్ నల్లబారె
శరచ్చూతు ప్రారంభి సమయాన మూత్తుదీ
ధితి బద్మముఖములు తెల్లవడియె...

పాత్రలతో ప్రకృతిని జతచేసి కథనుపంబ దీనా గావించిన యీ వర్ణనము సరిపోదిటి భాసురమై యున్నది. వర్ణ్యమేదైననుసరే దానిసమగ్ర స్వరూపమును సాక్షాత్కరింపజేసికొని కవిగా రందలి రమ్యతరములైన యంశములను జమత్కారముగా వర్ణింతురు. ఈ వర్ణనము చూడుడు.

"అగ్నిహోత్ర కుండంబులు వారిపోవు
నేమొ యని వానరోజుల నేతియుత్తు
పడిరో యనానాళ్ల నగ్నులు పర్ణశాల
లంటుకొనకుండ బుషులంత యత్నపడిరి."

బుషులు వానరోజులలో నగ్ని లారిపోవునేమో యని జాగరూకత వహించిరి. గ్రీష్మమున నగ్ని పర్ణశాలలను బరశురామప్రీతి కాసింపునేమో యని శ్రద్ధవహించిరి. ఇది కవిగారి పరిశీలనైశిత్యమునకు దార్కాణ.

రథము నధిష్ఠించియున్న దశరథునకు సుమంత్రుడు ప్రకృతమును, బరిఖారానామమును మన్నయు సరయూనదిని వర్ణించి చెప్పెను. పురీప్రాంతమతనికి "స్వర్గ మన్ గోవు మెన్జను త్యున్మురీ స్తనగళమున వేలాడు గంగడోలు" వలెను. సరయూనది "నావీయుష్ప మంత్రాపీనతంజేసి నరుణుండు వంచిన తొల్కిసేమ ప్రవాహము" వలెను జూపట్టెను. ఈ వర్ణనలో నిదశరథుం దందలి ధర్మామూర్తింధ్యుత్ప్రేక్షల కపరిమితానందము నొందెనని కవిగారు సూచించిరి. వైదికము నౌపనిషదికములైన ధర్మములపై నిగారికున్న యభిమాన మీ కావ్యమున జెక్కుచోట్ల గన్పించును. యజ్ఞవర్ణనము, సీతారాముల వివాహ వర్ణనము మున్నగునట్లు పరిశీలించిన నీ విషయము వ్యక్తమగును. లౌకిక విషయములను వలెనే వైదికములైన సకర్మాదులనుగూడ వా రత్యంతాభినివేశముతో వర్ణింతురు.

యజ్ఞాచరణమునకుముందు దశరథుడు సౌధాగ్రము నెక్కి సరయూనదిని,బురమును దర్శించుచుండెను. అప్పు డుదయించెడి చంద్రబింబ మతనికి—

"కతుయత్న మెంతదూరము వచ్చెనో చూడ
వెళ్లేన్న వజ్రి పంపించె నొక్కొ
యజ్ఞాగతునకు నారాయణునకు ముద్దు
దలి పాంచజన్యంబు తరలె నొక్కొ
యాగఫలంబైన యమృత కుంభము మింటు
దెరలి ప్రాగ్దిశ బయల్దేరె నొక్కొ"

యున్నట్లుగా గోచరించెను. అప్పుడాతని మనస్వంతయు యజ్ఞ ప్రవణమై యుండెను. అందుచే నిప్పటి యుత్ప్రేక్షలన్నియు యజ్ఞసంబంధములుగా సగార్చబడినవి. కథతోనే కాక ధర్మముతోనిగూడా నీసి కెంత సంబంధ మున్నదో వేరుగా జెప్పనక్కరలేదు. సుమంత్రుడు శాంతా బుశ్యశృంగుల వివాహము వర్ణించి యా మహర్షిని రప్పించి యజ్ఞ మొనరింపుమని రాజును ప్రోత్సహించెను. అప్పుడు మరల జంద్రు డుదయించెను. సంతానకాంక్షలో నున్న రాత్రి లాగ్గ యున్న రాజున కప్పుడు చంద్రుడు—

"ఒసర యేర్పాడించి యుయ్యాల తొట్టెలో
బండిబెట్టిన పసిపాపవోలె
పీథులంబడి తిర్గి బూడియన్మ జల్లు
కొని పర్వులంబెట్టు కుర్రవోలె......"

కనిపించెను. మనసునందలి భావముతో సంవదించునవి. రాజున కప్పుడు సర్వమును దన కోరిక ననుసరించి బాలరాజకుమారమయముగా గోచరించెను. అట్లే యజ్ఞపరతంత్రుడైన రాజునకు గోకిల 'సప్తతంతు మహాకార్యమందు గర్భ' వలె జూపట్టెను. దాని సర్వాంగములను యజ్ఞాంగములవలెనే భాసిల్లెను. ఆ వసంతకాలమున ప్రతిరసాలకుంజంబును రాజునకు "పచ్చి పిందెలతోడ నెల మసలిన కాంతవలెనె" తోచెను. యజ్ఞవేళ వంటకై సిద్ధపరచిన సంభారములు "రాఘువుల యిలువేల్పు శ్రీరంగనాథ ప్రభుపు నివళింపు సేవకై భద్రపరచినట్టి సంభార మనగ" పొల్చెను. రాముడు శివధనుస్సు విరిచినప్పుడు ఉప్పతిల్లిన మోత సర్వలోకములందు విన్పించెను. ఆ వర్ణన చదువుచుండ గావ్యభక్తులైన పతితలకు రాము డిప్పుడు విల్లువిరుచుచున్న ట్లుండును.

అహల్య శ్రీరాముని కొసంగిన స్వాగతము రామణీయక మింతింతనరానిది. శ్రీరామాగమనవేళ మామెకు 'మునిగురునడామౌ మనోమూలమైచను నెల్లుకుజవు తనస్సై నొమ్మ'' సాచిన ట్లుండెను. 'కమలాకుచోపరి కస్తూరికాగంధిశాలి నాగరికత, తనకడకు సాగి వచ్చెనని యామె భావించెను.' ఆమె యెడద నిప్పు దరుదుగా రామభజనమందిరము తోచెను. ఇచ్చటి సీసముల యందము వర్ణనాతీతము అయినది.

"ప్రభువేపనై గాలి పై వచ్చినంతనే
పాషాణ మొకటికి స్పర్శవచ్చె
ప్రభుకాలిసవ్వడి ప్రాంతమైనంతనే
శిలకొక్కదానికి జెవులు కలిగె....."

ఇత్యాది సమ్యమున శిలామూర్తి యభిరామ నతిమూర్తి దాల్చుటెరంగు వర్ణింప బడినది. మందు పైగాలి సోకుట, పిమ్మట కాలిసవ్వడి ప్రాంతమగుట, తరువాత నేత్రాని పరిమళించుట, అనంతర మంగళదర్శనము, తుది నాతిథ్యస్వీకరణము వర్ణించిన క్రమమెంతో సరసముగా నున్నది. శ్రీరాముడు వచ్చుచున్నా డనగనే యా రాతికి జైతన్యము కలుగజొచ్చెను.

(మిగతా 9 వ పేజీలో)

అజీర్ణవేళ్లలో తెలుసు కడుపునొప్పి ఎంత బాధాకరమో

బాక్లా

అజీర్ణవ్యాధులకు, ఉదరశూలు, లివరులో నొప్పి, పుల్లత్రేపులు, కడుపుబ్బు, గుండెలో మంటలు, కడుపులో మంట, ఆకలిలేమి మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.

384 గ్రాముల సీసా వెల రూ. 3/-. ఒకేసారి 3 సీసాలు కొంటే రూ. 8-50. తపాలా ఖర్చులు వేరు. టోకు వ్యాపారస్తులకు ప్రత్యేకమైన రేట్లు. దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు, హిందీలలో వ్రాయండి.

ది బాక్లా ఔషధాలయం 148 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7

TELUGU

ప్రతివ్యక్తికీ సంస్కృత భాషాపరిచయము

శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి

సంస్కృత శ్లోకాన్ని ఎవరయినా చదువుతున్నాసరే, సంస్కృతములో ఎవరయినా ఉపన్యాసమిస్తున్నాసరే, మనలో ప్రతిఒక్కరూ దానిని అనువాదకుడి సాహాయ్యం లేకుండా గ్రహించగల్గినంత సంస్కృత భాషాపరిజ్ఞానము కలిగి ఉండాలి. దాదాపు ఎనిమిదివందల సంవత్సరముల క్రితము ఒక భారతదేశములోనేకాక, దూరప్రాచ్య దేశాలయిన, సయాం, కంబోడియా, జావా, బాలీ దేశాలలో కూడా, సంస్కృతము రాజభాషగా ఉండేది. ఈదేశాలలో ఇప్పటికీ, సంస్కృతభాషలోని పురాతన శిలాశాసనాలూ, తామ్రశాసనాలూ కనపడుతున్నవి. అంతేకాదు. మనదేశంలోనే దక్షిణాది జిల్లాలలో కనపడే ద్రావిడ శిలాశాసనాలలో కూడా, శాసనము 'స్వస్తిశ్రీ' అన్న సంస్కృత పదాలతో ప్రారంభమయ్యేది. కామకోటి మఠమునుండి జారీచేయబడే శ్రీముఖాలు సహితము 'స్వస్తిశ్రీ' అన్న పదాలతోనే ప్రారంభమవుతవి.

న్యాయస్థానాలలో కూడా వ్యవహారకాండ, ధర్మశాస్త్రాలనే అనుసరించేది. బ్రిటిష్‌వారు రాకపూర్వము, దక్షిణాదిని ముస్లిముల పరిపాలన కొద్దికాలమైనా, ఆ కాలంలో కూడా కక్షులు, ప్రతికక్షులు హిందువులైతే, సాదర్ అమీన్ సాదర్ అదాలత్ అనబడే న్యాయస్థానాలలో, పండితుల సాహాయ్యాన్ని అభ్యర్థించి తీర్పుచెప్పేవారు. పార్టీలు ముస్లిములు అయితే కాజీలను పిలువనంపేవారు. మెయిన్స్ హిందూ లా వ్రాయబడే సరికి Mainnes Hindu Law ఈ పండితులకందరికీ నిరుద్యోగం ప్రాప్తించింది. కావేరీ తీరంలో వుండే గ్రామస్థుల పూర్వీకుల్ని తరచి చూస్తే, అపూర్వీకుల విద్యావైదుష్యాలు తిరువాన్కూరు మహారాజా వారి దర్బారులో ఏవిధంగా గౌరవాదరణలు పొందినవో వ్యక్తమవుతుంది. కొంత కొంత పుదుక్కోట ద్వారా ఈ పండితులను ఆదరించింది. దక్షిణాత్యపు పండితులు, పూనాలోని పీష్వాల సదస్సులలో నూ తమ విద్వత్తును చూపి పారితోషికాలను పొందినట్లు తెలియవస్తున్నది.

రాజులకాలం, జమీందారులకాలం చెల్లిపోయింది. అది గతచరిత్ర. ప్రస్తుత మున్నది ప్రజాప్రభుత్వము. ఇందు ప్రతి పౌరుడూ ఒక రాజే.ఒకని వద్ద నున్న రాజరికము,శకలీభూతమై, ప్రతిపౌరునికిస్నీపంపబడినది. అందుచేతసంస్కృత భాషలో ఉన్నటువంటి విజ్ఞాన సంపద—ఐహిక జ్ఞానమూ, ఆముష్మిక జ్ఞానమూ, మనం జారవిడుచుకోకుండా సంస్కృత భాషాపరిచయాన్ని వృద్ధిచేసుకోవడం మనకు ఎంతైనా అవసరం. అట్లు చేసినపుడు, ఈ సత్కార్యఫలం మన దేశానికే కాదు లోకోపకారంగాకూడా పరిణమిస్తుంది.

శంకర భగవత్పాదుల శిష్యకోటిలో తోటకాచార్యులనే ఆయన ఒకరు ఉండేవారు. మూఢ దానికి కాస్త మందకొడిగా ఉండేవారు. చూచేవారికి, ఆయనకు పాఠాలు ఎక్కుతున్నట్లు కనిపించేదికాదు. అందుచేత ఇతర శిష్యులకు ఈఆయన అంటే కొంచెం చిన్నచూపు. ఆచార్యులవారు దీనిని గమనించారు. శిష్యులలో ఈ అహంకారము వృద్ధిఅయితే వారికే చెడుపుకదా అని అనుకొన్నారు. వీరికి ఈ అహంకారము కూడా దమకొన్నారు. వారుసంకల్పిస్తేమియును. వారు ఈవిధంగా అనుకొనేసరికి తోటకాచార్యులవారికి ఎక్కడలేనివిద్యాపుష్టి కొచ్చినది.ఆనందంలో నృత్యంచేస్తూ, 'విదితాఖిల శాస్త్ర సుధా జలధే' యని తోటకవృత్తములను ఎనిమిదింటి ఆశువుగా చదివినారు. దీనిని చూచిన ఆచార్యులవారి శిష్యులు నివ్వెరపడి, ఆశ్రుపూరిత నేత్రాలతో తమ తప్పిదాన్ని తెలుసుకొని క్షమాభిక్ష వేడుకొన్నారు.

తోటకాచార్యులు వ్రాసిన ఈ తోటకాష్టకంలో ఎన్నో గొప్ప వేదాంత సత్యాలుండటమే కాక, ఆచార్యులవారి అవతారోద్దేశమూ వివరింపబడినది. సూర్యోదయంతో లోకమంతటా అలరించిన చీకట్లు ఏవిధంగా తొలగిపోతవో అదేవిధంగా, జ్ఞాన భాస్కరులవంటి ఆచార్యుల అవతరణతో, అజ్ఞాన తిమిరములు విచ్చిన్నములయి, అందరికీ జ్ఞానసిద్ధిన్ని అధిరోహించి అంతిమసత్యాన్నిగ్రహించడానికి అవకాశమేర్పడింది.

వ్యావహారికమనీ, పారమార్థికమనీ, జ్ఞానము రెండురకములు. మన మనసులు ఎంతవరకు కామక్రోధాదుల వశంలో ఉంటవో, అంతవరకు మనము పారమార్థిక జ్ఞాన పాత్రులము కాలేమన్నమాట. సత్కర్మలూ, సత్సంగమూ, మనకు నిత్యానిత్య వివేకాన్ని ఇస్తుంది. ఆ సత్యజ్ఞానము మనము ఏనాడు ఏపొందితే ప్రదర్శించ గల్గుతామో, అప్పుడు మనము అధిరోహించిన సోపానపంక్తి తిరోభూతమవుతుంది. అట్లుకాక, పరిపక్వత లేనివానికి, సిద్ధము కానివానికి, సత్యజ్ఞానము నిచ్చటోతే, అది హానికే కారకమవుతుంది. పాములను పట్టేవాళ్ళ ఇంటిలోని పిల్లవాడుకూడా, పాము పుట్టలోనుంచి, పామును తోకను పట్టుకొని, సులభంగా నిరపాయంగా, కౌశలంగా, లాగగల్గుతాడు. అపని సులభంగా ఉందని మనము చేయబోతే పాముకాటుతప్పదు. అదేవిధంగా, అసిద్ధంగా వున్నవానికి, పరిపక్వత లేనివానికి, మనం సత్యజ్ఞానాన్ని అందిస్తే, దానివల్ల వాడు బాగుపడడానికి అవకాశము లేకపోవడమే కాక, చెడుపుకు దారితీస్తుంది. అందుచేతనే మనశాస్త్రాలు—'ఇది రహస్యం' అని చెప్పడం.గీతాశాస్త్రమూ ఆదేవిధంగా 'రాజ విద్యా రాజ గుహ్యం పవిత్ర మిదముత్తమమ్' అని చెప్పుతున్నది.

అందుచేత పారమార్థిక జ్ఞానము మనకు కలుగవలెనంటే మొదట వ్యావహారిక జ్ఞానాన్ని అభ్యసించి, మనో వికాసాన్ని పొందాలి. మన శాస్త్రములలో, మన పుస్తకాలలో ఉన్న జ్ఞానసంపద యొక్క వైవిధ్యము నిజంగా అసమానమైనది. పాశ్చాత్య విజ్ఞానం ఉదయించకముందే, మన భూగోళశాస్త్రజ్ఞులు భూమి గుండ్రని ఆకారముతో నున్నదనీ, అది సూర్యుని చుట్టూ భ్రమిస్తున్నదనీ ప్రతిపాదించారు. మరొక తరగతివారు భూమికాదు భ్రమించడం, సూర్యుడే భూమిచుట్టూ తిరుగుతున్నాడనీ వ్రాసినారు. న్యూటన్ భూమ్యాకర్షణ సిద్ధాంతాన్ని కనుగొనడానికి పూర్వమే, భూమ్యాకర్షణశక్తిని గూర్చి సూర్య సిద్ధాంతము చెప్పి ఉన్నది. మనము చదువవలెనే కానీ, మనకున్న విజ్ఞానసంపద కొలది వినదికాదు.

మన మన మాతృభాషలలో పాండిత్యాన్ని సంపాదించడం మన ముఖ్యధర్మం. దానితోబాటు కొంత సంస్కృతభాషా పరిచయం మనలో ప్రతి ఒక్కరికిన్నీ ఉండాలి. ఏదాది రెండేళ్ళలో బాగా, పెద్దగా సంస్కృత వ్యాకరణం చదవకపోయినా, చిన్న ఉపన్యాసమూ, శ్లోకాని కర్థమూ తెలుసుకొనేంతటి సంస్కృత జ్ఞానం మనం అందరమూ కొంచెము శ్రమిస్తే పొందగలము. దీనికోసం స్టడీ సర్కిల్స్‌ను మనం ఏర్పరచుకోవాలి.

ఇట్లు ప్రతిఒక్కరూ తమ విడికాలంలో సంస్కృత భాషాభ్యసనానికి ప్రారంభించి, సంస్కృతభాషలో కొంత వ్యవహారిక జ్ఞానము సంపాదించడము ఎంతైనా అవసరమని నా అభిప్రాయము. అందువల్ల మహర్షులు బోధించిన గొప్పసత్యాలు మన స్మృతి పరిధిలలోనికి వచ్చి, మన వర్తనను చక్కజేసి, సామాజిక క్షేమాన్ని ఆపాదించకల్గుతుంది.

—విశాఖ.

గీతాతత్త్వము

[5 వ పేజీ తరువాయి]

జీవుడు అవిద్యావశమున తనకు ఏ సంసారబంధములున్నవని తలంచుచున్నాడో, ఆభవబంధనమును తెగగొట్టుటకు జ్ఞానఖడ్గముతక్క మరియొక సాక్షాత్సాధనము లేదు. ఈ యభిప్రాయము గీతలలో

"తస్మా దజ్ఞానసంభూతం
హృత్స్థం జ్ఞానాసినాత్మనః
ఛిత్త్వైనం సంశయం యోగ
మాతిష్ఠోత్తిష్ఠ భారత"

అనెడి శ్లోకమునందు కానవచ్చుచున్నది. ఇంకను అజ్ఞాననాశమునకు జ్ఞానముకు మించిన సాధనము లేదని—

"అజ్ఞానే నావృతం జ్ఞానమ్
తేన" ముహ్యన్తి జన్తవః
జ్ఞానాగ్నిః సర్వకర్మాణి
భస్మసాత్కురుతే...."
"జ్ఞానం లబ్ధ్వా పరాం శాన్తి
మచిరే ణాధిగచ్ఛతి"
"ఇదం జ్ఞాన ముపాశ్రిత్య"
"ఇతి తే జ్ఞాన మాఖ్యాతమ్"
"సర్వం జ్ఞానప్లవేనైవ
వృజినం సంతరిష్యసి,
"జ్ఞానేనతు త దజ్ఞానం
యేషాం నాశిత మాత్మనః,
తేషామాదిత్యవజ్జ్ఞానం
ప్రకాశయతి తత్పరమ్,,
"జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా,,
"జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం
తమాహుః పండితం బుధాః"
"గత సంగస్య ముక్తస్య
జ్ఞానావస్థితచేతసః"
"శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్
జ్ఞానయజ్ఞః...."
"సర్వంకర్మాఖిలం పార్థ
జ్ఞానే పరిసమాప్యతే"
"జ్ఞాత్వా మాం శాన్తి మృచ్ఛతి"

మున్నగు వాక్యములందు జ్ఞానసాధనమహిమ యతి ఘంటాపథముగా చాటబడినది. అట్టి జ్ఞానసిద్ధిని పొందిన యోగిని గూర్చియు—

"తేషాం జ్ఞానీ నిత్యయుక్తః"
"జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్"

అని అభివర్ణించుటజూపి, జ్ఞానికి తనయందుగల పరమస్నేహాతిశయభావమునుగూర్చి భక్తి యోగాధ్యాయములో అవ్యక్తోపాసకులను గూర్చి చెప్పుచు,

"తే ప్రాప్నువన్తి మామేవ"

"వారు స్వయంగానే నన్ను పొందగలరు. భక్తులవలె వారిని నేనై మృత్యురూపమగు సంసార సాగరమునుండి ఉద్ధరింప పని లేదు" అనియు పలికెను.

వేదవేదాన్తములయందుగూడ, మృత్యువును దాటి అమృతత్వము నందుటకు జ్ఞానమే పరమ సాధనమనిదిగువ వాక్యములలోనా కుప్పబడినది—

"తమేవ విది త్వాతిమృత్యు మేతి
నాన్యః పన్థా విద్యతే యనాయ"
"త మేవం విద్వా నమృత ఇహ భవతి"
"తరతి శోక మాత్మవిత్"

"మానవుడా పరమాత్మ నెరింగియే మృత్యువును దాటుచున్నాడు. మోక్షసంసిద్ధికి పరమాత్మ జ్ఞానమునుకన్న వేరుమార్గము లేదు. ఆ దివ్యశక్తి నెరింగినవాడే ఈ లోకమున అమృతుడగును. ఆత్మవేత్త సంసారదుఃఖమును దాటగలుడు" అని పై వాక్యములకు భావము. శంకరుల జ్ఞాన ప్రధానవాదమంతయు పై వాక్యముల మీదనే ఆధారపడియున్నది. శ్రుతిగాని, శ్రుత్యర్థమగు నుపనిషత్తుగాని ఆ జగత్కారణవస్తువు నెరింగినగానే దుఃఖనివృత్తి, మోక్షసంసిద్ధి అనుచున్నవిగాని, ఆయజ్ఞముచేసినచో మోక్షము, ఈ కర్మ నాచరించిననే దుఃఖనివృత్తి అనియనుట లేదు. కావున కర్మము అనునవి జ్ఞానసిద్ధికి హేతువులైన కావచ్చునుగాని, పరమాత్మజ్ఞానమునకు మాత్రము సాధనములు కావు. పరమాత్మ ప్రాప్తికి జ్ఞానమే సాక్షాత్సాధనమగుచున్నది.

అయినచో, యిక జీవుని కర్మబంధములను తగులబెట్టునదియు, పునరావృత్తి రహిత శాశ్వత శాంతిని చేకూర్చునదియు నగు ఈజ్ఞానము యద్విషయకమైనదియో తెలిసికొనవలసి యున్నది. అనగా "ముముక్షువునకు జ్ఞేయమగు వస్తు వేది?" అని ప్రశ్న. ఇందుకు సమాధానమును గీతలలోనే భగవానుడు—

"వేదైశ్చ సర్వై రహ మేవ వేద్యం"
"తతో మాం తత్త్వతో జ్ఞాత్వా"

మొదలగువాక్యములందు "సకల జగత్తునకు కారణభూతుడగు తానే యెరుంగదగిన వాడని సుస్పష్టము చేసినాడు. అనగా "తత్" అను పదముచే దెలియదగిన అఖండబ్రహ్మము తానే యని చెప్పెను. కాగా,ఇక ఆట్టిజ్ఞేయమును ఎరుంగగలిగిన జ్ఞాత ఒకడుండవలయును గదా! ఆ జ్ఞాతనే 'త్వమ్' (నీవు) పదముచేత పరిశోధింపవలయును. ఈ జ్ఞాతృజ్ఞేయ పదార్థములను రెంటిని నేమికి కనుగొన్న పిమ్మట, ఈ ఇరువురికినిగల ఐక్యరూప సంబంధమును "అసి" పదము తెలుపగలదు.

త్వం పదార్థము

తొలుదొల్త ఈ జగన్నాటకములో ఒక పాత్రధారియై నటించు తా నెవ్వరో తెలిసికొనుట అవశ్యకము. త న్నెరింగి, తనస్థితిని తెలిసికొన్నగాని తనకు కావలసినదాని నూహించి అద్దానికై ప్రయత్నించుట పొసగదుగాన, మున్ముందు అన్నిటికన్న ముఖ్యమైన జ్ఞానమును సంపాదించుట అవసరమగుచున్నది. సూక్ష్మదృష్టి, తత్త్వవిచారము లేని మనుష్యుడు రక్తమాంసమయమగు శరీరమే తానని భావించును. శరీరమునకంటె వేరుగా జీవు డొక్కడు కలడని శ్రుత (వినికిడి) జ్ఞానమున్నను, మానవుని కార్యకలాపమంతయు ప్రత్యక్షమగు శరీరము నుద్దేశించి ఒనర్పబడుచున్నది గావున, శరీరాత్మజ్ఞానమే దృఢమయి నరుని పై ప్రభుత్వము చేయుచున్నది. ఈవిధ మగు మోహమే యుద్ధారంభమున అర్జునునికి కలిగినదని భగవానుడు భావించినట్లు, తరువాత చేయునాత్మతత్త్వోపదేశముచేతతెలిసికొనగలము.

శరీరమే తా ననుకొన్నచో కొన్ని యనర్థములు ప్రాప్తించగలవు. శరీరరూపమైన తాను ఒకానొకప్పుడు నశించుచున్నాడు గదా. విద్యాదయమును నరియే, తానుసర్వకాలములయందును సుఖస్వరూపుడై యుండవలయునని కోరుకొనుచేగాని కొంతకాలముమాత్రమేయుండి నాశనమగుటకు ఒప్పుకొనడు. కాబట్టి నశించునట్టి దేహమే తా ననుకొనుట మూర్ఖపద్ధతి. అదియునుగాక 'నేను' అనువా డెన్నడునూ నశింపకూడదు. అతడట్లు నాశమగుచో వాడు చేసుకున్న పుణ్య పాప ఖర్మఫలము అనుభవించున దెవ్వరు ? ఏ కర్మముగాని కర్తకు తన ఫలమును కుడుపకుండ వ్యర్థము కాజాలదు.

కాబట్టి నే ననువాడు కానీ, తా ననువాడుగానీ నశించిపోవలయునని తలంచినను కర్మసిద్ధాంతము వానిని స్వేచ్ఛగానశింపనీయదు. ఆతడు నశించుచో వాడు చేసిన కర్మలుగూడ నశింపవలయును గాన, ఇది "కృతప్రణాశము"(చేసిన కర్మము ఫలమొసంగక నశించుట) అను దోషము కాగలదు. చేయని కర్మముల ఫలము వచ్చుటగాని, చేసిన కర్మముల ఫలము నశించుటగాని యుక్తము కాదుకదా! అది సృష్టిధర్మమును గాదు. ఏ వ్యక్తిగాని నెల దినములు ఉద్యోగముచేసి వేతనరూప ప్రతిఫలమును పొందకుండ యుండవలయునని కోరుకొనునా ? సామాన్యమానవులే కర్మఫలము నశించుట కొప్పుకొనరు. అట్టిస్థితిలో సృష్టిధర్మము అందు కెట్లు అంగీకరింపగలదు ? అందుకై సంసార మేర్పడినప్పటినుండియు తా ననువాడు దేహములకంటె భిన్నుడును, విలక్షణుడును అయి, దేహేంద్రియ మనోబుద్ధులను సాధనములుగాగైకొని, కర్మలనుజేయుచు,ఆకర్మముల ఫలమును అనుభవించుటకై వానికి తగిన పలు జన్మముల నెత్తుచు సంచరించుచుండవలసినదే. ఈ కర్మసిద్ధాంతమునుబట్టియే జన్మాంతరము తప్పనిదై సుఖదుఃఖములు కలుగుచున్నవి. నానా యోనులయందును జీవుని త్రిప్పుచు, అనేక సుఖదుఃఖములనుఅనుభవింపజేయు ఈ కర్మరహస్యమే దుర్విజ్ఞేయమని భగవానుడు గీతలో "గహనా కర్మణో గతిః"అని వచించినాడు.కనుక, 'తాను' నశించుట తనకే—కాదు, కర్మగతికిని, సృష్టిధర్మమునకే ఇష్టము కాదు.

అట్లయిన ఇక శాశ్వతుడగు నీ తా నెవ్వరో తెలిసికొనుట యవసరము. తా ననువాడు శరీరముకాని, ఇంద్రియములుకాని, ప్రాణముకాని మనస్సునాని, బుద్ధిగాని యగుటకు వీలులేదు. ఏలయన ఏవి సాధనములో అవి సాధకునికంటెను తప్పక వేరైనవై యుండవలెను. కావున నే ననువాడు సంకల్పము, నిశ్చయాదులను జేయుటకై మనోబుద్ధులు అంతరంగికసాధనములై నేననువానికంటె భిన్నములై వున్నవి.అట్లే,శబ్దస్పర్శ, రూప, రస, గంధస్వరూపమగు జగమును అనుభవించుటకు సాధనములైన ఇంద్రియములును నే ననువానికంటె భిన్నములే. శరీరమునందు తన ఉనికిని దెలుపుటకు ప్రాణము సాధన మగుచున్నది. ఈ శరీరేంద్రియ ప్రాణ మనోబుద్ధులను సాధనములుగా జేసికొని, కార్యములను సాధించు కర్త ఒకడు వీనికంటెను వేరుగా కల డనకతప్పదు. ఆ కర్తనే దేహములుకలవాడుగాన 'దేహి' అనియు శరీరములు కలవాడు గాన 'శరీరి' అనియు, ప్రాణములు కలవాడు కనుక "ప్రాణి" అనియు, జీవములుకలవాడు కనుక "జీవుడు,జీవి" అనియు, అన్నింటిని పొందుచున్నాడు కాబట్టి "ఆత్ముడు" అనియు చెప్పుచున్నారు. ఈ భావము కఠోపనిషత్తులో అతిరమణీయముగా వర్ణింపబడినది—

"ఆత్మానం రథినం విద్ధి,
శరీరం రథ మేవతు"

(మిగతా 9 వ పేజీలో)

ఒక సంవత్సరంపాటు నా మేయరు పదవి

రచన:
శ్రీమతి కుముదినీదేవి

గత ఆగస్టు నెలలో నగర పాలక సభ్యులు నన్ను మేయరుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆ ఎన్నుకోవడం, 'మొదటి మహిళా మేయరు'ను ఎన్నుకోవడమే అయింది. వారికి నేను ఎంతో కృతజ్ఞురాల్ని.

మేయరుపదవి ఒక్క సంవత్సరమే! కనుక ఈ నెలాఖరువరకే నా పదవి వుంటుంది. మరి ఈ సంవత్సరం నేనేంచేశాను ? ఏం చెయ్యలేకపోయాను ? అని సింహావలోకనం చేసుకోవడం అవసరం అనిపిస్తున్నది. అందుకే ఈ చిన్నివ్యాసం.

ప్రజాసేవ చెయ్యాలనుకొన్న వాళ్ళకు సంవత్సరం చాలా చిన్నగడువు. మేయరు ఎన్నిక అయిననాడే ఒక పత్రికా విలేఖరి వచ్చి "మీరు మేయరుగా ఎన్నికైనందుకు చాలా సంతోషం. ఈ సంవత్సరంలో మీరేం కార్యాలు నెరవేర్చ దలిచారు ?" అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పడానికి నాకేమీ తోచలేదు. ఎందువల్లనం టే, మేయరు ప్రత్యేకించి చెయ్యతగిన వేరేవుంటాయా ? అన్న ప్రశ్న నాలో కలిగింది. కొంచెం ఆలోచించి ఇలా చెప్పాను "సోదర సభ్యుల సహకారంతో, కమీషనరుగారి సిబ్బంది సహకారంతో, మురికిపేటల నివారణ, వారికి పునరావాసం, కుష్ఠు మొదలైన రోగాలతో బాధపడే భిక్షుకుల సమస్య, పిల్లలకు పెద్దలకు ఉపయోగపడే పార్కులు. కార్పొరేషన్‌కు ప్రత్యేక భవన నిర్మాణం, మొదలైన విషయాలలో నేను ఎక్కువ శ్రద్ధతీసుకోదలిచాను" మరి ఆనాడు చెప్పిన విషయాలు ఎంతవరకు కృషి చేశానో తెలియచేస్తాను.

వరదబాధితులకు సహాయం

సేవలో ఆనందం వుంది. అధికారంలో, బాధ్యతలో మోయలేనంత భారం వుంది. సాంఘిక సేవ చేయడం ఎంతో ఆనందం నాకు. అందులో నాకేదో తెలియని అనుభూతి, తృప్తి కనిపిస్తాయి. కొన్ని ఆశయాలతో నగర సేవలో ప్రవేశించాను. కాని నేను ఎన్నికయిన మొదటి నెలలోనే నగరానికి విపత్తు సంభవించింది— అధికవర్షాలవల్ల మూసీ నది కట్టలు తెంచుకొని నిర్దయగా నగరంమీద పడింది.నీళ్లలోపున్న ఇళ్లన్నీ మునిగిపోయాయి. అనేకమంది పేదవారు నిరాశ్రితులయ్యారు. అది లోనే అనుకోని కష్టాల నెదుర్కోవలసి వచ్చింది. అంతులేని సేవకు అవకాశం ఏర్పడింది. సిద్ధా పోరాలు మాని, కమీషనరు, కౌన్సిలర్లు, ఇతర అధికారులు, — వీరందరితో కలిసి నగరమంతా తిరిగాను. చాలామంది ఇళ్లకువెళ్లి వారి ఇబ్బందులు తెలుసుకొన్నాం. వారికి వీలైనంత సేవ చేశాం. ఆ సమయంలో నాలో ఒక క్రొత్త అనుభూతి తొంగిచూచింది. ఆర్తుల్ని ఆదరించడం, సేవించడం, జీవిత పరమార్థమన్న పెద్దల వాక్కులు జ్ఞాపకం వచ్చాయి.

వర్షబాధితుల సహాయార్థం కార్పొరేషన్ కొంత తాత్కాలిక ధనసహాయం చేసింది. దాన్ని ఒక కమిటీద్వారా పంచిపెట్టించాం. వేలాది కుటుంబాలు నిరాశ్రయులైనారు. ఎంత సహాయం చేస్తే చాలుతుంది. కౌన్సిలర్లు కూడా చాలా శ్రద్ధతీసుకొని పనిచేశారు.

గుడిసెలు కూలిపోయినవారికి తిరిగి పునరావాసం కల్పించడం ఒక సమస్య అయింది. దీనికి పురప్రముఖులతో ఒక కమిటీ ఏర్పాటు చేశాం. ఈ నియామకానికి కౌన్సిలర్లు నాకు చాలా సహాయపడ్డారు. వారికి నా కృతజ్ఞత చెప్పితీరాలి.

ఈ కమిటీ విరాళాలకు బయలుదేరింది. కొద్ది గడువులోనే సుమారు 40 వేల రూపాయలు చేశాం. తర్వాత నేను ఢిల్లీ వెళ్లాను. నెహ్రూజీ నా మనవి వినడానికి అవకాశ మిచ్చారు. నేను ఇక్కడ జరిగిన ప్రమాదం తెలియచేశాను. వారు దయతో ఇరవై వేలకు చెక్కు వ్రాసి ఇచ్చారు. సంతోషంతో తిరిగివచ్చాను. మన ముఖ్యమంత్రిగారు 'ప్రధాని రిలీఫ్‌ఫండ్' నుంచి ఒక పాతిక వేలు సంపించారు. ముఖ్యమంత్రి, అర్థికమంత్రి, రెవిన్యూమంత్రి గారలు ఏకగ్రీవంగా ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెండు లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఉచితంగా కొంత స్థలం ఇవ్వడానికి కూడా వీరు హామీ ఇచ్చారు.

నవాబు సేమ 87 నెం రొక్కంతో అంబర్ పేటలో నైజాంగారివద్దనుండి 13.84 ఎకరాల భూమి కొన్నాం. ఈ స్థలం ఇంత చవకధరలో రావడానికి చాలామంది తోడ్పడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షలు, కార్పొరేషన్ ఇచ్చిన మని కొంత సొమ్మూ కలిపి ఈ స్థలంలో అనేక ఇంతపుల భవనం ఒకటి నిర్మింపడానికి ప్రతిపాదించాము. దీనితో నిరాశ్రితులైన కుటుంబాలు అనేకం వుండడానికి అవకాశం ఏర్పడుతుంది.

రక్షణనిధికి కృషి

ఇంతలోనే చీనా తన దుశ్చేష్ట ప్రారంభించింది. మన సైనికులు త్యాగంలో దాడిని ఎదుర్కొన్నారు. వారికి పంపడంకోసం విరాళాలు వసూలు చేశాం. ఉన్నిబట్టలూ, తినుబండారాలు పంపడానికిగాను నిర్విరామంగా కృషిచేశాం. దేశం కోసం చేసిన ఆ కృషిలో కొంతశ్రమ అవసరమైంది. కాని ఆ శ్రమ జీవితానికి అంతులేని శాంతిని, సుఖాన్ని అందించింది. 'నా సుఖొల్లభతే సుఖమ్'.

కార్పొరేషన్ వ్యవహారాలు నిర్వహించేందుకు మేయరుకు చట్టం తగినన్ని అధికారా లివ్వలేదనేది నిజం. అన్ని కార్పొరేషన్లకూ ఇంకా కొన్ని అధికారాలు కావాలని కోరుతున్నమాట కూడా నిజం. కాని నాకుమాత్రం అధికారాలు లేకపోవడంవల్ల కార్పొరేషన్ కార్యక్రమాలు నిర్వహించడంలో ఎలాటి అంతరాయాలు, అభ్యంతరాలూ కలుగలేదని భావిస్తున్నాను. నా సంవత్సరం పదవిలో నేను చెప్పుకోతగిన కార్యాలు సాధించాను గర్విస్తున్నాను.

భిక్షకగృహం నాతొలి విజయం

మొట్టమొదట నా ఆలోచనలోకి వచ్చింది భిక్షుకుల సమస్య. నగరం ఎంత అందంగావున్నా, భవనా లెంత సుందరంగా వున్నా— వంటినిండా వస్త్రం లేక, కడుపునిండా తిండిలేక, భిక్షుకపాత్ర చేతబట్టి "బాబూ! ఒక్క పయసాపైసా ధర్మం" అంటూ బిచ్చగాండ్రు తిరుగుతుంటే, నగర శోభకు కొంత వెలితి కనిపిస్తుంది. వారి సమస్య పరిష్కరించడం అంత తేలికైన కాదు. పునరావాసం కల్పించందే వారి సమస్య తీరదు. భిక్షుకవృత్తిని నిషేధించడంవల్ల వారి సమస్య నిర్మూలంకాదు. అందుకని, వారికి పునరావాస విషయం ఆలోచించి—లాలాపేటలో గృహ నిర్మాణానికి పథకం మంజూరు చేయించడమేగాక, దానికి శంకుస్థాపన కూడా చేశాను. ఇది నా కొక విజయం.

పోతే మురికిపేటల విషయం.ఇవి నగరానికి కంటిపోటు లాటివి. నగరంమధ్య పూరిగుడిసెలు మురికి, అనారోగ్యం వుంటే శోభతరగడమేగాక నిజం. నగరం క్రమంగా అభివృద్ధి చెందాలన్నా, ఆరోగ్యజాగ్రత్త అందుకోవాలన్నా ఈ మురికి పేటలు నిర్మూలించబడాలి. అంటే అక్కడి వారికి పునరావాసం కల్పించాలి. దానికిగాను వారికి, ఆరోగ్యకరమైన గృహాలు నిర్మించాలి.

ఇందులో మరొక చిక్కువుంది. వివిధ సౌకర్యాలుగలగృహాలు నిర్మిస్తే వ్యయం ఎక్కువవుతుంది. దాన్నిబట్టి అద్దెలు పెంచాలి. పాపం, వారు భరించలేరు.

బీదలకు గృహవసతిసమస్య

ఇంకో సమస్య ఏమిటంటే—ఈ పేటల్లో నివసించేవారు తమ తావులు వదిలి దూరంగా కట్టిన ఇళ్లలోకి వెళ్లడానికి సమ్మతించరు. వారు వున్నచోటే గృహనిర్మాణం చెయ్యాలంటే—అంతులేని వ్యయమవుతుంది. మీటప్పటికి ఏదు స్వాని నిధులేయడానికి కార్పొరేషన్‌వద్ద అంత పెద్దమొత్తం లేదు. ఏది ఏమైనా, ఈసంవత్సరం యాదగిర్ హౌస్ కుంటవద్ద మురికి పేటల నిర్మూలన పథకం మంజూరైంది.

ఇక్కడ రెండువందల ఇరవై ఎనిమిది ఇళ్లు నిర్మించ వ్యయంతో కట్టబడుతున్నాయి. ప్రతి ఇంటికీ—ఒక చిన్న వంటగది, ఒక వరండా కూడా వుంటాయి. లైటింగ్, డ్రైనేజీ వసతులుంటాయి. ఈ పథకంకోసం ఏరా శాఖామాత్యులు శ్రీ ఆలపాటి వెంకటరామయ్యగారు చాలా శ్రద్ధవహించారు. ఈ ఇంటికి సుమారు రూ. 1200 వ్యయం అవుతుంది. ఇప్పటికి ఆరవై ఇళ్లు తయారైనాయి. వీటికి మన ప్రధాని నెహ్రూగారు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

నౌబత్‌పహాడ్‌వద్ద స్థలం, మా సబ్‌టాంకు వద్ద స్థలం కార్పొరేషన్‌కు ఇప్పవలసిందిగా నేను రెవిన్యూమంత్రి రామచంద్రారెడ్డి గారిని కోరాను. వారు వాటిని ఇప్పించడానికి ప్రయత్నం చేస్తామని వాగ్దానం చేశారు. ఈ రెండు ప్రాంతాలలో కార్పొరేషన్‌వారు త్వరలో ఉద్యానవనాలు ఏర్పాటు చెయ్యబోతున్నారు.

కార్పొరేషన్ నూతనభవనం

మరొక ముఖ్యవిషయం ఏమిటంటే—కార్పొరేషన్‌కు మంచి భవనం, నగర మధ్యంలో నిర్మించడానికి స్థలం సంపాదించడం. దీనికిగాను, సెక్రటేరియట్ రోడ్డుమీద మత్స్యశాఖ కార్యాలయానికి ఖాళీగావున్న స్థలం బాగుంటుందని భావించాం. దీన్ని ఇప్పించడానికి కూడా రెవిన్యూశాఖామాత్యాలు ప్రయత్నిస్తున్నారని చెప్పటానికి ఎంతో ఆనందిస్తున్నాను. అతిత్వరలో ఇది కార్పొరేషన్ స్వాధీనం కావచ్చు.

సికింద్రాబాద్‌లో ఒక జలాశయాన్ని నిర్మించడానికి కార్పొరేషన్ పూనుకొంది. దీనికి మన ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ జలాశయాన్ని మరికొంత పెద్దదిగా చేయడానికిగాను ప్రక్కనున్న ప్రభుత్వ స్థలాన్ని ఇవ్వమని కోరగా, వారు శ్రద్ధతీసుకొని అది ఇప్పించారు. ఇది జంట నగరాలలో మొదటి "ఈత జలాశయం"గా నిర్మింపబడుతుంది.

నీటిపథకం కార్పొరేషను అప్పగింత

హైదరాబాదు కార్పొరేషన్ చట్టంప్రకారం, కార్పొరేషన్ రాబడిలో 12½% ఇక్కడ పనిచేసే ప్రభుత్వోద్యోగుల వేతనాలకుగాను ప్రభుత్వానికి చెల్లించాలి. ఈ మొత్తం పైనచెప్పిన వేతనాలకు అవసరమైన మొత్తాలకంటె ఎక్కువ అవుతోంది. ఇలా అధిక మొత్తం చెల్లించకుండా, ఉద్యోగులకు ఎంత అవుతుందో అంతే తీసుకోవలసిందిగా కార్పొరేషన్ చాలా సంవత్సరాలనుంచీ ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈ సంవత్సరం నేను చేసిన కృషి ఫలించింది. ప్రభుత్వం మా సూచనలను అంగీకరించే సూచనలు కన్పించాయి. త్వరలో ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ప్రకటించగలదని విశ్వసిస్తున్నాను. ఇలా జరిగితే ప్రభుత్వానికి వచ్చేరాబడిలో సుమారు 4% మిగులుతుంది.

హైదరాబాదులోనీటిసరఫరా పథకం ప్రభుత్వ అధీనంలోవుంది.దాన్నికార్పొరేషన్‌కు అప్పగించేందుకు అవసరమైన ఏర్పాట్లు జరిగినాయి. మంత్రివర్గం త్వరలో ఈ విషయంలో ఒక నిర్ణయానికి రాగలరు. నేను మేయరు పదవి నుంచి విరమించేలోగా, ప్రభుత్వం తమ అంగీకారాన్ని ప్రకటిస్తుందని విశ్వసిస్తున్నాను.

ఈ సంవత్సరం మేయరుపదవిద్వారా నేను సాధించిన ఫలితాలు సంక్షిప్తంగా నేర్కొన్నాను. అధికారం లేకుండా, సేవచెయ్యడానికి అవకాశం లేదనే వాదం నేను అంగీకరించను. అయితే పెద్ద అధికారం లేకుండా సాధించిన విజయాలకు నేను మాత్రమే కారణం అని కూడా చెప్పను. నాలో వున్న ఆకాంక్షకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులూ చాలా సహాకరించారు. వారి సహాయం నేను మరువలేను.

సంవత్సరం చాలా స్వల్పగడువు

విజయం సాధించడానికి ఆత్మవిశ్వాసం, సేవ చేయాలనే దీక్షా చాలా ముఖ్యం. ఇవి వున్నప్పుడు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రజానీకం సంతోషంతో సహకరించగలరు. గడచిన సంవత్సరం నాకీ అనుభవాన్ని అందించింది. ఒకజాతి జీవితంలోవలెనే ఒక వ్యక్తి జీవితంలో కూడా ఒక సంవత్సరం అతి స్వల్పమైన కాలం. ఆ కొద్ది కాలం గిర్రున తిరిగిపోయింది.

గత వత్సరాన్ని తలపించే సమయం మళ్లీ వచ్చింది. మళ్లీ నదుల్లో నీరు ప్రవహిస్తున్నది. భూమాతసస్యశ్యామలమై కనుపండువ చేస్తున్నది. మళ్లీ హేమంతంవస్తుంది. చలితోవణికిస్తుంది. తొలగిపోతుంది. శరత్తు వస్తుంది. శిశిరం ఆకులురాల్చి చెట్లను మోళ్లు చేస్తుంది. వసంతంవచ్చి చిగురులు తొడుగుతుంది. అలాగే ఆశలూ వసివాడుతూ, చిగురిస్తూ వుంటాయి. ఒక సంవత్సరంపాటు ఆంధ్రప్రదేశ్ రాజధానికి మేయరుగా వుండే అవకాశం నాకు లభించింది. ఇలా అందరి సహకారంతోకూడిన అవకాశం మళ్లీ లభించకపోవచ్చు. కాని ఈ స్మృతులు కలకాలం నా హృదయఫలకంమీద నిలిచిపోతాయి.

జానపద చిత్రములతో జనుల నాకర్షించే

చిత్రకారుడు బి. ఏ. రెడ్డి

చిత్రలేఖనములో అనేక ప్రక్రియలు, ఆ ప్రక్రియలలో అనేక శైలులు గలవు. చిత్రకారులకు, అందును ప్రారంభికులకు అన్నింటి కోసు అభినివేశమును గడింపవలెనని అంతులేని ఉత్సాహముండును. ఈ యుత్సాహమును అను



చిత్రకారుడు: శ్రీ బి. ఏ. రెడ్డి

చిత మార్గమున ప్రథపోనీక చూచుకోవలసిన బాధ్యతయు వారి కుండవలెను. సుశిక్షణములో అథవా క్రమశిక్షణముతో ఒక్కొక్క ప్రక్రియను, శైలిని కూలంకషముగా స్వాధీనము చేసికొన్న పిమ్మట నూతన ప్రక్రియను— శైలిని చేపట్టినచో ఆవిధానము ప్రశంసాపాత్రమగు సత్ఫలితములనుసంతరించిపెట్టును. అన్నింటిలో ఒకవేలు వ్రేలుపెట్టి యేదియు ఒంటబట్టక పేరునకు చిత్రకారు లనిపించుకొనుచుందురు, చాలమంది. గీసినదెల్ల బొమ్మగా నంగీకరించు నేటి ఆధునిక చిత్రకళా విధానము వలనను ఆరంభికులు, ఔత్సాహిక చిత్రకారులు పెడదారుల పడిన జడదారులవలె నగుచున్నారు. ఇట్టి వారందరికి ఒక గుణపాఠముగా నిలువదగిన యువకళాకారుడు శ్రీ బి. ఏ. రెడ్డి. ఈ తరుణ

శ్రీ ఆకురాతి కోటేశ్వరరావు

శిల్పి పూర్వనామము బొమ్మారెడ్డి అప్పిరెడ్డి. పొడిమతో పాటుగుడిచెడి యీతని బొమ్మలను చూచినచో ఈయనను 'బొమ్మలరెడ్డి' యని ముద్దుగ పిలువబుద్ధిపుట్టును.

ఒకదేశముయొక్క, జాతియొక్క అంతరాత్మను చక్కగా వ్యక్తముచేయునది ఆ దేశమునకు జాతికి చెందిన లలితకళా సంపదయేగాని, ఆర్థికసంపద — రాజకీయ సంపద—కాదు. ఆర్థికశక్తి—రాజకీయశక్తి దేశముయొక్క జాతియొక్క వెరిగిపోవు భౌతికశక్తినే చూపునుగాని, మాసిపోని ఆత్మికశక్తిని చూపదు. కావున ఈ ఏకాంతిత ఆత్మికబలమును ఆరయుటకు దేశమునందు ఉద్భవించిన లలితకళా సంపదయే పరమాధారము, పరమ ప్రమాణము నగుచున్నది. ప్రస్తుతమునకు మన లలితకళా సంపదలోని చిత్రకళా విభవమును తీసికొందము. అది తెలుగు తెలుగు ఎట్టిదో ఇతరులకు ఇట్టే తెలుపగలదు. ఇది ఆంధ్రజనతా జీవన విధాన మేళాటిదో, ఏ ఘాటిదో పరులకు పరిష్కృటము చేయగలదు. అఖండగోదావరివంటి మన సంస్కృతి ప్రవాహములో కలుషితముగాని యొకపాయ గలదు. అదే మన పల్లీజన జీవన రీతి. ఆ జానపద సంస్కృతికి అద్దము పట్టిన చిత్రకారులలో ఈ రెడ్డిగా రొకరు.

శ్రీ రెడ్డి 1940 లో కృష్ణాజిల్లాలోని పామర్రులో పుట్టినారు. చిత్రకళను ప్రత్యేక విషయముగా తీసికొని 1955 లో స్కూలు ఫైనలు పరీక్షయం దుత్తీర్ణులయిరి. పిమ్మట గుడివాడలోని ప్రసిద్ధ చిత్రకారులయిన శ్రీ కొప్పాడ వేణుగోపాలరావు కడ రెండేండ్లు సుశిక్షితులయి ప్రభుత్వమువారి 'చిత్రకళలో డిప్లొమా' పొందిరి. 1958 నుండి గుంటూరు మండల పరిషదున్నత పాఠశాలలలో అధ్యాపకులుగా పనిచేయుచు ప్రస్తుతము పెనుమాకలో ఆ వృత్తిలోనే యున్నారు.

పేరంటము, పారాణి, డప్పుల వాద్యము, కర్షకద్వయము, కుసుమ గుంఫనము, వరీక్ష, అభ్యుదయ పథము, బాటసారులు, చేపలు, తీరికవేళ, బుట్టల అల్లిక, పూజకోసము, సరంగులు, కర్షకి, నందిని, ఇందుమతి యిత్యాదిగా నలువది చిత్రముల వరకు ఇప్పటికి వీరు రచించిరి. ఇవియన్నియు ఆంధ్రదేశీయతా లక్షణ లక్షితములయి యుండును.

ఇరువది రెండేండ్ల అల్ప వయస్సుననే వీరు పొందిన పురస్కారములకు ఏ చిత్రకళాభ్యాసియు మురిసి తీరును. 1956 లో బరంపురంలో జరిగిన ఒరిస్సా చిత్రకళా ప్రదర్శనములో వీరి 'అతికిన బ్రదుకులు' ఉత్తమోత్తమచిత్రముగా సువర్ణపతకమును పొందినది. 1957 లో భీమవరములో జరిగిన అఖిలాంధ్ర కళా ప్రదర్శనములో 'చేపలు' (స్టిల్ లైఫ్ చిత్రము) ఉత్తమ ద్వితీయ చిత్రముగా బహూకృతి నందినది. 1960 లో రాజమహేంద్రవరమునందు జరిగిన కళా ప్రదర్శనములో 'అలంకరణ' ఉత్తమ చిత్రముగా ప్రశంసల నందుకొన్నది. 1961 లో కాకినాడ నగరమున యువ చిత్రకారుల ప్రత్యేక చిత్ర కళా ప్రదర్శనములో 'డప్పుల వాద్యము' ఉత్తమ చిత్రముగా నెన్నుబడినది. ఇదే వత్సరమున గుంటూరు టీచర్సు గిల్డ్ వారి ఆధ్వర్యమున వీరి చిత్రాలు 'ఏకైక చిత్రకారుని చిత్ర ప్రదర్శనము'గా ప్రదర్శితమయి పలువుర మన్ననలను పొందినవి. మొన్న మొన్ననే జరిగిన అమృతసర్ లో అఖిలభారత చిత్రకళా ప్రదర్శనములో 'తీరికవేళ' అత్యుత్తమ జానపద చిత్రముగా ప్రథమ పురస్కార మందుకొన్నది. ఉజ్జయినిలో కొన్ని మాసముల క్రితము ముగిసిన కాళిదాసు సమారోహోత్సవములో 'రఘువంశ' కావ్యాధారముతో చిత్రించిన వీరి 'ఇందుమతి' 'నందిని' చిత్రాలు ప్రదర్శితమయినవి. మైసూరు దసరా ఉత్సవములో ఒక్కసారిగా వీరి అయిదు చిత్రములు ప్రదర్శింపబడినవి. ఇంకను నెల్లూరు, కర్నూలు, విజయవాడ మున్నగు ముఖ్య నగరములలో వీరి చిత్రాలు ప్రదర్శితమయి అనేక బహుమతులను, ప్రశంసాపత్రములను ఆర్జించినవి.

"అలంకరణము" 1960 లో రాజమండ్రిలో జరిగిన చిత్రకళా ప్రదర్శనంలో ఉత్తమచిత్రంగా ఎన్నికైనది

"పూజకోసం"

రెడ్డిగారు జానపదచిత్రకళనే ప్రస్తుతమున అభిమాన విషయముగా తీసికొనిరని మనకు తెలిసినది. జానపద చిత్రకళ యనగనే, దానిని బహుముఖముల విస్తరింపజేసిన శ్రీయుతులు అంట్యాకుల పైడిరాజు, కె. రాజయ్య, కె. శ్రీనివాసులు, సిలకా లక్ష్మీనరసింహమూర్తి, స్వర్గీయులు మొక్కపాటి కృష్ణమూర్తి మన స్మృతికి వత్తురు. శ్రీ రెడ్డి చిత్రములలో శ్రీ అంట్యాకుల, మొక్కపాటిగార్ల చిత్రముల కొన్ని పోలికలు కన్పట్టును. ఇది అనుకరణ దోషమని యెంచగూడదు. ఏలన, పై యిద్దరి చిత్రములలో లేపాక్షి కుడ్య చిత్రముల పోలికలున్న సంగతియు పరిశీలనాబుద్ధులకు తెలియనిది కాదు. అపుడు వారిద్దరి కళాసృష్టిని గూడ అనుకరణజనితముగా భావింపవలసివచ్చును గాన, అలాగునను వూహింపరాదు. మరి, ఈ ముగ్గురి కళాసర్జనమునకు లేపాక్షి శైలి ఉత్తేజము గలిగించినదని మాత్రమే యెంచ వగును. అంతే. శ్రీ రెడ్డి చిత్రములలోని మగువలు, మగవారు తెలుగువారలే. వారి ఆహార్యాదికములు ఆంధ్ర జనపదీయమే. మన పల్లెపట్టులలోని ప్రజ లుషఃకాలమున లేచినది మొదలు మరల నిశీథకాలమున నిదురింపబోవు వరకు జరిపెడు జీవనవిధానమంతయు ఈ శిల్పి చిత్రములలో అత్యంత సరళముగా మంజులముగా రూపింపబడినది. జానపదుల నిసర్గ రూప లావణ్యమును నింపుకొన్న సౌందర్య రంగులలో, పరిపుష్టమయిన రేఖలలో ఒకసారి చూచిన మరి మరచిపోని రీతిని చిత్రింపబడినవి. భావపుష్టమును, రేఖా సౌష్ఠవమును చేయి చేయి కలుపుకొని నడయాడినవా—యని పింపజేయును, రెడ్డిగారి దొడ్డ చిత్తరువులు. శ్రీ రెడ్డి రేఖాంకనములో, వర్ణ ప్రయోగములో మంచి లాఘవము సంపాదించినట్లు, ఆయన బొమ్మలే సాక్ష్యమిచ్చును.

ఈ బొమ్మల రెడ్డి స్వయంప్రేరితగుటతో తృప్తిపడక మన రాష్ట్రమున చిత్రకళా వ్యాప్తికి, చిత్రకారుల సమ్యత్సమ్మేళనమునకు కృషిచేయుచెంచిన నవయువకుడు. కళాకారునకుండ దానికి పరిపూర్ణపవృత్తులయిన ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసము అనుగుణ్యతయును ఈయనలో నెలకొని యున్నది. భావిలో ఈ కళాస్రష్ట చిత్రకళలోని యితర ప్రక్రియలలోను ఉత్తమ కళాఖండములను నిర్మింపగలరని నిస్సంశయముగ జెప్పవచ్చును.

"వర్షం"



"సరంగులు

గాంధీజీ రాకకు పూర్వమే హరిజనోద్ధరణకు కృషిసల్పిన కీర్తిశేషులు

వేమూరి రాంజీరావు పంతులు

కీ. శే. శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు గతనెల్లో పరమపదించిన వార్త విని దుఃఖించని హరిజను లుండరు. కాని వారిని గురించి, వారి జీవితచరిత్ర వగైరా వివరాలు ఆంధ్రలోకానికి ఎవరైనా మహనీయులు అందించుతారని - ఇంత వరకు పూరుకొన్నాను. ఇటీవలనే శ్రీ గూడూరి రామచంద్రరావు పంతులు గారిని గురించి వివరాలలో శ్రీ గూడూరి వెంకటాచలంగారు "ఆంధ్ర జ్యోతి" లో వ్రాసి, ఆంధ్రులను దుఃఖితులను చేశారు. కాని శ్రీ వేమూరి రాంజీరావుగారి చరిత్ర తెలిసిన పెద్దలు చాలామంది ఉన్నారు. పైగా, వారి వసతిగృహంలో, వారి స్కూల్లో చదువుకొని ఉన్నత పదవుల్లో వేలకొలది యీనాడున్నారు. వారిలో మాజీమంత్రి వేముల కూర్మయ్య వారి సోదరుడు శ్రీ వేముల చెన్న కేశవరావు ఎం.పి., శ్రీ సి. అంజనప్ప ఎం.పి., మునిసిపాలిటీల రీజినల్ డైరెక్టర్ శ్రీ జొన్నల మోహనరావు, లేబరు ఆఫీసర్ శ్రీ విప్పరి సూర్యనారాయణరావు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ టి. వి. రాఘవులు, శ్రీ గుంటూరు బాపనయ్య, శ్రీ గంజి రామారావు, కేంద్ర లేబర్ కమిషనర్ శ్రీ పోగినాల వెంకటాచలం, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ డైరెక్టర్ శ్రీ యం. బి. రాజారావు, డిప్యూటీ కలెక్టర్ శ్రీ వై. నారాయణమూర్తి, ఎంప్లాయిమెంటు ఆఫీసర్ శ్రీ యం. అర్జునదాస్ వగైరాలే కాక డాక్టర్ కె. రాఘవులు, ఇంజనీరు, శ్రీ జె. రాజారావు ఇంకా ఎంతోమంది మహనీయులు మా హరిజనుల్లో యీనా డున్నా రంటే వా శ్రీవేమూరి రాంజీరావుపంతులుగారి భిక్షే అనక తప్పదు. వీరిలో ఎవరైనా ఒక్కరు వారినిగురించి శ్రీ పంతులు గారిని గురించి వ్రాయలేదు. చివరకు నేనే సాహసించి వ్రాస్తున్నాను. —గోవాడ.)



అస్పృశ్యత తాండవమాడుతున్న రోజు లవి. మాల మాదిగలను దగ్గర చేర్చినవారినే వెలివేసే రోజులు. మానవులైన అస్పృశ్యులను ముట్టుకుంటేనే "మహాపాపం"అని తలంచిన కాల మది. అస్పృశ్యత హైందవమతంలో ఒక ప్రధాన ధర్మంగా పరిణామం చెంది ఆసేతు హిమాచలం వ్యాపించిన రోజు లవి.

ఘోరాతిఘోరమైన సంఘబహిష్కరణ వల్ల కనీసపు పౌరస్వత్వపు హక్కులనే గోల్పోయి దారిద్ర్యదుఃఖాంబుధిలోమునిగిఆదిమాంధ్రులు నేటి కింకా గిజగిజా కొట్టుకొంటున్నారు. సనాతన హైందవమతాంధకారంనుండి బయట పడడానికి, ధనికవాద తరంగాల విపత్తునుండి తొలగడానికి ఆంధ్రాస్పృశ్యులు చేసిన ప్రయత్నాలకన్నా, వారి వాక్లిష్టసాగరాన్నుండి దరి చేర్చడానికి ఎందరో మహనీయులు, త్యాగపురుషులు నౌక లయ్యారు. ఒక దారి, తెన్ను చూపారు. అష్టకష్టాలు పడ్డారు. ఆనాడు నావికులై, నాయకులై తమ జీవితాలను సహితం త్యాగంచేశారు.

అట్టిమహనీయులెందరో నేడుపరమపదించినా, సజీవులైవున్నా మా అభ్యుదయచరిత్రలో వారి పేర్లు సువర్ణాక్షరాలతో లిఖింపకతప్పదు. అట్టి మహనీయుల్లో అగ్రగణ్యుడు శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు.

సనాతనధర్మం వేయుశిరస్సులతో బుసలు కొట్టుతున్న రోజుల్లో పూజ్యులు శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు (1918) లో మాల మాదిగలను చేరదీసి ఒక్క స్కూలు, ఒక హాస్టల్ పెట్టినందుకు బందరులో సనాతన ధర్మపరులు విజృంభించి వారిని సంఘంలో వెలివేశారు.

కన్యాకుమారి అగ్రంనుంచి బర్మాదేశము (రంగూన్) వరకు తిరిగి తిరిగి, జోలికట్టుకొని చందాలుపోగుచేసి మాల మాదిగ బాలబాలికలకు విద్యాదానం చేసినఘనత,మొట్టమొదటితాంబూలము శ్రీ రాంజీరావుగారిచ్చి, ఆతరువాత శ్రీ గూడూరు రామచంద్రరావుపంతులుగారి కివ్వాలి. శ్రీ గూడూరి రామచంద్రరావు పంతులు గారు తమ స్వంత ఆస్తులే కొన్ని లక్షలు హరిజనుల అభ్యున్నతికే, మంచినీటిప్రవాహంగా ఖర్చుచేసిన త్యాగి.

శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు తమ స్వార్జితము ఏదో కూస్తో కాస్తో ఖర్చుచేసినా, మొత్తంమీద దేశంమీద చందాలద్వారా, ప్రభుత్వపు సహాయంద్వారా, నిర్మాణాత్మకంగా కృషి చేసి మా హరిజనులకు యీనాడు ఒకసంస్థ ప్రసాదించారు.

ఆంధ్రదేశంలో చెప్పుకోదగ్గ సాంఘికసేవా తత్పరులు శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు, శ్రీ గూడూరి రామచంద్రరావు పంతులుగారు, శ్రీ నల్లపాటి హనుమంతరావు గారు, కీ. శే. వెల్లంకి కృష్ణమూర్తిగారు, కీ. శే. బ్రహ్మర్షి వెంకటరత్నం నాయుడుగారు, పిఠాపురం మహారాజావారు, కీ. శే. తలారి గోపాలరావు నాయుడుగారు, కీ. శే. అవటపల్లి నారాయణరావుగారు, శ్రీ తల్లాప్రగడ ప్రకాశరాయుడుగారు, కీ. శే. మంగిపూడి వేంకటశర్మ, శ్రీ మంగిపూడి పురుషోత్తమ శర్మ, శ్రీ తల్లాప్రగడ నరసింహాశర్మగార్లు, కీ. శే. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు, శ్రీ చెరుకువాడ నరసింహంపంతులుగారు, శ్రీ మాగంటి బాపినీడుగారు, శ్రీ తాడిమేటి సూర్య కుటుంబశాస్త్రి మున్నగు మహనీయుల నెందరినో యీనాడుయుంటో తలంచక విడిచిపెట్టలేము. మాజాతి వీరందరికి ఎంతో ఋణపడివుండక తప్పదు. వారు వేసిన పునాదులే యీనాడు మహోన్నత స్థాయిని అందుకున్నాయి అంటే అతిశయోక్తిగాదు.

శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు అష్టకష్టాలుపడి బ్రిటిష్ సామ్రాజ్యాధికారులతో కుస్తీపట్లు పట్టి హరిజనోద్ధరణకు తన జీవితాన్ని అంకితంచేసిన త్యాగపురుషుడు. 1918లో ఒక చిన్న స్కూలును కీ. శే. అయినాల ధర్మయ్య మాస్టర్ గారితో 4 గురు పిల్లలతో ప్రారంభించారు. అది యీనాటికి శ్రీ రాంజీరావు హైయ్యర్ సెకండరీ స్కూలుగా అభివృద్ధిచెంది బందరులో స్థిరస్థాయి గడించుకొంది. ఇదే స్కూల్లో చదివిన హరిజన బాలురకు వసతి గృహంను 1925 లో ప్రస్తుతపు శాసనసభ్యుడు శ్రీ గంజి రామారావు (పూర్వం పేరు ఐసాక్), శ్రీ ముత్యాల వెంకటేశు (సబ్ యిన్స్పెక్టరు ఆఫ్ పోలీసు) వగైరాలతో ప్రారంభించారు. అదే నేడు శ్రీ రాంజీరావు పంతులుగారి వసతిగృహంగా రాష్ట్రం మొత్తం మీద పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంది.

శ్రీ రాంజీరావు పంతులుగారు బ్రహ్మచారిగానే ఉండిపోయి, హరిజన జాతికిఆదర్శమార్గాన్ని తీర్చిదిద్దిన తపస్వి. ఎప్పుడలతో అనేకమంది విద్యార్థులకు అత్యంత క్రమశిక్షణతో అలనాడు శిక్షణ యిప్పుడంపిల్లనే) అతి కఠినమయిన క్రమ

రచన:
శ్రీ గోవాడ నిరీక్షణరావు

శిక్షణ గరపినారు!) నేడు పార్లమెంట్ సభ్యులుగా, శాసనసభ్యులుగా, మంత్రులుగా, ఉపాధ్యాయులుగా, పండితులుగా, పత్రికాధిపతులుగా జిల్లాకలెక్టర్లుగా, డిప్యూటీ కలెక్టర్లుగా, డాక్టర్లుగా, మున్సిపల్ కమిషనర్లుగా, లేబరు కమిషనర్లుగా, ఒక్కటేమిటి? అనేక ఉన్నత పదవులను హరిజనులు నిర్వహిస్తున్నారంటే అది వీరి చలువయే!

అలనాటి క్రమశిక్షణకు కట్టుబడలేని శ్రీ వేముల కూర్మయ్యగారు అనతికాలంలోనే వీరి నుండి (హాస్టల్ నుంచి) దూరమైపోయారు. వారే (శ్రీ కూర్మయ్యగారే!) అనిభక్త మదరాసు రాష్ట్ర హరిజన మంత్రిగా పనిచేసిన సంగతి పాఠకులకు విదితమే! ఒక్కమాట శ్రీ రాంజీరావు పంతులుగారిని గురించి ఇక్కడ చెప్పక తప్పదు. వీరిలో కాఠిన్యం—కారుణ్యం మిళితమయిన పితృహృదయం ఉంది. హరిజన విద్యార్థిలోకంలో ఎందరో మేధావంతులు, ఎందరో పట్టభద్రులు విరాజిల్లడానికి కారణం వీరి అత్యద్భుత మయిన క్రమశిక్షణే అని విధిగా చెప్పితీరాలి.

శ్రీ పంతులుగారి సేవాదీక్ష అమోఘ మయినది. విద్యా ప్రచారం ఒక్కటే అస్పృశ్యతా నిర్మూలనానికి రాజబాటయని విశ్వసించి, ఒక స్కూలు, ఒక వసతి గృహం నిర్మించి, వాటిని ప్రభుత్వ యాజమాన్యానికి తీసుకురాగలిగిన కార్యదక్షుడు. హరిజనలోకం వీరికెంతో ఋణపడిపోయింది.

అయితే, మదరాసు మంత్రివర్గంలో హరిజన మంత్రిగా ఉన్నప్పుడు శ్రీ కూర్మయ్యగారికీ, శ్రీ వేమూరి రాంజీరావు పంతులు గారికీ ఏదో మాటా, మాటా తగవు రావటంతో (1948—49) లో (శ్రీ పంతులు గారికీ, శ్రీ కూర్మయ్య గారికీ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల్ని ప్రచురించమని శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు ఆ ఉత్తర ప్రత్యుత్తరాలు అంతా నాకు యిచ్చినారు. —గోవాడ:) శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు ఈ గవర్నమెంట్ హాస్టల్ కూ, హైస్కూలుకూ దూరమైపోయారు. చివరకు వారు కన్ను మూసే వరకూ దూరంగానే ఉండిపోయారు.

"ఒక్కసారి యైనా తిరిగి నన్ను మీ సంజీవయ్యకు చెప్పి (అప్పట్లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య) హాస్టల్, స్కూలు రెండు సంస్థల్ని నాచేతిలో పెట్టించవయ్యా?" అని కోరినారు. వారి కోరిక కోరికగానే ఉండిపోయింది. వారి చేత్తోనే స్థాపించిన ఒక చిన్న స్కూలు హైస్కూలుగా , వసతి గృహంగానే , సంస్థలు రెండూ తేజస్సు లేకుండగా అస్థిపంజరంగా మిగిలిపోయినాయి.

ఇక దాంతో, శ్రీ రాంజీరావు పంతులుగారు హరిజనసేవనుంచి నిష్క్రమించడం జరిగింది. వారి సేవాభాగ్యాలు అంతటితోనే ముగిసాయి. హృదయంలో ఆవేదన కల్గింది.

* * *

1930 లో గాంధిజీ ఆంధ్రదేశం రావడం యీ హరిజన వసతి గృహంలో గొప్ప బహిరంగసభ జరగడం — బాలికలకొరకు శ్రీ అంజనాదేవి హాస్టల్ ను గాంధిజీ ప్రారంభించడం. కొంతకాలానికి ఆ హాస్టల్ ఆడబిడ్డలు సరిగాలేక పోవడంతో మూసివేయడం , ఈ సంగతులు ఈ సందర్భంలో వ్రాయక తప్పదు. 1928 సంవత్సరంలో శ్రీ పంతులుగారిని మదరాసు శాసనమండలి సభ్యునిగా నామినేట్ చేసారు. వీరికి "కింగ్స్" మెడల్ "రావుబహద్దూర్" మున్నగు నవి బ్రిటిష్ సామ్రాజ్యాధికారులు యిచ్చారు. వాటిని గాంధిజీ అరెస్టు సందర్భంలో తిరస్కరించి విసర్జించిన దేశభక్తుడు. తెల్లదొరలకు హడల్ గా రాంజీరావు గారు ఉండేవారంటే అతిశయోక్తిగాదు.

మొట్టమొదటగా దీనజనోద్ధారణకు, మాల మాదిగల సమస్యల్ని విశాల ప్రపంచానికి చాటుటకు గాను "దీనబంధు" వార పత్రికను స్థాపించి పత్రికా పఠన మహద్భాగ్యమును పల్లెసల్లెల్లోనూ హరిజనులకు ప్రసాదించి సాంఘిక చైతన్యాన్ని కలుగజేసిన మహావ్యక్తి శ్రీ రాంజీరావు పంతులు గారు.

యథార్థంగా "దీనబంధు", వారి అవిరళ కృషితో దీనజనవాణిగా దక్షిణ భారతావనికెల్ల ఆదర్శమార్గాన్ని చూపించిందనక తప్పదు.తద్వారా మహాకవులను రచయితలుగా (ఆనాడే!) తయారుచేసిన ఘనత "దీనబంధు"కే దక్కుతుంది.

శ్రీ రాంజీరావు పంతులుగారు విలక్షణమయిన వ్యక్తి. మహత్తర శక్తివంతుడు. ప్రతిభావంతుడు. అయితే వారి ప్రతిభ పరిమిత మయినది. విద్యా ప్రచారం ఒక్కటే అస్పృస్యతా నిర్మూలనానికి రాజబాట యని విశ్వసించిన కర్మయోగి.

చదివినది అయిదవఫారమైనా ఆంగ్లంలో మంచి ప్రజ్ఞను సంపాదించారు. హరిజనోద్ధరణ కొరకు ఆంగ్లేయులను ఆయన నిద్రపోనివ్వలేదు.

శ్రీ పంతులుగారిని గురించి చెప్పేవారు "వాలి నిష్పరుడని" అంటారు. ఏ నిష్పవున్నా మా హరిజనలోకాన్ని ఒక మానవ మాత్రులుగా రూపొందించి మట్టిలో మాణిక్యాల్ని సృష్టించిన మహనీయుడని అనకతప్పదు.

శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు దీన జనోద్ధరణకు తన జీవితాన్ని అర్పించి, తన అవసాన కాలంలో పడినపాట్లు వర్ణనాతీతము.

హరిజన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అయినా వారి సేవను గుర్తించలేదు.

"ఇదిగో వారికి సన్మానం! అదిగో వారికి సన్మానం!!" అని శ్రీ పంతులుగారు బ్రతికి ఉన్నన్నాళ్ళూ తాపత్రయపడిన హరిజనలోకం యీనాడు వారి పవిత్రాత్మకు శాంతిని గూర్చడానికైనా ఒక్కమాట వ్రాయకపోవడం కడు శోచనీయము.

మనది యీనాడు జాతీయ ప్రభుత్వము. మన ప్రభుత్వమే మన వీరులకు, మన సాంఘిక విప్లవకారులను, ప్రతిభావంతులను, దేశభక్తులను, రాజకీయ ధురంధరులను మరచిపోవడం తగనిపని. మనకు ఆత్మ విమర్శ అవసరము. మహాపురుషులను విస్మరించిన మనం అభ్యుదయం పొందలేము.

గాంధీజీకి ముందే గొప్ప సాంఘిక విప్లవాన్ని చేసి, తరతరాలకు ఒక రాజమార్గాన్ని చూపిన శ్రీ వేమూరి రాంజీరావు పంతులు గారు యీనాడు మనమధ్య లేరు. కాని, వారిసేవ నాటి చల్లని చేతితో పెట్టిన భిక్ష ఆంధ్రహరిజన లోకానికి ఒకబాట. వారి ఆత్మకు శాంతి కలుగుగాక!

భారత సాంఘిక సేవాతత్పరుల దివ్య చరిత్రలో శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారి పేరు సువర్ణాక్షరాలతో లిఖింపకతప్పదు!!

గాంధీ పథం

(5వ పేజీ తరువాయి)

జీకి నివేదించారు. మీరు మొక్కను నాటి ఈ పనికి ప్రారంభోత్సవం చెయ్యాలన్నారు.

"ఆలోచన బాగుంది, పనీ బాగుంది. నేను చేస్తాను" అన్నారు బాపూజీ.

మరుసటిరోజు రెండు పాయిఖానాలమధ్య బాపూజీ తులసిమొక్క ప్రతిష్ఠించారు. ఆ సందర్భంలో ఫొటో తీశారుకూడా.

బాపూజీ దేహయాత్ర చాలించినపిమ్మట కొందరు ఆశ్రమవాసులు పునఃదానిని గూర్చి యోచించి, తులసిమొక్కను అక్కడనుంచి పీకివేశారు. కాని, నాడచట జరిగిన తులసిపూజకు శాశ్వతదర్పణమై ఆ ఫొటో ఉండనే ఉంది.

ప్రార్థన గంట

ఒకనాడు వాహ్యాళివెళ్లి తిరిగివచ్చారు బాపూజీ. ఎప్పటివలె ఆశ్రమవాసులు వారి పాదాలు పాడి గుడ్డతోతుడిచి పావుకోళ్లు పాదాల దగ్గరుంచారు. బాపూజీ కూర్చొని విశ్రాంతి తీసుకుంటున్నారు. రాజకుమారి అమృతకౌర్, మరి కొందరు వారివద్ద ఉన్నారు. బాపూజీ వారిక్షేమ సమాచారాలడిగి తెలుసుకొంటున్నారు.

రోజూ వాహ్యాళివెళ్లివచ్చి కూర్చోగానే ప్రభాకర్ జీ గాంధీజీని సమీపిస్తారు. ప్రార్థనకు గంటకొట్టటానికనుమతికోసం అలాచేస్తారు. వచ్చి "బాపూజీ!" అని పలకరిస్తారు. బాపూజీ గడియారంవంక చూచి, "ఇంకా రెండు నిమిషాలు తక్కువ" అనో "ఇంకా మూడునిమిషాలు తక్కువ" అనో అంటారు.

ఆనాడు ప్రభాకర్ జీ వచ్చి బాపూజీని పలకరించగానే, రాజకుమారి అమృతకౌర్ అడిగారు: "బాపూజీ, స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రభాకర్ జీకేమి పని ఇస్తారు?" అని.

"యావద్భారత దేశానికి ప్రార్థన గంట కొట్టే పని ఇస్తారు"అని బాపూజీ అనగానే అందరూ గొల్లున నవ్వారు.

నవ్వులు సద్దుమణగిన తర్వాత బాపూజీ గంభీరవదనులై అన్నారు:"ఇది అల్ప విషయం కాదు, సమస్త భారతదేశం ఒకే సమయంలో ప్రార్థన చేయటానికి గంట కొట్టట మంటే సామాన్య విషయంకాదు." వారి చూపు లెక్కడో చూస్తున్నాయి.

యావద్భారతం మూర్తీభవించిన ఆ మహనీయునివంక ఆనందవికసితనేత్రాలతో చూచారందరూ.

—శ్రీ ఉట్ల కొండయ్య

నారసింహ లేహ్యం

ప్రశస్తమయినది — మేహము, నిక్కాళ నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలము రక్తవృద్ధి కలిగించును. 20 తు. రు. 3—50

రోజాపుష్ప లేహ్యము

ఆజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. రు. 1—25, పోస్టేజి ప్రత్యేకం. క్యాటలాగు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో., ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

జలుబులు, నొప్పులు, బాధలకు
లిటిల్స్ ఓరియంటల్ బాం

గ్రంథ స్వీకారం

శ్రీ కుమతీ శతకము

పరిశోధన, సంపాదన: ఖత్రిశ్రీ, నివేదన: 'మతిశ్రీ', వెల: 0—40 న. పై. ప్రకాశకులు యుం. సూర్యనారాయణమూర్తి, యూనివర్సల్ బుక్ సెంటరు, అమలాపురం, తూ. గో. జిల్లా.

సహస్ర చరణ శివచేతమాలిక

రచయిత: క్రొవ్విడిరామం, మూల్యం: 50 న. పై. ప్రచురణ: కౌముదీ పరిషత్తు, విజయనగరం—2.

శివపురాణ మాహాత్మ్యం

ఆంధ్రవ్యాఖ్యాత: బొగ్గవరపు బుచ్చయ్య శాస్త్రి, వెల: రూపాయి, ప్రతులకు: పి. రాధాకృష్ణమూర్తి, విక్రమహాలు, రాజమండ్రి.

రాధికేళ

రచయిత: అల్లం పురుషోత్తం, బహూశాస్త్ర సాధకోన్నత పాఠశాల, ఖమ్మం, మూల్యము 25 న. పై.

రూపవాణి

చిత్ర సమీక్ష:

బిన్ బాదల్ బర్సాత్

ఉత్తమ చిత్రవారి 'బిన్ బాదల్ బర్సాత్' కూడా లోగడ సంగీత దర్శకుడు శ్రీ హేమంత కుమార్ నిర్మించిన 'బీస్‌సాల్ బాద్' కోవకు చెందినట్టి 'సస్పెన్స్' చిత్రమే కనుక ఆ చిత్రం వలెనే యిదికూడా ప్రజలను ఆకర్షిస్తుందని ఘాడిగా చెప్పవచ్చు.

ప్రభాత్ అనే జమీందారీ కుటుంబానికి చెందిన యువకుడు — అకలంక ప్రవర్తనకల వాడు. ఒక డాక్టర్ కుమార్తె, సంధ్యను ప్రేమిస్తాడు. అయితే అతడు లోలిజన్మలో ఒక బంజారా యువతిని ప్రేమించాడు. ఆమెను భస్మమునో రథను కానించారు. దానితో ఆ కుటుంబంలోకి వచ్చే ప్రతీ కోడలూ ఏడాది తిరక్కుండా మరణిస్తుందనే శాపం ఒకటి వుంది.

ఆ జన్మలో బంజారా యువతిగా జన్మించి ప్రణయంలో వంచించబడిన ఆమె తిరిగి జన్మించింది. ఇప్పుడు ఆ శాపంనుంచి ఆకుటుంబానికి ముక్తికలగాలంటే ఆ బంజారా అమ్మాయిని పరిణయమాడడమే ప్రభాత్‌కు కర్తవ్యమైంది. అయితే ఆధునిక యువకుడైన ప్రభాత్ ఈశాపాలమాట నమ్మడు. డాక్టర్‌కూడా ఉష్ అంటాడు. సంధ్య ప్రభాత్ పెళ్ళిచేసుకొంటారు. కాని ఏడాదివరకు విడిగా వుండడానికే నిశ్చయించుకొంటారు. ఈలోగా ఈశాపం "కార్యరూపం" ధరిస్తుంది. కాని దైవమే సంధ్య ప్రభాత్‌ల విశుద్ధ ప్రేమను ఆశీర్వదించడానికి ఆ దుష్టశక్తుల్ని పార్రదోలినాడా అనిపిస్తుంది. కథ శుభాంతంగా ముగుస్తుంది.

ఈ కాలంలో కూడా మూఢనమ్మకాలు, శాపాలూ, మంత్రాలూ, తంత్రాలు వంటివి వుంటాయా అనే సందేహాస్పదాలను మన మస్సులో అంతగా పెట్టుకోకుండా వుంటే చిత్రం ఆద్యంతం విస్మయానందాలను కలిగిస్తుంది.

హేమంతకుమార్ సంగీతం చిత్రానికి అపూర్వమైన శక్తి నిచ్చింది. నేపథ్య సంగీతం కథలోని సస్పెన్స్‌కు అనుగుణంగా వుంది.

హేమంతకుమార్ కూడా పాడాడు. ఆయన పాటలు మనోహరంగా వున్నవి.

షకీల్ బదాయుని పాటలు కూడా బాగున్నవి. ప్రభాత్‌గా బిశ్వజిత్, సంధ్యగా ఆశాపరేఖ్ ఎంతో చక్కగా గొప్పగా నటించారు.

కొత్వాల్ కుమారుడుగా మహమూద్ చక్కని హాస్యం అందించాడు. బంజారా యువతిగా శిషి, తదితరులు తమ పాత్రలకు న్యాయం చేశారు.

జ్యోతిస్వరూప్ దర్శకత్వం ప్రతిభావంతంగా వుంది. సాంకేతిక విలువలు కూడా ఉన్నతస్థాయిలో వున్నవి.

"బందిపోటు" చిత్రంలో ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి



"ఏక్ రాజ్" చిత్రంలో ప్రాణ్

చిత్ర సమీక్ష:

ఏక్ రాజ్

విర్మాణం: ఎ. జి. ఫిలిమ్స్, నిర్మాత: ఎ. ఎ. నడియాడ్ వాలా, సంగీతం: చిత్రగుప్త, పాటలు: మజ్రూహ్ సుల్తాన్‌పురి, రచన: మసూద్ మషహదీ, నటీనటులు: కిశోర్‌కుమార్, జమున, ప్రాన్, ఆగా, మదన్‌పురి, లలితాపవర్, నిరంజన్ శర్మ, ముంతాజ్, జీవన్‌కళ, టున్‌టున్. దర్శకత్వం: శక్తిసామంత, నేపథ్యసంగీతం: లతామంగేష్, ఉషామంగేష్, కిశోర్ కుమార్.

ఇది ఒక రహస్య కథ అని చెప్పవచ్చును. ముఖ్యంగా ముగ్గురి వ్యక్తులలో ఈరహస్యం దాగివుంది. ఒకరి రహస్యం ఒకరు తెలుసు కునేందుకు ప్రయత్నిస్తూనేవుంటారు. అరూణ్ సంపన్నులబిడ్డ. కిశోర్ అనాథ శరణాలయంలో పెరిగినవాడు. బీనా మరొక గొప్పకుటుంబికుల పిల్ల. ఈ ముగ్గురూ 'ఏక్‌రాజ్'లో ప్రధాన పాత్రలు. వీరిలోనే ఏదో రహస్యం దాగివుంది. వీరిలో ఎవరికి వారు మిగతా వారిగుట్టు కనుక్కోవడానికి ప్రయత్నిస్తారు. కిశోర్‌కుమార్ శర్మ అనే సంగీత కళాకారుడు రైలులో వస్తాడని 'బీనా' రైలు స్టేషన్‌కు వెడుతుంది. దీనితో కథ ప్రారంభమైంది. కాని 'కిశోర్‌కుమార్ శర్మ' అనే వ్యక్తి ఆ రైలులో దిగాడు. 'కిశోర్‌కుమార్‌శర్మ' కిశోర్ కుమార్ శర్మగా నటించడానికి ప్రయత్నించి బీనాను ప్రేమించడంలో కృతకృత్యుడైనాడు. కాని నిజం తెలిసిపోయేటప్పటికి అక్కడ వుండలేక వెళ్ళిపోయి మరోవేషంలో వచ్చి ఆ ఇంటి మేనేజరు పదవిని స్వీకరిస్తాడు. తిరిగి ఇక్కడ ఘ్రాథా అతను బయట పడిపోవడానికి ఎంతో కాలం పట్టలేదు.

ఇది ఇలావుండగా అరూన్ 'బీనా'ను ప్రేమిస్తాడు. ఆమె అందుకు అంగీకరించదు.

కిశోర్‌కుమార్ తన స్నేహితుడు చంపక్ (ఆగా) తో బయలుదేరి రైలులో ప్రయాణం చేస్తుండగా అరూణ్ తండ్రిని ఎవరో హత్యచేయడానికి ప్రయత్నించడం చూస్తాడు. హంతకుణ్ణి పట్టుకోవాలని అరూణ్ తండ్రి మెప్పును సంపాదిస్తాడు. అరూణ్ ఇంటికివెళ్ళి అక్కడ ఉద్యోగం సంపాదిస్తాడు. అరూణ్ తల్లి, తండ్రి కిశోర్‌ను తన కుమారుడిలాగా చూసుకుంటారు. ఫ్యాక్టరీలో జరుగుతున్న అన్యాయాలను, సూర్యుర్ముదులారాజను కిశోర్ బయట పెడతాడు. ఇది అరూణ్‌కు ఆ కంపెనీ మేనేజరు బాబామునీలాల్‌కు గిట్టదు. బాబామునీలాల్‌ను ఎవరో హత్యచేశారు .....దాన్ని తెలికగా కిశోర్‌పై మోపడానికి అరూణ్ పన్నాగం పన్నాడు.....అందులోనుంచి బయట పడటానికి కిశోర్‌కు చంపక్ సహాయం చేశాడు. ఇంతాచేస్తే అరూణ్ నిజంగా వారి కుమారుడే కాడు. అనాథశరణాలయంలో పెరిగిన కిశోరే వారి కుమారుడు అని తేలింది. అరూణ్ తన పాపాలకు తగిన ప్రతిఫలం పొందుతాడు. అరూణ్, కిశోర్‌ల పోరాటం బాగా చిత్రించబడింది.

కిశోర్ కుమార్‌గా కిశోర్‌కుమార్ నటన చక్కగా వుంది.

తెలుగుతార జమున కూడా బాగా నటించింది. ఆమె చేసిన నృత్యాలు బాగున్నాయి.

ఆగా, టున్‌టున్‌లు హాస్యం అందించారు.

హత్య, సస్పెన్సు, నృత్యాలు, హాస్యం, ప్రేమ అన్నీ ఈ చిత్రంలో వున్నాయి. 'ఆచకత్, చమకత్ చలత్ కామినీ ఒహిగుణ దమకత్ చపల్‌దామినీ' 'లాలే దీవాన్ జాన్ జరారుక్‌జా' డగర్ చలత్ చన్‌కేరిబులా' అగర్ సున్‌లేతో ఇక్‌నగమా హజారో అనే పాటలు బాగున్నాయి.

ప్రీమియర్ ఫిలింసువారా రిలీజు అయిన ఈ చిత్రం ఇప్పుడు విజయవాడ లక్ష్మీకాంత్ టాకీసులో ప్రదర్శించబడుతున్నది.

—ఎం. ఎస్. ఎం.

ఆజ్ ఔర్ కల్

వసంత్‌దీప్ చిత్రవారి ఆజ్ ఔర్ కల్ హిందీ చిత్రం. ఆంధ్రలో వైజైటీ పిక్చర్సువారు యీ నెలలో విడుదలచేయుచున్నారు. ఇందులో అశోక్‌కుమార్, సునీల్‌దత్తు, నందా, తనూజ్ అంక్ సుదేష్‌కుమార్‌నటించినారు. మ్యూజిక్: రవి, దర్శకుడు, నిర్మాత:వసంతజోగ్లేకర్

"పూజారిన్మ" చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి, ప్రభాకరరెడ్డి, నిర్మల

చిత్ర సమీక్ష:

రాణీ సంయుక్త

ఢిల్లీ చక్రవర్తి అనంగ పాలుడు తన వారసునిగా అజ్మీర్‌రాజైన పృధ్వీరాజును నియమించాడు. కనోజ్ పాలకుడు జయచంద్రుడు ఈ చర్యను సహించలేక పృధ్వీరాజును చంపడానికి కుట్రలు పన్నటం ప్రారంభించాడు.

నిర్మాణం: సరస్వతీ పిక్చర్స్, దర్శకుడు: శ్రీ యోగానంద్, మాటలు, పాటలు: శ్రీ ఆరుద్ర, ఛాయాగ్రహణం: శ్రీ పి. ఎల్. రాయ్, శబ్దగ్రహణం: కణ్ణన్, (రేవతి), నటీనటులు: ఎం. జి. రామచంద్రన్, పద్మిని, తంగవేలు, రాగిణి, ఎం. ఎన్. రాజం ముస్నగువారు.

సంయుక్త జయచంద్రుని కుమార్తె. ఆమె పృధ్వీరాజును ప్రేమించింది. ఆరావళీ పర్వత ప్రాంతంలో పృధ్వీరాజును అంతమొందించడానికి జయచంద్రుడు కుట్ర పన్నాడు. ఆసంగతి తెలుసుకొన్న సంయుక్త అతనిని కాపాడింది. దానితో వారి ప్రేమానురాగాలు మరింతగా అభివృద్ధి పొందాయి.

అఫ్గన్ రాజైన మహమ్మద్ ఘోరీ ఢిల్లీని కైవసం చేసుకొనడానికి అనేకసార్లు ప్రయత్నించి విఫలుడైనాడు. పృధ్వీరాజు ఘోరీని పట్టుకొని 50 వేల బంగారు మొహరీలు చెల్లిస్తేనే విడుదల చేస్తానన్నాడు.

ఘోరీమంత్రి పృధ్వీరాజును ఓడించడానికి తన సైన్యాన్ని సహాయంగా పంపుతానని వాగ్దానం చెయ్యడమేగాక జయచంద్రునివద్ద 50 వేల మొహరీలు అప్పుచేసి పృధ్వీరాజును విడుదల చేయించాడు.

పృధ్వీరాజు ఈ సంగతి తెలుసుకొన్నాడు. కనోజ్‌కు మారువేషంలో వెళ్ళాడు. అక్కడ జయచంద్రుని కొలువులో చేరి తనపై జరిగే కుట్రలను గ్రహిస్తాడు.

పృధ్వీరాజు, సంయుక్త ప్రేమించుకొన్న సంగతి తెలిసి జయచంద్రుడు ఆమె స్వయంవరం ప్రకటించాడు. స్వయంవరమందిరం ద్వారం వద్ద పృధ్వీరాజు విగ్రహాన్ని ద్వారపాలకునివలె వుంచాడు. స్వయంవరం సంగతి సంయుక్త పృధ్వీరాజుకు తెలియజేసి వుండడంవల్ల ఆతడు తన సైనికులతో వచ్చి రహస్యంగా అక్కడకు చేరుకొన్నాడు.

సంయుక్త పృధ్వీరాజు విగ్రహానికి పూలదండ వేసింది. ఆసమయంలో అక్కడేవున్న పృధ్వీరాజు సంయుక్తను తీసుకొని పారిపోయాడు.

జయచంద్రుడు ఆగ్రహావేశపరుడై ఘోరీతో కలసి పృధ్వీరాజుపై యుద్ధానికి తలపడ్డాడు. ఈయుద్ధం దేశానికి ఎంత ప్రమాదకరం కాగలదో తండ్రికి వివరించడానికి సంయుక్త చేసిన ప్రయత్నం ఫలించలేదు.

యుద్ధరంగంలో పోరి పృధ్వీరాజు సంయుక్తతోపాటు వీరస్వర్గ మలంకరించాడు.

ఇది డబ్బింగ్ చిత్రం. కథ చారిత్రికం. పృధ్వీరాజుగా శ్రీ ఎం. జి. రామచంద్రన్, సంయుక్తగా పద్మిని, చక్కగా నటించారు.

మహమ్మద్ ఘోరీగా నంబియార్ నటించాడు.

పద్మిని నృత్యాలు బాగున్నవి.

రాగిణి, తంగవేలు తమ పాత్రలద్వారా హాస్యం అందించారు.

శ్రీ మార్వెల్లు సంగీతం, శ్రీ ఆరుద్రమాటలు పాటలు బాగున్నవి.

శ్రీ ఫిలింసువారు విడుదలచేసిన ఈ చిత్రం ఇప్పుడు విజయవాడలోని విజయాటాకీస్‌లో ప్రదర్శించబడుతూవుంది.

—రాధాకృష్ణ



"లక్షాధికారి" చిత్రంలో ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి

హిందీ చిత్రాలు

ఫిలింస్ అండ్ టెలివిజన్ (62)వారు అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్, షకీలా, జానీవాకర్, హెలెన్, అన్వర్ హుస్సేన్, షేక్ ముఖ్తార్ ముస్నగు వారితో 'ఉస్తాదోన్ కె ఉస్తాద్' అనే చిత్రం నిర్మిస్తున్నారు. దర్శకుడు బ్రిజ్, సంగీతము: రవి, నిర్మాత: ఎస్. ఎం. సాగర్.

• • •

జోహార్ ఫిలింస్ పేరిట నిర్మాత, దర్శకుడు నటుడు, ఐ. ఎస్. జోహార్ నిర్మిస్తున్న 'గేహ' చిత్రం 12 రోజుల షూటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జోహార్, సిమి, మనూరాధ్, సోనియా సహాని అనే కొత్తనటి, సప్రూ, మురాద్, ఉల్హాస్, మలోత్రా, ముక్రీ,శిరా చట్నిస్ ముస్నగువారు నటిస్తున్న ఈ చిత్రానికి కల్యాణ్‌జీ, ఆనంద్‌జీలు సంగీతం సమకూరుస్తున్నారు. క్యామర్ జలాలాబాదీ, అక్తార్‌రోమిపీ పాటలు వ్రాశారు.

• • •

ఇంకా పేరుపెట్టని ఫిలింక్రాఫ్ట్స్ వారి రెండవ చిత్రంలో నాయికగా మీనాకుమారి నటిస్తుంది. రోషన్ సంగీత దర్శకత్వం నిర్వహిస్తారు. మజ్రూహ్‌సుల్తాన్‌పూరి పాటలురాస్తారు. శమ్మీకపూర్ కలకలలో జయమాలిన్య ఈ చిత్రంలో ఒకకోలకుమారి ప్రముఖపాత్ర నిర్వహిస్తారు.

టూకీ వార్తలు

"స్పైస్ హోస్ట్ టు పుష్కర్" అనే చిత్రం నిర్మించిన హాలీవుడ్ నిర్మాత స్కువార్ట్ ఛిప్ మన్, 'షాక్ ట్రీట్‌మెంట్' అనే కొత్త చిత్రం తీస్తున్నారు.

• • •

రాజశ్రీ ప్రొడక్షన్సువారు తమ మూడవ చిత్రానికి తాత్కాలికంగా 'బస్తే దూర్ ఉత్తెపన్' అని పేరు పెట్టారు. అశోక్‌కుమార్, ధర్మేంద్ర, కె. ఎ. సింగ్, కల్పన, నిరుపరాయ్ ముస్నగువారు నటిస్తున్నారు.

• • •

కె. పి. కె. మూవీస్‌వారు మనోజ్‌కుమార్ నాయకుడుగా 'భగత్‌సింగ్' చిత్రం షూటింగ్ ఆగస్టు 27 నుండి బొంబాయి అంధేరిలోని అశోకస్టూడియోస్‌లో ప్రారంభించనున్నారు.

ఏక్ దిల్ సౌ అఫ్సానే

ఆర్. సి. తల్వార్ నిర్మించిన ఏక్ దిల్ సౌ అఫ్సానే హిందీచిత్రం ఆంధ్రాలో యీ నెలలో వెస్టైటీ పిక్చర్సువారు విడుదల చేయుచున్నారు. ఇందులో రాజ్‌కపూర్, వహీదా రహమాన్, లలితాపవార్ నటించినారు. మ్యూజిక్ శంకర్, జైకిషన్, దర్శకత్వం నిర్మాత ఆర్. సి. తల్వార్.

నేటి దేశ పరిస్థితిలో బాలికల పాత్ర

ఆగస్టు 15 — 1947 లో భారతదేశం స్వతంత్ర దేశంగా ఏర్పడిన విషయం మనం చదువుకున్నాం — కాని ఆనాటికి మనలో చాలామంది పుట్టేవుండరు — మన జాతిపిత గాంధిజీ, మన పూజ్య ప్రధాని పండిత నెహ్రూ, రాజన్‌బాబు ఇతర దేశ నాయకుల అఖండ కృషి ఫలితమే మనము నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యము — నాటికి నేడు 16 సంవత్సరములు పోరు, పొక్కు అనునవి లేకుండ జరిగి యావత్ప్రపంచములో అన్నిటికీ మిన్నయని ఎన్నదగిన దేశముగా పెక్కుమంది విదేశీయుల మన్ననల నందుకునిన మన భారతదేశం నేడు అతి క్లిష్టపరిస్థితుల నెదుర్కొనవలసి వచ్చినది — మన పొరుగుదైన చైనాదేశం బుద్ధిమాంద్యంచేత అతినీతిగా ప్రవర్తించి మన పరిహద్దుల నతిక్రమించి మనపై దాడిచేయ నారంభించినది —

యుద్ధమనగా ఎట్టిదో మనము ఎరుగని వారము — పైగా అన్నియు సమకూర్చు కొనుటకు వలసినంత ధనమైననులేదు — ప్రధాని నెహ్రూ పిలుపు అందుకొని వాడవాడల నుండి ధనము, బంగారము, బంగారు వస్తువులు రాశులు, రాశులుగా ఢిల్లీనగరము చేరినవి— దాదాపు 60 కోట్ల ధనము వసూలైనది. ఈ సమయంలో బాలలైన మనం చేయుతగినది ఏమిటి ?

బాలలైన మనము చేతి కుట్టు పనులు నేర్చుకుని మన సైనికులకు వూలులో అల్లిన బనీన్లు — స్వెట్టర్లు — కాలి మేజోళ్ళు తయారుచేసిన మన హెడ్‌మాష్టరుగారు ప్రధాని నెహ్రూ మంత్రివర్గములో రక్షణశాఖ వారికి అందించుదురు — ఇంతేకాదు — మనము అనుదినం చిరుతిండ్లకై ఖర్చు చేయునది నిల్వచేసిన—దానితో సైనికులకు తినుబండారములు చేసి నెలల తరబడి చెడని ఫలహారములు గూడా డబ్బాలలో వారికి పంపవచ్చును — వినోదము కూర్చు పిల్లల పలుకులు — పాటలు, మాటలు, నాటికలు మన హైస్కూల్‌వారు టేపు రికార్డుచేసి అవి సైనికులకు శిక్షణ శిబిరాలకు పంపిన అది వారి కెంతయో సహాయకారి అగును.

వచ్చిరాని మాటలు పసిపాపలపసిడిపలుకులు విని ఆనందించని విసులుంటాయా ?

పసి హృదయాలను పరవళ్ళు తొక్కించి బాధించే ఈ ముష్కర చైనీయులను నిలువ నీడలేకుండా చేసే వరకు భారతీయుల మైన మనం విశ్రమించం — ఇదే మన దీక్ష ! ! !

—పెనుమాక రుక్మిణీకుమారి

విజయవాడ—3

చిన్న కథ:

అశోకుని అస్త్రసన్యాసం

లింగయుద్ధం ముగిసింది. మగధరాజు చనిపోయాడు. మంత్రిగాయపడి అశోకునికిబందీ అయినాడు. నగరద్వారం తెరిచి లోపలికి ప్రవేశించవలసినదిగా అశోకుడు సైనికులకు ఉత్తరువు చేశాడు.

అశోకునిమాట పూర్తికాకుండానే నగర ద్వారం దానంతటదే తెరుచుకుంది. అక్కడ సిపాయీల వేషంలో స్త్రీలు నిలబడివున్నారు. వారి ముందు ఒకనుండరి కత్తిపుచ్చుకొని అశ్వారూఢియై మూర్తీభవించిన దుర్గవలె కనిపించింది.

అశోకుడు వింటూ వుండగానే ఆమె తన సేనకు ఆదేశమిస్తోంది. "ముందుకు నడవండి మగధసేన నిలబడి వున్నది. మనం వీరకన్యలం. మన తండ్రులు, సోదరులు, భర్తలు దేశరక్షణ కొరకు ప్రాణత్యాగం చేశారు. మనం మన శత్రువులను వోడించనిదే మన దేశానికి తిరిగి వెళ్ళరాదు. ఆ హంతకుడు అశోకుని మొండెమునుండి తలను వేరుచెయ్యాలి."

అశోకుడు ఇది విని ఆగిపోయాడు. హఠాత్తుగా అతనికంఠంనుండి "సైనికులారా! ఆయుధాలను విసర్జించండి" అనే కేక వెలువడింది.

సైనికులు ఆయుధాలను దింపివేశారు. అశోకుడు ముందుకుసాగి గుర్రంమీద వున్న ఆమెను "నీవెవరివని" అడిగెను. ఆమె నేను కళింగరాజ కుమార్తె ప్రజ్ఞను అశోకుని సైన్యాన్ని వోడించి కళింగకు దాస్యవిముక్తి చేయుడానికి వచ్చాను." ఆమె చెప్పింది.

అశోకుడు తాను స్త్రీలతో యుద్ధం చెయ్యనన్నాడు. అది శాస్త్రవిరుద్ధం అనికూడా చెప్పాడు.

ప్రజ్ఞ యుద్ధంచేయకుండా శత్రువులని దేశంకోసం ప్రాణేయపడటం యిష్టంలేదు. స్త్రీలందరూ ఏకకంఠముతో "మేమెప్పటికీ ప్రాణభిక్షకోరము. కళింగ నారీమణులు శత్రువులపై పగతీర్చుకుంటారు లన్నారు. కళింగనారీసేన ముందుకు సాగింది.

అశోకుడు తనకత్తి ఒరనుండి తీసి క్రింద పెట్టాడు.

ప్రజ్ఞ కత్తి ఎత్తి ముందుకు సాగాలనుకుంది. అశోకుడు ముందుకువచ్చి "నీ తండ్రి మరణానికి కారకుడను నేనే" అన్నాడు.

ప్రజ్ఞ కత్తినిదింపి వీరస్త్రీలు ఆయుధాలు లేనివారిని చంపలేరు. మీరుకూడా కత్తి తీసుకోండి" అంది.

అశోకుడు గంభీరంగా "రాజకుమారి అశోకుడు ఈనాటినుండి అస్త్రసన్యాసం చేస్తున్నాడు. ఇదే అతని ప్రతిజ్ఞ" అని అన్నాడు.

అనాటినుండి అశోకుడు ఏ యుద్ధమూ చేయలేదు. అతను శాంతి, అహింసలను ప్రచారం చేస్తూ గడిపాడు. దేశదేశాలలో అహింసను ప్రచారము చేయడానికి తన సామ్రాజ్యంనుంచి ప్రచారకులను పంపించాడు. భారతదేశంలోనూ, ఇతర ప్రదేశాలలోనూ అశోకుడి రాతివారు రాతిస్తంభాలమీద చెక్కబడ్డాయి. మన జాతీయ పతాకంమీద ఆయనుపేరుయిని చక్రం కనిపిస్తుంది. అది సత్యం అహింసలకు గుర్తుగా తయారై అశోకుని ఎప్పటికీ స్మరణకు తెస్తూనే వుంటుంది.

—ఎస్. సునందం

విజయవాడ—2

పశు స్వభావమునుమానవత్వమునుకు, మానవుని భగవంతునిగను మార్చు భావమే మతము.

—వివేకానంద.

ప్రతి పిల్లాపు కొత్తగాపుస్నప్పుడు బాగుంటుంది. కాని స్నేహం పాతబడ్డకొద్దీ బాగుంటుంది.

—టింగ్‌హౌ.

బాలవిహారం

మన స్వాతంత్ర్య రక్షణ

స్వాతంత్ర్యం అనగా ఎవరిని వారు ఇతరుల జోక్యం లేకుండ పాలించుకొనటం. ప్రస్తుతం ప్రపంచంలో చాలదేశాలు స్వాతంత్ర్యం అనుభవిస్తున్నాయి. ఆఫ్రికాలోను, ఆసియాలోను ఇంకా కొన్ని దేశాలు ఇంకా పారతంత్ర్యంలోనే ఉన్నాయి. మొదట్లో మనదేశం స్వతంత్రంగానే ఉండేది — కాని కొంతకాలం తరువాత ఇతరదేశ రాజులు మనదేశంమీద దండెత్తి కొంత కొంత దేశాన్ని ఆక్రమించి పరిపాలించారు. మన దేశాన్ని పరిపాలించిన మహమ్మదీయులందరు అట్టివారే. తరువాత ఇంగ్లీషు, డచ్చి, పోర్చుగీసు, ఫ్రెంచివారు మనదేశ రాజుల అంతఃకలహాల్లో ప్రముఖ పాత్ర వహించి మనదేశాన్ని ఆక్రమించారు. అందులో పూర్తిగా దేశాన్ని ఆక్రమించినవారు ఆంగ్లేయులు. 1857 లో జరిగిన తిరుగుబాటు అణగిపోయిన తరువాత ఇంగ్లీషువారి అధికారం దేశమంతటా పూర్తిగా స్థిరపడిపోయింది. వారినుండి మనదేశానికి స్వాతంత్ర్యం సంపాదించటానికి చాలరకాల పద్ధతులు అవలంబించబడ్డాయి. అందులో ముఖ్యమయినదిసత్యాగ్రహం. దీనిని ప్రారంభించిన వారు గాంధీమహాత్ముడు. ఆయన మొదట దక్షిణాఫ్రికాలో జాతివివక్షతకు వ్యతిరేకంగా దీనిని ప్రయోగించి అది ఫలించటంవల్ల ఇండియాలో కూడ ప్రవేశపెట్టారు. ప్రపంచ దేశాలలో ఎక్కడాలేని ఈ అహింసాయుత పద్ధతి అయిన సత్యాగ్రహం ద్వారా మనదేశం స్వాతంత్ర్యం సంపాదించింది.

ప్రస్తుతం ప్రపంచంలో మూడురకాల దేశాలున్నాయి. ఒకటి పెట్టుబడిదారీ దేశాలు. రెండు కమ్యూనిస్టు దేశాలు. మూడు తటస్థ దేశాలు. మనదేశం స్వాతంత్ర్యం సంపాదించగానే వీటిలో మూడవది అయిన తటస్థ పద్ధతి మనదేశానికి మంచిదని పెద్దలు, ప్రధాన మంత్రి నెహ్రూ మున్నగువారు నిశ్చయించారు. ఇటు ధనికవర్గ దేశాలతోగాని, అటు కమ్యూనిస్టు దేశాలతోగాని కలసియుండక రెండురకాల దేశాలతోను సత్సంబంధాలు ఏర్పాటుచేసికొని ఉండటం ఈ పద్ధతిలో ముఖ్యమైనది. దీనిమూలంగా దేశం ఏ గొడవలోను చిక్కుకొనక ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి వీలు చిక్కింది.

మొదట్నించి మనదేశం తటస్థ విధానం అవలంబించటంవల్ల ఏ కూటమివల్లా ప్రమాదం కలుగబోదని మన ప్రభుత్వం నిశ్చయించి ఎక్కువ ధనాన్ని ఆర్థికాభివృద్ధికోసం ఖర్చు పెడుతూవచ్చింది. అందువల్ల దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ వచ్చిందే కాని రక్షణ విషయంగా అంత అభివృద్ధి సాధించలేకపోయింది. మనదేశానికి మూడు ప్రక్కల సముద్రము, ఉత్తర దిక్కున అభేద్యమయిన హిమాలయములు ప్రకృతి సిద్ధమయిన సరిహద్దులుగా ఉండి దేశాన్ని కాపాడుతూవుండటం వలన దేశం ఏ చీకూ చింతా లేకుండ గడపసాగింది.

కాని ఉత్తర దిక్కున ఉన్న చైనా మన దేశాన్ని స్నేహంగా ఉంటూ మోసం చేసింది. మనదేశంతో పంచశీల ఒప్పందం చేసుకొని మనదేశం మీదే దండెత్తింది. 1955 నుండి కొంచెం కొంచెం భారత భూభాగాన్ని ఆక్రమించసాగింది. అసలు రూపం 1962 అక్టోబరు 20 వ తేదీన బయటపెట్టింది. అప్పటినుండి భారత చైనా దేశాల మధ్య ప్రత్యక్ష పోరాటం ప్రారంభమయింది. మనదేశం యుద్ధానికి సన్నద్ధమయి యుండకపోవటంచేత చైనాకు తలయొగ్గక తప్పలేదు. దురాక్రమణదారు లెప్పుడూ మొదట లాభం పొందుతాడుకదా? ఆవిధంగానే చైనా లాభం పొంది మనదేశానికి దెబ్బకొట్టింది. మనదేశపు వీరులు షుమారు 2 వేలమంది చనిపోయారు. మనదేశ భూభాగం కొంత చైనా వశమయింది. తిరిగి చలికాలం రావటంచేత మన భూభాగంలో యుద్ధం ఆపివేయటం కష్టమని తమంతట తామే యుద్ధ విరమణ చేశారు. తిరిగి చైనా యిప్పుడిప్పుడే తన సేనలను భారత సరిహద్దు పొడుగునా మోహరించినట్టు వార్తలు వస్తున్నాయి. నేడో రేపో యుద్ధం మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీనికి తోడు పాకిస్తాను కూడ చైనాతో కలసి మనదేశం మీద దండెత్తాలని ఆలోచిస్తున్నది.

ఇప్పుడు మనది స్వతంత్రదేశం. మన దేశాన్ని మనం రక్షించుకోవాలి. ఎంతో కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలి. మన ప్రాణాలుండగా మనదేశాన్ని ఇతరుల ఆధీనంలోకి పోకుండా కాపాడుకోవాలి. అందుకు మనం సర్వం త్యాగం చేయుటానికి సిద్ధంకావాలి. ఇప్పుడు మనదేశానికి కావలసింది సైనికబలం, ఆయుధాలు, విమానాలు, ఓడలు మొదలగునవి. అపార జనసంపదగల మనదేశంలో సైనికులకు కొదువలేదు. పోతే వారికి ఆయుధాలు సమకూర్చుటే కష్టం. ప్రస్తుతం రోజుకు 24 గంటలూ మనదేశపు ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో ఆయుధాలు తయారవుతున్నాయి. వాటిని ఉపయోగించటంలో మన సైనికులకు, క్రొత్తగా సైన్యంలో చేరేవారికి శిక్షణ యివ్వాలి. అందుకు తగిన శిక్షకులను మన మిత్రదేశాలనుండి రప్పించటం జరుగుతున్నది. తుపాకులు, ఫిరంగులు, టాంకులు మనదేశంలోనే తయారవుతున్నాయి. విమానాలలో 2 రకాలు మనదేశంలోనే తయారు అవుతున్నాయి. మొదటిది "ఆవ్రో 748" రకం. రెండవది ధ్వనికంటే వేగంగా పోగల సూపర్ సానిక్ విమానాలు. వీటిని యుద్ధంలో ఉపయోగించటానికి, అంత పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయటానికి మనదేశానికి శక్తిసామర్థ్యాలు లేవు. అందువల్ల విమాన బలానికి స్నేహదేశాలపై ఆధారపడవలసి వచ్చింది. యుద్ధానికి పనికివచ్చే "మిగ్" రకం విమానాలు రష్యావద్ద తీసుకొన్నది. వాటిని తయారుచేసే ఫ్యాక్టరీని మన ప్రభుత్వం నిర్మిస్తున్నది. ఈ విమానాలు ఇంకా తయారవగానే మనదేశ విమాన బలం రక్షణ విషయంలో ప్రముఖ పాత్ర వహించగలదు. ఇదేగాకుండా మనదేశం అమెరికా, బ్రిటన్‌లతో విమాన విన్యాస ఒడంబడిక ఒకటి చేసుకున్నది. దీని ప్రకారం ఈ సంవత్సరం అక్టోబరునుండి అమెరికా, బ్రిటన్, మనదేశపు యుద్ధ విమానాలు మన ఉత్తర సరిహద్దులలో విన్యాసాలు ప్రారంభిస్తాయి. దీనివలన ఒకవేళ చైనా తిరిగి యుద్ధానికి ఉపక్రమిస్తే దేశానికి తక్షణమే రక్షణ చేకూరుతుంది.

ఇక సముద్ర బలం విషయం. ప్రస్తుత ప్రపంచంలో చైనా మంచి నౌకాబలమున్న దేశాలలో ఒకటిగా పరిగణించబడుతున్నది. దానిని ఎదుర్కొనుటకు మనకు మంచి నౌకాబలం కావాలి. మనదేశంలో ఒక్క విశాఖపట్టణంలో మాత్రమే నౌకలు తయారవుతున్నాయి. వీటిని యుద్ధావసరాలకు తగినట్లు నిర్మించాలి. మనదేశానికి అవసరమని తలచి ప్రభుత్వం 2 ఏళ్ళ క్రితమే విమాన వాహకనౌక "ఐ. ఎన్. ఎస్. విక్రాంత్"ను బ్రిటన్ నుండి కొన్నది. ఈ నౌక మనదేశానికి యుద్ధకాలంలో బాగా ఉపయోగపడగలదు. ఇంకా జలాంతర్గాములను కూడ నిర్మించుటకు మన దేశం నిశ్చయించింది.

మనదేశం స్వతహాగా సహజ సంపదసమృద్ధం అట్టి సంపదను నిలబెట్టుకోవాలి. దాన్ని యితరుల పాలు కానివ్వకూడదు. అందుకు తగిన బలం చేకూర్చుకోవాలి. అనేక వేలమైళ్ళు పొడవున్న మన సరిహద్దులను, భూభాగాన్ని, ఆకాశాన్ని రక్షించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి. ఇతర దేశాలు మనదేశం వంక కన్నెత్తి చూడకుండ చేయగలగాలి. అప్పుడు మనం తలెత్తుకుని "ఇది మాదేశం. ఇది మన భూమి. భారతదేశానికి ఎదురులేదు. భయంలేదు. మేము సర్వస్వతంత్రులం" అని ప్రకటించుకొనగలిగే స్థితిలో ఉంటాము. మన దేశం ప్రపంచానికి తలమానికమై వెలుగొందుతుంది. జై హింద్.

—పిర్సిరావ్

కలం స్నేహితులు

1135. ఎస్. పి. రావు, కేరాఫ్ శ్రీ పాతూరి ధర్మయ్యగారు గుణదలపోస్టు, విజయవాడ.8 ఆంధ్రలయోలాకాలేజీలో బి. ఎస్. సి. ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఇంతకుమించి క్వాలిఫికేషన్స్‌ఏమీ లేవన్నాడు— మౌనంగా వుండటంలోనే శాంతి లభిస్తుందని అభిప్రాయం. అందుకని అటువంటి వార్లతో స్నేహం చెయ్యా లనుకొంటున్నాడు. "మౌనంఅంటే కొంచెం యిష్టంవున్నవారుతమ్ముడితోస్నేహంచెయ్యడం మంచిది.భాయీ!విన్నుకొన్నిరోజులే, ఎన్నిరోజులైనా గుర్తుంచుకోగలను."

1136. చెన్నుపాటి కృష్ణమూర్తి, ఎస్.ఎస్.ఎల్. సి. ప్యాసు. కోలసుట్లపల్లె డు తాలూకా, గుంటూరు జిల్లా — తమ్ముడి వయస్సు 17 సం: కవిత్వం చెప్పడం,సినిమాలు చూడ్డం, ప్రతివిషయాన్ని కూలంకషంగా చర్చించడం, వక్తృత్వ, వ్యాసరచన, జ్ఞానుపాలు శ్రద్ధగా చదవడం— ముఖ్యమైన అలవాట్లు.

1137. టి. మాధవరావు, జి. సి. ఐ. ఎం. సైనల్‌ఇయర్.రడ్‌భాన్, చార్‌మినార్‌ఫగ్గర, హైదరాబాద్—2. తమ్ముడివయస్సు 24 సంవాలు.నాటకాలలో పాల్గొనుట, విజ్ఞానగ్రంథాలు చదువుట, మానసిక విజ్ఞానాన్నిగురించి స్నేహితులతో చర్చించి, ఉత్తరంద్వారా తెలుసుకొనుట, లలితసంగీతము తమ్ముడి హాబీలు. ఆరోగ్య విషయాలను గురించి సోదర సోదరీమణులెవరైనా వ్రాస్తే తనకున్న పరిజ్ఞానంతోజవాబులిస్తాడట.

1138. వి. రామచంద్రరావు, కేరాఫ్ పేరమౌంట్ మెడికల్ స్టోర్సు, విశాఖ పట్టణం, తమ్ముని వయస్సు 17 సం.రాలు.పి. యు.సి. ఫస్టుక్లాసులో ప్యాసయి మెడికల్ కాలేజీకిఅప్లయి చేస్తున్నాడు.తన అభిరుచులేమిటో తనకే తెలియవుట. అన్ని సరదాలు వున్నాయట. సినిమాలు చూస్తాడు నవలలు డిటెక్టివ్‌లులంటే యిష్టం. అభిరుచులు వేరైనాకలం స్నేహితులకూడా జవాబులిస్తాడు పిక్నిక్‌లు,ఫోటోలు తీయుటంకూడా సరదాయే. సర్వాపయులందరితోను స్నేహం చేస్తుంటున్నాడు. ఉ సైన మీ ఇష్టం !

కొందర్ని ఎల్లకాలం మోసం చేయువచ్చు. అందర్నీ కొంతకాలం మోసంచేయువచ్చు. కాని అందర్నీ అన్నికాలాల్లో మోసంచేయలేము.

—పోప్.

భగవంతుడందరిలోను వున్నాడు. కాని అందరు భగవంతునిలోలేనందువల్ల క్షమకులుగుతావుంది.

—పరమహంస.

చైనా

సరళత్వమ్ము ఎరుగని చైనా
సద్గుణ - శీలమెరుగని చైనా
ధర్మంబెరుగని దానవ చైనా
నీతులెరుగని పిచాచినైనా
అలజడి రేపిన హంతకచైనా
అన్న అన్న అని నిన్నటి చైనా
సుహృద్భావము తెలియని చైనా
స్థలము దోచుటే ఎరుగును చైనా
పవిత్ర తెరుగని పతితే చైనా
నిలకడ లేని బహు విరికిచైనా
ఆత్మను వంచే రాక్షస చైనా
అన్నవెన్నులో పొడిచెను చైనా.

శ్రీమతి కలిదిండి
జయలక్ష్మి పండిట్
మహాదేవ పట్నణము.

చిన్న కథ:

వివాద ప్రియుడు

పూర్వం అవంతీపురంలో చంద్రసేన మహారాజు రాజ్యం చేస్తున్నాడు. ఆయన పరిపాలనలో అధర్మం ఎక్కడ కనిపించినా దానికి అసలుకారణము తెలుసుకొని తగినవిధంగా శిక్షలు వేసేవాడు. ఒకనాడు రాజసభా భవనానికి భటులు ముగ్గురు దోషులను తీసుకువచ్చారు. సభఅంతా నిండుగా, మంత్రిసామంతులతోను, న్యాయ నిర్ణయాధికారులతోను నిండివుంది. సభికులు ఆ వచ్చిన ముగ్గురు దోషులను చూచి వారి దోషాలు, రాజుగారి శిక్షలు ఎలావుంటాయో అని ఎదురుచూస్తున్నారు. రాజాజ్ఞప్రకారం ఆ ముగ్గురు ముద్దాయిలను రాజసముఖానికి తీసుకువచ్చి ఒక్కొక్కరి నేరం చెప్పసాగారు. మొదటివాడు పరమలోభి. వాడి లోభగుణంవల్ల సంసారం అనేకకష్టాల పాలు అయింది. కడుపుకు తిండికూడా సరిగా పెట్టకుండా పెండ్లాం, బిడ్డలను మాడ్చివంపుతున్నాడు. కుటుంబములోనివారు రాజుగారికి ఫిర్యాదుచేస్తే పట్టుకువచ్చారు. దానితో రాజుగారు అతని లోభగుణానికి కారణం తెలుసుకొని అతనిచేత ప్రతిరోజూ కాయకష్టం చేయించి, రోజుకు చారెడు గంజిమాత్రం యివ్వమని రాజభటులకు ఆజ్ఞాపించారు. రెండవవాడు పాపం భుక్తిగా తిండికిలేనివాడు. అందువల్ల చిల్లర దొంగతనాలు చేస్తున్నాడు. రోజుకు సరిపోయే వస్తువులు దొంగిలించేవాడు. రాజు వాడికి బీదతనం పోయ్యేలాగా కొంత భూమియిచ్చి సేద్యం చేసుకొని బ్రతకమని తీర్పుయిచ్చాడు. ఇక మూడోవాడు. మంచి తెలివిగలవాడు. వాడిపని తంపులు పెట్టటం, తగవులు పెంచడం. ద్రోహం పోయే ప్రతివాళ్ళని నమ్మేలాగా చెప్పి తగాదాలు పెట్టి ఎన్నో కొంపలు తీసాడు. అందరూ నిజం తెలుసుకొని రాజుగారికి ఫిర్యాదుచేస్తే భటులు తీసుకువచ్చారు. రాజుగారు వాడిని పూరక వదిలితేయింకా ఎన్ని తగవులోపెడతాడోనని. పుర్రెకు పుట్టిన బుద్ధి పుడకలతోగాని పోదు అని పురిశిక్ష విధించారు.

పాపం మూడోవాడికి చావు మూడింది. అంతా ఏదో తేలిక శిక్ష పడుతుందనుకున్నారు. కాని పురిశిక్ష పడేసరికి రాజుగారు కఠినంగా వున్నారనుకున్నారు. వాడిని ఆ రోజు చెరసాలలో వుంచి మరునాడు పురితీయటానికి నిర్ణయం జరిగింది. మరునాడు తెల్లవారగానే రాజదూత వచ్చాడు. వాడిని పురికంబం దగ్గరకు తీసుకువెళ్ళారు. తలారివాడు చివరికోరికవుంటే కోరుకోమన్నాడు. తంపులగుణం పోనివాడు. విశ్వింతగా నాజాతకంలో నాతోపాటు మరొక మహనీయ వ్యక్తి మరణిస్తాడు. అందువల్ల మన రాజుగారు నాతోపాటు మరణిస్తారని నాకు జాలిగా వుంది. మీకు అనుమానంగావుంటే నాతంతిసిన తరువాత చూడండి.రాజుగారివావుకబురువస్తుందిఅన్నాడు. దానితో కొంతమందికి అధైర్యం, ఆశ్చర్యం కలిగి ఎందుకైనా మంచిదని రాజుగారితో చెప్పమని కొంతమంది భటులను పంపాడు తలారి. వాళ్ళు రాజుగారిదగ్గరకువచ్చి ఆయన చావు విషయం చెప్పారు. రాజుగార్కి కోపం వచ్చింది. నాచావు విషయం వాడు అంటే అది మీరు నాకు వచ్చి చెప్తారా? నా ఆజ్ఞ అతిక్రమించినందుకు ముందు మీతల తీసేయాలి అన్నారు. రాజుగారు స్వయంగా వధ్యభూమికి బయలుదేరి వాడిని పురితీస్తుండగా చూడాలని అనుకున్నారు. అటువంటి తంపులమారివాడు పూరకచావడని తెలుసు. రాజుగారు వచ్చేలోపల అక్కడి తలారికి మరొక భటుడికి మధ్య గతవు లేవదీసి పెట్టకొట్లాటగా మార్చాడు. వాళ్ళు కత్తులు దూసుకున్నారు. కొంచెంసేపైతే ఎవరి తలో లేచిపోయేది. రాజుగారు రావటంతో వాళ్ళు ఆగిపోయారు. జరిగిన విషయం తెలిసికొని యిలాంటివాడు వుండటం ప్రమాదమని వెంటనే దగ్గరవుండి వురితీయించారు. అలాగే తంపులు పెట్టేవారి మాటలు నమ్మామో యిక మనం ఎంత మంచివారమైనా తగవులాడుకొనవలసి వస్తుంది.

వల్లూరి రామారావు

విజయవాడ—2.

ఎవడు?

సరళమై
మధురమై—ముగ్ధ
భావమై —
పరువునియు నా జీవన ప్రవంతికి
అనకట్ట కట్టినవా డెవ్వడు?
దివ్యమై
నవ్యమై — అను
యోజ్యమై —
యలరారు నా మంజుల గాత్రమ్మును
విస్మృతి యొనర్చిన ధూర్తుడెవ్వడు ?
భోగమై
యోగమై—అను
రాగమై —
విలసిల్లు నా యవ్వన మధువనిలో
జర, రుజ భయమ్ముల నింపిన
దుష్టుడెవ్వడు?
తీయనై
కమ్మనై —అతి
మధురమై —
సుధలు జాలువారు నా జీవన
కాసారమ్మున
విషబిందువు చిల్కిన రాక్షసు డెవ్వడు?

చక్రవర్తి
పి. ఎస్. వేణుగోపాల్
అనంతపురం.

సుభాషితాలు

అధికారవ్యామోహముకు లొంగిపోవడం దేశద్రోహం కన్నా హీనమయినది. —బెర్నార్డ్ షా

జీవితంలో ఎల్లప్పుడు ఉపయోగమయినదాని కంటె ఆకర్షణీయమయిన దానినే ఎన్నుకునే మనుష్యుడు అన్నం బదులు మిఠాయిని వాంఛించి కడుపు నొప్పి తెచ్చుకునే పసిబిడ్డవంటివాడు. — లింకన్

జయింప శక్యంకాని ఇచ్ఛాశక్తి వలన నిజమయిన బలం లభ్యమవుతుంది. —మహాత్మాగాంధి

అణకువ, సత్ప్రవర్తన అనునవి మానవ మేధస్సును పునీతం చేయును. —వైట్‌కోట్

బాధకలిగించు హింసా కృత్యములు పరువు ప్రతిష్ఠలను గుర్తించక మరుగుపరుస్తవి. — ఎమర్సన్.

చెడుపోకడలపై జీవితం సాగించక ప్రతియొక్కరు కష్టించి బ్రతుకుట నేర్చుకొనువరకు సంఘ మనునది అనాగరికంగా వుంటుంది. — ఎమర్సన్

శాంతిజీవనం, లేక సహజీవనం మానవత్వములో అభివృద్ధి చెందుటే నా ఆశ. అయితే, దురాక్రమణదారునిపోషకమనంచేసి, లేక పరువుప్రతిష్ఠలు వినాసి శాంతిజీవనం కాంక్షించుట నాకు లేదు. —గాంధిజీ

—ఎ. పద్మావతి, కొజ.

తారాబలం-చంద్రబలం

18—8—1963 మొదలు 24—8—1963 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు, కర్కాటక సింహాలలో శుక్రుడు, సింహంలో సూర్యుడు, సింహ కన్యలలో బుధుడు, కన్యలో కుజుడు, ధనస్సులో కేతువు, మకరంలో శని. మీనంల్లోగురుడు, కర్కాటక సింహ,కన్య తులలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు :

ప్రత్తి — నూలు వస్త్రములు — మందీ నూనె, విత్తనములు, ఎరువులు — తేజీ వనువు — మందీ.

మేషం

(అశ్వ, భర, కృత్తి 1 పా.)

స్వల్ప అనారోగ్యం, స్వజన విరోధం, ఆర్థిక లోపం, అశాంతికి కారణం అగుచుంటవి. సమయంలో ధైర్యం, అంతకు మించిన సహనం, అవసరం. తలవని తలంపుగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతవి. మీ శ్రమకు ధనవ్యయముకు తగిన ఉపయోగం కనుపిస్తుంది. తోటివారికిని కొంత తోడ్పడుతుంది. ఆస్తికి, అప్పుకు సంబంధించిన వ్యవహారాలు ఒక దారికి వస్తవి. ఉద్యోగ వ్యాపారాలలో అనుకూలత అభివృద్ధి కనుపిస్తుంది. నౌకరులను నమ్మరాదు. సజ్జన స్నేహం వలసిన సాయం లభిస్తుంది. దైవ, పితృకార్యములందార్థి ధనవ్యయం ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.

వృషభం

(కృత్తి 2, 3, 4 పా., రోహి మృగ 1, 2 పా)

అవసరం అయితేనే తప్ప ఏ పని చేయుటకు బుద్ధిపుట్టదు. కాని, సమయంలో భారంవహించి మీ పనులను జయప్రదంగా సాధించుకోగలరు. అస్థిరచిత్తం, అనారోగ్యం కారణంగా సాహిత్య పరిశ్రమ చక్కగా సాగదు. వృత్తిమార్గాలలో బాధ్యతను ఏదోవిధంగానమర్థించుకొనుచు నెమ్మదిగా ముందుకు పోగలుగుతారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆదాయమెంతవచ్చినా అవసరములు తీరవు. అప్పులు తప్పవు. ఇతర ప్రదేశాలనుంచి రావలసిన ఆదాయం చేతికందుతుంది. దైవకార్యాలు నెరవేరుతవి. పిల్లల ఆరోగ్యం అంత బాగుండదు.

మిథునం

(మృగ 3, 4 పా.,ఆరు, పున 1, 2, 3పా)

సత్సంబంధం లేకపోయినా కొందరు మిమ్ము ఆశ్రయం జేసుకొనటం అనుమానించటం సంభవిస్తుంది. తొందర పడకండి. మీ నీతి నిజాయితీలేమికు తోడ్పడుచు ముందుకునడుపిస్తవి. అనేక సందర్భాలలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. స్వవిషయంలో చిక్కులు కనుపిస్తున్నా వధువులకి వివాహాలు జరుగుతుంది. ప్రయాణమూలక కార్యసిద్ధియును గౌరవ ధనలాభములును సమకూరుతవి. మీ క్షేమంకోరి మీ కష్టసుఖాలకు తోడ్పడు స్నేహం లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో సామాన్యానుకూలం, కుటుంబంలో సంతోష కార్యాలు నెరవేరుతవి. పెద్దల ఆరోగ్యం అంత బాగుండకపోవచ్చు.

కర్కాటకం

(పున 4 పా, పుష్య, ఆశ్రే)

శత్రుప్రాబల్యం తగ్గుతుంది. మీ స్థితి బలపడుతుంది. ఎదటికి పోయినా మీ మాటకు గౌరవం, మీ పనులకు అనుకూలం లభిస్తుంది. స్వంతమనుష్యులు సన్నిహితవర్గంవల్లనే కొన్ని ఆటంకములు ఎదురులవుచుంటవి. నేర్పుతో నలుగురిని ఒకదారికితెచ్చి మీ కార్యం సాధించుకోగలుగుతారు. వృత్తి వ్యాపారాలలో కొలది అనుకూలత శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. భూ, గృహ, వసతుల వల్లను, మిత్రులవలననూ, ద్రవ్యము సమకూరుతుంది. కుటుంబంలో సంతోషకార్యాలు నెరవేరుతవి. స్వల్ప అనారోగ్యం విద్యాభివృద్ధికి ఆటంకం సంభవిస్తుంది.

సింహం

(మఖ, పూఫ, ఉఫ 1 పా)

దైవబలం కలసివస్తుంది. ధైర్యంగా ముందుకు సాగండి. తలచిన పనులు జయప్రదంగా నెరవేరుతవి. గొప్పవారి ప్రాపకం లభిస్తుంది. ఇంతకు ముందు అపకారం చేసినవారు అవరోధంగా నిలచినవారు తమస్థితిని తెలుసుకుని చల్లగా తప్పుకుంటారు. వృత్తిమార్గాలలో, గౌరవంతోబాటు ఆదాయంకూడా అంది వస్తుంది. సుఖాలకు, శుభాలకు ధనవ్యయ మధికం. ప్రయాణ మూలక కార్యసిద్ధియును, గౌరవ ధనలాభములును సమకూరుతవి. విద్యావృద్ధి, నూతన వస్తు వాహన ప్రాప్తి. దైవకార్య సిద్ధి. సాధ్యమైనంత వరకు ఇతరుల తగాదాలలో జోక్యం కల్పించుకోవద్దు.

కన్య

(ఉఫ 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2పా)

సాంఘిక, వ్యవహారికరంగాలలో పరులకు సాయపడు కార్యకలాపాలలో మీ బాధ్యత పెరుగుతుంది. కొన్ని సందర్భాలలో న్యాయం కొరకు పెద్దలతో విరోధానికి సిద్ధపడవలసి వస్తుంది. కార్యరంగంలో మీ శక్తిసామర్థ్యములు వినియోగించి ఫలితం సాధించకలుగుతారు. పదుగురిలో గౌరవం లభిస్తుంది. ఉద్యోగరీత్యా కొందరికి జిల్లా అధికారి కాగల యోగం ప్రాప్తిస్తుంది. వ్యాపారంలో విశేష ఫలితాన్ని ఆశించదగు సమయం కాదు. ఆదాయం యిటువచ్చి, అటు ఖర్చు అవుతుంది. ప్రయాణం సుముఖంగా సాగుతుంది. ఇతర వ్యాపకము అధిక మవుటవలన స్వధర్మ కర్మలకు కొంత ఆటంకం కలుగుచుంటుంది. కుటుంబంలో శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశా 1, 2, 3, పా.,)

స్వవిషయంలోకన్న బంధు మిత్రులనుగూర్చి పైబెట్టుకున్న కార్యభారమే కొంత శ్రమగా తోస్తుంది. ఆదాయమునకు మించి ధనవ్యయమవుతుంది. బయటపడకుండా ఏదోవిధంగా సమర్థించుకొనుచు ముందుకు పోగలుగుతారు. తలవని తలంపుగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతవి. ఉద్యోగ వ్యాపారాలలో అనుకూల మార్పులు, అభివృద్ధి సూచనలు అగుపిస్తవి. మీ మంచితనాన్ని ఆధారం చేసుకుని, నౌకరులు కొన్ని చిక్కులు కల్పిస్తుంటారు. సాహితీమార్గాలలో సంఘ కార్యాలలో గౌరవం లభిస్తుంది. కుటుంబంలో సామాన్య యిబ్బందులు కనుపిస్తున్నా, దైవకార్యములు నిర్విఘ్నంగా కొనసాగుతవి.

వృశ్చికం

(విశా 4 పా., అనూ, జ్యేష్ఠ)

అన్నివిధాలా బాగుంటుంది. సాహసంతో తలపెట్టిన కార్యాలు సవ్యంగా ముందుకు సాగుతవి. ఖర్చులు మాత్రం మీ శక్తిని పరీక్షిస్తుంటవి. ఋణవృద్ధి అవుతుంది.కానీ, మీ పెట్టుబడులకు తగిన ఉపయోగం కనుపిస్తుంది. సౌకర్యముల కొరకు నూతన వస్తువులను కొంటారు. మీ విద్యావిధానాలకు విషయ పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలలోకూడా అభివృద్ధి కనుపిస్తుంది. జాయింటు వ్యాపారాలలో భాగస్తులవల్ల కొన్ని పేచీలువచ్చి సమసిపోతుంటవి. అభివృద్ధి మార్గాల ననుసరించి దూరపు ప్రయాణాలు చేస్తారు. కుటుంబంలో సంతోష కార్యాలు నెరవేరుతవి.

ధనుస్సు

(మూల, పూషా, ఉషా 1 పా.,)

అన్నివిధాలా జాగ్రత్త చూపవలసిన సమయం. తొందర పనికిరాదు. ఇతరుల కలహ ప్రసంగాలలో జోక్యం కల్పించుకోవద్దు. సంబంధంలేకపోయినా కొన్ని సందర్భాలలో మీపైకి నిందలు నిష్ఠురములు వస్తుంటవి. ఓర్పు మిగుల అవసరం. ఉద్యోగ వ్యాపారాలలో కార్యభారం పెరుగుతుంది. కొంత పోటీని శత్రుత్వాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది. సమర్థతతో ప్రతిబంధకముల తొలగించుకొని ముందుకు పోకలుగుతారు. ధనలోపంవల్ల తలచిన పనులకు ప్రయాణాలకు ఆలస్యం ఏర్పడుతుంది. బంధుమిత్రుల రాకపోకలతో కుటుంబభారం పెరుగుతుంది. శుభ సంతోషకార్యాలు నెరవేరుతవి.

మకరం

(ఉషా 2, 3, 4 పా., శ్రవ, ధని 1, 2, పా.,)

ఎవరు ఎన్నివిధాలా అవరోధాలు కల్పించజూచినా, మీ పరిస్థితికి ఎట్టి భంగం వాటిల్లదు. ఉద్యోగ వ్యాపారాలు యథాక్రమమున సాగిపోవుచునే ఉంటవి. ప్రస్తుతం అభివృద్ధి మార్గాలు ఏవీ అందిరావు. వృథా ప్రయాస పడకండి. ఏ విధ మగుస్పెక్యులేషన్ ఫలించదు. ప్రయాణమూలక కార్యసిద్ధియును, గౌరవ ధనలాభములును సమకూరుతవి. సాహితీ మార్గాలలో ముందుకు పోగలుగుతారు. అనారోగ్య, ఆర్థిక ఇబ్బందులు తొలగి కుటుంబంలో సుభ సంతోషాలు లభిస్తవి. శుభ, పుణ్యకార్యాలు నెరవేరుతవి.

కుంభం

(ధని 3, 4 పా., శత, పూభా 1, 2, 3 పా)

అనుకునేది ఒకటి, జరిగేది మరి ఒకటిగా ఉంటుంది. నిరుత్సాహం పనికిరాదు. ఈ సమయంలో ఇతరుల నమ్మి చేజారిన సొమ్ము తిరిగి చేతికి రాదు. దగాకోరులను దరిచేరనీయకండి. పరపతికి భంగకరమగు స్నేహాలు పనికిరావు. వృత్తి మార్గాల ననుసరించి దూరపు ప్రయాణాలు సంభవిస్తవి. ఇతర ప్రదేశాలలో గౌరవ ధనలాభములు సమకూరుతవి. ధనాదాయ మార్గాలలో విశేష ఫలితాన్ని ఆశించతగు సమయం కాదు. అవసరములకు కొరత లేకుండా పరిస్థితులు సాగిపోచుంటవి. బంధువుల ఆదరణ లభిస్తుంది. శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి.

మీనం

(పూభా 4 పా., ఉభా, రేవతి)

ఎన్ని ఆటంకములు ఎదురవుచున్నా, నిగ్రహించి మీ పనులను సాధించుకోకలుగుతారు. సాంఘిక, రాజకీయ వ్యవహారాలలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. స్వంత వ్యవహారములందు కొంత అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో అధికారం పెరిగే సూచన లున్నవి. అట్టి ప్రయత్నములు అనుకూలిస్తవి. వ్యాపారాభివృద్ధికై చేయుయోచనలు అనుకూలంగా కలిసివస్తవి. ధనలోపంవల్ల కొన్ని సందర్భాలలో వెనుకాడవలసి వస్తుంది. ఎదురు చూస్తున్న ఆదాయం చేతికందుతుంది. కుటుంబంలో దైవకార్యాలు నెరవేరుతవి. పిల్లలకు స్వల్ప అనారోగ్యం సూచన.

గీతా తత్త్వము

(6 వ పేజీ తరువాయి)

బుద్ధింతు సారథిం విద్ధి,
మనః ప్రగ్రహమేవచ
ఇంద్రియాణి హయా న్యాహు,
ర్విషయాం స్తేషు గోచరాన్
ఆత్మేంద్రియమనోయుక్తం
భోక్తే త్యాహు ర్మనీషిణః''

ఆత్మయే రథికుడు. శరీరమే రథము. బుద్ధి (ఆ రథమునుదోలు) సారథి. మనస్సు పగ్గము. ఇంద్రియములు గుర్రములు. శబ్ద స్పర్శ రూప రస గంధములు, వచనాదానవిసర్గానానందములనెడి విషయములు సంచారయోగ్య ప్రదేశములు. ఇంద్రియమనోబుద్ధులతో గూడిన ఆత్మయే (జీవుడు) భోక్త అనగా తాను చేసిన కర్మఫలములను అనుభవించువాడు. (సశేషము)

ఆహ్లాదకరమైన విశిష్టత...

కాంథరిడైన్



హెయిర్ ఆయిల్



బెంగాల్ కెమికల్
కలకత్తా
బొంబాయి
కాన్పూరు

బొమ్మల భారతం..... [విరాటపర్వం]

చిత్రకారుడు : శ్రీ మండపాక సీతారామాంజనేయులు

★ కవి గౌరన ★

(5 వ పేజీ తరువాయి)

మనునట్టి నిష్కరుణుడైన అప్పువ—నూలు కాడితడు.—నక్షత్రకుడు ఇతని ప్రత్యేకపాత్ర ఇతని సొమ్ము.కవి ఇతని బాహిరమూర్తి వర్ణనం ఎక్కడా చెయ్యడు. అప్పు వసూలుకోసం హరిశ్చంద్రుణ్ణి వెంబడించడందగ్గరనుంచీ ఇతడు కథారంగంలోనికి వస్తాడు. అప్పు వసూలుచేసుకొనేవాడు ఎదటివ్యక్తిని ఎన్నివిధాల బాధిస్తాడో—సూటిపోటు మాటలనే తీరులో, ఎదటివ్యక్తి బలహీనస్థితుల్ని గురించి అతణ్ణి కుంగదియ్యడంలో, ఇరుకునపెట్టడంలో, నిర్దాక్షిణ్యంవహించడంలో చివరికి డొక్కలో పిడికిటి పోటు పొడవడందగ్గర నుంచీ విడవ కుండా అప్పువసూలుకాని నగ్న మనస్తత్వాన్ని పాఠకమనస్సుపైతం చిరచిరలాడేలా చిత్రిస్తాడు కవి. కాలకౌశిక, కలహకంఠల బాహ్యాంతరమూర్తులనుకూడా హృదయానికి హత్తుకొనేటట్లు చిత్రిస్తాడు.

కాలకౌశికుడు—

'తోలు, నస్సులు చిక్కి తూగాడుమేను
జేలు రెలెడు సిగ, పెడతల గణతి
పిల్లికన్నులు, గురుపీచు మీసములు
ఒరుగువోరును, వెలి కురికిన పండ్లు
మటుమాయులాడు, కంబళి పురీషంబు'

ఇతని రూపు ఇది.

కలహకంఠి—

'బుర్రముక్కును, లొట్టపోయినకన్దు
వెర్రి చూపును, దెగ ప్రేలాడుచెవులు
ప్రేలు చన్నులు, బడబాకి నోరు
వాటుగాలును, తొలవలె నున్న నడుము'

ఇది ఈమెస్వరూపం. అతనికథలో వచ్చే చిన్న పాత్రల్నిపైతం సజీవంగా చిత్రించకుండా విడవడు కవి. గురువుకీ, గురుపత్నికీ తంపులు పెట్టి పెట్టి, తలుపుకీ గొళ్ళెంపెట్టి మదరుగోడదాటి పోయే 'కర్కోటక' శిష్యుల్నికూడా పట్టి సొగసుగా చిత్రించడంలో ఏమరుపాటుపడడు కవి.

రసాదిచిత్రణం

గౌరన 'సరస సాహిత్యలక్షణ విచక్షణ' బిరుదాంకితుడు. తన కవితాచమత్కృతికి కవులందరు శిరఃకంపము చేసేటట్లు వీనుల పండువగా వ్రాయుదు నన్నాడు. అట్లాగే వ్రాశాడు రసాత్మకంగా, హితమహితంగా, కవితాచమత్కృతితో.

సహజంగా రసాత్మకహృదయంగల కవి ఈయన. రసస్ఫూర్తిగల వాక్కు ఈయనది. గౌరవహృదయం స్పందిస్తూ పలుకుతుంది. పాఠకహృదయాన్ని స్పందింపజేస్తుంది. చదివేటప్పుడు, ఆయా సన్నివేశాలలో మనస్సు రసార్ద్రమవుతుంది.

శృంగారరసం ప్రధానంగా తీసికొని శ్రీనాథుడు నైషధం మొదలైనవాటిల్లో ఆ రసచిత్రణం గొప్పగా చేశారు. శృంగారరసం ప్రధానంగా వచ్చిన రచనలా ఆకాలంలో చాలా ఉన్నాయి. ఈ రసచిత్రణం సుప్రసిద్ధమున్ను. గౌరన కవి శృంగారమేకాక మిగిలిన వీర, కరుణ, భీభత్స, హాస్యాదుల్ని తీసికొని ఎంత అమోఘంగా చిత్రించవచ్చో చిత్రించాడు.

రసనిర్వహణంలో ఈయనవిధానం చూదాం. రసమహితం అయిన రచన కాబట్టి ప్రసాదగుణముతో సాగిపోతూంటుంది. అసమాసయుతమైన రచన. ఎక్కడో తప్ప సుదీర్ఘ సమాస సంఘటనం ఉండదు. కరుణాది సుకుమారతరరస సన్నివేశాలలో అట్టి రచన అసలు ఉండదు, ఉండకూడదు గద! రసస్థితికి భంగం కలిగేలా ఆయా ఘట్టాలలో అలంకారికరచన కూడ అతిగా చేయడు. రసపుష్టికి తగినట్టుగా చక్కని తెనుగు నుడికారం, పలుకుబడి, జాతీయాదుల్ని కూర్చుకొని రచన సాగిస్తాడు. శబ్దశక్తిని దృష్టిలో ఉంచుకొని అలతి అలతి మాటల కూర్పుతో, అర్థగౌరవబంధంతో రససిద్ధికి అనుగుణంగా రచన చేస్తాడు.

(1) పాత్ర బాహిర మూర్తుల్ని రసవంతంగా చిత్రించడం—భేతాళునిభీభత్సభయానకమూర్తి చిత్రణం.

''హరి దారకలు మొలపూసలు గాగ
తెరిగి......
వడ్రిదావ రొమ్ముపై వరదలు వార
నుడుగక వడియుచు నున్న రక్తంబు
....పీనుగు పచ్చిమాంసంబు
గరచి పీకుచు జేతగల మోటుబలక
పురియు మూగలు బొడ బొడవని ప్రేయు''

(2) అవస్థాచిత్రణం—నిద్రావస్థలోఉన్న కలహకంఠి భీభత్సస్థితి.

'వడి జొల్లు సెలపుల వడియ, నూరుపులు
నిడుదలై గొటగొట నిగుడ వెంద్రుకలు
విరిసి జంజురుదల ప్రేలాడ జెమట
దొరుగు కక్షంబుల దుర్గంధ మెసగ
...పండ్లును బెటపెట గొర్కుకొనుచు'

వందిచందమున నిద్రించినదట.

సన్నివేశ వర్ణనంలో రసస్ఫూర్తి—శ్మశాన సన్నివేశంలో భీభత్స రసస్ఫూర్తి—

'అత్తరి గమురు కంపడరి దిక్కులను
మొత్తమై నిగుడు క్రొంబొగలు....
.....మనుజ రక్తములు
బుటీయలట క్రమింగి పుల్లితేపుండర
నరగకపారలాడి యరచు రక్కసుల'

తోనుఉందిశ్మశానం. సంఘటనలలో రసస్థితి—దావాగ్నిసంఘటనదగ్గర చంద్రమతి దావాగ్నినందు ఉరికేటప్పుడు, లోహితాస్యుడు కొంగుపట్టుకు లాగుతూ వెంబడించేచోట కరుణ రసస్థితి గొప్పది. చంద్రమతిని అమ్మేఘట్టం. లోహితుని మరణసంఘటనాకూడ ఇట్లాంటివే. శ్మశానంలో లోహితుని దహనం విషయంలో, చంద్రమతి హరిశ్చంద్రునితో అనే దగ్గర—

'సకల జీవుల నేలు జనపతి పుత్రు
డకట చేరెడు నేల కర్వండు కాడె' ఇత్యాది

ఇందులో ముఖ్యరసం అయినవీరం హరిశ్చంద్రుడు చంద్రమతిని చంపడానికి కత్తి ఎత్తే దగ్గరికి రసస్థితి చేరింది. సత్యపాలనంకోసం అయిన అతని దృఢయత్నం చివరికి అక్కడ రసస్థితికి వస్తుంది. అక్కడ పాఠక హృదయం రసార్ద్రమై ఉప్పొంగుతుంది. ఈ రసం పరిపుష్టస్థితికి రావడానికి కవికి క్రమానుసారంగా పేర్చుకొంటూ సంఘటనల్ని చక్కగా పరిపోషణం చేసికొంటూ వచ్చిన స్థితిని చూస్తే అతని ప్రతిభ మనకు అవగతం అవుతుంది. అంగరసాలైన కరుణభీభత్సాదులు అంగిరసానికి ఎంతో దోహదమిచ్చాయి. ముందు రాజ్యదానం, తరువాత విశ్వామిత్రుడికి పూర్వం యాగార్థం ఇచ్చిన మాట ప్రకారం సొమ్మిచ్చేయించడానికి కాలపరిమితితో ఒప్పుకోవడం, నక్షత్రకుడు వెంబడించగా ప్రయాణం, అడవులలో విశ్వామిత్రుడు పెట్టిన కష్టాలు—ఇవికాక ద్వితీయ భాగం దగ్గరికి వచ్చేటప్పటికి కథ మలుపుతిరిగి గమ్యంవైపు వేగంగా, సంఘటనతరవాతసంఘటన వడనుగా సాగుతుంది. చంద్రమతిని అమ్మడం, తన్నే అమ్ముకోవడం, లోహితుని మరణం, చంద్రమతీ హరిశ్చంద్రులు నిష్ఠుర దుఃఖస్థితిలో శ్మశానంలో కలవడం, అపుడుకూడా హరిశ్చంద్రుడు జంకక 'మాడ' కోసం చంద్రమతిని తిప్పి పంపడం, చంద్రమతి దొంగగా అతని దగ్గరకే తీసుకొనిరాబడడం, విశ్వామిత్రుడు ప్రలోభపెడుతున్నా సత్యనిష్ఠకై ఆమెను నరక కత్తి పట్టడం—ఈ క్రమాన్ని చూస్తే రసస్థితికి ఎలా వచ్చిందీ గ్రహించవచ్చు. ఈయన సరససాహిత్య లక్షణవిచక్షణుడు గదా!

కావ్య సహజ సౌందర్యం మరుగుపడకుండు నట్లుగా, వన్నెవచ్చేలా అలంకరణ చిత్రణం చేస్తాడు కవి. సూర్యాస్తమయాదివర్ణనల దగ్గరా, రసస్థితికి భంగంకలగని రీతిని ఆయా ఘట్టాలలోనూ చిత్రిస్తాడు. కావ్యానికి అందం కలిగేలా అర్థాలంకారాలూ, ద్విపదరచనకు వన్నెవచ్చేలా శబ్దాలంకారాలూ వాడుతూ రచన సాగించారు. ఆలంకారిక చిత్రణంలో ఆయన ప్రత్యేక వ్యక్తిత్వం ప్రస్ఫుటమవుతుంది.

సూర్యాస్తమయ వర్ణనంలో—

'భవచండ తాండవ భ్రమణ వేగమున
దివినుండి జారిన అందియ యనబోలి
అరుణ బింబము పశ్చిమాంబుధి గ్రుంకె'నట.

చంద్రమతి మీననేత్రాలలో క్రమ్మే బాష్పబిందువులు—'వెరుగు, ముత్యంబుల మింగు మీనంబు లరుగక వెస గ్రక్కునట్లు' ఉన్నాయట.

మాతంగసతులు హరిశ్చంద్రుని దగ్గర వవడంపు పసిడి వీణెయలగొనెనలు తొలగించి పాడగా—'మొరయు వీణాదండమును చిగురొత్తె'నదట. 'వలనల వ్రాసిన వన్నెచిత్రములు చైతన్యతం బొదలి తలలు గదల్చినవట—చంద్రమతినిమూసీ కాశీప్రజ లనుకుంటారు.

రావ మెచ్చుల ప్రతిమ కాదు—పచ్చిపగడంపు లతిక యట.

తళ్కు వెన్నెలలు—మనసిజా దను మటుమాయదొంగ ఆనులొప్పె జల్లు మోహాభన్నమువలె ఉన్నాయట. వట్రువచంద్రుడు—సురరాజదేవి ధరియించు కర్పూరతాటంకమువలె ఉన్నడట. ఇలా ఎన్నైనా ఎన్నుకోవచ్చు.

ఏమీ వైవిధ్యంలేని ఒకే ద్విపద ఛందంలో కావ్యం చదవడానికి విసుగుగా ఉంటుంది. అలాటి ద్విపద చేపట్టిన్నీ, దానిని ఒయ్యారపు నడకలు నడిపించి కావ్యం అంతా ఏకబిగిని చదివేటంత సొగసుగా వ్రాస్తాడు.

అసమాసకాలతో తుంచుతూ, ముక్తపద గ్రస్తాలతో పెంచుతూ, అంత్యానుప్రాసాదులతో తెంచుతూ రకరకాలుగా చాల సొగసుగా నడిపిస్తాడు. ఉదాహరణకి కొన్ని రకాలు.

'కంతుని కొర రోసి, కన్నులు మూసి
చింతలొక్కటిజేసి, శివుతలపోసి'
'సుందరిగా దిది సొబగుధాయంచ
అంచ గా దిది నడపారు క్రొమ్మించు
మించు గా దిది.....'
'స్వవరవ సూన్యత నియతి జెంపొందు
నెపమున మము బొందుని కిదీ నందు'
'భారంబు హారంబు, భాసుర గంధ
సారం బసారంబు, సార కాసార
తీరంబు దూరంబు.......'
'మురి మురి మని జొమల్ ముడిపాటుగదుర
చురచుర నిప్పు లక్కుల నుప్పతిల్ల'—

ఈయన వాడే లోకోక్తులు, జతీయాలు, పలుకుబళ్ళు మొదలైనవి ఎంత సొగసైనవో—

మొగిలిలోపలిసిల్లు నమ్మి దొనసిల్లు జల్లు వేదురుడు, నీరు పట్టారునే వెయ్యిడావికొనిన, వాపోవుపిల్లి వడి దిన్నకోడి....నూలుపోగున చిక్కి మసలకుండుట,నిట్టరాడును బోరె నిలుచుండుట, తలపువ్వు వాడక, పాటనబయలుగు, ఓరంత ప్రొద్దు, నడపీనుగు, పీనుగుతోడి జాగరము, చెరుకు కన్ను, తియ్యని విల్లు, అజ్జబండ, నుబ్బి వాళ్ళువాడు, వెలివాడ తలిరాకుబోండ్లు, ఒజ్జసాని మొదలైనవి.

ఈయన శ్రీనాథునివలె మహాశివభక్తుడు. శివమయమైనవాక్కు. ఈయన తన పాత్రల రసవల్లి కూడా శివమయం చేశాడు. ఇంతటి పాత్రలు తమ ప్రతిపదనికి చంద్రకళామౌళిని సాక్షిగా జేసికొంటారు. జాజ్జ్వల్యమానం అయిన శివతేజఃపుంజాన్ని ఆత్మనాదర్శించిన ఆనందం, ఆవేశంతో పరమ శివమూర్తిని కళ్ళకి కట్టేటంత సొగసుగా చిత్రిస్తాడు.

మానవతశక్తిని కవితామృతరసంలో రంగరించి హరిశ్చంద్రోపాఖ్యానం రసవద్ద్విపద కావ్యంగా ఎదుటబెట్టిన ప్రతిభాశాలి గౌరన— 'సత్యం వద' అన్న సూక్తి యొక్క ఉసురాడి సంతకాలం ఈ హరిశ్చంద్రోపాఖ్యానం జీవిస్తుంది.

సాహిత్యవేత్తలకు....

(8 వ పేజీ తరువాయి)

ఏ రచయిత పుస్తకానికైనా ఒక సంస్థ సహాయం చేయడం అభిలషణీయమే, గాని అది ఆశయ విరుద్ధమైనప్పుడు కొంచెం యోచించాలి.

భారతీయ భాషలలోని గ్రంథాలకు పరస్పరానువాదాలు చేయించడం మన కేంద్ర అకాడమీ వారి కార్యక్రమాలలో ప్రముఖమైనది. రాష్ట్ర అకాడమీవారు కూడా అదేపనికి పూనుకొనడం వలన 'డూప్లికేషను' అవుతుంది. అనువాద గ్రంథాలకు తాము సహాయం చేయడంకన్నా కేంద్ర అకాడమీవారిచేత అటువంటి మంచి పనులు చేయిస్తే ఎంతో బాగుంటుంది.

వాస్తవానికి కేంద్ర అకాడమీ సహాయాలను మన తెలుగువాళ్ళు పూర్తిగా వినియోగించుకొనక పోవడం మన దురదృష్టం. కేంద్ర అకాడమీ సలహా సంఘంలో పదిమంది ఆంధ్రులుండి కూడా మనకి ఎక్కువ ఉపయోగం లేకపోవడం చింతించదగ్గ విషయం.

కేంద్ర అకాడమీవారు వివిధ భాషల్లో పుస్తక ప్రచురణల కిచ్చిన సహాయాలు చూస్తే ఈ విషయం బోధపడుతుంది. మహారాష్ట్ర భాషలో ఎనిమిది స్వతంత్ర గ్రంథాల ప్రచురణకి ఇరవై రెండువేల రూపాయలు ఇచ్చారు. మళయాళంలో ఒకేఒక్క పుస్తక ప్రచురణకి పదిహేనువేల రూపాయల పెద్ద మొత్తం మంజూరు చేశారు. బెంగాలీ భాషకి ఏడువేల అయిదువందలూ, ఉరుదూలో పుస్తక ప్రచురణకి ఆరువేల రూపాయలు సహాయం చేశారు. మన తెలుగులో పుస్తక ప్రచురణకి ఇద్దరు గ్రంథకర్తలకి చెరొక అయిదు వందల రూపాయలు మాత్రమే ఇచ్చారు.

ఇతరభాషలవాళ్ళకి మన గ్రంథకర్తలు తీసిపోయారా ? ఇతర కేంద్ర సభ్యులకన్నా మన వాళ్ళు మొగమాటపడ్డారా ? తక్కినభాషల వాళ్ళు వేలకువేలు ధనసహాయం పొందితే తెలుగువాళ్ళకి ఒక్క వెయ్యి రూపాయలు మాత్రమేనా ఇవ్వడం ? కొంత మన గ్రంథకర్తల లోపం కావచ్చును. వాళ్ళు నోరువిడిచి అడగకపోవచ్చును. అర్జీలు పెట్టకపోవచ్చు. ఆశ్రయించి అర్థించక పోవచ్చు. అయినా మన కేంద్ర సభ్యులు మంచి కోసం కనుక వంతులు పెట్టుకొని తక్కిన భాషలవాళ్ళలాగ ఎంత ధనసహాయం వీలైతేఅంత మన రచయితల కిప్పిస్తే గొప్పగ్రంథాలు వెలువడే అవకాశ ముంటాయి.

ఉదాహరణకి 'భారతి'లో ఎందరో ఉద్దండులు పూర్వం వ్యాసాలు వ్రాశారు. ఈనాటి రీసెర్చి గ్రంథాలలో ఆ వ్యాసాలనే మన పండితులు—పేర్కొంటూ వుంటారు. కాని ఆ వ్యాసాలలో చాలాభాగం పుస్తకరూపంలో ప్రచురించలేదు. వేలూరి శివరామశాస్త్రిగారు విద్యుల్లేఖలం, ప్రాచీన భూగోళం మొదలైన విషయాల పైన వ్రాసినవ్యాసాలెన్నో వెదురుగావేస్తున్నాయి. కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రిగారు 'రామాయణంలో వానరులు' అనే వ్యాసాలా అంతే.

మన కేంద్ర సభ్యులు పూనుకొంటే ఇటువంటి గొప్ప వ్యాసాలు గ్రంథరూపం దాల్చవా ?

కేంద్ర సభ్యులలో [illegible] సభ్యులుగా వున్నారు కనుక [illegible] 'డూప్లికేషన్' అవకుండా శ్రద్ధ తీసుకొని [illegible] అనువాద గ్రంథాలకు సహాయం కేంద్రం[illegible] చేయిస్తే ఆ ధనం ఇక్కడ వినియోగించవచ్చును. ఇప్పటికే చాలా లక్ష్యవ మొత్తం (మూడువందల రూపాయలు) ఇచ్చారు. ఇకపైన జాగ్రత్తపడడం అవసరం.

మన అకాడమీ సభ్యులందరూ వేతనాలేమీ తీసుకొనకుండా ఉచితంగా అకాడమీ పనులు చేస్తారు. వారికి అయ్యే ప్రయాణపు ఖర్చులూ దినవెచ్చాలు సహజంగా ఎప్పుడైనా యివ్వవలసినదే. అయితే అకాడమీవారు ఏర్పరిచే సభలలో పాల్గొని ఉపన్యాసాలుచేసి వ్యాసాలు చదివినందుకు కూడా అకాడమీవారు సభ్యులకు కొంత పారితోషికమిస్తున్నారు. వక్తలతోబాటు అధ్యక్షతవహించే వారికి కూడా ఒక సభలో పారితోషికమివ్వవలసి వచ్చిందని సభ్యులే విడ్డూరంగా చెప్పుకున్నారు.

అడపాదడపా పెట్టే సభలలో చేసే ఉపన్యాసాలూ, చదివే వ్యాసాలూ కూడా అకాడమీ పనులకిందనే మనవారు భావించి అవికూడా ఉచితంగానే కావిస్తే సముచితంగా వుంటుందేమో! అయితే అకాడమీ సభలలో చదివిన వ్యాసాలు గ్రంథరూపంలో ప్రచురించడం, ఒకప్పుడు జరుగుతుంది కనుక రాయల్టీకి బదులుగా ఈ పారితోషికాలు యివ్వడం అవసరమనేభావం కలుగవచ్చును, గాని అకాడమీ సభ్యులు సంకలనం చేసిన గ్రంథాలకీ, పీఠికలకీ, ఉపోద్ఘాతాలకీ రాయల్టీ యిస్తే వ్యాసాలకూ ఇవ్వవచ్చును. ఒకటి గౌరవమనుకొని వుచితంగా చేసినప్పుడు అన్నీ అలాగే చేయడం బాగుంటుంది.

అకాడమీ సభ్యులకి సంస్థ ప్రచురించిన పుస్తకాలన్నింటినీ ఉచితంగా ఇస్తారు. ఆ ప్రచురణలను వ్యక్తిగతంగా కొనుక్కోవాలంటే రెండు వందల రూపాయలుపడతాయి. చదివిన వ్యాసాలకి కేవలందనరూపంలో ప్రతిఫలం ఆశించేవారెవరూ వుండరనుకొంటాను. ఉంటే అటువంటివారు తమకు ఉచితంగా వచ్చే పుస్తకాల ధరలను ఒకసారి చూడడం మంచిది.

నాలుగైదు లక్షల రూపాయలు ప్రతి ఏటా వెచ్చిస్తున్న అకాడమీ పండితులకు చేసిన సహాయం ఇప్పటికి నాలుగువేల నాలుగువందల నలభై ఆరు రూపాయిలే అని లెక్కకట్టి, చాలా తక్కువ మొత్తమని భావించవచ్చును. వారు అప్పుడు అకాడమీ ఇతర కార్యక్రమాలను విస్మరించిన వాళ్ళవుతారు. పరప్రయోగకోశం, సంకలన గ్రంథాలు ప్రచురించడం అకాడమీ ఆశయాలలో ప్రముఖమైనది. ఇప్పటికే ప్రచురించిన గ్రంథాల తయారీలో అనుసరించిన విధానాలూ, పెట్టిన ఖర్చులూ విపులంగా పరిశీలించడం అవసరం.

విశ్వనాథ కవితా ప్రతిభ

(6 వ పేజీ తరువాయి)

శబ్దస్పర్శరసరూపగంధములకును బంధం చేంద్రియములకును సన్నిహితసంబంధ మున్నది. ఆయా గుణమున నాయా యింద్రియములతో నరిగూర్చుటలో నొక సొగ సున్నది. ఇట్లు శ్రీ సత్యనారాయణగారి వర్ణనము లెన్నైనను లోనరసి మాచిన రస భావ చమత్కారములు గుమ్మరించును.

వారు రచించు ప్రతి పద్యమునందు నొక నూత్నభావ ముట్టిపడుచుండును. అది వారి భావనాపాటవమునకునిదర్శనము. విశ్వామిత్రుడు తన కొల్వునకు రాగనే దశరథుడు ''నీవచ్చుట యూషరావనికి వర్షమువచ్చుట, పుట్టు పేదకున్ గ్రొచ్చిన కొండలోన నిధి కొర్రున దాకుట'' యని వర్ణించి తన యానంద పారవశ్యమును సూచించెను.

''నిత్య సేరుట నాగ్నిహంబులు త్రివేణీసంగము స్నాన పు
ణ్యావిర్భావము కల్గె నాయెడల గాయత్రీ మహాదేవి శ్రీ
సావిత్రాకృతి ద్రవ్యభేదముగ సాక్షాత్కారమిప్పించె నే
లా వేదమ్ములు నాల్గు నాలుగుమొగాలం బాడిన ట్లయ్యెడిన్.''

అని యాతడు వాడిన యుపమానములు బ్రహ్మర్షి మహనీయతను లెస్సగా వ్యక్తము చేయుచున్నవి. ఇంతకంటె మహోదాత్తతరముగా నాతని వర్ణించుట యసంభవము. వసంతకాలమున మన్మథమూర్తి కవిగారికి—

వైజయంతి పుష్ప వాసనాభరితమౌ
వైకుంఠ వక్షంబు వంటివాడు—గా
మరల సృష్టిని జేయు మహిత ప్రాతర్వేళ
బ్రహ్మదేవుని యూహవంటివాడు —గా

కన్పించెను. సీతారాముల దివ్య ప్రణయమును వర్ణించుటలో కవిగారు చూపిన నేర్పు సాటిలేనిది. సీతను జూచి రాముడు ''అల్పమే వేగా బ్రహ్మ మను నాంతర వస్తువు వీడి నాడు సంకల్పమునందు సర్వమును గామిని నీవుగ నిండియుంటి''వని పల్కెను. వారు పొందిన యానందము కేవల మైంద్రియమైనది కాదు. బ్రహ్మానందము. జనకుడు విశ్వామిత్రునితో నన్నట్లిట్లు మునందలి ప్రతిపద్యము నొక దివ్య బోధయై పఠితలభావనల దాటిపోవుచుండును.

రసపాత్రపోషణమున శ్రీ సత్యనారాయణగారు ప్రతిభాశాలురు. ''ప్రాగ్విపశ్చిన్మతంబున రసము వేయిరెట్లు గొప్పది నవకథాధృతిని మించి'' యను రహస్యము వారి కా బాల్యవిదితము. రామాయణమున వారు నవరసముల నాయా సందర్భముల దెంతో నేర్పుతో పోషించిరి. సీతారాముల శృంగారమును వారు మనోహరముగా వర్ణించిరి. అందు హాస్య మక్కడక్కడ నాకులలో తొంగిచూచుచుండును. మేనకావిశ్వామిత్రుల శృంగారమునకును సీతారాముల శృంగారమునకును జాల నంతరమున్నది. విశ్వామిత్రుడు మేనకచెక్కిట దనచెక్కిలి చేర్చి ''గడ్డము గ్రుచ్చుకొన్నదా?'' యని గ్రుచ్చి గ్రుచ్చి యడుగును. ''తనహస్త మామెహస్తమును బొర్లించి ''పిచేయు లేదని నిప్పవించు'' పద్యమే సీతారామశృంగారవర్ణన ఘట్టమునందు గూడ నున్నది. రాముడు తన చెక్కిలి సీత చెక్కిటజేర్చి గడ్డము గ్రుచ్చుకొన్నదా యని యడుగడు. ఏవో రహస్యంబు లెత్తిపోయునట్లు రాముడు తనచేయి సీతచేయిపై బొర్లించి ''ముదురాకు చివురాకు పడను''అనును. రాముని చేయి విశ్వామిత్రునిచేయియంత మోటుది కాదు. సీతచేయియంత మన్నితము కాదు. రాముడు తన ప్రేమాతిశయమును వెల్లడించుచునే ''ఒక్క సమయాన మనకు వియోగమ్మెట్లు క్రేమ యే మగు నంచు'' భావి వియోగమును సూచించుచుండును. ''మదిలోదూర వియోగ భీతి రఘురామక్ష్మాపతుల్ దూరముల్ కదియ త్రోచ్చినయట్లు'' తోచి కంపింతురు. ఇట్టి గంభీరార్థసూచన లీ కావ్యమున ఇబ్బడిముబ్బడిగా గోచరించును. ఏ రసమును చేపట్టినను దాని పరిపక్వత నొందించి పఠితల నానందపరవశులను గావించుటలో శ్రీ సత్యనారాయణగారికి యుండిన విశిష్టత.

(సశేషం)

SIM-SIM
PADLOCK



for STRENGTH and SECURITY!

ORIENT INDUSTRIAL CORP.

ఏరియా ఏజంట్లు :
షా హెంరాజ్ శేష్‌మల్ అండ్ కో.,
విజయవాడ.

చేతి పనులు
మీ కుపయోగించే వెన్నో ఉన్నాయి

ఈ క్రింద వివరించినవన్నీ అతి చౌకగా చాల సులభంగా, మీకు మీరే స్వంతంగా తయారు చేసుకొనే అతి తేలికపద్ధతులు "చేతిపనులు" అనే తెలుగు పుస్తకంలో పూర్తిగా ఉన్నాయి. ప్రతివారికి చాల సులభంగా అర్థంఅయేలా చక్కగా విడమర్చి వ్రాయబడ్డాయి.

పరిమళాలు
గులాబి అత్తరు
మల్లెల అత్తరు
సంపెంగ అత్తరు
పువ్వుల అత్తర్లు
చలవ నిమ్మనూనె
అగరు నూనె
పువ్వుల నూనెలు
తామరపువ్వు నూనె
నిమ్మపువ్వు నూనె
మల్లెల తలనూనె
మంచి సెంట్లు
పువ్వుల సెంట్లు
గులాబి పన్నీరు
మంచి హేరాయిలు
వేసలైనులు
అగరు వత్తులు
ఆరోగ్యపాకాలు
ఆకలి పుట్టించేవి
మంచి ఆరోగ్యానికి
రుచి పుట్టించేవి
దప్పి ఆపేవి
పైత్య హరానికి
వాత హరానికి
రక్తవృద్ధికి
మంచి బలానికి

జబ్బుపడిన తేళ్ళేవి
ఉత్సాహాన్నిచ్చేవి
అశ్వగంధ పాకం
రత్నపురుష
మంచి షర్బత్తులు
దంతరక్షణ
చిగుళ్ల రక్తంకట్టేవి
దుర్వాస నాపేవి
పంటి పోటికి
దంతాల గట్టికి
మంచి పండ్లపొడులు
వివిధటూత్ పేస్టులు
చిగుళ్ల బలానికి
విలాసానికి
శరీర తేజస్సుకి
శిరోజాలు పెంచేవి
పెదెమెల రంగు
శిరోజాల రంగు
మంచి ఫేస్ పౌడర్లు
మంచి స్నోలు
వివిధ సబ్బులు
మంచి సబ్బు
బట్టల సబ్బులు
మొటిమలకు
అందమైన తిలకాలు

శోభి పోవుటకు
తామర పోగొట్టేవి
తాంబూల మాత్రలు
అయిస్ క్రీంలు
వార్నీషులు
అందాన్నిచ్చేవి
బట్టతలకు
వేడి అగ్గించేవి
మంచి వంట జిగురు
పురుగుల నశింపుకు
పురుగుల కాట్లకు
ముఖవిలాసిని
కంటికి కాటుక
చర్మ తెలుపుకు
చీమలు పోవుటకు
నల్లుల నశింపుకు
రకరకాల సిరాలు
దీపావళిసరుకులు
టపాకాయలు
రవ్వ మతాబులు
ముత్యాల మతాబులు
తెల్ల మతాబులు
పువ్వువత్తులు
చిచ్చుబుడ్లు
ఎగిరే నక్షత్రాలు
బాణాసంచా

రోగనివృత్తికి
శరీర నొప్పులకు
బలహీనతకు
గుండెజబ్బుకు
రక్తపోటుకు
సామాన్య జ్వరం
విషపడిశం
అతిమూత్రం
అజీర్ణానికి
తలనొప్పికి
నడుం నొప్పికి
మూల శంఖకు
కడుపునొప్పికి
మలబద్ధం
కురుపులకు
కాట్ల విషాలకు
మలేరియాకు
వీరసం పోగొట్టేవి
గాయాలు మాన్పేవి
నోటిపూతకు
పాముకాటుకు
తేలు కాటుకు
కీటకకాట్లకు
విషాల విరుగుళ్లు
శరీరపుష్టికి

ఈ పైవన్నీ, యింకా ఎన్నోరకాలు, "చేతిపనులు" అనే తెలుగు పుస్తకంలో సులువుగా చేసుకొనే పద్ధతులున్నాయి. వాటికి కావలసినవన్నీ బజారులో సులభంగా దొరికేవే. ప్రతిదీ చేసి చూచి వ్రాయబడింది. ఇంటింట అతిముఖ్యంగా ఉండతగిన పుస్తకం. మీ నిత్య జీవితాని కుపయోగించేవి ఎన్నో ఉన్నాయి. కావలసిన ప్రతిది అతి చౌకగా తయారు చేసుకోవచ్చు. రచన: ఎ. ఎస్. మూర్తి, యం. ఏ., ధర: రూ. 3—50. పేకింగు మరియు పోస్టుఖర్చులు ఒక రూపాయి ఉచితం. వ్రాయాలనుకొంటూనే మర్చిపోక వెంటనే వ్రాయండి. దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీకు ఒక పుస్తకం పంపబడును.

1964 మార్చినాటికి పాశ్చాత్య ఆయుధాల్లో అధికభాగం లభ్యం

హెలికాప్టర్లురవాణావిమానాల సరఫరాకు రష్యా సమ్మతి

ఢిల్లీ, ఆగస్టు 17—

అత్యవసర పరిస్థితిలో భారత సాయుధ సైన్యాలకు అవసరమైన ఆయుధాలు, మందుసామగ్రి, ఇతర రక్షణ సామగ్రిలో అధిక భాగాన్ని అమెరికా, బ్రిటన్‌లు 1964 మార్చినాటికల్లా సరఫరా చేస్తాయని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ రాజ్యసభలో నిన్న ప్రకటించారు. దేశాలు ఎంత విలువగల సరఫరాలు పంపినదీ, ఇక పంపబోయేదీ ప్రజాశ్రేయస్సు దృష్ట్యా వెల్లడి చేయడం మంచిది కాదని రక్షణమంత్రి అన్నారు.

రష్యా కూడా వాయుదళ పద్ధతిలో హెలికాప్టర్లు, రవాణా అవసరాలకు ఉపయోగించే విమానాలు ఇవ్వడానికి అంగీకరించినదని శ్రీ చవన్ ప్రకటించారు.

వివిధదేశాల సహాయం

శ్రీ చవన్ ప్రకటనలో ఇంకా ఇట్లా పేర్కొన్నారు: యుగోస్లేవియా మందుసామగ్రి సరఫరా చేస్తుంది.

ఆస్ట్రేలియా రూ. 235 లక్షల విలువగల ఆయుధాలు, మందు సామగ్రి, ఉన్ని దుస్తులు సరఫరా చేస్తానని వాగ్దానం చేసినది. ఇంతవరకూ రూ. 14150 వేల విలువగల సరఫరాలు పంపినది.

కెనడా రూ. 20270 వేల సరఫరాలు, సామగ్రి పంపుతానని మాట ఇచ్చినది. ఇంతవరకూ రూ. 114 లక్షల విలువగల సరఫరాలు పంపినది. విమానాలు కొనుక్కోవడానికై రూ. 125 లక్షల డాలర్లు అప్పు ఇవ్వడానికి కూడా కెనడా ప్రభుత్వం అంగీకరించినది. 20 లక్షల డాలర్లు మించకుండా సగం ఖర్చిని భర్తించడానికై ధనం ఉచితంగా ఇస్తుంది.

"ఫ్రాన్స్ రూ. 2 కోట్ల విలువవరకూ విమాన విభాగాలు ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చినది. మనకు అవసరమైన విభాగాలను ఎన్నుకొనడానికై భారత వైమానికదళ ఉద్యోగ బృందం ఒకటి ఫ్రాన్స్‌కు వెళ్లినది.

"ఇటలీ, న్యూజిలాండ్ దేశాలు ఉన్ని దుస్తులను బహుమతిగా పంపాయి.

"పశ్చిమ జర్మనీ రూ. 40 లక్షల విలువగల చలికాలపు దుస్తులు బహుమతిగా పంపినది.

"రొడీషియా 10 లక్షల డాలర్ల రాగి ఇవ్వడానికి అంగీకరించినది."

చైనా విమానాల అతిక్రమణ

భారత ఆకాశంలోకి చైనా విమానాల అతిక్రమణలను నివారించడానికై చర్యలు తీసుకోవలసినదిగా వైమానిక దళానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసినట్లు రక్షణమంత్రి తెలిపారు. ఏ చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించినది మంత్రి వివరించలేదు.

శ్రీ గురుపాదస్వామి: అతిక్రమించిన చైనా విమానాలను క్రిందకు దింపించేందుకు కూడా అనుమతి ఉన్నదా?

మంత్రి: గత నవంబరు 21 తరవాత చైనా విమానాలు 12 సార్లు భారత ఆకాశంలోకి అతిక్రమించాయనీ, ప్రతి దఫా భారత ప్రభుత్వం పెకింగ్‌కు తీవ్రమైన ఆక్షేపణ తెలియజేసినదనీ, తొమ్మిదింటిని తిరస్కరిస్తూ చైనా జవాబులు పంపినదని శ్రీ చవన్ ప్రకటించారు.

శ్రీ ఆర్. ఎస్. ఖాండేకర్: అతిక్రమణలు ఎక్కువ కావడంవల్ల చైనాతో దౌత్య సంబంధాలను భారత ప్రభుత్వం తెంపుకొంటుందా?

మంత్రి: తెంపుకోదు.

శ్రీ హీరేన్ ఘోష్: అతిక్రమించిన విమానాలన్నిటిపైనా చైనా గుర్తులు కనుపించాయా?

ప్రధాని శ్రీ నెహ్రూ: విమానాలు అతిక్రమించిన కొద్ది నిమిషాలలోనే కొన్ని మైళ్ళ దూరానికి వెళ్ళిపోయాయి. విమానాలపై గుర్తులను తెలుసుకొనడం కష్టం. అతిక్రమించిన విమానాలు తమవి అయితే చెప్పివేయవచ్చునని చైనా ప్రభుత్వం తెలిపినది. ఈ విమానాలు అన్నీ చైనావే కాక పోవచ్చును.

చైనా సైన్యాలు ఏప్రిల్—జూన్ మధ్య మొత్తం తొమ్మిదిసార్లు భారత భూభాగంలోకి అతిక్రమించాయని రక్షణమంత్రి ప్రకటించారు. వీటిలో ఐదుసార్లు లడఖ్‌లోనూ, మూడుసార్లు సిక్కింలో నాథులావద్ద అతిక్రమించినట్లు మంత్రి తెలిపారు.

"ప్రతి దఫా కొన్ని గంటలలో ఉపసంహరించుకొన్నారు. అన్నిటిలోకీ పెద్ద అతిక్రమణ జూన్ 27న జరిగినది—25 మంది చైనా గస్తీ సైనికులు సిక్కింలో 100 గజాలు లోపలకు అతిక్రమించారు. సరిహద్దు రక్షణ సైనికులు పసిగట్టి సవాలు చేయగానే పారిపోయారు" అని శ్రీ చవన్ వివరించారు.

తొలి అపజయాల విచారణ

ఈశాన్య రంగంలో తొలి అపజయాలను గురించి సేనాని మేజర్ జనరల్ చౌదరి ఆధ్వర్యం క్రింద విచారణ జరుగుతున్నట్లు శ్రీ ఎ. డి. మణికి రక్షణమంత్రి తెలిపారు.

"రక్షణశాఖ మాజీ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను విచారించే అవసరం లేదు. లెఫ్టినెంట్ జనరల్ కౌల్ అభిప్రాయాలను దర్యాప్తు ఉద్యోగులు అడిగి తెలుసుకొన్నారు" అని మంత్రి వివరించారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో రోడ్ల నిర్మాణం పనులను నిర్వహించిన టస్కర్ సంస్థ ఆర్థిక వ్యవహారాలలో అక్రమాలు కారణంగా నలుగురు సూపరింటెండింగ్ ఆఫీసర్లు కొందరు పారులపై నేరారోపణలుచేసి విచారిస్తున్నట్లు శ్రీ వి. సి. మిత్రాకు జవాబిస్తూ రక్షణమంత్రి వెల్లడి చేశారు.

సంస్థ ఉద్యోగులు ప్రాంతీయ ప్రజలను బెదరకొట్టి భయభ్రాంతులను చేశారన్న ఆరోపణలు మాత్రం సత్యదూరమనీ, ఈ విషయంలో వారి ప్రవర్తన 'ఆదర్శప్రాయమైన'దనీ శ్రీ చవన్ అన్నారు.

యంత్రాలు, సామగ్రి, శిబిరాలను అనుచితంగా నాశనం చేశారన్న ఆరోపణ కూడా నిజం కాదనీ, ఉత్తరువులమేరకు కనిష్ఠ మాత్రపు సామగ్రిని మాత్రం అవాంఛనీయమైన వ్యక్తుల చేతులలో పడకుండా నాశనం చేశారనీ మంత్రి తెలిపారు.

కొలంబో రాజ్యాల వ్యాఖ్యానాల్లో వైవిధ్యం?

ప్రశ్న: కొలంబో ప్రతిపాదనలను గురించి కొలంబో రాజ్యాల వ్యాఖ్యానాలలోనే ఎక్కడా పొంతనలేనిమాట నిజమేనా?

శ్రీ నెహ్రూ: కొలంబో రాజ్యాలన్నిటికి ప్రతినిధి సింహళ ప్రధాని. అన్ని రాజ్యాల తరపున ఆమె (శ్రీమతి బండారనాయకే) వివరణలను గురించి ప్రకటన చేశారు. మనం ప్రతి ఒక్క రాజ్యాన్నీ అడగలేదు.

ప్రశ్న: చైనా నిర్బంధితులను మద్రాసురేవు నుంచి పంపే విషయంలో చైనా దౌత్య ఉద్యోగి ఒకరు అనవసర జోక్యం కల్పించుకొన్న మాట నిజమేనా?

శ్రీ ఏ. బి. వాజపేయి, శ్రీ ఏ. ఎం. తారిక్: ఆ ఉద్యోగి అవాంఛనీయమైన పద్ధతిలో వ్యవహరించినట్లు ఎందుకు ప్రకటించలేదు.

శ్రీ నెహ్రూ: ఇది చాలా చిన్న విషయం. చైనాకు ఈ విషయంలో ఆక్షేపణ తెలియజేశాము. పర్వతాలలో యుద్ధతంత్రాలనుగురించి సరిహద్దులోని సైన్యాలకు శిక్షణ ఇస్తున్నట్లు శ్రీ ఎం. రత్నస్వామికి రక్షణమంత్రి తెలిపారు.

సాయుధ సైన్యాలలో అత్యవసర ఉద్యోగాలకు వచ్చిన దరఖాస్తులు వేటినీ రాజకీయ కారణాలతో తిరస్కరించలేదనీ, అన్నీ పరిశీలనలో ఉన్నాయనీ శ్రీ చవన్ స్పష్టీకరించారు.

బాన్, ఆగస్టు 13—పర్యటనార్థం ఆఫ్ఘనిస్తాన్‌కు రావలసిందిగా వచ్చిన ఆహ్వానాన్ని పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు డాక్టర్ హెన్రిక్ లూబ్కే అంగీకరించారనినిన్నఇక్కడప్రకటించారు.

చైనాను బయల్పెట్ట క్రుశ్చేవ్ సంకల్పం

"అణ్వస్త్రసంధికి ప్రాతికూల్య ఫలితం"—హారిమన్ వ్యాఖ్య

వాషింగ్టన్, ఆగస్టు 17—"ఇటీవల మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పాటవ పరీక్షా నిషేధపు టొడంబడికపై సంతకం చేయటానికి నిరాకరించినదని చైనాపై ప్రపంచ దృష్టిని ప్రసరింపచేయటానికి సోవియట్ ప్రధాని నికితా క్రుశ్చేవ్ వాంఛిస్తున్నారు." అని మాస్కో ఒడంబడికకు అమెరికా ప్రతినిధిగా హాజరైన అమెరికా ప్రభుత్వ ఉపకార్యదర్శి శ్రీ అవెరెల్ హారిమన్, గత రాత్రి అమెరికా టెలివిజన్ సంస్థ ఫ్లోరిడాలో ప్రసారార్థం తయారుచేసిన టెలివిజన్ గోష్ఠి రికార్డులో వ్యాఖ్యానించారు.

క్రితం సంవత్సరం శరదృతువులో క్యూబా విషయమై ఏర్పడిన విషమ ఘట్టంతో అణ్వస్త్ర యుద్ధంతో ఎట్టి ప్రమేయమూ కల్పించుకోరాదని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ మనస్ఫూర్తిగా నిర్ణయించుకొన్నట్లు విదితమైనది.

అణ్వస్త్ర ఒడంబడికపై అన్ని రాజ్యాలచేతా సంతకాలు చేయించి, చైనా ఒక్కటే ఏకాకిగా మిగిలిందని ప్రపంచానికి చూపించటానికి రష్యా ప్రయత్నిస్తున్నది. తమకన్నా కూడా కమ్యూనిస్టు చైనా చాలా ప్రమాదకరమైన దేశమని ప్రపంచాన్ని నమ్మించటానికి రష్యా ప్రయత్నిస్తున్నది.

చైనీయులు బాధ్యతారహితులనీ, ప్రపంచాన్ని అణ్వస్త్ర మహాయుద్ధంలో ముంచివేసేందుకు వెనుదీయరనీ, క్రుశ్చేవ్ నిరూపింప ప్రయత్నిస్తున్నారు. ఆ రీత్యా ప్రపంచంలోని కమ్యూనిస్టు దేశాలన్నిటినీ కూడా ఈ సూత్రంపై కూడకట్టుకొని రావాలని క్రుశ్చేవ్ కృషి చేస్తున్నారు.

రష్యా అనవసరంగా తెగించి ప్రమాదాలు తెచ్చుకొనేందుకు ఇచ్చగించటంలేదు. కాని కమ్యూనిస్టు చైనా అలా కాదు. ఇప్పటికీ ఏ సంపదాలేని దేశం కావటంచేత నిజంగా అతిప్రమాదకరమైన ఎట్టి తెగింపు చేసేందుకూ కూడా చైనా సిద్ధపడగలదు" అని హారిమన్ వ్యాఖ్యానించారు.

అల్జీరియా అధికారపదంనుండి అబ్బాస్ బహిష్కరణ

అల్జీర్స్, ఆగస్టు 17—అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని శ్రీ ఫెర్హాట్ అబ్బాస్‌ను నిన్న అల్జీరియా జాతీయ విముక్తి ఉద్యమాన్నుండి బహిష్కరించారు.

అల్జీరియా జాతీయ శాసన సభాపతి పదవికి రాజీనామా ఇస్తూ శ్రీ అబ్బాస్ మొన్న అల్జీరియా రాజ్యాంగాన్ని విమర్శించడమే దీనికి కారణం.

ప్రపంచ రాజ్యాధినేతల మహాసభ అనవసరం

ఇప్పట్లో దానివల్ల ప్రయోజనం లేదని చైనాకు నెహ్రూ జవాబు

ఢిల్లీ, ఆగస్టు 17—

సంపూర్ణ నిరాయుధీకరణకు ముసాయిదా ఒప్పందాన్ని తయారుచేయడంలో తగినంత పురోభివృద్ధి ఏమైనా కనిపిస్తేనే అఖిల ప్రపంచ రాజ్యాధినేతల మహాసభ జరపడం ప్రయోజనకరం కాగలదని ప్రధాని నెహ్రూ ఈ నెల 14వ తేదీన చైనా ప్రధాని చౌ ఎన్-లైకు వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు.

ఆగస్టు 2వ తేదీన శ్రీ చౌఎన్‌లై వ్రాసిన లేఖకు సమాధానంగా శ్రీ నెహ్రూ ఈ లేఖ వ్రాశారు. అణ్వాయుధాలను పూర్తిగా నిషేధించే విషయం, అణ్వాయుధాలను పుచ్చుకూడా మిగల్చకుండా ధ్వంసం చేసే విషయం చర్చించే నిమిత్తం ప్రపంచ రాజ్యాధినేతల మహాసభ జరపాలని శ్రీ చౌఎన్‌లై ప్రతిపాదించారు.

శ్రీ నెహ్రూ నిన్న పార్లమెంటులో శ్రీ చౌఎన్‌లై లేఖను, దానికి తాను వ్రాసిన సమాధానాన్ని సమర్పించారు. శ్రీ నెహ్రూ లేఖ సారాంశమిది: "చైనా ప్రభుత్వం సంపూర్ణ నిరాయుధీకరణ ప్రతిపాదనపట్ల సమ్మతి తెలియజేసింది. అయితే వారి ప్రస్తుత ప్రతిపాదన మాత్రం అణ్వస్త్ర విసర్జనకు సంబంధించినది. నిరాయుధీకరణ అంచెలు అంచెలుగా జరగాలన్న ప్రతిపాదనను కూడా చైనా ఆమోదిస్తున్నట్లు నేను గ్రహించాను. నిరాయుధీకరణకు ప్రథమచర్యగా పాక్షిక అణ్వస్త్ర పరీక్షా నిషేధ ఒప్పందంపై ప్రపంచదేశాలు సంతకాలు చేస్తున్నాయి. చైనా కూడా అధిక సంఖ్యాక దేశాలతోపాటు దీనిపై సంతకం చేయగలదని నేను ఆశిస్తున్నాను. మాస్కోలోనూ, ఇతరచోట్లా, ఈ విషయమై తదుపరి చర్యలు తీసుకోడానికి సంప్రదింపులు జరుగుతున్నాయి.

ఆయుధాల అదుపు, ఉద్రేకాల ఉపశమింపు విషయాలలో తీసుకోదగ్గ చర్యలపై త్వరలో ఒప్పందం కుదురుతుందని మనం ఆశిస్తున్నాము. చైనాకూడా ఇందుకు దోహదం చేయగలదని భావిస్తున్నాము."

"ప్రపంచ దేశాలన్నీ ఈ క్రింది అంశాలను ఆమోదించాలని చైనా ప్రతిపాదనలు సూచించాయి. (1) అణ్వస్త్రాలన్నింటినీ నిషేధించాలి. (2) అణ్వస్త్రాలను ఉపయోగించరాదు. ఎగుమతిగానీ దిగుమతిగానీ చేయరాదు. పరీక్షించరాదు. (3) ఇప్పుడున్న అణ్వస్త్రాలన్నింటినీ, వాటి ప్రయోగ స్థానాలతో సహా ధ్వంసం చేయాలి. (4) అణ్వస్త్రాల ఉత్పత్తి సంస్థలను, పరీక్షాసంస్థలను, పరిశోధన సంస్థలను ధ్వంసం చేయాలి.

"నిరాయుధీకరణ సంపూర్ణంగా జరగాలనీ, నిరాయుధమైన ప్రపంచంలో శాంతి పరిరక్షణకు తగు ఏర్పాట్లను నిరాయుధీకరణ ఒప్పందంలో పేర్కొనాలనీ భారతదేశం భావిస్తున్నది. ఈ ఒప్పందం కుదిరేలోగా ముందు అంతర్జాతీయంగా నెలకొనిఉన్న ఉద్రేకాలను తొలగించడానికి, పరస్పర విశ్వాసాన్ని నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని కూడా భారతదేశం అభిప్రాయపడుతున్నది.

"సమితిలోని అధిక సంఖ్యాకదేశాలు, బాండుంగ్ మహాసభ వంటి అంతర్జాతీయ మహాసభల దేశాలు ఈ లక్ష్యాల సాధనకు తోడ్పడుతున్నాయి. చైనా ప్రతిపాదనలు సంపూర్ణ నిరాయుధీకరణ లక్ష్యంలో ఒక భాగం మాత్రమే. చైనా సూచించింది అణ్వస్త్ర విసర్జన. సంపూర్ణ నిరాయుధీకరణను త్వరగా సాధించడానికి ఇది ఒక చర్యమాత్రమే. నిజానికి సమితి నిరాయుధీకరణ సంఘం ఈ సమస్యలను అన్నింటినీ పరిశీలిస్తూనే ఉన్నది. వీటి విషయంలో తీసుకోదగు చర్యలు చాలా క్లిష్టమైనవి. వాటిని రూపొందించడం చాలా శ్రమతో కూడిన పని. చైనా ప్రతిపాదించిన మాదిరి ప్రపంచ రాజ్యాధినేతల మహాసభవంటి పెద్ద సభలో చర్చించి, పరిష్కరించదగిన విషయాలు కావు ఇవి. వీటిని చిన్న సంఘాల స్థాయిలో—ముఖ్యంగా నిపుణుల స్థాయిలో చర్చించాలి. ఇది సమితి అనుభవం వల్ల తెలిసిన విషయం. సమితికి చెందిన నిరాయుధీకరణ సంఘం చేస్తున్నకృషి నెమ్మదిగా సాగుతున్నప్పటికీ, చాలా ప్రయోజనకరమైనది. నిరాయుధీకరణ లక్ష్య సాధనకు చేయతగినదల్లా ఈ సంఘం చేస్తున్న కృషికి శాయశక్తులా సహాయం చేయుటయేనని భారత ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది."

సరస్వతి పిక్చర్సు వారి సమర్పించు
రాణీసంయుక్త
యం.జి.ఆర్...పద్మిని...రాగిణి నటించినది
దర్శకత్వం...యోగానంద్ —శ్రీ ఫిలింస్.

ఏపుగా పెరిగి
నిగనిగలాడే
సొగసైన కురులు

రీటా ఏపుగా, అందంగా జుట్టును పెంచుతుంది

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంత మాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధిచేసుకోండి.

5 ఔన్సుల లేదా 10 ఔన్సుల కొబ్బరినూనెలో గాని, నువ్వులనూనెలోగాని, ఆవనూనెలోగాని రీటాను కలిపి క్రమం తప్పకుండా తలకు రాసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా వుండవలెనంటే ఇంతకుమించి చేయవలసినదేమీ లేదు.

పీలో కంపెనీ, మద్రాసు-1

సుందరం, సుందరతరం, సుందరతమం...

మృదువైన, విశ్వసనీయమైన ఆఫ్ఘన్ స్నో సౌందర్య పోషకములను వాడ మొదలుపెట్టినప్పుడు ఈ ముగ్గురు సుందర యువతుల సౌందర్యాభివృద్ధి నివేదిక అలా ఉండంది. మీకు సంపూర్ణమైన సౌందర్య పోషణనిచ్చే శ్రేణి ఇది ఒక్కటే.

ఆఫ్ఘన్ స్నో
సౌందర్య పోషకములు

E. S. PATANWALA, BOMBAY-77. (INDIA)

అయితే ఎందుకి బుష్ షర్టుల దొంతర మోసుకు పోవడం...



రెండే రెండు చాలుకదా

బిన్నీవారి బక్లిన్ ఫినిష్ 'సఫైర్' మరియు 'సఫారీ' షార్టుస్లీవ్ షర్టులకు ఆదర్శమైనవి

సఫైర్, సఫారీలు
- ఎంతమాత్రము నలిగిపోవు
- సులభంగా ఉతుక్కోవచ్చు
- నీరు పిండకుండా వెంటనే ఆరబెట్టుకోవచ్చు
- ఇస్త్రీ అంత అవసరముండదు
- చాకలి ఖర్చు తగ్గించుకొని పొదుపు చేసుకోవచ్చు

ముఖ్య గమనిక: బక్లిన్ బట్టలు ఉతకడానికి, కుట్టించడానికి సూచనలను దయచేసి చదవండి. సఫైర్ & సఫారీ కొనేవారికి వాటితోపాటు ఇది ఉచితంగా ఇస్తారు.

BINNY'S FABRICS
BINNY & CO. (MADRAS) LTD.

మీకు కావలసిన బిన్నీ బట్టలు కంట్రోలు ధరలకు మా అనుమతి పొందిన సైనుబోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టులవద్ద కొనండి.

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్. బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖ

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR



ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

File Copy

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 28 సంచిక : 226 విజయవాడ 18-8-1963 ఆదివారం 10 పేజీలు 13 న.పై.

★ ★ Regd. No. A-4

టాంగనీకాలో "నవ్వు" జబ్బు

నైరోబీ, ఆగస్టు 17 :— టాంగనీకాలోని విక్టోరియా సరస్సు పశ్చిమతీర గ్రామాలలో ప్రజలను "నవ్వు" జబ్బు పీడిస్తున్నట్లు సెంట్రల్ ఆఫ్రికన్ మెడికల్ జర్నల్ లో డాక్టర్లు వ్రాశారు. గత 18 మాసాలలోను 1000 మందికి పైగా ఈ జబ్బుసోకిందనీ, ఈ అంటువ్యాధి సోకినవారు ఒక గంటసేపు అకారణంగా అదుపులో పెట్టుకోలేనంత విపరీతంగా ఒకే సమయంలో నవ్వటం, ఏడవడం సాగిస్తూ ఎంతో బాధపడతారని తెలుస్తున్నది.

దాస్ నివేదిక చాలావరకు మాజీమంత్రి మాలవియాకే అనుకూలం

అయినా, ప్రజాస్వామ్యసంప్రదాయం పాటించి రాజీనామా ఆమోదించినట్లు నెహ్రూ ప్రకటన

—: x :—

నూనెగనులశాఖ మంత్రిగా శ్రీ మాలవియా దేశానికి కావించిన సేవ అమూల్యమైనదని పార్లమెంటులో ప్రధాని ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—

తన నిష్పక్షపాత వైఖరికి, నీతి నిజాయితీలకు విరుద్ధంగా శ్రీ మాలవియా ప్రవర్తించినట్లు వ్యక్తిగతంగా తానెంతమాత్రం భావించజాలనని, అయినప్పటికీ, ఉదాత్తమైన పార్లమెంటరీ సంప్రదాయాలను పాటించి, శ్రీ మాలవియా రాజీనామాను తాను అంగీకరించి, ప్రధానిగా తన విధిని తాను నిర్వర్తించానని నేడు లోకసభలో సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ దాస్ నివేదికను గురించి ఒక ప్రకటనకావిస్తూ ప్రధాని నెహ్రూ వివరించారు.

సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాలపై దర్యాప్తు జరిపిన, సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ దాస్ తన నివేదికను అందచేశారని, ఈ నివేదికలోని అనేక అంశాలు, శ్రీ మాలవియాకు అనుకూలంగా కొన్ని విషయాలు, అననుకూలంగా వున్నవని ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

శ్రీ మాలవియా రాజీనామాను, తానెంతో విచారంతో అంగీకరించానని, 1960 నుంచి శ్రీ మాలవియా తన బాధ్యతలను చక్కగా నిర్వర్తించారని, మంత్రిగా ఆయన కావించిన సేవ ప్రశంసనీయమని ప్రధాని శ్లాఘించారు.

శ్రీ మాలవియా, దేశానికి గణనీయమైన సేవ కావించారని తాను గుర్తించక తప్పదని, తన అభిప్రాయంతో సభవారు అంగీకరిస్తారని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

అనేక కారణాలవల్ల న్యాయమూర్తి శ్రీ దాస్ నివేదికను, సభ ఎదుట వుంచడం సాధ్యంకాదని, ఆయన తెలియచేశారు. తన నివేదిక ప్రకటింపబడరాదని, పార్లమెంటులో కాని, లేదా మరెక్కడ గాని, దానిపై చర్చ జరుగరాదని, విచారణ జరపడానికి ముందే ఒక షరతు విధించారని, ఆ షరతు అంగీకరించిన పిమ్మటనే ఈవిషయం దర్యాప్తు జరపడానికి ఆయన సమ్మతించారని, ప్రధాని వివరించారు.

అంతేకాక, ఈనివేదికను ప్రచురించినట్లయితే దీనిలోని అంశాలు వెల్లడి అయి, ప్రస్తుతం దిగువ కోర్టులలో విచారణలో వున్న దీనికి సంబంధించిన కేసులపై దీని ప్రభావం పడుతుందని, అందువల్ల ఆ యా, కేసులలో తీర్పులకు న్యాయం జరుగదని, ఆయన తెలియచేశారు.

సిరాజుద్దీన్ కంపెనీ ఖాతా పుస్తకాలలోని కొన్ని పద్దులకు సంబంధించి దర్యాప్తు జరుపడానికి ఒక న్యాయమూర్తి పేరును సూచించవలసినదిగా తాను మే 7వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని అభ్యర్థించానని, కాగా, ఈ విచారణ బాధ్యత సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. కె. దాస్ కు అప్పజెప్పబడినదని, ఈ విషయమై ఒక నిర్ణయానికి రావడానికి విచారణ తోడ్పడాలని, ప్రధాన న్యాయమూర్తి సూచనపై శ్రీ ఎస్.కె. దాస్ కు తాను మనవిచేశానని, ఈ విచారణకు సంబంధించిన అంశాలు రహస్యంగా ఉంచబడగలవని చెప్పబడినదని, ప్రధాని నెహ్రూ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విచారణను శ్రీ దాస్ ఒక్కరే జరుపడానికి అంగీకరించబడినదని, దీనికి సంబంధించిన పత్రాలన్నీ ఆయనకు అందజేయబడినవని, ప్రధాని వివరించారు.

న్యాయమూర్తి శ్రీ దాస్ తాను విచారణ కావిస్తున్నప్పుడు మరొక న్యాయవాదిని వారిని హాజరుకావడానికి అనుమతించలేదనీ, ఆయన అందజేసిన నివేదిక అనేక అంశాలలో శ్రీ మాలవియాకు అనుకూలంగానే వున్నదని, కొన్ని అంశాలలో మాత్రం వ్యతిరేకంగా ఉన్నదని, ఆయన నివేదిక తనకు జూన్ 10 వ తేదీన అందినదని ప్రధాని తెలియచేశారు.

అయితే, తన ఎదుట ఈ విషయం రావడానికి ముందే శ్రీ మాలవియా, తాను తన మంత్రి పదవికి రాజీనామా ఇవ్వగలనని తెలియజేశారని, న్యాయమూర్తి శ్రీ దాస్ నివేదిక ఫలితంకోసం ఎదురు చూడకుండానే రాజీనామా ఇవ్వాలని తా నభిలషిస్తున్నట్లు ఆయన తన నిర్ణయాన్ని పునరుద్ఘాటించారని ఆయన రాజీనామా అంగీకరించబడినట్లు సభవారికి తెలుపువనీ, ప్రధాని నెహ్రూ తన ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ మాలవియా నిష్పక్షపాత వైఖరికి, నీతి నిజాయితీలకు,విరుద్ధంగా ప్రవర్తించినట్లు తాను నమ్మజాలక పోతున్నప్పటికీ ఆయన రాజీనామాను తాను అంగీకరించానని పార్లమెంటరీ ప్రభుత్వ సంప్రదాయాన్ని పాటించి, తాను తన విధిని నిర్వర్తించానని ఆయన స్పష్టీకరించారు.

తానెంతో విచారిస్తూనే, శ్రీ మాలవియా రాజీనామాను అంగీకరించానని, శ్రీ మాలవియా తానే పదవి స్వీకరించినప్పటికీ దేశానికి కావించిన సేవ ప్రశంసనీయమని తన అభిప్రాయంతో సభ్యులు ఏకీభవించగలరని తా నాశిస్తున్నానని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

చిత్రజగత్తు!

'ఏమయ్యా ! నువ్వింతకుపూర్వం తిరపతికొండమీద పనిచేశావా:...'

'ఏమ్లేం...లేదండి !...'

'మరయితే- ప్రపంచాన్నంతా ఉద్ధరిస్తున్నట్టు ఏమి టామోహం ? కొట్టవచ్చినట్టు...... ఎత్తిపడేసినట్టు మాట్లాడతావేం:...'

రాడార్ పరికరాల ఏర్పాటుపై 19 న ప్రధాని ప్రకటనచేసే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 17:— రాడార్ పరికరాల ఏర్పాటు, సమష్టి వైమానిక శిక్షణ విన్యాసాల విషయంలో అమెరికా, బ్రిటన్లతో జరిగిన ఏర్పాట్లపై ఆగస్టు 19 న పార్లమెంటులో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటన చేయవచ్చని భావిస్తున్నారు.

'నాపై ఆరోపణలకు ఆధారం లేనేలేదు

—: x :—

లోకసభలో మాజీమంత్రి శ్రీ మాలవియా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—

కేంద్ర మంత్రివర్గసభ్యునిగా, తాను ముక్కుకు సూటిగా, నిష్పక్షపాతంగా, నిష్కల్మషంగా చిత్తశుద్ధితో తన బాధ్యతలను తాను నిర్వర్తించానని, తనపై కావింపబడిన ఆరోపణలకు తనకు ఎట్టి సంబంధంలేదని, అయినప్పటికీ, పార్లమెంటరీ లక్ష్యాల ప్రధాన సూత్రాలపట్ల విశ్వాసంగల తాను తనపదవికి రాజీనామా ఇచ్చానని మంతిగావున్న తాను ఎవరిపట్ల దురభిమానం చూపలేదని నూనెగనుల ఇంధనాలశాఖ మాజీమంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు లోకసభలో ప్రకటనకావించారు.

సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాలపై న్యాయమూర్తి శ్రీ దాస్ నివేదికను గురించి ప్రధాని నెహ్రూ ప్రకటన కావించడానికి ముందు మాజీ మంత్రి శ్రీ మాలవియా ఒక ప్రకటనకావిస్తూ పైవిధంగా స్పష్టీకరించారు.

తన రాజీనామాకు సంబంధించి తగినన్ని వివరణలతో తా నెట్టి ప్రకటన యింతవరకు కావించక

(మిగతా 2 వ పేజీలో)





అగస్టు 15 వ తేదీని భారతప్రధాని శ్రీ నెహ్రూ న్యూఢిల్లీలోని లాల్ కిల్లావద్ద ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తున్నప్పటి చిత్రం

చైనీస్ దాడిప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సిక్కిమ్ సన్నద్ధత:

మహారాజకుమార్ పునరుద్ఘాటన

గాంగ్ టక్, ఆగస్టు 17:— "సరిహద్దు మీదుగా తిరిగి చైనీస్ ప్రమాదం ఏర్పడితే దాని నెదుర్కొనడానికి మేముసిద్ధంగా వున్నాము" అని సిక్కిమ్ మహారాజకుమార్ పాల్డెన్ థోండుప్ నంగ్యాల్ నిన్న యిక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

సరిహద్దులను కట్టుదిట్టంగా కాపాడుకోవాలంటే రక్షణలకు రక్షితులకు మధ్యఅత్యధిక మైన సహకారం పొసగడం అవసరమని ఆయన అన్నారు.

ఇండియాలో పదిరోజులపాటువుండి తిరిగి వచ్చిన మహారాజకుమార్ పత్రికా విలేఖరులతో ప్రసంగించారు.

సిక్కిమ్ గార్డ్సు పూర్తిగా ఆయుధసన్నద్ధులై వున్నారన్నారు.

అద్యతన భావిలో సిక్కిమ్ రాజకీయాలలో గాని పరిపాలనలోగాని ఏమైనా మార్పులు జరుగవలెనా అని ప్రశ్నించగా సిక్కిం ప్రజలు ఏమార్పులైనా కోరితే తాను వాటికి తప్పక అంగీకరించగలనన్నారు.

చైనీస్ దాడి ప్రమాదం, తన్మూలంగాఅత్యయిక పరిస్థితి ఏర్పడకపోయివుంటే క్రిందటి శీతాకాలం లోనే ఎన్నికలుజరిగివుండేవని ఈశీతకాలంలో నైనా ఎన్నికలు జరగగలవనే తానుఆశిస్తున్నానని కూడా మహారాజకుమార్ అన్నారు.

టెలిఫోన్ పరికరాల కొనుగోలుకు 420 లక్షల డాలర్లు

అంతర్జాతీయసంస్థ మంజూరు

మద్రాసు, ఆగస్టు 17:— దేశంలో టెలికమ్యూనికేషన్ సర్వీస్ విస్తరణకు విదేశాలలో పరికరాల కొనుగోలుకు 420 లక్షల డాలర్ల అప్పును ప్రపంచబ్యాంకు తాలూకు అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ మంజూరు చేసిందని నేడిక్కడ మద్రాసు టెలిఫోన్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ అనంతరామన్ చెప్పారు.

శ్రీ అల్లూరి ఆరోగ్యం

శనివారంరాత్రి మరింత మెరుగైనటు వైద్యుల ప్రకటన

హైదరాబాద్, అగస్టు 17:— ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆరోగ్యపరిస్థితి ఈరాత్రి చాలా మెరుగుగా ఉన్నదని వైద్యులు తెలియజేశారు. ప్రమాదస్థితి గడిచిందని, నెమ్మదిగా కోలుకొంటున్నారని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మరికొందరు మంత్రులు, ప్రముఖ నాయకులు నేడు శ్రీ అల్లూరిని ఆస్పత్రిలో చూచివచ్చారు.

శ్రీమతి విజయలక్ష్మీపండిట్

సమితిలో భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించగలరట

న్యూఢిల్లీ, ఆగస్టు 17:— వచ్చే మిత్రరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి వెళ్ళే ఇండియా ప్రతినిధివర్గానికి శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నాయకత్వం వహిస్తారనే వార్తను నేడు విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి ధృవపర్చారు. ప్రతినిధివర్గంలో వెళ్ళే ఇతర సభ్యులపేర్లు ఇంకా ఖరారు కాలేదు.

లాహోర్, ఆగస్టు 17:— ప్రజలందరికీ స్వయం నిర్ణయాధికారం ఉండాలనే ప్రాథమిక హక్కుపట్ల సోమాలీ, పాకిస్తాన్ లకు సమాన విశ్వాసం కలదని సోమాలీ ప్రధాని డాక్టర్ అబ్దిరషీద్ అలీ షెర్మార్కే నిన్న ఆరురోజులపాటు పాకిస్తాన్ లో పర్యటించడానికి పూనుకొంటూ ప్రకటించారు.

భారత ప్రధానిపై పాకిస్తాన్ అక్కసు

మింగలేక కక్కలేక బాధపడుతున్న వైనం

కరాచీ, ఆగస్టు 17:— మంగళవారంనాడు లోకసభలో కాశ్మీర్ పై తన సుదృఢమైన వైఖరిని సూచిస్తూ శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనపై పాకిస్తాన్ మరింత అసహ్యకరమైన ధోరణి వహించగల సూచనలు స్పష్టంగా కానవస్తున్నట్లు ఇక్కడి దౌత్యవర్గాలవారు వెల్లడిస్తున్నారు.

శ్రీ నెహ్రూ ప్రకటనపై అధికార అనధికార వర్గాలలో కలిగిన సంచలనాన్ని ఒట్టి పశ్చిమ రాజ్యాల మధ్యవర్తిత్వ ప్రతిపాదన పూర్తిగా అంతరించినట్లుగా పాకిస్తాన్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్య పరిష్కారం ఒక షరతుగావించకుండా భారీ ఎత్తున పశ్చిమ రాజ్యాలు ఇండియాకు ఆయుధ సహాయం చేసినందువల్లనే ఇప్పుడు కాశ్మీర్ విషయంలో ఇండియా నిలబడిందని పాకిస్తాన్ రాజకీయ వర్గాలు వాపోతున్నాయి.

ప్రధాని నెహ్రూను గురించి పాకిస్తాన్ పత్రికలు వ్రాస్తున్న వ్రాతల ధోరణిలోనే రాజకీయ వర్గాలు కూడా ఇంత బహిరంగంగా వచ్చిగా మాట్లాడడం విడ్డూరంగానే ఉంది.

ఇండియా వలసల సవరణబిల్లు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, అగస్టు 17:— విదేశీయులు భారతదేశానికి వలసవచ్చి స్థిరపడడానికి సంబంధించిన ఇండియా వలసల సవరణబిల్లును, లోక్ సభ ఆమోదించింది.

1942లో ప్రవేశపెట్టబడిన ఈ బిల్లులో కొన్ని దోషాలు వున్నాయని, దీనివల్ల విదేశీయులు ఇండియాలో అక్రమంగా ప్రవేశించడానికి అవకాశం కలుగుతున్నదని, కనుక దానిని సరిదిద్దడానికి ప్రభుత్వం సంకల్పించుకొన్నదని, సవరణబిల్లును ప్రవేశ పెడుతూ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియ జేశారు.

కెనడాకు అమెరికానుంచి అణ్వస్త్రాలు

అట్టావా, అగస్టు 17:— కెనేడియన్ బలగాలకు అమెరికా అణ్వస్త్రాలు సరఫరా చెయ్యడగు షరతులపై ఒడంబడిక కుదిరిందని కెనేడియన్ ప్రధాని శ్రీ లెస్టర్ పియర్సన్ నేడు అన్నారు.

అణ్వస్త్రాల పరిరక్షణకు జరిగిన ఏర్పాట్లు కెనడా జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా వున్నవని కూడా ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి పదవి

శ్రీ సంజీవరెడ్డికి నిర్ణయాధికారం

హైదరాబాద్, అగస్టు 17:— కామరాజ్ ప్రతిపాదన ప్రకారం ముప్పదినుంచి నలుబది మంది సభ్యులతో ఏర్పడనున్న కాంగ్రెస్ అధిష్ఠానవర్గంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మరొక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చేరడం దాదాపు తథ్యమని ఇప్పుడు తెలుస్తున్నది.

తాను హాజరుగా లేనప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎవరు వ్యవహరించేదీ నిర్ణయించేందుకు శ్రీ సంజీవరెడ్డికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం అధికారాన్ని ఇచ్చింది.

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చినా హైదరాబాద్ లోనే ఆయన ఉంటారు. రాష్ట్ర పరిపాలన సవ్యంగానడిచేటట్లు చూడడం ఆయన బాధ్యత.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోనూ, కాంగ్రెస్ సంస్థలోనూ శ్రీ సంజీవరెడ్డికి అత్యధికసంఖ్యాబలం ఉంది. ముఖ్యమంత్రిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యవహరిస్తారని శ్రీ సంజీవరెడ్డి ఇంతక్రితమే పేర్కొన్నారు.

కాంగ్రెస్ లో వ్యతిరేక వర్గానికి చెందిన వారి పేర్లు ఏవీ వారిదృష్టిలో లేవు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి పేరును ముఖ్యమంత్రి పదవికి సూచించడంద్వారా, అధికారపక్షంలో, కొంత చీలిక తేవడానికి జరిగిన యత్నం విఫలమైనది. శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ చెన్నారెడ్డి చేతులు

(మిగతా 8 వ పేజీలో)

చేతిపరిశ్రమల పునరుద్ధరణ

—: x :—

అవసరమని హైద్రాబాద్ లో బోర్డుసమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి సలహా

హైదరాబాద్, ఆగస్టు 17:—

సామాన్య ప్రజలకు అందుబాటులోవుండేటట్లు చేయడానికై చేతిపరిశ్రమలవల్ల తయారైన వస్తువుల ధరలను తగ్గించాలని, అంతేకాక వాటి నాణ్యతను హెచ్చించాలని. నేడిచ్చట అఖిలభారత చేతిపరిశ్రమల బోర్డు 24 వ సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటించారు.

చేతి పరిశ్రమలు వందలాది సంవత్సరాలనుంచి నిర్లక్ష్యం చేయబడ్డాయని, ఇప్పుడిప్పుడే వాటి ప్రాధాన్యతను గుర్తించామని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లోని చేతిపరిశ్రమలు, భారతదేశంలోకెల్లా ప్రాధాన్యత వహించి ప్రసిద్ధికెక్కాయని, ముఖ్యంగా నిర్మల్ లో తయారైన వస్తువులు ప్రపంచ ప్రశంసల నందుకొన్నవని ఇతర దేశాలు వీటిని తయారు చేయడ మెలాగో తెలియని కాలంలోనే మనం ప్రసిద్ధి చెందామని, ఈ కళావస్తువులు మన ప్రాచీన వైభవాన్ని జాద్విదితం చేశాయని, ఆయన అన్నారు.

అయితే ఇవి ఏలికల అభిరుచి ప్రాచీన సంస్కృతి యొక్క వైభవాన్నే కాక ఆధునిక భారత జీవనవైభవాన్ని ప్రదర్శించవలెనని, కొండపల్లి నిర్మల్ బొమ్మలలో మన ఆధునిక ధర్మాలు వ్యక్తీకరింపబడాలని, ఈకాలంలో ఇది అవసరమని, ఆయన అన్నారు.

చేతి పరిశ్రమల బోర్డు, వీటికి మార్కెటింగ్ అవకాశాలు కల్గించినట్లయితే, నిర్మల్ పరిశ్రమలలో వందలాది పనివారు నిపుణులు కావచ్చునని విదేశాలలో వీటికి గిరాకీ ఏర్పడేటట్లు మనం కృషిచేయాలని, యిందువల్ల విదేశమారక ద్రవ్యం ఆర్జించవచ్చునని ఆయన ఎలావో అన్నారు.

కుటీర పరిశ్రమలకు చేతిపరిశ్రమలకు అప్పులు ఇవ్వడానికి జపాన్ లో కొన్ని సంస్థలు కలవని, అదే పద్ధతిలో మనం కొన్నింటిని ఏర్పాటు చేసుకోవాలని, ఈ ఉద్దేశంతోనే తృతీయ ప్రణాళిక కాలంలో కొన్ని సహాయ కేంద్రాలను నెలకొల్పాలని ఉద్దేశింపబడినదని ఆయన అన్నారు.

సూక్ష్మ పద్ధతుల యంత్ర పరికరాల సహాయంతో వీటిని ఉత్పత్తి చేసినట్లయితే, ధరలను తగ్గించవచ్చునని, ఆయన సూచించారు. కళాకారులకు శిక్షణ అవకాశాలు కల్గించాలని, వివిధ రాష్ట్రాలలోని మార్కెటింగ్ సంస్థలు, సహకరించుకొని ఒక సమష్టి పద్ధతిని రూపొందించుకొని, విదేశాలలో వీటికి గిరాకీ కలిగించాలని ఆయన అన్నారు.

బోర్డు అధ్యక్షులు శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ కావిస్తున్న సేవను ఆయన అభినందించారు. సభా ప్రారంభంలో శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ, ముఖ్యమంత్రి ప్రభృతులకు స్వాగతం చెబుతూ, ఆధునిక కాలానికి సరిపడే రీతిని వినిన పద్ధతులన్నీ అవలంబించవలెనని మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ లో చేతికళలనిర్వహణ చేశారని, ఆమె పేర్కొన్నారు.

రాష్ట్ర మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ చేతిపరిశ్రమలతో సహా అన్ని రంగాలను సరిసమానంగా ప్రోత్సహించడం ప్రభుత్వ విధానమని తెలియచేశారు. చేతిపరిశ్రమలలో కళను పునరుద్ధరించడం, పరిశ్రమను సొమ్ముచేయడం నట్టి ఆర్థిక పునాదిపై ప్రోత్సహించడం ముఖ్యమని, ప్రభుత్వానికి ఈ సమస్య తెలుసునని, తృతీయ ప్రణాళికా కాలంలో వాటి అభివృద్ధికై రు. 25 లక్షలు మంజూరు చేసినదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 1600 పారిశ్రామిక సహకార సంస్థలుకలవని వీటిలో 150సంస్థలు చేతి కళలకు సంబంధించినవని, ఆయన తెలియచేశారు.



ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి

బాలాజీ బ్రాండ్

మైదా సూజీ అట్టా

వాడండి.

తయారుచేయువారు:

ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్సు (ప్రై) లిమిటెడ్,

తాడేపల్లి.

శ్రీ మల్లికా సదవకాశము!
ఎక్సెల్ హాల్ ఐ లెట్లు



ఆల్ ఇండియా 1000 గ్రా. కుట్టుపని స్కూల్ గ్యారంటీగా ఇవ్వబడును.
—: ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్సు: —
విక్టరీ ట్రేడర్సు
కాళేశ్వరరావు పేట, విజయవాడ—1.

సంపూర్ణ
రామేశ్వర యాత్ర
నిర్వాహకులు:
శ్రీ సీతారామ యాత్రా స్పెషల్
తిరుపతి, చిత్తూరు జిల్లా.



ఉన్మాద చికిత్స

శ్రీ శోభకృత నామ సంవత్సర

శ్రావణ బహుళ చతుర్దశి
1963 ఆగస్టు 18, ఆదివారం
బహుళ చతుర్దశి ప. 12—46 వరకు
పుష్య: ఉ. 8—58 వరకు
వర్జ్యం రా. 3—42 మొదలు 4—18 వరకు

మహిళలకు సందేశం

మన దేశ యువతీయువకులకు నా సందేశమేమంటే... భారత దేశాన్ని, భారతీయ సిద్ధాంతాలను విశ్వసించండి. అభ్యసించండి. ధైర్యం, ఆత్మవిశ్వాసం కలిగివుండండి. బానిసలుగా ఇతర దేశీయులనుంచి గ్రహించదగిన అంశాలున్న ఆ ఇతర దేశీయులకు తాము ప్రసాదించగల అంశాలు, వాటిపట్ల మరువరాదు.

—స్వామి వివేకానంద

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 18 ఆదివారం

పవిత్ర ధర్మం

ఎన్. సి. సి. (నేషనల్ కేడెట్ కోర్) అనే పేరుతో 1948లో ప్రారంభింపబడిన జాతీయ సైనిక విద్యార్థిదళ శిక్షణ ఈ ఆగస్టు 15 నుంచి శరీర సౌష్ఠవం లోపించని కళాశాల విద్యార్థులందరకు నిర్బంధం చెయ్యబడడం వల్ల దేశం మొత్తంమీద కళాశాలలలో విద్యనభ్యసించే 9 లక్షల మంది యువకులు ఇక ముందు ఈ శిక్షణను పొందగలుగుతారు.

ఆరంభంలో ఈ పథకం కళాశాల విద్యార్థులకు మాత్రమే పరిమితం చెయ్యబడినా, హైస్కూలు విద్యార్థులకు కూడా దీనిని వర్తింపచేసే విషయాన్ని అధికారులు ముమ్ముందు ఆలోచిస్తారు.

ఐచ్ఛికంగా ప్రారంభమైన ఎన్. సి. సి. ఉద్యమం గత పదిహేను సంవత్సరాలలో లక్షల కొలది విద్యార్థులను ఆకర్షించి, ప్రజామోదాన్ని పొందడంచేత, కొత్తగా ప్రవేశ పెట బడిన నిర్బంధశిక్షణంకూడా తరుణ వయస్కులైన విద్యార్థులను విరివిగా ఆకర్షించగల దనడానికి సందేహంలేదు.

విద్యార్థుల ప్రధాన కర్తవ్యమైన చదువుకు, వారి సాంస్కృతిక, క్రీడా కలాపాలకు అడ్డు రాకుండునట్లు పాఠ్యప్రణాళికతో ఈ పథకాన్ని జతపరచడంచేత నేమి, రోజుకు రెండుగంటల చొప్పున వారంలో రెండు రోజులు మాత్రమే శిక్షణ గఱప బడడం వల్లనేమి దీనిని గురించి ఎవ్వరికీ ఆక్షేపణ ఉండనక్కరలేదు.

విద్యార్థిదశలోనే యువజనులు సైనికశిక్షణ పొందడం ఏనాడైనా అభిలషణీయమే. విశేషించి, దేశం దురాక్రమణకు లోనైన ప్రస్తుత పరిస్థితులలో అది మరింత అవసరమని చెప్పవలసిన పనేలేదు.

విద్యార్థుల శారీరక సంపదను పెంపొందించడంతోపాటు, వారి శీలాన్ని, స్వాభావాన్ని, నాయకత్వలక్షణాలను వృద్ధిపరచడం, దేశరక్షణకు సర్వవిధాలా సాయపడేట్టు వారిని తయారుచెయ్యడం ఇందలి ముఖ్యోద్దేశం.

సైనికవృత్తి చేపట్టిన ఏ కొద్ది మందినో మినహాయిస్తే, విదేశీయుల పరిపాలనలో జనబాహుళ్యానికి సైనిక శిక్షణపొందే అవకాశమే లేకపోయింది. విద్యావంతులు, ఉన్నత వర్గాలవారు దానికి మరింత దూరమైనారు. బ్రిటిష్‌పాలకులవలంబించిన రాజనీతి విధాన ఫలితంగా మన ప్రజలకు తుపాకి చేపట్టే యోగ్యత కూడా లోపించింది. శారీరకబల సంపదలతోపాటు ప్రజల శౌర్య ప్రతాపాలుకూడా అడుగంట సాగినవి.

స్వతంత్ర భారత దేశంలో తరుణవయస్కులందరికీనిర్బంధ సైనిక శిక్షణ విధానమే విధాయకం. అది కలోపంచేగానీ, తదితర ఆటంకాల వల్లగానీ వెంటనే అట్టి సార్వజనీన సైనిక శిక్షణ సాధ్యంకాకపోవచ్చు. కనీసం విద్యార్థులకైనా ఇప్పుడు ఇటి శిక్షణ విధానాన్ని నిర్బంధించడం మెచ్చదగిన విషయం.

ఉత్తరదేశాలలో కంటె మన దేశంలోని కళాశాలలలో, పాఠశాలలలో విద్య నభ్యసించే విద్యార్థులకు అదుపు, ఐకమత్యం, క్రమశిక్షణ, కార్యదీక్షలు తక్కువ. అందుచేతనే మన విద్యా సంస్థలలో తరుచుగా సమ్మెలు, అల్లరులు తలెత్తుతున్నాయని మన నాయకులు ఆందోళన చెందడం కద్దు.

ప్రస్తుతం ప్రవేశపెట్టబడిన నిర్బంధజాతీయ సైనిక విద్యార్థి శిక్షణంవల్ల ఈ లోపం కొంత వరకైనా రహితం కావచ్చు. దేహ సౌష్ఠవంతోపాటు విద్యార్థుల దేశభక్తి, సహనశక్తి, క్రమశిక్షణ, కలిసికట్టుతనాలు విరివిగా పెంపొందడానికి వీలున్నది.

ఇంతకూ, నేటి యువతీయువకులేకదా రేపటి భారతపౌరులు: ఈ నాటి విద్యార్థిలోకం నుంచే కదా భవిష్యద్భారతనాయకులుద్భవించవలసి వున్నారు: అయినప్పుడు, ఇప్పటినుంచే చదువుతో పాటు విద్యార్థులకు ఈ సుగుణాలనుకూడా అలవడజేయడం అనవసరమని ఎవ్వరనగలరు?

అన్నిటినిమించి, నిన్న ఈ సందర్భంలో ప్రధాని శ్రీనెహ్రూ వక్కాణించినట్టు "దేశస్వాతంత్ర్యాన్ని సంరక్షించుకొనడం ప్రతి భారతీయుని పవిత్ర ధర్మం: తన మాతృభూమిని కాపాడుకొనలేనివారు స్వాతంత్ర్యం అనుభవించడానికి తగరు."

జాతీయ సైనిక విద్యార్థి దళంలో తర్ఫీదు పొందడంవల్ల ప్రతియువకుడూ మాతృదేశ సంరక్షణకు అట్టి అర్హతను పొందగలుగుతాడు ఆత్మగౌరవం గల జాతికి అంతకంటె కోరదగిన దేమున్నది?

జిల్లా పరిషత్, శ్రీకాకుళం
చిట్ టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు "శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఆఫీసు భవనము" కట్టుటకు శ్రీకాకుళం జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసులో 20—9—63 వ తేదీ సాయంకాలం గం. 3—00 వరకు తీసుకొనబడి అదినముననే గం. 3—30 లకు తెరువబడును.

ఈ టెండరుకు సంబంధించిన వివరములు, ఫారములు, షెడ్యూళ్ళ వగైరాలు రు. 51—(రు. 50— "శ్రీకాకుళం జిల్లాపరిషత్ జనరల్ ఫండు" కు, రు. 1— సేల్సుటాక్సు (క్రింద "XII జనరల్ సేల్సుటాక్సు" కు ఈ జిల్లాలోని ట్రెజరీలో గాని, స్టేటు బ్యాంకులోగాని) జమకట్టి చెలాను జతపర్చి లిఖిత రూపముగా కోరినవారు 10—9—63 వ తేదీనుండి 19-9-63 వ తేదీ వరకు పొందవచ్చును.

ఈ పనికిగాను ప్రథమ ధరావతు రు. 9,375— "శ్రీకాకుళం జిల్లా పరిషత్ జనరల్ ఫండు" కు జమకట్టి చెలాను టెండరుతో జతపర్చవలెను.

ఏ. వి. సోమాచారి.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, 1/సి
జిల్లా పరిషత్, శ్రీకాకుళం.

PLANITAB
OVULES

HIND CHEMICALS LTD., KANPUR

కాన్‌స్టబుల్ నారాయణరెడ్డి వీరోచిత పోరాటం
నాగా విద్రోహులను వెనుకకు తరుమడంలో

హైదరాబాద్, ఆగస్టు 17:— ఏ. పి. ఎస్. పి. (కర్నూలు) రెండవ పటాలానికి చెందిన నారాయణరెడ్డి అనే కానిస్టబుల్ నాగా విద్రోహులను కొందరిని ఎదుర్కొని వీరోచితంగా పోరాడడమే, తీవ్రంగా గాయపడినప్పటికి భయపడక శత్రువులపై నాగా విద్రోహులను ఎదుర్కొన్నాడనీ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి వర్తమానం అందినట్లు తెలుపుతున్నది.

సరిహద్దులో రోడ్డు రక్షణ కు నారాయణరెడ్డి సిపాయిగా ఆనే గ్రామంలో ఒకచోట క్రింద సిపాయిగా నియమింపబడ్డారు. ఆ ప్పుడా తనిని నాగా విద్రోహులు ఎదుర్కొన్నారు. సంఘర్షణలో నారాయణరెడ్డికి తీవ్రమైన గాయాలు తగిలాయి. అయినప్పటికీ వీరోచితంగా ఆయన శత్రువులను ఎదుర్కొని వెనుకకు తరిమివేశాడు.

ఆ తరువాత నారాయణరెడ్డిని ఒక స్పెషల్ ఆసుపత్రిలో చేర్చారు. ఇప్పుడతను చికిత్సపొందుతున్నాడని ఆ వార్త తెలుపుతున్నది.

★ రాజధాని విశేషాలు ★

— మా ప్రత్యేక ప్రతినిధి —

స్వాతంత్ర్య దినోత్సవం...

దీక్షా కంకణం

భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించి 16 సంవత్సరాలైంది. ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం—అతి నిరాడంబరంగా జరుపుకొంది దేశం. ఆంధ్ర రాజధానిలో మహోత్సవాలు లేవు సందడులు లేవు...దీపాల తోరణాలు లేవు...వీధి ఉత్సవాలు లేవు.

నగరంలో సైనిక ప్రదర్శనం విజయవాడలో జరిగింది. ముఖ్యమంత్రి పతాక వందనం స్వీకరించారు. రాత్రి రేడియోలో సందేశాన్నందచేశారు. దేశరక్షణకోసం ప్రతి పౌరుడూ దీక్ష వహించాలని, దేశ స్వాతంత్ర్యానికే ముప్పు వాటిల్లుతుందని సంశయించే తరుణంలో... ఇతర విషయాలను పరిరక్షించే స్వాతంత్ర్యం ఎక్కడనుంచి వస్తుంది?...

అయినా ప్రభుత్వం ఏ ఆర్భాటపు కార్యక్రమాన్నీ ఆపలేదు. దేశరక్షణకు మనం అధికంగా, కొన్ని విషయాలు వాయిదా వెయ్యవలసి వస్తున్నది. అందుచేతనే వేడుకలు జరుపలేదు. దేశాన్ని కాపాడుకొంటే — ఇతర పరిస్థితులు మెల్లగా చక్కబెట్టుకోవచ్చు. మొకటితరం వారు... విదేశీయుల హస్తాలనుంచి దేశాన్ని కాపాడి తీసుకొని ఈ యుగంవారికి అందించారు. దాన్ని జాగ్రత్తగా కాపాడి ముందుయుగంవారికి అందించవలసిన బాధ్యత ఈ యుగంవారిపై వుంది.

ఎర్రకోటలో స్వాతంత్ర్యదిన సందేశం అందచేస్తూ నెహ్రూజీ అన్నారు "ఆనాయకులూ, ముందరనాపులూ అయినబాలబాలికలు—ముందు యుగానికి చెందిన ఉత్తమ పౌరులుగా రూపొందాలి. వారికి మనం సకల సంపదలూ అందచెయ్యాలి" అని. 'అన్ని సంపదలలో ఉత్తమమైనట్టి స్వరూపిణి అయిన స్వాతంత్ర్య భారతిని మనం కాపాడి భావిసంతతికి అందించాల' అదే నేటి ప్రతి భారతీయుని కర్తవ్యం...

ఈ యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కొనడం కోసం... అధికవృద్ధులూ—పొదుపూ అవసరమైనాయి అని రాష్ట్రపతి తమ సందేశంలో వినిపించారు. హర్షంతో పతాక నెగరవేసి, అభివందనమర్పించే సమయంలో సరిహద్దులో శత్రువు మోహరించాడు. తీరని దాహంతో గుటకలు వేస్తున్నాడు. మరి భారతీయులు శత్రువును, భారత భూభాగంమీద అడుగుపెట్టనీయకుండా భారత పతాక వంక చూడకుండా నెట్టివేయడానికి సిద్ధంకావాలి.

కాంగ్రెసు ప్రతిష్ఠకోసం...

మంత్రివర్గాలలోవున్న ప్రథమశ్రేణి నాయకులు, పదవులకున్వస్తి చెప్పి — కాంగ్రెసుసంస్థను పటిష్ఠం చేసే కార్యక్రమంలో నిమగ్నులు కావడం ఉచితమే కాకుండా.. అవసరమనే విషయాన్ని ఈనాటికి శ్రీ కామరాజ్‌ద్వారా గుర్తించినందుకు ప్రజానీకం చాలా ఆనందిస్తున్నది!

సరిగాలెక్కచేసిచూస్తే... ఒకనాడు కాంగ్రెసు మహాసంస్థ, మహానాయకులు ప్రదర్శించిన త్యాగం, చేసినసేవ...వాటికి ఉంకువగా సంపాదించుకొన్న పవిత్ర ఖ్యాతికీ—ఈనాడు కాంగ్రెస్ సంస్థ నిలుపుకొన్న ఖ్యాతికీ ఎంతో తేడా వుంది. నిజం చెప్పాలంటే.. కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడాలనే తాపత్రయం ఏ కొద్దిమందిలో కూడా కనిపించడంలేదు. అప్పలానాటి కాంగ్రెసు సంస్థ గడించిన శక్తిని గుర్తించినవారుకూడా తక్కువే! చాలామంది కాంగ్రెసు గడించిన స్వాతంత్ర్యాన్ని, దానినుంచి ఉద్భవించిన పదవుల్నీ పంచుకోవడానికి ఏర్పడిన వారసులే అయ్యారు.

మంత్రిపదవి ఆసిధారావ్రతం... అధికారాన్ని సద్వినియోగం చెయ్యడం విషయంలో, అన్యాయాలు పరిపాలనలో చొరబడకుండా సుస్మాలు కాచి వుండటం విషయంలో, ప్రజాభిప్రాయాల్ని అడిగి అడక్కుండా గ్రహించి, వాటిని అనుభవించే విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో... అన్నిటికీ మించి పరిపాలనకు అంటుకొనివుండే భోగభాగ్యాల విషయంలో నిర్లిప్తత వహించడంలో... ఎంతో స్థిరచిత్తాన్నీ, సచ్ఛీలాన్నీ ప్రదర్శించవలసి వుంటుంది.

పిజానికి కీనాడు భారతదేశంలో మంత్రుల సంఖ్య వందలకొద్దీ పెరిగింది. పూర్వకాలంలో సర్వంసహా ప్రకర్తులవద్దనే ఒక్కమంత్రి పుంగవుడుండేవాడు. ఆయనవెనుక ఏలికను కూడా పాలించేవాడు. ఈనాడు ఒక్క రాష్ట్రానికే ఇరవైమంది మంత్రులున్నారు.కొన్నిచోట్ల ఉపమంత్రులు.... వీరందరూ ఇంచుమించు ముఖ్యమంత్రికి సామంతులు... సేవలో పంతులు వేసినా, స్వాతంత్ర్యంలో పంతులేదు...సామర్థ్యం మాట ఎదిరివేద్దాం...

రాజ్యక్రమం పదిగా జరిగేందుకుగాను ఇంతమంది మంత్రులు అని చెపుతారు. పడిగా మాట అలా వుంచి... ఆలా కొన్నిశాఖల్లో పనులు జరగడమేలేదనేదిభారతదేశంలోని వివిధరాష్ట్రాల వ్యవహారాల్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. దేశంలో అనేక సమస్యలు పొటుకుపోయాయి. అవి జాతియ జీవనాన్ని హింసిస్తున్నాయి. అది కాంగ్రెసు ప్రతిష్ఠకు చీకటి పులుముతోంది. లంచగొండితనమనే వృక్షాన్ని పడగొట్టడంమాట అలా వుంచి—ఆ వృక్షానికింకా గాటుకూడా పెట్టలేదు...అందుచేత ఆ లంచగొండితనం జాణగా, రాణిగా పేరి స్వేచ్ఛగా రాగాలాపన చేస్తున్నది... ప్రజాజీవనంలోగల రాణువను పోగొట్టుతోంది. 'కల్తీవ్యాపారం' అనే దుష్టశక్తిని తరిమివేయడంమాట అలావుంచి తోక మెలిపి అయినా పెట్టలేదు. ప్రజలు వస్తువులు కాని వస్తువులను భుజించి దుఃఖభాజను లవుతున్నారు. ఒక్క కల్తీవ్యాపారినిపట్టి సీమల్లో పెట్టి పూరేగించి ప్రజలకు ఉత్సాహంగా కాపాడించలేదు. 'బంధుప్రీతి' అనే మారుమూలల పట్టుక్కేమైపోయినా పరకుపేలు ఆలు దింపు కొంటుంటే—వాటిని ఉత్తరింపడానికి కత్తెరైనా సిద్ధంగా చేసుకోలేదు.

ఈ అన్నిటికీ తర్వాత సాధింపవచ్చు—పోనీ ముందుగా, మంత్రివర్గాలలో కాంగ్రెసులో ఐకమత్యవాతావరణం సృష్టించాలనే ఆకాంక్ష కూడా పెద నాయకులలో గలుపుదేరలేదు. ఆ సేతుశీతాచల పర్యంతం ప్రజానీకం ఏకకంఠంతో నిలబడిందనిచెప్పుకొనే పరిస్థితి రావాలంటే—ముందుగా పరిపాలకులు, నాయకులు ఆత్మపరిశీలన చేసుకొని, ఐకమత్యాన్ని పురికొల్పుకొని, ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలవవలెను.

ప్రతి రాష్ట్రంలో కాంగ్రెసు వర్గాలలో పీటికలు... ఈ గీతను జిల్లాలకూ, పంచాయతీలకూ పెద్లైలకూ గీసుకుపోవచ్చు. రాష్ట్రాలలో గీతలు చెరిగిపోతే తక్కినచోట్ల చెరిగిపోతాయి. రాష్ట్రంలో నాయకుల వ్యవహారాలు ధర్మం మీద, న్యాయంమీద జరిగిపోతే ప్రజల హృదయాలు వాటంతట అవే జరిగిపోతాయి.

అలాటి ఉత్తమస్థితి రావాలి ముందునాయకులలో. అలాటిసంస్కృతి సందుకోక పోతే తర్వాత వారుమంత్రిపదవులలోవున్నా, బయటవున్నా... వారి వెలుగు అంతటా ప్రసరిస్తూనే వుంటుంది. బహుశః కాంగ్రెసు నాయకులు కొందరు బైటికి రావడం అలాటి వాతావరణాన్ని కల్పించడానికైవుంటాలి. ఇందులో కృతకృత్యులయ్యేవరకూ — వీరు ఎవరుల జంజాటంలోనుంచి, వాటివల్ల ఏర్పడే బాధ్యతల్లోనుంచి బైటవుండటం జరుగుతుందేమో? ఏమైనా కాంగ్రెసును క్షాళనం చెయ్యడమనే దీక్ష దేశమాత కిరీటానికి రంగువాళ్ళు సంతరింపడం వంటిదే అవుతుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి సమస్య

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పదవిలోనుంచి, కాంగ్రెసు పిలుపుపై నతిఅవసరమే! బైటికి వెళ్ళిపోతారనే వదంతి ఎక్కువగా నగరంలో వ్యాపించింది. ప్రతిపౌరుడూ, ఈ విషయం ఆలోచిస్తున్నారు. కాంగ్రెసువాదుల సంగతి చెప్పనే అక్కర్లేదు. పోతే మంత్రివర్గంలో కూడా చాలా అలజడి బయలుదేరింది. రెడ్డిగారు వెళ్లడం రాష్ట్రానికి మంచిది కాదని చాలామంది మంత్రులు ప్రకటన చేశారు. రెడ్డిగారివంటి దిట్ట లేకపోతే రాష్ట్ర వ్యవహారాలు అక్రమంగా నడవవనే భయంతో మరికొందరు వున్నారు.

మంత్రివర్గంలో మార్పులు వస్తే— "తమను మంత్రిపదవులలోనిస్తారు" అని కొందరు అలజడిపడుతుంటే—తమ పదవు లేమవుతాయని సందేహించేవారు కూడా కొందరు లేకపోలేదు" అంటున్నారు ఆపీకలు.

సంజీవరెడ్డిగారు వెళ్ళడం సంభవిస్తే వారి స్థానే నిలవడానికి బ్రహ్మానందరెడ్డిగారే సమర్థులని కొందరు భావించడం జరిగింది. దానికి—ఎందరు అనుకూలురో తెలియదు. కాని సంజీవరెడ్డిగారి స్థానంలో బ్రహ్మానందరెడ్డిగారిని వుంచడం, వారి ఒక్కర్ని బ్రహ్మానందరెడ్డిగారి స్థానంలో వేయడం—ఇంతే జరిగే మార్పు అని కొందరు అంటున్నారు.

సంస్థాగారంపుష్పిటి సంజీవరెడ్డిగారు రాజీనామాకు సంసిద్ధత ప్రకటించారుగానీ—నెహ్రూజీ అంగీకరించరు. అలా చేయడంవల్ల రాష్ట్రంలో బలం తగ్గిపోతుంది. కనుక తప్పుకొమ్మనే వారిలో వీరుండరు' అని కొందరు కాంగ్రెసు పెద్దలు గట్టిగా చెపుతున్నారు.

ఏది ఏమైనా, కాంగ్రెసు వర్గాలలో, మంత్రివర్గంలో కొంత కలకలంబయలుదేరింది. సంజీవరెడ్డిగారిని వదులకపోవడం జరిగితే—కొంత నయమనిపిస్తుంది. ఈ అస్థిరపరిస్థితులో మార్పులు మరికొంత అస్థిరత్వాన్ని కల్పించకుండా వుంటాయి. అది కూడా రాష్ట్రానికి

రోదసిపై రష్యా అమెరికాల సహకారం

వాషింగ్టన్, ఆగస్టు 17:— రోదసిలో పరస్పర సహకారానికి కుదుర్చుకున్న ఒడంబడిక అనుసరించి "ఎకో" ఉపగ్రహం ద్వారా ఉమ్మడిగా వార్తా ప్రసారాలను కొనసాగించడానికి రష్యా, అమెరికాలు నిర్ణయించాయి. ఈ ఒడంబడిక ననుసరించి వాతావరణ పరిశీలనకు ఉపగ్రహాలను ప్రయోగించడానికి, 1965 లో భూమి ఆయస్కాంత మండలాలు సర్వే సాగించడానికి పరస్పరం సహకరించుకోవాలని రెండు దేశాలు నిర్ణయించాయి.

"ఎకో" ఉపగ్రహం ద్వారా బ్రిటన్‌లోని జోడ్రెల్ బ్యాంకు, రష్యాలోని గోర్కీ ప్రభుత్వ విశ్వవిద్యాలయంలోని జీమెంకా అబ్జర్వేటరీలమధ్య వార్తా ప్రసారాలు జరుగుతాయి. ఈ ప్రయోగాలు ఎప్పట్నుంచి ప్రారంభంలో మొదలు పెట్టగలమని అమెరికా రోదసియాన సంఘం ప్రకటించింది. వాతావరణంపై సహసృష్టి పరిశోధనకు కుదుర్చుకున్న ఒడంబడిక అనుసరించి 1964 నాటికి ఉపగ్రహాలద్వారా భూమి ఉపరితలానికి సంబంధించే ఫొటోలను టెలివిజన్‌ద్వారా మాస్కో, వాషింగ్టన్‌ల మధ్య అందజేయడానికి ఏర్పాట్లు ఇరుపక్షాలు జరుగుతాయి.

ఇండియన్ సెంట్రల్ టుబాకో కమిటీకి శ్రీ పి. మృత్యుంజయరావు నియామకం

గుంటూరు, ఆగస్టు 16:— భారత వాణిజ్యమండలి కార్యదర్శి, పొగాకు వర్తకులు అయిన శ్రీ పి. మృత్యుంజయరావు ఇండియన్ సెంట్రల్ టొబాకో కమిటీ సభ్యునిగా నియమింపబడ్డారు. ఈయనకు దాదాపు 60 సంఘసేవా సంస్థలతో సంబంధంవుంది. ఈయన గత 30 ఏళ్ళుగా పొగాకు వ్యాపారం చేస్తున్నారు.

మూణ్ణాళ్ళ వీణ

అవినీతి ఎలాపోతుందంటే, నీతిగా ఉంటేనే అనడం అతిసులభం.

ఏ నేరమైనా వరే చేయకపోతే ఎలాగా జరగదు.

కానీ పూరకే మీరలా చేయకూడదంటే, వారు కిమ్మనకుండా అనుసరించేట్టయితే ఏనాడో లోకం నాకమే అయి ఉండును.

ఏదో కొన్ని మంచికాదని చెప్పడం తొలి నుంచీ జరుగుతూనే ఉన్నది.

ఏదో చేయగూడదని పనడం అనాదిగా వస్తూనే ఉన్నది.

అయినా జనం వానికి లొంగుతూనే ఉన్నారు.

అందుకనే అలా నోటితో నిషేధించడంపోయి. శాసనంతో నిషేధించడం వచ్చింది.

ఆ శాసనాన్ని అమలు జరిపే యంత్రాంగం సిబ్బంది ఏర్పడుతూ వచ్చింది.

అంతకు మించి ఏంజరిగినా శిక్షించే వెరపులూ వెలసినవి.

అయినా అవినీతి పూర్తిగా నిర్మూలితం కాలేదు.

అందులోనూ కొన్నిరకాల అవినీతులు ఇరువాగులవారిపై ఆధారపడి ఉంటున్నవి.

లంచగొండితనం, ఇచ్చేవారుంటేనేకదా పుచ్చుకుంటారు:

అలాంటివి చాలానే ఉన్నవి.

మరి పీనిలో మీరు సహకరించకపోతే సరి అన్నా జనం అదేదో నివారకమార్గమనుకోరు.

అలా ఇవ్వవలసివచ్చే పరిస్థితులు ఏర్పడకుండా చూడాలి కదా?

• • •

ఆదే ప్రధాని నెహ్రూ అన్నారు.

కేవలం ఖండిస్తే చాలదు. ఈ చెడుగు నెలా నిర్మూలించాలో యోచించి, కొన్ని నిర్దిష్ట చర్యలకు దొరకొనాలి" అన్నారాయన.

అందుకాయన చెప్పిన ఒకమార్గం: "ప్రభుత్వ వ్యవహారాలు చకచకా సాగిపోనివ్వి, ఈ అవినీతి అందులో చొరబారే అవకాశం" లేకుండా చేయడం.

అలా ఆ "అవినీతి బాగా తగ్గుతుంది" అన్నారాయన.

నిజమే, ఇలాంటి దేదైనా ఆ అవినీతికి అవకాశం తగ్గిస్తుంది.

అది కూడా ప్రధాన నివారణోపాయమేకదా?

ముఖ్యంగా రాచకార్యాలన్నిటా, పర్మాలు వ్యవహారాలన్నిటా వివరీతమైన జాప్యం కానవస్తుంది.

ఏదో ఒక కాగితం ముక్క సరాసరి ఎవరికో ఉద్దేశించి వ్రాసినా అదలా వెళ్లదు.

అదో సవాలక్ష మజిలీలు చేయాలి.

దానికో నిర్దిష్టమైన మార్గం ఖరారుచేసి ఉన్నారు.

ఆ మార్గంలో దిక్కులేనంతమంది కర్తలు పడాలి.

అంతమంది అందులో తను చేవ్రాళ్ళు చేయాలి.

ఒక్కొక్కరూ ఏదో వ్రాయాలి.

అంతేకాక, ఇందుకోసమని అది ఒకొక్క మజిలీలో వారి వారి నోపికనుబట్టి ఎన్ని నిద్రలైనా చేయాలి.

మరి ఇంతా గడచి అక్కడికి మూలావిగ్రహం దగ్గరకు వెడితే, దీనిని విచారించవలసిందంటూ తిరుగుముఖం పట్టాలి, ఆ కాగితం.

మరీ ఇంత కథా జరిగి, ఇన్ని మజిలీలూ దాటే తొలితావు చేరేసరికే అన లీ అంతం ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్న వాని వోపిక కాస్తా నశిస్తుంది.

పైగా అదలా విచారణకు ప్రాతిపదికవేసినా తర్వాత జరగవలసిందెంతని ?

ఇదంతా పూర్వ రంగమేకదా మరి!

• • •

ఎవరి ఇలా ఉన్నప్పుడు, ఎవరో ఒకరు కాస్త దానిని గబగబా వడిపించాలని ఆశించవచ్చు.

అలా నడవడానికి కేవో కిటుకులున్నవనీ ఎవరో చెప్తే విని వాళ్ళవచ్చు.

అసలే రాచబాటలో కాక, మరో అడ్డ దారిలో వెడితే కాలం కలిసివస్తుందని సలహా ఇస్తే పూకొట్టనూవచ్చు.

అలాంటివారు విధిగా తమపేపు న్యాయంలేదని భావించేవారే కానక్కరలేదు.

అందులో నిమిత్తం లేకుండానే కాస్త త్వరలోనే ఈ వ్యవహారం ముగియాలని ఆత్రాపడేవారు, మరి "ఇరుసున కందెన పెట్టక పరమేశ్వరు బండియైన పారదు సుమతి" అనుకుంటే ఏముంటాం ?

ఇలాంటివారిని మీరు ఇవ్వకపోతే ఏరీ లనీ లాభంలేదు.

అవునూ ప్రధాని అన్నారు.

మరి ఈ పనులే గబగబా నడవడం జరిగితే, ఏదో ఒకటి త్వరలో తేలుస్తుంటే ఇలా ఏదో లాభాపేక్ష పడవలసిన అవసరం తగ్గి తీరుతుంది.

ఒకోపోట కాగితం నిద్రలు చేయడం ఐలీగా కొలది ఈ తైలం నిక్షేపిసక్తి పెరుగుతుంది.

అదే తీసుప్పుడు అటు ఇటూ కూడా ఇందుకు అవకాశం ఉండదు. కనీసం తక్కువగా నైనా ఉంటుంది.

ఇలాంటిదేదో చేయాలి మరి.

• • •

మనిషి అవినీతిపరుడు కాకపోతే సరి అప్పుడిసరే కాని అతనలా అయ్యే అవకాశం ఇవ్వకూడదన్న భావమే ఇంతగా ధర్మార్థశాస్త్రాల విస్తృతికి కారణమైనది.

సాధ్యమైనంతలో అతనలా మారవలసిన అవసరం, అవకాశం లేకుండా పరిస్థితులను మార్చడం అవసరమనే దిక్కులేనన్ని సిద్ధాంతాలు, ప్రవచనాలూ, విప్లవాలూ ఉత్పత్తిఅయినవి.

ఇంత రాజ్యాంగం, ఇన్ని దొరతనాలు, ఇంత సిబ్బంది వగైరా అవసరమైనదీ అందువల్లనే.

అందుచేత సాధ్యమైనంతలో ఇట్టి అవినీతి ఆచరణలోనో, కుటిల ప్రవర్తనాలతోనో అంత ఇలాంటివేవో కొన్నయిన చేస్తూపోవాలి.

అందుకేదో ఒక గట్టి ప్రయత్నం ఎంత అల్పంగానైనా సరే ఆరంభం కావాలి.

ఆ ప్రయత్నం ఎంత త్వరగా, ఎంత చిత్తశుద్ధితో, ఎంత ప్రజాసంకల్పంతో ఆరంభమైతే అంతగా, అల్పమైనదైనా అపార ప్రయోజనకారి అయితీరుతుంది.

—విశ్వం

మాలవియా ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

పోవడంవల్ల తనకుఅనేక చిక్కులుతటస్థించినవని, సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ దాస్ కావించిన విచారణ స్వభావం, పద్ధతి, తనను ఇరుకున పెట్టినవాటిలో ఒకటి అని శ్రీ మాలవియా పేర్కొన్నారు. న్యాయమూర్తి శ్రీదాస్ విచారణ, లాంఛనప్రాయంగా సమాచార సేకరణకొరకు జరిగినదని, దీనికితోడు అది ముఖ్యంగా రహస్య స్వభావం కలిగి నట్టిదని శ్రీ మాలవియా వివరించారు.

అంతేకాక, విచారణజరుగుతున్నప్పుడు, సాక్ష్యులను ప్రశ్నిస్తున్నప్పుడు, సమాచారాన్ని సేకరిస్తున్నప్పుడు న్యాయమూర్తి సహకారాన్ని వినియోగించుకొనడానికి తనకు అవకాశం నిరాకరింపబడినదని, దర్యాప్తుకు సంబంధించిన అంశాలతో ప్రత్యక్ష సంబంధం కల కొందరు సాక్ష్యులను విచారణ జరుపడానికి పిలువనంపలేదని శ్రీ మాలవియా విశదీకరించారు. న్యాయమూర్తి శ్రీ దాస్ ఈ విధంగా విచారణ జరుపడంవల్ల తనపై కావింపబడిన ఆరోపణలకు ఎట్టి ఆధారం లేదని తనను తాను సమర్థించుకొనడానికి అవకాశం లభించలేదని ఆయన తెలియజేశారు.

దీనికితోడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విధించిన షరతును ప్రధాని నెహ్రూ అంగీకరించవలసి వచ్చినదని, ఆ షరతుపై విచారణ కొనసాగించవలసివచ్చినదని, నివేదికను బహిరంగ పరచరాదని, పార్లమెంటులో సైతం దానిని గురించి చర్చ జరుగరాదని కానీ, ప్రధానికి వ్యక్తిగత సలహాగా నివేదికనువినియోగించుకొనవచ్చునని షరతు పెట్టబడిందని శ్రీ మాలవియా తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇట్టి వాతావరణంలో తా నెట్టి పరిస్థితులలో చిక్కుకున్నదీ సభవారు సానుభూతితో అర్థం చేసుకోగలరని తాను ఆశిస్తున్నాననీ, తాను మంత్రిగా ఉన్నప్పుడు చిత్తశుద్ధితో అంతఃకరణ సాక్షిగా వ్యవహరించానని చెప్పగలననీ, ఎట్టి పరిస్థితులలోను ఏ ఒక వ్యక్తిపైనా తాను ప్రత్యేకాభిమానం చూపలేదనీ, అట్టి సంఘటన లేనేలేదనీ శ్రీ మాలవియా స్పష్టంగా ప్రకటించారు.

గత కొన్ని నెలల కాలంలో తనకు అనేక విషయాలలో అన్యాయం జరిగినట్లు తాను బాధపడుతున్నాననీ, విశాలమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తనను తాను నిగ్రహించుకొనక తప్పదని ఆయన పేర్కొన్నారు.

తనపై కేవలం లేనిపోని చిలిపి ఆరోపణలు కావించబడినప్పుడే, ఆ దశలోనే తాను తన పదవికి రాజీనామా యివ్వగలనని తెలియజేశాననీ, దాస్ నివేదిక ఎట్టిదో తనకు తెలియకముందే తన రాజీనామాను ఆమోదించవలసిందిగా వత్తిడిపెట్టావని, పార్లమెంటు ఉపలక్షించిన ప్రధానసత్యాల పట్ల తనకు విశ్వాసం కలదు కనుక, ప్రజలనే ఎన్నుకొంబడిన మంత్రి పార్లమెంటుసభ్యులకు జవాబు చెప్పవలసివుంటుందని తాను నమ్ముతున్నాననీ, కనుకనే తాను రాజీనామా యిచ్చానని ఆయన ప్రకటించారు.

తాను మంత్రిగా ఉన్నప్పుడు పార్లమెంటు సభ్యుల పూర్తిసహకారాన్ని, సానుభూతిని తాను పొందగలిగాననీ, అందుకు పార్లమెంటు సభ్యులకు తన కృతజ్ఞతను తెలియజేస్తున్నాననీ ఆయన ప్రకటించారు.

లేఖలు

విదేశాలకు వెళ్లేమనవారి యోగ్యతలు!

ఆర్యా,

ఆగస్టు 15 వ తేదీ ఆంధ్రప్రభలో శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అమెరికా పర్యటన వార్త ప్రచురించబడింది. ఇటీవల ఏర్పాటుచేసిన వీడ్కోలుసభలో ఆయన చెప్పిన సమాధానం గమనార్హం. తాను హిందువుగా జన్మించినందుకు ఆయన సిగ్గుపడుతున్నారట. ఈ మాట చెప్పుకోవడానికి తాను సిగ్గుపడటం లేదట. తనకు మత మనేది లేదట. భారతీయుడుగాకూడా తాను అమెరికా వెళ్ళడంలేదట. చచ్చిపోయిన పూర్వపు ఔన్నత్యాన్ని కీర్తించడంకోసం భారతదేశాన్ని గురించి, భారతీయులను గురించి అబద్ధాలు చెప్పడానికి తాను సిద్ధపడటంలేదట. వివేకానందుని గురించి తన్ను అక్కడివారు అడిగితే పక్షంలో ఆయనలోని లోపాలను, మానసిక వైపరీత్యాలను ఏమీ దాచకుండా చెప్పదలచుకున్నారట.

అమెరికా ప్రభుత్వం ఆహ్వానంపైనే శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అక్కడికి వెడుతున్నారు. ఆయన ప్రయాణానికి భారత ప్రభుత్వం అనుమతి అవసరం. భారతప్రభుత్వం అనుమతించింది. అమెరికాలోని న్యాయశాఖకు చెందిన సంస్థలను, పత్రికా కార్యాలయాలను పరిశీలించే నిమిత్తం ఆయనను అమెరికా ప్రభుత్వం ఆహ్వానించినట్లు అవార్తలోనేవుంది. కనుక అందునిమిత్తమే ఆయన పర్యటనకు భారతప్రభుత్వం అనుమతించివుండాలి. దీనికితోడు అమెరికా వారిలోని గుణవిశేషాలను గ్రహించడం, భారతీయులలోని గుణవిశేషాలను అక్కడివారికి తెలియజేయడం, ఉభయదేశాల పరస్పర స్నేహ సుహృద్భావాలను, గౌరవాభిమానాలను వృద్ధిచేయడానికి దోహద మివ్వడం యిట్టి పర్యటనల ముఖ్యలక్ష్యం.

మనలోని శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి వివేకునుకు తోచిన లోపాలను, ఆయన చేత ఏకరువు పెట్టించడానికి అమెరికా ప్రభుత్వం ఈ ప్రయాణం ఏర్పాటు చెయ్యలేదు. తన హిందూ జన్మను గురించి సిగ్గుపడుతున్న వారి బాధను అమెరికాలో వెళ్ళబుచ్చుకోడం కోసం భారతప్రభుత్వం ఈ ప్రయాణానికి అనుమతింపడం లేదు. భారతీయుడుగానే ఆయనను అమెరికా ప్రభుత్వం ఆహ్వానించింది. భారతీయుడుగా వెళ్ళడానికే భారత ప్రభుత్వం అనుమతించింది. వీడ్కోలు సభలో శ్రీ గోపాలకృష్ణమూర్తి ప్రకటించిన అభిప్రాయాలు అమెరికా ప్రభుత్వం దగ్గరనుంచి ఆహ్వానం వచ్చినప్పుడు, భారత ప్రభుత్వం అనుమతించకపూర్వం స్పష్టీకరించి వుంటే బాగుండేది.

మతం మతమనేదే లేనప్పుడు హిందువుగా జన్మించినందుకు శ్రీ గోపాలకృష్ణమూర్తి సిగ్గుపడవలసిన పనేమిటి? మతమనేది నిజంగా ఆయనకు లేకపోతే, లేని మతాన్నిగురించి తనకులేదు లేదని చెప్పుకోవడం దేనికి? దీని అంతర్యమేమి? భారతీయుడుగా అమెరికా వెళ్ళడం లేదంటూ ప్రత్యేకంగా వివేకానందుని లోపాలను, మానసిక వైపరీత్యాలను ఏమీ దాచకుండా చెప్పదలచుకున్నా ఏనడంలోని రహస్యమేమిటి? వివేకానందుని గూర్చి అమెరికావారు తప్పడుగుతారని శ్రీ గోపాలకృష్ణమూర్తి ఎలా వూహించారు? ఒక్క వివేకానందునిగూర్చి మాత్రమే వారడుగుతారా? అమెరికావారు వివేకానందునిగూర్చి యిప్పుడు కొత్తగా శ్రీ గోపాలకృష్ణమూర్తిని అడిగి యథార్థం తెలుసుకోదలచారా? ఒక్క వివేకానందుని లోపాలను, మానసిక వైపరీత్యాలను మాత్రమే ఏమీ దాచకుండా ఆయన చెప్పదలచుకున్నారా? అసలు ఈ పర్యటన సందర్భంలో వివేకానందుని ప్రసక్తి ఏమి అవసరమైంది?

ఇటువంటి పర్యటనకు భారతప్రభుత్వం అనుమతించే ముందు ఎవ రెటువంటివారో, ఎవరి నమ్మకాలు, భావాలు, అభిప్రాయాలు ఎటువంటివో ప్రభుత్వం సరిగా తెలుసుకోనక్కరలేదా? భారతీయులము కామని చెప్పుకొనే వారిని భారత ప్రభుత్వం విదేశాలకు పంపవలసినదని? భారతీయులు కామనుకునే భారత దేశస్థులు విదేశీయులు,విజాతీయులుకాక మరెవ్వరు?

—పి. వెంకటేశ్వరరావు, గుంటూరు.

అమెరికా ప్రయాణం వేదాంత జ్యోతిని ఆర్పివేయడానికేనా ?

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు ఎవరు? ప్రపంచములో జ్ఞాననేత్రమును ప్రసాదించిన వివేకానందు లెక్కడ ? వీ రెక్కడ ? వీరు చేయు అమెరికా పర్యటన వివేకానందుని వేదాంతజ్యోతిని ఆర్పుటకా ? వీరి వలన యిది జరుగునా ? ఆత్మస్తుతి, పరనింద, ఆయుఃప్రమాణమును తగ్గించునని పెద్దలు వక్కాణించిరి. ఈ రెండును శ్రీ ఆవులవారియందు మెండుగా పున్నట్లు కనబడుచున్నది.

హిందువుగా జన్మించినందుకు అసమానప్రతిభాశాలి, నవ మన్మథుడు, త్రికాలవేది యగు వివేకానందుడు గర్వపడ్డాడు. కాని, ఆవులవారు సిగ్గుపడుతున్నారు. వారి పేరు కృష్ణమూర్తి అని హిందూపేరు కాక మరి యేదయినా మహమ్మదీయ మతములోనికి మార్చుకొనవచ్చునుగా! వారి మానసిక స్వాతంత్ర్యానికి ఎవరూ అడ్డురారు. కాని, దానికి హిందూమతమును దూషించనక్కరలేదుకదా ? అయ్యా, గోపాలకృష్ణమూర్తిగారూ !

—శ్రీనివాసరావు, విజయవాడ

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి ప్రసంగం

ఆర్యా,

అమెరికా ప్రభుత్వం ఆవుల గోపాలకృష్ణమూర్తిగారిని జర్నలిస్టుగా ఆహ్వానించినది. అందుకు ఆయనను తెనాలి న్యాయవాదసంఘం ఘనంగా సన్మానించింది. ఆ సందర్భంలో ఆయన మాట్లాడుతూ తాను హిందువుగా జన్మించడం తనకు అవమానకరంగావున్నదని, అమాట చెప్పుకొటాని కేమాత్రం సిగ్గుపడుటలేదని అన్నారు. తనకు మతమునేదేమీలేదన్నారు. తాను ఒక భారతీయుడుగా కూడా అమెరికా వెళ్ళటం లేదన్నారు.

"పూసిపోయిన పూర్వ ఔన్నత్యాన్ని కీర్తించడంకోసం భారతీయులను, భారతదేశాన్నిగురించి అబద్ధాలుచెప్పడానికి సిద్ధపడజాలను" అని ఆయన అన్నారు. వివేకానందునిగూర్చి తన్ను అక్కడివారు అడిగే పక్షంలో ఆయనలోని లోపాలు మానసిక వైపరీత్యాలను యేమాత్రం దాచకుండా చెప్పదలచుకున్నా నన్నారు.

మనకు శంకరాచార్య జగద్గురువుల తర్వాత మాత్రమే వున్నారు. కన్యాకుమారి జగద్గురువుల తర్వాత సాగించి కోట్లకొలది విదేశీయులను ఆశ్చర్యపర్యంతం శిష్యులుగా సంపాదించిన మహావ్యక్తి యుగపురుషుడు వివేకానందుని లోపాలు బయటపెట్టుటలో సందేహించనవసరం లేదుందికోట్ల భారతీయులకు అవమానకరమైన విషయం.

ఈ మధ్య వివేకానంద శతజయంతిఉత్సవములు జరుపుకున్నాం. వివిధ దేశాలలో కూడా జరుపుకున్నట్లు వార్తలు విన్నాం. కాని ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, తెనాలి గ్రామంలో వున్న గోపాలకృష్ణమూర్తిగారుమాత్రం వివేకానందుని వ్యక్తిత్వం గ్రహింపలేక ఆవిధంగామాట్లాడటం మన యిర్కోటి ఆంధ్రులకు అవమానకరమైన విషయం. ముఖ్యంగా ఆ వ్యక్తి మా గుంటూరుజిల్లావాడైనందుకు మేము విచారిస్తున్నాము. ఇప్పటికే యిటువంటి వారి మూలముగా విదేశాలలో భారతదేశపు కీర్తి దెబ్బతిన్నది. అందుచే ఈ మధ్య మనప్రభుత్వం వారు విదేశాలకు పోవువారికి కొంతశిక్షణయిచ్చి పంపుతున్నారు. అదేవిధంగా మన గోపాలకృష్ణమూర్తిగారికి కూడా సరియైన మానసిక పరిపక్వత చేయవలెనని భారతప్రభుత్వమును ముఖ్యంగా ఆంధ్రప్రభుత్వాన్ని కోరుచున్నాను.

మండా లక్ష్మయ్య (నరసరావుపేట).

ఇదేనా మానవతావాదం

ఆర్యా,

తెనాలిలో విదేశాలకు వెళ్ళే శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు చేసిన బాధ్యతారహితమైన ప్రసంగం అన్నిపత్రికలలోనూ వచ్చింది. అందులో ఆయన భారతదేశం మీదా, భారతీయ సంస్కృతి మీదా దుమ్మెత్తి పోయడం జాతీయులందరికీ దిగ్భ్రమ కలిగించింది. అంతేకాదు. భారత దేశాన్ని నిందిస్తూనే విదేశాలలో ప్రచారం చెయ్యబోతున్నా నన్నారు. ఇంతకంటె జాతికి హీనమైన విషయం మరొకటి వుంటుందా???

అన్నిటికన్నా మరొక ఘోరమైనదని స్వామి వివేకానందులను వారు తీవ్రంగా తిట్టడం?? భారతదేశంలో, వివేకానంద శతజయంత్యుత్సవ సమయంలో, అత్యవసర పరిస్థితిలోనే ఇలాంటి ప్రసంగాలు దేశంలో వస్తున్నాయంటే వాటిని అదుపులోపెట్టలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం క్షమించదగ్గవి కావు. స్వామివారిని దుష్టశిక్షులచేత నిందింప జేయడమే వారి ఉద్దేశ్యమైతే ఈ జయంత్యుత్సవ అధికారపు తంతు ఎందుకు జరగాలి ? విశ్వప్రజలకోసం దేహాన్ని త్యాగం చేసిన మహా మానవతావాదినేనా ఈ హ్యూమనిస్టు నిందించడం?? ఇదేనా, మానవతా వాదం? ఇట్టివారినేనా విదేశాలకు పోవడానికి ప్రభుత్వం అనుమతించడం ?? ఈ విషయంపై వెంటనే తీవ్రచర్య తీసుకొనవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

ముదిగొండ శివప్రసాద్ (హైదరాబాద్)

ఆవులవారి దోరణి

ఆర్యా!

ఎందరో మహానుభావులు ఏవేవో కారణాలను పురస్కరించుకొని విదేశాలు సందర్శించుకొని పవిత్రానుభూతులతో తిరిగివస్తున్నారు. భవతు. ఆ వెళ్ళిన, వెళ్ళుతున్నవారి కందరికీ తమదేశం మీద భక్తి, తమజాతి అంటే ఆదరమూ, ఉండవలసిన కనీసఅగత్యం ఉన్నది. ఆ అవసరం ప్రస్తుతం యావద్భారతజాతిఅంతానచిరకాలంక్రిందటనే సముపార్జించుకున్న ధర్మస్వాతంత్ర్యాన్ని ఒక ముష్కరజాతి నవాలుచేస్తుండగా జాతిమొత్తం ఏకోన్ముఖమై నిలిచి ప్రతిఘటించి, పోరాడవలసిన అత్యంత క్లిష్టపరిస్థితులలో మరణా వేరుగా ఉంటుందని పునరుచ్చరించవలసిన అగత్యం లేదు. అట్టి తరుణంలో దేశంలోనే ఎంతోసామ్యం ప్రదర్శించవలసిఉండగా, పై దేశాలకు వెళ్ళి యావద్భారతజాతికి ప్రాతినిధ్యం వహించవారెట్లా ప్రవర్తించవలసిఉంటుందోనన్న విషయం ఈ పెద్దలు విస్మరించడం యావద్భారతజాతిని అవమానించడమే.

విదేశాలలో పర్యటించనున్న ఆవులవారు భారతీయుడై జన్మించినందుకు సిగ్గుపడుతున్నారట. ఏకైక భారతజాతిచే మాత్రమే కాదు, విశ్వవిశ్వము చే మానవమహామేధావితపరంకోటి నందుకొన్న పరమోదాహరణంగా అద్వైతవేదాంత సిద్ధికి ప్రప్రథమ ప్రమాణంగా పేరాణవము అందుకొంటున్న మహా ప్రవక్త వ్యక్తి, జగదారాధ్యుడు అయిన వివేకానందుడు ఏదో బజారు మనిషిగావిర్తించడానికిగొంతెత్తి ఘోషించడానికి వెనుదీయ నన్నారు. జాతిస్వాతంత్ర్యాన్ని సంస్కృతినీ పరిరక్షించుకోవలసిన తరుణంలో ఇలాంటి ప్రసంగాలు ఇక్కడే చేసినవారు పై దేశాలలో ఏమి చేయరు ? వారికి విదేశాలకు వెళ్ళడానికి ప్రభుత్వం అనుమతి ఎట్లా ఇచ్చింది ? అనవసరంగా కమ్యూనిస్టులందరినీ అనుమానించడం కంటె ముందు యిలాంటివారి నందరినీ తగు కట్టుదిట్టాలలో ఉంచడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం.

పాటిల సత్యనారాయణరెడ్డి, ఎం.ఏ., ఆంకంపల్లి.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య

హైదరాబాద్, ఆగస్టు 16:— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఇక్కడనుంచి మంటశాలకు బయలుదేరి వెళ్లారు. ఆగస్టు 22 వ తిరిగి ఆయన ఇక్కడకు వస్తారు.

ఆంధ్రప్రభ కళా సాహిత్య విజ్ఞాన వేదిక

గాంధీ పథం
ప్రభాకర్‌జీ డైరీ నుంచి

తులసి పూజ

ఆశ్రమంలో పాయిఖానాలను శుభ్ర పరచటమనేది ఒక పవిత్ర కార్యంగా భావింపబడుతూఉండేది. అవి అక్కడ రెండు వరసలుగా ఉన్నాయి. ... చెక్కలతోటి, ... నిర్మించారు. ఒక రోజు ఒక వరుసను, రెండవ రోజు రెండవ వరుసను ఇలా బాగు చేస్తారు. ఒక వరుస శుభ్ర పరిచేనాడు రెండవ వరుస ఉపయోగంలో ఉంటుంది. ... పద్ధతి ... పెట్టారు. ప్రతి ... రెండు బాల్చీలుంటాయి. ఒకటి, 'ఏకటికి', రెండవది 'రెంటికి', ... ఉంటుంది. ఒకటో ... చెప్పేవారు.

బాపూజీ కుటీరంలోని పాయిఖానాను ... ఎవరో తెలుసా? ... పత్రికలు, పుస్తకాలు చదువుతారు. ఇదే అలవాటు ఆశ్రమ వాసులు కూడా నేర్చుకొన్నారు. వార్తా పత్రికలూ, పుస్తకాలూ పట్టుకు వెళ్తారు కొందరు.

క్రొత్తగా ఆశ్రమానికి వచ్చినవాళ్ళకు — ... మొదట పాయిఖానాల పరిశుభ్రం పని ఇస్తారు. ఇది ఒకపరీక్ష! ఆశ్రమానికివచ్చేవారి అందర్నీ పరీక్షించే గీటురాయి. బాపూజీకి ఎంతో ప్రియతమమైనది. 'సబర్మతినుండి సేవాగ్రాం దాకా' వారి ... స్వయంగా చేస్తూండేవారు. ... 'సేవాగ్రాంలో కొన్ని సంవత్సరాలపాటు చేశారు. అప్పుడప్పుడు ... సమావేశాలలోనూ, ఇతర సమావేశాలలోనూ, పాయిఖానాల నేపథ్యంగా వాడవలసిందీ మెరుగైన విధానాలను ఆశ్రమవాసులద్వారా అందరికీ తెలియపరుస్తుంటారు.

యువకుడైన డాక్టర్ ఓం ప్రకాశ్‌గుప్త (ఎం. ఏ., ఎల్. ఎల్. బి (డి.లిట్) బెనారస్ విశ్వవిద్యాలయంనుండి నరాసరి ఆశ్రమానికి వచ్చారు, ఆకాలంలో. గాంధీజీని అడిగి, సఫాయి పనిలో శిక్షణపొంది, తాను చేస్తూ ఇతరుల చేత చేయిస్తూ ఉండే వారాయన. ఇలా పని చేస్తూ ఉండగా ఆయనకొక ఆలోచన తట్టింది.

ప్రతిఇంటిలోను తులసిమొక్క వేస్తారు. తులసిపూజ చేస్తారు. పాయిఖానాను దూరంగా పెడతారు. ఎందుచేత? అదేదో హేయమనే తాత్పర్యంలోనేకదా అలా చేస్తారు? ఆశ్రమంలో రెండు పాయిఖానాల వరుసల మధ్య తులసి మొక్కనునాటి, దానిని పూజా ప్రదేశంగా రూపొందించాలనే ఆలోచన ఆయనకు స్ఫురించింది. ఈ ఆలోచనను ఆయన ఆశ్రమవాసులలో వెదజల్లాడు.

వారిలో దానికి స్థానం దొరకలేదు సరికదా తిరస్కారం, వ్యతిరేకత ఎదురైనవి.

ఆ రోజులలో బాపూజీ ఆశ్రమంలోనే ఉన్నారు. శ్రీగుప్త తన ఆలోచనను బాపూ

[మిగతా 7 వ పేజీలో]

కలకండ కవితతో కలకాలం నిలిచే కవి గౌరన

శ్రీ హరి శ్రమరాంబికా
దయామృత రస బిందువు
కవి హృదయాకాశంలో చిందింది—
శంకర కటాక్ష కిరణ రేఖ
ఆ అమృత బిందువును సోకి
రమణీయ కవితా సురచాప
వక్రరేఖయై మెరసింది—
ఆ కవి — గౌరన
ఆ కావ్యం — హరిశ్చంద్రోపాఖ్యానం.

ఇతడు శ్రీనాథ యుగానికి చెందినవాడు. ఒక శతాబ్దిలో కొందరు కవులు పుడతారు. ఒక్కొక్కరిది ఒక్కో మార్గం. అప్పటి వంటా ఏవిధ మార్గంలోనో ఏదో ఒక దానికి చెంది ఆ త్రోవ లోనే నడచిపోతారు. దానినా విలబడతాడు, ... ప్రత్యేకవ్యక్తిత్వంతో ఒక క్రొత్త త్రోవ తొక్కుతాడు

శ్రీ ఇంద్రగంటి భానుమూర్తి

క్రొత్త గొంతువిప్పుతాడు. అందరిలోనూ విడిగా వెలుగుతూ ప్రతిభావంతుడుగా నిలుస్తాడు. అలాంటి వాడు ఈ గౌరన.

ఇతని కాలం నిర్ణయమైంది. ప్రతిభావంతులైన పూర్వకవులెంతో రచన సాగించారు. రాబోయే ప్రబంధయుగానికి మార్గదర్శకంగా ఆనాటికి ... ప్రబంధస్వరూపానికి చక్కని రూపురేఖలు తీర్చి దిద్ది ప్రబంధ రచనకు ప్రస్తుత విన్యాసం ... రచనలు చేసిన శ్రీనాథమహాకవి ఉన్నాడు, జక్కన, అనంతుడు, పినవీరన ప్రభృతులు ఉన్నారు.

అనువాద రీతిలో, వృత్తాల ఎత్తుగడలో, సీస రచనలో, వృత్త రచనలో వాని విరుపులలో, పదాల ప్రవాహింపులో క్రొత్త తెరువులు వేసి యుగ పురుషుడుగా నిలిచాడు శ్రీనాథుడు. రచనా వస్తువునెన్నుకోవడములోనూ, ప్రాబంధికరచనా విధానంలోనూ ప్రత్యేక వ్యక్తిత్వంతో రచన చేశారు అనంతాదులు. పీరంధరాలు తమ గ్రంథాలను పద్య గద్యాలలో ప్రబంధ పద్ధతిని రచించారు. అందరూ ... కాని పిలుచేసింది ప్రబంధ పద్ధతి రచన. శ్రీనాథ మహాకవి మహా ప్రతిభావంతంగా ఈ పద్ధతిరచన చేసి ఉండడంవల్లనాయన ప్రభావం వీరందరి మీదా ఏదో రకంగాపడింది. సీస రచనలో, వర్ణనా విధానంలోనో, సంస్కృతవాఙ్మయంలోని సుందర కావ్య ఖండాలను తమ గ్రంథాలలో స్వీకరించడంలోనో, ప్రయోగ వైచిత్రిలోనో, తెలుగు పలుకుబడి, లోకోక్తి — వినియోగంలోనో ఆ మహాకవిబాటు ఏదో విధంగా వీరిమీదికి వచ్చింది. ఈ విషయాన్ని గౌరన గుర్తించాడు. ఆకాలంలో, ఆమార్గంలో రచన చేసిమెరగడంకన్నా మరియొక మార్గాన్ని ఎన్నుకొని ఆ రచనా విధానంలో తన ప్రత్యేక వ్యక్తిత్వ ముద్రవేసి తానుగా విడిగా నిలబడాలనుకొన్నాడు. పద్య గద్య వాసన లేని దేశి ఛందస్సు ద్విపదను దీనికి అనువుగా ఎన్నుకొన్నాడు. ద్విపద అన్నపదం సంస్కృతంగావచ్చుగాని ఇది తెలుగుల స్వంత ఆస్తి. తెలుగుల పాలిటి అనుష్టుప్పు. దేశి ఛందస్సును గ్రహించినప్పుడు, తెనుగు నుడికారం తెలుగు పలుకు పొందిక, జాతీయము, చిన్న చిన్న మాటలతో అర్థ గౌరవయుక్త రచన— దానికి ఆయువుపట్టని గౌరన గమనించాడు. ఆ హృదయాన్ని తన ద్విపద కవితా రచన సాగించాడు. పురాణ ద్విపదలు, రంగనాథ రామాయణం, పల్నాటి వీరచరిత్ర—ఇన్నీ వచ్చినవి, కాని రచన ల్యాణ్య ద్విపదకే తదధినాయకుడు.

కావ్యవస్తువు

శ్రీనాథునితో దీటు కావాలి, తన ప్రత్యేకత, వ్యక్తిత్వంచూపించాలి గౌరన తహతహ కనిపడుతుంది. శ్రీనాథమహాకవి పద్యాల ... వర్తులలో వాగ్దైన ఆడితప్పని సంరాడు ... శృంగారనైషధుసడిపితే, గౌరన కూడా పద్యాల ... వర్తులలో వాడే అయిన హరిశ్చంద్రుణి ఎన్నుకొని హరిశ్చంద్రోపాఖ్యానం చేశాడు.

ఇతని కావ్య వస్తువు ఆ హరిశ్చంద్రుని కథ. స్కాంద పురాణ హరిశ్చంద్ర కథఇతని హరిశ్చంద్రోపాఖ్యానానికి మూలం. హరిశ్చంద్రకథ ప్రత్యేక కావ్యంగా తెనుగులో మొదటవచ్చింది ఇదే. దీని తరవాత వచ్చిన శరభకవి, శంకరకవి మొదలైన వారి హరిశ్చంద్రోపాఖ్యానాలన్నీ ఇతని అడుగు జాడలనే అనుసరించాయి. సంస్కృతంలో ఈ కథ ఋగ్వేదానికి చెందిన ఐతరేయబ్రాహ్మణంలో ఉంది. ఆ కథకీ దీనికీ పోలిక లేదు. అందులో హరిశ్చంద్రుడుసత్యవ్రతుడుకాడు. మార్కండేయ పురాణంలోనూ ఉంది ఈ కథ. దానికి, ఇతని కథలోని పేర్లకీ, కొన్ని సంఘటనలకీ తేడా లున్నాయి. అన్నింటకంటే స్కాందపురాణ గత కథే ఇతని హరిశ్చంద్రోపాఖ్యానానికి మూలం. కావ్య వస్తువుని ఎన్నుకోవడంలో కూడా గౌరన తన ప్రత్యేకత నిలబెట్టుకొన్నాడు. పాత్ర చిత్రణానికి, రసచిత్రణానికి,వర్ణనాలంకారికాది చిత్రణాలకన్నింటికీ మేలైనకథఇది. పాత్ర రసచిత్రణలకు చక్కని సంఘటనలుగల కథ, శిథిలత్వం లేకుండా బిగువుగా చక్కనైకసాగుతుంది. తనకాలపు కవులందరికంటె కూడా కావ్య వస్తువు గ్రహించడంలో మేలైన వస్తువునెన్నుకొన్నాడు. కావ్య వస్తువు నెన్నుకోడంలో ఇతని కాలపు ఇతర కవులురకరకాలుగా ఎన్నుకొన్నారు. అనంతుడు రకరకాల కథల్ని గుచ్చి యెత్తి భోజరాజు పర్వ బుల గోష్ఠిలో కథల్ని చెప్పేటట్లుగా చేశాడు. భోజరాజీయమన్నది. జక్కన విక్రమార్కుడు కేంద్రంగా అతని సాహస కృత్యాలను తెలిపే రకరకాల కథలు కూర్చి విక్రమార్క చరిత్ర చేశాడు. కొంతమంది సంస్కృత కావ్య నాటకాల వస్తువుగా స్వీకరించారు. పురాణ ఖండాలను స్వీకరించారు. వీరిలో చాలామంది వస్తుసృష్టికన్నా కవితా చమత్కృతి మీద దృష్టి ఎక్కువగా ఉంచి రచన సాగించినట్లు తోస్తుంది.

పాత్ర చిత్రణం

తెలుగు గడ్డమీద ఊపిరిపీలుస్తూ మసలే సజీవన మూర్తులైఉంటాయి గౌరనపాత్రలు. తెలుగు ఊళ్ళల్లో ఎదురయ్యే అప్పువసూలుకానికి వారు పేరు నక్షత్రకుడు. పరమకోపి వివత్తైనా ఉంటే 'హాఁ విశ్వామిత్రుడయ్యా'అంటాడు తెలుగు వాడు. అంతటి సజీవమైన పాత్రలు అతనివి.

ఇతను పాత్ర చిత్రణంలో అవలంబించే పద్ధతులు—(1) పాత్ర బాహ్యమూర్తి ... గణాలను వర్ణనాత్మకంగా కళ్ళకి కట్టేటట్లు చిత్రించడం. (2) పాత్ర ... వ్యక్తిగత లక్షణాలను సంఘటనలలో, సంభాషణలలో కొట్టవచ్చేటట్టు నిరూపించడం. (3) ఇతర పాత్రల చేతనే ఆయా పాత్ర వ్యక్తిత్వాలను చిత్రింప జెయ్యడం. జాతి సంప్రదాయంతో, భాష యొక్క నుడికారంతో, పలుకుబడిలో పాత్ర చిత్రణంచేస్తే ఆ పాత్ర పాఠకుడి మనస్సుకు దగ్గరగా వస్తుంది. కంటికి ... సజీవంగా నిలుస్తుంది. గౌరన అట్లాచేశాడు.

"తనువెల్ల సత్యంబు, తలపెల్ల కరుణ
పనులెల్ల ధర్మంబు, పలుకెల్ల ప్రియము.
బొంకు నాలుకకు జేర్పుట రాని వాని."

హరిశ్చంద్రమూర్తిని ఎదు ... ము ఎదుటపెట్టాడు. అతిండెంతటి సత్యవ్రతుడో, ఎంతటి కరుణామూర్తో, ధార్మికుడో, బొంకు అంటే అతని దృష్టిలో ఎట్టిదో ఒకటి కథలో సంఘటనాత్మకంగా నిరూపిస్తాడు. హరిశ్చంద్రుడు సత్యంకోసం పడిన పాట్లన్నీ ఒకటీ అతిసహజంగా వివరిస్తాడు. మానవ మనస్సు పలు బలహీనతలతో కూడుకొన్నది. మనిషి దౌర్బల్యాన్ని అతిక్రమించి మనిషి నిలబడగలిగినా దాతి ఉత్తమమానవమూర్తి కాగలడు. హరిశ్చంద్రుడుకూడా ఈ సత్య వ్రతపరీక్షలో కొన్ని కొన్ని సమయాల్లో బలపడిపోతుంటాడు. అలాటి బలహీన పరిస్థితుల్లో అతని ఇల్లాలు అతనికిమానసికధైర్యంఇచ్చిప్రోత్సహిస్తుంటుంది. సత్యవ్రతపరీక్షలో వచ్చే ఒడిదుడుకులన్నిటి లోనూ నడుస్తూ, బలహీనసమయాలను నెట్టుకొంటూ సత్యవ్రతంకోసం పలుపాట్లుపడ్డ ఉత్తమమానవమూర్తిగా హరిశ్చంద్రుణ్ణి చిత్రించాడు. శ్రీనాథుని కవితారసోర్ణవంలో ఆయన పాత్రలు, వ్యక్తిత్వాలు మునిగిపోతుంటాయి. ఆయన కవితావైభవంపైపై పాఠకుని మనస్సు మొగ్గిపోతూంటుంది. గౌరన పాత్రచిత్రణంలో కూడా ప్రత్యేకశ్రద్ధ చూపించి పాత్రమూర్తులను కళ్ళకి కడతాడు. అన్నివైపులా సమదృష్టిలో శ్రద్ధ తీసికొంటూ చేకవి.

ఇక చంద్రమతి—(అగ్నిలో ఉరికేముందు)

మదిలోన, వాక్కున, మరి చేతలందు
వదలక పతిభక్తి వరలుదునేని
... ...
పరమశీలుఁడవై ప్రాణదానంబు
గరుణమై ... వక్రతకున కోపగి
మునినాథుబుణమున మునిగిపోకుండ
మనుమనేలు గొడుకును మరికావు'

మసునట్టి ఉత్తమ ఇల్లాలు ఈమె. సత్యవ్రత పరీక్షలో అడుగడుగునా చంద్రమతిని విజయ్మైన అర్ధాంగిగా చిత్రించాడు గౌరన. చంద్రమతే లేకపోయినట్లయితే విశ్వామిత్రుని మహేంద్రజాలంలో విభ్రాంతుడై హరిశ్చంద్రుడు ఓడిపోయేవాడేమో అనిపిస్తుంది.పతిశీల, ధీరహృదయ క్షమామూర్తి, గంభీరమానస, ఆర్య గృహిణి ఇతని చంద్రమతి. ఈ అన్నకష్టాలలోనూ హరిశ్చంద్రుడికి తల్లిగా, భార్యగా, నెచ్చెలిగా, మంత్రి, అయి—లాలించింది, సేవించింది, సేదదేర్చింది, ఆలోచనలు చెప్పి సత్పథంలో నడిపించింది. ఈమె మహాపతివ్రత. ఆ విషయాన్నిగురించి కవి మాటాడడు. దానాన్నిసంఘటనలలో ఆమె శీలాన్నవ్యక్తాన్ని పాఠకుడే గుర్తించి అద్భుతపడే టంత సొగసుగా చిత్రిస్తాడు కవి. ఆ సంఘటన చూసిన పరమశత్రువు విశ్వామిత్రుడే నోరారా పతిభక్తి ఔన్నత్యాన్ని కీర్తించి ఆమె పతిభక్తి ముందు తన తపశ్శక్తి నిర్వీర్యం అనుకొంటాడు. అమె పాతివ్రత్యపువన్నెకు విశ్వామిత్రుణ్ణి గీటురాయి చేస్తాడు కవి.

విశ్వామిత్రుడు—

'ములు కల తపసి'—హరిశ్చంద్రునిదృష్టిలో.
'కపట నాటకుడు'—చంద్రమతి మాట.
'కుటిల కౌశిక తీవ్ర కోపాగ్ని శిఖల
బెటబెట ప్రేలక ప్రిదిలిపోవకమె'
—నక్షత్రకుడు.
'కడగి ఏనుగుమీద కంచంబు పెట్టి
కుడుపగా జూచు కక్కుర్తిగాడు'
—ప్రజలమాట.

హరిశ్చంద్ర చంద్రమతులలాగేకథలోని ప్రముఖ వ్యక్తి ఇతడు. ఋషియైన ఈయనలోఉండే రాజసం, మొండి పట్టుదల, ఆవేశయుతమైన క్రోధం, తొందరపాటుతనం, ఇన్నింటిని మించి అంతర్వాహినిగా పారే వసిష్ఠునిమీది ఎనలేని కోపం—వీని అన్నింటిని వసిష్ఠ విశ్వామిత్రుల కలహంలో, వారిసంభాషణంలో, ప్రతిజ్ఞల్లో, మిగిలిన కథాసంఘటనల్లో అతిసహజంగాచిత్రించు కొంటూ వెడతాడు. విశ్వామిత్రపాత్రవిషయంలో ఆయన మనస్తత్వచిత్రణంతోను, గుణగణాలచిత్రణతోనే విశ్వామిత్రుని మన ...కి కళ్ళకట్టు చిత్రిస్తాడు. రామాయణ విశ్వామిత్రుడు బ్రహ్మర్షిత్వాన్ని సాధించి సత్వ మూర్తి అయిన వఖానీయుడు. వసిష్ఠుని ఆశ్రమానికి అతిథిగావచ్చి, గోవుకోసం తగవుపడి వెళ్ళిపోయి వసిష్ఠునిలా ఋషికావడంకోసం యత్నించేసే తొలిదశలలోని రాజసప్రవృత్తిగల విశ్వామిత్రుణ్ణే గ్రహించి గౌరన తెలుగుల మనస్సుకు హత్తుకునేలా స్పష్ట రూప చిత్రణం చేశాడు. ఇక్కడ వసిష్ఠుడు—కలహంలోనూ, ఇంకొక్క మాటా మాత్రమే వచ్చినా, వసిష్ఠమహర్షిని పురాణప్రసిద్ధమైన సత్వమూర్తిగా, బ్రహ్మర్షిగా చిత్రించాడు. "కులపతి బాసిన, గొడుకుబోయిన, తలమీద వచ్చిన..." ... విశ్వామిత్ర కలహంలో వసిష్ఠమహర్షి అన్న ఈ మాటలునదవగానె 'ఋషిదారం ...' ... వ్యంగ్యపరచడమేకాక భావికథా సూచనం కూడా చేశాడు కవి.

నక్షత్రకుడు—'కుదరలేదు పీనుగుతోడిజాగరము
నిదు, నేడు ముఖముర నెత్తురు ద్రాగి
కొని, గుల్ల పలుకక కొలకికి రావు.
... ...'

(మిగతా 8 వ పేజీలో)

"విశ్రాంతి"
—చిత్రకారుడు: వెలటూరి పూర్ణానందశర్మ

ఖాజురాహో శిల్పం —వెలూరి రాధాకృష్ణ

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ:
సాహిత్యవేత్తలకు సహాయ సన్మానాలు

కొంతమంది అకాడమీలో సభ్యత్వం దొరకడమే ఒక గౌరవంగా భావిస్తే కొందరు సభ్యులయినందువల్ల సంస్థ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయని అకాడమీ భావించవచ్చును. అయితే సభ్యత్వ సంఖ్య అరవైమూడుకు పరిమితం కావడంవల్లా, తదితర కారణాలవల్లా రాష్ట్రంలోని ఉద్దండు లందరికీ సముచితస్థానాలు కల్పించడం వీలుకాదు.

"బాగా చెప్పుకోదగ్గ గొప్ప రచనలు చేసిన వ్యక్తికి రచయితల సేవను గుర్తించడానికి, పారితోషికాలిచ్చి సత్కారాలు చేయాలి" అనేది

రచన: ఆరుద్ర

అకాడమీ ఆశయాలలో ఒకటి. దీనిని ఈ ఆరేళ్ళలోనూ అకాడమీవారు ఏవిధంగా నెరవేర్చారో పరిశీలించాలి. ఇప్పటికి అకాడమీవారు అయిదుగురు రచయితలకు సహాయం చేశారు.

పల్లెపదాలూ, సామెతలూ, నుడికారాలూ సేకరించడానికి రమారమి జీవితమంతా ధారపోసి ఒంటిచేతిమీదుగా ఎంతో పాటుపడుతున్న శ్రీ నేదునూరి గంగాధరంగారికి అకాడమీవారు వెయ్యినూట పదహార్లు ఇచ్చిసత్కరించారు. ఇదిహర్షించ దగ్గ మంచిపని. గంగాధరంగారి కృషిని గుర్తించినా, వారి సంకలనాన్ని పూర్తిగా అకాడమీవారు వినియోగించుకొననందుకే మనం బాధపడాలి. అకాడమీవారు ... ఒక ... సంపుటిలో గంగాధరంగారిని ... ఏ కారణంచేతనో ఆయన సేకరించినసామెతలలో సగంభాగాన్ని కూడా వాడుకొనే అవకాశాలు రాలే అకాడమీవారు ప్రచురించిన సామెతల పుస్తకం అసమగ్రంగానే వుంది. ఒక సారస్వత సేవకుడికి సహాయాన్ని తాము పొందలేకపోయినా అతనికి కొంత సహాయం చేసినందుకు అకాడమీ వారిని మనం అభినందించాలి.

ఉద్గ్రంథాలు ... సమర్థుల ... పోటీపెట్టి ... పుస్తకానికి వెయ్యి రెండు వేల రూపాయలు బహుమానం ఇవ్వాలని అకాడమీవారు నిశ్చయించుకున్నారు. 'తెలుగుభాషలోని ఛందోరీతులు' అనే విషయంపై ఒక ఏఢాది పోటీ పెట్టారు. అందులో ముగ్గురు పాల్గొన్నారు. గిడుగు సీతాపతిగారి పుస్తకానికి రెండు వేల రూపాయలు బహుమానమిచ్చారు. మిగతా యిద్దరి పుస్తకాలూ బహుమానానికి అనర్హమైనా ప్రకటించదగినవని అకాడమీవారు భావించి చెరొక వెయ్యిరూపాయలూ పుస్తక ప్రచురణ నిమిత్తం ఇచ్చారు. ఆ ధనసహాయంతో రావూరి దొరస్వామిశర్మగారూ, సంపత్కుమారాచార్యగారూ తాము వ్రాసిన 'తెలుగు భాషలోని ఛందోరీతులు' ప్రకటించగలిగారు. బహుమానం పొందిన గ్రంథంకన్నా ఈ రెండూ కొన్ని విషయాలలో మెరుగని కొందరు పండితులు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి అభిప్రాయాలు రావడం ఎంత సహజమైనా ప్రకటనార్హమైన పుస్తకాల నిమిత్తం అకాడమీవారు ధనసహాయం చేయడం ప్రశంసనీయమే.

సంస్థను సంస్థాపించాక ప్రప్రథమంగా అకాడమీవారు పెట్టిన పోటీ విషయం 'నన్నిచోడుని కవిత్వం'. ఆ శీర్షికతో గ్రంథం వ్రాసి వేదం వెంకటరాయశాస్త్రిగారు బహుమానం పుచ్చుకున్నారు. తిమ్మావఝుల కోదండరామయ్యగారూ మొదలైనవారు 'కవిరాజ శిఖామణి'వంటి గ్రంథాలను స్వంతంగా ప్రచురించారు. నన్నిచోడుని పదప్రయోగకోశాన్ని అకాడమీవారే ప్రచురించారు. ఈ మహాకవి గురించి ఎవరెన్ని పరిశోధనలుచేసి, వ్యాసాలూ, గ్రంథాలూ ప్రకటించినా ఇంకా ప్రచురించవలసినది ఎంతో వుందని అకాడమీవారు భావిస్తున్నట్టుంది. అందుచే 'నన్నిచోడుని ...' ... ప్రకటించడానికి వేదాల తిరువెంగళాచార్యులుగారికి అకాడమీవారు వెయ్యిరూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఇది కూడా హర్షించదగ్గ విషయమే.

పాతే హిందీలో మైథిలీశరణ్‌గుప్త రచించిన 'కిసాన్' అనే కావ్యానికి 'హాలికుడు' అని శ్రీమతి ... తెనుగుసేత చేశారు. ఆ గ్రంథాన్ని ప్రకటించడానికి అకాడమీ వారు ... రూపాయలు మంజూరు చేశారు.

(మిగతా 8 వ పేజీలో)

శంకరోన్మీలిత గీతాతత్త్వము

రచన: శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, భగవద్గీతలు ఈ మూటికిని ప్రస్థానత్రయమని పేరు. ఉపనిషత్తులు వేదములకు అంతిమభాగములు అయినందున వీనిని వేదాంతములనియు అనుచున్నారు. ఈ ఉపనిషత్తులు జగత్తును, జగత్తుయొక్క మూలకారణమును, జీవుని, ఈశ్వరుని—ఆ జీవేశ్వరుల పరస్పర సంబంధమును, బంధము, మోక్షము మొదలగు తాత్త్వికాంశములను వివరించుచున్నవి. ఉపనిషత్తులలోని తత్త్వమునకు బ్రహ్మవిద్య యనియు పేరు ఉన్నది. ఉపనిషన్మంత్రముల అర్థమును విశదీకరించుటకై బ్రహ్మసూత్రములు. ఈ బ్రహ్మసూత్ర గ్రంథమును ఉత్తరమీమాంస, బ్రహ్మమీమాంస, శారీరకమీమాంస అనియు అందురు. బ్రహ్మసూత్ర ప్రణేత బాదరాయణుడు. భగవద్గీత భారతాంతర్గతము తత్త్వగ్రంథము. ఈ మూడు గ్రంథములకు ద్వైత, విశిష్టాద్వైత, అద్వైత పరములుగా భాష్యము లున్నవి. శంకరాచార్యుల వారు ఈ ప్రస్థానత్రయమునకు అద్వైత పరముగా భాష్యములు వ్రాసినారు. ప్రస్థానత్రయహృదయము అద్వైతార్థప్రతిపాదనమే అని శంకరుల సిద్ధాంతము. ఆ సిద్ధాంతమునే శంకరులు తాము వ్రాసిన సర్వగ్రంథములలోను ప్రతిపాదించియున్నారు. "గీతాశాస్త్రము సమస్త వేదార్థ సారసంగ్రహభూతమైనది, దుర్విజ్ఞేయమగు నర్థము కలది. దీనిని సరిగా అర్థముచేసికొన లేనివారికొరకు నేను సంక్షేపముగా వివరణము చేయుచున్నాను" అని శంకరులు ఉపోద్ఘాతములో వ్రాకుచ్చియున్నారు. శాంకరదృష్టివిధానట్టి గీతాతత్త్వమెట్లు విపులమైనదో ఈవ్యాసములో సంగ్రహముగా తెలిసికొందము.

ఉపనిషత్తు అని ప్రసిద్ధి వడసిన వేదాంతములలో ఏ పరమార్థము రహస్యముగను, దురవగాహముగను, విపులముగను ప్రస్తావింపబడినదో ఆ అర్థమునే సంగ్రహముగను, సంపూర్ణముగను, సులభముగనుబోధించుట గీతామాతకుఇష్టము. కృష్ణగోపుడు ఉపనిషత్తు అనెడి గోవులనుండి పిదికినదే గీతాక్షీరము కావున, ఉపనిషదర్థప్రతిపాదకమే గీత యనుట సుప్రసిద్ధము (సర్వోపనిషదో గావః.......).

కావుననే కృష్ణయోగీంద్రుడు క్రొత్తగా తాను యర్థమును ఉపదేశించుట లేదనియు, సృష్ట్యాదికాలమునందే తాను ఈ యోగమును సూర్యునకు ఉపదేశించినట్లును, ఆ సూర్యుడు మనువునకును, అతడు ఇక్ష్వాకువునకును ఉపదేశింపగా, పరంపరాప్రాప్తమగు దీనిని రాజర్షులు ఎరింగియున్నారనియు, నాలుగవ యధ్యాయము నందు ఆరంభమునవే నుడివియున్నాడు. ఆత్మతత్త్వమునకు నీ బ్రహ్మవిద్య క్షత్రియ పరంపరప్రాప్తమనుటకు ఛాందోగ్యోపనిషత్తుకూడా ప్రమాణమై యొప్పుచున్నది.

"తద్ధైతద్బ్రహ్మా ప్రజాపతయ ఉవాచ
ప్రజాపతి ర్మనవే మను: ప్రజాభ్య:"
—ఛాందోగ్యము 3 అధ్యా. 11ఖండము.

కృష్ణచంద్రుడు దీనిని అపూర్వముగా ప్రకాశింపజేయలేదు కావుననే—కాలక్రమమున నష్టమైన ఆ సనాతనయోగమునే తానిపుడు స్పష్టమొనర్చినాడు కావుననే ఇదికృష్ణకర్తృకమై "కృష్ణగీత" కాక భగవత్కర్తృకమగు భగవద్గీతయైనది. భగవంతునిచే గానము చేయబడినదేకదా భగవద్గీత. ఈ భావము "పరమార్థజ్ఞానము అవినాశియు, సనాతనమును" అనుటకు గూడ తోడ్పడుచున్నది. భూత భవిష్య ద్వర్తమాన కాలములందు టున్న మానవకోటిసంతరణమునకు ఏ జ్ఞానవిజ్ఞానములు ఆవశ్యకములో, ఆ జ్ఞానవిజ్ఞానముల భాండారము శాశ్వతమైనదై పరగి సకల జగన్నాథుడగు భగవానునిచే గానము చేయబడుట సర్వులకు అభీష్టము. ఇయ్యది కృష్ణగీతయో, విష్ణుగీతయో, బ్రహ్మగీతయో, శివగీతయో అగుచో దానిపై కొందర కనురాగమును, కొందరకు ద్వేషమును, మరికొందరకు ఔదాసీన్యమును కలుగవచ్చును. అట్లుకాక, సర్వబ్రహ్మాండముల సృష్టిస్థితిలయములకు కారణభూతమైన శక్తికి విధేయమైనదియు ... అట్టి భగవద్బద్ధముచే చెప్పబడినది ... ఈ ఘర్మము గానముచేయబడినదనుట సమంజసము కాదా! కావుననే గీత విశ్వజనీనమైన మానవ ఏకతారక తత్త్వగ్రంథముగ మహాభాగ్యమునకు నోచుకొన్నది, సర్వమానవులచేతను పరమారాధ్యముగా ఆరాధింపబడుచున్నది.

ఉపనిషత్తుల సారమే గీతలో ప్రవచింపబడినదని చెప్పికొంటిమిగావున, ఉపనిషత్తుల యర్థమును సూత్రప్రాయముగానైనను తెలిసికొన్నగాని, వానిసారమేయగు భగవద్గీతలోని యభిప్రాయము మనకు బోధపడదు. కాబట్టి ముందు ఉపనిషత్తుల యభిప్రాయమునుగూర్చి సంగ్రహముగ పర్యాలోచింతము.

జీవుడు సచ్చిదానంద స్వరూపుడయ్యును అనాద్య విద్యాసంబంధముచేత ... తన స్వస్వరూపమును మరచి ఆత్మవిస్మృతి పాలైనాడు. ఇట్లు ఆత్మస్వరూపమును ... ఆ జీవుడు తన స్వరూపమును ఏ దేహాదిసర్వమే యను భ్రాంతికి లోనాయెనో, ఆ శరీరమును, దాని సంబంధమునే పుత్రమిత్రకళత్ర బాంధవాదులను ... కును, తన సర్వస్వమును ... ఆ కర్మఫలములను ... చక్రమున బడి తిరుగుచున్నాడు.

జీవుడు గాఢనిద్ర లోనుండి ... భ్రాంతిరూపమగు ఈ యజ్ఞానమును నిద్రతో పోల్చవచ్చును. నిదురించుచున్నవ్యక్తి ... కలలను గాంచుచు, అందు ... సుఖదుఃఖములకు లోనగుచున్నాడు. అవిద్యాకామకర్మములకు వశుడైన జీవుడును కలలంటిదేయగు జగమునందే మునిగి, అహంకార మమకారములు అనెడి త్రాళ్ళచే కట్టబడి ... సుఖదుఃఖములకు ... స్వప్నజగములో తన్నుకొనువానిని మేల్కొలిపి "ఇవి యెల్లయు, కలలోనివి ..." ... బోధించినగాని, అతడు జాగ్రత్తుంచదమునకు వచ్చి, తన స్వరూపము నెరింగి, దానికి దగిన కార్యముల నొనర్పజాలనట్లు, అజ్ఞాన నిద్రలోనున్నవాడును దివ్య ప్రబోధముచేత మేల్కొలుపబడి, స్వస్వరూపోపదేశమునందినగాని, అవిద్యా కామకర్మ వాసనల నుండియు, అహంకార మమకారములనెడి పాశములనుండియు విడువబడి స్వతంత్రుడై ఆత్మోన్నత కార్యక్రమమును ఆరంభింపజాలడు. ఈ విధముగ మేల్కొల్పును పొడి, జగత్స్వప్నమునుండి జీవుని మేల్కొలిపి పారమార్థికప్రపంచము లోనికి ఉద్ధరించి, సచ్చిదానందఘనమగు నాతని దివ్యస్వరూపమును జూపి,దుఃఖదూరమును,నిరుపద్రవమును, నిత్యబుద్ధముక్తస్వభావమును నగు స్థితిలోనికి తెచ్చుట వేదాంతములయొక్క ప్రధానధ్యేయము.

ఉపనిషత్తులలోని గంభీరమగు నీ దివ్యప్రబోధమే "ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్యవరాన్నిబోధత!"— లెండు, మేల్కాంచుడు, పెద్దలచెంగట కరిగి జ్ఞానసిద్ధి నందుడు—అను రూపమున వినబడుచున్నది. ఈప్రబోధము మానవుని ఆధ్యాత్మ విద్యాసంపాదనమునకు పూనవలసినదని హెచ్చరిక చేయుచున్నది. దీని తరువాత మరియొక ప్రబోధము దేహోత్థమువిది.

దేహము, ఇంద్రియములు, ప్రాణము, మనము, బుద్ధి, అహంకారము—అను ప్రాకృతిక జడవస్తువులు "నీవు" కావనియు, దృశ్యములును, సవికారములును, చంచలములును అగు ఈ శరీరేంద్రియ సాధన సామగ్రిని ప్రకాశింపజేయు సచ్చిదానంద లక్షణమును, ద్రష్టృరూపమును, నిర్వికారమును, నిశ్చలమును నగు ఆత్మవే నీవనియు, "తత్త్వమసి" యను మహావాక్యముచేత స్వస్వరూపోపదేశము చేయబడుచున్నది. సద్గురువు చేయు నీ మహావాక్యోపదేశముచేత జీవుని అనాద్యవిద్యాంధకారము పటాపంచలుకాగా, దేహాత్మభ్రాంతిని వదలి అఖండాద్వితీయ నిత్య పరిపూర్ణ పరబ్రహ్మమే తానని యెరింగి, అపరోక్షానుభూతిని బడసి, బ్రహ్మవేత్తయై బ్రహ్మమై జీవుడు ప్రకాశించును. ఇట్టి స్థితిలో, అతని కర్మలన్నియు బ్రహ్మైక్యజ్ఞాన మనెడు నగ్నిచేత దగ్ధములుకాగా, కర్మబంధములు నశించి, జన్మజరామరణములను పొందు సంసారచక్రము నుండి విడివడి నిత్య నిరతిశయ నిర్వికార ... జ్యోతియై యూతడు వెలుగొందగలడు.

జీవుడు పొందు నీ పరమార్థస్థితినే అసత్తులో నుండి సత్తులోనికి, తమస్సులోనుండి జ్యోతిలోనికి, మృత్యువులోనుండి అమృతములోనికి చేయు ప్రయాణమనవచ్చును. దీనినే ఉపనిషద్వాణి—

"అసతో మా సద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతం గమయ"

అని పలుకుచున్నది.

భగవద్గీత

ఉపనిషత్తులలోని యీ గంభీర భావము పదునెనిమిది యధ్యాయములుగల గీతలలో, ఏడు వందల శ్లోకములలో మృదుమధురమగు భాషశైలితో ప్రవచింపబడినది.అనగాసర్వోపనిషత్తుల సారమగు "తత్త్వమసి" మహావాక్యార్థమును భగవద్గీత బోధించుచున్నదని ఆచార్యపరంపరా విశ్వాసము. "తత్త్వమసి" అను మహావాక్యములో మూడుపదము లున్నవి. వానినే "తత్, త్వమ్, అసి" అందురు. గీతలలోని పదునెనిమిదియధ్యాయములను మూడు భాగములు చేసినచో, ఒక్కొక్కభాగము ఆరధ్యాయము లగును. ఆరేసి అధ్యాయములుగల ఈ మూడు భాగములకే ప్రథమషట్కము, ద్వితీయషట్కము, తృతీయ షట్కము అని పేర్లు. ఇందు అర్జున విషాద యోగము మొదలు ఆత్మసంయమ యోగమునరకు గల ఆరధ్యాయములలో 'త్వం' పదముయొక్క అర్థము వివరింపబడినది. విజ్ఞానయోగము మొదలు భక్తియోగాంతము వరకు గలద్వితీయషట్కములో 'తత్' పదార్థము ప్రతిపాదింపబడినది. ... ఆరధ్యాయములలో 'అసి' పదార్థము తెలుపబడినది ... మొనర్పబడినది. ఉపనిషత్తు ఆ ... ప్రతిపాదించిన గీతకు మూడు షట్కములు ... బోధించి, అధికారులను ముముక్షువులకు ఆత్మజ్ఞానమును గ్రహింపుట ముఖ్యోద్దేశ్యము. ఈ భావమును పాఠకుడు గ్రహించుటకును, తత్ప్రాప్తిని బడయుటకును గూడ కావలసిన సాధన సంపత్తిని సూచించుటలోను, భక్తిజ్ఞాన కర్మయోగ మార్గములను ప్రవచించుటలోను గీతాగ్రంథము ... ఇంత పరిమిత శ్లోకసంఖ్యలో, ఇన్ని రహస్యములను, ఈ విధముగ బోధించిన గ్రంథము ... చెప్పవచ్చును.

శంకరులుని జ్ఞానమార్గము. కర్మలుగాని, భక్తిగాని జ్ఞానమునకుపకరించుటకు సాధనమాత్రములని ఆయన సిద్ధాంతము. అందుకనియే సాక్షాత్కారమును జ్ఞానముచే ... ఆయన వేదోపనిషత్ ... ప్రచారమొనర్చినారు.

[మిగతా 6 వ పేజీలో]

విశ్వనాథ కవితా ప్రతిభ

—డాక్టరు దివాకర్ల వెంకటావధాని—

ప్రతీయే డాంధ్ర వాఙ్మయమున జాతీయమహా మానవము కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి కొసంగబడిన విషయ మాంధ్ర లోకమునకంతకు బరమానందప్రదమై యుండినది. నిజమునకు శ్రీ సత్యనారాయణగా రాంధ్రుల హృదయ క్షేత్రముల జిరకాలమునకు బూర్వమే కవితాసామ్రాజ్య పట్టాభిషిక్తులై యఖండ గౌరవసమ్మానము లందినారు. అందుచే వీరే ఈ బహుమానము వారి కొసంగబడుటలో ప్రజలయు ప్రభుత్వమువారి యొక్కయు నభిప్రాయములకు జక్కని యైక్యము సమకూర్చినది. ప్రభుత్వమువా రేర్పరుచుకొన్న కొన్ని నియమముల ననుసరించి విశ్వనాథ మధ్యాక్కరలకే బహుమానము ప్రకటింపబడినను నిజమునకది వారి సర్వ వాఙ్మయమునకును సంబంధించినదే. ఆధునిక కవిపుంగవులలో వారు చేపట్టినన్ని ప్రక్రియలను చేపట్టినవా రింకొకరు లేరు, చేపట్టినను వానియందంత శిల్పపాటవమును ప్రదర్శించినవారు లేరు. వారి రచనలలో వైవిధ్య మెంత యున్నదో వైశిష్ట్య మంత యున్నది. మహాకావ్యములు, ఖండకావ్యములు, గేయకావ్యములు, నవలలు, నాటకములు, కథానికలు, విమర్శలు— అవి యివి యననేల— ఆంధ్ర వాఙ్మయమందున్న అన్ని ప్రక్రియలను వా రవలంబించిరి, అవలంబించి యన్నింటి నతి ప్రతిభామహితముగా నిర్వహించిరి. కీ. శే. బసవరాజు అప్పారావుగారన్నట్లుగా లోకపు డన్నట్లు పట్టినదెల్ల బంగారము చేయగల ప్రతిభాసంపన్నులు వారు. నే నిప్పుడు వారి కవితాప్రతిభను దిఙ్మాత్రముగా బ్రదర్శింపుటకు యత్నింతును.

శ్రీ సత్యనారాయణగారి కావ్యములలో విశిష్ట బహుమానము చేతనేకాక గుణగణముచేతను ముందెన్నదగినది శ్రీమద్రామాయణకల్పవృక్షము. దీనికి గల్పవృక్షమను పేరు సార్థకమైనది. కల్పవృక్ష మడిగినవారికెల్ల కోరికలగూర్చునట్లిది సహృదయులకు కావ్యసంబంధి సకల సౌందర్యములం జూరయిచ్చును. అనువాదములు కాని యాంధ్రరామాయణములలో శ్రీమద్రామాయణకల్పవృక్షమున కున్న స్థాన మత్యున్నతమైనది. కవిగారి స్వాభావమునుబట్టి దీనికి విశ్వనాథ రామాయణ మనియు ప్రతీతి కలిగినది.

ఇంతకుబూర్వమే తెలుగున రామాయణములు పెక్కుండ మరల నీరామాయణ మేల యని ప్రశ్నించుకొని శ్రీ కవిగారు చక్కని సమాధానములు చెప్పియున్నారు. అందు "తలచిన రామునే తలచెద నేనను నాభక్తి రచనలు నావిగాన" యనునది మిక్కిలి ప్రశంసనీయమైనది. రాముని యందు వారికిగల భక్తి విశేష మింతింతనరానిది. "జాగ్రదవస్థ నేమి యన స్వప్నసుషుప్తులగూడ రామనామగ్రహణం బైనావయున మానసజిహ్వలు చేయు" నని వారు ఖండితముగా జెప్పజాలుట యా భక్తి విశేషముచేతనే. కవులెవ్వరు వ్రాసినను రామాయణమందలి కథ యొక్కటిగానే కన్పడవచ్చును. కాని వారిరచనలందుమాత్రము వైలక్షణ్యము గోచరింపకమానదు. ఈ విషయమునే శ్రీ కవిగారు "కవి ప్రతిభలోన నుండును గావ్యగత శతాంశములలోన తొంబదియైన పా" ళ్ళని చక్కగా వ్యక్తము చేసియున్నారు. కవుల ప్రతిభలలో దారతమ్య ముండును. అట్లే వారి రచనలలోగూడ దారతమ్యము గోచరించును. తండ్రిగారి యానతియు, జీవుని వేదనయు రెండు వేళమై శ్రీ కవిగారిచే వారి సకలోహ వైభవమునకు బట్టుగొమ్మయైన శ్రీరామకథను వ్రాయించినవి.

కావ్యమునకు శరీర మితివృత్తము. కావ్యాంగములలో నిది చాల ముఖ్యమైనది. ఇతరాంగములు దీనిపైనే యాధారపడియుండును. కథాకథనము గొప్పకళ. దీనియందు నన్నయ యందె వేసిన చేయి. అతని భారతమందలి కథాకథితార్థయుక్తిని లోనారసి యానంద పారవశ్యమునందిన వారిలో శ్రీకవిగా రగ్రగణ్యులు. వా రా కథాకథనశిల్పమును శ్రీమద్రామాయణకల్పవృక్షమున పెక్కుచోట్ల వెదజల్లియున్నారు. కథాకథనరీతులు పెక్కుతెరగుల నుండును. అన్ని కథలను ఒకేరీతిగా జెప్పుట శిల్పమార్గముకాదు. పాత్రలను సన్నివేశాదుల ననుసరించి కథలను భిన్నభిన్నమార్గముల జెప్పవలయును. ఈ మార్గము లన్నింట శ్రీ కవిసమ్రాట్టులు కృతహస్తులు. వారు కథ చెప్పుచు నడుమ నడుమ దానిని వినుచున్నవారిచే నాకథాకథనమందలిశిల్పవిశేషమునుగూర్చి వ్యాఖ్యానము చేయించుచుందురు. ఆ వ్యాఖ్యానము అందలి కళామర్మముల నెరుంగుట కెన్నోవిధముల దోడ్పడుచుండును.

రామాయణ బాలకాండమున విశ్వామిత్రుడును, జనకపురోహితుడైన శతానందుడును జెప్పిన యుపాఖ్యానములుకొన్ని యున్నవి. విశ్వామిత్ర కథితములలో గంగావతరణమును, శతానంద కథితములలో మేనకా విశ్వామిత్రమును ముఖ్యములైనవి. యాగసమాప్త్యనంతరము విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో మిథిల కరుగుచు శోణానదీతీరమున విడిసెను. శ్రీరాముడు విశ్వామిత్రునివిముందు కూర్చుండి యా ప్రదేశమును గూర్చి యడుగుచు,

"తివములు కల్గనేమొ యరు
దారమహత్త్వులు కల్గనేమొ యా
కృపయును గల్గనేమొ మరి
యే ఋషులుండున నే రసోల్బణా
తువముగా గథాకథన
ముండదు మీవలెనాకు జెప్పు డాయుపు"

డని యర్థించెను. విశ్వామిత్రుడు రసోల్బణామునముగా గథ చెప్పునని శ్రీరాముని వ్యాఖ్యానము. తరువాత విశ్వామిత్రుడు చెప్పిన గాథ ఆనన వృత్తాంతము నిజముగా నట్లేయుండును.

రాముడు విశ్వామిత్రుని గంగావతరణ వృత్తాంతము చెప్పుమని యడుగ నతడు వెంటనే దానిని జెప్పక ముందు కుమారస్వామి వృత్తాంతముచెప్పి,

"అడిగిన దేదొ చెప్పకువె
యా యితర మ్మఖిలమ్ము చెప్పుచూ
యడుగక యిట్లు వినుచుండి
యుందురు శ్రోతలు నిద్దియేసువా
గడుసరియౌ కథాకథన కౌశ"

మని కథాకథనము గడుసుదనముతో జేయు పద్ధతి సూచించెను. అడిగినది వెంటనే చెప్పివేయక దానితో సంబంధముగల యింకొక వృత్తాంతమును మొదలుపెట్టినచో దామడిగిన విషయ మెప్పు డెట్లు వచ్చునో యను తలంపున శ్రోతలుత్కంఠతో వినుచుందురు.

విశ్వామిత్రుడు చెప్పిన గంగావతరణ వృత్తాంతము విని లక్ష్మణుడు సాగరుల పట్టుదలను ఆస్తికతను ప్రశంసించెను. అప్పుడు మేల్కొని యున్న ఋషులు —

ఏమి సాగరుల్! వార లదేమి ప్రభుల్!
ఏమికథ! యేమిచెప్పుట! యేమిసాగను

అని యగ్గించి మరల నిద్రించిరి. ఋషులు వ్యాఖ్యానించినట్లు విశ్వామిత్రుడుచెప్పిన సాగరులకథ యత్యంత సౌందర్యోపేతముగా నుండును. ఇంద్రుడు దితిగర్భము చీల్చ నామె ముందు కోపించియు దరువాత నతని క్షమించెను. శ్రీరాముడీకథ విని విశ్వామిత్రునితో,

మునిభృశోత్పన్ని విద్య లిచ్చినది ఘనమె
మునిపతీ! యీకథాలి చెప్పినది ఘనమె

యని ప్రశంసాపూర్వకముగా బల్కెను. అనన్యసాధ్యములైన యస్త్రవిద్య లిచ్చినప్పటికంటె రామునకా కథలు వినుచున్నయప్పుడే యెక్కువ యానందము కలిగెనట. విశ్వామిత్రుని కథాకథనవైఖరి యంత మనోజ్ఞమైనది.

శతానందుడు విశ్వామిత్రుడు తపోమహత్త్వముచే బ్రహ్మర్షియైనవిధ మెరిగింప విని రాముడు లక్ష్మణునితో,

ఈ ఋషు లెవ్వరు చెప్పిన
సారకథాకథన మొక్కచాయనె నడచున్
వీరంత ర్ద్రష్టలు బహు
దారాపిత సూక్ష్మతర కథాంశులు సుమ్మీ.

యని ఋషుల కథాకథన కౌశలమును బొగడి చెప్పి "వత్స! అన్ని యంశములను జెప్పినట్టి తీరు వేరు మేనకకథ తీరు వేరుగాదె" యని సూచించెను. లక్ష్మణుడవునని యంగీకరించెను. విశ్వామిత్రుడు చెప్పిన యితర కథల తీరునకును శతానందుడు చెప్పిన మేనకకథ తీరునకును భేద మున్నదని కవిగారు చెప్పినమాట యెంతో సత్యము.

మేనకా విశ్వామిత్రము శృంగార రసభరితమైనకథ. ఇందు నాయకుడు ముని, నాయిక యచ్చర. విశ్వామిత్రుడు పదిసంవత్సరములు శృంగారైక తత్పరుడై కాలము పుచ్చియు దానికి పూర్తిగా దాసుడై భ్రష్టుడుకాలేదు. తనస్థితి సింహావలోకనముచేసికొని యా తమస్సునుండి బైటబడెను. సామాన్యులట్లు చేయుట యసంభవము. దోషము తనదేకాని మేనకది కాదని యాతడు గ్రహించెను. పైగా దాను స్వతంత్రుడు, మేనక యింద్రుని యదుపాజ్ఞలలోనిది. అందుచే నతడామెను శపింపలేదు.

కోరి ప్రత్యక్ష మన్మథ గురువవైతి
కోరక పరోక్ష వైరాగ్య గురువవైతి
లంజియా యెంత క్రిందికి గుంజినావొ
యింతపైకిని జనుమార్గ మరసినావు.

యని ప్రశంసించి "నవ్వకుమువ్వె నాడుకథ నా మీయప్సరఃపాళితోగాని చెప్పి" యని పరిహాసముచేసి, "తాను గావుముకోసినేసినట్లు బలారితో జెప్పు"మని సందేశము చెప్పి విడిచిపుచ్చెను. తనకథఃపతనము కలిగించిన యామె నాకనమున కెత్తినా డతడు. వైరాగ్యముదయించిన పిమ్మట గూడ స్వదోషసంజనితమైన సంతానమునెడ నతడు చూపిన యక్కటికము మెచ్చెరువుకలిగించును. శతానందుడు చెప్పిన యీకథ యత్యంత రమణీయము.

ఆ యా కథసందర్భములపట్ల శ్రీ సత్యనారాయణగారు వ్రాయు సంభాషణలు మిక్కిలి సహజములై ముచ్చటగొల్పుచుండును. వారికైశిల సందర్భ సన్నివేశములనుబట్టి ప్రయోజనమును బట్టి పరివర్తనమందుచుండును. వారి సంభాషణలు జాతీయములై లోకమందు శిష్టులైన ప్రౌఢులనుసరించు చమత్కారయుత సంభాషణలను దలపించుచుండును. యజ్ఞము చూడవచ్చిన రోమపాద జటాయువులతో దశరథుడు కావించిన సంభాషణము, జనకుడు విశ్వామిత్ర దశరథులతో గావించిన సంభాషణము, రామ పరశురాముల సంభాషణము ఇందుకు దృష్టాంతములు. ఈ సంభాషణలు కవిగారి లోకజ్ఞతకు, రసికతకు, సంవాద రచనా ప్రాగల్భ్యమునకు బట్టుకొమ్మలై దృశ్యకావ్య కళాసంపదను బుడికి పుచ్చుకొనుచుండును. విశ్వామిత్రుడు తపమొనరించుచుండగా వసంతర్తువు వచ్చెను. అచ్చట "వసంత నవశోభవచ్చె నప్సరసహోళి" అని కవిగారి వాక్యము. ఈ యుపమానము తపోభంగ మొనరింప రామన్న మేనక యాగమనమును నాటకీయ పద్ధతిని సూచించుచున్నది.

శ్రీ సత్యనారాయణగారు రామాయణమున పెక్కు వర్ణనలు కావించియుండిరి. ఈ వర్ణనలు వారి సూక్ష్మ పరిశీలనమును, భావనాపటిష్ఠతను సూచించుచుండును. ఎడనెడ వారుకావించు ఋతువర్ణనము లద్భుతములై యకాలములందుగూడ బతితల కా యా ఋతు సౌందర్యములు చూరలిచ్చుచుండును. రాణులు గర్భము ధరించిన పిమ్మట నారవనెలయందు దశరథుడు వారికి సీమంతములు కావించెను. ఆట నించుకశ్లేషతోగూడిన యీ సీసమున్నది.

ఎర్పాసవారంభ వైభవం బొలసినం
త బయోధరాగ్రముల్ నల్లబారె
శరదృతు ప్రారంభ సమయాన నూర్పుల్
ధీతి బద్మముఖములు తెల్లవడియె...

పాత్రలతో ప్రకృతిని జతచేసి కథాసంబంధిగా గావించిన యీ వర్ణనము పరమౌచిత్యభాసురమై యున్నది. వర్షమేదైననసరే దానియగ్గ స్వరూపమును సాక్షాత్కరింపజేసికొని కవిగా రందలి రమ్యతాంశములైన యంశములను జమత్కారముగా వర్ణింతురు. ఈ వర్ణనము చూడుము.

అగ్నిహోత్ర కుండంబులు నారిపోవు
నేమొ యని వానరోజుల నెంతయత్న
పడిరో యానాశ్ర గస్ములు పర్ణశాల
లంటుకొనకుండ ఋషులంత యత్నపడిరి.

ఋషులు వానరోజులలో నగ్ను లారిపోవునేమో యని జాగరూకత వహించిరి. గ్రీష్మమున నవి పర్ణశాలలను బట్టుకొనునేమో యని ప్రయత్నపడిరి. ఇది కవిగారి పరిశీలనానైశిత్యమునకు దార్కాణ.

రథము సమీపించియున్న దశరథునకు సుమంత్రుడు ప్రసన్నయ్యమును, బరిహారాపమునున్న సరయూనదిని వర్ణించి చెప్పెను. పురీవప్రమతనికి "స్వర్గమున్ గొపు వెస్‌జను త్వత్పురీ వృషగళమున వేలాడు గంగడోలు" వలెను, సరయూనది "గావీయపృష్టమంత్రాధీనతం జేసి వరుణుండు పంచిన తొలిప్రేమ ప్రవాహము" వలెను జూపట్టెను. ఈ వర్ణన విని దశరథుం దందలి ధర్మానుబంధ్యోత్ప్రేక్షల కుపరిమితానందము నొందెనని కవిగారు సూచించిరి. వైదికము నౌపనిషదికమునైన ధర్మముపై గవిగారికున్న యభిమాన మీ కావ్యమున బెక్కుచోట్ల నిర్వించును. యజ్ఞవర్ణనము, సీతారాముల వివాహవర్ణనము మున్నగువట్లు పరిశీలించిన నీ విషయము వ్యక్తమగును. లౌకిక విషయములను వలెనే వైదికములైనకర్మాదులనుగూడ వా రత్యంతాభినివేశముతో వర్ణింతురు.

యజ్ఞాచరణమునకుముందు దశరథుడు సౌధాగ్రమునెక్కి సరయూనదిని, బురమును దర్శించుచుండెను. అప్పు డుదయించెడి చంద్రబింబ మతనికి—

క్రతుయత్న మెంతవారము వచ్చెనో చూడ
వెళ్ళేను వజ్జి పంపించె నొక్కొ
యజ్ఞాగతునకు నారాయణునకు మున్న
దలి పాంచజన్యంబు తరలె నొక్కొ
యాగఫలంబైన యమృత కుంభము మింటు
దెరలి ప్రాన్తిక బయల్వెడలె నొక్కొ

యన్నట్లుగా గోచరించెను. అప్పుడాతని మనస్సంతయు యజ్ఞ ప్రవణమై యుండెను. అందుచే నిప్పటి యుత్ప్రేక్షలన్నియు యజ్ఞసంబంధులుగా గూర్చబడినవి. కవితతో నే కాక ధర్మముతోగూడా వీని కెంత సంబంధ మున్నదో వేరుగా జెప్పనక్కరలేదు. సుమంత్రుడు శాంతాఋశ్యశృంగుల వివాహము వర్ణించి యా మహర్షిని రప్పించి యజ్ఞ మొనరింపుమని రాజును ప్రోత్సహించెను. అప్పుడు మరల జంద్రుడుదయించెను. సంతానకాంక్షతో నున్నరాత యాగమున్న రాజున కిప్పుడు చంద్రుడు—

ఒనర యోర్చాడించి యుయ్యేల తొట్టెలో
బండవెట్టిన పసిపాపవోలె
ప్రియులంబడి తిప్పి బూదిముట్టి బల్లు
కొని పరుపులంబెట్టు కుర్రవోలె......

కనిపించెను. మనసులందలి భావముతో సుమములను జూచినచో రాజున కప్పుడు సర్వమును తన కోరిక ననుసరించి బాలరాజకుమారమయముగా గోచరించెను. అట్లే యజ్ఞపరతంత్రుడైన రాజునకు గోకిల 'సప్తతంతు మహాకార్యమందు గర్త' వలె జూపట్టెను. కాని సర్వాంగములును యజ్ఞాంగములవలెనే భాసిల్లెను. ఆ వసంతకాలమున ప్రతిరసాలకుంజమున రాజునకు "చిక్కి పిండెలతోడ నెల మునిలిచ కాంత వలెను" తోచెను. యజ్ఞవేళ వంటకై సిద్ధపరచిన సంభారములు "రాఘవుల యిలువేల్పు శ్రీ రంగనాథ ప్రభువు పవలింపు సేవకై భద్రపరచి నట్టి సంభార మనగ" పొల్చెను. రాముడు శివధనుస్సు విరిచినప్పుడు ఉత్పత్తిల్లిన వ్రోత సర్వలోకములందు విన్పించెను. ఆ వర్ణన చదువుచుండ గావ్యతత్పరులైన పతితలకు రాము డప్పుడు విల్లువిరుచుచున్న ట్లుండును.

అహల్య శ్రీరాముని కొసంగిన స్వాగతము రామణీయక మింతింతనరానిది. శ్రీరామాగమన మామెకు 'మునిగుప్తమౌ మనోమూలామైనను వేల్పుకుజము తనపై గొమ్మ" సాచిన ట్లుండెను. 'కమలాకు పోవరి కస్తూరికాగంధిశోభి నాగరికత, తనకడకు సాగి వచ్చెనని యామె భావించెను. ఆమె యెడద నప్పు డరుదుగా రామ భజనమందిరము తోచెను. ఇచ్చటి సీసముల యందము వర్ణనాతీతము అయినది.

ప్రభుమేనిపై గాలి పైవచ్చినంతనే
పాషాణ మొకటికి స్పర్శవచ్చె
ప్రభుకాలిసవ్వడి ప్రాంతమైనంతనే
శిలకొక్కదానికి చెవులు కలిగె.....

ఇత్యాది పద్యమున శిలామూర్తి యథిరామ సతిమూర్తి దార్శనతెరంగు వర్ణింప బడినది. ముందు పైగాలి పిమ్మట, పిమ్మట కాలిసవ్వడి ప్రాంతమగుట, తరువాత నేత్రాని పరిమళింపుట, అనంతర మంగళదర్శనము, తుది నాతిథ్యస్వీకరణను వర్ణించిన క్రమమెంతో సరసముగానున్నది. శ్రీ రాముడు వచ్చుచున్నా డనగనే యా రాతికి జైతన్యము కలుగజొచ్చెను.

(మిగతా 9 వ పేజీలో)

ప్రతివ్యక్తికీ సంస్కృత భాషాపరిచయము

శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యస్వామి

సంస్కృత శ్లోకాన్ని ఎవరయినా చదువుతున్నారనే, సంస్కృతములో ఎవరయినా ఉపన్యాసమిస్తున్నారనే, మనలో ప్రతిఒక్కరూ దానిని అనువాదకుడి సాహాయ్యం లేకుండా గ్రహించగలంత సంస్కృత భాషాపరిజ్ఞానము కల్గి ఉండాలి. దాదాపు ఎనిమిదివందల సంవత్సరముల క్రితము ఒక భారతదేశములోనేకాక, దూరప్రాచ్య దేశాలయిన, సయాం, కంబోడియా, జావా, బాలి దేశాలలో కూడా, సంస్కృతము రాజభాషగా ఉండేది. ఆదేశాలలో ఇప్పటికీ, సంస్కృతభాషా పురాతన శిలాశాసనాలూ, తామ్రశాసనాలూ కనుపడుతున్నవి. అంతేకాదు. మనదేశంలోనే దక్షిణాది జిల్లాలలో కనబడే ద్రావిడ శిలాశాసనాలలో కూడా, శాసనము 'స్వస్తిశ్రీ' అన్న సంస్కృత పదాలతో ప్రారంభమయ్యేది. కామకోటి మఠమునుండి జారీచేయబడే శ్రీముఖాలు సహితము 'స్వస్తిశ్రీ' అన్న పదాలతోనే ప్రారంభమవుతవి.

న్యాయస్థానాలలో కూడా వ్యవహారకాండ, ధర్మశాస్త్రాలనే అనుగమించేది. బ్రిటిష్‌వారు రాకపూర్వము, దక్షిణాదిని ముస్లిముల పరిపాలన కొద్దికాలమైనా, ఆ కాలంలో కూడా కక్షులు, ప్రతికక్షులు హిందువులైతే, సాదర్ అదాలత్ అనబడే న్యాయస్థానాలలో, పండితుల సాహాయ్యాన్ని అర్థించి తీర్పుచెప్పేవారు. పార్టీలు ముస్లిములు అయితే కాజీలను పిలువనంపేవారు. మెయిన్స్ హిందూ లా వ్రాయబడే దనికి Mainnes Hindu Law ఈ పండితులకందరికే నియోగం ప్రాప్తించింది. కావేరీ తీరంలో వుండే గ్రామస్థుల పూర్వీకాన్ని తరచి చూస్తే, అప్పూర్వీకుల విద్యావైదుష్యాలు తిరువనాన్ళూరు మహారాజా వారి ద్వారాతో ఏవిధంగా గౌరవాదరణలు పొందినవో వ్యక్తమవుతుంది. కొంతకొంత పుదుకోట్ల ద్వారా ఈ పండితులను ఆదరించింది. దక్షిణాత్య పండితులు, పూనాలోను పీష్వాల సదస్సులలోనూ తమ విద్వత్తును చూపి పారితోషికాలను పొందినట్లు తెలియుచున్నది.

రాజులపాలన, జమీందారులపాలన వెళ్ళిపోయింది. అది గతచరిత్ర. ప్రస్తుత మున్నది ప్రజాప్రభుత్వము. ఇందు ప్రతి పౌరుడూ ఒక రాజే. ఒకని వద్దనున్న రాజరికము, ఇతరులకు ఏకలీభూతమై, ప్రతిపౌరునికీ సంక్రమించినది. అందువల్ల సంస్కృతభాషలో ఉన్నటువంటి విజ్ఞాన సంపద—ఐహిక జ్ఞానమూ, ఆముష్మిక జ్ఞానమూ, మనం జారవిడుచుకోకుండా సంస్కృత భాషాపరిచయాన్ని వృద్ధిచేసుకోవడం మనకు ఎంతైనా అవసరం. అట్లు చేసినపుడు, ఈ సత్కార్యఫలం మన దేశానికే కాదు లోకోపకారంగాకూడా పరిణమిస్తుంది.

శంకర భగవత్పాదుల శిష్యకోటిలో తోటకాచార్యులనే ఆయన ఒకరు ఉండేవారు. ఆయనకు కొంత మందకొడిగా ఉండేవారు. మహావాక్యాలకు [illegible] ఎక్కువ తెలిసినట్లు కనిపించేదికాదు. అందుచేత ఇతర శిష్యులకు ఈయన అంటే కొంచెం చిన్నచూపు. ఆచార్యులవారు దీనిని గమనించారు. శిష్యులలో ఈ అహంకారము వృద్ధిచెందితే వారికే కీడు అనుకొన్నారు. [illegible] ఈవిధంగా అనుకోనేసరికి తోటకాచార్యునికి ఎక్కడలేనివిద్యలన్నీ స్ఫురించినవి. ఆసందర్భంలో నృత్యం చేస్తూ, 'విదితాఖిల శాస్త్ర సుధాజలధే' అని తోటకవృత్తములలో వినుతించిరి. దీనిని చూచిన ఆచార్యులవారి శిష్యులు నివ్వెరపడి, అజ్ఞానపూరిత నేత్రాలతో తమ తప్పిదాన్ని తెలుసుకొని క్షమాభిక్ష వేడుకొన్నారు.

లోకాచార్యులు వ్రాసిన ఈ తోటకాష్టకంలో ఎన్నో గొప్ప వేదాంత సత్యాలుండటమే కాక, ఆచార్యులవారి అవతారోద్దేశమూ వివరించబడినది. సూర్యోదయంతో చీకటులంతరించిన విధంగా, జ్ఞాన భాస్కరులవంటి ఆచార్యుల అవతరణతో, అజ్ఞాన తిమిరములు విచ్ఛిన్నములు అయి, అందరూ జ్ఞానసౌధాన్ని అధిరోహించి ఆంతిమసత్యాన్నికనుగొనడానికి అవకాశమేర్పడింది.

వ్యావహారికమనీ, పారమార్థికమనీ, జ్ఞానము రెండురకములు. మన మనస్సులు ఎంతవరకు కామక్రోధాదుల వశంతో ఉంటవో, అంతవరకు, మనము పారమార్థిక జ్ఞాన పాత్రులము కాలేకున్నవాట. సత్కార్యాలూ, సత్సంగమూ, మనకు నిత్యానిత్య వివేకాన్ని ఇస్తుంది. ఆ సత్యజ్ఞానమును మనము ఎప్పుడైతే ప్రదర్శించ గల్గుతామో, అప్పుడు మనము అధిరోహించిన సోపానపంక్తి శిరోభూతమవుతుంది. అట్లుకాక, పరిపక్వత లేనివానికి, సిద్ధము కానివానికి, సత్యజ్ఞానము నివ్వబోతే, అది హానికే కారకమవుతుంది. పాములను పట్టేవాళ్ళ ఇంటిలోని పిల్లవాడుకూడా, పాము పుట్టలోనుంచి, పాము తోకను పట్టుకొని, సులభంగా నిరపాయంగా, కౌశలంగా, లాగగలుతాడు. ఆపని సులభంగా ఉందని మనము చేయబోతే పాముకాటుతప్పదు. అదేవిధంగా, అసిద్ధంగా వున్నవానికి, పరిపక్వత లేనివానికి, మనం సత్యజ్ఞానాన్ని అందిస్తే, దానివల్ల వాడు బాగుపడడానికి అవకాశము లేక పోవడమే కాక, చెడుపుకు దారితీస్తుంది. అందుచేతనే మనశాస్త్రాలు—'ఇది రహస్యం' అని చెప్పడం. గీతాశాస్త్రమూ అదేవిధంగా 'రాజ విద్యా రాజ గుహ్యం పవిత్ర మిదముత్తమమ్' అని చెప్పుతున్నది.

అందుచేత పారమార్థిక జ్ఞానము మనకు కలుగవలెనంటే ముందు వ్యావహారిక జ్ఞానాన్ని అభ్యసించి, మనో వికాసాన్ని పొందాలి. మన శాస్త్రములలో, మన పుస్తకాలలో ఉన్న జ్ఞానసంపద యొక్క వైవిధ్యము నిజంగా అనమానమైనది. నవీన విజ్ఞానం ఉదయించకముందే, మన భుగోళశాస్త్రజ్ఞులు భూమి గుండ్రని ఆకారముతో వున్నదనీ, అది సూర్యుని చుట్టూ భ్రమిస్తున్నదనీ వ్రాసియున్నారు. మరొక తరగతివారు భూమికాదు భ్రమించడం, సూర్యుడే భూమి చుట్టూ తిరుగుతున్నాడని వ్రాసినారు. న్యూటన్ భూమ్యాకర్షణ సిద్ధాంతాన్ని కనుగొనడానికి పూర్వమే, భూమ్యాకర్షణశక్తిని గూర్చి సూర్య సిద్ధాంతము చెప్పి ఉన్నది. మనము చదువవలెనే కానీ, మనకున్న విజ్ఞానసంపద కొలది బనదికాదు.

మన మన మాతృభాషలలో పాండిత్యాన్ని సంపాదించడం మన ముఖ్యధర్మం. దానితోబాటు కొంత సంస్కృతభాషా పరిచయం మనలో ప్రతిఒక్కరికీన్నీ ఉండాలి. ఏదాది రెండేళ్ళలో బాగా, పెద్దగా సంస్కృత వ్యాకరణం చదవకపోయినా, చిన్న ఉపన్యాసమూ, శ్లోకాని కర్థమూ తెలుసుకొనేంతటి సంస్కృత జ్ఞానం మనం అందరమూ కొంచెము శ్రమిస్తే పొందగలము. వీనికోసం స్టడీ సర్కిల్స్‌ను మనం ఏర్పరచుకోవాలి.

ఇట్లు ప్రతిఒక్కరూ తమ విడికాలంలో సంస్కృత భాషాధ్యయనానికి ప్రారంభించి, సంస్కృతభాషలో కొంత వ్యవహారిక జ్ఞానము సంపాదించడము ఎంతైనా అవసరమని నా అభిప్రాయము. అందువల్ల మహర్షులు బోధించిన గొప్పసత్యాలు మన స్మృతి పరిధులలోనికి వస్తే, మన వర్ణాశ్రమ పద్ధతి, సామాజిక వైభవాన్ని ఆశించవచ్చు ఉంది.

—ఏకాభి.

ఒక సంవత్సరంపాటు నా మేయరు పదవి



రచన:
శ్రీమతి కుముదినీదేవి

గత అక్టోబరు నెలలో నగర పాలక సభ్యులు నన్ను మేయరుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆ ఎన్నుకోవడం, 'మొదటి మహిళా మేయరు'ను ఎన్నుకోవడమే అయింది. వారికి నేను ఎంతో కృతజ్ఞురాల్ని.

మేయరుపదవి ఒక్క సంవత్సరమే! కనుక ఈ నెలాఖరువరకే నా పదవి వుంటుంది. మరి ఈ సంవత్సరం నేనేం చేసే చేశాను ? ఏం చెయ్యలేకపోయాను ? అని సింహావలోకనంచేసు కోవడం అవసరం అనిపిస్తున్నది. అందుకే ఈ చిన్నివ్యాసం.

ప్రజాసేవ చెయ్యాలనుకొన్న వాళ్ళకు సంవత్సరం చాలా చిన్నగడువు. మేయరు ఎన్నిక అయిననాడే ఒక పత్రికా విలేఖరి వచ్చి "విశాలమేయరుగా ఎన్నికైనందుకు చాలా సంతోషం. ఈ సంవత్సరంలో మీరేం కార్యాలు నెరవేర్చదలిచారు ?" అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పడానికి నాకేమీ తోచలేదు. ఎందువల్లనంటే, మేయరు ప్రత్యేకించి చెయ్యతగిన వేరేవుంటాయా ? అన్న ప్రశ్న నాలో కలిగింది. కొంచెం ఆలోచించి ఇలా చెప్పాను "సోదర సభ్యుల సహకారంతో, కమీషనరుగారి సిబ్బంది సహకారంతో, మురికిపేటల నివారణ, వారికి పునరావాసం, కుష్ఠు మొదలైన రోగాలతో బాధపడే భిక్షకుల సమస్య, పిల్లలకు పెద్దలకు ఉపయోగపడే పార్కులు, కార్పొరేషన్‌కు ప్రత్యేక భవన నిర్మాణం, మొదలైన విషయాలలో నేను ఎక్కువ శ్రద్ధతీసుకోదలిచాను" మరి ఆనాడు చెప్పిన విషయాలు ఎంతవరకు కృషి చేశానో తెలియచేస్తాను.

వర్షబాధితులకు సహాయం

సేవలో ఆనందం వుంది. అధికారంలో, బాధ్యతలో మోయలేనంత భారం వుంది. సాంఘిక సేవ చేయడం ఎంతో ఆనందం నాకు. అందులో నాకేదో తెలియని అనుభూతి, తృప్తి కనిపిస్తాయి. కొన్ని ఆశయాలతో నగర సేవలో ప్రవేశించాను. కాని నేను ఎన్నికయిన మొదటి నెలలోనే నగరానికి విపత్తు సంభవించింది—అధికవర్షాలవల్ల, మూసీ నది కట్టలు తెంచుకొని నిర్దయగా నగరంమీద పడింది. ఎల్లాలలోవున్న ఇళ్లన్నీ మునిగిపోయాయి. అనేకమంది పేదవారు నిరాశ్రితులయ్యారు. అదిలోనే అనుకోని కష్టాల నెదుర్కోవలసి వచ్చింది. అంతులేని సేవకు అవకాశం ఏర్పడింది. నిద్రాహారాలు మాని, కమీషనరు, కౌన్సిలర్లు, ఇతర అధికారులు, — వీరందరితో కలిసి నగరమంతా తిరిగాను. చాలామంది ఇళ్లకువెళ్లి వారి ఇబ్బందులు తెలుసుకొన్నాం. వారికి వీలైనంత సేవ చేశాం. ఆ సమయంలో నాలో ఒక క్రొత్త అనుభూతి తొంగిచూచింది. ఆర్తుల్ని ఆదరించడం, సేవించడం, జీవిత పరమార్థమన్న పెద్దల వాక్కులు జ్ఞాపకం వచ్చాయి.

వర్షబాధితుల సహాయార్థం కార్పొరేషన్ కొంత తాత్కాలిక ధనసహాయం చేసింది. దాన్ని ఒక కమిటీద్వారా పంచిపెట్టించాం. వేలాది కుటుంబాలు నిరాశ్రయులైనారు. ఎంత సహాయం చేస్తే చాలుతుంది. కౌన్సిలర్లు కూడా చాలా శ్రద్ధతీసుకొని పనిచేశారు.

గుడిసెలు కూలిపోయినవారికి తిరిగి పునరావాసం కల్పించడం ఒక సమస్య అయింది. దీనికి పురప్రముఖులతో ఒక కమిటీ ఏర్పాటు చేశాం. ఈ నియామకానికి కౌన్సిలర్లు నాకు చాలా సహాయపడ్డారు. వారికి నా కృతజ్ఞత చెప్పితీరాలి.

ఈ కమిటీ విరాళాలకు బయలుదేరింది. కొద్ది గడువులోనే సుమారు 40 వేల విరాళాలు చేశాం. తర్వాత నేను ఢిల్లీ వెళ్ళాను. ప్రధానమంత్రి నా మనవి వినడానికి అవకాశ మిచ్చారు. నేను ఇక్కడ జరిగిన ప్రమాదం తెలియచేశాను. వారు దయతో ఇరవై వేలకు చెక్కు వ్రాసి ఇచ్చారు. సంతోషంతో తిరిగివచ్చాను. మన ముఖ్యమంత్రి గారు 'ప్రధాని రిలీఫ్‌ఫండ్' నుంచి ఒక పాతిక వేలు పంపించారు. ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి, రివిన్యూమంత్రి గారలు ఏకగ్రీవంగా ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెండు లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఉచితంగా కొంత స్థలం ఇవ్వడానికి కూడా వీరు హామీ ఇచ్చారు.

వనాలు చేసిన 87 వేల రొక్కంతో అంబర్‌పేటలో నైజాంగారివద్దనుంచి 13.84 ఎకరాల భూమి కొన్నాం. ఈ స్థలం ఇంత దవకవరలో రావడానికి చాలామంది తోడ్పడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షలు, కార్పొరేషన్ ఇచ్చిన మరి కొంత సొమ్మూ కలిపి ఈ స్థలంలో అనేక అంతస్థుల భవనం ఒకటి నిర్మించడానికి ప్రతిపాదించాను. దీనిలో నిరాశ్రితులైన కుటుంబాలు అనేకం వుండడానికి అవకాశం ఏర్పడుతుంది.

రక్షణనిధికి కృషి

ఇంతలోనే చీనా తన దుశ్చేష్ట ప్రారంభించింది. మన సైనికులు త్యాగంతో దానిని ఎదుర్కొన్నారు. వారికి పంపడంకోసం విరాళాలు వసూలు చేశాం. ఉన్నిబట్టలూ, తినుబండారాలు పంపడానికిగాను నిర్విరామంగా కృషిచేశాం. దేశం కోసం చేసిన ఆ కృషిలో కొంతశ్రమ అవసరమైంది. కాని ఆ శ్రమ జీవితానికి అంతులేని శాంతినీ, సుఖాన్నీ అందించింది. 'నా సుఖాల్లభతే సుఖమ్'.

కార్పొరేషన్ వ్యవహారాలు నిర్వహించేందుకు మేయరుకు చట్టం తగినన్ని అధికారా లివ్వలేదనేది నిజం. అన్ని కార్పొరేషన్లూ ఇంకా కొన్ని అధికారాలు కావాలని కోరుతున్నమాట కూడా నిజం. కాని నాకుమాత్రం అధికారాలు లేకపోవడంవల్ల కార్పొరేషన్ కార్యక్రమాలు నిర్వహించడంలో చాలా అంతరాయాలు, అభ్యంతరాలూ కలుగలేదని భావిస్తున్నాను. నా సంవత్సరం పదవిలో నేను చెప్పుకోతగిన కార్యాలు సాధించానని గర్విస్తున్నాను.

భిక్షకగృహం నాతొలి విజయం

మొట్టమొదట నా ఆలోచనలలోకి వచ్చింది భిక్షకుల సమస్య. నగరం ఎంత అందంగావున్నా, నవతల ఎంత సుందరంగా వున్నా— ఎంతోమంది కస్తూరి లేక, కడుపునిండా తిండిలేక, భిక్షకపాత్ర చేతబట్టి "బాబా! ఒక్క పయిసా పైసా దర్మం" అంటూ బిచ్చగాండ్రు తిరుగుతుంటే, నగర శోభకు కొంత వెలితి కనిపిస్తుంది. వారి సమస్య పరిష్కరించడం అంత తేలికపని కాదు. పునరావాసం కల్పించందే వారి సమస్య తీరదు. భిక్షుకవృత్తిని నిషేధించడంవల్ల వారి సమస్య పరిష్కారంకాదు. అందుకని, వారికి పునరావాస విషయం ఆలోచించి—లాలాపేటలో గృహ నిర్మాణానికి పథకం మంజూరు చేయించడమేగాక, దానికి శంకుస్థాపన కూడా చేశాను. ఇది నా కొక విజయం.

పాతే మురికిపేటల విషయం. ఇవి నగరానికి ఒంటిపోటు లాటివి. నగరంమధ్య మురికిపేటలు వున్నంతవరకు, ఆరోగ్యం వుంటే శోభితగడమంటుట నిజం. నగరం సక్రమంగా అభివృద్ధి చెందాలన్నా, ఆరోగ్యభాగ్యాన్ని అందుకోవాలన్నా ఈ మురికి పేటలు నిర్మూలించబడాలి. అంటే అక్కడి వారికి పునరావాసం కల్పించాలి. దానికి గాను వారికి, ఆరోగ్యకరమైన గృహాలు నిర్మించాలి.

ఇందులో మరిఒక చిక్కువుంది. వివిధ సౌకర్యాలుగలగృహాలు నిర్మిస్తే వ్యయం ఎక్కువవుతుంది. దాన్నిబట్టి అద్దెలు పెంచాలి. పాపం, వారు భరించలేరు.

బీదలకు గృహవసతిసమస్య

ఇంకో సమస్య ఏమిటంటే—ఈ పేటల్లో నివసించేవారు తమ తావులు వదిలి దూరంగా కట్టిన ఇళ్లలోకి వెళ్లడానికి సమ్మతించరు. వారు వున్నచోటే గృహనిర్మాణం చెయ్యాలంటే—అంతులేని వ్యయమవుతుంది. వీటన్నిటినీ ఎదుర్కొని పనిచేయడానికి కార్పొరేషన్‌వద్ద అంత పెద్దమొత్తం లేదు. ఏది ఏమైనా, ఈమధ్య యార్డ్నర్ హౌసిన్ కుంటవద్ద మురికి పేటల నిర్మూలన పథకం మంజూరైంది.

ఇక్కడ రెండువందల ఇరవై ఎనిమిది ఇళ్లు స్వల్ప వ్యయంతో కట్టబడుతున్నాయి. ప్రతి ఇంటికీ—ఒక చిన్న వంటగదీ, ఒక మామూలు గదీ వుంటాయి. లైటింగ్, డ్రైనేజీ వసతులుంటాయి. ఈ పథకంకోసం మా శాఖామాత్యులు శ్రీ అలపాటి వెంకట్రామయ్యగారు చాలా శ్రద్ధచూపించారు. ఈ ఇంటికి సుమారు రూ. 1200 వ్యయం అవుతుంది. ఇప్పటికి అరవై ఇళ్లు తయారైనాయి. వీటికి మన ప్రధాని నెహ్రూగారు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

నౌబత్‌పహాడ్‌వద్ద స్థలం, మా సబ్‌టాంకు వద్ద స్థలం కార్పొరేషన్‌కు ఇవ్వవలసిందిగా నేను రివిన్యూమంత్రి రామచంద్రారెడ్డి గారిని కోరాను. వారు వాటిని ఇప్పించడానికి ప్రయత్నం చేస్తామని వాగ్దానం చేశారు. ఈ రెండు ప్రాంతాలలో కార్పొరేషన్‌వారు త్వరలో ఉద్యానవనాలు ఏర్పాటు చెయ్యబోతున్నారు.

కార్పొరేషన్ నూతనభవనం

మరొక ముఖ్యవిషయం ఏమిటంటే—కార్పొరేషన్‌కు మంచి భవనం, నగర మధ్యంలో నిర్మించడానికి స్థలం సంపాదించడం. దీనికిగాను, సెక్రటేరియట్ రోడ్డుమీద మత్స్యశాఖ కార్యాలయానికి ఖాళీగావున్న స్థలం బాగుంటుందని భావించాం. దీన్ని ఇప్పించడానికి కూడా రెవిన్యూశాఖామాత్యులు ప్రయత్నిస్తున్నారని చెప్పటానికి ఎంతో ఆనందిస్తున్నాను. అతిత్వరలో ఇది కార్పొరేషన్ స్వాధీనం కావచ్చు.

సికింద్రాబాద్‌లో ఒక జలాశయాన్ని నిర్మించడానికి కార్పొరేషన్ పూనుకొంది. దీనికి—మన ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ జలాశయాన్ని మరికొంత పెద్దదిగా చేయడానికిగాను పక్కనున్న ప్రభుత్వ స్థలాన్ని ఇవ్వమని కోరగా, వారు శ్రద్ధతీసుకొని అది ఇప్పించారు. ఇది జంట నగరాలలో మొదటి "శీత జలాశయం"గా నిర్మింపబడుతుంది.

నీటిపథకం కార్పొరేషను అప్పగింత

హైదరాబాదు కార్పొరేషన్ చట్టం ప్రకారం, కార్పొరేషన్ రాబడిలో 12½% ఇక్కడ పనిచేసే ప్రభుత్వోద్యోగుల వేతనాలుగాను ప్రభుత్వానికి చెల్లించాలి. ఈ మొత్తం పై నచెప్పిన వేతనాలకు అవసరమైన మొత్తాలకంటె ఎక్కువ అవుతోంది. ఇలా అధిక మొత్తం చెల్లించకుండా, ఉద్యోగులకు ఎంత అవుతుందో అంతే తీసుకోవలసిందిగా కార్పొరేషన్ చాలా సంవత్సరాలనుంచి ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈ సంవత్సరం నేను చేసిన కృషి ఫలించింది. ప్రభుత్వం మా సూచనలను అంగీకరించే సూచనలు కన్పించాయి. త్వరలో ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ప్రకటించగలదని విశ్వసిస్తున్నాను. ఇలా జరిగితే ప్రభుత్వానికి వచ్చే రాబడిలో సుమారు 4% మిగులుతుంది.

హైదరాబాదులో నీటిసరఫరా పథకం ప్రభుత్వ అధీనంలో వుంది. దాన్నికార్పొరేషన్‌కు అప్పగించేందుకు అవసరమైన ఏర్పాట్లు జరిగినాయి. మంత్రివర్గం త్వరలో ఈ విషయంలో ఒక నిర్ణయానికి రాగలదు. నేను మేయరు పదవి నుంచి విరమించేలోగా, ప్రభుత్వం తమ అంగీకారాన్ని ప్రకటిస్తుందని విశ్వసిస్తున్నాను.

ఈ సంవత్సరం మేయరుపదవిద్వారా నేను సాధించిన ఫలితాలు సంక్షిప్తంగా పేర్కొన్నాను. అధికారం లేకుండా, సేవచెయ్యడానికి అవకాశం లేదనే వాదం నేను అంగీకరించను. అయితే పెద్ద అధికారం లేకుండా సాధించిన విజయాలకు నేను మాత్రమే కారణం అని కూడా నేనను. నాలో వున్న ఆకాంక్షకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులూ చాలా సహకరించారు. వారి సహాయం నేను మరువలేను.

సంవత్సరం చాలా స్వల్పగడువు

విజయం సాధించడానికి ఆత్మవిశ్వాసం, సేవచేయాలనే దీక్ష చాలా ముఖ్యం. ఇవి వున్నప్పుడు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రజానీకం సంతోషంతో సహకరించగలరు. గడిచిన సంవత్సరం నాకొక అనుభవాన్ని అందించింది. ఒకజాతి జీవితంలోవలెనే ఒక వ్యక్తి జీవితంలో కూడా ఒక సంవత్సరం అతి స్వల్పమైన కాలం. ఆ కొద్ది కాలం గిర్రున తిరిగిపోయింది.

గత వత్సరాన్ని తలపించే సమయం మళ్లీ వచ్చింది. మళ్లీ నదుల్లో నీరు ప్రవహిస్తున్నది. భూమాత సస్యశ్యామలమై కనుపించుచు చేస్తున్నది. మళ్లీ హేమంతం వస్తుంది. చలిలో వొణికిస్తుంది. తొలగిపోతుంది. శరత్తు వస్తుంది. శిశిరం ఆకులురాల్చి చెట్లను మోడుల్ని చేస్తుంది. వసంతంవచ్చి చిగురులు తొడుగుతుంది. అలాగే ఆశలూ పసివాడుతూ, చిగురిస్తూ వుంటాయి. ఒక సంవత్సరంపాటు ఆంధ్రప్రదేశ్ రాజధానికి మేయరుగా వుండే అవకాశం నాకు లభించింది. ఇలా అందరి సహకారంతోకూడిన అవకాశం మళ్లీ లభించకపోవచ్చు. కాని ఈ స్మృతులు కలకాలం నా హృదయఫలకంపైన నిలిచిపోతాయి.

గీతాతత్త్వము

[5 వ పేజీ తరువాయి]

జీవుడు అవిద్యావశమున తనకు ఏ సంసారబంధముకలదని తలంచుచున్నాడో, ఆభవబంధమును తెగగొట్టుటకు జ్ఞానఖడ్గమొక్కటే మరియొక సాధనమునులేదు. ఈ యభిప్రాయము గీతలో

"తస్మా దజ్ఞానసంభూతం
హృత్స్థం జ్ఞానాసినాత్మనః
ఛిత్త్వైనం సంశయం యోగ
మాతిష్ఠోత్తిష్ఠ భారత"

అను శ్లోకమునందు కానవచ్చుచున్నది. ఇంతకు అజ్ఞాననాశమునకు జ్ఞానముకు మించిన సాధనము లేదని—

"అజ్ఞానే నావృతం జ్ఞానమ్
తేన" ముహ్యన్తి జన్తవః
జ్ఞానాగ్నిః సర్వకర్మాణి
భస్మసాత్ కురుతే....
"జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతి
మచిరే ణాధిగచ్ఛతి"
"ఇదం జ్ఞాన ముపాశ్రిత్య
"ఇతి తే జ్ఞాన మాఖ్యాతమ్"
"సర్వం జ్ఞానప్లవేనైవ
వృజినం సంతరిష్యసి,
"జ్ఞానేనతు త దజ్ఞానం
యేషాం నాశి త మాత్మనః,
తేషామాదిత్యవద్జ్ఞానం
ప్రకాశయతి తత్పరమ్,,
"జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా,,
"జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం
తమాహుః పండితం బుధాః"
"గత సంగస్య ముక్తస్య
జ్ఞానావస్థితచేతసః"
"శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాద్
జ్ఞానయజ్ఞః...."
"సర్వం కర్మాఖిలం పార్థ
జ్ఞానే పరిసమాప్యతే"
"జ్ఞాత్వా మాం శాంతి మృచ్ఛతి"

మున్నగు వాక్యములందు జ్ఞానసాధనమహిమయత ఘంటాపథమునా చాటబడినది. అట్టి జ్ఞానసిద్ధిని పొందిన యోగిని గూర్చియు—

"తేషాం జ్ఞానీ నిత్యయుక్తః"
"జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్"

అని ఆధిక్యమునుజూపి, జ్ఞానికి తనయందుగల పరమస్వాతంత్ర్యభావమునుగూర్చి భక్తియోగాధ్యాయమునో అవ్యక్తోపాసకులను గూర్చి చెప్పునపుడు,

"తే ప్రాప్నువన్తి మామేవ"

"వారు స్వయంగానే నన్ను పొందగలరు. భక్తులనవలె వారిని నేనై మృత్యుర్రూపమగు సంసారసాగరమునుండి ఉద్ధరింప పని లేదు" అనియు పలికెను.

వేదవేదాన్తములయందుగూడ, మృత్యువును దాటి అమృతత్వము నందుటకు జ్ఞానమే పరమసాధనమనిదిగువ వాక్యములలో వాక్కువ్వబడినది—

"తమేవ విదిత్వాతిమృత్యు మేతి
నాన్యః పన్థా విద్యతే యనాయ"
"త మేవం విద్వా నమృత ఇహ భవతి"
"తరతి శోక మాత్మవిత్"

"మానవు డా పరమాత్మ నెరింగియే మృత్యువును దాటుచున్నాడు. మోక్షసంసిద్ధికి పరమాత్మ జ్ఞానమునకన్న వేరుమార్గము లేదు. ఆ దివ్యశక్తి నెరింగినవాడే ఈ లోకమున అమృతుడగును. ఆత్మవేత్త సంసారదుఃఖమును దాటగలడు" అని పై వాక్యములకు భావము. శంకరుల జ్ఞాన ప్రధానవాదమంతయు పైవాక్యముల మీదనే ఆధారపడియున్నది. శ్రుతిగాని, శ్రుత్యన్తమగు నుపనిషత్తుగాని ఆ జగత్కారణవస్తువు నెరింగిననే దుఃఖనివృత్తి, మోక్షసంసిద్ధి అనుచున్నవిగాని, ఆయజ్ఞముచేసిననే మోక్షము, ఈ కర్మ నాచరించిననే దుఃఖనివృత్తి అనియనుట లేదు. కావున కర్మము లనునవి జ్ఞానసిద్ధికి హేతువులైన కావచ్చునుగాని, పరమాత్మజ్ఞానమునకు మాత్రము సాధనములు కావు. పరమాత్మప్రాప్తికి జ్ఞానమే సాక్షాత్సాధనమగుచున్నది.

అయినచో, యిక జీవుని కర్మబంధములను తగులబెట్టునదియు, పునరావృత్తి రహిత శాశ్వత శాంతిని చేకూర్చునదియు నగు ఆజ్ఞానము యద్విషయకమైనదియో తెలిసికొనవలసియున్నది. అనగా "ముముక్షువునకు జ్ఞేయమగు వస్తు వేది?" అనిప్రశ్న. ఇందుకు సమాధానమును గీతలలోనే భగవానుడు—

"వేదైశ్చ సర్వై రహ మేవ వేద్యం"
"తతో మాం తత్త్వతో జ్ఞాత్వా"

మొదలగువాక్యములందు "సకల జగత్తులకు కారణభూతుడగు తానే యెరుంగదగిన వాడని" మున్ముందు చేసినాడు. అనగా "తత్" అను పదముచే దెలియదగిన అఖండబ్రహ్మము తానే యని చెప్పెను. కాగా, ఇక అట్టి జ్ఞేయమును యెరుంగదగిన జ్ఞాత ఒకడుండవలయును గదా! ఆ జ్ఞాతనే 'త్వమ్' (నీవు) పదముచేత పరిశోధింపవలయును. ఈ జ్ఞాతృజ్ఞేయ పదార్థములను రెంటిని నెరుకి కనుగొన్న పిమ్మట, ఈ ఇరువురికినిగల ఐక్యరూప సంబంధమును "అసి" పదము తెలుపగలదు.

త్వం పదార్థము

తొలుదొల్త ఈ జగన్నాటకరంగమున ఒక పాత్రధారియై నటించు తా నెవ్వరో తెలిసికొనుట అవశ్యకము. [illegible] సూక్ష్మదృష్టి, తత్త్వ విచారము లేని మనుష్యుడు రక్తమాంసాదులగు శరీరమే తానని భావించును. [illegible] శరీరాత్మజ్ఞానమే దృఢమగు నదుని ప్రభుత్వము చేయుచున్నది. [illegible] వేదాంతు యుద్ధారంభమున అర్జునునికి కలిగినదని భగవానుడు భావించినట్లు, తరువాత వేదాంతాత్మతత్త్వోపదేశముచేత తెలిసికొనగలము.

శరీరమే తా ననుకొన్నచో నాస్తి యనర్థములు ప్రాప్తించగలవు. శరీరనాశమైన తాను ఒకానొకప్పుడు నశించుచున్నాడు గదా. ఎవ్వడయినను సరియే, తానుసర్వకాలములయందును సుఖస్వరూపుడై యుండవలయునని కోరుకొనునేగాని కొంత కాలమువరకే యుండి నాశమునుపొందు కోరుకొనడు. కాబట్టి నశించునట్టి దేహమే తా నను కొనుట మహాదుఃఖప్రవృత్తి. అనిమనినాక 'నేను' అనువా డెన్నడునూ నశింపకూడదు. అతడు నాశమగుచో వాడు చేసుకొన్న పుణ్య పాప ఖర్మ ఫలము అనుభవించున దెవ్వరు ? ఏ కర్మముగాని కర్తకు తన ఫలమును కుడుపకుండ వ్యర్థము కాజాలదు.

కాబట్టి నే ననువాడు కానీ, తా ననువాడు కానీ నశించిపోవలయునని తలంచినను కర్మసిద్ధాంతము వానిని స్వేచ్ఛగా నశింపనీయదు. అతడు నశించుచో వాడు చేసిన కర్మలుగూడ నశింపవలయును గాన, ఇది "కృతప్రణాశము" (చేసిన కర్మము ఫలమొసగక నశించుట) అను దోషము కాగలదు. చేయని కర్మముల ఫలము వచ్చుటగాని, చేసిన కర్మముల ఫలము నశించుటగాని యుక్తము కాదుకదా ! అది సృష్టిధర్మమును గాదు. ఏ వ్యక్తిగాని నెల దినములు ఉద్యోగముచేసి వేతనరూప ప్రతిఫలమును పొందకుండ యుండవలయునని కోరుకొనునా ? సామాన్యమానవులే కర్మఫలము నశించుట కొప్పుకొనరు. అట్టిస్థితిలో సృష్టిధర్మము అందు కెట్లు అంగీకరింపగలదు ? అందుకై సంసార మేర్పడినప్పటినుండియు తా నను వాడు దేహాదులకంటె భిన్నుడును, విలక్షణుడును అయి, దేహేంద్రియ మనోబుద్ధులను సాధనములుగాగైకొని, కర్మలనుజేయుచు, ఆ కర్మముల ఫలమును అనుభవించుటకై వానికి తగిన పలు జన్మముల నెత్తుచు సంచరించుచుండవలసినదే. ఈ కర్మసిద్ధాంతమునుబట్టియే జన్మాంతరము తప్పనిదై సుఖదుఃఖములు కలుగుచున్నవి. నానా యోనులయందును జీవుని త్రిప్పుచు, అనేక సుఖదుఃఖములనుఅనుభవింపజేయు ఈ కర్మరహస్యమే దుర్విజ్ఞేయమని భగవానుడు గీతలలో "గహనా కర్మణో గతిః" అని వచించినాడు. కనుక, 'తాను' నశించుట తనకే—కాదు, కర్మగతికిని, సృష్టిధర్మమునకే ఇష్టము కాదు.

అట్లయిన ఇక శాశ్వతుడగు నీ తా నెవ్వరో తెలిసికొనుట యవసరము. తా నను వాడు శరీరముకాని, ఇంద్రియములుకాని, ప్రాణముకాని మనస్సుగాని, బుద్ధిగాని యగుటకు వీలులేదు. ఏలయన ఏవి సాధనములో అవి సాధకునికంటె తప్పక వేరైనవై యుండవలెను. కావున నే నను వాడు సంకల్పము, నిశ్చయాదులను జేయుటకై మనోబుద్ధులు ఆంతరంగికసాధనములై నే నను వానికంటె భిన్నములై వున్నవి. అట్లే, శబ్ద, స్పర్శ, రూప, రస, గంధస్వరూపమగు జగమును అనుభవించుటకు సాధనములైన ఇంద్రియములును నే నను వానికంటె భిన్నములే. శరీరమునందు తన ఉనికిని దెలుపుటకు ప్రాణము సాధక మగుచున్నది. ఈ శరీరేంద్రియ ప్రాణ మనోబుద్ధులను సాధనములుగా జేసికొని, కార్యములను సాధించు కర్త ఒకడు వీనికంటె వేరుగా కలడనుకతప్పదు. ఆ కర్తనే దేహములుకలవాడుగాన 'దేహి' అనియు శరీరములు కలవాడు గాన 'శరీరి' అనియు, ప్రాణములు కలవాడు కనుక "ప్రాణి" అనియు, జీవములుకలవాడు కనుక "జీవుడు,జీవి" అనియు, అన్నింటినీ పొందుచున్నాడు కాబట్టి "ఆత్ముడు" అనియు చెప్పుచున్నారు. ఈ భావము కఠోపనిషత్తులో అతిరమణీయముగా వర్ణింపబడినది—

"ఆత్మానం రథినం విద్ధి,
శరీరం రథ మేవ తు

(మిగతా 9 వ పేజీలో)

ఆయుర్వేదశాస్త్రోక్త తెలుగు కవిసమ్రాట్టుల ఎంత నాటికైనా [illegible]

బాక్లా

అర్శమొలలు, ఉదరరోగాలు, లివరులో వాపు, ఫుల్లమొలలు, [illegible] మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.
384 గ్రాముల ప్యాకు వెల రూ. 3/-. ఒకేసారి 3 డబ్బాలు కొంటే రూ. [illegible] [illegible] వ్యాపారస్తులకు ప్రత్యేకమైన రేట్లు. దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు, హిందీలలో వ్రాయండి.

ది బాక్లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7

జానపద చిత్రములతో జనుల నాకర్షించే

చిత్రకారుడు బి. ఏ. రెడ్డి

చిత్రలేఖనములో అనేక ప్రక్రియలు, ఆ ప్రక్రియలలో అనేక శైలులు గలవు. చిత్రకారులకు, అందును ప్రారంభికులకు అన్నింటిలోను అభినివేశమును గడించవలెనని అంతులేని ఉత్సాహముండును. ఈ ఉత్సాహమును అను

చిత్రకారుడు: శ్రీ బి. ఏ. రెడ్డి

చిత మార్గమున వృథాపోనీక చూచుకోవలసిన బాధ్యతయు వారి కుండవలెను. సుశిక్షణముతో అభ్యాసముశిక్షణములో ఒక్కొక్క ప్రక్రియను, శైలిని కూలంకషముగా స్వాధీనము చేసికొన్న పిమ్మట నూతన ప్రక్రియను— శైలిని చేపట్టినచో అవిధానము ప్రశంసాపాత్రమగు సత్ఫలితములననంతరించిపెట్టును. అన్నింటిలో ఒకేసారు వ్రేలుపెట్టి యేదియు ఒంటబట్టక పేరునకు చిత్రకారు లనిపించుకొనుచుందురు, చాలమంది. గీసినదెల్ల బొమ్మగా నంగీకరించు నేటి ఆధునిక చిత్రకళా విధానము వలనను ఆరంభికులు, ఔత్సాహిక చిత్రకారులు పెడదారుల పడిన జడదారులవలె వగుచున్నారు. ఇట్టి వారందరికి ఒక గుణపాఠముగా నిలువదగిన యువకళాకారుడు శ్రీ బి. ఏ. రెడ్డి. ఈ తరుణ

శ్రీ ఆకురాతి కోటేశ్వరరావు

శిల్పి పూర్వనామము బొమ్మారెడ్డి అప్పిరెడ్డి. పొడిమల్లో పొటమరించెడి యీతని బొమ్మలను చూచినచో ఈయనను 'బొమ్మలరెడ్డి' యని ముద్దుగ పిలువబుద్ధి పుట్టును.

ఒకదేశముయొక్క, జాతియొక్క అంతరాత్మను చక్కగా వ్యక్తముచేయునది ఆ దేశమునకు జాతికి చెందిన లలితకళా సంపదయేగాని, ఆర్థికసంపద — రాజకీయ సంపద—కాదు. ఆర్థికశక్తి—రాజకీయశక్తి దేశముయొక్క జాతియొక్క చెరిగిపోవు భౌతికశక్తినే చూపునుగాని, చెరిగిపోని ఆత్మశక్తిని చూపదు. కావున ఈ అమూల్యత ఆత్మశక్తులను ప్రతిబింబించు దేశమునందు ఉద్భవించిన లలితకళా సంపదయే పరమాధారము, పరమ ప్రమాణము నగుచున్నది. ప్రస్తుతమునకు మన లలితకళా సంపదలోని చిత్రకళా విభవమును తీసికొందము. అది తెలుగు వెలుగు ఎట్టిదో ఇతరులకు ఇట్టే తెలుపగలదు. అది ఆంధ్రజనతా జీవన విధాన మేలాటిదో, ఏ వాటిదో పరులకు పరిస్ఫుటము చేయగలదు. అఖండగోదావరివంటి మన సంస్కృతి ప్రవాహములో కలుషితముగాని యొకపాయ గలదు. అదే మన పల్లీజన జీవన రీతి. ఆ జానపద సంస్కృతికి అద్దము పట్టిన చిత్రకారులలో ఈ రెడ్డిగారొకరు.

శ్రీ రెడ్డి 1940 లో కృష్ణాజిల్లాలోని పామర్రులో పుట్టినారు. చిత్రకళను ప్రత్యేక విషయముగా తీసికొని 1955 లో స్కూలు ఫైనలు పరీక్షయం దుత్తీర్ణులయిరి. పిమ్మట గుడివాడలోని ప్రసిద్ధ చిత్రకారులయిన శ్రీ కొప్పాడ వేణుగోపాలరావు కడ రెండేండ్లు సుశిక్షితులయి ప్రభుత్వమువారి 'చిత్రకళలో డిప్లొమాను' పొందిరి. 1958 నుండి గుంటూరు మండల పరిషదున్నత పాఠశాలలలో అధ్యాపకులుగా పనిచేయుచు ప్రస్తుతము పెనుమాకలో ఆ వృత్తిలోనే యున్నారు.

పేరంటము, పారాణి, డప్పుల వాద్యము, కర్షకద్వయము, కుసుమ గుంఫనము, నిరీక్ష, అభ్యుదయ పథము, బాటసారులు, చేపలు, తీరికవేళ, బుట్టల అల్లిక, పూజకోసము, సరంగులు, కర్షకి, నందిని, ఇందుమతి యిత్యాదిగా నలువది చిత్రముల వరకు ఇప్పటికి వీరు రచించిరి. ఇవియన్నియు ఆంధ్రదేశీయతా లక్షణ లక్షితములయి యుండును.

ఇరువది రెండేండ్ల అల్ప వయస్సుననే వీరు పొందిన పురస్కారములకు ఏ చిత్రకళాభ్యాసియు మురిసి తీరును. 1956 లో బరంపురంలో జరిగిన ఒరిస్సా చిత్రకళా ప్రదర్శనములో వీరి 'అతికిన బ్రదుకులు' ఉత్తమోత్తమచిత్రముగా సువర్ణపతకమును పొందినది. 1957 లో భీమవరములో జరిగిన అఖిలాంధ్ర కళా ప్రదర్శనములో 'చేపలు' (స్టిల్ లైఫ్ చిత్రము) ఉత్తమ ద్వితీయ చిత్రముగా బహూకృతి నందినది. 1960 లో రాజమహేంద్రవరమున జరిగిన కళా ప్రదర్శనములో 'అలంకరణ' ఉత్తమ చిత్రముగా ప్రశంసల నందుకొన్నది. 1961 లో కాకినాడ నగరమున యువ చిత్రకారుల ప్రత్యేక చిత్రకళా ప్రదర్శనములో 'డప్పుల వాద్యము' ఉత్తమ చిత్రముగా ఎన్నబడినది. ఇదే వత్సరమున గుంటూరు టీచర్సు గిల్డ్‌వారి ఆధ్వర్యమున వీరి చిత్రాలు 'ఏకైక చిత్రకారుని చిత్ర ప్రదర్శనము'గా ప్రదర్శితమయి పలువురి మన్ననలను పొందినవి. మొన్న మొన్ననే జరిగిన అమృతసర్‌లో అఖిలభారత చిత్రకళా ప్రదర్శనములో 'తీరికవేళ' అత్యుత్తమ జానపద చిత్రముగా ప్రథమ పురస్కార మందుకొన్నది. ఉజ్జయినిలో కొన్ని మాసముల క్రితము ముగిసిన కాళిదాసు మహోత్సవములో 'రఘువంశ' కావ్యాధారముతో చిత్రించిన వీరి 'ఇందుమతి' 'నందిని' చిత్రాలు ప్రదర్శితమయినవి. మైసూరు దసరా ఉత్సవములో ఒక్కసారిగా వీరి ఐదు చిత్రములు ప్రదర్శింపబడినవి. ఇంకను నెల్లూరు, కర్నూలు, విజయవాడ మున్నగు ముఖ్య నగరములలో వీరి చిత్రాలు ప్రదర్శితమయి అనేక బహుమతులను, ప్రశస్తి పత్రములను ఆర్జించినవి.

రెడ్డిగారు జానపదచిత్రకళనే ప్రస్తుతము అభిమాన విషయముగా తీసికొనిరని మనకు తెలిసినది. జానపద చిత్రకళ యనగనే, దానిని బహుముఖముల విస్తరింపజేసిన శ్రీయుతులు అంట్యాకుల పైడిరాజు, కె. రాజయ్య, కె. శ్రీనివాసులు, పిలకా లక్ష్మీనరసింహమూర్తి, స్వర్గీయులు మొక్కపాటి కృష్ణమూర్తి మన స్మృతికి వత్తురు. శ్రీ రెడ్డి చిత్రములలో శ్రీ అంట్యాకుల, మొక్కపాటిగార్ల చిత్రముల కొన్ని పోలికలు కన్పట్టును. ఇది అనుకరణ దోషమని యెంచగూడదు. ఏలన, పై యిద్దరి చిత్రములలో లేపాక్షి కుడ్య చిత్రముల పోలికలున్న సంగతియు పరిశీలనాబుద్ధులకు తెలియనిది కాదు. అపుడు వారిద్దరి కళాసృష్టిని గూడ అనుకరణజనితముగా భావింపవలసివచ్చును గాన, ఆలాగునను వూహింపరాదు. మరి, ఈ మువ్వురి కళాసర్జనమునకు లేపాక్షి శైలి ఉత్తేజము గలిగించినదని మాత్రమే యెంచ నగును. అంతే. శ్రీ రెడ్డిచిత్రములలోని మగువలు, మగవారు తెలుగువారలే. వారి ఆహార్యాదికమును ఆంధ్ర జనపదీయమే. మన పల్లెపట్టులలోని ప్రజ లుషఃకాలమున లేచినది మొదలు మరల నిశీథకాలమున నిదురింపబోవు వరకు జరిపెడు జీవనవిధానమంతయు ఈ శిల్పి చిత్రములలో అత్యంత సరళముగా మంజులముగా రూపింపబడినది. జానపదుల నిసర్గ రూప లావణ్యములు విందైన సొంపైన రంగులలో, పరిస్ఫుటమయిన రేఖలలో ఒకసారి చూచిన మరి మరచిపోని రీతిని చిత్రింపబడినవి. భావసౌష్ఠవము, రేఖా సౌష్ఠవము చేయి చేయి కలుపుకొని నడయాడినవా—యని పింపజేయును, రెడ్డిగారి బొద్దు చిత్తరువులు. శ్రీ రెడ్డి రేఖాంకనములో, వర్ణ ప్రయోగములో మంచి లాఘవము సంపాదించినట్లు ఆయన బొమ్మలే సాక్ష్యమిచ్చును.

ఈ బొమ్మల రెడ్డి స్వయంచిత్రకారుడగుటతో తృప్తిపడక మన రాష్ట్రమున చిత్రకళా వ్యాప్తికి, చిత్రకారుల సమ్యుత్సమ్మేళనమునకు కృషిచేయనెంచిన నవయువకుడు. కళాకారుడయిన వానికి ఎరవావశ్యకములయిన ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసము అనుగుణ్యముయము ఈయనలో నెలకొని యున్నది. భావిలో ఈ కళాస్రష్ట చిత్రకళలోని యితర ప్రక్రియలలోను ఉత్తమ కళాఖండములను నిర్మించునని నిస్సంశయముగ చెప్పవచ్చును.

"అలంకరణము" 1960 లో రాజమండ్రిలో జరిగిన చిత్రకళా ప్రదర్శనంలో ఉత్తమచిత్రంగా ఎన్నికైనది

"పూజకోసం"

"కర్షకి"

"సరంగులు"

గాంధీజీ రాకకు పూర్వమే హరిజనోద్ధరణకు కృషి సల్పిన కీర్తిశేషులు

వేమూరి రాంజీరావు పంతులు

రచన: **శ్రీ గోవాడ నిరీక్షణరావు**

కీ. శే. శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు గతనెల్లో పరమపదించిన వార్త విని దుఃఖించని హరిజను లుండరు. కాని వారిని గురించి, వారి జీవితచరిత్ర వగైరా వివరాలు ఆంధ్రలోకానికి ఎవరైనా మహనీయులు అందించుచులారని ఇంత వరకు వూరుకొన్నాను. ఇటీవలనే శ్రీ గూడూరి రామచంద్రరావు పంతులు గారిని గురించి వివరాలతో శ్రీ గూడూరి వెంకటాచలంగారు "ఆంధ్రజ్యోతి" లో వ్రాసి, ఆంధ్రులను దుఃఖితులను చేశారు. కాని శ్రీ వేమూరి రాంజీరావుగారి చరిత్ర తెలిసిన పెద్దలు చాలామంది ఉన్నారు. పైగా, వారి వసతిగృహంలో, వారి స్కూల్లో చదువుకొని ఉన్నత పదవుల్లో వేలకొలది యీనాడున్నారు. వారిలో మాజీమంత్రి వేముల కూర్మయ్యగారి సోదరుడు శ్రీ వేముల చెన్నకేశవరావు ఎం.పి., శ్రీ సి. అంజనప్ప ఎం.పి., మునిసిపాలిటీల రీజినల్ డైరెక్టర్ శ్రీ జొన్నల మోహనరావు, లేబరు ఆఫీసర్ శ్రీ విప్పర్తి సూర్యనారాయణరావు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ టి. వి. రాఘవులు, శ్రీ గుంటూరు బాపనయ్య, శ్రీ గంజి రామారావు, కేంద్ర లేబర్ కమిషనర్ శ్రీ వోగిరాల వెంకటాచలం, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ డైరెక్టర్ శ్రీ యం. బి. రాజారావు, డిప్యూటీ కలెక్టర్ శ్రీ వై. నారాయణమూర్తి, ఎంప్లాయిమెంటు ఆఫీసర్ శ్రీ యం. అర్జునదాస్ వగైరాలే కాక డాక్టర్ కె. రాఘవులు, యింజనీరు, శ్రీ జె. రాజారావు ఇంకా ఎంతోమంది మహనీయులు మా హరిజనుల్లో యీనా డున్నా రంటే శ్రీవేమూరి రాంజీరావుపంతులుగారి భిక్షే అనక తప్పదు. వీరిలో ఎవరైనా ఒక్కరు వారినిగురించి శ్రీ పంతులు గారిని గురించి వ్రాయలేదు. చివరకు నేనే సాహసించి వ్రాస్తున్నాను. —గోవాడ.)

అస్పృశ్యత తాండవమాడుతున్న రోజు లవి. మాల మాదిగలను దగ్గర చేర్చినవారినే వెలివేసే రోజులు. మానవులైన అస్పృశ్యులను ముట్టుకుంటేనే "మహాపాపం"అని తలంచిన కాల మది. అస్పృశ్యత హైందవమతంలో ఒక ప్రధాన ధర్మంగా పరిణామం చెంది ఆసేతు హిమాచలం వ్యాపించిన రోజు లవి.

ఘోరాతిఘోరమైన సంఘబహిష్కరణ వల్ల కనీసపు పౌరస్వత్వపు హక్కులనే గోల్పోయి దారిద్ర్యదుఃఖాంబుధిలోమునిగిఆదివాంధ్రులు నేటి కింకా గిజగిజా కొట్టుకొంటున్నారు. సనాతన హైందవమతాంధకారంనుండి బయటపడడానికి, ధనికవాద తరంగాల విపత్తునుండి తొలగడానికి ఆంధ్రాస్పృశ్యులు చేసిన ప్రయత్నాలకన్నా, వారి నా క్లేశసాగరాన్నుండి దరి చేర్చడానికి ఎందరో మహనీయులు, త్యాగపురుషులు నౌకలయ్యారు. ఒక దారి, తెన్ను చూపారు. అస్పృశ్యులు ఎప్పుడు అనాడు నావికులై, నాయకులై తమ జీవితాలను సహితం త్యాగంచేశారు.

అట్టి మహనీయులెందరో నేడు పరమపదించినా, సజీవులై వున్నా మా అభ్యుదయచరిత్రలో వారి పేర్లు సువర్ణాక్షరాలతో లిఖింపకతప్పదు. అట్టి మహనీయుల్లో అగ్రగణ్యుడు శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు.

సనాతనధర్మం వేయిశిరస్సులతో బుసలుకొట్టుతున్న రోజుల్లో పూజ్యులు శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు (1918) లో మాల మాదిగలను చేరదీసి ఒక్క స్కూలు, ఒక హాస్టలు పెట్టినందుకు బందరులో సనాతన ధర్మపరులు విజృంభించి వారిని సంఘంలో వెలివేశారు.

కన్యాకుమారి అగ్రంనుంచి ఐరావతము (రంగూన్) వరకు తిరిగి తిరిగి, జోలికట్టుకొని చందాలుపోగుచేసి మాల మాదిగ బాలబాలికలకు విద్యాదానం చేసిన ఘనత,మొట్టమొదటి తాంబూలము శ్రీ రాంజీరావుగారిచ్చి, ఆతరువాత శ్రీ గూడూరు రామచంద్రరావుపంతులుగారి కివ్వాలి. శ్రీ గూడూరి రామచంద్రరావు పంతులు గారు తమ స్వంత ఆస్తులే కొన్ని లక్షలు హరిజనుల అభ్యున్నతికి, మంచినీటిప్రవాహంగా ఖర్చు చేసిన త్యాగి.

శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు తమ పిత్రార్జితము ఏదో కూస్తో కాస్తో ఖర్చుచేసినా, మొత్తంమీద దేశంమీద చందాలద్వారా, ప్రభుత్వపు సహాయంద్వారా, నిర్మాణాత్మకంగా కృషిచేసి మా హరిజనులకు యీనాడు ఒకసంస్థ ప్రసాదించారు.

ఆంధ్రదేశంలో చెప్పుకోదగ్గ సాంఘికసేవాతత్పరులు శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు, శ్రీ గూడూరి రామచంద్రరావు పంతులుగారు, శ్రీ నల్లపాటి హనుమంతరావు గారు, కీ. శే. వెల్లంకి కృష్ణమూర్తిగారు, కీ. శే. బ్రహ్మర్షి వెంకటరత్నం నాయుడుగారు, పిఠాపురం మహారాజావారు, కీ. శే. తలారి గోపాలరావు నాయుడుగారు, కీ. శే. అవటపల్లి నారాయణ రావుగారు, శ్రీ తల్లాప్రగడ ప్రకాశరాయుడు గారు, కీ. శే. మంగిపూడి వేంకటశర్మ, శ్రీ మంగిపూడి పురుషోత్తమ శర్మ, శ్రీ తల్లాప్రగడ నరసింహాశర్మగార్లు, కీ. శే. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు, శ్రీ చెరుకువాడ నరసింహంపంతులుగారు, శ్రీ మాగంటి బాపినీడుగారు, శ్రీ తాడిమేటి సూర్య కుటుంబశాస్త్రి మున్నగు మహనీయులెందరినో యీసమయంలో తలంచక విడిచిపెట్ట లేము. మాజాతి వీరందరికి ఎంతో రుణపడివుండనక తప్పదు. వారు వేసిన పునాదులే యీనాడు మహోన్నత స్థాయిని అందుకున్నాయి అంటే అతిశయోక్తిగాదు.

శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు అష్టకష్టాలుపడి బ్రిటిష్ సామ్రాజ్యాధికారులతో కుస్తీపట్లు పట్టి హరిజనోద్ధరణకు తన జీవితాన్ని అంకితంచేసిన త్యాగపురుషుడు. 1918లో ఒక చిన్న స్కూలును కీ. శే. అయినాల ధర్మయ్య మాస్టర్ గారితో 4 గురు పిల్లలతో ప్రారంభించారు. అది యీనాటికి శ్రీ రాంజీరావు హైయ్యర్ సెకండరీ స్కూలుగా అభివృద్ధిచెంది బందరులో స్థిరస్థాయి గడించుకొంది. ఇదే స్కూల్లో చదివిన హరిజన బాలురకు వసతి గృహంను 1925 లో ప్రస్తుతపు శాసనసభ్యుడు శ్రీ గంజి రామారావు (పూర్వం పేరు యిస్సాక్), శ్రీ ముత్యాల వెంకటేశు (సబ్ యిన్‌స్పెక్టరు ఆఫ్ పోలీసు) వగైరాలతో ప్రారంభించారు. అదే నేడు శ్రీ రాంజీరావు పంతులుగారి వసతిగృహంగా రాష్ట్రం మొత్తం మీద పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంది.

శ్రీ రాంజీరావు పంతులుగారు బ్రహ్మచారిగానే ఉండిపోయి, హరిజన జాతికిఆదర్శమార్గాన్ని తీర్చిదిద్దిన తపస్వి. పట్టుదలతో అనేకమంది విద్యార్థులకు అత్యంత క్రమశిక్షణతో అలనాడు శిక్షణ యివ్వడంవల్లనే) అతి కఠినమయిన క్రమశిక్షణ గరపినారు!) నేడు పార్లమెంట్ సభ్యులుగా, శాసనసభ్యులుగా, మంత్రులుగా, ఉపాధ్యాయులుగా, పండితులుగా, పత్రికాధిపతులుగా జిల్లాకలెక్టర్లుగా, డిప్యూటీ కలెక్టర్లుగా, డాక్టర్లుగా, మున్సిపల్ కమీషనర్లుగా, లేబరు కమిషనర్లుగా, ఒక్కటేమిటి? అనేక ఉన్నత పదవులను హరిజనులు నిర్వహిస్తున్నారంటే అది వీరి చలువయే!

అలనాటి క్రమశిక్షణకు కట్టుబడలేని శ్రీ వేముల కూర్మయ్యగారు అనతికాలంలోనే వీరి నుండి (హాస్టల్‌నుంచి) దూరమైపోయారు. వారే (శ్రీ కూర్మయ్యగారే!) అవిభక్త మదరాసు రాష్ట్ర హరిజన మంత్రిగా పనిచేసిన సంగతి పాఠకులకు విదితమే! ఒక్కమాట శ్రీ రాంజీరావు పంతులుగారిని గురించి ఇక్కడ చెప్పక తప్పదు. వీరిలో కాఠిన్యం—కారుణ్యం మిళితమయిన పితృహృదయం ఉంది. హరిజన విద్యార్థిలోకంలో ఎందరో మేధావంతులు, ఎందరో పట్టభద్రులు విరాజిల్లడానికి కారణం వీరి అత్యద్భుత మయిన క్రమశిక్షణే అనివిధిగా చెప్పితీరాలి.

శ్రీ పంతులుగారి సేవాదీక్ష అమోఘ మయినది. విద్యా ప్రచారం ఒక్కటే అస్పృశ్యతా నిర్మూలనానికి రాజబాటయని విశ్వసించి, ఒక స్కూలు, ఒక వసతి గృహం నిర్మించి, వాటిని ప్రభుత్వ యాజమాన్యానికి తీసుకురాగలిగిన కార్యదక్షుడు. హరిజనలోకం వీరికెంతో ఋణపడి పోయింది.

అయితే, మదరాసు మంత్రివర్గంలో హరిజన మంత్రిగా ఉన్నప్పుడు శ్రీ కూర్మయ్యగారికీ, శ్రీ వేమూరి రాంజీరావు పంతులు గారికి ఏదో మాటా, మాట తగవు రావటంతో (1948—49) లో (శ్రీ పంతులు గారికి, శ్రీ కూర్మయ్య గారికీ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల్ని ప్రచురించమని శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు ఆ ఉత్తర ప్రత్యుత్తరాలు అంతా నాకు యిచ్చినారు. —గోవాడ:) శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు ఈ గవర్నమెంట్ హాస్టల్‌కూ, హైస్కూలుకూ దూరమైపోయారు. చివరకు వారు కన్నుమూసే వరకూ దూరంగానే ఉండిపోయారు.

"ఒక్కసారి యైనా తిరిగి నన్ను మీ సంజీవయ్యకు చెప్పి (అప్పట్లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య) హాస్టల్, స్కూలు రెండు సంస్థల్ని నాచేతిలో పెట్టించవయ్యా?" అని కోరినారు. వారి కోరిక కోరికగానే ఉండిపోయింది. వారి చేతుల్తోనే స్థాపించిన ఒక చిన్న స్కూలు హైస్కూలుగా , వసతి గృహంగానే , సంస్థలు రెండూ తేజస్సు లేకుండగా అస్థిపంజరంగా మిగిలిపోయినాయి.

ఇక దాంతో, శ్రీ రాంజీరావు పంతులుగారు హరిజనసేవనుంచి విశ్రమించడం జరిగింది. వారి సేవాభాగ్యాలు అంతటితోనే ముగిసాయి. హృదయంలో ఆవేదన కల్గింది.

1930 లో గాంధిజీ ఆంధ్రదేశం రావడం యీ హరిజన వసతి గృహంలో గొప్ప బహిరంగసభ జరగడం — బాలికలకొరకు శ్రీ అంజనాదేవి హాస్టల్‌ను గాంధీజీ ప్రారంభించడం. కొంతకాలానికి ఆ హాస్టల్ ఆడబిడ్డలు సరిగాలేక పోవడంతో మూసివేయడం , ఈ సంగతులు ఈ సందర్భంలో వ్రాయక తప్పదు. 1928 సంవత్సరంలో శ్రీ పంతులుగారిని మదరాసు శాసనమండలి సభ్యునిగా నామినేట్ చేసారు. వీరికి "కింగ్స్" మెడల్ "రావుబహద్దూర్" మున్నగు వని బ్రిటిష్ సామ్రాజ్యాధికారులు యిచ్చారు. వాటిని గాంధీజీ అరెస్టు సందర్భంలో తిరస్కరించి విసర్జించిన దేశభక్తుడు. తెల్లదొరలకు హడల్‌గా రాంజీరావు గారు ఉండేవారంటే అతిశయోక్తిగాదు.

మొట్టమొదటగా దీనజనోద్ధారణకు, మాలమాదిగల సమున్నతికి విశాల ప్రపంచానికి చాటుటకు గాను "దీనబంధు" వార పత్రికను స్థాపించి పత్రికా పరన మహద్భాగ్యమును పల్లెపల్లెల్లోనూ హరిజనులకు ప్రసాదించి సాంఘిక చైతన్యాన్ని కలుగజేసిన మహావ్యక్తి శ్రీ రాంజీరావు పంతులు గారు.

యథార్థంగా "దీనబంధు", వారి అవిరళ కృషితో దీనజనవాణిగా దక్షిణ భారతావనికెల్లా ఆదర్శమార్గాన్ని చూపించిందనక తప్పదు.తద్వారా మాబోటివాళ్లను రచయితలుగా (అనాడే!) తయారుచేసిన ఘనత "దీనబంధు"కే దక్కుతుంది.

శ్రీ రాంజీరావు పంతులుగారు విలక్షణమయిన వ్యక్తి. మహత్తర శక్తివంతుడు. ప్రతిభావంతుడు. అయితే వారి ప్రతిభ పరిమిత మయినది. విద్యా ప్రచారం ఒక్కటే అస్పృశ్యతా నిర్మూలనానికి రాజబాట యని విశ్వసించిన కర్మయోగి.

చదివినది అయిదవఫారమైనా ఆంగ్లంలో మంచి ప్రజ్ఞను సంపాదించారు. హరిజనోద్ధరణ కొరకు ఆంగ్లేయులను ఆయన నిద్రపోనివ్వలేదు.

శ్రీ పంతులుగారిని గురించి చెప్పేవారు "చాలా నిష్ఠపరుడని" అంటారు. ఏ నిష్ఠవున్నా మా హరిజనలోకాన్ని ఒక మానవ మాత్రులుగా రూపొందించి మట్టిలో మాణిక్యాల్ని సృష్టించిన మహనీయుడని అనకతప్పదు.

శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారు దీన జనోద్ధరణకు తన జీవితాన్ని అర్పించి, తన అవసాన కాలంలో పడినపాట్లు వర్ణనాతీతము.

హరిజన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అయినా వారి సేవను గుర్తించలేదు.

"ఇదిగో వారికి సన్మానం! అదిగో వారికి సన్మానం!!" అని శ్రీ పంతులుగారు బ్రతికి ఉన్నన్నాళ్ళు తాపత్రయపడిన హరిజనలోకం యీనాడు వారి పవిత్రాత్మకు శాంతిని గూర్చడానికైనా ఒక్కమాట వ్రాయకపోవడం కడు శోచనీయము.

మనది యీనాడు జాతీయ ప్రభుత్వము. మన ప్రభుత్వమే మన వీరులకు, మన సాంఘిక విప్లవకారులను, ప్రతిభావంతులను, దేశభక్తులను, రాజకీయ దురంధరులను మరచిపోవడం తగనిపని. మనకు ఆత్మ విమర్శ అవసరము. మహాపురుషులను విస్మరించిన మనం అభ్యుదయం పొందలేము.

గాంధీజీకి ముందే గొప్ప సాంఘిక విప్లవాన్ని చేసి, తరతరాలకు ఒక రాజమార్గాన్ని చూపిన శ్రీ వేమూరి రాంజీరావు పంతులు గారు యీనాడు మనమధ్య లేరు. కాని, వారిసేవ వారి వల్లని చేతితో పెట్టిన భిక్ష ఆంధ్రహరిజనలోకానికి ఒకబాట. వారి ఆత్మకు శాంతి కలుగుగాక!

భారత సాంఘిక సేవాతత్పరుల దివ్య చరిత్రలో శ్రీ వేమూరి రాంజీరావు పంతులుగారి పేరు సువర్ణాక్షరాలతో లిఖింపకతప్పదు!!

గాంధీ పథం

(5 వ పేజీ తరువాయి)

జీకి నివేదించారు. మీరు మొక్కను నాటి ఈ పనికి ప్రారంభోత్సవం చెయ్యాలన్నారు.

"ఆలోచన బాగుంది, పనీ బాగుంది, నేను చేస్తాను" అన్నారు బాపూజీ.

మరుసటిరోజు రెండు పాయిఖానాలమధ్య బాపూజీ తులసిమొక్క ప్రతిష్ఠించారు. ఆ సందర్భంలో ఫోటో తీశారుకూడా.

బాపూజీ దేహయాత్ర చాలించినపిమ్మట కొందరు ఆశ్రమవాసులు పునఃదానిని గూర్చి యోచించి, తులసిమొక్కను అక్కడనుంచి పీకివేశారు. కాని, నా డచట జరిగిన తులసిపూజకు శాశ్వతదర్పణమై ఆ ఫోటో ఉండనే ఉంది.

ప్రార్థన గంట

ఒకనాడు వాహ్యాళివెళ్లి తిరిగివచ్చారు బాపూజీ. ఎప్పటివలె ఆశ్రమవాసులు వారి పాదాలు పాడి గుడ్డతోతుడిచి పావుకోళ్లు పాదాల దగ్గరుంచారు. బాపూజీ కూర్చొని విశ్రాంతి తీసుకుంటున్నారు. రాజకుమారి అమృతకౌర్, మరి కొందరు వారివద్ద ఉన్నారు. బాపూజీ వారిక్షేమ సమాచారా లడిగి తెలుసుకొంటున్నారు.

రోజూ వాహ్యాళివెళ్లివచ్చి కూర్చోగానే ప్రభాకర్‌జీ గంటని సవినాపిస్తారు. ప్రార్థనకు గంటకొట్టటానికనుమతికోసం ఆలావస్తారు. వచ్చి "బాపూజీ!" అని పంకరిస్తారు. బాపూజీ గడియారంవంక చూచి, "ఇంకా రెండు నిమిషాలు తక్కువ" అనో "ఇంకా మూడునిమిషాలు తక్కువ" అనో అంటారు.

ఆనాడు ప్రభాకర్‌జీ వచ్చి బాపూజీని పలకరించగానే, రాజకుమారి అమృతకౌర్ అడిగారు: "బాపూజీ, స్వతంత్రం వచ్చిన తర్వాత ప్రభాకర్‌జీ కేమి పని ఇస్తారు?" అని.

"యావద్భారత దేశానికి ప్రార్థన గంట కొట్టే పని ఇస్తారు"అని బాపూజీ అనగానే అందరూ గొల్లున నవ్వారు.

నవ్వులు సద్దుమణిగిన తర్వాత బాపూజీ గంభీరవదనులై అన్నారు:"ఇది అల్ప విషయం కాదు, సమస్త భారతదేశం ఒకే సమయంలో ప్రార్థన చేయటానికి గంట కొట్టట మంటే సామాన్య విషయంకాదు." వారి చూపు లెక్కడో చూస్తున్నాయి.

యావద్భారతం మూర్తీభవించిన ఆ మహనీయునివంక ఆనందవికసితనేత్రాలతో చూచారందరూ.

—శ్రీ ఉట్ల కొండయ్య

గ్రంథ స్వీకారం

శ్రీ సుమతీ శతకము

పరిశోధన, సంపాదన: ఇత్రిశ్రీ, నివేదన: 'మతిశ్రీ', వెల: 0—40 న. పై. ప్రకాశకులు యం. సూర్యనారాయణమూర్తి, యూనివర్సల్ బుక్ సెంటరు, అమలాపురం, తూ. గో. జిల్లా.

సహస్ర చరణ శివ శతమాలిక

రచయిత: క్రొవ్విడిరామం, మూల్యం: 50 న. పై. ప్రచురణ: కౌముదీ పరిషత్తు, విజయనగరం—2.

శివపురాణ మాహాత్మ్యం

ఆంధ్రవ్యాఖ్యాత: బొగ్గవరపు బుచ్చయ్య శాస్త్రి, వెల: రూపాయి, ప్రతులకు: పి. రాధాకృష్ణమూర్తి, విక్రమహాలు. రాజమండ్రి.

రాధికేళ

రచయిత: ఆవుల పురుషోత్తం, బహుళార్థసాధకోన్నత పాఠశాల, ఖమ్మం, మూల్యము 25 న. పై.

నారసింహా లేహ్యం

శుష్కి... — మేహము, వీర్యనష్టము హరించి వీర్యవృద్ధిని, బలము రక్తవృద్ధి కలిగించును. 20 తు. రు. 3—50

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా వికాసమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. రు. 1—25, పోస్టేజి ప్రత్యేకం. క్యాటలాగు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో., ఆయుర్వేద సమాజం, సెరిదేపి, నెల్లూరు జిల్లా.

జలుబులు, నొప్పులు, బాధలకు

లిటిల్స్ ఓరియంటల్ బాం



నొప్పులు, బాధలకు లిటిల్స్ ఓరియంటల్ బాం తక్షణమే శమనం చేకూర్చి చిరకాలం గుణమిచ్చును. జలుబులు, నొప్పులు, బాధలు వగైరాలకు సర్వతోముఖంగా అది కల్పించే ప్రత్యేక శమనమువల్లనే, ప్రపంచఖ్యాతి గాంచినది. అందుచేతనే లిటిల్స్ ఓరియంటల్ బాం ప్రతి యింటిలో సిద్ధంగా వుంచబడుతుంది.

పొదుపుకి పెద్దసైజు కొనండి.

రూపవాణి

చిత్ర సమీక్ష :

బిన్ బాదల్ బర్సాత్

ఉత్తమ చిత్రవారి 'బిన్ బాదల్ బర్సాత్' కూడా లోగడ సంగీత దర్శకుడు శ్రీ హేమంత కుమార్ నిర్మించిన 'బీస్‌సాల్ బాద్' కోవకు చెందినట్టి 'సస్పెన్స్' చిత్రమే కనుక ఆ చిత్రం వలెనే యిదికూడా ప్రజలను ఆకర్షిస్తుందని రూఢిగా చెప్పవచ్చు.

ప్రభాత్ అనే జమీందారీ కుటుంబానికి చెందిన యువకుడు — అకలంక ప్రవర్తనకల వాడు. ఒక డాక్టర్ కుమార్తె సంధ్యను ప్రేమిస్తాడు. అయితే అతడు తొలిజన్మలో ఒక బంజారా యువతిని ప్రేమించాడు. ఆమెను భగ్నమనో రథను చేసింది. దానితో ఆ కుటుంబంలోకి వచ్చే ప్రతీ కోడలూ ఏడాది తిరక్కుండా మరణిస్తుందనే శాపం ఒకటి వుంది.

ఆ జన్మలో బంజారా యువతిగా జన్మించి ప్రణయంలో వంచింపబడిన ఆమె తిరిగి జన్మించింది. ఇప్పుడు ఆశాపంనుంచి ఆకుటుంబానికి ముక్తికలగాలంటే ఆ బంజారా అమ్మాయిని పరిణయమాడడమే ప్రభాత్‌కు కర్తవ్యమైంది. అయితే ఆధునిక యువకుడైన ప్రభాత్ ఈశాపాలమాట నమ్మడు. డాక్టర్‌కూడా 'ఉస్' అంటాడు. సంధ్య ప్రభాత్ పెళ్ళిచేసుకొంటారు. కాని ఏడాదివరకు విడిగా వుండడానికే నిశ్చయించుకొంటారు. ఈలోగా ఈశాపం "కార్యరూపం" ధరిస్తుంది. కాని దైవమే సంధ్య ప్రభాతల విశుద్ధ ప్రేమను ఆశీర్వదించడానికి - ఆ దుష్టశక్తుల పాలద్రోలినాదా అనిపిస్తుంది. కథ శుభాంతంగా ముగుస్తుంది.

ఈ కాలంలో కూడా మూఢనమ్మకాలు, శాపాలూ, మంత్రాలూ, తంత్రాలు వంటివి వుంటాయా అనే సందేహమనూనాలను మనస్సులో అంతగా పెట్టుకోకుండా వుంటే చిత్రం ఆద్యంతం విస్మయానందాలను కలిగిస్తుంది.

హేమంతకుమార్ సంగీతం చిత్రానికి అపూర్వమైన రక్తి నిచ్చింది. నేపథ్య సంగీతం కథలోని సస్పెన్స్‌కు అనుగుణంగా వుంది.

హేమంతకుమార్ కూడా పాడాడు. ఆయన పాటలు మనోహరంగా వున్నవి.

షకీల్ బదాయిని పాటలు కూడా బాగున్నవి.

ప్రభాత్‌గా బిశ్వజిత్, సంధ్యగా ఆశాపరేఖ్ ఎంతో చక్కగా గొప్పగా నటించారు.

కొత్వాల్ కుమారుడుగా మహమూద్ చిక్కని హాస్యం అందించాడు, బంజారా యువతిగా శశీ, ఇతరులు తమ పాత్రలకు న్యాయం చేశారు.

జ్యోతిస్వరూప్ దర్శకత్వం ప్రతిభావంతంగా వుంది. సాంకేతిక విలువలు కూడా ఉన్నతస్థాయిలో వున్నవి.

"బందిపోటు" చిత్రంలో ఎన్. టి. రామారావు. కృష్ణకుమారి

చిత్ర సమీక్ష :

రాణీ సంయుక్త

నిర్మాణం: సరస్వతీ పిక్చర్స్, దర్శకుడు: శ్రీ యోగానంద్, మాటలు, పాటలు: శ్రీ ఆరుద్ర, ఛాయాగ్రహణం: శ్రీ పి. ఎల్. రాయ్, శబ్దగ్రహణం: కణ్ణన్, (రేవతి), నటీనటులు: ఎం. జి. రామచంద్రన్, పద్మిని, తంగవేలు, రాగిణి, ఎం. ఎన్. రాజం మున్నగువారు.

ఢిల్లీ చక్రవర్తి అనంగ పాలుడు తన వారసునిగా అజ్మీర్‌రాజైన పృథ్వీరాజును నియమించాడు. కనోజ్ పాలకుడు జయచంద్రుడు ఈ పదవును సహించలేక పృథ్వీరాజును చంపడానికి కుట్రలు పన్నటం ప్రారంభించాడు.

సంయుక్త జయచంద్రుని కుమార్తె. ఆమె పృథ్వీరాజును ప్రేమించింది. ఆరావళీ పర్వత ప్రాంతంలో పృథ్వీరాజును అంతమొందించడానికి జయచంద్రుడు కుట్ర పన్నాడు. ఆసంగతి తెలుసుకొన్న సంయుక్త అతనిని కాపాడింది. దానితో వారి ప్రేమానురాగాలు మరింతగా అభివృద్ధి పొందాయి.

అఫ్ఘన్ రాజైన మహమ్మద్ ఘోరీ ఢిల్లీని కైవసం చేసుకొనడానికి అనేకసార్లు ప్రయత్నించి విఫలుడైనాడు. పృథ్వీరాజు ఘోరీని పట్టుకొని 50 వేల బంగారు మొహరీలు చెల్లిస్తేనే విడుదల చేస్తానన్నాడు.

ఘోరీమంత్రి పృథ్వీరాజును ఓడించడానికి తన సైన్యాన్ని సహాయంగా పంపుతానని వాగ్దానం చెయ్యడమేగాక జయచంద్రునివద్ద 50 వేల మొహరీలు అప్పుచేసి పృథ్వీరాజును విడుదల చేయించాడు.

పృథ్వీరాజు ఈ సంగతి తెలుసుకొన్నాడు. కనోజ్‌కు మారువేషంలో వెళ్ళాడు. అక్కడ జయచంద్రుని కొలువులో చేరి తనపై జరిగే కుట్ర లను గ్రహిస్తాడు.

పృథ్వీరాజు, సంయుక్త ప్రేమించుకొన్న సంగతి తెలిసి జయచంద్రుడు ఆమె స్వయంవరం ప్రకటించాడు. స్వయంవరమందిరం ద్వారం వద్ద పృథ్వీరాజు విగ్రహాన్ని ద్వారపాలకునివలె వుంచాడు. స్వయంవరం సంగతి సంయుక్త పృథ్వీరాజుకు తెలియజేసి వుండడంవల్ల అతడు తన సైనికులతో వచ్చి రహస్యంగా అక్కడకు చేరుకొన్నాడు.

సంయుక్త పృథ్వీరాజు విగ్రహానికి పూలదండ వేసింది. ఆసమయంలో అక్కడేవున్న పృథ్వీరాజు సంయుక్తను తీసుకొని పారిపోయాడు.

జయచంద్రుడు ఆగ్రహావేశపరుడై ఘోరీతో కలసి పృథ్వీరాజుపై యుద్ధానికి తలపడ్డాడు. ఈయుద్ధం దేశానికి ఎంత ప్రమాదకరం కాగలదో తండ్రికి వివరించడానికి సంయుక్త చేసిన ప్రయత్నం ఫలించలేదు.

యుద్ధరంగంలో ఘోరీ పృథ్వీరాజు సంయుక్తతోపాటు వీరస్వర్గ మలంకరించాడు.

ఇది డబ్బింగ్ చిత్రం. కథ చారిత్రికం. పృథ్వీరాజుగా శ్రీ ఎం. జి. రామచంద్రన్, సంయుక్తగా పద్మిని, చక్కగా నటించారు.

మహమ్మద్ ఘోరీగా నంబియార్ నటించాడు.

పద్మిని నృత్యాలు బాగున్నవి.

రాగిణి, తంగవేలు తమ పాత్రలద్వారా హాస్యం అందించారు.

శ్రీ మారెళ్ళ సంగీతం, శ్రీ ఆరుద్రమాటలు పాటలు బాగున్నవి.

శ్రీ ఫిలింస్‌వారు విడుదలచేసిన ఈ చిత్రం ఇప్పుడు విజయవాడలోని విజయాటాకీస్‌లో ప్రదర్శింపబడుతూవుంది.

—రాధాకృష్ణ

"ఏక్ రాత్"చిత్రంలో ప్రాణ్

చిత్ర సమీక్ష :

ఏక్ రాజ్

నిర్మాణం: ఎ. జి. ఫిలిమ్స్, నిర్మాత: ఎ. ఎ. నడియేర్ వాలా, సంగీతం: చిత్రగుప్త, పాటలు: మజ్రూహ్‌సుల్తాన్‌పురి, రచన: మసూద్ మషహరీ, నటీనటులు: కిశోర్‌కుమార్, జమున, ప్రాణ్, ఆగా, మదన్‌పురి, లలితాపవార్, నిరంజన్ శర్మ, ముంతాజ్, జీవన్‌కళ, టున్‌టున్. దర్శకత్వం: శక్తిసామంత, నేపథ్యసంగీతం: లతామంగేష్, ఉషామంగేష్, కిశోర్ కుమార్.

ఇది ఒక రహస్య కథ అని చెప్పవచ్చును. ముఖ్యంగా ముగ్గురి వ్యక్తులలో ఈరహస్యం దాగివుంది. ఒకరి రహస్యం ఒకరు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తూనేవుంటారు. అరూణ్ సంపన్నులబిడ్డ. కిశోర్ అనాథ శరణాలయంలో పెరిగినవాడు. బీనా మరొక గొప్పకుటుంబీకుల పిల్ల. ఈ ముగ్గురూ 'ఏక్‌రాజ్'లో ప్రధాన పాత్రలు. వీరిలోనే ఏదో రహస్యం దాగివుంది. వీరిలో ఎవరికి వారు మిగతా వారిగుట్టు కనుక్కోవడానికి ప్రయత్నిస్తారు. కిశోర్‌కుమార్ శర్మ అనే సంగీత కళాకారుడు రైలులో వస్తాడని 'బీనా' రైలు స్టేషన్‌కు వెడుతుంది. దీనితో కథ ప్రారంభమైంది. కాని 'కిశోర్‌కుమార్ శర్మ' అనే వ్యక్తి ఆ రైలులో దిగాడు. 'కిశోర్‌కుమార్‌శర్మ' కిశోర్ కుమార్ శర్మగా నటించడానికి ప్రయత్నించి బీనాను ప్రేమించడంలో కృతకృత్యుడైనాడు. కాని నిజం తెలిసిపోయేటప్పటికి అక్కడ వుండలేక వెళ్ళిపోయి మారువేషంలో వచ్చి ఆ ఇంటి మేనేజరు పదవిని స్వీకరిస్తాడు. తిరిగి ఇక్కడ కూడా అతను బయట పడిపోవడానికి ఎంతో కాలం పట్టలేదు.

ఇది ఇలావుండగా అరూణ్ 'బీనా'ను ప్రేమిస్తాడు. ఆమె అందుకు అంగీకరించదు.

కిశోర్‌కుమార్ తన స్నేహితుడు చంపక్ (ఆగా) తో బయలుదేరి రైలులో ప్రయాణం చేస్తుండగా అరూణ్ తండ్రిని ఎవరో హత్యచేయడానికి ప్రయత్నించడం చూస్తాడు. హంతకుణ్ణి ఎదుర్కొని అరూణ్ తండ్రి మెప్పును సంపాదిస్తాడు. అరూణ్ ఇంటికివెళ్ళి అక్కడ ఉద్యోగం సంపాదిస్తాడు. అరూణ్ తల్లీ, తండ్రి కిశోర్‌ను తన కుమారుడిలాగా చూసుకుంటారు. ఫ్యాక్టరీలో జరుగుతున్న అన్యాయాలను, సొమ్ముదుబారాలను కిశోర్ బయట పెడతాడు. ఇది అరూణ్‌కు ఆ కంపెనీ మేనేజరు బాబూసునీలాల్‌కు గిట్టదు. బాబూసునీలాల్‌ను ఎవరో హత్యచేశారు . . . దాన్ని తేలికగా కిశోర్‌పై మోపడానికి అరూణ్ ప్రయత్నం పన్నాడు.....అందులోనుంచి బయట పడటానికి కిశోర్‌కు చంపక్ సహాయం చేశాడు. ఇంతాచేస్తే అరూణ్ నిజంగా వారి కుమారుడే కాడు. అనాథ శరణాలయంలో పెరిగిన కిశోరే వారి కుమారుడు అని తేలింది. అరూణ్ తన పాపాలకు తగిన ప్రతిఫలం పొందుతాడు. అరూణ్, కిశోర్‌ల పోరాటం బాగా చిత్రించబడింది.

కిశోర్ కుమార్‌గా కిశోర్‌కుమార్ నటన చక్కగా వుంది.

తెలుగుతార జమున కూడా బాగా నటించింది. ఆమె చేసిన నృత్యాలు బాగున్నాయి.

ఆగా, టున్‌టున్‌లు హాస్యం అందించారు.

హత్య, సస్పెన్సు, నృత్యాలు, హాస్యం, ప్రేమ అన్నీ ఈ చిత్రంలో వున్నాయి. 'ఛమకత్, చమకత్ చలత్ కామినీ జహిగుణ దమకత్ చపల్‌దామినీ' 'లాలే దీజాన్ జాన్ జరారుక్‌జా' డగర్ చలత్ చన్‌కేదిబుతా' అగర్ సున్‌లేతో ఇక్‌నగమా హజూరే అనే పాటలు బాగున్నాయి.

ప్రీమియర్ ఫిలింసుద్వారా రిలీజు అయిన ఈ చిత్రం ఇప్పుడు విజయవాడ అలంకార్ టాకీస్‌లో ప్రదర్శించబడుతున్నది.

—ఎం. ఎస్. ఎం.

ఆజ్ ఔర్ కల్

పంచదీప్ చిత్రవారి ఆజ్ ఔర్ కల్ హిందీ చిత్రం. ఆంధ్రలో వైరైటీ పిక్చర్సువారు యీ నెలలో విడుదలచేయుచున్నారు. ఇందులో అశోక్‌కుమార్, సునీల్‌దత్తు, నందా, తనూజ్ అండ్ సురేష్‌కుమార్ నటించినారు. మ్యూజిక్: రవి, దర్శకుడు, నిర్మాత:ఎస్.ఎం.సాగర్

"లక్షాధికారి" చిత్రంలో ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి

హిందీ చిత్రాలు

ఫిలింస్ అండ్ టెలివిజన్ (62)వారు అశోక్ కుమార్, ప్రదీప్‌కుమార్, షకీలా, జానీవాకర్, హెలెన్, అన్వర్ హుస్సేన్, షేక్ ముఖ్తార్ మున్నగు వారితో 'ఉస్తాదోఁ కె ఉస్తాద్' అనే చిత్రం నిర్మిస్తున్నారు. దర్శకుడు బ్రిజ్, సంగీతము: రవి, నిర్మాత: ఎస్. ఎం. సాగర్.

జోహార్ ఫిలింస్ పేరిట నిర్మాత, దర్శకుడు నటుడు, ఐ. ఎస్. జోహార్ నిర్మిస్తున్న 'గోవా' చిత్రం 12 రోజుల షూటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జోహార్, సిమి, ఎమురాద్, సోనియా సాహిణి అనే కొత్తనటి, సప్రూ, మురాద్, ఉల్హాస్, సులోచన, మున్రీ,శీలా పట్నీన్ మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రానికి కల్యాణ్‌జీ, ఆనంద్‌జీలు సంగీతం సమకూరుస్తున్నారు. శ్యామద్ జలాలాబాదీ, అఖ్తర్‌రొమని పాటలు వ్రాశారు.

ఇంకా పేరుపెట్టని ఫిలింఫ్రెండ్స్ వారి రెండవ చిత్రంలో నాయికగా మీనాకుమారి నటిస్తుంది. రోషన్ సంగీత దర్శకత్వం నిర్వహిస్తారు. మజ్రూసుల్తాన్‌పూరీ పాటలురాస్తారు. ఈస్ట్‌మన్ కలర్‌లో తయారయ్యే ఈ చిత్రంలో అశోక్‌కుమార్ ప్రముఖపాత్ర నిర్వహిస్తారు.

టూకీ వార్తలు

"స్కైన్ పోస్ట్ టు మర్డర్" అనే చిత్రం నిర్మించిన హాలీవుడ్ నిర్మాత స్టువార్ట్ విట్‌మన్, 'షాక్ ట్రీట్‌మెంట్' అనే కొత్త చిత్రం తీస్తున్నారు.

రాఘవన్ ప్రొడక్షన్స్‌వారు తమ మూడవ చిత్రానికి తాత్కాలికంగా 'డిల్నే దియా ఉలైపాట్' అనే పేరు పెట్టారు. అశోకకుమార్, ధర్మేంద్ర, కె. ఎ. సింగ్, కల్పన, నిరుపరాయ్ మున్నగువారు నటిస్తున్నారు.

కె. పి. కె. మూవీస్‌వారు మనోజ్‌కుమార్ నాయకుడుగా 'భగత్‌సింగ్' చిత్రం షూటింగ్ ఆగస్టు 27 నుంచి బొంబాయి అంధేరీలోని అశోకస్టూడియోస్‌లో ప్రారంభించనున్నారు.

ఏక్ దిల్ సౌ అఫ్సానే

ఆర్. సి. తల్వార్ నిర్మించిన ఏక్ దిల్ సౌ అఫ్సానే హిందీచిత్రం ఆంధ్రాలో యీ నెలలో వెరైటీ పిక్చర్సువారు విడుదల చేయుచున్నారు. ఇందులో రాజ్‌కపూర్, వహీదా రహమాన్, మరియు లలితాపవార్ నటించినారు. మ్యూజిక్ శంకర్, జైకిషన్, దర్శక నిర్మాత ఆర్. సి. తల్వార్.

"సంతానం" చిత్రంలో నాగేశ్వరరావు, కృష్ణకుమారి, ప్రభాకరరెడ్డి, నిర్మల

నేటి దేశ పరిస్థితిలో బాలికల పాత్ర

ఆగస్టు 15 — 1947 లో భారతదేశం స్వతంత్ర దేశంగా ఏర్పడిన విషయం మనం చదువుకున్నాం — కాని ఆనాటికి మనలో చాలామంది పుట్టివుండరు — మన జాతిపిత గాంధీజీ, మన పూజ్య ప్రధాని పండిత నెహ్రూ రాజన్‌బాబు ఇతర దేశ నాయకుల అఖండ కృషి ఫలితమే మనము నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యము — నాటికి నేడు 16 సంవత్సరములు పోరు, పొక్కు అనునవి లేకుండ జరిగి యావత్ప్రపంచములో అన్నిటికీ మిన్నయని ఎన్నదగిన దేశముగా పెక్కుమంది విదేశీయుల మన్ననల నందుకునిన మన భారతదేశం నేడు అతి క్లిష్టపరిస్థితుల నెదుర్కొనవలసి వచ్చినది — మన పొరుగుదైన చైనాదేశం బుద్ధి మాంద్యంచేత లటిసీతిగా ప్రవర్తించి మన సరిహద్దుల నతిక్రమించి మనపై దాడిచేయ నారంభించినది —

యుద్ధమనగా ఎట్టిదో మనము ఎరుగని వారము — పైగా అన్నియు సమకూర్చుకొనుటకు పలసినంత ధనమైనను లేదు — ప్రధాని నెహ్రూ పిలుపు అందుకొని వాడవాడల నుండి ధనము, బంగారము, బంగారు వస్తువుల రాశులు, రాశులుగా ఢిల్లీనగరము చేరినవి—దాదాపు 60 కోట్ల ధనము వసూలైనది. ఈ సమయంలో బాలలైన మనం చేయతగినది ఏమిటి ?

బాలలైన మనము చేతి కుట్లు ఏదులు నేర్చుకొని మన సైనికులకు పూలులో అల్లిన ఉన్నిని — స్వెట్టర్లు — శాలి మేజోళ్ళు తయారుచేసిన మన హెడ్‌మిస్ట్రెస్‌గారు ప్రధాని నెహ్రూ మంత్రివర్గములో రక్షణశాఖ వారికి అందింపబడురు — ఇంతేకాదు — మనము అనుదినం చిరుతిండ్లకై ఖర్చు చేయునది నిల్వ చేసిన—దానితో సైనికులకు తినుబండారములు నెల నెల తరబడి చెడని ఫలహారములు గూడా డబ్బాలలో వారికి పంపవచ్చును — పినోదము కూర్చు పిల్లల పలుకులు — పాటలు, పద్యాలు, నాటికలు మన సైన్యాల్‌వారు రేడియో రికార్డుచేసి అని సైనికులకు శిబిర జీవితానికి పంపిన అది వారి కెంతయో సహాయకారి అగును. పద్మీరాని మాటలు పనిచేసి పనిమొనుకులు విని ఆనందించని వీరులుంటారా ?

పసి హృదయాలను పరవళ్ళు తొక్కించి సాధించే ఈ మన్మూర్తి చైనీయులను సరిహద్దు పడలేకుండా చేసే వరకు భారతీయులు మేము మనం విశ్రమించం — ఇదే మన దీక్ష ! ! !

—పెనుమూడి రుక్మిణీకుమారి

విజయవాడ—3

చిన్న కథ :

అశోకుని అస్త్రసన్యాసం

కళింగయుద్ధం ముగిసింది. మగధరాజు చనిపోయాడు. మంత్రిగాయువడి అశోకునికి బందీ అయినాడు. నగరద్వారం తెరిచి లోపలికి ప్రవేశించవలసినదిగా అశోకుడు సైనికులకు ఉత్తరువు చేశాడు.

అశోకునిమాట పూర్తికాకుండానే నగర ద్వారం దానంతటదే తెరుచుకుంది. అక్కడ సిపాయీల వేషంలో స్త్రీలు నిలబడివున్నారు. వారి ముందు ఒకసుందరి కత్తిపుచ్చుకొని అభ్యా రూఢియై మూర్తిభవించిన దుర్గవలె కనిపించింది.

అశోకుడు వింటూ వుండగానే ఆమె తన సేనకు ఆదేశమిస్తోంది. "ముందుకు నడవండి మగధసేన నిలబడి వుంది. మనం వీరకన్యలం. మన తండ్రులు, సోదరులు, భర్తలు దేశరక్షణ కొరకు ప్రాణత్యాగం చేశారు. మనం మన శత్రువులను ఓడించనిదే మన దేశానికి తిరిగి వెళ్ళరాదు. ఆ హంతకుడు అశోకుని మొండెమునుండి తలను వేరుచెయ్యాలి."

అశోకుడు ఇది విని ఆగిపోయాడు. హఠాత్తుగా అతనికంఠంనుండి "సైనికులారా! ఆయుధాలను విసర్జించండి" అనే కేక వెలువడింది.

సైనికులు ఆయుధాలను దింపివేశారు. అశోకుడు ముందుకుసాగి గుర్రంమీద వున్న ఆమెను "నీవెవరివని" అడిగెను. ఆమె నేను కళింగరాజు కుమార్తె ప్రజ్ఞను అశోకుని సైన్యాన్ని ఓడించి కళింగకు దాస్యవిముక్తి చేయడానికి వచ్చాను." ఆమె చెప్పింది.

అశోకుడు తాను స్త్రీలతో యుద్ధం చెయ్యనన్నాడు.అది శాస్త్రవిరుద్ధం అనికూడా చెప్పాడు.

ప్రజ్ఞ యుద్ధంచేయకుండా శత్రువులని దేశంకోసం ప్రాధేయపడటం యిష్టంలేదు. స్త్రీలందరూ ఏకకంఠముతో "మేమెప్పటికీ ప్రాణభిక్ష కోరము. కళింగ నారీమణులు శత్రువు లపై పగలీర్చుకుంటారు అన్నారు.కళింగనారీసేన ముందుకు సాగింది.

అశోకుడు తనకత్తి ఒరనుండి తీసి క్రింద పెట్టాడు.

ప్రజ్ఞ కత్తి ఎత్తి ముందుకు సాగాలనుకుంది. అశోకుడు ముందుకువచ్చి "నీ తండ్రి మరణానికి కారకుడను నేనే" అన్నాడు.

ప్రజ్ఞ కత్తినిదింపి వీరస్త్రీలు ఆయుధాలు లేనివారిని చంపలేరు. మీరుకూడా కత్తి తీసుకోండి" అంది.

అశోకుడు గంభీరంగా "రాజకుమారీ అశోకుడు ఈనాటినుండి అస్త్రసన్యాసం చేస్తున్నాడు. ఇదే అతని ప్రతిజ్ఞ" అని అన్నాడు.

ఆనాటినుండి అశోకుడు ఏ యుద్ధమూ చేయలేదు. అతడు శాంతి, అహింసలను ప్రచారం చేయసాగినాడు. దేశదేశాలలో అహింసను ప్రచారము చేయడానికి తన స్వార్థాన్ని సంతానాన్ని ప్రచారకులను పంపించాడు. భారతదేశంలోనూ, ఇతర ప్రదేశాలలోనూ అశోకుడి శాసనాలు రాతి స్తంభాలమీద చెక్కించాడు. మన జాతీయ పతాకంమీద అహింసకు చక్రం కనిపిస్తుంది. అది సత్యం అహింసలకు గుర్తుగా తయారైన అశోకుని ఎప్పటికీ స్మరణకు తెస్తూవుంటుంది.

—ఎస్. సునందం

విజయవాడ—2

పశు స్వభావమునుమానవత్వముగను, మానవుని భగవంతునిగను మార్చు భావమే మతము.

—వివేకానంద.

ప్రతి ఎప్పుడు కొత్తగావున్నప్పుడు బాగుంటుంది. కాని స్నేహం పాతబడ్డకొద్దీ బాగుంటుంది.

—చింగ్ హౌ.

బాలవిహారం

మన స్వాతంత్ర్య రక్షణ

స్వాతంత్ర్యం అనగా ఎవరిని వారు ఇతరుల జోక్యం లేకుండ పాలించుకొనటం. ప్రస్తుతం ప్రపంచంలో చాలదేశాలు స్వాతంత్ర్యం అనుభవిస్తున్నాయి. ఆఫ్రికాలోను, ఆసియాలోను ఇంకా కొన్ని దేశాలు ఇంకా పారతంత్ర్యంలోనే ఉన్నాయి. మొదట్లో మనదేశం స్వతంత్రంగానే ఉండేది — కాని కొంతకాలం తరువాత ఇతరదేశ రాజులు మనదేశంమీద దండెత్తి కొంత కొంత దేశాన్ని ఆక్రమించి పరిపాలించారు. మన దేశాన్ని పరిపాలించిన మహమ్మదీయులందరు అట్టివారే. తరువాత ఇంగ్లీషు, డచ్చి, పోర్చుగీసు, ఫ్రెంచివారు మనదేశ రాజుల అంతఃకలహాల్ని ప్రముఖ పాత్ర వహించి మనదేశాన్ని ఆక్రమించారు. అందులో పూర్తిగా దేశాన్ని ఆక్రమించినవారు ఆంగ్లేయులు. 1857 లో జరిగిన తిరుగుబాటు అణగిపోయిన తరువాత ఇంగ్లీషువారి అధికారం దేశమంతటా పూర్తిగా స్థిరపడిపోయింది. వారినుండి మనదేశానికి స్వాతంత్ర్యం సంపాదించటానికి చాలరకాల పద్ధతులు అవలంబించబడ్డాయి. అందులో ముఖ్యమయినది సత్యాగ్రహం. దీనిని ప్రారంభించినవారు గాంధీమహాత్ముడు. ఆయన మొదట దక్షిణాఫ్రికాలో జాత్యహంకారతకు వ్యతిరేకంగా దీనిని ప్రయోగించి అది ఫలించటంవల్ల ఇండియాలో కూడ ప్రవేశపెట్టారు. ప్రపంచదేశాలలో ఎప్పుడూలేని ఈ అహింసాయుత పద్ధతి అయిన సత్యాగ్రహం ద్వారా మనదేశం స్వాతంత్ర్యం సంపాదించింది.

ప్రస్తుతం ప్రపంచంలో మూడురకాల దేశాలున్నాయి. ఒకటి పెట్టుబడిదారీ దేశాలు. రెండు కమ్యూనిస్టు దేశాలు. మూడు తటస్థ దేశాలు. మనదేశం స్వాతంత్ర్యం సంపాదించగానే వీటిలో ఏనాటిదని ఆయన తటస్థ పద్ధతి మనదేశానికి మంచిదని చెప్పారు, ప్రధాన మంత్రి నెహ్రూ మున్నగువారు నిశ్చయించారు. ఇతర దేశాలతోగాని, తటస్థులకు దేశాలతోగాని కలిసియుండక తెలియకుండా దేశాలతో సఖ్యంగా వుండాలని ... ఈ పద్ధతిలో ... అభివృద్ధి చెందుటకు పిలుపునిచ్చింది.

మొదటినుంచీ మనదేశం తటస్థ విధానం అవలంబించటంవల్ల ఏ కూటమివల్ల ప్రమాదం కలుగదని మన ప్రభుత్వం నిశ్చయించి ఎక్కువ ధనాన్ని ఆర్థికాభివృద్ధికోసం ఖర్చు పెడుతూవచ్చింది. అందువల్ల దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ వచ్చిందే కాని రక్షణ విషయంలో అంత అభివృద్ధి సాధించలేకపోయింది. మనదేశానికి మూడు ప్రక్కల సముద్రము, ఉత్తర దిక్కున అభేద్యమయిన హిమాలయములు ప్రకృతి సిద్ధమయిన సరిహద్దులుగా ఉండి దేశాన్ని కాపాడుతూవుండటం వలన దేశం ఏ చీకూ చింతా లేకుండ గడచి సాగింది.

కాని ఉత్తర దిక్కున ఉన్న చైనా మన దేశాన్ని స్నేహంగా ఉంటూ మోసం చేసింది. మనదేశంతో పంచశీల ఒప్పందం చేసుకొని మనదేశం మీదే దండెత్తింది. 1955 నుండి కొంచెం కొంచెం భారత భూభాగాన్ని ఆక్రమించసాగింది. అసలు రూపం 1962 అక్టోబరు 20 వ తేదీన బయటపెట్టింది. అప్పటినుండి భారత చైనా దేశాల మధ్య ప్రత్యక్ష పోరాటం ప్రారంభమయింది. మనదేశం యుద్ధానికి సన్నద్ధమయి యుండకపోవటంచేత చైనాకు తలయొగ్గక తప్పలేదు. దురాక్రమణదారు డెప్పుడూ మొదట లాభం పొందుతాడుకదా? ఆవిధంగానే చైనా లాభం పొంది మనదేశానికి దెబ్బకొట్టింది. మనదేశపు వీరులు షుమారు 2 వేలమంది చనిపోయారు. మనదేశ భూభాగం కొంత చైనా వశమయింది. తిరిగి చలికాలం రావటంచేత మన భూభాగంలో యుద్ధం చెయ్యటం కష్టమని తమంతట తామే యుద్ధ విరమణ చేశారు. తిరిగి చైనా యిప్పుడిప్పుడే తన సేనలను భారత సరిహద్దు పొడుగునా మోహరించినట్టు వార్తలు వస్తున్నాయి. నేడో రేపో యుద్ధం మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీనికి తోడు పాకిస్తాను కూడ చైనాతో కలసి మనదేశం మీద దండెత్తాలని ఆలోచిస్తున్నది.

ఇప్పుడు మనది స్వతంత్రదేశం. మన దేశాన్ని మనం రక్షించుకోవాలి. ఎంతో కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలి. మన ప్రాణాలుండగా మనదేశాన్ని ఇతరుల ఆధీనంలోకి పోకుండా కాపాడుకోవాలి. అందుకు మనం సర్వం త్యాగం చేయుటానికి సిద్ధంకావాలి. ఇప్పుడు మనదేశానికి కావలసింది సైనికబలం, ఆయుధాలు, విమానాలు, ఓడలు మొదలగునవి. అపార జనసంపదగల మనదేశంలో సైనికులకు కొదువలేదు. పోతే వారికి ఆయుధాలు సమకూర్చుటే కష్టం. ప్రస్తుతం రోజుకు 24 గంటలూ మనదేశపు ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో ఆయుధాలు తయారవుతున్నాయి. వాటిని ఉపయోగించుటలో మన సైనికులకు, క్రొత్తగా సైన్యంలో చేరేవారికి శిక్షణ యివ్వాలి. అందుకు తగిన శిక్షకులను మన మిత్రదేశాలనుంచి రప్పించటం జరుగుతున్నది. తుపాకులు, ఫిరంగులు, టాంకులు మనదేశంలోనే తయారవుతున్నాయి. విమానాలలో 2 రకాలు మనదేశంలోనే తయారు అవుతున్నాయి. మొదటిది "ఆవ్రో 748" రకం. రెండవది ధ్వనికంటే వేగంగా పోగల సూపర్ సానిక్ విమానాలు. వీటిని యుద్ధంలో ఉపయోగించవచ్చును. అంత పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయుటానికి మనదేశానికి శక్తిసామర్థ్యాలు లేవు. అందువల్ల విమాన బలానికి స్నేహదేశాలపై ఆధారపడవలసి వచ్చింది. యుద్ధానికి పనికివచ్చే "మిగ్" రకం విమానాలు రష్యావద్ద తీసుకొన్నాం. వాటిని తయారుచేసే ఫ్యాక్టరీని మన ప్రభుత్వం నిర్మిస్తున్నది. ఈ విమానాలు ఇంకా తయారు కాకముందే మనదేశ విమాన బలం రక్షణ విషయంలో ప్రముఖ పాత్ర వహించగలదు. ఇదేగాకుండా మనదేశం అమెరికా, బ్రిటన్‌లతో విమాన విన్యాస ఒడంబడిక ఒకటి చేసుకున్నది. దీని ప్రకారం ఈ సంవత్సరం అక్టోబరునుంచి అమెరికా, బ్రిటన్, మనదేశపు యుద్ధ విమానాలు మన ఉత్తర సరిహద్దులలో విన్యాసాలు ప్రారంభిస్తాయి. దీనివల్ల ఒకవేళ చైనా తిరిగి యుద్ధానికి ఉపక్రమిస్తే దేశానికి తక్షణమే రక్షణ చేకూరుతుంది.

ఇక సముద్ర బలం విషయం. ప్రస్తుత ప్రపంచంలో చైనా మంచి నౌకాబలమున్న దేశాలలో ఒకటిగా పరిగణించబడుతున్నది. దానిని ఎదుర్కొనుటకు మనకు మంచి నౌకాబలం కావాలి. మనదేశంలో ఒక్క విశాఖపట్నంలో మాత్రమే నౌకలు తయారవుతున్నాయి. వీటిని యుద్ధావసరాలకు తగినట్లు నిర్మించాలి. మనదేశానికి అవసరమని తలచి ప్రభుత్వం 2 ఏళ్ళ క్రితమే విమాన వాహకనౌక "ఐ. ఎన్. ఎస్. విక్రాంత్"ను బ్రిటన్ నుండి కొన్నది. ఈ నౌక మనదేశానికి యుద్ధకాలంలో బాగా ఉపయోగపడగలదు. ఇంకా జలాంతర్గాములను కూడ నిర్మించుటకు మన దేశం నిర్ణయించింది.

మనదేశం స్వతహాగా సహజ సంపదనున్నదేశం. అట్టి సంపదను నిలబెట్టుకోవాలి. దాన్ని యితరుల పాలు కానివ్వకూడదు. అందుకు తగిన బలం చేకూర్చుకోవాలి. అనేక వేలమైళ్ళు పొడవున్న మన సరిహద్దులను, భూభాగాన్ని, ఆకాశాన్ని రక్షించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి. ఇతర దేశాలు మనదేశం వంక కన్నెత్తి చూడకుండ చేయగలగాలి. అప్పుడు మనం తలెత్తుకుని "ఇది మాదేశం. ఇది మన భూమి. భారతదేశానికి ఎదురులేదు భయంలేదు. మేము సర్వస్వతంత్రులం" అని ప్రకటించుకొనగలిగే స్థితిలో ఉంటాము. మన దేశం ప్రపంచానికి తలమానికమై వెలుగొందుతుంది. జై హింద్.

—కర్రీరావ్

కలం స్నేహితులు

1135. ఎస్. పి. రావు, కేరాఫ్ శ్రీ పాతూరి ధర్మయ్యగారు గుణదలపోస్టు, విజయవాడ. 8 ఆంధ్రలయోలాకాలేజిలో బి. ఎస్. సి. ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఇంతకుమించి క్వాలిఫికేషన్స్‌ఏమీ లేవన్నాడు— మౌనంగా వుండడంలోనే శాంతి లభిస్తుందని అభిప్రాయం. అందుకని అటువంటి వార్మతో స్నేహం చెయ్యాలనుకొంటున్నాడు. "మౌనం అంటే కొంచెం యిష్టంవున్నవారుతమ్ముడితో స్నేహంచెయ్యడం మంచిది.భాయీ!నిన్నుకొన్నిరోజులేం, ఎన్నిరోజులైనా గుర్తుంచుకోగలను."

1136. చెన్నుపాటి కృష్ణమూర్తి, ఎస్.ఎస్. ఎల్. సి. ప్యాసు. కొలకలూరు పోస్టు, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా — తమ్ముడి వయస్సు 17 సం: కవిత్వం చెప్పడం,సినిమాలు చూడ్డం, ప్రతివిషయాన్ని కూలంకషంగా పరిశీలించడం, వక్తృత్వ, వ్యాసరచన, క్లాసు పాఠాలు శ్రద్ధగా చదవడం— ముఖ్యమైన అభిరుచులు.

1137. బి. పాపారావు, బి. సి. ఏ. ఎం. ఫైనల్‌ఇయర్.వర్‌బాన్, చార్‌మినార్‌దగ్గర, హైదరాబాద్—2. తమ్ముడికివయస్సు 24 సం రాలు.నాటకాలలో పాల్గొనుట,. విజ్ఞానగ్రంథాలు చదువుట, మానసిక విజ్ఞానాన్నిగురించి స్నేహితులతో చర్చించి, ఉత్తరంద్వారా తెలుసుకొనుట, లలితసంగీతము తమ్ముడి హాబీలు. ఆరోగ్య విషయాలను గురించి సలహా పొందగోరువారు ...

1138. వి. రామసుబ్బారావు, కేరాఫ్ పిల్లలమర్రి మెడికల్ స్టోర్సు, ఏలూరు పట్టణం, తమ్ముని వయస్సు 17 సం.రాలు.పి. యు.సి. ఫస్ట్‌క్లాసులో ప్యాసయి మెడికల్ కాలేజీకిఅప్లయి చేస్తున్నాడు.తన అభిరుచులేమిటో తనకే తెలియవుట. అన్ని సరదాలు వున్నాయట. సినిమాలు చూస్తాడు నవలలు డిటెక్టివ్‌లుఅంటే ఇష్టం. అభిరుచులు వేర్వేరైనాకలం స్నేహితులకు జవాబులిస్తాడు పిక్నిక్‌లు,పాటలు ఏవిషయంకానా సరదాయే. సహృదయులందరితోను స్నేహం చేస్తానంటున్నాడు. ఆ పైన మీ ఇష్టం.

కొందర్ని ఎల్లకాలం మోసం చేయవచ్చు. అందర్నీ కొంతకాలం మోసంచేయవచ్చు. కాని అందర్నీ అన్నికాలాల్లో మోసంచేయలేము.

—జోస్.

భగవంతుడందరిలోను వున్నాడు. కాని అందరు భగవంతునిలో లేనందువల్ల శ్రమకలుగుతూవుంది.

—పరమహంస.

ఎవడు?

సరళమై
మధురమై —ముగ్ధ
భావమై —
ఎరుగునిడు నా జీవన ప్రవంతికి
ఆనకట్ట కట్టినవా డెవ్వడు?

దివ్యమై
నవ్యమై — అను
యోగ్యమై —
యలరారు నా మంజుల గాత్రమ్మును
విశ్వతి యొనర్చిన ధూర్తుడెవ్వడు ?

భోగమై
యోగమై —అను
రాగమై —
విలసిల్లు నా యౌవన మధురిమతో
జర, రుజ భయమ్ముల చిందిన
దుష్టుడెవ్వడు ?

రేయనై
కమ్మనై —అతి
మధురమై —
సురలు జాలువారు నా జీవన
కాసారమ్మున
విషబిందువు చిల్కిన రాక్షసు డెవ్వడు?

చక్రవర్తి

పి. యస్. వేణుగోపాల్

అనంతపురం.

చైనా

సరళత్వము ఎరుగని చైనా
సకల కళల కలనెరుగని చైనా
ధర్మంబెరుగని దానవ చైనా
సిగ్గూశరుగని పిశాచిచైనా
అంజడి రేపిన హంతకచైనా
అన్న అన్న అని నిన్నటి చైనా
సహృదయము తెలియని చైనా
స్థలము దోచుటే ఎరుగును చైనా
పవిత్ర తెరుగని పతితే చైనా
నిలకడ లేని బహు పిరికిచైనా
అత్మను చంపే రాక్షస చైనా
అణువెన్నులో పొడిచెను చైనా.

శ్రీపతి కలిదిండి
జయలక్ష్మి పండిట్
మహదేవ పట్టణము.

చిన్న కథ :

వివాద ప్రియుడు

పూర్వం అవంతిపురంలో చంద్రసేన మహారాజు రాజ్యం చేస్తున్నారు. ఆయన పరిపాలనలో అధర్మం ఎక్కడ కనిపించినా దానికి అనుగుణంగా తెలుసుకొని తగినవిధంగా శిక్షలు వేసేవాడు. ఒకనాడు రాజసభా భవనానికి భటులు ముగ్గురు దోషులను తీసుకువచ్చారు. సభఅంతా నిండుగా, మంత్రిసామంతులతోను, న్యాయ నిర్ణయాధికారులతోను నిండివుంది. సభికులు ఆ వచ్చిన ముగ్గురు దోషులను చూచి వారి దోషం, రాజుగారి శిక్షలు ఏమౌతాయోనని ఎదురుచూస్తున్నారు. రాజాజ్ఞ ప్రకారం ఆ ముగ్గురు యువకులను రాజసముఖానికి తీసుకువచ్చి ఒక్కొక్కరి నేరం చెప్పసాగారు. మొదటివాడు వరుసలో ఓ వాడి తొందరగుణంవల్ల సహోదరం అనేకకష్టాల పాలు అయింది. కనుకను తిండికైనా సరిగా పెట్టకుండా పెంపకం, బిడ్డలను మాన్పించుతున్నాడు, కుటుంబసభ్యులతోనూ రాజుగారికి ఫిర్యాదు చేస్తే వచ్చుకువచ్చారు. రెండవ రాజుగారు అతని లోభగుణానికి కారణం తెలుసుకొని అతనివేత ప్రతిరోజూ కాయకష్టం చేయించి, రోజూకు వారవారు సంపాదించిన ... భటులను ఆజ్ఞాపించారు. రెండవవాడు పాపం ఆజ్ఞానాలను ... చేస్తున్నాడు. రోజూ సరిపోయే ... మూడోవాడు. మంచి తెలివిగలవాడు. వాడికి తగవులు పెట్టటం, తగవులు పెంచటం, ప్రాణసాధ్యం ప్రతివారిని తమ్మేలాగా చెప్పడం ఇదే. వాడి ఎప్పుడూ కొంపలు తీసాడు. అందరూ వీణి రాజుగారికి ఫిర్యాదు చేస్తే భటులు తీసుకువచ్చారు. రాజుగారు వాడిని పూర్తిగా పరిశీలిస్తే యింకా ఎన్ని తగవులు పెడతాడోనని. పుట్టిన బుద్ధి పుడకలతోగాని పోదు అని పురిశిక్ష విధించారు.

పాపం మూడోవాడికి చావు మూడింది. అంతా ఏదో తేలిక శిక్ష పడుతుందనుకున్నారు. కాని పురిశిక్ష వడేసరికి రాజుగారు కఠినంగా వున్నారనుకున్నారు. వాడిని ఆ రోజు చెరసాలలో వుంచి మరునాడు పురితీయటానికి నిర్ణయం జరిగింది. మరునాడు తెల్లవారగానే రాజదూత వచ్చాడు. వాడిని పురికంబం దగ్గరకు తీసుకు వెళ్ళారు. తలారివాడు చివరికోరికవుంటే కోరుకోమన్నారు. తంపులగుణం పోనివాడు. నిశ్చింతగా నాజాతకంలో నాతోపాటు మరొక మహనీయ వ్యక్తి మరణిస్తాడు. అందువల్ల మన రాజుగారు నాతోపాటు మరణిస్తారని నాకు బాగా తెలుసు. మీకు అనుమానంగావుంటే నాతండ్రిసిన తరువాత చూడండి.రాజుగారిచావుకబురువస్తుందిఅన్నాడు. దానితో కొంతమందికి ఆశ్చర్యం, ఆశ్చర్యం కలిగిందుకైనా మంచిదని రాజుగారితో చెప్పమని కొంతమంది భటులను పంపాడు తలారి. వాళ్ళు రాజుగారిదగ్గరకువచ్చి ఆయన చావు విషయం చెప్పారు. రాజుగార్కి కోపం వచ్చింది. నాచావు విషయం వాడు అంటే అది మీరు నాకు వచ్చి చెప్తారా? నా ఆజ్ఞ అతిక్రమించిరందుకు ముందు మీతల తీసేయాలి అన్నారు. రాజుగారు స్వయంగా వధ్యభూమికి బయలుదేరి వాడిని పురితీస్తుండగా చూడాలని అనుకున్నారు. అటువంటి తంపులమారివాడు పూరకవాడని తెలుసు. రాజుగారు వచ్చేలోపల అక్కడి తలారికి మరొక భటుడికి మధ్య గతవు లేవదీసి పెద్ద కొట్లాటగా మార్చాడు. వాళ్ళు కత్తులు దూసుకున్నారు. కొంచెంసేపైతే ఎవరి తలో తెగిపోయేది. రాజుగారు రావటంతో వాళ్ళు ఆగిపోయారు. జరిగిన విషయం తెలిసికొని యిలాంటి వాడు వుండటం ప్రమాదమని వెంటనే తగ్గర వుండి పురితీయించారు. అలాగే తంపులు పెట్టే వారి మాటలు నమ్మామో యిక మనం ఎంత మంచివారమైనా తగవులాడుకొనవలసి వస్తుంది.

వల్లూరి రామారావు

విజయవాడ—2.

సుభాషితాలు

అవివాహిత్వమునకు తోడ్పాటుపడు దేశద్రోహం కన్నా హీనమయినది. —విన్సెంట్

జీవితంలో ఎల్లప్పుడు ఉపయోగపడునదానికంటే ఆకర్షణీయమైన దానినే ఎన్నుకునే మనుష్యుడు అప్పుడు మిఠాయిని వాంఛించి కష్టపడి కొత్త తెచ్చుకునే ఎదిగీ ఎదగనివారు.

— టింకర్

అయుధ ఉక్కుకాని శక్తిని ఎంత విజ్ఞానమునకు బలం అవసరమవుతుంది. —మహాత్మాగాంధి

అణకువ, సత్ప్రవర్తన అనునవి మానవ మేధస్సును పురితం చేయును. —నైట్‌కోట్

వాఙ్కళింగల హింసా కృత్యములు పదుపు ప్రతిక్షణను గుర్తించక పెరుగుచున్నవి.

— ఎమర్సన్.

చేతుపోతలపై జీవితం సాగింతగ ప్రతి యొక్కరు కష్టించి బ్రతుకుట నేర్చుకొను వరకు సంఘ మనుగడ అనాగరికంగా వుంటుంది.

— ఎమర్సన్

కాంతిజీవనం, లేక సహజీవనం మానవత్వములో అభివృద్ధి చెందుటే నా ఆశ. అయితే, దురాక్రమణదారునికి లొంగనంచేసి, లేక పరువు ప్రతిష్ఠలు పోయినా శాంతిజీవనం కాంక్షించుట నాకు లేదు. —గాంధీజీ

—ఎ. పద్మావతి, కాజ.

తారాబలం - చంద్రబలం

18—8—1963 మొదలు 24—8—1963 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు, కర్కాటక సింహలలో బుధుడు, సింహంలో సూర్యుడు, సింహ కన్యలలో శుక్రుడు, కన్యలో కుజుడు, తులలో కేతువు, మకరంలో శని. కుంభంలో గురుడు, కర్కాటక సింహ, కన్య తులలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు:

ప్రత్తి — నూలు వస్త్రములు — మందీ. నూనె, సిల్కు, వెండి — తేజి బంగారు — మందీ.

మేషం

(అశ్వి, భర, కృత్తి 1 పా.)

స్వల్ప అనారోగ్యం, స్వజన విరోధం, ఆర్థిక లోపం, అశాంతికి కారణం అవుతుంది. సమయంలో ధైర్యం, అంతకు మించిన సాహసం, అవసరం. తలచిన తలంపుగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతవి. మీ శ్రమకు తగిన ఉపయోగం కలిపిస్తుంది. లోటి ... కొంత లోపించుచుంటుంది. అప్పటికీ, అప్పుడు సంబంధించిన వ్యవహారాలు ఒక దారికి వస్తవి. ఉద్యోగ వ్యాపారాలలో అనుకూలాలు అభివృద్ధి సూచనలు కనుపిస్తున్నవి. సేవకులను నమ్మరాదు. సజ్జన స్నేహం. విలువైన సాయం లభిస్తుంది. దైవ, పిత్రుకార్యముల నిర్వహణార్థం ధనవ్యయం ప్రయాణాలలో జాగ్రత్త అవసరం.

వృషభం

(కృత్తి 2, 3, 4 పా., రోహి మృగ. 1, 2 పా)

అవసరం అయితేనే తప్ప ఏ పని చేయుటకు బుద్ధిపుట్టదు. కాని, సమయంలో భారంవహించి మీ పనులను జయప్రదంగా సాధించుకోగలరు. అస్థిరచిత్తం, అనారోగ్యం కారణంగా సాహిత్య పరిశ్రమ చక్కగా సాగదు. వృత్తిమార్గాలలో బాధ్యతను నిర్వహించగా సమర్థించుకొనుచున్నా దినా ముందుకు పోగలుగుతారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆదాయమెంతవచ్చినా అవసరములు తీరవు. అప్పులు తప్పవు. ఇతర ప్రదేశాలనుంచి రావలసిన ఆదాయం చేతికందుతుంది. దైవకార్యాలు నెరవేరుతవి. పిల్లల ఆరోగ్యం అంత బాగుండదు.

మిథునం

(మృగ. 3, 4 పా.. ఆరు, పున 1, 2, 3పా)

సంబంధం లేకపోయినా కొందరు మిమ్ము అపార్థం జేసుకొనటం అనుమానించటం సంభవిస్తుంది. తొందర పడకండి. మీ నీతి నిజాయితీలేమీకు తోడ్పడుచు ముందుకునడుపిస్తవి. అనేక సందర్భాలలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. స్వవిషయంలో చిక్కులు కనుపిస్తున్నా పదుగురికి మీవల్లమేలు జరుగుతుంది. ప్రయాణమూలక కార్యసిద్ధియును గౌరవ ధనలాభములును సమకూరుతవి. మీ క్షేమంకోరి మీ కష్టసుఖాలకు తోడ్పడు స్నేహం లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో సామాన్యానుకూలం, కుటుంబంలో సంతోష కార్యాలు నెరవేరుతవి. పెద్దల ఆరోగ్యం అంత బాగుండకపోవచ్చు.

కర్కాటకం

(పున 4 పా, పుష్య, ఆశ్రే)

శత్రుప్రాబల్యం తగ్గుతుంది. మీ స్థితి బలపడుతుంది. ఎవరికి పోయినా మీ మాటకు గౌరవం, మీ పనులకు అనుకూలం లభిస్తుంది. స్వంతమనుష్యులు సన్నిహితవర్గంవల్లనే కొన్ని ఆటంకములు ఎదురులవుచుంటవి. నేర్పుతో పలుగురిని ఒకదారికితెచ్చి మీ కార్యం సాధించుకోగలుగుతారు. వృత్తి వ్యాపారాలలో కొంది అనుకూలత శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. భూ, గృహ, వసతుల విషయం, మిత్రులవల్లనూ, ద్రవ్యము సమకూరుతుంది. కుటుంబంలో సంతోషకార్యాలు నెరవేరుతవి. స్వల్ప అనారోగ్యం విద్యాభివృద్ధికి ఆటంకం సంభవిస్తుంది.

సింహం

(మఖ, పూర్వ, ఉత్త 1 పా.)

దైవబలం కలిసివస్తుంది. ధైర్యంగా ముందుకు సాగండి. తలచిన పనులు జయప్రదంగా నెరవేరుతవి. గొప్పవారి ప్రాపకం లభిస్తుంది. ఇంతకు ముందు ఉపకారం చేసినవారు అవసరానికి ఆదుకుంటారు. వృత్తిమార్గాలలో, గౌరవంతో పాటు ఆదాయంకూడా అంది వస్తుంది. శుభాలకు, శుభాలకు ధనవ్యయం అధికం. ప్రయాణ మూలక కార్యసిద్ధియును, గౌరవ ధనలాభములను సమకూరుతవి. విద్యాభివృద్ధి, నూతన వస్తు వాహన ప్రాప్తి, దైవకార్య సిద్ధి. సాధ్యమైనంత వరకు ఇతరుల తగాదాలలో జోక్యం కల్పించుకోవద్దు.

కన్య

(ఉత్త 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2పా)

సాంఘిక, వ్యవహారికరంగాలలో పరువుకు సాయపడు కార్యాలలో మీ బాధ్యత పెరుగుతుంది. కొన్ని సందర్భాలలో న్యాయం కొరకు పెద్దలతో విరోధానికి సిద్ధపడవలసి వస్తుంది. కార్యరంగంలో మీ శక్తిసామర్థ్యములు వినియోగించి ఫలితం సాధించగలుగుతారు. పదుగురిలో గౌరవం లభిస్తుంది. ఉద్యోగరీత్యా కొందరికి జిల్లా అధికారి కాగల యోగం ప్రాప్తిస్తుంది. వ్యాపారంలో విశేష ఫలితాన్ని ఆశించదగు సమయం కాదు. ఆదాయం యెటువచ్చి, అటు ఖర్చు అవుతుంది. ప్రయాణం సుముఖంగా సాగుతుంది. ఇతర వ్యాపకము లధిక మవుటవలన స్వధర్మ కర్మలకు కొంత ఆటంకం కలుగుచుంటుంది. కుటుంబంలో శుభ సంతోష కార్యాలు నెరవేరుతవి.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశా 1, 2, 3, పా.,)

స్వవిషయంలోకన్న బంధు మిత్రులనుగూర్చి పైబెట్టుకున్న కార్యభారమే కొంత శ్రమగా తోస్తుంది. ఆదాయమునకు మించి ధనవ్యయం అవుతుంది. బయటపడకుండా ఏదోవిధంగా సమర్థించుకొనుచు ముందుకు పోగలుగుతారు. తలచిన తలంపుగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతవి. ఉద్యోగ వ్యాపారాలలో అనుకూల మార్పులు, అభివృద్ధి సూచనలు అగుపిస్తవి. మీ మంచితనాన్ని ఆధారం చేసుకుని, సేవకులు కొన్ని చిక్కులు కల్పిస్తుంటారు. సాహితీమార్గాలలో సంఘ కార్యాలలో గౌరవం లభిస్తుంది. కుటుంబంలో సామాన్య యిబ్బందులు కనుపిస్తున్నా, దైవకార్యములు నిర్విఘ్నంగా కొనసాగుతవి.

వృశ్చికం

(విశా 4 పా., అనూ, జ్యేష్ఠ)

అన్నివిధాల బాగుంటుంది. సాహసంతో తలపెట్టిన కార్యాలు సవ్యంగా ముందుకు సాగుతవి. ఖర్చులు మాత్రం మీ శక్తిని పరీక్షిస్తుంటవి. ఋణవృద్ధి అవుతుంది. కానీ, మీ పెట్టుబడులకు తగిన ఉపయోగం కనుపిస్తుంది. సౌకర్యముల కొరకు నూతనవస్తువులను కొంటారు. మీ విద్యావిధానాలకు విషయ పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలలోకూడా అభివృద్ధి కనుపిస్తుంది. జాయింటు వ్యాపారాలలో భాగస్థులవల్ల కొన్ని పేచీలువచ్చి సమసిపోతుంటవి. అభివృద్ధి మార్గాల ననుసరించి దూరపు ప్రయాణాలు చేస్తారు. కుటుంబంలో సంతోష కార్యాలు నెరవేరుతవి.

ధనుస్సు

(మూల, పూషా, ఉషా 1 పా.,)

అన్నివిధాలా జాగ్రత్త చూపవలసిన సమయం. తొందర పనికిరాదు. ఇతరుల కలహ ప్రసంగాలలో జోక్యం కల్పించుకోవద్దు. సంబంధంలేకపోయినా కొన్ని సందర్భాలలో మీపైకి నిందలు నిష్ఠురములు వస్తుంటవి. ఓర్పు మిగుల అవసరం. ఉద్యోగ వ్యాపారాలలో కార్యభారం పెరుగుతుంది. కొంత పోటీ శత్రుత్వాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది. సమర్థతతో ప్రతిబంధకముల తొలగించుకొని ముందుకు పోకలుగుతారు. ధన లోపంవల్ల తలచిన పనులకు ప్రయాణాలకు ఆలస్యం ఏర్పడుతుంది. బంధుమిత్రుల రాకపోకలతో కుటుంబభారం పెరుగుతుంది. శుభ సంతోషకార్యాలు నెరవేరుతవి.

మకరం

(ఉషా 2, 3, 4 పా., శ్రవ, ధని 1, 2, పా.,)

ఎవరు ఎన్నివిధాలా అవరోధాలు కల్పించాలిచినా, మీ పరిస్థితికి ఎట్టి భంగం వాటిల్లదు. ఉద్యోగ వ్యాపారాలు యథాక్రమమున సాగిపోవుచునే ఉంటవి. ప్రస్తుతం అభివృద్ధి మార్గాలు ఏవీ అందిరావు. వృథాప్రయాస పడకండి. ఏ విధమైన ప్రయత్నాలు ఫలించవు. ప్రయాణమూలక కార్యసిద్ధియును, గౌరవ ధనలాభములును సమకూరుతవి. సాహితీ మార్గాలలో ముందుకు పోగలుగుతారు. అనారోగ్య, ఆర్థిక ఇబ్బందులు తొలగి కుటుంబంలో సుఖ సంతోషాలు లభిస్తవి. శుభ, పుణ్యకార్యాలు నెరవేరుతవి.

కుంభం

(ధని 3, 4 పా., శత, పూభా 1, 2, 3 పా)

అనుకునేది ఒకటి, జరిగేది మరి ఒకటిగా ఉంటుంది. నిరుత్సాహం పనికిరాదు. ఈ సమయంలో ఇతరుల నమ్మి చేజారిన సొమ్ము తిరిగి చేతికి రాదు. దగాకోరులను దరిచేరనీయకండి. పరపతికి భంగకరమగు స్నేహాలు పనికిరావు. వృత్తి మార్గాల ననుసరించి దూరపు ప్రయాణాలు సంభవిస్తవి. ఇతర ప్రదేశాలలో గౌరవ ధనలాభములు సమకూరుతవి. ధనాదాయ మార్గాలలో విశేష ఫలితాన్ని ఆశించతగు సమయం కాదు. అవసరములకు కొరత లేకుండా పరిస్థితులు సాగిపోతుంటవి. బంధువుల ఆదరణ లభిస్తుంది. శుభసంతోష కార్యాలు నెరవేరుతవి.

మీనం

(పూభా 4 పా., ఉభా, రేవతి)

ఎన్ని ఆటంకములు ఎదురవుచున్నా, నిగ్రహించి మీ పనులను సాధించుకోగలుగుతారు. సాంఘిక, రాజకీయ వ్యవహారాలలో మీ మాటకు గౌరవం లభిస్తుంది. స్వంత వ్యవహారములందు కొంత అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో అధికారం పెరిగే సూచన లున్నవి. లట్టే ప్రయత్నములు అనుకూలిస్తవి. వ్యాపారాభివృద్ధికై చేయుయోచనలు అనుకూలంగా కలిసివస్తవి. ధనలోపంవల్ల కొన్ని సందర్భాలలో వెనుకాడవలసి వస్తుంది. ఎదురు చూస్తున్న ఆదాయం చేతికందుతుంది. కుటుంబంలో దైవకార్యాలు నెరవేరుతవి. పిల్లలకు స్వల్ప అనారోగ్యం సూచన.

గీతా తత్త్వము

(6 వ పేజీ తరువాయి)

ఒడ్డింతు సారథిం ఏద్ది,
[illegible] ప్రగిహామేవన
[illegible] హయా న్యా హు,
[illegible] గోవిరాన్
ఆత్మేంద్రియమనోయుక్తం
భోక్తే [illegible]''

[illegible] శరీరమే రథము. బుద్ధి [illegible] సారథి. [illegible] ఇంద్రియములు [illegible] అనే [illegible] (శ్రేయు) భోక్త [illegible]

బొమ్మల భారతం..... [విరాటపర్వం]

చిత్రకారుడు : శ్రీ మండపాక సీతారామాంజనేయులు

సాహిత్యవేత్తలకు....

(5 వ పేజీ తరువాయి)

వివరమైతే పుస్తకానికైనా ఒక సంస్థ సహాయం చేయడం అభిలషణీయమే, గాని అది ఆశయ విరుద్ధమైనప్పుడు కొంచెం యోచించాలి.

భారతీయ భాషలలోని గ్రంథాలకు పరస్పర అనువాదాలు వేయించడం మన కేంద్ర అకాడమీ వారి కార్యక్రమాలలో ప్రముఖమైనది. రాష్ట్ర అకాడమీవారు కూడా అదేపనికి పూనుకొనడం వలన 'డూప్లికేషను' అవుతుంది. అనువాద గ్రంథాలకు తాము సహాయం చేయడంకన్నా కేంద్ర అకాడమీవారిచేత అటువంటి మంచి పనులు చేయిస్తే ఎంతో బాగుంటుంది.

వాస్తవానికి కేంద్ర అకాడమీ సహాయాలను మన తెలుగువాళ్ళు పూర్తిగా వినియోగించుకొనక పోవడం మన దురదృష్టం. కేంద్ర అకాడమీ సలహా సంఘంలో పదిమంది ఆంధ్రులుండి కూడా మనకి ఎక్కువ ఉపయోగం లేకపోవడం చింతించదగ్గ విషయం.

కేంద్ర అకాడమీవారు వివిధ భాషల్లో పుస్తక ప్రచురణల కిచ్చిన సహాయాలు చూస్తే ఈ విషయం బోధపడుతుంది. మహారాష్ట్రభాషలో ఎనిమిది స్వతంత్ర గ్రంథాల ప్రచురణకి ఇరవై రెండువేల రూపాయలు ఇచ్చారు. మలయాళంలో ఒకేఒక్క పుస్తక ప్రచురణకి పదిహేనువేల రూపాయల పెద్దమొత్తం మంజూరు చేశారు. బెంగాలీ భాషకి పదివేల అయిదువందలూ, ఉరుదూలో పుస్తక ప్రచురణకి ఆరువేల రూపాయలు సహాయం చేశారు. మన తెలుగులో పుస్తక ప్రచురణకి ఇద్దరు గ్రంథకర్తలకి చెరొక అయిదు వందల రూపాయలు మాత్రమే ఇచ్చారు.

ఇతరభాషలవాళ్ళకి మన గ్రంథకర్తలు తీసిపోయారా ? ఇతర కేంద్ర సభ్యులకన్నా మన వాళ్ళు మొగమాటపడ్డారా ? తక్కినభాషల వాళ్ళు వేలకువేలు ధనసహాయం పొందితే తెలుగువాళ్ళకి ఒక్క వెయ్యి రూపాయలు మాత్రమేనా ఇవ్వడం ? కొంత మన గ్రంథకర్తల లోపం కావచ్చును. వాళ్ళు నోరువిడిచి అడగకపోవచ్చును. అర్జీలు పెట్టకపోవచ్చు. ఆశ్రయించి అర్థించక పోవచ్చు. అయినా మన కేంద్ర సభ్యులు మంచి కోసం కనుక పంతులు పెట్టుకొని తక్కిన భాషల వాళ్ళలాగ ఎంత ధనసహాయం వీలైతే అంతా మన రచయితల కిప్పిస్తే గొప్పగ్రంథాలు వెలువడే అవకాశం ఉంటాయి.

ఉదాహరణకి 'భారతి'లో ఎందరో ఉద్దండులు పూర్వం వ్యాసాలు వ్రాశారు. ఈనాటి రీసెర్చి గ్రంథాలలో ఆ వ్యాసాలనే మన పండితులు—పేర్కొంటూ వుంటారు. కాని ఆ వ్యాసాలలో చాలాభాగం పుస్తకరూపంలో ప్రచురించలేదు. వేలూరి శివరామశాస్త్రిగారు విశ్వశ్లోకం, ప్రాచీన భూగోళం మొదలైన విషయాల మీద వ్రాసినవ్యాసాలెన్నో వెదురుగానేవున్నాయి. రాశిభట్ట బ్రహ్మయ్య శాస్త్రిగారు 'రామాయణంలో వానరులు' అనే వ్యాసాలూ అంతే.

మన కేంద్ర సభ్యులు పూనుకొంటే ఇటువంటి గొప్ప వ్యాసాలు గ్రంథరూపం దాల్చవా ?

కేంద్ర సభ్యులలో చాలామంది రాష్ట్ర సభ్యులుగా వున్నారు కనుక ఏ 'డూప్లికేషన్' అవకుండా శ్రద్ధతీసుకొనే అవకాశ ముంటాయి. అనువాద గ్రంథాలకు సహాయం కేంద్రంపైన వేయిస్తే ఆ ధనం ఇక్కడ వినియోగించవచ్చును. ఇప్పటికి చాలా తక్కువ మొత్తమే (మూడువందల రూపాయలు) ఇచ్చారు. ఇకపైన జాగ్రత్తపడడం అవసరం.

మన అకాడమీ సభ్యులందరూ వేతనాలేమీ తీసుకోనకుండా ఉచితంగా అకాడమీ పనులు చేస్తారు. వారికి అయ్యే ప్రయాణపు ఖర్చులూ, దినవెచ్చాలు సహజంగా ఎప్పుడైనా యివ్వవలసినదే. అయితే అకాడమీవారు ఏర్పరిచే సభలలో పాల్గొని ఉపన్యాసాలుచేసి వ్యాసాలు చదివినందుకు కూడా అకాడమీవారు సభ్యులకు కొంత పారితోషిక మిస్తున్నారు. వక్తలతోబాటు అధ్యక్షతవహించే వారికి కూడా ఒక సభలో పారితోషిక మివ్వవలసి వచ్చిందని సభ్యులే విచిత్రంగా చెప్పుకున్నారు.

ఆడపాదడపాపెట్టే సభలలో చేసే ఉపన్యాసాలూ, చదివే వ్యాసాలూ కూడా అకాడమీ పని కిందనే మనవారు భావించి అవికూడా ఉచితంగానే చేస్తే సముచితంగా వుండుండేదేమో! అయితే అకాడమీ సభలలో చదివిన వ్యాసాలను గ్రంథరూపంలో ప్రచురించడం, ఒకప్పుడు జరుగుతుంది కనుక రాయల్టీకి బదులుగానూ పారితోషికాలు యివ్వడం అవసరమనుకోవడం కలుగవచ్చును, గాని అకాడమీ సభ్యులు పరిశీలనం చేసిన గ్రంథాలకీ, పీఠికలకీ, ఉపోద్ఘాతాలకీ రాయల్టీ యిస్తే వ్యాసాలకూ ఇవ్వవచ్చును. ఒకటి గౌరవ మనుకొని ఉచితంగా చేయిస్తుంటే అన్నీ అలాగే చేయడం బాగుంటుంది.

అకాడమీ సభ్యులకి సంస్థ ప్రచురించిన పుస్తకాలన్నింటినీ ఉచితంగా ఇస్తారు. ఆ ప్రచురణలను వ్యక్తిగతంగా కొనుక్కోవాలంటే రెండు వందల రూపాయలుపడతాయి. చదివిన వ్యాసానికి కేవలంధనరూపంలో ప్రతిఫలం ఆశించేవారెవరూ వుండరనుకొంటాను. ఉంటే అటువంటివారు తమకు ఉచితంగా వచ్చే పుస్తకాల ధరను ఒక్కసారి చూడడం మంచిది.

నాలుగైదు లక్షల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చిస్తున్న అకాడమీ పండితులకు చేసిన ధనసహాయం ఇప్పటికి నాలుగువేల నాలుగువందల సరిపై ఆరు రూపాయలే అని లెక్కకట్టి ఇది చాలా తక్కువ మొత్తమని భావించవచ్చునుగాని వారు అప్పుడు అకాడమీ ఇతర కార్యక్రమాలను విస్మరించిన వాళ్ళవుతారు. వడ్ల ప్రయోగకోశాలూ, పంతకవ గ్రంథాలూ ప్రచురించడం అకాడమీ ఆశయాలలో ప్రముఖమైనది. ఇప్పటికి ప్రచురించిన గ్రంథాల తయారీలో అనుసరించిన విధానాలూ, పెట్టిన ఖర్చులూ విపులంగా పరిశీలించడం అవసరం.

★ కవి గౌరన ★

(5 వ పేజీ తరువాయి)

మనువట్టి విన్మరుణుడైన అప్పువ—సూలు కాడితడు.—నక్షత్రకుడు ఇతని ప్రత్యేకపాత్ర ఇతని సొమ్ముకవి ఇతని బాహిరమూర్తి వర్ణనం ఎక్కడా చెయ్యడు. అప్పు వసూలుకోసం హరిశ్చంద్రుణ్ణి వెంబడించడందగ్గరనుంచి ఇతడు కథారంగంలోనికి వస్తాడు. అప్పు వసూలుచేసుకొనేవాడు ఎదటివ్యక్తిని ఎన్నివిధాల బాధిస్తాడో—యాటిపోటు మాటలనే తీరులో, ఎదటివ్యక్తి బలహీనస్థితుల్ని గురించి లతణ్ణి మంగదియ్యడంలో, ఇరుకునపెట్టడంలో, నిర్దాక్షిణ్యంవహించడంలో చివరికి డొక్కలో పిడికిటి పోటు పొడవడందగ్గర నుంచి విడవ కుండా అప్పువసూలుకాని విన్న మనస్తత్వాన్ని పాఠకమనస్సుపైతం చిరచిరలాడేలా చిత్రిస్తాడు కవి. కాలకౌశిక, కలహకంఠల బాహ్యాంతరమూర్తులనుకూడా హృదయానికి హత్తుకొనేటట్లు చిత్రిస్తాడు.

కాలకౌశికుడు—

'తొలు, చన్నులు చిక్కి యూగాడుచేను
జేబు రాలెడు సిగ, పెడతల గణితి
పిల్లికన్నులు, గురుపీచు మీసములు
ఒరుగుసోరును, వెలి కురికిన పండ్లు
మటుమాయలాడు, కంబళి పురిషుండు'

ఇతని రూపు ఇది.

కలహకంఠి—

'బుర్రముక్కును, లొట్టపోయినకన్ను
వెర్రి చూపును, దెగి వ్రేలాడుచెవులు
వ్రేలు చన్నులు, బడబాకి నోరు
వాటుగాలును, తొలుపలె చిన్న పడుచు'

ఇది ఈమెస్వరూపం. అతనికథలో వచ్చే చిన్న పాత్రల్నిసైతం సజీవంగా చిత్రించకుండా విడవడు కవి. గురువుకి, గురుపత్నికి తంపులు పెట్టి, పెట్టి, తలుపుకి గొళ్ళెంపెట్టి పిదరుగోడదాటి పోయే 'కర్కోటక' శిష్యుడ్నికూడా ఎట్టి సాటిగా చిత్రించడంలో ఏమరుపాటుపడడు కవి.

రసాదిచిత్రణం

గౌరన 'సరససాహిత్యలక్షణవిచక్షణ' బిరుదాంకితుడు. ఆన కవితామహత్త్వశక్తి కవులందరు శిరఃకంపము చేసేటట్లు సీసుల పండువగా వ్రాయుదు నన్నాడు. అట్లాగే వ్రాశాడు రసాత్మకంగా, హితమహితంగా, కవితామహత్త్వంతితో.

సహజంగా రసాత్మకహృదయుండైన కవి ఈయన. రసస్ఫూర్తిగల వాక్కు ఈయనది. గౌరవహృదయం స్పందిస్తూ పలుకుతుంది. పాఠకహృదయాన్ని స్పందింపజేస్తుంది. చదివేటప్పుడు, ఆయా సన్నివేశాలలో [illegible] ప్రద్యోతమౌతుంది.

శృంగారరసం ప్రధానంగా తీసుకొని వ్రాసినవి [illegible] మొదలైనవాటిల్లో ఆ రసచిత్రణం గొప్పగా చేశారు. శృంగారరసం ప్రధానంగా వచ్చిన రచనలూ ఆకాలంలో చాలా ఉన్నాయి. ఈ రసచిత్రణం సుప్రసిద్ధమైనప్పటికీ, గౌరన కవి శృంగారమేకాక మిగిలిన వీర, కరుణ, భీభత్స, హాస్యాదుల్నితీసికొని ఎంత అనాయాసంగా చిత్రించవచ్చో చిత్రించాడు.

రసనిర్వాహణంలో ఈయనవిధానం చూదాం. రసమహితం అయిన రచన కాబట్టి ప్రసాదగుణముతో సాగిపోతూంటుంది. [illegible] ఎక్కడో తప్ప సుదీర్ఘ సమాసఘటనం ఉండదు. కరుణాది సుకుమారతరరససన్నివేశాలలో అట్టి రచన అసలు ఉండదు, ఉండకూడదు గదా! రసస్థితికి భంగం కలిగేలా ఆయా ఘట్టాలలో అలంకారికరచన కూడా అతిగా చేయడు. రసపుష్టికి తగినట్లుగా చక్కని [illegible] కూర్చుకొని [illegible] దృష్టిలో ఉంచుకొని అలతి అలతి మాటల కూర్పుతో, అర్థగౌరవబంధంతో రససిద్ధికి అనుగుణంగా రచన చేస్తాడు.

(1) పాత్ర బాహిర మూర్తుల్ని రసవంతంగా చిత్రించడం—నేతారునిభీభత్సభయానకమూర్తి చిత్రణం.

''సెరి దారకలు మొలపూసలు గాగ
బిరిగి......
పడ్డాడు రొమ్ముపై పరదలు వాద
మిడుగిక పడియుము మిన్న రక్తంబు
....పీనుగు పచ్చిమాంసంబు
సిరచి పీకుచు కేతగల మోటుబలక
పురియ కూగలు బొడబొడమని 'హోయు''

(2) అవస్థాచిత్రణం—[illegible] కంతి భీభత్సస్థితి.

'పడి జొల్లు సెలపుల పడియ, బూరుపులు
నిడుదలై గొట్టొట్ట నిగుడ వెండ్రుకలు
విరిసి జంజారుదల ప్రేలాడ జెమట
దొరుగు కక్షంబుల దుర్గంధ మెసగ
...పండ్లును బెటపెట గొర్కొకొనుచు'

పంచిచండమున నిద్రించినదట.

సన్నివేశ వర్ణనంలో రసస్ఫూర్తి—శ్మశాన సన్నివేశంలో భీభత్స రసస్ఫూర్తి—

'అత్తరి గమురు కంపడరి దిక్కులందు
మొత్తమై నిగుడు క్రొంపొగలు....
.....పొంజు రక్కసులు
బంతియలంటు మ్రింగి పులితేపులడర
...పాటలాడి యరపు రక్కసుల'

తోసిఉంది శ్మశానం. సంఘటనలలో రసస్థితి—వావ స్విసంఘటన దగ్గర చంద్రమతి దావాగ్ని నందు పడిపోటప్పుడు, లోహితాస్యుడు కొంగ పట్టుకు లాగుతూ వెంబడించేచోట కరుణ రసస్థితి గొప్పది. చంద్రమతిని అమ్మేఘట్టం. లోహితుని మరణసంఘటనాకూడ ఇట్లాంటివే. శ్మశానంలో లోహితుని దహనం విషయంలో, చంద్రమతి హరిశ్చంద్రునితో అనే దగ్గర—

'సకల జీవుల నేలు జనపతి పుత్తు
డుకట చేరెడు నేల కర్హుండు కాడె' ఇత్యాది

ఇందులో ముఖ్యరసం [illegible] హరిశ్చంద్రుడు చంద్రమతిని [illegible] దగ్గరికి వస్తుంది చేరింది. సత్యపాలనలో [illegible] అతని దృఢత్వం [illegible] స్థితికి వస్తుంది. అక్కడ పాఠక హృదయం రసార్ద్రమై ఉప్పొంగుతుంది. ఈ రసం పరిపుష్టస్థితికి రావడానికి కవికి క్రమానుసారంగా పేర్చుకొంటూ సంఘటనల్ని చక్కగా పరిపోషణం చేసికొంటూ వచ్చిన స్థితిని చూస్తే అతని ప్రతిభ మనకు అవగతం అవుతుంది. అంగరసాలైన కరుణభీభత్సాదులు అంగిరసానికి ఎంతో దోహదమిచ్చాయి. ముందు రాజ్యదానం, తరువాత విశ్వామిత్రుడికి పూర్వం యాగార్థం ఇచ్చిన మాట ప్రకారం సొమ్ముచెల్లించడానికి కాలపరిమితితో ఒప్పుకోవడం, నక్షత్రకుడు వెంబడించగా ప్రయాణం, అడవులలో విశ్వామిత్రుడు పెట్టిన కష్టాలు—ఇవికాక ద్వితీయ భాగం దగ్గరికి వచ్చేటప్పటికి పెళ పలుపుతిరిగి గమ్యంవైపు వేగంగా, సంఘటనతరవాతసంఘటన పరుసగా సాగుతుంది. చంద్రమతిని అమ్మడం, తన్నే అమ్ముకోవడం, లోహితుని మరణం, చంద్రమతి హరిశ్చంద్రులు నిష్ఠుర దుఃఖస్థితిలో శ్మశానంలో కలవడం, అప్పుడుకూడా హరిశ్చంద్రుడు జంకక 'మాడ'కోసం చంద్రమతిని తిప్పి పంపడం, చంద్రమతి దొంగగా ఆతని దగ్గరకే తీసుకొనిరాబడడం, విశ్వామిత్రుడు ప్రలోభపెడుతున్నా సత్యనిష్ఠకై ఆమెను నరకబోట్టడం—ఈ క్రమాన్ని చూస్తే రసస్థితికి ఎలా వచ్చిందీ గ్రహించవచ్చు. ఈయన సరససాహిత్య లక్షణవిచక్షణుడు గదా!

కావ్య సహజ సౌందర్యం మరుగుపడకుండునట్లుగా, అప్పేనప్పేళ అలంకరణ చిత్రణం చేస్తాడు కవి. సూర్యాస్తమయాదివర్ణనల దగ్గరా, రసస్థితికి భంగంకలగని రీతిని ఆయా ఘట్టాలలోనూ చిత్రిస్తాడు. కావ్యానికి అందం కలిగేలా అర్థాలంకారాలూ, ద్విపదరచనకు వన్నె వచ్చేలా శబ్దాలంకారాలూ వాడుతూ రచన సాగిస్తాడు. ఆలంకారిక చిత్రణంలో ఆయన ప్రత్యేక వ్యక్తిత్వం ప్రస్ఫుటమవుతుంది.

సూర్యాస్తమయ వర్ణనంలో—

'భవచండ తాండవ భ్రమణ వేగమున
దివినుండి జారిన అందియ యనబోలి
అరుణ బింబము పశ్చిమాంబుధి గ్రుంకె'నట.

చంద్రమతి మీననేత్రాలలో క్రమ్మే బొమ్మ బిందువులు—'వెరుగు, ముత్యంబుల మ్రింగ మీనంబు అరుగక వెస గ్రక్కుచున్న' ఉన్నాయట.

మాతంగులు హరిశ్చంద్రుని దగ్గర పాడంపు పసిడి వీణియలుగొనెలు తొలగించి పాడగా—'మెరయు పీనాయంపు మంచికలగాత్రి పాట. 'పలుపల వ్రాసిన వన్నెచిత్రముల తైత్యంతం బొదలి తలలు సదల్చినపటం—చంద్రమతిని మూసి కాళీపుజ లనుకుంటారు.

రాని మెప్పుల ప్రతిమ కాదు—పచ్చిపగడంపు లతిక యట.

తళ్కు వెన్నెలలు—మనసిజ డుపు పాటు మాయుపొంగు జనులపై జల్లు మోహాభిస్మము వలె ఉన్నాయట. వటువవంద్రుడు—సురరాజాదేని ధరియించి కర్పూరతాటంకమువలె ఉన్నాడట. ఇలా ఎన్నైనా ఎన్నుకోవచ్చు.

ఏమీ వైవిధ్యంలేని ఒకే ద్విపద ఛందంలో కావ్యం చదవడానికి విసుగుగా ఉంటుంది. అలాటి ద్విపద చేపట్టిన్నీ, దానిని ఒయ్యారపు నడకలు నడిపించి కావ్యం అంతా ఏకబిగిని చదివేటంత సొగసుగా వ్రాస్తాడు.

అంత్యానుప్రాసాలతో ఊపుతూ, ముక్తపద గ్రస్తాలతో పెంచుతూ, అంత్యానుప్రాసాలతో తెంచుతూ రకరకాలుగా చాల సొగసుగా నడిపిస్తాడు. ఉదాహరణకి కొన్ని రకాలు.

'కంతుని కౌర రోసి, కన్నులు మూసి
చింతలొక్కటజేసి, శివుడంపోసి'
'సుందరిగా దిది సొంపుగురాయంచ
అంద గా దిది నడపారు క్రొమ్మించు
మించు గా దిది.....'
'స్వపర మూన్పత నియతి బెంపొందు
సొమ్మను మను బొందుని కిది సందు'
'బారంబు హారంబు, భాసుర గంధ
సారం బసారంబు, సార కాసార
తీరంబు దూరంబు.......'
'మిరి మిరి మని బొమల్ మిడిపాటుగమర
ఉరవుర నిప్పు లక్కుల నుప్పతిల్ల'—

ఈయన వాడే లోకోక్తులు, జాతీయాలు, పలుకుబళ్ళు మొదలైనవి ఎంత సొగసైనవో—

'ముగిలిలోపలినిల్లు నమ్మి దొనవిల్లు జల్లు వేదురుచు, నీరు వట్టారునే నెయ్యిద్రావికొనిన, వాపోవునేపిల్లి పడి దిన్నకోడి....పాలుపోగుచు చక్కి మనలుండుట, నిట్టరాడును బోలె నిలుచుండుట, తలపుప్పు వాడక, పాటసబయలగు, పీరంత ప్రొద్దు, నడపీనుగు, పీనుగుతోడి జాగరము, పరుపు కన్ను, తియ్యని విల్లు, లజ్జబండ, పరిపాళ్ళవాడు, వెలివాడ తలిరాకుపోండ్లు, ఒజ్జసాని మొదలైనవి.

ఈయన శ్రీనాథునివలె మహేశభక్తుడు. శివమయమైనవాక్కు. ఈయన తన పాత్రల రసనల్ని కూడా శివమయం చేశాడు. ఇందరి హితులు తమ ప్రతిపనికి చంద్రకళామౌళిని సాక్షిగా చేసికొంటారు. జాజ్వల్యమానం అయిన శివతేజఃపుంజాన్ని ఆత్మనాదర్శించిన ఆనందం, ఆవేశంతో పరమ శివమూర్తిని కళ్ళకి కట్టే టంత సొగసుగా చిత్రిస్తాడు.

సూనృతశక్తిని కవితామృతరసంలో రంగరించి హరిశ్చంద్రోపాఖ్యానం రసవద్ద్విపద కావ్యంగా ఏదటబెట్టిన ప్రతిభాశాలి గౌరన— 'సత్యం వద' అన్న సూక్తియొక్క ఉనురాడినంతకాలం ఈ హరిశ్చంద్రోపాఖ్యానం జీవిస్తుంది.

విశ్వనాథ కవితా ప్రతిభ

(6 వ పేజీ తరువాయి)

శబ్దస్పర్శరూపరసగంధములకును బంధం ప్రియముఅంటును సన్నిహితసంబంధ మున్నది. ఆయా గుణమున వాయా యింద్రియముతో పరిగూర్చుటలో వొక సొగ సున్నది. ఇట్లు శ్రీ సత్యనారాయణగారి వర్ణనము శ్రవ్యమైనను [illegible] రసి చూచిన రస భావ చమత్కారములను గుమ్మరించును.

వారు రచించు ప్రతి పద్యమునందు వొక నూత్నభావ ముట్టివడుచుండును. అది వారి భావనాపాటవమునకు నిదర్శనము. విశ్వామిత్రుడు తన కొల్వునకు రాగనే దశరథుడు ''నిప్పుపుట యూపములువానికి వర్షముపట్టుట, పుట్ట్క పేదకున్ గ్రొచ్చిన కొంగ్రొత్తలోన నిధి కొరువ దాకుట'' యని వర్ణించి తన యానందపారవశ్యమును సూచించెను.

''సిరై సేరుట నాగ్నిహంబులు త్రవే
జీసంగము స్నాన పు
ణ్యావిర్భావము కల్గ నాయెడల గాయ
త్రీ మహాదేవి శ్రీ
సావిత్రాకృతి దృష్టభేదముగ
సాక్షాత్కారమిప్పించె నే
లా వేదమ్ములు నాల్గు నాలుగుమొగాలం
బాడిన ట్లయ్యెడిన్.''

అని యూతిమ పాడిన యువమాటములా బ్రహ్మర్షి మహనీయతను శేషంగా వ్యక్తము చేయుచున్నది. ఇంతకంటె సుదాత్తతరముగా వాని వర్ణించుట యసంభవము. వసంతకాలమున మన్మథమూర్తి కవిగారికి—

వైజయంతి పుష్ప వావనాభరితమో
వైకుంఠ వక్షంబు పంటివాడు—నా
మరల సృష్టిని జేయు మహిత ప్రాతర్బ్రహ్మ
బ్రహ్మదేవుని యూహసంటివాడు —నా

కప్పించెను. సీతారాముల దివ్య ప్రణయమును వర్ణించుటలో కవిగారు చూపిన నేర్పు సాటిలేనిది. సీతను జూచి రాముడు ''అల్పమో ప్రేమ బ్రహ్మ మను వాంతర వస్తువు వీడి వాడు నంకల్పమునందు సర్వమును గామిని నీవుగ వెండి యుంటి''యని పల్కును. వారు పొందిన యానందము కేవలం ప్రేమేంద్రియమైనది కాదు. బ్రహ్మానందము. జనకుడు విశ్వామిత్రునితో పన్న ట్లీఘట్టమునందలి ప్రతిపద్యము వొక దివ్య శోభయై పతితలభావనల దాటిపోవుచుండును.

రసపిపాసువమున శ్రీ సత్యనారాయణగారు ప్రతిభాసులు. ''ప్రాగ్వివశ్చిన్నతంబున రసము వేయిరెట్లు గొప్పది నవకథాధ్రుతిని మించి'' యను రహస్యము వారికి బాల్యవిదితము. రామాయణమున వారు నవరసముల నాయా సందర్భముల దెంతో నేర్పుతో పోషించిరి. సీతారాముల శృంగారమును వారు మనోహరముగా వర్ణించిరి. అందు హాస్య మక్కడక్కడ వాకులలో ఊపుల వలె దొంగిచూచుచుండును. మేనకావిశ్వామిత్రుల శృంగారమునకును సీతారాముల శృంగారమునకును శాల నంతరమున్నది. విశ్వామిత్రుడు మేనకచెక్కిట ఉనవేక్కిలి చేర్చి ''గడ్డము గ్రుచ్చుకొన్నదా?'' యని గుచ్చి గుచ్చి యడుగును. ''ఆపాపా మామోహాన్తమువాద బోర్లించి ''పేదెయు పేదని విప్పాచించు'' ఈ పద్యమే సీతారామశృంగారవర్ణన ఘట్టమునందు గూడ మున్నది. రాముడు తన చెక్కిలి సీత చెక్కిటజేర్చి గడ్డము గ్రుచ్చుకొన్నదా యని యడుగడు. ఏవో రహస్యాలు లెత్తిపోయును. రాముడు తనచేయు సీతచేయుపై బోర్లించి ''మీదురాకు చిగురాకు పదము''లనును. రాముని చేయు విశ్వామిత్రునిచేయుయంత మోటు కాదు. సీతచేయుయంత సున్నితము కాదు. రాముడు తన ప్రేమాతిశయమును వెల్లడించుచువే ''ఒక్క సమయాన మనకు వియోగమైన క్షేమ యే మను వంచు'' కాని వియోగమును సూచించుచుండును. ''మదిలో దూరవియోగ భీతి రఘురామక్షా మాతల్ దూరముల్ కదియం జొచ్చినయట్లు'' తోచి కంపింతురు. ఇట్టి గంభీరార్థమావన శ్రీ కావ్యమున బలుపట్లుల గోచరించును. ఏ రసమును జేపట్టినను దాని పరిపుష్టత నొందించి పతితల వానందపరవశుల గావింపజాలుట శ్రీ సత్యనారాయణగారి యందలి విశిష్టత.

(సశేషం)

ఆహ్లాదకరమైన విశిష్టత...
కాంతరిడైన్
హెయిర్ ఆయిల్



బెంగాల్ కెమికల్
కలకత్తా
బొంబాయి
కాన్పూరు

SIM-SIM
PADLOCK

for STRENGTH and SECURITY!
ORIENT INDUSTRIAL CORP.
ఏజెంటు:
షా హేంరాజ్ శేషమల్ అండ్ కం
విజయవాడ.
interads.

తాకట్టులోవున్న ఆభరణాల వివరాలు

తెలియజేయవలసిన అవసరం లేదని హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఆగస్టు 16:— సికిందరాబాద్‌లోని తాకట్టు వ్యాపారస్థులన్పై, బంగారు ఆభరణాలకు డిక్లరేషన్ ఇవ్వమని సెంట్రల్ ఎక్సైజు అధికారులు జారీచేసిన నోటీసులను అమలు చేయరాదని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్ మొన్న 14 వ తేదీన ఉత్తర్వులు జారీచేశారు.

పిటిషన్‌దార్లు అయిన సికిందరాబాదులోని తాకట్టు వ్యాపారులు ఎక్కి వ్యాపారంలోబాటు బంగారు ఎం.ఐ వ్యాపారం కూడా చేస్తారు. వారు తాము వ్యాపారం చేసే వస్తువుల వివరాలను దాఖలు చేశారు. వారివద్దగల తాకట్టు సగం వివరాలను కూడా 'డిక్లరేషన్' ఇమ్మని అధికారులు కోరారు. తాకట్టు వ్యాపారస్థులుగా తమకు బంగారం కంట్రోలు నిబంధనలు వర్తించవని వారు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు.

తాకట్టు వ్యాపారంమాత్రం చేసేవారు డిక్లరేషన్ ఇవ్వనక్కరలేదని న్యాయమూర్తి తెలియజేశారు. ఆతడివద్దగల బంగారు ఆభరణాలను గురించి 'డిక్లరేషన్' ఇమ్మనడం నిబంధనలను అతిగమించడం కాగలదన్నారు.

కాల్గేట్ టూత్ బ్రష్
మీ దంతములను ఎక్కువ శుభ్రపరుచునట్లుగా శక్తివంతముగా తయారైనది!


శాస్త్రీయమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చుల వలన ఇది బాగా పనిచేస్తుంది!
4 సైజులు: ★ పెద్దలకు ★ చిన్న వారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు
★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి
అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును!
COLGATE Nylon TOOTH BRUSH

ఏపుగా పెరిగి నిగనిగలాడే సొగసైన కురులు
రీటా

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మురిసేకు ఇక ఎంత మాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధిచేసుకోండి.
5 చెమ్చాలు లేదా 10 చెమ్చాల కొబ్బరినూనెలో గాని, నువ్వులనూనెలోగాని, ఆవనూనెలోగాని రీటాను కలిపి క్రమం తప్పకుండా తలకు రాసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, పొత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా వుండవలెనంటే ఇంతకుమించి చేయవలసిందేమీలేదు.
పీటో కంపెనీ, మద్రాసు-1 R71G

వాయిస్ ఆఫ్ అమెరికా ఒడంబడిక వివరాలు

పార్లమెంటుసభ్యుల సమావేశంలో శ్రీ గోపాలరెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి) ఢిల్లీ, ఆగస్టు 17:— రేడియో ట్రాన్స్‌మిటర్ స్థాపనపై వాయిస్ ఆఫ్ అమెరికాతో కుదుర్చుకొన్న ఒడంబడిక వివరాలను కేంద్ర సమాచారమంత్రి శ్రీ గోపాలరెడ్డి మొదటిసారిగా నిన్న పార్లమెంటు సభ్యుల సలహా సంఘం సమావేశంలో వెల్లడిచేశారు.

సలహాసంఘం సమావేశం ఎజెండాలో వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం లేకపోయినప్పటికీ సభ్యుల కోరికపై చాలసేపు దీనిని గురించి చర్చ జరిగింది. ఒడంబడిక పూర్వోత్తరాలు గురించి తెలియపరచాలని సభ్యులు అందరు పట్టుబట్టి సందున సమాచార మంత్రి వివరాలను తెలియజేశారు. వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని రహస్యంగా ప్రభుత్వం ఎందుకు వుంచినది తెలియజేయాలని ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ గంగాశరణ్ సిన్హా కోరాడు.

దీనిపై మాట్లాడుతూ వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందంలో మూడు ప్రధానాంశాలు గలవని శ్రీ గోపాలరెడ్డి అన్నారు. ట్రాన్స్‌మిటర్ భారతీయ నిపుణుల ఆధిపత్యం క్రింద వుండగలదని, వాషింగ్‌టన్‌నుండి వచ్చే ప్రసారాలను మాత్రమే ఈ ట్రాన్స్‌మిటర్ తిరిగి ప్రసారం చేయగలదని, భారతదేశం నుండి ప్రసారాలు జరుగుతున్నట్లు ప్రకటించడం జరుగదని, శ్రీ గోపాలరెడ్డి వివరించారు. ఆగ్నేయాసియా దేశాలకు వ్యతిరేకంగా ఆదేశాల భాషలలో రేడియో ప్రసారాలు జరుగగలవని అన్నారు. వేయి కిలోవాట్ల శక్తిగల ఈ ట్రాన్స్‌మిటర్‌ను నామమాత్రం ధరకు ఇండియాకు అప్పగిస్తారని, ప్రతిదినం మూడు గంటల వరకు మాత్రమే ఈ ట్రాన్స్‌మిటర్ ద్వారా వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారాలు జరుగగలవని అన్నారు.

పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఈ రేడియో ట్రాన్స్‌మిటర్ ద్వారా ప్రసారాలువుండవని పేర్కొంటూ ప్రస్తుతం ఇండియాలోవున్న రేడియో కేంద్రాలుపాకిస్తాన్ ప్రచారాన్ని ఎదుర్కొనుటకు చాలునని వివరించారు.

చైనీస్ దురాక్రమణ తరువాత దేశంలో శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ అవసరమని భారత ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. పెకింగ్‌లో చైనాకు 300 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ వుండగా ఇండియాకు 160కిలోవాట్ల కేంద్రమే కలదని అందుచేతనే శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ కొరకు ప్రయత్నం జరిగిందని వివరించారు. ఈ మార్చి నెలలో వాయిస్ ఆఫ్ అమెరికా డైరక్టర్ ఇండియాకు వచ్చినప్పుడు ట్రాన్స్‌మిటర్ విషయమై మొదట సూచించినట్లు పేర్కొన్నారు.

ప్రపంచంలోని వివిధ రేడియో కేంద్రాలతో రేడియో ప్రసార కార్యక్రమాల మార్పిడికి 60 వరకు ఒడంబడికలు కలవని, మనకు నచ్చిన కార్యక్రమాలను ప్రసారం చేసుకునే హక్కు ఈ ఏర్పాట్లు అనుసరించి వున్నదని వివరించారు.

ఆకలిబాధతో స్వర్ణకారుని మృతి

హైదరాబాద్, ఆగస్టు 17 :— ఆబిడ్ సర్కిలులో 50 సంవత్సరాల వయస్సుగల ఒక స్వర్ణకారుడు ఆకలి బాధతో గురువారం ఇక్కడ మరణించినటుల తెలుస్తున్నది.

దాదాపు ఒక వెయ్యిమంది స్వర్ణకారులు ఆయన అంత్యక్రియలలో పాల్గొన్నారు.

సైనికుల ప్రయోజనాల రక్షణ బాధ్యత

ప్రభుత్వం గమనించగలదని శ్రీ చవన్ సందేశం

ఢిల్లీ, ఆగస్టు 16:— ఉత్తర సరిహద్దులలో దేశరక్షణ బాధ్యతలను నిర్వహిస్తున్న సైనికుల ప్రయోజనాలను, వారి కుటుంబాల సంక్షేమాన్ని ప్రభుత్వం చూడగలదని రక్షణ మంత్రి శ్రీ చవన్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా యిచ్చిన సందేశంలో పేర్కొన్నారు. సాయుధ బలాలకు శ్రీ చవన్ ఈ సందర్భంలో అభినందనలు అందజేశారు.

చైనీస్‌దురాక్రమణ ప్రతిఘటనసమయంలో ధైర్య సాహసాలను ప్రదర్శించిన యోధులను కొనియాడారు. ఈ సందర్భంలో శత్రువుతో పోరాడుతూ నేల కొరగిన అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

లోకసభలో ఘర్షణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16:— బొంబాయి సమ్మెపై వాయిదా తీర్మాన సందర్భంగా సోషలిస్టుసభ్యుడు శ్రీ రామ్ సేవక్‌యాదవ్ పేర్కొన్న కొన్ని అంశాలను రద్దుచేస్తూ డిప్యూటీ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తి రావు ఉత్తర్వుచేసినప్పుడు, నేడు లోకసభలోని అనేకమంది ప్రతిపక్షసభ్యులు ఆధ్యక్షునితో ఘర్షణపడ్డారు.

ఆ వివరణను ప్రస్తావించడానికి శ్రీ యాదవ్ మరికొందరు యత్నించినప్పుడు, అందుకు సంబంధించిన తీర్మానం అనుమతించబడలేదని వారికి డిప్యూటీ స్పీకర్ తెలియజేశారు. ఇంకా ఏమైనా చెప్పదలచుకుంటే ఛాంబర్‌లో తమను కలవవచ్చుని అప్పుడు తాను సమంజసమని భావిస్తే, తీర్మానంపై చేసిన నిర్ణయాన్ని తిరిగి పరిశీలించవచ్చుని కూడా చెప్పారు.

అధికారవ్యామోహాన్ని నిర్మూలించడానికి తీసికొన్న చర్య

ఏ. ఐ. సి. సి. తీర్మానంపై హోంమంత్రి వ్యాఖ్య

ఢిల్లీ, ఆగస్టు 16 :— చైనీస్ దురాక్రమణ ప్రతిఘటనకు దేశం కృతనిశ్చయమై వున్నదని హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి గత రాత్రి ఉద్ఘాటించారు. స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ప్రదేశిక్ హిందీ సాహిత్య సమ్మేళన్ వారు ఏర్పాటుచేసిన కవిసమ్మేళన్‌లో ప్రసంగిస్తూ ఏపరిస్థితులలోనూ వత్తిడికి లొంగిపోవడం జరుగదని స్పష్టం చేశారు.

ఏ. ఐ. సి. సి. తీర్మానాన్ని ప్రస్తావించి పార్టీని పటిష్టం చేయడానికి, అధికార వ్యామోహాన్ని నిర్మూలించడానికి తీసుకున్న మొదటిచర్య అని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వ్యాఖ్యానించారు.

ప్రజల నైతిక శక్తిని పెంపొందించడానికి కవులు సాగిస్తున్న కృషిని హోం మంత్రి అభినందించారు.

పెరూ ప్రాంతంలో పెద్ద భూకంపం

న్యూయార్కు, ఆగస్టు 16— పెరూ ప్రాంతంలో బ్రహ్మాండమైన భూకంపం వచ్చినట్లు అమెరికాలోని భూకంప పరిశీలన కేంద్రాలు రికార్డు చేశాయి. జపాన్ ప్రాంతంలో హొనాన్షూ దీవి సమీపంలో భూకంపం సంభవించినట్లు మాస్కో కేంద్రం రికార్డు చేసింది.

స్వీడన్‌లోని ఉప్సల కేంద్రం కూడా భూమి కంపించినట్లు రికార్డు చేసింది. ఇటీవల యుగోస్లావియాలో ఇటీవల వచ్చిన భూకంపంకంటె ఏడురెట్లు శక్తివంతమైన భూకంపం సంభవించిందని ఉప్సల కేంద్రం శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

టోకియోనగరంలోని భవనాలు నిన్నఉదయం భూకంపం వల్ల వూగిపోయాయి. కాని నగరంలో ఎట్టి నష్టం సంభవించలేదని తెలుస్తున్నది.

పాకిస్తాన్ - రష్యాలమధ్య విమానయాన ఒడంబడిక

రావల్పిండి, ఆగస్టు 16 :— మాస్కో, కరాచీలమధ్య విమాన సర్వీసు నిర్వహణకు రష్యా, పాకిస్తాన్‌లు ఒడంబడిక కుదుర్చుకొన్నవని 'పాకిస్తాన్ టైమ్సు' ప్రకటించింది.

రాయబారుల స్థాయిలో జరిగిన సంప్రదింపుల ద్వారా సూత్రప్రాయంగా ఒడంబడిక కుదిరిందని, త్వరలోనే రెండు దేశాల విమాన సర్వీసు ఉద్యోగులు సమావేశమై ఒడంబడిక వివరాలను రూపొందించగలరని పాకిస్తాన్ టైమ్సు పత్రిక వెల్లడి చేసింది.

రేడియో

సోమవారం - ఆగస్టు 19
శక 1885 శ్రావణ 28

హైదరాబాద్ 405.4 మీ

ఉ: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, శ్రీశైలమల్లికార్జునసుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతం, 7—20 ఉషామహా పాట,7—45 జె. అంజనేయులు: వీణ,8—15 దేశభక్తి పాటలు: ఎస్. విజయలక్ష్మీబృందం, 8—30 మంచాల జగన్నాథరావు: వీణ. మ:12—10 హైదరాబాద్ బి వలె,1—00 మంచాల జగన్నాథరావు: వీణ, 1—30 లలిత సంగీతం: పబ్లిక్, పి.వి. సుబ్బలక్ష్మి, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె. సా:6—00స్థానికప్రకటనలు,6—05 ప్రా.వా. 6—15 ప్రస్తుతాంశం,7—00 తె. వా., 7—15 ఖ్యాపిటేల్, 7—30 హైదరాబాద్ బి.వలె.

హైదరాబాద్ - బి 89.42 మీ

మ:12—10 జె.ఆంజనేయులు:వీణ2—00 వాతావరణసూచన, గ్రామక్రమం. సా: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 టి. ఆర్. మహాలింగం: వేణువు,మాలెళ్ళ కేశవరావు:వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణ: మృదంగం, కె. ఎస్. కృష్ణమూర్తి: ఘటం, 8—40టి. ఆర్. మహాలింగం:వేణువు, 9—25 విరామసంగీతం,

విజయవాడ - 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం: కదంబకార్యక్రమము,7—30అన్నవరపు రామస్వామి:వయొలిన్, మ: 11—30 రాష్ట్ర గానం, 12—10 భారతదేశం: చైనాఘాతం, 12—20 లలిత సంగీతం, 12—30 కార్మి

[మిగతా 4 వ కాలంలో]

టిక్-20 నల్లులను చంపును

20-9-1963 నిడదవోలునుండి
24 వ పర్యాయం సంపూర్ణ దక్షిణ దేశ యాత్రలు 40 రోజులు
శ్రీ రామా యాత్రా సర్వీసు
విజయదశమికి మైసూరు, కార్తీక మాసమున కావేరీ పవిస్నానం, దీపావళి మధురై, ఎన్నో నవీన యాత్రలు, ఆదరాభిమానములతో సేవించుట, మధురమైన భోజనము, మంచి పడక ఏర్పాట్లు మా విశిష్టత.
చిన్నమరాజు వెంకటసుబ్బరాజు,
పెదనారు (వయా) మార్టేరు, ప. గో. జిల్లా.

P.P. No. 325
శ్రీనివాసా టెక్స్‌టైల్సు, ఏలూరు.
(లఘు పరిశ్రమ రిజిస్ట్రర్డు నెం. 211/63)
ప్రొ : కనెగొల్ల సాంబశివరావు అండ్ కో.,
మా స్వంత ఫెడల్ లూమ్సుపైన, పురిసూలుతో, చక్కని రంగులతో, నిపుణతగల పనివార్లచే తయారు చేయించబడిన మడతమంచం పట్టాలు, కుర్చీపట్టాలు యీ దిగువ రకములలో దొరకును.
★★ న్యూ డీలక్సు ★★ ఛాంపియను
★★ కాండో ★★ కలరు కాండో
★★ రత్న ★★ స్టారు.

బొకారో ఫ్యాక్టరీపై అమెరికాలో సందేహాలు

ఫ్యాక్టరీ అంచనాలు పరస్పరవిరుద్ధంగా వున్నవని అమెరికన్ అధికారుల విమర్శ

న్యూయార్కు, ఆగస్టు 17:— బొకారో ఫ్యాక్టరీ నిర్మాణం తరువాత పది సంవత్సరాల వరకు ఏటా 270 లక్షల రూపాయల మేరకు నష్టం రాగలదని కాని 20 సంవత్సరాలకాలంలో బొకారో ఫ్యాక్టరీవల్ల 550 కోట్ల డాలర్ల ఆదాయం రాగలదని అమెరికా ఉక్కు కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు నార్మన్ గోబర్డు కాంగ్రెస్ సభ అప్రోప్రియేషన్ కమిటీముందు ప్రసంగిస్తూ తెలియజేశారు.

గోబర్డు సాక్ష్యం సరిగాలేదని, దీనివల్ల బొకారో ఫ్యాక్టరీ నిర్మాణం ఎంతవరకు ఉపయోగకరమను అనుమానం కలుగుతున్నదని కాంగ్రెస్ సభ అప్రోప్రియేషన్ కమిటీ సభ్యుడొకరు తెలియజేసినట్లు "న్యూయార్కు టైమ్స్" వెల్లడిచేసింది. బొకారో ఫ్యాక్టరీ లాభసాటిగా వుండగలదని గోడర్డు అంచనాలు తెలియజేసే నప్పటికీ అమెరికా సహాయ కార్యక్రమ అధికారులు అంగీకరించలేదు.

గోబర్డు అంచనాలు అంతకుముందు బొకారో ఫ్యాక్టరీపై అతను సమర్పించిన నివేదికకు విరుద్ధంగా వున్నవని అధికారులు అన్నారు.

అమెరికా ఉక్కు కార్పొరేషన్ తన స్వంత డబ్బుతో బొకారో ఫ్యాక్టరీ నిర్మాణానికి అంగీకరించదని గోబర్డు స్పష్టం చేశారు.

బొకారో నిర్మాణం పరిశీలనలో కలదట

మంత్రిసుబ్రహ్మణ్యం ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 17:— బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయమై అమెరికా కాంగ్రెస్ సభ పరిశీలనలో గలదని కేంద్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం లోకసభలో నిన్న ప్రకటించారు. శ్రీ హెమ్‌మిడాజీ, అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా అన్నారు.

బొకారో ఫ్యాక్టరీ సహాయానికి తేదీ నిర్ణయం కాలేదని, సహాయ కార్యక్రమాన్ని నిర్ణయించడానికి భారత పార్లమెంటు వలెనే అమెరికా కాంగ్రెస్ సభకు సంపూర్ణ స్వాతంత్ర్యం కలదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఇటీవల అమెరికన్ సహాయ కార్యక్రమాల అధికారులను తను కలుసుకున్నప్పుడు, బొకారో ఫ్యాక్టరీ విషయమై అమెరికాలో జరుగుతున్న చర్చలుగురించి తెలియజేశారని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

అంతకుముందు శ్రీ యశ్‌పాల్‌సింగ్ ప్రశ్నకు సమాధానమిస్తూ ఉక్కు ఫ్యాక్టరీస్థాపనకు అవసరమైన స్థలసేకరణ, ముడిసరకుల, నీటి సదుపాయం మొదలైన ఏర్పాట్లు చూస్తున్నామని డిప్యూటీ మంత్రి శ్రీ పి. సి. సేతి వెల్లడిచేశారు. బొకారో ఫ్యాక్టరీ నిర్వహణకు ప్రత్యేకంగా కొత్త కంపెనీని ఏర్పాటు చేయాలనే ఆలోచన కలదని ఆయన అన్నారు.

పార్లమెంటరీ ప్రశ్నలకు సమాధాన మిస్తూ భారతదేశంలోని ప్రభుత్వ పరిశ్రమల నిర్వహణకు ఎక్కువ ఖర్చు అవుతున్నదనే నెపంతో బొకారో ఫ్యాక్టరీ నిర్మాణానికి సహాయం చేయడం అమెరికాకు యిష్టంలేదనిచెప్పడం సరికాదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రైవేట్ రంగంలో ఫ్యాక్టరీ స్థాపించే పక్షంలో అమెరికానుండి సహాయం లభించగలదను సూచన కూడా అందలేదని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడిచేశారు.

శ్రీ హేమ్ బారువా ప్రశ్నకు సమాధానమిస్తూ బొకారోపై తుదినిర్ణయం తీసుకునే అధికారం అమెరికా కాంగ్రెస్ సభపై కలదని శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు.

సుందరం, సుందరతరం, సుందరతమం...

మురువైన, విశ్వసనీయమైన ఆఫ్‌ఘన్ స్నో సౌందర్య పోషకములను వాడ మొదలుపెట్టినప్పుడు ఈ ముగ్గురు సుందర యువతుల సౌందర్యాభివృద్ధి నివేదిక అలా ఉండంది. మీకు సంపూర్ణమైన సౌందర్య పోషణనిచ్చే క్రీమ్ ఇది ఒక్కటే.
ఆఫ్ఘన్ స్నో
సౌందర్య పోషకములు

E. S. PATANWALA, BOMBAY-77. (INDIA)

[6 వ కాలం తరువాయి]

కుల కార్యక్రమము, కదంబ కార్యక్రమము, 1—00 అన్నవరపు రామస్వామి: వయొలిన్, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె.వా. సా: 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాం.వా., 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—25 విరామం, 9—30 వీరపూజ (వేంకట పార్వతీశ్వర కవుల నవల నాధారంగా) రచన: బందా కనకలింగేశ్వరరావు.

మద్రాస్ - 416.7 మీ

ఉ: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 పద్మా వరదన్:వీణ,8—00 మధురగీతం, మ:12—30 మాధ్యమికపాఠశాలలకు,1—30 గానమంజరి. సా:5—30 పద్మా వరదన్: వీణ,8—00 కమలా గోఖ్లే,8—40 వాద్య సంగీతం, 8—45 పట్టు సభయిల్ సత్యమూర్తి ప్రసంగం, ఆర్. నారాయణ్, 8—55 విరామ సంగీతం, 9—00 కదంబం, 9—30 దేవకోట్టై నారాయణఅయ్యంగార్: వీణ, నాగూర్ అంబి అయ్యర్: మృదంగం.

మద్రాస్ - బి 211.3 మీ

ఉ: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె.మ:12—30 మద్రాస్ ఎవలె, 1—00 కదంబం,1—40గీతమంజరి,1—50 తె. వా., 2—00 మధుర గీతం,6—35 కమలా గోఖ్లే, 7—00 తె. వా.,7—15 సంగీతసూనాల, 7—30 లక్ష్మణపిళ్లే కృతులు: జానమ్మా దేవిడ్, 7—50 శ్రోతల పరిచయము— శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 డి. కె. జయరామన్.

అయితే ఎందుకి బుష్ షర్టుల దొంతర్లు మోసుకు పోవడం...

రెండే రెండు చాలుకదా

బిన్నీవారి బక్లిన్ ఫినిష్ 'సఫైర్' మరియు 'సఫారీ' షార్టుస్లీవ్ షర్టులకు ఆదర్శమైనవి
సఫైర్, సఫారీలు:
- ఎంతమాత్రము నలిగిపోవు
- సులభంగా ఉతుక్కోవచ్చు
- నీరు పిండకుండా వెంటనే ఆరబెట్టుకోవచ్చు
- ఇస్త్రీ అంత అవసరముండదు
- చాకలి ఖర్చు తగ్గించుకొని పొదుపు చేసుకోవచ్చు
ముఖ్యగమనిక:
బక్లిన్ బట్టలు ఉతకడానికి, కుట్టించడానికి సూచనలను దయచేసి చదవండి. సఫైర్ & సఫారీ కొనేవారికి వాటితోపాటు ఇది ఉచితంగా ఇస్తారు.
BINNY'S FABRICS
BINNY & CO. (MADRAS) LTD
ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్. బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖ

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATA SESHIAH.

Regd. No. A-4

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 227 ★ చిత్తూరు: సోమవారం 19-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

పడిశానికి సల్ఫా పెన్సిలిన్, మందుల వాడకంపై నిషేధం

వాషింగ్టన్, ఆగస్టు 18— సల్ఫామందులు, పెన్సిలిన్‌లవంటి 'ఆంటిబయోటిక్' ఔషధాలు కలిసిన 75 రకాల మందులను మామూలు పడిశానికి జలుబుకూ వాడకుండా నిషేధించాలని అమెరికా ఆహార, ఔషధ, పరిశీలకశాఖ సూచించింది.

ఆంటిబయోటిక్ మందులకు జలుబుపై ఎట్టి ప్రభావమూ ఉన్నట్లు, వైద్యశాస్త్రరీత్యా సాక్ష్యమేమీలేదని, అందువేత వీటి వాడకం మంచిదికాదని, సూచించారు. వీరి ప్రకటనపై జనాభిప్రాయాన్ని గమనించి ఈ మందుల వాడకం నిషేధంపై 30 రోజులలో తుది నిర్ణయం తీసుకోగలరని తెలిపారు.

'కందెన' అక్కరలేని ఇరుసు

మాస్కో, ఆగస్టు 18— "ఇరుసున కందెనపెట్టక పరమేశుని బండియైన బారదు సుమతీ" అన్న సుమతీ శతకం సూక్తిని పరాస్తంచేస్తూ, రష్యన్ ఇంజనీర్లు, నూనె పోయ్యవలసిన అవసరంలేకుండా 'బాల్ బేరింగుల'తోనే ఇరుసు అమర్చి ఎప్పటికీ చెడకుండా తిరిగే ఒక యంత్రాన్ని తయారు చేసినట్లు టాస్ వార్తా సంస్థ తెలిపింది.

శ్రీ నీలం సంజీవరెడ్డి వర్గాన్ని చీలదీయటానికి విఫలప్రయత్నం?

సంస్థలో పనిచేయటానికి మంత్రులందరిచే రాజీనామా

నాయకుని ముఖ్యమంత్రే ఎన్నిక చేస్తారట

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 18—

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాజీనామాను కేంద్రం అనుమతిస్తుందని దృఢంగా తెలుస్తున్నందున భవిష్యత్తు పార్టీ నాయకునిగురించి ఊహాగానాలు చెలరేగినవి. ఈ పరిసితులను ఆధారం చేసుకొని అధికార పక్షాన్ని రెండుగా చీలదీయాలని అసంతుష్ట వర్గంవారు ప్రయత్నిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. ఈలోగా, ఇవ్వాళ మంత్రులందరూ సంస్థలో పనిచేయటంకై రాజీనామాలను శ్రీ సంజీవరెడ్డికి అం[illegible]రు.

శ్రీ కాసుబ్రహ్మానంద[illegible] ప్రతిపాదించిన నూతన పథకం మేరకు కాంగ్రెసు నాయక మండలిలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, విధిగా ఉంటారని తెలుస్తున్నది. [illegible] శ్రీ నీలం సంజీవరెడ్డి ఉన్నందున పరిపాల[illegible] సౌష్ఠవం దెబ్బ తినకుండా ఉండటానికి [illegible] పార్టీ నాయకుని పేరు సూచించవచ్చునని కాంగ్రెసు అధిష్ఠానవర్గం శ్రీ సంజీవరెడ్డికి [illegible] అధికారం యిచ్చినట్లు కొందరు అంటున్నారు. శ్రీ సంజీవరెడ్డి తమ ముఖ్యమంత్రిపదవికి రాజీనామా యిచ్చినా, వారు ఎప్పుడూ హైదరాబాదులోనే ఉంటారని కూడా [illegible] కొందరు అంటున్నారు.

ప్రస్తుతం కాంగ్రెసు శాసనసభా పక్షంలో శ్రీ సంజీవరెడ్డికి అధిక సంఖ్యాబలం ఉన్నందున, తన తర్వాత పార్టీ నాయకుడుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉండాలని, వారు ఢిల్లీలో చేసిన సూచన చాల సముచితంగా ఉన్నదని కొందరు అంటున్నారు.

ఈ పరిస్థితుల దృష్ట్యా అధికార పక్షాన్ని విడదీసే సంకల్పంలో పార్టీనాయకత్వానికి శ్రీ పి. సి. సుబ్బారెడ్డి పేరును సూచించాలని, అసంతృప్త వర్గంవారు చేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమై అయినట్లు తెలుస్తున్నది. శ్రీ పి. సి. సుబ్బారెడ్డి, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఇరువురు ఒకటిగా చేరి పార్టీ నాయకత్వాన్ని లేవదీసేపెట్టుకోవాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నట్లు కొన్ని వార్తలు వచ్చినవి. కాని ఇందుకు సంబంధపడివున్న వ్యక్తులు చెప్పే విషయాలనుబట్టి చూస్తే పై వార్తలన్నీ సత్యదూరమని తెలుస్తున్నది.

రాష్ట్ర రాజకీయాల్లో శ్రీ సంజీవయ్య తిరిగి ప్రవేశిస్తారని ఇప్పుడే చెప్పడానికి వీలు లేదు. వారు డిసెంబరు వరకూ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉంటారా? అన్న విషయంపై కూడా ఏలాటి నిర్ణయాలు చేయటానికి వీలులేకున్నది. వారు త్వరగా కాంగ్రెసు అధ్యక్ష పదవికి రాజీనామాచేసే అవసరాలు కలుగటానికి కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని తెలుస్తున్నది.

శ్రీ అల్లూరి పరిస్థితి చాలా మెరుగు

హైదరాబాదు, ఆగస్టు 18—ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భారత కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు పరిస్థితి వారివరకూ సంతృప్తికరంగా వున్నట్లు [illegible] డ్యులు ప్రకటించారు. [illegible] కు పూర్వం వుంటుండిన [illegible] పరిస్థి[illegible] పూర్తిగా తొలగి [illegible] విసర్జనకు సంబంధించిన [illegible] అలాంటి మార్పులు [illegible]. [illegible] ముఖ్యమం[illegible] నీలం సంజీవరెడ్డి [illegible] అందరు మంత్రులు, కాంగ్రెసు నాయకులు [illegible] శ్రీ అల్లూరిని చూచి వచ్చారు.

ఉద్యోగికి ఉద్యోగి శాంతి ప్రేరణ

ఢిల్లీ, ఆగస్టు 18—లోక్‌సభలో ఒక సభ్యుని మాట్లాడనీయకుండా మరొక సభ్యుడు కలుగజేసుకొని, కూర్చోపెట్టారు.

శ్రీ మాలవీయా వ్యవహారంపై ప్రకటనలు చేసిన తర్వాత, ఆరోపణలు నిరాధారమైనవని శ్రీ మాలవీయా చెప్పటంపై, శ్రీ హేంబారువా ఉద్రేకంగా ప్రశ్నలువేస్తూ, న్యాయమూర్తి శ్రీ దాసు కూడా రెండు ఆరోపణలు ఉన్నట్లు పేర్కొన్నారు కదా అని అడగ సాగారు. ఈ ఉద్రేక సమయంలో డా: రామమనోహర్‌లోహియా మెల్లిగా వెళ్ళి, శ్రీ బారువాను నడుంపట్టి కూర్చోపెట్టారు. ఉద్రేకాలు అప్పటితో కొంత సమసిపోయినాయి. (మ. వి.)

టిబెట్ భారతీయుల స్థిర చరాస్తులు

అప్పగింతకోసం చైనాతో ఢిల్లీ ఉత్తర ప్రత్యుత్తరాలు

ఢిల్లీ, ఆగస్టు 18—టిబెట్‌లోని భారతీయులు అనేక లక్షల రూపాయలు విలువచేసే స్థిరచరాస్తులు వదలిపెట్టి వచ్చారని విదేశాంగ శాఖ ప్రతినిధి నిన్న చెప్పారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ టిబెట్‌లో 8 మంది భారతీయ ముస్లింలు నిర్బంధంలో ఉన్నారని కూడా చెప్పారు.

ఆస్తులు, నిర్బంధితుల అప్పగింత విషయమై భారత ప్రభుత్వం చైనా అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని వెల్లడించారు.

పత్రికావార్తల ఖండన

బర్మా సరిహద్దులో చైనా సేనల కేంద్రీకరణను గురించి భారత ప్రభుత్వం బర్మా ప్రభుత్వానికి తెలియజేసినట్లు ప్రచారమైన వార్తలను విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న ఖండించారు.

భారతదేశ పత్రికలు ప్రకటించిన అలాంటి వార్తలపై విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ ఆ విధంగా చెప్పారు. బర్మా విప్లవ ప్రభుత్వం ఆ వార్తలను ఖండించింది.

అలాంటి సమాచారమును గురించి తెలుసుకోదానికి బర్మా ప్రభుత్వానికి ఎక్కువ వీలున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

18 కలకత్తా వాణిజ్య సంస్థల సోదా

పద్దులలో మంత్రుల పేర్లు ఏవీలేవట

ఢిల్లీ, ఆగస్టు 18—కలకత్తాలో మే 1 నుంచి ఆగస్టు 10 వరకూ మొత్తం 18 వాణిజ్య సంస్థలలో కస్టమ్స్ శాఖవారు సోదాలు జరిపినారని, కొందరు వ్యాపారుల ఇండ్లు కూడా సోదా చేసినారని, ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ లోక్‌సభలో చెప్పారు.

ఈ వ్యాపారులు ఎగుమతి, దిగుమతులలో తప్పుడు లెక్కలు రసీదులు సృష్టించారట.

రెండు వ్యాపార సంస్థల ఖాతాలలో మంత్రుల పేర్లుగానీ, ఉద్యోగుల పేర్లుగానీ ఉన్నవా అని అడుగగా లేవని మంత్రి చెప్పారు. మంత్రులకు ఉద్యోగులకు సంబంధించిన వారిపేర్లు కూడా లేవని చెప్పారు.

రాష్ట్రాలమధ్య చక్కెర సరఫరా నిషేధం

కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు

ఢిల్లీ, ఆగస్టు 18— రాష్ట్రాలమధ్య చక్కెర, 90 శాతం చక్కెరగల కొన్ని చక్కెర పదార్థాలు రవాణా నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన చేసింది.

ఈ విధంగా స్ఫటిక రూపంలో వున్న పాన్సు చక్కెర, కండ చక్కెర, బూరా చక్కెర, చక్కెర దిమ్మలు, చక్కెర ముద్దలు, తదితర సరుకులు ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి రవాణా చేయటం నిషేధించారు. ఈ సరకుల రవాణాకు కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖగానీ, రాష్ట్ర ప్రభుత్వంచే నియుక్తులు కాగల ఉద్యోగులుగానీ అనుమతి ఇవ్వనిదే రవాణా పూర్తిగా నిషేధించారు.

ముస్లిం రాజ్యాల అగ్రనాయక సభ

కరాచీలో సోమాలీ ప్రధాని ప్రతిపాదన

కరాచి, ఆగస్టు 18— ముస్లిందేశాల మధ్య సమైక్యతనూ, సన్నిహిత సహకారాన్ని సాధించడానికి అనుసరించదగిన విధానాలనూ, మార్గాలనూ గురించి చర్చించే నిమిత్తం ముస్లిందేశాల అగ్రనాయక సమావేశాన్ని ఏర్పాటు చేయడం అవసరమని సోమాలి ప్రధాని డాక్టర్ అబ్దుల్ రషీద్ అలీషెర్మార్కే నిన్న ఇక్కడ సూచించారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో ఒక గంటసేపు సంప్రదింపులు జరపడానికై నిన్న ఇక్కడినుండి లాహోర్‌కు వెళ్ళేముందు విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ షెర్మార్కే ముస్లిందేశాల మధ్య సహకారం "సమగ్ర"మైనదిగా ఆర్థిక, రాజకీయ రంగాలతోసహా అన్ని రంగాలకూ వ్యాపించినదిగా ఉండాలని చెప్పారు.

కాశ్మీర్‌లో భారత వాదం

లాహోర్, ఆగస్టు 18— కాశ్మీర్‌లోని 40 లక్షలమంది ముస్లింలు భారత సామ్రాజ్యవాద సైనిక బలానికి లొంగివడి ఉన్నారని శ్రీ షెర్మార్కే నిన్న లాహోర్‌లోని ఒక బహిరంగ సన్మానసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

పాకిస్తాన్ సోమాలీ దేశాలమధ్య సన్నిహిత సంబంధాలను ఏర్పాటు చేస్తున్న విశేషాలు అనేకం ఉన్నాయి, వాటిలో ఇస్లాంమతం మొదటిదని అన్నారు. తమ ఉభయదేశాలూ వలసవాదులవల్ల కష్టాలను అనుభవించినవేనూ ఇకపోతే ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఉండాలనే అభిప్రాయాన్ని తమ ఉభయదేశాలన్నీ బలపరుస్తున్నాయని అన్నారు.

సముద్రంలో జపాన్ విమాన పతనం

19 మంది ప్రయాణీకులూ సిబ్బందీ మరణం

టోకియో, ఆగస్టు 18—నిన్న మధ్యాహ్నం 16 మంది ప్రయాణీకులతోనూ, ముగ్గురు సిబ్బందితోనూ కనిపించకుండాపోయిన ఒక జపాన్ విమానం టోకియోకు దక్షిణాన 140 మైళ్ళ దూరంలో సముద్రంలో పడిపోయిందని నేడు అన్వేషణవల్ల తేలింది.

విదేశ సహాయ ధనం వినియోగంలో జాగు

మొరార్జీచే కారణాల వివరణ

ఢిల్లీ, ఆగస్టు 18— విదేశ సహాయాన్ని త్వరితంగా ప్రభుత్వం వినియోగించుకోలేక పోవడానికి కారణాలను కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లోక్‌సభలో నిన్న వివరించారు.

శ్రీ దేశాయ్ ఇట్లా తెలిపారు: "భారత సహాయదేశాలక్లబ్ సమావేశములు ఇంత ధనం సహాయం చేస్తామని వాగ్దానం చేసిన తరువాత కూడా క్లబ్‌లోని ప్రతిసభ్యదేశం ప్రపంచ బ్యాంకుతో వేరు వేరుగా చర్చలు జరుపవలసి ఉన్నది. ఈ చర్చలు ఒక్కసారి ఏడెనిమిది నెలలుకూడా పట్టడం కద్దు.

"ఒడంబడికలపై సంతకాలు జరిగే ముందు మన ప్రాజెక్టులను ఆయా దేశాలు పరిశీలించి ఆమోదించాలి. ఆ తరువాతనే ఆ దేశాలు ఇచ్చే ధనంతో ఆ దేశాల నుంచి మనం కొనదలచిన వస్తువులకు బేరం ఇవ్వడానికి వీలవును.

ప్రపంచ బ్యాంకుకాని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకాని ఇచ్చే అప్పును కూడా ఆ సంస్థల నిపుణులు మన ప్రాజెక్టులను క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించిన మీదటకాని ఉపయోగించుకొనడానికి వీలులేదు. ఈ విషయంలో వాషింగ్టన్‌లో జరిగే సంప్రదింపులు పూర్తి కావడానికి చాలాకాలం పట్టుతుంది.

"ప్రాజెక్టులకుకాక ఇతరాలకు ఇచ్చే అప్పును కూడా వెంటనే మనకు అవసరమైన వస్తువుల దిగుమతికి వేరుగా వినియోగించుకునే వీలులేదు.

ఈ ఆలస్యాలకు తోడు మనదేశంలో కూడా ఆలస్యాలుకాకుండా తగు చర్యలు తీసుకొనడం జరిగినది."

దక్షిణాఫ్రికా శ్వేతజాతి కంచుకోట

ప్రధాని వెర్వోర్డ్ ప్రకటన

స్మిత్ ఫీల్డ్, ఆగస్టు 18—దక్షిణాఫ్రికాను నిర్మూలించేవారు "మాటలను కార్యరూపంలో" పెట్టేటట్లయితే, దక్షిణాఫ్రికా ఒక కంచుకోట వలె దాన్ని ఎదిరించి నిలిచి పోరాడుతుందని, ఈలోగా ఉత్సాహం పోగొట్టుకొని ఉన్న అమెరికా, బ్రిటన్‌లు తిరిగి ఉత్సాహాన్ని పొందడం జరుగుతుందని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ వెర్వోర్డ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రపంచంలోని శ్వేత జాతీయులకు అందరికీ దక్షిణాఫ్రికాయే నేడు ఉత్సాహం కలిగించేదిగా ఉన్నదని కూడా అన్నారు.

ప్రభుత్వ రంగంలో మిగ్ విమానాల తయారీ

ఢిల్లీ, ఆగస్టు 18—

ప్రభుత్వరంగంలో మిగ్ సూపర్‌సానిక్ విమానాలు, ఇతర రకాల విమానాల తయారీకై కేంద్ర ప్రభుత్వం రూ. 25 కోట్ల పెట్టుబడితో ఒక లిమిటెడ్ కంపెనీని మొన్న నమోదు చేసినది. విమానం ఇంజన్లు, చట్రాలు తదితర విభాగాల తయారీకై నెలకొల్పే వివిధ కర్మాగారాల వ్యవహారాలను ఈ కంపెనీ నిర్వహిస్తుంది.

కళాకారుల స్థాయి దిగజారిపోతోంది

లజపత్‌రాయ్ జయంతి సంఘంలో నెహ్రూ విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 18—

రచయితలు, చిత్రకారులు, శిల్పులు సృష్టించే కళాఖండాల స్థాయి నానాటికీ దిగజారి పోతున్నదని లాలా లజపతిరాయ్ శతవార్షిక జయంత్యుత్సవ సంఘాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ ప్రారంభిస్తూ విచారం వెలిబుచ్చారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా అన్నారు:— "ప్రజలలో ఆలోచనలను రేకెత్తించడానికి ప్రచార సమాచార విధానాలు దోహదం చేయడం లేదు. తగినంతమంది మేధావులు లేకపోతే ప్రజాస్వామ్యం వర్ధిల్లదు. జాతీయోద్యమం సాగినప్పటిదయినా వ్యక్తులలో ఆలోచనా శక్తి తగిన ప్రమాణాలను అందుకోలేదు.

"రచయితలు మూడవ తరగతి గ్రంథాలు వ్రాస్తున్నారు. శిల్పులుచెక్కే విగ్రహాలు చిత్రకారులు చిత్రించే ప్రకృతి చిత్రాలలో మనుషుల పోలికలు కనుపించడం లేదు. చాలా అసహ్యంగా ఉంటున్నాయి.

"లజపతిరాయ్ శతవార్షికోత్సవ సందర్భంలో లజపతిరాయ్ విగ్రహాలు, చిత్రాలు ఉన్నత ప్రమాణాలలో ఉండేటట్లు ఉత్సవ సంఘం జాగ్రత్తవహిస్తుందని ఆశిస్తున్నాను".

"లజపతిరాయ్ సంఘ సేవ, స్త్రీజనోద్ధరణకై కృషి ప్రశంసనీయాలు. అట్టి మహాపురుషుని స్మృతిచిహ్నంగా ఉత్సవాలు జరుపుకొనడం హర్షణీయం".

దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రభృతులు నిన్నటి సమావేశానికి హాజరయినారు.

శతవార్షికోత్సవాలు 1965 జనవరి 28 నుంచి నవంబరు 17 వరకూ జరపాలని నిశ్చయించారు.

సంఘానికి అధ్యక్షునిగా శ్రీ నెహ్రూను ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులు ఎనిమిది మందిలో శ్రీయుతులు దామోదరం సంజీవయ్య, డా: జకీర్‌హుస్సేన్, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రభృతులు ఉన్నారు. కార్యకర్తలు కొందరిని ఎన్నుకొన్నారు.

వివిధ రాష్ట్రాలలో సంఘాలకు అధ్యక్షుల ఎన్నిక కూడా జరిగినది. ఆంధ్రప్రదేశ్: శ్రీ నీలం సంజీవరెడ్డి, మద్రాసు: శ్రీ కామరాజ్, కేరళ: శ్రీ వి. వి. గిరి, మైసూరు: శ్రీ ఎస్. నిజలింగప్ప, పంజాబ్: డా: గోపీచంద్ భార్గవ.

ఉత్సవ కార్యక్రమంలో విగ్రహాల స్థాపన, ప్రత్యేక క్యాలెండర్ల, గ్రంథాల ముద్రణ ప్రత్యేక తపాలాబిళ్లలజారీ, లజపతిరాయ్ రచనల ప్రచురణ, జీవిత చరిత్ర ముద్రణ మొదలయినవి ఉంటాయని శ్రీ బల్వంతరాయ్‌మెహతా తెలిపారు.

భాక్రావద్ద ఐదవ జల విద్యుత్ విభాగం

యంత్రాల సరఫరాకు భారత రష్యాలమధ్య పత్రాల మార్పిడి

ఢిల్లీ, ఆగస్టు 18—భాక్రాకుడి ఒడ్డు విద్యుత్ కేంద్రం వద్ద నెలకొల్పడానికై ఐదవ జల విద్యుత్ యంత్రాంగాన్ని సరఫరా చేయడానికి భారత, రష్యా అధికారుల మధ్య నిన్న పత్రాలు ఇచ్చి పుచ్చుకోవటం జరిగింది. ఆర్థికశాఖలో సంయుక్త కార్యదర్శి శ్రీ వై. టి. షా, రష్యా రాయబార కార్యాలయంలోని ఆర్థిక సలహాదారుడు శ్రీ బి. ఎస్. రోసునోవ్ పత్రాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

ఢిల్లీ, ఆగస్టు 18— శత్రు విమాన దాడులను ఎదుర్కొనే నిమిత్తం ప్రధాన నగరాలన్నిటి వద్ద అమెరికా బ్రిటన్‌ల సహాయంతో రాడార్ ఏర్పాట్లు, సమష్టిగా రక్షణ విన్యాసాల విషయమై ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటులో రేపు (ఆగస్టు 19) ఒక ప్రకటన చేస్తారు.

శ్రీ కన్నంవార్ వాగ్దాన పాలన

చీపురుచేపట్టి ఊడ్చిన సంఘటన

బొంబాయి, ఆగస్టు 18—మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. యస్. కన్నంవార్ పెంరోజుల కిందట చేసిన వాగ్దానాన్ని నేడు నిలబెట్టుకొని, నగరంలోని పెద్ద పోస్టాఫీసుముందు నేటి ఉదయం చీపురుచేపట్టి శుభ్రంచేయడం ప్రారంభించారు.

ఆయన వెంబడి శాసనసభ్యులు, నగరపాలక సంఘ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు ఊడ్చే పనికి పూనుకున్నారు. ఆ తర్వాత స్వచ్ఛంద సేవకులు క్రిమిసంహారక మందు చల్లారు.

కొన్ని నిముషాల తర్వాత, శుభ్రంచేసేపని తమకు వదలిపెట్టవలసిందని స్వచ్ఛందసేవకులు ముఖ్యమంత్రికి వచ్చిచెప్పారు.

ఆ తర్వాత బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ భానుశంకర్ యాజ్ఞిక్ ఇతరులు శుభ్రంచేసే కార్యక్రమం సాగించారు.

అరగంట తర్వాత నగరపాలక సంఘాధ్యక్షుడు శ్రీ బండోక్‌వాలా, ఆరోగ్యశాఖ ఉపమంత్రి డాక్టర్ యస్. యస్. శైలాన్‌ఆలి ప్రాంతంలో మరొకచోట చీపురు చేతపట్టి ఊడ్వడం ప్రారంభించారు.

సమ్మెజరిగే పక్షంలో తను చీపురు చేతపట్టుతానని ముఖ్యమంత్రి చేసిన వాగ్దానాన్ని ఆయన నెరవేరుస్తుండగా చుట్టుప్రక్కల విశేషంగా ప్రేక్షకులు గుమికూడారు.

నగరపాలక సంఘంలోని కాంగ్రెస్ సభ్యుల పర్యవేక్షణ క్రింద నగరంలో అనేకచోట్ల నేటి ఉదయం స్వచ్ఛంద సేవకులు ఊడ్చేపని ప్రారంభించారు.

విద్యుత్‌శాఖ సిబ్బంది సమ్మె మూలాన నేడు కూడా పగటివేళ వీధుల్లోని విద్యుత్‌దీపాలు వెలుగుతుండినవి.

నగరపాలక సంఘ సిబ్బంది సమ్మె—7—వ రోజున నేడు ప్రజోపయోగశాఖల పరిస్థితి మెరుగు అయినట్లు అధికారులు చెప్పారు.

నేడు రక్షణ నిబంధనల క్రింద 42 మందిని అరెస్టు చేశారు.

ఢిల్లీ, ఆగస్టు 18—పుట్టకురుపు చికిత్సకు ఉపయోగించే రేడియోకోబాల్టును ఆస్ట్రేలియానుంచి మద్రాసులోని పుట్టకురుపు వ్యాధి పరిశోధన సంస్థకు పంపిస్తున్నారు. కొలంబో ప్రణాళిక క్రింద కానుకగా దీనిని ఇస్తున్నారు. దీని ఖరీదు సుమారు 90 వేల రూపాయలు ఉంటుంది. ఆస్ట్రేలియా అణుశక్తి సంఘం దీనిని ఉత్పత్తి చేసింది.

వజ్రకరూర్‌లో వజ్రాలకై అన్వేషణ

హైదరాబాదు, ఆగస్టు 18—వజ్రకరూరికు పశ్చిమంగా పెద్ద రాతి సిర ఉన్నట్లున్నది. ఈ రాతిసిర మార్గంలో హెచ్చుగా వజ్రాలు లభ్యం కావచ్చని తెలుస్తున్నది. 1962—63 లో ఈ విషయమై ప్రథమంగా త్రవ్వకాలు ప్రారంభమైనవి. ఇక్కడ 1880, 1929 లలో ప్రభుత్వం రెండు పర్యాయములు త్రవ్వకాలు ప్రారంభించింది. పూర్వం ఈ రాతిసిర పరిమాణం అంచనాలకన్నా నాలుగు రెట్లు పెద్దదిగా వున్నదని భావిస్తున్నారు. ఇందుకు తోడుగా వజ్రకరూరి గ్రామానికి తూర్పుగా రెండు మైళ్ళ దూరంలో లక్ష్మీపురం అన్న గ్రామంవద్ద రెండుచోట్ల రాతి సిరలు కన్పించాయి.

ఈ రాతి సిరలకు ఉత్తర భాగంలో హెచ్చుగా వజ్రాలు లభ్యం కావచ్చని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వజ్రాలు సానబెట్టటానికి దక్షిణాఫ్రికాలో దొరుకుతున్న కింబర్లైట్ అనే ఖనిజం ఇక్కడ విస్తారంగా దొరికే వీలు కన్పిస్తున్నందున, వజ్రాలు హెచ్చుగా దొరకవచ్చని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ప్రస్తుతానికి ఈ ప్రాంతంలో 300 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో వజ్రాలకై శాస్త్రీయమైన గాలింపు జరిగింది. ఈ పరిశీలనలన్నీ పూర్తికానిదే నిర్దుష్టంగా ఏమీగాని చెప్పడానికి వీలులేకున్నది.

కాసాయాలో, ఆగస్టు 18— తమ పార్టీ విధానాలను గురించి ప్రధాని శ్రీ మైకేల్ ఒబోటేతో వాదులాడినందుకు గాను ఆర్థిక మంత్రి శ్రీ యోనార్క్ బినైసేను ఉగాండారాజ్ నిన్న ఉద్యోగాన్నుండి తీసివేశారని బుగాండాలో ప్రకటించడం జరిగింది.

4వ ప్రణాళిక అంతానికి దేశంలో ఉక్కు ఉత్పత్తి

136 లక్షల టన్నులు అవసరమౌతుందని జాతీయ ఆర్థిక పరిశోధకసంఘం అంచనా

ఢిల్లీ, ఆగస్టు 18— దేశంలో ఉక్కు అవసరం మూడవ ప్రణాళిక అంతానికి 69 లక్షల 20 వేల టన్నుల మేరకు ఉంటుందని, నాల్గవ ప్రణాళిక అంతానికి దాదాపు ఇంతకు రెట్టింపు 135 లక్షల 94 వేల టన్నులవరకూ పెరగగలదని జాతీయ ఆర్థిక పరిశోధక సంఘ నివేదిక అంచనాలవల్ల తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ 'ఉక్కు' శాఖ నియామకాన్ననుసరించి ఆర్థిక పరిశోధక సంఘం, తృతీయ, చతుర్థ ప్రణాళికలలో దేశంలో ఉక్కు ఉత్పత్తి ఎంతెంత మేరకు అవసరం కాగలదో పరిశీలించి "ఉక్కు అవసరాల పునర్విచారణ" అన్న పేరట సూక్ష్మంగా నేడు ప్రకటించింది.

నాల్గవ ప్రణాళిక అంతానికి దేశంలో ఉక్కు కర్మాగారాలు, దాదాపు 68 లక్షల 61 వేల టన్నుల ఉక్కును మాత్రమే తయారు చేయగలవని, కాని దేశ పరిశ్రమలలో అవసరం 135 లక్షల 94 వేల టన్నులవరకూ ఉండగలదని వీరు అంచనా వేశారు.

"ప్రస్తుత ఉక్కు కర్మాగారాలలో ఉక్కు 'రోలింగ్' అభివృద్ధి కార్యక్రమాలు ఉక్కు మిశ్రమ లోహంగా తయారుచేసేందుకు కొలుములలో దుక్క యినుము తయారీకి కొత్తగా అనుకొంటున్న పథకాలలో జరిగిన, జరుగుతున్న సాధ్యం దృష్ట్యా ప్రయోజనకరంగా వీటి ఫలితాలు లభించటం నాల్గవ ప్రణాళిక ప్రారంభ సంవత్సరాలనాటికి గాని సాధ్యం కాదని వీరు చూపించారు.

1965—66 నాటికి కొంత మొత్తాని రకం పోత ఉక్కునూ, మిశ్రమలోహం పోత ఉక్కునూ, దుక్క యినుమును రు. 100 కోట్ల విలువ మేరకు దిగుమతి చేసుకోగలందుకు అవకాశం అట్టే ఉంచుకోవలసిన అవసరం ఉందని వీరు సిఫార్సు చేశారు.

1970—71 నాటికి కావలసిన ఉక్కును తయారుచేసుకొనే నిమిత్తం వెంటనే నాల్గవ ప్రణాళిక ప్రారంభంనాటికే, కొత్త ప్రాజెక్టులను అదనంగా ఉక్కు ఉత్పత్తి లక్ష్యాలలో నిర్మించుకోటం అవసరమని సూచించారు. ప్రస్తుతంఉన్న అన్ని ఉక్కు ఇనుము కర్మాగారాల ఉత్పత్తులన్నీ మొత్తం చూచుకొంటే 67 లక్షల టన్నుల పదునైన ఉక్కు తయారీ సరకుగాని లేక 90 లక్షల టన్నుల ముడి ఉక్కు కడ్డీలుగాని ఇంకా కావలసి ఉండేటట్లు తేలిందని వీరు తెలిపారు.

నాల్గవ ప్రణాళికలో రూర్కెలా ఉక్కు కర్మాగారాన్ని విస్తరించుకొని, పలక ఉక్కు తయారీకి బొకారో కర్మాగార స్థాపన కూడా వెంటనే జరిగేటట్లు చూచుకోవాలని వీరు సూచించారు.

ఈలోగా కేంద్ర ప్రభుత్వ ఉక్కు అభివృద్ధి ప్రణాళికా సాధ్య సంఘంవారు కూడా నాల్గవ ప్రణాళిక ఉక్కు ఉత్పత్తి లక్ష్యం, ఉక్కు కడ్డీలపోత 180 లక్షల టన్నులు, కొలిమి ఇనుము 40 లక్షల టన్నులు, మిశ్రమ లోహం ప్రత్యేక రకాల ఉక్కు తయారీ 10 లక్షల టన్నులుగానూ, నిర్ణయించుకోవాలని ప్రభుత్వానికి సూచించి ఉన్నారు. ప్రస్తుతం దేశంలోని విశిష్టమైన ఐదు ఉక్కు కర్మాగారాలను, ఇంకా బాగా విస్తరించవలసి ఉన్నదని, బొకారో కర్మాగారమేకాక ఇంకా ఇతర సమగ్ర ఉక్కు ఉత్పత్తి కర్మాగారాలను కూడా నెలకొల్పుకోవలసి ఉన్నదనీ సాధ్య సంఘం సూచించింది.

రష్యా చైనాల ఎల్లల్లో తీవ్రత

ఉభయులూ సైన్యాలను మోహరిస్తున్న పరిస్థితి

లండన్, ఆగస్టు 18—రష్యా చైనాలు తమ ఉభయదేశాల సరిహద్దులలోని వివాదగ్రస్త ప్రాంతాలకు నూతన సైనిక దళాలను చేరవేస్తున్నాయి.

సరిహద్దు ప్రాంతాలలో చైనా తీసుకున్న చర్య ఫలితంగానే రష్యా తన సైన్యాలను ఇంకా ఎక్కువగా ఆ ప్రాంతాలకు తరలించడం జరుగుతున్నది.

రష్యాతో తనకు వివాదం ఉన్న సరిహద్దు ప్రాంతాలతో సహా తన సరిహద్దు ప్రాంతాన్ని మాజీ సైనికుల నిర్వహణ క్రింద ఉన్న ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలతో నిండి ఉన్నాయని పెకింగ్ ఇటీవల ఒక ప్రకటన చేసింది.

చైనా ఈశాన్య సరిహద్దులలోని అమూర్, ఉసూరి, సుంగారి నదుల ప్రాంతాలలో మొత్తం 36 ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను "మాజీ సైనికులు"గా పిలువబడే వారు ఒక లక్ష మంది నిర్వహిస్తున్నారు.

ఇకపోతే సింకియాంగ్ రాష్ట్రం పైభాగంలో గల సరిహద్దు ప్రాంతంలో 149 ప్రభుత్వ క్షేత్రాలను ఈ మాజీ సైనికులు నిర్వహిస్తున్నారు.

ఈశాన్య సరిహద్దులో చైనా 1954లోనే ఈ వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడం ప్రారంభించింది. అయితే సింకియాంగ్ ప్రాంతంలోని ఇట్టి వ్యవసాయ క్షేత్రాలలో నాలుగింట మూడు వంతులు 1958లో రష్యాతో వివాదాలు ఎక్కువ కావడం ప్రారంభించిన తరువాతనే నెలకొల్పడం జరిగింది.

సింకియాంగ్ ప్రాంతంలో రష్యా సరిహద్దును అనుకొని ఉన్న తియాన్‌షాన్ కొండ ప్రాంతంలో ఇటువంటి ఎనిమిది క్షేత్రాలను చైనావారు గత ఆరునెలలనుండి నెలకొల్పడం జరిగింది.

సింకియాంగ్‌లో ఇలా మాజీ సైనిక క్షేత్రాలను ఇంత ఎక్కువగా స్థాపించడానికి కారణం ఆ ప్రాంతం రష్యాను అనుకొని ఉన్నదనే విషయమే కాకుండా, అక్కడి ప్రాంతీయ కొండ తెగలవారు నిరంతరం చైనా అధికారులపై తిరుగుబాటు చేస్తూ ఉండటం కూడా ఒక కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ కొండ తెగలవారు చైనా అధికారులకు వ్యతిరేకంగా జరిపే తిరుగుబాటును రష్యా ప్రోత్సహిస్తూ సహాయపడుతున్నదని పెకింగ్ ఆరోపించడం జరిగింది.

ప్రస్తుతం ఈ సరిహద్దు ప్రాంతాలలో చైనావారు ఈ మాజీ సైనిక క్షేత్రాలను వేగంగా నెలకొల్పుతూ ఉండటం వల్ల రష్యా ముందు జాగ్రత్త చర్యల క్రింద ఆ పరిసరాలలోని తన సరిహద్దులలోనికి తన సైన్యాలను చేరవేయడం మినహా వేరే గత్యంతరం లేకపోయింది.

చైనాపై రష్యా విమానాల నిఘా

చైనాలోని సైనిక కదలికలను పరిశీలిస్తూ ఉండే నిమిత్తం రష్యా నిరంతరం తన విమానాలను చైనా భూభాగంపైకి పంపిస్తూ ఉన్నదని మొన్న రాత్రి లండన్‌కు చేరిన వార్తవల్ల తెలిసిందని లండన్‌లోని "ది పీపుల్" అనే ఒక ఆదివారం పత్రిక ప్రచురించింది.

"చైనాపై రష్యా గూఢచారి విమానాలు" అనే శీర్షిక క్రింద తన మొదటి పుటలో ప్రధానమైన వార్తగా ఈ సమాచారాన్ని "ది పీపుల్" ప్రచురించింది.

అమెరికా వారి యు—2 విమానాన్ని పోలిన 'మాంద్రేక్' అనే విమానాలను రష్యా వారు ఈ గూఢచార కార్యక్రమానికి ఉపయోగిస్తున్నారని తమకు తెలిసిందని "ది పీపుల్" తెలిపింది.

"మాజీ సైనికుల వ్యవసాయ క్షేత్రాలు" అనే మారుపేరుతో సరిహద్దుల వెంట చైనా ఏర్పాటు చేసిన సైనిక స్థావరాలపై రష్యావారి ఈ గూఢచారి విమానాలు నిఘా ఉంచుతున్నాయని కూడా "దిపీపుల్" తెలిపింది.

అంతేకాకుండా త్వరలోనే చైనా రష్యాపై ఒక వినాశకరమైన ఆరోపణ చేయడం జరుగుతుందని, అందులో చైనాపై దాడి చేయవలసిందిగా ఫార్మోసాలోని చైనా జాతీయ వాదులను రష్యా ప్రోత్సహిస్తున్నట్లు నిందించడం జరుగుతుందని ఈ పత్రిక సూచించింది.

సమితి సర్వసభ

భారత ప్రతినిధివర్గం నాయకురాలు విజయలక్ష్మి

ఢిల్లీ, ఆగస్టు 18—ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే భారత ప్రతినిధివర్గానికి బొంబాయి గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి నాయకత్వం వహిస్తారని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ధ్రువపరిచారు. ప్రతినిధి వర్గంలో ఇతర సభ్యుల పేర్లు నిర్ణయం కాలేదు.

చిత్రజగత్తు!

"హలో బ్రదర్! కొత్త ఫ్యాషనా ..?"
"కాదు గురూ! కొత్త సినిమా చూస్తొస్తున్నా!"

ఎలైట్ హెయిర్ ఆయిల్

ఈ జల్లెడ్లు 1000 బస్తా బియ్యం వరకు గ్యారంటీగా పనిచేయును.

—ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు:— విక్టరీ ట్రేడర్సు కాన్వెంటు వీధి, విజయవాడ—1.

సంపూర్ణ రామేశ్వర యాత్ర

వివరములకు: శ్రీ సీతారామ యాత్రా స్పెషల్ తిరుపతి, చిత్తూరు జిల్లా.

నాకాన్

నెమ్మంది ఉబ్బసపు వ్యాధిలో బాధపడువారికి ఈ ఆయుర్వేద ఔషధము ... నాకాన్ ... 8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ—2.

STEAM PIPES

బాయిలర్ ట్యూబులు ఫిట్టింగులు

M. J. PATEL & CO., 177, Nagdevi St., Bombay-3 PHONE: 321816

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

విజయవాడలో కృష్ణా డివిజనుకు (బి) గుంటూరులో గుంటూరు డివిజనుకు, ... కాకినాడకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ... 20. వంది, పై (ఏ) వరియు (బి) ... రు. 5—... 1963 ... 19— 24 తేదీల మధ్య పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లు 3—9—'63 మ. 2—30 గం. వరకు తీసుకొనబడి అదేరోజు సా. 3 గం. కు తెరువబడును.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ముషీరాబాద్, హైదరాబాద్.

భారత ప్రభుత్వము ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ

2 (6)/63 Contr. E. భీమవరం, సెంట్రల్ స్టోరేజి డిపో వద్ద 14—9—63 నుంచి ఈ ప్రభుత్వముచే నిర్ణయింపబడు ఇతర తేదీనుండి రెండు సంవత్సరములు ఆహారధాన్యములు, పిండి, పంచదార, ఎరువులు, ఇతర సరుకులు, గన్నీ/ట్వైన్ బేళ్లను హేండిలుచేయుటకు, రవాణా చేయుటకుగాను లేబరు మరియు రవాణా కంట్రాక్టర్లనియామకమునకు సీల్డు టెండర్లు ఇండియా రాష్ట్రపతికిగాను, వారి తరఫున కోరబడుచున్నవి. టెండర్లు నిర్ణీతఫారములో రీజనల్ డైరెక్టర్ (ఫుడ్) సదరన్ రీజియన్, 123, మౌంట్‌రోడ్డు, మద్రాసు—6 కు 5—9—63 సా. 4 గంటల లోపల చేరవలెను. టెండరు ఫారములు (ఇది ఒకరివి మరొకరికి మార్చుకొనగూడదు) ఫారము 1 కి రు. 10 లు నగదు చెల్లించి (వాపసు చేయబడదు) వారి ఆఫీసునుంచి పొందవచ్చును. ఇదివరకు పొందిన రసీదును టెండరుఫారముతోపాటుకట్టేసి పంపవలెను. లేని యెడల టెండరు గుర్తింపబడకపోవచ్చును.

DA-XIX(226)/63.

సంగ్రహ ప్రకటనలు

మెషినరీ

S SGW వెల్డింగుకడ్డీలు (Welding Rods) రెడీ స్టాకునుండి దొరకును. సంప్రదించుడు: ఫ ఇంజనీరింగ్ కో, 334/1 తంబుచెట్టివీధి మద్రాసు—1.

ఉబ్బసం మందు

రిజిస్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలికక్షీర పాయసంతో (బిర్) 3—9—63 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, ఊపిరాడక పోవుట మొదలైనవి పూర్తిగా నయమగును. జబ్బులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM, P.O. Chitrakot, U.P.

నేపాల్‌లో పశ్చిమ జర్మనీ రాయబార కార్యాలయం

బాన్, ఆగస్టు 17—వచ్చే నెలాఖరున నేపాల్‌లో ఒక రాయబార కార్యాలయాన్ని ఏర్పాటుచేసుకోవాలని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తలపెట్టిందని నిన్న ఇక్కడి విదేశాంగశాఖ వారు తెలియజేశారు.

ప్రస్తుతం ఢిల్లీలోని పశ్చిమ జర్మనీ రాయబారియే నేపాల్‌కు కూడా రాయబారిగా పని చేస్తున్నాడు.

తీపికల్లు కంట్రాక్టర్లు స్వేచ్ఛగా అసలుకల్లునే అమ్ముతున్నారు

ఇక అసలుకల్లునే అమ్మించి ధనం సంపాదించాలని ప్రభుత్వానికి కుప్పం కాంగ్రెసువారి హితవు

కుప్పం, ఆగస్టు 17—

"తీపికల్లు పథకంలో కంట్రాక్టర్లు తీపికల్లుకు బదులు కల్లునే విక్రయించుతున్నారు. ఉద్యోగుల మద్దతుతో కల్లు విక్రయాలు జరుగుతున్నవి. కనుక, ప్రభుత్వం తీపికల్లుకు బదులు కల్లునే విక్రయింపజేస్తే ఇప్పటికి పదిరెట్లు ఆదాయం రావడమేకాక లంచ గొండితనం తగ్గుతుంది. కాని, ప్రభుత్వం తీపికల్లుకు బదులు కల్లు అంగళ్లే వేలం వేయించి ప్రతి ఐదుమైళ్ళ మేరకూ ఒక అంగడి వంతున పెట్టించి, రేషన్‌కార్డుల ద్వారా విక్రయం జరిపించి, అంగళ్ళవద్ద త్రాగనీయకుండా ఇళ్ళకు తీసుకువెళ్లే పద్ధతిపెట్టే, ప్రజలకు రహదార్లలో త్రాగుబోతుల బెడద ఉండదు. ఇట్లా కాకుంటే పూర్తిగా సారాలైసెన్సులు రద్దుచేయాలి" అని కుప్పంతాలూకా కాంగ్రెసు కార్యకర్తలు ప్రభుత్వాన్ని కోరారు.

తాలూకా కాంగ్రెసు కార్యకర్తల మహాసభకు రాష్ట్ర కాంగ్రెసు సభ్యుడు శ్రీ డి. రామబ్రహ్మం అధ్యక్షత వహించారు. శ్రీ కె. శ్రీనివాసులుశెట్టి ప్రారంభోత్సవంచేస్తూ ప్రస్తుత రాజకీయ విశేషాలను వివరించి, మద్య నియంత్రణ పథకం వల్ల కలిగిన యిబ్బందులను గురించి చెప్పారు.

తరువాత శ్రీ రామబ్రహ్మం నేటి అవాంతర పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెసు వాదులలో మనస్పర్థలు ఉండరాదని, మనస్పర్థలను సిద్ధాంతాలలో భేదమున్నప్పటికి ప్రతిపక్షాలు ఒక్కుమ్మడిగా కాంగ్రెసును ఎదిరిస్తున్నవని గుర్తించాలని కోరారు. ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో మాతృభాషాభివృద్ధి విధానంవలన కలుగుతున్న అవకాశాలను ఇతర దుష్టశక్తులనుండి కాపాడటానికి కాంగ్రెసువారు కలసి కృషి చేయాలని కోరారు. క్రింది తీర్మానాలనుపై చర్చ జరిపి ఆమోదించిన తరువాత శ్రీ పి. మునస్వామిశెట్టి వందన సమర్పణ చేశారు.

చైనా పాకిస్తాన్‌లు రాజీ కుదుర్చుకున్నవి. ఇది భారత పరిపాలనలో జరిపిన కుట్రగానే పరిగణించి, భారత ప్రభుత్వంతో సహకరిస్తున్న ఇతర ప్రభుత్వాల సహాయం స్వీకరిస్తూ, దేశంలో ఉన్న దుష్టశక్తులను జాగరూకతతో కనిపెట్టి అణచివేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. ఇన్నివిధాలా ప్రభుత్వంతో సహకరించగలమని కూడా తీర్మానంలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా పెంచిన భూమిశిస్తులను రాష్ట్రం మొత్తం మీద ఒకే పద్ధతి విధించడం వలన వర్షపాతంపై ఆధారపడిన పంటలపై చెల్లించుకొనలేకపోవచ్చు. కాయగూరలాంటి ప్రదేశాల్లో ఉన్న రైతులకు కష్టం కలిగిస్తున్నది. కాబట్టి వర్షాలపై ఆధారపడిన బాయిలాంటి ప్రదేశాలని మెట్ట భూములకు వర్షంపైనే ఆధారపడిన చెర్వుల క్రిందవున్న మాగాణి భూములకు ప్రత్యేక వసతులు, మినహాయింపులు కల్పించడం కోసం పునఃపరిశీలన చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు.

దేశ పరిస్థితుల దృష్ట్యా నిర్బంధపొదుపు పెంచింది. చాలీచాలని ఆదాయంపైనే ప్రజానీకాన్ని నిత్య ధరలపెరుగుదలనుంచి మినహాయించాలి. నెలసరి రెండువందల యేబది రూపాయలు జీతం తెచ్చుకునే ఉద్యోగులకు, సాలుసరి రెండువందల ఏబది రూపాయలు భూమిపన్ను చెల్లించే రైతులకు వర్తింపచేయరాదు. ఈ విధంగా చట్టాన్ని కేంద్రం సవరించాలి. సువర్ణనియంత్రణ నిబంధనలు ప్రవేశపెట్టినా ప్రభుత్వ కై పనమైన బంగారం సహాయకారిగాలేదు. అనేక లక్షలమందికి వృత్తిపోవడమేకాక ఆత్మహత్యలు కూడా సాగుతున్నాయి. వధూవరులకు పెళ్లికి బదులు కనీసం ఇరువది సవర్ల బంగారంతో ఆభరణాలు చేసుకొనడానికి అనుమతి ఇచ్చి స్వర్ణకారులను రక్షించాలి.

జనవరి ఆఖరు వారంలో లేక ఫిబ్రవరి మొదటి వారంలో కుప్పంలో తాలూకా 20వ రాజకీయ మహాసభను కుప్పంలో జరపాలని, శ్రీ కామరాజ్ నాడార్, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ అద్దూరి బలరామిరెడ్డి గార్లను ఆహ్వానించాలని కూడా నిర్ణయించారు.

విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ

గవర్నరు శ్రీ శ్రీనగేశ్ చే ప్రారంభం

విశాఖపట్టణం, ఆగస్టు 17—ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులకు సంబంధించిన నిర్బంధ సైనిక శిక్షణ కార్యక్రమాలకు రాష్ట్ర గవర్నరు జనరల్ ఎస్. ఎం. శ్రీనగేశ్ ప్రారంభోత్సవం చేశారు. గవర్నరు సభావేదికకు వచ్చిన తోడనే జాతీయ విద్యార్థి సైనిక దళ వాయిజ్ విభాగం వారు సైనిక వందనాన్ని సమర్పించారు.

శ్రీ శ్రీనగేశ్ ఈ క్రింది విధంగా అన్నారు:— విద్యార్థులలో జాతీయ సైనిక శిక్షణమూలంగా క్రమశిక్షణ హెచ్చుగా పెంపొందగలదు. ఈ కార్యక్రమాలు చాల ఉత్సాహంగా అమలు జరుపుటానికి విద్యాసంస్థలన్నీ ముందుకు వస్తుండటం హర్షించతగిన విషయం. విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ అవసరమని రాష్ట్రంలోని 3 విశ్వవిద్యాలయాలు తీర్మానాలు చేసినందుకు కృతజ్ఞత తెలియచేస్తున్నాను. సైనిక శిక్షణకు సంబంధించిన నిర్బంధ నిబంధనలను లెక్కచేయకుండా విశ్వవిద్యాలయ విద్యార్థులందరూ దేశరక్షణ కృషిలో శక్తి వంచన లేకుండా కృషిచేయాలని కోరుతున్నాను.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్. ఎ. ఎల్. నారాయణ్ స్వాగతం చెప్పారు. సైనిక శిక్షణ మూలంగా విద్యార్థుల ప్రవర్తన కూడా చాలవరకూ బాగుపడగలదని వారన్నారు. పాఠశాలల్లో, సైనిక శిక్షణ నిర్బంధంగా లేకున్నా చాలామంది విద్యార్థులు ముందుకు వస్తున్నారని వారన్నారు.

విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ జి. గోపాలరావు వందన సమర్పణ చేశారు.

రక్షణనిధికి రెడ్‌క్రాస్ సంఘ విరాళం

జాతీయ రక్షణ నిధులకై స్థానిక రెడ్‌క్రాస్ సంఘం వారు రూ 7 వేలు విరాళం యిచ్చారు. ఈ ధనాన్ని ఒక చెక్కు రూపంలో రాష్ట్ర గవర్నరుకు సమర్పించారు.

ఆ తర్వాత గవర్నరు వైద్యకళాశాల మైదానంలో జిల్లా క్రికెట్ ఆటల పోటీలకు ప్రారంభోత్సవం చేశారు.

వృక్షశాస్త్ర ప్రయోగశాల నూతనభవనాలకు ప్రారంభం

ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రాంగణంలో స్థాపించిన వృక్షశాస్త్ర ప్రయోగశాల నూతన భవనాలకు గవర్నరు శ్రీ శ్రీనగేశ్ ప్రారంభోత్సవం చేశారు. దేశంలో శాస్త్రీయ విజ్ఞానానికి ప్రాధాన్యం తగ్గకుండా చూడాలని, ఈ శాస్త్రీయ విజ్ఞానం వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడేలాగు అందరూ కృషి చేయాలని గవర్నరు హితవు చెప్పారు. ఈ ప్రయోగశాలవల్ల విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య సన్నిహిత సంబంధాలు, పరస్పర సహకారం వృద్ధి చెందగలవని వారన్నారు.

నిర్బంధ సైనిక శిక్షణ

ప్రధానిచే ప్రారంభోత్సవం

ఢిల్లీ, ఆగస్టు 16— దేశ వ్యాప్తంగా అన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయాలలోని నిర్దిష్ట వయస్సుగల విద్యార్థులందరికి నిర్బంధంగా సైనిక శిక్షణనిచ్చే పథకాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ లాంఛనప్రాయంగా ప్రారంభించారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఈ ప్రారంభోత్సవం జరిగింది. జాతీయ విద్యార్థి సైనికదళానికి చెందిన బాలబాలికల 14వేల మంది విద్యార్థులు హాజరైనారు. శ్రీ నెహ్రూ వందన స్వీకారం చేశారు.

ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎన్ని త్యాగాలు చేయవలసినాసరే భారతదేశం స్వాతంత్ర్యాన్ని, సమగ్రతను సంరక్షించుకొంటుందని శ్రీ నెహ్రూ ప్రకటించారు. విద్యార్థులు చిన్నతనం నుంచి ధైర్య స్థైర్యాలు కాపాడ్డు అలవరచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్, సేనాపతి జనరల్ చౌదరి ప్రధానికి స్వాగతం చెప్పారు. దేశభక్తులమై వ్యవహరిస్తామని విద్యార్థి సైనికులచేత విద్యార్థి సైనిక దళ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

చైనా గురించి ప్రస్తావిస్తూ, భారతదేశం అన్నిదేశాలతో స్నేహంగానే ఉంటుందని అయితే దురాక్రమణకు పాల్పడిన విదేశాన్ని క్షమించదని దేశాన్ని రక్షించుకునే ప్రయత్నంలో మన ప్రధాన విధానాలకు స్వస్తి చెప్పేదిలేదని శ్రీ నెహ్రూ స్పష్టీకరించారు.

నిర్బంధ శిక్షణ కార్యక్రమం క్రింద దేశంలో మొత్తం 12 లక్షల మందికి సైనిక శిక్షణ లభిస్తుంది.

రాష్ట్రశాసన పరిశీలక సంఘం

సెప్టెంబరు 5 వరకూ సూచనలు పంపవచ్చు

హైదరాబాదు, ఆగస్టు 16—ఆంధ్రప్రదేశ్ శాసన పరిశీలక సంఘం, ఈ జూలై వరకూ 18 నివేదికలు ప్రభుత్వానికి సమర్పించారు. వీటిలో భూమిశిస్తు, పోలీసు, సహకార సంస్థలు, పురపాలక సంఘాలు, పంచాయతీలు, అడవులు, కాటకం, ఉత్పత్తి, పశు సంపదల చట్టాలకు సంబంధించిన నివేదికలున్నాయి.

పట్టణాభివృద్ధి, కోర్టు రుసుములు, దావాలు పరిమితి; గోడౌములు; దేశీయ వైద్యుల రిజిస్ట్రేషన్ వగైరాలకు సంబంధించిన చట్టాలను ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. న్యాయవాద సంఘాలు, ప్రజాహిత సంస్థలు, వ్యక్తులు తమ సూచనలను, స్టేట్‌లా కమీషన్ కార్యదర్శి (సెక్రటేరియట్ బిల్డింగ్స్, హైదరాబాదు)కి సెప్టెంబరు 5 లోగా తమ సూచనలను పంపవచ్చును. (మ. వి.)

సోషలిస్టు పార్టీల సమైక్య కూటమి

శ్రీ జోషి సూచన

కోయంబత్తూరు, ఆగస్టు 17—శాసనసభల్లో, వెలుపల కలిసి పనిచేసే నిమిత్తం సమైక్య కూటమికి సోషలిస్టు పార్టీ ప్రజాసోషలిస్టు పార్టీలు ఒప్పందం చేసుకోవాలని తను గట్టిగా భావిస్తున్నట్టు ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషీ నిన్న యిక్కడ చెప్పారు.

అభివృద్ధి నిరోధక ప్రతిపక్షాలు ఆర్థిక వ్యవస్థపై వాటి ఆధిపత్యాన్ని సంఘటితం చేసుకుంటున్న ప్రస్తుత సమయంలో సోషలిస్టు శక్తులు దృఢపరచడం అవసరమని అన్నారు.

నెహ్రూ ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలని కోరుతూ భోపాల్ మహాసభలో తీర్మానించిన మీదట 'సోషలిస్టు పార్టీలోని మా మిత్రుల భావాలు' తనకు బోధపడడం లేదని చెప్పారు. ఆ తీర్మానంతో ప్రజాసోషలిస్టుపార్టీపై గల అనుమానం తొలగిపోవాలని, ఉభయపార్టీల సమైక్యతకు ఏదీ అడ్డు ఉండరాదని వివరించారు.

అన్ని ప్రతిపక్షాలతో పొత్తు అనేది పబబు అయిన ఆలోచనగా తన్పించడం లేదని శ్రీ జోషి పేర్కొన్నారు. కాని అంతమాత్రంచేత ప్రతిపక్షాలు అదే పనిగా వారిలో వారు తగవులాడుకోరాదని చెప్పారు.

ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలమధ్య సర్దుబాటు ద్వారా వోట్లు చీలిపోకుండా చూడవచ్చునని అన్నారు.

శ్రామిక ప్రజను సంఘటితపరిచి, వారిని జాతీయ ప్రవాహంనుండి వేరు చేసేందుకు కమ్యూనిస్టుల ఆటలను విఫలం చేయడం ఉభయ సోషలిస్టు పార్టీల వాస్తవిక బాధ్యత అని శ్రీ జోషీ చెప్పారు.

హుండీ పరకామణిలో ధన అపహరణ

షరాబుకు 3 మాసాల కఠినశిక్ష

తిరుపతి, ఆగస్టు 17—తిరుమల దేవాలయంలోని హుండీ ధనాన్ని లెక్కచేసే సందర్భంలో 6 రూ. 10 నోట్లను కాజేశాడన్న అభియోగంపై దేవాలయ షరాబు పి. నారాయణస్వామికి మూడు మాసాల కఠిన శిక్ష విధిస్తూ తిరుపతి సెకండుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ జి లక్ష్మయ్య తీర్పు చెప్పారు.

గత మే 14వ ఉదయం 8—45 గంటలకు ముద్దాయి, ఇతరులు హుండీ ధనాన్ని లెక్క చేస్తున్నప్పుడు ముద్దాయి 6రూ. 10 నోట్లను కాజేశాడని ఆరోపించటం జరిగింది. ఈ చర్యను దేవస్థాన ఇన్‌స్పెక్టరు కనుకొన్నాడట.

ఈ నేరం మద్రాసు నేరస్థుల క్రమబద్ధ చట్టం క్రింద వున్నించదగినదని, ముద్దాయి దేవుని ధనాన్ని అపహరించినందున, దేవునిపై భక్తి వేషంలో మాత్రమే వ్యక్తమవుతున్నదని, ఇటువంటి చర్యల నివారణకు దేవాదాయ ధర్మాదాయశాఖవారు ప్రత్యేక చర్యలు తీసుకోంటున్నారని ముద్దాయి తరఫున న్యాయవాది చేసిన విజ్ఞప్తిని మేజిస్ట్రేటు త్రోసిపుచ్చుతూ, ముద్దాయిపై సానుభూతి చూపవలసిన అవసరం కన్పించటం లేదని మేజిస్ట్రేటు తమ తీర్పులో పేర్కొన్నారు.

ప్రాసిక్యూషన్ తరఫు ప్రభుత్వ న్యాయవాది శ్రీ ఇ. కృష్ణారెడ్డి వాదించారు. (మ. వి.)

భారత-తూర్పు ఆఫ్రికా విమాన ప్రయాణాలు

ఒప్పందంపై బొంబాయిలో సంతకాలు

బొంబాయి, ఆగస్టు 16— భారత-తూర్పు ఆఫ్రికా మార్గంలో భారత అంతర్జాతీయ విమాన యానసంస్థ, తూర్పు ఆఫ్రికా విమానయాన సంస్థ విమాన ప్రయాణాల నిర్వహణకోసం ఉభయ సంస్థలు నిన్న ఇచ్చట భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలు చేసినవి.

భారత సంస్థ తరఫున శ్రీ బి. ఆర్. పటేల్, తూర్పు ఆఫ్రికా సంస్థ తరఫున శ్రీ పి. ఎ టాపర్ సంతకాలు చేశారు.

వచ్చే నెల సెప్టెంబరు 1 నుండి ఈ ఒప్పందం అమల్లోకి వస్తుంది. వకాని ఉభయ ప్రభుత్వాలు ఒప్పందాన్ని ఆమోదించవలసి ఉన్నది.

అదిలాబాద్ ప్రాంతంలో అధికంగా వర్షాలు

ముద్ఖేడ్—అదిలాబాద్ ల మధ్య రైలుమార్గానికి అవరోధం

హైదరాబాదు, ఆగస్టు 17—అదిలాబాద్ ప్రాంతంలో విపరీతంగా వర్షం పడినందున కేంద్రరైల్వే ప్రాంతానికి సంబంధించిన అదిలాబాద్—ముద్ఖేడ్ స్టేషన్ల మధ్య పలు ప్రాంతాలలో రైలుమార్గం దెబ్బతిన్నది. ఈ కారణంగా 48 గంటలవరకూ రైళ్లకు అవరోధం కల్గింది.

ఈ కారణంగా రైలుబండ్లను బోటర్‌రోడ్డు, కోస్లీ ప్రాంతాలమీదుగా తరలించారు.

రైలుమార్గం మరమత్తు కార్యక్రమం చాల చురుకుగా సాగుతూ ఉంది.

విద్యార్థులకు సదాదర్శాలు

సెయింట్ జోసెఫ్ విద్యాలయంలో హితవు

బెంగుళూరు, ఆగస్టు 14—సెయింట్ జోసెఫ్ హైస్కూలు పెండెంటిపాఠశాల సారస్వత సంఘ ప్రారంభోత్సవం 'సెంట్‌జోసెఫ్' ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ జిమ్మర్‌ఫ్ అధ్యక్షత జరిగింది. డా: ధన్వంతరి రఘునాథాచార్యులు ప్రారంభోపన్యాసం యిచ్చారు. సారస్వత సంఘ ఉపాధ్యక్షుడు గడియారం వెంకటాచలం స్వాగతం చెప్తూ శ్రీ రఘునాథాచార్యులను పరిచయ మిట్లా చెప్పారు:—"శ్రీ ధన్వంతరి రఘునాథాచార్యులవారు తెలుగు, కన్నడం, సంస్కృతం, ఆంగ్లభాషలలో పండితులు. మహాకవి రవీంద్రనాథటాగూరుకు శిష్యులు. తెలుగు, కన్నడం, ఆంగ్లభాషలలో గ్రంథరచన చేసినవారు."

శ్రీ రఘునాథాచార్యులు ఉపన్యసించారు:—ప్రిన్సిపల్ మాటలాడుతూ తెలుగంటే తమకు మిక్కిలి ఇష్టమనీ, తెలుగు బాలురెంతో మంచివారని, వినయగుణం గలవారని అన్నారు. తెలుగు తియ్యనిభాష అని పాశ్చాత్య దేశీయులు కూడా అంటూ ఉంటారు. అంత మధురమైన భాష మరొకటి లేదని చిలువురుగా నేను పలుమార్లు విన్నాను. రూపాంతరం పొందిన ఆంగ్లమే తెలుగు. తెలుగు విద్యార్థులు గుణవంతులనే మాటవిని నేను ఆనందిస్తున్నాను. గుణమే దైవశక్తి. గుణము—శక్తి ఇవి రెండు కాదు. ఒక్కటే. ఇది తెలిసికొని విద్యార్థులు శక్తి సంపన్నులు కావాలి. తెలుగువారు మాతృభాష విషయంలో ఇంక కొంత శ్రద్ధ తీసుకుంటే మంచిది. అప్పుడే భాష అభివృద్ధి తో పాటు మేలు కలగడానికి వీలగా ఉంటుంది. నేటి మానవజీవితం శక్తుల సంఘర్షణలో మునిగితేలుతున్నది. ఇవి ప్రవృత్తిమార్గానికి సంకేతం అనటంలో సందేహం లేదు. మానవుడు ప్రవృత్తి శక్తుల వలలో పడరాదు. 'అన్యోన్యవిరోధ' ప్రధానం. ప్రపంచంలో చిన్న పెద్ద రాజ్యాలన్నీ సైనికశక్తిని పెంపొందించుకోవడం వలన విద్యార్థి లోకానికి మానసిక భవిష్యత్తు నాశనం కలిగిస్తున్నది. గొప్ప వైజ్ఞానికులు కూడా ఇవిమిటో గుణానికే పట్టంగట్టవలసి ఉంటుంది. విద్యార్థులు తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని, మహాత్మా గాంధీ, రవీంద్రనాథటాగూర్, రాజాజీ వంటి ఉత్తములైన మహాపురుషుల మేధావుల జీవితాలనుంచి గొప్పగుణాలను అలవరచుకోవాలి. వారి కార్యజీవితాలు కూడా విద్యార్థుల కాదర్శప్రాయములు".

విద్యార్థి ఆత్మారాంరెడ్డి వందన సమర్పణ చేశారు.

శ్రీ సూర్యప్రకాశ్ చిత్ర ప్రదర్శన ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 17—రాష్ట్ర సమాచారశాఖ ప్రతినిధి శ్రీ సూర్యప్రకాశ్ రచించిన 26 తైలవర్ణచిత్రాలుగల ఒక ప్రదర్శనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రదర్శన రవీంద్ర భారతిలో ఏర్పాటైనది. ఈ చిత్రాలను శ్రీ పాయ్ హెచ్చుగా ప్రశంసించారు.

శ్రీ సూర్యప్రకాశ్ నైపుణ్యానికి రాష్ట్ర లలిత కళల అకాడమీవారు హైదరాబాదు కళాభవన సంఘంవారు బహుమతులు యిచ్చారు. వారి చిత్రాలన్నింటిలోనూ వాస్తవికత ఉట్టిపడుతూ వుంటుంది.

1963 శోభకృతునామ సంవత్సరం

శ్రావణ బహుళ అమావాస్య

1963 ఆగస్టు 19. సోమవారం

బహుళ అమావాస్య: మ. 1—4 గం. వరకు

ఆశ్లేష: ఉ. 8—54 గం. వరకు

వర్జ్యం: రా. 9—18 ల 10—57 గం. కు.

భారత ప్రాదేశిక సమైక్యతా రక్షణ

మన దృఢసంకల్పంపై శ్రీ శాస్త్రి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 16—ప్రాదేశిక సమైక్యతా రక్షణకోసం చైనా దురాక్రమణను ప్రతి అంగుళంలో ప్రతిఘటించేందుకు భారతదేశ కృతనిశ్చయాన్ని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న మరొకసారి చాటి చెప్పారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రాదేశిక హిందీ సాహిత్య సమ్మేళన ఏర్పాటుచేసిన కవి సమ్మేళనానికి శ్రీ శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తూ, ఏ పరిస్థితులలో కూడా మనం ఒత్తిడికి లొంగేది లేదని చెప్పారు. మన ప్రాదేశిక సమైక్యతను కాపాడుకునే నిమిత్తం ప్రతి అంగుళంలో కూడా చైనా వారితో పోరాడుతామని అన్నారు.

కాంగ్రెస్ పెద్దలు పలు పదవులు వదలి పెట్టి పార్టీ కార్యక్రమం చేపట్టాలని ఒక కామరాజ్ కాంగ్రెస్ సంఘం చేసిన తీర్మానాన్ని ప్రస్తావిస్తూ, అది అధికార వ్యామోహ విర్మూలనకు సంస్థను దృఢతరంచేసేందుకు ఉద్దేశించిన చర్య అని పేర్కొన్నారు.

ప్రజల స్థైర్యాన్ని పెంపొందించడంలో కవుల కృషిని శ్రీ శాస్త్రి మెచ్చుకుంటూ, దేశభక్తిని మున్ముందు అలాగే ఉన్నందుకు వారి ప్రయత్నాలను కొనసాగించవలసిందని కోరారు.

అంతకుముందు సమ్మేళనం అధ్యక్షుడు శ్రీ గినాలాల్ మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తి కలిగించడం కవి సమ్మేళనం ఉద్దేశం అని చెప్పారు.

సుప్రసిద్ధ హిందీ కవులు సమ్మేళనంలో పాల్గొన్నారు.

చిత్తూరులో క్షేత్రయ్య శత వార్షికోత్సవాలు

చిత్తూరు, ఆగస్టు 17—క్షేత్రయ్య శతవార్షికోత్సవాల సందర్భంగా చిత్తూరు లలితకళా సమితివారు సంగీత కచ్చేరీలు ఆగస్టు 13 ఏర్పాటు చేశారు. ఉదయం అంతి లహరాకాళ మాధురి కూడెంటు కుమారై శ్రీ వి. వి. పరళ దేవి గానం చేశారు. శ్రీపతి శీలరత్నం (వయొలిన్). శ్రీరఘునాథ అయ్యర్ మృదంగం వాయించారు.

సాయంకాలం ఎక్సైజుశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ మోహన్ సతీమణి శ్రీమతి మహాలక్ష్మి గానం చేశారు. ఆగస్టు 14 న సంగీత విద్వాంసుడు శ్రీ చిత్తూరు సుబ్రహ్మణ్య పిళ్లై, శ్రీపతి నన్నార్ కాడి సెల్వి శ్రీ, (తిరుపతి సంగీత కళాశాల) గోటువాద్యం వాయించారు. ఆగస్టు 19 న శ్రీ నెల్లూరు వైద్యలింగం భాగవతర్ గానం చేస్తారు. సోమయాజులు వయొలిన్, కార్తెకూడి మణి మృదంగం వాయించారు.

ఆగస్టు 20 వ కుమారి కనకదుర్గ లక్ష్మీ టాకీస్‌లో నాటకం చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర విలాస సభ అధ్యక్షుడు శ్రీ ఎల్. వి. రామకృష్ణరాజు అధ్యక్షత వహించారు. (మ. వి.)

4వ ప్రణాళికలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి

స్వయంశక్తిపై ఆధారపడగల స్థితికి రాగలమని శ్రీ సుబ్రహ్మణ్యం ఆశాభావం

ఢిల్లీ, ఆగస్టు 17— ఉక్కు, రసాయనిక పదార్థాల పరిశ్రమల్లోనూ, ఇంజనీరింగ్ పరిశ్రమల్లోనూ అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞానం విషయంలో భారతదేశం చతుర్థప్రణాళికాంతానికి తనపైనే తాను ఆధారపడగల స్థితికి రాగలదని ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

సాంకేతిక పరిజ్ఞానం విషయంలో విదేశాలపై ఆధారపడడాన్ని సాధ్యమైనంత త్వరగా మాని వేయాలనీ, ఇందుకోసం పరిశోధనలను అభివృద్ధి చేయాలనీ వారు అన్నారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలకు రాష్ట్రపతి బహుమతులను అందజేస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా అన్నారు. ప్రభుత్వ యాజమాన్యంల గల పెక్కు సంస్థలు ప్రైవేటు పరిశ్రమలకు కూడా ఆదర్శప్రాయమవుతున్నందుకు వారు సంతోషం ప్రకటించారు.

ప్రభుత్వ పరిశ్రమలు వ్యాపార రీత్యా వ్యవహరించడానికి వీలుగా వాటిపై పరిపాలనా సంబంధమైన అదుపులను, ఆర్థికమైన అదుపులను సరళం చేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

ప్రభుత్వ పరిశ్రమలలో ప్రథమ బహుమతి హిందూస్తాన్ యాంటి బయోటిక్స్ లిమిటెడ్ (పింప్రీ)కు లభించింది.

మొత్తం ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలన్నింటికి ఒకే పోటీ పెట్టడానికి బదులు ఒక్కొక్క పరిశ్రమకు ఒక్కొక్క పోటీ నిర్వహించాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచన చేశారు.

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ఈ బహుమ ప్రదానోత్సవానికి అధ్యక్షత వహించారు.

విద్యార్థులపై ఆంక్ష ఉత్తరువు

హైకోర్టుచే రద్దు

మద్రాసు, ఆగస్టు 13—1962 ఏప్రిల్ పరీక్షలో అక్రమ చర్య లనుసరించిన యిద్దరు బి. ఎస్‌సి. విద్యార్థులు ఇ. వి. కుమార్, ఆర్. ముకుందన్ ఫలితాలను రద్దుచేసి వాళ్ళను యిక ముందు కూడా రెండు పరీక్షలకు కూర్చోనివ్వకుండా ఆంక్ష విధిస్తూ మద్రాసు విశ్వవిద్యాలయ జారీచేసిన ఉత్తరువును రద్దుచేస్తూ మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ పి. రామకృష్ణన్ విద్యార్థుల రిట్ దావా అపీలును ఆమోదించారు.

న్యాయమూర్తులు తమ తీర్పులో విద్యార్థుల విషయమై విశ్వవిద్యాలయం తీసుకొన్న క్రమశిక్షణ చర్యలు వాళ్ళ జీవితాంతంవరకు విద్యార్థుల భవిష్యత్తుకు బాధాకరంగా పరిణమించగలవిగా ఉన్నాయనీ, అట్టి శిక్షలను విధించే ముందు విశ్వవిద్యాలయాధికారులు మున్ముందు మరింత ఆసక్తి చూపి పరిపూర్ణమైన విచారణ జరిపినమీదటే చర్యలు తీసుకోడం మంచిదనీ అభిప్రాయాన్ని వెల్లడించారు.

సమితి ఉద్యోగిగా శ్రీ గులాం ఖాలిక్ నియామకం

పారిస్, ఆగస్టు 16- పాకిస్తాన్ జాతీయుడు సయెద్ గులాం ఖాలిక్ సమితి సాంస్కృతిక వైజ్ఞానిక సంస్థలోని విదేశాంగ ఉన్నత విద్యాశాఖ అసిస్టెంటు డైరెక్టరుగా నియమించినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఇంతవరకు శ్రీ ఖాలిక్ లండన్‌లోని పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో విద్యా సలహాదారు ఉద్యోగిగా ఉండినారు.

రాజధాని విశేషాలు

మా ప్రత్యేక ప్రతినిధి

రవీంద్రభారతిలో రాష్ట్రపతి, నెహ్రూలు

జూలై 20వతేదిన రాష్ట్రపతి హైదరాబాదు నగరానికి వచ్చారు. మూడు వారాలు మకాం చెయ్యడానికి. వారి రాకను పురస్కరించుకొని నగరంలో చాలా సంస్థలు, వారిని సన్మానపత్రి దినా ఆహ్వానించాయి. కొన్ని సంస్థలు గ్రంథాలు అంకితమిస్తాం—దయచేసి స్వీకరించవలసింది అని విజ్ఞప్తులందచేశాయి. ప్రారంభోత్సవాలు చెయ్యవలసిందిగా కొందరు కోరారు.

తమకు అవకాశం ఉన్నంత వరకూ రాష్ట్రపతి కార్యక్రమాలలో పాల్గొనడానికి అంగీకరించారు. వారు వచ్చిన రెండు రోజులకే నెహ్రూజీకూడా హైదరాబాదు వచ్చారు. వారు అనేక కార్యక్రమాల్లో మునిగిపోయారు. పొచంపాడు, శ్రీశైలాలు వెళ్లి శంకుస్థాపనలు చెయ్యడంతో గొప్ప కార్యక్రమమైంది. ఆ ప్రయాణంలో నాలుగు రోజులు గడిచినాయి. అక్కడ సమయంలో వారు కూడా రాష్ట్రపతి భవనంలోనే ఉన్నారు. 'నెహ్రూజీకూడా వచ్చి కొంతకాలం ఇక్కడ ఉండటంవల్ల, ఎంతో కులాసాగా గడిచింది' అన్నారు రాష్ట్రపతి.

రాష్ట్రపతి, ప్రధాని—ఇద్దరూ విజయనగరం గీతా నృత్య కళామండలివారు ప్రదర్శించిన అభిజ్ఞాన శాకుంతల ప్రదర్శనానికి హాజరయ్యారు. రెండు గంటలు ప్రదర్శనంచూశారు. నటులు వారిని పుష్ప మాలాలంకృతులిచేశారు. నెహ్రూజీ తమ హారాన్ని బాలనటి చేతికిచ్చి దగ్గరకు తీసుకున్నారు. ఆ ఇరువురు మహనీయులు సమక్షంలో రవీంద్ర భారతి ఎంతో ప్రకాశించింది.

అన్నిగ్రంథాలుపోయి—ఒక్క—భారతం

రాధాకృష్ణ పండితులు జూలై 21న వేద ధర్మ భారతి హి పి ప్రచారసభ రజతోత్సవ సభ ప్రారంభించారు. భారతీయ సంస్కృతిని గురించి, అనర్గళమైన ఉపన్యాసమిచ్చారు. ఆ సందర్భంలో భారతేతిహాసాన్ని గురించి ప్రసంగిస్తూ "మన సంస్కృతి అంతకీ మూలకందం భారతం. మానవ జీవితానికి అవసరమైన ధర్మార్థ కామ మోక్షాలు' అందులో చెప్పగా వివరింపబడ్డాయి. భారతీయులందరికి అది అమూల్య గ్రంథం. అందుచేతనే దానిని 'మహాభారతం' అన్నారు.

"భారతం మనకే కాదు... విదేశీయులకు కూడా ఎంతో అమూల్య గ్రంథమైంది. కాలిఫోర్నియా దేశస్థుడు ప్రొఫెసర్ రైడర్ అనే ఆయన అన్నాడు:"ప్రపంచంలో వున్న గ్రంథాలన్నిటినీ తీసివేసి ఒక్కటే గ్రంథమిస్తాం? నువ్వు ఏ గ్రంథం కావాలంటావ్ కోరుకో—అని ఎవరన్నా ప్రశ్నిస్తే నేను వెంటనే 'మహాభారతం' అంటాను అన్నాడు. మహాభారతానికిగల ప్రశస్తి అలాంటిది—" అన్నారు రాధాకృష్ణ పండితులు.

తులసీదాస్ చేసిన హిందీ ప్రచారం

ఆ ఉపన్యాసంలోనే హిందీ వ్యాప్తిని గురించి ప్రసంగిస్తూ "తులసీదాస్, కబీర్, మీరాబాయి మొదలైనవారు పేర్కొన్నారు. భక్తి తత్వరంలో మునిగి తులసీదాస్ వ్రాసిన గేయాలు ప్రతి మానవుని హృదయంలో స్థానం సంపాదించినాయి. అనుకోకుండా, హిందీభాష—ఆ మాధుర్యం ద్వారా—అభివృద్ధి చాల పొందింది. తులసీదాస్ చేసిన హిందీ వ్యాప్తి—మరి ఏ ఇతర సంస్థలూ చెయ్యలేవు—" అన్నారు.

"మానవజాతి పురోగమిస్తున్నది, క్రొత్త క్రొత్త రంగులు సంతరించుకొంటున్నది. మానవుడు దనితోపాటు పరుగులు తియాలి. జడత్వం మరణ సదృశం. చైతన్యం సజీవ స్రవంతి. కనుక మనం మన సంస్కృతిని ముందుకు నెట్టాలి. కాలంతోపాటు సంస్కృతి కూడా పరిసి పరుగులెత్తేలాగ చెయ్యాలి, ఇంకా మానవలోకం ఎంతో కాలం జీవించవలసివుంది. ప్రస్తుతమది శైశవదశలో వుంది. కనుక ప్రతి వ్యక్తి మన సంస్కృతిని ముందుకు నడిపించి, భావి యుగాలవారికి అందించాలి" అన్నారు రాష్ట్రపతి. "మానవుడు మనిషిగా మారాలి. 'మనిషి' అనే పదానికి కరుణ అనే ముద్ర అవసరం. మతం కరుణకు ఆలంబన. కరుణ ఉత్తేజానికి చిహ్నం. కనుక కరుణద్వారా మానవులను విలువైనట్టుకోవచ్చు—'మనిషిపదవి' నందుకోవచ్చు—అన్నారు రాధాకృష్ణ పండితులు.

శివానంద స్మారక సభలో రాష్ట్రపతి ఉపన్యసించారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ "భారతదేశానికి వెన్నెముకగా నిలిచింది సంస్కృతి ఒక్కటే. దాన్ని కాపాడుతూ వచ్చిన ప్రవక్తలు ఈ మహా మందిరానికి ఉక్కు స్తంభాలు... రాజకీయ వేత్తలు, పారిశ్రామిక వేత్తలు, సైన్యాధిపతులు... వీరికి ఎవరికి అలవికాని పని ప్రవక్తలు చెయ్యగలుగుతారు. మతంలో గల హేయమైనవారు మానవజాతికి పంచిపెట్టగలుగుతారు. దానివల్ల దైవాన్ని కనుక్కోవచ్చని ఉద్బోధిస్తారు. ఆ ప్రబోధాన్ని ఆలకించిన మానవులు సాధువులవుతారు. అది విస్మరించినవారు పశువులవుతారు. భగవంతుని కనుక్కోడమే ప్రగతి, లక్ష్యమదంతా 'అదోగతి' అని వారు ఉద్బోధించారు. ఇలాటి ఉపన్యాస సమయాల్లో రాధాకృష్ణ పండితులనోటగల 'వరమవేదాంత' భావాలన్నీ ఉద్బోధించే దృశ్యాలు కనిపిస్తాయి.

నా మొదటి ఉపన్యాసం మసీదులో

రాష్ట్రపతి కొన్ని గ్రంథాలకు ఆవిష్కరణ మహోత్సవం జరిపారు. అబ్దుల్‌కలాం ఆజాద్ ఓరియంటల్ పరిశోధక సంస్థ తరఫున వారు రెండు గ్రంథాల్ని ఆవిష్కరించారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ—'ఖురాన్‌లో దయ, కారుణ్యం వున్నాయి. అవి దైవ లక్షణాలు. ఎవరు వాటిని నమ్మి ఉంటారో వారిలో ద్వేషం, రాగం, లోభం, మాత్సర్యం వుండవు. అవి పరించి వాటిస్థానంలో కరుణ మొదలైన గుణాలు ఏర్పరిచుకుంటే పనికొస్తుంది. ఎన్నికలు...

"సైనా వినిపించవచ్చు. కాని అన్నిటి ఉత్పత్తి ఒక్కటే— అదిదయ, కరుణ!—

"భారతదేశం పర్షియన్ భాషకు చాలా సేవచేసింది. మొదటి పర్షియన్ సాహిత్య వ్యాప్తి భారతదేశంలో ప్రకటించబడిందని ఇక్బాల్‌తో చెప్పాడు. ఉర్దూ, పర్షియన్ భాషల ఉత్పత్తి ... వినలేదు... నా ప్రథమ ఉపన్యాసం ఒక మసీదులో ఇచ్చాను" అన్నారు రాష్ట్రపతి.

రచయితలలో ప్రవక్త రవీంద్రుడు

రాష్ట్రపతి రవీంద్ర భారతిలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అనువదించిన రవీంద్రనాథ్ గ్రంథాలను ఆవిష్కరించారు. రవీంద్రునిపై అమూల్యమైన గ్రంథాన్ని రచించిన రాధాకృష్ణన్ వండితులు—రవీంద్రునిపై తిరిగి కొన్ని భావాలను వెలిబుచ్చడంలో ఎంతో వెలుగు కనిపించింది. "రవీంద్రుడు రచయితలలో ప్రవక్త— ప్రవక్తల్లో రచయితా, ఆయన జీవిత విశిష్టత్వాన్ని మానవకోటికి ఉద్బోధించారు. అందువల్లనే నిత్యజీవి అయినాడు" అన్నారు.

"శ్రీవాణీగిరిజాశ్శివరాయ...."

శ్రీ లక్ష్మీరంజనంగారు ఉస్మానియా విశ్వవిద్యాలయం పక్షాన ప్రచురించ తలచిన "ఆంధ్ర మహాభారతము...పరిశోధన ముద్రణము" ను గురించి రాష్ట్రపతికి తెలియజేశారు. రాష్ట్రపతి వారి పూనికకు ఎంతో ఆనందించి వారి ప్రోత్సాహంతో "శ్రీవాణీగిరిజాశ్శివరాయ" అనే శ్లోకాన్ని వ్రాసి గ్రంథానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ చెలమచర్ల రంగాచార్యులు "ఆంధ్ర ప్రతాపరుద్రయశోభూషణం" అనే గ్రంథాన్ని, లక్ష్మీరంజనంగారు "ఆంధ్ర రచయితల సంఘ ప్రచురణలను రాష్ట్రపతికి బహూకరించారు.

నుంచుంటూ-కూర్చుంటూ ఉండేవారు

శ్రీపతి ద్రోణ రాజు లక్ష్మీబాయమ్మ, శ్రీపతి ఇల్లిందల సరస్వతీదేవిగారలు రాష్ట్రపతిని కలుసుకొన్నారు. ఆ సమయంలో వారు "మీ హెల్త్ ఎలావుందమ్మా" అని ప్రశ్నించారు. సరస్వతీదేవిగారు "బాగా ఉత్సాహంగా ఉంది. ఇప్పుడు కౌన్సిలులో నలుగురు లాయర్లు, అంటు వాయుండి టీచర్లూ వచ్చారు. వారివల్ల కొంత జీవం వచ్చింది" అన్నారట.

అదివిని రాష్ట్రపతి "అప్పుడు నేను రాజ్యసభలో ఉండగా అలాగే ఉండేది. లాయర్లూ, టీచర్లే ఎక్కువ నుంచుంటూ మాట్లాడుతూ, కూర్చుంటూ ఉండేవారు" అన్నారట. ఇలా ఎవరు వెళ్ళినా వారు పరిస్థితులు చక్కగా తెలుసుకొంటూ ఉండేవారు.

ఇప్పుడు ఇంద్రుడూ, చంద్రుడూ

శ్రీవేమూరి రాధాకృష్ణమూర్తి రచించిన 'అనిముత్యాలు' అనే గ్రంథాన్ని రాష్ట్రపతి అంకితం తీసుకున్నారు. ఆ సమయంలో, బూర్గు లరామకృష్ణారావుగారు శ్రీబిల్లశర్మ శ్రీ శేషాచలం ప్రభృతులున్నారట. రాధాకృష్ణమూర్తిగారు వ్రాసిన అంకితం గేయాన్ని ఒకటి రెండు సార్లు చదివించి—విని "పూర్వం కృతి భర్తను ఇంద్రుడూ, చంద్రుడూ అనేవారు. ఆధునికులుకూడా అలా అంటున్నారే" అన్నారట.

రాష్ట్రపతి... గయోపాఖ్యానం

ఆ సమయంలో రాష్ట్రపతి తమకు వీరలింగం పంతులు, వద్దాది సుబ్బారాయుడు, చిలకమర్తి లక్ష్మీనరసింహం గారంతోగల పరిచయాన్ని గురించి తెలియజేశారట. చెపుతూ గయోపాఖ్యానంలో పద్యాలు కొన్ని చదివారట. ఆటవిస్మయట పోయిన వద్యాలు చదివారట. త్యాగరాజ కీర్తనలు కూడా చదివారట. రాష్ట్రపతి తెలుగు నాటక, సినిమా రంగాల్ని గురించి ప్రశ్నించారట.

ప్రతినిత్యం వారిని చూడటానికి ఎంత మంది వెడుతూ ఉండేవారు. వారందరితో రాష్ట్రపతి చక్కగా మాట్లాడుతూ, విశేషాలు తెలుసుకుంటూ, సలహాలిస్తూ ఉండేవారు. వారు వెడుతూ "హైదరాబాదులో నాకు చక్కగా కాలం గడిచింది" అన్నారు. ముఖ్యంగా హైదరాబాదు వాసుల్ని అభినందించారు. నిజానికి వారిక్కడ ఉన్నంతకాలం హైదరాబాదు వాసులు ఎంతో సంతోషంతో గడిపారు. వారి దర్శనమైన వాళ్ళూ, వారితో మాట్లాడినవారూ వాటిని మధురస్మృతులుగా దాచుకోగలిగారు.

—రావూరు.

ఒరిస్సాలో ఆచార్యభావే ప్రవేశం

బారిపద, ఆగస్టు 14— ఆచార్య వినోబా భావే పాదయాత్ర చేస్తూ నిన్న ఉదయం ఒరిస్సాలో ప్రవేశించారు.

ఆచార్య భావేకు ఒరిస్సా ఉపముఖ్యమంత్రి శ్రీ బీరేన్‌మిత్రా ప్రభృతులు, పెక్కుమంది ప్రజలు సువర్ణ రేఖానదిఒడ్డున స్వాగతం చెప్పారు.

ఆచార్యభావే 1955లో ఒకసారి ఒరిస్సాకు వచ్చినప్పుడు 1½ లక్షల ఎకరాల భూమి, 800 గ్రామాలు దానంగా లభించినాయి. ఒరిస్సాలో అప్పుడు నాలుగు నెలలు పర్యటించారు.

వాణీముద్రణాలయ ప్రారంభం

చిత్తూరు, ఆగస్టు 17—చిత్తూరులో ఏర్పాటైన వాణీ ముద్రణాలయానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. వి. అన్సారీ ప్రారంభోత్సవం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు స్వేచ్ఛాయుత వార్తాపత్రికా రచన, ముద్రణాలయాలు అవసరమని వారన్నారు.

ఈ సమావేశానికి చిత్తూరు చక్కెర సహకార సంఘ అధ్యక్షుడు శ్రీ పి. చిన్నపరెడ్డి అధ్యక్షత వహించారు. శాసన సభ్యులు శ్రీ బాలకృష్ణ, శ్రీ సంజప్ప ఉపన్యసించారు. ప్రజావాహిని సంపాదకులు శ్రీ కె. సిద్ధయ్య నాయుడు వందన సమర్పణ చేశారు. (మ. వి.)

జెకోస్లావకియా విమానం దగ్ధం

బొంబాయి విమానాశ్రయంలో దుర్ఘటన

బొంబాయి, అగస్టు 17—జెకొస్లొవాకియా విమానయానసంస్థకు చెందిన రెండు ఇంజన్ల జెట్ విమానం ఒకటి నిన్న సాయంత్రం శాంతాక్రజ్ విమానాశ్రయంలో ప్రమాదానికి లోనై పూర్తిగా దగ్ధమైపోయింది. విమానంలో ప్రయాణీకులెవరూ లేనందున ప్రాణనష్టం ఏమీ జరగలేదు.

ఈ విమానం సాయంత్రం ఆరు గంటలకు ప్రేగ్‌కు బయలుదేరి వెళ్ళవలసి వుంది. ఇందులో ప్రయాణించడానికి టిక్కెట్లు కొనుక్కున్న 18 మంది ప్రయాణీకులు ఇంకా వ్యవధి వున్నందున విశ్రాంతి గదిలోనే వేచి వున్నారు. విమానం తాలూకు సిబ్బంది 8 మంది విమానంలో వున్నారు. విమానానికి నిప్పు అంటుకుని తగల బడుతూ వుండగా వారు ఎలాగో తప్పించుకుని బైటపడ్డారు. ఒక విమాన పరిచారికకు మాత్రం కొద్దిపాటి గాయాలు తగిలాయి.

10 అగ్నిమాపక దళాలు, మూడు విమాన ప్రమాద సహాయక దళాలు రెండు గంటలసేపు హోరాహోరీ అగ్నిజ్వాలలతో పోరాడి మంటలను ఆర్పారు. అంతా అయిన తర్వాత చివరికి నుజ్జు నుజ్జు అయిన రేకు ముక్కలు తప్ప ఏమీ మిగల్లేదు. ఈ విమానం ఖరీదు ఒకటిన్నర కోట్ల రూపాయలు. వైమానికుడు కూర్చునే భాగం, రెక్కలు, ఇంజన్లు పూర్తిగా తగలబడి పోయాయి. విమానాన్ని కాపాడడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. విమానంలో నుంచివచ్చిన భీషణమైన అగ్నిజ్వాలలు అనేక మైళ్ళదూరంవరకూ కనిపించాయి. పొగదట్టం వ్యాపించింది. వేలాది ప్రజలు విమానాశ్రయం వద్ద పోగయ్యారు.

అసలు ప్రమాదానికి కారణం ఏమిటో ఇదమిత్థంగా తెలియడంలేదు. విమానసంస్థ తాలూకు బొంబాయి ప్రతినిధులెవ్వరూ ఏమీ చెప్పలేకపోయారు. ఈ ప్రమాదాన్ని చూసి విభ్రాంతులైన వారు విలేఖరులు ఎన్ని ప్రశ్నలు వేసినా మాట్లాడలేకపోయారు. విమానంలోని పెట్రోలు టాంకుల్లో ఒకదానినుంచి పెట్రోలు కారుతున్నదనీ, అదే ప్రమాదానికి కారణభూత మయిందనీ తెలుస్తున్నది.

గడచిన మూడు సంవత్సరాలలో ఇప్పటికి మూడు పెద్ద విమానాలు శాంతాక్రజ్ విమానాశ్రయంలో అగ్నిప్రమాదాలకు గురియైనాయి.

జైత్ర యాత్ర

ఈశాన్య సరిహద్దు పరాజయాలు

రక్షణమంత్రి ప్రకటన చేస్తారని ప్రధాని వెల్లడి

ఢిల్లీ, అగస్టు 17—ఈశాన్య సరిహద్దులో సంభవించిన పరాజయాలపై దర్యాప్తు నివేదికను గురించి రక్షణమంత్రి సభలో ఒక ప్రకటన చేస్తారని ప్రధాని నెహ్రూ నిన్న లోక్‌సభలో చెప్పారు.

శ్రీ ఎన్. జి. రంగా ప్రశ్నకు ప్రధాని సమాధానమిస్తూ, ఆ నివేదికను ప్రచురించడం లేదా సభకు సమర్పించడం అనుచితంగా ఉంటుందని అన్నారు. దాని ప్రచురణ వాంఛనీయం కాదు కాబట్టి రక్షణమంత్రి ప్రకటన చేస్తారనీ, దాని ప్రచురణ మనస్సైనిక చర్యలకు హాని కరమని వివరించారు.

ప్రకటన ఎప్పుడు చేస్తారని శ్రీ వాజపేయి ఇతరులు అడిగారు. శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ, చాల రోజుల వరకు రక్షణమంత్రి ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉండరని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అది చిక్కులతో కూడిన విషయం. జాగ్రత్తగా ఆలోచించవలసి ఉన్నది. నాకు నేను ఆ కాగితాలు చూడలేదు. దానిపై సంగ్రహపాఠం మాత్రం చూచాను—అని శ్రీ నెహ్రూ వివరించారు.

శ్రీకామత్: అవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొనే వారికి సహాయంగా రక్షణమంత్రి వీలైనంత వివరంగా సోమవారం మధ్యాహ్నం లోగా ప్రకటన చేయాలి. ఈశాన్య సరిహద్దు పరాజయాలు చర్చలో ప్రముఖంగా ప్రస్తావనకు రావచ్చు.

శ్రీ వాజపేయి: పూర్తి నివేదికను పార్లమెంటుకు సమర్పించడానికి అంగీకరించకపోవడం ద్వారా ప్రభుత్వం పార్లమెంటు సర్వాధిక్యతను నిర్లక్ష్యం చేస్తున్నది.

శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ, సైనిక సన్నాహాలను సవివరంగా చర్చించాలని కోరడం ఏ పార్లమెంటుకైనా అసాధారణహక్కు అవుతుందని అన్నారు.

శ్రీ ఫ్రాంక్‌ఆంథోనీ: వెల్లడిచేయడం వాంఛనీయంకాని కొన్ని భాగాలు ఉండవచ్చు. కాని ఆ నివేదికను ప్రకటించడవల్ల, క్రిందటి ఏడాది పరాజయాలకు ఢిల్లీ రాజకీయ జోక్యం చాల వరకు కారణమనే ఆరోపణలాంటి ఆరోపణలు సమసిపోవడానికి తోడ్పడవచ్చు.

శ్రీ నెహ్రూ తీవ్రంగా సమాధానమిస్తూ, అవి పూర్తిగా నిరాధారమైన ఆరోపణలు అని చెప్పారు.

డాక్టర్ లోహియా: సంకల్పబలం, కృత నిశ్చయం లోపించడం పరాజయాలకు కారణం. త్వరలో పతనం అయ్యే స్థలాలనుండి సేనలను ఖాళీ చేయాలని ఒక తాకీదు జారీ చేశారు.

శ్రీ నెహ్రూ: ప్రశ్నోత్తరాల సమయం పొడిగించారా?

డాక్టర్ లోహియా: సభకు ప్రధానమంత్రి నౌకరు. ఆయన మరింత చక్కగా ప్రవర్తించాలి.

కొందరుసభ్యులు అప్పుడు "హేళనగా నవ్వారు. వారితో డాక్టర్ లోహియా వాదోప వాదాలు సాగించారు.

సభకు డాక్టర్ లోహియా క్రొత్తకాబట్టి ఆయన ప్రవర్తనను క్రమబద్ధం చేయాలని ప్రధానమంత్రి సభాపతికి విజ్ఞప్తి చేశారు. ఇంతకుముందు సభలో వినిపించని మాటలు కొన్ని డాక్టర్ లోహియా అన్నారని కూడా చెప్పారు.

న్యాయమూర్తి దాస్ నివేదిక

అంతకు ముందు ప్రధాన మంత్రి, గనులు—ఇంధనశాఖమాజీమంత్రి శ్రీ కె. డి. మాలవీయాపై కొన్ని ఆరోపణలకు సంబంధించిన న్యాయమూర్తి శ్రీ ఎస్. కె. దాస్ నివేదికను ప్రతిపక్ష సభ్యులు కోరినట్లు పూర్తిగా సభకు సమర్పించడానికి నిరాకరించారు.

ఈ విషయమై తాను మళ్ళీ ప్రధాన న్యాయమూర్తితో, శ్రీ దాస్‌తో చర్చించినట్లు కాని తను ఆ నివేదికను సభకు సమర్పించేందుకు వారి అంగీకరించలేకపోయారని శ్రీ నెహ్రూ వివరించారు.

అణ్వాస్త్ర పరిశీలక ఉపగ్రహ సమూహం

వాషింగ్టన్, అగస్టు 14—రోదసిలో పై అంతరాలలో ఎక్కడైనా దొంగచాటుగా అణ్వస్త్ర పాటవ పరీక్ష లేవైనా జరిగేటట్లయితే వెంటనే కనిపెట్టి తెలిపేందుకు వరుసగా కొన్ని ఉపగ్రహాలను యంత్రాలు ఆమర్చి రెండు నెలల్లోగా అంతరిక్షంలోకి అమెరికా పంపనున్నట్లు ప్రభుత్వ రక్షణశాఖ కార్యదర్శి శ్రీ మాక్‌నమారా నిన్న అణ్వస్త్ర నిషేధపు ఒడంబడికను సమర్థిస్తూ తన ప్రభుత్వం వేనుకొన్న ప్రణాళికను వెల్లడించారు.

భారత-చైనాలు రెండింటితో మైత్రి

నేపాల్ కోరుతున్నదని శ్రీ ఉపాధ్యాయ ప్రకటన

లండన్, అగస్టు 17—"ప్రపంచ రాజ్యాలన్నిటితోనూ శాంతియుతమైన సత్సంబంధాలు కావాలని, ముఖ్యంగా తన ఇరుగుపొరుగుల ఉన్న రెండు పెద్ద రాజ్యాలు, భారతచైనాల రెండిటి స్నేహమూ కావాలని నేపాల్ కోరుతున్నది" అని లండన్‌లో నేపాల్ రాయబారి శ్రీ కాళీ ప్రసాద్ ఉపాధ్యాయ నిన్న ఇచ్చట విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

నేటినుండి నేపాల్‌లో అమలులోకి వస్తున్న నూతన సంస్కరణల బృహత్తర ఆశయాలను శ్రీ ఉపాధ్యాయ విలేఖరులకు వివరించారు.

చైనాలో రాకపోకల సౌకర్యార్థం నేపాల్ ఒక పెద్ద రహదారిని నిర్మించినదనీ, రాజకీయ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా ఈ రహదారి నిర్మాణానికి చాల ప్రాముఖ్యం కలదని ఉపాధ్యాయ వర్ణించారు.

నేపాల్‌పై దాడి చైనా తలపెట్టదు

తమ దేశ భద్రత విషయమై వివరిస్తూ, "కమ్యూనిస్టు చైనా కోరుకుంటే, తన బాంబరు విమానాలను, పారాచూట్ సైన్యాలను నేపాల్ మీదికి క్షణంలో పంపగలదు కాని మా చైనీయ సహోదరులు అట్టి విపరీత చర్య లేవీ చేయరని మా గాఢ విశ్వాసం.

ప్రపంచ రాజ్యాలన్నిటితోనూ కలిసి శాంతంగా బ్రతకాలని మా కోర్కె. రెండు పెద్ద రాజ్యాలైన చైనా, భారతదేశాల మధ్యలో మేము ఉన్నాం. ఉభయులతోనూ మంచిగా గడుపుకొని రావాలని మా కోర్కె. వారిలో ఎవరికీ మేము అహితంగా ప్రవర్తించలేము. ఉభయులకూ మేము స్నేహితులమే అని ఉపాధ్యాయ అన్నారు.

నేపాల్‌లో సంస్కరణలు

నేపాల్‌లో చిరకాలంగా పాతుకొనిఉన్న నిరక్షరాస్యతను, దారిద్ర్యాన్ని, అజ్ఞానాన్ని రూపుమాపి వేయాలని రాజా మహేంద్ర కృషి చేస్తున్నారని ఉపాధ్యాయ ప్రశంసించారు.

"అగస్టు 17 నుండి నేపాల్‌లో జమీందారీ భూస్వామ్య విధానం అంతమవుతుంది. 20 ఎకరాలను మించి భూమిగల భూస్వాము లెవరూ ఉండరు. అలా రాబట్టిన పెద్ద భూస్వాముల నుండి మిగులు భూమిని పేద రైతులకు పంచుతాము. భూమిని సేద్యం చేయటానికి వ్యవసాయ కాపుపరపతి సంస్థలను ప్రవేశపెడుతున్నాము.

భూసంస్కరణలకు సంబంధించినంతవరకు "ఇజ్రేలు" అనుసరించిన విధానాలను మేము అనుసరిస్తున్నాము. రాజా మహేంద్ర సెప్టెంబరు 5 వ ఇజ్రేల్ సందర్శిస్తున్నారు.

క్రొత్తగా అమలులోకి తెస్తున్న సంస్కరణల వల్ల నేపాల్‌లో స్త్రీల ప్రతిష్ఠను కూడా పెంచుతున్నాము. బహుభార్యాత్వం నిషేధించి, విధవా వివాహాలు, విడాకుల చట్టాలకు అనుమతించి, వివాహానికి యుక్తవయస్సు స్త్రీలకు 14 సంవత్సరాలు పురుషులకు 18 సంవత్సరాలుగా నిర్ణయించాము.

నేపాల్ నూతన సంస్కరణలపట్ల కమ్యూనిస్టుల వైఖరి ఎలా ఉందని ప్రశ్నించగా జాతీయ పంచాయతి (నేపాల్ శాసనసభ) ఉపాధ్యక్షుడు సాక్షాత్తూ కమ్యూనిస్టు నాయకుడే అని శ్రీ ఉపాధ్యాయ జవాబు చెప్పారు.

నిర్దోషిగా శ్రీ సాధు గోవిందు విడుదల

తిరుపతి, అగస్టు 18— పూతలపట్టు గ్రామంవద్దగల గొల్లపల్లి వాస్తవ్యుడు శ్రీ సాధు గోవిందు ఇంటికి నిప్పు పెట్టాడన్న నేరంపై జిల్లా సెషన్సు న్యాయమూర్తి శ్రీ ఎం. ఆర్. ఎ. అన్సారీ విచారణ జరిపి ముద్దాయి నిర్దోషిగా విడుదల చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ ఆర్. రామచంద్రారెడ్డి ముద్దాయి తరఫున ప్రభుత్వ సహాయంపై శ్రీ ఎం. ఎస్. వాసుదేవన్ వాదించారు. (ప. వి.)

కడపజిల్లా మహిళా సంక్షేమ కార్యకర్తల సంఘం

కడప, అగస్టు 18—కడపజిల్లా అస్పత్రుల మహిళా సంక్షేమ సంఘ కార్యకర్తలు శ్రీమతి జయసుందరేశన్, శ్రీమతి శకుంతల పవిత్రన్, శ్రీమతి మాలతి శ్రీనివాసరావు, శ్రీమతి మీనాక్షి క్రమణి, శ్రీమతి శకుంతలమ్మ, తదితరులు జిల్లా కేంద్ర ఆస్పత్రికి వెళ్ళి ప్రసవ, బాల్య చికిత్స విభాగాలను తదితర వార్డులను సందర్శించి వచ్చారు. శిశువులగున్న బాలబాలికలకు, మహిళలకు ఉచితంగా దుస్తులు పంచిపెట్టారు. చిన్న బిడ్డలకు, వికలాంగులకు మిఠాయి, బిస్కెట్లు కూడా పంచిపెట్టారు. (ప. వి.)

ప్రజాసేవకై పదవుల త్యాగం

శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాదు, అగస్టు 18— ప్రజాసేవ నిమిత్తం ముఖ్యమంత్రులు, మరికొందరు పాత కేంద్రమంత్రులు తమ పదవులను విడనాడి ప్రజలకు సేవచేయటానికి పూనుకోవడం భారతీయ చరిత్రలో ప్రధాన ఘట్టం కాగల దని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

గాంధీవైద్య కళాశాల విద్యార్థుల సమావేశంలో ముఖ్యమంత్రి ఉపన్యసించారు. కళాశాల తరఫున లక్షణ నిధికి రు. 12001 విద్యార్థులు ముఖ్యమంత్రికి సమర్పించారు. శ్రీ సంజీవరెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు:—పదవులను విడనాడి, ప్రజాసేవకు పూనుకోవటం చాల బాగానే ఉన్నది. కాని ఇంతటి త్యాగానికి పూనుకోవటం ఒక గొప్పగా, భావించారు. స్వార్థ రహితులై ప్రజాసేవలో నిమగ్నులైనాగాని వారందరూ గొప్పకీర్తిప్రతిష్ఠలు పొందారు. ఈ గొప్పదనాన్ని భావితరాలవారందరూ కొనియాడుటమేకాకుండా, ఈ త్యాగబుద్ధి వారికి ఆదర్శప్రాయం కాగలదు. ఇదే విధంగా విద్యార్థులు కూడా విద్యాభ్యాసం పూర్తి కాగానే గ్రామాలకువెళ్ళి ప్రజలకు సేవచేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్యశాఖలు హెచ్చుగా అభివృద్ధిని సాధించగలిగాయి. జిల్లా కేంద్రాలలోని అన్ని ఆస్పత్రులు సమగ్రంగా అభివృద్ధి చేయుటం జరిగినది.

ఈ సమావేశానికి రాష్ట్ర వైద్యశాఖ మంత్రి శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపాలు డాక్టర్ బి. ఎస్. మూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ సంజీవరెడ్డిని అభినందిస్తూ డాక్టర్ తిరుమలరావు పద్యాలను చదివారు. డాక్టర్ ఎస్. ఆర్. వి. స్వామి వందనసమర్పణ చేశారు.

క్షేత్రయ్య పదాలపై ఉపన్యాస కర్తల కర్తవ్యం

శ్రీ పసల సూర్యచంద్రరావు హితవు

హైదరాబాదు, అగస్టు 18—క్షేత్రయ్య వార్షికోత్సవాల సందర్భంలో వారిపదాల ప్రతిభను గురించి, రాష్ట్రంలోని వివిధప్రాంతాలలో జరిపిన సమావేశాలలో ఉపన్యాసాలు చేసిన వక్తలందరూ గ్రంథరూపంలో క్షేత్రయ్య ప్రతిభను వెల్లడించాలని, గ్రంథాలు రచిస్తేనే గానీ క్షేత్రయ్య ప్రతిభ అందరికీ అర్థం కాదని రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ప్రధాన కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు అన్నారు.

రవీంద్ర భారతిలో జరిగిన క్షేత్రయ్య శతవార్షికోత్సవాలకు శ్రీ సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో పలువురు వక్తలు క్షేత్రయ్య ప్రతిభకు సంబంధించిన వివిధ అంశాలను గురించి వివరించారని, ఈ ప్రతిభకు సంబంధించిన గ్రంథాలు రచించాలని, దానివల్ల భావితరాల వారికి క్షేత్రయ్య పదాలను గురించి సులభంగా అర్థంకాగలదనీ వారన్నారు.

క్షేత్రయ్య పదాలలో సాహిత్యం, శృంగారమే కాకుండా

హెచ్చుగా సంగీత ప్రతిభకల్గి, క్షేత్రయ్య ప్రదర్శనలకు అనువుగా వున్నవని శ్రీ జమ్ముల మడక మాధవశర్మ అన్నారు.

క్షేత్రయ్య పదాలను తమ అభినయంతో శ్రీ నటరాజ రామకృష్ణ వివరించారు. కుమారి నర్రా కనకదుర్గ క్షేత్రయ్య పదాలతో నృత్యం చేశారు.

ఈ కార్యక్రమాలకు ముఖ్య మంత్రి, మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి తదితరులు హాజరైనారు.

అసంతృప్తివర్గమంత్రులకు శ్రీ గుప్తా రహస్య లేఖలు

లక్నో, అగస్టు 17—ఉత్తర ప్రదేశ్ మంత్రి మండలి ఆగస్టు 14 న సమావేశమయి నప్పుడు హాజరయిన అసంతృప్తవర్గ మంత్రులు నలుగురికి ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా లేఖలు పంపారు.

లేఖలలోని అంశాలు రహస్యంగా ఉంచారు. కాని మంత్రివర్గ సమావేశానికి హాజరయినందుకు కృతజ్ఞత తెలియజేసి, రాజీనామాలను ఉపసంహరించుకొని తనతో సహకరించవలసినదిగా ముఖ్యమంత్రి ఈ లేఖలో అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రిలేఖలు అందిన మంత్రులు: శ్రీయుతులు కమలాపతి త్రిపాఠీ, చరణ్‌సింగ్, చతుర్భుజ శర్మ, గోవింద సహాయ్.

పాక్ పార్లమెంటు గందరగోళం

ప్రతిపక్ష సభ్యులచే నివేదికపత్రాలు చించివేత

రావల్పిండి, అగస్టు 18—పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో నిన్నరాత్రి ప్రతిపక్ష సభ్యులు ఉద్రేకంతో తమకు అందచేసిన "వయోజన వోటింగ్ సంఘ నివేదికను సభలోనే ముక్కలు ముక్కలుగా చించి అంగటా విసిరివేసి, సభలో పెద్ద గందరగోళం లేవదీశారు.

వయోజన వోటింగుకై బిల్లును ప్రవేశపెడతామని హామీలు ఇచ్చి ప్రభుత్వం అట్టి పని చేయక, బిల్లు తయారీకి ప్రత్యేక సంఘం నియమించాలంటూ వయోజన వోటింగ్ పరిశీలక సంఘ నివేదికమాత్రమే అందచేసినందుకు ప్రతిపక్ష సభ్యులు కోపోద్రిక్తులై సభలో ఆక్షేపణలు ప్రారంభించారు. సభలో ఇంతటల్లరి జాతీయసభ ఏర్పడినదాదిగా ఎన్నడూ చూడలేదని ఉపసభాపతి శ్రీ మిస్తూట్ అహ్మద్ జేసూ సభానంతరం వ్యాఖ్యానించారు.

ఈ సమావేశాన్ని వాయిదావేసే సమయం సమీపిస్తున్న కొద్దీ, ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ న్యాయమంత్రి శ్రీ ఖుర్షీద్ చేస్తున్న ప్రసంగాన్ని ప్రతిపక్ష సభ్యులు తీవ్రస్థాయిలో అడ్డుతగులుతూ సాగనీయకుండా చేయసాగారు.

నివేదికను సభ్యులకు పంపిణీ చేయటంవల్ల ప్రభుత్వచర్య సక్రమమైనది సభాపతి తీర్పు చెప్పగానే ప్రతిపక్ష సభ్యులు నివేదిక పత్రాలను ముక్కలు ముక్కలుగా చించి సభలో వెదజల్లి వావాగందరగోళం చేయసాగారు. సభాపతిరిని సక్రమంగా వ్యవహరింప సర్వేందుకు కొంతసేపు పట్టింది.

సమావేశం వాయిదాపై సభాపతి ఆక్షేపణ

అసెంబ్లీ సమావేశాలు వాయిదా కి తే ముందు తనకు సకాలంలో చెప్పవలసిందిగా ఎన్నిదార్లు ప్రభుత్వ పక్షాలకు చెప్పినాకూడా తీరా ఒకటి రెండు నిముషాల మాత్రమే వ్యవధి ఉండగా నచ్చి సమావేశం మరుసటి రోజుకు వాయిదా వేయమంటూ ప్రభుత్వపక్షం ఒత్తిడిచేస్తూ వచ్చిందని, ఉపసభాపతి శ్రీ జేసూ నిన్న అసెంబ్లీసభలో బహిరంగంగా ఒక ప్రకటన చేశారు.

ప్రతిపక్ష సభ్యులు "సిగ్గు సిగ్గు" అంటూ పెద్ద కేకలు వేయసాగారు.

"రెండు రోజులుగా జరుగుతున్న సభా సమావేశాలను ముగించుకోవలసి వున్నప్పుడు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు ప్రభుత్వం ఈ రాత్రికి రాత్రే ముగింపు చెప్పమని ఇప్పటి కిప్పుడే నిర్ణయించుకొన్నట్లే తోస్తున్నది. చివరిక్షణంలో ఇప్పు సమావేశం ముగించవలసిందిగా ఇప్పు కోరటం వింతమాత్రమే న్యాయం కాదు" అని శ్రీ జేసూ ఆక్షేపించారు.

ప్రపంచ చరిత్ర తెలుగు గ్రంథం

శ్రీ పి. వి. జి. రాజుచే ఆవిష్కరణ

(మా ప్రత్యేక ప్రతినిధి)

మద్రాసు, అగస్టు 18—శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ గారి 'గ్లింప్సెస్ ఆఫ్ ది వరల్డ్ హిస్టరీ' తెలుగు అనువాదము శ్రీ శ్రీ చింతల దీక్షితులు "ప్రపంచ చరిత్ర"ను విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు బుధవారం ఇక్కడ వెలువరించినారు.

ఈ సందర్భంలో మైలాపూరు ఉపేలాండ్సు ప్రసంగిస్తూ నెహ్రూగారి రచనలు సరళమైనవి భావగాంభీర్యము కలిగినవి అన్నారు. సామాన్య ప్రజలకు ప్రపంచ విషయములను చక్కని విధముగ అందజేయాలనే అభిప్రాయముచే నెహ్రూగారు పరిశ్రమించి ఉపయోగించారని, వారి భావ ప్రకటనశక్తి విషయమై ఆశిపడుటు తప్పని వారు అన్నారు.

నెహ్రూగారి రాజకీయ తత్వం వారి కత్వమును శ్లాఘించుచూ మా రెండును ఒకరోయుండే యునిది ఉండుట భారతదేశముకు పెద్దకానుకగా ఉందని వారు చెప్పారు. పాశ్చాత్య దేశీయులు వీరి విషయమై అధికంగా పూర్వ కాలమునుండి మాట్లాడుచున్నను అట్టి వారు కులు అక్కడ లేరు.

ఏ పార్టీగాని గొప్ప ఆదర్శములను కలిగి ఉండవలయుననియు లేనిచో ఆపార్టీయుండు పురోగమనము ఉండదనియు మంత్రిగారు అన్నారు. భారతదేశము త్యాగము వంటి ఉత్కృష్ట సుగుణంతో కూడినదనియు అట్టి చేతనే ఆ విషయములందు ప్రఖ్యాతిగాంచి ఉన్నదనియు చెప్పారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌గారు అధ్యక్షతవహిస్తూ, భారతదేశస్తుతి కోర్కెలు అనేకములనియు, వానిన్నింటిని క్రమేణా తీర్చ ప్రయత్నములు చేయుచున్నామనియు చెప్పారు. శ్రీ నెహ్రూగారి రచనలు ఆదర్శ ప్రాయములని అన్నారు.

కల్చరల్‌బుక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పబ్లిషింగ్ డైరెక్టరు శ్రీ కె. ఎస్. రామయ్యగారు అధ్యక్షభావనమునందు, తగిన అనువాదకులు లభించనందున అనువాద కార్యక్రమములు వేరి అంతన విధంగా సాగుటలేదని అన్నారు. అనువాదములకు తగిన సదుపాయములు అన్నింటినీ ప్రజలు ప్రభుత్వము కలుగజేయవలెనని కోరారు.

రాజ్యాంగ సవరణ పద్ధతి

కఠినం చేసేందుకు శ్రీ కామత్ బిల్లు

ఢిల్లీ, అగస్టు 17—అల్పమైన పార్టీ ప్రయోజనాలకోసం రాజ్యాంగ చట్టం సవరణను నివారించే నిమిత్తం రాజ్యాంగ సవరణ పద్ధతిని కఠినం చేయ కోరుతూ ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ ప్రవేశపెట్టిన బిల్లుకు లోక్‌సభలో నిన్న ప్రతిపక్షాలనుండి విస్తృతమైన మద్దతు లభించింది.

నిన్న ఈ బిల్లుపై చర్చ అసంపూర్ణంగా ముగిసింది. మళ్ళీ ఈ దఫా అనధికార కార్య క్రమం రోజున చర్చ కొనసాగిస్తారు.

రాజ్యాంగంలోని 368—వ సూత్రాన్ని సవరించాలని శ్రీ కామత్ తన బిల్లులో కోరారు. ఆ సూత్రం ప్రకారం మొత్తం సభ్యులలో అధిక సంఖ్యాకులు సభకు హాజరై వారిలో మూడింట రెండువంతులు సభ్యులు అనుకూలంగా వోటుచేసి నప్పుడే రాజ్యాంగ సవరణ వీలుఅవుతుంది.

శ్రీ కామత్ సవరణ ప్రకారం రాజ్యాంగ సవరణకు మొత్తం సభ్యులలో కనీసం మూడింట రెండు వంతుల మంది మద్దతు అవసరం.

ఈ సందర్భంలో శ్రీ కామత్ మాట్లాడుతూ గత 180 ఏండ్లలో అమెరికా రాజ్యాంగ చట్టాన్ని 22 దఫాలు మాత్రమే సవరించగా, భారత రాజ్యాంగ చట్టాన్ని 13 ఏండ్లలో 16 సార్లు సవరించారని, 17 వ సవరణ ప్రతిపాదించబోతున్నారని చెప్పారు.

రాజ్యాంగ చట్ట నిర్మాణసభ సభ్యుడుగా తను ప్రతి రాజ్యాంగ సవరణపై ప్రజాభిప్రాయం సేకరించాలని సూచించిన సంగతిని శ్రీ కామత్ గుర్తుచేశారు.

తన బిల్లు ప్రకారం 509 మంది సభ్యులు వున్న సభలో కనీసం 367 మంది సభ్యులు హాజరై వోటింగ్‌లో పాల్గొనాలని, వారిలో మూడింట రెండువంతులు అనుకూలంగా వోటు చేసినప్పుడే సవరణ నెగ్గుతుందని వివరించారు. ప్రస్తుతం 255 మంది సభ్యులు హాజరయి, వారిలో మూడింట 2 వంతులు అనుకూలంగా వోటుచేస్తే సవరణ నెగ్గుతుందని అన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. కె. దేవ్, స్వతంత్రులు శ్రీ ఎస్. యం. బెనర్జీ, శ్రీ యం. యస్. అనే, జనసంఘ్ సభ్యుడు శ్రీ ఆర్. వి. బడే బిల్లును బలపరిచారు.

కాంగ్రెస్ సభ్యులు వ్యతిరేకించారు.

భారత సరిహద్దు అతిక్రమణ

మాస్కో, అగస్టు 17— గత సంవత్సరం హిమాలయ ప్రాంతంలో విషమ పరిస్థితి ఏర్పడి ఉండగా దాని అదనుగా చూసుకొని భారత సరిహద్దులలో చైనా తనపైనిక చర్యలు తీవ్రతరం చేసినట్లు రష్యా వార్తా పత్రిక "ప్రావ్దా" నిన్న అవ్యాపదేశంగా ఆరోపించడం జరిగింది.

భారత తటస్థ విధానాన్ని అకిమనగా చూస్తూ ఇందుకుగాను చైనా నాయకులను తీవ్రంగా విమర్శిస్తూ ఒకే వారంలో "ప్రావ్దా" ప్రచురించిన వ్యాసాలలో ఇది మూడవది.

నిన్న ప్రచురించిన వ్యాసంలో "ప్రావ్దా" భారత తటస్థ విధానాన్ని అకిమనచేసి చూడడం ద్వారా చైనా నాయకులు ప్రపంచంలోని "శాంతి కూటాన్ని" విభజిస్తున్నారని ఆరోపించింది.

అహమ్మదాబాద్‌లో కొట్లాట

15 మందికి గాయాలు

47 మంది అరెస్టు

అహమ్మదాబాద్, అగస్టు 18— నిన్న ఇక్కడ ఇరువర్గాల మధ్య కొట్లాటలు జరిగిన ఫలితంగా 15 మంది గాయపడ్డారు. కొట్లాటలో సోడాకాయలు, రాళ్ళు యథేచ్ఛగా ఉపయోగించారు. భిన్నమతాలకు చెందిన ఇర్వాల మధ్య పాత వైరాలు ఈ కొట్లాటకు కారణం.

ఈ కొట్లాట సందర్భంగా 47 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

20-9-1963 నిడదవోలు నుండి

24 వ పర్యాయం సంపూర్ణ దక్షిణ దేశయాత్రలు 40 రోజులు

శ్రీ రామా యాత్రా సర్వీసు

విజయదశమికి మైసూరు, కార్తీక మాసమున కావేరీ నదీ స్నానం, దీపావళికి మధుర, ఎన్నో నవీనయాత్రలు, ఆదరాభిమానములతో సేవించుట, మధురమైన భోజనము, మంచి వసతి ఏర్పాట్లు మా విశిష్టత.

పిన్నమరాజు వెంకటపతి రాజు,

పోడూరు (వయా) మార్టేరు, ప.గో.జిల్లా.

P.P. No. 325

శ్రీ నివాసా టెక్స్‌టైల్స్, ఏలూరు.

(లఘు పరిశ్రమ రిజిస్టర్డు నెం. 211/63)

ప్రొ: కనెగొల్ల సాంబశివరావు అండ్ కో.,

మా స్వంత పెడల్ లూమ్స్‌పైన పురిసూలుతో, చక్కని రంగులతో, నిపుణతగల పనివార్లచే తయారు చేయించబడిన మడతమంచం పట్టాలు, కుర్చీపట్టాలు యీ దిగువ రకములలో దొరకును.

** న్యూ డీలక్సు ** ఛాంపియను

** శాంటో * కలరు శాంటో

** రత్న ** స్టారు.

PSG

పంపుసెట్లు ఆహారోత్పత్తిని అధికం చెయ్యగలవు

భారతప్రభుత్వపు మూడవ పంచవర్ష ప్రణాళిక ఆహారోత్పత్తి స్వయం పోషకస్థితికన్న మిన్నగ మెరుగుపరచాలని తలపెట్టుచున్నది. ఇది సాగు భూమిని ఎక్కువచెయ్యటం, కొత్త ప్రాజెక్టులక్రింద సేద్యం, మేలురకపు విత్తనాలు, ఎరువులు వగైరాలవల్ల చేకూరుతుంది. పిఎస్‌జి వ్యవసాయక పంపుసెట్లు ఈ ఆహారోత్పత్తి ఉద్యమంతో ఒక ముఖ్యపాత్ర వహిస్తున్నవి.



- బాతకంబిప్పు తక్కువ
- బిగిసైన నిర్మాణము
- దీర్ఘకాలపు పర్వాము
- గరిష్టమైన సమర్థత

సెంట్రిఫ్యూగల్ పంపుసెట్టు

పిఎస్‌జి పంపుసెట్లు చిక్కులేకుండా సర్వీసుచెయ్యడానికి హామీ ఇవ్వబడినవి.

పి. ఎస్. జి. ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్,

పీలమేడు కోయంబత్తూరు—4.



సడుం నొప్పిని పోగొట్టుకోండి ఇదిగో

అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. అతి శీఘ్రంగా అమోఘంగా నివారణను కలిగిస్తుంది. ఏ కొంచెమో అవసరముంటుంది కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ళ పేరు పడ్డ నమ్మకమైన అమృతాంజన్ కండల నొప్పులకు, తలనొప్పికి, గుండె జలుబుకు ఇతర బాధలకు జలుబులకు నొప్పులకు అమోఘమైనది.

గాలి మార్పు నిత్యజీవితపు శ్రమప్రయాణాల నొప్పులు, జలుబు ఇతర బాధలు కలిగిస్తాయి. ఎప్పుడూ ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా అట్టపెట్టెలో వస్తుంది. మోసం చేయడానికి వీలులేకుండా సీసా 'అల్యు' కాప్‌తో సీలు చేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్

మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

JWT/AM/2938



చూడ ముచ్చటయినది కాల్చుటకు నాణ్యమైనది

ఎంబెసీ

మీకు పూర్తి సంతృప్తి నిచ్చును

- ప్రతి ప్యాకెట్టు ఫ్యాక్టరీ తాజాగా నుండును
- ప్రతి సిగరెట్టు ఉత్తమమైన వర్జీనియా పొగాకు కలిగి యుండును
- మజాయావేముగ పొగ పీల్చవచ్చును

20 సిగరెట్లు 50 పయాపైసలు
10 సిగరెట్లు 25 పయాపైసలు
3 సిగరెట్లు 8 పయాపైసలు

ప్రతి తాజావి సిగరెట్లుపైనున్న కొవ్వులు శిస్తి ప్రభుత్వ వద్దు. డి. & హెచ్. ఓ. విల్స్‌వారి వ్యాపారపు గుర్తు.


పెట్రోల్ ఆయిల్ ఇంజన్లు. లిస్టర్.
మీకు కావలసిన ఇంజన్లకు,
ఇంజన్ స్పేర్లకు
ఒకే ఒక నమ్మకమైన కేంద్రము.
డీజెల్స్ స్పేర్స్ సర్వీస్,
8/9, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు-1.

RONUK

COMPLETE SERVICE for BARREL FINISHING of METALS



RONUK INDUSTRIES LTD

11 ఎ, వొర్లి సీ ఫేస్

తంతి: RONUKIND బొంబాయి—18. టెలిఫోన్: 63550.

నంద్యాల కన్యకాపరమేశ్వరీ గీతాభవనమునందు శ్రీ ప్రకాశానందగిరిస్వాములవారికి ఆగస్టు 4 వ సన్మానం జరిపారు. వేదికపై కూర్చున్నవారు ఎడమవైపునః శ్రీ ప్రకాశానందగిరిస్వాములవారు, కుడివైపునః శ్రీ నిత్యానందస్వాములవారు. స్వాములవారికి ఫలపుష్పములను శ్రీ రాజా పెద్దసుబ్బ రాయుడుశెట్టి ఇస్తున్నారు. వెనుకవైపున వున్నవారు శ్రీ శేగు వెంకటనారాయణశెట్టి

తూర్పు పాకిస్తాన్ యుద్ధసన్నాహాలు

రాజ్యసభలో ప్రధాని స్పష్టీకరణ

ఢిల్లీ, ఆగస్టు 18—భారతదేశానికి చెందిన తాలింపా అటవీ ప్రాంతంలో టూరాబాబాద్ గ్రామానికి ఎదురుగా పాకిస్తాన్ ఉద్యోగులు సందకాలు త్రవ్వినారని, యుద్ధ సమయంలో అవసరమయ్యే పట్టాలను నిర్మించినారన్న సమాచారాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ రాజ్యసభలో విస్పష్టం చేశారు.

ప్రశ్న: పాకిస్తానీయుల్లు ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయించినప్పుడు భారతదేశం బలప్రయోగం ఎందుకు చేయలేదు.

శ్రీ నెహ్రూ: బల ప్రయోగాన్ని గురించి సభ్యులు తేలికగా మాట్లాడుతారు. ప్రభుత్వం బాధ్యతలు ముందు వెనుకలు ఆలోచించికాని ఇటువంటి చర్యలు తీసుకోదు.

భక్తితో ధర్మనిష్ఠతో ప్రశాంతి పొందాలి

అప్పుడు మతభేదాలు పోయి సత్సంగులు అవుతారని శ్రీ సత్యసాయిబాబా ప్రబోధం

పుట్టపర్తి, ఆగస్టు 14— **మతాలన్నీ ఒకటే అని ప్రచారం చేసేవారిలో కూడా అనేకమతాలు కానవస్తున్నాయనీ, మనస్సు ఉన్నంతకాలం దాని ధోరణులు అనేకవిధాలుగా వ్యక్తమవుతూ ఉంటాయనీ, ప్రేమతో భక్తితో ధర్మనిష్ఠతో మనస్సు ప్రశాంతిని పొందటమే ముఖ్యమనీ శ్రీ సత్యసాయిబాబా ఇక్కడ ప్రశాంతి నిలయంలో కృష్ణాష్టమినాడు చేరిన భక్త సమూహానికి ప్రబోధం చేశారు.**

ప్రశాంతి నిలయంలో మామూలుగా వేకువన నాలుగున్నరకు భక్తులు లేచి, ప్రశాంత మందిరంలో చేరి, ఓంకార ధ్యానం చేశారు. సుప్రభాత గానం చేశారు. వేద విద్యార్థులు వేదగానం చేసిన తర్వాత అగ్నికార్యం చేశారు. ఉదయం పూజలు జరిగినాయి. శ్రీ బి. వి. రాజారెడ్డి భజన జరిపించారు. భజనగానంలో ప్రశాంతి ప్రతిధ్వనించింది. భక్తులకు శ్రీ సత్యసాయిబాబా ఆశీర్వాదపూర్వకంగా దర్శనమిచ్చారు. మధ్యాహ్నం సాయంత్రం కూడా భజన జరపటం మామూలే. కృష్ణాష్టమి విశేషదినం కాబట్టి, శ్రీ సత్యసాయిబాబా స్వయంగా తమ మృదు మధురగానంతో భజన చేశారు. కృష్ణాష్టమినాడు మామూలుగా భక్తులందరను చిత్రావతినది ఇసుక తిన్నెలపైకి తీసుకునివెళ్ళి, స్వామి భజన చేయించి, భక్తి ప్రబోధం చేసేవారు. కానీ మొన్నమాత్రం వర్షం రానున్నదని, మందిరంలోనే, కార్యక్రమం నడిపారు. శ్రీ కొంపెల్ల సుబ్బరాయ శాస్త్రిగారు భాగవతంలో కృష్ణజనన ఘట్టాన్ని గానం చేశారు. శ్రీ స్వామి ప్రబోధాన్ని శ్రీ కస్తూరి ఆంగ్లంలోకి అనువదించారు.

శ్రీ స్వామి రెండు నెలలుగా మామూలు ఆహారం స్వీకరించటం లేదు. మజ్జిగ, మంచినీరు మాత్రం పుచ్చుకుంటున్నారు. భక్తులు ఈ సంగతివిని వ్యధచెందారు. స్వామి తన ఉపన్యాసంలో ఈ సంగతిని గురించి ప్రస్తావించి, సహృదయం, సత్సంగం, భక్తి ముఖ్యమనీ, స్వామి మామూలు భోజనం చేయటంలేదని ఖిన్నులు కావటం అవివేకమనీ అన్నారు. కృష్ణలీలలోని రసవత్తర ఘట్టాలను గురించి వివరిస్తూ, అవి గోపికల అనురాగానికీ, సత్సంగానికీ ఉదాహరణలన్నారు. నీరజ, సరజ అనే గోపికల భక్తిని గురించి వివరించారు. శ్రీ స్వామి ప్రబోధగేయాలు పాడారు. ఆ పాటలను భక్తులు భజన పూర్వకంగా గానం చేశారు.

శ్రీ స్వామి తన ప్రబోధంలో ధర్మమునేది మానవేతర జీవులకు కూడా వర్తిస్తుందని సర్వజీవులనూ ప్రేమించటం అలవర్చుకుని, ఆ ప్రేమను భగవానునికి అర్పించి ఆ ప్రేమను భగవానునిలో లీనం చేయాలని అది హృదయానికి ప్రశాంతిని కల్గించే మార్గమనీ అన్నారు.

దుష్ట శిక్షణ, శిష్టరక్షణ అవసరము అంతా ఈకాలం పరిస్థితులనుబట్టి దుష్టప్రసంస్కరణ చాలాముఖ్యం అన్నారు.

కృష్ణాష్టమి ఉత్సవాలకై అనేక రాష్ట్రాల నుంచి ప్రజలు వచ్చారు.

శ్రీ స్వామి గత దేవీ నవరాత్రులలో యజ్ఞం జరిపించారు. రానున్న దేవీనవరాత్రులలో రెండవ యజ్ఞం జరపబోతున్నారు. వేద పండిత ప్రముఖులందరూ దీనిలో పాల్గొనబోతున్నారు. సన్నాహాలు సాగుతున్నాయి.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, ఆగస్టు 16— అంతరంగిక శాఖలో ఉపకార్యదర్శిగానున్న శ్రీ గురుదాస్ ఐ. ఏ. ఎస్.ను గవర్నరుకు కార్యదర్శిగా నియమించారు.

హైదరాబాదు, కెమికల్స్—ఫర్టిలైజర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ ఏ. ఎం. సూర్యనారాయణమూర్తి వ్యవహరించే కాలాన్ని అక్టోబరు 1963 వరకూ పొడిగించారు.

చక్కెర సహకార సంస్థల సంఘానికి అధ్యక్షుడుగా ఆర్థికశాఖ కార్యదర్శి స్థానే ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శిని ప్రభుత్వం నియమించింది. సహకార చక్కెర కర్మాగారాల సంఘ ఒక అధికారి సహకార కర్మాగారాల ప్రతినిధులతో ప్రాంతీయ వారీగా తరుచు సమావేశాలు జరుపుతూ ఉండాలనీ, ప్రతి చక్కెర కర్మాగారంలోనూ ఆరువారాలకొకసారి అయినా ఈ అధికార ప్రాంతీయ సమావేశం జరపాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం ప్రతి నెలా సమావేశం అవుతున్న, మండలి ఇక నాలుగు నెలలకొకసారి సమావేశమవుతుంది. (ప. ని.)

బర్మాలోని ఒక పట్టణం తిరుగుబాటుదారుల వశం

రంగూన్, ఆగస్టు 16—మిట్కీనా నగరానికి ఉత్తరంగా 132 మైళ్ళ దూరంలోని సంప్రభూం పట్టణాన్ని ఈ నెల 8 వ తేదీ కాచిన్ తిరుగుబాటుదారులు స్వాధీనపరచుకొనినట్లు, అయితే దాన్ని విడిపించటానికై ప్రభుత్వ సైనిక దళాలు ప్రయత్నించినట్లు "నేషన్" అనే ఒక ఆంగ్ల పత్రిక నేడు ప్రచురించింది.

బొంబాయి సమ్మెలో కేంద్ర జోక్యం లేదు

లోక్‌సభలో శ్రీ శాస్త్రి వెల్లడి: సమ్మె విరమణకు విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 18— **బొంబాయి నగరం సమ్మెలో కేంద్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకోవాలన్న ప్రతిపక్షాలు నేడు లోక్‌సభలో ప్రకటించిన కోర్కెను దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తిరస్కరించారు.**

బొంబాయి కార్మికులు - సమ్మె ఉపసంహరించుకొని చర్చలు - సంప్రతింపుల పంథా అనుసరించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూ శ్రీ యస్. ఎం. బెనర్జీ ప్రవేశపెట్టిన తీర్మానానికి, ఇతర సభ్యుల అనేకుల ప్రశ్నలకు శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ, సమ్మె పరిస్థితిపై తను మహారాష్ట్ర ముఖ్యమంత్రితో సంభాషించినట్లు చెప్పారు. తనకు తెలిసినంతవరకు సమ్మెదారుల ప్రతినిధులను కలుసుకొని వారి కోర్కెలను గూర్చి చర్చించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.

ప్రజలకు సమ్మె చాల ఇబ్బంది, అసౌకర్యం కలిగించడం వల్ల అది ఎంత త్వరగా ముగిస్తే అంతమేలు అని అన్నారు.

బొంబాయి కార్మికులు సమ్మె విరమించి చర్చలు—సంప్రదింపులపంథా అనుసరించాలని విజ్ఞప్తిచేశారు. తన అభిప్రాయంలో సమ్మె విషయాన్ని నగర పాలక సంఘానికి, రాష్ట్ర ప్రభుత్వానికి వదలి పెట్టడం ఉత్తమోత్తమం అని, వారు తగిన చర్యలు తీసుకొని సంతృప్తికరంగా వ్యవహరించగలరని విశ్వసించవచ్చునని పేర్కొన్నారు.

బొంబాయిలో అలాంటి పరిస్థితి ఏర్పడడం అత్యంత శోచనీయ విషయమని, పరిస్థితి ఎప్పటికి అప్పుడు మారుతున్నదని, వివరాలలోకి పోవడం తనకు ఇష్టంలేదని శ్రీ శాస్త్రి చెప్పారు. నగర పాలక సంఘ సిబ్బంది కోర్కెలను పూర్తిగా ఆమోదిస్తే రు. 2 కోట్లు ఖర్చు అదనంగా అవుతుందని అన్నారు. క్రిందటి ఏడాది జూలైలో సిబ్బంది కరువుభత్యం రు. 10 చొప్పున పెంచినందు వల్ల రు. 2 కోట్లు అదనపు ఖర్చు అవుతున్నదని చెప్పారు.

ఇప్పటివరకు బొంబాయిలో 600 మందిని అరెస్టుచేసి నిర్బంధించినట్లు శ్రీ శాస్త్రి వెల్లడించారు.

శ్రీ యస్. ఎం. బెనర్జీ ప్రశ్నకు దేశీయాంగ మంత్రి సమాధానమిస్తూ, సమ్మె సందర్భంగా అరెస్టుచేసిన వారి విడుదల విషయమై మహారాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఏమీ ఇవ్వలేదని చెప్పారు.

శ్రీ వాజ్‌పేయ్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ శాస్త్రి, సమ్మె విరమించునట్లు శ్రీ వాజ్‌పేయ్ కమ్యూనిస్టు సభ్యులు కార్మికులకు నచ్చచెప్పాలని విజ్ఞప్తి చేసినప్పుడు సభ వారు హర్షధ్వానాలు చేశారు.

ఇది (సమ్మె) చాలా తీవ్రమైన విషయం. సభ్యులు ఆ సంగతి గ్రహించనందుకు తను చాల చింతిస్తున్నట్లు శ్రీ శాస్త్రి చెప్పారు.

ఒక ప్రతిపక్ష సభ్యుడు: ఆ విషయం మీరు గ్రహించడం లేదు.

శ్రీ శాస్త్రి: మేము పూర్తిగా గ్రహించాము. నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, నగర పారిశుద్ధ్యం పనులు ఆగిపోవడం అంటే లక్షలాది ప్రజలు జీవితాలతో చెలగాటం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవలసి వచ్చింది. అయినప్పటికీ కార్మికప్రతినిధులతో చర్చలకు వారు కాదనడం లేదు.

వాయిదా తీర్మానాలకు అనుమతి నిరాకరణ

నిన్న లోక్‌సభలో బొంబాయి సమ్మెను వాయిదా తీర్మానాల ద్వారా చర్చకు తీసుకొని వచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించడంతో దాదాపు కల్లోల పరిస్థితి ఏర్పడింది.

వాయిదా తీర్మానాలకు ఉపసభాపతి అనుమతించ లేదు.

ఉపసభాపతి ఉత్తర్వును కాదని సోషలిస్టు సభ్యుడు శ్రీ రాంసేవక్‌యాదవ్ ప్రసంగిస్తుండగా, ఉపసభాపతి హెచ్చరిస్తూ వాయిదా తీర్మానం విషయంమై ఆయన మాటలను రికార్డులనుండి తొలగించాలని ఉత్తర్వు చేశారు.

కృష్ణమ్మకోనవద్ద రైలుకు బస్సు ఢీ

17 మందికి గాయాలు

మద్రాసు ఆగస్టు 18— ద్రోణాచలం—గుంతకల్లు మార్గంలోని కృష్ణమ్మకోన వద్దగల ఒక రైలుగేటువద్ద రైలు ఇంజను, రైలు పెట్టెకు ప్రభుత్వ రవాణాశాఖ బస్సు ఒకటి ఢీకొని బస్సు డ్రైవరుతో సహా 5 గురికి తీవ్రమైన గాయాలు తగిలినవి. మరి 12 మందికి స్వల్పమైన గాయాలు సంభవించినాయి. ఈ విధంగా తీవ్రమైన గాయాలు తగిలిన వారందరినీ చికిత్సకై కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. మిగిలినవారికి ప్రథమ చికిత్స చేశారు.

హైదరాబాదులో స్వర్ణకారుని మృతి

హైదరాబాదు, ఆగస్టు 17—హైదరాబాదు సోనీ 50 ఏండ్ల వయస్సుగల స్వర్ణకారుడు ఆత్మహత్య చేసుకొనినట్లు తెలుస్తున్నది.

ఈ స్వర్ణకారుని దుకాణంలో సుమారు వెయ్యిమంది స్వర్ణకారులు పాల్గొన్నారు. వారందరికీ స్వర్ణ కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. గోవిందాచారి నాయకత్వం వహించారు. స్వర్ణకారుల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తెచ్చే నిమిత్తం ఈ ఊరేగింపు ఏర్పాటు చేశామని శ్రీ గోవిందాచారి అన్నారు.

వేతనాలు ఇవ్వలేదని పంతుళ్ళ సమ్మె

విశాఖపట్నం, ఆగస్టు 18—విశాఖపట్నంలో, ఎ. వి. ఎన్. కళాశాలకు సంబంధించిన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు గత మార్చి వేతనాలు, నూతన వేతనాలకు సంబంధించిన బకాయీలు చెల్లించనందున పాఠశాలలో పని చేయకుండా నిశ్చయించారు. కానీ కళాశాల ప్రిన్సిపాలు తీసుకున్న చర్యలు, ఇచ్చిన హామీల ఫలితంగా ఉపాధ్యాయులందరూ తిరిగి తరగతులలో బోధనలు ప్రారంభించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యాసంస్థకు సంబంధించిన గ్రాంటులను సకాలంలో చెల్లించనందున ఉపాధ్యాయుల వేతనాలు చాలవరకూ బకాయీలు నిలిచిపోయినవని కళాశాల ప్రిన్సిపాలు అన్నారు.

టెండర్లు

సెక్కలు పెంటాలకి 5'×9'×150 మరియు 5'×8'×150 గేజి ఆకృతిలో సంచులు సప్లయి చేయుడానికి టెండర్లు కోరబడుచున్నవి.

డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
చిత్తూరు ఈస్టు, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)
టెండరు నోటీసు

నం. 4/సిసి 1/63—64. తేది 13—8—63

దిగువ పనికి సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నం. 1 నాగార్జునసాగర్ డాం, హిల్‌కాలనీ, విజయపురి నార్తు పోస్టు, నల్లగొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 18—9—63 సా.4 గం. వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంటు, లేదా ఏ ఇతర స్టేట్, రిజిస్టర్డు (ఏ) తరగతి కంట్రాక్టర్ల నుండి తీసుకొనబడి అదే రోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండర్లు అంగీకరించు అథారిటీ ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని, అన్ని టెండర్లు గాని నిరాకరించుటకు పూర్తిహక్కు కలిగి యుండును.

టెండర్లు, షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్లు ఆయన ఆఫీసు నుండి ఆఫీసు వేళలలో 20—8—63 నుంచి సెట్టు 1కి రు. 10.20 న. పై. వంతున పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

గ్రానైట్ రబుల్ (నలరాయి మురం) తయారుచేసి సప్లయిచేయుట.
ధరావత్తు సొమ్ము డిపాజిట్టు
మొత్తం 10,000 యూనిట్లకు రు. 7,500.
కంట్రాక్టు కాల పరిమితి: ఒక సంవత్సరం.
కంట్రాక్టు స్వభావం: కె2 ఫారం (పీస్‌వర్కు)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)
టెండరు నోటీసు

నం. 3/సిసి 1/63—64. తేది 9—8—63.

దిగువ పనికి సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నం. 1, నాగార్జునసాగర్ డాం, హిల్ కాలనీ, నల్లగొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 18—9—63 సా. 4 గం. వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంటు లేదా ఏ ఇతర స్టేట్ రిజిస్టర్డు (ఏ) తరగతి కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి అదే రోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండరు అంగీకరించు అథారిటీ ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరు గాని, అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు పూర్తి హక్కు కలిగియుండును.

టెండరు షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్లు ఆయన ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో 20—8—63 నుంచి సెట్టు 1 కి రు. 10—20 న. పై. వంతున పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

1. నాగార్జునసాగర్ డాం ఎత్తు చేయుటకు అక్కడక్కడ రబుల్ మేసనరీ వేయుట.
ధరావతు సొమ్ము డిపాజిట్టు మొత్తం రు. 10,000.
కంట్రాక్టు కాల పరిమితి: ఒక సంవత్సరం.
కంట్రాక్టు స్వభావం: కె. 2 ఫారం, (పీస్‌వర్కు).

నోటిఫికేషన్

C.R. NO: 18097/Ex/63-II
Dated: 12—8—1963.

6—8—'63 తేది నోటిఫికేషనుకు పాక్షిక సవరణగా ప్రజలకు యిందుమూలమున తెలియ పరచున దేమనగా, కృష్ణా జిల్లాలో 1.10.63 నుండి 30—9—'64 వరకు తీపికల్లు షాపుల వేలం కార్యక్రమం దిగువ తెలిపిన ప్రకారం జరుగును.

28,29 ఆగస్టు 63: బందరు (చిలకలపూడి)
2, 3 సెప్టెంబరు 1963 : విజయవాడ.

తీపికల్లు షాపులు, కృష్ణా కలెక్టరు గారిచేగాని, ఆయన పరోక్షములో ఆయన నామినీచేగాని పై తేదీలలో ఉ. 11 గం. లకు వేలం వేయబడును.

2. బందరు విజయవాడలలో వేలం జరుగుషాపుల గురించిన వివరములు, షాపులు తెరువబడు ప్రదేశముల గురించిన వివరములు, పాట పెట్టదలచిన వారు అనుసరించవలసిన షరతులువగైరా కృష్ణా కలెక్టరు ఆఫీసులోను, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్, గుంటూరు డిస్ట్రిక్టు ప్రొహిబిషన్ ఆఫీసరు కృష్ణా, కృష్ణా జిల్లాలోని రివిన్యూ డివిజనల్ ఆఫీసర్లు తహశీలుదార్ల ఆఫీసులలోను లభించును. వాటిని ఆఫీసు వేళలలో తెలుసుకొనవచ్చును.

కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్,
రివిన్యూబోర్డు, ఎక్సైజు అండ్ ప్రొహిబిషన్,
హైదరాబాద్ 12—8—'63.

దక్షిణ రైల్వే
నోటీసు

గుంటూరు రైల్వే స్టేషనులో పండ్లు, పూవులు, బీడీలు, సిగరెట్లు వగైరా, సోడావగైరా పానీయములు, బిస్కట్లు కన్ఫెక్షనరీ, పాన్ బీడాలు అమ్మడానికి లైసెన్సీలుగా ఉండగోరు వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. కంట్రాక్టు కాల పరిమితి: 3 సం.లు.
2. సాలీనా లైసెన్సు రుసుము: రు. 5,500. ఇది రైల్వేవారి నిర్ణయం ప్రకారం అప్పుడప్పుడు సవరించబడుచుండును.
3. సెక్యూరిటీ డిపాజిట్టు రు. 5,500 లైసెన్సు రుసుముతో చెల్లించవలెను. సెక్యూరిటీ డిపాజిట్టుమీద వడ్డీ యివ్వబడదు. కంట్రాక్టు తృప్తికరంగా నెరవేర్చిన తరువాత ఇది వాపసు చేయబడును.
4. నీటికి, ఎలెక్ట్రిసిటీకి వాడుకున్నంతమేరకు రైల్వేవారిచే నిర్ణయింపబడిన రేటు ప్రకారం ఛార్జీలు అదనంగా చెల్లించవలెను.
5. ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్టు దరఖాస్తుతో జతపరచి పంపవలెను. లేనియెడల దరఖాస్తులు పరిశీలించబడవు.
6. దరఖాస్తుదారు షెడ్యూల్డు కులానికి, తెగకు చెందిన విషయమున్నా లేదా, షెడ్యూల్డు కులం లేదా తెగకు సంబంధించిన కో-ఆపరేటివ్ సొసైటీలకు చెందిన విషయమున్నా లేదా నిజమైన పనివారి (కేటరింగు)కు సంబంధించిన రిజిస్టర్డు కో-ఆపరేటివ్ సొసైటీలకు చెందిన విషయమున్నా, నిర్దిష్టంగా దరఖాస్తులో తెలుపవలెను.
7. దరఖాస్తులు 31—8—63 సా. 5గం. వరకు తీసుకొనబడును.
8. దరఖాస్తుగల కవరు మీద "గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారం స్టాలు కంట్రాక్టుకు" అని సూపర్ స్క్రైబ్‌చేసి—సీలుచేసి, విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) అడ్రసుకు పంపవలెను.
9. అసంపూర్తి వివరములు పంపినచో అవి దరఖాస్తుదారులను అనర్హులుగా చేయును.
10. ఇంకను వివరములు కావలసినచో దయచేసి గుంటూరు స్టేషన్‌మాస్టరు నుండి తెలుసుకొనండి.

డివిజనల్ సూపరింటెండెంట్,
డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫీసు
(కమర్షియల్)
విజయవాడ, 13—8—63.

నోటిఫికేషన్

విజయవాడలో 1963—64 లో వాల్వ్ వర్కర్లకు ప్రొడక్షన్—కం—ట్రెయినింగ్ సెంటరులో శిక్షణ పొందే నిమిత్తం దరఖాస్తులు కోరబడుతున్నవి.

1—9—63 నుండి 11 నెలలవరకు మౌల్డింగు, కాస్టింగ్‌లో 12 మంది అభ్యర్థులకు శిక్షణ యివ్వబడును. సెలెక్టు అయిన అభ్యర్థులకు శిక్షణ కాలంలో ఒక్కొక్కరికి రు. 30—స్టయిపెండు యివ్వబడును.

అర్హతలు: అభ్యర్థులు మంచి శరీర పుష్టి కలిగిఉండి 18, 25 సం. ల మధ్య వయస్సు కలిగివుండవలెను. తెలుగు వ్రాయనూ, చదువనూ తెలిసి వుండవలెను. ఇంకనూ హెచ్చు అర్హతలు కలిగి ఉండి ఈ పని చేస్తున్న కుటుంబములకు చెందిన వారికి ప్రాధాన్యమివ్వబడును.

పూర్తి వివరములతో దరఖాస్తులు అసిస్టెంట్ డైరెక్టర్, ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, విజయవాడ—2కు 22—8—63 సా. 5 గం. లోగా చేరవలెను. అభ్యర్థులు విజయవాడకు తమ స్వంత ఖర్చులతో సెలెక్షనుకు, ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

దరఖాస్తులలో తెలుపవలసిన వివరములు

1. అభ్యర్థి పేరు, అడ్రసు.
2. పుట్టిన తేది.
3. తండ్రిపేరు, వృత్తి, లేదా పని.
4. సాధారణ విద్యార్హతలు.
5. ఈ పనిలో యిదివరకు గల ఏదైనా అనుభవము.

షరా:—ఏ సందర్భంలోనైనా దరఖాస్తులను హైదరాబాద్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డైరెక్టర్ అడ్రసుకు పంపకూడదు.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్.

ఆంధ్రప్రదేశ్ హైవేస్ డిపార్టుమెంటు
చిట్ టెండరు నోటీసు నం. 32

సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారి ఆఫీసు,
హైవేసు, ఏలూరు.

4—9—63 తేది బుధవారం సాయంకాలము 3—30 గం. వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, హైవేస్, ఏలూరువారి ఆఫీసులో యీ దిగువ సుదహరింపబడిన పనికి సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ఆ రోజు సాయంకాలమునవే 3—40 గం. ల కు టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు 21—8—63 తేది. నుండి 3—9—63 తేది వరకు ఆఫీసు పనివేయు దినములలో యీ క్రింద సుదహరించబడిన టెండరు ఖరీదు ఆ డివిజన్ ఇంజనీరువారి పేర '3లెటర్ రెమిటెన్సెస్‌కు' (ట్రెజరీచలానాకట్టి) దరఖాస్తు పెట్టినవారలకు యివ్వబడును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు. లంప్ సమ్ పద్ధతిమీద కంట్రాక్టు నిర్ణయించబడును. ఏ టెండరైనను కారణము తెలుపకయే నిరాకరించబడవచ్చును.

స్పెషల్ రిపేర్సు, విడుగ్రోలు చందోలు రోడ్డు ఎం. 19/5 టు 23/0
ఇంజనీరు డివిజనల్ ఇంజనీర్,
హైవేసు, గుంటూరు.
టెండరు షెడ్యూలు ఖరీదు:రు. 15—30
ప్రథమ ధరావతు సొమ్ము: రు. 5,000
పని పూర్తిచేయు కాలము: 6 నెలలు.

(సం) ఎ. ఆర్. సత్యనారాయణరావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్.,
హైవేసు, ఏలూరు.

పలకను
దీర్ఘకాలం సంరక్షించు
పెయింటు
షాలిమార్
వుడ్‌కోట్





ప్రత్యేకంగా తయారుచేయబడి వాడుటకు సిద్ధపరుపబడిన షాలిమార్ వుడ్‌కోట్ అన్నిరకముల పలక వస్తువులకు లక్షణమైన పెయింటు — ఇంటిలోపల బైటగూడ. తేమను లోనికి చొరనీయక, షాలిమార్ వుడ్‌కోట్ గట్టిగానుండి, మెరుస్తూ, దీర్ఘకాలం మన్నే తొడుగు నేర్పరుస్తుంది. దీనిలోని ఒక ప్రత్యేక వార్నిషు పదార్థంవలన పెట్ట పల్లములు రానీయక చాలాకాలం సంరక్షిస్తుంది. ఇది 26 వేర్వేరు రంగులలో దొరకుతుంది.

షాలిమార్ పెయింట్స్
A MEMBER OF THE COURTAULDS GROUP
SPW 1039

మాయా
మాయా
సబ్బు వాడిన మీకు
ఆహ్లాదము కలుగును

మృదువైన మరియు సమృద్ధియగు
నురుగును సున్నితమగు
పరిమళముగల మాయా

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, బొంబాయి

సంగ్రహ ప్రకటనలు

కావలెను

శ్రీ సింహాచలం దేవస్థానంలో బస్సు డ్రైవర్ పోస్టు ఒకటియున్నూ, స్టెనో టైపిస్టు పోస్టు ఒకటియున్నూ ఖాళీలు యున్నవి. సదరు పోస్టులకు అనుభవము కలిగిన ఆసాములు దరఖాస్తులు యీ నెలాఖరులోగా పంపవలెను. ఇంటర్వ్యూకు పిలిచినచో ఖర్చులు దరఖాస్తుదారులే భరించవలెను.

డ్రైవర్ పోస్టుకు జీతం, కరువుభత్యం కలిపి రూ. 80—5—125.

స్టెనో టైపిస్టుకు జీతం, కరువుభత్యం కలిపి రూ. 125—

కార్యనిర్వాహకాధికారి, సింహాచలం, వాల్తేర్ ఆర్. ఎస్.

పూర్ణానంద విలాస్ ధర్మసత్రంకు కోర్టు వ్యవహారములు, అక్కౌంట్సు తెలిసిన గుమాస్తా కావలెను. వివరములకు.

కొత్తా సుబ్బారావు, మేనేజింగ్ ట్రస్టీ, పూర్ణానందంపేట, విజయవాడ—3

అప్పులు

వేము తాకట్టు లేకుండ, నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకై ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి :
Citizen Traders (A.P.), Bombay-54.

ప్రకటనలు

గుల్బర్గా (మైసూరు స్టేట్)లో ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, స్క్రీనులను తన స్వంత బాధ్యతపై విక్రయించుటకు మిస్టర్ బలకామ్‌శేషగిరిరావు, స్టూడెంట్సుమార్టు, జగత్ మెయిన్‌రోడ్డు, గుల్బర్గావారిని మా ఏజంటుగా 15—8—63 నుండి నియమించినాము.

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రప్రభ లిమిటెడ్, చిత్తూరు.

చెల్లూరుగ్రామ పంచాయతీ

తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా, చెల్లూరు గ్రామ పంచాయతీకి ఈ దిగువ అయిటములు సప్లయిచేయుటకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే 29—8—63 తేదీ మధ్యాహ్నం 3 గం. ల వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. సదరు సీల్డు టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 4 గం. లకు తెరువబడును. అయిటము ఎదురుగా చూపబడిన మొత్తము డిపాజిట్టుచేసి టెండర్లు పెట్టవలెను. డిపాజిట్టు లేని టెండరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారిచే నిరాకరించబడును. వివరములు పంచాయతీ ఆఫీసులో అడిగి తెలుసుకొనవచ్చును.

1. ఒంటెద్దుతో లాగబడు చెత్తబండి (రబ్బరు టైర్లు) సప్లయి చేయుట. డిపాజిట్టు రు. 25—లు
2. ఒక చేతు బిరువా. డిపాజిట్టు రు. 10—లు

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఏజెంటు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమిషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:
The National Trading Corporation, Post Box No. 103, Sivakasi.

1964 ఆఫ్‌సెట్ కాలెండర్సు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమిషను. ఖర్చు ఉచితంగాహిందీభాషలో ముద్రించివ్వగలం.
The Eagle Calendar Co., Patti St., Sivakasi.

టెండరు నోటీసులు

వెంకటాపురము పంచాయతీ సమితి

ఖమ్మంజిల్లా వెంకటాపురము పంచాయతీ సమితి కార్యాలయమునకు 4000 బంగినపల్లి, 1000 చెరుకురసము, 1000 గోవా, 100 కలక్టరు, 1000 పంచదారకలశము, వెరశి 8000 గజము ఎత్తుగల అంటు మామిడి మొక్కలు సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు 20—8—63 సాయంత్రం 4 గంటలలోగా యీ దిగువ సంతకము చేసిన వారివద్ద రు.25—ధరావత్తు చెల్లించి దాఖలు చేయవలయును.

(సం) ఆ సూర్యనారాయణ, బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు, వెంకటాపురము పంచాయతీ సమితి, ఖమ్మం జిల్లా.

టెండర్లు

తాడేపల్లి పంచాయతీ, గుంటూరుజిల్లా.

ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే ది 24—8—63 తేదీ సాయంకాలము 3 గంటలవరకు పంచాయతీ ఆఫీసు నందు స్వీకరించబడును. టెండర్లు అదేరోజు సాయంకాలం 3—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారములు, ఫారము 1టికి రూ. 1—00 చెల్లించి పొందవచ్చును.

పనుల వివరము: (1) శ. ఎన్.టి. రోడ్డు ప్రక్క బసుస్టాండు వద్ద పేసింజరు షెడ్డు నిర్మాణం: ఎస్టిమేటువిలువ: రు.2,800—లు. టెండరు డిపాజిట్టు రు. 140—లు. (2) ఒక పరంబావి, రెండు నీళ్ల పంపులు ఏర్పాటు చేయుట. ఎస్టిమేటు విలువ రు. 2150—లు. టెండరు డిపాజిట్టు రు. 110—లు. (3) 3 రోడ్డు పనులు ఎస్టిమేట్లు విలువ రు. 850—లు. టెండరు డిపాజిట్టు రు. 50—లు. (4) స్టీలు కుర్చీలకు కొటేషనులు అదే రోజు సాయంకాలం 4 గంటల వరకు తీసుకొనబడును.

(సం) సి. రాఘవరావు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

రేడియో

(మంగళవారం, ఆగస్టు 20)

తెలుగులో వార్తలు : ఉదయం 7; మధ్యాహ్నం 1-50; సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు : ఉదయం 8; మధ్యాహ్నం 1-30; రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ-వివరణ, 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 [illegible] సంగీతం, 7—20 సంగీత శిక్షణ 7—30 సుగమసంగీత్, 7—45 [illegible], 8—00 ఆం. వా., 8—15 విజయవాడ రిలే, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు మన సహజ సంపద గనుల నుంచి. [illegible], 12—10 [illegible], 12—30 [illegible], 1—00 [illegible] (విజయవాడ నుండి రిలే), 1—30 [illegible], 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 [illegible], 6—15 ప్రస్తుతాంశం, 6—20 సుగమ సంగీత్, 6—30 నగరవాసులకు, 7—00 తె. వా., 7—15 [illegible], 7—45 రేడియో వార్తాపత్రిక, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 వీణ: నిలయవిద్వాంసులు, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 విశ్వవిద్యాలయాలకు (విజయవాడ నుండి రిలే), 10—00 ప్రభాత్ ఖయాల్, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వీణ: నిలయవిద్వాంసులు, 2—00 వాతావరణ సూచన, వార్త కథనం, సాయంకాలం: 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి (వ్యవసాయం, ధరలు, వాతావరణం), 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 [illegible], 9—25 [illegible], 10—25 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

257.1 మీటర్లలో ఉదయం: 6—30 [illegible], 6—35 ప్రవచన విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: నారాయణదాస్ కీర్తనలు, వి. వి. రఘునయ్య భాగవతార్, చల్లా కృష్ణమూర్తి శాస్త్రి, సంగీతాచా సత్యనారాయణమూర్తి, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 [illegible], 7—20 చతురంగం—కదంబ కార్యక్రమం, 7—30 ఎ. కణ్ణన్, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు: 8—30 వి. లక్ష్మీనరసమ్మ: వీణ, 11—30 [illegible], 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12—10 [illegible], 12—20 వాద్యసంగీతం, 12—30 [illegible], 1—00 వనితావాణి—(స్త్రీల కార్యక్రమం), 1—30 లలిత సంగీతం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 [illegible], 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం: 7—30 [illegible], 8—00 [illegible], 8—30 ఫిల్మ్ సంగీతం, 9—00 ఆం. వా., 9—25 కొత్తపాటలు, 10—00 [illegible], 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 సంగీతగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—55 [illegible] సంగీతం, 8—00 [illegible], మధ్యాహ్నం: 12—30 మధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం: 5—30 వి. ఎస్. సుబ్బలక్ష్మి, 6—05 [illegible] వార్తలు, 7—30 చిత్రగానం, 8—55 విరామ సంగీతం, 9—00 సంగీతమాల, 9—15 దేశభక్తి పాటలు (హిందీ), (9—30నుండి 10—30 వరకు [illegible]), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 [illegible], 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 [illegible] సంగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—35 వి. ఎస్. సుబ్బలక్ష్మి, 7—00 తె. వా., 7—15 [illegible], 9—00 ఆం. వా., 9—45 సంగీతామృతం: కె. ఎస్. నారాయణస్వామి: వీణ, 10—30 ఆం. వా., 10—35 ఇటీవల నగరంలో జరిగిన ఉర్దూ [illegible], 12—00 ప్రసార సమాప్తి, జనగణమన.

దేశంలో బంగారులేని ఆభరణాల ప్రదర్శనలు

చేతిపరిశ్రమల ద్వారా రు. 160 కోట్ల సరుకు తయారు చేస్తారు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17—ప్రజలకు బంగారంపై మోజు తగ్గడానికి బంగారు ఆక్కర్లేనియట్టి ఆభరణాలను తయారుచేసి ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నామని చేతిపరిశ్రమల ద్వారా దేశంలో ఏటేటా రూ 160 కోట్ల సరకులు ఉత్పత్తి అవుతున్నవని భారత చేతిపనుల మండలి కార్యదర్శి శ్రీ ఎల్. సి. జైన్ తెలియచేశారు.

హైదరాబాదులో ఏర్పాటైన భారత చేతిపనుల మండలి ప్రదర్శనను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ సంజీవరెడ్డి ఈ క్రింది విధంగా అన్నారు:— మనం విదేశమారక ద్రవ్యాని హెచ్చుగా సంపాదించే నిమిత్తం చేతి పరిశ్రమలను ఇతోధికంగా ప్రోత్సహించవలసి ఉంది. గత 100 సంవత్సరాలుగా దేశంలో చేతిపనులకు ఏలాటి ప్రోత్సాహం లేదు. ప్రస్తుతం ఈ పరిశ్రమ ప్రాధాన్యాన్ని గ్రహించి కేంద్రం ఒక అభివృద్ధి మండలిని స్థాపించింది. ప్రపంచంలోని ఇతర చేతి సరకులకన్నా ఆంధ్రప్రదేశ్‌లో తయారు అవుతున్న సరకులు చాల మన్నికగా ఉన్నవి. ఈ చేతి సరకులు మన ప్రాచీన నాగరికతకు నిదర్శనాలు. చేతి పరిశ్రమలో పాత పద్ధతులు పోతే కొనసాగించకుండా నూతన విధానాలను ప్రవేశపెట్టవలసి ఉంది. చేతి పరిశ్రమలను గురించి ప్రోత్సహించాలన్నఅభిప్రాయాలు సరైనవి. చేతి వృత్తులమండలి హెచ్చుగా ధనాన్ని వ్యయంచేసే పట్ల వేలకొద్ది పనివారికి ఈ వృత్తిలో తర్ఫీదు ఇవ్వడానికి వీలు ఉన్నది. ఈ సరుకులన్నింటికీ ప్రస్తుతం మార్కెట్టింగ్ సౌకర్యాలు లోపమై ఉన్నవి.

చేతివృత్తుల అభివృద్ధికి అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ చాల కృషి చేస్తున్నందుకు అభినందిస్తున్నాను.

చేతి వృత్తులలో పురాతనంగా వస్తున్న నైపుణ్యం ప్రధానంగా ఉన్న కార్మికులు పట్టణాలలో పరిశ్రమను సాగించాలని శ్రీమతి చటోపాధ్యాయ అన్నారు.

అన్నిరంగాలలోనే చేతివృత్తులనుకూడా సహకారంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయపడుతున్నదని, మన రాష్ట్రంలో చేతి సరకులని చౌకగా తయారుచేసే పారిశ్రామికవేత్తలను చూడాలని రాష్ట్ర పరిశ్రమలశాఖమంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య అన్నారు.

మనదేశంలో 16 లక్షల కుటుంబాలు చేతివృత్తులపై జీవిస్తున్నాయని తృతీయ ప్రణాళిక కాలానికి చేతి పరిశ్రమ ఉత్పత్తికి రూ 160 కోట్లకు పెంచాలని తీర్మానించుకొన్నామని, సాలీనా రూ 22 కోట్ల విలువగల సరకులు విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని శ్రీ ఎల్. సి. జైన్ తెలియచేశారు. భవిష్యత్తులో చేతివృత్తుల అభివృద్ధికి హెచ్చుగా ధనం కేటాయించాలని ప్రణాళికా సంఘంని కోరామని ఈ పరిశ్రమలో ఆధునిక పనిముట్లను హెచ్చుగా ప్రవేశపెట్టవలసి ఉన్నదని ఇందుకు రూ 18 లక్షలు కావాలని శ్రీ జైన్ అనారు.

భవిష్యత్తులో బొంబాయి, కలకత్తాలలో వాలే చేతివృత్తి సరకుల గిడ్డంగులను ఏర్పాటు చేస్తామని హైదరాబాదులో కూడా ఇటువంటి విక్రయకేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలియచేసిందని వారన్నారు.

అలంకరణకు బంగారుకన్నా హెచ్చుగా ఆకర్షణీయంగా ఉండే సరకులు హెచ్చుగా ఉన్నాయని బంగారుపై మోజు తగ్గించడానికిగాను బంగారు కాని ఆభరణాల ప్రదర్శనను దేశం మొత్తంమీద హెచ్చుగా ఏర్పాటు చేయనున్నామని వారన్నారు. 22 ఏళ్లలో బంగారం లేని ఆక్కర్లేనియంగా చేసి విదేశాలకు ఎగుమతి చేసేందుకు హెచ్చుగా మారకద్రవ్య సంపాదించే పథకానికి కేంద్రం తన సమ్మతి తెలియజేసిందని కూడా వారన్నారు. చేతివృత్తి పరిశ్రమలో ఉత్పత్తి పెరగడానికి సాయపడే తీసుకోవలసిన చర్యలను గురించి రెండురోజులు జరుగనున్న ఈ సమావేశంలో చర్చలు జరుగగలవని వారన్నారు.

ఈ సమావేశాలకు భారత చేతివృత్తుల మండలి 35 మంది సభ్యులపైకి 32 మంది హాజరైనారు. ప్రత్యేక ఆహ్వానంపై రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి హాజరైనారు.

బట్టల ధరల వృద్ధికై ప్రతిపాదన

త్వరపడినిర్ణయాలుచేయరాదని పార్లమెంటు-సంఘ నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 17—ప్రస్తుతం దేశంలో అన్ని రకాల సరకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నందున బట్టల ధరలను కూడా పెంచాలని మిల్లుల పాత్రశాధికులు చేస్తున్న ప్రతిపాదనపట్ల త్వరపడి ఏలాటి నిర్ణయాలు చేయటం ప్రమాదమని పార్లమెంటు కాంగ్రెసుపక్ష ఉపసంఘం ఒక సూచన చేసింది.

గత కొద్ది మాసాలుగా ధరలు పెరుగుతున్నందున ప్రభుత్వం త్వరపడి ధరలను పెంచరాదని ఇందుపై అంతిమ నిర్ణయాలు చేయబోయేముందు అంతరంగిక వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షాతో సంప్రదించాలని తీర్మానించుకొన్నారు.

ఈ సమావేశానికి కేంద్ర ప్రభుత్వం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా కూడా హాజరైనారు. ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడానికి తీసుకోవున్న తాత్కాలిక ఖర్చుపట్ల ప్రణాళికా సంఘం, కేంద్ర వ్యవసాయశాఖ ఒక ఒప్పందం [illegible] వారన్నారు.

దేశంలో హెచ్చుగా చౌక ధాన్యపు గిడ్డంగులు, సహకార సంస్థలను ఏర్పాటుచేస్తూ, ఆహార ధాన్యాలను అక్రమంగా నిల్వచేసే అధికలాభాలు గడిస్తున్నవారిపైని రక్షణపట్ల క్రింద చర్యలు శిక్షించాలని తీర్మానించినట్లు మంత్రి అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ రేషనింగ్, కంట్రోళ్లు పెట్టదలచుకోలేదని వారన్నారు.

ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం

రాజమండ్రి, ఆగస్టు 17—ధవళేశ్వరం ఆనకట్టపై గోదావరి నీటిమట్టం 7.8 అడుగులకు పెరిగింది. మొన్నటికన్నా నీటిమట్టం 4 అడుగులు పెరిగింది. గోదావరి రైల్వే వంతెనవద్ద నీటిమట్టం 58.4 అడుగులు. ఈ నది ఎగువ ప్రాంతాలుగావున్న దుమ్ముగూడెం, భద్రాచలం, కూనవరం ప్రాంతాలలో నీటిమట్టం రాను రాను తగ్గుతున్నట్లు అధికారవర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది.

నటుని మృతి

ఏలూరు, ఆగస్టు 18—ప్రముఖ రంగస్థల నటుడు, రచయిత శ్రీ తెన్నేటి అప్పారావు ఈ నెల 7వ రాజమండ్రిలో ఆకస్మాత్తుగా మరణించారు. శ్రీ అప్పారావు వయస్సు 55 సంవత్సరాలు. 48 సంవత్సరాల క్రితం అంటే వారి 7వ ఏటనే నాటకరంగంలో ప్రవేశించారు. 1940 లో ఏలూరు "కృష్ణా థియేటర్సు" స్థాపించి అనేక ప్రదర్శనలను రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో ఇచ్చారు.

వీరు వ్రాసిన నాటకాలలో మైరావణ, శాబరీ, విశ్వామిత్ర, భూలోకస్వర్గం, మనభూమి ముఖ్యమైనవి. మైరావణ నాటకం మంచి ప్రచారం పొందింది.

హఠాద్దాడుల నిరోధక చర్యల ప్రతిపాదనలు

రష్యాతో అంగీకారంకోసం అమెరికా కొన్ని పట్టింపులు వదలడానికి సిద్ధం

జెనీవా ఆగస్టు 17—హఠాత్తుగా ఏలాటి దాడులూ జరగకుండా నిరోధించే విషయమై ఒక అంగీకారానికి రావడానికి వీలుగా రష్యా విషయంలో అమెరికా కొన్ని పట్టింపులను వదలుకొనడానికి సిద్ధంగా ఉన్నదని నిన్న ఇక్కడి నిరాయుధీకరణ సమావేశంలో అమెరికా ముఖ్య ప్రతినిధి శ్రీ చార్లెస్ స్టెల్లీ చెప్పారు.

ఈ హఠాద్దాడుల నిరోధక చర్యలుగా 'వ్యోమ పరిశీలన, భూమిపై సంచార పరిశీలక బృందాలు, స్థావ్రతిక రాడార్ కేంద్రాలు, స్థాపన' మొదలైన అమెరికా ప్రతిపాదనలు రష్యాకు అయిష్టంగా ఉంటే అమెరికా సామరస్య సాధనాభిలాషతో వాటి విషయమై "పట్టింపు" వహించకుండా ఉండడానికి సిద్ధంగా ఉన్నదని శ్రీ స్టెల్లీ చెప్పారు.

ప్రపంచ ఉద్రిక్తతను సడలించే నిమిత్తం సమష్టి నిరాయుధీకరణ చర్యలను తీసుకొనే విషయమై చర్చలు జరిగే సమయంలో శ్రీ స్టెల్లీ నిన్న ఇక్కడ ఈ ప్రకటన చేశారు.

దీనితో నిరాయుధీకరణ చర్యలకు రష్యా వారిలంకె

హఠాద్దాడుల నిరోధానికై భూమిపై కొన్ని అదుపు కేంద్రాలను ఏర్పాటుచేయాలన్న తన ప్రతిపాదనకు రష్యా మొదటిసారిగా నిన్న నిరాయుధీకరణ చర్యలతో ముడిపెట్టింది.

జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో ప్రసంగిస్తూ రష్యా ప్రతినిధి శ్రీ సెమ్యోన్ త్సారాప్కిన్, ఈ అదుపు కేంద్రాలు వాటికి తోడుగా కొన్ని నిరాయుధీకరణ చర్యలను కూడా తీసుకున్నప్పుడే హఠాద్దాడులను నిరోధించడంలో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు.

ఈ నిరాయుధీకరణ చర్యల క్రింద, తూర్పు పశ్చిమ జర్మనీలలోని విదేశీ సైన్యాల సంఖ్యను తగ్గించడం, అటుపిమ్మట తూర్పు జర్మనీలోని రష్యా సైనిక కేంద్రాలలో పాశ్చాత్య పరిశీలకులను, పశ్చిమజర్మనీలోని పాశ్చాత్య సైనిక కేంద్రాలలో రష్యా పరిశీలకులనూ నియమించడంకూడా ఒక చర్యగా ఉండాలని ప్రతిపాదించారు.

స్థిరమైన అదుపు కేంద్రాల స్థాపనపై పరిశీలన

వాషింగ్టన్, ఆగస్టు 17—హఠాద్దాడుల నిరోధానికై స్థిరమైన అదుపు కేంద్రాలను స్థాపించాలని రష్యా చేసిన ప్రతిపాదనను "మరింత జాగ్రత్తగా పరిశీలించడానికి అమెరికా సిద్ధంగా" ఉన్నదని విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ విషయంలో ఒక అంగీకారాన్ని కుదుర్చుకొనడానికై కృషిచేయడానికి రష్యా నిజంగానే ఉబలాటపడుతున్నదని మాస్కోలో తాను జరిపిన సంప్రదింపుల వల్ల తనకు విశ్వాసం కుదిరిందని కూడా శ్రీ రస్క్ చెప్పారు.

బ్రిటన్ తపాలా రైలు దోపిడి

దోపిడిసొత్తులో చాలాభాగం పోలీసుల స్వాధీనం

లండన్, ఆగస్టు 17—నిన్న ఇక్కడికి సమీపంలోని ఒక అడవిలో బ్యాంకు నోట్లు కుక్కిపెట్టిన రెండు హోల్డాల్లు పోలీసులకు లభించాయి. ఇవి తపాలా రైలు దొంగతనానికి సంబంధించిన బ్యాంకు నోట్లేనని పోలీసులు సిద్ధాంతీకరించి, దానిపై తమ దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

ఆ అడవిలో తిరుగుతూ ఉండిన ఇద్దరు వ్యక్తులు మొదట ఈ బ్యాంకు నోట్లతో కూడిన హోల్డాల్లను చూసి పోలీసులకు తెలియజేయగా, పోలీసులు వెంటనే అక్కడికి వెళ్ళి వాటిని స్వాధీనపరచుకున్నారు. అక్కడ గస్తీ ఏర్పాటు చేశారు. పోలీసు కుక్కలు అడవిలో దొంగలకోసం గాలించడం ప్రారంభించాయి. ఆ ప్రాంతంలోని ప్రజలను కలుసుకొని పోలీసులు ఈ ధనం విషయమై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఈ హోల్డాల్లలో దొంగతనానికి సంబంధించిన ధనంలో చాలాభాగం ఉండిందని ఒక పోలీసు ఉద్యోగి చెప్పారు.

ఇది ఇలా ఉండగా ఈ దొంగతనం విషయమై మొన్న పోలీసులు అరెస్టు చేసిన ఇద్దరు స్త్రీలను, ముగ్గురు పురుషులనూ ఎనిమిది రోజులు నిర్బంధంలో ఉంచడానికి న్యాయస్థానాల నుండి ఉత్తరువులు లభించాయి. వీరిలో ముగ్గురు లిన్‌స్లేడ్‌లో ఉన్నారు. ఇద్దరు లండన్‌లో ఉన్నారు.

భారతీయులతో అమెరికా పౌరుల సహజీవనం

హైదరాబాదు, ఆగస్టు 17—భారతీయ కుటుంబాలతో కొద్దికాలం నివసించే నిమిత్తం 11 మంది అమెరికన్ విద్యార్థులు ఇటీవల హైదరాబాదుకు వచ్చారు. ఇందులో 6 గురు బాలికలు 5 గురు బాలురు వున్నారు. వారి నివాసానికి అవసరమైన ఏర్పాట్లను ఉస్మానియా విశ్వవిద్యాలయ యువజన సంక్షేమ ఉద్యోగి శ్రీ రాబానీ చూచుకొంటున్నారు. ఈ అమెరికన్ విద్యార్థులు ఆగస్టు 31 వరకూ భారతీయ కుటుంబాలవారితో కలిసిమెలిసి నివసిస్తారు.

ఈ విధంగా ప్రస్తుతం అమెరికాలోని వివిధ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన 70 మంది విద్యార్థులు, భారతదేశంలోని అంతరంగిక కుటుంబ జీవితాన్ని పరిశీలించటానికి వచ్చారు. వారిని జట్లు, జట్లుగా వివిధ విశ్వవిద్యాలయాల క్రింద విభజించి పంపారు.

కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం

చేస్తామని స్పష్టంగా 'ఎవరూ అనలేదు'-నెహ్రూ

ఢిల్లీ, ఆగస్టు 16—కాశ్మీర్ సమస్యపై ఎట్టి మధ్యవర్తిత్వ సూచన అయినా మూడు రోజుల క్రితం తాను లోక్‌సభలో చేసిన సూచన ప్రాతిపదికపై మాత్రమే జరగవలెనని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ వెల్లడించారు.

"ఈ సూచనకు నేను ఒప్పుకొంటానని గాని ఒప్పుకోనని గాని చెప్పేందుకు బ్రిటన్ గాని అమెరికా గాని కాశ్మీర్ మధ్యవర్తిత్వ విషయంలో చేసిన నిర్దిష్టమైన సూచనలేవీలేవు" అని నెహ్రూ తెలిపారు.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌కు ఇంతవరకూ చూపిస్తూవున్న అదనపు సౌకర్యాల నన్నిటినీ ఉపసంహరించామని చెప్పినప్పుడు "భూప్రాంతాల బదిలీల విషయంలో' ఒప్పుకోవచ్చునన్న సూచనల నన్నిటినీ ఉపసంహరిస్తున్నామనే"అర్థం. పాకిస్తాన్‌తో "నిర్యుద్ధ సంధి ఒడంబడికకు" నిత్యం భారతదేశం చేస్తూవచ్చిన ప్రతిపాదన ఇప్పటికి ఎప్పటికి కూడా నిలిచే ఉన్నది అని నెహ్రూ వివరించారు.

చాందా జిల్లాలో వరదలు

పెక్కు-ప్రాంతాల మునక

నాగపూర్, ఆగస్టు 18—వారం, జరిగాత్ వడుతు పరదలవల్ల చాందా పట్టణంలో కొంత ప్రాంతం జలమయమైంది. 2 వేల మందికిపైగా ప్రజలను నివాసాలు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ రెండు నదుల నీటిమట్టాలు నిన్న సాయంత్రం ఇంకా పెరిగాయని, ఇంకా పెరుగుతున్నాయని ఇక్కడకు చేరుతున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

ప్రాణనష్టమేమీ సంభవించలేదు. నిరాశ్రయులకు తాత్కాలికంగా ఏర్పాటుచేసిన 15 శిబిరాలలో ఆశ్రయం కల్పించారు.

చాందాజిల్లాలోని వైంగంగ వార్ధా, ప్రాణహిత, గోదావరి నదులు వరదల్లో వున్నాయి. పెక్కు ప్రాంతాలలో రహదారి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

దియెంకు నెహ్రూ సందేశం

ఢిల్లీ, ఆగస్టు 17— బౌద్ధుల సమస్యను తగిన విధంగా పరిష్కరించగలరని" తాను ఆశిస్తున్నట్లు ప్రధాని నెహ్రూ దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ దియెంకు ఒక సందేశం పంపించినారు.

ఈ సమాచారాన్ని నిన్న రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

"స్వర్ణ నియంత్రణ నిబంధనలుసడలించం"

ఇంకా తీవ్రతరం చేయ చూస్తున్నట్లుశ్రీ దేశాయ్ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 17—**స్వర్ణ నియంత్రణ నిబంధనలను సడలించే ఆలోచన ఎంతమాత్రం లేదనీ, పైపెచ్చు నిబంధనలు ఇంకా పటిష్ఠంగా అమలుచేసేందుకు మాత్రమే ఆలోచించటం జరుగుతుందనీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్‌సభలో తిరిగి పునఃస్పష్టంగా చెప్పారు.**

స్వర్ణ నియంత్రణ చట్టంవల్ల వృత్తులు గోల్పోయిన స్వర్ణకారులకు పునర్వృత్తి కల్పనల విషయం నేడు లోక్‌సభలో శరపరంపరగాకురిసిన ప్రశ్నల వర్షాన్ని ఎదిరి నిలుస్తూ, స్వర్ణకారుల పునరావాస కల్పన పథకం ఎంతమాత్రం భంగపడలేదనీ సక్రమంగా సాగిపోతూనే ఉన్నదనీ శ్రీ దేశాయ్ జవాబు చెప్పారు. ఈ విషయమై దాదాపు 82 మంది సభ్యులు ప్రశ్నలను అడిగారు.

అంతకుముందు, ఆర్థిక ఉపమంత్రి శ్రీ భగత్, స్వర్ణనియంత్రణవల్ల నిరుద్యోగులైన స్వర్ణకారులకు వృత్తి కల్పనలకై ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ ఒక ప్రకటనను సభకు సమర్పించారు.

ఎనిమిది రాష్ట్రాలలో వృత్తులు గోల్పోయిన స్వర్ణకారులకు పునరావాస కల్పనకై రుణాలు పెట్టుబడుల క్రింద ప్రభుత్వం 124 లక్షల 96 వేల రూపాయలు మంజూరు చేసిందని శ్రీ భగత్ తన ప్రకటనలో తెలిపారు. ఇంకా అవసరమైనప్పుడల్లా అదనపు మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వాలకు అందచేస్తామని కూడా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం డబ్బు మంజూరు చేయకపూర్వమే డబ్బు రాగలదన్న భరోసాపై రాష్ట్ర ప్రభుత్వాలు స్వర్ణకారుల పునరావాస సహాయంకై రూపొందించిన పథకాలను అవసరమైన చోట్ల వెంటనే అమలులో పెట్టవచ్చునని కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచన చేసినట్లు తెలిపారు. శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నకు శ్రీ దేశాయ్ సమాధానమిస్తూ, దొంగ బంగారం రవాణాదారులకు అరికట్టే స్వర్ణ నియంత్రణ అమలు పరచటంలోని లక్ష్యాన్ని విజయవంతంగా నెరవేర్చిందని వాదించారు.

రైతులకు నిర్బంధపొదుపు పథకం ఇంకా అమలు కాలేదు

భూమిశిస్తు చెల్లించేవారి విషయంలో నిర్బంధ పొదుపు మొత్తాల పథకం ఇంకా ఏ రాష్ట్రంలోనూ అమలులోకి రాలేదని, వీలు చూచుకొని, తేదీ నిర్ణయించి అమలులోకి తెస్తామని, శ్రీ దేశాయ్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

కుటుంబ నియంత్రణ సదస్సు

ఆగస్టు 22 నుంచి ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 18—ఆగస్టు 22 నుంచి 26 వరకు హైదరాబాదులో కుటుంబ నియంత్రణ, విద్యాస్థల వ్యవహారాలు, సుఖ వ్యాధులు తదితర అంశాలపై రెండు రకాల సదస్సులు ఏర్పాటు కాగలవని రాష్ట్ర కుటుంబ నియంత్రణ అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలత గుప్త తెలియజేశారు. ఈ సదస్సుకు గవర్నర్ శ్రీ పగేశ్ ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో 4 కుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రాలు పనిచేస్తున్నవని ఆదిలాబాద్‌లో 5వ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామనీ, వచ్చే సంవత్సరం నుంచి కుటుంబ నియంత్రణ కార్యకర్తల శిక్షణ కేంద్రాలు పనిచేస్తాయని శ్రీమతి గుప్త తెలియజేశారు. ఈ ప్రాంతాలలో శిక్షణ పొందిన వారందరూ సాంఘికకార్యదర్శులుగా పనిచేస్తున్నారనీ, ఈ శిక్షణ కాలపరిమితి 1 సంవత్సరం ఉండేదనీ, రాబోవు సంవత్సరం నుండి 2 ఏండ్లపాటు ఆక్సిలరీ నర్సుల కోర్సుగా మార్చనున్నామని శ్రీమతి గుప్త అన్నారు.

జేసింపేట ప్రాంతంలో కుటుంబ నియంత్రణ కార్యకర్తలు చేసిన సర్వే ఫలితంగా సగటు ప్రతి కుటుంబంలోనూ 4.5 మంది బిడ్డలు వున్నట్లు తేలిందనీ, కుటుంబ నియంత్రణ కార్యక్రమాల పట్ల, యువకులు, గ్రామీణ ప్రజలు హెచ్చుగా ఆసక్తి చూపుతున్నారని వారన్నారు.

నేరస్థానాలచే శిక్షితులలైన బాలికలకు నైతిక పునర్జీవం కల్పించే నిమిత్తం నైతిక సాంఘిక ఆరోగ్యమండలి అధ్యక్షురాలు శ్రీమతి నీలం సంజీవరెడ్డి చాలవరకూ కృషి చేస్తున్నారనీ, రాష్ట్రంలో శిక్షణ పొందిన బాలికలు, స్త్రీలందరినీ, ఈ కేంద్రానికి పంపవలసిందిగా న్యాయమూర్తులకు ఆదేశాలు జారీ చేయాలని శ్రీమతి గుప్త అన్నారు.

గంగోత్రి శిఖరారోహణ

హైదరాబాదు, ఆగస్టు 17—రాబోవు సెప్టెంబర్ మాసంలో హిమాలయాల్లోని గంగోత్రి శిఖరానికి వెళ్ళే బృందానికి పంజాబ్ విద్యాశాఖ ఉద్యోగిని కుమారి కుహర్ నాయకత్వం వహిస్తారు. ఈ బృందంలో రాష్ట్ర బాలభటసంఘం అధ్యక్షురాలు కుమారి రానా భగ్వాల్‌నాస్ కూడా వున్నారు. ఈ బృందానికి కేంద్ర రక్షణ విద్యాశాఖవారు సహాయం చేస్తున్నారు. పర్వతారోహణకు అవసరమైన పరికరాలను జయస్మారక నిధివారు బహుమతిగా యిచ్చారు.

భారత సోమాలీ మైత్రీ సంబంధాల వృద్ధి

ఉభయ ప్రధానుల సంయుక్త ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 17—భారత సోమాలియా దేశాలమధ్య వున్న స్నేహ సంబంధాలను మరింత దృఢం చేయాలన్న కాంక్షను, సంకల్పాన్ని ఉభయ ప్రధానులు తమ సంయుక్త ప్రకటనలో వ్యక్తం చేశారు.

ఈ ప్రకటన నిన్న ఇక్కడ వెలువడింది. ఉభయదేశాలమధ్య పెక్కు రంగాలలో సహకారానికి అవకాశం వున్నందుకు ప్రధానులు సంతృప్తి ప్రకటించారు. డాక్టర్లు, వ్యవసాయ నిపుణులు, పశు వైద్యులు, ఇతర సాంకేతిక నిపుణులంలోనూ సోమాలియా అవసరాలను తన శక్తిమేరకు తీర్చడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది...

సోమాలియా ప్రధాని శ్రీషెర్మార్కే రాకపట్ల భారత ప్రధాని సంతోషం ప్రకటించారు. శ్రీ షెర్మార్కే మరొకసారి ఇంకా ఎక్కువ రోజులపాటు విస్తృత పర్యటన చేయడానికి భారతదేశం రాగలరని భారత ప్రధాని ఆశాభావం వెలిబుచ్చారు. ప్రపంచ శాంతిని సాధించవలసిన అవసరం, ప్రపంచ దేశాలమధ్య ఉద్రేకాలను సడలించవలసిన అవసరం చాలా ఎక్కువగా వుందని ఉభయులు అభిప్రాయ పడ్డారు. అణ్వస్త్ర ఒప్పందంపట్ల ఇరువురూ హర్షం ప్రకటించారు.

ప్రొఫుమా నియోజకవర్గంలో కన్సర్వేటివ్ అభ్యర్థి గెలుపు

స్ట్రాట్‌ఫోర్డ్, ఆగస్టు 17— బ్రిటన్ యుద్ధ వ్యవహారాల మాజీ మంత్రి శ్రీ జాన్ ప్రొఫుమా నియోజకవర్గమైన స్ట్రాట్‌ఫోర్డ్‌లో జరిగిన ఉప ఎన్నికలో ప్రధాని మాక్మిలన్‌కు చెందిన కన్సర్వేటివ్ పార్టీ అభ్యర్థికే విజయం లభించింది. అయితే ప్రొఫుమా 14129 వోట్ల బలంతో గెలిచి ఉండగా ప్రస్తుతం శ్రీ ఏంజెస్ మాడే 3470 వోట్లు మాత్రమే ఎక్కువగా పొందడం జరిగింది.

ఖుర్దూ ప్రాంతంలో తీవ్రమైన పోరాటం

సెప్టెంబరులోగా విజయం పొందాలని ప్రభుత్వ సంకల్పం

లండన్, ఆగస్టు 18— [illegible] ఖుర్దూ జాతీయుల నివాస ప్రాంతాలైన కొండ ప్రాంతాలలోనికి వెళ్ళే దారులలో [illegible] గత 48 గంటల నుండి ఇరాక్ ప్రభుత్వ సైన్యాలకూ ఖుర్దూ సాయుధ దళాలకూ మధ్య తీవ్రమైన పోరాటం కొనసాగుతున్నట్లు దృఢంగా తెలిసింది.

సెప్టెంబరు ప్రారంభంలోగా ఈ కనుమలను స్వాధీనపరుచుకోవాలన్న ప్రభుత్వ సంకల్పమే ఈ తీవ్ర పోరాటానికి కారణమని తెలిసింది.

సెప్టెంబరు మొదటి రోజులలో ఈ కనుమలను ప్రభుత్వ సైన్యాలు స్వాధీన పరచుకొనలేకపోతే, అటుపిమ్మట చలికాలంవచ్చి పడుతుందనీ, అప్పుడు అక్కడ ప్రభుత్వ సైన్యాలు నిలువలేవనీ, ఫలితంగా ఖుర్దూలకు బలం పెంపొందించుకునే వ్యవధి చిక్కుతుందనీ తెలుస్తోంది.

ఒకినావద్ద పడవ ప్రమాదం

15 మంది మృతి: 75 మంది పత్తా తెలియలేదు

టోక్యో, ఆగస్టు 18— జపాన్ దేశానికి దక్షిణాన అమెరికావారి అధికారం క్రింద ఉన్న ఒకినావా ద్వీపానికి ఉత్తరాన నాలుగు మైళ్ళ దూరంలో 23 మంది ప్రయాణీకులతో బాడిన ఒక 300 టన్నుల బరువుగల నిన్న మునిగిపోయిందని, ఫలితంగా 90 మంది ప్రయాణీకులు కనిపించకుండా పోయారనీ, 141 మందిని మాత్రం రక్షించడం జరిగిందని జపాన్ నౌకాయాన రక్షణసంస్థ తెలియచేసింది.

కనిపించకుండా పోయినవారిలో 15 మంది మాత్రం మరణించినట్లు ధ్రువపడింది. ఈ సంస్థ మళ్ళీ కొంతకాలానికి ఇంకొక ప్రకటన చేసింది.

విమానాల టైర్ల చోరీ: ఆరుగురి అరెస్టు

ఢిల్లీ, ఆగస్టు 18—పాలం విమానాశ్రయం నుంచి విమానాల టైర్లను దొంగిలించారన్న ఆరోపణపై ఆరుగురు వ్యక్తులను నిన్న అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు భారత విమాన దళానికి చెందినవారు. మిగిలిన ముగ్గురు పౌరులు.

పనికిరాని సామానులను కొనే దుకాణాలపై పోలీసులు దాడిచేసి 110 టైర్లను స్వాధీనం చేసుకున్నారు. పాలం విమానాశ్రయం నుంచి మాయమైన టైర్లు మొత్తం 150. వీటి మొత్తం ఖరీదు సుమారు 60 వేల రూపాయలు.

మీ ఆరోగ్యమునకు ఆగత్యమయినది—ఇంగువ
ఇంగువలలో ప్రశస్తమైనది

L. G.
ఎల్. జి.
మిశ్ర ఇంగువ

ఇది నికరమైన సరకునకు గుర్తు:
గమనించి కొనుడు.
లాల్జీగోధూ అండ్ కంపెనీ
షావుకారుపేట, మదరాసు-1
హెడ్డాఫీసు : బ్రాంచి :
బొంబాయి కుంభకోణం

దక్షిణ రైల్వే గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నం. XEN|19.

గుంతకల్లు, దక్షిణ రైల్వే, / ఐరన్ ఓర్ ఫెసిలిటీస్ / ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారు దిగువ తెల్పిన పనులకు విడి విడిగ సీలువేసిన టెండర్లు కోరుచున్నారు.

వరుస నం.	పని వివరణ	కంట్రాక్టు యొక్క సుమారు విలువ	చెల్లించవలసిన ధరావతు సొమ్ము
	గుంతకల్లు - మీటర్ గేజ్ డీజెల్ లోకో షెడ్	రు.	రు.
1.	మట్టిపని మరియు రాతి బాలెస్టు, కంకర, మొరుము, ఇసుక వగైరా సరుకుల సప్లయి.	2,10,000	5,250/—
2.	డీజెల్ లోకో షెడ్, బేస్‌మెంట్, ప్లాట్‌ఫారం, లెవెల్ ఆఫీసుల తల పెట్టబడిన నిర్మాణము.	2,70,000	6,750/—
3.	మెయిన్ షెడ్‌ను ఆనుకుని ఆఫీసు, బిల్డింగులు, గారేజిల తలపెట్టబడిన నిర్మాణము.	2,60,000	6,500/—
4.	ఆయిల్ కంపెనీ కొరకై హాస్టల్ బిల్డింగు, పంపు హౌసు, ఆఫీసును, స్టోర్లు తలపెట్టబడిన నిర్మాణము.	1,70,000	4,250/—
5.	ఎయిర్ కంప్రెసర్ షెడ్డు, కమ్మరపు షెడ్డు, పిట్‌లేత్ షెడ్డు, లోడ్ జాక్సు రూము, సైకిల్ షెడ్డు, స్క్రాప్ ఆఫీసు, టికెట్ షెడ్డు, పాయిఖానాలు, ఇసుకగిడి వగైరాల తలపెట్టబడిన నిర్మాణము	2,05,000	5,125/—

టెండరు ఫారములు జారీ చేయబడు కడపటి తేది	20—9—63 మ. 12—00 గం. లు.
గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ ఎక్కౌంట్స్ ఆఫీసరుగారివద్ద ధరావతు సొమ్ము డిపాజిటు చేయుటకు కడపటి తేది	21—9—63 సా. 3—00 గం.లు.
టెండర్లు తీసికొనబడు కడపటి తేది	23—9—63 మ. 2—30 గం.లు.
టెండరు తెరువబడు తేది	23—9—63 సా. 3—00 గం.లు.

ఇతర వివరములు, టెండరుఫారములు పైన తెల్పిన ఒక్కొక్క పనికి టెండరుఫారముల ఖరీదు కింద రు. 10/— లు గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ ఎక్కౌంట్స్ ఆఫీసరుగారికిగాని దక్షిణ రైల్వేలోని ఏ స్టేషనుమాస్టరుకుగాని చెల్లించి ఆ రసీదును హాజరుపెట్టి గుంతకల్లు, దక్షిణ రైల్వే, ఐరన్ ఓర్ ఫెసిలిటీస్/ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారి ఆఫీసునుంచి పొందవచ్చును. టెండరుఫారములు ఒకరివి మరొకరికి మార్చుకొనకూడదు.

అస్సాం నదీయాన సంస్థ పాకిస్తానీ సిబ్బంది

ప్రభుత్వ అవిశ్వాసం: రోడ్డు రైలు మార్గాల అభివృద్ధికి ఏర్పాట్లు

ఢిల్లీ, ఆగస్టు 18— **చైనావారు గతసంవత్సరంలో దాడి జరిపిన సమయంలోనే అస్సాం నదీయాన సంస్థలోని పాకిస్తానీ సిబ్బంది సమ్మె చేయడంతో 'మనం ఒకపాఠం నేర్చుకొన్నట్లు' అయినదని కేంద్ర నౌకాయానాల మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ లోక్‌సభలో నిన్న అన్నారు.**

భవితవ్యంలో ఇటువంటి మోసాలువల్ల ఇబ్బంది కలుగకుండా రోడ్డు, రైలు రవాణా వసుపాయాలను కూడా విస్తరించడానికై ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకొంటున్నదని మంత్రి హామీ యిచ్చారు.

నౌకాయానాల శాఖకు ప్రస్తుత సంవత్సరంలో అదనపు పద్దులపై చర్చలో జోక్యం కల్పించుకొంటూ శ్రీ రాజబహదూర్ ఇంకా ఇలా అన్నారు: "విదేశ నౌకాయానం కంపెనీలు కిరాయిదరలు పెంచివేయడం వలన భారతదేశ ఎగుమతి వ్యాపారం దెబ్బతినకుండా చూడడానికి ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నాలు చేస్తున్నది.

"విదేశ వాటాదార్ల వైఖరి వల్ల భారత నావికులకు ఇబ్బందులు తీవ్రమైన విషయంగా ప్రభుత్వం భావించినది. ఈ సంస్థలలో భారతీయులకు రావలసినన్ని ఉద్యోగాలు కూడా రావడం లేదు. చిట్టగాంగ్‌లో కూడా ఉద్యోగులను చేర్చుకొంటూండడంవల్ల ఈ నష్టం కలుగుతున్నది."

ఉక్కు ఖనిజం గనుల కార్మిక సంక్షేమ సుంకం బిల్లును లోక్‌సభ ఆమోదించినది. ఈ బిల్లును రాజ్యసభ అప్పుడే ఆమోదించినది. పలుకుబడిగల 'పెద్దమనుష్యు'లయిన గనుల యజమానులు ఈ చట్టాన్ని ఉల్లంఘించకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సభ్యులు కోరారు.

కోసీనది కోత ప్రమాద నివారణ

పాట్నా, ఆగస్టు 17— నేపాల్‌లోనిదాల్వా ప్రాంతంలో కోసీనదికోతను అరికట్టే బృహత్ ప్రయత్నం ఇప్పటికి ఒక కొలికి వచ్చిందని, ఇక నదివల్ల ప్రమాదం వుండదని చెప్పవచ్చునని కేంద్ర నీటిపారుదల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ తెలియజేశారు. శ్రీరావు దాల్వా ప్రాంతమునుంచి నిన్ననే ఇక్కడకు తిరిగి వచ్చారు.

మద్రాసులో 'బాలరాజ్యం' ప్రారంభోత్సవం

మద్రాసు, ఆగస్టు 18— బాలరాజ్యం అనే తెలుగు బాలల పత్రికను, ఆగస్టు 19 సోమవారం సాయంత్రం 6—30 కు త్యాగరాయ నగరం వాణీ మహల్‌లో, శ్రీ పంచాగ్నుల సూర్యనారాయణ ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ కె. ఎస్. అయ్యర్ అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు అయ్యంగారి విశ్వేశ్వరరావు, ఇ. రామమూర్తి, డి. జి. శర్మ, చిత్తూరు నాగయ్య, జె. వి. సోమయాజులు, కె. శ్రీనివాసన్, ముదిగొండ లింగమూర్తి, టి. వి. రాఘవరావు, బి. రాజారావు, ఇంటూరు వెంకటేశ్వరరావు, కె. కృష్ణమూర్తి ప్రసంగిస్తారు.

ఢిల్లీలో రక్తదానం విభాగానికి శుక్రవారంనాడు, ప్రారంభోత్సవం చేసినప్పుడు, రక్తదానం చేయటానికి సంసిద్ధులుగా ఉన్నవారు తమ పేర్లు నమోదు చేయించుకున్నారు. అట్లా పేర్లు ఇచ్చిన వారిలో శ్రీమతి ఇందిరా గాంధీ ఒకరు—పరీక్షకోసం, వారు రక్తాన్ని ఇస్తున్నారు....

కృతనిశ్చయం క్రమశిక్షణ కలిగిన ప్రభుత్వం అవసరం

శ్రీ జోషీ వివరణ

తంజావూరు, ఆగస్టు 18— **కృతనిశ్చయం-దీక్ష- క్రమశిక్షణతో కూడిన ప్రభుత్వం అవసరమని తనపార్టీ భావిస్తున్నట్లు ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషీ నిన్న ఇచ్చట తమిళనాడు పార్టీ 6-వ మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు.**

చైనా దురాక్రమణ ఫలితంగా దేశాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితి, ప్రజాస్వామిక జీవిత విధానాని గుర్తెరిగిన ప్రతి ఒక్కరికి సవాలు విసురుతున్నదని వివరించారు.

తమిళనాడు పార్టీ అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. చిన్నదొరై మహాసభకు అధ్యక్షత వహించారు.

దేశంలో నైతిక అరాచకం ఏర్పడి ఉన్నదని దీని మూలంగా ప్రజల్లో నిస్పృహకు మూసిన ద్వేషభావ ధోరణికి అవకాశ మిస్తున్నదని శ్రీ జోషీ పేర్కొనారు. విదేశ దురాక్రమణ బారి నుండి కాంగ్రెసు దేశాన్ని రక్షించలేక పోవడం, ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన యివ్వలేపోవడం ఇందుకు కారణమని చెప్పారు. శ్రీ నెహ్రూ వైఖరి పూర్తిగా 'శ్రీరంగనీతులు' వల్లించడంపై ఆధారపడినదని పేర్కొంటూ, దేశంలోని అవలక్షణాలకు ఆ వైఖరి ప్రధాన కారణమని అన్నారు. అందువల్ల భోపాల్ మహాసభలో శ్రీ నెహ్రూ ప్రభుత్వం రాజీనామా యివ్వాలని కోరుతూ తీర్మానం ఆమోదించినట్లు వివరించారు.

ప్రస్తుత సమయంలో పార్టీ సభ్యులు ప్రజా[illegible] సవాలును ఎదుర్కొనేందుకు దేశప్రజలను ఉత్తేజపరచాలని శ్రీ జోషీ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసుపైకి ఎన్నిమాటలు చెప్పినప్పటికీ సోషలిస్టు శక్తులను బహిష్కరించింది. కాబట్టి శ్రామిక ప్రజలు ఉద్యోగులు కర్షకులను సంఘటితశక్తి ఒక్కటే ధనికులదోపిడీ బారినుండి నిజమైన రక్షణ. కాని కాంగ్రెసు ఆశ్చర్యకరంగా శ్రామిక వర్గాలను చీలదీయడానికి నిర్ణయించుకొని, కార్మిక సంఘాలను ప్రధానంగా పార్టీని దృఢం చేసుకోడానికి ఉపయోగిస్తున్నది. దీనివల్ల స్వార్థపూరిత శక్తులబలం పెరిగిందని శ్రీ జోషీ పేర్కొన్నారు.

ఆసాధారణ అధికారాల దుర్వినియోగం

ప్రజాస్వామిక సోషలిస్టుల సంస్థలను చిన్నాభిన్నం చేసేందుకు, శ్రామిక వర్గ శక్తుల సమీకరణ పద్ధతిని విచ్ఛిన్నం చేసేందుకు కాంగ్రెస్ అవాంతరస్థితి అధికారాలను వినియోగిస్తున్నదని నిందించారు.

యావత్ భారత ప్రజల మద్దతులేనిదే కేవలం సైన్యం చైనా దురాక్రమణ దారులను వెళ్ళగొట్టలేదు. ప్రజాశక్తి సమీకరణకు మునుపూర్వకమైన సాంఘిక ఆర్థిక మార్పులు అవసరమని శ్రీ జోషీ వివరించారు.

ఏనుగు బ్రాండు రీబిల్ట్ టైర్లు

మన్నికగల మిక్కిలి చౌకయైనవి



'ఏనుగు బ్రాండు' రీబిల్టు టైరును ప్రతి ఒక్కటీ కొత్త టైరు ఖరీదులో ఒక వంతు మాత్రానికే కొత్త టైరు రూపుకూ కొత్త టైరు పనిచేతకూ మా గ్యారంటీ కలిగియుంది!

కాలికట్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ.

హెడ్డాఫీసు : కాలికట్

బ్రాంచీలు : నాగపూర్, విజయవాడ, మద్రాసు, ఎర్నాకులం.

కన్సెషనైర్ ఎసోసియేట్లు :

మైసూర్ టైర్స్, మైసూరు • డక్కన్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ, సికింద్రాబాద్. టైర్ సర్వీస్ (ఇండియా), కలకత్తా

కాలికట్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ.

మద్రాసు రోడ్డు, కడప

ఫోన్ : 129, 156 తంతి : Tyretreads

మొదట సమ్మె విరమించాలని శ్రీ కన్నంవార్ స్పష్టీకరణ

ముఖ్యమంత్రి కేంద్రాన్నికూడా తప్పుదోవ పట్టిస్తున్నారని కార్మిక ప్రతినిధి ప్రకటన

బొంబాయి, ఆగస్టు 18—నగర పాలక సంఘ సిబ్బంది కోర్కెలను గురించి సమ్మె నాయకులతో చర్చించే నిమిత్తం వారిని కలుసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నప్పటికీ, మొదట సమ్మె ఉపసంహరణ జరగాలనే ప్రభుత్వ షరతులో మార్పు వచ్చినట్లు భావించరాదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం. యస్. కన్నంవార్ నిన్న చెప్పారు.

లోక్‌సభలో దేశీయాంగమంత్రి ప్రకటనపై పత్రికా ప్రతినిధుల సమావేశంలో స్పష్టీకరణ కోరుతూ ప్రశ్నలు వేసినప్పుడు ముఖ్యమంత్రి ఆ విధంగా చెప్పారు.

సమ్మెదారుల ప్రతినిధులను కలుసుకొని సిబ్బంది కోర్కెలను చర్చించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం సమ్మె నాయకుల వైఖరి అంత సహాయకారిగా లేదని దేశీయాంగ మంత్రి శ్రీ శాస్త్రి ప్రకటించారు.

"సమ్మె ఉపసంహరించనిదే మేము ఏలాంటి సంప్రదింపులు ప్రారంభించ దల్చలేదు" అని శ్రీ కన్నంవార్ పేర్కొన్నారు.

మరొక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, రక్షణ చట్టంలోని నిబంధనలను ప్రయోగించడంలో వేగిరపాటు కూడదని కేంద్రం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు రాలేదని చెప్పారు.

(భారత రక్షణచట్టం నిబంధనలను అతి జాగరూకతతో నిగ్రహంతో అమలు జరపాలని ముఖ్యమంత్రులకు దేశీయాంగమంత్రి స్వయంగా లేఖ వ్రాసినట్లు ఈ నెల 14 తేదీ లోక్‌సభలో ప్రకటించడం జరిగింది.)

పత్రికా ప్రతినిధుల సమావేశానికి హాజరైన రాష్ట్ర అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ పి. కె. సావంత్ మాట్లాడుతూ, నగర పాలక సంఘ సిబ్బంది సమ్మె సందర్భంగా జరిగిన [illegible] ఆరెస్టులలో 28 మందిని మాత్రం రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించినట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ ముందుగా సిద్ధంచేసిన ఒక ప్రకటనను పత్రికా ప్రతినిధులకు అందజేశారు. సమ్మె 6 వ రోజున నగర పాలక సంఘ సిబ్బంది చాలమంది వారి పనులకు తిరిగి వచ్చినందుకు ఆ ప్రకటనలో ముఖ్యమంత్రి సంతోషం వెల్లడిస్తూ, ఇతరులు కూడా వారి మార్గం అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి వైఖరిపై విమర్శ

హింద్ మజ్దూర్ పంచాయత్ సహాయ కారదర్శి శ్రీ తులసి బోడా నిన్న ఒక ప్రకటన చేస్తూ, శ్రీ కన్నంవార్ కేంద్ర మంత్రివర్గాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని లోక్‌సభలో దేశీయాంగమంత్రి ప్రకటన చాటుతున్నదని పేర్కొన్నారు.

సమ్మె ప్రారంభానికి ముందు వెనుక కూడా శ్రీ మధులిమాయే ఇతర నాయకులు లేనాడా పరిష్కారానికి అన్ని పక్షాల సమావేశం ఏర్పాటు చేయవలెనని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి పక్షపాత వైఖరి విడనాడి అలాంటి సమావేశం ఏర్పాటు చేయాలని కూడ కోరారు.

బొంబాయి నగర పాలకసంఘ సిబ్బంది సమ్మెను అణచివేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న క్రూర చర్యలను ప్రతిపక్షాలు, వాటి నాయకత్వం క్రింద ఉన్న కేంద్ర కార్మిక సంఘాలు ఖండించినవి.

బొంబాయి స్వతంత్రపార్టీ నాయకులు నిన్న శ్రీ కన్నంవార్‌ను కలుసుకొని సమ్మె పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవలసిందని కోరారు.

నిన్న ఢిల్లీనుండి బొంబాయికి వచ్చిన జనసంఘ కార్యదర్శి శ్రీ జగన్నాథరావ్ జోషి అవాంతర పరిస్థితి అధికారాల దుర్వినియోగాన్ని విమర్శించారు.

లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ

ప్రతిపక్షాల మధ్య కొత్త ఒప్పందం

(ఆం. ప్ర. ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 18— ప్రభుత్వంపై అధిశంసనకు ప్రయత్నిస్తున్న ప్రతిపక్షాలవారి అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో 3 రోజుల చర్చ ప్రారంభం కావడానికి ముందుగా వారిలో వారు నిన్న కొత్త ఒప్పందం చేసుకొన్నారు.

రేపు—సోమవారం నుండి 15 గంటలు ఈ చర్చ జరుగుతుంది. ఈ వ్యవధిని ప్రభుత్వానికి ప్రతిపక్షాలకు మధ్య 60:40 నిష్పత్తిలో పంచి పెట్టారు.

చర్చలో పాల్గొనే కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ప్రత్యేకంగా ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, ఆహార—వ్యవసాయ శాఖమంత్రి శ్రీ పాటిల్‌పై విమర్శ సాగించాలని పార్టీ ఆదేశిస్తుందని గట్టిగా విశ్వసిస్తున్నారు. కాని అవిశ్వాస తీర్మానంపై వోటింగ్‌లో కమ్యూనిస్టు సభ్యులు పాల్గొనరని భావిస్తున్నారు.

ఇక అవిశ్వాసతీర్మానం ప్రతిపాదించిన ఇతర ప్రతిపక్షాలు, ప్రభుత్వంపై విమర్శల సందర్భంగా పరస్పర విమర్శలు నివారణ మేరకు వారి సిద్ధాంత విభేదాలను విస్మరించడానికి అంగీకరించారు. ప్రతిపక్ష వర్గనాయకులు నిన్న సమావేశమై, ప్రభుత్వ విధానాల లోపాలపై కేంద్రీకృతమైన దాడి సాగించే నిమిత్తం ఒప్పందానికి వచ్చారు.

ఆచార్య కృపలానీ అవిశ్వాసతీర్మానానికి గల కారణాలను వివరిస్తారు. ఆయన వాదాన్ని స్వతంత్రపార్టీ, ప్రజాసోషలిస్టులు జనసంఘ్, సోషలిస్టుపార్టీ, రిపబ్లికన్‌పార్టీ, ద్రావిడ మున్నేట్ర కళగం బలపరుస్తారు.

స్వతంత్రపార్టీ తరఫున శ్రీ ఎం. ఆర్. మసాని ఒక్కరు మాత్రం చర్చలో పాల్గొంటారు. ప్రజాసోషలిస్టుపార్టీ తరఫున శ్రీ సురేంద్రనాథ్ ద్వివేది, శ్రీ హెచ్. వి. కామత్, సోషలిస్టుల ప్రతినిధిగా డాక్టర్ రాంమనోహర్ లోహియా, జనసంఘ్ తరఫున శ్రీ ఎం. ఎం. త్రివేది ప్రసంగిస్తారు.

విదేశాంగ నీతి, రక్షణ వ్యవహారాలు, సువర్ణ నియంత్రణ ఉత్తర్వు, నిర్బంధ పొదుపు పథకం, ఆహారపరిస్థితి, ప్రణాళికా వ్యవహారాలు విమర్శలలో ప్రధాన విషయాలుగా ఉండబోతున్నవి కాబట్టి, చర్చలో ప్రధాని నెహ్రూ, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, ఆహారమంత్రి శ్రీ పాటిల్, ప్రణాళికా మంత్రి నందా జోక్యం తప్పక ఉంటుంది.

కాంగ్రెసుపార్టీ ప్రధాన అనుశాసకుడు శ్రీ సత్యనారాయణసిన్హా నిన్న చర్చలో పాల్గొనదలచిన పార్టీ సభ్యులతో సమావేశం జరిపారు. శ్రీ హెచ్. సి. దాసప్ప, శ్రీ డి. సి. శర్మ, శ్రీ [illegible], శ్రీ ఆర్. కె. ఖడిల్కర్, శ్రీ ఆర్. ఆర్. మొరార్కా, శ్రీ భగవాన్ ఝా ఆజాద్ కాంగ్రెసు తరఫున చర్చలో పాల్గొనాలని నిర్ణయించారు.

మూడు రోజుల చర్చ పొడుగునా [illegible] చూచే నిమిత్తం ప్రతిపక్షాల ప్రసంగాలను తగిన విధంగా ఏర్పాటు చేశారు.

పార్లమెంటులో ప్రవేశానికి ప్రేక్షకులు విపరీతంగా అనుమతి పత్రాలు పొందుతున్నారు.

పాట్నా, ఆగస్టు 18—బీహార్ శాసనసభ సమావేశాన్ని సెప్టెంబర్ 10 నుంచి జరపాలని గవర్నర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ ఉత్తర్వులు జారీ చేశారు.

మెక్లీన్స్

పళ్లను అతితెల్లగాజేయును అని బుజువు చూచుకోండి

1 దానిని తడమండి జిగటగా అంటుకున్న పొర తగులుచున్నదా? పసుపు తెలుపుగు అది దాచివేయుచున్నది. ఇప్పుడు బ్రష్‌తో తోమండి. మెక్లీన్స్ ఆ పొరను ఎల్లా పూర్తిగా తొలగించి వేయుచున్నదో చూడండి.



2 దానిని రుచి చూడండి మీరు సరిగ్గా చవిచూచునట్టి జలదరించే పరిశుభ్రతగల రుచి, మెక్లీన్సులోవున్న మూడు చురుకైన పదార్థములు పని చేయుచున్న వనుటకు నిదర్శనం ... మీ పళ్లను శుభ్రపరచుచున్నవి, కాపాడుచున్నవి, తెల్లగా చేయుచున్నవి.

3 దానిని చూడండి మీ చిరునవ్వుల తెలుపును చూచుటలో మీ కళ్లే మిరిమిట్లు గొలుపును! మెక్లీన్స్ టూత్ పేస్టు మీ పళ్లను ఇంతకుముందు కంటె ఎక్కువ అతి తెల్లగా జేయును. దీనిని మీరే బుజువు చూచుకోండి!



మెక్లీన్స్—అతి తెల్లని పళ్లకోసం

MTP/II/F/1963 • TL



మీ గృహము ప్రమాదవశముగా నటువంటి సురక్షితమైనదిగాకపోవచ్చును. అది బహువిలువైన నగలను ముఖ్యమైన పత్రములను దాచుకొనదగిన స్థలముగాకపోవచ్చును. మీ విలువైన వస్తువులను, దొంగతనము, అగ్నిప్రమాదము. తదితర చిక్కుల మూలకంగా గోల్పోవునట్టి ప్రమాదవశముగానేల? స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క స్థానిక హెడ్ ఆఫీసులున్ను, బ్రాంచీలున్ను మీ స్వంత వస్తువులను సరసమైన కొద్ది ఛార్జీలతో భద్రపరచేనిమిత్తం సౌకర్యసదుపాయములను సమకూర్చియున్నవి.

స్థానిక హెడ్ ఆఫీసులయందును, అనేక ముఖ్య బ్రాంచీలయందును వివిధ సైజుల లాకర్ లను అద్దెకు తీసుకొనే వసతులుకూడా లభించుచున్నవి.

మీ విలువైన వస్తువులను స్టేట్ బ్యాంక్ బాధ్యతకు వొప్పగించుటవల్ల వాటి భద్రతనుగురించిన చింతను మీయంతట మీరే తొలగించుకొన్నవారగుదురు.

ఇంకా యితర వివరములకోసం మీ సమీప బ్రాంచీ ఏజెంటును దయచేసి కలుసుకోండి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భారత దేశపు ప్రముఖ బ్యాంక్

SISTA'S-SB [illegible] TEL

కోలోన్‌యొక్క చల్లదనము • కోలోన్‌యొక్క తాజాదనము • కోలోన్‌యొక్క సువాసన (కోలోన్‌యొక్క చల్లదనము కోలోన్‌యొక్క తాజాదనము...

టాటావారి ఒ డి కోలోన్ టాయిలెట్ సబ్బు

భారత దేశముంతటిలోనూ ఒడికోలోన్ సువాసనగల సబ్బు ఇది ఒకటి మాత్రమే



TESY-59 TEL

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

★ ★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 227 విజయవాడ 19-8-1963 సోమవారం 6 పేజీలు 8 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లున్న ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

రేడియో మాత్రలు

వాషింగ్టన్, ఆగస్టు 18:— అమెరికన్ విమానదళం కొత్తగా 'రేడియో మాత్రలు' కనుగొన్నారు. ఇవి సిగరెట్‌లో సగం వుంటాయి. ఒక్కొక 'కాప్సుల్' లోను ఒక ట్రాన్సిస్టర్, చిన్న కండెన్సర్‌లు, బ్యాటరీ, ప్రసారక యంత్రాలు ఉంటాయి. వీటిని మింగగానే దేహంలో వివిధాంగ వ్యాపారానికి సంబంధించిన సమాచారాన్ని ఈ రేడియో మాత్రలు ప్రసారం చేస్తాయి. రేడియోద్వారా మానవదేహ వ్యాపారం తెలుసుకునే పద్ధతి ఇది వొకటి.

ఆంధ్రప్రదేశ్‌లో గాజువస్తువుల ఫ్యాక్టరీ స్థాపనకు లైసెన్సు

రాష్ట్ర ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్‌కు మంజూరుచేస్తూ కేంద్రప్రభుత్వ నిర్ణయం

—:x:—

హైద్రాబాద్ వద్ద శాస్త్ర పరికరాల ఫ్యాక్టరీ స్థాపనకై స్థానిక సంస్థకు అనుమతి లభించే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 18:— రాష్ట్రంలో గాజు పలకలు, గాజుసీసాలు, ఎలక్ట్రిక్ బల్బులకు అవసరమైన గాజుబుడ్డీలు గాజువస్తువులు తయారుచేయడానికై ఒక ఫ్యాక్టరీని నెలకొల్పుటకు భారతప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌కు లైసెన్సు యిచ్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

విదేశ సహకారంతో ఈ ఫ్యాక్టరీని నెలకొల్పుతారు. గాజు ఫ్యాక్టరీ, తదితర ప్రాజెక్టులను అమలు జరపడానికై అదనంగా డబ్బును కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

ఇదివరకే శాస్త్ర పరికరాల వుత్పత్తికి ఒక ఫ్యాక్టరీని స్థానిక సంస్థ ఒకటి విదేశ సహకారంతో స్థాపించడానికి ముందుకు వచ్చింది. భారత ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీకి లైసెన్సు యివ్వడానికి కూడా అంగీకరించింది.

వజీర్ సుల్తాన్ పొగాకు కంపెనీ విస్తరణకు అనుమతి యివ్వబడింది.

'ఇదిగో! మన ఆఫీసరుకి ట్రాన్సర్ అయిందంటూ అందరిదగ్గరా పదేసి రూపాయలు వసూలుచేసి......టీపార్టీ యిచ్చాము! ఇవాళ ఆ ట్రాన్సర్ క్యాన్సిల్ అయింది! మనకి డబ్బూ పోయి కనిపట్టింది!!'

చైనాపై రష్యన్ గూఢచారి విమానాలు

సేనల సంచలనం పరిశీలన

లండన్, ఆగస్టు 18:— రష్యా, చైనాలు తమ సేనలను తమ ఉమ్మడి సరిహద్దువద్దకు తరలిస్తున్నవని ఆదివారపు పత్రిక 'పీపుల్' వ్రాసింది.

మొదటి పుటలో 'చైనాపై రష్యా గూఢచారి విమానాలు' అనే శీర్షికతో ఒకవార్తను ప్రచురిస్తూ చైనీస్ సేనల కదలికలను గమనించడంనిమిత్తం సోవియట్ వైమానికదళం 'గూఢచారి విమానాలను చైనీస్ భూభాగంపైకి పంపిస్తున్నట్లు నిన్నరాత్రి లండన్‌కు వార్తలు వచ్చినవి' అన్నది.

అమెరికన్ యు—2ను పోలిన 'హ్యాడెక్' అనే కొత్తరకం విమానాన్ని రష్యనులు ఉపయోగిస్తున్నారనీ, వ్యవసాయ కేంద్రాలవెలుపున్న సైనిక స్థావరాలను రష్యన్ విమానాలు పరిశీలిస్తున్నవని ఈ పత్రిక అన్నది.

పెకింగ్ త్వరలోనే రష్యాపై కొత్త నిందారోపణలను చెయ్యబోతున్నదని దీనితో రెండు దేశాల సంబంధాలు మరింత చెడిపోగలవనీ—చైనా సరిగడ్డపై దాడి జరపవలసినదిగా ఫార్మోజాలోని చైనీస్ సేనలనిస్టులను రష్యా ప్రేరేపించిందని చైనా నిందించవచ్చుననీ కూడా ఈ పత్రిక అన్నది.

ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటుకు బిల్లు

ప్రస్తుత పార్లమెంటు ఎజెండానుంచి ఉపసంహరణ

డెహ్రాడూన్, ఆగస్టు 18:— ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేయడానికి సంబంధించిన బిల్లు, [illegible] కారణంగా ప్రస్తుతపార్లమెంటు సమావేశం చర్చనీయాంశాలనుండి ఉపసంహరించుకోబడింది.

నేడిక్కడ దూన్ ప్రెస్ క్లబ్‌వారు ఇచ్చిన స్వాగతవిందులో కేంద్రమంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి ఈవిషయాన్ని వెల్లడించారు. కౌన్సిల్‌ను సత్వరం ఏర్పాటుచేయడానికి అవసరమైన ప్రత్యామ్నాయ పద్ధతులను గురించి ప్రభుత్వంఇప్పుడు యోచిస్తున్నదని వివరించారు.

కాంగ్రెసుసంస్థ సేవకై రాష్ట్రమంత్రుల రాజీనామాలు

ముఖ్యమంత్రికి సమర్పణ

హైదరాబాద్, ఆగస్టు 18:— డాక్టర్ ఎన్. సంజీవరెడ్డి మంత్రివర్గంలోని సభ్యులందరూ రాజీనామా యిస్తూ రాజీనామా పత్రాలను నేడు ముఖ్యమంత్రికి అందజేశారు. కాంగ్రెస్ సంస్థకు సేవచేయడానికి మంత్రులు ఈ నిర్ణయం చేశారు.

జాతీయ నాయకుల విగ్రహాల నిర్మాణంలో జాగ్రత్త అవసరం'

—ప్రధాని నెహ్రూ సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి) ఢిల్లీ, ఆగస్టు 18:— జాతీయోద్యమం ప్రారంభించబడి చాలరోజులయినప్పటికీ, దేశంలో ప్రజల ఆలోచనాస్థాయి తక్కువగా కలదని, అధికసంఖ్యలో మేధావులు వున్నప్పుడే ప్రజాస్వామిక వ్యవస్థ అభివృద్ధి కాగలదని ప్రధాని నెహ్రూ నేడు స్పష్టంచేశారు.

శ్రీ లజపతిరాయ్ శతవర్ధంతి ఉత్సవాల కమిటీ సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రచార పద్ధతులు అధ్వాన్నంగా వున్నవని, ప్రజలలో సరియైన ఆలోచనలు, భావాలు కల్పించడం లేదని ప్రధాని విమర్శించారు. జాతీయ నాయకుల యొక్క, ఇతర ప్రముఖుల యొక్క విగ్రహాలను నెలకొల్పడం తగదని, ప్రస్తుతం దేశంలో వున్న విగ్రహాలు అధ్వాన్నంగా వున్నవని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రస్తుతం వున్న జాతీయ నాయకుల విగ్రహాలు వికారంగా, అధ్వాన్నంగా వున్నందున అవలు విగ్రహాలు నెలకొల్పడం తనకు యిష్టంలేదని అన్నారు. జాతీయ నాయకుల యొక్క సరియైన విగ్రహాలను తయారు చేయడం కష్టమని, దేశంలో ఎక్కడ విగ్రహాలను స్థాపిస్తున్నప్పటికీ, ముందుగా కళాకారుల కమిటీ ఆమోదం అవసరమని ప్రధాని సూచించారు.

దేశంలో రచయితలు ప్రకటిస్తున్న గ్రంథాలు ఉత్తమ శ్రేణికి చెందినవి కావని, ఇతరదేశాల గ్రంథాలతో తమ పుస్తకాలను పోల్చడం ఉత్తమమని అన్నారు. దేశ నాయకుల జీవితచరిత్రలు మరింత అధ్వాన్నంగా కలవని, వీరిని అవమానుష్యంగా చిత్రించడం జరిగిందని విమర్శించారు.

శత జయంతి ఉత్సవాల సమయంలో తయారుచేసిన జాతీయ నాయకుల చిత్రాలు అధ్వాన్నంగా వున్నవని పేర్కొన్నారు.

లాలా లజపతిరాయ్ భారతదేశ నాయకులలో ప్రముఖులని, సాంఘిక సంక్షేమానికి ఆయన ప్రాధాన్య మిచ్చారని శ్రీ నెహ్రూ అన్నారు. లజపతిరాయ్ ఉత్సవాలు నేటి పరిస్థితులకు అనుగుణంగా వుండాలని సూచించారు.

లజపతిరాయ్ శతవర్ధంతి ఉత్సవాల కమిటీ సమావేశానికి, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్, హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, రైల్వేమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, యూనియన్ డిప్యూటీ మంత్రులు, పార్లమెంటు సభ్యులు హాజరయారు.

1965 జనవరి 28 నుండి లజపతిరాయ్ శతవర్ధంతి ఉత్సవాలు ప్రారంభమయి, 1965 నవంబరు 17 నాటికి పూర్తి అవుతాయి.

ఈ సందర్భంలో లజపతిరాయ్ శతవర్ధంతి ఉత్సవాల కమిటీని రిజిస్టర్ చేశారు. ప్రధాని నెహ్రూ అధ్యక్షుడుగా శ్రీ సంజీవయ్యతోసహా ఏనిమిదిమంది ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

ఆ తరువాత వివిధ రాష్ట్రాలకు లజపతిరాయ్ ఉత్సవాల కమిటీలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయబడింది.

ప్రభుత్వ ముద్రణాలయాల ముద్రణ స్తోమత పెంచడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 18:— భారతప్రభుత్వ ముద్రణాలయాల మొత్తం ముద్రణస్తోమత 40 శాతానికి పైగా పెంచబడుతుంది.

అనగా ముద్రణస్తోమత 9 లక్షలపేజీల నుండి, 12.61 లక్షలపేజీలవరకు ప్రణాళికలో శేషించిన సంవత్సరాల కాలంలో పెంచబడుతుంది.

ఈ కాలంలో పేపరు ముద్రణ స్తోమతను సుమారు3000టన్నులకు పెంచడంజరుగుతుంది.

కేంద్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేషనల్ న్యూస్‌ప్రింట్ అండ్ పేపర్ మిల్సు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. కొఠారీకి రాష్ట్రపతి అవార్డును బహూకరించినప్పటి చిత్రం

పాకిస్తాన్ నిర్మాణం కేవలం రాజకీయమైన ఏర్పాటుమాత్రమే

—:x:—

దానివలన ఆశించిన ప్రయోజనం సిద్ధించలేదని శ్రీ రాజేశ్వరదయాళ్ వివరణ

జైపూర్, ఆగస్టు 18:— పాకిస్తాన్ నిర్మాణం జాతి భాషా సాంస్కృతిక విభజన కాదని రాజకీయమైన ఏర్పాటు మాత్రమేనని భారత విదేశాంగ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజేశ్వరదయాళ్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

రాజస్థాన్ విశ్వవిద్యాలయం పటియాజన విద్యాశాఖ ఏర్పాటుచేసిన ప్రసంగాలను ప్రారంభిస్తూ పాకిస్తాన్‌లో లోగడ ఇండియా హైకమిషనర్‌గా వున్న శ్రీ దయాళ్ ఇలా అన్నారు:

"పాకిస్తాన్ నిర్మాణం కాంగ్రెసుకు, ముస్లింలీగుకు మధ్యగల విభేదాలను పెంచి పెద్దవి చెయ్యడంకోసం జరగలేదు. ఉభయ దేశాలు ఆ విభేదాలను తగ్గించుకొని ఇరుగుపొరుగు సాన్నిహిత్యంతోను, పరస్పర స్నేహ సామరస్యాలతోను కలిసి మెలిసి వుండగలవన్న ఆశతోనే పాకిస్తాన్ నిర్మాణం జరిగింది. కాని దురదృష్టవశాత్తూ ఆ ఆశనెరవేరలేదు.

పాకిస్తాన్‌సమస్యలను వివరిస్తూ పాకిస్తాన్‌కు రెండువిభాగాలున్నవన్నారు. ఎట్టి అవాంతరాలనైనా ఎదుర్కొని దృఢంగా నిలబడగల సుదీర్ఘ రాజకీయ సంప్రదాయం భారతదేశానికి కలదనీ, అయితే 1930 కిపూర్వం పాకిస్తాన్ అనే పేరును గురించికూడా ఎవరూ వూహించలేదనే సంగతిని గుర్తించాలని శ్రీ దయాళ్ అన్నారు.

ఇండియా విభజన మూడు మాసాలలో జరిగిందనీ, విభజన కల్లోలానికి దారితీయవచ్చుననే సంగతిని ఎవరూవూహించలేదనీ విభజనకుపూర్వం సింధునదిలోయ మొత్తంమీద దేశానికి ఉపయుక్తంగా అభివృద్ధి చెయ్యబడిందనీ శ్రీ దయాళ్ అన్నారు.

ఉభయదేశాలు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగాగల దేశాలని, ఇండియా ఆవిటికా ఏడు తన పంటలను వృద్ధిచేసుకోగలిగినదనీ, పాకిస్తాన్ జనాభాకు తగినంతగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసుకోలేక పోయిందనీ ఆయనఅన్నారు.

అంతేగాక పాకిస్తాన్ ప్రభుత్వంలో పెక్కు మార్పులు జరిగినవనీ, రాజ్యాంగం తయారుకావడానికే పెక్కు సంవత్సరాలు పట్టిందనీ, అది సిద్ధమైనతర్వాత నియతృత్వాధికారంఏర్పడ్డదనీ ముందు నియంతృత్వాధికారం, ఆతర్వాత ప్రాతిపదిక ప్రజాస్వామ్య సమితుల ఏర్పాటు జరిగిందనీ ఆయన అన్నారు.

స్వాతంత్ర్యసంసిద్ధికి పిమ్మట ఇండియారాజకీయ,దేశీయవ్యవహారాలవిషయంలో ఒక ప్రత్యేకమైన విధానాన్ని అనుసరించగా, ప్రపంచ రాజ్యాలన్నీ దానిని గుర్తించినవనీ, అయితే పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానాలేవో వైఖరులేవో తెలుసుకోవడం కష్టమని, ప్రభుత్వాల మార్పుతో ఈ విధానాలు కూడా మారడంవల్ల అనిశ్చిత పరిస్థితి ఏర్పడు తున్నదనీ ఆయన అన్నారు.

చైనా, పాకిస్తాన్ ఒడంబడికను గురించి ప్రశ్నించగాఇది కేవలంఅవకాశాలనువినియోగించుకొనడానికే జరిగిందనీ, యిందులో ఎవరుఎవరిని మించిపోవడానికి ప్రయత్నించేది తాను చెప్పజాలననీ కూడా శ్రీ దయాళ్ అన్నారు.

స్కాపుల్జేలో పెక్కుమార్లు భూమి ప్రకంపనం

బెల్‌గ్రేడ్, ఆగస్టు 18:— క్రిందటి నెలలో దారుణమైన భూకంపానికి గురియైన యుగొస్లావియా స్కాపుల్జే నగరంలో 328 మార్లు భూమిప్రకంపించినట్లు భూకంపాల పరిశోధన కేంద్రం నమోదుచేసింది.

గత 24 గంటలలోనే ఇక్కడ భూమి 11 మారులు ప్రకంపించినట్లు కేంద్రం రికార్డు చేసింది.

ఇరాక్, సిరియాలకు చైనా ఆర్థికసహాయం

—:x:—

పశ్చిమ ఆసియాలో సోవియెట్ పలుకుబడిని సన్నగిల్లజేయడానికి చైనీస్ ఎత్తుగడలు

కయిరో, ఆగస్టు 18:— ఇరాక్, సిరియాలకు చైనా పుష్కలంగా ఆర్థిక ఋణాలు ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్నట్లు ఇక్కడ అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.

పశ్చిమ ఆసియాలో సోవియట్ పలుకుబడిని తగ్గించాలన్న తలంపుతోనే చైనీస్ ఈ ప్రతిపాదన చేస్తున్నారని దౌత్య పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

ఇరాక్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న బాథిస్టు ప్రభుత్వానికి సోవియట్ యూనియన్‌కు మధ్య యిప్పుడు సత్సంబంధాలులేనందువల్ల దానిని అవకాశంగాతీసుకుని చైనీస్ తాము లాభం పొందడానికి ప్రయత్నిస్తున్నారని ఈ పరిశీలకులు తెలియ జేస్తున్నారు.

అరబ్ రాజకీయాలలో కయిరో వ్యతిరేక ధోరణులను బలపరచడమే చైనీస్ చర్యలోని ప్రధానోద్దేశమని కూడా పరిశీలకులు భావిస్తున్నారు.

దేశంలో చీలికలు ఏర్పరచడానికే చైనీస్ ప్రయత్నాలు ఉద్దేశించబడినవని భావిస్తూ సమైక్య అరబ్ రిపబ్లిక్ [illegible] చైనీస్ విస్తారాలను జాగ్రత్తగా ఒక కంట కనిపెట్టియున్నదని తెలుస్తున్నది.

ఇజ్రాయిల్ - సిరియా సరిహద్దులలో తీవ్ర పరిస్థితి

డమాస్కస్, ఆగస్టు 18:— ఇజ్రాయిల్ అనుకొని వున్న తమ సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడివుందని మిత్రరాజ్య సమితికి, అగ్రరాజ్యాలకు సిరియా ప్రభుత్వం తెలియజేసింది. సిరియా సరిహద్దులలో ఇజ్రాయల్ విద్రోహ చర్యలు కొనసాగిస్తూ సైన్యాలను కేంద్రీకరిస్తున్నదనిసిరియాఆరోపించింది.

డమాస్కస్‌లోని అమెరికా, రష్యా, ఫ్రాన్సు, బ్రిటిష్ రాయబారులకు సిరియా ప్రభుత్వం సరిహద్దు పరిస్థితిని గురించి వివరించింది. సమితిలోని సిరియా ప్రతినిధివర్గానికి కూడా ఈ విషయం తెలియజేయబడింది.

జపాన్ వద్ద నౌక మునక

106 మంది మృతి

టోకియో, ఆగస్టు 18:— ఒకినావా ద్వీపంవద్ద ఒక నౌక సముద్రంలో మునిగిపోయిన ఫలితంగా, దానిలోవున్నవారిలో 106 మంది మరణించడమో, జాడతెలియకుండా పోవడమో జరిగిందని "క్యోడో" నేడుప్రకటించింది.

ఈ నౌక నిన్న ఓకినావా రాజధాని నాహాకు కొద్దిమైళ్ళదూరంలో సముద్రతరంగాల తాకిడికి తట్టుకోలేక మునిగిపోయింది.

నౌకలో ప్రయాణిస్తున్న వారిసంఖ్య 194 అని రిజిస్టరులో పేర్కొనబడి ఉన్నప్పటికీ, అది మునిగిపోయినప్పుడు దానిలో మరి 40 మందికిపైగా ప్రయాణికులు అదనంగా వున్నట్లు అధికారుల అంచనావేశారు.

ఇప్పటికి ఆ ప్రయాణికులలో 141 మంది రక్షింపబడ్డారనీ, మరి 13 మంది శవాలు దొరికినవనీ "క్యోడో" వివరించింది.

భద్రాచలంవద్ద గోదావరి వరదనీటి మట్టం పెరుగుదల

—:x:—

కల్యాణమంటపందగ్గర రోడ్డు జలమయం

(మన విలేఖరి) భద్రాచలం, ఆగస్టు 18:— గోదావరివరద నీటిమట్టం త్వరితగతిని పెరుగుతున్నది. నేటి సాయంత్రం నాలుగు గంటలకు భద్రాచలంవద్ద గోదావరి వరద నీటిమట్టం 154.9 అడుగులు (సముద్రమట్టానికి) ఉన్నవి. నదీగర్భం నుండి వరద నీటిమట్టం 47.9 అడుగులు ఉన్నది.

దుమ్ముగూడెం ఆనకట్టపైన వరదనీటిమట్టం 16.9 అడుగులు ఉన్నది.

కూనవరంవద్ద—అనగా శబరినదివచ్చి గోదావరిలో కలిసేచోట నదీగర్భంనుండి వరద నీటిమట్టం 29.9 అడుగులు ఉన్నది.

వరదనిరోధక కేంద్రాలన్నిటికీ తగుహెచ్చరికలు అందజేయబడినాయి. అత్యవసరపరిస్థితి ఏర్పడగల పక్షంలో దానిని ఎదుర్కొనడానికి భద్రాచలంవద్ద ఒకటి, బూర్గంపాడువద్ద ఒకటి, కూనవరంవద్ద ఒకటి మోటారులాంచీలు తయారుగా అట్టిపెట్టి ఉంచారు.

కూనవరం, రాజమండ్రి మధ్య మోటారు లాంచీల రాకపోకలు నిలిపివేయబడినాయి.

గోదావరి వరదనీరు మెల్లమెల్లగా కల్యాణమండపం ప్రాంతంనుండి భద్రాచలంపట్టణంలోనికి ప్రవేశిస్తున్నది. కల్యాణమంటపంవద్ద రోడ్డు వరదనీటిలో మునిగిపోయింది.

సురక్షిత ప్రాంతాలకి తరలి వెళ్ళడానికి ప్రజలు సిద్ధపడుతున్నారు.

భద్రాచలంవద్ద గోదావరి వరదనీరు 160 అడుగులవరకువస్తే ప్రమాదంక్రింద లెక్క. ఇప్పుడు వరద నీటిమట్టం 154.9 అడుగులు.

3 గంటలకు గోదావరి వరదనీటిమట్టం 7.5 అడుగులు ఉన్నది. అనగా నిన్న సాయంత్రం కంటే వరదనీటిమట్టం ఒక అడుగుపైగా పెరిగింది.

రాజమండ్రి రైలువంతెనవద్ద నీటిమట్టం 54 అడుగులు ఉన్నది.

వచ్చే 24 గంటలలోను గోదావరి వరద నీటిమట్టం త్వరితగతిని పెరిగే అవకాశం కలదు కనుక తగుజాగ్రత్తలో ఉండవలసిందిగా డ్యాటిలో ఉన్న వరదనిరోధక అధికారు లంకరికీ ప్రథమ, ద్వితీయ హెచ్చరికలు అందజేయబడినాయి.

రేపుసాయంత్రానికల్లా ఆనకట్టవద్ద వరద నీటిమట్టం 12 అడుగులకు పెరగవచ్చునని అధికారుల అంచనా.

రాజమండ్రి వద్ద గోదావరికి వరద

అధికారులకు తగు హెచ్చరిక

రాజమండ్రి, ఆగస్టు 18:— గోదావరి నదికి తిరిగి వరదనీరు వస్తున్నది.

ధవళేశ్వరం ఆనకట్టపైన నేటిసాయంత్రం

బొంబాయినగరంలో పారిశుద్ధ్య కార్యక్రమం

ముఖ్యమంత్రి ప్రభృతులు పాల్గొన్న వైనం

బొంబాయి, ఆగస్టు 18:— మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్.కన్నంవార్ నేటి ఉదయం జనరల్ పోస్టు ఆఫీసు ప్రాంతాన్ని చీపురుపుచ్చుకుని వూడ్చారు. ఆయన ఒక నెలరోజులక్రిందట ఇలా చేస్తాననిచేసిన వాగ్దానాన్ని నేడు చెల్లించుకున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి అసలు, సరిగా 11.30 గంటలకు ఇక్కడకు రావలసివున్నా ఒక అరగంటముందుగానేవచ్చారు.

ఆయన ఒకచీపురు తీసుకుని పారిశుద్ధ్యకార్యక్రమాన్ని ప్రారంభించగానే, శాసనసభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, అనేకమంది వాలంటీర్లు కూడా వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. వాలంటీర్లు క్రిమివాశక ఔషధాలను చల్లారు.

ముఖ్యమంత్రి కొంతసేపు కార్యక్రమం నిర్వహించిన తర్వాత వాలంటీర్లు ఈపని తమకు అప్పగించమని కోరారు.

ముఖ్యమంత్రి వెళ్లిపోయినతర్వాత పి.సి.సి. అధ్యక్షుడుశ్రీ భానుశంకర్ యాజ్ఞిక్ ఈ కార్యక్రమానికి నాయకత్వంవహించారు.

ఆ తర్వాత బొంబాయిమేయరు శ్రీ ఇ. ఎ. బందూక్‌వాలా వచ్చి వేరేప్రాంతంలో వూడ్వడం ప్రారంభించారు. ఆయన తోటాటుడిప్యూటీ ఆరోగ్యమంత్రి డాక్టర్ ఎస్. ఎస్. కైలాస్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇది ఇట్లావుండగా కార్పొరేషన్ అధికార్లు సమ్మె పరిస్థితి మెరుగైనదనీ అవసర సర్వీసులలో ఎక్కువగా పనివారు చేరుతున్నారనీ ప్రకటించారు.

నేటికి బొంబాయిలో మున్సిపల్ పనివారు సమ్మె ప్రారంభించి 7 రోజులైంది.

అవిశ్వాస తీర్మానంపై నేడే లోకసభ చర్చ

—:x:—

కమ్యూనిస్టేతర పక్షాలవారంతా కలిసి కట్టుగా వ్యవహరించడానికి నిర్ణయం

(మనవిలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 18:— ఆచార్య జె. బి. కృపలానీ ప్రవేశపెట్టనున్న అవిశ్వాసతీర్మానంపై లోకసభలో రేపు చర్చ ప్రారంభమౌతుంది.

ఈచర్చమూడు రోజులపాటు జరుగుతుంది. తీర్మానాన్ని సమష్టిగా ప్రతిపాదించడంలో సమైక్యతను ప్రదర్శించిన కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలవారు తీర్మానంపై చర్చలోకూడా—ఒకరు చేసే ఆరోపణలు మరొకరి ఆరోపణలకు భంగం కలిగించని విధంగా—కలిసికట్టుగావ్యవహరించాలని ఒక అంగీకారానికివచ్చారు. వివిధ పార్టీలవారు నేడు చర్చలో తాము అవలంబించబోయే విధానానికి తుది మెరుగులు దిద్దడం పూర్తి అయింది.

కమ్యూనిస్టు సభ్యులు వోటింగులో పాల్గొనక పోయినప్పటికీ వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం విషయంలోను, ఉమ్మడి వైమానిక విన్యాసాల విషయంలోను ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించే మాట మున్ముందుకే ఖాయం. అయితే, వాయిస్

(మిగతా 3 వ పేజీలో)

లండన్, ఆగస్టు 18:— బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ యార్క్‌షైర్‌లో సెలవులు గడపడానికి నేడిక్కడ నుంచి ట్రెయిన్‌లో లీడ్స్‌కు బయలుదేరివెళ్లారు.



STEAM PIPES
బాయిలర్ ట్యూబులు
ఫిట్టింగులు
M. J. PATEL & CO.,
377, Nagdevi St., Bombay-3
PHONE: 321616

టెండర్లు
మొక్కలు పెంచటానికి 5"×9"×150 మరియు 5"×8"×150 గేజ్ అల్కాతిన్ సంచులు సప్లయి చేయడానికి టెండర్లు కోర బడుతున్నవి.
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, చిత్తూరు ఈస్టు, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్.

నాకాస్
నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా అత్యంతరమణీయమైన హంస క్రియలతో మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారించవేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.
8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము
ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ—2.

భారత ప్రభుత్వము
ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ
2 (5)/63. Contr. E భీమవరం, సెంట్రల్ స్టోరేజి డిపోవద్ద 14—9—63 నుంచి లేక ప్రభుత్వముచే నిర్ణయించబడు ఇతర తేదీనుంచి రెండు సంవత్సరములు ఆహార ధాన్యములు, పిండి, పంచదార, ఎరువులు, ఇతర సరుకులు, పురికొస బేళ్ళను హాండిలు చేయుటకు, రవాణా చేయుటకుగాను లేబరు మరియు రవాణా కంట్రాక్టర్ల నియామకమునకు సీల్డు టెండర్లు ఇండియా రాష్ట్రపతి తరఫున కోరబడుచున్నవి. టెండర్లు నిర్ణీతఫారములో రీజినల్ డైరెక్టర్ (ఫుడ్) సదరన్ రీజియన్, 123, మౌంట్‌రోడ్డు, మద్రాసు—6 కు 5—9—63 సా. 4 గం. ల. లోపున చేరవలెను. టెండరు ఫారములు (ఇవి ఒకరివి మరొకరికి మార్చుకొనకూడదు) ఫారము 1—కి రు. 10—లు నగదు చెల్లించి (పోసు చేయబడదు) ఆయున ఆఫీసునుంచి పొందవచ్చును. ఇందుకుగాను పొందిన రశీదును టెండరు ఫారముతో తప్పక చేర్చి పంపవలెను. లేనియెడల టెండరు గమనించబడక పోవచ్చును. DA-XIX (226)/63

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)
టెండరు నోటీసు
సం. 4/సిపి1/63—64. తేది 13—8—63
దిగువ తెలిపిన సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నం. 1 నాగార్జునసాగర్ డాం, హిల్ కాలనీ, విజయపురి నార్తు పోస్టు, నల్గొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 18—9—63 సా. 4 గం. వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంటు, లేదా ఏ ఇతర స్టేట్, రిజిస్టర్డు (ఏ) తరగతి కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి, అదేరోజు సా. 4—15 గం. కు తెరువబడును.
టెండరు అంగీకరించు అధారిటీ ఎట్టి కారణములు తెలుపకుండానే ఏ టెండరుగాని, అన్ని టెండర్లు గాని, నిరాకరించుటకు పూర్తిహక్కు కలిగి యుండును.
టెండర్లు, షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్సు ఆయున ఆఫీసు నుండి ఆఫీసు వేళలలో 20—8—63 నుంచి సెట్టు 1కి రు. 10-20 ప. పై. చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.
(గ్రానైట్ రబుల్ (నల్లరాయి మురుం) అడుగుచేసి సప్లయి చేయుట.
ధరావత్తు సొమ్ము డిపాజిట్టు
మొత్తం 10,000 యూనిట్లకు రు. 7,500.
కంట్రాక్టు కాలపరిమితి : ఒక సంవత్సరం, కంట్రాక్టు స్వభావం: కె 2 ఫారం (పీస్‌వర్క్)

దేశం అభివృద్ధికి 'కీలకం' వ్యవసాయమే

ఉదయపూర్ సభలో డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ అభిభాషణ

ఉదయపూర్ ఆగస్టు 18:— సంక్షేమరాజ్యంగా దేశాన్ని రూపొందించాలనే మన ప్రజల ఆశలు నిజంకావడానికి, దేశం ఆర్థికంగా అభివృద్ధిచెందడానికి వ్యవసాయాభివృద్ధి ఎక్కువగా జరగాలని కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

వ్యవసాయం అన్ని పరిశ్రమలకూ వెన్నెముక వంటిది. దేశం అభివృద్ధి ప్రణాళికలు, జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు వ్యవసాయం 'నిజమైన సూచిక' వంటిది. అందుచేతనే వ్యవసాయం ఆర్థికరంగం అభివృద్ధికే గాకుండా భారతప్రజల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో తోడ్పడగలదు, అని డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ చెప్పారు.

డాక్టర్ సింగ్ భారత వ్యవసాయ, పశు, గృహ విజ్ఞానశాస్త్ర కళాశాలలో 'విస్తరణ విద్యాభివృద్ధి'పై జరిగిన సమావేశాన్ని ప్రారంభిస్తూ మనదేశంలో వ్యవసాయ విద్య అనేకవేల సంవత్సరాలుగా ప్రధాన వృత్తిగా వుంటూ జనాభాలో ఎక్కువమందికి జీవనాధారంగా వుంటున్నదని అర్వాత తర్వాత వ్యవసాయం పశుగణాభివృద్ధి గృహవిజ్ఞానశాస్త్ర కళాశాలలు స్థాపించబడ్డాయని డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ విజ్ఞప్తిచేశారు.

దేశంలోని వ్యవసాయ విద్యాసంస్థలు ప్రయోగాత్మక విద్యను బోధించే కేంద్రాలుగా రూపొందాలని, స్థానిక అవసరాలను తీర్చడానికి పరిశోధన విస్తరణ కార్యక్రమాలను అమలు జరపాలని ఆయన ఉద్బోధించారు.

ఈ సమావేశం వ్యవసాయ కళాశాలలలో బోధన ఎలావుండవలసింది చర్చించవచ్చునా విద్యార్థులకు, స్థానిక సమస్యలు పరిష్కరించుకునేందుకు తోడ్పడగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

రాజస్థాన్ వ్యవసాయమంత్రి అమాదూరాం మిర్ధా కూడా ప్రసంగించారు.

లయన్సుక్లబ్ 304 వ జిల్లా గవర్నరు డాక్టర్ జి. వి. వెంకటేశన్ ఆదివారం మధ్యాహ్నం విజయవాడ లయన్సుక్లబ్‌లో ప్రసంగించారు

మాస్కో ప్రజలను ఆకర్షించిన భారత వస్తుప్రదర్శనశాల

ఇంతవరకు పదిలక్షల మంది దర్శించినట్లు టాస్ ప్రకటన

మాస్కో, ఆగస్టు 18:— మాస్కోలోని భారతీయ వస్తు ప్రదర్శనను ఇంతవరకు పదిలక్షలమంది ప్రజలు దర్శించారని సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

సోవియెట్ వాణిజ్య మండలి వారు నిన్న ఒక విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు సోవియెట్ వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రులు సెర్కిటోరినోవ్, ఇవాన్ గ్రిషిన్, లియొనిడ్ బోరిన్ ప్రభృతులు హాజరయ్యారు.

స్నేహపూర్వక వాతావరణంలో ఈ విందు జరిగిందని టాస్ పేర్కొన్నది.

భద్రతాసంఘంలో ఆఫ్రికన్ దేశాలకు ప్రాతినిధ్యం

ఫ్రాన్సు సూచన

మిత్రరాజ్యసమితి, ఆగస్టు 18:— భద్రతా సమితిలో ఆఫ్రికానుండి రెండు రాజ్యాలకు ప్రాతినిధ్యం యివ్వాలని మిత్రరాజ్యసమితికి వ్రాసిన లేఖలో ఫ్రాన్సు సూచించింది. సమితి ప్రణాళికను సవరించే విషయమై సభ్యదేశాల అభిప్రాయాలను తెలుసుకోడానికి పంపిన ఒక సర్క్యులర్‌కు సమాధానమిస్తూ ఫ్రాన్సు ఈ సూచన చేసింది.

భద్రతా సంఘంలో వివిధ దేశాలకు ప్రాతినిధ్యం సరిగా లేనందున తాము ఈ సూచన చేస్తున్నామని ఫ్రాన్సు ఈ సూచన చేసింది.

ఆత్మరక్షణకు దక్షిణాఫ్రికా సంసిద్ధమట

వెర్‌వర్డు బెదిరింపు

స్మిత్‌ఫీల్డు, ఆగస్టు 18:— దక్షిణాఫ్రికా వ్యతిరేకులు ప్రస్తుతం కొనసాగిస్తున్న బెదిరింపులను ఆచరణలో పెట్టినప్పుడు, దక్షిణాఫ్రికా తన స్వప్రయోజనాల రక్షణకు తీవ్ర పోరాటం సాగించగలదని ప్రధాని వెర్‌వర్డు హెచ్చరిక చేశారు. ఆత్మరక్షణకు పోరాటం సాగించకుండా దక్షిణాఫ్రికా లొంగిపోవడం జరుగదని వెర్‌వర్డు హెచ్చరిక చేశారు.

దక్షిణాఫ్రికాపై ప్రస్తుతం వస్తున్న దూషణలను భరించగలమని, దౌర్జన్య చర్యలను వ్యతిరేకించగలమని వెర్‌వర్డు హెచ్చరికచేశారు.

ఇరాన్, ఆఫ్గనిస్తాన్ పాకిస్తాన్‌ల యూనియన్

ప్రస్తుతం నెలకొల్పడం సాధ్యమని చక్రవర్తిషా ప్రకటన

కరాచీ, ఆగస్టు 18:— పాకిస్తాన్, ఇరాన్, ఆఫ్గనిస్తాన్‌ల మధ్య యూనియన్‌ను నెలకొల్పడం వాంఛనీయమైనా ప్రస్తుత పరిస్థితులలో దీనిని ఏర్పరచడం కష్టమని ఇరాన్ చక్రవర్తి షా ప్రకటించారు. 'పాకిస్తాన్ టైమ్స్' పత్రిక విలేఖరికియిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ యూనియన్‌ను నెలకొల్పడానికి ఈదేశాలలోని భాషలు ఆటంకంగా వుండగలవని అన్నారు.

పాకిస్తాన్‌లో ఇంగ్లీషు అధికార భాషకాగా, ఇరాన్, ఆఫ్గనిస్తాన్ దేశాలలో పర్షియన్ భాష అధికార భాష అని, పాకిస్తాన్ పర్షియన్ భాషను అనుసరించడానికి చాలకాలం పట్టగలదని చక్రవర్తి షా పేర్కొన్నారు.

ఉత్తర బోర్నియోకు పరిశీలకులు

మలేసియాపై జరిగిన మనీలాసంధి దేశాలనుంచి

లండన్, ఆగస్టు 18:— మనీలా ఒడంబడిక చేసుకొన్న మూడు దేశాలనుంచి మలేసియా నిర్మాణంపట్ల ఉత్తరబోర్నియో, సారవాక్‌ల ప్రజల అభిమతాన్ని తెలుసుకొనడానికి వెళ్ళిన సమితి ఉద్యోగుల పనిని చూడడానికి ఒక్కొక్కరు గాక ఇద్దరు పరిశీలకులవంతున పంపబడగలరని కామన్‌వెల్తు రిలేషన్స్ కార్యాలయం నిన్న ప్రకటించింది.

ముస్లిందేశాల సమావేశం అవసరమట

సోమాలియా ప్రధాని సూచన

కరాచీ, ఆగస్టు 18:—ముస్లిం ప్రపంచంలో సమైక్యతను సాధించడానికై ముస్లిం దేశాల అధిపతుల సమావేశాన్ని ఏర్పరచాలని సోమాలియా ప్రధాని డాక్టర్ అబ్దుల్ రషీద్ అలీ షెర్‌మార్కె సూచించారు. లాహోర్‌లో నిన్న ఉదయం విలేఖరులతో మాట్లాడుతూ ఆర్థిక, రాజకీయ రంగాలలో ముస్లిం దేశాల మధ్య సన్నిహిత సంబంధాలు అవసరమని అన్నారు.

పాకిస్తాన్, సోమాలియాల మధ్య సన్నిహిత సంబంధాలు కలవని, రెండుదేశాలలోను ఇస్లాం ప్రధాన మతమని, సామ్రాజ్యవాద పాలనక్రింద రెండుదేశాలు నలిగిపోయినవని సోమాలియా ప్రధాని పేర్కొన్నారు. అంతకుముందు సోమాలియా ప్రధానికి సమర్పించబడిన సన్మాన పత్రంలో భారతీయ సామ్రాజ్యవాదంక్రింద 40 లక్షల కాశ్మీర్ ముస్లిం ప్రజలు నలిగిపోతున్నారని ఆరోపించబడింది.

కలకత్తా కంపెనీల వ్యవహారాలతో మంత్రులకు సంబంధంలేదు

శ్రీ మంత్రి భగత్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18:— కలకత్తాలో ఇటీవల సోదా జరిపిన కంపెనీల వ్యవహారాలలో మంత్రులు కాని, అధికారులకు గాని సంబంధం లేదని కేంద్ర ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న లోకసభలో ప్రకటించారు. శ్రీ యస్. యమ్. బెనర్జీ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ భగత్ పైవిధంగా అన్నారు.

33.90 కోట్ల రూపాయల మేరకు సమర్పించిన సప్లిమెంటరీ డిమాండ్లను లోకసభ ఆమోదించింది. బడ్జెట్ తరువాత వెంటనే సప్లిమెంటరీ డిమాండ్లను ప్రవేశపెట్టడంలో తప్పు ఏమీలేదని సభ్యుల విమర్శలకు సమాధానమిస్తూ డిప్యూటీ మంత్రి సమర్థించారు.

ఇండియాకు కువాయిట్ అప్పు యివ్వడంలేదట

అమ్మాన్, ఆగస్టు 18:— భారతదేశానికి అయిదుకోట్ల దీనార్లను అప్పుగా కువాయిట్ యివ్వనున్నట్లు వెలువడిన వార్తలు నిజంకావని కువాయిట్ రేడియో ప్రకటించింది.

విదేశాలలోని కువాయిట్ పౌరులు తమ నిధులను వినియోగించుకోడానికి, స్టెర్లింగ్ ప్రాంతం వెలుపల వున్న నిధులను మార్చుకోడానికి అనుమతి యిచ్చినట్లు కువాయిట్ రేడియో ప్రకటించింది.

టెహరాన్, ఆగస్టు 18:— జూన్‌నెలలో ప్రభుత్వంపై తిరుగుబాటు జరిపిన నేరానికి అయిదుగురు తిరుగుబాటుదార్లకు టెహరాన్ సైనిక న్యాయస్థానం మరణశిక్ష విధించింది.

ఇదే సమయంలో ఒక వ్యక్తికి యావజ్జీవ శిక్ష, మరి పదిమందికి అయిదునుండి 15 సంవత్సరాలవరకు న్యాయస్థానం శిక్ష విధించింది.

శ్రీ శోభకృతనామసంవత్సర
శ్రావణ బహుళ అమావాస్య
1963 ఆగస్టు 19, సోమవారం
బహుళ అమావాస్య ప. 12—08 వరకు
ఆశ్రే: ఉ. 8—55 వరకు
వర్జ్యం రా. 9—11 మొదలు 10—49 వరకు

సమాజసేవయే లయన్సుక్లబ్ సభ్యుల ప్రధానాశయం

విజయవాడసభలో లయన్సు గవర్నర్ అభిభాషణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 18:— సమాజసేవకు అవధులు లేవని, దేశము, భాష దానికి అడ్డు రావని లయన్స్ డిస్ట్రిక్టు గవర్నరు డాక్టర్ టి. వి. వెంకటేశన్ నేటిమధ్యాహ్నం బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగిన లయన్సుక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ వక్కాణించారు.

లయన్సుక్లబ్ సభ్యులందరూ మరొకసభ్యుని తమ క్లబ్‌లో సభ్యునిగా చేర్పించడానికి కృషి చేయాలని, ప్రతి క్లబ్బూ మరొకక్లబ్‌ను ప్రారంభించాలని ఇదే తన 'నినాదమని' ఆయన అన్నారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. సీతారామన్ గవర్నరుకూ, ఇతర అతిథులకూ స్వాగతం చెప్పారు.

లయన్సు గవర్నరు అధికారపూర్వకంగా పర్యటిస్తూ నేటిఉదయం ఇక్కడకు వచ్చారు.

శ్రీ శ్రీనివాసన్ ప్రార్థనతో సభప్రారంభమైనది.

శ్రీ బొర్రా రాధాకృష్ణమూర్తి, డాక్టర్ మాలగుంట లక్ష్మీనారాయణ, శ్రీ ఆలపాటి మురళీ మోహన్‌గారల చేత క్లబ్ సభ్యులుగా డాక్టర్ వెంకటేశన్ ప్రమాణస్వీకారం చేయించారు.

వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయానికి క్లబ్ విరాళంగా ఇచ్చిన సీలింగ్‌ఫాన్‌ను లయన్సు గవర్నరు ఆ గ్రంథాలయం అధ్యక్షుడు శ్రీ బయన భీమయ్య గారికి అందజేశారు.

కార్యదర్శి శ్రీ బి. జె. ప్రభాకర ఆశీర్వందనలతో సభ ముగిసింది. విందుజరిగింది.

బాలభారతి నవవిద్యా కళాకేంద్రం

ప్రాంతీయ విద్యాశాఖాధికారిచే ప్రారంభోత్సవం

విజయవాడ, ఆగస్టు 18:— 'బాలభారతి—నవవిద్యా కళాకేంద్రం స్థాపకులు ఈనాడు నిర్వహింపజూనిన పాఠశాల విద్యాబోధనపద్ధతి అపూర్వమైనది. మామూలు విద్యను సాంకేతిక విద్యలను కలిపి ఒక పాఠశాలను నిర్వహించడం ఎంతో ప్రశంసించదగ్గ విషయం అని' ప్రాంతీయ విద్యాశాఖాధికారి శ్రీ పి. ఆదినారాయణ మొన్న గురువారంనాడు బాలభారతి సంస్థ స్థాపించిన నవవిద్యా కళాకేంద్రాన్ని ప్రారంభిస్తూ వక్కాణించారు.

సభకు శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు. ఈ విద్యాలయానికి విద్యార్థుల తలిదండ్రులు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని శ్రీ రాజు విజ్ఞప్తిచేశారు.

బాలబాలికల చిత్రకళా ప్రదర్శనానికి కౌన్సిలర్ శ్రీమతి ఆర్. మనోహరం ప్రారంభోత్సవం చేశారు.

బాలభారతి సంచాలకుడు శ్రీ పేడిద కామేశ్వరరావు పరిచయ వాక్యాలు పలికారు.

శ్రీ భమిడిపాటి సీతారామయ్య బాలభారతి ఉద్యమాన్ని వివరించారు.

శ్రీ భాగవతుల రామేంద్రశాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు.

హైదరాబాదులో సలహాకేంద్రం

హైదరాబాద్, ఆగస్టు 18:— ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో సలహా కేంద్రానికి ప్లానింగ్‌మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు ప్రారంభోత్సవంచేశారు. ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ సంఘం ఆధ్వర్యంలో ఇది నెలకొల్పబడినది. విద్య, వృత్తి, మనస్సుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి నగరంలో ప్రజలకుఈకేంద్రం సలహాలిస్తుంది. శుక్రవారాలు తప్ప మిగిలిన అన్నిరోజులలోను మధ్యాహ్నం రెండు గంటలనుంచి ఏడుగంటలవరకు ఈ కేంద్రం ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

కళానికేతన్ వార్షికోత్సవం

భద్రాచలం, ఆగస్టు 18:— శ్రీరామకళాయి కళానికేతన్ ప్రథమ వార్షికోత్సవం మొన్న శ్రీరామాలయంలో జరిగింది. డిప్యూటీ కలక్టరు శ్రీ వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా ఫారెస్టు అధికారి శ్రీ టి. పి. కేశవరావు ప్రారంభించారు. కార్యదర్శి వెంకట్రావు వార్షికనివేదిక చదివారు. శ్రీరామ అమెచ్యూర్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మాధవరావు, అర్గనైజరు శ్రీ సుందరరావు, శ్రీ వై.వి. శివశాస్త్రి, శ్రీమతి వాణి రమణరావు తదితర్లు ఉపన్యసించారు.

కళానికేతన్ అధ్యక్షుడుశ్రీ యం. ఆర్.కె. చౌదరి యువకులలోని కళాశక్తినిగూర్చి ప్రసంగించారు. "చిల్లరకొట్టు చిట్టెమ్మ" నాటకం ప్రదర్శింపబడింది (మ. వి)

ఐరాయి, జరపత్ నదులకు వరదలు

చాందాపట్టణం జలమయం

నాగపూర్, ఆగస్టు 18:—ఐరాయి, జరపత్ నదులకు విపరీతంగా వరదవచ్చిన కారణంగా చాందాపట్టణంలో నిన్న నీరు ప్రవేశించింది.

నిన్నరాత్రి సుమారు రెండువేల మందిని ఖాళీచేయించి సురక్షిత ప్రాంతాలకు పంపారు.

చాందా పట్టణంలోని 25 వార్డులలోను 5 వార్డులు జలమయమైనాయి.

ఈ నదులుఇంకా పొంగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఇంతవరకూ ఎవరికీ ప్రాణనష్టం సంభవించలేదు.

చాందా జిల్లాలో తరుచు గతనెలరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జిల్లాలోని నదీప్రవాహం ప్రాంతాలన్నీ వరద ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి.

ఇది ఇట్లావుండగా వైన్ గంగా, వార్ధా, ప్రాణహిత, గోదావరినదులు చాందా జిల్లాలో విజృంభించినట్లు వార్తలు వచ్చాయి.

చాందాజిల్లాలోరోడ్డురవాణా అంతా స్తంభించింది. రైళ్ళ రాకపోకలు యథాప్రకారం సాగుతున్నాయి.

అకోలా, బుల్దానా జిల్లాలలో రోడ్డురవాణా దెబ్బతిన్నట్లు వార్తలు అందాయి.

కూచ్ బిహార్‌లో వరదలవల్ల 25 గ్రామాలకు దెబ్బ

కలకత్తా, ఆగస్టు 18:—కూచ్‌బిహార్ జిల్లాలోని మూడునదులు విపరీతంగా విజృంభించిన కారణంగా 30 వేలమంది ప్రజలు నిర్వాసితులైనారని, 15 వేల ఎకరాలపంట దెబ్బతిన్నదని పశ్చిమబెంగాల్ సహాయ కార్యక్రమాలమంత్రిణి కుమారి ఆభామైతీ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఆమె మూడురోజులపాటు వరదదెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించివచ్చారు.

వరదవల్ల దెబ్బతిన్న 25 గ్రామాలలో నీటి మట్టం తగ్గుతున్నట్టు ఆమెచెప్పారు.

రోహతక్-పానిపట్ రహదారిపై రాకపోకలకు అంతరాయం

ఛండీఘర్, ఆగస్టు 18:— పంజాబ్‌లోని గోహనాపట్టణం, గోహనా తాలూకాలోని 16 గ్రామాలు వరదదెబ్బతిన్నాయని సమాచారం అందింది.

రోటక్—పానిపట్ రహదారికి గండ్లు ఏర్పడ్డాయి.

విదర్భలో వర్షాలు

నాగపూర్, ఆగస్టు 18:— విదర్భ ఉత్తర ప్రాంతాలలో భారీవర్షాల మూలంగా అనేక పట్టణాలమధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది.

కియుషూ దీవిలో వరదలు

వేలాది ప్రజలకు నిలవనీడలేని పరిసితి

టోకియో, ఆగస్టు 18:— జపాన్ ప్రధాన దీవి అయిన క్యూషూలో సంభవించిన వరదల ఫలితంగా వేలాదిగా ప్రజలు నిలవనీడలేకుండా అల్లాడుతున్నారని పోలీసులు నిన్న అన్నారు.

గత 24 గంటలలోనూ ధారాపాతంగా కురిసిన వర్షంవల్ల రోడ్లు, రైలుమార్గాలు విచ్ఛిన్నమై పోయినవట. కామనోటో, ఓయిటా జిల్లాలలో సుమారు 3000 ఇళ్ళు జలమయమైపోయినవని, తమ ఇళ్ళను ఖాళీచేసి మరొక ప్రాంతాలకు పోవలసినదిగా రాత్రివూట సైరెన్లలో ప్రజలకు హెచ్చరిక జరిగిందని తెలుస్తున్నది.

ఇనుము గనులలో కార్మికుల సంక్షేమానికి సెస్సు విధించే చట్టం

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 18:— ఇనుము గనులలో కార్మికుల సంక్షేమం నిమిత్తం సెస్సు విధించే చట్టాన్ని అమలు జరపడానికి సంబంధించిన బిల్లును లోకసభ నిన్న ఆమోదించింది. ఈ బిల్లును ఇదివరకే రాజ్యసభ ఆమోదించింది.

ఇనుము గనుల యజమానులు ఈ నిబంధనలు అమలు జరపకుండా నిరోధించే అవకాశం కలదని సభ్యులు హెచ్చరిక చేశారు.

శ్రీనగర్, ఆగస్టు 17:— గత జూలై ఆఖరు వరకు కాశ్మీర్‌ను యాభైఅయిదువేల మందికి పైగా టూరిస్టులు సందర్శించారని అధికార లెక్కా అంచనా వేయబడింది

శ్రీ గఫర్‌ఖాన్ నిర్బంధం

ఆయన ఆరోగ్యాన్ని పూర్తిగా శిథిలం చేసిందని శ్రీ భషానీ ప్రకటన

రావల్పిండి, ఆగస్టు 18:— నేషనల్ అవామీపార్టీ నాయకుడు మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్ భషానీ నిన్న సాయంకాలం లాహోరులో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ 79 ఏళ్ళ వయస్సులోవున్న ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్‌ను నిర్బంధంలో వుంచడంవల్ల ఆయన ఆరోగ్యంపూర్తిగా శిథిలమైపోయిందని అన్నారు.

శుక్రవారంనాడు ముల్తాన్‌లోనిజైలుసుపత్రిలో ఆయనను దర్శించినతర్వాత తనకు ఆనాడు భోజనం చెయ్యాలనే కోరిక కలగలేదని రోజంతా చాలా అశాంతిగా గడిచిందని అన్నారు.

ఆయున మోకాళ్ళ నొప్పులతోను, రక్తపు పోటుతోను ఎక్కువగా బాధపడుతున్నారన్నారు.

శ్రీ గఫర్‌ఖాన్‌సహా రాజకీయ ఖైదీలను విడుదల చెయ్యవలసిందని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌కు, ఇద్దరు రాష్ట్రాల గవర్నర్లకు విజ్ఞాపన చేశారు.

తన పార్టీ ప్రెసిడెంట్‌తోగాని, ప్రభుత్వ పక్షంతోగాని చర్చలు జరపదలచిందన్నమాట నిజంకాదని కూడా ఆయన అన్నారు.

అత్యవసరపరిస్థితిని విస్మరించిన యు. పి. కాంగ్రెస్ అధ్యక్షుడు

ఢిల్లీ, ఆగస్టు 18:— దేశంలో అత్యవసర పరిస్థితి ప్రస్తుతం లేదని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. పి. జైన్ లోకసభలో నిన్న ప్రకటించినప్పుడు అందరకు ఆశ్చర్యం కలిగింది. రాజ్యాంగం 353 నిబంధన క్రింద బొంబాయి సమ్మెలో జోక్యం కలిగించుకోవాలని శ్రీ వాజ్‌పాయ్ చేసిన సూచనను ప్రస్తావించి అత్యవసర పరిస్థితి సమయంలోనే కేంద్రం జోక్యానికి అవకాశం కలదని శ్రీ ఎ. పి. జైన్ అన్నారు.

ప్రస్తుతం దేశంలో అత్యవసర పరిస్థితి వున్న విషయం శ్రీ వాజ్‌పాయ్, శ్రీ హెచ్. వి. కామత్ ప్రభృతులు గుర్తుకు తీసికొనిరాగా, తన పొరపాటుకు చింతిస్తున్నట్లు శ్రీ ఎ. పి. జైన్ తెలియజేశారు.

ప్రెస్‌కౌన్సిల్ ముసాయిదా బిల్లు

తిరిగి సవరించే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 18:— ప్రెస్‌కౌన్సిల్ అధ్యక్షుడు, సభ్యులను ఎన్నుకోడానికి ఏర్పరచే సెలక్టు కమిటీలో సభ్యులుగా వుండడానికి రాజ్యసభ అధ్యక్షుడు, లోకసభ స్పీకర్ అంగీకరించలేదని తెలుస్తున్నది. దీనిఫలితంగా ప్రెస్‌కౌన్సిల్ బిల్లును పార్లమెంటులో ఆలస్యంగా ప్రవేశపెడతారు.

సెలక్టు కమిటీసభ్యులుగా వుండడం అనవసరమైన విమర్శలకు దారితీసి, పార్లమెంటు ఉభయసభలను నిర్వహించడం కష్టం కాగలదని రాజ్యసభ అధ్యక్షుడు, లోకసభ స్పీకర్ తెలియజేశారు. ప్రెస్ కౌన్సిల్ ముసాయిదా బిల్లు గత ఏప్రిల్ నెలలో తయారయింది. రాజ్యసభ అధ్యక్షుడు, లోకసభ స్పీకర్ వైఖరిదృష్ట్యా తిరిగి ఈ బిల్లును సవరించవలసి వుంటుంది.

యాత్రా విమానం గల్లంతు

టోకియో ఆకాశం వెలుపల దుర్ఘటన

టోకియో, ఆగస్టు 17:— 16 మంది ప్రయాణీకులతోను, ముగ్గురు వైమానికులతోను టోకియో ఆకాశానికి వెలుపలవున్న హాచిజో దీవినుంచి విహారయాత్రకు బయలుదేరిన ఒక హెరాన్ విమానం బయలుదేరినతర్వాత మూడుగంటలకే హానెడా విమానాశ్రయానికి చేరుకోవలసి వుండగా ఏడుగంటలు గడిచినప్పటికీ రాలేదని తెలుస్తున్నది.

గల్లంతైన విమానంకోసం విస్తృతంగా అన్వేషణ జరుగుతూవుంది.

ఫజీటా ఎయిర్వేస్ నుంచి టోకియో ట్రావెల్ అసోసియేషన్ మూడు విమానాలు విహార యాత్రలకు అద్దెకు తీసుకొంది. మిగిలిన రెండువిమానాలు సురక్షితంగా హానెడా విమానాశ్రయానికి తిరిగివచ్చాయి. ఈవిమానాలపై అట్లు మంచు విపరీతంగా కురుస్తున్నదని అన్నారు.

లేఖలు

స్వీయజాతిని చెప్పుకొంటే సిగ్గుచెందే భారత పుత్రుడు

ఆర్యా,

భారత దేశం పరాధీనమై "హిందువు" అంటే హీనంగా చూసే బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో — ప్రపంచ ప్రజల ఎదుట — ధైర్యంగా, సాహసోపేతంగా మానవత్వ విలువలను హిందూ ఫణితిలో జాపించి—కోట్లాది ప్రజలకు మార్గదర్శకుడైన వివేకానందుని విషయంలో మానసిక వైపరీత్యాన్ని శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తిగారు చూపిస్తూవుండటం చాల వింతగా కన్పిస్తున్నది. సుప్రసిద్ధ వైజ్ఞానిక శాస్త్రవేత్తలచే అసమాన పురుషునిగా ఎన్నుకోబడిన తత్త్వవేత్తలో మాలిన్యాన్ని కనుక్కోటం విశేషమున్నా అయివుండాలి. ఆసందర్భమైనా కావాలి. శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు మన దేశంలోనే పలుతావులలో ఈ విషయాలను వివరిస్తే ప్రజలు వారి అర్థం జేసుకో గలిగేవారు.

పశ్చిమ ఖండాల వాసులు హిందూ వేదాంత ప్రతిభను వివేకానంద స్వామి మూలంగా గ్రహించామని సంతోషిస్తుంటే — శ్రీ రామకృష్ణ మఠం వంటి పవిత్ర సంస్థలు ఆయా దేశాలలో నిర్వహింపబడుతుంటే—అక్కడకు వెళ్ళి ఒక ప్రపంచ ప్రఖ్యాత పురుషుని మీద వైపరీత్యాలను వెల్లడిస్తూవుండటం దేశగౌరవాన్ని కళంకితం చేయటమే కాగలదు. గౌరవాన్ని సృష్టించుకోవటం కష్టంకాని కాలదన్నుకోటం పెద్ద శ్రమ కాదు.

దారిద్ర్యం, అజ్ఞానం, హైన్యం, దాస్యం, స్వార్థం ముసుగు వాటిలో ఆహోరాత్రులు పోరాడి త్యాగం, శాంతి, విజ్ఞానం, స్వాతంత్ర్యం ముసుగు వాటికొరకు మహా ప్రయత్నం జేసి—వివేకానంద శతజయంతిజరుపుకుంన్న భారతప్రజలం—ఆమహామహుని విషయంలో శ్రీ కృష్ణమూర్తిగారి వాక్యం మహాపాపం నిందా.

పి. యల్. నారాయణ.

2

ఆర్యా,

ఆగస్టు 15వ తేదీ 'ఆంధ్రప్రభలో' "వివేకానందుని మానసిక వైపరీత్యాలు!" అన్నశీర్షిక క్రింద అమెరికాకు వెడుతున్న శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి ప్రకటన చదివాను.

శ్రీ గోపాల కృష్ణమూర్తిగారు సమాధానమిస్తూ తాను హిందువుగా జన్మించినందుకు సిగ్గుపడుతున్నానన్నారు. ఈమాట చెప్పుకోటానికి సిగ్గుపడటంలేదన్నారు. తనకు మతమనేది లేదన్నారు. భారతీయుడుగా కూడా తానుఅమెరికా వెళ్లడంలేదన్నారు. చచ్చిపోయిన పూర్వులు దౌన్నత్యాన్ని కీర్తించడంకోసం భారతదేశాన్ని గురించి భారతీయులను గురించి అబద్ధాలు చెప్పడానికి సిద్ధపడజాలనని ఆయన వక్కాణించారు. వివేకానందునిగూర్చి తన్ను అక్కడివారు అడిగేపక్షంలో ఆయనలోని లోపాలను,మానసిక వైపరీత్యాలను గురించి ఏమీ దాచకుండా చెప్పదలచుకున్నానన్నారు.

వీరెక్కడ, హిందూమతమెక్కడ! వివేకానందుడెక్కడ: మిణుగురు పురుగు సూర్యుణ్ణి గురించి చెప్పదలచుకున్నట్టు వీరు వివేకానందుని గురించి అమెరికాలో ఆయన లోపాలనుగురించి అక్కడివారు అడిగితే చెప్తారట పాపం! ఏమిటి వివేకానందునిలోని లోపాలు ? ఈయన గ్రహించినదేమి?

వివేకానందుడు అమెరికావారి కళ్ళలో పడిన ఒక అమోఘ హిందూమతధర్మాన్ని గురించి చెప్పాడు. ప్రపంచంలో హిందూమతాన్ని మించిన మతంలేదని ఉద్ఘోషించాడు. సర్వ మతాలకు హిందూమతం తల్లివంటిదన్నాడు. హిందూమతం వాటల్లి అన్నాడు.

హైందవత్వానికి దైవత్వానికీ ఏమీ తేడాలేదు. ఎవడు హిందువునని తెలిసికొంటాడో వాడే దైవాన్నికూడా తెలిసికొంటాడనీ, హిందువుడే కానప్పుడూ, హిందూ మతమేలేనప్పుడూ హిందూదేవునిపేరుకూడా వారి కుంతటం తాగు లేదు కాబట్టి! శ్రీ గోపాల కృష్ణమూర్తిగారు తనపేరు మార్పించుకోవడం మంచిదని మరిమరీ చేస్తున్నాను.

"పాంచజన్య"

3

ఆర్యా,

ఆవులగోపాలకృష్ణమూర్తిగారు హిందువులుగా జన్మించినందుకు సిగ్గుపడుతున్నారని చెప్పుకొన్నారటఖదా! తాను భారతీయుడుగా అమెరికా వెళ్లకపోతే, కేతుగ్రహ నివాసిగా వెళ్ళుచున్నారనుకోవాలి. తనకు మతమనేది లేదని చెప్పడం ఒక గొప్ప అనుకొన్నారు కాబోలు! మిన్‌మెయా మనవి అన్నగారా యీయన?

"సాక్షి"

సాంద్ర వ్యవసాయ పథకం : సామాన్యుల ఇబ్బందులు

ఆర్యా,

భారత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలలో సాంద్ర వ్యవసాయం ఒకటి. ఇది అమెరికన్ ఫోర్డు ఫౌండేషను సహాయంతో వ్యవసాయరంగంలో అధికోత్పత్తికి అమలుజరుపబడుతున్నది. పథకం నిర్వాహణపట్ల అభిప్రాయాలేమైనప్పటికీ సహకారరంగం లో పరపతికి సంబంధించిన కొన్ని అంశాలు పాలకుల దృష్టికి తీసికుపోవడంముఖ్యం.

సాంద్ర వ్యవసాయ పథకమునకు ముందు సహకార సంస్థలు వ్యవసాయ కార్యములకు, గృహకృత్యమునకు ఋణములు మంజూరు చేస్తున్నవి. రైతులు, రైతు కూలీలు అప్పులు తీసికొంటూ, తిరిగి సకాలంలో చెల్లిస్తూ ఉండేవారు.

రైతులు వ్యవసాయావసరాలకు అవసరమైనప్పుడు అప్పు చేయుటం పరిపాటి. రైతు అప్పు దరఖాస్తు చేసిన తరువాత సహకారసంఘ పరిశీలన సెంట్రల్‌బ్యాంకు వారి మంజూరు తతంగములు పూర్తి అయ్యేనరికి కొంత కాలయాపన జరుగుతుంది. ఈ లోగా పరినాట్లు, కల్పు తీతలు, ఎరువుల కొనుగోలువంటి అత్యవసర కార్యములు కావుగదా ! అందువల్ల బదులో, చేబదులో చేసి, అవసరములు తీర్చుకుని, సకాలములో సహకార సంఘంద్వారా అప్పురాగానే చెల్లించడం జరుగుతూవుంటుంది. కాని, సాంద్ర వ్యవసాయ పథకంవల్ల విధినిషేధాలు ఏర్పాటుచేయుడంవల్ల రైతులు అవసరానికి అప్పు పొందలేకపోవుచున్నారు.

సహకార సంఘాలు మే, జూన్, జులై నెలలో మాత్రమే అప్పులు మంజూరుచేస్తున్నాయి. తీరా ఎరువులు పెట్టేకాలము వచ్చేసరికి ఆగస్టు, సెప్టెంబరు నెలలో అప్పులు లేవు. కోగడ రైతులు అప్పులు పొందినా యీ రెండు నెలలలోనూ చేత చిల్లిగవ్వకూడా లేని దుస్థితిలో వుంటారు. అందుచేత అనుభవరీత్యా గాని, ప్రణాళిక ప్రవారం పత్తిడివేతగానీ, రైతు ఎరువుల వాడకంపట్ల ఆసక్తి కనపరచినా డబ్బు లేక వెనుకంజ వేస్తున్నాడు. మొత్తంమీద లక్ష్యం దెబ్బతిని ప్రణాళికా ప్రగతివల్ల నీరసభావం కలుగుతున్నది. ఏ ప్రయత్నమైనా సఫలం కావడానికి రైతు శక్తి, ఉత్సాహం, గీటురాళ్ళు. అందుచేత ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో కూడా అప్పులు మంజూరు చేయుట అవసరం.

ఈ సాంద్ర వ్యవసాయ పథకంలో రైతు కూలీలను విస్మరించారు. వ్యవసాయ ప్రగతి కేవలం రైతులపైనే ఆధారపడి లేదు. రైతు కూలీలే మూలస్తంభాలు. వీరు పరినాట్లు, వరికోతలు కాలంలో సహకార సంఘాలలో అప్పులు వ్యక్తిగతహామీ జామీనుపై యిరవై, నలభై రూపాయలు తీసుకుంటూ, ఉప్పు, పప్పు, బియ్యం కొనుక్కుంటూ, హెచ్చుకూలీ నిమిత్తం దూర ప్రదేశాలకు వలసపోయి, నెలో, రెండు నెలలో కూలి చేసుకుని పది రాళ్ళు సంపాదించుకుని స్వగృహం చేరి, అప్పులు తీర్చుకుంటూ ఉండటం సాధారణంగా జరిగే పని. ఈ పథకం రైతు కూలీల పట్ల ఔదాసీన్యమే గాక, మానవము ప్రవర్తిస్తున్నది. ఈ కారణంగా గ్రామీణులైన పేద ప్రజానీకం హెచ్చువడ్డీ దారుల వాతబడి కృశిస్తున్నారు. ఆర్థిక సమానత్వానికై శ్రమిస్తున్న సహకార శ్రేయోరాజ్య నిర్మాతల పరిపాలనలో కూడని, అమలుజరుపరాని పద్ధతి యిది. వెంటనే ప్రభుత్వం నూరు రూపాయిలకు మించని జామీను అప్పులు మంజూరు చేయుటకై సహకార కేంద్ర బ్యాంకులకు ప్రత్యేక సదుపాయాలు కలిగించవలసిందిగా సామాన్య ప్రజల పక్షమున కోరుచున్నాము.

పెమ్మరాజు బాపిరాజు అధ్యక్షుడు,
విశాల పరపతిసంఘం మానవిల్లూరు.

తారాపూర్ అణువిద్యుత్ కేంద్రం

విద్యుచ్ఛక్తిని మహారాష్ట్ర, గుజరాత్‌లమధ్య చేరిసగం పంపిణీ చేస్తారట

ఢిల్లీ, ఆగస్టు 18:— 1967 నాటికి తారాపూర్ అణు విద్యుత్ కేంద్రం పని ప్రారంభించి 1968 నాటికి పూర్తి ఉత్పత్తి స్థాయి అందుకోగలదని కేంద్ర అణుశక్తి శాఖ కార్యదర్శి డాక్టర్ హోమీ భాభా ప్రకటించారు.

ఈ కేంద్రంలో ఉత్పత్తి అయ్యే 380000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని మహారాష్ట్ర, గుజరాత్‌ల మధ్య చేరిసగం వంతున పంచుతారు.

పార్లమెంటు సభ్యుల సలహా సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ తారాపూర్ కేంద్ర స్థాపనపై అమెరికాతో కుదుర్చుకొన్న ఒప్పందం ఇండియాకు అనుకూలంగా వున్నదని శ్రీ హోమీ భాభా వెల్లడిచేశారు.

మద్రాసువద్ద కూడా మరొక అణువిద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పుతున్నవిషయం తెలిసినదే.

'దేశంలో నైతిక దుర్భిక్షం ఏర్పడింది'

దీనికి శ్రీనెహ్రూయే ఖరికారణమని శ్రీ యస్. యం. జోషిప్రసంగం

తంజావూరు, ఆగస్టు 18:—ప్రస్తుత పరిస్థితిలో 'దృఢ సంకల్పంగల క్రమశిక్షణ పూరితమైన బలమైన ప్రభుత్వం' చాల అవసరమని ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. యం. జోషి నిన్న ఇక్కడ వివరించారు.చైనీస్ దురాక్రమణ ప్రజాస్వామ్య జీవన విధానంలో నమ్మకమున్న వారందరికీ పెద్ద సవాల్‌గా పరిణమించిందని శ్రీ జోషి అన్నారు.

తమిళనాడు ప్రజాసోషలిస్టుపార్టీ ఆరవసమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ జోషి దేశంలోనైతికంగా అరాచక పరిస్థితులేర్పడినవని, ప్రజలలో చీకాకు, చింతావివశత్వం పెల్లుబుకుతున్నవని అవినీతి లేని పరిపాలన, శత్రు దురాక్రమణనుంచి దేశానికి రక్షణ, కల్పించలేని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం నేటిపరిస్థితికి కారణమని విమర్శించారు. ఇంతే కాక నీటువనికేరటంగా అన్నిటిలోను జోక్యం కల్పించుకునే నెహ్రూవైఖరికూడా దీనికిముఖ్య కారణమన్నారు.

ప్రజాస్వామిక సోషలిజమే తమ ధ్యేయమని అందుకు తమపార్టీ గర్విస్తున్నదని శ్రీ జోషి వివరించారు.

వజ్రకరూర్‌లో విశేష వజ్ర సంపత్తి

హైదరాబాద్, ఆగస్టు 18:— అనంతపురం జిల్లా వజ్రకరూర్‌కు పశ్చిమంగా ఉన్న కొండపై వజ్రాలకోసం 1880—1929 మధ్య అన్వేషణలు జరిగాయి. ఈ కొండ మొదటి వూహాలకంటె నాలుగురెట్లు పెద్దదని 1962—63 లో జరిపిన పరిశీలనవల్ల తేలినదని అధికార వర్గాలవల్ల తెలుస్తున్నది.

వజ్రకరూర్‌కు తూర్పున రెండుమైళ్ళ దూరంలో ఒక కొండను, లత్తవరం గ్రామానికి తూర్పున అరమైలు దూరంలో మరొకకొండను పరిశీలించారు.

ఈ ప్రాంతాలలో వజ్రాలు దొరకడానికి అవకాశాలు కలవని పరిశీలన తెలుపుతున్నది. అయితే ప్రాథమిక అన్వేషణ కార్యక్రమాలు ఇంకా సాగుతున్నాయి. అందువలన నిర్దిష్టంగా ఇప్పుడేదీ చెప్పడానికి వీలులేదు.

నైరోబీ, ఆగస్టు 18:— కెన్యా న్యాయ రాజ్యాంగ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ టామ్ మిబోయా కెన్యా కార్మిక ఫెడరేషన్ కార్యదర్శి పదవికి నిన్న రాజీనామా యిచ్చారు.

లడఖ్, నీఫా అగ్రస్థావరాలకు అత్యవసర వస్తువుల చేరవేత

అమెరికన్ రవాణా విమానాల సహాయానికి భారత ప్రభుత్వం అభినందనలు

(మన విలేకరి) న్యూఢిల్లీ, ఆగస్టు 18:—

లడఖ్, 'నీఫా' ప్రాంతాలలోని అగ్ర స్థావరాలకు అత్యవసర వస్తువులను చేరవేయడంలో గత నవంబరు నెల నుంచి తోడ్పడుతున్న అమెరికన్ రవాణా విమానాలు (సి. 130) ఈ నెలాఖరు నాటికి తిరిగి స్వదేశానికి వెళ్లిపోగలవని అధికారరీత్యా నేడు ఇక్కడ ప్రకటించారు.

అవసరమైతే మున్ముందు ఈ విమానాలలో కొన్నింటిని తిరిగిభారతదేశానికి పంపేవిషయాన్ని పరిశీలించగలమని అమెరికాప్రభుత్వం వాగ్దానం చేసింది.

మంచులో కప్పబడిన హిమాలయా పర్వత శ్రేణులపై విమానాలను నడిపించడంలో ఎన్నో కష్ట నష్టాలను సహించి,తమ విధ్యుక్త ధర్మాన్ని విజయవంతంగా నిర్వహించుకనందుకు భారతప్రభుత్వం ఈ విమానసిబ్బందికి తన అభినందనలను తెలియజేసింది.

లడఖ్ ప్రాంతంపై చైనా దురాక్రమణను పురస్కరించుకునిభారతప్రభుత్వంవిజ్ఞప్తిపై గత నవంబరులో ఈ విమానాలు భారతదేశానికి వచ్చాయి. ఎత్తైన పర్వత శిఖరాలమీదుగా ఎటువంటి ప్రతికూల వాతావరణంలోనైనా ప్రయాణం చెయ్యగల విమానాలు ఇవి.

ఈ విమానాలు వచ్చి రావడంతోనే లడఖ్, నీఫా ప్రాంతాలలోని దుర్గమ ప్రాంతాలకు అవసరమైన ఆయుధసామగ్రిని చేరవేసే కార్యక్రమాన్ని చేపట్టాయి. ప్రధానంగా 'లే' పట్టణం వద్దగల అగ్రస్థావరాలకు అవసరమైన సామగ్రి సంతటినీ ఈ విమానాలే చేరవేశాయి.

లడఖ్, నీఫా, ప్రాంతాలలో విమాన మార్గం ద్వారాను, రోడ్డుమార్గంద్వారాను, భారతసైనిక దళాలకు సప్లయిలను చేరవేసే అవకాశాలు రాను రాను పెరిగినకొద్దీ ఈ అమెరికన్ రవాణా విమానాల సంఖ్య క్రమేణా తగ్గించబడింది.

రవాణా కార్యకలాపాలను నిర్వహించడంలో అమెరికన్ విమానాలకు చెందిన కమాండర్, సిబ్బంది భారత సైనికులతోను, వైమానిక సిబ్బంది తోను ఎంతో కలిసి మెలసి పని చేశారు.

బొంబాయి సమ్మెలో జోక్యానికిహోంమంత్రి తిరస్కృతి

సమ్మె విరమించాలని కార్మికులకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 17:— బొంబాయి నగరంలోని సమ్మె విషయంలో కేంద్ర ప్రభుత్వం కలుగజేసుకోవాలన్న ప్రతిపక్షం కోరికను నేడిక్కడ లోకసభలో హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి త్రోసివేశారు.

శ్రీ బెనర్జీ ప్రతిపాదించిన కాల్—అటెన్షన్ తీర్మానానికి, అనేకమంది సభ్యుల ప్రశ్నలకు శ్రీ లాల్‌బహదూర్ సమాధానమిస్తూ, ఈ సమ్మెపరిస్థితిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడా మన్నారు. సమ్మెదార్ల ప్రతినిధులను కలుసుకొని, వారి కోరికలపై చర్చలు జరపడానికి మహారాష్ట్ర ప్రభుత్వం, తమకు తెలిసినంత వరకు సిద్ధంగా ఉన్నదని, నాయకులధోరణి సహాయకారిగా లేదని ఆ ముఖ్యమంత్రి తమకు తెలియజేశారని చెప్పారు.

సమ్మెమూలంగా ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతున్నదని, ఎంతత్వరలో ముగిస్తే, అంత మంచిదని అన్నారు. సమ్మెను విరమించి, సంప్రదింపులకుపూనుకోవాలని బొంబాయి కార్మికులకు శ్రీ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

ఈ వ్యవహారాన్ని కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వాలకు విడిచిపెట్టడం మంచిదని తానభిప్రాయపడుతున్నా నన్నారు.

మాస్కో ఒడంబడికపట్ల చైనీస్ రెండు నాల్కల విధానం

'ఇజ్వెస్తియా' నిశిత విమర్శ

మాస్కో, ఆగస్టు 17:— అణ్వస్త్ర పరీక్షల పాక్షిక ఒడంబడికపట్ల చైనీస్‌నాయకులు అనుసరిస్తున్న 'రెండు నాల్కల విధానాన్ని' సోవియెట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" తీవ్రంగా విమర్శించింది. అణ్వస్త్ర యుద్ధంవల్ల మానవాళికి సంభవించే తీవ్ర నష్టాన్ని గుర్తించిన ఫలితంగా సోవియెట్ యూనియన్ శాంతియుత విదేశాంగ విధానాన్నిఅనుసరిస్తున్నదనిఈపత్రికవివరించింది.

ఆర్థికంగా, సైనికంగా సోవియెట్ యూనియన్‌కు వున్న బ్రహ్మాండమైన శక్తి సంపదలపై ఆధారపడి ఈ విదేశాంగ విధానం రూపొందించబడిందని 'ఇజ్వెస్తియా' పేర్కొన్నది. ఈ సందర్భంలో "ఇజ్వెస్తియా" యింకా యిలా వ్రాసింది:

"పశ్చిమ జర్మనీ సైనిక వాదులు, అంతర్జాతీయ ఒడంబడికలకు వ్యతిరేకం అయిన ఫ్రెంచి పాలకుల సరసన చైనీస్ నాయకులు వుంటున్నారు. పెకింగ్ నాయకులు బోధిస్తున్న 'వింతరకం మార్క్సిజమే' ఈ పరిస్థితికి కారణం."

"ఈ రెండు నాల్కల విధానం మార్క్సిస్టులెనినిస్టులు అనుసరించ వలసినది కాదు."

అణ్వస్త్ర పరీక్షల ఒడంబడిక కుదుర్చుకోవడం ద్వారా చైనా అపజయాలను ప్రపంచంచేత గుర్తింప చేయడమే కృశ్చేవ్ లక్ష్యమని అమెరికా ఉపవిదేశాంగ మంత్రి హారిమన్ ప్రకటించారు. ఫ్లోరిడా టెలివిజన్ రేడియో కేంద్రంలో ప్రసంగిస్తూ క్యూబా విషమ పరిస్థితి అనంతరం అణ్వస్త్ర యుద్ధానికి దారితీసే ఎట్టి చర్యతీసుకోరాదని కృశ్చేవ్ నిశ్చయించినట్లు హారిమన్ తెలియజేశారు.

విమానటైర్ల అపహరణ

ఢిల్లీలో 6 మంది అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—పాలంవిమానాశ్రయంవద్ద ఉన్న ఒకడిపోనుంచి విమానటైర్లను అపహరించిన ఆరోపణపై ఐ. ఏ. ఎఫ్. సిబ్బందికి చెందిన ముగ్గురిని,పౌరులను ముగ్గురినిఢిల్లీ పోలీసులు అరెస్టుచేశారు.

అనేక దుకాణాలపై దాడిచేసి, అపహరించబడిన 110 టైర్లను పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. అపహరించబడినటైర్ల విలువదాదాపు యాభైవేల రూపాయలుంటుందని అంచనా.

ఐ. ఏ. ఎఫ్ సిబ్బంది ప్రస్తుతం ఐ. ఏ.ఎఫ్. పోలీసుల ఆధీనంలోఉన్నారు.

హత్యనేరానికి ఇద్దరికి జీవిత ఖైదు

కాకినాడ, ఆగస్టు 18:— ఇక్కడకు సమీపమందున్న పెనుమళ్ళ గ్రామంలో జరిగిన హత్యపై వచ్చిన కేసులో దంగేటి సింహాచలం, తలాటం సూరన్న అనే ముద్దాయిలాకు జీవితఖైదులు విధిస్తూ రాజమండ్రి జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ బి. ఎస్. రామమోహనరావు తీర్పు చెప్పారు. కొండాయపాలెం పాపన్న అనే ఆసామిని హత్య చేశారనే ఆరోపణతో ముద్దాయిలపై కేసు దాఖలు చేయబడింది.

కేసు వివరాలు:— పాపన్న కూతురు నరసమ్మ తన తండ్రికి యిష్టంలేకపోయినా, తను ప్రేమించిన ముద్దాయికి కుష్ఠురోగచిహ్నాలుంటున్నాయని అంటున్నా (ఒకటవ ముద్దాయి) సింహాచలాన్నే నరసమ్మ వివాహం చేసుకొని అతని వలన యిద్దరు పుత్రులను కన్నది.

ఆమెతండ్రి తనకూతురు భర్తతో వుండటానికి చివరకు సమ్మతించాడు. కాని లోగడ తనకు చేసిన పరాభవానికి మామపై అల్లుడికి పగ పోలేదు. కాగా ప్రతీకారం చేయాలని నిశ్చయించుకొన్నాడు. 1963 మే 23 వ తేదీని ఒకటవ ముద్దాయి పెనుమళ్ళ వెళ్ళాడు. వ్యూహం పన్ని మామగారిని ఒకటవ ముద్దాయి, వాని మిత్రుడు రెండవ ముద్దాయి అయిన తలాటం సూరన్న గ్రామంలోని చెరువువద్దకు తీసుకొని పోయారు. ఆచెరువుపక్కనే స్మశానంవుంది. పాపన్న తాగి మైకంలోవున్న సమయంలో అతన్ని ముద్దాయిలిద్దరు హత్యచేసి, తలను ఒక గోతిలోను, మొండాన్ని చెరువులోను పాతిపెట్టారు.

కూతురు నరసమ్మ పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేసింది. పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ కృష్ణకుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. వెంకటరావు, సబ్‌ఇన్‌స్పెక్టరు యం. బ్రహ్మానందం చాకచక్యంగా ఆచూకీలాగి కేసు పెట్టారు.

అవిశ్వాస తీర్మానం

[1 వ పేజీ తరువాయి]

ఆఫ్ అమెరికా ఒప్పందంపై ప్రభుత్వం యింతకుముందే ఒక ప్రకటన చేసివుండడంవల్లను, వైమానిక రక్షణ ఏర్పాట్లను గురించి కట్టుదిట్టం చేసుకోవడం అత్యవసరమని దేశంలోని అన్ని వర్గాలవారూ భావిస్తూ ఉండడంవల్లను, ఈ విమర్శల దాడి పూర్తిగా నిష్ప్రయోజనం కావచ్చునని భావించవచ్చు.

సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారంపై దాడి లేవనెత్తి, గనులు, ఇంధనశాఖామంత్రి శ్రీ కె. డి. మాలవియాను మంత్రివర్గంనుంచి నిర్గమింప చెయ్యడంలో ప్రధానపాత్ర వహించిన ప్రజా సోషలిస్టుపార్టీ ఉన్నతాధికార స్థానాలలో అవినీతిపై ఈసారి ప్రధానంగా తన దృష్టిని కేంద్రీకరించవచ్చు. మాంగనీసు ఖనిజవ్యాపారం విషయంలో కొత్త సమాచారాన్ని సేకరించిన శ్రీ ఎస్. ఎన్. ద్వివేది కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలను బైట పెట్టవచ్చునని అనుకుంటున్నారు. ప్రత్యేకించి ఒరిస్సాలో ఈ విషయంపై జరుగుతున్న గందరగోళందృష్ట్యా అనేక కొత్త విషయాలు వెలుగులోకి రావచ్చు.

ద్రవిడ మున్నేత్రకజగం సభ్యులు భాషాసమస్యపై వాదాన్ని లేవనెత్తడానికి నిశ్చయించుకున్నారు. రాజ్యాంగం 16 వ సవరణ బిల్లుపై వీరు దాడి లేవనెత్తవచ్చు.

శ్రీ ఎం. ఆర్. మసానీ తిరిగి సభ్యుడుగా రావడంతో కొత్తబలాన్ని పుంజుకున్న స్వతంత్రపార్టీ చైనీస్ దురాక్రమణను అంత మొందించడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి జాతీయ జీవనంలో నానాటికి పెరిగిపోతున్న అవినీతిని గురించి పెద్ద యెత్తున దాడిసాగించవచ్చు. బంగారంకంట్రోలు ఉత్తర్వులు, నిర్బంధ డిపాజిట్ పథకం మొదలైన వాటిని ఈ సందర్భంలో వీరు ఆయుధాలుగా ఉపయోగించవచ్చు.

ప్రధానమంత్రి రాజీనామా యివ్వాలనే విషయంలో సోషలిస్టులు, ప్రజా సోషలిస్టులు తమ ఉమ్మడి నినాదాన్ని తిరిగి లేవనెత్తేదీ, లేనిదీ లోగడ అనుమానాలు వెల్లడించబడ్డాయి. అయితే పార్లమెంటరీ పక్షం వారు తప్పనిసరిగా జాతీయ కార్యవర్గంచేసిన తీర్మానాన్ని పాటించి ఆ ప్రకారం వ్యవహరించగలరని యిప్పుడు రూఢిగా తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ మంగళవారంనాడు చర్చలో జోక్యం చేసుకొనవచ్చునని అనుకుంటున్నారు. కాంగ్రెసుపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్షంవారంతా కలిసి సమష్టిగా అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడం ఇదే ప్రథమం కనుక పార్టీ వర్గాలలో కొంత కలకలం చెలరేగినసూచనలు స్పష్టంగా కానవస్తున్నాయి.

ప్రతిపక్షంవారంతా కలిసి ఏకకంఠంతో ప్రభుత్వాన్ని దుయ్యబట్టడం తప్పించి ఈ తీర్మానం వల్ల జరుగబోయేది ఏమీ లేదు. ఇది అందరికీ తెలిసినదే. కాకపోతే ఇటు ప్రధాని, అటు ప్రభుత్వ పరువు ప్రతిపక్షాలకు మాత్రం సంబంధించిన సమస్య ఇది.

నైతిక పునరుజ్జీవనంపై దేశవ్యాప్తంగా ప్రచారం

న్యూఢిల్లీ, ఆగస్టు 18:— గాంధీజయంతి రోజునుండి దేశమంతటా నైతిక పునరుజ్జీవనం గురించి ప్రచారం చేయాలని కేరళ కాంగ్రెస్ శాసనసభ్యులతో కలసి వందమంది ప్రచారం చేయడానికి నియమించారు.

మహాత్మాగాంధి కుమారుడు శ్రీ రాజమోహన్ గాంధి, కేరళ కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ పి. సి. చెరియన్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

విజయవాడ మునిసిపాలిటీలో రు. 59.5 లక్షల బకాయిలు

రు. 12 లక్షల వరకు కాలదోషం పట్టినట్లు పరిపాలనా నివేదికలో వివరణ

విజయవాడ, ఆగస్టు 18:—

విజయవాడలోని మున్సిపల్ పాఠశాలలు చాలీచాలని. చీకటిమయమైన ప్రైవేటు భవనాలలో నెలకొల్పబడి వున్నాయనీ, ప్రాథమిక పాఠశాలలకు తగిన భవనాలు నిర్మిస్తేగాని చిన్నపిల్లల విద్యాబోధన అభివృద్ధిజరగదనీ, విజయవాడ మున్సిపల్ కమిషనర్ శ్రీ బషీర్ అహ్మద్ విజయవాడలోగల ప్రాథమిక విద్యాసౌకర్యాలను గురించి రాష్ట్రప్రభుత్వానికి తాను 1962-63 సంవత్సరానికి అందచేసిన పరిపాలనానివేదికలో వివరించారు.

ఈ నివేదిక ప్రకారం విజయవాడలో 63 పాఠశాలలు వున్నాయి. అందులో 26 పాఠశాలలు మున్సిపాలిటీ స్వంత భవనాలలో వున్నాయి. మొత్తం 17,996 మంది బాలురు 15,038 మందిబాలికలుపాఠశాలలకు వెళ్లేవయస్సుగలవారు వున్నారని అంచనా. కాగా 14,776 మంది మాత్రం పాఠశాలలకు హాజరు అవుతున్నారు.

స్వంతభవనాలు నిర్మించుకోడానికీ, వున్న భవనాలను విస్తరింపచేయడానికి తీసుకున్న చర్యలు వివరిస్తూ "విజయవాడలో ఖాళీస్థలాలు కొద్దిపాటివే మిగిలివున్నందున పాఠశాలల అభివృద్ధి పెద్ద సమస్య అయిందనీ,భవన నిర్మాణానికి కావలసిన స్థలాలు దొరకడంలేదనీ పేర్కొన్నారు. ఈ కొద్దిపాటి స్థలాలుకూడా ఎక్కువ ధరపలుకుతున్నవనీ, ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం ఇస్తేతప్ప మున్సిపాలిటీ తనకుతానుగ ప్రాథమిక పాఠశాల భవనాలు నిర్మించే స్థితిలో లేదని ఆయన వివరించారు.

నివేదికకాలంలోమొదటిఅర్ధసంవత్సరంలోనూ విజయవాడ మున్సిపాలిటీ స్పెషలాఫీసరు పరిపాలనలోనూ మిగిలిన అర్ధసంవత్సరం ప్రజలచే ఎన్నుకొనబడిన మున్సిపల్ కౌన్సిల్ పాలనక్రిందా వున్నది. శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ చైర్మన్‌గా వున్నారు. ప్రాథమిక పాఠశాలల వసతి, పరికరాల పద్దుక్రింద రు. 46,100 లు మాత్రం ఖర్చు పెట్టారు. ఈ పద్దులో రు. 4.70 లక్షల లోటు, రు. 6.10 లక్షల ఖర్చు కనిపిస్తున్నది. పట్టణంలో గల ఎనిమిది హైస్కూళ్ళలోనూ 5 మున్సిపాలిటీ నిర్వహిస్తున్నది. అందులో 9,808 మంది విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలలో 4,529 మంది చదివారు.

మున్సిపాల్టీ నిర్వహిస్తున్న కొన్ని ఉన్నత పాఠశాలలో తరగతులు తాటాకు పాకలలో జరుగుతున్నాయి. సెకండరీ విద్య మున్సిపాల్టీకి ఆర్థికంగా భారంగా వుంటున్నదనీ హైస్కూళ్ళ నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని చేసిన విజ్ఞప్తి ఇంకా పరిశీలనలోవుందని నివేదికలో తెలియజేయబడింది.

ఆసుపత్రులకు వసతి

మున్సిపాలిటీ నిర్వహిస్తున్న ఆస్పత్రుల గృహవసతి కూడా ఒక సమస్యగా తయారైనదనీ ఆస్పత్రులను అందుకు పనికిరాని ఇండ్లలో నెలకొల్పడం జరిగిందనీ నివేదికలో పేర్కొన్నారు. ఎక్కువ అద్దెలు ఇస్తున్నప్పటికీ తగిన సౌకర్యాలు లేవనీ, రోగులసంఖ్య తగ్గిందని నివేదికలో తెలియజేయబడింది. ఆర్థికంగా లాభించే అనేక ప్రాజెక్టులను ఈ నివేదిక సూచించింది. శ్రీ అజిత్ సింగ్ స్పెషల్ ఆఫీసరుగా వుండగా వాటిని ప్రారంభించారు. కౌన్సిల్ అధికారంలోకి వచ్చాక ఆప్రాజెక్టుల పరిస్థితి ఎలావున్నదో నివేదికలో ఉదహరించారు. మున్సిపల్ ఆడిటోరియం నిర్మాణం రు. 67,000 ల ఖర్చుతో పూర్తి కావస్తున్నది. మిగిలిన పనికి చీఫ్ ఇంజనీర్ రు. 4 లక్షలు మంజూరు చేశారు. అంచనాలు, టెండర్లు పిలువబడ్డాయి.

మున్సిపల్ స్టేడియం మంటప నిర్మాణంపని సాంకేతికమైన ఇబ్బందులవల్ల నెమ్మదిగా జరుగుతున్నది. దీనికి 2.35 లక్షలు అంచనా వేయబడింది. మంటపానికి ఎలాంటిపై కప్పువేయాలో నిర్ణయించబడినందున త్వరలోనే పని పూర్తికాగలదని నివేదికలో తెలియజేశారు. మట్టి గ్యాలరీని నిర్మించడానికీ దానిమీద గడ్డిని పెంచడానికీ ఒక లక్ష రూపాయలతో పథకం సిద్ధంచేయబడింది.

ఈ సంవత్సరంలో రాజగోపాలాచారి మార్కెట్ నిర్మాణం ఒకటి ప్రారంభింపబడింది. ఇందుకు రు. 1,63,000 లు అంచనా. ఈ మార్కెట్ నిర్మాణం పూర్తిఅయితే గాంధినగరం, సత్యనారాయణపురం, దుర్గాపురం, రామానగరం పౌరులకు ఉపయోగపడగలదు.

పట్టణంలో మంచినీటి సరఫరా అభివృద్ధికి తలపెట్టిన అనేక పథకాలను ఈ నివేదికలో పేర్కొన్నారు. ఇక మురుగునీటి పారుదల పథకం గురించి ప్రస్తావిస్తూ పట్టణంలోని తూర్పుప్రాంతాలకు తలపెట్టిన రు. 75 లక్షల సూయేజిపథకం పని ఇంకా కొనసాగుతున్నది. మొదటి బ్లాకులలో సూయేజి మెయిన్ గొట్టాలు వేసే పని పూర్తి అయింది.

పన్నులు వసూళ్ళ శాతం చాలా తక్కువగా వున్నది. ఎక్కువగా పెద్ద మొత్తాలు బకాయి పడ్డాయి. ఈ మొత్తాలు 1931—32 నుంచి బకాయి వున్నవి. వీటిని వసూలు చేయడం సాధ్యంగాకపోయినా వీటిని పద్దులలో వృధాగా చూపిస్తున్నారు. అందువేత 58—59 వరకు డిమాండులను రద్దుచేస్తూ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. ఇంకా ఆతీర్మానం ప్రభుత్వ పరిశీలనలోవుంది.

గత సంవత్సరం రు 42. 28లక్షలు వసూలు కావలసివుండగా రు 9. 44 లక్షలు మాత్రమే వసూలు అయినాయి. బకాయిలు రు 38. 67 లక్షలు వరకూ వుండగా రు 11. 23 లక్షలు మాత్రమే వసూలు అయినాయి.

పోతే ఇంకా వసూలు కావలసిన బకాయిలు రు 50. 54 లక్షలలోనూ రు 12 లక్షలు కాలపరిమితి దాటిపోయినందువల్ల మురిగి పోయాయి. రు 73, 550 లు రద్దుచేశారు. ఈ సంవత్సరంలో రు 1. 41 లక్షలు మురిగిపోయాయి.

గత 10 సంవత్సరాలలోనూ బకాయిలు ఎక్కువగా పెరిగిన సమయంలో స్పెషలాఫీసర్లే ఎక్కువకాలం మున్సిపాల్టీని నిర్వహించారు.

1,590 పద్దులపై ఆడిటర్లు అభ్యంతరాలు పెట్టారు. సంవత్సరం ప్రారంభంలో 1,882 పద్దులపై అభ్యంతరాలు వున్నాయి. ఈ పద్దుల విలువ రు 60. 40 లక్షలు జనరల్ నిధులకు సంబంధించినవి. రు 25,078 ప్రాథమిక విద్యాపద్దుకు సంబంధించినవి.

మున్సిపల్ ఎలక్ట్రికల్ నిర్వహణ సంస్థను ప్రభుత్వం స్వాధీనంచేసుకున్నది. ప్రభుత్వం రు 1. 4 కోట్లునష్టపరిహారం ఇవ్వాలని ఈ నివేదిక తెలియ జేస్తున్నది.

సంవత్సరాంతానికి మున్సిపాల్టీకి ప్రభుత్వం యిచ్చిన ఋణాలు మొదలైనవాటి క్రింద రు 68,92, 846 లు అప్పుపడింది. ఇందులో రు 55. 76 లక్షలు మంచినీటిసరఫరా, డ్రైనేజి పథకాలకు ఇచ్చింది. 10 సంవత్సరాలక్రిందట రు 6.23 లక్షలుఋణం వున్నది. ఇప్పటిఋణంలోఎక్కువగా మంచినీటి సరఫరా, డ్రైనేజి పథకాలకు సంబంధించినదే.

సూయేజి నిర్మాణం చురుకుగా సాగుతున్నది. పంపింగ్ స్టేషన్లు నిర్మించారు. ఇంకా 'ప్లాంటు' రావలసి వున్నాయి.

పట్టణంలోని తూర్పు ప్రాంతానికి 'స్టారమ్ వాటర్ డ్రైనేజిస్కీమ్‌నిర్మాణ పథకం ఆరోగ్య శాఖ పరిశీలనలో వున్నది.

పట్టణంలో 7 బస్సురూట్లు వున్నాయి. ఈ బస్సురూట్లను ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్నారు. ఈ బస్సులు, పెరిగిపోయే పట్టణ జనాభా అవసరాలను తీర్చలేకపోతున్నాయనీ,ఇంకా ఎక్కువ బస్సులను నడపడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని నివేదిక సూచిస్తున్నది.

భాస్కరరావుపేట మురికి ప్రాంతాల నిర్మూలన పథకం 1957లో ప్రారంభించబడింది. 18 ఎకరాల భూమిని ఇందుకు రు 1. 06 లక్షలఖర్చుతో 1961లోనే సేకరించారు.ఇందుకు కేంద్రప్రభుత్వం అప్పుఇచ్చింది.

టౌన్‌ప్లానింగ్ డైరెక్టర్ ప్లానును ఆమోదించారు. 281 ఇండ్లపునాదులు, రోడ్ల నిర్మాణం పని పూర్తి అవుతున్నది.

తక్కువ ఆదాయం వచ్చేవారికి ఇండ్లు నిర్మించే పథకం క్రింద 48 ఇండ్లు నిర్మించాలని ప్రతిపాదనవున్నప్పటికీ తగిన నిధులు లేనందువల్ల 12 ఇండ్లు మాత్రమేనిర్మించారు.

భంగీలకుకూడా ఇండ్లను నిర్మించలేక పోవడానికి కారణం ధనలోపమే. మున్సిపాల్టీకి ఈపథకాలు ప్రారంభించడానికి తగినంత సొమ్ములేదు. వున్న సొమ్మునంతా మంచినీటి సరఫరా పథకానికి మళ్లించడం జరిగింది అని నివేదికలో తెలియజేయబడింది.

ఇందుకు ప్రభుత్వంకూడా తన వాటాను మంజూరు చేయవలసినదిగా కోరుతూ మున్సిపల్ పరిపాలనాశాఖ రాష్ట్ర డైరెక్టరుకు దరఖాస్తు పంపబడింది. భంగీలకు 98 ఇండ్లు కట్టాలని ప్రతిపాదించబడింది. పట్టణంలో 700 మంది పారిశుద్ధ్య పనివారు వున్నారు.

పది సంవత్సరాల క్రిందట మున్సిపాల్టీ ఆదాయం రు 24 లక్షలు వుండగా ఇప్పుడు రు 695 లక్షలకు పెరిగింది. పన్నుల మదింపు తలసరి పది రూపాయలునుంచి రు 15. 53 లకు పెరిగింది.

తారాపూర్ అణువిద్యుత్ కేంద్రంలో 1967 లో ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 17:— తారాపూర్‌అణువిద్యుత్ కేంద్రంలో 1967 నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది: 1968 నుంచి పూర్తిగా పనిచేయడం ప్రారంభిస్తుంది. ఈసమాచారాన్ని అణుశక్తిశాఖ కార్యదర్శి శ్రీ బాబా నేడిక్కడ సంప్రతింపులకమిటీసమావేశాలలోతెలియజేశారు.

ఢిల్లీ, ఆగస్టు 18:— మేనెలనుండి ఆగస్టు వరకు కలకత్తాలో 18 కంపెనీలలో కస్టమ్స్ అధికారులు సోదా జరిపారని ఎగుమతి, దిగుమతులలో జరుగుతున్న అవకతవకలను గురించి దర్యాప్తు జరిగిందని లోకసభలో ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ భగత్ ప్రకటించారు.

శ్రీ త్రిదిబ్‌కుమార చౌదరి, మరి 19 మంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా శ్రీ భగత్ పైవిధంగా వెల్లడిచేశారు.

దక్షిణ వియత్నాంలో 40 మంది యూనివర్సిటీ అధ్యాపకుల రాజీనామా

బౌద్ధుల పట్ల ప్రభుత్వ విధానానికి నిరసన

సైగాన్, ఆగస్టు 18:—

దక్షిణ వియత్నాంలో మతసంబంధమైన వివాదాన్ని పరిష్కరించకుండా ప్రభుత్వం ఉపేక్షవహిస్తున్నందుకు నిరసనగా సైగాన్‌కు 400 మైళ్ల దూరంలోవున్న హూయ్ యూనివర్సిటీలో 40 అధ్యాపకులు తమ పదవులకు రాజీనామా యిచ్చారు.

యూనివర్సిటీ డైరెక్టర్ కాల్‌వాన్ లువాన్‌ను పదవినుండి తొలగించినట్లు ప్రకటన వెలువడిన తరువాత 40 మంది అధ్యాపకులు దక్షిణ వియత్నాం విద్యాశాఖ మంత్రి ఎన్‌గుయెన్ క్వాంగ్ ట్రేన్‌కు తమ రాజీనామా పత్రాలను సమర్పించారు. ఆరుసంవత్సరాల క్రిందట ఈ యూనివర్సిటీ నెలకొల్పబడింది. 800 విద్యార్థులు వున్న ఈ యూనివర్సిటీ దక్షిణ వియత్నాం అంతటిలోను అభ్యుదయ భావాలకు కేంద్రమని భావిస్తున్నారు.

యూనివర్సిటీ రెక్టర్‌ను తొలగించడానికి కారణాలు తెలియడంలేదు. కాని బౌద్ధుల ప్రదర్శనలలో విద్యార్థులు పాల్గొనకుండా అరికట్టలేకపోయినందుకు ప్రభుత్వం ఈ చర్య తీసికున్నదనివిశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

రాజీనామాలు యిచ్చిన 40 మంది అధ్యాపకులు ప్రభుత్వానికి, బౌద్ధమతస్థులకు, విద్యార్థులకు బహిరంగ లేఖలు వ్రాశారు. హూయ్ యూనివర్సిటీవద్ద ఆత్మార్పణ కావించిన బౌద్ధభిక్షువు భౌతికకాయాన్ని ప్రభుత్వం వశపరచుకోవడం, బౌద్ధులపైన, విద్యార్థులపైన ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ విధానం, భవిష్యత్తులో మరి కొన్ని ఆత్మహత్యలు జరిగే అవకాశం వుండడం — తమ రాజీనామాలకు ఇవి కారణాలని అధ్యాపకులు తెలియజేశారు.

బౌద్ధ మతస్థుల ఆందోళన మూడునెలలుగా కొనసాగుతూ వున్నప్పటికీ, ఈ వివాదాన్ని పరిష్కరించకుండా ప్రభుత్వం ఉపేక్ష వహిస్తున్నదని వీరు విమర్శించారు.

హూయ్ యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడినట్లు తెలుస్తున్నది.

సమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి సింహళ ప్రయత్నం

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 18:— దక్షిణ వియత్నాంలో పరిస్థితిపై చర్చించడానికి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పరచడానికి తాము ప్రయత్నించగలమని సింహళ ప్రతినిధి ప్రకటించారు. బౌద్ధుల హక్కుల విషయంలో దక్షిణ వియత్నాం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మానవ హక్కులకు భంగకరంగా వున్నదని సింహళ ప్రతినిధి విమర్శించారు.

సమితి కార్యదర్శి ఉ థాంట్‌ను సింహళ ప్రతినిధి గుణవర్ధనె కలుసుకొని జనరల్ అసెంబ్లీ సమావేశం ఏర్పరచే విషయమై చర్చించారు.

గోడిన్ జెమ్‌కు పోప్‌పాల్ విజ్ఞప్తి

వియత్‌నామ్‌లో శాంతిసామరస్యాలు పెంపొందించాలని

వాటికన్‌సిటీ, ఆగస్టు 18:— ప్రభుత్వం తమపట్ల చూపుతున్న వివక్షణపట్ల ఆక్షేపణగా అయిదుగురు బౌద్ధమతస్థులు అగ్నికి ఆహుతి అయిన వియత్‌నామ్‌లో శాంతి సామరస్యాలను పెంపొందించవలసినదిగా ప్రెసిడెంట్ గోడిన్ జెమ్‌కు పోప్‌పాల్ విజ్ఞాపన చేసినట్లు వాటికన్‌లోని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

ఇది అధికారరీత్యా ధ్రువపడలేదు కాని దౌత్యవర్గాలద్వారా ఆయన ఒకవారంక్రితం జోక్యం పెట్టుకొన్నారనే విశ్వసనీయంగా తెలుస్తున్నది.

వియత్‌నామ్ పరిస్థితిలో జోక్యం పెట్టుకోవడం బహుసున్నితమైన విషయమని అయితే పోప్‌పాల్ అనధికారంగా కొత్తచర్యలు తీసుకోవచ్చునని వాటికన్ వర్గాలవారు అన్నారు.

బొకారో ఫ్యాక్టరీకి అమెరికా ఆర్థిక సహాయం సమస్య

వచ్చేఏడు పరిశీలించనున్నట్లు అమెరికా ప్రతినిధి ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 18:— ఇండియాలో బొకారోవద్ద ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే నిమిత్తం 512 మిలియన్ డాలర్ల ఋణ సహాయం చేయవలసిందిగా భారత ప్రభుత్వం అమెరికాను అభ్యర్థించిందని, ఈ విషయం తిరిగి వచ్చే సంవత్సరం సంఘం ఆలోచించగలదని అమెరికా ప్రతినిధుల సభకు చెందిన విదేశ వ్యవహారాలసంఘం అధ్యక్షుడు శ్రీ థామస్ మోర్గాన్(డెమాక్రాట్, పెన్సిల్వేనియా) నేడు తెలియ జేశారు.

టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ శ్రీ మోర్గాన్, ఈ ప్రాజెక్టుకు మొత్తం1700 మిలియన్‌డాలర్లు వ్యయం కాగలవని, ఇందుకుగాను ఏవైనా నిధులు మంజూరు చేసేముందు వచ్చే మార్చి లేక ఏప్రిల్ నెలలో సంఘం ముందు తాము హాజరు కాగలమని అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సాధన సంస్థ డైరెక్టర్ శ్రీ డేవిడ్ బెల్ హామీ ఇచ్చారని వివరించారు.

ఈ బొకారో ప్రాజెక్టులాభసాటిపనికాదని భావించే యెడల, ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అమెరికా పాల్గొనడాన్ని తోసిపుచ్చే అధికారం సంఘానికి కలదని కూడా ఆయన తెలియజేశారు.

అంతర్జాతీయ అభివృద్ధి సాధన సంస్థ ఈ ప్రాజెక్టుకు సహాయం చేయాలని త్వరపడుతున్నట్లుగా కనుపిస్తున్నదని, అయినప్పటికీ, ఈ విషయం వచ్చేసంవత్సరం తిరిగి సంఘం ఆలోచించగలదని ఆయన అన్నారు.

బ్రజ్జవిల్‌లో కొత్త ప్రభుత్వం

బ్రజ్జవిల్, ఆగస్టు 18:— ప్రెసిడెంట్ యూలౌ రాజీనామాకుపిమ్మట పూర్వపు ఫ్రెంచి కాంగోలో నిన్న ఒక కొత్త తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది.

శ్రీ ఆల్ఫాన్స్ మస్సాంబా డెబాట్ ఏనమండుగురు 'నిపుణుల' మంత్రివర్గానికి నాయకత్వం వహిస్తారు.

ఏనుగు బ్రాండు రీబిల్ట్ టైర్లు

మన్నికగల మిక్కిలి చౌకయైనవి



'ఏనుగుబ్రాండు' రీబిల్టు టైరును ప్రతి ఒక్కటీ కొత్త టైరు ఖరీదులో ఒక వంతు మాత్రానికే కొత్త టైరు రూపుకూ కొత్త టైరు పనిచేతకూ మా గ్యారంటీ కలిగియుంది!

కాలికట్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ,
హెడ్డాఫీసు: కాలికట్
బ్రాంచీలు: నాగపూర్, కడప, మద్రాసు, తిర్నాళం.
కన్సెషనైర్ ఎసోసియేట్లు:
మైసూర్ టైర్స్, మైసూరు * డక్కన్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ, సికింద్రాబాద్, టైర్ సర్వీస్ (ఇండియా), కలకత్తా, కాలికట్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ,
బందర్ రోడ్డు, విజయవాడ—2.
ఫోన్: 331, 1169 తంతి: Tyretreads

చూడ ముచ్చటయినది కాల్చుటకు నాణ్యమైనది

ఎంబెసీ *

మీకు పూర్తి సంతృప్తి నిచ్చును



- ప్రతి ప్యాకెట్టు ఫ్యాక్టరీ తాజాగా నుండును
- ప్రతి సిగరెట్టు ఉత్తమమైన వర్జీనియా పొగాకు కలిగి యుండును
- సునాయాసముగ పొగ పీల్చవచ్చును

20 సిగరెట్లు 50 నయాపైసలు
10 సిగరెట్లు 25 నయాపైసలు
2 సిగరెట్లు 5 నయాపైసలు

* ప్రతి ఎంబెసీ ప్యాకెట్టుపైనున్న నక్షత్రము గుర్తు ప్రఖ్యాత డబ్ల్యు. డి. & హెచ్. ఓ. విల్సువారి నాణ్యతకు గ్యారంటీ.

HWTE 220 ARJ

మాయా

మాయా సబ్బు వాడిన మీకు ఆహ్లాదము కలుగును

మృదువైన మరియు సమృద్ధియగు నురుగును సున్నితమగు పరిమళముగల మాయా

స్వస్తిక్ మిల్స్ లిమిటెడ్., బొంబాయి

Shilpi

హిందీభాషను సరళంగా రూపొందించాలి

ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 18:— హిందీ భాషను సరళతరం చేయడానికి హిందీభాషావాదులు కృషి చేయాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నిన్న ఇక్కడ ఢిల్లీప్రాదేశిక్ హిందీ సాహిత్యసమ్మేళన్ తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుసందర్భంగా ప్రసంగిస్తు విజ్ఞప్తి చేశారు.

హిందీ భాషను కేవలం 'పండితుల'భాషగా తయారు చేయవద్దనీ, దానిని ఇప్పుడు లక్షలాది ప్రజలు మాట్లాడుతున్నారనీ ఆయన హిందీ భాషావాదులకు విజ్ఞప్తిచేశారు.

హిందీ మన జాతీయభాష, అందువల్ల లక్షలాది ప్రజలు దానిని ఉపయోగిస్తున్నారు. దానిని సులభతరం చేయడానికి, ఇతరభాషలలో సామాన్యంగా వాడే మాటలను చేర్చుకోవాలని ఆయన అన్నారు.

హిందీ భాషను బాగా వ్యాప్తిలోనికి తీసుకురావడానికి మనం నిష్పక్షపాతవైఖరిని అవలంబించాలి. ఇతరభాషలవారు హిందీ తమ మీద బలవంతంగా ప్రవేశపెడుతున్నారని అనుకోకూడదు. ఇతరభాషల అభివృద్ధికికూడా తగిన ప్రోత్సాహం ఇవ్వాలి అని ఉపరాష్ట్రపతిఅన్నారు.

ఈ విందుకు ఢిల్లీమేయరు నూర్—ఉద్దీన్ అహ్మద్, ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్, ఆర్థికశాఖఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా, వాణిజ్యశాఖమంత్రి డాక్టర్ రాజబహదూర్ ప్రభృతులు హాజరైనారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

చి॥ కోణనపల్లి కృష్ణమూర్తికి;
14—8—63 న నీ తల్లిగారు చనిపోయినారు. నాకు చాల సుస్తీగా యుంటున్నది. వెంటనే బయలుదేరి రావలయును.
పితండ్రి,
కోణనపల్లి బ్రహ్మయ్య.

ఏజెంట్లు కావలెను

1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచి కమీషన్, ఖర్చు ఉచితంగా హిందీ భాషలో ముద్రించి ఇవ్వగలం.
THE EAGLE CALENDAR CO., Patti St., Sivakasi.

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.
The National Trading Corporation, Post Box No. 103, Sivakasi.

వ్యాపార ప్రకటన

కుటీర పరిశ్రమలలో రు. 500/— లు పెట్టుబడిచేసి నెలకు రు. 300/— ల నుంచి రు. 400/— ల వరకు సంపాదించండి. ఉచిత వివరములకు:
INDUSCO (C) BOX 1858, DELHI-6.

అమ్మకము

Order Machinery Tools
8SGW వెల్డింగు కడ్డీలు (Welding Rods) లెడ్జర్ కుసుండి దొరకును. సంప్రదించండి.
షా ఇంజనీరింగ్ కో.,
334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

అప్పులు

వేము తాకట్టు లేకుండ, నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకై ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.
CITIZEN TRADERS (A.P.),
BOMBAY-54

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీర పాయసంతో (ఫ్రీ) 3—9—63 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, పూపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM,
P.O. Chitrakot, U.P.

టెండరు నోటీసు

అనంతపురంజిల్లా, హిందూపురం తాలూకా, గోరంట్ల గ్రామ పంచాయతీకి ఈ క్రింద కనపరచిన లైటింగు సామానులు సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు 22—8—1963 తేదీ సాయంకాలము 4 గంటల వరకు తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములందు తెలుసుకొనవచ్చును.

ఫిలాంతర్లు సైజు 12"×10" (పక్క అద్దములు పిటింగుతో సహా) 25 లాంతర్లు
బర్నర్లు నం. 2. (ఏర్‌ఉడ్ ఇంగ్లీషు మేక్) 25 బర్నర్లు
అయిలు టాంకులు నం. 2. బర్నర్లకు సరిపోవునవి. 25 టాంకులు
చిమ్నీలు ఓగేలు నం. 2 బర్నర్లకు సరిపోవునవి. 4 డజన్లు
పక్క అద్దములు సైజు 12"×10" 2 డజన్లు
వత్తి 3"/4 నం. 2 బర్నర్లకు సరిపోవునది. 1 డజను.
డిపాజిట్టు రు. 50—
కె. సుబ్బరాయుడు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేద,శాస్త్రప్రవీణులకు ఘనసత్కారం

రాజమండ్రిపరిషత్తుయాజమాన్యాన

(మన విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 14:— వేదశాస్త్ర పరిషత్తు ఆధ్వర్యాన ఈ నెల 9, 10, 11 తేదీలలో వేదంలోనూ, శాస్త్రంలోనూ పరీక్షలు జరిగాయి. ఉత్తీర్ణులయిన 10 మందికి మొన్న సాయంకాలం యిక్కడ ఏర్పాటు చేయాలయంలో పరిషదధ్యక్షులు శ్రీ చెన్నుభొట్ల భానుమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో సర్టిఫికెట్లు, శాలువలు, నగదు బహుమతి బహూకరించబడినవి. సభలో వేదాల్లోనూ శాస్త్రాల్లోనూ దిగ్దంతుల్లాంటి పండితులు సుమారు 250 మంది పాల్గొన్నారు.

ఈ పరిషత్తు సంస్థాపకులలోని శ్రీ బులుసు పాపయ్యశాస్త్రి, శ్రీ కొండూరి సూర్యనారాయణ మరణానికి సంతాపతీర్మానాలు సభలోజరిగాయి.

సహాయ కార్యదర్శి శ్రీ వి. ఎల్. ఎస్. వెంకట్రామయ్య స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ హోతా వెంకట శివరామశాస్త్రి తన నివేదికలో ఈ పరిషత్తుకు ఇంతవరకు మూలధనం రు 30వేల పైచిలుకు ఉన్నదనీ దానివడ్డీ—కొంత మంది ఉదారుల విరాళాలు కలిసి సుమారు 3 వేల రూపాయలు ఈ సంవత్సరం పండితులకు నగదు రూపంలో సత్కారంచేశామనీ, ఈ పరిషత్తుకి లక్షరూపాయల నిధిని చేకూర్చాలనే పరిషత్కార్య నిర్వాహకవర్గం ఆశిస్తున్నదనీ చెప్పారు.

శ్రీయుతులు జలాపల్లఖుల పురుషోత్తం, వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి, రేమెళ్ల సూర్యప్రకాశశాస్త్రి, ప్రభృత పండితులనేకమంది పరిషత్తు ఈ విధంగా ప్రతిసంవత్సరం వేద, శాస్త్ర విద్వాంసులను సమాదేశ పరచటం చాలా ఆనందించవలసిన విషయమని చెప్పారు. డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు కూడా ప్రసంగించారు.

పరిషత్తు సంస్థాపకులలో ఒకరైన స్వర్గీయ బులుసు పాపయ్య శాస్త్రి చిత్రపటాన్ని రాజమండ్రి సభాపతి శ్రీ తెలికిచర్ల రాధాకృష్ణమూర్తి సమర్పించగా దానిని అధ్యక్షుడు ఆవిష్కరించారు.

సభలో అక్కడికక్కడ రు. 5 వేలు విరాళాలు వాగ్దానాలు చెయ్యబడ్డాయి.

శ్రీమతి కాంచనపల్లి కనకాంబ జన్మదినోత్సవం

విజయవాడ, ఆగస్టు 14:— శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహా విద్యాపీఠం యాజమాన్యాన శ్రీ కృష్ణజయంత్యుత్సవాలు పీఠ భవనమున శ్రీముదిగొండ వెంకట్రామశాస్త్రి యాజమాన్యాన జయప్రదంగా జరిగినవి. శ్రీ మిత్తింటి నరసింహం ప్రాచీన విద్యలకు, నేటి విద్యలకు గల తారతమ్యములను గూర్చి చెప్పారు. శ్రీమతి కాంచనపల్లి కనకాంబ ఆశయసిద్ధి కొరకు ప్రాచీన సాంప్రదాయములను ఆచరణలో పెట్టుటకు ట్రస్టీలమందరము కృషి చేయుదుమన్నారు.

శ్రీ చుండూరు వేంకటరెడ్డి, శ్రీమతి కనకాంబ జన్మదినము శ్రీకృష్ణజననము ఒకటి యగుట వలననే నేడు చాల పర్వదినమనియు, ఆమె నెలకు 1,000 రూ.ల ఆదాయమువచ్చునట్లు ఏర్పాటు చేసిన సంస్థను అభివృద్ధిపరచుటకుగాను ట్రస్టీ లందరు కృషిచేసి ఆర్షవిజ్ఞానము నభివృద్ధి పరచుటకు దోహదముచేయవలసినదని కోరారు.

సాయంకాలము శ్రీ ముదిగొండ వెంకట్రామశాస్త్రి అధ్యక్షతను సభ ప్రారంభమైనది. శ్రీ తూములూరి ప్రసూనాంబ, శ్రీ గుడిపాటి సాంబయ్యగారు కనకాంబ గారి రచనలలోని పుట్టములను శ్రీ కృష్ణస్తవములను చదివారు.

శ్రీ చుండూరు వెంకటరెడ్డి ప్రతిసంవత్సరము అవ్వుతానన్న నాథగురుజయంతికి కనకాంబ అవ్వుత్సాన్న పారితోషికము రు. 116 లు ప్రసిద్ధులైనవారికి యిచ్చునట్లు శ్రీమతి కనకాంబ జన్మదినమైన శ్రీ కృష్ణజయంతినాడు రు. 116 లు ఒక కవయిత్రిమణికి యివ్వదలచినట్లు తెలుపుచు, శ్రీ కల్లూరి విశాలక్ష్మమ్మకు 116 రూలు సన్మానము గావించారు.

శ్రీమతి కల్లూరు విశాలక్ష్మమ్మగారు స్వర్గీయ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి కుమార్తె. ఈమె భారత, భాగవత, రామాయణాది గ్రంథములను వచనరూపమునను, పద్యరూపమునను వ్రాసినారు. కాశీఖండము మొదలుగాగల ముప్పది గ్రంథములను రచియించిన కవయిత్రీమణి.

శ్రీమతి విశాలాక్ష్మమ్మ, కనకాంబగారిమీదను పీఠము మీదను కొన్ని పద్యములు వ్రాసిరి. శ్రీ దేవరకొండ చిన్నికృష్ణశర్మ శ్రీ వెంపటి లక్ష్మీనారాయణ కనకాంబగారిజీవితమునుగూర్చి ముచ్చటించారు. శ్రీ వెంకట్రామశాస్త్రి కృష్ణతత్త్వమునుగూర్చి కనకాంబగారి జీవయాత్రాది గ్రంథములగూర్చి ఉపన్యసించారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు సహాయం

విజయవాడ, ఆగస్టు 18:— గుండా సుబ్బారాయుడు, ముత్యాలంబారామసత్రం పాలకవర్గం శ్రీ కొంకిముళ్ల నాగభూషణరావు అధ్యక్షతన సమావేశమై రెండువేల ఐదువందల రూపాయలను 14 మంది పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపకార వేతనాలు, హాస్టలుఫీజ్ ఇవ్వడానికి తీర్మానించినట్లు కార్యదర్శి శ్రీచింతాసర్వారావు తెలియజేశారు.

శ్రీకాకుళం జిల్లాలో గవర్నర్ కార్యక్రమం ముగింపు

శ్రీకాకుళం, ఆగస్టు 16:— గవర్నర్ శ్రీ ఎస్. ఎం. నగేశ్ యిటనుంచి యావద్భారత దేశపుణ్యక్షేత్రమైన శ్రీకూర్మంకు మోటారు కారులో వెళ్లారు. దేవుని రెండవ అవతార విగ్రహం గల ఆలయం మొత్తం భారత దేశంలో ఒక్క శ్రీ కూర్మంలోనే వుంది.

దేవాలయం డిప్యూటీ కమీషనర్ శ్రీ సి. కోటేశ్వరరావుగవర్నరుకు దేవాలయ మర్యాదలతో స్వాగతమిచ్చారు. (శ్రీకాకుళంలో గవర్నరు కార్యక్రమం-కొంత మొన్నటి ఆంధ్రప్రభ ప్రచురించినది.) శ్రీ టి. ఎస్., ఎస్. రాజా (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) శ్రీ డి. భాస్కరరావు (అసిస్టెంటు కమీషనర్) శ్రీ ఆర్. వి. కృష్ణారావు (ట్రస్టీఏజెంటు) శ్రీకిష్టప్ప(పంచాయతీ ప్రెసిడెంటు), శ్రీ ఐ.జోగారావు(అర్చవిల్లి దేవాలయ ట్రస్టీ), శ్రీ కూర్మాచార్యులు (యం.యల్.సి) గవర్నరుకుస్వాగతమిచ్చారు.

గవర్నరు కూర్మనాథస్వామి దర్శనం చేసుకున్నారు. ఆయన దేవాలయ శిల్పం చూసి ఆనందించారు. శ్రీ కూర్మం గ్రామస్థుల తరఫున శ్రీ కిష్టప్ప గవర్నరుకు రు 516—రక్షణనిధికి సమర్పించారు. దేవాలయం సిబ్బందిరు 175—యిచ్చారు.

గవర్నరు అటునుంచి సపరివారంగా బౌద్ధక్షేత్రమైన సాలిహుండం వెళ్లారు. పురావస్తు తత్త్వ పరిశోధకశాఖకు చెందిన అసిస్టెంటు ఇంజనీర్ సహాయంతో గవర్నరు కొత్తగాకట్టిన మ్యూజియం చూశారు. ఆయన బౌద్ధ విహారం చైత్యం, బౌద్ధశిల్పశిథిలాలను కూడా తిలకించారు.

గార గ్రామంలో

గార గ్రామంలో గవర్నర్‌కు పంచాయతీ సమితి తరఫున సమితిఅధ్యక్షుడు శ్రీ టి. సత్యనారాయణ మెమొరాండం సమర్పించారు. ప్రజలు పన్నుల భారం మోయలేక పోతున్నారని మెమొరాండంలో పేర్కొనబడింది. సమితి డిస్పెన్సరీల నిర్వహణకు గ్రాంటు లివ్వవలసిందని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడా నిర్వహణ గ్రాంటు యివ్వాలని అర్థించారు. సమితి తరఫున గవర్నర్‌కు వెయ్యినూట పదహారురూపాయలుజాతీయరక్షణనిధికి సమర్పింపబడినవి.

గవర్నర్ తనసమాధానంలో ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిలో సమితి కోర్కెలను పరిశీలించడానికి వ్యవధి లేదన్నారు. పాకిస్తాన్‌తో చేతులు కలిపి ఇండియామీదకు రానున్న చైనాను ఎదుర్కొనడమే మన ప్రస్తుత కర్తవ్యమన్నారు.

గవర్నర్ అటునుంచి కలెక్టర్ ఆఫీసుకు వెళ్లారు. కలెక్టర్ శ్రీ మురళీధరరావు గవర్నర్‌కు స్వాగతమిచ్చారు. జిల్లా అధికారుల సమావేశంలో నేడు దేశాన్ని పట్టుకొన్న పీడ తీవ్రతనుగురించి గవర్నర్ చెప్పారు. దీక్షతోను దోశక్తితోను దేశాన్ని రక్షించుకోవాలని ఉద్బోధించారు. కలెక్టర్ పర్సనల్ అసిస్టెంటు శ్రీ సి. కె. చౌదరి వందన సమర్పణ చేశారు.

మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆవశ్యకత

గవర్నర్ ఆముదాల వలస పంచాయతీ సమితి కార్యాలయానికి రాగానే ఆయనకు సమితి అధ్యక్షుడు శ్రీ బి. నారాయణమూర్తి(యం.ఎల్.సి.) ఘన స్వాగతమిచ్చారు. తరువాత ఆయన శ్రీ బి. రాజగోపాలరావు (ఎం. పి.) ను, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ సత్యనారాయణమూర్తిని పరిచయం చేశారు. సమితి అధ్యక్షుడు స్వాగతపత్రం చదివారు. దానిలో అనేక విషయాలతోపాటు దిగువ అంశాలు పేర్కొనబడినవి.

శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ప్రధానమైన ప్రాంతం. ఇది వంశధార, నాగావళివంటి రెండు పెద్ద నదుల మధ్య వున్నప్పటికి రైతుల భూములకు నీటికోసం వరుణదేవుని కరుణపై ఆధారం పడవలసినవారవుతున్నారు. ప్రణాళికలను రూపొందించినవారు పెద్ద ప్రాజెక్టులపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. చిన్నప్రాజెక్టులమీదికి వారి దృష్టి ప్రసరించడంలేదు. ఈ పంచాయతీ సమితిలో 59 రెవిన్యూగ్రామాలున్నవి. దీని విస్తీర్ణం 64చతురపుమైళ్లు. ఈ జిల్లాలో 368 మైనర్ ఇరిగేషన్ చెరువు లున్నవి. నారాయణపురం ప్రాజెక్టు ఎడమ ప్రక్క ఎగువకాల్వ త్రవ్వకంవల్ల అనేక వేల యకరాలకు నీరులభించగలదు. తోటాడవరకువచ్చిన హేణిగెడ్డ కాల్వను ఆముదాలవలసవరకు పొడిగిస్తే పదివేల యకరాలకు నీరు లభించగలదు. 20 ఏళ్ల వాయిదాలలో తీర్చేపద్ధతిని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు ప్రభుత్వం ఋణసహాయం చేస్తూండాలి. ఈ సహాయం లభిస్తే రైతులు సహకారవ్యవసాయం చేసుకోగలరు.

పిమ్మట శ్రీ నారాయణమూర్తి సమితి తరఫున రక్షణనిధి నిమిత్తం గవర్నరుకు 2,511 రూపాయలు సమర్పించారు.

గవర్నర్ తన సమాధానంలో ఇలా చెప్పారు. మైనర్ ఇరిగేషన్‌విషయమై మీరు చెప్పిన సంగతులు నిజమే. ఇరిగేషన్ పనులు జరిగితే ఉత్పత్తివృద్ధి అయ్యేమాట నిజమే. మైనర్ ఇరిగేషన్ విషయంలో నా ప్రభుత్వం ప్రముఖపాత్రవహిస్తున్నదని మీకుతెలుసుననుకుంటాను.

"చైనా దాడి ఏ నిమిషంలో జరిగినా జరగవచ్చు. ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ దేశరక్షణకు దీక్షా కంకణులు కావాలి".

పరిషత్ కార్యాలయంలో స్వాగతం

గవర్నర్ శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయనకు పరిషత్ చైర్మన్ శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు, కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణమూర్తి స్వాగతమిచ్చారు. గ్రాంటులు ఇంకా ఎక్కువగా సంక్షేమ పథకాల పనులు పరచడానికి పరిషత్‌కు మంజూరు చెయ్యాలని కోరారు.

గవర్నర్ పరిషత్ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ కోటి రూపాయల ఖర్చుతో కూడిన 15 స్కీములవిషయమై పరిశీలన జరుగుతున్నందుకు సంతోషం ప్రకటించారు. రైతులు చిరకాలంగా ఎదురు చూస్తున్న వంశధార ప్రాజెక్టు మూడవప్రణాళికలో అమలు జరుగగలదన్నఆశాభావం ప్రకటించారు. ఆయన చైనాదాడిని గురించి ప్రస్తావించి, ప్రతిపౌరుడు దేశ రక్షణకు [illegible] ప్రబోధించారు, రక్షణ నిధికి విరివిగా విరాళాలివ్వవలసిందిగా కోరారు.

చిఱుతపులిపిల్లల బహూకరణ

గిరిజన శాసనసభ్యుడు శ్రీ వి. లక్ష్మినాయుడు గవర్నర్‌కు రెండుచిరుతపులి పిల్లలను బహూకరించారు. వాటిని హైదరాబాద్ తీసుకు రమ్మని ఆయన శ్రీ లక్ష్మినాయుడుతోచెప్పారు. గవర్నర్ శ్రీకాకుళం నుండి విశాఖపట్నం వెళ్లారు.

"హెలో—వాటాల అమ్మకం" కేసు:

బొంబాయినుంచివచ్చిన లేఖప్రతి సృష్టించినది

—పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదం

హైదరాబాద్, ఆగస్టు 18:— "హెలో—వాటాల అమ్మకం" కేసు విచారణ నిన్న ఆరవ సిటీ మేజిస్ట్రేటుకోర్టులో ప్రారంభమయింది.

మాజీ ఆర్థికకార్యదర్శి శ్రీ సి. దామోదరరెడ్డిపైనా, నిజాం ఆర్థిక సలహాదారు ఖాన్ బహదూర్ సి. బి. తారాపోర్వాలాపైనా ఈ కేసు దాఖలుచేశారు. తాతాలోకోమోటివ్ కంపెనీ కిచెందిన 10,700 ల వాటాలు నిజాంకు అమ్మేటందుకు 1954 అక్టోబరు నెలలో వీరిద్దరు కుట్రపన్ని ప్రభుత్వాన్ని మభ్యపుచ్చారనే ఆరోపణ చేయబడినది. ఈ నేరంలో ఒక్కపైసా పెట్టుబడి పెట్టకుండా నిజాంకు ఒక లక్షా ఆరవై ఒక్కవేల మేరకు లాభం వచ్చేటటుల వీరు ఎత్తువేశారనినేరారోపణపత్రంలో వివరింపబడినది.

క్రిందటి జూన్‌నెలలో ముద్దాయిలపైన ప్రాసిక్యూషన్ నేరారోపణ పత్రాన్ని దాఖలుచేసింది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ చెన్నప్పరెడ్డి తన ప్రారంభవాదమును ముగించిన వెంటనే శ్రీ దామోదరరెడ్డి తరఫున శ్రీ పి. మెహతా, శ్రీ తారాపోర్వాలా తరఫున శ్రీ పి.పి.ఖాంబట్టా ముద్దాయిలు నిర్దోషులనీ, ఆరోపణలు నిరాధారమైనవనీ వాదించారు. ముద్దాయిలను వెంటనే విడుదలచేయ వలసిందిగా కోర్టును అర్థించారు.

శ్రీ ఖాంబట్టావాదం నిన్న పూర్తికాలేదు. ఆదివారమైనప్పటికీ నేడు విచారణ జరపడానికి న్యాయవాది కోరికపై కోర్టు అంగీకరించింది.

ప్రారంభంలో శ్రీ చెన్నప్పరెడ్డి ఆరోపణలను సవివరంగా పేర్కొన్నారు.

1954 అక్టోబరు అయిదవ 15 వ తేదీలమధ్య వాటాలేమ్నను మార్కెట్‌లో విచారించకుండా లాలోపీగా ఒకటవ ముద్దాయి తాతాలోకోమోటివ్ ఇంజనీరింగ్ కంపెనీవాటాలను నిజాంకు అమ్మవచ్చునని అప్పటి ఆర్థిక మంత్రి శ్రీ కొరాట్కర్‌కి, అప్పటి ముఖ్యమంత్రి శ్రీ బి. రామకృష్ణారావుకి, సిఫారసు చేశాడనీ, న్యాయవాది వివరించారు. వివిధ సందర్భాలలో ఈ కేసులో ముద్దాయిలు యదార్థ విషయాలను మభ్యపరచారన్నారు.

అక్టోబరు రెండవతేదీన రెండవ ముద్దాయి ఒకటవ ముద్దాయికి ఒకలేఖ అందజేశాడనీ, బొంబాయి బ్రోకర్స్ వద్దనుంచి అక్టోబరు 18 వ తేదీన తనకు వచ్చిన లేఖ ప్రతినికూడా ఆ లేఖతో జతపరచి ఒకటవ ముద్దాయికి రెండవ ముద్దాయి పంపాడనీ, ఈప్రతి దొంగదనీ, అసలు లేఖకు సరైన ప్రతికాదనీ, తనకు వీలుగాఉండేటందుకు కొన్నిఅంకెలను ప్రతిలో మార్చాడనీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు.

నిజాంతరఫునవిధిని రెండవ ముద్దాయి దుర్వినియోగం చేశాడనీ, తద్వారా నిజాం ఒక పైసకూడా పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేకపోయినదనీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. ఈ వ్యవహారమంతా మోసంతో జరిగినదని పేర్కొన్నారు.

ప్రాసిక్యూషన్‌వాదం నిరాధారమైనదనీ, తనక్లయింటుచేసిన సిఫారసులో మొదటి పేరా సూచన మాత్రమేననీ, దాంటో అబద్ధం ఏదీ లేదనీ, ఒకటవముద్దాయితరఫున శ్రీ మెహతా వాదించారు.

రాజమండ్రి కాస్మాపాలిటన్ క్లబ్ హాలు ప్రారంభం

రాజమండ్రి, ఆగస్టు 16:— రాజమండ్రి కాస్మాపాలిటన్ క్లబ్బు సర్వసభ్య వార్షిక సమావేశం నేడిచ్చట దాని అధ్యక్షులు శ్రీ వాడ్రేవు బాపిరాజు అధ్యక్షతను జరిగింది. ఇటీవలనే తయారయిన కొత్తహాలుకు రాజమండ్రి మునిసిపల్ చైర్మనూ, క్లబ్బు మెంబరూ అయిన శ్రీ నిడమర్తి వెంకటనరసింహం ప్రారంభోత్సవంచేశారు. కార్యదర్శి తన నివేదికలో క్లబ్బులో 125 గురు గ్రామస్థులు, 15 గురు పొరుగూరివారు సభ్యులుగా ఉన్నారనీ, 11 మంది జీవితసభ్యులు కూడా కలరనీ ఇటీవల క్లబ్బు భవనం అభివృద్ధికి ఇతర విస్తృత కార్యక్రమాలకు సుమారు 10 వేల 5 వందలు ఖర్చయాయని చెప్పారు.

అనంతరం నూతన సంవత్సరానికి శ్రీయుతులు వాడ్రేవు బాపిరాజు (అధ్యక్షుడు), హెచ్. వి. చౌహాన్ (ఉపాధ్యక్షుడు), హెచ్. బి. వి. శర్మ (కార్యదర్శి), పి. మృత్యుంజయరావు (సహాయకార్యదర్శి), కోశాధికారిగను మరో 12 మంది మేనేజింగు కమిటీ సభ్యులుగానూ ఎన్నికయారు. (మ. వి.)

అనకాపల్లిలో గానసభ

అనకాపల్లి, ఆగస్టు 14:— స్థానిక లింగమూర్తిహాలులో 11 వ తేదిని 26 వ గానసభ శ్రీకన్యకాపరమేశ్వరీదేవస్థానసంఘ ఆర్థికసహాయముతో జరిగింది.

గ్రంథాలయకార్యవర్గ సభ్యుడు శ్రీ ఎ. ఎల్ నరసింహము గాయకులను శ్రోతలకు పరిచయముగావించారు. అనంతరము శ్రీ పురాణం పురుషోత్తమశాస్త్రి (గుంటూరు) గాత్రకచేరీ జరిగింది. శ్రీ కోటిపల్లి ప్రకాశరావు (ప్రభుత్వ సంగీత కళాశాల విజయవాడ) ఫిడేలు, శ్రీ కాట్రావులపల్లి వీరభద్రరావు (మహారాజ సంగీత కళాశాల, విజయనగరం) మృదంగం వాయించారు.

గ్రంథాలయ కార్యవర్గ సభ్యుడు శ్రీ గ్రంధి వెంకటరమణయ్యబాబు గాయకులకు సంగీత పరిషత్ రజిత చిహ్నములను బహూకరించారు. కార్యదర్శి కృతజ్ఞత చెప్పారు.

అమలాపురం బ్యాంకి:

'ఎన్నికల పిటిషన్‌ను రిజిస్ట్రారు విచారించాలి'

హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 18:— అమలాపురం భూమి తనఖా బ్యాంకి డైరెక్టర్ల ఎన్నికకు సంబంధించిన ఎన్నిక దావాను, — ఆగస్టు 25 వ తేదీ నాటికి అర్జీపెట్టుకునే పక్షంలో సహకార సంఘాల రిజిస్ట్రారు దాఖలు చేసుకోవాలని హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ నరసింహం శుక్రవారంనాడు ఆదేశించారు. ఆ దావా విచారణను త్వరితగతిలో, సాధ్యపడితే, మూడు నెలలలో పూర్తిచేసి తీర్పు చెప్పాలని కూడా ఆదేశించారు..

ఏప్రిల్ 12 వ తేదీన జరిగిన డైరెక్టర్ల ఎన్నిక చెల్లనేరదని పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను విచారించి న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్ ఇచ్చిన తీర్పుపై చేసిన రిట్ అప్పీలును న్యాయమూర్తులు తిరస్కరించారు.

డైరెక్టరు పదవినుంచి విరమించనున్న శ్రీ కూచిమంచి వెంకటరత్నం రిట్ దాఖలు చేశారు. అమలాపురంలోని రెండు కోర్టులు జారీచేసిన ఇన్‌జంక్షన్ ఉత్తర్వు ఉండగా హైకోర్టు జారీచేసిన "స్టే" ఉత్తర్వు ఉండగా జరిగిన ఎన్నికను ఎన్నికగా ఎంచరాదని అర్జీదారు వాదం. ఈ రిట్ పిటిషన్‌లో పేర్కొన్న అంశాన్ని, విచారించి, నిర్ణయించడానికి సహకార సంఘాల రిజిస్ట్రారుకు అధికారం కలదని పేర్కొంటూ న్యాయమూర్తి శ్రీ నాయర్ రిట్ పిటిషన్‌ను కొట్టివేశారు.

ఏటా రు. 160 కోట్లు విలువగల చేతి పరిశ్రమల వస్తువులు

హైదరాబాద్, ఆగస్టు 17:— భారత దేశంలో మొత్తం రు. 160 కోట్ల విలువగల చేతిపరిశ్రమల వస్తువులు తయారవుతున్నాయని, ఈ పరిశ్రమలలో 1.60 లక్షలమంది ప్రజలకు ఉద్యోగం లభించినదని నేడిచ్చట అఖిల భారత చేతిపరిశ్రమలబోర్డు కార్యదర్శి శ్రీ జైన్ తెలియజేశారు.

22వన్నె బంగారంతో వస్తువుల తయారుచేసి విదేశాలకు పంపడానికి బోర్డు రూపొందించిన పథకాన్ని ప్రభుత్వం ఆమోదించినదని, దీనివల్ల విదేశమారక ద్రవ్యం లభించగలదని, దీనిలో పాల్గొనవలసినదిగా స్వర్ణకారులను ఆహ్వానించామని ఆయన తెలియజేశారు.

1964 లో 10 లక్షల రూపాయల విలువగల వస్తువులు న్యూయార్క్‌కుపంపగలమనీ, అచ్చట వస్తుప్రదర్శన ఏర్పాటు చేయబడగలదని, ఆయన అన్నారు.

చైనా బ్యాంకుఅకౌంటు పుస్తకాల పరిశీలన

ఢిల్లీ, ఆగస్టు 18:— చైనా బ్యాంకు అకౌంటు పుస్తకాల పరిశీలన కొనసాగుతున్నదని లోకసభలో ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ తెలియజేశారు. ఇప్పటికీ దర్యాప్తు కాలేదని ఆయన అన్నారు.

ఇండియాలోని చైనా బ్యాంకు మూసివేయబడిన విషయం తెలిసినదే.

దొంగసొత్తుతోసహా ఇరువురి అరెస్టు

భద్రాచలం, ఆగస్టు 18:— ప్రముఖ దొంగలు అలకుంట బాలయ్య, శిరుసు మల్లయ్య లను పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ చెలమయ్య, శ్రీ అప్పలాచార్యులు డిప్యూటీ సూపర్నెంటు శ్రీ బి. రేవతిరావు ఆదేశానుసారం పట్టుకొని అరెస్టు చేసి యిటీవల కూనవరం, కుకునూరు గ్రామాలలో జరిగిన దొంగతనాల తాలూకు ఆస్తి రు. 1850—లు స్వాధీనపర్చుకున్నారు.

ఇరువురిని స్థానిక సబ్—జైలులో ఉంచారు.

ఒంగోలులో పోస్టల్ సూపరింటెండెంటు ఆఫీసు

ఒంగోలు, ఆగస్టు 17 :— ఒంగోలులో రెండవ తరగతి డివిజనల్, పోస్టల్ సూపరింటెండెంటు ఆఫీసు నెలకొల్పే ఆలోచన గలదని, ఈ ఆఫీసు క్రింద ఒంగోలు రివిన్యూ డివిజను పొదిలి తాలూకాలో కొంతభాగము చేర్చబడగలదని, శ్రీ టి. ఎం. రెడ్డి (పోస్టలు సూపరింటెండెంటు గుంటూరు) ఆంధ్రప్రభ విలేఖరితో అన్నారు.

శ్రీ కాకరపర్తిభావనారాయణగారికి పత్నీ వియోగం

విజయవాడ, ఆగస్టు 17:— శ్రీ భావనారాయణగారి భార్య వెంకటసుబ్బమ్మగారు కొంత కాలంగా పక్షవాతపు జబ్బుచే బాధపడుచూ, 21—7—63 ఉదయం 10 వ గంటలకు స్వర్గస్థురాలయినది. 12 రోజున బ్రాహ్మణులకు షోడశదానాలు ఉచితరీతిని యివ్వబడినవి. శ్రీ భావనారాయణ గారిని వారి కుమారుడు వెంకటరత్నంగారిని [illegible]

ఎన్. సి. సి. కేడెట్ల ప్రమాణస్వీకారోత్సవం

గుంటూరులో

గుంటూరు, ఆగస్టు 16:— "దురాక్రమణ దారుని తరిమికొట్టగల సత్తా, సుశిక్షితము, సమైక్యము అయిన జాతికే వుంటుంది. చైనా దాడిని ఎదుర్కొనడానికి అందరు సంసిద్ధులు కావలసినదన్న ప్రధాని శంఖారావాన్ని మన్నించి ఉత్సాహంతో రక్షణ కృషికి ముందుకు రావలసిందిగా యువకులను కోరుతున్నాను" అని కలెక్టర్ శ్రీ శ్రావణకుమార్ మొన్న యిక్కడ ఎన్. సి. సి. కేడెట్ల ప్రమాణోత్సవాన్ని ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

ఈపట్టణంలో కాలేజీలు, హైస్కూళ్లలో మొత్తం 3,800 మంది కేడెట్లు శిక్షణ పొందుతున్నారు. వీరిలో 500 మంది బాలికలు.

లెఫ్టినెంట్ కర్నల్ రాజమాణిక్యం (ఆఫీసర్ ఇన్‌చార్జి) సందేశంచదివి కలెక్టరుకు, అతిథులకు స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకారం చేసిన కేడెట్లు తాము చేసిన ప్రమాణంలోని బాధ్యతను గుర్తించి, అక్షరాలా దానిని పాలించవలసిందని ఆయన ప్రబోధించారు.

విన్యాసాలు తిలకించడానికి 5000 మందికి పైగా పౌరులు వచ్చారు. తొలుత కలెక్టర్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. ప్రధాని నెహ్రూ సందేశాన్ని చదివి వినిపించారు.

బాలానంద భవనానికి రు. 3,200 విరాళం

తాడికొండ, ఆగస్టు 16:— తాడికొండలో, తూర్పువీధిన, అనాదిగానున్న శ్రీయుతులు త్రిపురనేని,గోగినేని వంశములవారి, దేవరస్థలము ఆ వంశస్తులకు నిరుపయోగంగా వున్నందున సదరు స్థలమును బహిరంగవేలం వేయగా శ్రీ త్రిపురనేని అయ్యేశ్వరరావు రు. 3,200 లు పాటపాడారు. ఈ పాటధనం యిక్కడి "బాలానంద సంఘము"నకు ఒక శాశ్వత భవనం, నిర్మించే నిమిత్తం యీయ ఆ వంశస్తులు నిర్ణయించి, ప్రభుత్వ గ్రాంటునిమిత్తం కూడా ప్రయత్నిస్తున్నారు.

గ్రంథాలయ భవనంకు రు. 4,000 మంజూరు

తాడికొండలోని జి. యల్. యల్. ఏ శాఖ గ్రంథాలయ భవన మరమ్మత్తులకు గుంటూరు జిల్లా సెంట్రల్ లైబ్రరీ అథారిటీ కమిటీవారు రు. 4,000 లు మంజూరు చేశారు. మరమ్మత్తు పనులు త్వరలో ప్రారంభిస్తారు. (మ. వి.)

ఇద్దరి హత్యకేసులో ఐదుగురికి యావజ్జీవ శిక్ష

గుంటూరు, ఆగస్టు 16:— మునుగపాడు గ్రామ కరణం, బ్రాంచి పోస్టుమాస్టర్ మునుగపాటి తిరుపతిరావు, మరి ముగ్గురిని నిన్నరాత్రి క్రైంబ్రాంచి సి. ఐ. డి. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. కె. ప్రసాదు ఫిరంగిపురంలో గతనెల జరిగిన జంట హత్యకేసులో అరెస్టు చేశారు.

నుదురుపాడు గ్రామ మునసబు శ్రీ దత్తాత్రేయులు కుమార్తె ఆనందరావు అంజమ్మను, మునుగపాడులో డాక్టరు కటకం అమరలింగా వారిని జూలై 17 న కొంతమంది కత్తులు, బరిసెలు, కర్రలతో పొడిచి, కొట్టి హత్యచేశారు. అతని దేహంమీద 18 గాయాలు తగిలినవి. హత్య చేసిన తరువాత వారిరువురిని ఫిరంగిపురంవద్ద రైలుపట్టాలమీద పడవేశారు.

ఈ హత్యకు కారణం అంజమ్మ అమరలింగా వారితో లేచిపోయిందని, అందువల్ల అంజమ్మ కుటుంబీకులకు తీరని పరువునష్టం కలిగిందని, హత్య చేశారని పోలీసులు చెప్పారు.

హత్య జరిగిన తరువాత ఫిరంగిపురం పోలీసులు విచారణ జరుపగా, హత్య తాలూకు ఆచూకి దొరకనందున కేసు సి. ఐ. డి. వారికి అప్పగించబడింది.

హైదరాబాదునుంచి పోలీసు అధికారులు, పోలీసు కుక్కలు 'లూసె' 'జిక్కీ'లను పంపుతూ శ్రీ ప్రసాదును ప్రత్యేకంగా దర్యాప్తు చేసి ముద్దాయిలను పట్టుకోమని పంపారు. ఈ కుక్కలు కరణం ఇంటిని, చనిపోయినవారి ఇండ్లను చూపినవి. ఆ దొరికిన ఆచూకినిబట్టి పోలీసులు ముద్దాయిలను అరెస్టు చేశారు. ఈ కేసులో పరారీ అయిన ఇంకొక ముద్దాయికోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ పోలీసు కుక్కలు ఇటీవలనే వినుకొండ తాలూకా చీకటీకలపాలెం హత్యకేసులో ఆచూకి ఇవ్వగా, ఆ కేసులోని ముద్దాయిలకు యావజ్జీవ కారాగారశిక్ష విధించబడింది. పోలీసు కుక్కలు ఈ జిల్లాలో హత్యకేసులో ఉపయోగించడం ఇది రెండవసారి. చీకటీకలపాలెం కేసులో శ్రీ ప్రసాదు వినుకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విచారణ జరిపి, ముద్దాయిలను పట్టుకొన్నారు.

ఫిరంగిపురం జంటహత్య ఈ జిల్లాలో కొంత ఆలజడి రేకెత్తించింది. (మ. వి.)

గాలివానవల్ల కమ్యూనిస్టుపార్టీ సభకు ఆటంకం

గుంటూరు, ఆగస్టు 16:— రాష్ట్రంలోని కమ్యూనిస్టు అగ్రనాయకులను గౌరవించడంకోసం మొన్నరాత్రి యిక్కడ బహిరంగసభ ఏర్పాటుచెయ్యబడింది. పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కె. నాగయ్య (యం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు. శ్రీ కె. మల్లయ్య స్వాగతవాక్యాలు పలికారు. శ్రీ బసవపున్నయ్య ప్రసంగిస్తుండగా పెద్దగాలివాన వచ్చింది. సభికులు చెల్లాచెదరుగా పరుగెత్తి పోయారు.

శ్రీ బసవపున్నయ్య తన ప్రసంగంలో ప్రభుత్వము కమ్యూనిస్టులను అరెస్టు చెయ్యడానికి గల కారణమేమో దుర్గ్రాహ్యంగా వున్నదన్నారు. అట్టి అరెస్టులు సమంజసం కాదన్నారు. కమ్యూనిస్టుపార్టీ భారతప్రభుత్వాన్ని బలపరుస్తున్నదని, జాతీయరక్షణనిధికి ధారాళంగా విరాళమిచ్చినదని పేర్కొన్నారు. పన్నుల విధింపునకు కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకం కాదని స్పష్టీకరించారు.

గాలివానవల్ల శ్రీయుతులు ఏ. సుందరయ్య, యం. హనుమంతరావు ప్రసంగించడానికి వీలుకాలేదు.

బాపట్లకళాశాల తెలుగు సారస్వతసమితి కార్యవర్గం

బాపట్ల, ఆగస్టు 15:— బాపట్ల కళాశాల తెలుగు సారస్వతసమితి సర్వసభ్య సమావేశమందు యీ క్రిందివారిని కార్యవర్గమునకు ఎన్నికచేశారు.

శ్రీ బొడ్డుపల్లి పురుషోత్తం, ఆంధ్రోపన్యాసకులు: అధ్యక్షులు శ్రీ కొమరవోలు బాల గంగాధరరావు: విద్యార్థి అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. సాంబశివరావు: విద్యార్థి కార్యదర్శి కుమారి ఎం. యల్.కామేశ్వరి: విద్యార్థినీ ప్రతినిధి.

బాపట్ల ఆర్ట్సు సైన్సు కళాశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ యన్.వెంకట్రామన్ జాతీయపతాక ప్రతిష్ఠాపన గావించారు. టౌన్ హాల్ క్లబ్ అండ్ రీడింగు రూమ్, ఆఫీసర్సుక్లబ్బు కూడా ఉత్సవాలు జరిపాయి. గ్రామసేవికా సేవికల శిక్షణ కేంద్రం లో ప్రిన్సిపాల్ శ్రీమతి సన్యాసిరావు, ఆధ్వర్యంలోజెండావందనంజరిగింది.

PSG

పంపు సెట్లు ఆహారోత్పత్తిని అధికం చెయ్యగలవు

భారతప్రభుత్వపు మూడవ పంచవర్ష ప్రణాళిక ఆహారోత్పత్తిని స్వయం పోషకస్థితికన్న మిన్నగ మెరుపరచాలని తలపెట్టుచున్నది. ఇది సాగు భూమిని ఎక్కువచెయ్యటం, కొత్త ప్రాజెక్టులక్రింద సేద్యం, మేలురకపు పనిముట్లు, ఎరువులు వగైరాలవల్ల చేకూరుతుంది. పిఎస్‌జి వ్యవసాయక పంపుసెట్లు ఈ ఆహారోత్పత్తి ఉద్యమంలో ఒక ముఖ్యపాత్ర వహిస్తున్నవి.



- వాడకంఖర్చు తక్కువ
- ఖిగియైన నిర్మాణము
- దీర్ఘకాలపు సర్వీసు
- గరిష్ఠమైన సమర్థత

సెంట్రిఫ్యూగల్ పంపుసెట్టు

పిఎస్‌జి పంపుసెట్లు చిక్కులేకుండా సర్వీసుచెయ్యడానికి హామీ ఇవ్వబడినవి.

పి. ఎస్. జి. ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్,
పీలమేడు కోయంబత్తూరు—4.

మెక్లీన్స్

పళ్లను అతితెల్లగాజేయును అని ఋజువు చూచుకోండి

1 దానిని తడమండి మీకు అంటుదున్న పొర తగులుచున్నదా? సహజ తెలుపును అది దాచివేయుచున్నది. ఇప్పుడు బ్రష్‌తో తోమండి. మెక్లీన్స్ ఆ పొరను ఎట్లు పూర్తిగా తొలిగించి వేయుచున్నదో చూడండి.



2 దానిని రుచి చూడండి మీరు పరిగ్గా తవిచూచునట్టి జలదరించే పరిశుభ్రతగల రుచి, మెక్లీన్స్‌లోవున్న మూడు చురుకైన పదార్థములు పని చేయుచున్న వనుటకు నిదర్శనం ... మీ పళ్లను శుభ్రపరచు చున్నవి. కాపాడుచున్నవి, తెల్లగా జేయుచున్నవి.



3 దానినీ చూడండి మీ దంతముల తెలుపును చూచుటలో మీ కళ్లే మీకు మిక్కిలి గొలుపును! మెక్లీన్స్ టూత్‌పేస్టు మీ పళ్లను ఇంతకుముందుకంటె ఎక్కువ అతి తెల్లగా జేయును. దీనిని మీరే ఋజువు చూచుకోండి!

మెక్లీన్స్—అతి తెల్లని పళ్లకోసం

ఎ. వి. ఎన్. కాలేజీ స్కూలు టీచర్లకు జీతాలు బకాయి

వెంటనే తీర్చబడునని ప్రిన్సిపాల్ వాగ్దానం

విశాఖపట్నం, ఆగస్టు 18:— స్థానిక ఎ.వి.ఎన్. కాలేజీలోని హైస్కూలు ఉపాధ్యాయులు మొన్నటరగతులలోకిపోలేదు.

మార్చినెల తాలూకు జీతాలు మినహా జీతాల బకాయిలు కూడా సోమవారం యివ్వబడునని ప్రిన్సిపాల్ హామీయిచ్చినమీదట ఉపాధ్యాయులు నిన్న తరగతులలోకివెళ్లారు.

ప్రభుత్వ గ్రాంటురానందున జీతాలు బకాయిలో పడ్డాయని ఉప్పుడు ఆ గ్రాంటు వచ్చినందున జీతాలు యివ్వబడునని ఆంధ్రప్రభ ప్రతినిధితో ప్రిన్సిపాల్ అన్నారు. (ప.వి)



నడుం నొప్పిని పోగొట్టుకోండి ఇదిగో

అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. అతి శీఘ్రంగా అమోఘంగా నివారణను కలిగిస్తుంది. ఏ కొంచెమో అవసరముంటుంది కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ళ పేరు పెద్ద నమ్మకమైన అమృతాంజన్ కండల నొప్పులకు, తలనొప్పికి, గుండె జలుబుకు ఇతర బాధలకు జలుబులకు నొప్పులకు అమోఘమైనది.

గాలి మార్పు నిత్యజీవితపు కాలక్రమాలు నొప్పులు, జలుబులు ఇతర బాధలు కలిగిస్తాయి. ఎప్పుడూ ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా అట్టపెట్టెలో వస్తూంది. మోసం చేయడానికి వీలులేకుండా సీసా 'అలూ' క్యాప్‌తో సీలు చేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్

మద్రాసు . బొంబాయి . కలకత్తా . ఢిల్లీ

JWT/AM/33b

టెండరు నోటీసు

పులిచెర్ల పంచాయతీ సమితి, పులిచెర్ల, చిత్తూరు జిల్లా.

చంద్రగిరి తాలూకా, పులిచెర్ల పంచాయతీ సమితి ఏరియాలో ఈ క్రింద వివరించిన పనులను పూర్తిచేయుటకు సీలువేసిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసినవారిచే 24—8—63 సాయంత్రం 4—30 గంటలవరకు తీసుకొనబడి ఆదే రోజు సాయంత్రం 4—30 గం. లకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ధరావతులేని టెండర్లు అంగీకరించబడవు. ఈ సమితిలో రిజిస్టర్డు కంట్రాక్టరులే టెండరు వేయవలయును. ఈ సమితిలో రిజిస్టరు చేసుకొనగోరు కంట్రాక్టర్లు రూ. 25/— లు "పులిచెర్ల పంచాయతీసమితి పద్దుకు" కట్టి రిజిస్టరు చేసుకొనవలయును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

S. No.	Name of work.	Estimated value	Nature of Contract.	Cost of Tender Form.	E.M.D.	S.D.	Time for completion.
1.	2.	3.	4.	5.	6.	7.	8.
1.	Maintenance of Ithepalli Rangampet Road 0|0 to 2|0 ..	7,600.00	Percentage Basis	2.04	190.00	190.00	up to Mar. 1964
2.	-do- 2|0 to 4.0.	4,100.00		2.04	103.00	103.00	„
3.	Maintenance of D.P. Road 0|0 to 5.0 ..	4,150.00	„	2.04	104.00	104.00	„
4.	Maintenance of D.P. Road 6|0 to 9|0 ..	6,800.00	„	2.04	170.00	170.00	„
5.	Maintenance of D.P. Road 9|0 to 13|0 ..	9,200.00	„	2.04	230.00	230.00	„
6.	Maintenance of P.N. Road 13|0 to 17|1	11,650.00	„	2.04	291.00	291.00	„

(Sd.) S. KRISHNASWAMI RAO,
Block Development Officer,
Pulicharla. 13-8-63.

భారతదేశ పరిరక్షణకు యువ వీరుల సన్నద్ధత

ఆంధ్రదేశం నలుమూలల స్వాతంత్ర్య దినోత్సవాలు

కాకినాడ, ఆగస్టు 16:— 'సతతజాగురూకత మాత్రమే స్వాతంత్ర్యపరిరక్షణకు ఏకైక మార్గం' అని స్థానిక పి.ఆర్. కాలేజీ ఆవరణలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో జిల్లా కలెక్టరు డాక్టరు రాం. కె. వేపా వచించారు. ఆయన పతాకోత్సవం జరిపి పోలీసులు అర్పించిన వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంలో శ్రీయుతులు తోట రామస్వామి (పరిషత్తు చైర్మన్), దంటు భాస్కరరావు (యం. ఎల్. ఎ), ఎస్. అప్పారావు (మున్సిపల్ చైర్మన్), ప్రధాని నెహ్రూ నాయకత్వాన్ని ఆయన ప్రజ్ఞా విశేషాన్ని అభినందించి, సదా ఆయనకంతా బాసటయ్యి నిలిచి దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు.

ఈ వ్యాసాలతో స్థానిక హోంగార్డులు విరివిగా పాల్గొన్నారు.

స్థానిక బాలికలు పాలిటెక్నిక్‌లో రైఫిల్ శిక్షణ పొంది ప్రజ్ఞా పాటవాన్ని ప్రదర్శింప కలిగిన కన్యలకు సర్టిఫికెట్లుఅందించబడినవి.

స్థానిక సినిమా థియేటరులన్నీ బాలలకు ఉచితంగా ఫిల్ములు ప్రదర్శించారు. (ప. వి.)

శ్రీకాకుళంలో

మున్సిపల్ హైస్కూలు ఆవరణలో పతాకోత్సవం జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కె. మురళీధరరావు కావించి పోలీసుదళం సమర్పించిన సైనిక వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు, చైనా వలన మనకు కలుగనున్న ప్రమాదాన్ని గురించి ప్రసంగించారు.

ప్రభుత్వ కళాశాలలో ఎన్. సి. సి. పతకానికి కలెక్టరు ప్రారంభోత్సవంచేశారు. పలువు రంపిన సందేశాలను శ్రీ ఎ. వెంకటేశ్వరరావు చదివి ఆ పిమ్మట కృతజ్ఞతలు చెప్పారు.

కలెక్టరు సతి శ్రీమతి ఎస్. విజయలక్ష్మి స్థానిక మహిళా సంఘంలో పతాకోత్సవం జరిపారు. శ్రీమతి జి. సూర్యకాంతమ్మ స్వాగతం చెప్పారు. కుమారి ఎ. గౌరినాగేశ్వరి ప్రసంగించారు. జాయింటు సెక్రటరి ఎస్. చిలకమ్మగారు కృతజ్ఞత చెప్పారు.

బార్ అసోసియేషన్‌లో అధ్యక్షుడు శ్రీ సి. నరసింహం పతాకం ఎగురవేశారు. జుడీషియల్ అధికార్లు హాజరయ్యారు. కార్యదర్శి శ్రీ నారాయణరావు కృతజ్ఞతలు చెప్పారు. (ప. వి.)

నెల్లూరులో

భారతదేశాన్నిదెబ్బతీయడానికి చైనా పాకిస్తానులు రెండుమోహరించుకొని కూర్చున్నారు. ప్రజలు అప్రమత్తులై వుండటం అవసరమని యిక్కడి పోలీసు పెరేడు గ్రౌండ్సులో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ సభలో కలెక్టరు ప్రసంగించారు.

త్యాగం, దీక్ష యీ రెండు ప్రతి భారతీయుడు నేడు చూపవలసిన సమయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి (యం. ఎల్. ఎ.) అన్నారు. రిజర్వు పోలీసు వందనం కలెక్టరు స్వీకరించారు. బాలలకు, ఆస్పత్రులలోని రోగులకు మిఠాయి పంచబడింది.

వి. ఆర్. కాలేజీలో ఎన్. సి. సి. సమర్పించిన సైనిక వందనాన్ని పోలీసు సూపరింటెండెంటు, శ్రీ పి. వి. జి. కృష్ణమాచార్య స్వీకరించారు. మున్సిపల్ ఆఫీసులో జెండా నెగురవేసి, ఆ పిమ్మట స్కౌట్లు, గైడ్లు సమర్పించిన వందనాన్ని శ్రీ పి. లక్ష్మణ గుప్త (చైర్మన్) స్వీకరించారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ లో ప్రిన్సిపల్ శ్రీ సి. బి. గుప్త పతాకోత్సవం జరిపి, ఎన్. సి. సి. సైనిక వందనాన్ని స్వీకరించారు.

కనుపర్తి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. ఈ గ్రామానికి బస్సు రూటుకు కలెక్టరు నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడి బ్రాంచి పోస్టాఫీసుకు, నెల్లూరు పోస్టలు సూపరింటెండెంటు శ్రీ బి. వెంకటరత్నం నిన్న ప్రారంభించారు.

వడిగుంటపాలెం జిల్లాపరిషత్తు హైస్కూలులో జరిగిన సభలో వెంకటాచలం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథ రామిరెడ్డి ప్రసంగించారు. గ్రామీణ వలంటీరు దళాలకు కూడ సైనిక శిక్షణ యివ్వడం అవసరమని ఆయన సలహాయిచ్చారు.

• • •

నెల్లూరు మున్సిపల్ శానిటరి మేస్త్రీల సంఘం కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. శ్రీయుతులు షేక్ కాలిషా సాహెబ్ (అధ్యక్షుడు), మహమ్మద్ ఖాదర్ ఆలీ సాహెబ్ (ఉపాధ్యక్షుడు), టి. ఎస్. కుమార రాజా (కార్యదర్శి) టి. వెంకటాచలం (సంయుక్త కార్యదర్శి), ఎస్. వెంకయ్య నాయుడు (కోశాధికారి), సి. పెంచలయ్య కె. కళ్యాణసుందరం, సి. హెచ్. పెంచలయ్య, యం. ఆదినారాయణశెట్టి సభ్యులు.

రాజానగరంలో

రాజానగరం బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ తంత్రపహి జోగిరాజుసమితి ఆవరణలోను ప్రాథమికఆరోగ్యకేంద్రం,జిల్లాపరిషత్ హైస్కూలు వద్ద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. డేవిడ్‌జాన్, పంచాయతీబోర్డు ఆఫీసువద్ద విద్యా విస్తరణాధికారి శ్రీ పీసపాటి వెంకటరత్నం, ఎలిమెంటరీ స్కూలువద్ద శ్రీ ముంగ్రేటి నరసింహారావు,సబ్ పోస్టుఆఫీసువద్ద పోస్టుమాస్టర్ శ్రీరవణంపుష్పరాణరావు పతాకోత్సవాలు జరిపారు. (ప.వి)

కొవ్వూరులో

కొవ్వూరురెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ యం. శివాజీరావు తాలూకా ఆఫీసులో జాతీయపతాక ప్రతిష్ఠించారు. తహసీల్దార్ శ్రీ టి. వి. సుబ్బారావు శ్రీయుతులు జటావల్లభుల పురుషోత్తం, కె. వి. ఎన్. అప్పారావు ఎ. వెంకటస్వయ్య దేశభక్తిని ప్రబోధిస్తూ ప్రసంగించారు.

ఎన్. సిసి., ఎ. సి. సి. కేడెట్లు, స్కౌట్లు, పురవీథులలో పూరేగింపుజరిపారు. ప్రభుత్వ కార్యాలయాలన్నిటి పైన, బ్యాంకులపైన జాతీయ పతాకాలు ప్రతిష్ఠించారు.

అరవిందుని జయంతి

స్వాతంత్ర్య దినోత్సవంనాడే శ్రీ అరవింద యోగీంద్రుని జయంత్యుత్సవంకూడా. జుడీషియల్ సెకండ్‌క్లాస్‌మేజిస్ట్రేటు శ్రీ టి. కె. రాయ్ శారద లలితసమితి యాజమాన్యాన జరుపబడిన జయంత్యుత్సవసభకు అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీరాములు సదస్యులకు స్వాగతంపలికారు.

శ్రీయుతులు పి. రామలింగేశ్వరరావు,కె.వి.ఎస్. అప్పారావు శ్రీ అరవిందుని గురించి ప్రసంగించారు. తరువాత శ్రీమతి మేడూరి సత్య జనప్రసూనాంబ వీణవాయించారు. కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్.మూర్తి వందనసమర్పణ చేశారు.

ఇక్కడికి మూడు మైళ్ళ దూరంలోవున్న కుమారదేవం గ్రామంలో కూడా స్వాతంత్ర్యదినోత్సవం జరుపబడింది.

భీమవరంలో

భారత స్వాతంత్ర్య దినోత్సవం యిప్పటి వాణిజ్యమండలి, పట్టణ కాంగ్రెసు సంఘం, డబ్ల్యు. బి. బి. కాలేజి, శ్రీ వాణి ట్యుటోరియల్‌కాలేజి, విజయభారతి ట్యుటోరియల్ కాలేజి, నరసమాంబ పఠనాలయం యితర సంస్థలు, ప్రభుత్వ ఆఫీసులు వైభవంగా జరిపించారు. (ప. వి)

బాపట్లలో

శ్రీ కాకుమాను భావనారాయణ పురపాలక సంఘ కార్యాలయంపై జాతీయజెండా యెగురవేశారు. కమిషనరు శ్రీ రాజశేఖరన్ స్వాగతంచెప్పారు. బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టారు.

తాలూకా తహసిల్దారు శ్రీ పి. జగన్మోహనరావు తాలూకా కార్యాలయంపైన, పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ షేక్ ముస్తఫా పంచాయతీ సమితి కార్యాలయంపైన, ఆర్. టి.సి. డిపో ఆవరణలో జిల్లా ట్రాఫిక్ ఆఫీసరు శ్రీ యం.సి.వి. అనంతం పతాకోత్సవాలుచేశారు. సభకు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ కాకుమాను భావనారాయణ అధ్యక్షతవహించారు.

వ్యవసాయకళాశాల ప్రిన్సుపాలు డాక్టరు చి: అప్పలనాయుడు కళాశాల ఆవరణలోజాతీయ జెండా యెగురవేసి ఎస్. సి. సి. కేడెట్లు సమర్పించిన వందనం స్వీకరించారు.

తునిలో

తునిలో తాలూకాఫీసు, శ్రీ రాజావారి హైస్కూలు, మునిసిపల్ ఆఫీసు, జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ఉత్సవాలు జరిపారు. తుని రోటరీక్లబ్ ప్రెసిడెంట్ శ్రీ నారాయణాచార్యులు, డాక్టరు సుబ్బారాయుడు, తదితర మెంబర్లు తుని జిల్లాపరిషత్తు బాలికోన్నత పాఠశాలకు రు. 2,000 —లు విలువగల కుర్చీలు, బెంచీలు, బీరువాలు మొదలగు ఫర్నీచరును విరాళముగా యిచ్చారు. శ్రీ తోటరామస్వామి, (జిల్లా పరిషత్ చైర్మన్) రోటరీని శ్లాఘించిరి.

పాలకొల్లులో

పాలకొల్లు పురపాలకసంఘంలో చైర్మన్ శ్రీ బోడిసెట్టి సూర్యారావు, బుధవారపు వీధిలో శాసనసభ్యుడు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి, పాలకొల్లు కల్చరల్ అసోసియేషన్ వారు పతాకావిష్కరణలు జరిపారు. కామర్సు మెంబరు అధ్యక్షుడు శ్రీ బొండాడ వెంకట్రాజు గుప్త ఆఫీసులో పతాకావిష్కరణ గావించారు.

నర్సాపురంలో

నర్సాపురంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ కురిసేటి రామకృష్ణమూర్తి ఆఫీసు భవనంలోను కౌన్సిలర్ శ్రీ పెన్మెత్స రామరాజు బాలికల పాఠశాలలోనూ పతాకావిష్కరణ గావించారు. బాలబాలికల పూరేగింపు జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలలోనూ కళాశాలలోనూ పతాకాలను ఎగురవేశారు.

తాడికొండలో

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా స్థానిక యస్. వి.వి. హైస్కూలులో కమిటీ కార్యదర్శి విద్వాన్ శ్రీ గోగినేని కనకయ్య జాతీయజెండాను, ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. వి. సుబ్బయ్యచౌదరి, స్వాతంత్ర్యదినోత్సవ ప్రాముఖ్యతను విశదీకరించారు. బాల బాలికలు, పూరేగింపు జరిపారు. బిస్కట్లు, స్వీట్లు పంచిపెట్టబడినవి.

కో ఆపరేటివ్‌బ్యాంకునందు ఉపాధ్యక్షుడు, శ్రీ యం. వీరారెడ్డి రూరల్ హెల్తు సెంటరునందు హెల్తుఆఫీసరు శ్రీ కె.డేవిడ్‌రాజు, పంచాయతీసమితి భవనమునందు శ్రీ [illegible] రామలింగశాస్త్రి, గాంధీచౌక్‌నందు శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి పంచాయతీబోర్డు ఆఫీసునందు శ్రీ ఎ. క్రిష్ణారెడ్డి పతాకోత్సవాలు చేశారు. గాంధీచౌక్‌లో, ఆర్య వైశ్య బాలసంఘం వారేర్పాటుచేసిన, బహిరంగసభకు, సమితి అధ్యక్షుడు, శ్రీ గోగినేని కనకయ్య అధ్యక్షతవహించారు. శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి, బాలసంఘాన్ని అభినందించారు. శ్రీమతి పి. భువనారాణి భాగవతారిణి "సీతాకల్యాణం" హరికథ చెప్పారు. రంగు రంగుల విద్యుద్దీపములతో, గాంధీజీ కూడలి విగ్రహాన్ని శోభాయమానంగా అలంకరించారు. (ప. వి)

అనకాపల్లిలో

కాంగ్రెస్ ఆఫీసులో దక్షిణామూర్తి కాంగ్రెస్ అధ్యక్షుడుజెండాఎగురవేసినారు. పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పుప్పల శ్రీరామమూర్తి స్వాతంత్ర్యము గురించి ఉపన్యసించినారు. కాంగ్రెస్ కార్యకర్తలు, పురప్రముఖులు ఉత్సవములో పాల్గొన్నారు. స్థానికహైస్కూల్స్ యన్.సి.సి. ఎ. సి. సి. దళాలు వారి కవాతు ప్రదర్శించినారు. బ్యాండు మేళముతో పూరేగించినారు. ఆఫీసు యన్‌చార్జి శ్రీ వేల్పుల రామారావు వందన సమర్పణ గావించినారు.

ఆకివీడులో

ఆకివీడు పంచాయతీ కార్యాలయమువద్ద, శ్రీ ఆర్. కృష్ణంరాజు (ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు) శ్రీ పులవర్తి లక్ష్మణస్వామి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ మోటుపల్లి నారాయణమూర్తి పతాకములను ఎగురవేశారు. శ్రీయుతులుపులవర్తి వెంకటసుబ్బారావుగోర్తి సోమనాథం శాస్త్రి (హెడ్‌మాస్టరు) ప్రసంగించారు. బాలలకు పెద్దలకు స్వీట్సు పంచిపెట్టబడెను.

విజయవాడలో

ఉడ్‌పేటలోని సంజీవయ్య చౌక్‌లోనూ, మొగల్రాజపురం, లేబర్‌కాంగ్రెస్‌వారివర్కర్సుయూనియన్, ఫనేరుగూడెం, మొదలైనప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవంజరిగింది. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కసుమూరి దేవానందం, పండిత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. జానాజాన్,ఎల్. థామస్, జి. జాన్, పి. ప్రకాశరావు, ఎస్. కోటేశ్వరరావు, జి. కట్టయ్య, యేసురత్నం ప్రభృతులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. పిల్లలకు మిఠాయిలుపంచారు.

• • •

పెజ్జోనిపేటలోని ఎ. సి. క్లబ్ లైబ్రరీవద్ద జాతీయ పతాకప్రతిష్ఠాపన జరిగినది.

బందరులో

పోలీసుకవాతు మైదానంలో శ్రీ కె.సుబ్రహ్మణ్యం(జిల్లాకలెక్టరు)పతాకారోహణంజరిపారు.

మున్సిపలు చైర్‌మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు మాట్లాడుతూ చైనాదాడిని ఎదుర్కొనటానికి ప్రజలు విరివిగా విరాళాలివ్వాలనీ, యువకులు పటాలాలలో చేరాలని కోరారు.

పిల్లలకు బిస్కెట్లు పిప్పరమెంట్లు,పలకా బలపాలు పంచిపెట్టారు.

రోటరీక్లబ్ గవర్నమెంటు ఆసుపత్రిలోని బాలలవార్డు—ప్రసూతివార్డులలో బిడ్డలకు బొమ్మలు, రుల్కు, నట్లులు, పిప్పరమెంట్లు అందజేశారు.

గిల్డు ఆఫ్ సర్వీసు పక్షాన శ్రీమతి కె.సుబ్రహ్మణ్యం (శ్రీ సుబ్రహ్మణ్యం లోగుటకు బట్టలు పంచిపెట్టారు.

తాలూకా ఆఫీసువద్ద బీదలకు అన్నదానం జరిగింది.

సాయంకాలం కలెక్టరు ఆఫీసు ఆవరణలో శ్రీ వెంకట్రామ నాట్యమండలి (కూచిపూడి) 'ఉషాపరిణయం' ప్రదర్శనం జరిగింది.

స్థానిక హిందూకళాశాలలో ప్రిన్సిపాలు శ్రీ గౌరీనాథశాస్త్రి ఆంధ్రజాతీయ కళాశాలలో డా: సి. రామస్వామి (పాలకవర్గ కార్యదర్శి), సివిల్ ఇంజనీరింగు కాలేజీలో శ్రీ పి. హనుమంతరావు (రిక్కార్డు యింజనీరు) పతాకోత్సవాలు జరిపారు.

భాస్కరపురంలోని విద్యార్థిసమ్మేళనంలోను మున్సిపలు ఆఫీసు భవనంపై జండాలు శ్రీ సన్నాల వేణుగోపాలరావు, (చైర్‌మెన్) ఆవిష్కరించారు. శ్రీ మీర్జా అన్వర్ బేగ్ కమిషనరు చైర్మన్ ప్రసంగించారు.

శ్రీయుతులు కోకా నారాయణస్వామి,కొడాలి ఆంజనేయులు, దామరాజు పట్టాభిరామారావు, విడియాల చంద్రశేఖరరావు, ఎలమంచిలి వెంకటేశ్వరరావు, ఆంధ్రాసిన్నర్లు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అన్ని విద్యాసంస్థలు వ్యాపార, పారిశ్రామిక సంస్థలును, విక్రాంతి వేడుక భవనాలలోను,పట్టణకాంగ్రెసుకార్యాలయంలోనుపట్టణ యువజన కాంగ్రెసు ఆధ్వర్యాన ఉత్సవాలు జరిగాయి.

భద్రాచలంలో

భద్రాచలంలో కలెక్టరు ఆవరణలో శ్రీ వెంకటరెడ్డి (డిప్యూటీ కలెక్టరు), తాశీలు ఆఫీసులో తాహశీలుదారు శ్రీ. సత్యనారాయణ, సుదర్శన స్కూలులో శ్రీ టి. సత్యనారాయణ (బి. డి. ఒ) కాంగ్రెసు ఆఫీసు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీమతి పి. వాణి రమణరావు, వనవాటికాంనిలో శ్రీ టి. సి. కేశవరావు, శ్రీ రామకాంయి కళా సమితినందు శ్రీ టి. వి.జి. ఆర్. కృష్ణమూర్తి, సమితి ఆఫీసువద్ద పి. రంగాచారి బి. డి. ఓ., ప్రభుత్వ చికిత్సాలయంలో డాక్టరు జి. రాధాకృష్ణమూర్తి తంతితపాలా ఫీసు నందు యం. ఆర్. రాజు జాతీయజెండాలు ఎగురవేశారు..

భద్రాద్రి రామాలయంలో ఎగ్జిక్యూటివు ఆధికారి మాధవరావు భారతదేశం విన్నత్యానికి ప్రత్యేక పూజలు జరిపించారు.

భద్రాద్రి పురవీధులవెంట బాలబాలికలు సుమారు 30 ఆతలఎడ్లు కట్టబడిన బండిపైనాయకుల చిత్రపటములను పూరేగించారు.

యలమంచిలిలో

తాలూకా కచ్చేరియందు తహస్సీలుదారు శ్రీ పి. బాలకృష్ణ, పంచాయతీ ఆఫీసునందు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పిరుగంటి కేశవరావు,జిల్లాపరిషత్ ఉన్నత బాలికా పాఠశాలలో ఉపాధ్యాయిని కుమారి జి.లక్ష్మి యాజమాన్యమున పతాకోత్సవాలు జరిపారు. శ్రీ అప్పల్ల వీరభద్రం పాల్గొన్నారు. శ్రీ వీసం సన్యాసినాయుడు పిల్లలకు బహుమతి ప్రదానముగావించారు. బాలికలు మార్చిఫాస్టు, మాస్‌డ్రిల్లు విన్యాసములను ప్రదర్శించి జాతీయ గీతములుపాడి,నృత్యప్రదర్శనముగావించారు.

జిల్లా పరిషత్ హైయర్ సెకండరీ స్కూలులో ఉపాధ్యాయుడు శ్రీ ఆర్. పి. శర్మ జండా ప్రతిష్ఠ గావించారు. ఎ. సి. సి. మార్చి ఫాస్టు విన్యాసములు విద్యార్థులు గావించారు. సాంస్కృతిక, విజ్ఞాన చిత్రపటప్రదర్శనము విద్యార్థులచే గావింపబడినవి. పోలీసు కవాతు మైదానములో జాతీయ పతాక వందనము సబ్‌యిన్స్పెక్టరు శ్రీ ఎస్. పృథ్వీరం,వారి సిబ్బంది గావించారు.

యీసందర్భమున మైదానములో యలమంచిలి ఆర్. బి. టీమ్, విశాఖరెడ్‌స్టార్ వారికి ఫుట్‌బాల్ పోటీపందెము జరుగ [illegible] అయింది.

మంగళగిరిలో

స్థానిక డిప్యూటీ తహసీల్దారు శ్రీ యస్. ఎ. రహీంసాహెబు ఆఫీసుమీద జుడీషియల్ మేజిస్ట్రేటు శ్రీ యస్. పి. బ్రైట్ కోర్టు మీద పతాకోత్సవాలుజరిపారు. స్థానిక హయ్యర్ సెకండరీ స్కూలు భవనముమీద కమిటీ అధ్యక్షులు శ్రీ వి. వీరాస్వామి, క్షయ హాస్పటలువద్ద హాస్పటలు సూపరింటెండెంటు శ్రీరాజగోపాలన్ పతాక ప్రతిష్ఠ జరిపి ఫలహారములు పంచారు. కృష్ణానిమెంటుపాలెముమంగళగిరి యువజనకాంగ్రెస్ నవులూరు, యర్రబాలెం, కృష్ణాయపాలెం, తాడేపల్లి, ఉండవల్లి, పెనుమాక,ఆత్మకూరు, పెదవడ్లపూడి, నూతక్కి, రామచంద్రపాలెం, కాజ, చినకాకాని,నంబూరు, కలిచేరులలో పూరేగింపులు,పతాకోత్సవములు జరిపారు. మండల కాంగ్రెసు ఆఫీసులో శ్రీ జే. వి. రత్నం పతాకోత్సవము జరిపారు. (ప. వి)

సత్తెనపల్లిలో

సత్తెనపల్లిలో గాంధీచౌకు,సరల్ హైస్కూలు, శ్రీ శరభయ్యగుప్త ఉన్నతపాఠశాల, తాలూకా ఆఫీసు,పంచాయతీసమితి కార్యాలయం, 1వవార్డు క్రిష్టియన్‌పేట, ప్రాథమిక పాఠశాలలు మొదలగు ప్రదేశములన్నిటిలోనూ జాతీయపతాక, ఆవిష్కరణలు జరిగినవి.

పంచాయతీసమితివద్ద అధ్యక్షుడు శ్రీ వావిలికొండ నరసింహారావు జాతీయ పతాకావిష్కరణచేశారు. శ్రీయుతులు కె. వీరయ్యచౌదరి, టి. సత్యనారాయణరెడ్డి సి. హెచ్. వెంకన్న (బి.డి.వో) ప్రసంగించారు.

సమితి ఉద్యోగులలో ఉత్తమ ప్రజాసేవకుడుగా గుంటూరుజిల్లా కలెక్టరు నిర్ణయించిన శ్రీ హబీబుల్లా సాహెబ్‌కు మెరిట్ పత్రమును బాలబాలికలకు టీపి బిళ్లలు పంచిపెట్టబడినవి. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ చైకం శ్రీరామరెడ్డి తాలూకా తహశీల్‌దారు శ్రీ పి. వి. శేషగిరిరావు తదితర పెద్దల సమక్షములో క్రిష్టియన్ పేట యువకులు కర్ర, కత్తిసాము, గరిడీలు మొదలగు వినోద ప్రదర్శనలుగావించారు.

టెక్కలిలో

టెక్కలిలోని హయ్యర్ సెకండరీ స్కూలు భవనంపైన, తాలూకా ఆఫీసుపైన మాజిస్ట్రేటు శ్రీ వి. ఎల్. సోమయాజులు సబ్ కలెక్టర్ శ్రీ జె.యం. గిర్గ్లాని జాతీయ పతాకాలు ఎగురవేశారు. పిల్లలకు బహుమతులు, మిఠాయి పంచిపెట్టబడినవి. శ్రీయుతులు మహ్మద్ అహ్మద్ ఫత్నాయ్ జాఫరీ, యం. వి. నరసింగరావు, శేషగిరిరావు, జి. సోమేశ్వరరావు ప్రసంగించారు.

టెక్కలిలో ఉచిత నేత్ర చికిత్సా కేంద్రం

టెక్కలి, ఆగస్టు 12:— యిచ్చట బీహారు అంధనివారణ సమాజము వారి ఆధ్వర్యమున నిన్న ఉచిత చికిత్సా కేంద్రమును శ్రీకాకుళంజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వాశిరెడ్డికృష్ణమూర్తి నాయుడు(ఎం.ఎల్.ఏ.) ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లాకాంగ్రెసు ప్రధాని శ్రీ లుకలాపు లక్ష్మణదాసు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు.

స్థానిక సహాయకమండలి తరపున డాక్టరు (మేజరు)టి.జోగారావు, డాక్టరు కౌషల్, శ్రీమతి డాక్టరు కౌషల్, (భార్యభర్తలు యిరువురు డాక్టర్లు)లకు స్వాగతము చెప్పారు.

శ్రీయుతులు జే. ఎం. గర్గ్లాని (సబు కలెక్టరు టెక్కలి)మహమ్మదు అహ్మదు హాసను, బ్రాంచి(వర్తకసంఘం ప్రతినిధి) భారత రెడ్‌క్రాస్ సంఘ టెక్కలి రివిన్యూ డివిజనల్ బ్రాంచి కార్యదర్శి డాక్టరు మామిడన్న రామారావు,నిస్వార్థ సేవకుపూనుకున్నబీహారుఅంధనివారణసమాజమునకు జోహారు లర్పించారు. మూడువందల రూపాయలు వర్తకసంఘము విరాళ మిచ్చారు. టెక్కలి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రొక్కం రామమూర్తి నాయుడు కృతజ్ఞత చెప్పారు.

జాతీయ సమైక్యసాధనకు స్వాభావిక జీవితవిధానం ఆవశ్యకత

నెల్లూరు, ఆగస్టు 16:—అనర్థమైన జీవిత విధానం సరించిపోయి కృత్రిమపద్ధతులు పెరిగిపోతున్నవికాన ప్రభుత్వం యీ పద్ధతిని అరికట్టే విధానాలను అమలుపరచడం అవసరమని యిక్కడ వి. ఆర్. కాలేజీలో, లోగడ తెలుగు పండితుడుగా పనిచేసి రిటైరైన శ్రీ దర్భా వెంకటకృష్ణమూర్తి స్థానిక రోటరీక్లబ్‌లో మొన్నరాత్రి ప్రసంగించారు. సమావేశానికి డాక్టర్ పి. సి. రెడ్డి అధ్యక్షతవహించారు.

నేటి సంఘం అంతా రాజకీయ దుర్గంధ భూయిష్ఠమయిపోయిందని, నేడు జాతీయ సమైక్యతను కేవలం నినాదాలు సాధించలేవనీ, జీవిత ఆదర్శ ఆచరణలమధ్య పెరిగిపోతున్న వైపరీత్య వ్యత్యాసాలను తొలగించడం అత్యంత అవసరమనీ కూడా శ్రీ మూర్తి గట్టిగాచెప్పారు.

కార్యదర్శి శ్రీ కె. కృష్ణారెడ్డి నివేదిక సమర్పించారు. లోటేరియన్ రామకృష్ణ వందనసమర్పణ కావించారు. (ప. వి.)

శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాల విద్యార్థిసంఘం ఎన్నికలు జరిగాయి. శ్రీయుతులు బి. వి.అప్పలనాయుడు బి.ఎ.3(అధ్యక్షుడు), వి.రామకృష్ణారావు బి. కాం 2 (కార్యదర్శి), జి. వి. శర్మ బి. ఎస్. సి., ప్రథమ (సహాయకార్యదర్శి), ఎ. జె. రాయ్ పి. యు. సి. (సంయుక్త కార్యదర్శి)

రేడియో

మంగళవారం — ఆగస్టు 20
శక 1885 శ్రావణ 29

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉ: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతం, 7—20 సంగీత శిక్షణ, 7—30 సుగం సంగీత్,7—45 రాగమంజరి, మ:11—40ఉన్నత పాఠశాలలకు మన సహజ సంపద గనులనుంచి ప్రసంగము, 12—30 కార్మికుల కార్యక్రమం, హాయిగా బ్రతుకుదాం నాటిక ముందడుగు:ఆర్థిక వృద్ధివార్తలు, 1—30 వాద్యగోష్ఠి:నిలయ విద్వాంసులు, 1—50 తె.వా., 2—00హైదరాబాద్ బి వరి, 2—20 హైదరాబాద్ బి వరి, సా:6—00స్థానిక ప్రకటనలు,6—05ప్రాం.వా. 6—15 ప్రశ్నోత్తరాంశం, 6—20 సుగం సంగీత్, 6—30 నగరవాణి నగర శ్రోతలకు, 7—00 తె.వా., 7—30 హైదరాబాద్ బి వరి, 7—45 రేడియో వార్తావాహిని, 8—00 శ్రోతలుకోరిన పాటలు, 8—30 వీణ: నిలయ విద్వాంసుడు, 10—00 ప్రభా ఆత్రేయఖాల్.

హైదరాబాద్ - బి 89.42 మీ

మ:11—40హైదరాబాద్ ఎ వరి,12—10 వీణ: నిలయవిద్వాంసుడు, 12—30 హైదరాబాద్ ఎ వరి, 2—00 వాతావరణ సూచన, వాద్యకదంబం, సా:6—00హైదరాబాద్ ఎ వరి, 6—20గ్రామస్థుల రేడియోగోష్ఠి, ప్రకటనలు: ధరలు, వాతావరణం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్య నందిని సాహిత్య కార్యక్రమము జానపద సాహిత్యములో వీరఘట్టాలు:బొబ్బిలికథ ప్రసంగం, ఎస్. సుజాత, 7—45 హైదరాబాద్ ఎ వరి,

విజయవాడ - 357.1 మీ

ఉ: 6—30 శుభోదయం, 6—35ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: నారాయణదాస్ కీర్తనలు, 6—55 సూక్తి ముక్తావళి,7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం కదంబ కార్యక్రమము, 7—30ఏ.కణ్ణన్, 8—15 దేశభక్తి గేయాలు,8—30 వి.లక్ష్మి నరసమ్మ: వీణ, మ:11—30 రాష్ట్రగానం, 12—10భారతదేశము: వైనాభూతము రూపకం, 12—20 వాద్య సంగీతం, 1—00వనితా వాణి స్త్రీల కార్యక్రమము శివశివయనరాదా, కృష్ణశాస్త్రి గేయంప్రసాదాలలో జాగ్రత్తలు, ప్రథమ చికిత్స, 1—30 లలితసంగీతం,1—50 తె.వా., సా:6—00 స్థానిక ప్రకటనలు,6—05 ప్రాం. వా., 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి ప్రత్యుత్తర వేదిక కుటుంబ నియంత్రణ: పరిమిత కుటుంబంయొక్క ఆవసరము సంభాషణ పురుషులకు శస్త్రచికిత్స సంభాషణలు, 7—00 తె. వా.,7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—00 పాంచజన్యం రూపకం, 8—30 ఫిల్మ్ సంగీతం, 9—25 కొత్త పాట, 10—00శ్రీమతి ఎస్. గోవిందరాజన్.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉ: 6—45 మంగళగానం, 7—05వాద్యగోష్ఠి, 7—55 విరామ సంగీతం, 8—00 మధురగీతం, మ:12—30మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సా:5—30 వి.ఎస్.సుబ్బులక్ష్మి, 7—30 చిత్రగానం,8—55 విరామ సంగీతం, 9—00 సంగీతమాల, 9—15 దేశభక్తిపాటలు (హిందీ)9—45 కవిహృకోశిక: స్వీయకవితం: (తమిళం) ఎస్. ఎస్. చిదంబరం, 10—00 మద్రాస్ బి వరి,.

మద్రాస్ - బి 211.3 మీ

ఉ: 6—45 మద్రాస్ ఎ వరి, 7—00 తె.వా., 7—15సంగీతమంజరి, మ:12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా.,2—00 మధురగీతం, 2-10మద్రాస్ ఎ వరి, సా:6-35 వి. ఎస్. సుబ్బులక్ష్మి, 7—00 తె. వా., 7—15 గోటువాద్యం: నిలయవిద్వాంసుడు, 7—30 చట్టసభల వరంబు:తర్కాస్పీచ్ వరంబు ప్రసంగం (తమిళం) వ్యా: ఎస్. గణపతియా పిళ్లై, 9—45 సంగీతామృతం కె. ఎస్. నారాయణస్వామి: వీణ.

RONUK



RONUK INDUSTRIES LTD

11 ఎ, వార్లిసీఫేస్

తంతి: RONUKIND బొంబాయి—18. టెలిఫోన్: 63550

దక్షిణ రైల్వే
గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నం. XEN|19.

గుంతకల్లు, దక్షిణ రైల్వే, / డివిజనల్ ఓవర్ ఫెసిలిటీస్ / ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారు దిగువ తెల్పిన పనులకు విడి విడిగ సీలువేసిన టెండర్లు కోరుచున్నారు.

వరుస సం.	పని వివరం	కంట్రాక్టు యొక్క సుమారు విలువ	చెల్లించవలసిన ధరావతు సొమ్ము
	గుంతకల్లు — మీటర్ గేజ్ డీజెల్ లోకోషెడ్	రు.	రు.
1.	మట్టిపని మరియు రాతి బొమ్మ, కంకర, మోరుము, ఇసుక వగైరా సరుకుల సప్లయి.	2,10,000	5,250/—
2.	డీజెల్ లోకోషెడ్, బేస్‌మెంట్, ప్లాట్‌ఫారం లెవెల్ ఆఫీసు ఈ పెట్టబడిన నిర్మాణము.	2,70,000	6,750/—
3.	మెయిన్ షెడ్ను ఆనుకుని ఆఫీసు, బిల్డింగులు, గారాజు ఈ పెట్టబడిన నిర్మాణము.	2,60,000	6,500/—
4.	ఆయిల్ కంపెనీ కొరకు ట్యాంక్ బిల్డింగు, పంపు రూము, ఆఫీసు, [illegible] ఈ పెట్టబడిన నిర్మాణము.	1,70,000	4,250/—
5.	ఎయిర్ కంప్రెసర్ షెడ్డు, కమ్మరి షెడ్డు, ఎలక్ట్రికల్ షెడ్డు, లోడ్ బాక్సు రూము, [illegible] షెడ్డు, ట్రైన్ ఆఫీసు, టిఫిన్ షెడ్డు, [illegible] వగైరా ఈ పెట్టబడిన నిర్మాణము	2,05,000	5,125/—

టెండరు ఫారములు జారీ చేయబడు కడపటి తేది	20—9—63 మ. 12—00 గం.లు
గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ ఎక్కౌంట్సు ఆఫీసరుగారివద్ద ధరావతు సొమ్ము డిపాజిటు చేయుటకు కడపటి తేది	21—9—63 సా. 3—00 గం.లు
టెండర్లు తీసుకొనబడు కడపటి తేది	23—9—63 మ. 2—30 గం.లు
టెండరు తెరువబడు తేది	23—9—63 సా. 3—00 గం.లు

ఇతర వివరములు, టెండరుఫారములు పైన తెల్పిన ఒక్కొక్క పనికి టెండరుఫారములు ఖరీదు క్రింద రు. 10/— లు గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ ఎక్కౌంట్సు ఆఫీసరుగారికి దక్షిణ రైల్వేలోని ఏ స్టేషనుమాస్టరుకుగాని చెల్లించి ఆ రసీదును హాజరుపెట్టి గుంతకల్లు, దక్షిణ రైల్వే, డివిజనల్ ఓవర్ ఫెసిలిటీస్/ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరుఫారములు ఒకరిది మరొకరికి మార్చుకొనకూడదు.

పలకను దీర్ఘకాలం సంరక్షించు పెయింటు

షాలిమార్

వుడ్‌కోట్



ప్రత్యేకంగా తయారుచేయబడి పాటుకు నిర్దేశించబడిన షాలిమార్ వుడ్‌కోట్ అన్నిరకముల కలప వస్తువులకు అత్యుత్తమమైన పెయింటు — ఇంటిలోపల బైటగూడా. తేమను లోనికి పోనీయక, షాలిమార్ వుడ్‌కోట్ గట్టిగానుండి, మెరుస్తూ, దీర్ఘకాలం మన్నే తొడుగు నేర్పరుస్తుంది. దీనిలోని ఒక ప్రత్యేక వార్నిషు పదార్థంవలన మెట్ట సల్లముల రాపిడి సంరక్షిస్తుంది. ఇది 28 వేర్వేరు రంగులలో దొరకుతుంది.

షాలిమార్ పెయింట్స్

A MEMBER OF THE COURTAULDS GROUP

SPW 1029

ముఖ్యమంత్రుల రాజీనామా విషయం

విలేఖరులతో ప్రసంగిస్తే అసెంబ్లీ హక్కుల ఉల్లంఘన కానేరదని కామరాజ్ వివరణ

మద్రాసు, ఆగస్టు 17:—కాంగ్రెసు సంస్థను మరింత పటిష్ఠవంతం చేయడానికి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులుకొందరు తమ పదవులకు రాజీనామా యిచ్చేవిషయాన్ని గురించి రెండు రోజుల క్రితం పత్రికా విలేఖరులతో తాను మాట్లాడడం సభాహక్కులనుల్లంఘించినట్లుల కానేరదని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నేడు మద్రాసు అసెంబ్లీలో ఒక ఆక్షేపణకు సమాధానమిస్తూ చెప్పారు.

తన రాజీనామా పత్రం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూవద్ద నున్నదనీ ముందు ఏ చర్య తీసుకోవలసిందీ ఆయన నిర్ణయిస్తారనీ, తాను రాజీనామా యివ్వటోయేముందు సభకు ఆ విషయము తెలియజేస్తానని శ్రీ కామరాజు సమాధానమిచ్చారు.

యంత్ర పరికరాల ఉత్పత్తికై లైసెన్సులు

కొన్నిటిని రద్దుచేస్తున్నట్లు లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17:— యంత్ర పరికరాల ఉత్పత్తికి లైసెన్సులు పొందిన ప్రయివేటు పారిశ్రామికులు వెన్వెంటనే కర్మాగార నిర్మాణ కృషి ప్రారంభించకపోతే వారి లైసెన్సులను రద్దుచేయడం జరుగుతున్నదని, కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి నిన్న లోకసభలో చెప్పారు.

1962—63 లో 59 లైసెన్సులు మంజూరు చెయ్యగా 26 మాత్రమే పని చేస్తున్నట్లు సూచన కలదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

శ్రీ ఎన్. జి. రంగా అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ప్రయివేటు సంస్థలుకొన్నిటి కీవిషయములో వున్న చిక్కులు తొలగించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదనిఅయితే భారీయెత్తునయంత్ర పరికరాల తయారీకి ఈసరకే పూనుకున్నందున వీటి బాధ్యతను కూడా ప్రభుత్వం స్వీకరించే స్థితిలోలేదని వివరించారు.

కడకొండ ప్రాజెక్టు

పరిశీలనకు ఉత్తర్వు

హైదరాబాద్, ఆగస్టు 17:— విశాఖపట్నం జిల్లా శారదానదిపై కడకొండ ప్రాజెక్టును గురించి పరిశీలించ వలసినదిగా నీటిపారు, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గురువారంనాడు ఉత్తర్వు జారీచేశారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ కె. అప్పలనాయుడు గురువారం మంత్రి శ్రీ సుబ్బారెడ్డిని సందర్శించారు. శృంగవరపుకోట, చోడవరం, [illegible] తాలూకాలలో లక్ష ఎకరాలకు పైగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తే నీటిసరఫరా కాగలదనీ ఈ పథకానికి సుమారు లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు కాగలవనీ, అయితే పైన పేర్కొన్న నాలుగు తాలూకాలలోని బంజరు భూములు సాగుక్రిందికి రాగలవని వివరిస్తూ ఒక విజ్ఞాపన పత్రాన్ని మంత్రికి సమర్పించారు.

ఆ తాలూకాలలో రైతులు ఈ ప్రాజెక్టును వెంటనే అమలుపరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నారని అందువలన దానిని గురించి వెంటనే పరిశీలన జరిపించాలని వారు మంత్రిని అర్థించారు. ప్రాజెక్టు పరిశీలనకు మంత్రి ఉత్తర్వులు జారీచేశారు.

కిన్వట్, ఆదిలాబాద్ స్టేషన్లమధ్య రైలుమార్గం

అధికవర్షాలవల్ల దెబ్బతిన్నదనివార్త

హైదరాబాద్, ఆగస్టు 17:— మధ్యరైల్వే సికింద్రాబాద్ డివిజన్ ముద్‌ఖేడ్—ఆదిలాబాద్ మీటర్‌గేజ్ బ్రాంచిసెక్షన్ కిన్వట్ ఆదిలాబాద్ స్టేషన్లమధ్య రైలుమార్గం కుంభవృష్టివల్ల కొన్నిచోట్ల దెబ్బతిన్నది.

ఈ కారణంగా సరాసరి రాకపోకలకు 48 గంటలకు పైగా అంతరాయం కలుగవచ్చునని నిన్న అందినవార్త రీత్యా తెలుస్తున్నది.

రైలుమార్గానికిమరమ్మత్తు జరుగుతున్నది. మార్గం బాగుపడేవరకు మిశ్రమ రైలు సర్వీసులు ముద్‌ఖేడ్ హిమాయత్‌నగర్ స్టేషన్ల మధ్య నిర్వహింపబడతాయి.

హైదరాబాద్‌లో అరవిందుని జన్మదినోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 17:—అరవిందుని జన్మదినోత్సవ సందర్భంగా గురువారంనాడు సాయంకాలం రవీంద్ర భారతిలో అరవిందాశ్రమంలోని కార్యక్రమాలను తెలిపే చిత్రప్రదర్శన జరిగింది. అరవింద సమాజం ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఆబ్కారీ మద్యనిషేధశాఖమంత్రి శ్రీ అప్పారావు అధ్యక్షతవహించారు. అరవిందుని తత్త్వ విశేషాలను మంత్రి వివరించారు.

కేంద్ర ఆంగ్లసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ఫెూష్ సభికులకు స్వాగతం చెప్పారు.

మరణవార్త

రామచంద్రపురం, ఆగస్టు 14:— రామచంద్రపుర వాస్తవ్యులు శ్రీ తటవర్తి సుబ్బారావు (82) ఆగస్టు 8 వ తేదిని ఉదయం 11 గంటలకు గుండెజబ్బువల్ల స్వగృహమందు ఇక్కడ కాలధర్మం చెందారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఆరుగురు కుమారులు ఉన్నారు. ఈయన చిత్రకారుడైన స్వర్గీయ ఆడివి బాపిరాజుగారి మామగారు. శ్రీ రావులపర్తి భద్రిరాజు కీయన జనకతండ్రి.

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

"స్వాతంత్ర్యం సిద్ధించిన ఏదేశం కమ్యూనిస్టు పద్ధతి అనుసరించ లేదు"

డీన్‌రస్క్ ప్రకటన

వాషింగ్‌టన్, ఆగస్టు 17:— 1945 తరవాత స్వాతంత్ర్యం పొందిన 49 దేశాలలో ఏ ఒక్కదేశంకూడా కమ్యూనిస్టు విధానాన్ని అనుసరించలేదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ ప్రకటించారు. ప్రెసిడెంట్ కెన్నెడీ విదేశ సహాయ కార్యక్రమాన్ని బలపరుస్తూ డీన్‌రస్క్ పైవిధంగా అన్నారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అమెరికా విదేశాంగ విధానంలో విదేశ సహాయ కార్యక్రమానికి ప్రాధాన్యం కలదని, మార్షల్ పథకం నాటినుండి అమెరికా సహాయ కార్యక్రమం నిబంధనలలో మార్పు రాలేదని, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాల ఆర్థికాభివృద్ధిని బలపరచడం అమెరికా సహాయ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని డీన్‌రస్క్ వివరించారు.

విదేశాలకు ఆర్థిక సహాయం నిమిత్తం కెన్నెడీ చేసిన ప్రతిపాదనలను ఎట్టి సవరణలు లేకుండా బలపరచాలని రస్క్ సెనేట్‌కు విజ్ఞప్తి చేశారు.

ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించినందున 19 దేశాలకు సహాయాన్ని విరమించ వలసి వచ్చిందని, త్వరలో మరి ఆరుదేశాలు కూడా ఈదశను చేరుకోగలవని రస్క్ అన్నారు. విదేశ సహాయ కార్యక్రమాలలో అమెరికా తనకృషిని సడలించడం ఇప్పట్లో సాధ్యం కానందున, కెన్నెడీ ప్రతిపాదనలను సవరించకుండా ఆమోదించాలని సెనేట్‌ను రస్క్ కోరారు.

యుగోస్లావియా, పోలండు వంటి దేశాలతో వాణిజ్య విస్తరణకు ప్రెసిడెంట్‌కు ఎక్కువ అధికారాలను కాంగ్రెస్ ప్రతినిధుల సభ యివ్వాలని తాను అభిప్రాయ పడుతున్నట్లు రస్క్ వివరించారు.

అంగోలా ప్రజల స్వాతంత్ర్య వాంఛను పోర్చుగీసు ప్రభుత్వం గుర్తించ గలదని ఆశిస్తున్నానని రస్క్ ఈ సందర్భంలో పేర్కొన్నారు. విదేశ ప్రభుత్వాల ప్రకటనలకే కాక ఆయాదేశాల ప్రజల అభిప్రాయాలను కూడా అమెరికా మన్నించగలదని రస్క్ అన్నారు.

ఇటీవల అమెరికా విధానాలను విమర్శిస్తూ పోర్చుగల్ ప్రధాని సాలజార్ చేసిన ప్రకటనలను ప్రస్తావించి అమెరికా ఆశయాలకు, లక్ష్యాలకు సాలజార్ వక్రభాష్యం కల్పిస్తున్నారని రస్క్ విమర్శించారు.

లెనినిస్టు సిద్ధాంతాలకే దూరమై పెడమార్గంపట్టిన చైనీస్ కమ్యూనిస్టులు

పోలిష్‌పార్టీ పత్రిక విమర్శ

వార్సా, ఆగస్టు 17:— పోలిష్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ట్రైబూనా లుడూ', చైనీస్ కమ్యూనిస్టులను నేడు తీవ్రంగా విమర్శించింది.

వారు లెనినిస్టు సిద్ధాంతాలకు దూరమైపోతున్నారని, అంతర్జాతీయ కార్మికసిద్ధాంతాలకు వేరుపురుగులై వాటిని వమ్ము చేస్తున్నారని పోలిష్‌పార్టీ పత్రిక విమర్శించింది.

సోషలిజం నిర్మాణానికై పెకింగ్ అనుసరిస్తున్న విధానాలను పోలిష్ పత్రిక తీవ్రంగా ఖండిస్తూ చైనీస్ కమ్యూనిస్టులు తప్పుడు సిద్ధాంతాలను అనుసరిస్తున్నారని, సోషలిజం నిర్మాణానికి విశ్వవ్యాప్తమైన విధానాలకు, సిద్ధాంతాలకు వారి ధోరణులు వ్యతిరేకంగా ఉన్నవని పేర్కొన్నది.

శాంతియుతమైన సహజీవన విధానాన్ని చైనా శంకించడం శోచనీయమని కూడా ఆ పత్రిక పేర్కొన్నది.

'పాకిస్తాన్‌లో వయోజన వోటింగ్ పద్ధతి ఏర్పాటు అవసరం'

ఎన్నికల కమిషన్ సూచన

రావల్పిండి, ఆగస్టు 17:— ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌చే నియమితమైన ఎన్నికల కమిషన్ పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీకి ఇతర రాష్ట్ర శాసనసభలకు వయోజన వోటింగు పద్ధతిని ఎన్నికలు జరగాలని సూచించింది. మౌలిక ప్రజాస్వామ్యవ్యవస్థలద్వారా జరిగే పరోక్షపు ఎన్నికలు ప్రజలకు నిజమైన ప్రాతినిధ్యం కలుగజేయలేవని కమిషన్ సూచించింది.

ఇంతేకాక ప్రెసిడెంట్‌ను కూడా వయోజన వోటింగ్‌ద్వారా సరాసరి ప్రజలే ఎన్నుకోవాలని సూచించింది.అయితే ప్రస్తుతం దేశంలో ఏర్పడివున్న క్లిష్టపరిస్థితుల దృష్ట్యా ఈతూరి ప్రెసిడెంట్ ఎన్నిక ప్రతినిధులద్వారా జరుపుకొనవచ్చునని కమిషన్ సలహా చెప్పింది.

ఇండియాపై చైనా అభాండాలు

చైనీయులను దారుణంగా హింసించినటు ఆరోపణ

హాంగ్‌కాంగ్, ఆగస్టు 17:— భారతదేశంలోని చైనా సాంస్కృతికసంస్థలలోని తమ ఉద్యోగులను భారతప్రభుత్వంబెదిరించి భీతావహులను కావించి హింసపెట్టినదని చైనా ప్రభుత్వం నిందించినట్లు నవచైనావార్తాసంస్థ ప్రకటించింది.

ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో చాలమంది చైనీయులను భారతప్రభుత్వం అరెస్టుచేసినట్లు ఇండియా నుండి తన దేశానికి తరలి వచ్చినచైనీయులవల్ల తనకు తెలిసిందని అందినదని పెకింగ్ ప్రభుత్వం చెప్పుకొన్నది.

ఇండియాలోని చైనీస్‌పాఠశాలల చైనా పత్రిక ప్రధానోద్యోగులను భారత ప్రభుత్వం బహిష్కరించి నిర్బంధశిబిరంలో పెట్టినదని పెకింగ్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ నిర్బంధ శిబిరాలలో చైనీయులు హింసింపబడ్డారనికూడా చైనా ఆరోపించింది.

'స్వీయమతంపట్ల హిందువుల అలక్ష్యం సహించరానిది'

పవిత్ర దేవతావిగ్రహాలకు 'మ్యూజియం'లు స్థానాలు కారాదని శ్రీ కంచికామకోటి పీఠాధిపతుల హెచ్చరిక

మధురై, ఆగస్టు 17:—

పవిత్రములైన శివలింగాలు, దేవతా విగ్రహాలు, దేవాలయశిల్పాలు—అవి ఉండవలసిన పవిత్రస్థానాలనుండి తొలగించబడి మ్యూజియంలలోను, వస్తుప్రదర్శన శాలలలోను ఉంచబడుతూ ఉండడం అత్యంత శోచనీయమని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్య నిన్న ఇక్కడ వక్కాణిస్తూ ఆవేదనను వ్యక్తపరిచారు.

నిన్న శనివారంనాడు ఇక్కడ ప్రారంభమైన ఆగమ, శిల్ప, విద్వత్‌సదస్సులో శ్రీ శంకరాచార్య ప్రసంగిస్తూ పై విధంగా తమ విచారాన్ని ఆవేదనను వ్యక్తపరిచేటప్పటికి సదస్యుల హృదయాలుకూడా ద్రవించి వారి కనులు చెమ్మగిల్లాయి.

హిందువులు తమమతంపట్ల, మత ఆదేశాలపట్ల, తమదేవాలయాలయెడల, దేవాలయాలలో పూజలయెడల అలక్ష్యం వహించడమే ఇట్టి అనర్థానికి, దుస్థితికి హేతువైనదని శ్రీ శంకరాచార్య వక్కాణించారు. ఇలాంటి పరిస్థితిచూస్తుంటే తమ కడుపు భగ్గుమండుతున్నదనివారు తమ హృదయవేదనను వ్యక్తం చేశారు.

మరి ఏ ఇతరమతంలోను, ఎవరూ కూడా తమ మతంపట్ల మతసంబంధమైన సంపదలపట్ల ఇంతటి నిర్లక్ష్యం, ఉదాసీనత, ఉపేక్ష వహించడం మరెక్కడా చూడమనివారుఅన్నారు.

శైవాచార్యులు, దేవాలయాఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, విద్వాంసులు, ఆస్తికులు, పలువురు విచ్చేసిన మహాసభలో శ్రీ కంచికామకోటి పీఠాధిపతి ప్రసంగించారు. పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు అభివృద్ధిగాంచడానికి శైవాచార్యులు, ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్లు, గురుతర బాధ్యత వహించవలసి ఉంటుందని వారు తెలియజేశారు.

ఏ తోపువ్రక్కనగాని, ఏ పొలాలలోగాని ఏదైనా ఒక శివలింగమో, ఒక దేవతా విగ్రహమో కనుపిస్తే వాటికొక మందిరంనిర్మించి, అక్కడ ఒక దీపారాధన చేయవలసిందని శ్రీ శంకరాచార్య ప్రతి హిందువుకు ఉద్బోధించారు.

తాము అత్యంత ప్రాచీనమైన, మహత్తరమైన మతానికి చెందినవారమని చెప్పుకున్నంత మాత్రాన ప్రయోజనంలేదని, గొప్పమతం అనేది శాశ్వతంగా నిలిచిఉండేటట్లు చూడడంవారి బాధ్యతఅని వారు తెలియజేశారు.

దేవతావిగ్రహాలకు ధరింపజేసే వస్త్రాలు మనం ధరించేవస్త్రాలకంటె తీకూడా ఎంతో పరిశుభ్రంగా ఉండాలని, దేవతావిగ్రహాలకు నైవేద్యంపెట్టే ఆహారం మనం పుచ్చుకునే ఆహారంకంటెకూడా ఎంతో శుచిగా ఉండాలని, ఈ విషయాలలో శైవాచార్యులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు చాలాశ్రద్ధవహించినకట్టుబాట్లుచేయాలని వారుసూచించారు. ఈశ్వరునికి పూజలునిర్వహించడంలో అర్చకులు గ్రామానికంతటికీ ప్రాతినిధ్యం వహించగలరని, కనుక వారి సంప్రదాయాలకు, కుటుంబాలకు ఆలంబనం ఇచ్చి కాపాడవలసిన అగత్యం కలదని వారు తెలియజేశారు.

ఆగమాలకు సంబంధించిన వివిధ మార్గాల ప్రాధాన్యతను గురించి, వివిధ పూజావిధానాల ప్రాముఖ్యతను గురించి శ్రీ శంకరాచార్య వివరించారు. ప్రతి ఆగమంలోను చర్య, క్రియ, యోగ, జ్ఞాన అను నాలుగు మార్గాలు కలవని, శైవ ఆగమాలు 28 అని, అయితే అవి అన్నీ ఇప్పుడు లభించడం లేదని వారు తెలియజేశారు. ఆగమంలోగల ఈ నాలుగు మార్గాలలోను యోగ, జ్ఞాన అనునవి దేవాలయకర్మకాండకు సంబంధించినవి కావని వారు అన్నారు.

"జిజ్ఞాస వలన జ్ఞానముత్పన్నమవుతుంది. జ్ఞాన పథానికి చెందిన శివాగమతత్త్వాలు పశువు, పాశం, పతి అనే విషయాలను చర్చిస్తాయి. భగవంతుడుపతి, ఇక కర్మ అనేపాశంచేత బద్ధులైన వారంతా పశువులు, పాశమోచనమే మోక్షం.పతి తోపాటుపొందే సంలీనమే ఏకత్వమే మోక్షం. పాశ బంధంనుంచి విముక్తిపొందే పథాన్నే జ్ఞానమంటారు. జ్ఞానం సాధనంగా పరమాత్మ సాక్షాత్కారం పొందడమే మోక్షపదం పొందడం, అంటే సకల చరాచరవస్తుజాలంలోను పరమాత్మని దర్శించడం, ఇందువల్ల చెడుపని చేయడానికి ప్రతివ్యక్తీ వెనుకాడుతాడు.

మన మనస్సును విశృంఖలంగా వదలివేయక భగవంతునిపై లగ్నంచేయాలి. మనోనిగ్రహం వలనా పాశమోచనం సులభసాధ్యమవుతుంది. దీనినే యోగమంటారు' అని శ్రీ కామకోటి పీఠాధిపతులు వచించారు.

స్వర్ణకారుల సంఘాలు

తాలూకా, ఫిర్కా, గ్రామస్థాయిని ఏర్పాటుచెయ్యడానికి నిర్ణయం

మంగళగిరి, ఆగస్టు 17:— గుంటూరు జిల్లా జాతీయ స్వర్ణకారుల మహాసభ శ్రీ వడ్డమూడి మనుబ్రహ్మాచార్యులు అధ్యక్షతను విశ్వబ్రాహ్మణ సత్రంలో మొన్న జరిగింది.

కాంగ్రెసు నాయకులు శ్రీ కాశంగి వెంకటరత్నం జాతీయపతాక ప్రతిష్ఠ జరిపారు. సభలో క్రింది తీర్మానాలు ఆమోదింపబడినవి :

జిల్లాలోని గ్రామ, ఫిర్కా, తాలూకాసంఘాలు ఏర్పాటు చెయ్యడానికి, తతిమ్మా వివరాలు సేకరించుటకు శ్రీ తెనాలి చంద్రయాచార్యులును ఆర్గనైజర్‌గా నియమించాలి.

రాష్ట్ర సంఘాలను ఏర్పాటుజేసి భారతదేశ స్వర్ణకారుల సంఘాల ఏర్పాటుకు యీ సంఘము వారు కృషిచేయాలి.

స్వర్ణకారులు శ్రీ చంద్రయాచార్యులు అధిపత్యమున ఆగస్టు 22 వ తేదీ నుంచి గ్రామసంఘాలను ఏర్పాటుచేస్తూ పాదయాత్రా దళంగావెళ్లి రాష్ట్రప్రభుత్వమునకు వారి కష్టములు నివేదించి సహాయమును పొందుటకు తీర్మానించటమైనది.

శ్రీ టి. బసవాచార్యులు వందన సమర్పణతో సభ సమాప్తమైనది. (మ. వి.)

క్షేత్రయ్య పదాల నృత్యానుకూలత

శ్రీ విస్సా అప్పారావుఅభిభాషణ

హైదరాబాద్, ఆగస్టు 17:— క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవాలు రవీంద్రభారతిలో సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన నిన్న జరిగాయి. శ్రీ పి. సూర్యచంద్రరావు ఈ సందర్భంగా జరిగినసమావేశానికి అధ్యక్షత వహించారు.

క్షేత్రయ్య త్రిశత వార్షికోత్సవాలను రాష్ట్రమంతటా సంగీత నాటక అకాడమీ నిర్వహిస్తుందని అకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. ఆనందం సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు.

క్షేత్రయ్య పదాలు నృత్యానుకూలంగా ఉంటాయని శ్రీ విస్సా అప్పారావుతమ ప్రసంగంలో తెలియజేశారు. యదార్థానికి నృత్య చరిత్రలో క్షేత్రయ్య పదాలు ఒక కొత్త అధ్యాయాన్ని నెలకొల్పాయన్నారు.

అన్నమాచార్య, సారంగపాణి మొదలగు ఉత్తమ శ్రేణి పదకర్తల కోవలో క్షేత్రయ్య ఒకరని శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ వక్కాణించారు. రాజులమెప్పు పొందడానికి క్షేత్రయ్య విరివిగా పదాలు రచించారని, అయితే సాహిత్యాన్ని ఆయన అలక్ష్యం చేయలేదనీ, కొన్నిరచనలు దాదాపు మోటుగా ఉన్నప్పటికీ యదార్థానికి వాటిలో ఆధ్యాత్మిక ఔన్నత్యం కూడా హెచ్చుగా కలదనీ ఆయన వివరించారు.

కవులు శృంగార రసానికి ప్రాధాన్యం ఇచ్చి రచనలు సాగిస్తున్న రోజులలో క్షేత్రయ్య జన్మించారనీ, క్షేత్రయ్యకూడా అదేపద్ధతిలో రచనలు సాగించారనీ, అయితే ఆపదాలు "మోక్షకామా"న్ని గోచరింప చేస్తాయనీ, పదవాఙ్మయానికి ఆయన విశిష్ట సేవచేశారని డాక్టర్ డి. వెంకటావధాని మాట్లాడుతూ తెలియజేశారు.

క్షేత్రయ్య రచనలకు రాజులు కారణభూతులైనప్పటికీ, అవి ఆధ్యాత్మిక చింతకు దోహదిస్తాయని శ్రీ సూర్యచంద్రరావు పేర్కొన్నారు.

శ్రీ ఎన్. కృష్ణమూర్తి బృందం పాటకచేరితో సమావేశం సమాప్తమయింది.

క్షేత్రయ్య పదాలపై గ్రంథాల ఆవశ్యకత

క్షేత్రయ్య త్రిశతవార్షికోత్సవాలు రవీంద్రభారతిలో రెండురోజులపాటు సాగాయి. నేటి రాత్రి సమాప్తమయాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి శ్రీ పసల సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో క్షేత్రయ్య పదాల విశిష్టతను గురించి పండితులు అనేక అంశాలను ఈ వారంలో జరిగిన ఉత్సవాలలో తెలియజేశారని, వాటినన్నిటిని పుస్తకరూపంలో పండితులు ప్రకటిస్తే తరతరాలపాటు అవి ఉపయోగకరంగా ఉంటాయని శ్రీ సూర్యచంద్రరావు సూచించారు.

అంతకుముందు శ్రీ జి. మాధవరామశర్మ ప్రసంగించారు. క్షేత్రయ్య పదాల గొప్పతనాన్ని కొనియాడారు.

క్షేత్రయ్య పదాలను అభినయించి నటరాజ రామకృష్ణ వాటి ఔన్నత్యాన్ని వివరించారు. కుమారి నర్రా కనకదుర్గ (విజయవాడ) చే క్షేత్రయ్య పదాల నృత్యప్రదర్శన జరిగింది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీ పి. చంద్రారెడ్డి, తదితర ప్రముఖులు సమావేశానికి హాజరయ్యారు.

రష్యా, చైనాల విభేదాలు

తీవ్రం చెయ్యరాదని శ్రీ ఛాగ్లా సూచన

లండన్, ఆగస్టు 17:—"చైనారష్యాలమధ్యఏర్పడివున్నవిభేదాలు మరింతగా హెచ్చడానికి మన మట్టుకు మనం కొంతకృషిచేసే పక్షంలో అణ్వస్త్ర యుద్ధనివారణలో మన బాధ్యతను నెరవేర్చినవారం కాగలము"అని లండన్‌లోని ఇండియా హైకమిషనర్ శ్రీ ఎం. సి. ఛాగ్లా గురువారం నాడు భారత స్వాతంత్ర్య వార్షికోత్సవ సందర్భంగా మహాత్మా గాంధి హాలులో భారతీయ విద్యార్థులనుద్దేశించి పేర్కొన్నారు.

ఎంతకష్టపడి అయినా, ఎంత ఖర్చుఅయినా ఇండియాను బలిష్ఠమైన దేశంగా రూపొందించుకొన్నప్పుడే బలం పాటవం అంటే ఏమో చైనాకు అర్థం అవుతాయనీ, అప్పుడే సరిహద్దు వివాదం శాంతి యుతంగా పరిష్కారం కాగల అవకాశాలు హెచ్చగలవనీ ఆయన అన్నారు.

లోగడ ఇండియా ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన లార్డ్ స్పెన్స్, శ్రీ డగ్లస్‌జేమున్నగువారు కూడా ప్రసంగించారు.

10,000 చక్కెర కార్డుల పంపకం

ఒంగోలు, ఆగస్టు 17:— ఒంగోలులో తహసీల్దార్ శ్రీ ఎం. వి. సుబ్బారావు పదివేల చక్కెరకార్డులజారీచేసెరి.ఒక్కొక్క కార్డుకు నెలకు 2 నుండి 5 కిలోలవరకు చక్కెర యివ్వబడగలదు.

సాంకేతిక రంగంలో ఇండియా అభివృద్ధి

చతుర్థప్రణాళికనాటికి విదేశాలపై ఆధారపడడం జరుగదని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—ఉక్కు, రసాయనిక, ఇంజనీరింగ్‌పరిశ్రమల స్థాపనకుఅవసరమైన సాంకేతిక పరిజ్ఞానం చతుర్థ ప్రణాళిక నాటికి ఇండియాకు వుండగలదని కేంద్ర భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ప్రకటించారు. ప్రస్తుతం విదేశాలనుండి సాంకేతిక సహాయాన్ని స్వీకరిస్తున్నామని, వీలయినంత త్వరలో విదేశాలపై ఆధారపడడాన్ని విరమించుకోవాలని సూచించారు.

1961—62లో బాగా అభివృద్ధినిసాధించిన ప్రభుత్వపరిశ్రమల అధిపతులకు ప్రెసిడెంటు బహుమతులను పంచి పెడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా అన్నారు. కొన్నిప్రభుత్వ పరిశ్రమలు ప్రైవేట్ రంగం కంటె అభివృద్ధిని సాధించడం తనకు సంతోషాన్ని కలిగిస్తున్నదని పేర్కొన్నారు. ప్రైవేట్‌రంగంలోసమానమైన పరిస్థితులలో ప్రభుత్వ పరిశ్రమలు పోటీ పడినప్పుడు, తప్పక ప్రభుత్వ పరిశ్రమలు అభివృద్ధిసాధించగలవని అన్నారు. ప్రభుత్వ పరిశ్రమల విషయంలో లాభాలను సాధించేదశ నిర్ణయించడానికి ఎక్కువగడువుయివ్వాలనిసూచించారు. ప్రెసిడెంట్ బహుమతులు పొందిన పరిశ్రమలలో హిందూస్తాన్ మందులకంపెనీ మొదటిది. విదేశ ప్రభుత్వాలుకూడా హిందూస్తాన్ మందుల కంపెనీ సాధించిన పరిశోధనలను వినియోగించడానికి ముందుకు వస్తున్నవని, పరిశోధనలను ప్రోత్సహించడంలో సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ కూడా పేరువహించుకొన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశంసించారు.

ప్రభుత్వపరిశ్రమలకు మాత్రమేగాక,ఆయా పరిశ్రమలను వర్గీకరించి ప్రైవేట్, ప్రభుత్వ రంగాలనేతేడాలేకుండా బహుమతులను యివ్వడం మంచిదని మంత్రి సూచించారు.

ఈసమావేశానికి మంత్రి శ్రీకనుంగో అధ్యక్షత వహించారు.

రాజకీయాలకు అనవసర ప్రాధాన్యం తగదు

శ్రీ నెహ్రూ సూచన

ఢిల్లీ, ఆగస్టు 17:— రాజకీయాలకు అనవసర ప్రాధాన్యం యివ్వడం దేశానికి క్షేమకరం కాదని భారతదేశంలో రాజకీయాలకు విపరీత ప్రాధాన్యం యివ్వడం తనకు విచారాన్ని కలిగిస్తున్నదని ప్రధాని నెహ్రూ నిన్న యిక్కడ ప్రకటించారు.

ఢిల్లీ హిందీ సాహిత్య సమ్మేళన్ వారు ఏర్పాటుచేసిన సాంస్కృతిక సమావేశంలో ప్రసంగిస్తూ దేశంలో రాజకీయాల ప్రభావానికి ప్రజలు పూర్తిగా గురి అయ్యారని, సాంస్కృతిక కార్యక్రమాలపట్ల ప్రజలు శ్రద్ధ వహించాలని ప్రధాని సూచించారు.

ఆఫ్రికన్ దేశాలతో ఇండియా సహకారం

రాజ్యసభలో ప్రధాని వివరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 17:— సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో విముక్తి పొందాలన్న ఆఫ్రికన్ ప్రజల కోర్కెలను భారతదేశం మనస్ఫూర్తిగా బలపరచిందని, అనేక విధాల భారత ప్రభుత్వం ఆచరణలో తన వైఖరి ఏమిటో ఋజువు చేసిందని ప్రధాని నెహ్రూ రాజ్యసభలో శ్రీ దివాన్ చమన్ లాల్ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. దక్షిణాఫ్రికా జాతివిచక్షణ విధానాలను వ్యతిరేకించుటలో మిత్రరాజ్య సమితిలో ఇండియా ఆఫ్రికన్ రాజ్యాలలో పూర్తిగా సహకరిస్తున్నదని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

జోహాన్స్‌బర్గ్‌లో నివసిస్తున్న అయిదువేల మంది భారతీయులను తమ నివాస ప్రాంతాల నుండి వెళ్లిపోవాలని దక్షిణాఫ్రికా అధికారులు ఉత్తరువులు చేసినట్లు తెలుస్తున్నదని ప్రధాని పేర్కొన్నారు.



మీ ఆరోగ్యమునకు అగత్యమయినది—ఇంగువ
ఇంగువలలో ప్రశస్తమైనది
L. G.
ఎల్. జి.
మిశ్ర ఇంగువ
ఇది నికరమైన సరుకునకు గుర్తు
గమనించి కొనుడు.
లాల్జీగోదూ అండ్ కంపెని
సావుకారుపేట, మదరాసు-1
హెడ్డాఫీసు: బొంబాయి
బ్రాంచి: కుంభకోణం
No. 3.

మీ ఇంటిని ఆధునిక ఎలెక్ట్రికల్ ఫాన్లతో అలంకరించండి!

ఓరియంట్. ఉషా. క్రాంపన్. జియిడబ్లియు & రాలీన్‌తో సహా మేము టేబిల్ & సీలింగ్ ఫాన్లను
• మిక్కిలి సరసమైన రేట్లకు ఇవ్వగలము
దయచేసి వ్రాయండి
అధికారము పొందిన ఫిలిప్స్ డీలర్లు;
జె. హజారిమల్ అండ్ కం.,
ఎలెక్ట్రికల్ సామాన్ల వర్తకులు,
126, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు-3.
పో. బా. 2830 తంతి: "HAZARI" ఫోన్: 32866.
VP



మీ గృహము ప్రమాదవశముగా నలువంటి సురక్షితమైనదిగాకపోవచ్చును అది బహువిలువైన నగలను ముఖ్యమైన పత్రములను దాచుకొనదగిన స్థలముగాకపోవచ్చును. మీ విలువైన వస్తువులను, దొంగతనము. అగ్నిప్రమాదము తదితర చిక్కుల మూలకంగా గోల్పోవునట్టి ప్రమాదవశముగానేల? స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క స్థానిక హెడ్ ఆఫీసులున్ను, బ్రాంచీలున్ను మీ స్వంత వస్తువులను సరసమైన కొద్ది చార్జీలలో భద్రపరచేనిమిత్తం సౌకర్యసదుపాయములను సమకూర్చియున్నవి.

స్థానిక హెడ్ ఆఫీసులయందును, అనేక ముఖ్య బ్రాంచిలయందును వివిధ సైజుల లాకర్‌లను అద్దెకు తీసుకొనే వసతులుకూడా లభించుచున్నవి.

మీ విలువైన వస్తువులను స్టేట్ బ్యాంక్ బాధ్యతకు వొప్పగించుటవల్ల వాటి భద్రతనుగురించిన చింతను మీయంతట మీరే తొలగించుకొన్న వారగుదురు.

ఇంకా యితర వివరములకోసం మీ సమీప బ్రాంచి ఏజెంటును దయచేసి కలుసుకోండి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత దేశపు ప్రముఖ బ్యాంక్
SISTA'S-58-29 TEL

కొలోన్‌యొక్క చల్లదనము • కొలోన్‌యొక్క తాజాదనము • కొలోన్‌యొక్క సువాసన
కొలోన్‌యొక్క చల్లదనము
కొలోన్‌యొక్క తాజాదనము...

టాటావారి ఒ డి కొలోన్ టాయిలెట్ సబ్బు

భారత దేశముంతటిలోనూ ఒడికొలోన్ సువాసనగల సబ్బు ఇది ఒకటి మాత్రమే

TESY-59 TEL

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA. CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802583

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 228 ★ చిత్తూరు: మంగళవారం 20-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

ఇరాక్ సిరియాలకు చైనా సహాయం

కైరో, ఆగస్టు 19—ఇరాక్, సిరియాలకు అస్త్రరూపంలో గణించదగిన ఆర్థిక సహాయం చేస్తానని కమ్యూనిస్టు చైనా ప్రతిపాదించి ఉన్నట్లు ఇక్కడి అధికార వర్గాల ద్వారా తెలిసింది. మధ్య ప్రాచ్యంలో రష్యాకు పలుకుబడి లేకుండా చేసే నిమిత్తమే చైనా ఈ చర్యకు పూనుకున్నదని ఇక్కడి దౌత్యపరిశీలకులు విశ్వసిస్తున్నారు. చైనావారి ఈ చర్య ఫలితంగా అరబ్ రాజకీయ రంగంలో కైరో వ్యతిరేక వర్గాలకు పరోక్షంగా బలం చేకూరుతుందని ఈ పరిశీలకులు భావిస్తున్నారు.

ఒకినావా ప్రమాదంలో 106 మంది మృతి

టోకియో, ఆగస్టు 19—ఒకినావా ద్వీపానికి సమీపంలో మొన్న జరిగిన "మిడోరిమారు" పడవ ప్రమాదంలో సుమారు 106 మంది మరణించడం జరిగిందని జపాన్ జాతీయ వార్తా సంస్థ "క్యోదో" నిన్న తెలియజేసింది. ప్రయాణీకులూ, సిబ్బందీ కలసి దాదాపు 250 మంది ఆ పడవలో ఉండినారనీ, అందులో 141 మందిని రక్షించడం జరిగిందనీ, 13 మంది శవాలు లభించాయనీ, మిగిలినవారు కనిపించడం లేదనీ, వారు [illegible] మరణించి వుంటారని "క్యోదో" తెలియజేసింది.

చైనా విమానాల దురాక్రమణలు పెరిగినాయి

పాకిస్తాన్ చేకూడా

కూల్చటానికి వీలు లేదని శ్రీ నెహ్రూ వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 19— భారతదేశంలోకి చైనా విమానాలు చేస్తున్న దురాక్రమణలు 1962 లో కంటే పెరిగినవనీ, మే 19 తర్వాత పదిసార్లు చైనా విమానాలు భారతదేశంలోకి చొచ్చుకు వచ్చినాయనీ, మే 6 న ఒక చైనా విమానం 60 మైళ్ళు చొచ్చుకు వచ్చినదనీ, ఆక్షేపణ పంపగా చైనా తిరస్కరించినదనీ రక్షణ మంత్రి శ్రీ చవన్ లోక్‌సభలో చెప్పారు. మే 19 నుంచీ 7 సార్లు పాకిస్తాన్ విమానాలు కూడా దురాక్రమణ జరిపినా యన్నారు.

శ్రీ నెహ్రూ ఇట్లా చెప్పారు:—విదేశీ విమానాలు మన భూభాగంలోకి చొచ్చుకువస్తే వాటిని కూల్చివేసే అధికారం మనకు ఉన్నది. కానీ ఆకాశంలో ఒక విమాన దళం సిద్ధంగా ఉంచేటప్పు ఈ విధంగా వచ్చే విమానాన్ని కూల్చటం అసాధ్యం. దురాక్రమణచేసే విమానాలు సరిహద్దులు దాటి వస్తాయి—కొద్ది నిముషాలలో; బాగా ఎత్తున, వేగంగా వచ్చిపోతాయి. అవి తమ విమానాలు కావని చైనావారు అంటున్నారు. దురాక్రమణ చేసివచ్చిన విమానాన్ని కూల్చివున్నను, అయితే అవి చైనా విమానాలేనని ప్ర[illegible] భావం.

ప్రశ్న: రష్యా విమానాలు ఇట్లా వస్తున్నాయని చైనా అన్నదా?

శ్రీ నెహ్రూ: రష్యా విమానాలు రాలేదు.

అంతర్జాతీయ పరిశీలకులు దేనికి?

సరిహద్దులలో పాకిస్తాన్ సైన్యాలను కేంద్రీకరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి కానీ, అక్కడ అంతర్జాతీయ పరిశీలకులను నియమించవచ్చును కదా అని శ్రీ ఎన్. జి. రంగా అడగగా, శ్రీ నెహ్రూ ఇట్లా చెప్పారు:—మన సరిహద్దుల నిండా అంతర్జాతీయ పరిశీలకులను పెట్టదల్చుకోలేదు.

సరిహద్దు ప్రజలకు ఆయుధాలు ఇవ్వాలని శ్రీ సింఘ్వీ చేసిన సూచనపై శ్రీ నెహ్రూ ఇట్లా అన్నారు:—రైతులకు ఆయుధాలు ఇచ్చినంత మాత్రాన, వారు సాయుధ సైనికులను ఎదుర్కొనలేరు. పైగా ఆ ఆయుధాలు అవతలి వైపుకు చేరే ప్రమాదం కూడా ఉన్నది.

చేతివృత్తుల శిక్షణ సంస్థ యాజమాన్యం మార్పు

హైదరాబాదు, ఆగస్టు 18— రాష్ట్ర చేతివృత్తుల శిక్షణ సంస్థ యాజమాన్యాన్ని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు నుంచి ఉద్యోగ సహాయశాఖ డైరెక్టరుకు మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించింది. ఈ విధంగా చేయటంవల్ల సాంకేతిక చేతివృత్తుల శిక్షణకు, ఉద్యోగ కల్పనకు మధ్య హెచ్చు సాన్నిహిత్యం వుంటుందని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది. ఈ నిర్ణయాన్ని సెప్టెంబర్ నుంచి అమలులోనికి తీసుకురావాలని పై రెండు విభాగాల డైరెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

చిత్రజగత్తు!



'ఏమయ్యా! నువ్వింతకుపూర్వం తిరుపతికొండమీద పనిచేశావా?...'

'ఏబ్బే... లేదండీ!...'

'మరయితే-ప్రపంచాన్నంతా ఉద్ధరిస్తున్నట్టు ఏమి టామోహం? కొట్టవచ్చినట్టు...... ఎత్తిపదేసినట్టు మాట్లాడతావేం?....'

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు సామరస్యం

కామరాజ్ పథకం అవసరమే కల్గలేదని శ్రీ సేన్ వ్యాఖ్య

కలకత్తా, ఆగస్టు 19— పశ్చిమ బెంగాలు కాంగ్రెసు ప్రభుత్వానికి రాష్ట్ర కాంగ్రెసు సంస్థకూ కల సన్నిహిత సామరస్యాల దృష్ట్యా, కామరాజ్ పథకం అవసరం అక్కడ ఇంతకు ముందు కల్గనేలేదని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న బెంగాల్ మంత్రి మండలి సమావేశానంతరం విలేఖరులతో వివరించారు.

అయినా కాంగ్రెసు కార్యవర్గ తీర్మానానికి అనుగుణంగా, పెద్దలైన కాంగ్రెసు మంత్రులు పదవులను వదలి, సంస్థను బాగు పరిచే కృషిలో నిమగ్నమవాలని చెప్తు ఉన్నందున తమ ప్రభుత్వం కూడా ఆమార్గం అనుసరిస్తున్నదని శ్రీ సేన్ వివరించారు. బెంగాల్ మంత్రి మండలి సమావేశంలో 19 మంది మంత్రులూ రాజీనామాల సమర్పణకు తాము సిద్ధంగా ఉన్నట్లు తనకు వ్రాతపూర్వకంగా తెలిపారని సేన్ విలేఖరులకు వెల్లడించారు.

"అంటువ్యాధిలా వ్యాపించిన ఈ రాజీనామాల విషయం ఏం చేయాలో నాకు తెలియటం లేదు. అందరూ రాజీనామా చేయాలన్నది ఆచరణాత్మకమైన విషయం కాదు. కాంగ్రెసు అగ్రనాయక సమావేశంలో ప్రధాని నెహ్రూ సీటి విషయంలో తుది నిర్ణయం తీసుకోవలసి ఉంది", అని సేన్ అన్నారు.

నిన్నటి బెంగాలు మంత్రుల సమావేశానికి పశ్చిమ బెంగాలు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నరేంద్ర దలాల్, సెంట్రల్ పార్లమెంటు సభ్యుడు శ్రీ అతుల్య ఘోష్ తదితర కాంగ్రెసు నాయకులు కూడ హాజరయ్యారు.

కాశ్మీరులో స్వయం నిర్ణయాధికారం

సోమాలి ప్రధాని సూచన

కరాచి, ఆగస్టు 19—కాశ్మీర్ సమస్యకు "స్వయంనిర్ణయాధికార ప్రాతిపదికపై" ఒక పరిష్కార మార్గాన్ని సాధించడానికై భారత పాకిస్తాన్‌లు ప్రయత్నించాలని సోమాలీ ప్రధాని డాక్టర్ షెర్మార్కే చెప్పారని పాకిస్తాన్ టైమ్సు నిన్న తెలియజేసింది.

నిన్న పెషావర్‌లో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ డాక్టర్ షెర్మార్కే రేపు మంగళవారంనాడు కరాచీలో సోమాలీ పాకిస్తాన్‌లు ఒక వాణిజ్య ఒడంబడికపై సంతకం చేస్తాయని అన్నారు. అంతేకాకుండా తమ దేశానికి [illegible] సహాయం చేయడానికి పాకిస్తాన్ అంగీకరించిందని కూడా చెప్పారు.

కొలంబో ప్రతిపాదనలకు ప్రత్యామ్నాయసూచనలు లేవు

లడఖ్‌లో పౌర కేంద్రాలను చైనా పెంచినట్లు శ్రీ నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 19— కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను చైనా ఆమోదించని ఫలితంగా, కొలంబో రాజ్యాల వారెవ్వరూ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను చేయలేదని శ్రీ నెహ్రూ లోక్‌సభలో ప్రశ్నాకాలంలో చెప్పారు. కొలంబో ప్రతిపాదనలకు విరుద్ధంగా లడఖ్‌లో చైనా వాళ్ళు పౌర కేంద్రాల సంఖ్యను పెంచినట్లు కూడా శ్రీ కామత్ అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధాన మిచ్చారు. ఈ కేంద్రాలలో సైనికులు కూడా ఉన్నారన్నారు.

కొలంబో రాజ్యాలు, భారతదేశం, చైనా కలిసి సమావేశం జరపాలనే ప్రతిపాదన కూడ ఏదీ లేదని శ్రీ నెహ్రూ చెప్పారు. "కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా చైనా ఒప్పుకోవాలనే మన వాదం. ఈలోగా మన రక్షణశక్తిని పెంచుకుంటాము" అని శ్రీ నెహ్రూ చెప్పారు.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను చైనా ఒప్పుకొనటం లేదు కాబట్టి, ఒక కొత్త ప్రయత్నం చేయవలసినదిగా కొలంబో రాజ్యాలను కోరుతారా అని సభ్యులు అనేకులు అడిగారు.

"కొలంబో రాజ్యాలకు చైనా చర్యలను గురించి తెలియజెస్తూనే ఉన్నాము. అయితే కొలంబో రాజ్యాలు ఏమి చేయాలో మనం చెప్పటం ఉచితం కాదు. పరిస్థితి తెలియజేశాము—ఇకముందు ఏమి చెయ్యాలో వారే నిర్ణయించుకోవాలి" అని శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ విషయాన్ని అంతర్జాతీయ న్యాయస్థానంలో విచారణకు పెట్టవచ్చుననీ, లేక ఇరు దేశాలకూ ఇష్టమైన వ్యక్తులచేత మధ్యవర్తిత్వం చేయించవచ్చుననీ కూడా భారతదేశం లోగడ ప్రకటించిన పని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

చైనాకు తెలియజేసిన వివరణలకూ, భారతదేశానికి తెలియజేసిన వివరాలకూ తేడా ఉన్నదని చైనా చేసిన ఆరోపణలు సరికావని, సింహళ ప్రధాని శ్రీమతి బండారనాయకే స్పష్టం చేసినదని శ్రీ నెహ్రూ మరొక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

శ్రీ వాజ్‌పాయ్: కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను ఆమోదించకుండా ప్రత్యక్ష చర్చలకు భారతదేశం ఒప్పుకునేటట్లు చేయటం చైనా లక్ష్యం కదా?

శ్రీ నెహ్రూ: అట్లా ఎవరు అనుకున్నా అనుకోవచ్చు. అది సాధ్యం కూడాను.

మహారాష్ట్రకు ఆంధ్ర బియ్యం సరఫరా

ఉభయ రాష్ట్రాల ప్రతినిధుల చర్చలు

హైదరాబాదు, ఆగస్టు 19—ఆంధ్రనుంచి మహారాష్ట్రకు 10 వేల టన్నుల బియ్యం సరఫరాచేసే విషయమై ఉభయ రాష్ట్రాలకు సంబంధించిన ఉన్నతాధికారాలు, మిల్లుల యజమానుల మధ్య చర్చలు జరిగినవి. ఈ చర్చలలో మహారాష్ట్ర సరఫరాశాఖ మంత్రి శ్రీ తల్‌వార్ ఖాన్, మహారాష్ట్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ జోషి, రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ అద్దూరి బలరామిరెడ్డి, వ్యవసాయశాఖ ఉపకార్యదర్శి శ్రీ ఎం. శ్రీరాములు సివిల్ సప్లయిస్ శాఖ డైరక్టరు శ్రీ ఎం. గోపాలకృష్ణన్ తదితరులు వచ్చారు. ప్రస్తుతం వ్యాగన్ల కొరత అంటూ కన్పించనందున బి. టి. బియ్యాన్ని త్వరగా సరఫరా చేయాలని మహారాష్ట్ర మంత్రి బియ్యపు మిల్లు యజమానులకు ఒక విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం యివ్వబోవు ధరంపై అంతా ఆధారపడి ఉన్నదనీ, ధరలు కొంత ఆకర్షణీయంగా ఉంటే త్వరపడి ఎంతవరకైనా సరఫరా చేయగలమనీ వారు అన్నారు.

కృష్ణానదిలో వరద

విజయవాడ, ఆగస్టు 19—విజయవాడవద్ద కృష్ణానది నీటిమట్టం ఈ రోజు అదనంగా 1.6 అడుగులు పెరిగింది. నిన్న నీటిమట్టం 12 అడుగులు. ఈ రోజు నీటిమట్టం 13.6 అడుగులకు పెరిగింది. ఈ నదిలో 15 అడుగుల నీటిమట్టం చాల ప్రమాదకరంగా కన్పిస్తున్నది. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ ఉద్యోగులు వరదల ప్రచారాన్ని గురించి యిదివరకే హెచ్చరించారు. రాబోవు 24 గంటలలోపుల ఇంకా నీటిమట్టం పెరుగవచ్చని తెలియజేశారు.

సమష్టి వైమానిక విన్యాసాలు

భారత విధానాలను భంగం చేయవని శ్రీ నెహ్రూ సమర్థన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 19— కేవలం శిక్షణ నిమిత్తం భారతదేశం కొద్ది వారాలపాటు మాత్రం ఏర్పాటుచేసిన సమష్టి విన్యాసాలలో విదేశ విమానాలు పాల్గొన్నంత మాత్రాన భంగం కావని ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటులో స్పష్టీకరిస్తూ వామపక్షాల విమర్శలను ఖండించారు. శత్రు విమానాల దాడుల నుంచి దేశరక్షణ బాధ్యత పూర్తిగా భారత వైమానిక దళానిదేనని అన్నారు.

పార్లమెంటు ఉభయ సభలలోనూ ఒక ప్రకటన చేస్తూ భారత వైమానిక దళానికి సూపర్ సానిక్ విమానాలు లేని మాట నిజమేననీ ఈ విమానాలను తెప్పించుకొనేవరకూ భారత వైమానిక దళానికి శిక్షణను కూడా వాయిదావేయడం అనుచితమనీ, వైమానిక దళాన్ని పటిష్టపరిచే ప్రయత్నాలలో ఆలస్యం జరుగుతుందని ప్రధాని అన్నారు.

సూపర్‌సానిక్ విమానాలకై ప్రభుత్వ ప్రయత్నాలు

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ రాజ్యసభలో మాట్లాడుతూ భారతదేశానికి సూపర్ సానిక్ విమానాలు సరఫరా చేయడానికి అమెరికా తిరస్కరించినదని తరుచు పునరావృతిఅవుతున్న వార్తలను ఖండించారు. ఈ అత్యాధునికమైన ఈ విమానాలను సంపాదించడానికై ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని తెలిపారు.

చైనావారు భారీఎత్తున హఠాత్తుగా దాడి చేసినప్పటినుంచీ భారత వైమానిక దళాన్ని పటిష్టపరచనికై తీసుకొంటున్న వివిధ చర్యలను శ్రీ నెహ్రూ వివరించిన తరవాత శత్రు విమానాల ముందుగానే పసిగట్టి హెచ్చరించే రాడార్ యంత్రాలను ఏర్పాటుచేసే విషయానికి వచ్చారు.

బ్రిటన్ అమెరికాలతో ఒడంబడిక

సరిహద్దులలో రాడార్ యంత్రాలు లేకపోవడం పెద్ద లోపంగా భావించడం జరుగుతున్నది. ఈ లోపం తీర్చుకొనడానికే అమెరికా బ్రిటన్‌లనుంచి రాడార్ యంత్రాలు, వాటికి సంబంధించిన ఇతర సామగ్రి తెచ్చుకొనడానికై భారతదేశం ఒడంబడిక కుదుర్చుకొన్నది. అమెరికా ప్రభుత్వం వీటిని పన్నెండు పదునెనిమిది నెలలలోగా సరఫరా చేస్తుంది. ఇప్పటికే అమెరికా కొన్ని సంచార రాడార్ యంత్రాలను పంపినది. కొత్తగా పంపే యంత్రాలను కదిల్చే పని లేకుండా 'ఉత్తర సరిహద్దు పొడుగు అంతటికీ పరిశోధిస్తాయి' అత్యాధునికమైన ఈ యంత్రాలను ఒకసారి పరీక్షించి చూచుకొనడం, వాటిని ఉపయోగించుకొనడంలో భారత వైమానిక దళానికి శిక్షణ ఇవ్వడం అవసరమవుతుంది. ఈ శిక్షణ నిమిత్తం అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలు వివిధ రకాల యుద్ధ విమానాలు పంపుతాయి. వీటితో కలసి భారత వైమానిక దళం సమష్టి విన్యాసాలు జరుపుతుంది. ఈ విన్యాసాలు పూర్తిగా భారత వైమానికదళం అజమాయిషీ క్రిందనే జరుగుతాయి.

శత్రు విమానాల దాడి జరిగితే ఎదుర్కొనే బాధ్యత పూర్తిగా భారత వైమానిక దళానిదేననీ, అమెరికా, బ్రిటన్‌ల జోక్యం ఉండదని శ్రీ నెహ్రూ స్పష్టీకరించారు. కామన్‌వెల్త్ నిబంధనల ప్రకారం అటువంటి పరిస్థితి (చైనా విమానాల దాడి) వస్తే భారతదేశంతో అమెరికా బ్రిటన్‌లు సంప్రదింపులు జరపవచ్చును.

భారత వైమానికులకు ఇప్పుడే శిక్షణ ఇస్తే, సూపర్‌సానిక్ విమానాలను తెచ్చుకొన్న తరవాత ఆలస్యం జరగకుండా వాటిని నడపడానికి అవసరమైన సిబ్బందిని నిపుణులనూ అప్పటికప్పుడు సమకూర్చుకోవచ్చని ప్రధాని అన్నారు.

రష్యా, జెకొస్లొవాకియాలకు వెళ్ళి వచ్చిన భారత ప్రతినిధులు చెప్పిన దానినిబట్టి భారత వైమానిక రక్షణ ఏర్పాట్లకై ఇంకా అదనపు సరంజామా లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయని శ్రీ నెహ్రూ తెలిపారు.

నలుగురు సైనిక ఉద్యోగులపై చర్య

ఈశాన్యంలో అవినీతి చర్యలపై విచారణలో

ఢిల్లీ, ఆగస్టు 19—ఈశాన్యంలో రక్షణ కార్యక్రమాలలో అవినీతి చర్యలు జరిపినారన్న నేరంపై ముగ్గురు మేజర్‌లను, ఒక లెఫ్టినెంట్ కల్నల్‌నూ తాత్కాలికంగా తొలగించినట్లు రక్షణ మంత్రి శ్రీ చవన్ లోక్‌సభలో చెప్పారు.

ఈ నలుగురు ఉద్యోగులనూ, మరికొన్ని వ్యాపార సంస్థల వారినీ కలిపి న్యాయస్థానంలో విచారణకు పెట్టనున్నట్లు కూడ మంత్రి చెప్పారు. ఈ ఉద్యోగులపై ఆరోపణలు:— అధిక ధరలకు సామగ్రిని కొనటం—సామగ్రిని బ్రహ్మపుత్ర నదిమీదుగా దాటవేయటంలో, ఏ కంట్రాక్టరు ఎంత పుచ్చుకుంటాడో తేల్చుకోకుండా, కంట్రాక్టుకు ఇవ్వటం—పనివారి జాబితాలు తప్పుగా వ్రాయటం.

తేజ్‌పూర్ ప్రాంతంలో జరిగిన వ్యవహారాల దర్యాప్తు ముగిసినదనీ, దిబ్రూగర్ ప్రాంత వ్యవహారాల దర్యాప్తు కొద్ది వారాలలో ముగుస్తుందనీ మంత్రి చెప్పారు.

బొంబాయి సమ్మెలో దౌర్జన్యాలు

బొంబాయి, ఆగస్టు 19—నగర పాలక సంస్థకుచెందిన పనివారు 8 రోజులుగా చేస్తున్న సమ్మె నేడు విస్తృతమైనది. ఇదిగాక, ఒక బస్సుపైన, సమ్మెదారులు ద్రావకంకొట్టగా డ్రైవరుకు గాయాలైనాయి. అతనిని ఆసుపత్రికి చేర్చారు.

మధ్యాహ్నానికి 90 వేలమంది సమ్మెల్లో ఉన్నట్లు చెప్తున్నారు.

లోక్‌సభలో ప్రస్తావన

ఢిల్లీ, ఆగస్టు 19—ఈ సమ్మెను గురించి లోక్‌సభలో 25 నిముషాలసేపు సభ్యులు ప్రశ్నలు వేశారు. సాయంత్రంలోగా, కార్మికమంత్రి తగు సమాధానాన్ని సభలో చెప్పాలని సభాపతి ఆదేశించారు. ఈ సమ్మె దేశమంతటా వ్యాపిస్తుందని ప్రతిపక్ష సభ్యులు ఆందోళన వెల్లడించారు.

శ్రీ బెనర్జీ, రక్షణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదన్నారు. పనివారి ప్రతినిధులతో మాట్లాడడానికి కూడా ముఖ్యమంత్రి ఒప్పుకొనడం లేదనీ, ఇక్కడ మంత్రి ఒక ప్రకటన చేసినా లాభంలేదనీ, బాగా చర్య జరగాలనీ డా॥ రామమనోహర్‌లోహియా అన్నారు.

అలహాబాదులో కూడా సమ్మె జరగవచ్చు

డాక్టర్ లోహియా ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 19—బొంబాయిలో పురపాలక సంస్థల పనివారు చేస్తున్న సమ్మెకు సానుభూతి సూచకంగా అలహాబాదులోని పురపాలక సంస్థల సిబ్బంది కూడా సమ్మె జరపవచ్చునని పార్లమెంటు సభ్యుడు, సోషలిస్టు నాయకుడు శ్రీ రామమనోహర్ లోహియా నిన్న ఇక్కడ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ లోహియా తన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: "జీవన వ్యయ ప్రమాణ సూచిక పలు విధాలుగా లోపభూయిష్టమైనదని అందరూ అంగీకరిస్తున్నారు. (1) ఈ సూచిక టోకు ధరలనే లెక్కకు తీసుకుంది గానీ చిల్లర ధరలను కాదు. (2) చాలా దీర్ఘకాలం తర్వాత దానిని సవరించడం జరుగుతున్నది. (3) అనేక నిత్యావసర వస్తువులను అది లెక్కకు తీసుకోలేదు."

ఢిల్లీ, ఆగస్టు 18— రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలో ఎడారి ప్రాంత వైశాల్యం విస్తరించుకోకుండా నివారించే ప్రణాళికను తక్షణమే అమలు జరుపడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజస్థాన్ సంఘ సేవకుడు శ్రీ భద్రబంధు ఎనిమిది రోజులుగా నిరాహారదీక్ష ప్రారంభించారు.

మధ్యప్రదేశ్ మంత్రుల ఆరోపణలు

ముఖ్యమంత్రి సమాధానం

భోపాల్, ఆగస్టు 19—మధ్యప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి సంబంధించిన అసంతృప్తి వర్గంవారు రాష్ట్ర మంత్రి మండలిపై ప్రధాని శ్రీ నెహ్రూ, కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పించిన ఆరోపణ పత్రం తాలూకు ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మండ్లాయ్ కేంద్ర నాయకులకు తమ సమాధానాన్ని పంపినట్లు తెలుస్తున్నది. అసంతృప్తి వర్గంవారు పై ఆరోపణల పత్రాన్ని గత జులై మాసంలో సమర్పించారు. శ్రీ మండ్లాయ్ మంత్రివర్గంలోని ఇద్దరు ఉపమంత్రులలో ఒకరు దివాలాతీసిన వ్యక్తి అనీ, మరొకరు ప్రభుత్వ ధనం దుర్వినియోగపరిచినట్లు దర్యాప్తు సాగుతున్నదనీ మంత్రుల ఏర్పాటు సమయంలో ముఖ్యమంత్రి శాసనసభకు పై విషయాలు ఎరుకపరచకుండా మభ్యపెట్టాడనీ, తన బంధువులు, అనుయాయులకే లాభకరమైన మార్గాలలో బస్సు రూట్లు మంజూరు చేస్తున్నారనీ తెలియజేయటం జరిగింది.

ఈ ఆరోపణలన్నీ చాలవరకూ శాసనసభ దృష్టికి కూడా తీసుకురావటం జరిగిందిని ఆరోపణలు జరిగినది.

పై ఆరోపణ లన్నింటిపైన ఆగస్టు 23 న శ్రీ మండ్లాయ్ ఢిల్లీకి వెళ్ళినప్పుడు కేంద్రం అంతిమ నిర్ణయాలు చేస్తుందని తెలుస్తున్నది.

స్కోప్లీలో జులై 12 నుండి 328 భూకంపాలు

బెల్‌గ్రేడ్, ఆగస్టు 19—స్కోప్లీ నగరాన్ని చాలా భాగం ధ్వంసం చేస్తూ జులై 12 న ప్రారంభమైన భూకంపాలు ఇంతవరకూ మొత్తం 328 సంభవించి ఉన్నాయనీ, గత 24 గంటలలోనే 11 భూకంపాలు సంభవించడం జరిగిందని స్కోప్లీ నగరంలోని భూకంపాల పరిశీలక కేంద్ర వారు వెల్లడించారు.

కామరాజ్ ప్రణాళికకు పరిధి గండాలు

వృద్ధ కాంగ్రెసు నాయకుల 'సంశయాత్మ'ల వల్ల సాగిరాకుండాపోయే ప్రమాదం

(ఆంధ్రప్రభ విలేఖరి) ఢిల్లీ, ఆగస్టు 19— ఉన్నత ప్రభుత్వ అధికారాలలో ఉన్న కాంగ్రెసు నాయకులు మంత్రి పదవులను వదలుకొని, కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనానికై కృషిచేయాలని శ్రీ కామరాజ్ చేసిన సూచనను కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గాలలో ఉన్న చాలమంది వృద్ధకాంగ్రెసు నాయకులు పునరాలోచించు కోటంలో వల్లమాలిన సంశయాలు, స్వకీయాలోచనలు పొడముతున్నవని, కామరాజ్ ప్రణాళిక జయప్రదంగా సాగదేమోనన్న భయా లుత్పన్నమైనట్లు కనిపిస్తున్నది.

అగ్రనాయక స్థాయిలో ఈ ప్రతిపాదనపై రెండు మూడు సార్లు సంప్రదింపులు జరగడం కాంగ్రెసు కార్యవర్గం, అఖిలభారత కాంగ్రెసు సంఘం కూడా తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగినా, త్వరలో ఈ తీర్మానం ఆచరణలో పెట్టడానికి చాలా అడ్డంకులు అడ్డుపడుతున్నాయి.

ఈ సూచన అమలులో పెట్టడానికి వస్తున్న అభ్యంతరాలు కేంద్రంలో ఒకరీతిగా ఉంటే, రాష్ట్రాలలో మరొక రీతిగా ఉంటున్నాయి.

కేంద్ర మంత్రులలో పెద్ద వారలలో అగ్రస్థానంకోసం కీచులాటం (అందరికీ తెలిసిన విషయమే) దృష్ట్యా ఈ ప్రతిపాదన విషయం ఆలోచిస్తుంటే, రాష్ట్రాలలో రాజీనామాలు చేస్తున్న ముఖ్యమంత్రులు, తాము పేర్కొన్నవారినే తమ తర్వాత ముఖ్యమంత్రులుగా రాష్ట్రాలలో నియమించ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తున్నది. కొన్ని రాష్ట్రాలలో అధికార పక్షంతో వ్యతిరేకిస్తున్న కాంగ్రెసు పక్షాల వారు కామరాజ్ పథకం ఆధారం చేసుకొని బలంలో ఉన్న అధికార పక్షాలను చీల్చివేయాలని చూస్తున్నారు.

ఆగస్టు 23న జరుగనున్న కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో మంత్రిపదవులలో వున్న కాంగ్రెసు నాయకులను ఎవరిని ఉంచాలి, ఎవరి రాజీనామాలను స్వీకరించాలన్న ప్రశ్న పరిష్కార దుష్కరమైన గడ్డు ప్రశ్నగానే పరిణమించేటట్లు ఉన్నది.

తొందరపడి అనుభవజ్ఞులైన వృద్ధ కాంగ్రెసు నాయకులను ప్రభుత్వంనుండి తప్పిస్తే పరిపాలన నీరసపడుతుందన్న భయం ఒకవైపు బాధపెడుతున్నా, తీరా ఇంత జరిగాక కామరాజ్ పథకం బుట్టలో పారేస్తే, దేశ ప్రజలలో కల్పించిన ఆశలన్నిటినీ భంగంచేస్తూ, ప్రజలలో విశ్వాసం కోల్పోవలసి వస్తుందేమోనని కాంగ్రెసు ఎక్కువ భయపడవల్సి వస్తున్నది.

కేంద్ర పదవులలోని కొందరు పెద్ద కాంగ్రెసు నాయకులు తమ పదవులనుండి విరమించడానికి కొన్ని షరతులను కూడా అనుబంధించి రాజీనామా పత్రాలు అందించినట్లు తెలుస్తున్నది. కొందరు కాంగ్రెసు నూతన సంస్థలో తమకు తగు స్థానాల విషయం ప్రస్తావం చేశారని, మరికొందరు, తమ మంత్రిత్వం వదులుకొంటే ఆ శాఖల నిర్వహణకు నియమించే వ్యక్తుల విషయం షరతులు చెప్పారనీ తెలుస్తున్నది.

కాంగ్రెసు వృద్ధ నాయకులలో అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు ఎవరుండాలి అనే విషయం పెద్ద పట్టింపు లేదని మాత్రం అంటున్నారు. పూర్వం కాంగ్రెసు అధ్యక్ష పదవినుండి దిగిన వ్యక్తులు కాంగ్రెసు కార్యవర్గసభ్యులుగా ఉంటూ కాంగ్రెసు పథకాల నిర్వహణలో తోడ్పడుతూ వచ్చారనీ, ఇందులో ప్రతిష్ఠకు భంగకరమైన విషయం ఏమీలేదనీ, కాంగ్రెసు వృద్ధనాయకులంతా సమష్టితత్వంతో ఒక జట్టుగా కలిసి పనిచేయడం ముఖ్యం తప్ప, ఎ[illegible] చేపట్టారన్నది ఏనాడూ అంత పట్టించుకోవలసిన విషయం కాదని అంటున్నారు.

అసలు కాంగ్రెసు అధ్యక్షుని బదులు కాంగ్రెసు పెద్దలలో ఒకరిని పార్లమెంటరీ సంఘానికి అధ్యక్షులుగా చేయాలన్న సూచన వచ్చిందిగాని, పార్టీనాయకుని అధికారం పరిమితం చేయాలన్న భావంతో ఇది జరిగితే, [illegible] ప్రకోపించిందన్న స్ఫురణ కలగవచ్చునని అనుమానిస్తున్నారు.

ఇజ్రేల్‌కు సిరియా హెచ్చరిక

డమాస్కస్, ఆగస్టు 19—సిరియా భూభాగంపై ఇజ్రేల్ ఎటువంటి "నూతన దురాక్రమణ చర్యలు" జరిపినా వాటిని సిరియా సైన్యాలు గట్టిగా అణచివేస్తాయని సిరియా రక్షణమంత్రి బ్రిగేడియర్ అబ్దుల్లాజ్యాదీ హెచ్చరిక చేశారు.

తమ సరిహద్దుల వెంట ఇజ్రేల్ దురాక్రమణ ఉద్దేశంతో కూడిన సైనిక కదలికలను కొనసాగిస్తున్నదని మొన్న సిరియా ప్రభుత్వం సమితికీ, పాశ్చాత్య అగ్రరాజ్య చతుష్టయానికి ఫిర్యాదుచేసిన అనంతరం బ్రిగేడియర్ జ్యాదీ నిన్న ఈ హెచ్చరిక చేయడం జరిగింది.

అయితే సిరియాచేసే ఆరోపణలు "నిరాధార" మైనవని నిన్న ఇజ్రేల్ విదేశాంగశాఖ ఖండించింది. పైపెచ్చు గత కొన్ని రోజులుగా సిరియావారే ఇజ్రేల్ సరిహద్దులపై కాల్పులు జరుపుతున్నారని ఆరోపించింది.

న్యాయస్థానాల్లో దాఖల్ చేసే పత్రాలకు రక్షణ

లేకుంటే విశ్వాసం చెడుతుందని న్యాయవాదుల విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కడప, ఆగస్టు 19— న్యాయస్థానాల్లో దాఖల్ చేసే విలువైన పత్రాలు, ఇతర స్టాంపులను విడదీయటం జరగకుండా న్యాయస్థానాల అధిపతులు రక్షణ కల్పించాలనీ ఇట్లా జరగనిచో న్యాయస్థానాలపై ప్రజల విశ్వాసం నశిస్తుందనీ కోరుతూ కడప న్యాయవాదుల సంఘ సమావేశంలో తీర్మానించారు.

ఇటీవల కడప న్యాయవాదుల సంఘ ప్రత్యేక సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ ఎ. సత్యాజీ రావు అధ్యక్షత వహించారు. న్యాయస్థానాలలో దాఖలుచేస్తున్న పత్రాలు, దరఖాస్తులకు అంటించి ఉన్న స్టాంపులను తీసివేయడం లాంటి అక్రమాలు జరుగుతున్నవనీ, ఇటీవల కడప జిల్లా మునసబుకోర్టులో దాఖల్ చేసిన కొన్ని విలువైన పత్రాలు కన్పించడం లేదనీ, ఈ విధంగా దాఖల్‌చేసిన విలువైన పత్రాలను భద్రంగా ఉంచడానికి న్యాయస్థానాల అధిపతులు తగు చర్యలు తీసుకొంటేనే తప్ప న్యాయస్థానాలపై ప్రజావిశ్వాసం నశిస్తుందనీ తీర్మానాలు చేశారు.

భవిష్యత్తులో న్యాయస్థానాల్లో పనిచేస్తున్న సిబ్బందిని కట్టుదిట్టంగా ఉంచుతూ ఇటువంటి అక్రమాలు జరుగకుండా చూడాలనీ ఇందుకు అవసరమని తోచేటట్లు త్వరగా న్యాయస్థానాల సిబ్బందిని తరచు బదిలీచేస్తూ రావాలనీ కోరుతూ మరొక తీర్మానం చేశారు.

గత వారంలో కడపజిల్లా ప్రధాన మునసబు పోలీసులకు చేసిన ఒక ఫిర్యాదు ఆచూకీ ఇంతవరకూ తెలియలేదని తెలుస్తున్నది.

ఒక వ్యాజ్యానికి సంబంధించిన ప్లెయింట్, వకాలత్‌నామా, బాండు పత్రం దాఖల్ చేయటం జరిగిందనీ, పైపత్రాలు కన్పించడం లేదని జిల్లా మునసబు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంలో ఒక వ్యాజ్యానికి సంబంధించిన స్టాంపులు తీసివేస్తూ మరికొన్నిపత్రాలు కన్పించకుండా పోయిన విషయాన్ని న్యాయవాదుల సంఘ సమావేశంలో ఉదహరించారు.



హెచ్చరిక

మా సరుకులకు అర్హర్ల బుక్ వెయ్యటానికి శ్రీ కె. జి. రావుకు ఇవ్వబడిన అధికారము ఉపసంహరింపబడినది. వారితో వ్యవహరించు ఏ వ్యక్తిగాని, ఊరుగాని తమ 'రిస్కు' మీద, బాధ్యత మీదనే అట్లు చేయుటకు వారలయ్యెదరు.

వకెల్ ఇండియా ప్రైవేట్ లి., మద్రాసు–2.



పెప్సి లోక ప్రసిద్ధమయిన గొంతు మరియు గుండె బిళ్లలలో రొమ్ము పడిశము

త్వరితంగా నివారించ బడినది [illegible]



పెప్సి గొంతు మరియు గుండె బిళ్లలు. మందుల వ్యాపారు లందరి వద్దనూ దొరకును.

పి. ఆ పుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

హోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ. 86, వైనిలప్పనాయిక్ స్ట్రీట్, మద్రాసు–3.

ఏజంట్లు కావలెను

సుప్రసిద్ధులైన చిత్రకారులచే చిత్రించబడిన బొమ్మలుగల 1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. మంచి కమీషను. 15 న.పై. స్టాంపులు పంపుము. ఉత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

RAVIRAJ COLOUR PRINTERS, Post Box 57, SIVAKASI.

జిల్లా పరిషత్, శ్రీకాకుళం
చిట్ టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు "శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఆఫీసు భవనము" కట్టుటకు శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసులో 20–9–63 వ తేదీ సాయంకాలం గం. 3–00 వరకు తీసుకొనబడి ఆదినముననే గం. 3–30 లకు తెరువబడును.

ఈ టెండరుకు సంబంధించిన వివరములు, ఫారములు, షెడ్యూళ్ళు వగైరాలు రు. 51– (రు. 50–"శ్రీకాకుళం జిల్లా పరిషత్ జనరల్ ఫండు"కు, రు. 1– "సేల్సుటాక్సు" క్రింద "XII జనరల్ సేల్సుటాక్సు" కు ఈజిల్లాలోని (ట్రెజరీలో గాని, స్టేటు బ్యాంకులోగాని) జమకట్టి చెలాను జతపర్చి లిఖిత రూపముగా కోరినవారు 10–9–63 వ తేదీనుండి 19.9.63 వ తేదీవరకు పొందవచ్చును.

ఈ పనికిగాను ప్రథమ ధరావత్తు రు. 9,375– "శ్రీకాకుళం జిల్లా పరిషత్ జనరల్ ఫండు" కు జమకట్టి చెలాను టెండరుతో జతపర్చవలెను.

ఏ. వి. సోమాచారి.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, 1/సి.
జిల్లా పరిషత్, శ్రీకాకుళం.

రాజ్యాంగ 17 వ సవరణ బిల్లును ప్రతిఘటించాలి
శ్రీ గౌతు లచ్చన్న హితవు

అనంతపురం, ఆగస్టు 18—భారత రాజ్యాంగంలోని 17 వ సవరణ చట్టరీత్యా రైత్వారీ భూములన్నీ ఎస్టేట్లలాగా పరిగణిస్తూ, ప్రభుత్వ పరిహారం విషయంలో రైతులకు అన్యాయం కలుగుచున్నందువల్ల ఈ సవరణ బిల్లునట్టు దేశంలోని ప్రజలందరూ ప్రతిఘటించవలసి వుంటుందని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న తెలియజేశారు.

గుంతకల్లులో జరిగిన స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశంలో శ్రీ లచ్చన్న ఉపన్యసించారు. శ్రీ రామచంద్ర గౌడ్ అధ్యక్షత వహించారు.

రాజ్యాంగ చట్టం 17 వ సవరణ బిల్లు దృష్ట్యా ప్రజల ప్రాథమిక హక్కులు హరించి పోవున్నందున, ప్రజలంతా ప్రతిఘటించాలని స్వతంత్రపార్టీ విజ్ఞప్తి చేస్తున్నదని, ఈ శాసనాన్ని యథాతథంగా [illegible] భవిష్యత్తులో రైతులకు భూములపై హక్కులు పూర్తిగా పోతాయని వారన్నారు.

అనంతపురం [illegible] స్వతంత్రపార్టీ హెచ్చుగా బలపడుతున్నా, పరిపాలన [illegible] ప్రజలనుంచి భూములు కాజేసే ప్రయత్నాలను అందరూ ప్రతిఘటించాలని అనంతపురంజిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ డి. అశ్వర్థప్ప అన్నారు.

శ్రీ లచ్చన్న, శ్రీ అశ్వర్థప్ప కలిసి ఉరవకొండ తాలూకాలోని పలుప్రాంతాలు దర్శించారు. అనంతపురానికి శ్రీ లచ్చన్న వచ్చినప్పుడు పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం చెప్పారు.

ఈ సవరణ చట్టంలోని అంశాలను ప్రజలందరికి విశదంగా [illegible] విజ్ఞప్తి చేశారు. ఈ [illegible]

శోభకృతునామ సంవత్సరం
భాద్రపద శుక్ల పాడ్యమి
1963 ఆగస్టు 20, మంగళవారం
శుక్ల పాడ్యమి వ. 1–7 గం. వరకు
పుబ్బ ఉ. 9–36 గం. వరకు
వర్జ్యం: సా. 5–51 ల 7–30 గం. ల

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 20, మంగళవారం

దక్షిణ వియత్నాం పరిస్థితి

దక్షిణ వియత్నాంలోని బౌద్ధ ప్రజలపట్ల ఆ దేశప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల ఫలితంగా మానవ హక్కులకు భంగం కలిగినందున, రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో యీ సమస్యను చర్చకు తేవలసిందని సింహళ ప్రభుత్వం కోరింది.

అంతేకాదు: దక్షిణ వియత్నాం సమస్యలను గురించి చర్చించడానికై సింహళంలో బౌద్ధ రాజ్యాధిపతుల మహాసభ నొకదానిని సమావేశ పరిచే విషయం కూడా సింహళ ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నది.

వియత్నాంలో శాంతి రక్షణ అత్యావశ్యకమనీ, క్యాథలిక్ మతానికి చెందని ప్రజలపట్ల ప్రభుత్వం ఔదార్యం కనపరచడం అభిలషణీయమనీ సైగాన్ ఆర్చిబిషప్ వియత్నాంలోని రోమన్ క్యాథలిక్ ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేశాడు.

అంతకంటె ముఖ్యంగా యావత్ప్రపంచానికి క్యాథలిక్ మతగురువైన పోప్ పాల్, దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ దియంకు స్వయంగా సందేశమంపుతూ, దేశ ప్రజలయెడ సద్భావం కనపరచి, దేశంలో శాంతిని నెలకొల్పవలసిందిగా సలహా యిచ్చారట.

దక్షిణ వియత్నాం జనాభాలో నూటికి దాదాపు 90 మంది బౌద్ధమతావలంబులు. అయినా, ఆ దేశం క్యాథలిక్ మతానికి చెందిన ప్రెసిడెంట్ దియం పరిపాలనకు లోనై ఉన్నది. దియం ప్రభుత్వం అనుసరిస్తున్న మత విచక్షణావిధానాల ఫలితంగా యిప్పటికి మూడు నెలలనుంచి దేశ విస్తృతంగా ప్రజలలో ఆందోళన బయలుదేరింది.

ప్రభుత్వం అనుసరిస్తున్న మత విచక్షణా విధానాలపట్ల అసమ్మతిని ప్రకటిస్తూ అయిదుగురు బౌద్ధ భిక్షువులు ఆత్మార్పణ చెయ్యడంతో దేశమంతట ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినవి. ప్రజోద్యమాన్ని నిలువరింపలేక ప్రభుత్వం కఠిన నిర్బంధ విధానాన్ని అమలుజరుపుతున్నదిగాని అది అగ్నిలో ఆజ్యంపోసిన చందమైంది.

వేలకొలది బౌద్ధమతావలంబులు విన్నటి రోజున సైగాన్‌లో బౌద్ధ మందిరం ఎదుట 12 గంటలసేపు నిరాహారదీక్ష వహించారు. వారిలో 200 మంది క్యాథలిక్ విద్యార్థులు. పెక్కుమంది దక్షిణ వియత్నాం సైనికులు. కొందరు అమెరికన్లు కూడా పాల్గొన్నారట. సైగాన్‌కు 400 మైళ్ళ దూరంలో ఉన్న హుయియూనివర్సిటీలో 40 మంది అధ్యాపకులు ప్రభుత్వ విధానానికి నిరసనగా తమ పదవులను పరిత్యజించారు.

ప్రజాందోళన మిన్నుముట్టుతున్నా ప్రభుత్వానికి మాత్రం చీమ కుట్టినట్టు కూడా లేదు. మీదుమిక్కిలి ప్రెసిడెంట్ దియం వదినగారైన మదాంగో దిన్‌నూ అనే ఆవిడ బౌద్ధ ప్రజల మతోన్మాదాన్ని, వారి ఛాందసాభిప్రాయాలను సహించ కూడదని బహిరంగంగా నోరు పారేసుకున్నది.

దేశ జనాభాలో నూటికి 90 మంది బౌద్ధమతావలంబులై వున్నపుడు మతాంతరుడైన ప్రెసిడెంట్ దియం ప్రభుత్వాన్ని ప్రజలు సహించడమే విశేషం. కాగా, అత్యధిక సంఖ్యాకులైన బౌద్ధుల మతవిశ్వాసాలను మన్నిస్తూ, ప్రజారంజకమైన విధానాలను అనుసరించడానికి బదులు ప్రెసిడెంట్ దియం ప్రజల హక్కులను అణచివెయ్యడంగానీ, మతదూషణ ద్వారా ప్రజలను రెచ్చగొట్టడం గానీ తనకూ, తన దేశానికీ క్షేమకరంకాదు.

అమెరికా సహాయంవల్లనే దక్షిణ వియత్నాం ప్రభుత్వం యీనాటికీ తన కాళ్ళపై తాను నిలవగలిగి ఉన్నది. లేనిపక్షంలో ఏనాడో అది అంతరించి ఉండవలసిందే. అయినా దియం ప్రభుత్వం యీ సంవత్సరంలో అమెరికా సలహాను సైతం పెడచెవిని పెట్టుతున్నది.

ఇంతకంటె కూడా ప్రెసిడెంట్ దియం ప్రదర్శిస్తున్న మూర్ఖతకు మరొక నిదర్శనాన్ని పేర్కొనవచ్చు. ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు బౌద్ధులైనప్పటికీ, వియత్నాం సైన్యంలో కూడా బౌద్ధ మతావలంబులు చాలామంది ఉన్నారు. అయినప్పటికీ, దియం ప్రభుత్వం కన్నుగానకుండా ప్రజాభిప్రాయాన్ని తృణీకరించడం ఆత్మవినాశానికి హేతువని వేరే చెప్పనక్కరలేదు.

దేశంలో పరిస్థితులు మరింత విషమించి ప్రెసిడెంట్ దియం ప్రభుత్వం పతనం కావడానికి ముందే ప్రెసిడెంట్ కెన్నెడీ దక్షిణ వియత్నాం ప్రెసిడెంటును తీవ్రంగా మందలించడం అవసరం.

తూర్పు గోదావరి వ్యవసాయ పథకాలు
ప్రణాళికా పద్దుల్లో ఎక్కువ శాతం ఖర్చుచేశారట

హైదరాబాదు, ఆగస్టు 19— తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించిన వ్యవసాయ పథకాల క్రింద ప్రణాళికకు సంబంధించిన వ్యవసాయ పద్దుల హెచ్చుభాగం ఖర్చు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ జిల్లాలో 25 విత్తన ఉత్పత్తి కేంద్రాలు, 25 విత్తన గిడ్డంగులు, 221 గట్టపు బావుల త్రవ్వకం, 83 నూనె ఇంజన్లు, హెచ్చుగా విద్యుత్ మోటార్ల పంపిణీ ఆదితర కార్యక్రమాలు అమలు జరిపారు.

ఈ జిల్లాలో ఆధునిక వ్యవసాయ కార్యక్రమాలలో 1732 మంది రైతులకు తర్ఫీదు యివ్వటం జరిగింది. స్థానికంగా ఎరువు ఉత్పత్తి చేసే కార్యక్రమాలలో 155 మంది గ్రామస్థాయి కార్యకర్తలకు తర్ఫీదు యిచ్చారు.

ఇందుకు తోడుగా పాడి పశువుల పెంపకానికి రు. 6.778 లక్షలు ఖర్చు చేయటం జరిగింది. ఇంతేకాక ఇతర పశుసంక్షేమ కార్యక్రమాల క్రింద హెచ్చుగా ధనం ఖర్చు చేశారు.

పసితనం వదలని మేధావి!
కారణం చెప్పకుండా రాజీనామా

జైపూర్, ఆగస్టు 19—రాజస్థాన్ ఉపముఖ్యమంత్రి శ్రీ భవానీశంకర్‌ను వ్యాసాను కాంగ్రెసువారంతా "పసితనం వదలని మేధావి" అని పిలుస్తారు.

ఈయన ఉన్నట్లుండి కారణం చెప్పకుండా ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియాకు రాజీనామా యిచ్చేశారు. గతమాసంలో ప్రదేశ్ కాంగ్రెసు సమావేశం తరువాత ముఖ్యమంత్రితో మాట్లాడటమే కాకుండా చూడటం కూడా మాని వేశారు.

పత్రికా ప్రతినిధులు ఒకచోట ఎట్లాగో శ్రీ భవానీశంకర్‌ను కలుసుకొని అసలు విషయం ఏమిటని ప్రశ్నించారు. శ్రీ భవానీశంకర్ జవాబు ఇది: "కాంగ్రెసు మంచి అవకాశవాదులనూ స్వార్థపరులనూ తొలగించి 'శుద్ధి' చేస్తేనే కానీ సంస్థ బాగుపడదు. నాకేమీ పదవులంటే ఆశలేదు. పార్టీవారికి అధికార దాహం వదలాలి."

శ్రీ భవానీశంకర్ చేసిన పని బాగున్నదని రాజకీయ పరిశీలకులు మెచ్చుకొన్నారు. రాష్ట్రంలో పదవులలో ఉన్న కాంగ్రెస్ పెద్దలంతా శ్రీ భవానీశంకర్‌ను ఆదర్శంగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.

ముఖ్యమంత్రి లేఖకు శ్రీ త్రిపాఠి జవాబు
మంత్రిగా ఉండజాలమని మరొక దఫా స్పష్టీకరణ

లక్నో, ఆగస్టు 18—గత బుధవారం మంత్రివర్గ సమావేశానికి హాజరైన అనంతరం [illegible] మంత్రులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రభానుగుప్తా వ్రాసిన లేఖకు ఆర్థికమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ నిన్న సమాధానం పంపారు.

మంత్రివర్గ సమావేశానికి హాజరు అయినందుకు ముఖ్యమంత్రి వారికి ధన్యవాదాలు ప్రకటిస్తూ, వారి సహకారం విధేయతను గురించి హామీకోరినట్లు తెలుస్తున్నది.

పత్రికా ప్రతినిధుల ప్రశ్నకు శ్రీ త్రిపాఠీ సమాధానమిస్తూ, ముఖ్యమంత్రికి తను సమాధానం పంపినమాట నిజమేనని ధృవపరిచారు. ఒక దఫా నిర్ణయం తీసుకున్నపిమ్మట అన్నివిషయాలు స్థిరపడి మనసుకు శాంతి లభించడం ఎంత మానసిక విషయమని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ గుప్తాను పత్రికా ప్రతినిధులు కలుసుకోగా సమాధానం ఇంకా తనకు అందలేదని, ప్రస్తుతానికి చెప్పవలసినది ఏమీ లేదని అన్నారు.

శ్రీ గుప్తా నిన్న తన మంత్రివర్గ సభ్యులు శ్రీ చరణ్‌సింగ్, శ్రీ గిరిధారిలాల్‌తో ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బన్వారీలాల్‌తో మాజీమంత్రి శ్రీ మంగళప్రసాద్‌తో సంప్రదింపులు జరిపారు.

ముఖ్యమంత్రి లేఖకు తాము ఇంకా సమాధానం పంపలేదని ముగ్గురు అసంతుష్ట మంత్రులు—శ్రీ చరణ్‌సింగ్ శ్రీ గోవిందసింగ్ సహాయ్ శ్రీ చతుర్భుజశర్మ చెప్పారు.

శ్రీ త్రిపాఠి పంపిన సమాధానంలో తను మంత్రివర్గంలో ఉండజాలమని మరొక దఫా చెప్పినట్లు తెలుస్తున్నది.

వియత్నాం మతసమస్యకు త్వరగా పరిష్కరించాలి
థాంట్ కెన్నెడీలకు సైగాన్ బౌద్ధుల విజ్ఞప్తి

సైగాన్, ఆగస్టు 17— దక్షిణ వియత్నాంలో మత విచక్షణ పరిణంగా జరుగుతున్న ఆత్మహత్యలూ, రక్తపాతం ఇంకా పెరిగిపోకుండా అరికట్టడానికి వెంటనే జోక్యం కల్పించుకొనవలసినదిగా ఇక్కడి బౌద్ధమత సంరక్షక మత సామరస్య సంఘం నిన్న అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీకి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌కూ విజ్ఞప్తి చేయడం జరిగింది.

అమెరికా ఆందోళన

వాషింగ్టన్, ఆగస్టు 17— దక్షిణ వియత్నాంలో మతానికి సంబంధించిన సమస్య మూలంగా అక్కడి బౌద్ధులకూ, అధ్యక్షుడు శ్రీ దియెం నాయకత్వం క్రిందగల కాథలిక్ ప్రభుత్వానికి మధ్య ఏర్పడుతున్న వైషమ్యాలు అమెరికా దేశానికి 'తీవ్ర ఆందోళన' కలిగిస్తున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

హైదరాబాదుకు కొత్త తాలూకా
రాష్ట్రమంత్రివర్గ నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 18— హైదరాబాదునగరం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఈ ఉభయ నగరాలను ఆనుకొనివున్న కొన్ని పరిసర ప్రాంతాలను కలిపి హైదరాబాదు తాలూకుగా ఏర్పాటు చేయుటానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

ఎంతోకాలంగా జంటనగరాలు, పరిసర ప్రాంతాలు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉంటున్నవి.

ప్రభుత్వ భూములు, ఆక్రమణల విషయంలో ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ సందర్భంగా సవాలు వేయడంకూడా సంభవించింది.

జంటనగరాలలో ప్రభుత్వ భూమి ఏమిటో నిర్ణయించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఈలోగా ప్రభుత్వం మరొక రెవిన్యూ సర్కిల్‌ను సృష్టించింది. హైదరాబాదు తూర్పు, హైదరాబాదు పడమట సర్కిల్‌లు యథాతథంగా కొనసాగుతవి. కొత్తగా ఏర్పాటయ్యే సర్కిల్‌కు మూడవ తాసీల్దారును వేస్తారు.

బొంబాయి ఆంధ్ర విద్యా సంఘం నిర్మించే భవనానికై ఒకలక్ష రూపాయలను విరాళంగా ఇవ్వడానికి మంత్రివర్గం నిర్ణయించింది.

ప్రభుత్వ ముద్రణాలయం పనివారి సహకార పరపతి సంఘానికి అప్పు ఇవ్వడానికి, ఆంధ్రప్రదేశ్ సహకార ఎపెక్స్ బ్యాంకుకు ఒకలక్ష రూపాయలకు ప్రభుత్వం పూచీపడడం [illegible]

తెలంగాణాలోని వ్యవసాయ పనులకు పెట్టుబడి పెట్టడానికై ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకుకు రు. 5 కోట్ల అప్పు పెట్టడానికి రిజర్వు బ్యాంకుకు ప్రభుత్వం పూచీపడింది.

మంత్రివర్గం ఈనెల 29వతేదీ, 30వతేదీ తిరిగి సమావేశమవుతుంది. అవసరమైన పని ఏర్పడివుంటే ఆగస్టు 22 న మంత్రివర్గ అత్యవసర సమావేశం జరుగుతుంది.

నెల్లూరులో నిర్బంధ సైనికశిక్షణ ఉత్సవం

నెల్లూరు, ఆగస్టు 18— నెల్లూరులోని వి. ఆర్. కళాశాల విద్యార్థులకు సంబంధించిన నిర్బంధ సైనిక శిక్షణ కార్యక్రమాలకు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సైనిక శిక్షణ ఫలితంగా విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందగలదని వాటివల్ల విద్యార్థుల భావి జీవితం బాగుపడగలదని కలెక్టరు అన్నారు. ప్రస్తుత దేశ అత్యవసర పరిస్థితుల దృష్ట్యా జాతీయ సైనిక శిక్షణ పొందుతున్నవారందరూ ఏలాటి త్యాగాలకైనా సిద్ధంగా వుండాలని వారన్నారు. శ్రీ ఎన్. సి. సి. ఆఫీసరు శ్రీ ఎస్. మస్తాన్‌రెడ్డి స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలో వచ్చిన శుభ సందేశాలను చదివారు. ఈ నిర్బంధ సైనిక శిక్షణ ప్రస్తుతం వి. ఆర్. కళాశాల ప్రభుత్వ పాలిటెక్నిక్‌లోని 1200 మంది విద్యార్థులకు యిస్తున్నారు. దేశ రక్షణకై ఏలాటి త్యాగాలనైనా చేస్తామని అక్కడ చేరిన వారందరూ శపథం చేశారు. శిక్షితులుగావున్నవారు సమర్పించిన సైనిక వందనాన్ని జిల్లా కలెక్టరు స్వీకరించారు. (వ. ఐ.)

దేశంలో అవాంతర స్థితి ప్రకటన
మాజీ కేంద్రమంత్రి మాటలకు లోక్‌సభ నివ్వెరపాటు

ఢిల్లీ, ఆగస్టు 18—ప్రస్తుతం దేశంలో అవాంతర స్థితి ఏర్పడినట్లు ప్రకటించి ఉండవలసినదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. పి. జైన్ నిన్న చెప్పడంతో లోక్‌సభ నివ్వెరపోయింది.

రాజ్యాంగంలోని 353–వ సూత్రం క్రింద కేంద్ర ప్రభుత్వం [illegible] ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ చేసిన సూచన చట్టబద్ధంగా చెల్లదని ఆక్షేపిస్తూ ఆయన [illegible] పెట్టకున్నారని చెప్పిన సందర్భంలో శ్రీ జైన్ అవిధంగా అన్నారు.

అందుమీదట సభలోని అన్నివర్గాలవారు నవ్వారు. శ్రీ నాథ్‌పాయ్: అవాంతర పరిస్థితి ఏర్పడినట్లు ఆహారశాఖ మాజీ మంత్రికి తెలియదు. శ్రీ హెచ్. వి. కామత్: సభకు [illegible] వచ్చినట్లున్నది శ్రీ నాథ్‌పాయ్‌కాదు. పరిస్థితి ఏమిటో తెలియనందువల్ల శ్రీ జైన్ స్వయంగా ఆ పని చేస్తున్నారు. కాబట్టి శ్రీ నాథ్‌పాయ్‌పై ఆయన ఆరోపణను ఉపసంహరించుకోవాలి.

శ్రీ జైన్ అంతమీదట శ్రీ నాథ్‌పాయ్ పట్ల ఉపయోగించిన మాటలకు తను చింతిస్తున్నట్లు, అవాంతర స్థితి విషయంలో తను పొరబాటు పడినందుకు కూడా చింతిస్తున్నట్లు చెప్పారు.

ఇందిరాగాంధీ మాస్కో ప్రయాణంఖర్చు
రష్యాకు పాదరక్షల ఎగుమతి: లోక్‌సభ ప్రశ్నలు

ఢిల్లీ, ఆగస్టు 17— శ్రీమతి ఇందిరాగాంధీ మాస్కోకు ఇటీవల వెళ్ళడానికి అయిన ఖర్చును ప్రభుత్వం భరించిందన్న విషయాన్ని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయిషా లోక్‌సభలో నిన్న తిరస్కరించారు.

శ్రీ [illegible] (సోషలిస్టు): శ్రీమతి గాంధీ మాస్కో ప్రయాణానికి ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టినది?

సభాపతి: ఇది ప్రత్యేక విషయం. ఇప్పుడు ఈ ప్రశ్నవేయడానికి సమ్మతించను.

శ్రీ షా: సభ్యుని [illegible] ఈ విషయాన్ని స్పష్టీకరించదలచాను. (ప్రదర్శన) మాస్కోలో భారత ప్రదర్శన తరువాత శ్రీమతి ఇందిరాగాంధీ మాస్కోకు వెళ్ళలేదు. సోవియట్ ప్రభుత్వం ఆహ్వానంపై వారు అతిథిగా వెళ్ళారు.

ఉపసభాపతి శ్రీ కృష్ణమూర్తిరావు: ప్రశ్న సభాపతి తిరస్కరించారు కాబట్టి జవాబు చెప్పనక్కరలేదు.

రష్యాకు పాదరక్షల ఎగుమతివల్ల భారతదేశానికి 1963లో 140 లక్షల విదేశ ద్రవ్యం వస్తుందని శ్రీ షా తెలిపారు.

"1963లో ఏడుమిది లక్షల జతల పాదరక్షలు ఎగుమతి చేస్తాము 1966 నాటికి ఈ ఎగుమతి 10 లక్షల జతల వరకూ పెరగవచ్చును"—అని మంత్రి వివరించారు.

బియాస్ ప్రాజెక్టుకు రూ. 60 కోట్లు కావాలి
పంజాబు, రాజస్థాన్ ప్రభుత్వాల విన్నపం

ఉదయపూర్, ఆగస్టు 18—సింధునది జలాల ఒప్పందం మూలంగా భారతదేశం పొందిన నదీజలాలను సాధ్యమైనంత త్వరలో ప్రజలకు ప్రయోజనకరంగా వినియోగించుకోగలందులకు బియాస్ ప్రాజెక్టు త్వరగా పూర్తిచేయడం అవసరమనీ, అందు నిమిత్తం కేంద్ర ప్రభుత్వం 60 కోట్ల రూపాయలను వెంటనే పెట్టుబడి పెట్టాలనీ, "బియాస్ కంట్రోల్ బోర్డు" నిన్న ఉదయపూర్‌లో జరిపిన సమావేశంలో పంజాబు, రాజస్థాన్‌లు ఏకగ్రీవంగా కోరుకొన్నట్లు తెలిసింది.

నిన్నటి సమావేశానికి పంజాబు గవర్నరు శ్రీ పట్టం థానుపిళ్లె అధ్యక్షత వహించారు. రాజస్థాన్, పంజాబు ముఖ్యమంత్రులు, హిమాచలప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి సమావేశంలో పాల్గొన్నారు.

బియాస్‌ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయటానికి డబ్బు తక్కువగా ఉందన్న ఆందోళనను వెలిబుచ్చుతూ తృతీయ ప్రణాళికాంతంలోగా ప్రాజెక్టును పూర్తిచేయటానికి అదనం 60 కోట్ల రూపాయలు అత్యవసరంగా కావలసి ఉంటాయని ప్రణాళికా సంఘం ఈ ధనం మంజూరు చేయకపోతే 1969–70 నాటికి కూడా ఈ ప్రాజెక్టు పూర్తికాక పోవచ్చునని సమావేశ సభ్యులు తెలిపారు.

పత్రికాసంఘ నియామకం
నిర్ణయ సంఘంలో చేరికకు సభాధ్యక్షుల నిరాకరణ

ఢిల్లీ, ఆగస్టు 18— పత్రికా సంఘ అధ్యక్షుని, సంఘ సభ్యులను నిర్ణయించే సంఘంలో ఉండటానికి రాజ్యసభ అధ్యక్షుడు, లోక్‌సభ సభాపతి ఇద్దరూ కూడా నిరాకరించటం మూలంగా, బిల్లు ముసాయిదాలో నిర్ణయ సంఘంలో ఉండేటట్లు చేసే కొన్ని ప్రతిపాదనలు తిరిగి పునఃపరిశీలించుకోవలసి వచ్చింది. తత్ఫలితంగా "ప్రెస్ కౌన్సిల్" బిల్లు ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టడంలో కూడా కొంత ఆలస్యం జరుగవచ్చునని తెలుస్తోంది.

ఉభయ సభల అధ్యక్షులూ కూడా పత్రికా సంఘ సభ్యులను అధ్యక్షుని నియమించే వ్యవహారంలో తమకు ప్రమేయం ఉండటంవల్ల తమకు చికాకు గల్గించే అవకాశముందే కాకుండా కొత్త సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టటం అవుతుందని, అంతేకాక ఈ వ్యవహారంలో తిరుగు సంబంధంతుంటే ప్రజల విమర్శలకు తాము పాత్రులయ్యే అవకాశం కల్గుతుందని, అదికూడా [illegible] కాదనే కారణాలుచెప్పి, నిర్ణయ సంఘంలో ఉండటానికి నిరాకరించారు.

ఈ పరిణామం దృష్ట్యా ప్రభుత్వం ప్రెస్ కౌన్సిల్ బిల్లు ముసాయిదాను తిరిగి పరిశీలించగలదని తెలుస్తున్నది.

పిల్లసర్కస్ వాళ్ళ నాన్నే చేయించాలి...

సినిమాలు చూడటానికి వెళ్లడం సమస్య వచ్చినప్పుడు... చాలా మందికి "పిల్లలగొడవ" ఒకటి వచ్చిపడుతుంది. వాళ్ళు సినిమా అనగానే ముందే బయలుదేరుతారు. తీరా హాల్లోకి వెళ్ళిన తర్వాత, రకరకాల గల్లంతులు చేస్తూ ఉంటారు. అం దువల్ల తల్లులు పిల్లలతో ఫిలిములు చూడటానికి వెళ్లడమంటే—ఎంతో విసుక్కొంటారు.

ఇలాటి సందర్భాలలో తల్లులుచేసే నిర్వచనాలు ఎంతో తమాషాగా ఉంటాయి. కొన్ని సంభాషణాలు చూద్దాం....

"ఈ దండును వేసుకొని ఆ ఫిలిముకి వెళ్లడం అంటే అడవికిపోతే ఎంతో నయం గుట్టు! ఒకట్టె, పుట్టకు ఒకన్ని వదలి... ఏ చెట్టు క్రిందో పడి నిద్రపోవచ్చు—"

"అయ్యోరామా! పిల్లలతో సినిమాకు వెళ్లి కూర్చున్నప్పటినుంచీ ముక్కులూ, సూళ్లూలూ.... ఎంత నోరు నొప్పినా పూరుకోరు.... నన్ను చూడా ప్రక్కవాళ్లనుకూడా చూడనివ్వరు..విసిగెత్తిస్తారు.. పైగా అవతలవాళ్లచేత మాటలు పడాలి... టిక్కెట్టుకొని ఎక్కడలేని అవస్థ పడుతూ కూర్చోవాలి... ఈ సూక్ష ఇంట్లో ఉండవలసిందేగాని బైటికి వెళ్ళి వట్టిది. పట్టెకోతులు, కొండముచ్చులు... పిల్లచేత వాళ్లనాన్న సర్కస్ చేయించవలసిందేగాని నావల్లకాదు...

"సినిమాలు చూసి ఎన్నాళ్లయిందమ్మా! [illegible] చూచిందే తుదిచిత్రం... మళ్లీ హాల్లో అడుగుపెడితే ఒట్టుపెట్టు... ఆంధ్రపత్రిక వారపత్రికలో పెద్ద కథలు చదవడం, పూరుకోవడం, ... రేడియోవాళ్ల పుణ్యమా అంటూ, అప్పుడప్పుడూ సంక్షిప్తంగా ఫిలిములు వినిపిస్తున్నారు— అని వినడం.... వేషాలు పూహించుకోవడం."

—ఇలాటివ్యాఖ్యానాలూ, నైరాశ్యాలూ అనేకం వింటూవుంటాం. పాపం, పిల్లల్ని కన్నవాళ్లకు వినోదా లెక్కడ కుదురుతాయి?..... అందుకనే పెద్దలంటారు "పిల్లి ఇల్లు వదిలితే పిల్లలు గళ్ళు లెస్తుతారు" అని.

అమ్మా! నాన్న నీ భర్త కాదూ?...

నిజానికి పిల్లలు సినిమాలలో, నాటకాలలో చేసే తమాషాలు చాలా వుంటాయి... వచ్చిన కొంచెం సేపటికి ఒళ్లు విరుచుకోవడం, ఇంటికి [illegible] మొదలు పెడతారు.

"అడుగోచూడు నాన్నా.. గుర్రం వస్తోంది దవినీద హీరో వస్తున్నాడు—"

"హీరో ఎవరు?..."

"ఇందాకా రాలా?. ఆ అమ్మాయితో పాట పాడాడు? ఆ అబ్బాయి...."

"ఎందుకు పాడాడు?..."

"అలా పాడుతారు!... ఇక మాట్లాడకు.... చూడు."

"గుర్రం రలేదేం?..."

"వస్తుంది చూస్తూ ఉండు..."

ఇంతలో సినిమాలో హీరోయిన్ విరహవేదన పడటం.... కళ్లనీళ్లు పెట్టుకోవటం మీసువస్తుంది. పిల్లవాడిది వచ్చుడు.

"ఎందుకే ఆ అమ్మాయి ఏడుస్తోంది?"

"అది ఏడవడం కాదు...."

"కాదంటావేం... కళ్లవెంట నీళు వస్తున్నాయిగా...."

"వస్తాయి!"

"ఎందుకొస్తాయే.... చెప్పవే?...."

"వాళ్లాయన కనిపించడంలేదని కాస్త విసుగాయనా...."

"వాళ్లాయన ఎక్కడున్నాడు?..."

"ఎక్కడికో వెళ్లాడు...."

"ఆయనంటే ఎవరే?..."

"భర్త..."

"నీ భర్త నాన్నకాదూ?..."

"బొనుకొ పూరుకో... ప్రశ్నలు వెయ్యకు [illegible]!!"

"ఏం వేస్తే?..."

"బయటకి పంపేస్తారు...."

"పంపించమనవే.... ఇంటికిపోదాం"

"బాగానేఉంది.... టిక్కెట్టు కొన్నది ఇంటికి పోవడానికేనా?!..."

"మరి ఆ అమ్మాయి ఏడుస్తోందిగా..."

"ఆపేస్తుందిగాని.... నువ్వు వాగడ ఆపెయ్యి.."

"మరి అమ్మా! నాన్న ఆఫీసుకి వెళ్లినప్పుడు నువ్వు ఏడ్వేం?..."

"నోరు ముయ్యి... ఆఫీసుకు వెడితే ఏడవటమేమిటి?..."

"మరి ఎక్కడికి వెడితే ఏడుస్తావు?"

"ఒరేయ్! అపులావా లేదా నీ నోరు."

బుగ్గలకు వార్నిష్ వేస్తుంది

ఇక నోరెత్తావంటే పూరుకో... వెధవ! [illegible] నువ్వునూ, ఎప్పుడూ ఏడుపు

"మరి గుర్రమేది?..."

"గుర్రంలేదు.... గాడిద లేదు.... ఇలా కొల్లో తలపెట్టుకు నిద్రపో... వెళ్లేప్పుడు లేపుతాను"

"వెళ్లేప్పుడు కాదు ... గుర్రందాగానేలేపు."

"అలాగే ఇలా పడుకో..."

గుర్రపాట్లే బలవంతంగా వాళ్లకలాక్కుని చిప్పుకొగుతుంది. మధ్యమధ్య గుర్రంవచ్చిందా! అని లేస్తుంటాయి. ఇంకాదాలా నిద్రపో అంటుందామె.... వాడు బలవంతంగా లేచి హాల్లోని "గుర్రం రాలేదే" అని బిగ్గరగా ఏడవడం మొదలు పెడతాడు. వాణ్ణి చరచరా వరండాలోకి ఈడ్చుకొనిపోయి.... బుగ్గలకు వార్నిష్ వేస్తుంది.... ఇక ఆసినా ఎలా ముగుస్తుందో చెప్పడం మాత్రం కష్టం.

కొందరు పిల్లలు సినిమా మొదలు పెట్టగానే—"ఆకలేస్తోందే" అని గోల పెడతారు. "ఇప్పుడేం ఆకలి! వచ్చేప్పుడు.... మూడు రొట్టెలు తింటివి—ఇప్పుడు బోర్నవిటా తాగివి—ఇంకా ఆకలేమిటా?..."

"ఏమోనే ఆకలేస్తోంది..."

వాళ్ళక్కడా కూర్చో... ఇక్కడేం దొంగవు...

"ఎట్టా!! కడుపులో ఆకలేస్తోందే!..చూడవే"

"ఏంచూడను? కడుపు గుమ్మడికాయల్లే ఉంటే..."

"ఉన్నా వేస్తోందే..."

"నీకు... ఉన్నా వస్తుంది..... తిన్నా వస్తుంది' నాసేపు మాట్లాడకు... కథ చక్కగా ఉంది...".

కథ బాగా లేదు.... ఏమన్నా పెట్టవే!...

ఏం పెట్టను ఇంకా కొంచెంసేపు ఇలా! నావంటే రెండు చెంపకాయలు పెడితే...ఏడ్చి నిద్రపోతావు!...

నీ నడకలు చూచి హంస చస్తున్నాయి

ఇంటిలో ప్రక్కవారు నేర్పించుకొని "క్కా! అమ్మా! పిలలు అట్లాగే అడుగుతారు.... ఏదో చెప్పెప్పారి. ... ఏదో ఒంటిపెట్టారి.." అని సలహా యిస్తారు.

ఆ సంగతి మాకు తెలుసు. వాడు ఆకలేసి ఏడుగడు ఏసి.... ఏమీ తోచక అలా అంటున్నాడు....

"తోచని వాళ్లను ఎందుకు తీసుకురావడం? అని మరిఒకళ్ల ప్రశ్న.

"ఎందుకా?... వాడు ఇంట్లో తోచక" అంటుందా ఇల్లాలు విసుగ్గా.

పేరి ఆలా బైటికి తీసుకుపోయి ఏమన్నా కావిపెట్టకూడదటమ్మా" అని ఇంకొళ్ల సలహా.

"మీ సలహాకు అక్కర్లేదు.... వాడిఏడుపు వాడు ఏడుస్తాడు మీరుపూరుకోండి" అని ఆమె వారు కోపంగా సమాధానం చెబుతుంది.

"ఆ అబ్బాయి ఏడుపు ఆ అమ్మాయిని ఏడిపిస్తే... మాకు వినడవట్టమమ్మా!... మంచి మంచి డైలాగులు పోయాయి... పైగా పట్టి వావు.... హీరో హీరోయిన్‌లది"—

"దనికి నన్నేం చేయమంటారు? వాళ్ళు మళ్లీ వస్తారు?...."

"వస్తేమాత్రం ఆ సంభాషణ తిరిగివస్తాయి?

"అవికావిపోయినా సగం సినిమా అయ్యిందా అలాటివే వస్తాయి.... నిన్ను ప్రేమిస్తున్నాను. హృదయం ఇస్తున్నాను. .. అంటుందాయిడ... నీకళ్లల్లో వెన్నెల ఉంది. నీమాటలో సంగీతం ఉంది. నువ్వు నడుస్తూంటే హంసలు సిగ్గుపడి చచ్చిపోతాయి" అంటాడాయన. ఇంతేగా అని ఆ ఇల్లాలు సినిమా రచనలోగల టెక్నిక్ అంతా చెప్పేస్తుంది.

ఇదివరకు వేషాలేసిందేమో

"ఇదంతా చెప్పుకొస్తూందేమిటి! పిల్లాణ్ణిఏడిపించ వద్దంటే?" అని ఒకావిడ సణుక్కొంటుంది. ఆవిడకు కొంచెం అవతలనున్న ఆవిడ "ఏమో! ఇదివరకు కొన్నాళ్ళ వేషాలేసిందేమో" అంటుంది.

"ఇలాంటావిడ వేషాలేస్తే ఈ పాటికే లేచిపోయుం" అంటుంది మరో అమ్మాయి...

మళ్లీ తిరిగి ఆవిడ వస్తరకొస్తే వాడు 'ఆకలి' అంటూ ఉంటాడు. తరికి ఎక్కడకూకోటం వస్తుంది. వాడి బుగ్గలు మెలివేస్తూ "ఎప్పుడు తెలుసుకుందిరా నీ ఆకలి?" అంటూ ఉంటుంది.

ముందువరుసలో కూర్చున్న యువపడుచొకడు— "వానాన్నను సారీ పూర్తి ఆయ్యాక" అంటాడు.

ఇదంతా జరిగేసరికి సినిమాలో రెండురీళ్లు పాడు పడిపోయుంది" ఆక్రోశం మాత్రం పూరుకోదు?—

"ఎలా కోసుందిరా నీ ఆకలి?"...

"పావనేప్ పెడితే పోయింది" అంటాడా కుర్రాడు. తనకనిపించు కొన్నాళను బైటకెపెడుతూ..

"అయితేరా, తెంపుకొని ముఖాన పడేస్తాను" అంటూ ఆవిడ బైటికి తీసుకుపోతుంది...

గుమ్మంలోనే వెళ్లేసరికి హీరో హీరోయిన్‌లు [illegible] ప్రేమించుకుంటారు. ఆవిడ చప్పట్లు [illegible] వాడు కొంపుకప్పుకు [illegible] పుంటాడు. ఆవిడ ఎదిరించుకొని [illegible] పిల్లాడు [illegible] కూస్తూ వాడిని [illegible]

మొత్తంమీద నాలుగైదు చెంపపెట్లతో.... వ్యాయామం పూర్తి అవుతుంది. ఆ తర్వాత రెండు వావాడేసుకొని పెడుతుంది.

ఇలాటి తమాషాలు మరి కొన్నిటిని యీ పాఠకులే చూస్తే.

—వాపూర.

[illegible] అందంగా ఉండాలని అంటూ ఆశ్చర్యం అందంకోసం ఆడవారు పరితపిస్తారు.

నవనాగరికంలో కొందరు సుందరులుగా ఉంటారు. రూపం అస్పష్టంగా ఇదీ అని నిర్ణయించగా చెప్పలేము, ఎవరో కొద్ది కనపడగానే ఒకమెరుపు మెరిసినట్లవుతుంది.

మరోసారి చూడాలనిపిస్తుంది.

కనులు నులుముకొని మరోసారి చూచినవారు అందంగానే కనిపిస్తారు.

అలా అందం ఇలా ఉంటుందని నిర్వచింపటానికి వీలుకాకున్నా, ఆ వ్యక్తిలో కనిపించినప్పుడు, ఇదీ అందం అని చాలా మంది చెప్పగలరు.

ఏ సుందరీ ఒకరి సౌందర్యం విషయంలో ఏకీభవించి తీర్పు చెప్పడం నమ్మశక్యం కాదు.

కానీ, ఆలా ఏవో తరతమ భేదాలు వారికిలోలోచినా అందరూ బాగానే ఉంటుందని అనే మనుషులు కొందరిని వారు కలగలుపుగా చెప్పగలరు.

అంగసౌష్ఠవం మాత్రమే అందంకాదన్నారు.

అవయవ సమన్వితరీతి మాత్రమే సౌందర్యం కాకూడా పోవచ్చు.

[illegible]

ఆడవాళ్లు [illegible] ప్రధాన హేతువే. సామూహికంగా ఉన్నవారైనా వయస్సులో ఏదో ఒక [illegible]

మరి అందానికి తోడు ఆరోగ్యమున్నది అత్యవసరం.

[illegible] సగం పొందటానికి వీలు అవుతుంది. ఆరోగ్యం అందాన్ని ద్విగుణం చేసేస్తుంది. మరి [illegible] ఎప్పటికప్పుడు తగిన పోషక పదార్థములు కుదుర్చుకుంటేనే వేరే చెప్పక్కర్లేదు.

ఏవే అన్నిటినీ అలా ఉంచగలవు.

మరి ఇప్పటి కాలం నాగరికంగా వుంటున్నా, సంస్కృతీ అత్యవసరమున్నది వివరించి చెప్పవలసినదికదా.

శరీరారోగ్యం వలనే మానసికారోగ్యమూ శరీరానికో లాలిత్యం ప్రసాదిస్తుంది.

ఇప్పటివరకు [illegible]

* * * *

పై సంగతులన్నీ ఎరిగిన వారు ఆనాదిగా సౌందర్య ప్రదర్శనకు ఏవో కొన్ని చిట్కాలు చెప్తున్నారు.

అంటే ఆ ఆరోగ్యం, ఆనందం, అంగసౌష్ఠవం అవయవ పరిపుష్టి ఇప్పటికే ఏమేం చేస్తే మంచిదో వారు పరిశోధించి సలహా లిస్తున్నారన్నమాట.

ఆటు వైద్యశాస్త్రం, ఇటు మనశ్శాస్త్రం రెండూ కలగలిసి, మరికొన్ని అనుబంధ సూత్రాలు [illegible] ఈ సలహా లిస్తున్నారు.

ఏ అంగరాగాలు చెప్పినా, ఏ ఆటక్రీడలు చెప్పినా, ఏ వ్యాయామం క్రీడాసూచించినా, వీని మూలం దానిపై సానిధ్యపైనే.

మునుపు మున్ను స్త్రీలు సౌందర్య పరిపోషణకేం చేయాలని చాలా మంది సలహా చెపుతారట.

అందుకో తొలుత [illegible], అంగరాగాలు లాంటి కృత్రిమ రసాయనిక ద్రవ్యాలుకాక, సహజసిద్ధ ప్రకృతిసిద్ధ వస్తువులతోనే అందంలోని ఏ అంశమైనా మరింత మెరుస్తుందని, వారు తీర్మానించుకొన్నారు.

* * * *

ఈ రోజే అంగరాగాలు అసలు కూడదు కాదు.

అవి కృత్రిమమైనవికాక, ప్రకృతి సిద్ధమైనవయితే మంచిదన్న మాట.

అనాదిగా ఏవో పూలూ ఆకీ చెంది పోటిదేసి అందుకోవడం కలదు.

అలాగే మరికొన్ని సుగంధ ద్రవ్యాలను చేసి నలుగు పెట్టుకోవడం, నూనెలో వేసి కాచి అభ్యంగనం చేసుకోవడం వగైరాలూ ఉన్నవి.

మరిఅవైనా రానురాను కేవలం తేలికబివ్వలేదు. వానినే మరింత అందంగా ఉంచే ఏర్పాట్లు చేసి, మరింత మవానలు గుబాళించేలా చేసి ఏవో ప్రసాధన సామాగ్రి తయారుచేస్తున్నారు.

వీనిలో ఏవి కృత్రిమాలో, ఏవి సహజాలో చెప్పడం కష్టం.

ఎంత సహజమైనవైనా ఏవో కొన్నిటుయ్యిల్లూ, పెయారి; వానికేవో బుద్ధులూ గరపాలి.

వానిని నిల్వచేసేందుకూ, ఎక్కడికివెళ్లినా సులువుగా కొనిపోయేందుకూ పీటుగా ఏవో ప్రక్రియలూ అవలంబించాలి.

ఏదాపతా ఎంత ప్రకృతి సహజసిద్ధసామాగ్రి అయినా కొన్ని కృత్రిమతలకు తప్పనిసరిగ తప్పనట్లున్నది.

ఏదైనా మరి రసాయనిక ద్రవ్యాలకంటే, ఈ మూలికలూ ఆవీ, ఉపయోగించడం మంచిదంటే అదే పరిణామం నాటి అవసరాలు కూడా—[illegible] అందులో పిలిలేదు.

అలాగాక ఎదటికి వారు పూర్వంలా వానిని ఇంటికి తెచ్చి దంచి, కాచి, వడ్డి, కాకితం చుట్టి.... వగైరా వగైరాలతో సొంతం తయారు చేసుకోవాలంటేమాత్రం కాని పని...

* * * *

ఇప్పుడు సహజంగా ఉన్న అవయవ పరిపుష్టికి కాస్త ఉత్తేజం కల్పించేలా, కొంత సిరిని చేయాలి. కనుబొమలపై కాస్త రేఖాచిత్రం, కనురెప్పలకు కాస్త కజ్జలరేఖలుంచడం, బుగ్గలకు కాస్త గులాబీ రుద్దడం, పెదవులకు కాస్త సుదురునైన ఎరుపు కల్పించటం వగైరాలకో అన్నవూ, ఇప్పుడూ కూడా ఉన్నవి.

ఇలాంటివేవో కొంత అవయవపుష్టిని పెంచేవిలో చాలానే కనిపిస్తాయి.

ఇప్పటికి పొందే ఆసలు ఈ ప్రస్తుత సహజ సౌందర్యాన్ని పదిలపరచడం కూడా త్యజించి, అసలు సహజ సౌందర్యమే చాలునంటే అది వేరే మాట.

సహజ సిద్ధత ఎక్కడికి?

అసలు పుట్టింది పుట్టినట్లు వుంచితే [illegible]

అప్పుడే తిరిగేవారు కూడా ఆలాగు [illegible] సహజ సౌందర్యమే పెంచుకోవాలని ఉపయోగించారు.

ఎవీటిని సులువుగా దొరకనేమరి!

—విశ్వం



విద్యార్థి సైనికదళ కేంద్ర సలహాసంఘం ఢిల్లీలో శుక్రవారంనాడు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ అధ్యక్షతన సమావేశమయినది

చిలికి చిలికి గాలివాన అయిన బొంబాయి సమ్మె

టాక్సీలు బస్సులు దొరకక ప్రజల కటకట: హోటల్ పనివారు రేవు కార్మికుల సమ్మె

బొంబాయి, ఆగస్టు 19—

బొంబాయి పురపాలక సంస్థల సిబ్బంది జరుపుతున్న సమ్మెకు సానుభూతిగా గడచిన అర్ధరాత్రినుంచి టాక్సీలవారు సమ్మె ప్రారంభించారు. ఈ రోజు ఉదయం 8 గంటలనుంచి బొంబాయి రేవుపనివారు 35 వేలమంది సమ్మె ప్రారంభించారు. వీరు సమ్మె రెండు రోజులు సాగిస్తారు. సమ్మెకు మద్దతు యిస్తూ ఈ రోజునుంచి 10 వేలమంది గుమాస్తాలు కూడా పని నిలిపివేయగలరని తెలుస్తున్నది. అయితే ఈ వార్త ఇంకా ధ్రువపడలేదు.

బొంబాయి నగరపాలక సంస్థకు చెందిన బస్సులు, ట్రాములు, ట్రాలీలు, నిన్నకూడా రోడ్లమీదకు రాలేదు. రోజూ 1200బస్సులూ, 40 ట్రాములు, 12 ట్రాలీ బస్సులు, 17 లక్షల మంది ప్రయాణీకులను చేరవేస్తూ వుండేవి.

అఖిల భారత సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణ్‌సింగ్, సోషలిస్టుపార్టీ అదుపులోగల హింద్‌మజ్దూర్ పంచాయత్ నాయకులు నిన్న రాత్రి ముఖ్యమంత్రిని, ఇతర మంత్రులను కలుసుకొని ఐదు గంటలసేపు చర్చలు జరిపారు. కాని ఈ చర్చలు ఫలించలేదు.

నగర పాలక సంస్థకు చెందిన ప్రభుత్వ యాజమాన్యంలో వున్నది కలిపి 50 లోపు బస్సులు నిన్న రాకపోకలు సాగించాయి. వీటిపై రాళ్ళు రువ్వడంవంటి సంఘర్షణలు కొన్ని చోట్ల జరిగాయి. ఇటువంటివి 14 చిన్న సంఘటనలు మాత్రమే జరిగాయని పోలీసులు చెప్పారు.

భారత రక్షణ నిబంధనల క్రింద, బొంబాయి పోలీసు చట్టం క్రింద నిన్న 73 అరెస్టులు జరిగాయి. అత్యవసర శాఖల్లో పనిచేయడానికి నిరాకరించినవారుకూడా వీరిలో వున్నారు. పనివారి సంఘానికి చెందిన ముఖ్య నాయకులందరినీ గడిచిన వారం రోజుల్లో అరెస్టు చేశారు. ఇంత వరకు సమ్మె సందర్భంగా అరెస్టు అయిన వారి సంఖ్య 850.

ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్, ఇతర మంత్రులు నిన్న కొద్దిసేపు "జనతా సేవా ఉద్యమా"నికి నాయకత్వం వహించారు. ఈ ఉద్యమాన్ని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ప్రారంభించింది. నగర వీధుల్లో చెత్త వూడ్చి శుభ్రం చేయడానికి ఈ ఉద్యమం మొదలు పెట్టారు. సుమారు 10 వేల మందికిపైగా స్వచ్ఛంద సేవకులు, సంఘసేవకులు ఉద్యమంలో చేరారు.

శాశ్వతమైన ఉద్యోగాలు గల పనివారిలో సగం మందిని సంజాయిషీ చెప్పుకోవలసిందని అడుగుతూ నోటీసులు జారీ చేశారు. సమ్మె విరమించి తిరిగి పనిలోకి రావాలని లేదా పని నుంచి తీసివేస్తామనీ నిన్న మునిసిపల్ కమిషనర్ హెచ్చరిక చేశారు. హెచ్చరికను పాటించక పోవడంతో 10 వేల మంది తాత్కాలిక ఉద్యోగులను తొలగించివేశారు.

హోటల్ పనివారి సమ్మె

పురపాలక సంస్థ సిబ్బంది పట్ల సానుభూతి చిహ్నంగా నగరంలోని కొన్ని హోటళ్ళలో పనివారు గడచిన అర్ధరాత్రి నుంచి సమ్మె ప్రారంభించారు. వంటచేసేవారు, వడ్డించేవారు, బల్లలు తుడిచేవారు, గుమాస్తాలు పనిమాని వేశారు.

టాక్సీ డ్రైవర్ల సమ్మె

నగరంలోని టాక్సీ డ్రైవర్లు 17080 మందిలో హెచ్చుభాగం ఈ సమ్మెలో పాల్గొన్నారు. వారు హఠాత్తుగా సమ్మె జరుపడంతో విమానాశ్రయంవద్ద, రైలు స్టేషన్ల వద్ద ప్రయాణీకులు చాలా కటకటపడిపోయారు. సినిమా థియేటర్లవద్ద, హోటళ్ళవద్ద ప్రజలు టాక్సీ దొరకక, ఇతర వాహనాలు దొరకక చాలా ఇబ్బంది పడ్డారు. చాల మంది బస్సుల్లో పోతున్నారు. స్వంతకారులు గలవారిలో ధర్మాత్ములు కొందరు టాక్సీలు దొరకక ఇబ్బంది పడే ప్రజలను ఉచితంగా ఎక్కించుకొంటున్నారు.

రేవుపనివారి సమ్మె

రేవు పనివారి సంఖ్య 35 వేలు. వీరిలో నేటి ఉదయం మొదటి షిఫ్టు పనికి హాజరు కావలసిన 12 వేల మంది హాజరుకాలేదు. మిగిలిన 23 వేలమంది కూడా పనికి హాజరు కారని బొంబాయి రవాణా, రేవు కార్మికుల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి తెలియజేశారు. కార్మికులపై భారత రక్షణ నిబంధనలను ప్రయోగిస్తున్నందుకు నిరసనగా తాము సమ్మె చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ప్రయాణీకుల నౌకలకు అసౌకర్యం కలిగించడం తమకు ఇష్టం లేదని, అందుచేత ఈరోజు యూరప్‌కు బయలుదేరి వెళ్ళుతున్న రెండు ప్రయాణీకుల నౌకలలో పని మామూలుగా సాగిస్తామని శ్రీ కులకర్ణి చెప్పారు.

పోలీసు కమిషనర్ నిషేధాజ్ఞను ఉల్లంఘించి సమావేశమై రేవు ప్రాంతంలోని ఒక దీప స్తంభానికి కార్మిక పతాకం కట్టినందుకుగానూ ఆరుగురు కార్మికులను అరెస్టు చేసినట్లు పోలీసులు నేటి ఉదయం 9 గంటలకు తెలిపారు.

రేపు ఐదులక్షల మంది పనివారి సమ్మె

బొంబాయి మజ్దూర్ సంఘర్ష సమితి ఆదేశాన్ని పురస్కరించుకొని 5 లక్షల మందికి పైగా పనివారు, లక్షమంది మధ్య తరగతి ఉద్యోగులు రేపు ఒక్కరోజు లాంఛనప్రాయమైన సమ్మెలో పాల్గొంటారని శ్రీ కులకర్ణి తెలిపారు.

ఈ మధ్య తరగతి ఉద్యోగుల్లో బ్యాంకులు, భీమాసంస్థలవారు, నౌకాయాన సంస్థల వారు కూడా ఉన్నారు.

మజ్దూర్‌సంఘర్ష సమితిలో సోషలిస్టు, ప్రజాసోషలిస్టు, జనసంఘం పార్టీల కార్మిక సంఘాలకు, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు సభ్యత్వం ఉంది. 'బొంబాయిబంద్' అనే నినాదంతో ఈ సమ్మెను నిర్వహిస్తారు. ధరల పెరుగుదలకు, నిర్బంధపొదుపు పథకానికి వ్యతిరేకంగా ఈ సమ్మె జరుపుతారు. జీవన వ్యయ ప్రమాణ సూచికను సవరించేలోగా ముందు పనివారికి, మధ్య తరగతి ఉద్యోగులకు తాత్కాలికంగా కరువుభత్యం పెంచాలనీ, నిత్యావసర వస్తువులకు చౌకదుకాణాలు ఏర్పాటు చేయాలనీ తమ కోరిక పై చర్చించడానికి త్రైపాక్షిక సమావేశం జరపవలసిందిగా ఈ సమితి మూడు రోజుల క్రితం ప్రభుత్వాన్ని కోరింది. ఇందుకు ప్రభుత్వం ఒప్పుకోలేదు.

తారాపూర్ అణు విద్యుత్ కర్మాగారం

1967 లో ఉత్పత్తి ప్రారంభం

ఢిల్లీ, ఆగస్టు 18—తారాపూర్ అణు విద్యుచ్ఛక్తి కర్మాగారం 1967 లో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. 1968 నుంచి పూర్తి ఉత్పాదక శక్తితో పని చేస్తుంది.

అణుశక్తిశాఖ కార్యదర్శి డాక్టర్ హోమీ జె. భాభా నిన్న ఈ శాఖ ఇష్టాగోష్ఠి సంప్రతింపు సంఘ సమావేశంలో ఈ విషయం తెలియజేసినట్లు తెలుస్తున్నది. ప్రధాని నెహ్రూ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.

తారాపూర్ కర్మాగారానికి సంబంధించి భారత అమెరికాలమధ్య సహకారానికి కుదిరిన ఒప్పందంలోని వివిధ అంశాలను శ్రీ భాభా ఈ సంఘం సభ్యులకు వివరించారు. అగస్టు 8 న ఈ ఒప్పందంపై వాషింగ్టన్‌లో సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం భారత ప్రభుత్వపు అవసరాలకు అనుగుణంగానే వుందని శ్రీ భాభా చెప్పారు.

ఈ కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిలో సగం మహారాష్ట్రం, మిగిలిన సగం గుజరాత్ రాష్ట్రం ఉపయోగించుకుంటాయని, దీని ఉత్పాదకశక్తి 8,88,000 కిలోవాట్లు అని వారు తెలియజేశారు.

బ్రిటన్ తపాలా రైలు చోరీనేరం

దొంగలు ఉపయోగించిన వందెంకారు పోలీసుల వశం

లండన్, ఆగస్టు 19—ఈనెల ప్రారంభంలో తపాలారైలును దోచుకున్న ముఠాకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ దోపిడీ జరిగిన రోజుకు ముందురోజే కొన్నట్లు, తాము విశ్వసిస్తున్న ఒక వందెంకారును తాము మొన్న స్వాధీనం చేసుకో గలిగామని లండన్ పోలీసులు తెలియజేశారు.

ఈ కారు లండన్ విమానాశ్రయం వద్ద కార్లను నిలిపే స్థలంలో తాము కనుకొన్నామనీ, అయితే ఈ కారు కోసం ఇంతవరకూ ఎవరూ రాలేదనీ పోలీసులు చెప్పారు.

ఈ కారు నల్లరంగు గల ఆస్టిన్‌హీలే రకానికి చెందినదనీ, దీని రిజిస్ట్రు నంబరు 222 ఎన్. ఎఫ్. సి. అని పోలీసులు చెప్పారు. దీన్ని ఒక పురుషుడూ, ఒక స్త్రీ కలిసి ఆగస్టు9న కొనడం జరిగిందనీ, దీనికిగాను వారు ఇవ్వవలసిన ధనాన్ని అయిదు పౌనులనోట్లు రూపంలో చెల్లించడం జరిగిందనీ అన్నారు.

ఈ కారును పరీక్ష కోసం తాము నిపుణులకు అప్పగించామనీ, దీన్ని కొన్న ఇద్దరు అనుమానితుల జాడకోసం తాము ఇక్కడి విమాన యానాల సంస్థలోని ప్రయాణీకుల జాబితాను కూడా పరిశీలిస్తున్నామనీ తెలిపారు.

భవనం కూలి ఒక స్త్రీ మృతి

మద్రాసు, ఆగస్టు 18— ఉత్తర మద్రాసులో మరాసులోఉన్న ఒక భవనం వర్షంలో నానడంవల్ల నిన్న ఉదయం హఠాత్తుగా కూలడంతో కన్నమ్మ అనే ఒకస్త్రీ (వయస్సు25) మరణించినది. మరి 6 గురికి గాయాలు తగిలాయి.

గాయపడినవారిలో ఒకరుఇంటి యజమాని. మిగతావారు పనివారు.

హైదరాబాద్‌లో ఫ్లాష్‌లైట్‌ల తయారీ

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య ప్రశంస

హైదరాబాద్, ఆగస్టు 19—హైదరాబాద్‌లోని లిబర్టీ ప్రెస్ వారు తయారుచేసిన ఫ్లాష్‌లైట్‌సు ఇటీవల ప్రదర్శించి చూపారు. ఒక జర్మన్ సంస్థ సాంకేతిక సహాయంతో ఈ ఫ్లాష్‌లైట్లు తయారుచేస్తున్నారు. ఈ లైట్ల తయారీ ఫలితంగా దేశంలో హెచ్చుగా విదేశీ మారక ద్రవ్యం ఆదా కాగలదని మంత్రి లక్ష్మీనరసయ్య అన్నారు.

ఈ పరిశ్రమ దేశంలోని ఫోటోగ్రఫీ కార్యక్రమాలకు అవసరమైన ఫ్లాష్‌లైట్లనుతయారు చేయటమేకాకుండా, విదేశాలకు కూడా ఎగుమతి చేయగలదని తాను ఆశిస్తున్నట్లు మంత్రి అన్నారు.

ఈ లైట్లు పనిచేసే తీరును గురించి శ్రీ సురేశ్ చంద్ వివరించారు. ఈ లైట్లు ఎ.సి., డి.సి., విక్టర్ అమోనియం సెల్సుల ద్వారా పనిచేస్తవి. అవసరంకొద్దీ ఏ రకమైన విద్యుత్తు అందుబాటులో ఉంటే దానితో ఉపయోగించవచ్చు. ప్రస్తుతం ఫ్లాష్‌లైట్ల దిగుమతిని గురించి ప్రభుత్వం అదుపు విధించిన ఫలితంగా ఫ్లాష్‌లైట్ల తయారీ అవసరమని లిబర్టీ పరిశ్రమవారు అభిప్రాయ పడ్డారని శ్రీ సురేశ్‌చంద్ అన్నారు. శ్రీ హుకుంచంద్ అందరికీ స్వాగతం చెప్పారు.

వాటికన్‌సిటీ, ఆగస్టు 18—వియత్నాంలో ఆంతరంగిక శాంతినీ, సద్భావాన్ని నెలకొల్పవలసినదిగా పోప్ ఆరవపాల్ దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ దియెంకు విజ్ఞప్తి చేశారని నిన్న రాత్రి ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

దక్షిణ వియత్నాంలోని బౌద్ధులకూ కాథొలిక్ ప్రభుత్వానికీ మధ్యన ఏర్పడిన వైషమ్యాల నివారణ కోసం పోప్ ఈ విజ్ఞప్తిని ఒక వారం రోజుల క్రితం చేశారని కూడా వారు చెప్పారు. ఈ విషయమై పోప్ ప్రత్యేకంగా ఇంకా కొంత కృషిచేయవచ్చునని ఇక్కడివారు భావిస్తున్నారు.

సైగాన్‌లో బౌద్ధుల నిరశన వ్రతం

వేలాదిమంది పాల్గొన్న సంఘటన

సైగాన్, ఆగస్టు 19—కొన్ని వేలమంది బౌద్ధులు ఇక్కడక్సాలోయి బౌద్ధారామం ఎదుట ప్రభుత్వ మత విచక్షణ విధానానికి నిరసనగా జరిపిన తమ 12 గంటల నిరసన వ్రతాన్ని నిన్న సాయంత్రం ఆరుగంటలకు సమాప్తం చేశారు.

ఇందులో 200 మంది కాథొలిక్ విద్యార్థులూ, కొంతమంది దక్షిణవియత్నాం సైనికులూ, ఇద్దరు అమెరికా జాతీయులూ పాల్గొన్నారు. కుండపోతగా వర్షం కురుస్తున్నా వీరందరూ ఈ నిరసన వ్రతాన్ని కొనసాగించడమ్ము జరిగింది.

నిన్న సాయంకాలం ఈ వ్రతాన్ని సమాప్తం చేస్తూ, చాలామంది ఇళ్లకు తిరిగి వెళ్ళినా కొన్నివందలమంది మాత్రం ఇంకా ఈవ్రతాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. వీరు ఈ వ్రతాన్ని ఇంకా 12 గంటల కాలమో లేక 36 గంటల కాలమో దీన్ని కొనసాగిస్తారని తెలుస్తోంది

సింగపూర్ బోర్నియోల స్వాతంత్ర్యం

అగస్టు 31 న తప్పదని లీకువాన్‌యూ వెల్లడి

సింగపూర్, ఆగస్టు 19— ఆగస్టు 31 న సింగపూర్ ఉత్తర బోర్నియో ప్రాంతాలు తమంతటతాము స్వాతంత్ర్యం ప్రకటించుకొని (మలయాసియాస్థాపన విషయంలో) ముందుకు సాగిపోతాయి'' అని సింగపూర్ ప్రధాని శ్రీ లీకువాన్ యూ నిన్న ఇక్కడ వెల్లడించారు.

మలయా, సింగపూర్, బ్రిటిష్ ఉత్తర బోర్నియో ప్రాంతాలను ఏకంచేసే మలయాసియా సమాఖ్యను ఆగస్టు 31 న స్థాపించాలని మొదట పథకం వేయడం జరిగింది. అయితే ఉత్తర బోర్నియో ప్రాంతంలో ఈ విషయమై ప్రజాభిప్రాయాన్ని అంచనావేయవలసినదని సమితికి అవ్వ చెప్పడానికి మనీలా సమావేశంలో ఒక అంగీకారం కుదుర్చుకున్న ఫలితంగా ఈ సమాఖ్య స్థాపన తేదీని వాయిదా వేయడం జరిగింది.

కానీ సింగపూర్ ప్రధాని శ్రీ లీకువాన్‌యూ నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

మన హక్కులను మనం వదలుకోరాదు

'మనీలా ఒడంబడికతో మనకు సంబంధం లేదు. అందువల్ల సింగపూర్ ప్రజలు తమది చిన్నదేశమే అయినప్పటికీ తమ హక్కుల సంరక్షణ తాము గట్టిగా నిలిచి పోరాడగలమని ప్రపంచానికి చూపించాలి''.

'సింగపూర్ ప్రభుత్వం కూడా కమ్యూనిస్టులకు చెదిరిపోయి ఉండినట్లయితే ఇక్కడ కూడా మలయాసియా వ్యతిరేక ప్రదర్శన మొన్న సారవాక్‌లోని కూచింగ్‌లో జరిగిన దానికంటె రెట్లు ఎక్కువ తీవ్రంగా జరిగి ఉండేది.'

కూచింగ్‌లో ఒక్కడికీ దమ్ములు లేవు

'కూచింగ్‌లో కమ్యూనిస్టులుదాగిన స్థలాలను బయటపెట్టగల దమ్ములు అక్కడివారిలో ఒక్కడికి కూడాలేవు'' అనికూడా శ్రీ లీకువాన్‌యూ చెప్పారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 19—

వెండి 1 కిలోగ్రాము	రు. 235—00
చిల్లర ధర 10 గ్రాములు	రు. 2—35

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా	
వేసవి పంట	రు. 77—00
[illegible]	రు. 78—00
మేలు రకం	రు. 81—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద పుంజం తొలగించకుండా	రు. 186—00
1964 జనవరి వాయిదా	రు. 175—00
(నామకం)	
ఆముదం బజారు రేటు, తిరువత్తూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	రు. 143—00
సేలం కమలము హానమనార్కు 16-6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
కోగ్రాముల డబా వనస్పతి ఎస్. ఎస్.	రు. 49—00
రాజా, ఆరోన్	రు. 47—75
వేరుసెనగపప్పు 72 కిలోగ్రాముల బస్తా సెల్లక్టర్ రకం	రు. 31—50

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 19—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 231—50
ఆముదాలు జూన్	—
సెప్టెంబరు	158—75
మార్చి 1964	163—00
వేరుశనగ ఎక్‌స్పెల్లర్ రకం జనవరి	382—00
వేరుసనగ జూలై	—
జనవరి 1964	219—00
వేరుశనగ నూనె రెడీ	19—30
అవిశగింజలు సెప్టెంబరు	37—37
మార్చి 1964	36—75
పత్తిగింజలు	96—25
వేరు సెనగ రెడీ	48—75
అవిశగింజలు రెడీ	37—37
అవిశనూనె రెడీ	15—35
ఆముదాలు రెడీ	31—50
జరిల్లా ప్రత్తి అగస్టు	715—00
మార్చి	701—75

నగరి మార్కెట్

నగరి, ఆగస్టు 19—

రాజా సంబావువడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 34—00
సంబావు వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 29—00
చిన్నబైకొండ వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 31—00
పెద్దబైకొండ వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 26—00
నెం. 2 వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 28—00
సన్న సంబావు వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 28—00
రాగులు 80 కిలోగ్రాములు బస్తా ధర	రు. 30—00
సజ్జలు 80 కిలోగ్రాములు బస్తా ధర	రు. 37—00
మాగులు 80 కిలోగ్రాములు బస్తా ధర	రు. 67—00
వేరు సెనగపప్పు 80 కిలోగ్రాములు బస్తా ధర	రు. 66—00

నెహ్రూ మంత్రివర్గ స్వదేశ విదేశ విధానాలు రెండూ విఫలమయాయి

విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదిస్తూ ఆచార్య కృపలానీ విమర్శ

ఆర్థికమాంద్యపు ఊబిలో ప్రజలను దింపారని ఆరోపణ: తిరిగి ఎన్నికలు జరపాలని సవాల్

ఢిల్లీ, ఆగస్టు 19—

"ప్రధాని నెహ్రూ మంత్రివర్గం స్వదేశ, విదేశ విధానాలు రెండిటిలోనూ కూడా పూర్తిగా విఫలమయింది దేశ ప్రజలను ఆర్థిక మాంద్యపు ఊబిలోకి దింపి దైనాదాదివి ఎదుర్కొనగలవారి నైతిక ధైర్య స్థైర్యాలను కూడా నీరసపరచివేసింది"

అని ఆరోపిస్తూ ఆచార్య కృపలానీ కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలందరి తరఫునా లోక్‌సభలో నేడు నెహ్రూ మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రవేశ పెట్టారు.

ఆచార్య కృపలానీ నేడు ఒకగంటసేపు, ప్రభుత్వాన్ని దుయ్యబట్టూ ఉపన్యసించారు. సభ సభ్యులతోనూ ప్రేక్షకులతోనూ క్రిక్కిరిసి పోయింది.

తన ఉపన్యాసం చివరిలో, ఈ ప్రభుత్వానికి మారుగా ప్రజలు వేరే ప్రభుత్వాన్ని ఎన్నుకొనేందుకు అవకాశమిస్తూ దేశమంతటా ఎన్నికలు జరపాలని కోరారు.

చాలమంది కాంగ్రెసువారు ప్రస్తుత ప్రభుత్వంపోతే, మరివేరే ప్రభుత్వం ఏర్పరచగలవారెవరున్నారు అంటూ నన్ను అడుగుతూ వచ్చారు. ఈ ప్రభుత్వంపోతే దేశంలో ఎన్నికలు ఎన్నికలు జరుగుతవి. ఆ ఎన్నికలలో ఏ పార్టీ బలియంగావస్తే వారే ప్రభుత్వం ఏర్పరుస్తారు.

ఒకవేళ ఏ ఒక్క పార్టీకి కూడా ప్రభుత్వం ఏర్పరచగల సంఖ్యాబలం లేకుంటే, మిశ్రమ ప్రభుత్వం ఏర్పడుతుంది.

బ్రిటన్, అమెరికాలు రెండిటిలో మాత్రమే బలమైన రాజకీయ పక్షాలు రెండు మాత్రమే ఉండటంవల్ల ఏకపక్ష ప్రభుత్వాలు సాగుతున్నాయి. ఇతర ప్రపంచ ప్రజాస్వామ్యదేశాలన్నిటిలోనూ మిశ్రమ మంత్రివర్గాలే అధికారంలో ఉంటున్నవి. ప్రపంచంలో అట్టి మిశ్రమ ప్రభుత్వాలున్న దేశాలలో పరిపాలన కూడా బాగానే సాగుతున్నది.

కాబట్టి మనదేశంలో కూడా ఎన్నికలలో అధిక సంఖ్యాబలంతో ఒకేఒక పార్టీ నెగ్గి ప్రభుత్వం ఏర్పరచాలని నిబంధన ఏమీలేదు. ఏ ఒక్కపార్టీ తగిన మెజారిటీతో ఎన్నికలలో నెగ్గలేకపోతే ఈ ప్రతిపాదనకై అన్నిపక్షాలూ ఎలా ఏకమయాయో అలాగే మిశ్రమ ప్రభుత్వ ఏర్పాటుకు కూడా ఏకం కావచ్చును. అని కృపలానీ అన్నారు.

అమ్రోహా ఉపఎన్నికలలో లోక్‌సభకు ఎన్నికైన అనంతరం సభలో ఆచార్య కృపలానీ ప్రసంగించటం ఇదేమొదటిసారి ఆచార్య కృపలానీ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

నేను ఈ సభలో ఈ ప్రతిపాదనను బలపరుస్తున్న 73 మంది సభ్యుల తరఫున మాత్రమే వాదించటానికి నిలిచానని భావించవద్దు. దేశంలో కాంగ్రెసువారికున్న వోట్లబలం కన్నా మాకున్న వోట్ల బలం ఎక్కువ.

కాంగ్రెసు జనరల్ ఎన్నికలలో మొత్తంలో 45.27శాతం వోట్లు మాత్రమే తెచ్చుకోగల్గింది. కాని ప్రతిపక్షాలు దేశం మొత్తం మీద 54.76 శాతం వోట్లు తెచ్చుకొనగలిగాయి. మాతోపాటు ఇచట ఈ ప్రతిపాదన బలపరచకపోయినా, ఒక్క విషయంలోమాత్రం ఈ ప్రభుత్వంలో తమకుకూడా విశ్వాసం లేనటులో మాత్రం మాతోటే ఉన్నారు.

శ్రీ ఇంద్రజిత్‌గుప్త (కమ్యూనిస్టు) మాకు మీ మీదకూడా నమ్మకంలేదు. అని అడ్డుతగిలారు.

ఇప్పటిప్రశ్న అదికాదు. ఈ ప్రతిపాదనలో విషయం అదికానేకాదు. మాకు మీలో నమ్మకం ఉన్నాలేకపోయినా ఒకటే నేను ప్రభుత్వ అధికారిని కాను అని శ్రీ కృపలానీ జవాబు చెప్పారు.

కొంతకాలం క్రితం ప్రభుత్వంపై విడిగా విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రవేశ పెట్టటానికి ప్రయత్నించటమే కమ్యూనిస్టులకు కూడా ఈ ప్రభుత్వంపై విశ్వాసంలేదని స్పష్టపరిచింది అని శ్రీ కృపలానీ అన్నారు.

సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ వోటు విధానంలో ఎన్నికలు జరిపి ఉన్నట్లయితే కాంగ్రెసువారి కన్నా ఎక్కువ సంఖ్యలో ప్రతిపక్షాలవారే ఎన్నికలలో నెగ్గి ఉండేవారని ఆచార్య కృపలానీ వాదించారు. ప్రస్తుత వోటింగ్ విధానంవల్ల దేశంలో మైనారిటీ వోట్లు తెచ్చుకొన్నపార్టీ, శాసనసభలలో మెజారిటీ పార్టీగా చలామణి అవుతున్నదని విమర్శించారు.

మొగదిసు, ఆగస్టు 18—ఎథియోపియాలోని ఒగాడెన్ ప్రాంతంలో ఎథియోపియా సైనికులు సోమాలీ జాతీయులపై ప్రతీకార చర్యలు కొనసాగిస్తున్నారని సోమాలీ ప్రభుత్వం నిన్న ఆరోపించింది.

ఉభయ పక్షాలలోనూ పెద్దఎత్తున జనం మరణించడం జరిగిం.

జర్మెక్స్
అన్ని రకాల చర్మ వ్యాధులకు

ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.

విటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్. మద్రాసు

హెన్లీ కేబిల్స్
నాణ్యతకి నమ్మకకి మరియు మన్నికతనమునకు నియమితమైనవి.
హెన్లీ కేబిల్స్ విద్యుచ్ఛక్తి సరఫరాకు ఉపయోగించండి!



ఇప్పుడు భారతదేశంలో తయారగుచున్నవి.
అగ్ని భీమా పత్రము పొందియున్నవి.
నిర్మాతలు: హెన్లీ కేబిల్స్ ఇండియా లి.,
సోల్ సెల్లింగ్ ఏజంట్లు: VOLTAS
వోల్టాస్ లి., ఎలెక్ట్రికల్ డివిజన్, హెడ్డాఫీసు: బొంబాయి-1
కలకత్తా . మదరాసు . న్యూ ఢిల్లీ . బెంగుళూరు . కొచ్చిన్ . కాన్పూరు
అహ్మదాబాద్ . సికిందరాబాద్ . కోయంబత్తూరు . పాట్నా . నాగపూర్
VOL-1956 TE

ప్రత్యేకమైన సమయాల్లో దివ్యమైనవి
మేక్రొపోలోస్
గోల్డ్-టిప్డ్
బ్రౌన్ పెర్‌ఫ్యూమ్డ్
సిగరెట్లు

డి. మేక్రొపోలో అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి - కలకత్తా - న్యూ ఢిల్లీ



a picture of happy, contented retirement...

మీరు జీవితంలో ముందుగానే పథకం వేసుకొని, దానికొరకు కృషిచేసి నిలవచేసుకొని ఉంటే సంతోషముతో నిరీక్షింప దగిన—వృద్ధాప్యదశ—మిక్కిలి సుఖదాయకంగా ఉంటుంది. నిలవచేయడానికి ఒక నిర్దిష్టమైన ఏర్పాటు చేసుకొనవలెను. మీరు ఖర్చుచేయడానికి మొదలుపెట్టకముందే మీ ఆర్జనలోనుంచి క్రమం తప్పకుండా కొంత నిలవ కేటాయిస్తుండాలి—లేనియెడల నిలవచేయడానికి మీకు ఏమీ మిగలకపోవచ్చు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
టి. డి. కన్సారా, జనరల్ మేనేజర్.

TIY-55 TEL

* క్రొత్త
ఉల్లాసకరమైన మల్లెల సువాసన!

* క్రొత్త
ఆహ్లాదకరమైన లేత గులాబీ రంగు!

* క్రొత్త
మిరుమిట్లు గొలిపే రేపరు!

క్రొత్త జై
సౌందర్య సబ్బు

టాటా ఉత్పత్తి



ఆంధ్ర పశువైద్య కళాశాల విద్యార్థుల సంఘాన్ని కల్నల్ మురారి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వేంకటేశ్వరా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ గోవిందరాజులునాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి. ఎస్. రాజు కూడా చిత్రములో ఉన్నారు.

ప్రొద్దటూరు తాలూకాలో రైతుల ఇబ్బందులు

రివెన్యూ వసూళ్లు వాయిదా వేయాలని కలెక్టరుకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కడప, ఆగస్టు 18— ప్రొద్దుటూరు తాలూకాలో రైతులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున భూమి శిస్తు, ఇతర రివెన్యూ బకాయిలను ప్రస్తుతం వసూలు చేయకుండా వాయిదా వేయాలని శాసనసభ్యులు, మేటి రైతులు జిల్లా కలెక్టరుకు ఒక విజ్ఞప్తి చేశారు.

రైతుల తరఫున ప్రొద్దుటూరు పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. ... సుబ్బానాయుడు, ప్రొద్దుటూరు సమితి అధ్యక్షుడు శ్రీ టి. నారాయణ రెడ్డి, మైదుకూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. నాగిరెడ్డి, మాజీ శాసనసభ్యుడు శ్రీ ఆర్. ఒంటెద్దు ఓబులరెడ్డి, శ్రీ నాసిరెడ్డి ... రెడ్డి ... మేటిరైతులు జిల్లా కలెక్టరు శ్రీ సుందరేశన్‌ను కలుసుకొని ప్రొద్దుటూరు తాలూకా రైతుల యిబ్బందులను గురించి వివరిస్తూ భూమిశిస్తు, తదితర రివెన్యూ బకాయిల వసూళ్ల విలువులు వాయిదా వేయాలని కోరారు.

ఈ తాలూకాలో రివెన్యూ సిబ్బంది చాలా దౌర్జన్యంగా వసూళ్లకు పూనుకొంటున్నారని, రైతులు తమ పాత అప్పులను తీర్చుకోవడానికి మిగిలి ఉన్న కొద్దిగల ధాన్యాన్ని పూర్తిగా అమ్ముకొన్నారని, ప్రస్తుతం బంగారు నగలపైన అప్పులు కూడా పుట్టడం లేదని కలెక్టరుకు వివరించుకొన్నారు.

ఈ ప్రాంతంలో 10, 12 సంవత్సరాలనుంచి ఋణాలు వసూలుకాలేదని, భూమిశిస్తు కూడా 3, 4 సంవత్సరాలుగా వెనుకబడి ఉన్నాయని తెలిపారు.

ప్రస్తుతం అన్నికరాల, పంటలకు విత్తనాలు వెదజల్లుతున్న ... రైతులకు ధన యిబ్బంది హెచ్చుగా ఉన్నదని, పై ఋణాలు ఇతర బకాయిలు ఏకకాలంలో చెల్లించాలని నిర్బంధ పెట్టడం రైతులకు చాల యిబ్బందిగా ఉన్నదని కలెక్టరుకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

జిల్లా కలెక్టరువారు చెప్పుతున్న విషయమును సాధారణంగా విని అవసర సహాయం అందించగలనని అన్నారు.

ఉమేశ్‌నగర్ రైలు ప్రమాద పరిహారాలు

దర్భంగా, ఆగస్టు 18—గత జనవరి 4 న జరిగిన ఉమేశ్ నగర్ వద్ద రైలు ప్రమాదంలో నష్టపడ్డవారి కుటుంబాలకు నష్ట పరిహారం క్రింద రైల్వే అధికారులు ఇంతవరకూ 1 లక్ష పన్నెండువేలు చెల్లించింది. ఈ రైలు ప్రమాదంలో 37 మంది చనిపోయారు. 67 మంది గాయపడ్డారు.

"ఋణాల వసూళ్ళు వాయిదా వేయాలి"

ప్రొద్దుటూరు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, ఆగస్టు 19—శాసనసభ్యుడు శ్రీ పొణ్యం యుర్రమునిరెడ్డి, శాసన మండలి సభ్యుడు శ్రీ ఆర్. సీతారామయ్య ప్రొద్దుటూరు తాలూకా రైతుల పక్షాన జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు ఒక వినతిపత్రంలో ఈ విధంగా తెలియజేశారు: "పేద మరియు మధ్య తరగతి రైతుకుటుంబాలు తమ పంటలను ఋణ బాధలు తీర్చుకొనుటకై యిదివరకే విక్రయించడం జరిగింది. అతి వ్యయప్రయాసలకోర్చి ప్రస్తుతం వ్యవసాయమును కొనసాగిస్తున్నారు. సువర్ణ నియంత్రణవల్ల రైతు కుటుంబాలకు పరపతి దొరకడం దుర్లభమైపోయింది. ఎంతప్రయాస పడినా డబ్బు దొరకడం లేదు. నగలను తాకట్టు పెట్టినా, కావలసినంత ధనం లభ్యం కావడంలేదు. లోగడ అధికారులు చూపెట్టిన ఔదార్యంవల్లనో, అశ్రద్ధ వల్లనో గత 10—12 సంవత్సరముల నుండి ప్రభుత్వమిచ్చిన ఋణములు, గత 3—4 సంవత్సరములుగ భూమి పన్నులు సక్రమముగ వసూలుచేయబడలేదు. ఆ కారణముల బట్టి ప్రభుత్వమున కివ్వవలసిన బాకీని ఒక్కుమ్మడిగా రైతుల నుండి రాబట్టడం సమంజసంకాదు—న్యాయముకాదు. రెవిన్యూ అధికారులు పన్నులను రాబట్టడంలో ఎక్కువగా సాహసకాండను అవలంబిస్తున్నారు. ఈ విధానం రైతులకు దుర్భరముగా నున్నది. అనేక కష్టనష్టములకు దారితీస్తున్నది. ఈ సమయంలో ప్రభుత్వాధికారులు రైతుల యిబ్బందులను సహృదయంతో పరిశీలించి, ఋణములను వసూలుచేయు విషయంలో మరల పంట చేతికి వచ్చే వరకైనా వాయిదా వేయడం సముచితము. రైతాంగపు కనీసపు యీ కోర్కెనైనా మన్నించగలరని ఆశిస్తున్నాము." (మ.వి.)

రష్యా అమెరికాల వైజ్ఞానిక సహకారం

ఉపగ్రహంద్వారా సంయుక్త సమాచారప్రసార ప్రయోగాలు

వాషింగ్టన్, ఆగస్టు 17—నిన్న ఇక్కడ ప్రకటించిన అమెరికా రష్యాల వైజ్ఞానిక సహకార ఒడంబడిక క్రింద ఆ రెండు దేశాలు ఒక 'ఎకో' ఉపగ్రహం ద్వారా సంయుక్త సమాచార ప్రసార ప్రయోగాలు జరుపనున్నాయి.

అమెరికా జాతీయ వ్యోమ యాత్రా, రోదసీ పరిశోధనల సంస్థ ప్రకటించిన ఈ ఒడంబడిక క్రింద అమెరికా రష్యాలు ఒక వాతావరణ పరిశీలక ఉపగ్రహాన్ని ప్రయోగించడంలోనూ, అది సేకరించే సమాచారాన్ని 1966 లో ప్రపంచ అయస్కాంత పరిశీలన మండలికి సమర్పించడంలోనూ సంయుక్తంగా పని చేయడానికి ... అంగీకరించింది.

ఈ ఒడంబడిక క్రింద 'ఎకో—11' ఉపగ్రహం ద్వారా జరిగే సమాచార ప్రసార ప్రయోగాలు 1964 లో సంవత్సరం ప్రారంభంలో ప్రారంభం కానున్నాయని, ఈ సమాచార ప్రసారాలను ఇంగ్లాండులోని జోడ్రెల్ బ్యాంకు పరిశీలక కేంద్రమునుండి, రష్యాలోని గోర్కీ విశ్వవిద్యాలయంలోని జిమెన్కి పరిశీలక కేంద్రమునుంచి నిర్వహించడం జరుగుతుందని అమెరికా జాతీయ రోదసీ సంస్థ ప్రకటించింది. ... ఈ ప్రసారాలలో అమెరికావారు ఇంగ్లాండ్‌వరకూ మామూలు ప్రసార సౌకర్యాలను ఉపయోగించుకొంటూ అక్కడినుండి ఉపగ్రహాన్ని ఉపయోగించుకొనడం జరుగుతుందని తెలిపారు.

సమన్వయ వాతావరణ ఉపగ్రహ కార్యక్రమంలో వాషింగ్టన్ మాస్కోలమధ్య మేఘాల ఫోటోలను ప్రసారంచేసే నిమిత్తం 1964 ప్రారంభంలో ఒక సంపూర్ణ కాల తంతి సమాచార సంబంధాలను నెలకొల్పడం కూడా ఇమిడి ఉన్నదని తెలిపారు.

ఈ వాతావరణ సమాచారాన్ని ఇరుదేశాలు భాగం పంచుకొనే ప్రాతిపదికపై ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా పొందవచ్చునని తెలిపారు.

"చివరకు ఈ కార్యక్రమం క్రింద వాతావరణ పరిశీలక ఉపగ్రహాలను సమన్వయంగా ప్రయోగించడం జరుగుతుంది" అనిమాడా

క్రీడాలోకం

5 వ టెస్టుకు ఇంగ్లండు జట్టు

స్టాదామ్‌కు మళ్లీ స్థానం

లండన్, ఆగస్టు 18— రాబోవు గురువారం ఓవల్లో వెస్టు ఇండీస్‌తో జరిగే ఐదవ టెస్టు క్రికెట్ పోటీలో ఆడే ఇంగ్లండు జట్టు ఆటగాళ్ళ 12 గురి పేర్లను సెలెక్టర్లు నేడు ప్రకటించిన దానిలో ఒకే మార్పు ఉంది.

ఇటీవల జరిగిన నాలుగవ టెస్టులో ఆడిన లంకాషయర్ ఉత్తేజితుడు బ్రియాన్ స్టాదామ్‌కు ... స్థానే 12 మనిషిగా నాలుగవ టెస్టులో ఎన్నుకున్నారు.

ఇంగ్లాండు జట్టు 12 మంది ఆటగాళ్ళు ఈ క్రిందివారై ఉన్నారు:

టెడ్‌డెక్స్టర్ (కెప్టెన్), కెన్‌బారింగ్టన్, బ్రియాన్‌బోలస్, బ్రియాన్‌క్లోస్, టోనీలాక్, ... పార్క్స్, డెరెక్‌షక్లిటన్, షిల్‌షార్ప్, బ్రియాన్ స్టాదమ్, మైకేల్‌స్టివార్ట్, ఫ్రెడ్‌ట్రుమన్, ఫ్రెడ్ టిట్మస్.

వెస్టు ఇండీస్ 314

నాటింగ్‌హామ్, ఆగస్టు 18— వెస్టు ఇండీస్ పర్యాటకులు అయిదవ టెస్టుకు ముందు నాటింగ్‌హామ్‌తో తమ చివరి పోటీని ... తొలి ఇన్నింగ్సులో 14 పరుగులు సాధించి ఆట ముగిసే వేళకు రెండు పరుగులకు ఒక నాటింగ్‌హామ్ వికెట్టును పడగొట్టారు.

కాన్‌రాడ్‌హంట్ 89 మాక్‌మారిస్ 87 పరుగులు ఉభయులు తొలివికెట్టు భాగస్వామ్యంలో 178 పరుగులు సాధించాక పర్యటకుల 7 వికెట్లు 46 పరుగులకు మాత్రమే నష్టమైనాయి. కాని తరువాత టోనీవైట్ అత్యంత ప్రజ్ఞతో 61 పరుగులు సాధించినాడు.

డేవిస్‌కప్ టెన్నిస్‌లో అమెరికా పైచేయి

లాస్‌ఏంజెలిస్, ఆగస్టు 18— అమెరికా జట్టు యిక్కడ శనివారంనాడు డేవిస్ కప్ టెన్నిస్ పోటీలో మెక్సికోపై 2—1 పాయింట్లతో పైచేయిగా ఉంది.

చక్‌మెకిన్లే, డెన్నిస్‌రాల్‌స్టన్ జట్టు రాఫెల్ ఒసూనా ఆంథోనియో పాలాఫాక్సు జట్టును 6—1, 6— , 6—8 ఓడించారు.

రోజ్‌వాల్‌పై లావర్ గెలుపు

కేన్సు (ఫ్రెంచిరివిరా), ఆగస్టు 18— ఇక్కడ జరిగిన టెన్నిస్ ఫైనల్సులో రాడ్‌లావర్ కెన్ రోజ్‌వాల్‌ను 6—2, 6— , 6—4తో ఓడించాడు.

హాల్ జట్టుకు రంగవిలాస్ కప్

బెంగుళూరు, ఆగస్టు 18— హిందూస్థాన్ ఏరోనాటిక్స్ జట్టు యిక్కడ ఈదినం సాయంత్రం ఫుట్‌బాల్ స్టేడియంలో ఏకోటానిక్సు జట్టును ఏకైక గోలుతో ఓడించి రంగవిలాస్‌కప్‌ను గెలుచుకుంది. ఉభయపక్షాలు శక్తికొంది ప్రజ్ఞతో ఆడినా ... ఏకైక గోలును విజేతల తరపు వరదరాజ్ సాధించాడు.

మైసూరు ప్రాంతం సేనాని బ్రిగేడియర్ ... అధ్యక్షత వహించగా ఆయన సతీమణి బహుమతులు పంచిపెట్టింది.

నైతిక సంఘ సభ్యుల ఢిల్లీ యాత్ర

కన్యాకుమారి మొదలుకొని బస్సుప్రయాణంలో ప్రబోధం

ఢిల్లీ, ఆగస్టు 18— నైతిక పునరుద్ధరణ సంఘానికి చెందిన నూరుమంది బృందం ఒకటి గాంధీజయంతి (అక్టోబరు 2) నాడు కన్యాకుమారి నుండి బయలుదేరి ఎనిమిదివారాల పాటు కేరళ, మైసూరు, మద్రాసు, ఆంధ్ర, ఒరిస్సా, పశ్చిమ బెంగాలు, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలద్వారా బస్సులపై ప్రయాణం చేస్తూ నైతిక పునరుద్ధరణ ప్రబోధం సాగిస్తూ నవంబరు 17 నాటికి నవంబరు 24న జరుగనున్న ప్రపంచ నైతిక పునరుద్ధరణ సమావేశానికి ఒక వారం రోజుల ముందురగా ఢిల్లీ చేరుకొంటారు.

ఈ బృందంలో కేరళ శాసనసభ కాంగ్రెసు సభ్యులు కొందరున్నారు. మహాత్మాగాంధీ మనుమడైన రాజమోహన్‌గాంధీ, కేరళ కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ సి. సి. చరియన్ (ఈ పర్యటన ఏర్పాటు చేసినవారు) మొదలైనవారు ఈ బృందంలో వెళ్ళున్నారు.

తమ నైతిక ప్రబోధాలకు ప్రజలలో మంచి ఆదరం కల్గుతున్నట్లు ఈ సంఘ సభ్యులు చెప్పున్నారు.

రష్యా ప్రతిపాదనపై అట్లాంటిక్ మండలి చర్చ

బాన్, ఆగస్టు 18—హఠాద్దాడులను నిరోధించడానికై ప్రాక్పశ్చిమ సైనిక పరిశీలక కేంద్రాల స్థాపనకు సంబంధించిన సూచనలను గురించి అట్లాంటిక్ కూటమి మండలితో చర్చించాలని పశ్చిమ జర్మనీ నిన్న వాషింగ్టన్‌లోని తమ రాయబారి ద్వారా అమెరికా అధికారులకు సూచించింది.

రష్యాతో సైనిక వ్యవహారాలకు సంబంధించిన ఏలాటి సంప్రదింపులు జరిపేటప్పా ముందుగా విధిగా ఈ కూటమి సభ్యులతో సమాలోచనలు జరిపాలనికూడా తాను అభిప్రాయపడుతున్నట్లు పశ్చిమజర్మనీ తెలియజేసింది.

నేపాల్‌లో నూతన సాంఘిక చట్టం

కుల లింగ వివక్షత లేకుండా సమాన హక్కులు

ఖాట్మాండూ, ఆగస్టు 18— నేపాల్ ప్రజలు 110 సంవత్సరాలుగా అనుభవిస్తున్న సాంఘికదాస్య బంధాలు నిన్నటితో విడిపోయాయి. నిన్నటి నుంచి నూతన సాంఘిక చట్టం అమలులోకి వచ్చింది. నిన్నటిరోజున "చరిత్రాత్మకమైన దాస్యబంధ విమోచనదినం"గా అధికార పూర్వకంగా గుర్తించారు.

వర్ణులకు సమానావకాశాలు, హక్కులు గల ఆధునిక సమాజాలలో ఇప్పుడు నేపాల్‌కూడా ఒకటి అయింది. నేపాల్‌లో నిన్నటినుంచి చట్టం దృష్టిలో అందరూ సమానులైనారు. రాజా మహేంద్ర ఈ నూతన సాంఘిక చట్టాన్ని ప్రవేశపెట్టారు.

నేపాల్ సమాజంలో ఇంతకాలం ఉన్నత వర్గమనీ, హీనవర్గమనీ భేదాలున్నాయి. జాతి కులలింగ భేదాలు ప్రాతిపదికగా విచక్షణ పాటిస్తూవచ్చారు. ఈ కొత్తచట్టం అమలులోకి రావడంతో ఈ భేదాలన్నీ సమసిపోయాయి. ఇప్పుడు సమాజమంతా ఒక్కటేనని ప్రకటించారు. ఈ చట్టం పేరు 'నయామల్కీఐన్'.

సాంఘిక చట్టంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చినందుకు రాజుకు కృతజ్ఞత తెలియజేస్తూ నేపాల్ జాతీయ పంచాయతీ (పార్లమెంటు) ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ నూతన చట్టం ప్రారంభోత్సవ సందర్భంగా నిన్న సమావేశాలు, ఊరేగింపులు జరిగాయి.

నేపాల్‌లో భూసంస్కరణలు కూడా ప్రవేశపెట్టారు. భూమిపై రైతులు హక్కును చట్టరీత్యా గుర్తించారు.

నూతన సాంఘిక చట్టాన్ని అనుసరించి స్త్రీలకు, పురుషులకు సమాన హక్కులు ఉంటాయి. బహుభార్యాత్వం శిక్షార్హమవుతుంది. బాల్యవివాహాలను నిషేధించారు. వితంతు వివాహం స్వేచ్ఛ ఉంటుంది. విడాకుల హక్కు ఉంటుంది. ఒకమతం నుంచి ఇంకొ మతంలోకి మారడం నేరమవుతుంది అట్టి మార్పును అధికారపూర్వకంగా గుర్తించరు.

అన్నిటికంటె పెద్ద నేరానికి విధించే శిక్ష 20 సంవత్సరాల కారాగారవాసం. వర్ణాంతర వివాహాలకు కూడా అనుమతి ఉంటుంది.

ఉపాధ్యాయ మార్గదర్శిని

చిత్తూరు, ఆగస్టు 18— శ్రీ బత్తల నరసయ్య (కార్యదర్శి, కేంద్రోపాధ్యాయ సంఘం రైల్వే కోడూరు, కడపజిల్లా) వ్రాసిన "ఉపాధ్యాయదర్శిని" మా కార్యాలయం చేరినది. ప్రాథమిక ఉపాధ్యాయులు కర్తవ్య నిర్వహణలో అనుసరించదగు అంశాలను తెలిపే పుస్తకం ప్రతి వెల రూపాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు
టెండరునోటీసు తేదీ పొడిగింపు

ఈ క్రింద ఉదహరించిన పనికి టెండర్లు తీసుకొను ఆఖరు తేదీ 30—7—1963 నుండి 30—8—1963 వరకు పొడిగించనైనది.

తదనుసారంగా టెండరు దస్తా పేజీల ఫారములు తేదీ 24—8—1963 నుండి 29—8—1963 వరకు ఆఫీసు సమయము లందు అమ్మబడును.

పనిపేరు.

1. ఖమ్మంజిల్లా — డోర్నకల్లునుండి రింగొల వరకు ఖమ్మం— ఇల్లెందు రోడ్డును కలుపుటకు రోడు నిర్మాణము (మట్టిపని మరియు, ఫార్మేషన్.)

కంట్రాక్టు సొమ్ము: రూ. 5,85,000—
టెండరు దస్తా పేజీల ఫారముల ఖరీదు: రూ. 25—50

తదితర నిబంధనలు పూర్వపు ప్రకటన ప్రకారముగానే యుండును.

ఇ. జి. కే. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్,
హనుమకొండ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు
టెండరునోటీసు తేదీ పొడిగింపు

ఈ క్రింద ఉదహరించిన పనికి టెండర్లు తీసుకొను ఆఖరు తేదీ 16—8—1963 నుండి 30—8—1963 వరకు పొడిగింపనైనది.

తదనుసారముగా టెండరు దస్తా పేజీల, ఫారములు తేదీ 24—8—1963 నుండి 29—8—1963 వరకు ఆఫీసు సమయము లందు అమ్మబడును.

పనిపేరు.

ఆదిలాబాదుజిల్లా, హైదరాబాదు చాందా రోడ్డు రెండవ సెక్షనుపై జనగామువద్ద తైరణి నదిపై వంతెన నిర్మాణము.

కంట్రాక్టు సొమ్ము: రూ.8,85,000—
టెండరు దస్తా పేజీల ఫారముల ఖరీదు: రూ. 47—94

టెండరుదార్లు తమ ఆల్టర్‌నేటు డిజైనులను (alternate design) కొటేషన్సుతో సహా యివ్వవలసి యుండును.

ఈ ఆల్టర్‌నేటు డిజైనులను అంగీకరించుట చేత అంగీకరింపకపోవుట, పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిలు సూపరింటెండెంటు యొక్క నిర్ణయమునుబట్టి వారి అభిప్రాయానుగుణ్యముగానుండును.

తదితర నిబంధనలు పూర్వపు ప్రకటన ప్రకారముగానే యుండును.

ఇ. జి. కే. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీయర్,
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్,
హనుమకొండ.

KTZ 1613 TEL

ఊరంతా కలకల్లాడుతూంది
ఈ సాలీవాని ఇల్లు చిన్నబోయింది-ఎందుకో?



"ఇది దీపావళి పండుగ ఎప్పుడూ జ్ఞాపకం ఉంచుకొంటాను ధన్యవాదాలు...."

కొఠారివారి నూలు

తయారుచేసినవారు
KS కొఠారి టెక్స్టైల్స్ లిమిటెడ్, కోయంబత్తూరు
ఆదోని స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ లిమిటెడ్, ఆదోని
మ్యానేజింగ్ ఏజెంట్లు: కొఠారి & సన్స్ (స్థాపితము 1918)

రేడియో

(బుధవారం, ఆగస్టు 21)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.
ఇంగ్లీషులో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని పురందరదాసు కీర్తనలు, ఎస్. వి. సత్యనారాయణ బృందం, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతము, 7—20 ఈమాసపుపాట, 7—25 వయొలిన్: నిలయవిద్వాంసులు, 7—45 సుబద్ధ సంగీత్, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి పాటలు ఎస్. గోవిందాచారి, బృందం, 8—30 జయలక్ష్మి సంతానం, మధ్యాహ్నం: 11—40 ఉన్నతపాఠశాలలకు, కార్యక్రమం—ప్రసంగం: సంతతరావు వెంకటరావు బృందగానం, నేటి పరిస్థితి, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1—00 మహిళాసమాజం—(స్త్రీల కార్యక్రమం, 1—30 రామ్‌నారాయణ్: సారంగి, 1—40 హి. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 కన్నడ శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 ఆడాన్ (పరాన్ వెంకటనాయక్ గణేశ్ జీ ప్రసంగం దయావంతి, గజల్స్ సగన్: ఎస్. ఎ. మహాదేకర్, 8—00 వాటిక (మద్రాసు నుండి రిలే), 8—45 వి. వసంత, సరళ, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—45 హిస్యనాటిక (ఉర్దూ), 10—15 పలూస్కర్ కీర్తనములు పండిట్ విష్ణు దిగంబర్ వర్ధంతి ప్రత్యేక కార్యక్రమం, 10—30 ఆం. వా., 10—35 పలూస్కర్ కీర్తనలు 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 జయలక్ష్మి సంతానం, 2—00 వాతావరణ సూచన, వయొలిన్: నిలయవిద్వాంసుడు సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయలక్ష్మి సంతానం, 9—25 విరామ సంగీతము, 9—45 సంగీతామృతం ఎస్. బాలచందర్: వీణ, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార సమాప్తి, 6—45 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—20 సుగంధరామన్, శకుంతలా రామన్, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12—10 భారతదేశం: చైనా భూతం రూపకం 12—20 గానమంజరి, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళాసమాజం (హైదరాబాదు నుండి రిలే), 1—30 సిల్క్ సంగీతం, 1—40 హి. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 బొమ్మరిల్లు పాటలు, వైతే వేదకుమారి, పాడిన బాలగేయాలు, 7—45 రణదుంధుభి, సంగీత రూపకం, 8—00 వాటిక (మద్రాసు నుండి రిలే), 8—40 వాద్య బృందము, 9—00 ఆం. వా., 9—25 పదమాల, 9—45 లలిత సంగీతం, బసవరాజు అప్పారావు గేయాలు, 10—00 సుంగధారామన్, శకుంతలా రామన్, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 లాల్గుడి కృష్ణన్, 8—00 పురందర గీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హి. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం: 5—30 మంగళం రామమూర్తి, 8—00 టి. ఎస్ వల్లీశన్ 8—45 వాద్య సంగీతము, 9—00 మధురై ఎస్. వైద్య రాధన్ (9—30 నుండి 10—30 వరకు కర్ణాటక్‌పై కూడా), 9—45 పి. కె. కుదురై: వాదస్వరం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఇంగ్లీషు), 6—50 కదంబం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 మధురై ఎస్. వైద్యనాథన్, 7—45 పుస్తక పరిచయం పి. రాధాకృష్ణశర్మ, 8—00 పెళ్ళిమావులు నాటిక, రచన: ముక్కామల కృష్ణమూర్తి, 8—30 మంగళం రామమూర్తి, 9—00 ఆం. వా., 10—00 పాశ్చాత్య సంగీతము, 10—30 ఆం. వా., 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

ప్రభుత్వ పరిశ్రమలలో మెరుగుగా పనిచేస్తున్నందుకు జాతీయ కాగితం-పత్రికల కాగితం కర్మాగారంకు రాష్ట్రపతి బహుమతి లభించింది. కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. కొఠారికి మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం బహుమతిని అందజేశారు



భాక్రా విద్యుదుత్పత్తి కేంద్రంలో 120 కిలోవాట్ల శక్తిగల ఐదవ విద్యుదుత్పత్తి యంత్రాన్ని నెలకొల్పడంలో రష్యా సహాయపడుతుంది. ఈ ఒప్పందంపై కేంద్ర ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వై. టి. షా, రష్యా రాయబార కార్యాలయంలో ఆర్థిక సలహాదారు శ్రీ వి. ఎస్. రోమనోవ్ సంతకాలు చేశారు

బొంబాయి ఆంధ్ర విద్యాసంస్థ

ఆంధ్ర ప్రభుత్వ సహాయంపట్ల ఆశాభంగం

బొంబాయి, ఆగస్టు 18—ఆంధ్ర విద్యా సమితి, ఆది విద్యాపీఠం స్థాపించి ఈ ఆగస్టు 15 నాటికి 20 ఏండ్లు నిండినవి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ డి. వి. కె. రాజు (కాంగ్రెస్—ఇంటక్ నేత) పతాకావిష్కరణ చేశారు. బాలబాలికలు జాతీయ గేయాలు పాడారు. అతిథులకు పిల్లలకు 'టాఫీలు' పంచిపెట్టడంతో పాఠశాలలో పెద్ద పండుగ కార్యక్రమం ముగిసింది.

ఆ తర్వాత వార్షికోత్సవ సభకు శ్రీ బుర్రా వెంకటప్పయ్య (కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ) అధ్యక్షత వహించారు. శ్రీ వి. ఆర్. స్వామి, శ్రీ ఎ. ఎస్. మూర్తి, శ్రీ ఎస్. ఎం. వై. శాస్త్రి వేదిక నలంకరించారు.

ఆంధ్ర విద్యా సమితి కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు తమ నివేదికలో ఇట్లా వివరించారు: "ఈ పాఠశాలను 1943 ఆగస్టు 15న శ్రావణ పౌర్ణమి దినాన, ఒక ఉపాధ్యాయుడు పదుగురు విద్యార్థులతో ప్రారంభించడం జరిగింది. నేడు సుమారు తొమ్మిది వందల మంది బాలబాలికలు, ముప్పై మంది ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు ఉన్నారు. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలలో మా పాఠశాల ఉన్నత స్థానం ఆక్రమించుకొన్నది. ఉపాధ్యాయులు ప్రతిభావంతులైన బోధనాశక్తి గలవారు. శ్రీమతి కృష్ణవేణి శిక్షణ ఉపాధ్యాయబృందం ప్రశంసనీయం. భవన నిర్మాణమే ముఖ్యోద్దేశం. దీనికై ధనార్జన కర్తవ్యం.

పెనుకాలం, వర్షాకాలం అంతా ఈ పాఠశాల నడుస్తున్నాయి. ఒకసారి ఎంత వ్యయమైనా సరే బొంబాయి ఆంధ్రుల విద్యాసంస్థ అగ్రశ్రేణిలో నిలువవలసి ఉంది. ఇంకా ఒక భవనాన్ని నిర్మించి వారికి కావలసిన వసతి సమకూర్చి కల్పించినట్లయితే బాగుంటుంది. భవన నిర్మాణానికై నగరంలో ఆంధ్రులందరికీ అనువైన స్థలం 'వడాలా'లో బొంబాయి పురపాలక సంఘం ఒక ఎకరాన్ని ఇచ్చింది. బొంబాయి వంటి మహానగరంలో ఇంతటి స్థలాన్ని సంపాదించడం ఎంతో దుస్సాధ్యం. అంతేకాకుండా భవన నిర్మాణానికై ఇప్పటికే సుమారు ఆరవై వేల రూపాయల విరాళాలు పాఠశాల నిర్వహణలో స్పష్టంగా కోరి సంపాదించాము. తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయంతో ఈ పాఠశాలను నడిపించుకుని ఉన్నాము. ఈ సంవత్సరం అక్టోబరు నెల రెండవ తేదీన భవన శంకుస్థాపన చేసేందుకు రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ అంగీకరించారు. ఆ తేదీలోగా ఆవసర ధనార్జనకై ఏర్పాట్లు చేస్తున్నాము. చాలావరకు సఫలీకృతులమవుతున్నాము."

సభాధ్యక్షుడు శ్రీ రాజగోపాల స్వామి ఇట్లా ప్రసంగించారు:—ఈ రోజునే దిన పత్రికలలో 'ఆంధ్రప్రదేశ ప్రభుత్వం బొంబాయి ఆంధ్ర పాఠశాల భవన నిర్మాణ నిమిత్తం ఒక్క దమ్మిడీ కూడా ఇవ్వలేదని' చదివాము. ప్రత్యేక శ్రద్ధను ఆంధ్ర ప్రభుత్వం కనపరుస్తున్నదేమోనని మేము ఎంతో ఆశపెట్టుకున్నాము, నిరాశ చెందాము. మా పాఠశాలకు పూర్తి సహకారం లభిస్తుందని ఆశించాము. ఇంకనైనా ఆంధ్ర ప్రభుత్వం ఈ విద్యాలయ నిర్మాణానికి సహకరించి కొంతగానో ఉపయోగపడుతుంది. శ్రీ ఎస్. ఎం. వై. శాస్త్రి ఈ కృషిలో శ్లాఘనీయులు. ఇరవై ఏండ్లక్రితం పాఠశాలను నెలకొల్పేందుకై ఆయన పడ్డశ్రమ, ఆ కార్యాచరణ నిర్వహణ దోహదించిన పెద్దలు ప్రశంసనీయులు.

సభకు హాజరైన వారిలో శ్రీ డి. యల్. రావు, శ్రీ గోపాలరావు, శ్రీ వి. వి. సత్యనారాయణ ప్రభృతులు పలువురు ఉన్నారు.

స్వాతంత్ర్య పరిరక్షణకు త్యాగాలు చేయాలి

శ్రీ కల్లూరి సుబ్బారావు హితవు

అనంతపురం, ఆగస్టు 18—ప్రస్తుత చైనా దురాక్రమణ ఫలితంగా దేశ రాజకీయ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకునే నిమిత్తం ప్రజలు ఏలాటి త్యాగానికైనా వెనుదీయరాదని భారతసేవక సమాజంలాంటి సంస్థలు దేశంలో ఐకమత్యం కలిగించడానికి అంకితమై కృషి చేయాలని రాయలసీమ భారత సేవక సమాజ అధ్యక్షుడు శ్రీ కల్లూరి సుబ్బారావు ఉపన్యాసం చేశారు. నిన్న అనంతపురంలో భారత సేవక సమాజ 12వ వార్షికోత్సవం జరిగింది. శ్రీ పి. హనుమంతప్ప అధ్యక్షత వహించారు. దేశం అన్ని రంగాలలోనూ మెరుగ్గా అభివృద్ధి చెందే నిమిత్తం భారతసేవక సమాజ కార్యక్రమాలను ఆనాటి నుండి శ్రీయుతులు ఇ. ఓబయ్య, పి. శేషురెడ్డి, సేతురామారావ్ తదితరులు ఉపన్యసించారు.

ఉదయం భారతసేవక సమాజ చేతి పటాలను ఒకే రోజున 12 ఇటుక బట్టీలలో పూర్తి చేయడం ఉత్సవించారు. ఈ ఉత్సవంలో 2వేలమంది భారత సేవక సమాజ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంలో కార్యకర్తల సమావేశంకూడా జరిగింది. (ప. వి.)

గోవాలో పారిశ్రామిక అభివృద్ధి అవకాశం

పాంజిం, ఆగస్టు 18—గోవాలో పారిశ్రామిక అవకాశాలను పరిశీలించిన జాతీయ ఆర్థిక పరిశోధక సంఘం వారు 1975లోగా గోవాలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పరిశ్రమలపై రు 650 కోట్లు పెట్టుబడి పెట్టగల అవకాశం ఉన్నట్లు ప్రకటించారు.

గోవా ప్రభుత్వం దాదాపు 400 కుటీర, లఘుపరిశ్రమల నెలకొల్పేందుకు ఆమోదించి ఉన్నట్లు, గోవా కార్మికశాఖ కార్యదర్శి శ్రీ వి. వి. గోకేల్ వెల్లడించారు. 1966 లో గ్రామ అభివృద్ధి పరిశ్రమల యూనిట్ ఫాక్టరీని కూడా రు 20 లక్షల పెట్టుబడితో కేంద్ర ప్రభుత్వం స్థాపించనున్నట్లు కూడ వీరు తెలిపారు.

ఇరాన్‌లో తిరుగుబాటు నాయకులకు మరణశిక్ష

టెహరాన్, ఆగస్టు 18— గత జూన్ నెలలో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటులకు నాయకత్వం వహించారన్న నేరవిచారణ మొన్నరాత్రి ఇక్కడికి సైనిక న్యాయస్థానంలో ఆయుధంతో మరణశిక్ష విధించడం జరిగింది.

మొత్తం 17 మందిపై నేరారోపణ చేయగా ఒకరిని మాత్రం నిర్దోషిగా వదిలిపెట్టారు. మిగిలిన వారిలో మరణశిక్ష పొందినఅయిదు మరుకాక ఇంకొక వ్యక్తికి యావజ్జీవ శిక్షను, పదిమందికి ఆరు నుండి 15 ఏళ్ల వరకూగల వివిధ రకాల శిక్షలను విధించడం జరిగింది.

బ్రస్సెల్స్ హోటల్లో బాంబుల ప్రేలుడు

20 మంది కాంగో జాతీయులకు గాయాలు

(బ్రస్సెల్స్), ఆగస్టు 18—నిన్న ఇక్కడ కాంగో జాతీయులు తరచుగా వెళ్ళే ఒక హోటలులో రెండు బాంబులు ప్రేలి దాదాపు 20 మంది గాయపడడం జరిగింది.

ఈ బాంబులను బయటినుండి ఎవరో లోపలికి విసిరివేశారు. హోటలు యజమానినీ, అతని భార్యనూ పోలీసులు అరెస్టు చేశారు.

ఈ సంఘటనకు రాజకీయాలతో సంబంధం ఉన్నదని ఇక్కడి కాంగో రాయబారి ఆరోపించారు.

రాష్ట్రంలో గాజు సరకుల తయారీకి కేంద్రమైసెన్సు

హైదరాబాదు, ఆగస్టు 18—రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి స్థాపించ తలపెట్టిన కర్మాగారానికి కేంద్రం లైసెన్సు మంజూరు చేసింది. ఇందులో గాజుపలకలు, బుడ్లు, గాజు గొట్టాలు, గాజు అలమరాలు తయారు కాగలవు. ఇవికాక ఇతర గాజు సరకులు కూడా ఉత్పత్తి చేస్తారు.

ఈ కర్మాగారాన్ని విదేశీ సాంకేతిక సహాయంతో నిర్మించదలచుకొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉదారంగా ధన సహాయం చేయాలని నిర్ణయించుకొన్నది.

మాస్కోలో భారత ప్రదర్శన ఫలవంతం

రష్యన్ల అపూర్వ ఆదరణ: పెక్కు వాణిజ్య ఒప్పందాలు

మాస్కో, ఆగస్టు 19—

కొత్తగా కుదిరిన పెక్కు వాణిజ్య ఒడంబడికల దృష్ట్యానూ, రష్యా ప్రజల అపూర్వమైన ఆదరణ దృష్ట్యానూ మాస్కోలో భారత జాతీయ ప్రదర్శన అమోఘంగా సఫలవంతమయినదని మాస్కోలోని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి తెలిపారు.

భారత ప్రదర్శన నిన్నటితో ముగిసింది. చివరిరోజున తిరిగి చాలామంది రష్యన్లు ప్రదర్శనను చూశారు. వీరితోసహా భారత ప్రదర్శనను మొత్తం 20 లక్షలమంది సందర్శించినట్లు, మాస్కోలో ఇంతవరకూ ఏ విదేశీ ప్రదర్శనను కూడా ఇంతమంది చూడలేదు.

భారతదేశం నూలు వస్త్రాలు, పాదరక్షలు, వజ్రాలు, శస్త్ర చికిత్స పరికరాలు సరఫరా చేయడానికై ఉభయదేశాల మధ్య కటేసిన కుదిరిన వాణిజ్య ఒడంబడిక కాక కొత్తగా నిన్న పెక్కు ఒడంబడికలపై సంతకాలు జరిగాయి.

అదనంగా రు. 250 లక్షల తేయాకుకు బేరం

కటేసిరి ఒప్పందం క్రింద రష్యా కొనుక్కోడానికి అంగీకరించిన తేయాకుకాక అదనంగా మరి రు. 250 లక్షల విలువగల తేయాకు కొనుక్కోటానికి రష్యా ఉద్యోగులు సూచించారు.

ప్రదర్శనలో ఇండియన్ టీబోర్డు తేయాకును ప్రదర్శించడంలో అవలంబించిన కళాత్మకమైన విధానాలకు ఇది ఒక పెద్ద విజయం. ఈ తేయాకు "భారత—రష్యా మైత్రి చిహ్నం" అనే టీబోర్డు వినాదం మాస్కో వాసుల హృదయాలను కట్టివేసుకొన్నది.

భారతదేశంలో తయారయిన వివిధరకాల వస్త్రాలు 10 లక్షల మీటర్లు, చేనేతవాళ్ళ 140 వేల దుస్తులు మొత్తం రూ. 20 లక్షల విలువగలవి కొనడానికి కూడా రష్యా ఉద్యోగులు అంగీకరించారు.

మరి రూ. 14 లక్షల విలువగల 10 లక్షల మీటర్ల నూలు వస్త్రాల కొనుగోలుకై సంప్రదింపులు జరుగుతున్నాయి. ఒప్పందం త్వరలోనే కుదరవచ్చును.

ఈ సంవత్సరం రూ. 16 వేల విలువగల 50 వేల జతల పాదరక్షల సరఫరా చేయడానికి మరొక ఒప్పందం కుదిరింది. 1964లో మరి కొన్ని పాదరక్షల సరఫరా విషయమై సంప్రదింపులు జరుగుతున్నాయి.

రూ. 450 వేల విలువగల రత్నాలు కొనడానికి కూడా రష్యా ఒప్పుకొన్నది.

శస్త్ర చికిత్స పరికరాలు

సోవియట్ యూనియన్ శస్త్ర చికిత్సా సామగ్రి ఉత్పత్తి సంస్థ ప్రదర్శనలో పెట్టిన శస్త్ర చికిత్సా పరికరాలు, బల్లల శస్త్ర చికిత్స మండలంలో ఉపయోగించే దీపాలు మొదలయిన పరికరాలన్నింటినీ అంతటినీ రష్యా కొనుక్కొన్నది.

భారతీయ శస్త్ర చికిత్స సామగ్రికి ఇంకా పెద్ద బేరం వస్తుందని విశ్వాసం. రష్యాకు ఎగుమతులలో ఇది పూర్తిగా కొత్తది.

భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థద్వారా ఈ సరుకు లన్నింటినీ రష్యాకు సరఫరా చేయడం జరుగుతుంది.

హంగరీ, యుగోస్లేవియా, జర్మనీలలో కూడా భారతీయ నూలు వస్త్రాలకు పెద్ద గిరాకీ ఉన్నదని. ఆదేశాలకు భారత ప్రతినిధివర్గాన్ని తీసుకువెళ్ళిన భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థ మేనేజర్ శ్రీ పి. డి. కోమార్ తెలిపారు. శ్రీ కోమార్ మొన్ననే ఇక్కడకు (మాస్కో) తిరిగి వచ్చారు.

రష్యా దుకాణాలలో భారతదేశ వస్తువులు

హిందూస్థాన్ సమాచార సంస్థద్వారా శ్రీ ఆర్. కె. ఖన్నా వ్రాస్తున్నారు:

"మాస్కోలో జరుగుతున్న భారత జాతీయ ప్రదర్శనలో ప్రదర్శించబడిన అనేక వస్తువులు త్వరలోనే సోవియట్ దుకాణాలలో లభిస్తాయి. సోవియట్ భారత దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడంలో యీ ప్రదర్శనం గురుతర పాత్ర నిర్వహిస్తున్నది.

"భారతీయ వాణిజ్యవర్గాలలో చాల మందికి సోవియట్ దేశంతో వ్యాపారం పెంపొందించుకోవాలనే ఆసక్తి బాగా వున్నది. 850 భారతీయ వాణిజ్య, పారిశ్రామిక సంస్థలనుండి దాదాపు 150 మంది ప్రతినిధులు యీ ప్రదర్శనానికి వచ్చారు. సోవియట్ విదేశ వాణిజ్య సంస్థలు యీ ప్రదర్శనంలో ఒక వాణిజ్య కార్యాలయాన్ని ఏర్పాటు చేశాయి. ఇది వ్యాపార సంప్రదింపులకూ ఒప్పందాలకూ కేంద్రమయింది."

"ఈ ప్రదర్శన మొదలైన తొలిరోజులలోనే భారతదేశంనుండి 2,010,000 రూపాయల విలువగల సిగరెట్లు, పాదరక్షలు కొనడానికి ఒప్పందాలు జరిగాయి. ఇప్పటికి, 4,000,000 రూపాయల విలువగల ఉన్ని బట్టలు, అల్లిన వస్తువులు, కుటీర శిల్పాలు మొదలైన భారతీయ వస్తువులను కొనడానికి ఒడంబడికలు జరిగాయి. ఇంకాసంప్రదింపులు జరుగుతున్నాయి. మరికొన్ని ఒప్పందాలు జరగవచ్చును.

"భారతీయ కంపెనీలు సోవియట్ యంత్రాల పట్ల ప్రత్యేకమైన పరిశీలనాసక్తి చాల ఆసక్తి చూపుతున్నాయి. సోవియట్ రోలింగ్ యంత్ర సామగ్రిని, జనరేటర్లు యంత్రాలను కొనడానికి ఇప్పుడు సంప్రదింపులు జరుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం మోహన్‌లాల్ అండ్ కంపెనీ సోవియట్ యంత్రాల కొనుగోలుకై ఒప్పందం చేసుకొంది. ఇంజనీరింగు, మాస పరిశీలన, లోహ పరిశ్రమ తదితర ప్రధాన రంగాలలో సోవియట్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఉత్పత్తి పద్ధతులను ఉపయోగించడానికి సోవియట్ వాణిజ్య సంఘం భారతదేశానికి లైసెన్సులను అమ్మడానికి సిద్ధంగా వుంది.

"మాస్కోలో భారత జాతీయ ప్రదర్శనం భారతదేశ జీవితాన్ని సోవియట్ ప్రజలు తెలుసుకోడానికి మాత్రమేకాకుండ సోవియట్‌దేశంలో భారతీయ వస్తువులకు గల గిరాకీని గుర్తించి భారతీయ వర్తకవ్యాపార ప్రముఖులు స్వయంగా చూసుకోడానికి కూడా మంచి అవకాశమిచ్చింది.

"వాణిజ్యమంత్రి మనూభాయిషాతో సహా భారతీయ వాణిజ్య ప్రముఖులు, భారతీయ ఎగుమతి వస్తువుల వాణిజ్యాన్ని పెంచడానికి సోవియట్ ప్రభుత్వంతో సంబంధాలు చాల ఉపయోగపడ్డాయని నొక్కి చెప్పారు. వివిధ భారతీయ సంస్థలతో ఎగుమతి వస్తువుల ఒప్పందాలు చేయబడతాయనీ, వాటి సోవియట్ ప్రభుత్వం తప్పక ఆహ్వానిస్తుందనీ శ్రీ మనూభాయ్ షా చెప్పారు".

సోవియట్ భారతీయ వాణిజ్య ప్రతినిధుల సమావేశాలు ఉభయదేశాల ప్రజల మైత్రి సామరస్యాలను మరింత పటుతరం చేస్తాయన్నది నిస్సందేహం.

సంగమంగలం రేణుకాలయం

శ్రీ రాజవేలు మొదలియారుచే మరామతులకు విరాళం

నెల్లూరు, ఆగస్టు 17—సంగమంగలం పల్లెవంలో కొండపైన ఉన్న శ్రీ రేణుకాంబ దేవాలయం ముందు భాగంలోని మండపాన్ని, గుడి దగ్గరనుంచి బెంగుళూరు—మద్రాసు రోడ్డుకు రోడ్డును వేయటానికి శ్రీ ఎస్. వి. రాజవేలు మొదలియారు (బెంగుళూరు) పూనుకున్నారు. పనిని ఇదివరకే ప్రారంభించారు. స్వాతంత్ర్య దినోత్సవనాడు నెల్లూరు, సంగమంగలం, గొల్లపాలెం మిట్ట ప్రజలు వారి సమక్షంలో హాజరుకొని వారి విద్యుత్ బల్బుతో గుడికి కావలసినదాన్ని గొల్లపాలెం మిట్ట గుట్టపైనుండి గుడివద్దకు ఉదయం నుంచి సాయంత్రం వరకూ చేర్చారు. మిగిలిన వారు రోడ్డు పని చేసినారు. సంగమంగలం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఇ. నీలకంఠ రెడ్డి ఈ పనిలో ఆసక్తి వహించారు. శ్రీ రాజవేలు మొదలియారు, ప్రాంతీయ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

విజయవాడలో క్షేత్రయ్య శతవార్షికోత్సవాలు

విజయవాడ, ఆగస్టు 17—విజయవాడలో మొన్న జరిగిన క్షేత్రయ్య శత వార్షికోత్సవాల సందర్భంగా శ్రీ క్షేత్రయ్య పటాన్ని పురవీధుల గుండా ఊరేగించారు. శ్రీ క్షేత్రయ్య చిత్రపటానికి సహా వనామార్చన కూడా చేశారు.

ఈ ఉత్సవాలను జరిపించటానికి ప్రత్యేకంగా ఒక పెద్ద పందిరి వేయించారు. ప్రారంభ సమావేశాలకు శ్రీ నోరి నరసింహశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ బందా కనకలింగేశ్వరరావు స్వాగతం చెప్పారు. క్షేత్రయ్య పదాలపై శ్రీ బి. రజనీకాంతరావు, శ్రీమతి కె. తాయారమ్మ, కుమారి వింజమూరి లక్ష్మి ఉపన్యసించారు.

ఆ తర్వాత క్షేత్రయ్య పదాలపై పెద్దఎత్తున చర్చలు సాగినవి. అకాడమీ కార్యదర్శి శ్రీ వసల సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ ప్రాంతంలో సాలీనా క్షేత్రయ్య వర్ధంతి ఉత్సవాలు చేయాలని వా రన్నారు. చర్చలలో శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ, శ్రీ ఎస్. రాజశేఖరం, శ్రీ ఇ. వెంకటరమణయ్య, శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ కందుకూరి రామభద్రరావు, శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఈ వర్ధంతి ఉత్సవాలను సాలీనా కూచిపూడి పంచాయతీలో జరుపవచ్చునని, సంగీత అకాడమీవారు కొంత ధన సహాయం చేయాలని సమితి అధ్యక్షుడు శ్రీ మండవ వెంకటేశ్వరరావు కోరారు.

ఈ ఉత్సవాలలో పాల్గొన్న ప్రముఖులందరికీ అకాడమీవారు శాలువలు సమర్పిస్తూ సత్కరించారు.

మాస్కోలో భారత ప్రదర్శన: 10 లక్షలమంది సందర్శన

మాస్కో, ఆగస్టు 18—ఇక్కడ ఏర్పాటు చేసిన భారత ప్రదర్శనను ఇప్పటికే 10 లక్షల మందికిపైగా ప్రజలు సందర్శించారని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించినది.

రష్యా వాణిజ్య మండలి నిన్న ఒక విందు ఏర్పాటు చేసినది. భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ రష్యా వాణిజ్యశాఖ మంత్రులు ముగ్గురు హాజరయినారు.

రైల్వేస్టేషన్ మాస్టర్ల సమావేశం

మొరాదాబాద్, ఆగస్టు 18— అఖిల భారత స్టేషన్‌మాస్టర్లు, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్ల సమావేశం హరిద్వార్‌లో సెప్టెంబరు 14,15 తేదీలలో జరుగుతుంది.

వేతనాలు, ఇంటి అద్దెలు, కాలిబ్ అలవెన్స్ తదితర విషయాలపై చర్చిస్తారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. బి. వాజపేయి అధ్యక్షత వహిస్తారు.

సంగ్రహ ప్రకటనలు

ఫొటోగ్రాఫి

అన్ని సైజుల కొత్త కెమెరాలు బెల్టులకు కెమెరా మరమ్మత్తులకు వ్రాయండి—
Velson Camera,
19, Rundalls Road, Madras-7.

టెండరు నోటీసు

గుంటూరు మునిసిపాలిటి
T. No. 6/63-64, E4,
dated 14-8-63.

మునిసిపల్ ఆఫీసు బిల్డింగుకు ఎలక్ట్రిఫికేషన్ నిమిత్తం సీల్డు టెండరు 29—8—63 మ. 3 గం. వరకు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుచే తీసుకొనబడి అదేరోజు సా. 4 గం.కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును.

టెండరు షెడ్యూల్సు మునిసిపల్ ట్రెజరీలో రు. 10—20 న.పై. చెల్లించి, 28—8—63 సా. 5—00 గం. వరకు ఆఫీసు వేళలలో మునిసిపల్ ఇంజనీరు ఆఫీసు నుంచి పొందవచ్చును.

టెండర్లు అంగీకరించు అధారిటీ, కౌన్సిల్ ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని ఎట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు హక్కు కలిగి ఉండును.

ఎస్టిమేటు మొత్తం రు. 21,000—
ధరావతు టెండరు డిపాజిట్ రు. 1050—

నేం అంతస్తు పని, ఆర్డరు యివ్వబడిన 15 రోజులలోగా పూర్తి చేయవలెను. మొదటి అంతస్తుకు సంబంధించిన వైరింగు మొదటి అంతస్తు నిర్మాణం పూర్తి అయిన వెంటనే పూనుకొని, మొదలుపెట్టిన తేదినుంచి 15 రోజులలో పూర్తి చేయవలెను.

సి. వి. వరుదు.
మునిసిపల్ ఇంజనీర్ అండ్ కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్ (ఇన్‌చార్జి)

వ్యాపార ప్రకటన

కుటీర పరిశ్రమలలో రు. 500/— లు పెట్టుబడిచేసి నెలకు రు. 300/— లు మొదలు రు. 400/— లు వరకు సంపాదించండి. ఉచిత వివరములకు:
INDUSCO (C) BOX 1853, DELHI-6.

నోటీసు

ఎలెక్ట్రికల్స్ (మద్రాసు) లిమిటెడ్
(వాలంటరీ లిక్విడేషనులో)
సి/24, శ్రీరాంనగర్, కాకినాడ.

ఇందుమూలమున తెలియపరచునది యేమనగా కంపెనీ తాలూకు దిగువ మీటింగులు కాకినాడ, సి/24 శ్రీరాంనగరు, కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు వద్ద, 7—9—63 తేదీన, ఆయా మీటింగుల యెదుట తెలిపిన వేళలలో జరుపబడును.

1. కంపెనీ క్రెడిటర్ల మీటింగు ఉ. 11 గం.కు
2. కంట్రిబ్యూటరీల మీటింగు మ.12 గం. కు

పై రెండు మీటింగులు '56 ఇండియన్ కంపెనీస్ ఆక్టు 508 సెక్షన్ క్రింద, 17—6—62 నుంచి 16—6—63 వరకు లిక్విడేటరు స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంటు పరిశీలించి, ఆమోదించుటకును, లిక్విడేటరుచే ప్రవేశపెట్టబడు ఏదైనా యితర స్టేటుమెంటులుగాని రిపోర్టులుగాని పరిశీలించుటకును సమావేశ పరుపబడుతున్నవి.

3. కంట్రిబ్యూటరీల తుది సమావేశము మ. 1గం
4. కంపెనీ క్రెడిటర్ల తుది సమావేశము మ. 2 గం.

పై మీటింగులు '56 ఇండియన్ కంపెనీస్ ఆక్టు 509 సెక్షన్ క్రింద, లిక్విడేటరుచే దాఖలు చేయబడిన రిపోర్టున్ను '59 కంపెనీస్ (కోర్టు) రూల్సు 156, 159 ఫారములలో ఫైనల్ స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంటున్ను, పరిశీలించుటకు సమావేశ పరుపబడుతున్నవి.

కాకినాడ, కే. ఎస్. ప్రకాశరావు,
2—8—63. లిక్విడేటరు.

నోటు:హాజరగుటకు అర్హతగల మెంబరు ఒక ప్రాక్సీని నియమించవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ మెంబరై వుండవలసినం లేదు.

టెండర్లు

గూడూరు మునిసిపల్ కమీషనరుచేగాని లేకవారిచే అనుమతి పొందబడినవారిచేగాని ఈ దిగువ సుదహరింపబడిన సరుకులకు సీల్డుచేసిన టెండర్లు 30—8—63 తేది మధ్యాహ్నము 3 గం. వరకు తీసుకొనబడును. టెండరుదారులు డిపాజిట్టును కట్టి టెండరును పంపుకోనవలెను. వివరములను ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1. కూరగాయల మార్కెట్టుకుగాను కొట్టు కట్టుట. ఎస్టిమేటు రూ. 15,000/— డిపాజిట్టు మొత్తం రూ. 750/—
2. సిమెంటుతో తయారు చేయబడిన చెత్తతొట్టు ఎస్టిమేటు రూ. 1,750/— డిపాజిట్టు మొత్తం రూ. 90/— 3'Dia. × 3'H.T. సైజుగలవాటిని సప్లై చేయుట.

వై. వెంకటరమణారెడ్డి,
కమీషనరు.
గూడూరు మునిసిపాలిటి 16—8—63.

ప్రకటన

ది కృష్ణా మర్కంటయిల్ రైస్ ఫ్యాక్టరీ లిమిటెడ్, గుంటూరు.

ఇందు మూలముగా సమస్తమైన వారికి తెలియచేయుట యేమనగా కంపెనీ వ్యవహారములు వ్యవహరించుటకు శ్రీ మిట్టపల్లి వెంకట కోటయ్యగారిని మేనేజింగు డైరెక్టరుగ తిరిగి యెన్నుకొనుటమూ (రీ—అప్పాయింట్) వారికి నెలకు రు. 360— రెమ్యూనరేషన్ యిచ్చుటకు కంపెనీ డైరెక్టర్లు 8—9—1962 తేదీన తీర్మానించినారు. యీ సందర్భమున సెంట్రల్ గవర్నమెంటువారి ఆమోదము నిమిత్తము దరఖాస్తు చేయడమైనది.

ది క్రిష్ణా మర్కంటయిల్ రైసు ఫ్యాక్టరీ లిమిటెడ్‌వార్కి గాను.
మిట్టపల్లి వెంకట కోటయ్య.

కావలెను

పూర్ణానంద విలాస్ ధర్మసత్రంకు కోర్టు వ్యవహారములు, అక్కౌంట్సు తెలిసిన గుమాస్తా కావలెను. వివరములకు:
కొత్త సుబ్బారావు, మేనేజింగ్ ట్రస్టీ,
పూర్ణానందంపేట, విజయవాడ—3

ఉబ్బసంమందు

రిజిష్టర్డు చిత్రకూట కొండ మూలిక 3—9—63 పూర్ణిమనాడు సాంప్రదాయ క్రమంతో తీసికొంటే ఉబ్బసం, రొమ్మునొప్పి, దగ్గు, పూసిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి:
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

అమ్మకము

సత్తెనపల్లి తాలూకా వెప్పవారిపాడు గ్రామములో సర్వే నెం: 133 భూమిలో సుమారు 6 ఎకరముల నారింజతోట, బావి, తదితర ఫల వృక్షములు (అనగా నారింజ, దబ్బ, నిమ్మ బత్తాయి, కమల వృక్షములు వగైరా) అమ్మబడును. కావలసినవారు శ్రీ జె. వి. పి. కుటుంబరావు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ యిండియా లిమిటెడ్, విజయవాడ—1, వారికి వ్రాసి వివరములు తెలుసుకొనవచ్చును.

కనిపించుటలేదు

పిల్లవానిపేరు పిచ్చిరెడ్డి, తండ్రి నారాయణ రెడ్డి, వయస్సు నెం. 13. గ్రామం పాములపాడు మోనలు కాల్చినమచ్చవుంది. యింటివద్ద కోపగించి 22 రోజుల క్రింద వెళ్ళిపోయినాడు. ఆచూకీ తెలిసినవారు దిగువ అడ్రసుకు తెలియచేయ ప్రార్థన.

పాదూరు నారాయణరెడ్డి.
పి. ఓ. పాములపల్లి, తాలూకా వల్లగొండ. వి. పి.

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్ రాఫిల్

గడువు పొడిగింపు

ముగింపు తేది :	31 డిసెంబరు 63
డ్రా తేది :	15 ఫిబ్రవరి 64

రు. 25,000/— రు. 10,000/— రు. 5,000/— ఇంకను 185 ఇతర రొక్కం బహుమతులు.

టిక్కెట్లు ఎక్జిబిషన్ (గ్రౌండు), హైదరాబాద్‌లోను, అన్ని పంచాయతి ఆఫీసులలోను దొరకును.

చిన్న పరిశ్రమదారులకు శిక్షణసౌకర్యాలు

చిన్న పరిశ్రమదారులకు, వారికి పనితో నియమించబడినవారికి 1963 అక్టోబరు 1 వ తేదీ నుండి ఈ క్రింది వృత్తులలో, వాటి ఎదురుగా సూచింపబడిన స్థలాలలో ఉచితముగా శిక్షణ కోర్సులు ప్రారంభింపబడును.

మెషిన్ షాప్	ఎక్స్టెన్షన్ సెంటర్, సనత్‌నగర్
ఎలెక్ట్రో ప్లేటింగ్	ఎక్స్టెన్షన్ సెంటర్, సనత్‌నగర్
హీట్ ట్రీట్‌మెంట్	ఎక్స్టెన్షన్ సెంటర్, సనత్‌నగర్
మెషిన్ షాప్	ఎక్స్టెన్షన్ సెంటర్, విజయవాడ
ఫౌండ్రి	ఎక్స్టెన్షన్ సెంటర్, విజయవాడ
గాజు పూసలు, ప్లాస్టిక్ పూసలు	ఎక్స్టెన్షన్ సెంటర్, సామర్లకోట

ఎన్నుకొనబడిన అభ్యర్థులకు నెలకు 40 రూపాయల చొప్పున స్టైపెండ్ ఇవ్వబడుతుంది.

నిర్ణీత ఫారములపై దరఖాస్తులు తాము పనిచేస్తున్న సంస్థ ద్వారా పంపవలెను. 1963 సెప్టెంబరు 15 వ తేదీ లోపుగా చేరాలి.

దరఖాస్తు ఫారములు, ఇతర వివరములు ఈ క్రింద సంతకందారుని వద్ద నుండి పొందవచ్చును.

డైరెక్టర్,
స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్
79, అజామాబాద్,
హైదరాబాద్.

DA-63/205

క్లియర్‌టోన్ ఎలెక్ట్రిక్ స్టోరేజ్ వాటర్ హీటర్
Kleertone
మీ యింట్లో ఎల్లప్పుడూ వేడి నీళ్ల సదుపాయమునకు దివ్యమైనది!



మీ యింట్లో ఒక క్లియర్‌టోన్ ఎలెక్ట్రిక్ స్టోరేజ్ వాటర్ హీటరు ఉంచే ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడ కావాలంటే అక్కడ వేడి నీళ్లు లభిస్తాయి.
- అమర్చుకొనుట తేలిక
- కరెంటు ఖర్చు తక్కువ
- దానంతట అదే పనిచేస్తుంది
- థెర్మోస్టాట్ కంట్రోలు ఉండుట వలన కరెంటు ఖర్చు పొదుపు అగును
- పైలెట్ ల్యాంప్ ఇండికేటరు కలదు
- ప్రెషర్ టైప్ మరియు నాన్-ప్రెషర్ టైప్ రకములని కలవు

క్లియర్‌టోన్ మరియు నేషనల్-ఎక్కో-రేడియో డీలర్లవద్ద లభిస్తోంది. ఇంకా యీ క్రింది వారివద్ద కూడా లభిస్తోంది:

GRA
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
3092/1-2, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు.
టెలిఫోన్ నెం. 74443.

5 గాలనుల నుండి 20 గాలనుల వరకు 7 మోడలులు కలవు. అందమైన, తెల్లని ఓవెన్-బేక్డ్ ఎనామిల్ మెరుగు కలదు.
రు. 365/- నుండి
రు. 710/- వరకు
(స్థానిక పన్నులు అదనము)



మదురై వద్ద నారాయణపురంలో శుక్రవారంనాడు ప్రారంభించిన విద్వత్ సదస్సులో శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి ప్రారంభోపన్యాస మిచ్చారు

చాందా జిల్లాలో వరదల తగ్గుముఖం

నాగపూర్, ఆగస్టు 18—నిన్న రాత్రినుంచి వర్షాలు నిలిచిపోవడంతో చాందా జిల్లాలో బరాయి, జార్‌పత్ నదుల నీటిమట్టాలు తగ్గిపోయాయి. చాందా పట్టణంలో నాలుగింట మూడు వంతుల ప్రాంతం ఇంకా వరదనీటిలో మునిగే వుంది. పట్టణంలో కొన్నిచోట్ల నాలుగు అడుగుల ఎత్తున నీరు నిలిచివుంది. మూడువేల మంది ప్రజలను నివాసాలు ఖాళీచేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వారికోసం భోజన కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారు.

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా, సూజి అట్టా వాడండి.
తయారుచేసే వారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (పి) లిమిటెడ్, తాడేపల్లి.
వంద్యాల నుండి మార్కగోదావరకుగల ఏరియాకు సెల్లింగ్ ఏజెంట్లు:
షా ఈశ్వర్‌లాల్ వాడిలాల్.
పి. ఓ. బాక్సు, 138, విజయవాడ.

అత్యుత్తమమైన నూలు బట్టలను కొనవలెనా?
అయితే ఈ గుర్తు కొరకు చూడండి
Quality Rajesh Textile Mills Ltd. Bombay Fabrics

ఫ్రాక్‌లకు బట్టలు, మరియు అందమైన చీరలు, నిత్యము క్రొత్తవి లాగ నుండేవి. అత్యుత్తమమైనవి. ఎల్లప్పుడు మీరు కూడ కొనండి...,
రాజేష్ టెక్స్‌టైల్స్
రాజేష్ టెక్స్‌టైల్ మిల్స్ లిమిటెడ్
ఫర్గుసన్ రోడ్, బొంబాయి-13.
రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్

నెహ్రూకు పంజాబ్ మంత్రుల పిర్యాదు

ఢిల్లీ, ఆగస్టు 19— ప్రధాని నెహ్రూను పంజాబ్ మాజీ మంత్రులు శ్రీ జాన్‌సింగ్ రారేవాలా, శ్రీ నిరంజన్‌సింగ్‌తాలిబ్ వేరు వేరుగా కలుసుకున్నారు.

శ్రీ రారేవాలా పంజాబ్ కాంగ్రెసు అసంతుష్ట వర్గానికి చెందినవారు. శ్రీ తాలిబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌కు అంతరంగికుడని తెలుస్తున్నది.

శ్రీ కైరాన్ ప్రభుత్వంపై అవినీతి, అక్రమ పరిపాలన ఆరోపణలను విచారించాలని శ్రీ రారేవాలా కోరినట్లు, కేవలం ముఖ్యమంత్రిని క్రిందకులాగే ఉద్దేశంతో పంజాబ్‌లో ప్రతిపక్షాలు చేతులు కలిపాయని శ్రీ తాలిబ్ చెప్పినట్లు తెలుస్తున్నది.

గోదావరికి తిరిగి వరద

రాజమండ్రి, ఆగస్టు 18— తిరిగి గోదావరి వరదల మూలంగా ధవళేశ్వరం ఆనకట్టపైగా నీటిమట్టం 7.3 అడుగులకు పెరిగింది. రైల్వే వంతెనవద్ద నీటిలోతు 53.3 అడుగులుగా వున్నది. నిన్నటికన్నా 1 అడుగుఎత్తు నీటిమట్టం పెరిగింది. రేపు 24 గంటలలో నీటిమట్టం మరికొంత పెరగనున్నదని ధవళేశ్వరంలోని వరదల నివారణోద్యోగి ప్రకటించారు. ఈ రోజు సాయంకాలానికల్లా ధవళేశ్వరం ఆనకట్ట నీటిమట్టం 12 అడుగులకు పెరుగుతుందని పరిశీలకుల అంచనా.

క్యూషూ ద్వీపంలో వరదలు

టోకియో, ఆగస్టు 19—జపాన్‌కు చెందిన ముఖ్యమైన ద్వీపం క్యూషూలో వరదల ఫలితంగా వేలాది ప్రజలు నిర్వాసులయ్యారని నిన్న ఇక్కడి పోలీసులు తెలియజేశారు.

గత 24 గంటలలోనూ అక్కడ 12 అంగుళాల వర్షం పడిందని, కుమామోటో, ఒయిటా ప్రాంతాలలో దాదాపు మూడు వేల గృహాలు వరదలలో మునిగిపోయాయని తెలిసింది

బ్రిటిష్ గయానావద్ద నౌకలో బాంబు ప్రేలుడు

జార్జిటౌన్, ఆగస్టు 19—నిన్న ఇక్కడ ఒక భారతీయుని యాజమాన్యం క్రింద ఉన్న 70 టన్నుల "గ్లాస్కా" నౌకలో ఒక బాంబు ప్రేలి, దనివల్ల అగ్నిజ్వాలలు చెలరేగాయి. కొద్ది క్షణాలలోనే ఆనౌక మునిగిపోయింది.

ఇంతకూ ఈ సంఘటనలో ఎవరైనా మరణించడం జరిగిందో లేదో ఇంకా తెలియడం లేదు.

బొకారోకు అమెరికా సహాయం వాయిదా

వచ్చేసంవత్సరంఆలోచిస్తుందని థామస్ మోర్గాన్ వెల్లడి

వాషింగ్టన్, ఆగస్టు 19—

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణం నిమిత్తం 5220 లక్షల డాలర్లు సహాయం కోరుతూ భారతదేశం చేసిన అభ్యర్థన విషయం, అమెరికా కాంగ్రెసు విదేశ వ్యవహారాల సంఘం వచ్చే సంవత్సరం తిరిగి ఆలోచిస్తుందని సంఘ అధ్యక్షుడు, పెన్సిల్వేనియా డెమొక్రాటిక్ సభ్యుడు, థామస్ మోర్గాన్ గతిరాత్రి టెలివిజన్ గోష్ఠిలో వెల్లడించారు.

ఈ సంవత్సరం అమెరికా విదేశ సహాయాల పద్దులలో భారతదేశ అభివృద్ధి ఋణాల క్రింద సంఘం ఆమోదించిన 40 కోట్ల డాలర్ల మొత్తాలలో బొకారో ఉక్కు కర్మాగారానికి కేటాయించిన దేమీలేదని మోర్గాన్ వెల్లడించారు.

అమెరికా, అంతర్జాతీయ అభివృద్ధి (ఎ. ఐ. డి.) సంఘ డైరెక్టరు డేవిడ్‌బెల్, అమెరికా కాంగ్రెసు విదేశీ వ్యవహారాల సంఘ సమావేశానికి వచ్చే మార్చి లేక ఏప్రిల్ నెలల్లో, బొకారో కర్మాగారానికి కావలసిఉన్న 107 కోట్ల డాలర్ల మొత్తంలో ఏ కొంతమాత్రమో మంజూరు చేసేపక్షం, స్వయంగా హాజరై బొకారో విషయంలో సలహా యిచ్చే నిమిత్తం హాజరవుతానని మాటయిచ్చి ఉన్నట్లు మోర్గాన్ టెలివిజన్ గోష్ఠిలో వెల్లడించారు.

బొకారో కర్మాగార నిర్మాణం ప్రయోజనకరమనీ, నిర్మాణ సాధ్యమనీ, నచ్చచెప్పగల్గితే, అమెరికా ఆ నిర్మాణంలో పాల్గొనే విషయం నిర్ణయించి అవునందుకూ కాదనేందుకూ కాంగ్రెసు విదేశ వ్యవహారాల సంఘానికి అధికారం కలదని మోర్గాన్ వెల్లడించారు.

"అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయ సంస్థ (ఎ. ఐ. డి.) ఈ విషయంలో చాల తొందరపాటు ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తున్నది. కాని కాంగ్రెసు సంఘం ఈ వ్యవహారమంతా వచ్చే సంవత్సరం తిరిగి సంపూర్ణంగా పరిశీలించి తీరుతుంది అని మోర్గాన్ తెలిపారు.

అమెరికా విదేశాలకు ఈ సంవత్సరం అందించే సహాయం జూలై 1 నుండి ప్రారంభమయినట్లు లెక్కకు వస్తుంది. ఈ సంవత్సరంలో భారతదేశ సహాయానికై కేటాయించిన 40 కోట్ల డాలర్లలో బొకారో కర్మాగార ప్రసక్తి లేదని మోర్గాన్ వివరించారు.

ఒక సారి మీరు పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీని త్రాగిన యెడల.... మీరు ఎలప్పుడు దానిని మాత్రమే త్రాగుదురు!
ఎందుచేతనంటే, దాని రుచి, సువాసన సంతృప్తికరముగా నుండును.
పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీ రుచి వేరు.
జీర్ణమునకు సహాయపడు చికరి దానిలో వున్నది .... కాఫీలో బాగా కలియును ....
ఆనందకరమైన, పుత్సాహమునిచ్చు కాఫీని తయారు చేయును.
మీరు కూడ పోల్సన్ వారి ఫ్రెంచి కాఫీని త్రాగండి!



అమూల్యమైన ఉచిత బహుమానములకొరకై మీ కూపనులను తీసుకొనుట మరువకండి — చిన్నపిల్లల పుస్తకముల నుండి 30 పీస్ డిన్నర్ సెట్ వరకు ఏదైనా.
POLSON'S FRENCH COFFEE

చైనాకు వ్యతిరేకంగా రష్యా అమెరికాలు కలిసే అవకాశం

ఉన్నట్లు కనిపించడంలేదని హారిమన్ వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 19—ప్రస్తుతం రష్యా చైనాల మధ్య విభేదాలు ఏర్పడి ఉన్నప్పటికీ ఏదో ఒక నాటికి చైనాకు వ్యతిరేకంగా రష్యా అమెరికాలు తమ సైన్యాలను ఏకం చేస్తాయనుటకు ఏలాటి ఆధారం కనిపించడం లేదని అమెరికా విదేశాంగశాఖ అండర్ సెక్రెటరీ శ్రీ ఆవరెల్ హారిమన్ చెప్పారు.

నిన్న ఇక్కడొక టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ హారిమన్ ఇంకా ఆలా అన్నారు: "ప్రస్తుతం రష్యా చైనాలు విధానాలు విషయమై అభిప్రాయ భేదాలు కలిగి ఉన్నప్పటికీ స్వేచ్ఛా ప్రపంచాన్ని నిర్మూలించాలన్న ఆశయం విషయంలో ఆరెండూ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయి."

ఫ్రాన్సుకు అణ్వస్త్ర రహస్యాలను వెల్లడించడానికి అమెరికా నిశ్చయిస్తే, దానికి బదులుగా రష్యా చైనాకు అణ్వస్త్ర రహస్యాలను వెల్లడించే అవకాశం ఉంటుందా? అన్న ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ హారిమన్ అట్టి అవకాశం ఉండదని అన్నారు.

ప్రపంచం దృష్టిలో, ముఖ్యంగా తటస్థ రాజ్యాల దృష్టిలో శాంతియుత సహజీవన విధానాన్ని వ్యతిరేకిస్తున్న ఏకైకదేశంగా చైనాను ఏకాకినిచేసి ఖండించే నిమిత్తం మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై ఫ్రాన్సుకూడా సంతకం చేయాలని రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ "చాలా ఉబలాట" పడుతున్నారని మాస్కోలో జరిగిన సంప్రదింపుల సందర్భంలో తాను గ్రహించగలిగానని కూడా శ్రీ హారిమన్ చెప్పారు.

ఫ్రాన్సును ఒక అణ్వస్త్రదేశంగా రష్యా అప్పుడే అంగీకరించడం జరిగిందనడంలో సందేహం లేదని అయితే చైనాకు కూడా అదే స్థాయిని చేకూర్చడం రష్యాకు ఇష్టం లేదని శ్రీ హారిమన్ తెలిపారు.

బెల్‌గ్రేడ్‌కు శ్రీ కృశ్చేవ్ జరుపనున్న పర్యటన "కమ్యూనిస్టు చైనాకు" ఒక పెద్ద దెబ్బ కొట్టిన దానితో సమానమని కూడా శ్రీ హారిమన్ వ్యాఖ్యానించారు.

చైనాకు మద్దతుగా రష్యాపై ఆల్బేనియా ఆరోపణలు

హాంగ్‌కాంగ్, ఆగస్టు 18—మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికను ఖండిస్తూ ఆల్బేనియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసిందని "నవ చైనా" వార్తాసంస్థ తెలియజేసింది.

అంతేకాకుండా ఆల్బేనియా రక్షణను బలహీనపరుస్తూ అక్కడినుండి రష్యా సేనలు ఉపసంహరించుకున్నందుకుగాను రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్‌ను ఆల్బేనియా తన ప్రకటనలో నిందించిందనీ, చైనాకు వ్యతిరేకంగా భారతదేశాన్ని ప్రోత్సహిస్తూ ఆయుధాల సహాయం చేస్తున్నట్లు కూడా రష్యాపై ఆరోపించిందనీ "నవ చైనా" తెలియజేసింది.

డమాస్కస్, ఆగస్టు 18—సిరియా ఇజ్రేల్ సరిహద్దులలో ఇజ్రేల్ సైనిక కదలికల మూలంగా తీవ్ర పరిస్థితి ఏర్పడుతున్నదని సిరియా ప్రభుత్వం నిన్న సమితికీ, అగ్రరాజ్య చతుష్టయానికీ పిర్యాదు చేసింది

సర్వత్రా ఉపయోగింపబడుతున్నది



ప్రజలు సమస్త హోదాలవారూ ఏరి కోరి కొనుచుండటం సన్ వాక్యూం ఫ్లాస్కులు సర్వత్రా పొందిన ప్రజాదరణను బుజువు పరుస్తున్నది.

వాక్యూం ఫ్లాస్కులలో విశ్వసనీయమైనదై అనేక విశేషంశాలు కలిగిన కాస్మాస్‌ను కొనండి:
- ★ పగులలేని స్టీల్‌గ్లాస్ రీఫిల్
- ★ కక్కని మర బిరడా
- ★ రెండు అనువైన కప్పులు
- ★ భుజం బెల్టు
- ★ అదురును తట్టుకునే అడుగు రింగు

ఇండియా అంతటా 5,000 మంది పైన డీలర్లు
SUN
వాక్యూం ఫ్లాస్కు
Model "COSMOS"
విక్టరీ ఫ్లాస్కు కం. ప్రైవేట్ లిమిటెడ్,



సియెట్ వారు మాత్రమే
భారతదేశంలో బాగ్-ఒ-మాటిక్స్ ఉపయోగిస్తుంది

బాగ్-ఒ-మాటిక్స్ ఆఖరి దశలో ఉపయోగిస్తారు. టైరును, పీపా ఆకారంగల వస్తువునుంచి, టైరుగా రూపొందించేటప్పుడే దీనిని ఉపయోగిస్తారు. ఇది చాలా ప్రధానమైన దశ.

కేవలం సియెట్ మాత్రమే బాగ్-ఒ-మాటిక్స్ ఉపయోగిస్తుంది. దీనిని భారత దేశంలో తామే మొదటిసారిగా ఉపయోగించవలసిన్నది వారికి ముఖ్యం కాదు—అయితే ముఖ్య మేమిటంటే, ఈ ఆటోమేటిక్ ప్రిసిషన్-వల్కనైజింగ్ యంత్రాలు సర్వోత్తమమైన టైర్లను తయారు చేస్తాయి.

అంతేకాదు. టైరు సమగ్రమైనది కావాలి. లేక పోతే మీరు దానిని కొనాలనుకోరు. టైర్లను తయారు చేసే సమయంలో...

నాణ్యత మా ప్రధానమైన ఉత్పత్తి

CEAT
సియెట్ టైర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, బొంబాయి.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

802046

★ ★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 228 విజయవాడ 20-8-1963 మంగళవారం 6 పేజీలు 8 న.పై.

ఆంధ్రప్రభ చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశంలో	పోస్టుద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

విమాన వేగంతో నడిచే కారు

మాస్కో, ఆగస్టు 19:—
విమానవేగంతో నడిచే కారును మాస్కో ఇంజనీర్లు డిజైన్ చేశారు. క్రీడలలో పందేనికి ఉపయోగపడే యీ కారులో యిద్దరు కూర్చోవచ్చును. ఇది గంటకు 240—250 కిలోమీటర్లు (సుమారు 150 మైళ్లు) వెళ్లగలదు. దీని బాడీ ప్లాస్టిక్‌తోనూ, ఛాసిస్ గొట్టాలతోనూ చేయబడుతుంది. దీని బరువు 1200 కిలో గ్రాములు. వాస్తవమైన ప్రేక్షకులు పుండకుండా ఎంత వేగాన వెళ్ళినప్పటికీ కారును హఠాత్తుగా ఆపవచ్చును.

కేంద్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వస్థాపనకు ఎన్నికలు జరపాలట

లోకసభలో నెహ్రూ ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కృపలానీ విపరీతవాదం

తొలినాటి చర్చ పసలేని వాదాలతో పేలవంగా కొనసాగిన వైనం



న్యూఢిల్లీ, ఆగస్టు 19:—
ప్రధాని నెహ్రూ నాయకత్వానగల ప్రస్తుత కేంద్రమంత్రివర్గం స్వదేశ విదేశ విధానాలలో విఫలమైనదికనుక, ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనకోసం సాధారణ ఎన్నికలు జరిపించాలని నేడు లోకసభలో కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలతరఫున ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆచార్య కృపలానీ వాదించారు.

తీర్మానంపై జరిగినచర్చ ధోరణిని బట్టిచూస్తే ప్రతిపక్షాలవారిలో ఒకరిమీద ఒకరికి వీసమెత్తు నమ్మకంగాని, విశ్వాసంగాని లేకపోవడం అటుంచి, వారంతా నానాగోత్రికుల కూటమి అని, ఇష్టం లేకపోయినా బలవంతంగా చేతులుకలపవలసిన చిక్కుపరిస్థితిలో కనపడినట్టు స్పష్టమయింది.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆచార్య కృపలాని ప్రసంగిస్తుండగానే 'ఈ విచిత్ర కూటమి'ని గురించి అధిక్షేపించడం జరిగింది.

ప్రస్తుత మంత్రివర్గంమీద ప్రతిపక్షాలవారికి విశ్వాసంలేదని శ్రీ కృపలాని చెప్పబోతుండగా ఒక కమ్యూనిస్టుసభ్యుడు లేచి మంచున్ని "మీమీద మాకు అసలే విశ్వాసం లేదు" అని బిగ్గరగా అరిచారు.

ఈ 'వింత కలయిక'ను గురించి తర్వాతకూడా మరికొన్ని ఆసక్తిదాయకమైన వ్యాఖ్యలు వినవచ్చాయి.

కమ్యూనిస్టు ప్రతినిధి శ్రీ హిరేన్‌ముఖర్జీ ప్రస్తుత ప్రభుత్వంపట్ల తమ పార్టీకి విశ్వాసం లేకపోవడాన్ని ఒక సిద్ధాంతసంబంధమైన సమస్యగా చిత్రించి మాట్లాడారు. స్వతంత్రపార్టీ ప్రతినిధి శ్రీ ఎమ్. ఆర్. మసాని దానికి సమాధానం ఇస్తూ కమ్యూనిస్టులను, వారి సహచరులను తీవ్రంగా విమర్శించారు.

అయితే జరిగిన చర్చ యావత్తు ఇటువంటి వికృత విన్యాసాలతోనే నిండిఉందని భావిస్తే అది పొరపాటే అవుతుంది. ఆచార్య కృపలాని ప్రసంగం యుక్తియుక్తమైన వాదనలతో కూడి ఉన్నప్పటికీ, మామూలుగా ఆయన ప్రసంగాలలో ప్రతిధ్వనించే ఉద్రేకం పూర్తిగా లోపించింది. శ్రీమసానీ ప్రసంగం గణాంకవివరాలతో నిండి సాదాగా, సరసమైన ధోరణిలో సాగింది. శ్రీ హిరేన్ ముఖర్జీ మాత్రం మామూలు ధోరణిలో ఎంతో ఉద్రేకంతో ప్రసంగించారు.

తీర్మానంపై చర్చకు ఇంకా రెండు రోజులు మిగిలి ఉన్నాయి.

డాక్టర్ లోహియా ఇంకా ఇంతవరకు ప్రసంగించనే లేదు. ఉపఎన్నికగెలుపట్టి మంచి అదనుకోసం ఆయన ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వంమీద తనకు గల అక్కసునంతటినీ వెళ్ళగక్కడానికి ఇంతకుమించిన తరుణం మరేదిఉంటుంది? బహుశా ఆయనప్రసంగంతో ఇంతవరకు చప్పగా ఉన్న సభా వాతావరణం కాస్త వేడెక్కవచ్చు.

ట్రెజరీ బెంచీలలోని సభ్యుల ముఖాలపై కానవచ్చిన ఆందోళన మొదటిరోజుచర్చలోనే పూర్తిగా తొలగిపోయింది. కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన ఈ తీర్మానంవల్ల ప్రభుత్వానికి వచ్చే ప్రమాదం ఏమీ లేదు. అయినప్పటికీ తీర్మానంపై చర్చలో ప్రతిపక్షాలధోరణి ఏవిధంగా పరిణమించవచ్చునో అని ప్రభుత్వసభ్యులు మొదట్లో ఎంతో ఆందోళన పడ్డారు. అయితే ఈ ప్రమాదంకూడా తొలగిపోయినట్టే స్పష్టంగా కనిపిస్తూ ఉంది.

నిజానికి లోకసభ స్పీకర్ ఈరోజున అందరినీ ఎంతో ఆకర్షించారు. గతకొద్దిరోజులనుంచి అస్వస్థతవల్ల సభకు హాజరు కాకుండా ఉన్న శ్రీ హుకుమ్‌సింగ్ అధ్యక్షస్థానంలోకి వచ్చి కూర్చోగానే సభలో ఒక్కసారి కరతాళధ్వనులు

(మిగతా 3 వ పేజీలో)



విశాఖపట్టణంలో రాష్ట్ర గవర్నరుజనరల్ యస్. యం. శ్రీనగేష్ ఆగస్టు 16 న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కొత్త బోటనీ లేబరేటరీలకు ప్రారంభోత్సవం జరిపారు

నేఫా అపజయాలపై విచారణ నివేదిక

ఇంకా పరిశీలనలో ఉన్నదని రక్షణమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19:— గతఏడాది అక్టోబర్—నవంబర్‌లలో నేఫాలో సంభవించిన సైనిక అపజయాలపై విచారణ నివేదిక ఇంకా పరిశీలనలో ఉన్నదని లోకసభలో రక్షణమంత్రి శ్రీ చవాన్ లిఖితపూర్వకంగా తెలియజేశారు.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాకపూర్వం, ఈ ప్రశ్న అందలేదు. ఈ ప్రశ్న నిమిత్తం అదనంగా వ్యవధిని ఇవ్వాలని శ్రీ ఎన్. జి. రంగాతో సహా పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు సభాపతిని కోరారు. ఈ సూచనను డిప్యూటీ స్పీకర్ శ్రీ కృష్ణమూర్తి త్రోసివేశారు.

ఉమ్మడివైమానిక విన్యాస ఒప్పందానికిప్రధానిసమర్థన

ఇండియా మూలవిధానాలకు ఏవిధంగానూ భంగం కలుగబోదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19:—
పశ్చిమరాజ్యాలతో ఉమ్మడి వైమానిక విన్యాసాలనిమిత్తం కుదుర్చుకొన్న ఒడంబడిక భారతదేశ మూలవిధానాలకు ఏవిధంగానూ భంగకరం కాజాలదని, శత్రుదాడినుండి దేశ రక్షణబాధ్యత భారత వైమానిక దళంపై మాత్రమే కలదని లోకసభలో ప్రధాని నెహ్రూ నేడు స్పష్టంచేశారు.

ఉమ్మడి వైమానిక శిక్షణ విన్యాసాలపై ఒడంబడిక కుదిరినప్పటికీ, చైనీస్ దాడి తిరిగి జరిగేపక్షంలో, అమెరికా, బ్రిటన్‌లు తీసికోవలసిన చర్యలు గురించి ఈ ఒడంబడికలో ప్రస్తావించలేదని, శ్రీ నెహ్రూ విశదంచేశారు. భారతదేశానికి శబ్దంకంటె వేగంగా పయనించే విమానాలు లేనిమాట నిజమే అయినప్పటికీ, ఈ విమానాలను సంపాదించేవరకు శిక్షణ విన్యాసాలను వాయిదా వేయడం తగదని, అలా చేయడం భారత వైమానికదళాన్ని బలహీనపరచగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

పార్లమెంటు ఉభయ సభలలో ప్రధాని నెహ్రూ ప్రకటన చదివి వినిపించబడింది. రాజ్యసభలో రక్షణమంత్రి శ్రీ చవాన్ ప్రధాని ప్రకటనను చదివారు.

ఇండియా మూలవిధానాలకు ఉమ్మడి వైమానిక విన్యాసాల ఒప్పందం ఏవిధంగాను భంగం కలిగించదని స్పష్టం చేయడంద్వారా ప్రతిపక్షాలయొక్క, ముఖ్యంగా అతివాదులయొక్క విమర్శలకు, ఆరోపణలకు ప్రధాని గట్టిగా సమాధానం యిచ్చారు.

శబ్దంకంటె వేగంగా పయనించే విమానాలను అమెరికా యివ్వ నిరాకరించిందని పత్రికలలో తరచు పడుతున్న వార్తలను రక్షణమంత్రి శ్రీ చవాన్ ఖండించారు. ఈ విమానాలను సంపాదించడానికి భారతదేశం ఇప్పటికీ ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ భూతలింగం నాయకత్వానగల రష్యా, జెకొస్లోవేకియా దేశాలలో పర్యటన ముగించుకొని వచ్చిన భారత ప్రతినిధివర్గాన్ని ప్రస్తావించి, ఇండియా విమాన రక్షణ శక్తిని పెంపొందించడానికి, ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తిని పెంచడానికి, అవసరమైన పరికరాలను ఈ దేశాలనుండి సమకూర్చుకొనే అవకాశాలు కలవని, భారత ప్రతినిధివర్గం సమర్పించిన నివేదిక తెలియజేస్తున్నదని శ్రీ నెహ్రూ వివరించారు.

గతసంవత్సరం అక్టోబరులో చైనా పెద్ద ఎత్తున దాడిని ప్రారంభించిన తరువాత ఉత్తర సరిహద్దులలో రాడార్ కేంద్రాల ఆవశ్యకతను గుర్తించి, అమెరికా, బ్రిటన్‌లతో ఒప్పందం కుదుర్చుకొన్నామని శ్రీ నెహ్రూ వివరించారు.

ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన వివరాలు యివి :

"గతవారం చేసిన ప్రకటనలో సరిహద్దులలో ఇటీవల పెద్ద ఎత్తున చైనీస్ సేనల కేంద్రీకరణ జరిగిన విషయం ప్రస్తావించాను. గతసంవత్సరం అక్టోబరులో చైనీస్‌దాడి అనంతరం, భవిష్యత్తులో చైనానుండి ఎట్టి దురాక్రమణ సంభవించినా ఎదుర్కొనడానికి వీలుగా రక్షణశక్తిని పెంపొందించుకోవాలని కృషిచేస్తున్నాము."

"సరిహద్దులలో ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సైన్యానికి తగినపరికరాలను సమకూర్చుతూనే, భారత వైమానిక దళాన్ని పెంపొందించడానికి, వైమానిక రక్షణ ఏర్పాట్లను విస్తృతం చేయడానికి ప్రయత్నిస్తున్నాము."

"ఉత్తర సరిహద్దులలో రాడార్ పరికరాలు లేకపోవడం దేశరక్షణకు ప్రమాదమని భావించి, అమెరికా, బ్రిటన్‌లతో రాడార్ పరికరాల సరఫరా నిమిత్తం ఒడంబడిక కుదుర్చుకొన్నాము. ఈ ఒడంబడిక అనుసరించి 12 నుండి 18 నెలలలోగా రాడార్ పరికరాలతోపాటు కొన్ని వార్తా ప్రసార పరికరాలను అమెరికా, బ్రిటన్‌లు సరఫరా చేయడానికి అంగీకరించాయి. ఇవి అన్ని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించడానికి వీలయినవి. ఇవికాకశాశ్వతరాడార్ కేంద్రాల స్థాపనకు అమెరికా అంగీకరించింది. శాశ్వత కేంద్రాల స్థాపన తరువాత అంతకుముందు సరఫరా చేసిన రాడార్ పరికరాలను వెనక్కు తరలించుకొనిపోతారు."

"ఈ రాడార్ పరికరాల వినియోగంపై పరిశీలన నిమిత్తం కొన్ని విమానాలను పంపడానికి అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా ప్రభుత్వాలు అంగీకరించాయి. భారత వైమానికదళం ఆధ్వ

(మిగతా 3 వ పేజీలో)

బొంబాయి మునిసిపల్ సమ్మె:

రేవు కార్మికులు, టాక్సీ డ్రైవర్లు సానుభూతిసమ్మె

మంగళవారంనాడు నగర జీవితాన్ని స్తంభింపజేయడానికి ప్రతిపక్షాల సన్నాహాలు

బొంబాయి, ఆగస్టు 19:—
బొంబాయిలో సమ్మెసాగిస్తున్న మునిసిపల్ ఉద్యోగులకు సానుభూతి సూచకంగా, రేవుకార్మికులయిన 35 వేల మందిలోను మొదటిషిఫ్టుకుచెందిన 12 వేలమంది కార్మికులు నేడు సమ్మెను ప్రారంభించారు. మిగిలిన రెండు షిఫ్టులకార్మికులు సమ్మె ప్రారంభించగలరని బొంబాయి మజ్దూర్‌సంఘ నాయకుడు శ్రీ కులకర్ణి ప్రకటించారు.

బొంబాయిలో మునిసిపల్ ఉద్యోగుల సమ్మె ప్రారంభమయి ఎనిమిది రోజులయింది. నగరంలో అన్నివర్గాలకు చెందిన ప్రజలను సమ్మెలో పాల్గొనునట్లుచేసి ప్రజాజీవితాన్ని స్తంభింపచేయడానికి ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్నాయి.

గత అర్ధరాత్రినుండి టాక్సీ డ్రైవర్లు సమ్మె ప్రారంభించారు. నగరంలోని పెద్ద పెద్ద హోటళ్ల పనివారుకూడా సమ్మె ప్రారంభించారని తెలుస్తున్నది.

మునిసిపల్ కార్మికులపైన రక్షణ నిబంధనను ప్రయోగించి నిర్బంధ చర్యలకు పూనుకొన్నందుకు నిరసనగా రేవు కార్మికులు సమ్మె ప్రారంభించారని శ్రీ కులకర్ణి ప్రకటించారు. రేవు కార్మికుల సమ్మె ఒకరోజు మాత్రమే జరుగుతుంది. నేటి ఉదయం 9 గంటలకు పోలీసులు ఆరుగురు రేవు కార్మికులను అరెస్టు చేశారు.

బుధవారంనాడు బొంబాయిలో ఒకరోజు జనరల్ సమ్మె జరపడానికి సన్నాహాలు సాగుతున్నాయి. ఇన్సూరెన్సు బ్యాంకులు, షిప్పింగ్ కంపెనీలు, తదితర సంస్థలకు చెందిన అయిదు లక్షల మంది ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటారు.

20 వ తేదీన కార్మికుల కరువుభత్యం పెంచే విషయమై చర్చించుటకు త్రైపాక్షిక సమావేశాన్ని జరపాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి మజ్దూర్ సంఘం విజ్ఞప్తి చేసింది.

బొంబాయి ప్రజాజీవితాన్ని స్తంభింపచేయడానికై ఇతర ప్రతిపక్షాలు ప్రారంభించనున్న సమ్మెలో మొదట పాల్గొనరాదని కమ్యూనిస్టులు పలుకుబడిలోవున్న అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నిర్ణయించింది. కాని చివరకు మునిసిపల్ కార్మికుల సమ్మెకు సానుభూతిగా సమ్మెలో పాల్గొనడానికి కమ్యూనిస్టులు కూడా నిర్ణయించారు.

కాంగ్రెస్ పలుకుబడి క్రిందగల ఐ. యన్. టి. యు. సి. కార్మిక సంస్థలు మాత్రం ఈ సమ్మెను వ్యతిరేకిస్తున్నాయి. బొంబాయి కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనరాదని, ప్రతిపక్షాలు ప్రారంభించిన ఈ సమ్మెకు ఇతర రాజకీయ ఉద్దేశ్యాలు కలవని ఐ. యన్. టి. యు. సి. ఉపాధ్యక్షుడు శ్రీ అబిద్‌ఆలీ, శ్రీ అంబేకర్ విజ్ఞప్తి చేశారు.

వారంరోజులుగా జరుగుతున్న మునిసిపల్ ఉద్యోగుల సమ్మెను పరిశీలించడానికి సమ్మె కార్యాచరణ సంఘం నిన్న సమావేశమయింది.

వార్తాపత్రికలు, అగ్నిమాపక దళం, ఆస్పత్రులు, గ్యాస్‌కంపెనీ కార్మికులు మాత్రం సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదని కార్మిక నాయకులు నిర్ణయించారు. బ్యాంకు ఉద్యోగులు, షిప్పింగ్ కంపెనీల ఉద్యోగులు మొదలైన మధ్యతరగతి ఉద్యోగులు 10 లక్షలమంది బొంబాయిలో వున్నారు. వీరిలో చాలమంది రేపటి సమ్మెలో పాల్గొంటారు.

ప్రతిపక్షాలు ప్రారంభించిన సమ్మెలో పాల్గొనరాదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ విజ్ఞప్తి చేశారు. ఆగస్టు అయిదవ తేదీన ఢిల్లీలో పారిశ్రామికశాంతి తీర్మానంపై స్థాయీసంఘం చేసిన నిర్ణయాలను ప్రభుత్వం అము

(మిగతా 3 వ పేజీలో)

నెహ్రూ వారసుడుగా కామరాజ్?

లండన్ పత్రిక ఊహాగానం

(మన విలేఖరి)

లండన్, ఆగస్టు 19:— నెహ్రూ తర్వాత ఆయన వారసుడుగా మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ అధికారం స్వీకరిస్తారా?

లండన్‌నుంచి వెలువడే 'సండే సిటిజన్' అనే ఒక వారపత్రిక ఈ ప్రశ్న లేవనెత్తింది.

శ్రీ కామరాజ్ నాడార్‌కు భారతనాయకునికి అవసరమైన సాంప్రదాయకమైన అర్హతలన్నీ కలవని—దాదాపు ఎనిమిదేళ్ళు, ఆయన కారాగార జీవితంకూడాగడిపారని ఆపత్రికవిలేఖరి వ్రాశాడు.

ప్రత్యేకించి ప్రధాని నెహ్రూ ఇటీవల శ్రీ కామరాజు సలహాలను బహిరంగంగా పాటించడాన్ని బట్టి చూస్తే భారత రాజకీయ రంగంలో ముందుముందు ఆయన అత్యంత ప్రముఖపాత్ర వహించవచ్చుననడానికి ప్రత్యక్షనిదర్శనంగా కనిపిస్తున్నదని కూడా అతడు వ్రాశాడు.

దేశంలో పంచదారకు క్లిష్ట పరిస్థితి

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19:—దేశంలో పంచదార పరిస్థితి క్లిష్టంగా ఉన్నమాట వాస్తవమేనని, మనకు లభ్యమయ్యే సరఫరాలనుండే అవసరాలను ఎదుర్కోవలసిఉంటుందని ఆహారవ్యవసాయ శాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ. యం. థామస్ నేడు రాజ్యసభలో తెలియ జేశారు.

దేశంలో పంచదార పంపిణీ పరిస్థితిని గురించి శ్రీ కృష్ణచంద్ర, శ్రీ సీతారాం జయపూరియా, శ్రీ జె. హెచ్. జోషి ప్రభృతులుఅడిగినప్రశ్నలకుమంత్రిసమాధానం ఇచ్చారు.

ప్రస్తుతం ప్రభుత్వంవద్ద సుమారు 4 లక్షల టన్నుల పంచదార నిల్వఉన్నదని, ఆగస్టు 30న 2.20లక్షల టన్నులు తిరిగి అక్టోబరు 1న 1.40 లక్షల టన్నులు, మళ్ళీ ఆ మాసంలో 1.22 లక్షల టన్నులు కేంద్రం విడుదలచేయనున్నదని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు భారతప్రభుత్వం తెలియ జేసిందని ఆయన చెప్పారు. ఈ లెక్క ప్రకారం సగటున నెలకు 2 లక్షల టన్నులపంచదార విడుదల చేయబడుతుందని, పండుగనెలలలో మామూలు అవసరాలకు ఇది సరిపోతుందని ఆయన వివరించారు.

"సరిహద్దు వివాదంపై ఎట్టి ప్రత్యామ్నాయ సూచనలు అందలేదు"

చైనా వైఖరిపట్ల కొలంబోరాజ్యాలు తమ విచారం వెలిబుచ్చినట్లు శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19:—
కొలంబో ప్రతిపాదనలను మొత్తంగా ఆమోదించడానికి చైనా నిరాకరించినదృష్ట్యా, కొలంబో సమావేశంలో పాల్గొన్న యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, తదితరరాజ్యాలనుంచి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలేవీ భారతప్రభుత్వానికి అందలేదని నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఒకప్రశ్నకు సమాధానంగా ప్రధాని నెహ్రూ స్పష్టీకరించారు.

అంతేకాక, ఇండియా, చైనా, కొలంబో రాజ్యాల సమావేశం జరగాలనే ప్రతిపాదనకాని, లేదా, అభిప్రాయంకాని, సూచింపబడలేదని ఆయన వివరించారు.

మనకు సంబంధించినంతవరకు మన స్థితిలో వైఖరిలో ఎట్టి మార్పులేదని ఇదివరకు మనం స్పష్టంగా ప్రకటించిన విధానానికి కట్టుబడి వున్నామని, ఆయన పునరుద్ఘాటించారు.

కొలంబో ప్రతిపాదనలను మొత్తం చైనా అంగీకరించినట్లయితేనే, దానితో సంభాషణలు జరపడానికి ఇండియా అంగీకరించగలదని ఇది వరకే, ఇండియా ప్రభుత్వం ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

కొలంబో ప్రతిపాదనలను చైనా ప్రభుత్వం త్రోసివేసినందున, భారత ప్రభుత్వం, ఈ విషయమై మరొక కొత్త వైఖరిని కొలంబో రాజ్యాలకు సూచించగలదా అని పెక్కుమంది సభ్యులు ప్రశ్నించగా, కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడానికి చైనా సమ్మతించనందున, తన వైఖరి ఏమిటో భారత ప్రభుత్వం అనేకసార్లు స్పష్టీకరించినదని, ప్రధాని నెహ్రూ ప్రత్యుత్తరమిచ్చారు.

కొలంబో ప్రతిపాదనలను చైనా అంగీకరించనందుకు, కొలంబో రాజ్యాలు తమ విచారాన్ని ప్రకటించినట్లు పేర్కొనవచ్చునని, ఆయన అన్నారు.

సంఘటనల పరిణామాలను, చైనా చూపుతున్న పెడసరితనాన్ని కొలంబో రాజ్యాలకు మనం తెలియచేస్తూనే వున్నామని, అయితే "ఈ పని ఇప్పుడే చేయవలసినదిగా" మనం, కొలంబో రాజ్యాలకు చెప్పడంలేదని, లేదా ఆదేశించడంలేదని, ఆ విధంగా నిర్దేశించడం ఆదేశించడం సరియైన పద్ధతికాదని, నిర్దేశించబడడానికి ఏదేశమూ యిచ్ఛగించదని, మనం పరిస్థితి ఏమిటో తెలియచేశామని, పరిస్థితి కనుగుణంగా ఏది ఉచితమో, కొలంబో రాజ్యాలే నిర్ణయించుకొని అట్టి చర్య గైకొనడానికి అవకాశం యిచ్చామని ఆయన వివరించారు.

ప్రత్యక్ష సంప్రతింపులద్వారానో, తదితర ప్రయత్నాలవల్లనో, చైనా — ఇండియాల సరిహద్దు వివాదం పరిష్కరింపబడడానికి, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను కావించవలసినదిగా, "ఇండియాకు అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంటు నాజర్ సూచించిన మాట నిజమేనా" అని శ్రీ త్రివేది కుమార్ చౌదరి ప్రశ్నించారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం వద్దనుంచి కాని, మరి ఏ ఇతర ప్రభుత్వం వద్దనుంచికాని, మనకు ఎట్టి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేరలేదని, అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుకైనాసరే, లేదా, ఉభయ దేశాలకు అంగీకారయోగ్యమైన మధ్యవర్తుల తీర్పుకైనాసరే, ఇండియా కట్టుబడి వుంటుందని, మనం ఆట మనమే సూచించామని, ప్రధాని నెహ్రూ సమాధాన మిచ్చారు.

అంతకుముందు విదేశ వ్యవహారాల మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్, శ్రీ కామత్ తదితర సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, కొలంబో ప్రతిపాదనలు ప్రాతిపదికగా,ఇండియా చైనాలు ప్రత్యక్ష సంప్రతింపులు ప్రారంభించాలని చైనా, ఒకవంక ప్రకటిస్తూనే, మరొకవంక, కొలంబో ప్రతిపాదనలను విచ్ఛిన్నం చేసే తన షరతులను విధించుతున్నదని వివరించారు.

చైనా వైఖరి ఎలా వున్నాసరే, దానితో సంప్రతింపులకు సంభాషణలకు పూనుకోవాలని ఇండియాకు కొలంబో రాజ్యాలు సలహా యిచ్చినట్టు వెలువడిన వార్తలు అబద్ధమని ఆమె స్పష్టీకరించారు.

కొలంబో ప్రతిపాదనలకు వ్యతిరేకంగా, చైనా ప్రభుత్వం, నిస్సైన్యీకరణ మండలం లోని లడక్ ప్రాంతంవద్ద సివిల్ స్థావరాలను పెంపొందించుకొన్నదని ప్రధాని నెహ్రూ, శ్రీ కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

శ్రీమతి రేణు చక్రవర్తి అడిగిన మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, కొలంబో ప్రతిపాదనలకు ఇండియాకు ఒకవిధంగా, చైనాకు వేరొకవిధంగా అర్థం యివ్వబడినట్లు చైనా కావించిన ఆరోపణలను సింహళ ప్రధాని శ్రీమతి భండారునాయకే ఖండించారని, ప్రధాని నెహ్రూ తేటపరిచారు.

తాను కొలంబో ప్రతిపాదనలను అంగీకరించకపోయినప్పటికే, ఇండియాను సంప్రతింపులకు, దిగిరమ్మని ఒత్తిడి పెట్టడానికై చైనా ప్రభుత్వం తన సైనిక దళాలను మన సరిహద్దులవద్ద కేంద్రీకరించిన దంటారా అని శ్రీ వాజపాయ్ ప్రశ్నించగా, చైనీస్ బలాల కేంద్రీకరణను గురించి సభ్యులు ఎవరికి తోచినట్టు వారు వ్యాఖ్యానించుకొనవచ్చునని, గౌరవనీయుడైన సభ్యుడు ఇప్పుడు సూచించినట్టు అభిప్రాయపడడానికి అవకాశం లేకపోలేదని ప్రధాని నెహ్రూ సమాధాన మిచ్చారు.

కొలంబో ప్రతిపాదనలను మొత్తంగా చైనా అంగీకరించవలసి వుంటుందని, అంతవరకు

(మిగతా 3 వ పేజీలో)

భద్రాచలంవద్ద గోదావరినదికి ఉధృతంగా వరద

నీటిమట్టం ప్రమాదస్థాయి చేరుతున్నట్లువార్త

(మన విలేఖరి) భద్రాచలం, ఆగస్టు 19:—
ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున భద్రాచలంవద్ద గోదావరి వరద నీటిమట్టం అత్యంత త్వరితగతిని పెరుగుతూ ప్రమాద స్థాయిని చేరుకుంటున్నది.

నేటి సాయంత్రం 6 గంటలకు ఇక్కడ గోదావరి వరద నీటిమట్టం 159.5 అడుగులు (సముద్ర మట్టానికి) ఉన్నది. నదీ గర్భంనుండి వరద నీటిమట్టం 53 అడుగులు ఉన్నది. వరద నీటి మట్టం ప్రమాదస్థాయికి చేరుకుంటున్నందున భద్రాచలం డిప్యూటీ కలెక్టరు శ్రీ జి. వెంకటరెడ్డి, గోదావరిగట్లవద్ద తగుగస్తీ ఏర్పాట్లు కావించారు.

భద్రాచలంవద్ద గోదావరి వరదనీటి మట్టం నిన్న సాయంత్రం 154.9 అడుగులు మాత్రమే ఉన్నది. అలాంటిది నేటి సాయంత్రానికి నీటి మట్టం 159.5 అడుగులకు పెరిగింది. అనగా 24 గంటలలో 4.6 అడుగులు పెరిగిందన్న మాట.

వరదనీరు 160 అడుగుల వరకు వస్తే ప్రమాదంక్రింద లెక్క. ఇప్పుడు నీటిమట్టం ప్రమాదస్థాయికి దరిదాపుల్లో ఉన్నది.

నది ఎగువ ప్రవాహ కేంద్రాలనుండి ఇక్కడికి అందుతున్న వార్తలనుబట్టి వరదనీటి మట్టం ఇంకా పెరగవచ్చునని తెలియవస్తున్నది.

రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఒక అత్యవసర పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, అత్యవసర పరిస్థితి ఏర్పడగల పక్షంలో దానిని ఎదుర్కొనడానికి నదికి ఇరుదరులా మూడు మోటారు లాంచీలు తయారుగా అట్టిపెట్టి ఉంచామని తెలియజేశారు.

పరిస్థితిని ఎదుర్కోడానికి తగినంతగా ఆహార ధాన్యాల నిల్వలు కూడా సిద్ధంగా అట్టిపెట్టి పంపిణం జరిగిందని ఆయన వివరించారు.

ఆహార ధాన్యాల ధరలు పెరిగి పోకుండా కట్టుదిట్ట

(మిగతా 3 వ పేజీలో)

కృష్ణానదిలో నీటిమట్టం 13.8 అడుగుల పెరుగుదల

రైతులకు హెచ్చరిక చేయబడినట్లు విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రకటన

విజయవాడ, ఆగస్టు 19:—
విజయవాడ ఆనకట్టవద్ద కృష్ణానదిలో నీటిమట్టం గత28గంటలలోనూ 1.8 అడుగులకు పెరిగిందని ఇక్కడ అధికారపూర్వకంగా తెలిసింది.

నిన్న 12 గంటలకు నదిలో నీటిమట్టం 12 అడుగులు వుంది. నేటి సాయంత్రం 4 గంటలకు 13.8 అడుగులు వుంది.

నదిలో నీటిమట్టం 10 అడుగులు పైగా పెరిగినప్పుడు మామూలుగా ఇచ్చే హెచ్చరిక చేయబడింది. పబ్లిక్ వర్క్సుశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె. సత్యనారాయణ పత్రికలవారితో మాట్లాడుతూ నదిలో నీటి మట్టం వచ్చే 24 గంటలలో మా పెరిగేసూచన కలదని, ఆందోళన చెందవలసిన పనిలేదని ఆయన అన్నారు.

ఎగువ ప్రాంతాలలో 15 అడుగుల మట్టం వుంటే ఇక్కడ ప్రమాద పరిస్థితి ఏర్పడుతుందనీ పైన ఇంకా నదిలో నీటిమట్టం ఆ స్థాయికి రాలేదని కూడా ఆయన చెప్పారు.

చిత్రజగత్తు!



'ఈరోజుల్లో పత్రికలో పేరుపడడానికి ... గొప్పపనేం చెయ్యనక్కర్లేదు ; గొప్పవ్యక్తులనుమనసే ఏ వివేకానందానో ... గాంధీమహాత్మానో తిడితే సరి ;....'

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు

టెండరునోటీసు తేదీ పొడిగింపు

ఈ క్రింద సుదహరించిన పనికి టెండర్లు తీసుకొను ఆఖరు తేదీ 30—7—1963 నుండి 30—8—1963 వరకు పొడిగింప నైనది.

అదనుసారంగా టెండరు దస్తా పేజీల ఫారములు తేదీ 24—8—1963 నుండి 29—8—1963 వరకు ఆఫీసు సమయము లందు అమ్మబడును.

పనిపేరు.

1. ఖమ్మం జిల్లా — డోర్నకల్లు నుండి ఇంగాల వరకు ఖమ్మం—ఇల్లెందు రోడ్డును కలుపు టక్కు రోడు నిర్మాణము (మట్టి పని సహితము, ఫార్మేషన్)

కంట్రాక్టు సొమ్ము: రూ. 5,85,000—

టెండరు దస్తా పేజీల ఫారముల

ఖరీదు: రూ. 25—50

తదితర నిబంధనలు పూర్వపు ప్రకటన ప్రకారముగానే యుండును.

ఇ. జి. కే. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్,
హనుమకొండ.

జిల్లా పరిషత్, శ్రీకాకుళం

చిట్ టెండరు నోటీసు

పిలువేసిన టెండర్లు "శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఆఫీసు భవనము" కట్టుటకు శ్రీకాకుళం జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసులో 20—9—63 వ తేదీ సాయంకాలం గం. 3—00 వరకు తీసుకొనబడి అదినిముసనే గం. 3—30 లకు తెరువబడును.

ఈ టెండరుకు సంబంధించిన వివరములు, ఫారములు, షెడ్యూళ్ళు వగైరాలు రు. 51— (రు. 50— "శ్రీకాకుళం జిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు" కు, రు. 1— సేల్సుటాక్సు (క్రింద "XI జనరల్ సేల్సుటాక్సు" కు ఈ జిల్లాలోని (ట్రెజరీలో గాని, స్టేటు బ్యాంకులో గాని) జమ కట్టి చెలాను జతపర్చి లిఖిత రూపముగా కోరిన వారు 10—9—63 వ తేదీనుండి 19-9-63 వ తేదీ వరకు పొందవచ్చును.

ఈ పనికిగాను ప్రథమ ధరావత్తు రు. 9,375— "శ్రీకాకుళం జిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు" కు జమకట్టి చెలాను టెండరుతో జతపర్చవలెను.

ఏ. వి. సోమాచారి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, 1/సి
జిల్లా పరిషత్, శ్రీకాకుళం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు

టెండరునోటీసు తేదీ పొడిగింపు

ఈ క్రింద సుదహరించిన పనికి టెండర్లు తీసుకొను ఆఖరు తేదీ 16—8—1963 నుండి 30—8—1963 వరకు పొడిగింప నైనది.

అదనుసారముగా టెండరు దస్తా పేజీల, ఫారములు తేదీ 24—8—1963 నుండి 29—8—1963 వరకు ఆఫీసు సమయము లందు అమ్మబడును.

పనిపేరు.

ఆదిలాబాదుజిల్లా, హైదరాబాదు వాంధా రోడ్డు రెండవ సెక్షనుపై జనగామునద్ద వైరవి నదిపై వంతెన నిర్మాణము.

కంట్రాక్టు సొమ్ము: రూ. 8,85,000—

టెండరు దస్తా పేజీల ఫారముల

ఖరీదు: రూ. 47—94

టెండరు దార్లు తమ ఆల్‌టర్‌నేటు డిజైనులను (alternate design) కోరేపక్షంలో పైపు బంపవలసి యుండును.

ఈ ఆల్‌టర్‌నేటు డిజైనులను అంగీకరించుట లేక అంగీకరించకపోవుట, పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిలు సూపరింటెండెంటు ఇంజనీయరువారి అభిప్రాయానుగుణ్యముగానుండును.

తదితర నిబంధనలు పూర్వపు ప్రకటన ప్రకారముగానే యుండును.

ఇ. జి. కే. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీయర్,
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్,
హనుమకొండ.



సోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, 86, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు—3.

శ్రీ శోభకృతనామసంవత్సర

భాద్రపద శుద్ధ పాడ్యమి

1963 ఆగస్టు 20, మంగళవారం

శుద్ధ పాడ్యమి ప. 12—01 వరకు

పుబ్బ ఉ. 9—26 వరకు

వర్జ్యం సా. 5—46 మొదలు 7—26 వరకు

నా స్వరూపం

'ఈ దేహమే నేను' అనుకొన్నప్పుడు జగత్తునుండి నీవు వేరవుతున్నావు. 'నేనొక ఆత్మను' అనుకొందువేని నిత్య పరమాత్మలో నీవొక మిణుగురు లింగమవు. 'నేను పరమాత్మను' అనుకొందువేని, సకలము నీవే. —

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 20 మంగళవారం

దక్షిణవియత్నాం పరిస్థితి

దక్షిణ వియత్నాంలోని బౌద్ధ ప్రజలపట్ల ఆ దేశ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల ఫలితంగా మానవహక్కులకు భంగం కలిగినందున, మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ఈ సమస్యను చర్చకు తేవలసిందని సింహళం ప్రభుత్వం కోరింది.

అంతే కాదు; దక్షిణవియత్నామ్ సమస్యలను గురించి చర్చించడానికై సింహళంలో బౌద్ధరాజ్యాధిపతుల మహాసభ నొకదానిని సమావేశపరిచే విషయంకూడా సింహళ ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నది.

వియత్నామ్‌లో శాంతి పరిరక్షణ ఆత్యావశ్యకమనీ, కాథలిక్ మతానికి చెందని ప్రజలపట్ల ప్రభుత్వం ఔదార్యం కనబరచడం అభిలషణీయమనీ సైగాన్ ఆర్చిబిషప్ వియత్నామ్‌లోని రోమన్ కాథలిక్ ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తిచేశాడు.

అంతకంటె ముఖ్యంగా, యావత్ప్రపంచానికి కాథలిక్ మతగురువైన పోప్‌పాల్, దక్షిణ వియత్నామ్ ప్రెసిడెంట్ దియంకు స్వయంగా సందేశ మంపుతూ, దేశ ప్రజలయెడ సద్భావం కనబరచి, దేశంలో శాంతిని నెలకొల్పవలసిందిగా సలహా ఇచ్చారట.

దక్షిణ వియత్నామ్ జనాభాలో నూటికి దాదాపు 90 మంది బౌద్ధమతావలంబులు. అయినా, ఆ దేశం కాథలిక్ మతానికి చెందిన ప్రెసిడెంట్ దియం పరిపాలనకు లోనై వున్నది. దియం ప్రభుత్వం అనుసరిస్తున్న మత వివక్షణా విధానాల ఫలితంగా ఇప్పటికి మూడునెలల నుంచీ దేశ విస్తృతంగా ప్రజలలో ఆందోళన బయలుదేరింది.

ప్రభుత్వం అనుసరిస్తున్న మత వివక్షణా విధానాలపట్ల అసమ్మతిని ప్రకటిస్తూ అయిదుగురు బౌద్ధభిక్షువులు ఆత్మార్పణ చెయ్యడంతో దేశమంతటా మహోద్రిక్త పరిస్థితులు ఏర్పడినవి. ప్రజోద్యమాన్ని సలుపరింపలేక ప్రభుత్వం కఠిన నిర్బంధవిధానాన్ని అమలు జరుపుతున్నదిగాని, అది అగ్నిలో ఆజ్యంపోసిన చందమైంది.

వేలకొలది బౌద్ధమతావలంబులు నిన్నటిరోజున సైగాన్‌లో బౌద్ధమందిరం ఎదుట 12 గంటల సేపు నిరాహారదీక్ష వహించారు. అందులో 200 మంది కాథలిక్ విద్యార్థులు, పెక్కుమంది దక్షిణ వియత్నామ్ సైనికులు, కొందరు అమెరికన్‌లు కూడా పాల్గొన్నారట. సైగాన్‌కు 400 మైళ్ల దూరంలోవున్న హూయ్ యూనివర్సిటీలో 40 మంది అధ్యాపకులు ప్రభుత్వవిధానానికి నిరసనగా తమ పదవులను పరిత్యజించారు.

ప్రజాందోళన ఇంత మిన్నుముట్టుతున్నా ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. మీదుమిక్కిలి, ప్రెసిడెంట్ దియం వదినగారట, మదాం గోదిన్‌నూ అనే ఆవిడ, బౌద్ధప్రజల మతోన్మాదాన్ని, వారి ఛాందసాభిప్రాయాలను సహించకూడదని బహిరంగంగా నోరు పారవేసుకున్నది!

దేశ జనాభాలో నూటికి 90 మంది బౌద్ధమతావలంబులై నప్పుడు, మతాంతరుడైన ప్రెసిడెంట్ దియం ప్రభుత్వాన్ని ప్రజలు సహించడమే విశేషం. కాగా, అల్పాధిక సంఖ్యాకులైన బౌద్ధుల మత విశ్వాసాలను మన్నిస్తూ ప్రజారంజకమైన విధానాలను అనుసరించడానికి బదులు ప్రెసిడెంట్ దియం ప్రజల హక్కులను అణచి వెయ్యడం గాన్నీ మతదూషణద్వారా ప్రజలను రెచ్చగొట్టడంగానీ తనకూ, తన దేశానికి క్షేమకరం కాదు.

అమెరికా సహాయంవల్లనే దక్షిణవియత్నామ్ ప్రభుత్వం ఈనాటికీ తన కాళ్లపై తాను నిలవగలిగి వున్నది. లేనిపక్షంలో, ఏనాడో అది అంతరించి ఉండవలసిందే. అయినా, దియం ప్రభుత్వం ఈ సందర్భంలో అమెరికా సలహాను సైతం పెడచెవిని పెట్టుతున్నదట!

ఇంతకంటె కూడా ప్రెసిడెంట్ దియం ప్రదర్శిస్తున్న మూర్ఖతకు మరొక నిదర్శనాన్ని పేర్కొనవచ్చు. ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు బౌద్ధులెనట్టే, వియత్నామ్ సైన్యంలోకూడా బౌద్ధమతావలంబులు చాలామంది ఉన్నారు. అయినప్పటికీ, దియం ప్రభుత్వం కన్నుగానకుండా ప్రజాభిప్రాయాన్ని తృణీకరించడం ఆత్మవినాశనానికి హేతువని వేరే చెప్పనక్కరలేదు.

దేశంలో పరిస్థితులు ఘటింత విషమించి, ప్రెసిడెంట్ దియం ప్రభుత్వం పతనం కావడానికి ముందే, ప్రెసిడెంట్ కెన్నెడీ దక్షిణవియత్నామ్ ప్రెసిడెంటును తీవ్రంగా మందలించడం అవసరం.

'ప్రపంచ చరిత్ర' ఆవిష్కరణ

మంత్రి శ్రీ పి. వి. జి. రాజుచే

మద్రాసు, ఆగస్టు 19:— శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ "గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ"కి తెనుగు అనువాదమైన కీర్తిశేషులు శ్రీ చింతా దీక్షితులు "ప్రపంచ చరిత్ర"ను విద్యా శాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు బుధవారమిక్కడ వెలువరించారు.

ఈ సందర్భంలో మైలాపూర్ ఫుడ్‌లాండ్స్‌లో ఆయన ప్రసంగిస్తూ నెహ్రూ రచనలు సరళము అయినను భావగాంభీర్యం కలవన్నారు. సామాన్య ప్రజలకు ప్రపంచ విషయాలకు చక్కని విధమున అందజేయవలయుననే అభిప్రాయంతో నెహ్రూ సరళశైలిని ఉపయోగించారని, వారి భావప్రకటనాశక్తి విషయమై అపోహపడ్డం తప్పని ఆయన అన్నారు. శ్రీ నెహ్రూ రాజకీయ తత్వనాయకత్వాన్ని ఆయన శ్లాఘిస్తూ ఈ రెండును ఒకరియందే యిమిడి వుండడం భారతదేశానికి పెద్దకానుకగా వుందనిచెప్పారు. పాశ్చాత్యదేశాలవారు వీని విషయమై పూర్వకాలంనుంచి అధికంగా మాట్లాడుతున్నారు. అట్టి నాయకులిక్కడ లేరు.

ఏపార్టీకాని గొప్ప ఆదర్శములు కలిగి వుండవలెనని, లేనిచో ఆపార్టీకి పురోగమనము వుండదని మంత్రి అన్నారు. భారతదేశము త్యాగం వంటి ఉత్కృష్ట గుణములతో కూడినదని, అందుచేతనే ఆ విషయములందు ప్రఖ్యాతి కాంచినదని అన్నారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ సభకధ్యక్షత వహించారు. ఆయన తన ప్రసంగంలో భారతదేశప్రజల కోరిక అనేకమని, వానినన్నిటిని క్రమేణ తీర్చడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. శ్రీ నెహ్రూ రచనలు ఆదర్శప్రాయములన్నారు.

కల్చరల్ బుక్స్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఎస్. రామయ్యగారు ఆహ్వానం చెబుతూ తగిన అనువాదకులు లభించనందున అనువాద కార్యక్రమములు సరైన విధంగా సాగటంలేదన్నారు. అనువాదాలకు తగిన సదుపాయాలన్నిటిని ప్రజలు, ప్రభుత్వం కలుగజేయవలయునని కోరారు.

కంట్రాక్టర్‌కు రు. 200 జరిమానా

భీమవరం, ఆగస్టు 18:— భీమవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరమ్మత్తులుచేయుటకు పైకప్పు యావత్తూ పూర్తిగా విప్పి తిరిగి కప్పువేయుటలో విపరీతమైన జాప్యం చేసి బాలబాలికలను, ఉపాధ్యాయులను చెల్లాచెదరుగా క్లాసులు జరుపుకొనవలసిన యిబ్బంది కలిగించినందుకు స్థానిక కంట్రాక్టరు శ్రీ యదుళ్ళ సీతారామయ్యకు రు. 200/—లు జరిమానా ఖమ్మంజిల్లా రోడ్స్, బిల్డింగ్సు శాఖాధికారి విధించారు.

ఈ జరిమానా మొదలు పి. డబ్ల్యు. డి. మాన్యువల్ సెక్షన్లు 60, 61 అగ్రిమెంట్ విధులను అనుసరించి వేయబడినట్లు చెప్పబడుతున్నది. (మ. వి.)

సమష్టినాయకత్వం ఏర్పాటుకు తోడ్పడే ఆదర్శ ప్రతిపాదన

కామరాజ్ పథకానికి శ్రీ సంజీవరెడ్డి సమర్థన

హైదరాబాద్, ఆగస్టు 19:—"పార్టీ సేవకై పదవులను పరిత్యజించాలన్న" కామరాజ్ ప్రతిపాదనను వేడిక్కడ నిర్నిబంధంగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సమర్థించారు.

దేశంలో "సమష్టినాయకత్వం" ఏర్పాటుకు దోహదకారికాగల ఆదర్శ ప్రతిపాదన అని ఆయన పేర్కొన్నారు.

గాంధిజీ, పండిట్ నెహ్రూవంటి మహాశయులు అరుదుగా పుడుతూ ఉంటారని, ప్రపంచ గౌరవ పురస్కారాలను పొందగల్గిన నాయకులు శ్రీ నెహ్రూ ఒక్కరేనని పత్రికా ప్రతినిధులతో శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

దేశంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నెలకొల్పగల శక్తిసామర్థ్యాలుగల బలమైన ప్రతిపక్షం ఈనాడు లేనందున, ఒకవైపు కాంగ్రెసు సంస్థను, మరొక వంక దేశ పరిపాలనను పటిష్ఠవంతం చేయుటానికి కొత్త సమిష్టి నాయకత్వం ఎంతైనా అవసరమన్నారు. కామరాజ్ ప్రతిపాదనను చిత్తశుద్ధితో, పట్టుదలతో అమలుపరచితీరాలని ఈనెల 23న ఢిల్లీలో సమావేశమయే వర్కింగ్ కమిటీ ఈ ప్రతిపాదనకు ఒక నిర్దిష్ట రూపాన్ని ఇవ్వగలదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అక్టోబర్ నెలలో జైపూర్‌లో ఏ. ఐ. సి. సి. సమావేశంనాటికి ఈ ప్రతిపాదన స్పష్టమైన రూపాన్ని పొందగలదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ముఖ్యమంత్రి ఈ నెల 22న ఢిల్లీకి బయలుదేరుతారు.

పొగాకు బారెన్ బొగ్గు వర్తకుల సాధకబాధకాలు

మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్యకు విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 19:—గుంటూరు, కృష్ణాజిల్లాలలో పొగాకు రైతులకు బొగ్గు సరఫరాచేసే నిమిత్తం వాలుగుచోట్ల నిల్వ కేంద్రాలు ఏర్పాటుచెయ్యాలన్న ప్రభుత్వ సంకల్పం ఆచరణయోగ్యమైనదికాదని పొగాకు బొగ్గు వర్తకులసంఘం తరఫున శ్రీ విడపాముల సీతారామయ్య వ్యవసాయశాఖమంత్రి డాక్టర్ యం. ఎస్. లక్ష్మీనరసయ్యకు సమర్పించిన మెమొరాండంలో విజ్ఞప్తిచేశారు.

మెమొరాండంలో యింకాఇలా తెలియజేశారు: "పొగాకు పరిశ్రమనేడు ప్రపంచంలో మూలమూలలకు ప్రాకింది. ఏటా 2,20,000 టన్నుల ఖర్చుఅవుతున్నది. కాలరీస్‌నుంచి వివిధ ప్రాంతాలకు బొగ్గు సరఫరాలో అనేక ఆటంకాలు కలుగుతున్నవని వాలుగుచోట్ల బొగ్గు నిల్వ కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని ఆలోచిస్తున్నది. రైతులు అక్కడనుంచి తమ ప్రాంతాలకు బొగ్గు తీసుకొనిపోవాలంటే 50 మైళ్ళ, 80 మైళ్ళకొనిపోవడమన్నమాట. అనేకనెలలపాటు బొగ్గు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పాడయిపోతూంది. కొంతమసి అయిపోతూంది. పొగాకు పరిశ్రమకు సింగరేణి కాలరీస్ చాలా అనువైనది. బొగ్గు నిల్వ కేంద్రాల ఏర్పాటు చేసే ప్రయత్నం విరమించవలసిందని కోరుతున్నాను.

మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య మెమొరాండంకు సమాధానం చెబుతూ వర్తకులకు నమ్మకంలేనిదే ఏ పద్ధతిని బలాత్కారంగా అమలు పరచబోవడంలేదన్నారు.

కాలరీస్‌నుంచి చేరవలసిన చోట్లకు తేలేటోగా రైల్వే యార్డులలో బొగ్గు అన్యాక్రాంతమవు తున్నదనికూడా మంత్రికి తెలియ చేయబడింది.

నాసిరకంబొగ్గు వాణ్యమైనబొగ్గుగా సరఫరా చెయ్యబడుతున్నదని శ్రీయుతులు చెల్లా రెడ్డి, కె. సుబ్బయ్యచౌదరి, రమాకాంతరావు, ఎస్. కోటయ్య చెప్పారు. వర్తకులు పడుతున్న మరికొన్ని యిబ్బందులను వారు తెలియజేశారు. శ్రీ కె. వి. సుబ్బయ్యచౌదరి వందన సమర్పణ చేశారు.

తరువాత మంత్రి పారిశ్రామిక నగరం చూశారు. అక్కడజరుగుతున్న అభివృద్ధిని శ్రీ పి. శ్రీనివాసరావు మంత్రికి తెలియజేశారు.

బాలురకు క్లబ్బులు

బాలురలో దుష్ప్రవృత్తులు ప్రబలింపి, వారు నేరాలు చెయ్యడానికి పాల్పడకుండా నివారించడంకోసం బాలుర క్లబ్‌లు ఏర్పాటు చెయ్యడం అత్యంత ఉపయోగకరమని పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. యం. దాదా కృష్ణనాయర్ రోటరీక్లబ్, లయన్స్ క్లబ్ వంటి సంఘ సేవాసంస్థలకు సూచించారు.

16వ తేదీరాత్రి రోటరీక్లబ్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పైన పేర్కొన్న సూచన చేశారు. సభకు డాక్టర్ సి. ఆముదాసు అధ్యక్షతవహించారు. శ్రీ జి. పుల్లారావు అతిథిని సభకులకు పరిచయంచేశారు.

జనపనారమిల్లు కార్మికుల వేతనాల నిర్ణయసంఘం

నివేదిక పూర్తిఅవుతున్నదని లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19:— జనపనారమిల్లు కార్మికుల వేతనాలను నిర్ణయించడానికి ఏర్పాటైన సంఘంవారు తమ నివేదికకు తుదిమెరుగులు దిద్దుతున్నారని, త్వరలో పూర్తికాగలదని నేడుకార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. కె. మాలవీయ లోకసభలో శ్రీ ఎస్.ఎం. బెనర్జీ అడిగిన ఒకప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

వర్కింగ్ జర్నలిస్టులకు రెండవవేజ్ బోర్డు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కార్మిక, ఉపాధికల్పనాశాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ తెలియజేశారు.

కామరాజ్ పథకం బెంగాల్‌కు అనవసరమట

అయినా ఏ.ఐ.సి.సి తీర్మానాన్ని పాటిస్తామని శ్రీ పి. సి. సేన్ ప్రకటన

కలకత్తా, ఆగస్టు 19:— పార్టీ సేవనిమిత్తం ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రాజీనామా చేయాలన్న కామరాజ్ పథకం బెంగాల్ విషయంలో వర్తించదని, బెంగాల్ రాష్ట్రంలో ఆటు ప్రభుత్వానికి, ఇటు కాంగ్రెస్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు కలవని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న ప్రకటించారు. కాని ఎ. ఐ. సి. సి. తీర్మానం దృష్ట్యా తాము కూడా ఈ పథకాన్ని అనుసరించవలసి వుందని ఆయన అన్నారు.

మంత్రివర్గ సమావేశం అనంతరం విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రులందరు రాజీనామా యివ్వడానికి సిద్ధపడ్డారనీ, కాని అందరు రాజీనామాలు యివ్వడం సముచితం కాదని శ్రీ పి. సి. సేన్ అన్నారు. రాజీనామాల విషయమై చివరకు ఢిల్లీలోనే తుదినిర్ణయం తీసికోవటం వుంటుందని సూచించారు.

బియ్యం సేకరణ రేట్లు సవరింపు అవసరం

కేంద్రప్రభుత్వానికి శ్రీ రోశయ్య సూచన

హైదరాబాద్, ఆగస్టు 19:— బియ్యం సేకరణ విషయంలో రైస్‌మిల్లర్లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే తక్కువ రేట్లు, అగస్టు నెలారంభంనుంచి అమలులోకి వచ్చి అదనపు అమ్మకంపన్ను, ఏకపక్ష సేకరణ ఒప్పందాలపై వేడిక్కడ ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ రోశయ్య విమర్శించారు.

1962 అక్టోబర్‌లో బియ్యం సేకరణ రేట్లను ప్రభుత్వం నిర్ణయించినప్పుడు, అమ్మకం పన్ను మూడు శాతం ఉండేదని, అందులో ఒక శాతం భరించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు.

బియ్యంపై వేసిన అమ్మకంపన్ను పెరిగించిన రేట్లు, ఆరుశాతంకు పెరిగినవని, అదనంగా మరొక ఒకటిన్నర శాతం "టర్నోవర్" పన్ను వేయబడిందని అన్నారు. అదనపు పన్నును పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరించాలన్నారు.

బియ్యం సరఫరా విషయంలో మిల్లర్లు—ప్రభుత్వం మధ్య జరిగిన ఒప్పందంలో అనేక లోపాలున్నవన్నారు.

బియ్యం సేకరణ రేట్లను సవరించడం, అదనపు పన్నును భరించడానికి అంగీకరించడం జరుగనిపక్షంలో, ఇకముందు మిల్లర్లు సహకరించడానికి అనువైన స్థితిలో ఉండరని శ్రీ రోశయ్య పేర్కొన్నారు.

సాంఘిక సేవలో నెల్లూరు ముందంజ

నెల్లూరు, ఆగస్టు 19:—సాంఘికసేవాభావం, సాంఘికధర్మపరిజ్ఞానం రాష్ట్రం యితర భాగాలలో కన్న నెల్లూరులో అత్యుత్తమస్థాయిలో విరాజిల్లుతున్నదని జిల్లా కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ 16వ తేదీని యిక్కడ రేబాల సుమిత్రమ్మ నర్సరీ స్కూలు భవనంలో సర్వీసు గిల్డు ఆధ్వర్యంలో జరిగిన దీపాలంకరణోత్సవ సందర్భంలో పేర్కొన్నారు.

ఈ దీపాలకు ప్రారంభోత్సవం శ్రీమతి జయలక్ష్మి రాజగోపాల్ జరిపారు.

ఈ భవన నిర్మాణానికి తోడ్పడిన స్వర్గీయ డాక్టరు కె. సుందరరామరెడ్డి సహాయాన్ని కుమారి పి. వసుంధరాదేవి సంస్మరించి ప్రశంసించారు.

రాష్ట్రప్రతినిధులనుంచి రు 500— ఖయీ సంస్థకు విరాళమందించిన జిల్లాకలెక్టర్‌కు ఆమె కృతజ్ఞత చెప్పారు.

మానభంగ నేరానికి మూడేండ్లు కఠినఖైదు

అసహాయులైన స్త్రీలపైన, ముఖ్యంగాబాలికలపైన అత్యాచారాలు జరిపేవారిని తీవ్రంగా శిక్షించి తీరాలని స్థానిక అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ యం. రామమూర్తిరాజు యిక్కడ పెంబర్తి యూనాది సంఘంవద్ద పదేండ్ల అవివాహిత బాలికపై 18 ఏండ్ల నివాహిత యువకుడు జరిపిన మానభంగంనేరంకేసులో ముద్దాయీ అయిన నిమ్మల రామచంద్రయ్యకు మూడు సంవత్సరాల కఠినఖైదు విధిస్తూ అన్నారు.

శ్రీ జి. సారంగపాణి ప్రాసిక్యూషను నడిపారు. పి. పాపారావు ముద్దాయి వాదం నిర్వహించారు.

సారవాక్‌లో గూర్ఖా—గెరిల్లా సంఘర్షణ

కూచింగ్, సారవాక్, ఆగస్టు 19:— ఇండోనీసియన్ స్థావరానికి చెందిన ఒక గెరిల్లా దళాన్ని నిన్న గూర్ఖా సైన్యదళం వెంటాడి వెనుకకు తరిమివేసినదనీ, ఈ సంఘర్షణలో ఒక గెరిల్లా మరణించాడని సైనిక ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలియజేశారు.

గూర్ఖా—గెరిల్లా సంఘర్షణ మొట్టమొదటిసారిగా క్రిందటి గురువారం సంభవించింది. కటిబాస్ నదిలోయ ప్రాంతంలో ఈ సంఘర్షణ జరిగింది. గెరిల్లాలు అరవై మందివరకు ఉన్నారు. ఇరుపక్షాల మధ్య కాల్పులు జరిగాయి. గూర్ఖా సైన్యదళంలో ఇరువురికి గాయాలు తగిలాయి.

గెరిల్లాలలో ఇప్పటివరకు కనీసం ఇరువురు మరణించి ఉంటారనీ, ఆరుగురు గాయపడి ఉంటారని సైనిక ప్రతినిధి తెలియజేశారు.

ఇజ్రాయిల్, సిరియా హద్దులలో సాయుధ సంఘర్షణ

లండన్, ఆగస్టు 19:— ఇజ్రాయిల్, సిరియా సరిహద్దులలో రెండుదేశాల సైనికుల మధ్య నిన్న సాయుధ సంఘర్షణలు జరిగాయి. సిరియన్ సైన్యం సైనికులు రెండుసార్లు కాల్పులు జరిపినట్లు ఇజ్రాయిల్ రేడియో ప్రకటించింది.

కాని తిరిగి తమ సాయుధదళాలు ఎదురు కాల్పులు జరిపినవని, దీనివల్ల ఎవరికి నష్టం కలుగలేదని ఇజ్రాయిల్ రేడియో వివరించింది. ఇజ్రాయిల్ తిరిగి ఎట్టి దురాక్రమణ చర్యకు పూనుకొన్నా, అణచివేయడానికి సిరియన్ సైన్యం సిద్ధంగా వున్నదని సిరియా రక్షణమంత్రిత్వశాఖ తీవ్రహెచ్చరిక చేసింది.

క్షేత్రయ్య వర్ధంత్యుత్సవం

జగదీష్ గురుకుల విద్యాలయం ఆధ్వర్యాన

విజయవాడ, ఆగస్టు 18:— విజయవాడలోని జగదీష్ గురుకులవిద్యాలయంవారు శ్రీ సింగలపూడి వెంకటేశ్వరశర్మ అధ్యక్షతన క్షేత్రయ్య త్రిశతవార్షిక వర్ధంతి ఉత్సవం జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎ. జి. కృష్ణమూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు. అధ్యక్షులు తమ ఉపన్యాసములో ఇలా చెప్పారు:

"క్షేత్రయ్యని మొదటిపేరు మొవ్వవరదయ్య. వారి వంశమువారు యిప్పటికి మొవ్వగ్రామములో వున్నారు. నేనూ వారి బంధుకోటిలోని వాడనే. క్షేత్రములు సేవించుటచే క్షేత్రజ్ఞ నామము సార్థకమైనది. ఆయన సంస్కృతాంధ్రభాషలయందు పాండిత్యము గడించి అలంకారశాస్త్ర మభ్యసించారు. కూచిపూడిలో నాట్యం నేర్చుకొన్నారు. గోపాలమంత్రము ఉపదేశముపొంది విషయలోలుడై భోగములనుభవించారు. చివరకు పిరాగియై భగవంతుని నాయకునిగాజేసి తాను నాయికయై రసక్రీడల సలలీతుల వర్ణించారు. ఆ వర్ణనలే పదములై వెలసినవి. కూచిపూడిలో వెనుక శ్రీ వెంపటి వెంకటనారాయణ క్షేత్రయ్య పదములను తన్మయత్వమొందుచు నటించెడివారు.

"మద్రాసులో ధనమ్మగారను సంగీత విద్వాంసురాలు పండిత కోటిని పదముల పాడెడిది. నేటి విద్వాంసులు సంగీత ప్రధానముగా పాడుచున్నారు. కాని, భావము వ్యక్తమగునట్లుగ అభినయము చేయుచు పాడిన బాగుగా రక్తి గట్టగలవు. అష్టవిధ నాయికా లక్షణములు దెలుసుకొని నవరసముల సమపాళ్లలో జొప్పించి ఆంగిక, సాత్విక, వాచికాభినయములను ఏకకాలమున నటించవలె."

సి. రామశర్మ, కుమారి లక్ష్మి ఒక పదమును నృత్యం జూపారు. కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

పొన్నూరు-నిడుబ్రోలు మునిసిపాలిటీ

1964 జనవరిలో ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయం

నిడుబ్రోలు, ఆగస్టు 19:— నిడుబ్రోలు, పొన్నూరు మేజర్ పంచాయతీలను కలిపి మునిసిపాలిటీ ఏర్పాటు చేసే విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుది నిర్ణయాలు చేస్తున్నట్లు నమ్మకంగా తెలుస్తున్నది. 1964 వ సంవత్సరం జనవరినుంచి మునిసిపాలిటి అమలులోకి వచ్చే ఏర్పాటు జరుగుతున్నదట. సంవత్సరంక్రితమే ప్రభుత్వం ఈ రెండు గ్రామాలకు సంయుక్తంగా మునిసిపాలిటీ ఏర్పాటు చెయ్యడానికి కావలసిన విషయం సేకరించింది. కానీ ఇంతకాలం నిర్ణయాన్ని అమలులో పెట్టలేదు.

పార్లమెంటు ఎదుట రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ప్రదర్శనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19:— నిత్యావసర వస్తువులధర పెరిగినందుకూ, నిర్బంధ డిపాజిట్టు పథకం అమలుజరిపినందుకూ ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయడానికి రివల్యూషనరీ సోషలిస్టుపార్టీకి చెందిన 200 మంది కార్యకర్తలు నేటి ఉదయం పార్లమెంటు భవనం ఎదుట ప్రదర్శనలు జరిపారు.

అంతకుముందు పార్లమెంటు వీధిలో ప్రదర్శకులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ వూరేగారు.

ప్రదర్శకులు పార్లమెంటు సభ్యులకు అందచేసిన ఒక విజ్ఞప్తిలో నిర్బంధ డిపాజిట్ పథకం ప్రజల ప్రాథమికహక్కులకు భంగం కలిగించుతున్నదని పేర్కొన్నారు.

బంగారం కంట్రోలు నిబంధనలు రద్దు చేయాలని కూడా వీరు కోరారు.

ఆరోపణలకు శ్రీ మండ్లాయ్ సమాధానం

భోపాల్, ఆగస్టు 19:— కాంగ్రెస్ అధ్యక్షునికి, ప్రధాన మంత్రికి కొందరు ప్రతికూల కాంగ్రెసు శాసనసభ్యులు సమర్పించిన "ఆరోపణలపై" తన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి శ్రీ మండ్లాయ్ పంపారని తెలుస్తున్నది.

ప్రతికూల సభ్యులు చేసిన ఫిర్యాదులపై తుది నిర్ణయం ఈనెల 23 న ఢిల్లీలో జరిగే వర్కింగ్‌కమిటీసమావేశసందర్భంగా జరుగవచ్చు.

మీర్జాపూర్ జమీందారిణి శ్రీమతి లక్ష్మీ వెంకయ్యమ్మారావు మృతి

మద్రాసు, ఆగస్టు 19:— మీర్జాపూర్ జమీందారిణి శ్రీమతి లక్ష్మీ వెంకయ్యమ్మారావు ఆదివారం అర్ధరాత్రి మంగంబాకంలోని ఆమె కుమారుని ఇంట స్వర్గస్థులైనారు. ఆమె వయస్సు 66. ఆమెకు ఇరువురు కుమారులు, ఒక కుమార్తె కలరు.

శ్రీమతి వెంకయ్యమ్మారావు ఆంధ్ర మహిళా సభ సంస్థాపక అధ్యక్షురాలు. ఆమె గౌరవార్థం నేడు మద్రాసు, హైదరాబాద్‌లలోని ఆంధ్ర మహిళా సభ సంస్థలన్నీ మూసివేశారు.

మహారాష్ట్రకు బంగారుతీగెలు బియ్యం

హైదరాబాద్‌లో చర్చలు

హైదరాబాద్, ఆగస్టు 19:— మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం ఒకటి ఉన్నతస్థాయిలో నిన్న ఇక్కడ జరిగింది. ఈ సమావేశంలో రైసుమిల్లర్ల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. వీరు మహారాష్ట్రకు 10 వేల టన్నుల బంగారుతీగెల బియ్యం ఎగుమతి చేసే విషయాన్ని చర్చించారు.

మహారాష్ట్ర సివిల్ సప్లైస్ మంత్రి శ్రీ తాల్యార్‌ఖాన్, ఆహారశాఖ కార్యదర్శి శ్రీ జోషి, ఆంధ్రప్రదేశ్ ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టరు శ్రీ ఎం. గోపాలకృష్ణన్, వ్యవసాయశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎం. శ్రీరాములుగార్లు కూడ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బంగారు తీగెలు త్వరగా మహారాష్ట్రనికి ఎగుమతి చేయమనీ, వ్యాగన్ల కొరత లేదనీ మహారాష్ట్ర ఆహారమంత్రి మిల్లర్లకు విజ్ఞప్తి చేశారు. ఎగుమతులుమహారాష్ట్ర ప్రభుత్వంకళ్ల గల ధరపై ఆధారపడి వుంటాయనీ, ధర ఆకర్షణీయంగా వుంటే ఎక్కువసరుకు సప్లై చేయడానికి చర్యతీసుకుంటామని మిల్లర్లు చెప్పారు.

తుమ్హార్ ప్రాజెక్టులోని 4 గురి ఆఫీసర్ల సస్పెన్షన్

లోకసభలో రక్షణమంత్రి విశదీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19:— అవినీతి ఆరోపణల దర్యాప్తు ఫలితంగా నేఫాలోని తుమ్హార్ ప్రాజెక్టుకు చెందిన నలుగురు ఆఫీసర్లను సస్పెండ్ చేయడం జరిగిందని నేడు లోకసభలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ తెలియజేశారు. తేజ్‌పూర్ వ్యవహారాలపై దర్యాప్తు పూర్తయిందని, దిబ్రూఘర్ వ్యవహారాలపై దర్యాప్తు మరికొన్ని వారాలలో పూర్తి కాగలదని చెప్పారు.

మనస్తత్వ శాస్త్రవేత్తల సంఘం ఏర్పాటు

దుర్భేద్యులకు సరైన యుద్ధ శైలిని మనుష్యులను మార్చడానికి "సిద్ధులను" రూపొందించడంలో రక్షణశాఖకు సహాయపడడానికి వివిధ యూనివర్సిటీలకు చెందిన మనస్తత్వ శాస్త్రవేత్తల సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు రక్షణ మంత్రి శ్రీ చవన్ లోకసభలో చెప్పారు.

భారత యుద్ధ శైలీల మనుష్యులను మార్చడానికి చైనీస్ యత్నాలు చేశారని ప్రభుత్వానికి వార్తలు అందినవని రక్షణమంత్రి వివరించారు.

కారిబౌ విమానాల ఉత్పత్తి సమస్య

అవ్రో — 748 విమానయానాల పరీక్షా ఫలితాలు తేలినపిమ్మట, కారిబౌ విమానాల ఉత్పత్తి వ్యవహారంపై నిర్ణయం జరుగగలదని రక్షణ మంత్రి శ్రీ చవన్ చెప్పారు. ఆ నిర్ణయం జరిగిన తర్వాత, వాటిని ఎక్కడ ఉత్పత్తిచేసేదీ తేల్చగలరన్నారు.

ఈ లోగా కాన్పూర్ అవ్రో ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తిని విస్తృతి పర్చడం జరుగగలదన్నారు.

'నృత్తరత్నావళి' తెలుగులో ప్రచురణకు అకాడమీ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 19:— నటరాజ రామకృష్ణ తెలుగులోకి అనువదించిన 'నృత్తరత్నావళి'ని ప్రచురించడానికి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యవర్గం మొన్న 17 వ తేదీన తీర్మానించింది.

పురంధరదాసు, బళ్లారి రాఘవ వర్ధంతి ఉత్సవాలను నిర్వహించాలని కూడా కార్యవర్గం తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా 10 రోజులపాటు నృత్య ప్రదర్శనలు అఖిలభారతస్థాయిన ఏర్పాటు చేయాలని కూడా కార్యవర్గం తీర్మానించింది.

రాజమహేంద్రవరంలోని ఆంధ్ర గానకళా పరిషత్ తరఫున శ్రీ విస్సా అప్పారావు ప్రచురించిన అధ్యాత్మ రామాయణ కీర్తనలు హక్కులను అకాడమీ పొందింది.

సైగాన్‌లో వేలాది బౌద్ధుల నిరశనదీక్ష

సైగాన్, ఆగస్టు 19:— దక్షిణవియత్నాం ప్రభుత్వం బౌద్ధులపట్ల అనుసరిస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ కొన్నివేలమంది బౌద్ధులు 12 గంటలపాటు నిరశనవ్రతం సాగించారు. వీరందరు సైగాన్ బౌద్ధ దేవాలయంముందు నిరశనవ్రతాన్ని కొనసాగించారు.

వర్షం జోరున కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా బౌద్ధులు పట్టుదలతో తమ నిరశనవ్రతాన్ని కొనసాగించగలిగారు. ఈ సందర్భంలో ఎట్టి సంఘటనలు జరుగలేదు.

తుపాకి గుండుదెబ్బలకు షిమోగాజిల్లా జైలు వార్డెన్ మృతి

షిమోగా, ఆగస్టు 19:— షిమోగా జిల్లా జైలు వార్డెన్ నేటి ఉదయం జైలు గేటు దాటుతుండగా తుపాకిగుండు దెబ్బలు తగిలి చనిపోయాడు.

ఈ వార్డెన్ పేరు హనుమంతప్ప. అతడి వయస్సు 32. మామూలు కార్యక్రమం నిర్వహించడానికి అతడు గేటు తలుపులు తెరుస్తుండగా తుపాకి గుండ్లు తగిలాయి. ఆ గాయాలతో హనుమంతప్ప మరణించాడు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా ఎవర్నీ అరెస్టు చేయలేదు.

యౌవనోత్సవ వీణ

అందంగా ఉండాలని అందరూ ఆశిస్తారు అందులోనూ ఆడవారు మరీను.

సహజంగానే కొందరుసుందరులుగాఉంటారు. రూపం అన్నదేమిటో ఇదీ అని నిర్ధారణగా చెప్పలేంగాని, ఎవరో కాస్త కనపడగానే ఒకమెరుపు మెరిసినట్లవుతుంది.

మరోసారి చూతామనిపిస్తుంది.

కనులు నులుముకొని మరొకమారు చూచినా వారు అందంగానే కానవస్తారు.

అలా అందం ఇలా ఉంటుందని నిర్వచింపలేక పోయినా, అదెక్కడో కనిపించినప్పుడు, ఇదీ అందం అని చాలామంది చెప్పగలరు.

వీరంతరూ ఒకరి సౌందర్యం విషయంలో ఏకీభవించి తీరెదరన్న నమ్మకంమాత్రం లేదు.

కానీ, అలా ఏవో తరతమ భేదాలు వారికితోచినా అందరూ బాగానే ఉంటుందనిడ అనే మనువులు కొందరిని వారు కలగలుపుగా చెప్పగలరు.

అంగసౌష్ఠవం మాత్రమే అందంకాకపోవచ్చు.

అవయవ సమన్వితరీతి మాత్రమే సౌందర్యం కాకపోవచ్చు.

కానీ అవి రూపానికొక ప్రాతిపదికను సిద్ధం చేస్తాయనడంలో సందేహంలేదు.

అలాగే ప్రాయం అన్నదీ ప్రధాన హేతువే. నూనూగు మీసాలనూనూగుప్రాయం వయస్సులో ఏదో ఒక తళుకును చిందింపగలదు.

మరి ఆయుకుతోడు ఆరోగ్యమున్నది అత్యవసరం.

సిరోగత సగం సుందరితకు సివానమవుతుంది.

అనారోగ్యం, అందాన్ని భస్మం చేసివేస్తుంది. మరి పిటికిలోను చిన్నటివిద్దలు తగిన ఆహార విహారములూ కుదరాలన్నది వేరే చెప్పనక్కరలేదు.

ఇవన్నిటినీ ఇలా ఉంచాలవు.

పరిశుభ్ర చేతోబాటు మానసికంగాసంతోషం సంతృప్తి ఉల్లాసమున్నదీ వివరించి చెప్పవలసిన పనిలేదు.

శరీరారోగ్యం వలెనే మానసికారోగ్యమూ ఆకృతికొక లాలిత్యం ప్రసాదిస్తుంది.

ఇవన్నిటివల్లా ఏదో ఒక లావణ్యస్ఫూర్తి భాసమానమవుతుంది.

• • •

వైసంగతులన్నీ ఎరిగిన వారుఅనాదిగా సౌందర్య ప్రవర్ధనకు ఏవో కొన్ని చిట్కాలు చెప్పాన్నారు.

అంటే ఆరోగ్యం, ఆనందం, అంగసౌష్ఠవం అవయవ పరిపుష్టి ఇవన్నిటికీ ఏమేం చేస్తే మంచిదో వారు పరిశోధించి సలహా ఇచ్చాన్నారన్నమాట.

ఆటు వైద్యశాస్త్రం, ఇటు మనశ్శాస్త్రం రెండూ కలగలిపి, మరికొన్ని అనుబంధ సూత్రాలను గమనించి ఈ సలహా ఇచ్చాన్నారు.

ఏ అంగరాగాలు చెప్పినా, విలాసక్రీడలు చెప్పినా, ఏ వ్యాయామక్రీడల నుపదేశించినా, ఏవి సూచించినా వైవానివన్నీ తోనే.

మొన్న మొన్న మ్యూజియంలో శ్రీ సౌందర్య పరిపోషణ కేం చేయాలని చాలామంది పథకలు చేసినారలు.

అందులో ఔషధులు, అంగరాగాలు లాంటి కృత్రిమ రసాయనిక ద్రవ్యాలుకాక, సహజసిద్ధ ప్రాకృతిక వస్తుతతితోనే అందంలోని మించు మరింత మెరుస్తుందని, వారు తీర్మానించుకొన్నారట.

• • •

అంటే అంగరాగాదులుఅసలు కూడవనికాదు. అవి కృత్రిమమైనవికాక, ప్రకృతిసిద్ధమైన వయితే మంచిదన్నమాట.

అనాదిగా ఏవోపూలూ ఆకీ దంచి పాడిచేసి అలదుకోవడం కలదు.

అలాగే మరికొన్ని సుగంధ ద్రవ్యాలను చేర్చి నలుగు పెట్టుకోవడం, మానెలో వేసి కాచి అభ్యంగనం చేసుకోవడం వగైరాలాగా ఉన్నవి.

మరి అవైనా రాసురాను మేళం తేలక తప్పలేదు.

వానినే మరింత అందంగాఉంచే ఏర్పాట్లు చేసి, మరింత సువాసనలు గుబాళించేలా చేసి ఏవో ప్రసాధన సామగ్రి తయారుచేస్తున్నారు.

వీనిలో ఏవి కృత్రిమాలో, ఏవి సహజాలో చెప్పడం కష్టం.

ఎంతసహజమైనవైనా ఏవోకొన్నికుద్దులా చేయాలి, వానికేవో బుద్ధులా గరపాలి.

వానిని నిల్వచేసేందుకూ, ఎక్కడికివెళ్ళినా సులువుగాకొనిపోయేందుకూ వీలుగా ఏవో ప్రక్రియలూ అవలంబించాలి.

ఏతావతా ఎంత ప్రాకృతిక సహజసిద్ధసామగ్రి అయినా కొన్ని కృత్రిమతలకు తలవొగ్గక తప్పనట్టున్నది.

ఏమైనా మరి రసాయనిక ద్రవ్యాలకంటే, ఈ మూలికలూ ఆవి, ఉపయోగించడం మంచి దంటే అదే పాతకాలంనాటి అలవాటు కూడా— గనుక అందులో వింతేం లేదు.

అలాకాక ఎవరికి వారు పూర్వంలా వానినన్నింటినీ తెచ్చి దంచి, కాచి, వస్త్ర కాళితం పట్టి...వగైరా వగైరాలతో సొంతం తయారు చేసుకోవాలంటే మాత్రం కానిపని...

• • •

ఇవికాక సహజంగా ఉన్న అవయవ పరికల్పనకు కాస్త ఉత్తేజం కల్పించేలా, కొంత వివేకంతో రేలా కనుబొమలపై కాస్త రేఖాచిత్రణం, కనురెప్పలకుకాస్త కజ్జలాభిమంత్రణంచేయడం, బుగ్గలకు కాస్త గులాబీ దుద్దడం, పెదవులకు కాస్త ముదురాపాటురూకల్పించేట్లుచూడడం వగైరాలేవో అప్పుడూ, ఇప్పుడూ కూడా ఉన్నవి.

ఇలాంటివేవోకొంతఅవయవస్ఫూర్తిని పెంచడంలో చాలానే పనిచేయస్తాయి.

ఇవన్నిటినీ వదలి అసలు ఈ ప్రాకృతిక సహజ వస్త్ర పరిచర్యను కూడా త్యజించి, అసలు సహజ సౌందర్యమే చాలునంటే అది వేరేమాట.

సహజసిద్ధత ఎక్కడిది ?

అసలు పుట్టినది పుట్టినట్లుగా ఎంత ఏడుమల్లెపూలెత్తుచిన్నదయినా కంటికింపితంగా కానరాదు.

అడవుల్లో తిరిగేవారు కూడా అలనాడు నెమలిపురులో, పువ్వుగుచ్చాలో, వెదురుముత్తెపు సరులో ఏవేవో పెట్టుకునే పెట్టుకున్నారు. ఏవోవలపులూ, పులుపులూ, కలుపులూ ఏవైతేనేం అలంకరణం పెంపుకోవాలని ఉపయోగించారు.

అవేవాదు మనకు సులువుగా దొరకడమేమిటి!

—విశ్వం.

బొంబాయి సమ్మె పరిస్థితి

లోకసభలో చర్చకు నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 19:— బొంబాయి సమ్మె పరిస్థితిని గురించి చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు చేసిన సూచనను 25 నిమిషాలపాటు వాగ్వివాదం జరిగిన తరువాత లోకసభ స్పీకర్ ఆమోదించారు. చర్చ జరిగేముందు సమ్మె పరిస్థితిపై సమాచారాన్ని సేకరించి పార్లమెంటు ముందు ప్రకటించాలని కార్మికమంత్రిని స్పీకర్ ఆదేశించారు.

శ్రీ యస్. యమ్. బెనర్జీ, తదితర సభ్యులు సమ్మె పరిస్థితి గురించి చర్చించాలని కోరుతూ ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన తరువాత, కాల్ అటెన్షన్ తీర్మానం ద్వారా చర్చకు శ్రీ హెచ్. వి. కామత్‌కు డిప్యూటీ స్పీకర్ అవకాశాన్ని యిచ్చారు. దీనితో డిప్యూటీ స్పీకర్, శ్రీ యస్. యమ్. బెనర్జీ, తదితర ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. స్పీకర్ రూలింగ్‌ను గురించి సభ్యులు ప్రశ్నించే అధికారంలేదని డిప్యూటీ స్పీకర్ స్పష్టంచేశారు.

రేవుకార్మికులుకూడా సమ్మె ప్రారంభించడం వల్ల, బొంబాయిలో సమ్మెపరిస్థితి విషమించిందని, దేశంలో ఇతర ప్రాంతాలకు కూడా సమ్మె విస్తరించే ప్రమాదం కలదని తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ హెచ్. వి. కామత్ హెచ్చరిక చేశారు. పెద్దఎత్తున అరెస్టులు సాగించడంద్వారా రక్షణ నిబంధనలను మహారాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగపరచిందని శ్రీ బెనర్జీ ఆరోపించారు.

సోషలిస్టు నాయకుడు శ్రీ లోహియా మాట్లాడుతూ హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి యిచ్చిన హామీకి విరుద్ధంగా మహారాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిందని సమ్మెను నిర్వహిస్తున్న కార్మిక నాయకులతో చర్చించడానికి కూడా మహారాష్ట్ర ముఖ్యమంత్రి నిరాకరించారని విమర్శించారు.

మధ్యప్రదేశ్‌లో సిమెంటుకువాడే సున్నపురాయి

భోపాల్, ఆగస్టు 19:— సిమెంటుతయారు చేసేందుకు ఉపకరించే 4200 లక్షల టన్నుల సున్నపురాయిని మధ్యప్రదేశ్ రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ మండసార్ జిల్లాలో జరిపిన ప్రాథమిక దర్యాప్తులో కనిపెట్టింది.

షాదోల్ జిల్లాలో పదిమైళ్ల బొగ్గుపొర కూడా కనిపించింది. 38 మిలియన్ టన్నులకు పైగా పథర్‌కేదాలో కనుగొనబడింది.

చైనా, పాక్ విమానాలచే విపరీతంగా మన సరిహద్దుల అతిక్రమణ

లోకసభలో రక్షణమంత్రి శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19:—

చైనా విమానాలు 1962 లో కంటె ఇప్పుడు ఎక్కువసార్లు మన ఆకాశసరిహద్దులను అతిక్రమించడం పరిపాటి అయినదని నేడు లోకసభలో రక్షణమంత్రి శ్రీ చవన్ ప్రకటించారు.

గత మేనెల 19 వ తేదీనుంచి ఇప్పటివరకు చైనా విమానాలు పదిసార్లు మన ఆకాశ సరిహద్దులను అతిక్రమించి చొచ్చుకువచ్చినవని మే 6 వ తేదీన ఒక చైనా విమానం సరిహద్దును అతిక్రమించి, 60 మైళ్లదూరం చొచ్చుకు వచ్చినదని, నాటి సంఘటనపట్ల భారత ప్రభుత్వం తన నిరసన తెలియ చేసినదని, చైనా, తన విమానం అతిక్రమణ జరపలేదని బుకాయించినదని ఆయన వివరించారు.

ఇక పాకిస్తాన్ విమానాలు మే 19 నుంచి ఇంతవరకు 7 సార్లు మన ఆకాశ సరిహద్దును అతిక్రమించినవని ఆయన తెలియచేశారు.

చర్చలో ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకొని, మన ఆకాశమార్గంలోనికి అక్రమంగా చొచ్చుకువచ్చిన విదేశ విమానాలను కూల్చడానికి మన విమానదళానికి హక్కు కలదని, ఆకాశంలో కొన్ని విమానాలువుంటేతప్ప, వాటిని కూల్చడం కష్టమని, గగనపరిధి అతిక్రమణ, సరిహద్దులకు దగ్గరగా జరగడంవల్లకూడా, వాటిని కూల్చడం కష్టమవుతున్నదని, విదేశ విమానాలు సరిహద్దులను అతిక్రమించి ఎంతో ఎత్తున ఎగురుతూ రెండు మూడు నిముషాలలోపునే, తిరిగి వెనక్కి పారిపోతున్నవని వివరించారు.

మే 6 వ తేదీన ఇండియా సరిహద్దులను అతిక్రమించి ఎరిగిరిన విమానం తనది కాదని చైనా అన్నదని, కాని, అది చైనాదే అని స్పష్టంగా గుర్తింపబడినదని ప్రధాని తేటపరిచారు.

సోవియెట్ యూనియన్ విమానాలు భారత సరిహద్దులను అతిక్రమించి వస్తున్నట్లు చైనా, ఇండియాకు సూచిస్తున్నదా అని ప్రశ్నించగా, సోవియెట్ యూనియన్ విమానాలు మన సరిహద్దులచెంత లేవని ఆయన స్పష్టీకరించారు.

ఇండియా వస్తువులకు రష్యాలో గిరాకీ

మాస్కోలో ప్రదర్శన సాధించిన విజయాలు

మాస్కో, ఆగస్టు 19:— మాస్కోలో భారత వస్తుప్రదర్శన, అన్నివిధాల అత్యద్భుతమైన విజయాలను సాధించినదని, ప్రదర్శనను మొత్తం 20 లక్షలమంది సోవియట్ పౌరులు తిలకించారని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు. నిన్నటితో ముగిసిన ఈ ప్రదర్శనానికి ఎక్కువమంది పౌరులు హాజరయారు. నిన్న ఉభయ దేశాల మధ్య అనేక వర్తక ఒడంబడికలపై సంతకాలు జరిగాయి.

భారతదేశంనుంచి 2½ కోట్ల రూపాయల విలువగల తేయాకు కొనగలమని సోవియట్ వర్తక సంస్థలు తెలియచేశాయి. అంతేకాక భారతదేశంనుంచి బట్టలు, జోళ్లు మున్నగునవి విరివిగా రష్యాకు ఎగుమతి కానున్నాయి.

10 లక్షల మీటర్ల బట్టలు, 14 లక్షల రూపాయలు విలువగల జేబురుమాళ్లు రష్యాకు ఎగుమతి చేయడానికి నిన్ననే సంతకాలు జరిగాయి. 1964 లో జోళ్ల సప్లయ్ చేయడానికై ఇప్పుడు సంభాషణలు జరుగుతున్నాయి. నాలుగున్నర లక్షల రూపాయల విలువగల ఆభరణాలలో పొదిగే రాళ్లను కొనడానికి, రష్యా అంగీకరించింది బొంబాయికి చెందిన ఒక సంస్థ, మాస్కో ప్రదర్శనలో ఆపరేషన్ పరికరాలను విక్రయించింది. ఈ పరికరాలకు ఇంకా గిరాకీ హెచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

భారతఉత్పత్తులపై హంగరీలోఆసక్తి

మాస్కో, ఆగస్టు 19:— హంగరీ, యుగొస్లావియా, జర్మనీలలో భారతదేశ వస్త్రాలకు గిరాకీగా వున్నదని, ఆయాదేశాలలో భారతదేశ ట్రేడింగ్ కార్పొరేషన్ ప్రతినిధిగా పర్యటించిన శ్రీ కమాల్, ప్రకటించారు. హంగరీ, కాశ్మీర్ శాలువలను, ఉన్నిబట్టలను విపరీతంగా దిగుమతి చేసుకోదలచినదని, ఆయన అన్నారు. హంగరీనుంచి ఒక ప్రతినిధివర్గం ఈ లక్ష్యంతోనే, ఇప్పటికి భారతదేశానికి చేరింది.

'సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాల దర్యాప్తు పూర్తి అయింది'

రాజ్యసభలో శ్రీ శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19:— సిరాజుద్దీన్ కంపెనీకి చెందిన వ్యవహారాలలో అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను విచారించడం పూర్తి అయిందని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వెల్లడించారు.

'అతి త్వరలో ఈ వ్యవహారాన్ని కోర్టుకు పంపవచ్చు' అని శ్రీ శాస్త్రి చెప్పారు.

బొంబాయిలో 350 తులాల దొంగ బంగారం స్వాధీనం

వి. టి. స్టేషన్‌లో కస్టమ్స్ అధికారుల చర్య

బొంబాయి, ఆగస్టు 19:— బొంబాయిలోని మార్వారీ దుకాణదార్లు మద్రాసువెళ్లే ఎక్స్‌ప్రెస్ ఎక్కబోతుండగా వి. టి. స్టేషన్‌లో కస్టమ్సు అధికారులు రు. 50 వేలు విలువచేసే అక్రమంగా రవాణా అయిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

విదేశీముద్రలుగల 350 తులాల బంగారం వారివద్దనుంచి అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

బొంబాయి మునిసిపల్ సమ్మె

(1 వ పేజీ తరువాయి

జరుపుతున్నదని, అందుచేత సమ్మెను విరమించాలని శ్రీ కన్నంవార్ కోరారు.

బొంబాయిలో దౌర్జన్య చర్యలు

బొంబాయి, ఆగస్టు 19:— ఎనిమిదిరోజులుగా ప్రశాంతంగా జరుగుతున్న బొంబాయి మునిసిపల్ ఉద్యోగుల సమ్మె పరిస్థితిలో నేడు మార్పు వచ్చింది. నేటిమధ్యాహ్నం మునిసిపల్ ఎలక్ట్రిక్ సప్లైవారు నడుపుతున్న బస్సులో ఆసిడ్ విసరగా డ్రైవర్‌కు గాయాలు తగిలాయి.

సిటీబస్సు సర్వీసుకు చెందిన 21 వేలమందిలో 1200 మంది పనివారుమాత్రమే పనులకు వచ్చారని ప్రకటించారు.

21 వ తేదీవరకు పూరోగింపులు, బహిరంగ సభలు జరుగరాదని పోలీసుకమీషనర్ ఉత్తరువు జారీచేశారు. సమ్మె ప్రారంభం కాకముందు ప్రవేశపెట్టిన నిషేధాజ్ఞలు క్రమంగా విస్తరింపచేస్తున్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 19:—

నిన్నటి క్లోజింగ్	33.38
నేట ఓపెనింగ్	33.43

ఇండియా–పాకిస్తాన్ సరిహద్దు

అంతర్జాతీయ పర్యవేక్షకులను పంపాలనే సూచనకు నెహ్రూ విముఖత

న్యూఢిల్లీ, ఆగస్టు 19:— ఇండియా—పాకిస్తాన్ సరిహద్దులో ఇరువైపుల సైన్యాలు సమీకరింపబడు తున్నాయనే వార్తల యాథార్థ్యంతెలుసుకునేందుకు అంతర్జాతీయ పర్యవేక్షకులను అక్కడికి పంపాలని ఆచార్యరంగా చేసిన ప్రతిపాదనను నేడులోకసభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సూత్రాంపవికి రాదని తిరస్కరించారు.

సరిహద్దు అతిక్రమణలు జరుగకుండా ఉండేందుకు ఆప్రాంతంలో ప్రజలను సాయుధులను చేయాలని శ్రీ సింఘ్వీచేసిన సూచనను కూడా ప్రధానమంత్రి నిరాకరించారు.

రక్షణ పరికరాల ఉత్పత్తి పెంపుదల

చర్యలు తీసుకుంటున్నామని రక్షణమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19:—ఆయుధాలు,రక్షణ పరికరాల ఉత్పత్తిని పెంచడానికి చర్యలు తీసుకోబడినట్లు నేడు లోకసభలో రక్షణమంత్రి శ్రీ చవన్ లిఖితపూర్వకంగా తెలియజేశారు. రక్షణ కార్యక్రమం తొలిదశపనిగా ఆరు కొత్త ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి పథకాలు రూపొందించబడినవన్నారు.

1963—64 లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో రు 100 కోట్ల మేరకు విలువగల రక్షణ పరికరాలను ఉత్పత్తి చేయదలిచారన్నారు.

ప్రస్తుతం ఆయుధాలు, మందుగుండు ఉత్పత్తిని ఇరవై ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు నిర్వహిస్తున్నవని రక్షణ పరికరాలఉత్పత్తిశాఖమంత్రి శ్రీ కె. రఘురామయ్య చెప్పారు.

ప్రేలుడు పదార్థాల ఉత్పత్తికి ఉద్దేశించబడిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి సంబంధించిన యంత్రాలు 1964 మధ్య ప్రాంతంలోగానే ఫ్యాక్టరీ స్థలానికి చేరవచ్చని భావిస్తున్నామని ఫ్యాక్టరీ నిర్మాణం పని ప్రారంభమైనదని ఈ ప్రాజెక్టు 1964 ఆఖరుకు పూర్తి కాగలదని భావిస్తున్నామని మంత్రిచెప్పారు.

ఇండియాకు ఆయుధాల సరఫరాకు యుగోస్లేవియా అంగీకరించిందని రక్షణ డిప్యూటీ మంత్రి చెప్పారు. ఈ దేశంలో ఆయుధాల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఆదేశం తన సంసిద్ధతను తెలియజేయ లేదన్నారు.

గోదావరి వరద

(1 వ పేజీ తరువాయి)

మైన చర్యలు, జాగ్రత్తలు గైకొనబడినాయి. వరద ప్రమాదంగల గ్రామాలలో ప్రజలను ఖాళీచేయించి వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్పడానికి వీలుగా, అధికార సంస్థలకు చెందిన సహాయక బృందాలను ఆయా గ్రామాలలో అట్టిపెట్టి ఉంచామని ఆయన వెల్లడించారు.

గోదావరి ఉపనదులైన ప్రాణహిత, వైనగంగ, వార్ధానదులు కూడా వరదలతో పొంగి ప్రవహిస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

నేటి సాయంత్రం దుమ్ముగూడెం ఆనకట్టపైన వరదనీటిమట్టం 20.4 అడుగులు ఉన్నది.

మధ్యప్రదేశ్‌లోని పొనైనుంచి ఇప్పుడే అందిన ఒక వార్తనుబట్టి అక్కడ వరదనీటి మట్టం 20.4 అడుగులు ఉన్నదని, నీటి మట్టం ఇంకా పెరిగే అవకాశం కలదని తెలియవచ్చింది.

శబరి నదికూడా వరదలతో ప్రవహిస్తున్నది. బూర్గంపాడు, భద్రాచలం మధ్య యాత్రికులు ప్రయాణంచేసే మోటారు లాంచీల రాకపోకలు నిలిపివేయబడినాయి.

భద్రాచలంవద్ద గోదావరి వరదనీరు, దేవాలయాన్ని తక్కిన వ్యాపారప్రాంతంనుండి వేరుచేసింది. కల్యాణమండపంవద్ద రోడ్డు నిన్ననే జలమయమైంది.

రాజమండ్రివద్ద గోదావరి వరదనీటిమట్టం పెరుగుదల

(మన విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 19:— ధవళేశ్వరం ఆనకట్టపైన గోదావరి వరదనీటిమట్టం నిన్నటి కంటె కూడా పెరిగింది.

నేటి సాయంత్రం ఆనకట్టపైన వరద నీటి మట్టం 11.4 అడుగులు ఉన్నది. రాజమండ్రి రైలు వంతెనవద్ద నీటిమట్టం 57.3 అడుగులు ఉన్నది.

ఎగువ ప్రవాహ కేంద్రా లన్నిటివద్ద కూనవరం, భద్రాచలం, దుమ్ముగూడెంల వద్ద వరదనీటిమట్టం అంతకంతకూ పెరుగుతున్నట్లు ఇక్కడికి వార్తలు అందాయి.

సరిహద్దు వివాదం

(1 వ పేజీ తరువాయి)

మనం మన రక్షణపాటవాన్ని ఇతోధికం చేసుకుంటూనే వుంటామని ప్రధాని నెహ్రూ స్పష్టీకరించారు.

నిస్సైనిక మండలంలో చైనీస్ ఏర్పరచిన గస్తీ కేంద్రాలలో సైనికోద్యోగులుగాని లేదా ఆ వేషంతోఉన్న సైనికులుగాని గస్తీ ఉన్నట్లు ప్రభుత్వానికి ఖచ్చితంగా తెలుసునా అని శ్రీ మహావీర్‌త్యాగి అడిగారు.

'అది ఖచ్చితంగా తెలుసుకొనడం కష్టం. బహుశః వారు సైనికులే కాకపోతే [illegible] అయినా సైనికులు అయివుంటారు' అని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు.

హైదరాబాద్, ఆగస్టు 19:—[illegible] అధ్యక్షుడు శ్రీ [illegible] 24వ [illegible] 25న జరిగే [illegible] 26న గుంటూరును సంప్రదించి [illegible] హైదరాబాద్‌కు తిరిగివస్తా[illegible]

మే నెలలో కొండజాతి ప్రజలచే 12 మంది నేఫా ఉద్యోగుల వధ

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19:— గత మేనెల 31వ తేదీన కామెంగ్ సరిహద్దు డివిజన్ ఈశాన్యభాగములోగల చెయొంగ్ తాజావద్ద సాయుధ కొండజాతివారు కొందరు దాడి చేసి పన్నెండుమంది నేఫా ఉద్యోగులను వధించారని విదేశాంగ వ్యవహారాల డిప్యూటీమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు లోక్ సభలో తెలియజేశారు.

శ్రీ పి. సి. బారువా, ఇంకా యితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూమంత్రి, దాడి జరిగిన వెంటనే తిరిగి పరిపాలనా కంట్రోలు నెలకొల్పబడిందని, రెండు మాసాలలోగానే కొండజాతివారివద్దనుండి ఆయుధాలన్నీ స్వాధీనం చేసుకోబడినవని వివరించారు. 41 మంది నేరసులుగా గుర్తించబడ్డారని, వారిని కస్టడీలోకి తీసుకోవడం జరిగిందని, ఈ పనులన్నీ కూడా స్థానిక ప్రజల సహకారంతోనే జరిగినవని ఆయన తెలియజేశారు.

ఈ సంఘటనకు కారణాలు కేవలం స్థానికమైనవేనని బుజువైందని, ఇందులో చైనీస్ ప్రమేయం ఏమీ లేదనిమంత్రిస్పష్టపరిచారు.

కృపలాని వాదం

(1 వ పేజీ తరువాయి)

మిన్నుముట్టాయి. అస్వస్థతనుంచి ఆయన కోలుకున్నందుకు ఆనందం తోపాటు సభకు ఆయన విచ్చేసినందుకు సంతృప్తి సభ్యులముఖాలలో స్పష్టంగా కానవచ్చాయి.

శ్రీ కృపలానీ ప్రసంగం

శ్రీ నెహ్రూ ప్రభుత్వం, ప్రజలను ఆర్థిక దుర్భిక్షానికి ఎరచేసి, చైనా ప్రమాదాన్ని ఎదిరించడానికి సామర్థ్యంలేని నిర్వీర్యులుగా తయారుచేసినదని శ్రీ కృపలానీ ఆరోపించారు.

ప్రస్తుత మంత్రివర్గం రాజీనామా ఇచ్చినట్లయితే, నూతన ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేయగలరని కొందరు కాంగ్రెస్ వాదులు తనను ప్రశ్నించారని చెబుతూ ఆయన ఇలా అన్నారు: "ఈ ప్రభుత్వం నిష్క్రమించినట్లయితే జనరల్ ఎన్నికలు జరుగుతాయి. జనరల్ ఎన్నికలలో ఎవరు గెలిస్తే వారు, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ ఏ పార్టీకి రాకపోయినట్లయితే, అప్పుడు మిశ్రమ ప్రభుత్వం ఏర్పడుతుంది."

ఇంగ్లండు, అమెరికాలలో మాత్రమే పెద్ద రాజకీయ పార్టీలున్నాయని, కాని మిగిలిన ప్రజాస్వామిక దేశాలలో మిశ్రమ ప్రభుత్వాలను ఏర్పరచడం ఆచారమని, ప్రపంచంలో అలాంటి మిశ్రమ ప్రభుత్వాలు పని చేస్తున్నాయని, అదేవిధంగా మనదేశంలో ఏదో ఒక పార్టీయే, మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయనక్కరలేదని ఆయన అన్నారు.

ఏ ఒకపార్టీకి చాలినంత మెజారిటీ రాకపోతే, కొన్ని పార్టీలు కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలవని, తాను ప్రతిపాదించిన తీర్మానాన్ని సమర్థించడానికి కొన్ని పార్టీలు కలసినట్లుగానే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, ఈ పార్టీలు కలియవచ్చునని ఆయన అన్నప్పుడు, ప్రతిపక్షాల సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

అమ్రోహా ఉపఎన్నికలో గెలుపొందినపిమ్మట ఆచార్య కృపలానీ, పార్లమెంటులో ప్రసంగించడం ఇదే మొదటిసారి. ప్రధాని నెహ్రూ, ఆయన ప్రసంగాన్ని వింటూ కొన్ని అంశాలను వ్రాసుకోవడం ప్రారంభించారు.

విశ్వాసరాహిత్య తీర్మానాన్ని సమర్థిస్తున్న 73 మంది సభ్యుల వోట్లుమాత్రమేకాక, కాంగ్రెస్ కంటె ఎక్కువవోట్లు తనకు కలవని, ఆ వోటర్లందరికీ తాను ప్రాతినిధ్యం వహిస్తున్నానని ఆచార్య కృపలానీ గొప్పచెప్పుకొన్నారు. గతసాధారణ ఎన్నికలలో మొత్తం వోట్లలో కాంగ్రెస్‌పార్టీ నూటికి 45.27 వోట్లను సంపాదించగా, ప్రతిపక్షాలన్నీ కలసి 54.76 శాతం సంపాదించాయని, విశ్వాసరాహిత్య తీర్మానాన్ని సమర్థించకపోయినప్పటికీ, కమ్యూనిస్టులు ఒక్క విషయంలో తమను బలపరుస్తున్నారని, వారికి కూడా ప్రభుత్వంపట్ల విశ్వాసం లేదని ఆచార్య కృపలానీ అనగానే, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్త, "మీమీద కూడా మాకు విశ్వాసం లేదని" అడ్డుకొన్నారు. అంతట శ్రీ కృపలాని "నామీద మీకు విశ్వాసం వున్నా లేకపోయినా ప్రయోజనమేమిటి ? నేను పరిపాలకుడిని కాదుకదా!" అని సమాధానమిచ్చారు.

సింగిల్ ట్రాన్స్‌ఫర్ పద్ధతి వోటింగు జరిగినట్లయితే, కాంగ్రెస్‌కంటే ప్రతిపక్షాలకు ఎక్కువవోట్లు వచ్చివుండేవని, తక్కువవోట్లు తెచ్చుకొన్న మైనారిటీపార్టీ, ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి అవకాశం యిచ్చే వోటింగ్‌పద్ధతి ఇప్పుడు అమలులో వుందని ఆయన విమర్శించారు.

ఆచార్య కృపలానీ తన ప్రసంగం ముగించిన తర్వాత, ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ, శ్రీ మసాని తదితర ప్రతిపక్ష నాయకులు పెక్కుమంది చైనా పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మొదలుకొని, అత్యవసర అధికారాల వినియోగం తదితరమైన వివిధవిషయాలపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రసంగించారు. ప్రేక్షకుల గ్యాలరీలన్నీ నిండిపోయాయి.

ప్రధాని నెహ్రూ, ఆయన సహచర మంత్రులంతా చర్చ ముగిసేవరకు చాలాభాగం సభలోనే ఉండిపోయారు.

ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ ప్రసంగిస్తూ విదేశ వ్యవహారాలలో తటస్థ విధానాన్ని శ్రీ కృపలానీ అవహేళన చేయడానికి ప్రయత్నించారని, ఆయన అభిప్రాయాలతోతమపార్టీ ఏంతమాత్రం ఏకీభవించదని స్పష్టం చేశారు. ఆచార్య కృపలానీ ఎవరితరపున ప్రాతినిధ్యం వహించి మాట్లాడుతున్నారో వారంతా ప్రధాని నెహ్రూకు వ్యతిరేకులు. తటస్థ విధానం వారికి నచ్చదు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి కూడా వారు వ్యతిరేకులు. ప్రభుత్వరంగం వారికి నచ్చదు. సోవియెట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాలతో స్నేహ సంబంధాలు నెరపుకొనడానికి మన రక్షణశక్తిని పెంపొందించుకొనడానికికూడా వారు వ్యతిరేకులు. అటువంటివ్యక్తులతో మాకు ఎటువంటి ప్రమేయంలేదు. ఉండదు కూడా" అని [illegible] శ్రీ ముఖర్జీ.

నెహ్రూ ప్రభుత్వం రాజీనామా చేయాలి

తమిళనాడు పి.ఎస్.పి. తీర్మానం

తంజావూరు, ఆగస్టు 19:— తమపార్టీ భోపాల్ సమావేశంలోతీర్మానించినరీతిగా నెహ్రూ ప్రభుత్వం రాజీనామా చేయాలని శనివారంనాడు జరిగిన తమిళనాడు ప్రజాసోషలిస్టుపార్టీ అరవ వార్షిక సమావేశం తీర్మానించింది.

పార్టీ నిర్ణయించిన దశసూత్ర ప్రణాళికలను అమలు జరపడంలో సభ్యులంతా కృషి చేయాలనికూడా ఈ సమావేశం విజ్ఞప్తిచేసింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.ఎమ్. జోషి సమావేశాన్ని ప్రారంభించారు. తమిళనాడు ప్రజాసోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ పి. ఎస్. చిన్నదురై అధ్యక్షత వహించారు.

గోవాలో మద్యనిషేధం

ఇంతలో ప్రవేశ పెట్టబోమని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు, 19:—

గోవాలో అద్యతనభావిలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టేతలంపు ప్రభుత్వానికి లేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో సభ్యులడిగిన ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ తెలియజేశారు. గోవాప్రజల అభిమతం తీసుకోకుండా వారి జీవితవిధానాన్ని మార్చబోమని వారికిఇచ్చిన హామీల దృష్ట్యానే ప్రభుత్వం ఇట్టియోచన చేయులేదని ప్రధాని వివరించారు.

ఉమ్మడి ఒప్పందం

[1 వ పేజీ తరువాయి]

ర్యాన ఈ ఉమ్మడి వైమానిక శిక్షణ విన్యాసాలు జరుగుతాయి."

"అమెరికా, బ్రిటన్‌లతో కలసి ఉమ్మడి విన్యాసాలకు అంగీకరించినప్పటికీ, ఇండియా మూలవిధానాలకు ఈ ఒడంబడిక ఏవిధంగాను భంగం కలిగించదు. చైనీస్‌దాడి తిరిగి జరిగితే, అమెరికా, బ్రిటన్‌లు వెంటనే సహాయం చేయడానికి ఈ ఒడంబడిక అవకాశం కల్పించలేదు. కాని చైనాదాడి జరిగేపక్షంలో బ్రిటన్, అమెరికాలు భారతదేశంతో తప్పక సంప్రతించగలవు".

ప్రధాని నెహ్రూ తన ప్రకటనలో ఉమ్మడి వైమానిక విన్యాసాల ఏర్పాట్లపై వచ్చిన విమర్శలను, ఆరోపణలను ఖండించారు. రాడార్ పరికరాల వినియోగంలో భారత వైమానికులు శిక్షణ పొందడం అవసరమని ప్రధాని స్పష్టం చేశారు.

విదేశాలనుండి శబ్దంకంటె వేగంగా పయనించే విమానాలను సంపాదించడం అన్నది వేరు విషయమని, విదేశ విమానాలు తాత్కాలికంగా దేశంలోకి ప్రవేశించినప్పటికీ, భారతదేశ మూలవిధానాలు వుల్లంఘించినట్లు కాగలదను వాదాన్ని ప్రధాని ఖండించారు.

"ప్రతిపక్షాలు సాగిస్తున్న విమర్శ నాకు అర్థం కావటంలేదు. అత్యంత ఆధునికమైన ఈ రాడార్ పరికరాల వినియోగంలో మన వైమానికులు శిక్షణ పొందడం మా కోరిక." అని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

విదేశాలనుండి శబ్దంకంటె వేగంగా పయనించే విమానాలను సేకరించేవరకు, రాడార్ పరికరాల వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని వాయిదా వేయాలన్న సూచనను అనుసరిస్తే, మరింత ఆలస్యం జరిగి ఇండియా వైమానిక రక్షణ ఏర్పాట్లు బలహీనం కాగలవని, అందుచేత వీలయినంతత్వరలో రక్షణ ఏర్పాట్లు అవసరమని ప్రధాని వివరించారు.

కామరాజ్ పథకానికి ఆదిలోనే అడ్డంకులు తప్పవా?

రాజీనామాలు సమర్పించిన సీనియర్ మంత్రులు షరతులు పెడుతున్నారట

(మన విలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 18:—

పార్టీ సేవకై అగ్రనాయకులు కొందర్ని అధికారంనుంచి తప్పించడానికి తలపెట్టిన కామరాజ్ పథకానికి ఆదిలోనే హంసపాదు తప్పదేమో అన్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

కామరాజ్ పథకానికి మొదట్లో అంతా చప్పట్లు కొట్టినప్పటికీ తీరా అది ఆచరణలోకి వచ్చేసరికి ఎన్నిచిత్రవిచిత్రమైన సంకటపరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందో సందేహాస్పదమైన విషయమే.

పథకాన్ని సమర్థించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులలో కొందరు రంగుపిరాయించి మరో కంఠంతో మాట్లాడుతున్నట్లు తెలుస్తున్నది. కొందరేమో తమమనస్సులో ఉన్న అసలు ఉద్దేశాన్ని బైటపెట్టకుండా గోప్యంగా వ్యవహరిస్తున్నారు.

మొత్తంమీద పరసహూస్తే ఇటుకేంద్రంలోను, రాష్ట్రాలలోను కామరాజ్ పథకానికి పెద్దచిక్కులే వచ్చాయని చెప్పుకోవాలి. దీనికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. కేంద్రంలో సీనియర్ మంత్రులమధ్య ఉన్నతాధికారానికై సాగుతున్న పోటీవిషయం అందరికీ తెలిసినదే. కామరాజ్ పథకానికి తప్పనిసరిగా ఇది ఒక పెద్ద అవరోధంకావచ్చు.

పోగా, ఇక రాష్ట్రాలలో పదవి విరమించనున్న ముఖ్యమంత్రులంతా తామునామినేట్ చేసినవారినే తమవారసులుగా నియమింపజెయ్యాలనే ధోరణిలో ఉన్నట్లు కనిపిస్తున్నది.

కొన్ని రాష్ట్రాలలో తిరుగుబాటు కాంగ్రెస్ వర్గాలవారు కామరాజ్ పథకాన్ని మంత్రివర్గ పక్షంపై కక్ష సాధించడానికి సాధనంగావినియోగించుకోవచ్చునని సంబరపడుతున్నారట.

ఈ విషయా లన్నిటినీచూసి నట్లయితే ఆగస్టు 23 వ తేదీన జరుగబోయే కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశం ఎట్టి సంకటపరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందో సులభంగా వూహించుకోవచ్చు. పార్టీసేవకై ఎవరిని పదవినుంచి తొలగించేదీ వర్కింగ్ కమిటీ ఆరోజున నిర్ణయిస్తుంది.

సమర్థవంతులైన నాయకులను తొందరపడి ప్రభుత్వం నుంచి తొలగించడంవల్ల పరిపాలన దెబ్బ తినవచ్చు ననేది ఒక సమస్య అయితే, తీరా ఇంత ఆట్టహాసం జరిగిన తర్వాత కామరాజ్ పథకాన్ని బుట్టదాఖలా చేసినట్లయితే, పార్టీ పరువు ప్రతిష్టలకే తీరని నష్టం సంభవిస్తుంది. కామరాజ్ పథకాన్ని ఆకాశానికి ఎత్తి, చివరి క్షణంలో దాన్ని హఠాత్తుగా అధఃపాతాళానికి అణిచివేస్తే కాంగ్రెస్‌సంస్థ ముఖం ఎత్తుకోవడం ఎలాగ ?

ప్రధానికి రాజీనామాలు సమర్పించిన సీనియర్ కేంద్రమంత్రులు కొందరు తాము పదవినుంచి వైదొలగడానికి కొన్ని షరతులు పెట్టారట. తాము విడిచిపెట్టిన మంత్రివర్గ శాఖలలో తాము సూచించినవారినే తమ వారసులుగా నియమించాలని కొందరు, మరికొందరేమో పార్టీలో తమకు యివ్వబోయే స్థానాలనుగురించి ముందుగానే వారు వరాలు కోరినట్లు తెలుస్తున్నది.

కేంద్రంలోను, కొన్ని రాష్ట్రాలలోను పార్టీ రాజకీయాలలో చెలరేగిన దురవగాహంతో ఎట్టి ప్రమేయం లేకుండా కామరాజ్ పథకం కేవలం కాంగ్రెసును పునరుద్ధరించే సంకల్పంతో ప్రతిపాదించబడిన విషయం అందరికీ తెలిసిందే. కేంద్రంలో ఉన్నతాధికారంకోసం అగ్రనాయకుల మధ్య జరుగుతున్న పోటీతోగానీ, రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ముఠా వివాదాలతోగాని దీనికి ఎట్టివిధమైన ప్రమేయం లేదు. ఇటు మితవాద వర్గాలనుంచి, అటు అతివాద వర్గాలనుంచి వచ్చే సవాళ్లను శక్తివంతంగా ఎదుర్కొంటూ, రానున్న జనరల్ ఎన్నికలకు మార్గాన్ని సుకరం చేసుకోవడానికి వీలుగా కాంగ్రెసు సంస్థను పటిష్ఠవంతం చెయ్యడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం.

ఉదాహరణకు ఈ సందర్భంలో సీనియర్ కాంగ్రెసు నాయకులలో కాంగ్రెసు అధ్యక్ష పదవిని ఎవరు స్వీకరించేదీ అంత ప్రధానమైన విషయంగా పరిగణించబడడం లేదు. పదవినుంచి విరమిస్తున్న కాంగ్రెసు అధ్యక్షులు గతంలో కార్యదర్శులుగా పనిచేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. దాన్నిచిన్నతనంగా ఎవరూభావించలేదు.

రానున్న వర్కింగ్ కమిటీ సమావేశంలో నూతన కాంగ్రెసు అధ్యక్షునిగా ఎవర్ని నిర్ణయించేదీ కొంతకాలం వాయిదావెయ్యడం మంచిదని ప్రధాని నెహ్రూ స్పష్టంగా ఒక ప్రకటన చెయ్యవచ్చునని తెలుస్తున్నది. ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య వచ్చే నవంబరు వరకు పదవిలో ఉంటారు కనుక, కొత్తఅధ్యక్షుని నిర్ణయం విషయంలో అంత తొందర పడవలసిన అగత్యంలేదని శ్రీ నెహ్రూ స్పష్టంచెయ్యవచ్చు.

పరిపాలనకు దెబ్బ తగులకుండా పార్టీ సేవకై ఎవరిని పంపవచ్చునన్నదే ప్రధానసమస్య. వర్కింగ్ కమిటీ సమావేశంలో శ్రీ నెహ్రూ దీన్ని గురించే ప్రధానంగా నొక్కి వక్కాణించవచ్చునని చెప్పబడుతున్నది. కేంద్రంలో మంత్రివర్గ శాఖల పునర్విభజనకు అధికారంనుంచి సీనియర్ మంత్రుల ఉపసంహరణకు ఎట్టి సంబంధం లేదనే విషయాన్ని కూడా శ్రీ నెహ్రూ వర్కింగ్ కమిటీ సమావేశంలో స్పష్టం చెయ్యవచ్చు. మంత్రివర్గ శాఖల పునర్విభజన ముఖ్యంగా ప్రధానమంత్రికి సంబంధించిన సమస్య. ఆ విషయంలో పార్టీ సలహాలతో ఆయనకు నిమిత్తం లేదు.

ఒక సారి మీరు పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీని త్రాగిన యెడల.... మీరు ఎలప్పుడు దానిని మాత్రమే త్రాగుదురు!

ఎందుచేతనంటే, దాని రుచి, సువాసన సంతృప్తికరముగా నుండును!

పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీ రుచి వేరు. జీర్ణశక్తికి సహాయపడు చికరి దానిలో వున్నది .... కాఫీలో బాగా కలియును సుమా! ఆనందకరమైన, పుష్టికరమునిచ్చు కాఫీని తయారు చేయును.

మీరు కూడ పోల్సన్ వారి ఫ్రెంచి కాఫీని త్రాగండి!

అమూల్యమైన ఉచిత బహుమానములకొరకై మీ కూపనులను తీసుకొనుట మరువకండి — చిన్నపిల్లల పుస్తకముల నుండి 30 పీస్ డిన్నర్‌సెట్ వరకు ఏదైనా!

ప్రత్యేకమైన సమయాల్లో దివ్యమైనవి

మేక్రోపోలోస్

గోల్డ్-టిప్డ్ బ్రౌన్ పెర్ఫ్యూమ్డ్ సిగరెట్లు

డి. మేక్రోపోలో అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి - కలకత్తా - న్యూఢిల్లీ

■ a picture of happy, contented retirement...

మీరు జీవితంలో ముందుగానే పథకం వేసుకొని, దానికొరకు, కృషిచేసి నిలవచేసుకొని ఉంటే సంతోషముతో నిరీక్షింపదగిన—వృద్ధాప్యదశ—మిక్కిలి సుఖదాయకంగా ఉంటుంది.

నిలవచేయడానికి ఒక నిర్దిష్టమైన ఏర్పాటు చేసుకొనవలెను. మీరు ఖర్చుచేయడానికి మొదలుపెట్టకముందే మీ ఆర్జనలోనుంచి క్రమం తప్పకుండా కొంత నిలవ కేటాయిస్తుండాలి—లేనియెడల నిలవచేయడానికి మీకు ఏమీ మిగలకపోవచ్చు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

టి. డి. కన్‌సారా, జనరల్ మేనేజర్.

BC/155

స్టాలిన్ హయాములో నిర్బంధ శిబిరాలు

సోవియట్ కవి వర్ణన

మాస్కో, ఆగష్టు 19:— సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా, ప్రప్రథమంగా ప్రథమపుటలో ప్రముఖంగా స్టాలిన్ వ్యతిరేక గీతాన్ని ప్రచురించింది. సోవియట్ మేధావులలో సరళసౌమ్య స్వభావంగల వర్గానికి నాయకుడైన వార్‌టొవిస్కీ, ఈ గేయాన్ని రచించారు. నోవిమిర్ అనే సాహిత్య పత్రికా సంపాదకుడైన ఈయన ఈమధ్య పార్టీనాయకుల నిర్దాక్షిణ్య విమర్శకుగురిఅయిన రచయితలను కవులను అనేక పర్యాయాలు సమర్థించారు.

ఆయన తాను రచించిన స్టాలిన్ వ్యతిరేక గీతాన్ని, నల్లసముద్ర తీరంలో విశ్రాంతితీసుకుంటున్న ప్రధాని క్రుశ్చేవ్ కు చదివి వినిపించారు.

గాయపడి కృంగి కుమిలిపోతున్నఒక సోవియెట్ సైనికుని, స్టాలిన్ హయాములో, కార్మిక నిర్బంధ శిబిరంలో ఏవిధంగా చిత్రహింసపెట్టినదీ, అతని ఆత్మఎంతగా మూర్ఛిల్లినదీ ఈ గేయం వర్ణించింది.

'చైనాకు వ్యతిరేకంగా రష్యా, అమెరికాలు ఏకమయేసూచనలేదు'

—హారిమన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగష్టు 19:— చైనా, సోవియట్ యూనియన్‌ల మధ్య భేదాలున్నప్పటికీ, చైనాకు వ్యతిరేకంగా, సోవియట్ యూనియన్, అమెరికాలు, సైనికంగా, బలాలను కూడగట్టుకొనే సూచనలేదని, నిన్న అమెరికా విదేశాంగ శాఖ ఉపమంత్రి హారిమన్ ప్రకటించారు.

ఎర్రచైనా, సోవియట్ యూనియన్‌లు, విభిన్నాభిప్రాయాలు, దృక్పథాలు కలిగివున్నప్పటికీ,వాటిలక్ష్యంమాత్రంఒకటేఅని, స్వతంత్ర దేశాలను తుడిచిపెట్టడమే వాటి శ్రేయస్సని ఆయన వివరించారు.

ఫ్రాన్స్‌తో కనుక అమెరికా,అణ్వస్త్రరహస్యాలను తెలియచేయడంలో సహకరించినట్లయితే, రష్యా, అణ్వస్త్ర రహస్యాలను సమాచారాన్ని చైనాకు అందచేయడానికి అవకాశం కలదనే అభిప్రాయాన్ని ఆయన త్రోసిపుచ్చారు.

అణ్వస్త్రాలుగల దేశంగా ఫ్రాన్స్‌ను, సోవియెట్ యూనియన్ ఈ పరికే గుర్తించినదని, కాని చైనాకు అణ్వస్త్రరాజ్య స్థాయిని కలిగించడానికి, రష్యాకు ఇష్టంలేదని ఆయన అన్నారు.

ప్రపంచందృష్టిలో, ముఖ్యంగా తటస్థదేశాలదృష్టిలో, చైనా నుపేక్షించేయడానికై అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధం ఒప్పందంపై ఫ్రాన్స్ సంతకం పెట్టాలని సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్ చాల ఆతృత వ్యక్తపరిచినట్లు తాను మాస్కో సంభాషణలవల్ల గ్రహించానని ఆయన అన్నారు. క్రుశ్చేవ్, యుగోస్లావియాను సందర్శించడానికి అంగీకరించడం, "చైనాకు చెంపపెట్టు" వంటిదని ఆయన వ్యాఖ్యానించారు.

మిసిసిపీలో ప్రథమ నీగ్రో పట్టభద్రుడు

మెరిడిత్ విజయం

ఆక్స్‌ఫర్డ్, మిసిసిపి, ఆగష్టు 19:— మిసిసిపి ప్రప్రథమనీగ్రో పట్టభద్రుడుగా జేమ్స్ మెరిడిత్, కాగల అవకాశం లభించింది. ఆయన విశ్వవిద్యాలయంలో గత సంవత్సరం చేరినప్పుడు పెద్దగా సంఘర్షణలు జరిగి ఇద్దరు చనిపోయారు.

నిన్న మిసిసిపి విశ్వవిద్యాలయంలో పట్టభద్రుల స్నాతకోత్సవానికి మెరిడిత్ హాజరై,డిగ్రీ పుచ్చుకొంటున్నప్పుడు, ఎట్టి అల్లరి జరుగలేదు.

ఆయనతోపాటు 440 మందిశ్వేతజాతీయులు కూడా డిగ్రీలు స్వీకరించారు. మెరిడిత్ ఆక్షేపణ పూర్వకమైన ప్రకటనలు కావించాడని, అందువల్ల డిగ్రీపుచ్చుకొనడానికి అనర్హుడని, మిసిసిపీ గవర్నర్ రాస్‌బార్నెట్ ఒక వాదన లేవదీశారుకాని ఆయన అభ్యంతరాన్ని విశ్వవిద్యాలయం త్రోసిపుచ్చింది.

మరణ వార్త

మంగళగిరి,ఆగష్టు 19:— మంగళగిరిస్టేటు బ్యాంకి ఆఫీషియల్ ఇన్ చార్జి ఆఫీసరు శ్రీ వి.డి.యస్. శర్మ 17వ తేదీరాత్రి విజయవాడనుంచి ఆర్. టి. సి.బస్‌లో ప్రయాణముచేయుచుండగా గుండెనొప్పివచ్చి గుండె ఆగిపోయి ఆకస్మికంగా మరణించారు. వీరివయస్సు 40,భార్య యిద్దరు మగ,యిద్దరు ఆడపిల్లలు గలరు.



(ఎడమపైపు) శ్రీ జయేంద్రస్వామి వెంటరాగా కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శంకరాచార్యస్వాములవారు సదస్సు ప్రాంగణంలోకి ప్రవేశిస్తున్న దృశ్యం: (కుడిపైపు) సదస్సులో శ్రీ శంకరాచార్యులవారు ప్రసంగిస్తున్న దృశ్యం

దేవాలయాల చారిత్రక, పౌరాణిక సమాచారం

—: x :—

సేకరించాలని కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్య స్వామివారి సూచన

మధురై, ఆగష్టు 19:— కుల, వర్గ, వర్ణ విభేదాలను విస్మరించి ప్రజలందరూ రథోత్సవంలో కలసిమెలసి మెలగుతారనీ, అందువలన ప్రతి దేవాలయంలో ప్రతి సంవత్సరం రథోత్సవం విధిగా నిర్వహించాలనీ, కంచికామకోటి పీఠాధిపతి, జగద్గురు శ్రీ శ్రీ శంకరాచార్యస్వామివారు మధురైకి సమీపంలో ఆదివారం జరిగిన సదస్సులో ఉద్బోధించారు.

శివాచార్యులు, వైష్ణవాచార్యులు, పండితులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, తదితరులు అనేకులు ఆగమ, శిల్ప విద్వత్‌సదస్సు మూడవరోజు సమావేశానికి హాజరయారు.ఈ సమావేశంలో స్వామివారు ప్రసంగించారు.

"రథోత్సవం నిజమైన సమైక్యతకు దోహదంచేస్తుంది. హరిజనులు, బ్రాహ్మణులు,హెచ్చు తగ్గులను మరచి దేవాలయరథాన్ని నడపడానికి కలుస్తారు.

దేవాలయంలో జరిగే ఇతర ఉత్సవాలలో కొన్ని సేవలుచేయడానికి కొంతమందే అర్హులు. రథోత్సవం అట్టిది కాదు. సంవత్సరంలో ఒక రోజున ఈ రథోత్సవంలో ప్రజలు అందరూ కలుస్తారు.

కులవర్గ విచక్షణలేకుండా రథోత్సవంలో అందరూ కలుస్తారు.

ఈరోజులలో దేవాలయరథాల ఉపయోగం తగ్గింది. ఇంకా రథోత్సవాలు జరిపే దేవాలయాలలో వాటిని యంత్ర సహాయంతోనడపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రథాలను యంత్రసహాయంతో నడపడానికి ప్రయత్నించకూడదు.ప్రతి దేవాలయంలో రథోత్సవాన్ని దేవాలయాధికారులు, ప్రజలు నిర్వహించాలి. రథోత్సవాలు ప్రజలలో సమైక్యతను నెలకొల్పగలవు.

క్షేత్ర పురాణాలను దేవాలయాధికారులు పరిరక్షించాలి. చాలా దేవాలయాల చారిత్రక, పౌరాణిక సమాచారం మరుగు పడిపోయింది. ఆయా దేవాలయాల చారిత్రక సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నించాలి.

శివాలయాల చరిత్రకు సంబంధించిన వ్రాతప్రతులు తమవద్దఉంటే శివాచార్యులు వాటిని అచ్చొత్తించి ప్రకటించాలి. ఈ కార్యక్రమంలో సదస్సుకూడా వారికికొంత సహాయం చేస్తుంది. దేవాలయ గ్రంథాలయాలలో క్షేత్రపురాణాలకు సంబంధించినగ్రంథాలను ఉంచాలి. ఆగ్రంథాలను పఠించి ప్రజలు ఆయాదేవాలయ పవిత్రతను గ్రహించగలుగుతారు,"అని శ్రీ స్వామివారు తమ ప్రసంగంలో వివరించారు.

ఉన్నత సాంప్రదాయాలను నిలబెట్టాలి

హిందూదేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ శ్రీసారంగపాణి ముదలియార్ సమావేశంలో ప్రసంగిస్తూ మన దేవాలయాల ఉన్నత సాంప్రదాయాలను నిలబెట్టాలని సూచించారు. ఆగమాలు ప్రమాణాలు అయినందున వాటిని శివాచార్యులు విధిగాఅభ్యసించాలని పేర్కొన్నారు.

దేవాలయాలలో జరిగేపూజ వలన దేశానికి, ప్రజలకు క్షేమం చేకూరగలదని చెప్పారు.సదస్సు చేసిన సూచనలను తనశాఖ అమలుపరుస్తుందని హామీ యిచ్చారు.

శైవవైష్ణవపూజా విధానాలమధ్య ప్రాథమిక సమైక్యత కలదని నిరూపించడానికి ఈ సదస్సు ఏర్పాటుచేయబడినది. పంచరాత్ర ఆగమాల ప్రకారం జరగవలసిన పూజావిధానంపై నిన్న ఉదయం చర్చ జరిగింది. పలువురు ప్రముఖులు చర్చలో పాల్గొన్నారు.

స్వాములవారి అసమాన ప్రతిభ

నిన్న జరిగిన చర్చలో ఒకవిశేషం కనుపించింది. శివాచార్యులను, వైష్ణవాచార్యులను ఒక్కొక్కరిని సభికులకు పరిచయపరచినప్పుడు, ఆయాదేవాలయ స్థలపురాణాన్ని స్వాములవారు వివరించి చెప్పారు.

ఒక్కొక్క దేవాలయ విశిష్టతను, చరిత్రను స్వాములవారు ఇలా ధారాళంగా వివరించడంచూచి వారి ప్రతిభకు సభికులు ఆశ్చర్యచకితులయారు. ప్రతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుతోను స్వాములవారు ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను, దేవాలయాల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

భోజనాల అనంతరం ఆగమాలపై పండితులు ప్రసంగించారు. విగ్రహారాధన ప్రాముఖ్యాన్ని వివరించారు. శైవులు, వైష్ణవులు విగ్రహాలను ఆరాధిస్తారనీ, భక్తి కుదిరిననాడు శాఖావిభేదాలు మాయమవుతాయనీ ప్రమాణాలు చూపెడుతూ ప్రసంగాలు జరిగాయి.

కాంబోడియాలో శైవదేవాలయాలను గురించి డాక్టర్ జె. ఫిలియోజట్ మాట్లాడారు. దక్షిణ భారతదేశంలో ఆచరణలో వున్న సాంప్రదాయాలు ఆప్రాంతాలకుకూడా వ్యాపించాయని తెలియజేశారు.

కొంతమంది పండితులకు స్వాములవారు బిరుదులను ప్రసాదించారు.

దక్షిణభారతదేశంలో దేవాలయాలను గురించి తెలిపే ఫిలిం ప్రదర్శన జరిగింది.

ఆగమశిల్ప శాస్త్రాలను కాపాడి వాటిని ప్రచారంచేయడానికి కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శంకరాచార్య స్వామివారు ఒక సంస్థను ఏర్పాటుచేశారు.

నిడుబ్రోలు, ఆగష్టు 19:— వెంకటేశ్వర రిక్రియేషన్ క్లబ్బులో పేకాట ఆడుచున్నారనే నేరం మీద 12 మందికి ఒక్కొక్కరికి రు. 20 లు జుల్మానాను పొన్నూరులోని మేజిస్ట్రేట్ శుక్రవారంనాడు విధించారు. ఆ క్లబ్ నడుపుచున్నారనే నేరంక్రింద మేనేజరు శ్రీ విజయసారధి రావుకు రు. 50 లు జరిమానా విధించారు. (మ. వి.)

వ్యాయామ విద్య ప్రాధాన్యం

కేంద్రమంత్రి శ్రీ మాలి వివరణ

న్యూఢిల్లీ, ఆగష్టు 19:—వ్యాయామవిద్యా కార్యక్రమాన్ని విస్తృతపర్చవలసిన అవసరం ఎంతైనా కలదని నేడిక్కడ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి నొక్కివక్కాణించారు.

వ్యాయామవిద్యా కేంద్రసలహాసంఘ సమావేశానికి మంత్రి ప్రారంభోత్సవంచేస్తూ, ఈ కార్యక్రమంక్రింద "మాతృదేశానికి సర్వస్వం త్యాగంచేయడానికి సిద్ధపడే యువజనదళాలకు" శిక్షణ గరపాలన్నారు. ఎటువంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా, ఎదుర్కొనగలగడానికి తర్ఫీదుపొందిన, క్రమశిక్షణాయుతులైన యువకులను ఈ కార్యక్రమం క్రింద తయారుచేయాలని అన్నారు.

వ్యాయామ విద్యాకార్యక్రమాలు, విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికేకాక, క్రమశిక్షణాభావాన్ని ఇనుమడింప జేయడానికి కూడా దోహదకారి కాగలదన్నారు.

క్షేత్రయ్య వర్ధంతి ఉత్సవాలు

సంగీతనాటక అకాడమీ నిర్వహించినందుకు శ్రీ ఎం.ఆర్. అప్పారావు హర్షం

హైదరాబాద్, ఆగష్టు 19:—ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ క్షేత్రయ్య త్రిశత వర్ధంతి ఉత్సవాలను మొవ్వ, విజయవాడ, ఏలూరు, చిత్తూరు, యల్లెండ్ల,హైదరాబాద్‌లలో జరిపినందుకు, ఆంధ్రనాటక కళా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఒక ప్రకటనలో తమ హర్షాన్ని ప్రకటించారు.

ఈ సందర్భంలో క్షేత్రయ్యపదాలను ప్రత్యేకంగా గానంచేసిన కుమారి వర్ధా కనకదుర్గను ఆయన అభినందించారు.

కేరళలో స్వర్ణకారుల బైఠాయింపు సత్యాగ్రహం

క్విలన్, ఆగష్టు 19:— స్వర్ణకారుల యూనియన్‌కు చెందిన ఐదుగురు వలంటీర్లు నేడిక్కడకలెక్టర్ కార్యాలయ ముఖద్వారంవద్ద బైఠాయింపు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు.

లండన్‌లో నానాటికి ప్రబలుతున్న జాతి విచక్షణ

—: x :—

రంగుజాతులవారికి ఇళ్లను అమ్మడానికి కూడా శ్వేతజాతులవారు నిరాకరిస్తున్న వైనం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

లండన్, ఆగష్టు 19:— బ్రిటిష్ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసికొననిపక్షంలో, లండన్ నగరంలో జాతివిచక్షణ ప్రబలి, అమెరికాలోని అలబామారాష్ట్ర రాజధాని 'లిటిల్ రాక్'లో జరిగిన సంఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం వుంది. లండన్‌కు 12 మైళ్ళ దూరంలోవున్న మిడిల్‌సెక్సులోని సౌత్‌హాల్ పేటలో 12 వేలమంది భారతీయులు, పాకిస్తానీలు, వెస్ట్ఇండీస్ వాసులు నివసిస్తున్నారు. ఇటీవలనే ఇండియా, పాకిస్తాన్, వెస్ట్ఇండీస్ నుండి ఆరువేలమంది వలసవచ్చి హేస్బరోలో తలదాచుకొన్నారు.

ఈ ప్రాంతంలోని ఇళ్లు అన్నీ మరీ పాతకాలం నాటివి కాబట్టి, కొత్తగా వచ్చినవారంతా చాల తక్కువ ధరలకు కొన్నారు. కాని ఇప్పటికే ఈ ప్రాంతాలు రంగుజాతులవారితో కిటకిటలాడిపోతున్నాయి. వీరందరకు వుండడానికి తగినన్ని ఇళ్లు లేవు. ఈ పేటలోనే అందమైన ప్రాంతాలలో ఇళ్లు రంగుజాతులవారికి అమ్మడానికి శ్వేతజాతీయులు నిరాకరిస్తున్నారు. ఎక్కువధర యిచ్చి కొనడానికి సిద్ధపడినా, రంగుజాతులవారిని తమదరిని చేరనివ్వడం యిష్టంలేక శ్వేతజాతివారు ఈ చర్యకు పూనుకొన్నారు. "పరువుగల శ్వేతజాతివారు రంగుజాతులవారిని దగ్గర చేరనివ్వడానికి అంగీకరించరని" ఒక ఎస్టేటు అమ్మకం ఏజెంటు ఇటీవల అన్నాడు.

భారతీయులలో చాలమంది పంజాబునుంచి వచ్చినవారే ఎక్కువ. హేస్బరోలో తాము నివసిస్తున్న ప్రాంతంలో తమపట్ల చూపుతున్న విచక్షణ తొలగించాలని భారతీయులు కార్మిక నాయకులకు విజ్ఞప్తిచేశారు. ఇతరప్రాంతాలలో ఇళ్లు కొనడానికి అవకాశం యిప్పించాలని భారతీయులు కోరారు.

భారతీయులు అందరు కష్టపడి పనిచేసేవారు. శాంతిభద్రతలపట్ల విధేయత గలవారు. పొరుగువారికి బాధకలుగకుండా తమపని తాము [illegible] స్వభావం వీరిది, భారతీయుల

ఇతర వర్ణజాతులవారి ఇబ్బందులను తొలగించడానికి చేతనయినంతవరకు హేస్బరోలో మేయర్, కౌన్సిల్ సభ్యులు కృషిచేస్తున్నారు.

భారతీయులు, ఇతర రంగుజాతులవారి పిల్లలకు తగిన విద్యాసౌకర్యాలు లేవు. వీరి పరిస్థితిపట్ల బ్రిటిష్ విద్యామంత్రి సర్ ఎడ్వర్డ్ బోయిల్ కూడా సానుభూతి ప్రదర్శించారు. ఇళ్లకొరత నివారించడానికి, పీటర్ రాచ్‌మన్‌వంటి వ్యక్తులు ఈ పరిస్థితిని ఉపయోగించుకొని రంగుజాతులవారినుండి విపరీతమైన అద్దెరేట్లు వసూలు చేయకుండా నిరోధించడానికై ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

హేస్బరో కౌన్సిల్ ప్రయత్నాలు ఎంతవరకు నెరవేరగలిగేదీ శ్వేతజాతివారి సహకారంపై ఆధారపడి వుంది. ఇక్కడవున్న శ్వేతజాతివారిలో చాలమంది వలస దేశాలలో పనిచేసి పదవీవిరమణ చేసిన సివిల్ ఉద్యోగులు, జాత్యహంకారంజీర్ణించుకొనిపోయిన వీరు రంగుజాతులవారు తమ సరసన వుండడానికి సుతరామూ అంగీకరించడంలేదు. రంగుజాతులవారిని దగ్గరగా రాకుండా చేయడానికి శ్వేతజాతివారిలో వీరు "ప్రతిఘటన కేంద్రాలను" ఏర్పాటు చేస్తున్నారు.

రంగుజాతులవారు ఎక్కువధర యిచ్చి, ఇళ్లు కొనడానికి సిద్ధపడినా చేరనివ్వరాదని శ్వేతజాతివారిలో మూజువాణి ఒడంబడిక కుదిరిందని సౌత్‌హాల్ మాజీమేయర్ ఇటీవల వెల్లడిచేశారు.

సౌత్‌హాల్‌లోని భారతీయులు ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, తమ పరిస్థితిని బాగుపరచడానికి ప్రయత్నిస్తున్నారు. నిరక్షరాస్యులైన తమ భార్యలను, పిల్లలను అక్షరాస్యులుగా, విద్యావంతులుగా చేయడానికి వీరే కృషి ప్రారంభించారు. ప్రతివారం భారతీయ చలనచిత్రాలను ప్రదర్శించడం, సాంస్కృతిక ప్రదర్శనాలను ఏర్పాటుచేయడం, మొదలైన కార్యక్రమాలను వీరు అమలుజరుపుతున్నారు.

భారత రక్షణనిధికి రెండున్నర లక్షల పౌన్లవరకు వసూలుచేసి ఇండియా హైకమిషనర్‌కు భారతీయులు సమర్పించారు. లండన్‌లోని భారతీయులలో నూటికి 90 వంతులు బ్రిటిష్‌పౌరులే, అయినప్పటికి

సంగ్రహ ప్రకటనలు

ఫొటోగ్రఫి

అన్ని సైజుల కొత్త లెదర్ బెల్లోలకు కెమెరా మరమ్మతులకు మాకు వ్రాయండి.
VELSON CAMERA,
19, Rundalls Road, Madras-7.

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 3—9—63. పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్మునడిశం దగు, పూపిరాడకపోవటం మొదలైనవి నివారణమగును. జాబులు యింగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

ఏజంట్లు కావలెను

మా భవానీ సిల్కు, కాటన్ జంపకానాలకు, రంగువాయిని బెడ్‌షీట్లకు, సిల్కు గుడ్డలకు ఆర్డర్లు సేకరించుటకు కమిషన్ పద్ధతిపై సామర్థ్యంగల ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన సవరతులు.వివరాలకుఇంగ్లీషులో వ్రాయండి
KUMARESAN TEXTILES
P.B. No. 61, Bhavani P.O. (via) Erode.

కావలెను

ఎస్.కె.బి.ఆర్. కాలేజి, అమలాపురం.

హిందీలో స్పెషల్ ట్యూటర్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు: మద్రాసు యూనివర్సిటీ హిందీలో ఫస్టు లేదా సెకండ్ క్లాస్ ఆనర్సు బి. ఏ., లేదా ఎం. ఏ., లేదా, దానికి సమానమైనదిగా ఆంధ్ర యూనివర్సిటీ సిండికేటుచేపరిగణించబడిన డిగ్రీ.

దరఖాస్తు కాపీ, వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుకు పంపవలెను.

దరఖాస్తులు ప్రిన్సిపాలుకు 26—8—63 గాని అంతకు లోపుగా గాని చేరవలెను.

జి. వి. రామేశం,
ప్రిన్సిపాల్.

ప్రకటన

కృష్ణాజిల్లా కో ఆపరేటివు మార్కెటింగు సొసైటీ లిమిటెడ్, విజయవాడ.

కృష్ణాజిల్లాకోఆపరేటివుమార్కెటింగ్ సొసైటీవారి తాలూకు రసాయనికపు ఎరువులు యీ క్రింది స్థలములనుండి జిల్లాలోయున్న సహకార సంఘములకు చేర్చుటకు లారీలు కిరాయికు కావలసియున్నది గాన లారీల యజమానులు యీ సంఘముతో కాంట్రాక్టు నిర్ణయించుటకు గాను టెండర్లు 30—8—63 తేదీలోగా పంపవలసినదిగా కోరుచున్నాము.

విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం, నూజివీడు.

రైలు హెడ్డులనుండి పై స్థలములలో యున్న గోడవులకు, గోడవుల నుండి జిల్లాలో సహకార సంఘములయున్న గ్రామములకు ఎరువులు చేర్చవలసి యున్నది.

5 టన్నుల బరువుగల ఎరువులు తోలకమునకు మైలు 1కి కిరాయి టెండరులో తెలుపవలెను.

(సం) పల్లూరు కేశవరావు,
ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

పెదకాకాని పంచాయతీ

Roc. No. 335/63 Dt.16-8-63.

గుంటూరుజిల్లా గుంటూరు తాలూకా పెదకాకాని పంచాయతీకి 50 కిరొసిన్ వీధిలాంతర్లు, (కంప్లీటు సెట్టు) 12"×10" సైజు వీధిలాంతరు కళాయి రేకువి అద్దములతో పినికిపరిపడు చట్రము 10'పొడవుగల స్తంభము పూసో 4 కాళ్ళ బద్దరు దీనికి చిమ్మి బుడ్డితో సహా సప్లయి చేయుటకు డి. 26—8—63 తేదీ సోమవారము సాయంత్రము 4—00 గంటలవరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేయబడిన టెండర్లు తీసికొనబడును. అదే రోజు సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును. టెండరు డిపాజిట్టు రు. 60—లు సదరు పంచాయతీ ఆఫీసులో చెల్లించి రశీదు టెండరులో జతపరచవలెను. టెండరు షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

(సం) నూతక్కి శ్రీరాములు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

EDUCATIONAL

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్టణం.

బి. ఇ. డిగ్రీ కోర్సుకు సీటు రానందుకు, నిస్పృహచెంద నవసరంలేదు. మీరు ఎ. యం. ఐ. ఇ., పరీక్ష ప్యాసు అయి చార్టర్డు ఇంజనీరు అవగలరు. బి. ఏ. లేక బి. యస్. సి. పరీక్ష పూర్తిగా కానీ, కొంతభాగంకాని ప్యాసు అయినవారికి శిక్షణ కాలం 2 సంవత్సరములు. ఇతరులకు కూడా తగిన కోర్సులు కలవు. కొద్దిసీట్లు మాత్రమే ఉన్నవి. ప్రాస్పెక్టసు, దరఖాస్తుఫారంలకు ప్రిన్సిపాలుగారికి 1 రూపాయి పంపవలెను.

ప్రకటన

బేరియం కెమికల్సు లిమిటెడ్.

తపసేర జారీచేయబడిన 24—8—62 తేదీ వాటి నం. 7978 నుంచి 7982 వరకు గల ఒరిజినల్ షేరు సర్టిఫికెట్లు పోయినందున 23 ఈక్విటీ షేర్లకు నం. 37163 —37185 (రెండు నంబర్లు కలిపి) కొత్త షేరు సర్టిఫికెట్లు జారీ చేయవలసిందని కోరుతూ డాక్టర్ (శ్రీమతి) జానకీదేవి మజీద్ ఈ కంపెనీకి ఒక దరఖాస్తును పెట్టుకొని ఉన్నది. ఇందుమూలమున తెలియపరచునదేమనగా, సదరు ఒరిజినల్ సర్టిఫికెట్లను గురించి యీతేదీనుంచి ముప్పయిరోజులలోగా మాకెట్టి క్లెయిముగాని మనవులు గాని చేయబడకపోయినచో కొత్త షేరు సర్టిఫికెట్లను జారీచేసే నిమిత్తం కంపెనీ అట్టి దరఖాస్తుపై వ్యవహరించడమగును.

ఫర్ ది బేరియం కెమికల్సు లిమిటెడ్,
పి. వెంకటేశ్వరరావు,
20—8—63, సెక్రటరీ
రామవరంపోస్టు, ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

టెండర్లు

మచిలీపట్టణం మునిసిపాలిటీ

ఈ క్రింద వుదహరించిన గుడ్డను సరఫరా చేయుటకు "గుడ్డ సరఫరా టెండరు" అని పైన వ్రాయబడి సీలు చేయబడిన టెండర్లు శ్రీ కమీషనరుగారిచేగాని, వారిచే యిందులకై అధికారము పొందినవారిచే గాని 30—8—63 తేదీ సాయంత్రం 4 గం. వరకు అందుకొని ఆ దినముననే సాయంత్రం 4—30 గం. లకు ఆ సమయమున హాజరులోనున్న టెండరుదారుల ఎదుట తెరువబడును. ప్రతి టెండరు, వాటి ఎదుట వుదహరించిన ధరావతు మొత్తమును చెల్లించిన రసీదుతో చేర్చి పంపవలెను.

1. 45 అ. పన్నాకలిగిన 60వ నెం. కోరాచేనేతగుడ్డ — 328. 15
2. కోటులకు సరిపడు తెల్ల బిస్సీ గుడ్డ వెం. 11, 12 రు ఎగ్జైరాల ధరలు తెలియ పర్చవలెను. — 492. 30.
3. కాకీ, బిస్సీగుడ్డ లాగులకు సరిపడు డ్రిల్లు. — 200. 15
4. కాకీ బిస్సీగుడ్డ చొక్కాలకు టోపీలకు సరిపడునది. — 300. 15.

పైన తెలియపర్చబడిన మొత్తములు షుమారుగా మాత్రమే అసలు అవసరమును బట్టి గుడ్డ కొనబడును.

(సం) ఎమ్. ఎ. బేగ్,
కమీషనరు.

కావలెను

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

వాల్తేరు, ఆంధ్రయూనివర్సిటీ కాలేజీలో అప్లయిడ్ ఫిజిక్సుడిపార్టుమెంటుకు రు 130—5 — 170 — 7½ — 200 స్కేలులో డ్రాఫ్ట్స్‌మన్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు: అభ్యర్థులు ప్రీ యూనివర్సిటీకి తక్కువకాకుండా విద్యార్హతతో లేదా దానికి సమానమైన అర్హతతో, మెషిన్ డ్రాయింగులో డిప్లొమా లేదా ట్రేడ్ సర్టిఫికెట్టు కలిగి వుండవలెను. లోగడ అనుభవమున్న అభ్యర్థికి ప్రాధాన్యమివ్వబడును. వయస్సు 35 సం. లోపు వుండవలెను.

దరఖాస్తులు ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రారుకు 7—9—63 గాని అంతకులోపుగాగాని, చేరవలెను. ఉద్యోగములో వున్నవారు దరఖాస్తులను తమ అధికారులద్వారా పంపవలెను. అవసరమైనచో అభ్యర్థులు వాల్తేరులో ప్రాక్టికల్ టెస్టుకు తమ స్వంత ఖర్చులమీద హాజరు కావలెను.

కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 14-8-63.

తాతా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్, సేల్సు ఆఫీసు, హైదరాబాద్, సంతోషపూర్వకముగా తెలియపరచునదేమనగ, ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలోని వారి ఖాతాదారులకు ఇంకను శీఘ్రముగాను, బాగాను సర్వీస్‌చేయు నిమిత్తం **రాజమండ్రి. 16/119 కే. వి. ఆర్. స్వామి రోడ్డునందు, 16-8-63** నుండి ఒక కొత్త గోడౌను నెలకొల్పబడింది. 16—8—63 లగాయతు ఈ మూడు జిల్లాలలోని వ్యాపారస్తులకు సప్లయిలు రాజమండ్రి గోడౌను నుంచి చేయబడుతున్నప్పటికీ, ఉత్తరప్రత్యుత్తరము లన్నీ, ఇదివరకువలెనే హైదరాబాదు నందలి సేల్సు ఆఫీసు అడ్రెసుకు వ్రాస్తుండవలెను.



టెండరు నోటీసు

గంగాధర నెల్లూరు పంచాయతీ సమితి

గంగాధర నెల్లూరు పంచాయతీ సమితిలోని క్రింద తెలిపిన పనులు నిర్వహించుటకుగాను సీలువేసిన టెండర్లు నిర్ణీతఫారములో రిజిస్టరుకాబడిన కంట్రాక్టర్లవద్దనుండి గంగాధరనెల్లూరు పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గారిచే కోరబడుచున్నవి. సదరు టెండర్లు 29—8—63 తేదీ సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడి, అదేరోజు సాయంకాలము 5 గంటలకు టెండరర్ల యెదుట గాని, వారిచే అధికారము పొందబడిన ఏజెంట్ల యెదుటగాని, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లేక అధికార మివ్వబడిన యితరులచే గాని తెరువబడును. టెండరు ఫారము పొందగోరువారు నిర్ణీత పైకము మరియు అమ్మకపు పన్ను సమితి పద్దుకు చెల్లించిన చెలాను జతపరచిన దరఖాస్తు ద్వారా సమితి కార్యాలయములో పనిచేయు అన్నిరోజులలోను పొందవచ్చును. సదరు పైకము ఎట్టి పరిస్థితులలోను వాపసు చెల్లించబడదు.

టెండర్లు తీసికొనుటకు నిర్ణయించబడిన తేదీ అసాధారణ సెలవురోజు అయినచో మరుసటి రోజు యథావిధిని పై చెప్పిన కాలములో తెరువబడును.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌వారికి కారణము తెలుపకనే ఏ ఒకటి లేక మొత్తం టెండర్లను నిరాకరించుటకు అధికారము గలదు.

అమ్మకపు, రాబడి పన్నులు పూర్తిగా చెల్లించినటుల తెలుపు సర్టిఫికెట్లు జతపరచి పంపవలెను.

ప్రతి టెండరర్ ఎర్నెస్టుమనీ డిపాజిట్టు పైకమును క్రింద తెలిపిన పనులకు వాటి వాటి ఎదురుగా తెలిపిన మేరకు సమితి పద్దుకు చెల్లించిన ట్రెజరీ చెలాను లేక నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌వారి పేరున నమోదు కాబడినవి జతపరచి పంపవలెయును. వేరు వేరు పనులకు వేరు వేరు చెలానులను పంపవలెను. బ్యాంకు డ్రాఫ్టులు, చెక్కులు ఎట్టి పరిస్థితులలోను చెల్లబడవు

వ. నెం.	పని పేరు	టెండరు దరఖాస్తువెల	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు	పూర్తిచేయుటకు నిర్ణయించిన తేదీ	కంట్రాక్టు విధము	ఎస్టిమేటు విలువ
1	2	3	4	5	6	7
1.	100 గొల్లపల్లె గ్రామం చెంగల్‌రెడ్డి కుంటకు మరమ్మతు.	5—10	70—00	31—3—1964	ఎల్.ఎస్.	2,700
2.	అవంతాపురం గ్రామం కుర్చివేడు చెరువుకు మరమ్మతు.	5—10	135—00	31—3—1964	,,	5,400
3.	రింజం గ్రామం ఎర్రప్ప చెరువు పునరుద్ధరణ.	5—10	125—00	31—3—1964	,,	5,000
4.	వారగల్లు గ్రామం సంజీవిరాయని చెరువు పునరుద్ధరణ.	5—10	70—00	31—3—1964	,,	2,700
5.	తూగుండ్రం పొన్నరోడ్డు 3½ మైలు వరకు మరమ్మతు చేయుట.	5—10	190—00	31—4—1964	,,	7,500

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు,
గంగాధర నెల్లూరు.



రేడియో

బుధవారం – ఆగస్టు 21
శక 1885 శ్రావణ 30

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం:6—30సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45భక్తిరంజని, 6—55సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15వివిధ సంగీతం, 7—20 ఈ పాటవుపాట, 7—25 వయొలిన్:విలయవిద్వాంసులు, 7—45సుబ్బన్న సంగీత్, 8—15దేశభక్తిపాటలు, 8—30 జయలక్ష్మి సంతానం. మధ్యాహ్నము:11—40 ఉన్నత పాఠశాలలకు 12—30కార్మికుల కార్యక్రమము, 1—00మహిళాసమాజం, 1—30 రామ్‌నారాయణ్: సారంగి, 1—50 తె. వా., 2—00హైదరాబాద్ బి వెలె,. సాయంత్రము: 6—00స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం.వా., 6—15ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—15లలిత్‌ప్రదీప్, 7—30 హైదరాబాద్ బి వెలె,8—00నాటిక,8—45వి. వసంత, సరళ, 10—15 హిందూస్థానీ కే స్మృతిమే, 11—00వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ – బి 89.42 మీ

6—30హైదరాబాద్ ఎ వెలె, మధ్యాహ్నం 11—40హైదరాబాద్ ఎ వెలె, 12—10 జయలక్ష్మి సంతానం, 12—30హైదరాబాద్ ఎ వెలె, 2—00వాతావరణ సూచన, వయొలిన్:విలయవిద్వాంసుడు.సాయంత్రము:6—00 హైదరాబాద్ వెలె, 6—20 గ్రామస్థులకార్యక్రమము, 7—00తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30జయలక్ష్మి సంతానము, 8—00హైదరాబాద్ ఎ వెలె 9—25 విరామసంగీతం,9—45సంగీతామృతం, ఎస్.బాలచందర్:వీణ, 10—15హైదరాబాద్ ఎ వెలె, 11—00వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ – 357.1 మీ

ఉదయం:6—30శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45భక్తిరంజని:6—55 సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15 ఫేటి విశేషం, 7—20సుగంధరామన్. శకుంతలా రామన్,8—15హైదరాబాద్‌వెలె 8—30 హైదరాబాద్ వెలె. మధ్యాహ్నము:11—30 రాష్ట్రగానము, 11—40ఉన్నత పాఠశాలలకు, 12—10భారతదేశం:వైనాభూతం, రూపకం, 12—20గానసుధ, 12—30కార్మికుల కార్యక్రమము, 1—00మహిళాసమాజము, 1—30 వీణాగీతం, 1—50తె. వా., 2—00వాతావరణ సూచన. సాయంత్రము:6—00స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—20గ్రామస్థుల కార్యక్రమం, 7—00తె. వా., 7—15గ్రామస్థులకార్యక్రమం,7—30బొమ్మరిల్లు పాటలు: మోతే వేదకుమారి పాడిన బాల గేయాలు, 7—45రణదుందుభి,8—00నాటిక, 8—40 వాద్య బృందము, 9—25మణిమాల, 9—45 లలితసంగీతం, బసవరాజు అప్పారావు గేయాలు, 10—00సుగంధరామన్, శకుంతలారామన్, 10—35వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ – ఎ 416.7 మీ

ఉదయం:6—45మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 రామ్మూర్తికృష్ణన్, 8—00మధుర గీతం. మధ్యాహ్నము:12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30గానమంజరి, 1—50వాతావరణసూచన, గీతమంజరి,2—10 ఉన్నత పాఠశాలలకు సాయంత్రము:5—30 మంగళంరామమూర్తి, 8—00టి. ఎస్. వర్ణిశన్, 8—45 వాద్య సంగీతం, 9—00మదురై ఎస్. వైద్యనాథన్(9—30నుండి—10—30 వరకు షార్ట్‌వేవ్‌పై కూడా), 9—45పి. కె. మదురై:నాదస్వరం, 10—30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాసు ఎ వెలె, 7—00తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మణిత్తురువాడు రూపకం. మధ్యాహ్నము: 12—30మద్రాసు ఎ వెలె, 1—00కదంబం, 1—40గీతమంజరి, 1—50తె. వా.,2—00 మధురగీతం, 2—10మద్రాసు ఎ వెలె. సాయంత్రము:6—50 కదంబం, 7—00తె. వా., 7—15బృందగానం, 7—30మదురై ఎస్. వైద్యనాథన్, 7—45పుస్తక పరిచయం, సి. రాధాకృష్ణశర్మ, 8—00పెళ్లిచూపులు (నాటిక) రచన: ముక్కామల కృష్ణమూర్తి, 8—30 మంగళంరామమూర్తి,10—35ప్రసారసమాప్తి.

బంజరుభూములు పంపిణీకై అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 19:— నిరుపేద యాదవులకు బంజరు భూములను పంచాలని ఆంధ్రప్రదేశ్ యాదవ మహాసభ కార్యవర్గం నిన్న ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

హైదరాబాద్‌లో యాదవ విద్యార్థుల హాస్టల్ నెలకొల్పడానికి నిర్ణయిస్తూ, అందుకై ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు.

తెనాలినుంచి ప్రచురించే "యదుకుమార్" సంచికను శ్రీ జే. బాలయ్య ప్రారంభోత్సవం చేశారు. కార్మిక మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి యాదవులు వారి శ్రేయస్సుకై సంఘటితం కావాలని హితవు గరిపారు.

శ్రీ వై. కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు అగమయ్య, గోవిందరాజపిళ్లై, శంకర్‌కోయి, మల్లయ్య, వెంకయ్య, బలరామ్ మాట్లాడారు. శ్రీ ధనులాల్ వందన సమర్పణ చేశారు.

రోడ్డుప్రమాదానికి గురైన జమేదార్ లక్ష్మిరెడ్డి మృతి

హైదరాబాద్, ఆగస్టు 19:— మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ జమేదార్ అయిన లక్ష్మారెడ్డి నిన్న ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో మరణించారు.

సైకిల్‌మీద తన ఇంటికివెళుతూ మొన్న రాత్రి లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమాదానికిగురై, స్పృహలేనిస్థితిలో ఆస్పత్రిలో చేర్చబడ్డారు. ఈ సమాచారం తెలియగానే మంత్రి మొన్న రాత్రి, నిన్న ఉదయం ఆస్పత్రికి వెళ్లి అతని భార్యనూ, కుమారుని పరామర్శించి వచ్చారు.

మోటారు కార్మికుల సత్యాగ్రహ అంతర్యం

రామదాసు ట్రాన్స్‌పోర్టు కంపెనీ ఆఫీసరు ప్రకటన

(మన విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 18:— స్థానిక శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ పర్సనల్ ఆఫీసరు క్రింది పత్రికా ప్రకటన చేస్తున్నారు:

"శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు ట్రాఫిక్‌శాఖలో పనిచేసే వారందరికు సిటీ బస్సులలో ప్రయాణం చేసేందుకు 'ఫ్రీ పాస్'లు ఇవ్వబడినాయి. అయితే వీరు చుట్టుప్రక్కల గ్రామాల బస్సులలో పోవాలంటే ప్రత్యేకంగా యివ్వబడిన "పాస్" అయినా వుండాలి లేదా టిక్కెట్టయినా కొనుక్కోవాలి.

"ఇలాటి నిబంధనలు అమలులోవుంటుండగా 1962 డిసెంబరు ఒకటవ తేదీని నలుగురు కార్మికులు ప్రత్యేక 'పాస్'లు కాని, టిక్కెట్టులు కాని లేకుండా కపిలేశ్వరపురం — కాకినాడ బస్సులో ప్రయాణం చేస్తున్నారు. పనిలో వున్న గుమాస్తా యీ నలుగురు ప్రయాణీకుల దృష్టికి నిబంధనల విషయం తెచ్చి, యజమానులకు ఫిర్యాదు చేయవలసి వస్తుందన్నాడు. నలుగురు కార్మికులు-ఆమోటులు చెవినిపెట్టలేదు సరిగదా పరుష వాక్యాలకు ఉపక్రమించిన తర్వాత బస్సు దిగిపోయారు.

"కాని అనాటి సాయంత్రమే యీ కార్మికులు, వీరి మిత్రులు కొంతమంది కాసి, కాకినాడ బస్సుస్టాండులోవున్న విశ్రాంతి గదికి సదరు గుమాస్తాను తీసుకొనివెళ్లి అతనిని గట్టిగా కొట్టారు. గుమాస్తా యజమానులకు ఫిర్యాదు చేయగా డిసెంబరు 7వ తేదీని కొట్టిన ట్రాఫిక్ శాఖ కార్మికులకు 'చార్జి మెమోలు' అందింపబడినవి. మరునాడు 8వ తేదీని గుమాస్తా ట్రాఫిక్ కార్యాలయానికి పోతూవుండగా మరికొంతమంది కార్మికులు అతనిని పైబడి తీవ్రంగా హింసించారు. ఈ రగడకు మొసలగుంటి సూరయ్య అనే డ్రయివరు కారకుడనే అనుమానంతో, అతనిపై కూడ ఎగదీర్చుకోడానికి ఆదినాటి రాత్రి అతనిపైబడి తీవ్రంగా కొట్టారు. డ్రయివరు ఆస్పత్రిలో 25 రోజులు చికిత్సపొందుతూ వుండిపోయాడు.

"డ్రయివరును హింసించారనే ఆరోపణను సవిస్తరంగా దర్యాప్తు చేసిన పిమ్మట 14 మంది కార్మికులను ఉద్యోగాలనుంచి కంపెనీ యజమానులు బర్తరఫ్ చేశారు.

"హోటీనేరం కారణంగా తొలగింపబడ్డారు కార్మికులు కూడ పనిలో నుంచి తొలగింపబడినారు.

"నాటినుండి పట్నంలో వుంటున్న కమ్యూనిస్టు పార్టీ వారు, వారి అనుయాయులు వికృత పరిణామాలకు ప్రోత్సహిస్తు వుండడం వల్లను, పనిలో వుంటున్న కార్మికులలో ఓటీకలు లేవదీసి, వైషమ్యాలు రేకెత్తించడానికి వీలులైనందున, పనిలోంచి తొలగింపబడిన కార్మికులు సత్యాగ్రహానికి పూనుకున్నారు.

"1963 ఆగస్టు 12వ తేదీని 23 మంది వర్కుషాపు కార్మికులు పనిలోనుంచి తొలగింపబడ్డారు. వీరికి పరిహారం యివ్వబడింది. వీరికిని ట్రాఫిక్ శాఖవారికి ఏలాటి సంబంధంలేదు. ఈ వర్కుషాపువారికీయివ్వవలసిన నష్టపరిహారాలను యజమానులు యిచ్చారు.

"కనుక కమ్యూనిస్టు ప్రచారాలకు ప్రజలు మోసపోరాదని కోరుతున్నాను."

కార్మికుల ఊరేగింపు

కార్మికులు సత్యాగ్రహం ప్రారంభించి నిన్నటికి వార్షికరోజు. కార్మికులంతా శాంతియుతంగా మొన్న నగర వీధులలో వూరేగారు.

ముఖ్యమంత్రికి లాగుడుబండ్ల డ్రైవర్ల విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 19:— లాగుడు బండ్ల డ్రైవర్ల సంఘం తరఫునఒక రాయబార వర్గం నిన్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిని కలుసుకున్నది. శాసన సభ్యులు శ్రీ ఎం. ఎం. హాషిం, శ్రీ టి. అంజయ్య, సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎం. ఖాన్‌గారలు కూడా ఈ రాయబారవర్గంలో వున్నారు.

ఈ రాయబారవర్గంవారు 'చాదర్‌ఘాట్ బ్రిడ్జి', ఉస్మాన్‌గంజి, లకడీకాపూల్ మార్గాల ద్వారా బండ్లను నడిపేందుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి రాయబారవర్గంవారు చెప్పిన విషయాలు శ్రద్ధగా విన్నారనీ వాటిని పరిశీలించగలమని హామీ ఇచ్చారనీ శ్రీ కె. ఎం. ఖాన్ తెలియజేశారు.

తర్వాత వీరంతా చార్మినార్‌వద్ద సభజరిపి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరికొంతకాలం వుండాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

కర్నూలువద్ద ఆర్.టి.సి. బస్సు ప్రమాదం

12 మందికి తీవ్ర గాయాలు

హైదరాబాద్, ఆగస్టు 19:— కర్నూలు వద్దగల సిమెంటు నగరంలో కాపలాదారులేని లెవెల్ క్రాసింగ్ వద్ద రైలుతో డీకొన్న రోడ్ ట్రాన్సుపోర్టు బస్సులోని ప్రయాణీకులలో గాయపడిన 17 మంది ప్రయాణీకులనూ ఐదుగురికి స్వల్పంగాయాలు తగిలాయి. వీరిని ఔట్ పేషెంట్లుగా చికిత్సచేశారు. డ్రైవరుతో సహా మిగిలినవారిని కర్నూలు ఆస్పత్రిలో చేర్చారు. ఒకరికి నిన్నటివరకూ స్పృహరాలేదు.

ఆర్. టి. సి. ఉన్నతాధికార్లు ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లి దర్యాప్తు సాగిస్తున్నారు.

పన్ను బకాయిల వసూళ్ళకు ప్రత్యేక సిబ్బంది

హైదరాబాద్, ఆగస్టు 19:— జంట నగరాలలోని మాజీ జాగీర్‌దార్లనుంచి కార్పొరేషన్‌కు బాకీవున్న పన్నులను వసూలు చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించాలని ప్రతిపాదిస్తూ కార్పొరేషన్ స్థాయీ సంఘం, కౌన్సిల్‌కు సిఫారసు చేసింది.

తెలుగునాడు

కొత్తగూడెం

షాపు పనివారలసంఘం యిటీవల తాలూకా కాంగ్రెసు ఆఫీసులో శ్రీ సంచా వెంకటేశం అధ్యక్షతన సమావేశమైనది. శ్రీ కె. రామకోటయ్య వార్షిక నివేదిక చదివారు. షాపు పనివారల జి. ఓ నుండి సెప్టెంబరు 11వ తేదీలోగ అమలుపరచవలెనని, కనీసపు వేతనములచట్టం తేవలసిందని ఆంధ్ర, తెలంగాణా షాపుల చట్టాలను సమన్వయం చేయవలసిందని సమావేశం కోరింది. రానున్న సంవత్సరమునకు కార్యవర్గమును ఎన్నుకున్నారు:అధ్యక్షుడు:శ్రీసంచావెంకటేశం,ఉపాధ్యక్షులు శ్రీయుతులు పి.వెంకయ్య, ఎం.పూర్ణచంద్రరావు, కార్యదర్శి: శ్రీ కాజ రామకోటయ్య, ఆర్గనైజరు: కె. వైకుంఠం, కోశాధికారి శ్రీ చారుగుళ్ళ ముత్యం.

ఖమ్మం

ఖమ్మంలోని రిక్కాబజారు హైస్కూల్ విద్యార్థిసంఘ ప్రారంభోత్సవం ఇటీవల ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావుచే జరుపబడింది. జిల్లాకలెక్టరు శ్రీ అబ్దుల్లా సయ్యాద్ ప్రారంభోపన్యాసం చేశారు.

ప్రఖ్యాత రచయితలు శ్రీ మునిమాణిక్యం నరసింహారావు స్థానిక రిక్కా బజారు హైస్కూల్ విద్యార్థిసంఘం సాహిత్య శాఖకు ప్రారంభోత్సవం జరిపారు. విద్యార్థులు భాషాభివృద్ధిని, పఠనాభిరుచిని పెంపొందించుకొనాలని కోరారు. (మ. వి.)

దుమ్ముగూడెం

దుమ్ముగూడెం గ్రామంలో దుస్తులుతయారు చేయు కేంద్రమునకు సమితి అధ్యక్షుడు శ్రీ పిన్నింటి రామమోహనరావు ప్రారంభోత్సవం జరిపారు. కేంద్రానికి భద్రాచలం సమితి రు. 6 వేలు మంజూరు చేశారు. ఇండస్ట్రీస్ విస్తరణ అధికారి శ్రీ కె. రామిరెడ్డి మాట్లాడుచూ స్త్రీలు యీ కేంద్రమును వినియోగపరచుకోవాలని కోరారు.

ఎన్.సి.సి. నిర్బంధ శిక్షణ పథక ప్రారంభోత్సవం

విశాఖలో గవర్నర్ చే

విశాఖపట్నం, ఆగస్టు 17:— ఎన్. సి. సి. నిర్బంధ శిక్షణ పథకానికి యిక్కడి ఆంధ్ర యూనివర్సిటీ సిల్వర్‌జూబిలీ ఆడిటోరియంలో గవర్నర్ ఎస్. ఎం. శ్రీనగేశ్ ప్రారంభోత్సవం చేశారు.

ఎన్. సి. సి. స్టేషన్ కమాండర్ శ్రీ బలాల్ కేడెట్లచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ గవర్నర్‌కు స్వాగతం చెప్పారు.

మొన్న ప్రభుత్వసర్క్యూట్ హౌస్‌లో స్వాతంత్ర్యోత్సవ సందర్భంగా గార్డెన్ పార్టీ చేశారు. పార్టీకి వివిధ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు సంఘ సేవకులు హాజరైనారు.

మన సైనికదళాలకు సౌకర్యాలు కల్పించే నిమిత్తం రెడ్‌క్రాస్ స్థానికశాఖ గవర్నర్‌కు ఏడువేల రూపాయలు అందజేసింది.

కొత్త ఎలక్ట్రానిక్ ఫ్లాష్ యూనిట్

పరిశ్రమలమంత్రి ప్రశంస

హైదరాబాద్, ఆగస్టు 19:— జర్మనీ సహకారంతో తయారు చేసిన సింగిల్‌పీస్ ఎలక్ట్రానిక్ ఫ్లాష్ యూనిట్‌ను లిబర్టీ ఇండస్ట్రీసు వారు శనివారంనాడు రిట్జ్‌హోటల్‌లో ప్రదర్శించారు.

ఈ ప్రదర్శన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. ఎన్. లక్ష్మీనరసయ్య 'లిబర్టీ పారిశ్రామిక సంస్థ'ను అభినందించారు. ఇండియాలో ఇలాంటి యూనిట్లు తయారు కావడంవల్ల విదేశీ మారక ద్రవ్యం పొదుపు కాగలదన్నారు.

దేశంలోని ఫొటోగ్రఫీ వ్యాపారస్తుల అవసరాలను త్వరలో తీర్చగలరనీ కొన్ని యూనిట్లు ఎగుమతి చేయవచ్చుననీ ఆయన అన్నారు.

శ్రీ సురేష్‌చంద్ యూనిట్ పనిచేసే తీరును వివరించారు. దీని బరువు 2.64 పౌన్లు మాత్రమే. ఎక్కడకైనా తీసుకుపోవడానికి వీలుగానూ, అనువుగానూ వున్నది.

తాడికొండలో జిల్లాస్కౌటు పరీక్షాధికారుల సమావేశం

తాడికొండ, ఆగస్టు 17:— ప్రాంతీయ జిల్లా స్కౌట్ల పరీక్షాధికారుల సమావేశం, అసిస్టెంటు స్టేట్ ఆర్గనైజింగ్ కమీషనర్(స్కౌట్) శ్రీ జి. రంగారావు అధ్యక్షతన యిటీవల జరిగింది. సమావేశానికి గుంటూరు మండల ప్రాంతమునందలి వివిధ స్థలములనుండి స్కౌట్లు వచ్చారు. పాఠశాలలలోని, స్కౌటు యూనిట్ల ప్రస్తుత పరిస్థితిని మెరుగుపరచుటకు కొన్ని నిర్మాణాత్మకములైన నిర్ణయాలను గావించారు.

సాయంత్రం జరిగిన సభకు కార్యదర్శి "రాటేరియన్" శ్రీ జి. పుల్లారావు అధ్యక్షతవహించారు. గుంటూరుజిల్లా విద్యాశాఖాధికారి, జిల్లాస్కౌటు కమీషనరు శ్రీ పి. శరభాచారి సభ్యుల నిర్ణయములకు తమ హర్షం ప్రకటించి, నిస్వార్థసేవకు తాముసు, సహకరించగల మన్నారు.

శ్రీ జి. రంగారావు వందన సమర్పణ చేశారు.

డాక్టర్ రామచంద్రశతపథి మృతి

విజయవాడ, ఆగస్టు 16:— డాక్టరు రామచంద్ర శతపతి నిన్నరాత్రి శ్రీకాకుళంజిల్లా నౌపడాగ్రామంలోని వారి స్వగృహంలో మరణించారు. ఆయన నౌపడా గ్రామకాంగ్రెస్ అధ్యక్షుడు. ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి సభ్యులు. అనేక ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొన్న నిస్వార్థ ప్రజాసేవకులు. డా. ప్రకాశచంద్ర శతపతికి వీరు సోదరులు. శ్రీ రామచంద్ర శతపథికి ఆరుగురు పిల్లలు భార్యగలరు. (ఒ. వి.)

ఒంగోలు

ఒంగోలుతాలూకా ప్రభుత్వ4వ తరగతిఉద్యోగుల సంఘానికి కార్యవర్గం ఎన్నుకోబడింది: శ్రీ నక్కా బలరామయ్య అధ్యక్షుడు, శ్రీ చాకిరి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడు, శ్రీ రెంటపాళ్ల హనుమంతరావు కార్యదర్శి, శ్రీ శంకరాభుజాలయ్య సంయుక్త కార్యదర్శి, శ్రీ తెల్లగూడ సుబ్బారావు ఆఫీసుకార్యదర్శి, శ్రీ కొమరవోలు కోటేశ్వరరావు అసిస్టెంటు కార్యదర్శి, శ్రీ డి. పుల్లయ్య కోశాధికారి, ఈదుపల్లి సుబ్బారావు సహాయ కోశాధికారి.

వైరా

వైరా ఆంధ్ర నికేతన ఉన్నత పాఠశాల విద్యార్థిసంఘ ప్రారంభోత్సవం స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యడవల్లి ఆదినారాయణ జరిపారు. దక్షిణభారతహిందీ ప్రచారసభ నిర్వహించిన "హిందీ పరిచయ్" పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యీ సందర్భంలో ఖమ్మం జిల్లా ఆర్గనైజరు శ్రీ జి. రాజగోపాలం ప్రమాణ పత్రాలను బహూకరించారు.

శాశ్వత ప్రయోజనం కవిత్వ లక్ష్యం

శ్రీ తుమ్మల సీతారామమూర్తిహితవు

బాపట్ల, ఆగస్టు 17:— బాపట్ల కళాశాల తెలుగు సారస్వత సమితికి శ్రీ తుమ్మల సీతా రామమూర్తి చౌదరి 13వ తేదీని ప్రారంభోత్సవం చేశారు. బాపట్ల కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీ బొడ్డుపల్లిపురుషోత్తం మాట్లాడుతూ సారస్వత సమితి కళాశాలలో ఏర్పాటుచేయుటవలన విద్యార్థిలోకానికి కలుగగల ప్రయోజనంగూర్చి ముచ్చటించారు.

సభకు శ్రీ జి. వి. జ్వాలానరసింహశాస్త్రి (స్థానికన్యాయవాది) అధ్యక్షతవహించారు. ఆయన తన ఉపన్యాసంలో సామ్యవాద సంఘంలో నివసిస్తున్నామని, పురాతన సంఘ విలువలకు నేటి సంఘం విలువలకు సామ్యమే లేదని కవుల రచనలు కూడా పురాతన పద్ధతులలోగాక నేటిసంఘానికి, నేటిమానవ విలువలకు అనుగుణమైనదిగా వుండాలన్నారు.

శ్రీ తుమ్మల సీతారామ చౌదరి మాట్లాడుతూ ఉద్గ్రంథాలు గ్రాంథిక భాషలో వ్రాయబడ్డాయని, అధునాతనకవులు గ్రామ్యంలోరచనలుసాగిస్తుంటారని,భాషగ్రాంథికంగాని, గ్రామ్యంగాని ప్రతి దశాబ్దికి మార్పులు చెందుతుంటుందని, ఈనాడు మనం గ్రామ్యభాష సాధారణ ప్రజకు తెలిసినది అనుకొన్నది మరి పది సంవత్సరాలకు భాషలో మార్పులవల్ల అది గ్రామ్యంగా కనుపించదని, మన పూర్వకవులు అధునాతన కవులు చెప్పిన విధంగా గ్రామ్యంలో వారి రచనలు చేసియున్న, నేడు అవి మనకు అర్థంకాకపోయేవేనని దానికి కారణం భాషలో నిరంతరం జరిగే మార్పులేనని అన్నారు. అందుకని గ్రామ్యభాషలోనే కవితావ్యాసంగాలు రచించబడాలనేది అర్థంలేని వాదమని చెప్పారు. దానివలననే మన పూర్వులు గ్రాంధికంలో సర్వకాలాలకు నిఘంటువులుగా నిలబడే శైలిలో ఉద్గ్రంథాలు రచించారని, నన్నయ, తిక్కనలాంటి మహాకవుల రచనలు అందువలన సర్వకాల సర్వావస్థలయందు తెలుగుభాషలో నిలిచివుండే గీటురాళ్లని అన్నారు. ఆయన యింకా ఇలా చెప్పారు:

"నన్నయ, తిక్కన వ్రాసిన భారతంలో కథాప్రాధాన్యమేగాక మనజాతి, సంస్కృతి, నైతిక విలువల ప్రబోధం ఎంతోగలదు. సంస్కారహీనులైన కవులు ఈ సాంస్కృతిక లక్షణాలను విడనాడి రచనలు చేస్తారు. ఆ రచనలవలన సంఘానికి ఎంతో ముప్పు వాటిల్లగలదు. తెలుగువాళ్లకు తెలియనిది తెలుగేగాని సంస్కృతంగాదు. సంస్కృత శబ్దాలని తెలియకుండానే ఎన్నో పదాలను తెలుగులో చేర్చుకొన్నాము. సరియైన తెలుగు పదాలనబడే చాలావాటికి తెలుగువారికి అర్థాలు తెలియవు. విద్యార్థులు మన తెలుగు నేర్చుకోవలెననే అభిలాషతో మహాకవులు వ్రాసిన ఉద్గ్రంథాలను చదవాలి" తదనంతరం వారు వ్రాసిన "శరదృతువు" "వస్యం" పై వ్రాసిన పద్యాలు వినిపించారు.

శ్రీ బొడ్డుపల్లి పురుషోత్తం వందన సమర్పణ చేస్తూ అధునాతన కవులు సారస్వత సముద్రంలో మథనం జరిగేటప్పుడు హాలాహలాన్నే చూసి సంతృప్తులగుచున్నారని, యింకా తరచి తరచి అమృతం వచ్చువరకు ఓపికపట్టుటలేదని, నేటి అధునాతన కవిత్వం ఆంధ్రభాషా, ఆంధ్ర వాఙ్మయంయొక్క ప్రాశస్త్యాన్ని విడనాడుచున్నదని అన్నారు. కవికి భావోదాత్తత ప్రధానమన్నారు.

ముద్‌ఖేడ్-ఆదిలాబాద్ సెక్షన్‌లో రైళ్ల రాక పోకలు

సెంట్రల్ రైల్వే అధికార్ల ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 19:— సికింద్రాబాద్ డివిజన్‌లోని ముద్‌ఖేడ్—ఆదిలాబాద్ మీటర్‌గేజి సెక్షన్‌పైన సరాసరి రైలు రాకపోకలకు పదిరోజులకుపైగా అంతరాయం వాటిల్లినప్పటికి నేడిక్కడ సెంట్రల్‌రైల్వే అధికార్ల నివేదికలో పేర్కొనబడింది.

కిన్‌వాట్—ఆదిలాబాద్ స్టేషన్ల మధ్య అనేక చోట్ల రైలుమార్గానికి గండ్లుపడిన ఫలితంగా 16వ తేదీనుంచి సరాసరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

తిరిగి ప్రకటించేవరకు హిమయత్‌నగర్—పూర్ణాల మధ్య మిక్సెడ్‌రైళ్లను నడుపుతారని పేర్కొనబడింది.

తూర్పుగోదావరి వ్యవసాయపథకాలకు ఖర్చు

హైదరాబాద్, ఆగస్టు 19:— రెండవ ప్రణాళికకాలంలో తూర్పు గోదావరిలో వ్యవసాయ కార్యక్రమాలకు, మొత్తం ప్రణాళిక ఖర్చులో హెచ్చు భాగం వెచ్చించడం జరిగింది. రు. 276.549 లక్షలు వ్యవసాయ కార్యక్రమాలకు ఖర్చుచేసినట్టు నిన్న ఇక్కడ పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది.

వన్యమృగ సంరక్షణ వారోత్సవాలలో పోటీలు

హైదరాబాద్, ఆగస్టు 19:— అక్టోబర్‌లో జరిగే వన్యమృగ సంరక్షణ వారోత్సవాలలో వ్యాసరచన, ఏకాంక నాటిక, పెయింటింగ్, ప్రదర్శనాల పోటీలను నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

"వన్యమృగాలను ఎందుకు సంరక్షించాలి?" అనే అంశంపై హైస్కూళ్లు, మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకై తెలుగులో వ్యాసరచన పోటీలు జరుపుతారు. ఇంగ్లీషులో ఏకాంక నాటిక పోటీలు కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేస్తారు. పెయింటింగ్‌లు, ఫొటోగ్రాఫుల పోటీలలో అందరూ పాల్గొనవచ్చు. అన్నిటిని ఈ నెలాఖరులోగా చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు, హైదరాబాద్ పేర పంపాలి.

హెచ్చరిక
మా వస్తువులకు అన్నర్సు బట్ వెయ్యుటానికి శ్రీ కె. జి. రావుకు ఇవ్వబడిన అధికారము ఉపసంహరింపబడినది. వారితో వ్యవహరించు ఏ వ్యక్తిగాని, సంస్థగాని తమ 'రిస్కు' మీద, జాగ్రత్త పెంచనే అట్లు చేయువారయ్యెదరు.
పటేల్ ఇండియా ప్రైవేట్ లి.,
మద్రాసు—2.

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజీ అట్టా
వాడండి.
తయారుచేయువారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్స్ (ప్రై) లిమిటెడ్,
తాడేపల్లి.

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్ రాఫిల్
గడువు పొడిగింపు
ముగింపు తేది: 31 డిశంబరు 63
డ్రా తేదీ: 15 ఫిబ్రవరి 64
రు. 25,000/— రు. 10,000/— రు. 5,000/— అంతను 185 ఇతర రొక్కం బహుమతులు.
టిక్కెట్టు ఎగ్జిబిషన్ గ్రౌండ్సు, హైదరాబాద్‌లోను, అన్ని పంచాయత్ ఆఫీసులలోను దొరకును.



'సియెట్'వారు మాత్రమే
భారతదేశంలో బాగ్-ఒ-మాటిక్స్ ఉపయోగిస్తుంది
బాగ్-ఒ-మాటెక్స్ ఆఖరి దశలో ఉపయోగిస్తారు. టైరును, పీపా ఆకారంగల వస్తువునుంచి, టైరుగా రూపొందించేటప్పుడే దీనిని ఉపయోగిస్తారు. ఇది చాలా ప్రధానమైన దశ.
కేవలం సియెట్ మాత్రమే బాగ్-ఒ-మాటెక్స్ ఉపయోగిస్తుంది. దీనిని భారత దేశంలో తామే మొదటి సారిగా ఉపయోగించడమన్నది వారికి ముఖ్యం కాదు—
అయితే ముఖ్య విషయమేమిటంటే, ఈ ఆటోమెటిక్ ప్రిసిషన్-వల్కనైజింగ్ యంత్రాలు సర్వోత్తమమైన టైర్లను తయారు చేస్తాయి.
అంతేకాదు. టైరు సమగ్రమైనది కావాలి. లేక పోతే మీరు దానిని కొనాలనుకోరు. టైర్లను తయారు చేసే సమయంలో...
నాణ్యత మా ప్రధానమైన ఉత్పత్తి
CEAT
సియెట్ టైర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, బొంబాయి.

ఊరంతా కలకల్లాడుతూంది.
ఈ సాలీవాని ఇల్లు చిన్నబోయింది-ఎందుకో?





"ఇది దీపావళి పండుగ ఎప్పుడూ జ్ఞాపకం ఉంచుకుంటాము ధన్యవాదాలు...."
కొఠారీవారి నూలు
తయారుచేయువారు
KS కొఠారి టెక్స్‌టైల్స్ లిమిటెడ్, కోయంబత్తూరు
ఆదోని స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ లిమిటెడ్, ఆదోని
మ్యానేజింగ్ ఏజెంట్లు: కొఠారీ & సన్స్ (స్థాపితము 1918)

ఏజంట్లు కావలెను

సుప్రసిద్ధులైన చిత్రకారులచే చిత్రించబడిన బొమ్మలుగల 1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. మంచి కమిషను. 15 న.పై. స్టాంపు పంపుచు ఉత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయుండి.

RAVIRAJ COLOUR PRINTERS, Post Box 57, SIVAKASI.

నేపాల్‌లో కొత్తసాంఘిక సంస్కరణ

ఖాట్మండూ, ఆగస్టు 19:— జాతి కుల ప్రాతిపదికపై, స్త్రీ పురుషులనే విచక్షణపై, ఆధారపడిన భేదాలను నిర్మూలించుతూ, న్యాయశాస్త్ర దృష్టిలో సర్వులు, సమానంగా పరిగణించబడడానికి వీలుగా, నేపాల్ ప్రభుత్వం నూతన సాంఘిక సంస్కరణను ప్రవేశపెట్టింది.

చిన్న పరిశ్రమదారులకు శిక్షణ సౌకర్యాలు

చిన్న పరిశ్రమదారులకు, వారిచే పనిలో నియమించబడినవారికి 1963 అక్టోబర్ 1 వ తేదీ నుండి ఈ క్రింది వృత్తులలో, వాటికి ఎదురుగా సూచింపబడిన స్థలాలలో ఉచితముగా శిక్షణ కోర్సులు ప్రారంభింపబడును.

మెషీన్ షాప్	ఎక్స్‌టెన్షన్ సెంటర్, సనత్‌నగర్
ఎలెక్ట్రో ప్లేటింగ్	ఎక్స్‌టెన్షన్ సెంటర్, సనత్‌నగర్
హీట్ ట్రీట్‌మెంట్	ఎక్స్‌టెన్షన్ సెంటర్, సనత్‌నగర్
మెషీన్ షాప్	ఎక్స్‌టెన్షన్ సెంటర్, విజయవాడ
ఫౌండ్రీ	ఎక్స్‌టెన్షన్ సెంటర్, విజయవాడ
గాజు పూసలు, ప్లాస్టిక్ పూసలు	ఎక్స్‌టెన్షన్ సెంటర్, పాపానాయుడుపేట

ఎన్నుకొనబడిన అభ్యర్థులకు నెలకు 40 రూపాయల చొప్పున స్టైపెండ్ ఇవ్వబడుతుంది.

నిర్ణీత ఫారములపై దరఖాస్తులు తాము పనిచేస్తూన్న సంస్థ ద్వారా పంపబడి 1963 సెప్టెంబరు 15 వ తేదీ లోపుగా చేరాలి.

దరఖాస్తు ఫారములు, ఇతర వివరములు ఈ క్రింద పేర్కొనబడినవారి వద్ద నుండి పొందవచ్చును

డైరెక్టర్,
స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్
79, అజామాబాద్,
హైదరాబాద్.

DA-63/305

చతుర్థ ప్రణాళికనాటికి 67 లక్షల టన్నుల ఉక్కు కొరత

ఏర్పడగలదని ఆర్థికాభివృద్ధి పరిశోధన మండలి సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19:—

తృతీయ ప్రణాళిక నాటికి దేశంలో 69 లక్షల టన్నుల ఉక్కు అవసరం వుండగలదని, చతుర్థప్రణాళికనాటికి దీనికిరెట్టింపు— అనగా 136 లక్షల టన్నులవరకు ఉక్కు అవసరం వుండగలదని జాతీయార్థికాభివృద్ధి పరిశోధకమండలి అంచనా వేసింది.

కేంద్ర ఉక్కు పరిశ్రమల మంత్రిత్వశాఖ కోరికపై ఆర్థిక పరిశోధనామండలి దేశంలో ఉక్కు అవసరాన్ని గురించి సర్వేజరిపింది.

చతుర్థ ప్రణాళికనాటికి దేశంలో 68.61 లక్షల టన్నులు మాత్రమే ఉక్కు ఉత్పత్తికాగలదని, అందుచేత అప్పటికి దేశంలో 67 లక్షల టన్నుల ఉక్కుకొరత ఏర్పడగలదని ఆర్థికపరిశోధన మండలి అంచనా వేసింది. ఆర్థిక పరిశోధన మండలి సర్వే వివరాలను నిన్ననే విడుదల చేశారు.

ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణంలో ఆలస్యం జరుగుతున్నదని, ప్రస్తుతంవున్న ఫ్యాక్టరీల విస్తరణ కార్యక్రమంవల్ల సత్ఫలితాలు చతుర్థ ప్రణాళిక ప్రారంభంనాటికి మాత్రమే తెలియుగలవని సర్వే వల్ల తేలింది.

1965—66 లో దేశంలో ఏర్పడే ఉక్కు కొరత తీర్చడానికై దుక్కఇనుము, మిశ్రమ లోహం, ఇతర ఉక్కు వస్తువుల దిగుమతికి 160 కోట్ల రూపాయలమేరకు విదేశమారక ద్రవ్యాన్ని కేటాయించాలని ఆర్థికాభివృద్ధిమండలి సూచన చేసింది. బొకారో ఫ్యాక్టరీని త్వరితగతిని నిర్మించాలని, రూర్కెలా ఫ్యాక్టరీ విస్తరణను కొనసాగించాలని పరిశోధనమండలి సిఫార్సు చేసింది.

ఇది యిలా వుండగా చతుర్థ ప్రణాళికనాటికి 180 లక్షల టన్నులవరకు ఉక్కును వుత్పత్తి చేయాలని 10 లక్షల టన్నుల మిశ్రమలోహాన్ని తయారు చేయాలని ఉక్కుపరిశ్రమాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామర్థ్యసంఘం సిఫార్సు చేసింది. ఇప్పుడున్న ఉక్కు ఫ్యాక్టరీలను విస్తరింపచేయాలని, బొకారో ఫ్యాక్టరీకాక అదనంగా మరిరెండు ఫ్యాక్టరీలను నెలకొల్పాలని కూడా సూచించబడింది.

బొకారో ఫ్యాక్టరీకి అమెరికా సహాయం

కావించాలని గాల్‌బ్రైత్ వాదం

వాషింగ్టన్,ఆగస్టు 19:— బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి అమెరికా సహాయం కావించాలని, ఇండియాలోని మాజీ రాయబారి గాల్‌బ్రైత్, వాషింగ్టన్‌పోస్టు పత్రికలో ఒక వ్యాసం వ్రాశారు. బొకారో ఫ్యాక్టరీకి అమెరికాసహాయం చేయరాదని, కొందరు సెనేటు సభ్యులు వాదిస్తున్న సమయంలో, గాల్‌బ్రైత్ ఈవిధంగా ప్రకటించడం, గమనించతగినవిశేషమనిఅభిజ్ఞులు పేర్కొంటున్నారు.

బొకారో ఫ్యాక్టరీకి, ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించినదని, నిర్మాణంలో అమెరికన్ ఇంజనీర్లకు స్వాతంత్ర్యం ఇవ్వదలచినదని, అంతేకాక కొన్నేళ్ళు దానిని నడపడానికై అనుమతించినదని, గాల్‌బ్రైత్, తన వ్యాసంలో పేర్కొన్నారు.

టెల్కో వాటాల అమ్మకం కేసు

రెండవ ముద్దాయితరపు వాదం

హైదరాబాద్, ఆగస్టు 19:— టెల్కో వాటాల అమ్మకం కేసులో ఆరవ సిటీ మేజిస్ట్రేట్ కోర్టులో నిన్న ప్రాథమిక వాద ప్రతివాదనలు పూర్తి అయాయి.

రెండవ ముద్దాయి శ్రీ సి. బి. తారాపోర్వాలా తరపు న్యాయవాది శ్రీ పి. పి.ఖాంబట్టా ఇలా కోర్టులో వాదించారు:

"ముద్దాయిలు మోసంచేశారని నిరూపించటానికి వ్రాతమూలక ఆధారం ఏదీ లేదు.

వాటారేటును గురించి మార్కెట్‌లో ఎట్టి విచారణ జరగలేదని చేసిన ఆరోపణ నిరాధారమైనది. స్థానిక స్టాక్ ఎక్స్‌ఛేంజి ఈ సందర్భంగా సహాయ పడలేదు. రేట్ల వివరాలేవీ అక్కడ అందలేదు. వాటాలు అమ్మ వలసిందిగా రెండవ ముద్దాయికి ముందుగానే నిర్దిష్ట ఆదేశాలు వచ్చాయి."

బొంబాయి బ్రోకర్ల వద్దనుంచి ప్రభుత్వానికి వచ్చినలేఖను గురించి న్యాయవాది ప్రస్తావించారు. ఆ లేఖ వ్యాపార సరళిలో ఉన్నదనీ రు. 127లకు అమ్మడానికి ప్రయత్నిస్తామని బ్రోకర్లు డాబుగా వ్రాశారని పేర్కొన్నారు.

ఆ రోజునే ఆ బ్రోకర్లు శ్రీ తారాపోర్వాలాకు ఒక లేఖ వ్రాశారనీ, మార్కెట్‌లో కొనుగోలుదార్లు లేరనీ, లేనిపోని ఆశలు కలుగజేయలేమనీ ఆ లేఖలో ఉదహరించారనీ న్యాయవాది వివరించారు.

ఈ రెండు లేఖల మధ్య వ్యత్యాసం ఉన్నదని న్యాయవాది పేర్కొన్నారు.

వాటాల అమ్మకం వ్యవహారంలో కుట్ర, మోసం, ఏమీ లేదనీ, మోసమే ఉంటే బొంబాయి బ్రోకర్లకు వ్రాసి సరసమైన ధరలు తెలుసుకునేవరకు తనక్లయింటు వేచియుండేవాడు కాదనీ న్యాయవాది పేర్కొన్నారు.

"నేను ఏమి చేయవలసింది ఇంకా యోచిస్తున్నాను" అని రెండవ ముద్దాయి మొదటి ముద్దాయికి వ్రాసినలేఖలో చివరిపేరాలో ఉదహరించాడనీ, ఈ వాక్యం రెండవ ముద్దాయి వైఖరి ఎట్టిదో స్పష్టీకరిస్తుందనీ న్యాయవాది వక్కాణించారు.

ముగ్గురు బ్రోకర్లలో ఏ బ్రోకరు తనకు వాటారేట్లనుగురించి రహస్య రిపోర్టు పంపినదీ తనక్లయింటు పేర్కొనలేదనీ, "26 ను 16"గా మార్చ లేదనీ న్యాయవాది పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ గృహవసతి కాలనీలు

మహారాష్ట్ర మంత్రి శ్రీ తాల్యార్‌ఖాన్ ప్రశంస

హైదరాబాద్, ఆగస్టు 19:— ఆంధ్రప్రదేశ్‌లోనిహౌసింగ్ కాలనీలు అపూర్వంగావున్నాయని మహారాష్ట్రప్రభుత్వ సివిల్ సప్లైలు, గృహనిర్మాణశాఖమంత్రి శ్రీ జె.హెచ్.తాల్యార్‌ఖాన్ నిన్న ఇక్కడ ప్రశంసించారు.

ఆయన ప్రత్యేకంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినమురికిపేటలనిర్మూలన పథకాలను తక్కువఖర్చుతో నిర్మించిన గృహాలను మెచ్చుకున్నారు.

రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ అలపాటి వెంకట రామయ్య, గృహనిర్మాణసంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎం.బేగ్ తదితర అధికారులతో కలసి శ్రీ తాల్యార్‌ఖాన్ ఈ వాడలను చూశారు. ఈ పథకాలు 'అద్భుతంగా'వున్నాయని ఆయన అన్నారు.

వచ్చేసారి గృహనిర్మాణశాఖ మంత్రుల సమావేశం హైదరాబాద్‌లో జరిగితే చాలా బాగుంటుందని అప్పుడు వివిధ రాష్ట్రాల మంత్రులకు ఆంధ్రప్రదేశ్‌లోని పథకాలను చూసి వాటిని తమ, తమ రాష్ట్రాలలో అమలు జరిపేందుకు వీలు కలుగుతుందనీ ఆయన అన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వ గృహనిర్మాణశాఖ కమిషనర్‌ను హైదరాబాద్‌లోని కాలనీలు చూసి మహారాష్ట్రకు కూడా పథకాలను తయారు చేయమని శ్రీ తాల్యార్‌ఖాన్ కోరారు.

చేతిపరిశ్రమల వస్తూత్పత్తి

రెండింతలు చేయడానికి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 19:— నాల్గవ ప్రణాళికాకాలంలో చేతి పరిశ్రమల వాడకాన్ని ఎగుమతులను రెండింతలు చేయడానికి అఖిల భారత చేతిపరిశ్రమల బోర్డు నిర్ణయించుకొన్నది.

ఈ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి నిధులను హెచ్చించవలసినదిగా, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రణాళికా సంఘాన్ని బోర్డు అభ్యర్థించింది

ఐరాయ్, జరపత్ నదులలో నీటిమట్టం తగ్గుదల

విదర్భప్రాంతంలో పరిస్థితి మెరుగైనట్లు వార్త

నాగపూర్, ఆగస్టు 19:— విదర్భ ప్రాంతములో గతరాత్రి నుంచి వరద తగ్గుముఖం పట్టింది. చాందా, పుసాద్, దిగ్రాస్‌లలో పరిస్థితికూడా చెప్పుకోతగినంత అభివృద్ధి చెందినట్లు నేటి ఉదయం ఇక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

వరదలమూలంగా ఆగిపోయిన రోడ్డు రవాణా నిన్న సాయంత్రంనుంచి తిరిగి ప్రారంభం అయింది.

ఇళ్ళు ఖాళీచేసిన ప్రజలంతా తిరిగి తమ తమ ఇండ్లకు వస్తున్నారు.

ఐరాయి, జరపత్ నదులలో నీటిమట్టం బాగా తగ్గింది.

హైదరాబాద్, ఆగస్టు 19:— మహారాష్ట్ర ప్రభుత్వ సివిల్ సప్లయి శాఖ మంత్రి శ్రీ హోమీ జె. హెచ్. తాల్యార్‌ఖాన్, ఆయన సతీమణితో కలసి నిన్న ఇక్కడనుంచి బొంబాయి వెళ్లారు.

పారిశ్రామిక సమస్యలలో మానవతా దృష్టికి ప్రాధాన్యం

కేంద్ర మంత్రి శ్రీ షా సూచన

కోయంబత్తూర్, ఆగస్టు 19:—పరిశ్రమలోని సమస్యలవిషయంలో మానవతాదృష్టికి తగిన ప్రాధాన్యం ఇవ్వడం ఎంతైనా అవసరమనిన్ని ఇక్కడ కేంద్ర అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాలమంత్రి శ్రీ మనూభాయ్‌షా నొక్కి వక్కాణించారు.

దక్షిణ ఇండియా వస్త్ర పరిశ్రమ పరిశోధక సంఘం ఏర్పాటుచేసిన" పరిశ్రమలో మానవతా సంబంధాల మహాసభ"కు శ్రీ షా ప్రారంభోత్సవంచేశారు. పారిశ్రామిక రంగంలో కార్మికులు ప్రధానపాత్ర వహిస్తారన్న విషయాన్ని ఏ జాతీ విస్మరించలేదన్నారు.

పారిశ్రామికరంగంలో జరిగిన మార్పులను కేంద్రమంత్రి ప్రస్తావిస్తూ, మేనేజర్—కార్మికుని మధ్య విభేదాలు క్రమేపీ అంతరిస్తున్నవని మంత్రి అన్నారు..

ప్రభుత్వ కార్మికులకు చౌకధర దుకాణాలు

ఏర్పాటుచేయాలని శ్రీ గౌర్ సూచన

హైదరాబాద్, ఆగస్టు 19:— ప్రభుత్వ ముద్రణాలయం పనివారలతోసహా, ప్రభుత్వ కర్మాగారాలలో పనిచేసే కార్మికులందరికీ చౌకడిపోలను ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టు ట్రేడ్ యూనియన్ నాయకుడు డాక్టర్ రాజ్‌బహదూర్‌గౌర్ గవర్నమెంట్ సెంట్రల్ ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర కార్మికశాఖమంత్రి శ్రీనందా సూచించిన ప్రకారం కరువుభత్యం, 'జీవన ప్రమాణ సూచిక' అనుసరించి ఇస్తున్న భత్యంలో కలిపి వేయమని ఆయన అన్నారు.

పరిపాలనా సంబంధమైన ఆలస్యాలు కారణంగా కార్మికులలో అసంతృప్తి చాలావున్నదని సభకు అధ్యక్షతవహించిన శ్రీ సి. సత్యనారాయణ అన్నారు.

కొత్త అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ కె. ఎల్. మహేంద్ర మాట్లాడుతూ కార్మికుల ప్రధానమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

బియాస్‌నదిప్రాజెక్టుకు రు. 7 కోట్లు

కేంద్రానికి అభ్యర్థన

జైపూర్, ఆగస్టు 19:—బియాస్‌నదిపై ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం 7 కోట్ల రూపాయలు ఇవ్వవలెనని, పంజాబ్, రాజస్థాన్‌లకు చెందిన బియాస్‌నదిబోర్డు సమావేశమై అభ్యర్థించింది.

ఉదయపూర్‌లో జరిగిన బోర్డు సమావేశానికి పంజాబ్ గవర్నరు శ్రీ పట్టంథానుపిళ్ళై అధ్యక్షత వహించారు.

జాతీయాభివృద్ధి కార్యక్రమాల పరిశీలనపై ప్రత్యేకగోష్ఠి ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 19:—రక్షణకు ప్రత్యేక ప్రాముఖ్యం ఇస్తూ జాతీయాభివృద్ధి కార్యక్రమాల పరిశీలన ప్రాధాన్యంపై మూడు రోజుల గోష్ఠి ఈనెల 31 నుంచి ఇక్కడ జరుగుతుంది. రక్షణ శాఖ శాస్త్రీయ సలహాదారు శ్రీ ఎస్. భగవంతం గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తారు. రక్షణ, పరిశ్రమలు, పరిపాలనకు సంబంధించిన విభాగాల సమావేశాలు ఏర్పాటు చేస్తారు. దేశంలో ప్రముఖ ప్రవీణులు పరిశోధక వ్యాసాలను సమర్పిస్తారు.

దర్భంగా, ఆగస్టు 19:— మధుబాని సబ్‌డివిజన్‌లో ఇటీవల వరదలవల్ల 116 గ్రామాలు నీటమునిగినట్లు ప్రకటింపబడింది.

హెన్లీ కేబిల్స్

నాణ్యతకి నమ్మికకి మరియు సురక్షితమునకు నియమితమైనవి.

హెన్లీ కేబిల్స్ విద్యుచ్ఛక్తి కొరకు ఉపయోగించండి!

ఇప్పుడు భారతదేశంలో తయారగుచున్నవి. అగ్ని భీమా పత్రము పొందియున్నవి.

నిర్మాతలు: హెన్లీ కేబిల్స్ ఇండియా లి.,

సోల్ సెల్లింగ్ ఏజంట్లు: VOLTAS

వోల్టాస్ లి., ఎలెక్ట్రికల్ డివిజన్, హెడ్డాఫీసు: బొంబాయి-1

కలకత్తా . మదరాసు . న్యూఢిల్లీ . బెంగుళూరు . కొచ్చిన్ . కాన్పూరు . అహ్మదాబాద్ . సికింద్రాబాద్ . కోయంబత్తూరు . పాట్నా . నాగపూర్



VOL-1956 TE

TJY-55 TEL

* క్రొత్త
ఉల్లాసకరమైన మల్లెల సువాసన!

* క్రొత్త
ఆహ్లాదకర మైన లేత గులాబీ రంగు!

* క్రొత్త
మిరుమిట్లు గొలిపే రేపరు!

క్రొత్త జై
సౌందర్య సబ్బు

క్రొత్త జై మీకు కోమల కుసుమాన్ని పోలిన దేహకాంతిని, మల్లెపూవుల సువాసనను, ప్రహ్లాదాన్ని ఇస్తుంది!

టాటా ఉత్పత్తి

క్లియర్‌టోన్ ఎలెక్ట్రిక్ స్టోరేజ్ వాటర్ హీటర్

మీ యింట్లో ఎల్లప్పుడూ వేడి నీళ్ల సదుపాయమునకు దివ్యమైనది!

Kleertone

మీ యింట్లో ఒక క్లియర్‌టోన్ ఎలెక్ట్రిక్ స్టోరేజ్ వాటర్ హీటరు ఉంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడ కావాలంటే అక్కడ వేడి నీళ్లు లభిస్తాయి.

- అమర్చుకొనుట తేలిక
- కరెంటు ఖర్చు తక్కువ
- దానంతట అదే పనిచేస్తుంది
- థెర్మోస్టాట్ కంట్రోలు ఉండుట వలన కరెంటు ఖర్చు పొదుపు అగును
- పైలెట్ ల్యాంప్ ఇండికేటరు కలదు
- ప్రెషర్ పైప్ మరియు వాష్-ప్రెషర్ పైప్ రకములవి కలవు

క్లియర్‌టోన్ మరియు నేషనల్-ఎక్కో రేడియో డీలర్లవద్ద లభిస్తోంది. ఇంకా యీ క్రింది వారివద్ద కూడా లభిస్తోంది:

GRA
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
3092/1-2, రాష్ట్రపతిరోడ్,సికింద్రాబాద్.
టెలిఫోన్ నెం. 74443.



5 గాలనుల నుండి 20 గాలనుల వరకు 7 మోడలులు కలవు. అందమైన, తెల్లని ఓవెన్-బేక్డ్ ఎనామిల్ మెరుగు కలదు.
రు. 365/- నుండి
రు. 710/- వరకు
(స్థానిక పన్నులు అదనము)



సర్వత్రా ఉపయోగింపబడుతున్నది

ప్రజలు సమస్త హోదాలవారూ ఏరి కోరు కొనుచుండటం సన్ వాక్యుం ఫ్లాస్కులు సర్వత్రా పొందిన ప్రజాదరణము ఋజువు పరుస్తున్నది.

వాక్యుం ఫ్లాస్కులలో విశ్వసుందరమైనదై అనేక విశేషాంశాలు కలిగిన కాస్మోస్‌ను కొనండి:

★ మచ్చలేని స్టీల్‌గ్లాస్ రీఫిల్
★ కక్కని మర బిరడా
★ రెండు అనువైన కప్పులు
★ భుజం బెల్టు
★ అదురును తట్టుకునే అడుగు రింగు

ఇండియా అంతటా 5,000 మంది పైన డీలర్లు

SUN
వాక్యుం ఫ్లాస్కు



Model "COSMOS"

విక్టరీ ఫ్లాస్కు కం. ప్రైవేట్ లిమిటెడ్.

vapi-8-63

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

పాముచుట్టం—పడగవిరోధం —కమ్యూనిస్టుల మతం

ఢిల్లీ, ఆగస్టు 20— శ్రీ కృపలానీ లోక్‌సభలో ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానంపై ప్రసంగిస్తూ, కాంగ్రెసుసభ్యుడు శ్రీ మొసలికంటి తిరుమలరావు, కమ్యూనిస్టులు ప్రధానమంత్రిని పొగడుతూ కాంగ్రెసును దూషించటం 'పాము చుట్టం—పడగవిరోధం' లాగా ఉన్నదని వర్ణించారు.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

802584

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

పట్నాయక్ విశేషం

ఢిల్లీ, ఆగస్టు 20— శ్రీ కృపలానీ ప్రభుత్వంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంలో ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది ప్రసంగిస్తూ, ఒక కాగితాన్ని చూపించి, 1954 లో సిరాజుద్దీన్ కంపెనీతో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్‌కి సంబంధం ఉన్నదని తనవద్ద ఋజువు ఉన్నదనీ, ఒరిస్సా ఉపముఖ్యమంత్రి నాలుగేళ్లలో రూ. 16 లక్షలు లాభం గడించినట్లు ముఖ్యమంత్రి మాటలవలననే ఋజువవుతున్నదనీ చెప్పారు.

సంపుటి: 26 — సంచిక: 229 ★ చిత్తూరు: బుధవారం 21-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

అక్రమ లాభాలు తీసే వర్తకులపై రక్షణచట్టం ప్రయోగిస్తున్నారట

రాష్ట్రాలకు ఆదేశం పంపినట్లు ప్రకటన

వందలాదిమందిని అరెస్టు చేసినట్లు లోక్‌సభలో వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 20—

ఆహారధాన్యాల కొరతను అనరాగా తీసుకుని అక్రమలాభాలు గడించే వ్యాపారులపైన రక్షణ చట్టం నిబంధనలను ప్రయోగించుతున్నట్లు ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ లోక్‌సభలో చెప్పారు. సంఘ విద్రోహులుగా వ్యవహరించే వర్తకులపైన రక్షణ చట్ట నిబంధనలను ప్రయోగించవలసినదిగా రాష్ట్రాలను కేంద్రం ఆదేశించినట్లు ఉపమంత్రి శ్రీ థామస్ చెప్పారు. వర్తకులెవరిపైన అయినా నిబంధనలు ప్రయోగించారా అన్న ప్రశ్నకు విక్రీత ధరలను అనుసరించని వందలాది వర్తకులను అరెస్టు చేసినట్లు శ్రీ పాటిల్ వెల్లడి చేశారు.

పశ్చిమ బెంగాలులో బియ్యం సరఫరా తక్కువగా ఉన్నదని, హెచ్చు ధరలకు అమ్ముతున్నారని ప్రశ్నలు రాగా, శ్రీ పాటిల్ ఇట్లా చెప్పారు:—పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అడిగిన మేరకు బియ్యం సరఫరా చేస్తున్నాము. ఈ మధ్య నేపాల్‌నుంచి బియ్యం వచ్చినందు వలన బెంగాలులో పరిస్థితి మెరుగైనది. అమెరికా బర్మాలనుంచి బియ్యంరాగానే, బెంగాల్‌కు ఇంకా సరఫరా చేస్తారు.

శ్రీ థామస్ ఇట్లా చెప్పారు:—బెంగాల్ ఆహారధాన్యాల ధరలు విలకడ చెందుతున్నాయి. బెంగాలు, ఒరిస్సాలలో ధరలు పెరిగిన కొన్ని చోట్ల ఇప్పుడు ధరలు తగ్గినాయి. అస్సాం అవసరాలను పూర్తిగా తీర్చుతున్నాము. కేరళలో క్రిందటి ఏడాదికంటే ధరలు తగ్గినాయి.

చక్కెర విలవచేస్తారు

మూడేండ్లలోగా ఐదులక్షల టన్నులచక్కెర నిలవలను ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు శ్రీ పాటిల్ చెప్పారు. వచ్చే ఏడాది ఉత్పత్తి అయ్యే 33 లక్షల టన్నుల చక్కెరలో, ఐదు లక్షల టన్నులు ఎగుమతి చేస్తారనీ, రెండు లక్షలు నిలవ చేస్తారనీ చెప్పారు.

శ్రీ పాటిల్ ఇంకా ఇట్లా చెప్పారు:—చెరుకు రైతులకు మణుగుకు ఒక అణా అదనంగా లభించేటట్లు ఒక పథకాన్ని ఆమోదించటం జైనది. రైతులకు ప్రోత్సాహం ఇచ్చే ఇతర మార్గాలను గురించి ఆలోచిస్తున్నాము. సిటవ్వాంటేవలనా, మణుగుకు మూడు నాలుగు అణాలు అదనంగా గిట్టుతుంది.

ప్రభుత్వ ఖర్చులకు రు 34 కోట్లు మంజూరు

ఢిల్లీ, ఆగస్టు 20—1963—64 సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగుల ఖర్చుల క్రింద కన్‌సాలిడేటెడ్‌ఫండ్ నుండి రు 33 కోట్ల 90 లక్షలు మంజూరు చేసే అధికారం ఇస్తూ లోక్‌సభ నేడు బిల్లు ఆమోదించింది.

చిత్రజగత్తు!



'ఇదిగో! మన ఆఫీసరుకి ట్రాన్సఫర్ అయిందంటూ అందరిదగ్గరా పదేసి రూపాయలు వసూలుచేసి......టీపార్టీ యిచ్చాము! ఇవాళ ఆ ట్రాన్సఫర్ క్యాన్సిల్ అయింది! మనకి డబ్బూ పోయి కనిపిట్టింది!!'

వాణిజ్య వర్గాల ఇబ్బందుల విచారణ

తరచు వాణిజ్య పన్నుల కమీషనర్ పర్యటించాలి

హైదరాబాదు, ఆగస్టు 20—రాష్ట్రంలోని వ్యాపారుల ఇబ్బందులను తెలుసుకొనే నిమిత్తం రాష్ట్ర వాణిజ్య పన్నుల కమీషనరు తరచు రాష్ట్రంలో 3 మాసాలకు ఒక పర్యాయం పర్యటించి వ్యాపార వర్గంతో చర్చలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించింది.

రాష్ట్ర అమ్మకంపన్ను పునర్వ్యవస్థీకరణను గురించి సిఫార్సులు చేసిన శ్రీ లోకనాథం సిఫార్సుల దృష్ట్యా ఈ నిర్ణయాలు జరిగినవి. వ్యాపారుల యిబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి వ్యాపారులు, ప్రభుత్వం మధ్య ఒక మధ్యవర్తిత్వ ఉద్యోగి నియమించి, వారు రాష్ట్రంలో తరచు పర్యటిస్తూ వ్యాపారుల యిబ్బందులను తెలుసుకోవాలని శ్రీ లోకనాథం సిఫార్సు చేశారు. ఈ వ్యవహారంలో పన్నుకారు ఉద్యోగులు చర్చలకు పూనుకుపేట్ల వారు స్వతంత్రించి నిర్ణయాలు చేయడానికి వీలు ఉండదని కూడా శ్రీ లోకనాథం సూచించారు.

ఈ నిర్ణయాల మేరకు రివెన్యూబోర్డు ద్వితీయ సభ్యుడు, వాణిజ్యపన్నుల కమీషనరుగా పనిచేస్తున్న శ్రీ ఎం. టి. రాజు తమ ప్రథమ పర్యటన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు విశాఖపట్టణం, విజయవాడ, చిత్తూరు, కర్నూలు, హైదరాబాదు ప్రాంతాలలో వ్యాపారులతో చర్చలు జరుపుతారు. ఈ పర్యటన సందర్భంలో వ్యాపార వర్గాలు హెచ్చుగా ఆసక్తి చూపగలరని తెలుస్తున్నది.

సభాపతిని ధిక్కరించినందుకు బహిష్కరణ

ఢిల్లీ, ఆగస్టు 20— సభావ్యవహారాలకు అడ్డగిస్తూ సభాపతి హెచ్చరిస్తున్నా కూడా వినకుండా ఆజ్ఞలను ధిక్కరించినందుకు సభ నుండి వెడలిపోవలసిందని నేడు లోక్‌సభలో సోషలిస్టు సభ్యుడు శ్రీ మణీరాంబాగిని ఉపసభాపతి ఆజ్ఞాపించారు.

సభాపతి ఆజ్ఞాపించాక కూడా శ్రీ మణీరాం తన స్థానంలో కదలకుండా కూర్చున్నారు. ఇంతలో శ్రీ రామసేవక్ యాదవ్ మణీరాం వద్దకువెళ్ళి, ఆయనతో చేయి చేయి కలిపి సభ నుండి బయటికి నడిపించుకొని తీసుకొని వెళ్ళారు.

బొంబాయి రేవు పనివారల సమ్మె సానుభూతి సమ్మె తప్ప వ్యాపార బేగార వంబంధీరం కావటం దున సభలో ఆ విషయమై ప్రశ్నలు అనుమతించనని ఉప సభాపతి ప్రతిపక్షాలు తిరిగి అడిగినా కూడా నిరాకరించారు.

ఇరాన్‌లో బస్సుప్రమాదం: 15 మంది మృతి

టెహరాన్, ఆగస్టు 20—20 మంది ప్రయాణీకులను తీసుకుని వెళ్తున్న ఒక బస్సు మొన్న ఇరాన్‌దక్షిణభాగంలోని షిరాజ్ ప్రాంతంలో బోల్తా కొట్టిన ఫలితంగా 15 మంది మరణించడం, అయిదుగురు గాయపడటం జరిగినట్లు తెలిసింది.

చక్కెర కొరత కొంత కన్పిస్తున్నది!

ఉన్నదానితో సర్దుకోవాలని శ్రీ ఏ. ఎం. థామస్ హితవు

ఢిల్లీ, ఆగస్టు 20—

ప్రస్తుతం దేశంలో చక్కెర కొంత కొరతగానే కన్పిస్తున్నదనీ, ఉన్నదానితోనే సరఫరాల్లో సర్దుకొనడంతప్ప వేరే గత్యంతరం లేదనీ కేంద్ర ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ అన్నారు.

దేశంలో చక్కెర సరఫరా పరిస్థితులను గురించి పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్తూతూ మంత్రి ఈ క్రింది విధంగా అన్నారు: ప్రస్తుతం ప్రభుత్వం వద్ద 4 లక్షల టన్నుల చక్కెర నిల్వవున్నది. ఆగస్టు 30లోగా 2.20 లక్షల టన్నుల చక్కెర విడుదలచేయాలని ప్రభుత్వం తీర్మానించింది. అక్టోబరు 1లోగా 1.40 లక్షల టన్నులు. సెప్టెంబర్ మాసంలో 1.22 లక్షల టన్నులు విడుదల చేయాలని సంకల్పించాము.

ఈ విధంగా వగటున మాసానికి అన్ని రాష్ట్రాలమధ్య 2 లక్షల టన్నుల చక్కెర సరఫరా చేయటం జరుగుతుంది. చక్కెర పంపిణీలు వివిధ రాష్ట్రాల మధ్య కేంద్రం పాక్షికంగా వ్యవహరిస్తున్నదన్న వార్తలు వాస్తవంకాదు. చక్కెర సరఫరా కొంత తగ్గిఉన్నప్పుడు, ఉన్నదానితో సర్దుకుపోవటం తప్ప వేరే గత్యంతరం కనిపించడు.

చక్కెర ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుతూ రాష్ట్రాల మధ్య విరివిగా సరఫరా చేసే ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఈనాటికీ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవి.

అమెరికాలో రెండు బాంబర్ విమానాల ఢీ

నలుగురికి స్వల్పంగా గాయాలు

ఇర్విన్, ఆగస్టు 20— అమెరికాకు చెందిన రెండు జెట్‌బాంబర్ విమానాలు నిన్న ఇక్కడ ఆకాశంలో ఒక దానితో ఒకటి ఢీ కొన్నాయి. ఫలితంగా వాటిలోని మొత్తం ఆరుగురిలో నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రిలో చేర్చారు.

నగరం వెలుపల ఒక అడవి పై భాగంలో ఈ ప్రమాదం జరిగిందనీ, వెంటనే వాటిలోని సిబ్బంది ఆరుగురూ పేరాషూట్‌ద్వారా క్రిందికి దూకడం ప్రజలకు కనిపించిందనీ తెలిసింది.

టర్కీ—తిరుగుబాటునేరంలో మళ్లీ 38 మంది అరెస్టు

అంకారా, ఆగస్టు 20— టర్కీలో గత వారాంతంలో పోలీసులు దాడులు జరిపి మొత్తం 172 మందిని పట్టుకొని, వారిని ప్రశ్నించి అందులో 38 మందిని అరెస్టు చేసి మిగిలినవారిని వదలిపెట్టారు.

ఈ 38 మందికీ గత మేనెలలో జరిగిన తిరుగుబాటు ప్రయత్నంతో సంబంధం ఉన్నట్లు ఆరోపించనున్నారని తెలిసింది. క్రితంలో ఈ తిరుగుబాటు విషయమై వందమందిని అరెస్టు చేయడం జరిగింది.

శ్రీ డాంగే ప్రకటన

బొంబాయిలో కార్మికులు, ప్రజల ఐక్యత ఇదివరకు ఎన్నడూ కని విని ఎరుగనంత అద్భుతంగా ఉందనీ, ఈ ఐకమత్యం దేశమంతటికీ ఆదర్శప్రాయం కాగలదనీ అఖిలభారత కార్మిక మహాసభ అనుబంధ సంఘాల కార్యాచరణ మండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే ఒక ప్రకటన చేశారు. కార్మిక విజయానికి ఇది చిహ్నమని వారు పేర్కొన్నారు.

ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువుల టోకు వర్తకాన్ని, బ్యాంకుల వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టకపోయినట్లయితే, కార్మికులపై పన్నులను తగ్గించక పోయినట్లయితే 'బొంబాయి బంద్' వంటి సమ్మెలు దేశమంతటా జరుగుతాయని శ్రీ డాంగే ప్రకటనలో పేర్కొన్నారు.

'బొంబాయి బంద్'!

నగరపాలక సిబ్బందికి తోడు లక్షలాది కార్మికులు ఉద్యోగుల లాంఛన సమ్మె

బొంబాయి, ఆగస్టు —20

బొంబాయి మజ్దూర్ సంఘర్ష సమితి ఆధ్వర్యంలో ఈ రోజు కార్మికులు, మధ్య తరగతి ఉద్యోగుల లాంఛన ప్రాయపు సమ్మె ప్రారంభమయింది. సమ్మె ఈ ఒక్కరోజే జరుగుతుంది. 'బొంబాయి బంద్' అనే నినాదంతో జరుపుతున్న ఈ సమ్మె ఫలితంగా పారిశ్రామిక ప్రాంతల్లో కార్య కలాపాలు స్తంభించి పోయాయి. నౌకలలోకి సరకులు ఎక్కించడం, దింపడం మొదలయిన పనులన్నీ ఆగిపోయాయి. అనేక ఇతర రంగాలలో పనులకు అంతరాయం కలిగింది.

దుకాణాలు, హోటళ్లు, సెక్కుపిటశాలలు, టోకు వర్తక సంస్థలు, కార్ఖానాలు, సినిమాగారాలు, వస్త్రాల మిల్లులు మూతపడేశారు. వీటిల్లో మొదటి షిప్టు పనికి హాజరు కావలసినవారంతా సమ్మెలో పాల్గొన్నారు. బ్యాంకులలో నూటికి 75 మంది ఉద్యోగులు హాజరుకాలేదు. వాణిజ్య సంస్థల్లో ఉద్యోగులు ఇంకా తక్కువ మంది హాజరైనారు.

మధ్యాహ్నానికి సుమారు వంద మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు. మిల్లుల ప్రాంతంలోనూ, దుకాణాలవద్ద రాళ్ళు రువ్విన చిన్న సంఘటనలు చెదురుగా మదురుగా జరిగినవి. మొత్తం మీద సమ్మె శాంతియుతంగా జరుగుతున్నది.

రిజర్వుబ్యాంకులో ఉద్యోగులు అందరూ హాజరైనారు. స్టేటుబ్యాంకు గుమాస్తాలలో నూటికి 20 మంది మాత్రం హాజరైనారు. రాబర్ట్ పన్ను, కస్టమ్స్, ఆకాశవాణి మొదలయిన కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలుమాత్రం మామూలుగా పనిచేశాయి.

గడిచిన ఆరు సంవత్సరాలలో ఈ మాదిరి సమ్మె జరగటం ఇదే ప్రథమం. నిర్బంధ పొదుపు పథకానికి, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సంఘర్ష సమితి ఈ సమ్మెను నిర్వహిస్తున్నది. కమ్యూనిస్టేతర రాజకీయ ప్రతిపక్షాలకుచెందిన కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణసంఘం షది. కమ్యూనిస్టుల అదుపులోగల అఖిల భారత కార్మిక మహాసభ ఈ సమ్మెను తానుకూడా బలపరుస్తున్నట్లు తర్వాత ప్రకటించింది.

9 రోజులుగా బొంబాయి నగర పాలకసంస్థ పనివారు జరుపుతున్న సమ్మెకూడా ఈ లాంఛన సమ్మెకు తోడయింది. వీటితోటుగా మహావీర్ జయంతి సందర్భంగా జైన వర్తకులందరూ సెలవు పుచ్చుకున్నారు.

వస్త్రాలమిల్లుల కార్మికులు 2లక్షల మందిలో అధికసంఖ్యాకులు భారత జాతీయ కార్మిక మహాసభకు చెందిన వారు. కాంగ్రెసు అదుపులో ఉన్న ఈ కార్మిక సంస్థ సమ్మెను వ్యతిరేకిస్తున్నది. నగరంలోని 61 నూలు వస్త్రాల మిల్లుల్లో రెండింటిలోమాత్రం నేటి ఉదయం షిప్టుకు పనివారందరూ హాజరైనారనీ, మరొక రెండు మిల్లుల్లో నూటికి 60 నుంచి 70 మందివరకు హాజరైనారనీ, మరొక 17 మిల్లుల్లో 25 నుంచి 35 శాతం వరకు హాజరైనారనీ భారత జాతీయ కార్మిక మహాసభ ప్రతినిధి చెప్పారు. మిగిలిన 40 మిల్లుల్లో 10 శాతంకంటే తక్కువగా హాజరు కావడం వల్ల మొదటిషిప్టును మూసివేయవలసి వచ్చిందని వారు చెప్పారు. 85 వేల మంది గుమాస్తాలు, రేవు నిర్వహణ సంస్థకు చెందిన ఇంజనీరింగ్, రైల్వే, పోర్టు విభాగాలలో పనిచేసే 15 వేల మంది, ఏ టల్ పనివారు 75 వేల మంది లాంఛన సమ్మెలో పాల్గొన్నారు.

అఖిల భారత నౌకా సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీఆలీఖాన్‌ను, కార్యదర్శి శ్రీపీటర్‌ను ఈ రోజు సచివాలయప్రాంతంలో అరెస్టు చేశారు. పనికి హాజరవుతున్న గుమాస్తాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినందుకు వారిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

సంఘర్ష సమితి ఆదేశాన్ని పురస్కరించుకుని సమ్మెలో పాల్గొన్న లక్షలాది పనివారినీ, గుమాస్తాలను అభినందిస్తూ హింద్ మజ్దూర్ పంచాయత్ (సోషలిస్టు) సంయుక్త కార్యదర్శి శ్రీ తులసీబోడా ఒక పత్రికా ప్రకటన చేశారు. సంఘర్ష సమితిలో సభ్యత్వం గల సంఘాల్లో హింద్ మజ్దూర్ పంచాయత్ ఒకటి. బొంబాయి నగరంలో కార్మికులు ఇంతటి ఐకమత్యంతో లోగడ ఎన్నడూ ఉద్యమం సాగించలేదని వారు ప్రశంసించారు.

హిందీ ఉపయోగంపై రైల్వేబోర్డు ఉత్తర్వు

రాజ్యసభలో ప్రశ్నలకు సమాధానాలు

ఢిల్లీ, ఆగస్టు 20—వ్యవహారాలు నడపగల హిందీ పరిచయం ఉన్న సిబ్బంది నూటికి 60 పాళ్ళు లేని అంతకు ఎక్కువగా ఉన్న కార్యాలయ విభాగాలలో ఫైళ్ళపై హిందీ ఉపయోగానికి అనుమతిస్తూ రైల్వేబోర్డు ఒక ఉత్తర్వు జారీచేసినట్లు రైల్వేల ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ నిన్న రాజ్యసభలో శ్రీ ఏ. డి. మణికి సమాధానం చెప్పారు.

హిందీమాట్లాడే ప్రాంతాలలోని రైల్వే కార్యాలయాలలో మామూలు వ్యవహారాల కోసం ప్రయోగాత్మక చర్య క్రింద అలాంటి అనుమతి యివ్వడం జరిగిందని ఉపమంత్రి వివరించారు.

శ్రీ మణి: రైల్వేబోర్డు పద్ధతి దేశీయాంగ మంత్రి పార్లమెంటులో ఇచ్చిన హామీకి విరుద్ధమని ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం జరిగిందా?

శ్రీ షానవాజ్‌ఖాన్: అది మంత్రివర్గ ఆమోదంపొందిన నిర్ణయం. దేశీయాంగ శాఖ నిర్ణయాన్ని అందరికీ తెలియజేసింది. ఆ ప్రకారం రైల్వేబోర్డు చర్య తీసుకున్నది.

శ్రీ మణి: హిందీ తెలియని మిగతా 40 పాళ్ళు సిబ్బంది పరిస్థితి ఏమిటి? వద్ధతిని గురించి రైల్వే బోర్డుకు ఫిర్యాదులు ఏమైనా అందినవా?

శ్రీ నవాజ్: మాకు ఏలాంటి ఫిర్యాదు అందలేదు. ప్రభుత్వోద్యోగులు హిందీ నేర్చుకోడానికి ప్రభుత్వం ఏర్పాట్లు కూడా చేసింది.

హిందీతెలియని సిబ్బంది పరిస్థితిని గురించి శ్రీ టి. ఎస్. అవినాశలింగం చెట్టియార్ అడిగిన ప్రశ్నకు, రైల్వేలమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, ప్రభుత్వ వ్యవహారాలను క్రమక్రమంగా హిందీ ఉపయోగింపాలనే సాధారణ విధానం మేరకు అది సముచితమైన తొలిచర్య మాత్రమేనని, హిందీ మాట్లాడని ప్రాంతాలలో ఉన్న రైల్వే కార్యాలయాలకు ఉత్తర్వు వర్తించదని వివరించారు.

శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, హిందీని ప్రవేశపెట్టడంవల్ల సామర్థ్యం క్షీణించలేదని చెప్పారు. హిందీ మాట్లాడే ప్రాంతాలలో ఇతర భాషల వారికి ఉద్యోగాలు లభించడానికి ఆటంకం కలిగిస్తున్నారనే భావం సరికాదని కూడా అన్నారు.

హిందీలో వ్రాసిన ఫైళ్ళు హిందీ తెలియని ఉద్యోగులకు అంటకుండా జాగ్రత్త తీసుకున్నట్లు చెప్పారు. క్రమక్రమంగా హిందీ ఉపయోగం కోసం కృత నిశ్చయంతో చర్యలు ప్రారంభించాలని పేర్కొన్నారు.

శ్రీ ఏ. డి. మణి: హిందీ మాట్లాడని ప్రజలు హిందీ నేర్చుకోడానికి గడువు ఏదైనా నిర్ణయించారా?

సర్దార్ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ హిందీ మాట్లాడనివారు హిందీ నేర్చుకోడానికి విస్తృతమైన పథకాలు ప్రారంభించారనీ, వాటి ఫలితం సంతృప్తికరంగా ఉన్నదని పేర్కొన్నారు.

మంత్రి టెలిఫోను ఖర్చు రు. 6858

ప. బెంగాలు శాసనసభలో చర్చ

కలకత్తా, ఆగస్టు 20— రవాణాశాఖను నిర్వహిస్తున్న సహాయ మంత్రి శ్రీ ఏ. టి. ఘోష్ టెలిఫోను బిల్లుపై నిన్న పశ్చిమ బెంగాలు శాసనసభలో ఉద్రేకపూరితమైన చర్చ జరిగింది.

1962లో మంత్రివర్గ సభ్యుల టెలిఫోను బిల్లులు చెల్లించడంకోసం ఖర్చు చేసిన మొత్తాల జాబితాలను 2 వారాల క్రితం పబ్లిక్ వర్క్సు ఏకశాఖమంత్రి శ్రీ కె. ఎన్. దాస్‌గుప్తా సభకు సమర్పించారు.

ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ నరేంద్రనాథ్‌దాస్ నిన్న చర్చ ప్రారంభిస్తూ, సహాయ మంత్రి శ్రీ ఏ. టి. ఘోష్ టెలిఫోను బిల్లు మొత్తం రు. 6,858 ప్రభుత్వం చెల్లించిన సంగతి ప్రస్తావించారు. దేశంలో అసాధారణ స్థితి గూర్చి మాట్లాడుతూ, మరొకవైపు కేవలం ఒక్క మంత్రి తన టెలిఫోనుమీద అంత మొత్తం ఎలా ఖర్చు చేశారని శ్రీ దాస్ ఆశ్చర్యం వెల్లడించారు.

పబ్లిక్‌వర్క్సు మంత్రి, రవాణాశాఖ సహాయ మంత్రి కూడా సవివరంగా సమాధానం ఇవ్వాలని ఇతర ప్రతిపక్ష సభ్యులు ఉమ్మడిగా కోరారు.

ఈ సమయంలో సహాయమంత్రి సభలో హాజరుగా ఉండినారు.

పబ్లిక్ వర్క్సుమంత్రి మాట్లాడుతూ: ప్రస్తుతానికి ఆ విషయమై తను ఏమీ చెప్పజాలనని అన్నారు.

గోదావరిలో వరదలు

కొత్తగూడెం, ఆగస్టు 20—గోదావరిలో భద్రాచలం వద్ద ఈ రోజు నీటిమట్టం 49 అడుగుల నుంచి 52 అడుగులకు పెరిగింది. ఈ నదిలో నీటి మట్టం రాను రాను పెరుగుతున్నట్లు కన్పిస్తున్నది.

ఈ వరదం మూలంగా బూర్గంపాడు సమితి ప్రాంతంలో 500 ఎకరాల వరి భూములు నీటిలో మునిగిపోయినవి. అని సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటప్పయ్య తెలియజేశాడు.

చిలీలో బస్సు ప్రమాదం: 26 మంది మృతి

శాంటియాగో, ఆగస్టు 20—చిలీరాజధాని నగరమైన శాంటియాగోకు నైరుతి దిశ 150 మైళ్ళ దూరంలో నిన్న ఒక బస్సు కచాపోవల్ నదిలోనికి పడిపోవడం వల్ల 26 మంది మరణించారు. 13 మంది గాయపడ్డారు.

బెంగాల్‌లో క్షయరోగుల సంఖ్య ఆరులక్షలు

కలకత్తా, ఆగస్టు 20—పశ్చిమ బెంగాల్‌లో సుమారు 6 లక్షల మంది క్షయతో బాధపడుతున్నట్లు నిన్న శాసనసభలో మంత్రి శ్రీ గుహా చెప్పారు.

పరిపాలనలో జాప్యాలనివారణకృషి

త్వరలో ఉన్నతాధికారసంఘం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 20—

పరిపాలనలో జాప్యాలకు కారణమైన పద్ధతులను నిబంధనలను విప్లవాత్మకంగా మార్చటానికి తగు సిఫార్సులు చేసే నిమిత్తం, ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించనున్నట్లు దేశీయాంగశాఖ సలహా సంప్రదింపుల సంఘ సమావేశంలో మంత్రి శ్రీ లాల్‌బహదూర్ చెప్పారు.

శ్రీ శాస్త్రి చెప్పిన వివరాలు:— ఈ ఉన్నతాధికార సంఘంలో అధికారులు, అనధికారులు, పరిశ్రమల నిపుణులు ఉంటారు. దీనిలో కొందరు సూచిస్తున్నట్లు విదేశీ నిపుణులు ఉండరు. మనదేశంలో తెలివిగలవారున్నారు. ఇది లోగడ అమెరికాలో హూవర్ అధ్యక్షుడు హూవర్ నాయకత్వాన ఏర్పాటు చేసిన పరిపాలనా సంస్కరణల సంఘంవంటి దుంటుంది. మన ప్రభుత్వం క్రితంలో ఇలాంటి సంఘాలను నియమించినా, వాటి సిఫార్సులు ఉపయుక్తంగాలేవు. పరిపాలనా పొదుపు సంఘం, కేంద్ర సచివాలయంలో మొత్తం 1932 ఉద్యోగాలు అదనంగా సాగుతున్నవని చెప్పారు. ఈ ఉద్యోగాలలో ఒక కార్యదర్శి పదవికూడా ఉన్నది. అదనపు సిబ్బందిని ఎట్లా వినియోగించుకోవాలో చెప్పటందుకు ఒక మండలిని నియమించటం జరిగింది. ఈ అదనపు సిబ్బందిని సరిగా వినియోగించుకుంటే రు. 82 లక్షలు కలిసి వస్తుంది.''

తూర్పు పాక్ శరణార్థులు

తూర్పు పాకిస్తాన్ నుంచి అనేకులు అక్రమంగా వచ్చి అస్సాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్ లలోకి చేరుకుంటున్నారనీ, ఈ బెడద చాలా బృహత్ స్వరూపం దల్చినదని శ్రీ లాల్‌బహదూర్ చెప్పారు. ఈ విషయమై పాకిస్తాన్‌తో చర్చలు జరపాలనీ, అస్సాం ప్రభుత్వం ఈ ప్రవాహాన్ని అరికట్టటానికి ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను ప్రత్యేకంగా నియమించాలనీ చెప్పారు. సరిహద్దు ప్రజలు, ఇట్లా వచ్చేవారికి ఆశ్రయం ఇస్తున్నందుకు మంత్రి విచారం వెల్లడించారు. తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకులపైన కలిగిస్తున్న వత్తిడి వలన ఇట్లా జరుగుతున్నదనీ, ఒక్క త్రిపురలోనే 30 వేల మంది శరణార్థులు చేరుకున్నారనీ మంత్రి చెప్పారు.

శ్రీమతి జోషీకి కృపలానీ సవాల్

గాంధీ ఆశ్రమవాసులు ఎన్నికలలో చేసినపనిపై

ఢిల్లీ, ఆగస్టు 20—లోక్‌సభలో నేడు అవిశ్వాస తీర్మానంపై చర్చ కొనసాగినప్పుడు జనసంఘ నాయకుడు శ్రీ యు. యం. త్రివేది మాట్లాడుతూ చైనా పాకిస్తాన్‌పట్ల ప్రభుత్వం పూగిపలాట – గొంతెమ్మకోర్కెలను తృప్తిపరచే విధానం అనుసరిస్తున్నదని ఆరోపించారు.

అవినీతివ్యాప్తికి, ఆహారరంగంలో గజిబిజికి ప్రతిపక్షాలను అపఖ్యాతిపాలుచేసే నిమిత్తం రక్షణ నిబంధనలను ప్రయోగిస్తున్నందుకు శ్రీ త్రివేది ప్రభుత్వాన్ని విమర్శించారు.

అంతకుముందు కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి సుభద్రాజోషి నిన్నటి ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఇటీవలి ఉపఎన్నికలలో వందలకొలది గాంధీ ఆశ్రమవాసులు అక్రమంగా పనిచేయవలసింది ఆ ఆశ్రమ డైరెక్టరు ఆచార్య కృపలానీ ఒత్తిడి చేసినట్లు ఆరోపించడంతో ఆయన అందుకు అనుమతి ప్రకటించారు.

నిర్బంధంవల్ల తనకోసం పనిచేసినట్లు ఆశ్రమవాసులలో కనీసం ఒక్కరిచేతనైనా చెప్పించమని శ్రీమతి జోషిని ఆచార్య కృపలానీ సవాలుచేస్తూ, ఆవిధంగా చెప్పిన ఎడల లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామాయిస్తానని ప్రకటించారు. అప్పుడు ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఆశ్రమవాసులు అలహాబాదులో ప్రధాని నెహ్రూ తరువాత కూడా పనిచేశారని, ఆశ్రమ ధర్మకర్తలలో శ్రీ నెహ్రూ ఒకరని పేర్కొన్నారు. ఈ విషయంలో ఏదైనా తప్పుంటే శ్రీ నెహ్రూ ఆక్షేపించి ఉండేవారని ఆచార్య కృపలానీ చెప్పారు.

స్కోప్లీ బాధితుల కోసం గృహాల నిర్మాణం

యుగోస్లావియాకు రష్యా సహాయం

మాస్కో, ఆగస్టు 20—యుగోస్లావియా భూకంపంవల్ల అయిదింట నాలుగు వంతులు ధ్వంసమైన స్కోప్లే నగరంలోని బాధిత ప్రజలకు గృహాలు నిర్మించే కార్యక్రమంలో యుగోస్లావియా ప్రభుత్వానికి సహాయంగా రష్యా వారు చెక్కఇళ్లను నిర్మించడానికి పనికివచ్చే చెక్క పలకలను తయారుచేసే ఒక కర్మాగారాన్ని బహూకరించారు.

ఏటా 375 వేల చదరపు గజాల చెక్కపలకలను తయారుచేయగల ఈ కర్మాగారాన్ని నిర్మించే విషయమై నిన్న ఇక్కడ ఒక ఒడంబడికపై సంతకాలు చేయడం జరిగింది.

ఫ్రాన్సులో 4 అమెరికా విమానాల పతనం

ఆర్లే, ఆగస్టు 20—

అమెరికాకు చెందిన "స్కై హాక్" జెట్ విమానాలు మూడు నిన్న ఫ్రాన్సులో కూలి పోయాయి. నాలుగవది కనిపించడం లేదు. అదికూడా ఫ్రాన్సు ప్రాంతంలోని ఒక అడవిలో కూలిపోయినట్లు కొన్ని వార్తలు తెలియజేస్తున్నాయి.

బిస్కే అఖాతంలో నిలిచిన అమెరికా విమాన వాహక నౌక "ఇండిపెండెన్స్" విన్యాసాల నిమిత్తం బయలుదేరి వెళ్ళి తిరిగివస్తూ ఉండిన ఈ విమానాలు దారిమధ్యలో పెట్రోలు అయిపోవడం వల్ల ఇలా కూలిపోయాయని తెలిసింది.

అయితే కూలిపోయిన మూడు విమానాల వైమానికులూ సురక్షితంగా పారాషూట్ల సహాయంతో క్రిందికి దిగగలిగారు.

ఈ మూడు విమానాలలో ఒకటి స్లోహక్రెల్‌లోని ఒక ఇంటిపై కూలి పడగా అందులోని ఒక వ్యక్తికి గాయాలు తగిలాయి. అనువత్రిలో చేర్చారు.

రెండవ విమానం సరాసరి భూమిపైనే పడి నిలిచిపోయింది. మూడవ విమానం సముద్రంలో పడిపోయింది.

రివెన్యూ వసూళ్ళకై నిర్బంధించటం లేదు

కలెక్టరు శ్రీ సుందరేశన్ వెల్లడి

కడప, ఆగస్టు 20— ప్రొద్దుటూరు తాలూకాలోకానీ, మరి ఏ యితర తాలూకాలో గానీ రివెన్యూ ఉద్యోగులు ఋణ బకాయిల వసూళ్ళ విషయంలో ఏలాటి నిర్బంధాలకు పూనుకోరాదని జిల్లా కలెక్టరు శ్రీ సుందరేశన్ తెలియజేశారు. ప్రొద్దుటూరుతాలూకా రైతులు ఇటీవల తనను కలుసుకొన్న సందర్భంలో వారి విషయాని తెలియజేశారు.

ప్రొద్దుటూరు తాలూకాలో రివెన్యూ ఉద్యోగులు రెవిన్యూ వసూళ్ళలో దౌర్జన్యాలకు పూనుకొంటున్నారని చెప్పడం వాస్తవంకాదనీ, ఈ జిల్లాలో భూమి శిస్తు, తక్కావి అప్పుల క్రింద రు. 1 కోటికిపైగా వసూలు కావలసివున్నదనీ, ఒక్క ప్రొద్దుటూరు తాలూకాలోనే రు. 2 లక్షలకుపైగా వసూలు కావలసి వున్నదనీ, ఇంతవరకూ ఈ తాలూకాలో 1శాతం మాత్రమే వసూళ్ళు కావటం రివెన్యూ ఉద్యోగుల ఔదార్యాన్ని వ్యక్తపరుస్తున్నదని, వసూళ్ళను వాయిదా వేయించుకోవాలన్న సంకల్పంతో రైతులు ఉద్యోగులపై ఆరోపణలు చేస్తున్నారనీ కలెక్టరు అన్నారు. (మ. వి.)

అనంతపురం జిల్లాలో సహకార ఉద్యమం

66419 కుటుంబాలకు విస్తరింపజేశారట

అనంతపురం, ఆగస్టు 20— అనంతపురం జిల్లాలోని 6649 కుటుంబాలకు సహకార ఉద్యమాన్ని విస్తరింపజేశారనీ, ఈ సంఘాలకు సంబంధించిన వాటాధనం రు. 27,55,700గా వున్నదనీ, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లెక్కలనుబట్టి తెలుస్తున్నది.

అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు అనంతపురం డివిజన్ నుంచి 325 సహకార సంఘాలు, హిందూపూర్ డివిజన్ నుంచి 325 సంఘాలు అనుబంధం చేశారనీ ఇందుకు తోడుగా 325 విశాల పరపతి సంఘాలు గ్రామీణ బ్యాంకులు పనిచేస్తున్నవనీ తెలుస్తున్నది. ఈ జిల్లా కేంద్ర బ్యాంకు తమ అనుబంధ సంస్థలన్నింటికీ ఆర్థిక సహాయం చేసింది.

దాల్వా ప్రాంతంలో కోసీ నదిగట్టు కూలుడు

పాట్నా, ఆగస్టు 20—నేపాల్‌లోని దాల్వా బనార్‌జాలా మధ్యగల కోసీనది పడమటి గట్టు దిగువ నగభాగం నిన్న సాయంత్రం కూలిపోయినట్లు ఇక్కడకు చేరిన వార్తవల్ల తెలుస్తున్నది. వరదల్లో ఉన్న కోసీనది గడిచిన15 రోజులుగా గట్టును కోసివేస్తున్నది.

నిన్న సాయంత్రానికి గట్టు 200 అడుగుల పొడుగున కూలిపోయింది. అయితే వరదనీరు కొద్ది కొద్దిగానే వెలికి వస్తున్నందున ఘుటూర్లో పారుగు ప్రాంతాలకు ప్రమాదం లేదు.

క్యూషూ ద్వీపంలో వానల వల్ల 14 మంది మృతి

క్యూషు, ఆగస్టు 20—

గత బుధవారం నాటినుండి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానల ఫలితంగా జపాన్‌కు చెందిన క్యూషూ ద్వీపంలో 14 మంది మరణించారనీ, 28 మంది గాయపడ్డారనీ, 17 మంది కనిపించడం లేదనీ ఇక్కడి పోలీసులు చెప్పారు.

క్యాలెండర్లు

ఆకర్షణీయమైన డిజైన్లుగల 1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి. అనుభవంగల ఏజంట్లు కావలెను. మంచి కమిషన్. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయుండి.
THE AJANTA OFFSET PRINTERS, Post Box No. 132, Sivakasi.

ముక్కు దిబ్బడేశిందా?
మిస్టాల్ వాడండి!

మిస్టాల్‌తో ముక్కు దిబ్బడను పరిహరించుకోండి. ముక్కు రంధ్రంలో ఒక్క చుక్క వేయండి, సులువుగాను, గాఢంగాను శ్వాసించండి. పడిశె పోతుంది, అంతే.
మిస్టాల్ డ్రాప్స్ — జలుబు, దగ్గులు, ముక్కు దిబ్బడ, గొంతు వాపులు పోవుట, మొదలైన జబ్బులందు కలిగే ముక్కు దిబ్బడకు తక్షణ నివారిణి.
ఇప్పుడు ఇంకా లభించేవి: మిస్టాల్ ఎఫిడ్రిన్ సహితం, మిస్టాల్ ఆక్వాస్, మిస్టాల్ మిస్ట్.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: ఎమ్. జి. వసాని అండ్ కో., (బొంబాయి) ప్రై. లి., 1, థంబర్ స్ట్రీట్, మద్రాస్-1.

"పాటకచేరిలో శృతికి ఎలక్ట్రిక్ తంబూరా"
ఆచార్య సాంబమూర్తిచే వాద్య ప్రదర్శన

మద్రాసు, ఆగస్టు 18—పాటకచేరీలలో గాయకులు శ్రుతినిచ్చే తంబూరా శ్రుతి పెంచుటకు వేరే ఒక మనిషిని పెట్టుకోవలసిన అవసరం లేకుండా ఉపయోగించగల ఒక ఎలక్ట్రిక్ తంబూరాను మద్రాసు సంగీత వాద్యాలయంవారు తయారు చేసినారని ప్రసిద్ధ సంగీత విద్వాంసులు ప్రొఫెసర్ సాంబమూర్తి నిన్న ఇచ్చట ప్రదర్శించారు.

సంగీత వాద్య యంత్రాలను తయారు చేయుటలో ... సంఘం ప్రభుత్వ పరిశ్రమల శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న సంగీత వాద్యాలయంలో ఇట్టి వాద్య యంత్రాలను అనేక రకాలు తయారు చేస్తున్నట్లు శ్రీ సాంబమూర్తి వివరించి చూపారు. ఎలక్ట్రిక్ సెట్లల్లో ఈ తంబూరా శ్రుతి అస్తు కుదిరినా సౌలభ్యంగా ఉంటుంది. సంగీత శిక్షణ జరిగేటప్పుడు ఇది చాలా ప్రయోజనకరంగా ఉన్నట్లు శ్రీ సాంబమూర్తి వివరించారు.

హిమాలయ పర్వతాలలోని 'ఫర్' చెట్టు చెక్కతో సంగీత వాద్యాలయంవారు తయారు చేసిన కొన్ని వీణెల్ని, రెండు చెక్కలుగా అమర్చిన 'భారతి' వయొలిన్‌పై కూడా శ్రీ సాంబమూర్తి వాయించి చూపించారు. పేటెంటు పొందిన ఈ వయొలిన్, ఒక పుష్పాన్ని పోలిన చట్టుకు అతికించి వాద్యాలయంలో తయారు చేయబడిన తంబూరాపై కూడా శ్రీ సాంబమూర్తి పాడి చూపించారు.

తాటాకులతో అల్లిన పైన వారిచ్చట ఫిడేల్ పెట్టె, వంశ చెక్కతో తయారు చేసిన హనయ నైలాన్ వీణ ... గాలిచే తిరిగే ... గోటు వాద్య యంత్రాలను ఇత్యాది నవకొన్ని వాద్య యంత్రాలను సంగీత వాద్యాలయంలో తయారు చేసిన వాటిని శ్రీ సాంబమూర్తి ప్రదర్శించారు.

ఇటీవల తాము విదేశాలలో పర్యటించి వివిధ ప్రాంతాలలో సంగీత వాద్య యంత్రాలను పరిశీలించి ఆ దేశాల వాద్య యంత్రాలను ఎంతో బాగా ప్రదర్శించినట్లు పరిశోధనలో తెలిసికొన్నట్లు శ్రీ సాంబమూర్తి అన్నారు. ఉత్తమ వాద్య యంత్రాలను భారతదేశంలోనే తయారు చేసుకొనేందుకు కావలసిన కౌశల్యం, నైపుణ్యం అన్నీ మనవాళ్ళకి ఉన్నాయనీ, వీరిని ప్రోత్సహించటమే కావలసి ఉన్నదనీ శ్రీ సాంబమూర్తి తెలిపారు.

వీర్రాపురం రాణీ కాలధర్మం
ఆంధ్ర మహిళాసభ సంస్థాపకురాలు

మద్రాసు, ఆగస్టు 20— ఆంధ్ర మహిళా సభ సంస్థాపకురాలు ఉపాధ్యక్షురాలు అయిన వీర్రాపురం రాణీ శ్రీ లక్ష్మీవెంకాయమ్మారావు ఆదివారం రాత్రి నుంగంబాక్కం హారిస్ రోడ్డులో తన కుమారుని స్వగృహమందు కాలధర్మం నొందారు. ఆమె వయస్సు 66. ఆవిడకు యిద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

మద్రాసు, హైదరాబాదులలో ఆంధ్ర మహిళా సభకు సంబంధించిన సంస్థలన్నీ సోమవారం ఆమె గౌరవార్థం మూసివేశారు.

శోభకృతునామ సంవత్సరం
భాద్రపద శుక్ల విదియ
1963 ఆగస్టు 21, బుధవారం
శుక్ల విదియ ప. 1—41 గం వరకు
పుబ్బ: ఉ. 10—44 గం. వరకు
వర్జ్యం: సా. 6—8 ల 7—52 గం కు

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 21, బుధవారం

నిరాధారమైన అనుమానం

సమష్టి వైమానిక విన్యాసాల నిమిత్తం అమెరికా, బ్రిటన్లతో కుదుర్చుకొన్న ఒడంబడిక భారతదేశ మూలవిధానాలకు భంగకరం కాదనీ, శత్రుదాడుల నుంచి దేశాన్ని సంరక్షించే బాధ్యత పూర్తిగా భారత వైమానికదళానిదేననీ నిన్న లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ప్రకటన చిన్నతిరాంతినైనా ఈ ఒడంబడికపై సందేహాలూ, విమర్శలూ పటాపంచలైపోతాయనే విశ్వసిస్తున్నాము.

దేశరక్షణ నిమిత్తం పశ్చిమ దేశాలతో మనం చేసుకునే ప్రతి ఒడంబడికలోనూ ఏదో ఒక చిదంబరరహస్యం యిమిడిఉన్నదనీ, దానివల్ల మన తటస్థ విధానానికి భంగ మేర్పడుతుందన్న అనుమానం పెనుభూతం వలె కొందరిని నిరంతరం వెంటాడుతుంటుంది. అలా కాకపోతే "బ్రిటన్, అమెరికాలు భారతదేశంలో విమానకేంద్రాలను నెలకొల్పుకోడానికి సమష్టి వైమానిక విన్యాసాలు మొదటి మెట్టు" అని కమ్యూనిస్టు నాయకుడు హీరేన్ ముఖర్జీ లోక్‌సభలో నిరాధారమైన అనుమానాన్ని వెలిబుచ్చి ఉండరు.

బాంబర్ విమానాలతోసహా చైనాకు మనకంటె శక్తివంతమైన విమానబలముండడం సుప్రసిద్ధం. గత అక్టోబరుదాడిలో చైనా తన విమానబలాన్ని ఉపయోగించలేదే గాని, దురదృష్టవశాత్తూ ఒకవేళ అలా జరిగినట్లయితే, మన ప్రధాన నగరాలు పెక్కింటికి అపార నష్టం వాటిల్లి ఉండేది.

ఆధునిక పద్ధతులతో టిబెటులో చైనా సురక్షితములైన విమానాశ్రయాలను అనేకం నిర్మించుకున్నది. మన విమానాలు చైనా పట్టణాలపైకి పోవడంకంటె టిబెట్టునుంచి శత్రు విమానాలు మనదేశం మీదికి రావడం ఎంతో సులభం.

పై పరిస్థితులలో సాధ్యమైనంత త్వరలో మన వైమానిక బలాన్ని వృద్ధిచేసుకోడం, మన వైమానికులను అన్నివిధాలైన రిణ విన్యాసాలలో సుశిక్షితులను చెయ్యడం, మనకు కావలసిన వైమానిక సహాయాన్ని యితర దేశాలనుంచి స్వీకరించడం ఆత్మరక్షణ దృష్ట్యా అత్యవసరమని అందరూ అంగీకరించవలసిందే.

మన తటస్థవిధానం ఇందుకు అడ్డురాదు; రాకూడదు. విశ్వాస రాహిత్య తీర్మానంపై మాట్లాడుతూ ఆచార్య కృపలానీ వక్కాణించినట్లు, దేశరక్షణ ప్రధాన లక్ష్యంగా పరిస్థితులనుబట్టి మన విధానాలను నిర్ణయించుకొనవలసిందేగాని తటస్థ విధానమే సర్వకాల బాధితమైన ధర్మసూత్ర మన్నట్లు, దానిని తప్పడం పాపకార్యమన్నట్లు భావించడం విజ్ఞతకాదు.

గత అక్టోబరులో చైనా పెద్ద ఎత్తున దాడి ప్రారంభించిన పిమ్మట మన ఉత్తర సరిహద్దులలో రాడార్ కేంద్రాల ఆవసరాన్ని గుర్తించి అమెరికా, బ్రిటన్‌లతో ఒప్పందం కుదుర్చుకున్నామనీ, అత్యంత ఆధునికమైన రాడార్ పరికరాల వినియోగంలో భారత వైమానికులు శిక్షణ పొందటం అవసరమనీ ప్రధాని నెహ్రూ స్పష్టంచేశారు.

అయినప్పటికీ, శబ్దంకంటె వేగంగా పయనించే విమానాలను విదేశాలనుండి సేకరించుకునే వరకు రాడార్ పరికరాల వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని వాయిదా వేయవలెననడం 'చేతులు కాలిన పిమ్మట ఆకుల కోసం వెతుక్కున్న' సామెతకు జతకాగలదు.

ఇంతకూ అమెరికా, బ్రిటన్లతో మనం కుదుర్చుకొన్న ఒడంబడికలో యే చిదంబర రహస్యమూ లేదు — ఏ మూలమాత్రానికీ భంగకరం కాదు. ఉమ్మడి వైమానిక విన్యాసాలు తాత్కాలికాలే. విదేశీ బలాలు భారత భూభాగంపై శాశ్వతంగా ఉండే షరతులేవీ ఒప్పందంలో లేవు. వైమానిక విన్యాసాలు చైనా సరిహద్దులకు సమీపంలో కొనసాగింపబడవు. చైనా దాడి చేసినపక్షంలో అటి దాడుల నుంచి భారతదేశాన్ని రక్షించడమే వాటి ముఖ్యోద్దేశం. ఆ రక్షణ బాధ్యతకూడా భారత వైమానిక దళానిదేతప్ప యితరులది కాదు.

మనంతట మనం చైనాపై చేయిచేసుకునే పరిస్థితి లేకపోవచ్చుగాని, వెనుకటివలె మరొకమారు చైనా ఇండియాపై దాడి చేసినట్లయితే, చైనీస్ సైనిక కేంద్రాలపైన, వారి సరఫరా మార్గాలపైన మన విమాన బలాన్ని ప్రయోగించవలసిన ఆవసరం తప్పకుండా కలుగుతుంది. అందుకేమి, మన నగరాలను మన పారిశ్రామిక కేంద్రాలనూ, సంరక్షించుకోడానికేమి విదేశ విమానాల ఆవసరం మనకు తప్పదు.

ముందు జాగ్రత్తలు పుచ్చుకోనందుకు విమర్శించవచ్చునేగాని, ఆత్మరక్షణకు ప్రభుత్వం పుచ్చుకునే ప్రతిచర్యను పాక్షిక దృష్టితో పరికించడం ఆత్మగౌరవానికిగాని, దేశభక్తికిగాని నిదర్శనం కాదు.

లడఖ్ నీటివనరుల అభివృద్ధి

శ్రీనగర్, ఆగస్టు 18—సరిహద్దులో ఉన్న లడక్ జిల్లాను సందర్శించిన కేంద్ర నిపుణుల జట్టు అచ్చట వ్యవసాయానికి నీటి పారుదల వసతుల వృద్ధి, నీటి వనరుల గరిష్ఠ ఉపయోగం వట్ల తగిన శ్రద్ధ చూపాలని సిఫారస్ చేసినట్లు అధికారపూర్వకంగా తెలిసింది.

భారత ప్రభుత్వం నియమించిన ఈ జట్టు లడక్‌లో నీటి పారుదల—వ్యవసాయం—పశు సంక్షేమ సమస్యలను పరిశీలించింది.

దర్యాప్తు—పరిశోధన నిమిత్తం లడఖ్‌లో ప్రత్యేక నీటి పారుదల విభాగం నెలకొల్పాలని వారు భావించారు.

జట్టు సభ్యులు కాశ్మీర్ ప్రభుత్వంలోని లడక్ వ్యవహారాల మంత్రి శ్రీ జి. ఎం. సాదిక్‌ను, సహాయమంత్రి శ్రీ కుషక్ బకులాను, లడక్ సరిహద్దు అభివృద్ధికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను కలుసుకున్నప్పుడు ఈ సూచనలు చేశారు.

నిపుణుల జట్టుకు కేంద్ర జల—విద్యుత్ మండలి సభ్యుడు శ్రీ గిద్వాని నాయకుడు. ఈ జట్టు సభ్యులు 10 రోజులు లడక్‌లో గడిపారు.

లడక్ సర్వతోముఖాభివృద్ధికి వీరు త్వరలో నిర్దిష్ట సూచనలతో వివరంగా నివేదిక సమర్పిస్తారు.

జెనీవాలో తటస్థ రాజ్యాల ప్రత్యేక సమావేశం

జెనీవా, ఆగస్టు 20—పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై మాస్కోలో సంతకాలు జరిగిన అనంతరం మొదటిసారిగా నిన్న ఇక్కడి నిరాయుధీకరణ సమావేశానికి చెందిన ఎనిమిది తటస్థరాజ్యాల ప్రతినిధులూ సమావేశమయ్యారు.

ఇండియా భారత దేశం, బ్రెజిల్, స్వీడన్, బర్మా, ఈజిప్టు, నైజీరియా, ఎథియోపియా, మెక్సికో దేశాల ప్రతినిధులూ పాల్గొన్నారు.

సెప్టెంబరు నెలలో సమితి సర్వసభ్య సంఘం సమావేశానికి ఈ నిరాయుధీకరణ సమావేశం సమర్పించవలసి ఉన్న నివేదిక విషయమై ఈ తటస్థరాజ్యాల వారు తమ చర్చలను కేంద్రీకరించాలని అభిప్రాయాల ద్వారా తెలిసింది.

అణ్వస్త్ర పరీక్షల సంపూర్ణ నిషేధ ఒడంబడిక కుదుర్చుకోవడం, అంతర్జాతీయ పరిస్థితి సడలించే ఉద్దేశంతో నిర్దిష్ట చర్యలను తీసుకోవడం అనే అంశాలు ప్రస్తుతం ఈ సమావేశ పరిశీలనలో ఉన్నాయి.

ఈ తటస్థదేశాల ప్రతినిధులు ఒక అంగీకారానికి రాగలిగే ప్రతిపాదనలను నిరాయుధీకరణ సమావేశం ఉన్నతస్థాయి అధ్యక్షులైన భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ అధికారికంగా ప్రతినిధి శ్రీ జ్రిస్కికు సమర్పించడం జరుగుతుంది.

టెల్కో వాటాల విక్రయనేరం
హైదరాబాదులో విచారణ ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 18—టాటా లోకోమోటివ్ కంపెనీ సంస్థ వాటాలను న్యాయంగా ప్రభుత్వానికి జమ కట్టకుండా నిజాంసేర్ ఏలాటి మెట్టుబడి లేకుండా రూ. 161000 రాబడి సంపాదించే నిమిత్తం నిజాం ఆర్థిక సలహాదారు శ్రీ తారాపోర్ వాలా, ఆర్థికశాఖ మాజీ కార్యదర్శి శ్రీ పి. దామోదరరెడ్డి కుట్రలు చేశారన్న అభియోగంపై 6 వ నగర మెజిస్ట్రేటు న్యాయస్థానంలో విచారణ ప్రారంభమైంది.

ఈ నేరానికి సంబంధించిన ఉభయ పక్షాల తాలూకు ప్రాథమిక వాదాలు జరిగినవి. శ్రీ తారాపోర్ వాలా పైగల ఆరోపణలకు ఏలాటి ఆధారాలు లేవనీ, వారిని నేరంనుంచి విముక్తులను చేయాలనీ ప్రతిపక్షం వాదనలు చేసింది. ప్రాసిక్యూషన్ తరపున శ్రీ చిన్నపరెడ్డి వాదించారు.

నేరారోపణలను గురించి ప్రభుత్వ న్యాయవాది శ్రీ చిన్నపరెడ్డి వివరాలను తెలియజేశారు. ఈ కుట్రలు జరిగిన తర్వాత, ప్రథమ ముద్దాయి పై నేరానికి సంబంధించిన వ్యవహారాల తాలూకు ఏలాటి విచారణలు జరుపకుండా రహస్యంగా వుండిపోయారనీ, 1954 అక్టోబర్‌లో టాటా రైలు ఇంజన్ల కంపెనీవారు తాకీదులు పంపి కూడా రహస్యంగా వుండటం గమనార్హమైన విషయమనీ వారన్నారు. ఇందుకు తోడుగా పై వ్యవహారం తాలూకు పైళ్ళను సరిగా పరిశీలించకుండా ఆయోమయమైన శిఫారులతో పై పైళ్ళను అప్పటి ఆర్థికమంత్రి (శ్రీ కోరాట్‌కర్) కు ముఖ్యమంత్రి (శ్రీ బి. రామకృష్ణరావు) సమర్పించారు, అప్పట్లో పై కోటాల తాలూకు వివరాలు తెలియజేస్తూ బొంబాయిలోని వాటాల దళారీ ఒకరు ప్రథమ ముద్దాయికి వ్రాశారనీ, పై లేఖ ప్రతులను కార్యదర్శి ముఖ్యమంత్రికి పంపినట్లు 1 వ ముద్దాయి వహించు చేశాడనీ, ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు. అప్పట్లో వాటా దళారీలు ప్రతి వాటా రూ. 27 మేరకు కొంటామనీ, త్వరగా ప్రభుత్వ వాటాలు పరిష్కరించుకోమని పై లేఖలో తెలియజేశారనీ, ఈ లేఖలను యథావిధిగా కార్యదర్శికి, ముఖ్యమంత్రికి పంపకుండా వారికి పంపినట్లు తెలియజేస్తూ ధరాన్ని కాజేసే ప్రయత్నం జరిగిందని ప్రాసిక్యూషన్ న్యాయవాది ఎరుకపరిచారు. 1 వ ముద్దాయి చేసిన తప్పుడు సిఫార్సుల ఆధారంగా పైలుపై కార్యదర్శి, ముఖ్యమంత్రి సంతకాలు చేసి పంపారనీ, ఈ విషయాలను 2 వ ముద్దాయికి ఎరుకపరుచటం జరిగిందనీ, భవిష్యత్తులో వాటాల ధరలు రెండింతలు పెరిగేలాగు వున్నవని బొంబాయి దళారీలు పంపిన లేఖ ప్రతిని 2 వ ముద్దాయి 1 వ ముద్దాయికి తెలియజేసి వున్నారనీ వారన్నారు. ఈవాటాలలో నిజాం ఒక పైసా కూడా పెట్టుబడి పెట్టకుండా ఉన్న అన్ని వాటాలను మార్చుచేస్తేనే తప్ప పై వాటాలను పరిష్కరింపమని 2 వ ముద్దాయి తెలియజేయటంలో ధర్మాదాయ నిధులను 2 వ ముద్దాయి దుర్వినియోగం చేయటానికి ప్రయత్నించాడనటంలో ఏలాటి అనుమానం లేదనీ ప్రాసిక్యూషన్ న్యాయవాది వాదించారు. ఈ విధంగా ముద్దాయిలు చేసిన పిర్యాదు చట్టరీత్యా ఆక్షేపణీయమైనవని కూడా వారన్నారు. ఈ విధంగా చేస్తూ పై నిధులను వినియోగించుకోటంలో 2 వ ముద్దాయిలో దురుద్దేశం హెచ్చుగా వున్నదని ప్రాసిక్యూషన్ న్యాయవాది తెలియజేశారు.

నారాయణరెడ్డి వీరోచిత పోరాటం
నాగా విద్రోహులను వెనుకకు తరమడంలో

హైదరాబాదు, ఆగస్టు 19— ఎ. పి. ఎస్. పి. (కర్నూలు) రెండవ పటాలానికి చెందిన నారాయణరెడ్డి అనే కానిస్టేబుల్ నాగా విద్రోహులను కొందరిని ఎదుర్కొని వీరోచితంగా పోరాడాడనీ, తీవ్రంగా గాయపడినప్పటికి భయపడక కృత నిశ్చయంతో నాగా విద్రోహులను ఎదుర్కొన్నాడనీ, రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి అందినవార్త తెలుపుతున్నది.

సరిహద్దులో రోడ్డు రక్షణకుగాను నారాయణరెడ్డిని పిహిమా అనే గ్రామంలో ఒక చోట క్రిందటి మంగళవారం నియమించారు. నాగా విద్రోహులు ఎదుర్కొన్నారు. సంఘర్షణలో నారాయణరెడ్డికి తీవ్రమైన గాయాలు తగిలాయి. అయినప్పటికి శత్రువులను ఎదుర్కొని వెనుకకు తరిమివేశాడు.

ఆ తరువాత నారాయణరెడ్డిని ఒక సైనిక ఆసుపత్రిలో చేర్చారు. చికిత్సపొందుతున్నాడని ఆ వార్త తెలుపుతున్నది.

తిరుత్తణిలో ఆడికృత్తిక ఉత్సవాలు

తిరుత్తణి, ఆగస్టు 18— తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆడికృత్తిక ఉత్సవాలు అతి వైభవంగా జరిగినవి. వీటు సుమారు 6 వేల పూలకావళ్ళు వచ్చినవి. ఈ ఉత్సవంలో 3 లక్షల మందికిపైగా పాల్గొన్నారు. యాత్రికుల రద్దీ తగ్గించే నిమిత్తం దేవాలయ అధికారులు ఒకేవైపు ప్రయాణం చేసే ఏర్పాట్లు జరిగినవి. లారీల ద్వారా యాత్రికులకు తిరుత్తణి పంచాయతీవారు యాత్రికులకు త్రాగు నీరు సరఫరా చేశారు. యాత్రికులకు హెచ్చు కష్టం లేకుండా దేవ దర్శనం జరిగింది.

ఈ సందర్భంలో సహకారశాఖ తరఫు ఏర్పాటైన కార్యక్రమాలకు సంబంధించిన చలన చిత్రాలను ప్రదర్శించారు.

ఇందుకు తోడుగా రాష్ట్ర పరిశ్రమలకు సంబంధించిన గృహ పరిశ్రమల ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగింది. ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని తిరుత్తణి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బి. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా డివిజనల్ ఆఫీసరు శ్రీ టి. ఎన్. వి. రెడ్డి ప్రారంభించారు. శాసనసభ్యుడు శ్రీ సి. చిరంజీవులునాయుడు, జిల్లా కలెక్టరు శ్రీ అనంతపద్మనాభన్ తదితరులు ఈ సభలో పాల్గొన్నారు. (మ. వి.)

సంపాదకునకు లేఖలు:
ఆదోని పారిశ్రామికవాడకై ముడిపదార్థాల సరఫరాలో జాప్యం

ఆర్యా!

స్థానిక వ్యాపారులు అనేకులు ఇచ్చట "పారిశ్రామికవాడ"ను నెలకొల్పాలని 1960 వ సంవత్సరంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకొన్నారు. ఇంచుమించు 1961 వ సంవత్సరమంతా ఈ విషయమై ప్రభుత్వానికి కొందరు వ్యాపారులకు మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయి. తత్ఫలితంగా 1962 వ సంవత్సరంలో ప్రభుత్వంవారు "వాడ"ను నెలకొల్పే నిమిత్తం స్థలాన్ని పరిశీలించటం, పరిశీలించి నిర్ణయించటం జరిగింది. అప్పటి కప్పుడే కొంతకు కొంత మెరుగైన రోడ్డు కూడ ఏర్పడింది. ఆ తరువాత (1963) ఈ ఏడు పారిశ్రామికవాడలో పనులు ప్రారంభింపబడ్డాయి.

ప్రముఖ పారిశ్రామికవేత్తలైన శ్రీ టి. జి. లక్ష్మయ్యశెట్టి, మరియు వారి కుమారులు వ్యక్తిగతంగా పారిశ్రామికవాడలో పత్తిగింజలచే (వనస్పతికి) ఎరువులను తయారుచేయు యంత్రాలను నెలకొల్పాలని చాలాకాలం క్రితమే వాటిని అమెరికానుండి దిగుమతి చేసుకొన్నారు. వాని నెలకొల్పటానికి లగు కట్టడాలు పూర్తికాలేదు. ఆశించిన విధంగా అవి అమర్చబడలేదు. ప్రభుత్వంవారు ఆ కట్టడాలకై అవసరమైన సిమెంటు, జింకుషీట్లు, ఉక్కు, ఇనుము మున్నగు ముడిపదార్థాలను సక్రమంగా, సకాలంలో సరఫరా చేయకపోవటమే ఇందుకు కారణం. ఉదాహరణకు, ప్రభుత్వోద్యోగియైన సివిల్ సూపర్వైజర్ చేసిన అంచనామేరకు వారికి కేటాయింపబడ్డ 71 టన్నుల సిమెంటుకు గాను 10 టన్నుల సిమెంటు మాత్రమే ఇంతవరకు సరఫరా చేయబడింది. అందునా వారి ప్రతినిధి ఒకరు స్వయంగా హైదరాబాదులోని కంట్రోల్స్ కమీషనర్ డైరెక్టర్‌గారి కార్యాలయాని కెళ్ళి ముఖాముఖి మాట్లాడి అర్జీ పెట్టుకొంటే, ఆ పదిటన్నుల సిమెంటు లభ్యమైనది. పై పెచ్చు వెనుకటికి పరమానందశిష్యుడు "పంచపాండవులు మంచం కోళ్ళలాగ ముగ్గురని, రెండు చూపి ఒకటి వ్రాసి" అది కూడ అవునో కాదోనన్న సందేహంతో అదిరాసి తుడిచేసినట్లు రాశాడసిన 6 టన్నుల జింకు షీట్ల సరఫరా విషయం వచ్చేసరికి "వాటి ఖరీదు అధికంగా ఉందనీ, ఇప్పట్లో రెండు టన్నుల జింకు షీట్లు మాత్రం లభ్యం కావచ్చుననీ" డైరెక్టర్‌గారు సెలవిచ్చారు. కాని వాటికి నేటికీ ఆ జింకుషీట్లు సరఫరా చేయబడలేదు. పైగా ఈ సిమెంటు, జింకుషీట్లకై అనవసర నెంబర్ ఫార్మాలిటీలు చేస్తే, రేటు విషయంలో గారికి పోగా 71 టన్నుల సిమెంటుకు 10 టన్నులు (అనగా 7 వ భాగం) మాత్రం నిప్పటి జారీ చెంది సరఫరా చేయబడింది. ఆదిస్నాని అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో మరో విశేషం. వీటన్నిటికి మించి పారిశ్రామికవాడ ప్రదేశానికి ఇంతవరకు విద్యుచ్ఛక్తి సరఫరా లేదు. పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి పట్టుకొమ్మ. విద్యుచ్ఛక్తి లేకపోతే ఏ పనీ సరిగా జరుగదనేది అందరికీ తెలిసిన విషయమే. ఐతే ఆ శక్తికి మిక్కిలి రాలేదు. ఇవన్నీ మాట్లాడటం వీటి విషయం ఎవరూ పట్టించుకున్నట్లు లేదు, ప్రభుత్వంవారు మొదట చూపిన ఉత్సాహం ఇప్పుడు వారు కనపరచకపోయేసరికి పరిశ్రామికుల ప్రోత్సాహంతో పరిటాగుటం లేదని స్పష్టమవుతోంది. అన్నిచోట్ల ఇళ్ళ ఉండంటే లేదు. అనంతపురం పట్టణంలో కట్టడాలు ప్రారంభించబడకపోయినా ఒక్కడే నర్శిసల్ ఎక్విప్‌మెంటుకు అవసరమైన యిపదము, కర్పూరము, పాటితోపాటు ఇతర విలువైన రసాయనిక పదార్థముల కోటాలకు పర్మిట్లు ఇవ్వబడటం, ఆ పదార్థాలను కాస్త దిగుమతి చేసుకోటం జరిగింది. ఐతే అవి ఏ య్యాయనేది అప్రస్తుతాంశం. ఇంతకీ చెప్పొచ్చే దేమిటంటే కట్టడాలు ప్రారంభించని అనంతపురం పారిశ్రామికవాడకు ముడిపదార్థాలు శీఘ్రంగా సరఫరా చెయ్యటం, పట్టడాలు తలెత్తి చూపరుల దృష్టిని అంతో ఇంతో ఆకర్షించగలిగిన ఆదోని పారిశ్రామికవాటకు ముడిపదార్థాలను సక్రమంగా సరఫరా చెయ్యకపోటం చోద్యంగా కనిపిస్తోంది. ఈ పదార్థాల సరఫరా విషయమై కంట్రోల్స్ కమీషనర్ విభాగపు డైరెక్టర్‌గారికి ఉత్తరాలు వ్రాస్తే ఏ పది ఉత్తరానికో సమాధానం వస్తుంది. అందులో "మీ ఉత్తరంలోని విషయాలు మా దృష్టిని ఆకర్షించాయి" అని అనో, "మీ ఉత్తరం మా పరిశీలనలో ఉంది" అని అనో ఉంటుంది. అంతే కాని సరఫరాల విషయం వచ్చేసరికి అది అంతంలోనే ఉంటుంది. ఈ ప్రయత్నం నాలుగేళ్ళనుండి కొనసాగుతుండటాన్ని బట్టి, ఇది పూర్తి అవటానికి ఇంకా ఎన్నేళ్ళు పడుతుందోనని సందేహం ఏర్పడుతుంది.

ఈ 'పారిశ్రామికవాడ' నిర్మాణం శీఘ్రగతిని కార్యరూపం దాలిస్తే అధికోత్పత్తి, నిరుద్యోగ నిర్మూలన, జీవిత విధానాల్లో జాతీయ భావాలు పెంపొందటం జరుగుటమేగాక "లెడ్ బొంబాయి" అని పిలువబడే ఆదోని పట్టణం వాణిజ్యరంగంలో మరింత ప్రగతిని సాధించగలదు. అవసరమైతే ఆ పనుల గతేమవుతుందో ననేది ఆలోచించ కండని విషయం.

ఆదోని పారిశ్రామికవాడ నిర్మాణానికై ముడిపదార్థాల సరఫరా విషయమై (జరిగిన), జరుగుతున్న జాప్యం, ఇకపైన రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య పరిశ్రమల శాఖామాత్యులు, తదితర అధికారుల దృష్టికి తేబడింది. ప్రభుత్వంవారు వెంటనే పై పదార్థాల ఈ సరఫరా విషయంలో తగు చర్య తీసుకోవాలని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు,
కే. ఎస్. మూర్తి, ఆదోని.

కాంగ్రెసువారు సరిగా పనిచేయాలంటే...

ఆర్యా!

అఖిల భారత జాతీయ కాంగ్రెసు పార్టీ మంత్రి పదవులు వదలుకొనే విషయంలో చేసిన తీర్మానాన్నివారిక్రాంతాత్మకమైనదిగా వర్ణిస్తున్నారు. అది నిజమైతే సంతోషమే. ఈ తీర్మానంపై అభిప్రాయ ప్రకటనలు కోకొల్లలుగా వస్తున్నాయి.

మాజీగవర్నర్ గాడ్గిల్‌గారు—"మీ కుమారుడికి క్రొత్తపేనా యివ్వడంద్వారా వ్యాకరణంలో ఆటని శక్తిని వృద్ధిచేయలేవు.... కాంగ్రెసును క్షుణ్ణంగా ప్రక్షాళనం చేయడం అవసరం. లేనియెడల అది క్షీణిపోతుంది. విద్యుద్ఘాతం వంటి చికిత్స చేసేందుకు ప్రధానమంత్రి జీవితంలో ఆయనకు అవకాశం లభించింది... ఆయన సోషలిజం ఆర్థిక కార్యక్రమాన్ని మరింత త్వరితంగా అమలు జరపాలి. లేనియెడల పరిస్థితులు దుర్భరంగా ఉండగలవు" అన్నారు. ఇది అక్షరాలా నిజం.

క్రొత్తపేనా పట్టుకొన్నంత మాత్రాన వ్యాకరణంలో పాండిత్యం మెట్టు అవలవదదో అటులనే బొంత మార్పిళ్లతో కాంగ్రెసు పరిష్పుతం కాజాలదు. కాంగ్రెసు చేపట్టిన ఆర్థిక సాంఘిక కార్యక్రమాలను త్వరితగతిగా అమలు జరిపే వారు నేడు దేశానికవసరం. అధికార దాహంతో తమలో తాము కుమ్ములాడుకొంటూ అనుకొనేదొకటి, చెప్పేదొకటి, చేసేది మరొకటిగా కాంగ్రెసునాయకులు లాచరిస్తున్నారు.

అగ్రశ్రేణి కాంగ్రెసు నాయకులు మంత్రిపదవులు వదలి పార్టీ కార్యక్రమాన్ని చేపట్టినంత మాత్రాన కాంగ్రెసుకు కాయకల్ప చికిత్స జరుగుతుందనుకోవడం భ్రమ. తామొకటిపోతే తమ ప్రతిబింబాలు మంత్రులవుతారు. అంత మాత్రంచేతనే ప్రజావిశ్వాసం లభిస్తుందనుకోవడం పొరబాటు. కాకపోతే ఆమాయకులముందు తాము చేసిన త్యాగాన్ని గొప్ప త్యాగంగా పాగిడించుకోవచ్చు. అంతకంటే ఎవరికీ ఏమీ ఒరిగిపడదు. గాంధీజీ చెప్పినట్లు కాంగ్రెసును సర్వసేవా సంఘముగా మార్చాలి.

జాతీయ నాయకుడైన శ్రీ నెహ్రూ సీపార్టీకి చెందక దూరంగా ఉండి ప్రభుత్వరథాధ్యక్షాన్ని వహించాలి.

ఏ పార్టీకి చెందని సమర్థులను మంత్రిపదవులకు ఆహ్వానించాలి. శాసన సభలలోను, పార్లమెంటులోను నేటి కాంగ్రెసు ప్రతినిధుల సంఖ్యాబలం ఈ మార్పులతో తగదు. అందుచే క్రొత్తమంత్రులు శాసన సభలు చేసిన తీర్మానాలను ప్రతిబింబితగా అమలు జరుపడం మినహా వేరు విధంగా చేయజాలరు. ఇదెక్కడి పార్లమెంటరీ విధానమని విస్మయం పనిలేదు. నేడు దేశ మెదుర్కొంటున్న అంత ర్పాశ్చాత్య ఘటనలను జయించడానికి అత్యవసర పరిస్థితిలో చేయకూడనిదేమీ లేదు.

ఇట్టి తీవ్రమైన మార్పుల కుపక్రమిస్తే ప్రభుత్వ కార్యక్రమాలు చక్కగా నిర్వహించబడుతాయి. ముఠాలు నశిస్తాయి. భాషా ప్రాంతీయ తగాదాలకు చోటుండదు. ఆశ్రిత బంధు మిత్ర పక్షపాతానికి అవకాశముండదు. స్వార్థపూరిత స్వలాభాలకు అందుబాటు లభించదు. సోషలిజ లక్ష్యమైన ఆర్థిక సాంఘిక కార్యక్రమాలు తీవ్రగమనంతో అమలు జరుపబడుతాయి. ప్రజా సహకారం పలుమూలలనుండి కొల్లగా లభిస్తుంది. చైనా పాకిస్తానుల ఉపద్రవాన్ని ఎదుర్కొనడానికి యిబ్బడి ముబ్బడిగా శక్తి లభిస్తుంది. దేశాభివృద్ధి కుంటుపడదు.

శ్రీ నెహ్రూపై దేశప్రజలకు భక్తి విశ్వాసాలున్నాయి. వారు చైనా దాడి ప్రారంభంలో లభించిన అవకాశాన్ని జారవిడిచారు. ఇప్పుడు వారికి మరొక సదవకాశం లభించింది. దీనినైనా వినియోగిస్తారని ఆశిద్దాము.

శ్రీ గాడ్గిల్‌గారన్నట్లు కాంగ్రెసుకువిద్యుద్ఘాతం వంటి చికిత్సచేయక, క్షుణ్ణంగా ప్రక్షాళనం చేయక, శ్రీ నెహ్రూ తనకు లభించిన ఈ సదవకాశాన్ని జారవిడిచి బొంతమార్పిళ్ళతో తృప్తి పడితే పరిస్థితులు దుర్భరంగా పరిణమిస్తాయనడంలో సందేహం లేదు.

ఇట్లు,
చార్వాకుల రెడ్డప్ప, కరికిరి.

కోతుల బెడద

ఆర్యా!

కోతులగుంపు ఇళ్ళమీద పెంకులను తిప్పి, తొక్కి, పాడుచేస్తున్నాయి. వీటి బాధకు తట్టుకోలేక కొందరు కొందరు పెంకుటిమీద గార చేయించుకొన్నారు పాపం! డబ్బు ఏకొద్దిసందో! మిగతా జీదల గతేమిటి! అవి కొబ్బరి చెట్లు నెక్కి, పెరిగే కాయలను తెంపి, తుంపి ధ్వంసం చేశాయి. ఈరీతిగా ఈ ఒక్క ఊళ్ళో ప్రతి సంవత్సరం ఎన్నివేల కాయలు నాశ మౌతున్నాయో! ఒక ఇంటినుంచి ఒకకోతి అన్నం గిన్నెను ఎత్తుకు వచ్చింది. మరొకటి ఒకాయన చేతిలో పొట్లాన్ని కాజేసింది. తోటలలోచేరి మామిడి, చింత మొదలైన ఫలవృక్షాల కాయలను పాడుచేస్తున్నాయి కొన్ని పొలాలు ఇత్యాదుల పంటలను పాడుచేశాయి. ఈ విధంగా కోతులు, కొండముచ్చులు చేసే ఆహార ధ్వంసానికి మితిలేకుండా ఉంది. అసలే బీదదేశం. పంటలు తక్కువ. పొరుగ దేశాలను భిక్షాంజలి అంటున్నాము. మనకి జరిగే ఆహార నష్టాన్ని అరికట్టకపోతే మనం బ్రతికేది ఎట్లా? ఒకటట్ల నష్టాన్ని తొలగించి, రెండోవట్ల వృద్ధివలె కోవాలి.

ఒకఊరి పురాణాల్లో ఈ ఊరిలోని కోతులు ... పోయి, ... తోటలో ... బుద్ధిని మించిన బుద్ధి ఇది! ... పాపం కష్టపడి వాటిని పట్టుకొని దగ్గరలో ఉడవిలో పడలగా, అవి కొత్తగా కొన్నిటిని రాచేర్చుకొని, తిరిగి వచ్చాయి. ఈ కోతులను చంపివేస్తే వాటి జనాభా అంతరించిపోతుందేమో అని మనం విచారించనక్కరలేదు. ఎడవులలో వాటికి చచ్చినన్ని ఉన్నాయి. ఎలుగులలోని ఊళ్ళోకి వచ్చే యిట్టి జంతువులను మనం నాశనం చేయాలి. అంతేకాని ప్రత్యేకంగా ఆ పని మినహా ఉడుపోయి వాటిని చంపకూడదు కాబట్టి యిప్పటి పంటల ఉనికికి అవి కోకాని మన సభ్యులు, వ్యవసాయమంత్రివారు ఆగ్రికల్చరల్ ఫీల్డ్ కోకి చొరబడి నాశనం చేస్తున్న కోతులను కాల్చి చంపి వేస్తున్నారు. మనకు బాధించేవాటి నాశనం ఏమి చేయాలి? ఒకటి—తుపాకితో కాల్చి వేయడం; రెండు—విష ప్రయోగం. తుపాకులున్నవారు ఇట్టి పనిని చెయవచ్చు. ఇదివరకే మనం విషప్రయోగించేసి ఎలుకల బాధను తీర్చుకొంటున్నాము. కోతులకు మందు ఆ విధంగానే ఎతికాలి.

ఇట్లు,
పేకోటి శ్రీ కామేశ్వరరావు,
ఏలూరు.

గుంతకల్లు భూమితనఖాబ్యాంకు

ఆర్యా!

ఇదివరలో గుత్తి, ఉరవకొండ తాలూకాలకు మధ్యస్థంగాను, అనుకూలంగా ఉన్న గుంతకల్లులో భూమితనఖాబ్యాంకును నెలకొల్పాలని ప్రభుత్వంవారు ఉత్తర్వు గావించి ఉండిరి. ఈ భూమితనఖా బ్యాంకు విషయంలో శ్రీ సి. రామప్ప (ఉరవకొండ) ప్రభృతులు ఉగు ప్రయత్నం గావించారు. కానీ వారొక పార్టీకి చెందినవారని, వారి పేరికి సంబంధించినవారేవే బ్యాంకు సభ్యులుగా చేర్చుతున్నారనీ మరో పక్షానికి చెందినవారు స్టే ఆర్డరు తెప్పించి వారి పనికి అంతరాయం కల్పించారు. ఆ రుమాల తీర్పైనా బ్యాంకు స్థాపనకు ప్రయత్నం చేసి సాగిపోలేదు. తాము చేయక, ఇతరులుచేసే పనికి విఘ్నంకల్పించడం చూస్తే ఇది పార్టీ మరితాతల్లా దోషమనికాక వేరొకటి కాదని తెలుస్తున్నది.

ప్రస్తుతమున్న భూమితనఖా బ్యాంకు తాడిపత్రిలో ఉన్నందున ఉరవకొండ తాలూకాలో ప్రజలకు చాల దూరమగుటయే కాకుండా రాకపోకలకు అనుకూలాలు లేవు. అందువల్ల గుత్తి, ఉరవకొండ తాలూకాల ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగాను దగ్గరగాను ఉంటు, గుంతకల్లులో బ్యాంకు నెలకొల్పబడుతుండటానికి వార్త ప్రజలకు సంతోషాన్ని కల్పించిన వార్త వాస్తవము. అయితే పార్టీల వారి వివాదాల బ్యాంకుమాట ... పైకి ఆవులు ఆవులు పోటాడగా మధ్య దూడకాళ్ళు విరిగినట్లు ఎన్నాళ్లనుంచో బ్యాంకుకై ఎదురుచూస్తున్న ప్రజల ఆశ అడియాసయైనది చిరకాలం క్షామానికి గురి అవుతూ ఉన్న గుత్తి, ఉరవకొండ తాలూకా ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వారైనా పార్టీలకతీతంగా ఉండేవారితో ప్రథమంగా బ్యాంకును నెలకొల్పినట్లు చేయించి, పరిస్థితులు చక్కబడిన పిమ్మట సభ్యత్వపు ఎన్నికలు జరుపవచ్చును. బ్యాంకుయొక్క ఆవశ్యకతను గూర్చి గుత్తి, ఉరవకొండ తాలూకాల ప్రజలు తమ తమ ద్వారా ప్రభుత్వం వారి దృష్టికి తీసుకొచ్చెదరని ఆశిస్తున్నాను. ఈ నియోజకవర్గ శాసన సభ్యులు, బ్యాంక స్థాపన విషయంలో ఎందుకు జాప్యం కల్గిందో, అందుకు కారణాలేమిటో సవిస్తరంగా తెలిసికొని వాటిని పరిష్కరించి బ్యాంకు స్థాపనకై కృషిచేసి ప్రజలకుపయోగపడునట్లు చేయాలని ఆశిస్తున్నాము. ప్రభుత్వం వారు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో వుంచుకొని గ్రూపుల వారి వాదనలకు తావివ్వకుండా సత్వరమూ బ్యాంకు స్థాపనచేయించి, గుత్తి, ఉరవకొండ తాలూకా ప్రజలకు ఏర్పడిన నానా ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేస్తారని విన్న వించుకొంటున్నాము.

ఇట్లు,
జి. సి. తిమ్మారెడ్డి,
డైరక్టరు, గుంతకల్లు సహకారసంఘం.

పునాదిలేని అమ్మపల్లి ప్రాజెక్టు

ఆర్యా!

ఆంధ్ర మద్రాసు సరిహద్దుల తగాదాల విషయమై పటాస్కర్ తీర్పు ననుసరించి, కరువు కాటకాలకు నిలయమైనట్టి రాయలసీమలోని చిత్తూరుజిల్లా దక్షిణ కొనభాగములను ఆంధ్రాలో చేర్పించినారు. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో వుంటూ అన్ని విధాలా ప్రభుత్వం వారినుండి ఏ సౌకర్యం పొందలేక, అన్ని జిల్లాలకన్నా ఈ ప్రాంతము పునర్నిర్మాణ మెత్తలేక నానా విధాల వెనుకబడి యుంటున్నది. తృతీయ ప్రణాళికలో మన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వమువారి పధకముల క్రింద 4 భారీ ప్రాజెక్టులు, 27 మధ్యతరహా పథకములు, తెలంగాణా ప్రాంతంలో 3 భారీ ప్రాజెక్టులు, 18 మధ్యరకము పథకములు నిర్ణయించారు. ఇందుకు తృతీయ ప్రణాళికలో 2839 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. అంటే ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 7 భారీ ప్రాజెక్టులు, 47 మధ్యరకపు పథకాలు అమలు జరుపబడునని ఉత్తర్వు జారీచేసినారు.

కాని చిత్తూరుకు సమీపమున పుత్తూరు తాలూకాలోయుండు, అధిక ఉత్పత్తికి దోహదపడే "అమ్మపల్లి ప్రాజెక్టు" అంచనాలు రెండేండ్ల క్రితము పూర్తియైనవి. నేటివరకు కార్యరూపము వహించలేదు. కార్యక్రమములో చేర్చి అమలు జరుపడము లేదు. కాబట్టి ఇకనైనాయీ ప్రాజెక్టు నిర్మాణమును సాధ్యమైనంత త్వరితగతిని ప్రారంభించాలి. కోరుటూ, వ్యవసాయమునకు నీటి అవశ్యకతను గుర్తించి విద్యుచ్ఛక్తి బోర్డు మా ప్రాంతమునకు మంజూరు చేసినప్పటికిని, యింకను మా ప్రాంతమునకు ప్రభుత్వం వారు విద్యుచ్ఛక్తికి సంబంధించిన పనులు ప్రారంభించనే లేదు. కనుక పై రెండు సహాయములైనా ఈ ప్రాంతపు ప్రజలకు ప్రభుత్వం వారు శీఘ్రగతిని చేయవలెను. అమ్మపల్లి ప్రాజెక్టు విద్యుచ్ఛక్తిపై రెండూ అతి శీఘ్రగతిని కార్యరూపము వహించవలెనని ఈ ప్రాంతపు ప్రజలు కాంక్షించుచున్నాము.

ఇట్లు,
పి. వి. రాజగోపాలరెడ్డి,
కేతువాల్ మహారాజపురం.

జమ్మలమడుగు తాలూకా బలిజసంఘం

జమ్మలమడుగు, ఆగస్టు 18— జమ్మలమడుగు తాలూకా బలిజ (తెలగ) సంఘం శ్రీ నారాపుల వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ ఆరేటి రంగప్ప అధ్యక్షతన సమావేశమయినది శ్రీ ఒ.ఎల్. వి. శేషప్ప ... తాలూకా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు శ్రీ ఆరేటి రంగప్ప, ఉపాధ్యక్షుడు శ్రీ కొండా చెంద్రయ్య, కార్యదర్శి శ్రీ ... సుబ్బయ్య, శ్రీ బొడ్డు ... సుబ్బయ్య, కోశాధికారి శ్రీ పూసేటి పెద్దశేషయ్య.

క్రింది తీర్మానాలను ఆమోదించారు: ఈ అవాంతర సమయంలో బలిజకులజాండు ప్రభుత్వానికి అండగా ఉండాలి. రాయలసీమ శెట్టి బలిజకులస్థులను వెనుకబడిన జాతుల జాబితాలో చేర్చు ఉత్తర్వులుచేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. శెట్టి బలిజలేగాక అన్ని శాఖల బలిజలు కూడా చాలా వెనుకబడి ఉన్నందున "బలిజ" అనే కులంవారిని, సంబంధిత కులాలవారిని, వెనుకబడిన కులాల జాబితాలో చేర్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు.

వినోదిని

ప్రతి జీవి చిరంజీవి కావాలనే ఆకాంక్షిస్తున్నారు.

ఆ ఆశయంతోనే అతను అనేక శోధనలూ, ప్రయోగాలూ చేస్తూ వస్తున్నారు.

యోగమో, జ్ఞానమో, భక్తో, నాయకత్వమో నిర్వికల్ప సమాధియో సాధించాలనే ప్రయత్నంలో మృత్యువును జయించడం అనేది మహాసంకల్పంలో ఒకటి.

జీవితానికి ఆశించిన మృత్యువును నుకున్నా ఆశించిన ఫలం పొందకుండా జీవించాలనే ఆయన లాపత్రయం.

అనేక యోగాదుల ద్వారా ఆయుస్సును పెంపుచేసుకోవచ్చునని అంటూ ఎన్నెన్నో దారులను వెదికిచూస్తున్నారు.

జ్ఞాన స్వరూపులై వివిధ పారద్వం ... చ్చుకున్నవారూ ఉన్నారు. భక్తి ద్వారా మార్కండేయుల వుదాహరణను చూపేవాళ్ళూ ఉన్నారు.

అలాకాక కేవలం మందులూ, మాకులూ ... ద్వారా మృత్యుంజయులుగా వుండాలనే వారూ ఉన్నారు.

అందులో భాగంగానే సంతోషం, ఆహ్లాదం, ఏసీ సర్వం ఇల్లాలుతో ఒకటి చేరకుండా ఉంటకొని శాశ్వత బ్రహ్మానందంగా జీవితం గడిపేవారూ ఉన్నారు.

ఎవాయిలేసేర మనిషి ఎన్ని విధాల ప్రయత్నించినా మృత్యువును జయించటం, ఎటుకూ బసవు ... అతని అధీనం.

* * * *

అతి ప్రాచీన కాలంలో కొందరు చిరంజీవులు ఉన్నట్లు వినుటమైతే జరుగుచున్నది.

ఆంజనేయులూ, అశ్వత్థామా లాంటివారూ ... మార్కండేయుడూ, నారదుడూ అలాంటి వారితోపాటు చిరంజీవులయినట్లు వింటున్నాం.

మరి ఆ పైవారు వచేరి కదా!

ఆ తర్వాత మరి ఆయుర్వృద్ధి ప్రక్రియ ఏమో చెప్పలేము ... కానున్నది. అయినా ఆ యోగులలాగే ఇంకా పరిశోధిస్తున్నవారూ, నానిరో ప్రయోగాలు జరుపుతున్నవారూ, అందులో తలాను కాక పోతే రేపైనా విజయం సిద్ధిస్తుందనేవారూ చాలామంది ఉంటున్నారు.

మరి కలికాలంలో అలా శాశ్వతంగా నిలిచిన వారింకా పుట్టలేదుగానీ, కొంత దీర్ఘాయువులు సన్న వైపులు కనబడుతూనే ఉన్నారు.

* * * *

ఆయుస్సు పోయడం ఎవరికి సాధ్యం అవడం జరుగుతున్నా, అందరూ అలా మృత్యువు నాటి దుమ్ముకోడటమని చూస్తున్నవారే!

వైద్యశాస్త్రంతో అభివృద్ధి సాగిన కొద్దీ, అపారంగా ఉన్న వ్యాధులెన్నిటినో తొలగించుకొని వస్తున్న కొద్దీ, మామూలుగా సగటున జీవిత ప్రమాణం పెరుగుతూ వస్తున్నది. మృత్యువుని దూరంగా ఆపదల్లాన్న ప్రాచీనులే ఆయుస్సు ... సత్యవంతునికి ఆయుస్సు పోసినట్లు వ్రాశారు.

వచ్చిన ముప్పుని తరిమివేసిన మార్కండేయుని ప్రస్తావించుకున్నారు.

మృత్యువుకాక అపమృత్యువు నొకదాన్ని పూర్తిగా పారద్రోలినా చాలుననుకున్నారు.

ఏది మృత్యువు, ఏది అపమృత్యువు ఎలాగూ సర్దుకుంటలేనందుకు అసలు చావునే తరిమివేయాలని యత్నించారనే అనుకోవాలి.

నేడు సోవియట్ యూనియన్, అలాంటి కొన్ని దేశాలలో ఆయుర్దాయం బాగా పెరుగుతున్నదంటున్నారు మరి.

* * * *

బాగా వెనుకబడిన దేశాలలో కూడా చావు చుట్టూ జనాన్ని చావువాత పడవేస్తూవచ్చిన అంటురోగాలూ అవి నిర్మూలితాలవుతున్న కొద్దీ, ఆయుర్దాయం సగటున పెరుగుతూనేవస్తున్నది.

రెండవ ప్రపంచయుద్ధం తర్వాత కొన్ని ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో జీవిత ప్రమాణం 15 నుండి 20 ఏళ్ళకు పైగా పెరిగినట్లు ఐక్యరాజ్య సమితి నివేదిక ఇప్పుడు తెలియజేస్తున్నది.

సిలోనులో క్రితం సగటు ఆయుర్దాయం 46 గా వున్నది ఇప్పుడు 60 కి పెరిగిందని ఆ నివేదిక తెలియజేస్తున్నది.

జపానులో 1954 దాకా 48 ఏళ్ళుకాగా, 1935—1958 నాటికి 67 ఏళ్ళకు ఆయుర్దాయ ప్రమాణం పెరిగినట్లు వారు చెప్పున్నారు.

కాని ఈ సగటు లెక్కగానైనా భారతదేశంలో ఆయుర్దాయం అంతగా పెరగలేదు.

1921—30 దాకా మన దేశంలో సగటు ఆయుస్సు 27 కాగా, 1941—50 నాటికది 32 గా మాత్రమే పెరిగింది.

* * * *

ఒకే అంటురోగాల నిర్మూలనమేకాక, ... మనిషి బ్రతుకు పెరగటం వారి ఆహారంలో పుష్టికర పదార్థాలు విరివిచేయటం, వారి ... ఆరోగ్య ప్రమాణాన్ని పెంచటానికి కావాలి.

ఇప్పుడు పెరిగిన పెరుగుదల అయినా ... సంపన్న దేశాల ఆయుర్దాయం కంటె తక్కువే. కానీ, మిగత ఆసియాదేశాలలోనైనా అది మరింత పెరగవలసి ఉన్నది.

ప్రపంచంలో ప్రపంచంలోనే సగటు ఆయుర్దాయం పెరుగుతున్నట్లే, ఆ లెక్కనే మన వారి ఆయుః ప్రమాణమూ గణనీయంగా పెరుగుతూ రావాలి.

చిరంజీవిత్వం ఇప్పుడు ఆశయమాత్రమే అయినా కనీసం దీర్ఘాయుర్భవ అనే మునివారి ఆశంస, ఆశీస్సు మరి మాటమాత్రం కాకుండా నిజం కావాలి.

ఇచ్చే ఇరవై ఏళ్ళలో ప్రపంచంలోని మనిషి సగటు ఆయుర్దాయం అరవై అయిదు దాటి పెరుగుతుందని ఆ సమితి నివేదిక ఆశిస్తున్నది.

ఆ ప్రమాణాన్ని మనమూ అధిగమించేలా చూసుకోవాలి.

అందుకు ఆరోగ్య విధులూ, ఆహార సదుపాయాలూ, ఆమయ నిర్మూలనలూ బాగా పెంపొందాలి మరి!

శతాయుష్షు ఉండటా కాలం ఊరికే అవుతుందా?

— విశ్వం.

రేడియో

(గురువారం, ఆగస్టు 22)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30;
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

466.4 మీటర్లలో ఉదయం: 6—00 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా. 7—15 వినోద సంగీతం, 7—20 సంగీత శిక్ష., 7—30 లలిత సంగీతం: ఎమ్. లక్ష్మీనరసింహాచారి, 7—40 ద్వారం వెంకటస్వామినాయుడు : ఫిడేలు, 8—00 ఆం. వా. 8—15 విజయవాడనుండి, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 స్త్రీలకు (ఉర్దూ) 1—30 పిల్లలకు: వాద్యచిత్రం: నిలయవిద్వాంసులు, 1—40 హిం. వా. 1—50 తె. వా. 2—10 ఉ. వా. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 చౌక్ మహల్—ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 మరాఠీ శ్రోతలకు 7—45 రాగం, తానం, పల్లవి, (మద్రాస్‌నుండి రిలే), 8—40 వినోద సంగీతం, 8—45 ఆపరేసింగ్, 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 అఖిల భారత నాటక కార్యక్రమం, తరంగాలు, తిమింగిలాలు (మద్రాస్‌నుండి రిలే) 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం:12—10 వీణ: విలయవిద్వాంసులు, 1—00 వయొలిన్: విలయవిద్వాంసులు, 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక సంగీత వార్తలు, సాయంత్రం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జరుగుతున్న సంఘటనలు, సమీక్ష, రాపూరి వెంకట సత్యనారాయణరావు, 8—45 లలిత సంగీతం, 9—25 వినోద సంగీతం, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

367.1 మీటర్లలో ఉదయం: 6—00 శుభోదయం, 6—5 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని : కాశీ కృష్ణాచార్య, జటవిలాయాణ సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా. 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం—కదంబ కార్యక్రమం, 7—30 చల్లపల్లి కృష్ణమూర్తి, 8—00 ఆం. వా. 8—15 దేశభక్తి గేయాలు, 8—30 సుందరంపల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు 12—10 భారతదేశం: జైనాభ్యాసం, 12—20 వాద్యసంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాద్‌నుండి రిలే) 1—00 చల్లపల్లి కృష్ణమూర్తి, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—40 హిం. వా. 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే) 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8—40 లలిత సంగీతం, 9—00 ఆం. వా. 9—25 లలిత సంగీతం, 9—30 అఖిల భారత నాటక కార్యక్రమం, తరంగాలు, తిమింగిలాలు, హిందీనాటకం: విష్ణుప్రభాకర్ (మద్రాస్‌నుండి రిలే) 10—00 ఆం. వా. 10—35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—30 పుదుక్కోట ఆర్. రామనాథన్: వయొలిన్, 6—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 మహిళామండలి—స్త్రీల కార్యక్రమం, 1—00 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం: 5—20 శ్రీ. ఆర్. శివానందంపిళ్లై, వాద్యస్వరం, 8—15 గీతమంజరి, 8—40 వాద్యసంగీతం, 9—00 వి. సులోచన, (9—30 నుండి 10—30 వరకు పార్లమెంట్‌పై గూడా) 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆంగ్లమున వార్తలు, 7—00 తె. వా. 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం. వా. 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6—25 పుదుక్కోట్టై ఆర్. రామనాథన్: వయొలిన్, 7—00 తె.వా. 7—15 పీ. వే. పు, 7—20 వి. సులోచన, 7—45 రాగం, తానం పల్లవి: జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, టి. కె. మూర్తి: మృదంగం, 8—20 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా. 9—20 అఖిల భారత నాటక కార్యక్రమం, తరంగాలు, తిమింగిలాలు (తెలుగు) 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

క్రీడాలోకం

వెస్టు ఇండీస్ ఆధిక్యత

నాట్సుజట్టు ఫాలోఆన్

నాటింగ్‌హామ్ ఆగస్టు 19— వెస్టు ఇండీస్‌తో పోటీలో నాటింగ్‌హామ్ షయరు జట్టు నేడు మూడవ టీ వేళకు 143 పరుగులకు అందరూ 1 వ ఇన్నింగులో అవుటయ్యారు. వెస్టు ఇండీస్ పర్యటకులు తొలి ఇన్నింగులో 314 పరుగులు సాధించి ఉండిన కారణాన వాళ్ళు నాటింగ్‌హామ్ షయరు జట్టే మళ్ళీ రెండవ ఇన్నింగు ఆడవలసినట్లు కోరారు. వెస్టు ఇండీస్‌వారు తొలి ఇన్నింగులో చేసిన 314 పరుగులు బదులు 2 పరుగులకు ఒక వికెటు నష్టపోయిన లేదువాలనుండి ఇన్నింగును సాగిస్తూ నాటింగ్‌హామ్ జట్టు ఆటగాళ్ళు హాల్ సోబర్సుల బౌలింగును ఎదుర్కొనటానికి చాలా శ్రమపడ్డారు.

హాలుని హాల్‌ను ఎదుర్కొని ఒక బౌండరీని, కార్లస్టన్ ఫోర్సు సోబర్సును ఎదుర్కొని ఒక బౌండరీని సంపాదించడంతప్ప మిగతా సమయంలో ఉభయ ఆటగాళ్ళ బౌలింగును సాహసంగా ఎదుర్కొనలేకపోయారు. ఫోర్సు దాదాపు ఒక గంటసేపు తన వికెటును రక్షించుకొంటూ ఆడి 9 పరుగులు మాత్రమే సాధించి హాల్ చేతిలో యల్. బి. డబ్ల్యూ అయినాడు.

స్కోర్సు: వెస్టు ఇండీస్‌జట్టు 1 వ ఇన్నింగు 314.
నాటింగ్‌హామ్‌షయరు. 143.

దులీప్ ట్రోఫీ పోటీలు

ఐహుశా తేదీలు మార్పవచ్చు

బొంబాయి, ఆగస్టు 19— రాబోవు సంవత్సరం జనవరి 1 వ తేదీ ఎం. సి. సి. జట్టు భారతదేశానికి వచ్చేసే ముందుగా దులీప్ ట్రోఫీ పోటీలు పూర్తి అయిపోయే విధంగా పోటీల కార్యక్రమంలో మార్పు జరుగవచ్చుని యిక్కడి అధికార రీత్యా సూచనలు తెలిశాయి.

పై పోటీలలో యీ రీతిగా ఎం. సి. సి. పర్యటన ప్రారంభానికి ముందుగానే పూర్తి అయితే ఆ పోటీలలో ప్రజ్ఞను కనబరచిన వారిని టెస్టు పోటీలకు ఎన్నుకోటానికి అవకాశాలు కొత్త కమిటీకి కలుగవచ్చునని అభిప్రాయమై ఉన్నది.

బెంగుళూరు క్రికెటర్లకు షీల్డు

బెంగుళూరు, ఆగస్టు 19—బెంగుళూరు క్రికెట్టుజట్టు యిక్కడి సెంట్రల్ కాలేజి గ్రౌండులో యీ ఉదయం ఇండియన్ టెలిఫోన్ జట్టును 156 పరుగుల తేడాతో ఓడించి వై. యస్. రామస్వామి స్మారక క్రికెట్ షీల్డును వరుసగా వాళ్ళవ సంవత్సరం గెలుచుకున్నారు.

బెంగుళూరు క్రికెట్ జట్టు 160 మళ్ళీ 188.

ఐ. టి. ఐ. జట్టు 97 మళ్ళీ 106 (శమన్న 84, వి. సుబ్రహ్మణ్యం 29, కే. ఆర్. నారాయణ్ 16, భాస్కరరావు 63 పరుగులకు 7 దొరవన్ 27 పరుగులకు 2 వికెట్లు).

మెక్సికోపై అమెరికా గెలుపు

లాస్ ఏంజెలిస్, ఆగస్టు 19—అమెరికా డేవిస్‌కప్‌జట్టు అమెరికన్ మండలం సెమీ ఫైనల్సులో యిక్కడ మెక్సికోపై 4—1 పోటీతో ఆదివారం విజయం సాధించి నిరుడు తమకు సంభవించిన పరాజయానికి కసితీర్చుకుంది.

రాల్‌స్టన్, రాఫెల్ ఒసూనాను 6—1, 6—3, 7—5 తో ఓడించగా చక్ మెకిన్లే పాంఛోస్ను 6—4, 6—4,4—6, 6—3 తో గెలిచాడు.

లాల్ జట్టు ముందంజ

అమెరికా టెన్నిస్

బ్రూక్లిన్, ఆగస్టు 19—ప్రేమ్‌జిత్‌లాల్ (భారత్) డాన్ సాండర్లిన్ (కాలిఫోర్నియా) అమెరికన్ టెన్నిస్ డబుల్సు తొలి వరుస పోటీలో అమెరికన్ ఆటగాళ్ళు జాకీకూపర్ మార్టిన్‌స్క్వాడ్లను 6—2,6—3, 6—2 తో ఓడించారు.

బాడ్‌ఎడ్లఫ్‌సెన్ జట్టు రోజర్ వెగాన్ వారన్ విల్లర్ జట్టును 6—0, 6—2,6—0 తో సులభంగా గెలిచారు.

లుండ్ క్విస్టుకు సింగిల్సు బిరుదు

స్టాక్‌హోమ్, ఆగస్టు 19— జాన్ ఎరిక్ లుండ్ క్విస్ట్ యిక్కడ స్వీడిష్ సింగిల్సు ఫైనల్సులో జాన్ ఆండర్సు స్టారాగ్రెన్‌ను 6—0,6—3 ఓడించి బిరుదును గెలుచుకున్నాడు.

స్త్రీల సింగిల్సు బిరుదును ఉల్లాసాండవ్ గుడ్రన్ రోసీన్‌ను 6—1, 7—5 తో ఓడించి గెలుచుకుంది.

ఖన్నా జంక్షన్‌లో రైలు ప్రమాదం

భోర్దావెన్, ఆగస్టు 20—ఉత్తర రైల్వే ప్రాంతంలోని ఖన్నా జంక్షన్‌లో ఒక గూడ్సుబండి పట్టాలు తప్పి ఎదురుగా ప్రయాణంచేస్తున్న మరొక గూడ్సుబండికి ఢీ కొని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాద ఫలితంగా పట్టాలు తప్పిన గూడ్సుబండి డ్రైవరు మరణించాడు.

ఈ బండి డ్రైవరు క్రిందికి దూకివేశాడనీ, ఈ కారణంగా ఇంజను గుద్దుకొని మధ్యపడి చనిపోయాడని రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ ఇంజనులోని మరొకవ్యక్తి ఏలాటి గాయాలు లేకుండా తప్పుకున్నాడు.

ఈ ప్రమాద ఫలితంగా పై రైలువర్గాన్ని నిలిపివేసి మరొక మార్గం కుండా రైలుబండ్లు ప్రయాణం చేస్తున్నవి



బొంబాయి శాంతాక్రుజ్ విమానాశ్రయంవద్ద శుక్రవారం సాయంత్రం జెకోస్లోవాకియా విమానం ఒకటి దగ్ధమైనది. ఎంత ప్రయత్నించేసినా మంటలు తగ్గలేదు. చివరకు మిగిలిన విమానం భాగాలు....

అభ్యుదయ నిరోధకులను మంత్రివర్గంనుండి తొలగించాలి

లోక్‌సభలో విశ్వాసరాహిత్య ప్రతిపాదనపై కమ్యూనిస్టు నాయకుడు ముఖర్జీ సూచన

ఢిల్లీ, ఆగస్టు 20— "అభ్యుదయ నిరోధకులైన , ఆర్థిక ఆహార వ్యవసాయ మంత్రుల వంటి మంత్రులను కేంద్ర మంత్రి మండలి నుండి తొలగించి ప్రధాని నెహ్రూ తన మంత్రి మండలిని పునర్నిర్మించాలి" అని నిన్న లోక్‌సభలో విశ్వాసరాహిత్య ప్రతిపాదనపై మాట్లాడుతూ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రధాని నెహ్రూకు సూచించారు.

ప్రభుత్వంలో కుడిపక్షంవైపుకు మొగ్గు ఎక్కువ కనిపిస్తున్నదనీ, ప్రధాని నెహ్రూ వెంటనే దానిని ఆపివేసి, తన తాటస్థ్య విధానాన్ని నిక్కచ్చిగా అవలంబించవలెననీ శ్రీ ముఖర్జీ సూచించారు.

"వాయిస్ ఆవ్ అమెరికా'తో చేసుకొన్న ఒప్పందం, చాలా అవకతవకగా ఉన్నదనీ, పరిస్థితులను మనం వెంటనే చక్కబరచుకోకపోతే, మనదేశ ప్రతిష్ఠ మట్టిపాలు కాగలదనీ, ముఖ్యంగా ఆఫ్రికా ఆసియా ఖండాలలోని మిత్రదేశాలు, సోవియట్ యూనియన్ వంటి సోషలిస్టు దేశాలలో మనకు అప్రతిష్ఠ వస్తుందని ముఖర్జీ హెచ్చరించారు.

గత నవంబరులో అంతటి విషమ పరిసితులు దేశం ఎదుర్కొన్నాక తర్వాత ఇంత త్వరలో ప్రభుత్వ అసమర్థతవల్ల గర్హించిన నిన్నట్లో ఈ ప్రభుత్వం తన లక్ష్యాలను నిర్వహించే సమర్థం కాదు కనుక తొలగిపోవాలని మన ప్రజలు చాలామంది ఆందోళన చేసేస్థితి ఏర్పడటం నిజంగా విషాదకరం అని శ్రీ ముఖర్జీ అన్నారు.

"తనకు సంఖ్యాబలం ఉన్నదన్న అహంకారంతో ఈ ప్రభుత్వం తన భద్రతకేమీ భంగపాటు లేదనుకొని, సభవారి అభిప్రాయాలను నిర్లక్ష్యం చేసేటట్లయితే అది ప్రభుత్వానికే ప్రమాదకరం కాగలదు" అని హెచ్చరించారు.

శ్రీ కృపలాని ప్రతిపాదనతో తమకు సంబంధంలేదని విదిలించివేసుకొంటూ, "కృపలానివలె ప్రస్తుతం ఉన్న మంత్రి మండలి మూకుమ్మడిగా పోవాలని మేము అనటంలేదు. ప్రధాని నెహ్రూ ప్రతిప క్షులను తొలగించి తన మంత్రివర్గాన్ని తిరిగి ఏర్పరచుకోవాలని మేము కోరుతున్నాము. ప్రతిపక్షులంటే ఆర్థిక, ఆహార, వ్యవసాయ శాఖ మంత్రులు అగ్రస్థానం వహిస్తారని వేరే చెప్పనక్కరలేదు. ప్రభుత్వం సోషలిస్టు సంఘ నిర్మాణం వంటి ప్రాతిపదికమైన జాతీయ విధానాలను నిజాయితీతో అమలు పరచాలి" అని సూచించారు.

అమెరికా బ్రిటన్‌లతో కలిసి ఏర్పాటు చేసుకొన్న సంయుక్త వైమానిక శిక్షణ విషయంలో నిన్న ప్రధాని ప్రకటనను ఇంకా తాము పరిశీలించవలసి ఉన్నదని చెప్తూ, అయినా ఇవి బ్రిటన్, అమెరికాలకు భారతదేశంలో సైనికస్థావరాలు ఏర్పరచేందుకు తోడ్పడతాయేమోనని తమ పార్టీ భయపడుతున్నదని ముఖర్జీ చెప్పారు.

ఆర్థిక, ఆహారశాఖల మంత్రుల విధానాలను విమర్శిస్తూ, ఆర్థికమంత్రి కృషిఅంతా, విఫల విధాన మహా పురాణంగా తయారయిందన్నారు.

శ్రీ మొరార్జీదేశాయ్ అంటే వ్యక్తిగతంగా తనకు చాలా యిష్టమైనా, శ్రీ దేశాయ్ సోషలిస్టు సంఘ నిర్మాణానికై కృషిచేసే వ్యక్తులకు చెందినవారు కాదని ఖండించారు.

శ్రీ పాటిల్ ఆహార ధాన్యాల విషయంలో ప్రభుత్వ వ్యాపారాన్ని దగ్గపటలంచేసి వదిలారనీ, దేశంలో ఆహార వ్యవసాయ పరిస్థితులపై ఆహారమైన సంతృప్తి మాత్రం వెల్లడిస్తూ శ్రీ పాటిల్ ఏపనీ చేయకుండా అసమర్థులై కూర్చోటానికి ప్రబల విఘ్నంగా కనిపిస్తారనీ వర్ణించారు.

దొంగ బంగారం రవాణాను అరికట్టాలనీ దేశ విదేశ మారక పరిస్థితులను బాగు చెయ్యాలనీ కోరారు.

జీవిత భీమాసంస్థ నిధులను ప్రభుత్వం వ్యాపార జూదంలో పెద్దలకు పెట్టుబడిగా వినియోగిస్తూ, చట్టా వ్యాపారం సమస్థితికి రావాలంటూ వారు చెప్పే పాఠాలకు చెవియొగ్గే వారితో లాలూచీ అయి ప్రవర్తిస్తున్నదని ముఖర్జీ విమర్శించారు. విదేశీ మారక కంపెనీలను బ్యాంకులను, ఎగుమతి దిగుమతి వ్యాపారాలను జాతీయం చేయవలసిందిపోయి, ఆర్థిక మంత్రి పేదవారిపై మోయరాని బరువులను పన్నుల రూపంలో విధిస్తున్నారని ముఖర్జీ విమర్శించారు.

భారతదేశంలో అమెరికా రాజకీయవేత్తల ప్రభావం చాల ఎక్కువగా ఉన్నదనీ, పి. ఎల్. 480 నిధులనుండి కోట్లకుకోట్లు ఇక్కడ ఖర్చు పెట్టేందుకు వారికి అనువుగా ఉన్నవని అన్నారు.

కాంగ్రెసు సభ్యుల జవాబు

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. పి. జైన్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ, ఆచార్య కృపలానీ ప్రతిపాదన ఈ సభలో నెగ్గే అవకాశం అవగింజంతైనా లేకపోవటం తనకు సంతోషకరంగా ఉన్నదనీ, కాని ఏ వైపరీత్యంవల్లనైనా ఈ ప్రతిపాదన నెగ్గితే ఇకదేశంలో అరాచకమే ఫలితం కాగలదనీ అన్నారు.

"కేవలం కాంగ్రెసు నాయకులు కాంగ్రెసు సంస్థలపై పగదీర్చుకోటానికి ప్రయత్నమే అవుతుంది. ఇది భారతమాత విగ్రహాన్ని ముక్కలుముక్కలుచేసే ప్రయత్నం మాత్రమే" అని జైన్ విమర్శించటంతో కాంగ్రెసు సభ్యులు హర్షధ్వానాలు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితి ఏమీ బాగుపడలేదన్న ఆచార్య కృపలానీ వాదాన్ని ఖండిస్తూ, గత పన్నెండేళ్ళుగా పంచవర్ష ప్రణాళికలను సాగిస్తూ అపారమైన ఫలితాలను సాధించామని మాజీ ఆహార మంత్రి శ్రీ జైన్ ప్రభుత్వాన్ని సమర్థించారు. తాటస్థ్యవిధానం, తమకు మతంవంటి విధాయకమైన సిద్ధాంతం అని సమర్థించారు.

ఆచార్య కృపలానీ తనకు మహాత్మాగాంధీ బోధించిన సిద్ధాంతాలను మరిచి పోయారన్ని సేట్ గోవిందదాస్ విమర్శించారు. "పగ, కక్ష వదలవలసిందని మహాత్మాగాంధీ బోధించారు. కాని ఆచార్య కృపలానీ నేడు మూర్తి కట్టిన పగస్వరూపం వలె ఉన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం పోతే, ప్రతిపక్షాలన్నీ కలిసినా ఒక్కరోజైనా పరిపాలన సాగించలేవు అని సేట్ గోవిందదాస్ సవాల్ చేశారు. "మనం ఒక సంగతి స్పష్టంగా గుర్తు ఉంచుకోవాలి. నెహ్రూకన్నా శ్రేష్ఠుడైన నాయకుడు నేడు మనకు లభించడు. దేశ పరిపాలన నిర్వహించేందుకు కాంగ్రెసుకన్నా మంచి పార్టీ మనకు ఈనాడు లేదు."

శ్రీ మసాని ఉపన్యాసం

ఆచార్య కృపలానీ విశ్వాసరాహిత్య ప్రతిపాదనను బలపరుస్తూ శ్రీ మసాని (స్వతంత్ర) ఇలా అన్నారు:

నేడు దేశంలో చాలా అసంతృప్తి ప్రబలి ఉన్నది. ప్రజలు ఇంక ఇంతకంటే సహించే స్థితి దాటిపోయిన దనుకొంటున్నారు. దుష్పరిపాలన ప్రభుత్వంలో అవినీతి—ఇవే ఈ పరిస్థితిని కల్పించాయి.

సోషలిజం దిక్కుగా దేశాన్ని నడిపించటంలో నాకు కాంగ్రెసు వారితో ఎట్టి విభేదంలేదు. అయితే సోషలిజం అంటే, సౌభాగ్యం,స్వాతంత్ర్యం, సర్వ సమత్వంఅన్న ఆదర్శ అయితే మాత్రమే నేను నాటికి నూరుపాళ్ళు కాంగ్రెసుతో ఏకీభవిస్తున్నాను. కాని ప్రభుత్వం ప్రజలకు ఆదర్శంగా చూపిన లక్ష్యాలను నెరవేర్చి సాధించలేకపోయింది. పన్నుకారులైతు పరిస్థితి ఏమాత్రం బాగుపడలేదు. మధ్య తరగతులవారు ఒకవైపు ఆకాశమంటుతున్న ధరలు, మరొకవైపు ఆట్లే పెరిగిపోతున్న పన్నుల మధ్య పిప్పి పిప్పిగా నలిగిపోతున్నారు.

ఇక స్వాతంత్ర్యం వచ్చాక బాగుపడిన వర్గం ఒకే ఒకటి కనబడుతున్నది. ప్రభుత్వాధికారాలలో ఉన్నరాజకీయ నాయకులు, పెద్ద పెద్ద ఉద్యోగులు, రాజకీయ నాయకులతో చేయీ చేయీ కలిపిన పెద్ద వర్తకులు, ఈ వర్గం ఒక్కటే అమితంగా తనస్థితిని బాగు చేసుకోటం మాత్రమే కనబడుతున్నది" అని శ్రీ మసాని విమర్శించారు.

బొంబాయి సమ్మెలో దేశ రక్షణ చట్టాన్ని పనివారిపై ప్రయోగించటం సిగ్గుచేటని శ్రీ మసాని ఆక్షేపించారు.

పంచవర్ష ప్రణాళికలు నిర్మించినవారు ప్రజలు, ఆ ప్రణాళిక నిర్వహణలో పాల్గొనవలసినఅవసరాన్ని మరచిపోయారని విమర్శించారు. వ్యాపారంలో ప్రభుత్వరంగం వ్యవహరిస్తున్న తీరును విమర్శిస్తూ, ప్రజల మేలుకు విరుద్ధంగా దీనిని ప్రజపై రుద్దుతున్నారన్నారు.

తమపార్టీ మిశ్రమ ఆర్థిక విధానం కావాలని కోరుతున్నదనీ, స్వేచ్ఛా వ్యాపారంలో సమానావకాశాలు గల పోటీలో, కొనుగోలుదారు తనకు ఏమికావాలో నిర్ణయించుకొనే అవకాశం ఉండాలంటున్నదనీ వివరించారు. ప్రభుత్వం సత్వర ఫలితాలు కోరదలిచే వ్యవసాయం,రవాణా, ఇత్యాదులపై డబ్బు ఖర్చు పెట్టడం తగునుగాని ఉక్కు కర్మాగారాల నిర్మాణం తను చేపట్టరాదని మసాని విమర్శించారు.

స్వర్ణ నియంత్రణచట్టం అర్థంలేని ప్రతిపచట్టం అని వర్ణించి దీనివలన ప్రభుత్వం ఎంతోమంది స్వర్ణకారులకు వృత్తి లేకుండా చేసినదని అన్నారు.

ప్రభుత్వం అవలంబిస్తున్న తాటస్థ్య విధానం, కేవలం కమ్యూనిజాన్ని ప్రీతి పరచటానికి ప్రభుత్వం వాడుతున్న ముసుగు మాత్రమే అని విమర్శించారు. కమ్యూనిస్టులు వారి అనుయాయులు విమర్శించినంతమాత్రాన వాయిస్ ఆవ్ అమెరికాతో భారత ప్రభుత్వం చేసుకొన్న ఒడంబడిక మార్చుకొ రాదన్నారు. ఈమాట తప్పితే ఇక మనమాటలకు ప్రపంచం విలువ ఏమిస్తుందని ప్రశ్నించారు.

ఈశాన్య ప్రాంతంలో కొండ ప్రజల దాడి

లోక్‌సభలో వివరణ

ఢిల్లీ, ఆగస్టు 20—కామెంగ్ సరిహద్దు డివిజన్ ఈశాన్య ప్రాంతంలోని వయోంగ్‌లేజా వద్ద గత మే నెల 31 తేదీ కొండ జాతులవారు ఆయుధాలతో దాడిచేసి బలవంతంగా ఈశాన్య సరిహద్దు ఉద్యోగులు 12 మందిని బంధించినట్లు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ నిన్న లోక్‌సభలో శ్రీ పి. సి. బారువా మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

ఆ సంఘటన జరిగిన వెంటనే అప్పట పరిపాలనాధికారం మళ్ళీ నెలకొల్పినట్లు, దాడి సందర్భంలో కొండజాతివారు చేజిక్కించుకున్న 32 ఆయుధాలను మందుగుండును 2 నెలల్లోగా తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ముఖ్యనేరస్థులు 41 మందిలో ప్రతి ఒక్కరిని గుర్తించి అరెస్టుచేసినట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజల సహాయంతో ఈ పని జరిగింది.

ఈ సంఘటనలు కేవలం స్థానిక కారణాలతో జరిగినట్లు, చైనా వారి ప్రమేయం లేదని రుజువు అయిందని శ్రీ దినేశ్‌సింగ్ అన్నారు.

వెంటనే గోవాలో మద్యనిషేధం ఉండదు

ఢిల్లీ, ఆగస్టు 20—తక్షణ భవిష్యత్తులో గోవాలో మద్యనిషేధం ప్రవేశపెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని ప్రధాని నెహ్రూ నిన్న లోక్‌సభలో వ్రాతమూలకంగా సమాధానం ఇచ్చారు. ఇది గోవా ప్రజలకు యిచ్చిన హామీలకు అనుగుణంగా ఉంటుందని అన్నారు.

మరొక ప్రశ్నకు కూడా ప్రధానమంత్రి వ్రాతమూలకంగా సమాధానమిస్తూ, 1963లో స్పెయిన్ నుండి కొద్దిగా యూరేనియం ఖనిజం దిగుమతి అవుతుందని పేర్కొన్నారు.

యూరేనియం ఆసరాలు మనం నెలకొల్ప దలచిన అణువిద్యుత్ కేంద్రాల పంక్యానికై ఆధారపడి ఉంటుందని కూడా వివరించారు.

పత్రికామండలి నియామకం బిల్లు

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ప్రవేశ పెట్టరు

హైదరాబాద్, ఆగస్టు 19—పత్రికామండలిని రూపొందించడానికి సంబంధించిన బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశం చర్చనీయాంశాలనుంచి ఉపసంహరించినట్లు సమాచార ఆకాశవాణి శాఖామంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి నిన్న ఇక్కడ తెలియజేశారు. కొన్ని సాంకేతికమైన చిక్కుల వల్ల ఇలా చేసినట్లు వారు చెప్పారు.

ఇక్కడ ఒక పత్రికా సంఘం తన గౌరవార్థం చేసిన విందులో ఆయన పై విషయం చెప్పారు. మహారాష్ట్ర మాజీ గవర్నరు శ్రీ శ్రీప్రకాశ కూడా ఈ విందుకు హాజరైనారు.

పత్రికా మండలి అధ్యక్షుని ఎంపికలో తాము జోక్యం చేసుకోకుండా త్రిసభ్య సంఘం సభ్యులు (ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ సభాపతి, రాజ్యసభాధ్యక్షుడు) నిరాకరించడం వల్ల బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశం చర్చనీయాంశాలనుంచి ఉపసంహరించవలసి వచ్చిందని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

పత్రికా మండలిలో 20 మంది సభ్యులుంటారు. దీనిని త్వరగా రూపొందించడానికి ఇతర చర్యలను ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, ఆమోదయోగ్యమైన పత్రికా రచయితల అభిప్రాయాలను తాను తెలుసుకో గోరుతున్నాననీ శ్రీ రెడ్డి చెప్పారు.

పత్రికల స్వాతంత్ర్యానికి భంగం కలగకుండా పత్రికల నైతిక ప్రమాణాలు ఉన్నతంగా ఉండేటట్లు చూస్తూ, వాటి అభివృద్ధిని క్రమబద్ధం చేసే ఉద్దేశంతో ఈ మండలిని రూపొందిస్తున్నట్లు వారు చెప్పారు.

ఈ మండలి చట్టబద్ధమైనది. బ్రిటన్‌లోని పత్రికా మండలి చట్టబద్ధమైనదికాదనీ, కేవలం స్వచ్ఛంద సంస్థ అనీ అది సంతృప్తికరంగా పనిచేయడం లేదని శ్రీ రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

చిన్నవార్తా పత్రికలలో ప్రకటనల విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ, దేశీయ భాషా పత్రికలను ప్రోత్సహించడం ప్రభుత్వ విధానమని జిల్లాస్థాయి పత్రికలను ప్రోత్సహించడం జరుగుతుందని వారు చెప్పారు. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రకటనలను, ఇతర ప్రకటనలను దేశీయ భాషా పత్రికలకు ఎక్కువగా యివ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినట్లు కూడా శ్రీ రెడ్డి చెప్పారు.

పత్రికా మండలి అధ్యక్షుడుగా విశ్రాంత న్యాయమూర్తిని నియమించాలని పత్రికా సంఘం సూచించిందనీ, కానీ న్యాయశాఖకు చెందిన వారెవైనా కాకపోయినా అనుభవజ్ఞుడయిన అధికారిని ఒకరిని ఆ స్థానంలో నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ ఆయన తెలియజేశారు.

భారత యుద్ధ ఖైదీలకు చైనా సిద్ధాంత బోధన

లోక్‌సభలో రక్షణమంత్రి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 20—చైనావారి నిర్బంధంలో ఉండిన సమయంలో జరిగిన సిద్ధాంత బోధనకు లొంగినట్లు తెలిసిన భారత యుద్ధ ఖైదీలను ప్రత్యేకంగా ఉంచడానికి, లేద అవసరమైన ఎడల ఉద్యోగంనుండి తొలగించడానికి చర్యలు తీసుకుంటారని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న లోక్‌సభ ప్రశ్నోత్తర సమయంలో చెప్పారు.

సిద్ధాంత బోధన ద్వారా మనసు మార్చేందుకు చైనావారు చేసిన ప్రయత్నం మొత్తంమీద భారత యుద్ధ ఖైదీలలో ఎక్కువగా పని చేయలేదని కూడా శ్రీ చవాన్ వివరించారు.

సిద్ధాంత బోధన సందర్భంగా తమలో కొందరినట్లు దురుసుగా ప్రవర్తించినట్లు తిరిగి వచ్చిన భారత యుద్ధ ఖైదీల వద్దనుండి ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు.

29 మంది భారత సైనికోద్యోగులను చైనాలోని వివిధ నగరాల వెంబడి తిప్పడం జెనీవా ఒప్పందానికి విరుద్ధమనీ, చైనా ప్రభుత్వ చర్యకు భారత ప్రభుత్వం అసమ్మతి తెలియచేసినట్లు వివరించారు.

చైనావారు 66 గురు సైనికోద్యోగులను 3321 ఇతర సైనికులను, అస్సాం రైఫిల్స్ దళం, రిజర్వు ఇంజనీర్ దళం మొదలగు సంస్థలకు చెందిన 355 మందిని అప్పగించినట్లు శ్రీ చవాన్ అంతకుముందు చెప్పారు.

చైనా ప్రభుత్వం చెబుతున్న ప్రకారం ప్రస్తుతం వారి నిర్బంధంలో భారత సిబ్బంది ఎవ్వరూ లేరు. కాని ఇంకా కొన్ని వందలమంది లెక్కకు రావటం లేదని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

ఆయుధ పరికరాల ఉత్పత్తి

ఒక సభ్యుడి ప్రశ్నకు రక్షణమంత్రి వ్రాతమూలకంగా సమాధానమిస్తూ, ఆయుధ పరికరాల ఉత్పత్తి పెంపుదలకు ప్రాథమిక అవసరమైన కొత్త ఆయుధ సామగ్రి ఉత్పత్తికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రక్షణ కార్యక్రమం క్రింద 6 కొత్త కర్మాగారాల స్థాపనకు పథకాలు తయారు చేసినట్లు కూడా చెప్పారు.

1963—64 సంవత్సరంలో ఆయుధ కర్మాగారాలలో రూ. 100 కోట్లు విలువగల రక్షణ సామగ్రి ఉత్పత్తి చేయాలని పథకం వేసుకున్నట్లు వెల్లడించారు. అనగా 1961—62 సంవత్సరంకన్నా ఈ ఉత్పత్తి రెండురెట్లు అవుతుంది.

ప్రస్తుతం 20 రక్షణ కర్మాగారాలు ఆయుధాలు మందుగుండు ఉత్పత్తి చేస్తున్నవని రక్షణ ఉత్పత్తి వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య చెప్పారు.

బ్రిటిష్ విమానాలతో ఇబ్బంది

బ్రిటన్‌లో తయారుచేసిన విమానాలు కొన్ని విడిభాగాల కొరతమూలంగా అడపా దడపా తాత్కాలికంగా నిరుపయోగమైనట్లు రక్షణ మంత్రి లోక్‌సభలో ధృవపరిచారు.

కొంతవరకు విడిభాగాల సరఫరా పరిస్థితి ఇప్పుడు మెరుగు అయిందని అన్నారు.

అక్టోబరు 1962లో మూడు సైనిక విభాగాల నుండి 164 మంది ఉద్యోగులను ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్సు హాంగ్‌కాంగ్, జపాన్ మలయా బ్రిటన్ అమెరికా రష్యా పశ్చిమ జర్మనీకి పంపినట్లు రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవన్ చెప్పారు.

మరొక ప్రశ్నకు ఉపమంత్రి సమాధానమిస్తూ మిత్రరాజ్యాల నుండి లభించిన ఆయుధాలు—సామగ్రి ఉపయోగంలో భారత సిబ్బందికి శిక్షణ తరగతులకు ఏర్పాట్లుచేసినట్లు పేర్కొన్నారు.

బీహారు రాగిగని ప్రమాదంలో ముగ్గురి మృతి

చైబాసా, ఆగస్టు 20—ఇక్కడికి అరవై మైళ్ళదూరంలో ఉన్న ముసాబానీ వద్ద బ్రిటిష్ ఆధిపత్యంలో ఉన్న రాగిగనులలో గత ఆదివారం నాడు గనిలోపలి మట్టిపెళ్ళ విరిగి కూలటంతో ముగ్గురు గనిపనివారు మట్టిక్రింద కూరుకుని పోయి, వెంటనే మట్టి త్రవ్వి తీసేలోపలే చనిపోయారు. మరి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 2..

వెండి 1 కిలోగ్రాము	రూ. 235—00
బిల్లర ధర 10 గ్రాములు	రూ. 2—40

మానెదరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల అస్తా

కేపని పంట	రూ. 78—00
బోల్డు	రూ. 79—00
మేలు రకం	రూ. 81—00

వేరుసెనగ నూనె ఒక క్వింటాల్

రూ. దామువద్ద మంకం తోవహారకి	రూ. 187—00
1964 జనవరి వాయిదా	రూ. 177—00

(వాముకం)

ఆముదం బజారు రేటు, తిరువత్తూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ బిల్లర ధర రూ. 148—00

నూనె కమలము పాండిమార్కు

16-6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06

కిలోగ్రాముల డబ్బా పప్పునూనె

ఎస్. ఎస్.	రూ. 49—00
రాజా, అరోప్	రూ. 47—75
3 పెనగపిట్టు 72 కిలోగ్రాముల అస్తా స్పెషల్ రకం	రూ. 31—50

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 20—

వెండి శెక ఒక కిలోగ్రాము	రూ. 231—50
ఆముదాలు జూన్	—
సెప్టెంబరు	158—75
మార్చి 1964	—
వేరుసెనగ ఎక్స్‌పెల్లర్ రకం జనవరి	385—00
వేరుసెనగ జూలై	—
జనవరి 1964	220—50
వేరుసెనగ నూనె రెడీ	19—60
అవిశగింజలు సెప్టెంబరు	37—44
మార్చి 1964	—
పత్తి గింజలు	96—25
వేరుసెనగ రెడీ	49—00
అవిశగింజలు రెడీ	37—37
అవిశనూనె రెడీ	15—35
ఆముదాలు రెడీ	31—50
బర్లీ పత్తి, ఆగస్టు	725—00
మార్చి	702—50

న్యూయార్క్ పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్క్, ఆగస్టు 19—

నేటి ప్రారంభ ధర	34—43
నేటి ముగింపు ధర	34—45

17-వ రాజ్యాంగ సవరణ బిల్లు

కాంగ్రెస్‌పక్ష ఉపసంఘ నిర్ణయాలు

ఢిల్లీ, ఆగస్టు 20—17—వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సంఘ పరిశీలనకు పంపే నిమిత్తం ఏర్పాటు చేయాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ శ్రీ సత్యనారాయణసిన్హాను అభ్యర్థించవడానికి సవరణ బిల్లుపై పార్లమెంటు కాంగ్రెసు పక్ష ఉపసంఘం నిన్న నిశ్చయించింది.

సవరణ బిల్లులోని నిబంధనలు గురించి ఉపసంఘానికి సందేహాతీతంగా వివరించే నిమిత్తం ఆహార—వ్యవసాయశాఖ, న్యాయశాఖ ప్రతినిధులను ఆహ్వానించాలని కూడా నిర్ణయించారు.

'ఎస్టేటు' నిర్వచనంలో మార్పుకు అభిప్రాయాన్ని ఒక రాష్ట్రంలో ఈ వ్యవహారంలో సుప్రీం కోర్టు నిర్ణయాలను, వివిధ రాష్ట్రాల బిల్లుల్లో 'ఎస్టేటు' అనే పదానికి చెప్పిన నిర్వచనాన్ని న్యాయశాఖ నుండి తెప్పించాలని ఉపసంఘం నిశ్చయించింది.



గ్లూకోవిటా
మీకు శక్తినిచ్చే పుష్టికరమైన పానీయము
ప్రతి రోజూ తీసుకోనండి

గ్లూకోవిటా డి విటమినుచేర్చిన పరిశుద్ధమైన గ్లూకోస్ పొడి. ఇది మీకు సత్వరం అధిక శక్తిని ఇస్తుంది. గ్లూకోవిటా నిత్యం తీసుకొంటే ఎముకలు, నరాలు, కండరాలకు మరింత సత్తువ సమకూరుస్తుంది.

కార్న్ ప్రాడక్ట్స్ కో. (ఇండియా) ప్రైవేట్ లి.



కోహినూర్
డ్రాయింగ్ పెన్సిళ్ళు
ఆర్టిస్టులు, ఆర్కిటెక్టులు, ఇంజనీర్లు
ఏరి కోరుకునేవి
ఇప్పుడు
వి. పెరుమాళ్ చెట్టి
డ్రాయింగ్ పెన్సిళ్ళుగ
అన్ని డిగ్రీలలోను లభిస్తున్నవి.
ఇంగ్లండు దేశపు
కోహినూర్
పెన్సిళ్ళు తయారుచేసే
ఎల్. & సి. హార్ట్‌మత్
(గ్రేట్ బ్రిటన్) లిమిటెడ్‌వారి
సాంకేతిక సహాచర్యంతో
మాచే తయారు చేయబడుచున్నవి.
మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ,
3, స్ప్రింగర్స్ వీధి, మద్రాసు-1
ARUNA

నిర్బంధ డిపాజిట్లు తీసికొనబడును

నిర్బంధ డిపాజిట్లు తీసికొని ఎక్కౌంట్లను నిర్వహించటానికి ఇండియన్ బ్యాంకు కేంద్ర ప్రభుత్వంచే అధికారపరచబడినదని మేము సంతోషపూర్వకముగ ప్రకటిస్తున్నాము, యజమానుల దృష్టికి తెస్తున్నాము.

నిర్బంధ డిపాజిట్లు మా హెడ్డాఫీసునందు, మద్రాసులోని 24 బ్రాంచీలందు. భారత్ యూనియన్‌లో ఉన్న మా 141 బ్రాంచీలలో ఏ బ్రాంచినందైన తీసికొనబడును.

వివరాలకు మీ సమీపంలో ఉన్న ఇండియన్ బ్యాంకు ఏజంటును ఎవరినైన నేడే కలుసుకొనండి. వారు మీకు సహాయపడటానికి సర్వదా సంసిద్ధులు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.
హెడ్డాఫీసు, ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్, మద్రాసు-1.
కార్యదర్శి: G. S. సుందరం.
ఇండియా అంతటను బ్రాంచీలు ఉన్నవి

అనాసిన్
తలనొప్పులు · జలుబులు · జ్వరము
ఇన్‌ఫ్లూయంజా · వొళ్లునొప్పులకు
చాలా మంచిది
ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును

Registered User: GEOFFREY MANNERS & CO. LTD. ● 2 బిళ్లల ధర 13 న.పై. మాత్రమే
T. 31 TEL

పరమానందము

గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి తొణికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!

అసలైన గొల్లభామ డబ్బాలకే మూతమీద ఎంబాస్ ముద్ర ఉంటుంది.



గమనిక: డబ్బా మూతను పూర్తిగా తీయండి. లోపల పాలను గాజు జాడీ లోకో గిన్నె లోకో వంపండి.



గొల్లభామ మార్కు
పూర్తి మీగడగల తియ్యని గడ్డ పాలు
NESTLÉ
నెస్సల్ ఉత్పాదన

బొంబాయి సమ్మెలో కేంద్ర జోక్యం వుండదు

లోక్‌సభలో నందా ప్రకటన

ఢిల్లీ, అగస్టు 20— బొంబాయి నగరపాలక సంస్థల సిబ్బంది సమ్మెను గురించి మహారాష్ట్ర ముఖ్య మంత్రికి, సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణ్ సింగ్‌కు మధ్య సంభాషణలు సాగుతున్నాయి కనుక ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకునే ప్రశ్న లేదని ప్రణాళికా కార్మిక శాఖమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న లోక్‌సభలో చెప్పారు.

రాజ్యాంగంలోని 353 అధికరణాన్ని అనుసరించి సమ్మె పరిష్కారానికి కేంద్రం జోక్యం చేసుకోవాలని నిన్న లోక్‌సభలో పలువురు సభ్యులు కోరారు. బొంబాయి రేవు కార్మికుల సమ్మెపై శ్రీ నందా ప్రకటన చేసిన సందర్భంలో ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ ఈ విషయం ప్రస్తావనకు తెచ్చారు.

నగరపాలక సంస్థల పనివారిపట్ల సానుభూతి సూచకంగానే రేవుపనివారు ఈ సమ్మె జరుపుతున్నారు కానీ వేరే తమ కోరికలకోసం అసంతృప్తి చేయడం లేదని శ్రీ నంద తెలియజేశారు. బొంబాయిలోని రేవు అధికారులతో టెలిఫోన్‌లో మాట్లాడినప్పుడు వారు ఈ ప్రకటన చేశారు. రేవుపనివారిసమ్మె అగస్టు 20 అర్ధరాత్రితో ముగుస్తుందని తెలుస్తున్నట్లు కూడా వారు చెప్పారు. రేవుపనివారికి అధికారులకు మధ్య వివాదమేమీలేదు కనుక ప్రత్యేకంగా ఈ సమ్మెకు సంబంధించి కేంద్రం తీసుకోవలసినచర్య ఏమీ లేదని వారు చెప్పారు.

మరీ కటువుగా, నిక్కచ్చిగా ఉండవద్దని మహారాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా చెప్పడం మంచిదేనా కేంద్రం ఆలోచిస్తున్నదా అని ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ వాజ్‌పేయ్ అడిగారు. పరిష్కారానికి ఒకవంక సంప్రతింపులు జరుగుతూ ఉండగా సమ్మె నాయకులను అరెస్టు చేసిఉంచడం మంచిదికాదని కొందరు సభ్యులు సూచించారు.

మహారాష్ట్ర ప్రభుత్వానికి, సోషలిస్టుపార్టీ అధ్యక్షునికి మధ్య చాలా దీర్ఘమైన చర్చలు జరుగుతున్నాయనీ, వివాదాన్ని త్వరగా పరిష్కరించడానికి వారు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారని శ్రీ నందా సమాధానం చెప్పారు.

పార్లమెంటు ఉభయ సభలలోనూ ఈ సమ్మె విషయం ప్రస్తావనకు వచ్చింది. సమ్మె విరమణకు తగిన వాతావరణాన్ని కల్పించవలసిందిగా దేశీయాంగమంత్రి శ్రీ శాస్త్రి రాజ్యసభలో నిన్నకూడా రాజకీయ పక్షాలకు, కార్మికులకు మళ్ళీ విజ్ఞప్తి చేశారు. సమ్మెదారుల కోర్కెలను సానుభూతితో పరిశీలించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఇష్టపడుతున్నదని వారు చెప్పారు.

భారత జాతీయ కార్మిక సంఘాధ్యక్షుని ప్రకటన

భారతజాతీయ కార్మిక సంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ కాశీనాథ్ పాండే నిన్న ఒక పత్రికా ప్రకటన చేస్తూ, బొంబాయి నగరపాలక సంస్థల పనివారు ఇప్పటికైనా తమ సమ్మె వైఫల్యాన్ని గుర్తించి, సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమ్మెవల్ల ప్రయోజనమేమీ ఒనగూడదని వారు పేర్కొన్నారు. శ్రీ కాశీనాథ్‌పాండే ఇంకా ఇలా పేర్కొన్నారు: "చైనా దాడి తర్వాత కార్మికులు తమ విధి నిర్వహణలో చాలా శ్రద్ధాసక్తులు చూపి త్యాగాన్ని, దేశభక్తిని నిరూపించుకున్నారు. ఈ సమ్మెవల్ల ఆ మంచిపేరు కాస్త మట్టిపాలు అవుతుంది. నేటి క్లిష్ట కరుణంలో వారు దేశభక్తిని కోల్పోరాదని, తమ అవసరం కంటే దేశం అవసరాలు గొప్పవని, ముఖ్యమని గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"అగస్టు 20వ తేదీన (ఈ రోజు) భారీ ఎత్తున జరిపే ప్రదర్శనలకు వెనకవున్న సూత్రధారుడు శ్రీ ఎస్. ఎ. డాంగే. హింద్‌మజ్దూర్ పంచాయతి, బొంబాయి మజ్దూర్ సంఘర్ష సమితి ప్రవర్తన—స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కార్మిక రంగంలో ఎన్నడూ చూడనంతటి దారుణమైనది. ఇది అత్యంత గర్హ్యమైనది."

ఇటీవల తిరుపతిలో జరిగిన నాటక నాటికల పోటీలలో శ్రీ సర్వోదయ నాటకసమాజ్ (ప్రొద్దుటూరు) ప్రదర్శించిన "చీకటితెరలు" నాటికలో పాలొని ఉత్తమనటి బహుమతి పొందిన కుమారి కె. వనజ

బోర్డ్ సీలాండ్ ఎన్నికల ఫలితాలు

కువాండాపక్షానికి ఘనవిజయం

మోంగూ, బోర్ట్‌సీలాండ్, అగస్టు 19— ఉత్తర రొడీషియాలో బ్రిటన్ రక్షితప్రాంతంగా ఉన్న బోర్ట్‌సీలాండ్‌లో జరిగిన ఎన్నికలలో శ్రీ కెన్నెత్ కువాండా నాయకత్వం క్రింద ఉన్న సమైక్య జాతీయ స్వాతంత్ర్య పక్షానికి ఘన విజయం లభించింది.

ఇక్కడ మొత్తం 25 జాతీయ మండలి స్థానాలకు ఎన్నికలు జరుగగా అందులో 20 స్థానాలు కువాండాపార్టీ వారికి లభించాయి. మిగిలిన అయిదు స్థానాల ఫలితాలనూ ఇంకా వెల్లడించ లేదు.

ఇంతవరకూ రాజరిక ప్రాంతంగా ఉండిన ఈ బోర్ట్‌సీలాండ్ ఉత్తర రొడీషియాతోగల రాజకీయ సంబంధాలన్నింటినీ తెగతెంపులు చేసుకోవాలనీ ఇక్కడి జమీందార్లు కృషి చేశారు. అయితే కువాండా పార్టీవారు దీన్ని వ్యతిరేకించి ఈ ఎన్నికలలో గెలిచారు. అంతేకాకుండా కువాండా పార్టీవారు ఇక్కడి కొన్ని వారసత్వపు పదవులను రద్దుచేయడం మొదలైన గొప్ప సంస్కరణలను కూడా ప్రవేశపెడతామని వాగ్దానం చేశారు.

కృష్ణాగోదావరీ జలాల పంపిణీ వ్యవహారం

ఒక రాష్ట్ర ప్రాజెక్టు మంజూరువల్ల మరొక రాష్ట్రానికి దెబ్బ వుండదు

ఢిల్లీ, అగస్టు 19— కృష్ణా గోదావరీ నదీజలాల పంపిణీ వ్యవహారంలో ఒక రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టు మంజూర్లవల్ల మరొక రాష్ట్ర ప్రాజెక్టుకు ఏవిధంగానూ దెబ్బ వుండదని కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తెలియజేశారు.

కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ వ్యవహారాన్ని గురించి నిన్న జరిగిన పార్లమెంటు సలహా సంఘ సమావేశంలో ప్రసక్తి వచ్చింది. ఈ సమావేశానికి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అధ్యక్షత వహించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రతిచిన్న అంశాన్ని కట్టుదిట్టంగా పరిశీలించే నిమిత్తం అవసరమైతే ప్రత్యేక చర్చలకు తగు ఏర్పాటు ఆక్షేపణ లేదని మంత్రి అన్నారు. నదీజలాల పంపిణీకి సంబంధించి ఇంతవరకూ సాంకేతిక సలహా మండలి ముందుగానే పరిశీలించిందని, ఒక రాష్ట్రంలోని ప్రాజెక్టులు మంజూరు ఫలితంగా మరొక రాష్ట్రంలోని ప్రాజెక్టులకు దెబ్బతినకుండా సాంకేతిక సలహామండలి ముందుగా పరిశీలన జరిపిన తర్వాత ప్రాజెక్టు మంజూర్లు జరిగినవని మంత్రి తెలియజేశారు.

ఇటీవల బీహారులోని వరద బాధిత ప్రాంతాలను మంత్రి సందర్శించి వచ్చారు. ఈ ప్రాంతంలో ఇంజనీర్లు శీఘ్రంగా కృషిచేస్తున్నందున ప్రమాద పరిస్థితులన్నీ తొలగిపోయాయని, ప్రస్తుతం భయపడవలసిన అవసరం లేదని వారన్నారు.

జాతీయ ప్రాజెక్టుల నిర్మాణ మండలి కార్యక్రమాలను గురించి పలువురు సభ్యులు హెచ్చుగా సూచనలు చేశారు. అవసరమైన చోట్ల నిర్మాణ కార్యక్రమాలలో ప్రైవేటు సంస్థల, కార్మిక సహకార సంస్థలకు తగు విధంగా చేదోడు యివ్వాలని వారన్నారు.

గుజరాత్‌లోని దోవరన్ ప్రాజెక్టుకు సంబంధించినంత వరకు కార్మికుల సమ్మె ఫలితంగా పనిలో కొంత ఆలస్యం జరిగిందనీ ఈ సంవత్సరాంతంలో తిరిగిపని ప్రారంభం కాగలదని మంత్రి తెలియజేశారు. విద్యుచ్ఛక్తి నీటి పారుదల ప్రాజెక్టుల మంజూర్లలో ప్రాంతీయ విభేదాలు, తేడాలు నివారణకు కృషి చేయాలని మరికొందరు అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో నీటి పారుదల ప్రాజెక్టులకు కేటాయించిన సొమ్ములను ఇతర కార్యక్రమాల క్రింద ఖర్చు చేస్తున్నారని, ఈ విధంగా సొమ్ముల బదిలీ జరుగకుండా కేంద్రం కట్టుదిట్టాలు చేయాలనీ మరికొందరు సభ్యులు సూచించారు.

కడప మునసబుకోర్టులో కోర్టు ఫీజు బిళ్ళల చోరీ

కడప, అగస్టు 19—కడప మునసబుకోర్టులో ఇటీవల జరిగిన ఒక వ్యాజ్యం తాలూకు కోర్టు ఫీజు బిళ్లలు రూ. 1158—55 (సుమారు) కనిపించడం లేదని కడప ప్రిన్సిపల్ జిల్లా మునసబు పోలీసులకు ఒక ఫిర్యాదు చేశారు. ఈ అక్రమ చర్యలకు కోర్టు హెడ్‌క్లార్కు, రికార్డు గుమాస్తాపై కొందరు అనుమానిస్తున్నారు.

ఈ చర్యల ఫలితంగా ఐ. పి. సి. 380 సెక్షన్ క్రింద ఒక నేరాన్ని రిజిస్టరు చెయటం జరిగింది. ఈ నేరంపై సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ వి. ఎస్. మదార్‌సాహెబ్ దర్యాప్తు సాగిస్తున్నారు. ఇంతవరకూ ఏలాటి అరెస్టులు జరుగలేదు.

టెండరు నోటీసు

పంచాయతీ సమితి, వేంపల్లె.

వేంపల్లెలో పంచాయతీ సమితి విస్తరణాధికార్ల గృహములను దిగువ తెల్పిన రీతిని నిర్మించుటకు సీలువేసిన టెండర్లు వేంపల్లె బ్లాక్ డవలప్‌మెంట్ ఆఫీసర్‌గారిచే వారి ఆఫీసువద్ద 20—9—63 తేదీ సా. 4 గంటల వరకు తీసుకొనబడి అదేరోజు సా. 4—30 గంటలకు తెరువబడును.

టెండర్లు పెట్టదలచినవారు అందుకుగాను సదరు పనులగు ఎదురుగా తెల్పిన అమ్మకము రుసుము, అమ్మకము పన్నుతోసహా టెండరు ఖరీదును "వేంపల్లె పంచాయతీ సమితి ఫండ్సు" అను పద్దుకు పులివెందుల ట్రెజరీలో చెల్లించి ఆ చలానాను చేర్చి బి. డి. ఓ. కు దరఖాస్తు చేయవలెను.

9—9—63 నుంచి 19—9—63 వరకు ఆఫీసు పనిచేయు అన్ని రోజులలోను ఆఫీసు వేళలలో టెండరు ఫారములు జారీచేయబడును. ఏ పరిస్థితులలోను ఈ పైకము వాపసు చేయబడదు. ఈ పనులను "కె—2" అగ్రిమెంటు పద్ధతిపై జరుపవలెను. ఎట్టి కారణము తెల్పకుండా ఏ టెండరునుగాని, అన్ని టెండర్లనుగాని తిరస్కరించు అధికారమును బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌వారు రిజర్వు చేసికొని ఉన్నారు.

అన్ని రేట్లను రూపాయలతోను, పయాపైసలతోను, మాటలతోను, అంకెలతోను కూడా తెలుపవలెను.

ప్రతి టెండరుదారు బయానా క్రింద ఈ పనికి ఎదురుగా తెలుపబడిన మొత్తమును "వేంపల్లె పంచాయతీ సమితి ఫండు" జమకు పులివెందుల సబ్ ట్రెజరీలో చెల్లించి ఆ ప్రకారం చెల్లించిన చలానాను తమ టెండరుతో చేర్చి పంపవలెను. గెలుపొందని టెండరుదారుయొక్క ఈ బయానా సొమ్ము టెండర్లు తీర్మానమైన పిమ్మట సాధ్యమైనంత త్వరలో వాపసు చేయబడును.

గెలుపొందిన టెండరుదారు కాంట్రాక్టును కాబడిన పని ఎస్టిమేటు మొత్తములో 2½% మొత్తము అదనపు సెక్యూరిటీగా సమితి ఫండుకు పులివెందుల సబ్ ట్రెజరీలో చెల్లించవలెను. ప్రతి పనికి ప్రత్యేకమైన టెండరు ఫారము పంపుకోవలెను.

క్రింద చూపిన వరుసక్రమమున మాత్రమే ఈ భవనములను నిర్మించవలయును:

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం రూ.	టెండరు ఫారం ఖరీదు రూ.	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు రూ.	పూర్తి చేయవలసిన కాలము
1	2	3	4	5	6
1.	బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌వారి గృహము.	9,800	5—10	245	6 నెలలు
2.	ముఖ్య సేవక, వ్యవసాయ విస్తరణాధికార్ల జంట గృహములు.	13,300	5—10	333	6 నెలలు
3.	ఎస్. ఇ. ఓ. మరియు విద్యా విస్తరణాధికార్లయొక్క జంట గృహములు.	13,300	5—10	333	6 నెలలు
4.	పంచాయతీ విస్తరణాధికారి, సహకార సంస్థల విస్తరణాధికార్లయొక్క జంట గృహములు.	1,3300	5—10	333	6 నెలలు
5.	గ్రామ పరిశ్రమ విస్తరణాధికారి, పశు సంపద విస్తరణాధికార్లయొక్క జంట గృహములు.	13,300	5—10	333	6 నెలలు
6.	ఇంజనీరింగు సూపర్‌వైజర్‌వారి వసతిగృహము.	7,250	5-10	182	6 నెలలు

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

సమ్మె పరిష్కారానికి చర్చల వైఫల్యం

కన్నంవార్ వైఖరి యథాతథం

బొంబాయి, అగస్టు 20— బొంబాయి నగరపాలక సంస్థల పనివారి సమ్మె విషయమై పరిష్కారం కుదుర్చుకోడానికి మహారాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ కన్నంవార్‌కు, సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణ్‌సింగ్‌కు మధ్య నిన్న రాత్రి తిరిగి సంప్రతింపులు జరిగాయి. గంటసేపటిలో సంప్రతింపులు ముగిశాయి. కాని పరిష్కారం మాత్రం కుదరలేదు.

కరువుభత్యం పెంచాలని కోరుతూ 30వేల మంది పనివారు చేస్తున్న సమ్మె నేడు తొమ్మిదవ రోజు సాగుతున్నది. వీరిపట్ల సానుభూతి సూచకంగా 35 వేలమంది రేవు పనివారు, 17 వేల మంది ట్రాక్సీడ్రైవర్లు నిన్నటినుంటి సమ్మె చేస్తున్నారు. నగరపాలక సంస్థకు చెందిన బస్సుల ఉద్యోగులు 22వేలమంది నిన్న మూడవరోజుగా సమ్మె కొనసాగించారు.

నిన్నరాత్రి సంప్రదింపులలో ముఖ్యమంత్రి వైఖరి ఏమీ మారలేదు. వారు మొన్నరాత్రి చెప్పిన మాటలే నిన్నకూడా చెప్పారు. ముందు వెంటనే సమ్మె ఆపుచేస్తే సానుభూతితో తనకు చేతనైనది చేస్తానని వారు చెప్పారు.

శ్రీ రాజ్‌నారాయణసింగ్ విలేఖరులతో మాట్లాడుతూ, సంప్రదింపులు ఇంతటితో ఆగిపోయినట్లు కాదనీ, పనివారికి తాత్కాలిక సహాయం అందజేస్తే సమ్మె ఉపసంహరించుకుంటామని తాను చేసిన సూచనకు ప్రభుత్వం నుంచి ఈ రోజు సమాధానం వస్తుందని ఆశిస్తున్నాననీ చెప్పారు.

సమ్మెను గురించి, ఈరోజు జరిగే లాంఛన సమ్మెను గురించి పరిశీలించేందుకుగానూ నిన్నటి రోజంతా సచివాలయంలో మంత్రులస్థాయిలోనూ, అధికారుల స్థాయిలోనూ పెక్కు సమావేశాలు జరిగాయి.

ఈ రోజుతో పరిష్కారం కుదరకపోయేట్లయితే కార్మిక సంఘాలన్నీ సంయుక్త చర్య ప్రారంభిస్తాయని సంఘర్ష సమితి కార్యదర్శి శ్రీ కులకర్ణి నిన్న చెప్పారు.

సమావేశాలపైన, ఊరేగింపులపైనా పోలీసు కమీషనర్ విధించిన నిషేధాన్ని ఉల్లంఘించినందుకుకూడా ఈరోజు ఐదుగురిని అరెస్టు చేశారు. కొన్ని ప్రదేశాల్లో ఈ రోజు నిషేధాన్ని ఉల్లంఘించనున్నట్లు సంఘర్షసమితి ఇంతకుముందు ప్రకటించింది.

అమరవీరుల స్మారక చిహ్నంవద్ద నినాదాలు చేసిన ఐదుగురు సమితి స్వచ్ఛంద సేవకులను పోలీసులు లారీలో ఎక్కించుకొని తీసుకువెళ్ళిపోయారు.

అమ్మకం పన్ను వసూళ్లలో మార్పులు

ధాన్యం ధరలు పెంచాలని శ్రీ రోసయ్య విజ్ఞప్తి

హైదరాబాదు, అగస్టు 19—అగస్టు 1 నుంచి నూతన అమ్మకంపన్ను చట్టం అమలులోనికి వచ్చిన కారణంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ధాన్యపు సేకరణ ధరలను పెంచాలని, రాష్ట్ర బియ్యం వ్యాపారుల సంఘ సహాయ కార్యదర్శి శ్రీ కె. రోసయ్య ఒక విజ్ఞప్తిచేశారు.

అగస్టు 1 నుంచి అదనపు అమ్మకంపన్ను టర్నోవర్ పన్ను చెల్లించవలసి ఉన్నందున ధాన్యపు ధరలు పెంచాలని వారన్నారు.

ఈ ధాన్య సేకరణ ధరలను కేంద్రం 1962 నవంబరులో నిర్ణయించిందనీ, అప్పట్లో 3 శాతం మాత్రమే పన్ను చెల్లించవలసి ఉండేదనీ ఇందులో 1 శాతంపన్ను భరించేందుకు కేంద్రం సమ్మతించిందనీ వారన్నారు.

నూతన అమ్మకం పన్ను చట్టం దృష్ట్యా వ్యాపారులు 6 శాతం పన్ను చెల్లించవలసి వస్తున్నదనీ, ఇందుకు తోడుగా 1 శాతం టర్నోవర్ టాక్సు చెల్లించాలనీ ఈ అదనపు పన్ను పూర్తిగా కేంద్రమే భరించాలనీ వారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలనుంచి కేంద్రం ధాన్యాన్ని సేకరించేపట్ల హెచ్చు మినహాయింపులు ఉంటవనీ, అటువంటి మినహాయింపులు వ్యాపారులకు యివ్వకపోగా ఆంధ్ర వ్యాపారులపై హెచ్చుగా షరతులు విధించారనీ, ఈ విషయమైన షరతులు మద్రాసు వ్యాపారులకు విధించలేదనీ శ్రీ రోసయ్య అన్నారు.

ఈ పరిస్థితుల దృష్ట్యా కేంద్రం అదనపు పన్ను భారం తగ్గించ రాదు. ధరలను పెంచని పట్ల, వ్యాపారులు ప్రభుత్వంతో సహకరించలేదని కూడా వారన్నారు.

వన్యమృగ సంరక్షణపై రచనలు

హైదరాబాదు, అగస్టు 18—ఈ అక్టోబరులో జరపబోయే వన్యమృగ సంరక్షణ వారం సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ, నాటిక రచనలలో ప్రభుత్వం పోటీలు జరుపుతుంది. "వన్యమృగ సంరక్షణ ఎందుకు?" అనే అంశంపై ఉన్నత పాటశాలల, మాధ్యమిక పాటశాలల విద్యార్థులు వ్యాసాలు వ్రాసిపంపవచ్చు. ఇంగ్లీషులో కళాశాల విద్యార్థులు నికాంకిక వ్రాసి పంపవచ్చు. చిత్రలేఖనం, ఫోటోగ్రాపుల పోటీలో అందరూ పాల్గొనవచ్చు. ఈ చిత్రాలు నకళ్ళు కారాదు—అసలువి అయి వుండాలి. వీటిని అన్నింటిని చీఫ్ కన్‌సర్వేటర్, హైదరాబాదుకు పంపాలి. పోటీలలో గెల్చినవారికి మంచి పారితోషికం ఇస్తారు. (మ. వి.)

దేశానికి సమష్టి నాయకత్వం కావాలి

శ్రీ నీలం సంజీవరెడ్డి భావం

హైదరాబాదు, అగస్టు 19—మహాత్మా గాంధి, ప్రధాని శ్రీ నెహ్రూలాంటి బహుముఖ ప్రజ్ఞా విశేషాలుగల వ్యక్తులు దేశంలో తరచుగా జన్మించరు గనుక, శ్రీ కామరాజ్ ప్రణాళిక రకు ఏర్పాటుకానున్న సమష్టి నాయకత్వం దేశానికి శరణ్యమని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు. పదవులకన్నా ప్రజాసేవ ముఖ్యమన్న సిద్ధాంతాన్ని తు. చ. తప్పకుండా అమలు జరుపడానికి శ్రీ కామరాజ్ పథకంతప్ప వేరే గత్యంతరం లేదని ముఖ్యమంత్రి అన్నారు. కావున దేశాన్ని, కాంగ్రెసు పార్టీని ఐకమత్యంగా ఉంచడానికి నూతన సమష్టి నాయకత్వం ఉద్భవించవలసిన అవసరం ఉన్నదని, దేశంలో ప్రభుత్వ అధికారాన్ని చేపట్టి పాలన చేయుగల స్తోమతుకల్గిన ప్రతిపక్షం అంటూ దేశంలో లేనందున ఈ విధానం చాల ప్రయోజనకరమని వారన్నారు.

ఈ కామరాజ్ పథకాన్ని తు. చ. తప్పకుండా అమలుజరుపడానికి అగస్టు 23న కేంద్ర కాంగ్రెసు కార్యవర్గం ఒక నిర్దుష్టమైన కార్యక్రమాన్ని రూపొందించగలదని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ విషయమై రాబోవు అక్టోబర్ మాసంలో జరుగనున్న జయపూర్ కాంగ్రెసు సభలో దాన్ని అంతిమరూపం అర్ధం కాగలదనివారన్నారు.

ముఖ్యమంత్రి అగస్టు 22న ఢిల్లీ వెళ్ళనున్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలకు సహాయం

జయపూరు, అగస్టు 19— దేశంలోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలకు విదేశ సాంకేతిక సహాయం హెచ్చుగా అందజేయనున్నామని కేంద్ర సంస్కృతీ వ్యవహారాల శాఖ మంత్రి ఆచార్య హుమయూన్ కబీర్ తెలియజేశారు. ఈ సాంకేతిక సహాయం సాంకేతిక పరికరాలు, బోధనా సిబ్బంది రూపంలో వుంటుందని మంత్రి అన్నారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలకు కూడా సహాయం లభ్యమైందనీ, ఈ సాంకేతిక సహాయాన్ని మైసూరులోని మరొక కళాశాలకు కూడా అందజేయనున్నామని వారన్నారు.

దేశంలో 3వ ప్రణాళికలో స్థాపించనున్న 15 ప్రాంతీయ కళాశాలలపైకి 11 కళాశాలలు హెచ్చుగా అభివృద్ధి చెందినవని వారన్నారు.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1,500 రూపాయల బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శోభకృతులోకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400
మూడవ బహుమతి 300
రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100

దీపావళి కథల పోటీ నిబంధనలు:

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకప్రక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి త్రిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని త్రిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, విజయవాడ'కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది — **1963 అక్టోబరు 1**

అహితులను తొలగించే అవకాశం

కామరాజ్ ప్రణాళికపై శ్రీ గోపాలన్ వ్యాఖ్య

తిరువూరు, ఆగస్టు 19—పార్లమెంటులో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఇక్కడ 'కామరాజ్ పథకంపై' వ్యాఖ్యానిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో అవాంఛనీయులైన మంత్రులను పదవులనుండి తొలగించి దేశ పరిపాలనను శుభ్రపరచడానికి ప్రధాని నెహ్రూకు చక్కని అవకాశం ఈ పథకంవల్ల కలుగుతున్నది' అని అన్నారు.

అయితే పరిపాలనా యంత్రంలో ప్రతి ఘటనా ప్రభావం నిస్సందేహంగా ఉన్నందున ఈ మార్పు పరివర్తన ఏమీ ప్రధాని తెప్పించేనంత అద్భుత విషయం కాదని నేను విశ్వసించనని ఉన్నారు.

నెహ్రూను బలపరచే అంశంలో పార్టీలో మార్పు

నేను లోక్‌సభలో చెప్పిన విధంగా నెహ్రూ ప్రభుత్వంపై విశ్వాసరహిత తీర్మానం విషయంలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులు సాధారణ ఉద్దేశంగానే ఉంటారని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నానని, అయితే ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి అధ్యాయాన్ని వ్యతిరేకించి విధానాన్ని పార్టీ సభ్యులు వ్యతిరేకించి ఉంటారని శ్రీ గోపాలన్ అన్నారు.

"ప్రజాస్వామ్య, జాతీయ విధానాలపట్ల నెహ్రూను బలపరుస్తాం" అన్న కమ్యూనిస్టుపార్టీ వినాశానికి ఇప్పటికే బాధ్యులమయే ఉన్నాము, అయితే 'ఆశావాదం' వంటి ప్రాథమిక విధానాల విషయంలోనే నెహ్రూ ప్రభుత్వం సంయుక్తంగా ప్రవర్తిస్తున్నందున ఇట్టి దుష్టప్రభావాలు మొలకెత్తే త్రుంచివేసే విధాత్మకంగా మాత్రమే మేము నెహ్రూ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాము" అని శ్రీ గోపాలన్ వివరించారు.

సంగ్రహ ప్రకటనలు

ఫొటోగ్రాఫీ

అన్ని షైజు కొత్త కెమెరాలకు కెమెరా పరమ్యాతులకు మాకు వ్రాయండి:—
Velson Camera,
19, Rundalls Road, Madras-7.

ఉబ్బసమందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలికా క్షీర పాయసంతో (బీస్) 3—9—63 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, ఊపిరాడక పోవుట మొదలైనవి పూర్తిగా నయమగును. జబాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM, P.O. Chitrakot, U.P.

వేలం నోటీసు

ప్రిన్స్ ఆఫ్ వేల్సు మార్కెట్

విజయనగరం

ఇందుమూలముగ తెలియపరచున దేమనగా, విజయనగరంలో ప్రిన్స్ ఆఫ్ వేల్సు మార్కెట్ అని వ్యవహరింపబడే ఏరియా, దిగువ షెడ్యూలు ప్రకారం బహిరంగవేలంలో ఒకే అయిటంగా మొత్తంగా గాని, భాగములుగా గాని, 18—9—63 తేదీన ఉ. 11 గం. కు పోర్టు విజయనగరం, విజయనగరం రాజా సాహెబ్ దివాన్ ఆఫీసులో అమ్మబడును. అమ్మకం షరతులు, ఇతర వివరములు ఆఫీసువేళలలో దివాన్ ఆఫీసునుంచి తెలుసుకోవచ్చును.

షెడ్యూలు

విశాఖపట్టణంజిల్లా, విజయనగరం టౌన్, విజయనగరం తాలూకా, సంతపేట సౌత్‌వార్డు టి. ఎస్. నం. 1042, 966, 1041, 1044, 1043/2, 906, 843, 905, 1045, 845, 844, 682, 677, 846, మరియు కాస్పా వెస్టువార్డు 9/1—పరిమితి మొత్తం య. 16—41802 చ. అ. లు

జి. ఎస్. ఎన్. రామమూర్తి.
దివాన్ అండ్ అథరైజుడు ఏజంటు,
రాజా ఆఫ్ విజయనగరం.

అప్పులు

వ్యక్తిగత హామీంపై 9,600/—రూపాయలవరకు అప్పు ఇవ్వబడును. తేలిక వాయిదాలపై తిరిగి చెల్లించవచ్చును. ఉచిత వివరాలకు:
RAJCO (PL) Box 1494, DELHI.

EDUCATIONAL

ఎం. ఏ., బి. ఏ., బి. కాం., బి. ఎల్., 64కు మా మాతనమైన, మిక్కిలి పాదుపైన "సర్వీస్—స్కీము"తో కూర్చొనండి — చదువుకు సహాయముతోబాటు ఎన్‌రోల్‌మెంటుకు తోడ్పాటు. ప్రాస్పెక్టసుకు 75 న. పై. ఎ. ఓ. ద్వారా పంపండి. కాంతి ట్యుటోరియల్స్, హనుమాన్‌పేట, విజయవాడ—3.

నోటీసు

మహా కక్షిదారులు అయిన కోవెలకుంట్ల తా. సుంజలపాడు గ్రామంలోయుండేముక్కామళ్ళ రామిరెడ్డి భార్య వెంకటనారమ్మవలన సరియైన సలహాపొంది యావన్మందికి తెలియజేయడమేమనగా మాకక్షిదారురాలు భర్త అయిన రామిరెడ్డి యిటీవల అనగా సుమారు 3 నెలల నుంచి మనస్సు స్థిమితంగా లేక చంచల చిత్తముతో మెలగుచున్నాడు. సదరు మనస్సు స్థిమితము లేని సంగతులు తెలుసుకొని అతని అన్యాయులు ఆస్తి అతని వాల్యా అప్పులు కాజేయవలయునే ఉద్దేశ్యముతో fraudulent documents సృష్టించుకోవలయునని దుర్బోధలు చేయుచున్నట్లు తెలియుచున్నది. అట్లు ఎవరుకాని ఏలాటి దస్తావేజులు పొందినను అవి ఏమాత్రం చెల్లనేరవని తెలుపడమైనది.

మొండెద్దు లక్ష్మిరెడ్డి,
అడ్వకేట్, బనగానపల్లె.

స్వాతంత్ర్య దినోత్సవాలలో దేశ రక్షణకు ప్రతిన

చిత్తూరు, ఆగస్టు 17—చిత్తూరులోని పోలీసు మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో పోలీసులు, విద్యార్థి సైనిక దళాలు చేరి సైనిక విన్యాసాలు చేశారు. జిల్లా కలెక్టరు శ్రీ కె.ఎ. అన్వారీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కలెక్టరు సైనిక వందనాన్ని స్వీకరించారు.

తర్వాత కలెక్టరు శ్రీ అన్వారీ, పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఆర్. నాదమునిరెడ్డి, రాష్ట్ర శాసనమండలి సభ్యుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు, శాసనసభ్యుడు శ్రీ సి. డి. నాయుడు, స్వాతంత్ర్య పోరాట చరిత్రను వివరించారు. ప్రస్తుత చైనా దురాక్రమణల దృష్ట్యా ప్రజలందరూ ఏలాటి త్యాగాలకైనా చేయాలని హితవు చెప్పారు.

చిత్తూరు ప్రభుత్వ కళాశాలలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవాలకు కలెక్టరు శ్రీ కె. ఎ. అన్వారీ ప్రారంభోత్సవం చేశారు.

పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశానికి పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. రాజేంద్రన్ ప్రారంభోత్సవం చేస్తూ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

కర్నూలులో

కర్నూలు పోలీసు మైదానంలో ఏర్పాటైన స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంలో జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. గ్రోవర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక పోలీసు దళాలు సైనిక వందనాన్ని సమర్పించారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ప్రజలందరూ ఐకమత్యంతో వుండాలనీ, విరోధులను ధైర్యంతో ఎదుర్కొనాలనీ వారన్నారు.

పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి, పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య తదితరులు ఉపన్యసించారు. ఇదే విధంగా కర్నూలు లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థ లన్నింటిలోనూ స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగినవి.

అనంతపురంలో

అనంతపురంలోని స్టేడియం మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో సుమారు 10 వేల మంది హాజరైనారు. భారతీయ జవానులు చైనా దురాక్రమణలను ఎదుర్కొంటున్న సందర్భంలో ఏలాటి త్యాగాలకైనా చేస్తామని ప్రజలు శపథం చేశారు.

జిల్లాకలెక్టరు శ్రీయం. దం. హక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసులు, విద్యార్థి సైనికదళాలు యిచ్చిన సైనిక వందనాన్ని స్వీకరించారు.

అనంతపురం జిల్లా అన్ని రంగాలలోనూ హెచ్చుగా అభివృద్ధి చెందుతున్నదనీ, ఇందుకు ప్రజలందరూ గర్వించదగిన విషయమని జిల్లా కలెక్టరు అన్నారు.

దేశ రక్షణ కార్యక్రమంలో ప్రజలందరూ ప్రభుత్వంతో హృదయ పూర్వకంగా సహకరించాలని పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ డి. నరసింహులుశెట్టి హితవుచెప్పారు. పాఠశాల బాలబాలికలకు, ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న రోగులకు మిఠాయిలు పంచిపెట్టారు.

కడపలో

కడపలో స్వాతంత్ర్య దినోత్సవాలు అతివైభవంగా జరిగినవి. ఆరోజు పట్టణమంతా అకరణీయంగా అలంకరించారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎ. సుందరేశన్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. సైనిక వందనాన్ని స్వీకరించారు.

కడప మహిళా సంక్షేమ కార్యక్రమంలో కూడా శ్రీమతి సాల్తిరి సైద్యనాథన్ అధ్యక్షత స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగినవి. మహిళలందరూ ప్రజాసేవలో హెచ్చుగా ఆసక్తి చూపాలని మహిళా సంక్షేమశాఖ ఉద్యోగి శ్రీమతి రుక్మిణీ లక్ష్మి హితవు చెప్పారు.

కడప క్లబ్‌వారు కూడా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరిపారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎ. సుందరేశన్, సెషన్సు అడిషనలు న్యాయమూర్తి శ్రీ యం. నారాయణాచార్యులు తదితరులు ఉపన్యసించారు.

విడపనకల్లులో

సమితి ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీ పి. నీలకంఠగౌడు పంచాయితీ అధ్యక్షత వహించిన సభ జరిగింది. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి అన్నా అరవిందమ్మగారు పతాకావిష్కరణచేశారు. అధ్యక్షుడు పరిపాలనలో చైనా మూకల దురాక్రమణను ఎదుర్కొనడానికి సహాయం ఇవ్వవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. శ్రీ వై. పుల్లారెడ్డి బాలబాలికల కర్తవ్యం గురించి చెప్పి, ఆటల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ఇచ్చారు. శ్రీ రఘుపతి నిర్బంధ ప్రాథమిక విద్య ప్రణాళికను జయప్రదంగా చేయుటకు గ్రామ పెద్దలు సహకరించి, తమ పిల్లలను అన్ని పాఠశాలలకు పంపవలయునని, మధ్యాహ్నిక ఆహార వసతులకు విరాళాలు ఇవ్వవలసినదిగా గ్రామ పెద్దల నర్థించారు. శ్రీ కె. నరసింగరావు "బాలల సభను" గూర్చి ప్రసంగించారు.

ధర్మవరంలో

ధర్మవరం బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. ఆంజనేయులు పతాకోత్సవం జరిపి సభకు అధ్యక్షత వహించారు. బాలికలు దేశ స్వాతంత్ర్య గేయాలను అతి శ్రావ్యంగా పాడారు. ఉపాధ్యాయినులు శ్రీమతి కె. రాజ్యలక్ష్మమ్మ, శ్రీమతి పి. దేవరమ్మ మొదలగువారు ఉపన్యసించారు. దేశరక్షణకు గాను తమ శక్తి కొలది పాటుపడెదమని బాలికలు తమ ఉపాధ్యాయినీ బృందం కలిసి ప్రమాణాలు చేయుటానికి అధ్యక్షుడు ఏర్పాటు చేశారు. బాలికలందరికీ మిఠాయిలు పంచారు.

పెనుకొండలో

పెనుకొండలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పతాకావిష్కరణ జరిపి, స్వాతంత్ర్యం యొక్క విలువను గురించి, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన విధానాలను గూర్చి ప్రసంగాలు చేశారు.

విద్యార్థులు, విద్యార్థి సైనికులు ముఖ్య వీధుల గుండా ఊరేగింపులు జరిపారు. ఉన్నత పాఠశాల ఆవరణలో బహిరంగసభ జరిగింది.

తడలో

తడకం; డిగలోని సమితి ప్రాథమికపాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవం సూళ్ళూరుపేట సమితి ఉపాధ్యక్షుడు ఏ. వి. కృష్ణయ్య అధ్యక్షత న జరిగింది. తంగ్రడిగ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ పెరుమాళ్‌రెడ్డి తడ జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. పట్టాభిరామిరెడ్డి పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. చెంచురామయ్య జాతీయ పతాకావిష్కరణ చేశారు. మాధ్యమిక ప్రాథమిక పాఠశాలల పిల్లలు జాతీయ గీతాలాపనతో ఊరేగింపు జరిపారు. పిల్లలకు మిఠాయి తడకంగ్రడిగ పంచాయితీవారు పంచిపెట్టారు.

కుప్పంలో

కుప్పంలో అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాలను ఎగురవేశారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శ్రీ వి. రాధాకృష్ణశెట్టి పతాకోత్సవం జరిపారు. శాసనసభ్యుడు శ్రీ ఎ. పి. వజ్రవేలుచెట్టి విద్యార్థుల సభకు అధ్యక్షత వహించారు.

తాలూకా ఆఫీసులో డిప్యూటీ తహసీల్‌దారు శ్రీ వెంకట్రావు జాతీయ పతాకం ఎగురవేశారు. బడి పిల్లలకు మిఠాయిపంచిపెట్టారు. ఉర్లయొబనపల్లెలో అలంకరించిన దేశ నాయకుల చిత్ర పటాలను ఊరేగించారు. సభకు కుప్పం పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ డి. వెంకటేశం అధ్యక్షత వహించి, చైనావారివల్ల కలగనున్న ఉపద్రవం నుంచి రక్షించుకొనటానికి రైతులు సంసిద్ధులై ఉండాలని కోరారు.

కుప్పం పౌరహక్కుల సంఘం రాజా పార్కులో శ్రీ వజ్రవేలుశెట్టి అధ్యక్షతన బహిరంగసభ జరిపారు. శ్రీయుతులు ఓ. వి. గోపాల్‌రావు, జి. పి. మునిరత్నం, హెచ్. ఆర్. శేషాద్రి, శ్రీనివాసాచారి తదితరులు ప్రజల బాధ్యతలను గూర్చి ప్రస్తుతం స్థానిక ఉన్నత పాఠశాలలోను, ప్రభుత్వ వైద్య కళాశాలలోను, పంచాయితీ, పంచాయితీ సమితి ఆఫీసులోను జరుగుతున్న చర్యలను గూర్చి మాట్లాడారు.

ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందానికి, స్థానిక పోలీసు సిబ్బందికి ఆటపాటలు జరిగాయి. పోలీసు సిబ్బందికి శ్రీ ఎస్. కృష్ణమూర్తి నాయకత్వం వహించారు. ఆటపాటలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు.

దామల్ చెరువులో

దామల్‌చెరువు ప్రాథమికపాఠశాలావరణలో స్వాతంత్ర్యదినంనాడు సైనిక సేవాదళంలో పనిచేసే శ్రీ పి. వెంకటాసూనాయుడు జాతీయ పతాకావిష్కరణ చేశారు. సుమారు 350 పిల్లలతో ఉపాధ్యాయులు ఊరేగింపు జరిపారు. బహిరంగసభ గ్రామ అధ్యక్షుడు శ్రీ జి. సత్తార్‌సాహెబ్ ఆధ్వర్యం క్రింద జరిగింది. శ్రీ జి. సెట్టి సన్ బహూకరించిన గోడగడియారాన్ని సమితి వికాసాధికారి శ్రీ కృష్ణస్వామిరావు ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. సమితి పాఠశాల ఇన్‌స్పెక్టర్, శ్రీ ఆర్ముగం, శ్రీ పి. ఎస్. సెట్టి, దళాధిపతి శ్రీ ఎన్. వెంకటాసూమయ్య ఉపన్యసించారు.

శ్రీ కె. ఆర్ముగం వందనసమర్పణ చేశారు.

బనగానపల్లెలో

బనగానపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ విద్యార్థి బృందం జరిపిన ఉత్సవంలో పంచాయితీ అధ్యక్షుడు శ్రీ ఎ. కృష్ణమూర్తిరావు పతాకావిష్కరణ చేశారు. విద్యార్థి సైనికదళం పతాకవందనం చేశారు. శ్రీ ఎం. లక్ష్మిరెడ్డి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ మహమ్మద్‌ఆజం, శ్రీ డి. వెంకటరెడ్డి, శ్రీ పి. నాగయ్య విద్యార్థుల కర్తవ్యాన్నిగూర్చి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యాన్నిగూర్చి ఉపన్యసించారు. ఆటల పోటీలు వక్తృత్వ పోటీలలో విజేతలకు జిల్లా మున్సఫ్ శ్రీ సి. సుబ్బారెడ్డి బహుమతులు పంచారు. బాలికలు వినోద ప్రదర్శనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. బాలబాలికలకు మిఠాయి పంచారు.

కమలాపురంలో

కమలాపురంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకం ఎగురవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కలిసి బ్యాండు వాయిద్యాలతో ఊరేగింపు చేశారు. జిల్లా పరిషత్తు బాలబాలికలమాధ్యమిక పాఠశాలవారు బాలబాలికలకు పోటీ పందెములుపెట్టి గెలిచిన బాలికలకు బహుమతులు పంచిపెట్టారు. ఉన్నత పాఠశాలలో సభజరిపి వచ్చిన విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు.

కోసిగిలో

కోసిగిలో స్వాతంత్ర్యదినోత్సవం ఆవాంతర పరిస్థితుల దృష్ట్యా లాంఛన అలంకరణతో జరిపారు. శాసనసభ్యుడు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. ఓ. సత్యనారాయణరాజు పతాకావిష్కరణచేసి సభకు అధ్యక్షత వహించారు. దేశం స్వాతంత్ర్యం పొందినప్పటినుంచి సాధించిన ప్రగతిని గురించి వర్ణించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన సాధించిన ప్రగతిని కొనియాడుతూ, వారి నాయకత్వం ఆంధ్ర ప్రజలకు ఈ సమయంలో ఎంతో అవసరమన్నారు. సాహసవంతులు దండులో చేరాలని మిగిలినవారు అధికోత్పత్తి సాధనకు శక్తివంచనలేకుండా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

పంచాయితీ ఉపాధ్యక్షుడు శ్రీ షేక్‌అహమ్మద్ సమితి సభ్యుడు డా. శ్రీ పి. హనుమంతప్ప, శ్రీ ఎస్. భీమరావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీ రామారావు, సమితి అభివృద్ధి అధికారి శ్రీ కె. మల్‌రెడ్డి మొదలగువారు ఉపన్యసించారు.

తరువాత పాఠశాల విద్యార్థులు, సమితి సిబ్బంది పుర ప్రముఖులు పెద్ద ఊరేగింపు జరిపారు. వీరు హరిజన వాడలో ఒక వీధి బాగుచేశారు.

వరంగల్లు పరిషత్తు కృషికి అసంతృప్తి

సర్వసభ్య సమావేశంలో విమర్శ

వరంగల్లు, ఆగస్టు 18— వరంగల్లు జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం శ్రీ పి. ధర్మారెడ్డి అధ్యక్షతన మొన్న జరిగింది. సభ్యులనేకులు పరిషత్తు, స్థాయీ సంఘ తీర్మానాలు, 1962—63సాలు జమాఖర్చులు వగైరా విషయాలు సమావేశం చర్చించింది.

మహబూబాబాద్—కొండిగొండ్ల జాక్షన్ నిర్మాణార్థం రు. 52 వేలు ములుగు సమితిలో పస్రాలు ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణంకు రు. 61,500—, ములుగు పంచాయితీసమితి భవన నిర్మాణార్థం రు.50వేలు, సెంటర్పల్లి నుంచి నగరం వరకు రోడ్డు కంకర వేసేనిమిత్తం రు. 59,500 మంజూరు చేసింది.

చక్కెర పంపకం వాలా అసంతృప్తికరంగా వుందని, జనగాంలో కొందరు వ్యక్తులు చక్కెర చీకటి బజారులో విక్రయిస్తున్నారని శాసనసభ్యుడు శ్రీ ఎస్. యతిరాజరావు, జనగాం పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ నరసింహారావు మొదలైన సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

కాల్వల విధానం అమలు జరిపిన అనంతరం చక్కెర ఎవరూ చక్కగానే జరుగుతున్నదని, ముఖ్యా తృప్తికరంగా ఉండేటుకు కృషి జరుపుతున్నని జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్బారావు అన్నారు.

మహానోవారం వర్షాలు పడకపోయినట్లయితే మహబూబాబాద్ తాలూకాలో పంటలు బాగా దెబ్బతింటాయని, జిల్లా మొత్తం మీద వర్షం తక్కువగానే ఉన్నదనికూడా కలెక్టరు చెప్పారు. వాతావరణం - విషయమైప విచారం వెలిబుచ్చారని అన్నారు.

గ్రామ పంచాయతీల స్తబ్ధత

జిల్లాలోని 560 గ్రామ పంచాయతీలలో సగానికి కేవలం చైతన్య శూన్యంగా వున్నాయని, మూడు వంతుల గ్రామాలలో పంచాయతీలు వసూళ్ళే వసూలు చెయ్యలేదని జిల్లా పంచాయతీ ఆఫీసరు అన్నారు.

రు. 8 లక్షలు పన్నులు వసూలు చేయవలసి ఉండగా రు. 8350 వేలు మాత్రమే పంచాయతీలలో పన్ను వసూళ్ళు జరిగాయనికూడా చెప్పారు.

1962—63సాలు పరిషత్తు పరిపాలనా నివేదికను గురించి ప్రసంగిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు సంతృప్తికరంగా లేవని శాసనసభ్యులు శ్రీయుతులు ఎస్. ఎం. రాజారావు, మోహనరావు, లక్ష్మయ్య అన్నారు. సభపై జరిగిన అవిశ్వాసాలకు కూడా అనవసర వుష్టివాదం అన్నారు. తెలంగాణా సంస్థ సమయంలో కేటాయించిన రు. 1250 వేలు పూర్తిగా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెట్టిందుకు ఆక్షేపణ తెలియజేశారు.

రోడ్ల విషయంలో పనిచేసే ఆనాటి పబ్లిక్ వర్క్సు ఇంజనీరు అంగీకరించారు. రాజకీయ కారణాలవలన, పరిషత్తు ఉపాధ్యాయుల బదిలీలు జరుగుతున్నాయనే మాటయథార్థంకాదని శ్రీ ధర్మారెడ్డి అన్నారు.

ఆకాశవాణి హిందీ కార్యక్రమాలు

పరిశీలక సంఘంచే సమీక్ష

డెహ్రాడూన్, ఆగస్టు 19—ఆకాశవాణి హిందీభాషా కార్యక్రమాలను గురించి విన్న ఇక్కడ ఒక సంఘం సమీక్షించింది. మహారాష్ట్ర మాజీ గవర్నరు శ్రీ శ్రీప్రకాశ అధ్యక్షతన ఈ సంఘం సమావేశమైంది. సమావేశానికి, ఆకాశవాణి మంత్రి శ్రీ గోపాలరెడ్డి కూడా సమావేశానికి హాజరైనారు.

ఆకాశవాణి హిందీవార్తలలోనూ, ఇతర హిందీ కార్యక్రమాలలోనూ వచ్చిన అభివృద్ధిని గురించి అభిప్రాయాలు తెలుసుకోడానికి ఈ సంఘం 66 మంది పార్లమెంటు సభ్యులకు ప్రశ్నపత్రాలు పంపింది. వీరిలో 34 మందినుంచి వచ్చిన సమాధానాలను సమావేశంలో పరిశీలించారు. మొత్తం మీద ఈ ఉత్తరాలన్నింటిలోనూ ఆకాశవాణి హిందీ కార్యక్రమాల అభివృద్ధి పట్ల సంతృప్తి కనిపించింది. పార్లమెంటు సభ్యులు చేసిన సూచనలను కూడా సంఘం పరిశీలించింది.

రొద్దంలో

రొద్దంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానంలో స్వాతంత్ర్యదినోత్సవం జరిపారు. బాలబాలికల ఊరేగింపుచేశారు. శ్రీ ఎ. హనుమంతప్ప పతాకావిష్కరణ చేశారు. సైనిక విద్యార్థిదళం అభివందన, విన్యాసం జరిపారు. శ్రీ పి. వెంకటరెడ్డి బహిరంగ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కె. జగన్నాథరావు శ్రీ డి. కె. అశ్వర్థప్ప, శ్రీ చిన్నప్పయ్య, శ్రీ జి. హనుమంతయ్య, శ్రీ జి. పుల్లయ్య, శ్రీ జి. హనుమంతయ్య ఉపన్యసించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. రామశేషయ్య చైనా ఉపద్రవాన్ని గురించి చెప్పారు. శ్రీ రామశేషయ్య, శ్రీ జగన్నాథరావు రచించిన దేశభక్తి గేయాలను విద్యార్థులు పాడుతూ నటించారు. శ్రీ ఎం. ఆంజనేయులు వందన సమర్పణ చేశారు, మిఠాయిలు పంచారు.

పుల్లంపేటలో

పుల్లంపేటలోని సమితి ప్రాథమిక పాఠశాలలో ఉదయం బాలబాలికలకు, త్రివర్ణ పతాకాలతో, జాతీయ గీతాలు పాడుతూ ఊరేగింపు చేశారు. పంచాయితీ అధ్యక్షుడు శ్రీ బి. వెంకటసుబ్బయ్య ఆధ్వర్యాన సభ జరిగింది. సభకు పుర ప్రముఖులు శ్రీ ఎస్. వెంకటసుబ్బయ్య, శ్రీ సోము వెంకటసుబ్బయ్య, డాక్టరు సుబ్బరామరాజు, శ్రీ చాపా శేషయ్య మొదలగువారు వచ్చారు. శ్రీ వెంకటసుబ్బయ్య పతాకం ఎగురవేశారు. డాక్టరు సుబ్బరామరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ సుబ్బరామయ్య శ్రీ జి. వి. నరసింహారావు ఉపన్యసించారు. బాలబాలికలకు ఉచిత మధ్యాహ్న భోజనానికి పుర ప్రముఖులు విరాళాలు ఇచ్చారు. బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు.

'స్వీయమతంపట్ల హిందువుల అలక్ష్యం సహించరానిది'

శ్రీ కంచికామకోటి పీఠాధిపతి హెచ్చరిక

మద్రాసు, ఆగస్టు 19—

పవిత్రమైన శివలింగాలను, దేవతా విగ్రహాలను, దేవాలయ శిల్పాలను అవి ఉండవలసిన పవిత్రస్థానాలనుండి తొలగించి, ప్రదర్శనశాలలలో ఉంచడం శోచనీయమని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్య ఆవేదనను వ్యక్తపరిచారు.

శనివారంనాడు ఇక్కడ ప్రారంభమైన ఆగమ, శిల్ప, విద్యత్‌సదస్సులో శ్రీ శంకరాచార్య ప్రసంగిస్తూ పై విధంగా తమ ఆవేదనను వ్యక్తపరిచేప్పటికి సదస్యుల కనులు చెమ్మగిల్లాయి.

హిందువులు తమ మతంపట్ల, మత ఆదేశాలపట్ల, తమ దేవాలయాల యెడల, దేవాలయాలలో పూజల యెడల అలక్ష్యం వహించడమే ఈ అనర్థానికి, దుస్థితికి హేతువైనదని శ్రీ శంకరాచార్య అన్నారు. మరి ఏ ఇతర మతంలోను, ఎవరూ కూడా తమ మతం పట్ల, మత సంబంధమైన సంపదలపట్ల ఇంతటి నిర్లక్ష్యం, ఉదాసీనత, ఉపేక్ష వహించడంలేదని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు అభివృద్ధి గాంచడానికి శివాచార్యులు, ఉద్యోగులు గురుతర బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు. ఏ తోపప్రక్కనగాని, ఏ పొలాలలోగాని ఏదైనా ఒక శివలింగమో, ఒక దేవతా విగ్రహమో కనిపిస్తే వాటికొక మందిరం నిర్మించి, అక్కడ ఒక దీపారాధన చేయవలసిందని శ్రీ శంకరాచార్య ప్రతి హిందువుకు ఉద్బోధించారు. తాము అత్యంత ప్రాచీనమైన, మహత్తరమైన మతానికి చెందినవారమని చెప్పుకున్నంత మాత్రాన ప్రయోజనంలేదని, గొప్పమతం అనేది శాశ్వతంగా నిలిచి ఉండేటట్లు చూడడంవారి బాధ్యత అని తెలియజెప్పారు. దేవతా విగ్రహాలకు ధరింపజేసే వస్త్రాలు మనం ధరించే వస్త్రాలకంటే కూడా ఎంతో పరిశుభ్రంగా ఉండాలని, దేవతా విగ్రహాలకు నైవేద్యంపెట్టే ఆహారం మనం పుచ్చుకునే ఆహారంకంటేకూడా ఎంతో శుచిగా ఉండాలని, ఈ విషయాలలో కచ్చితమైన కట్టుబాట్లు చేయాలని సూచించారు. ఈశ్వరుని పూజలు నిర్వహించడంలో అర్చకులు గ్రామాని కంతటికీ ప్రాతినిధ్యం వహించగలరని, కనుక వారి సంప్రదాయాలకు, కుటుంబాలకు ఆలంబనం ఇచ్చి కాపాడవలసిన ఆగత్యం కలదని తెలియజేశారు.

ఆగమాలకు సంబంధించిన వివిధ మార్గాల ప్రాధాన్యాన్ని గురించి, వివిధ పూజావిధానాల ప్రాముఖ్యాన్ని గురించి శ్రీ శంకరాచార్య వివరించారు. ప్రతి ఆగమంలోను చర్య, క్రియ, యోగ, జ్ఞాన అనే నాలుగు మార్గాలు కలవని, శైవాగమాలు 28 అని, అయితే అవి అన్నీ ఇప్పుడు లభించడంలేదని వారు తెలియజేశారు. ఆగమంలోగల ఈ నాలుగు మార్గాలలోను యోగ, జ్ఞాన అనేవి దేవాలయ కర్మకాండకు సంబంధించినవి కావని అన్నారు.

"జిజ్ఞాస వలన జ్ఞానముత్పన్నమవుతుంది. జ్ఞాన పథానికి చెందిన శివాగమతత్వాలు పశువు, పాశం, పతి అనే విషయాలను చర్చిస్తాయి. భగవంతుడు పతి, ఇక కర్మ అనే పాశంచే బద్ధులైన వారంతా పశువులు. పాశమోచనమే మోక్షం పతితోకూడుపొందే పంతీపమే, ఏకత్వమే మోక్షం. పాశ బంధంనుంచి విముక్తిపొందే పథాన్నే జ్ఞానమంటారు. జ్ఞానం సాధనంగా పరమాత్మ సాక్షాత్కారం పొందడమే మోక్షపదం పొందడం. అంటే సకల చరాచరవస్తుజాలంలోను పరమాత్ముని దర్శించడం. ఇందువల్ల వెదుకని చేయడానికి ప్రతి వ్యక్తి వెనుకాడుతాడు. మన మనస్సును విశృంఖలంగా వదలివేయక భగవంతునిపై లగ్నంచేయాలి. మనోనిగ్రహం వలన పాశమోచనం సులభసాధ్యమవుతుంది. దీనినే యోగమంటారు" అని శ్రీ కామకోటి పీఠాధిపతులు అన్నారు.

పెండ్లి మర్రి సమితిలో మహిళా శిక్షణ కేంద్రం

కడప, ఆగస్టు 19—పెండ్లిమర్రి సమితిలో ఏర్పాటైన గ్రామ మహిళా కార్యకర్తల శిక్షణ కార్యక్రమం ఆగస్టు 15న ముగిసింది. ఇక్కడ జూలై 31 నుండి 14 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం అమలు జరిపారు. ఈ కేంద్రనికి జిల్లాకలెక్టరు సతీమణి శ్రీమతి జయసుందరేశన్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సంవత్సరంలో జరిగిన అంతిమ సభానావేశానికి శ్రీమతి కె. రామసుబ్బమ్మ అధ్యక్షత వహించారు. ఈ శిక్షణ కేంద్రంచెమ్ముమీదుగా పేటలో జరిగింది.

ఈ శిక్షణ కేంద్రంలో అభ్యసించిన విషయాలన్నీ గ్రామాలలో అమలు జరిపేటట్లు చూడాలని, మహిళలు కూడా ఉత్సాహంగా గ్రామాలను అభివృద్ధిచేస్తూ దేశసేవలో పాల్గొనాలని శ్రీమతి రామసుబ్బమ్మ విజ్ఞప్తి చేశారు.

మహిళలందరూ తమ బాధ్యతలను గుర్తెరిగి ఉత్సాహంతో గ్రామాల అభివృద్ధికి పూనుకొని ప్రజాసేవ చేయాలని కడప ప్రభుత్వ కళాశాల లెక్చరరు శ్రీ డి. వి. కృష్ణయ్య అన్నారు. శ్రీమతి వెంకటసుబ్బమ్మ, లక్ష్మమ్మ కూడా ఉపన్యసించారు. ఈ సమావేశానికి సుమారు 200 మంది మహిళలు హాజరైనారు. (మ. వి)

త్రిపురా ఉపసభాపతి ఏకగ్రీవ ఎన్నిక

అగర్తలా, ఆగస్టు 20—శ్రీ ఎన్. దేవ్ వెంచౌరి నిన్న త్రిపుర శాసనసభ ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఉదయపూర్ సబ్ డివిజన్‌లోని సల్గూరా నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ చౌదరి శాసనసభకు ఎన్నికైనారు.

బస్తర్ సన్నకారు రైతు సంఘాలు

భోపాల్, ఆగస్టు 19—గ్రామీణ ప్రాంతాలలో సన్నకారు రైతులందరినీ సమీకరించి వ్యవసాయ ఉత్పత్తిని పెంచే నిమిత్తం కొత్తగా చిన్న చిన్న సంఘాలను ఏర్పాటుచేయటం జరుగుతున్నది. ఈ విధంగా వ్యవసాయంలో ఒకే విధమైన ఆసక్తి కలవారందరూ చిన్న చిన్న బృందాలుగా చేరి, తమ నాయకులను వారే ఎన్నుకొని వ్యవసాయం సాగించే కార్యక్రమాలకు ప్రథమంగా బస్తర్ జిల్లాలో ప్రవేశపెట్టారు. ఈ విధంగా బృందాలుగా ఏర్పడే రైతులు తమ భూములను సమష్టి వ్యవసాయం క్రింద కలుపుకోకుండా పరస్పర సహకారంతో వ్యవసాయం పెంచగా సాగిస్తారు.

కడపలో హిందీ పరీక్షలు

కడప, ఆగస్టు 18— కడపలోని శ్రీరామకృష్ణ ఉన్నత పాఠశాలలో దక్షిణ భారత హిందీ ప్రచారసభవారు పరీక్షలను ఏర్పాటు చేశారు. ఈఏడు జరిగిన మధ్యమ పరీక్షలకు ప్రభుత్వోద్యోగులుకూడా హాజరైనందున విద్యార్థుల రద్దీ హెచ్చుగా కనిపించింది. మొత్తం ఈ పరీక్షా కేంద్రంలో సుమారు 500 మంది విద్యార్థులు హాజరైనారు. పరీక్షల కార్యక్రమం అంతా చాలా ప్రశాంతంగా సాగిపోయింది.

ప్రథమంగా ఈ పర్యాయం 8 మంది విద్యార్థులు ప్రవీణ పరీక్షలకు హాజరైనారు. హైదరాబాదులోని దక్షిణ భారత హిందీ ప్రచారసభవారు ఇక్కడ ఒక మహావిద్యాలయాన్ని స్థాపించారు. (మ. వి.)

తాకట్టులో వున్న ఆభరణాల వివరాలు

తెలియజేయవలసిన అవసరం లేదని హైకోర్టు తీర్పు

హైదరాబాదు, ఆగస్టు 18— సికింద్రాబాద్‌లోని తాకట్టు వ్యాపారుల బంగారు ఆభరణాలమొత్తాన్ని ప్రకటించాలని కేంద్ర ఎక్సైజు అధికారులు ఇచ్చిన నోటీసులను అమలు చేయరాదని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్ ఉత్తర్వు జారీ చేశారు.

అర్జీదార్లు అయిన సికింద్రాబాదులోని తాకట్టు వ్యాపారులు వడ్డీ వ్యాపారంతోబాటు బంగారం నగల వ్యాపారంకూడా చేస్తారు. వారు తాము వ్యాపారం చేసే వస్తువుల వివరాలను దాఖలు చేశారు. పరిమిత్తం తాకట్టు నగల వివరాల ప్రకటన ఇమ్మని అధికారులుకోరారు. తాకట్టు వ్యాపారులుగా తమకు బంగారం కంట్రోలు నిబంధనలు వర్తించవని వారు హైకోర్టులో అర్జీదాఖల్ చేశారు.

తాకట్టు వ్యాపారంమాత్రం చేసేవారు ప్రకటన ఇవ్వనక్కరలేదని న్యాయమూర్తి తెలియజేశారు. బంగారు ఆభరణాలను గురించి ప్రకటన ఇమ్మనడం నిబంధనలను అధిగమించడం కాగలదన్నారు.

గోదావరి నీటిమట్టం

రాజమండ్రి, ఆగస్టు 20—గోదావరిలో నీటిమట్టం నిన్న ఉదయంగా 3.4 అడుగులు పెరిగింది. ప్రస్తుతం ధవళేశ్వరం ఆనకట్టపైగా 10.7 అడుగులు నీరు ప్రవహిస్తున్నది. రైల్వే వంతెనవద్ద నదిలోతు 56.5 అడుగులు.

నది పరీవాహక ప్రాంతం అంతటా వరద ప్రమాదాన్ని గురించి హెచ్చరించడం జరిగింది. పరీవాహకప్రాంతంలోని దుమ్ముగూడెం, భద్రాచలం వేనవరం ప్రాంతాలలో నీటిమట్టం పెరుగుతున్నది. ఇక్కడికి అందిన వార్తలబట్టి తెలుస్తున్నది.

ద. ఆఫ్రికాతో ఇండొనేషియా సంబంధాల విచ్ఛిత్తి

జకార్తా, ఆగస్టు 20— దక్షిణాఫ్రికాతో గల వ్యాపార సంబంధాలను తెగతెంపులు చేసుకొని, దక్షిణాఫ్రికా విమానాలను, నౌకలను తమ దేశం మీదుగా వెళ్ళనివ్వకుండా నిషేధించాలని ఇండొనేషియా నిశ్చయించింది.

అంతేకాకుండా దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ విధానం కొనసాగేవరకూ దానితో దౌత్య సంబంధాలు పెట్టుకొనకూడదనికూడా ఇండొనేషియా నిశ్చయించింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డాం)

టెండరు నోటీసు

నం.4/సిఎ1/63—64. తేది 13—8—63

దిగువ పనికి సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నం. 1 నాగార్జునసాగర్ డాం, హిల్ కాలనీ, విజయపురి నార్తుపోస్టు, నల్లగొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 18—9—63 సా. 4 గం. వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్, సెంట్రల్ గవర్నమెంటు, ఇతర స్టేట్, రిజిస్టర్డు (ఏ) తరగతి కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి అదేరోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండరు అంగీకరించు అధారిటీ ఎట్టి కారణములు తెలుపకుండానే ఏ టెండరుగాని, అన్ని టెండర్లుగాని, నిరాకరించుటకు పూర్తిహక్కు కలిగి యుండును.

టెండర్లు, షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్లు ఆయన ఆఫీసు నుండి ఆఫీసు వేళలలో 20—8—63 నుంచి సెట్టు 1కి రు.10.20 న. పై. వంతున పొందవచ్చును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

(గ్రానైట్ రబుల్ (నల్లరాయి ముక్కలు) తయారుచేసి సప్లయి చేయుట.

ధరావత్తు సొమ్ము డిపాజిట్టు
మొత్తం 10,000 యూనిట్లకు రు. 7,500.

కంట్రాక్టు కాలపరిమితి: ఒక సంవత్సరం.
కంట్రాక్టు స్వభావం: కె2 ఫారం (పీస్‌వర్క్స్).

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఈ క్రింద కనబరచిన పనికి రిజిస్టర్డు రాష్ట్ర పి. డబ్ల్యు.డి. రైల్వే, కేంద్ర పి.డబ్ల్యు.డి. కంట్రాక్టర్లనుండి మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థల (Firms of Repute) నుండి వేర్వేరు సీల్డు టెండర్లు క్రింది సంతకముచేసిన వారిచే పిలువబడుచున్నవి. ఈ పని కిన్నెరసాని యూనిట్ ఖమ్మంజిల్లా వద్ద జరుపబడును.

వ నెం	పని పేరు	దాదాపు గుత్తా మొత్తం	గుత్తా వివరము	ధరావతు రొక్కం	పనిపూర్తి చేయు కాలము	టెండరు డాక్యుమెంట్ల విలువ	టెండరు అమ్మబడు తేదీలు	టెండరు చేరవలసిన చివరి తేది	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10
1.	బెడ్డులోని అడ్డంకి తొలగింపుట (Obstruction on Removal in bed of Saddle No: I & II) గొలుసు 34.50 నుంచి గొలుసు 37.00 వరకు మరియు 42.00 గొలుసునుండి 49.50 వరకు	5,64,000	12	1,41,000	10 నెలలు	35.70	7-9-63 నుండి 14-9-63 వరకు	16-9-63న సాయంత్రం 3-30గం.ల వరకు	

సూచిక: 1. 7వ కాలములో చూపబడు టెండరు డాక్యుమెంట్ల విలువ సేల్సుట్యాక్సుతో యిమిడియున్నది. మరియు టెండరు విలువ రొక్కం రూపమునగాని లేక మనియార్డరు ద్వారాగాని చెల్లించవచ్చును.
2. టెండరు డాక్యుమెంట్లు కార్యాలయము పనిచేయు వ్యవధిలో క్రింద సంతకముచేసినవారి కార్యాలయమునుండి పొందవచ్చును.
3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లుతో పంపవలయును. టెలిగ్రాం లంగీకరింపబడవు
4. పని M.D.S.S. లో వివరించిన ప్రకారము జరుపబడును.
5. టెండర్లు చేరు చివరి తేది సాయంత్రం 3—30 గం. లకు తెరువబడును.

బి. ఎస్. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.
తెలంగాణా ఇరిగేషన్ (ప్రాజెక్టు) సర్కిల్, హైదరాబాద్.



ఎస్కార్ట్సు లిమిటెడ్
అగ్రికల్చర్ డివిజన్ (సేల్సు అండ్ సర్వీస్) 18/4, మథుర రోడ్డు, ఫరిదాబాద్ (పంజాబ్)

సేల్సు అండ్ సర్వీస్ కేంద్రాలు: రాప్‌సన్స్, విజయవాడ. లక్ష్మి ఇంజనీరింగ్ కార్పొరేషన్, హైదరాబాద్. అగ్రో ఇండస్ట్రియల్ ప్రొడక్సు (ఏజన్సీస్) (పి) లిమిటెడ్, బెంగుళూరు. ఎక్సెల్ ఏజన్సీస్, మంగుళూరు. సెంట్రల్ ఆటో సర్వీస్ అండ్ జనరల్ ఏజన్సీస్, కల్‌పెట్టా, (ద.మలబార్). ఏ. కె. ఏజన్సీస్ (కేరళ), తిరువేంద్రం, పాండిచ్చేరి, కారైకాల్, ద.ఇ.

రమ్యమైన 2 వ వారం

అలంకార్ - విజయవాడ

న్యూటాకీ పిక్చర్ ప్యాలెస్ - నెల్లూరు

వేలాది ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్న అందాల ఆంధ్రతార

జమున నటించిన మొదటి హిందీ చిత్రం

ఏక్ రాజ్

డైరెక్షన్ : శక్తిసామంత్ మ్యూజిక్: చిత్రగుప్త

—ప్రీమియర్ రిలీజ్.

TARAKA

సరిహద్దులో చైనా చర్యలు అరికట్టాలి

గవర్నరు శ్రీ శ్రీనగేశ్ హితవు

హైదరాబాదు, ఆగస్టు 20— సరిహద్దుల్లో చైనా దురాక్రమణను అరికట్టే నిమిత్తం ప్రజలందరూ మన జవానులకు అండదండలనిస్తూ అధికోత్పత్తి ద్వారా సహాయపడాలని రాష్ట్ర గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్ అన్నారు.

హైదరాబాదులోని కార్మిక విద్య కేంద్రానికి సంబంధించిన స్నాతకోత్సవ సభలో ఉపన్యసిస్తూ వారు ఈ ప్రకారం అన్నారు:- మన సైనిక బలాలను పెంచటానికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రజలందరూ సహకరించాల్సిన అవసరం ఉంది. కేవలం సైనిక బలాలను పెంచటమేకాకుండా, తోడుగా దేశంలో ఉత్పత్తి స్థాయి కూడా పెరుగవలసి ఉంది. ఇందుకు ప్రజలందరూ ఏకోన్ముఖంగా కృషిచేయాలి. ప్రజల అవసరాలను తీర్చటానికి ప్రభుత్వం మన దేశపు ఆర్థిక రంగంలో నూతన మార్పులను తేవాలని ప్రయత్నిస్తున్నది. ఈ ఆశయ సిద్ధికి అన్ని రంగాలలోనూ ఉత్పత్తి ఇతోధికంగా పెరుగవలసి ఉంది.

కార్మికులలో విద్య విజ్ఞానాన్ని పెంపొందించటం చాల ప్రయోజన కరంగా ఉంటుంది. కార్మికులు తమకుగా సమ్మెలకు పూనుకోకుండా తక్కువ శిక్షణ పొందిన వారందరూ తోడి కార్మికులకు ఉపాధ్యాయులుగా ఉండాలి. ఈ కార్మిక విద్యా కార్యక్రమం 1959 లో స్థాపించటం జరిగింది. అప్పటినుంచి ఈ కార్యక్రమాలు చాలా విజయవంతంగా సాగుతున్నవి.

కార్మికుల బాధ్యతలు, విధులను గురించి హెచ్చుగా తర్ఫీదు యివ్వాలని హైదరాబాదు మేయరు శ్రీమతి కుముదినీదేవి అన్నారు.

ఈ శిక్షణ కేంద్ర డైరెక్టరు శ్రీ ఎస్. ఎ. ఎం. ముస్వీ స్వాగతం చెప్పారు. ఈ కేంద్ర విద్యాబోధకుడు శ్రీ కె. టి. రామాచార్ వందన సమర్పణ చేశారు.

భారత ప్రభుత్వ ముద్రణాలయాలు

ముద్రణశక్తి పెంచడానికి కృషి

ఢిల్లీ, ఆగస్టు 19—భారత ప్రభుత్వ ముద్రణాలయాలలో ముద్రణశక్తి తృతీయ ప్రణాళిక మిగులు సంవత్సరాలలో 40 శాతం అంటే 9 లక్షల పుటలనుంచి 12 లక్షల 61 వేల పుటల వరకూ పెంచుతారు. ఫారంల ముద్రణ శక్తిని కూడా మిగులు మూడు సంవత్సరాలలోను 3 వేల టన్నులు పెంచుతారు.

విస్తరణ కార్యక్రమంక్రింద రూ. 638 లక్షల వ్యయంతో ఐదు కొత్త ప్రెస్సులను పనులు జరుపుతున్నారు. ఢిల్లీలో ఒక ముద్రణాలయాన్ని పూర్తిగా పార్లమెంటు పనులకు ఉపయోగిస్తారు. పగలు జరిగిన పార్లమెంటు కార్యకలాపాలను రాత్రికి రాత్రి ముద్రణ పూర్తి చేయడం సాధ్యమవుతుంది.

కొత్త ప్రెస్సులు: కోయంబత్తూరు, కొరట్టి (కేరళ), ఢిల్లీలలో కొత్త ముద్రణాలయాల స్థాపన. కలకత్తా హేస్టింగ్స్ వీధిలోని ప్రభుత్వ ముద్రణాలయాన్ని సంత్రాగాచీ కి మార్చడం, అలీపూర్ ముద్రణాలయ సిబ్బందికి ఇళ్ళు కట్టించడం.

కొత్త ప్రెస్సుల పనులు తరవాత కూడా ఇంకా 479 వేల పుటల ముద్రణకు కొత్త ముద్రణాలయాలు అవసరమవుతాయి. ప్రస్తుతం ప్రభుత్వ ముద్రణాలయాలలో సాలుకు 12500 టన్నుల ఫారంల ముద్రణ మాత్రం జరుగుతున్నది. మొత్తం 19 వేల టన్నుల ముద్రణ అవసరం. లోటు 6500 టన్నులు. తృతీయ ప్రణాళిక అంతానికి ఈ లోటు 5500 టన్నులకు తగ్గించవచ్చని అంచనా.

ప్రజలకు మంచి ప్రభుత్వం ఏర్పాటు ముఖ్యావసరం

అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనలో కృపలానీ నిర్మాణాత్మక సూచనలు

ఢిల్లీ, ఆగస్టు 20—

"అన్నిటికన్నా ముందు ప్రజలకు మంచి ప్రభుత్వాన్ని అమర్చటం అత్యవసరం. అలక్ష్యంతో పరిపాలనలోనివారుగాని, రాజకీయపక్షాలుగాని ప్రజాసేవలో నిజాయితీ, సామర్థ్యం నిరంతర కృషి, విజ్ఞానము కలవారై ఉండాలి" అని ఆచార్య కృపలానీ నిన్న నెహ్రూ మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రసంగాంతంలో నిర్మాణాత్మకమైన సూచనలను కొన్నిటిని చేశారు.

"అధికారాలలో ఉన్నవారు—పాలక రంగంలో గానీ, రాజకీయ రంగాలలోగానీ, తాము ప్రజాసేవకులమనుకొని పనిచేయాలి" అని ఆచార్య కృపలానీ హెచ్చరించారు.

చైనాతో సంప్రదింపులు ఆపివేయాలి

చైనాతో సంప్రదింపులకై ఇక వేచి ఉండటం పనికిరాదని ఆచార్య కృపలానీ అన్నారు. "ఇప్పటికే చాలకాలం వేచి చూచాము. ఇక వారి విషయంలో మనం చేయతగినదేదో చేయడానికి ఉపక్రమించుదాం.

ఈ సందర్భంలో మొట్టమొదట, చైనావారు ఖాళీచేసిన మన భూభాగాలను మనం తిరిగి ఆక్రమించుకొందాం" అని శ్రీ కృపలానీ అనగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

చైనాతో దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని కృపలానీ సూచించారు.

"భారతదేశ రక్షణకై, శత్రువును మన భూభాగంనుండి తరిమి వేయడానికై, ఏదేశం నుండి ఎంతెంత సహాయం, సహేతుకమైన షరతులపై మనకు లభిస్తే, అంతటి ఆర్థిక సైనిక సహాయాలన్నింటినీ భారతదేశం స్వీకరించాలి" అని కృపలానీ సూచించారు.

ప్రణాళికలవల్ల దారిద్ర్యం పెరిగింది

"మూడు పంచవర్ష ప్రణాళికలు అమలు చేసుకొన్నా కూడా దేశప్రజల పరిస్థితి మరింత అధ్వాన్నమైనది తప్ప బాగుపడ లేదు. మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ స్వయంగా ప్రధాని నెహ్రూ కూడా, పేదవారు మరింత దరిద్రులయ్యారనీ, ధనవంతులు మరింత ధనికులయ్యారనీ చెప్పారు. అంటే మన ప్రణాళికలలోనే గొప్పలోపం ఏదో ప్రాతిపదికగానే ఉన్నదన్నమాట. మన ప్రణాళికలు చాల లోపభూయిష్టంగా తయారుచేసుకొన్నవనీ, అంతకన్నా లోపభూయిష్టంగా ఆచరణలో పెట్టారనీ నేను గట్టిగా చెప్తున్నాను" అని కృపలానీ అన్నారు.

"పరిపాలనలో లోపాలను గురించి చెప్పూ, ప్రభుత్వోద్యోగులలో క్రింది స్థాయిలో అవినీతి చాల పెరిగినదని కొన్నాళ్ళ క్రితం చెప్పుకొన్నారు. కాని ఈ నాడు పై ఉద్యోగులస్థాయిలోనే అవినీతి లేదని ఎవరైనా చెప్పుకోవటం అతి సాహసమే అవుతుంది. రాజకీయ రంగం పూర్తిగా దుష్టమైపోయింది. మంత్రులు, మాజీమంత్రులు, ఒకరినొకరు, అవినీతికర వ్యవహారాలలో, అవినీతిపరులైన వ్యక్తులనుండి పెద్ద మొత్తాలు లంచాలు తీసుకొన్నట్లు పరస్పరారోపణలు చేసుకోవటం నిత్యం చూస్తున్నాం" అని ఆచార్య కృపలానీ అన్నారు.

చైనాతో సంబంధాలలో, ప్రభుత్వం మొదట్లో అవలంబించిన విధానాలను ఆచార్య కృపలానీ తీవ్రంగా విమర్శించారు. టిబెట్‌ను చైనా ఆక్రమించినప్పుడు, భారత ప్రభుత్వ విధానాన్ని చైనాతో 'పంచశీల' ఒడంబడికను చేసుకోటాన్ని గొప్ప తప్పులుగా ఆరోపించారు. చైనాతో ఒడంబడిక పంచశీలకాదు పంచ—ఊక్షల అని శ్లేషించారు.

హాయిన్ ఆఫ్ అమెరికాతో చేసుకున్న ఒడంబడికను ప్రస్తావించి, ఒడంబడికలో ఏమున్నదో కూడా సరిగా లక్ష్యం ఆలోచించుకోకుండా సంతకాలు పెట్టేసి, తిరిగి ఇప్పుడు ఒడంబడికను పునరాలోచించాలని కోరటం పెద్దదేశాల ఘరానా ప్రభుత్వాలు వ్యవహరించవలసిన విధానం కాదని విమర్శించారు.

ప్రభుత్వం చెప్తున్న మాటలనుబట్టి లడఖ్ లోకన్నా ఈశాన్య సరిహద్దున మనసేనలు మంచి బలీయంగా ఉన్నవన్న దురభిప్రాయాన్ని ప్రజలకు కల్పించి వీరా అచటి సైన్యాలకుకూడా అపజయాలు చేసినందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ ప్రాంతంలో శత్రు సైన్యాలను తరిమి వేయాలని ఏకారణాలు ఆధారం చేసుకొని ప్రభుత్వం నిర్ణయించ కలిగించని ప్రశ్నించారు." ఇది కేవలం ఢిల్లీలో కూర్చుని చేసుకున్న రాజకీయ నిర్ణయం. యుద్ధరంగంలోని సేనాపతులను సంప్రదించకుండా ఇట్టి యుద్ధ నిర్ణయాలు తీసుకోటం విభ్రమజనకంగా ఉన్నది. ఈశాన్య సరిహద్దున అపజయాలను పరిశీలించి ఉన్న సంఘ నివేదికను ప్రజలకు వెల్లడించితీరాలి" అని కృపలానీ పట్టుబట్టారు.

దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించటంపై కూడా కృపలానీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

పాట్నా, ఆగస్టు 20—బీహారులో 23,075 మంది రాజకీయ బాధితులకు గత 10 సంవత్సరాలలో రు 92,01,276లు సహాయంగా అందజేశారు. 347 మంది రాజకీయ బాధితులకు రు. 1,26,121లు పింఛన్ల రూపంలో ఇదే కాలంలో అందజేశారు.

సికింద్రాబాదులోని నగర పాలక భవనాలు

అధిక బాడుగ: ప్రతిపక్ష ప్రతిఘటన

హైదరాబాద్, ఆగస్టు 20— సికింద్రాబాదులోని నగర పాలక సంఘ భవనాలకు న్యాయరీత్యా రూ. 950 మాత్రమే బాడుగ చెల్లించాలనీ, రూ. 1200 చెల్లించాలని స్థాయీ సంఘం చేసిన తీర్మానం సరికాదనీ నగర పాలక సంఘ సభ్యుల్లో కొందరు అభ్యంతరం తెలియజేశారు. స్థాయీ సంఘం చేసిన తీర్మానాన్ని ఐక్య హార సంఘం ప్రతినిధులు ప్రతిఘటించారు.

ఈ అంశంపై ముగ్గురు సభ్యుల విచారణ సంఘాన్ని ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన వీగిపోయింది. వివిధ అంశాలకు సంబంధించినవన్నీ మారకాలపై కూడా శ్రీ గోస్వామి తమ ఆక్షేపణలు తెలియజేశారు. భవనాలకు బాడుగలు చెల్లింపు విషయమై, రాష్ట్ర పబ్లిక్‌వర్క్సు శాఖవారు కొన్ని సిద్ధాంతాలు రూపొందించారనీ, పై సిద్ధాంతాల రీత్యా బాడుగలు నిర్ణయించాలని మేయర్ శ్రీ అజిత్‌సింగ్ తెలియజేశారు.

ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని రకాల వ్యవహార పత్రాలు పాలక సంఘ దృష్టికి తీసుకురావాలని సభకు అధ్యక్షత వహించిన డిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి కోరారు.

పై భవనాల బాడుగల క్రింద బాడుగ రు. 1200గా నిర్ణయించటంలో అనుచితమైన చర్య ఏదిగాని లేదని శ్రీ ఎం. ఆర్. శాంరావు అన్నారు. శ్రీ డి. సత్యనారాయణశాస్త్రి, శ్రీ సి. రాజసేన్ తదితరులు కూడా ఉపన్యసించారు.

బెల్లంపల్లి ఎరువుల కర్మాగారం మూత

కార్మికుల ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 20— హైదరాబాదులోని రసాయనిక ఎరువుల సంస్థకు సంబంధించిన బెల్లంపల్లి, మౌలాలి, బోధన్‌లలోని కేంద్రాలను మూసివేసే ప్రతిపాదనలపట్ల పై 3 కేంద్రాల కార్మికులు తమ ఆందోళన వ్యక్తపరిచారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో ఈ కేంద్రాలను విస్తరింపజేసి నూతన ఎరువులను తయారుచేయకుండా మూసివేయాలని తీర్మానించుకోవటం అన్యాయమని వారన్నారు. ఈ సమావేశానికి హింద్ మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ ఎన్. బి. గి అధ్యక్షత వహించారు. ఈ విధంగా పై కేంద్రాలను మూసివేయటంవల్ల ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోవటమే కాకుండా కార్మికులు నిరుద్యోగులవుతారని మౌలాలి, కేంద్రం సక్రమంగా పని చేయకుండా ఉండటం వాస్తవమేననీ, ఈ కేంద్రంలో హెచ్చుమంది నూనరొమై జర్మన్ల అనిస్టెంట్లు, యజమానులు కొంత శ్రద్ధ తీసుకుంటే ఈ కేంద్రాలలో అమోనియం సల్ఫేట్, సూపర్ ఫాస్పేటు తదితర ఎరువులు హెచ్చుగా ఉత్పత్తి చేయవచ్చని మరొక తీర్మానం చేశారు.

పై కర్మాగారాలను పూర్తిగా మూసివేయకుండా ఇందులోని లోపాలను నివారింపే నిమిత్తం ప్రభుత్వం ఒక సాంకేతిక నిపుణుల సంఘాన్ని నియమించాలని, పై కేంద్రాలకు సంబంధించిన అవకతవకలను విచారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

ఈ పరిస్థితుల దృష్ట్యా కార్మికులలో సంక్షోభించనిదే యజమానులు బెల్లంపల్లి కేంద్రన్ని మూసివేయరాదని మరొక తీర్మానం చేశారు.

అరబ్ ఇజ్రేల్ సరిహద్దులో ఘర్షణ

ఒక అరబ్ జాతీయుని మృతి: ఇంకొకనికి గాయాలు

టెల్ఆవీవ్, ఆగస్టు 20— మొన్న రాత్రి గాజా ప్రాంతానికి ఉత్తరాన ఒక ఇజ్రేల్ గస్తీ బృందంతో ఘర్షణపడి ఒక అరబ్ జాతీయుడు మరణించాడనీ, ఇంకొక అరబ్ జాతీయుడు గాయపడ్డాడనీ నిన్న ఇక్కడ ఇజ్రేల్ సైనికోద్యోగి ఒకరు చెప్పారు.

మర తుపాకులనూ చురకత్తులనూ ధరించిన ఈ అరబ్ జాతీయులిద్దరూ గాజా ప్రాంతంలో నుండి వచ్చి ఇజ్రేల్ గస్తీ బృందంతో ఘర్షణ పడ్డారని ఆ ఉద్యోగి చెప్పారు.

3 రాష్ట్ర మంత్రివర్గాలపై అవిశ్వాస తీర్మానాలు

బొంబాయి, ఆగస్టు 20—

సెప్టెంబరు 2 తేదీ నుండి ప్రారంభమయ్యే మహారాష్ట్ర శాసనసభ సమావేశంలో చర్చ నిమిత్తం ప్రతిపక్షాలు కన్నంవార్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించినవి.

ప్రజాసోషలిస్టుపార్టీ కమ్యూనిస్టు పార్టీ కర్షక—కార్మికపార్టీ సోషలిస్టు పార్టీ సభ్యులు సంయుక్తంగా ప్రతిపాదించిన ఈ తీర్మానంలో 'మంత్రివర్గంలో సభకు విశ్వాసం లేదని ప్రకటిస్తున్నది' అని పేర్కొన్నారు.

అస్సాం సభాపతి అనుమతి

షిల్లాంగ్, ఆగస్టు 20— అస్సాం మంత్రివర్గంలో అవిశ్వాసం ప్రకటించదలచిన ప్రతిపక్ష సభ్యుల తీర్మానానికి సభాపతి శ్రీ మహేంద్ర మోహన్‌చౌదరి నిన్న శాసనసభలో అనుమతి ఇచ్చారు.

18 మంది ప్రతిపక్ష సభ్యులు తీర్మానాన్ని బలపరిచారు.

ముఖ్యమంత్రి శ్రీ చాలిహాతో సంప్రదించిన మీదట అవిశ్వాస తీర్మానంపై చర్చకు తేదీ నిర్ణయిస్తామని సభాపతి చెప్పారు.

11 మంది ప్రతిపక్ష సభ్యులు నిన్న తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు.

రాజస్థాన్‌లో 5 అవిశ్వాస తీర్మానాలకు అనుమతి

జైపూర్, ఆగస్టు 20— నిన్న రాజస్థాన్ శాసనసభ వర్షాకాలపు సమావేశం ప్రారంభమైనప్పుడు ప్రతి పక్షాలు ప్రతిపాదించిన 5 అవిశ్వాస తీర్మానాలకు సభవారు అనుమతి ఇచ్చారు.

కనీస సంఖ్య సభ్యుల మద్దతులేకపోవడం మూలాన కమ్యూనిస్టుల అవిశ్వాస తీర్మానానికి అనుమతి లభించలేదు. 5 అవిశ్వాస తీర్మానాలపై చర్చకు తర్వాత తేదీ నిర్ణయిస్తామని సభాపతి శ్రీ రాంనివాస్ మీర్ధా ప్రకటించారు.

అమెరికాలో హిందూ విద్యార్థుల పెళ్లి

ఆస్ట్రియాజాతి హిందూ సన్యాసిచే పౌరోహిత్యం

స్యాకస్, ఆగస్టు 19—గత వారాంతంలో ఇక్కడ భారత జాతీయులైన ఇద్దరు విద్యార్థులు ఇక్కడ హిందూసంప్రదాయం ప్రకారం పెళ్ళి చేసుకున్నారు.

బొంబాయినుండి వచ్చి ఇక్కడి వోనొండగా సమాజ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న కుమారి చన్నిటమయంతి, ఉత్తరప్రదేశ్‌లోని పండిఖానునుండి వచ్చి సిరాక్యూజ్ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదువుతున్న శ్రీ ఉమియాశైవారికి జరిగిన ఈ పెళ్లికి ఆస్ట్రియాలో జన్మించి హిందూమతాన్ని స్వీకరించి ప్రస్తుతం సన్యాసుల కోవలో ఒకడుగా పరిగణింపబడుతున్న ఆచార్య ఆనందభారతి పౌరోహిత్యం వహించారు.

రాంతీర్థ బ్రాహ్మీ ఆయిల్

స్పెషల్ నం. 1. రిజిష్టర్డు.

ఇప్పుడు విటమిన్ 'సి' చేర్చబడి ఎక్కువ శక్తివంతమైనది.

చుండు, వెంట్రుకలు రాలడం నివారించడానికి అమూల్యమైన హెయిర్ టానిక్. మెదడును చల్లపరచి, శరీరమునకు బలము నిచ్చి హాయిగా నిద్రపట్టించు. విశిష్టమైన ద్రవ్యములతో ఇది శాస్త్రీయంగా తయారుచేయబడినది. శరీర మర్దనకు కూడ మంచిది. అన్ని ఋతువులలో ప్రతివారికీ ప్రయోజనకారి. ప్రతిచోటా దొరకును.

శ్రీ రాంతీర్థ యోగాశ్రమం,

దాదార్, సెంట్రల్ రైల్వే, బొంబాయి-14.

Tel: 62899 Grams: "PRANAYAM", Dadar, Bombay.



ప్రతి ఒక్క పనికి ఒక ప్రత్యేకమైన

జె. కె. ఫైలు ప్రతి ఒక్క ఫైలుకూ ఒక ప్రత్యేకతవుంది.

ఒత్తిడి హెచ్చించడం మూలంగా కాని, తగ్గించడం మూలంగా కాని తప్పు ఫైలుతో ఒప్పు పనిని చేయలేము. ఫైలింగు చేయడంలో నేర్పరితనం చూపాలంటే సరైనఫైలును ఎంచుకొని తీరాలి.

జె. కె. ఇంజనీర్స్ ఫైల్సు ఈ నాడు భారత దేశంలో అత్యంత సమగ్రమైన అనేక రకాల ఇంజనీర్స్ ఫైల్సు తయారు చేస్తున్నారు. ఉత్కృష్టమైన దిగుమతి చేసిన ఉక్కుతో తయారు చేసిన, సన్‌ఫ్లవర్ బ్రాండ్ జె. కె. ఫైల్సు చాలా నాణ్యమైనవి.

తగు పనికి తగు ఫైలు

జె. కె. ఇంజనీర్స్ ఫైల్స్

జె. కె. బిల్డింగ్, బలార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

A J.K. product

సెల్లింగ్ ఏజంట్లు: మెసర్స్ హిందుస్థాన్ జనరల్ ఏజన్సీస్.

5/16 పాత పోస్టాఫీసు రోడ్డు, కోయంబత్తూరు.

సౌందర్యం వెలువడింది!

మఫత్‌లాల్ గ్రూప్

వాయిల్స్, లినోస్

MAFATLAL GROUP

న్యూ శోరక్ (శోరక్) అహమదాబాద్ . న్యూ శోరక్, నడియాద్ . స్టాండర్డ్, బొంబాయి . స్టాండర్డ్ (న్యూ చైనా), బొంబాయి . స్టాండర్డ్ దేవాస్ . సాసూన్, బొంబాయి . సాసూన్ (న్యూ యూనియన్) బొంబాయి . సూరత్ కాటన్, సూరత్ . మఫత్‌లాల్ ఫైన్, నవసారి.

Alvars MGV. 347-TL

అహా...

ఎంత బాగుగా నున్న పరిశుభ్రతయో కోలినోస్ సురక్షకమైన నురగు వల్లనే!

కోలినోస్‌తో చిరునవ్వులు-నమ్మికైన చిరునవ్వులు

లేదా, చిరుకైన క్లోరోఫిల్ యుక్త పరిశుభ్రత కావాలంటే అడగండి.

క్రొత్త ఫార్ములా కోలినోస్ క్లోరోఫిల్.



దంతక్షయమును అరికట్టును మీ శ్వాసను దుర్గంధరహిత మొనర్చును. మీ పళ్లను తెల్లగాజేయును.

Registered user: GEOFFREY MANNERS & CO. LIMITED.

దగ్గును దూరం చేసుకొనండి

సేవించండి

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

— కేవలం నివారిణియే కాదు నమ్మికమైన టానిక్కు కూడా!



వాటర్‌బరీస్ కాంపౌండు మీద, అనేక తరాలుగా, కుటుంబాలు నమ్మకముంచి, ఆధారపడడానికిగల అనేక మంచి కారణాలలో నాలుగింటిని ఈ క్రింద ఉదహరిస్తున్నాము.

1. వాటర్‌బరీస్ కాంపౌండు దగ్గులను సత్వరం ఫలప్రదంగా నిర్మూలిస్తుంది.
2. వాటర్‌బరీస్ కాంపౌండులో క్రియోసోట్ మరియు గయాకోల్ గలవు. అవి వాయునాళములను శుభ్రపరుస్తాయి.
3. వాటర్‌బరీస్ కాంపౌండు నివారిణియేగాక నమ్మకమైన టానిక్కు కూడా. శరీర ప్రతిఘటన శక్తిని పెంపొందించడంలో సాయపడుతుంది.
4. వాటర్‌బరీస్ కాంపౌండు ఆకలిపుట్టిస్తుంది. జీర్ణమగుటలో సాయపడుతుంది. రక్తమును శుభ్రపరుస్తుంది. మరియు ఖనిజలవణముల నష్టమును భర్తీచేస్తుంది.

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

వార్నర్-లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలలో యు ఎస్ ఎ లో స్థాపితము)

WCRY-5-TEL

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

★ ★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 229 విజయవాడ 21-8-1963 బుధవారం 6 పేజీలు 8 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి.	31—00	34—00

అణ్వస్త్ర పరీక్షలపై అమెరికా అగ్నిపరీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— 1,00,000,000 మైళ్ళ దూరంలో అణ్వస్త్రం పేలినా ఇట్టే పసికట్టి ఆరాతీసే ఉపగ్రహాలను రెండింటిని అమెరికా ఈ సంవత్సరాంతానికి రోదసిలోనికి ప్రయోగిస్తుంది. రోదసిలో రహస్యంగా అణ్వస్త్ర పరీక్షలు జరిగే గుట్టును గుట్టుగానే రాబట్టగల నేర్పువీటికుంది. ఒక ఆరు ఉప గ్రహాల మాల ఒకదానిని 50,000 మైళ్ళఎత్తున రోదసిలోకి పంపాలనికూడా అమెరికా యోచిస్తున్నది.

'కాంగ్రెస్ పరిపాలనవల్లనే దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లగలిగింది'

ప్రభుత్వ విధానాలను సమర్థిస్తూ లోకసభలో అవిశ్వాసతీర్మానంపై చర్చలో శ్రీ పాటిల్ ఉద్ఘాటన

స్వాతంత్ర్యసమరంలో సంక్రమించిన అధికారాన్ని ప్రభుత్వం అక్షరాల సద్వినియోగం చేసిందని కేంద్ర ఆహారశాఖామంత్రి స్పష్టీకరణ

ఆహార వస్తువుల ధరలను సమర్థవంతంగా అదుపులో పెట్టగలిగామని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— కేంద్ర ప్రభుత్వంమీద ప్రవేశపెట్టబడిన అవిశ్వాస తీర్మానంపై లోకసభలో రెండవరోజు జరిగిన చర్చలో పాల్గొంటూ ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ యస్. కే. పాటిల్, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను చాలా గట్టిగా సమర్థించారు.

కాంగ్రెస్ పరిపాలన దేశంలో ప్రజాస్వామ్యం సజీవంగా ఉండేటట్లు చేసిందని, స్వాతంత్ర్య పోరాటం ద్వారా తనకు సంక్రమించిన అధికారాన్ని కాంగ్రెస్ శాయశక్తులా సద్వినియోగం చేసిందని ఆయన వక్కాణించారు.

మంత్రి శ్రీ పాటిల్ తమ వాక్చాతుర్యంతో ప్రతి పక్షాలవారిని గట్టిగా దెబ్బ కొట్టగలిగారు. ప్రతి పక్షాలు బాధ్యతా యుతంగా ప్రవర్తించక, జన బాహుళ్యంలో పేరు తెచ్చుకోడానికి చౌకబారు పద్ధతులను అనుసరిస్తున్నారని ఆయన విమర్శించారు.

శ్రీ పాటిల్ తమ ప్రసంగంలో తమ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ అనుసరిస్తున్న విధానాలను గట్టిగాసమర్థించారుకూడా. తమ మంత్రిత్వశాఖ అనుసరిస్తున్న విధానాలవల్ల ఆహార వస్తువుల ధరలు గత నాలుగు సంవత్సరాలబట్టి కూడా సక్రమంగా ఉంటూవచ్చినవని, పంచవర్ష ప్రణాళికను అమలు పరచడంలో తమ విధానాలు ఎట్టి సమస్యలను సృష్టించలేదని ఆయన పేర్కొన్నారు.

నేటి చర్చలలో ప్రతి పక్షాలవారుముఖ్యంగా ఆర్థిక రంగంలో ప్రభుత్వ వైఫల్యాలనుగురించి, ప్రధాని విదేశాంగ విధానాన్ని గురించి, ఉన్నతస్థానాలలో అవినీతిని గురించి, అత్యవసర పరిస్థితిలో అధికారాలను దుర్వినియోగపరచడాన్నిగురించి, బంగారం కంట్రోలు ఉత్తర్వు, నిర్బంధ పొదుపు పథకాన్ని గురించి నిశితంగా విమర్శించారు.

ప్రేక్షకులగ్యాలరీలు నేడుకూడా ప్రజలతో కిటకిటలాడి పోయాయి. ప్రవేశంకొరకు పెక్కుమంది పార్లమెంటు భవనం వెలుపల 'క్యూ'లోనిలుచున్నారు కూడా.

[illegible] శ్రీ యు. యం. త్రివేది చర్చలో పాల్గొంటూ, చైనా, పాకిస్తాన్‌ల విషయంలో ప్రభుత్వం బుజ్జగింపులతో కూడిన అనిశ్చిత విధానాన్ని అనుసరిస్తున్నదని ఆరోపించారు.

ఇండిపెండెంటు పార్లమెంటరీ వర్గ నాయకుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ ప్రసంగిస్తూ, తమ వర్గం ఈ అవిశ్వాస తీర్మానాన్ని సమర్థించడం లేదని, అత్యవసర పరిస్థితిలో జాతీయ సమైక్యతను కాపాడడం అవసరమని భావించడమే అందుకు కారణమని తెలియజేశారు. అనేక లోపాలు, బలహీనతలు ఉన్నప్పటికీ కూడా కాంగ్రెస్ దేశానికి, సంక్షుభిత పరిస్థితికి మధ్యగా నిలువగలిగిందని, భారత రాజకీయ సమైక్యతకు ప్రధాన మంత్రి చిహ్నంగా వ్యవహరించగలిగారని ఆయన అన్నారు.

డి. యం. కె నాయకుడు శ్రీ మనోహరన్ ప్రసంగిస్తూ, శ్రీ పాటిల్ ప్రసంగం, చమత్కారాలతో కళ్ళ నీళ్ళు తుడవడానికి చేసిన ప్రసంగంలా ఉన్నదని అభివర్ణించారు. అత్యవసరపరిస్థితిని ప్రభుత్వం దుర్వినియోగపరుస్తున్నదని, తద్వారా చైనీస్ దురాక్రమణ సందర్భంగా జాతి ప్రదర్శించిన సమైక్యతను నష్టపరుస్తున్నదని ప్రభుత్వాన్ని విమర్శించారు.

కమ్యూనిస్టు వర్గ నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేసే వాగ్దానాలకు అనుసరించే విధానాలకు ఎక్కడా

(మిగతా 3 వ పేజీలో)

న్యూఢిల్లీలో శుక్రవారంనాడు జరిగిన యన్. సి. సి. కేంద్ర సలహాసంఘ సమావేశానికి రక్షణమంత్రి శ్రీ వై.బి. చవన్ (మధ్యవరుస, కుడివైపు) అధ్యక్షత వహించారు

బెల్‌గ్రేడ్‌కు కృశ్చేవ్ రాక

బెల్‌గ్రేడ్, ఆగస్టు 20:— ప్రెసిడెంట్ టిటో ఆహ్వానంపై సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ రెండు వారాలపాటు యుగోస్లావియాను సందర్శించడం కోసం నేడు యిక్కడకు వచ్చారు.

గత డిసెంబరులో ప్రెసిడెంట్ టిటో సోవియట్ యూనియన్‌కు వచ్చినప్పుడు తాము ప్రారంభించిన సంభాషణలను యిప్పుడు తిరిగి కొనసాగిస్తామని శ్రీ కృశ్చేవ్ యిక్కడకురాగానే అన్నారు.

ప్రతిపక్షాలకు ఉమ్మడి విధానం పూజ్యం

—శ్రీమతి సుభద్రాజోషీ విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 20 :— ప్రతిపక్షాలవారికి ఉమ్మడివిధానం అనేది లేనేలేదని. ప్రభుత్వంపై దాడి జరపడంకోసం తాత్కాలికంగా చేతులు కలిపారని శ్రీమతి సుభద్రా జోషీ నేడు లోకసభలో విశ్వాస రాహిత్య తీర్మానంపై చర్చలో ప్రసంగిస్తూ ఆరోపించారు.

చైనా పాకిస్తాన్‌లపట్ల భారత ప్రభుత్వం ఊగిసలాట విధానాన్ని, బుజ్జగింపు ధోరణిని అనుసరిస్తున్నదని, జనసంఘంనాయకుడు శ్రీ త్రివేది ఆరోపించారు.

అవినీతి విపరీతం కావడానికి ప్రభుత్వమే కారణమని, ఆహారరంగంలో అరాజకం తల ఎత్తినదని, రక్షణచట్టం ప్రతిపక్షాలను అణగద్రొక్కడానికి ఉపయోగపడుతున్నదని ఆయన విమర్శించారు.

అంతకుముందు కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి సుభద్రా జోషీ నిన్నటి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ అమ్‌రోహా ఉపఎన్నికలో ఆచార్య కృపలానీ గాంధీ ఆశ్రమం కార్యకర్తలను వందలకొద్దీ తనకోసం ప్రచారం చేయవలసిందిగా ఒత్తిడి తెచ్చారని, అన్నారు.

ఆచార్య కృపలానీ సవాల్

ఈ ఆరోపణలకు దృష్టాంతంగా ఏ ఒక్క ఉదంతాన్ని చూపించినప్పటికీ, తాను తన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా ఇవ్వగలనని ఆచార్య కృపలానీ ఆమెను సవాల్ చేశారు.

ఆశ్రమం ధర్మకర్తఅయిన శ్రీ నెహ్రూ తరఫున ఎన్నికలలో ఆశ్రమకార్యకర్తలు పని చేశారని, దీనిలో ఏదైనా పొరపాటు వున్నట్లయితే, ఆయన ఆనాడే అభ్యంతరం పెట్టి వుండేవారని ఆచార్యజీ అన్నారు.

శ్రీ త్రివేది ప్రసంగిస్తూ, చైనీస్ ఖాళీచేసిన ప్రాంతాలలోకి అడుగు పెట్టడానికి భారతప్రభుత్వం భయపడుతున్నదని విమర్శించారు.

అస్సాం, త్రిపుర ప్రాంతాలలో పాకిస్తానీయుల అక్రమ ప్రవేశాన్ని గురించి ప్రస్తావించి ప్రభుత్వం దీన్ని అరికట్టడానికి మరింత తీవ్రతరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వులను, నిర్బంధ డిపాజిట్ పథకాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, ప్రభుత్వం [illegible] ప్రజలలో ఇది తీవ్ర అసంతృప్తిని [illegible]

(మిగతా 3 వ పేజీలో)

కామరాజ్ నాడార్ ఢిల్లీకి ప్రయాణం

మద్రాసు, ఆగస్టు 20:— కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనడానికి గాను మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ రేపు ఢిల్లీ బయల్దేరివెళుతున్నారు. వర్కింగ్ కమిటీ సమావేశం ఆగస్టు 23వ తేదీన జరుగుతుంది. శ్రీ నాడార్ 24వ తేదీన తిరిగి మద్రాసుకు చేరుకుంటారు.

చిత్రజగత్తు!

'నూరురోజులు ఆడిన అన్ని సినిమాల్లోనుండీ-దొంగిలించుకున్న సన్ని వేశాలన్నీ మన చిత్రంలో ఇరికించాను: మరి, ప్రజలకి ఎందుకు నచ్చలేదో ఖర్మ!'

బొంబాయి నగరంలో జనరల్ సమ్మె

పారిశ్రామిక ప్రాంతాలలో పని పూర్తిగా బంద్; 172 మంది అరెస్టు

బొంబాయి, ఆగస్టు 20:— నిర్బంధపొదుపుపథకానికి, అధికధరలకు వ్యతిరేకంగా బొంబాయిలో నేడు జనరల్ సమ్మె జరిగింది. తొమ్మిదిరోజులుగా సమ్మె కొనసాగిస్తున్న మునిసిపల్ ఉద్యోగులకు సానుభూతిగా నగరంలోని కార్మికులు, బ్యాంకుఉద్యోగులు, ఇతరసంస్థలలో పనిచేసేవారందరూ సమ్మెలో పాల్గొన్నారు.

మునిసిపల్ ఉద్యోగులను బలపరుస్తూ నాలుగు రోజుల క్రిందట బొంబాయి ఎలక్ట్రిక్‌సప్లయి, రవాణాసంస్థ ఉద్యోగులు, కార్మికులు సమ్మె ప్రారంభించారు. రేపు కార్మికులు, టాక్సీడ్రైవర్లు కూడా నిన్నటినుండి సమ్మె ప్రారంభించడం వల్ల నగరంలో రాకపోకలు అన్నీ బంద్‌కావడం జరిగింది.

జనసంఘం, సోషలిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీలకు చెందిన కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఈ సమ్మె జరుగుతూవుంది. ప్రారంభంలో వ్యతిరేకించినా, చివరకు కమ్యూనిస్టులు కూడా ఈ సమ్మెను బలపరచడానికి నిశ్చయించారు.

బొంబాయి రేవులోని నౌకల సిబ్బంది 2500 మంది సమ్మెలో పాల్గొనడంతో రేవుప్రాంతంలో పనియావత్తూ స్తంభించిపోయింది.

విదేశ నౌకాసంస్థలలో పనిచేస్తున్న భారతీయులు కూడా సమ్మెలో పాల్గొనడానికి నిర్ణయించారు.

గత అర్ధరాత్రినుండి నేటిరాత్రి తొమ్మిది గంటలవరకు పోలీసులు 172 మందిని అరెస్టు చేశారు. హోటల్ కార్మికులను సమ్మెలో పాల్గొనవలసిందని ఒత్తిడి చేస్తున్నవారిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియజేశారు.

ఆస్పత్రులు, వార్తాపత్రికలు, అగ్నిమాపకదళం, పాలసరఫరా కేంద్రం పారిశ్రామిక సంస్థలలో అత్యవసర విభాగాలకు చెందిన కార్మికులు తప్ప నగరంలోని అన్నిసంస్థలకు చెందిన కార్మికులు, ఉద్యోగులు ఈసమ్మెలో పాల్గొంటున్నారు. నగర పరిసరాలలో రైళ్ళ రాకపోకలు మాత్రమే కొనసాగుతున్నాయి. సమ్మెనుండి ఈ రైల్వేసర్వీసు కార్మికులను మినహాయించారు.

ఆరు సంవత్సరాల కాలంలో బొంబాయిలో తిరిగి జనరల్‌సమ్మె జరగడం ఇది మొదటిసారి. 1958 జూలై 25వతేదీనఅప్పటి బొంబాయి ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా జనరల్ సమ్మె జరిగింది.

బొంబాయి వస్త్రపరిశ్రమకు చెందిన కార్మికులలో రెండులక్షలమందికి ఐ. యన్. టి. యు. సి. సంస్థలలో సభ్యత్వంవుంది. వీరిలో చాలమంది సమ్మెలో పాల్గొనలేదని ఐ. యన్. టి. యు. సి. సంస్థ ప్రతినిధి ప్రకటించారు.

మధ్యాహ్నంవరకు సమ్మె ప్రశాంతంగా కొనసాగింది. ఒక టెక్స్‌టైలు మిల్లుముందు మాత్రం రాళ్ళతో రెండువర్గాలు విసురుకొన్నట్లు తెలిసింది.

ఇంజనీరింగ్ సంస్థలు నూనె కంపెనీలలో పని వారందరు హాజరయ్యారు. బొంబాయి పరిసరాలలో వున్న ఒక ఆటోమొబైల్ ఫ్యాక్టరీకి చెందిన కార్మికులలో నూటికి 30 మంది మాత్రమే పనులలోకి హాజరయ్యారు.

బొంబాయి పరిసరాలలో వున్న ఒక ఆటో ఆటోమొబైల్ ఫ్యాక్టరీకి చెందిన కార్మికులలో నూటికి 30 మంది మాత్రమే పనులలోకి హాజరయ్యారు.

బొంబాయి రేవువద్ద గల ఇంజనీరింగ్ సంస్థల కార్మికులు 15 వేలమంది సమ్మెలో పాల్గొన్నట్లు పోర్టుట్రస్టు యూనియన్ విలేకరులు తెలియజేశారు.

నగరంలోని 450000 గుమస్తాలు, 85 వేల కర్మచారులు సభ్యత్వంగల బొంబాయి గుమస్తా సంఘంవారు తమ సభ్యులు అందరు సమ్మెలో పాల్గొన్నారని ప్రకటించారు.

[illegible]

(మిగతా 2 వ పేజీలో)

బొంబాయి బస్సులో ప్రేలుడు

బొంబాయి, ఆగస్టు 20:— బొంబాయి నగరంలో బొంబాయిఎలక్ట్రిక్ సప్లయిరవాణా సంస్థవారిసమ్మెమూలంగా ప్రజలకుకలిగినయిబ్బందిని కొంతవరకైనా తీర్చే ఉద్దేశంతో ప్రభుత్వం నడుపుతున్న కొద్ది బస్సులలోను ఒక బస్సులో నేటిసాయంకాలం ప్రేలుడు సంభవించి 15 మంది గాయపడ్డారు.

భిండి బజారు ప్రాంతంలో తిరుగుతున్న ఈబస్సుకూడా ప్రేలుడు ఫలితంగా నష్టపడింది.

గాయపడినవారిలో — డ్రైవరు, ఒక హోంగార్డు, కండక్టరు సహా ఆరుగురు ఆసుపత్రిలో చేర్చబడ్డారు. కండక్టరు పరిస్థితి తీవ్రంగానేవున్నదని తెలుస్తున్నది. మిగిలినవారిలో ముగ్గురికి స్వల్పగాయాలు తగిలినందున ప్రథమ చికిత్స చేసి ఇళ్లకు పంపివేశారు.

పశ్చిమబెంగాల్‌లో కమ్యూనిస్టుల రహస్య కార్యకలాపాలు

కలకత్తా, ఆగస్టు 20:— ఇండియా రక్షణ నిబంధనల క్రింద అరెస్టయి జైళ్ళలో ఉన్న కమ్యూనిస్టులలో చైనీస్ పట్ల అభిమానం కలిగి రహస్యంగా సంచరిస్తున్న కమ్యూనిస్టులు ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగిస్తున్నారనడానికి తగిన ఆధారాలు తనవద్ద వున్నవని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు ఇక్కడ పేర్కొన్నారు.

వివరాలను పరిశీలించిన పిదప ప్రభుత్వం ఈ విషయంలో తగు చర్యలను గైకొనదలచినదని కూడా ఆయన పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఈ విషయంలో అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ, రాష్ట్రంలో యిటీవల కొన్నిచోట్ల చైనీస్‌పట్ల అభిమానం గల కమ్యూనిస్టుల కార్యకలాపాలు ఎక్కువగానే జరుగుతున్నాయనిఆయన అన్నారు.

చైనీస్‌పట్ల అభిమానం గల కమ్యూనిస్టు కార్యకలాపాలవల్లనే, కమ్యూనిస్టు పార్టీని ప్రభుత్వం నిషేధిస్తుందా అని ప్రశ్నించగా కమ్యూనిస్టులలో చైనీస్‌పట్ల అభిమానం గల కమ్యూనిస్టులపై అవసరమైన చర్యలన్నీ గైకొనబడగలవనీ, అయితే మొత్తంమీద పార్టీని నిషేధించడం తమఅభిప్రాయం కాదనీ, అలా చెయ్యడం ప్రజాస్వామ్యానికి స్వస్తిచెప్పడమే కాగలదనీ ఆయన అన్నారు.

రాష్ట్రంలో కొన్నిచోట్ల చైనీస్‌కు అనుకూలంగావున్న పోస్టర్లనుగురించి చెబుతూ యివి రహస్యపోలీసుశాఖసమర్థతకు అప్రతిష్ఠాత్మకం కాదా అని ఒక పత్రికాప్రతినిధి ప్రశ్నించగా, ఆ మాట నిజమే అయినప్పటికీ అవి అచ్చువేసిన పోస్టర్లు కావు కనుక ఆ శాఖపైన బాధ్యతపెట్టడం కష్టమని శ్రీ సేన్ అన్నారు.

రేషనింగ్ ప్రవేశపెట్టకుండా అవసరవస్తుసామగ్రి ధరలు పెరగకుండా అదుపులో పెట్టడం సాధ్యపడదనే తాను నమ్ముతున్నానని కూడా ఆయన అన్నారు.

న్యాయమైన ప్రాతిపదికపై నదీ జలాల వినియోగం

కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— నీటిపారుదల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల ప్రయోజనాలను అనుభవించడంలో గల ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించడానికి నాల్గవ ప్రణాళికా కాలంలో ప్రయత్నంచేయబడగలదని నీటిపారుదలల శాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావు, మహారాష్ట్ర పార్లమెంటు సభ్యులకు హామీ యిచ్చినటు తెలియవచ్చింది.

నిన్న యిక్కడ నీటిపారుదలశాఖ సలహాసంఘ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ, అవసరమైతే ఈ విషయమై ప్రత్యేకంగా చర్చించగలమని డాక్టర్ కె. యల్. రావు వాగ్దానం చేశారు.

పార్లమెంటరీ సలహా సంఘం సమావేశంలో కృష్ణా గోదావరీ నదుల నీటిపంపకం విషయం తిరిగి చర్చకువచ్చింది.

ఒక ప్రాజెక్టును మంజూరు చేయుడంవల్ల ఇంకొక రాష్ట్రంలోని ప్రాజెక్టుకు నష్టం కలుగనీయరాదని, ఈ విషయాన్ని తరచిచూచిన పిమ్మటనే ప్రాజెక్టులు అనుమతింపబడ్డాయని శ్రీ కె. యల్. రావు స్పష్టీకరించారు.

తమ రాష్ట్రాలలోని ప్రాజెక్టుల తీరును పరిశీలించడానికి స్వయంగా అక్కడకు వెళ్లే ఏర్పాటులను తమకు కలుగచేయాలని సభ్యులు కోరారు. ఇది అవసరమైన చర్య అని, ప్రాజెక్టు అధికారులు స్వయంగా చేసిన ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకురావడానికి, [illegible] కలిగించగలదని శ్రీ కె. యల్. రావు పేర్కొన్నారు.

ఈ విషయమై తాను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రులతో చర్చించగలనని ఆయన తెలియచేశారు.

నీటిపారుదలస్కీములకై కేటాయించబడిన ధనం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర పనులకు వినియోగిస్తున్నారని కొందరు సభ్యులు పేర్కొనగా, ఈ పద్ధతి నిరూపించడానికి తాను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించగలనని మంత్రి శ్రీ రావు వాగ్దానం చేశారు.

పరిపాలనా యంత్రాంగం సంస్కరణకు ప్రభుత్వ సంకల్పం

త్వరలోనే ఉన్నతాధికార సంఘాన్ని నియమించనున్నట్లు శ్రీ శాస్త్రి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) ఢిల్లీ, ఆగస్టు 20:— ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థను సంస్కరించే విషయమై పరిశీలించడానికి ఒక ఉన్నతాధికార కమిటీని లేదా కమిషన్‌ను నెలకొల్పనున్నట్లు హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేటిఉదయం పార్లమెంటు సభ్యుల సలహాసంఘం సమావేశంలో ప్రకటించారు.

ప్రస్తుతం పరిపాలనలో జరుగుతున్న ఆలస్యానికి కారణమైన చట్టాలను, నిబంధనలను సవరించి ప్రభావాత్మకమైన మార్పులు సూచించడానికై ఈ పరిశీలన జరగగలదని తెలుస్తున్నది.

ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థను పూర్తిగా సంస్కరించవలసిన అవసరం కలదని హోంమంత్రి స్పష్టం చేశారు. పారిశ్రామికరంగానికి చెందిన నిపుణులతోసహా అనధికార, అధికార ప్రతినిధులతో ఈ ఉన్నతాధికార సంఘం ఏర్పడగలదని [illegible]

అమెరికాలో మాజీ ప్రెసిడెంట్ హెర్బర్టు హూవర్ అధ్యక్షతన ఏర్పరచిన కమిషన్ పద్ధతిలో భారత ప్రభుత్వం నియమించనున్న పరిపాలనా సంస్కరణల కమిటీ వుండగలదని, గతంలో అనేక కమిటీలు నివేదికలు సమర్పించినప్పటికీ, పరిపాలనారంగంలో తీవ్రమైన మార్పులను [illegible] హోంమంత్రి [illegible]

[illegible]

(మిగతా 3 వ పేజీలో)

గోదావరివరద తగ్గుముఖం

(మన విలేఖరి) భద్రాచలం, ఆగస్టు 20 :— గోదావరి వరద భద్రాచలంవద్ద నీటిమట్టం (సముద్ర మట్టానికి) 160 అడుగులకు చేరుకున్న పిదప నేటి ఉదయం నుండి మెల్లగా తగ్గుముఖంపట్టిన సూచనలు కలిపిస్తున్నాయి.

[illegible] ప్రవాహ కేంద్రాలనుండి [illegible] వార్తలు కూడా వరద మెల్లగా తగ్గుముఖం పట్టుతున్నదనాటె నిజమేనని ధ్రువపరిచినవి.

నేటి మధ్యాహ్నం 12 గంటలకు [illegible] వరద నీటిమట్టం 159.9 అడుగులు. [illegible] వద్ద ఆనకట్టపై నీటిమట్టం 20.1 అడుగులు.

భద్రాచలం వద్ద లాంచి సర్వీసు ఇంకా ప్రారంభంకాలేదు.

ధవళేశ్వరంవద్ద వరద పరిస్థితి

రాజమండ్రి, ఆగస్టు 20 :— నేటి సాయంకాలం ధవళేశ్వరంవద్ద ఆనకట్టపై నీటిమట్టం

[మిగతా 3 వ పేజీలో]

"మాతృహృదయం"

కలకత్తా, ఆగస్టు 20:— ఏనుగుపిల్లను అదుపులో పెట్టడానికి అంకుశాన్ని వినియోగించిన డెబ్బై ఏళ్ళ మావటీడుని చర్య ఫలితంగా కోపోద్రిక్తురాలైన తల్లి ఏనుగు అతనిని చంపి పెట్టిన సంఘటన ఒకటి ఆలీపూర్ జంతు ప్రదర్శనశాలలో నిన్న జరిగింది.

ఆడ ఏనుగును, దానిపిల్లను మంచినీటి తొట్టికి తీసుకువెడుతూ, మార్గమధ్యంలో అంకుశాన్ని మావటీడు వాడడం జరిగిందని, దానితో ఆడ ఏనుగు రెచ్చిపోయి, తన తొండంతో అమాంతం అతనిని ఎత్తుకుని పైకెత్తి, నేలపైకి విసిరి అతనిని చితకత్రొక్కివేసింది.

అతర్వాత, దుష్పులున్న పార్కులో జొరబడి, స్వైరవిహారం చేస్తూ ఉండగా ఆ ఏనుగును హతమార్చడం సంభవించింది.

విజ్ఞప్తి

శ్రీ వాజపేయాజుల సుబ్బయ్య భాగవతార్‌గారు

ఉంగుటూరులో వారి స్వగృహంలో ది. 13—8—63 మంగళవారం మధ్యాహ్నం గం. 12—30 లకు స్వర్గస్థులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

అభిమానులు, శిష్యులు, వారి యెడలకల అభిమానాన్ని, గురుభావాన్ని తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

ది 19 8 63

లలితకళా సమితి
తాడేపల్లిగూడెం

క్యాలెండర్లు

ఆకర్షణీయమైన డిజైన్సుగల 1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి. అనుభవంగలఏజంట్లు కావలెను. మంచి కమిషను. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి.

THE AJANTA OFFSET PRINTERS, Post Box No. 132, SIVAKASI.

ముక్కు దిబ్బడేసిందా? మిస్టాల్ వాడండి!

మిస్టాల్‌తో ముక్కు దిబ్బరను వదలించికోండి. ముక్కు రంధ్రంలో ఒక్కొక్క చుక్క వేస్తుంది. ముక్కుపుటాను, గొంతునూ తెరుస్తుంది. వరకు పోతుంది, అంతే.

మిస్టాల్ డ్రాప్స్ — జలుబు, దగ్గులు, ముక్కు దిబ్బర, గొంతు వాపుకు పోవులు, మొదలైన అన్నింటిని కలిగే ముక్కు దిబ్బరకు రక్షణ ఏవారికి.

ఇప్పుడు ఇంకా లభించేవి: మిస్టాల్ ఎఫెడ్రిన్ సహితం, మిస్టాల్ అక్వ్యాస్, మిస్టాల్ మిస్ట్.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: ... (బొంబాయి) ప్రైవేట్, 1, బందర్ స్ట్రీట్, మద్రాస్-1.

అక్రమలాభపరులపై రక్షణ చట్టం

ప్రయోగింపబడుతున్నట్లు శ్రీ పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— అక్రమ లాభాలకు ఆహారధాన్యాలను అమ్మజూపే వర్తకులకు వ్యతిరేకంగా, దేశరక్షణ చట్టం ఉపయోగింపబడినదని, కేంద్ర ఆహార వ్యవసాయశాఖామంత్రి శ్రీ పాటిల్, నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

సాంఘిక వ్యతిరేక వర్తకులను అదుపులో పెట్టడానికి రక్షణచట్టాన్ని ప్రయోగించవలసినదిగా రాష్ట్రాలకు కేంద్రం ఆదేశించినట్లు ఉపఆహారమంత్రి శ్రీ థామస్ తెలియచేశారు.

అయితే రాష్ట్ర ప్రభుత్వాలు చీకటిబజారు వర్తకులను అరెస్టు చేసిన ఉదంతం ఏదీ కనిపించదేమని ఒకరు ప్రశ్నించగా, రాష్ట్రాలు, వందల కొద్దీ వర్తకులను అరెస్టు చేసినట్లు పాటిల్ ప్రత్యుత్తరమిచ్చారు.

పశ్చిమబెంగాల్‌లో బియ్యం కొరతగా వున్నదని శ్రీమతి రేణూచక్రవర్తి పేర్కొనగా, పరిస్థితి ఇటీవల బాగుపడినదని, నేపాల్‌నుంచి బియ్యం చేరినవని, బర్మా, అమెరికాలనుంచి బియ్యం రాగానే, పశ్చిమబెంగాల్‌కు తరలించగలమని పాటిల్ చెప్పారు.

పశ్చిమబెంగాల్‌లో బియ్యంధర అదుపులో వుందని, ఒరిస్సా పశ్చిమ బెంగాల్‌లలో కొన్ని ప్రాంతాలలో బియ్యం ధరలు పెరిగినప్పటికీ ఇప్పుడు తగ్గుముఖం పట్టాయని శ్రీ థామస్ అన్నారు. అస్సాంలో బియ్యంకొరత రాకుండా కేంద్రం సప్లయ్‌చేసిందని నిరుటికంటె ఈఏడు కేరళలో బియ్యంధరలు తగ్గాయని ఆయన అన్నారు.

విజయవాడ బస్సుడిపోలో పోస్టుఆఫీసు ఏర్పాటు

విజయవాడ, ఆగస్టు 20:— విజయవాడలోని ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. బస్సు డిపోలో ఈనెల 21 వ తేదీనుంచి ప్రయాణీకుల సౌకర్యార్థం పోస్టు ఆఫీసును ఏర్పాటు చేస్తున్నారు.

ఈ పోస్టు ఆఫీసు ఉదయం 6 నుంచి 10 వరకూ, సాయంత్రం 3 నుంచి 6 వరకూ పనిచేస్తుంది.

క్యుషూ దీవిలో విపరీతంగా వర్షాలు

టోక్యో, ఆగస్టు 20:— క్యుషూ దీవిలో గత బుధవారం నుంచి కురుస్తున్న కుండపోత వర్షాల ఫలితంగా 14 గురు మృతిచెందారని, 17 మంది కనిపించడంలేదని, 28 మంది గాయపడ్డారని నిన్న పోలీసులు చెప్పారు.

సభలు-సమావేశాలు

విజయవాడ, ఆగస్టు 20:— ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మసీల సంఘం సర్వసభ్య సమావేశం ఈనెల 26 వ తేదీ సాయంత్రం 3 గంటలకు విజయవాడ సారసామ్రాజ్యం డిపోలో జరుగుతుందని శ్రీ కలంబెంట్ల విష్ణువర్ధనరావు ప్రకటిస్తున్నారు.

శ్రీ శోభకృతునామసంవత్సర

భాద్రపద శుద్ధ విదియ
1963 ఆగస్టు 21, బుధవారం
శుద్ధ విదియ ప. 12—24 వరకు
పుబ్బ: ప. 10—27 వరకు
వర్జ్యం సా. 6—6 మొదలు 7—48 వరకు

స్వతంత్రత

సంకల్పం స్వతంత్రం కాదు. అది కార్య కారణ నియతికి లోబడినదే. కాని, సంకల్పానికి మరుగున ఒకానొకటి ఉన్నది. అది స్వతంత్రం.
—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 21, బుధవారం

నిరాధారమైన అనుమానం

సమష్టి వైమానిక విన్యాసాల నిమిత్తం అమెరికా, బ్రిటన్‌లతో కుదుర్చుకున్న ఒడంబడిక భారతదేశ మూల విధానాలకు భంగకరంకాదనీ, శత్రు దాడుల నుంచి దేశాన్ని సంరక్షించే బాధ్యత పూర్తిగా భారత వైమానిక దళానిదేననీ నిన్న లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన విన్న తరవాతనైనా ఈ ఒడంబడికపై సందేహాలూ, విమర్శలూ సమసిపోతాయనే విశ్వసిస్తున్నాము.

దేశరక్షణ నిమిత్తం పశ్చిమ దేశాలతో మనం చేసుకునే ప్రతి ఒడంబడికలోనూ ఏదో ఒక చిదంబర రహస్యం ఇమిడివున్నదనీ, దానివల్ల మన తటస్థ విధానానికి భంగం ఏర్పడుతుందన్న అనుమానం పెనుభూతం వలె కొందరిని నిరంతరం వెంటాడుతుంటుంది. అలాకాకపోతే, "బ్రిటన్, అమెరికాలు భారత దేశంలో విమాన కేంద్రాలను నెలకొల్పుకోడానికి సమష్టివైమానిక విన్యాసాలు మొదటి మెట్టు" అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ లోకసభలో నిరాధారమైన అనుమానాన్ని వెలిబుచ్చి వుండడు.

బాంబరు విమానాలతో సహా చైనాకు మనకంటె శక్తివంతమైన విమాన బలముండడం సుప్రసిద్ధం. గత అక్టోబరు దాడిలో చైనా తన విమాన బలాన్ని ఉపయోగించలేదే గాని, దురదృష్టవశాత్తూ ఒకవేళ అలా జరిగినట్లయితే, మన ప్రధాన నగరాలు పెక్కింటికి అపార నష్టం వాటిల్లి వుండేది.

ఆధునిక పద్ధతులతో టిబెట్టులో చైనా సురక్షితములైన విమానాశ్రయాలను అనేకం నిర్మించుకున్నది. మన విమానాలు చైనా పట్టణాలపైకి పోవడంకంటె టిబెట్టునుంచి శత్రు విమానాలు మనదేశం మీదికి రావడం ఎంతో సులభం.

పై పరిస్థితులలో సాధ్యమైనంత త్వరలో మన వైమానిక బలాన్ని వృద్ధి చేసుకోడం, మన వైమానికులను అన్ని విధాలైన రణ విన్యాసాలలో సుశిక్షితులను చెయ్యడం, మనకు కావలసిన వైమానిక సహాయాన్ని ఇతర దేశాలనుంచి స్వీకరించడం ఆత్మరక్షణదృష్ట్యా అత్యవసరమని అందరూ అంగీకరించవలసిందే.

మన తటస్థ విధానం ఇందుకు అడ్డురాదు; రాకూడదు. విశ్వాస రాహిత్య తీర్మానంపై మాటాడుతూ నిన్న ఆచార్య కృపలానీ పక్కాణించినట్టు దేశరక్షణ ప్రధాన లక్ష్యంగా పరిస్థితులనుబట్టి మన విధానాలను నిర్ణయించుకొనవలసిందే గాని, తటస్థ విధానమే సర్వకాలాబాధితమైనధర్మసూత్రమన్నట్లూ, దానిని తప్పడం పాపకార్యమన్నట్టు భావించడం విజ్ఞతకాదు.

గత అక్టోబర్‌లో చైనా పెద్ద ఎత్తున దాడి ప్రారంభించిన పిమ్మట మన ఉత్తర సరిహద్దులలో రాడార్ కేంద్రాల అవసరాన్ని గుర్తించి అమెరికా, బ్రిటన్‌లతో ఒప్పందం కుదుర్చుకున్నామని, అత్యంత ఆధునికమైన రాడార్ పరికరాల వినియోగంలో భారత వైమానికులు శిక్షణ పొందడం అవసరమనీ ప్రధాని నెహ్రూ స్పష్టంచేశారు.

అయినప్పటికీ, శబ్దంకంటె వేగంగా పయనించే విమానాలను విదేశాలనుండి సేకరించుకునే వరకు రాడార్ పరికరాల వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని వాయిదా వేయవలెననడం చేతులు కాలిన పిమ్మట ఆకుల కోసం వెతకమన్న సామెతకు జత కాగలదు.

ఇంతకూ, అమెరికా, బ్రిటన్‌లతో మనం కుదుర్చుకున్న ఒడంబడికలో ఏ చిదంబరరహస్యమూ లేదు; ఏ మూల సూత్రానికీ అది భంగకరంకాదు. ఉమ్మడి వైమానిక విన్యాసాలు తాత్కాలికాలే. విదేశీబలాలు భారతభూభాగంపై శాశ్వతంగా వుండేషరత్తు లేవీ ఒప్పందంలో లేవు. వైమానిక విన్యాసాలు చైనా సరిహద్దులకు సమీపంలో కొనసాగింపబడవు. చైనా దాడిచేసిన పక్షంలో అట్టి దాడులనుంచి భారతదేశాన్ని రక్షించడమే వాటి ముఖ్యోద్దేశం. ఆ రక్షణబాధ్యత కూడా భారత వైమానిక దళానిదేతప్ప ఇతరులదికాదు.

మనంతట మనం చైనాపై దాడిచేసుకునే పరిస్థితి లేకపోవచ్చుగాని, వెనుకటివలె మరొకమారు చైనా ఇండియాపై దాడిచేసినట్లయితే, చైనీస్ సైనిక కేంద్రాలపైన, వారి సరఫరామార్గాలపైన మన విమాన బలాన్ని ప్రయోగించ వలసిన అవసరం తప్పకుండా కలుగుతుంది. అందుకేమి, మన నగరాలను, మన పారిశ్రామిక కేంద్రాలనూ సంరక్షించుకోడానికేమీ విదేశవిమానాల అవసరం మనకు తప్పదు.

ముందు జాగ్రత్తలు పుచ్చుకోనందుకు ప్రభుత్వాన్ని విమర్శించవచ్చునేగాని, ఆత్మరక్షణకు ప్రభుత్వం పుచ్చుకునే ప్రతి చర్యనూ పాక్షికదృష్టితో పరికించడం ఆత్మగౌరవానికి గాని, దేశభక్తికిగానీ నిదర్శనం కాదు.

పోచంపాడు ప్రాజెక్టు మెయిన్‌కాల్వ దర్యాప్తు

ప్రారంభించడానికి ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 20.— పోచంపాడు ప్రాజెక్టు స్టోరేజి పథకంగా మారిన కారణంగా, అందుకు సంబంధించిన మెయిన్ కాల్వ దర్యాప్తు పనిని చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని నేడిక్కడ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఆంధ్రప్రభ విలేఖరికి తెలియజేశారు.

నలభై ఐదు మైళ్ల వరకు మెయిన్ కాల్వను మునుపొకసారి దర్యాప్తు చేశారని, ప్రస్తుతం సవరించిన పథకం ప్రకారం 70 వ మైలు వరకు ఈ కాల్వ త్రవ్వబడగలదని, ఇదిఆరులక్షల ఎకరాలకు వినియోగిస్తుందని ఆ ప్రతినిధి వివరించారు.

ప్రస్తుతం పోచంపాడు ప్రాజెక్టు స్థలంలో ఉన్న సర్కిల్, ఈ కాల్వ దర్యాప్తు పనిని చూడాలని కోరబడగలదని, నిధుల కొరత కారణంగా ఈ ఏడాదిలో డామ్ స్థలంవద్ద పనికొనసాగకపోవచ్చని పేర్కొన్నారు.

ఈ ఏడాది మరొక రు. 100 లక్షలు కేటాయించాలని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారని, అయితే ప్రభుత్వం మరొక రు. 15 లక్షలు మాత్రం కేటాయించవచ్చని ఆ ప్రతినిధి వివరించారు.

1964—65 లో పోచంపాడుకు రెండు కోట్ల రూపాయలను కేటాయించే పక్షంలో రెండు ప్రత్యేక సర్కిల్సును ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిందని, అప్పుడు పోచంపాడు ప్రాజెక్టుకు వేరే చీఫ్ ఇంజనీర్‌ను వేసే ప్రసక్తి కూడా పరిశీలించబడగలదని ప్రతినిధి పేర్కొన్నారు.

పార్లమెంటు సభ్యులకు కార్ల సరఫరా

మంత్రిచే ప్రతిపాదన త్రోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— పార్లమెంటు సభ్యులకు, అధికారులకు కార్లను ప్రియారిటీ పద్ధతిన సప్లై చేస్తున్నారనీ, ఐతే వారు వాటిని తిరిగి అమ్మే గడువు రెండు సంవత్సరాలుగాక నాలుగు సంవత్సరాలకు పొడిగించబడినదనీ, నేడు రాజ్యసభలో భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం శ్రీ ఎ. ఎం. తారిఖ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం తెలియజేశారు.

పార్లమెంటు సభ్యులలో మాజీ గవర్నర్లకు కొంత ప్రాధాన్యత ఇచ్చినట్లుగా మంత్రితెలియజేశారు.

వాయిదాల పద్ధతిన పార్లమెంటు సభ్యులకు కార్లు ఇవ్వాలనే ప్రతిపాదనను మంత్రి త్రోసివేశారు.

కార్ల ఉత్పత్తిని పెంచటానికి ప్రభుత్వం వద్ద ఒక కార్యక్రమం కలదని కూడా ఆయన అన్నారు.

అప్రోప్రియేషన్ బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— నేడు లోకసభ వర్తమాన ఆర్థిక సంవత్సరానికి రు. 33.9 కోట్లకు అప్రోప్రియేషన్ బిల్లును ఆమోదించింది.

కళాశాలలలో చాలినంతగా అధ్యాపకులు లేని పరిస్థితి

విద్యార్థుల సంఖ్య 11 శాతం పెరిగిందని 1961-62 యు.జి.సి. నివేదికలో వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— 1961—62లో యూనివర్సిటీలలో, కళాశాలలో మొత్తం 11,55,380 విద్యార్థులు చేరారని ఆ సంవత్సరపు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నివేదికలో పేర్కొనబడింది. రాజ్యసభకు నేడు ఆ నివేదిక సమర్పించబడింది. క్రితం సంవత్సరంకంటె 1,07,532 మంది ఎక్కువగా చేరారు. అంటే దాదాపు పదకొండు శాతం పెరిగింది.

దురదృష్టవశాత్తు, విద్యార్థులసంఖ్య పెరుగుదలకు అనుగుణంగా అధ్యాపకులసంఖ్య పెరగలేదని నివేదికలో వివరించబడింది. ఉన్నత విద్యావకాశాలు త్వరితగతిని పెరగడంతో, యూనివర్సిటీలకు చాలాఇబ్బందికలిగిందని, తత్ఫలితంగా విద్యా ప్రమాణాలు "బాగా దెబ్బ"తినే ప్రమాదం కలదని భావించబడింది. యూనివర్సిటీ విద్యా ప్రయోజనాలను పూర్తిగా పొందగల విద్యార్థులను మాత్రమే చేర్చుకోడానికి యూనివర్సిటీలు శ్రద్ధవహించడం అవసరమని సూచించడం జరిగింది.

టెక్నాలజీ సంస్థలలో విద్యార్థుల ప్రవేశ ప్రసక్తి

1963 లో టెక్నాలజీ సంస్థలలో విద్యార్థులను చేర్చుకొనే సందర్భంగా జరిగిన నిర్ణయాలపై చాలా ఫిర్యాదులు వచ్చాయన్న విషయాన్ని మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ రాజ్యసభలో నిరాకరించారు.

రక్షణ నిబంధనల సమస్య

వివిధ రాష్ట్రాలలో రక్షణ నిబంధనలను పనిచేసేతీరును పరిశీలించడానికిఒక కమిషన్‌ను ప్రభుత్వం నియమించ దలిచిందన్న విషయాన్ని హోంమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి రాజ్యసభలో నిరాకరించారు.

దక్షిణ ఇండియా కార్పొరేషన్ మేయర్ల సమావేశం ఏర్పాటు

బెంగుళూరు, ఆగస్టు 20:— దక్షిణ ఇండియాలోని కార్పొరేషన్ల మేయర్లు ఈనెల 26 వ నాటి, 27వ నాటి త్రివేండ్రంలో సమావేశమవుతారని నిన్న ఇక్కడ మద్రాసు మేయర్ ప్రకటించారు.

ఫ్రాన్సు సమీపంలో అమెరికన్ విమానాల ప్రమాదం

అరే, ఆగస్టు 20:— అమెరికా విమాన వాహకనౌక అయిన "ఇండిపెండెన్సు" నుండి బయలుదేరిన మూడు హాక్ జెట్ విమానాలు పెట్రోలు లేకపోవడంవల్ల ఫ్రాన్సు సమీపంలో కూలిపోయాయి. నాలుగవ జెట్‌విమానం జాడ తెలియలేదు. బహుశా ఈవిమానంకూడా పడిపోయి వుండవచ్చునని భావిస్తున్నారు.

మూడు విమానాలలోని పైలట్లు సురక్షితంగా బయటపడటం విశేషం.

నాలుగవ విమానంగురించి దర్యాప్తు కొనసాగుతూవుంది. ఈవిమానాలు కూలిపోవడంవల్ల ఒకరికి మాత్రమే గాయాలు తగిలాయి.

క్రిస్మస్ దీవులలో అణ్వస్త్రపరీక్షల కేంద్రం

మూసివేయడానికి అమెరికా నిర్ణయం

హోనోలులు, ఆగస్టు 20:— పసిఫిక్‌లోని క్రిస్మస్ దీవులలో తన అణ్వస్త్ర పాటవపరీక్షల కేంద్రాన్ని సెప్టెంబరు 21 వ తేదీకి పిమ్మట సాధ్యమైనంతత్వరలో మూసివేయడానికి అమెరికా నిర్ణయించుకొన్నట్లు అణుశక్తి కమిషన్ ప్రకటించింది

బ్రిటిష్ ప్రభుత్వం ఆధీనంలోవున్న క్రిస్మస్ దీవులను అణ్వస్త్ర పాటవ పరీక్షలకై అమెరికా కౌలుకు పుచ్చుకొన్నది.

హైదరాబాద్, ఆగస్టు 20:— మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాంమేథి, శ్రీమతి మేథీ, రాజభవన్ మకాంనుంచి వెళ్ళారు.

కేరళ సమాజం, హైదరాబాద్ అధ్యక్షుడు శ్రీ పి. కె. హాజర్ గవర్నరును కలుసుకున్నారు.

బొంబాయి మునిసిపల్ సమ్మె

(1 వ పేజీ తరువాయి)

రాళ్ళురువ్వగా వెంటనే దుకాణాలు కట్టివేశారు. నగరంలోని టోకువర్తకులు అందరు తమ దుకాణాలను మూసివేశారు. మహావీర జయంతి పండుగ రోజుకాబట్టి స్టాక్ ఎక్స్ఛేంజిని మూసివేశారు.

హోటళ్ళు, భోజన వసతులు కల సంస్థలు మూసివేశారు. నగరంలోని పాఠశాలలలో ఎక్కువభాగం మూసివేయడం జరిగింది. కాలేజి విద్యార్థులలో చాలామంది క్లాసులకు హాజరు కాలేదు. బొంబాయి మునిసిపల్ సబార్డినేట్ స్టాఫ్‌యూనియన్‌కు చెందిన వేయిమంది సభ్యులు సమ్మెలో చేరలేదు.

పారిశుద్ధ్యపు పనివారిలో కొంతమంది నేడు పనులకు హాజరయ్యారు.

భారత నావికసంఘం కార్యదర్శి అరెస్టు

అఖిలభారత నావికుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఆలీఖాన్, ఆఫీసు కార్యదర్శి శ్రీ మీనన్ సెక్రటేరియట్‌వద్ద పోలీసులు అరెస్టు చేశారు. సెక్రటేరియట్ ఉద్యోగులు పనులకు పోనివ్వకుండా వీరు నినాదాలు యిచ్చినందున అరెస్టు చేయడం జరిగింది.

ఈ సమ్మెవల్ల పారిశ్రామిక ప్రాంతాలలోను, రేవు ప్రాంతంలోను పని పూర్తిగా స్తంభించిపోయింది. 61 టెక్స్టైల్ ఫ్యాక్టరీలలో చాలభాగం మూసివేశారు.

రిజర్వుబ్యాంకు సిబ్బంది చాలవరకు పనులకు హాజరయినప్పటికీ, ఇతర బ్యాంకులలో 75 శాతం సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు.

100 మంది అరెస్టు

నేటి మధ్యాహ్నం వరకు పోలీసులు 100 మందిని అరెస్టు చేశారు.

ఇన్‌కమ్‌టాక్సు, ఆలిండియా రేడియో వంటి కేంద్ర ప్రభుత్వ ఆఫీసులు మామూలుగా పనిచేశాయి.

పట్టణం ప్రశాంతంగా వున్నదని, ప్రభుత్వానికి చెందిన 100 బస్సులు, రవాణా కార్పొరేషన్‌కు చెందిన 200 బస్సులు రాకపోకలు కొనసాగిస్తున్నవని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

బొంబాయి నగరంలో ఎట్టి సంఘటనలు జరుగలేదని, పరిస్థితి అదుపులో కలదని మహారాష్ట్ర ప్రభుత్వం తన ప్రకటనలో వివరించింది.

సమ్మె జయప్రదం అయినందుకు నాయకుల అభినందనలు

జనరల్ సమ్మెలో లక్షలాది కార్మికులు పాల్గొన్నందుకు హింద్‌మజ్దూర్ పంచాయత్ సంయుక్తకార్యదర్శి శ్రీ తులసీదాస్ బోడా అభినందనలు తెలియజేశారు.

కార్మికులు అపూర్వమైన సమైక్యతను ప్రదర్శించారని శ్రీ తులసీదాస్ బోడా అన్నారు.

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ డాంగే ఒక ప్రకటన చేస్తూ, బొంబాయి కార్మికులు ప్రదర్శించిన అపూర్వ సమైక్యత, వర్గచైతన్యం దేశ ప్రజలందరకు మార్గదర్శకమని ప్రశంసించారు. శ్రమజీవులందరు అపూర్వ సమైక్యతను ప్రదర్శించిన ఈరోజు విస్మరించరాదని, భవిష్యత్తులో అనేక విజయాలకు ఇది దారితీయగలదని శ్రీ డాంగే అన్నారు.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని అత్యవసర వస్తువుల వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పన్నులు తగ్గించి, ధరలను తగ్గించని పక్షంలో బొంబాయిలోవలె ఇతర ప్రాంతాలలో కూడా సమ్మెలు జరుగగలవని శ్రీ డాంగే హెచ్చరిక చేశారు.

జపాన్ నౌకాప్రమాదం వివరాలు

142 మంది రక్షింపబడినట్టువార్త

టోకియో, ఆగస్టు 20:— గత శనివారం తుఫానులో మునిగిపోయిన 'మిదోరిమారో' అనే ఫెర్రీకి చెందిన ప్రయాణీకులలో 64 మంది శవాలను అమెరికా, జపాన్ ఈతగాండ్రు వెలుపలికి తీశారు.

ఈ ఫెర్రీమీద 271 మంది ప్రయాణీకులు వున్నట్లు భావిస్తున్నారు.

ఒకినావాకు 12 మైళ్ళ పశ్చిమంగా ఈ ప్రమాదం జరిగింది.

నావికులతోసహా 142 మంది ప్రయాణీకులను, రక్షించగలిగామనీ, 63 మంది కనిపించడంలేదనీ పోలీసులు చెప్పారు.

ప్రయాణీకుల జాబితా సరిగా లేనందున మరో 40 మంది ప్రయాణీకులైనా ఫెర్రీ మీద వుంటారని భావించబడుతున్నది.

నహా, కుమే ద్వీపాల మధ్య ఈ ఫెర్రీని నడుపుతున్నారు.

బర్ద్వాన్ వద్ద గుడ్సురైలుకు ప్రమాదం

డ్రైవరు మృతి

బర్ద్వాన్, ఆగస్టు 20:— నేటి ఉదయం తూర్పురైల్వేలోని ఖానా జంక్షన్ రైలు స్టేషన్‌లో ఒక గుడ్సురైలు ఇంజను నాలుగు వ్యాగన్లు పట్టాలు తప్పి ఎదురుగా వున్న మరొక గుడ్సు రైలుతో "ఢీ" కొన్నది. డ్రైవరు మరణించాడనీ ఇక్కడకు సమాచారం అందింది.

ఈ ప్రమాదం మూలంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది.



ఆగస్టు 13 తేదీ స్వర్గస్థులైన శ్రీ వాజపేయాజుల సుబ్బయ్య భాగవతార్

ప్రైవేటు విమానాలపై మంత్రుల ప్రయాణాలం

—అభ్యంతరం వుండకూడదని రాజ్యసభలో హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— ప్రభుత్వానికి ఖర్చు ఏదీ లేకుండా ప్రైవేటు విమానాలలో మంత్రులు ప్రయాణం చేయడానికి అభ్యంతరం వుండరాదని నేడు రాజ్యసభలో హోంశాఖ మంత్రి శ్రీలాల్‌బహదూర్‌శాస్త్రి శ్రీదయాభాయ్ పటేల్‌కు తెలియజేశారు.

రాజకోట్ ఉప ఎన్నిక సందర్భంగా కేంద్ర రక్షణశాఖ మంత్రి శ్రీ వై. బి. చవన్ సౌరాష్ట్రకు వెళ్ళేందుకు ప్రత్యేక విమానం తీసుకోబడిందా అని ప్రశ్నించగా తాను రాజకోట్ వెళ్ళిరావడం మామూలు ఐ. ఏ. సి. ప్రయాణీకుల విమానాలమీద జరిగిందనీ, రక్షణ మంత్రిబొంబాయినుంచి రాజకోట్‌కు ప్రైవేటు విమానంలో వెళ్లారనిహోంమంత్రి వివరించారు.

అఖిలభారత విద్యా సర్వీస్ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— అఖిల భారత విద్యాసర్వీస్ ఏర్పాటుకు పదిరాష్ట్రాలు అనుకూలంగా, నాల్గురాష్ట్రాలు ప్రతికూలంగా తమ సమాధానాలు అందజేసినట్లు నేడు రాజ్యసభలో హోంశాఖమంత్రి శ్రీహజర్నవీస్ తెలియజేశారు.

రాజకమిటీ నివేదిక అందిన పిమ్మట,ఉక్కుపై వివిధమైన కంట్రోళ్ళు అమలుజరపవలసివున్నదీ నిర్ణయించబడగలదని మంత్రి శ్రీసుబ్రహ్మణ్యం తెలియచేశారు.

పెట్రోలియం వస్తువులు అదనంగా ఎంత వరకు కావలసివున్నదీప్లానింగ్ కమిషన్ ప్రస్తుతం పరిశీలించి, వాటిని సంపాదించడానికై తగు మార్గాలను సూచించగలదని మంత్రి శ్రీ అలగేశన్ ఎరుకపరిచారు.

మూడేళ్లలో 5 లక్షల టన్నుల పంచదార నిల్వ

లోకసభలో శ్రీ పాటిల్ ప్రకటన; అదనంగా పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు యివ్వడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 20:—

మూడుసంవత్సరాలలోగా అయిదులక్షలటన్నుల పంచదారను నిల్వచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని లోకసభలో ఆహారమంత్రి శ్రీ పాటిల్ నేడుప్రకటించారు. వచ్చేసంవత్సరంలో ఉత్పత్తిఅయ్యే 33 లక్షల టన్నుల పంచదారలో అయిదులక్షల టన్నులను విదేశాల ఎగుమతినిమిత్తం కేటాయించగలమని శ్రీ పాటిల్ అన్నారు.

తగినంత పంచదారను నిల్వచేయాలన్న సూచన ఇంకా ఆలోచనలోనే కలదని, దీనిని ఆమోదించి అమలుజరిపిన తరువాత నిర్ణయించిన లక్ష్యం మేరకు పంచదారను నిల్వచేయడానికి చాలకాలం పట్టగలదని ఆహారమంత్రి వివరించారు.

అయిదులక్షల టన్నుల పంచదార వుత్పత్తికై ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు యివ్వాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

డిప్యూటీమంత్రి శ్రీ థామస్ సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ పంచదార ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు కావాలని వచ్చిన దరఖాస్తుల పరిశీలన జరుగుతున్నదని పేర్కొన్నారు. గత సంవత్సరం 15 దరఖాస్తులు వచ్చినవని, 1962 జూలై నెలముందు 69 దరఖాస్తులు వచ్చినవని ఆయన వెల్లడిచేశారు.

1963—64 లోనే 33 లక్షల టన్నుల పంచదార వుత్పత్తి చేయాలని తలపెట్టబడింది. తృతీయ ప్రణాళికకాలంనాటికి 35 లక్షలటన్నుల వరకు పంచదార వుత్పత్తిని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పంచదార వుత్పత్తిని ప్రోత్సహించే నిమిత్తం చెరకు వుత్పత్తిదారులను, పంచదార ఫ్యాక్టరీలను ప్రోత్సహించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ థామస్ పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం ఆమోదించిన ఒక పథకాన్ని అనుసరించి ప్రతి మణుగు చెరకుకు అదనంగా ఒక అణా చెరకు వుత్పత్తిదారునకు లభిస్తుంది.

ఆస్ట్రేలియాలోవలె పంచదార మార్కెటింగ్ బోర్డును ఏర్పరచే విషయమై ఆలోచిస్తున్నామని ఈ సందర్భంలో డిప్యూటీమంత్రి శ్రీ థామస్ వెల్లడిచేశారు.

ఈ సంవత్సరం మొదటి మూడునెలలలోను విదేశాలకు రెండున్నర లక్షల టన్నులకుపైగా పంచదార ఎగుమతి జరిగిందని మంత్రి ప్రకటించారు.

తటస్థవిధానాన్ని భగ్నంచేయడమే కృపలానీ లక్ష్యం

టాస్ వార్తాసంస్థ వ్యాఖ్య

మాస్కో, ఆగస్టు 20:— నిన్న లోకసభలో ఆచార్య కృపలానీ ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానం, ప్రధాని నెహ్రూ తటస్థ విదేశాంగ విధానాన్ని తూట్లు పొడవడానికి ఉద్దేశింపబడినదని, టాస్ వార్తాసంస్థ ఖండించింది. ప్రధాని నెహ్రూ అనుసరిస్తున్న భారతదేశ తటస్థ శాంతివిధానానికి వ్యతిరేకంగా, ప్రజలను కూడగట్టుకొనడానికి, భారతదేశంలోని అభివృద్ధినిరోధకపార్టీలు ప్రబలంగా ప్రయత్నిస్తున్నవని, అభివృద్ధి నిరోధకపార్టీలైన స్వతంత్ర, జనసంఘం, హిందూమహాసభ, సోషలిస్టులు, ప్రధాని నెహ్రూను రాజీనామా పెట్టాలని ఒత్తిడితెచ్చి, ప్రమాదకరమైన పశ్చిమరాజ్యాలతో సైనిక స్నేహానికి దారితీస్తున్నారని టాస్ పేర్కొన్నది.

తటస్థ విధానాన్ని వోడించడమే ధ్యేయంగా పెట్టుకొన్న ఈ పార్టీలు, ప్రధాని నెహ్రూపై దాడిచేయడానికి సిద్ధపడ్డాయని, టాస్ అన్నది.

పెద్ద పెద్ద కబుర్లతో, హాగాడంబరంతో, పార్లమెంటు మామూలు కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, 75 సంవత్సరాల ప్రధాని నెహ్రూపై నిందాపూర్వకమైన ప్రసంగాలు చేస్తున్నారని, ఆయన,ఆయన ప్రభుత్వం, రాజీనామా ఇవ్వాలని బాహాటంగా ప్రచారం చేస్తున్నారని, ఈ అభివృద్ధి నిరోధకులు, గుత్తవ్యాపారస్థులకు ప్రతినిధులని, ఆచార్యకృపలానీ, కరడుగట్టిన అభివృద్ధి నిరోధకుడని, ఆయన తటస్థ విధానాన్నిమాత్రమే కాక భారతదేశ క్రమబద్ధప్రణాళికలను ఆర్థికఅభ్యున్నతిని ప్రతిఘటిస్తున్నారని, టాస్ విమర్శించింది.

ఆచార్య కృపలానీ, యుద్ధ మనస్తత్వాన్ని రెచ్చగొడుతున్నారని, ఇండియా—చైనా సరిహద్దులవద్ద ఉన్మాదపరిస్థితిని సృష్టించగోరుతున్నారని, చైనాతో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని వాదిస్తూ ఇండియాకు, పశ్చిమ దేశాలకు లంకె వేయడానికి ప్రయత్నిస్తున్నారని టాస్ వ్యాఖ్యానించింది.

ముస్లింల చట్టంసవరణకు విముఖత

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— ముస్లింల చట్టాన్ని సవరించడానికి ఒక సంఘాన్ని నియమించాలనే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్దలేదని న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడు రాజ్యసభలో ధ్రువపరిచారు.

మైనారిటీలకు సంబంధించినంత వరకూ సంస్కరణల విషయంలో చొరవ తీసుకోవలసినది వారే — తనకు తానే చొరవ తీసుకోవడం మైనారిటీల విషయంలో ప్రభుత్వ విధానం కాదనీ కూడా ఆయన చెప్పారు.

కరాచీ, ఆగస్టు 20:— పాకిస్తాన్—సోవియెట్ దేశాలు రెండూ మొట్టమొదటి వాణిజ్య ఒడంబడికపై నేడు ఇక్కడ సంతకాలు చేశాయి.

సాహుజైన్ సంస్థకు యిచ్చినలైసెన్సురద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— సిమెంటు, ఎరువులు, కాగితం, పరిశ్రమ యంత్రాలనుతయారుచేయడానికై ఫ్యాక్టరీ స్థాపనకు కలకత్తాలోని సాహుజైన్ సంస్థకు 1961 ఏప్రిల్‌లో ఇచ్చిన లైసెన్సును భారతప్రభుత్వం రద్దుచేసింది. భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం లోకసభలో శ్రీ అర్జున్ అరోరా ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

వివియన్‌బోసు విచారణ రిపోర్టు పరిశీలన తరువాత ప్రభుత్వం ఈ చర్య తీసికొన్నవిషయం నిజమేనా అని శ్రీ అరోరా ప్రశ్నించారు. ఫ్యాక్టరీ స్థాపనకు ఇతర సంస్థలు ముందుకు రాని సమయంలో లైసెన్సును రద్దుచేయడం ఎంత వరకు సమర్థనీయమని శ్రీ బి. కె. పి. సిన్హా ప్రశ్నించారు. దీనికి సమాధానమిస్తూ ఆర్థికాభివృద్ధికంటె మోసాన్ని అరికట్టడం ముఖ్యమని శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టంచేశారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రైవేట్ రంగంలో ఎవరూముందుకు రానప్పుడు, ప్రభుత్వ రంగంలో ఈ ఫ్యాక్టరీని ఏర్పరిచే విషయమై ఆలోచించగలమని మంత్రి అన్నారు.

రాజమండ్రివద్ద గోదావరి నీటిమట్టం పెరుగుదల

రాజమండ్రి, ఆగస్టు 20:— ధవళేశ్వరం ఆనకట్టపై ఈ ఉదయం గోదావరి వరద నీటిమట్టం 12.2 అడుగులు ఉన్నది. రైల్వేవంతెన వద్ద 57.9 అడుగులు ఉన్నది.

మాణిక్యవీణ

ప్రతి జీవీ చిరంజీవి కావాలనే ఆకాంక్షిస్తున్నాడు.

ఆ ఆశయంతోనే అతను అనేక పరిశోధనలూ, ప్రయోగాలూ చేస్తూ వస్తున్నాడు.

యోగమో, జ్ఞానమో, భక్తో, కాయకల్పమో వినీతవర్తనమో ఏదో ఒక సాధనంద్వారా అతను చిరాయువుగావాలనే ప్రయత్నిస్తూ వస్తున్నాడు.

మృత్యువును జయించడం అతని మహా సంకల్పాలలో ఒకటి.

జీవితానికి అవలివేపు మృత్యువనుకున్నా అవలివేపు వెళ్ళకుండా జీవించాలనే అతని తాపత్రయం.

అనేక యోగాదుల ద్వారా ఆయుస్సును పెంచుకోవచ్చునని అందులో ఎన్నెన్ని దారులనో వెదికినవారున్నారు.

జ్ఞాన స్వరూపులై ముక్తిని పొందవచ్చుననుకున్నవారూ ఉన్నారు. భక్తిద్వారా మార్కండేయులౌదామనుకున్నవారు వున్నారు.

అలాకాక కేవలం మందులూ మాకులూ వగైరాలద్వారా మృత్యుంజయులుగా నెంచిన వారూ ఉన్నారు.

అందులో భాగందానే సంతోషం, ఆత్మనిగ్రహం, వినీత వర్తనం ఇత్యాదులతో ఒడలు చెడకుండా చేసుకొని శాశ్వత బ్రహ్మకల్పంగా జీవితం గడపాలనే వారూ ఉన్నారు.

ఎలాగయితేనేం మనిషి ఎన్నివిధాల ప్రయత్నించినా మృత్యువును జయించడం మటుకు మనకు తెలిసిన చరిత్రలో జరగలేదు.

• • •

అతి ప్రాచీన కాలంలో కొందరు చిరంజీవులున్నట్లు వినడమైతే జరుగుతున్నది.

ఆంజనేయులూ, అశ్వత్థామా లాంటివారూ అటు మార్కండేయుడూ, నారదుడూ అలాంటివారితోపాటు చిరంజీవులయినట్లు వింటున్నాము. మరి అప్పైవారు సరేసరి కదా!

ఆ తర్వాత మరి ఆయుర్వర్ధన ప్రక్రియ ఏదో ఎటో జారిపోయినట్టు కానవస్తుంది. అయినా ఆ యోగులలాగే ఇంకా పరిశోధిస్తున్నవారూ, వానిలో ప్రయోగాలు జరుపుతున్నవారూ, అందులో ఈనాడు కాకపోతే రేపైనా విజయం సాధిస్తామనేవారు చాలామంది ఉంటున్నారు.

మరి కలికాలంలో అలా శాశ్వతంగా నిలిచినవారింకా పుట్టలేదుకానీ, కొంత దీర్ఘాయువులవుతున్న వైఖరులు కానవస్తూనే ఉన్నవి.

• • •

ఆయుస్సు పోయడం ఎవరికి సాధ్యం అనడం జరుగుతున్నా, అందరూ అలా మృత్యువు వాత దుమ్ముకొడతామని చూస్తున్నవారే!

వైద్యశాస్త్రంలో అభివృద్ధి సాగిన కొలదీ, అపారంగా ఉన్న వ్యాధులెన్నిటినో తొలగించుకొని వస్తున్న కొలదీ, మామూలుగా సగటున జీవిత ప్రమాణం పెరుగుతూ వస్తున్నది. మృత్యువునెవ్వరూ ఆపలేరనుకున్న ప్రాచీనులే అటు సావిత్రి సత్యవంతునికి ఆయుస్సు పోసినట్టు వ్రాశారు.

వచ్చిన మృత్యువుని తరిమివేసిన మార్కండేయుని సృష్టించుకున్నారు.

మృత్యువు కాక అపమృత్యువు వొకదానిని పూర్తిగా పారద్రోలినా చాలుననుకున్నారు.

ఏది మృత్యువు, ఏది అపమృత్యువు ఎలాగూ గుర్తించలేంగనుక అసలుచావునే తరిమివేయాలని యత్నించారనే అనుకొనాలి.

నేడు సోవియెట్ యూనియన్, అలాంటి కొన్ని దేశాలలో ఆయుర్దాయం బాగా పెరుగుతువున్నదంటున్నారు మరి.

• • •

బాగా వెనుకబడిన దేశాలలో కూడా చాపచుట్టగా జనాన్నిచావువాత పడవేస్తూ వచ్చిన అంటురోగాలూ అవి నిర్మూలితాలవుతున్నకొలదీ ఆయుర్దాయం సగటునపెరుగుతూవేవస్తున్నది.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కొన్ని ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో జీవిత ప్రమాణం 15 నుండి 20 ఏళ్ళకు పైగా పెరిగినట్లు ఐక్యరాజ్య సమితి నివేదిక ఇప్పుడు తెలియ జేస్తున్నది.

సిలోనులో క్రితం సగటు ఆయుర్దాయం 46 గానున్నది. ఇప్పుడు 60 కి పెరిగిందని ఆ నివేదిక తెలియజేస్తున్నది.

జపానులో 1954 దాకా 48 ఏళ్ళుకాగా, 1935—1958 నాటికి 67 ఏళ్ళకు ఆయుర్దాయం ప్రమాణం పెరిగినట్లు వారు చెప్పున్నారు.

కాని ఈ సగటు లెక్కగానైనా భారత దేశంలో ఆయుర్దాయం ఇంతగా పెరగలేదు.

1921—30 దాకా మన దేశంలో సగటు ఆయుస్సు 27 కాగా, 1941—50 నాటికది 32 గా మాత్రమే పెరిగింది.

• • •

ఒక్క అంటురోగాల నిర్మూలనమేకాక, జనం జీవనస్థాయి పెరగడం వారి ఆహారాదులలో పుష్టికర పదార్థాలు విరివి చెందడం, వారి మనసున తుష్టి ప్రఫుల్లంకావడం ఇలాంటివెన్నో జీవిత ప్రమాణాన్ని పెంచడానికి కావాలి.

ఇప్పుడు పెరిగిన పెరుగుదల అయినా సంతోషకారణంకావాలి సరే: కానీ, మిగత ఆసియాదేశాలలోలాగైనా అది మరింత పెరగవలసి ఉన్నది.

క్రమక్రమంగా ప్రపంచంలోనే సగటు ఆయుర్దాయం పెరుగుతున్నట్టే, ఆ లెక్కనే మన వారి ఆయుః ప్రమాణమూ గబగబా పెరుగుతూ రావాలి.

చిరంజీవత్వం ఇప్పుడు ఆశయమాత్రమే అయినా కనీసం దీర్ఘాయుర్భవ అనే మనవారి ఆశంసా, ఆశీస్సు మరీ మాటమాత్రం కాకుండా నిజమయ్యేరోజు రావాలి.

వచ్చే ఇరవై ఏళ్లలో ప్రపంచంలోని మనిషి సగటు ఆయుర్దాయం అరవై అయిదు దాకా పెరగవచ్చునని ఆ సమితి నివేదిక ఆశిస్తున్నది.

ఆ ప్రమాణాన్ని మనమూ అధిగమించేలా చూచుకోవాలి.

అందుకు ఆరోగ్య విధులూ, ఆహార సదుపాయాలూ, ఆమయ నిర్మూలనలూ, బాగా కొనసాగాలి మరి.

శతాయుష్కులందరినా కావడం పూరికే అవుతుందా?

—విశ్వం.

రైల్వే ఆఫీసులలో హిందీ వినియోగం

సిబ్బందిలో 60 శాతం తెలిసినప్పుడు అమలు జరపాలని ఆదేశించినట్లు రాజ్యసభలో డిప్యూటీ మంత్రి షా నవాజ్‌ఖాన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 20:—

రైల్వే ఆఫీసులలో 60 శాతం, అంతకుపైగా హిందీ తెలిసిన సిబ్బంది వున్నప్పుడు ఆఫీసు వ్యవహారాలను హిందీలోనే నిర్వహించాలని రైల్వేబోర్డు ఆదేశించినట్లు రైల్వేశాఖ డిప్యూటీమంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ రాజ్యసభలో నిన్న వెల్లడిచేశారు.

ప్రభుత్వ కార్యాలయాలలో హిందీ తెలిసినవారు తక్కువగా వున్నప్పుడు, హిందిని ఆఫీసు వ్యవహారాలకు వినియోగించాలని కేంద్రమంత్రివర్గం నిర్ణయించిందని, ఈ నిర్ణయాన్ని అనుసరించే రైల్వేబోర్డు ఆదేశించిందని షా నవాజ్‌ఖాన్ వివరించారు. 1965 తర్వాత కూడా ఇంగ్లీషు వినియోగానికి ప్రతిబంధకం వుండదని హోంమంత్రి పార్లమెంటులో యిచ్చిన హామీకి ఈచర్య విరుద్ధంకాదా అని శ్రీ ఎ. డి. మణి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ షానవాజ్‌ఖాన్ పైవిధంగా అన్నారు.

హిందీని ఆఫీసు కార్యక్రమాలకు వినియోగించినప్పుడు హిందీరాని 40 శాతం సిబ్బంది ఫిర్యాదు చేయలేదా అని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించగా, ఇంతవరకు ఫిర్యాదు అందలేదని, అయితే హిందీని నేర్చుకోడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని మంత్రి అన్నారు.

హిందీయేతర ప్రాంతాల ప్రజల ఆమోదంతోనే హిందీ వినియోగానికి అనుమతి పొందాలని హోంమంత్రి హామీ యిచ్చారని అలాంటప్పుడు తొందరపడి రైల్వేబోర్డు ఎందుకు ఈ ఆదేశాన్ని ఇవ్వవలసివచ్చిందని శ్రీ అవినాశలింగం చెట్టియార్ ప్రశ్నించారు.

దీనికి సమాధానమిస్తూ దేశంలో క్రమంగా హిందీ వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం అమలు జరుపుతున్న విధానానికి అనుగుణంగానే రైల్వేబోర్డు ఆదేశాలను యిచ్చిందని, ప్రస్తుతం హిందీని ఉపయోగించడం ప్రయోగాత్మకం మాత్రమేనని రైల్వేమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు. హిందీయేతర ప్రాంతాలలోని ఆఫీసులకు ప్రస్తుతం ఉత్తరువులు వర్తించబోవని కూడా అన్నారు.

రైల్వేబోర్డులోని 113 ఆఫీసులలోను 23 విభాగాలలో మాత్రమే హిందీ తెలిసినవారిసంఖ్య అధికమని కాని నాలుగు విభాగాలలోమాత్రమే హిందీ వినియోగించాలని నిర్ణయించామని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పొన్నారు. హిందీ విజ్ఞానం పెరిగేకొలది హిందీని ఆఫీసులలో ప్రవేశపెట్టగలమని శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు.

శ్రీ గురుపాదస్వామి ప్రశ్నకు సమాధానమిస్తూ హిందీని ప్రవేశపెట్టిన ఆఫీసులలో పరిశీలనా సామర్థ్యం తగ్గలేదని అన్నారు. హిందీ రానివారిని ఉద్యోగాలలో నియమించడం లేదను మాట నిజంకాదని అన్నారు.

హిందీని హిందీ రానివారు నేర్చుకోడానికి వ్యవధిని నిర్ణయించారా అని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించగా, సమాధానమిస్తూ హిందీయేతర ప్రాంతాలలో హిందీ ప్రచారానికి ప్రవేశపెట్టిన పథకాలు సత్ఫలితాలు సాధించినవని అన్నారు.

కొత్తగూడెం బొగ్గు కార్మికుల వేతనాలు

హెచ్చుచెయ్యాలని విజ్ఞప్తి

కొత్తగూడెం, ఆగస్టు 19:— సింగరేణి కాలరీస్ మజ్దూర్‌సంఘ ద్వితీయ మహాసభ ఆగస్టు 25 వ తేదీని సాయంత్రము 4 గంటలకు కొత్తగూడెంలోని శ్రీరామచంద్ర ప్రధానపాఠశాల ఆవరణలో జరుగునని—నూతన కార్యవర్గము ఎన్నుకోబడునని, కార్మికుల సమస్యలు చర్చించబడగలవని ప్రధాన కార్యదర్శి శ్రీ పంచా వెంకటేశం తెలుపుతున్నారు.

వేజ్‌బోర్డువారి తీర్పుకుటు మజ్దూర్ వేతనాలు పునఃపరిశీలించవలెనని, ఆరు రకాలక్రింద మార్పు చేయాలని (తోలా 9 గేడులు) కనీసవేతనం రు 208/—లు తగ్గరాదని, గుమాస్తాలకు రు. 325 లాయితు రు 900 వరకు ఇవ్వాలని, వారానికి పనిగంటలు 40 నుండి 35 కు తగ్గించవలసిందని, కాజయల్ లీవు 15 రోజులు, ప్రివిలేజిలీవు 30 రోజులు, ఉత్సవపు, సెలవులు 10 రోజులు, ఇళ్ళ అలవెన్సు రు. 25/—లు (నెలకు) చెల్లించబడాలని, మజ్దూర్‌సంఘమునుండి శ్రీ [illegible] ఢిల్లీకి ఈవిషయాలలో పంపినామని అన్నారు.

బొంబాయి సమ్మె

విరమణ చర్చల వైఫల్యం

బొంబాయి, ఆగస్టు 19:— బొంబాయి నగరంలో వినిమిదిరోజులుగా సాగుతున్న మునిసిపల్ ఉద్యోగుల సమ్మెవిరమణసాధనకై నేటిరాత్రి ప్రొద్దుపోయిన పిమ్మట మహారాష్ట్ర ముఖ్యమంత్రికి, సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణసింగ్‌కుమధ్య తిరిగి ప్రారంభమైన సంభాషణలు కూడా ఎట్టినిర్ణయానికి రాకుండానే ముగించబడ్డాయి.

ఈ సంభాషణలు ఒకగంటసేపు జరిగాయి.

లోకసభలో హక్కుల తీర్మానం : స్వతంత్రపార్టీ సభ్యునిచే ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— శ్రీ మాళవీయ చేసిన ప్రకటనలోని కొన్ని అంశాలపై లోక్‌సభలో స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. కె. దేవ్ ప్రతిపాదించిన సభాహక్కుల తీర్మానాన్ని నేడు ఉపసంహరించు కున్నారు.

లోకసభలో సోషలిస్టు సభ్యుని ప్రవర్తన

సభనుంచినిష్క్రమించవలసినదిగా ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— నేడు లోక్‌సభలో సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ మణిరామ్ బాగ్రీ, పార్లమెంటరీ మర్యాదలను అతిక్రమించి, డిప్యూటీ స్పీకర్‌ను ధిక్కరించిన కారణంగా ఆయన్ని సభనుంచి బయటకు నిష్క్రమించవలసినదిగా డిప్యూటీస్పీకర్ ఆదేశించారు.

ఇలా ఆదేశించబడినప్పటికీ, శ్రీ మణిరామ్ బాగ్రీ, తన స్థానంలో తాను కూర్చొనగా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రామమనోహర లోహియా, ఆయన జబ్బపట్టుకొని నెమ్మదిగా బయటకు తీసుకుపోయారు.

బొంబాయి సమ్మె పరిస్థితులను గురించిన కమ్యూనిస్టుల తీర్మానాన్ని చర్చించవలసినదిగా ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టగా, సమ్మెను గురించిన ప్రభుత్వ ప్రకటనతో సభ్యులు సంతృప్తి చెందక పోయినట్లయితే, తీర్మానాన్ని చర్చించే విషయం ఆలోచించగలనని, స్పీకర్ వాగ్దానం చేసినమాటను సభ్యులు జ్ఞాపకం చేశారు.

రేపు కార్మికుల సమ్మె ఏదో వివాదానికి సంబంధించినదికాక, సానుభూతి సమ్మె కనుక, దానిని చర్చించడానికి అనుమతించబోనని డిప్యూటీ స్పీకర్ అన్నారు.

అంతట సభలో 20 నిముషాలసేపు గందరగోళం ఏర్పడింది. అధికార అనధికార పక్ష సభ్యుల మధ్య వాగ్యుద్ధం జరిగింది.

ప్రతిపక్ష సభ్యులు తమ కోరికను గురించి పట్టుపట్టగా, ఆ విషయం పునరాలోచించి సాయంకాలం రూలింగ్ ఇస్తానని డిప్యూటీ స్పీకర్ అన్నారు.

అనంతరం సాయంకాలం డిప్యూటీ స్పీకర్, ప్రతిపక్ష సభ్యుల వాయిదా తీర్మానాన్ని చర్చించడానికి అనుమతించనని ప్రకటించారు.

శ్రీ శాస్త్రి ప్రకటన

[1 వ పేజీ తరువాయి]

తొలగించి దుబారాను తగ్గించడానికి వ్యయకర్తన సంఘం చేసిన సూచనలను ప్రభుత్వం అమలు జరిపిందని హోంమంత్రి అన్నారు. సెంట్రల్ సెక్రటేరియట్‌లో వివిధ తరగతులకు చెందిన 1932 మంది ఉద్యోగులు అదనంగా వున్నట్లు ఈ కమిటీ పరిశీలనవల్ల తేలిందని, ఆతరువాత అదనంగావున్న ఈ సిబ్బందిని చేర్చుకోడానికి సెక్రటేరియట్‌లో ఒక కమిటీని నియమించామని వివరించారు. ప్రభుత్వం తీసికొన్న ఈ చర్యవల్ల 82 లక్షలరూపాయల ఖర్చుతగ్గిందని అన్నారు.

అస్సాం, బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలోకి తూర్పు పాకిస్థాన్ నుండి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీల సమస్య తీవ్రరూపం దాల్చిందని పాకిస్థాన్‌తో చర్చలద్వారానే ఈ సమస్యను పరిష్కరించవలసి వుంటుందని హోంమంత్రి వివరించారు. అక్రమంగా పాకిస్తానీల వలస ఎక్కువగా వున్న ప్రాంతంలో ప్రత్యేకంగా పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్‌ను అస్సాం ప్రభుత్వం నియమించిందని, సరిహద్దు ప్రాంతాల ప్రజలు అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీలకు రక్షణ యివ్వడం విచారకరమని అన్నారు.

తూర్పు పాకిస్థాన్ నుండి మైనారిటీవర్గ ప్రజలు వలసరావడానికి పరిస్థితులు తీవ్రంగా వుండడం విచారకరమని, త్రిపురవంటి చిన్న రాష్ట్రంలోకి 30 వేలమంది శరణార్థులు వచ్చారని హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వెల్లడిచేశారు.

గోదావరి వరద

(1 వ పేజీ తరువాయి)

12.6 అడుగులు వున్నది, రైల్వే బ్రిడ్జి క్రింద నీటిమట్టం 58.5 అడుగు లుంది. ఎగువ ప్రవాహ కేంద్రాలైన కూనవరం వద్ద, భద్రాచలం వద్ద వరద నీటిమట్టం పెరిగినట్లు వార్తలు రాగా, దుమ్ముగూడెం వద్ద నేటి ఉదయం తగ్గుముఖం పట్టినట్లు వార్తలు వచ్చినవి.

శ్రీ ఎం. టి. రాజు ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 20 :— వరదల విషయం చూస్తున్న రెవిన్యూబోర్డు రెండవ సభ్యులు శ్రీ ఎం. టి. రాజు ఇరిగేషను శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ మల్లారెడ్డి నేడు ఆంధ్రప్రభ విలేఖరితో మాట్లాడుతూ గోదావరి, కృష్ణానదులలో వరదలను గురించి ఆందోళన పడవలసిన పనిలేదన్నారు.

జిల్లా కలెక్టర్లు ఇతర ఉద్యోగులు, హెచ్చరించబడినారని, వారు తగు చర్యలు తీసుకుంటున్నారని శ్రీ రాజు అన్నారు.

కృష్ణానదిలో నీటిమట్టం

విజయవాడ, ఆగస్టు 20:— విజయవాడ ఆనకట్టవద్ద నేటిమధ్యాహ్నం 2 గంటలకు కృష్ణానదిలో నీటిమట్టం 14 అడుగులువున్నది.

ప్రభుత్వ విధానాలకు శ్రీ పాటిల్ సమర్థన

(1 వ పేజీ తరువాయి)

పొత్తు లేకుండా ఉంటున్నదని,అదే తనకు మిక్కిలి బాధాకరంగా ఉన్నదని తెలియజేశారు. దేశంలో ఆర్థిక అసమానతలను తొలగించాలని ఆవడి కాంగ్రెసులో తీర్మానం చేయబడినప్పటికీదేశంలో ఈనాడు ఉన్నంత గుత్తాధికారం దేశ చరిత్రలోనే మరెప్పుడూ లేదని విమర్శించారు.బంగారం కంట్రోలు ఉత్తర్వు మూలంగా దేశంలో లక్షలాది ప్రజలు బాధపడుతుంటే ఆర్థికమంత్రి సంతృప్తితో గంతులు వేస్తున్నారని శ్రీగోపాలన్ ఆరోపించారు.

ఆహారమంత్రి శ్రీ పాటిల్‌ను గురించి ప్రస్తావిస్తూ, కేవలం అంకెలు లెక్కలుయివ్వడంతప్ప తినడానికి బియ్యం ఇవ్వలేనిమంత్రి ప్రభుత్వంలో ఉండే హక్కులేదని విమర్శించారు.

కేంద్రమంత్రి శ్రీ పాటిల్ దాదాపు ఒక గంటసేపు ప్రసంగించారు. ముఖ్యంగా తనపైనా, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీపైనాకమ్యూనిస్టులు దాడి చేయడానికి పూనుకున్నందుకు, తామిద్దరినీ తొలగించాలని కోరు తున్నందుకు శ్రీ పాటిల్ కమ్యూనిస్టులకు తగినట్లు సమాధానం చెప్పారు. అలా సమాధానం చెబుతూ ఆయన కమ్యూనిస్టులను నిశితంగా విమర్శిస్తున్నప్పుడు కాంగ్రెసు సభ్యులు పదేపదే హర్షధ్వానాలు చేశారు.

కమ్యూనిస్టులు కొన్ని రంధ్రాన్వేషణలుచేస్తూ మంత్రులను అభివృద్ధికాముకులని, అభివృద్ధి నిరోధకులని రెండుగా విభజించి ఆ ప్రకారం విమర్శలు చేస్తున్నారని శ్రీపాటిల్ వక్కాణించారు.

"ప్రస్తుత ప్రభుత్వం అతివాదులతో కూడిన ప్రభుత్వం అయినట్లు, నన్ను, శ్రీ దేశాయ్‌ని తొలగించి వేస్తే తద్వారా మంత్రివర్గంలో అతివాద, మితవాద వర్గాలమధ్య సమతుల్యాన్ని సాధించవచ్చునన్నట్లు కమ్యూనిస్టులు అభిప్రాయపడ్డారు." అన్నారు శ్రీపాటిల్.

భారత దేశంతో పాటు 30, 40 దేశాలు వలస పరిపాలన నుండి విముక్తి పొందినవనేవిషయాన్ని శ్రీ పాటిల్ సభవారికి గుర్తుచేశారు.

"దీన్ని బట్టి చూస్తే కాంగ్రెసు ప్రభుత్వం తన అధికారాలను ఎంతగా సద్వినియోగ పరుచుకొన్నదీ మీరుసులభంగా గ్రహించవచ్చు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని సజీవంగా ఉంచగలిగిందని, ఇతర దేశాలకు ఆదర్శంగా నిలువగలిగిందని స్పష్టమవుతున్నది. అలాంటప్పుడు ఈ అవిశ్వాస తీర్మానానికి ఎట్టి ఆధారం, ప్రాతి పదిక లేదు"—అని సభ్యులనుండిమిన్నుముట్టే హర్షధ్వానాలమధ్య ఉద్ఘాటించారు శ్రీపాటిల్.

కాంగ్రెసుస్థానాలనుండి శ్రీఆర్.ఆర్. మొరార్కా ప్రసంగిస్తూ బంగారం కంట్రోలు ఉత్తర్వును, నిర్బంధ పొదుపుపథకాన్ని గట్టిగా సమర్థించారు.

శ్రీ ఖండిల్కర్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలవారు ప్రతిపాదించిన ఈ అవిశ్వాస తీర్మానాన్ని అవహేళన చేశారు.చుట్టూతా సంభవిస్తున్న మార్పులతో పాటు పురోగమించలేక దేశంలో నిరాశ,అసంతృప్తి చెందిన దోరణులు కొన్ని ఇట్టి చర్యకు ఒడిగట్టినవని ఆయన విమర్శించారు.

శ్రీ పి. గోవిందమీనన్ మాట్లాడుతూ, కమ్యూనిస్టులు కేవలం ఇద్దరుముగ్గురుమంత్రులను ఏరుకుని వారిపైనిందారోపణలు చేయడానికి పూనుకోవడం అన్యాయం, అక్రమం అనిపేర్కొన్నారు.

తీర్మానంపై చర్చ రేపు ముగియవలసిఉన్నది. అయితే చర్చ గురువారం కూడా కొనసాగవచ్చునని తెలుస్తున్నది.

ప్రతిపక్షాలకు ఉమ్మడివిధానం పూజ్యం

(1 వ పేజీ తరువాయి)

చెప్పగొట్టినవని శ్రీ త్రివేది అన్నారు. బంగారం దొంగరవాణాను అరికట్ట లేకపోవడంమాట అట్లా వుంచి, కంట్రోలు ఉత్తర్వులవల్ల దేశానికి తీరని నష్టం సంభవించిందని, వందలాది ప్రజలు నిరుద్యోగులుగామారిపోయారని, ఆయన విమర్శించారు.

ప్రతిపక్షాలకు చెందిన వ్యక్తులను జైళ్ళలో నిర్బంధించడం ద్వారా ఇండియా రక్షణ నిబంధనలను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని, ఆయన ఆరోపించారు.

"వ్యక్తిపూజ" అనేది అంతరించాలని, ప్రధాని నెహ్రూ తన సహచర మంత్రులు కొందరిపై మితిమీరిన విశ్వాసం ఉంచడం తగదని ఆయన అన్నారు.

తొలినాటిచర్చ వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు20:— కేంద్రమంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆచార్య జె. బి. కృపలానీ నిన్న లోక్ సభలో ప్రభుత్వం అనుసరిస్తున్న దేశీయ, అంతర్దేశీయ విధానాలను తీవ్రంగా విమర్శించారు.

శ్రీ కృపలానీ ప్రసంగానికి సంబంధించిన వివరాలను ఆంధ్రప్రభ నిన్నే చాలావరకు ప్రకటించినది. మిగతా వివరాలను నేడు ప్రచురిస్తున్నాము—ఎడిటర్.

శ్రీ కృపలానీ తమప్రసంగాన్ని ప్రారంభించడానికి ముందు ప్రస్తుతమంత్రివర్గంలో తనకు చాలామంది స్నేహితులని, గతముప్పదిసంవత్సరాలుగా వారితో స్నేహసంబంధాలు కలవని చెపుతూ వారికి వ్యతిరేకంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసి వచ్చినందుకు విచారం వెల్లడించారు. అయితే అంతరాత్మ ప్రబోధాన్ని శిరసావహించి విధుక్తధర్మాన్ని నిర్వర్తించక తప్పదని, ఈ సందర్భంలో మొహమాటాలకుగాని, అభిమానాలకుగాని తావులేదని ఆయన అనారు.

శ్రీ కృపలానీ చైనా దురాక్రమణను గురించి ప్రస్తావిస్తూ భారతప్రభుత్వం పెకింగ్‌తో దౌత్యసంబంధాలను తెగతెంచుకోవాలని, చైనీస్ ఆక్రమించిన ప్రాంతాలను తిరిగి స్వాధీనంచేసుకొనటానికి వెంటనే గట్టిచర్యలు గైకొనాలని సూచించారు.

జాతీయ, అంతర్జాతీయవిధానాలను గురించి ప్రస్తావించి ప్రభుత్వపోలిసు వరుసగా ఆయన ఏకరువుపెట్టారు. అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆయన విమర్శించారు.

పంచశీల అని చెప్పబడే అయిదుసూత్రాలు కేవలం అర్థరహితమైనవని, అసంగతమైనవని ఆయన అవహేళనచేశారు. కాంగ్రెసుసభ్యుడు

ఋషీకేశ్‌వద్ద శివానంద ఆశ్రమం ధర్మకర్తల మండలి

అధ్యక్షులుగా స్వామి చిదానందజీ ఎన్నిక

న్యూఢిల్లీ, ఆగస్టు 19:— ఋషికేశ్‌వద్ద గల శివానంద ఆశ్రమం ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా స్వామి చిదానందజీ ఎన్నుకోబడ్డారు.

స్వర్గీయ స్వామి శివానంద భక్తులలో స్వామి చిదానందజీ అగ్రగణ్యులు. స్వామి శివానంద స్థాపించిన దివ్యజీవనసంఘం (డివైన్‌లైఫ్ సొసైటీ) అధ్యక్షులుగా కూడా వీరు ఎన్నికఅయినారు.

భారతరాజధానిలో శ్రీ శివానంద మెమోరియల్ హాలు ఒకటి నిర్మించడానికి ఢిల్లీలోని శివానంద సాంస్కృతిక సంఘంవారు నిర్ణయించుకున్నారు. దీనికి సెప్టెంబరు 8 న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ శంకుస్థాపన కావిస్తారు.

శ్రీ రవీంద్రవర్మ ఈ సందర్భంలో జోక్యం చేసుకుంటూ 1950—60 సంవత్సరాలలో శ్రీ కృపలానీ పంచశీల సిద్ధాంతాన్ని సమర్థిస్తూ భారతదేశ సంప్రదాయాలకు అది అనుగుణంగా ఉన్నదని చెప్పిన విషయాలను సభవారికి గుర్తుచేశారు.

శ్రీ కృపలానీ తమప్రసంగాన్ని ముగించబోయే ముందు గుప్పెడు టెలిగ్రాములను ఒక సంచిలో నుంచి బైటికితీసి సభవారికి చూపిస్తూ, ప్రభుత్వాన్ని విమర్శించేవారిలో తాను ఒక్కడినే లేనని, ప్రస్తుత ప్రభుత్వాన్ని భయానకమైనదిగా చిత్రిస్తూ, అనేకమంది వ్యక్తులు తమ కీ టెలిగ్రాములు పంపారని తెలియజేశారు. "ఈ ప్రభుత్వంవల్ల మంచి జరుగుతుందనే ఆశ నాకు ఎంతమాత్రం లేదు. అన్ని విషయాలలోను ఇది పూర్తిగా విఫలమయింది" అని అన్నారు శ్రీ కృపలానీ.

ఆచార్య కృపలానీ తమ ప్రసంగం ముగించిన తర్వాత, ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ, శ్రీ మసానీ తదితర ప్రతిపక్ష నాయకులు పెక్కుమంది చైనాపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మొదలుకొని, అత్యవసర అధికారాల వినియోగం తదితరమైన వివిధవిషయాలపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రసంగించారు. ప్రేక్షకుల గ్యాలరీలన్నీ నిండిపోయాయి.

ప్రధాని నెహ్రూ, ఆయన సహచర మంత్రులంతా చర్చ ముగిసేవరకు చాలాభాగం సభలోనే ఉండిపోయారు.

శ్రీ హిరేన్‌ముఖర్జీ తమప్రసంగాన్ని ప్రారంభిస్తూ ఆదిలో ఒకవిషయాన్ని స్పష్టంచేశారు. ఆచార్య కృపలానీ ప్రతిపాదించిన ఈ తీర్మానంతో తమపార్టీ ఏవిధంగా కూడా పూర్తిగా ఏకీభవించదని ఖచ్చితంగా ప్రకటించారు. "మంత్రివర్గంలోని ప్రస్తుతసభ్యులు మారాలని మాత్రమే మేము కోరేది. అభివృద్ధి నిరోధకులైన మంత్రులను, ప్రధానంగా ఆహార, ఆర్థిక శాఖామంత్రులను తొలగించి ప్రధాని నెహ్రూ మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలి" అని అన్నారు శ్రీ ముఖర్జీ.

శ్రీ ముఖర్జీ తర్వాత వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందంపైన, ఉమ్మడి సైనికవిన్యాసాలఒప్పందంపైన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

భారతదేశంలో బ్రిటన్, అమెరికాలు తమ స్థావరాలను నెలకొల్పుకొనడానికి సైనిక విన్యాసాల ఒప్పందం తొలిమెట్టు కాగలదని తమపార్టీ భయపడుతున్నదని ఆయన అన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టే విషయంలోను, వస్తువుల ఎగవేతను నిరోధించే విషయంలోను ప్రభుత్వం విఫలమైనందుకు, ఆర్థిక, ఆహారశాఖ మంత్రులను ప్రత్యేకించి ఆయన తీవ్రంగా విమర్శించారు.

స్వతంత్రపార్టీ ప్రతినిధి శ్రీ మినూ మసానీ, పి. యస్. పి. సభ్యుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది కూడా నేటి చర్చలో పాల్గొన్నారు. శ్రీ మసానీ ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకే ఒక వర్గంవారు — అంటే అధికారంలో ఉన్న రాజకీయనేతలు, ఉన్నతాధికారులు, రాజకీయనేతలతో చేతులుకలిపిన వ్యాపారస్థులు మాత్రం బాగుపడ్డారని, మధ్యతరగతి ప్రజలు హెచ్చు పన్నులు, అధిక ధరల మధ్య నలిగి అణగారిపోయారని ఆరోపించారు.

శ్రీ ద్వివేది ప్రసంగిస్తూ ప్రభుత్వ నాయకులు, వారు అనుసరిస్తున్న విధానం అన్ని రంగాలలోను పూర్తిగా విఫలమైపోయిందని, ప్రభుత్వం అంటే ప్రజలకు రోతపుట్టిందని విమర్శించారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వులు, నిర్బంధ డిపాజిట్ పథకం, అవినీతి, రెడ్‌టేపిజం, అత్యవసర అధికారాలదుర్వినియోగం మొదలైన విషయాలన్నీ నేటి చర్చలో తీవ్ర విమర్శలకు గురి అయినాయి.

కాంగ్రెస్ సభ్యులు అనేకమంది ప్రధానంగా శ్రీయుతులు ఎ. పి. జెయిన్, గోవిందదాస్, తిరుమలరావు, రవీంద్రవర్మ, బకిర్ అలీ మీర్జా, శ్రీమతి సుభద్రజోషి ప్రభుత్వవిధానాలను గట్టిగా సమర్థించారు.

శ్రీ జెయిన్ ప్రసంగిస్తూ శ్రీకృపలానీ ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానం గెలుపొందడమే జరిగినట్లయితే దేశంలోపూర్తి అయోమయస్థితి తాండవిస్తుందని వక్కాణించారు. కాంగ్రెస్‌పైన, కాంగ్రెస్ నాయకులపైన పగసాధించే ఉద్దేశంతో ఈ తీర్మానం ప్రవేశపెట్టబడిందని ఆయన ఖండించారు.

శ్రీ గోవిందదాస్ మాట్లాడుతూ ప్రతిపక్షాల కార్యక్రమాలు పరస్పరవిరుద్ధమైనవని, ఒకరి విధానానికి మరొకరి విధానానికి పొంతన అనేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వమే కనుక అధికారం నుంచి తప్పుకున్నట్లయితే ప్రతిపక్షాలవారంతా సమైక్యమైనప్పటికీ ఒక్కరోజుకూడా ప్రభుత్వాన్ని నడపలేరని నొక్కి వక్కాణించారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ యం. ఆర్. మసానీ ప్రసంగిస్తూ దేశంలో అసంతృప్తి విపరీతంగా పెరిగిపోయిందని,ప్రజలు భరించలేనంత నిస్పృహతోవున్నారని,సోషలిజంవైపుకు కాంగ్రెస్ దేశాన్ని తీసుకువెళ్ళడంలో తనకు పేచీ లేదని, సోషలిజం అంటే స్వాతంత్ర్యం, సమానత్వం, అనే అర్థం అయినట్లయితే తాను నూటికి, నూరుపాళ్ళు దానితో ఏకీభవిస్తానని అన్నారు.

ప్రభుత్వం తాను నిర్దేశించుకొన్న లక్ష్యాలను సాధించలేకపోయిందని, బక్కరైతు మరింత బక్కచిక్కిపోయినాడని, మధ్యతరగతుల ప్రజలు నలిగిపోతున్నారని, పెరుగుతున్న ధరలు, అధిక పన్నులు ప్రజలనునలిపివేస్తున్నవనిఆయనఅన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకే ఒక వర్గం అధికారంలోవున్న రాజకీయవాదుల వర్గం మాత్రమే బాగుపడిందని, పెద్ద ఉద్యోగులు వర్తకులు, రాజకీయవాదులతో మిలాఖత్ అయారని ఆయన అన్నారు.

ప్రభుత్వ పెట్టుబడులలో నడుస్తున్న పరిశ్రమలు, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా వున్నాయని, ప్రణాళికల నిర్వహణలో ప్రజలు పాల్గొనాలనే ప్రాథమిక సూత్రాన్నే ప్రణాళికల రచయితలు విస్మరించారని, తనపార్టీ మిశ్రమ ఆర్థిక విధానానికి అంకితమై వున్నదని ఆయన అన్నారు.

వాయిస్ ఆఫ్అమెరికా ఒప్పందంపట్ల కమ్యూనిస్టులు, వారిఅనుయాయులు విమర్శిస్తున్నంత మాత్రాన, ఈ ఒప్పందాన్ని ఆమోదించడానికి ప్రభుత్వం జంకరాదని ఆయన సలహా ఇచ్చారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మోసలికంటితిరుమలరావు ప్రసంగిస్తూ, ఆచార్య కృపలానీ, దేశంలో ఎవరికీ ప్రాతినిధ్యం వహించరని, తన అభిప్రాయాలకు మాత్రమే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారని, ప్రస్తుత పరిస్థితులలో ఇండియా అనుసరిస్తున్న తటస్థవిధానం సరియైనదని అమెరికా ప్రెసిడెంటువంటి ప్రపంచ నాయకులే గుర్తించగా, అది పనికిమాలినదని ఆచార్య కృపలానీ అనడం విడ్డూరంగా వున్నదని విమర్శించారు.

ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాలకు శ్రీకృపలానీ, స్వతంత్రపార్టీలు, ఎందుకు వ్యతిరేకిస్తున్నవో, అర్థం కావడం లేదని, ఆఖరికి ఏ కుటుంబానికైనా ఒక ఆర్థిక విధానం ప్రణాళిక అంటూ వుంటాయని, ఆయన అన్నారు. కమ్యూనిస్టులు, ఒకవంక ప్రధాని నెహ్రూను సమర్థిస్తూ, ఇంకొకవంక కాంగ్రెస్‌ను విమర్శించడం రెండు నాల్కల విధానంగా వున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బకిర్అలీ మీర్జా, కొన్ని నిర్దిష్ట విధానాల కార్యక్రమాలపై కాంగ్రెస్‌పార్టీ ఎన్నుకోబడిందని, వాటిని ఇప్పుడు ప్రభుత్వం అనుసరిస్తున్నదని అవసరమైతే, కొంత పలుకుబడి పోగొట్టుకొంటున్నప్పటికీ, కాంగ్రెస్‌పార్టీ తన విధానాలను తప్పక అమలు జరుపుతుందని, స్పష్టీకరించారు.

తటస్థవిధానంవల్ల భారతదేశానికి చాల మేలు చేకూరినదని, పశ్చిమ రాజ్యాలు, సోవియట్ యూనియన్‌లు, ఈ విధానాన్నే అనుసరించవలసినదిగా మనకు సలహా ఇస్తున్నవని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రవీంద్రవర్మ ప్రసంగిస్తూ ఆచార్య కృపలానీ, తన మాటలను తానే ఖండించుకొనే వ్యక్తి అని, 1959 లో పంచశీల సూత్రాలను పొగడిన ఆచార్యజీ, ఇప్పుడు వాటిని "నాన్సెన్స్" అంటున్నారని, దేశాన్ని నిస్పృహలో పెట్టినది ప్రతిపక్షాలేతప్ప, కాంగ్రెస్ కాదని, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ ప్రభుత్వం నెలకొల్పడానికివాటికి శక్తి లేదని,ప్రజలు, వాటిని ఏనాడో తిరస్కరించారని పేర్కొన్నారు.

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ త్రివేదికుమార్ చౌదరి ప్రసంగిస్తూ తొమ్మిది నెలలక్రితం ప్రభుత్వాన్ని గట్టిగా సమర్థించిన ప్రజలు, ఇప్పుడు ప్రభుత్వంపట్ల అసంతృప్తి ప్రకటిస్తున్నారని, చైనా దురాక్రమణను ఎదిరించడంలో ప్రభుత్వం విఫలమైనదని, అన్నారు.

కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి సుభద్రాజోషి ప్రసంగిస్తూ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన సభ్యులే గందరగోళంలో పడ్డారని పేర్కొన్నారు.

ఆధునిక జీవితవిధానాలవల్ల భారతదేశంలో ఆధ్యాత్మిక తత్త్వానికి ఎట్టి హానికలుగబోదు

అమెరికా కాన్సల్–జనరల్ ఇంటర్వ్యూలో శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి అభిభాషణ

మదురై, ఆగస్టు 19:—

భౌతిక వాదము, పారిశ్రామికీకరణ, ఇంకా ఆధునిక జీవితంతాలూకు అనేక జటిలతలు అంతకంతకూ పెరిగిపోతున్నప్పటికీ భారతదేశంలో ఆధ్యాత్మికతత్వానికి ఎట్టి ప్రమాదమూ సంభవించబోదని, ప్రజలలో క్రమశిక్షణ, మతంపట్ల భక్తిశ్రద్ధలు కొంత లోపిస్తున్నట్లు కనుపించినప్పటికీ జన్మతః ఋషులు, జ్ఞానులు అయిన మహానుభావులు మతాన్ని పునరుద్ధరించి, మతంపట్ల ప్రజల భక్తివిశ్వాసాలను పరిరక్షించగలరని కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యస్వాములవారు తమ విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.

మద్రాసులోని అమెరికా కాన్సల్—జనరల్‌కు మదురసమీపంలో సోమవారంనాడు రాత్రి ఇచ్చిన ఒక ఇంటర్‌వ్యూలో స్వామివారు ఈ అభిప్రాయాలను వ్యక్తంచేశారు.

అమెరికా కాన్సల్ —జనరల్ స్వామివారి ఆశ్రమానికివచ్చి వారితో దాదాపు అరగంట సేపు చర్చలు జరిపారు. ఆధునికజీవితంలోని జటిలతలవల్ల, పారిశ్రామికీకరణవల్ల మతానికి ఏమైనా ప్రమాదంఉన్నదేమో కాన్సల్—జనరల్ చిత్తశుద్ధితోనూ పిపాసతోనూ స్వామివారిని అడిగి తెలుసుకోగోరారు.

సత్యాన్నితెలుసుకోవాలన్న జిజ్ఞాసతోను, సందేహ నివారణచేసుకోవాలన్న తలంపుతోను ఆయన స్వామివారిదర్శనానికి వచ్చారు. వస్త్రాలు, పండ్లు, నారికేళఫలాలు తెచ్చి స్వామివారికి సమర్పించి వారిపట్ల తమభక్తిశ్రద్ధలు వెల్లడించుకొన్నారు. స్వామివారిని దర్శించి భక్త్యంజలిఘటించేఅవకాశం తమకు లభించడం తమమహద్భాగ్యం అనికూడా కాన్సల్—జనరల్ అన్నారు.

కాన్సల్—జనరల్ డాక్టర్ ఫ్రాంక్లిన్‌ను చూచి స్వామివారు సంతోషసూచకంగా మందహాసం చేశారు.

అనేకసూక్ష్మాంశాలపై డాక్టర్ ఫ్రాంక్లిన్ స్వామివారిని ప్రశ్నించి వారివలన తమసందేహనివృత్తి కావించుకోడానికి ప్రయత్నించారు. తాము క్రైస్తవమతస్థుడనైనప్పటికీ ఇతర మతాలపట్ల తమకు గౌరవంకలదని, ఇతర మతాలనుగురించికూడా తెలుసుకోవాలన్న అభిలాష కలదని, కొన్ని అంశాలపై స్వామివారిని అడిగి సందేహనివృత్తి చేసుకోగోరుతున్నామని డాక్టర్ ఫ్రాంక్లిన్ స్వామివారికి విన్నవించుకొన్నారు.

అన్నిమతాలు స్థాపించిన మహనీయులు ఆయా మతాలను స్థాపించినప్పుడు ప్రజలశ్రేయస్సును మాత్రమే దృష్టిలో పెట్టుకొని వాటిని స్థాపించారని స్వామివారు వక్కాణించారు. అందుచేత ఈ విషయంలో అన్నిమతాల మధ్య ప్రధానమైన సమైక్యత కలదని వారు పేర్కొన్నారు.

ఇతరమతాలపట్ల కాన్సల్—జనరల్ ఆసక్తి చూపుతున్నందుకు స్వామివారు తమసంతసాన్ని వెలిబుచ్చారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 20:—

నిన్నటి క్లోజింగ్	33.45
నేటి ఓపెనింగ్	33.40



ప్రతి ఒక్క పనికి ఒక ప్రత్యేకమైన జె. కె. ఫైలు ప్రతి ఒక్క పైలుకూ ఒక ప్రత్యేకతవుంది.

ఒత్తిడి హెచ్చించడం మూలంగా కాని, తగ్గించడం మూలంగా కాని తప్పు పైలుతో ఒప్పు పనిని చేయలేము. పైలింగు చేయడంలో నేర్పరితనం చూపాలంటే సరైనపైలును ఎంచుకొని తీరాలి.

జె. కె. ఇంజనీర్స్ పైల్సు ఈ నాడు భారత దేశంలో అత్యంత సమగ్రమైన అనేక రకాల ఇంజనీర్స్ పైల్సు తయారు చేస్తున్నారు. ఉత్కృష్టమైన దిగుమతి చేసిన ఉక్కుతో తయారు చేసిన, సన్‌ఫ్లవర్ బ్రాండ్ జె. కె. పైల్సు చాలా నాణ్యమైనవి.

తగు పనికి తగు పైలు

జె. కె. ఇంజనీర్స్ ఫైల్స్
జె. కె. బిల్డింగ్, బలార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

A J.K. product

సెల్లింగ్ ఏజంట్లు: మెసర్స్ హిందూస్థాన్ జనరల్ ఏజన్సీస్, 5/16, పాతపోస్టు ఆఫీసురోడ్డు, కోయంబత్తూరు.

అనాసిన్

తలనొప్పులు · జలుబులు · జ్వరము
ఇన్‌ఫ్లూయంజా · వొళ్లునొప్పులకు
చాలా మంచిది

ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును



T. 31 TEL.

Registered User: GEOFFREY MANNERS & CO. LTD. ● 2 బిళ్లల ధర 13 న.పై. మాత్రమే

దగ్గును దూరం చేసుకొనండి

సేవించండి
వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

—కేవలం నివారిణియే కాదు నమ్మకమైన టానిక్కు కూడా!



వాటర్‌బరీస్ కాంపౌండు మీద, అనేక తరాలుగా, కుటుంబాలు నమ్మకముంచి, ఆధారపడడానికిగల అనేక మంచి కారణాలలో నాలుగింటిని ఈ క్రింద ఉదహరిస్తున్నాము.

1. వాటర్‌బరీస్ కాంపౌండు దగ్గులను సత్వరం ఫలప్రదంగా నిర్మూలిస్తుంది.
2. వాటర్‌బరీస్ కాంపౌండులో క్రియోసోట్ మరియు గయాకోల్ గలవు. అవి వాయుతిత్తులను శుభ్రపరుస్తాయి.
3. వాటర్‌బరీస్ కాంపౌండు నివారిణియేగాక నమ్మకమైన టానిక్కు కూడా. శరీర ప్రతిఘటన శక్తిని పెంపొందించడంలో సాయపడుతుంది.
4. వాటర్‌బరీస్ కాంపౌండు ఆకలిపుట్టిస్తుంది. జీర్ణమగుటలో సాయపడుతుంది. రక్తమును శుభ్రపరుస్తుంది. మరియు ఖనిజలవణముల నష్టమును భర్తీచేస్తుంది.

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు



(వార్నర్-లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలలో యు. ఎస్. ఎ. లో స్థాపితము)

విమానాల విడిభాగాల కొరత

లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— బ్రిటిష్ కంపెనీ తయారు చేసిన కొన్ని విమానాల, విడిభాగాలు దొరకనందున అప్పుడప్పుడు తాత్కాలికంగా పనికిరాకుండా పోయినవని రక్షణ మంత్రి శ్రీ చవన్ నిన్న లోకసభలో అంగీకరించారు. విడిభాగాల సరఫరా ఇప్పుడు మెరుగుగా ఉన్నదని చెప్పారు.

జర్మనీ సమైక్య సాధనపై రష్యాతో చర్చలు

వాషింగ్టన్, ఆగస్టు 20:— జర్మనీ సమైక్య సాధన నిమిత్తం రష్యా, తూర్పు జర్మనీలతో పాశ్చాత్య రాజ్యాలు సంప్రతింపులు జరపాలని అమెరికన్ సెనేటర్ విల్యం మోర్సె సూచించారు.

జర్మనీ సమైక్య సాధన ఆచరణసాధ్యం అయినప్పుడు, రష్యాతోను, తూర్పు, పశ్చిమ జర్మనీలు, ఫ్రాన్సు, బ్రిటన్‌లతో అమెరికా సంప్రతింపులు జరపడం ఉత్తమమని సెనేటర్ మోర్సె విజ్ఞప్తి చేశారు.

12 మంది దారిదోపిడీ దొంగలకు ఖైదు శిక్షలు

పెద్దాపురం-సామర్లకోట మధ్య జరిగిన కేసులలో తీర్పు

కాకినాడ, ఆగస్టు 20:—సామర్లకోట—పెద్దాపురం రోడ్డుమీద రాత్రిళ్ళ దారికాసి ప్రయాణీకులను దోచుకొంటున్న నేరానికి మర్రి యల్లారి, గునుపాటి వెంకన్న, వగ్గాడు సుల సూర్యారావు, దావారి వీర్రాజు, పుప్పాల వెంకట్రాజు, కరణం రామస్వామి, కరణం అప్పారావు (బోయినపూడి), కోట అప్పన్న, బడితా అప్పన్న, దాసరపుల్లయ్య,—దాసరి ముసలయ్య, చల్లా రామస్వామి అనే 12మందిని పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి.రాఘవరావు అరెస్టుచేశారు.

ముద్దాయిలకు తలా మూడు మాసాల కఠిన ఖైదు ఒక్కటవ తరగతి బెంచి మేజిస్ట్రేటు డాక్టరు ఎ. బాపిరాజు విధించారు.

ముద్దాయిల వద్ద 6 కేసులకు సంబంధించిన రు. 1,540 లు రొక్కం దొరికింది.

ఈ కేసులను పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ విఠల్‌దాసు, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ దేవదానం, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీమహమ్మద్‌హుస్సేన్(సామర్లకోట)దర్యాప్తు చేశారు.

పెద్దాపురం-వడమూరి రోడ్డుపై దారి దోపిడీలు

సామర్లకోట-పెద్దాపురం రోడ్డులో పోలీసు నిఘా ఎక్కువైనందున దారిదోపిడీగాండ్రు తమ దోపిడీ కార్యక్రమాలను పెద్దాపురం—వడ్లమూరు రోడ్డుకు తరలించారు.

ప్రయాణీకు నొకనిని 12వ తేదీ రాత్రి దారికాసి, రు. 250 లు కాజేశారు, రిక్షావానిని దొంగలు అటకాయించి బాధిస్తూ వుండగా లారీ ఒకటి ఆవైపు వచ్చినందున అందులోని డ్రయివరు రిక్షావానిని రక్షించాడు.

పెద్దాపురం యువజన కాంగ్రెస్ అధికార్లకు యీ విషయాలన్నీ తెలియచేసింది. ఈ యువజన కాంగ్రెస్ సభ్యులు రాత్రి స్వయంగా గస్తీ తిరిగి ప్రయాణీకులకు సహాయంగా వుండడానికి కూడా సన్నాహముచేస్తున్నారని ఆ సంస్థ కార్యదర్శి శ్రీ జట్ల యల్లారయ్య పత్రికా ప్రకటన కావించారు.

కంపెనీల నుండి పార్టీలు విరాళాలు స్వీకరించరాదు

రాజ్యసభలో కొందరు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— వాణిజ్య సంస్థలనుంచి రాజకీయ పార్టీలు, విరాళాలు స్వీకరించే పద్ధతికి స్వస్తి చెప్పాలనీ, నిన్న రాజ్యసభలో వివియన్‌బోస్ నివేదిక చర్చకువచ్చినప్పుడు. ప్రతిపక్షసభ్యులు కొందరు సూచించారు.

ఇది అవినీతి నిర్మూలనకు ప్రథమచర్య కాగలదని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ మిశ్రా, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీమణి అభిప్రాయపడ్డారు.

అవినీతి చర్యలకు, అక్రమ మార్గాలకు దిగిన వర్తకులపై పారిశ్రామికులపై గట్టిచర్య తీసుకోవాలని ప్రతిపక్ష సభ్యులు చాలమంది కోరారు. ప్రస్తుత మిశ్రమ ఆర్థిక విధానం, పూర్తి సోషలిస్టు ఆర్థిక విధానానికి దారితీస్తే తప్ప, అన్యాయాలు అవకతవకలు తొలగిపోవాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శీలభద్రయాజీ అన్నారు.

ఈ ప్రభుత్వంసంపన్నులకుమాత్రం తోడ్పడుతున్నదని కంపెనీల వ్యవహారాలపై అజమాయిషీ వహించడానికి, శాశ్వత కమిషన్‌ను నియమించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నిరేన్‌ఘోష్ సూచించారు. ఆడిట్ సర్వీస్‌ను జాతీయంచేయాలని శ్రీ కందూభాయ్ దేశాయ్ కావించిన సూచనను కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సప్రూ సమర్థించారు.

"మాతృదేశ రక్షణకై ప్రజలు సమైక్యం కావాలి"

బీహార్ ముఖ్యమంత్రి ఉద్బోధ

రాంచి, ఆగస్టు 20:— విదేశీ దురాక్రమణదార్లను ప్రతిఘటించి, మాతృదేశాన్ని రక్షించుకోడానికి, దేశపురోభివృద్ధిని సాధించేందుకు కృషిచేయడానికి, ప్రధానమంత్రి నెహ్రూ నాయకత్వం క్రింద ప్రజలందరూ సమైక్యతతో వ్యవహరించాలని బీహార్‌ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద్ ఝా ఉద్బోధించారు.

కుంటిలో మొన్న జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, దేశంలో తలెత్తుతున్న "వేర్పాటు తత్వం" విషయంలో ప్రజలు జాగరూకతతో మెలగాలని హెచ్చరికచేశారు.

శ్రీ నెహ్రూను విమర్శించేవారిని విశితంగా విమర్శించారు. శ్రీ నెహ్రూను చిత్తు చేయడానికి, ప్రతిపక్షం చేస్తున్న యత్నాలను "ప్రమాదకర ప్రతిపాదన" బీహార్ ముఖ్యమంత్రి అభివర్ణించారు.

ఇండియాలో శక్తివంతమైన ప్రతిపక్షం ఎంతైనా అవసరమే కాని, ఈనాడు ఇండియాలో ప్రతిపక్ష పార్టీలు చాలా ఉన్నవన్నారు. వారంతా కలిసి కార్యక్రమ ప్రాతిపదికగా పనిచేయడానికి అంగీకరించడం జరుగక పోయినప్పటికీ శ్రీ నెహ్రూ నాయకత్వాన పనిచేస్తున్న ప్రభుత్వాన్ని చిత్తు చేయడానికి వారంతా కలిసారన్నారు.

తటస్థ విధానాన్ని ఆయన పూర్తిగా సమర్థించారు.

అంకారా, ఆగస్టు 20:— ఒక సైనిక కుట్ర సందర్భంగా టర్కీ అంతటా పోలీసులు జరిపిన దాడి సందర్భంగా 172 మందిని పోలీసులు పట్టుకుని, 38 మందిని మాత్రం అరెస్టులో ఉంచారని ప్రకటించబడింది.

అంతరిక్షంలో అమెరికన్ విమానాల ఢీ

ఇర్విన్, ఆగస్టు 20:— రెండు అమెరికన్ జెట్ బాంబర్ విమానాలు నిన్న అంతరిక్షంలో ఢీకొన్నందున నలుగురు వైమానికోద్యోగులకు గాయాలు తగిలాయి. ఈ సంఘటనలో ఎవరూ చనిపోలేదు.

విమానాలు ఢీకొనగానే ఆరుగురు వైమానికులు పారాచ్యూట్లనుండి క్రిందకు దిగారు.

కాంగ్రెస్‌సేవాదళ్ 'జ్యోతి'

హైదరాబాద్, ఆగస్టు 20:— ఢిల్లీలో ఆగస్టు 8 న కాంగ్రెసు అధ్యక్షుడు వెలిగించిన నలభై వ సంవత్సర కాంగ్రెసు సేవాదల్ "జోతిని" వెంటతీసుకొని దేశమంతటా పర్యటిస్తున్న సేవాదళ బృందానికి ఆంధ్రప్రదేశ్ వాస్తవ్యులు శ్రీ కె. సత్యనారాయణ నాయకత్వం వహిస్తున్నారు. ఆదళంవారు శనివారం పంజాబ్‌లోఅడుగు పెట్టారు. అక్కడ మంత్రులు, కాంగ్రెసు నాయకులు ఈదళానికి స్వాగతం చెప్పారు.

నిర్బంధ డిపాజిట్లు తీసికొనబడును

నిర్బంధ డిపాజిట్లు తీసికొని ఎకౌంట్లను నిర్వహించుటానికి ఇండియన్ బ్యాంకు కేంద్ర ప్రభుత్వంచే అధికారమివ్వబడినదని మేము సంతోషపూర్వకముగ ప్రకటిస్తున్నాము. యజమానుల దృష్టికి తెస్తున్నాము.

నిర్బంధ డిపాజిట్లు మా హెడ్డాఫీసునందు, మద్రాసులోని 24 బ్రాంచీలందు. భారత యూనియన్‌లో ఉన్న మా 141 బ్రాంచీలలో స్వీకరించబడనైన తీసికొనబడును.

వివరాలకు మీ సమీపంలో ఉన్న ఇండియన్ బ్యాంకు ఏజంటును ఎవరినైన నేడే కలుసుకొనండి. వారు మీకు సహాయపడటానికి సంసిద్ధులు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,

రిజిష్టర్డు ఆఫీసు, ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్, మద్రాసు-1.

కార్యదర్శి: G. S. సుందరం.

ఇండియా అంతటనూ బ్రాంచీలు ఉన్నవి

ELEGANT/18/8

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

వ్యక్తిగత హామీలపై 9,600/-రూపాయల వరకు అప్పు ఇవ్వబడును. తేలిక వాయిదాలపై తిరిగి చెల్లించవచ్చును. ఉచిత వివరాలకు: BAJCO (PL) Box No. 1494, DELHI.

పేరు మార్పు

ఇప్పటివరకు చిన్న జమలయ్యగా పిలువబడుచున్న నేను బొల్లిగర్ల కోటేశ్వరరావుగా పేరు మార్చుకున్నానని తెలియపర్చుచున్నాను.

బొల్లిగర్ల కోటేశ్వరరావు,
ఫ్యాన్, డి.ఎస్. వర్క్‌షాప్,
సదరన్‌రైల్వే, విజయవాడ.

ఫొటోగ్రఫి

అన్ని సైజుల క్రొత్త లెదర్ బెల్లోలకు కెమెరా మరమ్మతులకు మాకు వ్రాయండి.
VELSON CAMERA,
19, Rundalls Road, Madras-7.

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్నతరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 354 పేజీలు. రు. 13— ఇంగ్లీషులో రు. 12—50 పోస్టేజి రు. 1-61
COTTAGE INDUSTRY (P.N. 40)
P.B. 1262 Jumna Road, Delhi.

PERSONAL

ఎట్టిదృష్టి దోషమైనా, దృష్టి పరీక్షణ యంత్రంతో కనుగొనబడి సరైన కళ్ళజోడు ఇవ్వబడును. రిఫ్రాక్షను వి. శ్రీనివాసన్, డి. ఒ. ఎస్‌సి., గారిచే చూడబడును. ఆంగ్లో అమెరికన్ ఆప్టికల్ కం., 68, కమర్షియల్‌వీధి. బెంగుళూరు—1. ఫోన్ 4229.

కావలెను

తెనాలి జాతీయ బాల్యవిద్యాపురంలో పని చేయుటకు మాంటిసోరి, కిండర్ గార్డెన్ లేక సీనియర్ బేసిక్ ఉపాధ్యాయులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రభుత్వ టి. జి. డి. ఎ.లు వేతన మివ్వబడును. పాలక ధర్మకర్త, వినయాశ్రమం, గుంటూరు జిల్లా.

EDUCATIONAL

ఎం. ఏ., బి. ఏ., బి. కాం., బి. ఎల్., '64కు మా నూతనమైన, మిక్కిలి సాదుపైన "సర్వీస్—స్కీము" తో కూర్చొనండి — చదువుకు సహాయముతోబాటు ఎన్‌రోల్‌మెంటుకు తోడ్పాటు. ప్రాస్పెక్టసుకు 75 న. పై., ఎం. ఓ. ద్వారా పంపండి. శాంతి ట్యుటోరియల్స్, హనుమాన్‌పేట, విజయవాడ—3.

నోటిఫికేషన్

నరసారావుపేట మునిసిపాలిటి

నరసారావుపేట మునిసిపాలిటీలో దిగువ ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుతున్నవి. దరఖాస్తులు నరసారావుపేట మునిసిపాలిటీ కమిషనరుకు 29—8—63 గాని అంతకు లోపుగాగాని చేరవలెను.

1. బి.ఏ., బి. ఇడి., టీచర్లు (స్త్రీలుగాని పురుషులుగాని 40 సం. లు దాటినవయస్సు). జీతం స్కేలు: రు. 130—5—155—7½—200—10—250.
2. ఎలిమెంటరి స్కూల్సు సూపర్‌వైజరు, బి. ఏ., బి. ఇడి., జీతం స్కేలు : రు. 80-4—100—5—150. (సెకండరీ గ్రేడ్ స్కేలు జీతంపైద మాత్రమే)
3. మాన్యువల్ ట్రెయినింగు ఇన్‌స్ట్రక్టరు. జీతం స్కేలు రు. 80-4-100-5-150.

ఎం. ఎస్. వరప్రసాదరావు,
కమీషనరు.

వేలం నోటీసు

ప్రిన్స్ ఆఫ్ వేల్సు మార్కెట్
విజయనగరం.

ఇందుమూలమున తెలియపరచున దేమనగా, విజయనగరంలో ప్రిన్స్ ఆఫ్ వేల్సు మార్కెట్ అని వ్యవహరింపబడే ఏరియా, దిగువ షెడ్యూలు ప్రకారం, బహిరంగవేలంలో, ఒకే అంటుంగా మొత్తంగా గాని, భాగములుగా గాని, 18—9—63 తేదీన ఉ. 11 గం. కు, పోర్టు విజయనగరం, విజయనగరం రాజా సాహెబ్ దివాన్ ఆఫీసులో అమ్మబడును. అమ్మకం షరతులు, ఇతరవివరములు, ఆఫీసువేళలలో దివాన్ ఆఫీసునుంచి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు.

విశాఖపట్నంజిల్లా, విజయనగరం టౌన్, విజయనగరం తాలూకా, సంతపేట సాత్‌వార్డు టి. ఎస్. నం. 1042, 966, 1041, 1044, 1043/2, 906, 843, 905, 1045, 845, 844, 682, 677, 846, మరియు కాస్త సెస్సువార్డు 9/1— పరిమితి మొత్తం యు. 16—41802 చ. అ. లు.

శీ. ఎస్. ఎస్. రామమూర్తి,
గిరాన్ అండ్ అధరైజుడు ఏజంటు,
రాజా ఆఫ్ విజయనగరం.

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీర పాయసంతో -(ఖీర్) 3—9—63 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, పూపిరాడకపోవుట, మొదలైనవిపూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM,
P.O. Chitrakot, U.P.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్‌స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

పువ్వులనేని వీర రాఘవయ్య జీవితముపై హిందూస్థాన్ కో ఆపరేటివ్ఇన్సూరెన్సు సొసైటీ కలకత్తా వారిచే జారీచేయబడిన 443024 నంబరు పాలసీ పోయినదని తెలుపబడినందున యీ తేదీ లగాయతు ఒక నెలలోగా మా కెట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేటు పాలసీ జారీచేయబడును.

బ్రాంచి మేనేజరు, విజయవాడ.

నోటీసు

పెద్దాపురం డి॥ మునసబు కోర్టులో
Kakinada D.M.C. O.S. 144/1953.
E.P. 71/63.

వాది—శేఠ్ దల్లీచంద్ చమ్నాజీ.
ప్రతివాది—వంక సత్తిరాజు.

ఈ 3 వెంబరు వాది ప్రతివాదివల్ల పొందిన డిక్రీ బాకీకిగాను ప్రతివాది తాలూకు జప్తు అయిన చరాస్తి తి. 29—8—63 తేదీని సదరు కోర్టువారి యెదుట వేలం కాజడును. షెడ్యూలు
No. 3155 APP. Benz Bus.
S.M.B.S. Working Order లో వున్నది.

కలపాక వెంకటశివుడు,
వాది అడ్వొకేటు.

నోటిఫికేషన్

పంచాయతీ సమితి, పర్చూరు,

పర్చూరు పంచాయితీ సమితి ఏరియాలో పనులు చేయుటకుగాను కంట్రాక్టర్లుగా చేర దలచినవారు పర్చూరు పంచాయితీ ఫండ్సుకు రు. 25—లు చలానాకట్టి అప్లికేషన్ ఫారముతో జతపరచి పర్చూరు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు గారికి దాఖలు చేయవలెను. అప్లికేషన్‌తోపాటు తహసీల్‌దారుగారి వద్దనుండి సాల్వెన్సీ సర్టిఫికేటు జతపర్చి పంపవలెను. అప్లికేషన్ ఫారములు పర్చూరు పంచాయితీ సమితి ఆఫీసునుండి పొందవచ్చును.

(సం) టి.వి.కె. మల్లికార్జునరావు,
బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు, పర్చూరు.

కావలెను

టౌను హైస్కూలు, గుడివాడ

మా స్కూలులో పనిచేయుటకు లెక్కలు సబ్జెక్టుతో నబ్జెక్టుగల్గిన సైన్సు బి. ఏ. బి. ఇడి., ఉపాధ్యాయుడు, ఇద్దరు 2 వ గ్రేడు తెలుగు పండితులు కావలెను. సెలెక్టు కాబడిన వారు వెంటనే ఉద్యోగములో చేరవలెను. దరఖాస్తులు వెంటనే కరెస్పాండెంటుగారిపేర పంపవలెను.

మద్ది మోహనరావు,
కరెస్పాండెంటు.

తమ్మన మల్లికార్జునరావు హయ్యర్ సెకండరీ స్కూలు.

భట్టిప్రోలు ఆర్. ఎస్. గుంటూరు జిల్లా.

నాచురల్ సైన్సు 11, 12 తరగతులలో బోధించుటకు ఎం. ఎస్‌సి., బి. ఇడి., లేక ఎం. ఎస్‌సి., లేక బి. ఎస్‌సి. బి. ఇడి., లేక బి. ఎస్‌సి., బాటనీ, జూయాలజీ స్పెషల్ సబ్జెక్టుగా కలవారు, కరస్పాండెంటుగారికి 27—8—63 లోపుగా దరఖాస్తులు పంపవలయును.

సిహెచ్. బ్రహ్మయ్య,
హెడ్‌మాస్టరు.

నోటీసు

విశాఖపట్టణం డిస్ట్రిక్టు జడ్జి కోర్టులో
టి. ఓ. పి. 50/1963.

పిటీషనర్లు : 1. శ్రీ పూసపాటి లక్ష్మీనరసింహ రాజు, 2. శ్రీ దంతులూరి సూర్యనారాయణ రాజు, 3. కాళెపు ముత్యాలింగం.

రెస్పాండెంటు : ఆంధ్రప్రదేశ్ స్టేట్ తరపున, విశాఖపట్టణం డిస్ట్రిక్టు కలెక్టరు.

విశాఖపట్టణం జిల్లా, శృంగవరపుకోట తాలూకా, జడ్డేటివలస సంబంధించి డిపాజిట్ చేయబడ్డ మొత్తం అద్వాన్సు కంపెన్‌సేషన్ క్లెయిము చేస్తూ పిటీషనర్లు ఈ పిటీషను దాఖలుచేసి ఉన్నారు. సదరు పిటీషనుకు ఎవరైన అభ్యంతరము పెట్టదలచినచో కోర్టు యెదుట 24—8—63 ఉ. 11 గం.కు హాజరుకావలెను.

వి. బ్రహ్మాజీరావు,
పిటీషనర్ల తరపు అడ్వకేటు, విజయనగరం.

ఢిల్లీలో సియోరా లియోనీ విద్యామంత్రి

ఢిల్లీ, ఆగస్టు 20:— ఇండియాలోని ఉన్నత విద్యా సంస్థలలో తమదేశం విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్చుకొనవలసిందని సియోరా లియోనీ విద్యాశాఖ మంత్రి అహమ్మద్ నారీ విజ్ఞప్తిచేశారు. భారత అంతర్జాతీయ కేంద్రములో ప్రసంగిస్తూ, తమదేశం చాల చిన్నదని, 30 లక్షల జనాభా మాత్రమే కలదని అహమ్మద్ పూరీ అన్నారు.

ఒకప్పుడు సియోరాలియోనీ గొప్ప విజ్ఞాన కేంద్రమనీ పొరుగు రాజ్యాలయిన ఘనా నైజీరియా దేశాల విద్యార్థులు కూడా జ్ఞానార్జన నిమిత్తం తమదేశానికి వచ్చేవారని ఆయన అన్నారు. భారతీయ అధికారులతో తాను జరిపిన సంభాషణలపట్ల సియోరాలియోనీ విద్యామంత్రి సంతృప్తిని ప్రకటించారు.

ఢిల్లీ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ శ్రీ సి. డి. దేశముఖ్ మాట్లాడుతూ ఢిల్లీ యూనివర్సిటీలోని విదేశ విద్యార్థులలో ఆఫ్రికన్‌దేశాలనుండి వచ్చినవారే ఎక్కువని పేర్కొన్నారు.

సిరాజుద్దీన్ వ్యవహారం

లోకసభలో ద్వివేది విమర్శ సరైనది కాదని శ్రీ మాలవీయా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— లోకసభలో నిన్న ఉదయం విశ్వాసరాహిత్య తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీ సిరాజుద్దీన్ వ్యవహారాన్ని గురించి శ్రీ ద్వివేది చేసినవిమర్శనపై కేంద్ర మాజీ మంత్రి శ్రీ మాలవీయా ఒక ప్రకటన చేశారు. శ్రీ ద్వివేది విమర్శ సరిగా లేదని పేర్కొన్నారు.

ఎన్నికలకోసం పదివేల రూపాయలు తీసుకున్నానని శ్రీ మాలవీయా అంగీకరించారనీ, అయితే ఇది న్యాయమూర్తి శ్రీ దాస్ విచారించిన విషయాలలో ఒకటికాదనీ యాభైవేల రూపాయలు తీసుకున్నానని మాలవీయా ప్రయివేటు సెక్రటరీ అంగీకారం శ్రీ మాలవీయాకు వ్యతిరేకమనీ శ్రీ ద్వివేది నిన్న ఉదయం విమర్శించారు.

అమలాపురం డివిజన్‌లో రెవిన్యూ వసూళ్లు

అమలాపురం, ఆగస్టు 19:— అమలాపురం డివిజన్‌లో జూలై నెలలోడివిజనల్ ఆఫీసర్ శ్రీ డి. వెంకటేశ్వరరావు, అమలాపురం, రాజోలు, కొత్తపేట, ముమ్మిడివరం తహసీల్దార్ల ప్రత్యేకకృషివల్ల రివిన్యూబకాయి రు. 24,71,622 ల మింజుమలై రు. 8,92,767 లోను, ఋణముల బాపతు రు. 2,08,486లలో రు. 29,384 లను వసూలైనవి. (మ. ఏ)

విశాఖప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనావకాశం

రాజ్యసభలో మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— బైలదిల్లా - విశాఖపట్టణం ప్రాంతంలో కొత్త ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకు గల అవకాశాలను విపులీకరించే నివేదికను 1964 డిసెంబర్‌నాటికి హిందూస్థాన్ స్టీల్ కంపెనీ పూర్తిచేయగలదని ఆశిస్తున్నామని కేంద్ర భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఈ సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని బైలదిల్లా ప్రాంతంలో ఇనుప ఖనిజం లభ్యపడడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నారన్నారు.

కొత్తగా నిర్మించదలచిన ఉక్కు ఫ్యాక్టరీలలో ఉత్పత్తయే సరుకు, నాలుగవ ప్రణాళి కాంతాన, ఆపైన కావలసిన నమూనాలకు అనుగుణంగా ఉత్పత్తి కాగలదని మంత్రి పేర్కొన్నారు.

బైలదిల్లా — విశాఖప్రాంతంలో కట్టదలచిన కొత్త ఫ్యాక్టరీ మధ్యప్రదేశ్‌లో నెలకొల్పబడకపోవచ్చని, మధ్యప్రదేశ్‌లో ఇప్పుడు బిలాయ్ ఉక్కు కర్మాగారం ఉన్నదని మంత్రి చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో 22,000 లక్షల టన్నుల ఇనుప ఖనిజం ఉన్నదని, కోకింగ్ బొగ్గు లభించే అవకాశాలు అంతగా లేవని అన్నారు.

ఇండియాలో 210,000 లక్షల టన్నుల ఇనుప ఖనిజం ఉన్నట్లు అంచనా వేయబడిందని, ప్రస్తుతం కొనసాగుతున్న భూగర్భ పరిశోధనల ఫలితంగా ఇంకా గనులు బయటపడవచ్చని, అందువల్ల ఇనుప ఖనిజాన్ని, ఎగుమతికి, ఉక్కు కర్మాగారాల అవసరాలకు వాడడానికి వీలుంటుందని మంత్రి వివరించారు.

అమెరికా విదేశ సహాయ కార్యక్రమాలలో కోత విధించరాదు

డీన్‌రస్కు విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 20:— విదేశ సహాయ కార్యక్రమాల కేటాయింపులలో కోతవిధించరాదని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్కు, రక్షణ మంత్రి మెక్‌నమారా విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టు ప్రమాదం దృష్ట్యా విదేశ సహాయరంగంలో అమెరికా తన కృషిని తగ్గించరాదని వీరు సూచించారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ విదేశ సహాయ కార్యక్రమాలకు 494.5 కోట్ల డాలర్లు కేటాయించాలని సూచించగా, ఇప్పటికే 408.7 కోట్ల డాలర్లకు తగ్గించారని, ఈ మొత్తాన్ని కూడా తగ్గించవలసివల్ల ఇబ్బందులు ఏర్పడగలవని డీన్‌రస్కు, మెక్‌నమారా స్పష్టం చేశారు.

ఆయుర్వేదవైద్య విధానానికి ఎక్కువ ప్రోత్సాహం ఇవ్వాలి

శ్రీ ఆలపాటి వెంకటరామయ్య అభిభాషణ

హైదరాబాద్, ఆగస్టు 20:— ఆయుర్వేదానికి ఎక్కువ ప్రోత్సాహం ఇవ్వాలనీ, తద్వారా నమ్మకమైన ఆయుర్వేద ఔషధాలు ప్రజలకు లభించగలవనీ, రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య నేడిక్కడ నొక్కి వక్కాణించారు.

ప్రభుత్వం నిర్వహించే దేశీయ ఔషధ నిర్మాణ సంస్థను శ్రీ వెంకటరామయ్య సందర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వ దేశీయ వైద్యశాఖ ప్రత్యేకాధికారి శ్రీ రాయ్ రామచంద్ర ఆస్థానా, ఫార్మసీ మెడికల్ ఆఫీసరు కవిరాజ్ పురుషోత్తం గారలు ఆయనకు స్వాగతం చెప్పారు.

వివిధ శాఖలలో, ఆయుర్వేద, యునానీ ఔషధాలు ఆధునిక యంత్రాలలో ఎలా ఉత్పత్తి అవుతున్నదీ మంత్రిగారికి వారు వివరించి చెప్పారు.

ఔషధాలు ఉత్పత్తి చేయడంలో ఫార్మశీలో పాటిస్తున్న పద్ధతులను ఆయన ప్రశంసించారు.

ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి, నిజామియా జనరల్ ఆస్పత్రులను కూడా మంత్రి సందర్శించి అధికారులతో వారి సమస్యలు గురించి చర్చించారు.

ఆ తర్వాత ఆయన ఆంధ్రప్రభ విలేఖరితో మాట్లాడుతూ, ఆయుర్వేద వైద్య విధానం చాలా ముఖ్యమైన విధానమనీ, ఇక్కడ అలోపతి పద్ధతితో సమానంగా ఔషధాలను ఉత్పత్తి చేస్తున్నారనీ, ఫార్మశీకి ఇంకా ఎక్కువ స్థలం కావలసి వున్నదని చెప్పారు.

టెహరాన్, ఆగస్టు 20:— షిరాజు సమీపాన మొన్న ఒక ట్రక్కు తల్లక్రిందులై 15 మంది మరణించారని, మరి అయిదుగురు గాయపడ్డారని తెలియవచ్చింది.

చలనచిత్రాల నిర్మాణానికి హైదరాబాద్ చాలా అనువైనది

ఎక్సైజు మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు విశదీకరణ

హైదరాబాద్, ఆగస్టు 20:— హైదరాబాద్‌లో చలన చిత్రాల నిర్మాణానికి నిర్మాతలు ఎక్కువగా ముందుకు రావాలని ఇది ఎక్కువ అనువైన ప్రాంతమని రాష్ట్ర ఆబ్కారీ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

సెక్రటేరియట్ రోడ్డులోని పంచశీల భవనాలలో పర్వేజ్ పిక్చర్స్ కొత్త కార్యాలయానికి శ్రీ అప్పారావు ప్రారంభోత్సవం చేస్తూ హైదరాబాద్ అనేక భాషలకు కేంద్ర స్థానమనీ, ప్రత్యేకంగా తెలుగు, ఉరుదు చిత్రాలు ఇక్కడ నిర్మించడానికి ఎక్కువ సౌకర్యాలు కలవని అన్నారు.

హైదరాబాద్ ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు కేంద్ర స్థానమనీ, ఇక్కడ తెలుగు, మరాటీ, కన్నడ, ఉరుదు, హిందీ భాషలు మాట్లాడేవారు నివశిస్తున్నారని కూడా మంత్రి అన్నారు.

మద్రాసులో నిర్మించే హిందీ చిత్రాలలో చిన్న పాత్రలకు కూడా హైదరాబాద్ నుంచి నటీ, నటులను తీసుకువస్తున్నారనీ, హైదరాబాద్‌లో ఐతే స్థానికులను ఉపయోగించుకో వచ్చునని శ్రీ అప్పారావు వివరించారు.

హైదరాబాద్‌లో వాతావరణం చాలా అనువైంది. అనేక సౌకర్యాలు వున్నాయి. ఇక్కడ ఫిలిం పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు వుందని మంత్రి అన్నారు.

ఇంకా ఎక్కువగా ఫిలిం స్టూడియోలు స్థాపించగలరనే ఆశాభావాన్ని మంత్రి ప్రకటించారు. ప్రభుత్వం కూడా తగిన సహాయం చేయగలదన్నారు.

శ్రీ షహాబ్‌నక్వి స్వాగతం చెప్పారు. వారు ఇక్కడ ఒక హిందీ చిత్రాన్ని నిర్మించనున్నారు.

కొన్నిరాష్ట్రమంత్రివర్గాలపై అవిశ్వాస ప్రతిపాదనలు

బొంబాయి, ఆగస్టు 20:— శ్రీ కన్నమ్‌వార్ మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానం సెప్టెంబర్ రెండున ప్రారంభమయే మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో చర్చకు వస్తుంది.

అస్సాంలో

షిల్లాంగ్, ఆగస్టు 20:— అస్సాం మంత్రివర్గంపై అవిశ్వాసం ప్రకటించడానికి ప్రతిపాదించబడిన తీర్మానాన్ని నిన్న రాష్ట్ర అసెంబ్లీలో స్పీకర్ అనుమతించారు. ముఖ్యమంత్రితో సంప్రదించినమీదట తీర్మానంచర్చకు తేదీని నిర్ణయిస్తానని స్పీకర్ చెప్పారు.

రాజస్థాన్‌లో

- జైపూర్, ఆగస్టు 20:— కమ్యూనిస్టేతర ప్రతిపక్ష పార్టీలు ప్రతిపాదించిన అయిదు తీర్మానాలనునిన్న రాజస్థాన్ అసెంబ్లీలోఅనుమతించడం జరిగింది. చర్చకు తేదీని నిర్ణయిస్తానని స్పీకర్ చెప్పారు.

హైదరాబాద్‌లో శ్రీ ఎం. ఎస్. దాతార్, చిత్రకళా ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 20:— అమెరికన్ సాంస్కృతిక కేంద్రంలో శ్రీ ఎం. ఎస్. దాతార్ రచించిన చిత్రకళా ప్రదర్శన నిన్న ప్రారంభమైంది. ఇందులో 20 చిత్రాలు ప్రదర్శించారు.

శ్రీ దాతార్ స్థానిక యువకళాకారుడు. ఈ ప్రదర్శన ఈనెలాఖరు వరకు వుంటుంది.

కోయిలకుంటలో మహిళామండలి

హైదరాబాద్, ఆగస్టు 20:— మహబూబ్‌నగర్ మహిళా అభ్యున్నతి సంక్షేమమండలి అధ్యక్షురాలు శ్రీమతి జకీయాఖురేషి, ఆగస్టు 16 న కోయిలకుంటలో మహిళామండలిని ప్రారంభించారు.

స్త్రీలు ఎక్కువగా ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఇండియా-అరేబియా స్నేహ సంబంధాలు

డాక్టర్ సార్జెంట్ వివరణ

హైదరాబాద్, ఆగస్టు 20:— ఇండియా సౌత్ అరేబియా దేశాలమధ్య సాంస్కృతికసంబంధాలు ఇస్లాం‌రోజులకుముందేవుండేవని, అప్పుడు రెండుదేశాలమధ్య వాణిజ్య సంబంధాలు బాగా వుండేవని, డాక్టర్ బి.వి. సార్జెంట్ నిన్న ఇక్కడ అన్నారు.

ఆయన లండన్‌లోని ఓరియెంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ స్కూలులో ఆచార్యుడుగా వుంటున్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సభలో మాట్లాడుతూ అనేక విషయాలను డాక్టర్ సార్జెంట్ తెలియజేశారు.

ఇండియానుంచి మిరియాలు, ఔషధాలు, వస్త్రాలు మాత్రమేగాక నాట్యకత్తెలనుకూడా అరేబియాకు తెచ్చుకునేవారనీ, భారతదేశానికి అరేబియానుంచి ముఖ్యంగా 'పిరులు' వచ్చారని ఆయన అన్నారు.

ఇండియా—అరేబియా దేశాలకుగల అనేక సామ్యాలను ఆయన వివరిస్తూ రెండుదేశాలలోనుగల ఆదిమనివాసులు ఒకేవిధమైన స్వభావం స్వరూపం గలవారని ఆయన అన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ అరబ్బీ శాఖాధిపతి డాక్టర్ అబ్దుల్ ముల్దుఖాన్ అధ్యక్షత వహించారు.

బెల్లంపల్లి కార్మికుల ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 20:— బెల్లంపల్లిలోని హైదరాబాద్ కెమికల్స్, ఫెర్టిలైజర్సు సంస్థను అభివృద్ధి చేయడానికి బదులు ఎత్తివేయడానికి పాలకవర్గం ఆలోచిస్తున్నందుకు బెల్లంపల్లి, మౌలాలీ, బోధన్‌లలోని కార్మికుల ప్రతినిధులు సమావేశమై ఆందోళనను ప్రకటించారు.

హింద్ మజ్దూర్ సభ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి అధ్యక్షత వహించారు.

సౌందర్యం వెలువడింది!

మఫత్‌లాల్ గ్రూప్ వాయిల్స్, లినేస్

MAFATLAL GROUP

న్యూ శోరక్ (శోరక్)-అహమదాబాద్ . న్యూశోరక్ స్టాండర్డ్, బొంబాయి-స్టాండర్డ్ (న్యూ చైనా), బొంబాయి . ... దేవాస్ . సూరత్ . బొంబాయి . సూరత్ (న్యూ యూనియన్) బొంబాయి . సూరత్ కాటన్ సూరత్ . మఫత్‌లాల్ ఫైన్ నవసారి.

Aiyars MGV. 342-TL

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఈ క్రింది పనిచేయుటకు రిజిష్టర్డు రాష్ట్ర పి. డబ్ల్యు. డి. రైల్వే, కేంద్ర పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లనుండి మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థల (Firms of Repute) నుండి వేర్వేరు సీల్డు టెండర్లు క్రింది సంతకముచేసినవారిచే పిలువబడుచున్నవి. ఈ పని కిన్నెరసాని యానంపాలెం ఖమ్మంజిల్లావద్ద జరుపబడును.

వ సం	పని పేరు	దాదాపు గుత్త మొత్తం	గుత్త వివరము	ధరావతు రొఖం	పని పూర్తి చేయు కాలము	టెండరు డాక్యుమెంట్ల విలువ	టెండరు అమ్మబడు తేదీలు	టెండరు చేరవలసిన చివరి తేది	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10
1.	బెడ్డులోని అడ్డంకి తొలగించుట (Obstruction on Removal in bed of Saddle No: I & II) గొలుసు 34.50 నుంచి గొలుసు37.00 వరకు మరియు 42.00 గొలుసునుండి 49.50 వరకు.	5,64,000	క2	1,41,000	10 నెలలు	35-70	7-9-63 నుండి 14-9-63 వరకు	16-9-63వ సాయంత్రము 3-30 గం.ల వరకు	

గమనిక: 1. 7 వ కాలములో చూపబడు టెండరుడాక్యుమెంట్ల విలువ సేల్సుట్యాక్సుతో యిమిడియున్నది. మరియు టెండరు విలువ రొక్క రూపమునగాని లేక మనియార్డరుద్వారాగాని చెల్లింపవచ్చును.
2. టెండరు డాక్యుమెంట్లు కార్యాలయమను పనిచేయు వ్యవధిలో క్రింద సంతకముచేసినవారి కార్యాలయంనుండి పొందవచ్చును.
3. ఇన్‌కంట్యాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లులో పంపవలయును. లేనిచో అంగీకరింపబడవు.
4. పనిని, M.D.S.S. లో వివరించిన ప్రకారము జరుపబడును.
5. టెండర్లు చేరు చివరి తేది సాయంత్రము 3—30 గం. లకు తెరువబడును.

బి. ఎన్. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.
తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, హైదరాబాద్

రేడియో

గురువారం - ఆగస్టు 22
శక 1885 శ్రావణ 31

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతం, 7—20 సంగీత శిక్షణ, 7—30 లలిత సంగీతం: ఎస్. లక్ష్మీనరసింహాచారి, 7—45 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్ మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—30 సిహారిక: వాద్యచిత్రం: నిలయ విద్వాంసులు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 7—45 రాగం, తానం పల్లవి (మద్రాస్‌నుండి రిలే), 8—40 విరామ సంగీతం, 8—45 అమర్ సింగ్, 9—30 అఖిలభారత నాటక కార్యక్రమము తరంగాలు—తిమింగిలాలు (మద్రాస్ నుండి రిలే).

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 వీణ: నిలయ విద్వాంసుడు, 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 వయొలిన్: నిలయవిద్వాంసుడు 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సుగం సంగీల్, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జరుగుతున్న సంఘటనలు సమీక్ష, 7—45 హైదరాబాద్ ఎ వలె, 8—45 లలిత సంగీతం, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: కాశీ కృష్ణాచార్య బదరీనారాయణ సుప్రభాతం, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం కదంబ కార్యక్రమము, 7—30 ఎల్లపల్లి కృష్ణమూర్తి, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 సుందరంపల్లి సూర్యనారాయణ మూర్తి: క్లారినెట్, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 భారతదేశం: చైనాభూతం, 12—20 వాద్య సంగీతం, 1—00 చల్లపల్లి కృష్ణమూర్తి, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం పాంచజన్యం రూపకం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే), 8—40 లలిత సంగీతం, 9—25 లలితసంగీతం, 9—30 అఖిల భారత నాటకకార్యక్రమము: తరంగాలు—తిమింగిలాలు, హిందీవార్తలు: విష్ణు వాఖాకర (మద్రాస్ నుండి రిలే)

మద్రాస్ - ఎ. 418.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—30 పుదుక్కోట ఆర్. రామనాథన్: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—00 మహిళామండలి, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం: 5—30 కె. ఆర్. శివానందం పిళ్లై నాదస్వరం, 8—15 గీతమంజరి, 8—40 వాద్యసంగీతం, 9—00 వి. సులోచన, 10—30 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి.

మద్రాస్ బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఏ వలె, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమము, 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రం: 6—35 పుదుక్కోట్టై ఆర్. రామనాథన్: వయొలిన్, 7—00 తె. వా., 7—15 వీణ, వేణువు, 7—30 వి. సులోచన, 7—45 రాగం, తానం, పల్లవి, 8—30 శ్రోతలుకోరిన పాటలు 9—30 అఖిలభారత నాటక కార్యక్రమము తరంగాలు—తిమింగిలాలు (తెలుగు), 10—35 ప్రసార సమాప్తి.

శ్రీ యు. ఎన్. దేబర్

హైదరాబాద్, ఆగస్టు 20:— ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును, ఖాదీకమిషన్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. దేబర్ కలుసుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు.

ఆయన బెంగుళూరునుంచి ఇక్కడకు రాగానే విమానాశ్రయంవద్ద రాష్ట్ర ఖాదీబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ ఎన్. ఆర్. వెంకటేశం, డాక్టర్ జి. ఎస్. మేల్కోటె గారలు స్వాగతం చెప్పారు.

శ్రీ దేబర్ ఆతర్వాత రాయచూర్ వెళ్లారు.

శృంగవృక్షంలో గ్రామసహాయకుల శిక్షణశిబిరం

శృంగవృక్షం, ఆగస్టు 19:— వీరవాసరం పంచాయతీసమితి ఆధ్వర్యమున శృంగవృక్షం గ్రామంలో ద్వితీయ గ్రామసహాయకుల శిక్షణ శిబిరం మూడురోజులు జరుపబడింది. శ్రీ ఎరకరాజు సత్యనారాయణరాజు శిబిరమునకు ప్రారంభోత్సవంచేశారు.

ఈ సందర్భంలో జరిగినసభకు సమితి ఉపాధ్యక్షులు శ్రీ తమ్మిరెడ్డి రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శిబిర ఆవశ్యకతను గురించి బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ కె. బలరాముడు మాట్లాడారు. శ్రీయుతులు శొమ్ము వేలు, గోపాలకృష్ణమూర్తి అరవాలు మాట్లాడారు. శ్రీ సాగి వెంకటరాజు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ బంగారాజు వందన సమర్పణచేశారు. (మ. వి)

తెలుగు సంగీత విద్వాంసులకు ఇతోధిక ప్రోత్సాహం

శ్రీ చదలవాడ సుబ్బయ్య సన్మానసభలో విజ్ఞాపన

నిడుబ్రోలు, ఆగస్టు 19:— "దక్షిణ భారతదేశంలో కర్ణాటకసంగీతానికి జీవంపోసిన 'త్యాగరాజు' మావాడని చెప్పుకొనే తెలుగుదేశంలో కర్ణాటకసంగీత విద్వాంసులకు ఆదరణ మర్యాదలు లేకపోవడం విచారకరం. ఒకసంవత్సరం పిలిచిన విద్వాంసుని మరొకసంవత్సరం తలచటం ఉండదు. కారణం, గానసభలకు చందా లిచ్చేదాతల యిష్టప్రకారం అవి జరగడం, వారికి దాక్షిణాత్యులపై మోజుకలగడమూను. ఇలాంటి సంప్రదాయం తెలుగుదేశం విడనాడనంతవరకు తెలుగుసంగీతవిద్వాంసులకు ముక్తిలేదు" అని యిటీవల స్థానిక హైయర్ సెకండరీస్కూలులో శ్రీ చదలవాడ సుబ్బయ్యకు నిడుబ్రోలు త్యాగరాజ గానసమాజమువారు చేసిన సన్మానసభకు అధ్యక్షత వహిస్తూ ప్రఖ్యాతసంగీతవిద్వాంసులు శ్రీ శ్రీపాద సత్యనారాయణశాస్త్రి అన్నారు.

ఆయన యింకా యిలా చెప్పారు: "వాయులీన వాద్యంలో పరాకాష్ఠనందిన శ్రీ సుబ్బయ్యకు ఈ గ్రామంలో ఈ త్యాగరాజ గానసమాజం వారు సన్మానంచేయడం అర్థవంతమైనది. ప్రముఖసంగీత విద్వాంసులు శ్రీ రామసుబ్బయ్య ఈ పాముల్లూరు పట్టణవాసులు కావడమే. ఇలా ఈ సమాజమువారు సంగీత విద్వాంసులను సన్మానిస్తున్నందుకు నాకృతజ్ఞతలెలియచేస్తున్నాను."

శ్రీ ఆలూరు రామకృష్ణారావు (సమాజం అధ్యక్షులు) శ్రీ చదలవాడ సుబ్బయ్యకు చందన తాంబూలాల, నూతన వస్త్రాలతో సన్మానం చేశారు. సన్మానానికి శ్రీ చదలవాడ సుబ్బయ్య ఉచితరీతిని జవాబు చెప్పారు.

సన్మానానికిముందు శ్రీ సుబ్బయ్యను మేళతాళములతో ముఖ్యవీధులగుండా ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. స్థానికంగా ఉన్న డాక్టర్లు సంగీత రసికులు, పురప్రముఖులు పెక్కుమంది వచ్చారు. సన్మానానంతరం శ్రీ తాడేపల్లి శ్రీకంఠశాస్త్రి కుమారి ఆలూరి సావిత్రి గానకచ్చేరి జరిగింది. (మ. వి)

బాపట్ల మునిసిపల్ హైస్కూలు కొత్తభవనాల ప్రారంభోత్సవం

బాపట్ల, ఆగస్టు 19:— శ్రీ కాకుమాను భావనారాయణ (పురపాలక సంఘాధ్యక్షులు) స్వాతంత్ర్య దినోత్సవంనాడు పురపాలక సంఘోన్నత నూతన భవనాలకు రిబ్బను కత్తిరించి ప్రారంభోత్సవంచేశారు. రూ 1.15 లక్షల వ్యయంతో నిర్మించబడిన నూతన భవనాల యందు శ్రీ భావనారాయణ పూజలు జరిపారు.

బహిరంగసభలో పురపాలకసంఘం కమీషనరు శ్రీ సి. యస్. రాజశేఖరన్ ఆహూతులకు స్వాగతం చెపుతూ పురపాలకసంఘ ఉపాధ్యక్షులు శ్రీ యిమ్మడిసెట్టి రామయ్యను సభకు అధ్యక్షత వహించవలసిందిగా ఆహ్వానించారు. శ్రీ రాజశేఖరన్ పాఠశాల చరిత్ర తెలియజేశారు. రూ 1.15 లక్షల వ్యయంతో ఈ రోజుకు భవన నిర్మాణం పూర్తి అయినదని భవనప్రారంభోత్సవం పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ భావనారాయణచే జరుపబడటం ముదావహ మన్నారు.

శ్రీ కాకుమాను భావనారాయణ నూతన భవన ప్రారంభోత్సవం జరిపే గౌరవాన్ని తనకు ఒసగినందుకు కౌన్సిలుకు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీపురపాలకసంఘాధ్యక్షులు శ్రీ శీరం రాధాకృష్ణమూర్తి వారి పరిపాలనా కాలంలో జిల్లాబోర్డునుండి పురపాలకసంఘానికి పాఠశాల యాజమాన్యం తీసుకోటానికి జరిగిన కృషిని గూర్చి, పాఠశాల చరిత్రనుగూర్చి ముచ్చటించారు. పాఠశాలా తాత్కాలిక ప్రధానోపాధ్యాయులు శ్రీ మద్దుల సత్యనారాయణ మాట్లాడుచూ విద్యార్థులకు యింకా ఆటస్థలసౌకర్యం, భవనములసౌకర్యం యేర్పరచవలసిందిగా మేనేజిమెంటును కోరారు. పాఠశాల రిటైర్డు హెడ్‌మాస్టరు శ్రీ సింగరాజు నాగభూషణం మాట్లాడుచూ ఈ పాఠశాల పాత విద్యార్థి, పురపాలకసంఘాధ్యక్షులు శ్రీ భావనారాయణచే యీ నూతనభవన ప్రారంభోత్సవం గావింపబడటం యెంతో ఆనందదాయక మన్నారు. శ్రీమతి కర్లపూడి కమలాదేవి, కౌన్సిలర్ మాట్లాడుచూ పాఠశాల ఉపాధ్యాయ బృందంపై విద్యార్థులను భావిపౌరులుగా మలచి చక్కదిద్దే బాధ్యత కలదని అన్నారు. శ్రీ యన్. జార్జి (కౌన్సిలర్) వందన సమర్పణతో సభముగిసింది.

నల్గొండ వార్తలు

హైదరాబాద్, ఆగస్టు 20:— నల్గొండ మున్సిపాల్టీ ప్రెసిడెంటు శ్రీ టి. వెంకటనారాయణ, బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలవిద్యార్థి సంఘాన్ని ప్రారంభించారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షతవహించారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ విశ్వనారాయణ స్వాగతం చెప్పారు.

శ్రీ కె. నరసింహారెడ్డి అధ్యక్షుడుగాను, శ్రీ యు. రామారావు ఉపాధ్యక్షుడుగానూ, శ్రీ ఎం. శేషభూషణ్‌రావు కార్యదర్శిగానూ విద్యార్థి సంఘానికి ఎన్నికైనారు.

• • •

నాగార్జున కాలేజి విద్యార్థుల సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ ఎ. భగవంతరెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎం. భద్రారెడ్డి, కార్యదర్శిగా శ్రీ కె. మధుసూదనరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ జి. వెంకటరెడ్డి గారలు ఎన్నికైనారు.

• • •

మేలిరకం విత్తనాలు ఉపయోగించే విధానాలను రైతులకు తెలియజెప్పడానికి 28 గ్రామాలలోని స్వచ్ఛంద వలంటీర్‌దళాల సభ్యులు పూనుకున్నారు.

• • •

హుజూర్‌నగర్‌లో గ్రంథాలయ నిర్మాణానికి హుజూర్‌నగర్ పంచాయతీ సమితి విద్యావ్యవహారాల స్థాయీ సంఘం రు. 4 వేలు మంజూరు చేసింది.

ప్రజలలో నిరక్షరాస్యతను తొలగించడానికి 15 విద్యా కేంద్రాలను ప్రారంభించాలని తీర్మానింపబడింది.

బ్లాక్ ఏరియాలో గ్రామ పరిశ్రమల అభివృద్ధికి రు. 12 వేలు మంజూరు చేశారు.

లేఖలు: ఆవుల గోపాలకృష్ణమూర్తిగారి అమెరికా ప్రయాణంపై ప్రజాభిప్రాయాలు

ఆవులవారి ప్రసంగం ఆశ్చర్యకరం

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి, విదేశ పర్యటన చేయబోతూ చేసిన ప్రసంగం విని విచారిస్తున్నాను. 'హిందువుగా జన్మించినందుకు సిగ్గుపడుతున్నాను' అని ఆయన, సభలో చెప్పుకొన్నారంటే, చదివిన పాఠకలోకం సిగ్గుపడ్తోంది.

భారతీయుడుగా తాను వెళ్ళడంలేదన్నారు. మరి, మన ప్రభుత్వం ఆయన్ని విదేశీయుడుగా భావించి పర్మిషను యిచ్చింది? హిందూమతస్థుడు కాకపోవచ్చు. కానీ, భారతీయుడుకూడా కాకుండా ఎలా పోతారు? ఇటు ధర్మానికీ, అటు దేశానికి కాకుండా పోతారా?

విశ్వవిఖ్యాతి నార్జించిన ఆర్షజ్యోతి వివేకానందుని గూర్చి నిందాపూరితంగా మాట్లాడటం అమెరికనులడిగితే వివేకానందుని లోపాలను, మానసిక వైపరీత్యాలను గురించి దాచకుండా చెప్పదలచుకొన్నాననడం చదివితే ఈయనగారి మానవతా వాదమిదా? అనిపిస్తుంది. శ్రీ వివేకానందుల దివ్య కాళీ పులకితగాత్రులై న అమెరికను లంతటి దివ్యమూర్తిని, ఈయనద్వారా, ఇన్నేండ్లకు అడిగి తెలుసుకోదల్చుకొంటే, ఏమీ దాచను అనడం, ఈయనకు దౌర్జన్యం లేకపోవడం ఈ ఒక్క విషయంలోనేనా ? ఆ తర్వాత ఈయన చెప్పే భావాన్నిబట్టి వివేకానందుల జన్మ భూమియగు భారత భూమిలో యిలాంటి వారుగూడా ఉన్నారా అని విస్తుపోతారుగూడా

వచ్చిపోయిన పూర్వపు దౌత్యులంతా కీర్తింపడంకోసం, భారతదేశాన్ని గూర్చి, భారతీయులను గూర్చి అబద్ధాలు చెప్పడానికి సిద్ధపడ ననడంలో ఆయన దృష్టి ఏమంటిది ? అబద్ధాలు చెప్పడానికే యింతవరకు, విదేశ పర్యటన గావించిన వాళ్ళందరూ వెళ్ళారనా ! లేకపోతే విదేశాల్లో అబద్ధాలు చెప్పవలసి వస్తుందనా?

వ్యక్తి స్వాతంత్ర్యం, వాక్స్వాతంత్ర్యం ఉన్నదిగదా అని యిలా దుర్వినియోగం చేస్తూ, హిందూమతానికి, భారతదేశ కీర్తికి, శ్రీ వివేకానందులకు కళంకాన్ని ఆపాదించడం తగదు.

ఇట్టి ప్రసంగాలు లిఖిమిర శ్రీ ఆవులవారు చేయకుండా శ్రద్ధ తీసుకోవడం అభిలషణీయం. అదే భారతీయుని అభిమతం. ఈ సందర్భంలో అవసర చర్య గైకొనటం ప్రభుత్వ విధ్యుక్త ధర్మం.

అబ్బరాజు శ్రీనివాసమూర్తి, బాపట్ల.

మాతృదేశ ప్రతిష్ఠ ముఖ్యంకాదా?

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు అమెరికా ప్రభుత్వం ఆహ్వానం మీద ఆదేశం వెడుతున్నారంటే మేమెంతో ఆనందించాము. అయితే శ్రీ ఆవులవారు తెనాలిలో న్యాయవాదుల సంఘం తమకిచ్చిన సన్మానసభలో ప్రసంగిస్తూ తమ వైఖరిని వారే వెలిబుచ్చుకొన్నారు. వారి పల్కులు ప్రతి భారతీయునికి తీరని కళంకము.

తాను భారతీయునిగా అమెరికాకు వెళ్ళుట లేదట. తాను హిందువుగా చెప్పుకొనుటకు సిగ్గు పడుచున్నారట. ఆ మాట అనుటకు తాము సిగ్గు పడుటలేదుట. అమెరికాలో ఎవ్వరైనా శ్రీ వివేకానందుని గూర్చి ప్రశ్నించేయెడల శ్రీ స్వామి అవకతవకలు తప్పక చెప్పగలరట. శ్రీ వారి పర్యటన నాందిలోనే యిట్టి అసందర్భపు పల్కులొచ్చాయి. ఇక ముగిసేలోగా ఎట్టి విచిత్రాలు వస్తాయో ! భారతజాతి గౌరవాన్ని, ఋషి సంప్రదాయ మహిమను జగత్తుకు చాటిన మహనీయుని లోపాలు ఎన్నగల విజ్ఞానం వీరిది కాబోలు !

ప్రపంచం మెప్పును పొందిన తత్త్వవేత్త, మేధానిధియైన శ్రీ స్వామీజీని దూషించుటకేనా వీరు అమెరికా వెళ్ళేది! అందులకేనా వీర్ని ఆదేశం ఆహ్వానించింది. ఏమైననూ యిది సహింరాని విషయం. జాతి గౌరవం, దేశ ప్రతిష్ఠ సాటి సోదరుని వల్లనే గంగపాలవుతుంటే ఏ భారతీయుడు సహించగలడు ? మన భారత జాతి మనుగడ, దేశ ప్రతిష్ఠ కొరకే అనేక మంది వీర యోధులు మన సరిహద్దులలో యీ మధ్య వీరమరణం పొందారని గుర్తించకోరుతాను.

క్రొవ్విడి సూర్యప్రకాశరావు, గణపవరం.

సహింపరానిది

ఆర్యా!

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు తెనాలిలో తమ అమెరికా పర్యటనను పురస్కరించుకొని చేసిన ఉపన్యాసము ఆత్మాభిమానముగల ఏ భారతీయుడు సహించలేడు. మన దేశములో భావప్రకటనకు స్వేచ్ఛగలదు. కాని, శ్రీ వివేకానందుని కఠినముగ విమర్శించునంతటి స్థితికి శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు దిగజారవలసిన అవసర మేలకలిగెనో అర్థమగుటలేదు. దీనికి ఆంధ్ర విశ్వవిద్యాలయములోని మా మిత్రులము విచారించుచున్నాము. అమెరికాలో భారతదేశ ప్రతిష్ఠను మంటగలుపుటే ఆయన భావముగా గోచరించుచున్నది. ఎంతటి విపరీత భావము ?

మూరంపూడి కృష్ణమూర్తి, బి.వి.
(ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.)

హెచ్చరిక

ఆర్యా!

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారిని అమెరికా ప్రభుత్వం కొన్నాళ్ళపాటు అమెరికా పట్టణాలలో విహరించేందుకు ఆహ్వానించింది. అంతటితో ఆ పర ప్రభుత్వంపట్ల కలిగిన భక్తి పారవశ్యంలో వారు ఈ భారతదేశాన్ని, ఈ భారతీయులను, ఇందు నివసించే హిందువులను కించపరచేవిధంగాబహిరంగసభలో ఉపన్యసించారు.

ఈ సందర్భంలో ప్రభుత్వానికి ఒక సంకట పరిస్థితి వచ్చినట్లుగా వుంది. ఇలాంటివారికి ప్రభుత్వం అనుమతి ఇచ్చి పంపటం అంటే భారత జాతీయులందరూ చాలా గడ్డుసమస్యలను ఎదుర్కోటం అవుతుంది. కనుక ప్రభుత్వంవారు తిరిగి ఆలోచించి నిర్ణయించటం అవసరం.

వారు పూర్తిగా భారతీయత్వాన్నే మర్చిపోయారు. వారు అక్కడికి వెళ్ళిన తరువాత ఇలా

భారతదేశానికి ఏవిధమైన అపకీర్తి కలిగించే ప్రసంగాలు చేస్తారోనని సందేహం కలుగుతున్నది.

మండవ శ్రీనివాసరావు, (సికింద్రాబాద్.)

మతవాదుల నియంతృత్వం

ఆర్యా,

ఆవుల గోపాలకృష్ణమూర్తిగారి గౌరవార్థం తెనాలి న్యాయవాది సంఘంవారు యేర్పాటు చేసిన విందులో సభలో ఒకరిద్దరు ఉపన్యాసకులు హిందూమతం, వివేకానందుని గురించిన ప్రస్తావన తెచ్చారు. ఆ మిత్రులు తమ అభిప్రాయాలతో యేకీభవించని గోపాలకృష్ణమూర్తిగారిని ప్రత్యక్షంగా ఎత్తిపొడవడం జరిగింది. వారికి తగినట్లుగా గోపాలకృష్ణమూర్తిగారు సమాధానం చెప్పారు.

ఆ వార్త సందర్భశుద్ధి లేకుండా ప్రచురింపబడటమేగాక, తప్పు అభిప్రాయం కలగటానికి వీలుగా ఉంది. ఇలా ప్రచురింపబడటం శోచనీయం !

అమెరికాలో హిందూమతాన్ని, దాని గొప్పదనాన్ని గూర్చి వివేకానందునివలె ప్రచారం చేయవలసినదనీ, అవసరమైతే అబద్ధాలు చెప్పి అయినాసరే ఇండియా గొప్పతనాన్ని ఇనుమడింపచేయాలనీ ఒకరిద్దరు ఉపన్యాసకులు సెలవిచ్చారు. అందుకు సమాధానంగా మూర్తిగారు తాము హిందువు కానని, తమకు ఏ మతంలోను నమ్మకంలేదని, ఇలా అంటున్నందుకు సిగ్గుపడటంలేదనీ అన్నారు. తాము హిందూమతంలో పుట్టినందుకు సిగ్గుపడుతున్నాననలేదు. ఇది కేవలం కల్పితం.

వివేకానందుని గురించి తెచ్చిన ప్రస్తావనకు సమాధానంగా మూర్తిగారు తమకు వివేకానందుని వేదాంతంలో నమ్మకంలేదనీ, తాము ఒక మత ప్రచారకులుగా అమెరికా వెళ్ళటం లేదనీ, వివేకానందుని గురించి గాని, హిందూమతాన్ని గురించిగాని, అనుకూలంగానో ప్రతికూలంగానో అక్కడ ప్రచారం చేయటం తమపని కాదనీ స్పష్టం చేశారు. అయితే ఎవరైనా అడిగితే మాత్రం తమ అభిప్రాయాను కల్పితంగా చెప్పగలమన్నారు. వివేకానందుని తత్వంలో తమకు తోచిన లోపాలను గురించి కూడా పేర్కొనగలమనీ, అబద్ధాలు చెప్పవలసిన అవసరం లేదనీ కూడా స్పష్టంగా చెప్పారు.

గోపాలకృష్ణమూర్తిగారు తాము భారతీయుడుగా —భారతదేశం తరఫునో, ప్రభుత్వం తరఫునో ప్రతినిధిగా గాక వ్యక్తిగత హోదాలో ఆహ్వానింపబడ్డామని అన్నారు.

గోపాలకృష్ణమూర్తిగారి అభిప్రాయాలను గురించి ఆంధ్రదేశంలో అందరికీ తెలుసు. ఆయన హేతువాది అనీ, హ్యూమనిస్టు అనీ, జాతిమత తత్వాలలో నమ్మకంలేదనీ లోకవిదితం. మతంలో నమ్మకంలేని వ్యక్తి విదేశాలకు ఆహ్వానింపబడటానికి అనర్హుడా? హిందూమతంలోనే కాదు, మహమ్మదీయ, క్రైస్తవ మతాలలో నమ్మకంలేని వారుకూడా అనర్హులేనని అంగీకరిస్తారా? హిందూమతాన్ని విమర్శిస్తే దేశద్రోహి మవుతుందా? ఇండియా మత రాజ్యమా ?

కాని, ఆయన సంకుచిత జాతీయ వాదికాదు. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేయటానికి అమెరికా వెళ్ళటంలేదని అనేక సభలలో చెప్పారు. అయితే తమ అభిప్రాయాలను అడిగితే జంకుగొంకు లేకుండా చెప్పగలమన్నారు. ఇది నేరమా ?

హిందూమతంలోను, వివేకానందుని తత్వంలోను నమ్మకంలేదంటే మతవాదులు దాడిచేయటమా? ఏమిటీ ఆధ్యాత్మిక నియంతృత్వం?

యం. వెంకటరమణ, తెనాలి.

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అమెరికా పర్యటన

ఆర్యా!

శ్రీ ఆవులవారిని అమెరికా పిలిచినదీ, అందుకు భారతదేశం అంగీకరించి పంపుతున్నదీ జర్నలిస్టుగా మాత్రమే. అమెరికాలో హిందూమతాన్ని గురించి ఉపన్యాసా లివ్వటానికి కాదు. స్వామి వివేకానందులను గురించి విమర్శనలు జరపటానికి అసలేకాదు. హిందువును అని చెప్పుకోడానికి సిగ్గుపడే ఆవుల వారికి యితర దేశాలలో హిందూమతాన్ని గురించి మాట్లాడే హక్కులేదు. భారత ప్రభుత్వం భారతీయునితప్ప, అన్యులను తమ ప్రతినిధిగా పంపించదుకదా! భారతీయుడుగా తను అమెరికా వెళ్ళలేనప్పుడు—భారతదేశపు ముద్రక్రింద అమెరికా వెళ్ళటం, ఆవుల వారికి తగదు.

'జర్నలిస్టు'గా పిల్చి 'స్వామి వివేకానందుల' మీద విమర్శలు చెయ్యమని అక్కడివా రెట్లా అడుగుతారు ? ఒకవేళ వాళ్ళు మన లోటుపాట్లను తెలుసుకొని ఎద్దేవ చెయ్యటానికి అడిగినా, తను వచ్చినది ఆ పనికి కానప్పుడు గోపాలకృష్ణమూర్తిగారు ఏవిధంగా వివేకానందుల మీద విమర్శలు చేస్తానంటున్నారు ? ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వమేక ప్రకటన చేసి ప్రజలలో యేర్పడ్డ అసంతృప్తిని పోగొట్టాలుంటుందని భావిస్తున్నాను.

ఎ. రాధాకృష్ణమూర్తి, గుంటూరు.

భావస్వాతంత్ర్యంలేదా ?

ఆర్యా,

తెనాలి బార్ అసోసియేషనువా రిచ్చిన విందు సందర్భంలో శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు తాను హిందువును కానట్లున్నా అమెరికాలో వివేకానందుడి మానసిక వైపరీత్యాలను గురించి చెబుతానన్నట్లు దుమారం బయలుదేరింది. వాస్తవంగా ఆయన ఆరోజున వివేకానందుని గూర్చి తనకున్న అభిప్రాయాలను మాత్రమే తెలియచేస్తానన్నారు. తాను భారతీయుడను కానని ఆవులవారు చెప్పలేదు. విలేఖరి పంపిన వార్తల ఫలితమే యీ దుమారం.

తాను హిందువును కానన్నాడని ఆవులవారిపై యింత దుమారం లేవతీయటం ఎందుకు? ఆయన హిందూమతాన్ని ద్వేషించలేదే ? తమకు మతం లేదన్నందుకు మహమ్మదీయులు, క్రైస్తవులు కూడా గోపాలకృష్ణమూర్తిగారిపై దండెత్తవలసిందేనా ? ఎవరికయినా తమ మతంపై

అభిమానం వుండవచ్చునుగాని పరాయివారిపై ద్వేషం కూడదు. సహనం, ఓర్పు మానవునికి అవసరం.

పోతే, వివేకానందునిగురించి ఆవులవారికివున్న అభిప్రాయాలు : ఏ వ్యక్తిని గురించిగాని, ఏ సమస్యపైగాని ఎవరి అభిప్రాయాలు వారికి వుండవచ్చు. రష్యాలో ఒకనాటి మహానాయకుడు స్టాలిన్ నేడు ఎంతగానో తెగనాడబడుతున్నాడు. శంకరాచార్యునిపై హిందూమత సంస్థలో భిన్నాభిప్రాయాలు లేవా ? హిందూమతంపైనే భిన్నాభిప్రాయాలుకల హిందువులులేరా ?

ఇక ఆవులవారిపై అక్కసు వెళ్ళబోసుకుంటూ, తగుచర్య తీసుకోమనే ప్రబుద్ధులు, సందర్భాన్ని ఎరుగని పెద్దలు ఎవరి యిష్టం వచ్చినట్లు వారు వ్రాస్తున్నారు. శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు తిరిగివచ్చిన తరువాత అందరికీ తగు సమాధానం ఆయనే చెప్పగలరు.

తురగా బుచ్చిరామారావు,
(నాజరుపేట, తెనాలి.)

అభూత కల్పన

ఆర్యా,

శ్రీ ఆవుల వారికి జిల్లాజడ్జి అగ్రాసనాధిపత్యంక్రింద సన్మానం జరుపబడింది. ఆ సన్మానంలో శ్రీ గుంటూరు రాజేశ్వరరావుగారు హిందూమతాన్ని గురించి మాట్లాడుతూ, వ్యంగ్య ధోరణిలో సమయస్ఫూర్తి లేకుండా శ్రీ మూర్తిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరారు. విద్వాంసులు విందులో న్యాయంగా ఆ అవసరం లేదు.

శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు తన సమాధానంలో ఇండియాపేరు,తనెటువంటి దుష్ప్రచారం చేయబోవడం లేదని, అది తనపని కాదని ఎవరైనా ఇండియా పరిస్థితి అడిగితే తప్పకుండా నిజం చెబుతానని చెప్పారు. తాను మానవతావాదిగా వెళ్తున్నానని మత, వర్ణ, కుల భౌగోళిక హద్దులు తనకు అడ్డురావని మానవుడే తనకు కొలమానమని వివరించారు. ఇక్కడవిపరీతార్థాలు తీయబడినవి. తాను భారతీయుణ్ణికానని ఆయన చెప్పలేదు. తెనాలి ఆంధ్రపత్రిక విలేఖరి అనర్థ వార్త పంపడంవ్వారానే ఈ గందరగోళం చెలరేగింది. ఆయనంతటాయన వివేకానందునిగూర్చిగానీ, మతాన్నిగూర్చిగానీ ప్రచారం చేస్తాననిచెప్పలేదు. ఆ ప్రసక్తి తెచ్చిందే ఆనాటి వక్తలు. దానికి ఆయన సమాధానం చెప్పాలా లేదా? ఆయన విశ్వాసాల కనుగుణంగా సమాధానం చెప్పారు. వారు మాట్లాడినదానికి సమాధానమిస్తూ హిందూమతం మూడువేల సంవత్సరాల నుండి మనదేశంలో చేసిన దానినిగూర్చి ప్రస్తావించారు. ఇది తప్పంటారా ?

తనకు విశ్వాసంలేని మతాన్నిగూర్చి విశ్వాసం లేదంటే అది ప్రమాదమా ? మన పూర్వపు దౌష్ట్యం యింకా వుందా ? వుంటే అమెరికా వారిని భిక్షాపాత్రపట్టి వడిసిన అవసరం ఏముంది? ఆవులవారు మాట్లాడుతూ ఆ విషయంమీద కూడా సౌలభ్యంగానే మాట్లాడారే ? ఒకనాడు భారతావని గొప్పదైనమాట నిజమేనని దానిని గూర్చే పొగడుతూ కూర్చుంటే ముందుకు పోలేమని, పునర్నిర్మాణోద్యమం కావాలని ఆయన అమెరికాలో పత్రికలను 'లా' కోర్సులను, విద్యారంగాన్ని, వ్యవసాయరంగాన్ని చూస్తామన్నారేగాని మతాన్ని గురించిగానీ వివేకానందుని గురించిగానీ, తెగడటానికిగానీ పొగడటానికిగానీ వెళ్ళడంలేదన్నారు.

ఆవులవారికి పాస్‌పోర్టు రాకముందే వారి భావాలందరికీ తెలుసు. ఆయన ప్రత్యేకంగా వివేకానందుని వైపరీత్యాలనుగూర్చి చెబుతానని చెప్పలేదే. ఇది పట్టి అభూతకల్పనే.

కూలపేటి, (హైదరాబాద్.)

యథార్థవార్త కాదు

ఆర్యా,

తెనాలి బార్ అసోసియేషన్‌వా రిచ్చిన తేనీటి విందు సందర్భమున కొందరు మిత్రులు వివేకానందునిగూర్చి అమెరికాలో పొగడమని శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారిని అభ్యర్థించారు. దానికి సమాధానంగా ఆవులవారు అమెరికాలో ఎవరూ అడగనిదే వివేకానందుని ప్రస్తావన తీసుకురానని, ఎవరైనా ప్రస్తావిస్తే వివేకానందునిగూర్చి తనకున్న అభిప్రాయ భేదాలను వివరిస్తానన్నారు. సందర్భ మిదికాగా, విలేఖరి వార్త తప్పుగా పంపాడు. అంతేగాక ఆవులవారి ప్రసంగం పూర్తి పాఠాన్ని, మిగతా మాట్లాడినవారి ప్రసంగాలను పూర్తిగా ప్రచురించినట్లయితే పాఠకులలో యింత ఆపోహ కలుగదు. తన ఉపన్యాసములో భారతీయుడను కానని ఆవులవారు చెప్పలేదు. నాస్తికుడుగా, సర్వమానవవాద సిద్ధాంతిగావున్న ఆవులవారికి కులంగాని, గోత్రంగాని, మతంగాని భౌగోళిక యెల్లలుగాని వుండవలసిన పనిలేదు. మత సిద్ధాంతాలలో నమ్మకంలేని ఆవులవారు తాను హిందువును కానని చెప్పుకోవటంలో తప్పు యేమిటి ? హిందూమతాన్నిగాని, మరేమతాన్నిగాని ఆయన తిట్టలేదే వివేకానందుని ఆయన దూషించలేదే! ప్రపంచములో ఎంతటి మహావ్యక్తినిగూర్చి అయినా ప్రజలలో భిన్నాభిప్రాయములుండవచ్చు, వున్నవి కూడాను. సువిమర్శ చేయుమని నా ప్రార్థన.

డి. ఎస్. శేఖర్, (తెనాలి.)

మహబూబ్‌నగర్‌లో లంబాడీల పాఠశాలకు నూతన భవనం

హైదరాబాద్, ఆగస్టు 20:— మహబూబ్‌నగర్ జిల్లాకలెక్టరు శ్రీ గులాం దస్తగిర్ ఖురేషి, మహబూబ్‌నగర్‌లోని సూచారం లంబాడీ కాలనీలో ఏర్పాటుచేసిన పాఠశాల భవనానికి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనాన్ని గ్రామీణ, వలంటీర్ దళ సభ్యులు నిర్మించారు.

లంబాడీలు, స్థిర జీవనాన్ని గడుపుతూ, తమ పిల్లలకు చదువులు చెప్పిస్తున్నందుకు జిల్లాకలెక్టరు వారిని అభినందించారు.

లంబాడీలు ఇతరులతో కలిసి మెలిసి జీవించడం మంచి పద్ధతి అని ఆయన అన్నారు. శ్రీమతి జకియా ఖురేషీ పలకలు, పుస్తకాలు పంచిపెట్టారు.

గజదొంగకు మూడునెలలు ఖైదు

భీమవరం, ఆగస్టు 19:— గజదొంగ ఆకోతుల సుబ్బారావు యిచ్చటకు సమీపమునవున్న కుముదవల్లి గ్రామంలో పట్టపగలు శ్రీ భూపతిరాజు సుబ్బరాజు తండ్రి బుచ్చిరాజుగారి యింటి తాళంపగులగొట్టి వస్తువులను దొంగిలించుకొని పోతుండగా, శ్రీ భూపతిరాజు సుబ్బరాజు ఆస్తితో దొంగను పట్టుకొని భీమవరం తాలూకా పోలీసు స్టేషనుకి అప్పగించారు.

తాలూకా సబ్ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్. వెంకటేశ్వరరెడ్డి ఆదొంగపై ఛార్జిషీటు దాఖలు చేశారు. ముద్దాయికిమూడునెలలు కారాగార శిక్షవిధించారు. (మ. వి)

ఆరోగ్య కేంద్రానికి రెండుయకరాల భూమి రు. 10 వేల రొఖ్ఖం విరాళం

వీరవాసరం, ఆగస్టు 19:— ప్రాథమిక ఆరోగ్యకేంద్రమును కొణితివాడ గ్రామంలో నెలకొల్పుటకు, వీరవాసరం పంచాయతీసమితి మీటింగులో నిర్ణయించారు.

దీనిని నెలకొల్పుటకు కొణితివాడ గ్రామస్థులు రెండుయకరములభూమిని ఉచితముగాను, రు. 10,000 లు రొక్కము విరాళముగా యిచ్చియున్నారు. (మ. వి)



కోహినూర్ డ్రాయింగ్ పెన్సిళ్ళు
ఆర్టిస్టులు, ఆర్కిటెక్టులు, ఇంజనీర్లు ఏరి కోరుకునేవి
ఇప్పుడు
వి. పెరుమాళ్ చెట్టి
డ్రాయింగ్ పెన్సిళ్ళుగ
అన్ని డిగ్రీలలోను లభిస్తున్నవి.
ఇంగ్లండు దేశపు
కోహినూర్
పెన్సిళ్ళు తయారుచేసే
ఎల్. & సి. హార్డ్‌మత్
(గ్రేట్ బ్రిటన్) లిమిటెడ్‌వారి
సాంకేతిక సాహచర్యంతో
ఇచటే తయారు చేయబడుచున్నవి.
మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ,
3, స్ప్రింగర్ వీధి, మద్రాసు-1
ARUNA

అహా...

ఎంత బాగుగా వున్న పరిశుభ్రతయో! కోలినోస్ సురక్షకమైన నురగు వల్లనే!

ఉత్తమైన తీరితమును గలిపే అసలు కోలినోస్ సూపర్ వైట్ ఎప్పు జంటారు ... ఎందుకనగా, కోలినోస్ యొందుగల సురగును గలిగించే శక్తి మాత్రమే దంతక్షయం మరియు నోటిదుర్గంధం బారినుండి సర్వదా సంరక్షించును. కనుక కోలినోస్ సూపర్ వైట్ నే మీ టూత్ పేస్టుగా వాడుచూ శ్రేష్ఠమైన నమ్మకతో చిర్నవ్వంగా వుండండి.

కోలినోస్‌తో చిరునవ్వులు-నమ్మికైన చిరునవ్వులు

కేశ. చతుర్థ క్లోరొఫిల్ యొక్క అందరించే పరిశుభ్రత మీకు కావలెనంటే ఇట్టు అడగండి
క్రొత్త ఫార్ములా కోలినోస్ క్లోరొఫిల్

దంతక్షయమును అరికట్టును మీ శ్వాసము దుర్గంధరహిత మొనర్చును. మీ పళ్లను తెల్లగాజేయును.

Registered User: GEOFFREY MANNERS & CO. LIMITED.

పరమానందము

గొల్లభామ మార్కు గట్టి పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండ తోణికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గట్టి పాలు విశిష్టమైనవి!

అసలైన గొల్లభామ డబ్బాలకే మూతమీద ఎంబాస్ ముద్ర ఉంటుంది.

గమనిక : డబ్బా మూతను పూర్తిగా తీయండి. లోపల పాలను గాజు జాడీ లోకో గిన్ని లోకో వంపండి.

గొల్లభామ మార్కు
మీగడగల తియ్యని గట్టి పాలు
NESTLÉ
నెస్లల్ ఉత్పాదన

JWT-NP 2659 (B)

దేశరక్షణ కృషికి కార్మికుల సహకారం

—————: x :—————

ఎంతైనా అవసరమని గవర్నర్ శ్రీనగేశ్ వివరణ

హైదరాబాద్, ఆగస్టు 20:— ఉత్తర సరిహద్దులలో చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి మన సైనికులకు అందరం అండదండగా నిలబడాలని రాష్ట్ర గవర్నరు శ్రీ నగేశ్ నిన్న ఇక్కడ వక్కాణించారు.

కార్మికుల సహాయం అధికోత్పత్తి రూపంలో అందజేయాలని ప్రబోధించారు. కార్మిక — ఉపాధ్యాయులుగా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ఒసంగిన పిమ్మట గవర్నరు స్నాతకోపన్యాసం చేశారు. నిజాం కళాశాల సాలార్‌జంగ్ హాల్‌లో ఈ స్నాతకోత్సవం జరిగింది.

“కార్మికులందరూ ఒకే ఒక వ్యక్తివలె వ్యవహరించాలి. దేశ రక్షణకు ప్రభుత్వం అమలుపరుస్తున్న కార్యక్రమాలతో కార్మికులు హృదయపూర్వకంగా సహకరించాలి. ఆధునిక యుద్ధంలో దేశరక్షణ బాధ్యత సంపూర్తిగా సాయుధదళాలదేననుకుని ప్రమత్తులమై ఉండడానికి వీలులేదు.

నూతన ఆర్థిక వ్యవస్థను రూపొందించే మహత్తరమైన కార్యక్రమంలో దేశం నిమగ్నమై ఉంది. ఈ మహదాశయ సాధనకు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అధికోత్పత్తి కోసం మనమందరం అవిరళ కృషి చేయాలి.

యజమానులు కార్మికుల మధ్య నేడు సామరస్యం లేనందున పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి దెబ్బతింటున్నది. ప్రత్యేకించి దేశ సౌభాగ్యాన్ని అభివృద్ధి చేయడానికి అనేక కార్యక్రమాలను అమలుపరుస్తున్న సమయంలో యజమానులు కార్మికుల మధ్య సామరస్యం లేనిచో ఉత్పత్తి తప్పక కుంటుపడుతుంది. ఇటువంటి అంతరాయం రాకుండా కార్మికులు శాయశక్తులా ప్రయత్నించాలి” అని గవర్నరు తమ స్నాతకోపన్యాసంలో విశదం చేశారు.

కార్మిక — ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం చాలా మంచిదని గవర్నరు కొనియాడారు. యజమానులు కార్మికుల మధ్య సన్నిహిత సంబంధాలుండడం మంచిదని తమ సహచరులకు చెప్పడానికి ఇక్కడ పొందిన శిక్షణ కార్మిక — ఉపాధ్యాయులకు తోడ్పడగలదనే ఆశాభావాన్ని గవర్నరు వ్యక్తం చేశారు.

విజయవాడలో కేంద్రం

కార్మిక రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. విశాఖపట్టణంలో ప్రాంతీయ కార్మిక — విద్యా కేంద్రాన్ని, నెల్లూరు విజయవాడలలో ఉప ప్రాంతీయ కేంద్రాలను త్వరలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నదని మంత్రి తెలియజేశారు.

1959 లో ప్రారంభించిన కార్మిక — విద్యా పథకాన్ని జయప్రదంగా అమలు పరుస్తున్నారనీ, తెలుగు, లేక ఉరుదూలో బోధన జరుగుతున్నదనీ, కార్మికులకు అందుబాటులో ఉండే నిమిత్తం చౌకధరకు పుస్తకాలు ప్రచురిస్తున్నారనీ, శిక్షణ పొందిన కార్మికులు ఆయా ఫ్యాక్టరీలలో ఇతర కార్మికులకు ఆయా విషయాలను బోధిస్తున్నారనీ మంత్రి తెలియజేశారు.

మేయర్ శ్రీమతి కుముదినీదేవి సమావేశంలో ప్రసంగించారు. కార్మికులు తమ హక్కులతోపాటు బాధ్యతలను కూడా గమనించాలనీ, హక్కులకంటె బాధ్యతలకే హెచ్చు ప్రాధాన్యం ఇవ్వాలనీ మేయర్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

ప్రాంతీయ కేంద్రం డైరెక్టరు శ్రీ మూస్వీ అతిథులకు స్వాగతం చెప్పారు.

కేంద్రం విద్యాశాఖాధికారి శ్రీ రామాచారి అభినందనలు తెలిపారు.

డెబ్బది ఎనిమిది మంది కార్మికులు సర్టిఫికెట్లు అందుకున్నారు.

లేబర్ కమీషనర్ శ్రీ రాంరెడ్డి, ఎంప్లాయ్‌మెంట్ డైరెక్టరు శ్రీ అబ్బాస్, కార్మిక నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

కవితదుర్గ కళాసమితి ఆధ్వర్యాన ఆగస్టు 25వ తేదీ ఆదివారంనాడు సాయంత్రం 6—30 గంటలకు విజయవాడ షహెన్‌షా మహల్‌లో శ్రీ టి. ఆర్. మహాలింగం ఫ్లూట్ కచేరీ జరుగుతుంది.

డెల్టా గన్నవరంవద్ద చక్కెర మిల్లు

స్థాపనార్థం ప్రభుత్వానికి పుల్లేటికుర్రు సమితి అభ్యర్థన

అంబాజీపేట, ఆగస్టు 19:— పుల్లేటికుర్రు పంచాయతీ సమితి 1, 2, 3 స్థాయీ సంఘాల సమావేశం 16 వ తేదీని పుల్లేటికుర్రులోని సమితికార్యాలయంలో జరిగింది. సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ దారపురెడ్డి వెంకటరామారావు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ సయినాల గణేశ్వరరావు సమితి కాంగ్రెస్‌పార్టీ లీడర్ శ్రీ మంతెన రామకృష్ణవర్మ అనే బొజ్జిరాజు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

“ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రంలో సహకార ప్రయివేటు రంగాలలో ఎనిమిది పంచదార మిల్లులను స్థాపించుటకు గాను కేంద్ర ప్రభుత్వమును కోరుతూ ప్రపోజల్సు పంపించియున్నారు. తూర్పు గోదావరిజిల్లాలో గోదావరి సెంట్రల్ డెల్టా విరివిగా చెరకుపండే ప్రదేశమగుటచేతనూ అందుకుఅనుగుణమైన సారవంతమైన ప్రదేశమగుటవల్లనూ, సహకార రంగములో వివిధ రకములైన సంస్థలతో ఉద్యమము కొనసాగించుచున్నందుననూ సహకార సూత్రములలోడెల్టాకు సెంట్రల్ ప్రదేశమైన “డెల్టా గన్నవరం” గ్రామంలో పంచదార ఫ్యాక్టరీ నెలకొల్పవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఒకటవ స్థాయీసంఘ సభ్యుడు శ్రీ వాండ్రపు సుబ్బారావు మాట్లాడుతూ విస్తరణాధికారులు సమితి గ్రామాలలో పర్యటించునపుడు ఆయా గ్రామాలలో కల సమితి సభ్యులను గాని, పంచాయతీ సభ్యులనుగాని, రైతులను గాని, కలుసుకొని సమస్యలగూర్చి చర్చించుటలేదని గ్రామాలకు రాకుండా, ఎవరిని కలుసుకోకుండా విస్తరణాధికారులు వచ్చినట్లు, కలుసుకున్నట్లు వ్రాసుకుంటున్నారని, వారు రానేలేదని రుజువు పరచే సంఘటనలు అనేకం కలవని పేర్కొంటూ విస్తరణాధికారులు వారిబాధ్యతలు మరచి వారి వారి శాఖలలో కృషిని చూపుటయే లేదని—విమర్శించారు.

దానిపై సమితి అధ్యక్షుడు శ్రీ రామారావు మాట్లాడుతూ “సమితి విస్తరణాధికారులు విధిగా గ్రామంలోని సభ్యులను, రైతులను కలుసుకుని సమస్యలగూర్చిచర్చించి,చర్చ వివరాలను టైమును కూడ డైరీలలో పేర్కొనాలని విస్తరణాధికారులను హెచ్చరించారు. వివిధవిషయాలను ఆమోదించిన తర్వాత రెండవస్థాయి సంఘమువారు ఈ క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

హిందూస్థానీ సంగీత శిక్షణ ఆవశ్యకత

విజయవాడ కళాశాలలలో ప్రారంభించాలని అభ్యర్థన

విజయవాడ, ఆగస్టు 19:— అరుణోదయ సంగీత నాట్యమండలి కార్యవర్గ సమావేశము కార్యాలయంలో శ్రీ ఇవటూరి కోటేశ్వరరావు అధ్యక్షతను నిన్న జరిగింది. రంగస్థలనటుడు శ్రీ తెర్లి అప్పారావు మరణమునకుసంతాపం ప్రకటించి వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుటకు తీర్మానించడమైంది.

విజయవాడలోని ప్రభుత్వ సంగీత కళాశాలలో హిందూస్థానీ సంగీత శిక్షణకు తగిన అవకాశమును కల్పించుటకు ప్రభుత్వమును కోరుతూ, ఈ సందర్భములో ప్రభుత్వముతో సంప్రతింపులు జరుపుటకు కార్యదర్శి యైన శ్రీ మంకర కనకారావుకు అధికారమిచ్చుటకు తీర్మానించటమైనది. నాటక సంస్థలకు రైల్వే ప్రయాణములకు ‘కన్సెషన్స్’ ఇప్పించవలసినదిగా ప్రభుత్వమును కోరుటకును,విజయవాడలో నటీనటులకు తరిఫీదు నిచ్చుటకు ఒక శిక్షణా కేంద్రమును నిర్వహించుట సంగీత నాటక అకాడమిని కోరుటకును,మండలి 18 వ వార్షికోత్సవమును 1963 డిశంబరు నెలలో జరుపుటకును కూడా తీర్మానాలు జరిగాయి.

శింగరాయపాలెంలో సహకార వ్యవసాయ కేంద్రం

గుడివాడ, ఆగస్టు 19:— కృష్ణాజిల్లా డిప్యూటీ రిజిస్ట్రారు(తూర్పు) శ్రీ పి. సూర్యనారాయణ కైకలూరు తాలూకా, శింగరాయపాలెంలో సమిష్టి సహకార వ్యవసాయ సంఘమునకు 14 వ తేదీని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ జి. నారాయణరావు అధ్యక్షత వహించారు. మండవల్లి సమితి బి. డి. ఒ. శ్రీ జి. వి. నరసింహారావు సమష్టి వ్యవసాయ కేంద్ర స్థాపన అవసరాలను గురించి మాట్లాడారు.

సంఘ అధ్యక్షులుగా శ్రీ టి. రాంసింగు, ఉపాధ్యక్షులుగా శ్రీ గడ్డమణుగు చంద్రరాజు, డైరెక్టర్లుగా శ్రీయుతులు వై. రెడ్డయ్య యం. శేషావతారం, కె. వెంకటేశ్వర్లు, కె. రామారావు, కె. ఆశీర్వాదంగార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, (మ. వి.)

రవీంద్రభారతిలో గుజరాతీ ప్రదర్శనలు

హైదరాబాద్, ఆగస్టు 20:— గుజరాత్ భగినీ సమాజ్ మొన్న ఆదివారంనాడు రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలో ‘సమయ్‌కీ — పుకార్’ అనే నృత్య నాటికను ప్రదర్శించారు.

శ్రీ సి. బి. తారాపూర్‌వాలా అధ్యక్షత వహించారు.

ఈ నృత్య నాటికలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇండియా సాధించిన అభివృద్ధి, చైనా దురాక్రమణ, దానికి ఇండియా ఇచ్చిన జవాబు మొదలైన విషయాలు చక్కగా ప్రదర్శించారు. ప్రేక్షకులు ఎక్కువగా ప్రశంసించారు.

ఈ నృత్య నాటికకు డిఫెన్స్ కంపెనీ వారు రు. 101 రొక్కపు బహుమతిని ఇచ్చారు.

తర్వాత గుజరాతీ జానపద గేయాలు కూడా గానం చేయబడ్డాయి. సమాజ సభ్యులను శ్రీ తారాపూర్‌వాలా అభినందించారు.

సికింద్రాబాద్ ఆఫీసు భవనం అద్దె సమస్య

—————: x :—————

హైదరాబాద్ కార్పొరేషన్‌లో తర్జనభర్జనలు

హైదరాబాద్, ఆగస్టు 20:— పి.డబ్లియు.డి. అంచనాల షెడ్యూల్ ప్రకారం, సికింద్రాబాద్ డివిజన్ ఆఫీసుఉన్న భవనం అద్దె నెలకు రు.950 ఉండితీరవలసిందనే విషయాన్ని నిన్న ఇక్కడ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ అంగీకరించారు.

1960 అక్టోబర్ నుంచి కూడా నెలకు రు. 1200 అద్దెను చెల్లించాలని స్టాండింగ్ కమిటీ, సర్వసభ్య సమావేశానికి సిఫార్సుచేయడం జరిగింది. ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి కేకల మధ్య ఈ సిఫార్సును కార్పొరేషన్ ఆమోదించింది.

కార్పొరేషన్ నిర్ణయానికి నిరసన సూచకంగా శ్రీ జగ్జీవన్ పర్‌షాద్‌జైస్వాల్ నాయకత్వాన యునైటెడ్ సిటిజన్స్ కమిటీ సభ్యులు, శ్రీ సలాఉద్దీన్ ఒవాసీ నాయకత్వాన మజ్లిస్, శ్రీ దేవేంద్రపూరి గోస్వామి (సోషలిస్టు), శ్రీ జహీర్ అహ్మద్‌బేగ్(స్వతంత్ర) సభనుంచి నిష్క్రమించారు.

ఈ వ్యవహారాన్ని విచారించడానికి ముగ్గురు సభ్యులుగల అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయాలన్న శ్రీ దేవేంద్రపూరి గోస్వామి తీర్మానాన్ని మెజారిటీ సభ్యులు త్రోసిపుచ్చారు.

భవన యజమానికి త్వరితగతిని సొమ్మును చెల్లించడానికి తలవనితలంపుగా వచ్చిన ఖర్చుకు గాను రిజర్వుల నుంచి, ‘జనరల్ బాలన్సుకు’ నిధులను మార్చడానికి శ్రీ గోస్వామి అభ్యంతరం తెలిపారు. 1960 అక్టోబర్ నుంచి పెంచిన రేటున అద్దెబకాయిల భాగంగా యజమానికి రు. 42,000 చెల్లించడం క్రమబద్ధం కాదని ఆయన అన్నారు.

నిధుల మార్పిడిలో ఎట్టి అసంగత విషయం లేదని అకౌంట్స్ ఎగ్జామినర్ వివరించారు.

ఆఫీసు భవనాల అద్దెను మదింపుచేసే విషయంలో, సర్వసాధారణంగా పి. డబ్లియు. డి. ఉత్తర్వులలో పేర్కొనబడిన కొన్ని సూత్రాలపై ఆధారపడడం జరుగుతుందని కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ చెప్పారు. ప్రస్తుత విషయంలో, షెడ్యూళ్లను పరిశీలించకుండానే, అడిషనల్ కమిషనర్, యజమాని మధ్య జరిగిన సంప్రదింపుల ప్రాతిపదికగా పెంచబడిన అద్దెను స్టాండింగ్ కమిటీ నిర్ణయించిందని, ఈ విషయంలో కమిషనర్ అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరుగలేదని శ్రీ అజిత్‌సింగ్ వివరించారు.

ప్రధానంగా ఇటువంటి విషయాలపై స్టాండింగ్ కమిటీ నిర్ణయాలను తీసుకోబోయే ముందు, ఆ కమిటీకి ఆ వ్యవహారానికి సంబంధించిన పత్రాలన్నీ లభ్యపడేటట్లు కమిషనర్ చూడాలని డిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి సూచించారు. ప్రస్తుత విషయంలో భవన యజమానికి అప్పుడే సొమ్ము చెల్లించడం జరిగినందున,ఇంకా చర్చించడంవల్ల ప్రయోజనం ఏమీ ఉండబోదన్నారు.

శ్రీ జగ్జీవన్ పర్‌షాద్‌జైస్వాల్ మాట్లాడుతూ అద్దె రు. 600 లకు మించి ఉండరాదన్నారు. అద్దె రెట్టింపు నిర్ణయించడం అనుచితం, న్యాయవిరుద్ధం అని విమర్శించారు.

శ్రీ కె. ఆర్. అబ్బయ్య (కాంగ్రెసు) సికింద్రాబాద్ డివిజన్ అడిషనల్ కమిషనర్, ఆ భవన యజమానితో మాట్లాడి అద్దెను నిర్ణయించారన్నారు.రు.1200లకు తక్కువైతేఆయజమాని సుముఖంగా లేరని అడిషనల్ కమిషనర్ చెప్పారని, అందువల్ల ఆప్రకారం స్టాండింగ్ కమిటీ తీర్మానించిందని అన్నారు.

సికింద్రాబాద్ కార్పొరేషన్ భవనం నిర్మాణానికి తిరిగి టెండర్లు పిలవడాన్ని నేడు సభలో అకౌంట్స్ ఎగ్జామినర్ సమర్థించారు.

శ్రీ ఎమ్. ఆర్. శామ్‌రావ్ (కాంగ్రెసు) మాట్లాడుతూ సికింద్రాబాద్ డివిజన్ ఆఫీసుకు వెలసరి అద్దె రు. 1200 మంజూరు చేయడం అసమంజసం కానప్పుడు, దీనివల్ల కొన్ని చిక్కులు ఉత్పన్నం కావచ్చననే భయాన్ని వ్యక్తపర్చారు.

శ్రీ డి. సత్యనారాయణశాస్త్రి (కాంగ్రెసు), శ్రీ సిరాజుద్దీన్ (మజ్లిస్), ఆదితరులు మాట్లాడారు.

‘మీర్ ఆలంమండి’ని, కార్పొరేషన్ స్వాధీన పరచుకోవాలంటూ దాదాపు 200 మంది కూరగాయల విక్రయందార్లు పూరేగింపుతో కార్పొరేషన్‌కు చేరుకున్నారు.

ఆ కూరగాయల మార్కెట్‌స్థలాన్ని కమిషనర్,మేయర్ నిన్నసందర్శించారు. ఆ విషయాన్ని సమావేశానికి నివేదిస్తూ, మార్కెట్‌లోని అనారోగ్య పరిస్థితులను కమిషనర్ విమర్శించారు. ఇకముందు లైసెన్సులద్వారా ఆ మార్కెట్‌లోని వ్యాపారాన్ని క్రమబద్ధం చేయదలిచానని కమిషనర్ పేర్కొన్నారు.

జీవితభీమా ఆఫీసు బందరులోనే వుంచాలి

బందరు, ఆగస్టు 19:— డా. పట్టాభిగారి కృషిఫలితంగా బందరులోని ఆంధ్రా యిన్సూరెన్సు స్వంతభవనాలలో శాశ్వతంగా నెలకొల్పబడిందనుకున్న ఎల్. ఐ. సి. డివిజనల్ఆఫీసును స్థలాంతరానికి తరలించాలనే ప్రయత్నం జరుగుతున్నది.

బందరులో అదనంగా భవననిర్మాణానికిగాను ప్లానులు తయారై, ఇనుమువగైరా పరికరాలు భారీగాచేర్చటం జరిగిననూ నిర్మాణప్రారంభానికి జాప్యం జరుగుతున్నది.

బందరుకు 15 వ తేదీని వచ్చిన, జోనల్ మేనేజరు శ్రీ హెచ్. బలరామరావును పురవాసుల పక్షాన రాయబారవర్గం కలుసుకొని డివిజనల్ ఆఫీసు తరలింపు సమస్యను వదలివేయవలసిందనీ బందరులో తలపెట్టిన భవన నిర్మాణ కార్యక్రమం సాగించవలసిందనీ కోరారు.

ఈ రాయబారవర్గానికి శ్రీఎన్.వి. గోపాలరావు మున్సిపల్ చైర్మన్, శ్రీ ఎం. జగన్నాధరావు కామర్సుచేంబరు చైర్మన్ నాయకత్వం వహించారు.

శ్రీ బలరామరావు జవాబు అంత సంతృప్తికరంగా లేదంటున్నారు.

రాజస్థాన్‌లో ఆహారధాన్యాల ధరలు

దాదాపు స్థిరంగా ఉన్నాయని మంత్రి ప్రకటన

జైపూర్, ఆగస్టు 20:— రాజస్థాన్‌లో ఆహారధాన్యాల ధరలు దాదాపు స్థిరంగానే వున్నాయని ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ నాథూరాం మీర్ధా నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

జిల్లాకలెక్టర్లను, ధరలు పెరిగిన ప్రాంతాలలో చౌకధర దుకాణాలు తెరవమని కోరామనీ, ధరలను అదుపులో వుంచడానికి ‘విజిలెన్సు కమిటీలు’ ఏర్పాటు చేయబడ్డాయనీ ఆయన చెప్పారు.

ధరలను నిర్ణయించే సమస్యను పరిశీలించవలసినది కేంద్ర ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్తూ తెలియజేశారు.

డేవిస్ కప్పు టెన్నిస్‌లో అమెరికా గెల్పు

లాస్ ఏంజెలెస్, ఆగస్టు 19:— అమెరికన్ జోను డేవిస్‌కప్పు పోటీలో అమెరికా, మెక్సికోను 4—1 స్కోరుతో ఓడించింది. గత సంవత్సరం ఇదే పోటీలో మెక్సికో గెల్చిన సంగతి మనందరికీ తెల్సిందే.

మొదటిరోజున వింబుల్డన్ ఛాంపియన్ మెకిన్లే (అమెరికా), ఒసునా (మెక్సికో) చేతిలో ఓడిపోవటంతో ఈ సంవత్సరం పోటీలో ఎవ్వరు గెల్చేది చెప్పడం కష్టమయింది. కాని, వింబుల్డన్ డబుల్సు విజేతలయిన ఒసూనా, పాలఫాక్సులు (మెక్సికో) అనుకోనివిధంగా మెకిన్లే, రాల్స్టన్ చేతిలో ఓడిపోయారు. ఈ రెండుజట్లవారు ప్రపంచ అగ్రశ్రేణికి చెందినవారు. అందువల్ల పోటీలో గెల్పు ఆరోజు ఆటమీద ఆధారపడి ఉంటుంది. రాల్స్టన్ విజృంభించడంతో అమెరికన్ విజయం తేలిక అయింది. డబుల్సు విజయానికి ముఖ్యకారకు డవటమేకాక, రాల్స్టన్ తన రెండు సింగిల్సు పోటీలో గెల్చాడు. దీనికి మేటి ఆటగాడైన గాంజేల్సువద్ద పొందిన శిక్షణయే కారణం. పోటీ అనంతరం, రాల్స్టన్ తన కృతజ్ఞత వెలిబుచ్చాడు.

పూర్తి పోటీ వివరాలు: (విజేతల పేర్లు మొదటివి) ఒసూనా (మెక్సికో) మెకిన్లే (అమెరికా) 6—2, 3—6, 6—2, 2—6, 6—3. రాల్స్టన్ (అమెరికా) — పాలఫాక్స్ 6—1, 6—4, 3—6, 6—3. మెకిన్లే, రాల్స్టన్—ఒసూనా, పాలఫాక్స్ 6—1, 6—3, 8—6. రాల్స్టన్—ఒసూనా, 6—1, 6—3, 7—5. మెకిన్లే—పాలఫాక్సు 6—4, 6—4, 4—6, 6—3.

5 వ క్రికెట్ టెస్టు ఇంగ్లండుజట్టు

లండన్, ఆగస్టు 18:— ఇంగ్లండ్ — వెస్టిండీస్‌ల మధ్య జరుగనున్న 5 వ ఆఖరు క్రికెట్ టెస్టుకు ఇంగ్లండ్‌జట్టు ఎన్నిక అయింది. వారి పేర్లు: డెక్స్టర్ (కెప్టెన్), బారింగ్టన్, బోలస్, లాక్, క్లోజ, పార్క్సు, షెక్లిటన్, షెర్పే, స్టాతం, స్టేవర్ట్, టెట్‌మన్, ట్రూమెన్.

4 వ టెస్టులో ఓడిపోయిన జట్టులో ఒకే ఒక మార్పు చేయబడింది. ఫాస్టు బౌలరు స్టాతంను తిరిగి ఈ టెస్టుకు ఎన్నిక చేశారు. వర్షం లేకపోతే, వెస్టిండీసుజట్టు గెల్చే అవకాశం ఎక్కువ అని అభిజ్ఞుల అభిప్రాయం. పై చెప్పబడిన మార్పు తప్ప, ఇతర మార్పులు ఈ జట్టులో ఇంగ్లండ్ సెలక్టర్లు తీసుకురాకపోవడం ఒకవిధంగా ఈ అభిప్రాయానికి దోహదమిస్తుంది.

ఖార్‌టోమ్, ఆగస్టు 20:— పోర్చుగల్, దక్షిణ ఆఫ్రికాపై నిన్న సుడాన్ ప్రభుత్వం అన్ని రకాల ఆంక్షలను ప్రకటించింది.

ఉప్పు ఉత్పత్తి లక్ష్య సాధనకు చర్యలు

కేంద్రమంత్రి విశదీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20:— తృతీయ ప్రణాళికలో 40 లక్షల టన్నుల ఉప్పు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం తీసుకొంటున్న వివిధ చర్యలను నిన్న పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో చెప్పారు.

పార్లమెంట్ ఇష్టాగోష్ఠి సంప్రదింపుల కమిటీలో శ్రీ కనుంగో ప్రసంగిస్తూ, ఉప్పు ఉత్పత్తిదార్లకు లైసెన్సులు ధారాళంగా ఇస్తున్నారనీ, – విరివిగా లైసెన్సులు తీసుకోడానికి ప్రజలు ముందుకు రావాలని అన్నారు.

ఉప్పు ఉత్పత్తిని చేపట్టే సహకార సంస్థలకు అన్నివిధాలా ప్రభుత్వం సహాయ, సహకారాలను ఇస్తున్నదన్నారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, ఆగస్టు 20:— ప్రణాళికా మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, ఆగస్టు 22 న వికారాబాద్, ఆగస్టు 28న తాండూరు వెడతారు.

• • •

దేవాదాయ ధర్మాదాయ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి ఆగస్టు 24 న కారులో బయలుదేరి సూర్యాపేట వెడతారు. తిరిగి ఆదే రాత్రి రాజధానికి చేరుకుంటారు. తిరిగి ఆగస్టు 27 న విజయవాడ వెళ్ళి, పటమట, జువ్వలపాలెంలలో పర్యటించి ఆగస్టు 29 న రాజధానికి తిరిగివస్తారు.

రమ్యమైన 2 వ వారం
అలంకార్ - విజయవాడ
న్యూటాకీ పిక్చర్ పేలస్ - నెల్లూరు
వేలాది ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్న అందాల ఆంధ్రతార
జమున నటించిన మొదటి హిందీ చిత్రం

ఏక్ రాజ్

డైరెక్షన్: శక్తిసామంత్ మ్యూజిక్: చిత్రగుప్త
— ప్రీమియర్ రిలీజ్.
TARAKA

రాంతీర్థ బ్రాహ్మీ ఆయిల్
స్పెషల్ నం. 1.
ఇప్పుడు విటమిన్ ‘ఇ’ చేర్చబడి ఎక్కువ శక్తివంతమైనది.
చుండు, నేత్రములకు లాభం చేకూర్చుటకు అమూల్యమైన హెయిర్ టానిక్. వెంట్రుకలు నల్లబరచి, శరీరమునకు బలము నిచ్చి హాయిగా నిద్రపట్టేటట్లు విశిష్టమైన ద్రవ్యములతో ఇది శాస్త్రీయంగా తయారుచేయబడినది. శరీర మర్దనకు కూడా మంచిది. అన్ని రుతువులలో ప్రతిజాతికి ప్రయోజనకారి. ప్రతిచోటా దొరుకును.
శ్రీ రాంతీర్థ యోగాశ్రమం,
దాదార్, సెంట్రల్‌రైల్వే, బొంబాయి-14.
Grams: "PRANAYAM", Dadar, Bombay.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
దీపావళి కథల పోటీ
1,500 రూపాయల బహుమతులు
ప్రతి సంవత్సరం శోభకృతులోకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.
శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.
తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.
మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400
మూడవ బహుమతి 300
రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100
దీపావళి కథల పోటీ నిబంధనలు :
1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకప్రక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద ‘దీపావళి కథల పోటీకి’ అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి తిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని తిప్పి పంపడం జరుగదు.
8. రచనలు ‘ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు’కు పంపాలి.
బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము
దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 1963 అక్టోబరు 1

ESCORT
పెద్ద పైర్లకు వ్యవసాయ పనిముట్లు....
ఎస్కార్ట్ సేద్యపు యంత్రసామగ్రి ఇండియాలో యంత్ర వ్యవసాయానికి మార్గగాములైన ఎస్కార్ట్సు లిమిటెడ్ వారిచే డిజైను చేయబడి పరీక్షింపబడ్డవి. ఎస్కార్ట్సు పనిముట్లు అన్నీ లోపరహితమైన సరుకు. పనితనం, డిజైను కలిగిగా గ్యారంటీ ఇవ్వబడ్డవి.



ఎస్కార్ట్సు లిమిటెడ్
అగ్రికల్చర్ డివిజన్ (సేల్సు అండ్ సర్వీస్) 18/4, మధుర రోడ్డు, ఫరీదాబాద్ (పంజాబ్)
సేల్సు అండ్ సర్వీస్ డీలర్లు: రావ్‌సన్స్, విజయవాడ. లక్ష్మీ ఇంజనీరింగ్ కార్పొరేషన్, హైదరాబాద్. అగ్రో ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ (ఏజన్సీస్) (ప్రై) లిమిటెడ్, బెంగుళూరు. ఎక్సెల్ ఏజన్సీస్, బెంగుళూరు. సెంట్రల్ ఆటో సర్వీస్ అండ్ జనరల్ ఏజన్సీస్, కల్‌పెట్టా, (ద.వేనాడ్). ఏ. కే. ఏజన్సీస్ (కేరళ), తిరువేంద్రం, హార్వెస్టుగొల్లు, కార్రైకాల్,ద.ఇం.



గ్లూకోవిటా
మీకు ఇస్తుంది అధిక శక్తి... అధిక సత్తువ...
గ్లూకోవిటా
మీకు శక్తినిచ్చే పుష్టికరమైన పానీయము
ప్రతి రోజూ తీసుకోనండి
గ్లూకోవిటా డి విటమినుచేర్చిన పరిశుద్ధమైన గ్లూకోస్ పొడి. ఇది మీకు సత్వరం అధిక శక్తిని ఇస్తుంది. గ్లూకోవిటా నిత్యం తీసుకొంటె ఎముకలు, నరాలు, కండరాలకు మరింత సత్తువ సమకూరుస్తుంది.
కార్న్ ప్రొడక్ట్స్ కొ. (ఇండియా) ప్రయివేట్ లి
CPY-4-TEL

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 230 ★ చిత్తూరు: గురువారం 22-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

సినిమాతారలు—ఆదాయం పన్ను

ఢిల్లీ, ఆగస్టు 21— ప్రముఖ సినీకళాకారులు కొందరు చాలా కాలంగా ఆదాయం పన్నును బకాయీ పెట్టారని ఆర్థిక మంత్రి రాజ్యసభలో వెల్లడి చేశారు. ప్రశ్న: ఈ బకాయీల వసూలుకు ఏ చర్యలు తీసుకొంటున్నారు? మంత్రి: జరిమానాలు, ఆస్తుల వేలంవంటి గట్టి చర్యలు.

మృత్యు కౌగిలిలో మూడు ప్రాణాలు!

హామిల్టన్, ఆగస్టు 21— ముగ్గురు కార్మికులు ఒక గనిలో 331 అడుగుల రాయి క్రింద వారం రోజులుగా చిక్కుకుపోయారు. వీరిని రక్షించడానికి రాయిగుండా బెజ్జంవేయడంతప్ప మార్గాంతరంలేదు. యంత్రాలద్వారా వీరు బ్రతికి ఉన్నదీ లేనిదీ తెలుసుకొంటున్నారు. ఎట్లాగో సందుచేసి గత ఆదివారంనుంచీ ఆహారపానీయాలు పంప గలుగుతున్నారు. ఏ క్షణంలో ఏమి జరుగుతుందో తెలియదు.

ఆర్థికస్తోమతునుబట్టి వెనుకపడినతనం నిర్ణయానికి అడ్డంకు

కొన్నిరాష్ట్రాల వైముఖ్యం: శ్రీ లాల్ బహదూర్ వెల్లడి

కులాల ప్రాతిపదిక కూడదని నచ్చజెప్పే ప్రయత్నం

ఢిల్లీ, ఆగస్టు 21— వెనుకపడినతనం నిర్ణయానికి కులం కాకుండా ఆర్థిక పరిస్థితి ప్రాతిపదికగా వుండాలని కేంద్రం నిర్ణయించిందనీ, ఈ సూచనను కొన్ని రాష్ట్రాలు అమలుజరిపినవనీ, అన్ని రాష్ట్రాలు అమలు జరిపేలాగు నచ్చచెప్పనున్నామనీ దేశీయాంగశాఖమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి లోక్‌సభలో అన్నారు.

వెనుకబడిన తరగతుల నిర్ణయాన్ని గురించి మైసూరు ప్రభుత్వ ఉత్తర్వును సుప్రీం కోర్టు రద్దుచేసిన ఫలితంగా, ఆ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ విధానంపై శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పుతూ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ క్రిందివిధంగా అన్నారు: వెనుకబడిన తను నిర్ణయాన్ని గురించి ఆర్థిక స్తోమతు గీటు రాయిగా వుండాలని కేంద్రం చేసిన సూచనలను ఇంతవరకు కొన్ని రాష్ట్రాలు అనుసరించినవి.

ఈ సూచనలను 1961 లో కేంద్రం అన్ని రాష్ట్రాలకు పంపింది. కాని అప్పుడు ఎవ్వరుగానీ ఇందుకు అంగీకరించలేదు. ఈ విషయంపై కేంద్రం నిడిగా ఆదేశాలు జారీ చేయకుండా తిరిగి అన్ని రాష్ట్రాలకు నచ్చ చెప్పాలని తీర్మానించుకొన్నది. త్వరలోనే ఈ విధానాన్ని అన్నిరాష్ట్రాలు అవలంబిస్తవని ఆశిస్తున్నాను.

కులాల ప్రాతిపదికగా వెనుకబడినతనాన్ని నిర్ణయించరాదని సుప్రీంకోర్టు మైసూరు ప్రభుత్వ ఉత్తర్వును రద్దు చేసిన కారణంగా మైసూరు ప్రభుత్వం కేంద్రప్రభుత్వం సూచనను అవలంబించింది. ఇంతకుపూర్వం మైసూరు రాష్ట్ర ప్రభుత్వం తమ రాష్ట్ర జనాభాలోని పెచ్చుశాతం వెనుకబడినవారుగా వున్నట్లు ప్రకటించింది.

తూర్పు పాకిస్తాన్‌లో నిర్బంధ సైనిక శిక్షణ

ఢక్కా, ఆగస్టు 21—తూర్పు పాకిస్తాన్‌లో శరీరదార్ఢ్యంగల పురుషులందరికీ నిర్బంధంగా సైనిక శిక్షణ ఇవ్వడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినట్లు పాకిస్తానీ వార్తా సంస్థ ఒకటి ప్రకటించినది.

భారత సైన్యాలవల్ల ప్రమాదంనుంచి దేశాన్ని రక్షించుకొనడానికి ఏర్పాటులలో ఇది ఒకటట.

బెల్‌గ్రేడ్‌లో కృశ్చేవ్

బెల్‌గ్రేడ్, ఆగస్టు 21—సోవియట్ ప్రధాని కృశ్చేవ్ యుగోస్లేవియా సందర్శన సందర్భంలో నిన్న రాత్రి టిటో అతిథికి విందు చేశారు.

శ్రీ కృశ్చేవ్ పద్నాలుగు రోజులపాటు "పని పాటల విశ్రాంతి కోసం యుగోస్లేవియా వచ్చారు. నిన్న రాత్రి టిటో యిచ్చిన విందులో ఒడంబడికపై ప్రసంగిస్తూ, ఈ ఒడంబడికవల్ల ముఖ్యమైన నిరాయుధీకరణ సమస్య పరిష్కారం కాకపోయినా ఆ లక్ష్యానికి మరింత సన్నిహితంగా రాగలుగుతున్నదని కృశ్చేవ్ అన్నారు. అధ్యక్షుడు టిటో ఇది విజ్ఞాన వికాసానికి, సహేతుక కార్య దక్షతకు గొప్ప విజయమనీ, ప్రతిపక్షులు, ఏ రంగు రాజకీయాలకు చెందినవారైనా వారంద రికీ యిది కష్టమైన పరాజయమనీ వర్ణించి మరో మెట్టు పైకి ఎక్కించారు.

ఉభయులలో ఎవరూ మాటిగా చైనాను పేరెత్తలేదు గాని, "దురదృష్టవశాత్తూ ప్రపంచంలో కొందరికి మా ప్రత్యక్ష సహకారం (సోవియట్ యుగోస్లేవ్ దేశాల) చాల కంటకంగా ఉన్నదని" అంటూ అధ్యక్షుడు టిటో చైనాను పరోక్షంగా విమర్శించారు.

చిత్రజగత్తు!



'ఈ రోజుల్లో పత్రికలో పేరుపడడానికి ... గొప్పపన్లేం చెయ్యక్కర్లేదు! గొప్ప వ్యక్తులనుకునే ఏ వివేకానందానో ... గాంధీమహాత్మానో తిడితే సరి!....'

ఆహార ధరల విధానం —శ్రీ పాటిల్ సమర్థన

కమ్యూనిస్టుల ఊహాజనిత విమర్శలకు సమాధానం

ఢిల్లీ, ఆగస్టు 21— దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ సజీవంగా నిలిపిందని, స్వాతంత్ర్య రణక్షేత్రంలో తనకు ఇదిలీచేసిన అధికారాన్ని ఉత్తమోత్తమంగా వినియోగించిందని ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పాటిల్ నిన్న లోక్‌సభలో పేర్కొనగా సభ్యులు హర్షధ్వానాలుచేశారు.

అవిశ్వాస తీర్మానంపై 2వ రోజు చర్చలో శ్రీ పాటిల్ జోక్యం కలిగించుకొని మాట్లాడుతూ ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించలేకపోయినట్లు, ప్రజాదరణ కోసం చౌకబారు పద్ధతులు ఎన్నుకున్నట్లు విమర్శించారు.

ఆహార శాఖపై గత 4 ఏండ్లుగా తను ఆధిపత్యం వహించిన కాలంలో ఆహార ధాన్యాల ధరలు మొత్తమ్మీద అదుపులో ఉండినట్లు, పంచవర్ష ప్రణాళిక అమలుకు అడ్డుగాపేసిసమస్యలు సృష్టించలేదని పేర్కొన్నారు.

విధానానికి సంబంధించిన కారణాలనిమాద గాక సిద్ధాంత సంబంధమైన కారణాలతో కమ్యూనిస్టులు ప్రత్యేకంగా ఆహారశాఖ మంత్రిని, ఆర్థిక

(మిగతా 4 వ పేజీలో)

యోత్మాల్ లో మసీదు కూలి 110 మంది మృతి

68 మందికి తీవ్రగాయాలు

నాగపూర్, ఆగస్టు 21— విదర్భలో ఒక జిల్లా కేంద్రం యోత్మాల్‌లో నిన్న సాయంత్రం ఒక మసీదు కూలిపోగా 110 మంది మరణించారు. మరి 68 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. మసీదు 30 సంవత్సరాలకితం నాటిది.

మసీదు శిథిలాలనుంచీ 92 శవాలను బయటకు తీశారనీ, మిగతా 18 మందిని ఆసుపత్రికి తీసుకువెళ్ళుతూండగా దారిలోనే మరణించారనీ యోత్మాల్ ప్రభుత్వ ఆసుపత్రి శస్త్రచికిత్స నిపుణుడు డా. టి. ఎస్. మజుందార్ తెలిపారు.

అమావాస్య తరవాత మొదటి రోజు 'చాంద్ రాత్' సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రార్థనలలో పాల్గొనే నిమిత్తం నిన్న సాయంత్రం 7 గంటలకు భోజా మసీదులో 300 మంది సమావేశమైనారనీ, మసీదులోని ముందు భాగం 7—20 నిమిషాలకు మొదట కూలి ఆ తరవాత వెనుకభాగం కూలడంతో మసీదులోని చాలామంది శిథిలాలమధ్య చిక్కుకుపోయారనీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ప్రభాకరన్ వివరించారు.

మరణించిన 110 మంది తీవ్రంగా గాయపడిన 68 మందికాక ఇంకా చాలామందికి స్వల్ప గాయాలు తగలగా అక్కడి కక్కడ ప్రథమ చికిత్స చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులేకాక, ప్రమాద వార్త తెలియగానే పట్టణంలో ప్రైవేట్ వైద్యులంతా కూడా మసీదువద్దకు హుటాహుటిన వెళ్ళి గాయపడినవారికి చికిత్స చేశారు.

మసీదు కట్టడంలో లోపం ఏదయినా ఉన్నదేమో తెలియదని పోలీసు సూపరింటెండెంట్ అన్నారు.

బొంబాయి: ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్, రెవెన్యూమంత్రి శ్రీ వసంతరావు నాయక్ ఈ ప్రమాద వార్త విని విచారం వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

అణ్వస్త్ర ఒడంబడికపై 61 దేశాల సంతకాలు

లండన్, ఆగస్టు 21— అణ్వస్త్ర పాటవ పరీక్షా నిషేధ ఒడంబడికపై నిన్న కువాయత్, కొలంబియా, వెనిజులా దేశాలుకూడా ఇచట సంతకాలు చేయటంతో, లండన్‌లో ఒడంబడికపై మొత్తం 61 దేశాలు సంతకాలు చేయటం జరిగింది.

ఆగస్టు 28 న రంగాపురం వంతెన ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 21—ఆగస్టు 28 న కృష్ణానదిపై రంగాపురం వద్ద నిర్మించిన మరొక వంతెనకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ముఖ్యమంత్రి ఆగస్టు 25 న వీ పర్యటించి ... ఇంక వీరన్న పరిషత్తు ఉన్నత పాఠశాల భవనానికు ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడనుంచి ఆగస్టు 26 న శ్రీశైలంకు వెళ్తారు. ఆగస్టు 27 న ఆదోనికి వెళ్ళి సిండికేటు బ్యాంకు భవనానికు ప్రారంభోత్సవం చేస్తారు. ... ప్రారంభోత్సవం చేస్తారు. ఆగస్టు 28 న రాత్రి తిరిగి రంగాపురం నుంచి హైదరాబాదుకు చేరుకుంటారు.

బెంగాలులో చైనా అనుకూల కమ్యూనిస్టుల చర్యలు

—ముఖ్యమంత్రి సేన్ వెల్లడి

కలకత్తా, ఆగస్టు 21— రాష్ట్రంలో అజ్ఞాత జీవితం గడుపుతున్న చైనా అనుకూల కమ్యూనిస్టులు, రక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేసి జైళ్ళలో నిర్బంధించిన వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తనవద్ద తగినంత సాక్ష్యం కలదని పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న ఇచ్చట పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

వివరాలను పరిశీలించినమీదట తగు సమయంలో ఈ విషయమై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రకటించారు.

పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు శ్రీ సేన్ సమాధానమిస్తూ, ఇటీవలి రోజుల్లో రాష్ట్రంలో కొన్ని చోట్ల చైనా అనుకూల కమ్యూనిస్టుల కార్యకలాపాలు వృద్ధిఅయినట్లు వెల్లడించారు.

చైనా అనుకూల కమ్యూనిస్టుల కార్యకలాపాల దృష్ట్యా ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధిస్తుందా అని ప్రశ్నించగా, ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, కమ్యూనిస్టులలో చైనా అనుకూలురపై ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పార్టీని మొత్తంగా నిషేధించడం ప్రజాస్వామ్యానికి భారత వాక్యం అవుతుంది కాబట్టి ప్రభుత్వానికి అలాంటి సంకల్పం లేదని వివరించారు.

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో చైనా అనుకూల ప్రచార పత్రాలు కనుపించినట్లు వచ్చిన వార్తలను ఒక విలేఖరి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొనివస్తూ, ఇది రాష్ట్ర సి. ఐ. డి. శాఖకు అవమానకరం కదా అని ప్రశ్నించారు.

శ్రీ సేన్ అతని అభిప్రాయంతో ఏకీభవించారు. కాని అవి ముద్రించిన ప్రచురణ పత్రాలు గాకపోవడం మూలాన వాటికి ఎవరు బాధ్యులనే విషయం నిరూపించడం కష్టమని చెప్పారు.

రేషనింగ్ లేకుండా జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలను అదుపులో పెట్టడం అసాధ్యమని తన వ్యక్తిగత విశ్వాసంగా శ్రీ సేన్ ప్రకటించారు.

బొంబాయి పనివారిపై ప్రతీకారం జరగదు

లోక్‌సభలో శ్రీ నందా హామీ

ఢిల్లీ, ఆగస్టు 21— బొంబాయి సమ్మెలో పాల్గొన్న పనివారిపట్ల ప్రతీకారంగా ఏమీ చర్య తీసుకోరని కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు. "మనం కార్మికుల మిత్రులమేగానీ శత్రువులం కాము. ప్రతీకారం కూడదని మనకు తెలుసు" అని వారు అన్నారు.

సమ్మె ఉపసంహారణ జరిగినట్లు దేశీయాంగ మంత్రి శ్రీ శాస్త్రి ప్రకటించగానే కాంగ్రెసు సభ్యులు హర్షధ్వానాలు చేశారు. సమ్మెదారుల పట్ల ప్రతీకారం జరగకుండా హామీ ఇవ్వాలని పెక్కుమంది ప్రతిపక్షాల సభ్యులు కోరారు. సమ్మెదారులను తేరస్తులుగా పరిగణించబోమని హామీ ఇవ్వాలని శ్రీ యశపాల్‌సింగ్ కోరారు. సమ్మె అంతం కాగానే ప్రతిపక్షాలవారు ఇటువంటి ప్రశ్నలన్నీ లేవదీయడం దురదృష్టకరమని శ్రీ శాస్త్రి చెప్పారు. సమ్మె విరమించారు కనుక సహజంగా సంప్రతింపులు జరుగుతాయనీ, పరిష్కారానికి కృషి జరుగుతుందనీ, దీనికి దోహదం చెయ్యడంపోయి ఇటువంటి ప్రశ్నలన్నీ లేవదీస్తే పరిస్థితి ఉద్రిక్తమవుతుందనీ ఆయన చెప్పారు.

'మహారాష్ట్ర ప్రభుత్వం సమ్మెదారుల కోర్కెలను పరిశీలించడానికి హామీ ఇచ్చినట్లేనా?" అని శ్రీ కామత్ ప్రశ్నించగా పెక్కుమంది కాంగ్రెసు సభ్యులు 'లేదు' 'లేదు' అని అరిచారు. కాంగ్రెసు సభ్యులు ఇలా అరవడం వారి అసహనాన్ని సూచిస్తున్నదనీ, సభా వ్యవహారం హుందాగా, గౌరవంగా జరిగేటట్లు చూడటం ప్రధాని నెహ్రూ కర్తవ్యమనీ శ్రీ నాథ్‌పాయ్ అన్నారు.

శ్రీ నెహ్రూ లేచి సభలో అందరికీ, కాంగ్రెసువారికి కూడా విజ్ఞప్తి చేయడానికి తనకేమీ అభ్యంతరం లేదు, అయితే అందరికీ ... ప్రతిపక్షాలలోని కొద్దిమంది సభ్యులు ... కనిపిస్తున్నదనీ చెప్పారు. సభాపతి మాట్లాడుతుండగా ప్రతిపక్ష సభ్యులు ఏవో ... కల్పించుకోవడం చాలా సామాన్యమైపోయిందని వారు అన్నారు. సభ్యులు హుందాగా, సభ్యతగా ప్రవర్తించాలని ఉపసభాపతి కూడా విజ్ఞప్తి చేశారు.

ఒరిస్సా కాంగ్రెసు తగాదాలు: పంజాబు ముఖ్యమంత్రి చర్యలు

నేర పరిశోధనశాఖకు అప్పగించలేదని శ్రీ లాల్ బహదూర్ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 21— ఒరిస్సా కాంగ్రెసు పక్షంలోని ముఠాలు పరస్పరం చేసుకున్న అవినీతి ఆరోపణలను, పంజాబు ముఖ్యమంత్రిపై రాష్ట్రపతికి సమర్పించిన ఆరోపణలను కేంద్ర నేర పరిశోధక శాఖ విచారణకు నివేదించలేదనీ, ఒరిస్సా తగాదాలు కాంగ్రెసు సంస్థకు సంబంధించినవనీ, పంజాబు ముఖ్యమంత్రిపై ఆరోపణలను వారి అభిప్రాయం కోసమే పంపినారనీ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ లోక్‌సభలో చెప్పారు.

కేంద్ర నేర పరిశోధన సంస్థ కార్యక్రమాలపైన శ్రీ పి. కె. దేవ్ (ఒరిస్సా), శ్రీ బూటాసింగ్ (ఒరిస్సా) అడిగిన ప్రశ్నలపై ఉపప్రశ్నలు అనేకం వచ్చినాయి.

శ్రీ దేవ్: ఒరిస్సా ముఖ్యమంత్రి పార్టీ నిధికై అక్రమంగా సిరాజుద్దీన్ కంపెనీనుంచి విరాళాలు వసూలు చేసినారని ఒక మాజీ ముఖ్యమంత్రి ఆరోపించారు. దీనిని నేర పరిశోధన శాఖకు నివేదించినారా?

మంత్రి: నివేదించలేదు.

శ్రీ కామత్: ఎందువలన?

ఉపసభాపతి శ్రీ కృష్ణమూర్తిరావు: ఈ ప్రశ్నకు నేను అనుమతి నివ్వటంలేదు.

అంతట సభలో గంద్రగోళం ప్రారంభమయింది. శ్రీ రంగా, శ్రీ కామత్, శ్రీ ఎస్. ఎన్. ద్వివేది నిరసన తెలియజేయగా, కాంగ్రెసు సభ్యులు "కూర్చోండి" అని కేకలు వేశారు.

శ్రీ రంగా: సమాచారంకోసం అడగటం సభ్యుని హక్కు.

శ్రీ కామత్: ఉపసభాపతి అమెరికాగాని యూరప్‌కూ వెళ్ళారు. అక్కడ ఇట్లాగే చేస్తున్నారా?

మంత్రి: ఒరిస్సాలో రెండు బృందాల కాంగ్రెసువారు ఒకరిపైన ఒకరు చేసుకున్న ఆరోపణలు ప్రభుత్వ విచారణకు తగు అంశాలు కావు. పార్టీకోసం విరాళాలు వసూలు చేయటంపైన వీరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. దీనిని విచారించటమే జరుగుతే, ఆ సంస్థ స్థాయిలో జరగాలి. కేంద్ర నేర పరిశోధన సంస్థకు నిమిత్తంలేదు. పైగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరితేనే, ఈ పరిశోధక సంస్థ విచారణకు పూనుకుంటుంది. ఇకపంజాబు ముఖ్యమంత్రిపైన, రాష్ట్రపతికి ఆరోపణలుచేసినాయి. రాష్ట్రపతి వాటిని ప్రధానికి అందజేశారు. దేశీయాంగ శాఖవారు ఆ ఆరోపణలను పంజాబు ముఖ్యమంత్రికి అభిప్రాయార్థం పంపించారు.'

అంతకుముందు ఈ నేర పరిశోధక శాఖను గురించి శ్రీ లాల్‌బహదూర్ ఇట్లా చెప్పారు:— ఈ సంస్థను బలీయం చేయటానికి ప్రయత్నం జరుగుతున్నది. అదనపు సిబ్బందిని నియమించటం జరుగుతుంది. 1963 ఏప్రిల్‌నుంచి ఈ శాఖకు పరిశోధన నిమిత్తం 567 అభియోగాలను నివేదించటం జరిగింది. లంచాలు పుచ్చుకోటం, ధన దుర్వినియోగం, మోసం, ఫోర్జరీ వగైరా నేరాలు అప్పజెప్పటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ శాఖ ద్వారా విచారణ జరగాలని కోరినవి ఆరు సందర్భాలున్నాయి. మొత్తంమీద ఈ శాఖవారు అప్పగించిన పనిని బాగానే చేస్తున్నారు. దీని ఉద్యోగులకు శిక్షణ నివ్వటానికి ఒక ప్రత్యేక సంస్థను నెలకొల్పే ఆలోచన ఉన్నది. కొందరు అధికారులను శిక్షణకై విదేశాలకు పంపవచ్చును. ఈమధ్య ఒక ఉన్నతోద్యోగిని విదేశానికి పరదేశ శిక్షణకై పంపటం జరిగింది.

శ్రీ కామత్: ఏ దేశానికి?

శ్రీ లాల్‌బహదూర్: అది చెప్పే వీలులేదు. ఈ శాఖ కేవలం ప్రభుత్వోద్యోగులకూ, వర్తకులకూ, ఒక రకం నేరాలు చేసేవారికి మాత్రమే పరిమితమైనది. ఏ మంత్రి అయినా తప్పు చేస్తే, ఆ రాష్ట్ర ప్రభుత్వం కోరితే, ఆ నేరాన్ని ఈ శాఖ విచారణకై నివేదించటం జరుగుతుంది.

ఖాట్మండూ, ఆగస్టు 21—నేపాల్ పశ్చిమ జిల్లాలో ఒక చోట పూర్వం వేల కృంగి రెండు గ్రామాలను ధ్వంసం చేసినచోటనే తిరిగి వేల కృంగి ముగ్గురు స్త్రీలు మట్టిలో కప్పడి చనిపోయినట్లు నిన్న ఇచటి దినపత్రిక (సాయంత్ర ప్రచురణ) తెలిపింది.

చైనా దురాక్రమణపై సమితిలో చర్చ

అవకాశం లేకపోలేదని శ్రీ చక్రవర్తి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 21—భారత భూభాగంపై చైనా దురాక్రమణ ప్రశ్న మున్ముందు ఐక్యరాజ్యసమితిలో చర్చకు వచ్చే అవకాశం పూర్తిగా లేదని తను భావించడం లేదని సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ బి. యన్. చక్రవర్తి నిన్న ఇచ్చట చెప్పారు.

కాని భారత ప్రతినిధివర్గం ఆ ప్రశ్నను ప్రస్తావించకపోవడానికి చైనాకు సమితిలో ప్రాతినిధ్యం లేకపోవడం ఒక కారణమని పేర్కొన్నారు.

ఐక్యరాజ్య సమితి సంఘాల భారత సమాఖ్యలో శ్రీ చక్రవర్తి సమితి ప్రారంభంనుండి కలిగిన పరిణామాలను దని ముందున్న సమస్యలను సమీక్షచేస్తూ ప్రసంగించిన మీదట, ప్రశ్నలకు సమాధానాలు యిచ్చారు.

శ్రీమతి రాజన్ నెహ్రూ ఈ సందర్భంలో అధ్యక్షతవహించారు.

సమితిలో ప్రాతినిధ్యంలేకపోవడం వల్ల ఒక దేశం న్యాయబహిష్కృతుడిలాగ వ్యవహరించేందుకు స్వేచ్ఛ లభిస్తుందా అని ప్రశ్నించారు. శ్రీ చక్రవర్తి సమాధానమిస్తూ, భారతదేశంపట్ల చైనా దురాక్రమంగా ప్రవర్తించినప్పటికీ సమితిలో చైనా ప్రాతినిధ్యం సమస్యను భారతదేశం బలపరచడానికి గల ప్రధాన కారణాలలో అదొకటని చెప్పారు.

మరొక ప్రశ్నకు శ్రీ చక్రవర్తి సమాధానమిస్తూ, ఇంతవరకు తీసుకున్న చర్యల వల్ల దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన పద్ధతులను సవరించుకొని పక్షంలో, భద్రతా సంఘం మరికొన్ని 'నిర్బంధచర్యలు' తీసుకోవడం సంభవమనిఅన్నారు.

దేశంలో 27 కోట్ల మందికి దినసరిరాబడి మూడు అణాలు

కానీ వర్తకులు కొందరు లక్షలు గడిస్తున్నారేమని లోహియా ప్రశ్న

ఢిల్లీ, ఆగస్టు 21— "మన దేశంలో 27 కోట్ల మంది రోజుకు మూడు అణాల రాబడిపైన బతుకుతున్నారు. కానీ రోజుకు మూడు లక్షలు సంపాదిస్తున్న వర్తక కుటుంబాలున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 15 ఏళ్లు అయినా, ఇప్పటి ఆర్థిక పరిస్థితి ఇది" అని ప్రభుత్వంపై శ్రీ కృపలానీ ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానంపై ప్రసంగిస్తూ సోషలిస్టు నాయకుడు డా॥ రాంమనోహర్ లోహియా విమర్శించారు.

గత అక్టోబరులో చైనా చేసిన దండయాత్ర ఫలితంగా ప్రభుత్వంపైన ప్రజల విశ్వాసం సడలిందనీ, అందువలన ప్రభుత్వం రాజీనామా ఇచ్చి, మళ్ళీ ఎన్నికలకు నిలవాలని డా. లోహియా అన్నారు. 'ఈ ప్రభుత్వం జాతీయ అవమానకరమైనది—దీనికి ప్రజల విశ్వాస బలం లేదు. నేటి అరిష్టాలకన్నింటికీ ప్రధాన మంత్రి బాధ్యులు వారివట్ల, వ్యక్తిగతంగా నాకు ద్వేషంలేదు. కానీ వారి విధానాలు బాగాలేవు' అని డా. లోహియా అన్నారు.

డా. లోహియా, లోక్‌సభకు ఎన్నికైన తర్వాత ప్రసంగించటం ఇది మొదలు. హిందీలో మాట్లాడారు. "నేను హిందీ వాదిని కాను. ప్రజలు తమ మాతృ భాషలను ఉపయోగించుకొనటానికి పూర్తి అవకాశం కావాలి అనేవాడిని. ఈ దేశం తృప్తిగా అభివృద్ధి కాకపోవటానికి కారణం, ఈ దేశపు వ్యవహారాలను విదేశీ భాషలో నడపటమే" అని డా. లోహియా విమర్శించారు.

డా. లోహియా గంటసేపు మాట్లాడారు. సభ్యులు ప్రేక్షకులు నిశ్శబ్దంగా విన్నారు. కొంతసేపు ప్రసంగించిన తర్వాత "నా ప్రసంగాన్ని కాంగ్రెసు సభ్యులు కూడా మెచ్చుకుంటారు" అన్నారు డా. లోహియా. అధికారంలో ఉన్నవారు వర్తకులతో షరీకై పోతున్నందువలన, పరిపాలనలో అవినీతి పెరుగుతున్నదన్నారు డా. లోహియా. అరుస్తున్న వికారంవరకూ పోం ఉండేవారిపైన శిస్తు ఉండరాదన్నారు. "చైనా దండయాత్రను ఎదుర్కొనే శక్తి మనకు తగినంతగా కలిగించుకొనేనందుకు సిగ్గుపడున్నాను. కానీ ప్రధానమంత్రి మాత్రం సిగ్గుపడటంలేదు. శ్రీ నెహ్రూ తన కుటుంబం, తన కులంవారివట్ల పక్షపాతం చూపుతున్నారు" అని కూడా అన్నారు.

డా. లోహియా ప్రసంగం ముగించిన వెంటనే ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వానాలు చేశారు. స్వతంత్ర సభ్యుడు స్వామీ రామేశ్వరానంద వారిని కౌగలించుకున్నారు.

ఒరిస్సా కాంగ్రెసు ముఖ్యమంత్రి వితరణ

ఢిల్లీ, ఆగస్టు 21— లోక్‌సభలో సాగుతున్న అవిశ్వాస తీర్మానంపై చర్చలో, శ్రీ భగవత్ ఝా ఆజాద్ (కాంగ్రెసు), ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేదీ ఎన్నికల సమయంలో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్, నుంచి కొన్నివేల రూపాయలు విరాళం పుచ్చుకున్నారని ఆరోపించగా, శ్రీ ద్వివేది ఇట్లా చెప్పారు: నేను దానపు ఏడువేలు పుచ్చుకొన్నమాట నిజమే. దానికి మా పార్టీ లెక్కల్లో వివరణ చూపాను. అయితే, ఆ డబ్బును కాంగ్రెసు అభ్యర్థిని ఓడించడానికే వినియోగించాము!"

ఈ తీర్మానంపై చర్చ రేపు కొనసాగుతుంది. (ప. వి.)

పడవ ప్రమాదంలో 15 మంది మరణం

జల్పైగురి, ఆగస్టు 21—తీస్తానదిలో మొన్న ఒక పడవ మునిగిపోయింది. అందులో ప్రయాణం చేస్తున్న 15 మంది ఆచూకీ తెలియలేదు. వారు చచ్చిపోయివుంటారని భావిస్తున్నారు. పడవ కూడా కనిపించలేదు. పడవలో సం మనుషులకోసం నదిలో గాలిస్తున్నారు. పడవలో మొత్తం 32 మంది వున్నారు. వీరిలో 17 మందిని కాపాడి ఒడ్డుకు చేర్చారు. మిగిలినవారు కనిపించడం లేదు.

దక్షిణ వియత్నాంలో అవాంతర పరిస్థితి

బౌద్ధ దేవాలయాలు పోలీసుల వశం: సైనికపరిపాలన

సింగపూర్, ఆగస్టు 21— దక్షిణ వియత్నాం ప్రభుత్వం దేశం అంతటా అవాంతర పరిస్థితిని ప్రకటించినది. సైగాన్‌లో బౌద్ధ దేవాలయాన్ని పోలీసులు ఆక్రమించుకొనబోగా ఘర్షణ, పోలీసుల కాల్పులు, నష్టాలు అనేకం జరిగినాయని దౌత్య వర్గాలద్వారా తెలుస్తున్నది.

సైగాన్‌లోని తమ దౌత్య కార్యాలయంవారు అక్కడ సైనిక శాసనం అమలు చేస్తున్నారనీ, పరిస్థితి అయోమయంగా ఉన్నదని తెలియజేసినట్లు వాషింగ్టన్‌లో అమెరికా ప్రభుత్వోద్యోగులు తెలిపారు.

సైగాన్‌లో "మూడు రోజుల క్రిందట నేలమంది బౌద్ధులు, కాథలిక్ ప్రభుత్వంపట్ల నిరసన తెలియజేయటానికి సమావేశం అయిన వ్యాలాయ్ పగోడాను గతరాత్రి పోలీసులు ఆక్రమించారు. సైగాన్‌కు 400 మైళ్ళ ఉత్తరంగల హ్యూ పట్టణంలో గల తూదాం పగోడాను కూడా పోలీసులు ఆక్రమించారని తెలియవచ్చింది. ఈ దేవాలయంలోనే గత వారం ఒక బౌద్ధ సన్యాసి ఆత్మహత్య చేసుకున్నాడు.

సైగాన్ రేడియోలో ప్రసారం చేస్తూ "వియత్నాం రిపబ్లిక్ సైనిక వాణి" అనే పేరు చెప్పుకుంటున్నారు. ప్రజా భద్రత అనేది సైన్యం యొక్క బాధ్యత అనీ, ఊరేగింపులూ సభలనూ నిషేధిస్తున్నారని రేడియో ప్రకటించింది. సైగాన్‌లోని ప్రధానమైన పోస్టాఫీసును నిన్నరాత్రినుంచి మూసివేశారు. సింగపూరునుంచి టెలిఫోన్ కూడా అందటంలేదు. దక్షిణ వియత్నాంనుంచి వార్తలు ఏవీ రావటంలేదు. సైగాన్‌కు కేబుల్ తీసుకుంటున్నారు గానీ, పంపటం ఆలస్యమవుతుందని సింగపూరులో చెప్తున్నారు.

బస్సులో ప్రేలుడు: 15 మందికిగాయాలు

బొంబాయి, ఆగస్టు 21—నిన్న నగరంలో ఒక ప్రయాణీకుల బస్సులో ప్రేలుడు సంభవించగా 15 మంది గాయపడ్డారు. బస్సు బాగా దెబ్బతిన్నది. ప్రమాదకారణం ఇంకా ఖచ్చితంగా తెలియలేదు. కానీ బస్సులో కండక్టర్ ఒక సీటుపై కూర్చోగానే ఏదో ప్రేలిందనిమాత్రం చెబుతున్నారు. గాయపడ్డవారిలో ఆరుగురిని ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో డ్రైవరు, కండక్టరు కూడా వున్నారు. కండక్టర్ పరిస్థితి తీవ్రంగా వుంది.

నగర పాలక సిబ్బంది సమ్మెవల్ల బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. అందుచేత ప్రజలకు నీళ్ళ నంతలో రాకపోకల సదుపాయాలు కల్పించడానికి అధికారులు కొద్ది బస్సులను నిర్వహిస్తున్నారు. వాటిల్లో ఈ ప్రమాదానికి గురియైన బస్సు ఒకటి.

బీహార్ 'శోక వాహిని'కి గండి

గంగానదికి కూడా గండి

పాట్నా, ఆగస్టు 21—బీహార్ శోక వాహిని కోశి నదికి నేపాల్‌లో డాల్వా—బనార్జూలా మధ్య గండిపడి మొన్నటినుంచీ నేలను కోసివేస్తున్నది.

నదీ ప్రవాహం కొత్తగా నిర్మించిన ఆనకట్ట వద్దకు వస్తున్నది.

విపరీత వర్షాలవల్ల కోసినది వరదనీరు మొన్న 191 వేల కూసెక్కులనుంచి 226 వేల కూసెక్కులు పెరిగినది.

బీహార్‌లో కూడా కొన్ని గ్రామాలలోకి వరద నీరు ప్రవహిస్తున్నది.

ప్రమాదాన్ని నివారించడానికి ఇంజనీర్లు సర్వ విధాలా పాటుపడుతున్నారు.

గౌహతి: కాలాంగ్‌నది వరదలవల్ల గౌహతి పట్టణంలో సగం జలమయం అయిపోయినది.

జోర్హాట్‌లో భొగ్దోయ్ నదికి గండిపడి వరదలవల్ల 2500 కుటుంబాలకు ఇబ్బంది కలిగినది. బ్రహ్మపుత్రాది కూడా పొంగుతున్నది.

లక్నో: రప్తి, బియాస్ నదులు పొంగి వరదలు వస్తున్నాయి.

లక్నో: దేవరియా జిల్లాలో చోటీగండక్‌నది నీరు ప్రమాద మట్టాన్ని మించి పొంగినది.

బదాన్ జిల్లాలో గంగానదికి 200 గజాల గండిపడి 20 గ్రామాలు వరదలవల్ల దెబ్బతిన్నాయి.

విజ్ఞప్తి

శ్రీ వాజపేయాజుల సుబ్బయ్య భాగవతార్‌గారు

ఉంగుటూరులో వారి స్వగృహంలో ది. 13—8—63 మంగళవారం మధ్యాహ్నం గం. 12—30 లకు స్వర్గస్థులైనారని తెలియజేయుటకు విచారిస్తున్నాము. అభిమానులు, శిష్యులు, వారి యెడలగల అభిమానాన్ని, గురుభావాన్ని తెలియజేయ వలసిందని కోరుతున్నాము.

ది 19—8—63

లలితకళా సమితి
తాడేపల్లిగూడెం

ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు వలన లాభము కలుగును
తిరి రోజుల మందు వెల రు. 25/— మెంటల్ ఆయిల్ వెల రు. 8/—
రాజవైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా
హాస్పెటలు, ఉన్మాద చికిత్సాలయం,
లోక్ మైదాన్ కాస్, వార్సిగూడ
హైదరాబాద్—ఆం. ప్ర.

జిల్లా పరిషత్, శ్రీకాకుళం చిట్ టెండరు నోటీసు

...సీలువేసిన టెండర్లు "శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఆఫీసు భవనము" కట్టుటకు శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసులో 20—9—63 వ తేదీ సాయంకాలం గం. 3—00 వరకు తీసుకొనబడి అదేసమయాన గం. 3—30 లకు తెరువబడును.

ఈ టెండరుకు సంబంధించిన వివరములు, ఫారములు, షెడ్యూళ్ళు వగైరాలు రు. 51—(రు. 50—"శ్రీకాకుళం జిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు"కు, రు. 1— సేల్సుటాక్సు క్రింద "XII జనరల్ సేల్సుటాక్సు" కు ఈజిల్లాలోని ట్రెజరీలో గాని, స్టేటు బ్యాంకులోగాని) జమ కట్టి చెలాను జతపర్చి లిఖిత రూపముగా కోరిన వారు 10—9—63 వ తేదీనుండి 19.9.63 వ తేదీవరకు పొందవచ్చును.

ఈ పనికిగాను ప్రథమ ధరావత్తు రు. 9,375— "శ్రీకాకుళం జిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు" కు జమకట్టి చెలాను టెండరుతో జతపర్చవలెను,

ఏ. వి. సోమాచారి.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, 1/సి.
జిల్లా పరిషత్, శ్రీకాకుళం.

కెన్నెడీ-కృశ్చేవ్ సమావేశం

ఇప్పట్లో జరిగే అవకాశం కనబడదని కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 21—సోవియట్ ప్రధాని నికితా కృశ్చేవ్ బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్‌లు వచ్చే నెలలో సమితి సమావేశాలకు వచ్చే సందర్భంలో వారిని తాను కలుసుకోడం చాలవరకు సాధ్యం కాకపోవచ్చునని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నిన్న విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

ఇటీవల మాస్కోలో కుదుర్చుకొన్న అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధపు ఒడంబడికపై వ్యాఖ్యానిస్తూ, సోవియట్ రష్యా ఒడంబడికను ఒకవేళ ఎందుకైనా ఉల్లంఘించే పక్షంలో అమెరికా తనను తాను రక్షించుకొంటుందని కెన్నెడీ అన్నారు.

అణ్వస్త్ర ఒడంబడికపై అమెరికన్ కాంగ్రెసు సభ్యులలోనూ, ఇతర వర్గాలలోనూ సైనిక నాయకత్రయంలోనూ దేశ భద్రత విషయంలో పొడసూపుతున్న సందేహాలను తాను అవగాహన చేసుకోగల్గుతున్నానని అమెరికా భద్రత విషయంలో తగినట్టి జాగ్రత్తలు తీసుకోవటం జరుగుతున్నదనీ చెప్తూ, భద్రతకై తీసుకొంటున్న చర్యలను వర్ణించిన కెన్నెడీ వివరించారు.

అమెరికా అణ్వస్త్ర పరిశోధక శాఖలు నిత్యం హెచ్చరికతో పనిచేస్తూనే ఉంటాయి. ఎట్టి అణ్వస్త్ర పరీక్షలూ జరుపకుండా నిగ్రహంతో ఉండే విధానాన్ని అమెరికా అవలంబిస్తూనే, ఏ క్షణాన్నైనా ఒడంబడికకు భంగకరంగా ఇతరులు ప్రవర్తిస్తే, అణ్వస్త్ర పాటవ పరీక్షలు తిరిగి ప్రారంభించేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది.

భూగర్భ పరీక్షలను అమెరికా దీక్షతో ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది.

భూగర్భ పరీక్షలను అమెరికా దీక్షతో జరుపనే ఉన్నది.

అణ్వస్త్ర పరీక్షలు జరిగినట్లు తెలుసుకొగల పరిశోధన విధానాలను బాగా పెంపొందించి ప్రశ్నోత్తరం చేసేందుకు అమెరికా నిత్యం కృషి సాగిస్తుంది. అని వాళ్ళ అంశాలను కెన్నెడీ వెల్లడించారు.

'ఒడంబడిక యుద్ధానికే దారితీస్తుంది–' టెల్లర్

వాషింగ్టన్ ఇటీవల జరిగిన అణ్వస్త్ర పరీక్షల ఒడంబడిక, శాంతి భద్రత విషయంలో మరొక అడుగు ముందుకు వేయటమే కాగలదని హైడ్రోజన్ బాంబుసృష్టికర్త డా. ఎడ్వర్డ్ టెల్లర్ నిన్న సెనేట్ విదేశీ సంబంధాల సంఘంలో వాఙ్మూలం ఇస్తూ చెప్పారు.

[illegible] అణ్వస్త్ర పరీక్షల నిషేధపు సంధి ఒడంబడికను కుదుర్చుకోవాలని అమెరికా నిర్ణయించడం "గొప్పపొరపాటు" అని టెల్లర్ పేర్కొన్నారు.

ఈ ఒడంబడికను అమెరికా సెనేట్ సమర్థించకపోయినా [illegible] అమెరికా [illegible] యుద్ధ ప్రమాదం [illegible] హెచ్చరించారు.

ఆంధ్రప్రభ

శోభకృతునామ సంవత్సరం
భాద్రపద శుక్ల తదియ
1963 ఆగస్టు 22, గురువారం
శుక్ల తదియ ప. 2—47 గం. వరకు
ఉత్తర: ప. 12—24 గం. వరకు
వర్జ్యం: రా. 9-34 ల 11—18 గం కు

1963 ఆగస్టు 22, గురువారం

సమ్మె విరమణ

పదిరోజులుగా కొనసాగుతున్న బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ పనివారల సమ్మె నేటి ఉదయం బేషరతుగా విరమించబడినందుకు సంతోషించని వారుండరు.

రక్షణశాఖామంత్రి శ్రీ చవన్ సమ్మెదారులకు పంపిన సందేశాన్ని పురస్కరించుకుని సమ్మెను ఉపసంహరించామని కార్మిక నాయకులు ప్రకటించగా, సమ్మె విఫలమైపోయిందనీ, అందుచేత ఉపసంహరణమన్న ప్రశ్నే ఉదయించలేదనీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ వెల్లడిస్తున్నారు.

పత్రికా విలేఖరుల గోష్ఠిలో నేడు శ్రీ కన్నంవార్ చెప్పిన దానినిబట్టి మునిసిపల్ పనివారు ఇంచుమించు యావన్మంది నేడు తిరిగి పనిలో ప్రవేశించారనీ, సానుభూతి సమ్మె సాగించిన బొంబాయి ఎలెక్ట్రిక్ సప్లయి రవాణాశాఖ ఉద్యోగులు, టాక్సీ డ్రైవర్లు కూడా తిరిగి పనిలో ప్రవేశించారనీ తెలుస్తున్నది.

సమ్మె విఫలమయిందా, ఉపసంహరించబడిందా అన్న విషయం యిప్పు డంత ముఖ్యం కాదు. ఇంతకంటె తీవ్రమైన పరిణామాలు కలుగకుండా, దేశంలో యితర ప్రాంతాలకు వ్యాప్తం కాకుండా సమ్మె విరమించబడడమే సంతోషించ వలసిన విషయం.

పార్లమెంటులో ఆచార్య కృపలానీచే ప్రతిపాదించబడిన విశ్వాసరాహిత్య తీర్మానం సందర్భంలో లోగడ మేము సూచించినట్టు అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనలకుగాని, కార్మికుల సమ్మెలకుగాని యిది సమయం కాదు. యావద్భారతజాతి తన యావచ్ఛక్తినీ వినియోగించి శత్రువు నెదుర్కొని మాతృదేశాన్ని సంరక్షించుకొనవలసిన తరుణ మిది. కార్మిక వివాదాలుగాని, రాజకీయ విభేదాలుగాని జాతి సమైక్యతకు, దేశరక్షణకు అంతరాయాలు కాగూడని సందర్భ మిది.

బొంబాయి కార్పొరేషన్ పనివారల కరువుభత్యం పెంపుదలకు సంబంధించిన సమస్య అదేసాయిలో పరిష్కారం కావలసింది. మహారాష్ట్ర ప్రభుత్వానికీ, కార్మిక సంఘాలకు మధ్య రాజకీయ సమస్యగా పరిణమించేటట్టు పెరగనివ్వవలసింది కాదు.

అయితే, దురదృష్టవశాత్తూ కాంగ్రెస్‌కు ప్రతికూలంగా పనిచేస్తున్న సోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీలవంటి రాజకీయ పక్షాల నాయకులు యీ కార్మిక సంఘాలకు నాయకత్వం వహించడం, కార్మిక సమస్యలలో రాజకీయాలను ప్రవేశపెట్టడం యిట్టి దుష్పరిణామాలకు కారణం.

ఆహార పదార్థాల వెలలు విపరీతంగా పెరిగిపోవడంవల్లనేమి, ప్రభుత్వం క్రొత్త పన్నులను విధించడంచేత నేమి సామాన్య ప్రజల నిత్యజీవితాలు గడవడమే దుర్ఘటమైన ప్రస్తుత పరిస్థితులలో కార్మికులు తమ జీతభత్యముల న్యాయమైన పెంపుదలను కోరడం సహజమే. అయితే కార్పొరేషన్ అధికారులు కార్మికుల పైకోరికలను సానుభూతితో పరిశీలించడం ఎంతఅవసరమో సమ్మెలకు దిగకుండా సామదానముల ద్వారానే కార్మికులు తమ కోరికలను సాధించుకొనడమూ అంత వాంఛనీయం.

ఈ సందర్భంలో ఉభయ పక్షాలు కూడా సమరస పరిష్కారానికి చివరవరకూ పట్టుదలతో కృషి చేసిన పక్షంలో పార్టీ ప్రతిష్ఠనుగ్గాత, సమిష్టిగా దేశ క్షేమాన్నే పాటించిన పక్షంలో పదిరోజుల వరకూ సమ్మె కొనసాగడంగానీ, ఇతర కార్మిక సంఘాలు సమ్మెలో ప్రవేశించడంగాని సంభవించి ఉండవనే మా విశ్వాసం.

సమ్మె విఫలంగానీ, ఉపసంహరించబడనీ, సమ్మె విరమణ జరిగింది కాబట్టి ఇంతటనైనా కార్మికులు, కార్పొరేషన్ వారు ఉద్రేకాలనూ, పట్టుదలనూ పోగొట్టుకొని, శాంత చిత్తంతో పరిష్కారమార్గాన్ని అన్వేషించాలి.

లోక్‌సభలో నేడు కార్మిక మంత్రి శ్రీ నందా వాక్రుచ్చినటు సమ్మెదారులపై కక్ష వహించకుండా సమ్మె సందర్భంలో అరెస్టు చేయబడినవారిని విడుదల చెయ్యాలి. కార్పొరేషన్ పనివారి కరువుభత్యం సమస్యకు సానుభూతితో పరిష్కారాన్ని సాధించాలి.

శ్రీ పాటిల్ సమర్థన

(మిగత 4 వ పేజీలో)

మంత్రిని విమర్శించినట్లు శ్రీ పాటిల్ ఆరోపించారు.

ప్రస్తుత ప్రభుత్వంవారు పక్క ప్రభుత్వవాదిని కమ్యూనిస్టులు భావిస్తూ, మంత్రివర్గంలో కుడి ఎడమ పక్షాలమధ్య హెచ్చు తగ్గులు లేని పరిస్థితి పునరుద్ధరణకు శ్రీ దేశాయ్‌ని తొలగించాలని వారు నిర్ణయానికి వచ్చినట్లు శ్రీ పాటిల్ చెప్పారు.

తను ఆహారశాఖ మంత్రిగాక రైల్వే మంత్రిగా ఉండినప్పటికీ, ఆర్థికమంత్రి మరొక శాఖను నిర్వహించినప్పటికీ కమ్యూనిస్టులు వారి విమర్శకు తను ఇద లేనీ ఎన్నుకొని ఉండేవారని వివరించారు.

సాపుటాయి గూడ్సులాగ కమ్యూనిస్టులు కొన్ని విభాగాలు ఏర్పరచి, కుడి ఎడమ విభజన ప్రకారం మంత్రులను పాటలో ఉంచి, ఆ విధంగా వారి విమర్శలు సాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన ఇతర పక్షాలను ఉద్దేశించి శ్రీ పాటిల్ మాట్లాడుతూ, కాంగ్రెస్ బలాత్కారంగా అధికారం సంపాదించలేదని అన్నారు. కాంగ్రెస్ స్వాతంత్ర్య సంగ్రామంలో ఉండినందువల్ల బ్రిటిష్‌వారు అధికారాన్ని దానికి బదిలీ చేసినట్లు చెప్పారు. అధికార స్వీకరణకు ఏదో ఒక ప్రతిపక్షం ఆవిర్భవిస్తుందని కాంగ్రెస్ భావించింది. కాని అది జరుగలేదని అన్నారు.

ఇప్పుడు గూడుపోయిన కనీసం 10, 15 ఏండ్ల పర్యంత ప్రభుత్వ నిర్వహణకు వీలుండేటిగా పక్షాన్ని నడిపించవలెనని ఆచార్య కృపలానీ శ్రీ మసానీలాంటి తన స్నేహితులకు చెబుతున్నానని అన్నారు. ఇన్ని ఏండ్లుగా వారి ప్రవర్తనను బట్టి, బాధ్యతాయుత ప్రతిపక్ష నిర్మాణానికి వారు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించినట్లు తను భావించడం లేదని చెప్పారు.

చాలకాలంపాటు తను అధికారంలో ఉండిపోడం న్యాయం కాదని, అందువల్ల ప్రజాస్వామ్య సూత్రాలు భిన్నమైపోతాయని కాంగ్రెస్ పార్టీ గ్రహించింది. అందువల్ల కాంగ్రెస్ నిరంతర పరిశీలనలో నిమగ్నమైనది. కాని దాని పరిణామం కాంగ్రెస్ పెద్దలు అధికారంనుండి వైదొలగాలని ఇటీవల చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఈ నిర్ణయం ఎత్తుగడ—ప్రదర్శనపరమైనది కాదు. ప్రతిపక్షాలు కూడ అదే విధంగా నెరవేర్చవలసిన బాధ్యత ఉందని చెప్పారు.

తన శాఖ అనుసరించిన విధానాలను శ్రీ పాటిల్ సమర్థిస్తూ, వ్యవసాయం రాజకీయ సిద్ధాంతాలకు లోబడినది కాదని చెప్పారు.

కమ్యూనిస్టులు వ్యవసాయం సమష్టికావాలని కోరుతున్నారు [illegible] వీలుండేటందుకు గాను ఎప్పటికే యథాతథంగా ఉండాలని కోరుతున్నార అని ప్రశ్నించారు.

[illegible] 1951 నుండి జరిగిన అభివృద్ధిని సంఖ్యాపూర్వకంగా వివరించారు. ఈ దేశంలో వ్యవసాయోత్పత్తి అభివృద్ధి చెందినంత [illegible] కమ్యూనిస్టులు కూడా వ్యవహరించలేదని అన్నారు.

గత 4 ఏండ్లలో ఆహార పరిస్థితిపై ఒక్కమాటయినా తీర్మానం కూడా ప్రవేశపెట్టలేదని చెప్పారు.

కమ్యూనిస్టు పక్షాలు అట్టి సవాళ్ళను లెక్క చేయకుండా శ్రీ పాటిల్ ఉపన్యాసం కొనసాగిస్తూ ఈ నాలుగేండ్లలో ధరలను కాపాడినట్లు చెప్పారు.

బియ్యం ధర మినహా మిగతా అన్ని ఆహార ధాన్యాల ధరలను అదుపులో ఉంచినట్లు చెప్పారు. బియ్యం ధర పెరుగుదల తాత్కాలికమన్నారు.

ఉత్పత్తిదారులకు తగినంత ప్రోత్సాహం ఇవ్వాలని చెప్పారు.

మాస్కోలో మిగులు ఆహారం లేదు

తన విధానాలపై కమ్యూనిస్టు విమర్శలను ప్రస్తావిస్తూ, ఆహార ధాన్యాల ఉత్పాదంకోసం తను మాస్కోకు పోకుండా అమెరికాకు పోయినందుకు వారు ఆగ్రహావేశులౌతున్నారని, కాని దురదృష్టవశాత్తు రష్యాలో మిగులు ఆహారం లేదని శ్రీ పాటిల్ చెప్పారు.

శ్రీ కృశ్చేవ్ స్వయంగా వ్యవసాయదారుడు. వ్యవసాయదారుడికి స్వేచ్ఛ ప్రోత్సాహం లేనిదే అతను పురోభివృద్ధి చెందజాలడని శ్రీ కృశ్చేవ్ గ్రహించి, ఆ విషయం వెల్లడించారు. అధిక ఆహారోత్పత్తికి ముసలి పాత పద్ధతులు పని చేయవు.

కమ్యూనిస్టుపార్టీ ఆరోపణలకు శ్రీ పాటిల్ విచారం వెల్లడిస్తూ, కాంగ్రెస్ సభలో ప్రధాని నెహ్రూ దేశంలోని ఫాసిస్టు ధోరణులను గురించి ప్రస్తావించినప్పుడు ఆయన ఎవరిని ఉద్దేశించి ఆ విధంగా అన్నదీ కాంగ్రెస్‌వారికి తెలుసునని, ఆ విషయమై ఊహా లేదని వివరించారు. కాని 24 గంటలలోనే 'ప్రావ్దా' ఒక వ్యాసం ప్రచురిస్తూ భారత దేశంలో ఫాసిస్టు ధోరణులు ఉన్నవని పేర్కొన్నది. ఆ వెంటనే శ్రీ డాంగే ధృవీకరణ ప్రకటన చేస్తూ, శ్రీ పాటిల్, శ్రీ మొరార్జీ దేశాయ్ ఫాసిస్టు ధోరణులను పురికొల్పుతున్నట్లు ఆరోపించారు. ప్రధాన మంత్రి ఉద్దేశం అది అని తను అనుకోవటం లేదని, బహుశా 'ప్రావ్దా' వ్యాసంలో కూడా అలాంటి ఉద్దేశం లేకపోవచ్చునని శ్రీ పాటిల్ అన్నారు. కాని భారత కమ్యూనిస్టుపార్టీకి సంబంధించినంతవరకు వారు ఇది వాదునక్క ప్రభుత్వమని భావిస్తూ, మంత్రులమధ్య హెచ్చు తగ్గులు లేనిస్థితిని తాము కాపాడాలని ఉన్నదని, అలాంటి పరిస్థితికి భంగం వాటిల్లినదో చలనుస్థితిని పునరుద్ధరించాలని భావిస్తున్నట్లు శ్రీ పాటిల్ వివరించారు.

ఢిల్లీ, ఆగస్టు 20—పాకిస్తాన్ జాతీయ [illegible] అబ్దుల్ [illegible]ఖాన్ [illegible] వారు.

ఆంధ్ర గృహనిర్మాణ పథకాలు

మహారాష్ట్రమంత్రి ప్రశంస

హైదరాబాదు, ఆగస్టు 19— ఆంధ్రప్రదేశ్‌లోని గృహనిర్మాణ పథకాలు చాల చౌకగానూ, వాణ్యంగానూ వున్నందున, ఇతర రాష్ట్రాలవారు కూడా అనుసరించదగినవి వున్నవని మహారాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ జె. హెచ్. వెల్యుబెఖాన్ తెలియజేశారు.

హైదరాబాదులోని మురికి పేటల నివారణ, ఆ తర్వాత గృహనిర్మాణాల కార్యక్రమాలు వారు హెచ్చుగా అభినందించారు.

హైదరాబాదు ప్రాంతంలోని గృహ నిర్మాణ పథకాలన్నింటినీ శ్రీ తల్‌యు. రేఖాన్, రాష్ట్ర మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, రాష్ట్ర గృహనిర్మాణ మండలి అధ్యక్షుడు శ్రీ ఎం. ఎం. బేగ్ తదితరులు పరిశీలించారు.

రాబోవు రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రుల సమావేశం హైదరాబాదులో ఏర్పాటు చేస్తే ఇక్కడ వివిధ రాష్ట్రాల మంత్రులు ఈ నిర్మాణ కార్యక్రమాలను, పథకాలను పరిశీలించటానికి వీలు ఉంటుందని మహారాష్ట్ర మంత్రి ఒక సూచన చేశారు.

మహారాష్ట్ర గృహనిర్మాణ శాఖ కావాలని ఈ పథకాలను పరిశీలించి, మహారాష్ట్ర రాష్ట్రానికి అవసరమైన పథకాలను రూపొందించవలసిందిగా మంత్రి కోరారు. ఆ తరువాత వీరు బొంబాయికి వెళ్ళారు.

బ్రిటిష్ గయానాలో జాతి వైషమ్యాలు

మాకెంజీ ప్రాంతానికి బ్రిటిష్ సాయుధదళాల ప్రయాణం

జార్జిటౌన్, ఆగస్టు 20—ఇక్కడికి 60 మైళ్ళ దూరాన గల మాకెంజీ ప్రాంతంలో అల్పసంఖ్యాకులైన భారతీయులకు తగిన రక్షణ ఉండటంలేదనే వార్తలు ఇక్కడికి వచ్చి చేరగానే నిన్న బ్రిటిష్ సాయుధదళాలు అక్కడికివెళ్ళాయి.

ఇది ఇలా ఉండగా నీగ్రోలకూ భారతీయులకూ మధ్య ఘర్షణలు హెచ్చుపెరుగుతూన్నట్లు వివిధప్రాంతాలనుండి వార్తలు వచ్చి చేరుతున్నవి. నిన్న ఇక్కడికి 25 మైళ్ళ దూరాన గల వర్జీనియా గ్రామంలో తీవ్రవాదులు ఒక ఇంటికి నిప్పుపెట్టి కాల్చివేశారు.

ఆసియా-ఆఫ్రికా సౌహార్ద సంస్థ కార్యవర్గం

కైరో, ఆగస్టు 20—ఆసియా-ఆఫ్రికా సౌహార్ద్ర సంఘ కార్యాలయాల కార్యనిర్వాహక సంఘం సెప్టెంబరు 10న సైప్రస్‌లో సమావేశమవుతుందని నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ సమావేశంలో పాల్గొనే దేశాలలో భారత్, రష్యా, జపాన్, పాకిస్తాన్, సింహళ దేశాలు ఉంటాయి.

సామ్రాజ్యవాదన్ని ఎదిరించి పోరాడే ఆసియా ఆఫ్రికా ప్రజలకు మద్దతునివ్వడం, ప్రపంచ శాంతి, సౌహార్ద్రసంస్థ శాశ్వత కార్యాలయ ఖర్చులకు ధనాన్ని చేకూర్చడం అనే సమస్యలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

జిల్లా కేంద్ర కళాశాలల్లో సాయంకాలపు తరగతులు

మంత్రి శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 21—ప్రభుత్వ ఉద్యోగు లందరూ ఉన్నత విద్యను అభ్యసించటానికి వీలుగా జిల్లా కేంద్రాలలోని కళాశాలలో సాయంకాలపు తరగతులు ప్రారంభించనున్నామని రాష్ట్ర ప్రణాళికల మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలియజేశారు.

హైదరాబాదులోని వివేకవర్ధనీ కళాశాల సాయంకాలపు తరగతుల విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు కూడా సాయంకాలపు తరగతులను ఏర్పాటు చేయటానికి సమ్మతించారని మంత్రి అన్నారు. కళాశాలల్లో ఏర్పాటైన ప్రణాళికా సమితులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. జంట నగరాలలోని కళాశాల ప్రణాళికా సమితుల ప్రతినిధులతో కూడిన ఒక కేంద్ర సంఘం ఏర్పాటు కావలసిన అవసరం ఉన్నదని మంత్రి అన్నారు.

కళాశాల విద్యార్థులంతా విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలలో సమిష్టిగా కృషిచేయవలసి వున్నదని, గ్రామాలలో సహకారం పెంపొందటానికి ఏకగ్రీవ ఎన్నికలు జరిగే పంచాయతీలకు రూ. 10 వేలు ధనసహాయం చేయాలని ప్రభుత్వం తీర్మానించిందని మంత్రి అన్నారు.

కళాశాల ప్రిన్సిపాలు శ్రీ సత్యేశ్వర్ స్వాగతం చెప్పారు.

"క్రైస్టు అమంగ్ ది డాక్టర్స్"

400 ఏళ్లక్రితం పోయిన లియొనార్డొ చిత్రం లభ్యం

న్యూయార్క్, ఆగస్టు 18—ప్రసిద్ధ ఇటాలియన్ చిత్రకారుడు లియొనార్డో డావిన్సీ చిత్రించిన "క్రైస్ట్ అమంగ్ ది డాక్టర్సు" అన్న చిత్రం నాలుగు వందల సంవత్సరాల క్రితం పోయిందనుకొన్నది, తమకు దొరికినట్లు అమెరికన్ చిత్రకళా పోషకులు కొందరు చెప్తున్నారు. ఈ చిత్రం వెల ఇప్పుడు 2,500,000డాలర్లు ఉంటుందని నిర్ణయించారు. ఈ చిత్రాన్ని ఇచటి కళా ప్రదర్శనలలో ప్రదర్శిస్తున్నారు.

ఈ చిత్రంలో దాదాపు 65 స్థలాలలో వివరణల రచనా శిల్పంలో లియొనార్డో డావిన్సీ హస్త కౌశలం స్పష్టంగా తెలుస్తున్నదని చిత్రకళా రసజ్ఞులు అంటున్నారు.

క్రీ. శ. 1504 లో మాంటువా ప్రభ్విణి శ్రీమతి ఇజబెల్లా డీఎస్టే, ఈ చిత్ర రచనకు లియొనార్డో డావిన్సీని నియమించింది. చిత్రం ఇప్పటికి చెక్కుచెదరకుండా ఉన్నది.

దళమైన ఇటాలియన్ వాల్నట్ చెక్కపై రచించిఉన్న ఈ చిత్ర ఫలకం, ముప్పై నాల్గంబాతిక అంగుళాలు పొడవూ, 28 అంగుళాలు వెడల్పూ ఉన్నది. చిత్రంలో మధ్యలో ఏసు క్రీస్తూ, అటూ ఇటూ ఇద్దరు డాక్టర్ల బొమ్మ చిత్రించి ఉన్నది.

న్యాయశాఖను వేరుచేయాలి

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 21—ప్రజాస్వామ్య వ్యవస్థలో కార్యనిర్వాహకశాఖనుంచి న్యాయశాఖను వేరుచేస్తేనేగాని, ప్రభుత్వం క్రమబద్ధంగా పనిచేయదని దేశీయాంగశాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నారు. న్యాయశాఖను వేరుచేసే విధానం ఒక సిద్ధాంతంగా ప్రారంభమైనే వున్నా ఈ విషయంపై ఎటువంటి తేడా ప్రాయాలు లేవని, ప్రస్తుతం రాష్ట్రాలలో ఈ విధానం అమలు జరుపడం జరిగింటని గత రాష్ట్రాలలోకూడా త్వరగా అమలు జరుపబడుతున్నదని మంత్రి అన్నారు.

ఈ విధానం సంపూర్ణంగా అమలు జరుపటానికి కొంత కాలవ్యవధి కావాలని పూర్వం రాష్ట్రాల ముఖ్యమంత్రులు కోరగా, త్వరగా అమలు జరిగే నిమిత్తం కొన్ని స్థానిక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని వారన్నారు.

ఒకినావా వద్ద 64 శవాలు లభించాయి

టోకియో, ఆగస్టు 20— జపానువారి ఒకినావా దీవి సమీపంలో జరిగిన పడవ ప్రమాదంలో మరణించిన 64 మంది శవాలను అమెరికా, జపాన్‌దేశాలకు చెందిన గజఈతగాండ్రు బయటికి తీసుకొని వచ్చారు.

మొత్తం 271 మంది ప్రయాణీకులకుగాను 142 మందిని రక్షించడం జరిగింది. ఇంకా 66 మంది కనిపించడం లేదు.

పుత్తూరు సమితిలో పుస్తకాలులేని చదువు

నగరి, ఆగస్టు 21—"పుత్తూరు పంచాయతీ సమితిలో ప్రాథమిక పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు లేవు. పుస్తకాల కొరతపడినాగానీ సమితి ఉద్యోగులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియదు. ఉపాధ్యాయుల బదిలీలు అనవసరంగా చేస్తున్నారు. సమితి సభ్యుల పట్ల ఉద్యోగుల వైఖరి బాగాలేదు. [illegible] పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వటం లేదు. పాఠశాలలకు కావలసిన బల్లలు, కుర్చీలు సప్లయి చేయాలి" అని సమితి సభ్యుడు శ్రీ ఏ. వెంకటరంగయ్యశెట్టి తెలియజేస్తున్నారు. (మా. వి).

రాజధాని విశేషాలు

మా ప్రత్యేక ప్రతినిధి

స్వాతంత్ర్య దినోత్సవం.... దీక్షాకంకణం

భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించి 16 సంవత్సరాలైంది. ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం—అతి నిరాడంబరంగా జరుపుకొంది దేశం. ఆంధ్ర రాజధానిలో పతాకోత్సవాలుతప్ప పండుగలు లేవు....దీపాల తోరణాలు లేవు...దీర్ఘోపన్యాసాలు లేవు.

నగరంలో సైనిక విన్యాసం మామూలుగా జరిగింది. ముఖ్యమంత్రి పతాక వందనం స్వీకరించారు. రాత్రి రేడియోలో సందేశాన్నందచేశారు. దేశరక్షణకోసం ప్రతి పౌరుడూ దీక్షవహించాలని, దేశ సౌభాగ్యానికే ముప్పు వాటిల్లుతుందని సంశయించే తరుణంలో...ఇతర విషయాలను సరిదిద్దుకొనే స్వాస్థ్యం ఎక్కడనుంచి వస్తుంది?...

అయినా ప్రభుత్వం ఏ అభ్యుదయ కార్యక్రమాన్నీ ఆపలేదు. దేశ రక్షణకు ధనం అధికం కనుక, కొన్ని విషయాలు వాయిదా వెయ్యవలసి వస్తున్నది. అందుకేమీ చింతించవలసిన పనిలేదు. దేశాన్ని కాపాడుకొంటే—ఇతర పరిస్థితులు మెల్లగా చక్కబెట్టుకోవచ్చు. వెనుకటి తరం వారు....విదేశీయుల హస్తగతమైన దేశాన్ని పోరాడి తీసుకొని ఈ యుగంవారికి అందించారు. దాన్ని జాగ్రత్తగా కాపాడి ముందు యుగంవారికి అందించవలసిన బాధ్యత ఈ యుగంవారిపైన వుంది.

ఎర్రకోటలో స్వాతంత్ర్య దిన సందేశం అందచేస్తూ నెహ్రూజీ అన్నారు. "అమాయకులూ, సుందరరూపులూ అయిన బాలబాలికలు—ముందు యుగానికి చెందిన ఉత్తమ పౌరులుగా రూపొందాలి. వారికి మనం సకల సంపదలూ అందచెయ్యాలి" అని. 'అన్ని సంపదలలో ఉత్తమ ఉజ్జ్వల స్వరూపిణి అయిన స్వాతంత్ర్య భారతిని మనం కాపాడి భావి సంతతికి అందించాలి' అదే నేటి ప్రతి భారతీయుని కర్తవ్యం.....

ఈ యుద్ధ ప్రమాదాన్ని ఎదుర్కొనడం కోసం....అధిక పన్నులూ—పొదుపూ అవసరమైనాయి అని రాష్ట్రపతి తమ సందేశంలో వివరించారు. హర్షంతో పతాక నెగరవేసి, అభినందన లర్పించే సమయంలో సరిహద్దులో శత్రువు మోహరించాడు. తీరని దాహంతో గుటకలు వేస్తున్నాడు. మరి భారతీయులు శత్రువును, భారత భూభాగంమీద అడుగు పెట్టనీయకుండా భారత పతాక వంకచూడకుండా నెట్టివేయడానికి సిద్ధం కావాలి.

పూర్వం పెద్దలు వెలిగించిన సంస్కృతిక జ్యోతుల్నీ, వారు దేశ దేశాలా వెదజల్లిన ఖ్యాతుల్నీ తలచుకొని ముందడుగు వేయాలి. దేశం అన్నిటికన్న ముందు కోరుతోంది — ఐకమత్యాన్నీ, త్యాగాన్నీ, దీక్షనూ! ఈనాడు భారతీయుడు చేసిన శపథం....శత్రువుకు శాపంగా పరిణమించాలి.

ఈ స్వాతంత్ర్యదిన నీలిగగనంలో ఎటువిన్నా—'త్యాగం, త్యాగం' అనే వాక్యమే వినిపిస్తోంది. భారతమాత దీనవదనమే కనిపిస్తోంది. తల్లిని తలచి మనసును మలచుకోలేనివా రెవ్వరు? ఆ అనురాగాన్ని స్మరించి త్యాగానికి పూనుకోనివా రెవరు?.....భారత పతాక....భవ్యపతాక, దివ్య పతాక!!!

కాంగ్రెసు ప్రతిష్ఠకోసం...

మంత్రివర్గాలలోవున్న ప్రథమశ్రేణి నాయకులు, పదవులకు స్వస్తిచెప్పి—కాంగ్రెసు సంస్థను పటిష్ఠంచేసే కార్యక్రమంలో నిమగ్నులు కావడం ఉచితమే కాకుండా, అవసరమనే విషయాన్ని ఈనాటికి శ్రీ కామరాజ్ ద్వారా గుర్తించినందుకు ప్రజానీకం చాలా ఆనందిస్తున్నది!

సరిగా లెక్కవేసి చూస్తే...ఒకనాడు కాంగ్రెసు మహాసంస్థ, మహానాయకులు ప్రదర్శించిన త్యాగం, చేసిన సేవ....వాటికి ఉంకువగా సంపాదించుకొన్న పవిత్ర ఖ్యాతికి—ఈనాడు కాంగ్రెస్ సంస్థ నిలుపుకొన్న ఖ్యాతికి ఎంతో తేడా వుంది. నిజం చెప్పాలంటే...కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడాలనే తాపత్రయం ఏ కొద్దిమందిలో కూడా కనిపించడంలేదు. అన లనాటి కాంగ్రెసు సంస్థ గడించిన శక్తిని గుర్తించినవారు కూడా తక్కువే! చాలామంది కాంగ్రెసు గడించిన స్వాతంత్ర్యాన్ని, దానినుంచి ఉద్భవించిన పదవుల్నీ పంచుకోవడానికి ఏర్పడిన వారసులే అయ్యారు.

మంత్రి పదవి అసిధారావ్రతం...అధికారాన్ని సద్వినియోగం చెయ్యడం విషయంలో, అన్యాయాలు పరిపాలనలో చొరబడకుండా గుమ్మాలు కాచి వుండటం విషయంలో, ప్రజాభిప్రాయాల్ని అడిగి అడక్కుండా గ్రహించి, వాటిని అమలు జరిపే విషయంలో నిర్నిద్రావకాశంగా ప్రవర్తించడంలో.....అన్నిటినీ మించి పరిపాలకు అంటుకొనివుండే భోగభాగ్యాల విషయంలో నిర్లిప్తత వహించడంలో.....ఎంతో స్థిరచిత్తాన్నీ సద్బుద్ధినీ ప్రదర్శించవలసి వుంటుంది.

నిజానికి ఈనాడు భారతదేశంలో మంత్రుల సంఖ్య పంటలమీద పెరిగింది. పూర్వకాలంలో సర్వంసహాచక్రవర్తులవద్దనే ఒక్కమంత్రివుండేవాడు. ఆయన మాట శిలాశాసనంగా పాటించేవారు. ఈనాడు ఒక్క రాష్ట్రానికే ఇరవై మంది మంత్రులున్నారు. కొన్ని చోట్ల ఉపమంత్రులు......వీరందరూ ఇంచుమించు ముఖ్యమంత్రికి సామంతులు....సేవలో సంతులు నేసినా, స్వాతంత్ర్యంలో పంతులేదు....సామర్థ్యం మాట వదిలివేద్దాం....

కార్యక్రమం వడినా జరిగేందుకు గాను ఇంతమంది మంత్రులు అని చెప్తున్నారు. వదినా మాట అలా వుంచి...అలా కొన్ని శాఖలనే పనులు జరగడమే లేదనేది భారతదేశంలోని వివిధ రాష్ట్రాల వ్యవహారాల్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. దేశంలో అనేక విషవృక్షాలు పాతుకుపోయాయి. అవి జాతీయ జీవనాన్ని హీనపరుస్తున్నాయి. అవి కాంగ్రెసు ప్రతిష్ఠకు చీటి పట్టుతోంది. లంచగొండితనమనే వృక్షానికి ఇరుగొట్టడం మాట అలా వుంచి — ఆ వృక్షాన్ని కింక గాటు కూడా పెట్టలేదు.....అందుచేత ఆ లంచగొండితనం జాణగా, రాణిగా మారి సేవ్యంగా రాగాలావన చేస్తున్నది.....ప్రజాజీవనంలోని రాగాలను పోగొట్టుతోంది. 'కల్తీ వ్యాపారం' అనే దుష్టశక్తిని అరికట్టేటందుకు మాట అలా వుంచి తొక్కిపెట్టి అయినా పెట్టలేదు. ప్రజలు ఏమిట్టువులు కాని ఏమిట్టువులను భుజించి దుఃఖభాజను లవుతున్నారు. ఒక్క కల్తీ వ్యాపారిని పట్టి సిధుల్లో పెట్టి వూరేగించి ప్రజలకు ఉత్సవంగా రూపొందించలేదు. 'లంచగొండి' అనే మారుమొలక పటవృక్షమై చుట్టూ వేలకువేల ఊడలు దింపుకొంటుంటే—వాటిని ఉత్తరించడానికి కత్తెరనైనా సిద్ధంచేసుకోలేదు.

ఈ అన్నిటినీ తర్వాత సాధించవచ్చు—పోనీ ముందుగా, మంత్రివర్గాలలో కాంగ్రెసులో ఐకమత్య వాతావరణం సృష్టించాలనే ఆకాంక్ష కూడా మన నాయకులలో బయలుదేరలేదు. ఆసేతుశీతనగ పర్యంతం ప్రజానీకం ఏకకంఠంతో నిలబడిందని చెప్పుకొనే పరిస్థితి రావాలంటే ముందుగా పరిపాలకులు, నాయకులు ఆత్మశీలన చేసుకొని, ఐకమత్యాన్ని పురికొల్పుకొని ప్రజలకు ఆదర్శప్రాయంగా నిలవకలగాలి.

ప్రతి రాష్ట్రంలో కాంగ్రెసు వర్గాలలో చీలికలు....ఈ గీతను జిల్లాలకూ, పంచాయతీలకూ పల్లెలకూ గీసుకుపోవచ్చు. రాష్ట్రాలలో గీతలు చెరిగిపోతే తక్కినచోట్ల చెరిగిపోతాయి. రాష్ట్రంలో నాయకుల హృదయాలు ధర్మంమీద, న్యాయంమీద జరిగిపోతే ప్రజల హృదయాలు వాటంతట అవే ఒరిగిపోతాయి.

అలాటి ఉత్తమ స్థితి రావాలి ముందుగా నాయకులలో. అలాటి సంస్కృతి సందుకోకలిగిన తర్వాత వారు మంత్రి పదవులలోవున్నా, బయటవున్నా...వారి వెలుగు అంతటా ప్రసరిస్తూనే వుంటుంది. బహుశః కాంగ్రెసు నాయకులు కొందరు బైటికి రావడం అలాటి వాతావరణాన్ని కల్పించడానికై వుందాలి. ఇందులో కృత్యులయ్యేవరకూ — వీరు పదవుల జంజాటంలోనుంచి, వాటివల్ల ఏర్పడే బాధ్యతల్లోనుంచి బైట వుండటం జరుగుతుందేమో? ఏమైనా కాంగ్రెసును క్షాళనం చెయ్యడమనే దీక్ష దేశమాత కిరీటానికి రంగురాళ్ళు సంతరించడం వంటిదే అవుతుంది.

రాష్ట్రముఖ్యమంత్రి సమస్య

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పదవిలోనుంచి, కాంగ్రెసు పిలుపుపైన బైటికి వెళ్ళిపోతారనే వదంతి ఎక్కువగా నగరంలో వ్యాపించింది. ప్రతి పౌరుడూ, ఈ విషయం ఆలోచిస్తున్నాడు. కాంగ్రెసువాదుల సంగతి చెప్పనే అక్కర్లేదు. పోతే మంత్రివర్గంలో కూడా చాలా అలజడి బయలుదేరింది. రెడ్డిగారు వెళ్ళడం రాష్ట్రానికి మంచిది కాదని చాలామంది మంత్రులు ప్రకటన చేశారు. రెడ్డిగారి వంటి దిట్ట లేకపోతే రాష్ట్ర వ్యవహారాలు సక్రమంగా నడవవనే భయం మరికొందరు వెలిబుచ్చుతారు.

మంత్రివర్గంలో మార్పులు వస్తే — తమకు మంత్రిపదవులు లభిస్తాయని కొందరు ఉబలాట పడుతుంటే—తమ పదవు లేమవుతాయని సందేహించేవారు కూడా కొందరు లేకపోలేదు'' అంటున్నారు అభిజ్ఞులు.

సంజీవరెడ్డిగారు వెళ్ళడం సంభవిస్తే వారి స్థానే నిలవడానికి బ్రహ్మానందరెడ్డిగారే సమర్థులని కొందరు భావించడం జరిగింది. దానికి—ఎందరు అనుకూలురో తెలియదు. కాని సంజీవరెడ్డిగారి స్థానంలో బ్రహ్మానందరెడ్డిగారిని వుంచడం, మరి ఒక్కరి బ్రహ్మానందరెడ్డిగారి స్థానంలో వేయడం—ఇంతే జరిగే మార్పు అని కొందరంటున్నారు.

సంస్థ గౌరవం దృష్ట్యా సంజీవరెడ్డిగారు రాజీనామాకు సంసిద్ధత ప్రకటించారుగానీ—నెహ్రూజీ అంగీకరించరు. అలా చేయడంవల్ల రాష్ట్రంలో బలం తగ్గిపోతుంది. కనుక తప్పుకొమ్మనేవారిలో వీరుండరు' అని కొందరు కాంగ్రెసు పెద్దలు గట్టిగా చెపుతున్నారు.

ఏది ఏమైనా, కాంగ్రెసు వర్గాలలో, మంత్రివర్గంలో కొంత కలకల బయలుదేరింది. సంజీవరెడ్డిగారిని వదలకపోవడం జరిగితే —కొంత నయమనిపిస్తుంది. ఈ అస్థిర పరిస్థితుల్లో మార్పులు మరికొంత అస్థిరత్వాన్ని కల్పించకుండా వుంటాయి. అది కూడా రాష్ట్రానికి అవసరమే!

చిత్తూరు జిల్లాలో సబ్సిడీ బావులు

నగరి, ఆగస్టు 19—చిత్తూరుజిల్లా పరిషత్తుకు రాష్ట్ర ప్రభుత్వం 750 సబ్సిడీ బావులు కేటాయించినది.

ఈ బావులను ఈ క్రిందివిధంగా సమితులకు పంచడం జరిగింది. కుప్పం 35, రామకుప్పం 35, చౌడేపల్లి 35, పులిచెర్ల 35, సత్యవేడు 20, పిచ్చాటూరు 20, చంద్రగిరి 20, కాళహస్తి 20, తొట్టంబేడు 20, పుత్తూరు 20, కార్వేటినగరం 25, నగరి 25, చిత్తూరు 25, గంగాధరనెల్లూరు 30, పెనుమూరు 25, పలమనేరు 35, [illegible] 35, బంగారుపాళ్యం 35, పుంగనూరు 45, మదనపల్లి 35, తంబళ్లపల్లి 45, కొత్తకోట 35, వాయల్పాడు 30, కలికిరి 35, చిన్నగొట్టిగల్లు 30.

ఈ బావులకు రెండువేల రూపాయల చొప్పున ఇస్తారు. ఈ మొత్తాలన్నీ రైతులు సులభంగా బావులు త్రవ్వకొనేటందుకు ప్రభుత్వం ఇస్తున్నది. (మా. వి)

అనంతపురం పట్టణ వినిమయ సంఘం ఏర్పాటు

అనంతపురం, ఆగస్టు 20— అనంతపురం పట్టణ వినిమయ సహకార సంఘాన్ని రు. 1,200,00 వాటా ధనంతో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ వి. హనుమంతరావు రిజిష్టరు చేశారు. ప్రజలకు అవసరమైన అన్నిరకాల సరకులు ఈ సంఘాల ద్వారా చౌకగా సప్లయి చేయబడుతుంది.

ఈ సంస్థ ప్రోత్సాహకరంగా జిల్లా పరిషత్తు వైస్ అధ్యక్షుడు శ్రీ ఎ. చిదంబరరెడ్డి నియుక్తులైనారు. ఈ సంస్థలో పలువురు వాటాదార్లు గానేరి వినిమయ సంఘాన్ని బలపరచాలని వా రన్నారు. ఈ సహకార గిడ్డంగులు అక్టోబర్ 2 నుంచి పనిచేస్తుంది. ఈ సంఘ ఆధ్వర్యంలోని ప్రాంతీయ కుటుంబాల వారందరికీ కనీసం చౌకదుకాణాల నైనా ఏర్పాటు చేయాలని తీవ్రంగా కృషి చేయటం జరుగుతున్నది. (మా. వి.)

మాణిక్య వీణ

"మనవారు వ్రాసే జీవిత చరిత్రలు మరీ చప్పగా వుంటున్నవి....

"ప్రతివారిని మరీ మానవాతీతులనుగా చిత్రించడం మనవారి అలవాటు.."

ఆ మాటలు ప్రధాని నెహ్రూ అన్నవి.

అందులో సత్యం చాలా ఉన్న దనడంలో సందేహం లేదు.

ఏవో కాల్పనిక జగత్తులను సృష్టించడం వేరు.

ఎవరో ఏ సుదూర లోకాలలోనో ఉన్నవారిని ఊహించి వ్రాయడం వేరు.

ఏ కాలంనాటి వారికో ఆ ఉన్న ఏ ఇంత సాక్ష్యాన్నో పరిగ్రహించి, తమ భావనతో రూపు రేఖలు కల్పించి, వారి చరిత్రలు వ్రాయడం వేరు.

అలాకాక మొనమొన్నటివారిని గూర్చి వ్రాయడం అంత సులభం కాదు.

కాస్త ముందూ వెనకగా మన జాతీయ జీవనంలో భాగస్వాములై, మన వర్తమాన చరిత్రలో కలగలిసిపోయినవారిని రూపు కట్టించడం అంత సులువు కాదు.

వారి జీవితాన్ని కొద్దో గొప్పో కష్టణ్ణంగా తెలిసినవారుంటారు.

కనీసం వివరంగా వారి కార్య సరళిని చదువుకున్నవాళ్లూ ఉంటారు మరి!

* * * *

గొప్పవారందరూ ఇలా ఉండాలని నియమ నిబంధన లేవేవీ.

ఒకప్పటిలా ధీరోదాత్తుడు, ధీరోద్ధతుడు, ధీర లలితుడు, ధీర శాంతుడు అనుకొని, వారి కాయా లక్షణాలను నిశ్చయించుకొని, వాటికి అనువుగా సంఘటనలు కల్పించి వర్తమాన చరిత్రకు చెందిన వ్యక్తులను వివరింప వీలులేదు.

అలా అంటగా దిమ్మలను తయారుచేసుకొని, అందులో పోతపోసిన విగ్రహాల లాగా అందులో విభిన్న లక్షణాలు గోచరింపగా, వానికోసం మినహాయింపులూ, సంజాయిషీలూ తయారవుతూ ఉంటాయే!

మరి అలాకాక, ఖచ్చితంగా ఒకరిని గూర్చి అలా ఏ అభ్యాసం లేకుండా పోతపోయడం అంత సుకరమా మరి!

ఒక్కొక్క మనిషి దొక వ్యక్తిత్వం.

ఒక్కొక్క రూపూ, ఒక్కొక్క గొంతూ, ఒక్కొక్క నడక తీరూ ఎలా మనిషి మనిషికి విభిన్నంగా, విభిన్నంగా కానవస్తుందో, అలాగే వారి వ్యక్తిత్వం కూడా.

వారి బాహ్యరూపం ఎంత విలక్షణమైనదో, వారి అంతర ప్రపంచమూ అంత విలక్షణమూ అయిఉంటుంది.

* * * *

అందులోనూ అన్నిటా అతను దేవుడే అయి ఉండాలని ఎక్కడా లేదు.

అయినా మనం ఒకరి చరిత్రను వ్రాస్తుంటే వారలా అన్నిటా దివ్యులని చిత్రించాలన్న ఆశ లోలోపలనే అవకాశం ఉంది.

దాని కేమాత్రం తావిచ్చినా అతను అతనుగా కాక మరొక కల్పిత పురుషుడే ఐపుతాడు.

మరి మన కింకొక అలవాటు కూడా ఇలాంటి వానికి ఆటంకంగా అనాదిగా వస్తున్న దున్నది.

అదేమిటంటే, అన్నిటినీ అతిశయోక్తిగా చెప్పడం.

పెళ్ళియితే ఆకాశమంత పందిరి, భూమంత అరుగూ వేయాలి.

వజ్రాల కలంపులు, ముత్యాల ముగ్గులూ వేయాలి.

ఇదిలాగే కామన్నా మరో మాటలలో నడుస్తూనే ఉన్నది.

పోనీ అంత కొట్టవచ్చినట్టు కన్పడ అని బోధపడేట్టు వ్రాసినా ఒదొక తరహా.

అలా కాకుండా పోయినప్పుడు అలాగే ఆ అతిశయోక్తి లక్షణాలేమో ఉంటూనే ఉంటున్నవి.

ఒక మనిషి సత్యహరిశ్చంద్రుడూ, రాముని వంటి ఏకపత్నీవ్రతుడూ, బుద్ధుని వంటి మహాజ్ఞానీ, బృహస్పతి వంటి పండితుడూ, తుంబురు వంటి గాయకుడూ అయివుండాలని ఎక్కడున్నది?

అయినా అలా ఉండలేమో అనుకునేసరికి అపూర్వ పురుషు డొకడు తయారవుతాడు.

* * * *

ఏ రామాయణంలోని నాయకునో ఎప్పుడో వాల్మీకి సహజంగా చిత్రించాలని అప్పటి దృష్టిలో ఆ పరిస్థితులలో వ్రాశాడా?—

మరి ఆ రాముని కేవో అవగుణాలు సంక్రమించాయని తర్వాతివారు వానిని సర్దుతూ వ్రాయడానికి ఉపక్రమించారు చూచారా?

అసలు దుష్యంతుడు అందరు మహారాజుల్లా జనానాలోకి ఎవరినో తోలుకొనడంవినా మరుక్షణమే మరచిపోవడం ఏమంత బాగుని కాళిదాసంతటి వాడే అభిజ్ఞానమనే కటి సృష్టించలేదా?

అయినా ఉంగరం తాను వలచి, వలపించి, ఏలుకొన్న అంగనకంటే బాగా గుర్తుసుమా అనే అనుకోవాలి కదా ఆ మహారాజుకు?

అలాగే ఇప్పటివారూ జీవిత చరిత్రలలో వాస్తవాంశాలకంటె, కాస్త గొప్పదనం ఎక్కువ కనబడాలనో, తక్కువ దనం—[illegible] తక్కువ కనబడాలనో ప్రయత్నిస్తే మరి సత్యసవాని చరిత్ర ఎలా సాధ్యం?

* * * *

ఇప్పుడు అలావుంచి, అదీ ఒక శిల్ప కళ.

అందులో అంద రూ ఆరితేరినవారే కారేమో.

ఏ "చికురాల్" లాంటి జీవన కథనమో చదువుతుంటే కలిగే అనుభూతి అన్నిజీవిత చరిత్రలు చదివినప్పుడూ కలుగుతుందా?

కథ వ్రాయగల వారందరూ జీవిత కథ వ్రాయగలరా?

చిత్రకారులలాగే నాలుగు రేఖలతో, మూడు ముఖ్యమైన ముక్కలతో ఒకానొకని రూపం ప్రస్ఫుటమయ్యేలా చేయగలిగే పాటవం అందరికీ రాదు.

అంటు ఆవుసరమైన వివరాలూ, ప్రతిదానికీ లేదీలూ, అన్నిటికీ [illegible] ఇలాంటి వాటితో పెంచివేయటంవల్లనే అసలు ఎవరిని గూర్చి వ్రాస్తున్నారో వారి రూపు మన ఎదుట గోచరించదు.

వాటన్నిటికీ అతీతమైన అసలు వాని వ్యక్తిత్వం ఆ గ్రాహింపగా పాటవ మొకటి ఉంటుంది. అది ఉంటే వ్రాసినవాని జీవిత చిత్రం చూపగలుగుతుంది. లేకపోతే లేదే.

—విశ్వం.

సిరియా-ఇజ్రేల్ సరిహద్దున సంఘర్షణ

సిరియా దురాక్రమణపై భద్రతా సంఘానికి ఇజ్రేల్ ఫిర్యాదు

జెరూసలేం, ఆగస్టు 21— "సిరియా దురాక్రమణ" విషయం ఆలోచించేందుకు సమితి భద్రతాసంఘం వెంటనే సమావేశం కావాలని కోరుతూ నిన్నరాత్రి ఇజ్రేల్ మంత్రి మండలి అత్యవసర సమావేశంలో నిన్న సమితికి ఫిర్యాదు చేయ నిర్ణయించింది.

సిరియా—ఇజ్రేల్ సరిహద్దున వరుసగా సంఘర్షణలు జరుగుతూ వచ్చాయనీ, మొన్న రాత్రి ఇద్దరు ఇజ్రేల్ యువకులను సిరియన్‌లు దొంగచాటుగా పైనబడి చంపారనీ, వచ్చిన వార్తలపై, ఇజ్రేలు మంత్రిమండలి నిన్న రాత్రి అత్యవసరంగా సమావేశమై పై నిర్ణయం చేసింది.

సిరియన్ సైనికదళం ఒకటి మొన్నరాత్రి ఇజ్రేల్ భూభాగంలో ప్రవేశించి, ఒక ట్రాక్టరులో వెళ్తున్న ముగ్గురు యువకులపై కాల్పులు జరిపారనీ, వారిలో ఇద్దరు 19 సంవత్సరాల యువకులు చనిపోయారనీ, సిరియన్ సైనికోద్యోగులొకరు తెలిపారు.

ఉభయదేశాల సరిహద్దున దిర్బరా ప్రాంతంలో, 15 ఇజ్రేల్ సాయుధ సైనిక శకటాలు నిన్న ఉదయం స్థావరాలు ఏర్పరుచుకొనిసిరియన్ గస్తీ స్థావరాంపై కాల్పులు జరిగాయని, ఈ సిరియన్ సైనికోద్యోగి తెలిపారు. సిరియన్ సైన్యాలలో నష్టాలు జరిగినట్లు తెలియలేదనీ, బహుశా శత్రువుకే నష్టాలు వాటిల్లి ఉండవచ్చునని సిరియన్ సైనికోద్యోగి తెలిపారు.

సిరియా—ఇజ్రేలు మిశ్రమ సంధి సంఘానికి ఇజ్రేలు ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. సమితి పరిశీలకులు దర్యాప్తు ప్రారంభించారు.

విమాన యుద్ధం

నిన్న గలిలీ సముద్ర ప్రాంతంలో ఇజ్రేలు భూభాగంలోని సిరియన్ మిగ్ 17 జెట్ విమానాలతో ఇజ్రేల్‌మిస్టేర్ జెట్ యుద్ధ విమానాలకు ఆకాశంలో జరిగిన యుద్ధంలో ఆధీనం ఒక సిరియన్ మిగ్ విమానం కూలిపోయి ఉంటుందని జెరూసలేం ఇజ్రేలు విభాగంలోని సైనికోద్యోగులొకరు తెలిపారు. ఒక సిరియన్ విమానం దెబ్బతిని కూలి క్రిందిపడి పోతుండగా తాము చూచామనీ, తక్కిన సిరియన్ విమానాలు పారిపోయాయని, ఇజ్రేలు విమానాలు క్షేమంగా తమ స్థావరాలు చేరుకున్నావని ఇజ్రేలు సైనికోద్యోగులు తెలిపారు.

హుతీహోయలో ఉభయ సైన్యాలకు మధ్య ఎదురుగా నిన్న రాత్రి పరస్పర సంఘర్షణ జరుగుతూనే ఉన్నట్లు జెరూసలేంలోని సమితి ఉద్యోగి ఒకరు వెల్లడించారు.

సంఘర్షణలలో రైఫిళ్ళు మర తుపాకులు వాడిన దైనయే ఎక్కువ కనిపించిందనీ, అయితే ఫిరంగి ప్రేలుళ్ళు కూడా కొన్ని వినిపించినవని సమితి ఉద్యోగి తెలిపారు.

సమితి ఉద్యోగులు, ఉభయుల మధ్య కాల్పులు విరమింపజేయాలని రెండుసార్లు ప్రయత్నించి విఫలులయి తిరిగి మూడవసారి కొంత కృతకృత్యులయారట.

ఇజ్రేలు విదేశాంగ డైరెక్టరు జనరల్ డా. హయాంయాహిల్ "సరిహద్దు పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నదనీ, నిజంగా శాంతికి భంగకరంకాగల ప్రమాదం ఉన్నదనీ" అన్నారు. "ఇజ్రేలు ప్రభుత్వం వారాలు, నెలల తరబడి ఇజ్రేలు ప్రజలకు ప్రాణాపాయకరంగా సిరియా ఎన్నిసార్లు రెచ్చగొట్టినా సహనంతో ఊర్కొంటూవచ్చింది. విపరీత ఫలితాలను తప్పించాలంటే సమితి వెంటనే చర్య తీసుకోవటం అత్యవసరం" అని డా. హయాంయాహిల్ అన్నారు.

సిరియా సైనికోద్యోగి కథనం

ఆకాశంలో విమాన యుద్ధాన్ని గురించి డమాస్కస్‌లో ఒక సిరియన్ సైనికోద్యోగి వివరిస్తూ, నాలుగు ఇజ్రేల్ 'మైస్టేర్' యుద్ధ విమానాలు సిరియా సరిహద్దు దాటగా, సిరియా యుద్ధ విమానాలు వాటిని ఆకాశంలో ఎదుర్కొగా కొద్ది నిమిషాలపాటు తీవ్రమైన యుద్ధ జరిగిందనీ, శత్రు విమానం ఒకటి దెబ్బతిని పాలస్తీనాలో సరిహద్దుకు నాలుగు మైళ్ళ అవతల కూలిపోయి కాలిపోయినదనీ, తక్కిన శత్రువు విమానాలు పాలస్తీనాలోకి పారిపోయాయనీ, తమ విమానాలు మాత్రం క్షేమంగా స్వస్థానాలకు తిరిగి వచ్చాయని చెప్పారు.

సిరియాకు సౌదీ అరేబియా వత్తాసు

సిరియాపై ప్రత్యక్షమైన దురాక్రమణ ఎవరివల్ల జరిగినా, సౌదీ అరేబియా సిరియాకు అండగా నిలుస్తుందని మెక్కా రేడియోలో నిన్న రాత్రి సౌదీ అరేబియా విదేశాంగ శాఖ ఉపకార్యదర్శి ప్రకటించారు.

సిరియా సరిహద్దున ఇజ్రేల్ సైన్యాలు సమీకరించటం అనుమాన కారణంగా ఉందనీ, పరిస్థితులు చాలా ఉద్రిక్తంగా తయారైనవనీ గత శనివారం సిరియా సమితికి, అగ్రరాజ్యాలకు ఫిర్యాదు చేసింది.

సమితి కార్యదర్శికి విన్నపం అందింపు

సమితి, ఆగస్టు 21— "తన సరిహద్దున సిరియా దురాక్రమణ జరుపుతున్నదనీ అలా చేస్తూ ఈ విషయం భద్రతా సంఘం వెంటనే సమావేశమై చర్చించవలసిందనీ" ఇజ్రేల్ ప్రభుత్వ విన్నపాన్ని నిన్న మధ్యాహ్నం సమితిలో ఇజ్రేల్ ఉపప్రతినిధి (సమితి నివాసి) సమితి కార్యదర్శి జనరల్ యూథాంట్‌కు అందజేశారు.

క్రితం రోజు రాత్రి ఇద్దరు ఇజ్రేల్ యువకులను సిరియన్ సైనికులు దొంగచాటుగా చంపటంతో సిరియాతో సరిహద్దున కొత్తగా మరింత ప్రమాద పరిస్థితి ఏర్పడిందని, అంతకుముందుకూడా సిరియన్ సైన్యాలు నిత్యం సంధి రేఖాతిక్రమించి ఇజ్రేల్ గ్రామాలపై కాల్పులు సాగిస్తూ వచ్చారని తెలిపారు. ముష్కరచర్యతో సిరియా ఇజ్రేల్ ప్రజల శాంతి జీవితం దానికి భంగపరచాలన్న దురుద్దేశంతో ఉన్నట్లు విదితమైనదని అన్నారు.

ఇజ్రేల్ చూపిస్తూ వచ్చిన సహనానికి సిరియానుండి ప్రతిఫలం ఏదీ రాలేదనీ, ఈ విషయం వెంటనే భద్రతా సంఘం చర్చించాలని ఇజ్రేల్ సమితికి అందించిన విన్నపంలో తెలిపారు.

భారత, దక్షిణ అరేబియా వాణిజ్య సంబంధాలు

ఇస్లాం యుగానికి పూర్వమే అభివృద్ధి చెందినట్లు వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 20—భారత, దక్షిణ అరేబియాల మధ్య వాణిజ్యం, నావికాయానం, ఇతర సంబంధాలు ఇస్లాం యుగానికి పూర్వం నుంచి అభివృద్ధి చెందినవని లండన్ విశ్వవిద్యాలయంలోని ప్రాచీన ఆఫ్రికన్ భాషల అరబ్బీ ఆచార్యుడు డాక్టర్ బి. వి. సార్జంట్ అన్నారు.

ఆ కాలంలో మందులు, ఔషధాలు, నవుళి సరుకులు, నాట్యశాలలు హెచ్చుగా భారతదేశంనుంచి అరబ్బీదేశానికి ఎగుమతి అవుతూ ఉండేవని, అరబ్బీ దేశంనుంచి గుర్రాలు హెచ్చుగా భారతదేశానికి దిగుమతి అవుతూ వుండేవని వా రన్నారు.

భారత, అరబ్బీ దేశాలలోని కొంతజాతి వారి మధ్య ఎలాంటి తేడాలు లేవనీ, వారిరువురి భౌతిక స్వరూపాలు, జీవితవిధానాలు ఒకటిగానే వుండేవనీ, భారతీయ ప్రాచీన పదాలు (మన్సూన్, వర్షాకాలం, (సమాన్) సామానులు, ఇదితర పదాలు ప్రాచీన అరబ్బీ భాషలో కన్పిస్తున్నందున ఉభయ దేశాల మధ్య ప్రాచీన సంబంధాలు హెచ్చుగా వుండేవని వా రన్నారు.

పోర్చుగీసువారు భారతదేశంపై దండయాత్రలు చేసినపుడు భారతీయ హిందూ రాజులు, అరబ్బీ రాజులు కలిసికట్టుగా పోర్చుగీసు వారిని ఎదుర్కొన్నారనీ, మధ్యయుగంలో ఈ ఉభయ దేశాలు బ్యాంకింగు, ఇతర వ్యాపారాలలో ప్రపంచం మొత్తంపైన పెద్దగా పేరుగన్నవనీ, వెస్ట్ఇండీస్, తూర్పు దక్షిణాఫ్రికా, యూరోపు దేశాల వారితో వ్యాపార రంగంలో పై రెండు దేశాలు పూర్వమే హెచ్చు ప్రతిభ సంపాదించగలిగినవనీ డాక్టర్ సార్జంట్ తెలియజేశారు.

దక్షిణ అరేబియా, జావా, బర్మాదేశాల వ్యాపారం అంతా భారతదేశం ప్రాబల్యంతోనే సాగిస్తూ, భారతదేశం మీదుగానే సాగుతూ వుండేవనీ వా రన్నారు.

ఈ సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ అరబ్బీ శాస్త్రాచార్యుడు డాక్టర్ అబ్దుల్‌ముయీద్ ఖాన్ అధ్యక్షత వహించారు.

చిత్తూరు జిల్లా పరిషత్ బహుళార్థ సాధక పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవంనాడు "నేరస్థుడెవడు?" అనే నాటకం ప్రదర్శించారు. ఎడమనుంచి; ఎస్. కె. వెంకటరమణ, జె. వీరాస్వామి, సి. ఎస్. పురుషోత్తం, కె. రామదాసు, కె. కోదండనాయుడు, కె. నరసింహులు, ఇ. ఎం. వి. ఎస్. సుబ్రహ్మణ్యం

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాలు

కూడదని రాజ్యసభలో విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 20—వివియన్‌బోస్ సంఘ నివేదికపై నిన్న రాజ్యసభలో చర్చ సందర్భంగా రాజకీయ పార్టీలు కంపెనీల నుండి విరాళాలు స్వీకరించే ఆచారానికి స్వస్తి చెప్పాలని ప్రతిపక్ష సభ్యులు ఇద్దరు—శ్రీ ఎ. డి. మణి (స్వతంత్రుడు) శ్రీ లోకనాథ్ మిశ్రా (స్వతంత్ర పార్టీ) కోరారు.

అవినీతి నిర్మూలనకు ఈ చర్యతో ప్రారంభం కావాలని వారు అన్నారు.

చెడు పద్ధతులు అనుసరించే వ్యాపారులు పారిశ్రామికులు అందరిపై కఠిన చర్య తీసుకోవాలని అన్ని పార్టీల సభ్యులు కోరారు.

నేటి మిశ్రమ ఆర్థిక వ్యవస్థ బదులు పూర్తిగా సోషలిస్టు రాజ్యం ఏర్పడనిది దురాచారాలు తొలగిపోవని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శీలభద్రయాజీ అన్నారు.

శ్రీ ఘోష్ (కమ్యూనిస్టు) మాట్లాడుతూ ప్రభుత్వం గొప్పవారికులకు సహాయం చేస్తున్నదని ఆరోపించారు.

కంపెనీ వ్యవహారాలపై నిఘాకోసం శాశ్వత సంఘం ఒకటి నియమించాలని కోరారు.

జాతీయం చేసిన ఆడిట్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని శ్రీ కందూభాయ్ చేసిన సూచనను శ్రీ పి. యస్. నస్కర్ (కాంగ్రెస్) బలపరిచారు. ఆడిటర్‌ను జాతీయం చేసేనందువలన, అప్పుడే ఆడిటర్లపై అంక్షల విధింపుకు ఏర్పాటు ఉండాలని శ్రీ ఎ. డి. మణి సూచించారు.

పుత్తూరు సమితిలో పన్నులు పూర్తిగా వసూలు

నగరి, ఆగస్టు 19—పన్నులు పూర్తిగా వసూలుచేయడంలో చిత్తూరు జిల్లాలో పుత్తూరు పంచాయతీ ముందడుగు వేసిందని జిల్లా పంచాయతీ అధికారి శ్రీ డి. సుబ్బారెడ్డి పుత్తూరు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు.

శ్రీ సుబ్బారెడ్డి ఇంకా యిలా అన్నారు:—పంచాయతీలలో పన్నుల వసూళ్లలో అధ్యక్షులు ప్రత్యేకశ్రద్ధపూని గ్రామ అభివృద్ధి కార్యకలాపాలకు పూనుకోవాలి. పంచాయతీ రాజ్యంలో పంచాయతీల బాధ్యత ఎక్కువ.

ఈ సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ పి. భక్తవత్సలం నాయుడు అధ్యక్షత వహించారు. (మ.వి.)

రాష్ట్ర కాంగ్రెసువాదుల రాజీవ్యవహారం

అయోమయంగా ఉన్నది

హైదరాబాదు, ఆగస్టు 21— రాష్ట్ర కాంగ్రెసు తగాదాలకు సంబంధించిన రాజీ తాలూకు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ చర్యలను గురించి ఇంతవరకూ కేంద్ర కాంగ్రెసునుంచి ఏలాటి వర్తమానం రాలేదని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి ఒక రన్నారు.

ఉభయ వర్గాలమధ్య రాజీ కుదిర్చేందుకు శ్రీ చవన్ ఇంతవరకూ ఏలాటి చర్యలు తీసుకొనలేదనీ ఈరాజీ కార్యక్రమానికి సమ్మతించినందుకు శ్రీ చవన్‌కు కృతజ్ఞత తెలియచేస్తూ, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జగన్నాథరావు చందర్కీ వ్రాసిన ఒక లేఖ ప్రతిమాత్రం రాష్ట్ర కాంగ్రెసుకు కేంద్రం పంపిందనీ వారన్నారు.

కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వంపై శ్రీ బన్సీలాల్ తీర్పును గురించి ఇంతవరకూ ఏలాటి నిర్ణయాలు జరుగలేదనీ, ఎన్నికలుపూర్తిగా వాయిదా పడినందున శ్రీ బన్సీలాల్ తీర్పు వ్యవహారం చాల వెనుకబడిపోయిందనీ వారన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల వ్యవహారాన్ని గురించి ఆగస్టు 23న జరుగనున్న కేంద్ర కాంగ్రెసు కార్యవర్గం తర్వాత అంతిమ నిర్ణయాలు జరుగగలవనీ, ఆ తర్వాత రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం కూడా ఉన్నత సమావేశం జరుగగలదనీ, ఈ సందర్భంలో శ్రీ చవన్ హైదరాబాదుకు వచ్చి, ఉభయవర్గాలవారినీ కలుసుకోవచ్చుననీ వారన్నారు. (వా. వి.)

భూగర్భంలో ఆరురోజులు

పెన్సిల్వేనియాలో ముగ్గురు గని కార్మికుల అనుభవం

హిజ్లటన్, పెన్సిల్వేనియా, ఆగస్టు 20—గత మంగళవారం నాడు ఇక్కడ ఒక బొగ్గు గనిలో ఒక పెద్దరాయి విరిగిపడ్డ ఫలితంగాలోన చిక్కుపడిన ముగ్గురు కార్మికులు భూగర్భంలో క్షేమంగా ఆరోగ్యంగా ఉన్నట్లు వారికోసం వెదికేవారు మొన్నరాత్రి కనుగొన్నారు. అయితే లోన చిక్కుపడిన వారిని ఇంకా బయటికి తీయడానికి వీలుకలుగలేదనీ, వారిని బయటికి తీయడానికై రంధ్రాన్ని ఇంకా పెద్దదిగా చేయవలసి ఉన్నదని నిన్న ఇక్కడ తెలిసింది.

40 అడుగుల లోతున చిక్కుపడిన ఈ ముగ్గురు కార్మికుల కోసం అన్వేషకులు కష్టపడి మొన్న రాత్రివేళకు రెండు రంధ్రాలను భూమిపై నుండి గనిలోపలి భాగంలోనికి కొట్టగలిగారు. ఆటుపిమ్మట ఆ రంధ్రాలలోనుండి గట్టిగా కేకలు వేశారు.

అప్పుడు గనిలో చిక్కుపడి ఉన్న ముగ్గురూ "ఎవరు మీరూ?" అని సమాధానమిచ్చారు.

అంతట విద్యుచ్ఛక్తి అవసరం లేకుండా పని చేసే ఒక టెలిఫోన్‌యంత్రాన్ని రంధ్రం గుండా లోనికి దింపారు. లోని చిక్కుపడిఉన్న కార్మికులు దాని ద్వారా సంతోషంతో సంభాషిస్తూ, తాము బాగా ఆరోగ్యంగా ఉన్నామని తెలియజేశారు.

దాల్మియా-జైన్ కంపెనీలపై నేరారోపణలకు అవకాశం

రాజ్యసభలో శ్రీ కానుంగో వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 21— వివియన్‌బోస్ సంఘ నివేదిక ఆధారంగా కొన్ని దాల్మియా-జైన్ కంపెనీలకు సంబంధించిన 10 కేసులలో జయప్రదంగా నేరారోపణలు చేసేందుకు అవకాశాలు కలవని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ నిత్యానంద కానుంగో నిన్న రాజ్యసభలో చెప్పారు.

వివియన్ బోస్ సంఘ నివేదికపై చర్చకు శ్రీ కానుంగో సమాధానమిస్తూ, ప్రభుత్వ న్యాయశాస్త్ర ఉద్యోగులు నివేదికను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత అలాంటి నిర్ణయానికి వచ్చినట్లు పేర్కొన్నారు.

ఆ 10 కేసులను గురించి ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నట్లు మంత్రి ప్రకటించారు.

దురదృష్టవశాత్తు దర్యాప్తు చేసే ఉద్యోగులు అనేక పత్రాలను—దాదాపు 4000—పరిశీలించవలసి ఉన్నది. వాటిలో అనేక అసలు ప్రతులను ధ్వంసం చేయడం మూలాన అవి లభించడం లేదు. అనుబంధ సాక్ష్యం ఎంతవరకు లభించేది జాగ్రత్తగా పరిశీలించవలసి ఉన్నది. దర్యాప్తు పూర్తిచేసి, నేరారోపణకు ఉపక్రమించడానికి కొంతకాలం పట్టుతుంది. తగినంత సాక్ష్యం కొరవడుతుందని తను భావించడం లేదని శ్రీ కానుంగో ప్రకటించారు.

ఈ విషయమై సభ్యులు వెల్లడించిన ఆగ్రహావేశ భావాలను తను అర్థం చేసుకోగలనని అన్నారు. ఆ కంపెనీల చర్యలకు తను వ్యక్తిగతంగా భయభ్రాంతుడైనట్లు చెప్పారు. అవసరమైన చర్య తీసుకోడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. కాని చట్టబద్ధమైన పద్ధతి అనుసరించాలి.

బోస్ సంఘ సిఫారసులతోబాటు, కంపెనీల చట్టం అమలులో ప్రభుత్వం గమనించిన మరి కొన్ని అంశాలను చేర్చే నిమిత్తం కంపెనీల చట్టానికి త్వరలో సవరణ బిల్లు ప్రవేశపెట్టబడుతుందని శ్రీ కానుంగో చెప్పారు.

ఆ కంపెనీల చర్యలపై ప్రభుత్వం ఇప్పుడు అదనంగా నిఘా ఉంచినట్లు కూడా వెల్లడించారు.

బోస్ సంఘ నియామకానికి పూర్వం ప్రభుత్వం జాగరూకత వహించి, అప్పట్లో సముచితమైనవని భావించిన చర్యలు తీసుకుంటుండినట్లు వివరించారు. కంపెనీ చట్టాన్ని సవరించడం జరిగింది. బోస్ సంఘం తన నివేదికను సమర్పించినమీదట, దానిలో వెల్లడించిన కొన్ని విషయాలపై ప్రభుత్వం సహజంగా న్యాయశాస్త్రజ్ఞుల అభిప్రాయం తీసుకోదలచింది. నివేదికలో వెల్లడించిన నేరాలు కంపెనీల చట్టం క్రింద నేరాలు కావు. నేరాల చట్టంక్రింద అవి నేరాలు. వాటితో జోక్యం కలిగినవారిపై నేరారోపణకు మార్గం ఏమి టనేది ప్రభుత్వం ముందున్న సమస్య. ప్రభుత్వం ఇష్టాయిష్టాల పాలు చేసే నేరారోపణలు ప్రారంభించరాదు. సహేతుకంగా అంగీకారయోగ్యమైన సాక్ష్యంతో న్యాయస్థానానికి నివేదించాలి. ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్న పని అదేనని పేర్కొన్నారు.

కాంగ్రెస్ సభ్యుడి మాటలకు ఆక్షేపణ

నివేదికపై చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అర్జున్ అరోరా, అటార్నీ—జనరల్‌కు ఉద్దేశాలు అంటగట్టినందుకు శ్రీ కానుంగో ఆక్షేపించారు. అటార్నీ—జనరల్ ప్రభుత్వోద్యోగి కాదు—రాజ్యాంగ చట్టంక్రింది ఉద్యోగి ఆయన. ఆయనకు తను క్షమాపణ ప్రకటిస్తున్నట్లు చెప్పారు.

ఆడిటర్ వృత్తిని జాతీయం చేయాలనే సూచనతో శ్రీ కానుంగో అంగీకరించలేదు.

ప్రభుత్వం బడా వ్యాపారులతో చేతులు కలుపుతున్నదని ప్రతిపక్షాలు చేసిన ఆరోపణను కూడా మంత్రి ఖండించారు. ఈ దేశంలో గొప్ప వ్యాపారులు ఎక్కడ ఉన్నారు? ఈ సువిశాల దేశంలో కల్లా 17 కంపెనీలు మాత్రమే నికరంగా కోటి రూపాయలు లాభం ఆర్జిస్తున్నవి. నమోదు అయిన 30 వేల కంపెనీలలో 102 కంపెనీలు మాత్రం రు. 30 లక్షలు అంతకుమించిన లాభాలు ఆర్జిస్తున్నవి అని వివరించారు.

జకార్తా, ఆగస్టు 21— ఇండొనేషియా కూడా అణ్వస్త్ర పరీక్షా నిషేధ ఒడంబడికపై సంతకం చేయటానికి నిర్ణయించినట్లు, విదేశాంగమంత్రి డా. సుబాండ్రియో నిన్న వెల్లడించారు.

వ్యవసాయ విస్తరణ అధ్యాపకుల స్థాయి

ప్రొఫెసర్‌ల వేతనాలు ఇప్పించాలని తీర్మానం

ఢిల్లీ, ఆగస్టు 21— వ్యవసాయం, పశువైద్యం, హోంసైన్సు విస్తరణ కార్యక్రమాల అధ్యాపకవర్గాలకు ప్రొఫెసర్లవలె వేతనాలు ఇవ్వాలని విస్తరణ అధ్యాపకుల సంఘ సమావేశంలో తీర్మానించారు.

ఈ విస్తరణ శిక్షణ కేంద్రాలలోని అధ్యాపకులందరికీ త్వరగా విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయ మండలి సిఫార్సుల మేరకు వేతనాలు ముట్టచెప్పాలని, గ్రామ స్థాయి కార్యక్రమాలకు విస్తరణ కార్యక్రమంలో బి. ఎస్‌సి. వరకూ, విస్తరణ ఉద్యోగులకు ఎం. ఎస్‌సి. వరకూ విద్య గరపవలసి వున్నదని తీర్మానాలు చేశారు.

ఉపయుగింలో ఈ విస్తరణోద్యోగుల సమావేశం జరిగింది. కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ ప్రారంభోత్సవం చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 100 మందికిపైగా ప్రతినిధులు హాజరైనారు. కేంద్ర వ్యవసాయ, సమాజవికాసం, సహకారశాఖల ప్రతినిధులు, అంతర్జాతీయ విద్యాభివృద్ధి మండలి, అమెరికా ప్రతినిధులు కూడా హాజరైనారు. ఈ సమావేశాలకు రాజస్థాన్ మంత్రి శ్రీ నాథూరాంమిర్ధా అధ్యక్షత వహించారు. దేశంలోని అన్ని వ్యవసాయ కళాశాలల్లోనూ విస్తరణ విభాగాలను ఏర్పాటు చేయాలని, పశువైద్య కళాశాలలకు అనుబంధంగా పాడి కేంద్రాలు, ఆధునిక వ్యవసాయ క్షేత్రాలు ఉండాలని తీర్మానాలు చేశారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితుల దృష్ట్యా విస్తరణవిద్యా కార్యక్రమం ద్వారా అధికాహారోత్పత్తి సాధ్యం కాగలదని, ఆహార వినిమయ విధానాల్లో కూడా నూతన మార్పులు తీసుకరావలసి తీర్మానాలు చేశారు.

ఈ విస్తరణ కార్యక్రమాల్లో పనిచేస్తున్న అధ్యాపకులు ఉన్నత విద్యను అభ్యసించే నిమిత్తం విదేశాలకు పంపాలనీ, హోంసైన్సులో గ్రామీణ బాలికలకు హెచ్చుగా ఉపకార వేతనాలు మంజూరుచేసి శిక్షణ కల్పించాలనీ తీర్మానాలు చేశారు.

కొత్త ఉక్కుకర్మాగారాల ఉత్పత్తి సరకులు

4వ ప్రణాళికాంతానికి నిర్ణయిస్తారని మంత్రి వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 21— 4వ ప్రణాళికాంతానికి దేశంలోని ఉక్కు సరకుల అవసరాన్ని బట్టి, నూతన ఉక్కు కర్మాగారాల ఉత్పత్తి సరకులను గురించి నిర్ణయాలు చేయనున్నామని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియచేశారు.

బైలాడిల్లా—విశాఖపట్నం ప్రాంతంలో నూతన ఉక్కు కర్మాగార స్థాపన ఏర్పాటు గురించి హిందూస్థాన్ ఉక్కు సంస్థవారు 1964లో తమ నివేదికను సమర్పించనున్నారనీ, ఈ విషయమై ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లోని బైలాడిల్లా ప్రాంతంలోని ఇనుప ఖనిజాలను పరిశీలించటం జరుగుతున్నదనీ వారన్నారు.

నూతన ఉక్కు కర్మాగారాలు సముద్ర తీరాలకు అంచుగా ఉండాలన్న నియమం ప్రకారం, రాబోవు కొత్త కర్మాగారాన్ని మధ్యప్రదేశ్‌లో ఏర్పాటు చేయటానికి వీలులేదనీ, ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో భిలాయ్ ఉక్కు కర్మాగారం ఉన్న విషయం గుర్తించవలెనని మంత్రి అన్నారు.

మధ్యప్రదేశ్ ప్రాంతంలో ఇనుపఖనిజం 220 కోట్ల టన్నులు లభ్యమైనా, ఇక్కడ అవసరమైన బొగ్గు లభ్యం కావటం లేదనీ, ఈ బొగ్గు రాష్ట్రం నుంచి దిగుమతి చూసుకోవాలనీ మంత్రి అన్నారు.

ప్రస్తుతం భారతదేశంలో 21000 కోట్ల టన్నులు ఇనుము లభ్యమయ్యే వీల్లు కన్పిస్తున్నదనీ, భూగర్భ పరిశోధనల ఫలితంగా మరి హెచ్చుగా ఇనుపఖనిజం లభ్యం కావచ్చునని వారన్నారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారం

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 21—

వెండి 1 కిలోగ్రాము	రు. 233-00
విస్సర ధర 10 గ్రాములు	రు. 2-40

నూనెదరలు

వేరుసెనగ పప్పు 80 కిలోగ్రాముల బస్తా	
వేసవి పంట	రు. 78-00
బాలు	రు. 79-00
మేలు రకం	రు. 81-00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద డబ్బాలతోసహా	రు. 190-00
1964 జనవరి వాయిదా	రు. —
(నామకం)	
ఆముదం బజారు రేటు, తిరువత్తూరు సరకు; మద్రాసు వద్ద క్వింటాల్ విస్సర ధర	రు. 143-00
సేలం కమలము పాండిచ్చేర్లు 16-6 కిలోగ్రాముల డబా 1 కి	26-00
కొబ్బరినూనె ఒక టిన్ను	16-06
గ్రాముల డబా, పన్నుతోసహా ఎస్. ఎస్.	రు. 49-00
రాజా, ఆరోస్	రు. 47-75
వేరుసెనగపిట్టు 72 కిలోగ్రాముల బస్తా ఎక్స్‌పెల్లర్ రకం	రు. 31-50

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 21—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 231-50
ఆముదాలు జూన్	—
సెప్టెంబరు	158-50
మార్చి 1964	164-25
వేరుశనగ ఎక్స్‌పెల్లర్ రకం జనవరి	387-50
వేరుసెనగ జూన్	—
జనవరి 1964	221-87
వేరుశనగ నూనె రెడీ	19-85
అవిశగింజలు సెప్టెంబరు	37-69
మార్చి 1964	37-31
పత్తిగింజలు	96-25
వేరుసెనగ రెడీ	49-75
అవిశగింజలు రెడీ	37-37
అవిశనూనె రెడీ	15-35
ఆముదాలు రెడీ	31-50
బరిల్లా ప్రత్తి ఆగస్టు	711-00
మార్చి	708-00

న్యూయార్క్ పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్క్, ఆగస్టు 20—

నేటి ప్రారంభ ధర	33-40
నేటి ముగింపు ధర	33-50

యూరప్ అణ్వస్త్ర వ్యవహార ముఖ్యోద్యోగి

పారిస్, ఆగస్టు 21—యూరప్‌లో మిత్రసైన్యాల అణ్వస్త్ర వ్యవహారాల ముఖ్యోద్యోగిగా బెల్జియన్ వైమానిక సేనాపతి వాన్ రోల్‌ఘెం నియమించినట్లు నిన్న ప్రకటించారు.

వాన్ రోల్‌ఘెం ప్రస్తుతం బెల్జియం రక్షణ మంత్రిత్వ శాఖలో, సైనికుల వ్యవహారాల అడ్మినిస్ట్రేటర్ జనరల్‌గా ఉన్నారు. యూరప్‌లోని మిత్రసైన్యాలన్నిటికీ, 'సుప్రీం కమాండర్', అయిన జనరల్ లెమ్‌నిట్జర్ క్రింద నియమించారు.

కొత్త మర్ఫీ



మోడెల్ టిఏ/టియు 0552
ఆల్‌వేవ్ • 5 బ్యాండ్ • పియానో-కీ స్విచ్ • ఏసి అండ్ ఏసి/డిసి
ధర రు. 330/-
ఎక్సైజ్ డ్యూటీ సహా. అమ్మకం పన్ను మరియు ఏవైనా తదితర స్థానిక పన్నులు అదనం

murphy radio
మర్ఫీ రేడియో మా గృహానికి ఆనందాన్నిస్తుంది!
NATIONAL MRJ 2393-A

సురబల్లి కషాయ
అన్ని చర్మవ్యాధులకు సిద్ధౌషధము
సురబల్లి కషాయ రక్తమును పునరుజ్జీవింపజేసి చర్మవ్యాధులకు సిద్ధౌషధంగా పనిచేయును. ఎగ్జిమా, పుండ్లు, మొటిమలు, తామర, కాళ్లమీద వ్రణములు, నరముల ఉబ్బు మొదలైన వాటిని మాన్పును. అది లోపలి పొరలను బలపరిచి మీకు కొత్త చర్మమును పట్టించును.

KALPANA
సురబల్లి కషాయ
పి. కే. సేన్ అండ్ కంపెనీ ప్రైవేట్ లి.,
జబాకుసుమ్ హౌస్, కలకత్తా—12.

ఏ వేళనైనా అన్ని వేళలా

Dalima
దాలిమా ఉప్పు బిస్కట్లు
చాల మంచివి, కరకరలాడేవి, రుచికరమైనవి.

దాలిమా బిస్కట్లు మీకు అదృష్టాన్ని తేవచ్చు
మీరు కొనే కార్టన్‌లో ఒక బహుమతి కూపన్ ఉండవచ్చును. దాన్ని మాకు పంపండి. మేము మీ కొక భారత ప్రభుత్వపు రు. 5/-ల ప్రైజు బాండును కేవలం ఉచితంగా పంపుతాము. అది మీకు రు. 7,500/-ల వరకు గెలిచిపెట్టవచ్చును.

పాటియాలా బిస్కట్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లి., రాజపుర (పంజాబ్)
1. డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్. కైన్ ట్రేడింగ్ కార్పొరేషన్, 39, పెద్దచెట్టువీధి, తిరుచ్చి—8 (ద. ఇండియా) ఏరియా: తంజావూరు, తిరుచ్చి, రామ్నాడ్, మదురై, తిరునల్వేలి, నాగర్‌కోయిల్ జిల్లాలు.
2. స్టాకిస్టులు: మెసర్స్. శాంతి కమర్షియల్ ఏజెన్సీస్, మయూరం (తంజావూరుజిల్లా), మద్రాసు. ఏరియా: తంజావూరు జిల్లా.
3. స్టాకిస్టులు: మెసర్స్. షా సైన్ మర్ కాంటాక్ట్ ట్రైన్, జనరల్ మర్చంట్సు, 71, ఆగస్టు అవనిమూల వీధి, మదురై ఏరియా: మదురై (మద్రాసు).
4. స్టాకిస్టులు: మెసర్స్. షానోనాలాల్ హంగర్ దాస్ అండ్ కంపెనీ, జనరల్ మర్చంట్సు సేవాపేట, సేలం ఏరియా: సేలం జిల్లా. (మద్రాసు)









టెండరు ప్రకటన

ఇందుమూలమున ఎల్లరకును తెలియగలందులకు ప్రకటించునదేమన దిగువ డిపోలో ఉన్న కొలువ నెల్పిన రకముల, మొత్తముల కలప దక్షిణ కర్నూలు డివిజన్, హన్నూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు గారిచేగాని వారిచే అధికారపరచబడిన ఏ ఇతర ఆఫీసరుగారిచేగాని బహిరంగ వేలమున అమ్మబడును.

డిపో స్థానము	అమ్మకపు తేది, టైము	అమ్మకమునకు ఉన్న మొత్తము
కర్నూలు కలప డిపో, హన్నూరు	1963, ఆగస్టు 26, సోమవారం,	(1) టేకు 40,000 ఘ. అ. లు
	27, మంగళవారం,	(2) టీటీ 8,000 ఘ. అ. లు
	28, బుధవారం.	(3) హన్నె 15,000 ఘ. అ. లు
	అమ్మకము ప్రతిదినము	(4) మద్ది 30,000 ఘ. అ. లు
	ఉ. 10 గం.లకు ప్రారంభించ	(5) నంది 10,000 ఘ. అ. లు
	బడును.	(6) ఇతర రకములు 25,000 ఘ. అ. లు
		(7) సైజులు 8,000 ఘ. అ. లు

గమనిక: షిస్‌మెంట్ రకపు టీటీ ఏదియు అమ్మకమునకు లేదు.

గమనిక: 1. మొత్తములు ఇంచుమించుగ ఉండును.
2. అమ్మకపు షరతు, నిబంధనల వివరములు మామూలుగానే యుండును. వివరములుగల ప్రకటన కాపీని, దరఖాస్తుపైన దక్షిణకర్నూలు డివిజన్, హన్నూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగారి వద్దనుండి ఆఫీసు దినములలో ఆఫీసు వేళలందు పొందవచ్చును.
3. బాకీ పడినవారి (Defaulters) కలపకూడ తిరిగి అమ్మబడును.
4. బాకీపడినవారు అమ్మకములో పాల్గొనుటకు అనుమతింపబడరు.
5. అమ్మకములో మొదటిసారిగ పాల్గొనువారు తాము సాధారణముగ నివసించుచున్న లేక ఆస్తి కలిగియున్న పొట్లపైన జూరిడిక్షన్ కలిగియున్న తహసిల్దార్, గ్రామ పంచాయత్ ప్రెసిడెంట్, తాలూకా బోర్డు, మ్యునిసిపాలిటీ, ప్రకటిత ప్రవేశముల ప్రెసిడెంటు వద్దనుండి ఐడెంటిఫికేషన్ సర్టిఫికేటును పొంది దానిని అమ్మకమును నడుపు ఆఫీసరుగారి ముందుగాని వారిచే అధికారపరచబడిన ఏ ఇతర ఆఫీసరుగారి ముందుగాని హాజరు పెట్టవలెను.

(సం.) డి. జి. వెస్లే,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
దక్షిణ కర్నూలు డివిజన్.

క్రీడాలోకం

వెస్టుఇండీస్‌తో నాటింగ్ హామ్‌షైర్ డ్రా

నాటింగ్‌హామ్, ఆగస్టు 20— నాటింగ్ హామ్‌షయర్ గొప్పగా పోరాట మొనర్చి వెస్టు ఇండీస్ జట్టుతో నేడు తమ పోటీని డ్రా చేసుకోగల్గింది.

నాటింగ్‌హామ్‌షయర్ ఫాలో ఆన్ చేశాక రెండవ ఇన్నింగులో వెస్టుఇండీస్ బౌలింగ్‌ను ధీరముగ ఎదుర్కొని క్రాస్ 75, మిల్మాన్ 60 మూర్ 46 పరుగులు సాధించి ఓటమిని తప్పుకొని పోటీని డ్రా చేసుకున్నారు.

స్కోర్లు: వెస్టుఇండీస్ 314 మరి 3 వికెట్లకు 93.

నాటింగ్‌హామ్‌షయరు 143 మరి 306.

సి. పి. ట్రోఫీ పోటీకి నగర జట్టు

మద్రాసు, ఆగస్టు 20—తిరుచినాపలిలో ఆగస్టు 31 వ తేదిని సి. పి. ట్రోఫీకై జిల్లాల జట్టు నగర జట్లమధ్య ప్రారంభం కాగల పోటీలో నగరజట్టు తరఫున ఈ క్రిందివారు ఆడతారు.

నగరజట్టు:—ఏ. జి. కృపాల్‌సింగ్ (కేప్టెన్) పి. కే. బెల్లియప్ప, ఏ. జి. మిల్కాసింగ్, ఏ. డి. మందన, పి. ఆర్. విశ్వనాథన్, ఆర్. రమేష్, వి. వి. కుమార్, యస్. వెంకటరాఘవన్, ఏ. జి. సత్యేందర్‌సింగ్, వి. రాజారామ్, యస్. శ్రీనివాసన్ (వికెట్ కీపర్) 12 వ మనిషి టి. ఎం. మురారి.

రిజర్వులు: యం. అరుణాచలం, యస్. జగదీశ్.

క్వార్టరు ఫైనలు హాల్ జట్టు

రెడ్ ట్రయాంగిల్ హాకీ

బెంగుళూరు, ఆగస్టు 20—హిందూస్థాన్ ఏయిర్‌క్రాఫ్టు (ఏ) జట్టు నేటి సాయంత్రం బి. ఆర్. వి. గ్రౌండ్‌లో ఎక్విప్‌మెంట్ వెహికల్ డిపో జట్టుపై 7—1 గోలులతో సులభ విజయం సాధించి రెడ్ ట్రయాంగిల్ హాకీ క్వార్టరు ఫైనలు చేరుకుంది. హిందూస్థాన్ జట్టు మొదటి 15 నిమిషాలలోనే 3 గోలులు సాధించడంతో ప్రత్యర్థి జట్టు అపజయం ప్రారంభంలోనే తెలిసిపోయింది.

విజేతల తరఫున పీట్చరాల్డు (2), గురుమూర్తి (2) నాగరాజ్, రాయప్పన్, సుకందర్, చెరి ఒక గోలు సంపాదించగా విజితుల తరఫున శంకర్ ఏకైక గోలువేశాడు.

ఈస్టు ఏషియాటిక్‌పై తిరుచి జట్టు గెలుపు

ఎం. యు. సి. ఫుట్‌బాల్

మద్రాసు, ఆగస్టు 20—ఉత్సాహితులైన తిరుచిజట్టు ఆటగాళ్ళు యం. యు.సి. రజతోత్సవ ఫుట్‌బాల్ పోటీలో మద్రాసు లీగ్ చాంపియనులు ఈస్టు ఏషియాటిక్ జట్టును 2—1 గోలులతో వే డిక్కడ వోడించగలిగారు.

తిరుచి జట్టులో వాళ్ళ మామూలు ఆటగాళ్ళు ముగ్గురు లేకపోయినప్పటికీ ప్రశస్తముగా ఆడి ఉద్దండమైన ఈస్టు ఏషియాటిక్‌పై విజయం సాధించారు.

విజేతల తరఫున తొలి గోలును బషీర్ సాధించాడు. విరామానికి కొన్ని నిమిషాలముందుగా వదూత్ తిరుచిజట్టు రెండవ గోలు వేశాడు. ఈస్టు ఏషియాటిక్ ఏకైక గోలును వైద్యలింగం అందిచ్చిన బంతిని చంద్రన్ గోలు సాధించాడు.

తిరుచిజట్టు: ధనరాజ్ వైద్యలింగం, మల్లిక్ (సీనియర్) విరియంను, పరమానందం, పళని, మరుదై, వదూత్, హిరుదయరాజ్, బషీర్, మల్లిక్.

ఈస్టు ఏషియాటిక్, అనంతకృష్ణన్, పెరల్ గజేంద్రన్, కృష్ణన్, గురునాథన్, కన్నియప్పన్, జయకుమార్, ఆరుముగం, చంద్రన్, ముత్తువేలు వైద్యలింగం.

రెఫరి: గోపాల్.

తిరుపతిలో క్రికెట్

తిరుపతి, ఆగస్టు 18— ఈరోజ తిరుపతి క్రికెటు అసోసియేషన్ జట్టు, యూనివర్శిటి కళాశాల జట్టును వోడించినది. అసోసియేషన్ కెప్టెన్ రామమూర్తి 103 పరుగులు చేసి అవుటు కాలేదు.

అసోసియేషన్‌జట్టు 9 గురికి 186 పరుగులు సాధించింది. కళాశాల జట్టు 77 కు అవుటయింది.

శ్రీ ద్వివేది ప్రసంగంపై శ్రీ మాలవీయా వ్యాఖ్య

ఢిల్లీ, ఆగస్టు 20—సోమవారం లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా సిరాజుద్దీన్ వ్యవహారంపై నివేదిక గురించి ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేది చెప్పిన మాటలపై చమురు—ఇంధనం—గనుల శాఖ మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా ఒక ప్రకటన చేశారు.

"ఆ నివేదికను గురించి నేను చర్చించజాలను; చర్చించరాదు కూడా. ఆయన తన ప్రసంగం సందర్భంగా సిరాజుద్దీన్ వ్యవహారం విషయంపై పేర్కొన్న రెండు విషయాలు పూర్తిగా తప్పు అని మాత్రం నేను చెప్పగలను" అని శ్రీ మాలవీయా వివరించారు.

శ్రీ ద్వివేది నిన్న తన ప్రసంగంలో, ఎన్నికల కోసం రు. 10 వేలు తీసుకున్నట్లు శ్రీ మాలవీయా అంగీకరించిన విషయం న్యాయమూర్తి శ్రీ దాస్ నివేదించిన అంశాలలో లేదని, రు. 50 వేలు తీసుకున్నట్లు శ్రీ మాలవీయా అంగీకరించినట్లు ఒప్పుకోలు శ్రీ మాలవీయాకు వ్యతిరేకంగా పరిగణించినట్లు చెప్పారు.

భారతీయ రైతులపై పాక్ సైనికుల కాల్పులు

ఒకరికి గాయాలు: అస్సాం శాసనసభలో వివరణ

షిల్లాంగ్, ఆగస్టు 21— లతీతిల్లా పొలాలలో రైతులు పంటకు వచ్చిన పైర్లను కోస్తూ ఉండగా తూర్పు పాకిస్తాన్ సాయుధదళం 13 తుపాకి గుండు పేల్చగా ఒకరికి గాయాలు తగిలాయని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా శాసనసభలో తెలిపారు.

గాయపడిన వ్యక్తిని కరీంగంజ్ ఆసుపత్రిలో చేర్చారు. కాల్పులు జరిగిన ప్రాంతానికి డిప్యూటీ కమీషనర్ వెళ్లి చూచివచ్చారు.

అస్సాం ప్రభుత్వం ఈ సంఘటనను గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి ఉత్తరువుల కోసం వేచిఉన్నది.

మన పొలాలలో పనిచేసే రైతులకు పాకిస్తానీలు తరుచు బెడద కలిగిస్తున్నారని, వీరికి తూర్పు పాకిస్తాన్ సాయుధ దళం ప్రోత్సాహం ఉంటున్నదని, ఒక్కోసారి సాయుధదళంవారు స్వయంగానే భారతీయ రైతులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారనీ ముఖ్యమంత్రి తెలిపారు.

దూమాబారీలో పాకిస్తాన్ పతాకాలు

కరీంగంజ్ జిల్లా దూమాబారీలో ఆగస్టు 14 న పాకిస్తాన్ పతాకాల ఆవిష్కరణ చాలా తీవ్రమైన విషయమనీ, వెంటనే చర్చకు అనుమతించాలనీ శ్రీ భట్టాచార్యజీ చేసిన ప్రతిపాదనపై సభాపతి తీర్పును ఇంకా ఇవ్వలేదు.

తూర్పు పాకిస్తాన్ సాయుధ దళాల కాల్పులు, పాకిస్తానీల అక్రమ ప్రవేశం వంటి సంఘటనలు చాలా ఉన్నాయనీ, దూమాబారీలో పాకిస్తాన్ పతాకాల విషయం కూడా వీటి క్రిందకే వస్తుందనీ, వీటిపై ముఖ్యమంత్రి సవివరమైన ప్రకటన చేయనున్నారు కాబట్టి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసిన అవసరం లేదనీ న్యాయశాఖా మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ అన్నారు.

భారత భూభాగంలో ఇళ్ళపై పాకిస్తాన్ పతాకాలు ఎగురవేసిన విషయం తీవ్రమైనదనీ, సభ చర్చించాలనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి.గోస్వామి కోరారు.

ఆరోగ్యమంత్రి: ఈ పతాకాలను ఎగురవేసినది పాకిస్తాన్ ప్రభుత్వమా లేక తుంటరులు ఎవరయినానా? పాకిస్తాన్ ప్రభుత్వం అయితే తీవ్రమైన విషయమే. చర్చించక తప్పదు. ఇది తుంటరుల పని అయితే వారిపై చర్యలు తీసుకొంటే సరిపోతుంది.

సభాపతి: అసలు విషయం ఏమిటో స్పష్టంగా తెలియలేదు కాబట్టి నా తీర్పు తరువాత ఇస్తాను. ముఖ్యమంత్రి ఈ విషయంపై వివరిస్తే బాగుంటుంది.

ముఖ్యమంత్రి అంగీకరించారు.

ముఖ్యమంత్రి వివరణ

ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ప్రకటనలో ఇట్లా పేర్కొన్నారు:

"సరిహద్దులో కాల్పులు, వివాద ప్రాంతాలలోని ఇళ్ళపై పాకిస్తానీ పతాకాల ఎగురవేత రెండు కూడా తీవ్రమైన విషయాలే.

"రాడ్ క్లిఫ్ తీర్పు ప్రకారం దూమాబారీ, లతితిల్లా మొదలయిన గ్రామాలు పాకిస్తాన్ వైపు ఉన్నట్లే. కానీ సరిహద్దును గురించి గుర్తింపు రేఖకూ వర్ణనకూ, తేడా ఉన్నప్పుడు వర్ణనకే ప్రాముఖ్యం ఇచ్చి గుర్తింపు రేఖను సవరించాలని ఈ తీర్పులో ఒక నిబంధన ఉన్నది.

"అస్సాం—తూర్పు పాకిస్తాన్ సరిహద్దు విషయంలో ఈ తేడా ఉన్నది. వర్ణన ప్రకారం ఈ గ్రామాలు భారత భూభాగంలోనే ఉన్నట్లు. దీనిపై అస్సాం, తూర్పు పాకిస్తాన్ రాష్ట్ర ప్రభుత్వాలమధ్య ఒప్పందం కుదరకపోవడంవల్ల కేంద్ర ప్రభుత్వాలకు (భారత ప్రభుత్వం, పాకిస్తాన్ ప్రభుత్వం) తెలియజేయడం జరిగినది.

"తుది నిర్ణయం జరిగేవరకు తాత్కాలిక సరిహద్దు ఒకదానిని గుర్తించుకోవాలని బ్రిగేడియర్ల స్థాయిలో జరిగిన ఒక సమావేశంలో నిశ్చయించారు. భారతదేశం వాదం ప్రకారమే తాత్కాలిక సరిహద్దు రేఖను గుర్తించడానికి ఒప్పందం కుదిరినది.

"కానీ ఆ తరువాత పాకిస్తానీ సేనాలు ఈ ఒప్పందాన్ని గౌరవించడం మానేశారు.

"ఆగస్టు 14 న పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవంనాడు లతితిల్లా, తదితర గ్రామాలలో మొత్తం 15 ఇళ్ళపై పాకిస్తానీ పతాకాలను ఎగురవేసినట్లూ, ఆ సమయంలో పాకిస్తాన్ సాయుధ దళానికి చెందిన కొందరు కూడా పౌర దుస్తులలో అక్కడే ఉన్నారని తెలుస్తున్నది. పాకిస్తానీ పతాకాలు ఎగురవేసిన ఇళ్ళ యజమానులపై నేరారోపణలు చేయడం జరిగినది. కానీ అరెస్టులు మాత్రం ఇంతవరకూ జరగలేదు.

పాకిస్తానీల అక్రమ ప్రవేశం సమస్య

ఢిల్లీ: తూర్పు పాకిస్తాన్ ముస్లింలు పశ్చిమ బెంగాల్, త్రిపుర, అస్సాంలలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న సమస్యపై ఇక పాకిస్తాన్ (కేంద్ర) ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి దేశీయాంగశాఖ పార్లమెంటరీ సలహా సంఘ సమావేశంలో తెలిపారు.

ముస్లింల అక్రమ ప్రవేశమేకాకుండా తూర్పు పాకిస్తాన్‌లోని హిందూ అల్ప సంఖ్యాకులపై వత్తిడి తీసుకువచ్చి భారతదేశంలోకి పంపివేయడం జరుగుతున్నదనీ, ఇట్లా వచ్చిన హిందువులు త్రిపురవంటి చిన్న రాష్ట్రంలోనే 30 వేలమంది వరకూ ఉన్నారనీ శ్రీ శాస్త్రి తెలిపారు.

చాలామంది బ్రతుకుతెరువు కోసమే భారతదేశంలో ప్రవేశించినప్పటికీ వీరిలో కొందరు వేగులవారు కూడా ఉండవచ్చునీ, అందుచేత భారత భూభాగంలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ సరిహద్దు ఉద్యోగులు ప్రశ్నలువేసి విచారణ జరుపుతున్నారనీ కూడా మంత్రి వెల్లడిచేశారు.

ముస్లింల అక్రమ ప్రవేశం తీవ్రమైన విషయమనీ, సాధ్యమైనంత త్వరలో తగు పద్ధతిలో ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలనీ సభ్యులు కోరారు.

మృతులలో 109 మంది స్త్రీలు పిల్లలు

మరణించిన 110 మందిలో 61 మంది స్త్రీలు 48 మంది పిల్లలు. ఒక్కరే పురుషుడు.

ఈ ఉదయానికల్లా అందరి శవాలనూ శిథిలాల నుంచి బయటకు తీశారు.

మరొక బాలుడు కూడా ప్రార్థనా మందిరంలోకి ప్రవేశించాడనీ, ఆ బాలుడు కనుపించడం లేదని తెలుస్తున్నది. ఈ పిల్లవాని కోసం పోలీసులు సహాయ దళాలు ఇంకా గాలిస్తున్నారు.

మృతుల బంధువులు మిత్రులు వందలాది మంది దు:ఖ భారంతో నిన్నరాత్రి పట్టణానికి వచ్చారు. మృతుల శరీరాలను గుర్తుపట్టడంలో సహాయపడినారు.

ప్రమాదానికి కారణాన్ని ఇంజనీర్ల సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

శరీరాలను వరసగా స్మశానానికి తీసుకువెళ్ళారు.



ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించనున్న రోజున లోక్‌సభకు వస్తున్న ప్రధాని శ్రీ నెహ్రూ

నిడుద్రోలు, ఆగస్టు 19—వెంకటేశ్వర రిక్రియేషన్ క్లబులో పేకాట ఆడుచున్నారనే నేరంమీద 12 మందికి ఒక్కొక్కరికి రు. 20లు ఈ స్థానాను పొన్నూరులోని మేజిస్ట్రేట్ సోమవారంనాడు విధించారు. ఆ క్లబ్ నడుపుచున్నారనే నేరంక్రింద సెక్రెటరీ శ్రీ విజయసారథిరావుకు రు. 50 లు జరిమానా విధించారు.

బొంబాయిలో పనివారి సమ్మె ఉపసంహరణ

న్యాయం చేకూర్చగలనని శ్రీ చవన్ హామీ: నగరపాలకసంఘం వైఖరి యథాతథం

బొంబాయి, ఆగస్టు 21— బొంబాయి నగరపాలక సంస్థ పనివారు 30 వేలమంది పదిరోజులుగా చేస్తున్న సమ్మెను నేటి ఉదయం 10 గంటలకు విరమించారు. నగరం మళ్ళీ యథా పూర్వస్థితికి వస్తున్నది. వెంటనే పనులలో ప్రవేశించ వలసిందని పనివారిని, టాక్సీ డ్రైవర్లను, విద్యుచ్ఛక్తి రవాణాశాఖల ఉద్యోగులను హెచ్చరిస్తూ కార్మిక నాయకులు నగరంలో తిరుగుతున్నారు.

నేటి మధ్యాహ్నానికల్లా బొంబాయి నగర పాలక సంస్థ బస్సులన్నీ మళ్ళీ మామూలుగా రాకపోకలు సాగించడం ప్రారంభించాయి. జట్లు జట్లుగా పనివారంతా మళ్ళీ తమ తమ పనిలో ప్రవేశిస్తున్నారు.

నగర పారిశుద్ధ్యం సిబ్బంది పనిలో ప్రవేశించి రోడ్లమీద పేరుకున్న చెత్తను ఊడవటం ప్రారంభించారు. శుక్రవారం అర్థ రాత్రి నుంచి విద్యుచ్ఛక్తి శాఖ ఉద్యోగులు సానుభూతి సమ్మె జరుపడంతో అప్పటినుంచి ఈ రోజువరకు నగర వీధుల్లో విద్యుద్దీపాలు పగలూ రాత్రీకూడా వెలుగుతూనేవున్నాయి. నాలుగు రోజుల తర్వాత ఈరోజు మధ్యాహ్నం వాటిని ఆపుచేశారు.

సోషలిస్టుల అదుపులోగల నగర పాలకసిబ్బంది సంఘం కార్యవర్గ సమావేశంలో సమ్మెవిరమణ నిర్ణయం తీసుకున్నారు. పనివారికి 25 శాతం కరువుభత్యం పెంచాలని కోరుతూ ఈ సమ్మె జరిపారు. బొంబాయి విద్యుచ్ఛక్తి రవాణా ఉద్యోగుల ప్రతినిధులు, టాక్సీ డ్రైవర్ల సంఘం ప్రతినిధులు కార్యవర్గ సమావేశానికి హాజరైనారు. విద్యుచ్ఛక్తి రవాణా ఉద్యోగుల సంఘం, టాక్సీ డ్రైవర్ల సంఘం కూడా సానుభూతి సమ్మెను విరమించినట్లు నగర పాలక సిబ్బంది సంఘం ప్రతినిధి చెప్పారు.

ప్రొద్దున నుంచి టాక్సీలు మామూలుగా రోడ్లమీద తిరగడం ప్రారంభించాయి.

సమ్మె విరమించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, పనివారికి న్యాయం జరిగేటట్లు చూడడానికి తాను "నైతిక బాధ్యత, స్వీకరించగలనని రక్షణమంత్రి శ్రీ చవన్ హామీ ఇవ్వడంవల్ల సమ్మె విరమించడానికి కార్యవర్గం నిశ్చయించినట్లు నగర పాలక సిబ్బంది సంఘం ప్రతినిధి తెలియజేశారు. శ్రీ చవన్ పంపిన సందేశాన్ని పురస్కరించుకొని ఈ నిర్ణయం ఏకగ్రీవంగా జరిగిందని వారు చెప్పారు.

నగర పాలక సంఘంలోని కాంగ్రెసువక్షం, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు పార్టీల "నిర్లక్ష్య వైఖరి వల్ల, "మొండి తనం" వల్ల ఏర్పడిన "అవరోధాలను" తొలగించడానికై తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రతినిధి చెప్పారు.

నిన్న రాత్రికి పరిస్థితి ఏమిటంటే— సమ్మె నాయకులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రికి జరిగిన చర్చలు అసంపూర్తిగా ఉండిపోయాయి. జైలులోవున్న సోషలిస్టు నాయకుడు శ్రీ మధూలిమాయేను కలుసుకోవడానికి ముఖ్యమంత్రి తనకు అనుమతి ఇవ్వనందున సమ్మె ఉపసంహరణ నిర్ణయం తీసుకోజాలమని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజనారాయణ్‌సింగ్ చెప్పారు.

చర్చలు జరుగుతున్నంతసేపు శ్రీ రాజ్‌నారాయణసింగ్ "మొరటు"గానే వ్యవహరించారని శ్రీ కన్నంవార్ నిన్న రాత్రి చెప్పారు. శ్రీ సింగ్ "మొరటు" తనం వల్లనే చర్చలు ఆపివేసినట్లు అంతరంగిక మంత్రి శ్రీ పి. కె. సావంత్ చెప్పారు.

మధూలిమాయే విడుదల

ఆగస్టు 16న అరెస్టు అయిన కార్మిక నాయకులు శ్రీ మధూలిమాయేను, శ్రీ సీతారాం శివాజీనాయక్‌ను ఐదేసి వందల రూపాయలు చెల్లించి, ఒక పూచీకత్తు చూపించిరే జామీనుపై విడుదల చేయవలసిందని బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వాయిక్ ఉత్తర్వు చేశారు.

ముఖ్యమంత్రి హర్షం

ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ నేటి ఉదయం పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఈ క్రింది ప్రకటన చేశారు:

"పనివారి సమ్మె నేటి ఉదయం చాలాగందరగోళంతో ఆగిపోయింది. సమ్మె ఉపసంహరణకు బేషరతుగా నాయకులు ఆదేశం జారీ చేస్తారా లేదా అన్నది ఇక అనవసరం. నగరపాలక సిబ్బంది, విద్యుచ్ఛక్తి, రవాణా ఉద్యోగులకు, టాక్సీ డ్రైవరకు జారీ చేసిన సమ్మె ఆదేశం ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోయింది ఎందుకంటే దాదాపు పనివారందరూ కూడా ఆదేశాన్ని పాటించకుండా నేటి ఉదయం పనిలో ప్రవేశించారు. సమ్మె ఆదేశం విఫలంకావడం నాకు సంతోషం గావుంది. బస్సుల డ్రైవర్లు, కండక్టర్లు, పనిలో ప్రవేశించారు. టాక్సీలు యథాప్రకారంగా వీధుల్లో తిరుగు తున్నాయి. నగరంలో దీపాలు ఆరుగుతున్నాయి. నగరంలోని వివిధ టాక్సీ డ్రైవర్ల సంఘాల ప్రతినిధులు నను అంతరంగికశాఖామంత్రిని కలుసుకున్నారు. నిరవధిక సమ్మె జరుపవలసిందిగా నగరపాలక సిబ్బంది చేసిన ఆదేశాన్ని తాము త్రోసిపుచ్చుతున్నామని వారునాతో చెప్పారు. వారు దేశభక్తితో, విద్యుక్తధర్మంపట్ల శ్రద్ధతో పనుల్లో ప్రవేశించినందుకు అభినందిస్తున్నాను.

బొంబాయిరేవు పనివారు రెండు రోజులుగా చేస్తున్న సమ్మె నేటి ఉదయంతో విరమించారు. మొదటి షిఫ్టుకు హాజరు కావలసిన 12 వేలమంది పనివారు పనిలో ప్రవేశించారు. నగర పాలక సిబ్బంది సమ్మెకు సానుభూతి సూచకంగా సోమవారం ఉదయం సమ్మె ప్రారంభమయింది.

'బొంబాయి బంద్'

ప్రతి పక్ష కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ సంఘం 'బొంబాయి మజ్దూర్ సంఘర్ష సమితి' ఆధ్వర్యాన నిన్న జరిగిన 'బొంబాయి బంద్' సమ్మెలో 10 లక్షల మంది పనివారు, ఉద్యోగులు పాల్గొన్నట్లు కార్మిక నాయకులు అంచనా వేశారు. సమ్మె అత్యంత జయప్రదంగా, శాంతియుతంగా, క్రమ శిక్షణతో జరిగిందని వారు ప్రకటించారు. ధరలను అదుపులో పెట్టడానికి, ఉద్యోగులకు తాత్కాలిక సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకొనకపోతే దేశంలో ఇతర ప్రదేశాల్లో కూడా ఈ మాదిరి సమ్మెలు జరుగుతాయని సంఘర్ష సమితి నాయకులు చెప్పారు.

మొన్న అర్థ రాత్రి నుంచి నిన్న రాత్రి 8 గంటల వరకు 'బొంబాయిబంద్' సమ్మె సందర్భంగా 172 మందిని అరెస్టు చేశారు. రాళ్ళు రువ్వడంవంటి సంఘటనలు 13 జరిగాయి పోలీసులు చెప్పారు.

చైనా పాకిస్తాన్ దేశాల పట్ల ప్రభుత్వ విధానం

అవిశ్వాసతీర్మానంపై 2 వ రోజు చర్చలో శ్రీ త్రివేది విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 21—లోక్‌సభలో నిన్న అవిశ్వాస తీర్మానంపై రెండోరోజు చర్చ సందర్భంగా జనసంఘ్ నాయకుడు శ్రీ యు. ఎం. త్రివేది ప్రసంగిస్తూ, పాకిస్తాన్ చైనాదేశాల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వూగిసలాట—గొంతెమ్మ కోర్కెలను సంతృప్తిపరిచే విధానం ఫలితంగా భారతదేశం తన భూభాగం కొన్నివేల చదరపు మైళ్ల మేరకు కోల్పోయినట్లు చెప్పారు.

అస్సాం, త్రిపురాలలోకి పాకిస్తానీల అక్రమ ప్రవేశం విషయంలో ప్రభుత్వం గట్టి విధానం అనుసరించాలనీ, అక్రమంగా ప్రవేశించినవారిని గెంటివేస్తూ మళ్లీ ఆ విధంగా ప్రవేశించకుండా చూడాలనీ కోరారు.

అస్సాం, పరిసర ప్రాంతాలపై పాకిస్తాన్ కన్నువేసిందని హెచ్చరిస్తూ, ప్రభుత్వం అతి జాగ్రత్తగా వ్యవహరించాలనీ, మరికొంత భారత భూభాగం పాకిస్తాన్‌కు దత్తంచేయరాదనీ అన్నారు.

చైనా ఖాళీచేసిపోయిన భూభాగంలో ప్రవేశించేందుకు ప్రభుత్వం భయపడుతున్నట్లుకూడా శ్రీ త్రివేది ఆరోపించారు.

ఆహార—వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పాటిల్ సమర్థుడు అయినప్పటికీ, అవినీతిపరులైన ఉద్యోగులవల్ల రాష్ట్రాలు పంపే అసత్య నివేదికల మూలంగా ఆహార విధానం విఫలం అయిందని పేర్కొన్నారు. ధరల పెరుగుదలకు ప్రజలు ఎక్కువగా ఆందోళన చెందుతున్నారనీ, వూహించిన విధంగా ఆహారోత్పత్తి అధికం కాలేదని వివరించారు.

దేశశ్రేయస్సుకు లాభదాయకంగా ఉన్నంతవరకు పరిశ్రమల జాతీయకరణకు తన పార్టీ వ్యతిరేకం కాదని ప్రకటించారు.

సువర్ణ నియంత్రణ నిబంధనలను, నిర్బంధ పొదుపు పథకాన్ని శ్రీ త్రివేది ఘాటుగా విమర్శిస్తూ, ఈ రెండు చర్యలు ప్రభుత్వంపై ప్రజలను రెచ్చగొట్టుతున్నవని చెప్పారు. సువర్ణ నియంత్రణ నిబంధనలు బంగారం దొంగ రవాణాను నివారించలేకపోగా దేశానికి విపరీతమైన నష్టం కలిగించిందని పేర్కొన్నారు.

శ్రీ త్రివేది తంతి వార్తల కట్టను మేజాపై ఉంచుతూ అవి దేశం నలుమూలలనుండి వచ్చినవని చెప్పారు. ఒక తంతి వార్తలో సువర్ణ నిబంధనలను విమర్శిస్తూ, ఆర్థికమంత్రి రాజీనామా ఇవ్వాలని కోరినట్లు చదివి వినిపించారు.

తాటస్థ్య విధానం

తర్వాత జనసంఘ్ నాయకుడు భారత విదేశాంగనీతిని గురించి ప్రస్తావిస్తూ, 'మనం ఏ రాజ్యకూటమికిచెందకుండాఉన్నాంగాఉన్నాము?' అని ప్రశ్నించారు. హంగేరి సంక్షోభంలో మనం నిశ్చేష్టులుగా ఉండిపోయాము. టిబెట్ విషయంలో మనం తాటస్థ్యం వహించామా లేక గుండెకు బెదిరిపోయామా? సూయజ్ కాలువ సమస్య ఉత్పన్నమైనప్పుడు మనం ముందుకు ఉరికాము. అప్పుడు తాటస్థ్యం లేదు.

ఇజ్రేల్‌తో మనం ఎందుకు దౌత్య సంబంధాలు పెట్టుకోరాదని శ్రీ త్రివేది ప్రశ్నించారు.

అమెరికా రేడియోతో ఒప్పందం రద్దు కారాదు. ఒప్పందంపై భారతదేశం సంతకంచేసి ఉంటే దానిని అంటిపెట్టుకొని ఉండాలి. ప్రధానమంత్రి ఎందువల్ల ఒప్పందంనుండి వెనుకకు వస్తున్నారు?

సంయుక్త వైమానిక విన్యాసాలను శ్రీ త్రివేది సమర్థించారు. చైనా పాకిస్తాన్ దేశాల నుండి ముప్పు ఏర్పడిన ప్రస్తుత సమయంలో మనం అప్రమత్తతతో ఉండాలనీ, ఊగిసలాట ప్రవర్తన కూడదనీ అన్నారు.

వీరపూజ, తన సహచరులు కొందరిలో ప్రధానమంత్రి అతి విశ్వాసం ఉంచడం అంతం కావాలని అన్నారు.

జాతీయ ఐక్యత అవసరం

పార్లమెంటరీ స్వతంత్రపక్ష నాయకుడు శ్రీ ఫ్రాంక్ అంతోనీ మాట్లాడుతూ, అవాంతర స్థితిలో జాతీయ సమైక్యత అవసరం దృష్ట్యా తనవక్షం అవిశ్వాస తీర్మానాన్ని బలపరచడంలేదని ప్రకటించారు. కాంగ్రెస్‌లో బలహీనతలు, లోపాలు ఉన్నప్పటికీ, దేశం అరాచకం పాలుగాకుండా కాంగ్రెస్ రక్షిస్తున్నదనీ, ప్రధాని నెహ్రూ భారత రాజకీయ సమైక్యతకు ఇప్పటికీ చిహ్నంగా ఉన్నారనీ చెప్పారు.

ప్రత్యామ్నాయ ప్రజాస్వామిక పక్షం లేకపోవడం పార్లమెంటరీ జీవితంలో ఒక బలహీనత అని పేర్కొన్నారు. వాస్తవానికి ఏకపక్ష పరిపాలన కొన్ని అనుకూలాభోరణులు సృష్టిస్తున్నదని చెప్పారు.

దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితి చరిత్ర వారసత్వంగా శ్రీ అంతోనీ వర్ణిస్తూ, ప్రాంతీయతత్వం, కులమత తత్వాలు బలంగా పెట్టునేయడం జరుగుతున్నదని చెప్పారు. ఈ వైరుధ్యాలు ఎక్కువగా కాంగ్రెస్‌లో కూడా ప్రతిబింబిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాని అన్నివేళల్లో ప్రభుత్వాన్ని దూషించి లాభంలేదు. దేశానికి కాంగ్రెస్ ఏమి చేయలేదనే ఆరోపణను తాము అంగీకరించజాలమని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశానికి లేదా వెనుకబడిన దేశానికి ప్రణాళికలు పూర్తిగా అవసరమని విశ్వసించేవారిలో తను ఒకరనీ బలీయమైన పారిశ్రామిక పునాది సృష్టి అవసరాన్ని తను హృదయపూర్వకంగా అంగీకరిస్తున్నట్లు ప్రకటించారు. సాంఘిక రంగంలో కాంగ్రెస్ పార్టీ గణించదగిన చరిత్ర కలదని అన్నారు.

అవినీతి నేటి సామాన్యాచారము అని పేర్కొంటూ, అన్నిరకాల అవినీతికి రాజకీయవేత్తలు రాజకీయాలే మూలాలనిపిస్తున్నదని పేర్కొన్నారు. పార్టీ నిధులకు కంపెనీల విరాళం 'చట్టబద్ధమైన లంచం' అని, అది చాల ఘోరమైన విషయమని చెప్పారు.

పార్లమెంటు సభ్యులు మొదలుకొని రాజకీయవాదులు అందరూ, వారి సన్నిహిత బంధువుల ఆస్తులు వెల్లడించునట్లు చేయాలని కోరారు. భార్యలు కుమారులు కుమార్తెలు అల్లుళ్ల పేరిట ఉన్న ఆస్తులు కూడా వెల్లడించాలని చెప్పారు.

కామరాజ్ పథకాన్ని ప్రస్తావిస్తూ, పార్టీ పనికోసం కొందరు సమర్థులైన మంత్రులు ప్రభుత్వంనుండి వెళ్లిపోవాలని చూడాలని ప్రధానమంత్రిని శ్రీ అంతోనీ కోరారు. కాని ప్రజల దృష్టిలో అవినీతిపరులుగా పేరు సంపాదించినవారు పార్టీ పని పేరుతో తప్పించుకోవడానికి అవకాశం ఇవ్వరాదని శ్రీ అంతోనీ చెప్పారు.

బియ్యం బదులు సంఖ్యా వివరాలు చెబుతున్న మంత్రి

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రసంగిస్తూ దేశరక్షణకు అభివృద్ధికి ద్రవ్యసేకరణకోసం బ్యాంకులను, సాధారణ భీమా వ్యాపారాన్ని, చమురు పరిశ్రమను, దిగుమతి—ఎగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయాలని కోరారు.

ధరలను అదుపులో ఉంచుతానని ప్రభుత్వం చెపుతూ ఉన్నప్పటికీ జీవితావసర వస్తువుల ధరలు క్రమంగా పెరిగిపోతున్నవని చెప్పారు.

మరింత అధికంగా ఆహార ధాన్యాలు సంపాదించడం కోసం ప్రతి ఏటా అమెరికా యాత్ర జరపడం, ధరల పెరుగుదలకు శ్రీ పాటిల్ పరిష్కారమని శ్రీ గోపాలన్ పేర్కొంటూ, బియ్యం ఇవ్వకుండా కేవలం సంఖ్యా వివరాలు ఇచ్చే మంత్రి ప్రభుత్వంలో ఉండే హక్కు లేదని చెప్పారు.

ప్రజల ధనంమధ్య ఆర్థిక మంత్రి సూతోషిస్తున్నారని, సువర్ణ నియంత్రణ ఉత్తర్వులాగ ముందు ఎప్పుడూ ఏ ప్రభుత్వ చర్య కూడా ప్రజలకు ఇంత దైన్యత కలిగించలేదని చెప్పారు.

అమెరికా రేడియోతో ఒప్పందానికి బాధ్యత నుండి తప్పించుకోవటంను ప్రభుత్వ యత్నాన్ని అంగీకరించ వీలులేదని శ్రీ గోపాలన్ పేర్కొన్నారు.

సంయుక్త వైమానిక విన్యాసాలు, తాటస్థ్య విధానానికి దూరంగా అవుతున్నందుకు మరొక నిదర్శనం. ఆగ్నేయ ఆసియా, ఆఫ్రికా దేశాల ఆవిర్భావం పట్ల భారతదేశం తీసుకున్న వైఖరివల్ల, సంయుక్త వైమానిక విన్యాసాలకు భారతదేశం అంగీకరించినప్పుడు ఆఫ్రికా—ఆసియా దేశాలు మనలను అనుమానంతో చూడటం ఆశ్చర్యకరం కాదని అన్నారు.

ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు మధ్య పూర్తి వైరుధ్యం ఉందని శ్రీ గోపాలన్ చెప్పారు. ఆర్థిక సంబంధమైన తీర్మానాలను తగ్గించేటందుకు ఆవడి తీర్మానం చేశారు. కాని దేశ చరిత్రలో ఎప్పుడు కూడా నేటివలె ఆర్థిక వ్యవస్థలో ఇంత గొప్ప భాగం గుత్తాధిపతుల అధికారం క్రింద ఉండలేదు.

శ్రీ మొరార్కా సమర్థన

శ్రీ ఆర్. ఆర్. మొరార్కా (కాంగ్రెస్) మాట్లాడుతూ ప్రభుత్వం సాధించిన పనులు చెప్పుకోదగినవని, వ్యవసాయోత్పత్తి 50 శాతం, పారిశ్రామికోత్పత్తి 100 శాతం పెరిగిందని పేర్కొన్నారు.

సువర్ణ నియంత్రణ నిబంధనలను, నిర్బంధ పొదుపు పథకాన్ని శ్రీ మొరార్కా సమర్థించారు.

బంగారం అక్రమ రవాణాదారులు డబ్బు ఇచ్చి సువర్ణ నియంత్రణ ఉత్తర్వుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. స్వర్ణకారులకు పనిపాటులు లేకుండా పోవడం, బంగారం దొంగరవాణాను పై ఉత్తర్వు నిరోధించినట్లు సాక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ ధరల విధానం మొత్తంమీద విజయవంతం అయిందని చెప్పారు.

జాతీయసమైక్యతకు హాని

శ్రీ కె. మనోహరన్ (ద్రావిడ మున్నేట్ర కళగం) ప్రసంగిస్తూ అవాంతర స్థితిని ప్రభుత్వం దుర్వినియోగం చేయడం ద్వారా జాతీయ సమైక్యతకు నష్టం కలిగిస్తున్నదని నిందించారు.

చైనా వారిని ఓడించేయడంలో ప్రభుత్వానికి సహాయం చేస్తామని అన్ని పార్టీలు వాగ్దానం చేసినప్పటికీ, అధికార పార్టీ ద్వారా ప్రభుత్వం వాతావరణాన్ని చెడగొట్టిందని అన్నారు.

సువర్ణ నియంత్రణ ఉత్తర్వును, నిర్బంధ పొదుపు పథకాన్ని శ్రీ మనోహరన్ ఖండించారు.

శ్రీమతి రేణుకా రే (కాంగ్రెస్) మాట్లాడుతూ దేశం దురాక్రమణ కాలం ఎదుర్కొంటున్న నేటి ప్రమాద సమయంలో, ప్రభుత్వాన్ని స్వార్థాలు పట్టకుండా బలపరచడం అందరి బాధ్యత అని చెప్పారు.

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి (స్వతంత్రుడు) ప్రసంగిస్తూ ప్రభుత్వం సంతృప్తికరంగా వ్యవహరించలేదని అవిశ్వాస తీర్మానం చాటుతున్నట్లు చెప్పారు.

చైనా దురాక్రమణ సంగతిని ప్రజలనుండి ప్రభుత్వం దాచిపెట్టినట్లు నిందించారు. అమెరికా రేడియోతో ఒప్పందాన్ని గురించి చేసిన వారిపై ఏమి చర్యలు తీసుకొంటున్నారని ప్రశ్నించారు.

దాస్ నివేదిక, ఈశాన్య సరిహద్దు పరాజయాల దర్యాప్తు తర్వాత కూడా ప్రధానమంత్రి, ఆవిడతి క్రిందివారిపై నమ్మకం ఉన్నదని చెప్పడం వింతగా ఉన్నదని పేర్కొన్నారు. ఆలాంటి మాటలు ఆయన పట్ల కూడా సందేహాలు పెట్టుకోడానికి ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.

కాంగ్రెస్ నుండు పునాదివాదికి విరాళాలు. అవినీతి ఆరోపణ దర్యాప్తుకు ఉన్నతాధికారసంఘం నియమించాలని శ్రీ శాస్త్రి అన్నారు.

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 23)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఇంగ్లీషులో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లల్లో; ఉదయం: 6—30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని: (శ్రీ శేషు) ప్రభాతం 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా. 7—15 విరామ సంగీతం, 7—20 గాంధీ మార్గము, 7—30 వెంకటేశ్వరి, 7—45 బాలకృష్ణారావు బృందం: ఖయాల్, 8—00 ఆం. వా. 8—15 దేశభక్తి పాటలు: బృంద గానము, శారదా శ్రీనివాసన్: బృందం, 8—30 ఎస్. ఎస్. శ్రీనివాసన్ వేణువు, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 వనితావాణి, (విజయవాడనుండి రిలే), 1—40 హిం. వా. 1—50 తె. వా. 2—10 ఉ. వా. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15, ప్రసారాంశం, 6—20 పరాశ (శ్రోతలకు, 7—00 తె. వా. 7—15 గాండీవత్ (ఉర్దూ) 7—45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే), 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 విధి విర్ణయము నాటిక, రచన: బి. ఎల్. ఎస్. శాస్త్రి, 9—45 బాల కృష్ణారావు బృందం: ఖయాల్, 10—00 హిం. వా. కానన్: ఖయాల్, 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లల్లో; మధ్యాహ్నం: 2—00 వాతావరణ సూచన, ఎ. భువనేశ్వరి, సాయంత్రం 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి రూపకం రచన: సత్యం శంకరమంచి, 9—25 విరామ సంగీతం, 9—45 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, 10—35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లల్లో, ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా. 7—15 పాట విశేషం, 7—20 గాంధీ మార్గము, 7—30 [illegible] 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి — స్త్రీల కార్యక్రమం, 1—40 హిం. వా. 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి (హైదరాబాద్ నుండి రిలే). 7—45 సంగీత కచేరి (మద్రాస్‌నుండి రిలే). 8—00 ఆం. వా. 9—25 విరామ సంగీతం, 9—30 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 9—45 [illegible], 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లల్లో; ఉదయం: 6—45 మంగళగానం, 8—00 [illegible], మధ్యాహ్నం: 1—00 హిందూస్థానీ సంగీతము, అలీ అక్బర్ ఖాన్, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 వాతావరణ సూచన, గీత మంజరి, సాయంత్రం: 6—30 టి. ఎస్. వెంబు అయ్యర్, 7—45 ఎమ్. ఎల్. వసంతకుమారి, తిరువెన్కాడు సుబ్రహ్మణ్యం: పియానిస్ట్, [illegible] ఎన్. కృష్ణమూర్తి రావు: [illegible], టి. ఎస్. [illegible] అయ్యర్: ఘటం, 8—55 విరామ సంగీతం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 [illegible] (9—30 నుండి 10—30 వరకు పార్లమెంట్ పై [illegible]) 9—45 [illegible], 10—00 [illegible], 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లల్లో, ఉదయం: 6—40 ఆం. వా. 7—00 తె. వా. 7—15 సంగీత మంజరి, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం. వా. 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—35 టి. ఎస్. వెంబు అయ్యర్, 7—00 తె. వా. 7—15 సంగీతమాల, 7—30 జయభేరి రూపకం (హైదరాబాద్ నుండి రిలే), 9—00 ఆం. వా. 9—45 పాశ్చాత్య సంగీతం, 10—30 ఆం. వా. 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లల్లో, వివిధభారతి (రిలే).

కేరళలో స్వర్ణకారుల నిరాహార సత్యాగ్రహం

తిరువనంతపురం, ఆగస్టు 20— స్వర్ణ కారుల పథకాలను తీవ్రంగా, సమర్థవంతంగా అమలు జరపాలని కోరుతూ కేరళలోని వివిధ జిల్లా కేంద్రాల్లో కలెక్టరు కార్యాలయాల ఎదుట విన్న నిరాహార సత్యాగ్రహం ప్రారంభించారు. ఈ సత్యాగ్రహం ఆగస్టు 30 వరకు జరుగుతుంది. అఖిల కేరళ స్వర్ణకారుల సంఘం ప్రతినిధి చెప్పారు.

శ్రీ లక్ష్మీకాంత కవిచే సుందరభారత కావ్య ప్రశంస

శ్రీ సముద్రాల రాఘవాచార్యులుకు శ్రీ సుందరాచారిచే కృతి సమర్పణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తిరుపతి, ఆగస్టు 20—

శ్రీ త్యాగరాజ మందిరంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాల ఆంధ్ర భాషా చార్యులు శ్రీ పింగళి లక్ష్మీకాంత కవి అధ్యక్షతక్రింద జరిగిన సభలో 'ప్రసన్నకవి' శ్రీ శంకరంబాడి సుందరాచారి తాము రచించిన "సుందర భారతి" కావ్యాన్ని శతావధాని శ్రీ సముద్రాల రాఘవాచార్యులుకు కృతి నిచ్చారు.

వేదగానానంతరం శ్రీ సుందరాచారి స్వాగతం చెప్పారు.

శ్రీ చేబోలు సుబ్రహ్మణ్యశర్మ తాను పింగళి లక్ష్మీకాంతంపైనా శ్రీ సుందరాచారిపైనా శ్రీ రాఘవాచార్యులపైనా రచించిన పద్యరత్నాలను చదివారు.

శ్రీ వి. ఎస్. వెంకటనారాయణ సభ జయప్రదంగా జరగాలని కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి శ్రీ స్థానం నరసింహారావు పట్నంనుంచి పంపిన సందేశాలను చదివారు. శ్రీ అన్నయ్యర జ వెంకటేశ్వరరావు, ఐకిక శాలువను బహూకరించారు.

శ్రీ లక్ష్మీకాంతం ఇట్లా ప్రసంగించారు:— వివాహం చేసేందుకు కన్యాదాతలు పడే అవస్థను శ్రీ సుందరాచారి ఇంతవరకూ పడ్డారు. ఆయన పడిన ఆవేదనచూస్తే కవిత్వం ఎందుకురా అని అనిపిస్తుంది. పుస్తకంలోని ఆవేదనలు పాటితో అంటేవారు. అదే కవిత్వం. వాల్మీకి రామాయణం ఇట్లాగే ఉప్పొంగింది. వ్యాసు న్నిలోకానికిగాను వ్రాయుచున్నారు. కవిత్వం వ్రాయటం లోకోద్ధేసం కోసం. అందుకే భారతాన్ని వ్యాసుడు వ్రాశారు. కొంతమందికి తల్లిదండ్రులు పెట్టిన పేరు సార్థక మవుతుంది. సుందరాచారిగారి సంగతి అది. తిరుపతిశాస్త్రిగారు వెంకటశాస్త్రిగారు 20వ ఏట కలిశారు. వెంకటశాస్త్రిని ఎవ్వరో పెట్టిన పేర్లుకావు. కాని తిరుపతి వేంకటపు పేరు సార్థకమైనది. సుందరాచారిగారు భారతం సుందరమైన భారతమైనది. భారతం ఇతిహాసం. ఇతిహాసం అంటే జాతియచరిత్ర. పురాణం అంటే ప్రపంచ చరిత్ర. రామాయణం ఒక కాలం చరిత్ర. భారతం మానవ జాతి చరిత్ర. పురాణం అరే చరిత్ర. వ్యాసుడు వైశంపాయనునుకంటే వాణి వ్రాసిన ఉత్కృష్టమైన గ్రంథం. వ్యాసుడు వచ్చినచోటికి మహర్షి వ్యాసుని ఉద్దేశాన్ని వారు బాసిన్నారు. [illegible] యారు. [illegible] వ్యాసుడు విదిచెంచలేదు.

తెలుగువారికి భారతం ముఖ్యగ్రంథం. ద్వాపరాంతంలో సంఘీభావం లేనప్పుడు ధర్మం దెబ్బతిన్నప్పుడు [illegible] ధర్మాన్ని పునరుద్ధరించటానికి వ్యాసుడు గ్రంథ రచన సాగించారు. పవనకు భీష్ముడు. భీష్ముడు పుట్టుకగానే చతుర్వేద వేత్త, తెలుగున వంశమునకు ఇచ్చిన ధర్మాలను భీష్ముడి ద్వారా [illegible] వ్యాసుడు వివరించారు. [illegible] ధర్మాలను దృష్టిలో పెట్టుకొని రచించారు. ఆదినిపాత్రత్వాన్ని కంటె తెలుగువారు నన్నయభారతానికే అధికగౌరవం చూపిస్తున్నారు. నన్నయకు వ్యాసునుంచి వాల్మీకి సేవలుకూడా వాల్మీకి మహిమ. వ్యాసుడు మహర్షి. ప్రజల [illegible] ప్రత్యేకత. ఆ గ్రంథాన్ని [illegible] సంక్షిప్తం చేయటం అంత సులభం కాదు. సుందరాచారిగారి జీవితం భారతంతో స్థిరత్వమైనది. "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" అనే పాటను మార్యకుమారి [illegible] అప్పుడే అనుకొన్నాను, తెలుగుజాతికి [illegible] ఉన్నారని. కవిత్వంలో [illegible] వారి ఆదరణ లేనిదే వారి [illegible] భారతం [illegible]. [illegible] ఒక [illegible] నీతి బోధించేది [illegible] సంస్కృతంలోని భారతం కూడా ఉంది. ఇప్పుడు [illegible] సంస్కృత పదాలు [illegible] ఒక రచనలో [illegible] పెట్టినా తెలుగుకు సంపూర్ణ [illegible] ఆనాటి తెలుగు పద్యాలు కొన్ని [illegible] గీతా పద్యాల్లో వేరవేరు పదాలు ఉంటుంది. విషయం ఏదైనా ఉచిత వ్యాసం వ్రాసిన వారు మన సుందరాచారిగారే. ఆత్మీయంగా వ్రాశారు. సర్వవిధాలా ఉత్తమమైన గ్రంథం 'సుందర భారతం', స్థూలంనుంచి సూక్ష్మాన్ని గ్రహించారు ఈ కవి. భారతంలోని స్థూలత్వాన్ని వదిలిపెట్టి సూక్ష్మాన్ని పట్టుకొని కావ్యం సృష్టించి ధన్యుడైనాడు మన సుందరాచారి".

అంతట శ్రీ సుందరాచార్యులు, పుష్ప చందన తాంబూలాలతో తన కావ్యాన్ని శ్రీ రాఘవాచార్యులుకు కృతినిచ్చారు. శ్రీ రాఘవాచార్యులు, కృతిపత్రను కాశ్మీరు శాలువతో సత్కరించారు. శ్రీ విద్వాన్ వాగయ్య ఇట్లా అన్నారు: శ్రీ సుందరాచారి, కవితాశక్తిని కొనియాడారు. "శ్రీ సముద్రాల రాఘవాచారి ఈ కావ్య కన్యను స్వీకరించడం నాకు ఎంతో సంతోషం. ఇటువంటి వారికి మేము షష్టిపూర్తి చేశాం. ఇప్పుడు మరొక ఉత్సవం చేస్తున్నాం. వారు ఈ కావ్యకన్యకతో షష్టిపూర్తి చేసుకోవాలని ఆశిస్తున్నాను" అన్నారు.

శ్రీ ముదిగొండ లింగమూర్తి మాట్లాడుతూ పులకు ప్రోత్సాహం అధికంగా ఉండాలన్నారు. శ్రీ సుందరాచారి వంటి కవులను పోషించటానికి ఒక ధర్మనిధి ఏర్పాటుకావాలని సూచించారు. శ్రీ సముద్రాల వారి సాహితీసేవను కొనియాడారు.

శ్రీ జి. ఎన్. ఎస్. ఆచార్య సుందర భారతం లోని కొన్ని పద్యాలను చదివి, వాటిని మూల భారతంలోని పద్యాలతో పోల్చి, శ్రీ సుందరాచారి, ప్రతిభాపటిమను ప్రశంసించారు.

శ్రీ లాంపులు శాస్త్రి, ప్రజలలో నీతి, మతాసక్తి, బుజ ప్రవర్తన, తెలివితేటలు పర్ధిల్లాలంటే, విద్యార్థి దశలో విధిగా భారత భాగవత రామాయణాలను బోధించాలని, ఇటువంటి గ్రంథాలు జాతి శ్రేయస్సుకు అవసరమని అన్నారు.

శ్రీ సుందరాచారి

విద్వాన్ విశ్వం ఈ క్రింది విధంగా వ్రాసి పంపిన వ్యాసాన్ని శ్రీ వై. కె. వి. నరసింహాచారి చదివారు: "మహాభారతం వంటి ఉద్గ్రంథాన్ని అన్నివిధాలా వైజ్ఞానిక ధార్మిక విశేషాల ప్రోవుగా ఉన్నదానిని, ఎక్కడిక్కడ, కథ్యానికి సుమా అన్నట్లు రచించటం, ఎంత గుండె దిటవుగలవారికైనా సాధ్యం కానిపని. వచనంలో కొందరు, ద్విపదలలో కొందరు, నాటకాలుగా కొందరు, ఇలా పలువురు పలురూపాలలో దాని దించుకున్నా, దనిని వ్యాఖ్యంగానే వ్రాసినవారు అత్యల్పులు. శ్రీ సుందరాచారి ఆ సాహసానికే పూనినారు. ఇలాంటి సంగ్రహంలో ఎంత చేయ దిరిగిన వారికైనా అటు సంగా, కాపట్టేది, దేనిని వదులుకొనేది. శ్రీ సుందరాచారి సమర్థంగా ఈ సంగ్రహం చేశారు. [illegible] తెలుగులోని పాఠకులకుతో, ఎక్కువగా తోచకుండా, నగుప్తుకొని వచ్చిన కవి చెవివాల సన్నిహితమైన ఈ తెలుస్తూనే ఉన్నది. ఇలాంటి అనేక మహాగ్రంథాలను గ్రోవలను సంతరించి, వాటిపై సుగంధం సాహిత్యలు అన్నిటిని ఈ కవి పునరుద్ధరిస్తారని ఆశిస్తున్నాను."

శ్రీ కనుమలూరి వేంకటేశ్వరరావు ఇలా ప్రసంగించారు:— సుందరాచారిగారు' భావకవిత్వం వ్రాశారు. ఎంకిపాటల్లాంటి పాటలు వ్రాశారు. భారత భాగవత రామాయణాలను తేటగీతులలో వ్రాశారు. అందు రెండు విధాల బాహ్య సౌందర్యం, అంతః సౌందర్యం. పద్య ప్రయోగ నైపుణి, శైలి, బాహ్యమైనవి. భావం, శిల్పం, అంతరంగికం. ఈ రెండూ సుందరాచారిగారి సుందర సుందర సౌలభ్యం. సుందరాయణాలుగా చుట్టిన శిల్పాలు చేసిన [illegible], మాటలు, సామెతలు, పట్టుబడ ఉదాహరణాలు అనేకం చెప్పవచ్చు. సువిధానంలో భారతాన్ని వ్రాసినారు ఈ ప్రతిభాశాలియైన కవి. పాండిత్య ప్రదర్శనను గురించి పట్టించుకొన్న ప్రతిభ ముఖ్యం. అంతటి భారతాన్ని ఒక్క ముఖ్యవిషయాన్ని వదలకుండా, గుళిగా సంగ్రహించారు. ఇది నిజంగా సుందరశిల్పం.

తిరుపతి పురపాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. ఎస్. వెంకటనారాయణ ఇట్లా ప్రసంగించారు:—సుందరాచారి గారు ప్రజా కవి. తమ గంధాన్ని వరించిన సాహిత్య చక్రవర్తి శ్రీ సముద్రాల రాఘవాచార్యులకు అంకిత మిచ్చారు. సుందరాచారిగారు ఇది వరకే సుందర రామాయణం రచించి, రసికలోక చక్రవర్తి శ్రీ అనంతపద్మనాభ శర్మ గారికి కృతినిచ్చారు. విద్యార్థులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారిపట్టు సుందరాచారిగారి పుస్తకాన్ని నిండు మనసుతో ఆదరించారు. సుందర గీతాంజలిని వీరు అనువదించారు. అది అనువాదంగా తోచక, స్వతంత్ర కావ్యం వలెనే భాసిస్తున్నది. వీరి రచనలనుంచి రసపోషణ సంవిధానాన్ని ఎన్నిటినైనా ఉదహరించవచ్చును. ఆది పదాల ప్రోవు. అంతే పదాల కూర్పు. సాహిత్య సౌభాగ్య సుగమం"

శ్రీ సుందరాచారి వందన సమర్పణ చేశారు. సభకు శ్రీయుతులు గోవిందరాజుల నాయుడు, విద్వాన్ సుబ్రహ్మణ్యం పిళ్లై, ఎం. ఎస్. పకాలపు, డా. వెంకటరామయ్య, తిమ్మా రెడ్డి కోదండరామయ్య ప్రభృతులేకాక పెక్కుమంది విచ్చేశారు.

ప్రొద్దుటూరులో శ్రీ కృష్ణజయంతి

ప్రొద్దుటూరు, ఆగస్టు 20—శ్రీ కృష్ణ మోహన్ కంపెనీ యజమాని తమ తండ్రి స్మృత్యర్థం శ్రీ కృష్ణజయంతి నాడు కవి పండిత సభ ఏర్పాటు చేశారు. మహాకవి శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ అవధానం సుబ్బాశాస్త్రులు వేదగానం చేశారు. శ్రీ మీగడ నరసింహారెడ్డి ఆంధ్ర మహా భాగవత దశమస్కంధంలో కృష్ణావతార ఘట్టం గానం చేశారు. శ్రీమతి పి. రాజ్యం బృందం "క్షేత్రయ్య మువ్వగోపాల పదాలు" గానం చేశారు. శ్రీ సి. వి. సుబ్బన్న శతావధాని స్వాగతం చెప్పారు.

శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రులు, శ్రీ గొల్లాపిన్ని వాసుదేవశాస్త్రి, శ్రీమతి పి. రాజ్యం, శ్రీ మీగడ నరసింహారెడ్డి, శ్రీ సి.వి. సుబ్బన్న శతావధానిగార్లకు శ్రీ జాటూరు రమణయ్య సత్కారం జరిపారు.

శ్రీ వెంకటశేషశాస్త్రి ఇట్లా ప్రసంగించారు: "ఈ సాహిత్య సమావేశం మూడు విధాలైన ప్రయోజనాలను సాధించుతున్నవి. పితృభక్తి పరాయణత్వం, శ్రీ కృష్ణజయంతి పేర దైవభక్తి ప్రేరణం, కవి కావ్యాలద్వారా సాహిత్య ప్రోత్సాహం శ్రీ కృష్ణపరమాత్ముడు తన చర్యలద్వారా, మహత్త్వ ప్రదర్శనల ద్వారా మానవ హృదయాలను చక్కగా పక్వంచేసి, ఉత్తమాశయ సన్మానులు మొలిపించి, పండించేవాడు. కనుకనే ఆయనకు 'కృష్ణ'డనే పేరు సార్థకమైనది. ఆయన జన్మించిన మాసము శ్రావణం (వర్షోబ్బురుపుత), నక్షత్రం, రోహిణి, (అంకురింపచేసేది) కావటం పై భావాన్ని దృఢపరచుచున్నది. ఈ భావాలను అంకురింప చేయుటానికి శ్రీ జాటూరు రమణయ్య ఈ సమావేశం జరిపించటం అభివందనీయం"

తదుపరి పరతంత్ర స్వతంత్ర శ్రీ గొల్లాపిన్ని వాసుదేవశాస్త్రి కృష్ణతత్వాన్ని గూర్చి, అష్ట భార్యలు కలవాడు కావటాన్ని గూర్చి, అవతార విశేషాలను గూర్చి, భారత భాగవత రామాయణాది పురాణాలనుంచి అనేక ఉదాహరణలిస్తూ కృష్ణభక్తి ప్రాశస్త్యాన్ని విపులంగా చెప్పారు.

శ్రీ ఎన్. ఎల్. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

పెనుమూరు గ్రామంలో శ్రమదాన కార్యక్రమం

చిత్తూరు, ఆగస్టు 20—అడికృత్తిక ఉత్సవాల సందర్భంగా పెనుమూరులోని సమితి కార్యాలయ సిబ్బంది, స్థానిక విద్యావంతుల విద్యార్థులు కలసి పాకాల—పెనుమూరు రోడ్డు నుంచి 2 ఫర్లాంగుల కొత్త రోడ్డును కన్నికల కొండవరకు వేశారు. ఈ కన్నికల కొండలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం ఉన్నది. పూర్వం ఈ దేవాలయంవరకు మంచి బాటలు లేవు. ఈ అడికృత్తిక ఉత్సవ సందర్భంలో యాత్రికులకు సౌకర్యం కల్పించే నిమిత్తం గ్రామస్థులు, పగలు రాత్రి నిద్రపోకుండా పనిచేశారు. ఈ కార్యక్రమం అంచనా రూ. 2 వేలు.

దేవాలయాల చారిత్రక పౌరాణిక సమాచారం

సేకరించాలని కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్య స్వామివారి సూచన

మధురై, ఆగస్టు 21—

కులం, వర్గ, వర్ణ విభేదాలను విస్మరించి ప్రజలందరూ రథోత్సవంలో కలిసిమెలసి మెలగుతారని, అందువలన ప్రతి దేవాలయంలో ప్రతి సంవత్సరం రథోత్సవం విధిగా నిర్వహించాలని కంచికామకోటి పీఠాధిపతి, జగద్గురు శ్రీ శంకరాచార్యస్వామివారు మధురైకి సమీపంలో ఆదివారం జరిగిన సదస్సులో ఉద్బోధించారు.

శివాచార్యులు, వైష్ణవాచార్యులు, పండితులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, ధర్మకర్తలు ఆవేకులు ఆగమ, శిల్ప విద్యత్ సదస్సు మూడవ రోజు సమావేశానికి హాజరయారు. ఈ సమావేశంలో స్వామివారు ప్రసంగించారు.

"రథోత్సవం నిజమైన సమైక్యతకు దోహదం చేస్తుంది. హరిజనులు, బ్రాహ్మణులు, హెచ్చుతగ్గులను మరచి దేవాలయ రథాన్ని నడపడానికి కలుస్తారు. దేవాలయంలో జరిగే ఇతర ఉత్సవాలలో కొన్ని సేవలు చేయుడానికి కొంతమందే అర్హులు. రథోత్సవం అట్టిది కాదు. సంవత్సరంలో ఒక రోజున ఈ రథోత్సవంలో ప్రజలు అందరూ కలుస్తారు. కులవర్ణ వివక్షణ లేకుండా రథోత్సవంలో అందరూ కలుస్తారు. ఈ రోజులలో దేవాలయ రథాల ఉపయోగం తగ్గింది. ఇంకా రథోత్సవాల జరిపే దేవాలయాలలో వాటిని యంత్ర సహాయంతో నడపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కోరథాలను యంత్ర సహాయంతో నడపడానికి ప్రయత్నించకూడదు. ప్రతి దేవాలయంలో రథోత్సవాన్ని దేవాలయాధికారులు, ప్రజలు నిర్వహించాలి. రథోత్సవాలు ప్రజలలో సమైక్యతను నెలకొల్పగలవు. క్షేత్ర పురాణాలను దేవాలయాధికారులు పరిరక్షించాలి. చాలా దేవాలయాల చారిత్రక, పౌరాణికసమాచారం మరుగున పడిపోయింది. ఆయా దేవాలయాల చారిత్రక సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నించాలి. శివాలయాల చరిత్రకు సంబంధించిన వ్రాతప్రతులు తమవద్ద ఉంటే శివాచార్యులు వాటిని అచ్చొత్తించి ప్రకటించాలి. ఈ కార్యక్రమంలో సదస్సుకూడా వారికి కొంత సహాయం చేస్తుంది. దేవాలయ గ్రంథాలయాలలో క్షేత్ర పురాణాలకు సంబంధించిన గ్రంథాలను ఉంచాలి. ఆ గ్రంథాలను పఠించి ప్రజలు ఆయా దేవాలయ పవిత్రతను గ్రహించగలుగుతారు" అని శ్రీ స్వామివారు తమ ప్రసంగంలో వివరించారు.

ఉన్నత సంప్రదాయాలను నిలబెట్టాలి

హిందూ దేవాలయ ధర్మాదాయశాఖ కమిషనర్ శ్రీ సారంగపాణి ముదలియార్ సమావేశంలో ప్రసంగిస్తూ మన దేవాలయాల ఉన్నత సంప్రదాయాలను నిలబెట్టాలని సూచించారు. ఆగమాలు ప్రమాణాలు [illegible] వాటిని శివాచార్యులు విధిగా అర్థపించాలని పేర్కొన్నారు. దేవాలయాలలో జరిగే పూజావిధిన దేశానికి, ప్రజలకు క్షేమంచేకూరగలదని చెప్పారు. సదస్సు చేసిన సూచనలను తమశాఖ అమలుపరుస్తుందని హామీ యిచ్చారు.

శైవ వైష్ణవ పూజా విధానాలమధ్య ప్రాథమిక సమైక్యత కలదని నిరూపించడానికి ఈ సదస్సు ఏర్పాటు చెయబడినది. పంచరాత్ర ఆగమాల ప్రకారం జరగవలసిన పూజా విధానంపై నిన్న ఉదయం చర్చ జరిగింది. పలువురు ప్రముఖులు చర్చలో పాల్గొన్నారు.

స్వాములవారి అసమాన ప్రతిభ

నిన్న జరిగినచర్చలో ఒక విశేషం కనపించింది. శివాచార్యులను, వైష్ణవాచార్యులను ఒక్కొక్కరిని సభికులకు పరిచయంచేసినప్పుడు, ఆయా దేవాలయ స్థల పురాణాన్ని స్వాములవారు వివరించి చెప్పారు.

ఒక్కొక్క దేవాలయ విశిష్టతను, చరిత్రను స్వాములవారు ఇలా ధారాళంగా వివరించడం చూచి వారి ప్రతిభకు సభికులు ఆశ్చర్యచకితులయారు. ప్రతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుతోను స్వాములవారు వ్యక్తిగతంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను, దేవాలయాల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

భోజనాల అనంతరం ఆగమాలపై పండితులు ప్రసంగించారు. విగ్రహారాధన ప్రాముఖ్యాన్ని వివరించారు. శైవులు, వైష్ణవులు విగ్రహాలను ఆరాధిస్తారని, భక్తి కుదిరినవాడు శాఖా విభేదాలు మాయమవుతాయని ప్రముఖులు చూపెడుతూ ప్రసంగాలు జరిగాయి.

కాంబోడియాలో శైవ దేవాలయాలను గురించి డాక్టర్ కె. ఫిలియోజట్ మాట్లాడారు. దక్షిణ భారతదేశంలో ఆచరణలోవున్న సంప్రదాయాలు ఆ ప్రాంతాలకు కూడా వ్యాపించాయని తెలియజేశారు.

కొంతమంది పండితులకు స్వాములవారు బిరుదులను ప్రసాదించారు.

దక్షిణ భారతదేశంలో దేవాలయాలనుగురించి తెలిపే ఫిలిం ప్రదర్శన జరిగింది.

ఆగమ శిల్ప శాస్త్రాలను కాపాడి వాటిని ప్రచారం చేయడానికి కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్య స్వామివారు ఒక సదస్సును ఏర్పాటు చేశారు.

రాజ్యాంగ 17 వ సవరణకు నిరసనగా సంతకాలు

అనంతపురం, ఆగస్టు 20— భారత రాజ్యాంగ 17వ సవరణ చట్టానికి నిరసనగా అనంతపురం జిల్లాలోని అన్ని గ్రామాల రైతుల నుంచి సంతకాలు సేకరించాలని ఇటీవల జరిగిన జిల్లా స్వతంత్రపార్టీ సమావేశంలో తీర్మానించామని జిల్లా సంఘ అధ్యక్షుడు శ్రీ డి. అశ్వర్థప్ప తెలియజేశారు.

ఈ జిల్లాలో 800 రెవెన్యూ గ్రామాలు, 2 వేల పల్లెలు వున్నవని, జిల్లా కార్యకర్తలు స్థానికంగా తాము తమ ప్రాంతాలలో పర్యటించి రైతుల నుంచి సంతకాల సేకరించనున్నారని వారన్నారు. ఈ జిల్లాలో కనీసం 3 లక్షల సంతకాలు సేకరించి, ప్రధాని శ్రీ నెహ్రూకు స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగాకు పంపనున్నామని వారన్నారు.

భారత రాజ్యాంగ 17వ సవరణ తమ నిరసన తెలియజేస్తూ అనంతపురం జిల్లా న్యాయవాదుల సంఘ సమావేశంలో తీర్మానాలు చేశారు. ఈ సమావేశానికి శ్రీ ఆర్. కన్నశాస్త్రి అధ్యక్షత వహించారు. ఈ మాతన సవరణను భారత రాజ్యాంగంలో చొప్పించే పట్ల దానివల్ల ప్రజలు హెచ్చుగా ఇబ్బందులను ఎదుర్కోవటమే కాకుండా దానివల్ల పౌరుల ప్రాథమిక హక్కులు హరించిపోగలవని తీర్మానించారు.

ఈ తీర్మానాన్ని శ్రీ పి. రాజశేఖరరెడ్డి ప్రతిపాదించారు. శ్రీ టి. రామలింగారెడ్డి బలపరిచారు. (ప్ర. వి.)

మొరాకోలో అమెరికా సైనిక స్థావరం అప్పగింత

కెసబ్లాంకా, ఆగస్టు 21—1942 నవంబరులో మిత్ర సేనలు మొరాకోలో దిగినప్పటి నుంచి అమెరికా ఆక్రమణలో ఉంటున్న నౌకా వైమానిక స్థావరంలో కొంతభాగం నిన్న అమెరికా మొరాకో ప్రభుత్వానికి అప్పగించింది. మొరాకోలో విదేశీ స్థావరాలు తొలగించాలనే తీర్మానం అనుసరించి ఇకటి అన్ని స్థావరాలు అమెరికన్లు మొరాకో ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు మొరాకో ఉద్యోగులు తెలిపారు.

పాఠశాలల్లో సమన్వయ వ్యాయామశిక్షణ ఏర్పాటు

విద్యార్థులకు సైనిక శిక్షణపై కేంద్ర సలహామండలి సిఫార్సు

ఢిల్లీ, ఆగస్టు 21— దేశంలోని పాఠశాలలన్నింటిలో నూ సమన్వయ వ్యాయామ విద్య, జాతీయ క్రమశిక్షణ పథకాన్ని విధిగా అమలుజరపాలనీ, ప్రస్తుత ఆక్జిలరీ కేడెట్లను 'ఈ కార్యక్రమంక్రింద కలిపివేయాలనీ కేంద్ర వ్యాయామ విద్యామండలి సలహాసంఘం సిఫార్సు చేసింది.

1963—64లో 10 లక్షల మంది యువకులలో జాతీయ శారీక నైపుణ్యం వృద్ధి చేసే పథకాన్ని అన్ని రాష్ట్రాలవారూ విధిగా అమలు జరుపుతూ అంచనాలు సాధించాలని తీర్మానించారు.

4వ ప్రణాళికకు సంబంధించిన వ్యవసాయ విద్య పథకాలను రూపొందించే నిమిత్తం 9 మంది సభ్యులుగల ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఈ సంఘంలో వ్యాయామ విద్యా నిపుణులు శ్రీ పి. ఎం. జోసెఫ్, శ్రీ డి. టి. సాంబ్రీ కూడా ఉన్నారు.

దేశంలో ఇంతవరకూ ప్రభుత్వ గుర్తింపు పొందని వ్యాయామ సంస్థలను పరిశీలించి సిఫార్సులను చేసే నిమిత్తం ముగ్గురు సభ్యులుగల 3 ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు.

బొంబాయిలోని యోగ శిక్షణాలయంవారు యోగ నిపుణుల సదస్సు ఏర్పాటు చేసే నిమిత్తం ప్రభుత్వం సహాయం చేయాలనీ, భవిష్యత్తులో యోగవిద్య అభివృద్ధికి ఒక జాతీయ సంస్థను ఏర్పాటు చేయాలనీ, ప్రస్తుతానికి గ్వాలియర్ లోని లక్ష్మీబాయి వ్యాయామ విద్యా కళాశాలలో యోగవిద్యకు సంబంధించిన ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశారు.

ఈ చర్చలకు వివిధ రాష్ట్రాలకు సంబంధించిన 25 మంది ప్రతినిధులు, మరి కొందరు నిపుణులు హాజరైనారు. ఈ చర్చలకు కేంద్ర విద్యాశాఖమంత్రి డా. కె. ఎల్. శ్రీమాలి ప్రారంభోపన్యాసం చేశారు.

మాలవ్యా ప్రకటన

సభాహక్కులకు భంగకరం కాదని వివరణ

ఢిల్లీ, ఆగస్టు 20—శ్రీ కె. డి. మాలవ్యా తన ప్రకటనలో "నాపై తెచ్చిన ఆరోపణలన్నీ అబద్ధాలు, దురుద్దేశంతో చేసినవి" చెప్పటంలో సభలో ఒకప్పుడు నిజాయితీతో ఆరోపణలు ప్రవక్తి తెచ్చిన సభ్యులకు వర్తించగలదు గావున సభా హక్కులకు భంగకరమని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. కె. దేవ్ నేడు లోక్‌సభలో సభాహక్కుల ప్రతిపాదన నొకదానిని చేశారు.

కాని శ్రీ మాలవ్యా లేచి, తాను కేంద్ర అంతరంగికశాఖ కంపెనీ పుస్తకాలను పరిశీలించి కొన్ని శాఖ తనపై గల ఆరోపణలను అందజేసిన మీదట, "అవి అబద్ధాలనీ, దురుద్దేశంతో చేసినవని వారికి సంజాయిషీ చెప్పాను తప్ప సభలో ఎవ్వరిని ఉద్దేశించి అన్నమాటలు కావని, అవి అబద్ధాలని ఇప్పటికీ చెప్తూనే ఉన్నానని వివరించారు. సభికులకు ప్రవక్తి లేదని సమాధానం విన్నమీదట శ్రీ పి. కె. దేవ్ తన ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నారు.

చేతి పరిశ్రమల ఉత్పత్తి పెంపు

హైదరాబాదు, ఆగస్టు 19— 4వ పంచవర్ష ప్రణాళికలో చేతి పరిశ్రమల ఉత్పత్తిని అధికంగా పెంచుతూ దేశంలో సరకుల విక్రయాలు రెండింతలు పెంచాలని, విదేశాలకు ఎగుమతుల పరిమాణం 50 శాతం పెంచాలని భారత చేతి పరిశ్రమల మండలి సమావేశంలో తీర్మానించారు.

పై ఆశయాల సాధనకై దేశంలోని వివిధ రంగాలపట్ల హెచ్చుగా పెట్టుబడులు ప్రణాళికలో పెంచవలసి ఉంటుందని మరో తీర్మానం చేశారు.

ఇందుకుతోడుగా ఉత్పత్తి రంగంలో ఆధునిక విధానాలను, పనిముట్లను ప్రవేశ పెట్టాలని ఈ పరిశ్రమకు అవసరమైన దిగుమతి సరకులు ఎటువంటి సరఫరా చేయాలని తీర్మానించారు.

ఈ ప్రణాళికా కాలంలో చేతి వృత్తుల వర్తకమునకు సంబంధించిన వివిధ పద్ధతులను హెచ్చుగా పెంచాలని, దనివల్ల 4వ ప్రణాళిక లక్ష్య సాధనకు ఇప్పటినుంచి కృషి సాగాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు. ప్రస్తుతం చేతి పరిశ్రమల సరకుల ఎగుమతులు రు. 21.53 కోట్లు పెరిగినవని, ఇంకా పెంచ వచ్చునని సదస్సు పెట్టి సిఫార్సు చేశారు.

పాలకొల్లులో నాటికల పోటీలు

పాలకొల్లు, ఆగస్టు 18—పాలకొల్లులోమిత్ర బృందం ఆధ్వర్యాన గత ఏడు సంవత్సరాలనుంచి నాటికల పోటీలు జరిపి విజేతలకు విలువైన బహుమానాలు ఇస్తున్నారు. అష్టమ వార్షిక నాటికల పోటీలు అక్టోబరు 27 నుంచి 31 వరకూ అయిదు రోజులు జరుగుతాయి. లోగడ జరిగిన పోటీలలో పాల్గొన్న నాటక సమాజాలవారికి దరఖాస్తు పత్రాలు, నియమ నిబంధనలు త్వరలో పంపుతారు.

పోటీలలో పాల్గొనేవారు సెప్టెంబరు 30 లోగా కార్యదర్శి, మిత్రబృందం, పాలకొల్లు, పశ్చిమ గోదావరిజిల్లాకు రు. 5 ప్రవేశ రుసుంతో దరఖాస్తు పంపాలి. పోటీలలో పాల్గొన గోరే కొత్త సమాజాలవారు తమ చిరునామా తెలియపరిస్తే దరఖాస్తు పత్రాలు, నియమనిబంధనలు పంపుతారు అని మిత్రబృందం కార్యదర్శి శ్రీ ఆకెపాటి రామకోటయ్య తెలియపరుస్తున్నారు.

రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

జైపూర్, ఆగస్టు 21— కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి శారదాభార్గవ నిన్న రాజస్థాన్ నుండి రాజ్యసభకు ఎన్నికైనారు. ఆమెతో పోటీ చేసిన స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ దేవిసింగ్ ఓడిపోయారు.

శ్రీమతి భార్గవకు 79 వోట్లు, శ్రీ సింగ్‌కు 61 వోట్లు వచ్చినవి.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ జ్ఞ నారాయణ్ వ్యాస్ మృతి కారణంగా ఏర్పడిన ఖాళీ ఈ ఎన్నిక జరిగింది.

సంగ్రహ ప్రకటనలు

టెండర్లు

మచిలీపట్టణం మునిసిపాలిటీ

ఈ క్రింద సుదహరించిన గుడ్డను సరఫరా చేయుటకు "గుడ్డ సరఫరా టెండరు" అని పైన వ్రాయబడి సీలు వేయబడిన టెండర్లు శ్రీ కమీషనరుగారిచే గాని, వారిచే ఇందుకై అధికారము పొందినవారిచే గాని 30—8—63 తేదీ సాయంత్రం 4 గం. వరకు అందుకొని ఆ దినమునవే సాయంత్రం 4—30 గంటలకు ఆ సమయమున హాజరులోనున్న టెండరుదారుల ఎదుట తెరువబడును. ప్రతి టెండరు, వాటి ఎదుట సుదహరించిన ధరావతు మొత్తమును చెల్లించిన రసీదుతో చేర్చి పంపవలెను.

1.	45 అం. వన్నాకలిగిన 60వ నెం. కోరా చేనేతగుడ్డ.	328.	15.
2.	కోటులకు సరిపడు తెల్ల బిస్సీగుడ్డ నెం. 11, 12కు వగైరాల ధరలు తెలియపర్చవలెను.	492.	30.
3.	కాకి, బిస్సీగుడ్డ లాగులకు సరిపడు డ్రిల్లు.	200.	15.
4.	కాకి బిస్సీగుడ్డ చొక్కాలకు టోపీలకు సరిపడునది.	300.	15.

పైన తెలియపర్చబడిన మొత్తములు సుమారుగా మాత్రమే. అవలు అవసరమునుబట్టి గుడ్డ కొనబడును.

(సం) ఎమ్. ఎ. బేగ్,
కమీషనరు.

టెండరు నోటీసు

పెదకాకాని పంచాయితీ

Roc. No. 335/63 Dt. 16-8-63.

గుంటూరుజిల్లా గుంటూరు తాలూకా పెదకాకాని పంచాయితీకి 50 కిరోసిన్ వీధి లాంతర్లు (కంస్తీలు పెట్టు) 12' ×10" సైజు వీధిలాంతరు కళాయి లేకుని అద్దములతో వీనికి సరిపడు చట్రము 10'పొడవుగల స్తంభము పూర్తి 4 కాళ్ల బర్రరు దీనికి చిమ్మి బుడ్డితో సహా సప్లయి చేయుటకు 26—8—63 తేదీ సోమవారము సాయంత్రము 4—00 గంటలవరకు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేయబడిన టెండర్లు తీసికొనబడును. అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును. టెండరు డిపాజిట్టు రు. 60—నగదు పంచాయితీ ఆఫీసులో చెల్లించి రశీదు టెండరుతో జతపరచవలెను. టెండరు షరతులు ఆఫీసు పనివేయు కాలములో తెలిసికొనవచ్చును.

(సం) నూతక్కి శ్రీరాములు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఏజెంట్లు కావలెను

స్కూలువారికి, పట్టిలుగలకు ఏజెంట్లు కావలెను. రాబడి 500— వరకు. బహుమతులు అదనం. కేటలాగ ఉచితం.

JINDALS, LUDHIANA.

EDUCATIONAL

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్టణం.

బి. ఇ. డిగ్రీ కోర్సుకు సీటు రానందుకు, విచారించవలసిన పనిలేదు. మీరు ఎ. యం. ఐ. ఇ., పరీక్ష ప్యాసయి చార్టర్డు ఇంజనీరు అవగలరు. బి.పి. లేక బి. ఎస్‌సి. పరీక్ష పూర్తిగా కాని, కొంతభాగంకాని ప్యాసయిన వారికి శిక్షణ కాలం 2 సంవత్సరములు. ఇతరులకు కూడా తగిన కోర్సులు కలవు. కొద్దిసీట్లు మాత్రమే ఉన్నవి. ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారంలకు ప్రిన్సిపాలుగారికి 1 రూపాయి పంపవలెను.

కావలెను

ఎస్.కె. బి. ఆర్. కాలేజి, అమలాపురం

హిందీలో స్పెషల్ ట్యూటర్ ఉద్యోగము నకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు: మద్రాసు యూనివర్సిటీహిందీలో ఫస్టు లేదా సెకండ్‌క్లాస్ ఆనర్సు బి. ఏ., లేదా ఎం. ఏ., లేదా దానికి సమానమైనదిగా ఆంధ్ర యూనివర్సిటీ సిండికేటుచే పరిగణింపబడినడిగ్రీ.

దరఖాస్తు కాపీ వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుకు పంపవలెను.

దరఖాస్తులు ప్రిన్సిపాలుకు 26—8—63కు గాని, అంతకు లోపుగా గాని చేరవలెను.

జి. వి. రామేశం,
ప్రిన్సిపాల్.

ప్రకటనలు

బేరియం కెమికల్సు లిమిటెడ్

ప్రస్తుత తారీఖునుండి 24—8—63 తేదీనాటి నెం. 7978 నుంచి 7982 వరకుగల ఒరిజినల్ షేరు సర్టిఫికెట్లు, పిలవబడే 23 ఈక్విటీ షేర్లకు నెం. 37163— 37185 (రెండు నంబర్లు కలిపి) కొత్త షేరు సర్టిఫికెట్లు జారీ చేయవలసిందని కోరుతూ డాక్టర్ (శ్రీమతి) జానకీదేవి మజీద్ ఈ కంపెనీకి ఒక దరఖాస్తును పెట్టుకొని ఉన్నది. ఇందుమూలమున తెలియపరచడమేమనగా, పైన ఒరిజినల్ సర్టిఫికెట్లను గురించి యీ తేదీనుంచి ముప్పై రోజులలోగా మాకెట్టి క్లెయిములుగాని సమపులుగాని చేయబడకపోయినచో కొత్త షేరు సర్టిఫికెట్లను జారీచేసే నిమిత్తం కంపెనీ అట్టి దరఖాస్తుపై వ్యవహరించడమగును.

ఫర్ ది బేరియం కెమికల్ లిమిటెడ్,
పి. వెంకటేశ్వరరావు,
20—8—63. సెక్రటరీ,
రామవరంపోస్టు, ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

కృష్ణాజిల్లా కో ఆపరేటివు మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, విజయవాడ.

కృష్ణాజిల్లా కోఆపరేటివ్‌మార్కెటింగ్ సొసైటీ వారి తాలూకు రసాయనికపు ఎరువులు యీ క్రింది స్థలములనుండి జిల్లాలో యున్న సహకార సంఘములకు చేర్చుటకు లారీలు కావలసి యున్నది గాన లారీల యజమానులు యీ సంఘముతో కాంట్రాక్టు నిర్ణయించుటకుగాను టెండర్లు 30—8—63 తేదీలోగా పంపవలసినదిగా కోరుచున్నాము.

విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం, నూజివీడు

రైలు హెడ్లనుండి పై స్థలములలో యున్న గోడవునుకు, గోడవుల నుండి జిల్లాలో సహకార సంఘములు యున్న గ్రామములకు ఎరువులు చేరవలసి యున్నది.

5 టన్నుల బరువుగల ఎరువులు తోలకమునకు మైలు 1 కి కిరాయి టెండరులో తెలుపవలెను.

(సం) వల్లూరు కేశవరావు,
ప్రెసిడెంటు.

చి॥ భోజనపల్లి కృష్ణమూర్తికి:

14—8—63 వ నీ ఎల్లిగారు చనిపోయారు. నాకు చాల మస్తీగా యుంటున్నది వెంటనే బయలుదేరి రావలయును.

మీ తండ్రి,
భోజనపల్లి బ్రహ్మయ్య.

కావలెను

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

వాల్తేరు, ఆంధ్రయూనివర్సిటీ కాలేజీలో అప్లయిడ్ ఫిజిక్స్ డిపార్టుమెంటుకు రు.130—5—170 — 7½ — 200 స్కేలులో డ్రాఫ్ట్సమన్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు: అభ్యర్థులు ప్రీ యూనివర్సిటీ తక్కువకాకుండా విద్యార్హతతో లేదా దానికి సమానమైన అర్హతతో, మెషిన్ డ్రాయింగ్‌లో డిప్లొమా లేదా సర్టిఫికెట్టు కలిగి వుండవలెను. లోగడ అనుభవమున్న అభ్యర్థికి ప్రాధాన్యమివ్వబడును. వయస్సు 35 సం. లోపు వుండవలెను.

దరఖాస్తులు ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రారుకు 7—9—63కు గాని, అంతకులోపుగాగాని చేరవలెను. ఉద్యోగములో వున్నవారు దరఖాస్తులను తమ అధికారులద్వారా పంపవలెను. అవసరమైనచో అభ్యర్థులు వాల్తేరులో ప్రాక్టికల్ టెస్టుకు తమ స్వంత ఖర్చులమీద హాజరు కావలెను.

కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 14-8-63.

ఉబ్బసం మందు

చిత్రకూట కొండ మూలికచే 3—9—63 పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, ఉమ్మునదీకం, దగ్గు, ఊపిరాడకపోవటం మొదలైనవి నివారణమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి: Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

అప్పులు

వేము తాకట్టు లేకుండ, నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకై ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి : Citizen Traders (A.P.), Bombay-34.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సుశాఖ, నెల్లూరు

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి ఆఫీసు పొగతోట నెల్లూరులో యీ దిగువ తెలిపిన పనులకు కె.టు ఫారములో సీల్డు టెండర్లు తీసుకొనబడును.

నెం.	పనిపేరు	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు	టెండరు దరఖాస్తు రుసుము	టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేదీ	టెండరు తీసికొనుటకు ఆఖరు తేదీ 4 గం. వరకు
		రూ.	రూ.		
1.	యులికోరు నుండి జముల చెరువుకు వచ్చుచుండాలు ప్రవ్వుట. రామాయపట్నం గ్రామం కందుకూరుతాలూకా నెల్లూరు జిల్లా.	10—20	3850	4—9—1963	12—9—1963
2.	తిరుమలపాడు పాత చెరువును పునర్నిర్మించుట. రావూరు తాలూకా.	10—20	2750	4—9—1963	12—9—1963

జె. రాజారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

పశ్చిమ ఆసియా దేశాలకు బంగారంపనగలు ఎగుమతి

స్వర్ణకారులకు లాభదాయకం: శ్రీ రామకృష్ణ ఆశాభావం

మద్రాసు, ఆగస్టు 21—

14 వన్నెలకన్నా హెచ్చు వన్నెగల బంగారు నగలను భారత దేశంనుంచి పశ్చిమ ఆసియా దేశాలకు ఎగుమతి చేసే వీలు కల్పిస్తున్నందున స్వర్ణకారులకు హెచ్చుగా పని కల్పించవచ్చని భారత ఎగుమతుల మండలి సలహాదారు శ్రీ వి. రామకృష్ణ తెలియజేశారు.

ఇటీవల మద్రాసులో స్వర్ణకారులు, షరాబు వ్యాపారుల సంఘ సమావేశం జరిగింది. శ్రీ రామకృష్ణ ఈ క్రిందివిధంగా అన్నారు:—14 వన్నెలకన్నా హెచ్చు వన్నెకలిన బంగారు నగలను పశ్చిమ ఆసియా దేశాలకు ఎగుమతిచేసే వీలు కల్పిస్తున్నందున, ఈ విషయమై కేంద్రం తీవ్రంగా యోచిస్తున్నది. దానివల్ల స్వర్ణకారులు తమ నైపుణ్యాన్ని వినియోగించుకొని, పని కల్పించుకోటమే కాకుండా హెచ్చుగా విదేశీ మారకద్రవ్యం లభ్యం కాగలదు.

నేను త్వరలో పశ్చిమ ఆసియా, పశ్చిమ యూరపు దేశాలలో పర్యటించనున్నాను. పై దేశాలలో వెండి, బంగారు వాడకాలకు సంబంధించిన నమూనాలు తీసుకొనివచ్చి భారతదేశం నుంచి పై సరుకుల ఎగుమతికై కృషి చేయనున్నాను. విదేశాలలో గిరాకీ గల హెచ్చు సరుకులను మనం ఉత్పత్తిచేసి ఎగుమతి చేయవచ్చు.

ఈ సరుకుల తయారీకి స్వర్ణకారులు సంఘాలుగా ఏర్పడి ఎగుమతి సరుకులకై అవసరమైన, ఉన్నతమైన బంగారు, వెండి సరుకులను కేంద్ర ఎక్సైజు శాఖ కలెక్టరు పర్యవేక్షణక్రింద తయారుచేయటానికి పూనుకోవాలి. ఇందుకు ప్రత్యేక గిడ్డంగులు కూడా ఏర్పాటు కావాలి.

ఈ కార్యక్రమంలో షరాబు వ్యాపారులు, స్వర్ణకారులు సహకరిస్తూ, దేశానికి మేలు చేకూర్చటమే కాకుండా తాము కూడా బాగ పడాలి.

ఆదోని, ఆగస్టు 20— స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ఆదోనిలోని ట్రాక్టర్ల మరామతు కేంద్ర కార్మికులు రు. 58 రక్షణ నిధికి విరాళం యిచ్చారు. వారు గత నవంబర్ మాసంలో కూడా రు. 58 విరాళం యిచ్చారు.

థాయ్‌లాండ్ బౌద్ధ సమావేశం

దక్షిణ వియత్నాం బౌద్ధుల సహాయానికి ఆలోచనలు

బాంగ్‌కాక్, ఆగస్టు 21—థాయ్‌లాండ్ దేశంలో ఉన్న, థాయ్, చైనీయ, భారతీయ బౌద్ధులందరూ ఆగస్టు 31న ఇచట సమావేశమై, వియత్నాం బౌద్ధుల సహాయార్థమై, నిధుల సేకరణ తదితర సహాయ కృషి విషయాలు చర్చిస్తారని థాయ్‌లాండ్ బౌద్ధ సంఘాధ్యక్షుడు శ్రీ పుయ్‌రజన్ బురాసంద్, నిన్న విలేఖరులకు తెలిపారు.

దక్షిణ వియత్నాం బౌద్ధులు కమ్యూనిస్టు ప్రభావంలో పడిన నిదర్శనం ఏమీలేదని, పైగా దక్షిణ వియత్నాం ప్రభుత్వం బౌద్ధ సమస్యను పరిష్కరించి విషయ పరిస్థితిని అంత మొందించ ప్రయత్నించకపోతే, కమ్యూనిస్టులు ఇందులో కల్గచేసుకోటంతో, దక్షిణ వియత్నాంకు తదితర స్వేచ్ఛాప్రపంచానికి కూడా ముప్పు తేవ్చేది కాగలదని హెచ్చరించారు.

రెడ్‌క్రాస్ సంస్థకు వియత్నాం బౌద్ధుల విన్నపం

ఇటీవల దక్షిణ వియత్నాం అల్లరులలో గాయపడిన 16 మంది బౌద్ధనాయకుల ప్రాణరక్షణార్థం, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం వెంటనే కలుగచేసుకోవాలని కోరుతూ సైగాన్‌లోని దక్షిణ వియత్నాం బౌద్ధనాయకులు నిన్న ఒక తంతి పంపారు.

సైగాన్‌కు ఈశాన్యంగా 200 మైళ్ల దూరాన ఉన్న నహాత్‌రంగ్ బౌద్ధారామంలో 16 మంది బౌద్ధ నాయకులను బైటికి రానీయకుండా చుట్టూ ప్రభుత్వ సైన్యాలు ముట్టడించి ఉన్నాయనీ, అచట జరిగిన కొట్లాటలో చాలమంది ప్రజలు గాయపడ్డారని రెడ్‌క్రాస్‌సంస్థకు తంతిద్వర తెలిపారు.

అణ్వస్త్ర ఒప్పందంపై పశ్చిమ జర్మనీ సంతకం

లండన్, ఆగస్టు 21—మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై పశ్చిమ జర్మనీ నిన్న లండన్, వాషింగ్టన్, మాస్కో నగరాలలో సంతకం చేసింది.



కర్నూలులో జిల్లాపరిషత్తు ఉద్యోగులవాడ "సుబ్బారెడ్డి నగర్" కు రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు — ఫోటో: స్టార్ అండ్‌కో

ఎడింబరోలో భారత సంగీత నాట్యోత్సవం

భారత పాశ్చాత్య సంగీతాలమధ్య వైలిన్ స్నేహవారధి అని శ్రీ మెనూహిన్ వివరణ

ఎడింబరో, ఆగస్టు 21—

ఎడింబరో అంతర్జాతీయ సంగీత నాట్యోత్సవంలో భారతీయ కార్యక్రమం నిన్న ప్రారంభమయింది. అంతర్జాతీయ విఖ్యాతిగాంచిన వైలిన్ విద్వాంసుడు శ్రీ యాహూదీ మెనూహిన్, భారత సంగీత నాటక అకాడమీ కార్యదర్శి డాక్టర్ నారాయణ మీనన్ భారతదేశపు సంగీత నృత్యాలను గురించి వివరిస్తూ ప్రసంగించారు.

ఫ్రీమాసన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి ఎక్కువగా పాశ్చాత్యులు హాజరైనారు. ప్రేక్షకులతో హాలు కిటకిటలాడిపోయింది. శ్రీ మెనూహిన్, డాక్టర్ మీనన్‌ల ప్రసంగాలను ప్రేక్షకులు విశేషంగా ప్రశంసించారు. భారతీయ వాద్యాల సంగీతం పాశ్చాత్య శ్రోతల మనస్సులను చూరగొన్నది. భారతీయ వాద్యాలను గురించి ఇక్కడివారికి ఇదివరకు తెలియదు.

శ్రీ మెనూహిన్ ఆస్ట్రియా దేశీయుడు. ఆయనకు భారతీయ సంగీతంతో బాగా పరిచయమున్నది. ఆయన వేదికపై భారతీయ పద్ధతిలో బాసీ పెట్టుపేసుకుని కూర్చుని భారతీయ సంగీతపు ప్రాచీనత్వాన్ని గురించి, ఔన్నత్యాన్ని గురించి ఉపన్యసించారు. "ఈ ఉత్సవంలో మనం భారతీయ కళనుగురించి చాలా నేర్చుకోవలసి వుంది" అని వారు చెప్పారు. పాశ్చాత్య, భారతీయ సంగీత సంప్రదాయాలమధ్య వైలిన్ ఒక లంకె వంటిదని శ్రీ మెనూహిన్ చెప్పారు.

తర్వాత డాక్టర్ మీనన్ వీణ వాయించి చూపుతూ భారతీయ సంగీత శాస్త్ర పద్ధతిని, నిర్మాణాన్ని వివరించి చెప్పారు. రాగం, తాళం, శ్రుతివంటి పారిభాషిక పదాలను ఆయన నిర్వచించి చెబుతుంటే పాశ్చాత్య శ్రోతలు చాలా శ్రద్ధగా విన్నారు. భారతీయ సంగీతంలో కల్పనకు ఎంతో అవకాశం వుందని, అయితే అది సుశిక్షితమైన కల్పన అని శ్రీ మీనన్ చెప్పారు. రాగాలకు చిత్ర రూపకల్పనం చేయటం, తద్వారా సంగీతానికి, చిత్రలేఖనానికి సంబంధం కల్పించడం భారతదేశంలో చాలాకాలం క్రిందటనే వుండని వారు తెలియజేశారు.

పాడిపేటలో చోరీ

తిరుపతి, ఆగస్టు 20—తిరువళ్లూరు తాలూకాలోని పాడిపేట గ్రామంలో ఆగస్టు 13న శ్రీ పిలిను బ్రహ్మయ్యం శెట్టి ఇంట్లో దొంగతనం జరిగింది. నెల్లూరు జిల్లా వాసిల్ల గ్రామానికి చెందిన ఒక బంధువు, శ్రీ శెట్టి ఇంటికి వచ్చి, ఇంటివారు ఎక్కడికో వెళ్లిన సమయంలో చూచుకుని ఇనుపపెట్టె తెరచి, రూ 15 వేలు చేసే నగలు దొంగిలించుకు పోయాడు. పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ డి. వి. ఎస్. ఎస్. గజపతిరాజు, ఇన్‌స్పెక్టరు శ్రీ సి. శ్రీనివాసులునాయుడు, రేణిగుంట సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ వి. కుప్పుస్వామి, తక్షణం ఉద్యోగులు నెల్లూరువెళ్లి ముద్దాయిని, నగలను పట్టి తెచ్చారు. జుడిషియల్ సెకండ్‌క్లాసు మేజిస్ట్రేటు శ్రీ రాఘవన్, ముద్దాయికి నాలుగు నెలలు శిక్ష విధించారు. (మ. వి)

అస్సాంవరదల్లో ప్రాణ నష్టం ఆస్తినష్టం

షిల్లాంగ్, ఆగస్టు 20—అస్సాంలో ఇటీవల సంభవించిన వరదల్లో 11 మంది మరణించారనీ, 217 పశువులు మృతిచెందాయనీ రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ సిద్ధినాథ్‌శర్మ నిన్న శాసనసభలో చెప్పారు. 1398 చదరపు మైళ్ళ ప్రాంతానికి వరద తాకిడి తగిలిందనీ, 5 లక్షలమందికి పైగా ప్రజలు కష్టనష్టాలకు గురిచేయినారనీ వారు చెప్పారు. వ్యక్తులకు చెందిన గృహాలు 3665, ప్రభుత్వానికి చెందినవి 26 దెబ్బతిన్నాయనీ 180270 ఎకరాలపంట దెబ్బ తిన్నదని కూడా వారు చెప్పారు.

తాతా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్, సేల్సు ఆఫీసు, హైదరాబాద్, సంతోషపూర్వకముగా తెలియపరచున దేమన, ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలోని వారి ఖాతాదారులకు ఇంకను శీఘ్రముగాను, బాగాను సర్వీస్‌చేయు నిమిత్తం రాజమండ్రి, 16,119 కే. వి. ఆర్. స్వామి రోడ్డునందు, 16-8-63 నుంచి ఒక కొత్త గోడౌను నెలకొల్పబడింది. 16—8—63 లగాయితు ఈ మూడు జిల్లాలలోని వ్యాపారస్తులకు సప్లయిలు రాజమండ్రి గోడౌను నుంచి చేయబడుతున్నప్పటికీ, ఉత్తర ప్రత్యుత్తరములన్నీ, ఇదివరకువలెనే హైదరాబాదునందలి సేల్స్ ఆఫీసు అడ్రసుకు వ్రాస్తుండవలెను.



IS:1011 ISI ఇది
నాణ్యతయొక్క గుర్తు
సాఠె బిస్కెట్లు
ఈ గుర్తు వేయబడినవి
SBC-186 TEL
సాఠె బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి., పూనా-2



అపురూపాలను మించిన అందం·

సాన్ఫొరైజ్డ్ పాప్లిన్‌లు:
కోర్డ్ డ్రింక్, బ్లూ బర్డ్, ఎవర్ బ్రైట్, గుడ్ షైన్.
షర్టింగులు:
స్ట్రయిప్, డోబీ, చెక్స్ పైజమా.
కోవతులు:
రాజా స్పెషల్, రాణీ స్పెషల్, ప్లాటినమ్, కామరాజ్
సూటింగ్‌లు:
గబర్డిన్.
వోవెన్ కలర్డ్ బుట్టాస్
ప్రింట్స్:
ప్రింటెడ్ లాన్‌లు, వాయిల్స్, పాప్లిన్స్.
స్క్రీన్ ప్రింట్ సారీస్
లెనో బుట్టాస్‌లలో 2x2 ఫ్యాన్సీ ఫుల్ వాయిల్స్)

'SANFORIZED'

Arvind Quality FABRICS

అరవింద్ మిల్స్ లిమిటెడ్
అహమ్మదాబాద్



2 వ వారం

ఉత్తేజకరమైన ఘట్టాలు!
ఉత్సాహకరమైనయుద్ధాలు!
లక్షలాది ప్రేక్షకుల కలలు
కలబోసి రూపొందించిన
మహారాజుల
స్వప్నం!

రాజలక్ష్మీ ప్రొడక్షన్స్‌వారి RAJALAKSHMI మహోజ్వల చలనచిత్రము
ఈస్ట్‌మన్ కలర్ దృశ్యములతో

బందిపోటు

ఎన్.టి.రామారావు రాజనాల నాగయ్య గుమ్మడి రేలంగి రమణారెడ్డి వంగర కృష్ణకుమారి ఇ.వి.సరోజ గిరిజ మీనాకుమారి
దర్శకుడు విఠలాచార్య నిర్మాతలు సుందర్ లాల్ నహతా, డూండీ
మాటలు సముద్రాల సంగీతం ఘంటసాల ... కృష్ణారావు కెమెరా రవికాంత్ ఎడిటింగ్ ప్రకాష్

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౮౧౦౪౮

★ ★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 230 విజయవాడ 22-8-1963 గురువారం 6 పేజీలు 8 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

వంగసీమ రాగినాగరికం

కలకత్తా, ఆగస్టు 21:– ఆసియాలో తామ్ర, కాంస్య యుగాలకుచెందిన నాగరకతవర్ధిల్లిన ప్రదేశాలలో బెంగాల్ ఒకటని ఇటీవలనే తేలింది. బర్ద్వాన్ జిల్లా అజయ్‌నదీలోయలోని పాండురాజర్‌దీబీలో బొగ్గుకోసం జరిపిన త్రవ్వకాలవల్ల క్రీస్తుపూర్వము 12 వ శతాబ్దికి చెందిన నాగరకతా చిహ్నాలు బయటపడినవి.

బొంబాయిలో మునిసిపల్ కార్పొరేషన్ పనివారి సమ్మె విరమణ

ఉద్యోగులు తమకుతామై పనులలో చేరినందున సమ్మె విఫలమైనట్టు శ్రీ కన్నంవార్ ప్రకటన

'సమ్మెచేసిన పనివారలపై చర్యతీసుకోరు'

లోకసభలో కార్మికమంత్రి శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ పనివారల పదిరోజుల సమ్మెలో పాల్గొన్న వారిపై, ప్రతీకార చర్య తీసుకునే ప్రసక్తే ఉండబోదని నేడిక్కడ లోకసభలో కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించారు.

సమ్మెదార్లపై ప్రతీకార చర్య తీసుకోబడకుండా చూడాలన్న శ్రీ వాజపాయ్ ప్రశ్నకు సమాధానంగా, మనమంతా కార్మికుల మిత్రులమేనని, దీని విషయం మనకు తెలుసునని శ్రీ నందా అన్నారు.

బొంబాయి సమ్మె విషయం కాల్—అటెన్షన్ నోటీసు రూపంలో సభలోకి వచ్చినప్పుడు, కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగినవి.

సమ్మె ఉపసంహరణ జరిగినట్టు హోమ్ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటించగానే, కాంగ్రెసు సభ్యులు హర్షాన్ని వెలిబుచ్చారు. సమ్మెదార్ల విషయంలో ఎట్టి ప్రతీకార చర్య తీసుకోబడరాదన్న హామీలు కావాలని అనేకమంది ప్రతిపక్ష సభ్యులు కోరారు.

సమ్మెదార్లపై ఎట్టి ప్రతీకారచర్య తీసుకోబడదని హామీ ఇవ్వాలని శ్రీ యాష్‌పాల్‌సింగ్, హోమ్‌మంత్రిని కోరగా, సమ్మె ముగించబడిన ఈ క్షణంలోనే ఇటువంటి ప్రశ్నలను లేవదీయడం దురదృష్టకరమని శ్రీ శాస్త్రి

(మిగతా 2 వ. పేజీలో)

నగర జీవితం త్వరితగతిని మామూలుస్థాయికివస్తున్నట్టు అధికారుల విశదీకరణ

బెయిల్‌పై శ్రీ మధులిమాయె, శ్రీ నాయకులను విడుదల చేయడానికి హైకోర్టు ఉత్తర్వు

బొంబాయి, ఆగస్టు 21:—

పది రోజులుగా జరుగుతున్న బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ పనివారల సమ్మెను ఈ ఉదయం ఇక్కడ సమావేశమైన మున్సిపల్ మజ్దూర్ యూనియన్ మేనేజింగ్ కమిటీ ఉపసంహరించడం జరిగింది.

సమ్మెను విరమించాలని కార్మికులను కోరుతూ రక్షణమంత్రి శ్రీ చవన్ పంపిన సందేశాన్ని దృష్టిలో నిడుకుని, పరిస్థితిని అత్యంత శ్రద్ధాసక్తులతో చర్చించినమీదట, సమ్మె విరమణకు నిర్ణయించడం జరిగిందని మున్సిపల్ మజ్దూర్ యూనియన్ ప్రతినిధి చెప్పారు.

సమ్మెను విరమించే పక్షంలో, కార్మికులకు న్యాయం చేకూరేటట్టు చూడవలసిన "నైతిక బాధ్యత" తనమీద ఉండగలదని శ్రీ చవన్ పేర్కొన్న హామీని కూడా గుర్తులో ఉంచుకోవడం జరిగిందని పేర్కొనబడింది.

కమిటీ నిర్ణయాన్ని ఉదయం పదిగంటలకు ఏకగ్రీవంగా చేసిందని ప్రతినిధి చెప్పారు.

కమిటీ సమావేశానికి బి. ఇ. ఎస్. టి. పనివారల కార్యాచరణ సంఘం, బొంబాయి టాక్సీ పనివారల యూనియన్, సానుభూతి సమ్మె చేసిన ఇతర యూనియన్‌లవారు హాజరైనారు.

సమ్మె విరమణ సమాచారాన్ని కార్మికులకు తెలియజేస్తూ, వెంటనే వారు పనులలో చేరాలని కోరడం జరిగింది.

మున్సిపల్ పనివారల సమ్మె విరమణ నిర్ణయం జరగడంతో, బొంబాయి విద్యుచ్ఛక్తి సరఫరా, రవాణా పనివారల యూనియన్, బొంబాయి టాక్సీపనివారల యూనియన్ వారి సానుభూతి సమ్మెను విరమించుకున్నారు.

బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన దాదాపు ముప్పైవేల కార్మికుల సమ్మె ఈ ఉదయం పదిగంటలకు ఉపసంహరించబడడంతో, మధ్యాహ్నం పన్నెండుకల్లా నగరంలో పరిస్థితి మామూలు స్థాయికి వచ్చింది.

నగరం నలుమూలలకు ట్రేడ్‌యూనియన్ నాయకులు, కార్మికులు వెళ్లి సమ్మె విరమించబడిందని, అందరూ వెంటనే పనులలోకి వెళ్లాలని హెచ్చరించారు.

నగర బస్సు రవాణా సర్వీసు మామూలుగా పనిచేసే స్థితికి వచ్చిందని పన్నెండుగంటలకు ఒక బి. ఇ. ఎస్. టి. అధికారి చెప్పారు.

నగర పారిశుద్ధ్య పనివారలు విరివిగా పనిలో చేరి, రోడ్లమీద పేరుకున్న చెత్త చెదారాన్ని తొలగించడానికి పూనుకున్నారని మున్సిపల్ వర్గాలద్వారా తెలిసింది.

ఈ మధ్య రేయింబవళ్లు ఉంటున్న వీధిదీపాలు ఈరోజున మధ్యాహ్నం పన్నెండు గంటలవరకు వెలుగుతూనే ఉన్నవి.

మున్సిపల్ కార్మికుల కరువుభత్యం ఇరవై అయిదు శాతం పెంచాలంటూ సమ్మెను యూనియన్ ప్రారంభించడం జరిగింది.

టాక్సీలు నడక

ఈ ఉదయం నుంచి టాక్సీలు బొంబాయి రోడ్లపై విరివిగా నడుస్తున్నవి. జనరల్ సమ్మె నిన్న జరిగిన పిమ్మట, ఈరోజున దుకాణాలు, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు యథావిధిగా పనిచేస్తున్నవి.

సబర్బన్ రైళ్లు ఈ సంస్థలలో పనిచేయడానికి వచ్చే ప్రజలతో కిటకిటలాడుతూ ఉండడం కనిపించింది.

కాంగ్రెసుపార్టీ నాయకుని ప్రకటన

బొంబాయి కార్పొరేషన్ కాంగ్రెసుపార్టీ నాయకుడు డాక్టర్ దివ్గి ఒక ప్రకటన చేస్తూ, మున్సిపల్ పనివారల సమ్మె ఉపసంహ

[మిగతా 2 వ పేజీలో]



పంజాబ్‌లో గత ఆదివారంనాడు భారీ వర్షాల ఫలితంగా ఒక కాలువకు గండిపడి ఢిల్లీ ప్రాంతంలో 24 గ్రామాలను ముంచెత్తింది. పనివారు ఆ గండిని పూడ్చడానికి ప్రయత్నిస్తున్న దృశ్యాన్ని పై చిత్రంలో చూడవచ్చు

దేశంలో అనర్థకాలకు ప్రధాని కారణమట

లోకసభలో శ్రీ లోహియా ఆరోపణ: విశ్వాస రాహిత్యతీర్మానంపై 3 వ రోజు చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 21 :—

దేశంలో ప్రస్తుత అనర్థాలకు ప్రధాని నెహ్రూయే ప్రధాన కారణమని, శ్రీ నెహ్రూపట్ల తనకు వ్యక్తిగతద్వేషం లేనప్పటికీ, ఆయన విధానాలను వ్యతిరేకించక తప్పదని విశ్వాసరాహిత్యతీర్మానంపై లోక్‌సభలో ప్రసంగిస్తూ సోషలిస్టు నాయకుడు లోహియా ఉద్ఘాటించారు.

చైనీస్ దురాక్రమణ అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినందున దేశంలో తిరిగి జనరల్ ఎన్నికలు జరగాలని శ్రీ లోహియా కోరార

పార్లమెంటు సభ్యత్వం స్వీకరించిన తరువాత శ్రీ లోహియా ప్రసంగించడం ఇదే మొదటిసారి. రెండురోజులుగా లోకసభలో విశ్వాసరాహిత్య తీర్మానంపై జరుగుతున్న చర్చ శ్రీ లోహియా ప్రసంగంతో తీవ్రస్థాయిని అందుకొన్నది.

చక్కని శైలిగల హిందీలో గంటసేపు సాగిన శ్రీ లోహియా గంభీరోపన్యాసాన్ని పార్లమెంటులో వివిధ పార్టీలకు చెందిన సభ్యులు నిశ్శబ్దంగా విన్నారు. శ్రీ నెహ్రూపై ఎట్టి సంకోచం లేకుండా సూటిగా శ్రీ లోహియా ఆరోపణలు చేశారు.

"జాతికి న్యూనత కలిగించే ప్రభుత్వం ఇది అని నేను ఆరోపిస్తున్నాను. అందుచేత ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని నేను ఆరోపిస్తున్నాను" అని ఉద్ఘాటించారు శ్రీ లోహియా.

దేశంలో 27 కోట్ల ప్రజలు రోజుకు మూడణాల ఆదాయంపై జీవిస్తున్నారనీ, ఇదే సమయంలో ప్రతిపీటా మూడులక్షల రూపాయలవరకు ఆదాయాన్ని సంపాదిస్తున్న వర్తకులు, పారిశ్రామిక వేత్తలు కలరని, స్వాతంత్ర్యం తరువాత 15 సంవత్సరాల పరిపాలన అనంతరం దేశంలో ఈ హీనపరిస్థితి ఏర్పడిందని శ్రీ లోహియా విమర్శించారు.

శ్రీ లోహియా పార్లమెంటులో గంటసేపు ఉపన్యసించారు. ప్రసంగం అనంతరం స్వామి రామేశ్వరానంద్ శ్రీ లోహియాను కౌగలించుకొన్నారు.

శ్రీ లోహియా ప్రసంగం ప్రారంభంకాకముందే, పార్లమెంటులో నిశ్శబ్ద వాతావరణం అలముకొన్నది. సభ్యులందరు ఏదో అద్భుత సంఘటన జరుగగలదనే భావంతో ఎదురు చూశారు.

ఒరిస్సాముఖ్యమంత్రి నుండి కొన్నివేల రూపాయలను స్వీకరించారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భగవత్‌ఝా ఆజాద్ ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేదీపై ఆరోపణ కావించారు. దీనికి సమాధానమిస్తూ, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్‌నుండి అయిదునుండి ఏడువేల రూపాయలవరకు స్వీకరించినమాట నిజమేనని, పార్టీ అకౌంట్ పుస్తకాలలో ఈవివరాలంగురించి స్పష్టంగా పేర్కొనబడిందని శ్రీ ద్వివేది స్పష్టంచేశారు.

ప్రజలకు పరిచయంకాని భాషలో పరిపాలనను నిర్వహించడం కూడా దేశపురోభివృద్ధి కుంటుపడడానికి ఒక కారణమని స్పష్టంచేస్తూ, శ్రీ లోహియా యింకా యిలా అన్నారు:

"నేను హిందీని సమర్థించడంలేదు. తమ మాతృభాషను వినియోగించడానికి ప్రజలకు సంపూర్ణ అవకాశం ఇవ్వాలని సూచిస్తున్నాను".

"ప్రభుత్వాధికారులు అందరూ పారిశ్రామిక వేత్తలతోను, వర్తకులతోను చేతులు కలుపుతున్నారు. దేశంలో అవినీతి పెద్దఎత్తున వుండడానికి ఇది కూడా ఒక కారణం".

అరున్నర ఎకరాలవరకు వున్న భూములపై శిస్తులు వసూలు చేయరాదని శ్రీ లోహియా సూచించారు. ప్రధాని నెహ్రూ తన తప్పిదాలను అంగీకరించరని, ఆయనతోవున్న చిక్కు ఇదేనని శ్రీ లోహియా అన్నారు. చైనీస్ దురాక్రమణను ప్రతిఘటించడానికి దేశాన్ని పటిష్టం చేయకపోవడాన్ని చూసి సిగ్గుచెందుతున్నానని శ్రీ లోహియా విమర్శించారు.

ప్రధాని నెహ్రూ తన కుటుంబం సభ్యులు, కులంవారిపట్ల అభిమానాన్ని ప్రదర్శిస్తున్నారని శ్రీ లోహియా తీవ్ర ఆరోపణ చేశారు.

మాస్కో ఒడంబడిక రద్దుకాగల పక్షంలో...

వెంటనే అణ్వస్త్రపరీక్షలు ప్రారంభించగలమని ప్రెసిడెంట్ కెన్నెడీ హెచ్చరిక

వాషింగ్టన్, ఆగస్టు 21:—

వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశంలో సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ మాక్మిలన్‌ను కలుసుకొనే అవకాశం దాదాపు లేదని ప్రెసిడెంట్ కెన్నెడీ విలేకరుల సమావేశంలో స్పష్టంచేశారు.

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికను రష్యా భగ్నం చేసే పక్షంలో అమెరికా తన ఆత్మరక్షణ నిమిత్తం జాగ్రత్త పడగలదని కెన్నెడీ హెచ్చరికచేశారు.

మాస్కో ఒడంబడికపట్ల అమెరికా కాంగ్రెస్ సభ నాయకులు, సేనానులు దేశభద్రత విషయంలో వెలిబుచ్చుతున్న భయ సందేహాలను తాను అర్థం చేసుకుంటున్నానని ఆయన అన్నారు. అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ సంధిని రష్యా భగ్నంచేసే పక్షంలో అమెరికా ముందుగానే జాగ్రత్తపడి ఈ క్రింది నాలుగు చర్యలను తీసికోగలదని కెన్నెడీ వెల్లడి చేశారు.

(1) అమెరికాలోని అణ్వస్త్ర పరిశోధన శాలలను అన్నివేళలా సిద్ధంగా వుంచడం.

(2) మాస్కో ఒడంబడిక రద్దు అయిన వెంటనే అణ్వస్త్ర పరీక్షలు కొనసాగించడానికి సర్వసన్నద్ధంగా వుండడం.

(3) భూగర్భ అణ్వస్త్ర పరీక్షలనుమాత్రం పెద్ద ఎత్తున అమెరికా కొనసాగించగలదు.

(4) అణ్వస్త్ర పరీక్షలను గుర్తించే విధానాలను మెరుగుపరచడానికి అమెరికా తీవ్ర కృషి చేయగలదు.

విదేశ సహాయ కార్యక్రమాలకై తాను కోరిన మొత్తాన్ని తగ్గించరాదని, కమ్యూనిస్టు దురాక్రమణ నుండి నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాల రక్షణకు సహాయ కార్యక్రమం కొనసాగించడం అవసరమని ప్రెసిడెంట్ కెన్నెడీ కాంగ్రెస్ ప్రతినిధి సభకు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టు ప్రమాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం సమాప్తం కాలేదని, అందుచేత విదేశ సహాయ కార్యక్రమాన్ని ఆమోదించడం అమెరికా విదేశాంగ విధానానికి చాల అవసరమని కెన్నెడీ స్పష్టం చేశారు.

అణ్వస్త్ర పరీక్షలను గుర్తించడానికి అవసరమైన తనిఖీ కేంద్రాలను నెలకొల్పే విషయమై అమెరికా తన మిత్రదేశాలతో చర్చించగలదని ప్రెసిడెంటు కెన్నెడీ ప్రకటించారు. రష్యాలో తనిఖీ కేంద్రాలను నెలకొల్పే విషయమై కూడా చర్చించనున్నట్లు కెన్నెడీ తెలియజేశారు.

నాలుగు సంవత్సరాల క్రిందటనే తనిఖీ కేంద్రాల స్థాపన విషయమై సూచించామని ఆ తరువాత మిత్రరాజ్యాలతో దీనిని గురించి చర్చించామని కెన్నెడీ పేర్కొన్నారు. తనిఖీ కేంద్రాలపై అమెరికా తన వైఖరికంటె, అట్లాంటిక్ రాజ్యాల వైఖరి ప్రాధాన్యం యివ్వగలదని స్పష్టం చేశారు.

తనిఖీ కేంద్రాల స్థాపన విషయమై రష్యాతో సంప్రతింపులు జరిపేముందు అట్లాంటిక్ రాజ్యాలు సంప్రతింపులు కొనసాగించగలవని కెన్నెడీ వెల్లడిచేశారు.

ఆసియా ఆఫ్రికాదేశాల కార్మిక సభ

అక్టోబరులో జరపడానికి ఇండొనీసియా సన్నాహాలు

జకార్తా, ఆగస్టు 21:— అక్టోబరు — నవంబరు నెలలలో ఆసియా, ఆఫ్రికా దేశాల కార్మిక సమావేశం జరపాలని తాము నిశ్చయించినట్లు ఇండొనీసియా కార్మిక మంత్రి అహెమ్మద్ ఎర్సింగ్ ప్రాదిప్ ప్రకటించారు. ఇంతవరకు 11 రాజ్యాలు దీనికి సుముఖతను వెలిబుచ్చాయని, భవిష్యత్తులో ఆసియా ఆఫ్రికా దేశాల కార్మికుల మహాసభకు ముందుగా ఈ సమావేశం జరుగగలదని ఇండొనీసియా కార్మిక మంత్రి అన్నారు.

జపాన్, చైనా, బర్మా, సింహళం, పాకిస్తాన్, అల్జీరియా, గినియా, మొరాకో దేశాలు ఇండొనీసియా సూచనను ఆమోదించాయి.

స్వయంశక్తిపై బొకారో ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రాథమిక చర్యలు

—కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21 :—

ఎక్కువగా విదేశసహాయంపై ఆధారపడకుండా, బొకారో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడానికి అవసరమైన ప్రాథమిక చర్యలు గైకొనబడినవని, నేడు కేంద్ర భారీపరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, తన మంత్రిత్వశాఖ సలహాసంఘ సమావేశంలో తెలియచేసినట్లు చెప్పబడుతున్నది.

బొకారో ప్రాజెక్టుకు అమెరికా చేయనున్న సహాయాన్ని గురించి అమెరికా నిర్ణయం తెలిసేవరకు నిరీక్షించ నవసరం లేకుండానే ఈ ప్రాథమిక చర్యలు తీసుకొనబడినట్లు ఆయన వివరించారు. అమెరికా సహాయం, మన ఉక్కు ఉత్పత్తికి హెచ్చుగా తోడ్పడగలదని సహాయం అందజేసే విషయం ఇప్పటి కింకా అమెరికన్ కాంగ్రెస్ పరిశీలనలోనే కలదని, ఏకారణంవల్లనైనా అమెరికా మనకు సహాయం చేయడానికి అటంకం కలిగినట్లయితే, కొన్ని కష్టాలు ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ భారతప్రభుత్వం బొకారో కర్మాగార నిర్మాణానికి పూనుకొనగలదని ఆయన స్పష్టీకరించారు.

బొకారో ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన వనరులు సంతృప్తికరంగా లభించగలవని, దీనికి ఇట్టి అవకాశమే లేకపోయినట్లయితే, నాల్గవ ప్రణాళికా కాలంలో 18 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయడానికి మరి కొన్ని కర్మాగారాలను స్థాపించాలని మనం నిర్ణయించుకొనివుండేవారం కామని ఆయన అన్నారు.

బొకారో ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేంద్రం, బీహార్ ప్రభుత్వంతో సంప్రతించి నిర్దేశించినదని, కిరిబురు ఇనుపగనులను అభివృద్ధిచేసే అంశాన్ని గురించి చర్చించామని, నీరు, విద్యుత్‌ల సరఫరాకు అవకాశాలు కనుగొనబడినవని, ఆయన వివరించారు.

అభివృద్ధి చేయవలసివున్న కొత్త గనులనుంచి భావనాథ్‌పూర్ సెక్షనుకు రైలు మార్గాలు వేయాలనీ, రామ్నా, భావనాథ్‌పూర్‌లను రైల్వే మార్గంద్వారా కలపాలనీ నిర్ణయింపబడడమేకాక, ముడి వస్తువులను అందజేయడానికి అవసరమైన ఏర్పాట్లుకూడా చేయబడినవని ఆయన తెలియచేశారు.

బొకారో ఫ్యాక్టరీ నిర్మాణం గురించి డెస్టన్ కంపెనీ అందచేసిన నివేదికను హిందూస్థాన్ స్టీల్ కంపెనీ సాంకేతిక నిపుణులసంఘం పరిశీలిస్తున్న

(మిగతా 3 వ పేజీలో)

హైదరాబాద్ సమీపంలో సాయుధ సంఘర్షణ

ఒక వ్యక్తి మరణం

హైదరాబాద్, ఆగస్టు 21 :— నిన్నరాత్రి దబీర్‌పురా గేటు సమీపంలో ఇరువర్గాలమధ్య జరిగిన సాయుధ సంఘర్షణ ఫలితంగా ఒక వ్యక్తి మరణించాడు. ఇద్దరు గాయపడ్డారు. గాయపడినవారు ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చబడ్డారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిన్నరాత్రి 11—30 గంటలకు జఫర్‌ఖాన్ అనే వ్యక్తి ఒక హోటలునుండి వస్తూండగా కొందరు అతనిపై కత్తులతోపడి గాయపరిచారని వెంటనే అతడు చనిపోయాడని తెలియవచ్చింది.

ప్రణాళికల విజయాన్ని గుర్తించకపోవడం నిజంగా ఆశ్చర్యకరం

లోకసభలో ఆచార్య కృపలాని ప్రభృతుల విమర్శలకు శ్రీ మురార్జీ సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 21:—

ప్రణాళికలను రూపొందించి వాటిని దిగ్విజయంగా అమలు పరచడంలో భారతదేశం ప్రపంచ ప్రజాస్వామిక దేశాలకు మార్గదర్శకము కాగలిగినదని, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్, నేడు లోకసభలో ప్రభుత్వంపై శ్రీ ఆచార్య కృపలానీ కావించిన విమర్శకు సమాధానం చెబుతూ, పేర్కొన్నారు.

ప్రణాళికలను అమలు పరచడం కమ్యూనిజమో, ఫాసిస్టు నియంతృత్వమోగల దేశాలలో తప్ప, ప్రజాస్వామిక దేశంలో సాధ్యం కాదన్నవాదాన్ని భారతదేశం ఆచరణలో తుత్తునియలు చేసినదని, ఈవిధంగా ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానం భారతదేశానికే కాక, ఇతర ప్రజాస్వామిక దేశాలకు ఉత్తేజం కలిగించినదని ఆయన వక్కాణించారు.

భారతదేశంలో ప్రణాళికల రచనలు, అమలు పరచే విధానాలు లోపభూయిష్టంగా వున్నవని శ్రీ కృపలానీ చెబుతున్నారని, మన దేశంలో సాంకేతిక నిపుణులు తగినంతమంది లేకపోవడం వల్ల, ఇతరు మానవులెవరూ దోషాతీతులు కాకపోవడంవల్ల, ఆచార్యజీ పేర్కొంటున్న విమర్శ నిజం కావచ్చునని, ప్రభుత్వంవల్ల కొన్నిలోపాలు

(మిగతా 3 వ పేజీలో)

సరిహద్దు వివాదంపై ఇండియాకు మద్దత్తు

రష్యన్ నాయకులు సామ్రాజ్యవాదులను మించిపోయారని పెకింగ్ పత్రికల విమర్శ

పెకింగ్, ఆగస్టు 20:—

సరిహద్దు వివాదంపై ఇండియాను సమర్థించడంలో సోవియెట్ నాయకులు "ఇంపీరియలిస్టులను" మించిపోయారని చైనీస్ పత్రికలు నేడు నిందారోపణ చేశా

ఇటీవల చైనా, ఇండియాల వివాదంపై సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా ప్రకటించిన వ్యాసాలను గురించి నివేదిస్తూ, పెకింగ్ పీపుల్స్‌డైలీ పత్రిక "నెహ్రూ కావిస్తున్న హానికరమైన చర్యలను సమర్థించడంలో 'ప్రావ్దా' తోడ్పాటు" అని శీర్షిక పెట్టింది.

చైనాకు వ్యతిరేకంగా ఇండియా ప్రస్తుతంలో చేస్తున్న 'కల్పన'ను సోవియట్ పత్రికలుపూర్తిగా ప్రచార మిస్తున్నవంటూ చైనీస్ విదేశాంగశాఖ నిన్నరాత్రి చేసిన ఒక ప్రకటనను చైనీస్ పత్రికలు బలపరచినవి.

చైనాకు వ్యతిరేకంగా ఇండియాను రష్యా సమర్థిస్తున్నట్లు చైనీస్ ప్రభుత్వం ప్రత్యక్షంగా ఆరోపించడానికి ఇదే మొదలు.

సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ యుగోస్లావియా సందర్శన సంగతిని చైనీస్ పత్రికలు ప్రకటించనేలేదు.

ప్రెసిడెంట్ టిటోను చైనీయులు ఈవరకే 'కమ్యూనిజానికి ద్రోహి'అని, సామ్రాజ్యవాదులకు అనుకూలుడు అని నిందించారు.

శ్రీ ఎం.జె. దేశాయ్‌తో చెస్టర్ బౌల్స్ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— ఇండియాలోని అమెరికారాయబారి శ్రీ చెస్టర్‌బౌల్స్ నేడు భారత ప్రభుత్వ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌ని కలుసుకొన్నారు.

బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్‌గోర్ బూత్ కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ వై. డి. గుండేవియాతో సమావేశం జరిపారు.

ప్రజలు దాచివుంచిన బంగారం

బయటపెట్టించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీ మురార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— ప్రజలవద్ద ఇంకా దాచివున్న బంగారాన్ని వెలుపలికి తీయడానికి ఎక్కువసిబ్బందిని నియమించడానికి తగినచర్యలు తీసుకుంటున్నట్లుగా కేంద్ర ఆర్థికమంత్రి శ్రీమురార్జీదేశాయ్ నేడు రాజ్యసభలో శ్రీ నిరేన్ ఘోష్‌కు వ్రాత మూలకంగా తెలియజేశారు.

బంగారం కంట్రోలు బోర్డు అధికారులకు ఇచ్చిన అధికారాలు ఎక్కువచేయు బడ్డాయని, నేరస్థులను వెంటనే విచారించడానికికూడావారికి అధికారాలు ఇవ్వబడ్డాయనీ శ్రీ మురార్జీ తెలిపారు.

బంగారం కంట్రోలు నిబంధనల క్రింద — 42.97 మిలియన్ గ్రాముల బంగారాన్ని ఇంత వరకూ బహిర్గతం చేయడం జరిగింది.

చిత్రజగత్తు!



'ఇదిగో-రుచీ...రంగూ...వాసనా లేని ఈ కూర ఏం కూర ?...'

'ఏమో ! మీరుతెచ్చిన వంటలు పుస్తకంలో చదివే చేశాను !...'



ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు వలన లాభము కలుగును పది రోజుల మందు వెల రు. 25/- మెంటల్ ఆయిల్ వెల రు. 8/-

రాజవైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా హాస్పైటలు, ఉన్మాద్ చికిత్సాలయము, చౌక్ మైదాన్ ఖాన్, చార్మినార్ హైదరాబాద్—ఆం. ప్ర.

కాంగ్రెసుపార్టీకి 'నిధి' వసూళ్ల వ్యవహారం

శ్రీ హెచ్.వి. కామత్ ప్రశ్నపై లోకసభలో గందరగోళం

న్యూఢిల్లీ, ఆగస్టు 21.—ఒరిస్సాలో కాంగ్రెసు పార్టీకి అక్రమంగా నిధులు వసూలుచేయడం, పంజాబ్ ముఖ్యమంత్రిపై -ఆరోపణలు ఈ రెండు విషయాలపైనా నేడులోకసభలో సంయుక్తంగా ప్రతిపక్షాలు ప్రస్తావించాయి.

ఒరిస్సా సభ్యుడు శ్రీ పి. కె. దేవ్, పంజాబ్ సభ్యుడు శ్రీ బూటాసింగ్‌లు ఈ విషయాలను గురించి ప్రస్తావించారు.

కొత్తగా ఏర్పాటుచేయబడిన కేంద్ర పరిశోధనాసంస్థ కార్యకలాపాలపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు శ్రీ శాస్త్రి సమాధానం ఇచ్చారు

సిరాజుద్దీన్ కంపెనీవద్ద అక్రమంగా పార్టీ నిధులు వసూలుచేయడంపై ఒరిస్సా ముఖ్యమంత్రి, మాజీముఖ్యమంత్రి పరస్పర విరుద్ధమైన ప్రకటనలుచేసిన అనంతరమైనా కేంద్ర పరిశోధనాసంస్థకు ఈ విషయం పరిశీలనకు ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించగా ఈ కేసును ఆసంస్థ పరిశీలనకు పంపలేదని శ్రీ శాస్త్రి జవాబుచెప్పారు.

శ్రీ హెచ్. వి. కామత్ ఈ వ్యవహారాన్ని కేంద్ర పరిశోధనాసంస్థకు ఎందుకు పంపలేదని ప్రశ్నించగా డిప్యూటీస్పీకర్ శ్రీ కృష్ణమూర్తిరావు ఆ ప్రశ్నను త్రోసివేశారు.

దానితో సభలో కలవరంబయలుదేరింది.

డిప్యూటీ స్పీకర్‌తో శ్రీకామత్ గా వాగ్వాదం ప్రారంభించారు. కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్ ఒకరిపై ఒకరు కేకలు వేసుకున్నారు. ఒకనిముషంపాటు సభలో గందరగోళం ఏర్పడింది. హోంమంత్రి వివరించడానికి ప్రారంభించగా సభలో ప్రశాంతపరిస్థితి ఏర్పడింది.

అంతకుముందు శ్రీ ఎస్. జి. రంగా (స్వతంత్ర), శ్రీ కామత్, శ్రీ ఎస్. ఎస్. ద్వివేది (పి. ఎస్. పి.) గారలు డిప్యూటీ స్పీకరు ఇచ్చిన రూలింగుకు నిరసన తెలియజేశారు.

సమాచారాన్ని తెలుసుకునే హక్కు సభ్యులకు ఉన్నదని శ్రీ రంగా అన్నారు.

శ్రీ కామత్ : మీరు అమెరికా, యిరోపా దేశాలలో పర్యటించారు. అక్కడ పద్ధతులు ఇలాగే వున్నాయా ?

హోంమంత్రి శ్రీ శాస్త్రి జోక్యం కలుగజేసుకుని ఒరిస్సా ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలలో ప్రభుత్వానికి సంబంధించిన విషయం ఏదీలేదు. అందుచేత కేంద్ర పరిశోధనాసంస్థకు ఈ కేసును పంపించలేదని చెప్పారు. వారు చేసిన ప్రకటనలు కాంగ్రెసు వ్యవస్థకు సంబంధించినవనీ, అందుచేత రాజకీయస్థాయిలో, కాంగ్రెసుసంస్థద్వారా వాటిని పరిశీలించవలసి వున్నదన్నారు.

మరొక కారణం ఆయన ఉదహరిస్తూ శాస్త్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను ఆ ప్రభుత్వం తనకు తాను కోరనిదే కేంద్ర సంస్థ దర్యాప్తుకు నివేదించడం జరగదని ఆయన చెప్పారు.

పంజాబు ముఖ్యమంత్రిపై వచ్చిన ఆరోపణలను ప్రస్తావించి, ప్రతిపక్షాలవారు రాష్ట్రపతికి ఈ సందర్భంగా ఒక విజ్ఞప్తిని సమర్పించిన మాట వాస్తవమేనని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తెలియజేశారు. రాష్ట్రపతి ఈ నివేదికను ప్రధానమంత్రికి పంపారు. హోంశాఖ పంజాబ్ ముఖ్యమంత్రి వ్యాఖ్యానానికి ఆ విజ్ఞప్తిని పంపించింది అని హోంమంత్రి తెలియజేశారు.

కేంద్ర పరిశోధనాసంస్థను పటిష్టం చేయడానికి తీసుకుంటున్న చర్యలను అంతకుముందు శ్రీ శాస్త్రి వివరించారు.

1963 ఏప్రియల్ ఒకటినుంచి 1963 జూలై 31 వరకూ 567 కేసులను ఈ సంస్థ దర్యాప్తుకు పంపినట్లుగా శ్రీ శాస్త్రి, శ్రీ ఎస్. ఎన్. దాస్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. ఇందులో అవినీతి, లంచగొండితనం, మోసం, దగా, ఫోర్జరీలకు సంబంధించిన కేసులు వున్నాయి.

మొత్తంమీద ఈ సంస్థ తనకు పంపిన కేసులను చక్కగా దర్యాప్తు చేసిందనీ, అధికారుల శిక్షణకు ఒక శిక్షణాసంస్థను నెలకొల్పాలనే ఆలోచన కలదనీ శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తెలియజేశారు.

కామరాజ్ పథకం

పశ్చిమబెంగాల్‌కు వర్తింపజేసే అవకాశంలేదని శ్రీ సేన్ స్పష్టీకరణ

కలకత్తా, ఆగస్టు 21:— కామరాజ్ పథకాన్ని పశ్చిమబెంగాల్‌కు వర్తింపజేసే అవకాశం కనుపించడంలేదని ఆ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌నిన్న ఇక్కడ తెలియజేశారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రసంస్థ సక్రమంగా సమైక్యతతో వ్యవహరిస్తున్నదనీ, అటువంటప్పుడు అవసరంలేదనీ, ఏ. ఐ. సి. సి. నిర్ణయం ప్రకారం రాష్ట్ర మంత్రివర్గంలో సీనియర్ సభ్యులందరూ రాజీనామాపత్రాలను సమర్పించినప్పటికి ఒక మంత్రిని లేక ఇద్దరు మంత్రులను మాత్రం పంపడానికి వీలుకలుగుతుందనీ స్పష్టీకరించారు. అంతకు మించి మంత్రులు వెడితే రాష్ట్ర పరిపాలన బలహీనపడుతుందని చెప్పారు

శ్రీ శోభకృతనామసంవత్సర భాద్రపద శుద్ధ తదియ 1963 ఆగస్టు 22, గురువారం

శుద్ధ తదియ ప. 1—17 వరకు
ఉత్తర: ప. 11—56 వరకు
వర్జ్యం రా. 9—1 మొదలు 10—45 వరకు

పనికి కొలబద్ద

నీ పనికి కొలబద్ద నీ అభిప్రాయమే. నీవు దేవుడనుట కంటెను అత్యంత క్షుద్రజీవుడ నైతము దేవుడనుటకంటెను మహత్తరమైన అభిప్రాయము ఏది ఉండగలదు?

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 22, గురువారం

సమ్మె విరమణ

పది రోజులుగా కొనసాగుతున్న బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ పనివారలసమ్మె నేటి ఉదయం బేషరతుగా విరమించబడినందుకు సంతోషించని వారుండరు.

రక్షణశాఖా మంత్రి శ్రీ చవన్ సమ్మెదారులకు పంపిన సందేశాన్ని పురస్కరించుకుని సమ్మెను ఉపసంహరించామని కార్మికనాయకులు ప్రకటించగా, సమ్మె విఫలమై పోయిందనీ, అందుచేత ఉపసంహరణమన్న ప్రశ్నే ఉదయించలేదనీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ వెలడిస్తున్నారు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో నేడు శ్రీ కన్నంవార్ చెప్పిన దానిని బట్టి మునిసిపల్ పనివారు ఇంచుమించు యావన్మందీ నేడు తిరిగి పనిలో ప్రవేశించారనీ, సానుభూతి సమ్మెసాగించిన బొంబై ఎలెక్ట్రిక్ సప్లయి రవాణాశాఖ ఉద్యోగులు, టాక్సీ డ్రైవరులుకూడా తిరిగి పనిలో ప్రవేశించారనీ తెలుస్తున్నది.

సమ్మె విఫలమయిందా, ఉపసంహరించబడిందా అన్న విషయం ఇప్పుడంత ముఖ్యం కాదు. ఇంతకంటె తీవ్రమైన పరిణామాలు కలగకుండా, దేశంలో ఇతర ప్రాంతాలకు వ్యాప్తంకాకుండా సమ్మె విరమించబడడమే సంతోషించవలసిన విషయం.

పార్లమెంటులో ఆచార్య కృపలానీచే ప్రతిపాదించబడిన విశ్వాసరాహిత్య తీర్మానం సందర్భంలో లోగడ మేము సూచించినట్లు అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనలకుగాని, కార్మికుల సమ్మెలకుగాని ఇది సమయం కాదు. యావద్భారతజాతి తన యావచ్ఛక్తినీ వినియోగించి శత్రువు నెదుర్కొని మాతృదేశాన్ని సంరక్షించుకొనవలసిన తరుణమిది. కార్మిక వివాదాలుగాని, రాజకీయ విభేదాలు గాని జాతి సమైక్యతకు, దేశరక్షణకు అంతరాయాలు కాగూడని సందర్భమిది.

బొంబై కార్పొరేషన్ పనివారల కరువుభత్యం పెంపుదలకు సంబంధించిన సమస్య అదే స్థాయిలో పరిష్కారం కావలసింది మహారాష్ట్ర ప్రభుత్వానికి కార్మికసంఘాలకు మధ్య రాజకీయ సమస్యగా పరిణమించేట్టు దానిని పెరగనివ్వవలసింది కాదు.

అయితే, దురదృష్టవశాత్తు కాంగ్రెసుకు ప్రతికూలంగా పనిచేస్తున్న సోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీలవంటి రాజకీయ పక్షాల నాయకులు ఈ కార్మిక సంఘాలకు నాయకత్వం వహించడం, కార్మిక సమస్యలలో రాజకీయాలను ప్రవేశపెట్టడం ఇట్టి దుష్పరిణామాలకు కారణం.

ఆహారపదార్థాల వెలలు విపరీతంగా పెరిగిపోవడంవల్ల నేమి, ప్రభుత్వం క్రొత్త పన్నులను విధించడం చేతనేమి సామాన్య ప్రజల నిత్య జీవితాలు గడవడమే దుర్ఘటమైన ప్రస్తుత పరిస్థితులలో కార్మికులు తమ జీతభత్యముల న్యాయమైన పెంపుదలను కోరడం సహజమే. అయితే, కార్పొరేషన్ అధికారులు ఈ కోరికను సానుభూతితో పరిశీలించడం ఎంత అవసరమో, సమ్మెలకు దిగకుండా సామదానముల ద్వారానే కార్మికులు తమ కోరికలను సాధించుకొనడమూ అంత వాంఛనీయం.

ఈ సందర్భంలో ఉభయ పక్షాలుకూడా సమరస పరిష్కారానికి చివరవరకూ పట్టుదలతో కృషిచేసిన పక్షంలో, పార్టీల ప్రతిష్ఠలనుగాక, సమష్టిగా దేశ క్షేమాన్నే పాటించిన పక్షంలో పది రోజులవరకూ సమ్మెకొనసాగడంగానీ, ఇతర కార్మిక సంఘాలు సమ్మెలో ప్రవేశించడం గానీ సంభవించి వుండవనే మా విశ్వాసం.

సమ్మె విఫలంగానీ, ఉపసంహరించబడినీ సమ్మె విరమణం జరిగింది కాబట్టి ఇంతటనైనా కార్మికులు, కార్పొరేషన్ వారూ ఉద్రేకాలను, పట్టుదలలనూ వీగొట్టుకుని, శాంతచిత్తంతో పరిష్కారమార్గాన్ని అన్వేషించాలి.

లోకసభలో నేడు కార్మిక మంత్రి శ్రీ నందా వాక్రుచ్చినట్టు సమ్మెదారులపై కక్ష వహించకుండా, సమ్మె సందర్భంలో అరెస్టుచేయబడిన వారిని విడుదల చేయాలి. కార్పొరేషన్ పనివారి కరువుభత్యం సమస్యకు సానుభూతితో పరిష్కారాన్ని సాధించాలి.

భారత భూభాగంలో పాకిస్తాని పతాకాలు

అస్సాం అసెంబ్లీలో చర్చలు

షిల్లాంగ్, ఆగస్టు 21:— కరీమ్‌గంజి సరిహద్దులోని దుమాబారివద్ద ఆగస్టు 14 న పాకిస్తాన్ జెండాలను ప్రతిష్ఠించడంపై నిన్న అస్సాం అసెంబ్లీలో స్వతంత్ర సభ్యుడు శ్రీ తారాపదభట్టాచార్జీ ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై తన రూలింగును తర్వాత ప్రకటిస్తానని స్పీకర్ తెలియజేశారు.

ఈ రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఈ సంఘటన అత్యంత ప్రధానమైనదని శ్రీ భట్టాచార్జీ వివరించారు. శ్రీ డి. సి. బారువాకూడా తీర్మానాన్ని బలపర్చారు.

తూర్పు పాకిస్తాన్ రైఫుల్స్, పాకిస్తానీయులు కాల్పులు జరపడం, భారత భూభాగాలలోకి చొచ్చుకురావడం వంటి సంఘటనలు జరుగుతూనే ఉంటున్నవనీ, జెండా ప్రతిష్ఠకూడా వాటిలో ఒకభాగంకావచ్చని న్యాయశాఖ మంత్రి శ్రీ ఎఫ్. ఏ. అహ్మద్ అన్నారు. ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయనున్నందున వాయిదా తీర్మానం అవసరం ఉండదన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ గోస్వామి ఈ విషయాన్ని సభ చర్చించడం అవసరమన్నారు.

అణ్వాస్త్ర ఒడంబడికపై చైనా దుందుడుకు వైఖరి

పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు విధానానికి పెకింగ్ వైఖరికి తేడాలేదని రష్యా విమర్శ

మాస్కో, ఆగస్టు 21:—

మాస్కో అణ్వాస్త్రపరీక్షల పాక్షికనిషేధ ఒడంబడికను వ్యతిరేకించడంద్వారా అమెరికాలోని తీవ్రమితవాదశక్తులు, పశ్చిమ జర్మనీ యుద్ధప్రతీకార వాంఛాపరుల సరసన కమ్యూనిస్టు చైనా నిలబడిందని సోవియెట్ ప్రభుత్వం తీవ్రంగా విమర్శించింది.

ఆగస్టు 15 వ తేదీన చైనీస్ ప్రభుత్వం చేసిన ప్రకటనకు సమాధానంగా సోవియెట్ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. మాస్కో ఒడంబడికపట్ల పెకింగ్ అనుసరిస్తున్న విధానాన్ని ఖండిస్తూ రష్యాచేసిన ప్రకటన వివరాలివి.

"మాస్కో ఒడంబడికను వ్యతిరేకించడం ద్వారా చైనీస్ ప్రభుత్వం సామ్రాజ్యవాదులందరిలోను తీవ్ర దురాక్రమణవాదులయినవారితో ఏకీభవించడమే కాక, అమెరికాలోని తీవ్ర మితవాద శక్తులు, పశ్చిమ జర్మనీ ప్రతీకార వాంఛాపరులు, ఫ్రెంచి తీవ్రవాదుల సరసన పెకింగ్ నాయకులు వుంటున్నారు.

"సోవియెట్ యూనియన్ నమూనా అటంబాంబులను సరఫరా చేయనందుకు, తమ అభిమానానికి దెబ్బతగిలినందున రష్యాపై చైనీస్ నాయకులు లేనిపోని ఆరోపణలు సాగిస్తున్నారు.

"ప్రస్తుతం పెద్ద ఎత్తున అణ్వస్త్రాలను తయారుచేయగల స్థితిలో చైనాలేదు. కష్టపడి రెండు లేక మూడు అటంబాంబులను ఉత్పత్తిచేసినా దానివల్ల చైనీస్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగే అవకాశం వుంది.

"ఇదికాక సోషలిస్టు దేశాలలో అదనంగా ఒకటి రెండు దేశాలు అణ్వస్త్రాలు సమకూర్చుకున్నంతమాత్రాన, మొత్తం సోషలిస్టు శిబిరం యొక్క రక్షణశక్తి ఎక్కువకాదు.

"అలాకాక పెట్టుబడిదారీ దేశాలలో అదనంగా అణ్వస్త్ర రాజ్యాలు తయారయినప్పుడు అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం పెరిగిపోగలదు.

"మాస్కో ఒడంబడికను అవకాశంగా తీసుకొని, యుద్ధం, శాంతి — ఈ రెండు సమస్యలపై దుందుడుకు తనంతో కూడిన తమ అభిప్రాయాలను రుద్దాలని చైనీస్ నాయకులు ప్రయత్నిస్తున్నారు".

జకార్తా, ఆగస్టు 21:—అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒడంబడికపై సంతకం చెయ్యడానికి ఇండోనేసియా నిర్ణయించిందని విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో నిన్న ఇక్కడ అన్నారు.

బొంబాయిలో సమ్మె విరమణ

(1 వ పేజీ తరువాయి)

రించబడినట్టు తెలియజేయబడిందని, వాస్తవానికి ఇది సరికాదని, ఈ ఉదయం నుంచి బేషరతుగా అందరు మున్సిపల్ పనివారలు పనిలో చేరడంతో, సమ్మె దానంతటదే ముగిసిందని అన్నారు. కార్పొరేషన్ కాంగ్రెసు పార్టీ ఎట్టి వాగ్దానాలు చేయలేదని స్పష్టీకరించారు.మున్సిపల్‌కార్పొరేషన్ పని యథావిధిగా కొనసాగగలదన్నారు.

డాక్ కార్మికుల సమ్మె విరమణ

బొంబాయి డాక్ కార్మికుల రెండురోజుల సమ్మె ఈ ఉదయం ముగిసింది. 12,000 కార్మికులు మొదటిషిప్టుకు హాజరైనారు.

బెయిల్ మీద కార్మికనాయకుల విడుదలకు ఉత్తర్వు

బొంబాయి, ఆగస్టు 21:— అరెస్టు అయిన కార్మిక నాయకులు శ్రీ మధులిమాయె, శ్రీ సీతారామ్ బికాజీ నాయక్‌లను బెయిల్‌మీద విడుదల చేయడానికి నేడిక్కడ బొంబాయి హైకోర్టు ఉత్తర్వు జారీచేసింది.

శ్రీ మధులిమాయె, శ్రీ నాయక్‌ల బెయిల్ దరఖాస్తును న్యాయమూర్తి సమ్మతించారు.

"సమ్మె పూర్తిగా విఫలమైనది"

ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ వివరణ

బొంబాయి, ఆగస్టు 21:— బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ పనివారల సమ్మెపూర్తిగా విఫలం కావడంతో సమాప్తమైనదని నేడిక్కడ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ ప్రకటించారు. అనంతరం సమ్మెను ఉపసంహరించినట్లు లాంఛనప్రాయంగా నాయకులు ప్రకటించడంపూర్తిగా అసంబద్ధమైన విషయమని కూడా పేర్కొన్నారు.

ఈ ఉదయం ముఖ్యమంత్రి సమ్మెపై ప్రకటన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోమ్‌మంత్రి, మున్సిపల్ కమిషనర్, బొంబాయి ఎలెక్ట్రికల్ సప్లయి, రవాణా కంపెనీ చైర్మన్, జనరల్ మేనేజర్ కూడా హాజరైనారు.

దాదాపు అందరు మున్సిపల్ కార్మికులు ఈ ఉదయం పనికి మామూలుగా హాజరవడంతో, బి. ఇ. ఎస్. టి. సిబ్బంది వివిధ డిపోలకు హాజరవడంతో, సమ్మె పిలుపు పూర్తిగా విఫలమైనదని తెలుసుకుని ఎంతగానో సంతోషించామని శ్రీ కన్నంవార్ చెప్పారు.

వీధులలో టాక్సీలు కూడా బాగా తిరుగుతున్నవన్నారు.

బొంబాయి సిటీ, సబర్బన్ టాక్సీ యజమానుల యూనియన్ ప్రెసిడెంటు, విశాల బొంబాయి టాక్సీ సంఘం ఇతర టాక్సీ సంఘాల ప్రతినిధులు, తనను, రాష్ట్ర హోమ్ మంత్రిని చూచారని, నిరవధికంగా సమ్మె చేయాలనే పిలుపును వారు పాటించడంలేదని తెలియజేశారని ముఖ్యమంత్రి అన్నారు.

నిరవధికంగా సమ్మె చేయాలన్న యూనియన్ పిలుపును "లెక్కచేయని" కార్మికులను అభినందించారు.

•

బొంబాయి, ఆగస్టు 21:— "బొంబాయి బంద్" సమ్మె సందర్భంగా క్రమశిక్షణతో వ్యవహరించిన పౌరులకు, భక్తిప్రపత్తులతో మెలిగిన కార్మికులకు, హోమ్‌గార్డులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ నిన్న రాత్రి కృతజ్ఞతను తెలియజేశారు.

అరెస్టయినవారి విడుదలకై అభ్యర్థన

బొంబాయి, ఆగస్టు 21:— బొంబాయి రేవు, డాక్ కార్మికుల యూనియన్ ప్రెసిడెంటు శ్రీ కులకర్ణి ప్రకటనచేస్తూ, సమ్మె విరమించబడినందున, సమ్మె సందర్భంగా అరెస్టయిన కార్మికులను, నాయకులందరినీ ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు.

రక్షణ మంత్రి హామీపై సమ్మె విరమించబడిందని, సమ్మెదార్ల కోరికలను సంతృప్తికరంగా పరిష్కరించడానికి ముఖ్యమంత్రి పూనుకోగలరని ఆశిస్తున్నానని అన్నారు.

అటర్నీజనరల్ నివేదిక బయటపడిన కారణాలు

తెలియలేదని లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— అటర్నీజనరల్, శ్రీ విశ్వనాథశాస్త్రిగారలు, వివియన్‌బోస్ సిఫారసులపై సమర్పించిన రహస్య నివేదికలో మొదటిభాగం బయటపడటంపై దర్యాప్తు పూర్తి అయిందనీ, కాని ఈ బయటపడడం ఎలా జరిగిందో తెలియలేదనీ, హోంశాఖ వ్యవహారాల మంత్రి శ్రీ ఆర్. ఎం. హజర్నవీస్ నేడు లోకసభలో శ్రీ భగవత్‌ఝా అజాద్ అడిగిన ప్రశ్నకు సమాధానంచెప్తూ తెలియజేశారు.

దక్షిణ వియత్నాంలో అత్యవసర పరిస్థితి

సైగాన్‌లో బౌద్ధులపై పెద్దఎత్తున కాల్పులు: పోలీసులచే బౌద్ధ దేవాలయం స్వాధీనం

సింగపూర్ ఆగస్టు 21:—

సైగాన్ నగరంలో బౌద్ధులపై పెద్దఎత్తున కాల్పులు జరిగాయని, పట్టణంలోని ప్రధాన బౌద్ధదేవాలయాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారని ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. ఇది యిలా వుండగా దక్షిణవియత్నాం ప్రభుత్వం దేశమంతటా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు సైగాన్ రేడియో ప్రకటించింది.

దక్షిణ వియత్నాం అంతటా మార్షల్‌లా అమలు జరిపినట్లు సైగాన్‌లోని అమెరికన్ రాయబారి కార్యాలయంనుండి తమకు సమాచారం అందినట్లు వాషింగ్‌టన్‌లో అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. ప్రస్తుతం దక్షిణవియత్నాంలోవున్నపరిస్థితి అనిశ్చితంగా కలదనిఅన్నారు.

గతరాత్రి సైగాన్‌లోని ప్రధాన బౌద్ధ దేవాలయమైన లాయ్ పగోడాను పోలీసులు వశపరచుకొన్నారు. ఈ దేవాలయంవద్ద మూడు రోజులుగా 10 వేలమంది బౌద్ధులు నిరశన వ్రతాన్ని సాగిస్తున్నారు.

దక్షిణ వియత్నాంలో క్యాథలిక్కు మతస్థులపలుకుబడిలోగల డియమ్ ప్రభుత్వం తమపట్ల వివక్షతను ప్రదర్శిస్తున్నందుకు బౌద్ధులు మూడునెలలనుండి ఆందోళన సాగిస్తున్నారు. ఈ ఆందోళనలో అయిదుగురు బౌద్ధసన్యాసులు ఆత్మార్పణ కావించారు.

సైగాన్‌కు 400 మైళ్లదూరంలోనిహ్యూ నగరంలో గతవారం బౌద్ధసన్యాసి ఆత్మార్పణ చేసుకున్న బూడావ్ బౌద్ధ దేవాలయంలో పోలీసులు ప్రవేశించారని ధ్రువపడని వార్తలు వస్తున్నాయి.

అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు సైగాన్ రేడియోద్వారా వియత్నాం రిపబ్లిక్ సైన్యం ప్రకటించింది. దేశంలో శాంతిభద్రతల రక్షణ బాధ్యత సైన్యంపై కలదని అందుచేత శాంతిభద్రతలకు భంగం కలిగించే బహిరంగసభలు, పూరేగింపులను నిషేధిస్తున్నామని సైగాన్ రేడియోలో స్పష్టం చేయబడింది.

సైగాన్‌లోని పోస్టుఆఫీసును రాత్రి ప్రభుత్వం మూసివేసింది. నేటి ఉదయం కూడా పోస్టాఫీసు పనిచేయలేదు.

సైగాన్‌తో టెలిఫోనుద్వారా సంబంధం. ఏర్పరచుకోవడం కష్టమయినదని సింగపూరులోని టెలి కమ్యూనికేషన్సు డిపార్టుమెంటువారు ప్రకటించారు. థాయిలెండు రాజధాని బాంగ్‌కాక్, సైగాన్‌ల మధ్య కూడా వార్తాసంబంధాలు రద్దు అయ్యాయి.

వియత్నాం వార్తాసంస్థ నుండి వార్తలు రాలేదు. సైగాన్‌కు టెలిగ్రాములు, కేబుల్స్ పంపడం ఆలస్యం కావచ్చునని సింగపూర్‌లోని కేబుల్, వైర్‌లెస్ కంపెనీ ప్రతినిధి ప్రకటించారు.

శాంతిభద్రతలకు భంగకరమైన వార్తలను ప్రసారించరాదని సైగాన్ రేడియో ప్రకటించింది. దేశంలోని టెలిగ్రాఫ్, టెలిఫోను సంస్థలన్నీ దక్షిణ వియత్నాం సైన్యం స్వాధీనం చేసుకొన్నది.

దక్షిణ వియత్నాం విధానాల ప్రతిఘటనకు బౌద్ధుల దీక్ష

బాంగ్‌కాక్‌లో 31 వ తేదీన సమావేశం

బాంగ్‌కాక్, ఆగస్టు 21:— దక్షిణ వియత్నాం బౌద్ధుల పోరాటాన్ని బలపరచేనిమిత్తం సైనా, థాయిలెండు, భారత బౌద్ధుల సమావేశం ఆగస్టు 31 వ తేదీన బాంగ్‌కాక్‌లో జరుగుతుంది. దక్షిణవియత్నాంలోని బౌద్ధులు కమ్యూనిస్టుల పలుకుబడిక్రింద లేరని థాయిలెండు బౌద్ధసంఘం అధ్యక్షుడు ఫూయ్ రోజన బురసండ్ ప్రకటించారు.

మతవివాదాన్ని పరిష్కరించడానికి దక్షిణ వియత్నాం వ్యతిరేకత వెలిబుచ్చిన ఫలితంగానే కమ్యూనిస్టుల జోక్యానికి అవకాశం కలుగుతున్నదని, ఇది ప్రపంచశాంతికి ప్రమాదకరమని ఆయన అన్నారు.

నాటకరచన పోటీల్లో శ్రీ ఎస్.వి. సుబ్బారావుకు కేంద్రప్రభుత్వ బహుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 21:—'ఐకమత్యంకోసం భారతదేశ అన్వేషణ' అన్న విషయంపై భారత ప్రభుత్వం జరిపిన నాటక రచన పోటీలో ఒక వెయ్యి రూపాయల ప్రోత్సాహక బహుమానం తెలుగు భాషలో "ఒకేనిద్ర—ఎన్నోకలలు" అనే నాటకాన్ని రచించిన శ్రీ ఎస్. వి. సుబ్బారావుకు ఇవ్వడానికి నిర్ణయించబడింది.

ఈనాటక రచన పోటీని భారత ప్రభుత్వం 1962 లో ప్రకటించింది. ఈ పోటీకి మొత్తం 774 నాటకాలు వచ్చాయి. ఇందులో తెలుగునాటకాలు 78.

పోటీకివచ్చిననాటకాలన్నీ వేర్వేరుగా ముగ్గురు న్యాయమూర్తులు పరిశీలించారు. మొత్తంమీద అత్యధిక సంఖ్య మార్కులు వచ్చినమూడు నాటకాలు, న్యాయమూర్తులు విడివిడిగా తొలిస్థానం యిచ్చిన మూడు నాటకాలు ఒక మధ్యవర్తిచే సమీక్షించబడ్డాయి.

మధ్యవర్తులు, న్యాయమూర్తులు, ప్రభుత్వం దృష్టిలోపూర్తి బహుమతికి అర్హమైన రచనలు రాలేదు.. అందువల్ల భారత ప్రభుత్వం క్రింది వాటికికూడా ఒక్కొక్కదానికి వెయ్యేసి రూపాయల ప్రోత్సాహక బహుమానం యివ్వడానికి నిర్ణయించింది.

బెంగాలీ—శ్రీ బృందావన్ చంద్రబాగ్చీ,అస్సాం—శ్రీ వి.డి. త్రివేది, గుజరాతీ—శ్రీ ప్రబోధ్ జోషి, హిందీ—శ్రీ కృష్ణకిశోర్ శ్రీవాత్సవ, కాశ్మీరీ—శ్రీ యస్. యల్.సాధు, కన్నడ—శ్రీ కె.వి.యన్. రావు,మలయాళం—శ్రీ.అంబుజాక్షన్,మరాఠీ—శ్రీ మంగేష్ పాడ్గే, ఒరియా—శ్రీ బి. త్రిపాఠీ, పంజాబీ—శ్రీ ప్రీతమ్‌సింగ్ ఆర్ష్‌సంస్కృతం—డాక్టర్ జి. వి. పాల్సార్, తమిళం—శ్రీ యస్. పిచ్చమణి, ఉర్దూ— శ్రీ ఫజల్ ఉర్ రహ్మాన్ 'తాలిబ్'.

నాటకాలు, బహుమతిసొమ్ము ఆయా రచయితలకు పంపబడతాయి. అస్సామీ నాటక బహుమతి వేరుగా ప్రకటిస్తారు

ఇజ్రాయిల్ విమానం కూల్చివేత

సిరియా అధికారి ప్రకటన

డమాస్కస్, ఆగస్టు 21:— సిరియన్ విమానాలు ఇజ్రాయిల్‌కు చెందిన ఒక ఫైటర్ విమానాన్ని నేలకూల్చినట్లు డమాస్కస్‌లో సిరియా సైనిక ప్రతినిధి ప్రకటించారు. ఇజ్రాయిల్‌కు చెందిన నాలుగు విమానాలు సరిహద్దును దాటి వచ్చినప్పుడు సిరియన్ విమానాలు ఎదుర్కొని తీవ్రపోరాటం సాగించినవని, ఈ సందర్భంలో ఇజ్రాయిల్ విమానం కూల్చబడిందని సిరియా సైనికాధికారి తెలియజేశారు.

ఆతరువాత ఇజ్రాయిల్ విమానాలు తమదేశం వైపు పలాయనం చిత్తగించినవని సిరియా సైనికాధికారి పేర్కొన్నారు.

అణ్వస్త్రపరీక్షల నిషేధసంధిపై కువాయిట్ సంతకాలు

లండన్, ఆగస్టు 21:— అణ్వస్త్రపాటవ పరీక్షల నిషేధం విషయంలో పరిమితంగా జరిగిన ఒడంబడికపై కువాయిట్ నిన్నఇక్కడ సంతకాలు చేసింది. మాస్కో, వాషింగ్టన్‌లలో కూడా సంతకాలు చేస్తుందట.

చైనీస్ దురాక్రమణపై సమితిచర్చించేఅవకాశం

భవిష్యత్తులో లేకపోలేదని బి. ఎన్. చక్రవర్తి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 21:—

భారత భూభాగంపై చైనా దురాక్రమణ సమస్యను భవిష్యత్తులో సమితి సమావేశంలో చర్చించే అవకాశం లేకపోలేదని మిత్ర రాజ్యసమితిలో ఇండియా ప్రతినిధి అయిన శ్రీ బి. యన్. చక్రవర్తి నిన్న యిక్కడ ప్రకటించారు.

ఇంతవరకు సమితిలో భారత ప్రతినిధివర్గం ఈసమస్యను ప్రస్తావించక పోవడానికి కారణాలలో సమితిలో చైనాకు సభ్యత్వం లేకపోవడం ఒకటి అని ఆయన అన్నారు.

మిత్రరాజ్యసమితి పుట్టుకనుండి ఆసంస్థ కార్యకలాపాలనుసమీక్షిస్తూ సమితిసంస్థల భారత సమాఖ్య సమావేశంలో శ్రీ చక్రవర్తి వివరించారు. ఈ సందర్భంలో చైనా దురాక్రమణ గురించి కొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ చక్రవర్తి పై విధంగా అన్నారు.

సమితిలో సభ్యత్వం లేనిదేశం సంఘ బహిష్కృతునివలె స్వేచ్ఛగావ్యవహరించడానికి స్వేచ్ఛ గలదా అని ప్రశ్నించగా, ఇండియాపట్ల చైనా ప్రవర్తన దురుసుతనంతో కూడుకొని వున్నప్పటికీ పెకింగ్ సభ్యత్వాన్ని భారతదేశం సమర్థించడానికి ఇది ఒక కారణమని శ్రీ చక్రవర్తి అన్నారు.

ఇంతవరకు సమితి తీసుకొన్న చర్యలు దక్షిణాఫ్రికా విధానాలను మార్చడం సాధ్యంకాని పక్షంలో మరికొన్ని 'నిర్బంధ చర్యలు' తీసికొనే అవకాశం కలదని ఒకప్రశ్నకు సమాధానంగా శ్రీ చక్రవర్తి తెలియజేశారు.

ఆంధ్ర యూనివర్సిటి ఎం. ఫార్మ్ పరీక్షాఫలితాలు

WALTAIR, Aug. 21

Following is the provisional list of register numbers of successful candidates at the M. Pharm. degree Examination held in June.

M. Pharm.—Branch I

FIRST CLASS: 1511, 1512.
SECOND CLASS: 1513, 1514.

Branch II

FIRST CLASS: 1519.
SECOND CLASS: 1516, 17, 18.

వారణాసిలోని డీసెల్ రైలుఇంజన్ల కర్మాగారం

1967 నాటికి ఏడాదికి 150 తయారు చేయగలదని వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— వారణాసిలోని డీసెల్ రైలుఇంజన్ల నిర్మాణ కర్మాగారంలో ఏడాదికి 150 మెయిన్‌లైన్ బ్రాడ్‌గేజి ఇంజన్లను నిర్మించడానికి లక్ష్యంగా నిర్ణయించింది. భవిష్యత్తులో ఈ ఉత్పత్తి ఏడాదికి 250 ఇంజన్లకు పెరగడానికి అవకాశం వున్నది.

150 ఇంజన్ల ఉత్పత్తి చేయడం 1967లో సాధించవచ్చునని అనుకుంటున్నారు.

కార్యక్రమాన్ని అనుసరించి, తృతీయ ప్రణాళికలో 95 రైలు ఇంజన్లు నిర్మించబడతాయి. వర్తమాన సంవత్సరంలో 13 ఇంజన్లు, వచ్చే సంవత్సరం 26 ఇంజన్లు, 1965—66 లో 54 ఇంజన్లు ఉత్పత్తి చేస్తారు.

ఏడాదికి 150 ఇంజన్లు ఉత్పత్తిచేసే శక్తి స్థిరపడగానే విస్తరణ పథకం ఆలోచించబడుతుంది.

శ్రీ నందా ప్రకటన

(1 వ పేజీ తరువాయి

అన్నారు. సమ్మె విరమించబడినది గనుక, సర్వసాధారణంగా, సమస్యల పరిష్కారానికి చర్చలు, యత్నాలు జరుగవచ్చన్నారు.

కార్మిక డిప్యూటీమంత్రి శ్రీ ఆర్. కె. మాలవియా సమ్మె విరమణ విషయాన్ని రాజ్యసభలో ప్రకటించగానే, అక్కడసభ్యులుహర్షాన్ని వెలిబుచ్చటం జరిగింది.

సమ్మెదార్ల కోరికలను సానుభూతితో పరిశీలించగలనని మహారాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని భావించవచ్చా అని శ్రీ కామత్ ప్రశ్నించగానే, "లేదు, లేదు" అని అనేకమంది కాంగ్రెసు సభ్యులు కేకలు వేశారు.

కాంగ్రెసు సభ్యులలో సహనశక్తి లోపిస్తున్నదని శ్రీ నాత్‌పాయ్ (పి. ఎస్. పి.) ఫిర్యాదు చేశారు. హుందాగా సభా కార్యక్రమాలు నిర్వహించబడేటట్టు చూడాలని ప్రధాన మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

సభలోని ప్రతి ఒక్కరు, ప్రధానంగా కాంగ్రెసు సభ్యులు హుందాగా వ్యవహరించాలని తాను విజ్ఞప్తి చేస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రతిపక్షం వైపు బహుకొద్దిమంది సభ్యుల నుంచి ఎక్కువగా అల్లరి, అనుచిత ప్రవర్తన బయలుదేరిందని తామభిప్రాయపడుతున్నానని, సభాపతి మాట్లాడుతూ ఉండగా, ఒక సభ్యుడు లేచి మాట్లాడడం, కేకలు వేయడం, చేతులు విసరడం సంభవిస్తూ ఉంటున్నదని, ఈ పద్ధతి ఏమీ మంచిదికాదని, సభాపతి ఆదేశాలను ప్రతి ఒకరు అక్షరాలా పాటిస్తారని, అందరూ హుందాగా వ్యవహరించగలరని ఆశిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ చేసిన విజ్ఞప్తితో డిప్యూటీ స్పీకర్ ఏకీభవిస్తూ, సభలో ఉన్నత ప్రమాణాలను పాటించవలసి ఉంటుందని డిప్యూటీ స్పీకర్ చెప్పారు.

పత్రికా ప్రతినిధుల సమావేశం జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి తాను తెలియజేశానని శ్రీ నందా చెప్పారు. ముందు తీసుకోదలచిన చర్యలను గురించి ఆయన ఆ సమావేశంలో వివరిస్తారని ఆశించవచ్చన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు

రాజీచర్చలుగురించి ఏ.ఐ.సి.సి.నుండి సమాచారం లేదని వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 21:— ప్రదేశ్ కాంగ్రెస్‌లో సమైక్యతను సాధించి, ఎన్నికలను జరిపించడానికై రెండు వర్గాల మధ్య రక్షణ మంత్రి శ్రీ చవన్ సంప్రతింపులు ప్రారంభించే విషయమై ఏ. ఐ. సి. సి. నుండి ఎట్టి సమాచారం రాలేదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి ప్రకటించారు.

రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజీసాధనకై కృషి చేయడానికి అంగీకరించినందుకు శ్రీ చవన్‌కు కృతజ్ఞత తెలియజేస్తూ శ్రీ జగన్నాథరావు చందిరికి పంపిన లేఖకాపీ అందినదని ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధి వెల్లడిచేశారు.

కాంగ్రెస్ సభ్యత్వం రద్దుచేస్తూ శ్రీ బన్సీలాల్ చేసిన నిర్ణయం ఏమయినదీ తెలియలేదని, కాంగ్రెస్ ఎన్నికలు వాయిదా పడినందున ఈ తీర్పు విషయం ప్రస్తుతం మరుగున పడిపోయిందని అన్నారు.

ఢిల్లీలో కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం తరువాతనే రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికలు గురించి తెలియగలదని, ఢిల్లీ సూచనలు ననుసరించి ఆతరువాత ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సమావేశమై పరిశీలించగలదని, అంతోగా శ్రీ చవన్ కూడా రాష్ట్ర కాంగ్రెస్‌లోని రెండు పక్షాలతో చర్చించే అవకాశం వున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధి అన్నారు.

మోహనవీణ

"మహనీయులు వ్రాసే జీవిత చరిత్రలు మరీ చప్పగా వుంటున్నవి. . . .

"ప్రతివారినీ మరీ మహానుభావులనుగా చిత్రించడం మనవారి అలవాటు. . ."

ఆ మాటలు ప్రధాని నెహ్రూ అన్నవి.

అందులో సత్యం చాలా ఉన్న దనడంలో సందేహంలేదు.

ఏవో కాల్పనికజగత్తులను సృష్టించడంవేరు. ఎవరో ఏ మధుర లోకాలలోనో ఉన్నవారిని వూహించి వ్రాయడంవేరు.

ఏ కాలంనాటివారికో ఆ ఉన్న ఏ ఇంత సొమ్మునో పరిగ్రహించి, తమ భావనతో రూపు రేఖలు కల్పించి, వారి చరిత్రలు వ్రాయడం లేదు.

అలాకాక మొన్న మొన్నటివారిని గూర్చి వ్రాయడం అంత సులభంకాదు.

కాస్త ముందూ వెనకగా మన జాతీయ జీవనంలో భాగస్వాములై, మనవర్తమాన చరిత్రలో కలగలిసిపోయినవారిని రూపు కట్టించడం అంత సులువుకాదు.

వారి జీవితాన్ని కొద్దో గొప్పో కన్నుణ్ణంగా తెలిసినవారుంటారు.

కనీసం వివరంగా వారి కార్య సరళిని చదువుకున్నవారూ ఉంటారు మరి!

• • •

గొప్పవారందరూ ఇలా ఉండాలని నియమ నిబంధన లేవీలేవు.

ఒకప్పటిలా ధీరోదాత్తుడు, ధీరోద్ధతుడు, ధీర లలితుడు, ధీర శాంతుడు అనుకొని, వారి కాయా లక్షణాలను నిశ్చయించుకొని, వాటికి అనువుగా సంఘటనలు కల్పించి వర్తమాన చరిత్రకు చెందిన వ్యక్తులను వివరింప వీలులేదు.

అలా అంతగా దిమ్మలను తయారుచేసుకొని, అందులో పోతపోసిన విగ్రహాలలోనూ అందులో విభిన్న లక్షణాలు గోచరింపగా, వానికోసం మినహాయింపులూ, సంజాయిషీలూ తయారవుతూ ఉండినవే!

మరి అలాకాక, ఖచ్చితంగా ఒకరిని గూర్చి అలా ఏ అచ్చూ లేకుండా పోతపోయడం అంత సుకరమా మరి!

ఒకొక్క మనిషి దొకవ్యక్తిత్వం.

ఒకొక్కరూపూ, కొక్క గొంతూ,ఒకొక్క నడకతీరూ ఎలా మనిషి మనిషికీ విభిన్నంగా, విశిష్టంగా కానవస్తుందో, అలాగే వారి వ్యక్తిత్వంకూడా.

వారి బాహ్యరూపం ఎంత విలక్షణమైనదో, వారి అంతర ప్రపంచమూ అంత విలక్షణమూ అయిఉంటుంది.

• • •

అందులోనూ అన్నిటా అతను దేవుడే అయి ఉండాలని ఎక్కడాలేదు.

అయినా మనం ఒకరి చరిత్రను వారలా అన్నిటా దివ్యులని చిత్రించాలన్న ఆశ తొంగిచూచే అవకాశం ఉంది.

దాని కేమాత్రం తావిచ్చినా అతను అతనుగాక మరొక కల్పిత పురుషుడే అవుతాడు.

మరి మనకింకొక అలవాటు కూడా ఇలాంటి వానికి ఆటంకంగా అనాదిగా వస్తున్నది.

అదేమిటంటే, అన్నిటినీ అతిశయోక్తిగా చెప్పడం.

పెళ్ళయితే ఆకాశమంత పందిరీ, భూమంత అరుగూ వేయాలి.

పచ్చల కలయంపీ, ముత్యాల ముగ్గులూ వేయాలి.

ఇదిలాగే కానున్నా మరో మాటలలో నడుస్తూనేవున్నది.

పోనీ అంత కొట్టవచ్చినట్టు కల్పన అని బోధపడేట్టు వ్రాసినా అదొకతరహా.

అలాకాకుండా పొయినీ అలాగే ఆ అతియోక్తి లక్షణాలేమో ఉంటూనే ఉంటున్నవి.

ఒక మనిషి సత్యహరిశ్చందుడూ, రాముని వంటి ఏకపత్నీవ్రతుడూ, బుద్ధునివంటి మహాజ్ఞానీ, బృహస్పతివంటి పండితుడూ, తుంబురువంటి గాయకుడూ అయివుండాలని ఎక్కడున్నది?

అయినా అలా ఉండలేమో అనుకునేసరికి అపూర్వ పురుషు డొకడు తయారవుతాడు.

• • •

రామాయణంలోని నాయకునో ఎప్పుడో వాల్మీకి సహజంగా చిత్రించాలని అప్పటి దృష్టిలో ఆ పరిస్థితులలో వ్రాశాడా?—

మరి ఆ రాముని కేవో అవగుణాలు సంక్రమించాయని తర్వాతివారు వానిని సర్దుతూ వ్రాయడానికి ఉపక్రమించారు చూచారా?

అసలు దుష్యంతుడు అందరు మహారాజుల్లా జనానాలోకి ఎవరినో తోలుకొనదలచినా మరుక్షణమే మరచిపోవడం ఏమంత బాగనికాలిదానంతటి హాజే అభిజ్ఞానమొకటి సృష్టించలేదా?

అయినా ఉంగరం తాను వలచి, వలపించి, ఏలుకొన్న అంగనకంటే బాగా గుర్తుసుమా అనే అనుకోవాలి కదా ఆ మహారాజుకు ?

అలాగే ఇప్పటివారూ జీవిత చరిత్రలలో వాస్తవాంశాలకంటే, కాస్త గొప్పదనం ఎక్కువ కనబడాలనో, తక్కువదనం— తమ దృష్టిలో మాటే— తక్కువ కనబడాలనో ప్రయత్నిస్తే మరి సర్తైనవాని చరిత్ర ఎలా సాధ్యం?

• • •

ఇవన్నీ అలావుంచి, అదీ ఒక విశిష్ట కళ. అందులో అందరూ ఆరితేరినవారే కాలేరు.

ఏ "ఏరియల్"లాంటి జీవన కథనమోచదువు తుంటే కలిగే రసస్ఫూర్తి అన్నిజీవితచరిత్రలు చదివినప్పుడూ కలుగుతుందా ?

కథ వ్రాయగల వారందరూ జీవిత కథ వ్రాయగలరా ?

చిత్రకారులలాగే నాలుగు రేఖలతో, మూడు ముఖ్యమైన ముక్కలతో ఒకానొకని రూపం ప్రస్ఫుటమయ్యేలా చేయకలిగే పాటవం అందరకూ రాదు.

అటు అనవసరమైన వివరాలూ, ప్రతిదానికీ తేదీలూ, అన్నిటికీ అధో జ్ఞాపికలూ ఇలాంటి హంగులు పెంచినంతమాత్రాన అసలు ఎవరిని గూర్చి వ్రాస్తున్నారో వారి రూపు మన ఎదుట గోచరించదు.

వాటన్నిటికీ అతీతమైన అసలు వాని వ్యక్తిత్వం రూపొందే పాటవమొకటి ఉంటుంది. అది ఉంటే వ్రాసినవాని జీవ చిత్రం చూపగలుగుతుంది. లేదా లేదు. అంతే.

—విశ్వం.

ఇయొతమల్‌లో మసీదు కూలి 113 మంది మృతి

---:x:---

విదర్భ జిల్లాలో 'చాంద్‌రాత్'నాడు జరిగిన దుస్సంఘటన

నాగపూర్, ఆగస్టు 21:—

విదర్భ జిల్లాలోని ప్రధానకేంద్రమైన ఇయొత్‌మల్‌లో నిన్న సాయంకాలం ఒక మసీదు కూలిపోయిన కారణంగా 113 మంది చనిపోయారనీ, 68 మంది గాయపడ్డారనీ అధికార పూర్వకంగా నిన్న రాత్రి అందిన రాసమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. మరణించినవారిలో 62 మంది స్త్రీలు, ఒక పురుషుడు, 49 మంది పిల్లలు వున్నారు.

ఈ మసీదు నిర్మించి 30 సంవత్సరాలు అయింది.

శిథిలాలనుంచి 92 శవాలను బయటకు తీశారు. 18 మంది ఆస్పత్రికి తీసుకు వెడుతుండగా మరణించారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. ప్రభాకరన్‌ను ఇక్కడనుంచి టెలిఫోన్‌లో అడగ్గా నిన్న సాయంత్రం 300 ల మంది ఖోజా మసీదు మొదటి అంతస్తులో చాంద్‌రాత్ (అమావాస్య తర్వాతరోజు) ప్రార్థనలకై సమావేశమైనారనీ అప్పుడు ఈ ప్రమాదం జరిగిందనీ ఈ మసీదు 30 సంవత్సరాల నాటిదనీ పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు.

మొదటి భాగం ముందు క్రిందపడింది. తర్వాత వెనుక భాగం పడింది. అందులో చాలా మంది చిక్కుకుపోయారు.

జిల్లాకలెక్టరు ఇప్పుడు పూసాద్ తాలూకాలో వరద బాధితుల సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందుచేత జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఇక్కడ సహాయ కార్యక్రమాలను స్వయంగాఅజమాయిషీ చేస్తున్నారు.

దాదాపు నూరుమందికి మాత్రం ఎట్టి ప్రమాదం జరగకుండా స్వల్పగాయాలతో బయటపడి వుంటారని తెలుస్తున్నది.

చనిపోయినవారి అంత్యక్రియలు నేడు జరుగుతాయి.

శిథిలాలను బయటకు తీయడానికి 100 మందికి పైగా పనిచేస్తున్నారని జిల్లా పోలీసు సూపరింటెండెంటు చెప్పారు.

గాయపడిన వారికి జిల్లా సర్జను, ఇతర ప్రభుత్వ వైద్యులతోబాటు ప్రైవేటు వైద్యులు కూడా చికిత్స చేస్తున్నారు.

మామూలుగా 30 లేక 40 మంది మాత్రమే ఈ మసీదుకు వచ్చేవారట. 'చాంద్‌రాత్' సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు ఏర్పాటు చేశారు.

మసీదు నిర్మాణంలో ఏవైనా లోపాలు వున్నాయేమో తెలియదని పోలీసు అధికారి అన్నారు.

రాష్ట్రపతి సంతాపం

ఇయొత్మల్‌లో మసీదుకూలిన కారణంగా గాయపడినవారికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ తమ సానుభూతిని తెలియజేస్తూ, మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మీపండిట్‌కు ఒక సందేశాన్ని పంపించారు. ఈ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు ఆయన తన విచారాన్ని తెలియజేశారు.

తన సందేశంలో రాష్ట్రపతి ఈ ప్రమాదం వార్త తనకు చాలా ఆందోళనం కలిగించినదని అన్నారు.

ఈ ప్రమాదంలో మరణించినవారి బంధువులుఇయొత్మల్‌కుగతరాత్రినుంచివందలాదిమంది వస్తున్నారు. వారు చనిపోయినవారిని గుర్తించడంలో అధికారులకు తోడ్పడుతున్నారు.

మసీదుచుట్టూ పోలీసు కాపలా కాస్తున్నారు. శవాలనుకూడాపోలీసు కాపలాక్రిందవుంచారు.

ఇయొత్మల్‌లోని ఖోజాలజనాభా 500 లు ఈ ప్రమాదంలో మరణించిన వారిలో 61 మంది స్త్రీలు, 48 మంది పిల్లలు వీరందర్నీ నేటి ఉదయం శిథిలాలలోనుంచి పోలీసులు, సహాయ దళాలవారు బయటకుతీశారు.

వారికి ఒకమగవాని మృతకళేబరం దొరికింది. దీనితో మొత్తం 110 శవాలు దొరికాయి.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి కన్నంవార్ సంతాపం

బొంబాయి, ఆగస్టు 20:— విదర్భలోని ఇయొత్మల్‌లో ఒకమసీదుకూలి 50మంది మరణించడం, 100మంది గాయపడడంజరిగిందన్న వార్త విని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యం. యస్. కన్నంవార్ ఇందుకు తమ ప్రగాఢసంతాపాన్ని వెలిబుచ్చారు.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వసంతరావు నాయిక్ కూడా తమవిచారాన్ని వ్యక్తంచేస్తూ ప్రమాదానికిగురియైనవారికుటుంబాలపట్ల తమ సానుభూతిని ప్రకటించారు.

సుబ్రహ్మణ్యం వివరణ

[1 వ పేజీ తరువాయి]

దని, ఈ నివేదిక ప్రకారం బొకారో ఫ్యాక్టరీ రెండు దశలలో 1970—71 వ సంవత్సరానికి అనుకున్న సంవత్సరానికి ముందుగానే 40 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తిచేసే శక్తిని సంపాదించుకోగలదని అమెరికా సాంకేతిక నిపుణులు తెలియజేసినదానికంటే ఈ నివేదికలో తక్కువ ఖర్చుతోహెచ్చుఉత్పత్తిని సాధించడానికిమార్గాలు సూచించబడ్డాయనీ, ఆయన వివరించారు.

విశాఖపట్నంలో మరిఒక ఫ్యాక్టరీ

బొకారో ఉక్కు ఫ్యాక్టరీతో పాటు నాల్గవ ప్రణాళికా కాలంలో ఏటా 1.50 లక్షల టన్నులు ఉత్పత్తిచేయగల మరి రెండు ఉక్కు కర్మాగారాలు నెలకొల్పబడగలవని ఆయన ఎరుకపరిచారు. ఇందులో ఒకటి బైలాడిల్లా—విశాఖపట్నం మరి ఒకటి గోవా—హాస్‌పేటు ప్రాంతాలలో నిర్మించబడగలవని, వీటి విషయమై పరిశీలన చేస్తున్న హిందూస్థాన్ కంపెనీ డిస్టర్ కంపెనీల వివేనివేదికలు ఈ ఏడాది ఆఖరుకు అందగలవని ఆయన తెలియచేశారు.

నాల్గవ ప్రణాళిక కాలంలో వీటికి 600 మంది ఇంజనీర్లు, 11000 మంది డిప్లమోలవారు, 45,000 మంది కార్మిక నిపుణులు అవసరమని ఆయన అన్నారు.

విదేశీ దురాక్రమణ ప్రమాదం తొలగలేదు

అందుచేత అత్యవసరపరిస్థితి తొలగించే ప్రసక్తి లేదని లోకసభలో శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— విదేశీ దురాక్రమణప్రమాదం ఇంకా తొలగిపోనందున దేశంలో అత్యవసర పరిస్థితిని రద్దు చేయమని రాష్ట్రపతికి సలహాఇవ్వాలని ప్రభుత్వం భావించడం లేదని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, నేడు లోకసభలో శ్రీహెచ్. వి. కామత్‌కు తెలియజేశారు.

కోసీనది విజృంభణ

రాజ్యసభలో డాకర్ కె.ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— గతరాత్రినుంచి కోసీనదిగట్లను మళ్లింపుకట్టను తెంచుకుని ప్రవహిస్తున్నదని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఆయనదేశంలో వరదపరిస్థితిపై ఒకప్రకటనచేస్తూ పై విషయాన్ని తెలియజేశారు.

కోసీనదిని అదుపులో పెట్టడానికి ప్రభుత్వం ఇంకా గట్టిచర్యలు తీసుకోవలసివున్నదని ఆయన అన్నారు.

కొండలలో ఎగువభాగాన ఒక రిజర్వాయర్‌ను నిర్మించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లుగా ఆయన తెలియజేశారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— ఇండియా ప్రభుత్వం, రుమేనియా రిపబ్లిక్ మధ్య పరస్పర సాంస్కృతిక బృందాల మార్పుకు ఈ ఏడాదికి కార్యక్రమంరూపొందించబడిందనిప్రకటించింది.

రాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి భార్గవా ఎన్నిక

జయపూర్, ఆగస్టు 20:— కాంగ్రెసుఅభ్యర్థి శ్రీమతి శారదా భార్గవా స్వతంత్రఅభ్యర్థి శ్రీ దేవిసింగ్‌ను ఓడించి నేడు రాజ్యసభకు ఎన్నికైనారు.

శ్రీమతి భార్గవాకు 79 వోట్లు పోల్‌కాగా, ఆమె ప్రత్యర్థికి 61 వోట్లు పోల్‌అయినాయి.

శ్రీ జైనారాయణవ్యాస్(కాంగ్రెసు) మృతి వలన కాళీ ఏర్పడిన స్థానానికి ఈ ఎన్నిక జరిగింది.

శ్రీమతి భార్గవా—గత జనరల్ ఎన్నికలలో జయపూర్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి లోక్ సభకు మహారాణి గాయత్రీదేవితో పోటీచేసి ఓడిపోయారు.

సరిహద్దులో చైనీస్ సేనల మోహరింపు వార్త నిజం కాదట

—పెకింగ్ బూకరింపు

పెకింగ్, ఆగస్టు 20:—

సరిహద్దులో చైనీస్ సేనల కేంద్రీకరణనుగురించి భారత ప్రభుత్వం చేసిన ఆరోపణలన్నీ పూర్తిగా 'అబద్ధా'లని ప్రకటించడానికి చైనీస్ విదేశాంగశాఖ ప్రతినిధికి అధికార మీయబడినదని న్యూచైనా న్యూస్ ఏజన్సీ నేడు ప్రకటించింది.

లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ యిటీవల సరిహద్దులో చైనీస్‌బలాల కేంద్రీకరణను గురించి చేసిన ప్రకటనకు సమాధానంగానే జరిగిన ఈ ప్రకటనలో చైనీస్ విదేశాంగశాఖ ప్రతినిధి ఈవిధంగా అన్నారు:

"చైనీస్‌ప్రభుత్వం భేషరతుగా రాయబారాలు జరగాలని, శాంతియుతంగా చైనా—ఇండియాల సరిహద్దు వివాదం పరిష్కారం కావాలనీ పదేపదే చెబుతూవచ్చింది.

"చైనీస్‌ప్రభుత్వం వహించిన ఆత్మనిగ్రహం వల్లను, ఇతర కృషివల్లనుమాత్రమే సరిహద్దు పొడుగునా పరిస్థితి శాంతియుతంగా వుంది. ఇటువంటి వదంతులు మానడిగడ్డమీది ఒక్క గడ్డిపోచనైనా కదిలించలేవు."

భారతీయ రైతులపై కాల్పులు

తూర్పుపాకిస్తాన్ రైఫుల్స్ చర్య

షిల్లాంగ్, ఆగస్టు 20:— లతితిల్లా ప్రాంతంలో పంటలు కోసుకొంటున్న రైతులపై తూర్పు పాకిస్తాన్ రైఫుల్స్‌వారు నిన్న 13 సార్లు తుపాకులు ప్రేల్చడం ఫలితంగా ఒకరు గాయపడ్డారని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా అన్నారు.

గాయపడిన వ్యక్తిని కరీంగంజ్ ఆసుపత్రికి పంపారనీ, అస్సాం ప్రభుత్వం ఈ సంఘటనను గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి ఆదేశాలకై నిరీక్షిస్తున్నదని శ్రీ చాలిహా అన్నారు.

విజయవాడలో పి. ఐ. బి. శాఖ

త్వరలోనే ప్రారంభం కాదలదని శ్రీ లూథర్ ప్రకటన

విజయవాడ, ఆగస్టు 21 :— విజయవాడలో ప్రెస్ ఇన్‌ఫర్‌మేషన్‌బ్యూరో బ్రాంచిని త్వరలోనే ప్రారంభించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టరు శ్రీ నరేంద్రలూథర్ నేటి సాయంత్రం యిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

కృష్ణాజిల్లాకు ప్రెస్ ఎక్రెడిటేషన్ కమిటీ త్వరలోనే ఏర్పడగలదనికూడా ఆయన తెలియజేశారు.

ఆయన నేటి మధ్యాహ్నం హైదరాబాద్‌నుంచి యిక్కడకు వచ్చారు.

పత్రికావిలేఖరుల యిబ్బందులను, సౌకర్యాలను గురించి ఇష్టాగోష్ఠిగా ఆయన చర్చించారు.

కృష్ణాజిల్లా ప్రెస్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ నాగభూషణరెడ్డి విలేఖరులను శ్రీ లూథర్‌కు పరిచయం చేశారు.

శ్రీ లూథర్ రేపు గుడివాడ వెడుతున్నారు.

కౌలాలంపూర్, ఆగస్టు 21:— మలేసియా అవతరణకు కొత్తగా ఒక తేదీ నిర్ణయింపబడుతుందనీ, ప్రతిపక్ష దృక్పథం ఎట్టిరూపం ధరించినా ఆ తేదీ మారబోదనీ ప్రధానమంత్రి టుంకు అబ్దుల్ రహ్మాన్ నిన్న పార్లమెంటులో ప్రకటించారు

అణ్వాస్త్ర పరీక్షల ఒడంబడికకు టిటో, కృశ్చేవ్‌ల సమర్థన

బెల్‌గ్రేడ్, ఆగస్టు 21:—

మాస్కోలో ఇటీవల కుదిరిన అణ్వస్త్రపరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికను గట్టిగాసమర్థిస్తూ సోవియట్ ప్రధాని కృశ్చేవ్, యుగోస్లావియా అధ్యక్షుడు టిటో గతరాత్రి ప్రసంగించారు.

యుగోస్లావియాలో 14 రోజులపాటు గడపడానికై వచ్చిన సోవియట్ ప్రధాని గౌరవార్థం గతరాత్రి ఏర్పాటు చేసిన విందులో వీరువురు ప్రసంగించారు. మాస్కో ఒడంబడిక వట్టి మోసమని చైనీస్ నాయకులు చేసిన ఆరోపణలను వీరు ఖండించారు.

మార్షల్ టిటోగాని, కృశ్చేవ్‌గాని తమ ప్రసంగాలలో చైనాను ప్రస్తావించలేదు. కాని పరోక్షంగా చైనాను విమర్శిస్తూ ప్రసంగాలు జరిగాయి.

మాస్కో ఒడంబడికవల్ల నిరాయుధీకరణకు సంబంధించిన ముఖ్యసమస్యల పరిష్కారం జరుగలేదని, కాని ఆయుధ విసర్జన లక్ష్యాన్ని చేరుకోడానికి తగిన వాతావరణాన్ని ఈ ఒడంబడిక కల్పిస్తున్నదని రెండు దేశాల నాయకులు ఉద్ఘాటించారు.

మాస్కో ఒడంబడిక విజ్ఞతకు విజయమని, అభివృద్ధి నిరోధకవర్గాల వారందరకు, ఇది పరాజయమని మార్షల్ టిటో స్పష్టంచేశారు. అభివృద్ధి నిరోధకులు వారెట్టిరూపంలోవున్నా ఈ ఒడంబడికవల్ల పరాజయం పొందారని ఉద్ఘాటించారు.

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ యుగోస్లావియా పర్యటనకు బయలుదేరేముందు 'టిటోవర్గం'పై చైనీస్ పత్రికలు పెద్దఎత్తునదాడి ప్రారంభించాయి. పెకింగ్ విమర్శలను దృష్టిలో పెట్టుకొని మార్షల్ టిటో మాట్లాడుతూ రష్యా, యుగోస్లావియాల మధ్య స్నేహసంబంధాలను చూసి కొందరు ఆందోళన చెందుతున్నారని విమర్శించారు.

యుగోస్లావియాలో విశ్రాంతి తీసుకొనడానికై కృశ్చేవ్ వచ్చినట్లు ప్రకటించినప్పటికీ టిటోతో ముఖ్యమైన చర్చలను కొనసాగించడానికే సోవియట్ ప్రధాని వచ్చినట్లు తెలుస్తున్నది. పోయిన సంవత్సరం డిసెంబరులో యుగోస్లావియా అధ్యక్షుడు టిటో కూడా రష్యాలో విశ్రాంతి తీసికొన్నాడు.

రష్యా చైనాల మధ్య వివాదాలు తీవ్రంకావడం వల్ల దీనికి వ్యతిరేకంగా యుగోస్లావియా, సోవియట్ యూనియన్‌ల మధ్య సంబంధాలు బాగుపడుతున్నాయి. ప్రస్తుతం యుగోస్లావియాలో కృశ్చేవ్‌పర్యటనవల్ల రష్యా, చైనాల మధ్య సంబంధాలు మరింత విషమించే అవకాశం వుంది.

టిటోవర్గం సోషలిజానికి ద్రోహం చేసిందని చైనా, అల్బేనియా దేశాలు విషప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. యుగోస్లావియాతో ఆర్థిక సంబంధాలను అభివృద్ధి పరచుకోడానికి ఈ సందర్భంలో రష్యా అంగీకరించవచ్చు.

కాని రష్యా సహాయానికి బదులుగా కమ్యూనిస్టు కూటమిలో తిరిగి యుగోస్లావియా చేరే అవకాశం లేదు. 1948 లోకమ్యూనిస్టుకూటమినుండి యుగోస్లావియాను బహిష్కరించడం జరిగింది.

మాస్కో అణ్వస్త్ర పరీక్షల ఒడంబడిక అనంతరం బాగుపడిన రష్యా, పాశ్చాత్య దేశాల సంబంధాలు గురించి కృశ్చేవ్, టిటోలు చర్చిస్తారు.

మురార్జీ సమాధానం

(1 వ పేజీ తరువాయి)

జరిగినప్పటికీ, ఆలోపాలే మనకు గుణపాఠాలు చెబుతున్నవనీ, అనుభవం పెరిగినకొద్దీ ఇవి సర్దుబాటు కాగలవని ఆయన అన్నారు.

ప్రణాళికల పట్ల విశ్వాసం లేనివారు పైతం ఇప్పుడు వాటి అవశ్యకతను గుర్తిస్తున్నారని, ఇవి దేశాభ్యున్నతికి అవసరమని, కాంగ్రెస్ రూపొందించిన ప్రణాళికల వల్ల, ప్రణాళికలపట్ల వైమనస్యంకల వ్యక్తులు వాటి ఆవశ్యకతను గుర్తించడం ముదావహమని ఆయన అనగానే కాంగ్రెస్ సభ్యులు హర్షధ్వానాలు కావించారు.

కొన్ని ప్రాజెక్టులను అమలు పరచడంలో ఆలస్యం జరగడం, మనది నిరుపేద దేశం కనుక అనివార్య మవుతున్నదని, యంత్ర పరికరాలకు మనం విదేశాలపై ఆధారపడక గత్యంతరం లేదని దానిని నివారించడానికే మనం భారీ పరిశ్రమలను నిర్మించుకొంటున్నామని ఆయన అన్నారు.

ఉక్కు కర్మాగారాలను నెలకొల్ప ప్రయత్నిస్తున్నందుకు శ్రీ మసానీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని, వీటి ఆవశ్యకతను 1907 లోనే తాతాకంపెనీ గుర్తించి నెలకొల్పినదనీ, తాతా కంపెనీలో చాలఏళ్లు పనిచేసిన శ్రీ మసానీ వీటి అవశ్యకతను ఇప్పుడు విస్మరించడం ప్రభుత్వాన్ని పనిగట్టుకొని దుయ్యబట్టడానికే అని ఆయన అన్నారు.

పబ్లిక్ రంగంలో ఉక్కు కర్మాగారాలు నిర్మించడంవల్ల లాభాలు రావని, శ్రీ మసానీ అంటున్నారంటే, బహుశా, తమ యజమానులైన తాతా కంపెనీని దృష్టిలో పెట్టుకొని వుంటారని, తాతాకంపెనీ ఉక్కు కర్మాగారం నెలకొల్పిన 20 ఏళ్లలో 2 సార్లు మాత్రమే లాభాలు పంచిపెట్టినదని, కాని పబ్లిక్ రంగంలోని ఉక్కు కర్మాగారం పని ప్రారంభించిన వెంటనే లాభాలు పంచిపెట్టాలని శ్రీ మసానీ ఏవిధంగా అడుగుతున్నారో అర్థం కావడంలేదని ఆయన అన్నారు.

తాను మోయలేని పన్నులు విధించిన మాట నిజమేనని, కాని చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి, మన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించుకొవడానికి పన్నులు విధించక తప్పదని, పేదలు వినియోగించే వస్తువులపై పన్నులు విధించబడకుండా తాను ప్రయత్నించానని ఆయన పేర్కొన్నారు.

దేశరక్షణకు నిరుటికంటే, ఈ ఏడు రెండింతలు అనగా 867 కోట్ల రూపాయలుబడ్జెటులో కేటాయించ వలసి వచ్చినదని, మిత్రరాజ్యాల నుంచి సహాయాన్ని మనం స్వీకరించు తున్నామని, దేశరక్షణ విషయంలో ఒక్క కమ్యూనిస్టులు తప్ప మిగిలినవారికి ఏకాభిప్రాయం కలదని, చైనా దురాక్రమణను కమ్యూనిస్టులు విభిన్న దృక్పథంతో అర్థం చేసుకొంటున్నారని, దేశభక్తిలో తాము ఎవరికీ తీసిపోమని కమ్యూనిస్టులు చెప్పకొంటున్నప్పటికీ, వారి చర్యలనుబట్టి వారు దేశభక్తులవునో కాదో తాను సందేహిస్తున్నానని, దేశరక్షణ కొరకు ఆర్థిక వనరులను కూడగట్టుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్న తరుణంలో కరువుభత్యం ఎక్కువ రాబట్టుకో వలసినదిగా కార్మికులను కమ్యూనిస్టులు రెచ్చగొడుతున్నారని, ఎక్కువ త్యాగాలు చేయడానికి సిద్ధం కావలసినదని మనం ప్రజలను విజ్ఞప్తి చేయక తప్పదని, దీనికి భిన్నంగా ప్రవర్తించి నట్టయితే మనకు దేశంపట్లగల బాధ్యతలను మరచిపోయినట్లే అని ఆయన అన్నారు.

ప్రజాజీవితంలో పనిచేసే మహిళల ఇబ్బందులు

శ్రీమతి రాజ్యంసిన్హా వివరణ

హైదరాబాద్, ఆగస్టు 21:— రాజకీయ రంగంలోగానీ, మరే ఇతర రంగంలోగానీ మహిళలు పైకిరావడం, ఈనాటి భారత సమాజంలో చాలా కష్టసాధ్యమవుతున్నదని నిన్నరాత్రి ఇక్కడ ఆలిండియా రేడియో న్యూస్ ఎడిటర్‌గా నియమించబడిన రాష్ట్ర సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి రాజ్యంసిన్హా వక్కాణించారు.

ఉద్యోగాల నిర్వహణలోగానీ, ఇతరత్రాగానీ పనిచేసే మహిళలు చాలా చిక్కులను ఎదుర్కోవలసి వస్తున్నదని, అందువల్ల ఎక్కువమంది స్త్రీలు ముందుకురావడానికి వెనుకాడుతున్నారని ఆమె అన్నారు.

శ్రీమతి రాజ్యంసిన్హా గౌరవార్థం తెలుగుదేశం ఎడిటర్ శ్రీమతి రాజ్యలక్ష్మీదేవి ఏర్పాటు చేసిన అభినందనసభలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఆలిండియా రేడియోలో గ్రామీణ కార్యక్రమాల ప్రయోక్త శ్రీ ఎస్. వి. ఎస్. ప్రసాదరావుకు కూడా స్వాగతం ఇవ్వబడింది.

జనాభాలో దాదాపు సగముండే మహిళల శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించుకోవడం ద్వారానే సోవియట్ యూనియన్‌వంటి దేశాలు పురోభివృద్ధిని సాధించగలిగినవని శ్రీమతి సిన్హా, ఆమెభర్త శ్రీ విజయకుమార్ సిన్హా పేర్కొన్నారు.

రాష్ట్ర సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ పదవినుంచి నిన్న మధ్యాహ్నం తప్పుకుని, ఢిల్లీ బయలుదేరివెడుతున్నానని శ్రీమతిసిన్హా చెప్పారు.

ఈనాడు మన సమాజంలో అన్ని రంగాలలో పనిచేసే మహిళలు ఎదుర్కోవలసివస్తున్న సాధకబాధకాలను వివరిస్తూ, ప్రజల దృక్పథం మారినప్పుడే, మహిళల శక్తిసామర్థ్యాలను పూర్తిగా దేశశ్రేయస్సుకు వాడుకోవీలుపడుతుందనిఅన్నారు.

ఈ అభినందనసభకు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో విశిష్ట నాయకునిగా వ్యవహరించిన శ్రీ సిన్హాను ప్రశంసించారు. శ్రీమతి రాజ్యం సిన్హా, శ్రీ ప్రసాదరావు వారి కొత్త ఉద్యోగాలను జయప్రదంగా నిర్వర్తించగలరని ఆశిస్తున్నామన్నారు. శ్రీమతి రాజ్యలక్ష్మీదేవి స్వాగతం చెప్పారు. శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీ వి. ఎల్. సుందరరావు తదితరులు మాట్లాడారు.

ఈ సభకు రాష్ట్ర సాంఘిక సంక్షేమబోర్డు చైర్మన్ శ్రీమతి ఏ. శ్యామలాదేవి, అనేకమంది మహిళా రచయితలు, స్థానిక జర్నలిస్టులు హాజరైనారు.

నేపాల్‌లో పెళ్ళ విరిగి ముగ్గురు స్త్రీల మృతి

ఖాట్మండూ, ఆగస్టు 20:— నేపాల్ పశ్చిమ జిల్లాలో పదిరోజుల క్రితం పెళ్ల విరిగిపడిన చోటనే తిరిగి నేడు పెళ్లవిరిగిపడడంతో ముగ్గురు స్త్రీలు మరణించారని ఒక పత్రిక ప్రకటించింది.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, ఆగస్టు 21:—

నిన్నటి క్లోజింగ్	33.50
నేటి ఓపెనింగ్	33.46

విదేశాలలో సొమ్ము దాచుకున్న మంత్రులు

పేర్లు బయటపెట్టడానికి శ్రీ మురార్జీ నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— దేశంలో విదేశీ ద్రవ్యమారకంపై కంట్రోలు విధించకముందు తేదీనుంచి విదేశీ బ్యాంకులలో సొమ్మును కలిగియున్న ఒక కేంద్రమంత్రి పేరూ, ఒక రాష్ట్రానికి చెందిన మరొకమంత్రి పేరూ బయటపెట్టడానికి నేడు రాజ్యసభలో ఆర్థికశాఖమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నిరాకరించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. ఎస్. పంజాజారీ పదేపదే అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెప్తూ విదేశ ద్రవ్యమారకం నిబంధనలను అతిక్రమించినట్లయితే ఆపేర్లు తెలియజేయబడేవి. అలాంటి అతిక్రమణ ఏదీ జరగలేదు. అందుచేతఆపేర్లను వెల్లడించలేదు అని శ్రీ దేశాయ్ అన్నారు.

అంతకుముందు ఆర్థికశాఖ ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరిసిన్హా సమాధానంచెప్తూ ఆ ఇరువురు మంత్రులూ తమకు విదేశాలలో గల సొమ్ము వివరాలను ప్రకటించారని బ్యాంకు—ఖాతాదారుల సంబంధాల దృష్ట్యా వివరాలను తెలియజేయడం మంచిదికాదని అన్నారు.

నిర్బంధ పొదుపుపథకం

నిర్బంధ పొదుపు పథకం వసూళ్లను బడ్జెట్ అంచనాలలో తెలియజేయడం సాధ్యంగాకపోవచ్చుననీ, ఎంతవసూలు అయినదీ సంవత్సరం ఆఖరుకు గాని తెలియదని శ్రీ మురార్జీ దేశాయ్ శ్రీ మురహరి అడిగిన ప్రశ్నకు సమాధాన చెప్తూ తెలియజేశారు.

థాయ్‌లెండ్, కంబోడియాల వివాదం

తీర్చడానికి శ్రీ నరసింహన్ పయనం

(మన విలేఖరి)

మద్రాసు, ఆగస్టు 21:— సరిహద్దులోని ఒక ఆలయం విషయంపై గలహక్కులను గురించి ఏర్పడ్డవివాదం ఫలితంగా ఏడాదిక్రితం దౌత్యసంబంధాలను త్రెంచివేసుకొన్న కంబోడియా, థాయ్‌లెండ్‌లమధ్య సమాధానం కుదర్చడంకోసం మిత్రరాజ్యసమితి కార్యదర్శినాయకుడు శ్రీ సి. వి. నరసింహన్ యిరువురు ఆరెండు దేశాలకు వెడుతున్నారు. లోగడ ఈ వివాదాన్ని హేగ్‌కోర్టుకు పంపినపుడు కంబోడియాకు అనుకూలంగా తీర్పునిచ్చింది.

విజయవాడలో ఈ వారం పంచదార సప్లయ్

విజయవాడ, ఆగస్టు 21:— విజయవాడలో ఈనెల 21 ఎ తేదీనుండి 31 వరకు గుర్తింపుకార్డులపై ప్రజలకు పంచదార సరఫరా చేయునిమిత్తం చిల్లరవర్తకులకు మరల 520 బస్తాలు కేటాయించబడినది. 21 వ తేదీనుండి 31 వరకు కార్డు 1 కి ఒక కిలోగ్రాముచొప్పున పంచదార ఇవ్వబడుతుంది. గుర్తింపు కార్డుదాఖలా ఒక కుటుంబములో 5 గురుకంటె ఎక్కువమెంబర్లు వున్నప్పటికిని ఈ పర్యాయము ఒక కిలోమాత్రమే ఇవ్వబడుతుంది.

రాష్ట్రమంత్రుల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 21:—విద్యామంత్రి శ్రీ పి. వి. జి.రాజు ఆగస్టు 22న హైదరాబాద్ నుంచి విమానంలో విశాఖపట్నానికి బయలుదేరుతారు. ఆగస్టు 27న కావలి సందర్శిస్తారు. మతముల పార్లమెంటుకు ప్రారంభోత్సవం జరుపుతారు. ఆగస్టు 29న హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డి ఆగస్టు 22న గూడూరుకు బయలుదేరుతారు.

గోదావరి వరద

ధవళేశ్వరం, రాజమండ్రిలవద్ద పరిస్థితి

(మన విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 21:— ధవళేశ్వరం ఆనకట్టపై నీటిమట్టం నేటి సాయంత్రం 11.6 అడుగులుంది. రాజమండ్రిలో గోదావరిపై రైలువంతెనవద్ద 57 అడుగులుంది. ఎగువప్రవాహ కేంద్రాలైన కూనవరం, భద్రాచలం, దుమ్ముగూడెంలవద్ద చాలావట్టుకు తగ్గింది.

చైనా భూభాగంలో భారత సైనికుల 'అక్రమ ప్రవేశం'

పెకింగ్ కొత్త ఆరోపణ

హాంగ్‌కాంగ్, ఆగస్టు 20:— గతనవంబర్ 22 వ తేదీని చైనీస్‌సేనలు యుద్ధంవిరమించిన పిదప చైనా ఇండియా సరిహద్దులోని "ప్రత్యక్షాధీనరేఖ"మీదుగా భారతీయసైనికులు, విమానాలు చైనీస్‌భూభాగంలోనికి, వ్యోమతలంలోనికి 'పదేపదే చొచ్చుకువస్తున్నారని'న్యూచైనా న్యూస్‌ఏజన్సీ ఆరోపించింది.

1962 డిసెంబర్‌నుంచి 1963 జులై లోపుగా 24 సార్లు చొరబడినవని, జూన్‌వరకు యిపసరిహద్దులోని పశ్చిమభాగంలో జరిగినవనీ, ఆతర్వాత తూర్పురంగంలోకూడా ప్రారంభమైనవనీ న్యూచైనా న్యూస్‌ఏజన్సీ అన్నది.

భారతీయసైనికులు చైనా సిక్కిం సరిహద్దులోని నాథులా కనుమదాటి చైనీస్‌భూభాగంలో 'దురాక్రమణోద్దేశంతో' డజన్లకొద్దీ కట్టడాలనుకట్టి నాథులా కనుమలో ప్రయాణాలకు అంతరాయం కలిగించారని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

భద్రతాసంఘం సమావేశానికి ఇజ్రాయిల్ విజ్ఞప్తి

సిరియాసేనలు సరిహద్దుపై దాడిజరిపినట్లు ఆరోపణ

జెరూసెలెం, ఆగస్టు 21:— సిరియా 'దురాక్రమణ'ను గురించి చర్చించడానికి వెంటనే భద్రతా సమితి సమావేశం జరగాలని కోరడానికి ఇజ్రాయిల్ మంత్రివర్గం నిర్ణయించింది. సరిహద్దులలో ఏర్పడిన తీవ్ర పరిస్థితిపై చర్చ నిమిత్తం ఇజ్రాయిల్ మంత్రివర్గం అత్యవసరంగా సమావేశమయింది.

గెలెలీ సముద్రం ఉత్తరదిశ సిరియన్ సైనికులు దాడిజరిపి ఇద్దరు ఇజ్రాయిల్ పౌరులను చంపివేశారు. గతరాత్రి కొందరు సిరియన్ సైనికులు సరిహద్దులు దాటి ఇజ్రాయిల్ భూభాగంలో ప్రవేశించి కాల్పులు జరిపినందున వీరిద్దరు మరణించారని ఇజ్రాయిల్ ఆరోపిస్తున్నది. ఈ సంఘటనపై సమితి యుద్ధ విరమణ సంఘం పరిశీలకులు ఇజ్రాయిల్ ప్రభుత్వం నిరసన తెలియజేసింది.

చైనా-పాకిస్తాన్ రహస్య ఒడంబడిక

దేశసమైక్యతకు భంగం కలిగించబోదని శ్రీ బక్షి ప్రకటన

జమ్ము, ఆగస్టు 21:— చైనా పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన రహస్యఒడంబడిక ఏవిధంగాను జమ్ము, కాశ్మీర్, లడఖ్ సమైక్యతకు హానికరంగా పరిణమించదని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీగులాం మహమ్మద్ సోమవారం ఇక్కడ వక్కాణించారు.

నేషనల్‌కాన్ఫరెన్స్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఇంతకుముందు దురాక్రమణను ధైర్యంతో ఎదుర్కొని ఎలా జయం పొందగలిగామో ఉత్తర సరిహద్దులో ప్రస్తుత దురాక్రమణనుకూడా అటులనే ఎదుర్కొని దానిని తొలగించగలమని ఆయన ఉద్ఘాటించారు.

బొంబాయిరేవులో రవాణా కార్యకలాపాల బంద్

సమ్మె ఫలితంగా

బొంబాయి, ఆగస్టు 21:— సమ్మెలో కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు కూడా చేరడంతో బొంబాయి రేవులో వోడల రవాణా కార్యకలాపాలు నిన్న నిలిచిపోయాయి. పెక్కు వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు మూసివేయబడ్డాయి.

'బొంబాయి బంద్' (బొంబాయిని స్తంభింపజేయండి) నినాదంతో సమ్మె ప్రారంభించవలసినదిగా ప్రతిపక్ష ట్రేడ్‌యూనియనులు, బొంబాయి మజ్దూర్ సంఘర్ష సమితి కార్యాచరణ సంఘం ఆదేశించింది. ఇందులో పి. ఎస్. పి. నాయకత్వంలోని హింద్ మజ్దూర్‌సభ, సోషలిస్టుల నాయకత్వంలోని హింద్‌మజ్‌దూర్ పంచాయత్, జనసంఘం నాయకత్వంలోని భారతీయ మజ్‌దూర్ సంఘం, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కలవు. కమ్యూనిస్టుల ఆధీనంలోని ఆలిండియా ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కూడా సమ్మెను సమర్థించింది.

పదిలక్షల మందికి పైగా పనిలోకి వెళ్లకుండా వుండిపోయారని సమితి నాయకులు అంచనా వేశారు. ధరలను అదుపులో పెట్టడానికి, కరువు భత్యం విషయంలో తాత్కాలికమైన ఏర్పాటు చెయ్యడానికి తగు చర్యలు గైకొని నిర్బంధ పొదుపు ఉద్యమాన్ని ఉపసంహరించని పక్షంలో ఇతర కేంద్రాలలో కూడా సమ్మెలు జరుగగలవని వీరు అన్నారు.

అత్యవసరసర్వీసులన్నీ కొనసాగించబడినందున ప్రతిపక్షాల ట్రేడ్‌యూనియనులు జరిపించిన ఈ సమ్మె "విఫలమైనట్లే" అని మహారాష్ట్ర హోంమంత్రి శ్రీ పి. కె. సంవత్ అన్నారు.

పాక్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ధోరణి

ప్రతిపక్షనాయకుని విమర్శ

రావల్పిండి, ఆగస్టు 21:—ఎన్నికల కమిషన్, ప్రయోజన వోటింగ్ పద్ధతిపై రూపొందించిన నివేదికపై పాకిస్తాన్ ప్రభుత్వం, అనుసరించిన విధానం, ప్రజల అభీష్టానికివిరుద్ధంగా వున్నదని తమంతట తాముగా తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోకుండా పాక్ ప్రభుత్వం అడ్డుపడుతున్నదని, ప్రతిపక్ష నాయకుడు సర్దార్ బహదూర్‌ఖాన్ విమర్శించారు.

ఇంతవరకు ప్రభుత్వం అపహరించిన తమ హక్కులను తిరిగి రాబట్టుకొనడానికి ప్రజలు సంసిద్ధంకావాలని ఆయన సలహా ఇచ్చారు.

జల్పాయ్‌గురివద్ద పడవ ప్రమాదం

15 మంది గల్లంతు

జల్పాయ్‌గురి, ఆగస్టు 20:— టిస్టానదిలో తాము పయనిస్తున్న పడవ మునిగి పోవడంతో అందులోని 15 మంది జాడ కనిపించడంలేదని నేడు యిక్కడకు చేరిన ఒక వార్త తెలుపుతున్నది.

15 మంది ప్రయాణికులకోసం, పడవకోసం సాగిన అన్వేషణ యింతవరకు ఫలించలేదు.

ఈ పడవలో 26 గురు ప్రయాణికులు, ఆరుగురు కళాసులు ఎదరగాలి హోరున వీస్తుండగా ప్రయాణంచేశారనీ, 14 మంది ప్రయాణికులు, ముగ్గురు పడవ పనివారు రక్షించబడ్డారనీ తెలుస్తున్నది. మిగిలినవారి జాడ తెలియలేదు.

మాస్కో ఒడంబడిక అమెరికా ప్రయోజనాలకు విరుద్ధమట

జనరల్ పవర్స్ హెచ్చరిక

వాషింగ్‌టన్, ఆగస్టు 21:— మాస్కోలో ఇటీవల కుదిరిన అణ్వాస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ సంధి అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా లేదని అమెరికా కీలక వైమానిక దళం సేనాని జనరల్ థామస్ పవర్స్ నిన్న విమర్శించారు. రక్షణ వ్యవహారాల సెనేట్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ మాస్కో ఒడంబడికను అమలు జరిపే పక్షంలో అణ్వాస్త్ర రంగంలో అమెరికా తన ఆధిక్యతను నిలబెట్టుకోవడం కష్టం కాగలదని జనరల్ పవర్సు స్పష్టం చేశారు.

అణ్వాస్త్రాలద్వారా యుద్ధాన్ని నిరోధించడం సాధ్యమయినదని జనరల్ పవర్స్ వివరించినట్లు సెనేటర్ స్టెన్నిస్ వెల్లడిచేశారు.

చైనా యుద్ధోన్మాదంపై కృశ్చేవ్-టిటో చర్చించే సూచన

బెల్‌గ్రేడ్, ఆగస్టు 21:— యుగోస్లావియాలో సోవియట్ ప్రధానమంత్రి శ్రీ కృశ్చేవ్ రెండువారాలపాటు విశ్రాంతి తీసుకునే సమయంలో ఆయన ప్రధానంగా ప్రపంచ కమ్యూనిజంలో చైనా వినాశకర వైఖరినిగురించి ప్రెసిడెంట్ టిటోతో ప్రసంగిస్తారని యుగోస్లావ్ విదేశాంగశాఖకు చెందిన వర్గాలు ప్రకటించినవని పి. టి. ఐ. విలేఖరి శ్రీ ఆర్. వరదాచారి తెలియజేస్తున్నారు. అంతర్జాతీయ వ్యవహారాలలో చైనా యుద్ధధోరణిని గురించి కూడా ఉభయులు చర్చిస్తారని ఆవర్గాలవల్ల తెలుస్తున్నది.

జెనీవాసభ తటస్థ రాజ్యాల సమావేశం

జెనీవా, ఆగస్టు 20:— మాస్కోలో కుదిరిన అణ్వాస్త్ర పాటవ పరీక్షల నిషేధ ఒడంబడికపై సంతకాలు కావించిన అనంతరం ప్రప్రథమంగా, నిన్న యిచ్చట ఇండియా, బ్రెజిల్, స్వీడన్, బర్మా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, నైజీరియా, ఇథోపియా, మెక్సికో, ప్రతినిధులు సమావేశమయ్యారు.

జెనీవాలో నిరాయుధీకరణ సమావేశంలో పాల్గొంటున్న ఈ ప్రతినిధులు నిరాయుధీకరణను గురించి తాము ఎట్టి నివేదికను ప్రవేశపెట్టాలో, నిన్న సాకల్యంగా చర్చించారు.

అణ్వాస్త్ర పాటవ పరీక్షలను పాక్షికంగా కాకపూర్తిగా నిషేధించాలని, ప్రపంచ ఉద్రిక్తతను తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఈ దేశాల ప్రతినిధులలో కొందరు సూచించారు.

ఈ తటస్థ రాజ్యాలు ఆమోదించి రూపొందించిన కొన్ని ప్రతిపాదనలు, అమెరికా సోవియట్ రాయబారులకు అందజేయబడతాయి.

కయిరో, ఆగస్టు 21:— ఆఫ్రో-ఏషియన్ సమైక్యసంస్థ సెక్రటేరియట్ కార్యవర్గం సైప్రస్‌లో సెప్టెంబరు 10న తేదీన సమావేశమవుతుందని సెక్రటేరియట్ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ ప్రకటించారు. ఇండియా, సోవియట్ యూనియన్, జపాన్, పాకిస్తాన్, సింహళ దేశాలు కూడా సమావేశంలో పాల్గొంటాయి.

ఏ వేళనైనా అన్ని వేళలా

Dalima

దాలిమా ఉప్పు బిస్కట్లు

చాల మంచివి, కరకరలాడేవి, రుచికరమైనవి.

దాలిమా బిస్కట్లు మీకు అదృష్టాన్ని తేవచ్చు

మీరు కొనే కార్టన్‌లో ఒక బహుమతి కూపన్ ఉండవచ్చును. దాన్ని మాకు పంపడి. మేము మీ కొక భారత ప్రభుత్వపు రు. 5/— ల ప్రైజు బాండును కేవలం ఉచితంగా పంపుతాము. అది మీకు రు. 7,500/— ల వరకు గెలిచిపెట్టవచ్చును.

Gayways/Pb/95

పాటియాలా బిస్కట్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లి., రాజ్‌పుర (పంజాబ్)

1. చీఫ్ డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్. జైన్ ట్రేడింగ్ కార్పొరేషన్, 39, పెద్దచెట్టి వీధి, తిరుచ్చి—8 (ద. ఇండియా). ఏరియా: తంజావూరు, తిరుచ్చి, రామ్నాడ్, మధురై, తిరునల్వేలి, నాగర్‌కోయిల్ జిల్లాలు.
2. స్టాకిస్టులు: మెస్సర్స్. శాంతి కమర్షియల్ ఏజన్సీస్, మయూరం (తంజావూరుజిల్లా), మద్రాసు. ఏరియా: తంజావూరు జిల్లా.
3. స్టాకిస్టులు: మెస్సర్స్. షానైన్‌మల్ జూటాజీజైన్, జనరల్ మర్చంట్సు. 71, తూర్పు అవనిమూలవీధి, మధురై, (మద్రాసు) ఏరియా: మధురై (మద్రాస్)
4. స్టాకిస్టులు: మెస్సర్స్. షాసోగాలాల్ చంగన్‌రాజ్ అండ్ కంపెనీ, జనరల్ మర్చంట్సు, సేవాపేట, సేలం, (మద్రాసు). ఏరియా: సేలం జిల్లా.

సంగ్రహ ప్రకటనలు

కనపడుటలేదు

మా తల్లి సోమూరి చుక్కమ్మ 70సం. చామన చాయ, పొట్టిగా నుండును. మతిస్థిమితములేక వారముగులో జుల్ కింద వెళ్లిపోయినది. జాడ తెలిసిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియచేయ ప్రార్థన.

సోమూరి వెంకటసుబ్బారావు,
కొసుమర్రు పోస్టు, గుడివాడ తా. కృష్ణా జి.

ఏజంట్లు కావలెను

శ్లోకాలకు, వర్తింగులకు ఏజంట్లు కావలెను. రాబడి 500—వరకు, బహుమతులు అదనం, శాంపిళ్ళు ఉచితం.

JINDALS, LUDHIANA

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 3—9—63. పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం దగు, పూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

అప్పులు

పేముతాకట్టు లేకుండ, వెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకై ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

CITIZEN TRADERS (A.P.), BOMBAY-54

EDUCATIONAL

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్టణం.

బి. ఇ. డిగ్రీ కోర్సుకు సీటు రానందుకు, విస్సృహచెంద నవసరంలేదు. వీరారు ఏ. యం. ఐ. ఇ. పరీక్ష ప్యాసు అయి చార్టర్డు ఇంజనీరు అవుతారు. బి. ఏ. లేక బి. యస్. సి. పరీక్ష పూర్తిగా కాని, కొంతభాగంకాని ప్యాసు అయినవారికి శిక్షణ కాలం 2 సంవత్సరములు. ఇతరులకు కూడా తగిన కోర్సులు కలవు. కొన్నిసీట్లు మాత్రమే ఉన్నవి. ప్రాస్పెక్టసు, దరఖాస్తుఫారంలకు ప్రిన్సిపాలుగారికి 1 రూపాయి పంపవలెను.

కావలెను

హార్డింగు, సైనుబోర్డు పెయింటర్లు, సైనిస్టు కేస్వారు— న్యాయముగారండి.

వల్లిసిటీ ఆర్ట్సు,
అర్జాలపేటవద్ద, విజయవాడ—2.

హాయ్యరు టి. టి. సి. గల డ్రాయింగు టీచరు కావలెను. దరఖాస్తులను కరస్పాండెంటు సెంట్‌జోసెఫ్స్ హైస్కూలు, రెంటచింతల, గుంటూరు జిల్లాకు పంపుడు, కాపీని డి.ఇ.ఓ. నరసరావుపేటకు పంపవలెను.

టెండరు నోటీసులు

జాగర్లమూడి పంచాయతీ,
బాపట్ల తాలూకా

ఈ పంచాయతీకి వివిధ రకములలో ఆర్. సి. సైపులు కావలసియున్నవి. గవర్నమెంటు వారిచేత రిజిస్టరుకాబడిన సప్లయర్సు దగ్గర నుండి కొటేషనులు కోరబడుచున్నవి. కొటేషనులు ది. 25—8—63 తేదీ నాటికి పంపవలెను.

దూళిపాళ వెంకటేశ్వర్లు,
ప్రెసిడెంటు.

అనకాపల్లి మునిసిపాలిటీ

ఉక్కు ఫర్నీచరు సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు కమీషనరుచే గాని ఆయన ప్రతినిధిచే గాని 4—9—63 సా. 4 గం. వరకు అనకాపల్లి మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. టెండరు షరతులు ఫర్నీచరు వివరములు దరఖాస్తుమీద ఉచితముగా మునిసిపల్ ఆఫీసునుంచి పొందవచ్చును. ఒక్కొక్క టెండరుకు రూ.250 — డిపాజిట్టు చేసి సదరురశీదు టెండరుతో జతపరచి పంపవలెను.

కే రామనాథం,
కమీషనరు.

టెండరు

గూడూరు మునిసిపలు కమీషనరుచేగాని లేకవారిచే అనుమతి పొందబడినవారిచేగాని ఈ దిగువ నుదహరింపబడిన పనులకు సీలువేసిన టెండర్లు 30—8—63 తేది మధ్యాహ్నము 3గం. వరకు తీసుకొనబడును. టెండరుదారుడు డిపాజిట్టును కట్టి టెండరును పంపుకొనవలెను. వివరములను ఆఫీసుపనిచేయుకాలములో తెలుసుకొన వచ్చును.

1. కూరగాయల మార్కెట్టుకుగాను కొట్లు కట్టుటఎస్టిమేటు రూ. 15,000— డిపాజిట్టు మొత్తం రూ. 750 —
2. మిషనుతో తయారుచేయబడినచెత్తతొట్లు ఎస్టిమేటు రూ.1,750 — డిపాజిట్టు మొత్తం రూ. 90 — 3'Dia x 3'H.T. సైజుగలవాటిని సప్లై చేయుట.

వై. వెంకటరమణారెడ్డి,
కమీషనరు.
గూడూరు మునిసిపాలిటీ 16—8—63.

వివక్షతో ప్రధానమంత్రి వ్యవహరిస్తున్నారట

వి. ఓ. ఏ., మాలవీయ వ్యవహారాలలో తప్పు శ్రీ నెహ్రూదేనని రాజాజీ విమర్శ

మద్రాసు, ఆగస్టు 21:—

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందానికి బాహాటంగా తొలుత అంగీకరించి తరువాత దానిని త్రోసిరాజనడానికి ప్రధాని నెహ్రూ నమ్మకట్టడం అత్యంత దురదృష్టకరమని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారిగారు నిన్న తీవ్రంగా విరసించారు.

ఒప్పందం షరతులు చూచినమీదటనే అంగీకరించామని ఒకవైపున అంటూ మరోవైపున అది అజాగ్రత్తవలన జరిగిందని ప్రధాని ప్రకటించడం తనకు ఆశ్చర్యం కలిగిస్తున్నదన్నారు.

'కేంద్ర రేడియో'సమాచారశాఖ మంత్రిగాని, ఆ శాఖాధిపతిగాని ప్రధాని అంగీకారం ముందుగా పొందకుండా ఒక అగ్రరాజ్యంతో ఇటువంటి ముఖ్యమైన ఒప్పందంపై తుదినిర్ణయం చేయడానికి ఎప్పుడూ సాహసించి ఉండరు. ప్రధాని ఖచ్చితంగా తన సమ్మతి తెలిపినమీదటనే ఈ ఒప్పందం జరిగింది' అని రాజాజీ వెక్కాణించారు.

'ప్రధాని పూర్తిగా శ్రద్ధగా సంగతి వినప్పుడు తొందరలో 'వావా' సమ్మతిని ఆ శాఖ పొందిందనే అభిప్రాయం నలుగురిలో కలిగించడానికి ప్రయత్నం జరిగింది' ఇయట వత్తిడుల వల్ల ఇటువంటి తప్పుమార్గాలు ప్రధాని అనుసరించవలసి వస్తున్నది. ఇది చాలా దురదృష్టకరం' అని శ్రీమాన్ రాజగోపాలాచారిగారు ఉద్ఘాటించారు.

వాయిస్ ఆఫ్ అమెరికా వ్యవహారం ప్రధానికి పక్షపాతం, వివక్ష వున్నవనే సందేహాలను ప్రజలలో కలిగిస్తున్నదని ఆయన వివరించారు. ఇక మాలవీయ వ్యవహారంలో ఆయన వ్యవహరించిన తీరు, చెప్పిన మాటలు ఇంకా అనేకానేక ప్రమాదకరమైన అనుమానాలను కలిగిస్తున్నవని శ్రీ రాజగోపాలాచారి అన్నారు.

ఆరు విషయాలకు రెంటి విషయంలో మాత్రమే శ్రీ దాస్ తను నివేదికలో శ్రీ మాలవీయాకు వ్యతిరేకంగా వ్రాసినట్లు ప్రజలకు తెలిపారు. అంతమాత్రం ప్రధాని శ్రీ మాలవీయ రాజీనామాను అంగీకరించారట. మంత్రిపదవి నుంచి ఆయనను పంపించివేస్తూ దాస్ నివేదిక వెల్లడికి, న్యాయవిచారణకు కూడా ప్రధాని నిరాకరించారు. ఇది ఒకవిధమైన వీరత్వమైతే కావచ్చు. కాని ప్రజాప్రయోజనాలేమి ప్రజాభిప్రాయాన్నేమీపూర్తిగా ఆయన తుడిచిపెట్టారు. ఇంతకు పార్టీనిధులకోసం పెద్ద వ్యాపారస్థులను విలాశాలడగడంకోసం మంత్రులచే పదవులు వినియోగింపజేసే నేరం కాదనుకుంటే తప్పదు. అది తప్పకుండా భారతీయ శిక్షాస్మృతి ప్రకారం నేరమే.

తనకోసం తీసుకుంటే మాత్రమే కాదు. తనకుచెందని దానికి ధనం సంపాదించే నిమిత్తం పదవిని సాధనంగా ఉపయోగించినా నేరమే.

'ప్రధాని శ్రీ మాలవీయాను సమర్థించడానికి చేసిన ప్రసంగానికి విలువ ఏమీలేదు. దాస్‌నివేదిక ప్రచురణ జరిగేవరకు అది అంతే' అని శ్రీమాన్ రాజగోపాలాచారి తీవ్రంగా విమర్శించారు.

క్యూబాపై తిరుగుబాటుదార్లదాడి

అమెరికా ప్రోత్సాహం వున్నదని క్యూబా ఆరోపణ

హవానా, ఆగస్టు 21:— క్యూబాలో తిరుగుబాటుదారులు కొందరు పడవలపైన, ఫిరంగులతో ఉత్తరతీరంలోని శాంతాలూసియావద్ద దిగి గంధక లోహ ఫ్యాక్టరీని పేల్చివేయడానికి ప్రయత్నించినట్లు క్యూబా ప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించింది.

క్యూబా ప్రభుత్వ సైనికులు వెంటనే తిరుగుబాటుదారులపై దాడి జరపడంవల్ల సమీపంలో వేచివున్న నౌకలో ఎక్కి వారు పారిపోయారని ప్రభుత్వ ప్రకటన వివరిస్తున్నది. మానె గిడ్డంగులపై తిరుగుబాటుదారులు కాల్పులు జరిపినప్పటికీ గురితప్పినందున నష్టం కలుగలేదు. అమెరికా ప్రభుత్వమే ఈ దాడిని ప్రేరేపించిందని క్యూబా ఈ సందర్భంలో ఆరోపించింది.

గత 72 గంటలలో క్యూబాపై ఇలాంటి దాడి జరపడం మూడవసారి అని, క్యూబా విమర్శించింది.

సిరియాకు సవూదీ అరేబియా మద్దతు

డమాస్కస్, ఆగస్టు 21:— ఇజ్రాయిల్ దురాక్రమణకు వ్యతిరేకంగా సిరియాకు పూర్తిగా బలపరచగలమని సవూదీ అరేబియా ప్రభుత్వం ప్రకటించింది. సిరియాపై దాడి జరిగిన వెంటనే సవూదీ అరేబియా ప్రజలు, సేనలు సిరియా పక్షం వహించగలవని మెక్కా రేడియో హెచ్చరిక చేసింది.

సిరియా ప్రభుత్వం తన సరిహద్దులలో ఇజ్రాయిల్ సేనల దురాక్రమణ చర్యలవల్ల తీవ్ర పరిస్థితి ఏర్పడిందని నాలుగు అగ్రరాజ్యాలకు తెలియజేసింది.

గెలిలీ సముద్రం వద్ద సిరియా, ఇజ్రాయిల్ ఫైటర్ విమానాల మధ్య పోరాటం జరిగిందని, సిరియాకు చెందిన ఒక మిగ్ జెట్ విమానానికి తమ విమానాలు నష్టం కలిగించినవని ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి ప్రకటించారు. ఆ తరువాత దాడిలో పాల్గొన్న ఇతర సిరియన్ విమానాలు పలాయనం చిత్తగించినట్లు ఇజ్రాయిల్ ప్రతినిధి తెలియజేశారు.

ఇజ్రాయిల్ సైనికులు రెండుగంటలపాటు కాల్పులు సాగించారని, తిరిగి సిరియన్ సైనికులు కాల్పులు సాగించడవల్ల శత్రు సైనికుల కాల్పులు విరమించబడినవని డమాస్కస్‌లో సిరియన్ సైనిక ప్రతినిధి ప్రకటించారు. ఈ సంఘర్షణలో సిరియన్ సైనికులకు నష్టం కలగలేదని ఆయన అన్నారు.

హూలే లోయలో రెండు పక్షాల మధ్య రాత్రివరకు కాల్పులు కొనసాగినవని సమితి పరిశీలక సంఘానికి చెందిన ప్రతినిధి ప్రకటించారు. తరువాత సమితి ప్రతినిధుల జోక్యంవల్ల యుద్ధ విరమణ జరిగింది.

పూనాలో వాతావరణ పరిశోధన సంస్థ

ఏర్పాటుకు సమితి, భారత ప్రభుత్వాలమధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఆగస్టు 21:—పూనాలో ఉష్ణమండల వాతావరణ పరిశోధక కేంద్రం ఒకటి ఏర్పాటు చేయడానికి మిత్రరాజ్యసమితి తగు సహాయం చేయగలనని వాగ్దానం చేసింది. భారత ప్రభుత్వం, మిత్రరాజ్యసమితి ప్రతినిధులు ఆమేరకు నిన్న ఇక్కడ ఒక ఒప్పందంపై సంతకాలుచేశారు.

వాతావరణ పరిశోధనలో ప్రయోగాలు, పరిశోధనలు, కొనసాగించే నిమిత్తం ఒక సంస్థను భారత వాతావరణ పరిశోధనశాఖకు అనుబంధంగా ఏర్పాటుచేస్తారు.

వివిధ ప్రాంతాలలో నదులకు వరదలు

పాట్నా, ఆగస్టు 21:— నేపాల్‌లోని దేల్వా బనార్జులా మధ్య కోసినది గట్టుకొంత కొట్టుకుపోయిందని నిన్నరాత్రి ఇక్కడకు సమాచారం అందింది. ఆ గండిద్వారా వరదనీరు కొత్తగా కట్టిన కరకట్టవైపు ప్రవహిస్తున్నట్లు కూడా తెలిసింది. అధికార్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని ఘోషరదియానుంచి వార్త వచ్చింది.

బీహార్‌లోని కొన్ని గ్రామాలుకూడా కోసి వరదల వల్ల దెబ్బతినే ప్రమాదం కలదని దర్భాంగా అధికారులు తెలియజేశారు.

రవి, బియాస్ నదులకు వరద

అమృతసర్, ఆగస్టు 21:— అతివృష్టి కారణంగా రవి, బియాస్ నదులకు ఎగువ, దిగువ ప్రాంతాలలో బాగా వరదవచ్చినట్లు అధికార సమాచారంద్వారా తెలిసింది.

నౌగాంగ్ పట్టణం మునక

గౌహతి, ఆగస్టు 21:— కలాంగ్‌నది వరద కారణంగా నౌగాంగ్ పట్టణంలో దాదాపు సగ భాగం వరదనీటిలో మునిగివున్నదని అధికార వార్త వచ్చింది. జోర్‌హాట్‌లో తూర్లాయ్‌నది గట్టుకు గండిపడి, ఎట్టణ ప్రాంతంలోని మూడవభాగం నీటమునిగింది.

బ్రహ్మపుత్ర నదివరద నీటిమట్టం దిబ్రూగఢ్‌వద్ద ప్రమాదస్థాయికి నాలుగు అంగుళాలు తక్కువగా నిన్న అర్ధరాత్రికి ఉన్నది.

గంగానదిగట్టుకు గండి

అక్నో, ఆగస్టు 21:—బారాన్ జిల్లాలోని గంగానది గట్టుకు గండిపడిందని ఇక్కడకు అధికారరీత్యా తెలిసింది. ఈవరదనీటి ఫలితంగా దాదాపు ఇరవై గ్రామాలు దెబ్బతిన్నట్లు చెబుతున్నారు.



హైదరాబాద్‌లో మాక్స్‌ముల్లర్ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఎస్. ఎమ్. శ్రీనగేశ్, పశ్చిమజర్మనీ కాన్సల్ జి. పిషర్ ప్రభృతులు

అన్ని జిల్లా కేంద్రాలలో సాయం-కళాశాలలు

—ప్రణాళికామంత్రి చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 21:—

ఉద్యోగాలు చేసుకుంటున్నవారికి ఉన్నతవిద్యావకాశాలు కలుగజేయడానికి వీలుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాకేంద్రాలలో సాయం కళాశాలలు తెరుస్తారని నిన్న ఇక్కడ ప్రణాళికామంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి పేర్కొన్నారు.

వివేకవర్ధిని సాయం కళాశాలలో విద్యార్థుల యూనియన్, అనుబంధ సంఘాలకు మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ తన ప్రాంతంలోని జిల్లాలలో సాయం—కళాశాలలను ప్రారంభించడానికి నిర్ణయించిందని పేర్కొన్నారు.

ప్లానింగ్ ఫోరంలను సక్రమంగా వినియోగించుకోడానికి విద్యార్థులు శక్తివంచనలేకుండా కృషిచేయాలని డాక్టర్ చెన్నారెడ్డి సూచించారు. జంటనగరాలలోని అన్ని కళాశాలల ఫోరంలకు చెందిన ప్రతినిధులతో ఒక కేంద్రఫోరం ఉండడం మంచిదన్నారు.

సంక్షేమ కార్యక్రమాల కొనసాగింపు విషయంలో కలిసికట్టుగా విద్యార్థులు వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

వివేకవర్ధని ఎడ్యుకేషన్ సొసైటీ కృషిని మంత్రి శ్లాఘించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యలేకర్ స్వాగతం చెప్పారు. సాయంకళాశాల పనిచేయు తీరును వివరించారు.

ఉస్మానియా యూనివర్సిటీ తన ప్రాంతంలోని జిల్లా కళాశాలలలో కూడా సాయం—కళాశాల సౌకర్యాలు కలుగజేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నదన్నారు.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ బి. పుల్లారెడ్డి స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ ఎస్. రమాకాంతం నివేదిక సమర్పించారు.

"సెక్రెటేరియట్—వివిధ శాఖాధిపతులు"పై గోష్ఠి

హైదరాబాద్, ఆగస్టు 21:— ఉస్మానియా యూనివర్సిటీ వాణిజ్యశాఖ ఏర్పాటుచేసిన గోష్ఠిలో సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్రలూథర్ 'సెక్రెటేరియట్— శాఖాధిపతులు' అనే అంశంపై ఒక పరిశీలక వ్యాసాన్ని సమర్పించారు.

ప్రొఫెసర్ శ్రీ వి. వి. రామనాథం అధ్యక్షత వహించారు.

ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ పిరల్, శ్రీ జియాఉద్దీన్‌ఖాన్, ప్రొఫెసర్ ఆస్టర్‌గార్ట్, శ్రీ మోహిత్‌సేన్, శ్రీ జేప్స్, శ్రీ జగన్నాథరావు మాట్లాడారు.

దాల్మియా—జెయిన్ గ్రూపు కంపెనీలు

కొన్నిటిపై ప్రాసిక్యూషన్ కేసులు పెట్టవచ్చును. రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— వివియన్‌బోసు నివేదికను ఆధారంచేసుకుని దాల్మియా—జెయిన్ గ్రూపుకంపెనీలలో కొన్నిటిపై పదికేసులు పెట్టడానికి సాధ్యమవుతుందని నిన్న రాజ్యసభలో పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానంద్ కనుంగో తెలియజేశారు.

నివేదికపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. నివేదికను జాగరూకతతో పరిశీలించిన పిమ్మట ప్రభుత్వ న్యాయశాఖాధికారులు ఈఅభిప్రాయాన్ని వెలిబుచ్చారని మంత్రి చెప్పారు.

ఈ పది కేసులను గట్టిగా దర్యాప్తు చేస్తున్నా రీ దాదాపు నాలుగు వేల పత్రాలను దర్యాప్తు చేసేఅధికారులు పరిశీలించవలసి ఉన్నదని మంత్రి వివరించారు.

సమగ్ర వ్యాయామవిద్య, జాతీయ క్రమశిక్షణ పథకాలు

లక్ష్యసాధనకు అన్నిరాష్ట్రాలు అమలు జరపాలని కేంద్ర సలహాసంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— ఈ సంవత్సరంలో అత్యవసర సమగ్ర వ్యాయామవిద్య, జాతీయ క్రమ శిక్షణ పథకాలలో 10 లక్షలమంది యువకులకు శిక్షణ గరపబడుతుంది.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఈ పథకాన్ని అన్ని పాఠశాలలలోనూ ప్రవేశ పెట్టాలని వివిధ రాష్ట్రాలకు కేంద్రవ్యాయామవిద్య సలహా సంఘం విజ్ఞప్తిచేసింది.

ఎ. సి. సి.ని ఈ సమగ్రపథకంలో కలిపివేయమనికూడా ఈ సలహా సంఘం సిఫారసుచేసింది.

చతుర్ధ ప్రణాళికలో వ్యాయామ విద్యా పథకాలను తయారు చేసేందుకు 9 మంది సభ్యులతో ఒక కమిటీని నియమించారు.

వివిధ ప్రాంతాలలో ప్రభుత్వం గుర్తింపు లేకుండా పనిచేస్తున్న వ్యాయామ విద్యా సంస్థలను పరిశీలించడానికి మూడు కమిటీలను నియమించారు.

వ్యాయామ విద్యాబోధకుల జీతాలస్కేళ్లకు ఇతర ఉపాధ్యాయుల జీతాలకూ వ్యత్యాసం వుండకూడదనికూడా ఈ సమావేశం తీర్మానించింది.

'ఫ్లాష్ - 10' కేసు:

ప్రభుత్వ నిబంధనలను సడలించే అధికారం

ప్రభుత్వానికి పూర్తిగా కలదని అక్కౌంటెంట్ జనరల్ సాక్ష్యం

హైదరాబాద్, ఆగస్టు 21:—

ప్రభుత్వం రూపొందించిననిబంధనలను సడలించడానికి ప్రభుత్వానికి అధికారం కలదని "ఫ్లాష్-10" కేసులో ఆంధ్రప్రదేశ్ అక్కౌంటెంట్ జనరల్ శ్రీ పి. సుబ్రహ్మణ్యం అరవసిటీ మెజిస్ట్రేటు కోర్టులో నిన్న క్రాసు పరీక్షలో తెలియజేశారు.

ప్రభుత్వోద్యోగులకు వివిధ అప్పులు మంజూరు చేయుడానికినిబంధనలనురూపొందించినది ఎవరని, నిబంధనలను రూపొందించినప్పుడు ఆయన (అక్కౌంటెంట్ జనరల్) తో సంప్రదించారా అని, అలా రూపొందిన నిబంధనలను సడలించడానికి ప్రభుత్వానికి అధికారంకలదాఅని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాక్షిని ప్రశ్నించారు.

ఒకటవ ముద్దాయి శ్రీ ఇ. వి. పద్మనాభన్ తరఫున ఈ సాక్షికి సమన్సు జారీచేశారు.

''నిబంధనలను ప్రభుత్వం రూపొందించింది. దీనికి ప్రభుత్వం వాతో. సంప్రదించవలసినపనిలేదు.

ఈ నిబంధనలను సడలించడానికికూడా ప్రభుత్వానికి అధికారంకలదు'', అని సాక్షి సమాధానమిచ్చాడు.

ఒకటవముద్దాయి తరఫున మొత్తంనలుగురు సాక్ష్యుల విచారణనిన్న జరిగింది. మిగిలినముగ్గురు సాక్ష్యుల పేర్లు: సహకారసంఘాల మాజీ రిజిస్ట్రారు శ్రీ చంద్రశేఖర్, సిటీ పోలీసు మాజీ కమిషనర్ శ్రీ రంగస్వామి అయ్యంగార్, క్రైంబ్రాంచి, సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ శ్రీ ఉమామహేశ్వరరావు.

అంతకుముందు అక్కౌంటెంట్ జనరల్, ఆడిట్ రిపోర్టును ప్రచురించడంలోగల ప్రయోజనాన్ని వివరించారు.

అక్రమమైన దుబారాఖర్చు లేకుండాచేయడానికి, ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి, మంజూరైన మొత్తాల ననుసరించి ఖర్చుచేసినదీ లేనిదీ పరిశీలించడానికి ఆడిట్ రిపోర్టును ప్రచురిస్తారని తెలియజేశారు.

జి. జి. పి. గృహం మరమ్మతుకు అయిన ఇరవైవేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసినదనీ, ఈ మొత్తం అంగీకరించడానికి నిర్ణయించిన మొత్తంకంటె నాలుగు రెట్లు హెచ్చని శ్రీ సుబ్రహ్మణ్యంచెప్పారు.

దక్షిణ రైల్వేలో డీసెల్ ఎలక్ట్రికల్ ఇంజన్ల వాడకం

ఈ సంవత్సరంలో ప్రారంభం కాగలదని జనరల్ మేనేజర్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 21:— దక్షిణరైల్వేలో మొట్టమొదటి సారిగా డీసిల్ ఎలక్ట్రిక్‌రైలు ఇంజన్లను ఈ సంవత్సరంలో ప్రవేశ పెడుతున్నారు.

అమెరికానుంచి వచ్చే వాటిలో 20 డీసెల్ ఇంజన్లను దక్షిణరైల్వేకి కేటాయించారు. ఇవి వచ్చేనెలలో రాగలవని భావిస్తున్నారు.

ఈ బ్రాడ్‌గేజ్ ఇంజన్లు భారత రైల్వేల ఉపయోగానికి ఆర్డరుఇచ్చిన 2,600 హా.ప. శక్తిగల 13 డీసెల్ ఎలక్ట్రిక్ ఇంజన్లలోనూ భాగమని, దక్షిణరైల్వే జనరల్ మేనేజరు శ్రీ హెచ్. డి. సింగ్ నిన్న ఇక్కడ జరిగిన పత్రికా విలేఖరులగోష్ఠిలో తెలియజేశారు.

దక్షిణరైల్వేకి కేటాయించిన రెండవకోటాలోని 16 డీసెల్ ఇంజన్లుకూడా త్వరలోనేరాగలవనీ ఈ ఇంజన్లు అన్నీ, బళ్లారి—హాస్పెట్ ప్రాంతం, మద్రాసు హార్బరు, వాడి—రాయచూర్—మద్రాసు సెక్షన్‌లో సెప్టెంబరు తర్వాత ఉపయోగిస్తారు.

బొగ్గు సరఫరానుగురించిమాట్లాడుతూ స్టూవర్టుపురం, ఒంగోలు, గుంటూరు, బయ్యపనహళ్లి (మైసూరు)లలోబొగ్గు నిల్వలను ఏర్పాటు చేయడమే పరిష్కారమార్గమని ఆయనఅన్నారు.

వ్యాగన్ల కొరతమూలంగా మద్రాసులో ఆహారధాన్యాలధర పెరిగిందనడంలో నిజంలేదనీ, అనుకున్నదానికంటే ఎక్కువ వ్యాగన్లు రవాణా అవుతున్నాయనీ ఆయన అన్నారు.

గతరెండు ప్రణాళికలలోనూ వాల్తేరు—ఈరోడ్‌ల మధ్యగల 730 మైళ్ల పొడవు రైలు మార్గంలోనూ 575 మైళ్లు జంటరైలు మార్గం వేయడం పూర్తిఅయిందనీ, ఇంకా మిగిలిన 155 మైళ్ళు ఈ ప్రణాళికాకాలంలో అనుకున్నదానికన్న ఒక సంవత్సరం ముందుగానే పూర్తి కాగలదనీ ఆయన చెప్పారు.

దక్షిణరైల్వే నష్టంమీద పనిచేస్తున్నది. గత సంవత్సరంలో రు 4 కోట్లునష్టం వచ్చింది. ఖాళీవ్యాగన్లు నడపడమే ఈ నష్టానికి కారణం. ఇది నూటికి 33 శాతం వుంటుంది.

దొంగ రిజర్వేషన్లతో ప్రయాణం చేసేవారిపై పెనాల్టీ విధింపు

రైల్వే చట్టానికి సవరణ ప్రతిపాదనకు ఉన్నతాధికార సమావేశం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 21:— దొంగపేర్లతో, అనధికారంగా రైళ్లలో సీట్లను రిజర్వుచేయించుకుని ప్రయాణం చేసేవారిపై చర్యతీసుకోవడానికి రైల్వేచట్టాన్ని సవరించడానికి అవసరమైన బిల్లును నిన్న ఇక్కడ జరిగిన ఉన్నతాధికార సమావేశం ఆమోదించింది.

ఈ చట్టంద్వారా రిజర్వేషన్ పొందినవారు దానిని మరొకరికి బదిలీచేస్తే పెనాల్టీ విధించడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఇప్పుడు కూడా అధికారులు ఇలాంటి మార్పులను తనిఖీచేసి చర్యతీసుకోవడానికి వీలున్నా, పెనాల్టీ విధించే అవకాశం లేదు.

బొగ్గులగుంటఅడవి హత్యకేసులో ముద్దాయి విడుదల

హైదరాబాద్, ఆగస్టు 21:— హత్యకేసులో బి. చంద్రయ్యకు విధించిన యావజ్జీవ కారాగార వాస శిక్షను హైకోర్టు డివిజన్ బెంచిలో న్యాయమూర్తి శ్రీ బసిరెడ్డి న్యాయమూర్తి శ్రీ అనంతనారాయణఅయ్యర్‌సోమవారం రద్దుచేశారు.

ఇబ్రహింపట్నం తాలూకా బొగ్గులగుంట అడవిలో 1960 ఆగస్టు 9 వ తేదీన బుచ్చమ్మను హత్యచేశాడనే ఆరోపణపై హైదరాబాద్‌లో అడిషనల్ సెషన్స్ జడ్జి విచారణ జరిపి ముద్దాయి దోషి అని నిర్ణయించి యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనసంఘం పాలకవర్గసభ

హైదరాబాద్, ఆగస్టు 21:—కొత్తగాఏర్పడిన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనసంఘం పాలకవర్గం నూతన అధ్యక్షుడు, రాష్ట్రమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షతను నిన్న ఇక్కడ సమావేశమయింది. వచ్చే పారిశ్రామిక ప్రదర్శనకు సంబంధించిన విషయాలను గురించి సమావేశంలో చర్చించారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సుశాఖ, నెల్లూరు

సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసు పొగతోట నెల్లూరులో యీ దిగువ కనపరచిన పనులకు కె. టు ఫారములో సీల్డు టెండర్లు తీసుకొనబడును.

నెం.	పనిపేరు	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు	టెండరు దరఖాస్తు రుసుము	టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేదీ	టెండరు తీసుకొనుటకు ఆఖరు తేదీ 4 గం. వరకు
		రూ.	రూ.		
1.	మొలికేరు నుండి జమ్ముల చెరువుకు వచ్చుచానలు త్రవ్వట. రావూరు పట్నం గ్రామం కందుకూరు తాలూకా నెల్లూరు జిల్లా.	10—20	3850	4—9—1963	12—9—1963
2.	తిరుమలపాడు పాత చెరువును పునర్నిర్మించుట. రాపూరు తాలూకా.	10—20	2750	4—9—1963	12—9—1963

జె. రాజారావు.
సూపరింటెండింగు ఇంజనీరు,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

విశాఖపట్టణం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

దిగువ పనులకు నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే 27—8—63 మ. 3 గం. వరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. చేరిన టెండర్లు అదేరోజు సా. 3—30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. టెండరు డాక్యుమెంట్లు రు. 3—06 మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి (ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు) మునిసిపల్ ఇంజనీరునుంచి 26—8—63 తేదీ పొందవచ్చును. టెండరు డిపాజిట్టు 26—8—63 గాని అంతకు లోపుగాగాని మునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను. చెక్కులు అంగీకరింపబడవు.

నం.	పనిపేరు	డిపాజిట్టు 2½%	ఎస్టిమేటు మొత్తం రూ.
1.	గోస్తని హెడ్‌వర్క్సువద్ద నివాసపు బిల్డింగులకు మరమ్మతులు (రెండు).	215—	[illegible]
2.	రామమూర్తి పంతులు పేట మునిసిపల్ [illegible] ప్రత్యేక మరమ్మతులు.	255—	[illegible]
3.	శ్రీమతి ఏ. వి. ఎన్. కాలేజి రోడ్డుకు, ఇన్‌గేటునుంచి జాలారి పేట జంక్షన్ వరకు ప్రత్యేక మరమ్మతులు.	300—	12000—
4.	శ్రీమతి ఏ. వి. ఎన్. కాలేజి రోడ్డుకు జి. ఎన్. టి. రోడ్డు నుంచి ఇన్‌గేటు వరకు వేరింగ్ కోట్ వేయుట.	210—	8400—
5.	కొత్తరోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు.	250—	10000—
6.	కెథడ్రల్ వీధికి లీడింగు రూమునుంచి సీతారామస్వామి గుడి వరకు వేరింగ్ కోటు వేయుట.	175—	5500—

(సం.) వి. రవీంద్రనాద్,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

టెండరు ప్రకటన

ఇంతమూలాముగా ఎల్లరకుమ తెలియుగలందులకు ప్రకటించుటయేమన, దిగువ డిపోలో ఉన్న దిగువ తెల్పిన రకముల, మొత్తముల కలవ దక్షిణ కూర్గు డివిజన్, హున్సూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు గారిచేగాని వారిచే అధికారమివ్వబడిన ఏ ఇతర ఆఫీసరుగారిచేగాని బహిరంగ వేలంపాట అమ్మబడును.

డిపో స్థానము	అమ్మకపు తేది, స్థలము	అమ్మకమునకు ఉన్న మొత్తము
కూర్గు కలప డిపో, హున్సూరు	1963, ఆగస్టు 26, సోమవారం, 27, మంగళవారం, 28, బుధవారం. అమ్మకము ప్రతిదినము ఉ. 10 గం.లకు ప్రారంభింపబడును.	(1) టేకు 40,000 ఘ. అ. అ (2) బీటి 8,000 ఘ. అ. అ (3) హొన్నె 15,000 ఘ. అ. అ (4) మద్ది 30,000 ఘ. అ. అ (5) నంది 10,000 ఘ. అ. అ (6) ఇతర రకములు 25,000 ఘ. అ. అ (7) పైజాలు 8,000 ఘ. అ. అ

గమనిక: పిన్‌మెంట్ రకపు బీటే మరియు అమ్మకమునకు లేదు.

గమనిక: 1. మొత్తములు ఇంచుమించుగా ఉండును.

2. అమ్మకపు షరతు, నిబంధనల వివరములు మామూలుగనే యుండును. వివరములుగల ప్రకటన కాపీలు, దరఖాస్తు పైన దక్షిణకూర్గు డివిజన్, హున్సూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగారి వద్దనుండి ఆఫీసు దినములలో ఆఫీసు వేళలందు పొందవచ్చును.

3. బాకీ పడినవారు (Defaulters) కలవకూడ తిరిగి అమ్మబడును.

4. బాకీపడినవారు అమ్మకములో పాల్గొనుటకు అనుమతింపబడరు.

5. అమ్మకములో మొదటిసారిగ పాల్గొనువారు తాము సాధారణముగ నివసించుచున్న లేక ఆస్తి కలిగియున్న చోట్లపైన జూరిడిక్షన్ కలిగియున్న తహసిల్దార్, గ్రామ పంచాయత్ చైర్మన్, తాలూకా బోర్డు, మ్యునిసిపాలిటీ, ప్రకటిత ప్రాంతముల ప్రెసిడెంటు వద్ద నుండి ఐడెంటిఫికేషన్ సర్టిఫికేటును పొంది దానిని అమ్మకమును నడుపు ఆఫీసరుగారి ముందుగాని వారిచే అధికారమివ్వబడిన ఏ ఇతర ఆఫీసరుగారి ముందుగాని హాజరు పెట్టవలెను.

(సం.) డి. జి. [illegible]
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
దక్షిణ కూర్గు డివిజన్.

సురబల్లి కషాయ

అన్ని చర్మ వ్యాధులకు సిద్ధౌషధము

సురబల్లి కషాయ రక్తమును పునరుజ్జీవింపజేసి చర్మవ్యాధులకు సిద్ధౌషధంగా పనిచేయును. ఎగ్జిమా, పుండ్లు, మొటిమలు, తామర, కాళ్లమీద వ్రణములు, సరముల ఉబ్బు మొదలైన వాటిని మాన్పును. అది లోపలి సారకముబలపరిచి మీకు కొత్త చర్మమును పట్టించును.



సురబల్లి కషాయ

సి.కే. సేన్ అండ్ కంపెనీ ప్రైవేట్ లి.
జవాకుసుమ్ హౌస్, కలకత్తా—12.

రేడియో

శుక్రవారం – ఆగస్టు 23
శక 1885 భాద్రపద 31

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తి రంజని: శ్రీ గణేశ సుప్రభాతం, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతం, 7—20 గాంధీ మార్గము, 7—30 ఎ. భువనేశ్వరి, 7—45 బాలకృష్ణారావు తుల్సి: ఖయాల్, 8—15 దేశభక్తి పాటలు, బృందగానము, శారదా శ్రీనివాసన్ బృందం, 8—30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, మధ్యాహ్నము: 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె 7—45 కర్ణాటక సంగీత కచ్చేరి, (మద్రాసు నుండి రిలే), 9—30 విధి నిర్ణయం నాటిక రచన: ఎ. ఎల్. ఎస్. శాస్త్రి, 9—45 బాలకృష్ణారావు తుల్సి: ఖయాల్, 10—00 మాళవికా కానన్: ఖయాల్.

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నము. 2—00 వాతావరణ సూచన, ఐ. భువనేశ్వరి, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె 6—20 గ్రామస్థుల కార్యక్రమం 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి రూపకం, రచన: సత్యం శంకరమంచి, 7—45 హైదరాబాద్ ఎ వలె, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 9—45 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు,

విజయవాడ – 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 గాంధీ మార్గము, 7—30 కీర్తనమాల: వినాయకస్తుతి, మధ్యాహ్నము. 12—30 కార్మికుల కార్యక్రమం, సిద్ధి వినాయక నాటిక, 1—00 వనితావాణి స్త్రీల కార్యక్రమం, [illegible] రూపకం, 1—50 తె. వా. సాయంత్రం. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, గ్రామీణ రేడియో గోష్ఠి, పశువుల వ్యాధులు: కలరా నివారణ మార్గము, [illegible] రూపకం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—45 సంగీత కచ్చేరి (మద్రాసునుండి రిలే), 9—25 స్వరలహరి: వాద్య సంగీతం, 9—45 వింజమూరి లక్ష్మి.

మద్రాస్ – ఎ. 416.. మీ

ఉదయం: 6—45 మంగళగానం, 8—00 మధురగీతం, మధ్యాహ్నము: 1—00 హిందూస్థానీ సంగీతము, అలీ అక్బర్‌ఖాన్, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రం: 5—30 టి. ఎస్. ఎంబి అయ్యర్, 7—40 ఎం. ఎల్. వసంతకుమారి, తిరువళ్ళూర్ సుబ్రహ్మణ్యం, వయొలిన్, తంజావూరు ఎస్. కృష్ణమూర్తి రావు: మృదంగం, టి. ఎస్. విల్వాద్రి అయ్యర్: ఘటం 8—55 విరామ సంగీతం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, (9—30 నుండి 10—30 వరకు షార్టువేవ్‌పై కూడ) 9—45 సంగీతామృతం, లాల్‌గుడి జి. జయరామన్, లాల్‌గుడి జి. శ్రీమతి: వయొలిన్. 10—00 చిత్రగానం,

మద్రాస్ – బి 241.3 మీ

ఉదయం: 6—45 మద్రాసు ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, మధ్యాహ్నము: 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: 6—00 కార్యక్రమ వివరణ: తమిళము, 6—35 టి. ఎస్. వేంబు అయ్యర్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 జయభేరి రూపకం, (హైదరాబాద్‌నుండి రిలే), 7—45 మద్రాసు ఎ వలె,

బ్లేడుతో గాయపరచిన నలుగురి అరెస్టు

నర్సరావుపేట, ఆగస్టు 20:— దొట్ల మధుసూదనరావు అనే యువకుని బహిరంగంగా రేజరు బ్లేడుతో తీవ్రముగా గాయపరచిన సందర్భమున నలుగురు వ్యక్తులను అప్పటి కప్పుడే అరెస్టు చేశారు.

టవున్ పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ జె. శ్రీనివాసరావు జూనియర్ శ్రీ ఎ. మల్లయ్య కలిసి కేసు దర్యాప్తు సాగిస్తున్నారు.

శ్రీ తెర్లి అప్పారావు మృతికి సంతాపసభ

విజయవాడ, ఆగస్టు 20:— జైహింద్ నాట్యమండలి మొన్నమండలి అధినేత శ్రీ ఉప్పు సుబ్బారావు అధ్యక్షతను సమావేశమై రచయిత, నటి, స్టేజి యాక్టరు శ్రీ తెర్లి అప్పారావు అకాలమరణమునకు సంతాప తీర్మానం కావించారు. శ్రీయుతులు పి. సూరిబాబు, శ్రీమతి రాజేశ్వరి, అడ్డంకి శ్రీరామమూర్తి, మండపాక వెంకటేశ్వరరావు, కె. వాగేశ్వరరావు, వి. శ్రీధరరావు, వి. నారాయణరావు ప్రభృతులు స్వర్గీయ అప్పారావు జీవితవిశేషములను గురించి ముచ్చటించి, వారికుటుంబమునకు సానుభూతి తెలియచేశారు.

టెక్కలితాలూకాలో వర్షాభావం

టెక్కలి, ఆగస్టు 20:— వర్షాధార ప్రాంతంగా గణుతికెక్కిన టెక్కలి తాలూకాలో యింతవరకు అవసరమగు కనీస వానలు లేనందున రైతాంగము వరుణదేవుని కటాక్షమునకై ఎదురు చూస్తున్నది. మూడు దశాబ్దాలనుంచి ఆవాటిమీందారులచేగాని, యిటీవల ప్రభుత్వం గాని ఎట్టి మరమ్మత్తులు చెయ్యని జీడిపేట చెర్వువంటివైనను యిరిగేషను వనరులు మదనగోపాల సాగరానికి పూనులు చేయించడం అవసరమని ప్రజలు భావిస్తున్నారు. (వ. ప.)



ఖమ్మంలో కొత్తగా నిర్మించిన బస్సుస్టాండ్‌కు ఇటీవల జిల్లాకలెక్టరు శ్రీ ఎం. అసదుల్లానయీద్ ప్రారంభోత్సవం చేశారు.

'త్రివర్ణ పతాక శాంతి జ్యోతి దేశదేశాలలో వెలిగించాలి'

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఆంధ్రపుత్రుల కంకణధారణ

గుంటూరు, ఆగస్టు 15:— స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో యిక్కడ కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ పోలీసుపేరేడు ఆవరణలో జాతీయ పతాకం ఎగురవేశారు.

శ్రీ వేజెళ్ల హనుమయ్య (శాసనసభ్యులు) మాట్లాడుతూ మనపై చైనా దండెత్తడం శోచనీయమన్నారు. మంగళగిరి వాస్తవ్యులు శ్రీ పరమస్తుదాస్, పెదనూరు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, నరసరావుపేట తహసీల్‌దారు, స్త్రీల కళాశాల ప్రిన్సిపాలు శ్రీమతి శారదాబాయి వెంకటస్వామి, శ్రీ తుమ్మల బసవయ్య, మొదలగువారు షీల్డులు, బంగారుపతకాలు బహూకరించారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి. ఎస్. రాఘవకృష్ణమూర్తి నాయర్ కలెక్టరుకు స్వాగతం చెప్పారు.

శ్రీ పాదర్తి రత్నం పొగాకు కంపెనీలో శ్రీ కొనకళ్ల వెంకటసత్యనారాయణ జాతీయపతాకం ఎగురవేశారు. శ్రీ పాదర్తి రత్నం, శ్రీ కె. నారాయణరావులు కూలీలకు చీరెలు, పంచెలు పంచిపెట్టారు. గుమాస్తాలకు ఒక నెల జీతం బోనసు ప్రకటించారు.

ఆంధ్రక్రైస్తవ కళాశాలలో శ్రీ మద్ది సుదర్శనం పతాకోత్సవం జరిపారు. ప్రిన్సిపాల్ డా: జాన్‌బాబు విలియమ్స్ ప్రసంగిస్తూ విద్యార్థులు దేశపురోభివృద్ధికి తోడ్పడాలని, కోరారు.

సావరిన్ క్లబ్‌లో డా: కె. సదాశివరావు శ్రీయుతులు వి. పూర్ణచంద్రరావు టి. వెంకటేశ్వర్లు, వి. సత్యనారాయణ, కె. జి. చంద్రశేఖరరావులు ప్రసంగిస్తూ చైనావారు ఆక్రమించిన భూభాగాన్ని భారతదేశంతిరిగి తమ వశంచేసుకోవాలని ప్రతిపౌరుడు ప్రతిజ్ఞ పూనాలని చెప్పారు.

విజయ డ్రామా సంఘం సభలో డా: ఎమ్. అమరేశ్వరరావు, శ్రీ జూపూడి యజ్ఞనారాయణ, ఎస్. శ్రీనివాసరావు, ఎమ్. సాంబశివరావు, బి. ఆంజనేయులు ఆంధ్రప్రదేశ్ వెనుకబడ్డ జాతుల విద్యార్థుల హాస్టలులో శ్రీ దాసరి పూర్ణచంద్రరావు శ్రీ కె. నారాయణరావు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ సభ్యులు డా: సి. రామదాస్, శ్రీ పి. వి. నరసింహారావు నాయకత్వాన మంగళగిరి క్షయ ఆసుపత్రిలోని రోగులకు లడ్డు, చాక్లెట్లు పంచిపెట్టారు.

నల్లపాడులో బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ సి. లక్ష్మీనారాయణ శ్రీయుతులు వి. శ్రీనివాస అయ్యంగార్, ప్రభుదాసు, కోటేశ్వరరావులు ప్రసంగిస్తూ గ్రామస్థులు అత్యధికంగా గ్రామసేవాదళంలో చేరాలని కోరారు.

జిల్లేపల్లిలో

రేపల్లె తాలూకా, జిల్లేపల్లి గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాలలో పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ బెల్లంకొండ చినవెంకటసుబ్బయ్య అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. శ్రీయుతులు బోడేపూడి అరుణా చలపతిరావు మురాల వెంకటేశ్వర్లు, (హెడ్మాస్టరు), జిల్లేపల్లి వీరరాఘవరావు చావ భాస్కరరావు ప్రభృతులు ప్రసంగించారు.

రేపల్లెలో

తాలూకాఫీసులో తాహశీల్‌దారు శ్రీ పి. సంజీవరావు మున్సిపల్ ఆఫీసుపై ఛైర్మన్ శ్రీ నేతి వెంకటరమణ, జడ్. పి. స్కూలు భవనంపై ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. వి. సుబ్బారావు, మున్సిపల్ హైస్కూల్‌పై ప్రధానోపాధ్యాయుడు శ్రీ పులిపాక గోపాలకృష్ణమూర్తి పతాకావిష్కరణలు కావించారు. ఇంకా అయోవా గరల్సు హైస్కూలు, డిస్ట్రిక్టు మునసబుకోర్టు, పి. డబ్ల్యు. డి. ఆఫీసు, కోఆపరేటివ్ బ్యాంక్సు, రేపల్లె పంచాయతీ సమితి ఇసుకపల్లి కోఆపరేటివు సొసైటీ, వేర్‌హౌస్, పోస్టాఫీసులు, పట్టణంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలు ఉత్సవాలు జరుపుకొన్నాయి. శ్రీ శారదా ట్యుటోరియల్ కాలేజీలో జరిగిన ఉత్సవాలలో శ్రీయుతులు అనగాని భగవంతరావు, కాండూరి సీతారామయ్య, ప్రధానోపాధ్యాయులు బి. హెచ్. వెంకటేశ్వర్లు, లాజరస్, బి. ఆదినారాయణ ప్రభృతులు దేశరక్షణకు యెట్టి త్యాగాలకైనా సర్వసంసిద్ధంగా వుండాలని ప్రబోధించారు. విద్యార్థులకు బహుమతులు బహూకరింపబడినవి.

ఈమనిలో

ఈమని పంచాయతీ సమితి ఆఫీసు భవనముపై శ్రీ పుతుంబాక శ్రీరాములు (సమితి అధ్యక్షులు) జాతీయ పతాకారోహణం గావించిరి. చిన్నమొత్తముల పొదుపు వుద్యమంలో 110 మంది సభ్యులను చేర్చే ప్రథమస్థానములో వచ్చిన శ్రీ ఆర్. నాగేశ్వరరావు (కొలకలూరు విలేజి లెవెలు వర్కర్సు)కు యోగ్యతాపత్రము బహూకరించిరి. పెమ్మట తెనాలి అయితానగర్ గాంధీవిగ్రహంవద్ద జెండా ప్రతిష్ఠాపన జరిపారు. జిల్లా సమ్మాకాయల ఉత్పత్తి, యోగునుతి దార్ల సంఘ ఆఫీసువద్ద శ్రీ నన్నపనేని వెంకట్రావు (యం. ఎల్. ఏ.) శ్రీ పాపినేని సుబ్బారావు (సంఘకార్యదర్శి) పాల్గొన్నారు. తెనాలి అర్బనుబ్యాంకు భవనంపై శ్రీ గద్దం చిన పిరయ్య (బ్యాంకు అధ్యక్షులు) పతాకారోహణ కావించారు.

భీమవరంలో

భీమవరం వాణిజ్యమండలిలో ఉపాధ్యక్షుడు శ్రీ కురికేటి శ్రీరామమూర్తి జండాను ఎగురవేసారు. మండలి అధ్యక్షులు శ్రీ బంగార్రాజు, శ్రీ నందూరి గున్నేశ్వరరావు, ప్రసంగించారు.

సాధనా విద్యానికేతన్‌లో ప్రధానాధ్యాపకుడు శ్రీ వేలూరి రామబ్రహ్మం ఉపన్యసించారు. విద్యార్థినులు బృందగానంతో కుమారి ఐ. సత్యవాణి, కుమారి పి. ప్రమీల గీతాలు పాడారు. నృత్యం జరిగింది.

ఖమ్మంలో

బాలబాలికలు పూరేగింపుచేశారు. అన్ని అధికార అనధికార భవనములమీద జాతీయ పతాకమును ఎగురవేశారు. పోలీసులు సైనిక వందనము సమర్పించారు. జిల్లాకలెక్టర్, జిల్లాపరిషత్ ఛైర్‌మన్ ప్రసంగించారు. మిషన్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపకం, వర్తకసంఘ భవనముందు బీదలకు అన్నదానము జరిగాయి. శ్రీయుతులు డా. జి. ఉపేంద్రరావు, జి. సత్యనారాయణ, యం. అనంతలక్ష్మి, సుగ్గల అక్షయలింగం గుప్త, రాంకిషోర్ ప్రసంగించారు.

భారత్ సాహిత్య కళాపరిషత్ కార్యాలయంలో శ్రీ హీరాలాల్ మోరియా. జిల్లా రచయితల సంఘ కార్యాలయంలో శ్రీ కొలిపాక మధుసూదనరావు, విద్యార్థి సంఘ గ్రంథాలయంలో శ్రీ యస్. విశ్వనాథం మండలకాంగ్రెస్ కార్యాలయాలలో శ్రీయుతులు వీరవెల్లి నరసింహారావు, శ్రీ అర్వపెల్లి బాలకృష్ణయ్య, నయాబజార్, రిక్కాబజార్ హైస్కూల్సులోను ఉత్సవాలు జరిగాయి. స్థానిక మల్టీపర్‌పస్ హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ ఖాజా అబ్దుల్ మజీద్ జండావందనంచేశారు.

వైరాలో

ఖమ్మంజిల్లా వైరాలో చెడుగుడు పోటీలు జరిగాయి. విజేతలకు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సీతారామయ్య బహుమతులు పంచారు. సభకు డా. నారాయణరావు అధ్యక్షత వహించారు. పంచాయతీ నటరాజ నాట్యమండలి నాటకం ప్రదర్శించారు.

గుడివాడలో

స్థానిక ఎ. యన్. ఆర్. కాలేజీలో నిర్బంధ సైనిక శిక్షణకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ డి. సుబ్బరాయులు ప్రారంభోత్సవం జరిపారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎ. యఫ్ త్యాగరాజు, శ్రీ వేదం రామప్రభు శిక్షణావశ్యకతనుగూర్చి ప్రసంగించారు.

మునిసిపాలిటీ 10, 11 వార్డులలో మంచినీటి పంపులకు ఛైర్మన్ శ్రీ కోగంటి రాఘవయ్య ప్రారంభోత్సవం గావించారు.

శ్రీ మెరుగుమాల కృష్ణమ్మ పత్రంవద్ద పట్టణ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ కటారి సత్యనారాయణరావు శ్రీ నెహ్రూ విగ్రహప్రతిష్ఠాపన గావించారు. కార్యదర్శి శ్రీ సి. ఆర్. దాసు ప్రసంగించారు.

తాడేపల్లి గూడెంలో

టెలిఫోన్ ఎక్సేంజి ఖాదీ గ్రామోద్యోగబోర్డు ప్రభుత్వ సైలరింగు కేంద్రము తాలూకా ఆఫీసు, ప్రభుత్వ బాలిక ఉన్నతపాఠశాల, ఆదర్శ మహిళాసంస్థ, విశాల సహకారసంఘ ఆఫీసు, తాలూకా కాంగ్రెసు కార్యాలయము, వర్తకసంఘం మునిసిపల్ ఆఫీసు, యింకా అనేక అధికార అనధికార సంస్థలు జాతీయ జండాలు ఎగురవేసి నిరాడంబరంగా వుత్సవాలు జరిపారు.

నర్సాపురం కాలేజీ కొత్త ప్రిన్సిపాల్‌కు సన్మానం

నర్సాపురం, ఆగస్టు 21:— నర్సాపురం పౌరులు తమ కళాశాల కొత్త ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తికి శారదా హాలులో యిటీవల సన్మానం చేశారు. సభకు డాక్టర్ పొన్నపల్లి సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. డాక్టర్ గోపాలకృష్ణమూర్తిగారి జీవిత విశేషములు, వారి విద్యాశాఖానుభవం, భౌతికశాస్త్ర పాండిత్యము, ప్రాచీనాంధ్రశిల్ప పరిశోధన చారిత్రాత్మక పరిశోధన, లలిత కళలయందు వారికున్న ప్రవేశము, వారి బహుముఖ ప్రతిభను గురించి అధ్యక్షులు ప్రసంగించారు. శ్రీ గోపాలకృష్ణమూర్తికి పట్టణంలోని వివిధసంస్థలవారు, కవులు స్వాగత పత్రాలు సమర్పించారు. ఆయనకు కాశ్మీర్ శాలువ, చందనం, దంతంతో తయారైన పేటిక, బహూకరించారు. పెక్కు పుర ప్రముఖులు ఉపన్యసించారు.

డాక్టర్ గోపాలకృష్ణమూర్తి ఉచితరీతిని సమాధానం చెప్పారు.

లేఖలు:

విదేశాలకువెళ్లే భారతీయుల వైఖరిపై వాదప్రతివాదాలు

మనది సెక్యులర్ స్టేటు

ఆర్యా,

భారతదేశమంటే హిందూరాజ్యం మాత్రం కాదు, అన్ని మతాలకు అభిప్రాయాలకు నిలయమైన "సెక్యులర్‌స్టేట్". ఆదర్శ ప్రజాస్వామ్య రాజ్యం. భారతీయులంతా హిందువులే కాదు అను సంగతిని యిందు పేరు జ్ఞప్తియందుంచుకొనుట మంచిది.

తాను హిందువుగా జన్మించుటం తనకు అవమానకరంగా యున్నదని శ్రీ గోపాలకృష్ణమూర్తిగారేకాదు "సర్వ మానవులూ సమానులే" అని భావించేదిగని ఏ మానవతావాదియైనా అలాగే అంటాడు. ఈ సందర్భములో పూజ్య బాపూజీ అభిప్రాయాన్ని ఒకసారి మననం చేసుకొనుటి చెబుతున్నాను. "అంటరానితనంజీవించుటం కంటే హిందూమతం మరణించుటమే మేలు" అని మహాత్మాగాంధీలాంటివారే ఈ మతోన్మాదుల వెర్రితనాన్ని భరించలేక ప్రకటించవలసివచ్చింది.

తాను వివేకానందుని, హిందూమతాన్ని దూషిస్తానని శ్రీ గోపాలకృష్ణమూర్తి గారెక్కడా చెప్పలేదు.

భారతదేశం "సెక్యులర్‌స్టేట్". ఇక్కడ భిన్న మతావలంబులున్నారు. భిన్న సంస్కృతులున్నవి. అందువలన భారతీయ సంస్కృతి యని జాతిపరంగా చెప్పవలసివస్తే అదిఒక భిన్నసంస్కృతుల సమ్మేళనమేకాని ఏదో ఒక మతం, దాని ఛాయలు మాత్రమేగాదు.

విదేశాలకువెళ్లే పౌరులకు గావలసినది దేశం' ప్రజలు, ప్రభుత్వం, రాజకీయ విధానాలు, ఏదేశ సంబంధాలపై సవ్యముగా అవగాహన చేసుకొనగలిగి తాను వెళ్ళినచోట జాతికి దేశమునకు మేలు చేకూరునట్లు ప్రవర్తించగల్గటం. అంతేగాని ఆత్మస్తుతి, పరనింద సాగించుటగాదు. వ్యర్థమతి ప్రచారముకాదు. శ్రీ గోపాలకృష్ణమూర్తి గారికి ఈసంగతి బాగుగా తెలుసు.

వడ్లమూడి హనుమంతరావు, గుంటూరు.

అపహాసం తగదు

ఆర్యా,

18 వ తేదీ "ఆంధ్రప్రభ" సంచికలోని లేఖలలో శ్రీ గోపాలకృష్ణమూర్తిగారిపట్ల అపహాసం నిండివుంది. శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు రాడికల్ హ్యూమనిస్టు. యమ్. ఎన్. రాయ్ సిద్ధాంతం ఎవరూ ఎరుగనిదికాదు. రాయ్‌కి ఆ ఉద్యమ అనుయాయులకు మతం కూడనిది అని తెలుసు. మానవుల భవిష్యత్ మతరాహిత్యంలోనే వుందనిపట్ల నమ్మకం కలవారు. తర్కహేతుజ్ఞానం కలవారు. హిందూమతములోనే కాదు ఏ మతంలో పుట్టినా సిగ్గుపడతా మనువారు. చివరిమాట: విదేశాలకు కేవలం మన పొగడ్త చేసేవారినే పంపిస్తున్నదేమోతెలియదు. అది అధికారం అవుతుందే కాని ఔచిత్యం కాదేమోనని నా సందేహం.

శింగవరపు జగపతిరావు. (అడ్డాడ,)

ప్రమాదకరం

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అమెరికాలో తాను భారతదేశమును గురించిగాని, భారతజాతిని గురించిగాని వాటి ఔన్నత్యం గురించిగాని కీర్తించడం నిమిత్తం అబద్ధాలు చెప్పడానికి వెళ్ళటంలేదన్నారు.

వారి ఉపన్యాసము హిందూమతానికి, మతసంస్కర్తలకు, భారతజాతికి భారతదేశానికి ద్రోహకరంగా సాగినది. తనను [illegible], ఏ జాతీయుడుగా, ఏ దేశీయుడుగా ఎంచి అమెరికావారు ఆహ్వానించారో శ్రీ మూర్తిగారు విస్మరించినట్లున్నారు.

దేశములో చెలరేగుచున్న విచ్ఛిన్నకరశక్తులను అణచివేయుటకు ప్రయత్నాలుజరుగుచున్న ఈ సమయంలో యిట్టి వైఖరి చాలప్రమాదకరము.

వల్లూరి రామకృష్ణచౌదరి, కార్యదర్శి, తూర్పుగోదావరిజిల్లా యువజన కాంగ్రెస్‌కమిటీ, (మండపేట.)

వివేకానందునకు మానసిక వైపరీత్యమా!

ఆర్యా,

ఎందరో విద్యావంతులు—విదేశాలు వెళ్ళడం అక్కడ మన భారతీయ సంస్కృతి ఔన్నత్యానికి మార్గదర్శకులై మానవతా లక్ష్యమును తమ తమ శక్తిసామర్థ్యాలతో సాధించి వారి వారి మన్ననలతో తిరిగిరావడమునకుగల ధర్మస్వాతంత్ర్యము మన భారతజాతి ఏనాడో సముపార్జించినది. శంకరాచార్యులు, సిద్ధార్థుడు, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, మహాత్మా గాంధి మున్నగు మహాప్రవక్తల్లు మన భారతజాతిలో, మన భారతభూమిలో పుట్టి మన భారతదేశ ప్రతిభ ఖండఖండాతరాలలో ప్రజ్వరిల్లచేశారు. మన వివేకానందుల సందేశము విదేశీయులలో అఖండజ్యోతియై వెలుగుచున్నది, యీనాడు. అట్టి మహానుభావులనుబట్టియే విదేశీయులు భారతీయుల నాహ్వానించుట జరుగుచున్నదిగదా! వివేకానందులకు మానసిక వైపరీత్యమా? స్వామిజీ రహస్యము అమెరికాలో ఉన్నదున్నట్టు, దాచకుండా ఈయన చెప్పేస్తారా? ఏమో ఆ రహస్యం! ఈ విషయాలు విమర్శించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపడమా?

చిట్టా సూర్యనారాయణమూర్తి, (కాకినాడ.)

మానవతావాది

ఆర్యా,

హిందూమతాన్ని, వివేకానందులను విమర్శింపరాదని యీ 'లేఖకుల' ఉద్దేశము గాబోలు. ఇదెంతయునూ గర్హ్యము.

హిందూమతాన్ని, వివేకానందులను విమర్శింపబోమని విదేశాలకు వెళ్లేవారు పూచీకత్తు వ్రాసియివ్వాలని యీ లేఖకులు షరతు విధించేటట్లున్నారు. ఇట్టి షరతులు ప్రభుత్వ విధానం గాకపోవడం దాని మతప్రమేయరహితమైన, రాజ్యాంగమునకు అనుగుణమైనదే.

ఆవులవారు మానవతావాది గనుక, జాతీయతాపరిధులలో ఒదగని దృక్పథం కలవారు. కనుక కేవలం భారతీయునిగాకూడా అమెరికా వెళ్లడం లేదన్నారు. అది సహజం. అందులో తప్పులేదు. దీనికింత రభస ఎందుకుచెయ్యాలో తెలియడంలేదు. మానవతావాది గనుకనే తనకు మతం లేదంటున్నారు. కుల, మత, జాతి వర్గములకు అతీతమయిన మానవతాదృష్టినుండి యీ మాటలు సహజ పర్యవసానములు.

కోనేరు కుటుంబరావు, (అవనిగడ్డ.)

విదేశాలకు వెళ్ళేవారి యోగ్యతలు నిర్ణయించేదెవరు?

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణయ్యగారు సన్మాన సభలో యిచ్చిన ఉపన్యాసాన్ని గోరంతలు, కొండంతలుగాచేసి, పత్రికాముఖంగా ఆయనను దుమ్మెత్తి పోసింది చాలక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనే క్షమించరాదంటూ కొందరు సోదరులు తమ ఆవేశకావేశాల్ని వ్యక్తపరచారు.

భారతదేశంలో పుట్టిన యే ఘనుడైనా, లేక నాస్తికుడైనా భారతీయుడుగానే పిలువబడతాడుగాని హిందువుడుగా మాత్రం పిలువబడడు. పరిపూర్ణ జ్ఞానాన్ని కలిగిన భారతీయుని భావాలు అతీతమై, యావత్ ప్రపంచపు మానవ లోకమే తనదిగా గుర్తించి యిది నాదేశం, అది పరదేశమనే భావాలనుండి దూరమై సర్వమానవ సమతాభిలాష గలిగియుండటం జాతికి గర్వకారణం. అంతటి మహత్తర భావాలు కలిగిన మన శ్రీ ఆవుల తెలుగుబిడ్డడై తెలుగుతల్లికి కీర్తి తేవటం గర్వకారణంగాదా?

శ్రీ ఆవులవారు వున్నదున్నట్లు కుండ బద్దలుకొట్టి చెప్పారు. అందుకు ఎవ్వరూ ఆక్షేపణ చెందనక్కరలేదు.

పిర్నాల వామనదాసు, (విజయవాడ.)

శ్రీ ఆవులవారి వైఖరి

ఆర్యా,

జాతి స్వాతంత్ర్యాన్ని, సంస్కృతిని పరిరక్షించుకొనుటకు నేడు యావద్భారతజాతి అనేక క్లిష్ట సమస్యలను ఎదుర్కొను పరిస్థితిలో శ్రీ ఆవులవారు భారతదేశంమీద, భారతీయ సంస్కృతిమీద చేసిన నిందారోపణలు జాతీయులందరకు దిగ్భ్రమ కల్గించెననుటలో సందేహము లేదు. స్వదేశములోనేగాక విదేశములలోగూడ శతజయంతి ఉత్సవములు జరుపుకొన్న మహావ్యక్తి స్వామి వివేకానందునిగూర్చి శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు మాటాడిన తీరు ఆంధ్రులందరకు అవమానకరం.

విదేశ పర్యటనల ముఖ్యోద్దేశము ఆ యా దేశాల స్నేహ సుహృద్భావాలను పెంపొందించుకొనుటకుగాని తనదేశముపై నిందారోపణ చేయుటకుకాదుకదా. శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు యావద్భారతదేశ ప్రజల తరపున అమెరికా వెళ్లినారు. అటువంటివారు యేవిధంగా ప్రవర్తింపవలయునో వారు విస్మరించడం చాల శోచనీయం.

కడిం మాణిక్యాలరావు, (వర్ణ, ఖమ్మంజిల్లా)

ఆవులవారి ప్రసంగం

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు మొదట తాను హిందువుగా పుట్టడమే సిగ్గుగా వుందని తెలిపినారు. పూర్వము నుంచి నేటివరకు హిందువులకు ప్రతిచోట గౌరవభావ మున్నది. ఇప్పటికీ యితరదేశములలో భారతీయులకు మనసంస్కృతి సభ్యతలకు గౌరవభావ మున్నది. విదేశీయులు గూడ మన హిందూమతమునకు మెచ్చి వారు హిందూమతముపై యిచ్చిన అమూల్యాభిప్రాయాలు గలవు. చివరకు కమ్యూనిస్టు దేశమయిన రష్యాలోకూడ రామాయణమునకు గొప్ప గౌరవభావము గలదు. అందువలననే వారు రామాయణం కావ్యమును చదువుటకేగాక దానిని నాటకరూపేణా ప్రదర్శించి ఆనందిస్తున్నారు. అట్టి మహోన్నతమైన సద్భావముగల విదేశములకడకు పోయి హిందువులనుగూర్చి విమర్శించుట హాస్యాస్పదము.

ఇలాంటివారు కొందరు విదేశములకుపోయి ఆ వ్యామోహములోపడి మన ఆచార వ్యవహారములను విడనాడుటవలననే యిప్పటికి భారతీయత కొంత దెబ్బతిన్నది. వారికి అనుమతిచ్చేముందు ప్రభుత్వమువారు వీరి ఆచార వ్యవహారములను తెలిసికొని పంపించుట శ్రేయస్కరం.

చిలకల సుబ్బారావు. (నరసరావుపేట)

వేగిరపాటు

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారి అమెరికా ప్రయాణ సందర్భంలో చాల విమర్శలు ఆంధ్ర, ఆంగ్ల పత్రికలలో వెలువడినవి. ఆ విమర్శలలో అనౌచిత్యములు, అసంగతములతోబాటు శాఖాచంక్రమణములుకూడ కనుపిస్తున్నవి. ఒక అభ్యుదయవాది వెలువరించిన అభిప్రాయాలలో భేదించినంతమాత్రాన సనాతనానుయాయులీ అవకాశ ముపయోగించుకొని సత్యము తెలిసికొనకుండ తీవ్రవాదమునకు లోనుగారాదు.

ఆవులవారు హేతువాదులు, శాస్త్రీయ దృక్పథము కలిగినవారు. పైగా, మానవతావాదులు. విద్యార్థులసభలో ఆయన తన ఆశయాలపై ఏసందర్భాన ఏమి చెప్పారో సరిగా తెలియదు. పత్రికలకు సరియైన రిపోర్టు అందకపోవుట కూడ అందరికీ అనుభవమే. ఈ 19 వ తేదీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో శ్రీ పి. వెంకటసుబ్బారావుగారు తెనాలినుండి వ్రాసినదానినిబట్టే ఆ విషయమే స్పష్టపడుచున్నది. స్వయముగా జవాబిచ్చుటకు ఆవులవారు యిప్పుడీ దేశములో లేరు. ఈస్థితిలో ఆయన నీవిధముగా విమర్శించుట వేగిరపాటే కాగలదు.

ఆయన అమెరికానుండి రాగానే ఆహ్వానించి గుడివాడలో మేమొక సమావేశ మేర్పాటుచేయ దలచినాము. ఆ విషయము పత్రికాముఖాన ప్రకటించగలము. అప్పుడాసభకు జిజ్ఞాసువులైన విమర్శకులందరును వచ్చి సత్యమునెరిగి సంశయనివృత్తులు కాగోరుచున్నాము. కనుక ఇంతటితో ఈ వాదోపవాదములు విరమించుట సముచితమని నా అభిప్రాయము.

డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు, (కవిరాజ చికిత్సాలయం, గుడివాడ.)

విజయవాడవద్ద కృష్ణానది నీటిమట్టం తగ్గుదల

విజయవాడ, ఆగస్టు 21:— విజయవాడ ఆనకట్టవద్ద కృష్ణానదిలో నీటిమట్టం నేటి మధ్యాహ్నం 2 గంటలకు 13.7 అడుగులువున్నది. నీటిమట్టం క్రమంగా తగ్గుతున్నది.







లిటిల్స్ గ్రైప్ వాటర్



చంటిబిడ్డలకు ఎడబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.

తయారుచేయువారు.
లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు–2.

"మంత్రివర్గాల మార్పుకు ఇది అదను కాదు"

అల్పసంఖ్యాకవర్గాల కాంగ్రెసు అధ్యక్షుని విశదీకరణ

హైదరాబాద్, ఆగస్టు 21:— రాష్ట్రాలలోని, కేంద్రంలోని మంత్రి వర్గాలలో చేయ తలపెట్టిన మార్పులను, ఆత్యయిక పరిస్థితి ముగిసేవరకూ వాయిదా వేయాలని భారతీయ అల్పసంఖ్యాకవర్గాల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మీర్ తహిఆలీఖాన్ నిన్నఇక్కడ ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

ఇండియా సరిహద్దులపై చైనీస్ సైనికులు పెద్ద ఎత్తున కేంద్రీకరించబడుతున్నఅదునులో, ఆత్యయిక పరిస్థితి దేశంలో నెలకొనిఉన్న సమయంలో సీనియర్ కాంగ్రెసు వాదులు పదవులను పరిత్యజించాలని ఏ. ఐ. సి. సి నిర్ణయించడం శోచనీయంగా ఉన్నదని శ్రీ ఖాన్ పేర్కొన్నారు.

ఈనాడు స్వాతంత్ర్య పరిరక్షణకై, దేశంలోని సకల శక్తులను కేంద్రీకరించడం ఎంతైనా అవసరమని, అందుకు విఘాతం కలిగించే ఎట్టి చర్య ఈనాడు జరుగరాదని చెప్పారు.

ఇండియాకు పశ్చిమజర్మనీ పెట్టుబడులు

ఈవారంలో సంప్రతింపులు ప్రారంభం

డస్సెల్‌డార్ఫ్, ఆగస్టు 21:— ఇండియాలో పశ్చిమ జర్మనీ పెట్టుబడులను ప్రోత్సహించే నిమిత్తం ఈవారంలో రెండుదేశాల ప్రతినిధులు సంప్రతింపులు ప్రారంభించగలరని అధికార రీత్యా ప్రకటించబడింది. రెండుదేశాల మధ్య ఒడంబడిక లేనిదే ఇండియాకు అదనంగా ఆర్థిక సహాయాన్ని అందజేయడం సాధ్యంకాదని, ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం వీలుకాదని పశ్చిమ జర్మనీ వాదిస్తున్నది.

1962—63 లో పశ్చిమ జర్మనీ, భారత దేశాల సంస్థల సహకారంతో ఏర్పరచే ఉమ్మడి సంస్థల సహాయార్థం కేటాయించిన ఏడున్నర కోట్ల మార్కుల ఋణాన్ని వినియోగించే విషయం కూడా చర్చిస్తారు.

బ్రిటిష్ గయానాలో భారతీయుల రక్షణకు బ్రిటిష్ సైన్యం

జార్జిటౌన్, ఆగస్టు 21:— బ్రిటిష్ గయానాలో నీగ్రో ప్రజలు అధికంగా నివసిస్తున్న క్రిస్టియన్‌బర్గు మెకంజీ ప్రాంతంలో భారతీయుల రక్షణ నిమిత్తం బ్రిటిష్ సైనికులు వెళ్లారు. ఈ నగరంలో భారతీయులు మైనారిటీ వర్గంగా వున్నందున వారిపై దౌర్జన్య చర్యలు జరుగుతున్నాయి.

జార్జిటౌన్ సమీపంలో 'స్వాస్కో' అను నౌక ప్రేలిపోవడానికి కారణం విద్రోహ చర్యలేనని నాటుబాంబులు వుంచడంవల్ల భారతీయులకు చెందిన ఈ నౌక ప్రేలి ధ్వంసమయినదని పోలీసు అధికారులు విశ్వసిస్తున్నారు.

బొకారోకు సహాయం నిరోధించడానికి అమెరికాలో ప్రయత్నం

విదేశ సహాయ బిల్లుకు సవరణ చేర్చడానికి కాంగ్రెస్ సభ్యుల నిర్ణయం

వాషింగ్టన్, ఆగస్టు 21:— ఇండియాలోని బొకారో ఫ్యాక్టరీ ప్రాజెక్టు వంటివాటికి సహాయపడడానికి వీలులేకుండా, అమెరికా విదేశసహాయ బిల్లునకొక సవరణ చేర్చడానికి ప్రజాప్రతినిధులసభకు చెందిన రిపబ్లికన్ విధాన కమిటీ నిర్ణయించుకొన్నది.

ఏభై మిలియన్ డాలర్లు, అంతకు మించిన డాలర్లు సహాయం చేయవలసి వచ్చినట్లయితే, ప్రత్యేకంగా కాంగ్రెస్ అనుమతి పొందవలసి వుంటుందని, ఈవిధమైన సవరణను బిల్లులో చేర్పించడానికి కమిటీ సభ్యులందరు నిర్ణయించుకొన్నారని ఒక ప్రతినిధి స్పష్టంగా తెలియచేశారు.

అయితే ఇట్టి సవరణవల్ల అమెరికా, స్వతంత్ర దేశాల భద్రతకు ప్రతిబంధకా లేర్పడగలవని, విదేశ సహాయంలో మరెట్టి తగ్గింపులైనా, స్వతంత్ర రాజ్యాల రక్షణకై అమెరికా ప్రయత్నాలను వమ్ము చేయగలవని, ప్రెసిడెంటు కెన్నెడీ సీనియర్ సభ్యులు కాంగ్రెస్‌ను హెచ్చరించారు. విదేశాంగమంత్రి డీన్‌రస్క్, రక్షణమంత్రి మాక్‌నమారా, సంయుక్త ప్రకటన కావిస్తూ విదేశ సహాయానికై ప్రెసిడెంటు కెన్నెడీ కోరిన 4945 మిలియన్ డాలర్లలోను ఇప్పటికే 4087 మిలియన్లకు తగ్గించబడ్డాయని పేర్కొన్నారు. దీనిని మరికొంత తగ్గించినట్లయితే, 1963—64 వ విదేశ సహాయబిల్లుకు సవరణ ప్రతిపాదించినట్లయితే, పరిస్థితులు అస్తవ్యస్తం కాగలవని, వారు సంయుక్తంగా ప్రజాప్రతినిధులకు వ్రాసిన లేఖలో హెచ్చరించారు.

ప్రపంచ దేశాలు అమెరికాను ఎదుర్కొంటున్న సవాల్‌ను ప్రతిఘటించడానికై ప్రెసిడెంటు కెన్నెడీకిగల శక్తిని ఈ సవరణ తగ్గించివేయగలదని వారు తమలేఖలో హెచ్చరించారు.

ఇండియా, ప్రస్తుతం పశ్చిమ దేశాలతో సన్నిహిత సహకారం నెరపుతున్నదని, బొకారో ప్రాజెక్టుకు సహాయం తగ్గించినట్లయితే, అది వాతావరణాన్ని కలుషితం చేయగలదని, వాషింగ్టన్‌పోస్టు పత్రిక హెచ్చరించింది.

బొకారో ఫ్యాక్టరీ స్థాపన ఇండియాకు ఎంత అవసరమో గుర్తించడానికి, కాంగ్రెస్ సభ్యులు కొందరు ఇండియాకు స్వయంగా వెళ్లాలని, కెన్నెడీ ప్రభుత్వం, ఒక సూచన కావించవచ్చునని తెలియవస్తున్నది.

రాబర్టు నొవాక్, రావ్‌లండ్, ఇవాన్‌లనే పత్రికా రచయితలు, ఒక వ్యాసం వ్రాస్తూ ప్రధాని నెహ్రూకు, చాలకాలం నుంచి శ్రీ కృష్ణమీనన్ తోగల సన్నిహిత సంబంధం, అమెరికా కాంగ్రెస్ సభ్యులలో నెహ్రూ వ్యతిరేకతను ఎక్కువ చేసినదని పేర్కొన్నారు.

అంతేకాక, కాశ్మీర్ ప్రతిష్టంభనకు పాకిస్తాన్‌కంటే ఇండియానే ఎక్కువగా నిందించవలసి వుంటుందని కాంగ్రెస్‌లోని కొందరు అమెరికన్ ప్రబుద్ధులు వాదిస్తున్నట్లు ఈ ఇద్దరు రచయితలు తమ వ్యాసంలో వ్రాశారు.

పాకిస్తాన్, చైనాతో సరిహద్దు ఒప్పందం చేసుకొన్నప్పటికీ, విమానయానం ఏర్పాట్లు కావించుకొంటున్నప్పటికీ, అమెరికన్ కాంగ్రెస్ దృష్టిలో, పాకిస్తాన్ గౌరవం వీసమెత్తు తగ్గలేదట.

కాశ్మీర్ సమస్యపై అమెరికన్ పత్రికలు వాస్తవిక పరిస్థితులను కాకపాకిస్తాన్‌పట్ల దురభిమానంతో వార్తలు సమాచారం ప్రకటించడంవల్ల, ఇండియాపై, అమెరికా కాంగ్రెస్ సభ్యులలో దురభిప్రాయం ఏర్పడినదని ఇచ్చటి భారతీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

అమెరికన్ పత్రికలుపనిగట్టుకొని పాకిస్తాన్‌కు అనుకూలంగా ప్రచారం చేస్తున్నవనడానికి న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రకటించిన వ్యాసం ఉదాహరణ. ఒక ఏడాదియుద్ధం జరిగిన పిమ్మట కాశ్మీర్‌లో యుద్ధవిరమణ జరిగినదని ప్రజలలో నూటికి 72మంది పాకిస్తాన్‌లో చేరడానికి ఇచ్చగిస్తున్నారని, కాని భారత సైనికులు, వారిని అణచివేసి, హిందూరాజ్‌ను బలపరిచారని ఈ పత్రిక అబద్ధాలు ప్రచారం చేసింది.

ప్రవర్తన నిబంధనావళి

మంత్రులకు వర్తించే నిమిత్తం రూపొందించాలని సూచన

పాట్నా, ఆగస్టు 21:— మంత్రులకు ఎన్నికలయి ఆయాపదవులను నిర్వహిస్తున్న ఇతరులకు వర్తించే ప్రవర్తన నిబంధనావళిని వెంటనే రూపొందించి వాటిని అమలు పరచాలని బీహార్ రాష్ట్ర భారత్ సేవక్ సమాజ్ ఏర్పాటుచేసిన సదస్సు సిఫారసు చేసింది. అవినీతికి సంబంధించిన సమస్యలను గురించి చర్చించి తగు సిఫారసులు చేయడానికి ఈ సదస్సును ఏర్పాటుచేశారు. మూడురోజులపాటు దజరిగిన ఈ సదస్సు నిన్న సమాప్తమయింది.

మద్రాసులో నాటక, సంగీత పోటీలు

దరఖాస్తులకు గడువు

మద్రాసు, ఆగస్టు 19:— మద్రాస్ సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యాన దసరా నాటక, నాటిక, సంగీత, పోటీ ప్రదర్శనలు 1963 అక్టోబరునెల 22 వ తేదీనుంచి 27 వ తేదీవరకు జరుపబడుతవి. ఈ పోటీలలో పాల్గొన దలచే ఔత్సాహిక నాటకసమాజములు నాటకమునకు రు 5 — నాటికకు రు 3 —లు వ్రాతలేక అచ్చుప్రతికాపీతో తమదరఖాస్తులను సెప్టెంబరు 10 వ తేదీలోగా పంపాలి.

నాటకము 135 నిమిషములు, నాటిక 60 నిమిషములకు మించరాదు. 1959 డిశంబరుకు పూర్వమురచింపబడినది ప్రదర్శన కంగీకరింపబడవు. ఒకేనటిగాని, నటుడుగాని ఏరెండు నాటకములలోను, ఏరెండునాటికలలోనూ పాల్గొనరాదు. నాటక, నాటికల పరిశీలన సెప్టెంబర్ 25 నుంచి జరుపబడును.

ఉత్తమనటి, ఉత్తమనటుడు, హాస్యనటుడు ఇంకా ఇతర ప్రత్యేకబహుమతులుకూడా ఉన్నాయి. సెలెక్టైన 5 నాటకములు, 10 నాటికల సమాజాలకు బసఏర్పాట్లుమాత్రమే చేయబడుతవి.

ఇవిగాక శాస్త్రీయ, లలిత, గాత్రసంగీత పోటీలు కూడా అదేతేదీలలో జరుపబడును. వీటికి 16 సంవత్సరములు దాటినస్త్రీ, పురుషులెవ్వరైనా పాల్గొనవచ్చును. ఇతర వివరాలన్నీ సెక్రటరీ మద్రాసు సోషల్ కల్చరల్‌క్లబ్, 6 విజయరాఘవాచారిరోడ్డు, మద్రాసు—17 వ్రాసి తెలుసుకోవచ్చు.

స్వాతంత్ర్యోత్సవంలో వందమంది దొమ్మీ

వేల్పూరు సంఘటనలో 26 మంది గాయాలు

వేల్పూరు, ఆగస్టు 20:— తణుకు తాలూకా వేల్పూరుమేజరుపంచాయతీలోని హరిజనపేటలో 14వ తేదీరాత్రి 10 గంటలకు ఇరు కక్షలవారిని పాత తగాయిదాలను పురస్కరించుకొని పేటలోకి రామాలయంవద్ద స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమచర్యల సందర్భంలో పెద్ద దొమ్మీ జరిగింది.

ఇరుపక్షాలు 100 మంది వరకు దొమ్మీలో పాల్గొన్నారు. ఈవరకే వీరిపై మూడు కేసులు నడుస్తున్నవి. మొత్తంమీద 26 మందికి బలమైన గాయాలు తగిలినవి. వారిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది. దెబ్బలు తగిలిన వారందరూ తణుకు ప్రభుత్వం హాస్పటలులో చికిత్స పొందుతున్నారు. తణుకు పోలీసువారు కేసు రిజిస్టరు చేశారు. యింతవరకు అరెస్టులు జరుగలేదు.

DON'T GAMBLE
WHERE CORRECTNESS AND ACCURACY COUNTS
Inaccuracy in a Thermometer is dangerous to life.

HVB JCT 106

నిర్దుష్టంగా, నిక్కచ్చిగా పనిచెయ్యటానికి
JINTAN CLINICAL THERMOMETERS
జిన్‌టాన్ క్లినికల్ థర్మామీటర్లను కోరుకొనండి
జిన్‌టాన్ క్లినికల్ థర్మామీటర్ కంపెనీ లిమిటెడ్, టోక్యో, జపాన్‌వారి సాంకేతిక సహచర్యంతో తయారుచెయ్యబడుచున్నవి.
మద్రాసు, మైసూరు, ఆంధ్ర, కేరళలకు డిస్ట్రిబ్యూటర్లు:
సి. జె. మెహతా & కంపెనీ,
1. బందరు వీధి, 2 వ అంతస్తు, మద్రాసు-1.



సీమొలైట్
ఎలెక్ట్రికల్ పరికరములు
సౌరాష్ట్ర ఎలెక్ట్రికల్ అండ్ మెటల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్.,
మిడ్ ఇండియా ట్రేడింగ్ కార్పొరేషన్

విజయవాడ శ్రీ సరస్వతీలో
నెల్లూరు శ్రీ వెంకటేశ్వరలో
2 వ వారం
బిన్ బాదల్ బర్సాత్

మ్యూజిక్: హేమంత్ కుమార్



IS:1011 ఇది
నాణ్యతయొక్క గుర్తు
సాఠె బిస్కెట్లు
ఈ గుర్తు వేయబడినవి
సాఠె బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి. పూనా-2
SBC-186 TEL.

2 వ వారం

ఉత్తేజకరమైన ఘట్టాలు!
ఉత్సాహకరమైన యుద్ధాలు!
లక్షలాది ప్రేక్షకుల కలలు
కలబోసి రూపొందించిన
మహారాజుల
స్వప్నం!

రాజలక్ష్మి ప్రొడక్షన్స్‌వారి మహోజ్వల చలనచిత్రము
ఈస్ట్‌మన్ కలర్ దృశ్యములతో

బందిపోటు

ఎన్.టి.రామారావు రాజనాల నాగయ్య గుమ్మడి రేలంగి రమణారెడ్డి వంగర కృష్ణకుమారి ఇ.వి.సరోజ గిరిజ మీనాకుమారి
దర్శకుడు విఠలాచార్య నిర్మాతలు సుందర్‌లాల్ నహతా, డూండీ
మాటలు మహారథి సంగీతం ఘంటసాల కళ కృష్ణారావు కెమెరా రవికాంత్ ఎడిటింగ్ ప్రకాష్

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 231 ★ చిత్తూరు: శుక్రవారం 23-8-1963 ★ 8 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

ప్రొద్దుటూరు తాలూకాలో ధాన్యం ధరల పెరుగుదల

ప్రొద్దుటూరు, ఆగస్టు 22— ఇటీవల కొద్ది రోజులుగా ఈ తాలూకాలో ధాన్యాల ధరలు పెరుగుతున్నవి. మార్కెట్టులోనికి అవసరానికి సరిపడినంత రావటంలేదు. పరిసర జిల్లాలకు ఎగుమతి కావడమే కాకుండా, ఇటీవల దక్షిణాదికి—ముఖ్యంగా మద్రాసు, శేలం, మధుర పట్టణాలకు విరివిగా ఎగుమతి అవుతున్నది. ఇందువలం ఈ తాలూకాకు అప్పుడప్పుడు ధాన్యం సరఫరా ... ప్రొద్దుటూరు మార్కెట్టునుండి కొనుగోలు చేస్తున్నవి. (మ. వి.)

సోషలిజంలో ప్రగతి బాగ లేదని నెహ్రూ ఒప్పుకోలు

ప్రతిపక్షం తగు సూచనలు చేయలేదని విచారం

అవినీతిని అతిశయించి వర్ణించవద్దని సలహా

ఢిల్లీ, ఆగస్టు 22—

అవిశ్వాస తీర్మానం పేరిట ప్రతిపక్షాలు విశాల దృక్పథంతో సూచనలు ఏవైనా చేస్తాయేమోనని తాను చూసినాననీ, కానీ వ్యతిరేక ధోరణితప్ప నిర్మాణాత్మక వైఖరి కానరాలేదనీ శ్రీ నెహ్రూ లోక్‌సభ చర్చలో కల్పించుకుని అన్నారు. దేశం ప్రజాస్వామ్య సోషలిజం మార్గంలో ముందుకు సాగటం తథ్యమనీ, కానీ, ఆ మార్గంలో తగినంతదూరం పోలేకపోయామనే విమర్శకు తాను అంగీకరిస్తున్నాననీ శ్రీ నెహ్రూ చెప్పారు. అవినీతి తీవ్రమయిన విషయమనీ, దానిని నిర్మూలించాలనీ, కానీ గోరంతలు కొండంతలు చేస్తే అవినీతికి దోహదం అవుతుందనీ ప్రధాని హెచ్చరించారు.

నిర్మాణాత్మకమైన సూచనలు లేపోవటం వలన ప్రతిపక్షాల ప్రసంగాలలో పటిమ లేకుండా పోయిందని ప్రధాని చెప్పారు. "చర్చలు వ్యక్తిగతంగా సాగినాయి. విధానాల విమర్శకు మారుగా దూషణ సాగింది. నాపేరు తరుచు చెప్పి, డా: లోహియా నన్నుగౌరవించారు. కానీ వారు ఈ చర్చను అతి నీచస్థాయికి, బజారు స్థాయికి తెచ్చారు" అని శ్రీ నెహ్రూ అనగానే కాంగ్రెసు సభ్యులు 'సిగ్గు, సిగ్గు' అని అరిచారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇట్లా చెప్పారు:— "చైనాతో దౌత్యసంబంధాలను తెగతెంపులు చేసుకొనరాదు. అటువంటి చర్య ప్రదర్శన యోగ్యమైనది కావచ్చు కానీ, దానివలన ప్రయోజనం లేదు. పైగా దానివలన ఆటంకాలు కలుగుతాయి.

చైనా సేనలను ఈశాన్యంలో తాగ్లా చరియనుంచి వెళ్లగొట్టాలని చేసిన నిర్ణయం రాజకీయ నిర్ణయమనీ, సైనికాధికారులను అడిగి చేసినది కాదనీ శ్రీ కృపలానీ అన్నారు. అది సరికాదు. పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకొనడం జరుగుతుంది. సైనికాధికారులతో సంప్రదించిన మీదటనే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నది. ద్రోహం చేసినామన్న ఆరోపణ నిరాధారం.

పాకిస్తాన్‌తో అన్ని సమస్యలనూ, కాశ్మీరు సమస్యతో సహా, ద్వేషం పూర్తిగా తొలగిపోయేటట్లుగా, పరిష్కరించుకొనడానికి భారత ప్రభుత్వం కృషిచేస్తూనే ఉంటుంది.

చైనాతో గౌరవ ప్రదమైన పరిష్కారం కోసం భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ చర్చలకు సిద్ధంగానే ఉంటుంది. చైనాతో తగాదలో, భారత స్థాయిని అత్యున్నతంగా నిలపటంలో భారత విదేశాంగ విధానం తోడ్పడింది.

అవినీతికి సంబంధించిన అభియోగాల్ని ... జరుగుతున్నది. ... అందరూ ప్రతిపక్ష సభ్యులందరూ తోడ్పడాలని కోరుతున్నాను.

సరిహద్దులలో ఏర్పడిన కొడుదను ఎదుర్కొనడానికి సమైక్యంగా పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అది చాలా కష్టసాధ్యమైన పని. మనం బలపడి, ఈ బెడదను ఎదుర్కొనాలి. అది ప్రజల నైతికస్థాయిమీదే గాక, ఐకమత్యంమైన కూడా ఆధారపడి ఉంది.

కృపలానీ—మీనన్ తగాదా

శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రసంగిస్తూ ఉండగా, సభలో గొడవ బయలుదేరింది. ఈశాన్యంలో అపజయాలకు, మంత్రిగా తాను బాధ్యుడననే ఆరోపణను శ్రీ మీనన్ ఖండించారు. సైన్యం చర్యలను ఢిల్లీనుంచి ఎవ్వరూ మార్గం తోచక పట్టించలేదనీ, అయితే సైనికాధిష్ఠానం ఢిల్లీలో ఉన్నది కాబట్టి, వారు నడిపించారనీ శ్రీ మీనన్ అన్నారు.

శ్రీ మీనన్ ప్రభుత్వ విధానాలను సమర్థిస్తూ ఉండగా, కాంగ్రెసు సభ్యులు హర్షధ్వానాలు చేశారు. శ్రీ కృపలానీ ప్రభృత ప్రతిపక్ష సభ్యులు నిరసన ధ్వానాలు చేశారు. శ్రీ కృపలానీ, పూర్వం తటస్థ విధానాన్ని సమర్థిస్తూ రక్షణ ఖర్చులు పెంచరాదని చేసిన ప్రసంగాలను శ్రీ మీనన్ ఉదహరించగా, "అని మీరు హిందీ చీనీ భాయ్ భాయ్ అన్న రోజులలో చేసిన ప్రసంగాలు" అని శ్రీ కృపలానీ అన్నారు.

శ్రీ మీనన్: భాయ్ భాయ్ అంటున్నారు కాబట్టి, రక్షణ ఖర్చు వద్దని చెప్పినవారు శ్రీ కృపలానీ. ఆ మాట ప్రభుత్వం అనలేదు.

ఈశాన్య అపజయాలకై శ్రీ మీనన్ క్షమార్పణ చెప్పుకోవాలని శ్రీ కృపలానీ అన్నారు. అంతట ఇరుపక్షాలమధ్యా కేకలు ప్రారంభమైనాయి.

శ్రీ ఫ్రాంక్ ఆంతోనీ: కాంగ్రెసు పార్టీ

(మిగతా 2 వ పేజీలో)

సెలవు

వినాయక చవితి సందర్భంగా ఆగస్టు 23 శుక్రవారం సెలవు. కావున ఆగస్టు 24 వ తేది శనివారం 'ఆంధ్రప్రభ' వెలువడదు.

—మేనేజరు.

తీర్మానం ఓటమి

ఢిల్లీ, ఆగస్టు 22—

ప్రభుత్వంపై శ్రీ కృపలానీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం ఓడిపోయింది. అనుకూలురు 61 మంది. ప్రతికూలురు 346 మంది. తటస్థులు 24 మంది.

జమునానది వరదలు

కోసీగండి పూడ్చడానికి కృషి

ఢిల్లీ, ఆగస్టు 22— జమునానది నీరు ప్రమాద మట్టం (సముద్రమట్టంపై 672 అడుగులు) వరకూ పొంగడంతో వరదలు 41 గ్రామాలను ముంచివేశాయి. 9 వేల ఎకరాలపైర్లు దెబ్బతిన్నాయి.

శుక్రవారం సాయంత్రం నాటికి 675 అడుగుల వరకూ పెరగవచ్చునని అనుమానం. అప్పుడు పరిస్థితి మరీ విషమిస్తుంది.

పాట్నా: కోసీ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్‌తో కేంద్ర నీటి వనరుల మంత్రి డాక్టర్ ప్రముఖ ఇంజనీర్ డా. కె. ఎల్. రావు టెలిఫోన్‌లో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ కోసీనది గండిని పూడ్చడానికై సలహాలు ఇస్తున్నారు. కొత్తగా నిర్మించిన ఆనకట్టను ఇంకా బలపరచాలనీ ఇందుకై సమీప గ్రామాల నుంచీ సాధ్యమైనంత మంది కార్మికులను తీసుకురావాలనీ సలహా యిచ్చారు. ఆనకట్టలో ఇంకా నిర్మాణం కాని ఖాళీభాగాన్ని వీలయినంత త్వరలో పూడ్చాలని సూచించారు.

పంజాబ్‌లో 109 గ్రామాలు ముంపు

పంజాబ్‌లోని రోటక్‌జిల్లాలో అధికవర్షాల వల్ల వరుసగానీటి కాలవకు గండ్లుపడి 109 గ్రామాలలోకి వరదలు వచ్చాయని డా॥ రావు లోక్‌సభలో ప్రకటించారు.

నదీ ప్రవాహం ఉగ్రతం కొంత తగ్గినప్పటికీ భూమికోత ఇంకా కొనసాగుతూనే ఉన్నదని వార్త వచ్చినది.

షిల్లాంగ్: అస్సాంలో వరద బాధితులకు సహాయానికై కేంద్ర ప్రభుత్వం 1960—61 సంవత్సరం క్రింద రు. 40 లక్షలు మంజూరు చేసినట్లు, రాష్ట్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ ఎస్. ఎ. అహమ్మద్ తెలిపారు.

హాంగ్‌కాంగ్, ఆగస్టు 22—భారతదేశం నుంచి చైనాకు తిరిగి వచ్చిన చైనీయుల కుటుంబాలకు చెందిన 300 మందిని భారత ప్రభుత్వం దేశంనుంచి వెళ్ళగొట్టిందని నవ చైనావార్తాసంస్థ ఆరోపించింది.

తగు పరిస్థితులు ఉంటే చైనాతో మంతనాలు

శత్రు సన్నాహాలపై కొలంబో రాజ్యాలమౌనం: నెహ్రూవివరణ

ఢిల్లీ, ఆగస్టు 22—

తగు పరిస్థితులు కనుక ఉత్పన్నమైఉంటే చైనాతో చర్చలు జరపటానికి భారతదేశం సిద్ధంగా ఉన్నదని శ్రీ నెహ్రూ రాజ్యసభలో చెప్పారు.

సరిహద్దులలో చైనా సేనలను సమీకరిస్తున్నది కాబట్టి, అది కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను ఆమోదించినప్పటికీ దానితో చర్చలు జరుపటానికి భారతదేశం ఒప్పుకొనదని భారత విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ చేసిన ప్రసంగాన్ని ప్రభుత్వం గమనించినదా అని శ్రీ గోవిందన్ నాయర్ ప్రశ్నించగా, శ్రీ నెహ్రూ తాను ఆ ప్రకటనను చూడలేదనీ, కానీ తగు పరిస్థితులుంటె, భారతదేశం చర్చలకు సిద్ధమేనని లోగడ అవలంబించిన వైఖరికే అంటిపెట్టుకొని ఉన్నామనీ చెప్పారు. సరిహద్దులలో చైనా సేనల కేంద్రీకరణను గురించి కొలంబో రాజ్యాలకు భారతదేశం తెలియజేసినదనీ, వారు ప్రకటన ఏదీ చేసినట్లు లేదనీ శ్రీ నెహ్రూ అన్నారు. వారు కొత్తగా ప్రకటన ఏదీ చేయకపోతే, వారు పాత ప్రతిపాదనలకే కట్టుబడి ఉన్నట్లు విదితమవుతున్నది అని శ్రీ నెహ్రూ చెప్పారు. ఇటీవలి కాలంలో సింహళ ప్రధానితోగానీ, అరబ్ రిపబ్లిక్ ప్రధానితోగానీ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపలేదని కూడా ప్రధాని చెప్పారు.

పాకిస్తాన్ సరిహద్దులు

భారత పాకిస్తాన్ సరిహద్దుల నుంచి మన సైన్యంలో చాలా భాగాన్ని ఉపసంహరించినట్లు మంత్రి శ్రీ కృష్ణమాచారి ఇటీవల లండన్‌లో చేసిన ప్రకటన వలన, మన సరిహద్దు రక్షణ బలహీన పడినట్లు సూచించదా అని శ్రీ తారిక్, శ్రీ అర్జున్ అరోరా అడిగారు.

శ్రీ నెహ్రూ:— మనం శాంతిని కోరుతున్నామని ఆ ప్రకటన విదితం చేస్తున్నది. మర్యాదగా ఎవరికైనా సరేమంచి చేసుకొనటానికి ప్రయత్నించవచ్చు. తప్పులేదు.

శ్రీ పి. డి. మణి:— మన సేనలకు సరిహద్దులలో కేంద్రీకరిస్తున్నామని పాకిస్తాన్ చేస్తున్న ప్రచారానికి, శ్రీ కృష్ణమాచారి ప్రకటన విరుగుడు అవుతుంది కదా?

శ్రీ నెహ్రూ:— భారతదేశం అమెరికా నుంచి సహాయం పొందుతున్నదని పాకిస్తాన్ నాయకులు యుద్ధ ప్రలాపాలు చేస్తున్నారు.

శ్రీ ఏ. బి. వాజపేయి:—చైనాతో కాలక్షేపం చేస్తున్న పాకిస్తాన్, సరిహద్దులలో అల్లరి చేయకుండా చూడగలమని హామీ ఇవ్వగలరా?

శ్రీ నెహ్రూ:— పాకిస్తాన్ చర్యలపై మనం హామీ ఎట్లా ఇవ్వగలం? కానీ మనపైన వచ్చిపడితే, తగు చర్యలు తీసుకొంటాం. కొత్తగా ఎటువంటి పరిస్థితులు ఉత్పన్నమవుతవో చూసి, తగు చర్యలు ఆలోచించాలి. వివరాలు చెప్పలేము.

శ్రీ వాజపేయి:— భారతదేశంపై దండయాత్రకు, పాకిస్తాన్ ముహూర్తం పెట్టుకున్నదని, పంజాబు ముఖ్యమంత్రి ప్రకటించారు.

శ్రీ నెహ్రూ:—మనం చైనాతో పోరాడుతూ ఉంటే, పాకిస్తాన్ మనపైనదాడి చేయవచ్చునే అనుమానం ఎప్పుడూ ఉన్నది.

మరొక ప్రశ్నకు సమాధానంగా ప్రధాని ఇట్లా చెప్పారు:— పాకిస్తాన్ చైనాల ఒడంబడికలో ఏవో రహస్య అంశాలు ఉన్నవని కాశ్మీరు ప్రధాని ప్రకటించారు. ఆ తర్వాత, చైనా భద్రతపై పాకిస్తాన్ భద్రత కూడా ఆధారపడిఉన్నదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి కూడా ప్రకటించారు.

ఈశాన్యంలో తొలి అపజయాల దర్యాప్తు

నివేదికను ప్రచురించరు

ఢిల్లీ, ఆగస్టు 22—

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో కమ్యూనిస్టు చైనా దురాక్రమణదారులతో పోరాటంలో భారత సైన్యాల తొలి అపజయాలకు కారణాల దర్యాప్తు నివేదికను ప్రచురించేది లేదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ లోక్‌సభలో స్పష్టం చేశారు.

ఈ నివేదిక ప్రచురణ జాతీయ భద్రతకు పూర్తిగా భంగకరమని రక్షణమంత్రి అన్నారు.

దర్యాప్తును గురించి పార్లమెంటు ప్రస్తుత సమావేశం ముగిసేలోగా ఒక ప్రకటన చేయనున్నట్లు శ్రీ చవన్ తెలిపారు.

బహిరంగంగా వెల్లడి చేయదగిన సమాచారాన్నంతా ఈ ప్రకటనలో తెలియజేస్తానని హామీ ఇచ్చారు.

శ్రీ ఎ. బి. వాజపేయి ప్రభృతుల ప్రశ్నలకు జవాబిస్తూ—దర్యాప్తుదార్లు రక్షణ శాఖ మాజీమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అభిప్రాయాలను బలపరచాలని లేనిచో, వారి వివేచన్ని ఉపయోగించి పరిశీలించ వచ్చుననీ అయితే మాజీ మంత్రిని పరీక్షించే అవసరం రాకపోవచ్చునని శ్రీ చవన్ అన్నారు.

ప్రశ్న: ఈశాన్యంలో అపజయాలకు బాధ్యుడు మాజీ మంత్రియే అనీ, వారి ఉత్తర్వుల ప్రకారమే తను వ్యవహరించానని ఈశాన్యంలో సైనిక చర్యలు జరిపించిన సేనానిని నిందించారా?

శ్రీ చవన్: ఇవి అయితే గియితే అంటూ వేసే ప్రశ్నలు.

శ్రీ ఎ. డి. మణి: మాజీమంత్రి ఉత్తర్వులను గురించి లెఫ్టినెంట్ జనరల్ కౌల్ ప్రస్తావించినప్పుడు దర్యాప్తు సంఘం మాజీ మంత్రితో సంప్రదించి ఈ విషయాలను స్పష్టంగా ఎందుకు తెలుసుకోలేదు?

శ్రీచవన్ జవాబు చెప్పలేదు.

శ్రీ బి. డి. ఖోబరగాడ్: అపజయాలకు బాధ్యులను దర్యాప్తు సంఘం నిర్ణయించినదా?

శ్రీ చవన్: దర్యాప్తు పద్ధతిని గురించి అపార్థాలు చేసుకొనడం దురదృష్టకరం. ఇంత వరకూ సైనిక కార్యకలాపాలను పనూ ... భవిష్యంలో ... అవసర ...

(మిగతా 2 వ పేజీలో)

చిత్రజగత్తు!

తిరుపతి దేవస్థాన బస్సు కార్మికుల వేతనాలు

వివరణ పంపాలని దేవాదాయ కమీషనరుకు అభ్యర్థన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

తిరుపతి, ఆగస్టు 22—

తిరుపతి, తిరుమల దేవస్థాన బస్సు కార్మికులకు రాష్ట్ర రవాణా మండలి వేతనాలను అన్వయింపజేస్తూ పంపిన ఉత్తర్వుల్లో ఆదనపు బత్తెమునకు సంబంధించిన విషయాలు వివరించనందున ఇందుపై త్వరగా అనుమతి ఉత్తర్వు పంపమని దేవస్థాన ధర్మకర్తల సంఘం దేవాదాయ కమీషనర్‌కు ఒక విజ్ఞప్తి చేసింది.

1961 నవంబర్ 1 నుంచి దేవాలయ బస్సు కార్మికులకు రాష్ట్ర రవాణా మండలి నూతన వేతనాలను అన్వయింపజేస్తూ దేవస్థానధర్మకర్తల సంఘం 1962 మార్చి 1న ఒక తీర్మానంచేసింది. ఈ తీర్మానం ప్రకారం బస్సు కార్మికులకు కరువుబత్తెం, ఇతర బత్తాలు రవాణా కార్మికులకువలె యివ్వాలి. ఈ తీర్మానంపట్ల రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమీషనర్ తన సమ్మతి తెలియజేశారు.

కానీ కమీషనరు చేసిన ఉత్తర్వులు వివరంగా లేవనీ, కరువు బత్తెం, ఇతర బత్తాల విషయంలో కమీషనరు వివరంగా అనుమతి తెలియజేయలేదనీ, ఈ కారణంగా నూతన వేతనాలను బట్టి అదనంగా కార్మికులకు చెల్లించిన ధనాన్ని తిరిగి రాబట్టాలని ఆడిట్ నివేదికలో ఆక్షేపణలు తెలియజేయటం జరిగింది.

ఈ విధంగా డబ్బు తిరిగి యివ్వటానికి కార్మికులు సమ్మతించారు. ఈ కారణంగా పై వివరాలపై కూడా అనుమతి యిస్తూ త్వరగా ఉత్తర్వులు చేయాలని దేవస్థాన సంఘం దేవాదాయ కమీషనర్‌ను కోరింది.

తూర్పు రైల్వేస్టేషన్‌వద్ద వంతెన నిర్మాణం

తిరుపతిలోని తూర్పు రైల్వే స్టేషన్ నుంచి దేవస్థాన ధర్మ క్షేత్రాల మధ్య రెండు రైల

(మిగతా 2 వ పేజీలో)

భార్యాబిగామి!

ఢిల్లీ, ఆగస్టు 22—

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో జరిగే చర్చలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రసంగిస్తూ, ఆచార్య కృపలానీ భార్య (శ్రీమతి సుచేతా కృపలానీ) చాలా ఉత్తమంగా వ్యవహరిస్తున్నారనీ, ఆమెను అనుసరించటం శ్రీ కృపలానీకి మంచిదనీ సూచించగా, ఆచార్య కృపలానీ తాను భార్యా విధేయుడను కానని చెప్పుకున్నారు.

శ్రీ అలూరి ఆరోగ్యం శ్రీ ఢేబర్ పరామర్శ

హైదరాబాదు, ఆగస్టు 22—ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును, ఖాదీసంస్థ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ మొన్న కలుసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు.

శ్రీ ఢేబర్ బెంగుళూరునుంచి ఇక్కడకు రాగానే విమానాశ్రయంవద్ద రాష్ట్ర ఖాదీ సంస్థ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ ఎన్. ఆర్. వెంకటేశం, డాక్టర్ జి. ఎస్. మేల్కొటే స్వాగతం చెప్పారు.

శ్రీ ఢేబర్ ఆతర్వాత రాయచూర్ వెళ్ళారు.

బీహారులో ఆచార్య భావేకు విరాళం

పాట్నా, ఆగస్టు 22—ఆచార్య వినోబా భావే బీహారులోని సింగ్‌భూం జిల్లాలో గత వారంలో ఉన్న మూడు రోజులలో రూ 1111 డబ్బు, 2500 ఖిగాల భూమి దానం లభించినది.



హెడన్సా

మూలవ్యాధుల నుండి త్వరితగతిని నిరపాయముగ నివారణ కలిగిస్తుంది

హెడన్సాతో శుశ్రూషకు పోగొట్టు తుంటువేని రేపు—ఆవుంత మకరకాతు.

సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్టణం.

బి. ఇ. డిగ్రీ కోర్సుకు సీట్లు రావండుకు, విప్పు చెందవలసిన అవసరంలేదు. మీరు ఎ. యం. ఐ. ఇ. పరీక్ష స్థానులయి వార్తలు ఇంజనీరు అవగలరు. బి.ఎ. లేక బి. ఎస్‌సి. పరీక్ష పూర్తిగా కాన్సి, కొంతభాగంకాని ప్యాసుఅయిన వారికి శిక్షణ కాలం 2 సంవత్సరములు. ఇతరులకు కూడా తగిన కోర్సులు కలవు. కొద్దిసీట్లు మాత్రమే ఉన్నవి. ప్రాస్పెక్టసు, దరఖాస్తు పారాలకు ప్రిన్సిపాలుగారికి 1 రూపాయి పంపవలెను.

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలిక-క్షేత పాయసంతో (ఖీర్) 3—9—63 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, దొమ్ము షటిం, ఉపిరాడక పోవుట మొదలైనవి పూర్తిగా వదులుగును. జవాబులు ఇంగ్లీషులో వ్రాయుడి.

Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM, P.O. Chitrakot, U.P.

వైద్యము

మూలవ్యాధి, ఫిస్టులా (బూటి)లు

ఎంతకాలము నుండి వున్నను ప్రత్యేక చికిత్సకు సుప్రసిద్ధ వైద్యులు గడ్డం ప్రసాద్, ఆర్. ఎ. ఎం. పి.

శ్రీ మాతా ఆయుర్వేద నిలయం, ముదునూరివారివీధి, (ఈశ్వరమహల్ ప్రాంతమున) గాంధీనగరం, విజయవాడ—3.

పేరు మార్పు

ఇప్పటివరకు చిన్న జమలయ్యగా పిలువబడుచున్న నేను బొల్లిగర్ల కోటేశ్వరరావుగా పేరు మార్చుకున్నానని తెలియపరుచుచున్నాను.

బొల్లిగర్ల కోటేశ్వరరావు. ఫ్యూన్, డి.ఎస్. వర్క్స్, సదరన్ రైల్వే, విజయవాడ.

నోటిఫికేషన్

నరసారావుపేట మునిసిపాలిటి

నరసారావుపేట మునిసిపాలిటీలో దిగువ ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు నరసరావుపేట మునిసిపాలిటీ కమిషనరుకు 29—8—63 గాని అంతకు లోపుగా గాని చేరవలెను.

1. బి.ఏ., బి.ఇడి., లెక్కలు (స్త్రీలుగాని పురుషులుగాని 40 సం. లు దాటినవయస్సు). జీతం స్కేలు: రు. 130—5—155—7½—200—10—250.
2. ఎలిమెంటరీ స్కూల్సు సూపర్‌వైజరు, బి.ఏ., ఒ.ఇడి., జీతం స్కేలు: రు. 80—4—100—5—150, (సెకండరీగ్రేడ్ స్కేలు జీతంమీద మాత్రమే.)
3. మాన్యుయల్ ట్రెయినింగు ఇన్‌స్ట్రక్టరు జీతం స్కేలు.రు. 80-4-100-5-150.

ఎం. ఎస్. వరప్రసాదరావు, కమీషనరు.

పంచాయతీ సమితి, పర్చూరు

పర్చూరు పంచాయతీ సమితి ఏరియాలో పనులు చేయుటకుగాను కంట్రాక్టర్లుగా చేర దలచినవారు పర్చూరు సంచాయతీ ఫండ్సుకు రు. 25—లు చలానాకట్టి అప్లికేషన్ ఫారముతో జతపరచి పర్చూరు బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు గారికి దాఖలు చేయవలెను. అప్లికేషన్‌తోపాటు తహసిల్‌దారుగారివద్దనుండి సాల్వెన్సీ సర్టిఫికేటు జతపర్చి పంపవలెను. అప్లికేషన్ ఫారములు పర్చూరు పంచాయతీ సమితి ఆఫీసునుండి పొందవచ్చును.

(సం) టి.వి.కె. మల్లికార్జునరావు. బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు, పర్చూరు.

పాలిసీ పోయినది

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ఉమ్మలనేని వీరరాఘవయ్య 'జీవితముపై' హిందూస్థాన్ కో-ఆపరేటివ్ ఇన్సూరెన్స్ సొసైటీ కలకత్తా వారిచే జారీచేయబడిన 443024 నంబరు పాలసీ పోయినదని తెలుపబడినందున యీ తేదీ లగాయతు ఒక నెలలోగా మా కెట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేటు పాలసీ జారీచేయబడును.

బ్రాంచి మేనేజర్, విజయవాడ.

శోభకృతునామ సంవత్సరం భాద్రపద శుక్ల చవితి
1963 ఆగస్టు 23 శుక్రవారం
శుక్ల చవితి ప. 4—24 గం. వరకు
హస్త: ప. 2—32 గం. వరకు
వర్జ్యం: రా. 11 26 ల 1—10 గం. కు

ఆంధ్రపత్రిక
1963 ఆగస్టు 23, శుక్రవారం

వక్ర భాష్యాలు: వ్యక్తి దూషణలు

సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాంమనోహర్ లోహియా లోక్‌సభ సభ్యుడైతే ఆయన వాక్సమత్కృతితో, వ్యక్తి దూషణలతో పార్లమెంటు కార్యకార్యక్రమం రక్తికట్టగలదని ఆశించినవారిని శ్రీ లోహియా తన తొలి ప్రసంగంతోనే తృప్తి పరచగలిగారు.

సర్మగర్భమైన వడజాలంతో ప్రతివాదులను చిందరవందర చేయుగలడనే ఖ్యాతి గల కృపలానీ సైతం నెహ్రూ ప్రభుత్వంపై చేసిన విమర్శలో డాక్టర్ లోహియా స్థాయిని అందుకో లేకపోయారు. కాంగ్రెస్‌పై ఎంత వైముఖ్యమున్నా, ప్రభుత్వ విధానాలనెంత కఠినంగా విమర్శించినా వ్యక్తి దూషణలకు పాల్పడకుండా ఆచార్య కృపలానీ సభా మర్యాదను కాపాడారు.

కాని, సభారంజకత్వమే ప్రధానంగా పాటించిన శ్రీ లోహియా సభ్యతను కాలరాచి, విగ్రహాన్ని కోటపోయి చలోక్తులతో నెహ్రూ శీలానికి కళంకం రూపొందించడం ద్వారా శ్రోతల మెప్పు పొందడానికి మాత్రమే యత్నించారు. సుదీర్ఘమైన తన హిందీ ఉపన్యాసానంతరం పరవశత్వంతో తన్ను బినందించవచ్చిన స్వామి రామేశ్వరానంద్ నీ కౌగిలిలో డాక్టర్ రాంమనోహర్ లోహియా నేటికి నా జన్మ ధన్యమైనదని లోలోపల మురిసి ఉండవచ్చు!

వ్యక్తిగతంగా నెహ్రూను దూషించడంచేత, కత్రువులు సైతం ఆరోపించడానికి సాహసించని విరాధారమైన అనేక నిందలను ఆయనకు అంటగట్టడంచేత శ్రీ లోహియా తన వెకిలితనాన్ని బయటపెట్టుకుని దేశీయుల దృష్టిలో పరిహాసపాత్రుడైనాడే గాని వాస్తవంలో ఆయన సాధింపగల్గిన ఘన కార్యమేమీలేదు.

కాంగ్రెస్‌ను విమర్శించరాదు తప్పుకాదు. ప్రభుత్వ విధానాలను ఖండించడం దోషంకాదు. కమ్యూనిస్టు నియంతృత్వంతో తప్ప, ప్రజాస్వామిక పరిపాలనా వ్యవస్థలో ఎక్కడైనా, ఏ వ్యక్తికైనా ఉన్న హక్కే అది. కాంగ్రెస్ పరిపాలనలో లోపాలు లేవని గాని, కాంగ్రెస్ మంత్రులను గ్రుడ్డిగా సమర్థించవలసిందని గాని మేము వాదించము.

కాంగ్రెస్‌వారిలో పలువురు పదవీ వ్యామోహానికి దాసులైనారు. ప్రజాసేవకు దూరమైనారు. స్వాతంత్ర్య సమరం సాగించినప్పటి దేశభక్తి, త్యాగశక్తి నేడు వారిలో లేవు. గాంధీజీ సిద్ధాంతాలపై ఉండవలసిన పరిపూర్ణ విశ్వాసం మీదాదు వారిలో కానరాదు. పంచవర్ష ప్రణాళికలు, ప్రణాళికాబద్ధమైన బహుముఖ కార్యక్రమాలు ప్రజోత్సాహాన్ని తగినంత రగుల్కొల్పలేదు. గత పదహారు సంవత్సరాలలో అంతర్జాతీయంగా ఇండియా ఖ్యాతి కొంత పెరిగినా, చైనా విషయంలో ప్రభుత్వ మవలంబించిన రాజనీతి పూర్తిగా విఫలమయింది.

ఇవన్నీ కాదనరాని సత్యాలే. తీవ్ర విమర్శలకు గురికాదగిన దోషాలే. అయినప్పటికీ, కాంగ్రెస్ సాధించగలిగిన మహత్కార్యాలను కూడా గుర్తించినప్పుడే విమర్శలు పక్షపాత దూరం కాకుండా ఉండగలవు. ప్రాజ్ఞుల మెప్పునూ, ప్రజల ఆదరణనూ పొందగలవు.

దేశాన్ని ముక్కచెక్కలుగా చేసి బ్రిటిష్ ప్రభుత్వం ఆ వలకు తొలగినా, జాతి సమైక్యతను కాపాడింది కాంగ్రెస్. ఆసియా ఖండంలోని అనేక దేశాలు సుసిర ప్రభుత్వాలకు నోచుకోలేని పరిస్థితులలో భారత దేశాన్ని కల్లోలంనుంచీ, కమ్యూనిస్టుల బారినుంచీ, తప్పించి ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని పాదుకొల్పింది కాంగ్రెస్.

తక్కిన లోపాలెన్నిఉన్నా యివొక్కటే చాలు స్వాతంత్ర్య ప్రియులైన భారత ప్రజలు కాంగ్రెస్‌పట్ల కృతజ్ఞతను ప్రకటించడానికి. వ్యక్తి స్వాతంత్ర్యం పరిరక్షించబడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నీడనుతప్ప, అన్యథా డాక్టర్ రాంమనోహర్ లోహియా వంటి తీవ్రవాదుల వ్యక్తి దూషణలకూ, వక్రభాష్యాలకూ తావుంటుందా?

ఇంతకూ ప్రభుత్వ విధానాలను శ్రీ లోహియా ఎంత దుయ్యబట్టినా మాకు అభ్యంతరం లేదు. కాని, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూపై కులాభిమానాన్ని, బంధుపక్షపాతాన్ని అంటగట్టడమేమి, ప్రధానిగా ఆయనపై వేలకు వేలు ఖర్చు చేస్తున్నారని అక్కసు వెళ్ళగక్కడమేమి అత్యంత అనుచితమని చెప్పక తప్పదు.

లోక్‌సభ చర్చలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ వక్కాణించినట్లు ఉన్మత్తాలాపాలతో వ్యక్తి ద్వేషాన్ని వెళ్ళగొట్టుకొనిన డాక్టర్ లోహియా వంటి కువిమర్శకులు దేశంలో ఉన్నంతవరకు భారత ప్రధాని ఆత్మరక్షణ విషయంలో ఎంత ఖర్చు పెట్టవలసివచ్చినా అది దుర్వ్యయం కాజాలదు.

మున్దెన్నటి మాటో మా కక్కరలేదు. ప్రస్తుతానికి మాత్రం భారత జాతైక్యతను కాపాడగలిగినది కాంగ్రెస్ ఒక్కటే. దానికి చిహ్నం జవహర్‌లాల్ నెహ్రూ ఒక్కడే. నూరు ప్రతిపక్షాలు కలిసినా ఒక్క కాంగ్రెస్ కాలేవు. వేయిమంది లోహియాలైనా ఒక్క నెహ్రూ కారు.

బొకారో కర్మాగారానికి ప్రాథమిక చర్యలు

ప్రారంభమై సాగుతున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

ఢిల్లీ, ఆగస్టు 22—బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణంలో-విదేశీ సహాయంపై హెచ్చుగా ఆధారపడనవసరం లేని-ప్రాథమిక చర్యలను ఇంతకు ముందే తీసుకోవడం ప్రారంభించినట్లు ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న తన శాఖకు చెందిన సంప్రతింపుల సంఘ సమావేశంలో తెలియ జేసినట్లు తెలుస్తున్నది.

ఈ కర్మాగారానికేసే సహాయం విషయంలో అమెరికా ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. అమెరికా ప్రభుత్వం దీనికి అనుకూలంగానే వున్నప్పటికీ, కాంగ్రెస్ ఇంకా పరిశీలిస్తున్నది. ఆ నిర్ణయంకోసం ఎదురు చూడకుండా ఈలోగా ప్రాథమిక చర్యలు తీసుకుంటున్నారు.

భారతదేశపు ఉక్కు ఉత్పత్తిని శీఘ్రంగా పెంపొందించడానికి అమెరికా సహాయం ఎంతో సహాయకారిగా వుంటుందనీ, అయితే ఏ కారణవల్లనైనా అమెరికా సహాయం చేయకపోతే ప్రభుత్వం ఈ సంకల్పం విరమించుకోదనీ, ఎన్ని కష్టాలు ఎదురైనా కర్మాగారాన్ని నిర్మిస్తుందనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినట్లు తెలుస్తున్నది. ముందు ముందు సంభవించగల చిక్కులన్నింటినీ దృష్టిలోకి తీసుకున్న పిమ్మటనే ప్రాథమిక చర్యలు తీసుకుంటున్నట్లు కూడా వారు చెప్పారు.

ఈ కర్మాగారానికి అవసరమయ్యే భూమి పథాలు తగినంతగా వున్నాయనీ, అవి సమృద్ధిగా వుంటే అసలు కొత్త ఉక్కు కర్మాగారం స్థాపనను ప్రభుత్వం తలపెట్టేదే కాదనీ వారు చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇంకా ఇలా చెప్పారు: "కర్మాగారంకోసం, కార్మికుల నివాసాలకోసం బీహారు ప్రభుత్వంతో సంప్రతించి స్థలాన్ని సేకరించడం జరిగింది. భూమి స్వభావాన్ని పరీక్షించడం, కిరుబురూ ఇనుము గనుల అభివృద్ధి మొదలయిన పనులు జరిగాయి.

"భావనాథ్‌పూర్‌నుంచి పొత్నానుంచీ, కొత్త గనులనుంచి సున్నపురాయి సరఫరా చేస్తారు. భావనాథ్‌పూర్ నుంచి రాన్సాకు రైలు మార్గం నిర్మించడానికి నిర్ణయమయింది. ముడి పదార్థాలను, ఉత్పత్తులను రవాణాచెసే విషయం రైల్వే బోర్డుతో సంప్రతించడం జరిగింది. బొకారో కర్మాగారంపై దస్తూర్ అండ్ కంపెనీ సమర్పించిన నివేదికను హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సంఘం పరిశీలిస్తున్నది. బొకారో కర్మాగారం రెండు దశలలో 1970—71 సంవత్సరంనాటికి 40 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించగలదని నివేదిక తెలియజేసింది. అంతేకాక అమెరికా పరిశీలక బృందం వారు మూడు దశలలో సాధించగలరని సూచించిన ఉత్పత్తిని 10 సంవత్సరాలు ముందుగానే సాధించవచ్చునని ఈ నివేదిక పేర్కొన్నది. అమెరికా బృందం సూచించిన దానికంటే దస్తూర్ అండ్ కంపెనీ సూచించిన ఖర్చు అంచనా చాలా తక్కువగా వుంది.

ఇప్పుడున్న ఉక్కు కర్మాగారాలను విస్తరింపచేయడంతోపాటు, బొకారో కర్మాగారాన్ని మరొక రెండు కర్మాగారాలను చతుర్థ ప్రణాళికలో నిర్మించాలని ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సంప్రదింపుల సంఘం అంగీకరించింది.

'శైలాదిల్లా — విశాఖపట్నం ప్రాంతం గోవా, నేవా — హాస్పెట్ ప్రాంతంలోనూ రెండు ఉక్కు కర్మాగారాలను స్థాపించే అవకాశం గురించి హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ దస్తూర్ అండ్ కంపెనీ పరిశీలిస్తున్నాయి. ఈ సంవత్సరం ఆఖరుకు వారి నివేదికలు చేస్తాయని ఆశిస్తున్నాము.

"చతుర్థ ప్రణాళికాంతానికి 180 లక్షల టన్నుల ఉక్కు దిమ్మలను ఉత్పత్తిచేసే లక్ష్యంతో కృషి చేయాలని సంప్రదింపుల సంఘం నిర్ణయించింది. ఆ సంఘంతో స్థాపించదలచిన ఇనుము, ఉక్కు కర్మాగారం విషయంలో నివేదిక ఈ సంవత్సరాంతానికి చేరుతుంది. ఈ కర్మాగారం స్థల నిర్ణయంపై ప్రాథమిక నివేదిక చేసింది. దీనిపై పరిశీలిస్తున్నారు. మద్రాసు ప్రభుత్వంతో దీని విషయం సంప్రతిస్తున్నాము. దీనిపై తుది నిర్ణయం తీసుకోగానే స్థల సేకరణ జరుగుతుంది.

"చతుర్థ ప్రణాళికలో ఉక్కు కర్మాగారాలకు సుమారు 6 వేలమంది పట్టభద్రులైన ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, 11 వేలమంది శిక్షితమాద్రారులు, 45 వేలమంది ప్రత్యేక శైపుణిల కార్మికులు అవసరమని ప్రాథమిక అంచనాల వల్ల తేలింది. ఈ సమస్య పరిశీలనలో వుంది.

పరిశీలనకై ముగ్గురు అమెరికా ప్రతినిధులు

వాషింగ్టన్, ఆగస్టు 22—బొకారో కర్మాగారం గురించి సంగ్రహమైన పరిశీలన జరిపే నిమిత్తం అమెరికా ప్రతినిధుల సభ ఉపసంఘానికి చెందిన ముగ్గురు సభ్యులు (శ్రీ జాన్ ఫ్లింట్ (డెమోక్రాట్), శ్రీ సిల్వియో కాంటే రిపబ్లికన్), శ్రీ విలియం మెయిలియర్డ్ (రిపబ్లికన్) వచ్చేవారం భారతదేశానికి వెళ్తారని ఉపసంఘం నిన్న ప్రకటించింది.

ప్రతినిధుల సభలో నిన్న దీనిపై చర్చ ప్రారంభించినప్పుడు అధ్యక్షుడు కెన్నెడీ చివరి వినియోగంలో ఒక విజ్ఞప్తి చేస్తూ, విదేశ సహాయ నిధుల తగ్గింపుకోసం పట్టుపట్టవద్దని కోరారు. వారు ఇలా అన్నారు: "ఏ సహాయ కార్యక్రమాన్ని రద్దు చేయమంటూనో విమర్శకులు చెప్పిరి అభివృద్ధికి సహాయంచేసే ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలా? ఆసియా అంతటిలోకి పెద్ద స్వతంత్ర దేశమైన భారతదేశానికి సహాయం చేయడం మానుకుంటామా? కొరియా, వియత్నాం, పాకిస్తాన్, ఇరాన్, టర్కీ, గ్రీసు మొదలయిన దేశాల యుక్త రక్షణ ఒప్పందాలను రద్దు చేసుకుంటామా? ఆస్ట్రేలియాలోని మన మిత్ర దేశాలు బలహీనం కావాలని మనం కోరుకుంటామా?"

బొకారో కర్మాగారానికి వ్యతిరేకులయిన సభ్యులు మరొకసారి తమ ప్రయత్నం సాగించగలరని అనుకుంటున్నారు. భారతదేశానికి వెళ్ళనున్న ముగ్గురిలో శ్రీ కాంటే మాత్రం దీనిపట్ల కొంత ఉదారభావం చూపుతున్నారనీ, మిగిలిన ఇద్దరూ దీనిపట్ల సుముఖంగా లేనట్లు భావిస్తున్నారు.

ప్రతినిధుల సభలో ఇంతకుముందు సహాయ కార్యక్రమానికి సవరణ ప్రతిపాదించిన విభాగంలో శ్రీ బ్రూమ్‌ఫీల్డ్ మరొక ప్రయత్నం చేయగలరని తెలుస్తున్నది. "భారతదేశానికి ఈ ఉక్కు కర్మాగారం వుండటం నాకు అభ్యంతరం లేదుకానీ సహాయానికి అంగీకరించే ముందు అన్ని అంశాలనూ పూర్తిగా పరిశీలించాలని మాత్రం కోరుతున్నది" అని ఆయన చెప్పారు.

న్యాటా....... ఆగస్టు 21—లడాఖ్ మొహాతంలో సైనిక ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి దేశమంతటా అమలులో ఉంచిన అత్యవసర పరిస్థితిని నిరవధికంగా పొడిగిస్తూ న్యాయపాలనా సైనిక ప్రభుత్వం నిన్న ఒక ప్రకటన చేసింది.

బస్సు కార్మికుల వేతనాలు

(1 వ పేజీ తరువాయి)

పూర్తి లాభసాటియైన ఆదరం లేకుండా ఒక దీనమైన పంతెన (అండర్ బ్రిడ్జి) నిర్మాణం జరిగితే పై యాత్రికులకు చాల సౌకర్యంగా ఉంటుందని ఇటీవల కొన్ని ప్రతిపాదనలు చర్చకు వచ్చినవి.

ఈ విషయమై రైల్వే అధికారులతో ప్రస్తావించగా, వారు పథకాన్నిగురించి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించినట్లు దేవస్థాన కార్యనిర్వహణ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావు తెలియజేశారు.

ఈ పథకాన్ని భక్తులు బృందాల వల్ల ప్రతీకు ప్రణాళికలో చేర్చడానికి వీలులేదనీ, దేవస్థాన సంఘం వల్ల దబ్బుపుంటే, ఈ కార్యానికి పూనుకోవటంలో ఏలాటి ఆక్షేపణలేదనీ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం పంపింది. ఈ పనుల మొత్తం నిర్మాణం ఖర్చు దాదాపుగా రు. 10 లక్షలు ఖర్చు కాగలదని అంచనా.

రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బు లేదంటే కాను రు. 10 లక్షలు ఋణం ఇస్తామనీ. ఈ ధనాన్ని తిరిగి 4 వ ప్రణాళికా కాలంలో తీర్చ ఉండాలని దేవస్థాన సంఘం వారు రాష్ట్ర ప్రభుత్వానికి కోరవలసిందిగా శ్రీ అన్నారావు ఒక సూచన చేశారు.

ఈ సూచన దేవస్థాన సంఘం వారు ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి రు. 10 లక్షలు ఋణం యివ్వటానికి తమ సమ్మతి తెలియజేశారు.

ప్రయోగశాలలకు ధన మంజూరు

తిరుపతి దేవస్థాన ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా కళాశాల స్థాపన రసాయన ప్రయోగశాలకు రు. 16 వేలు, వృక్ష శాస్త్ర ప్రయోగశాలకు రు. 20 వేలు ధనం మంజూరు చేస్తూ దేవస్థాన సంఘం వారు తీర్మానించారు. సోమాదయం పంతెన నిర్మాణానికి రు. 100890 మంజూరు చేశారు.

తిరుచానూరు స్వామి పుష్కరిణి అభివృద్ధికి రు. 22 వేలు మంజూరు చేశారు.

శ్రీవిల్లిపుత్తూరు ఆలయ మహాసంప్రోక్షణ

శ్రీవిల్లి పుత్తూరులోని శ్రీ ఆండాళ్ ఆలయ మహాసంప్రోక్షణకు దేవాలయ నిధులను మంజూరు చేసే విషయమై దేవాదాయ కమీషనరు తమ ఆక్షేపణ తెలియజేశారు.

రాష్ట్రం వెలుపల వుండే సంస్థలకు దేవాలయ నిధులను వినియోగించరాదన్న రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ఫలితంగా దేవస్థాన సంఘం ఇటువంటి నిర్ణయాలు చేయరాదని వారన్నారు.

ఈ ఆదాయ ఉద్యమానికి దేవస్థాన సంఘం వారు రు. 2500 మంజూరు చేసిన విషయం పితృకులకు విధితమే.

తిరుమలలోని ప్రతిబద్ధపు సవిదాత సంఖ్యను 120 నుంచి 150 కి పెంచాలని దేవస్థానం తీర్మానించింది.

ఈశాన్యంలో తొలి అపజయాలు

(1 వ పేజీ తరువాయి)

దర్యాప్తు లక్ష్యం. ప్రధాని శ్రీ నెహ్రూ ఈ విషయాన్ని ఒకసారి స్పష్టీకరించారు.

ప్రశ్న: లెఫ్టినెంట్ జనరల్ కౌల్‌కు ముఖ్యమైన కొత్త పదవి వివయినా ఇచ్చారా?

శ్రీ చవన్: వారు ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం సంపాదించుకున్నారు. ప్రభుత్వానికి సంబంధం లేదు.

శ్రీ రత్నస్వామి: ప్రభుత్వం పునరాలోచన జరిపి, దర్యాప్తు నివేదికను ప్రచురించి, అపజయాలపై ప్రజలలో దురభిప్రాయాలను తొలగించదగ్గునుగా?

సభాపతి డా. జకీర్‌హుసేన్: ఈ భద్రతకు భంగకరమైన విషయాలు వదలివేస్తూ, రక్షణ మంత్రి ఒక ప్రకటన చేస్తున్నారుగా.

రక్షణశాఖ మాజీ మంత్రి జారీ చేసిన ఉత్తర్వులు, సందేశాల ప్రతులనన్నిటినీ దర్యాప్తు సంఘానికి అందజేసినట్లు శ్రీ బి. కె. పి. సిన్హాకు శ్రీ చవన్ తెలిపారు.

నెహ్రూ ఉపన్యాసాలు

(1 వ పేజీ తరువాయి)

వారే రక్షణమంత్రి (శ్రీ మీనన్) తప్పు చేశారన్నారు. (కాంగ్రెసు సభ్యులు—లేదు, లేదు) అందువలన వారు క్షమార్పణ చెప్పుకోవాలి.

ఉపసభాపతి: వారు తప్పు చేశారు అన్న మాటను శ్రీ ఆంతోనీ ఉపసంహరించుకోవాలి.

మరొక దశలో శ్రీ మీనన్‌ను "దేశద్రోహి" అన్నారు శ్రీ కృపలానీ. ఇది అనే చిత్యం అని శ్రీ మహావీర్ త్యాగి నిరసన చెప్పారు. ఆ మాటను ఉపసంహరించుకోవాలన్నారు.

శ్రీ కృపలానీ తరువాత లేచి, శ్రీ మీనన్ ఉపన్యాసానికి అంతరాయం కల్పిస్తుండగా, శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:—ఇట్లా అంతరాయాలు కల్పించటం ఉచితంగా లేదు. శ్రీ కృపలానీ ప్రసంగాలనుంచి శ్రీ మీనన్ ఉదహరించటంలో తప్పులేదు. శ్రీ కృపలానీకోసం తప్ప, దానికి ఎవ్వరూ బాధ్యులు కారు.

కార్మికులు శ్రీ నెహ్రూ ప్రభుత్వం రాక పూర్వమే ఉద్యోగాలలో ఉన్నారనీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జాగుపడినవారు 'డా. లోహియా జాతి' వారేననీ శ్రీ అన్వర్ హుస్సేన్ అన్నారు. డా. లోహియా, తనకు పూర్వాడలు బంధువులు కారన్నారు.

శ్రీ ఎం. ఎస్. ఆనే, 15 ఏళ్ళుగా ప్రభుత్వంపై తాని అవిశ్వాస తీర్మానం నేడు ఎందువలన వచ్చినదో, కాంగ్రెసువారు ఆత్మ పరీక్ష చేసుకోవాలని హితవు చెప్పారు. బ్రిటన్‌లో రెండవ యుద్ధ కాలంలో సంయుక్త యుద్ధ మండలిని ఏర్పాటు చేసినట్లు మనదేశంలో కూడా ఏర్పాటు చేయాలన్నారు.

కూహ్సా, ఆగస్టు 22—పరస్పర దౌత్య సంబంధాలు ఏర్పరచుకొని ఎంబసీలు రాయబారులను నియమించుకునేందుకు సోవియట్ రష్యా, జోర్డాన్ ప్రభుత్వాలు అంగీకరించుకొన్నట్లు నిన్న టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ప్రణాళికలు-పన్నులు-ప్రభుత్వ పరిశ్రమలు

శ్రీ మొరార్జీదేశాయ్ సమర్థన: కమ్యూనిస్టుల ఎత్తుపై వివరణ

ఢిల్లీ, ఆగస్టు 22—ప్రణాళికల విషయంలో భారతదేశం ప్రజాస్వామిక ప్రపంచానికి గొప్ప సహాయం చేసిందని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చలో శ్రీ దేశాయ్ సోక్యం కలిగించుకొని మాట్లాడుతూ, ప్రభుత్వ ఆర్థిక విధానాలపై ప్రతిపక్షం విమర్శలకు సమాధానం చెప్పి ప్రణాళికల అవులను వివరించారు.

శ్రీ దేశాయ్ ఇలా ప్రసంగించారు:

ప్రజాస్వామ్యంలో ప్రణాళికలకు పునాదిని కమ్యూనిస్టు నియంతృత్వ ప్రభుత్వం లేని ఫాసిస్టు నియంతృత్వ ప్రభుత్వం మాత్రమే ప్రణాళికలను అసలు అనుసరించేవాడం ఒకటి ఉన్నది. భారతదేశం కమ్యూనిజం పద్ధతులన్నట్లు ఒకప్పుడు ప్రజాస్వామిక దేశాలు కూడా అనుమానించినవి. కాని ఉచ్ఛల భారతదేశ ప్రణాళికలు వాస్తవికమైన ప్రజాస్వామిక ప్రణాళికలని ఆదేశాలు గ్రహించినవి. భారత పంచవర్ష ప్రణాళికలు జయప్రదమై ప్రజాస్వామిక దేశాలు కూడా ప్రణాళికలను గుర్తించి అనుసరిస్తున్నవి. ఆ విధంగా ప్రణాళికలు భారతదేశానికేగాక ఇతర ప్రజాస్వామిక దేశాలు కూడా లాభం చేసినవి. ఈ దేశానికేగాక ప్రజాస్వామిక ప్రపంచానికి కూడా మనం చేసిన సహాయం అది.

భారతదేశ ప్రణాళికలు లోపభూయిష్ఠమైనా ఉన్నవని, వాటివల్ల అధిక ధరల పెరుగుదలతో ప్రజలకు పొందినవి అనార్య కృపలాని అన్నారు. మానవులు బాధ్యులైన ఏ పథకంలో అయినా లోపాలు లోపిస్తుంటాయి. ఏ ప్రాణన పథకం కూడా సానుకూలంగా దోహదం చేయనట్లు చెప్పుకోలేదు. కొన్ని పంథాలలో భారతదేశం బహుకొద్ది కాలంతో ప్రణాళిక తయారుచేయవలసి ఉంటుంది. దేశంలో వారిసంతమంది ఆర్థిక శాస్త్రవేత్తలు సాంకేతిక శాస్త్రజ్ఞులు లేరు. అయినప్పటికీ ప్రణాళిక విషయంలో చక్కటి కృషి జరిగింది. నిష్పక్షపాతులైన విదేశీ పరిశీలకులు ఆ కృషిని హర్షించారు. ప్రభుత్వం అనేక పత్రికలు వేస్తున్నది. వీటి ద్వారా విషయాలు గ్రహిస్తున్నది. భారతదేశంలో ప్రణాళికలను విశ్వసించని వారు కూడా నేడు దేశాభ్యుదయానికి అవి ఎంత అవసరమైనదీ గ్రహించారు. కాంగ్రెస్ ప్రణాళికలు చేసిన సహాయంలో అది కొంత. అందుకు మనం సంతృప్తి చెందాలి. (కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాలు)

ఆటుపోట్లకు కారణం

కొన్ని ప్రాజక్టుల నిర్మాణంలో జరుగుతున్న ఆలస్యాలు ప్రభుత్వం చేయదగ్గవి కావు. దేశంలో సాధన సంపత్తి తక్కువ. కావలసినంతమంది సాంకేతిక శాస్త్రజ్ఞులు లభించడం లేదు. అందువల్ల కొంత ఆలస్యం అనివార్యమైనది. అంతేగాక యంత్రసామగ్రికోసం భారతదేశం ఎక్కువగా విదేశాలపై ఆధారపడవలసి ఉన్నది. శాశ్వతంగా విదేశాలపై ఆధారపడి ఉండవలెనని భారతదేశం కోరడం లేదు. అందువల్లనే దేశంలో యంత్ర నిర్మాణ పరిశ్రమ, ఉక్కు పరిశ్రమ మొదలగు భారీ పరిశ్రమలు కొన్ని ప్రారంభించడం జరిగింది. వాని ఇందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. పారిశ్రామికాభివృద్ధికి ఉక్కు పునాది అని శ్రీ మసానీ తెలుసుకోవాలి. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో శ్రీ మసానీకి విశ్వాసం ఉన్నందుకు సంతోషిస్తున్నాను.

ప్రభుత్వ రంగంలోని 3 ఉక్కు కర్మాగారాలు లాభాలు ఆర్జించలేదని విమర్శించారు. ప్రైవేటు రంగంలోని రెండు ముఖ్య ఉక్కు కర్మాగారాలు 20 సంవత్సరాలలో 3 శాతం, 8 సంవత్సరాలలో 3 శాతం వస్తున్న మాత్రమే లాభాలు ప్రకటించినవి. ప్రభుత్వ ఉక్కు కర్మాగారాలు పూర్తిగా ఉత్పత్తి ప్రారంభంకాగా పూర్వమే లాభాలు ప్రకటించాలని కొందరు కోరుతున్నారు. ఉక్కు మిల్లుల ప్రారంభదశలో లాభాలు లేనకరిగా తక్కువ.

గత్యంతరంలేదు

ఈ ఏడాదిన పన్నులు విధించినమాట నిజం. దేశానికి రక్షణ అవసరమైనందువల్ల ఆర్థికపు అభివృద్ధికి కూడా అది అవసరం. ఈ ఏనాటి బడ్జెట్‌ను తయారుచేయడంలో పేద ప్రజలు వినియోగించే వస్తువుల మీద పన్ను పడకుండా జాగ్రత్త తీసుకున్నాము.

రక్షణకోసం ఈ ఏనాటి బడ్జెట్‌లో రు. 867 కోట్లు కేటాయించడం జరిగింది. అన్ని మిత్రదేశాల నుండి సహాయాన్ని భారతదేశం పొందుతుంటుంది.

ఈ సభలో కమ్యూనిస్టులు మినహా ఇతర సభ్యుల మధ్య విభేదాలు తగని విషయాలు కొన్ని ఉన్నవి. వారు చైనా దాడిని ఇప్పటికీ మరొక భావంతో చూస్తున్నారు. దేశరక్షణ—అభివృద్ధికి సాధన సంపత్తిని సమీకరించాలని ప్రభుత్వం కోరుతుండగా, ఎక్కువ కరువుభత్యం ఇవ్వవలసిందని కమ్యూనిస్టులు కార్మికులను రెచ్చగొట్టుతున్నారు. ఎక్కువ కరువుభత్యం ఇస్తే ఏం పరిస్థితి కలుగుతుందో అవుతుంది. విదేశీ ప్రమాదం లాంటి చిక్కులను దేశం ఎదుర్కొంటున్న సమయంలో కష్టాలను భరించాలి. పాలిటీ మనం ఆలోచించాలి. ప్రజలు కష్టాలను ఎదుర్కొని త్యాగాలు చేయవలసిందిగా మనం కోరవలసి ఉన్నది. మరొకవిధంగా చెప్పాలంటే, దేశం ముందు మనం ఏదో మంచి చూపించవలసినవారం కాదు.

వివరీతంగా పన్నులు విధించకపోతే, రక్షణ అభివృద్ధి ఖర్చులు భరించే నిమిత్తం లోటు ఆర్థిక విధానం అనుసరించవలసి ఉంటుంది. దానివల్ల ద్రవ్యోల్బణం ధరల పెరుగుదల ఏర్పడుతుంది. కొన్ని ప్రతిపక్షాలు కోరుతున్నట్లు వైనాకు సంబంధించిన పని విధానాల విషయంలో ప్రభుత్వం అవలంబించవలసిన నిర్ణయాలు కఠినంగా ఉన్నవి. అభివృద్ధి కూడా అవసరమే.

జాతీయీకరణకు అడ్డంకులు

బ్యాంకులు సాధారణ ధీమా వ్యాపారం గనులతో—దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయడం ద్వారా రక్షణ—అభివృద్ధికి అవసరమైన ధనాన్ని ఖర్చులనుభరించవచ్చునని కమ్యూనిస్టులు వాదిస్తున్నారు. అది నిజం కాదు. దేశ ఆర్థిక వ్యవస్థలో జాతీయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

కిందటి ఏడాదిలో బ్యాంకులు రు. 6500 లక్షలు లాభం ఆర్జించినవి. బ్యాంకులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే రు. 100 కోట్లు పరిహారం చెల్లించవలసి ఉంటుంది. అనగా మరో 16 సంవత్సరాలకు బ్యాంకులవల్ల ప్రభుత్వానికి నిధులు లభించవు.

ఇతర పరిశ్రమలను జాతీయం చేస్తున్నట్టి పరిహారం చెల్లించాలి. ఆ విధంగా జాతీయం చేయడం వల్ల సంపత్తిని వృధాచేయడమే. ప్రభుత్వం కొత్త పరిశ్రమలు స్థాపించి ఉద్యోగాలు, దేశశిల్పాభివృద్ధి చెందుతాయి.

ధరల పెరుగుదల ప్రభుత్వానికి చాల ఆందోళన కలిగించింది. కాని ఏలా పరిష్కరించాలో కొన్ని బుజువులున్నాయి పరిమితి.

ఇప్పుడు కనీసపు కంట్రోళ్ళు మాత్రమే ఉన్నవి.

సువర్ణ నియంత్రణ ఉత్తర్వు సందర్భంగా అన్ని రాష్ట్రాలలో కలిసి మొత్తం 17 మంది ఆత్మహత్య చేసుకున్నారు. సువర్ణ నియంత్రణ ఉత్తర్వుకాక అనేక కారణాలు ఉన్నవి.

ఈ ఉత్తర్వుకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళన సందర్భంగా కలకత్తాలో 5 వేల మందిని మాత్రం అరెస్టు చేశారు. తర్వాత విడుదల చేశారు.

నిరంతర పొదుపుపథకానికి వ్యతిరేకంగా ఎంత చెప్పినా అది అవసరం.

ప్రధానమంత్రి రక్షణకు ఖర్చు

ప్రధాన మంత్రి రక్షణకోసం చేసే ఖర్చు సమర్థనీయం. డాక్టర్ లోహియాలాంటివక్తలు వారు చేసే పనులను చేయవలసిందని ప్రచారం చేస్తుండగా ప్రధాన మంత్రికి రక్షణ ఏర్పాటు లేకపోవడం ఎలా సాధ్యం? ఈ దేశంలో ఉన్మాదులు ఉండేందుకు వీలున్నది. జాతి పితను ఒక హంతకుడి మూలంగా మనం కోల్పోయాం.

ఈ దశలో ఒక సోషలిస్టు సభ్యుడు అడ్డు తగిలారు. కాంగ్రెస్ సభ్యులు అతనిపై కేకలు వేయగా కాంగ్రెస్ ప్రతిపక్షాల మధ్య కేకలతో గలభా జరిగింది. కొందరు 'నోరుమూసుకొని కూర్చోండి' అని కేకలు పెట్టారు.

కమ్యూనిస్టుల ఎత్తు

శ్రీ దేశాయ్ ప్రసంగం కొనసాగిస్తూ పూర్తిగా విజృంభించేందుకు కాంగ్రెస్‌ను చీలదీసి దానిని ధ్వంసం చేయడం కమ్యూనిస్టుల ఎత్తు అని చెప్పారు. కాంగ్రెస్ ఒక్కటే వారికిఅడ్డు. నేను కూడా వారి దోవలో అడ్డుగా ఉన్నాను. మంత్రివర్గం నుండి దేశం నుండి వీలయితే ప్రపంచం నుండి నేను నిష్క్రమించాలని వారు చూస్తున్నారు. కమ్యూనిస్టులు: కాదు, కాదు. శ్రీ ఆనందన్ నంబియార్: మంత్రివర్గం నుండి మీరు నిష్క్రమిస్తే మేము (కమ్యూనిస్టులు) సంతృప్తి చెందుతాము.

శ్రీ దేశాయ్: కాంగ్రెస్ సోషలిజంలో నాకు విశ్వాసంలేనీ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రి నిర్ణయించే విధానాలను నేను నెరవేర్చడంలేదనీ కమ్యూనిస్టులు ఆక్షేపిస్తున్నారు. కాంగ్రెస్ కార్యక్రమంలో ఒక్క అంశంలో అయినా నాకు విశ్వాసంలేకపోతే నేను నిముషం కూడా ఇక్కడ ఉండనని వారు తెలుసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ నుండి కూడా వైదొలగుతాను. ప్రధాన మంత్రి పూర్తి ఆమోదంలేకుండా నేను ఏ పని చేయలేదు. అందువల్ల కమ్యూనిస్టులు ప్రధాన మంత్రికి అన్యాయం చేస్తున్నారు.

ప్రధాన మంత్రిపై డాక్టర్ లోహియా చేసిన వ్యక్తిగత విమర్శలకు శ్రీ దేశాయ్ విచారం ప్రకటిస్తూ, అనేక ఏండ్లుగా సోషలిస్టు నాయకుడు ఆదేశంగా చేస్తున్నందువల్ల వాటిని ఎక్కువగా పట్టించుకోవలసిన పనిలేదని అన్నారు.

ప్రధాన మంత్రిపై ఆశ్రిత పక్షపాతం ఆరోపణను ఖండిస్తూ, జనరల్ కౌల్, శ్రీ ఆర్. కె. నెహ్రూ, శ్రీ బి. కె. నెహ్రూ శ్రీ టి. యన్. కౌల్ లాంటి వారు శ్రీ నెహ్రూ ప్రధాని కాకముందే ఉద్యోగాలలో ఉన్నారని వివరించారు. ప్రధాన మంత్రికి లేదా మంరొక మంత్రికి బంధువు కావడం నేరం కాదని చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధీపై డాక్టర్ లోహియా విమర్శలను శ్రీ దేశాయ్ సభవారి దృష్టికి తీసుకొనిరాగా, కాంగ్రెస్ సభ్యులు 'సిగ్గు—సిగ్గు' అని కేకలు వేశారు.

కాంగ్రెస్ నుండి చీలిపోయినప్పటినుండి ఆచార్య కృపలానీ 'మామట్ల చిరాకు'గా ఉన్నారని, ఆయనకన్నా ఆయన భార్య వాస్తవంగా మంచి వ్యక్తి అని ఆర్థిక మంత్రిచెప్పగా సభ్యులు నవ్వారు.

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం తెచ్చేందుకు ప్రతిపక్షాలకు గల హక్కును తను ఆక్షేపించడం లేదని, కాని నేటి అవిశ్వాస తీర్మానం విషయంలో కొన్ని వింత సంగతులు కలవని అన్నారు.

ప్రతిపక్షాలు సంఘటితమై సమైక్యంగా ఉంటే సంతోషిస్తామని, ప్రజాస్వామ్యానికి అలాంటి ఐక్యత మేలు అని శ్రీ దేశాయ్ చెప్పారు. గట్టి ప్రతిపక్షం ఉంటే ప్రభుత్వం న్యాయాన్ని గుర్తించే వీలుగలుగుతుందని, సక్రమమార్గంలో ఉంచుతుందని చెప్పారు. తాత్కాలికమైన ఈ సమైక్యతను కూడా తను హర్షిస్తున్నట్లుకూడా చెప్పారు.

యోగాక్షేమ వీణ

"శ్రీ గణాధిపతయే నమః" అనడం అనలు అన్ని ఆరంభాలకూ సూచక మయిపోయింది.

వినాయకుని భావనే విచిత్రమైనది.

అన్నిటికి ఒక అధిష్ఠాన దేవతను భావించుకునే మనవారు విఘ్నాలకూ ఒక రాజును విర్దేశించుకొనడంలో అంత వింతలేదు.

కానీ ఆయన రూపంలో గజాననమూ, అందులో ఏకదంతమూ, తోరపుబొజ్జా ఇత్యాదులు విషయం కొంత విచిత్రమైనదే.

పైగా అంత దేవరకు ఆ ఎలుక మూషిక వాహనమేమిటో మరి!

ప్రాచీనేతిహాసాలలో అన్ని దేశాల వాటిలోనూ ఇలాంటి చిత్ర విచిత్రాలు ఉంటూనే ఉన్నవి.

వానికి సంబంధించిన కథలూ, గాథలూ కావలసినన్ని కానవస్తూనే ఉన్నవి.

సంపద కొక దేవత, చదువు సంధ్యల కొక దేవతా భావించుకోవడంకన్నా, విఘ్నాల కొక దేవత నెన్నుకొనడంలో కొంత విశేష దృష్టి కనబడుతుంది.

ప్రతి పనికీ తొలుత కృత్యాద్యవస్థ లేకాక మధ్యే మధ్యే అనేకంగా ఆటంకాలు వస్తూండడం సహజం.

అలాంటివి కాకుండా చేసుకునేందుకు గణపతిపూజ అన్నిటికి ఆరంభంలో అలవాటుగా మారింది.

* * * *

సరే ఆ వినాయకుడు శివపార్వతి సంతానంగా పరిణమించడం. ఆయనకు గజ శిరస్సు నికొక సంఘటన ఏర్పడడం—ఇత్యాదులు క్రమంగా విరిసి విప్పారినవి.

ఏమయితేనేం, ఆ రూపం, ఆ గుణం ఇత్యాదుల వ్యాఖ్యానం ఒకటి, ఎలుకకొని తున తెల్పెన్ని కథల్ని పద్యాలో వేశినవి.

"తొండము నేకదంతమును తోరపు బొజ్జయు"—అంటూ పోయిన గణాధిప ప్రార్థన మొక్కెడవ్ అన్న వా రున్నారు.

"అంకముజేరి శైల తనయాస్తన దుగ్ధము లానువేళ, బాల్యాంక వివేష్టితుండమున, నవ్వలిచన్ గబళింపపోయి, ఆ వంక కుచంబు గాన కహివల్లభహారముగాంచి, వేమ్మృణాళాంకురశంకనంటెడు గజాస్యుని గొల్తు సభీష్టసిద్ధికిన్" అంటూ అమోఘ కల్పనా ప్రపంచంలో ప్రవేశించినవారే ఉన్నారు.

ఏనుగు తొండం ఒక్క లిప్త కాలమైనా నిశ్చలంగా ఉండదు.

పైగా దానికి తామరతూడు అంటే మహా ఇష్టం.

ఈ స్వాభావిక ధర్మాల వ్యాఖ్యయిలుంచి, అర్ధనారీశ్వర రూపకల్పననుమాశ్రయించి ఎంత ముచ్చటయిన ఒకానొక సంఘటనో కవి ఊహించుకొన్నాడు.

* * * *

ఇలా ఏ కొందరు కవులనో, కళాకారులనో కవ్వించడమేకాక, ఈ గణపతి భావన అనాదిగా మామూలు మనుష్యులనూ మురిపించ గల్గుతూనే ఉన్నది.

వినాయకుడు వ్యాసునకు లేఖకు డన్నది, ఆయన ఆధిష్ఠాన దైవంగాగల అనేక మంత్రాలను అనుష్ఠించుట అనేకులు సిద్ధులైనారన్నదీ—ఇలాంటి విషయాలు అందరూ పట్టించుకునేవి కావు.

కాని వినాయక చవితి రాగానే పాలవెల్లికా శిల్పం, పంచపత్రాలూ, పత్రిరుగాయలూ, జిల్లేడు పూలదండలూ, వెలగకాయలూ, నేరేడు కాయలూ వగైరా సంభారాన్ని సేకరించుకొనడం అందరకూ తెలుసు.

వాటితో పూజా పునస్కారాలు ముగించడంతోపాటు గుంజిళ్ళు తియ్యడం, ఉండ్రాళ్ళు నివేదన చెయ్యడం వగైరాలూ అందరకూ తెలుసు.

అందులో కొందరు సత్రాజిత్తు కథనూ, కృష్ణ జాంబవంతుల యుద్ధాన్నీ, జాంబవతీ, సత్రాజితీ పరిణయాలనూ కథగా వినవచ్చు.

అనాటి చంద్ర దర్శనం అపవాదాలకు మూలమన్న నమ్మకమూ అందరూ ఎరిగినదే కావచ్చు.

తన్నివారణార్థం ఆ పూజాక్షతలను తలపై చల్లుకొని, చంద్ర దర్శన దోషపరిహారం చేసుకొని తృప్తిచెందడమూ అలవాటైన ఆచారమే.

* * * *

ఏటిన్నిటినీ ఎందరు వివరంగా ఎరుగుదురూ, ఎందరు వీనిని పరిశీలించారూ, ఎందరు వీనిని అలా నమ్ముతున్నారూ—ఇందులో మత మెన్నిపాళ్ళు, అనాది సంప్రదాయసిద్ధ సంస్కృతి ప్రభావ మెన్నిపాళ్ళూ—ఇవన్నీ అంత సులువుగా లెక్క కట్ట వీలుకానివి.

అనేమైనా జనంలో ఇందుకు చెందిన భావాలెన్నో జీర్ణించిపోయి, వారి సంస్కృతిలో భాగమైపోయి, వారి నమ్మకాలలో అంతర్లీనమైపోయి, వారికిదంతా మతంగా కాక సంప్రదాయ సిద్ధ భావనముదాయంగా, అప్రయత్నసిద్ధ విశ్వాసంగా మారిపోయిందనడంలో సందేహం లేదు.

ఈ పండుగలూ, పబ్బాలూ మత ప్రక్రియలుగాకాక, సాంఘికాచారాలుగా పరిణమించునంతటి ప్రాచీనమైనవి.

కనుకనే ఇవిలా విలక్షణానికి నిలబడగలుగుతున్నవేమో.

* * * *

సరి అంతగా అలవడిపోయిన పండుగ వచ్చినా ఈనాడు మునుపటివలె ముకుళంటిగా వానిలో కూరుకొనిపోదే పరిస్థితులు మాత్రం నానాటికి దూరమైపోతున్నవి.

ఏవిధంగానైతేనేం కాసేపు అన్నిటినీ మరచి ఆదో ప్రపంచంలోకి వెళ్ళి, ఆనందంగా, హాయిగా, విహరించేందుకు విశ్రమించేందుకైనా ఇవి పనికివచ్చేవి.

కానీ రానురానూ మనుగడలోని చిక్కులు ఎక్కువవుతుండగా, దినదినం సమస్యలే మరీ ఉత్పన్నమవుతుండగా, అడుగడుగునా విఘ్నాలే ఎదురవుతుండగా జనం వీటో కాస్తానికని వీటో చేయడం తప్పితే ఇవి నిజంగా హాయిలో ఉత్సాహంతో జాలను కల్పించలేకపోతున్నవి.

ఆదేనకయ్య అయినా ఏది కోవాల చూపగలిగితే బాగుండును!

—విశ్వం

మద్రాసు శ్రీ రామకృష్ణమఠంలో బాలల గ్రంథాలయాన్ని అలంకరించిన ఒక చిత్రం

క్యూబాపై దాడికి విఫలయత్నం

ప్రవాససైన్యాలను ప్రభుత్వ సైనికులు తరిమివేశారట

హవానా, ఆగస్టు 21— ప్రవాస క్యూబన్ సైనికదళం ఒకటి సోమవారంనాడు మెషిన్ గన్‌లు బాజూకా (తుపాకు)లతో సన్నద్ధులై క్యూబా ఉత్తర తీరాన ఇంటికి 125 మైళ్ళ దూరంలోఉన్న శాంటాటాసియా వద్ద ద్వీపంలో ప్రవేశించి ఒక గంధకం కర్మాగారంపై దాడి చేయ వారంభించగా క్యూబన్ సైన్యాలు వారి నెదిరించి, తీరాన నిలిపి ఉంచుకొన్న వారి వాకప్పైకి తిరిగి విన్నవకారులు పారిపోయే టట్లు తరిమివేశాయనీ, ఉభయుల్లో ప్రాణ నష్టంలేమీ లేదని ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

గంధక కర్మాగారంలోని నూనె నిల్వ కొంత లకుమాత్రం మెషిన్‌గన్ కాల్పులవల్ల కొన్ని చిల్లులు పడ్డాయనీ, బాజూకాలతో జరిపిన కాల్పులు అసలు లక్ష్యాలకే తగులలేదనీ ప్రభుత్వం వివరించింది.

"ఈ దొంగదాడు పిరికిపందదాడులకు అమెరికా ప్రభుత్వమే బాధ్యురాలని మేము ఆరోపిస్తున్నాము. అమెరికా అవలంబిస్తున్న ఈ విధానంలో ప్రపంచ శాంతికి ఎట్టి ప్రమాదం కలదో చూడవలసిందిగా ప్రపంచ ప్రజలందరి దృష్టికి తెస్తున్నాము" అని క్యూబా ప్రభుత్వం ప్రకటించింది.

గత మూడు రోజుల్లో క్యూబాపై ఇలా జరిగిన దొంగదాడులలో ఇది మూడవ దనీ, కరిబ్బియన్ సముద్ర ప్రాంతంలో గత సంవత్సరం అమెరికా సృష్టించిన విషమ పరిస్థితుల నివారణకు, క్యూబా ప్రతిపాదించిన పంచసూత్ర ఒడంబడికకు అమెరికా అంగీకరించటం అత్యవసరమని తోస్తుందని ప్రభుత్వం తెలిపింది. క్యూబా చెసిన ప్రతిపాదనలలో అమెరికా గ్వాంటనామో నావికా స్థావరాన్ని వదలుకొని, క్యూబాపై దాడిచేయబోమని సక్రమమైన హామీలు ఇయ్యాలని కోరారు.

ఆదోనిలో శిశువిహార్

ఆదోని, ఆగస్టు 22—జిల్లా కలెక్టరు భార్య శ్రీమతి శారదా గోపాల్ శిశువిహార్ (నర్సరీ స్కూలు)కు ప్రారంభోత్సవం చేసినారు. శ్రీమతి ఆర్. సుబ్బయ్య అధ్యక్షత వహించినారు. శ్రీమతులు సరస్వతి, వి. ఎస్. సావిత్రి మాట్లాడినారు.

ఈ శిశువుల పాఠశాలను నడుపుతున్న మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎం. ఎం. వాసూబాయి వందన సమర్పణ చేశారు. ఈ పాఠశాలకు శ్రీమతి విశాలాక్షమ్మగారు ఉపాధ్యాయిని. (ఆ.ని.)

భారత్‌కు రష్యా సహాయంపై పాక్ పత్రికల విమర్శ

'శాంతి సహజీవన విధానాన్ని' వదలుకొని ఆసియాలో రష్యాయుద్ధాన్ని ప్రేరేపిస్తున్నదట

కరాచీ, ఆగస్టు 22—చైనా తిరిగి భారత దేశంపై దాడిచేయగలదన్న మిషతో భారత సరిహద్దు రక్షణకు రష్యా ఆయుధ సహాయం చేయనున్నట్లు తెలిసిన వార్తలపై పాకిస్తాన్ పత్రికలు రష్యాను తీవ్రంగా విమర్శించాయి.

ఇన్నాళ్ళూ భారతదేశ స్వకీయ రక్షణకు ఇంగ్లండు, అమెరికాలు సహాయం చేయ వీల్లేదంటున్నందుకు, పాక్ ప్రచారశాఖ ఇంగ్లండు అమెరికాలను తీవ్రంగా విమర్శిస్తూ పెద్ద ఉద్యమం నడుపుతూ వచ్చాయి. ఇప్పుడు ఆగాలి రష్యాపైకి మళ్ళింది.

భారతదేశం ఆయుధాలు కావాలని కోరిన కోర్కెకు చెవి యొగ్గటంలో సోవియట్ రష్యా శాంతి సహజీవన విధానాన్నికీ, నిరాయుధీకరణకూ నీళ్ళు వదలినదనీ, తృతీయ శాంతి రక్షణ అతి సున్నితంగా ఆయాలయిన ఒక ప్రపంచ ప్రాంతంలో శాంతికి భంగకరంగా ప్రవర్తిస్తున్నదని పాకిస్తాన్ వాదం.

భారతదేశానికి రష్యా ఆయుధాలు సరఫరా చేయడానికి అంగీకరించడం సరిగ్గా భారత సైనిక బలాన్ని వృద్ధిచేసి, బహిరంగ భారత దేశపు ఇరుగుపొరుగు చిన్నదేశాల భద్రతా సమస్యలను మరింత క్లిష్టం చేయగలదని ఒక కరాచీ పత్రిక రాజకీయ పరిశీలకుల అభిప్రాయంగా వ్యాఖ్యానించింది.

ఇతర పత్రికలు "భారతదేశాన్ని యుద్ధ సన్నద్ధం చేయడంలో పాశ్చాత్య రాజ్యాలతో రష్యా పోటీ" "చైనా పాకిస్తాన్‌లపై ఢిల్లీ ఆయుధాలు ప్రయోగించవచ్చును. సోవియట్ రష్యా ఆయుధసహాయంలో అర్థం లేదు." అంటూ పెద్ద పెద్ద శీర్షికలతో వార్తలు ప్రచురించాయి.

"రష్యా—చైనాల మధ్య సంబంధాలు ఈనాడు అంతసుఖదాయకంగా లేపోయినా, సాటి కమ్యూనిస్టు దేశానికొక దానికి విరుద్ధంగా ఒక కమ్యూనిస్టేతర దేశానికి, తెలిసిగాని, తెలియకగాని, రష్యా సహాయంచేసే వరవుస్తున్నది' అని మరొక పత్రిక విమర్శించింది.

"భారతదేశానికి రష్యా సరఫరా చేసే ఆయుధాలు సహజీవన సిద్ధాంతాన్ని బలపరచ జాలవు. మరి ఈ సిద్ధాంతాన్ని బలపరచడానికే రష్యా దీక్షవహించి ఉన్నది. అంతేకాదు పాకిస్తాన్ రష్యాల మధ్య సత్సంబంధాలను బలపరచడానికి కూడా ఇది ఏంతమాత్రం సహాయ కారి కానేరదు." అంటూ ఆ పత్రిక విమర్శించింది. పరస్పరం గర్వశత్రువులైన రష్యా, ఆంగ్లో సాక్సన్ దేశాలు భారతదేశానికి ఆయుధ సహాయం విషయంలో మాత్రమే, సంయుక్తంగా ఏకాభిప్రాయానికి రావటం వారి వేర్వేరు లక్ష్యాలను, విధానాలను, సిద్ధాంతాలకు చూపుతూవచ్చిన పాకిస్తాన్ నుంచి ఇవా అన్నింటినీ తాలుమారుచేసి, ఏటని అర్థం చేసుకోలేని స్థితి ఏర్పడినట్లు పాకిస్తాన్ రాజకీయ నాయకులు భావిస్తున్నట్లు మరొక పత్రిక వ్రాసింది.

తనాటి పాశ్చాత్యదేశాలు, రష్యాతో కలసి, భారతదేశాన్ని సంపూర్ణంగా యుద్ధ సన్నద్ధం చేయడానికి ఒక అప్రకటిత అంగీకారానికి వచ్చినాయంటే, చైనా కంటే సంభవ అనుకొని రాజకీయ పరిస్థితి ప్రత్యక్షమైనట్లు ఊహించుకొలేని వున్నారని పాక్ రాజకీయ నాయకులు దిగ్భ్రాంతిచెందుతున్నట్లు ఈ పత్రిక వ్రాస్తోంది.

నిర్బంధ పొదుపు వసూళ్లు

బడ్జెట్ అంచనా మేరకు రాకపోవచ్చు

ఢిల్లీ, ఆగస్టు 21— నిర్బంధ పొదుపు పథకం క్రింద ఈ సంవత్సరం వసూళ్ళు బడ్జెట్ అంచనా మేరకు వచ్చేదీలేనిదీ చెప్పలేమని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ రాజ్యసభలో తెలిపారు.

"ఫలితాలు ఎట్లా ఉండేదీ సంవత్సరాంతంలో కానీ తెలియదు"— అని మంత్రి అన్నారు.

దేశవ్యాప్తంగా వ్యతిరేకతవల్ల నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించుకునే ఉద్దేశం ఉన్నదా?—అని శ్రీ జి. మురహరి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ మొరార్జీ పై విధంగా అన్నారు.

జూలై అంతంనాటికి ఈ పథకం క్రింద రు. 31 లక్షలు వసూలయినట్లు ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా తెలిపారు.

రు. 500 లోపు జీతగాళ్లకు నిర్బంధ పొదుపు వర్తింపరాదన్న కోర్కెను అంగీకరించేదిలేదని శ్రీ ఏ. బి. వాజపేయికి శ్రీ దేశాయ్ తెలిపారు.

నల్లబంగారం బయటకు తీసే చర్యలు

హుండీకి ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతి పెరిగే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్‌షా తెలిపారు.

అక్రమంగా దాచిఉంచిన బంగారాన్ని బయటకు తెప్పించడానికై స్వర్ణనియంత్రణ చర్యలను తీవ్రం చేస్తున్నట్లు [illegible] ఆర్థికమంత్రి జవాబిచ్చారు.

ప్రజలు, వర్తకులు ఇంతవరకు 42970 తులాల గ్రాముల బంగారం నిల్వలను గురించి ప్రభుత్వానికి తెలిపినట్లు కూడా మంత్రి ప్రకటించారు.

కంపెనీల చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించినందుకు వివిధ కంపెనీలపై 1963 జూన్ 30 నాటికి మొత్తం 4573 కేసులు దాఖలు చేసినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో వెల్లడి చేశారు.

భారత్‌లో పశ్చిమ జర్మనీ పెట్టుబడులు

ప్రోత్సహించే అంగీకారం కుదుర్చుకొనే ప్రయత్నం

డస్సెల్‌డార్ఫ్, ఆగస్టు 20— భారతదేశంలో పశ్చిమ జర్మనీ పెట్టుబడులను ప్రోత్సహించడానికై ఒక అంగీకారాన్ని కుదుర్చుకోవాలన్న ప్రతిపాదనను గురించి భారత పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలు ఈ వారంలో చర్చలు ప్రారంభిస్తాయని నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఇంతకూ ఇటువంటి ఒక ఒడంబడికను కుదుర్చుకొననిదే భారతదేశంలో పశ్చిమ జర్మనీకి చెందిన వ్యక్తిస్వామిక సంస్థల పెట్టుబడులుగానీ, ప్రభుత్వ ఆర్థిక సహాయంగానీ ఇక ముందు చేకూర్చడానికి సిద్ధపడబోమని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం చెబుతూ ఉంది.

ఈ వారంలో ఈ ఒడంబడిక విషయమై జరిగే సంప్రదింపులలో భారత పశ్చిమ జర్మనీ సంయుక్త సంస్థలకు సహాయం చేసే విషయం, పశ్చిమ జర్మనీ ప్రభుత్వం 1962—63వ సంవత్సరం బడ్జెట్టులో ప్రత్యేకించిన 750 లక్షల మార్కుల ఋణాలను గురించి కూడా చర్చిస్తారు. అంతే కాకుండా చిన్న మొత్తాలతో కూడిన ఇతర పశ్చిమ జర్మనీ ఋణాలను గురించి కూడా ఈ సంప్రదింపులలో చర్చిస్తారు.

ఎడింబరోలో ఆలీ అక్బర్ సంగీతసభ

సరోద్ సంగీత స్వరార్ణవంలో పాశ్చాత్యులను పరవశింపచేసిన అపూర్వ సంఘటన

ఎడింబరో, ఆగస్టు 22 — ప్రసిద్ధ భారతీయ సరోద్ విద్వాంసుడు ఉస్తాద్ ఆలీఅక్బర్ ఖాన్ నిన్న ఎడింబరో సంగీత నాట్యోత్సవంలో గంటన్నర సేపు సరోద్ వాయించి పాశ్చాత్య శ్రోతలను మంత్రముగ్ధులను గావించారు. మహా గంభీరమైన, విశాలమైన భారతీయ సంగీత స్వరూపాన్ని ఆయన శ్రోతల ఎదుట ఆవిష్కరించారు.

'వసంతముఖారి, 'తోడి, 'సింధుభైరవి రాగాలను ఆయన వాయించారు. ఈ మూడు రాగాలూ విశిష్టఛాయలు గలవే. సంగీతం పట్ల విశిష్టాభిమానంకల కొద్దిమంది శ్రోతల కోసం ప్రత్యేకంగా ఈ కచేరీ ఏర్పాటు చేశారు. శ్రోతలలో కొద్దిమంది భారతీయులు కూడాఉన్నారు. ఈ కార్యక్రమాన్ని టెలివిజన్‌లో ప్రసారం చేయడానికి ఉద్దేశించారు. అందుచేత మూడు రాగాలూ నిర్ణీతకాలంలో ముగియగానే సంగీత సభ చాలించ వలసి ఉంది. కాని సరోద్ సంగీత స్వరార్ణవంలో మునిగి పరవశించిన శ్రోతలు తమ స్థానాలలోనుంచి కదలలేదు. సరోద్‌ను విడిచిపెట్టి వెళ్ళాలని వారికి అనిపించ లేదు. అందుచేత ఆలీఅక్బర్ ప్రత్యేకంగా 'జోగియా కళింగ్రా' రాగంలో మరొకపాట వాయించి వినిపించారు. ఆయన సింధుభైరవి రాగాన్ని మరీ గొప్పగా వాయించారు.

సరోద్‌కు పక్కవాద్యంగా అలా రఖాన్ తబలా అద్భుతంగా, అతి సునాయాసంగా వాయించారు. ఆయన వివిధ దరువులతో తబలాపై చిత్రవిచిత్ర చమత్కారాలు ప్రదర్శిస్తూ, అడుగడుగునా ఆలీఅక్బర్‌ఖాన్ సరోద్‌ను రెచ్చగొడుతూ లయ విన్యాసం చేశారు.

సరోద్ తంత్రవాద్యం, హిందూస్తానీ వాద్య సంగీతానికి ప్రత్యేకించిన భారత సంగీతనాటక అకాడమీ బహుమతి ఈ సంవత్సరం ఆలీఅక్బర్ ఖాన్‌కు లభించింది. అకాడమీ తరఫునే ఆయన ఈ ఉత్సవానికి వచ్చారు.

కచేరీ ముగిసిన తర్వాత ఈ ఉత్సవ సంగీత దర్శకుడు హెర్‌వుడ్ ప్రభువు, ఆయన సతీమణి వేదిక మీదికి వెళ్ళి ఆలీఅక్బర్‌ను, అల్లారఖాన్‌ను విశేషంగా ప్రశంసించారు. 'ఇది అపూర్వమైన అనుభవం' అనివారు అన్నారు.

ప్రముఖ బ్రిటిష్ లయవిద్యా ప్రవీణుడు శ్రీ జేమ్స్‌బ్లేడ్స్ మాట్లాడుతూ అల్లారఖాన్ తబలా విన్యాసం తనను దిగ్భ్రాంతుణ్ణి చేసిందని చెప్పారు.

సంగీత నాటక అకాడమీ కార్యదర్శి డాక్టర్ నారాయణ్‌మీనన్ ఆలీఅక్బర్‌ను పరిచయం చేస్తూ, ఆయన ప్రసిద్ధ సరోద్ విద్వాంసుడైన ఉస్తాద్ అలా యుద్దీన్ ఖాన్ కుమారుడని చెప్పారు. అలా.యుద్దీన్‌ఖాన్ శతవృద్ధుడైనప్పటికీ ఈ నాటికీ ఆయన సరోద్ వాదనా పటిమ ఏ మాత్రం తగ్గలేదనీ, ఆలీఅక్బర్ ఆయన ఖ్యాతిని నిలబెట్టగలవారని శ్రీ మీనన్ చెప్పారు.

మలయాసియా సమస్య నూతన పరిణామం

పరిశీలకుల విషయమై ఇండొనేసియా పేచీ

జకార్తా, ఆగస్టు 20—మలయా "పరిశీలకుల నియామకం సమస్య" పరిష్కారం కానిదే మలయాసియా విషయమై ఉత్తరబోర్నియో, సారవాక్ ప్రాంతాలలోని ప్రజాభిప్రాయం విషయమై సమితి బృందం వేసే ఏలాటి అంచనా అయినా ఇండొనేసియా అంగీకరించదని ఇండొనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో నిన్న ఇక్కడ చెప్పారు.

ఉత్తర బోర్నియో ప్రాంతాలకు పంపించే సమితి పరిశీలకుల సంఖ్యను పరిమితం చేయడం ద్వారా మనీలా అగ్రనాయక సమావేశ ఒడంబడికను ధ్వంసం చేయడానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని తాను విశ్వసిస్తున్నట్లు కూడా డాక్టర్ సుబాండ్రియో చెప్పారు.

మనీలా అగ్రనాయక సమావేశంలో మలయా, ఇండొనేసియా, ఫిలిప్పైన్స్ దేశాల నాయకులు మలయాసియా సమాఖ్యలో చేరడానికి ఉత్తర బోర్నియో, సారవాక్ ప్రాంతాల ప్రజలు అంగీకరిస్తున్నారో లేదో తెలుసుకొనే బాధ్యతను సమితి పరిశీలక బృందలకు అప్పజెప్పాలనీ, ఈ విషయమై సమితి బృందలు సమర్పించే ఫలితాంశాలను తమ మూడు దేశాల పరిశీలకులూ మళ్లీ సరిచూడాలనీ ఒక అంగీకారాన్ని కుదుర్చుకొనడం జరిగింది.

నిన్న ఇక్కడ విదేశాంగశాఖ సిబ్బంది సభలో ప్రసంగిస్తూ డాక్టర్ సుబాండ్రియో, ముందుగా పరిశీలకుల సమస్య పరిష్కారం కానిదే ఉత్తర బోర్నియో ప్రాంతాలలో సమితి బృందం తమ కార్యక్రమాన్ని ప్రారంభించజాలదని అన్నారు.

అయితే ఈ మూడు దేశాల నుండి నలుగురు చొప్పున మొత్తం 12 మంది పరిశీలకులను మాత్రమే బోర్నియో ప్రాంతాలలోనికి రానిస్తామని బ్రిటన్ ఒక షరతు పెట్టడం ద్వారా మనీలా ఒడంబడికను ధ్వంసం చేయాలని చూస్తున్నదని తాను విశ్వసిస్తున్నట్లు డాక్టర్ సుబాండ్రియో చెప్పారు.

ఈ ప్రాంతాలకు ఇండొనేసియా మొత్తం 30 మంది పరిశీలకులను పంపించడానికి సంసిద్ధంగా ఉండిందని తెలిసింది.

ఉత్తర బోర్నియోలో సమితి బృందానికి ఘనస్వాగతం

జెస్సెల్టన్, ఆగస్టు 20—సమితి సిబ్బంది కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మైకేల్ మర్ఫీ, వారి సహాయకుడు శ్రీ జార్జి జనాసెరో నాయకత్వం క్రింద నిన్న ఇక్కడికి వచ్చిన సమితి పరిశీలక బృందానికి ఉత్తర బోర్నియో ప్రజలు మలయాసియా అనుకూల నినాదాలతో ఘనమైన స్వాగత మిచ్చారు.

"మాకు మలయాసియా కావాలి" అని నినాదాలు చేస్తూ దాదాపు 10 వేలమంది ఈ సమితి బృందానికి స్వాగత మిచ్చారు. ఈ స్వాగత కార్యక్రమంకోసం ప్రభుత్వం ఇక్కడి పల్లె ప్రాంతాల ప్రజలను బస్సులలో ఎక్కించుకొని ఇక్కడికి చేరవేయడం జరిగింది.

హైదరాబాదులో చలన చిత్రాల నిర్మాణం

మంత్రి శ్రీ అప్పారావు ఆహ్వానం

హైదరాబాదు, ఆగస్టు 20— చలన చిత్రాల నిర్మాణానికి హైదరాబాదులో అన్ని అనుకూలతలున్నాయనీ, చలన చిత్ర నిర్మాతలు హైదరాబాదులో స్టూడియోలు నెలకొల్పాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఒక విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదులో స్థాపించిన [illegible] కార్యాలయానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. హైదరాబాదు [illegible] కేంద్రంగా వున్నదనీ, తెలుగు, ఉర్దూ భాషలు మాట్లాడే వారు వున్నారనీ, ఇక్కడ ప్రజలకు తెలుగు, ఉర్దూ, హిందీ [illegible] భాషలు తెలియునని మంత్రి [illegible]

[illegible]

బొంబాయి సమ్మెపట్ల సికింద్రాబాదులో సానుభూతి

హైదరాబాదు, ఆగస్టు 21—బొంబాయిలో సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల సికింద్రబాద్ లోని పురపాలక సంఘ కార్మికులు కొందరు సానుభూతి సమ్మె చేశారు. ఈ సందర్భంలో ఒక పెద్ద ఊరేగింపు కూడా జరిగింది. ఈ సభకు శ్రీ [illegible] అధ్యక్షత వహించారు.



ఒక సంవత్సరం గ్యారంటీ

మీ సేద్యానికి మేలైన ఇంజను.

లిస్టర్ మరియు పెట్టర్.

ఒకే ఒక నమ్మకమైన చోటు.

డీజెల్ స్పేర్స్ సర్వీస్,

8/9, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు—1.

జి. ఐ. పైప్‌లకు & ఎం. ఎస్. పైప్‌లకు

దయచేసి మాకు వ్రాయండి:

శ్రీ వత్స

ఇంజనీరింగ్ అండ్ ట్రేడింగ్ కం.,

316, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

ఫోన్ : 24506

Chari.

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును

ఈ పవిత్ర గణేశ చతుర్థి దినాన మా ఖాతాదార్లకు, అభిమానులకు మిత్రులకు ఎల్లరకును మా హృదయపూర్వక శుభాకాంక్షలు

యింటి సువాసనగల

గణేశ దర్బార్ బత్తి

పుష్పలీలా రోస్ దర్బార్ బత్తి

హరినాథ్ దర్బార్ బత్తి

పుష్పలీలా అగర్ బత్తి

బ్రాంచ్: పి.బి.నం. 641, బెంగళూరు-2.

దినేష్ నేషనల్ ఫ్లాగ్ పర్‌ఫ్యూమరీ వర్క్స్ పి.బి.నం. 4, చింతామణి (మైసూరు స్టేట్)

గణేశ్ దర్బార్ బత్తి ఆర్. నం. 196126

Brightfields

జె & యన్ కోటింగ్స్‌ను అమ్మేది నాణ్యతే



అనుభవం: బెర్గర్, జెన్‌సన్ & నికల్‌సన్ అంతర్జాతీయ సంస్థ సాధించిన సాంకేతిక పరిజ్ఞానంతో ఇండియాలో 40 సంవత్సరాలుగా గడించిన అనుభవం కలిసివున్నవి.

సాధన సంపత్తి: అత్యుత్తమమైన ముడి పదార్థాలతో, అత్యధునాతనమైన యంత్ర పరికరాలపై అనుపమ సాంకేతిక పరిజ్ఞానంతో ఇవి ఉత్పత్తి చేయబడుతున్నవి.

నాణ్యతపై అజ్మాయిషీ: పొలుపొల్చని అత్యున్నత ప్రమాణాలు, ఎడతెరిపిలేని పరిశోధన, అనుక్షణం పరీక్షలు వున్నందున సాటిలేని అలంకారక పూతలుగా అవి కొనియాడబడుతున్నవి.

సర్వీసు: దేశం నలుమూలలా డీలర్లు జె & యన్ కోటింగ్స్‌లోని అన్ని రకాల రంగులను సర్వదా నిల్వలో వుంచుతారు. దీనికితోడు రంగులను గురించి సాంకేతిక ప్రవీణులు సర్వదా సముచిత సలహాలు ఇవ్వగలరు.





రోబియాలాక్ ప్లాస్టిక్ ఎమల్షన్ కళ్ళు జిగేలుగొలిపే 120 రంగులలో లభించగలదు. దీనిని పూయడం తేలిక—త్వరితంగా ఆరిపోతుంది—కుంచెచారలు కనుపించవు. అతి మృదువుగావుండి, కోటవేసినట్లే ఈ రంగులు చిరకాలం మనగలవు. ఎన్నిసార్లు కడిగినా, తుడిచినా రంగు వెలవదు. కాగా, గోడలకు, కప్పులకు, కొయ్య వస్తువులకు దీనికి దీటు రాగలది మరొకటిలేదు.

జెన్‌సోలాక్ స్టావింగ్ ఎనామెల్ చిరకాలం వాడుకలోవుండే లోహపు వస్తువులకు పూతలు పూయడానికి ఉద్దేశించబడింది. దీనిని వాడితే రంగు నిర్మలంగావుండి, అందంగా కనుపిస్తుంది. యంత్ర పరికరాలకు దీనికి మించినది లేదు. అందానికి అందంగావుండి, యంత్రాలకు రక్షణ చేకూర్చగల అనేక రంగులను జె & యన్ ఉత్పత్తి చేస్తున్నదని జ్ఞాపకం వుంచుకోండి.

రోబియాలాక్ సూపర్‌గ్లాస్ ఎనామెల్ రంగుల ఉత్పత్తిలో ప్రయోగించబడిన అభ్యుదయకరమైన సాంకేతిక పరిజ్ఞానాల ఫలితం. అసాధారణమైన జె & యన్ కోటింగ్స్ అనేక వర్ణాలలో, కాంతులీనుతూ వుండగలవు. లోపలి పూతలకు, వెలుపలి పూతలకుకూడా వాడవచ్చు. దుకాణాలు, షోరూమ్స్, థియేటర్లకు అత్యుత్తమమైనవి.

మీ సమీపంలోగల డీలర్‌ను కలుసుకోండి:

జెన్సన్ & నికల్సన్ (ఇండియా) లిమిటెడ్

హెడ్ ఆఫీసు: 2, ఫెయిర్లీ ప్లేస్, కలకత్తా-1

JEN 716 TEL

టెలిగ్రాం : "PALAYKATCO" ఫోన్ : 23040
నాణ్యతలో అత్యుత్తమమైనదని అందరిచేతను కొనియాడబడినది
మా సంగు మార్కు
లైలి, షర్టింగు, చోలి, చేతి రుమాలు
PALAYAKAT COY., LTD. MADRAS. MADRAS.
80 80
REGD. TRADE MARK
ది మద్రాస్ పలయకాట్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్,
"సంగు నిలయం"
31, ఆర్మినియన్ వీధి, మద్రాసు—1.
CHARI

ఈ పవిత్ర గణేశ చతుర్థి దినాన మా ఖాతాదార్లకు, అభిమానులకు మిత్రులకు ఎల్లరకును మా హృదయపూర్వక శుభాకాంక్షలు
సుగంధ కళాకారుని ఒక అమోఘ కళాసృష్టి!
TRADE MARK REGISTERED NO. 168265
నంది డైమండ్
అగరవత్తులు
మధురమోహకమగు సుగంధముతో మీ మనసునకు ఆనందము కలిగించును
ఫోన్: 4363
బి.వి.అరధ్యయ్య & బ్రదరున
నగర్తపేట. బెంగళూరు.2. షోరూమ్. అవెన్యూరోడ్
Brightfields



ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ IWTP 6178

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 22—

వెండి 1 కిలోగ్రాము	రు. 235—00
చిల్లర ధర	
10 గ్రాములు	రు. 2—40

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా	
వేసవి పంట	రు. 78—00
బోల్డు	రు. 79—00
మేలు రకం	రు. 81—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్	
గోదామువద్ద సుంకంతోసహా రెడీ రు.	191—00
1964 జనవరి వాయిదా రు.	181—00
	182—00

(నామకం)

ఆముదం బజారు రేటు, తిరువత్తూరు సరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర

	రు. 143—00
సేలం కపులము సొంతవారు	
16-6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
గ్రాముల డబా పన్నుతోసహా	
ఎస్. ఎస్.	రు. 49—00
రాజా, అరోస్	రు. 47—75
పెసగపిట్టు 72 కిలోగ్రాముల బస్తా	
పెల్లక్స్‌ర్ రకం	రు. 31—50

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 22—

వెండి రెడీ ఒక కిలోగ్రాము రు.	232—50
ఆముదాలు జూన్	—
సెప్టెంబరు	158—25
మార్చి 1964	—
వేరుశనగ ఎక్స్‌పెల్లర్ రకం జనవరి	383—50
వేరుసనగ జూలై	—
జనవరి 1964	221—00
వేరుశనగ నూనె రెడీ	19—85
అవిశగింజలు సెప్టెంబరు	37—56
మార్చి 1964	37—12
పత్తిగింజలు	—
వేరుసెనగ రెడీ	50—00
అవిశగింజలు రెడీ	37—50
అవిశనూనె రెడీ	15—40
ఆముదాలు రెడీ	31—50
జరిల్లా ప్రత్తి ఆగస్టు	715—00
మార్చి	708—00

న్యూయార్కు పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 21—

నేటి ప్రారంభ ధర	33—46
నేటి ముగింపు ధర	33—51

పంజాబు కాలవ ఒకటి వరదలవలన ఢిల్లీ ప్రాంతంలో గండ్లు పడి, ఆదివారంనాడు రెండు డజన్ల గ్రామాలను ముంచింది- సోమవారంనాడు గండ్లు పూడ్చుతున్నారు

'భారత్‌కు సహాయంలో రష్యా సామ్రాజ్యవాదులను మించింది'

స్నేహా చేష్టలకు 'ప్రవ్దా' తోడైందని పెకింగ్ పత్రికల దూషణ

పెకింగ్, ఆగస్టు 22—"భారత చైనా సరిహద్దు వివాద సందర్భంలో మన సాటి కమ్యూనిస్టు సోదర దేశం సోవియట్ రష్యా, చైనాకు వ్యతిరేకంగా భారతదేశానికి అండగా నిలవటంలో పాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాలతో పోటీపడే స్థాయిని మించి వాటిని కూడా అధిగమించిపోయింది" అని చైనా వార్తా పత్రికలు నిన్న సోవియట్ యూనియన్‌ను తీవ్రంగా దూషించిన సారాంశం.

"స్నేహా చేసే సాను వ్యత్యాసమ్నిటికీ 'ప్రవ్దా' పత్రిక తోడు దొంగలవలె సహాయపడుతోంది" అని పెకింగ్ పీపుల్స్ డెయిలీ పత్రిక ఒక శీర్షికతో, ప్రవ్దాలో ఇటీవల భారత—చైనా సరిహద్దు వివాదంపై వచ్చిన వ్యాసాలన్నిటినీ తీవ్రంగా విమర్శిస్తూ ఒక వ్యాసం ప్రకటించింది.

చైనాపై భారతదేశం కల్పించిన అభూత కల్పనలన్నిటికీ ప్రవ్దా పత్రిక ప్రచారం యిస్తున్నదంటూ చైనా పత్రికలు విమర్శించాయి.

భారత—చైనా సరిహద్దు వివాదంలో రష్యా భారతదేశాన్ని బలపరుస్తున్నదంటూ బహిరంగంగా చైనా పత్రికలు ప్రకటించటం ఇదే మొదటిసారి.

చైనాకు వ్యతిరేకంగా రష్యా, అమెరికా భారత దేశంతో కూటమిగా ఏర్పడినదని పీపుల్స్ డెయిలీ పత్రిక రష్యాను నిందించింది. భారతదేశానికి రష్యా అందించే ఆర్థిక, ఆయుధ సహాయాలు, పాశ్చాత్యులతో కేవలం పోటీపడి ఇచ్చే స్థాయిని కూడా మించిపోయినదని చైనా పత్రిక విమర్శించింది.

"నిజానికి ఇది కేవలం పోటీ మాత్రం విషయం కాదు. అధ్యక్షుడు కెన్నెడీ పెద్ద వాటా దారుగా, సోవియట్ నాయకులు చిన్న వాటా దారులుగా చైనాకు వ్యతిరేకంగా భారతదేశానికి సహాయం నిమిత్తం రష్యా అమెరికాలు కలిసి ఏర్పరచుకొన్న ఒక 'జాయింట్‌స్టాక్ కంపెనీ'' అనవచ్చును.

కేవలం ఈ కారణంచేతనే భారత—చైనా సరిహద్దు వివాదంలో రష్యా అవలంబిస్తున్న విధానానికి అమెరికా సామ్రాజ్యవాదులూ, భారత ప్రతిచక్రుల వద్దనుంచి ప్రశంసాపత్రాలు గుట్టలు గుట్టలు కురిసిపోతున్నాయి'' అని చైనా పత్రికలు వెల్లడించింది.

భారత చైనా సరిహద్దున చైనా సైన్యాలు అసంఖ్యాకంగా పేర్చి పెడుతున్నాదన్న ''భారత ప్రభుత్వ నీలాపనిందలను'' ప్రవ్దా పత్రిక ఇటీవల నిజాలుగా గుర్తించి బలీయంగా ప్రచారం చేయుటాన్ని చైనా పత్రిక తీవ్రంగా ఆక్షేపించింది.

భారత — చైనా సరిహద్దు తగాదాలో చైనాపై మొదటి మంత్రాస్త్రం దెబ్బ 1959 సెప్టెంబరులో రష్యా విసిరినదని, అనాడు టాస్ వార్తాసంస్థ ద్వారా రష్యా ప్రభుత్వం ప్రకటించిన వ్యాఖ్య, ఏది మంచో ఏది చెడో నిర్ణయించకుండా భారత చైనా సరిహద్దు వివాదంపట్ల కేవలం సంతాపాన్ని మాత్రం వెల్లడించి ఊరొన్నదని పీపుల్స్ డెయిలీ పత్రిక ఆరోపించింది.

''సోవియట్ ప్రభుత్వం ఈ చర్యవల్ల అంతర్జాతీయ కార్మిక సౌహార్దానికి విద్రోహ మొనర్చినట్లైనది. సోషలిస్టు దేశాలు గట్టి ఐకమత్యంతో లేని ప్రధాని నిశితా క్రుశ్చేవ్ పరిపాలనలో సోవియట్ రష్యాతో, అమెరికా సామ్రాజ్య ప్రభుత్వం, లాభాదేవీలు పెంచుకొనేందుకు గొప్ప అవకాశం ఉన్నదని, శత్రు కూటానికి పర్వ గర్వంగా డస్సు అందించినట్లయింది.

సోవియట్ రష్యా నాయకులు ఇలా కమ్యూనిజానికి ద్రోహం చేయటంవల్ల భారతదేశ అభివృద్ధి నిరోధక నాయకులు చైనాపట్ల దురహంకారంతో అసమ్మాదవకరంగా ప్రవర్తించటానికి ఆస్కారం కల్పించి, భారత ప్రధాని నెహ్రూ సరిహద్దు సమస్యపై మొదటినుంచి సముద్యం ఇచ్చిన మొండి పట్టును మరింత బలపరచటమయింది'' అని పీపుల్స్ డెయిలీ పత్రిక విమర్శించింది.

ఆసియాఫ్రికా కార్మిక సమావేశం

అక్టోబరు ప్రాంతంలో ఇండొనీషియాలో ఏర్పాటు

జకార్తా, ఆగస్టు 21— అక్టోబరు, నవంబరు మాసాలలో ఇండొనీషియాలో ఆసియా ఆఫ్రికా దేశాల కార్మిక సమావేశం ఒకటి ఇండొనీషియా ప్రభుత్వం ఏర్పరచనుందనీ, సభకుఫ్య కార్మిక మంత్రి శ్రీ అమెయ్ ఏర్పింగ్ ప్రాప్త్ పత్రికా గోష్ఠిలో ప్రకటించారని అంటారా వార్తా సంస్థ నిన్న తెలిపింది.

అఖిల ఆసియా ఆఫ్రికా దేశాల కార్మికుల మహాసభ ఒకదానిని ఏర్పాటు చేసేందుకు ఇది ప్రాతిపదికగా ఉండగలదని ఇండొనీషియా కార్మిక మంత్రి వివరించారు.

ఈ ప్రాథమిక సమావేశానికి తాము ఆహ్వానించగలమని జపాన్, చైనా, సింహళం, పాకిస్తాన్, అల్జీరియా, ఘనా, గినియా, మొరాకో మొదలైన ఆసియా ఆఫ్రికా దేశాలు ఆమోదం ప్రకటించాయనీ, భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, అఖిల భారత ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్‌లుకూడా కార్మికుల సమావేశం ఏర్పాటుకు తమ ఆమోదం తెలిపాయనీ ఇండొనీషియా కార్మికమంత్రి వెల్లడించారు.

మనదేశంలో కూడ 'చచ్చి' బతికిన వ్యక్తి

అహమ్మదాబాదులో విచిత్ర సంఘటన

అహమ్మదాబాదు, ఆగస్టు 20—అహమ్మదాబాద్ సెంట్రల్ జైలులో ఒక ఖైదీ 'చచ్చి' బతికినట్లు అధికార పూర్వకంగా తెలిసింది. ఇన్‌ఫ్లుయంజా వ్యాధి సోకగా అతనికి స్ట్రెప్టో పెన్సిలిన్ ఇంజక్షన్ ఇచ్చారు. కాని ఆమందు వికటించడం వల్ల అతడు వాంతులు చేసుకుని మరణించాడు. వైద్య శాస్త్రానికి తెలిసినంత మట్టుకు అతను చచ్చిపోయాడనే ఖరారు చేశారు. జైలుకుచెందిన ఉన్నత వైద్యాధికారి డాక్టర్ కె. ఆర్. థాకర్ ఎందుకైనా మంచిది ప్రయత్నించి చూద్ద మనే ఉద్దేశంతో అతడికి కృత్రిమ ఉచ్ఛ్వాసనిశ్వాసాలను కల్పించి, హృదయ స్పందనం కోసం గుండెమీద రుద్దటం ప్రారంభించారు. కొంత సేపటికి అస్పష్టంగా కొద్దిగా ఊపిరి పీల్చడం ప్రారంభించాడు. వెంటనే అతడికి వేడి గ్లూకోజు, కాల్షియం, ఎడ్రినాలిన్‌లను ఇంజక్షన్ ద్వారా ఎక్కించారు. తర్వాత అరగంటకు అతడికి స్పృహ వచ్చింది. కాని పరిస్థితి ఇంకా తీవ్రంగానే ఉన్నందువల్ల సివిల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అతను పూర్తిగా కోలుకున్నవిదాటు ఆసుపత్రి నుంచి విడుదల చేశారు.

వివియన్ సిఫార్సులపై అటార్నీ జనరల్ నివేదిక

వెల్లడిపై దర్యాప్తు సమాప్తి

ఢిల్లీ, ఆగస్టు 21— వివియన్‌బోస్ సంఘ సిఫార్సులపై అటార్నీ జనరల్ రహస్య నివేదిక మొదటిభాగం వెల్లడిఅయిన సంఘటనపై దర్యాప్తు పూర్తి అయినట్లు దేశీయాంగశాఖ సహాయమంత్రి హజార్నవీస్ లోక్‌సభలో తెలిపారు. అయితే ఏ విధంగా వెల్లడి అయినదీ తెలియలేదని మంత్రి అన్నారు.

ప్రభుత్వసంస్థలలో దేని ఆధ్వర్యాన దర్యాప్తు జరిగినదీ అడుగవద్దని సభ్యులను మంత్రి అభ్యర్థించారు.

భవిష్యత్తులో ఇక ఈ విధంగా రహస్య విషయాలు బయటుపడకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నట్లు దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి తెలిపారు.

రేడియో

(శనివారం, ఆగస్టు 24)

తెలుగులో వార్తలు ;
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు ;
ఉదయం 8; మధ్యాహ్నం 1-30
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతం, 7—20 సంగీత శిక్షణ, 7—30 బృందగానం, 7—45 ముజాహిద్—అలీఅన్సారీగేయం, 8—00 ఆం. వా., 8—15 విజయవాడ వలె, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1—30 లలిత సంగీతం: కమలాచంద్రబాబు, పి. శాంత కుమారి, 1—40 హిం. వా., 1—50 తె. వా 2—10 ఉ. వా., 3—30 బాలానందం పిల్లల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 నవరస్ ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 హజారా కర్తవ్య మహిళా లోకా (ప్రసంగం (హిందీ), మహిళాదేవి విద్యాలంకృత, 7—25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7—45 అభిజ్ఞుల అభిప్రాయం (విజయవాడ నుండి రిలే), 8—00 మరేయు రేడియోపే ఒచావో హాస్య ప్రసంగం, నరేంద్ర లూథర్, 8—25 విరామ సంగీతం, 8—40 విరామ సంగీతం 8—45 పరిచయ పత్రం, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం, 11—00 ఆం. వా., 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన

హైదరాబాద్ (బి)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 2—00 వాతావరణ సూచన, భజనామృత్, సాయంకాలం: 6—20 గ్రామస్థులకార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగము (విజయవాడ నుండి రిలే), 8—00 రాగలక్షణం: శంకరాభరణం, సమర్పణ: వింజమూరి వరదరాజ అయ్యంగార్, 9—25 విరామ సంగీతం, 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 వాద్యబృందము, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—30 అలత్తూర్ సోదరులు, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 రేడియో కళాశాల (హైదరాబాదు నుండి రిలే), 1—30 భారతదేశము: చైనా భూతం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 దేశరక్షణ: మన కర్తవ్యం సహకార రంగం ప్రసంగం వి. కనక రామబ్రహ్మం, 7—40 విరామ సంగీతం, 7—45 అభిజ్ఞుల అభిప్రాయం కొళ్ళవర్తి నరసింహారావు భావరాజు నరసింహారావు, ఎమ్. శివకామయ్య, 8—00 ఫిల్మ్ సంగీతం, 8—15 ఉభయకుశలోపరి—శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—40 లలిత సంగీతం, 9—00 ఆం. వా., 9—25 పల్లెపాట, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, 11—00 ఆం. వా., 11—05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 వీణాయుగళం వి. వి. సుబ్రహ్మణ్యం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 మల్లిక, సాయంకాలం: 5—30 ద్వారం మంగతాయారు: వయొలిన్, 7—30 ఎస్. సి. రామూ, ఎస్. సి. శారద, 8—40 వాద్యగోష్ఠి, 9—00 చిత్రగానం, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం, లక్ష్మీ జాధవ్, బాయి మోతీబాయ్ (ఢిల్లీ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 సుప్రభాతం—సంస్కృత కార్యక్రమం, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—35 ద్వారం మంగతాయారు: వయొలిన్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 వీణాయుగళం వి. వి. సుబ్రహ్మణ్యం, 9—45 పాశ్చాత్య సంగీతము, 11—00 ఆం. వా., 11—05 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

(ఆదివారం, ఆగస్టు 25)

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతం, 7—20 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి (విజయవాడ నుండి రిలే), 7—45 మీతావన్నే: ఖయాల్, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి పాటలు: ఎస్. గోవిందాచారి బృందం, 8—30 మితావన్నే: ఖయాల్, 8—45 పిల్లలకు పాటలు (ఉర్దూ), 9—00 ఐచ్ఛాం కె లియే, 9—30 వయొలిన్: నిల—యువిద్వాంసుడు, 9—45 గీతమంజరి, 10—00 సంగీత కచేరీ, మధ్యాహ్నం: 12—30 చిత్ర జగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ సుగం సంగీత్, 2—10 ఉ. వా., 3—20 బాల వినోదం పిల్లల కార్యక్రమం, 3—00 చంద్రగుప్త నాటిక హింది మూలకర్త: జయశంకర ప్రసాద్ తెలుగుసేత: డి. మహీందర్, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 నగరవాణి, 7—00 తె. వా., 7—00 మెహఫిల్—ఎ—షేర్: స్వీయకవిత (ఉర్దూ) 7—30 స్వామి వివేకానందులు ఉన్‌కా ఫల్సఫా—ఎ—హయాత్ ప్రసంగం (ఉర్దూ), అక్బరుద్దీన్ సిద్దికి, 7—40 విరామ సంగీతం, 7—40 విరామ సంగీతము, 8—00 చిత్రసీమ, 8—30 ఢిల్లీ నుండి రిలే, 8—45 మిరాపన్నే:ఖయాల్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

89.42 మీటర్లలో ఉదయం: 8—30 నేతి శ్రీరామశర్మ, పి. కుప్పుస్వామి: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీ నారాయణన్: మృదంగం, మధ్యాహ్నం: 2—10 టి. ఆర్. మహాలింగం: వేణువు, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 వాద్యగోష్ఠి, నిలయవిద్వాంసులు, 8—45 లలిత సంగీతం, 9—25 విరామ సంగీతం, 9—45 సంగీతామృతం: మారెళ్ళ కేశవరావు: వయొలిన్, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శోభయం, 6—35 ప్రసార శ్రీనెం, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని నారికృష్ణాచార్య బదిరీ నారాయణ సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి—సంస్కృత కార్యక్రమం, 7—45 త్యాగరాజ కృతి సనామ్నాయం: ఎస్. గోపాలరత్నం, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—20 పాలవెల్లి పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12—30 వై. సుబ్రహ్మణ్యం: వేణువు, 1—00 రంగవల్లి (హైదరాబాదు నుండి రిలే), 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ఎస్. వి. ఎస్. నారాయణ్, 8—00 పద్యవ్యూహం సంగీత రూపకం, రచన: కె. రామభద్రరావు, 8—30 ఢిల్లీ నుండి రిలే, 8—45 ఫిల్మ్ సంగీతం, 9—00 ఆం. వా., 9—25 ఈ నెల పాట, 9—45 లలిత సంగీతం: ఎమ్. వి. వాజసాట, 10—00 వై. సుబ్రహ్మణ్యం: వేణువు, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 ఈ మాసపుపాట, 7—30 చిత్రగానం, 8—15 సురోచనా పట్టాభిరామన్, వి. ఎల్. వేటగిరి: వయొలిన్, తంజావూర్ నారాయణస్వామిపిళ్లై: మృదంగం, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం బడేగులాం అలీఖాన్, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—25 టి. ఆర్. రత్న భాగవతార్, 3—00 దేవదాస్ నాటిక రచన: చక్రపాణి, సంగీతం: ఘంటసాల, సాయంకాలం: 5—30 కమలా అనంతకృష్ణన్, 7—30 కె. అచ్యుతరామన్, 8—00 వి. విశ్వనాథరావు: వేణువు, 8—30 ఢిల్లీ నుండి రిలే, 8—55 విరామ సంగీతం, 9—00 కమలా అనంతకృష్ణన్ (9—30 నుండి 10—30 వరకు పిల్లపోస్పై గూడా), 9—45 సంగీతామృతం టి. ఆర్. మహాలింగం వేణువు, టి. ఎన్. మణి: వయొలిన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 సంగీత సుందరి, 7—30 వి. విశ్వనాథరావు: వేణువు, 8—00 ఆం. వా., 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12—00 హుమలిక కన్నడ కదంబ కార్యక్రమం, 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—05 శ్రోతలు కోరిన పాటల పాటలు, 7—00 తె. వా., 7—15 నిలయవిద్వాంసుడు, 9—00 ఆం. వా. 9—45 పాశ్చాత్య సంగీతం, 10—05 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధ భారతి (రిలే

నేడే వినాయక చవితి

వింత వింత కథల విఘ్నేశ్వరుడు

రచన : శ్రీ తొయ్యేటి భానుమూర్తి

"త్రుండము నేకదంతమును
తోరపుబొజ్జయు వామహస్తమున్,
మెండుగ మ్రోయు గజ్జెలును
మెల్లని చూపులు మందహాసమున్,
కొండొక గుజ్జురూపమున
కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ
యోయి గణాధిపనీకు మ్రొక్కెదన్."

భాద్రపదమాసం ప్రవేశించ నున్న దినగానే వంకరతుండంగల ఏనుగు ముఖం, చేటచెవులు, బానకడుపు, మరుగుజ్జు అయిన ఏకదంతుడు ఎలుకవాహనం ఎక్కి కుడుములు ఉండ్రాళ్ళు చేతబుచ్చుకొని చిరునవ్వు లొలికించే మెల్లని చూపులతో మనకళ్ళముందు మసలు తూంటాడు. ఆ మహానుభావుడు స్వతంత్రుడు. ఆయనకు ఇతర ప్రభువులు లేరు. విఘ్నములకు రాజు. శివుని ప్రమథ గణాలకు అధిపతి. ఇద్దరు తల్లుల బిడ్డడు. కుమారస్వామికి అగ్రజుడు. ఎల్లప్పుడు రుద్రుని సమీపంలో ఉండేవాడు. శౌర్య గర్వం గలవాడు. భక్తుల కోరికలను సిద్ధింపచేసేవాడు. సర్పయజ్ఞోపవీతధారి. శరత్కాలమేఘంవలె ప్రకాశించేవాడు. వేదవిదులలో శ్రేష్ఠుడు. సమస్తవిఘ్నాలను భక్తుల ప్రార్థనతో త్రుటికాలంలో తొలగించే దయామయుడు. ఆయనే సమస్త శుభకార్యాలలో దేవతలందరికంటె ముందుగా పూజింపబడే విఘ్నాధిపతి వినాయకుడు.

భాద్రపద శుద్ధ చతుర్థి హైందవులలో స్మార్తులకందరకు ముఖ్యమైన పర్వదినము. వినాయకుడు జన్మించిన రోజిది. కాగా విఘ్నాధిపత్యము నొందిన దినమున్నూ అదే! ఆ నాడు చంద్రుని దర్శనదోషంవలన వచ్చే కష్టాలను తొలగించడంకోసం గణాధిపతిని పూజించడం విధియై యున్నది. ఇందువల్ల ఆబాలగోపాలం పలుపత్రపుష్పాలతో అత్యుత్సాహంగా విఘ్నేశ్వరుని పూజించి తమ జీవితంలో విఘ్నాలకు తావులేకుండా కార్యోన్ముఖులై సఫలీకృతులు అవుతూంటారు. విద్యాభ్యాసంచేసేవారికి విఘ్నాలు హెచ్చుగా ఎదురవుతూంటాయి. అందువల్ల విద్యార్థులకు ముఖ్యంగా సరస్వతీపూజకంటె వినాయకపూజ ప్రధానమయింది. "అవిఘ్నమస్తు" అని వ్రాసినగాని మహాకవుల గంటం సయితం ఒక్క అక్షరం ముందుకు వ్రాయసాగదు. అందుకే విద్యల ఒజ్జగా మహాగణపతి మనందరికి ఆరాధ్యదైవమయ్యాడు.

వినాయకుని గూర్చిన వింతకథలెన్నో మన పురాణాల్లో ఉన్నాయి. కాగా కల్పభేదంచేత వినాయకుని జన్మవృత్తాంతాలు కూడా బహుభంగులుగా వివరించబడి ఉన్నాయి. ఆ విఘ్నరాజు వింతకథలను యీనాడు స్మరించితరించడం మన కందరకు ఆవశ్యకమయియున్నది.

పార్వతీ తనయుడు

పార్వతీదేవి ఒకనాడు అభ్యంగనస్నానం చేస్తూ పిండిబొమ్మకు ప్రాణంపోసి లోపల కెవరినీ ప్రవేశించనీయవద్దని సింహద్వారంవద్ద ఆ బాలుణ్ణి కావలివుంచింది. అంతలో రాక్షససంహారంచేసి పార్వతిని చూడాలనే కుతూహలంతో ఈశ్వరుడు వచ్చి గుమ్మందగ్గర తన్ను అడ్డగించిన ఆ బాలుడి శిరాన్ని త్రిశూలంతో ఛేదించి లోనికివెళ్ళిపోయి ఆవిషయం పార్వతికి తెలియబరుస్తాడు. పార్వతి క్రోధంతో పిల్లవానిని బ్రతికించనిచో సమస్త ప్రపంచానికి ప్రళయంకలుగజేస్తా ననగా ఈశ్వరుడు తన భటులను పిలిచి ఉత్తరదిశగా తలవుంచి నిద్రించే ప్రాణితల నేదైనా తెమ్మంటాడు. ఆభటులకు ఒక ఏనుగ ఆవిధంగా కనుపిస్తుంది. వాళ్ళు ఆతలను తీసికొనివచ్చి శివుని కివ్వగా శివుడు ఆ ఏనుగుతలను చనిపోయిన బాలుని కంఠాని కతికించి బ్రతికిస్తాడు. ఆ బాలుడు అనాటినుండి గజాననుడై పార్వతీతనయుడుగా ప్రసిద్ధి పొందుతాడు. ఈ కథ ఎక్కువ ప్రచారంలో వుంది. కనుక అందరూ ఎరిగినదే!

గజాననుడు

వినాయకుడు గజాననుడై వెలసిన కథ మరొక విధంగాకూడా వుంది. మహిషాసురుని కొడుకు గజాసురుడు ఘోరతపస్సుచేసి శివుని ప్రత్యక్షం చేసికొన్నాడు. వీడు శివభక్తులలో మహామహుడు. అనేకవిధాల స్తోత్రంచేసి ఆ ముక్కంటిని మెప్పించాడు. శివుడు తనకడుపులోనే నివసించేటట్లు వరంపొందాడు. పరమేశ్వరుడు భక్తులపాలిటి చింతామణి కనుక ఆయనకు గజాసురోదర నివాసం తప్పిందికాదు. పార్వతి శివునికోసం వెదికి దుఃఖించింది. సాంబశివుని పొందే ఉపాయం కానక శ్రీ మహావిష్ణువును తనకు భర్త లభించేటట్లు చేయుమని వేడుకొంది. విష్ణువు దీర్ఘంగా ఆలోచించాడు. పార్వతికి అభయ ప్రదానం చేశాడు. శివునివాహనం నందిని గంగిరెద్దుగా చేసి దేవతలందరినీ తనవెంట పెట్టుకొని గజాసురపట్టణం ప్రవేశించాడు. అక్కడ తన సహజమాయాప్రభావంతో సన్నాయి వూదుతూ, దేవతలందరూ వాద్యఘోష చేస్తూండగా గంగిరెద్దును పలురకాల ఆటగాడై ఆడించాడు. గజాసురునికి ఆ గంగిరెద్దు నాట్యం నచ్చింది. "మీ కేం వరంకావాలో కోరుకోండి" అన్నాడు బహుగర్వంగా. విష్ణువు ఇదేసమయమని గ్రహించి "ప్రభూ! ఇది శివునివాహనం. శివునికోసం వచ్చింది. ఇంక మా కేమీ అక్కరలేదు" అన్నాడు. ఆ ఆటగాడు మహావిష్ణువని గ్రహించాడు. తన కాయువుకూడా మూడిందని తెలుసుకున్నా డా రాక్షసుడు. కాని శివునిచేతిలో చావడం తనకు మంచిదిగానే భావించాడు. తన పేరు ప్రతిష్ఠలు నిలబెట్టేవాడుకూడా పరమశివుడే అని గ్రహించాడు. అందుకే తన కడుపులో ఉన్న మహాదేవుడితో "ప్రభూ! నా కోరిక నన్నే మ్రింగింది. కాని నా తుదికోరిక మన్నించు. నా చర్మం నీ వెల్లప్పుడూ ధరించాలి. నాశిరస్సు ముల్లోకాలలోన పూజ అందుకొనేటట్లు అనుగ్రహించు" అని మొరపెట్టుకొన్నాడు. శివుడు మన్నించా డా కోరికలను. వెంటనే విష్ణుప్రేరితయై నంది గజాసురుని పడద్రోసి తనకొమ్ములతో చీల్చివేసింది. పరమశివుడు బయటపడి మహావిష్ణువును స్తుతించాడు. గజాసురచర్మాన్ని ధరించి కృత్తివాసుడనే సార్థకనామ ధేయుడయ్యాడు. పార్వతిని చూడాలనే ఆతురతతో గజాసురశిరాన్ని చేతపుచ్చుకొని కైలాసానికి వచ్చి లోపలకు ప్రవేశించబోయేడు. పార్వతి ప్రాణంపోసిన పిండిబొమ్మ ఆ శివుని అడ్డగించింది. ఆయనకు ఆగ్రహం కలిగి త్రిశూలంతో శిరస్సు ఛేదించి లోపలికివెళ్ళి ప్రసంగవశాత్ పార్వతి కావిషయం చెప్పాడు. తనపుత్రుడు లకొడుకును బ్రతికించుమని పార్వతి పరమేశ్వరుని వేడుకొంది. అప్పుడు తను తెచ్చిన గజాసురశిరాన్ని శివుడు ఆ బాలుని కంఠానికి అతికించాడు. ఆ బాలుడు గజాననుడయ్యాడు. ముల్లోకాలలోను పూజలనందుకొంటున్నాడు. ఆ విధంగా గజాసురుని కోర్కెను కూడా ఈశ్వరుడు తీర్చివేశాడు. ఈ కథకూడా కొన్ని ప్రాంతాలలో ప్రచారమయ్యేవుంది.

శంభుతనయుడు

వినాయకుడు ఈశ్వరవీర్యంవల్లనే జన్మించి గజాననుడయిన ఒక వింతకథకూడా వుంది.

పార్వతీ పరమేశ్వరులు రహస్యస్థలంలో విహరిస్తున్నారు. శివదర్శనాభిలాషతో దేవతలు ప్రవేశానికి వచ్చారు. దానితో వారివిహారం భంగమయిపోయింది. మహాపవిత్రమయిన పరమేశ్వర వీర్యం భూపతన మయ్యింది. శివు డక్కడనుండి వెళ్ళిపోయాడు. భూపతనమయిన శివుని వీర్యం నుండి సుందరాకారుడయిన బాలు డొకడు జన్మించాడు. ఆ బాలుని పార్వతి ఎత్తుకొని ముద్దాడి తీసికొనిపోయి ఈశ్వరునికి చూపించింది. త్రినేత్రుడు చూడటంతో ఆ పిల్లవాడి శిరస్సు వెయ్యి చెక్కలయిపోయింది. ఇలా ఎందుకు జరిగింది? మనకు సందేహం కలగకమానదు. అందుకు కశ్యపప్రజాపతిశాపం కారణంగా వుంది.

మహావేగంతో సంచరిస్తున్న కశ్యపబ్రహ్మ కుమారుడయిన సూర్యదేవుని తనశూలంతో శివుడు కొట్టాడు. ఆ భాస్కరుడు విగతజీవుడయ్యాడు. కశ్యపుడికి కోపంవచ్చి "నీకొడుకును నీవు చూడగానే దృష్టిదోషంవల్ల వాడితల వెయ్యి ముక్క లగుగాక!" అనిశపించి తన కుమారుడయిన ప్రభాకరుని బ్రతికించుకొని వెళ్ళిపోయాడు. ఆ కశ్యపప్రజాపతిశాపమే ఇప్పుడు శంభుతనయుని శిరస్సు బద్దలుచేసింది. పార్వతి విలపించింది. దేవతలందరు ఆ మహాసాధ్విపరితాపాన్ని చూడలేకపోయారు. శివుని ఆజ్ఞానుసారం పుష్పభద్రతీర్థంవద్దనున్న ఏనుగుతల దెచ్చి ఈ బాలుడి కంఠానికి అతికించారు. అప్పుడు శంభుతనయుడు గజాననుడుకూడా అయ్యాడు.

ఆకాశస్వరూపుడు

ఆకాశస్వరూపుడే వినాయకుడని ఇంకొక పురాణగాథ వుంది.

రాక్షసగణం దేవతలను, ఋషులను ఎల్లప్పుడూ బాధిస్తూనే వుంది. అందుకు వారు విష్ణువునో, శివునో శరణుకోరడం పరిపాటయింది. ఒకసారి రాక్షసులబాధ భరించలేక ఋషులు, దేవతలు కైలాసానికి వెళ్ళి నీలకంఠుణ్ణి స్తుతించారు. ఆ దయామయుడు వారి ప్రార్థనకు ఫలితం ఎలా చేకూర్చుదమా? అని ఆలోచనతో ఆకాశాన్ని తిలకించాడు. ఆయన కళ్ళకు అపురూపసుందరి ఆ బాలాత్రిపురసుందరియే గోచరించింది. "భూమికి — నీటికి ఆకృతి ఉండగా ఆకాశానికి ఎందుకు ఆకారం లేదు?" అని ప్రశ్నించాడు. సురుచిరాకారం గల ఆకాశంలో ఉన్న అంబనుచూసి శివుడు ప్రశ్నించడంతో ఆయనకు ఆ ఆకాశమే మనోహరాకారంగల పుత్రస్వరూపంగా దృగ్గోచర మయ్యింది. అతిచాంచల్యచిత్తంతో పార్వతికూడా ఆ సుందరాకారుని చూడటంతో రుద్రునికి రౌద్రం వచ్చి దేవతాస్త్రీలచిత్తం సయితం ఈ విధంగా చలింపచేసినందుకు ఆగ్రహించాడు. అపురూపసుందరుడయిన ఆ బాలుని "నువ్వు లంబోదరుడవు, సర్పయజ్ఞోపవీతుడవు, గజాననుడవు అగుము" అని శపించాడు. వెంటనే ఆ బాలుని రూపే మారిపోయింది. అయినా ఆ త్రినేత్రునికోపం చల్లారలేదు. వంటినిండా చెమటపోసింది. ఆ చెమట బిందువులే కారణాలై వాటినుండి ఇభాస్యులెందరో జన్మించారు. ఆ గజానన గణం దేవతాసమూహంకూడా మహాదేవుని ప్రార్థించి ప్రశాంతుణ్ణి చేశారు. "ఎవరు ఏపని తలపెట్టినా ఆదిలో ఈబాలుడేపూజింపబడతాడు. తక్కిన ఈ గజాస్యు లందరూ ఆయన పరివార గణంగా వుంటారు" అంటూ దేవదేవు డాశీర్వదించాడు.



ఏకదంతుడు

వినాయకుడు గజాననుడయి మొదట ద్విదంతుడుగానే వుండేవాడు. కాని తరువాత పరశురామునితో వచ్చిన యుద్ధంవల్ల ఏకదంతుడయ్యాడని పురాణగాథ తెలుపుతూంది.

పరశురాముడు తన ప్రతిజ్ఞప్రకారం కార్తవీర్యార్జునుని సంహరించి నర్మదానదిలో సుస్నాతుడై హరుని దర్శించటానికి కైలాసానికివచ్చాడు. ఆ సమయంలో పార్వతీపరమేశ్వరులు ఏకాంతంలో ఉన్నారు. వినాయకుడు ద్వారపాలకుడై కావలిగా ఉన్నాడు. పరశురాముడు శివదర్శనాభిలాషతో తొందరగా లోపలకు పోబోయేడు. విఘ్నేశ్వరుడు వీలులేదన్నాడు. నన్ను అడ్డగించటానికి నువ్వెవరవు? అని పరశురాముడు కాస్త గట్టిగానే హుంకరించాడు. ఇద్దరిమధ్య యుద్ధం ప్రారంభమయింది. గణాధిపతి ఇంక సహించలేక తన తుండంతో పరశురాముణ్ణి పైకి ఎత్తివేశాడు. అప్పుడు ఆకాశంపైనున్న ఏడులోకాలు పరశురాముడికి కనుపించాయి. కొంతభయంతోబాటు క్రోధంకూడా ఆయనను ఆవరించింది. తన గొడ్డలితో లంబోదరుణ్ణి కొట్టాడు. ఆ దెబ్బకు ఒక దంతం వూడి క్రిందపడిపోయింది. ఆ ధ్వనికి దేవతలు భయపడ్డారు. పార్వతీపరమేశ్వరులు వెలుపలకు వచ్చి చూశారు. పార్వతికి కోపం వచ్చింది. మన వరప్రసాదంతో పరశువును పొందిన ఈ ఘనుడు మనకే అపకారం చేస్తాడా? అని హుంకరించింది. శివుడు ఏమీ తోచక శ్రీకృష్ణుని తలచుకొన్నాడు (ఇక్కడ కృష్ణుని విష్ణువుగానే భావించాలి). కృష్ణుడు వచ్చి పార్వతిని శాంతింపచేసి "అంబా! పరశురాముని కూడా పుత్రభావంతో ఆదరించి అనుగ్రహించు" మన్నాడు. పరశురాముడుసయితం శాంతుడయి జగదంబను స్తుతించాడు. పార్వతి వినాయకుని ఎత్తుకొని బుజ్జగించింది. కాని ఆనాటినుండి వినాయకుడు ఏకదంతుడుగానే వుండిపోయాడు.

చంద్రునికి వచ్చిన శాపం

కడుపునిండా భక్ష్యభోజ్యాలుఆరగించి ఆయాసంతో నడవలేక దారిన వెడుతున్నాడు వినాయకుడు. ఆకాశంనుండి పక్కున నవ్వొకటి వినిపించింది. విఘ్నేశ్వరుడు పైకి దృష్టి సారించాడు. చందమామకి వణకు పుట్టింది. అయినా వినాయకుడు ఆగలేదు. "నీమొహం చూసినవారికి అపఖ్యాతి వచ్చుగాక!" అని శపించాడు. దేవతలందరు ఒక్క పరుగున వచ్చి వినాయకుని ప్రార్థించారు. "చంద్రుని చూడకుండా వుండడం అసాధ్యం స్వామీ! రక్షించాలి" అని వేడుకున్నారు. ఆవిఘ్నరాజు కొంతదయతో "నేను జన్మించిన రోజున చంద్రుని చూసినవారికే ఆదోషం సంభవిస్తుందని" కాస్త శాపం మళ్ళించాడు.

ఉదర భారంతో పార్వతి పరమేశ్వరులకు నమస్కరిస్తూ గణపతి దొర్లిపోయి పొట్ట బ్రద్దలై చనిపోయాడని, ఆతర్వాత పాముతో ఆపొట్టను కుట్టి వినాయకుని బ్రతికించారని, పార్వతీదేవియే చంద్రుడికి శాపం ఇచ్చిందని, ఆశాపాన్ని ఈ పైవిధంగా త్రిప్పివేశిందని ఇంకొక కథకూడా వుంది. ఏమయినా భాద్రపద శుద్ధ చవితినాడు చంద్రుని చూచినవారికి అపఖ్యాతి వస్తుందనే భయం నాటికే నేటికే వుంది. శ్రీకృష్ణుడంతటివాడికి సయితం పాలలోకనిపించిన చంద్రబింబం చూసినంత మాత్రాన అపఖ్యాతి వచ్చిందని శమంతకోపాఖ్యానంవల్ల విదితమవుతూనే వుంది. అందుకే వినాయకునిపూజించి శమంతకోపాఖ్యానం విని కథాక్షతలు శిరసున ధాల్చిన వారికి భాద్రపద శుక్ల చవితిరోజున చంద్రదర్శనం చేసినా దోషం లేదని సంప్రదాయ సిద్ధంగా ఉన్న కథకూడా మన మందరం ఎరిగినదే!

గణపతి పితృమాతృ భక్తి

పార్వతికి గజేశ్వరుడు జన్మించిన తరువాతనే కుమారస్వామి పుట్టాడు. కుమారస్వామి మహాశూరుడు. కాగా హేరంబుడు మాతా పితరుల యందు ఎక్కువ భక్తిశ్రద్ధలు కలవాడుగా కనుపిస్తాడు.

గంగను శివుడు తన జటాజూటంలో దాచాడు. ఈ సంగతి పార్వతి గమనించింది. సవతు లిద్దరికి వాగ్వాదం జరిగింది. గంగకు కోపంవచ్చి పుట్టినింటికి వెళ్ళిపోయింది. పార్వతీదేవి ఒకసారి ఋతుస్నానం చేయవలసి వచ్చింది. కాని నీళ్ళు లేవు. శివుని ప్రార్థించింది. ఆయన విషయం గమనించాడు. గంగను తీసికొని వస్తేగాని నీళ్ళు దొరకవు. కోపగించి పోయిన గంగమ్మ అంత తేలికగా వస్తుందా? సరియైన బుద్ధిమంతుడు కావలసివస్తే, మన మూషికవాహనుడే శివుని ఆలోచనలో మెరిశాడు. "వినాయకా! నీవు పోయి బ్రతిమాలి గంగను తీసికొనిరా!" అని ఆదేశించాడు. వినాయకుడు తన బుద్ధి నైపుణ్యంతో గంగాదేవిని బ్రతిమాలి కైలాసానికి తీసికొనివచ్చి మాతా పితరులకు సంతోషం కలిగించాడు.

అయినా తన సవతి భర్త నెత్తినెక్కి కూర్చుండడం పార్వతి చూడలేకపోయింది. స్కందుని, విఘ్నరాజునుపిలిచి గంగను క్రిందకు దింపమన్నది. కాని వారు మావల్ల కాదు గౌతముడనే ఋషి దింపగల డన్నారు. మరి ఆగౌతమునేనా తీసికొని రమ్మన్నది పార్వతి. స్కందుడు కదలలేదు గాని, గణాధ్యక్షుడు మాత్రం బయలుదేరి వెళ్ళాడు. గౌతమునితో "పొలములో చచ్చి పడి ఉన్న నీ గోవును గంగాజలం తెచ్చి ప్రోక్షించు. నీకు వచ్చిన ఆపద తీరుతుందని" చెప్పాడు. గౌతముడు సంతోషించి మహేశ్వరుని ప్రార్థించి గంగను దింపి తీసికొని వెళ్ళాడు. ఆవిధంగా శర్వ, కర్ముడు తన తల్లి మనోభీష్టం నెరవేర్చగలిగాడు.

వినాయకుని వివాహం

విఘ్నరాజు, కుమారస్వామి పెద్దవాళ్ళయ్యారు. పెళ్ళి చెయ్యవలసి వచ్చింది. "వినాయకుడి పెళ్ళికి వెయ్యి విఘ్నాలన్నట్లు" ఎవరికి ముందు పెళ్ళి చేయాలనే సందేహం వచ్చింది. పెళ్ళికి వచ్చిన విఘ్నాలను గూర్చి వేరే కథలున్నాయి. [illegible] భూలోక ప్రదక్షిణం ఎవరు ముందుగా పూర్తిచేస్తారో వారికే ముందు వివాహ మన్నారు. కుమారస్వామి నెమలినెక్కి రివ్వునవెగిరిపోయాడు. వినాయకుడు మాత్రం అనింద్యుడనే తన ఎలుక వాహనం ఎక్కి, ఎంతకాలానికి రాగలనో అని విచారించాడు. స్నానం చేసి పరిశుద్ధ మనస్కుడై వచ్చాడు. అతనికొక్క ఆలోచన తట్టింది. సూక్ష్మబుద్ధి అయిన ఆ వినాయకుడు తన కెదురుగానున్న పార్వతీ పరమేశ్వరులకు ఏడుసార్లు ప్రదక్షిణపూర్వక నమస్కారాలు చేశాడు. తను చేసిన ప్రదక్షిణాల వలన శాస్త్రానుసారం భూలోక ప్రదక్షిణఫలం సిద్ధించిం దన్నాడు. తల్లిదండ్రులు అంగీకరించి సిద్ధి, బుద్ధి అనే పేర్లుగల కన్యలతో వినాయకుని వివాహం వైభవంగా జరిపించారు. విఘ్నరాజుకు సిద్ధివల్ల క్షేముడు, బుద్ధివల్ల లాభుడు అనే పుత్రు లుదయించారు.

ఆధిపత్యం

దేవతలు, ఋషులుకూడ తమ కార్యాలలో పలురకాల విఘ్నాల నెదుర్కోవలసి వస్తూంది. విఘ్నాలను తొలగించుకొనటానికి వారికి ఒకదేవతా స్వరూపం కావలసి వచ్చింది. అందరూ పరమేశ్వరుని ప్రార్థించారు. ఈ ఆధిపత్యం నాకు కావా

(మిగతా 6వ పేజీలో

కొంగు బంగారు గణనాథు గొలువ రండు!

రత్నరాసులను గోరడు పత్త్రిరే చాలు
తనివొంది కామితార్థముల నిచ్చు
భక్ష్య భోజ్యములకై వాంఛింప డుండ్రాల
కే మెచ్చి విద్యల నెల్లనిచ్చు
హారకేయూరాదు లాసింపడభిషేక
మునకె పొంగుచు విఘ్నములనడంచు
చందన కర్పూర చర్చ కాంక్షింపడు
బూది మైపూతకే ముక్తి నొసగు

ఆస నేయడు రమ్య సింహాసనమును
హృదయ పీఠినొకింత తా విడిన జాలు
పార్వతీ దేవి తనయుడు వట్టిబోళ
కొంగు బంగారు గణనాథు గొలువరండు

ప్రణవస్వరూపు నారాధింపగా రండు
పరమాత్మ తత్త్వానుభవము మీర
సిద్ధివిఘ్నేశ్వరు సేవింపగా రండు
కార్యసంసిద్ధికై కాంక్షతీర
వాగధిష్ఠానదైవంబు బూజింపుడు
లభియింప విద్యాకళానిరూఢి
ప్రమథ దేవగణాధిపతిని సేవింపుడు
పడయంగ స్వారాజ్య వైభవంబు

హాస్యరస దేవతాకృప నందుకొనుడు
అంతరింపంగ నపవాద హాస్యభయము
భాద్రపద శుద్ధ మందిదె వచ్చె చవుతి
ఆఖువాహను నర్చింపు డార్యులార!

— శ్రీ అక్కిరాజు వేంకటేశ్వర శర్మ


ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజి అట్టా
వాడండి.
తయారుచేసినవారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (పి) లిమిటెడ్,
తాడేపల్లి.

అపూర్వ అవకాశము!
ఒకేసారి పూర్తిసొమ్ము చెల్లించకుండ స్టెయిన్‌లెస్‌స్టీల్ సామానులుపొందండి.
'రవి స్టోర్సు' వారి ఆధునాతన వాయిదా పద్ధతిలో నేడే చేరండి!
సెప్టెంబరు 15 వ తారీఖు ఆఖరి తేది.
మిగతా వివరములకు: రవి స్టోర్సు,
ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట పెంటరు,
విజయవాడ-2.
NAVIN.

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్ రాఫిల్
గడువు పొడిగింపు
ముగింపు తేది: 31 డిశంబరు 63
డ్రా తేది: 15 ఫిబ్రవరి 64
రు. 25,000/— రు. 10,000/— రు. 5,000/— ఇంకను 185 ఇతర రొక్కం బహుమతులు.
టిక్కెట్టులు ఎగ్జిబిషన్ గ్రౌండ్సు, హైదరాబాద్‌లోను, అన్ని పంచాయత్ ఆఫీసులలోను దొరకును.

జలుబు మరియు జ్వరవిఘ్నములనుంచి సత్వర, మరియు పూర్తి నివారణకు
'ఆస్ప్రో'
జలుబుకు తొలిచిహ్నం కనబడగానే 'ఆస్ప్రో' సేవించండి. తలనొప్పి, పంటినొప్పి, వెన్నుపోటు, ఋతుసంబంధనొప్పులు, గొంతునొప్పి, నరముల్లాగుడు, శరీరక వొప్పులు, బాధలను కూడా 'ఆస్ప్రో' హాని లేకుండా, త్వరితంగా నివారిస్తుంది.
'ఆస్ప్రో'లో వున్న శక్తివంతమైన ఔషధము కంటె, విరిసాయముగా బాధను నివారించునది మరొకటి లేదని వైద్యశాస్త్రము రుజువు చేసినది. 'ఆస్ప్రో' ఒక పరిశుద్ధ ఔషధం కావడం మూలంగా, ప్రపంచమంతా లక్షలాది మంది బాధితులకు సత్వర బాధ నివారణకు నిత్యం వైద్యులు ఉపయోగిస్తున్నారు. 'ఆస్ప్రో'లో హానికరమైన ఔషధాలు లేవు. దీనిని సురక్షితంగా ఎంత కాలమైనా సేవించ వచ్చును. 'ఆస్ప్రో' లక్షలాది మందికి కుటుంబ ఔషధం, ప్రపంచంలో ఇంతయెక్కువగా అమ్ముడుపోతున్న బాధనివారిణి ఔషధం మరొకటి లేదు. ఎల్లప్పుడూ 'ఆస్ప్రో'ను దగ్గర వుంచుకొనండి.
'ఆస్ప్రో'
అన్నిటికన్న
సురక్షితమైనది, గుణకారి
నికొలాస్‌వారి N తయారు
నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కండు
A.G.158.TEL.

పరమానందము
గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి తొణికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!
అసలైన గొల్లభామ డబ్బాలకే మూతమీద ఎంబాస్ ముద్ర ఉంటుంది.

గమనిక: డబ్బా మూతను పూర్తిగా తీయండి. లోపల పాలను గాజు జాడీ లోకో గిన్ని లోకో వంచండి.

గొల్లభామ మార్కు
పూర్తి మీగడగల తియ్యని గడ్డ పాలు
NESTLÉ
నెస్సల్ ఉత్పాదన
WT-NP 2659.(కు)

విదేశాంగ విధానంపై దేశంలో చీలిక

అవిశ్వాస తీర్మానం 3-వ రోజు చర్చలో డా॥ లోహియా విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 22—

ప్రధానమంత్రి విదేశాంగ నీతిప్రశ్నపై నేడు ప్రభుత్వంలో, దేశంలో కూడా చీలిక కలదని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాం మనోహర్ లోహియా నిన్న లోక్‌సభలో చెప్పారు.

అవిశ్వాస తీర్మానంపై 3—వ రోజు చర్చలో డాక్టర్ లోహియా ప్రసంగిస్తూ, ఒకమంత్రి అమెరికాను, మరొకమంత్రి రష్యాను అంటిపెట్టుకొని ఉండగా ఇంద్రజాలికుడు తన వ్యక్తిత్వ మహిమచేత రెండువైపుల మధ్య హెచ్చుతగ్గులు లేకుండా చూచేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిని వారు ఏరాజ్య కూటమికిచెందని తాటస్థ్యంగా పేర్కొంటారని వివరించారు.

జాతీయ ఆదాయం పెరుగుదలలో చాల హెచ్చుభాగం ప్రజలకు అందడం లేదని చెప్పారు.

అవాంతర స్థితి అధికారాలను ప్రభుత్వం దుర్వినియోగం చేసినట్లు డాక్టర్ లోహియా పేర్కొంటూ, లోక్‌సభలోని సోషలిస్టు సభ్యుడు శ్రీ కిషన్‌పట్నాయక్, బొంబాయి కార్మిక నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెస్ లాంటి వ్యక్తులను అరెస్టు చేయడం తప్పు అని చెప్పారు.

దేశంలో వ్యాపారం రాజకీయాల కలయిక విస్తారమైన అవినీతికి కారణమని చెబుతూ, కొన్ని సందర్భాలలో కుటుంబంలోని ఒక సభ్యుడు మంత్రి అయితే మరొకరు వ్యాపారి అయి ఒకరికొకరు సహాయం చేసుకొంటున్నారని వెల్లడించారు.

దేశంలో అలాంటి జంటలు అనేకం ఉన్నట్లు రుజువు చేసేందుకు పత్రాల మూలకంగా సాక్ష్యం యివ్వగలనని అన్నారు.

అమెరికా రేడియోతో ఒప్పందం విషయం ప్రస్తావిస్తూ, శ్రీ నెహ్రూ ఒప్పందంలోని ప్రతి పేజీ పరిశీలించడమేగాక ఆమోద సూచకంగా గుర్తు పెట్టినట్లు కూడా తనకు చెప్పారని డాక్టర్ లోహియా వెల్లడించారు.

బంజరు భూములు

ఆయన తన ప్రసంగంలో యింకా ఇట్లా చెప్పారు: దేశంలో 17, 18 కోట్ల ఎకరాల భూమి బీడుగా ఉన్నది. ఆ భూమిని సాగుకిందకు తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోలేదు. మన వ్యవసాయం పరిస్థితి యిట్లా ఉండగా, కోట్ల ఎకరాల భూమి నిరుపయోగంగా ఉండగా ప్రధాన మంత్రి ముందుకు వచ్చి పూలతోట్లలో మిద్దెల మీద ఆహారం పండించాలని సూచిస్తున్నారు.

ప్రధాన మంత్రి తన వ్యక్తిత్వంతో మాటల గారడితో ప్రజలను మంత్రముగ్ధులను మాత్రం చేస్తున్నారు.

ప్రపంచంలోకల్లా పుష్టికరమైన ఆహారం ఎక్కువగా లోపించిన దేశం భారతదేశం. ఆహారశాఖమంత్రి సభలో తన కార్యక్రమంపై గొప్పలు చెప్పుకున్నప్పుడు నేను సిగ్గుపడినాను.

సమస్యల పట్ల ఈ ప్రభుత్వ వైఖరి తప్పు కావడం అసలు చిక్కు. ఇచ్చట సమర్థుడైన మంత్రి ఉత్పత్తిని అధికం చేసిన వ్యక్తికాదు—రష్యానుండి హెచ్చుగా మిగ్ విమానాలు తీసుకొని రాగలిగిన మంత్రి లేదా అమెరికానుండి ఎక్కువ ఆహారం తీసుకొని రాగలిగిన మంత్రి సమర్థుడు.

రోజుకు రు. 25 వేలు ఖర్చు

ఈదేశంలో అత్యున్నత పదవి ఆక్రమించిన వ్యక్తికోసం రోజుకు రు. 25 వేలు ఖర్చు అవుతున్నది.

ఈ దశలో కాంగ్రెసు సభ్యులు కొందరు 'కాదు—కాదు' అని కేకలు వేశారు.

డాక్టర్ లోహియా: నన్ను మీరు సవాలు చేయకపోవడం మంచిది. లేకపోతే నేను మరికొన్ని విషయాలు వెల్లడించవలసి వస్తుంది.

ప్రధానమంత్రిపట్ల నాకు వ్యక్తిగత విరోధం లేదా ద్వేషభావం ఉన్నదని కొందరు చెబుతారు. అది నిజం కాదు. ఆయన (ప్రధాన మంత్రి) వృద్ధాప్యం కారణంగా ఆయనను క్షమించే వాడిని. కాని గొప్ప పదవులు ఆక్రమించిన 50 లక్షల మంది ప్రధాన మంత్రిని అనుకరించడం మూలాన దేశం ఈ స్థితికి వచ్చింది.

మనం పశువులు కాదు. మనం మనుషులం. భాషా సమస్య మనకు చాల ముఖ్యమైనది. ద్రావిడ మున్నేట్రకజగంవారు ఇంగ్లీషును తొలగించాలని కోరుతున్నారు. ప్రధానమంత్రి వారితో కలిసి చర్చించి ఇంగ్లీషు తొలగింపుకు మార్గాలు అన్వేషించాలని సూచిస్తున్నాను.

2 అణాలమందు 12 అణాలకు అమ్మకం

అధిక లాభాలు తీస్తున్న వ్యాపార కంపెనీలను ఖండించడం అవసరమే. కాని అదేపనిచేస్తున్న ప్రభుత్వ పరిశ్రమలను క్షమించడానికి కారణం లేదు.

ప్రభుత్వ కర్మాగారంలో 'స్ట్రెప్టోమైసిన్' మందు 2 అణాల ఖరీదుకు తయారు అవుతున్నది. కాని మార్కెట్‌లో దానిని 12 అణాలనుండి 14 అణాలు వరకు అమ్ముతున్నారు. వ్యాపార కంపెనీల దోపిడీ అంతా కావాలని కొందరు, ప్రభుత్వ కంపెనీల దోపిడీ అంతా కావాలని ఇతరులు కోరుతున్నారు. ఉభయరంగాలలో అధిక లాభార్జనను అరికట్టాలని నేను కోరుతున్నాను.

శ్రీ నెహ్రూ ప్రధాన మంత్రి అయినప్పటి నుండి విషయాలను సూటిగా చెప్పని పద్ధతి అలవాటు చేసుకున్నారు.

చేసిన పొరబాట్లకు పశ్చాత్తాపపడని ప్రధాని

లాంగ్జూను తగాదా ప్రాంతమని ప్రధాన మంత్రి పేర్కొనడం తప్పు. మంచి వ్యక్తి అయిన ఏ ప్రధాని కూడా తన స్వంత భూభాగాన్ని ఆవిధంగా వర్ణించరు.

టిబెట్‌ను చైనా స్వాధీనం చేసుకున్నప్పుడు ఆ విషయమై మనం యుద్ధంచేసి ఉండవలసిందని నేను సూచించడం లేదు. చైనా ఆక్రమణను మనం అంగీకరించి ఉండరాదని మాత్రం సూచిస్తున్నాను.

మన సేనలు చైనా ఆక్రమణ క్రింద భారత భూభాగంలోకి వెళ్ళి ఇప్పుడే చైనావారిని గెంటివేయాలని నేను కోరడం లేదు. కాని మనం కపీనం ఓటమికి దోహదీసిన కారణాలను తొలగించాలి.

ప్రధానమంత్రి తన పొరబాట్లకు పశ్చాత్తాపం చెందక పోవడం ఆయనతోగల చిక్కు.

చైనా భారత దేశాన్ని మోసం చేసినట్లు చెప్పడం తప్పు. మొదటినుండి చైనా ఉద్దేశాలు స్పష్టంగా ఉన్నవి. వారు క్రమబద్ధంగా భారత భూభాగంపై హక్కులు ప్రకటిస్తూ ఆక్రమించుకున్నారు.

శత్రువు మోసగించినట్లు చెప్పే పరిపాలకుడిని తక్షణం తొలగించాలని చాణుక్యుడు చెప్పాడు.

ప్రధాని నెహ్రూ తన కుటుంబ సభ్యులకు ఆదరణ చూపుతున్నారు. సామర్థ్యం అవకాశం నేను కొద్దిమంది ప్రత్యేక హక్కు అయింది తండ్రి ప్రభుత్వానికి నేత. కూతురు ప్రజలకు నాయకురాలు.

యుద్ధం చూడని ఒక సైనిక దళాధిపతిని ఈశాన్య సరిహద్దులలో సైనిక చర్యలకు నేతగా నియమించారు. అది మనహొత్తరపేర్లు చెప్పను. అత్యధిక సంఖ్యాకులుగా ఉన్న తగుస్థాయి ప్రజలకు అవకాశం ఇవ్వనిదే దేశం మనోగమించడం కష్టంగా ఉంటుంది.


ప్రస్తుతం మధురై వద్ద నారాయణపురంలోఉన్న శ్రీ కంచికామకోటి పీఠాధిపతిని మద్రాసులోని అమెరికా దౌత్యకార్యాలయ ప్రతినిధి డా॥ ఆల్బర్ట్ ఫ్రాంక్లిన్ సోమవారంనాడు పతీసమేతంగా సందర్శించారు

దేశంలో రెండువర్గాలు

ప్రతి పక్షాలలో చీలికలు కలవని కాంగ్రెస్ వాదులు చెబుతున్నారు. అయితే కాంగ్రెస్ మాట ఏమిటి? ప్రభుత్వం మాట ఏమిటి? వారిలో చీలికలు లేవా?

ఈ దేశంలో రెండు వర్గాలు మాత్రమే ఉండే సమయం వస్తున్నది. భారత చైనా దేశాల మధ్య 1947 ఆగస్టు 15 తేది సరిహద్దును పునరుద్ధరించాలని కోరేవర్గం ఒకటి 1962 సెప్టెంబరు 8 తేది ఉండిన స్థలానికి చైనా ఉపసంహరించుకోవాలనే వర్గం మరొకటి.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ వైపు తిరిగి డాక్టర్ లోహియా మాట్లాడుతూ మీ విషయం నాకు ఖచ్చితంగా తెలియదు. కాని శ్రీ ఎ. కె. గోపాలన్ మావర్గంలో చేరుతారు

(శ్రీ త్యాగి: ఇతర పార్టీలలో చీలికలు కలిగించడానికి డాక్టర్ లోహియా ప్రయత్నిస్తున్నారు.

డాక్టర్ లోహియా: అది నాపని.

కలకత్తాలో 250 మంది ప్రదర్శనం జరిపి శ్రీ నెహ్రూ రాజీనామా కోరినప్పుడు అది అల్లరి మూక చర్య అని ప్రధాన మంత్రి అన్నారు. కాని ప్రభుత్వమే ప్రదర్శనలు ప్రారంభించినప్పుడు దానిని ఏమనాలి?

శ్రీ నెహ్రూ పట్ల నేను ఎన్నడు దుర్భాష ఉపయోగించడం లేదు. నన్ను ఆయన 'గూండా' అని పేర్కొన్నారు. ఆయనపై నాకు ఆగ్రహం కలగడం లేదు. ఆయనపై జాలి కలుగుతున్నది. 6 కోట్ల ఎకరాలకు మించని భూపరిమితిపై భూమిశిస్తు రద్దు చేయాలి.

డాక్టర్ లోహియా గంటసేపు ప్రసంగించారు. ప్రధాని నెహ్రూ అంతసేపు సభలో కూర్చొని గుర్తుకు అవేక్ష విషయాలు వ్రాసుకున్నారు.

ప్రతిపక్షాల ధోరణిపై విమర్శ

అంతకుముందు శ్రీ భగవత్ ఝా అజాద్ (కాంగ్రెస్) మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన ప్రతిపక్షాలమధ్య అధికార వ్యామోహం, కాంగ్రెస్‌పట్ల ద్వేష భావం, కేంద్ర ప్రభుత్వాన్ని బలహీన పరచాలనే వాంఛ తప్ప ఉమ్మడిగా అంగీకరించే విషయం మరొకటి లేదని చెప్పారు.

డాక్టర్ లోహియా తర్వాత శ్రీ ఆర్. ఎస్. పాండే (కాంగ్రెస్) ప్రసంగిస్తూ ఐక్యతలేని ప్రతిపక్షాల విస్పష్ట నైరాశ్యాలకు అవిశ్వాస తీర్మానం ప్రతిబింబమని అన్నారు. ప్రతిపక్షాలు వారి దయవల్ల కాంగ్రెస్ అధికారంలో ఉన్నట్లు భావిస్తున్నవి. కాని ప్రజలు మద్దతు ఇవ్వడం మూలాన కాంగ్రెస్ పాలిస్తున్నదని చెప్పారు.

ప్రధానమంత్రి కోసం రోజుకు రు. 25 వేలు ఖర్చు పెడుతున్నట్లు డాక్టర్ లోహియాచేసిన ప్రకటన అబద్ధాల పుట్ట అని పేర్కొన్నారు.

శ్రీ డి. సి. శర్మ (కాంగ్రెస్) అవిశ్వాస తీర్మానం 'హేతురహితం, దేశ ద్రోహం, దేశభక్తికి విరుద్ధం' అని పేర్కొంటూ, దానిని పాతిపెట్టాలని చెప్పారు.

ప్రతిపక్ష సభ్యుల ఉపన్యాసాలను లేచిచూస్తే వారు కొత్తగా చెప్పినది కాని, నిర్మాణాత్మక సూచనలు కాని ఏమీ లేవని బోధ పడుతుందని అన్నారు. అంతేగాక వారి ఉపన్యాసాలు పరస్పర విరుద్ధమైనవి కాబట్టి ఫలితం శూన్యమని వివరించారు.

ప్రభుత్వ దేశీయ విదేశీ విధానాలను శ్రీ శర్మ సమర్థిస్తూ, వాటిని అనుసరించి ఉండనియెడల భారతదేశం నేటి స్థితిని చేరుకొని ఉండేది కాదని ప్రకటించారు.

శ్రీ ఏ పి. శర్మ (కాంగ్రెస్) మాట్లాడుతూ ప్రస్తుత అవాంతర స్థితినుండి రాజకీయ లాభం పొందే నిమిత్తం ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం తెచ్చినట్లు చెప్పారు. డాక్టర్ లోహియా ప్రసంగాన్ని ఆక్షేపిస్తూ, ఆయన కోరుకున్న ఏ నియోజకవర్గంలో అయినా డాక్టర్ లోహియాతో పోటీ చేసేందుకు తను సిద్ధమని అన్నారు.

శ్రీ బూటాసింగ్ (స్వతంత్ర పార్టీ) ప్రసంగిస్తూ స్వాతంత్ర్యసిద్ధికి పూర్వం సిక్కులకు చేసిన వాగ్దానాల విషయంలో కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు.

డాక్టర్ లోహియా విమర్శకు నిరసన

శ్రీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్ (కాంగ్రెస్) ప్రధానిపై డాక్టర్ లోహియా అసహ్యమైన వ్యక్తిగత విమర్శ సాగించినట్లు చెప్పారు.

కాశ్మీర్‌ను ఐక్యరాజ్య సమితి ధర్మకర్తృత్వం క్రింద ఉంచే విషయమై శ్రీ సి. రాజగోపాలాచారి ఇటీవల చేసిన ప్రకటనను శ్రీ ముసాఫిర్ విమర్శిస్తూ, అలాంటి ప్రసిద్ధ వ్యక్తి అలాంటి ప్రకటన చేయటంవల్ల గొప్ప కీడు కలుగుతున్నదని చెప్పారు.

శ్రీ పి. జి. [illegible] (కాం) మాట్లాడుతూ [illegible] సిద్ధాంతం [illegible] సమాజం. ప్రపంచ ప్రభుత్వం ఏర్పాటును గురించి ఆలోచిస్తున్నారని చెప్పారు.

[illegible] పెరుగుదలపై ఆందోళిత [illegible] కలసిరావాలని అన్నారు.

శ్రీ బి. పి. మౌర్యా (రిపబ్లికన్ పార్టీ) అవిశ్వాస తీర్మానాన్ని బలపరచిన ప్రతిపక్షాలమధ్య విభేదాలను గురించి కాంగ్రెస్‌వారు ఎక్కువగా పట్టించుకోరాదని అన్నారు. వాస్తవానికి కాంగ్రెస్‌లో సమైక్యత లేదని చెప్పారు.

ఎన్నికల పద్ధతులను మార్పు చేయాలని, ఎన్నికల ఖర్చు తగ్గించాలని కోరారు.

శ్రీ జోకిం ఆల్వా (కాంగ్రెస్) శ్రీ నెహ్రూ నాయకత్వం క్రింద ప్రభుత్వం ఆర్థిక రంగంలో సాధించిన పురోభివృద్ధిని ప్రశంసించారు.

శ్రీ అన్వార్ హర్వాని మాట్లాడుతూ టిబెట్ [illegible] ఎన్నికలలో ఎంత ఖర్చు [illegible] స్థానాలనీ చెప్పవలెనని కోరారు.

ప్రభుత్వ పరిశ్రమల పరిశీలన సంఘం

త్వరలోనే అంతిమ నిర్ణయాలు: మంత్రి శ్రీ భగత్ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 22—కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలపై అజ్మాయిషీచేసే నిమిత్తం పార్లమెంటు సభ్యుల ఉపసంఘాన్ని నియమించే విషయమై ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకోనున్నదని, ఈ సంఘంలో బహుశా ఉభయ సభలకు సంబంధించిన సభ్యులు వుంటారని కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. భగత్‌అన్నారు.

కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలకు సంబంధించిన 1961—62 వ్యవహారంపై రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంలో పై విషయాన్ని మంత్రి తెలియజేశారు.

ప్రభుత్వ పరిశ్రమ లన్నింటిలోనూ ప్రస్తుతం నైపుణ్యం లోపించి వున్నదని, ప్రభుత్వ పారిశ్రామిక విధానాలకు సంబంధించినంతవరకూ ప్రభుత్వ పరిశ్రమల సిద్ధాంతాలను కొంత సడలించుకోవాలని శ్రీ ఎ. డి. మణి (స్వ) అన్నారు.

మన రక్షణ సైన్యాలు [illegible] బలపరచే నిమిత్తం 1950 కి సంబంధించిన పారిశ్రామిక విధాన తీర్మానాలను 1963 లోనూ అవకాశం మార్చాలని వారన్నారు.

మన దేశీయ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ పరిశ్రమల విధానం అనివార్యమైనది, రాబోవు 3, 4 సంవత్సరాల ఈ సంస్థలకు సంబంధించిన అన్ని రకాల లోపాలు నివారించటం జరుగుతుందనీ, [illegible] భవిష్యత్తులో ప్రభుత్వ పరిశ్రమల [illegible] మంత్రి శ్రీ భగత్ అన్నారు. పారిశ్రామిక యజమానులకు ఆర్థిక హక్కుల్లో వికేంద్రీకరణ విధానాలను ప్రవేశపెట్టిన ఫలితంగా దేశంలోని 3 ఉక్కు కర్మాగారాలు చాల లాభదాయకమైన ఫలితాలను ఇవ్వగల్గుతున్నవని మంత్రి అన్నారు.

ప్రభుత్వ పరిశ్రమలన్నీ సేవా సంస్థలుగా కాకుండా వాణిజ్య సిద్ధాంతాల ప్రాతిపదికగా నడిపించ తలపెట్టామనీ, ప్రభుత్వ పరిశ్రమలకు కూడా అన్ని రకాల పన్నులు వర్తింపజేయనున్నామనీ, రూ. 5 కోట్లకు పై బడిన పరిశ్రమలకు విదేశీ సహకారం లభ్యం కావటానికి ఒక మధ్యవర్తిత్వ సంఘాన్ని ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు.

శ్రీ స్వామీ సదానంద

కడప, ఆగస్టు 22—శ్రీ సేపూరి లక్ష్మీనారాయణ, శ్రీ కోపూరి వీరభద్రరావు, శ్రీ ఉమామహేశ్వర సంతులు, శ్రీ ఏ. బి. రామకృష్ణారెడ్డి ఇలా వ్రాస్తున్నారు:—కడపలోమద్రాసురోడ్డులో నివసిస్తూ ఉన్న శ్రీ సదానంద స్వామి వారి ఆరోగ్యము చెడినది. వసతుల మందులు లోపం కారణం. ఊపిరి తిత్తులు దెబ్బతిన్నవి. చిన్నాటి నుంచీ భక్తులు—భాగవతా కథాకాలక్షేపం వారి ప్రధాన కార్యక్రమంగా సాగినది. శ్రీ రమణ మహర్షికి భక్తులు. వారికి భగవానుడు ఆరోగ్యం చేకూర్చుగాక అని ప్రార్థిస్తూ, భగవానుని భక్తులకు తెలియజేస్తున్నాము.

బొంబాయి, కాన్పూరులలో సరుకు పరిశీలన కేంద్రాలు

కలకత్తా, ఆగస్టు 21—బొంబాయి, కాన్పూరులలో నూతనంగా రెండు సరుకుల పరిశీలన కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తున్నది. ఈ రెండు కేంద్రాలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందట. బొంబాయిలోని కేంద్రం రాబోవు అక్టోబర్ మాసంనుంచి ప్రారంభిస్తారు. ఈ విషయాన్ని కేంద్ర సరఫరాశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎన్. ఇ. ఎస్. రాఘవాచారి తెలియజేశారు. 1962—63 లో అలిపూరులోని పరిశీలన కేంద్రంలో 39 లక్షల సరుకుల పరిశీలనలు జరిగినవని వారన్నారు.

క్రీడాలోకం

అయిదవ టెస్టు పోటీ

ఇంగ్లాండుకు డ్రా చేసుకునేందుకు మంచి అవకాశం

లండన్, ఆగస్టు 21—ఇంగ్లాండుతో టెస్టు సిరీస్‌ను కనీసం సమం చేసుకోగల స్థితిలోఉన్న వెస్టుఇండీస్‌వారికి గురువారం ఓవల్‌లో ప్రారంభమయ్యే అయిదవ కడపటి టెస్టు పోటీలో కొన్ని క్లిష్ట సమస్యలను ఎదురవుతోంది.

ఇప్పటికి 2—1 పోటీంతో పైచెయిగా వెస్టుఇండీస్ జట్టు రబ్బరును గెలవటానికి యీ కడపటి పోటిని డ్రా మాత్రమే చేసుకుంటే చాలు. అయితే వెస్టుఇండీస్ ఆటగాళ్ళు నాల్గవ టెస్టు అయిపోయిన తరువాతనుంచి చప్పగా ఆడుతూ ఉన్న కారణాన ఇంగ్లాండు జట్టు యీ పోటీలో వాళ్ళతో తమ ప్రజ్ఞకొలది బాగా ఆడి యీ తుది ఆటను గెలిచి సిరీస్‌ను సమం చేసుకోగల అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.

వెస్టుఇండీస్ ఆటకాడు ఆర్. కన్హైకు మోకాలి గాయం ఉన్నందున ఆయన సరియైన ఆరోగ్యంతో లేకున్నాడు.

వెస్టుఇండీస్ జట్టు ప్రారంభ ఆటకాడు ఈస్టన్ మెక్ మారిస్ బదులు విల్లీ రోడ్రిగ్సును చేర్చుకొని ఉన్నారు.

వెస్టు ఇండీస్ జట్టు: ఎఫ్. ఎం. వర్రెల్ (కెప్టెన్) సి. సి. హంటే, డబ్ల్యు. వి. రోడ్రిగ్స్, ఆర్ బి. కన్హై, బి. ఎఫ్. బుచర్, జి. ఎస్. సోబర్సు, బి. ఎస్. సాలమన్, డి. ఎల్. ముర్రే, డబ్ల్యు. డబ్ల్యు. హాల్, సి. సి. గ్రిఫిత్, ఎల్. ఆర్. గిబ్సు.

ఇంగ్లాండు జట్టు: ఇ. ఆర్. డెక్స్టర్, (కెప్టెన్), కే. ఎఫ్. బారింగ్టన్, జే బి. బోలస్, డి. బి. క్లోజ్, లాక్, పార్ఫిట్, షెప్పర్డ్, షార్ప్, జె. బి. స్టాధామ్, ఎం. జే. స్టీవర్ట్, ఎఫ్. జే. టిట్మస్, ట్రూమన్.

అంపయర్లు: ఎస్. బుల్లెర్, సి. బి. రోడ్సు.

భారత్‌లో ఎం. సి. సి. పర్యటన

కౌడ్రేకు కెప్టెన్ పదవి

లండన్, ఆగస్టు 21—రాబోవు సంవత్సరం భారతదేశంలో పర్యటించే ఎం. సి. సి. జట్టుకు నాయకత్వం వహించటానికి ఆహ్వానాన్ని సి. కౌడ్రి అంగీకరించినట్లు ఎ. సి. సి. నే ఇక్కడ ప్రకటించింది.

వార్విక్‌షైరు కెప్టెన్ ఎం. స్మిత్ వైస్ కెప్టెన్‌గా యీ పర్యటనలో వ్యవహరించటానికి ఆహ్వానాన్ని అంగీకరించినాడు.

తిరుచి యంగ్‌స్టర్సు పోటీ సమం

ఎం. యు. సి. ఫుట్‌బాల్

మద్రాసు, ఆగస్టు 21—ఇక్కడ ఎం. యు. సి. రజతోత్సవ ఫుట్‌బాల్ పోటీలో నేడు తిరుచి జట్టుకు జరిగిన పోటీ ఉభయ పక్షాలు చెరి ఒక గోలు సాధించడంవల్ల సమమైంది.

ఆట సామాన్య స్థాయిలో సాగింది. తిరుచి జట్టు తరపున థామస్ యంగ్‌స్టర్సు జట్టు తరపున సుబ్రహ్మణ్యం చెరి ఒక గోలు సాధించారు.

బాడ్మింటన్ తర్ఫీదు మకాము సమాప్తి

హైదరాబాదు, ఆగస్టు 21—థామస్ కప్ పోటీలో పాల్గొనే భారత బాడ్మింటన్ జట్టుకు యిక్కడ ఏర్పాటుచేసిన 6 రోజుల తర్ఫీదు మకాము యీనాటి సమాప్తమైంది.

గవర్నరు శ్రీ ఎస్. శ్రీనగేష్ మకాము పరిసమాప్తి ఉత్సవానికి అధ్యక్షత వహిస్తూ ఆటగాళ్ళకు బహుమతులను బహూకరించి, వాళ్ళకు విజయం చేకూరాలని ఆశీర్వదించారు.

గవర్నరు కొన్ని ప్రదర్శన పోటీలను కూడా తిలకించారు. అపైన భారత జట్టు సభ్యులు బొంబాయికి రైలులో ప్రయాణమైనారు. అక్కడనుండి వాళ్ళు ఆగస్టు 24 న న్యూజీలాండుకు విమానంలో వెళ్తారు.

ఈ జట్టుకు తర్ఫీదు నొసగిన శ్రీ ఏ. యల్. దివాన్, ఆసియా ఛాంపియన్ షిప్పును భారత జట్టు గెలుపొందగల అవకాశం చాలా మెరుగుగా ఉన్నదని అన్నారు.

పై జట్టు సభ్యులు న్యూజీలాండు, ఆస్ట్రేలియా, మలయా, థాయ్‌లాండులలో టోర్నమెంటులలోను స్నేహపూర్వక పోటీలలోను పాల్గొంటారు.

గోరఖ్‌పూర్ ఎరువుల ఫ్యాక్టరీ

జపాన్‌నుంచీ యంత్రాలు

ఢిల్లీ, ఆగస్టు 22—గోరఖ్‌పూర్‌లో వి. కొత్త ఎరువుల కర్మాగారానికై జపాన్‌నుంచి ముఖ్యమైన యంత్రాలు, సామగ్రి దిగుమతి చేసుకొనే నిమిత్తం భారత ఎరువుల కంపెనీకి, టోకియో ఇంజనీరింగ్ కార్పొరేషన్‌కూ మధ్య నిన్న ఒడంబడిక కుదిరినది.

భారతదేశానికి జపాన్ ఇచ్చే ఎన్ రుణం నుంచి టోకియో కార్పొరేషన్ డబ్బు తీసుకొని ఈ యంత్రాలను సరఫరా చేస్తుంది.

భారతీయ ఎరువుల కంపెనీ డైరెక్టర్ శ్రీ బి. సి. ముఖర్జీ, టోకియో కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. ఏక్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

గోరఖ్‌పూరి కర్మాగారం స్థాపనకు రూ. 27 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఏడాదికి 173920 టన్నుల యూరియా ఉత్పత్తి చేస్తుంది.

కాంగ్రెసు సభ్యులు సభ్యతతో వ్యవహరించాలి

ప్రధాని శ్రీ నెహ్రూ హితవు

ఢిల్లీ, ఆగస్టు 21— ప్రస్తుతం లోక్‌సభలోకూడా క్రమ శిక్షణకు భిన్నమైన ప్రవర్తనలు కన్పిస్తున్నవని, కాంగ్రెసు సభ్యులు సభ్యతతో వ్యవహరించాలని ప్రధాని శ్రీ నెహ్రూ లోక్‌సభలో ఒక సూచన చేశారు.

శ్రీ నాథ్‌పాయ్ పేర సమ్మెను గురించి ప్రశ్నించ ప్రయత్నించినప్పుడు కాంగ్రెసు సభ్యులందరూ, కూర్చోవాలని గోలచేశారు. ఈ విధంగా కాంగ్రెసు సభ్యులు పెద్ద ఎత్తున గలభా చేస్తూ ప్రతి పక్షాల నోరు మూయించాలనటం సరికాదనీ, ఇటువంటి అరుపులవల్ల ప్రతిపక్ష సభ్యులు ఊరకుంటారని భావించవలసిన అవసరం లేనీ, కాంగ్రెసు వారిదలె తమకు ఏలాటి వెనుకు లేనీ, శ్రీ నాథ్‌పాయ్ అన్నారు.

ఈ కారణంగా ప్రధాని నెహ్రూ కాంగ్రెసు సభ్యులను ఉద్దేశిస్తూ, సభ్యులగా వ్యవహరించటం నేర్చుకోవాలనీ, సభా గౌరవాన్ని పాటిస్తూ ఉండాలనీ ప్రతిపక్షం నుంచి గౌరవ సభ్యులు మాట్లాడు తున్నప్పుడు అనుచితంగా వ్యవహరించరాదనీ అన్నారు.

శ్రీ రామేశ్వరానంద్ ఒక సంఘటనను గురించి ప్రశ్నించ ప్రయత్నించినప్పుడు కూర్చోమని ఉపసభాపతికోరారు. ఈ కారణంగా వారు సభనుంచి నిష్క్రమించారు. వారి వెంట శ్రీ మణిలాల్‌భగ్గీకూడా సభనుండి నిష్క్రమించారు.

ఉరవకొండలో నూలు మిల్లు స్థాపనకు సన్నాహాలు

అనంతపురం, ఆగస్టు 20— ఉరవకొండ గ్రామంలో సహకార సంఘం ద్వారా నూలు మిల్లు స్థాపనకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయమై ఉపసంఘం సమర్పించిన ప్రత్యేక నివేదికను అనంతపురం జిల్లా మార్కెటింగ్ సంఘం వారు పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇక్కడ 12 వేల కదురులతో ఒక నూలుమిల్లు స్థాపించాలని ఉపసంఘం సిఫార్సు చేసింది. అనంతపురంజిల్లాలో పెద్ద ఎత్తున ఉన్నతమైన పత్తి పండుచున్నందున ఇక్కడ నూలుమిల్లు స్థాపన చాలా లాభదాయకమని తెలుస్తున్నది. (మా. వి.)

వింత వింత కథల విఘ్నేశ్వరుడు

(5 వ పేజీ తరువాయి)

అంటే నాకు కావాలని స్కందుడు, వినాయకుడు వాదులాడారు. సమస్త పుణ్య నదులలోను స్నానం చేసి ముల్లోకాలు తిరిగివచ్చిన వారికే విఘ్నాధిపత్యం సిద్ధిస్తుందని త్రిలోచనుడు ఒక పరీక్ష పెట్టాడు. కుమారస్వామి తన వాహనం ఎక్కి పరుగెత్తాడు. అప్పుడుగణపతిమాత్రం నిట్టూర్చి "తండ్రీ నా అసమర్థత నెరిగికూడా ఈవిధమైన కఠిన పరీక్ష విధించడం న్యాయమా! నన్ను అనుగ్రహించు" అని వేడుకొన్నాడు. "నారాయణ మంత్రం జపించు. మూడువందలకల్పాలు పుణ్యనదులలోస్నానంచేసిన ఫలితాన్నిపొందుతావు" అని నారాయణ మంత్రాన్ని వినాయకుడికి ఉపదేశించాడు. ఆ మహామంత్రాన్ని విశ్వాసంతో జపిస్తూ గణపతి అక్కడే ఉండిపోయాడు.

కుమారస్వామి ప్రతి నదికి స్నానం చేయటానికి వెడుతూండగా అంతకుముందుస్నానంచేసివెయుటు దరి వస్తూన్న గణేశుడుకనిపించుతూండేవాడు. ఈవిధంగా మూడుకోట్లఏభై లక్షల నదులలో తనకంటె ముందుగా గణపతి మున్నాతు ఉండడం స్కందుడు గమనించి కైలాసానికివెళ్ళి పరమేశ్వర సమీపంలో ఉన్న అగ్రజుని చూపి ఆయనకే విఘ్నాధిపత్యం ఇవ్వవలసిందిగా తండ్రికి విన్నవించాడు.

ఆ కారణంవల్లనే భాద్రపద శుద్ధ చతుర్థినాడు విఘ్నాధిపత్యం లంబోదరుడికి లభించింది. అప్పటినుంచే ఆయన విఘ్నేశ్వరుడు, విఘ్నరాజు, విఘ్నపతి అని పిలవబడుతున్నాడు. ఆరోజే వినాయకుని జన్మదినం కూడా కావటంవల్ల సమస్త ప్రజానీకం ఆనాడు గణాధ్యక్షుని పూజించి తమకు కల్గే విఘ్నాలను వదిలించుకుంటున్నారు. మనం ఏకోరికలు కోరుకున్నా విఘ్నాలు లేకుండా చేసి కోర్కెలు తీర్చే దేవుడవడంవల్లనే గణపతి చింతామణి గణపతిగాకూడా ప్రసిద్ధి పొందాడు. దారిద్ర్యదుఃఖాన్ని తొలగించుకోదలచినవారికి లక్ష్మీగణపతి ఆరాధనం అత్యంతావశ్యకం. విద్యాభ్యాసం చేసేవారికి సకలశాస్త్ర పారంగతుడు, సకల విద్యాప్రదాత అయిన గణనాథుని పూజ నవరాత్రులు పర్యంతం ఆచరణీయం. గణపతి స్తోత్ర పారాయణం, మహాగణాధిపతి మంత్ర జపం చేసిన వారికి ఒనగూడని కోర్కెలు లేవు. ఏమైనా అభీష్టసిద్ధికై సిద్ధివినాయక వ్రతం ఈనాడు ఆచరణీయము — శిరోధార్యము అయి ఉన్నది.

కంట్రాక్టు కార్మికులకు ప్రావిడెంటు నిధివసతి

విస్తరణ బిల్లుకు రాజ్యసభ సమ్మతి

ఢిల్లీ, ఆగస్టు 22—కంట్రాక్టర్ల ద్వారా నియుక్తులు కానున్నవారులే, ఇతర సిబ్బందికి ప్రావిడెంటు నిధి వసతుల, కలుగజేస్తూ, యజమానులనుంచి నిధి వాటాలు వసూలు చేయటానికి వీలుగా రూపొందించిన విస్తీర్ణ చట్టాన్ని రాజ్యసభ ఆమోదించింది.

ఈ బిల్లు తర్వాత లోక్‌సభలో ప్రతిపాదించవలసి వుంది. ఈ బిల్లును అన్ని వర్గాల సిబ్బందికి వర్తింపజేస్తూ పాత శాసనంలోని లోపాలను నివారించనున్న సంకల్పంతో ఈ నిర్ణయాలు చేశామని కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ అన్నారు.

ఈ శాసనంపట్ల శ్రీ పి. కె. కుమారన్, (ఆంధ్ర) శ్రీ రామమూర్తి (మద్రాసు) తమ హర్షాన్ని వెలిబుచ్చారు. భవిష్యత్తులో చేనేత కర్మాగారాల సిబ్బందిని తొలిపిపుచ్చారన్న ప్రయత్నాలు జరుగుతున్నవనీ, ఈ చర్యలు సరికావనీ, ఉద్యోగ నియామకాలు కానీ, కూలీల సరఫరావారు కాని, కాంట్రాక్టు పద్ధతిని రద్దు చేయాలనీ, శ్రీ కుమారన్ అన్నారు. ఈ శాసనం స. చ. తప్పకుండా అమలు జరిగేలాగు ప్రభుత్వం తగు విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీ రామమూర్తి సూచించారు.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజ్ ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్నతరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13—ఇంగ్లీషులో రు. 12—50 పోస్టేజి రు. 1-61.
COTTAGE INDUSTRY (P.N.40)
P.B. 1262 Jumna Road, Delhi.

కావలెను

త్రిలింక్ జాతీయ బాల్యాడికాపూరులో పని చేయుటకు మాంటిసోరి, కిండర్ గార్డెన్ లేక సీనియర్ బేసిక్ ఉపాధ్యాయులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రభుత్వ టి. జి. డి. ఏ. ల వేతన మివ్వబడును. పాలక ధర్మకర్త, వినయాశ్రమం, గుంటూరు జిల్లా.

టౌను హైస్కూలు, గుడివాడ

మా స్కూలులో పనిచేయుటకు తెల్గులు సబ్జెక్టుయరీ సెక్టుగల్గిన సైన్సు బి. ఏ. బి. ఇడి., ఉపాధ్యాయుడు, ఇద్దరు 2 వ గ్రేడు తెలుగు పండితులు కావలెను. సెలెక్టు కాబడినవారు వెంటనే ఉద్యోగములో చేరవలెను. దరఖాస్తులు వెంటనే కరెస్పాండెంట్‌గారిపేర పంపవలెను.
మద్ది మోహనరావు.
కరెస్పాండెంట్.

తమ్మిన మల్లిఖార్జునరావు హయ్యర్ సెకండరీ స్కూలు
భట్టిప్రోలు ఆర్. ఎస్. గుంటూరు జిల్లా.

నాచురల్ సైన్సు 11, 12 తరగతులలో బోధించుటకు ఎం. ఎస్‌సి., బి. ఇడి., లేక ఎం. ఎస్‌సి., లేక బి. ఎస్‌సి., బి. ఇడి., లేక బి. ఎస్‌సి., బాటనీ, జూఆలజీ స్పెషల్ సబ్జెక్టుగా కలవారు కరెస్పాండెంటుగారికి 27—8—63 లోపుగా దరఖాస్తులు పంపవలయును.
పి.హెచ్. బ్రహ్మయ్య.
హెడ్‌మాస్టర్.

హయ్యరు టి. టి. సి. గల డ్రాయింగు టీచరు కావలెను. దరఖాస్తులను కరస్పాండెంటు సెంట్‌జోసెఫ్ హైస్కూలు, రెంటచింతల, గుంటూరు జిల్లాకు పంపుచు, కాపీని డి. ఇ. ఓ. నరసరావుపేటకు పంపవలెను.

హోర్డింగ్సు, సైనుబోర్డు పెయింటర్లు, కైపిస్టు కేన్వాసరు—స్వయము గారండి.
పబ్లిసిటీ ఆర్ట్సు.
అద్దాంకేడవద్ద, విజయవాడ 2.

నోటీసులు

పెద్దాపురం డి॥ మునసబు కోర్టులో
Kakinada D.M.C. O.S. 144/1953.
E.P. 71/63.
వాది—శేట్ లక్ష్మీచంద్ చవ్వాజీ.
ప్రతివాది—వంక సత్తిరాజా.
ఈ నెంబరు వాది ప్రతివాదిపైన పొందిన డిక్రీ బాకీనాను ప్రతివాది లాలాకు జప్తు అయిన చరాస్తి 29—8—63 తేదీన సదరు కోర్టువారి యెదుట వేలం వేయబడును. పెద్యాలు No. 3153 APP. Benz Bus. S.M.B.S. Working Order లో వున్నది.
శలపాక వెంకటశివుడు.
వాది అడ్వొకేటు.

విశాఖపట్టణం డిస్ట్రిక్టు జడ్జి కోర్టులో
టి. ఓ. పి. 50/1963.
పిటీషనర్లు: 1. శ్రీ పూసపాటి లక్ష్మీనరసింహరాజు, 2. శ్రీ దంతులూరి సూర్యనారాయణ రాజు, 3. కాలెపు ముత్యాలింగం.
రెస్పాండెంట్: ఆంధ్రప్రదేశ్ స్టేట్ తరపున, విశాఖపట్టణం డిస్ట్రిక్టు కలెక్టర్.
విశాఖపట్టణం జిల్లా, శృంగవరపుకోట తాలూకా, జడ్డేటిపలక సంబంధించి డిపాజిట్ చేయబడ మొత్తం అద్వాన్సు కాంపెన్‌సేషన్ క్లెయిముచేస్తూ పిటీషనర్లు ఈ పిటీషను దాఖలుచేసి ఉన్నారు. సదరు పిటీషనుకు ఎవరైన అభ్యంతరము చెప్పదలచినచో కోర్టుయెదుట 24-8-63 తేదీ ఉ. 11 గం.కు హాజరుకావలెను.
వి. బ్రహ్మాజీరావు.
పిటీషనర్ల తరపు అడ్వొకేటు, విజయానగరం.





ఈ ప్రకటన ప్రాస్పెక్టసు కాదు. ఆసక్తిగలవారు పూర్తి వివరాలతో ప్రాస్పెక్టసు ప్రతిని తెప్పించుకొనప్రార్థన

ఈ ఇష్యూకి కేంద్ర ప్రభుత్వపు అనుమతి 19—2—'63 తేదీ, నం. R. 73-CCI|63|419 రు ఉత్తరువుతో సవరింపబడిన 19-4-'62 తేదీ, నం. R. 487-CCI|61 ఉత్తరువు ప్రకారము పొందబడినది. ఈ ఇష్యూకి ప్రభుత్వపు అనుమతి లభించినంత మాత్రాన ప్రభుత్వము ఇందలి ఏ స్కీముయొక్క ఆర్థిక నిర్వహణను గురించిగాని, చేయబడిన ఏ స్టేటుమెంటుయొక్క యదార్థతను గురించిగాని, వాటిని గురించి వెలువరించబడిన అభిప్రాయాలను గురించిగాని ఎట్టి బాధ్యతను వహించుట లేదని స్పష్టముగ గ్రహించవలెను.

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఈ కొత్త పారిశ్రామిక సంస్థను స్థాపించుటకు కేంద్రప్రభుత్వమునుండి లైసెన్సు పొందబడియున్నది. 27—8—'62, 12—12—'62 మరియు 21—2—'63 తేదీల నం. A.E. Ind. 13|43|60 ఉత్తరువులతో సవరించబడిన 28—8—1961 తేదీ, నం. L.7(5)|69|61-AEI లైసెన్సు నకలు. దీని నకలును కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందుగాని, నం. 1, వి. పళనిస్వామి నాయుడు వీధి, అవనాషి రోడ్డు, కోయంబత్తూరు గల కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసునందుగాని ప్రజలు తనిఖీ చేసుకొనవచ్చును. ఈ లైసెన్సు మంజూరు చేయుటలో, దీని విషయంలో చేయబడిన ఏ స్టేటుమెంటు యథార్థతను గురించిగాని, వెలువరించబడిన అభిప్రాయాలను గురించిగాని, భారత ప్రభుత్వం ఎట్టి బాధ్యతను వహించుటలేదని స్పష్టముగ గ్రహించవలెను.

1956, కంపెనీస్ ఆక్టుయొక్క 60వ సెక్షన్ ప్రకారము ప్రాస్పెక్టసు ప్రతి ఒకటి, అందు తెల్పబడిన డాక్యుమెంట్లతో సహా, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కు రిజిస్ట్రేషను కొరకు అందజేయబడియున్నది.

కంపెనీ షేర్లలో వ్యవహరించుటకు అనుమతికొరకును, అఫిషియల్ కొటేషను మంజూరుకును మద్రాసు, హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలకు దరఖాస్తు చేయబడుచున్నది.

చందాలిస్టు 1963 సెప్టెంబరు 4వ తేదీన బ్యాంకింగు వేళలు ప్రారంభమగు వప్పుడు తెరువబడి 1963 సెప్టెంబరు 10వ తేదీన బ్యాంకింగు వేళలు ముగియునప్పుడుగాని, అంతకుముందుగ, 1963 సెప్టెంబరు 7వ తేదీన బ్యాంకింగ్ వేళలు ముగియుటకు ముందుగ మాత్రము కాకుండ, ఇందు క్రింద ప్రజలకు జారీ చేయబడిన మొత్తమునకు ఇంచుమించుగ చందాలు వచ్చినవెంటనేగాని ముగించబడును.

మోపెడ్స్ ఇండియా లిమిటెడ్

(కంపెనీస్ ఆక్టు, 1956 క్రింద 1962, మే 30 న పబ్లిక్ కంపెనీగ స్థాపింపబడినది)

షేరు మూలధనము

అధికారము పొందబడినది:

షేరు 1కి రు. 10/-ల చొప్పున ఈక్విటీషేర్లు	4,00,000	రు. 40,00,000
షేరు 1కి రు. 10/-ల చొప్పున క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేర్లు	1,00,000	రు. 10,00,000
		రు. 50,00,000

జారీ చెయ్యబడినది:

మెమోరాండం ఆఫ్ ఎసోసియేషన్‌తో సంతకము చేసినవారిచే చందా చేయబడినది: షేరు 1కి రు. 10/-ల చొప్పున ఈక్విటీషేర్లు	3,500	రు. 35,000
డైరెక్టర్లచేతను, వారి మిత్రుల చేతను ఇందుకు చందాచేయబడినది: షేరు 1కి రు. 10/-ల చొప్పున ఈక్విటీషేర్లు 1,26,500 పీటిమీద షేరు 1కి రు. 5/-లు పిలువబడినది		రు. 12,65,000
సాంకేతిక సహచరులైన మెస్సర్స్. మోటోబికేన్, ఫాంటిన్, ఫ్రాన్సు, వారికి మెషినరీ వగైరా సప్లయికిగాను కేటా యించుటకు రిజర్వు చేయబడిన ఈక్విటీషేర్లు	20,000	రు. 2,00,000
పూర్తి మొత్తముసరకు (at par) నగదుకు చందా చేయుటకు ఇప్పుడు ప్రజలకు ఇవ్వజూపుచున్నది ఒక్కొక్కటి రు. 10/-ల చొప్పున ఈక్విటీషేర్లు	2,00,000	రు. 20,00,000
		రు. 35,00,000

జారీచేయ్యబడిన మూలధనం ఈ క్రిందివిధంగా చెల్లించవలసి ఉంటుంది:

	ఈక్విటీ షేరు 1కి
ఎ. దరఖాస్తుపుడు	రు. 2—50
బి. కేటాయించబడినప్పుడు	రు. 2—50
సి. మిగిలినది పిలుపుకు రు. 2—50ల చొప్పున పిలుపు పిలుపుకు మధ్య కనీసం రెండు నెలల విరామంతో రెండు పిలుపులలో చెల్లించవలెను. మొదటి పిలుపు కేటాయింపు తేదీనుండి మూడు నెలలకు ముందుగ ఉండదు	రు. 5—00
	రు. 10—00

షేరు సర్టిఫికెట్లు కేటాయింపు తేదీ నుండి నాలుగు నెలలలోపున కంపెనీచే జారీచెయ్యబడుటకు సిద్ధముగనుండును.

2,00,000 ఈక్విటీ షేర ఇష్యూ ఈ క్రింద వివరించిన ప్రకారము వివిధ పార్టీలచే అండర్‌రైట్ చెయ్యబడినది:

	అండర్‌రైట్ చెయ్యబడిన ఈక్విటీ షేర్ల విలువ
1. మెస్సర్స్. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, 6/1/174, సైఫాబాద్ ఫ్యాక్టరీ బిల్డింగ్, ఫతే మైదాన్ రోడ్డు, హైదరాబాద్-4.	రు. 8,00,000
2. మెస్సర్స్. కెనరా బ్యాంక్ లిమిటెడ్, కోయంబత్తూరు	రు. 2,00,000
3. మెస్సర్స్. రాజారాం భాసిన్ అండ్ కం., షేర్ అండ్ స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ బ్రోకర్లు, ఎ—320, డిఫెన్సు కాలనీ, న్యూఢిల్లీ	రు. 2,00,000
4. మెస్సర్స్. మిర్వాన్‌జీ బోమన్‌జీ దలాల్, షేర్ అండ్ స్టాక్ బ్రోకర్లు, అలహాబాద్ బ్యాంక్ బిల్డింగ్స్, బొంబాయి—1.	రు. 5,00,000
5. మెస్సర్స్. దలాల్ అండ్ కం., స్టాక్ అండ్ షేర్ బ్రోకర్లు, నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగు, పో. బా. నం. 149, మద్రాసు — 1.	రు. 3,00,000
	రు. 20,00,000

అండర్‌రైటర్ల స్థితి, సొమ్ములు వారు వారు పూనుకొన్న బాధ్యతలను నెరవేర్చుటకు తగినంతవై యున్నవని డైరెక్టర్లు అభిప్రాయపడుచున్నారు.

అండర్‌రైటర్లందరికిని వారు ఒక్కొక్కరు అండర్‌రైట్‌చేసిన షేర్లయొక్క నామినల్ విలువమీద 2½% అండర్‌రైటింగ్ కమిషన్ చెల్లించబడును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్లు

1. **శ్రీ వి. ఎల్. బాలకృష్ణ నాయుడు**, వ్యాపారి, 268, అవనాషి రోడ్డు కోయంబత్తూరు—1. డైరెక్టరు మరియు మేనేజింగ్ ఏజన్సీ భాగస్వామి: 1. విజయలక్ష్మీ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు. 2. నరసింహా మిల్సు ప్రైవేట్ లిమిటెడ్, సూలూరు మరియు నరసింహనాయకన్ పాళయం, కోయంబత్తూరు. డైరెక్టర్: మెస్సర్స్. రామకృష్ణా మిల్సు (కోయంబత్తూరు) లిమిటెడ్, కోయంబత్తూరు-1, వగైరా.
2. **శ్రీ పి ఎల్. గోవిందరాజులు**, భాగస్వామి, బ్యాంకరు, 'లక్ష్మణభ్', 65, రేస్ కోర్సు రోడ్డు, కోయంబత్తూరు-1. డైరెక్టరు: ప్రీమియర్ మిల్సు (కోయంబత్తూరు) లిమిటెడ్, వసంత మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు. జనరల్ మేనేజర్, పయనీర్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, కోయంబత్తూరు. మేనేజింగ్ ఏజంట్ల భాగస్వామి, మెస్సర్స్. లక్ష్మీనారాయణ టెక్స్‌టైల్స్ లిమిటెడ్, కోయంబత్తూరు, వగైరా.
3. **శ్రీ పోపట్ లాల్ జి. కోటక్**, వ్యాపారము, 'శక్తి విల్లా', అభార్సం రోడ్డు, బొంబాయి—7. మేనేజింగ్ డైరెక్టర్, ఏషియన్ కేబిల్ కార్పొరేషన్ లిమిటెడ్, బొంబాయి. డైరెక్టర్, ఇండియన్ అల్యూమినియం కేబిల్స్ లిమిటెడ్, ఢిల్లీ. భాగస్వామి, కోటక్ అండ్ కం., బొంబాయి.
4. **శ్రీ జి.వి. లక్ష్మీనారాయణస్వామినాయుడు** వర్తకుడు, అవనాషిరోడ్డు, పీలమేడు, కోయంబత్తూరు—4. డైరెక్టర్: కుమారన్ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు, నావ్‌కో రబ్బర్ అండ్ ప్లాస్టిక్స్ లిమిటెడ్, కోయంబత్తూరు, వగైరా. మేనేజింగ్ ఏజన్సీ వరంలలో భాగస్వామి: 1. శ్రీ రంగ విలాస్ జిన్నింగ్, స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరుకు మేనేజింగ్ ఏజంట్లయిన పి. ఎస్. గోవిందస్వామినాయుడు అండ్ కంపెనీ, 2. కోయంబత్తూర్ పయనీర్ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరుకు మేనేజింగ్ ఏజంట్లయిన టి. ఆర్. నారాయణస్వామి అండ్ కంపెనీ, 3. కుమారన్ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరుకు మేనేజింగ్ ఏజంట్లయిన పి. ఎస్. జి. వెంకటస్వామినాయుడు అండ్ కంపెనీ, కోయంబత్తూరు.
6. **శ్రీ మదన్‌లాల్ పకోడియా**, వర్తకం, 7, శంభునాథ్ మల్లిక్ లేన్, కలకత్తా—7. మేనేజింగ్ డైరెక్టర్, యూరన్ సిండికేట్ లిమిటెడ్, కలకత్తా. డైరెక్టర్, మదన్‌లాల్ బ్రిజ్‌లాల్ ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా, వగైరా.
6. **శ్రీ ఎం. సి.టి. పెతాచి**. ఇండస్ట్రియలిస్ట్, 'బెడ్‌ఫర్డ్ విల్లా', 7/8, లిత్ కాసిల్, నార్త్ వీధి, మద్రాసు 28. డైరెక్టర్: ట్రావన్కూర్ రేయాన్స్ లిమిటెడ్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్, వగైరా.
7. **శ్రీ సి. సౌందరన్**. ఇంజనీర్, 104, పొన్నురంగం రోడ్డు, ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు—2. డైరెక్టర్, సౌవా ప్రైవేట్ లిమిటెడ్, కోయంబత్తూరు—8, వగైరా.
8. **శ్రీ కె. శ్రీనివాసన్**, ఇంజనీర్, 'కల్పన', అవనాషి రోడ్డు, కోయంబత్తూరు. డైరెక్టర్: 1. కస్తూరి మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు, 2. కోయంబత్తూర్ కాటన్ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు—1, 3. సౌత్ ఇండియా టెక్స్‌టైల్ రిసెర్చి అసోసియేషన్, కోయంబత్తూరు, వగైరా.
9. **శ్రీ వి. ఎల్. వెంకటపతి నాయుడు**, వ్యాపారి, 267, అవనాషిరోడ్డు, కోయంబత్తూరు — 1. డైరెక్టర్, మేనేజింగ్ ఏజన్సీ భాగస్వామి: విజయలక్ష్మి మిల్సు లిమిటెడ్, నరసింహా మిల్సు ప్రైవేట్ లిమిటెడ్, కోయంబత్తూరు—1. డైరెక్టర్, సదరన్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్, కోయంబత్తూరు, వగైరా.
10. **శ్రీ కె. ఎల్ వరదరాజన్** వ్యాపారి, 267, అవనాషిరోడ్డు, కోయంబత్తూరు — 1. డైరెక్టర్, మేనేజింగ్ ఏజన్సీ భాగస్వామి: విజయలక్ష్మి మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు—8, నరసింహా మిల్సు ప్రైవేట్ లిమిటెడ్, కోయంబత్తూరు. డైరెక్టర్, అజంతా టెక్స్‌టైల్స్ లిమిటెడ్, న్యూఢిల్లీ.
11. **శ్రీ ఎం. వెంకటస్వామి**. వ్యాపారము, 81, పశుపతి మొదలియార్ వీధి. ఉడుమల్‌పేట. డైరెక్టర్, అమరావతి డైయింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్.

మానేజింగ్ ఏజంటు

మెస్సర్స్. వెంకటపతి అండ్ కం., 267, అవనాషిరోడ్డు, కోయంబత్తూరు.

బ్యాంకర్లు

1. కెనరా బ్యాంక్ లిమిటెడ్, కోయంబత్తూరు
2. యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్, కోయంబత్తూరు

బ్రోకర్లు

మద్రాసు
1. మెస్సర్స్. దలాల్ అండ్ కం., నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్, పో. బా. నం. 149, మద్రాసు — 1.
2. మెస్సర్స్. ఫాటర్‌పన్ అండ్ కం., పోస్టు బాక్సు నం. 48, 22, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు — 1.
3. మెస్సర్స్. సోమయాజులు అండ్ కం., 337, తంబుచెట్టి వీధి, మద్రాసు — 1.

కోయంబత్తూరు
1. మెస్సర్స్. దలాల్ అండ్ కం., 13/32, సుబ్రహ్మణ్య మొదలియార్ రోడ్డు, ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు — 2.
2. మెస్సర్స్. చెల్లం అండ్ కం., ప్రైవేట్ లిమిటెడ్, 15/55, పెద్దబజారు వీధి, కోయంబత్తూరు — 1.

బొంబాయి
1. మెస్సర్స్. మిర్వాన్‌జీ బోమన్‌జీ దలాల్, అలహాబాద్ బ్యాంకు బిల్డింగు, 45/47, అపోలో వీధి, ఫోర్టు, బొంబాయి — 1.
2. మెస్సర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, 70—ఎ, స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్సు, అపోలోవీధి, ఫోర్టు, బొంబాయి — 1.
3. మెస్సర్స్. జీవ్‌కరణ్ వాన్‌జీ అండ్ కం., 5, హమాం వీధి, ఫోర్టు, బొంబాయి—1.
4. మెస్సర్. బాట్లివాలా అండ్ కరానీ, యూనియన్ బ్యాంక్ బిల్డింగ్, దలాల్ వీధి, బొంబాయి — 1.

కలకత్తా
మెస్సర్స్. సోహన్‌లాల్ పచిసియా అండ్ కం., 9, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా.

ఢిల్లీ
1. మెస్సర్స్. రాజారామ్ భాసిన్ అండ్ కం., ఎ—320, డిఫెన్సు కాలనీ, న్యూఢిల్లీ.
2. మెస్సర్స్. ఎస్. డి. కపూర్, ఢిల్లీ స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్, ఆసఫ్ ఆలీ రోడ్డు, న్యూఢిల్లీ.
3. మెస్సర్స్. ఫార్‌బన్స్ సింగ్ మెహతా అండ్ కం., 33, రీగల్ బిల్డింగ్, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ — 1.

బెంగుళూరు
1. మెస్సర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీ శివ, ఫ్లాట్ నం. 6, నాల్గవవీధి, బెన్సన్ క్రాస్ రోడ్డు, బెంగుళూరు — 1.
2. మెస్సర్స్. ఎం. సంజప్పయ్య జాగీర్దార్, 181, కావ్రేరి రోడ్డు, పో. బా. నం. 71, బెంగుళూరు — 1.

హైదరాబాద్
సి. బి. అఫ్‌జల్ పురేకార్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

ఆడిటర్లు

మెస్సర్స్. బ్రహ్మయ్య అండ్ కంపెనీ, చార్టర్డ్ ఎక్కౌంటెంట్లు, ఆంధ్ర ఇన్సూరెన్సు బిల్డింగ్, తంబుచెట్టి వీధి, మద్రాసు — 1.

శ్రీ కె. ఎస్. జి. సుబ్రహ్మణ్యం, ఎం. ఎ., ఎఫ్. సి. ఎ., ఎ. ఐ. సి. డబ్ల్యు. ఎ., చార్టర్డ్ ఎక్కౌంటెంట్, 129, శాస్త్రి రోడ్డు, కోయంబత్తూరు — 9.

రిజిస్టర్డు ఆఫీసు

3వ మైలు 4వ ఫర్లాంగు, తిరుపతి/రేణిగుంట రోడ్డు, దామినేడు గ్రామం, తిరుపతి పోస్టు, చిత్తూరు జిల్లా (ఆం. ప్ర.)

సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు

నం. 1, వి. పళనిస్వామినాయుడు వీధి, అవనాషి రోడ్డు, కోయంబత్తూరు — 1.

అంగీకారములు

పైన తెల్పిన బ్యాంకర్లు, బ్రోకర్లు, ఆడిటర్ల నుండి తమతమ హోదాలలో వారు వ్యవహరించుటకు అంగీకారములు లిఖితపూర్వకముగ పొందబడి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వద్ద దాఖలు చేయబడినవి. వీరు ఎవరుగాని ఇచ్చిన అంగీకారమును ఉపసంహరించుకొనియుండలేదు.

లక్ష్యములు

ఈ కంపెనీ మెమోరాండం ఆఫ్ ఎసోసియేషన్‌లో తెల్పబడిన వివిధ లక్ష్యములతోను, ప్రత్యేకించి మోపెడ్‌లు (ఆటో—సైకిళ్ళు) ఉత్పత్తిచేయు నిమిత్తమును 1962, మే 30 వ తేదీన స్థాపింపబడినది.

ఉత్పత్తి లైసెన్సు

ఈ కంపెనీ ఇండస్ట్రీస్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్స్) ఆక్టు, 1951 క్రింద సింగిల్ షిఫ్టుమీద సాలుకు 7500 ల మోపెడ్‌లను ఉత్పత్తిచేయుటకు లైసెన్సు పొందియున్నది.

అభివృద్ధి అవకాశములు

అభివృద్ధి చెందుతున్న ప్రస్తుతపు ఆర్థిక స్థితిలో, తక్కువైన తలసరి ఆదాయం గల మన దేశానికి ప్రజలను చేరవెయ్యటానికి చౌకయైన, పొదుపైన మోటార్ కలిగిన రవాణాబండ్లు అవసరము. ఇందుకు జవాబు మోపెడ్ (ఆటో సైకిల్). మోపెడ్‌యొక్క స్పష్టమైన ప్రయోజనాలు ఇవి:

1. ఇంజను కెపాసిటీ 50 సి. సి. కన్న తక్కువవటంచేత, పబ్లిక్ రవాణాబండ్లతో పోల్చితే, వీటి ఆపరేటింగ్ ఖర్చు అనుకూలంగా ఉంటుంది.

2. దీని రెండు స్ట్రోకు టెక్నిక్ ఈ బండికి ఇంధనం పొదుపును, శక్తిని, ఇంజనుకు చిరకాలజీవితాన్ని ఇస్తుంది.

3. మెస్సర్స్. మోటోబికేన్ వారి ప్రత్యేకంగా డిజైను చేయబడిన ట్రాన్స్‌మిషన్ 'మోటోమాటిక్ గేర్ మార్పు మరియు డిమోబి క్లచ్— ఆటోమాటిక్ గేర్ మార్పు మరియు క్లచ్' పరిమితమైన శక్తిని, వేగాన్ని లేక ఎక్కువ శక్తిని, తగ్గు రొటేషను వేగాన్ని అందుకొను గలిగజేస్తుంది.

4. పైవాటి ఫలితంగా ఈ బండి ఒకమనిషినిగాని, ఇద్దరినిగాని, ఎలా కావాలను కుంటే అలా రవాణాకు అనువౌతుంది.

5. పెద్దవి పల్లె జనసమ్మర్దమైన, ప్రమాదకరమైన ట్రాఫిక్ ఏరియాలలో సైకిలుమాదిరి తొక్కుకుంటూ వెళ్ళటానికి వీలవుతుంది.

లాభదాయకసితి

ఇప్పుడు అంచనా కట్టగలిగిన ఖర్చుల, పెట్టుబడి ఆధారంగా, అనుకోని పరిస్థితులు లేవీ సంభవించని పక్షంలో, ఈ కంపెనీ తగుమాత్రం డివిడెండును చెల్లించగల స్థితిలో ఉండగలదని డైరెక్టర్లు అభిప్రాయపడుతున్నారు.

ముడిసరకులు, పరికరాలు

పరికరాలలో చాలాభాగమును, ముడి సరుకుంతో కొన్నియును దేశీయమైనవి లభిస్తున్నవి. కొన్ని ప్రత్యేయుటకి అనుమతులు, కొన్ని మాడి సరుకులు మాత్రం దిగుమతి చేసుకోవలసియుంటుంది.

ఫ్యాక్టరీ ఏర్పరచేస్థానం

ఈ ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, దామినేడు గ్రామం, తిరుపతివద్ద, తిరుపతి—రేణిగుంట రోడ్డుమీద 3వ మైలువద్ద స్థాపించబడుతుంది. 65 ఎకరాల జాగా ఇదివరకే కొనబడింది. వీటిని పద్ధతిగా అభివృద్ధి చెందించబడుతోంది. ఫ్యాక్టరీ జాగా మెయిన్ ట్రంకు రోడ్డుమీద రేణిగుంట జంక్షనుకు సమీపంగా ఉంది. ఈవిధంగా ఫ్యాక్టరీకి రైలు, రోడ్డు, నీటి సౌకర్యాలు నిశ్చితమై యున్నవి.

కట్టడపు లేఔట్ మోటోబికేన్ వారితో ఇదివరకే ఫైనలైజ్ చెయ్యబడింది. కట్టడపు నిర్మాణం శీఘ్రంగా కొనసాగుతున్నది.

విద్యుచ్ఛక్తి

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు చీఫ్ ఇంజనీరుగారు కావలసిన విద్యుచ్ఛక్తిని తిరుపతినుంచి సప్లయి ఇవ్వటానికి సూత్రప్రాయంగా అంగీకరించియున్నారు.

విదేశీయ సాహచర్యం

మోపెడ్‌ల ఉత్పత్తిలో ప్రముఖ సంస్థ, ప్రపంచ ఖ్యాతిపొందినవారిలో ఒకరు అయిన పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ మెస్సర్స్. ఆటెలియర్ డి లా మోటబికేన్, పాంటిన్, ఫ్రాన్సు, ఈ కంపెనీకి సహచరులు. వీరికి స్పెయిను, ఐవరీ గోల్డుకోస్టు వగైరాలలో లైసెన్సు క్రింద పనిచేస్తున్న ఫ్యాక్టరీలు ఉన్నవి. మెస్సర్స్. ర్యాలీస్‌వారితో కలిసి ర్యాలీ మోటోబికేన్ ఇంజన్లు ఉత్పత్తి చేస్తున్నారు. మోపెడ్‌ల ఉత్పత్తికి వీరు తమ సాంకేతిక సహాయాన్ని పూర్తిగ ఇవ్వగలరు. వీరు మన ఇంజనీర్లకు కూడ తమ ఫ్యాక్టరీలో ట్రెయినింగు ఇవ్వగలరు, ఉత్పత్తికి తోడ్పడటానికిగాను తమ ఇంజనీర్లను నియోగించగలరు.

వీరు కంపెనీయొక్క ఈక్విటీషేర్లలో రు. 2 లక్షలు పెట్టుబడికూడ చేస్తున్నారు. వీరు ఈ కంపెనీకి ఇండియాలో మోపెడ్‌లను తయారుచేసేందుకు, అమ్మేకునేందుకు ఏకైకమైన హక్కును మంజూరుచేసియున్నారు. పాకిస్తాన్, సింహళం, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్‌లకు ఎగుమతిచేసే హక్కునుకూడ ఈ కంపెనీకి మంజూరు చేసియున్నారు.

వీరు ఇచ్చియున్న హక్కులకుగాను మెస్సర్స్. మోటోబికేన్‌కు ఈ కంపెనీ ఇండియాలో అమ్మిన బండి 1 కి 1.22 యు. ఎస్. డాలర్ల చొప్పున, ఎగుమతి చేసిన బండి 1 కి 1.83 యు. ఎస్. డాలర్ల చొప్పున రాయల్టీ ద్వారా ప్రతిఫలం ఇవ్వవలసియుంది. ఈ రాయల్టీ భారతదేశపు పన్నులు, డ్యూటీలు లేక నికరమైనది.

భారత ప్రభుత్వం 12—4—1962 తేదీ నం. A. E. Ind. 13(43)/60 ఉత్తరం ప్రకారం ఈ సాహచర్యాన్ని ఆమోదించియున్నది.

సాంకేతిక ఉద్యోగులు

ఈ కంపెనీకి శ్రీ సి. సౌందరన్, బి. ఇ. (మద్రాసు), ఎం. ఎస్‌సి. (షెఫీల్డ్) నాటి అనుభవ సంపత్తికూడ లభిస్తున్నది. వీరు డైరెక్టరు, మానేజింగ్ ఏజన్సీ భాగస్వామి కూడ అయియున్నారు.

ఈ కంపెనీ శ్రీ సి. త్యాగరాజన్, బి.ఇ. (మెకానికల్)(మద్రాసు), ఎం. ఎస్‌సి. (మెకానికల్ ఇంజనీరింగ్)(క్రాన్‌ఫీల్డ్), ఎం. ఎస్‌సి. (ఏరోనాటికల్ ఇంజనీరింగ్) (రెని స్సార్ పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్)(యు. ఎస్. ఏ.) గారిని కూడ వర్క్సు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగ నియమించియుంది. అమెరికాలో ఉన్నప్పుడు వీరు అమెరికా ప్రభుత్వపు ఎయిర్ ఫోర్సు ప్రాజెక్టుతో సంబంధము కలిగియుండిరి.

ఈ కంపెనీ వివిధమైన సాంకేతికావసరాలకు తగినట్టి కీలక ఉద్యోగులనుకూడ రిక్రూట్‌చేసి వారికి దేశంలో సాంద్ర శిక్షణ ఇచ్చియున్నది. వర్క్సు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరును, ముఖ్య ఇంజనీరును మోటోబికేన్ వారి ఫ్యాక్టరీలలో శిక్షణ పొందటానికి ఫ్రాన్సు వెళ్ళియున్నారు.

ప్రాజెక్టు ఖరీదు

	అంచనా
జాగా, కట్టడములు	రు. 7,66,000
ప్లాంటు, మెషినరీ, ఎక్విప్‌మెంటు	రు. 28,96,000
అండర్ రైటింగ్ కమిషను, షేర్ ఇష్యూ ఖర్చులతోసహా ప్రారంభ వ్యయం	రు. 1,80,000
పని ప్రారంభానికి పూర్వపు వ్యయం	రు. 2,37,500
ఫర్నిచర్లు, ముడిసరుకులు వగైరా కలుపుకు వర్కింగ్ కాపిటల్	రు. 15,53,000
చిల్లరలు	రు. 1,17,500
	రు. 57,50,000

ఇంచుమించు రు. 21.63 లక్షల విలువచేసే మెషినరీ దిగుమతి చేసికొనవలసియుంది. దీనిలో రు. 8.93 లక్షల విలువ కట్టబడిన మెషినరీ దిగుమతి చేసికొనటానికి లైసెన్సులు వచ్చియున్నవి. సాంకేతిక సహచరులైన మోటోబికేన్‌వారు ఇంచుమించు రు. 2 లక్షల విలువగల మెషినరీని సప్లయి చెయ్యగలరు. దీనికి కూడ దిగుమతి లైసెన్సు పొందబడింది. మిగిలిన రు. 10.70 లక్షలకు కావలసిన విదేశ మారకపు అప్పును ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మంజూరుచేసియున్నది.

రు. 7.12 లక్షల విలువగల దేశంలో తయారౌతున్నట్టి, ఫ్యాక్టరీలో వాడబడే చెల్లించవలసినట్టి మెషినరీ కొనుటకి ఇదివరకే ఆర్డర్లు ఇవ్వబడినవి. దీనిలో రు. 1.85 లక్షల విలువకట్టబడిన మెషినరీ ఇప్పటికే ఫ్యాక్టరీ స్థలానికి చేరుకున్నది. మిగిలిన మెషినరీ త్వరలో రాగలదని తలచబడుతున్నది.

దిగుమతి చెయ్యవలసిన మెషినరీకి త్వరలో ఆర్డర్లు ఇవ్వబడుతున్నవి.

పైన తెల్పిన అవసరాలను దిగువ చూపిన విధంగా సమకూర్చుకొన తలపెట్టబడింది:

షేరు మూలధనం	రు. 35,00,000
ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి పెద్ద మొత్తపు అప్పు	రు. 15,00,000 •
వర్కింగ్ మూలధనంకొరకు బ్యాంకు అప్పు	రు. 5,00,000
అడ్వాన్సులు (వర్కింగ్ మూలధనపు అవసరాలకు)	రు. 2,50,000
	రు. 57,50,000
• విదేశ మారకపు అప్పు	రు. 10.70 లక్షలు
రూపాయల అప్పు	రు. 4.30 లక్షలు

కనీసపు చందా

ప్రస్తుతపు ఇష్యూ విషయంలో డైరెక్టర్లు షేర్ల కేటాయింపుకు ఉపక్రమించగల కనీసపు చందా రు. 20,00,000/—. అది షేరు 1 కి రు. 10/—ల చొప్పున 2,00,000 ఈక్విటీ షేర్లతో కూడినది. వీటిమీద రు. 2.50 దరఖాస్తుపై చెల్లించవలెను. పైన తెల్పబడిన అండర్ రైటింగ్ ఏర్పాట్లరీత్యా ఈ మొత్తం చందా కంపెనీకి పూర్తిగ హామీగా చేకూరగలదు.

పన్ను సదుపాయములు

డెవలప్‌మెంట్ రిబేట్ విషయంలో ఈ కంపెనీ రాబడిపన్ను చట్టం క్రింద ప్రత్యేక సదుపాయాలు పొందగలదు. ఇందుకుతోడు, నూతన పారిశ్రామిక సంస్థగ 1961 రాబడిపన్ను చట్టం 84 వ సెక్షను క్రింద కంపెనీ పనిచేసిన మొదటి అయిదు సంవత్సరాలకు వినియోగపెట్టబడిన మూలధనంమీద లాభాలకు 6% వరకు రాబడిపన్నునుండి మినహాయింపు పొందగలదు.

వ్యాపార ప్రారంభము

ఈ కంపెనీ 1962, మే 30 వ తేదీన స్థాపింపబడింది. వ్యాపార ప్రారంభపు సర్టిఫికెటు 1962, నవంబరు 8 వ తేదీన పొందబడింది.

మానేజింగ్ ఏజంట్లు

1963, జనవరి 17 వ తేదీన జరుపబడిన సర్వసభ్య సమావేశపు ఒక తీర్మానం ద్వారా ఆర్టికిల్ 93(బి)(1) ప్రకారం మెస్సర్స్. వెంకటపతి అండ్ కంపెనీ ఈ కంపెనీ మానేజింగ్ ఏజంట్లుగ నియమించబడినారు. ఇట్టి నియామకమునకు అవసరమైన కేంద్ర ప్రభుత్వపు ఆమోదం కేంద్ర ప్రభుత్వపు 1963, ఏప్రిల్ 6 వ తేదీల నం. 9/32/1—C III/63 ఉత్తరం ప్రకారం పొందబడింది.

డైరెక్టర్లు

డైరెక్టర్ల సంఖ్య, ఎక్స్—అఫిషియో డైరెక్టర్లతోసహా, అయిదుకు తక్కువగాని, 16 కు ఎక్కువగాని అయియుండదు.

స్పెషల్ డైరెక్టరు, డిబెంచరు డైరెక్టరు, లేక ప్రభుత్వ డైరెక్టరు, లేక ఏ ఫైనాన్సు కార్పొరేషన్‌చేగాని, అట్టు ఇచ్చు ఇతర సంస్థచేగాని నియమింపబడిన డైరెక్టరు గాక ఈ కంపెనీయొక్క ప్రతి డైరెక్టరుకును అర్హతలు ఇతరులతో జాయింటుగా గాక తన పేరున కంపెనీలో మొత్తం నామినల్ విలువ కనీసం రు. 5,000/— లు గల షేర్లు కలిగియుండుట. ఆక్టుయొక్క 270 వ సెక్షను నిబంధనలను తృప్తిపరచటం వీరి విధిలోనై యుంటుంది.

డైరెక్టర్ల ఇంటరెస్టు

ప్రతి డైరెక్టరును కంపెనీలో చందాచేసిన లేక తమకు కేటాయించబడగల షేర్లమేరకును, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశానికి హాజరైనందుకు తాము పొందదగిన సిట్టింగ్ ఫీజునందును ఇంటరెస్టు కలిగియున్నారు.

శ్రీ వి. ఎల్. బాలకృష్ణనాయుడు, శ్రీ వి. ఎల్. వెంకటపతి నాయుడు, శ్రీ కె. ఎల్. వరదరాజన్, శ్రీ సి. సౌందరన్ మెస్సర్స్. వెంకటపతి అండ్ కంపెనీ భాగస్వాములు, కాగా వారు ఆ వరంకు చెల్లింపదగిన మానేజింగ్ ఏజన్సీ కమిషనులో ఇంటరెస్టు కలిగియున్నారు. వీరు ప్రతిఒక్కరూ ఈ వరంలో 25% వాటా కలిగియున్నారు.

ప్రమోటర్, డైరెక్టర్ అగు శ్రీ కె. ఎల్. వరదరాజన్ మొదట్లో కంపెనీ వ్యాపార ప్రారంభపు సర్టిఫికెటు పొందియుండకపోవటంచేత స్థలాన్ని తన పేరటకొని, దాన్ని తనకైన ఖరీదు మొత్తం రు. 46,030/— లకు కంపెనీకి ట్రాన్స్‌ఫరు చేసియుండిరి. కనుక వీరు కంపెనీచే కొనబడ్డ స్థలంలో వెంటనేగ ఇంటరెస్టు కలిగియున్నారు. ఈ అమ్మకంలో వీరు ఎట్టి లాభంపొంది యుండలేదు, కాగా, శ్రీ కె. ఎల్. వరదరాజన్ ఈ వ్యవహారంలో పైన తెల్పిన మేరకు ఇంటరెస్టు కలిగియున్నారు. స్థలానికిగాను చెల్లింపబడిన బాకీన్ను రు. 300/— లు దీన్ని అనుకొనియున్న ఒక జాగాకు అద్వాన్సు.

శ్రీ వి. ఎల్. బాలకృష్ణనాయుడు, శ్రీ వి. ఎల్. వెంకటపతి నాయుడు, శ్రీ కె. ఎల్. వరదరాజన్, శ్రీ సి. సౌందరన్ సౌవా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లయి, సౌవా ప్రయివేట్ లిమిటెడ్‌లో 20% షేర్లు కలిగియున్నారు. కనుక ఈ కంపెనీ ఉత్తరోత్తరా సౌవా ప్రయివేట్ లిమిటెడ్‌తో సాలుకు రు. 3 లక్షల మేరకు చేసికొనియుండి కంపెనీ జనరల్ బాడీచే అధికారపరచబడియుండు ఏ కంట్రాక్టులోనైనను వీరు ఇంటరెస్టు కలిగియుండునట్లు పరిగణింపబడవలెను.

శ్రీ కె. శ్రీనివాసన్ ఈ కంపెనీకి ప్రింటింగ్ పనిని, స్టేషనరీ సప్లయిని చేసిపెట్టుచున్న కస్తూరి ప్రింటింగ్ ప్రెస్ ప్రొప్రయిటరు. కనుక వీరు ఆ రీత్యా ప్రింటింగ్, స్టేషనరీకి ఈ కంపెనీ చేసియుండిన, చెయ్యగల ఆర్డర్ల విషయంలో ఇంటరెస్టు కలిగియున్నవారుగ పరిగణింపబడుచున్నారు.

ఈ కంపెనీ శ్రీ సి. త్యాగరాజన్‌ను వర్క్సు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగ రు. 900—100—1800 ల స్కేలుమీద స్పెలియారుకు ప్రావిడెంట్‌ఫండ్, బోనసు వసతులతో నియమించియున్నది. ఈయన శ్రీ వి. ఎల్. బాలకృష్ణ నాయుడు, శ్రీ వి. ఎల్. వెంకటపతినాయుడు, శ్రీ కె. ఎల్. వరదరాజన్, శ్రీ సి. సౌందరన్‌లకు బంధువు. కనుక ఈ వ్యవహారంలో వారు ఈ మేరకు ఇంటరెస్టు కలిగియున్నట్లు పరిగణింపబడవలెను.

ప్రమోటర్ల ఇంటరెస్టు, వారికి చెల్లుబడి

ప్రమోటరుకు ఎన్నడుగాని ప్రమోషన్ డబ్బు ఏమియు చెల్లించబడియుండలేదు, చెల్లింపవలసి లేదు. అయితే, ప్రారంభ వ్యయముల సందర్భంలో కంపెనీ ప్రమోషనుకుగాను, విదేశ పర్యటన, దర్యాప్తు, స్కీము నెగోసియేషన్, కొలాబొరేషన్ల నిమిత్తము, ఇంకను ఇతర వ్యయములకును వీరు ఖర్చుపెట్టిన ఖర్చు మొత్తము రు. 69,067.90 నయాపై లకును, జాగా కొనగోలుకుగాను చెల్లించిన అడ్వాన్సు, అనగా రు. 46,030/— లకును గాను వీటికి చెల్లింపబడింది, తీర్మానం చెయ్యవలసియుంది. స్థలానికిగాను చెల్లింపబడిన బాకీన్ను రు. 300/- లు దీనిని అనుకొనియున్న ఒక జాగాకు అడ్వాన్సు. కంపెనీతో వ్యవహారములలో ప్రమోటరుయొక్క ఇతర ఇంటరెస్టు డైరెక్టర్ల ఇంటరెస్టు క్రింద తెల్పబడింది.

అండర్ రైటింగ్ కమిషను, బ్రోకరేజి, షేరు ఇష్యూవ్యయములు కలుపుకు ప్రారంభవ్యయములు

ప్రారంభవ్యయములు ఎగ్గైరా ఇంచుమించు రు. 1,80,000/— కాగలవని అంచనా వెయ్యబడింది. ఇందులో రు. 44,297.25 నయాపై. ఖర్చు ఇప్పటికే అయింది. దీనిలో రు. 42,763.60 శ్రీ కె. ఎల్. వరదరాజన్‌చే ఖర్చుపెట్టబడింది. కంపెనీ వీరికి ఈ మొత్తాన్ని తిరిగి ఇచ్చివేసింది. మిగిలింది ఈ ఇష్యూ రాబడులనుంచి చెల్లింపబడుతుంది.

వోటింగు హక్కులు

ప్రిఫరెన్సు షేరుహోల్డర్లకు వోటింగ్ హక్కులు ఆక్టుయొక్క 87 వ సెక్షన్‌లో నిర్దేశింపబడినట్లుఉండును. ఈక్విటీ షేరుహోల్డర్ల విషయంలో స్వయంగా హాజరైయున్న ప్రతి మెంబరును చేతులుచూపటంమీద ఒక వోటు కలిగియుండును. పోల్ సందర్భంలో మెంబరుయొక్క వోటింగు హక్కులు 87 వ సెక్షనులో తెల్పబడినట్లు ఉండును. కంపెనీ ఇంతవరకు ఎట్టి ప్రిఫరెన్సు షేర్లును జారీ చేసియుండలేదు.

కంపెనీ షేర్ల విషయంలో అన్ని పిలుపులను, తాను చెల్లించవలసిన ఇతర మొత్తములను చెల్లించియున్ననే తప్ప ఏ మెంబరును ఏ సర్వసభ్య సమావేశంలోను వోటు చేయుటకు హక్కు కలిగియుండడు.

బ్రోకరేజి

పరిగణింపబడిన ఏ బ్రోకరుయొక్కగాని బ్యాంకరుయొక్కగాని ముద్రకలిగియున్న దరఖాస్తుల విషయంలో అన్ని కేటాయింపులమీదను, ఇంకను, బ్రోకర్లకు వారు తీసికొన్న షేర్ల విషయంలోను, లేక వారిచే చెయ్యబడి, లేక సేకరింపబడి వారి ముద్ర కలిగియున్న దరఖాస్తుల విషయంలోను 1% బ్రోకరేజి చెల్లింపబడుతుంది. మెమోరాండంయొక్క సంతకందార్లచేతను, డైరెక్టర్ల, వారి మిత్రులచే తమనుతీసికొనబడిన 1,30,000 ఈక్విటీ షేర్లమీదను, సాంకేతిక సహచరులకు కేటాయించబడగల 20,000 ఈక్విటీ షేర్లమీదను ఎట్టి బ్రోకరేజియు చెల్లింపబడదు.

తనిఖీ

ప్రాస్పెక్టసు ప్రతులను, అవసరమైన డాక్యుమెంట్లను కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు వద్దగాని, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసువద్దగాని ఆఫీసు పనిచేసే ఏ రోజునైనా, ఆఫీసువేళలలో లిస్టు ముగింపబడేవరకు తనిఖీ చేసికొనవచ్చును.

దరఖాస్తు, కేటాయింపు

షేర్లకు దరఖాస్తు ప్రాస్పెక్టసుతో పాటు ఉండు ఫారములో పంపవలెను. దరఖాస్తు కనీసం 50 షేర్లకై యుండవలెను.

సక్రమంగా పూర్తిచేయబడిన దరఖాస్తు ఫారాలు, షేరు 1 కి రు. 2—50 నయాపై. చొప్పున దరఖాస్తు డబ్బును చెక్కులు లేక డిమాండు డ్రాఫ్టులతోసహా, చందా లిస్టు ముగింపకపూర్వం కంపెనీ రిజిస్టర్డు ఆఫీసువద్దగాని, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసువద్దగాని, కెనరా బ్యాంక్ లిమిటెడ్, దాని బ్రాంచీలతోసహా కంపెనీయొక్క అండర్ రైటర్లకు లేక బ్రోకర్లకు లేక బ్యాంకర్లకుగాని, మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, బెంగుళూరు, హైదరాబాద్‌లలో దరఖాస్తులు, డబ్బు తీసికొనటానికి నియమించబడిన బ్యాంకుల బ్రాంచీలవద్ద గాని డెలివరీ చెయ్యవలెను.

చెల్లింపులు పైన తెల్పిన చోట్లలోనున్న ఏ బ్యాంకుమీదగాని డ్రా చెయ్యబడిన క్రాస్ చేసిన చెక్కుల, డిమాండు డ్రాఫ్టుల ద్వారా చెయ్యవలెను. ఇతరచోట్లమీది చెక్కుల లేక డ్రాఫ్టులలో చెక్కు లేక డ్రాఫ్టు 1 కి, కనీస మొత్తం రు. 0—75 నయాపై. లకు లోబడి, నూటికి రు. 0—25 నయాపై. చొప్పున బ్యాంకు ఛార్జీలు చేర్చవలెను.

చెక్కులు లేక డ్రాఫ్టులు క్రాస్‌చేసి "మోపెడ్స్ ఇండియా లిమిటెడ్" కు చెల్లింపబడునట్లు పంపవలెను, లేదా కంపెనీయొక్క బ్యాంకర్లలో ఒకరికి చెల్లింపబడునట్లు 'మోపెడ్స్ ఇండియా లిమిటెడ్' ఎక్కౌంటుగ మార్కు చేసి పంపవలెను. ప్రతి దరఖాస్తుతోను వేరు వేరుగ చెక్కు లేక డ్రాఫ్టు చేర్చి పంపవలెను.

ప్రాస్పెక్టసు కాపీలను, దరఖాస్తు ఫారములను కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునుంచి గాని, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు, నం. 1, వి. పళనిస్వామి నాయుడు వీధి, అవనాషి రోడ్డు, కోయంబత్తూరు నుంచిగాని, కంపెనీయొక్క అండర్ రైటర్లు, లేక బ్రోకర్లు, బ్యాంకర్లనుంచి గాని, కంపెనీయొక్క బ్యాంకర్లు ఎంపిక చేసిన బ్రాంచీల నుంచిగాని పొందవచ్చును.



వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ ఉత్తర్వులు

రాష్ట్ర ప్రభుత్వ చర్య సరికాదని రాష్ట్ర నాయకుల విమర్శ

ఆంధ్రప్రభ (ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 22—

షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతులకు సాంఘిక న్యాయం కలుగజేసే విషయమై ప్రస్తుతం అమలులో వున్న ఉత్తర్వులను రద్దుచేస్తూ శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వం చేసిన నిర్ణయాలు న్యాయసమ్మతంగా లేవని రాష్ట్ర వెనుకబడిన తరగతుల నాయకులు విమర్శలు చేశారు.

పూర్వపు ప్రభుత్వ ఉత్తర్వుల ఫలితంగా వెనుకబడిన వర్గాలకు సంబంధించిన మినహాయింపులను తగ్గిస్తూ శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గం చేసిన నిర్ణయాలు అన్ని రకాల న్యాయ సంప్రదాయాలకు భిన్నంగా ఉన్నవని వారన్నారు. ఈ చర్యలన్నింటిపట్ల ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి సంపూర్ణ బాధ్యత ఉన్నదనీ, తాను 1962 జూలైలో ముఖ్యమంత్రి పదవిని స్వీకరించినప్పుడు, శ్రీ సంజీవయ్య ప్రభుత్వ ఉత్తర్వులన్నింటినీ యథావిధిగా అమలు జరుపుతానని హామీ యిచ్చారనీ, ఇందుకు భిన్నంగా 1962 సెప్టెంబర్ 29 న శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వం అన్ని రకాల దరఖాస్తు ఫారాలలో వెనుకబడిన తరగతుల అంశాలను తీసివేయాలని కోరిందనీ, గత జూలై 19 న వెనుకబడిన వర్గాల ప్రమోషన్ ఉత్తర్వులు రద్దుచేసేలాగు రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖకు ఒక ఆదేశం జారీ చేసిందనీ వారన్నారు.

ఇటువంటి చర్యల వల్ల శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వం, శ్రీ సంజీవయ్య ప్రభుత్వ ఉత్తర్వులను వమ్ముచేయటమేకాకుండా వెనుకబడిన వర్గాలకు సంబంధించిన కనీస మినహాయింపులను కూడా హరించివేయాలని ప్రయత్నిస్తున్నాడనీ, ప్రస్తుత అత్యవసర పరిస్థితుల దృష్ట్యా దేశంలోని అన్ని వర్గాల ప్రజల మధ్య సహకారం చూరగొనటానికి బదులు, వెనుకబడిన వర్గాలలో అసంతృప్తికర వాతావరణం రేకెత్తింపజేయడం సరికాదనీ వారన్నారు.

ఎన్నికల సమయంలో ప్రభుత్వ వర్గాలకు ప్రజలకు యిచ్చినహామీలను యథాపద్ధతిగా పాటించాలన్న అభిప్రాయమేవుంటే, వెనుకబడిన తరగతులు, షెడ్యూలు కులాల వారికి ప్రత్యేక ప్రాధాన్యం అవసరమని వారన్నారు.

ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాల మినహాయింపులకు సంబంధించిన మినహాయింపు ఉత్తర్వులను తు.చ. తప్పకుండా అమలు జరుపటానికి పూనుకోవాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

భారత రాజ్యాంగానికి సంబంధించిన 17 వ సవరణ చట్టం వల్ల, పౌరుల ప్రాథమికహక్కులు హరించిపోతవని, దానివల్ల రైతులు హెచ్చుగా యిబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందనీ, దేశంలో నియంతృత్వ పాలనకు ఈ చర్య నాంది కాగలదనీ మరొక తీర్మానం చేశారు.

ప్రస్తుతం ఈ పరిస్థితులన్నీ వెనుకబడిన వర్గాల నాయకులు పరిశీలించి తగు విధంగా ఆందోళన చేయాలని కోరారు.

ఈ సందర్భంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘ అధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న ఒక నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ కార్యవర్గంలో శ్రీయుతులు ఎన్. యాగంటి, ఎన్. వీరాచారి, కె. నారాయణరావు ఉపాధ్యక్షులు, శ్రీ పాలం వీరయ్య, శ్రీ అల్లం మాణిక్యరావు, శ్రీ వీరప్పరెడ్డి ప్రధానకార్యదర్శులు, శ్రీ అప్పారావు శ్రీ జె. బి. ఎన్. రావు, శ్రీ రామచంద్రగౌడు కార్యదర్శులుగా ఉన్నారు.

రాష్ట్ర ఆదిమ జాతీయ సంఘ నాయకుడు శ్రీ ఎన్. నాగప్ప కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

తలలులేని మొండెములు!

బస్తర్‌లో ఇద్దరు పోలీసుల హత్య

జాబల్‌పూర్, ఆగస్టు 22—ఇక్కడకు 16 మైళ్ళదూరంలో ఖేజీ పాదర్ గ్రామంలోని కలబడి పోలీసుల మొండెములు రెండిటిని వైద్య పరీక్ష నిమిత్తం ఇక్కడకు తెచ్చారు.

బస్తర్ జిల్లాలో గత మేనెలలో గిరిజన ఆందోళన సందర్భంగా మారియాలు (గిరిజనులు) ఇద్దరిని అరెస్టుచేసి తీసుకొని రావలసినదిగా ఈ పోలీసు లిద్దరిని పంపినట్లు, వీరు ఎంతకాలానికి తిరిగిరాకపోవడం వల్ల ఆ ప్రాంతాన్నంతా గాలించగా తలలు లేని మొండెములు దొరికినాయనీ సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు.

అరెస్టు చేయవలసిన మారియాలు ఇద్దరినీ నిన్న నిర్బంధంలోనికి తీసుకొన్నట్లు కూడా సీనియర్ సూపరింటెండెంట్ తెలిపారు.

హత్యవార్త తెలియగానే ప్రత్యేక పోలీసుదళం ఒక దానితో జిల్లాకలెక్టర్ ఆ ప్రాంతానికి వెళ్లారు.

హతుల తలలకోసం గాలిస్తున్నారు. జిల్లాలోని పోలీసు స్టేషన్‌లు అన్నీ ఈ అన్వేషణలో సహాయపడుతున్నాయి.

ఎన్.సి.సి. అధ్యాపకుల ఉన్నత విద్యాభ్యాసం

హైదరాబాదు, ఆగస్టు 22—ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో ఎన్. సి. సి. అధ్యాపకులుగా నియుక్తులైన వారు విశ్వవిద్యాలయాల పరీక్షలకు ప్రైవేటుగా కూర్చోవటానికి రాష్ట్రంలోని 3 విశ్వవిద్యాలయాలూ అనుమతిని మంజూరు చేసినవి.

ఈ విధంగా ఎన్. సి. సి. అధ్యాపకుల అర్హతకు సంబంధించిన, ప్రాక్టికల్సులేని పరీక్షలకు మాత్రము ప్రైవేటుగా హాజరు కావచ్చు.

పి.యు.సి., బి.ఏ., ఎం.ఏ., పరీక్షలకు కూర్చొనే ఉపాధ్యాయ వర్గాలకు 2 సంవత్సరాల సర్వీసు వుండాలన్న నియమాన్ని ఎన్. సి. సి. అధ్యాపకులకు మినహాయించారు.

'పనివారి కోర్కెలతో ఇక నాకు నిమిత్తంలేదు'

నగరపాలక సంఘమే చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని శ్రీ కన్నంవార్ స్పష్టీకరణ

బొంబాయి, ఆగస్టు 22—

కరువు భత్యాన్ని 25 శాతం పెంచాలని బొంబాయి పనివారు కోరిన కోరికను పరిశీలించవలసింది నగర పాలక సంఘమే ననీ, తనకేమీ నిమిత్తం లేదనీ ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ నిన్న సాయంత్రం విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

సమ్మె నిరర్థకంగా విచ్ఛిన్నమైపోయిందని ఆయన నిన్న పొద్దున చెప్పినమాటనే మళ్లీ చెప్పారు. "షరతులుగా సమ్మె ఉపసంహరించుకుంటే కార్మికుల కోర్కెలను శీఘ్రంగా, సానుభూతితో పరిశీలించగలనని నేను హామీ ఇచ్చాను. కానీ అప్పుడు వారు ఆ అవకాశాన్ని వినియోగించుకోలేదు. అందుచేత వారి కోరికలతో ఇప్పుడు నాకేమీ సంబంధంలేదు" అని వారు చెప్పారు.

రక్షణ మంత్రి శ్రీ చవాన్ చేసిన ప్రతిపాదనలు ప్రాతిపదికగా సోషలిస్టు నాయకులతో సంప్రతింపులు జరపడం మొన్నరాత్రే ముగిసిందని వారు తెలియచేశారు. "ఇక ఆ అధ్యాయం సమాప్తమయింది. నేను ఇంక సోషలిస్టు నాయకులతో మళ్లీ చర్చలు జరిపేదిలేదు. వాళ్ళు అందుకు ప్రయత్నించినా నేను అంగీకరించను."

పనివారిని బర్తరఫ్ చేయడం, సంజాయిషీ చెప్పుకోవలసిందిగా నోటీసులు జారీచేయడం అంతా మునిసిపల్ కమిషనర్ పని అనీ, కార్మిక చట్టాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటారనీ, అరెస్టై అయిన సుమారు వెయ్యిమంది పని వారిపై కూడా చట్టరీత్యా చర్య తీసుకుంటారని శ్రీ కన్నంవార్ చెప్పారు.

చట్టవిరుద్ధంగా సమ్మె జరిపినందుకు గాను నగరపాలిక సిబ్బంది సంఘం గుర్తింపును రద్దు చేయనున్నట్లు అంతరంగిక శాఖామంత్రి శ్రీ పి. కె. సావంత్ తెలియచేశారు.

మసీదు ప్రమాదంలో మృతులు 113 మంది

ఆసుపత్రిలో ఒక స్త్రీ ఒక శిశువు మరణం

నాగపూర్, ఆగస్టు 22—యోత్మాల్‌లోని ఖోజా మసీదు కూలి పైబడటం వల్ల మరణించిన వారి సంఖ్య 110 నుండి 113కు పెరిగినది. వీరిలో ఒక పురుషుడు 62 మంది స్త్రీలు 49 మంది పిల్లలు ఉన్నారు. 113వ వ్యక్తి స్త్రీనో పురుషుడో ఇంకా తెలియలేదు.

తీవ్రగాయాలు తగలడం వల్ల ఆసుపత్రిలో చేర్పినవారిలో ఒక స్త్రీ ఒక శిశువు నిన్న ఉదయం మరణించారని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ప్రభాకరన్ తెలిపారు.

ఆసుపత్రినుంచీ 11 మందిని విడుదల చేయగా ఇంకా 56 మంది చికిత్స పొందుతున్నారు.

ప్రమాద కారణాన్ని గురించి దర్యాప్తు చేయడానికై స్థానికోద్యోగులకు సహాయంచేసే నిమిత్తం డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ నిన్న సాయంత్రం వచ్చారు. 'చాంద్‌రాత్' దినంనాడు దాదాపు 300 మంది ప్రార్థనలకై మసీదులో సమావేశమయినపుడు ఈ ప్రమాదం జరిగినది.

Printed and Published by S. V. Swamy B.A. on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

★★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 231 విజయవాడ 23-8-1963 శుక్రవారం 8 పేజీలు 8 న.పై.

File Copy
Dept. of Information and Public Relations

మీకు అందం, ఆనందం ఇవ్వగల అన్నిరకములైన వస్త్రములకు ఖ్యాతిగాంచిన:
మాజేటి రామమోహనరావు
మెయిన్ బజారు: విజయవాడ-1
ఫోన్: 322

పిట్టకాదు పిడుగు

లండన్, ఆగస్టు 22:— పిట్టపేరు చెబితేచాలు పిడుగు పడ్డట్లు హడలిపోయే వనిత ఒకామెకు యిటీవలనే మానసిక చికిత్సవల్ల ఆ మనోభయం తొలగిపోయింది. ఈమె వయస్సు 31 ఏండ్లు. ఆమెభయం ఆమెకన్న 11 ఏండ్లు చిన్నది. పక్షి శకలతో, హిప్నాటిజంద్వారా ఆమె భయం మెల్లగా తొలగించారు. లోగడ పిట్ట అంటేచాలు పిట్టలా ఆమె పారిపోయేదట.

లోక్‌సభలో నెహ్రూ ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానం త్రోసివేత

ప్రజాస్వామిక సోషలిజంవైపు దేశ పురోగమనాన్ని ఏ పార్టీ అడ్డగించజాలదని ప్రధాని ఉద్ఘాటన

చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సమైక్యత అత్యవసరమని ఉద్బోధ

చర్చలలో ప్రతిపక్ష సభ్యులు హుందాను నిగ్రహాన్ని కోల్పోవడం శోచనీయమని విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— శ్రీ నెహ్రూ ప్రభుత్వంపై ఆచార్య కృపలానీ ప్రతిపాదించిన విశ్వాస రాహిత్యతీర్మానం 346—61 వోట్ల తేడాతో నేడు లోకసభ త్రోసిపుచ్చడంతో నాలుగురోజులుగా జరుగుతున్న తుఫాన్ వంటి చర్చ అణగిపోయింది. వోటింగులో 24 గురు కమ్యూనిస్టు సభ్యులు తటస్థంగా వుండిపోయారు.

ప్రతిపక్ష సభ్యుల విమర్శలకు సమాధానం చెబుతూ ప్రధాని నెహ్రూ ఏ పార్టీ ఏ విధంగా భావిస్తున్నప్పటికీ భారతదేశం ప్రజాస్వామిక సోషలిజంవైపు పురోగమించితీరుతుందని, దాని పురోగమనాన్ని ఏపార్టీ నిరోధించజాలదని, సోషలిజాన్ని వరించడం తప్ప భారతదేశానికి మరొకమార్గం లేదని ఉద్ఘాటించారు.

ప్రధాని నెహ్రూ చర్చకు సమాధానం చెపుతూ భారత దేశానికి శరణ్యమని తాను విశ్వసిస్తున్నానని 90 నిముషాలసేపు ప్రసంగించారు. భారతదేశం ఆయన ఉద్ఘాటించారు.

సోషలిజం గమ్యాన్ని చేరుకొనడానికి త్వరితంగా పయనించడంలేదని విమర్శతో తాను ఏకీభవించగలనని, అయితే, దీనికి అనేకరకాల కారణాలు కలవని, వీటిలో కొన్ని అవాంతరాలు ''మన అదుపాజ్ఞలలో లేవని'' ఏది ఏమైనప్పటికీ సోషలిజమే

వ్యక్తిగతవిమర్శ వినాశకరం

ఇంతవరకు జరిగిన చర్చ వ్యక్తిగత దూషణలతో, ఆరోపణలతో, దుష్టవిమర్శలతో స్థాయి దిగజారిపోయినదని, ముఖ్యంగా డాక్టర్ రామమనోహర్ లోహియా ఇట్టి విమర్శకు పెట్టినది పేరుగా ... వ్యక్తిగత దూషణలు కాక ఆయన హుందాగా ప్రసంగించగలరని వారు ఆశించారని, కాని, ఆయన చర్చను దిగజారుడుస్థాయికి దింపివేయడం శోచనీయమని, బజారుస్థలాలలో సైతం ఇట్టిమాటలు వినిపించడం అరుదని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

కనుపించిన ప్రతిదానిని దుయ్యబట్టుకొనడం కోసం, నాశనంచెయ్యడం కోసం ప్రతిపక్ష నాయకులు ఏకమైనట్లు కనుపిస్తున్నదే తప్ప, నిర్దిష్టమైన సృజనాత్మకమైన ప్రయోజనకరమైన కార్యాచరణను సూచించడానికి వీరు ఏకంకాలేదని,

(మిగతా 3 వ పేజీలో)

నాగ విద్రోహులకు చైనీస్ ఆయుధాలు

సప్లయి చెయ్యడానికి పెకింగ్ అంగీకరించినట్లు శ్రీ ఇమ్లాంగ్ వెల్లడి

కలకత్తా, ఆగస్టు 22:— ఇప్పుడు లండన్‌లో వున్న ఒక నాగవిద్రోహుల నాయకుడు సుమారు ఆరు మాసాలక్రితం పెకింగ్‌ను దర్శించినప్పుడు చైనా నాగజాతి విద్రోహులకు ఆయుధ సహాయం చెయ్యడానికి అంగీకరించిందని. నాగాప్రాంతం కార్యవర్గం సలహాదారు శ్రీ అకోయ్ ఇమ్లాంగ్ నేడు యిక్కడ వెల్లడించారు.

లండన్‌లోవున్న నాగవిద్రోహుల నాయకుడు పెకింగ్‌ను సందర్శించడానికి విదర్శనల యిప్పుడు లండన్‌లోవున్న మాజీ నాగప్రాంతం రాజకీయోద్యోగి కేంద్రప్రభుత్వ గిరిజన వ్యవహారాల సలహాదారు డాక్టర్ వెరియర్ ఎల్విన్‌కు వ్రాసిన లేఖమూలంగా లభ్యమైనదని శ్రీ ఇమ్లాంగ్ పత్రికాప్రతినిధులతో అన్నారు.

నాగజాతి తిరుగుబాటుదారుల నాయకుడు పెకింగ్‌నుంచి తిరిగొరాగానే చైనీస్‌నాయకులతో తాను జరిపిన సంభాషణలనుగురించి రహస్యంగా సంచరిస్తున్న నాగవిద్రోహులకు తెలియజేశారనీ, వారికి ఆయుధసహాయం చెయ్యడానికి చైనీస్ అంగీకరించినట్లు సూచించారనీ ఆటవ్యోగి డాక్టర్ జె.హెచ్. హట్టన్ (నాశారని) శ్రీ ఇమ్లాంగ్ వివరించారు.

ఈ నాయకుడు తన చైనా ప్రయాణాన్ని గురించి తన అనుచరులకు వివరించిన సంగతిని రహస్యపోలీసుశాఖవారు ధ్రువపరిచారని శ్రీ ఇమ్లాంగ్ అన్నారు.

నాగజాతి తిరుగుబాటుదారులకు పాకిస్తాన్ నుంచి ఆయుధాలు అందినవనేగాక పాకిస్తానీలు నాగప్రాంతంలో రహస్యంగా ప్రవేశించారనడానికి తగిన నిదర్శనలు కలవనికూడా ఆయన అన్నారు.

రాబట్ (మొరాకో), ఆగస్టు 22:— మొరాకో రాజు హసన్‌కు నిన్న ఒక కుమారుడు జన్మించినట్లు ప్రకటించబడింది.

ఢిల్లీకి ముఖ్యమంత్రి సంజీవరెడ్డి పయనం

హైదరాబాద్, ఆగస్టు 22:— రేపుజరుగనున్న కాంగ్రెసు కార్యవర్గసమావేశానికి హాజరయేందుకు ముఖ్యమంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డి నేటిరాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. శ్రీ కామరాజ్ పథకంద్వారా కాంగ్రెసుసంస్థ సేవకై ప్రముఖనాయకుల రాజీనామాల విషయమై కాంగ్రెసు కార్యవర్గం చర్చిస్తుంది.

విమానాశ్రయంవద్ద ముఖ్యమంత్రికి శ్రేయో ... బ్రహ్మయ్య, రాష్ట్రమంత్రులు కె. బ్రహ్మానందరెడ్డి, యన్. రామచంద్రారెడ్డి, యం. చెన్నారెడ్డి, యం. యన్. లక్ష్మీనరసయ్య, పి. వి. నరసింహారావు, ఆలపాటి వెంకట్రామయ్య, ఏ. బలరామిరెడ్డి, బి. వి. గురుమూర్తి, శ్రీమతి సదాలక్ష్మి, నగరంలో వున్న పలువురు శాసనసభ్యులు, కాంగ్రెసు ప్రముఖులు హాజరయారు.

తనను సంస్థసేవకై వెళ్ళవలదని పలువురు కోరుతున్నారనీ, అయితే తాను తనరాజీనామాను ప్రధానమంత్రినిర్ణయంకోసం సమర్పించటం జరిగిపోయిందనీ, తనమటుకుతాను ముఖ్యమంత్రి పదవిని త్యజించి సంస్థకుసేవచేయటానికి సంసిద్ధంగా వున్నానని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ''ఆంధ్రప్రభ'' విలేఖరికి తెలియజేశారు.

నిన్న మద్రాసునుంచి ఢిల్లీ వెడుతున్న మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్‌ను, బేగంపేట విమానాశ్రయంలో శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, రాష్ట్రమంత్రులు రామచంద్రారెడ్డి, లక్ష్మీనరసయ్య, ఆలపాటి వెంకట్రామయ్య తదితరులు కలుసుకున్నారు.

చిత్రజగత్తు!

'ఏమయ్యా కవీ! హిందీ సినిమా రికార్డు యిచ్చి, అదే వరసలో తెలుగు పాట రాయమంటే - ఏదో కొత్తభాష సృష్టించావేంటి? సినిమాపాటల బాణీలతో-మనకంటే కుష్ఠురోగులు బెస్టుగా పాటలు రాస్తున్నారయ్యా!!...'

సెలవు

వినాయక చతుర్థి సందర్భంగా ఆగస్టు 23 వ తేదీ శుక్రవారం కార్యాలయానికి సెలవు. 24 వ తేదీ ''ఆంధ్రప్రభ'' వెలువడదు. పునర్దర్శనం ఆగస్టు 25వ తేదీ ఆదివారం. —మేనేజర్

సరిహద్దుపై టి. టి. కె. ప్రకటన 'అక్రమం కాదు'

రాజ్యసభలో ప్రధాని శ్రీ నెహ్రూ సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— శ్రీ టి. టి. కృష్ణమాచారి యిటీవల అమెరికా, బ్రిటన్‌లను సందర్శించిన సందర్భాన లండన్‌లో ఇండియా పాకిస్తాన్ సరిహద్దులోని తన బలాలలో అధికభాగాన్ని ఇండియా ఉపసంహరించుకొన్నదని ప్రకటించడంలో 'అక్రమమైన దేదీ లే'దని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

భారత ప్రభుత్వ ఆర్థిక, రక్షణ వ్యవహారాల సమన్వయశాఖామంత్రి చేసిన ప్రకటన దేశరక్షణ భద్రతలకు వ్యతిరేకమైనది కాదా అని శ్రీ ఏ.ఎం. తరిక్, శ్రీ అర్జున్ అరోరాలు ప్రశ్నించారు. ఆ రంగంలో మన రక్షణలు దుర్బలమైనట్లు ఈ ప్రకటన సూచిస్తుం దన్నారు.

పాకిస్తాన్‌ను మరికొన్ని దేశాలను సమాధానపెట్టడానికే ఈ ప్రకటన చెయ్యబడినట్లు తోచడాలని శ్రీ తరిక్ ప్రశ్నించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ ''శ్రీ కృష్ణమాచారి ప్రకటన ఒకవిధంగా ప్రతివిషయం శాంతియుతంగా పరిష్కరించుకోవడమే మన అభిమతమన్న భావాన్ని వ్యక్తీకరిస్తుంది. గౌరవప్రదమైన షరతుల మీద అయితే సౌంత్వన విధానం మంచిదే. గౌరవప్రదమైన షరతుల మీద నిరీక్షిస్తే ఆయినా సమాధాన పరచడంలో తప్పు ఏమీ లేదు'' అన్నారు.

తన సరిహద్దులో ఇండియా సేనలను కేంద్రీకరించిందని పాకిస్తాన్ చేస్తున్న ప్రచారాన్ని తన ప్రకటనద్వారా అరికట్టి శ్రీ కృష్ణమాచారి దేశానికి 'సేవ' చెయ్యలేదా అని శ్రీ ఏ. డి. మణి ప్రశ్నించారు. ఇండియా అమెరికానుంచి సహాయం పొందడమే పాకిస్తానీ నాయకులు విరుద్ధ ప్రకటనలు చెయ్యడానికి కారణమని శ్రీ నెహ్రూ శ్రీ అరోరా నుద్దేశించి అన్నారు.

చైనాతో పొత్తు కలుపుకొని ఇండియాపట్ల 'వైరభావంతో' వున్న పాకిస్తాన్ మన సరిహద్దులలోఎట్టి కల్లోలం రేపడానికి అవకాశ మీయబోమనే హామీ నివ్వవలసిందని శ్రీ ఏ.బి. వాజ్‌పాయ్ అడిగారు.

''పాకిస్తాన్ ఏమి చెయ్యదలచుకున్నదో, ఏమి చెయ్యదలచుకొనలేదో నేను ఏ విధంగా హామీ ఇవ్వగలను?'' అని శ్రీ నెహ్రూ ప్రశ్నించారు.

''అయితే మన ప్రయోజనాలకు భంగం కలిగేటట్లయితే మనం తగు చర్యలు తీసుకోవలసి వుంటాయి'' అని కూడా ఆయన అన్నారు.

చైనాతో పాకిస్తాన్ సాగిస్తున్న పొత్తుఫలితంగా ఇండియాకు సైనికంగా ఏదైనా సాధ బాధకా లుండగలవా అని ప్రశ్నించగా ''కొత్తగా ఎదురయ్యేసాధక బాధకాల దృష్ట్యా తగు చర్యలను తీసుకోవలసివుంటుంది'' అని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ కృష్ణమాచారి ప్రకటనకు పిమ్మట పాకిస్తాన్ కాశ్మీర్ రంగానికి ఎక్కువగా సేనలను గొని రాలేదా?'' అని శ్రీ తరిక్ ప్రశ్నించారు. ఇండియా ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలనువివరించవలన్నారు.

శ్రీ నెహ్రూ: పాకిస్తాన్ ఎంతోసైన్యాన్ని గూర వచ్చినదో, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి మనం ఏమి చెయ్యదలచినామో ఆ వివరాలు నేను చెప్పలేను.

ఇండియాపై దాడికి పాకిస్తాన్ తేదీని నిర్ణయించుకొన్నట్లు పంజాబ్‌ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ఎంతవరకునిజమన్న శ్రీ వాజపాయ్ ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిస్తూ 'పాకిస్తాన్ మనపై దాడిజరపవచ్చుననే అనుమానం

(మిగతా 3 వ పేజీలో)

కృపలానీ, మీనన్‌ల మధ్య తీవ్ర వాదోపవాదాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చసందర్భంగా నేడిక్కడ లోకసభలో మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రసంగిస్తూ ఉండగా, ఆచార్య కృపలానీకి ఆయనకు మధ్యజరిగిన ఆగ్రహావేశపూరితమైన వాదోపవాదాల ఫలితంగా లోకసభ దద్దరిల్లిపోయింది.



తాను రక్షణ మంత్రిగా ఉండగా, నేఫాలోని సైనిక చర్యలలో కలుగజేసుకోవడం జరిగిందన్న ప్రతిపక్ష ఆరోపణలను శ్రీ కృష్ణమీనన్ నిరాకరించడంతో అలజడి ప్రారంభమైనది.

ఏ కమాండర్‌కుగానీ, మరే ఇతర సైనికాధికారికిగానీ క్రమవిరుద్ధమైన ఎట్టి ఆదేశాలను మంత్రి మండలిలోని ఏ సభ్యుడుగానీ, ప్రభుత్వం సమష్టిగాగానీ ఇవ్వడం జరుగలేదని, సేనల తరలింపు విషయమై కలుగజేసుకునే బుద్ధి తక్కువ పనిని ఎవరు ఏ సమయంలో చేయడం జరుగలేదని శ్రీ మీనన్ ప్రకటించారు.

ఢిల్లీనుంచిమంచిగానీ, చెడుగానీ సైనికచర్యలు నిర్వహించబడినవని సూచించడం పరిహాసాస్పదమైనదని, పూర్తిగా నిరాధారమైనదని అన్నారు.

(మిగతా 3 వ పేజీలో)

కృతజ్ఞత

స్వర్గీయ బచ్చు వెంకటేశ్వర్లు



నా సోదరుడు బచ్చు వెంకటేశ్వర్లు 3-8-63 వ ఆకస్మికముగా మరణించిన సందర్భంలో రాజమండ్రిలో మాకు ఎనలేనిసహాయంచేసిన రాజమండ్రి చాంబరు ఆఫ్ కామర్సు సభ్యులందరికినీ, ఆంధ్రా బ్యాంకు ఏజంటు, వారిసిబ్బందికినీ, రాష్ట్ర నలుమూలలనుంచి స్వయంగాను, సందేశముల ద్వారానుసానుభూతి తెలియపర్చిన బంధుమిత్రులు, ఆప్తులు, శ్రేయోభిలాషులు, వాణిజ్య సంఘములు మున్నగువారికినీ యీపత్రికా ముఖమున నా కృతజ్ఞతాభివందనములు తెలియ చేయుచున్నాను.

ఇట్లు,
బచ్చు క్రిష్ణయ్య, విజయవాడ

నేడే 1 గం. ఆటతో ప్రారంభం!
(4 ఆటలు)
బందరు - కృష్ణకిశోర్‌లో
హన్నా ఫిలిమ్స్ వారి
రుస్తుం బాగ్దాద్
దారాసింగ్, చంద్రశేఖర్, విజయచౌదరి, భగవాన్
మరియు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మల్లయోధుడు ప్రిన్స్ తుమాలి
బుకింగు వివరములకు:
విక్టరీ ఫిలిమ్స్, విజయవాడ-3
ఫోన్: 2033 పి.పి. 2115
సీడెడ్‌కు: జయలక్ష్మీ పిక్చర్సు, గుంతకల్లు.
SUVARNA



ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

కర్నూలులోని కర్నూలు డివిజన్ తాలూకు సైర్లను 1963—64 సం.లో రీ-టెడింగ్, రీకాప్పింగ్ చేసేనిమిత్తం సీల్డు టెండర్లు కోర బడుచున్నవి. ఖాళీ టెండరు ఫారములు హైదరాబాద్—20, ముషీరాబాద్‌లోని వా ఎక్సైజ్ ఆఫీసర్ (జనరల్)నుంచి ఒక్కొక్క దానికి రు. 5—0 వంతున 1963 ఆగస్టు 24 నుంచి 30 వరకు పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లు 9—9—63 మ. 2—30 గం.ల వరకు తీసు కొనబడి అదేరోజు మ. 3 గం.కు తెరవబడును.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ముషీరాబాద్, హైదరాబాద్.



జగదల్‌పూర్ సమీపాన పోలీసుల దారుణహత్య

జగదల్‌పూర్, ఆగస్టు 22:— ఇక్కడకు దాదాపు పదహారుమైళ్ళ దూరాన ఉన్న బేజి పదార్ గ్రామంనుంచి నిన్న ఇక్కడకు శవపరీక్ష నిమిత్తం తలలు నరకబడిన ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ల భౌతిక దేహాలు తేబడినవి.

బస్తర్ జిల్లాలో జరిగిన గిరిజన ఆందోళన సందర్భంగా ఇద్దరు గిరిజనులను అరెస్టుచేయు టానికి ఆ గ్రామానికి కానిస్టేబులను పంపడం జరిగిందని పోలీసు సీనియర్ సూపరింటెండెంట్ పి. టి. ఐ. విలేఖరికి తెలియజేశారు. ఆ ప్రాంతంలో గాలించగా, తలలులేని మొండాలను కనుగొనడం జరిగిందని, ఇద్దరు గిరిజనులను నిన్న కస్టడీలోకి తీసుకున్నారని చెప్పారు.

తలలు సంపాదించడానికై యత్నాలు జరుగుతున్నవన్నారు.

విజయవాడలో మెహర్ విహార్ ప్రారంభోత్సవ కార్యక్రమం

విజయవాడ, ఆగస్టు 22:— విజయవాడ ప్రకాశం రోడ్, కమ్మవారిస్ట్రీటు పడమటి వీధిలో మెహర్ విహార్ ఆశ్రమానికి ఈనెల 24 వ తేదీ శనివారం మధ్యాహ్నం శ్రీ జి. ఎస్. ఎన్. మూర్తి (భర్తపురశ) ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ జాక్. ఎస్. ఇరానీ (మెహర్‌బాబా సోదరులు) ప్రధాన అతిథిగా పాల్గొంటారు. శ్రీమాన్ యోగి శుద్ధానంద భారతీ స్వాములవారు అధ్యక్షత వహిస్తారు.

సాయంత్రం మెహర్ దర్బార్ బహిరంగ సభ జరుగుతుంది. రెండవరోజు 25 వ తేదీ ఆదివారం ఉదయం రాష్ట్ర మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షతన ఆంధ్రదేశంలోని బాబా ప్రేమికుల సమ్మేళనం జరుగుతుంది.

ఈ కార్యక్రమాలలో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని సంస్థాపక కార్యదర్శి స్వామి సత్యప్రకాశ్ ఉదాసీన్ వ్రాస్తున్నారు.

న్యూఢిల్లీకి కాశ్మీర్ ప్రధాని ఆగమనం

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ జమ్మూ నుంచి రైలులో నిన్న ఇక్కడికి విచ్చేశారు.

ఆయన ఇక్కడ మూడు రోజులుంటారు. ఆ సమయంలో ప్రధాన మంత్రిని, తదితర కాంగ్రెస్ నాయకులను కలుసుకుంటారు.

శ్రీ కామరాజ్ పథకం తుదిరూపం దాల్చనున్న సందర్భంగా ఆయన నాయకులతో చర్చలు జరుపగలరని తెలుస్తున్నది. ఇతర ముఖ్యమంత్రులతోపాటు కాశ్మీర్ ప్రధాని కూడా తమ రాజీనామాను సమర్పించారు.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర

భాద్రపద శుద్ధ చవితి
1963 ఆగస్టు 23, శుక్రవారం
శుద్ధ చవితి ప. 2—37 వరకు
హస్త: ప. 1—53 వరకు
వర్జ్యం రా. 10—37 మొదలు 12—22 వరకు

ప్రపంచం గరిడీశాల

ఈ ప్రపంచం ఒకపెద్ద గరిడీశాల. మన మిచ్చట కీర్తిపొందడం మనల్ని మనం బలిష్ఠులనుగా చేసుకోడానికే.
—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 23, శుక్రవారం

వక్రభాష్యాలు: వ్యక్తి దూషణలు

సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా లోకసభ సభ్యుడైతే ఆయన వాక్చమత్కృతితో, వ్యక్తి దూషణలతో పార్లమెంటు కార్యక్రమం రక్తికట్టగలడని ఆశించినవారిని శ్రీ లోహియా తన తొలి ప్రసంగంతోనే తృప్తిపరచ గలిగాడు.

నర్మగర్భమైన పదజాలంతో ప్రతివాదులను చిందర వందర చేయగలడనే ఖ్యాతిగల కృపలానీ సైతం నెహ్రూ ప్రభుత్వంపై చేసిన విమర్శలో డాక్టర్ లోహియా స్థాయిని అందుకోలేక పోయాడు. కాంగ్రెసుపై ఎంత వైముఖ్యమున్నా, ప్రభుత్వ విధానాల నెంత కఠినంగా విమర్శించినా, వ్యక్తి దూషణలకు పాల్పడకుండా ఆచార్యకృపలానీ సభా మర్యాదను కాపాడారు.

కాని, సభా రంజకత్వమే ప్రధానంగా పాటించిన శ్రీ లోహియా సభ్యతను కాలరాచి, నిగ్రహాన్ని కోలుపోయి ఛలోక్తులతో, వ్యక్తిదూషణలతో నెహ్రూ శీలానికి కళంక మాపాదించడం ద్వారా శ్రోతల మెప్పుపొందడానికి మాత్రమే యత్నించాడు. సుదీర్ఘమైన తన హిందీ ఉపన్యాసానం తరం, పదభళత్వంతో తన్ను ఖినం దించవచ్చిన స్వామి రామేశ్వ రానంద్ బిగికౌగిలిలో డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా 'నేటికి నా జన్మ ధన్యమైన' దిని లోలో మురిసివుండవచ్చు!

వ్యక్తి గతంగా నెహ్రూను దూషించడంచేత, నెహ్రూ శత్రువులు సైతం ఆరోపించడానికి సాహసించని నిరాధారమైన నిందలను ఆయనకు అంటగట్టడం చేత శ్రీ లోహియా తన వెకిలి తనాన్ని బయటపెట్టుకుని దేశీయుల దృష్టిలో పరిహాసపాత్రుడైనాడేగాని, వాస్తవంగా ఆయన సాధించగలిగిన ఘనకార్య మేమాత్రం లేదు.

కాంగ్రెసును విమర్శించడం తప్పు కాదు. ప్రభుత్వ విధానాలను ఖండించడం దోషం కాదు. కమ్యూనిస్టు నియంతృత్వంలో తప్ప, ప్రజాస్వామిక పరిపాలనా వ్యవస్థలో ఎక్కడైనా, ఏ వ్యక్తికైనా ఉన్న హక్కే అది. కాంగ్రెసు పరిపాలనలో లోపాలు లేవనిగానీ, కాంగ్రెసు మంత్రులను గ్రుడ్డిగా సమర్థించవలసిందని గానీ మేము వాదించము.

కాంగ్రెసు నాళిలో పలువురు పదవీ వ్యామోహానికి దాసులైనారు. ప్రజాసేవకు దూరమైనారు. స్వాతంత్ర్య సమరం సాగించినప్పటి దేశభక్తి, త్యాగశక్తి నేడు వారిలోలేవు. గాంధీజీ సిద్ధాంతాలపై ఉండవలసినపరమ లక్ష్య మీనాడు వారిలో కానరాదు. పంచవర్ష ప్రణాళికలు, ప్రణాళికాబద్ధమైన బహుముఖ కార్యక్రమాలు ప్రజోత్సాహాన్ని తగినంత రగుల్కొల్పలేదు. గత పదహారు సంవత్సరాలలో అంతర్జాతీయంగా ఇండియా ఖ్యాతి కొంత పెరిగినా, చైనా విషయంలో ప్రభుత్వ మనసరించిన రాజనీతి పూర్తిగా విఫలమైంది.

ఇవన్నీ కాదనరాని సత్యాలే. తీవ్రవిమర్శలకు గురి కాదగిన దోషాలే. అయినప్పటికీ, కాంగ్రెస్ సాధించగల్గిన మహత్కార్యాలను కూడా గుర్తించినప్పుడే విమర్శలు సత్యదూరం కాకుండా వుండగలవు. ప్రాజ్ఞుల మెప్పును ప్రజల ఆదరణను పొందగలవు.

దేశాన్ని ముక్కచెక్కలుగా చేసి బ్రిటిష్ ప్రభుత్వ మావలకు తొలగినా, జాతి సమైక్యతను కాపాడింది కాంగ్రెసు. ఆసియా ఖండంలోని అనేకదేశాలు సుస్థిర ప్రభుత్వాలను నోచుకోలేని పరిస్థితులలో భారతదేశాన్ని కల్లోలం నుంచీ, కమ్యూనిస్టుల బారి నుంచీ తప్పించి ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని పాదు కొల్పింది కాంగ్రెసు.

తక్కిన లోపా లెన్ని వున్నా, ఇదొక్కటే చాలు స్వాతంత్ర్య ప్రియులైన భారత ప్రజలు కాంగ్రెసువట్ల కృతజ్ఞతను ప్రకటించడానికి. వ్యక్తిస్వాతంత్ర్యం పరిరక్షించబడుతున్న కాంగ్రెసు ప్రభుత్వం నీడనున్నప్పుడు, అన్యథా డాక్టరు రామ్‌మనోహర్ లోహియావంటి తీవ్రవాదుల వ్యక్తిదూషణలకు, వక్రభాష్యాలకు తావుండగలదా?

ఇంతకూ ప్రభుత్వవిధానాలను శ్రీ లోహియా ఎంత దుయ్యబట్టినా మాకు అభ్యంతరంలేదు. కాని, శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూకు కులాభిమానాన్ని, బంధు పక్షపాతాన్ని అంటగట్టడమేమి, ప్రధానిగా ఆయనపై వేలకువేలు ఖర్చు చేస్తున్నారని ఆక్షేపణ లెవనెత్తడ మేమి అత్యంత అనుచితమని చెప్పక తప్పదు.

లోకసభ చర్చలో ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి పక్కాణించినట్లు ఉన్మత్తులాపాలచే వ్యక్తిద్వేషాన్ని రెచ్చగొట్టజాలిన డాక్టర్ లోహియావంటి కువిమర్శకులు దేశంలో ఉన్నంతవరకూ భారత ప్రధాని ఆత్మరక్షణ విషయంలో ఎంతఖర్చు పెట్టవలసి వచ్చినా అది దుర్వ్యయం కాజాలదు.

ముందెన్నటి మాటో మాకక్కరలేదు. ప్రస్తుతానికిమాత్రం భారత జాత్యైక్యతను కాపాడగలిగినది కాంగ్రెసు ఒక్కటే. దానికి చిహ్నం జవాహర్‌లాల్ నెహ్రూ ఒక్కడే. నూరు ప్రతిపక్షాలు కలిసినా ఒక్క కాంగ్రెసు కాలేదు. వేయిమంది లోహియాలైనా ఒక్క నెహ్రూ కాదు.

పెకింగ్‌లో బ్రిటిష్ పారిశ్రామిక ప్రదర్శన

లండన్, ఆగస్టు 22:— వచ్చే సంవత్సరంలో బ్రిటిష్ పారిశ్రామిక ప్రదర్శన ఒకటి పెకింగ్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు బ్రిటిష్ పారిశ్రామిక సమాఖ్య నిన్న ప్రకటించింది.

'ఆంధ్రకేసరి' జయంతి నేడే

నిరాశోపహతులకు ఆశాజ్యోతిగా భాసించిన ప్రకాశం పంతులు

శ్రీ ప్రకాశంగారికి బాల్యంలోనే పితృవియోగం కలగడంవల్ల కుటుంబపోషణకోసం ఆయనతల్లి ఒంగోలులో అష్టకష్టాలు పడి బిడ్డలను సాకవలసివచ్చింది. వారిళ్లల్లు ఒంగోలు మునసబుకోర్టుకు ఎదురుగా వుండేది. నల్లటి పొడుగైన కోట్లను ధరించి, ఆకోర్టుకు వచ్చే ప్లీడర్లనుచూచిన ప్రకాశంగారికి బాల్యంలోనే తానుకూడా ప్లీడరు కావాలనే కోర్కె ఆ చిరుత ప్రాయంలోనే నాటుకుపోయింది. తనకోర్కె నెరవేరడానికి ఎన్నికష్టాలు ఎదురొచ్చినా, ఆయన పట్టుదలతో వాటిని అధిగమించి, దుర్భరదారిద్ర్యాన్ని ఎదుర్కొంటూ స్వయం కృషితో న్యాయవాది కావడమేగాక, ఉందుకు బారిష్టరు కూడా కాగలిగారు. తనలక్ష్యాన్ని చేరుకొనడంలో ఆయన పట్టుదల అట్టిది.

సుదీర్ఘమైన తన 86 సంవత్సరాల "జీవిత యాత్ర"లో ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలు, స్వతంత్ర వ్యక్తిత్వం, చూపిన పట్టుదల, నిర్భీకత్వం నేటి యువకులకు మాత్రమేగాక, భావితరాలవారికి కూడా ఆదర్శప్రాయమైనవి.

సామాన్యకుటుంబంలో జన్మించి, కటిక పేదరికాన్ని అనుభవించి, స్వయంకృషితో న్యాయవాదియై, ఆ పిదప బారిష్టరై, లక్షలకొలది ధనాన్ని గడించి, సర్వస్వం దేశానికి అర్పించిన ఈ త్యాగధనుని చరిత్ర సామాన్యులకు ఉత్తేజకరమైనది. నిరాశోపహతులకు ఆయనజీవితం ఆశాజ్యోతి. ధీరులకు అది ధైర్యప్రేరకం. సామాన్యులుకూడా మహాపురుషులు కావచ్చునని అది కేలెత్తి ఎలుగెత్తి చాటుతుంది.

అడుగడుగునా ఉత్తేజకరమైన—సాహసోపేతమైన—ఆయన జీవితంలో చిరస్మరణీయమైన ఘట్టాలు అనేకం.

* * *

అది 1928 ఫిబ్రవరి 3 వ తేదీ. భారతీయుల స్వాతంత్ర్యానికి "అర్హులో, అనర్హులో" నిర్ణయించడానికి బ్రిటిష్‌ప్రభుత్వం నియమించిన సైమన్‌కమిషన్ బొంబాయిలో అడుగిడిన రోజు అది. భారతీయులకు ప్రాతినిధ్యం లేని ఆ కమిషన్‌ను బహిష్కరించాలని కాంగ్రెస్ సంస్థ ఆదేశించింది. ఆ పిలుపును అందుకుని యావద్భారతం ఆరోజున బ్రహ్మాండమైన హర్తాళ్ సాగిస్తున్నది. ఏవూరుచూచినా, ఏవాడ చూచినా, "సైమన్! వెనక్కి పో" అన్న నినాదాలతో దశదిశలు ప్రతిధ్వనిస్తున్నవి.

మద్రాసు హైకోర్టుసమీపంలో కూడా వేలాది ప్రజలు గుమికూడారు. "సైమన్! గో బాక్" అని ముక్తకంఠంతో వారు చేస్తున్న నినాదాలతో హైకోర్టుపరిసరాలు దద్దరిల్లి పోతున్నవి. ఇంతలో పోలీసులు, సైనికులు కూడా వచ్చారు. జనాన్ని చెదిరిపొమ్మని ఆదేశించారు. కాని, ఒక్కరూ కదలలేదు. "గోలీ మారో" అన్నాడు ఆఫీసర్. సిపాయిచేతిలో తుపాకీ పేలనే ప్రేలింది. పార్థసారధి అనే యువకుడు నేలకొరిగాడు. జనంలో హాహాకారాలు చెలరేగినవి. ఆ వృద్ధవీరుని సమీపించడానికి ఒక్కరికీ గుండెలు చాలడంలేదు. "ముందుకు వస్తే, ప్రేల్చివేస్తా" మని సిపాయిలు బెదిరిస్తున్నారు. ఆ అపార ప్రజాసందోహం ఏమిచేయడానికి తోచక, ఆవేశంపట్టలేక, ఆగ్రహాన్ని ఆపుకోలేక భారుచేస్తున్న సందలాది తుపాకులవంక నిశ్చేష్టులై చూస్తూ నిలబడిపోయారు.

ఇంతలో వారి ఆవేశానికి, ఆగ్రహానికి ప్రతినిధి అన్నట్లు, అజానుబాహువైన అరవై సంవత్సరాల వ్యక్తి సైనికులతుపాకీగుండ్లకు గుండెచూపిస్తూ వృద్ధవీరునివైపు నిర్భయంగా, నిరాటంకంగా నడుస్తున్నాడు.

సైనికులలో కలవరం హెచ్చింది. ప్రజలలో హాహాకారాలు చెలరేగాయి. "కాలు కదిపితే కాల్చివేస్తా" మని సైనికులు కేకలు పెడుతున్నారు. "అటు వెళ్ళకండి! అటు వెళ్ళకండి! కాలుస్తారు!!" అని జనం ఆందోళనతో అరుస్తున్నారు. ఊహూ! ఆవ్యక్తి యిదేమీ లెక్కచేయకుండా గంభీరంగా ముందుకుపోతున్నాడు. ఆగ్రహో దగ్రుడైన ఆఫీసరు "మారో" అని కేకపెట్టాడు. గుండెమాత్రం చూపాడు ఆ అరవై సంవత్సరాల యోధుడు. "ప్రకాశం! మా ప్రకాశం!! మా ఆంధ్రకేసరి!!!" అని జనం గర్జించింది. ఆఫీసరు అదిరిపోయాడు. సిపాయిచేతిలో తుపాకి జారిపోయింది.

కాని, ఆ వ్యక్తి ఇవేమీ గమనించకుండా ఆ మృతయోధునివద్దకు వెళ్ళి, అతని పాదాలపై రెండువేడికన్నీటి బొట్లురాల్చి, జోహార్లు అర్పించాడు. "ఆంధ్రకేసరి జిందాబాద్! ఆంధ్రకేసరి జిందాబాద్!" అని ప్రజపెట్టిన కేకలతో అంబరచుంబితాలైన హైకోర్టు కుడ్యాలే ప్రతిధ్వనించాయి!

* * *

ఆయన స్వతంత్ర వ్యక్తిత్వానికి బాల్యంలోనే పునాదులు పడినవి. మెట్రిక్యులేషన్ ప్యాసయిన తరువాత పరిస్థితుల వొత్తిడివల్ల శ్రీ ప్రకాశంగారు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో గుమాస్తాగిరికి దరఖాస్తు పెట్టారు. ఆయన దస్తూరీని, తెలివిని పరీక్షించడానికి కని ఆయనను ఒకసారి తనవద్దకురమ్మని రిజిస్ట్రారు వ్రాశాడు. ఇలా ఆనడంతనఆత్మగౌరవానికిభంగకరంగా శ్రీప్రకాశంగారికి తోచి, "అన్నీ పరీక్షించే నాకు మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసయినట్లు యోగ్యతాపత్రం యిచ్చారు. ఇంకా నాతెలివి పరీక్ష చేయడానికి మీ రెవ్వరు? మీ ఉద్యోగం అక్కర్లేదుపొండి!" అని ఆయన జవాబు వ్రాశాడు. ఔను! చరిత్ర మరోవిధంగా జరగాలని వుంటే, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో ఆయన ఎలా యిముడుతాడు?

* * *

"ప్రమాదం వున్నచోటల్లా ప్రకాశం ప్రత్యక్షమౌతాడు" అని ఒకసారిడాక్టర్ పట్టాభి అన్నారు. ఆమాట అక్షరాల నిజం. ప్రమాదంవస్తే పలాయనం చిత్తగించడం మానవుని ప్రవృత్తి. కాని, "ప్రమాదాన్ని" ముక్కుపట్టుకు ఆడించడం ప్రకాశంగారికి సరదా? ఎక్కడ ప్రమాదం వుంటుందో అక్కడే ఆయన వుంటాడు.

1907 లో సూరత్‌లో కాంగ్రెస్‌మహాసభ జరిగింది. ఆ మహాసభకు శ్రీ ప్రకాశంగారు కూడా వెళ్లారు. అప్పట్లో కాంగ్రెస్‌లోవున్న అతివాద, మితవాద వర్గాలమధ్య ఈ సభలో తీవ్రమైన గలభా జరుగవచ్చునని ముందుగానే అందరూ అనుకున్నారు. అనుకున్నట్లుగానే జరిగిందికూడా. ఆ గలభా ఎంతవరకు వెళ్లిందంటే, ఒకరిపై నొకరు పాదరక్షలు ప్రయోగం చేసుకునేవరకు! గలాటా ప్రారంభంకాగానే శ్రీ వి. కృష్ణస్వామి అయ్యర్ మొదలైన తమిళ కాంగ్రెస్‌నాయకులు అక్కడినుంచి వెళ్ళిపోయారు. కానీ, శ్రీ ప్రకాశంగారుమాత్రం అక్కడి నుంచి కదలక, పాదరక్షల ప్రహరణాలు ఎవరెవరికి తగిలివుంటాయా? అని ఆలోచిస్తూ కూర్చున్నారట. తరువాత పోలీసులు వచ్చేవరకు కూడా ఆయన కూర్చున్నచోటునుంచి కదలలేదు!

మలబారులో మాప్లాముస్లిముల అల్లరి చెలరేగినప్పుడు బ్రిటిష్‌ప్రభుత్వం అచట సైనిక పరిపాలనను నెలకొల్పి, అక్కడికి ఇతర ప్రాంతీయులెవ్వరూ రాకూడదని నిషేధాజ్ఞ విధించింది. కాని, శ్రీ ప్రకాశంమాత్రం నిషేధాజ్ఞను ధిక్కరించి, అక్కడికి వెళ్ళి ప్రజలకు ధైర్యంచెప్పి, తిరిగి మద్రాసువచ్చారు. నిషేధాజ్ఞను ధిక్కరించినా, ఆయనను వెంటనే అరెస్టుచేయడానికి బ్రిటిష్‌ప్రభుత్వానికి గుండె లేకపోయింది. కాని, దానిఫలితం పూరికేపోలేదు. పూటీలో ఆయన బంగారా ఇపు!

* * *

ఆయనసుమాస్తే, బ్రిటిష్‌ప్రభుత్వానికి ఎప్పుడూ సింహస్వప్నమే. సైమన్‌కమిషన్ రాకపూర్వం దానిపట్ల అవలంబించవలసినవైఖరి విషయంలో ఆంధ్ర, తమిళనాయకులమధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు ఏర్పడినవి. సైమన్‌కమిషన్ మద్రాసు హార్బరులో దిగకపూర్వమే ముందుగానే నల్లజెండాలు పుచ్చుకు తిరగాలని శ్రీ ప్రకాశంపంటి ఆంధ్రనాయకులు వాదించగా, శ్రీ శ్రీనివాస అయ్యంగార్‌వంటి తమిళనాయకులు అలాచేయరాదని పట్టుపట్టారు.

శ్రీ ప్రకాశంగారి గృహంలో జరిగిన ఆంధ్రనాయకుల సమావేశం ముందుగానే నల్లజెండాలతో తిరగాలని తీర్మానించగా, దానిలో పాల్గొన్న శ్రీ కొండా వెంకటప్పయ్య, డాక్టర్ పట్టాభి మున్నగు ప్రముఖ ఆంధ్రనాయకులను బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టుచేసిందిగాని, శ్రీ ప్రకాశంగారిని అరెస్టుచేయడానికి దానికి గుండె చాలలేదు.

నిజామ్‌సంస్థానంలో రజాకార్ల రాక్షసకృత్యాలకు నిరాయుధ, నిస్సహాయక ప్రజాసామాన్యం భీతావహులై వుండగా, మంత్రులు సయితం ఆప్రాంతానికి వెళ్లడానికి భీతిచెందుతున్న సమయంలో 1948 ఏప్రిల్‌లో వుండు నేసంగికూడా లెక్కచేయకుండా, తన వృద్ధాప్యాన్నిసయితం గణించకుండా శ్రీ ప్రకాశంగారు నిజాం సరిహద్దులలో పర్యటించి, ప్రజానీకానికి ధైర్యంచెప్పారు. ఆయన సాహసానికి రజాకార్లు కూడా ఆశ్చర్యపోయింది, ఆయన తమశిబిర ప్రాంతానికి వచ్చినప్పుడు శిలలసాలీయాలు మున్నగునవి యిచ్చి, ఆదరించారుకూడా.

83 సంవత్సరాల వయస్సులో వున్నప్పుడు కూడా ఆయన సాహసప్రవృత్తి ఏమీ మార లేదనడానికి ఈ క్రింది ఉత్తేజకరసంఘటనే నిదర్శనం.

అది 1954 వ సంవత్సరంలో ఒకరాత్రి సమయం. అప్పుడు శ్రీ ప్రకాశం ఆంధ్రముఖ్యమంత్రి. వర్షంహోరున కురుస్తున్నది. కన్ను పొడుచుకున్నా కనిపించని కటికచీకటి. అలాంటి భయంకరసమయాలలో ప్రయాణించడం ఆయనకు వినోదం కాబోలు! శ్రీ ప్రకాశం ఆ కాళరాత్రి ఒక ఏరుదాటవలసి వచ్చింది. అంతకు పూర్వమే పద్నాలుగుదుక్కుల వర్షం కురిసింది. ఆయన వెంటవున్న పోలీసువ్యాను ఏరుదాటి వెళ్లిపోయింది.

ఇంతలో ఏరుపచ్చేసూచనలు కనిపించినందున, ఇకప్రయాణం ప్రమాదకరమని అధికారులు హెచ్చరిక చేశారు. ఎంతసాహసికుడైనా ఇకప్రయాణాన్ని కట్టిపెట్టి వెనక్కి తిరిగిపోవలసిందే! వెనక్కితిరిగి పోవడం ఆయన జీవితంలోనే లేదు. "ఏరూలేదు, గీరూలేదు—కారుపోనివ్వండర్రా" అన్నాడు సొంత ప్రాణంతో చెలగాటలాడే ఆ సాహసికుడు. ఆయన ఆజ్ఞను కాదనలేక, అరచేతిలో ప్రాణాలుపెట్టుకుని కార్డ్రైవరు ముందుకుసాగాడు డ్రయివరు.

ఏటిమధ్యకు వెళ్లేసరికి ఏరు రానేవచ్చింది. 83 సంవత్సరాల వృద్ధాప్యం! ఒక ప్రక్కవర్షం! మరొకప్రక్క అర్ధరాత్రి సమయం—కటిక చీకటి! "నట్టేట్లో" 'నావ' మునిగిపోనున్నది. జీవితంలో అంతకంటె భయంకర సమయం మానవునికి మరి వుంటుందా? కాని, చలించలేదు. నిశ్చలంగా, గంభీరంగా కారులో కూర్చున్నాడు. వెంటవున్నవారు గబగబా అక్కడవున్న ఒక చిన్న బోటును తీసుకువచ్చి, అందులో ఆయనను ఎక్కించారు. బోటు ఒడ్డుచేరిందో లేదో దాని చెక్కవూడిపోయింది! ఏటిమధ్యలోనే వూడిపోతే. . . .

* * *

శ్రీ ప్రకాశంగారి నిర్భీకత్వం అద్భుతమైనది. తమవిధిని విస్మరిస్తే, హైకోర్టుజడ్జీలను కూడా ఆయన లెక్కచేసేవారుకారు. ఒకసారి శ్రీప్రకాశంగారు ఒక కేసుసందర్భంలో హైకోర్టులో వాదిస్తున్నారు. కొంతసేపు అయిన తరువాత జడ్జీకి, పాపం, చిన్నకునుకు వచ్చింది. శ్రీప్రకాశంగారికి ఆగ్రహం కలిగి, వాదాన్ని విరమించి, తనస్థానంలో కూర్చున్నారు. తరువాత కొంతసేపటికి జడ్జీగారు కునుకునుంచి తెప్పరిల్లి, "మిస్టర్ ప్రకాశం! మనమెక్కడ వున్నాం?" అనిప్రశ్నించాడట. ఆయన ప్రశ్న అర్థం—వాదం ఏదశలో వుందని! కాని, తాను వాదిస్తుండగా జడ్జీ నిర్లక్ష్యంగా నిద్రపోయినందుకు ఆగ్రహాలైన శ్రీప్రకాశంగారు వెంటనే "మైలార్డ్! మనమిక్కడే వున్నా"మని జవాబు చెప్పేసరికి ఆ జడ్జీగారు తెల్లపోయారట పాపం!

1926 లో ప్రకాశంగారు మైలాపూర్ల రామచంద్రరావుగారితో పోటీచేసి, కేంద్ర శాసనసభకు ఎన్నుకోబడ్డారు. ఆ పోటీ ఇండియాలోనే అద్వితీయమైనదని "హిందూస్థాన్ టైమ్స్" వ్రాసింది. అనధికార సభ్యులను "బుట్ట"లో వేసుకోడానికి ప్రభుత్వసభ్యులు వారికి టీపార్టీలు మున్నగునవిచేసి, వారిని లోబరచుకునేవారు. ఈ ఎత్తులను ప్రకాశంగారిపై కూడా ప్రయోగించి ఆయనను వశపరచుకోవాలనే వుద్దేశ్యంతో అప్పటి హోమ్‌మెంబర్ శ్రీ ప్రకాశంగారిని టెలిఫోన్‌లో "టీ"కి పిలువగా, ఆయన "షటప్" అని వెంటనే సమాధాన మిచ్చారట. ఆతరువాత ఆ హోమ్‌మెంబరు ఈ సంగతిని తనకు శ్రీప్రకాశంగారికి సమానంగా స్నేహితుడైన ఒక వ్యక్తికి చెప్పగా, "ఇంకానయం! టెలిఫోన్‌లో పిలిచావు కాబట్టి "షటప్" అన్నాడు. స్వయంగా పిలిచి వుంటే, చెంపమీద కొట్టేవాడు" అని అన్నాడట. ఇలాంటి ఎత్తులు ప్రయోగించేవారిపట్ల శ్రీ ప్రకాశంగారు అంత నిర్భయంగా, అంత నిర్మొగమాటంగా ప్రవర్తించేవారు.

—శ్రీ తుమ్మపాటి వెంకట కుటుంబరావు

ఆంగ్లమానసోల్లాస కారణమైన భారతీయ విమల గాంధర్వం

ఎడింబరో సంగీతోత్సవంలో పాశ్చాత్య విద్వాంసుల ప్రశంస

ఎడింబరో, ఆగస్టు 22:— ఇక్కడ జరుగుతున్న సంగీతోత్సవాలలో నిన్న భారతీయ సంగీత ఉద్దంత విద్వాంసులు పాశ్చాత్య సంగీతరసికుల ప్రశంసలు బహుళంగా అందుకున్నారు.

ముఖ్యంగా సరోద్ విద్వాంసుడు శ్రీ అలీ అక్బర్‌ఖాన్ 80 నిముషాలపాటు జరిపిన కచేరీ హార్దిక భరతాళ ధ్వనులతో పాశ్చాత్యుల హృదయాలను చూరగొన్నది. ఈ సంవత్సరం ఉత్తర వాద్యంలో బహుమతి గ్రహీతయా భారత సంగీత నాటక అకాడమీ శ్రీ అక్బర్‌ఖాన్‌ను నిర్ణయించింది.

ఉదయంపూట జరిగిన కచేరీలో శ్రీ అక్బర్‌ఖాన్ ఉదయపువేళ పాడే రాగాలయిన 'వసంత', 'ముఖారి', 'తోడి', 'సింధుభైరవి', రాగాలను ఎంచి సరోద్‌పై వాయించారు. దీనికి తగినట్లు శ్రావ్యతను యినుమడింపచేస్తూ శ్రీ అల్లారఖా తబ్లా వాద్యం ఒకటి శ్రోతలను ముగ్ధులను చేసింది. ఐయాసుకూరాముఖ్యమైన 'ఘట' వాద్య విన్యాసానికైతే శ్రోతలు ముగ్ధులు అయినారు.

ప్రకటించిన కార్యక్రమం ప్రకారం కచేరీపూర్తి అయినా శ్రోతలు తమతమ స్థానాలు వీడవనేలేదు. 'సింధుభైరవి' రాగకృతి వాయిస్తుండగా శ్రీ అల్లారఖా తబ్లా అద్భుతంగా వాయించారు. దీనికి శ్రోతలు ప్రకటించిన ఆనందాన్ని పురస్కరించుకుని 'తోడియా కాలింగా'రాగంలో మంగళంపాటను వారు అందుకోవలసి వచ్చింది.

కచేరీపూర్తి అవగానే ఉత్సవాల నిర్వాహకుడు ఎర్ల్ ఆఫ్ హేర్‌వుడ్, ఆయన భార్య, ఆమెతల్లి వేదికవద్దకు వెళ్లి కళాకారులను అభినందించారు.

'ఇదొక అసామాన్య అలౌకికానుభూతి' అని హేర్‌వుడ్ కౌంటెస్ తల్లి అన్నారు.

ప్రఖ్యాత బ్రిటిష్ వాద్యవిద్వాంసుడు శ్రీ జేమ్స్ బ్లేక్ మాట్లాడుతూ అల్లారఖా తబ్లా వాద్య విన్యాసానికి నిశ్చేష్టులమైనా మన్నారు.

సరోద్ వాయించిన శ్రీ అలీ అక్బర్ ప్రసిద్ధుడైన తండ్రికి తగిన కుమారుడని సంగీత నాటక అకాడమీ కార్యదర్శి డాక్టర్ నారాయణమీనన్ కీర్తించారు. వందసంవత్సరాల వయస్సులో కూడా శ్రీ అలీ అక్బర్ తండ్రి ఉస్తాద్ అల్లాఉద్దీన్‌ఖాన్ తమ వాద్యంపై నైపుణ్యం కోల్పోలేదని ప్రశంసించారు.

మిగతా కళాకారులను కూడా డాక్టర్ మీనన్ పరిచయం చేశారు.

దక్షిణ వియత్నాం విషయమై అమెరికా కల్పించుకోదట

ప్రెసిడెంట్ డెం విధానాలను శ్రీ కెన్నెడీ గమనిస్తున్నట్లు 'వైట్‌హౌస్' ప్రతినిధి వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 22:— దక్షిణ వియత్నాంలో డెం ప్రభుత్వానికి, బౌద్ధులకు మధ్య అంతకంతకు బెడిసిపోతున్న సంబంధాల విషయంలో వెంటనే ప్రెసిడెంట్ కెన్నెడీ జోక్యం చేసుకొనబోరని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ఉభయులమధ్యా నానాటికి పరిస్థితులు విషమించడంపట్ల అమెరికా ఆందోళన చెందుతున్నదని తక్షణం వారికి అంగీకారం కుదరాలని అమెరికా పదేపదే తన కాంక్ష వెల్లడించిందని ఆ ప్రతినిధి వివరించారు.

డెం ప్రభుత్వం చర్యలు అణచివేసే ధోరణిలో వున్నవని అమెరికా విదేశాంగశాఖ విమర్శించినదని ప్రెసిడెంట్ కెన్నెడీతో ఈ విషయమై సంప్రతింపులుకూడాజరిపినదని ఆయన ప్రకటించారు. దక్షిణవియత్నాంలో డెంపరిస్థితిలాప్రకటించడం అతని వైఫల్యానికి తార్కాణమని 'వాషింగ్టన్ పోస్టు' విమర్శించింది.

బంగారం కంట్రోలు ఉత్తర్వు

ఆశయాన్ని సాధించలేకపోయిందని శ్రీ మురార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 22 :— బంగారం కంట్రోలు ఉత్తర్వు ఉద్దేశించిన ఆశయాన్ని సాధించలేకపోయిందనడనే వాదనను ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో ఖండించారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ బంగారం కంట్రోలు ఉత్తర్వు ఉద్దేశించిన ఆశయాన్ని సాధిస్తున్నదనీ, కొంతకాలంలో ఆశయసిద్ధి పూర్తిగాచేకూరగలదనీ,మంత్రి తెలియజేశారు.

శ్రీనగర్-లే రోడ్డు అభివృద్ధిపట్ల అమెరికాశ్రద్ధ

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— శ్రీనగర్—లే మధ్య రోడ్డు అభివృద్ధిపట్ల అమెరికాప్రభుత్వం శ్రద్ధవహిస్తున్నది. సాంకేతిక సహాయం, రోడ్డు అభివృద్ధికి పలయు యంత్ర సామాగ్రి సరఫరా చేయడానికి అమెరికా సిద్ధంగా వున్నదని రక్షణమంత్రి శ్రీ ఎస్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

"నేను భార్యా విధేయుడనుకాను"

—కృపలానీ

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— ఆచార్య కృపలానీ తాను, 'భార్యావిధేయుడను కాను' అని నిన్న లోకసభలో నిరూపించాడు.

విశ్వాసరాహిత్య తీర్మానంపై జరుగుతున్నచర్చలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ కల్పించుకుని శ్రీ కృపలానీతో ఇలా అన్నారు. 'మీకంటె మీ సతీమణి చాలా విషయాలలో నిజంగా ఎంతో నయం. కనీసం ఆమెను చూసిఅయినా నేర్చుకోండి.'

దానికి శ్రీ కృపలానీ తాను భార్యావిధేయుడను కానని స్పష్టంచేశారు.

చైనాతో ఇండియా సంప్రతింపులు

సంతృప్తికరమైన షరతులపై సాధ్యమని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 22:—సంతృప్తికరమైన షరతులపై చైనాతో ఇండియా సంప్రతింపులు జరపడానికి సిద్ధంగా వున్నదని నేడు రాజ్యసభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పునరుద్ఘాటించారు.

గుజరాత్ కాంగ్రెసులో సామరస్య సాధన

పి. సి. సి. అధ్యక్షునికి అధికారమిస్తూ కార్యవర్గనిర్ణయం

అహ్మదాబాద్, ఆగస్టు 22:— గుజరాత్ కాంగ్రెసులోని ఒకవైపు సంస్థ, మరొకవంక మంత్రివర్గ విభాగం మధ్యగల విభేదాలను తుడిచిపెట్టించడానికి అవసరమైన "నియమబద్ధ చర్యలను" తీసుకోడానికి పి. సి. సి. అధ్యక్షునికి అధికారమిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అధికసంఖ్యాక సభ్యులుతీర్మానాన్ని బలపర్చారు.

ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా, పి.సి. సి. ప్రెసిడెంట్ శ్రీ త్రిభువన్‌దాస్‌పటేల్, శ్రీ ఖండూభాయ్ దేశాయ్, శ్రీ ఠాకూర్‌భాయ్ దేశాయ్ ప్రభృతులు సభకు హాజరైనారు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ హాజరుకాలేదు.

మాణిక్య వీణ

శ్రీ వినాయకచవితి ... అసలు అర్థం ఆడంబరాలకూ సూచిస్తుండిపోయింది. ఏనాయకుని భావనే విచిత్రమైనది.

అన్నిటికీ ఒక అధిష్ఠాన దేవతను భావించుకునే మనవారు విఘ్నాలకూ ఒకరాజును నిర్దేశించుకొనడంలో అంత వింతలేదు.

కాని ఆయన రూపంలో గజాననమూ, అందులో ఏకదంతమూ, బొజ్జ ఇత్యాదులు విషయం కొంత విచిత్రమైనదే.

పైగా అంత దేవరకు ఆ యింత మూషిక వాహనమేమిటో మరి!

ప్రాచీనేతిహాసాలలో అన్ని దేశాలవాటిలోనూ ఇలాంటి చిత్ర విచిత్రాలు ఉంటూనే ఉన్నవి. వానికి సంబంధించిన కథలూ, గాథలూ కావలసినన్ని కానవస్తూనే ఉన్నవి.

సంపద కొక దేవత, చదువు సంధ్యల కొక దేవతా పాలించుకోవడంకన్నా, విఘ్నాల కొక దేవత నెన్నుకొనడంలో కొంత విశేష దృష్టి కనబడుతుంది.

ప్రతి పనికీ తొలుత కృత్యావ్యవస్థ లేకక మధ్యే మధ్యే అనేకంగా ఆటంకాలు వస్తూండడం సహజం.

అలాంటివి రాకుండా చేసుకునేందుకుగణపతి పూజ అప్పటికీ ఆరంభంలోఆనవాలుగావచ్చింది.

* * *

వ్యాప్తిరి ఆ వినాయకుడు శివపార్వతీసంతానంగా పరిణమించడం, ఆయనకు గజశీర్షానికొక సంఘటన ఏర్పడడం— ఇత్యాదులు క్రమంగా విరిసి విప్పారినవి.

ఏమయితేనేం, ఆ రూపం, ఆ గుణం ఇత్యాదుల నాశ్రయించుకొని మన కెన్నెన్ని కమ్మని పద్యాలో వెలసినవి.

"తొండము నేకదంతమును తోరపు బొజ్జయు"—అంటూ "హేయ గణాధిప నీకు మ్రొక్కెదన్" అన్నవా రున్నారు.

"అంకముజేరి శైల తనయాస్తన దుగ్ధము లానువేళ, బాల్యాంకవిచేష్ట తుండమున, వవ్వలి చన్ గుబ్బింపబోయి, ఆ వంక కుచంబు గానక హివాళ్ళ భ్రాంతి"—అంటూ, "దేవుబాలాంకురశంక నంటెడు గజాస్యుని గొల్తు నభీష్టసిద్ధికిన్" అంటూ ఆహోపు కల్పనా ప్రపంచంలో ప్రవేశించినవారే ఉన్నారు.

వినుగుతోందం ఒక్క తిష్ట కాలమైనా సిఖలంగా ఉండదు.

పైగా దానికి తాసురతత్వంటే మహా యిష్టం.

ఈ స్వాభావిక ధర్మాల నాశ్రయించి,అర్ధనారీశ్వర రూపకల్పనను సమాశ్రయించి ఎంతమంది టయను ఒకానొక సంఘటనలో కల్పనాహిందించుకొన్నవాడు.

* * *

శ్రీనా ఏ కొందరు కవులతో, కళాకారులతో కల్పించడమేగాక, ఈ గణపతి భావన అతిగా పామరులు ... పురిగొల్పి నిలిపిగా నుత్తుడవలె ఉన్నది.

వినాయకుడు వ్యాసునకు లేఖకు డన్నదీ ఆయనఅధిష్ఠాన దైవంగాగల అనేకమంత్రాలను అనుష్ఠించు ఆవేకులు సిద్ధులైనారన్నదీ—ఇలాంటి విషయాలు అందరూ పట్టించుకునేవి కావు.

కాని వినాయక చవితి రాగానే వో మృత్తికా శిల్పం, పంచపత్రాలూ, పల్లేరుగాయలూ,తెల్లేడు పూలదండలూ, వెలగకాయలూ, నేరేడుకాయలూ వగైరా సంభారాన్ని సేకరించుకొనడం అందరికీ తెలుసు.

వాటితో పూజా పునస్కారాలు ముగించడంతోపాటు గుంజిళ్ళు తియ్యడం, ఉండ్రాళ్ళు నివేదన చెయ్యడం వగైరాలూ అందరకూ తెలుసు.

అందులో కొందరు స్యాతాజిత్తు కథనూ, కృష్ణ జాంబవంతుల యుద్ధాన్నీ, జాంబవతీ, సత్యాజితీ పరిణయాలనూ కథలుగా వినడమూ వినవచ్చు.

అనాటి చంద్రదర్శనం అపవాదాలకు మూలమన్న నమ్మకమూ అందరూ ఎరిగినదే కావచ్చు.

తన్నివారణార్థం ఆ పూజాక్షతలను తలపై చల్లుకొని, చంద్ర దర్శన దోష పరిహారంచేసుకొని తృప్తిచెందడమూ అలవాటైన ఆచారమే.

* * *

వీటన్నిటినీ ఎందరు వివరంగా ఎరుగుదురూ, ఎందరు వీనిని పరిశీలించారూ, ఎందరు వీనిని అలా నమ్ముతున్నారూ—ఇందులో మత మెన్నిపాళ్ళూ, అనాది సంప్రదాయసిద్ధ సంస్కృతి ప్రభావ మెన్నిపాళ్ళూ—ఇవన్నీ అంతసులువుగా లెక్కకట్ట వీలులేనివి.

ఆవేమైనా జనంలో ఇందుకు చెందినభావాలెన్నో జీర్ణించిపోయి, వారి సంస్కృతిలో భాగమైపోయి, వారి నమ్మకాలలో అంతర్లీనమైపోయి, వారి కిదంతా మతంగాకాక సంప్రదాయసిద్ధ భావనముదాయంగా, అప్రయత్నసిద్ధ విశ్వాసంగా మారిపోయిందనడంలో సందేహం లేదు.

ఈ పండుగలూ, పబ్బాలూ మత ప్రక్రియలుగాకాక, సాంఘికాచారాలుగా పరిణమించిన సంతతి ప్రాచీనమైనవి.

కనుకనే ఇవిలా సంక్రమించుకొని విలసిల్లగలుగుతున్నవేమో.

* * *

వానికి అంతగా అలవడిపోయిన పండుగపబ్బాల్లో నా ఈనాడు మనుషు టెంత ముకుళింటేనా వానిలో కూరుకొనిపోయే పరిస్థితులు మాత్రం దాను దాను దూరమై పోతున్నవి.

ఏ విధంగానైతేనేం కాసేపు అన్నిటినీ మరచి ఆటో ప్రపంచంలోకి వెళ్లి, ఆనందంగా హాయిగా నిశ్చింతంగా విశ్రమించేందుకైనా ఇవి పనికి వచ్చేవి.

కానీ రానురానూ మనుగడలోని తిరుగ్ళే ఎక్కువవుతుండగా, దినదినం సమస్యలే మురిన్ని ఉత్పన్నమవుతుండగా, అడుగడుగునా విఘ్నాలే ఎదురవుతుండగా జనం ఏదో కాస్త ఎనికి ఏదో చేయడం తప్పితే ఇవి నిజంగా వారిలో ఉత్సాహోత్తేజాలను కల్పించలేకపోతున్నవి.

ఆవేరకయినా అయినా వీరికోసాదిచూపలిగితే చాలుననుకుంటా!

విశ్వం.

యమున వరదలకు 41 గ్రామాల ముంపు

—: x :—

12 వేల ఎకరాల పంటకు నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 21 :— నేటి సాయంకాలం యమునానది ప్రమాదసాయి 672 అడుగులఎత్తు నీటిమట్టాన్నిదాటి ప్రవహించడంవల్ల, నదీతీరానగల 41 గ్రామాలు నీట మునిగిపోయినవని, యింతవరకు 12,000 ఎకరాల పంటభూమికి నష్టం వాటిల్లినదని తెలియవచ్చింది.

నీట మునిగిన గ్రామాలనుంచి ప్రజలు, కుటుంబాలతో సహా తరలింపబడుతున్నారు. ఇప్పటి వరకు 500 కుటుంబాలవారు, 1000 పశువులు, జగత్‌పూర్, గోపాల్‌పూర్, వజీరాబాద్ లనుంచి తరలింపబడ్డారు. రేపు ఏడు గ్రామాల ప్రజలు సురక్షితప్రాంతాలకు చేర్చబడతారు.

శుక్రవారంనాటికి నది నీటిమట్టం 675 అడుగులకు చేరుకోగలదని, అప్పుడు మరింత ప్రమాదాన్ని ఎదుర్కొనవలసివస్తుందని అధికారులు అంచనావేసి జాగ్రత్తలు తీసుకొంటున్నారు.

నదీతీరాన, కరకట్టలవద్ద భద్రత చర్యలు చేపట్టబడుతున్నాయి. అనేక ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసులు కూడా భద్రతాచర్యలలో పాల్గొంటున్నారు. వరదబాధితులను వెంటనే ఆదుకొనడానికి నాలుగుచోట్ల సహాయ కేంద్రాలు ఏర్పాటుచేయబడ్డాయి. ఢిల్లీలోని డిప్యూటీ కమిషనర్ గృహంలో ఒక కంట్రోలు రూము ఏర్పాటు అయింది.

గోపాల్‌పూర్‌లో నీరు నిండుకొనడంవల్ల 100 ఇండ్లు కూలిపోయాయి. ఇబ్రహీంపూర్, బురారీ, తిగిపూర్, రవ్‌జానేపూర్, ముకుంద్‌పూర్, జాలోరా, మహమ్మద్‌పూర్‌లలో కూడా నీరు బాగా చేరుకున్నది. 1955 పిమ్మట ఇంతటి ఉధృతంగా వరదలు ముంచెత్తడం ఇదే మొదటిసారి.

బొకారో ఫ్యాక్టరీ స్థాపనావకాశాల పరిశీలన

త్వరలోనే అమెరికన ప్రతినిధివర్గం రాక

న్యూయార్క్, ఆగస్టు 21 :— బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణావకాశాలను స్వయంగా పరిశీలించడానికి అమెరికన్ సభ్యుల ప్రతినిధివర్గం ఇండియాకు రాగలదని, అమెరికా సహాయ కార్యక్రమాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న అట్టోపాస్‌మన్ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించగలదని, వాల్‌స్ట్రీటు జర్నల్ నేడు ప్రకటించారు.

ఈ ప్రతినిధివర్గ నాయకుడు అట్టో బొకారోకు అమెరికా సహాయం చేయరాదని గట్టిగా పట్టుపట్టుతున్న వ్యక్తి కనుక ఈ ప్రతినిధివర్గం నివేదిక సహాయాన్ని నిరోధించే ధోరణితోనే ఉంటుందని పై పత్రిక తెలియజేసింది.

ఇండియాకు రష్యా ఆయుధ సహాయం ప్రమాదకరమట

పాకిస్తాన్ పత్రికల గగ్గోలు

కరాచీ, ఆగస్టు 21 :— భారతదేశానికి ఆయుధాలను సప్లయి చేయడానికి ఉద్యమించినందువల్ల సోవియట్ యూనియన్ తన శాంతియుత సహజీవన విధానాన్ని సమగ్ర నిరాయుధీకరణ విధానాన్ని త్యజించినట్లేనని పాకిస్తాన్ పత్రికలు గొంతెత్తి ప్రచారం చేయడానికి ప్రారంభించాయి. ఇండియాకు ఆయుధ సహాయం అందచేస్తున్నందుకు ఇంతవరకు అమెరికాను విమర్శిస్తున్న పాకిస్తాన్ పత్రికలు ఇప్పుడు తమ దృష్టిని సోవియట్ యూనియన్‌పై ప్రధానంగా కేంద్రీకరిస్తున్నాయి.

ఇండియాకు ఆయుధ సహాయం చేయడం ద్వారా సోవియట్ యూనియన్ ఇండియాకు ఇరుగు పొరుగునగల చిన్న దేశాల భద్రతకు [illegible] ఆరోపించింది.

"ఇండియాకు ఆయుధ సహాయం చేయడంలో పశ్చిమ దేశాలతో రష్యా పోటీ" అనే శీర్షికతో మిగిలిన పత్రికలు అట్టహాసం చేస్తున్నవి. ఇండియాకు ఆయుధ సహాయం చేయడంలో పశ్చిమ దేశాలు, సోవియట్ యూనియన్‌తో బయటకు ప్రకటించకుండానే ఒక సమష్టి అవగాహనకు వచ్చాయని ఒకప్పుడు అసంభవమని భావించబడిన ఈ చర్య యిప్పుడు సంభవమైనదని, పాకిస్తాన్ పత్రికలు వాపోతున్నాయి.

చెప్పేది ఒకటి, చేసేది మరొకటి

చైనీస్ పద్ధతిపై కృశ్చేవ్ విమర్శ

బెల్‌గ్రేడ్, ఆగస్టు 21:— సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ ఇక్కడి యుగోస్లావ్ ఫ్యాక్టరీ ఉద్యోగులతో మాట్లాడుతూ చైనీస్ తమసాధనసంపత్తిపైనే ఆధారపడగలమని అంటూనే ఋణసహాయంకోసం తమకు వ్రాస్తారని విమర్శించారు.

"చైనీస్ ఒకమాట చెబుతారు, మరొకటి చేస్తారు, సోషలిజం నిర్మాణానికి ఏదేశమైనా తన సాధన సంపత్తిపైనే ఆధారపడాలన్నమాట కొంతవరకు నిజం, కొంతవరకు నిజంకాదుకూడా. అయితే ఏదేశంతోను సంబంధం లేకుండా మీ సరిహద్దులలో మీరే వుండగోరినట్లయితే మీ ఆర్థిక పటిష్టతను కోల్పోవక తప్పదు" అని కూడా శ్రీ కృశ్చేవ్ అన్నారు.

రష్యా కేపిటలిస్టు దేశాలనుంచి వస్తు సామగ్రిని ఖరీదుచేసి సోషలిస్టు దేశాలకు విక్రయిస్తూ సహాయపడుతున్నదని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

అలాగాక సమతాసూత్రాన్నే అనువర్తింపచేయాలంటే "మీ అంతట మీరే కొనుక్కోండి అని చెప్పవలసి వుంటాము" అని కూడా ఆయన అన్నారు.

చైనీస్ "మా సంపదలు — మా ఋణాలు అంటూంటారు" అని కూడా సోవియట్ ప్రధాని విమర్శించారు.

చైనా ప్రకటనకు రష్యా తిరస్కృతి

యాటంబాంబు నమూనా ఒడంబడికపై

మాస్కో, ఆగస్టు 21:— చైనాకు నమూనా యాటంబాంబు నివ్వడానికి, దాని నిర్మాణ విధానాన్ని తెలుపడానికి అంగీకరిస్తూ చేసుకొన్న ఒడంబడికను సోవియట్ యూనియన్ చించివేసిందని ఆరోపిస్తూ చైనీస్ అధికారులు క్రిందటివారం చేసిన ప్రకటన ప్రతులను స్వీకరించడానికి పెకింగ్‌లోని సోవియట్ రాయబారి కార్యాలయం తిరస్కరించింది.

15000 మాటలుగల ఒక ప్రకటనను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రికలో వెలువడిన 'నిందాత్మకమూ, ప్రమాద కరమూ' అయిన పత్రాలు వాటిని పంపిన చైనీస్ ప్రభుత్వానికే తిరిగి పంపివేయబడినవని సోవియట్ ప్రభుత్వం అన్నది.

కృపలానీ, మీనన్ వాదోపవాదాలు

[1 వ పేజీ తరువాయి]

ఢిల్లీలో సైనిక ప్రధాన కేంద్ర కార్యాలయం ఉన్నందున, ఆ దృష్ట్యా చర్యలు నిర్వహించారని చెప్పడం సముచితంగా ఉంటుందన్నారు.

ప్రభుత్వ విదేశీ, దేశీయ విధానాలను శ్రీ మీనన్ గట్టిగా సమర్థించడంతో, కాంగ్రెసు సభ్యులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు. ఆచార్య కృపలానీ, మరి కొంతమంది ప్రతిపక్ష సభ్యులు, శ్రీ మీనన్ ప్రసంగిస్తూ ఉండగా తరుచు ప్రశ్నలు వేస్తూ అడ్డు తగిలారు.

తటస్థ విధానాన్ని సమర్థిస్తూనూ, రక్షణ ఖర్చును తగ్గించాలని సూచిస్తూనూ లోగడ శ్రీ కృపలానీ చేసిన కొన్ని ప్రకటనలను గురించి శ్రీ మీనన్ ప్రస్తావించగానే, ఆచార్య కృపలానీ ఆవేశపూరితంగా అందుకు నిరసన తెలియజేశారు. తాను చేసినట్టు చెప్పబడే ఆ ప్రకటనలు, 'మీరు హిందీ — చీనీ భాయ్ భాయ్' నినాదాలు చేసిన రోజులలో చేయబడినట్టివని శ్రీ కృపలానీ అన్నారు.

శ్రీ మీనన్ వెంటనే "భాయ్ — భాయ్‌గా ఉంటున్నందున, రక్షణ వ్యయాన్ని పెంచుకోవలసిన అగత్యం లేదని అన్నది మీరే. భాయ్—భాయ్ అని గంతులు వేయమని చెప్పింది ప్రభుత్వంకాదు" అనిఘాటుగాసమాధానమిచ్చారు.

నేఫా పరాజయాలకు శ్రీ మీనన్ క్షమాపణ చెప్పాలని ఆచార్య కృపలానీ కోరగా కాంగ్రెస్ సభ్యులకు, వామ కమ్యూనిస్టు ప్రతిపక్షాల సభ్యులకుమధ్య ఆగ్రహావేశపూరితమైన తీవ్ర వాగ్వివాదం జరిగింది.

తాను అనుసరించిన విధానాలకు క్షమాపణ చెప్పనక్కరలేదని తన స్వీయపార్టీ చేతనే నిందించబడి నేరస్థుడుగా పరిగణించబడిన మంత్రి (కాంగ్రెసుసభ్యులు: లేదు, లేదు) చెప్పవచ్చునా అని శ్రీ ఆంథోనీ ప్రశ్నించారు.

"నేరస్థుడుగా" అన్నమాట ఉపసంహరించుకోవలసిందని డిప్యూటీస్పీకర్ శ్రీ ఆంథోనీని కోరారు.

మరొకఘట్టంలో ఆచార్యకృపలానీ శ్రీ మీననేను 'ద్రోహి' అని నిందించగా ఆమాటకు శ్రీ మహావీర్‌త్యాగి (కాంగ్రెస్) ఆక్షేపణచెప్పి ఆమాటను ఆయన ఉపసంహరించుకోవాలన్నారు.

శ్రీ మీనన్ ప్రసంగిస్తూవుండగా పదేపదే ఆచార్య కృపలానీ అడ్డుపడడంచూసి ఈపద్ధతి న్యాయంకాదనీ, అందుకుపూనుకున్నవారికి గౌరవప్రదంకూడా కాదనీ ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు. శ్రీ మీనన్ చెప్పినదానితో ప్రతిపక్ష సభ్యులు ఏకీభవించకపోవచ్చునని, అయితే శ్రీ కృపలానీ తన ప్రసంగాలలో అన్నమాటలనే శ్రీ మీనన్ ఉదహరిస్తున్నారని తనకుతెలిసినంతవరకు చెప్పగలనని, తన స్వీయప్రసంగాలకే ఆచార్య చిరాకుపడితే అది మరెవరితప్పు కాజాలదని ప్రధాని అన్నారు.

భారత వైదేశికనీతికి శ్రీ మీనన్ సమర్థన

ఇండియా విదేశాంగ విధానాన్ని శ్రీ కృష్ణమీనన్ సమర్థిస్తూ తాటస్థ్యవిధానం ఇండియా విదేశాంగ విధానంకాదనీ, అది విదేశాంగ విధానంలో భాగమనీ అన్నారు.

"ప్రపంచ రాజ్యాలమధ్య [illegible] పెంపొందడమే మనవిదేశాంగవిధానం అని ఆయన అన్నప్పుడు కాంగ్రెసుసభ్యులు హర్షధ్వానాలు చేశారు.

"ప్రపంచంలో నేడు పిలువని పేరంటంగా ఒక రాజ్యంవ్యవహారాలలో మరొకరాజ్యం పెట్టుకొంటూవుండడం ఫలితంగాను, భారతదేశ చారిత్రక పరిస్థితులదృష్ట్యాను తాటస్థ్యవిధానం అవలంబించబడిందని శ్రీ మీనన్ అన్నారు.

"మనసర్వసత్తాక ప్రతిపత్తిని వదలుకొనజాలము. రాయబారాలు ద్వారానే వివాద పరిష్కారానికి యత్నిస్తాం. అయితే లొంగుబాటు దానికి ఎంతమాత్రం ప్రాతిపదిక కాబోదు. ఇది ఇండియా విదేశాంగవిధానంలో ప్రధానాంశం" అని ఆయన అన్నారు

లోకసభలో నైష్పత్తిక ప్రాతినిధ్యానికి ప్రతిపక్షం చేసిన సూచనను పేర్కొని ఈవిధానం ఇతరదేశాలలో ప్రయత్నించ బడిందనీ, అయితే అది ప్రభుత్వాలను దుర్బలంచేసినందున వదలివేయబడిందనీ అన్నారు.

శ్రీ అన్సార్‌హర్వాని (కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్) మాట్లాడుతూ ఇండియా యిప్పుడనుసరిస్తున్నంత పటిష్టమైన విదేశాంగవిధానం ఏదేశం చరిత్రలోను కానరాదని కాంగ్రెస్‌సభ్యుల హర్షధ్వానాలమధ్య పేర్కొన్నారు. దేశానికి కాంగ్రెస్, శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ నాయకత్వం వహించినంతకాలం శాంతి, సౌభాగ్యాల పథంలోనే అది పురోగమించగలదని, మహోదాత్తచరితుడైన నాయకుడు లభించడం అదృష్టమేననీ శ్రీ హర్వాని అన్నారు.

ఆచార్య కృపలానీ నాయకత్వంతో ప్రభుత్వం ఏర్పాటును గురించి తలచుకొంటేనే భయం కలుగుతున్నదని శ్రీ ఆచార్యే మంత్రివర్గాన్ని ఏర్పాటుచెయ్యవలసివస్తే దేశం ఒక పిచ్చిఆసుపత్రి క్రింద తయారై మంత్రివర్గం ఉన్మాదమందిరంగా రూపొందగలదనీ అన్నారు.

శ్రీమతి రేణుచక్రవర్తి (కమ్యూనిస్ట్—పశ్చిమబెంగాల్) శ్రీ పాటిల్, మురార్జీదేశాయ్ పైన ఆమె పార్టీచేసిన విమర్శలను పునరుద్ఘాటిస్తూ శ్రీ పాటిల్ తన వాక్చాతుర్యకౌశలంతోనే సభలో జయభేరి మ్రోగింపచూశా రన్నారు. తన పార్టీ ప్రతినిధులు చేసిన ప్రకటలలో నిజాన్ని—ముఖ్యంగా ఆహారధాన్యాల ఉత్పత్తి, కొరవలు ధరలపెరుగుదలను గురించి ప్రభుత్వం యోచించాలనీ ఆమె అన్నారు.

ఆర్థికమంత్రి సంపదల కేంద్రీకరణను, బంగారం దొంగరవాణాను అరికట్టి ప్రజలకు మేలుకలిగించలేకపోయారని ఆమె అన్నారు.

శ్రీ ఎం. ఎస్. అనే (ఇండిపెండెంట్—మహారాష్ట్ర) ప్రసంగిస్తూ పార్లమెంటులో గత 15 ఏళ్లుగా అవిశ్వాసతీర్మానాన్ని ఎదుర్కొనని కాంగ్రెస్‌పార్టీ యిప్పుడు అటువంటిది జరగడానికిగల కారణాలను పరిశీలించా లన్నారు. ప్రతిపక్షాల సహకారాన్ని పొందవలసిందని ఆయన ప్రధానికి విజ్ఞాపనచేశారు.

శ్రీ రఘునాథ్‌సింగ్ (కాంగ్రెస్—ఉత్తరప్రదేశ్) మాట్లాడుతూ 27కోట్లమంది రోజుకు సగటున మూడణాల సంపాదనతోనే జీవిస్తున్నారన్న డాక్టర్ లోహియా ప్రకటన తనకు అర్థం కాలేదనీ, గతకొలదిసంవత్సరాలుగా ఆదాయపు పన్ను చెల్లించేవారిసంఖ్య హెచ్చిందని ఆయన అన్నారు. సంయుక్త వైమానిక విన్యాసాలను సమర్థిస్తూ ఆధునిక యుద్ధవిధానాలను దేశం తెలుసుకొనకపోతే లోగడ పెక్కుసైన్యాలు ఎదుర్కొన్నస్థితి తప్పకపోవచ్చు నన్నారు.

రక్షణ, విశిష్టపరిపాలన సాంఘిక, ఆర్థిక విధానాలదృష్ట్యా పరిశీలిస్తే ప్రభుత్వం విఫలమైనదనే చెప్పాలని పి. ఎస్. పి. వర్గం ఉపనాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ అన్నారు.

విద్యుచ్ఛక్తి 'గ్రిడ్'ల ఏర్పాటు సమస్య

లోకసభలో ఇరిగేషన్ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— విద్యుచ్ఛక్తి 'గ్రిడ్'లను ప్రాంతీయంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ విధానం త్వరలోనే ఖరారు చేయబడగలదని, ఇందుకు వివిధ రాష్ట్రాల అభిప్రాయాలు అందవలసి వున్నాయనీ కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు లోకసభలో శ్రీ ఆర్. బి. దూబే మరికొందరు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ తెలియజేశారు.

ఇంతవరకూ యు. పి., పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, ఒరిస్సా రాష్ట్రాలు వాటి అభిప్రాయాలు పంపాయి. అందులో కొన్ని రాష్ట్రాలు ప్రాంతీయ 'గ్రిడ్'ల ఏర్పాటుకు వ్యతిరేకించాయని ఆయన చెప్పారు. ఈ పథకానికి వ్యతిరేకత పరిపాలనా పద్ధతికి సంబంధించినదని డాక్టరు రావు చెప్పారు.

నిపుణుల సంఘం ప్రాంతీయ ఏజెన్సీ సమగ్ర విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వినియోగాలకు బాధ్యత వహించాలని సిఫారసు చేసిందని డాక్టర్ రావు అన్నారు.

ఇండియా, రష్యాల మైత్రికి పెకింగ్ కడుపుమంట

—: x :—

అభూతకల్పనలతో నీచస్థాయిలో ఆరోపణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— భారతదేశానికి, సోవియట్ యూనియన్‌కుగల ప్రేమానుబంధాలను ముఖ్యంగా ఇండియాకు సోవియట్ చేస్తున్న సైనికసహాయాన్ని తీవ్రంగా విమర్శిస్తూ దాచకుండా చైనా విరుచుకుపడుతున్నది.

భారతదేశంలో వర్గ పోరాటాన్ని అణచివేసే నిమిత్తం భారత ప్రభుత్వానికి ఆయుధాలను రష్యా సరఫరా చేస్తున్నదని సిద్ధాంతభేదాలరీత్యా కూడా చైనా తీవ్రంగా విమర్శించింది.

ఇక ఈ లక్ష్యసాధనకై రష్యా అమెరికాతో సైతం చేతులు కలిపిందని చైనీస్ పత్రిక 'పీపుల్స్ డెయిలీ' ఆరోపించింది

గత చరిత్ర నేర్పిన పాఠాలను విస్మరించి ప్రవర్తించేవారు పాడైపోక తప్పదని కూడా చైనా సోవియట్ యూనియన్ పేరెత్తకుండా హెచ్చరించింది.

'పీపుల్స్ డెయిలీ' సంపాదకీయాన్ని పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

భారత అభివృద్ధి విరోధకుల చైనా వ్యతిరేక ధోరణిని సమర్థిస్తూ 'ప్రావ్దా' యిటీవల వ్రాస్తున్నదనికూడా చైనా ఆరోపించింది.

గత నవంబరు 22 నుంచి భారత సేనలు, విమానాలు చైనీస్ సేనలపై దురాక్రమణకు పాల్పడుతూనే వున్నవనికూడా చైనా దుష్ప్రచారం చేసింది.

సరిహద్దుపై టి. టి. కె.

(1 వ పేజీ తరువాయి)

ఎప్పుడూ వుంది. అందుకు మనం సిద్ధంగా వుండాలి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

చైనా పాకిస్తాన్ ఒడంబడికలో రహస్య క్లాజు లున్నట్టు కాశ్మీర్ ప్రధాని చేసిన ప్రకటన గుర్తుకు తేగా ఆయన ఆ విధంగాభావించడానికి తగిన కారణాలుండవచ్చునని, ఆ తర్వాత పాకిస్తాన్ విదేశాంగమంత్రి పాకిస్తాన్ భద్రతకు ఆసియాలోని పెద్దరాజ్యం (చైనా)భద్రతకు సంబంధం కలదని అనడం కూడా జరిగిందనీ శ్రీ నెహ్రూ అన్నార.

ఇండియా గ్రామంపై పాకిస్తాన్ రైఫుల్స్ కాల్పులు

విదేశవ్యవహారాలశాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— తూర్పు పాకిస్తాన్ అస్సాం సరిహద్దులోని ఇండియా గ్రామమైన దుమాబారి గ్రామంపై తూర్పు పాకిస్తాన్ రైఫుల్స్ కాల్పులు జరిపినట్టు ఇండియా ప్రభుత్వానికి వార్తలు అందినవని నిన్న ఇక్కడ విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి చెప్పారు. ఈ సందర్భంగాతగు చర్య తీసుకోబడుతున్న దన్నారు.

గోదావరి నీటిమట్టం

రాజమండ్రి, ఆగస్టు 22:— గోదావరి నీటిమట్టం నేటి సాయంత్రం ధవళేశ్వరంఆనకట్టపైన 10 అడుగులు, రైల్వేబ్రిడ్జి క్రింద 55.6 అడుగులు వున్నది. దుమ్ముగూడెం, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతున్నట్లు కూనవరం వద్ద నిలిచివున్నట్లు తెలుస్తున్నది.

ఢాకా, ఆగస్టు 22:— తూర్పు పాకిస్తాన్‌లోని దృఢకాయులందరికీ సైనిక శిక్షణ ఇవ్వడానికి కావలసిన అన్ని ఏర్పాట్లనూ పాకిస్తాన్ ప్రభుత్వం పూర్తి చేసినదని నిన్న ఇక్కడ ప్రకటించబడింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 22:—

నిన్నటి క్లోజింగ్	33.51
నేటి ఓపెనింగ్	33.51

నేఫా అపజయాల విచారణపై పార్లమెంటులో ప్రకటన

—: x :—

ప్రస్తుత సమావేశంలోనే జరగగలదని, నివేదికను మాత్రం ప్రచురించేది లేదని

రక్షణ మంత్రి శ్రీ చవన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22 :— నేఫా అపజయాలవిచారణపై ప్రస్తుతపార్లమెంటు సమావేశంలోనే తాను ఒక ప్రకటన చేస్తానని నేడు రాజ్యసభలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ చెప్పారు.

అయితే, విచారణ నివేదికను ప్రచురించేది లేదని శ్రీ చవన్ స్పష్టీకరించారు. దానిని ప్రకటించడం జాతీయ భద్రతకు పూర్తిగా విరుద్ధమని అన్నారు.

ఆ నివేదికలోని ఏ భాగం కూడా ప్రచురించబడజాలదని చెప్పారు, సాధ్యమైన సమాచారాన్ని తన ప్రకటనలో ఇవ్వడానికి అంగీకరించారు.

విచారణ జరిపిన వ్యక్తులు, పూర్వపు రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ అభిప్రాయాలను తెలుసుకోవలసిన అవసరం ఉన్నట్టు భావించలేదని, పూర్వపు రక్షణమంత్రిని పరీక్షించాలని భావించబడలేదని శ్రీ వాజ్‌పాయీ ప్రభుతులు అడిగిన ప్రశ్నలపరంపరకు సమాధానంగా శ్రీ చవన్ చెప్పారు.

అపజయాలకు పూర్వపు రక్షణమంత్రే కారణమంటూ ఆయన ఉత్తర్వులను మాత్రమే వారు అమలుపర్చినట్టు విచారణ సంఘానికి నేఫా ఇన్—ఛార్జి కార్ప్స్ కమాండర్ తెలియజేశారా అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా, "ఇవి వూహించి వేసే ప్రశ్నలు" అని శ్రీ చవన్ అన్నారు.

పూర్వపు రక్షణమంత్రి ఉత్తర్వుల ప్రస్తావనను లెఫ్టినెంట్ జనరల్ కౌల్ తెచ్చినట్టు తెలియవచ్చినదని, ఆ సందర్భంగా పూర్వపు రక్షణమంత్రినుంచి విచారణ కోరడానికి విచారణ కమిటీ ఎందుకు పూనుకోలేదని శ్రీ మణి ప్రశ్నించారు. రక్షణమంత్రి సమాధానంఇవ్వలేదు.

విచారణ సంఘం, ఈ అపజయాల బాధ్యతను ఎవరిపైనైనా పెట్టిందా అని ప్రశ్నించగా, దురదృష్టవశాత్తు విచారణ స్వభావాన్ని అపార్థం చేసుకోవడం జరుగుతున్నదని, ప్రధాన మంత్రి వివరించినట్టు ఈ విచారణ, ముందు జాగ్రత్తలకి తోడ్పడేందుకు మాత్రమే ఉద్దేశించబడినదని శ్రీ చవన్ వివరించారు.

విచారణ నివేదికలో అన్నివిషయాలు కూలంకషంగా పరిశీలించబడినవని, దానిని దేశశ్రేయస్సు దృష్ట్యా సభకు సమర్పించేది లేదని శ్రీ చవన్ అన్నారు.

శ్రీ కౌల్‌కు ప్రధానమైన కొత్త ఉద్యోగం ఇవ్వబడిందా అని ప్రశ్నించగా, అతనికి లభించిన ఉద్యోగం ప్రయివేట్‌దని రక్షణమంత్రి అన్నారు.

సైనిక వ్యూహాలకుసంబంధించిన అంశాలను మినహాయించి, మిగతా నివేదికనైనా ప్రచురించే విషయంలో ప్రభుత్వం పునరాలోచించి, నిర్ణయానికి రాగలదా అని శ్రీ రత్నస్వామి అడిగారు. [illegible] తకు భిన్నంగా ఉండే అంశాలను మినహాయించి, రక్షణమంత్రి ఒక ప్రకటన చేస్తారు.

నెహ్రూ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

విభిన్నధోరణులు గల ప్రతిపక్షాలు భిన్న భిన్న రీతులుగా ప్రసంగించడం వింతగా ఉన్నదని ఆయన అన్నారు. చర్చ యిన్ని రోజులు జరిగినప్పటికీ భారతదేశ భవిష్యత్ స్వరూపం ఎలా ఉండాలో చర్చలలో కానరాలేదని, దుష్టమైన దృక్పథం కల ఏ దేశమైనా తప్పక పతనమవుతుందని, అసలు దృక్పథమంటూలేని దేశం సైతం క్రమక్రమంగా తేజోవిహీనమై చివరకు నాశనమవుతుందని ఆయన హెచ్చరించారు.

అవినీతి అన్నది ఎప్పట వున్నప్పటికీ, దానిని ఆమూలాగ్రంగా పరిశీలించి పూర్తిగా తుడిచిపెట్టవలసిఉంటుందని ఈ విషయంలో భేదాభిప్రాయాలకు తావు లేదనీ, అయితే, ఒక్కొక్కప్పుడు కొందరుగోరంతలుగా ఉన్న అవినీతిచర్యలను కొండంతలుగా వర్ణించడం పరిపాటి అయినదని, ఇలా వానిని వర్ణించడంవల్ల అసలుఅవినీతిని నిర్మూలించాలనే సమస్య మరుగునపడిపోయి, వాతావరణం చెడిపోతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వాన్ని తొలగించి తత్ స్థానాన్ని పొందడం కోసం ఈ విశ్వాస రాహిత్య తీర్మానం ఉద్దేశింపబడినప్పటికీ ప్రస్తుతపరిస్థితులలో అట్టి అవకాశం లేదని, అలా ఆశించడానికికూడా వీలులేదని, అనేకవిధాలుగా ఈ చర్చ ప్రయోజనకరంగా, ఆసక్తిదాయకంగా ఉన్నప్పటికీ కొంతవరకు అవాస్తవికంగా ఉన్నదని, విశ్వాస రాహిత్య తీర్మానాన్ని, దీనిపై చర్చను, తానువ్యక్తిగతంగా ఆహ్వానించానని, అప్పుడప్పుడు మన పనులను మనం పునర్విమర్శించుకొనడానికి, సమీక్షించుకొనడానికి ఇట్టిది అవసరమని తాను అభిప్రాయపడ్డానని ఆయన అన్నారు.

ఇంతకీ ప్రతిపక్ష నాయకులను పట్టుకొని పీడిస్తున్న కష్టమేదో తెలుసుకొనడానికి తాను వారి ఉపన్యాసాలను శ్రద్ధగా విన్నానని, వారిభావాలను అర్థంచేసుకోవడానికి ప్రయత్నించానని, ప్రభుత్వమంటేనేకాక, ప్రభుత్వ నాయకునికూడా వారు వ్యక్తిగతంగా కంటగించుకొన్నట్లు కనుపిస్తున్నదని, ప్రతిపక్ష సభ్యులందరూ తననుగురించి ఇదేవిధంగా భావిస్తున్నట్లు తాను చెప్పడంలేదని ఆయన అన్నారు. తమవూహాలకు అను [illegible] వాత ప్రతిపక్ష సభ్యులు ఏమి చెస్తారు ? నిర్మాణాత్మకంగా విమర్శించక కేవలం దుయ్యబట్టుకొంటున్నంతమాత్రాన ప్రయోజన మేమిటి ? అని ప్రశ్నిస్తూ, ఈ విధమైన దుష్టభూయిష్ట దృక్పథం గలిగి ఉండడంవల్ల ప్రతిపక్షాలు జవసత్వాలను కోల్పోతున్నవని ప్రధాని హెచ్చరించారు.

ప్రతిపక్షసభ్యులు మహాఆగ్రహావేశాలను ప్రదర్శిస్తూ, తమ అక్కసునంతా తీవ్రమైన పదజాలంతో వెడలగ్రక్కడానికి ప్రయత్నిస్తున్నారని. అయితే, దీనివల్ల కలిగే ప్రయోజనం ఏమిటని ఆచార్య కృపలానీతో సహా ప్రతిపక్ష సభ్యులు తాము ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానానికికానీ, లేదా, తమకు తాము కాని, న్యాయంకలుగజేసుకోలేకపోయినందుకుతావెంతోవిచారిస్తున్నానని, ప్రతిపక్ష సభ్యులు కావించిన ఆరోపణలు తన కెంతో భంగం కలిగించాయనీ, అయితే, యీ ఆరోపణలన్ని టిలో పసలేదని తా ననడంలేదనీ ఆయన పేర్కొన్నారు.

నేడు పార్లమెంటులో జరిగిన చర్చలో మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ 70 నిమిషాల సేపు కావించిన ఉపన్యాసం చెప్పుకోతగినది. భారతదేశం అనుసరిస్తున్న తటస్థ విదేశాంగ విధానానికి, ఎవరికీ క్షమాపణ చెప్పుకొన అవసరం లేదని, అనేక ప్రపంచ సంఘటనలవల్ల, భారతదేశ తటస్థ విధానం సవ్యమైనదని రుజువైనదని, తటస్థవిధానం అనుసరించడంవల్ల భారతదేశానికి అనేక దేశాలు మిత్రదేశాలు కాగలిగినవని స్పష్టీకరించారు.

ఆచార్య కృపలానీ, తన ప్రసంగాన్ని ముగిస్తూ "ఈ ప్రభుత్వం దేశాన్ని అనేకవిధాలమోసగించిన" దని ఆరోపించారు. పట్టలేని క్రోధావేశంతో కంపితస్వరంతో "దీనికంటె బ్రిటిష్ ప్రభుత్వమే మంచి"దని ప్రజలు అంటూవుంటే, వినడానికి నాకెంతో సిగ్గుగా వుంది. దేశానికి ఇంతకంటె అవమానం ఇంకేమున్నది? ఇలాంటి మాటలు నాచెవిని పడుతున్నప్పుడు నాకు ఇక బతికి లాభమేమిటనిపిస్తున్నది" అన్నారు ఆచార్య కృపలానీ.

ప్రధాని నెహ్రూ చర్చలో జోక్యం కలిగించుకొంటూ, మనదేశ రక్షణకు, తదితర కార్యనిర్వహణకు మనం పారిశ్రామికంగా పటిష్టమైన ప్రాతిపదికను నిర్మించుకోవాలని, అచ్చటచ్చట కొన్ని పొరపాట్లు వున్నప్పటికీ దేశంలో ఘనీభవించిన మాంద్యం తొలగిపోతున్నదని, విద్యుత్ప్రవాహంవంటి నవచైతన్యం దేశంలో పొంగుకు వస్తున్నదని, దేశస్వరూపం మారిపోతున్నదని పేర్కొన్నారు.

దేశం మున్ముందు మరింత శీఘ్రగతిని మార్పు చెందగలదని, త్వర త్వరగా దేశం పురోగమించగలదని, ఇది ప్రజాస్వామికపద్ధతులలోనే జరుగుతున్నదని, ప్రజాస్వామిక స్వరూపం పటిష్ఠంగా వున్నదనడానికి ఈ విశ్వాసరాహిత్య తీర్మానమే సాక్ష్యమని ఆయన వక్కాణించారు.

భారతదేశ విదేశాంగవిధానంపై ప్రతిపక్ష నాయకులు కావించిన విమర్శకు సమాధానం చెబుతూ, పాకిస్తాన్‌తోనైనా, చైనాతోనయినా శాంతియుతంగా వివాదాలను పరిష్కరించుకొనడానికి భారతదేశం ఎప్పుడూ సిద్ధంగానే వున్నదని, అయితే, ఈ పరిష్కారం "మన ఆలోచనలకు" తగినట్లుగా, హుందాగా, గౌరవప్రదంగా వుండాలని, ఆయన స్పష్టీకరించారు. చైనాతో ఇండియా తన దౌత్య సంబంధాలను తెగతెంపులచేసుకోవాలని ఆచార్య కృపలానీ కావించిన సూచనను త్రోసిపుచ్చుతూ ఇలా చేయడంవల్ల ధైర్యాన్ని ద్యోతకం చేసే భంగిమ వ్యక్తంకాగలదేమోకాని, అది ఏవిధంగాను ప్రయోజనకరం కాదని ప్రధాని వివరించారు.

అరిష్టదాయకమైన అవినీతిని అణచివేయడానికి ప్రతిపక్ష సభ్యులందరు సహకరించాలని, అవినీతికి సంబంధించిన కేసులు విచారణలో వున్నవని, అయితే వీటివిషయంలో చేయవలసిన పని చాలవున్నదని ఆయన పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూ తన ఉపన్యాసాన్ని ముగిస్తూ, మనం బృహత్తర కార్యాన్ని నిర్వహించవలసి వున్నదని, చైనా ప్రమాదాన్ని నిలువరించడం మన ప్రధాన కర్తవ్యమని, ఇది మిక్కిలి కష్టమైన కార్యమే అయినప్పటికీ, మనం మనకాళ్లపై నిలబడి మన దేశాన్ని రక్షించుకోవాలని, దీనికి కావలసిన శక్తి కేవలం ఆయుధాలవల్ల, సైనికులవల్ల చేకూరదనే సంగతి సభ్యులకు తెలుసునని, ప్రబల చిత్తస్థైర్యం, గుండెనిబ్బరం, ధైర్యసాహసాలు ప్రధానమని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంటులోని ఫ్రాంక్ ఆంథోనీ నాయకత్వనగల ఇండిపెండెంటు సభ్యులు, విశ్వాసరాహిత్య తీర్మానంపై వోటింగ్‌లో తటస్థంగా వుండిపోయారు.

థాగ్లా పర్వతశ్రేణి వద్దనుంచి చైనీస్ సైనికులను తరిమివేయాలనే నిర్ణయం రాజకీయమైనట్టి దని, ఈశాన్య సరిహద్దులవద్ద మన సైనికాధికారులతో సంప్రతించకుండా ప్రభుత్వం ఈవిధంగా నిర్ణయించినట్లు ఆచార్య కృపలానీ కావించిన ఆరోపణ సర్వాబద్ధమని ప్రధానినెహ్రూ స్పష్టంగా ఖండించారు. సమయాన్నిబట్టి, మారుతున్న పరిస్థితులనుబట్టి ప్రభుత్వం అనేక నిర్ణయాలు కావించినదని, అయితే ప్రభుత్వం దీనికి సంబంధించిన మన సైనికాధికారులతో సీనియర్ ఉద్యోగులతో సంప్రదించనిదే ఎట్టి నిర్ణయం తీసుకోలేదని, ఏదో ద్రోహం జరిగినట్లు ఆచార్య కృపలానీ కావించిన ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదని ఆయన తేటపరిచారు.

కాశ్మీర్‌తో సహా పాకిస్తాన్‌తో గల ప్రధాన సమస్యలను పరిష్కరించుకొనడానికిప్రయత్నించడమే మన అభిమతమని, ప్రభుత్వ విధానమని ఆయన తెలియచేశారు.

చతుర్విధ దండయాత్ర

ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు సాగించిన దండయాత్ర నాలుగు మార్గాలుగా జరిగినదని, ఆంతరంగిక విధానాలు, విదేశాంగ విధానం, దేశ రక్షణ, అవినీతి ఈ నాల్గింటిపై తీవ్రమైన విమర్శ చెలరేగినదనీ, ఒకప్రభుత్వం ఉండవచ్చును లేదా తొలగిపోవచ్చునని, దానికోసం సంబంధం లేకుండా ముఖ్యమైన అన్నివిషయాలను నిర్మొహమాటంగా చర్చించుకోవాలని, ప్రభుత్వవిధానాలను గురించి ఉన్నతస్థాయిలో చర్చ జరుగగలదని తాభావించగా, కేవలం దానిని విస్మరించి వ్యక్తిగత ద్వేషాలనుపురస్కరించుకొని దోషారోపణలు కొనసాగించడం చర్చ అధమస్థాయిని దిగజారిపోవడం తనకు ఆశాభంగం కలిగించినదని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంటు చరిత్రలో యిది చరిత్రాత్మకమైన సమయమని, సమయానికి తగినట్లు పార్లమెంటు సభ్యులు ఉన్నతస్థాయిలో విషయాలను చర్చించగలరని తా నాశించానని, దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వం నిర్వహించవలసివచ్చిన కొన్ని కార్యాలను గురించైనా ప్రతిపక్షసభ్యులు ప్రస్తావిస్తారని తా ననుకొన్నానని, కాని, ప్రతిపక్ష సభ్యులు శివమెత్తినట్లు వ్యక్తులపై విరుచుకు పడ్డారని ప్రధాని అన్నారు.

కొత్తగా పార్లమెంటు సభ్యులుగా ప్రవేశించిన "ముగ్గురు సభ్యులు" (ఆచార్య కృపలానీ, శ్రీ మసానీ, డాక్టర్ లోహియా) ఆమధ్య ఉపఎన్నికలలో తాము సాధించిన విజయాలకు ఇప్పటికింకా ఉప్పొంగిపోతూ పట్టరాని ఆవేశంతో ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రతిఘటించగలమని, ప్రభుత్వాన్ని అన్ని పట్టులయందు చిందరవందర చేయగలమని అనుకొంటున్నారని, ఇక డాక్టర్ లోహియా తమ ప్రసంగంలో మాటిమాటికి తనను గురించి ప్రస్తావించి, తనపట్ల గౌరవం వ్యక్తపరిచారని, అయితే, తననుగురించి తాను ఒక వాదనలోనికి దిగదలుచుకొన దని, అది తన సంప్రదాయంకాకపోవడమేకాక పూర్తి పరపాటు అని, అయితే, డాక్టరులోహియా ఈవిధంగా వ్యక్తిగతదూషణలకు దిగడంవల్ల సభలో చర్చ బజారుకబుర్లస్థాయికి దిగజారి పోయిందని ప్రధాని నెహ్రూ పేర్కొనగానే కాంగ్రెసుసభ్యులు "సిగ్గు సిగ్గు" అనే కేకలువేశారు.

17 సంవత్సరాలకు పిమ్మట పార్లమెంటులో తిరిగి తాను డాక్టర్ లోహియాను కలుసుకున్నానని, అయితే, అప్పటికీ యిప్పటికీ ఆయన ప్రసంగాలలో భేదం కలదని, ఇప్పుడు ఆయన ఉపన్యాసం తనకు ఆశాభంగం కలిగించడమేకాక, తనకు తానే న్యాయంచేసుకోలేకపోయారని, యుక్తిప్రయుక్తులతో పదప్రయోగాలు, వ్యక్తిగతదూషణలు కాక ఆయన మరొకవిధంగా ప్రసంగించగలరని తాను భావించానని, మనం జవహర్‌లాల్ గురించో లేదా మురార్జీ దేశాయ్ గురించో ప్రసంగించడం లేదని, భారతదేశభవిష్యత్తును గురించి ప్రస్తావించుకొంటున్నామని, జవహర్‌లాల్, మురార్జీలు ఇప్పుడు ప్రభుత్వస్థానంలో వుండడం తటస్థించినదని, ఈ విశ్వాసరాహిత్యతీర్మానంవల్ల కాకపోయినా ఎప్పుడో ఒకప్పుడు కొంతకాలానికి తాము పదవులనుంచి తప్పుకోవడం జరుగుతుందని, భవిష్యత్తు ఎలా ఉంటుందో తనకు తెలియకపోయినప్పటికీ ఇతరపార్టీలు, ప్రభుత్వంలోకి రావచ్చుని, కనుక, అల్పబుద్ధితో సంకుచితదృక్పథంతో ప్రసంగించడం శోచనీయమని, ఏమైనప్పటికీ ఏ రీతిగా ప్రసంగించాలో సభ్యులు ఎవరికి వారే నిర్ణయించుకోవాలని, కాని చిత్తమొచ్చినట్టు ఎలా పడితే అలా మాట్లాడడంవల్ల మనదేశానికి సంబంధించిన ఉజ్వలభవిష్యత్తు, ఉన్నతాదర్శాలకు భంగం కలుగుతుందని, కనుక చర్చలు అధమస్థాయికి దిగజారిపోనీయరాదని ప్రధాని నెహ్రూ సభ్యులకు హితవు చెప్పారు.

చర్చలలో ఉద్రేకం, క్రోధం వ్యక్తమైనప్పటికీ తాను నిరాశతో, కోపంతో ప్రసంగించబోనని, చర్చలలో విశాలదృక్పథం లోపించినదికదా అని మాత్రమే తాను విచారిస్తున్నానని, సభ్యులు ఉన్నత అంశాలపై చర్చించినట్లయితే, సభ్యుల ప్రసంగాలను విన్న ప్రజలు, తమ ఆలోచనా శక్తిని పెంపొందించుకోడానికి అవకాశం కలిగివుండేదని, మహాత్మాగాంధి నాయకత్వాన స్వాతంత్ర్యసమరం కొనసాగిన రోజులలో దేశం ఏ ఆలోచనా ధోరణిలో వుండేదో సభ్యులు జ్ఞాపకం చేసుకోవాలని ప్రధాని అన్నారు.

జి. ఐ. పైప్‌లకు & ఎం. ఎస్. పైప్‌లకు
దయచేసి మాకు వ్రాయండి:
శ్రీ వత్స
ఇంజనీరింగ్ అండ్ ట్రేడింగ్ కం.,
316, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.
ఫోన్ : 24506
Chari.

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును
ప్రొప్రైటరు: మాంగిలాల్ హన్సిమల్, విజయవాడ

టెలిగ్రాం : "PALAYKATCO" ఫోన్ : 23040
నాణ్యతలో అత్యుత్తమమైనదని అందరిచేతను కొనియాడబడినది
మా సంగు మార్కు
లైలి, షర్టింగు, చోలి, చేతి రుమాలు
PALAYAKAT COY., LTD. MADRAS MADRAS
80 80
REGD. TRADE MARK
ది మద్రాస్ పలయకాట్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్,
"సంగు నిలయం"
31, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.
CHARI

ఈ పవిత్ర గణేశ చతుర్థి దినాన మా ఖాతాదార్లకు, అభిమానులకు మిత్రులకు ఎల్లరకును మా హృదయపూర్వక శుభాకాంక్షలు
సుగంధ కళాకారుని ఒక అమోఘ కళాసృష్టి!
నంది డైమండ్
అగరవత్తులు
మధురమోహకమగు సుగంధముతో మీ మనసునకు ఆనందము కలిగించును
ఫోన్: 4363
బి.వి. అరధయ్య & బ్రదర్సు
నగర్తపేట, బెంగళూరు 2. షోరూమ్: అవెన్యూరోడ్
Brightfields



PHILIPS
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్
JWTP 6118



మీ బట్టలను ఉతికి, కాస్త
టినోపాల్
ఉపయోగించి వాటిని నిజంగా తెల్లగా చేసుకోండి
ఉత్పత్తిదారులు : సుహృద్ గైగి లిమిటెడ్ వాడి వాడి, బరోడా
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్ట్ బాక్స్ 965, బొంబాయి-1 బి.ఆర్.

వెంకట కృష్ణారాయపురం (గ్రామ పంచాయతీ (కాకినాడ తాలూకా)

టెండరు నోటీసు

ఈ దిగువ వుదహరించిన పనులు చేయించుటకుగాను కాకినాడ తాలూకా వెంకట కృష్ణారాయపురం పంచాయతీ ప్రెసిడెంటుగారిచే తే. 30—8—63 సం. తేదీన సాయంత్రం 3 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును. మరియు అదేరోజు సాయంత్రం 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల ఎదుట టెండర్లు తెరవబడును. ఇతర విషయములు ఈ ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవలయును.

వ. నెం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తం.	డిపాజిట్టు.
1.	వెంకటకృష్ణారాయపురం మంచినీళ్ళ చెర్వు కాల్వకు రివిటుమెంటు వేర్పుట.	1450—00	37—00
2.	రామాలయం వీధిరోడ్డుకు రిటైనింగ్‌వాలు కట్టుట.	2000—00	50—00
3.	దేవివారి వీధిరోడ్డు మెటలింగు చేయుట.	1000—00	25—00
4.	వందిపెద్దుకు మరామ్మత్తు చేయుట.	350—00	9—00
5.	పంచాయతీ కార్యాలయభవనంపై అప్‌స్టెయిర్ వేయుట.	3000—00	90—00
6.	పంచాయతీ కార్యాలయభవనము ముందు వుప్పరోడ్డు మెటలింగు చేయుట.	850—00	22—00
7.	పెటరినెరీ సెంటరు వద్ద రోడ్డుకు రిటైనింగు వాలు కట్టుట.	1800—00	45—00
8.	సొసైటీ గొడౌనువద్ద కాల్వకు పైపు కట్టుబడి.	300—00	8—00
9.	కోయిపూడిలో, కుమ్మర్ల వీధి రోడ్డు మెటలింగు చేయుట.	1000—00	25—00

(సం) గొల్లపల్లి బుల్లిసత్తిరాజు,
ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

పంచాయతీ సమితి, పద్మనాభం

ఈదిగువ పనులకు రిజిష్టరు అయిన కంట్రాక్టర్ల వద్దనుండి సీలువేయబడిన టెండర్లు పద్మనాభం బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తే. 10—9—63 ది సాయంకాలము 2 గం. ల వరకు స్వీకరించబడును. టెండరు షెడ్యూలు తే 28—8—63 ది నుండి 9—9—63 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో పనిగంటలయందు పద్మనాభం పంచాయతీ సమితి ఆఫీసులో అమ్మబడును. ఇతర వివరములు ఆఫీసునుండి పొందవచ్చును.

నెం.	పనిపేరు	డిపాజిట్ మొత్తం	పనిచేయుటకు కాలం	షెడ్యూలు ఖరీదు	టెండరు విధానము
1.	వెంకటాపురం పద్మనాభం రోడ్డు మై 2/1+330నుండిమై 7/1కు 63—64 సం.కు మరామత్తులు	105	5 నెలలు	2—04	% 2 పరసెంటేజ్
2.	పద్మనాభం కొంక్యాం రోడ్డు మై 7/5 నుండి 16/2 కు 63—64 సం.కు మరామత్తులు.	170	,,	5—10	,,
3.	డొమ్మరి విలేజి రోడ్డుకు 63—64 కు మరామత్తులు.	60	,,	2—04	,,
4.	బొప్పవలస సిపవేమలి రోడ్డు మై 2/4 నుండి 4/4కు 63—64 సం. కు మరామత్తులు.	70	,,	,,	,,
5.	ఆనందపురం విలేజి రోడ్డుకు 63—64 కు మరామత్తులు.	55	,,	,,	,,
6.	వెల్లంకి విలేజి రోడ్డుకు 63—64 కు మరామత్తులు.	55	,,	,,	,,
7.	పద్మనాభం కొంక్యాం రోడ్డుకు గోస్తనీ నదికి కుడివైపు రోడ్డుకు రిటైనింగ్ గోడలు నిర్మించుటకు.	75	,,	,,	% 2 రిబేట్

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

టెండరు నోటీసు

పంచాయతీ సమితి, వేంపల్లె

వేంపల్లెలో పంచాయతీ సమితి విస్తరణాధికార్ల గృహములను దిగువతెల్పిన రీతిని నిర్మించుటకు సీలువేసిన టెండర్లు వేంపల్లె బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గారిచే వారి ఆఫీసువద్ద 20—9—63 తేదీ సా. 4 గంటల వరకు తీసుకొనబడి అదేరోజు సా. 4—30 గంటలకు తెరువబడును.

టెండర్లు పెట్టదలచినవారు అందుకుగాను సదరు పనులకు ఎదురుగా తెల్పిన అమ్మకము కుసుము, అమ్మకము పన్నుతోసహా టెండరు ఖరీదును "వేంపల్లె పంచాయతీ సమితి ఫండు" అను పద్దుకు పులివెందుల ట్రెజరీలో చెల్లించి ఆ చలానాను చేర్చి బి. డి. ఓ. కు దరఖాస్తు చేయువలెను.

9—9—63 నుంచి 19—9—63 వరకు ఆఫీసు పనిచేయు అన్నిరోజులలోను ఆఫీసు వేళలలో టెండరు ఫారములు జారీచేయుబడును. ఏ పరిస్థితులలోను ఈ షైకము వాపసు చేయబడదు. ఈ పనులను "క—2" అగ్రిమెంటు పద్ధతిపై జరుపవలెను. ఎట్టి కారణము తెలుపకుండా ఏ టెండరునుగాని, అన్ని టెండర్లనుగాని నిరాకరించు అధికారమును బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌వారు రిజర్వు చేసికొని ఉన్నారు.

అన్ని రేట్లను రూపాయలతోను, వయాపైసలతోను, మాటలతోను, అంకెలతోను కూడా తెలుపవలెను.

ప్రతి టెండరుదారు బయానాక్రింద ఈ పనికి ఎదురుగా తెలుపబడిన మొత్తమును "వేంపల్లె పంచాయతీ సమితి ఫండు" జమకు పులివెందుల సబ్ ట్రెజరీలో చెల్లించి ఆ ప్రకారం చెల్లించిన చలానాను తమ టెండరుతో చేర్చి పంపవలెను. గెలుపొందని టెండరుదారుయొక్క ఈ బయానా సొమ్ము టెండర్లు తీర్మానమైన పిమ్మట సాధ్యమైనంతత్వరలో వాపసు చేయబడును.

గెలుపొందిన టెండరుదారు శాంక్షను కాబడిన పని ఎస్టిమేటు మొత్తములో 2½% మొత్తము అదనపు సెక్యూరిటీగా సమితి ఫండుకు పులివెందుల సబ్ ట్రెజరీలో చెల్లించవలెను. ప్రతి పనికి ప్రత్యేకమైన టెండరు ఫారము పంపుకోవలెను.

క్రింద చూపిన వరుస క్రమమున మాత్రమే ఈ భవనములను నిర్మించవలయును.

వరుస నెం	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం రు	టెండరు రేటుఖరీదు రు.	ఎర్నెస్టు మనీ డిపాజిట్టు రు.	పూర్తిచేయ వలసిన కాలము
1	2.	3	4	5	6
1.	బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వారి గృహము.	9,800	5—10	245	6 నెలలు
2.	ముఖ్య సేవిక, వ్యవసాయ విస్తరణాధికార్ల జంట గృహములు.	13,300	5—10	333	6 నెలలు
3.	ఎస్. ఇ. ఓ. మరియు విద్యా విస్తరణాధికార్ల యొక్క జంట గృహములు.	13,300	5—10	333	6 నెలలు
4.	పంచాయతీ విస్తరణాధికారి, సహకార సంస్థల విస్తరణాధికార్ల యొక్క జంట గృహములు.	13,300	5—10	333	6 నెలలు
5.	గ్రామ పరిశ్రమ విస్తరణాధికారి, పశు సంపద విస్తరణాధికార్ల యొక్క జంట గృహములు.	13,300	5—10	333	6 నెలలు
6.	ఇంజనీరింగు సూపర్‌వైజర్‌వారి వసతి గృహము.	7,250	5—10	182	6 నెలలు

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

లేఖలు:

శ్రీగోపాలకృష్ణమూర్తిప్రసంగంపై పత్రికలలో పడినవార్తతప్పుకాదు

1

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారిని అమెరికా పర్యటించుటకు ఆహ్వానించినది, భారత దేశమును గురించి చిన్నతనముచేసూ మాట్లాడమనా? లేక, అట్లు ఆత్మాభిమానము లేక మతమును గురించి న్యూనతగా మాట్లాడివ, మరొక దేశ పర్యటనకు ఆహ్వానము వచ్చునని శ్రీ ఆవులవారి అభిప్రాయమా? శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి గారెక్కడ? ప్రపంచ ఖ్యాతిగాంచిన మహత్తర పురుషుడు వివేకానందు డెక్కడ ?

శ్రీ గోపాలకృష్ణమూర్తి గౌరవార్థం తెనాలి బార్ అసోసియేషన్‌వారు ఏర్పాటుచేసిన సభకు ఒక న్యాయవాదిగా హాజరైనందుకు విచార పడుచున్నాను.

తెనాలి 'ఆంధ్రప్రభ' విలేఖరి పంపిన వార్త సత్యదూరమని, కల్పితమని హైదరాబాద్,గుంటూరులనుండి పాఠకులు వ్రాయుట వింతగా వుంది.

పరిమి వెంకట రమణరావు, అడ్వకేటు.
న్యాయవాద సంఘ సభ్యులు, తెనాలి.

2

ఆర్యా,

అభూతకల్పన అనేపేరుతో ఆంధ్రప్రభలేఖల శీర్షికలో ఆంధ్రప్రభ విలేఖరి పంపిన వార్త తప్పుఅని హైదరాబాద్‌నుండి శూలపాణిగారు వ్రాసినలేఖచూచి తెనాలిలోని వారు ఆశ్చర్య పోయారు.

ఆంధ్రప్రభలో వారి వుపన్యాసము యథాతథముగానే వేయబడినదని వాటి సమావేశములో పాల్గొన్న అందరికి తెలుసు. అసలు 'ఆవుల'వారితో పరిచయము, దగ్గరసంబంధము ఉన్నప్రతివారికీ ఆయన మాట్లాడిన విషయాలు అన్ని సరైనవిఅనికూడా తెలుసు. అది పత్రికలో పడుట కారణంగా ఆయనతో పరిచయంలేనివారు లేఖలు వ్రాయుట జరిగినది. ఆయన హిందువుగా పుట్టినందుకు సిగ్గు పడుతున్నాను, అని సర్వ సాధారణంగా అంటారని తెనాలిలోని ప్రజ అందరికీ తెలుసు. ఆయన నాస్తికుడు, హ్యూమనిస్టు అని ప్రజలకు తెలుసు.

ఆయన ఉపన్యాసము మొత్తము విలేఖరి పంపివుంటే ప్రజలు యింకా బాగా అర్థము చేసుకొని వుండేవారు. ఆ సమావేశంలో పాల్గొను ప్రతి లాయరు ఈ వార్తలోఏమియు అబద్ధము లేదని చెప్పుచున్నారు. తమ సహచరునిపై బహిరంగముగా వ్రాయుటము, అందులోను ఆయన గారానమయములో వ్రాయుట మంచిది కాదనే అభిప్రాయము కొందరు వెలిబుచుచున్నారు.

పి. సుబ్బారావు తెనాలి

3

ఆర్యా,

10వ తేదీని ఆవుల గోపాలకృష్ణమూర్తి గారి వీడ్కోలుసభకు న్యాయవాదసంఘ సభ్యుడుగా నేనుకూడా హాజరైనాను. సభలో శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు కొన్ని రిమార్కులు చేశారు. ఆయన ఆంగ్లంలో ప్రసంగించారు. దానిని మీ విలేఖరి నిర్దుష్టంగానే రిపోర్టు చేశారు. మీ పత్రికలో ప్రచురింపబడినవార్త వాస్తవమే.

వై. రామ దేవరాయలు
అడ్వకేటు, రామలింగేశ్వరపేట, తెనాలి

4

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారి ఉపన్యాసమునుగురించి తమ పత్రికలో వాదప్రతివాదాలు చెలరేగినవి. శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు ఆ సభలో "నేను హిందువునని చెప్పుకోడానికి సిగ్గుపడుతున్నాను. ఈ మాట నేను అమెరికాలో చెప్పడానికి సిగ్గుపడను. వివేకానందుడు మదర్ కాంప్లెక్సుకు, ఇతర కాంప్లెక్సులకు వశుడయినాడు. వాటినినేను సమర్థింపజాలను. ఈ మాట నేను అమెరికనలకు చెబుతాను." అని ఉపన్యసించిన మాట వాస్తవము. నేను ఆ సభలో ఉన్నాను. ఈ విషయములో 'ఆంధ్రప్రభ' విలేఖరి అబద్ధపు రిపోర్టు పంపినాడనుట శుద్ధ అబద్ధము. గోపాలకృష్ణమూర్తిగారు ఇచ్చట ఉన్నచో మా విలేఖరిమీద ఎన్నటికీ విరుచుకు పడకుండా తనను సమర్థించుకొనుటకు ప్రయత్నము చేసెడివారని నాఅభిప్రాయం. శ్రీ గోపాలకృష్ణమూర్తిగారిని సమర్థించే వారి వ్రాతలనుచూచి నవ్వో "ఓయి భగవంతుడా, నన్ను నా మిత్రుల నుంచి రక్షింపవా" అనే లోకోక్తి జ్ఞాపకమునకు వచ్చుచున్నది.

వత్తెనపల్లి పేరయ్యశాస్త్రి అడ్వకేటు తెనాలి

5

ఆర్యా,

తెనాలి బార్ అసోషియేషను వారు ఆగస్టు 10న శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి గౌరవార్థము ఏర్పాటు చేసిన సభకు ఒక న్యాయవాద సంఘ సభ్యుడుగా నేను కూడా హాజరై వారి ఉపన్యాసమును పూర్తిగా విన్నాను.

దానిని గురించి మీ పత్రికలో, ఆగస్టు 15న ప్రచురించినవార్త అక్షరాల యథార్థము. ఈపరిస్థితులలో పొరుగు గ్రామములనుంచి హాజరుకాని వారందరు విలేఖరి పంపినవార్త అసత్యమనుట చాలా ఆశ్చర్యము గానున్నది.

యల్. వి. పి. ఆర్. విశ్వేశ్వరశర్మ,
అడ్వొకేటు, తెనాలి

6

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి గౌరవార్థం తెనాలి బార్ అసోసియేషనువారు ఆగస్టు 10వ ఏర్పాటుచేసిన సభకు, ఒకన్యాయవాదిగా నేను కూడా హాజరై చివరివరకు వారి ఉపన్యాసాన్ని విన్నాను.

దానిమీద మా ఆగస్టు 15 సంచికలో ప్రచురించినవార్త నిజం. దానిలోని ప్రతి ఒక్కమాట వారు మాట్లాడినదే.

అనేకమంది న్యాయాధికారులు,న్యాయవాదులు హాజరైనసభలో బహిరంగంగా శ్రీ ఆవుల వారు అన్నమాటలను, అవతలవి, ఉబ్బాలవి, కల్పితాలని, కొంతమంది వ్రాయటం చాలా హాస్యాస్పదం, సాహసం.

కె. టి. అమాత్య అడ్వకేటు —తెనాలి

7

ఆర్యా,

ఆగస్టు 10న తెనాలి న్యాయవాద సంఘముచే శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి గౌరవార్థం ఏర్పాటుచేసిన సభకు ఒక సభ్యుడుగా నేనును హాజరై వారి ఉపన్యాసాన్ని విన్నాను.

మీ విలేఖరి పంపినవార్త, దాని ప్రకారం ఆగస్టు 15 సంచికలో మీరు ప్రచురించిన వారి ఉపన్యాససారాంశము అక్షరాలా యదార్థం.

ఈ పరిస్థితులలో కొందరు పెద్దలు ఇది వట్టి అభూతకల్పనయని తప్పించుకో జూడడం చాలా సాహసమే అనాలి.

బి. రాధాకృష్ణమూర్తి—అడ్వకేటు తెనాలి.

8

ఆర్యా,

ఆగస్టు 10వ తారీఖున తెనాలి బార్ అసోసియేషన్ వారు ఇచ్చిన తేనీటి విందు సందర్భంలో శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు చేసిన ప్రసంగ విశేషములు క్లుప్తముగా మా 15వ తేదీ పత్రికలో పడగా చూచినాను. ఆ సభకు నేను హాజరై, ప్రసంగాన్ని విన్నాను. ప్రచురించబడ్డవార్త యథార్థము.

జంధ్యాల శ్రీ కృష్ణ గోపీనాథశాస్త్రి,
అడ్వకేటు, తెనాలి.

9

ఆర్యా,

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారికితెనాలి న్యాయవాద సంఘమువారు చేసిన సన్మానసభకు హాజరైనవారిలో నేనొకడను. ఆత్మాభిమానమున్న ఏ భారతీయుడైన ఆయన ప్రసంగము వల్ల బాధపడక మానడు. తమ హిందువైనందుకు సిగ్గుపడుతున్నానని, తానొక భారతీయుడుగా అమెరికా పర్యటించబోవుటలేదని వారు ప్రసంగించుట అసభ్యముగాను, బాధాకరముగానుఉన్నది. అమెరికా ప్రజలచే వేనోళ్ల కొనియాడబడిన వివేకానందుని చిన్నపరచనూ ప్రసంగించెదనని చెప్పుటవలన గోపాలకృష్ణమూర్తిగారి గౌరవ మర్యాదలు ఎప్పటికీపెరగవు.

పి. కృష్ణానందశాస్త్రి అడ్వకేటు తెనాలి.

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారి ఉపన్యాసంగురించి "ఆంధ్రప్రభ" ప్రచురించిన వార్త పాక్షికమని, యథార్థం కాదని, అభూతకల్పన అనికొందరు విమర్శించారు. ఆ విమర్శ సరైనదికాదని, ఆంధ్రప్రభలో ప్రచురితమైనవార్త అక్షరాల నిజమని సుస్పష్టంచేయడానికి న్యాయవాద సంఘం యాజమాన్యాన జరిగిన నాటిసభకు హాజరైన అడ్వొకేట్లు, పురప్రముఖులు పంపిన ప్రకటనలను యిందు ప్రచురింపడమైనది.

ఇంతటితో ఈ విషయమై వాద ప్రతివాదాలను సమాప్తంచేస్తున్నాము. —ఎడిటర్.

హైద్రాబాద్‌కార్పొరేషన్ నిర్వహణ లోపాలు

శ్రీ సి. నరసింహం నివేదిక

హైదరాబాద్, ఆగస్టు 22:—హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహణపై నివేదికను ప్లానింగ్ అభివృద్ధిశాఖల కార్యదర్శి శ్రీ సి. నరసింహం ప్రభుత్వానికి సమర్పించారు. 227 పుటల నివేదికలో 80 వేల పదాలు వాడబడ్డాయి. కార్పొరేషన్ నిర్వహణలోని అనేక అసంగతాలను ఈ నివేదికలో బయటపెట్టారు.

కార్పొరేషన్‌లో వివిధశాఖల ఏర్పాటు, అవి నిర్వహించవలసిన విధులు, సాధారణ పరిపాలన, ఆర్థిక ఆధారాలు వీటిని నివేదిక తీవ్రంగా విమర్శించింది. పరిపాలనసక్రమంగా నిర్వహించడానికి తగు మార్గాలు సూచింపబడ్డాయి.

ప్రతి సంవత్సరం కార్పొరేషన్‌కు ప్రభుత్వం బాగా గ్రాంటులు మంజూరు చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన పిమ్మట తలసరి ఆదాయం ఎంతో తెలుసుకోవలసిన అవసరం కనిపించింది.

శ్రీ సి.నరసింహం మద్రాసు కార్పొరేషన్ మాజీ కమిషనర్. కార్పొరేషన్ పరిస్థితిపై నివేదికను సమర్పించవలసిందిగా ప్రభుత్వం ఆయనను ఆదేశించింది.

కార్పొరేషన్ ప్రస్తుత ఆధారాల నన్నిటిని వినియోగించుకొంటున్నదా, వినియోగించుకోనిచో ఏమి చర్యలు తీసుకోవాలి? కార్పొరేషన్ ప్రస్తుతం చేస్తున్నఖర్చు తగ్గించే అవకాశాలున్నాయా? ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులు మంజూరవుతున్నవా? కార్పొరేషన్ పరిపాలన, ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చేసేందుకు ఇతర మార్గాలున్నవా?

ఈ అంశాలపై, శ్రీ నరసింహం, నివేదికను కొంతకాలం క్రిందటే ప్రభుత్వానికి సమర్పించారు.

శ్రీ నరసింహం పేర్కొన్న కొన్ని అసంగతాలపై తన అభిప్రాయాన్ని తెలుపవలసిందిగా ప్రభుత్వం కార్పొరేషన్‌ను కోరింది..

"నగరవాసుల అవసరాలు, మునిసిపల్‌కార్పొరేషన్ బాధ్యతలు నానాటా పెరిగిపోతున్నవి. అవసరమైన విధులను కార్పొరేషన్ సమకూర్చుకోవలసి ఉన్నది" అని శ్రీ నరసింహం నివేదికలో సూచించారు.

1956 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌చట్టం సమగ్రంగా లేదనీ, ఆస్తిపన్ను నిర్ణయించడానికి చాలినంత సిబ్బంది లేదనీ, పన్నుల వసూలుకు డిమాండు నోటీసులు జారీ చేయడంలో క్రమ పద్ధతిని పాటించడంలేదనీ, సిబ్బందికి సమర్థతలేదనీ, ఫస్టుగ్రేడ్ ఆరుగురు గుమాస్తాలలో ఇరువురు మాత్రమే గ్రాడ్యుయేట్లనీ ఒకరికి తగు యోగ్యతలేదనీ, అయితే కొంతమంది గుమాస్తాలు చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తున్నారనీ శ్రీ నరసింహం నివేదికలో పేర్కొన్నారు.

ఈ నెలాఖరికి జరుగునున్న మేయర్ ఎన్నిక సందర్భంగా అధికారంలోనున్న కాంగ్రెస్‌పార్టీలో మూడు వర్గాలు దిగువ నుదహరించిన అంగీకారానికి వచ్చాయి.

మేయర్ పదవి, అక్కౌంట్స్‌కమిటీ అధ్యక్ష పదవి జె. వి. నరసింగరావు వర్గానికి, డిప్యూటీ మేయర్‌పదవి, వర్క్సుకమిటీ అధ్యక్షపదవి బి.వి. గురుమూర్తి వర్గానికి, స్థాయీ సంఘం అధ్యక్ష పదవి, పార్టీ [illegible] రామచంద్రారెడ్డివర్గానికి ఈ అంగీకారం రీత్యా కేటాయింపబడినవి.

విజయవాడ రోటరీక్లబ్ నూతన అధ్యక్షుడు శ్రీ పి.జి. షాన్‌బాగ్

రష్యా సరిహద్దు ప్రాంతంలో చైనా సేనలు

(మన విలేఖరి)

హాంగ్‌కాంగ్, ఆగస్టు 22:— కమ్యూనిస్టు చైనీస్ సేనలు దాదాపు ఒకలక్ష సంఖ్యలో ఆగ్నేయ రాష్ట్రమైన క్వాంగ్‌టుంగ్‌నుంచి అవతల కొననున్న సింకియాంగ్ రాష్ట్రంలో 1500 మైళ్ళ పొడవునగల సోవియెట్ యూనియన్ సరిహద్దు ప్రాంతానికి తరలించబడినట్లు తెలుస్తున్నది.

శరణార్థులు తెలియజేసిన దాన్నిబట్టి గత కొద్దివారాలలో చైనీస్ సేనల తరలింపు జరిగిందని తెలుస్తున్నది. కాంటన్ నుంచి సంషూయ్‌కి 60 మైళ్ళ పొడవున రైలురోడ్డు లింకు నిర్మాణం ఇటీవల పూర్తికావడం వలన చైనీస్ సేనలను ఇలా సోవియెట్ యూనియన్‌ను ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతానికి తరలించడం చాలా సుకరమైందని కూడా శరణార్థులు తెలియజేశారు.

చైనా ఆగ్నేయ తీరంలో కాంటన్ ఒక పెద్ద పట్టణంగాను, రేవు పట్టణంగాను ఉంటున్నది. పశ్చిమానగల సంషూయీ, పశ్చిమానికి, వాయువ్య చైనాకు రైలుమార్గానికి చిట్టచివర ఉన్నది.

అనేక వారాలక్రితం చైనీస్ సేనలు ఈశాన్య ప్రాంతపు పట్టణాలైన డైరెన్, పోర్ట్ ఆర్థర్, హార్బిన్‌లకు తరలించబడినట్లు వార్తలువచ్చాయి. ఇప్పుడు వచ్చిన చైనీస్ సేనల తరలింపు వార్తలు కూడా అట్టివేనని భావించబడుతున్నది.

1954 వరకు డైరన్ సోవియెట్ యూనియన్ కంట్రోల్‌లోనే ఉన్నది. పోర్ట్ ఆర్థర్ వద్ద వారికొక నౌకా స్థావరం కూడా ఉన్నది. ఈశాన్య ప్రాంతంలో రష్యా అనేక ఫ్యాక్టరీలు నిర్మించడమేకాక ఉత్తర మంచూరియాలో ఒక అణుశక్తి రియాక్టర్‌ను కూడా నిర్మించింది.

సింకియాంగ్‌లో జాయింట్ స్టాక్ కంపెనీలు నెలకొల్పబడినాయి కాని సోవియెట్ యూనియన్ 1955 లో వాటినుంచి ఉపసంహరించుకున్నది. రష్యా, సింకియాంగ్‌లో కొన్ని అణుశక్తి పరీక్ష రియాక్టర్లను నెలకొల్పింది. ఆ రాష్ట్రంనుండి యురేనియంను కూడా పొందుతూ వచ్చింది.

ఏమైనప్పటికీ చైనీస్ సేనలను సరిహద్దుకు తరలించడం అనేది, మాస్కోలో క్రోధావేశాలకంటె పెకింగ్‌లో భయాందోళనలకు చిహ్నంగా కనుపిస్తున్నది.

వాయువ్య దిశకు సేనలను పంపడంలో మరొక కారణం కూడా కనిపిస్తున్నది. 1961 లోనే సింకియాంగ్ సైనిక ప్రాంతపు సేనాని, రాజకీయ కమిసార్ అయిన వాంగ్ ఎన్—మావో తిరుగుబాటుచేసి అక్కడ కొండలను 8000 మంది ప్రజలను స్వాధీనంలోకి తీసుకుని వారితో ఒక గెరిల్లా దళాన్ని రూపొందించడానికి ప్రయత్నించాడు. రాష్ట్రాన్ని స్వతంత్రం చేయాలన్న లక్ష్యంతోనే అతనీ ప్రయత్నాన్ని కొనసాగించాడు. అతనికి సోవియెట్ నుంచి ఏదో సహాయం అందుతున్నది.

కాగా సింకియాంగ్‌లో ఒక పెద్ద తిరుగుబాటు తల ఎత్తిందని, దానిమూలంగా చైనీస్ దళాలకు పెద్ద ఎత్తున ప్రాణనష్టం సంభవించిందని ఈ ఏడాది మొదట్లో వచ్చిన ఒక వార్త అభివర్ణించింది.

ఈ తిరుగుబాటును పూర్తిగా జయప్రదం చేయడంకోసం తిరుగుబాటుదారులకు, రష్యా బాగా మద్దతు ఇవ్వగలదని ఇప్పుడు పెకింగ్ భయపడి ఉండవచ్చు.

చైనాలో సింకియాంగ్ అన్నిటికంటె పెద్ద రాష్ట్రం. అయితే వైశాల్యంలో ఇది పెద్ద రాష్ట్రమే అయినా ఇక్కడ జనసంఖ్య మాత్రం చాలా తక్కువ.

సభలు-సమావేశాలు

శ్రీ గో.రా. షష్టిపూర్తి సన్మాన సంఘ సమావేశం ఆగస్టు 25వ తేదీ ఉదయం 9 గంటలకు విజయవాడ విజయ ట్యుటోరియల్ కాలేజీలో డాక్టర్ టి.వి.ఎస్.చలపతిరావు అధ్యక్షతన జరుగుతుంది.

అమెరికన్ సైనికుని మృతి

సోల్, ఆగస్టు 22:—, రాత్రిపూట కాపలా కాచే తమ సైన్యములోని ఒక కాపలాదారు [illegible] కాల్పులు జరపగా ఒక అమెరికన్ సైనికుడు మరణించాడు. మరొక సైనికుడు గాయపడ్డాడు. ఈ దుర్ఘటన గత సోమవారం జరిగినట్లు నిన్న ప్రకటించారు.

రేడియో

శనివారం – ఆగస్టు 24
శక 1885 భాద్రపద 2

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం : 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతం, 7—20 సంగీత శిక్షణ, 7—30 బృందగానం, 7—45 ముజహిద్—ఆలీఅన్సారి గేయం, మధ్యాహ్నము : 12—30 కార్మికుల కార్యక్రమం, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వశి, 3—30 బాలానందం, పిల్లల కార్యక్రమం, ఆటుకు— చిటుకు యాత్ర 1 వ భాగం, సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 8—00 మరేఖ రేడియోసే జవాబ్ హాస్య ప్రసంగం, నరేంద్ర లూథర్, 8—25 విరామ సంగీతం, 8—40 విరామసంగీతం, 8—45 పరిచయపత్రం, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, లక్ష్మీబాయ్‌జాధవ్, (ఢిల్లీనుండి రిలే),

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నము : 12—30 హైదరాబాద్ ఎ వశి, 2—00 వాతావరణసూచన, భజనామృత్, 3—30 హైదరాబాద్ ఎ వశి, సాయంత్రం : 6—00 హైదరాబాద్ ఎ వశి, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, తల్లి ఒడిలో రూపకం, వినాయకుడు రూపకం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—40 విరామసంగీతం, 8—00 రాగలక్షణం, శంకరాభరణం, సమర్పణ : వింజమూరి వరదరాజ అయ్యంగార్, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వశి.

విజయవాడ – 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి 7—00 తె. వా., 7—15 నేటి విశేషం 7—20 సంగీత శిక్షణ, 7—30 వాద్య బృందము, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 అలత్తూరు సోదరులు, మధ్యాహ్నం : 1—30 భారతదేశం — వైనాభూతం, 1—50 తె. వా: 2—00 వాతావరణసూచన, బొమ్మరిల్లు, స్కౌట్ సాహస నాటిక, సాయంత్రము 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 దేశరక్షణ, మన కర్తవ్యం, సహకార రంగం ప్రసంగం, 7—40 విరామసంగీతం, 7—45 అభిజ్ఞుల అభిప్రాయాలు, 8—00 ఫిల్మ్ సంగీతం, 8—15 ఉభయకుశలోపరి, శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—40 లలిత సంగీతం, 9—25 పల్లెపాట, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, లక్ష్మీబాయ్ జాధవ్ బడీ మోతీబాయ్ (ఢిల్లీ నుండి రిలే).

మద్రాస్ – ఎ. 416.7 మీ

ఉదయం : 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 వీణామంగళం వి. వి. సుబ్రహ్మణ్యం, 8—00 మధురగీతం, మధ్యాహ్నము:1—00 కదంబం,1—30 గానమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 ఆర్. మల్లిక సాయంత్రము: 5—30 ద్వారం మంగతాయారు వయొలిన్, 7—30 ఎస్. సి. రాము, ఎస్. సి. శారద, 8—40 వాద్యగోష్ఠి, 9—00 చిత్రగానం, 9—30 అఖిలభారత సంగీతకార్యక్రమం, లక్ష్మీబాయ్ జాధవ్, బడిమోతీబాయ్ (ఢిల్లీనుండి రిలే),

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం : 6—45 మద్రాసు ఎ వశి, 7—00 తె. వా., 7—15 సుప్రభాతం, సంస్కృత కార్యక్రమం, 7—30 మద్రాసు ఎ వశి, మధ్యాహ్నము : 1—00 మద్రాసు ఎ వశి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—35 ద్వారం మంగతాయారు వయొలిన్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 వీణామంగళం వి. వి. సుబ్రహ్మణ్యం.

పాకిస్తాన్‌లో సోమాలి ప్రధాని

కాశ్మీర్ ప్రసక్తే గొనిరాలేదట

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— స్వయం నిర్ణయాధికారం ప్రాతిపదికగా కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మార్గాన్ని అన్వేషించవలసినదిగా సోమాలి ప్రధాని డాక్టర్ షెర్మార్క్ ఇండియా, పాకిస్తాన్‌లకు సూచించారంటూ పాకిస్తాన్ రేడియో , పత్రికలు ప్రకటించిన వార్త ఎంత మాత్రం నిజంకాదని యిక్కడి అధికార వర్గాల వారు అన్నారు.

ఈ వర్గాలకు చేరుతున్న వార్తలను బట్టి సోమాలి ప్రధాని కాశ్మీర్ సమస్యను గురించిగాని స్వయం నిర్ణయాధికారం ప్రాతిపదికగా పరిష్కారమార్గాన్ని అన్వేషించాలని గాని ఏమీ అననే లేదని, అయూబ్ షెర్మార్క్‌ల సంయుక్త ప్రకటనలో కాశ్మీర్ ప్రస్తావనే లేదనీ ఈవర్గాలకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

హైవేస్ పనివారలకు పే కమిటీ సిఫారసులు

అమలుజరపాలని లక్ష్మీదాస్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 22:— హైవేస్ పనివారలయూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మీదాస్ ఒకప్రకటనచేస్తూ, జీతాల నిర్ణయం సంఘం సిఫారసులనుహైవేస్ శాఖలోని గ్యాంగ్ మజ్దూర్‌లకు, మేస్త్రీలకు ఇంతవరకూ అమలు జరుపకపోవడం శోచనీయమన్నారు.

ఆంధ్ర, తెలంగాణాప్రాంతాలలోనిరోడ్ పనివారికి ఇచ్చే జీతాలను సమన్వయ పరచడానికి ప్రభుత్వంపూనుకోలేదని కూడా ఆయనఅన్నారు.

ఇటీవల ఏప్రిల్ నుంచి తొలగించబడిన 70 మంది గ్యాంగ్ మజ్దూర్లను, 60 మంది మేస్త్రీలను తిరిగి పనిలో ప్రవేశ పెట్టుకోవలసి ఆయన అధికారులకు విజ్ఞప్తిచేశారు.





సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

ఏజంట్లు కావలెను. షరతులకు వ్రాయండి. లేదా ఆరనమూనాడిక్కీముకు రు 30/-పంపండి. CALENDARS EMPORIUM (8-3), 493, Arthur Road, Bombay-34 WB.

పోయినవి

బందరు బంటుమిల్లి బస్సులో 16—8—63 తేదీని నా ప్లాస్టిక్ సంచి మరిచినాను. అందులో నా తాలూకు బిల్లుబుక్కు, రశీదు బుక్కు, తెల్లచీర, యింకా యితర బ్యాంకు బుక్కులు వగైరా కలవు. వీటిని నాకు అందజేసిన వారికి రు. 25 — బహుమతి, రానుపోను ఖర్చులు యిచ్చుకుందును. చీరనాకు చేర్పనక్కరలేదు.

నందం సీతారామయ్య,
ప్రొప్రయిటరు, శ్రీ వెంకటేశ్వర క్లాత్ అండ్ జనరల్ స్టోర్సు, పెడన, బందరు తాలూకా

కావలెను

సిమెంటు ప్రొడక్టులకు ఒక కాన్వాసరు, కరెస్పాండెన్సు, అకౌంట్సు తెలిసిన ఒక టైపిస్టు కావలెను. వయస్సు 30 సం. లు దాటివుండి లోగడ అనుభవము కలిగివుండవలెను. పి.యు.సి. గాని, ఇంటర్మీడియేట్‌గాని ప్యాసై వుండవలెను. వివరములకు బాక్సు నం. 1931 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

వైద్యము

మూలవ్యాధి. ఫిస్టులా (బూటీ)లు

ఎంతకాలము నుండి వున్ననూ ప్రత్యేక చికిత్సకు సుప్రసిద్ధ వైద్యులు గడ్డం ప్రసాద్, ఆర్. ఎ. ఎం. పి.

శ్రీ మాతా ఆయుర్వేద నిలయం,
ముదునూరివారి వీధి, (ఈశ్వరమహల్ ప్రాంతమున) గాంధీనగరం, విజయవాడ—3

కావలెను

కొవ్వూరు శ్రీ మావులేటి సోమరాజ సంస్కృతోన్నత పాఠశాలలో పనిచేయుటకు విద్యాప్రవీణ (సాహిత్య లేక వ్యాకరణ) అర్హతగల సంస్కృత పండితులు (గ్రేడ్ 2) ఇద్దరు కావలెను. జీతము యితర అలవెన్సులు గవర్నమెంటు స్కేలు ప్రకారం యివ్వబడును. అభ్యర్థులు తమ దరఖాస్తులను ది31-8-63'తేదీలోగా క్రింది ఎడ్రసుకు పంపుచూ వాటి ప్రతులను Inspector of Oriental Schools, Andhra Pradesh, Gandhinagar, Vijayawada-3. వారికికూడ పంపవలెను.

(సం) పత్తిరాజు రామారావు,
కరస్పాండెంటు
శ్రీ మావులేటి సోమరాజ సంస్కృతోన్నత పాఠశాల, ఆంధ్రగీర్వాణ విద్యాపీఠం, కొవ్వూరు, ప. గో. జిల్లా.

అమ్మకము

1960 మోడలు రాయలు ఎన్‌ఫీల్డు 1.5 హా. ప. చక్కని మోటారు సైకిలు మంచి కండిషనులో రూ. 1850 లకు అమ్మబడును. వలయువారు డి. బ్రౌన్, మిషనరీ, ప్రత్తిపాడు, తాడేపల్లిగూడెం కాంటాక్టు చేయవచ్చును.

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలిక క్షీర పాయసంతో (ఖీర్) 3—9—63 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, పూర్తిరాడకపోవుట, మొదలైనవిపూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM, P.O. Chitrakot. U.P.

నోటీసు

మా కక్షిదారులు అయిన కోవెలకుంట్ల, తా. గుంజలపాడు గ్రామంలో యుండేముక్కమళ్ళ రామిరెడ్డి భార్య వెంకటనారమ్మవలన పరిమైన సలహాపొంది యావన్మందికి తెలియజేయడమేమనగా మా కక్షిదారురాలు భర్త అయిన రామిరెడ్డి ఇటీవల అనగా సుమారు 3 నెలల నుంచి మనస్సు స్థిమితంగాలేక చంచల చిత్తముతో మెలగుచున్నాడు. సదరు మనస్సు స్థిమితము లేని సంగతులు తెలుసుకొని అతని అన్నయితరులున్నూ అతని తాలూకు ఆస్తులు కాజేయవలయునే ఉద్దేశ్యముతో fraudulent documents సృష్టించుకోవలయునని దుర్బోధలు చేయుచున్నట్లు తెలియుచున్నది.అట్లు ఎవరుకానిసిలాటి దస్తావేజులు పొందినను అవి ఏమాత్రం చెల్లనేరవనితెలుపడమైనది.

మొండెద్దు లక్ష్మిరెడ్డి,
అడ్వకేటు,బనగానపల్లె.

టెండరు నోటీసు

దుళ్ళ పంచాయతీ

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా దుళ్ళ పంచాయతీ ఆఫీసులో ఈ దిగువనుదహరించిన పనులకు ది 31—8—63 సం. తేదీ ఉదయం గం. 10 లకు పంచాయతీ ఆఫీసులో టెండర్లు అందుకోబడి అదేరోజు సాయంకాలం గం. 4 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. వివరములు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. దుళ్ళ గ్రామములో వీధులకు రబ్బీష్‌రోడ్డు వేయుట. ఎస్టిమేటు మొత్తము రు. 4450—లు. ధరావతు రు. 225—
2. దుళ్ళగ్రామములో వీధులకు రబ్బీష్‌రోడ్డు వేయుట. ఎస్టిమేటు మొత్తము రు.3740—లు. ధరావత్తు రు. 185—లు

ఈ కార్యాలయము పనిచేయు వేళలలో ఎస్టిమేటు వివరములు నిబంధనలు తెలుసుకొనవచ్చును. ధరావతుసొమ్ము పంచాయతీ కార్యాలయములో చెల్లించి సదరు రశీదును టెండరు ఫారమునకు జతపర్చి పంపవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు.

ప్రెసిడెంటు
విలేజి పంచాయత్, దుళ్ళ.

నేడే వినాయకచవితి

వింత వింత కథల విఘ్నేశ్వరుడు

రచన : శ్రీ తొయ్యేటి భానుమూర్తి

"తుండము నేకదంతమును
తోరపుబొజ్జయు వామహస్తమున్,
మెండుగ మ్రోయు గజ్జెలును
మెల్లని చూపులు మందహాసమున్,
కొండొక గుజ్జురూపమున
కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ
యోయి గణాధిపనీక మ్రొక్కెదన్."

భాద్రపదమాసం ప్రవేశించ నున్న దనగానే వంకరతుండంగల ఏనుగు ముఖం, చేటచెవులు, బానకడుపు, మరుగుజ్జు అయిన ఏకదంతుడు ఎలుకవాహనం ఎక్కి కుడుములు ఉండ్రాళ్ళు చేతబుచ్చుకొని చిరునవ్వు లొలికించే మెల్లని చూపులతో మనకళ్ళముందు మసలు తాంటాడు. ఆ మహానుభావుడు స్వతంత్రుడు. ఆయనకు ఇతర ప్రభువులు లేరు. విఘ్నములకు రాజు. శివుని ప్రమథ గణాలకు అధిపతి. ఇద్దరుతల్లుల బిడ్డడు. కుమారస్వామికి అగ్రజుడు. ఎల్లప్పుడు రుద్రుని సమీపంలో ఉండేవాడు. శౌర్య గర్వం



గలవాడు. భక్తుల కోరికలను సిద్ధింపచేసేవాడు. సర్వయజ్ఞోపవీతధారి. శరత్కాలమేఘంవలె ప్రకాశించేవాడు. వేదవిదులలో శ్రేష్ఠుడు. సమస్తవిఘ్నాలను భక్తుల ప్రార్థనతో త్రుటి కాలంలో తొలగించే దయామయుడు. ఆయనే సమస్త శుభకార్యాలలో దేవతలందరికంటె ముందుగా పూజింపబడే విఘ్నాధిపతి వినాయకుడు.

భాద్రపద శుద్ధ చతుర్థి హైందవులలో స్మార్తుల కందరకు ముఖ్యమైన పర్వదినము. వినాయకుడు జన్మించిన రోజిది. కాగా విఘ్నాధిపత్యము పొందిన దినమున్ను అదే! ఆ నాడు చంద్రుని దర్శనదోషంవలన వచ్చే కష్టాలను తొలగించడంకోసం గణాధిపతిని పూజించడం విధాయుక్తమై యున్నది. ఇందువల్ల ఆబాలగోపాలం ఫలపత్రపుష్పాలతో అత్యుత్సాహంగా విఘ్నేశ్వరుని పూజించి తమ జీవితంలో విఘ్నాలకు తావు లేకుండా కార్యోన్ముఖులై సఫలీకృతు లవుతూంటారు. విద్యాభ్యాసంచేసేవారికి విఘ్నాలు హెచ్చుగా ఎదురవుతూంటాయి. అందువల్ల విద్యార్థులకు ముఖ్యంగా సరస్వతీపూజకంటె వినాయకపూజ ప్రధానమయింది. "అవిఘ్నమస్తు" అని వ్రాసినగాని మహాకవుల గంటం సయితం ఒక్క అక్షరం ముందుకు వ్రాయసాగదు. అందుకే విద్యల ఒజ్జగా మహాగణపతి మనందరికి ఆరాధ్యదైవమయ్యాడు.

వినాయకుని గూర్చిన వింతకథలెన్నో మన పురాణాల్లో ఉన్నాయి. కాగా కల్పభేదంచేత వినాయకుని జన్మవృత్తాంతాలు కూడా బహు భంగులుగా వివరించబడి ఉన్నాయి. ఆ విఘ్నరాజు వింతకథలను యీనాడు స్మరించితరించడం మన కందరకు ఆవశ్యక మయియున్నది.

పార్వతీ తనయుడు

పార్వతీదేవి ఒకనాడు అభ్యంగనస్నానం చేస్తూ పిండిబొమ్మకు ప్రాణంపోసి లోపల కెవరినీ ప్రవేశించనీయవద్దని సింహద్వారంవద్ద ఆ బాలుణ్ణి కావలివుంచింది. అంతలో రాక్షససంహారంచేసి పార్వతిని చూడాలనే కుతూహలంతో ఈశ్వరుడు వచ్చి గుమ్మందగ్గర తన్ను అడ్డగించిన ఆ బాలుడి శిరాన్ని త్రిశూలంతో ఛేదించి లోనికివెళ్ళిపోయి ఆవిషయం పార్వతికి తెలియబరుస్తాడు. పార్వతి క్రోధంతో పిల్లవానిని బ్రతికించనిచో సమస్త ప్రపంచానికి ప్రళయంకలుగజేస్తా ననగా ఈశ్వరుడు తన భటులను పిలిచి ఉత్తరదిశగా తలవుంచి నిద్రించే ప్రాణితల నేదైనా తెమ్మంటాడు. ఆభటులకు ఒక ఏనుగ ఆవిధంగా కనుపిస్తుంది. వాళ్ళ ఆతలను తీసికొనివచ్చి శివుని కివ్వగా శివుడు ఆ ఏనుగుతలను చనిపోయిన బాలుని కంఠాని కతికించి బ్రతికిస్తాడు. ఆ బాలుడు ఆనాటినుండి గజాననుడై పార్వతీతనయుడుగా ప్రసిద్ధి పొందుతాడు. ఈ కథ ఎక్కువ ప్రచారంలో వుంది. కనుక అందరూ ఎరిగినదే!

గజాననుడు

వినాయకుడు గజాననుడై వెలసిన కథ మరొక విధంగాకూడా వుంది. మహిషాసురుని కొడుకు గజాసురుడు ఘోరతపస్సుచేసి శివుని ప్రత్యక్షం చేసికొన్నాడు. వీడు శివభక్తులలో మహామహుడు. అనేకవిధాల స్తోత్రంచేసి ఆ ముక్కంటిని మెప్పించాడు. శివుడు తనకడుపులోనే నివసించేటట్లు వరంపొందాడు. పరమేశ్వరుడు భక్తులపాలిటి చింతామణి కనుక ఆయనకు గజాసురోదర నివాసం తప్పిందికాదు. పార్వతి శివునికోసం వెదికి దుఃఖించింది. సాంబశివుని పొందే ఉపాయం కానక శ్రీ మహావిష్ణువును తనకు భర్త లభించేటట్టు చేయుమని వేడుకొంది. విష్ణువు దీర్ఘంగా ఆలోచించాడు. పార్వతికి అభయప్రదానం చేశాడు. శివునివాహనం నందిని గంగిరెద్దుగా చేసి దేవతలందరినీ తనవెంట పెట్టుకొని గజాసురపట్టణం ప్రవేశించాడు. అక్కడ తన సహజమాయాప్రభావంతో సన్నాయి వూదుతూ, దేవతలందరూ వాద్యఘోష చేస్తూండగా గంగిరెద్దును పలురకాల ఆటగాడై ఆడించాడు. గజాసురునికి ఆ గంగిరెద్దు నాట్యం నచ్చింది. "మీ కేం వరంకావాలో కోరుకోండి" అన్నాడు బహుగర్వంగా. విష్ణువు ఇదేసమయమని గ్రహించి "ప్రభూ! ఇది శివునివాహనం. శివునికోసం వచ్చింది.ఇంక మాకేమీఅక్కరలేదు" అన్నాడు. ఆ ఆటగాడు మహావిష్ణువని గ్రహించాడు. తన కాయువుకూడా మూడిందని తెలుసుకున్నా డా రాక్షసుడు. కాని శివునిచేతిలో చావడం తనకు మంచిదిగానే భావించాడు. తన పేరు ప్రతిష్ఠలు నిలబెట్టేవాడుకూడా పరమశివుడే అని గ్రహించాడు. అందుకే తన కడుపులో ఉన్న మహాదేవుడితో "ప్రభూ! నా కోరిక నన్నే మ్రింగింది. కాని నా తుదికోరిక మన్నించు. నా చర్మం నీ వెల్లప్పుడూ ధరించాలి. నాశిరస్సు ముల్లోకాలలోన పూజ లందుకొనేటట్లు అనుగ్రహించు" అని మొరపెట్టుకొన్నాడు. శివుడు మన్నించా డా కోరికలను. వెంటనే విష్ణుప్రేరితయై నంది గజాసురుని పడద్రోసి తనకొమ్ములతో చీల్చివేసింది. పరమశివుడు బయటపడి మహావిష్ణువును స్తుతించాడు. గజాసురచర్మాన్ని ధరించి కృత్తివాసుడనే సార్థకనాము డయ్యాడు. పార్వతిని చూడాలనే ఆతురతతో గజాసురశిరాన్ని చేతపుచ్చుకొని కైలాసానికి వచ్చి లోపలకు ప్రవేశించబోయేడు. పార్వతి ప్రాణంపోసిన పిండిబొమ్మ ఆ శివుని అడ్డగించింది. ఆయనకు ఆగ్రహం కలిగి త్రిశూలంతో శిరస్సు ఛేదించి లోపలికివెళ్ళి ప్రసంగవశాత్ పార్వతి కావిషయం చెప్పాడు. తనముద్దులకొడుకును బ్రతికించుమని పార్వతి పరమేశ్వరుని వేడుకొంది. అప్పుడు తను తెచ్చిన గజాసురశిరాన్ని శివుడు ఆ బాలుని కంఠానికి అతికించాడు. ఆ బాలుడు గజానను



డయ్యాడు. ముల్లోకాలలోను పూజలనందుకొంటున్నాడు. ఆ విధంగా గజాసురుని కోర్కెను కూడా ఈశ్వరుడు తీర్చివేశాడు. ఈ కథకూడా కొన్ని ప్రాంతాలలో ప్రచారమయ్యేవుంది.

శంభుతనయుడు

వినాయకుడు ఈశ్వరవీర్యంవల్లనే జన్మించి గజాననుడయిన ఒక వింతకథకూడా వుంది.

పార్వతీ పరమేశ్వరులు రహస్యస్థలంలో విహరిస్తున్నారు. శివదర్శనాభిలాషతో దేవతలా ప్రదేశానికి వచ్చారు. దానితో వారివిహారం భంగమయిపోయింది. మహాపవిత్రమయిన పరమేశ్వర వీర్యం భూపతన మయ్యింది. శివు డక్కడనుండి వెళ్ళిపోయాడు. భూపతనమయిన శివుని వీర్యం నుండి సుందరాకారుడయిన బాలు డొకడు జన్మించాడు. ఆ బాలుని పార్వతి ఎత్తుకొని ముద్దాడి తీసికొనిపోయి ఈశ్వరునికి చూపించింది. త్రినేత్రుడు చూడటంతో ఆ పిల్లవాడి శిరస్సు వెయ్యి చెక్కలయిపోయింది. ఇలా ఎందుకు జరిగింది? మనకు సందేహం కలగకమానదు. అందుకు కశ్యపప్రజాపతిశాపం కారణంగా వుంది.

మహావేగంతో సంచరిస్తూన్న కశ్యపబ్రహ్మకుమారుడయిన సూర్యదేవుని అనకూలంతో శివుడు కొట్టాడు. ఆ భాస్కరుడు విగతజీవు డయ్యాడు. కశ్యపుడికి కోపంవచ్చి "నీకొడుకును నీవు చూడగానే దృష్టిదోషంవల్ల వాడితల వెయ్యి ముక్కలగుగాక!" అనిశపించి తన కుమారుడయిన ప్రభాకరుని బ్రతికించుకొని వెళ్ళిపోయాడు. ఆ కశ్యపప్రజాపతిశాపమే ఇప్పుడు శంభుతనయుని శిరస్సు బద్దలుచేసింది. పార్వతి విలపించింది. దేవతలందరు ఆ మహాసాధ్విపరితాపాన్ని చూడలేకపోయారు. శివుని ఆజ్ఞానుసారం పుష్పభద్రతీర్థంవద్దనున్న ఏనుగుతల తెచ్చి ఈ బాలుడి కంఠానికి అతికించారు. అప్పుడు శంభుతనయుడు గజాననుడుకూడా అయ్యాడు.

ఆకాశస్వరూపుడు

ఆకాశస్వరూపుడే వినాయకుడని ఇంకొక పురాణగాథ వుంది.

రాక్షసగణం దేవతలను, ఋషులను ఎల్లప్పుడూ బాధిస్తూనే వుంది. అందుకు వారు విష్ణువునో, శివునో శరణుకోరడం పరిపాటయింది. ఒకసారి రాక్షసులబాధ భరించలేక ఋషులు, దేవతలు కైలాసానికి వెళ్ళి నీలకంఠుణ్ణి స్తుతించారు. ఆ దయామయుడు వారి ప్రార్థనకు ఫలితం ఎలా చేకూర్చడమా? అని ఆలోచనతో ఆకాశాన్ని తిలకించాడు. ఆయన కళ్ళకు అపురూపసుందరి ఆ బాలాత్రిపురసుందరియే గోచరించింది. "భూమికి — నీటికి ఆకృతి ఉండగా ఆకాశానికి ఎందుకు ఆకారం లేదు?"అని ప్రశ్నించాడు. సురుచిరాకారం గల ఆకాశంలో ఉన్న అంబనుచూసి శివుడు ప్రశ్నించడంతో ఆయనకు ఆ ఆకాశమే మనోహరాకారంగల పుత్రస్వరూపంగా దృగ్గోచర మయ్యింది. అతిచాంచల్యచిత్తంతో పార్వతికూడా ఆ సుందరాకారుని చూడటంతో రుద్రునికి రౌద్రం వచ్చి దేవతాస్త్రీలచిత్తం సయితం ఈ విధంగా చలింపచేసినందుకు ఆగ్రహించాడు. అపురూపసుందరుడయిన ఆ బాలుని "నువ్వు లంబోదరుడవు, సర్పయజ్ఞోపవీతుడవు, గజాననుడవు అగుము" అని శపించాడు. వెంటనే ఆ బాలునిరూపే మారిపోయింది. అయినా ఆ త్రినేత్రునికోపం చల్లారలేదు. వంటినిండా చెమటపోసింది. ఆ చెమట బిందువులై కారగా వాటినుండి ఇభాస్యులెందరో జన్మించారు. ఆ గజానన గణం దేవతాసమూహంకూడా మహాదేవుని ప్రార్థించి ప్రశాంతుణ్ణి చేశారు. "ఎవరు ఏపని తలపెట్టినా ఆదిలో ఈబాలుడేపూజింపబడతాడు. తక్కిన ఈ గజాస్యు లందరూ ఆయన పరివార గణంగా వుంటారు" అంటూ దేవదేవు డాశీర్వదించాడు.

ఏకదంతుడు

వినాయకుడు గజాననుడయి మొదట ద్విదంతుడుగానే వుండేవాడు. కాని తరువాత పరశురామునితో వచ్చిన యుద్ధంవల్ల ఏకదంతు డయ్యాడని పురాణగాథ తెలుపుతూంది.

పరశురాముడు తన ప్రతిజ్ఞప్రకారం కార్తవీర్యార్జునుని సంహరించి నర్మదానదిలో స్నాతుడై హరుని దర్శించటానికి కైలాసానికివచ్చాడు. ఆ సమయంలో పార్వతీపరమేశ్వరులు ఏకాంతంలో ఉన్నారు. వినాయకుడు ద్వారపాలకుడై కావలిగా ఉన్నాడు. పరశురాముడు శివదర్శనాభిలాషతో తొందరగా లోపలకు పోబోయేడు. విఘ్నేశ్వరుడు వీలులేదన్నాడు. నన్ను అడ్డగించటానికి నువ్వెవరవు? అని పరశురాముడు కాస్త గట్టిగానే హుంకరించాడు. ఇద్దరిమధ్య యుద్ధం ప్రారంభమయింది. గణాధిపతి ఇంక సహించలేక తన తుండంతో పరశురాముణ్ణి పైకి ఎత్తివేశాడు. అప్పుడు ఆకాశంపైనున్న ఏడులోకాలు పరశురాముడికి కనుపించాయి. కొంతభయంతోబాటు క్రోధంకూడా ఆయనను ఆవరించింది. తన గొడ్డలితో లంబోదరుణ్ణి కొట్టాడు. ఆ దెబ్బకు ఒక దంతం వూడి క్రిందపడిపోయింది. ఆ ధ్వనికి దేవతలు భయపడ్డారు. పార్వతీపరమేశ్వరులు వెలుపలకు వచ్చి చూశారు. పార్వతికి కోపం వచ్చింది. మన వరప్రసాదంతో పరశువును పొందిన ఈ ఘనుడు మనకే అపకారం చేస్తాడా? అని హుంకరించింది. శివుడు ఏమీ తోచక శ్రీకృష్ణుని తలచుకొన్నాడు (ఇక్కడ కృష్ణుని విష్ణువుగానే భావించాలి). కృష్ణుడు వచ్చి పార్వతిని శాంతింపచేసి "అంబా! పరశురాముని కూడా పుత్రభావంతో ఆదరించి అనుగ్రహించు" మన్నాడు. పరశురాముడుసయితం శాంతుడయి జగదంబను స్తుతించాడు. పార్వతి వినాయకుని ఎత్తుకొని బుజ్జగించింది. కాని ఆనాటినుండి వినాయకుడు ఏకదంతుడుగానే వుండిపోయాడు.

చంద్రునికి వచ్చిన శాపం

కడుపునిండా భక్ష్యభోజ్యాలుఅరగించి ఆయాసంతో నడవలేక దారిన వెడుతున్నాడు వినాయకుడు. ఆకాశంనుండి పక్కున నవ్వొకటి వినిపించింది. విఘ్నేశ్వరుడు పైకి దృష్టి సారించాడు. చంద్రమామకు వణకు పుట్టింది. అయినా వినాయకుడు ఆగలేదు. "నీమొహం చూసినవారికి అపఖ్యాతి వచ్చుగాక!" అని శపించాడు. దేవత లందరు ఒక్క పరుగున వచ్చి వినాయకుని ప్రార్థించారు. "చంద్రుని చూడకుండా వుండడం అసాధ్యం స్వామీ! రక్షించాలి" అని వేడుకున్నారు. అవిఘ్నరాజు కొంతదయతో "నేను జన్మించిన రోజున చంద్రుని చూసినవారికే ఆదోషం సంభవిస్తుందని" కాస్త శాపం మళ్ళించాడు.

ఉదర భారంతో పార్వతీ పరమేశ్వరులకు నమస్కరిస్తూ గణపతి దొర్లిపోయి పొట్ట బద్దలై చనిపోయాడని, ఆతర్వాత పాముతో ఆపొట్టను కుట్టి వినాయకుని బ్రతికించారని, పార్వతీదేవియే చంద్రుడికి శాపం ఇచ్చిందని, ఆశాపాన్ని ఈ పై విధంగా త్రిప్పివేశిందని ఇంకొక కథకూడా వుంది. ఏమయినా భాద్రపద శుద్ధ చవితినాడు చంద్రుని చూచినవారికి అపఖ్యాతి వస్తుందనే భయం నాటికీ నేటికీ వుంది. శ్రీకృష్ణుడంతటి వాడికి సయితం పాలలోకనిపించిన చంద్రబింబం చూసినంత మాత్రాన అపఖ్యాతి వచ్చిందని శమంతకోపాఖ్యానంవల్ల విదితమవుతూనే వుంది. అందుకే వినాయకునిపూజించి శమంతకోపాఖ్యానం విని కథాక్షతలు శిరసున దాల్చిన వారికి భాద్రపద శుక్ల చవితిరోజున చంద్రదర్శనం చేసినా దోషం లేదని సంప్రదాయ సిద్ధంగా ఉన్న కథకూడా మన మందరం ఎరిగినదే!

గణపతి పితృమాతృ భక్తి

పార్వతికి గణేశ్వరుడు జన్మించిన తరువాతనే కుమారస్వామి పుట్టాడు. కుమారస్వామి మహాశూరుడు. కాగా హేరంబుడు మాతా పితరుల యందు ఎక్కువ భక్తిశ్రద్ధలు కలవాడుగా కనుపిస్తాడు.

గంగను శివుడు తన జటాజూటంలో దాచాడు. ఈ సంగతి పార్వతి గమనించింది. సవతు లిద్దరికి వాగ్వాదం జరిగింది. గంగకు కోపంవచ్చి పుట్టినింటికి వెళ్ళిపోయింది. పార్వతీదేవి ఒకసారి ఋతుస్నానం చేయవలసి వచ్చింది. కాని నీళ్ళు లేవు. శివుని ప్రార్థించింది. ఆయన విషయం గమనించాడు. గంగను తీసికొని వస్తేగాని నీళ్ళు దొరకవు. కోపగించి పోయిన గంగమ్మ అంత తేలికగా వస్తుందా? సరియైన బుద్ధిమంతుడు కావలసివస్తే, మన మూషికవాహనుడే శివుని ఆలోచనలో మెరిశాడు. "వినాయకా! నీవు పోయి బతిమాలి గంగను తీసికొనిరా!" అని ఆదేశించాడు. వినాయకుడు తన బుద్ధి నైపుణ్యంతో గంగాదేవిని బతిమాలి కైలాసానికి తీసికొనివచ్చి మాతా పితరులకు సంతోషం కలిగించాడు.

అయినా తన సవతి భర్త నెత్తినెక్కి కూర్చుండడం పార్వతి చూడలేకపోయింది. స్కందుని, విఘ్నరాజునుపిలిచి గంగను క్రిందకు దింపమన్నది. కాని వారు మావల్ల కాదు గౌతముడనే ఋషి దింపగల డన్నారు. మరి ఆగౌతమునేనా తీసికొని రమ్మన్నది పార్వతి. స్కందుడు కదలలేదు గాని, గణాధ్యక్షుడు మాత్రం బయలుదేరి వెళ్ళాడు. గౌతమునితో "పొలములో చచ్చి పడి ఉన్న నీ గోవును గంగాజలం తెచ్చి ప్రోక్షించు. నీకు వచ్చిన ఆపద తీరుతుందని" చెప్పాడు. గౌతముడు సంతోషించి మహేశ్వరుని ప్రార్థించి గంగను దింపి తీసికొని వెళ్ళాడు. ఆవిధంగా శూర్పకర్ణుడు తన తల్లి మనోభీష్టం నెరవేర్చగలిగాడు.

వినాయకుని వివాహం

విఘ్నరాజు, కుమారస్వామి పెద్దవాళ్ళయ్యారు. పెళ్ళి చెయ్యవలసి వచ్చింది. "వినాయకుడి పెళ్ళికి వెయ్యి విఘ్నాలన్నట్లు" ఎవరికి ముందు పెళ్ళి చేయాలనే సందేహం వచ్చింది. పెళ్ళికి వచ్చిన విఘ్నాలను గూర్చి వేరే కథలున్నాయి. చివరకు భూలోక ప్రదక్షిణం ఎవరు ముందుగా పూర్తి చేస్తారో వారికే ముందు వివాహ మన్నారు. కుమారస్వామి నెమలినెక్కి రివ్వునఎగిరిపోయాడు. వినాయకుడు మాత్రం అనిరుద్ధుడనే తన ఎలుక

మిగతా 6 వ పేజీలో)

కొంగు బంగారు గణనాథు గొలువ రండు!

రత్నరాసులను గోరడు పత్త్రిరే చాలు
తనివొంది కామితార్థముల నిచ్చు
భక్ష్య భోజ్యములకై వాంఛింప డుండ్రాల
కే మిచ్చి విద్యల నెల్లనిచ్చు
హారకేయూరాదు లాసింపడభిషేక
మునకె పొంగుచు విఘ్నముల్లనడంచు
చందన కర్పూర చర్చ కాంక్షింపడు
బూది మైపూతకే ముక్తి నొసగు

ఆస నేయడు రమ్య సింహాసనమును
హృదయ పీఠినొకింత తా విడిన జాలు
పార్వతీదేవి తనయుడు వట్టిబోళ
కొంగు బంగారు గణనాథు గొలువరండు

ప్రణవస్వరూపు నారాధింపగా రండు
పరమాత్మ తత్త్వానుభవము మీర
సిద్ధివిఘ్నేశ్వరు సేవింపగా రండు
కార్యసంసిద్ధికై కాంక్షతీర
వాగధిష్ఠానదైవంబు బూజింపుడు
లభియింప విద్యాకళానిరూఢి
ప్రమథ దేవగణాధిపతిని సేవింపుడు
పడయంగ స్వారాజ్య వైభవంబు

హాస్యరస దేవతాకృప నందుకొనుడు
అంతరింపంగ నపవాద హాస్యభయము
భాద్రపద శుద్ధ మందిదె వచ్చె చవుతి
ఆఖువాహను నర్చింపు డార్యులార!

— శ్రీ అక్కిరాజు వేంకటేశ్వర శర్మ




ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజీ అట్టా
వాడండి.
తయారుచేసినవారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (పి) లిమిటెడ్,
తాడేపల్లి.

అపూర్వ అవకాశము!
ఒకేసారి పూర్తిసొమ్ము చెల్లించకుండ స్టైయిన్‌లెస్‌స్టీల్ సామానులుపొందండి
'రవి స్టోర్సు' వారి ఆధునాతన వాయిదా పద్ధతిలో నేడే చేరండి!
సెప్టెంబరు 15 వ తారీఖు ఆఖరి తేది.
మిగతా వివరములకు: రవి స్టోర్సు,
ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట పెంటరు,
విజయవాడ-2.
NAVIN.

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్ రాఫిల్
గడువు పొడిగింపు
ముగింపు తేది : 31 డిశంబరు 63
డ్రా తేది : 15 ఫిబ్రవరి 64
రు. 25,000/- రు. 10,000/- రు. 5,000/- ఇంకను 185 ఇతర రొక్కం బహుమతులు.
టిక్కెట్లు ఎగ్జిబిషన్ (గ్రౌండ్సు), హైదరాబాద్‌లోను, అన్ని పంచాయత్ ఆఫీసులలోను దొరకును.

జలుబు మరియు జ్వరవిఘ్నములనుంచి
సత్వర, మరియు
పూర్తి నివారణకు
'ఆస్ప్రో'
జలుబును తొలివిఘ్నం కనబడగానే 'ఆస్ప్రో' సేవించండి. తలనొప్పి, పంటినొప్పి, వెన్నుపోటు, బహిష్టునొప్పులు, గొంతునొప్పి, నరములవ్యాధి, తదితర నొప్పులు, బాధలను కూడా 'ఆస్ప్రో' హాని లేకుండా, తప్పకుండా నివారిస్తుంది.
'ఆస్ప్రో'లో వున్న శక్తివంతమైన ఔషధము కంటె, నిరపాయముగా బాధను నివారించునది మరొకటి లేదని వైద్యశాస్త్రము రుజువు చేసినది. 'ఆస్ప్రో' ఒక పరిశుద్ధ ఔషధం కావడం మూలంగా, ప్రపంచమంతా లక్షలాది మంది బాధితులకు సత్వర బాధ నివారణకు విశ్వం వైద్యులు ఉపయోగిస్తున్నారు. 'ఆస్ప్రో'లో హానికరమైన ఔషధాలు లేవు. దీనిని సురక్షితంగా ఎంత కాలమైనా సేవించ వచ్చును. 'ఆస్ప్రో' లక్షలాది మందికి కుటుంబ ఔషధం. ప్రపంచంలో ఇంతయెక్కువగా అమ్ముడుపోతున్న బాధనివారిణి ఔషధం మరొకటి లేదు. ఎల్లప్పుడూ 'ఆస్ప్రో'ను దగ్గర వుంచుకొనండి.
'ఆస్ప్రో'
అన్నిటికన్న
సురక్షితమైనది, గుణకారి
నికోలాస్‌వారి తయారు　నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు
A.G.158.TEL.

పరమానందము
గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నింది తొణికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల నత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!

గొల్లభామ మార్కు
పూర్తి మీగడగల తియ్యని గడ్డ పాలు
NESTLÉ
నెస్సల్ ఉత్పాదన
JWT-NP 2657

మంచి బ్రష్



'ఆర్యన్' షేవింగ్ బ్రష్ ఎన్నుకో దగినది. ఎందుకనగా అది నున్నటి క్షౌరం నిమిత్తం ఎక్కువ నురుగును గలిగించును. ఈ బిగువైనట్టి మరియు చాలా అనుకూలమైన షేవింగ్ బ్రష్‌ను నిర్మించుటలో ఎన్నికైన శ్రేష్టమగు నైలన్ ఈకెలు ఉపయోగించబడినవి. గుణమును బట్టి అమ్మకమగుచున్న బ్రష్

కోరినన్ని పిడి రకములు మరియు సైజులలో లభించును

ఆర్యన్ షేవింగ్ బ్రష్

మీ పళ్లను అతి తెల్లగాను, అతి కాంతిగాను శుభ్రపరచుకొనుటకు ఆర్యన్ టూత్ బ్రష్ వాడండి.

అష్టాదశపురాణాలతో ఆలయ చరిత్రల అనుబంధీకరణం

—ఆగమ శిల్ప విద్వత్సదస్సు తీర్మానం

మధుర, ఆగస్టు 22:— అయిదురోజులుగా ఇక్కడ నారాయణపురంలో జరుగుతున్న ఆగమ శిల్ప భరత వ్యాస విద్వత్సదస్సు గతరాత్రితో సమాప్తమైంది.

దేవాలయాలన్నిటికీ సంబంధించిన స్థలపురాణాలు సేకరించి పుణ్యక్షేత్రాల చరిత్రలు సమగ్రంగా వ్రాయించి వాటిని అష్టాదశ ప్రసిద్ధ పురాణాలకు అనుబంధీకరించాలని సదస్సు తీర్మానించింది. ఇందునిమిత్తం ప్రాచీన తాళపత్ర గ్రంథాలు ఉన్న వ్యక్తులు, సంస్థలు సదస్సు సమాజంవారికి ఈ కృషిలో తగు సహకారమివ్వవలసిందని కూడా విద్వత్సదస్సు సూచించింది.

ఆగమ, శిల్పశాస్త్రాధ్యాపకులకు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కూడా తగు శిక్షణలు యివ్వడానికై సదస్సు సమాజానికి దాతలు ఉదారంగా విరాళాలివ్వాలని సదస్సు అభ్యర్థించింది.

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్యులవారు 'కంచి కామకోటిపీఠ వ్యాస భరతకళాది సదస్సమాజం' పేరున ఆగమశిల్ప బోధనా ప్రచారాలకుగాను ఒక సంస్థను స్థాపించారు.

వింత వింత కథల విఘ్నేశ్వరుడు

(5 వ పేజీ తరువాయి)

వాహనం ఎక్కి, ఎంతకాలానికి రాగలనో అని విచారించాడు. స్నానం చేసి పరిశుద్ధ మనస్కుడై వచ్చాడు. అతనికొక్క ఆలోచన తట్టింది. సూక్ష్మబుద్ధి అయిన ఆ వినాయకుడు తన కెదురుగానున్న పార్వతీ పరమేశ్వరులకు ఏడుసార్లు ప్రదక్షిణపూర్వక నమస్కారాలు చేశాడు. తను చేసిన ప్రదక్షిణాల వలన శాస్త్రానుసారం భూలోక ప్రదక్షిణఫలం సిద్ధించిం దన్నాడు. తల్లిదండ్రులు అంగీకరించి సిద్ధి, బుద్ధి అనే పేర్లుగల కన్యలతో వినాయకుని వివాహం వైభవంగా జరిపించారు. విఘ్నరాజుకు సిద్ధివల్ల క్షేముడు, బుద్ధివల్ల లాభుడు అనే పుత్రు లుదయించారు.

ఆధిపత్యం

దేవతలు, ఋషులుకూడ తమ కార్యాలలో పలురకాల విఘ్నాల నెదుర్కొనవలసి వస్తూంది. విఘ్నాలను తొలగించుకొనటానికి వారికి ఒకదేవతా స్వరూపం కావలసి వచ్చింది. అందరూ పరమేశ్వరుని ప్రార్థించారు. ఈ ఆధిపత్యం నాకు కావాలంటే నాకు కావాలని స్కందుడు, వినాయకుడు వాదులాడారు. సమస్త పుణ్య నదులలోను స్నానం చేసి ముల్లోకాలు తిరిగివచ్చిన వారికే విఘ్నాధిపత్యం సిద్ధిస్తుందని త్రిలోచనుడు ఒక పరీక్ష పెట్టాడు. కుమారస్వామి తన వాహనం ఎక్కి పరుగెత్తాడు. అప్పుడుగణపతిమాత్రం నిట్టూర్చి "తండ్రీ నా అసమర్థత నెరిగికూడా ఈవిధమైన కఠిన పరీక్ష విధించడం న్యాయమా! నన్ను అనుగ్రహించు" అని వేడుకొన్నాడు. "నారాయణ మంత్రం జపించు. మూడువందలకల్పాలు పుణ్యనదులలోస్నానంచేసిన ఫలితాన్నిపొందుతావు" అని నారాయణ మంత్రాన్ని వినాయకుడికి ఉపదేశించాడు. ఆ మహామంత్రాన్ని నిష్ఠతో జపిస్తూ గణపతి అక్కడే ఉండిపోయాడు.

కుమారస్వామి ప్రతి నదికీ స్నానం చేయటానికి వెడుతూండగా అంతకుముందుస్నానంచేసివస్తూ దేరి వస్తూన్న గజేశుడునెదురుపడుతూండేవాడు. ఈవిధంగా మూడుకోట్ల ఏభైలక్షల నదులలో తను కంటె ముందుగా గణపతి స్నానాలు చెయడం స్కందుడు గమనించి కైలాసానికివెళ్లి పరమేశ్వర సమీపంలో ఉన్న అగ్రజుని చూసి ఆయనికే విఘ్నాధిపత్యం ఇవ్వవలసిందిగా తండ్రికి నివేదించాడు.

ఆ కారణంవల్లనే భాద్రపద శుద్ధ చతుర్థినాడు విఘ్నాధిపత్యం లంబోదరుడికి లభించింది. అప్పటినుండే ఆయన విఘ్నేశ్వరుడు, విఘ్నరాజు, విఘ్నపతి అని పిలవబడుతున్నాడు. ఆరోజే వినాయకుని జన్మదినం కూడా కావటంవల్ల సమస్త ప్రజానీకం ఆయనను [illegible] ప్రార్థించి తమకు కలిగే విఘ్నాలను వదిలించుకుంటున్నారు. మనం ఏకోరికలు కోరుకున్నా విఘ్నాలు లేకుండా చేసి కోర్కెలు తీర్చే దేవుడవడంవల్లనే గణపతి చింతామణి గణపతిగాకూడా ప్రసిద్ధి పొందాడు. దారిద్ర్యదుఃఖాన్ని తొలగించుకో దలచినవారికి లక్ష్మీ గణపతి ఆరాధనం అత్యంతావశ్యకం. విద్యాభ్యాసం చేసేవారికి సకలశాస్త్ర పారంగతుడు, సకల విద్యా ప్రదాత అయిన గణనాథుని పూజ నవరాత్రులు పర్యంతం ఆచరణీయం. గణపతి స్తోత్ర పారాయణం, మహాగణాధిపతి మంత్ర జపం చేసినవారికి ఒనగూడని కోర్కెలు లేవు. ఏమైనా అభీష్ట సిద్ధికై సిద్ధివినాయక వ్రతం ఈనాడు ఆచరణీయము — శిరోధార్యము అయి ఉన్నది.

విజయవాడలో శాంతిభద్రతలు

ఎ యస్ పి వివరణ

విజయవాడ, ఆగస్టు 22:— విజయవాడలో ఇటీవలి నెలలలో శాంతిభద్రతలు అదుపులో వున్నాయని పట్టణ పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. జగన్మోహన్ నిన్న పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కొత్త ట్రాఫిక్ నిబంధనలు అమలు జరిపామనీ ప్రత్యేకంగా ఇందుకు నియమింపబడిన హోమ్ గార్డులను పోలీసులతోబాటు కూడా కొందర్ని ఈ పనిలో వినియోగించుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు.

గత ఆరునెలలలో ప్రమాదాల సంఖ్య తగ్గిందని ఆయన చెప్పారు.

శిక్షాస్మృతి నిబంధనల క్రింద అనేక సాంఘిక వ్యతిరేక చర్యలను అరికట్టడానికి చర్య తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

ఆస్తి చోరీ నేరాలు 108, ఇండ్ల తాళాలు బద్దలుకొట్టిన నేరాలు 55 జరిగాయనీ ఇందులో 85 కేసులు, 33 తాళాలు బద్దలు కొట్టిన నేరాలను ఆచూకీతీయడం జరిగిందనీ ఆయన చెప్పారు.

విజయవాడలో దొంగబంగారం స్వాధీనం

కేంద్ర ఎక్సైజ్ అధికారుల చర్య

విజయవాడ ఆగస్టు 22:— రక్షణ చట్టం నిబంధనలకు వ్యతిరేకంగాబంగారాన్ని దాచివుంచిన ఒక స్థానిక తాకట్టు వ్యాపారస్తుని దుకాణంలో నుంచి ఈ నెల 13 వ తేదీన ఎక్సైజు అధికారులు 4,466 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

కేంద్ర ఎక్సైజుశాఖ డిప్యూటీసూపరింటెండెంటు శ్రీ వి.ఎం. లాథమ్, ఇన్‌స్పెక్టరు శ్రీ పి. భిక్షేశ్వరరావు,సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.పుష్కరరావు గారలు ఈ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రు. 35 వేలు వుంటుంది.

రాష్ట్రపతితో ఓమర్‌ధానీ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 22 :— ఇండోనేసియన్ వైమానిక శాఖామంత్రి , వైమానిక దళాధ్యక్షుడు ఎయిర్ మార్షల్ ఓమర్‌ధానీ నిన్న యిక్కడ రాష్ట్రపతి డాక్టర్ శ్రీ రాధాకృష్ణన్‌ను కలుసుకొన్నారు.

ఆయన రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్‌ను విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్‌ను కూడా కలుసుకొన్నారు.

హైదరాబాద్, ఆగస్టు 22:— '[illegible] షేర్ల అమ్మకంకేసు' విచారణను నగర ఆరవ మేజిస్ట్రేటు శ్రీ ఐ. రామనారాయణరెడ్డి నిన్న సెప్టెంబరు 2కు వాయిదావేశారు.

ప్రముఖ సినిమాతారల ఆదాయపుపన్ను బాకీలు

రాజ్యసభలో అర్థికమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 22:— ప్రముఖ సినిమాతారలు కొందరు తమ ఆదాయం పన్నును చాలాకాలంనుంచి చెల్లించలేదని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నిన్న రాజ్యసభలో శ్రీ ఎ. ఎం. తారీక్ అడిగిన ప్రశ్నకు సమాధానంచెప్తూ తెలియజేశారు. ఆదాయంపన్నుచట్టంనిబంధనల క్రింద పెనాల్టీలు విధించడం, ఆస్తులను జప్తు చేయడం మొదలైన విధానాల ద్వారా వారివద్ద నుంచి బకాయీలను వసూలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.



ఒక సంవత్సరం గ్యారంటీ
మీ సేద్యానికి మేలైన ఇంజను.
లిస్టర్ మరియు పెట్టర్.
ఒకే ఒక నమ్మకమైన చోటు.
డీజెల్స్ స్పేర్స్ సర్వీస్,
8/49, [illegible] చెట్టి వీధి, మద్రాసు—1.

SRM 9 TEL

అన్నింటిలోనూ అతి ఉత్తమమైన వస్త్రాలకు ... 2x2 బుట్టా

శ్రీరామ్ మిల్స్ లిమిటెడ్
ఫర్గూసన్ రోడ్, బొంబాయి - 13



కాలివేళ్ల మధ్య ఒరుపుడు పుళ్ళు మడమ పగుళ్ళు

చర్మంలో సహజంగా వుండే చమురులు లోపించటంవల్ల కలుగుచున్నవి

"కాలివేళ్ళ మధ్య ఒరుపుడు పుళ్ళు, మడమ పగుళ్ళు లిచెన్‌సా వల్ల నయం కాగలవు: ఏమంటే, లిచెన్‌సా చర్మానికి పోషణ ఇస్తుంది. త్వరితగతిని దీర్ఘ కాలం నిలిచియుండేట్లు గుణమిస్తుంది.



చర్మ రుగ్మతలు **లిచెన్‌సా**కు శీఘ్రంగా లొంగుతవి
నేడే ఒక ట్యూబువాడి చూడండి

DZ 1613 TG

జె & యన్ కోటింగ్స్‌ను అమ్మేది నాణ్యతే

అనుభవం: బెర్గర్, జెన్‌సన్ & నికల్‌సన్ అంతర్జాతీయ సంస్థ సాధించిన సాంకేతిక పరిజ్ఞానంతో ఇండియాలో 40 సంవత్సరాలుగా గడించిన అనుభవం కలిసివున్నవి.

సాధన సంపత్తి: అత్యుత్తమమైన ముడి పదార్థాలతో, అత్యధునాతనమైన యంత్ర పరికరాలపై అనుపమ సాంకేతిక పరిజ్ఞానంతో ఇవి ఉత్పత్తి చేయబడుతున్నవి.

నాణ్యతపై అజ్మాయిషీ: [illegible] అత్యుత్కృష్ట ప్రమాణాలు, [illegible] పరిశోధన, [illegible] పర్యవేక్షణ వున్నందున సాటిలేని అలంకారపు పూతలుగా [illegible].

సర్వీసు: దేశం నలుమూలలా [illegible] జె & యన్ కోటింగ్స్‌లోని అన్ని రకాల రంగులను సర్వదా సిద్ధంగా వుంచుతాయి. [illegible] రంగులను గురించి సాంకేతిక ప్రవీణులు సర్వదా సముచిత సలహాలు ఇవ్వగలరు.



రోబియాలాక్ ప్లాస్టిక్ ఎమల్షన్ కళ్లు మిరుమిట్లుగొలిపే 120 రంగులలో లభించగలదు. దీనిని పూయడం తేలిక—త్వరితంగా ఆరిపోతుంది—కుంచెచారలు కనుపించవు. అతి మృదువుగావుండి, గోడలకు ఈ రంగులు చిరకాలం మనగలవు. ఎన్నిసార్లు కడిగినా, తుడిచినా రంగు వెలవదు. [illegible], గోడలకు, కప్పులకు, కొయ్య వస్తువులకు దీనికి దీటు [illegible].



జెన్సాలాక్ స్టోవింగ్ ఎనామెల్ చిరకాలం వాడుకలోవుండే లోహపు వస్తువులకు పూతలు పూయడానికి ఉద్దేశించబడింది. దీనిని వాడితే రంగు నిర్మలంగావుంది. అందంగా కనుపిస్తుంది. యంత్ర పరికరాలకు దీనికి మించినది లేదు. అందానికి అందంగావుండి, యంత్రాలకు రక్షణ చేకూర్చగల అనేక రంగులను జె & యన్ ఉత్పత్తి చేస్తున్నదని జ్ఞాపకం వుంచుకోండి.

రోబియాలాక్ సూపర్‌గ్లాస్ ఎనామెల్ రంగుల ఉత్పత్తిలో ప్రయోగించబడిన అభ్యుదయకరమైన సాంకేతిక పరిజ్ఞానాల ఫలితం. అసాధారణమైన జె & యన్ కోటింగ్స్ అనేక వర్ణాలలో, కాంతులీనుతూ వుండగలవు. లోపలి పూతలకు, వెలుపలి పూతలకుకూడా వాడవచ్చు. దుకాణాలు, షోరూమ్స్, థియేటర్లకు అత్యుత్తమమైనవి.

జెన్సన్ & నికల్సన్ (ఇండియా) లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 2, ఫెయిర్లీ ప్లేస్, కలకత్తా-1

JENT716 TEL

ఈ ప్రకటన ప్రాస్పెక్టసు కాదు. ఆసక్తిగలవారు పూర్తి వివరాలకై ప్రాస్పెక్టసు ప్రతిని తెప్పించుకొన ప్రార్థన.

ఈ ఇష్యూకు కేంద్ర ప్రభుత్వపు అనుమతి 19—3—'63 తేది, నం. F. 73-CCI|63|419 రు ఉత్తరముచే సవరింపబడిన 19-4-'62 తేది, నం. F. 487-CCI|61 ఆర్డరు ప్రకారము పొందబడినది. దీని పూర్తి ప్రతులనుకంపెనీ రిజిష్టర్డు ఆఫీసునందు ప్రజలు తనిఖీ చేసికొనవచ్చును. ఈ అనుమతి విప్పుటతో భారత ప్రభుత్వము ఇందలి స్కీమ్యొక్క ఆర్థిక శిష్టతను గురించిగాని, చేయబడిన ఏ స్టేటుమెంటుయొక్క యదార్థతను గురించిగాని, వాటిని గురించి వెలువరింపబడిన అభిప్రాయాలను గురించిగాని ఎట్టి బాధ్యతను వహించుట లేదని స్పష్టముగ గ్రహించవలెను.

ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో ఈ కొత్త పారిశ్రామిక సంస్థను స్థాపించుటకు కేంద్రప్రభుత్వంనుండి లైసెన్సు పొందబడియున్నది.27—8—'62, 12—12—'62 మరియు 21—2—'63 తేదీల నం. A.E. Ind. 13|43|60 ఉత్తరములచే సవరింపబడిన 29—8—1961 తేదీ, నం. L|7(5)|60|61-AEI లైసెన్సు మూలమున. దీని ప్రతులను కంపెనీ రిజిష్టర్డు ఆఫీసునందుగాని, నం. 1, వి. పళనిస్వామి నాయుడు వీధి, అవనాషి రోడ్డు, కోయంబత్తూరు వందలి కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసునందుగాని ప్రజలు తనిఖీ చూచుకొనవచ్చును. ఈ లైసెన్సు మంజూరు చేయుటలో, లేక విషయములో చేయబడిన ఏ స్టేటుమెంట్ల యాథార్థ్యతను గురించిగాని, వెలువరించిన అభిప్రాయాలను గురించిగాని, భారత ప్రభుత్వం ఎట్టి బాధ్యతను వహించుటలేదని స్పష్టముగ గ్రహించవలెను.

1956, కంపెనీస్ ఆక్టుయొక్క 60వ సెక్షన్ ప్రకారము ప్రాస్పెక్టసు ప్రతి ఒకటి, అందు తెల్పబడిన డాక్యుమెంట్లతో సహా, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్కు రిజిస్ట్రేషను కొరకు అందజేయబడియున్నది.

కంపెనీ షేర్లలో వ్యవహరించుటకు అనుమతికొరకును, అఫిషియల్ కొటేషను మంజూరుకును మద్రాసు హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు దరఖాస్తు చేయబడుచున్నది.

చందాలిస్టు 1963 సెప్టెంబరు 4వ తేదీన బ్యాంకింగు వేళలు ప్రారంభమగు వప్పుడు తెరువబడి 1963 సెప్టెంబరు 10వ తేదీన బ్యాంకింగు వేళలు ముగియువప్పుడుగాని, అంతకుముందుగ, 1963 సెప్టెంబరు 7వ తేదీన బ్యాంకింగ్ వేళలు ముగియుటకు ముందుగ మూత్రము కాకుండ, ఇంకు క్రింద ప్రజలకు జారీ చేయబడిన మొత్తమునకు పూర్తిగా చందాలు వచ్చినవెంటనేకాని ముగింపబడును.

మోపెడ్స్ ఇండియా లిమిటెడ్

(కంపెనీస్ ఆక్టు, 1956 క్రింద 1962, మే 30 వ పబ్లిక్ కంపెనీగా స్థాపింపబడినది)

షేరు మూలధనము

అధీకృతము పొందబడినది:

షేరు 1కి రు. 10/—ల చొప్పున ఈక్విటీషేర్లు	4,00,000	రు. 40,00,000
షేరు 1కి రు. 10/—ల చొప్పున క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేర్లు	1,00,000	రు. 10,00,000
		రు. 50,00,000

జారీ చెయ్యబడినది:

మెమోరాండం ఆఫ్ అసోసియేషన్లో సంతకము చేసినవారిచే చందా వేయబడినది: షేరు 1కి రు. 10/—ల చొప్పున ఈక్విటీషేర్లు	3,500	రు. 35,000
డైరెక్టర్లచేతను, వారి మిత్రుల చేతను సొసైటుకు చందావేయబడినది: షేరు 1కి రు. 10/—ల చొప్పున ఈక్విటీషేర్లు 1,26,500 పీటిమీద షేరు 1కి రు. 5/—లు పిలువబడినది		రు. 12,65,000
సాంకేతిక సహచరులైన మెస్సర్స్. మొటోబికేన్, పాంటిన్, ఫ్రాన్సు, వారికి నామినీలు వగైరా సప్లయికిగాను కేటా యించుటకు రిజర్వు చేయబడగల ఈక్విటీషేర్లు	20,000	రు. 2,00,000

పూర్తి మొత్తమునకు (at par) వసరముల చందా వేయుటకు ఇప్పుడు ప్రజలకు ఇవ్వజూపుచున్నది

ఒక్కొక్కటి రు. 10/—ల చొప్పున ఈక్విటీషేర్లు	2,00,000	రు. 20,00,000
		రు. 35,00,000

జారీచెయ్యబడిన మూలధనం దిగువరీతిని చెల్లించబడవలెను:

	ఈక్విటీ షేరు 1కి
ఏ. దరఖాస్తుపుడు	రు. 2—50
బి. కేటాయింపబడినప్పుడు	రు. 2—50
సి. మిగిలినది పిలుపుకు రు. 2—50ల చొప్పున పిలుపు పిలుపుకు మధ్య కనీసం రెండు నెలల విరామంతో రెండు పిలుపులతో చెల్లించవలెను. వీటిలో మొదటి పిలుపు కేటాయింపు తేదీనుండి మూడు నెలలకు ముందుగ ఉండదు	రు. 5—00
	రు. 10—00

షేరు పత్రములను కేటాయింపు తేదీ నుంచి నాలుగు నెలలలోపున కంపెనీ పంపును.

2,00,000 ఈక్విటీ షేర్ల ఇష్యూ దిగువ వివరింపిన ప్రకారము వివిధ పార్టీలచే అండర్రైట్ చెయ్యబడినది:

	అండర్రైట్ చెయ్యబడిన ఈక్విటీ షేర్ల విలువ
1. మెస్సర్స్. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, బి/1/174, నైజాం సుగర్ ఫ్యాక్టరీ బిల్డింగ్, ఫతే మైదాన్ రోడ్డు, హైదరాబాద్-4.	రు. 8,00,000
2. మెస్సర్స్. కెనరా బ్యాంక్ లిమిటెడ్, కోయంబత్తూరు	రు. 2,00,000
3. మెస్సర్స్. రాజారాం భాసిన్ అండ్ కం., షేర్ అండ్ స్టాక్ ఇన్వెస్ట్మెంట్ అడ్వయిజర్లు, ఎ—320, డిఫెన్సు కాలనీ, న్యూఢిల్లీ.	రు. 2,00,000
4. మెస్సర్స్. మెర్వాన్జీ బోమన్జీ దలాల్, షేర్ అండ్ స్టాక్ బ్రోకర్లు, అలహాబాద్ బ్యాంక్ బిల్డింగ్స్, బొంబాయి—1.	రు. 5,00,000
5. మెస్సర్స్. దలాల్ అండ్ కం., స్టాక్ అండ్ షేర్ బ్రోకర్లు, నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగు, పో. బా. నం. 149, మద్రాసు — 1.	రు. 3,00,000
	రు. 20,00,000

అండర్రైటర్ల స్థితి, ఆస్తులు వారు వారు పూనుకొన్న బాధ్యతలను నెరవేర్చుటకు తగినంతగా యున్నవని డైరెక్టర్లు అభిప్రాయపడుచున్నారు.

అండర్రైటర్లందరికిని వారు ఒక్కొక్కరు అండర్రైట్ చేసిన షేర్లయొక్క నామినల్ విలువమీద 2½% అండర్రైటింగ్ కమిషన్ చెల్లించబడును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్లు

1. **శ్రీ వి. ఎల్. బాలకృష్ణ నాయుడు,** వ్యాపారి, 268, అవనాషి రోడ్డు కోయంబత్తూరు—1. డైరెక్టరు మరియు మేనేజింగ్ ఏజన్సీ భాగస్వామి: 1. విజయలక్ష్మి మిల్సు లిమిటెడ్,కోయంబత్తూరు.2.నరసింహ మిల్సు ప్రైవేట్ లిమిటెడ్, సూలూరు మరియు నరసింహనాయకన్ పాళయం, కోయంబత్తూరు. డైరెక్టర్: మెస్సర్స్. రామకృష్ణామిల్సు (కోయంబత్తూరు) లిమిటెడ్, కోయంబత్తూరు-1, వగైరా.
2. **శ్రీ వి. ఎల్. గోవిందరాజులు,** భాగస్వామి, బ్యాంకరు, 'లక్ష్మిబర్', 65, రేస్ కోర్సు రోడ్డు, కోయంబత్తూరు-1. డైరెక్టరు: ప్రీమియర్ మిల్సు (కోయంబత్తూరు) లిమిటెడ్, వసంత మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు. జనరల్ మేనేజర్, పయనీర్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, కోయంబత్తూరు. మేనేజింగ్ ఏజంట్ల భాగస్వామి, మెస్సర్స్. లక్ష్మీనారాయణ టెక్స్టయిల్స్ లిమిటెడ్, కోయంబత్తూరు, వగైరా.
3. **శ్రీ శోభాచంద్ లాల్ వి. కోటక్,** వ్యాపారము, 'శక్తివిల్లా', అబూర్లం రోడ్డు, బొంబాయి—7. మేనేజింగ్ డైరెక్టర్, ఏషియన్ కేబిల్ కార్పొరేషన్ లిమిటెడ్, బొంబాయి. డైరెక్టర్, ఇండియన్ అల్యూమినియం కేబిల్స్ లిమిటెడ్, ఢిల్లీ. భాగస్వామి, కోటక్ అండ్ కం., బొంబాయి.
4. **శ్రీ టి.వి. లక్ష్మీనారాయణస్వామినాయుడు,** మర్చంటు, అవనాషిరోడ్డు, పీలమేడు, కోయంబత్తూరు—4. డైరెక్టర్: కుమారన్ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు, నాన్కో రబ్బర్ అండ్ ప్లాస్టిక్స్ లిమిటెడ్, కోయంబత్తూరు, వగైరా. మేనేజింగ్ ఏజన్సీ ఫరంలలో భాగస్వామి: 1. శ్రీ రంగ విలాస్ జిన్నింగ్, స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరుకు మేనేజింగ్ ఏజంట్లుయిన వి. ఎస్. గోవిందస్వామినాయుడు అండ్ కంపెనీ, 2. కోయంబత్తూర్ పయనీర్ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరుకు మేనేజింగ్ ఏజంట్లుయిన టి. ఆర్. నారాయణస్వామి అండ్ కంపెనీ, 3. కుమారన్ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరుకు మేనేజింగ్ ఏజంట్లుయిన పి. ఎస్. జి. వెంకటస్వామినాయుడు అండ్ కంపెనీ, కోయంబత్తూరు.
5. **శ్రీ మదన్లాల్ ఫతేపురియా,** మర్చంటు, 7, రఘునాథ్ మల్లిక్ లేన్, కలకత్తా—7. మేనేజింగ్ డైరెక్టర్, యారన్ సిండికేట్ లిమిటెడ్, కలకత్తా. డైరెక్టర్, మదన్లాల్ బ్రిజ్లాల్ ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా, వగైరా.
6. **శ్రీ ఎం. సిటి. పెతాచి,** ఇండస్ట్రియలిస్ట్, 'బెడ్ఫర్డ్ విల్లా', 7/8, లిత్ కాసిల్, నార్తువీధి, మద్రాసు—28, డైరెక్టర్: ట్రావన్కూర్ రేయన్స్ లిమిటెడ్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్, వగైరా.
7. **శ్రీ సి. సౌందరన్,** ఇంజనీర్, 10/4, పొన్నురంగం రోడ్డు, ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు—2. డైరెక్టర్, సావా ప్రైవేట్ లిమిటెడ్, కోయంబత్తూరు—8, వగైరా.
8. **శ్రీ కె. శ్రీనివాసన్,** ఇంజనీర్, 'కల్పన', అవనాషి రోడ్డు, కోయంబత్తూరు. డైరెక్టర్: 1. కస్తూరి మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు, 2. కోయంబత్తూర్ కాటన్ మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు—1, 3. సౌత్ ఇండియా టెక్స్టయిల్ రిసెర్చి అసోసియేషన్, కోయంబత్తూరు, వగైరా.
9. **శ్రీ వి. ఎల్. వెంకటపతి నాయుడు,** వ్యాపారి, 267, అవనాషిరోడ్డు, కోయంబత్తూరు — 1. డైరెక్టర్, మేనేజింగ్ ఏజన్సీ భాగస్వామి: విజయలక్ష్మి మిల్సు లిమిటెడ్, నరసింహ మిల్సు ప్రైవేట్ లిమిటెడ్, కోయంబత్తూరు—1. డైరెక్టర్, పదరన్ టెక్స్టయిల్స్ లిమిటెడ్, కోయంబత్తూరు, వగైరా.
10. **శ్రీ కె. ఎల్. వరదరాజన్.** వ్యాపారి, 267, అవనాషిరోడ్డు, కోయంబత్తూరు — 1. డైరెక్టర్, మేనేజింగ్ ఏజన్సీ భాగస్వామి: విజయలక్ష్మి మిల్సు లిమిటెడ్, కోయంబత్తూరు—8, నరసింహ మిల్సు ప్రైవేట్ లిమిటెడ్, కోయంబత్తూరు. డైరెక్టర్, అజంతా టెక్స్టయిల్స్ లిమిటెడ్, మ్యాఢిల్లీ.
11. **శ్రీ ఎం. వెంకటస్వామి,** వ్యాపారము, 81, పళుపతి మొదలియార్ వీధి. ఉడుమల్పేట. డైరెక్టర్, అమరావతి గైయింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్.

మానేజింగ్ ఏజంట్లు

మెస్సర్స్. వెంకటపతి అండ్ కం., 267, అవనాషిరోడ్డు, కోయంబత్తూరు.

బ్యాంకర్లు

1. కెనరా బ్యాంక్ లిమిటెడ్, కోయంబత్తూరు
2. యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్, కోయంబత్తూరు

బ్రోకర్లు

మద్రాసు

1. మెస్సర్స్. దలాల్ అండ్ కం., నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్, పో. బా. నం. 149, మద్రాసు — 1.
2. మెస్సర్స్. పాటర్సన్ అండ్ కం., పోస్టు బాక్సు నం. 48, 22, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు — 1.
3. మెస్సర్స్. సోమయాజులు అండ్ కం., 337, తంబుచెట్టి వీధి, మద్రాసు — 1.

కోయంబత్తూరు

1. మెస్సర్స్. దలాల్ అండ్ కం., 13/32, సుబ్రహ్మణ్య మొదలియార్ రోడ్డు, ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు — 2.
2. మెస్సర్స్. చెల్లం అండ్ కం., ప్రైవేట్ లిమిటెడ్, 15/55, పెద్దబజారు వీధి, కోయంబత్తూరు — 1.

బొంబాయి

1. మెస్సర్స్. మెర్వాన్జీ బోమన్జీ దలాల్, అలహాబాద్ బ్యాంకు బిల్డింగు, 45/47, అపోలో వీధి, ఫోర్టు, బొంబాయి — 1.
2. మెస్సర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, 70—ఎ, స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్సు, అపోలోవీధి, ఫోర్టు, బొంబాయి — 1.
3. మెస్సర్స్. దేవ్కరణ్ నాన్జీ అండ్ కం., 5, హమాం వీధి, ఫోర్టు, బొంబాయి—1.
4. మెస్సర్. బాట్లీవాలా అండ్ కరానీ, యూనియన్ బ్యాంక్ బిల్డింగ్, దలాల్ వీధి, బొంబాయి — 1.

కలకత్తా

మెస్సర్స్. సోహన్లాల్ ఏటీసియా అండ్ కం., 9, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా.

ఢిల్లీ

1. మెస్సర్స్. రాజారామ్ భాసిన్ అండ్ కం., ఎ—320, డిఫెన్సు కాలనీ, న్యూఢిల్లీ.
2. మెస్సర్స్. ఎస్. డి. కపూర్, ఢిల్లీ స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్, అసఫ్ అలీ రోడ్డు, న్యూఢిల్లీ.
3. మెస్సర్స్. హార్బన్స్ సింగ్ మెహతా అండ్ కం.,33, రీగల్ బిల్డింగ్, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ — 1.

బెంగుళూరు

1. మెస్సర్స్. పి. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీ శివ, ఫ్లాట్ నం. 6, నాల్లపవీధి, కెన్సన్ క్రాస్ రోడ్డు, బెంగుళూరు — 1.
2. మెస్సర్స్. ఎం. సంజప్పయ్య జాగీర్దార్, 181, కావల్రీ రోడ్డు, పో. బా. నం. 71, బెంగుళూరు — 1.

హైదరాబాద్

పి. బి. అఫ్జల్ పుర్కార్, సుల్తాన్బజార్, హైదరాబాద్.

ఆడిటర్లు

మెస్సర్స్. బ్రహ్మయ్య అండ్ కంపెనీ, చార్టర్డ్ ఎక్కౌంటెంట్లు, ఆంధ్ర ఇన్సూరెన్సు బిల్డింగ్, తంబుచెట్టి వీధి, మద్రాసు — 1.

శ్రీ కె. ఎస్. జి. సుబ్రహ్మణ్యం, ఎం. ఏ., ఎఫ్. సి. ఏ., ఏ. ఐ. సి. డబ్ల్యు. ఏ., చార్టర్డ్ ఎక్కౌంటెంట్, 129, శాస్త్రి రోడ్డు, కోయంబత్తూరు — 9.

రిజిష్టర్డు ఆఫీసు

3వ మైలు 4వ ఫర్లాంగు, తిరుపతి/రేణిగుంట రోడ్డు, దామినేడు గ్రామం, తిరుపతి పోస్టు, చిత్తూరు జిల్లా (ఆం. ప్ర.)

సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు

నం. 1, వి. పళనిస్వామినాయుడు వీధి, అవనాషి రోడ్డు, కోయంబత్తూరు — 1.

అంగీకారములు

పైన తెల్పిన బ్యాంకర్లు, బ్రోకర్లు, ఆడిటర్లు మండి తమతమ హోదాల్లో వారు వ్యవహరించుటకు అంగీకారములు లిఖితపూర్వకముగ పొందబడి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వద్ద దాఖలు చేయబడినవి. వీరు ఎవరుగాని ఇచ్చిన అంగీకారమును ఉపసంహరించుకొనియుండలేదు.

లక్ష్యములు

ఈ కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్లో తెల్పబడిన వివిధ లక్ష్యములలో, ప్రత్యేకించి మోపెడ్లు (ఆటో—సైకిల్లు) ఉత్పత్తి చేయు నిమిత్తమును 1962, మే 30వ తేదీన స్థాపింపబడినది.

ఉత్పత్తి లైసెన్సు

ఈ కంపెనీ ఇండస్ట్రీస్ (డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్స్) ఆక్టు, 1951 క్రింద సింగిల్ షిప్టు మీద సాలుకు 7500ల మోపెడ్లను ఉత్పత్తి చేయుటకు లైసెన్సు పొందియున్నది.

అభివృద్ధి అవకాశములు

అభివృద్ధి చెందుతున్న ప్రస్తుతపు ఆర్థిక స్థితిలో, తక్కువైన ధరపడి ఆధారము గల మన దేశానికి ప్రజలను చేరవెయ్యటానికి చౌకయైన, సాధుపైన మోటార్ కలిగిన రవాణాబండ్లు అవసరము. ఇందుకు జవాబు మోపెడ్ (ఆటో సైకిల్). మోపెడ్యొక్క స్పష్టమైన ప్రయోజనాలు ఇవి:

1. ఇంజను కెపాసిటి 50 సి. సి. కన్న తక్కువవటంచేత, పబ్లిక్ రవాణాబండ్ల తో పోల్చితే, దీని ఆపరేటింగ్ ఖర్చు అనుకూలంగా ఉంటుంది.
2. దీని రెండు స్ట్రోకు టెక్నిక్ ఈ బండికి ఇంధనం పొదుపును, శక్తిని, ఇంజనుకు చిరకాలజీవితాన్ని ఇస్తుంది.
3. మెస్సర్స్. మోటోబికేన్ వారి ప్రత్యేకంగా డిజైను చేయబడిన ట్రాన్స్మిషన్ (మోటోమాటిక్ గేర్ మార్పు మరియు ఆటోమాటిక్ క్లచ్— ఆటోమాటిక్ గేర్ మార్పు మరియు క్లచ్) పరిమితమైన శక్తిని, వేగాన్ని లేక ఎక్కువ శక్తిని, తగ్గు లోడునను వేగాన్ని అందుకొన గలగజేస్తుంది.
4. పైవాటి ఫలితంగా ఈ బండి ఒకమునిసిపిలిగాని, గ్రామసీమగాని, ఎలా వానాలను కుంటే అలా రవాణాకు అనుకూలిస్తుంది.
5. పెద్దల వల్ల జనసమ్మర్దమైన, ప్రమాదకరమైన ట్రాఫిక్ ఏరియాలలో సైకిలుమాదిరి తొక్కుకుంటూ వెళ్ళటానికి వీలవుతుంది.

లాభదాయకస్థితి

ఇప్పుడు అంచనా కట్టగలిగిన ఖర్చుల, వరుబడి ఆధారంగా, అనుకోని పరిస్థితులు లేని పక్షంలో, ఈ కంపెనీ తగినంత డివిడెండును చెల్లించగల స్థితిలో ఉండగలదని డైరెక్టర్లు అభిప్రాయపడుచున్నారు.

ముడిసరకులు, పరికరాలు

పరికరాలలో చాలాభాగమును, ముడి సరుకులలో కొన్నిటియును దేశీయముగానే లభిస్తున్నవి. కొద్ది ప్రాప్రయిటరీ ఐటములు, కొన్ని ముడి సరుకులు మాత్రం దిగుమతి చేసుకోవలసియుంటుంది.

ఫ్యాక్టరీ ఏర్పరచేస్థానం

ఈ ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, దామినేడు గ్రామం, తిరుపతివద్ద, తిరుపతి—రేణిగుంట రోడ్డుమీద 3వ మైలువద్ద స్థాపింపబడుతుంది. 65 ఎకరాల జాగా ఇదివరకే కొనబడింది. నీరు సమృద్ధిగా లభిస్తుంది. ఫ్యాక్టరీ జాగా మెయిన్ ట్రంకు రోడ్డుమీద రేణిగుంట జంక్షన్కు సమీపంగా ఉంది. ఈవిధంగా ఫ్యాక్టరీకి రైలు, రోడ్డు, నీటి సౌకర్యాలు నిశ్చితమై యున్నవి.

కట్టడపు లేఔట్ మోటోబికేన్ వారితో ఇదివరకే ఫైనలైజ్ చెయ్యబడింది. కట్టడపు నిర్మాణం శీఘ్రంగా కొనసాగుతున్నది.

విద్యుచ్ఛక్తి

ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ బోర్డు చీఫ్ ఇంజనీరుగారు కావలసిన విద్యుచ్ఛక్తిని తిరుపతినుంచి సప్లయి ఇవ్వటానికి సూత్రప్రాయంగా అంగీకరించియున్నారు.

విదేశీయ సాహచర్యం

మోపెడ్ల ఉత్పత్తిలో ప్రముఖ సంస్థ, ప్రపంచ ఖ్యాతిపొందినవారిలో ఒకరు అయిన పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ మెస్సర్స్. ఆటిలియర్ డి లా మోటోబికేన్, పాంటిన్, ఫ్రాన్సు, ఈ కంపెనీకి సహచరులు. వీరికి స్పెయిను, ఐవరీ గోల్డుకోస్టు వగైరాలలో లైసెన్సు క్రింద పనిచేస్తున్న ఫ్యాక్టరీలు ఉన్నవి. మెస్సర్స్. ర్యాలీన్వారితో కలిసి ద్యాలీ మోటోబికేన్ ఇంజన్లు ఉత్పత్తి చేస్తున్నారు. మోపెడ్ల ఉత్పత్తికి వీరు తమ సాంకేతిక సహాయాన్ని పూర్తిగ ఇవ్వగలరు. వీరు మన ఇంజనీర్లకు కూడ తమ ఫ్యాక్టరీలో ట్రెయినింగు ఇవ్వగలరు,ఉత్పత్తికి తోడ్పడటానికిగాను తమ ఇంజనీర్లను నియోగించగలరు.

వీరు కంపెనీయొక్క ఈక్విటీషేర్లలో రు. 2 లక్షలు పెట్టుబడికూడ పెట్టనున్నారు. వీరు ఈ కంపెనీకి ఇండియాలో మోపెడ్లను తయారుచేసేందుకు, అమ్ముకునేందుకు ఏకైకమైన హక్కును మంజూరుచేసియున్నారు. పాకిస్తాన్, సింహళం, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్లకు ఎగుమతిచేసే హక్కునుకూడ ఈ కంపెనీకి మంజూరు చేసియున్నారు.

వీరు ఇచ్చియున్న హక్కులకుగాను మెస్సర్స్. మోటోబికేన్కు ఈ కంపెనీ ఇండియాలో అమ్మిన బండి 1 కి 1.22 యు. ఎస్. డాలర్ల చొప్పున, ఎగుమతి చేసిన బండి 1 కి 1.83 యు. ఎస్. డాలర్ల చొప్పున రాయల్టీ ద్వారా ప్రతిఫలం ఇవ్వవలసియుంది. ఈ రాయల్టీ భారతదేశపు పన్నులు, డ్యూటీలు లేక నికరమైనది.

భారత ప్రభుత్వం 12—4—1962 తేదీ నం. A. E. Ind. 13(43)/60 ఉత్తరం ప్రకారం ఈ సాహచర్యాన్ని ఆమోదించియున్నది.

సాంకేతిక ఉద్యోగులు

ఈ కంపెనీకి శ్రీ సి. సౌందరన్, బి. ఇ. (మద్రాసు), ఎం. ఎస్సి. (సర్ద్యూ) గారి అనుభవ సంపత్తికూడ లభిస్తున్నది. వీరు డైరెక్టరు, మానేజింగ్ ఏజన్సీ భాగస్వామి కూడ అయియున్నారు.

ఈ కంపెనీ శ్రీ సి. త్యాగరాజన్, బి.ఇ. (మెకానికల్)(మద్రాసు), ఎం. ఎస్సి. (మెకానికల్ ఇంజనీరింగ్)(కన్సెక్టికట్), ఎం. ఎస్సి. (ఏరోనాటికల్ ఇంజనీరింగ్) (రెన్స్లర్ పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్)(యు. ఎస్. ఏ.) గారిని కూడ వర్క్సు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగ నియమించియుంది. అమెరికాలో ఉన్నప్పుడు వీరు అమెరికా ప్రభుత్వపు ఎయిర్ఫోర్సు ప్రాజెక్టుతో సంబంధము కలిగియుండిరి.

ఈ కంపెనీ వివిధమైన సాంకేతికావసరాలకు తగినట్టి శిక్షిత ఉద్యోగులనుకూడ శిక్షణనిచ్చే ఏర్పాట్లు చేయుచున్నది. వర్క్సు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరును, ముఖ్య ఇంజనీరును మోటోబికేన్ వారి ఫ్యాక్టరీలలో శిక్షణ పొందటానికి ఫ్రాన్సు వెళ్లియున్నారు.

ప్రాజెక్టు ఖరీదు

	అంచనా
జాగా, కట్టడములు	రు. 7,66,000
ప్లాంటు, మెషినరీ, ఎక్విప్మెంటు	రు. 28,86,000
అండర్రైటింగ్ కమిషను, షేర్ ఇష్యూ ఖర్చులతోసహా ప్రారంభ వ్యయము	రు. 1,80,000
పని ప్రారంభానికి పూర్వపు వ్యయం	రు. 2,37,500
స్టోర్లు, ముడిసరుకులు వగైరా కలుపుకు వర్కింగ్ కాపిటల్	రు. 15,53,000
చిల్లరలు	రు. 1,17,500
	రు. 57,50,000

ఇంచుమించు రు. 21.63 లక్షల విలువగల మెషినరీ దిగుమతి చేసికోవలసియుంది. దీనిలో రు. 8.93 లక్షల విలువ కట్టబడిన మెషినరీ దిగుమతి చేసికొనటానికి లైసెన్సులు వచ్చియున్నవి. సాంకేతిక సహచరులైన మోటోబికేన్వారు ఇంచుమించు రు. 2 లక్షల విలువగల మెషినరీని సప్లయి చెయ్యగలరు. దీనికి కూడ దిగుమతి లైసెన్సు పొందబడింది. మిగిలిన రు. 10.70 లక్షలకు కావలసిన విదేశ మారకపు అప్పును ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మంజూరుచేసియున్నది.

రు. 7.12 లక్షల విలువగల దేశంలో తయారయినట్టి, రూపాయంలో చెల్లించవలసినట్టి మెషినరీ కొనుబడికి ఇదివరకే ఆర్డర్లు ఇవ్వబడినవి. దీనిలో రు. 1.85 లక్షల విలువకట్టబడిన మెషినరీ ఇప్పటికే ఫ్యాక్టరీ స్థలానికి చేరుకున్నది. మిగిలిన మెషినరీ త్వరలో రాగలదని తలచబడుచున్నది.

దిగుమతి చెయ్యవలసిన మెషినరీకి త్వరలో ఆర్డర్లు ఇవ్వబడుతున్నవి.

పైన తెల్పిన అవసరాలను దిగువ చూపిన విధంగా సమకూర్చుకొన తలపెట్టబడింది.

షేరు మూలధనం	రు. 35,00,000
ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి పెద్ద మొత్తపు అప్పు	రు. 15,00,000
వర్కింగ్ మూలధనంకొరకు బ్యాంకు అప్పు	రు. 5,00,000
అడ్వాన్సులు (వర్కింగ్ మూలధనపు అవసరాలకు)	రు. 2,50,000
	రు. 57,50,000
• విదేశ మారకపు అప్పు	రు. 10.70 లక్షలు
రూపాయల అప్పు	రు. 4.30 లక్షలు

కనీసపు చందా

ప్రస్తుతపు ఇష్యూ విషయంలో డైరెక్టర్లు షేర్ల కేటాయింపుకు ఉపక్రమించగల కనీసపు చందా రు. 20,00,000/—. ఇది షేరు 1 కి రు. 10/— ల చొప్పున 2,00,000 ఈక్విటీ షేర్లతో కూడినది. వీటిపైన్ని రు. 2.50 దరఖాస్తుపై చెల్లించవలెను. పైన తెల్పబడిన అండర్రైటింగ్ ఏర్పాట్లరీత్యా ఈ మొత్తం చందా కంపెనీకి పూర్తిగ హామీగా చేకూరగలదు.

పన్ను సదుపాయములు

డెవలప్మెంట్ రిబేట్ విషయంలో ఈ కంపెనీ రాబడిపన్ను చట్టంక్రింద ప్రత్యేక సదుపాయాలు పొందగలదు. ఇందుకుతోడు, నూతన పారిశ్రామిక సంస్థగ 1961 రాబడి పన్ను చట్టం 84 వ సెక్షను క్రింద కంపెనీ పనిచేసిన మొదటి అయిదు సంవత్సరాలకు వినియోగింపబడిన మూలధనంమీద లాభాలకు 6% వరకు రాబడిపన్నునుండి మినహాయింపు పొందగలదు.

వ్యాపార ప్రారంభము

ఈ కంపెనీ 1962, మే 30 వ తేదీన స్థాపింపబడింది. వ్యాపార ప్రారంభపు సర్టిఫికెటు 1962, నవంబరు 8 వ తేదీన పొందబడింది.

మానేజింగ్ ఏజంట్లు

1963, జనవరి 17 వ తేదీన జరుపబడిన సర్వసభ్య సమావేశపు ఒక తీర్మానం ద్వారా ఆర్టికిల్ 93(బి)(1) ప్రకారం మెస్సర్స్. వెంకటపతి అండ్ కంపెనీ ఈ కంపెనీ మానేజింగ్ ఏజంట్లుగ నియమింపబడినారు. ఇట్టి నియామకమునకు అవసరమైన కేంద్ర ప్రభుత్వపు ఆమోదం కేంద్ర ప్రభుత్వపు 1963, ఏప్రిల్ 6 వ తేదీగల నం. 9(52)—C III /63 ఉత్తరం ప్రకారం పొందబడింది.

డైరెక్టర్లు

డైరెక్టర్ల సంఖ్య, ఎక్స్—అఫిషియో డైరెక్టర్లతోసహా, ఆయిదుకు తక్కువగాని, 16 కు ఎక్కువగాని అయియుండదు.

లైఫ్ డైరెక్టరు, డిబెంచరు డైరెక్టరు, లేక ప్రభుత్వ డైరెక్టరు, లేక ఏ ఫైనాన్స్ కార్పొరేషన్చేగాని, అప్పు ఇచ్చు ఇతర సంస్థలచేగాని నియమింపబడిన డైరెక్టరు గాక ఈ కంపెనీయొక్క ప్రతి డైరెక్టరుకును అర్హతలు ఇతరులతో జాయింటుగా గాక తన పేరున కంపెనీలో మొత్తం నామినల్ విలువ కనీసం రు. 5,000/— లు గల షేర్లు కలిగియుండుట. ఆక్టుయొక్క 270 వ సెక్షను నిబంధనలను తృప్తిపరచటం వీరి విధియై యుంటుంది.

డైరెక్టర్ల ఇంటరెస్టు

ప్రతి డైరెక్టరును కంపెనీలో చందావేసిన లేక తమకు కేటాయింపబడగల షేర్లమేరకును, బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశానికి హాజరైనందుకు తాము పొందదగిన సిట్టింగ్ ఫీజునందును ఇంటరెస్టు కలిగియున్నారు.

శ్రీ వి. ఎల్. బాలకృష్ణనాయుడు, శ్రీ వి. ఎల్. వెంకటపతి నాయుడు, శ్రీ కె. ఎల్. వరదరాజన్, శ్రీ సి. సౌందరన్ మెస్సర్స్. వెంకటపతి అండ్ కంపెనీ భాగస్వాములు, కాగా వారు ఆ ఫరంకు చెల్లింపదగిన మానేజింగ్ ఏజన్సీ కమిషనుతో ఇంటరెస్టు కలిగియున్నారు. వీరు ప్రతిఒక్కరూ ఈ ఫరంలో 25% వాటా కలిగియున్నారు.

ప్రమోటర్, డైరెక్టర్ అగు శ్రీ కె. ఎల్. వరదరాజన్ మొదట్లో కంపెనీ వ్యాపార ప్రారంభపు సర్టిఫికెటు పొందియుండకపోవటంచేత స్థలాన్ని తన పేరటకొని,దాన్ని తనకైన ఖరీదు మొత్తం రు. 46,030/— లకు కంపెనీకి ట్రాన్స్ఫరు చేసియుండిరి. కనుక వీరు కంపెనీచే కొనబడ్డ స్థలంలో వెండార్గ ఇంటరెస్టు కలిగియున్నారు. ఈ అమ్మకంలో వీరు ఎట్టి లాభంపొంది యుండలేదు, కాగా, శ్రీ కె. ఎల్. వరదరాజన్ ఈ వ్యవహారంలో పైన తెల్పిన మేరకు ఇంటరెస్టు కలిగియున్నారు. స్థలానికిగాను చెల్లింపబడిన బాకీన్ను రు. 300/— లు దీన్ని అనుకొనియున్న ఒక జాగాకు అద్వాన్సు.

శ్రీ వి. ఎల్. బాలకృష్ణనాయుడు, శ్రీ వి. ఎల్. వెంకటపతి నాయుడు, శ్రీ కె. ఎల్. వరదరాజన్, శ్రీ సి. సౌందరన్ సావా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లయి, సావా ప్రయివేట్ లిమిటెడ్లో 20% షేర్లు కలిగియున్నారు. కనుక ఈ కంపెనీ ఉత్తర్వుల్లో సావా ప్రయివేట్ లిమిటెడ్తో సాలుకు రు. 3 లక్షల మేరకు చేసికొనియుండి కంపెనీ జనరల్బాడీచే అధికారపరచబడియుండు ఏ కంట్రాక్టులోనైనను వీరు ఇంటరెస్టు కలిగియుండునట్లు పరిగణింపబడవలెను.

శ్రీ కె. శ్రీనివాసన్ ఈ కంపెనీకి ప్రింటింగ్ పనిని, స్టేషనరీ సప్లయిని చేసిపెట్టుచున్న కస్తూరి ప్రింటింగ్ ప్రెస్ ప్రొప్రయిటరు. గనుక వీరు ఆ రీత్యా ప్రింటింగ్, స్టేషనరీకి ఈ కంపెనీ చేసియుండిన, చెయ్యగల ఆర్డర్ల విషయంలో ఇంటరెస్టు కలిగియున్నవారుగ పరిగణింపబడుచున్నారు.

ఈ కంపెనీ శ్రీ సి. త్యాగరాజన్ను వర్క్సు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగ రు. 900—100—1800 ల గ్రేడు స్కేలుమీద ప్రావిడెంట్ఫండ్, బోనసు సదుపాయాలతో నియమించియున్నది. ఈయన శ్రీ వి. ఎల్. బాలకృష్ణ నాయుడు, శ్రీ వి. ఎల్. వెంకటపతినాయుడు, శ్రీ కె. ఎల్. వరదరాజన్, శ్రీ సి. సౌందరన్లకు బంధువు. కనుక ఈ వ్యవహారంలో వారు ఈ మేరకు ఇంటరెస్టు కలిగియున్నట్లు పరిగణింపబడవలెను.

ప్రమోటర్ల ఇంటరెస్టు, వారికి చెల్లుబడి

ప్రమోటరుకు ఎన్నడుగాని ప్రమోషన్ డబ్బు ఏమియు చెల్లించబడియుండలేదు, చెల్లింపవలసి లేదు. అయితే, ప్రారంభ వ్యయముల సందర్భంలో కంపెనీ ప్రమోషనుకుగాను, విదేశ పర్యటన, దర్యాప్తు, స్కీము నెగోసియేషన్, కొలాబొరేషన్ల నిమిత్తము, ఇంకను యితర వ్యయములకును వీరు యదార్థంగా పెట్టిన ఖర్చు మొత్తము రు. 69,067.90 నయాపైసలకును, జాగా కొనగోలుకుగాను చెల్లించిన అద్వాన్సు, అనగా రు. 46,030/— లకును గాను వీరికి చెల్లింపబడింది, తీర్మానం చెయ్యవలసియుంది. స్థలానికిగాను చెల్లింపబడిన బాకీన్ను రు. 300/- లు దీనిని అనుకొనియున్న ఒక జాగాకు అడ్వాన్సు. కంపెనీతో వ్యవహారములలో ప్రమోటరుయొక్క ఇతర ఇంటరెస్టు డైరెక్టర్ల ఇంటరెస్టు క్రింద తెల్పబడింది.

అండర్ రైటింగ్ కమిషను, బ్రోకరేజి, షేరు ఇష్యూవ్యయములు కలుపుకు ప్రారంభవ్యయములు

ప్రారంభవ్యయములు వగైరా ఇంచుమించు రు. 1,80,000/- కాగలవని అంచనా వెయ్యబడింది. ఇందులో రు. 44,297.25 నయాపైసలు ఖర్చు ఇప్పటికే అయింది. దీనిలో రు. 42,763.60 శ్రీ కె. ఎల్. వరదరాజన్చే ఖర్చుపెట్టబడింది. కంపెనీ వీరికి ఈ మొత్తాన్ని తిరిగి ఇచ్చివేసింది. మిగిలింది ఈ ఇష్యూ రాబడులనుంచి చెల్లింపబడుతుంది.

వోటింగు హక్కులు

ప్రిఫరెన్సు షేరుహోల్డర్లకు వోటింగ్ హక్కులు ఆక్టుయొక్క 87 వ సెక్షనులో నిర్దేశింపబడినట్లుండును. ఈక్విటీ షేరుహోల్డర్ల విషయంలో స్వయంగా హాజరైయున్న ప్రతి మెంబరును చేతులుచూపటంమీద ఒక వోటు కలిగియుండును. పోల్ సందర్భంలో మెంబరుయొక్క వోటింగు హక్కులు 87 వ సెక్షనులో తెల్పబడినట్లు ఉండును. కంపెనీ ఇంతవరకు ఎట్టి ప్రిఫరెన్సు షేర్లును జారీ చేసియుండలేదు.

కంపెనీ షేర్ల విషయంలో అన్ని పిలుపులను, తాను చెల్లించవలసిన ఇతర మొత్తములను చెల్లించియున్నవే తప్ప ఏ మెంబరును ఏ సర్వసభ్య సమావేశంలోను వోటు వేయుటకు హక్కు కలిగియుండడు.

బ్రోకరేజి

నరిగణింపబడిన ఏ బ్రోకరుయొక్కగాని బ్యాంకుయొక్కగాని ముద్రకలిగియున్న దరఖాస్తుల విషయంలో అన్ని కేటాయింపులమీదను, ఇంకను, బ్రోకర్లకు వారు తీసికొన్న షేర్ల విషయంలోను, లేక వారిచే వెయ్యబడి, లేక సేకరించబడి వారి ముద్ర కలిగియున్న దరఖాస్తుల విషయంలోను 1% బ్రోకరేజి చెల్లింపబడుతుంది. మెమోరాండంయొక్క సంతకందార్లచేతను, డైరెక్టర్లు, వారి మిత్రులచే తమతీసికొనబడిన 1,30,000 ఈక్విటీ షేర్లమీదను, సాంకేతిక సహచరులకు కేటాయింపబడగల 20,000 ఈక్విటీ షేర్లమీదను ఎట్టి బ్రోకరేజియు చెల్లింపబడదు.

తనిఖీ

ప్రాస్పెక్టసు ప్రతులను, అవసరమైన డాక్యుమెంట్లను కంపెనీ రిజిష్టర్డు ఆఫీసువద్దగాని, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసువద్దగాని ఆఫీసు పనిచేసే ఏ రోజునైనా, ఆఫీసువేళలలో లిస్టు ముగింపబడేవరకు తనిఖీ చేసికొనవచ్చును.

దరఖాస్తు, కేటాయింపు

షేర్లకు దరఖాస్తు ప్రాస్పెక్టసుతో పాటు ఉండు ఫారముతో పంపవలెను. దరఖాస్తు కనీసం 50 షేర్లకై యుండవలెను.

పక్రమంగా పూర్తిచేయబడిన దరఖాస్తు ఫారాలు, షేరు 1 కి రు. 2—50 నయాపైసల చొప్పున దరఖాస్తు డబ్బుకు చెక్కులు లేక డిమాండు డ్రాఫ్టులతోసహా, చందా లిస్టు ముగింపవకపూర్వం కంపెనీ రిజిష్టర్డు ఆఫీసువద్దగాని, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసువద్దగాని, కెనరా బ్యాంక్ లిమిటెడ్, దాని బ్రాంచీలతోసహా కంపెనీయొక్క అండర్రైటర్లకు లేక బ్రోకర్లకు లేక బ్యాంకర్లకు గాని, మద్రాసు,బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, బెంగుళూరు, హైదరాబాద్లలో దరఖాస్తులు, డబ్బు తీసికొనటానికి వద్దుపాయాలు చెయ్యబడిన బ్యాంకుల బ్రాంచీలవద్ద గాని డెలివరీ చెయ్యవలెను.

చెల్లింపులు పైన తెల్పిన చోట్లలోనున్న ఏ బ్యాంకుమీదగాని డ్రా చెయ్యబడిన క్రాస్ చేసిన చెక్కుల, డిమాండు డ్రాఫ్టుల ద్వారా చెయ్యవలెను. ఇతరచోట్లమీది చెక్కుల లేక డ్రాఫ్టులలో చెక్కు లేక డ్రాఫ్టు 1 కి, కనీస మొత్తం రు. 0—75 నయాపైసలకు లోబడి, మాటికి రు. 0—25 నయాపైసల చొప్పున బ్యాంకు చార్జీలు చేర్చవలెను.

చెక్కులు లేక డ్రాఫ్టులు క్రాస్చేసి "మోపెడ్స్ ఇండియా లిమిటెడ్" కు చెల్లింపబడునట్లు పంపవలెను, లేదా కంపెనీయొక్క బ్యాంకర్లలో ఒకరికి చెల్లింపబడునట్లు 'మోపెడ్స్ ఇండియా లిమిటెడ్' అక్కౌంటుగ మార్కుచేసి పంపవలెను. ప్రతి దరఖాస్తుతోను వేరు వేరుగ చెక్కు లేక డ్రాఫ్టు చేర్చి పంపవలెను.

ప్రాస్పెక్టసు కాపీలను, దరఖాస్తు ఫారములను కంపెనీ రిజిష్టర్డు ఆఫీసునుంచిగాని, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు, నం. 1, వి. పళనిస్వామి నాయుడు వీధి, అవనాషిరోడ్డు, కోయంబత్తూరు నుంచిగాని, కంపెనీయొక్క అండర్రైటర్ల, లేక బ్రోకర్ల వద్దనుంచిగాని, కంపెనీయొక్క బ్యాంకర్ల వద్దనుంచిగాని ఆట్టి బ్యాంకర్ల బ్రాంచీల వద్దనుంచిగాని పొందవచ్చును.

శిల్ప, ఆగమశాస్త్రాల మధ్య సన్నిహిత సంబంధం

ఆగమ విద్వత్ సదస్సులో జరిగిన చర్చ వివరాలు

మధురై, ఆగస్టు 21:— శైవవైష్ణవ దేవాలయాల నిర్మాణంలో హెచ్చుసామ్యం ఉండడమే గాక శిల్ప ఆగమశాస్త్రాలమధ్య సన్నిహిత సంబంధం ఉన్నదని మంగళవారం ఆగమవిద్వత్ సదస్సులో శిల్పశాస్త్రాలపై జరిగిన చర్చలో తెలిందీ.

శిల్ప, వాస్తు శాస్త్రాలకు సంబంధించిన గ్రంథాలను గురించి తెలుసుకొనడానికి ఈ చర్చలు ప్రారంభమయాయి.

కాశ్యపం, శిల్పరత్న, వాస్తువిద్య, సరస్వతీయం, విశ్వకర్మప్రకాశ్, వాస్తురాజవల్లభ, మొదలగు గ్రంథాలు ఇంతకితమే ప్రకటింపబడ్డాయి.

చిత్రకాశ్యప, మహాకాశ్యప, మనుసారం, నారాయణీయం మొదలగు గ్రంథాలను అచ్చొత్తించి ప్రకటించవలసి ఉన్నది.

గర్భగృహం, అంతరాళం, పావకాశ అంతరాళం, మహామండపం, అర్థమండపం మొదలగునవి దేవాలయానికిఉండాలని పండితులుతెలియజేశారు.

ఇక చిన్న దేవాలయానికి గర్భగృహం, అర్ధమండపం మాత్రమే ముఖ్యమని పేర్కొన్నారు.

శివాలయానికి పంచప్రాకారాలు, విష్ణ్వాలయానికి సప్తప్రాకారాలు ఉండాలి. రెండు దేవాలయాలలోను ప్రథమ, పంచమ ప్రాకారాలలో పరివార దేవతలను ప్రతిష్ఠించరాదు.

గోపురాలు పదునెనిమిదిరకాలు. అంతస్థులు పదహారు వరకు ఉండవచ్చు. ప్రాకారాలసంఖ్య ననుసరించి గోపురాల అంతస్థులుంటాయి.

విమానాలపై గణపతి, దుర్గ, దక్షిణామూర్తి విగ్రహాలను మలచవచ్చును.

చర్చలో పాల్గొన్న పండితులు సంస్కృత శ్లోకాలను చదువుతూ ప్రమాణాలను చూపెట్టారు. శ్లోకాల అర్థాలను వివరించి చెప్పారు. ఈ పండితులలో ఒకరికి ఆంగ్లభాషలో కూడా పాండిత్యం ఉంది.

సాయంకాలంకూడా దేవాలయ నిర్మాణంపై చర్చజరిగింది. శిల్పశాస్త్రంలో ముప్పదిరెండు శాఖలున్నవని ఒక పండితుడు తెలియజేశారు. పలువురు ప్రముఖులు చర్చలో పాల్గొన్నారు.

వాస్తు పాఠశాల విద్యార్థులు పటాలను ప్రదర్శించి వారికి బోధించిన విషయాలను తెలియజేశారు.

దేవాలయాలకు రంగులు వేసే విధానాన్ని గురించి శ్రీ డి. ఎస్. పరమశివం పేర్కొన్నారు.

"ఫిలిం స్లైడ్స్" ద్వారా వాస్తుశాస్త్రం ఎలా అభివృద్ధి పొందినదీ తెలియజేశారు.

దేవాలయ పూజా ప్రాముఖ్యాన్ని గురించి శ్రీ బాలసుబ్రహ్మణ్య అయ్యర్ వివరించారు.

భారతంపై ప్రసంగంతో రాత్రి సాంస్కృతిక కార్యక్రమం ప్రారంభమయింది. నృత్య ప్రదర్శన, ఫిలిం ప్రదర్శనలు జరిగాయి.

పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, ఆగస్టు 22:— పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా ముప్పవరం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ ఎ. కృష్ణమూర్తిని ఆగస్టు 30 నుండి అపదవిలోనుంచి తొలగిస్తూ కొవ్వూరు ఆర్. డి. ఓ. ఉత్తర్వులు జారీచేశారు.

నేపాల్‌లో సోవియెట్ వ్యతిరేక ప్రచారం

చైనీస్ దౌత్యప్రతినిధుల కుటిల ప్రయత్నాలు

ఖాట్మండూ, ఆగస్టు 22:— అణ్వస్త్ర పాటవపరీక్షల నిషేధం ఒప్పందంపై మాస్కోలో సంతకాలైనప్పటినుంచీ ఖాట్మండూలోని చైనీస్ దౌత్య కార్యాలయంవారు సోవియట్ వ్యతిరేక ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

చైనీస్ దౌత్యోద్యోగి శ్రీ లీ షుంగ్—హో ఇటీవల కొందరు నేపాలీ పత్రికా విలేఖరులను ఆహ్వానించి, అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం విషయంలో సోవియట్ ప్రభుత్వ విధానాలను నిందాపూర్వకంగా విమర్శిస్తూ వ్రాసిన ఒక వ్యాసాన్ని వారికి చదివి వినిపించారని "నేపాల్ రివ్యూ" అనే వామపక్షీయ ఇంగ్లీషు వారపత్రిక తాజా సంచికలో వెల్లడించబడింది.

ఒప్పందాన్ని హర్షిస్తున్న నేపాల్ ప్రభుత్వ విధానాన్ని అవమానించాలన్న తలంపుతోనే చైనీస్ దౌత్య కార్యాలయంవారు ఈవిధంగా అక్కడి పత్రికా విలేఖరులకు సోవియట్ వ్యతిరేక వ్యాసాన్ని చదివి వినిపించడానికి పూనుకున్నారని, ఆవిధంగా నేపాల్ ప్రభుత్వ విధానాలలో పరోక్షంగా, జోక్యం కలిగించుకోడానికి చైనీస్ ప్రయత్నిస్తున్నారని ఆ పత్రిక పేర్కొన్నది.

ఖాట్మండూ—లాసా రహదారి నిర్మాణంలో పనిచేస్తున్న కొందరు చైనీస్ సాంకేతిక నిపుణులు, నేపాల్ ప్రజలకు రష్యన్‌లకంటె చైనీస్ సన్నిహితులని కూడా ప్రబోధం చేస్తున్నారని ఆ పత్రిక తెలియజేసింది.

కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

ఆగస్టు 24 న నూజివీడులో ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 22:— కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం నూజివీడులో అబ్కారీశాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారి బంగళాలో ఆగస్టు 24 వ తేదీన అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ల చిట్టి అధ్యక్షతన జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఎల్. నరసయ్య ప్రకటించారు. కార్యవర్గసమావేశంసంస్థ ఎన్నికలు, ఇతర విషయాలను చర్చిస్తుంది.

హైదరాబాద్‌లో మైసూర్ మంత్రుల కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 22:— మైసూర్ మంత్రులు శ్రీ రామకృష్ణహెగ్డే, శ్రీ వీరేంద్ర పాటిల్ విమానంలో బెంగుళూరునుంచి 23న ఇక్కడకు వచ్చి, మర్నాడు చించోలికి వెడతారు.

శ్రీ రామకృష్ణహెగ్డే తిరిగి 28 న ఇక్కడకువచ్చి 29న విమానంలో బెంగుళూరు వెడతారు.

కేంద్ర సమాచారశాఖ కార్యదర్శి శ్రీ నవాబ్ సింగ్ 27న ఇక్కడకువచ్చి, మర్నాడు తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

శ్రీ బందా కనకలింగేశ్వరరావుకు సంగీత నాటక అకాడమీ సన్మానం

హైదరాబాద్, ఆగస్టు 22:— శ్రీయుతులు బందా కనకలింగేశ్వరరావు, ఎ. ఆర్. కృష్ణగారలకు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఈనెల 17 వ తేదీన సన్మానం చేసింది.

శ్రీ కనకలింగేశ్వరరావుకు రాష్ట్రపతి బహుమతి లభించింది. శ్రీ ఎ. ఆర్. కృష్ణ అమెరికా పర్యటననుంచి ఇటీవల తిరిగివచ్చారు.

అకాడమీ కార్యదర్శి శ్రీ వసల సూర్యచంద్రరావు అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు జె. మాధవరామశర్మ, ఎం. ఆనందం ప్రభృతులు ప్రసంగించారు.





విజయవాడ-వినోదా | తెనాలి-స్వరాజ్యం | గుంటూరు-హరిహరమహల్ | నెల్లూరు-వెంకటేశ్వర | మచిలీపట్టణం-మినర్వా
రాజమండ్రి-స్వామి | కాకినాడ-వెంకటేశ్వర | విజయనగరం-కృష్ణా | హైదరాబాద్-కమల్ | సికింద్రాబాద్-రాజేశ్వర్ | ఏలూరు-వెంకట్రామా

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఇద్దరు కడప విద్యార్థుల దుర్మరణం

కడప, ఆగస్టు 24— కడపతాలూకా వల్లూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు బి. నాగిరెడ్డి, జయరామ రెడ్డి (16 ఏళ్లవారు) తమను 19 వ తేదీ రాత్రి ఒక పురుగు కుట్టిందని ఉపాధ్యాయునితో చెప్పుకున్నారు. కొంతసేపటికి వారి పరిస్థితి క్లిష్టంకాగా, వారిని వెంటనే తెచ్చి కడప ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. మర్నాడు ఇరువురూ మరణించారు. (మ.వి.)

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

802587

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

గఫర్ ఖాన్ స్వీయచరిత్ర

రావల్పిండి, ఆగస్టు 24—పఖ్తూన్ నాయకుడు, [illegible] ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్, జైలులో గడిపిన 29 సంవత్సరాలలో, తన 73 సంవత్సరాల జీవిత చరిత్రను స్వయంగా వ్రాసుకొంటూ వచ్చారు. ఇప్పుడు ఈనాటివరకూ కథ అంతనూ పూర్తి చేస్తునట్లు తెలుస్తున్నది. అయితే ఈ స్వీయచరిత్రకోసం భద్రంగా ఉంచుకొన్న చాల ముఖ్యమైన పత్రాలను, ఇతర రికార్డులను, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, మాజీ రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ ప్రభృతుల వద్దనుంచి వచ్చిన లేఖలనూ అన్నిటినీ 1948 లో [illegible] గఫర్‌ఖాను జైలులో పెట్టినప్పుడు ఆయనవద్దనుంచి లాగివేసికొని అధికారులు నాశనం చేసివేశారు.

సంపుటి: 26 — సంచిక: 232 ★ చిత్తూరు: ఆదివారం 25-8-1963 ★ 10 పేజీలు — వెల: 13 న. పై. (విమానం ద్వారా 16 న. పై.)

దక్షిణ వియత్నాం సైనికులమధ్య మతకలహం

60 మంది మృతి: విద్యాలయాలు బంద్

బౌద్ధమతానికి చెందిన మంత్రికి యాత్రలకై సెలవు

సైగాన్, ఆగస్టు 24— ఇక్కడికి 50 మైళ్ళ దూరాన ఉన్న దిన్‌తువాంగ్ రాష్ట్రంలో గురువారంనాడు కాథొలిక్ సైనికులకూ బౌద్ధసైనికులకూ మధ్య జరిగిన పోరాటంలో 60 మంది ప్రభుత్వవర్గ సైనికులు మరణించారనీ, 120 మంది గాయపడినారనీ తెలియవచ్చింది.

ప్రభుత్వ వర్గాలవారు [illegible] వార్తను ధ్రువపరుస్తున్నారు. 15 రోజులనుంచి జరుగుతున్న మత సంఘర్షణలలో సైనికుల మధ్య రేగిన ప్రథమ సంఘర్షణ యిది. చనిపోయిన వారిలో ఏడుగురు ఆఫీసర్లు కూడా ఉన్నారట. ఇతర వివరాలు తెలియవు.

విద్యాలయాలను అన్నింటిని మూసివేయ[illegible] అని సైగాన్ ప్రాంత సేనాని బ్రిగేడియర్ జనరల్ తాన్‌ఖాట్‌దిన్ ఉత్తర్వు చేశారు. విద్యార్థులు చదువుకుంటూ, ఆందోళనకు దూరంగా ఉండాలని రేడియోలో పలుసార్లు చెప్తున్నారు. వర్తకులు సరుకును దాచరాదనీ, ధరలు పెంచరాదనీ, నేరం చేసేవారిని సైనిక న్యాయస్థానంలో విచారణకు పెట్టాలనీ కూడా రేడియోలో హెచ్చరిస్తున్నారు.

అరెస్టు అయిన వేలాది బౌద్ధ సన్యాసినులు, సన్యాసుల నుంచి ఒక ముసలి సన్యాసిని ఏరి, ప్రభుత్వం అతనిచేత, ఈ ఆందోళన అంతా సాహసులు తలపెట్టిన విప్లవచర్య అని ప్రకటింప జేశారు.

30 మంది బౌద్ధుల మృతి

మొన్న బుధవారంనాడు 'హ్యూ' లోని బౌద్ధ దేవాలయాలపై పోలీసులు సైనికులు దాడి చేసినప్పుడు మొత్తం 30 మంది బౌద్ధులు మరణించినారనీ, 70 మంది గాయపడినారనీ తెలియ వచ్చింది. రెండుగంటలసేపు పోరాటం సాగినట్టు. గత మూడు రోజులలో ఈ పట్టణంలోని 900 మంది బౌద్ధులను అరెస్టు చేశారు అని చెప్తున్నారు. అయితే 400 మందినే అరెస్టు చేసినట్లు సైనిక కేంద్రం చెప్తున్నది. వీరిలో కొందరిని విడుదలచేసి, నేరం చేసినవారిని మాత్రమే, సైనిక న్యాయస్థానంలో విచారణకు పెట్టారట. బౌద్ధ దేవాలయాలపై దాడిచేసినప్పుడు 20 మంది సైనికులు పోలీసులు మరణించారనీ, 10 మంది బౌద్ధులు గాయపడినారనీ, సైనిక కార్యాలయంవారు చెప్తున్నారు.

ఫాన్‌త్మీ పట్టణంలోని బౌద్ధ దేవాలయాలలో ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచీమిన్ వ్రాసిన ఉత్తరం ఒకటి, దేశద్రోహకర పత్రాలు, ముద్రణాలయం వగైరాలు పోలీసులకు చిక్కినాయని అధికార వార్త. ఇక్కడ 43 మందిని అరెస్టు చేసినారట.

దక్షిణ వియత్నాం అధ్యక్షుడు తన విదేశాంగమంత్రి పెట్టిన రాజీనామాను అంగీకరించడానికి నిరాకరించాడట. విదేశాంగమంత్రి [illegible] వాన్ ఖూన్ అమాంతం తలబోడిచేయించుకుని, బౌద్ధ సన్యాసిలాగా తయారైనాడు. రాజీనామాకంటే, ఈమంత్రి భారతదేశానికి తీర్థయాత్రకు వెళ్లి 3 నెలలు గడిపి రావడానికి అధ్యక్షుడు సెలవు యిచ్చాడు. ఈ సెలవును మంత్రి స్వీకరించారో లేదో తెలియదు.

అనంతపురంలో సహకార వైద్యశాల స్థాపనకై కృషి

అనంతపురం, ఆగస్టు 24— వాసవి సహకార సంఘంవారు ఒక మందుల దుకాణాన్ని వైద్యశాలను పెట్టటానికి ప్రభుత్వాన్ని రూ. 25 వేలు అప్పు, రూ 20 వేలు సహాయం కోరారు.

సహకార సంఘాల (వినియోగదారుల) సంయుక్త రిజిస్ట్రారు శ్రీ ఎం. వజీరుద్దీన్‌కు వాసవీ సహకార దుకాణాల తరపున అధ్యక్షుడు శ్రీ మేడా సుబ్బయ్య, కార్యదర్శి శ్రీ ఎన్. రామారావు, తాము రెండు చౌక ధాన్యం దుకాణాలు నడుపుతున్నట్లు చెప్పారు. వీటితోపాటు గృహ సామగ్రిని కూడా సరస ధరలకు (బజారు ధరలకు తక్కువ) అమ్ముతున్నామని, 1962—63 లో రూ. 3600 లాభం కూడా వచ్చినదని చెప్పారు.

శ్రీ వజీరుద్దీన్ ఈ సంస్థవారిని అభినందించి ఔషధశాల ఏర్పాటు ప్రయత్నాలు సాగించవలసినదనీ సలహా ఇచ్చారు. (మ. వి.)

కామరాజ్ పథకం

కాంగ్రెసు కార్యవర్గ అసంపూర్ణ చర్చలు

ఢిల్లీ, ఆగస్టు 23—కామరాజ్ పథకం అమలుచేయటాన్ని గురించి, కాంగ్రెసు కార్యవర్గం నిన్న సాయంత్రం సమావేశమయింది. చర్చలు అసంపూర్ణంగా నిర్ణయాలు తేలకుండా జరిగాయి. ఈ రోజు సాయంత్రం తిరిగి కార్యవర్గం సమావేశ మవుతుంది.

ప్రధాని నెహ్రూ నిన్న మరొకసారి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజును విడిగా కలుసుకొని చర్చలు సాగించారు.

శ్రీ మొరార్జీ దేశాయ్ శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రధాని నెహ్రూను వేరుగా కలుసుకున్నారు.

నిన్నటి కార్యవర్గ సమావేశానికి శ్రీయుతులు వి. కె. కృష్ణమీనన్, చంద్రభానుగుప్త, జి. ఎల్. నందా, సి. సుబ్రహ్మణ్యంలు కూడా గౌరవ సభ్యులుగా హాజరయారు.

ప్రత్యేక ఆహ్వానాలపై, రాష్ట్రాల ముఖ్యమంత్రులు శ్రీయుతులు బినోదానంద ఝా, ఆర్. శంకర్, మండ్లాయ్, ఎస్. నిజలింగప్ప, బి. పట్నాయక్, డా. జీవరాజ్ మెహతా, ప్రతాప్ సింగ్ కైరాన్, బక్షీగులాం మహమ్మద్‌లు సమావేశంలో పాల్గొన్నారు.

ఎవరెవరి రాజీనామాలు స్వీకరించ నిర్ణయించేదీ, ఎట్టి నిర్ణయాలు తాను తీసుకుంటున్నదీ, ఇంతవరకూ ప్రధాని నెహ్రూ బయట పెట్టనట్లు తెలుస్తున్నది. నేటి సమావేశంలో కూడా నిర్ణయాలకై తొందర పడరాదని ప్రధాని నెహ్రూ అనుకున్నారనీ, కాని కాంగ్రెసు వారు కొందరు, ప్రజలలో మరింత అపవాదులకు, అపహాస్యాలకు తాము పాలై కాంగ్రెసు ప్రతిష్ఠ దెబ్బతినగలదని ప్రధానిని తొందర పెట్టున్నారని తెలుస్తున్నది.

పశువులపట్ల మమత

చండీఘర్, ఆగస్టు 24— యమునానదిలో గల ఒక చిన్న లంకలో చిక్కుబడి పోయిన 50 మంది వరద బాధితులను రక్షించడానికి పంజాబ్ ప్రభుత్వం ఒక హెలికాప్టర్‌ను పంపింది. కానీ వారు తమ పశువులను విడిచిరామనీ, చచ్చినా సరే బతికినా సరే తామూ తమ పశువులతోపాటే ననీ వారు భీష్మించుకు కూర్చున్నారు. తమను రక్షించ దలుచుకుంటే తమతోపాటు పశువులను కూడా చేరవేయ వలసిందని వారు అడిగారు. చేసేది లేక హెలికాప్టర్ వెనక్కి వచ్చేసింది. తర్వాత లంకలో వారికి ఆహారం పంపించారు.

నాగా విద్రోహులకు చైనా ఆయుధసహాయం

సాయుధ పాకిస్తానీల అండ ఉన్నట్లు కూడా దాఖలాలు

కలకత్తా, ఆగస్టు 24— నాగా విద్రోహులకు ఆయుధాలు సరఫరా చేసేందుకు చైనా అంగీకరించిందని నాగాలాండ్ మంత్రి శ్రీ అకుం ఇమ్లాంగ్ మొన్న తెలియజేశారు. ప్రస్తుతం లండన్‌లో వున్న ఒక నాగా విద్రోహ నాయకుడు ఆరు నెలల క్రితం పెకింగ్ సందర్శించినప్పుడు ఈ ఒప్పందం కుదిరినట్లు వారు చెప్పారు.

ప్రస్తుతం లండన్‌లోఉన్న నాగా ప్రాంతపు మాజీ రాజకీయ అధికారి డాక్టర్ జె. హెచ్. హట్టన్ కేంద్ర ప్రభుత్వపు గిరిజన వ్యవహారాల సలహాదారుడు డాక్టర్ వెరియర్ ఎల్విన్‌కు వ్రాసిన లేఖనుబట్టి నాగావిద్రోహ నాయకుడు పెకింగ్‌కు వెళ్ళినట్లు రుజువు అవుతున్నది, శ్రీ ఇమ్లాంగ్ విలేఖరులతో చెప్పారు.

విద్రోహుల నాయకుడు పెకింగ్‌నుంచి తిరిగి వచ్చిన తర్వాత చైనా నాయకులతో తన సంప్రదింపులను గురించి వివరించడానికి విద్రోహులతో పెక్కు సమావేశాలు జరిపారనీ, చైనావారు ఆయుధాలు సరఫరా చెయడానికి అంగీకరించినట్లు సూచించాడనీ డాక్టర్ హట్టన్ తన లేఖలో వ్రాశారట. విద్రోహుల నాయకుడు తన అనుయాయులతో సమావేశాలు జరిపిన విషయం నిజమేనని రహస్య సమాచార శాఖ నివేదిక కూడా ధ్రువపరచిందని శ్రీ ఇమ్లాంగ్ చెప్పారు.

పాకిస్తాన్ నాగా విద్రోహులకు ఆయుధాలు సరఫరా చేయడమేగాక, సాయుధ పాకిస్తానీలు నాగాలాండ్‌లోనికి అక్రమంగా ప్రవేశించినట్లు కూడా నాగాలాండ్ ప్రభుత్వానికి నిదర్శనాలు ఉన్నాయని వారు చెప్పారు.

కొలంబో రాజ్యాల పునః ప్రయత్నం

కైరో, ఆగస్టు 24— భారత చైనా దేశాలు సరిహద్దు సమస్యపై సరాసరి సంప్రదింపులు జరపటానికి దోహదంచేసే నిమిత్తం కొలంబో రాజ్యాలు మంతనాలు జరుపుతున్నట్లు సింహళ రాయబారి శ్రీ మహమ్మద్ మారూఫ్ చెప్పారు.

కమ్యూనిస్టు బూర్జువాలు!

ఢిల్లీ, ఆగస్టు 25—చైనాలో కమ్యూనిస్టు బూర్జువా వర్గం ఒకటి ప్రబలమవుతున్నది. ఈ వర్గం ప్రాబల్యం వహిస్తున్నందున అక్కడి కమ్యూనిస్టు పార్టీకి పెద్ద సమస్య ఏర్పడింది. కూలీలు పనివారిని, వాణిజ్య సంస్థలలో పనిచేసే వారు తక్కువ వారుగా చూడటం, వాణిజ్య సంస్థలలో పనిచేసే వారిని పార్టీ నాయకులు తక్కువ వారుగా చూడటం పరిపాటి అయిపోయినది.

వాణిజ్య సంస్థల పనివారు ఆలోచనా సరళిని మెరుగుచేసికోవాలనీ, పనిబాగా చేయటం నేర్చుకోవాలనీ, 'పెకింగ్‌డెయిలీ వర్కర్' అనే పత్రిక హెచ్చరించింది. వాణిజ్య సంస్థల పనివారు సోమరితనంతో పనిచేయటం వలన సరఫరాలు మార్కెటింగ్ సంస్థలు దెబ్బతిన్నాయట. ఈ మార్కెటింగ్ సంస్థల పట్ల రైతులు అసంతృప్తి చెందారు. ఈ సంఘాలు రైతులవద్ద తీసుకున్న ధ్యానానికి డబ్బు యివ్వరు—గ్రామాల వినియోగానికి, నాసిరకం సరుకులు సరఫరా చేస్తారు అని కూడా రైతుల అసంతృప్తి.

అలసటతో ఆసుపత్రిలో కృపలానీ ప్రవేశం

కొత్త కాంగ్రెసువాదులపట్ల శ్రీమతి కృపలానీ జుగుప్స

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 24— ఆచార్య కృపలానీ అలసట వలన మొన్న సాయంత్రం వెలింగ్టన్ నర్సింగ్ హోంలో చికిత్సకై చేరారు. విశ్వాస రాహిత్య తీర్మానానంతరం కొందరు కొత్త కాంగ్రెసు సభ్యులు శ్రీ కృపలానీని అవమానించినారనీ, ఇది చాలా జుగుప్సాకరమనీ శ్రీమతి కృపలానీ అన్నారు.

లోక్‌సభలో ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించిన తర్వాత అలసట చెందారు. చర్చకు సమాధానం చెప్పేముందు మరీ అలసట చెందారు. అందువలననే వారు కూర్చునే సమాధానం ఇవ్వటానికి సభాపతి అనుమతించారు. తనపై కొందరు కొత్త కాంగ్రెసు సభ్యులు వ్యక్తిగతమైన విమర్శలు చేసినందుకు శ్రీ కృపలానీ చాలా వ్యధపడ్డారు.

చర్చనాడు—శ్రీ వి. కె. కృష్ణమీనన్ లోక్‌సభలో ప్రసంగించి సెంట్రల్ హాల్‌లోకి వచ్చారు. అభిమానులు కొందరు వారి చుట్టూచేరి అభినందిస్తున్నారు. ఆ సమయంలో శ్రీ కృపలానీ అదేవైపు వెళ్తున్నారు. శ్రీ మీనన్ చుట్టూచేరిన కొత్త కాంగ్రెసు సభ్యులు, శ్రీ కృపలానీని గురించి అవమానకరంగా మాట్లాడసాగారు. శ్రీ కృపలానీ, ఒక సీటులో చేరగిలబడి కంటనీరు పెట్టుకున్నారు. ఈ సంఘటన ఒక పెద్ద మంత్రికి తెలియజేయటం జరిగింది. అసలు, శ్రీ కృపలానీ ప్రసంగానికి కొందరు కొత్త కాంగ్రెసు సభ్యులు అవరోధాలు కల్పించసాగగా, ఒక పాత కాంగ్రెసువాది, ఈ కొత్తవారి ప్రవర్తన కాంగ్రెసుకు పెద్దచేటు అని ఈసడించారు.

ఆసుపత్రిలో శ్రీ కృపలానీ విశ్రాంతి తీసుకుంటున్నారు. వారిని ఎవ్వరూ వచ్చి పలకరించ రాదని, వైద్యులు నిషేధించారు. పూర్తిగా వారి ఆరోగ్యాన్ని పరీక్షించాలని వైద్యులు చెప్పారు. శ్రీమతి సుచేత కృపలానీ తన భర్తతో ఆసుపత్రికి వెళ్ళారు. "పాత దేశ భక్తులపట్ల మర్యాద ఏమాత్రంలేక, కొత్త కాంగ్రెసు సభ్యులు ప్రవర్తించిన తీరు జుగుప్సాకరంగా ఉన్నది. ఆచార్య కృపలానీ స్వాతంత్ర్యోద్యమంలో చేసిన సేవ ఏమీలేదన్నట్లే ఈకొత్తవారు వ్యవహరిస్తున్నారు. చర్చలో కూడా వ్యక్తిగతంగా అవమానం చేస్తూ మాట్లాడటం విచారకరం" అని శ్రీమతి కృపలానీ, ఆంధ్రప్రభ ప్రతినిధితో చెప్పారు. సెంట్రల్ హాల్‌లో జరిగిన సంఘటన మరీ నీచప్రవృత్తిని సూచిస్తున్నదని శ్రీమతి కృపలానీ అన్నారు.

సెంట్రల్ హాల్‌లో జరిగిన సంఘటన వివరాలు తనకు గుర్తులేవనీ, అమర్యాద మాట లేవో అక్కడివారు అన్నట్లు మాత్రం గుర్తు ఉన్నదని శ్రీ కృపలానీ చెప్పారట.

శ్రీ కృపలానీ ఖిన్నులుగా ఉన్నట్టు కనపడ్డారనీ, సెంట్రల్ హాల్‌లో ఒక చివరకు వెళ్ళి కూర్చున్నారనీ ఒక డి. ఎం. కె. సభ్యుడు చెప్పాడు

చిత్రజగత్తు!



'నూరురోజులు ఆడిన అన్ని సినిమాల్లోనుంచీ .. బాగుందనుకున్న సన్నివేశాలన్నీ మన చిత్రంలో ఇరికించాను మరి. ప్రజలకి ఎందుకు నచ్చలేదో ఖర్మ !

కంచే చేనుమేస్తే-

మద్యనిషేధమంత్రిగా సంజీవరెడ్డి అనుభవం

హైదరాబాద్, ఆగస్టు 23—"పన్నెండేళ్ళ క్రితం విస్తృత మద్రాసు రాష్ట్రానికి నేను మద్యనిషేధ మంత్రిగా ఉన్నప్పుడు—మద్యనిషేధాన్ని అమలు జరపవలసిన బాధ్యతగలవారే—అందులో నా సమక్షంలోనే బహిరంగంగా తాగడం చూడవలసి వచ్చినది. అది భరించలేక వెంటనే ముఖ్యమంత్రివద్దకు వెళ్ళి మద్యనిషేధ శాఖను నానుంచి తీసుకోవన్నా తీసుకోండి. లేకపోతే నా రాజీనామానన్నా అంగీకరించండని అడిగాను. తాగుడు, వ్యభిచారం, కట్నాలవంటి దురలవాట్లు, దురాచారాలను కేవలం శాసనాలవల్ల అదుపులో పెట్టలేము. ప్రజలలోనే మార్పురావాలి" అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మొన్న ఇక్కడ కుటుంబ నియంత్రణ సమ్మేళనంలో మాట్లాడుతూ అన్నారు.

కృష్ణాగోదావరి నదులను కలిపే కాలువల త్రవ్వకం

కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘ చర్యలు

హైదరాబాదు, ఆగస్టు 24— కృష్ణా గోదావరీ నదుల కాలువలను కలుపుతూ కాలువలు తవ్వే అవకాశాల పరిశీలనకై కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం ఈ నదులలో ఎప్పుడు ఎంత జలం ఉండేదీ తదితర విషయాల పరిశీలనకై 38 కేంద్రాలను నెలకొల్పాలని నిశ్చయించినది. మొదట 12 కాలువలను త్రవ్వుతారు

బొంబాయిలో వేలాది సమ్మెదారుల బర్తరఫ్

సమ్మె విఫలమైనట్లు లిమాయే ఒప్పుకోలు: మజ్దూర్ సంఘం గుర్తింపు రద్దుకాగలసూచన

బొంబాయి, ఆగస్టు 24— బొంబాయి నగరపాలక సిబ్బంది సమ్మె సందర్భంగా అరెస్టు అయిన 1300 మంది పైగా కార్మికులలో 531 మందిని ముందు జాగ్రత్త కోసం నిర్బంధంలోకి తీసుకున్నారనీ, వీరిలో హింసాత్మక చర్యలకు పూనుకొన్న కొద్దిమందిని మినహా మిగత వారందరినీ దాదాపు వెంటనే విడుదల చేస్తారనీ ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ మొన్న ప్రకటించారు.

సమ్మెకు నాయకత్వం వహించిన శ్రీ మధు లిమాయే ముఖ్యమంత్రిని కలుసుకుని అరెస్టు అయిన వారందరికీ క్షమాభిక్ష ప్రకటించవలసిందిగా విజ్ఞప్తి చేసినమీదట శ్రీ కన్నంవార్ పై విషయం విలేఖరులతో చెప్పారు. అందరికీ క్షమాభిక్ష ప్రసాదించడం జరిగింటనీ, వారిసంగతి—ఇప్పుడు పరిస్థితికి వచ్చిన మార్పు దృష్ట్యా పరిశీలిస్తారనీ వారు చెప్పారు.

శ్రీ లిమాయేను, ఇతర సమ్మె నాయకులను సమ్మె ఆగిపోయిన తర్వాత 21వ తేదీన జామీను పై విడుదల చేశారు. వారు మొన్న విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ తాత్కాలికంగా తొలగింపబడిన వారు, బర్తరఫ్ అయిన వారు, సంజాయిషీ నోటీసులు జారీ చేయబడినవారి సంఖ్య వేలలో ఉందని చెప్పారు. నగరపాలక సిబ్బందిలో 6 లేక 7 వేలమందిపైన, రవాణా విద్యుచ్ఛక్తి సంస్థపనివారు 3 వేలమందిపైన ఇట్టి చర్యలు తీసుకున్నట్లు వారు చెప్పారు. మొన్నటిరోజు అంతా కార్మికులు మజ్దూర్

(మిగతా 2 వ పేజీలో)

సాహితి — సచిత్ర సాహిత్య మాసపత్రిక

ఉత్తమ వ్యాసములు, నాటికలు, కథలతో ప్రతినెల 6 వ తేదీన వెలువడును.

ఇది పాఠశాలలు, కాలేజీలు, అన్ని లైబ్రరీలకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖాధికారిచే R.O.C. No. 4|54-62 d. 9-2-62 ద్వారా అనుమతించబడినది.

కాపీ వెల: రు. 1/— సంవత్సరము చందా: రు. 10/—

వివరములకు: సాహితీ కార్యాలయం, పో. బా. నెం. 11. ఏలూరు.

కృతజ్ఞత

స్వర్గీయ బచ్చు వెంకటేశ్వర్లు



నా సోదరుడు బచ్చు వెంకటేశ్వర్లు 3-8-63న ఆకస్మికముగా మరణించిన సందర్భంలో రాజమండ్రిలో మాకు ఎనలేనిసహాయంచేసిన రాజమండ్రి చాంబరు ఆఫ్ కామర్సు సభ్యులందరికినీ, ఆంధ్రా బ్యాంకు ఏజంటు, వారిసిబ్బందికినీ, రాష్ట్ర నలుమూలలనుంచి స్వయంగాను, సందేశముల ద్వారానుసానుభూతి తెలియవర్చిన బంధుమిత్రులు, ఆప్తులు, శ్రేయోభిలాషులు, వాణిజ్య సంఘములు మున్నగువారికినీ యీపత్రికా ముఖమున నా కృతజ్ఞతాభివందనములు తెలియ చేయుచున్నాను.

ఇట్లు,
బచ్చు క్రిష్ణయ్య, విజయవాడ

నేడే 1 గం. ఆటతో ప్రారంభం! (4 ఆటలు)
ఇందరు - కృష్ణకిశోర్‌లో
హన్నా ఫిలిమ్స్ వారి
రుస్తుం బాగ్దాద్
దారాసింగ్, చంద్రశేఖర్, విజయచౌదరి, భగవాన్
మరియు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మల్లయోధుడు ప్రిన్స్‌కుమారి
బుకింగు వివరములకు: విక్టరీ ఫిలిమ్స్, విజయవాడ-3
ఫోన్: 2033 టి.వి. 2115
సీడెడ్‌కు: జయలక్ష్మి పిక్చర్సు, గుంతకల్లు.
SUVARNA

నేడే చూడండి!

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజి అట్టా వాడండి.
తయారుచేసినవారు:

ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్లు (ప్రై) లిమిటెడ్, తాడేపల్లి.
నంద్యాల నుండి మార్మగోవావరకుగల మీటరుగేజికి సెల్లింగ్ ఏజెంట్లు:
షా ఈశ్వర్‌లాల్ వాడిలాల్,
పి. ఓ. బాక్స్, 138. విజయవాడ.

ధూమపాన అభిమానం,
వనితలను గమనించండి!
వనితలతో ఉన్నప్పుడు మీకు ముఖ్యావసరమైతేనే ధూమపానం చేయండి. కాని వారికి అసహ్యకరంగా కోపము కలిగించకుండా చూచుకోండి మీరు ధూమపానము చేయుచుండగా వనితలు కలిసికొనుట తటస్థించేయడల వారిని అభినందించే ముందు సిగరెట్ తీసివేయండి. వారివద్దనుంచి వెడలిన తరువాత మరల ధూమపానం చేయుట తగిన మర్యాద.



ధూమపానమునకు, ఐహాలాకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా



ప్రత్యేక తయారీదారు కర్తలు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతియ సంస్థ
GT 617 TEL. Greens' Advtg.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17

మీకు కావలసిన
ఎలెక్ట్రిక్ స్విచ్ గేర్
లైటింగ్ ఫిటింగులు
టి. జి. ఫ్యూ సారర్లు
మైక్రో స్విచ్‌లు
ఇన్స్యులేటింగ్ సామాన్లు
వైండింగ్ వైర్లు
వోల్టుమీటర్లు ఆంమీటర్లు
హౌస్ సర్వీస్ మీటర్లు
కొరకు మాకు వ్రాయండి
మెక్ లెక్ ఇండస్ట్రీస్
15-8-429, పీల్‌ఖానా
హైదరాబాద్, ఆం. ప్ర.
టెలిఫోన్: 42589
జేమ్స్ ఫిన్లే అండ్ కం. లి.,
ఏజన్సీ డిపార్టుమెంటు, బొంబాయి-1 కి
డిస్ట్రిబ్యూటర్లు:
జిల్లా, శిక టౌన్ స్టాకిస్టుకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
A. A.

ఇండియన్ పోస్టు అండ్ టెలిగ్రాఫు డిపార్టుమెంటు

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లా

ఆడ టెలిఫోన్ ఆపరేటర్ల కేడర్‌కు రిక్రూట్‌మెంటు

1. హైదరాబాద్ టెలిఫోన్ జిల్లాలో రు. 110-4-150-5-175-ఇబి-6-205-ఇబి-7-240 స్కేలు, అప్పై అలవెన్సులు గల టెలిఫోన్ ఆపరేటర్ల కేడర్‌కు రిక్రూట్‌మెంటుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. అర్హతలు: అభ్యర్థులు హిందీ సంస్కృతం లేక ప్రాంతీయ భాషతో మెట్రిక్యులేషన్‌గాని, తత్సమానమైన పరీక్ష గాని ప్యాసై యుండవలెను. తెలుగు లేక ఉర్దూ [illegible] లేక ప్రాంతీయ భాషగా పరిగణింపబడు చున్నది.

3. వయస్సు: వయస్సు 1-7-1963 నాడు 18 (పదునెనిమిది) సంవత్సరములకు తక్కువగాకుండను, 21 (ఇరువదియొకటి) సంవత్సరములకు పైబడకుండను ఉండవలెను అనగా అభ్యర్థులు 2-7-1942, 1-7-1945 (రెండు దినములు చేర్చుకు) మధ్య జన్మించియుండవలెను. ఎగువ వయోపరిమితి షెడ్యూల్డు కులముల, తెగల అభ్యర్థుల విషయములో అయిదు సంవత్సరములవరకు సడలింపబడవచ్చును. ఎగువ వయోపరిమితి అర్హులకు ఇన్‌స్ట్రక్షన్లలో వివరించబడిన కొన్ని తరగతులవారికి కూడ సడలింపబడవచ్చును.

4. ఎత్తు: అభ్యర్థులు కనీసము 4'-10" ల ఎత్తు కలిగియుండవలెను.

5. అర్హులైన అభ్యర్థులు, షెడ్యూల్డు కులముల/తెగలకు రిజర్వేషనుకు లోబడి, మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్షలో (1) ఇంగ్లీషు, (2) [illegible] (Mathematics or Arithmatic) (3) [illegible] సంస్కృతము/తెలుగు/ఉర్దూ/ కన్నడం/ మరాఠీలో పొందిన మొత్తం మార్కులు అత్యధిక మెప్పు విద్యార్హతలు, పి. అండ్ టి. అనుభవము, [illegible] మార్కులు ఆధారముగ ప్రతిభాక్రమమున సెలక్టు చేయబడెదరు.

6. ఖాళీల సంఖ్య: ఖాళీల సంఖ్య సుమారు 63. ఇందు షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు 15 ఉద్యోగములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు 8 ఉద్యోగములు రిజర్వు చేయబడియున్నది. ఖాళీల సంఖ్య మారవచ్చును.

7. అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారము లలో దరఖాస్తు చేయవలెను. ఈ ఫారములు [illegible] రు. 1— (పోస్టల్ ఆర్డరు [illegible] 25 నయా పైసలు) చెల్లించి హైదరాబాద్ 29, టెలిఫోన్స్, డిస్ట్రిక్టు మానేజరుగారి ఆఫీసునుండి పొందవచ్చును. పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములను [illegible] ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి [illegible] 16-9-1963. [illegible] హైదరాబాద్ 29, టెలిఫోన్స్ డిస్ట్రిక్టు [illegible] 16-9-1963 వ నాటి, ఆఫీసు [illegible]

DA. XVII (324)/63.

శోభకృతునామ సంవత్సరం
భాద్రపద శుక్ల షష్ఠి
1963 ఆగస్టు 25, ఆదివారం
శుక్ల షష్ఠి రా. 8-43 గం. వరకు
స్వాతి: రా. 8-0 గం. వరకు
వర్జ్యం: రా. 2-20 ల 4-7 గం. వరకు

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 25, ఆదివారం

ఏకోదరులవలెనుండాలి

రెండు మూడు రోజులలో నేపాల్ రాజదంపతులు భారత రాజధాని ఢిల్లీకి రాబోతున్నారు. ఇండియా, నేపాల్ దేశాల మధ్య ఉండవలసిన సత్సంబంధాలను గురించీ, ఉభయ రాజ్యాలకు గల ఉమ్మడి సమస్యలను గురించీ రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, రక్షణమంత్రి చవన్ మొదలైన ప్రముఖులతో, నేపాల్ రాజు మంతనాలు జరపగలరట.

తల్లీ బిడ్డలవలెనో, అన్నదమ్ములవలెనో మనవలసిన భారత, నేపాల్ ప్రజల పరస్పర సంబంధాలు యిటీవల రెండు మూడు సంవత్సరాలుగా లేనిపోని అపోహలకూ, అనుమానాలకూ కారణమైనవి. ఇరుగు పొరుగు దేశాలు కావడమేగాక, అనాదినుంచి ఒకే సంస్కృతికి చెందిన యీ రెండు జాతుల మధ్య ఎన్నడూ ఏవిధమైన వైషమ్యాలు రానేకూడదు— విశేషించి, ప్రస్తుత పరిస్థితులలో ఉభయదేశాల మైత్రి మరింత బలపడవలసిన అవసరం కూడా ఉన్నది.

నేపాల్ విదేశాంగమంత్రి డాక్టర్ తులసీగిరి భారతదేశాని కరుదెంచి ఢిల్లీ పెద్దలతో సంప్రతింపులు జరపడమేమి, మన హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేపాల్ రాజధాని ఖాట్మండూ సందర్శించి రావడమేమి, అనంతరం నేపాల్ సేనాని ఆహ్వానంపై భారత సేనానాయకుడు జనరల్ జె. ఎన్. చౌదరి నేపాల్‌కు వెళ్ళిరావడమేమి—యీ రాకపోకలు ఉభయ రాజ్యాలమధ్య ప్రవర్థిల్లవలసిన అనుబంధాన్నీ, విశ్వాసాన్నీ పునరుదరించినవి.

గత 15 వ తేదీ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఖాట్మండూలో జరిగిన సభలో నేపాల్ రాష్ట్రీయ పంచాయత్ అధ్యక్షుడు శ్రీ విశ్వబంధుథాపా చేసిన ప్రకటన అటి పరస్పర అనురాగ సూచకమే. భారతదేశ స్వాతంత్ర్యం నేపాల్ ప్రజలకు ప్రియతమమనీ, నేపాల్ మీదుగా ఇండియాపై దండయాత్ర చెయ్యడానికి ఏదేశంగాని ప్రయత్నించే పక్షంలో నేపాల్ ప్రజల మృతశరీరాలను దాటిగాని అది ఇండియాను చేరుకోదనీ ఆయన ఉద్ఘాటించారు.

ఇరుగు పొరుగున ఉండే యేరెండు స్వతంత్రదేశాల మధ్యనైనా సఖ్యత పెంపొందడానికి సాంస్కృతికసంబంధ మొక్కటే చాలదు. ఇరుదేశాలవారుకూడా ఒకరి అంతరంగిక వ్యవహారాలలో రెండవవారు అనవసరమైన జోక్యం కలిగించుకోకుండా ఉండాలి.

త్రిభువనరాజు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన నేపాల్ దేశస్థులు కొందరు భారతదేశాన్ని నివాసంగా చేసుకుని నేపాల్‌లోని విప్లవోద్యమాలను ప్రోత్సహించడం భారత, నేపాల్ సంబంధాలకు లోగడ కొంత అంతరాయం కలుగజేసింది. ఇటీవల భారత ప్రభుత్వం పుచ్చుకున్న చర్యలవల్ల ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. ఉభయ దేశాల సఖ్యతను కోరే వారికిది సంతోషదాయకం.

ఆర్థిక, వాణిజ్య రంగాలలో కూడా ఇండియా, నేపాల్ సంబంధాలు క్రమంగా వృద్ధి చెందడం ముదావహం. 1952 నుంచి కూడా కొలంబో ప్రణాళికకింద నేపాల్‌కు భారతదేశం ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందజేస్తూనే ఉన్నది.

ఇండియా, నేపాల్ దేశాల మధ్య రాకపోకలను సులభం చెయ్యడానికి 72 మైళ్ళ పొడవు గల జాతీయ రహదారి నిర్మించబడింది. 'త్రిభువన్ రాజపథ్' అని పిలువబడే యీ పర్వత మార్గాన్ని నిర్మించడానికి భారత సైనికశాఖ ఇంజనీర్లు సహాయపడ్డారు.

భారత ప్రభుత్వ సహాయ కార్యక్రమంక్రింద నేపాల్‌లో నిర్మించబడిన మరొక ప్రధానమైన ప్రాజెక్టు త్రిశూలినదిపై నిర్మించబడిన జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు. ఇదిగాక గ్రామాభివృద్ధి పథకంకింద తీవ్రసాగునీటి నిమిత్తం ఇండియా సహాయంతో మూడు నదీలోయ పథకాలు అమలుజరుగుతున్నవి.

1961-62 సంవత్సరంలో భారతదేశంనుంచి నేపాల్‌కు రు. 230 లక్షలకు పైగా ఆర్థిక, సాంకేతిక సహాయం అందినటు కొలంబో ప్రణాళిక 11 వ వార్షిక నివేదికనుబట్టి తెలుస్తున్నది.

ఇవిగాక, వాణిజ్యపరంగా కూడా ఇండియా, నేపాల్ దేశాల సంబంధం యిప్పటికంటె ఎక్కువ వృద్ధి కావడానికి అవకాశాలనన్నింటినీ అన్వేషించవచ్చు. నేపాల్ విద్యార్థులకు భారత విశ్వవిద్యాలయాలలో వివిధ శాఖలలో శిక్షణావకాశాలను కల్పించవచ్చు.

ఈవిధంగా యీ రెండు దేశాల ప్రజలు తమ తమ స్వాతంత్ర్యతను కాపాడుకుంటూనే ఏకోదరులవలె ఐకమత్యంతో జీవించడం అపేక్షించదగింది.

దక్షిణ వియత్నాంలో సైనిక శాసనం

కాథోలిక్కు అధ్యక్షుని వైఖరి

సైగాన్, ఆగస్టు 22—దక్షిణ వియత్నాంలో సైనిక శాసనం జారీచేసి, అనుమానం ఉన్నచోట్లన్నింటినీ సోదాలు చేస్తున్నారు. బౌద్ధులు చేస్తున్న చర్యల ఫలితంగా రోమన్ కాథోలిక్ మతానికి చెందిన అధ్యక్షుడు పై చర్య తీసుకున్నారు. బౌద్ధ దేవాలయాలు వశం చేసుకొనటానికి సైనికులు పోలీసులు అక్కడి బౌద్ధులతో పోరాటం జరపవలసి వచ్చింది. బౌద్ధులనేకులు మరణించినారని కూడా వార్తలు వస్తున్నాయి.

రాజకీయాలలో మత ప్రసక్తిని రానీయకుండాను, బౌద్ధ దేవాలయాలను ఆందోళనలకు కుట్రలకు కేంద్రాలుగా ఉపయోగించకుండాను, ప్రభుత్వం ఈ చర్యలను తీసుకుంటున్నదని ప్రకటించారు. బౌద్ధ దేవాలయాలపై జరిపిన దాడులలో ఎవ్వరూ మరణించలేదని కూడా ప్రభుత్వం తరఫున ప్రకటించారు.

ఢిల్లీలో ఇండోనేషియా విమానదళాధిపతి

రాష్ట్రపతి, రక్షణమంత్రి ప్రభృతులతో భేటీ

ఢిల్లీ, ఆగస్టు 22—ఇండోనేషియా వైమానిక శాఖామంత్రి, విమాన దళాధిపతి అయిన ఎయిర్ మార్షల్ ఒమర్‌దనీ నిన్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు. దేశీయ రక్షణమంత్రి శ్రీ చవన్‌ను, విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్‌ను కూడా వారు కలుసుకున్నారు.

శ్రీ [illegible] విమానదళ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి అక్కడ భారత విమానదళాధిపతి ఎయిర్ మార్షల్ ఎ. ఎం. ఇంజనీర్‌ను, ఇతర ముఖ్య ఉద్యోగులను కలుసుకున్నారు. వారు రాష్ట్రపతిని, రక్షణమంత్రిని కలుసుకున్నప్పుడు వారి వెంట శ్రీ ఇంజనీర్ కూడా వున్నారు.

నిన్న ఉదయం శ్రీ [illegible] రాజఘాట్‌ను సందర్శించి మహాత్మా గాంధీ సమాధిపై పుష్పమాలను సమర్పించారు. మధ్యాహ్నం సైన్యాధిపతి జనరల్ చౌదరినీ, నౌకా దళాధిపతి వైస్-అడ్మిరల్ బి. ఎస్. సోమన్‌ను, రక్షణ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావును కలుసుకున్నారు.

సాయంత్రం శ్రీ [illegible] గౌరవార్థం ఇంజనీర్ దంపతులు విందు చేశారు. ఇండోనేషియా రాయబారి శ్రీ సుకార్నో నోటో విదిగ్డో, రక్షణమంత్రి శ్రీ చవన్, రక్షణ ఉత్పత్తుల మంత్రి శ్రీ రఘురామయ్య, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవన్, విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్, జనరల్ చౌదరి, వైస్-అడ్మిరల్ సోమన్ హాజరైనారు.

వేలాది సమ్మెదారుల బర్తరఫ్

(1 వ పేజీ తరువాయి)

సంఘం కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారనీ, కనీసం దయచేసి అయినా ముఖ్యమంత్రి ఈ కార్మికులు నిరుద్యోగులుకాకుండా చూడగలరని వారు ఆశ పెట్టుకున్నారనీ శ్రీ [illegible] చెప్పారు. సమ్మె నిష్ఫలంగా ముగిసిందని వారు ఒప్పుకున్నారు. ఇదివరకు జరిగిన మూడు సమ్మెలలో పనివారు ఏదో ఒక ఉపశమనాన్ని సాధించగలిగినారని వారు అన్నారు.

అయితే ముఖ్యమంత్రి అన్నట్లు సమ్మె కేవలం [illegible] నిజంకాదనీ, కావలిస్తే రిజిస్టర్లు తిరగేసి చూసుకోవచ్చుననీ శ్రీ [illegible] నగరపాలక అధికారులకు సవాలు చేశారు. కార్మికుల కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తామని ముఖ్యమంత్రి శ్రీ కన్నమవార్ [illegible] శ్రీ చవన్ ఇచ్చిన హామీలను పురస్కరించుకొని సమ్మెదారులను వేరేస్థలంగా చూడవలని లోకసభలో శ్రీ నందా చేసిన ప్రకటనను పురస్కరించుకొని తాము సమ్మె విరమించినట్లు వారు చెప్పారు.

సమ్మెదారులను వేరేస్థలంగా పరిగణించడం [illegible] ఉద్యోగులను [illegible] మునిసిపల్ కమిషనర్ శ్రీ [illegible] మొన్న వార్తా విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఎంతమంది కార్మికులను పనినుంచి తొలగిస్తారో, ఎంతమందికి సంజాయిషీ నోటీసులు జారీచేశారో ఖచ్చితమైన సంఖ్య తాను చెప్పజాలనని వారు చెప్పారు. సమ్మె విరమించిన తరువాత పనిలో చేరినట్లు ప్రవేశించారని, "మానవ హక్కులు [illegible]" కార్మిక చట్టాలకు అనుగుణంగా [illegible] వారు చెప్పారు. మునిసిపల్ మజ్దూర్ సంఘం గుర్తింపు రద్దు చేయరాదో సంజాయిషీ చెప్పుకోవలసిందిగా సంఘానికి నోటీసు జారీ చేసినట్లు వారు తెలియజేశారు.

ఓ. ఎ. యస్. నుండి బొలీవియా నిష్క్రమణ

వాషింగ్టన్, ఆగస్టు 23—అమెరికారాజ్యాల కూటమి ఓ. ఏ. యస్. నుండి బొలీవియా తన ప్రతినిధులను తిరిగి ఉపసంహరించుకొని కూటమినుండి నిష్క్రమించినట్లు అమెరికా రాజ్యాల కూటమి మొన్న ప్రకటించింది.

గత జూన్‌లో జరిగిన ఓ. ఏ. యస్. సమావేశంనుండి, బొలీవియా ప్రతినిధులు బైటికి వెళ్ళిపోతూ, బొలీవియా, చిలీ దేశాలమధ్య లాకానదీ జలాల వివాదాన్ని కూటమి పరిష్కరించజాలక పోయినందున తాము కూటమినుండి నిష్క్రమిస్తున్నట్లు తెలిపారు. బొలీవియా నిష్క్రమణతో ఓ. ఏ. యస్. కూటమి రాజ్యాల సంఖ్య ఇప్పుడు పంతొమ్మిదికి దిగజారింది. 1948లో కూటమి ఏర్పడిన నాటినుంచి ఇంతటి కనిష్ఠ సంఖ్య కూటమి సభ్యత్వంలో ఏనాడూ లేదట.

గర్భాంగా మందుగుండు కొఠీలో ప్రేలుడు

శ్రీ ఆర్. బి. వాఘైవాలాచే ఉన్నతస్థాయిలో విచారణ

గౌహతి, ఆగస్టు 24—ఇవటికి సమీపంలోని గర్భాంగా ఆయుధాగారంలో ఆగస్టు 13 న జరిగిన ప్రేలుడు ఎందువల్ల జరిగిందో విచారించటానికి దిగువ అస్సాం మండలం కమిషనర్, అస్సాం బోర్డు ఆఫ్ రివిన్యూ అధ్యక్షుడు అయిన శ్రీ ఆర్. బి. వాఘైవాలా నాయకునిగా భారత ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి విచారణ సంఘాన్ని నియమించింది.

భారత ప్రభుత్వ "ప్రేలుడు పదార్థాల" ముఖ్య పరిశీలకోద్యోగి శ్రీ టి. లాహిరి విచారణలో వీరికి తోడ్పడుతారు. విచారణ సెప్టెంబరు 3 నుండి ప్రారంభం అవుతుంది.

కామరూప్‌జిల్లా అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు ఇంతకుముందు సాగిస్తున్న విచారణను నిలిపివేశారు.

సిరియా రక్షణకు అరబ్ సైన్యాల సన్నాహం

కైరో, ఆగస్టు 22— సిరియాపై ఇస్రేల్ దాడిచేసే సందర్భంలో ఆదుకునేందుకు సర్వసిద్ధంగా ఉండవలసిందని సైన్యాలను హెచ్చరిస్తూ "సైన్యాలకు అత్యవసర పరిస్థితి" ఏర్పడినట్లు సంయుక్త అరబ్ ప్రభుత్వం నిన్న ప్రకటించిందని ఈజిప్టు మిడిల్ ఈస్టు వార్తాసంస్థ తెలిపింది.

నార్వే కార్మిక ప్రభుత్వ పతనం

అస్లో, ఆగస్టు 24—నార్వేలో 28 సంవత్సరాలుగా ఏకధాటిని ప్రభుత్వాధికారం సాగిస్తున్న కార్మికపక్ష ప్రభుత్వం నిన్నరాత్రితో ప్రభుత్వంనుండి వైదొలగింది. నిన్నటివరకు అధికారంలో ఈ పక్ష ప్రభుత్వంలో, ఎయినార్ గెర్‌హార్డ్సెన్ ప్రధానిగా పార్టీ నాయకులై ఉంటూ వచ్చారు.

హైదరాబాదునుంచి కర్నూలుకు బస్సులు

హైదరాబాదు, ఆగస్టు 25—[illegible] ప్రారంభోత్సవం చేసిన తర్వాత హైదరాబాదునుంచీ కర్నూలుకు జడ్చర్ల, వనపర్తి మీదుగా బస్సులు నడపటానికి, రోడ్డు రవాణా సంస్థ ఏర్పాట్లు చేస్తున్నది. (మ. వి.

దామరపాకం, ఆగస్టు 24—నగరి సమీపంలోని దేవళూరు అగరంలో ఈనెల 28వ బుధవారం రాత్రి యర్రగుంట్ల వాస్తవ్యురాలు "బాలభారతి" కుమారి రాజేశ్వరి "హరికథాగానం" చేస్తారు. తిరుపతి మునిరామయ్య బృందం ప్రక్కవాయిద్యములు నిర్వహిస్తారు.

రాజకీయ రంగంలో స్త్రీలకు యిబ్బంది

శ్రీమతి రాజ్యం సిన్హా వివరణ

హైదరాబాదు, ఆగస్టు 21— భారతదేశంలో రాజకీయ, ఇతర రంగాలలో మహిళలు ముందుకు రావటానికి హెచ్చుగా యిబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని, హైదరాబాదునుండి మహిళలను ప్రజాసేవకు [illegible] ఢిల్లీ ఆకాశవాణి కేంద్రం [illegible] ఎడిటర్‌గా నియుక్తులైన రాష్ట్ర సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీమతి రాజ్యంసిన్హా తెలియజేశారు.

వారు ఢిల్లీకి బదిలీఅయిన సందర్భంలో ఒక వీడ్కోలు సభ ఏర్పాటు చేయటం జరిగింది. స్వాగతోపన్యాసం [illegible] శ్రీమతి రాజ్యంసిన్హా విద్యార్థి నాయకురాలుగానూ, తెలుగు వారపత్రిక సంపాదకురాలుగానూ, రాజకీయ కార్యకర్తగానూ పనిచేశారు. ఈ వీడ్కోలు సభ 'తెలుగుదేశం' సంపాదకురాలు శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మీదేవినివాస గృహంలో జరిగింది.

రష్యా, చైనా దేశాలు సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో త్వరగా అభివృద్ధి చెందటానికి మహిళాశక్తి సంపూర్ణంగా వినియోగం చేసుకోవటమేనని శ్రీ విజయకుమార్‌సిన్హా అన్నారు. మహిళలు జనాభాలో 50 శాతంగా ఉండటం అందరూ గుర్తించాలని వారన్నారు.

తాను రాజకీయ జీవితాన్ని ప్రారంభించినప్పుడు హెచ్చుగా యిబ్బందులు ఎదుర్కొనవలసివచ్చిందనీ, పై ఇబ్బందులు [illegible] తాను అధికారిణిగా [illegible] ప్రత్యేక సమావేశాలలో తను చెప్పిన [illegible] మహిళలకు [illegible] ప్రోత్సాహం కావటం వల్లనే శ్రీమతి రాజ్యం సిన్హా అన్నారు.

ఈ సమావేశానికి రుక్మిణి బంగారు [illegible] అధ్యక్షత వహించారు. శ్రీమతి [illegible] స్వాగతం చెప్పారు. మహిళా ముఖ్యులను గురించి శ్రీ పి. రాజగోపాల్ నాయుడు, శ్రీ వి. ఎల్. సుందరరావు, శ్రీమతి ఎ. శ్యామలాదేవి తదితరులు ఉపన్యసించారు.

అగ్నిభక్షకుని ప్రమాదం

లోస్టాఫ్ట్ (ఇంగ్లండు), ఆగస్టు 24—[illegible] సర్కస్సులో 'నిప్పులనుమింగేవా' డుండే జాన్ క్రిషిప్ అనునతడు మొన్న అట్టి ప్రదర్శనలో గొంతు, రొమ్ము ఆనీ కాలి ఆసుపత్రిలో చికిత్సకు చేరవలసి వచ్చింది.

సాధారణంగా ఇలా నిప్పులనుమింగే ప్రదర్శనలో పారాఫిన్‌నూనె నోటితోనుండి ఊదుతూ ఒక కర్రపై వత్తులనే, ముందుకున్న గోళంపై [illegible] నోటినుంచి బర్షాలను [illegible]. మొన్నటి ప్రదర్శనలో పారఫిన్ నూనె బయలు, పై పెదవిన పెట్రోలు నోట్నుండి ప్రయోగం చేసుకుని ముందుతున్న కాగడాపై పూసేసరికి ఒక్కసారిగా ప్రేలుడు, దాహనువంటి [illegible] గొంతు నుండి రొమ్మువరకు చోపల అంతా కాలిపోయిందట. పారాఫిన్ నూనెతో ఇట్టి ప్రేలుడు సంభవించక ప్రమాద రహితంగా ముద్దగా మంటలు బయటికి బయల్పడుతాయట.

ఖడ్గమృగం కొమ్ముతో వాజీకర ఔషధం

మ్యూజియంలో భద్రంగా ఉంచినకొమ్ముల దొంగతనం

వాషింగ్టన్, ఆగస్టు 24—ముఖ్యంగా ఔషధాలలో ఖడ్గమృగం కొమ్ములను వాడటానికి ప్రయత్నిస్తుండడం, ఖడ్గమృగాలను [illegible] చంపివేసి, వివరకు ఈ జాతి జంతువులు లేకుండా చేస్తున్న స్థితి ఏర్పడుతున్నదని నిన్న వాషింగ్టన్‌లో జరిగిన జంతుశాస్త్రజ్ఞుల సమావేశంలో వెల్లడించారు.

ఈ సమావేశానికి 62 దేశాలనుంచి 2000 మంది శాస్త్రజ్ఞులు హాజరయ్యారు.

అమెరికా జాతీయ పరిశోధక సంఘ శాస్త్రజ్ఞుడు డా: కూవిడ్జి ఈ విషయం ఇలా వివరించారు. "ఖడ్గమృగం కొమ్మును పొడిచేసి వీర్యవృద్ధికర ఔషధాలతో వాడితే అతి ప్రయోజనకారి అని చైనావారి నమ్మకం. ఇది చాలమటుకు మానసిక భ్రమ మాత్రమే. ఈ కారణం వల్ల ఖడ్గమృగం కొమ్ము 2000 డాలర్లకు కూడ అమ్ముతున్నారు.

ఇండోనేసియాలో ఒక మ్యూజియంలో ఖడ్గమృగ ప్రదర్శనలను యథాతథంగా గడ్డి నక్కి భద్రపరచగా, ఎవరో దొంగలు, ఖడ్గమృగం కొమ్ములను అపహరించి, వాటిస్థానే ప్లాస్టిక్‌తో తయారుచేసిన కొమ్ములు అతికించారు. అతికించిన ప్లాస్టిక్ కొమ్ములు కూడా నిజం వాడితేనే అంతటి భ్రమను కల్పించినా, వాటిని కూడా తిరిగి ఎవ్వరో ఎత్తుకొని పోయారు" అని డా: కూలిడ్జి చెప్పారు.

ప్రపంచంలో ఇప్పుడు ఖడ్గమృగాల సంఖ్య చాల తక్కువేను. అతి చెప్పుకుగా ఇండియా, నేపాల్‌లలో ఒక 600, సుమత్రా, జావా, బోర్నియోలలో అంతటా కలసి 150 కనిపిస్తున్న మృగాలు మాత్రమే విడివిడిగా ఉండటం వలన వీళ్ళ సంతానం కూడా తగ్గిపోయి, ముందుగా పెరగడం నశించి, ఖడ్గమృగాలు అతి అరుదైపోతున్నాని వీరు వెల్లడించారు.

అయూబ్ ఖాన్‌తో జార్జిబాల్ చర్చలు

వాషింగ్టన్, ఆగస్టు 23—పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో కొన్ని ముఖ్యమైన సంప్రదింపులు సాగించేందుకై, అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నియామకంపై అమెరికా ప్రభుత్వ ఉపకార్యదర్శి జార్జిబాల్ సెప్టెంబర్ 3వ తేదీకి పాకిస్తాన్ వెళ్ళుతున్నట్లు, అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ నిన్న ప్రకటించింది.

జార్జిబాల్ పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్‌తో సంప్రదింపులు ముగించుకొని సరసరి తిరిగి వాషింగ్టన్‌కే తిరిగి వస్తారట.

సెప్టెంబర్ 13న రాష్ట్రంలో ప్రదర్శనలు

రాష్ట్రకమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 22— సెప్టెంబర్ 13న పార్లమెంటుకు విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించనున్నందున ఆరోజు రాష్ట్రంలోని, జిల్లా, తాలూకా కేంద్రాలన్నింటిలోనూ పెద్ద ఎత్తున ఊరేగింపులు, సమావేశాలు, సభలు జరిపించాలని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం ఒక విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించ తలపెట్టిన మహజర్లనీ స్థానిక రెవిన్యూ ఉద్యోగులకు సమర్పించాలని కూడా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలోని విజ్ఞప్తి పత్రాల తాలూకు పని చేస్తున్నవారందరినీ అభినందిస్తూ, ఈ మాసాంతంలోగా సంతకాల సేకరణ పూర్తి చేసి పంపాలని కోరారు.

ప్రస్తుతానికి ఈ విజ్ఞప్తి పత్రంలో 9 లక్షల సంతకాలు సేకరించటం జరిగిందనీ, ఈ కార్యక్రమంలో చాలమంది కార్యకర్తలు పని చేస్తున్నారనీ రాష్ట్ర కార్యాలయానికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం కమ్యూనిస్టులను విడుదల చేసేందుకు తమ హర్షాన్ని తెలియజేశారు.

సరిహద్దులో చైనా సేనల సమీకరణ

పచ్చి అబద్ధమని పెకింగ్ ప్రతినిధి వ్యాఖ్య

పెకింగ్, ఆగస్టు 21— సరిహద్దులో చైనా సేనల కేంద్రీకరణను గురించి ప్రధాని నెహ్రూ ఇటీవల లోకసభలో చేసిన ప్రకటనపై చైనా విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటనను నవచైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

సరిహద్దులో చైనా సేనల కేంద్రీకరణను గురించి భారత ప్రభుత్వం చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధమని ప్రకటించేందుకు చైనా విదేశాంగశాఖ ప్రతినిధి అధికారమిచ్చినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

షరతులు లేకుండా సంప్రదింపులు ప్రారంభించాలని, చైనా—భారత సరిహద్దు ప్రశ్నను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని చైనా ప్రభుత్వం నిలకడగా కోరుతున్నట్లు వివరించారు.

చైనా కృషి, ఆక్రమణ నిగ్రహంవల్ల చైనా—భారత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితి రాజ్యంపిడినట్లు కూడా ప్రకటించారు.

వసంతాలు వారి కొండబాది గడ్డినరకుడ కూడా కదలించలేదని ఆ ప్రకటనలో వివరించారు.

ఢిల్లీకి ఇండోనేషియా విమాన దళాధిపతి రాక

భారతదేశంలో నాలుగు రోజులు పర్యటన

ఢిల్లీ, ఆగస్టు 21—ఇండోనేషియా విమానదళం అధిపతి, వైమానిక శాఖామంత్రి అయిన ఎయిర్ మార్షల్ ఒమర్‌దనీ నిన్న ఢిల్లీకి చేరారు. వారు భారతదేశంలో నాలుగు రోజులుంటారు. రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవన్, భారత విమానదళాధిపతి ఎయిర్ మార్షల్ ఎ. ఎం. ఇంజనీర్, విమానదళ ఉన్నతాధికారులు వారికి స్వాగతం చెప్పారు.

శ్రీ ఒమర్‌దనీ వెంట ఆయన భార్య, ఆరుగురు ఇతర ఉద్యోగులు కూడా వచ్చారు. ఎయిర్ మార్షల్ ఇంజనీర్ ఆహ్వానంపై వారు ఇక్కడకు వచ్చారు.

భారత, ఇండోనేషియా దేశాలమధ్య, వాటి విమానదళాల మధ్య సంబంధాలు ఎప్పుడూ సుహృద్భావ పూర్వకంగా వుంటున్నాయనీ, తమరాకవల్ల ఈ స్నేహ సంబంధాలు ఇంకా దృఢం కాగలవని విశ్వసిస్తున్నాననీ ఎయిర్‌మార్షల్ ఒమర్‌దనీ చెప్పారు.

శ్రీ ఒమర్‌దనీ భారత రాష్ట్రపతిని, ప్రధానినీ, విమాన నౌకా పదాతి దళాధిపతులనూ కలుసుకుంటారు. బెంగుళూరు ఆగ్రాలను సందర్శించి ఆగస్టు 24 న కరాచీకి బయలుదేరి వెళతారు.

రష్యాకు ఫిన్లండ్ నార్వే స్వీడన్ పార్టీల వత్తాసు

కోపెన్‌హేగన్, ఆగస్టు 22—ఫిన్లండు, నార్వే, స్వీడన్‌లలోని కమ్యూనిస్టు పార్టీలు ప్రతినిధుల కమ్యూనిస్టు ప్రపంచాన్ని రెండుగా విభజిస్తున్న సైద్ధాంతిక విభేదాలలో తాము కూడా సోవియట్ రష్యాను పూర్తిగా బలపరుస్తున్నట్లు నిన్న ఇచట ప్రకటించారు.

డేనిష్ కమ్యూనిస్టుపార్టీ పత్రికలో స్కాండినేవియా కమ్యూనిస్టుపార్టీ ఒక ప్రకటన ప్రచురిస్తూ చైనా కమ్యూనిస్టుపార్టీ, అణ్వస్త్ర (పాక్షిక పరీక్షా నిషేధ) ఒడంబడికను వ్యతిరేకించటం దురదృష్టకరమని వివర్శించింది. 1957, 1960 లలో అంతర్జాతీయ కమ్యూనిస్టు సమావేశాలలో చేసిన తీర్మానాలు సర్వత్రా కమ్యూనిస్టుపార్టీలకు అనుసరణీయాలుగా ఉండాలని ఈ కమ్యూనిస్టు పార్టీల సంయుక్త సమావేశంలో నిర్ణయించారు.

130 ఏళ్ల స్వామీజీ అస్తమయం

లూధియానా, ఆగస్టు 25—శ్రీ దండిస్వామి శంకర్ ఆశ్రంజీ (130 ఏళ్లు) ఈ ఉదయం సిద్ధి పొందారు. స్వామీజీ సుమారు 70 ఏళ్ల క్రిందట వచ్చి, ఒక చిన్న కుటీరంలో ఉంటున్నారు. వారి శిష్యులు అన్ని ప్రాంతాల్లోనూ ఉన్నారు. కొన్ని విద్యాలయాలు, ఆసుపత్రులు [illegible] చేశారు.

సమితి మలేసియా పరిశీలక బృందం

ఇండోనీషియన్లు రానందున పనిలో ప్రతిష్టంభన

కచింగ్ (సారావాక్) ఆగస్టు 21—సమితి మలేసియా పర్యవేక్షక బృందం ఇండోనీషియా పరిశీలకులు తమతో కలిసి రావటానికి గాను పని తాము ప్రారంభించవచ్చునో లేదో తెలుపవలసిందిగా సమితి కార్యదర్శి ఉథాంట్‌కు సందేశం పంపినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

పర్యవేక్షక బృందంలో ఇండోనీషియా ప్రతినిధుల సంఖ్య ఎంత ఉండాలో తేలనందువల్లనే, సమితి పర్యవేక్షక బృందం పరిశీలన ఫలితాలను అంచనాలను తాము అంగీకరించేది లేదని డా. సుబాంద్రియో చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం ఇండోనీషియా ప్రతినిధులు బృందంలో చేరనందున పని ప్రారంభించాలో అక్కరలేదో నిర్ధారణగా తెలియక పర్యవేక్షక బృందం పరిశీలన కృషి స్తంభించినట్లే అయిపోయింది.

గురువారం నుండి పరిశీలన కృషి ప్రారంభం

ఉత్తర బోర్నియో సారావాక్‌లలో ప్రజాభిప్రాయ పరిశీలన కృషిని సమితి పర్యవేక్షక బృందం గురువారంనాడు ప్రారంభించనున్నట్లు న్యూయార్కు సమితి కార్యాలయంలోని అధికారులు చెప్తున్నారు. నిన్నటివరకు బృందంతో ఉన్నవారి [illegible] అంటీముట్టనట్లు వున్నారు. బ్రిటన్, ఇండోనీషియా, ఫిలిప్పీన్, మలయా ప్రతినిధులతో సమితి కార్యదర్శి నిన్న సంప్రదింపులు జరిపారు. సమితి బృందం కృషికి పరిశీలకుల సంఖ్య [illegible] అడ్డంకులు లేకుండా [illegible] చూడటానికి ఉథాంట్ కృషి చేస్తున్నారు.

సారావాకులో ఇండోనేషియా జోక్యం

ఇటీవల సారావాక్‌లో బ్రిటిష్ సైన్యాలపై దాడి జరిపిన గెరిల్లా సైన్యాలు ఇండోనేషియా ప్రేరితం [illegible] గాడలు జరిపిరని బ్రిటన్ చేసిన ఆరోపణ పట్టి అబద్ధమని ఇండోనేషియా విదేశాంగమంత్రి డా. సుబాంద్రియో ఖండించారు. ఈ ఆరోపణ నిరూపించటానికి బ్రిటన్‌వారికి ఏ రుజువులు లేదని చూపించవలసిందిగా సవాల్ చేశారు.

సారావాక్ ప్రజలు బ్రిటిష్‌వారిపై తిరుగుబాటు చేస్తుంటే ఆ విషయంలో తాము చూసుకోవలసిందేమీ లేదని, దానికి తమకు సంబంధం లేదని సుబాంద్రియో అన్నారు.

సారావాక్ ప్రభుత్వం నిన్న కూడా అధికారికంగా చేసిన ప్రకటనలో సారావాక్ గ్రామాలపై దాడులు చేస్తున్న బందిపోట్లు ఇండోనేషియానుండే వస్తున్నారని ఆరోపించింది.

అణ్వస్త్ర ఒడంబడిక పై సంతకం

పశ్చిమ జర్మనీ ప్రకటనపై రష్యా ఆక్షేపణ

మాస్కో, ఆగస్టు 22— అణ్వస్త్ర ఒడంబడికపై సంతకం చేస్తూ, తాను సంతకం చేయటంలో అర్థాన్ని వివరిస్తూ, పశ్చిమ జర్మనీ చేసిన ప్రకటనను ఆమోదించ రష్యా నిన్న నిరాకరించింది.

అణ్వస్త్ర ఒడంబడికపై తాను సంతకం చేసినంత మాత్రాన ఇంతవరకు విడి ప్రభుత్వంగా తాను గుర్తించని ఏ ప్రభుత్వమైనా అణ్వస్త్ర ఒడంబడికపై సంతకం చేసి ఉంటే అటి ప్రభుత్వాన్ని తాను అంగీకరించినట్లు కాదని పశ్చిమ జర్మనీ ప్రకటించింది.

మాస్కోలో పశ్చిమ జర్మనీ రాయబారి క్రితం రోజున ఒడంబడికపై సంతకం చేశాక నిన్న సోవియట్ ఉపవిదేశాంగ మంత్రి వాలేరియన్ కుజ్నెత్సోవ్‌ను కలుసుకొని తమ ప్రభుత్వ ప్రకటనను వెల్లడించారు. కుజ్నెత్సోవ్, రాయబారి చెప్పే మాటలన్నిటినీ శ్రద్ధగా విని, ఈ ప్రకటనను తాము అంగీకరించజాలమని ప. జర్మనీ రాయబారితో చల్లగా చెప్పారు.

బర్మా కమ్యూనిస్టులతో సంప్రదింపులు భగ్నం

రంగూన్, ఆగస్టు 21— బర్మా విప్లవ ప్రభుత్వ 'ఎర్రజెండా' కమ్యూనిస్టు పార్టీ నాయకుడు థాకిన్‌సోతో రాజీకై ప్రారంభించిన సంప్రదింపులు విఫలమైనట్లు, బర్మా ప్రభుత్వం అధికార రీత్యా నిన్న ప్రకటించింది.

గురువారం నుంచి మూడు రోజులు జరిగిన చర్చల అనంతరం ఎర్రజెండా కమ్యూనిస్టు నాయకుడు థాకిన్‌సో, అతని పక్ష ప్రతినిధులూ నిన్న ఆరకాన్‌కు బయలుదేరి వెళ్ళిపోయారు.

బర్మా ప్రభుత్వం నిన్నరాత్రి చేసిన ప్రకటనలో రెడ్‌ఫ్లాగ్ కమ్యూనిస్టు నాయకుడు థాకిన్‌సో రాజీకై చెసిన ప్రతిపాదనలు నిజాయితీతో కూడినవిగా కనబడలేదని, ప్రభుత్వ విప్లవ సంఘం చేసిన నిర్ణయాన్ని జనరల్ నెవిన్ నిన్న కమ్యూనిస్టు నాయకునికి తెలియపరిచారని తెలిపింది.

సిరియా సరిహద్దున సమితి పర్యవేక్షణ

జెరూసలేం, ఆగస్టు 22— సమితి సైనిక పర్యవేక్షకులు, ఇజ్రేల్ సిరియా సరిహద్దున రమ గస్తీ స్థావరాలను యథేచ్ఛగా పరిశీలించవచ్చుననీ అయితే సిరియా కూడా అట్టి పర్యవేక్షణను తన వైపుకూడా అదేవిధంలో అంగీకరించాలనీ, ఇజ్రేల్ ప్రభుత్వం నిన్న సమితికి తన అంగీకారం తెలిపింది.

సిరియా ఇజ్రేలుల పరస్పర భయాలు తొలగించేందుకు సమితి సైనిక పర్యవేక్షణలు సహాయ కారులు కాగలవని పరిశీలకులు భావిస్తున్నారు.

నిన్న మధ్యాహ్నం వరకూ తిరిగి సరిహద్దున ఎట్టి సంఘర్షణలూ లేవు.

మూగజీవ వీణ

మాతృ ప్రేమ ఎంత తియ్యనిదో ఎవరు పూర్తిగా అభివర్ణించగలరు?

అదెంత బలవత్తరం కానిది ఈ లోక పుత్రం ఇలా కొనసాగుతుంది?

మానవ సమాజానికి పునాదే అది మరి!

ఆ ప్రేమను కొలిచే కొలమానాలు లేవు.

పృథివికి హిమాలయమైనా మానదండం కానవచ్చు కాని, ఈ ప్రేమకు, ఏ మహాసముద్రమైనా కొలత కుంచం కాగలదా?

అదేదో మానవులలోనే కాదు, డెబ్బైనాలుగు కోట్ల జీవరాశులలోనూ అంత బలవత్తరంగానూ ఉంటుంది.

గగనంలో ఆ ఎత్తున ఎంత దూరానో గద్ద అలా తిరుగుతున్నదని పసికడితే చాలు, కోడి కెక్కరలు కొట్టే, పిల్లలను తన రెక్కల దాపు నకు తీసుకుంటుంది.

అది వాల జూచెనా, రక్కి, ముక్కుతో పొడిచి సాయశక్తులా తన పిల్లల రక్షణకై పోరాడుతుంది.

అప్పుడే దూడను వేసిన ఆవు తన వత్సంపై [illegible]?

ఎవరో ఎరుగక దాని దరికిపోతే అదెంతటుపద్రవకారం తాలుస్తుందీ?

తన దూడపై వాత్సల్యం, దాని కవకారం [illegible] అనుమానించదగినవారిపై బహు విద్వేషంగా పరిణమిస్తుంది.

అలాగే అప్పుడే కన్న పులి ఎవరినీ దరిదాపులకు చేరనివ్వ దంటారు.

పులి దాకా ఎందుకు పిల్లి కూడా అంతే, [illegible] అంతే.

* * * *

కలకత్తా జంతు ప్రదర్శనశాలలో ఒక సంఘటన మొన్న జరిగిందట.

ఒక ఏనుగును మావటీడు రోజూ నీటికి కొనిపోతుంటాడు.

ఆ మావటీడైనా కుర్రవాడు కాదు, డెబ్బై ఏళ్ళ ముదుసలి.

అతనా కరీంద్రాణిని ఎంత కాలంగానో పాలిస్తున్నవాడే మరి.

అదేమో ఒక దూడను వేసింది.

ఆ పిల్లా తల్లీ కూడా ఈ మావటీని సంరక్షణలోనే ఉంటున్నవి.

మరి ఆ కోనేటికి కొనిపోతున్నప్పుడేమో, అక్కరి కలభాన్ని అతను అంకుశంతో మరీ పొడుస్తూ వచ్చేవాడట.

దానిని కాస్త అదుపులోనికి తెచ్చుకోవడం కోసమే అయివుంటుంది.

కాని ఆ తల్లి ఏనుగు దానిని సహించలేకపోయింది.

మామూలుగా ఎంతమత్తేభమైనా మావటీడి మాట వింటుంది. వినని దశ వచ్చిందం టే పూర్తిగా పిచ్చెక్కినట్టు దన్నమాటే.

అటాంటిది తన కూనమీది ప్రేమాతిశయం కొలదీ, తన పాప పడుతున్న బాధను చూచిన కొలదీ ఆగ్రహోదగ్రమై ఆ మావటీనిని తొండంతో చుట్టి పైకెత్తి, క్రిందవేసి కొట్టి కాళ్ళతో త్రొక్కి పారవేసినదట.

అదంతా వానిమీద మరో ద్వేషంవల్ల కాదసుమా! కేవలం తన వత్సంమీది వాత్సల్యాతిరేకంవల్లనే.

* * * *

వేటకు వెళ్ళేవారూ వారూ కూడా ఈ సంగతి బాగా ఎరుగున్నవారే.

పచ్చి బాలింతరాలుగానున్న ఏ జంతువు జోలికీ వారు వెళ్ళరు.

అది కన్నూ మిన్నూ తెలియకుండా పైనే పడిపోతుందని వారి అనుభవం.

మరి జంతుజాలంలోనే అలా ఉంటే ఆ తల్లి మరులు మనుషులలో మరెంత బలంగానో ఉంటుంది కదా!

అలా ఉండబట్టే ఏమున్నా లేకపోయినా, తను తిన్నా తినకపోయినా తన పిల్లలను తల్లి చాకుతుంది.

వారికోసం తా నెన్ని బాధలైనా పడుతుంది.

అసలు తొమ్మిది నెలలు మోసి, కని, పెంచి అందుతో తన రక్తమాంసాలనే ధారవోసి, తన ప్రేవులలో ప్రేవుగా, తన రక్తంలో రక్తంగా, తన ప్రాణంలో ప్రాణంగా సృష్టించుకొని కంటి పాపలా చూచే ఆ తల్లి వెనరు కడుపులో పడగనే ఆ శిశువు అనుభవిస్తుంది మరి!

* * * *

తల్లికి తన పిల్ల అయితే చాలు.

ఆ శిశు గుణ గణాలతో, రూపు రేఖలతో, ఆరోగ్యా నారోగ్యాలతో నిమిత్తం లేదు.

అసలు మరింత అనాకారిగానో, అవిటిగానో, తెలివి తక్కువగానో ఉన్నకొలదీ ఆ పిల్లలపై తల్లి మరులు మరింత తిరుగెక్కిపోతుంది.

అంతే కాదు, వారికి వయసు వచ్చినతర్వాత నైనా వారు దుర్మార్గులో, సన్మార్గులో ఏమైనా సరే ఆ మాతృ వాత్సల్యం అలాగే ఉంటుంది.

అంత నిర్వ్యాజమైన వెనరును మనం మరొక చోట చూడలేము.

* * * *

అయితే మరొకవిధంగా చూస్తే, ఆ పిల్లలు తల్లియెడ చూపే అనురాగం కూడా అంతఅనంతమూ, అఖండమూ, అద్భుతమూ.

ప్రాయం వచ్చిన తర్వాత సంగతి అలాఉంచి, చిన్నతనంలో సంగతిని గమనిస్తే పిల్లలు తల్లిపై చూపే ప్రేమ ఇంతా అంతా అని చెప్పగలమా?

ఈ అనుబంధం ఇలా ఇరువాగులా అఖండంగా ప్రవహిస్తూ ఎన్నుస్తున్నది గనుకనే, ఆ వాత్సల్య ప్రవాహంలో పునీతమైన ఈకుటుంబం, ఈ సమాజం, ఈ లోకం ఇలా ఇంకా ఎవరికివారే యమునాతీరేగా కాకుండా ఉంటున్నదేమో.

పిల్లల పెరిమ, నిజమే. ఒక వయసు దాటాక కొంత తగ్గినట్టు కానరావచ్చు.

కారణం వారు తిరిగి తల్లులూ తండ్రులూ అయి ఈ మాతృ పితృ ప్రేమ ప్రవృత్తిని తెగిపోకుండా లోకంలో ప్రవర్ధింపజేయవలసిన బాధ్యత ఉన్నది కదా!

తల్లి కలకాలం చేదం లేదు గనుక ఎంతకాలమైనా తన పిల్లలపై అలా ప్రేమామృత వృష్టిని కురిపిస్తూనే ఉంటుంది.

ఈ ప్రేమ ఎంత బలీయమో!

—విశ్వం.

మద్దితెరలో కృష్ణ జయంతి

మద్దితెర, ఆగస్టు 20—యాదవ సంఘం వారు శ్రీ కృష్ణ జన్మదినోత్సవం జరిపి శ్రీ జి. శివప్ప కవికి సన్మానం చేసారు. శ్రీ ఎ. రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. అలంకరించిన జోడెద్దుల బండిపైన బాల కృష్ణుని విగ్రహాన్ని పెట్టి ఊరేగింపు చేసారు. యాదవ సంఘ భవనంలో ఆర్పాతి భజనలు చేశారు. శ్రీ కృష్ణ జయంతి గీతా మహిమలను గురించి శ్రీ శివప్ప కవి ఉపన్యసించారు.

నగరిప్రాంతం పంటలు

నగరి, ఆగస్టు 21—ఈ ప్రాంతంలో కొన్ని చోట్ల వేరుశెనగ పంటకు గొంగళి పురుగులు పట్టుతున్నాయి. సజ్జపంట మెరుగ్గా వున్నది. వర్షాలు సకాలంలో కురవడంవల్ల మెట్ట పంటలు తృప్తికరంగా వున్నట్లు ఉద్యోగులు తెలుపుతున్నారు.

కొన్నిచోట్ల వరి పుడులుఅడుసు చేస్తున్నారు. కొన్నిచోట్ల వరినాట్లు వేయడం కూడా జరుగుతున్నది. (ప. వి).

సంగ్రహ ప్రకటనలు

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలికా క్షీర పాయసంతో (ఖీర్) 3—9—63 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, ఊపిరాడక పోవుట మొదలైనవి పూర్తిగా నయమగును. జవాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM, P.O. Chitrakot, U.P.

ఏజెంట్లు కావలెను

షాలువలకు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రాబడి 500— వరకు. బహుమతులు అదనం. శాంపిళ్లు ఉచితం.
JINDALS, LUDHIANA.

రు. 200/- లు సంపాదించండి

మా "కాశ్మీర్ బ్యూటీ" చేనేత చీరెలు అమ్మకాలతో మీ తీరికకాలంలో రు. 200—లు గడించండి. VERMA & CO., (SAP), Matia Mahal, DELHI-6.

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషను. వెలలు 50% తగ్గించబడినవి. వివరాలకు:
AJANTA ART CALENDAR MFG CO. Post Box No. 255, MADRAS-1.

మా 1964 క్యాలెండర్లకు అనుభవముగల ఏజంట్లు కావలెను. చాల చౌకైన రేట్లు అందమైన డిజైన్లు వ్రాయండి.
SIVAKASI CALENDAR CO., P.B. 1775, MADRAS-1

ఇన్సూరెన్సు ఏజంటుగాని, ప్రాపకముగలవారు గాని తమ తీరికవేళలో 30% కమిషను తేలికగా గడించగలరు. అనువైన క్యాలెండరు ఆల్బంలు పోస్టుద్వారా పొందుటకు రు. 30/— పంపండి.
Bombay Advertising Agency (G-10), 493, Arthur Road, Bombay-34.

సువాసన పొగాకు, తాంబూలపు మసాలాను ఆంధ్రప్రదేశ్ మద్రాసు ప్రాంతాలలో అమ్ముటకు అనుభవముగల ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను. వివరములకు: Gupta Brothers, 285, Nayabans, Delhi.

కనపడుట లేదు

మా తల్లి సోమూరి చుక్కమ్మ 70సం.చామనచాయ, పొట్టిగానుండును. మతి స్థిమితములేక నాలుగురోజులక్రింద వెళ్లిపోయినది. జాడతెలిసినవారు ఈ క్రిందిఅడ్రసుకు తెలియజేయ ప్రార్థన.
సోమూరి వెంకటసుబ్బారావు, పసుమర్రు పోస్టు, గుడివాడ తా. కృష్ణా జిల్లా.

టెండరు నోటీసులు

అనకాపల్లి మునిసిపాలిటీ

ఉక్కు ఫర్నిచరు సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు కమీషనరుచే గాని ఆయన ప్రతినిధిచే గాని 4—9—63 సా. 4 గం. వరకు అనకాపల్లి మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. టెండరు షరతులు ఫర్నిచరు వివరములు దరఖాస్తుమీద ఉచితముగా మునిసిపల్ ఆఫీసునుంచి పొందవచ్చును. ఒక్కొక్క టెండరుకు రూ. 250— డిపాజిట్టుచేసి సదరు రశీదు టెండరుతో జతపరచి పంపవలెను.
కె. రామనాథం. కమీషనరు.

నాగర్లమూడి పంచాయతీ, బాపట్ల తాలూకా.

ఈ పంచాయతీకి వివిధ రకములలో ఆర్. సి. పైపులు కావలసియున్నవి. గవర్నమెంటు వారి వలన రిజిస్ట్రయిజు కాబడిన సప్లయర్సు దగ్గర నుండి కొటేషనులు కోరబడుచున్నవి. కొటేషనులు 25—8—63 తేదినాటికి పంపవలెను.
దూళిపల్లి వెంకటేశ్వర్లు, ప్రెసిడెంటు.

దుళ్ళ పంచాయతీ

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా దుళ్ల పంచాయతీ ఆఫీసులో ఈ దిగువ నుదహరించిన పనులకు 31—8—63 వ తేదీ ఉదయం 10 గంటలకు పంచాయతీ ఆఫీసులో టెండర్లు అందుకోబడి అదేరోజున సాయంకాలం 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. దుళ్ల గ్రామములో వీధులకు రబ్బిష్‌రోడ్డు వేయుట. ఎస్టిమేటు మొత్తము రు.4450—లు. ధరావతు రు. 225—
2. దుళ్ల గ్రామములో వీధులకు రబ్బిష్ రోడ్డు వేయుట. ఎస్టిమేటు మొత్తము రు. 3740—లు. ధరావతు రు. 185—

ఈ కార్యాలయము పనిచేయు వేళలలో ఎస్టిమేటు వివరములు నిబంధనలు తెలుసుకొనవచ్చును. ధరావతుసొమ్ము పంచాయతీ కార్యాలయములో చెల్లించి సదరు రశీదును టెండరు ఫారమునకు జతపర్చి పంపవలెను. ధరావతు చెల్లించని టెండర్లు ఆమోదించబడవు.
ప్రెసిడెంట్, విలేజి పంచాయత్, దుళ్ల.

వైద్యము

నత్తియుందా? డా: సూరత్‌కర్ "ఆంటి. స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros., 480, Shanwarpeth, Poona-2, ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.



విశాఖపట్టణం మునిసిపాలిటీ
టెండరు నోటీసు

దిగువ పనులకు నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే 27—8—63 మ. 3.గం. వరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. చేరిన టెండర్లు అదేరోజు సా. 3—30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు రు. 3—06 మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి (ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు) మునిసిపల్ ఇంజనీరునుంచి 26—8—63 తేదీ పొందవచ్చును. టెండరు డిపాజిట్టు 26—8—63 న గాని అంతకు లోపుగాని మునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను. చెక్కులు అంగీకరింపబడవు.

సం.	పనిపేరు	డిపాజిట్టు 2½% రు.	ఎస్టిమేటు మొత్తం రు.
1.	గోస్తనీ హెడ్‌వర్క్సువద్ద నివాసపు బిల్డింగులకు మరమ్మతులు (రెండు).	215—	8300—
2.	రామమూర్తి పంతులుపేట మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలుకు ప్రత్యేక మరమ్మతులు.	255—	9100—
3.	శ్రీమతి ఏ. వి. ఎస్. కాలేజిరోడ్డుకు ఇన్‌గేటునుంచి జాలరిపేట జంక్షన్ వరకు ప్రత్యేక మరమ్మతులు.	300—	12000—
4.	శ్రీమతి ఏ. వి. ఎస్. కాలేజి రోడ్డుకు జి. ఎస్. టి. రోడ్డునుంచి ఇన్‌గేటు వరకు పేవింగ్‌కోట్ వేయుట.	210—	8400—
5.	కొత్తరోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు.	250—	10000—
6.	కెల్లాచల్ వీధికి కిడింగు రూమునుంచి సీతారామస్వామి గుడి వరకు పేవింగ్‌కోటు వేయుట.	175—	5500—

(సం.) వి. రవీంద్రనాథ్,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

క్రీడాలోకం

జమాల్ మహ్మద్ కాలేజీకి లయోలా కప్

కాకినాడ మెడికల్ కాలేజి పరాజయం

మద్రాసు, ఆగస్టు 22—నిరుడు రన్నర్సు అప్ అయిన తిరుచిరపల్లి జమాల్ మహ్మద్ కాలేజి జట్టు నిరుటి విజేతలైన రంగారాయ స్మారక మెడికల్ కాలేజి (కాకినాడ) జట్టును 4—29, 29—26 30—28,తో లయోలా కాలేజి బాల్ బాడ్మింటన్ ఫైనల్‌లో ఓడించి లయోలాకప్పును గెలుచుకుంది. జమాల్ మహ్మద్ కాలేజి జట్టు తొలి సెట్టుతో 4—29 తో ఓడి తరువాత రెండు సెట్లను ప్రజ్ఞతో ఆడి గెలుచుకుంది.

రెండు ఫైనల్సుకు సుబ్బరావు చేరిక

లయోలా కాలేజి టేబిల్ టెన్నిస్

మద్రాసు, ఆగస్టు 22—ఐ. ఐ. టికి చెందిన ఎస్. వి. సుబ్బరావు ఎస్. జగదీశ్‌ను (బెంగుళూరు ఇంజనీరింగ్) 15—21, 21—16, 25—27, 21—16 21—17 తో ఓడించి లయోలా కాలేజి టేబిల్ టెన్నిస్ సింగిల్సు ఫైనలుకు చేరుకున్నాడు. ఆయన ఫైనల్‌లో బి. రామారావును (స్టాన్లీ మెడికల్) ఎదుర్కోవలసి ఉంది. బి. రామరావు ఎస్. గోపాలకృష్ణన్‌ను వరుసగా మూడు సెట్లలో 21—16,21—16,21—19 తో ఓడించారు.

గోపాలకృష్ణతో కలిసి సుబ్బరావు డబుల్సు ఫైనల్సులో కూడా ఆడవలసి ఉంది. వాళ్లు ఎస్. రామరావు, పి. జె శ్యామ్ సుందర్‌లను 21—12, 21—19, 21—10 తో గెలిచారు.

జూనియర్ జాతీయ ఫుట్‌బాల్

మైసూరుజట్టు ఎన్నిక

బెంగుళూరు ఆగస్టు 22— అలహాబాదులో జరిగే జూనియర్ జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో మైసూరు జట్టు పాల్గొనున్నది. ఈ పోటీలకు పోయే మైసూరుజట్టు ఆటగాళ్లకు తర్ఫీదు ఇవ్వటానికి 21 మందిని రాష్ట్రం సంఘం ఎన్నుకొని ఉంది.

గోలు:—గోపినాథ్ (తుంకూర్), పాండు, జాన్ విలియంసు. ఫుల్‌బ్యాక్సు: అల్ఫ్రెడ్, మునియప్ప, మోహన్, నారాయణస్వామి, సూచెన్, హాఫ్‌బ్యాక్స్: లతీఫ్, కృష్ణప్ప, ఓ. శంకర్, ఫార్వర్డులు: జయపాల్, బషీర్, పాపన్న మల్లేశన్, నారాయణ్, చిదంబరం, సుందరరాజ్, వెంకట్రామన్, అయూబ్, సన్నన్.

దక్షిణరైల్వే జట్టు గెలుపు

గోరఖ్పూర్, ఆగస్టు 22— మద్రాసు దక్షిణ రైల్వేజట్టు రైల్వేల ఫుట్‌బాల్ పోటీలో గోరఖ్పూర్ ఈశాన్య రైల్వే జట్టును 5—0 గోలులతో ఓడించి క్వార్టరు ఫైనల్ చేరుకుంది.

ప్రాంతీయ విద్యుత్ శక్తి మండలులు

లోక్‌సభలో డా॥ కె. ఎల్. రావు ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 22—అన్ని రాష్ట్రాలనుంచి అభిప్రాయాలు అందిన తరువాత ప్రాంతీయ విద్యుచ్ఛక్తి మండలుల ఏర్పాటుపై ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో తుది నిర్ణయం చేస్తుందని ఇంతవరకూ ఆంధ్రప్రదేశ్, పంజాబ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు మాత్రం అభిప్రాయాలు పంపినాయని కేంద్ర విద్యుచ్ఛక్తి—నీటివనరుల మంత్రి డా: కె. ఎల్. రావు లోక్‌సభలో తెలిపారు.

స్వర్ణనియంత్రణ లక్ష్యాలు నెరవేరలేదన్న విషయాన్ని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ తిరస్కరించారు. లక్ష్యాలన్నీ నెరవేరుతున్నాయనీ కాలక్రమేణా పూర్తి సత్ఫలితాలు కనిపిస్తాయనీ మంత్రి అన్నారు.

భారతదేశంలో అంతర్జాతీయమైన దూమాబారిలో పాకిస్తాన్ పతాకాలు ఎగరవేతపై స్వతంత్రసభ్యుడు శ్రీ ఎస్. ఎం.బెనర్జీ హెచ్చరిక తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి తను అంగీకరించలేనిది సోమవారం తెలియజేస్తానని ఉపసభాపతి శ్రీ కృష్ణమూర్తిరావు ప్రకటించారు.

సరిఅయిన సమాచారం ఇంకా అందలేదని శ్రీ నెహ్రూ తెలిపారు.

మైసూరులో వీధులూడ్చే వారి సమ్మె విరమణ

తప్పుచేశామని ఒప్పుకోలు

మైసూరు, ఆగస్టు 20— మైసూరు పురపాలక సంఘానికి చెందిన 800 మందికి పైగా వీధులూడ్చేవారు నాలుగు రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించారు. అందరూ సోమవారం పనులకు వచ్చారు. పనివారు పురపాలక సంఘాధ్యక్షుని, కమీషనరును కలుసుకొని తాము చెప్పకుండా సమ్మె చేశామని విచారం ప్రకటించారు. [illegible] కోరుతూ వారు ఈ సమ్మె జరిపారు.

బొకారో కర్మాగారానికి అమెరికా సహాయం వాయిదా

విదేశీ సహాయాల బిల్లుకు అమెరికా పార్లమెంటులో సవరణ

వాషింగ్టన్, ఆగస్టు 24— 1964 జూన్ 30 వ తేదీతో అంతమయ్యే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొకారో ఉక్కు కర్మాగారానికి అమెరికా విదేశీ సహాయ నిధులేవీ లభించకుండా చేస్తూ అమెరికా విదేశీ సహాయాల బిల్లుకు ప్రతిపాదించిన ఒక సవరణను విన్నరాత్రి అమెరికా ప్రజా ప్రతినిధుల సభ అంగీకరించింది.

అయితే భారత, పాకిస్తాన్‌లు కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోక పోతే వాటికి చేసే సహాయంలో నూటికి 25 వంతులు కోత కోయాలనీ, ఇండొనీషియాకు సహాయమేదీ చేయకుండా పూర్తిగా నిషేధించాలనీ కోరే సవరణ లేవీ నిన్న ప్రవేశ పెట్టలేదు. అయినా ఈ బిల్లు చివరిసారి ఆమోదం కోసం వచ్చినప్పుడు దీన్ని విదేశీ సహాయాల సంఘానికి పంపిస్తూ స్థూలంగా దీన్ని మార్చాలనే విధానాన్ని ఆమోదించడం ద్వారా రిపబ్లికన్‌పార్టీ వారు ఈ బిల్లులో ఇంకా సవరణలు తీసుకొని రావడానికి ప్రయత్నించే అవకాశం లేక పోలేదు.

ఈ క్లిష్ట పరిస్థితి దృష్ట్యా డెమోక్రాటిక్ నాయకులు తమ సభ్యులను వారాంతం సెలవు కోసం ఎక్కడికీ వెళ్లకుండా ఇక్కడనే ఉండి ఈ బిల్లు పార్లమెంటు ఆమోదాన్ని పొందేటట్టు చూడవలసినదిగా కోరడం జరిగింది.

నిన్ననే ఈ బిల్లుకు సంబంధించిన కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే ఉద్దేశంతో డెమోక్రాటిక్ నాయకులు ప్రజా ప్రతినిధుల సభ సమావేశాన్ని నిన్న రాత్రి పొద్దుపోయే వరకూ కొనసాగించారు. అయితే చివరి(3వ) సారి పరిశీలన కూడా ఒకేరోజున జరపడానికి వీలులేదని రిపబ్లికన్‌లు లేవదీసిన అభ్యంతరం ఫలితంగా ఈ బిల్లుపై వోటింగ్‌ను ఈరోజు వరకు వాయిదావేయడం జరిగింది.

మొత్తంమీద ఈ విదేశీ సహాయ నిధులను ఒక బిలియన్ డాలర్ల వరకు కోత కోయాలని రిపబ్లికన్‌లు పదే పదేసిన ఉత్తర్వులన్నింటినీ డెమోక్రాటిక్‌లు వమ్ముచేయగలిగారు.

క్యూబాతో వ్యాపారంచేసే దేశాలపై నిషేధం

మొత్తం 10 గంటలకాలం జరిగిన ఈ సమావేశంలో క్యూబాతో వ్యాపారం చేయడానికై తన విమానాలకుగానీ, నౌకలకుగానీ అనుమతి నిచ్చే దేశాలపై సహాయ నిషేధాన్ని విధించాలన్న ప్రతిపాదనను అంగీకరించడం జరిగింది. ఈ విషయంలో ఉచితానుచిత తారతమ్యంతో వ్యవహరించే అధికారం అధ్యక్షుడు శ్రీ కెన్నెడీకి ఉంటుంది. ఈ అధికారాన్ని అధ్యక్షునికి లేకుండా చేయడానికై రిపబ్లికన్‌లు చేసిన ప్రయత్నం విఫలమయింది.

చైనా పాకిస్తాన్‌ల సరిహద్దు సంఘం

కరాచీలో రెండవ సమావేశం

కరాచీ, ఆగస్టు 25—చైనా పాకిస్తాన్‌ల సంయుక్త సరిహద్దు నిర్ణయ సంఘం మొన్నటి నుండి ఇక్కడ తన రెండవ దఫా సమావేశాన్ని ప్రారంభించిందని ఒక ప్రభుత్వ ప్రకటనద్వారా వెల్లడించారు.

ఈ సమావేశంలో ఈ సంఘం సంయుక్త సరిహద్దు పరిశీలక కార్యక్రమం అభివృద్ధిని పరిశీలించడం, ఈ సరిహద్దు పరిశీలన కార్యక్రమానికి చెందిన ఇంకొక దశకు సంబంధించిన వివిధ సమస్యలను జాగ్రత్తగా పరిశీలించడం సరిహద్దు ప్రాంతానికి సంయుక్త పరిశీలక బృందాలను పంపించే సమస్య విషయమై చర్చలు జరుపడం జరుగుతుంది.

1962 మార్చి నెలలో కుదుర్చుకున్న చైనా పాకిస్తాన్ సరిహద్దు ఒడంబడిక క్రింద ఏర్పాటు చేయబడిన ఈ సంఘం మొదటి సమావేశం ఈ సంవత్సరం మే 31 నుండి జూన్11 వరకు పెకింగ్‌లో జరిగింది.

పెను గాలి వానలో వైమానికుల అనుభవం

రోదసి యాత్రలోవలె దేహం బరువులేనట్లు అయినదట

వాషింగ్టన్, ఆగస్టు 24—ఈవారం వాషింగ్టన్‌లో ఒక పెద్ద గాలివానలో చిక్కుకొన్న ఒక విమానం లోని ప్రయాణికులకు, దేహం బరువులేనట్లు అనిపించి, దాదాపు రోదసీయానం చేస్తున్నవారికి అనిపించినట్లు అతి తేలికగా అనిపించిందట.

39 మంది ప్రయాణికులున్న ఈ విమానం గాలివాన జోరుకు ఒక్కొకసారి భూమ్యాకర్షణశక్తికి 4.7రెట్లు ఆకర్షణశక్తి వల్ల పీడింపబడుటం మరొకసారి భూమ్యాకర్షణశక్తి కన్నా తొమ్మిదిపాయింట్లు తక్కువశక్తి మాత్రమే విమానంపై ప్రసరించడం ఇలా అస్తవ్యస్తంగా విమానం ఆకర్షణశక్తికి గురి అయినదని ఇచటి పౌరవిమానయాన సంఘం ప్రకటించింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ సహాయాధ్యక్షుడు శ్రీ రాజు

హైదరాబాద్, ఆగస్టు 24—ప్రదేశ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆంధ్ర విశ్వవిద్యాలయ సహాయాధ్యక్షునిగా నియమించారు.



డాక్టర్ ఫ్రైజై లోగన్: అమెరికన్ చరిత్రలో ప్రత్యేక కృషిచేసిన విద్యావేత్త, డాక్టర్ ఫ్రైజై లోగన్ మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయంలో విజ్ఞాన వ్యవహారాల అధికారిగా వచ్చారు. ఉత్తర కెరొలైనా, అలబామా రాష్ట్రాలలోని కళాశాలల్లో చరిత్ర ఆచార్యులుగా పని చేశారు. మద్రాసు, కలకత్తా విశ్వవిద్యాలయాలలో అమెరికా చరిత్ర బోధించారు. వీరు వ్రాసిన ఆర్థిక చరిత్ర అనే గ్రంథాన్ని 1964 లో ఉత్తర కెరొలైనా విశ్వవిద్యాలయం ప్రచురిస్తుంది. వీరితోపాటు, వీరి సతీమణి శ్రీమతి మేరీ, 8 ఏళ్ళ కూతురు, ఆరేళ్ల కొడుకు మద్రాసు వచ్చారు.

కృశ్చేవ్

టిటోకు కృశ్చేవ్ విందు

బెల్గ్రేడ్, ఆగస్టు 22— సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న రాత్రి అధ్యక్షుడు టిటోకు విందు చేశారు. యుగోస్లావ్ కమ్యూనిస్టు పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వంలో ముఖ్య ఉద్యోగులు అందరూ విందులో పాల్గొన్నారు.

సోవియట్ యుగోస్లావ్‌వాణిజ్యం గత సంవత్సరంకన్నా నూటికి 80 పాళ్ళు హెచ్చుగా దాదాపు 18 కోట్ల డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉందని యుగోస్లావ్ అధికార పత్రిక వెల్లడించింది.

ఫ్యాక్టరీ కృశ్చేవ్

"ప్రపంచంలో కార్మికవర్గం ఒక అంతర్గతమైన శక్తి కాదని అనుకునే ప్రభుత్వాలు కొందరున్నారు. కేవలం జాతీయ స్వాతంత్ర్యం కోసం దెబ్బలాడే జాతులే ఈనాడు ప్రజల శక్తిని భావిస్తున్నా వారన్నారు'' అంటూ ప్రధాని కృశ్చేవ్, నిన్న బెల్గ్రేడ్‌లోని ఒక ఫ్యాక్టరీ కార్మికుల సమావేశంలో చైనా—రష్యా వివాదంపై, పరోక్షంగా విమర్శించారు. 1956లో తాను యుగోస్లావియా వచ్చినప్పటికన్నా ఈనాడు యుగోస్లావియా చాల అభ్యుదయం చెందినదని ప్రజలు చక్కని మేడలలో నివసిస్తూ మంచి దుస్తులు వేసుకుంటున్నారని కృశ్చేవ్ ప్రశంసించారు.

చైనా స్వయంశక్తి బండారం

ఫ్యాక్టరీ అధికారులతో ప్రసంగంలో చైనా చెప్పేమాటలకు చేతలకు వేల తేడాను వివరిస్తూ "చైనా తమ స్వయంశక్తిపైనే తన దేశ సంపదపైనే తాను ఆధారపడుతానని ప్రగల్భాలు చెప్పుతూంటుంది. కాని నిత్యం ఋణం ఇయ్యవలసిందిగా రష్యాకు అభ్యర్థనలు పంపుతుంది'' అని కృశ్చేవ్ విమర్శించారు.

"చైనావారేమంటారంటే— అయితే వారు చెప్పేదొకటి— చేసేదొకటి అనుకోండి— ఏ దేశమైనా సోషలిజం నిర్మించుకోవాలంటే తన స్వకీయ సంపదలపైనే ఆధార పడాలని అంటారు. ఇది కొంతనిజం. కొంత నిజం కాదు కూడా.

కాని ఏ దేశమైనా ఏకాకిగా ప్రపంచాన్నుంచి వేరు పడిపోయి, తన సరిహద్దులలోకే తాను ముడుచుకొని కూర్చుంటే, దేశ ఆర్థిక సంపద కల అవకాశాలు అక్కడికక్కడే పోగొట్టుకోటం జరుగుతుంది. చైనా తన సంపదపై ఆధారపడతానంటుంది— అంటూనే నిత్యం ఋణాలియ్యవలసిందని మాకు వ్రాస్తూ ఉంటుంది. మా సంపదా— మీ ఋణాలు కావాలని చైనా అంటోంది. మాకు నూనె యియ్యండి పత్తి ఇయ్యండి అని నిత్యం అడుగుతూంటుంది.

రష్యా కాపిలిస్టు దేశాలలో సరకుగొని ఇతర సోషలిస్టు దేశాలకు పశ్చిమ రాజ్యాల కరెన్సీ ప్రవేయం లేకుండా ఇంత వరకూ అందజేస్తూ వచ్చింది. అందరం సమమే అని వాదించదలిస్తే, "అంతే పోయి మీకు కావలసినవి మీ అంతట మీరే కొనుక్కోండి'' అని మేము చెప్పగలం'' అని కృశ్చేవ్ అన్నారు.

క్రీస్తు రొట్టెలకథ

బైబిలులో ఏసుక్రీస్తు ఒక రొట్టె ముక్కను 40000 మంది యూదులకు పంచిపెట్టారన్న కథను పేర్కొని "అయితే ఈ కథలో క్రీస్తు ఆ యూదుల ఆకలి తీర్చినట్లు, ఎక్కడా చెప్పలేదు. నిజానికి నామటుకు నేను వారి ఆకలి తీరిందనుకోను. అల్లా తీరే ఉంటే పాలస్తీనా నుండి యూదులు పారిపోయివచ్చి ఉండేవారే కాదు. కాబట్టి ఆకాశం నుండి ఏదో అమృతం వర్షించి మా పరిస్థితులను బాగు చేస్తుందని అనుకోకండి కష్టపడి పనిచేయండి'' అని కృశ్చేవ్ ఫ్యాక్టరీ కార్మికులను ప్రబోధించారు.

లాపాజ్, ఆగస్టు 22— బొలీవియా మంత్రి వర్గం మొత్తంగా తన రాజీనామాను నిన్న అధ్యక్షునికి సమర్పించింది. మంత్రి వర్గాన్ని తిరిగి పునర్వ్యవస్థీకరించిన పాత మంత్రులలో చాల మంది తిరిగి మంత్రులుగా ఉంటారని, ప్రభుత్వాధికారులు చెప్పారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 24—

వెండి 1 కిలోగ్రాము	రు. 235—00
చిల్లర ధర 10 గ్రాములు	రు. 2—40

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా	
దేశవి వంట	రు. 78—00
బోల్టు	రు. 79—00
మేలు రకం	రు. 81—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద సుంకంతోసహా రెడీ	రు. 191—00
1964 జనవరి వాయిదా	రు. 180—00
	181—00
(నాటుకం) ఆముదం బజారు రేటు, తిరువత్తూరు సరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	రు. 143—00
సేలం కమలము హంసమార్కు 16-6 కిలోగ్రాముల డబ్బా1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
కిలోగ్రాముల డబ్బా వన్నుతోసహా ఎస్. ఎస్.	రు. 51—00
రాజా, ఆరోప్	రు. 50—00
వేరుసెనగపప్పు 72 కిలోగ్రాముల బస్తా పెల్లిక్స్‌డ్ రకం	రు. 31—50

హఫీజో ద్వీపంలో కూలిన జపాన్ విమానం

19 మంది దగ్ధదేహాలు లభ్యం

టోకియో, ఆగస్టు 21—గత ఆదివారం నుండి కనపడకుండా పోయిన ఫ్యూజిటా వైమానిక సంస్థకు చెందిన హెరాన్ విమానం టోకియో అఖాతానికి అవలవున్న 'హచీజో' దీవిలోని 'హచీజో' ఫ్యూజి పర్వత శిఖర సమీపంలో పడిపోయిఉన్నదని నిన్న వార్త తెలిసింది.

ఈ విమానంలో ప్రయాణం చేస్తున్న 19 మంది ప్రయాణికుల మృతదేహాలు కాలిపోయి అక్కడ పడిఉన్నాయట. వీరంతా పరసర దృశ్యాలను చూచేందుకు విహారార్థమై ఈ విమానంలో బయలుదేరారు.

హచీజో ద్వీపం విమాన మార్గంలో లేదు. తప్పిపోయిన విమానం వెదకటంలో మరొక 'హెరాన్' విమాన చోదకుడు ఇక్కడ ముక్కలైఉన్న విమానాన్ని, కాలిన దేహాలను చూడగలిగాడు. అంతకుముందు కాలిపోయిన విమానభాగాలు సముద్రంలో కొట్టుకొని వస్తుండగా చూచినట్లు అన్వేషణకు బయలుదేరిన ఇతర వైమానికులు చెప్పారు.

ఐర్లండ్‌లో భారతీయ విద్యార్థిపై హత్యానేరం

డబ్లిన్, ఆగస్టు 22—ఇచట వైద్య కళాశాలలో చదువుతున్న 23 సంవత్సరాల వయస్సుగల భారతీయ విద్యార్థి (దక్షిణాఫ్రికా నేటాల్ నుండి చదువులకై ఐర్లండు వచ్చినవాడు) షా మోహన్‌జీ, మొన్న రాత్రి 16 సంవత్సరాల యువతి మిస్ హేజెల్ ముల్లెన్ అనే బ్యాంకు ఉద్యోగిని హత్య చేశాడన్న నేరంపై అరెస్టుచేసి రిమాండులో ఉంచారు. మిస్ ముల్లెన్, 'మోడల్'గా కూడా రోజూ కొంతసేపు పనిచేసి అర్జన సాగించుకొనేదట.

అధికంగా ఆదా చెయ్యండి
జాతీయ రక్షణ నిధికి
ఉదారంగా విరాళాలివ్వండి
★
ఓరియంటల్ మర్కెంటైల్ కం., లిమిటెడ్.
భారత్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
వారు తయారుచేసిన
"కిరణ్" లాంప్‌లకు "ట్రాపికల్" ఫాన్‌లకు ఏజంట్లు.

దిగువ వ్యాధులతో

1. పోలియో, 2. పక్షవాతం:ముఖం,మెడ, నడుం, అవయవాలు; శరీరం ఒక పక్కం లేక శరీరమంతా. 3. కండరాల ఎట్రఫీలేక డిస్ట్రోఫీ, 4. అధిక రక్తంపోటు 5. చెవుడు, 6. మూగ లేక నత్తి, 7. గ్రుడ్డి, లేక మెల్ల 8. మానసిక రుగ్మతతో బాధపడేరోగులు కవిరాజ్ ఓంప్రకాశ్ ఎం. ఏ., భిషగాచార్య ధన్వంతరి, రిజిస్టర్డు ప్రాక్టీషనర్ (ఢిల్లీ)ని దిగువచోట్ల సంప్రదించవచ్చును.

విజయవాడ— 5—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి సా.4 గం. వరకు, మాడరన్ కెఫే, గవర్నర్‌పేట, ఫోను: 3749.
మచిలీపట్నం— 6—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి 3 గం. వరకు, ఇంద్రభవన్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, ఫోను: 16.
గుంటూరు— 7—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి 3 గం. వరకు, ఉడిపి శ్రీకృష్ణ భవన్, మైనన్ రోడ్డు, ఫోను: 181.
రాజమండ్రి— 8-9-63 ఉ. 8 గం. నుంచి మ. 12గం.వరకు,మ. 2 గం.నుంచి 3 గం.వరకు, శాంతినివాస్, మెయిన్ రోడ్డు, ఫోను:22 ఏ.
విశాఖపట్నం— 9—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, సా. 3 గం. నుంచి 4 గం. వరకు, రోజ్ లాండ్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, 10/50, మెయిన్ రోడ్డు, ఫోను: 174 ఏ.
కాకినాడ— 10—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, హోటల్ వసంతవిహార్, మెయిన్ రోడ్డు, ఫోను: 286.
నెల్లూరు— 11—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12గం. వరకు, మ. 2 గం. నుంచి 3 గం. వరకు, శ్రీ కోమల లాడ్జి, కొన్నరిగడ్డ వారి వీధి, ట్రంకు రోడ్డు, ఫోను: 376.
కడప— 12—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి 3 గం. వరకు, మైసూర్ మాడరన్ కెఫె, మద్రాస్ రోడ్డు.
చిత్తూరు— 13—9—63 ఉ. 9 గం. నుంచి మ. 1 గం. వరకు, దీవాన్ ఓరియంటల్ లాడ్జి, హై రోడ్డు.
వెల్లూరు— 14—9—63 ఉ. 8 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 1 గం. నుంచి 2 గం. వరకు, ప్రకాష్ గెస్ట్ హౌస్, న్యూ బెంగుళూరు రోడ్డు, ఫోను: 209.
మద్రాసు—15—9—63 ఉ. 7 గం. నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి సా. 4 గం. వరకు, వుడ్‌లాండ్స్ హోటల్, 1/23, ఎడ్వర్డు ఇలియట్స్ రోడ్డు, మైలాపూర్, ఫోను: 86461.
బెంగుళూరు—22—9—63 ఉ. 11 గం. నుంచి సా. 4 గం. వరకు, మద్రాస్ వుడ్‌లాండ్స్ హోటల్, 5, సంపంగి టాంక్ రోడ్డు, ఫోను: 2161.
అనంతపురం— 23—9—63 ఉ. 8 గం. నుంచి మ.12గం. వరకు, రాయల్ రిట్రైరింగ్ హౌస్, ఇద్రి బిల్డింగ్సు, బళ్ళారి రోడ్డు.
హైదరాబాద్—24—9—63 ఉ. 9 గం.నుంచి మ. 12 గం. వరకు, మ. 2 గం. నుంచి సా. 4 గం. వరకు, తాజ్‌మహల్ హోటల్, కింగ్ కోఠీ రోడ్డు, ఫోను : 35591.
సంప్రదింపు రుసుము— రు. 10/00 న.పై. మందు చార్జీలు: రోజుకు రు.1/50న.పై. ఆప్తేన కోరినవారికి లిటరేచరు పంపబడును.

ARYAVARTA POLIO ASHRAM,
Aryavarta Bhawan, 79|E, Kirti Nagar, NEW DELHI - 15. (India)
ఫోన్ : 54344, 54564
తంతి : "POLIOCURE"

పై వ్యాధుల చికిత్స గురించిన "పోలియా మెడిసిన్ అండ్ ఆయుర్వేద" అను సచిత్ర ప్రచురణ వెల రు.7—50, పోస్టేజి రు. 1—20న.పై.







కోలే బిస్కట్లు
పేస్ట్రా మరియు డెల్టా
THEY ARE ALWAYS FRESH * CRISPY * GOOD
కోలే బిస్కట్ కం., ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా-10.

నన్ను నియంత అన్నా భయంలేదు

డా॥ హేస్టింగ్స్ బాండా

బ్లాంటైర్, ఆగస్టు 21—"నన్ను ఏమైనా నియంతవని పేర్కొన్నా నాకేమీ భయం లేదు. నా ప్రజల క్షేమంకోసం, నియంత అని పిలిపించుకోటానికైనా నేను అంగీకరిస్తాను" అని న్యాసాలాండు ప్రధాని డా. హేస్టింగ్సు బాండా రెండు నెలపాటు స్వదేశం విడిచి ప్రపంచ పర్యటనకై బయలుదేరి వెళ్తూ అన్నారు. "నేను తిరిగి వచ్చేలోపల దేశంలో ఎవరైనా ఎట్టి అల్లరులైనా ప్రారంభించారో, తిరిగి రాగానే నిర్దాక్షిణ్యంగా వారిని శిక్షిస్తాను జాగ్రత్త!" అని బాండా హెచ్చరించారు.

ప్రొద్దుటూరు వైద్యుని మరణం

ప్రొద్దుటూరు, ఆగస్టు 22—సుప్రసిద్ధ హోమియోపతి వైద్యుడు డాక్టర్ ఎల్. నాగర్శర్మ మొన్న మరణించారు. ఆయన రోజులనుండి హృద్రోగంవల్ల బాధ పడుతున్నారు. వారి వయస్సు 55 సంవత్సరాలు.

డాక్టర్ కాంగ్రెస్ వాది. రాజకీయాలనుంచి వైదొలగి చాలా కాలంనుంచి ఆధ్యాత్మికంగా కృషి చేస్తున్నారు. వేద విద్యపట్ల ఆసక్తి మెండు.

వీరికి భార్య, ముగ్గురు కుమారులు, ఏడ్గురు కుమార్తెలు ఉన్నారు. (నా. వి.)

వియత్నాం విదేశాంగ మంత్రి రాజీనామా

బౌద్ధులపై ప్రభుత్వ దమన చర్యలకు నిరసన

సైగన్, ఆగస్టు 24—

దక్షిణ వియత్నాంలో కాథొలిక్ నాయకత్వం క్రిందగల ప్రభుత్వం దేశంలో సైనిక శాసనాన్ని ప్రకటించి, బౌద్ధుల నందరినీ అరెస్టుచేయడం ప్రారంభించినందుకు నిరసనగా విదేశాంగమంత్రి శ్రీ వూవాన్‌మావ్ తమ పదవికి రాజీనామా నిచ్చారు.

అంతేకాకుండా శ్రీ మావ్ బౌద్ధ సన్యాసివలె తల నున్నగా గొరిగించుకున్నారు. వీరు తీర్థయాత్రల నిమిత్తం భారతదేశానికి వెళ్లదలచి ఉన్నారని కూడా తెలిసింది. అయితే వీరి రాజీనామాను అధ్యక్షుడు శ్రీ ఎంగోదిన్‌దియెం ఇంకా అంగీకరించలేదని అభిజ్ఞవర్గాల వారు చెప్పారు.

పాలకవర్గం కూలిపోతున్న దనడానికి ఇది మొదటి బహిరంగ సూచన అని ఇక్కడి విదేశీ పరిశీలకులు పలువురు భావిస్తున్నారు.

సైనికదళాల్లో కూడా చాలా తీవ్రమైన విభేదాలున్న సూచనలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఒక సైనిక తిరుగుబాటు జరుగవచ్చునని అంటున్నారు.

మొత్తం మీద ప్రస్తుతం అధ్యక్షుడు శ్రీ దియెం అధికారాలలో చాలాభాగం వారి చిన్న తమ్ముడు శ్రీ ఎంగోదిన్‌నూ కైవసం చేసుకొనడం జరిగిందని కొందరు విశ్వసిస్తున్నారు.

ఇది ఇలా ఉండగా మొన్న బుధవారం నాటి దాడులలో పట్టుబడకుండా తప్పించుకొని తిరుగుతున్న బౌద్ధుల "ప్రచ్ఛన్నోద్యమ" ముఖ్య నాయకుడు శ్రీ తిక్ త్రిక్వాంగ్ కోసం పోలీసులు చాలా తీవ్రంగా అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది.

బౌద్ధులపై ప్రభుత్వం తీసుకున్న ఈ దమన చర్యలకు నిరసనగా మొన్న హ్యూ నగరంలోని విశ్వవిద్యాలయంలో తమ పదవులకు రాజీనామా లిచ్చిన మొత్తం 47 మంది ఉద్యోగులనూ పోలీసులు అరెస్టుచేశారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అక్కడ బౌద్ధాలయాలలోని బుద్ధుని విగ్రహాలను సైనికులు ధ్వంసంచేసి విలువైన వస్తువులన్నింటినీ సంగ్రహించుకొని వెళ్లారని కూడా తెలిసింది.

హ్యూ నగరంలో కర్ఫ్యూ ఇంకా అములులోనే ఉంది. అక్కడి బౌద్ధాలయాలపై సైనికులు జరిపిన దాడులవల్ల కనీసం 30 మంది మరణించడం జరిగిందని, ఈ సంఖ్య బహుశా 100 మంది వరకూ ఉండవచ్చుననీ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే అధికార వర్గాల వారు మాత్రం చావులేవీ లేవని బుకాయిస్తున్నారు.

అమెరికాలోని వియత్నాం రాయబారి రాజీనామా

వాషింగ్టన్, ఆగస్టు 25—అమెరికాలోని దక్షిణ వియత్నాం రాయబారి శ్రీ త్రాన్‌వాన్‌చుంగ్ మొన్న తమ పదవికి రాజీనామా నిచ్చారు.

మత సామరస్యం విషయంలో తన సలహాను గౌరవించని ప్రభుత్వం తరఫున తాను పనిచేయలేననీ, అందువల్ల ఈ రాజీనామా నిస్తున్నాననీ ప్రకటించారు.

శ్రీ త్రాన్ దక్షిణ వియత్నాం అధ్యక్షుడైన శ్రీ దియెం మేనత్తకు భర్త. వీరిని వెంటనే అమెరికానుండి సైగాన్‌కు పిలిపించడం జరుగుతుందని నిన్న సైగాన్‌లోని విదేశాంగ శాఖ కార్యాలయం ప్రకటించింది. అంతేకాకుండా శ్రీ త్రాన్ భార్య శ్రీమతి త్రాన్‌ను కూడా సమితిలోని దక్షిణ వియత్నాం ప్రతినిధి పదవినుండి తొలగించడం జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీమతి [illegible] శ్రీమతి త్రాన్ [illegible].

సమితిలో చర్చకు ప్రతిపాదించే ప్రయత్నం

కొలంబో, ఆగస్టు 25—దక్షిణ వియత్నాంలోని బౌద్ధుల సమస్య విషయమై సమితిలో తాము ప్రతిపాదించి ఉన్న చర్యలకు అనుబంధంగా ప్రస్తుతం తీసుకొనవలసిన చర్యలను గురించి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార నాయకే మొన్న ఇక్కడ భారత, బర్మా, జపాన్, థాయ్‌లాండ్ దేశాల రాయబారులను కలుసుకొని సంప్రదింపులు జరిపారు.

ఈ సంప్రదింపులలో శ్రీమతి బండారనాయకే ఇంతవరకూ సింహళ ప్రభుత్వం తీసుకున్న చర్యలను సమగ్రంగా వివరించి ఇక, మీదట తీసుకొనవలసిన చర్యలను గురించి తమ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపవలసినదిగా ఈ రాయబారులను కోరారు.

ఈ వివాదం విషయమై సింహళ ప్రభుత్వం నేపాల్ లావోస్, కాంబోడియా దేశాల అభిప్రాయాలను తెలుసుకొనడానికి కూడా ప్రయత్నిస్తూ ఉంది.

హింసాత్మక చర్యలపై వాటికన్ సిటీ ఖండన

వాటికన్‌సిటీ, ఆగస్టు 25—దక్షిణ వియత్నాం పరిస్థితిని గురించి వ్యాఖ్యానిస్తూ మొన్న వాటికన్ సిటీ వార్తా పత్రిక "అబ్జర్వేటోర్ రోమనో" ఇలా తెలియజేసింది. "[illegible] గానూ, హింసాత్మకంగానూ ఉండే అన్ని చర్యలనూ, అవి ఎవరైనా [illegible] కాథొలిక్ పక్షం [illegible] వాటిని నిరసిస్తుంది."

బౌద్ధులు ప్రభుత్వ వ్యతిరేక కుట్రపన్నినట్లు ఆరోపణ

సైగాన్, ఆగస్టు 24—దక్షిణ వియత్నాంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా బౌద్ధులు కుట్రపన్ని ఉండినారని అధ్యక్షుడు శ్రీ దియెంకు సలహాదారుడుగానూ, సోదరుడుగానూ ఉన్న శ్రీ న్హూ మొన్న ఇక్కడ ఒక పత్రికా ప్రకటన చేశారు.

వియత్నాంలోని రిపబ్లికన్ యువజనోద్యమ నాయకుడుగా ఈ ప్రకటన చేస్తూ శ్రీ న్హూ, ఈ కుట్రదారులనుండి బౌద్ధ మతానికి ఏలాటి హానిజరుగకుండా చేసి, బౌద్ధుల న్యాయమైన కోరికలను గురించి నిజమైన బౌద్ధమత ప్రతినిధులు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపడానికి వీలుకలిగించే నిమిత్తమే ప్రస్తుతం దేశంలో సైనిక శాసనాన్ని ప్రకటించడం వంటి చర్యలను తీసుకొనవలసిన అవసరం ఏర్పడిందని వివరించారు.

జాతీయ సమైక్యతలో తిరుపతి ప్రాధాన్యం

డాక్యుమెంటరీ చిత్రం తీయటానికి సన్నాహాలు

తిరుపతి, ఆగస్టు 22—జాతీయ సమైక్యత దృష్ట్యా తిరుపతి పుణ్యక్షేత్ర ప్రాధాన్యం హెచ్చుగా కన్పిస్తున్నందున, ఈ పుణ్య క్షేత్రానికి సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రం తీయాలన్న సన్నాహాలు జరుగుతున్నవి. తిరుపతికి భారత దేశంలోని అన్ని ప్రాంతాలనుంచీ యాత్రికులు రావటమే కాకుండా విదేశీ యాత్రికులు కూడా వస్తున్నందున తిరుపతి పట్టణం జాతీయ సమైక్యతలో హెచ్చు ప్రాధాన్యం కల్గివున్నదని డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాత శ్రీ కె. సుబ్రహ్మణ్యం (మద్రాసు) అన్నారు.

దక్షిణాది దేవాలయాలు, ఉత్సవాలు అన్న డాక్యుమెంటరీ చిత్రంపై ఉపన్యసిస్తూ తిరుపతిలో జాతీయ ప్రాధాన్యంగల సదస్సులు, మహాసభలు ఏర్పాటు చేయాలని వారన్నారు.

శ్రీ వేంకటేశ్వర ఆలయానికి సంబంధించిన ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని తీయాలని దేవస్థాన సంఘంవారు అభిప్రాయపడుతున్నట్లు ప్రధాన అతిథిగా వచ్చిన దేవస్థాన కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ సి. అన్నారావు తెలియజేశారు.

ఈ విషయంలో తమ చేతనైనంత సహాయం చేస్తామని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మద్రాసు ప్రభుత్వానికై నిర్మించిన 'దేవాలయాలు—ఉత్సవాలు' అన్న చిత్రాన్ని అంతర్జాతీయ సంస్కృతీ సంఘంవారు ఇంతవరకూ 113 కేంద్రాలలో ప్రదర్శించారు.

ఈ చిత్రంలో తిరుపతిని గురించి ఏమాత్రమూ లేకపోవటం గమనించదగిన విషయం. (మ. వి.)

మిసిసిపీ విశ్వవిద్యాలయం మొదటి నీగ్రో పట్టభద్రుడు

ఆక్స్‌ఫర్డ్ మిసిసిపీ, ఆగస్టు 19— మిసిసిపీలోని ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయంలో శ్రీ జేమ్స్ మెరిడిత్ నిన్న మొదటి నీగ్రోగా పట్టభద్రుడయ్యాడు.

ఈ శ్వేతజాతీయుల విద్యాలయంలో గత సంవత్సరం శ్రీ మెరిడిత్ ప్రవేశం పొందిన సమయంలో దీనికి వ్యతిరేకంగా పెద్ద కల్లోలం చెలరేగి ఇద్దరు వ్యక్తులు మరణించడం జరిగింది.

నిన్న శ్రీ మెరిడిత్ తన తల్లిదండ్రులతోనూ, భార్య మూడు సంవత్సరాల కుమారునితోనూ కలసి స్నాతకోత్సవానికి హాజరయ్యాడు. స్నాతకోత్సవం ఏలాటి దుస్సంఘటనలు లేకుండా ప్రశాంతంగా కొనసాగింది.

శ్రీ మెరిడిత్ రాజకీయ శాస్త్రంలో పట్టభద్రతనందాడు.

బెర్లిన్‌లో అమెరికన్ సైన్యాలకు యుద్ధపరికరాలు

బెర్లిన్, ఆగస్టు 24—బెర్లిన్‌లోని అమెరికా సైనిక స్థావరం సైనికులకోసం కొత్తగా అమెరికానుండి పంపిన ఎం—60 యుద్ధ టాంకులు, పదాతిదళాలకు సాయుధ శకటాలు మొన్న బెర్లిన్ చేరుకున్నాయి.

బెర్లిన్‌లోనూ, తదితర అమెరికన్ సైనిక స్థావరాలలోనూ కూడా అమెరికా సైనికులకు కొత్తగా 105 మిల్లిమీటరు ఫిరంగులనుమొర్టార్ ఫిరంగులను అనురూపైన యుద్ధ టాంకులను అమెరికా సరఫరా చేసి వారి యుద్ధశక్తిని ఇనుమడింప చేస్తుంది.

బెర్లిన్‌లోని అమెరికన్ సైనికుల సంఖ్య మాత్రం ఇదే సమయంలో 6000 నుండి 5400 కు తగ్గించివేస్తున్నారు.

నంద్యాలలో శ్రీరాఘవేంద్రస్వామిఆరాధన

నంద్యాల, ఆగస్టు 19—శ్రీ రాఘవేంద్రస్వామి దేవస్థానంలో మూడు రోజులు స్వామి వారి ఆరాధన మహోత్సవాలు జరిగినవి. [illegible] జరిగినవి. శ్రీయుతులు హెచ్. [illegible], దేశాయి [illegible]రావు, వై. వాసుదేవరావు, [illegible] కుప్పం [illegible] ఉన్నత [illegible] ప్రసంగించారు. [illegible] శ్రీ [illegible] శ్రీ మల్లికార్జున [illegible] ఉపన్యసించారు.

రేడియో

(సోమవారం, ఆగస్టు 26)

తెలుగులో వార్తలు: ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం.

ఆంగ్లములో వార్తలు: ఉదయం 8; మధ్యాహ్నం 1-30, రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని: పుట్టపర్తి నారాయణాచార్య శివతాండవస్తోత్రం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా. 7—15 విరామ సంగీతం, 7—20 ఈమానపుపాట 7—25 టి. జి. పద్మనాభన్, 8—00 ఆం. వా. 8—15 దేశభక్తి పాటలు: వి. వి. కనకదుర్గ బృందం, 8—30 బాపూరావ్ జోషి: ఖయాల్, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 1—00 బాపూరావ్‌జోషి: ఖయాల్, 1—30 లలిత సంగీతం: టెంకి పాటలు ఎస్. గోపాలరత్నం, 1—40 హిం. వా. 1—50 తె. వా. 2—10 ఉ. వా. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం 6—20 విజయ విపంచి— కదంబ కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 ఖ్యామీగీత్, 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు సమర్పణ: యు. కృష్ణమూర్తి 9—45 ధ్వని (విజయవాడనుండి రిలే) 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2—00 వాతావరణ సూచన: టి. జి. పద్మనాభన్, సాయంత్రం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కర్ణాటక సంగీత కచేరీ (విజయవాడనుండి రిలే), 8—40 కర్ణాటక సంగీత కచేరీ (విజయవాడనుండి రిలే), 9—25 విరామ సంగీతం, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ:

357.1 మీటర్లలో: ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా. 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం— కదంబ కార్యక్రమం, 7—30 టి. కె. రంగాచారి, 8—00 ఆం. వా. 8—15 దేశభక్తి గేయాలు (హైదరాబాద్‌నుండి రిలే), మధ్యాహ్నం: 11—30 శాస్త్రీయ గానము, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే), 12—10 భారతతేజం: చైనాథభాగవతుల రూపకము, 12—20 లలిత సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 ఎ. వి. ఎస్. కృష్ణారావు: వయొలిన్, 1—30 శిల్ప సంగీతం, 1—40 హిం. వా. 1—50 తె. వా. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 అయ్యగారి సోమేశ్వరరావు: వీణ, దండమూడి రామమోహనరావు: మృదంగం, 8—40 అయ్యగారి సోమేశ్వరరావు: వీణ, దండమూడి రామమోహనరావు: మృదంగం, 9—00 ఆం. వా. 9—25 పిరపదం, 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు (హైదరాబాద్‌నుండి రిలే), 9—45 ధ్వని సాహిత్య సంచిక కార్యక్రమం, 10—30 ఆం. వా. 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 ఎస్. రంగనాయకి: వీణ, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రం: 5—30 ఎస్. రంగనాయకి: వీణ, 8—40 వాద్య సంగీతం, 9—00 కదంబం, 9—15 దేశభక్తి పాటలు, (9—30 నుండి 10—30 వరకు షార్ట్ వేవ్‌పై కూడా) 9—30 సి. వి. ధనలక్ష్మి: వయొలిన్ పిల్లాట్ కె. కుంజమణి: మృదంగం, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో, ఉదయం: 6—40 ఆం. వా. 7—00 తె. వా. 7—15 అమృత అంజలి భక్తి సంగీతం, సమర్పణ ఎస్. బాలమురళీకృష్ణ, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, 1—50 తె. వా. 2—00 మధురగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం 6—00 ఆం. వా. 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6—35 వి. శాంత 7—00 తె. వా. 7—15 సంగీతమాల, 7—30 ఆం. వా. 9—30 సత్యానందంగారి సాంపాదిక విజయాలు ఏకపాత్రాభినయం, రచన: ఎస్. ఎమ్. శాస్త్రి, నటన: ఆర్. కొండలరావు 9—45 ధ్వని సాహిత్య సంచికా కార్యక్రమం, (విజయవాడనుండి రిలే) 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

[illegible], ఆగస్టు 22—మొరాకో రాజు 2 వ హస్సన్‌కు రాజ్యాధికార వారసుడు కుమారుడు నిన్న నిన్న పిరంగి కాల్పుల జయ జయ ధ్వానాలతో ప్రకటించారు.

కెకె

స్క్వేర్ పాత్ ఆల్టర్ నేటర్లు

ఎక్కువ శక్తి... ఎక్కువ లైట్



కిర్లోస్కర్ స్క్వేర్‌పాత్ ఆల్టర్‌నేటర్లు విశ్వసనీయమైన విద్యుత్ లక్షణాల ఫలితంగా లోకప్రమాణాన్ని సాధించాయి...డీసెల్ ఇంజన్లతో వీటిని చేర్చినప్పుడు ఇది మీ ఇంటికి, ఖార్ఖానాకు, తోటలకు, పొలాలకు లైటును శక్తిని కూడా కలుగజేస్తాయి. పట్టణపు సౌకర్యాలను అనుభవించండి.

3 కె డబ్ల్యు నుండి 25 కె డబ్ల్యు సెల్ఫ్ ఎక్సైటెడ్ సెల్ఫ్ రెగ్యులేటెడ్ సింగిల్ మరియు మూడు ఫేజులు

తయారీదారులు: కిర్లోస్కర్ ఎలెక్ట్రిక్ కంపెని లి. బెంగుళూరు-3.

సోల్ ఏజెంట్లు: పారీ అండ్ కో లిమిటెడ్
P.O. బాక్స్ నం 12 మద్రాసు-1.
P.O. బాక్స్ నం 508 బొంబాయి-1.
P.O. బాక్స్ నం 288 కలకత్తా-1.
P.O. బాక్స్ నం 172 న్యూ ఢిల్లీ.

PKZ 1359-TG

నమ్మకమైన జనతా

టార్చిలు రకరకాలు ఉన్నవి ... కాని జనతాకు మించింది లేదు. నాణ్యతలోను, తీరులోను ఇది సాటిలేనిది. అన్ని డిఫెన్సు డిపార్టుమెంటు కాంటీన్లలోను, పెద్ద స్టోర్లలోను లభిస్తుంది.

JANTA TORCH

జీప్ ఫ్లాష్ లైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అలహాబాద్-1

డిస్ట్రిబ్యూటర్లు:

[illegible], వరంగల్, తమిళనాడుకు—మెసర్స్. ఈస్టరన్ ఏజన్సీస్, 49, బందరు వీధి, మద్రాసు. దక్షిణ మైసూరుకు—మెసర్స్. [illegible] ఏజన్సీస్, బ్యాంక్ రోడ్డు, మైసూరు. పశ్చిమ మైసూరు, కూర్గుకు—మెసర్స్. జి. జి. రామరాయలు, [illegible], మంగళూరు. మలబారు మినహా కేరళకు, తమిళనాడులో కొంత భాగమునకు—మెసర్స్. నటరాజ్ స్టోర్స్, [illegible]—30—11 [illegible] తూర్పు లేరు వీధి, తిరుచ్చేర్రి.

స్టాకిస్టులు:

[illegible], మెయిన్ రోడ్డు, భీమవరం. మెసర్స్. ఫాన్సీ సెంటర్, సుభాష్ రోడ్డు, కాకినాడ. [illegible] మెయిన్ రోడ్డు, [illegible] మెసర్స్. కె. గోవిందప్రభు, పెద్దబజారు వీధి, కాలికట్. మెసర్స్. పి పుష్పరాజ్ [illegible]. మెసర్స్. కె. ఎం. సి. వకీరిస్వామిపిళ్ళె, పెద్ద బజారు వీధి. కుంభకోణం.

వెంకట కృష్ణారాయపురం గ్రామ పంచాయితీ (కాకినాడ తాలూకా)

టెండరు నోటీసు

ఈ దిగువ వుదహరించిన పనులు చేయించుటకుగాను కాకినాడ తాలూకా వెంకట కృష్ణారాయపురం పంచాయితీ ప్రెసిడెంటుగారిచే తే. 30—8—63 సం. తేదీన సాయంత్రం 3 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును. మరియు అదేరోజు సాయంత్రం 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల ఎదుట టెండర్లు తెరవబడును. ఇతర విషయములు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలయును.

క్ర. నెం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తం.	డిపాజిట్టు.
1.	వెంకటకృష్ణారాయపురం మంచినీళ్ళ చెర్వు కాల్వకు రివిటుమెంటు పేర్చుట.	1450—00	37—00
2.	రామాలయం వీధిరోడ్డుకు రిక్కె నింగ్‌వాలు కట్టుట.	2000—00	50—00
3.	దేవివారి వీధిరోడ్డు మెటలింగు చేయుట.	1000—00	25—00
4.	పందిపెడ్డుకు మరామ్మత్తు చేయుట.	350—00	9—00
5.	పంచాయితీ కార్యాలయభవనంపై అప్‌స్టెయిర్ వేయుట.	3000—00	90—00
6.	పంచాయితీ కార్యాలయ భవనము ముందు వున్నరోడ్డు మెటలింగు చేయుట.	850—00	22—00
7.	వెటరినెరీ సెంటరు వద్ద రోడ్డుకు రిక్కెనింగు వాలు కట్టుట.	1800—00	45—00
8.	సొసైటీ గోడావునువద్ద కాల్వకు పైపు కట్టుబడి.	300—00	8—00
9.	బోయినవు పేట, కుమ్మర్ల వీధి రోడ్డు మెటలింగు చేయుట.	1000—00	25—00

(సం) గొలపలి బుల్లిసత్తిరాజు,
ప్రెసిడెంటు

టెండరు నోటీసు

పంచాయతీ సమితి, పద్మనాభం

ఈ దిగువ పనులకు రిజిష్టరు అయిన కంట్రాక్టర్లవద్ద నుండి సీలువేయబడిన టెండర్లు పద్మనాభం బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తే. 10—9—63 ది సాయంకాలము 2 గం. ల వరకు స్వీకరించబడును. టెండరు షెడ్యూలు తే 28—8—63 ది నుండి 9—9—63 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో పనిగంటలయందు పద్మనాభం పంచాయితీ సమితి ఆఫీసులో అమ్మబడును. ఇతర వివరములు ఆఫీసునుండి పొందవచ్చును.

నెం.	పనిపేరు	డిపాజిట్ మొత్తం	పనిచేయుటకు కాలం	షెడ్యూలు ఖరీదు	టెండరు విధనము
1.	వెంకటాపురం పద్మనాభం రోడ్డు మై 2/1+330నుండిమై 7/1కు 63—64 సం.కు మరామత్తులు	105	5 నెలు	2—04	కె 2 ఎం.సెం. ఓశే
2.	పద్మనాభం కౌంత్యాం రోడ్డు మై 7/5 నుండి 16/2 కు 63—64 సం.కు మరామత్తులు.	170	,,	5—10	,,
3.	దాకమర్రి విలేజి రోడ్డుకు 63—64 కు మరామత్తులు.	60	,,	2—04	,,
4.	జొన్నవలస పినవేమలి రోడ్డు మై 2/4 నుండి 4/4కు 63—64 సం. కు మరామత్తులు.	70	,,	,,	,,
5.	ఆనందపురం విలేజి రోడ్డుకు 63—64 కు మరామత్తులు.	55	,,	,,	,,
6.	వెల్లంకి విలేజి రోడ్డుకు 63—64 కు మరామత్తులు.	55	,,	,,	,,
7.	పద్మనాభం కౌంత్యాం రోడ్డుకు గొస్తనీ నదికి కుడిప్రైపు రోడ్డుకు రివెట్టింగ్ గోడలు నిర్మించుటకు.	75	,,	,,	కె 2 రేటెడ్

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు నం. 2/63-64 కు సవరణ

సిబ్బంది క్వార్టర్ల ఎలెక్ట్రిఫికేషన్

టెండరు నం. & డివిజను	స్టేషన్	సిబ్బంది క్వార్టర్లు టైప్ I	టైప్ II	టైప్ III	టైప్ IV	ధరావతు సొమ్ము, తెరువబడు తేది
ESQ|4|63-64 ఖరగ్‌పూర్	ఖరగ్‌పూర్	1000	200	10	—	రు. 6,870/—
	మాచాడా	10	14	1	—	20—8—63 నుండి
	గార్డెన్‌రీచ్	—	14	—	—	2—9—63 కు పొడిగింపబడినది.
ESQ|5|63-64 ఖుర్దారోడ్డు	ఖుర్దా	1112	177	31	—	రు. 7,200/—
	బర్హంపూర్	23	—	2	—	20—8—63 నుండి 2—9—63 కు పొడిగింపబడినది.
ESQ|6|63-64 ఆద్రా	ఆద్రా	800	80	50	—	రు. 5,507/—
	రాధానగర్	50	21	—	—	22—8—63 నుండి 3—9—63 కు పొడిగింపబడినది.
ESQ|7-63-64 ఆద్రా	విష్ణుపూర్	59	7	—	—	రు. 3,600/—
	బంకూరా	50	23	—	—	22—8—63 నుండి
	చాండిల్	28	7	—	—	3—9—63 కు
	అనారా	200	104	25	50	పొడిగింపబడినది.
ESQ|8|63-64 ఆద్రా	భోజుడి	800	200	—	—	రు. 5,500 — 26—8—63 నుండి 4—9—63 కు పొడిగింపబడినది.
ESQ|9|63-64 ఆద్రా	భాగా	200	50	1	—	రు. 4,280/—
	మొహుదా	200	100	7	—	26—8—63నుండి
	బరన్‌పూర్	36	12	2	—	—4—9—63 కు
	పురూలియా	100	30	6	—	పొడిగింపబడినది.
ESQ|10|63-64 వాల్తేరు	చీపురుపల్లి	17	16	1	—	రు. 470/—
	మహాసముంద్	41	4	2	—	—29—8—63
ESQ|11|63-64 చక్రధర్‌పూర్	చక్రధర్‌పూర్	500	—	—	—	
	రాజ్ ఖర్‌సవాన్	22	14	1	—	రు. 3,554/—
	రూర్కేలా	—	35	—	—	—29—8—63
	సిని	—	15	18	—	
	డంగోపోసి	—	30	5	—	
ESQ|12|63-64 బిలాస్‌పూర్	బిలాస్‌పూర్	566	114	2	1	
	రాయపూర్	12	72	—	—	రు. 6,225/—
	షహడోల్	131	62	1	—	
	భిలాయ్	52	21	2	2	—31—8—63
	రాయఘుర్	6	14	4	—	
	చంపా	19	6	1	—	
ESQ|13|63-64 నాగపూర్	నాగపూర్	753	10	—	—	రు. 4,290/—
	చింద్వారా	42	32	—	—	—31—8—63.

టెండరుడాక్యుమెంట్లు ఒక్కొక్కటి రు. 5/— ల ఖరీదు కలిగినవి ఆయా టెండర్లు తెరువబడు తేదికి ముందురోజువరకు జారీ చేయబడును. పత్రికలలో లోగడ ప్రకటింపబడిన టెండరు నోటీసు నం. 2 లోని ఇతర వివరములు, నిబంధనలలో మార్పు లేదు.

చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్.

ఆంధ్రప్రభ

కళాసాహిత్య విజ్ఞాన వేదిక



గాంధీపథం
ప్రభాకర్ జీ డైరీ నుంచి

మూడు సూత్రాలు

ముందుగా విశ్వయం చేసుకొని, బాపూజీతో మాట్లాడే వాళ్లందరకూ సామాన్యంగా మధ్యాహ్నం రెండుగంటలనుండి ఐదుగంటలవరకు సమయం యిస్తారు. 'ఇంటర్వ్యూ'లన్నీ ఈ సమయంలోనే ఉంటాయి.

బాపూజీతో మాట్లాడడానికి వచ్చే వారిలో రకరకాలయిన మనుష్యులుండడం సహజం.కొందరు తమకు కేటాయించినసమయాన్ని జవదాటుతుంటారు, కొందరు అసలు విషయం పెడకు నెట్టి, అనవసరవిషయాలు ప్రసంగిస్తుంటారు. మరికొందరు చెప్పవచ్చిన దేమిటో స్పష్టంగా చెప్పలేక తికమకపడుతుంటారు.

మహదేవ్‌దేశాయ్, పారేలాల్‌జీలు అక్కడే ఉంటారు. గాంధీజీకుటీరంలోనే ప్రక్కగదిలో ఉంటారు రాజకుమారి అమృతకౌర్. ఆమె బాపూజీప్రక్కనే కూర్చుని,జాబులు వ్రాయటం మొదలైన పనులలో బాపూజీకి చేదోడుగా ఉండేవారు. మాట్లాడేవారు సమయం అతిక్రమిస్తుంటే ఆమె ఖచ్చితంగా హెచ్చరిక చేస్తారు, ఎవరైనా చెప్పదలచింది స్పష్టంగా చెప్పలేకపోతే,వారికామె తోడ్పడతారు. మరెవరైనా సాగదీసిమాట్లాడనారంభిస్తే "మీకున్నదే రెండు నిమిషాలు., సంగ్రహంగా చెప్పండి" అని సలహా ఇస్తారు. ఈ విధంగా ఆమె బాపూజీ సమయం వ్యర్థం కాకుండా, మాట్లాడవచ్చినవారి ఉద్దేశ్యం విఫలంకాకుండా కట్టుదిట్టాలు నెరపుతూ ఉంటారు.

కొంతకాలమైన పిమ్మట ఈ అనుభవాన్ని పురస్కరించుకొని ఆమె మూడుమాటలు సూత్రీకరించారు. వాటిని ఒక అట్టమీద వ్రాయించి, గాంధీజీప్రక్కన గోడకు వ్రేలాడగట్టించారు. గాంధీజీఎదుట కూర్చున్నవారిని ఆ అట్ట పలకరిస్తున్నట్లుంటుంది. ఆ అట్టమీద ఇంగ్లీషులో ఇలా వ్రాసిఉంది., "త్వరగా చెప్పండి, క్లుప్తంగా చెప్పండి, వెళ్లండి" (Be quick, be brief, be gone) వచ్చినవారు గాంధీజీకి నమస్కరించి కూర్చోగానే ఆమె అట్టవంక వ్రేలెత్తి చూపిస్తారు. వారు జాగ్రత్త వహించి ఉండటంకోసం.

ఇలా జరుగుతూ ఉండగా ఒకనాటి తెల్లవారు ఝామున కుటీరం శుభ్రపరచిన పిమ్మట గాంధీజీ, రాజకుమారి అమృతకౌర్‌లు కూర్చొని ఉండగా ఈ అట్ట ఏమిటని గాంధీజీని ప్రశ్నించారు ప్రభాకర్‌జీ.

"ఈ సూత్రాలననుసరిస్తే, సమయంవ్యర్థం కాకుండటమేకాక, భావాలను క్రమబద్ధంచేసుకొనే శిక్షణకూడా అలవడుతుంది" అన్నారు బాపూజీ.

ప్రభాకర్‌జీ అల్మారామీది మూడు కోతి బొమ్మలను చూపుతూ, "నోరు, కళ్ళు, చెవులు మూసుకొనుమని చెప్పే ఈ మూడు సూత్రాలతోపాటు, మరొక మూడు సూత్రాలుతయారు చేశారన్నమాట!" అన్నారు.

ఈ మాట విని గాంధీజీ, రాజకుమారి అమృతకౌర్‌లు పకపకనవ్వారు.

'నేను వచ్చేదాకా పోవద్దు'

సేవాగ్రాం ఎంతమందినో ఆకర్షించింది. అలా ఆకర్షింపబడిన ముఖ్యులలో డాక్టర్ వార్డేకర్ ఒకరు.

డాక్టర్ వార్డేకర్ ఎం. డి. పేరొందిన స్పెషలిస్టు. బొంబాయిలో ఒక ఆస్పత్రిలో పని చేస్తుండేవారు. ఒకసారి, ఆయన సేవాగ్రాం చూడటానికి వచ్చారు.వచ్చీ రావటంతోనే ఆయన హృదయం ఇక్కడ చిక్కుకుపోయింది. ఇక్కడ సంగతులన్నీ చూచుకొని బొంబాయి వెళ్లారు. అక్కడ ఉద్యోగానికి రాజీనామాయిచ్చి తిరిగివచ్చారు. కస్తూరిబా ఆస్పత్రిలో పనిచేయసాగారు.

క్విట్ ఇండియా ఉద్యమానంతరం నిర్బంధంనుండి గాంధీజీఆశ్రమానికి రాగానే, ఈ లోగా అతిథులకొరకు నిర్మించబడిన భవనానికి ఆస్పత్రిని మార్చించారు. అప్పటినుండి అది కస్తూరిబా హాస్పిటలు అని పిలువబడుతూ ఉంది.

ఆశ్రమానికి నాలుగుమైళ్లదూరాన ఉన్న వార్థాలో కుటుంబసమేతంగా వుండేవారు డాక్టర్ వార్డేకర్. నిత్యం ఉదయం ఎనిమిదిగంటలకు ఆస్పత్రికి వస్తారు. మధ్యాహ్నం ఆశ్రమంలోనే భోజనం చేస్తారు. సాయంత్రం తిరిగి వార్ధా వెళ్తారు.

డాక్టర్ వార్డేకర్ ఆశ్రమవాతావరణంలో ఇమిడిపోవడానికి కొంతకాలం పట్టింది.

ఆయన నియమం తప్పకుండావచ్చి, ఆస్పత్రి పనులు నిర్వర్తిస్తూండేవారు. తాను గొప్ప డాక్టరు అనే గర్వం లేక, గ్రామస్థులతో కలసి మెలసి ఉంటూ రోగులకు ఉపచారంచేస్తుండేవారు. రోగులకు మందివ్వటంకన్న, వారికి రోగకారణాలనీ, స్వభావాన్నీ వివరించి చెప్పి రోగ [illegible] ఆస్పత్రి వ్యవస్థలో సామాన్య ప్రచారానికి డాక్టరుకా [illegible] పాటించటానికి [illegible]. సాయంకాలాలు

(మిగతా 8 వ పేజీలో)

రెండువేల యేండ్ల క్రిందట ఆంధ్రజాతి జానపద జీవితమును చిప్పిలజేసిన గాథా సప్తశతి

గ్రామీణవాణి గాథలు, పంచతంత్రములు యొక్క ఆదరణ ఎంతగా ఒడసినదో అంతగా ప్రాకృతము కూడ కొంతకాలమేని పండిత పామర హృదయపీఠములపై సాధికారముగా నధిష్ఠింపక పోలేదు. ప్రాకృతము ప్రౌఢిమనుగడించుకొనుటతోపాటు, లాలిత్యము నలవరచుకొన్నది. రాజశేఖరకవి ఇలా అంటాడు."ప్రాకృత నిబంధములైన కబ్బములు లతాంగులవలె నతి సుకుమారములట!"ప్రాకృతభాషాభిమానము గట్టు త్రెంచుకొని ప్రవహించిన కాల మొకటి కలదు. ఇంకొకమెట్టు పైకెక్కిన ధోరణిలో వజ్జాలగ్గ అన్న ప్రాకృత గ్రంథంలో కవి మంజుభణితితో మృదులమైన ప్రాకృతభాషా కృతులనెట్లు పైకెత్తినాడో చూడుడు: "లలితమై, మధురాక్షరమై, యువతీజనవల్లభమై, సశృంగారమైన ప్రాకృతముండగా సంస్కృతమెవరు చదువుదురు?"

గాథాసప్తశతి కమనీయత

ప్రాకృతవాణిలో సంకలితమైన కావ్యాలలో శాలివాహన సప్తశతి ప్రాచీనము. ఇది ఏడువందల గాథ రత్నములతో కూర్చిన కావ్య హారము. నిజమునకు గాథయొకఛందోవిశేషము. అకృత్రిమ సౌందర్యమున కది పెన్నిధి. సన్నివేశ చాతురితో పదబంధపరిమళముతో నిరంతరమూ గుబాళించు భాష ప్రాకృతము. మృదు మధురార్థ సందర్భములలో మంచి ముత్తియములు మాలగుచ్చినట్లు సంకలితముచేసి, ప్రాకృతసాహితీలక్ష్మికి వన్నెవాసిగల తొడవులనుసవదరించినఆంధ్రరాజకవి హాలుడు. తేనె లూరు తెలుగు పుడమిపై పొడమిన కవితాకదంబము గాథాసప్తశతి.యథార్థమునకు సప్తశతీ కావ్యము ఒక పూచిన కడిమిచెట్టు—ఒక రసస్రోతస్విని—పరిమళము ప్రసరించు కప్పురపు క్రోవి — తావులువెదజల్లు పూవులదండ. మధుమయభణితితో మలచి, కొంగ్రొత్త హవణింపులు గుస్తరిల్లు శ్రుతి సుభగమైన సుధామధురోక్తి సంభరితము సప్తశతీకావ్యము.లలిత లలితమూ, మధుర మధురమూనైన పద విన్యాసముతో పరిఢవిల్లిన ప్రాకృతమునకు సాటిరాగల బాసయొండెద్ది యనిపించును. ఒక ప్రాచీనకవి ఇట్లా అంటాడు: ప్రాకృత భాషా కావ్య పఠనాన్ని ఉద్దేశించి"కుంద ప్రసూన మాలను గ్రుచ్చుటకు కావలసినట్లు, ప్రాకృత కావ్యములను చదువుటకు కూడా ఒక ప్రత్యేక చాతురి కావలెనట !"

రసికజనమనోభిరామమై—రసపేశలమై— రమణీయతా స్ఫోరకమై—సహజసుందరమై— రసభావ పరిపోషణముతో కూడి గుణగ్రామముచే కొనియాడదగిన కావ్యకోశము సప్తశతి. కవితా కలాప కోవిదుల రసవహితములైన చమత్కారసంజనకములైన కవితలను భద్రపరచిన కవితా భాండారము. గుబగుబ వలచు కమ్మని భావస్పందములను గుండరించిన కావ్య శిల్పము.

ఈ గాథలు రసనిష్యందులు. పాఠకుని రసపూరములో ముంచి తేల్చగల సంపూర్ణాకర్షణ గలవి. ఇవి ప్రాకృత భాషా సరస్వతీ చరణ మంజు మంజీర శింజితములైన మధుర ధ్వనులు. ఏ గాథ కాగాథయే క్రొత్త క్రొత్త కళలతో తళుకొత్తుచుండును.

సప్తశతి : అనువాదకులు

రాజ ప్రాసాదములలో రాజస, తామసిక పరిసరముల ప్రభావములను అభివర్ణించే కవితలే సంస్కృతమున నిండారగా, నిండట్లుకాక అకృత్రిమమైన ప్రణయ సుందరమైన, స్నేహస్నిగ్ధమైన, ప్రసన్నతా ముఖరమైన పల్లెపట్టులోని ప్రాకృతుల జీవిత మాధురిని చిప్పిల్లజేసినారు కవులు. ఆ కైతలకు వివశుడై కవిసార్వభౌముడు శ్రీనాథుడు నూనూగు మీసాలనూత్న యౌవనమున అనువదించినాడు. రసిక రసాయనమైన ఈ కృతి అనంతమైన కాలవాహినిలో మునిగిపోయినది. ఎక్కడనైన తెలునేమోయని వలపట్టుకొని పట్టుదలతో కూర్చున్న సాహితీ దీవరులు లేక పోలేదు. ఈ గాథలలో కొన్నిటిని ప్రజ్ఞా చక్షువులైన రాళ్ళపల్లివారు తెనిగించిరి. ఆచార్య రఘునాథ చక్రవర్తి గారు ఎప్పుడో—గోలుకొండ పత్రికలో కొన్ని గాథలు తెనిగించినట్లు వినికిడి. ఇటీవల శ్రీ ఘట్టి లక్ష్మీనరసింహశాస్త్రిగారి సంపూర్ణానువాదము తెలుగు రసిక లోకమును ఆనందవర్షమున ముంచినది. ఇందలి యుదాహృత పద్యములు చాల వరకు వారివే. మంజుల కవితా హృదయము గల "సాహితీ వర్ధని"దీని నాంధ్రీకరింపుట నాయెరిగినది. ఇంకను ఇందలి భావమధువు నాస్వాదించిన సాహితీ భృంగములెన్నో!

గ్రామజీవనమాధురి

పల్లె పట్టులలోని పసందైన విందులుగూర్చు దైనందిన జీవిత సన్నివేశములే గాథా కవులకు కవితా సామగ్రిని సమకూర్చి పెట్టినవి. ఇంచుమించు రెండు వేల యేండ్లనాటి తెలుగు నేలపై తేజరిల్లిన పగలాడుల వయ్యారపు పోడుములు వలపు టీల్కొండ్ర పగలు—కృషీవలుల సింగారములు—అత్తాకోడండ్ర యారాటములు—చలివేంద్రలలోని జవ్వనులతో పిపాసా పీడితుల సరస చతుర సంభాషణములు— గ్రామాధికారుల

శ్రీ పోచిరాజు శేషగిరిరావు

నందడి—కోడెగాండ్ర కొంటె చేష్టలు, పైరుపచ్చ పొలాలు—సరసుల రసప్రసార సంవాద చాతురులు—ఎడపదడప బిడ్డలటునిటు దండడి సేయ కోపగించు కువలయాక్షులు—ఆటవికుల యందచందములు—అలంకరణ రీతులు—నాగిరి పట్టు రైతుబిడ్డలు అనుగు ప్రియురాండ్రకై యారాటపడి చేయుతొందర చెయ్వులు—చతురవచోవిలాసినులైన వారకాంతల నవతారుణ్య సంపద లొలికించు శృంగారచేష్టితములు వీనులకు విందుపీయములై మనోమోహనముగా నిందు అభివర్ణింపబడినవి. వ్యంగ్యగర్భితమైన ఈ కావ్యమందు వెలికిగానుపించు విస్పష్టార్థములనే ఆధారముగా గొని నాటి ప్రజలయభిరుచులు గమనింతము.

పెండ్లి వేడుకలు

సాధారణముగా కవుల కావ్యములు తత్కాలీనసమాజ రీతులను పట్టి నిలువెత్తున చూపు నిలువుటద్దములు. అపూర్వ కల్పనలెన్నియున్నను ఆద్యంతమునేలవిడిచి సాముచేయు వారి సంఖ్య అల్పము.ప్రకృతగాథాకృతి నిసర్గరమణీయముకైన సన్నివేశ చాతురులు సరసముగా పోహళించినది. ఒకచో పెండ్లి జరుగుచున్నది. వరుని గోత్రాదికములు పురోహితులుచ్చే స్వరమున పఠించుచున్నారు. దానికితోడైన మాంగళ్యవతుల పాటలు.

అంతలో వరుని సరసనే కూర్చున్న పెండ్లికూతునకు పులకలెత్తినదట మేనెల్ల. తెనుగు జీవితమందలితీరు తీయములకిది మచ్చుతునుక.

కూడి మంగళ గాయనులాపాడు దొడగు
వరుని గోత్రాది కమ్ములపైని వీను
లిడిన కానున్న వధువున కొడలిపైని
వెలవడె బులక లద్దాని వినగవనగ.

నాగవల్లి వెళ్ళిన మరుపూట విడివడి కలుగునున్న వియోగ వేదనా సంసూచకములై అల్మిగలకు స్వేదమలము కొన్నదట!

నాగవల్లి తీరిన మరునాడుకాగ
లదు వియోగ మంచతి దృఢలగ్నతమము
లా నవవధూవరుల చేతులలము స్వేద
బాష్పముల వనర్చు చునున్న పగిది దోచు

రుచులుచిందు క్రొత్తకాపురము

క్రొత్తగా భార్య కాపురమునకు వచ్చిన పాలము కాపు మంచుముంచు మాఘమాసములో వ్యవసాయము కట్టినాడు కాబోలు! ప్రియాముఖదర్శనవిరతి నణచుకోలేక యటమటించుచున్నాడు. ఆ కాపు కుర్రనికి చెలి కూటిముంతగొని తెప్పుచున్నది. దాని నల్లంత దూరాన కనుగొని ఆతుర పడుచున్న కాపు తబ్బిబ్బుగా నొదవికొకటి చేసినాడు. ప్రాకృతుల జీవితమిందు కుదురుకొన్నది.

క్రొత్తగా నాగలిన్ దున్నగుదిరి నట్టి
హాలికసుతుడన్నమున్ దెచ్చునసుగుజెలిని
పడికి నవ్వులజూచి, పన్నెడకు బదులు
పొదివి, యూడదీసెను గిత్తముక్కుత్రాడు.

అదియే మన ప్రబంధకవియైనచో మొగమున బెట్టు కొనుబోట్టు ముక్కునపెట్టుకున్నదనియో, వాలియుండె కంఠమున వైచికొన్నదనియో, వెగటుగా వర్ణించెడివాడు. ఇందలి రైతుబిడ్డ మెడ త్రాటికి బదులు ముక్కుత్రాడూడదీసినట్లు సహజముగా చెప్పినాడు.

పొలయలుకలో నవ్వుతరగలు

ఒకచో అలుకుగలు ప్రణయకోపముతో నున్నారు. ఇరువురకు కోపము తాపహేతువుగానే యున్నది. ప్రసన్నతాదృక్కులతోఒండొరుల చూడవలెనను తపన వారికి అంతరాంతరాలలో లేకపోలేదు. అదాటుగా శృంగారము చిప్పిలు చూపుజల్లులొండరులపై బరపుకొన్నారు.ఒక్కసారిగా విరుగబడి నవ్వినారు వారిరువురు. అంతలోనే వివాద మేపిధి కేగెనదో తగవరుల వెదకికొనుటకు.

"ఒండొరుల చూపు కోపులనొనరి పఱపు
కొన్న దృక్కుసారమ్ములు గ్రస్సగలిసి
పోయి, వివదించు నాయికా నాయకు లిరు
వురును, నొక్కమాఱుగా ...నవ్వి రరిది

క్రొత్తయల్లుడు : గాజులరవళి

క్రొత్త యల్లుడు మధ్యాహ్నమప్పుడే వచ్చి వీధి యరుగుతిన్నెపై కూర్చుండినాడు. అప్రణయపిపాసకిక కోరిక తీవరించుచున్నది. స్నానాలగదిలో మజ్జనమాడు చున్న మగువగాజుల రవళి చెవులబడి ఏవో కోర్కెలువునసున దోప నుత్కంఠ పడినాడట!

"చెలగి మధ్యాహ్నమందె వేంచేసినట్టి
యల్లునకు మోహనోత్కంఠ నతిశయింప
జేసె స్నానాల గదిలోన జేరి స్నాన
మాడు నిల్లాలి గాజుల యుమల రవళి

స్నానపుసందడి: వానజల్లుదందడి

ఒక లేజవ్వని పరిమళించు పన్నీట జలకమాడి జార విడిచిన నల్లని కుంతలములను కమనీయముగా నభివర్ణించినాడు హేతూత్ప్రేక్షతో.

నునుగోర్వెచ్చని నీట జిడ్డగ బసందుల్
మజ్జనంబాడి, సి
గ్ధిన శ్యామాంగి విడిన కుంతలము
లొల్లిందేలి శ్రోణీతటం
బున సంస్పర్శ సుఖానుభూతి, సలిలంబుల్
వాటిజా ల్వార, ఒం
టపాటితన్ విలపించుచున్నటులు
గానవ్ వచ్చె దీర్ఘంబులై

వానకారులో ఎడబాటు కాకలచే వందురుచున్న నిరుపేద జవరాలు కన్నీటిధారలచే తడియని తలములు తడుపుచున్నదట పూరిగుడిసెలో.

పూరి కప్పు సందుల నుండి ధారవడిన
నీట దడిసిన గుడిసెలో నిలిచియుండి
తడుపు చున్నది తడియని తలముగూడు
దెఱపిలేని కన్నీటితో దొరపరి చెలి

పిపాసాధికతలో భ్రాంతి

చాల దగనొని సెలయేటి జాలటంచు
వాకెదెల్ల త్రాచునుడున్న, నాల్కతోడ,
దాని చొంగను త్రాగె నాత్రాము, నల్ల
జాతిపట్టులో నీరని యాతురమున

ప్రణయకలాపంలో పసిబుడుత

గార్హస్థ్య మాధురిని చిందించినాడు కవియీ క్రింది గాథలో. ఒకచో పాలయలుకచే సతీపతు లెడమొగము, పెడమొగమునైరి. సత్యభామ పదతలములపై వ్రాలిన జగన్నాటకసూత్రధారి శ్రీకృష్ణునివలె నిట మనోహరుడు ప్రియాచరణ సరోజములపై వ్రాలి వేడుకొనుచున్నాడట! వారి యనుంగు పుత్రుడు వ్రాలిన తండ్రివీపుపై నెగబ్రాకుచుంట గాంచినకాంతకు ప్రణయ కోపము క్షణములో పటాపంచలైనది. అలిగియున్న యిల్లాలి మొగమున నగవు విరిసినది. రసిక తారామణీయకమైన సన్నివేశమును గాథలో గుండరించిన కవిప్రతిభాచక్రు వెంతటిదో!

మ్రోల నడుగులపై వ్రాలి జాలి వేడు
కొనెడు వెలువుని వీపుపై నసుగు బుడుత
డెగసి యెగ్రాకు నని గొని, నగవుసైత
మలిగియున్న యిల్లాలిలో నిలువదయ్యె.

చలివేంద్రలో సారసాక్షి

దోసిలింగొన్న వ్రేళ్ళ సందులు నోసర్చి
కనులు పైకెత్తి, పధికుడు కడగి దప్పి
ద్రాపు కొలదిని, సన్నని ధారమీపుల
సన్నమొనరించె ప్రపలోని చానమిన్న

ఉపమాసౌందర్యము

కవి భావనా పటిమకు, ప్రతిభానమున్మేషమునకు ఒరగల్లు అలంకార కల్పన. అందునుఅక్లిష్టమైన ఉపమా రూపకాద్యలంకారములలోథళీ యనిపించుకొనగల్గినచో నిజముగా నాతడు కవులకోవలో కనిష్ఠికాధిష్ఠితుడే. కవి లోకచక్షువైన నాడే అట్టివి సృజింపగలడు. ఉపమ యెంత సామాన్యమైన యలంకారముగా నితరదృష్టికి కనుపట్టినను, నాతని హృదయపటముపై ముద్ర వేయగలశక్తి దానికి వలె వేరొక దానికి లేదని పించును. సప్తశతీగాథలలో కవులు ప్రదర్శించిన యుపమలు గ్రామజీవితానుభవములకు చిక్కని రూపకల్పనలు. వంటయింటి పసిచే మలినమైన మదిరేక్షణమోము శశలాంఛనుడైన చంద్రుని బోలియున్న దట! ఈయుపమాకల్పనము వంటింటిపనిలో మగ్నయైన నగేస్సు రాలిని కన్నుల ముందుబెట్టినది. ఎంగిలిచే కానిన దలింపని లోభికి సిరులు పురులు కొన్నాడు వ్యర్థమట! దాని కుపమ యెంత చక్కనిది చూసినాడో గమనింపుడు. ముందుకొంత [illegible]

(మిగతా 8 వ పేజీలో)

శ్రావణమాడి నాట్యంలో శ్రీ కోరాడ నరసింహారావుగారి కీచక వేషం

సింహాచల దేవాలయంలో కళ్యాణమంటప స్తంభం

తెలుగుజాతి పురోగతికి దివ్వెలెత్తిన దేశభక్తి కవిత్వం

(గత సంచిక తరువాయి)

తెలుగులో వెలువడిన దేశాభిమాన కవిత్వంలో ఆంధ్రదేశాభిమానకవిత్వమే అధికంగాఉంది. భారత జాతీయతలు ప్రధానంగా ప్రబోధించిన భావకవుల్లో చెప్పుకోదగ్గ వారు దువ్వూరి, బసవరాజు మున్నగువారు కొందరే. రాయప్రోలు, విశ్వనాథ, కొడాలి, జాషువా, తుమ్మల ప్రభృతులు ఎక్కువగా ఆంధ్రాభిమానాన్ని వెలారించినవారే. అయితే రాయప్రోలువారు భారత జాతీయతకు సంబంధించి వ్రాసిన ఒకటిరెండు ఖండకృతులే ఆశాఖలో మకుటాయమానంగా నిల్చిపోయాయి. వారి 'జన్మభూమి' జాతీయ కవిత్వానికి శిరోమణివంటిది.

'ఏదేశమేగినా ఎందుకాలిడినా
ఏపీఠమెక్కినా ఎవ్వరేమనిన
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీజాతి నిండు గౌరవము'.

అని ప్రారంభమయ్యే ఈ గేయంలో 'జననీ జన్మభూమిశ్చ' అనే సూక్తిని ప్రబోధించినా,

రచన :
డా. సి. నారాయణ రెడ్డి

అంతకుముందు ఎవ్వరూ అందించని జీవాన్ని తొణికిసలాడించారు వీరు. మాతృభూమిపట్ల వుండే మక్కువను ఇంత స్పష్టంగా, సజీవంగా గానంచేసినవాళ్ళు అంతకుముందు లేరనే చెప్పాలి. ఈ గేయంలో 'లేదురా యిటువంటి భూదేవి యిందు' అనడంలో జాతీయాభిమానం అంచులు దాటి పొంగిపోయింది. భారతదేశ ప్రాచీనవైభవం, ఆధ్యాత్మికశక్తి జ్ఞప్తికెలయించబడినవి. ఈ దేశపు పొలాల్లో రత్నాలు మొలిచినవి. వార్ధిలో ముత్యాలు పండినవని, పృథివి దివ్యపుష్పభూల్ పిలికిందని ఇచ్చటి సిరిసంపదలు కీర్తింపబడినవి. చివరికి

'అవమానమేలరా! అనుమానమేల
భారతీయుడనంచు భక్తితోపాడ'

అనే పంక్తిలో జాతీయభావం ప్రబోధరూపకంగా తరగలెత్తింది. గురజాడవారి దేశభక్తి గేయంలాగే బహుళ ప్రచారంపొందిన దేశీయుల్లో జాతీయభావజాగృతి కలిగించిన గేయమిది.

ఈ గేయంమీద వర్డ్స్‌వర్త్ ప్రభావం రేఖామాత్రంగా కనిపిస్తుంది. ఇంగ్లీషు కాల్పనిక కవిత్వంలో దేశభక్తి కవిత్వం అంత ప్రధానమైందికాదు. ఇంగ్లండు నార్మన్ పరిపాలనలోవున్నకాలంలో 'Britania rule the waves' వంటి గేయాలు కొన్ని వెలువడినవి. బ్రిటనుకు స్వాతంత్ర్యం లభించడంవల్లనేమో అటువంటి గేయాలు రాయవలసిన అవసరం లేకపోయింది. భారతదేశం చిరకాలం దాస్యదమితంగా ఉండడం వల్ల ఇక్కడి కాల్పనిక కవులు దేశభక్తి కవిత్వాన్ని ఇంత ఎక్కువగా సృష్టించారు. మన భావకవితా క్షేత్రంలో ప్రణయకవిత్వం తర్వాత దేశభక్తి కవిత్వానిదే పైచేయి. కాని ఇంగ్లీషు కాల్పనిక కవిత్వం మన ప్రణయ కవిత్వంపై ప్రభావం వేసినంతగా దేశభక్తి కవిత్వంమీద వేయలేదు. అయితే కాల్పనిక కవిత్వంలో గత వైభవస్మరణం (Glory of the past) ఒక ముఖ్యాంశమే అన్న సంగతి ఈ సందర్భంలో గమనించదగింది. ఇంగ్లీషు కాల్పనిక కవుల్లో వర్డ్స్‌వర్త్ మున్నగువారు తమ దేశపు గతవైభవాన్ని గానం చేశారు. ఈ శాఖలో స్కాట్ ఎక్కువకృషిచేసిన కవి.అతని 'Breathes there the man' అన్న గేయంఇంగ్లీషు సారస్వతంలో చాలపేరుపొందింది. తెలుగు దేశంలో ఆంగ్లపాఠ్య గ్రంథాల్లో ఏనాడో చేరిందిది. ఈగేయ ప్రభావం రాయప్రోలువారి 'జన్మభూమి'పై ముఖ్యంగా 'అవమానమేలరా అనుమానమేల, భారతీయుడనంచు భక్తితో పాడ' అనే చరణాలమీద స్ఫుటంగా కనిపిస్తుంది.

'సూర్యుని మెలుతురుల్ సోకునందాక
ఓడల జండాలు ఆడునందాక
అందాకగల యీ అనంత భూతలిని
మన భూమివంటి చల్లని తల్లిలేదు'.

అనే చరణాల్లోని భావం టెన్నిసన్ వ్రాసిన 'National song' లోని క్రింది పంక్తులను పోలివున్నది.

'There is no land like England
where'er the light of day be'.

అంతేకాక, వర్డ్స్‌వర్త్ పలికిన దేశభక్తిగీతం లోని

'I travelled among the unknown men,
In lands beyond the sea;
Nor, England! did I know till then
What love I bore to thee.

అనే చరణాలతోనూ సంవాదం కలిగివున్నవి.

'లేదురా మనవంటి పౌరులింకెందు'

అన్నవాక్యం అచ్చంగా టెన్నిసన్ వ్రాసిన 'There are no men like Englishmen' అనేదానికి ప్రతిబింబంగా వున్నది. కాని టెన్నిసన్ గేయంలో వున్నట్లుగా 'There are no maids like English maids, so beautiful as they be' అన్నంతవరకు రాయప్రోలువారు పోలేదు.

'ఏ పూర్వపుణ్యమో, ఏయోగబలమో
జనియించినాడ వీ స్వర్గఖండమున'

అన్న చరణాలు రవీంద్రుడు వ్రాసిన 'Blessed am I that I am born to this land and that I had the luck to love her'.

అనే గేయఖండంలోని భావాన్ని స్ఫురింపజేస్తాయి. ఈ ఒక్క గేయంమీద ఇన్ని గేయాల ప్రభావమున్నా, ఇది తెలుగు కవిత్వంలో ఎప్పుడూ లేని కొత్తదనాన్ని ప్రవేశపెట్టిన రచన. ప్రబోధంతో పాటు భారతదేశ పురావైభవాన్ని జోడించడంవల్ల ఈ గేయానికి ఇంగ్లీషు కవుల జాతీయ గేయాలకు లేని విశిష్టత యేర్పడింది. భావంతోపాటు పదగ్రంథనంలో మాధుర్యముండడంవల్ల ఈగేయం ఆంధ్రదేశమంతటా అపూర్వప్రచారం పొందింది.

రాయప్రోలువారి తర్వాత 'ఆత్మవిశ్వాస సూర్యోదయ' కాంతులతో భారతజాతీయ ప్రబోధ గీతాలు ఆలపించిన కవి దువ్వూరి రామిరెడ్డి. ఇతడు జాతీయతకు 'అస్థిపంజరములను సైతమాడించు' శక్తి వుందని యీ శతాబ్ది రెండోపాదిలోనే గుర్తించాడు. 'అంబుదంబుల అమృత పూరంబులొలుకగ', 'ఇంద్రధనువుల తోరణ మింపుగులుకగ', వినువీధిలో వెడలే స్వాతంత్ర్య రథాన్ని దర్శించి అద్భుతావహులయ్యారు. అప్పటికి స్వాతంత్ర్య భావస్పందనం ఇంకా గగన వీధుల్లోనేవుంది. కిందికి దిగలేదు. అది ఆకాశవీధుల్లోనేవున్నా, దానినత్యాన్ని గమనించి గానం చేసిన ద్రష్ట యీ కవికోకిల. ప్రజాహృదయమే ఆ రథంలో దీప్తిమయంగా కనిపించిందని, ఆ దీప్తి దేశీయాసనంలో వుందని, ఆ 'శాంతిదేవి', (స్వాతంత్ర్యదేవి) 'ఒకచేతన్ రుధిరంపు పాత్ర' 'వేరొక్కంట పీయూషపాత్ర' గైకొని, కరుణావేశం దీపించగా "పచ్చినెత్తురు నవ్యతంపు పాత్ర బోసి, దివ్యదుగ్ధంబుగా' మార్చిందని రామిరెడ్డి గారభివర్ణించారు. సభ్యతామిషతో దేశాలను అస్వాతంత్ర్యంగా చేసి పీడించే పాలకుల అభిప్రాయాలు క్షణముందు చెల్లవని పచ్చినెత్తురూ అమృతం కలవడంవల్ల పారతంత్ర్యము విరిగి స్వాతంత్ర్యం రావడమేనని కవి ధ్వనింపజేశాడు. అంతే కాకుండా

పూర్వాసింహాసనంబులు, ప్రోజ్జ్వలంపు
మణిమయ కిరీటముల్ భోగమందిరములు
[illegible]
[illegible]

నని, ఆ రథపు [illegible] ప్రజలెయపి, ఆ ప్రకాశములు తాకినస్థలాలన్నీ సస్యలక్ష్మికి కళ్యాణశాలలైనవనీ, స్పందనాసినయైనదేవి 'శాంతి'గానం చేసిందనీ ప్రజాచైతన్యానికి స్వాతంత్ర్యభావనకూ మూర్తినీ స్ఫూర్తినీ కలిగించారు రామిరెడ్డి గారు. ఇది ఒక వైపు భారతజాతీయోద్యమ ద్యుతులను వెలిదిమ్ముతూ, ఇంకోవైపు సామ్రాజ్యవాద [illegible]

[మిగతా 6 వ పేజీలో]

అకాడమీల కార్యనిర్వహణంలో ప్రభుత్వాజోక్యం లేకుండా వుండే సత్సంప్రదాయం అలవడేదెన్నటికి?

భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించకపూర్వమే, ఎప్పటినుంచో సారస్వతాభిమానులూ, భాషాకోవిదులూ కనిన కలలకు, చేసినకృషికి ఫలితంగా ది 12—3—1954 తేదీనాడు భారతసాహిత్య అకాడమీ అవతరించింది. ప్రపంచమంతటా ఇట్టిసంస్థల ప్రధానలక్ష్యం ఉత్తమ గ్రంథాలను గుర్తించి తద్వారా దేశంలో సరియైన విమర్శన ప్రమాణాలను నెలకొల్పి సారస్వతాభివృద్ధికి దోహదం చేయడము. ఎంతటిప్రతిభావంతునకైనా విద్వద్విమర్శకుల ఆమోదం పొందే వరకు తనరచనలయందుతనకే విశ్వాసముండదు. "ఆపరితోషాద్విదుషాం నసాధుమన్యే ప్రయోగవిజ్ఞానమ్, బలవదపిశిక్షితానా మాత్మన్యప్రత్యయంచేతః"అని కాళిదాసమహాకవి కూడ భావించాడు. "ఒప్పు తప్పరయు రసజ్ఞులూహాతెలియుంగల లేఖక పాఠకోత్తముల్ దొరకినగాక యీనారక కృతుల్ రచియింపబూనుట్ల శక్యమే" అని ఆంధ్రకవితాపితామహుడు పెద్దన కూడ అన్నాడు. మనము స్థాపించిన అకాడమీ ఒకరు వ్రేలు పెట్టి చూపించడానికి వీలులేని నిష్పక్షపాతము ప్రతిష్ఠావంతమునైన సంస్థ అయితే ఈ కొరత తీరుతుంది. కేంద్రసాహిత్య అకాడమీ ఉన్నతాశయాలతో స్థాపించబడ్డది. భారత సాహిత్యాభివృద్ధికొరకు శక్తిమంతంగా పనిచేయడమూ, భారతదేశంలోని అన్నిభాషలలోను సారస్వతసేవను ప్రోత్సహించి సమీకరించడమూ, తన్మూలమున దేశానికి సాంస్కృతికైక్యభావము సాధించడమూ, అకాడమీ కార్యక్రమమునే ఉద్ఘాటించబడ్డది. ప్రభుత్వంవారే నిర్మాణంచేసినా దానిని ఒక స్వతంత్రసంస్థగా పేర్కొన్నారు.

దీనికి అనుబంధసంస్థలుగా, భారతవిజ్ఞాన మహాస్రవంతికి ఉపనదులుగా వివిధ భాషలకు వేరువేరు అకాడమీలుకూడ స్థాపించబడినవి. ఇవికూడ తమకార్యక్రమాన్ని నిర్వర్తించడంలో స్వతంత్రసంస్థలుగానే ఉద్దేశించబడ్డవి. దేశభాషలందు లెస్స అనిపించుకొన్న తెలుగు మాతృభాష అయినవారికి చెందిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి ఒకవిశిష్టత ఉంది. ఆంధ్రులకు ప్రాచీనాధునిక సారస్వతం అమూల్యమైనది ఉన్నది. ప్రపంచ సారస్వతరంగంలో దానికి అగ్రాసనం లభించినా, ఒకవేళ లభించకపోయినా, సహాసనం లభించడానికి సందేహంలేదు. ఈ మహోన్నతస్థితి ఆంధ్రసాహిత్యానికి చేకూర్చడం ఆంధ్ర సాహిత్య అకాడమీకి ముఖ్యకర్తవ్యం. ఇది స్థాపించబడి ఇప్పటికి ఆరేండ్లుకావచ్చింది. ఆంధ్ర సాహిత్య ప్రియులదృష్టి దీనిమీద కేంద్రీకరించబడియుంది. వారు పత్రికాముఖంగా ఈ అకాడమీచేసిన — చేయుచున్న — కృషినిలువను నిర్ణయిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నెలకొల్పిన తరువాత ది 18—12—1957 తేదీని ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ ప్రభుత్వమువారి ఉత్తరువుద్వారా ఏర్పడింది. ఇది కొన్నిసంస్థలకు విరాళములూ,ఆర్థికసహాయమూ కావలసిన కళాకారులకు కొందరకు స్వల్పవేతనము లిస్తున్నది. ఈ అకాడమీ కార్యక్రమము చాలభాగము ఇప్పటివరకు సంకల్పరూపములోనే ఉండిపోయింది. "క్షీరసాగరమథనము" అను

శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావు

సంగీత నాటకముకొరకు ధనము వెచ్చించబడ్డది. ఎంతవరకు 'క్షీరసాగరము' మథింపబడ్డదో తత్ఫలిత మెట్టిదో తెలియదు. దానికొరకు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. అంకనూ తెరవత్తలేదు. ఈ అకాడమీని గురించిన పరామర్శనమునకు సమయం మించనూ రాలేదు.

ఇవేవిధంగా 1961 సెప్టెంబరునెలలో ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ నెలకొల్పబడింది. ఇది యింకను శైశవావస్థలో ఉంది. దీనిని గురించిన విమర్శనలు దాని భవిష్యత్తును చెప్పుట అన్నమాట. అది యొకవిధముగా జ్యోతిషమువంటిది. లేదా కారణమును బట్టి కార్యము నూహించు తర్కపద్ధతి. ఈ రెండును అప్రస్తుతములు.

కావున ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఎక్కువగా ఆంధ్రులదృష్టి నాకర్షిస్తున్నది. పత్రికలలో వ్యతిరేక విమర్శనలరూపమైన తుపానుకు ఇది గురియవుతున్నది. కాని దీనికి అధ్యక్షులై అంగరక్షకులుగా మాన్యశ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారున్నారు. వీరు రసయితలు. సారస్వతసాహిత్యప్రియులు, ఆంధ్రభాషాభిమానులు, రవీంద్రసాహిత్యభావితులు. అయితే కేంద్ర ప్రభుత్వ మంత్రులు. అధికారంలో ఉన్న రాజకీయపక్షానికి చెందినవారుకూడా. నేడు దేశంలో వ్యాపించియున్న వాతావరణంలో, అకాడమీ సమావేశాలలో వారి అధ్యక్షమున తీవ్రవాదోపవాదాలు జరిగి యే విషయంలోను నిగ్గుతేలే సావకాశాలు తక్కువ. మంత్రిగారేమనుకున్నా, అనుకోకపోయినా, వారి హోదాభావాలకు అనుగుణంగా ప్రసంగించే వ్యక్తులు, వర్గములూ, ఈనాడు ఎక్కువగా ప్రబలియున్నవి. తాము నిర్మాణాత్మకమైన విమర్శనలను సహిస్తామని అట్టివారు ఎంతగా చెప్పినా, ప్రతివ్యతిరేక విమర్శనమూ వారిదృష్టికి నిర్మాణాత్మకం కానట్లేకనబడుతుందని అనుకోవడం ప్రజలకు అలవాటైపోయింది. ఆర్థికసహాయ్యంచేస్తూ ప్రభుత్వముసాంస్కృతికసంస్థల కార్యక్రమంలో జోక్యం కలుగజేసుకోకుండా ఉండే సంప్రదాయం ఏ దేశంలో ఏర్పడడానికి ఇంకా కొంతకాలం పడుతుంది. అయితే ఆ సంప్రదాయం ఏర్పడక పోవడానికి పూర్తిబాధ్యత ప్రభుత్వమువారిది [illegible]. కాని సాధ్యమైనంత వరకు అట్టిసంప్రదాయమును ప్రతిష్ఠించే బాధ్యత దానికి ప్రభుత్వమే పూనుకోవలసి ఉంటుంది. కనుక ఎంత ఆర్థిక సహాయ్యంచేస్తున్నా, ఇట్టి అకాడమీలనైనా సందిన కార్యక్రమంలో ప్రభుత్వం ఎంత తటస్థంగా ఉండడానికి సావకాశం ఉంటే అంత తటస్థంగా ఉండడం మంచిది. అకాడమీ అధ్యక్షులుగా ఆ పదవికి అర్హులైన అనధికార వ్యక్తిని నియమించడంలో కల ఔచిత్యం సర్వవిధాల చింత్యం. ఐతే, అకాడమీల నిర్మాణంలో కొంచెమించుమించుగా పూర్తిబాధ్యత ప్రభుత్వం వారికి ఉండడంచేత, సర్వప్రజామోదం పొందగల సభ్యులతో దానిని నిర్మించడమూ, ఆ సంస్థ సహేతుకమైన విమర్శనములకు గురియైనప్పుడు ప్రజాభిప్రాయాన్ని పాటించడం ప్రభుత్వంవారి కర్తవ్యం.

సాహిత్య అకాడమీవారు ఇప్పటికి [illegible] అనేది పరిశీలించదగిన ఒకవిషయం చెప్పవలసియుంది. అకాడమీలో — తెలుగుతో సమానమైన ప్రతిపత్తి వ్యవహారంలో ఉర్దూకు ఇవ్వబడ్డది. దీనికి ఆక్షేపణ తెలుపవలసిన పనిలేదు. కాని సంస్కృతానికి ఉచితస్థానం ఇవ్వబడ్డదా అనేదిప్రశ్న. అది నేడు ప్రజలుమాట్లాడే భాషకాదు కనుక దాని కొక స్థానమివ్వనక్కరలేదంటే కేంద్ర అకాడమీలో కూడా దానికి ఒక స్థానము ఇవ్వనక్కరలేదు. [illegible] వారు దానికి తగ్గిన [illegible] ఉచితస్థానము ఇవ్వారు. ఆంధ్ర

[మిగతా 7 వ పేజీలో]

శంకరోక్తిలిత గీతాతత్త్వము

(గత ఆదివారం సంచిక తరువాయి)

ఇంతవరకునేను, నీవు, తాను,అను పదములచే బేర్కొనదగినవాడును, అనేక కర్మములను ఒనర్చువాడును నగు ఒక కర్తను, ఆ యా కర్మముల ఫలమును అనుభవించు నొక భోక్తను కనుగొంటిమి. ఇకవీనిదట వాని స్వరూపమునుగూర్చి విచారింతము. జీవుడు ఒకప్పుడును నాశనముకాక, శాశ్వతుడై వరగుచున్నాడు కావున సత్తామాత్రుడగుచున్నాడు. ఉనికి యే వాని ముఖ్య స్వభావము. జీవునియొక్క ఈ నిత్యత్వమును, శరీరముయొక్క అనిత్యతనే గీత ఈ రీతిగా నిరూపించుచున్నది.

శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

"దేహీ నిత్య మవధ్యోయం
దేహే సర్వస్య భారత''
"న జాయతే మ్రియతే వా కదాచిత్
నాయం భూత్వా భవితా వా న భూయః
అజో నిత్యశ్శాశ్వతోయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే.''
"నైనం ఛిన్దన్తి శస్త్రాణి
నైనం దహతి పావకః
నచైనం క్లేదయన్త్యాపో
న శోషయతి మారుతః''
"అచ్ఛేద్యోయ మదాహ్యోయ
మక్లేద్యో శోష్య ఏవచ
నిత్యస్సర్వగతః స్థాణు
రచలోయం సనాతనః''
"అవ్యక్తోయ మచింత్యోయ
మవికార్యోయ ముచ్యతే''

మున్నగు శ్లోకములయందు త్వం పదార్థముచే ఎరుంగదగిన ఆత్మయొక్క నిత్యత్వనిర్వికారత్వాదులను ప్రతిపాదించి, ఈ దేహికి శరీరములు కర్మానుగుణముగా వచ్చుచు పోవుచుండు నను విషయమును శరీరముయొక్క అనిత్యతను-

"వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోపరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ.''
"అంతవన్త ఇమే దేహా
నిత్య స్యోక్తా శ్శరీరిణః''
"దేహినోస్మిన్ యథా దేహే
కౌమారం యౌవనం జరా,
తథా దేహాన్తరప్రాప్తి
ర్ధీర స్తత్ర న ముహ్యతి''

మొదలగు శ్లోకములయందు, నిరూపించినాడు. ఆ యాత్మయే సర్వవ్యాపియై ఉన్నదనుటకు—

"అవినాశితు తద్విద్ధి యేనసర్వ మిదంతతమ్.'
వినాశ మవ్యయ స్యాస్య నకశ్చిత్కర్తుమర్హతి''

అనియు చెప్పి, ఈశరీరమునకు సంభవించు శీతోష్ణాదులకు, జననమరణములకు ఎవ్వరు వ్యథచెందడో అట్టివాడే అమృతుడగుననియు—

"యం హినవ్యథయన్త్యేతేపురుషం పురుషర్షభ
సమదుఃఖసుఖం ధీరం సోమృతత్వాయ కల్పతే''

ఇట్లు సాంఖ్యయోగాధ్యాయములో చెప్పబడినది. సాంఖ్య యోగములో పదునొకండవ శ్లోకము మొదలు ముప్పదవశ్లోకము వరకును గల ఆత్మతత్త్వనిర్ణయమంతయు త్వంపదలక్ష్యభూతుడగు జీవునకు సంబంధించినదే. కాని, ఈ ఆత్మతత్త్వ ప్రకారము పరమరహస్యమును, కష్టముచేనెరుంగదగినదియునై యున్నది.కావుననే ''ఆశ్చర్యవ త్పశ్యతి కశ్చిదేనం''అను శ్లోకములో ''ఒక డి ఆత్మను ఆశ్చర్యముతో చూచుచున్నాడనియు, వేరొకడు చెప్పుచున్నాడనియు, ఇంకొకడు వినుచున్నాడనియు,మరియొకడు వినియు ఎరుంగలేకున్నాడనియు చెప్పబడినది.

పైని మడివిన సత్యస్వరూపమే కాక, చిత్తు, ఆనందము అను స్వరూపములుగూడ ఆత్మకు కలవు. ప్రాణులకు ఇంద్రియములవలన గలుగు ప్రపంచానుభవము శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములతో నొప్పుచున్నది. అందు శబ్దప్రపంచమున కన్న రూపజగత్తు,దాని కన్న స్పర్శజగత్తు, దానికన్న గంధప్రపంచము, దానికంటె రసజగత్తు ఒకదానికంటె యింకొకటి వేరైన వను సంగతి ప్రతివానికిని సుస్పష్టమే.

బాహ్యములగు నీ విషయములు వేరువేరై కనబడుచున్నను వీని నన్నింటిని ఇంద్రియముల ద్వారమున గ్రహించు నొక్క జ్ఞానము కలదో అది మాత్రము వీని కన్నింటికిని వేరైనదై ఒక్కరూపముతో నొప్పుచున్నది. ఇట్లున్న ''శబ్దజ్ఞానమునకన్న స్పర్శజ్ఞానము, దానికంటెనురూపజ్ఞానము వేరుకాదా! ఘటజ్ఞానము, పటజ్ఞానము ఒక్కటే యని చెప్పుట సాహసము కాదా?''అని అందురేమో. ? ఇది విచారముచేయనప్పుడే కలుగు సందేహము. జ్ఞానము ప్రకాశస్వభావము కలది. అది దేనిమీదికి పర్వునో దానినెల్ల వెల్లడిజేయుటయే దాని పని. ఒకదీపము వెలుగుచున్నచో దాని వెలుగుచేత అనేక వస్తువులు ప్రకాశింపవచ్చును. ఆవస్తువులఆకారములనుబట్టిగాని, గుణస్వభావములనుబట్టిగాని దీపము మారుచున్నదని చెప్పగలమా? నిర్మలమగునొక యద్దము నెదుట పలువస్తువుల నుంచిన వాని నన్నింటిని తనలో ప్రతిబింబింపజేసి కొనుటయే ఆ దర్పణమునకు స్వభావముకాని, తనయందు ప్రతిఫలించిన వస్తువులవలె తాను మారిపోవుట దానిస్వభావము కాదు. తెలియనివారగు బాలురుకాని,మందబుద్ధులుకాని అద్దముయొక్క యథార్థరూపమును నెరుంగజాలక అందుబింబించిన వస్తువులనేకాంచి, వానికే ప్రాధాన్యమిచ్చినచో అదోషము అద్దమునకు పట్టదుకదా! కనుక, ఎన్ని పదార్థములను ప్రకాశింపజేసినను దీపము మార్పులేకయుండునట్లు ఎన్ని వస్తువులను తనలో ప్రతిఫలింపజేసికొన్నను అద్దము మారక వికారరూపముగా తేజరిల్లునట్లు శబ్ద, స్పర్శ, రూప, రస,గంధములను గానీ, నానావిధపదార్థములనుగానీ ఆ యా ఇంద్రియముల ద్వారమున గ్రహించు నీ జ్ఞానమునకు మార్పులేదని తెలియనగుయును. వెలుపలనున్న వస్తువులనేకాక, లోపలివగు రాగలోభాదిగుణములను, నానావిధసంకల్పములను గూడ ప్రకాశింపజేయు నీ జ్ఞానమునకు మార్పులేకుండుటను సూక్ష్మబుద్ధితో భావనచేసి స్వానుభవముచే నెరుంగనగుయును.ఈజ్ఞానమునకే చిత్తు, సంవిత్తు అని పేర్లు. శంకరులు—

"జాగ్రత్స్వప్నసుషుప్తిషు స్ఫుటతరా
యా సంవి దుజ్జృంభతే,
యా బ్రహ్మాది పిపీలి కాన్తతనుషు
ప్రోతా జగత్సాక్షిణీ,
సైవాహం నచ దృశ్యవస్తు......''

బ్రహ్మమొదలు చీమవరకునువ్యాపించి,జాగ్రదాదిమూడవస్థలయందును విస్పష్టముగా ప్రకాశించు నీ సాక్షిభూత సంవిత్తునే 'నేన'నిగానమును చేసినాడు. కావున అనేకపదార్థములతో నిండిన వెలుపలి ప్రపంచమును, రాగద్వేష సంకల్ప వికల్ప నిశ్చయాదులతో గూడిన లోపలి జగత్తును మూడుకాలములయందును ప్రకాశింపజేయుచు అనగా గ్రహించుచు, వానికన్న వేరైయున్న ఈ జ్ఞానమే నేను, నీవు, తాను అను పదములకు లక్ష్యభూతమైనది. వెలుపలి పదార్థములను, లోపలి గుణములను ప్రతిక్షణమును మారుచు, పుట్టుచు, నశించుచు, నానావస్థలకు లోనవుచుండగా ఈ జ్ఞానము ఏ వికారములనందక, ఒకప్పుడు పుట్టక, ఇంకొకప్పుడు నశింపక శాశ్వతజ్యోతిస్స్వభావముతో ఒప్పుచున్నది. జాగ్రత్స్వప్న సుషుప్తు లనెడి మూడవస్థలయందును దీనికి మార్పులేకుండునట్లు, భూతభవిష్యద్వర్తమాన కాలములయందును దీనికి చావు పుట్టుకలును, మార్పులను లేవని చెప్పుట పునరుక్తియే. శరీరము ఒకప్పుడుండి, ఒకప్పుడు లేకపోవుట మనకు ఎరుకయే. ఇంద్రియములద్వారమున విషయములగు పదార్థములు, ఆ ఇంద్రియములు కూడ నశించుననుట సత్యము. సంకల్ప వికల్పములు జేయుమనస్సుకాని అధ్యవసాయ నిశ్చయములను జేయు బుద్ధిగాని సుషుప్తిలోను, సమాధిలోను అస్తమించుచున్నవి. కాని సర్వావస్థలయందును, సర్వకాలములయందునుసచ్చిత్స్వరూపమగు నాత్మమాత్రము నశించుట లేదు.

ఆత్మకు సత్తు,చిత్తులను రెండురూపములేకాక ఆనంద మను మరియొక స్వరూపమును గలదు. ''ఆనందరూప మమృతం య ద్విభాతి'' అని ఉపనిషత్తు గానముచేయుచున్నది. ప్రపంచములో మన కేది ప్రేమింపదగినవస్తువో, దానిని ఆనందరూపమని నిశ్చయింపవచ్చును. ఆ వస్తువు నిత్యానందస్వరూపము కానిచో దానియందు ప్రేమ జనించుటవిరుద్ధము. దుఃఖమయువస్తువును ప్రతివాడునుద్వేషించునేకాని ప్రేమింపడుగదా! ప్రపంచములో మానవునకు ఆనందమును గలిగించు వస్తువులు పెక్కు లున్నను అయ్యవి దేశకాలస్వభావముల మార్పుచే కేవల సుఖమునేగాని, కేవల దుఃఖమునేగాని కలిగింపక రెంటిని గలిగించుచున్నవి. కావున వానిని నిత్యసుఖప్రదములనికాని, నిత్యదుఃఖప్రదములనికాని చెప్పవీలులేదు. నిత్యానందమును గలిగించునది ఆత్మయొక్కటియే. ఈ ఆత్మయొక్క ఆనందచ్ఛాయయే అన్నివస్తువులయందును వ్యాపించి అయా వస్తువులు ఆనందరూపములై యొప్పుచున్నవి ఈ రహస్యమునే బృహదారణ్యకోపనిషత్తు—

"ఏత స్యైవానంద స్యాన్యాని భూతాని
మాత్రాముపజీవన్తి''

అని వాకొనుచున్నది. ప్రాణులు అన్నివస్తువులకంటెను తమ్మే యెక్కువగా ప్రేమించుకొనుచున్నని కావునను, మానవులుగూడ పుత్రమిత్రకళత్రాదులకంటె తమ్మే ఎక్కువగా ప్రేమించుచు తమశ్రేయస్సునే సర్వదా కోరుచుందురు గావునను ఈ ఆత్మ పరమప్రేమాస్పద మగుచు పరమానందస్వరూపముతో నొప్పుచున్నదని వేదాన్తములు చెప్పుచున్నవి.

"అట్లైన నేల?ఆత్మనుండి దుఃఖము కలుగుటలేదా, పలువురు దుఃఖులై యుండుట నూచుచున్నారము. కావున ఆత్మనుండి సుఖదుఃఖములు రెండును పుట్టుచున్నవనుట యుక్తముకాదా?'' అనవచ్చును.కాని దేని కేది స్వభావమో దానికిచేటు ఉండదు. ఉష్ణస్వభావమగు అగ్నియందు చల్లదన ముండగలదా? అట్లే శీతస్వభావమగు జలమునందు వేడిమిని జూడగలమా? జలమున కెన్నడేని వేడి కలిగినచో అగ్నిసంయోగమునచేత కలుగవచ్చును. అట్టిదానిని ఆగంతుకమని యందురు. నీటికి వేడిగల్గుటకు కారణమైన అగ్నిసంయోగము పోగానే దానిధర్మమగు శైత్యమే దానియం దుండును. అట్లే నిత్యానందస్వరూపమగు నాత్మకు తద్విరుద్ధస్వభావమగు దుఃఖము కలుగుట యెన్నటికిని పొసగదు. అప్పుడప్పుడు దుఃఖము కలుగుచున్నదే యను ప్రశ్నకు సమాధానము మాయా సంబంధముచేతను, అజ్ఞానము చేతను జీవుడు దానిని తనయందు కల్పించుకొనుచున్నాడు అని. యథార్థమున ఆత్మకు దుఃఖము లేదు. జలమున కుష్ణమాగంతుకముగా వచ్చునట్లు దుఃఖ మాత్మకు ఆగంతుకమును గూడ కాదు. అసలు దుఃఖస్పర్శయే ఆత్మ కుండుటకు వీలులేదు. దుఃఖము మనోవికారము, క్షేత్రధర్మము. కావుననే క్షేత్రజ్ఞాధ్యాయములో—

"ఇచ్ఛా ద్వేషస్సుఖం దుఃఖం
సంఘాత శ్చేతనాధృతిః
ఏతత్ క్షేత్రం సమాసేన
సవికార ముదాహృతమ్''

అని చెప్పబడినది. అట్లయిన, ''సుఖ శబ్దము గూడ పై శ్లోకములోనున్నదికదా,అదియు క్షేత్రధర్మమేకదా యనవచ్చును. శ్లోకములో నున్న సుఖశబ్దము మనకు విషయేంద్రియసంయోగమునచే గలిగిన సుఖమని యర్థముకాని, నిత్యమగు నాత్మసుఖమని కాదు. ఆత్మసుఖము కేవలానందస్వరూపమేకాని విషయసుఖమువంటిది కాదు. ఆత్మస్వరూపము ఆనందమా, దుఃఖమా? అను సంశయము స్వానుభవముచేతనే స్పష్టముగా ఎరుంగవచ్చును. మానవునకు దుఃఖము జాగ్రత్స్వప్నములనెడి రెండుదశలలోనే యగుపడుచున్నది. స్వప్నమును దాటిన సుషుప్తి (గాఢనిద్ర—ఇదే మూడవదశ)లో దుఃఖము కగిలినట్లెవ్వరి యనుభవములోను లేదు. శారీరకమునా ఎంత బాధననుభవించుచున్న మానిసియైనను గాఢనిద్రపట్టినప్పుడు ఆ దైహికబాధనంతటిని మరచి, హాయిగనే అనుభవించుచున్నాడు. ఈ అంశము అనేకులగు రోగుల అనుభవములో మనము చూచుచున్నట్టిదే కదా! సంకల్పవికల్పములన్నటి చేయుచు జాగ్ర ప్రపంచమునను, స్వప్నరాజ్యమునను విహరించు మనస్సు సుషుప్తియం దజ్ఞానములో మణగియున్నది. కావున, తద్వికారము ఆదశలో మెలగ జాలదు.

ఇక ఆ యవస్థలో తోచునది అజ్ఞానమును గ్రహించుచు, దానికిని సాక్షిభూతమై యున్న యాత్మయొక్క స్వరూప మగు ఆనందమే. ఆత్మయొక్క కేవలానందస్వరూపమును ఈ సుషుప్తి దశలో చక్కగా గుర్తుపట్టవచ్చును. కావుననే నిదురించి లేచినవాడు హాయిగా (మహానందముగా) ఉన్నదనుచున్నాడు. సుషుప్తిలో జీవునికి కారణశరీరముతోసంపర్కముప్పది.సుషుప్తిలోని కారణ శరీరసంపర్కముగల యానందముకంటెను తురీయ (నాలుగవ) దశయగు సమాధిలోని కేవలానందము శ్రేష్ఠమును, స్వచ్ఛమును అయినది, ప్రకృతిసంయోగములేక కేవలాత్మరూపమున భాసించునది. జాగ్రత్స్వప్నదశలలో సువ్యక్తముకాని ఆనందము సుషుప్తిసమాధులలో వ్యక్తమగుటలో వింత లేదు. అగ్నికి వెలుగు, వేడిమి సహజగుణములే అయినను ఆ యగ్నితో సంయోగము కలిగిన నీరు ఒక్క ఉష్ణగుణమునే ప్రకాశింపచేయునుగాని, తేజస్సును ప్రకాశింపజేయలేదు కదా! ఆ యగ్నియే కట్టెను ఆశ్రయించినచో తనలోని వేడిమి, వెలుగు అనెడి రెండు గుణములను వ్యక్తపరుపజాలుచున్నది. అట్లే జాగ్రత్స్వప్నములందుఆత్మనియొక్కసచ్చిత్స్వభావములను ఒక్కొక్కప్పుడుమాత్రమే ఆనందమును వ్యక్తమగుచున్నవి. సుషుప్తిసమాధులలో సచ్చిదానందములు మూడును సువ్యక్తములగుచున్నవని గ్రహింపవలయును. ఈ స్వల్పవిచారణచేత ఆత్మ నిత్యానందస్వరూపమని తెలియుచున్నది కదా! సత్యజ్ఞానస్వరూపముల నిదివరకే తెలిసికొనియున్నాము.

కనుక, నే ననువాడు (జీవుడు లేక ఆత్ముడు) అఖండసత్తు, అఖండచిత్తు, అఖండానందము అగుటచేత సచ్చిదానందస్వరూపుడని స్పష్టమగుచున్నది. ఇట్టి కేవలాత్ముడు అవిద్యాసంబంధమువలన తనకు గలిగిన దేహాదులయందు తాదాత్మ్య భావము(అదియే తాననుకొను భావము) పొంది బద్ధుడైనాడు. ఇట్టివానికి ''తత్'' అను పదముచే ఎరుంగదగిన పరమాత్ముని జ్ఞానము కలిగినగాని అతడు ముక్తుడు కాజాలడు.

ఈవిధముగు నాత్మజ్ఞానసంసిద్ధినిబొందుటకు కర్మజ్ఞానయోగములు సాధనములనియు, అధికారిభేదముచేత నెవరికి కర్మయోగము ఎవరికి జ్ఞానయోగము అవశ్యకమో అను సంశయము అర్జునుని సందేహములు పోవునట్లు 3, 4, 5 అధ్యాయములలో నిరూపించి ఆరవయధ్యాయమున సమాధియోగమును సవిస్తరముగ నుపదేశించి, త్వం పదార్థ ప్రధానమును, సాధన ప్రధానమును నగు ప్రథమషట్కమును ఉపసంహరించినాడు భగవానుడు.

తత్త్వదార్థము

ఇక ద్వితీయషట్కమున ఉపాసింపదగిన దియు, తత్పదలక్ష్యార్థమును, జగత్కారణమును నగు బ్రహ్మమునుగూర్చిచెప్పుచున్నాడు. జగత్తుయొక్క సృష్టిస్థితిలయములకు కారణమైన అఖండవస్తువును వేదము, బ్రహ్మము, ఆత్మ, విశ్వకర్మ, పురుషుడు, హిరణ్యగర్భుడు. సత్తు మొదలగు పదములచే బేర్కొనుచున్నది, ఏన్నిపదములచే బేర్కొన్నను, ఈ నానావిధనామరూపభేదములు దానికి లేవని చెప్పుటకై ''ఏకం సత్'' అని ఆ పరమకారణవస్తువును నిర్దేశించి పండితులు దానినే పలురీతుల నిర్వచించుచున్నా రనియు, నేవ రెట్లు చెప్పినను అయ్యది సత్య జ్ఞానానంద స్వభావమై ఏకమై వెలుంగుచున్నదనియు చెప్పుట శ్రుతివాత కిష్టము. ఇంకను అతీతస్థితిలోనికి పోయినచో సృష్ట్యాదిను కాలమున నున్న వస్తువును సత్తని కాని, అసత్తనికాని చెప్పుటకు వీలులేదని ' నాస దాసీ న్నో సదాసీత్' అను సూక్తమువలన దెలియుచున్నది. ఈ భాగమునే గీతలలో భగవానుడు పదుమూడవయధ్యాయమున జ్ఞేయమునుగూర్చి చెప్పుచు ''న సత్ త న్నాస దుచ్యతే''అని నుడివినాడు. దీనికంతటికిని యర్థము ఆపవర్గమగు భాషకాని, కుంతితశక్తి యగు మనస్సుకాని దానిని యథార్థముగా ఎరుగజాలవనుటయే. ఇందుకు—

"యతో వాచో నివర్తన్తే,
అప్రాప్య మనసా సహ''

ఏవస్తువును తెలియజాలక మనస్సు వాక్కులు వెనుకంజవేయుచున్నవో అను మంత్రవాక్యమే నిదర్శనము. ఉపనిషత్తులు ఈ యర్థమునే ''దేనిచే నీవు సర్వమును ఎరుగుచున్నావో అట్టి దానిని(జ్ఞాతను) ఇంక దేనిచే నెరుగగలవు? తెలిసికొను స్వభావము గలదానిని ఇంకొక డేది తెలిసికొనగలదు? అని చెప్పుచున్నది.

ఇట్టి జగత్కారణవస్తువునే గీతలలో భగవానుడు నేను(అహం) నే నని వచించుచున్నాడు. సప్తమాధ్యాయారంభములో దేనిని దెలిసికొనిన పిమ్మట ఇంక వేరుగా నెరుంగదగినది ఇంకొకటుండదో, అట్టి విజ్ఞానముతోగూడిన జ్ఞానమును నీకు ఉపదేశించుచున్నానని ప్రతిజ్ఞ చేసి భగవానుడు పరాపరప్రకృతులనుగూర్చి తనను గూర్చి యుపన్యసించును. తరువాత—

"అహం కృత్స్నస్య జగతః
ప్రభవః ప్రళయ స్తథా''
"మత్తః పరతరం నాన్యత్
కించి దస్తి ధనంజయ''
"బీజం మాం సర్వభూతానాం విద్ధి''

మొదలగుశ్లోకములందు తనకునికినీ సర్వాంతర్యామిత్వమును నిరూపించినాడు. పిమ్మట తన అవ్యక్తస్వరూపమును గూర్చి—

'అవ్యక్తం వ్యక్తిమాపన్నం
మన్యన్తే మా మబుద్ధయః
పరంభావ మజానన్తో
మ మావ్యయ మనుత్తమం
'నాహం ప్రకాశః సర్వస్య
యోగమాయా సమావృతః'
'మయా తత మిదం సర్వం
జగ దవ్యక్తమూర్తినా'

అను శ్లోకములలో స్పష్టమొనర్చినాడు. మరియు నీ యసంఖ్యబ్రహ్మాండములను తన కలిమిచేతనే ప్రకృతి ప్రసవించుచున్నదనియు, వానికి తానే తండ్రిననియు నీ దిగువ శ్లోకములలో నుడుచున్నాడు.

'మ యా ధ్యక్షేణ ప్రకృతిః
సూయతే సచరాచరం
పితామహస్య జగతో
మాతా ధాతా పితామహః'
'ప్రకృతిం స్వా మవష్టభ్య
విసృజామి పునఃపునః'

ఇంకను తత్పదసంవేద్యమగు తనస్థితిని ''య ద్య ద్విభూతి మత్సత్త్వం.... విష్టభ్యాహమిదం కృత్స్నమే కాంశేన స్థితో జగత్'' మున్నగు శ్లోకములయందు సమగ్రముగా ప్రతిపాదించి, తాను ఏ ప్రకృతిని తోడుచేసుకొని జగత్క్రీడకు పూనుకొన్నాడో, వ్యక్తము చేసినాడు. ఇట్టి పరమ తత్త్వమగు తన నెరింగిననే కాని ముక్తి లేదని దిగువ వాక్యములలో విశదము చేసియున్నాడు—

"యో మా మజ మనాదించ
వేత్తి లోకమహేశ్వరమ్
అసమ్మూఢ స్స మర్త్యేషు
సర్వపాపైః ప్రముచ్యతే''
''ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తి నోర్జున
మాముపేత్యతు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే''

ఇంకను తత్త్వదార్థమగు జ్ఞేయవస్తువును గూర్చిన విశేషవివరణము పదమూడవ యధ్యాయమున 12, 13, 14, 15, 16, 17 శ్లోకములందును, పురుషోత్తమ ప్రాప్తియోగము నందును గలదు. 9 వ యధ్యాయము తత్పదార్థ ప్రాప్తిచే గలుగు మహిమనేయుగ్గడించు చున్నది. పదవ యధ్యాయములో భగవద్విభూతివిస్తరము వివరింపబడినది. 11వ యధ్యాయము విశ్వరూప సందర్శనము. పదిరెండవయధ్యాయములో తన్ను బొందుటకు భక్తిగూడ నొకసాధనమని చెప్పబడి యోగసిద్ధి నందిన మహనీయుని లక్షణములు నిరూపితములైనవి. ఈ విధముగా ద్వితీయషట్కమంతయు తత్పదసంవేద్యుడగు భగవంతుని తత్త్వమును చాటునదై యొప్పుచున్నది.

(సశేషం)

విశ్వనాథ కవితా ప్రతిభ

—డాక్టరు దివాకర్ల వెంకటావధాని—

(గత ఆదివారం సంచిక తరువాయి)

రసపోషణమునవలెనే పాత్రపోషణమందును గవిగారు సిద్ధహస్తులు. వా రెల్లపాత్రల నౌచిత్యము చెడకుండ సమగ్రస్వరూపముతో వర్ణించి పఠితలముందు సాక్షాత్కరింపజేయుదురు. బాలకాండమున విశ్వామిత్రునిపాత్ర వారి యద్భుతసృష్టి. అతని పట్టుదల, పొందిన పతనోన్నతులు, తపోమహిమ, రామలక్ష్మణులందలి వాత్సల్యము, కథాకథనమైపుణి చక్కగా వర్ణింపబడినవి. సుమంత్రుడు, వశిష్ఠుడు, భరతుడు, సుగ్రీవుడు, హనుమంతుడు, విభీషణుడు, సీత, కైక, మంథర, శబరి, అహల్య మున్నగుపాత్రల నిట్టే వారు సుస్పష్టరేఖలతో దీర్చి దిద్ది యుండిరి. కైకయందు సహజముగా దుష్టురాలు కాదు. దశరథుడు కౌసల్యను ప్రతల జూచిన పిమ్మట గైకయింటికేగి సంతానప్రాప్తివిషయమై ప్రస్తావించి ''దీక్షా విధియై వ్రతము బూను''మ్న నామె''నాతో నే వంగునా కోసలభూనాయకునుకుమొదటిబుట్టు గవలయు'' నని పల్కును. ఆమె సమభావ పట్టెడిది. సీతారాము లన్న నామెకుగల ప్రేమ యనుపమానము. బాలకాండమున నామె సర్వత్ర సరసస్వభావగను, వాత్సల్యభరిత హృదయను గానిపించును. అహల్య నడిన వేదన, రామునెడ జూపిన వాత్సల్యము మరవరానివి. దశరథుని యాగమునకు హనుమ జ్జాంబవాయుధులుకూడ వచ్చినట్లు వర్ణించి కవిగారు బాలకాండముననే వారికి ప్రవేశము కలిగించిరి.

ఈ కావ్యమున గవిగా రచ్చటచ్చట దీర్ఘసంతోలతో పదలు వాడుచుందురు. అవి యర్థగంభీరములై పూర్వరామాయణంతను సింహావలోకనము కావించుచుండును. తర్క వేదాంతాది శాస్త్రములతో వారికి గల పరిచయమును సూచించుచు గొన్ని పద్యములు అతి ప్రౌఢములుగా నుండును. ఒకచో గ్రీష్మర్తు వర్ణనమున గల—

లేని పువ్వుట్లుగా గానిపించుట కెండ
మావులు తార్కాణ మలయజేసి
తెలివివెల్లన మాయతోలగు నంటకు నెండ
లెండు సరస్సు సాదృశ్యమిచ్చె

ఇత్యాదిపద్యము వారి వేదాంతసంస్కారమును వెల్లడిచేయుచున్నది. పూర్వకవుల రచనలతో వారికిగల పరిచయము సర్వత్రా గోచరించును. వారు వారి రచన, శిల్పము, భావములు జీర్ణము చేసికొని పెక్కుచోట్ల వానికి వన్నెలు తీర్చి దిద్దుచుందురు.

శ్రీ సత్యనారాయణగారి పద్యప్రయోగము మిక్కిలి ప్రౌఢమై వింతగానుండును. ఏ యే పదముల నెట్లు కూర్చిన జాతీయముగా నుండునో వారికి దెలిసిన ట్లెందరికో తెలియదు. ఆయన సమాసములు వాడుదురు. అవి నన్నయనవమాసములవంటివి కావు. కొంత విలక్షణముగా నుండును. పరిచయమున్నవారికిగాని యవి సులభముగా బోధపడవు. కాని, యా కూర్పులో నెంతో చమత్కారము ప్రౌఢిమ గోచరించును. శైలి కావ్యమునం దాద్యంతము మృదుమధురమై యొకేమాదిరిగా నుండవలయు ననుకొనుట పొరపాటు. అది రసానుగుణముగా నుండవలయును. శ్రీ సత్యనారాయణగారి పద్యప్రయోగౌచితిని బాగుగా నెరుంగుదురు. సంభాషణములపట్ల వారు వ్యవహారమునకు సన్నిహితములైన జాతీయములను వాడుదురు. వీర రౌద్రరసపోషణమునపట్లను, ప్రౌఢవర్ణనలపట్లను వారు సమాసజటిలమైన శైలి వాడుదురు. విశాలాపురీవరము నేలు రాజర్షి వంశమునుగూర్చి యడుగుచు శ్రీరాముడు విశ్వామిత్రుని ''స్వామి ! యూది చెప్పవె నీ నోటినుండి వచ్చు సిరిపలుకు క్షీరవారాశితరగ చిలుకు'' అని ప్రశంసించును. విశ్వామిత్రుని పలుకువలె గవిగారి పలుకులు క్షీరవారాశితరగ చిలుకే.

కవిగారి శైలి యాలంకారికమైనది. వారి రచనలో సర్వాలంకారము లెన్నో గోచరించును. కొన్ని యుత్ప్రేక్షలిదివరకు ఉదాహరింపబడినవి. వారి యుపమార్థాంతరన్యాసాలంకార రచనాకౌశలము నున్యసాధారణమైనది. వారి కావ్యమున నుపమానములు కుప్పతెప్పలు. వారి యౌచిత్య మనుభవైకవేద్యము.

అప్పంపురసులు చిన్ని తోపాతెల
కై పద్మబాలు నోసినట్లు
సన్న ఖర్జూరపు జాపిలమై నివాస
రాసులు గంధము తీసినట్లు

అను పద్యమున బవిత్రములైన యుపమానముల గౌరవమునే నంటకము కెంతో యుదాత్తత చేకూరినది. మన్మథుడు''తొలకరిసంజవేళల బజ్జ వాకాశాన మారరించిన మేఘునట్టివా'' డటా ! రాము విశ్వనాథ కవితా ప్రతిభ 5 :— కృష్ణమూర్తి నకు శిలిలమైన గౌతము నాశ్రమము ''కదుపరి భ్రష్టమైన యోగంబు'' వలెగానిపించెను. దానిని జూచిన రాముని యక్షులందు బాష్పములు గుత్తులై మొఖము ''హరి పదలి దప్ప నైకుంఠ మెట్టు లోనే'' యనుప్పుడులను ఓడిపిడినా నెట్ల విల్లకరేర్చి శిరమునై నిడుకొని నిడుకొన్నట్లు. శబరి ''తట్టుతురదాక నెంగిసి వెట్టు కొమ్మ శిఖ ... రంబునయందు బుష్పించె'' న ట్లుండెను. కవిగల్పవృక్షమే యనుటలో నతిశయోక్తి లేదు.

గారి యుపమౌచిత్యమున కింకను నెన్నో యుదాహరణములు చూపవచ్చును. వారి యర్థాంతరన్యాస విన్యాసకౌశలము చూడుడు:

''పాలములో వాన యొక్క
చెక్కగురిసి వేరొకచెక్క జుక్క పడదె''

ఇది శ్రీ రామాదులజననసందర్భములోనిది. ముప్పురు రాణులు గర్భము ధరింపవలెననుట కెంతని చక్కని సమర్థనము !

శ్రీమద్రామాయణ కల్పవృక్షమున నెడనెడ శబ్దాలంకారములుకూడ గోచరించును. కాని వాని సంఖ్య చాలా తక్కువ.

చురచుర చెరనై చూచెడి చిపురాకు
చిపురాకు వెనుక బొంచిన లతాంత
బాణుండు విసరగా బట్టిన పిడిబాకు
పిడిబాకు రివ్వన విసర దూసి
నన్న నవ్వడిపోని నన్నుని పికివాకు .... ..

అనుచోట ముక్తపదగ్రస్తము రమణీయముగా గూర్చబడినది. ఇట్టి వింకను నాలుగైదుచోట్ల గలవు.

అగు శతానందు డీవుగా నగుదో లేదో
యాగ్రాశితులము శతానందు శైతి పేమ

అనుచోట శతానంద పదముపై యమకముతో గూడిన చమత్కారము.

శ్రీసత్యనారాయణగారి పద్యముల విత్తునడకలో నొక యద్భుత సౌందర్య మున్నది. ప్రతి పద్యము నొక క్రొత్తపోకడగా గన్పించును. వారి వృత్తవిత్య మఖండమైనది. వారు వాడినన్ని వృత్తములు లాంధ్రమున ఛందశ్శాస్త్రకర్తలు తప్ప మరెవ్వరును వాడలే దనుకొందును. వారు పెక్కుచోట్ల భావానుగుణమైన వృత్తము నేరుదురు. వెన్నెల వర్ణించునప్పుడు చంద్రకళ,గజగమనము, వర్ణించునప్పుడు గజవిలసితము, మధ్యాక్కర లాంధ్రమునపూర్వకవులలో నన్నయ యెర్రనలు మాత్రము వాడిరి. శ్రీ సత్యనారాయణగారు రామాయణమున పెక్కు వ్రాసిరి. ఏ పద్యము నెట్లు కొన్నను వారు చక్కగా నడపింతురు. వారి సీసపద్యపు నడకలు విచిత్రముగా నుండును.

మా కంద తరుశాఖికాకోకిలాలాప
కౌతూహలాకారకలన జేసి

వంటి పద్యము లవిచ్ఛిన్నమైన ధారాశుద్ధికి బట్టుగొమ్మలు.

కవిసమ్రాట్టు కావ్యశిల్పము సారమునుట్టినవారు. శిల్పులరీతులన్నియు వారి శ్రీకంటి వెలుగును. వా రూహింపని భావము లేదు. వర్ణింపని శిల్పవైచిత్రము లేదు. వారి రామాయణ కల్పవృక్షసాంధ్ర సారస్వత నందనోద్యానమున విజయమునా యనుటలో నతిశయోక్తి లేదు.

దేశభక్తి కవిత్వం....

(5 వ పేజీ తరువాయి)

మోకులతో లాగుతుంటే చూశా''రని కె. వి. రమణారెడ్డిగారు చక్కగా చెప్పారు. రాయప్రోలు వారి 'అహంకార దర్శనము' రామిరెడ్డిగారిలో 'ఆత్మవిశ్వాసమూర్యోదయము'గా మారిపోయింది. రామిరెడ్డిగారిలాగా జాతీయభావనకు సంఘచైతన్యాన్ని సమ్మేళనంచేసినవారు భావకవుల్లో లేరనే చెప్పాలి.

'రామిరెడ్డిగారు నైవేద్యము' అనే శీర్షికతో భారతమాతృచరణపూజకై తరలిపోయిన సామాన్య ప్రజలగీతిని వినిపించారు. ఆ మాతృపదసన్నిధిలో పూజ్యులూ అధములూ ధనికులూ బీదలూ అనే భేదంలేకుండా అందరూ నిలిచి హారతులెత్తారు. 'కన్నెపూల'ను దోయిలించారు. కొందరు ఏమీ లేనివారు 'కంటిక్రొన్నీటి ముత్యాల'ను కానుకలిచ్చారు. కని మాత్రం 'హృదయసుగంధ దీపం' అర్పించి ధన్యుడైనాడు. 'నైవేద్యము' లోని వస్తువిది. వీరురచించిన'మాతృమందిరము' అనే పద్యసముచ్చయంలో దుర్బలచిత్తులూ దుష్టచేష్టితులూ, కార్యశూన్యులూ, మోసగాండ్రూ మాతృమందిరాన్ని తిలకించలేరని ఆకాశవాణి హెచ్చరిస్తుంది. దారిప్రక్కన ఉన్న ఒకపుసుక మాతృదేవిబలి మంటపంలో యజ్ఞపశువుగా నిల్చేసాహసమున్న వాడెవడో ముందుకడుగువేయవలసిందని ప్రబోధిస్తుంది. యాత్రికులంతా దిగాలుపడి కూలబడిపోతారు. ఒక్కయువకుడుమాత్రం పూలదోసిలితో నిల్చుంటాడు. 'మాతృపాదంబులంబడు భాగ్యమున్న గిరులైన నన్నడ్డగింప తరంబె'అని వజ్రసంకల్పాన్ని ప్రకటిస్తాడు. దేశ మాతృచరణ సన్నిధిలో ఆత్మలను కర్పూరంగా వెలిగించవిదే స్వాతంత్ర్యఫలం సిద్ధించదనే ప్రబోధం ఈ పద్యాల్లో ఉంది. సీటిలో త్యాగభావం యొక్క అవశ్యకాన్ని వ్యంగ్యరమ్యంగా చిత్రించారు రామిరెడ్డిగారు. ఇవేకాక 'మేలుకో భారతకుమారా', 'జోహార్ జోహార్ భారతమాతా' వంటి ప్రబోధ గేయాలూ రచించారు వీరు.

రామిరెడ్డిగారిలాగే మాతృదేశంపట్ల ఉన్న భక్తిని అసిధారా సదృశమైన ఆవేశంతో వెల్లడించినవారు వేదుల సత్యనారాయణశాస్త్రిగారు. వీరు తమకు తాము పూవుగా భావించుకుని

'కానుకనై ధరాధిపుల కాళ్ళకడన్ పొరలాడి వాడిపోనేనని, ధరావరాసుటలీ మహితమ్ముగు ద్వారతోరణా స్థానమునందురించబడగ జాలనని ఉద్ఘోషించారు.

''ఏపవుదాస్యవృత్తి మన
నేరని శాంత మాతృదేశ సే
వాచరణమ్ము నందువు
అర్పణ చేసినవారి పార్థివ
శ్రీచేలువారుచోట, తద్ను
గ్రుసుమాన్ విరసించి, వాసనల్
వీయుమ, రాలిపోసగవలెన్ త
దుదాత్తసమాధి మృత్తికన్''

లనే 'కాంక్ష'ను వ్యక్తీకరించారు. ఇది తెలుగులో విలక్షణమైన భావతీవ్రత ఉన్న రచన. కవిగారు చెప్పుకోలేదుగాని దీనికి మాఖన్‌లాల్‌గారి 'చాహ్ నహీ' అనే హిందీగేయం మాతృక. వేదులవారి శబ్దశంఖంలోపడి ఆ భావమే అపూర్వభావతీర్థంగా రూపుదిద్దుకుంది.

వీరితోపాటు భారతమాతృవైభవాన్ని గానం చేసిన భావకవులు నాడుపలువురున్నారు. భారతమాత పేరులో పద్యాలో గేయాలో ప్రచురించని తెలుగుపత్రిక లారోజుల్లో లేవేమో. ... ('పరిగెపంట'లో ఉన్నాయి). ఇంతె కవేంద్రుడు.

'సింధుగంగా నదీజలక్షీరమేపుడు
గురిసి బిడ్డల పోషించుకొనుచున్న
పచ్చిబాలెంతరాలు మా భరతమాత'

అన్నాడు (ఖండకావ్యం. ప్ర. భా. జాషువా) మరొకకవి హాలిమాత నుద్దేశించి'సీడుపాదయుగళమేది సిరిధి నిత్యాభిషేకశిఖర శీతలప్రభోది' అని కీర్తించాడు. (మాతృదేశ సంకీర్తనము: కవికొండల) 'నరహార్మనిధియైన భారతభూమి, పైనకు కొరగాక పాడగుచుండ, 'పరమధామంబైన భారతభూమి బానిసతనములోబడి క్రుంగుచుండ' ఆర్యసంతతివారు 'కనుమూసి కాలంబు గడపుట తగునే'యని వెంకట పార్వతీశ్వరులు హెచ్చరించారు.

గాంధీ ప్రశస్తి

బసవరాజు అప్పారావుగారు భావకవుల్లో ప్రథమ పంక్తిలోనివారు. కళామూర్త్యాలు కొరవోకుండా గాంధీజీని కీర్తించిన వారిలో వీరు ముఖ్యులు. వీరి 'కొల్లాయి గట్టితే నేమి' అనే పాట ఆనాడు ఆబాల గోపాలన్నీ, పండిత పామరులనూ రంజింప జేసిన రసగుళిక. 'వెన్నెలవంటి మనసు, కన్న తల్లిప్రేమ, పండంటిమోముపై బ్రహ్మతేజస్సు'అనే వర్ణన గాంధీజీ రూపాన్నీ, హృదయాన్నీ హృద్యంగా ఆవిష్కరించింది.

'చకచక నడిస్తేను జగతి కంపించేను
పలుకు పలికితేను బ్రహ్మ వాక్కేను' అనే వర్ణన గాంధీజీ కర్మసిరత్వాన్నీ, బ్రహ్మర్షిత్వాన్నీ చక్కగా ధ్వనింపజేసింది. గాంధీ ప్రశస్తికిచెందిన గేయాల్లో ఇది మకుటాయమానమైంది. 'మాల మాదిగల మొర'అనే గేయంలో వీరు గాంధీజీకి మాల మాదిగలు తమకడగండ్లను నివేదించుకున్నట్లు చిత్రించారు. గాంధీజీ ప్రారంభించిన ఉప్పు సత్యాగ్రహాన్ని దృష్టిలో పెట్టుకొని స్వరాజ్యలక్ష్మి పెళ్ళిలో సంద్రమే పెండ్లిల్లని, సదస్యులు దేవతలని, ఉప్పే తలంబ్రాలని అద్భుతంగా ఊహించి వ్రాశారు. అపెళ్ళికిగాంధిని పళ్ళిదుగా, కస్తూరిబాయిని ముత్తైదువుగా, పరమాత్ముడే సాక్షిగా భావన చేయడం ఎంతో రమ్యంగా వుంది. ప్రచారం కోసం ఉద్దేశించిన దైనా ఈ గేయం కళాఖండంగా అవతరించింది.

గాంధీజీని మానవ మాత్రుడుగా మహాత్ముడు గానే కాక పరమాత్ముడుగా భావించే ధోరణి అప్పటికే ఏర్పడింది. ఆయన పేర హారతులు రచింపబడినవి. మచ్చుకొక చరణం.

'జయగాంధీ దేవా మంగళం
జయమంగళంబు నీకు
సత్యాగ్రహాశ్రమతాపసా
శాంత స్వభావమానసా'

ఈ మధ్యనే 'గాంధీ సహస్రనామస్తోత్రము' నా కంట బడింది.

ప్రచార గీతాలు

గాంధీజీనిగూర్చి, రాట్నంగూర్చి, స్వరాజ్యాన్ని గూర్చి, వివిధ జాతీయోద్యమాలగూర్చి ప్రచారస్థాయిలో గేయాలూ, పద్యాలూ రచించినకవులు పలువురున్నారు. బలిజేపల్లి లక్ష్మీకాంతం గారు 'స్వరాజ్య రథము', 'స్వరాజ్య సమస్య'వంటికృతులు వెలయించారు. మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రి వంటి విద్వత్కవి స్వరాజ్య సమస్యపై, హరిజనసమస్యపై చక్కని ప్రచారగీతాలు రచించాడు. 'అంటరానివారెవరొకొరు మా వెంటరాని వారే'అన్న గీతం వీరు వ్రాసినదే. ప్రచారగీతాలద్వారా సామాన్యప్రజల్లో గూడ స్వాతంత్ర్యశంఖారావం చేసిన కవుల్లో గరిమెళ్ల సత్యనారాయణ అగ్రగణ్యుడు. ఈయన వ్రాసిన 'మా కొద్దీ తెల్ల దొరతనమూ'అనే పాట 1921, 22, 23 సంవత్సరాలల్లో పాడని యువకుడు, విసిపించని సభ లేదట. ఈ గేయంలోనే అతడు:

'మాట నలుబదినాళ్ళ నోటికి తగిలించి
మాటలాడవద్దంటాడు., మమ్ము
పాటపాడవద్దంటాడు, టోపీ
తీసి పీపున బాదుతాడు'

అని ఇంగ్లీషుప్రభుత్వదమనసీతిని నిష్ఠురంగా ఎదిరించాడు. 'సీమ గుడ్డలు పీడి పారిక క్షేమ మొందండ'అని విదేశవస్తు బహిష్కారాన్ని బలపరిచాడు. 'పరదేశవస్త్రములె బ్రహ్మరాక్షసుడు'వలె వ్యాపించినవనీ, 'దాని నరకెడి ఖడ్గధారరాట్నమే' అనీ అన్నాడు.

'ఉప్పు పన్ను, పప్పు పన్ను
ఊరి కెళితె పన్ను బాబు
కొప్పుకాస్త దేముడికి
మొక్కుకుంటె పన్ను బాబు'

అని ఇంగ్లీషుప్రభుత్వపు పన్నుల విధానాన్ని ఎగతాళి చేశాడు. ఖిలాఫత్ ఉద్యమంగూర్చి, గాంధీ—ఇర్విన్ ఒడంబడిక గూర్చి—ఒక టేమిటి, ఆ కాలంలో జరిగిన ప్రతి రాజకీయ సంఘటన గూర్చి ఎప్పటి కప్పుడు ఈ కవి గేయాలద్వారా ప్రబోధం జరిపాడు.

దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి 'రాంభజన' కీర్తనలు చమత్కారధోరణిలో రచింప బడిన జాతీయ గీతాలే.

''ముప్పయి కోట్ల ప్రజలు రాంభజన
పంజర బంధమైనారు ,,
బంధాలు త్రెంపుకొని ,,
అవతల పడాలి ,,
గంధి మంత్ర మిదేను ,,
స్వరాజ్య మంత్రం'' ,,

ఈ రకంగా'రాంభజన'పునరుక్తితో సాగిపోయే కీర్తన లివి. మంగిపూడి పురుషోత్తమ శర్మగారు స్వరాజ్య దేవతను ఇలా ప్రార్థించారు.

''హిందూ ముసల్మాను అందరము వచ్చాము
బౌద్ధ సిఖులు ఏకభావులై వచ్చాము
పారసీ క్రైస్తవులు పరుగున వచ్చాము
బ్రాహ్మణ పంచముల్ బలిసి కలిసొచ్చాము
మాభేద భావముల్ మంట కలిపేశాము
మమ్ము మన్నింపవమ్మా—మాతల్లి
మమ్మాదరింపవమ్మా.

జాతీయ సమైక్యతను గూర్చి చెరుకువాడ వెంకట రామయ్య, దామోజీపురపు వెంకట నరసింహారావు ప్రభృతులు, చెప్పుకోతగ్గ ప్రచార గీతాలు రచించారు.

రాట్నం గురించి కళామూర్త్యాలతో కూడుకున్న కమ్మని గీతాలు రచించిన భావకవులూ కొంద రున్నారు. కవికొండలవారు 'ఓ చిన్ని రాటమా, ఒయ్యారి రాటమా, ఒప్పైన రాటమా వడివడి వడుకు'అని ప్రచారధోరణిలో ప్రారంభించి

''మోడు మోకులు చిగుర్చోసెడు పోలిక
నీ బట్ట గట్టేరు వడివడి వడుకు
జాబిల్లి కిరణంపు చందాన సాగెడు
నీదారమెంతురు వడివడి వడుకు''

అంటూ కవితా గంధాన్ని గుబాళింపజేశారు బసవరాజు అప్పారావుగారు

'సిగ్గు లేదా నీకు శౌరము లేదా
అన్నమైనా లేక బీదలల్లాడుతుంటేను
సీతాకోకచిలుకలాగ సీమగుడ్డ గట్టితిరుగ
—సిగ్గు
పూట కూడులేని ప్రజకు రాటమొకటేపెన్నిధుండ
మోటంచు పవిత్రమైన రాటం ఖద్దరు వెక్కిరింప
సిగ్గు లేదా నీకు శౌరము లేదా''

అని సీమగుడ్డల్ని కట్టుకునే వాళ్ళను తీవ్రంగా మందలించి, ఖద్దరుపవిత్రాన్నీ, ఆవశ్యకాన్నీ ప్రబోధించారు.దువ్వూరివారు 'తిప్పవే రాట్నమా దేశచక్రంబు, విప్పవే రాట్నమా విజయ కేతనము'అంటూ గానం చేశారు. ఈ విధంగా ఆనాటి జాతీయోద్యమంలోని ప్రత్యంశమూ మనకవులను కదలించి వేసింది. ఇక భారతజాతీయోద్యమంతోపాటు ఆంధ్రోద్యమం ప్రభావంతో వెలువడిన కవిత్వాన్ని గురించి తరువాతి వ్యాసాల్లో వివరిస్తాను.

నారసింహ లేహ్యం
శుక్ల విముక్తి — నీరసము, ఏకాంత వినస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలము రక్తవృద్ధి కలిగించును. 20 తు. రు. 3—50
రోజాపుష్ప లేహ్యము
అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. రు. 1—25, పోస్టేజి ప్రత్యేకం. క్యాటలాగు ఉచితం. పి. సి. పి. అండ్ కో., ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

శాలహరిణి

పరిణాను టాంలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పై వ్యాధి ఎన్ని సంవత్సరములనుంచి యున్ననూ, ఎంత సోడాపుప్పు సేవించి యున్నను, ఏ వయస్సులో యున్ననూ బాగుచేయబడును. ఆపరేషన్ అవసరం లేదు.
15 రోజుల మందు ఖరీదు రు 20/— ముందుగా రు. 5—/ అడ్వాన్సు పంపాలి.
అనుభవ వైద్యశాల, హెడ్ ఆఫీసు: నెల్లూరు—2
Swastik.

ఆరోగ్యంతో కళకళలాడే చిన్నారిపాపలు

ప్లానిటాబ్ కు కృతజ్ఞులము
PLANITAB OVULES
నమ్మకము * సులభము * తక్కువ ఖర్చు
మీ డాక్టరును లేక ఎఫ్. పి. క్లినిక్‌లను సంప్రదించండి
HIND CHEMICALS LTD., KANPUR

స్పెషల్ కేమెల్ ఇంక్

కేమ్లిన్ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి 16 ... కలకత్తా 1

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు

లోధ్ర

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-4
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)



కుటుంబం అంతటికీ ఉపకరించే సముచితమైన సబ్బు
మార్గో సబ్బు

అతి నాజూకుగా, రమ్యమైన వాసనలీనే ఈ సబ్బు ప్రేంతు, పిల్లలకు అతి మృదువుగా వుండే చర్మాన్ని పరిపోషించడంలో సాటిలేనిది. శుద్ధిచేసిన వేపనూనెతో తయారుచేసి, సుగంధ పరిమళాలతో మేళవించబడిన ఈసబ్బు చర్మవ్యాధు లన్నింటినీ నివారించి, శరీరానికి వన్నె లుతేవడంలో ప్రసిద్ధికెక్కినది.
ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా - 29
CMC 17 TE

వ్యంగ్యరచన:

సాహిత్య హింసావలోకనం

రచనా వ్యాపారి

శ్రీ నండూరి పార్థసారధి

ఆంధ్రదేశంలో హనుమంతరావును గురించి తెలియని పాఠకులెవరూవుండరు. మీకూ, నాకూ, అందరికీ అతను తెలుసు. రోజా సభల్లో, హోటళ్ళలో, పార్కుల్లో, బస్సుల్లో మనకు దర్శన మిస్తూవుంటాడు. అతనికోసం మనం వెతుక్కోనక్కర్లేదు. అతను సర్వవ్యాపి. అతన్ని మనం ప్రఖ్యాతరచయిత అనీ, 'ఆంధ్రుల అభిమాన రచయిత' అనీ అంటూ వుంటాము.

అతను రచయిత కావడం ఎప్పుడు ప్రారంభించాడు, ఎప్పుడు అయ్యాడు అంటే మనం చెప్పలేము. అతని నవలల్లానే అతని రచనా జీవితంకూడా ఆదిమధ్యాంతరహితం. అతను పుట్టుకవి. గతంలో, ప్రస్తుతంలో, భవిష్యత్తులో అతను 'రచిస్తూ' వుంటాడు. అతని జీవితంలోనుంచి ఏభాగాన్నైనా మీకే చూడండి—అతను 'రచిస్తూ' వుంటాడు. మనలో చాలా మందికిలాగానే అతనికీ జీవితంలో రెండే లక్ష్యాలున్నాయి—కీర్తి, ధనం. (సరా: కీర్తి అంటే అతని అర్థం పాప్యులారిటీ) వాటిని సాధించడం కోసమే అతను కలం చేపట్టాడు.

అతని రచనను మీరు వృత్తి అనండి, వ్యాపారం అనండి, పరిశ్రమ అనండి—అతనికి అభ్యంతరం లేదు. రచయిత అని పిలిస్తే చాలు.

భిలాయ్ ఉక్కుకర్మాగారంలాగా నిర్విరామంగా కృషిచేస్తూ, వివిధసైజుల్లో వివిధ నమూనాల్లో రచనలుఉత్పత్తి చేస్తూవుంటాడు. చింతపండు దుకాణంలాగా ఒకటి పెట్టుకుని ఈ రచనలని చిల్లరగా, టోకుగా, సరసమైన ధరలకు విక్రయిస్తూ వుంటాడు. అరువుబేరం మాత్రంలేదు. అతని కార్ఖానానుంచి ప్రతి రోజూ అనేక రచనలు ఆంధ్రదేశంలోని నలుమూలలకూ ఎగుమతి అవుతూవుంటాయి. సరకు నచ్చకపోతే కొనుగోలుదారులు వాపసు పంపుతూ వుంటారు.

కార్ఖానా ఉత్పత్తి వివరాలు

హనుమంతరావు ఇంతవరకు తేలిగ్గా 12 వేలుగుల రచనలు చేసివుంటాడు. నవలలు, కథలు, స్కెచ్‌లు, ఖండకావ్యాలు, పద్యాలు, వ్యాసాలు, చారిత్రకపరిశోధనగ్రంథాలు, విజ్ఞానశాస్త్రగ్రంథాలు, జానపదవాఙ్మయం, నాటకాలు, నాటికలు, అనువాదాలు, పీఠికలు, ఆశీస్సులు, అభినందనలు కొల్లలుగా అతని కార్ఖానా నుంచి వెలువడ్డాయి. నవలల్లో సుఖాంతాలు, విషాదాంతాలు, సాంఘికాలు, జానపదాలు, పౌరాణికాలు, చారిత్రకాలు రాశాడు. ఒక్కొక్కరసం ప్రధానంగా ఒక్కొక్క నవల రాశాడు. ఇటీవలి కాలంలో సైంటిఫిక్, మిస్టరీ, భయంకర నవలలు రాశాడు. ఇక వ్యాసాలలో అతను స్పృశించని విషయంలేదు. మచ్చుకుకొన్ని: కామకళ—నిత్యజీవితంలో దాని ఆవశ్యకత', కుతూహలంగా చోళునినాటి రాగినాణెములు', 'అంగారక గ్రహములో జీవరాసులున్నవా?' 'విఘ్నేశ్వర వ్రతమహత్యము', 'శ్రీనాథుడుతెలుగువాడా?' 'అద్వైత తత్త్వవిచారము', 'ఆధునిక ఫ్రెంచి నవలా సాహిత్యము', 'బ్రిటన్‌లో పన్నుల విధానము', 'పైశాచికభాష—దాని పుట్టుపూర్వోత్తరములు', 'నేటి తెలుగుసినిమా—ఒకపరిశీలన', 'చిద్గగన ప్రాలేయాంశువు—ఏల తప్పు?'

అతను అనేక దిన, వార, మాస పత్రికలలో 'ప్రతిరోజు', 'వారంవారం', 'నెలనెలా', 'అప్పుడప్పుడు', 'ఏడేడు' మొదలయిన శీర్షికలు నిర్వహిస్తూ వుంటాడు.

సాహిత్యశాఖలో అతనుతరచి చూడనిది లేదు. ఇంతదేనికి—అతను రాసినదంతాసాహిత్యం. అతను రాసే అక్షరాలన్నీ ప్రచురితమవుతాయి. అతను ఉత్తరం రాస్తే అది లేఖాసాహిత్యం. డైరీ రాస్తే డైరీ సాహిత్యం. ఆఖరకు అతను ఇంట్లో రాస్తే చాకలిపద్దుకూడా ఏదోవిధంగా సాహిత్యం, అచ్చులో జాగా చేసుకుంటుంది. (సరా: సాహిత్యం అంటే 'అచ్చులో అక్షరాలు' అని అతని అర్థం. ఆ అర్థంలోనే ఈ పదాన్ని వాడుతున్నాను).

హనుమంతరావు కొనుగోలుదారుల అవసరాలనుబట్టి ఏది కావలసినా రాస్తాడు. ఫలానా విషయంపై, ఫలానా ప్రక్రియలో, ఫలానా తేదీలోగా, ఇన్నిపేజీలలో రాయాలి అంటే రాసి ఇవ్వగలడు. రచనకు సంబంధించినంత వరకు అతను సర్వజ్ఞుడు. ఇది చేతకాదు అనడు. లేదు అనడు. 'రచన: హనుమంతరావు' అని ముద్రిస్తే, తనరేటు ప్రకారం డబ్బిస్తే ఏకాలం పుస్తకం మొదలుకొని ఋగ్వేద భాష్యం వరకూ ఏది కావలసినా రాసి ఇస్తాడు.

ధరల పట్టిక

వచనంలో పేజీ ఒక్కింటికి — ఆర్డినరీ—రూపాయి. అర్జెంటు—రూపాయి పావలా. పద్యరూపంలో పేజీ ఒక్కింటికి—ఆర్డినరీ—రెండు రూపాయలు. అర్జెంటు రెండుమ్ముప్పావలా. వివాహాశీర్వాద పంచరత్నములు — సెట్టు ఒకటికి 10 రూపాయలు. గ్రంథములకు పీఠిక—10 రూపాయలు. పండుగల పద్యములు పుత్తములకు ఐదేసి రూపాయలు. ఉడితరములకు రెండేసి రూపాయలు.

ఈధరలపట్టిక పత్రికలవారికి ప్రచురణకర్తలకు కంఠోపాఠం.

బియ్యం, ఉప్పు, మెరపకాయలు, నూనె, కిరసనాయిలు, పంచదార మొదలయిన నిత్యావసర వస్తువుల ధరలతోపాటు అతనిరచనల ధర కూడా పెరుగుతూ, తగ్గుతూ వుంటుంది. దేశంలో ఇన్‌ఫ్లేషన్ (ద్రవ్యోల్బణం) వస్తే రూపాయికొనుగోలు శక్తి తగ్గిపోతుంది. తత్ఫలితంగా అన్నిధరలతోపాటు అతని రచనల ధర కూడా పెరిగిపోతుంది. అయితే అతను ధరల పట్టికలో మాత్రం మార్పులుచేయడు. హెచ్చుతగ్గులు లోపాయికారీగా మాట్లాడుకుంటాడు. "నేను ఈధరకి ఇచ్చినట్టు ఫలానా పబ్లిషర్‌కి చెప్పకుసుమా" అని హెచ్చరిస్తూ వుంటాడు.

ఈ వ్యాపారానికి పెట్టుబడిలేదు. పాడుబోదు. సరుకు ఎంతకాలమైనా నిలవవుంటుంది. దొంగలెత్తుకుపోరు. అమ్మకం పన్ను వుండదు. ఈవిషయాలన్నీ బాగా ఆలోచించే అతను ఈ వ్యాపారంలో దిగాడు. ఇందులో అతను బ్లాక్‌మార్కెట్ చేస్తాడు. స్పెక్యులేషన్ చేస్తాడు. పెళ్ళిళ్ళసీజన్‌లో వివాహాశీర్వాద పంచరత్నములకు గిరాకీపెరుగుతుంది కనుక వాటిని ఈ లోగా ఎవ్వరికీ ఇవ్వకుండా నిలవేస్తాడు.

అతని దుకాణం

కిరాణాదుకాణంలో ఆవాలు, మెంతులు, జీలకర్ర వేర్వేరుడబ్బాల్లో పోసివుంచినట్టు హనుమంతరావు తనరచనలని వేర్వేరు గంపల్లోసర్ది అటకమీద పేరుస్తూవుంటాడు. వ్యాపారం పెట్టిన కొత్తలో రచనలని ఒక కొయ్యపెట్టెలో పెట్టేవాడు. అంతకంతకు ఉత్పత్తి హెచ్చి, భారీపరిశ్రమ కావడంతో పెట్టెలు లాభసాటి కాదని గంపలుపెట్టాడు. మామిడిపళ్ళని మాగవేసినట్టు మొత్తం 10 గంపలను అటకమీద పేర్చాడు.

బేరగాళ్ళు ఎవరైనా వస్తే అటకమీదనుంచి ఒక్కొక్కటే దింపుతాడు. అతను ఇంట్లో లేకపోతే అతనిభార్యవాటినిఅమ్ముతూవుంటుంది. గంపలమీద చీట్లు అంటించి వుంటాయి. వాటిని చూసి దింపుతూ వుంటుంది. ఒకచేత్తో డబ్బుతీసుకుని, రెండోచేత్తో నవల ఇస్తుంది. రచనలని ఎవరికైనా పోస్టులో పంపవలసివస్తే వి. పి. పిలో పంపిస్తాడు. కొనుగోలుదారుడు డబ్బుచెల్లించి రచన తీసుకోవాలి.

హనుమంతుని కీర్తి

ఆంధ్రదేశంలో ఎక్కడెక్కడ రచయితల సభలు జరుగుతాయో, ఎక్కడెక్కడ కవితాగోష్ఠులు జరుగుతాయో అక్కడక్కడల్లా హనుమంతరావు వుంటాడు. అతను ప్రసంగించకుండా ఏసభ జయప్రదంకాదు. అతనువచ్చి తనరచనలను గురించి దీర్ఘోపన్యాసం ఇస్తేనే సభకు సార్థకత. ఏపత్రికలో సాహిత్యసింహావలోకనం జరిగినా అతని ప్రస్తావన రాకుండా వుండదు. అతని రచనలను మినహాయిస్తే తెలుగుసాహిత్యంలో ఒకపెద్ద అంగం లోపించినట్లవుతుంది.

తెలుగుదేశంలో ఏ పాఠకుణ్ణి కదిపినా "అయ్యో ఆయన తెలీకపోవడమేమిటండీ. రోజూ పత్రికల్లో ఆయనపేరు చూస్తూనేవుంటాము. ప్రఖ్యాతరచయిత కదా" అంటూ వుంటారు. ఆయనపేరు చూస్తూవుంటాం అంటారుగానీ, ఆయన కథలు చదివాం అని ఒక్కరన్నా అనరు. అతని రచనల్లో ఒక్కదాన్నైనా పూర్తిగా చదివిన వారుకారు, చదివినా అర్థం చేసుకున్నవారు అసలే లేరు. ఎందుకంటే అతనురాసేది అతనికేతెలీదు. రాయించే దేవుడికైనా తెలుసునో లేదో. "అసలు ఇంతకాలంనుంచీ నేను రాసిందేమిటి? రాస్తున్నదేమిటి?" అని అతను ఎప్పుడూ ఒక్కక్షణంకూడా ఆలోచించలేదు. ఆలోచించివుంటే ఆక్షణమే అతని కార్ఖానా మూతబడి వుండేది. పొరపాటున అటువంటి ఆలోచన వస్తుందేమోనని క్షణంకూడా వూపిరి పీల్చుకోకుండా ఒకేవూపులో రాసుకుపోతాడు. కాగితంమీద కలంపెడితే ఇకదానికి ఉపసంహారం వుండదు. బుల్‌స్పీడ్‌లో ఎద్దులా కమ్ముకుంటూపోతాడు.

సాహిత్య పరిణామం

హనుమంతరావు కలంపట్టిన కొత్తలో బుద్ధిమంతుడిలాగా, ఆపుమీద కాంపోజిషను రాసినట్టు కథలు, నాటినే సాగదీసి నవలలూ రాస్తూవుండేవాడు. ఆకథల్లో కొత్తదనం లేకపోవచ్చు, చౌకబారుగా, అసహ్యంగా వుండవచ్చు. కానీ అసలు 'వాక్యాలు' అంటూకొన్ని రాసేవాడు. వాటిలో కర్త, కర్మ, క్రియ వుండేవి. ఆవాక్యాలు జనానికి అర్థమయ్యేవి. గొప్పవాడవుతున్నకొద్దీ అతని వాక్యాలు అర్థం కావడం మానేశాయి. కర్త, కర్మ, క్రియకాక—ఇంగ్లీషువాదిరిగా కర్త, క్రియ, కర్మ రాయడం కాంప్లెక్స్‌సెంటెన్సులు రాయడం నేర్చుకున్నాడు. ఒక్కొక్క వాక్యాన్ని నాలుగేసిసార్లు చదివి, కర్మ ఎక్కడుందో, కర్త ఎక్కడుందో వెతుక్కుని, పదాలన్నింటినీ పక్కపక్కన పేర్చుకుని చూసినా అన్వయం కుదరడం లేదు. ఏం చెబుతున్నాడో అసలే అంతుపట్టదు. ఈ పరిణామదశలో అతను స్వంతంగా ఆలోచించేశ్రమపెట్టుకోక నరాసరి ఇంగ్లీషులోంచి దించడం ప్రారంభించాడు. ఆ తర్వాత ఇంగ్లీషు నవలలని సగం సగం చదివి మిగతా సగంసగం తెలుగులో ధ్వంసం చేయడం మొదలుపెట్టాడు. అదికూడా దాటి ఇప్పుడు ఇంకా గొప్పవాడై పోయాడు. ఇప్పుడతను వాక్యాలు రాయడం మానేశాడు. పదాలు మాత్రం రాస్తున్నాడు. పదో పన్నెండోపదాలు వరసగారాసి చివర ఒక ఫుల్‌స్టాప్ పెడతాడు. అంటే వాక్యంపూర్తయిందన్నమాట. ఈలోగా ప్రతిపదానికి పక్కన కామానో, సెమికోలనో, కోలనో, ఆశ్చర్యార్థకమో పడేస్తాడు. నిబంధన ఏమీలేదు. ఏది తోస్తే అది.

"కామానిపదాలురాసి చివర ఫుల్‌స్టాప్‌పెడితే అది వాక్యం అవుతుందా"? అని మీరుప్రశ్నిస్తే, "కాకపోతుందా" అని వాదిస్తాడు. మీరు ఇంకా గట్టిగా వాదిస్తే "పోనీ వాక్యంకాదనే అనుకుందాం.అలా అయితేమాత్రం నష్టం ఏముంది? అసలు నేను వాక్యాలు లేకుండానే నవల రాస్తాను. ఇది కొత్తపద్ధతి. సాహితీచరిత్రలో ఇటువంటి ప్రయోగం ఇదివరకెవరూ చెయ్యలేదు. వెబ్ గ్రామూల్లో వాక్యాలు వుంటున్నాయా? సాహిత్యంలో మాత్రం ఈపద్ధతి ఎందుకు అవలంబించకూడదు" అంటాడు.

అతనురాసే వాక్యాల్లో మచ్చుకి ఒకటి. "ఆమె—యవ్వనసీడల్లో, ప్రభావంతో,చూపిన . . . వెలుగుపథంలో — వెలిగిస్తూ, దీపాలు సాహితీతైలంతో — వూరుకుంటున్నాను. . . ఎందుకో, మరి, నేను—ఏమీ చేయలేక, ఎండి . . . ప్రవాసాలా—తీరనివ్యథతో విన్నాళ్ళనుంచో . . . విరహాసుధతో, ఎలాగో. . ఎందుకో—"

ఇంకా కొన్నాళ్ళుపోతే అతను పదాలుకూడా మానేసి కేవలం అక్షరాలూ, కామాలు, సెమి

(మిగతా 9 వ పేజీలో)

జగద్గురు శంకరులతో నా సంభాషణ

శ్రీ ఏ. యస్. రామన్

శ్రీ శంకరాచార్యులు హిందువులకు 'పోప్'వంటి వారని సాధారణంగా కొందరంటారు. నిజంగా ఈ ఆచార్య పదవికి ఆ 'పోప్' స్థానానికి అంతరం అపారంగా వుంది. అర్థాన్నిబట్టి గాక బాహ్య సందర్భాలనుబట్టి ఈ పోలిక ఒక కొంత పొసగవచ్చును. ఏది ఏమయినా ఎన్ని అంతరాలు, అఖాతాలు ఉన్నా హిందువు అందరూ రోమన్ కాథలిక్కులు పోప్‌పై ప్రదర్శించే ప్రేమ, గౌరవాలనే శ్రీ శంకరాచార్యులపై కలిగి వున్నారనుట నిజం. అయితే ఆ కాథలిక్కుల కన్న హిందువులభక్తి మిన్న. ఆ దైవతం యిన హిందువులు తాము పూజించే లక్ష్యంతో నిరవధికంగా తాదాత్మ్యం పొందుతారు. ఆ క్షణంలో వారు వారి వ్యావృతులను విస్మరిస్తారు. అందుచేతనే శ్రీ శంకరుల మహిమ అనూహ్యమై వుంటుంది. శైవులు ఆయనను పూజించడంలో ఎవరికయినా అర్థం కనుపిస్తుంది. కాని వైష్ణవులు, మధ్వులు, కనుపించని దేవుడు కలడో లేడో అని వాదించేవారు, నాస్తికులు కూడా ఆయనను తలదాల్చి గౌరవిస్తారు. కానా నాస్తిక్యం సైతం హిందూమత తత్త్వరీత్యా గణ్యమైనదే, హిందూమతం మహాంబుధివలె సువిశాలము, పరమ గంభీరము అయినది. అందుచేతనే భిన్నభిన్న మతతత్త్వవాద సింధు శాఖలన్నిటినీ అది కడలియై కడుపున మడుచుకొన్నది.

హిందువుల మత జీవితంపై అధికారముద్ర శ్రీ శంకరాచార్యులదై యున్నది. శ్రీ ఆదిశంకరులు నాలుగు పీఠములు దేశం నల్గడలా ప్రతిష్ఠించారు. ఉత్తరప్రదేశ్‌లోని జోషిమఠం, తూర్పున పూరి, పశ్చిమాన ద్వారక, దక్షిణాదిని శృంగేరి పీఠములు ఆదిశంకర భగవత్పాదునిచే సంప్రతిష్ఠితము లైనవి. సురేశ్వరాచార్య (పూర్వాశ్రమంలో మండనమిశ్రుడు) సంతతివారగుటచేత మిగత నలుగురు పీఠాధిపతుల కంటె శ్రీ శృంగేరీ పీఠాధిపతులకు విశిష్ట స్థానమున్నది. మండనమిశ్రుడు శ్రీ ఆది శంకరుల ప్రథమశిష్యుడు. ఈ పీఠముల ప్రాచీనతను గూర్చిన అధికారిక చారిత్రిక ఆధారములు మాత్రము లేవు.

నేడు ఈ పీఠాధిపతులందరికంటె శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులకు గల వ్యక్తిత్వ విశేషము గొప్పది. వీరి శిష్యులు కంచి కామకోటి పీఠమే అతిప్రాచీనమైనదనీ, ఆదిశంకరుల ప్రియశిష్యుడయిన సర్వజ్ఞుని నాటిదని చెబుతారు. సర్వజ్ఞుడు చిన్నవాడగుటచే శ్రీ ఆదిశంకరుల శుశ్రూష చేసిన తరువాత సురేశ్వరాచార్యుని అనుయాయిగా కొంతకాల ముస్నట్లు ప్రతీతి. ఈ మఠముల ప్రాచీనతను గూర్చిన చారిత్రిక ఆధారములు రకరకములుగా ఉండనా శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులకు అధునాతన హైందవ భావపోరణులపైన గల ప్రభావము మాత్రము అనన్యము. అది దినదిన ప్రవర్ధమాన మగుచున్నది. ఆయన ప్రజానురంజనశక్తి, గౌరవ మర్యాదలు ఆయన ప్రాతినిధ్యము వహించు సంస్థనుబట్టి కాక ఆయనవైయక్తిక శక్తి చేతనే అద్వితీయమైనవి.

కేవల విమర్శాభినివేశముతో ఆర్థర్ కోస్లర్ వ్రాసిన 'దిలోటస్‌అండ్‌దిరాబట్' అను గ్రంథములో అభూతకల్పనలు, అసంపూర్ణ సత్యములు మిక్కిలిగా వున్నవి. కామకోటి పీఠమునకు 'పల్లకీ' ఉన్నదని అతడు వ్రాసినమాట సంగతము కాదు. స్వామివారు ఎల్లప్పుడును దూర ప్రయాణము లైనను పాదయాత్ర చేతనే కానిస్తుంటారు. స్వామివారి పాదయాత్రలు లబ్ధ ప్రతిష్ఠములు. ఏమయినా కోస్లర్ శ్రీ స్వాములవారిని గూర్చి వ్రాసిన వాక్యములు చాలకదలించునవిగా తోచును. "ఆయన మందహాసం చేస్తే బాల్య హాస వికాసం వదనంలో తొణికిస లాడుతుంది. దానికి సాటి హాసవీచికనుగాని హావభావ వికాస వీచికను గాని మరొకచో నేనెరుగను. దానిలో అసామాన్యమగు మధురిమ, సౌందర్యము ద్యోతక మవుతాయి. ఆయనను దర్శించి తిరిగి వస్తూ పాశ్చాత్య మహాయోగిపుంగవుల చిత్రపటాలలో అటువంటి హాస వికాస చిత్రణం కనరాదేల? అని నాలోనేను తర్కించుకున్నాను. అనుభూతి అవ్యక్తమని తత్త్వదర్శులు అంగీకరిస్తారు. అలానే వారి వ్యక్తీకరణముకూడ వర్ణములు, కుంచెల ప్రతిపాదించలేవు. చిత్రించలేవు. 'లాస్ట్ సప్పర్' మున్నగు ప్రసిద్ధ చిత్రశోభ కలిగిన ప్రశంసనీయములైనా జీసస్‌వంటి మహాపయుల చిత్రములే నన్నంతగా ఆకర్షింపలేదు. అంతే కాక గుప్త కాలానికి చెందిన భారతీయ శిల్పాలలో కూడా ఆ మధుమందహాస వికాసం పుణికి పుచ్చుకున్న నైపుణ్యం కానవస్తుంది."

పాల్ బ్రంటన్ 'ఎసెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా' అనే గ్రంథంలో శ్రీ స్వామివారికి నలుబదేండ్ల ప్రాయముండగా ఇలా ప్రస్తావించారు.

'గాంభీర్యవన్నతో ఉదారంగా చిన్నెతో గోచరిస్తూ ఉదాత్తంగా ఉన్న శ్రీ స్వామివారి ముఖసీమ నా స్మృతిపథంలో గౌరవస్థానం అందుకున్నది. ఆయన ముఖమండలంలో తాత్త్విక జ్యోతి ప్రకాశమానమై ఉన్నది. ఆయన ముఖ కవళికలు మృదులములు. ఆయన వాక్కులు శాంత గంభీరములు. కాంతిగోళములవలె నిస్తుల తేజః పుంజములవలెనుండు ఆయన నేత్రములు సుందరములు. ఆయన నాసిక సూటిగా, సంప్రదాయ సిద్ధంగా సమ స్థితిలో ఉంటుంది. విరాగిని యై కొంత పెరిగిన గడ్డము ఆయన చుబుకమునాశ్రయించి యుండును. ఆయన వక్త్రగరిమ పూడ ముచ్చటగును. ఆటువంటి ముఖం మధ్యయుగంలో క్రైస్తవ మత పీఠాధిపత్యము వహించిన యోగిపుంగవులకు చెందినదానివలె ఉండును. కాని అంతకుమించిన మేధస్సు తేజస్సు ఇక్కడ తాండవిస్తుంది. ఆచరణాత్మక మతానుష్ఠానమైన మన పాశ్చాత్యులకు ఆయన కళ్ళు స్వాప్నిక లోకసంచారి నేత్రములవలె తోచవచ్చును. నా వరకు నేను ఆ బరువైన కనురెప్పలవెనుక కేవల స్వప్నసంపదకు మించిన అనిర్వచనీయ శక్తి ఏదో వున్నట్టు భాసించును.'

నేటికీ, ముప్పదేండ్ల తరువాత డెబ్బదియేండ్ల వయస్సులో కూడా శ్రీ శంకరాచార్యుల దివ్య సుందరాకారము ఈతీరుననే ఉన్నది. 'ఉపశాంత' సంప్రదాయికమగు నైర్మల్యము, మధురిమ ఆయన రూపమున పొడగట్టుచుండును. ఆయన ముఖభంగిమలు ఉదాత్తత మరింత హత్తుకున్నప్పుడు ఆయన నేత్రగోళములు మరింత కాంతివంతములై సూర్యచంద్రులవలె నుండును. గౌరీశంకర శృంగముపై సూర్యోదయము, హరిద్వారమున గంగ, సెంట్‌పాల్ చర్చి శిఖరము, శిశుహాసములోని హొయలు, ప్రత్యూష పవన మృదుస్పర్శ, సముద్రాంతరనైశ్చల్యము ఆయన సన్నిధిని సాక్షాత్కరించును.

అయితే ఈ స్వాముల దర్శనం ఎలా లభిస్తుంది? దర్శనార్థు లయినవారికి అది దుర్లభం కానిమాట నిజం. సర్వకాలములలో, సర్వ ప్రదేశములలో ఏవో క్రతుకలాపముల నిర్వాహకార్యవాహులై నియుక్తులై ఉంటారు స్వామివారు. ఇవ్వక యివ్వక ఆయన దర్శనమివ్వగానే దూర దూరాలనుండి దర్శనార్థం వచ్చిన యాత్రికులు శ్రీవారిని దర్శించే నిమిత్తం బారులుతీరి ఏరులై పారినట్లు త్రోసుకు మరీవస్తారు. ఏవో నాలుగు మాటలు ఆయనతో ముచ్చటించే నిమిత్తం గంటలతరబడి వారు వేచివుంటారు. అయితే వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరితోను మాట్లాడడం ఎంత నిష్ప్రయోజనమో ఆయన గ్రహిస్తూనే ఉంటారు. ఫలపుష్పాదులతో కూడిన తమ భక్తియుతమైన కానుకను ఆయన పాదాలచెంత ఉంచి మోకరిల్లగానే దీనితో ఎట్టి నిమిత్తంలేని ఏదో మారుమూలానక్షత్రమువలె ఆయన సంబంధంలేనట్లు నిలచివుంటారు. కాని మహత్తర సత్యోద్ఘాటనకై సృష్టికర్త మలచినట్లుండు ఆయన లలితాధరాలు మాత్రం హాసరేఖా వికాసమానం కాకుండా వుండవు. ఆ హాసం సర్వజిత్తునా ఉంటుంది.

ప్రేమ, తత్త్వజ్ఞత గంభీరమైనట్టి ఆయన నేత్రయుగళంలో తళుక్కు మంటాయి. దక్షిణహస్తం అప్రయత్నంగా 'అభయముద్ర' వహిస్తుంది. ఆయ నేమీ మాట్లాడకపోవచ్చును. కాని ఆయనదర్శనమే కూలంకషమైన మహోపదేశము. తనచుట్టు వున్నవారితో మాట్లాడడం ఆయనకు అసమ్మతమని కొంద రంటారు. ఇది అసంగతం. ఇతర స్వాములు ఈయనకన్న ఆధునిక ప్రజాస్వామ్యపద్ధతులలో వ్యవహరిస్తున్నా రనేమాట నిజం.

శ్రీ శృంగేరీ పీఠాధిపతులు ఎవరైనాగాని పిలిచినంతనే తక్షణం అంగీకరించి వారియిండ్లకు వెడుతూఉంటారు. ప్రజాస్వామికవిధానాలున్న కామకోటి పీఠాధిపతుల అభిప్రాయాలు ఇందుకు విభిన్న మనేమాట స్పష్టమే.

శ్రీ శృంగేరీ పీఠాధిపతులకంటె ఆ పీఠమే గొప్పదని, కామకోటిపీఠంలో పీఠంకన్న పీఠాధిపతే గొప్పవారని, ఇక ద్వారక, పూరి, జోషిమఠ్ పీఠములు, పీఠాధిపతులు సైతం అంతంత మాత్రమేననే వాడుక ఉంది (ఎక్కడో).

శ్రీ శంకరాచార్య ఉవాచ

స్వామివారిని కలుసుకోనా లనుకున్న మరుక్షణంలోనే నేను వారి సమక్షంలో ఉంటాను.

'ఒంటరిగా నాతో మాట్లాడాలని మీరు కోరుతున్నట్టున్నదే — సరే కానివ్వండి' అని వారు తమిళంలో ఆజ్ఞాపించారు. నా కేం చెప్పాలో తోచలేదు.

తమిళు లెవ్వరికీ అర్థంకాని నా స్వంత తమిళంలో 'నేను ఏమీ అడుగలేను స్వామీజీ, తమరు ఏమైనా చెబుతే నిశ్చలంగా విని తరించాలని ఉత్సాహితో, జనసమూహాలలో కాక విడిగా తమను కలుసుకోవాలని మాత్రమే అభిలాషతో వచ్చాను' అన్నాను.

'నీ మాతృభాష ఏమిటి? తమిళంమాత్రం కాదు—నాకు తెలుసు...' అని స్వాములవారు శోధిస్తున్నట్లు అడిగారు.

'తెలుగు — స్వామీజీ' అన్నాను.

'మీ స్వగ్రామ మేది'అని అప్పుడు స్వాములవారు జాను తెనుగులో తేటగా అడిగారు. ఆ తెలుగు ఆంధ్రప్రదేశ్ మధ్యప్రాంతంలోని స్వచ్ఛమైన తెలుగుకంటెకూడా కడుతేటగా ఉంది. ఇక నన్నుగూర్చిన వ్యక్తిగతవిషయా లెన్నో కుతూహలంతోతరచితరచి అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు, చదువుసంధ్యలు, పెళ్లి పేరంటాలు, ఉద్యోగసద్యోగాలు, అప్పులుసొప్పులు అన్నీ వారు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. మధ్యమధ్య మాటకు అడ్డువస్తూ ప్రస్తావవశాన వచ్చినవారినిగురించి మనిద్దరికీ ఉమ్మడిమిత్రులున్నా రన్నట్లు హెచ్చరిస్తారు.

ఇంతలో ఒక శిష్యపరమాణువు కన్నడంలో ఏదో ఏకరువు పెడితే చక్కని చిక్కని కన్నడంలో అతనికి స్వామివారు జవాబిస్తారు. కొంత సేపటికి మలయాళంలో మరో సేవకుడు ఏదో ప్రశ్నిస్తాడు. తేవగల మలయాళంలో స్వామివారు పృచ్ఛకుని ఆశ్చర్యపరుస్తూ సమాధానమిస్తారు. అలాగే మరో స్థానిక సంస్కృతపండితుడు సంస్కృతంలో తన శిష్యులతోసహా వచ్చి ఏదో కోరుతాడు. వారికి సంస్కృతంలోనే స్వామి ఉపదేశమిస్తారు. కొండవాగు మలకలై అమోఘంగా, వేగంగా, త్రుళ్ళుతూ సరవళ్లుపోయినట్లు అభాష వారినోటినుండి ప్రవహిస్తుంది.

క్రొత్తవారికి స్వామివారి మాతృభాష ఏదో చెప్పడం కష్టసాధ్యమైన పని. అధునాతన ఆంగ్లభాషాపాండితి, ఆభాషలో అనర్గళంగా ప్రసంగం వారికి వెన్నతోపెట్టిన విద్యగా కనుపిస్తుంది. పదిహేడు భాషలపై వారికి చెప్పుకొనదగిన అధికారంఉంది.సమకాలికభావఫోరణుల కనుకూలంగా విదితమౌనట్లు వేదాంత, మీమాంసశాస్త్రాలను వివరించి చెప్పగలగడంలో ప్రపంచంలోగల పరమప్రామాణికులలో శ్రీ స్వామివారు ఒకరు. దక్షిణభారతంలోని హైందవభక్తులందరు ఆయనను పూజించడానికికారణం ఆయనపాండితి కాదు — ఆయన ఆర్షజీవనం.

ఈ అంతరాయాల అనంతరం తిరిగి తెలుగులో మాసంభాషణ ప్రారంభం. ఈతూరి ఆయనే మాట్లాడాలి. కాని ఉన్నట్టుండి ఆయన నిశ్శబ్దంలోకి వెళ్లిపోతారు. నిగూఢ మౌనవ్రతులౌతారు. కనులు మూసుకుంటాయి. పలుచని గడ్డంపై తర్జనీపల్లవంతో తడువుకుంటూ కాస్సేపు వారు అలా ఉంటారు. తిరిగి మళ్లీ ఆకస్మికంగా కళ్లు తెరచి 'వనాడు. హిందూ మతంలో అనేక లోపా లున్నాయి. వాటన్నిటినీ పేర్కొనడం తేలిక. అయితే అందలి యోగ్యతలు పైన వెలిగే చుక్కల్లానా అనంతకోటి ... అసంఖ్యాకం' అన్నారు.

ఇంతలో మళ్లీ ఎవరో భక్తులు ఉత్తరభారతీయులు వచ్చారు. వారిని అనునయించి హిందీలో స్వామీజీ మాట్లాడి పంపించారు.

'ఇవాళ తమ వచోమృతవృష్టికి నేను పూర్తిగా నోచుకోలేదు. తమను ఎప్పుడు మళ్లీ కలుసుకోవచ్చునో సెలవిస్తారా' అని నిరాశానిహతుడనై నేను అడిగాను.

అటుతర్వాత స్వామివారిని నారాయణపురంలో అయిదుసార్లు ప్రయత్నింపకుండ కలుసుకున్నాను. ఇలాగే అతి ప్రయత్నింపకుండ నిదానంగా వారితో మాట్లాడే అవకాశం లభించింది. సాయంత్రం ఆరు గంటలకు వారిని కలుసుకుని సంభాషించడం ప్రారంభిస్తే ... కుంటె నేను బయటికి వచ్చేసరికి రాత్రి పది గంటలై బయట ఆశ్రమప్రాంతమంతా నిద్రావస్థలో ఉంది. ఎంతో సుఖంగా, మనోల్లాసంగా, ఇష్టాగోష్ఠిగా మా నాలుగు గంటలసంభాషణ తెలుగులో సాగిపోయింది. వంట సరకులతో బస్తాలతో తట్టబుట్టలతో నిండి పరిశుభ్రంగా లేక మసకమసకవెలుతురు గల సామానుల గదిలో మా సంభాషణ! ఒక్కమాటలో చెప్పాలంటే మేము చిట్టెలుకలు, బొద్దింకలు విశృంఖల విహారం చేసే ప్రాంతంలోకి వెళ్లి కూర్చున్నాం. దీపారాధన, గజపూజ సందర్భాలలో మా సంభాషణకు చిన్న అంతరాయం కలగడం పరిపాటి. కాని పవిత్రమైన ఆయన ధ్వజంపైకి ఒకసారి ఉడత ఒకటి వచ్చి కూర్చోడంతో పిల్లవాని చురుకుతనంతో విభ్రమంతో ఆయన దానిని చూచి అది బియ్యంబస్తాలమాటుకు పారిపోయే వరకు చిత్రంగా దానిని చూచేవారు.

(ఇలస్ట్రేటెడ్ వీక్లీనుంచి అనువాదం)

(మిగతా వచ్చేవారం)

అకాడమీల నిర్వహణ

(6 వ పేజీ తరువాయి)

ప్రదేశ్ అకాడమీవారికే సంస్కృతం అక్కరలేకపోతే యుతరప్రాంతీయ అకాడమీలలో దానికి స్థానం అసలే అక్కర ఉండదు. మనంవ్రాసేది, మాట్లాడేది నిజానికి ఆంధ్రభాష. అది సంస్కృతభాషను విడచి మనగలది కాదు. ఈనాటికీ ఆంధ్రభాషపై సమగ్రమైన పట్టుదొరకవలెనంటే సంస్కృత వ్యాకరణములో ముప్పాతికభాగమైనా తెలిసియుండాలి. అన్యభాషా పదాలను ఆంధ్రీకరించవలెనంటే సంస్కృతమే శరణ్యం. అట్లు చేయవలసినవిసాంకేతిక పదములైతే చెప్పనక్కరలేదు. ఆంధ్రదేశంలో ఇంకా సంస్కృతాంధ్రములలో, అనేక శాస్త్రములలో అపారపాండిత్యం కలవా రున్నారు. అట్టివారు హైదరాబాదు పట్టణంలోకూడ ఉన్నారు. వారిని మనము ఇప్పుడు ఉపయోగించుకోలేకపోతే ఎప్పటికిని ఉపయోగించుకోలేము. వారిని వదలి ఆంధ్రసాహిత్యంలో పరిశోధనలు చేయడానికి పూనుకోవడం వేలువిడిచి సాముచేయడం వంటిది.

ఇక ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు నిర్వహించిన కార్యక్రమంలో వారిప్రచురణలు ముఖ్యమైనవి. వాటిలో ప్రకటించబడ్డవాటి సంగతి యెట్లున్నా, ముద్రణలో ఆగిపోయిన బ్రౌను నిఘంటువునుగూర్చి ఒక మాట చెప్పక తప్పదు. ముద్రించబడ్డ కొద్దిభాగంలో చాల తప్పులు దొరలుటచే దానిముద్రణ ప్రస్తుతం ఆగిపోయిందని కార్యదర్శిగారు చెప్పినారు. ఒక సంపాదకుడైన శ్రీ నిడదవోలు వేంకటరావుగారు దీనికి తన బాధ్యత యేమీలేదని నిరూపిస్తూ వివరాలు తెలియబరిచారు. అయినా ఒకవిషయం తప్పక గుర్తుంచుకోవలసి వస్తుంది. సంపాదకులుగా ఎంతసమర్థులను నియమించినా, గ్రంథపరిష్కారము మొదలు అచ్చుతప్పులు దిద్దుట వరకు వారేచూడవలె ననడం ఉచితముకాదు. కనుక ఇట్టిప్రచురణలను సమీక్షిస్తూ, వాటి సక్రమ ముద్రణకుబాధ్యత వహించగలిగి, మరియొక వృత్తిలో లేని వ్యక్తి సక్రమ ముద్రణకు బాధ్యత వహించవలసి ఉంటుంది. అందులోను ముద్రణ కార్యక్రమము సమర్థమైన ముద్రణాలయానికి కూడ వప్పగించవలసి ఉంటుంది. ఈ పాటికి ప్రభుత్వమువారివల్లపొందుచున్న ధనసహాయ్యములో ఒకచక్కని ముద్రణాలయాన్నికూడ అకాడమీవారు స్థాపించి ఉండవలసినది. సక్రమ ముద్రణ విషయమై గట్టియేర్పాట్లు లేనిచో ఒక బ్రౌనునిఘంటువున కున్నమాటయేమిటి, యుతరప్రచురణలకుకూడ ఇట్టిగతిపట్టదని యెట్లు చెప్పగలము?

ఇకప్రకటించబడ్డ గ్రంథముల సంగతి. వీటిలో మూడు నాలుగుగ్రంథములను గురించి కాక తక్కినవాటి అన్నిగ్రంథములనుగూర్చి వ్యతిరేక విమర్శనములే బయలుదేరినవి. ప్రకటించబడిన గ్రంథములలోచాలభాగము పరిశోధనలకు సంబంధించినవి. వీటిలో ఒకటి వ్యవసాయమునకు చెందిన వృత్తిపదకోశము. ఇట్టివి యెంత అవసరమైనా వాటిని సాహిత్య అకాడమీవారి కార్యక్రమంలో చేర్చడం సమంజసమా అని ఆలోచించవలసి ఉన్నది. తత్తత్ప్రభుత్వశాఖం వారుకాని, తత్సంబంధమైన సాంకేతికవిద్య నేర్పు కళాశాలలు, విశ్వవిద్యాలయములుకాని, ప్రకటించుట ఉచితము. లేదా వీటిని కూడ సమగ్రమైన ఆంధ్రనిఘంటువులోచేర్చవచ్చును. ఆంగ్లములో ఆక్సుఫర్డు డిక్షనరీవంటిది ఆంధ్రమునకు ఒకనిఘంటువు అవసరము. అట్టిదానిని ప్రచురించుట, ఎంతటి పండితులైనా ఒకరిద్దరుమాత్రము పూనుకోవలసినపనికాదు. ఒకటి రెండుసంవత్సరాలలో పూర్తి అయేదిన్నీ కాదు. ఇకప్రకటించబడ్డ నన్నయ్య, నన్నెచోడుల పదప్రయోగకోశముల సంగతి. ఈప్రచురణల ప్రయోజనము కృషికి తగినంతగాలేదని చెప్పవచ్చును. ఇవి పఠనీయగ్రంథములుకావు, పదసూచికలు మాత్రము. అందును అర్థబోధకములుకావు. పైగా ఆకవులవిశిష్టపదప్రయోగ సంకలనములునుకావు. వీటిప్రయోజనము దురవగాహము. ఇంతకంటె ఉపయుక్తములు కర్తవ్యములు అయిన పరిశోధన లెన్నియో ఉన్నవి.

మరియొక విషయము ఆంధ్రప్రదేశ్ అకాడమీకాక యే అనధికారసంస్థయైనను అకాడమీవారువెచ్చించిన ధనముతో వారుప్రకటించిన ప్రచురణలను మాత్రము ప్రకటిస్తే ప్రజలుకాని ప్రభుత్వమువారు తృప్తిపడుటసాధ్యమా అని పత్రికా ముఖంగా సవాలుచేయబడ్డది. ఈ విషయముకూడ ప్రభుత్వమువారు నేడు తీవ్రంగా విచారించవలసి ఉంటుంది.

అకాడమీవారు ఇతర కార్యక్రమాంకొరకు వెచ్చించిన ధనముతోపోలిస్తే, కవులకు,రచయితలకు చేసిన ఆర్థికసహాయ్యముకాని, ఇచ్చిన బహుమానములుకాని అతిస్వల్పమనిచెప్పవలసియున్నది. సందిగ్ధప్రయోజనకరమగు ప్రచురణలకంటె 'విద్యాపరిశ్రమ'వేతృత్వము ముఖ్యమైనది.

ఆంధ్రదేశంలో ఇప్పటికీ మహాపండితులు, కవులు, సారస్వతాభిమానులు, పరిశోధకులు, మేధావులు, వృద్ధులలోను, యువకులలోను, ప్రసిద్ధులుగా, అజ్ఞాతులుగా పలువురు ఉన్నారు. కాని దేశంలో అన్నిరంగాలలోను ఒక ఆశోభంగము, నిస్పృహ ప్రబలి ఉన్నాయి. ఈ నైరాశ్య భావము స్థిరపడితే దేశానికి అంతకంటె అపాయం మరియొకటి ఉండదు. అధికారస్థానాలలో ఉన్నవారు తమకంటె దేశానికి వేరేశరణ్యం లేదనుకుంటున్నారనీ, తమకు అనుయాయులు కాకపోతే ఎవరిని గుర్తింపరనీ అభిప్రాయము విద్యావంతులలో ఎక్కువగా వ్యాపించియుండి. అట్టి అభిప్రాయాన్ని పోగొట్టడానికి, దేశంలో తిరిగి ఉత్సాహవంతమైన చైతన్యశక్తిని కలిగించడానికి, రాజకీయాధికారాలులేని ఇట్టి అకాడమీలలోనైనా, అన్నిస్థానాలంలో కాకపోతే కొన్ని స్థానాలలోనైనా సమర్థులైన క్రొత్తవారికి అవకాశం ఇవ్వడం చాల అవసరము. అట్టివారు లేరనడం ఆంధ్రుల శక్తిసామర్థ్యాలను, బుద్ధిసంపదను నిందించడం.

అన్నిసమస్యలను అన్నిదృక్కోణాలనుంచి సమగ్రంగా పర్యాలోచించి అకాడమీలను సరియైన బాటలో—ఒకగాడిలో పడకుండా —చురుకుగా నడిపించే బాధ్యత ప్రభుత్వంవారిది.

చెవి మందు చుక్కలు

చెవి పోటు, చీము కారుట మొదలైన సామాన్య జబ్బులను నివారించి బాధను పోగొట్టును.

బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి
కాన్పూరు

బాక్లా

అజీర్తి, ఉదరశూల, లివరులో నొప్పి, పుల్లత్రేపులు, కడుపుబ్బు, కడుపులో త్రిప్పుట, అజీర్ణం, కడుపులో మంట, ఆకలిలేమి మొదలగు వాటిని అమోఘంగా వదలిస్తుంది.

384 గ్రాముల డబ్బా వెల రూ. 3/-. ఒకేసారి 3 డబ్బాలు కొంటే రూ. 8-50. తపాలా ఖర్చులు వేరు. టోకు వ్యాపారస్తులకు ప్రత్యేకమైన రేట్లు. దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు, హిందీలలో వ్రాయండి.

ది బాక్లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7

TELUGU

ఇది మనస్తత్వానికి సంబంధించినది...

మన పిల్లలను ఇరుగుపొరుగు పిల్లలతో పోల్చి చెప్పడం మంచిది కాదని మనస్తత్వ శాస్త్రజ్ఞులు అంటారు. ఈ విధంగా పోల్చడం వాళ్ళు చక్కగా పెరగడానికి ఆటంకమని చెప్తారు. మెట్రిక్-తూనికల విషయంలోనూ అంతే.

ఈ చిన్నపిల్లల (మెట్రిక్ తూనికల్ల)లోని సాధ్యమైనంత ఎక్కువ మంచిని పొందాలంటే యథాతథంగానే — అనగా 100, 200, 500 గ్రాములు, 1 కిలోగ్రాం మొదలైన వాటిని — స్వీకరించండి.

ఒక సేరుగాకాని, వీశగాకాని,వేయడానికి వివిధ ప్రమాణాల మెట్రిక్ తూనికలను కలపడం మొదలుపెట్టకండి.

దీనివలన మీ కాలం వృథాకావడమే కాకుండా మీరు నష్టపోవడంకూడా జరుగవచ్చును.

తేలికగాను, న్యాయముగాను క్రయవిక్రయాలు జరుగడానికి

మెట్రిక్ తూనికలను

DA 63/71 సరైన అంకెలలో ఉపయోగించండి

రూపవాణి

తెలుగు చిత్రాలు

ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్‌వారు "పునర్జన్మ" చిత్రాన్ని ఈనెల 29వ తేదీనవిడుదలచేస్తున్నారు. మతిభ్రమించిన యువకుడు గోపీగా శ్రీ ఏ. నాగేశ్వరరావు, అతనిని మామూలుమనిషిగా చెయ్యడానికి సంకల్పించుకొన్న రాధగా కృష్ణకుమారి నిర్వహించారు. శ్రీ కె. ప్రత్యగాత్మదర్శకుడు. శ్రీ చిత్రంలో ఇంకా గుమ్మడి, రమణారెడ్డి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, కుటుంబరావు,వాసంతి, హేమలత, నిర్మల, విజయలక్ష్మి,సంధ్య మున్నగు వారు నటిస్తున్నారు. నిర్మాత శ్రీ ఏ. వి. సుబ్బారావు.

శ్రీ కాంతారావు, చలం, సి. ఎస్.ఆర్, సత్యనారాయణ, బాలకృష్ణ, పేకేటి,వాసంతి,మీనాకుమారి మున్నగువారితో శ్రీనిలయంపిక్చర్స్‌వారు తమ తొలిచిత్రాన్ని ప్రారంభించారు.

వైజయంతీమాల, రాగిణి, ఋష్యేంద్రమణి, హెలెన్, శివాజీగణేశన్, నంబియార్ మున్నగువారు నటించిన'చిత్తూరురాణి పద్మిని'ని సింధూర్ పిక్చర్స్‌వారు తెలుగులోకి తర్జుమా చేశారు. శ్రీశ్రీ మాటలు, పాటలు రాశారు. చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వం నిర్వహించారు. నిర్మాత శ్రీ కె. నాగభూషణం.

శ్రీ కాంతారావు, రాజనాల, ముక్కామల, బాలకృష్ణ, సత్యనారాయణ, కృష్ణకుమారి, రాజశ్రీ, రమాదేవి మున్నగువారితో విఠల్ ప్రొడక్షన్స్‌వారు "గురువునుమించిన శిష్యుడు" అనేచిత్రం నిర్మాణాన్ని పూర్తిచేస్తున్నారు. ఈ చిత్రం అక్టోబర్‌లో విడుదల కావచ్చునను కొంటున్నారు.

తమిళంలో విజయంపొందిన'నానొరువెణ్' చిత్రాన్ని నిర్మాతలు శ్రీ మురుగన్ బ్రదర్స్ వారే తెలుగులో కూడా నిర్మించబోతున్నారు.

విజయాప్రొడక్షన్స్‌వారు 'హరిశ్చంద్ర', చిత్రాన్ని నిర్మించ దలచుకొన్నారని తెలుస్తున్నది.

శ్రీ ఏ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి ప్రధాన పాత్రలు ధరిస్తున్న' జగపతిపిక్చర్స్‌వారి కొత్త చిత్రం షూటింగ్ జరుగుతూవుంది. బెంగాలీ చిత్రం 'అగ్నిసంస్కార్' దీనికి మూలం.

'బందిపోటు' చిత్రంలో ఎన్.టి. రామారావు, కృష్ణకుమారి, మీనాకుమారి

హిందీ చిత్రాలు

బి.—ఆర్. చోప్రా ఫిలింస్‌వారి కొత్త చిత్రంలో ముగ్గురునాయకులు, ఇద్దరునాయికలు వుంటారనీ ఒకనాయకుడుగా రాజకుమార్ ఎన్నికైనాడనీ, ఈ చిత్రాన్ని శ్రీ బి. ఆర్. చోప్రా సోదరుడు యూష్ చోప్రా డైరెక్టు చేస్తారనీ తెలుస్తున్నది. అక్తార్‌మీర్జా వ్రాసిన ఈ చిత్రం కథకు మాటలు శ్రీ అక్తార్—ఉల్—ఇమాన్, పాటలు షాయర్ లూధియాన్వీ వ్రాస్తున్నారు. రవి సంగీత దర్శకుడు.

గురుదత్తు, షాలాసిన్హా, ఫిరోజుఖాన్, శ్యామ, లలితాపవర్, నజీర్‌హుస్సేన్, ఆగా, ముక్రీ మున్నగువారు నటించిన మీనాపిక్చర్స్ వారి 'బహురాణి' చిత్రం అక్టోబర్‌లో విడుదల రాబోతుంది. శ్రీ తాతినేనిప్రకాశరావు డైరెక్టు చేసిన ఈ చిత్రానికి శ్రీ ఇంద్రరాణి ఆనంద్ మాటలు, శ్రీ సహీర్ పాటలు వ్రాశారు. సి. రామచంద్ర సంగీత దర్శకత్వం నిర్వహించారు.

అజంతా ఆర్ట్స్‌వారి "ముఝె జీనేదో" చిత్రం విడుదలకు సిద్ధంగావుంది. శ్రీ సునీల్ దత్తు ఈ చిత్రం నిర్మాత, హీరోకూడా.

నిర్మాత సుభాష్‌దేశాయ్ షమ్మీకపూర్, సైరాబానూ, లలితాపవర్, విరంజన్‌శర్మ, మోహన్‌చోటి, ప్రాణ్ మున్నగువారితో "బ్లఫ్ మాస్టర్" చిత్రం నిర్మించారు. మన్‌మోహన్ దేశాయ్ ఈ చిత్రం దర్శకుడు. రాజేంద్ర కృష్ణ మాటలు, పాటలు వ్రాశారు. కల్యాణ్‌జీ ఆనందజీ సంగీతం నిర్వహించారు.

జయ్ ముఖర్జీ, ఆశాపరేఖ్, తబుస్సుం, రాష్ట్రి రావావలార్, ఇందిరా బన్సాల్ మున్నగువారి దర్శక నిర్మాత నజీర్ హుస్సేన్ 'ఫిర్‌వోహీ దిల్ లయాహూ' చిత్రం షూటింగ్ ఫిల్మిస్తాన్ కర్దార్ స్టూడియోలలో రెండుసెట్ల మీద కొనసాగిస్తున్నారు. ఈస్ట్‌మన్ కలర్‌లో తయారవుతున్న ఈ చిత్రానికి మజ్రూసుల్తాన్ పూరీ పాటలు రాశారు. ఒ. పి. నయ్యార్ సంగీత దర్శకుడు.

సినిమా టిక్కెట్లు: బ్లాక్ మార్కెటింగ్

కొత్త సినిమా విడుదలయినప్పుడల్లా సినిమా టిక్కెట్లు బ్లాకులో అమ్మటం చాలా రోజులుగా జరుగుతున్న కార్యక్రమం. కాని ఈ మధ్య యీబ్లాక్ మార్కెటింగ్ ఎక్కువ అయిపోయింది.

ఈ బ్లాక్ మార్కెటింగ్ విషయమై ప్రేక్షకులు ప్రత్యామ్నాయ మార్గం వీరు కనిపెడుతూనే వున్నారు.—

కొత్త సినిమా మొదటి రోజునే చూద్దామనే కుతూహలం ప్రజలలో వుండడం మంచిదేకానీ, ఆ కుతూహలమే ఈ బ్లాక్ మార్కెటింగ్‌కు ప్రోత్సాహకారి అవటం విచారించతగిన విషయం!

అందువల్లనే థియేటర్ యజమానులతో ప్రజలు కూడా సహకరించి—బ్లాకులో టిక్కెట్లు

రచన :

శ్రీ కె. నరసయ్య

కొనటం తగ్గిస్తేనేకానీ దీనిని అరికట్ట లేము—

ఈ బ్లాక్ మార్కెటింగ్‌ముఠాపై చర్యలు తీసుకోవాలని అనుకున్నా—ఎంతమందిని శిక్షించగలం?—పోనీ, పోలీసుశాఖకు అప్పచెప్పినా వారు కూడా తాత్కాలికంగా తీసుకుపోవటం తప్పిస్తే ఇంక ఏమి జరగటంలేదు.

కాబట్టి థియేటర్ యజమానులు, ప్రజలు ఒక నిర్ణయానికివచ్చి— ఈ బ్లాక్ మార్కెట్‌ను అరికట్టటమే సరి అయిన పద్ధతి—

అలాగే థియేటరు యజమానులు—బ్లాకులో టిక్కెట్లు కొనవద్దనీ — తమకు ప్రేక్షకులను సహకరించమనీ, స్లైడులో ప్రజలను ఆకట్టుకొనే పద్ధతిలో కొన్నాళ్లపాటు ప్రచారం చేస్తే నేకానీ— ఇదిసాధ్యపడదు!

ఈ బ్లాక్ మార్కెటింగ్ ఆంధ్రదేశంలోని వివిధనగరాలలో వివిధ స్థాయిలలో జరుగుతున్నది.

ఇతర వూళ్లనుండి ఎక్కువగా వ్యాపార రీత్యా, ఉద్యోగరీత్యా వచ్చే నగరాలలో ఈపద్ధతి ఎక్కువగా వున్నది.

ఏమైనా సరే—

పెద్ద పెద్ద ముఠాలుగాచేరి —దౌర్జన్య పద్ధతికి దిగే యీబ్లాక్ మార్కెటింగ్ దారులను థియేటరు యజమానులు, ప్రేక్షకులు కలసి శాంతి పూర్వకంగా—సులువుగా అరికట్టవచ్చు.

అందుకు ప్రేక్షకులు సహకరించాలి.

'పెంచినప్రేమ' చిత్రంలో జానకి, భానుమతి

'గృహ' చిత్రంలో మాలాసిన్హా

(1 వ కాలం తరువాయి)

ఫ్రెంచి ఫిలిం పరిశ్రమలో నూతన చైతన్యాన్ని రేకెత్తిస్తున్న నవనిర్మాతలలో ఒకరైన రోజర్‌వడిం ఫ్రాంకోయిస్ సాగన్ నాటకం'కాజిల్ ఇన్ స్వీడన్'ను చలన చిత్రంగా నిర్మిస్తున్నారు. చిత్రం ఆకర్షణీయంగా వుండడంకోసం ఈయన కథలో కొన్ని మార్పులు చేశారు.

ఫ్రాంకోయిస్ హార్డి, కర్టెస్ జర్గెన్స్,మోనికా విట్టి, సుజాని, ఫ్లాన్ మున్నగువారు నటిస్తున్నారు ఈచిత్రంలో.

ఇప్పటికే గ్రేటాగార్బో చిత్రాలంటే లండన్‌లో కూడా విపరీతమైన గిరాకీవుంది. లీసెస్టర్ స్క్వేర్‌లోని ఎంపైర్ థియేటర్‌లో అయిదు వారాలపాటు ఆమె నటించిన "నినోచ్‌కా" "క్వీన్ క్రిస్టియానా" "కామిల్లీ","మేరీ వలెవాస్కా", "అన్నా కెరెనీనా"ల ప్రదర్శనకు ఏర్పాటు జరిగింది. తొలిచిత్రం ప్రదర్శనకు యువకులు పందలాదిగా హాజరైనారట.

హాలివుడ్ కాలింగ్

ప్రపంచంలో కల్లా ఒకే ఒక సినిమా థియేటర్ వుంది—ప్యారిస్‌లో—అది రోజు రాత్రి పూట రకరకాలని ఆరు చిత్రాలవంతున ప్రదర్శిస్తూ వుంది. 27 సంవత్సరాలపాటు తన మనుగడ స్థిరం చేసుకొనడానికి పాటుపడిన సంస్థ ఈ థియేటర్‌ను నిర్వహిస్తున్నది. అది సినిమాథిక్. అంటే ఫిలిం లైబ్రరీ అన్నమాట.

హెన్రీ లాంగ్లోయిస్, మేరీ మార్సన్‌లు ఈ ఫిలింభాండాగారం సంస్థాపకులు. వీరు ప్రపంచ ప్రసిద్ధమైన, అమూల్యమైన అనేక చారిత్రక మూగచిత్రాలను సేకరించారు.

ఇప్పుడు ఫ్రెంచి ప్రభుత్వం ఈ ఫిలిం లైబ్రరీకి ద్రవ్యసహాయం చేస్తున్నది. ఫిలిం పరిశ్రామికులు కూడా సహాయం చేస్తున్నారు. పారిస్‌లోని పెలె డి చైలాట్ లో అతిసుందరమైన సినిమా థియేటర్ సేకరించుకొన్నది. లాటిన్ పేటలోని పాతథియేటర్‌కూడా దక్కించుకొన్నది. వీరు ఉభయులు 27 ఏళ్ళకిందట ఒక చిన్నగదిలో ఈ ఫిలిం లైబ్రరీ ఏర్పాటుచేసుకొన్నారు. ఇప్పుడు రెండు థియేటర్లలోనూ పీడావలి వెయ్యిచిత్రాల వంతున ప్రదర్శిస్తున్నది.

1890నాటివిడినన్ చిత్రాలనుంచి1961లో హాలీవుడ్‌నుంచి వచ్చిన అత్యుత్తమ చిత్రాలవరకు ప్రదర్శిస్తున్నది.

ప్రజలు ఇప్పటికీ అత్యధికమైన ఉత్కంఠతో 1920 ప్రాంతంలో గ్రేటాగార్బో నటించిన 'టారెంట్' 'ది టెంప్ట్రెస్', 'లవ్' వంటి చిత్రాలు డి. డబ్ల్యు గ్రిఫిత్ నిర్మించిన"బర్త్ ఆఫ్ ఏ నేషన్", "ఇంటోలరెన్స్", "బ్రోకెన్ బ్లాసమ్స్", డి. మిల్లీ నిర్మాణం"టెన్ కమాండ్‌మెంట్స్" బస్టర్ కీటన్ హాస్యచిత్రాలు, ప్రజలను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి.

1936 లో లాంగ్లోయిస్ ఈ లైబ్రరీ నెలకొల్పినప్పుడు పాతచిత్రాలు రేయాన్ ఉత్పత్తికి, కృత్రిమపు పట్టు ఉత్పత్తికి కరిగించి వేయబడుతూ వుండేవి. అలా తగులబడిపోకుండా "ది కాబినెట్ ఆఫ్ డాక్టర్ కలిగారి" చిత్రం కాపాడబడింది.

నాజీలు ఫ్రాన్సును ఆక్రమించుకొన్నప్పుడు ఈ చిత్రాలు భూగర్భంలో భద్రపరచబడినవి.

ఫిలిం లైబ్రరికి ఫ్రెంచిప్రభుత్వం నిర్మించి యిచ్చిన ఈ కొత్త థియేటర్‌కు తెరలను పికాసో చిత్రించి ఇచ్చారు. ఎన్నో చిత్రరూపులు థియేటర్‌లో అలంకరించబడివున్నవి. మూగచిత్రాల నుంచి 70 ఏళ్ల నాటి ఫిలింలవరకు ప్రదర్శించడానికి తగిన ప్రయత్నాలు జరుగుతున్నాయి.

(మిగతా 4 వ కాలంలో)

కులు తీవ్రమైన అసంతృప్తిని తెలియజేస్తున్నారు. అలాగే థియేటరు యజమానులుకూడా దీనిని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అది ప్రేక్షకులు నమ్మటంలేదు. కాని, ఇది నానాటికీ తీవ్రరూపం ధరిస్తున్నది.! ఎందువల్ల? ఈ బ్లాక్ మార్కెటింగ్ అరికట్టవలెనంటే ఏం చెయ్యాలి?..దీనికి ఆర్థికబలం అంగబలం ఎక్కడ నుండి వస్తోంది? ఇది ప్రేక్షకులలోని బలం చూడాలన్నకోర్కె దీనికి సరియైనసమాధానం ఒక్కటే! అదేమంటే—థియేటరు యజమానులతోపాటు ప్రేక్షకులుకూడా సహకరించినట్లయితే దీనిని సులువుగా రూపుమాపవచ్చు.!....

ప్రేక్షకుల అసహాయతను బ్లాక్‌మార్కెట్‌వ్యాంగువాడుకొంటున్నారు. ఈ సినిమాటిక్కెట్లు బ్లాకులో అమ్మటానికి కారణం థియేటరుయజమానులే అనీ— వారే దాన్ని ప్రోత్సాహిస్తున్నారనీ చాలామంది అంటూరు. కాని,ఇదిపూర్తిగానిజం కాదు. ఎన్నడో నాటికీ కోటికీ ఇటువంటిథియేటర్లు వున్నప్పటికీ— ఇప్పుడు ఈ పద్ధతి చాలావరకూ తగ్గిపోయింది. ఇది ఒక బెంచి క్రింద తయారవడమే కారణం.

ఇక—థియేటరు యజమానులు ఈబ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడానికి ఎంతవరకూ ప్రయత్నించారో చూద్దాం!—

బుక్కింగుల ముందు క్యూపద్ధతిపెట్టి—టిక్కెట్లు తీసుకున్నవారిని లోపలికేగాని—బయటకు రాకుండా చేశారు. కాని, ఈబ్లాక్ మార్కెటింగ్‌వారు ఏదే ఏదే క్యూలో చొరబడి—టిక్కెట్లు తీసుకు లోపలికుపెళ్ళి—తిరిగి గేటుపాస్ తో బయటకువచ్చి అవే అమ్మటం ప్రారంభించారు. బ్లాక్ మార్కెటింగ్— చేసేవారిని క్యూలో మారకుండా చేయరాదని అంటారేమో—కాని, అది అనుకున్నంత సులువైన పనికాదు.ఎందుచేతనంటే—ఈబ్లాక్ మార్కెటింగ్ చేసేవారు చిన్న చిన్న ముఠాలుగాచేరి ఎంతటి దౌర్జన్యానికైనా తెగించటం మొదటి ముఖ్య కారణం. వారికి అధికారులతోటు అందరితోను సంబంధంతుంటుంది. వారు దగ్గరగా ఇది అన్యాయమని మాట్లాడి ప్రేక్షకుల సానుభూతి,చివరికివారి ఉపేక్షధోరణినిన్నా సంపాదించుకోగలరు. థియేటర్ యజమానులు ఈ విషయమై తిరిగి ఆలోచించి కనీసం పెద్దక్లాసులవారికైనా ఈ బాధ తప్పిద్దామనే వుద్దేశంతో అడ్వాన్సుగా టిక్కెట్లు యివ్వటం ప్రారంభించారు. కాని, ఆటిక్కెట్లుకూడావీరే కొనేసి—సినిమా ప్రదర్శించేముందు వారికి యిష్టమొచ్చినంతధరకు అమ్మటం ప్రారంభించారు. బ్లాక్ మార్కెట్లు విపరీతమైనాయి ప్రేక్షకుల బాధలు ... యజమానులు బ్లాక్ మార్కెట్లును అరికట్టడానికై ... ప్రయత్నిం

'పునర్జన్మ' చిత్రంలో రమణారెడ్డి, సూర్యకాంతం

శ్రీ వేంకటేశ్వరుని ఆలయ విగ్రహాలు

ఒక్క ఆంధ్రదేశంలోనే కాకుండా యావద్భారతంలోను ప్రసిద్ధికెక్కిన పుణ్యదేవాలయము తిరుపతిలో తిరుమలయందు కలదు. ఈ వేంకటేశ్వరస్వామిని దర్శించుటకై వేలాది జనులిచ్చట కూడుచుందురు. ఈ దేవాలయములోగల విగ్రహములు, వాటినిర్మాణము, చరిత్ర, ఇత్యాది అంశములను మీకు తెలియపర్చవలెనన్న ఉద్దేశ్యంతో ఈ వ్యాసం వ్రాస్తున్నాను.

శ్రీ వేంకటేశ్వరస్వామివిగ్రహము

పురాణముల ప్రకారము ఈ విగ్రహము స్వశక్తిచే నిర్మింపబడినదట. ఈ విగ్రహము స్వామి పుష్కరిణికి చేరువలోనున్న చింతచెట్టు వద్ద లభించినదని చెప్పుదురు. ఈ విగ్రహము విష్ణుఅంశము అని తెల్పుటకు, ఈ స్వామి శంఖును, చక్రమును ధరించి యున్నాడు.

క్రీ. శ. 4 వ శతాబ్దమునుండి 8 వ శతాబ్దమువరకు వెలసియున్న ఆళ్వారులనే భక్తులు, దైవనామస్మరణ గీతములనేకములు రచించినారు. వీరిలో పోయిగి ఆళ్వార్, పేయ్ ఆళ్వార్, తిరుమళై శైఆళ్వార్, ఆండాళ్,నమ్మాళ్వార్, కులశేఖర్ ఆళ్వార్ ముఖ్యులు.

అలర్ మేల్ మంగి-నచ్చియార్

శ్రీవేంకటేశ్వరస్వామి హృదయపీఠముపై కుడివైపునున్న లక్ష్మీదేవికి ఈ పేరుకలదు. తిరుమల తిరుపతి దేవస్థానంవారు ప్రచురించిన శాసనములపట్టీ ప్రకారము, ఈ లక్ష్మీ, తిరుపతికి చేరువలోనున్న తిరుచానూర్ లోని పద్మావతిగా పేర్కొనబడినది. అయినా ఇది, శాసనధారములు గట్టిగాలేనందువల్లవివాదగ్రస్తమయినది. క్రీ. శ. 1477 నకు చెందిన ఒక శాసనములో అలర్‌మేల్‌మంగి, నచ్చియార్ సంధికి ఉపాసన జరిగినట్లు పేర్కొన బడుచున్నది.

శ్రీరాముని విగ్రహము

ఒకానొక శాసనమునుబట్టి శ్రీవేంకటేశ్వరస్వామివద్ద, శ్రీరాముడు వెలసియున్నట్లు మనకు తెలియును. ఈ దేవునకు ప్రత్యేకమందిరము లేదు. ఈస్వామి ఇక్కడ వెలయుటకు కారణంగా పురాణశ్రుతి యొకటి కలదు. శ్రీవేంకటేశ్వరుడు శ్రీరాముని అవతారమే. పద్మావతి, శ్రీరామునిఅవతారములోనున్నపుడు, సీతబదులు తనకడలవ్వేపెట్టుకున్న వేదవతియనేస్త్రీ,అపుడు సీతను రావణుడు తస్కరించుకొని పోయినాడు. రావణుడు చనిపోయిన తర్వాత, ఇచ్చినమాట ప్రకారం, వేదవతిని కలియుగంలో శ్రీరాముడు వివాహం చేసుకుంటానని మాటయిచ్చాడు. కలియుగములో ఈ అవతారమెత్తి వేదవతిని పద్మావతి రూపంలో వివాహమాడినట్లు చెప్పుకుందురు. ఇప్పటికీ వేంకటేశ్వరుని భుజమువద్ద విల్లుగుర్తులు, అంబులపొది గుర్తులు కలవందురు.

ఈ ఆలయములో ఈ విగ్రహ ప్రతిష్ఠాపన ఎవరుచేసినది నిర్దుష్టంగా చెప్పలేము. క్రీ. శ. 1476 సం.నకు చెందిన నరసింహరాయ మొదలియార్ అనునతడు, ఇతని పూజలకై ఏర్పాట్లు చేసినట్లు తెలియుచున్నది.

శ్రీకృష్ణుని విగ్రహము

శ్రీవేంకటేశ్వరుని గర్భగుడిలోనే ఈ విగ్రహము కలదు. పురాణముల ప్రకారం వేంకటేశ్వరుడు, కృష్ణుని అవతారము. వేంకటేశ్వరుడే ఈవిషయాన్ని తమ వివాహమునకు ముందుగా పద్మావతికి చెప్పినట్లు తెలియుచున్నది. తను దేవకీవసుదేవుల అష్టమపుత్రుడననీ,బలరామసుభద్రలకు తమ్ముడననీ, పాండవులకు సన్నిహితుడనని చెప్పుకొన్నట్లు తెలియుచున్నది. తరువాత ఒక వేటకానిచే చంపబడి, సూర్యమండలము నకు వేంకటేశ్వరుని అవతారముతో వచ్చినట్లు కూడ తెలియుచున్నది.

క్రీ. శ. 1495 సం. నకుచెందిన ఒకశాసనము ప్రకారము,అతనిపుట్టినరోజుగు శ్రీజయంతినాడు పూజాపునస్కారములకొరకు ఏర్పాట్లు చేయబడినట్లు తెలియుచున్నది.

మరొక వ్యాసంలో గోవిందరాజస్వామి ఆలయములో గల విగ్రహముల గురించి వ్రాస్తాను.

యస్. శ్రీపతినాయుడు, యం. ఏ.,

పెదనపల్లె.

చెల్లి రమాదేవికి మాతృవియోగం

శ్రీ పి. రమాదేవి(తెనాలి రామలింగేశ్వరపేట) తల్లిగారు శ్రీమతి సుశీల ఆగస్టు 19 వ తేదీన కాలధర్మంపొందారని తెలుపుటకు చింతిస్తున్నాను. ఆమెకు చిన్న చెల్లి లక్ష్మికి, వారి తండ్రి శ్రీజనార్దనరావుగారికి సానుభూతి తెలుపు తున్నాను.

—అన్నయ్య

ఓ వీరుడా!

కదలరా ఓవీరుడా!—కదన రంగానికి
ఆరుల కంఠాలు దునుమాడగా.

ఉత్తరాన సరిహద్దులలో
ఉన్నారదిగో శత్రువులు
కన్నుకుట్టి, కనకరాసులకై
కాలూనిన కలిపాత్ములు

మిత్రుడే వాడు— నేడు మనశత్రువు
కళ్ళునెత్తికెక్కిన వాడు
పెద్దవాడు — మంచివాడు కాడు,
భేదింపుచు సుమ్మీ మేలు.

శాంతిమంత్రాలు వల్లించు వేళనే
దొడ్డిదారి వచ్చినవాడు
తోడబుట్టిన పాకిస్థానీయుడు
వీడు వాడికి స్నేహితుడు.

ఒకవైపు మిత్రులున్నారు చూడు
కత్తికట్టిన తమ్ముడున్నాడు
శాంతిదేవి కొలువెలవేను నీవేల
దేవరా శత్రువుల చెండాడ నీవేళ.

ఉడుకురక్తము మీది—ఉరకండిరా!
కసిదీర వాటముగ —నరకండిరా!
దొంగమూపులవారి, దాడిచేసేడివారి
కుత్తుకలు మొత్తముగ తెగివడగ
కదలరా ఓ వీరుడా! — కదనరంగానికి
ఆరుల కంఠాలు దునుమాడగా

— పై రాంబాబు
పామిడికుదురు.

బాలవిహారం

'డాక్టర్ శామ్యూల్ జాన్‌సన్'

18 వ శతాబ్దం, యింగ్లండులో కళాప్రియులకు, సాహిత్య ప్రియులకు స్వర్ణయుగం వంటిది. బర్క్లే, రెనోల్డ్స్, గిబ్బన్, గారిక్, గోల్డ్‌స్మిత్, పోప్సు, బర్న్స్, ఆడామ్ స్మిత్, మొదలయిన ప్రముఖ వ్యక్తులు, కళాసాహిత్య క్షేత్రాలలో మహనీయులై వెలుగొందుతున్న రోజులవి. అయితే వీరందరికీ పూజనీయులు, మహనీయమైన వ్యక్తిగా, మహానాయకునిగా డాక్టర్ శామ్యూల్ జాన్‌సన్ వెలుగొందారు.

1709, సెప్టెంబర్‌లో లిచ్‌ఫీల్డులో జాన్‌సన్ జన్మించాడు. అతనితండ్రి పుస్తకవిక్రేత. అతను తన బీదరికాన్ని, పరిస్థితులను మనస్సులో వుంచుకొని శ్రద్ధగా వ్యాపారం నిర్వహించేవాడు. జాన్‌సన్‌గూడా, అలాంటి దుఃఖంలో తండ్రి శిక్షణలోనే పెరిగాడు. చిన్నతనంలో, అతనికి గండమాల వ్యాధి బాధించి, అతన్ని అందవికారంగాచేసి, అతనికి ఒక కన్నును పోగొట్టింది.

చిన్నతనంలో శామ్ చాలా బద్ధకస్తుడు. అయినప్పటికీ చదువులో చాలాచురుకుగానే వుండేవాడు. అన్ని భాషల్లోవుండే పుస్తకాలను, చదివి, అందులో సారాంశాన్ని మాత్రం జ్ఞప్తికి వుంచుకునేవాడు. అతని పందొమ్మిదవ సంవత్సరంలో ఆక్స్‌ఫర్డుకు విద్యాభ్యాసానికి పంపబడ్డాడు. కాని ఆర్థికంగా సహాయం చేస్తానన్న అతని మిత్రుడు చేయనందువల్ల, చదువు సగంలోనే చాలించి, డిగ్రీ తీసుకోకుండానే ఆక్స్‌ఫర్డు విడిచాడు. 1735లో తన కన్నా పెద్దయిన, మిసెస్ పోర్టరును పెండ్లిచేసుకున్నాడు. జాన్‌సన్ స్కూలుమాస్టరు వుద్యోగం చేద్దామని నిశ్చయించి, లిచ్‌ఫీల్డు దగ్గర యిడియల్‌లో ఒక స్కూలు స్వంతంగా నెలకొల్పాడు. కాని, అక్కడ అతనికి ముగ్గురు శిష్యులు మాత్రమే లభ్యమయ్యారు.అందులోనొకడైన డేవిడ్‌గారిక్ ఒకరు. ఈవుద్యోగంవల్ల, అయనకు కాలంగడవలేదు. అందువలన, శిష్యుడు, స్నేహితుడైన గారిక్‌తో లండన్ చేరుకొన్నారు. అక్కడ ఆయన చాలా దరిద్రంతో బాధపడ్డాడు. ఒక జర్నలిస్టుగానూ అడ్డెకుతీసుకున్న పుస్తకవిక్రేతగానూపనిచేశారు.

1738 లో, ఆయన లండన్‌లో ఒక వ్యంగ్యాత్మకమైన పద్యకావ్యం రాసి, ప్రచురించారు. ఇది ఆయన కీర్తికి పునాది వేసింది. అతనిసద్గుణ ... నిత్య జీవితంలో దారిద్ర్యంతో సంఘర్షణ బలహీనం చేస్తున్న వ్యాధితో అతను పోరాడక తప్పలేదు. ఆయన అస్తమానువ్యాధితోగూడాబాధపడవలసివచ్చింది. అయినా పట్టుదలతో ఆయన లెక్కచేయక, పార్లమెంటరీ రిపోర్టులు, వ్యాసాలు, ఎడ్వర్టయిజుమెంటుకూడావలసిన పేపర్లు మొదలయినవి రాసేవారు. ఆయన రాసిన 'హిస్‌లైఫ్ ఆఫ్ రిచర్డు సావేజ్' అన్న గ్రంథం 1744 లో ప్రచురించారు. ఇది ఆయనకీర్తిని యినుమడించింది. 1747లో ఆయన యింగ్లీషు భాషలో పదకోశాన్ని(డిక్షనరీ)ను, సంకలనంచేసే ప్లానుని ప్రకటించారు. ఎనిమిదిసంవత్సరాలు,అహోరాత్రాలు, నిర్విరామంగా కృషిచేసి ఆ మహత్తర కార్యాన్ని పూర్తిచేశారు. అది ఆయనకొరకు ప్రపంచవిఖ్యాతం చేసి, శాశ్వతంగా నిలవగలిగినది.

1750 నుండి 1752 వరకూ, ఆయన 'ది రాంబ్లెర్' అనే పత్రికనుగూడా విజయవంతంగా సమర్థవంతంగా నిర్వహించగలిగారు. 1752 లో ఆయన భార్య చనిపోయింది.. ఆయన జీవితంలో విషాదం ఆవరించింది. 1759 లో ఆయన రాసిలాస్',అనే గ్రంథం,'దియిడ్లర్' అనే వారపత్రికను పబ్లిష్ చేశారు.

1773లో ఆయన స్నేహితుడైన బాస్‌వెల్‌తో హైబ్రిడ్సునంతా తిరిగారు. 1775లో, ఆయన సంచార కార్యక్రమాల్ని సమీక్షించి ఒక పుస్తకం వ్రాశారు. 1775లో ఆయనకు ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీ, 'డాక్టర్ ఆఫ్ లాస్' అనేగౌరవబిరుదుప్రదానంచేసింది. 1779నుండి 1781 వరకూ ఆయన లైవ్ ఆఫ్ ఇంగ్లీషు పోయట్సు అనే గ్రంథం రాశారు. అందులో ఆయన, తన అసాధారణమైన విమర్శనాత్మకమైన క్లిష్టమైన నిశితమైన బుద్ధి కుశలతను కనబరచారు. 1784 ఆయన 'ప్రేయర్సు అండ్ మెడిటేషన్స్'ను రాశారు.

డాక్టరు శామ్యూల్‌జాన్‌సన్ కరుణాత్మకమైన హృదయం కలవారు. మంచి చమత్కారం సంభాషణ చాతుర్యం గలవారు. 1784 లో ఆయన కీర్తిశేషులయ్యారు.

ఇంగ్లీషు భాషలో పదకోశాన్ని (డిక్షనరీ) పూర్తిచేసి, వెలువరించిన మహత్తరమైన ఆయన ప్రతిభ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, ఆసక్తి యివన్నీ ఆయన కీర్తిని ప్రపంచవిఖ్యాతం చేసి, శాశ్వతంగా ఆంగ్ల సారస్వతంలో అవ్యుతకలశాన్ని ప్రతిష్ఠించింది.

—వేమకోటి శీతారామశాస్త్రి

బాలల ప్రపంచం "పయొనీరియా"

మాస్కోలోకల్లా ఎత్తైన జెనిన్ గుట్టల పైన 135 ఎకరాలమేరను ఆక్రమించుకున్న ఒక అద్భుతమైన బాలసంఘకేంద్రం "పయొనీరియా". నలువైపులా దేవదారువృక్షాలు. వీటి మధ్య అద్దంవలె నిగనిగలాడు గ్యాలరీలతో కూడిన విశాలమైన సప్తభవనాలు. ఇదే బాలసంఘసభ్యుల రాజగృహం. ఈ రాజగృహాన్ని ముఖ్యంగా గాజుతోనూ, ప్లాస్టిక్కు, ఎల్యూమినియంలతోనూ నిర్మించారు. ఎత్తు ఎక్కువ లేకపోయినా మొత్తం నాలుగంతస్తులమేడ. ఐనా యీ మేడ, యిక్కడి బాలసంఘ సభ్యులంతా పండగ దినాల్లో సమావేశమయ్యేకవాటు చౌకుసౌడుగునా నిలిచివుంది. సింధూరవర్ణపతాకం 55 మీటర్ల ధ్వజస్తంభంపై రెపరెపలాడుతూ వుంటుంది.

జిజ్ఞాసే యీ బాలసంఘసభ్యుల ప్రధానలక్షణం. యువరోదసీ యాత్రికులు, వృక్షశాస్త్రజ్ఞులు, మోటారిస్టులు, చదరంగం ఆటగాళ్లు, గాయకులు, నృత్యవేత్తలు, అన్ని రంగాలలోనూ కొంతకొంత అనుభవంపున్న వ్యక్తులా యిక్కడ కుట్టుపని, బట్టలపని, రంపపుకోత మొదలైనపనులు చేస్తుంటారు. జటిలమైన సమస్యలనిపరిష్కరిస్తూంటారు.పు

ఈ "పయొనీరియా"కు ఒక పయొనీర్ కేలిడోస్కోపు ... ఒక ఉపన్యాసమందిరం ప్లానెటోరియంతో కూడిన ఒక నక్షత్రపరిశోధనాలయం, ఒక ఫిల్మ్‌స్టూడియో, టెలివిషన్ కేంద్రం వున్నాయి.అతిథిసత్కారాలకు ఆటపట్టు "పయొనీరియా". రచయితలు, శ్రామికవీరులు, ప్రఖ్యాతశాస్త్రజ్ఞులు,దేశనాయకులు, సోవియెట్ కళాకారులు, విదేశకళాకారులు యీ "పయొనీరియా" ఆతిథ్యాన్ని స్వీకరిస్తూనే వుంటారు. పిల్లల అభిమానాన్ని చూరగొన్న సోవియెట్ రోదసీయాత్రికులు యీ బాలల రాజ్యసభాన్ని ఎన్నో పర్యాయాలు సందర్శించారు.

ముఖ్యమైన యీ బాలల ప్రపంచం "పయొనీరియా" శీతోష్ణస్థితి పుష్పపుఖం ... పుష్పవనం ... గులాబీలతో నిండివుంటుంది. ... ఎన్నో ... ఎంతో ...

... అందం ... మొదటి అంతస్తులో ఒక రంగుల రాట్నాన్ని నిర్మించారు. సన్నాహితో నిండిన ఆటలకోసం కొన్నిహాళ్ళని నిర్మించారు. పలు రకాల ఆటలు అనేకం. "పయొనీరియా" పిల్లలు పరుగులెత్తుతూ ఆటపాటల్లో తేలిపోతూ వుంటారు. అధ్యాపకులు, శాస్త్రజ్ఞుల ఆధ్వర్యంలో నడుస్తూవుంటాయి యీ బాలల కార్యక్రమాలు.

అన్ని జీవితరంగాలలోనూ వినూత్న సృష్టిని గావిస్తూ రోదసిని ప్రకృతిని జయిస్తూ ఉజ్జ్వలభవిష్యత్తును నిర్మించుకొనే వారిని యీ "పయొనీరియా" పెంచి పెద్దచేస్తుంది. ఇది ఒక అద్భుతమైన ప్రపంచం.

సంగీతం

రావణబ్రహ్మ భగవంతుని దర్శనముకై ఘోర తపస్సుచేశాడు. కాని అతనికి భగవంతుని సాక్షాత్కారము లభించలేదు. చివరకు రావణబ్రహ్మ తన పేగులను లాగి వాటితో రుద్రవీణను మీటి సప్తస్వరాలు సృష్టించి, ఆ సంగీతముతో ఈశ్వరుని సాక్షాత్కారింప చేసుకొన్నాడు. అప్పటి నుండీ సంగీతము భగవంతుని ఆరాధించే సాధనమైనది.

అక్బరుచక్రవర్తి సంగీతప్రియుడు. తనఆస్థాన నాయకుడైన తాన్‌సేన్ ద్వారా యెప్పుడూ సంగీతం వింటూ ఆనందించేవాడు. అక్బరుకు తాన్‌సేనే యింత అద్భుతంగా గానంచేస్తాడు ఇంకా అతని గురువుగారు యెంత మధురంగా గానంచేస్తారో గదా అనిపించింది. ఎలాగైనా వారిని పిలిపించి వారి సంగీతగానం వినాలని కుతూహలం కల్గింది. అక్బరుకు. తాన్‌సేన్‌ను పిలిచి తన కోరికను తెలియపరచాడు అక్బరు.

"మహారాజా! మన్నించాలి. తమరి స్వాగత ... తను యింపనంతా వారి పాదాలచెంత ... నాకూడా వారు యిక్కడకు వచ్చి గానం చేయరు" అన్నాడు తాన్‌సేన్.

తాన్‌సేన్ గురువు గారైన హరిదాస్ స్వామీజీ గొప్ప సంగీత విద్యాంసులే కాక, మహాభక్తుడు, వారికి ప్రాపంచిక అల్పసుఖాలు పొందాలని కాని, ప్రభువుల మన్ననలనందుకోవాలని కాని వాంఛ లేదు. అక్బరు, తాన్ సేన్ తోడురాగా స్వామీజీ వున్న చోటుకే వెళ్ళారు. హిందూదేశ చక్రవర్తి యైన అక్బర్ స్వామి పాదాలచెంత కూర్చున్నాడు. హరిదాస్ స్వామి భగవంతునిపై రాగాలాపన చేశారు. స్వామీజీ గానం చేస్తూవుంటే తన్మయుడైపోయాడు అక్బర్. గానం పూర్తయిన పిమ్మట దర్బారుకు తిరిగివచ్చారు అక్బరు తాన్‌సేన్‌లు.

"తాన్‌సేన్ నీవు యిదివరకు చేసినప్పుడు ... యెంత మనోహరంగా అనిర్వచనీయమైన ఆనందము. తన్మయత్వము కలుగును. కారణమేమి? ఇదవేళ నీకూ గురువుగారికి నీకు సంగీతం సంపూర్ణంగా నేర్పలేదా?" అన్నాడు అక్బర్ సందేహంగా.

"లేదు మహారాజా! వారు సంపూర్ణంగా నేర్పారు కాని వారిసంగీతము భగవదర్పితమైంది" అన్నాడు తాన్‌సేన్.

తాన్‌సేన్ చెప్పింది అక్బరుకు అర్థంకాలేదు. తాన్‌సేన్ మహారాజా! నాగానము యుష్మంతే హరిదాస్ స్వామీజీ సంగీతము సర్వాంతర్యామియైన భగవంతునికే నివేదించబడింది. నా సంగీతము మానవులకే అర్పితమైనది. అందుకే గురువుగారి సంగీతం అంత మధురంగా వుంటుంది అనిర్వచనమైన ఆనందాన్ని, తన్మయత్వాన్ని కలిగిస్తుంది" అన్నాడు. తాన్‌సేన్ సమాధానముతో అక్బరు సంతృప్తి చెందాడు.

సైయ్యద్ అబుల్ సత్తార్
అనంతపురం.

గృహోన్ముఖులు —చిత్రకారుడు: చిట్టి. కె. నవీన్‌కుమార్

దర్శఘడియలు

పట్టంగా ముసిరాయి మబ్బులు
పికిలి పకుతోంది
నీ వాకిటిపద నన్నాంబరిగా
ఎందుకు నిలిపేశావ్ ఇలా?

విరామం లేని పనితో
మధ్యాహ్నవేళ జనంతో మసలుతుంటూ.
కాని ఈ ఒంటరి వేళలో
నే నెదురు చూసేది నీ కొరకే

నీ వాదు ముఖం చూపకుండా
నీ స్థలాన ఒంటిగా వదిలేస్తే
వర్షంతో దీర్ఘమైన ఈ ఘడియలను
ఎలా గడపాలో తెలియదు.

దూరాన పురుపరు పెట్టిన ఆకసంవేపు
తదేకంగా చూస్తున్నా.
నిలకడలేని గాలివిసురులో పాటు
మనసు తిరుగుతోంది నాహృదయం!

—పరిగి రాధాకృష్ణ
(రవీంద్రుని గీతాంజలి నుంచి).

బాలవిహారం సభ్యుల ఆగస్టు 15 సమావేశం

బాల విహారంసభ్యుల(కలంస్నేహితుల) క్లబ్ విజయవాడశాఖ ఆగస్టు 15వ తేదిని బెజవాడ మెడికల్ అసోసియేషన్‌హాలులో మధ్యాహ్నం రెండు గంటలకు ప్రభలకుటుంబరావు జి. సుబ్బారావుల ప్రార్థనతో ప్రారంభమైంది. 'అన్నయ్య' సభాధ్యక్షత వహించారు. ఇంతవరకు అధ్యక్షురాలుగావున్న చెల్లి ఎస్. నిర్మల యిప్పుడు వివాహితయై బొంబాయివెళ్లిపోయినందున ఆమెస్థానే వైస్ ప్రెసిడెంట్‌గావున్న కుమారి కె.సి. మణి అధ్యక్షురాలుగా ప్రకటించబడింది. అయితే ఆమెతనకు వీలుపడదని ఆతర్వాత చెప్పినందున స్థానికశాఖకు కుమారి టి. ఎస్. చంద్రిక అధ్యక్షురాలుగావుంటుంది.

జి. దుర్గాప్రసాద్ వైస్ ప్రెసిడెంట్‌గాను, కె. లాల్ మోహన్ నాటకశాఖ కార్యదర్శిగాను,సంగీతశాఖకు సి. హెచ్. సరోజ, పింజమూరి రామమూర్తి కార్యదర్శులుగాను, కుమారి ఎన్. లక్ష్మి కార్యదర్శిగాను కొత్తగా ఎన్నికైనారు. తరువాత జె. వి. ఎల్. ప్రసాద్, ఎం. సాంబశివరావు, లాల్ మోహన్, వల్లూరి రఘురాంరావు, ఎం. ఏ. షబీర్, వేమకోటి సీతారామశాస్త్రి, ముళ్లపూడి సత్యనారాయణ, ఎం.విజయరావ్, పింజమూరి రామమూర్తి స్వాతంత్ర్యాన్నిగురించి ప్రసంగించారు. తేనీటివిందు పిదప శ్రీ జె. వై. ప్రేమయ్య,ప్రభల కుటుంబరావు, గుడిపాటి సుబ్బారావు, వి. రామమూర్తి లలిత సంగీతంపాడారు. కుమారి సి.హెచ్ సరోజ రచించిన' ఆరాధన' నాటికను అన్నంగి శ్యామలరావు,జి. దుర్గాప్రసాద్, ఎస్. సత్యనారాయణ, ఎం. జగన్‌మోహన్, ఎల్. లోకేశ్వరరావు, ప్రదర్శించారు. దుర్గాప్రసాద్, శ్యామలరావుల మ్యాజిక్ ప్రదర్శనతో కార్యక్రమం ముగిసింది.

కలం స్నేహితుల సమాఖ్య అనంతపురం

11—8—'63 తేది ఉదయం 9 గం.లకు కలంస్నేహితులు బాలవిహారంసభ్యులు శ్రీ ఏ. నరసింహయ్య బి. ఏ గారి అధ్యక్షతను లలితకళాపరిషత్తులో సమావేశమైనారు. సాహితీ చర్చలలోను ప్రసిద్ధకవి శ్రీరవీంద్రనాథ్ టాగూర్ జీవితం, సాహిత్యం గురించి శ్రీయుతులు సుబ్రహ్మణ్యం పి. యస్. సత్యనారాయణ, డి. వాసు, బి. టి. యల్. యస్. చౌదరి, ఆశీర్వాదం మొదలైనవారు ప్రసంగించారు. శ్రీ ఎ. పి. ఎస్. శర్మ స్వీయకవిత చదివారు. చిరంజీవులు డి. వాసు, యస్. యస్. శర్మ, ఏ. శేషు కుమారి, బి. యం. వనజ పాటలు పాడారు. కార్యదర్శి చక్రవర్తి పి. యస్. వేణుగోపాల్ సమాఖ్యకు సహాయకార్యదర్శి శ్రీ కామకోటి శీతారామశాస్త్రిగారు చేసిన కృషిని, పురోభివృద్ధిని గురించి వ్యాఖ్యానించారు. వారికి సమాఖ్య ఫేర్‌వెల్ ఏర్పాటు యిచ్చింది. శ్రీ వేమకోటి శీతారామశాస్త్రిగారు మాట్లాడుతూ, సమాఖ్య పురోభివృద్ధికి అన్నివిధాల సహకరించిన సభ్యుల కృషిని, అభినందించారు. జనగణమణ జాతీయగీతంతో సమావేశం ముగిసింది.

సుభాషితాలు

విజ్ఞానం, అణకువ అనునవి మానవ మనస్సును, విషకల్మష హృదయం మానవజీవితాన్ని పునీతం చేస్తుంది. —"వైట్‌కోట్"

సనుద్దేశముల మదిలోనుంచి సహృదయంతో ప్రతిసనిచేయుట ఒకరి అంతరాత్మను వికాసం చేస్తుంది. —"గాంధీజీ".

ధర్మము, జ్ఞానము ఎక్కడైతే వుంటుందో అక్కడ భయము, అజ్ఞానము వుండదు. సహనము, అణకువ వుండిన కోపము,చింతవుండదు. బీదరికం, సంతోషం వుండిన కాంక్ష, ఆశవుండదు. దైవచింతన గల్గి భగవంతుడే తన స్వహరక్షకు డను నమ్మకము గలవాని గృహములో శత్రుత్వము లేక దొంగ ప్రవేశించదు.

మనము చేయు కార్యములు రెండింటితో అవినాభావ సంబంధము గలవిగా నుండును. ఎప్పుడైతే మనము మంచి చేసిన చిలిపి చేష్టలుగా పరిగణింపబడి పైరెండింటిలో ఎప్పుడైతే బాలుడు మారా పితల నతిక్రమించునో అప్పుడు మంచి నొప్పడిగను చేయు వినవలెను గణింపబడును. —"ఫాట్‌ఫీల్డ్".

భక్తుడువున్నదైతే కొద్దిగా ఆధ్యాత్మికాభ్యాసం చేయుటో అప్పుడు గురువు దానిని వివరించి చెప్పెదరు. భక్తుడు అందులో నిజమైనది. సిద్ధులేనిది గ్రహించి తగిన రావలసిన విషయం స్వీకరించి పరమార్థము కొరకై తన అధ్యానమును సాగించును. —"రామకృష్ణ పరమహంస".

సత్యము చెప్పుటకై మనం మెంటలి కిక్కసైన ధరించవలెను. —"క్రిటిక్"

రామనామమనునది అజ్ఞానపు లోకానికి మార్గునివలె వెలుగునిస్తుంది! —"గాంధీజీ".

దేవి కర్పించు ప్రార్థనలు కొద్ది రోజులైన తర్వాత మాతృస్వరూపంలో కన్పడును!

—"దేవీమహాత్మ్యం".

నాజీవితం ఎందరి జీవుల కష్టాలపై ఆధారపడివుందో అని నేను చాలాసార్లు మననం చేస్తాను. "ఐన్‌స్టీన్".

సేకరణ : ఏ. నరసింహయ్య.

తారాబలం-చంద్రబలం

25—8—1963 మొదలు 31—8—1963 వరకు

గ్రహస్థితి

మిథునంలో రాహువు. సింహంలో సూర్య శుక్రులు. కన్యలో కుజ, బుధులు. ధనుస్సులో కేతువు. మకరంలో శని. మీనంలో గురుడు. తుల వృశ్చిక ధనుర్మకరాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు:

(వెండి, నూలు, వస్త్రములు—మందము. నూనె, విత్తనములు—తేజీ. పసుపు—నిలుకడ.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

కొంచెం శ్రమ తోచినా మీపనులు, ప్రయత్నములు సక్రమంగా కొనసాగుతవి. అధికార వర్గంలో మీమాటకు గౌరవం, పెద్దల సానుభూతి లభిస్తుంది. వ్యాపార, వ్యవసాయ పరిశ్రమాభివృద్ధినిగూర్చి పెట్టుబడుల రూపంలో విరివిగా మీ ధనాన్ని వినియోగించవలసివస్తుంది. అప్పులు లభికమవుతవి. ఉపయోగం కనిపిస్తుంది. ఉద్యోగంలో మీమాటకు ఎదు రుండదు. మీకు మేలుజరగడంచూచి సహించలేనివారు కొందరు లేకపోలేదు. ఏదోరూపంలో బయటపడుచునే ఉంటారు. నిగ్రహం అవసరం. మీ ఆరోగ్యం కుటుంబంలోనివారి ఆరోగ్యంకూడా బావుండదు. 29, 30 తేదీలలో యత్నకార్యానుకూలం, గౌరవము.

వృషభం

(కృత్తిక 2,3, 4 పా., రోహిణి, మృగ 1, 2 పా)

పరిస్థితులన్నియు మిగుల ప్రశాంతంగా సాగిపోచుంటవి. వృత్తి మార్గాలలో మీ శక్తి సామర్థ్యముల వినియోగించుకొని ఫలితం పొంద కలుగుతారు. సాహితీ మార్గాలలో గౌరవధనలాభములు సమకూరుతవి. తరచు గొప్పవారితో సమావేశాలు చేస్తారు. వృత్తి మార్గాలలో కొన్ని శుభ సూచనలు, ముందుకు పోగల అవకాశములు లభిస్తవి. ఉద్యోగములలో హోదా, అధికారాలు పెరిగే సమయం. ఇతరు కివ్వవలసిన డబ్బుకు వత్తిడి కలుగ వచ్చు. సహనంతో సర్దుబాటు చేసుకో కలుగుతారు. కుటుంబవిషయాలు సుఖంగా సాగిపోతవి. ప్రయాణసూచన లున్నవి. 25, 26 తేదీలలో శుభవార్తా శ్రవణం, ధనలాభం.

మిథునం

(మృగ. 3,4 పా. ఆర్ద్ర, పున 1,2,3 పా.)

గౌరవప్రతిపత్తులు పెరుగుచున్నంతగా, ఆర్థికస్థితి అందిరానందున మానసికంగా కొంత అసంతృప్తి తోస్తుంది. కాని, న్యాయమార్గ మే మీకు తోడ్పడుచు ఏవిధమగు కొరత లేకుండా ముందుకు నడిపిస్తుంది. వ్యవహారానుకూలం. సంఘంలో మీమాటకు గౌరవం, విద్యకు ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలలో కొలది అనుకూలం, నూతన మార్గాలలో ఆదాయము లభిస్తుంది. జూదంవంటి వ్యాపారాలు అంతగా అనుకూలించవు. సుఖ, సంతోష కార్యక్రమాలతో, చుట్టపక్కాల రాకపోకలతో కుటుంబ భారం పెరుగుతుంది. 25, 26 తేదీలలో కార్యసిద్ధి, గౌరవ ధనలాభములు సమకూరుతవి. ప్రయాణ సూచన లున్నవి.

కర్కాటకం

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

పరీక్షవంటి సంఘటనలను ధైర్యంగా ఎదుర్కొనును వ్యావహారిక రాజకీయ రంగాలలో కొంత ప్రయోజనాన్ని సాధిస్తారు. వృత్తి మార్గాలలో శత్రుప్రాబల్యం తగ్గి మీస్థితి బలపడుతుంది. సమయంలో సమర్థుల స్నేహం, సహకారం లభిస్తవి. ఏదోవిధంగా మీ అవసరములకు తగిన ఆదాయము సమకూరుచునే ఉంటుంది. సంతోష అభివృద్ధి కార్యక్రమాలు సాగిపోచుంటవి. ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనుట, ప్రయాణాలలో జాగ్రత అవసరం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అన్నివిధాలా బావుండేసమయం. ఆరంభించిన ప్రతిపనీ అనుకూలంగా కలిసివస్తుంది. ధనలోపం కనుపిస్తున్నా పరపతితో పనులు సాగిపోచుంటవి. అనేక సందర్భాలలో మీమాటకు గౌరవం, వ్యవహారానుకూలం లభిస్తుంది. నృత్యగీతాది వాద్యములలో పరిశ్రమచేయువారికి, కవులకు, గౌరవంతోబాటు ఆదాయమును సమకూరుతుంది. ఉద్యోగ — వ్యాపారాలలో మీ అంతస్థు పెరుగుతుంది. మీపరపతితో పదుగురికి సాయం చేయకలుగుతారు. కుటుంబంలో శుభములు కూడివచ్చి సుఖ సంతోషాలు లభిస్తవి. 25,26 తేదీలలో కార్యసిద్ధి, శుభవార్తాశ్రవణం.

కన్య

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2పా.)

కొందరు ముఖప్రీతిమాటలతో మిమ్ము వశపరుచుకొని మీ డబ్బుతో మీశ్రమతో తమ కార్యాలను గట్టెక్కించుకొన చూస్తారు. మొగమోటములకు పోయి లేనిపోని శ్రమను కొనితెచ్చుకోవద్దు. సంబంధంలేని వ్యవహారాలలో తగాదాలలో జోక్యం కల్పించుకోవద్దు. ప్రస్తుతం ధన వ్యయంతో కూడిన కార్యాలను, నూతన వ్యాపారాలను తలపెట్టే సమయంకాదు. ఉద్యోగ, వ్యాపారాలు సామాన్యానుకూలతతో సాగిపోచుంటవి. ఏవిధమగు స్పెక్యులేషన్ ఫలించదు. తలవని తలంపుగా ద్రవ్యము సమకూరి ఇబ్బందులుతీరుతవి. అతిథి, అభ్యాగతులతో సుఖ, సంతోష కార్యక్రమాలతో కుటుంబ జీవితం సాగిపోతుంది.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ 1, 2, 3, పా.)

మధ్యలో ఎన్ని ఆటంకాలు వచ్చినా, మీ వృత్తి వ్యాపారాలకు సంబంధించిన పనులన్నియు యథాక్రమంలో సాగిపోవుచునే ఉంటవి. దైవికంగా జరిగేమార్పులు కొన్ని మీ అనుకూలతకు మార్గము అవుచుంటవి. ఆర్థిక, అనారోగ్య ఇబ్బందులుతొలగి కుటుంబ విషయాలలో స్వస్థత చిక్కుతుంది. సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. మీక్షేమంకోరి మీకార్యకలాపాలకు తోడ్పడుస్నేహం లభిస్తుంది. ఆర్థికస్థితియును కొంతమెరుగ్గా కనుపిస్తుంది. అనుకూలవార్తలందు, లాభదాయకమగు ప్రయాణాలుసాగుతవి.

వృశ్చికం

(విశా 4 పా., అనూ, జ్యేష్ఠ)

మీకు గ్రహబలం బావుంది. తలచిన పనులన్నియు సక్రమంగా నెరవేరుతవి. వృత్తిలో క్రమాభివృద్ధి, సదవకాశములు, గొప్పవారి ప్రోత్సాహ సహకారములు లభిస్తవి. నూతన మార్గాలలో ఆదాయం లభిస్తుంది. మీ విద్యలకు, శాస్త్రపరిశోధనలకు, పరిశ్రమకు ప్రోత్సాహం, పండితులతోస్నేహం సాటివారిలో గౌరవం లభిస్తుంది. అభివృద్ధిమార్గాల ననుసరించి కొందరికి దూరప్రయాణాలు సంభవిస్తవి. నూతన వ్యక్తులతో వాణిజ్యసంస్థలతో వర్తక వొప్పందములు అనుకూలంగా కుదురుతవి. కుటుంబంలో శుభములుకూడివచ్చి సుఖ సంతోషాలు లభిస్తవి.

ధనుస్సు

(మూల, పూషా, ఉషా 1 పా.,)

వృత్తిమార్గాలలో ఇంతకుముందు ఏర్పడిన ప్రతిబంధకాలు, కలహకారణాలు క్రమంగా సమసిపోతవి. విరోధులు తమస్థితిని తాము తెలిసికొని చల్లగా ప్రక్కకు తప్పుకుంటారు. తలవని తలంపుగా ద్రవ్యముసమకూరి పైనున్న భారం కొంత తగ్గుతుంది. వ్యవహార రంగంలో మీమాటకు గౌరవం లభిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో అనుకూలత, ముందుకుపోగల అవకాశములు లభిస్తవి. ప్రయాణమూలక కార్యసిద్ధియు గౌరవ ధనలాభములు సమకూరుతవి. కుటుంబంలో ప్రశాంతత లభిస్తుంది. శుభవార్తలు వింటారు.

మకరం

(ఉషా 2, 3, 4 పా., శ్రవ, ధని 1, 2, పా.,)

మీరు అనుకునే విధంగా చిక్కులు ఏవీరావు. అనవసరంగా, అధైర్యాన్ని అశక్తతను ఆపాదించుకొనుచు మీమనస్సును వ్యాకులపరచుకోవద్దు. ఇంతకుముందు ఆశవదలుకొన్న పనులలో అనుకూలత లభిస్తుంది. తలవని తలంపుగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతవి. ఉద్యోగ వ్యాపారాలలో కూడా కొలది అనుకూలత ఆదాయం లభిస్తుంది. కుటుంబంలో సామాన్య ఇబ్బందులు కనుపిస్తున్నా మీ సుఖసంతోషాలకు అడ్డురావు. సజ్జనస్నేహం. సాహిత్యమున గౌరవం. 25, 26 తేదీలలో కార్యసిద్ధి, ధనలాభం.

కుంభం

(ధని 3, 4 పా., శత, పూభా 1, 2, 3 పా)

ఇంతకుముందు మీ తొందరపాటువలన కలిగిన లోపాలను సర్దుబాటుజేసుకొని క్రమంగా ముందుకు పోకలుగుతారు. మీక్షేమంకోరి మీకష్ట సుఖాలకుతోడ్పడు స్నేహంలభిస్తుంది. ప్రయాణ మూలక కార్యసిద్ధియు, ఇతరప్రదేశాలలో వ్యాపారమూలక ధనప్రాప్తియు, సంభవిస్తుంది. ఉద్యోగ వ్యాపారాలలో కార్యభారంపెరిగి శ్రమ తోస్తుంది. ఇతరులనమ్మి మీబాధ్యతను మరువకండి. మార్పుకుచేయు యోచనలలో తొందర పనికిరాదు. కుటుంబంలో, బంధుమిత్రుల రాకపోకలు. శుభములగూర్చిన ఖర్చులు అధికమవుతవి. ఏదోవిధంగా అవసరములకు తగిన ఆదాయం సమకూరుచునే ఉంటుంది. ప్రశాంతంగా కాలం సాగిపోతుంది.

మీనం

(పూభా 4 పా., ఉభా, రేవతి)

ఏదోరూపంలో పేచీలు వస్తున్నా, పనులు మాత్రంసాఫీగా సాగిపోవుచునే ఉంటవి. ఇంతకుముందు ఆందోళన కలిగిస్తున్న వ్యవహారాలు అనుకూలంగా కలిసివస్తవి. ప్రయాణాలు ఖర్చులు అధికం. తగిన ఉపయోగం కనుపిస్తుంది. ఉద్యోగములలో అధికారం పెరిగే సమయం. బదిలీకాగల సూచనలుకూడా ఉన్నవి. వ్యాపారంలో పెట్టుబడులు చాలని లోపం కనుపిస్తుంది. ఉపాయంగా మీవ్యాపారాన్ని ముందుకునడిపి స్వల్పలాభాలను సమకూర్చుకో కలుగుతారు. కుటుంబంలో అప్పుడప్పుడు పిల్లలకు అనారోగ్యం సంభవించి సమసిపోతుంటవి.

గాంధీ పథం

(5 వ పేజీ తరువాయి)

పరిశుభ్రంచేయుటం మొదలు రోగులసేవ వరకు అందరూ కలిసే చేస్తుంటారు.

డాక్టర్ వార్డేకర్ అచట ప్రవేశించినరోజే ఆస్పత్రిలో ఒక రోగి చనిపోయాడు. ఆయన కది తొలి పరీక్షా దినమైంది. ఆశ్రమవాసులతో పాటు ఆయనకూడా శవాన్ని మోశారు, దహన సంస్కారం జరిపించారు.

డాక్టర్ చాలా చురుకైనవాడు. నిపుణుడైన డాక్టర్ కావటంచేత ఆయనకు క్రొత్త క్రొత్త ఆలోచనలు చాలా వస్తుండేవి. ఆ పరిసరాలలో ఉన్న నలభై గ్రామాల వైద్యసేవకు చేయవలసిన పనులనుగూర్చి ఆస్పత్రి వ్యవస్థాపకు డైన ప్రభాకర్‌జీతో ముచ్చటిస్తుండేవాడు. అంతేకాదు, ఎన్నో పథకాలు వేస్తుండేవారు. ఈ పథకాలను ఆచరణలో పెట్టలేక, డాక్టరును వదులుకోలేక ప్రభాకర్‌జీ, ఎప్పటి కప్పు డేవేవోసమాధానాలు చెబుతూ కాలం గడుపుతున్నారు.

1946 లో బాపూజీ నవఖాలి వెళ్ళి, అటనుంచి అటే ఢిల్లీ వెళ్ళారు. తిరిగి రాలేదు. డాక్టర్ సుశీలా నయ్యర్ కూడా గాంధీజీదగ్గర ఢిల్లీలో ఉన్నారు. ఆస్పత్రినిర్వహణను గూర్చి ప్రభాకర్‌జీ సుశీలానయ్యర్‌కు వారంవారం నివేదిక పంపుతుండేవారు. ఆయా విషయాలు ఆమె గాంధీజీ కెరుక పరుస్తుండేవారు. ఒక వారం పంపిన నివేదికలో డాక్టర్ వార్డేకర్‌ను గురించి కొన్ని సంగతులు తెలియపరిచారు. ప్రభాకర్‌జీ డాక్టర్ శక్తి సామర్థ్యాలను వివరిస్తూ ఢిల్లీకి పిలిపించి, ఆయనతో డాక్టర్ నయ్యర్, గాంధీజీలు మాట్లాడితేగాని ఆయన మనకు దక్కడని వ్రాశారు. డాక్టర్ నయ్యర్ గాంధీజీకి మనవి చేశారు. డాక్టర్ వార్డేకర్‌ను, ప్రభాకర్‌జీని ఢిల్లీకి రావలసిందని బాపూజీ వ్రాయించారు.

ఢిల్లీ చేరగనే ప్రభాకర్‌జీ, గాంధీజీకీ సుశీలా నయ్యర్‌కూ అన్నిసంగతులు విశదంచేశారు. డాక్టర్ వార్డేకర్ గాంధీజీని కలిసి మాట్లాడటం అదే మొదటిసారి.

డాక్టర్ కష్టసుఖాలను, మనః ప్రవృత్తిని వివరంగా ప్రశ్నించి తెలుసుకున్నారు బాపూజీ. "వచ్చే సంవత్సరానికి మీ బడ్జెటు ఏమి వేసుకున్నారు?" ప్రశ్నించారు. మామూలుగా ప్రతి సంవత్సరం ఆస్పత్రిబడ్జెటు గాంధీజీ ఆమోదించిన పిమ్మటనే అమలుచేస్తారు. ఆ సంవత్సరం బడ్జెటులో 30 వేల రూపాయలు రోగనివారణ కొరకు, 6 వేల రూపాయలు పరిసరాలలోని 40 గ్రామాలలో రోగ నిరోధ కార్యక్రమాల కొరకు కేటాయించారు. గాంధీజీ అన్నారు: "రోగ నివారణకు ఇది చాలఎక్కువ: రోగ నిరోధానికి ఇది చాలా తక్కువ. ఆరోగ్య ప్రచారానికి మీ రెంత కేటాయిస్తారో కేటాయించండి, నేను సంతకంచేస్తాను. అంచనాలు తయారుచెయ్యండి" అని. డాక్టర్‌ను వేలెత్తిచూపుతూ "కాని, నేను వచ్చేవరకు పారిపోవద్దుసుమా!" అన్నారు నవ్వుతూ.

డాక్టర్‌తో ప్రభాకర్‌జీ సేవాగ్రాం తిరిగి వచ్చారు. అంచనాలు తయారుచేశారు. కాని, బాపూజీ ఢిల్లీనుండి సేవాగ్రాంకు మరలిరానేలేదు. డాక్టర్ వార్డేకర్ సేవాగ్రాం వదలలేదు. ఇప్పుడు— సేవాగ్రాంలోని గాంధీస్మారకనిధి కుష్ఠురోగ నివారణ సంస్థ (Gandhi Samarak Nidhi Leprosy Foundation.) ఆయన డైరెక్టరు. గాంధీ స్మారకనిధినుండి కోటి రూపాయిలీ సంస్థకు కేటాయించారు.

—శ్రీ ఊట్ల కొండయ్య

రచనా వ్యాపారి

[7 వ పేజీ తరువాయి]

కోలన్నా మాత్రమే ఉత్పత్తిచేస్తాడేమోనని కొందరు అనుమానిస్తున్నారు.

సరిక్రొత్త ప్రయోగాలు

'జీవితం వెనక్కు నడిచింది' అనేనవలలో అతను ఒక కొత్తప్రయోగం చేశాడు. కథని చివరతో మొదలుపెట్టి, మొదలుతో అంతం చేయడం దాని టెక్నిక్. అంటే కథవెనకనుంచీ నడుస్తుందన్నమాట. ఉదాహరణకు "వెంకటావు నిరుద్యోగి. అతనికి బోలెడు ఆశలు. అనేక కష్టాలుపడ్డాడు. చివరికి చచ్చిపోయాడు పాపం" అనేది కథ అయితే దాన్ని ఇలా రాస్తాడు: "పాపం! చచ్చిపోయాడు—చివరికి. . పడ్డాడు కష్టాలు. . . అనేకం. ఆశలు, బోలెడు—అతనికి . . .నిరుద్యోగి. . .వెంకట్రావు. . . ఈ కథని మొదటినుంచి చివరకు చదవ దలుచుకున్నవారు చివరిపేజీతో మొదలుపెట్టి వెనక్కు చదువుకుంటూ రావచ్చు.

ఇది సామాన్యులకు అర్థంకాలేదు. బాగోగులతో నిమిత్తం లేకుండా కొత్తను మెచ్చుకునేవారందరూ దీనిని మెచ్చుకున్నారు. చదవకుండానే సమీక్షలు రాశారు. కొందరు కొద్దిగా చదివి "ఒళ్ళుమెతుకు పట్టుకుచూస్తే చాలదుటండీ. ఓహో ఏం టెక్నిక్" అని ప్రశంసించారు. పండితులు ఔరా అని విస్తుపోయారు.

హనుమంతరావు గర్వంతో మీసం తిప్పి బుజాలు ఎగరేసుకున్నాడు.

పుస్తక పరిచయం

మట్టి బొమ్మలు

చిన్న కథల సంపుటి. రచన: వనశ్రీ, ప్రకాశకులు: దేశికవితామండలి: విజయవాడ. మూల్యం: రు 1—50.

'తానొకటి తలచిన దైవమొకటి తలచును' అన్నసూక్తి మనదేశంలో అతి ప్రాచీనమయినది. ఈ సూక్తి ననుసరించి మన పురాణాల్లోకూడ అనేక కథలుకలవు. కాని ఎక్కువగా ఆ కథలలో కావ్యముల కొరకు దుష్టులు ప్రబలప్రయత్నములుచేస్తారు. కాని పర్యవసానమాత్రం వారు కోరిన రీతిగాగాక, వేరుగా తల్లక్రిందులుగాకూడ ఉంటుంది. ఇటువంటి పర్యవసానాలన్నింటికీ కారకంగా—దైవమో, లేక దైవేచ్ఛో కనబడుతూనే ఉంటుంది. అందుచేత ఆ కథ లనేకములు, ఎంతో రసవంతము లయినప్పటికీ, దుష్టులను హరించే నీతి బోధక కావ్యములుగానే పరిణమించినవి.

కాని కోరికలకూ, సంకల్పాలకూ, వ్యతిరేకపర్యవసానాలు సామాన్యుల జీవితాలల్లోకూడ జరుగుతూనే ఉంటాయి. ఇందుకు వారు దుష్టులుగా కాని, శిష్టులుగాకాని ఉండనక్కరలేదు. ఇలా మానవ జీవితాలల్లో సంకల్పాలకు విరుద్ధంగా పర్యవసానాలుండడానికి ఆంగ్లంలో, "ఐరనీ" అని అంటారు. మానవ జీవితంలో కాలంఉచ్చరించే వక్రోక్తి అని దీనినిమనంఅనవచ్చు. కాలవుపలుకు ఈవక్రోక్తిననుసరించి, మహదానందంతోప్రారంభమయిన జీవితాలుకొన్ని అతి విషాదాంతములవుతాయి. ఆ జీవితమందు అట్టి విషాద పరిణామములకు ఎవ్వరూ కారకులుకారు. ఇతరహేతువులు కూడ ఏవీ కన్పడవు. భావిని సందర్శించు కొనలేని మానవుని అల్పదృష్టే, వీటిలో మనకు విదితమవుతుంది.

వనశ్రీగారి మట్టిబొమ్మలను కథల సంపుటిలో ఎనిమిది కథలు. ఈ కథలన్నింటికీకాలము అప్పుడప్పుడు పలుకు ఈ వక్రోక్తియే మూలసూత్రమని చెప్పవచ్చు. పసిపిల్లలాది, ఆరితేరిన అనుభవజ్ఞులకూడ కాలము పలుకనున్న వక్రోక్తి నెరుగలేక, మహదానందంతో తమ ఇచ్ఛలననుసరించి కార్యక్రమములకు పూనుకుంటారు. విధి వక్రగతినపడి, వారి జీవితాలు విషాదమయంగా పరిణమిస్తాయి. కాని ఈకథలన్నింటిలోకూడ, వనశ్రీగారు, నీతులను ప్రబోధించడానికిగాని, మత సూత్రములను నిర్వచించడానికిగాని ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు. మానవుని మనస్సును, మనస్తత్వములను పరీక్షించడమే వారు పూనుకొనినపని. మానవ సంఘంలో అనేకమందిఅనేకరకాల కోరికలతో, అనేకరకాలుగా ప్రవర్తిస్తారు. విధి ప్రతికూలమయి దైన్యము, నైరాశ్యము వారల కెదురవుతాయి. కావ్యములతో కూడ కొన్న మానవజీవితం, ఒక్కొక్కప్పుడు ఎంత నిష్ఫలముకాగలదో, ఎంత హృదయవిదారకము కాగలదో వీరికథలలో ప్రస్ఫుటిస్తుంది. గొప్ప అనుభవంతో వ్రాసిన కథలివి. అంతేకాదు. వీరి కథలలో విధివైపరీత్యమువలన పాత్ర లనుభవించు విషాదము, ఆవేదనలన్నింటినీ చదువరులు కూడ అనుభవించగలరు.

మట్టిబొమ్మలు రసవంతములయిన కథల సంపుటి. వనశ్రీగారి శైలి చక్కటిది, సరళమయినదికూడ. చదువదగిన గ్రంథం మట్టిబొమ్మలు.

కళోదంతం

రచన శ్రీ వేలూరి రాధాకృష్ణ, ప్రకాశకులు: ఉదయ భాస్కర పబ్లిషర్సు, విజయవాడ. వెల రూ 3—00

మన తెలుగు భాషలో చిత్రలేఖనము, శిల్పములను గురించిన గ్రంథములు లేవనియే చెప్పవచ్చును. మునుపు దాదాపు ముప్పది మూడు సంవత్సరాలక్రితం శ్రీ తలిసెట్టి రామారావుగారు భారతీయ చిత్రకళయను పేరిట మనదేశ కళా చరిత్రను ఒక గ్రంథముగా రచించి ప్రచురించారు. అటుతర్వాత, అంతకుముందు కూడ మన పత్రికలలో చిత్రకళనుగూర్చి, శిల్పకళనుగూర్చి, అనేకమంది రచయితలు, అనేక వ్యాసములను రచించి ప్రకటించారు. కాని గ్రంథరూపమున మన తెలుగుభాషలో అనేక ఇతర విషయములను గురించి వెలువడినయట్లు, చిత్రకళా విశేషములనుగూర్చిన గ్రంథములు వెలువడలేదు.

శ్రీ వేలూరి రాధాకృష్ణగారు చిత్రకారుడు. కాని వారికి చిత్ర కళను అభ్యాసం చేయడంతోనే సంతృప్తి లేకపోయింది. కళను ఉద్గ్రంథాల ద్వారా తెలిసికోవడం, దానినిగురించి పామర జనులకు కూడ తెలిసేవిధంగా వ్రాయటంగూడా చేయాలని వారు సంకల్పించారు. ఇందుకు ప్రథమ పరిణామం కళోదంతం అని చిత్రలేఖనమును గూర్చి వారు రచించి ప్రచురణ అయిన ఈ పుస్తకము. ఈ గ్రంథంలో భారతీయ చిత్రకళను గూర్చి చర్చించి నప్పటికీ, దాని ఆద్యంతములు ఆమూలాగ్రంగా వారు చరిత్రరూపంలో సంఘటించలేదు. ఈ గ్రంథమందు వారు అప్పుడప్పుడు వ్రాసి పత్రికలలో ప్రకటించిన ఏడు వ్యాసములను సంపుటించారు. కళపుట్టుక ఉదంతం, చిత్రలేఖనం, దక్షిణాది కంచుప్రతిమల ప్రతిభ, సిత్తన్నవాసల్ భిత్తి చిత్రాలు, చిత్రకళలో మొగల్ శైలి, చిత్రకళలో రాజపుత్రశైలి అని ఈ ఏడు వ్యాసములు. శ్రీ వేలూరి రాధాకృష్ణగారు ఈ గ్రంథమును మన భారతీయ చిత్రకళ సంపూర్ణ చరిత్రగా ఉద్దేశించి, వ్రాయకపోయినప్పటికీ, ఈ ఏడు వ్యాసములననుసరించి మన భారతీయ చిత్రకళ అంకురములు, వికాసము, ప్రతిభను చదువరులు గ్రహింపగలరు. ఏడి వ్యాస సంపుటి అయినా, ఈ గ్రంథం భారతీయ చిత్రకళోదంతంగానే కుదిరింది.

శ్రీ వేలూరి రాధాకృష్ణగారు చిత్రకళను గూర్చి మంచి కృషి చేసినట్లు, వారు సంకల్పించిన రీతిగానే ఉద్గ్రంథములను చదివి తెలుసుకొన్నట్లు, ఈగ్రంథంలోనే చక్కగా తెలియవస్తుంది. ఈ గ్రంథంలో పదిహేను, పదునారు, చిత్రపటములు కూడ ముద్రితములయినవి. ఇవన్నియూ గ్రంథకర్తగారు స్వయంగా స్వహస్తముతోనే లిఖించినవి. అజంతాలాది, దక్షిణాది కంచు విగ్రహాలు, రాజపుత్రశైలి చిత్రాలు, వాటి తొలి ప్రతిభను కోలుపోకుండ వీరు లావణ్యమయిన రేఖాచిత్రములను గీయగల్గి, ప్రకటించారు. వీరుగ్రంథ రచనలో ఎంతదిట్టరియో చిత్రలేఖనంలోకూడ అంత దిట్టరుర్తనే, ఈ గ్రంథం గట్టిగా పలుకుతుంది.

కళోదంతం మంచి పుస్తకం. ఉదయభాస్కర పబ్లిషర్సువలెనే, ఇతర మన ఆంధ్ర పబ్లిషర్సు కూడ ఇటువంటి గ్రంథములను విరివిగా ప్రచురించిన మన ఆంధ్రమునకు మరింత సేవ కలుగగలదు. కళోదంతంను ప్రచురించిన ఉదయ భాస్కర పబ్లిషర్సు నిజంగా అభినందనీయులు.

నుడి—నానుడి

రచయిత: శ్రీ తిరుమల రామచంద్ర, ప్రకాశకులు : విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ. మూల్యం : సాదాప్రతి, రు. 3—00

ఇది విజ్ఞానయుగం. ప్రతివిషయం ఈనాడు మానవుని శోధనలకు, పరీక్షలకూ గురిఅయింది. అనేక విషయముల ఆద్యంతములు, ఉత్పత్తివికాసములు, ఈనాటి మానవుడు ఎరుగ గోరుతాడు. అందుచేత శోధనలు, ప్రతిశోధనలు నేడు అతి విరివిగానూ, తీక్షణంగానూ కూడ జరిగిపోతూ ఉన్నాయి. విజ్ఞానవిషయములందునూ, చారిత్రక విషయములందునూ ఈనాడు శోధనలు అన్ని దేశాల్లో సక్రమంగానే నడుస్తున్నవనవచ్చును.

ఇలాగే అనేక దేశాల్లో విశ్వవిద్యాలయాల్లో భాషలనుగురించికూడా ఇటువంటి శాస్త్రీయ మయిన శోధనలు చాలాకాలంనుండి జరుగుతూనే ఉన్నవి. భాషలకు అది ఎక్కడ, ఎలా పుట్టినది, అనే విషయాలనుగూర్చి అనేకమంది ప్రతిభావంతులు శోధనలకు పూనుకున్నారు. కొంతమంది మేధావంతులు ప్రత్యేకభాషలనేపేరి, ఆయా భాషల ఉత్పత్తులు, వికాసములను కూడ శోధించసాగారు. శ్రీ తిరుమల రామచంద్రగారుకూడ, ఇటువంటి భాషా శోధనకు పూనుకొని, బలమయిన కృషి చేసియున్నారు. నుడి—నానుడి అనువారి గ్రంథమువలన తెలియవస్తుంది.

దిన దర్యలలోనే మనం ఎన్నోపదములను వివిధ నామ కరణాలతో వాడుకుంటూ ఉంటాము. కాని ఈ నామకరణములన్నింటికి ఎన్నో పుట్టుపూర్వోత్తరాలుంటాయనీ, ప్రత్యేక చరిత్రలుంటాయనీ మనం సామాన్యంగా అనుకోము. కాని ఇటువంటి అనేక పదాలకు కొన్ని శతాబ్దాల జీవితచరిత్ర ఉంటుంది. వాటితొలి రూపములకు, నేడు వాడబడే రూపములకు కూడ ఎన్నో తేడాలుండవచ్చు. ఒక్కొక్కప్పుడు రూపములతో పాటు, అర్థాలుకూడ క్రమక్రమంగా మారిపోయి ఉండవచ్చుకూడ.

శ్రీ తిరుమల రామచంద్రగారు నుడి—నానుడి అనే గ్రంథంలో దాదాపు నలుబది ఎనిమిది నామములను ఏరి, వాటితొలి ధ్వనులను, మార్పులను, అర్థ పరిణామములనూ, శాస్త్రీయప్రమాణాలను అనుసరించేశోధించి చెప్పించారు. వాడుకలో నలిగినకొద్దీ, ఆశబ్దముల ఉచ్చారణలు, అర్థాలుకూడా ఎలా మారిపోతూ వచ్చాయో కూడ ఈయన వివరించారు. మాటల పుట్టుకలూ, పరిణామాలు సరి అయిన శాస్త్రీయ దృష్టితో పరిశీలించి వివరించడానికి, ఎంతో పాండిత్యము, అనుభవమూ, కృషి, ఊహాపోహ లయినవన్నీ చాల అవసరములు.

నుడి—నానుడి చక్కగా నిర్వహించిన గ్రంథం. మన తెలుగు భాషా శోధనలకు కొంతవరకయినా తోడ్పడగల నవ్యగ్రంథం ఇది అని అనవచ్చు. ఈ గ్రంథ రచనలో మరొక చమత్కారం కూడ ఉంది. ఇది పండితావళికి మాత్రమే రచనఅయినట్లు తోచదు. సామాన్యులకూడ తాము నిత్యమూ వాడుతున్న సామాన్యపదాల చరిత్రలను ఈగ్రంథమందు చదివి ఆనందించగలరు. పండితులూ, పామరులూ అందరూ చదివి ఆనందించగల గ్రంథం నుడి—నానుడి.

—ఆ. గో.

సూక్తి సుధాకరము

సంపాదకులు : పండిత పెన్మత్స సత్యనారాయణరాజు, ప్రచురణ —(1963) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ. పుటలు 1034. వెల రు. 20 :

కీర్తిశేషులయినతెలుగుకవుల సుభాషితములుగల గ్రంథము. నాల్గు వందల పైచిల్లర ప్రాచీన కవులు వ్రాసిన గ్రంథాలను శోధించి, 30 మంది ఆధునిక పండితులు ఈ సూక్తులను సేకరించిరి. ఆరు వందల విషయముల మీద ఆరువేల సూక్తులు యీ ఒక్క గ్రంథంలో కూర్చబడినవి. అట్ట గట్టిది. అచ్చు తప్పులు లేవు. అక్షరాలు పెద్దవే. పద్యాలుసులభంగా అర్థమవుతాయి. త్వరపడండి. ఫలమధికము, వెలకూడా అధికమే.

ఈ సంకలనంలోనాటికి 30 పాళ్ళు భారతంలోంచి, పదిపాళ్ళు వేమననుంచీ గ్రహించబడినవి. భాగవతమూ, సుమతీశతకమూ, యథాశక్తి తోడ్పడ్డాయి. ఆ నాలుగు పుస్తకాలు ఉన్నవాళ్ళు ఈ పుస్తకంతో అవసరమనుకోవడంమాత్రంపొరపాటు. ఈ పుస్తకం యొక్క విశేషత, ఆ బృహద్గ్రంథాలనుంచి మీకు "దైనందిన జీవితంలో తోడ్పడగలి" నీతి వాక్యాలన్నీ ఏరి ఒకచోట కూర్చడం.

"ప్రతి మానవుడు తన దైనందిన జీవితమున ఏది యే గొక సూక్తి నాధారముగా జేసికొనియే సుఖదుఃఖ యమైనజీవయాత్రనుకొనసాగించు చుండును" అని పీఠికలో సంపాదకులు సెలవిచ్చిరి. గనుక, ఏమంటూ సమస్య తగిలినప్పుడు వినాకు ఆ గ్రంథాన్ని వెతికి వినాకు ఉపయోగించే నీతివాక్యాన్ని వెతికి పట్టుకోవడానికి ప్రయత్నించటంలో కాలహరణం అయి, సమస్య దాంతోటే పరిష్కరించబడి పోవచ్చు. అప్పుడు వినా కృషి వంత ఆ సమస్యను ఎదుర్కొని సాధించిన తృప్తి వినాకు కలగకపోవచ్చు. అందుచేత ఏనాక విన అంతే వరకల్ల తీర్చినసంకటం సంభవించినప్పుడు యీ గ్రంథం తెరచి 'అ'కారాదిగా కూర్చబడిన విషయ సంచిక వెతికి ఉపయోగపడే నీతివాక్యం వెతుక్కుని, ఆచరణలో పెట్టెయ్యడం ఎంతో సులభంగానూ, త్వరగానూ చేసుకోగలిగిన పని. అందుచేత, దైనందిన జీవితం గడుపుకోడానికి కొల్లాయిగుడ్డ కంటే ఉపయోగకరమయినదీ గ్రంథము.

అదీగాక యీ పుస్తకానికి యింకో ఉపయోగం కూడా ఉద్దేశింపబడినది.

పీఠికలో "సమష్టిజ్ఞాన ప్రదానమే సూక్తిసుధాకరము యొక్క యాశయము.. వికలత్వము నొందిన మానవజాతికి దృష్టియు, సృష్టియు నొసగి దొసగులు పొసగనీయక నడపి తీర్చిదిద్దునదే యీ సూక్తిసుధాకరము"

తెలుగుభాష తెలియక ఈ సూక్తిసుధాకరము చదువుకోని అభాగ్యులను మనము మానవజాతి క్రింద లెక్కపెట్టకూడదు. వాళ్ళకి దొసగులు పొసగితే పొసగనియ్యండి.

ఇంతటి అతిశయోక్తులతో పీఠిక ఎందుకు రాయాలి? యిట్లాంటి విషయంతో యీ పుస్తకం ఎందుకు అచ్చెయ్యాలి? జన బాహుళ్యానికి జ్ఞాన ప్రదానం చేసే సత్సంకల్పం ఉంటే యిరవయి రూపాయిలు ఖరీదు ఎందుకు పెట్టాలి?

—జగన్నాథ్.

విక్రమాదిత్య

కవి: శ్రీ మహాపాది వెంకటరత్నము, కృతిభర్త శ్రీ కల్లూరి చంద్రమౌళి, వెల రు. 5—00 భాషా కుటీరము — అమరావతి, గుంటూరు జిల్లా.

ఇది చరిత్రాత్మక పద్య ప్రబంధము. చక్కని కథావస్తువు. దానికి తగిన చక్కని ధారాశుద్ధి గల కవిత్వము గల్గి యీ గ్రంథము ఆమూలాగ్రముగా చదువరులనాకర్షించుచున్నది. కవిచెప్పిన యీ పద్యము సరిగా ఆయన చెప్పిన యీ గ్రంథమునకే అన్వయించుచున్నది.

"కవిపుంగవుబు వచ్చి గణయతిప్రాసలు
గమనించి, శబ్దార్థ గతులెరింగి
యుపమింపగా దగు నుత్తమార్థంబులు
గుర్తించి రసములు గ్రుమ్మరించి
బహువిధాలంకార భావంబులం జూపి
వానుడులంజేర్చి, నడకదీర్చి
పాకశుద్ధి గణించి, పాత్రౌచితి దలంచి
పదములపొందిక పాదుకొల్పి
పాదపూర్తికి — యతులకు ప్రాసకొరకు
వ్యర్థపదముల గూర్పక పట్టువెరిగి
రమ్య కవితా ప్రవాహ తరంగపాలి
నోలలాడించిరి సదస్సు నొప్పిదముగ"

గృహవాస్తు కల్పద్రుమము

రచయిత శ్రీ వేమూరి వెంకటేశ్వర సిద్ధాంతిగారు. వెల రు. 5—00. పుస్తకములకు రచయితపేర శ్రీ కుమార జ్యోతిషాలయము — విజయవాడ —1 అని వ్రాయవలెను.

అశాస్త్రీయముగా కట్టిన యిండ్లలో నున్న వారికి రోగబాధలు, ధననష్టము, సంతాన దోషములు, మొదలైన అనేక బాధలు కలుగుట సహజము. అందుకు గృహారామక్షేత్ర, విత్తాదుల యోగ్యత తెలిసి తీరాలి. కాన గృహ నిర్మాణానికి అవసరమైన తిథి వారాది వివేకము, భూమిలక్షణము, దిక్సాధన, భూమిలో శల్యాదు లున్నవేమో తెలుసుకొను రీతులు, శంకుస్థాపన, కొలతలు, ద్వార లక్షణాలు, పాక, శయన, పశు ధాన్యాది శాలల లక్షణములు, వాపీకూప తటాకాది నిర్మాణ పద్ధతులు, గృహ దేవతలు, దేవతాశాంతి, ఇత్యాది విశేషము లన్నింటితో నీ గ్రంథము రచింపబడినది. అనేక మతభేదములను గూర్చి విపులముగా చర్చించి తేటతెలుగులో వ్రాయబడుటచే నీ గ్రంథము ప్రతి గృహస్థునికీ అందుబాటులో నుండి యెంతో అవసరమై ఉన్నది.

గాథా సప్తశతి

(5 వ పేజీ తరువాయి)

నకు వాడుచున్న బాటసారికి తనవెంటవచ్చునీడవలె లోభి సంపదపర్యవసానమట! కవిలోకచక్షుత్వమున కిది దర్పణము. ఐశ్వర్యమత్తతలో కన్నులు పైకి వచ్చిన ఘనులు, సంపదలు పోగా వారితీరు నీటియే తాము దూలపుకుండలవలె చులకనగానున్నదట! కర్షక జీవితానుభూతులలో నిది మరియొకటి. ఇట్టివి యుపమానములు పరశ్శతములు.

ఊరుకాని ఊరు

కవి రసికు డొకడు దేశాటన గావించుచు జానపద జీవిత మాధుర్యము మెచ్చునకేని కానరాని గ్రామ మొకటి చేరుకొని యందలి విపరీత లక్షణముల నచ్చొత్తినట్లు క్రింది పద్యమున చూపినాడు.

ఉ. ముచ్చటగా కనందగిన
మోములువే, వొక స్నేహపాత్రుడున్
మచ్చునకుం గనంబడడు,
మంచియుచెడ్డయు బోయి చెప్పుకో
నెచ్చటి యే మృగమ్ముల్లో,
యిక్కెక్కడి హాస విలాస కౌతుకం
బచ్చపు పల్లెటూరి ప్రజ
కాలయమే! యిదికూడ గ్రామమే.

శ్రీనాథుని శిల్పము

శ్రీనాథ విరచితమైన సాలివాహన సప్తశతి కానరాకున్నది. కాని యాతడే రచించిన క్రీడాభిరామమున రెండు రెండుగాథల యనువాదములు రసగుళికల వంటివి నెలకొన్నవి. సురగాలివీచుచున్నది. పూరిపాకలో వియోగవ్యథచే వాడ వనిత శోషిల్లియొంటరిగా నిదుర గొన్నది. గర్జానినాదముల ప్రౌఢిమతో మేఘపంక్తులకు మెరుపు తీవలామెను చూపుచున్నవట!

పటురయంరుయాపవనోత్త మోణాలయములో
భద్రంబునన్ పక్షకం
కటిపై ముచ్చుముడింగి నిర్భరవియో
గగ్లాని శోషిల్లి యొ
క్కటి నిద్రించుచునున్న వాడవనితన్
గర్జావచః ప్రౌఢిమన్
తటిదుద్యోతము మాపు నట్టు నడురే
ధారా ధర శ్రేణికిన్.

సర్వ మధురమైన మరియొకశ్రీనాథునిగాథానువాదమును గమనింపుడు. మాఘమాసము వచ్చినది. చలిపులివలె స్వేచ్ఛగా భయోత్పాతమును కల్గించుచు విహరించుచున్నది. పామరుడు వ్యవసాయమున కడనేర్పడగా పసరము విలుచుటకైన కప్పుకొనుదుప్పటిని(పచ్చడమును) అమ్ముకొన్నాడు. చలిని ప్రతిఘటించుటకు సైరికునకు గల సాధనములు ముడితపాలిండ్లు, అవి పొగలేని ముర్మురములు భోగమహనీయుడైన శ్రీనాథుని యను వాదము ఎంత సారతరముతో పలుకుబడినేర్పు తీర్పు అంత ప్రశస్తతరములై నవి. కవితా ప్రియం భావుకులు కలకాలము మనో మణిమంజూష యందు పదిలముగా దాచుకొనదగిన అమూల్యాభరణము గాథాసప్తశతి. కర్పూరవాసనా సముల్లాసముతో ఘుమఘుమలాడు మానవమైన దేశల గ్రమ్మిన మలయ వాయువీచికలు ఈ ప్రాకృతగాథలు. రెండువేల యేండ్ల నాటి తెలుగుజాతి జీవిత సర్వస్వమును, ముఖ్యముగా జానపద జీవితమును చిప్పిల్లజేసిన హాలమహీపతి చరితార్థుడు.

జలుబులు, నొప్పులు, బాధలకు
లిటిల్స్ ఓరియంటల్ బాం

నొప్పులు, బాధలకు లిటిల్స్ ఓరియంటల్ బాం తక్షణమే శమనం చేకూర్చి దీర్ఘకాలం గుణమిచ్చును. జలుబులు, నొప్పులు, బాధలు వగైరాలకు సర్వతోముఖంగా అది కల్పించే ప్రత్యేక శమనమువల్లనే, ప్రపంచ ఖ్యాతి గాంచినది. అందుచేతనే లిటిల్స్ ఓరియంటల్ బాం ప్రతి యింటిలో సిద్ధంగా వుంచబడుతుంది.

పెద్దసైజు కొనండి

ఆంధ్రదేశములో ప్రప్రథమ విడుదల!
వినాయక చవితికి ప్రత్యేక కానుక!!
23-8-63 నుండి మ్యాట్నీతో ప్రారంభం!!!
శ్రీనివాస మహల్ - విజయవాడ
గోవర్ధన్ - భీమవరము
ప్రభాత్ - విజయనగరం
ముకుల్ పిక్చర్స్ వారి
రాజా


జగదీప్, విజయచౌదరి, జీవన్, హెలెన్
మేనులు గగుర్పొడిచే— కత్తి — గుర్రముల అద్భుత కార్యములు.
సంగీతం: శ్రీ పా తి.
—పూర్ణా ప్రొడక్షన్స్ విడుదల
SUVARNA

కాలివేళ్ల మధ్య ఒరుపుడు
పుళ్ళు మడమ పగుళ్ళు
చర్మంలో సహజంగా వుండే
చమురులు లోపించటంవల్ల
కలుగుచున్నవి
కాలివేళ్ళ మధ్య ఒరుపుడు పుళ్ళు, మడమ పగుళ్ళు లిచెన్‌సా వల్ల నయం కాగలవు: ఏమంటే, లిచెన్‌సా చర్మానికి పోషణ ఇస్తుంది. త్వరితగతిని దీర్ఘ కాలం నిలిచియుండేట్లు గుణమిస్తుంది.


చర్మ రుగ్మతలు లిచెన్‌సా కు శీఘ్రంగా లొంగుతవి
నేడే ఒక ట్యూబువాడి చూడండి
DZ 1613 TG

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
దీపావళి కథల పోటీ
1,500 రూపాయల బహుమతులు
ప్రతి ఏడాదివలెనే శోభకృతులోకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.
శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.
తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.
మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400
మూడవ బహుమతి 300
రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100
దీపావళి కథల పోటీ నిబంధనలు :
1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకప్రక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి త్రిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని త్రిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.
బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము
దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది 1963 అక్టోబరు 1

విపత్కర సుఖవ్యాధులు నివారించాలంటే-

కుటుంబ నియంత్రణను విస్తరించాలని గవర్నర్ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 24—**సమాజంలో విపత్కరమైన సుఖవ్యాధులను నివారించాలంటే దేశంలో మూల మూలలకూ కుటుంబ నియంత్రణను విస్తరింప జేయాలని గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీ నగేశ్ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మొన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.**

"సుఖవ్యాధులు—కుటుంబ నియంత్రణ—విద్యార్థులకు సలహా"ను గురించి రాష్ట్ర కుటుంబ నియంత్రణ సంఘం, నైతిక—సామాజిక సంస్కరణ సంస్థ సంయుక్తంగా గాంధీ వైద్య శాలలో ఏర్పాటు చేసిన సమ్మేళనానికి గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు. సమ్మేళనం నాలుగు రోజులు జరుగుతుంది.

తల్లుల ఆరోగ్యం

"గత కొద్ది దశాబ్దాలుగా దేశంలో జనాభా మరీ విపరీతంగా పెరుగుతున్నది. ఆర్థికాభివృద్ధికి మనం ఎన్ని చర్యలు తీసుకొన్నప్పటికీ జనాభా ఈ పద్ధతిలో పెరిగిపోతూ ఉంటే ప్రయోజనం ఉండదు.

ఆర్థిక పరిస్థితి దృష్ట్యానేకాక జాతి ఆరోగ్య ప్రమాణాలు—ముఖ్యంగా కని పెంచే తల్లుల ఆరోగ్యం దృష్ట్యా కూడా కుటుంబ నియంత్రణ అవసరం. తరుచు పిల్లలను కంటే ఆరోగ్యం చెడిపోతుంది. ఈ విధంగా పుట్టే పిల్లల ఆరోగ్యం కూడా ఏమంత బాగుండదు. పుట్టే శిశువుల మధ్య ఎక్కువ వ్యవధి ఉండాలి.

కుటుంబ నియంత్రణను సక్రమంతంగా అమలు జరపడానికై మార్గాలను అన్వేషించాలి.

యువతీయువకులకు సలహాలు

'కామ విషయాలలో' విద్యార్థులు చిక్కులలో పడి నైతికంగా పతనం కావడం ఎక్కువ అవుతున్నది. యువతీ యువకులు ఆరోగ్యకరమైన కామ విజ్ఞానాన్ని తెలుసుకోవడం అవసరం. ఇందుకై దేశంలోని వివిధ ప్రాంతాలలో విద్యార్థి సలహా కేంద్రాలను ప్రారంభించాలి.

"సుఖ వ్యాధులు వ్యక్తులను కురూపులుగా చేయడమేకాక వంశపారంపర్యంగా ఈ వ్యాధులు నిలిచిపోయే ప్రమాదం ఉంటుంది."

ముఖ్యమంత్రి ప్రసంగంలో ఇట్లా పేర్కొన్నారు: జనాభా పెరుగుతే చావుల సంఖ్య పెరుగుతుంది కానీ ఆరోగ్య ప్రమాణాలు పెరగవు. కుటుంబ నియంత్రణ, ఆరోగ్య ప్రవర్తన చాలా ముఖ్యమైన సమస్యలయినప్పటికీ గ్రామ గ్రామంలో ప్రచారం చేయడానికి తగినంత సిబ్బంది లభితర ఏర్పాట్లు లేవు.

గ్రామీణప్రజల అజ్ఞానం

కొద్ది అణాలఖర్చుతో "పెన్సిలిన్ ఇంజెక్షన్లు తెచ్చుకొని వేయించుకొంటే సుఖ వ్యాధులనుంచి శాశ్వత విముక్తి పొందవచ్చనే విషయం కూడా తెలియని అజ్ఞానులు అనేకులు పల్లెలలో బాధలు పడుతున్నారు.

"వైద్యులు గ్రామాలకు వెళ్ళడానికి ఇష్టపడటం లేదు. వైద్య విద్యార్థులను జట్లు జట్లుగా గ్రామాలకు పంపించి గ్రామస్థులకు సలహా ఇవ్వడం వైద్యం చెయడం వంటి కార్యక్రమాలను ఒక ఉద్యమంవలె జరిపిస్తే బాగుంటుంది.

"వ్యభిచారం చాలా అసహ్యకరమైన ఆర్థిక సమస్య. ఏ తల్లితండ్రులు కూడా తమ కూతురు ఆ అవినీతికి పాల్పడటాన్ని అంగీకరించరు. కీలర్ (బ్రిటన్ మంత్రి శ్రీ ప్రొఫ్యూమోను వలలో వేసుకొన్న యువతి) కూడా ఇందుకు ఇష్ట పడదు. ప్రతి పట్టణంలోనూ చాలా మంది కీలర్లు ఉంటారు. వ్యభిచారం గ్రామాలలోకంటే పట్టణాలలో ఎక్కువ.

"వ్యభిచారానికి మూల కారణం ఆర్థిక సమస్య. ఈ సమస్యను ముందు పరిష్కరించాలి.

"అవినీతికరమైన ఇటువంటి దురలవాట్ల నివారణ శాసనాల ద్వారా సాధ్యం కాదు. ప్రజల సహకారం ఉండాలి."

కుటుంబ నియంత్రణ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతా గుప్త కూడా మాట్లాడారు. కార్యదర్శి శ్రీమతి సులోచనా [illegible] వందన సమర్పణ చేశారు.

విదేశాలలో డబ్బు ఉన్న మంత్రులు

చట్ట వైరుధ్యం ఏదీ లేదని మంత్రి వివరణ

ఢిల్లీ, ఆగస్టు 21—విదేశీ ధనం నిబంధనలను జారీ చేయకపూర్వంనుంచీ ఒక కేంద్ర మంత్రికీ, ఒక రాష్ట్ర మంత్రికీ విదేశీ ధనం ఖాతాలు ఉన్నవని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. ఎస్. పంజహాజారీ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆ మంత్రుల పేర్లు చెప్పవలసినదిగా శ్రీ పంజహాజారీ కోరగా, "వారు నియమ విరుద్ధంగా ప్రవర్తించి ఉన్నట్లయితే, పేర్లు వెల్లడించవచ్చు. అట్లా జరగలేదు కాబట్టి పేర్లు ప్రకటించ నక్కరలేదు. అది బ్యాంకు వారికీ ఖాతాదారుకూ మధ్యన ఉండే విషయం" అని మంత్రి చెప్పారు.

శ్రీ దయాభాయ్ పటేల్: కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూఉండే మంత్రులు, పతివ్రతలుగా ఉండటం అవసరం కదా.

మంత్రి: ముందు మీరు పతివ్రతగా ఉండటం నేర్చుకొనండి.

శ్రీ భార్గవ: బర్డ్ అండ్ కంపెనీ పద్దులలోకి చూడగా, ఈ ఇదరు మంత్రులేగాక మరికొందరు మంత్రుల పేర్లు వెలువడినాయట నిజమేనా?

మంత్రి: బర్డ్ అండ్ కంపెనీ పద్దులలోకి చూడగా, ఈ ఇద్దరు మంత్రులేగాక మరి కొందరు మంత్రుల పేర్లు వెలువడినాయట నిజమేనా?

మంత్రి: బర్డ్ అండ్ కంపెనీ పద్దులలో మంత్రుల పేర్లు లేవు.

శ్రీ లోకనాథ్ మిశ్రా: ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి పశ్చిమ జర్మనీలోని డసెల్ డార్ఫ్ బ్యాంకులో పెద్ద పద్దు ఉన్నదట.

మంత్రి: గౌరవ సభ్యునికి ఆ విషయం తెలిసి ఉండవచ్చు. నాకు తెలియదు.

శ్రీ పం హజారీ: ఒరిస్సా ముఖ్యమంత్రికి విదేశాలలో ఖాతా ఉన్నదా?

మంత్రి: లేదని చెప్పాను.

శ్రీ ఖోబర్ గాడే: పైన చెప్పినఇద్దరు మంత్రులకూ ఎప్పటినుంచి విదేశాలలో ఖాతాలున్నాయి.

మంత్రి: నిబంధనలు జారీ కాకముందే, 1947 నుంచీ వీరికి ఖాతా ఉంది. నిబంధనల ప్రకారం ఎవరైనా విదేశాల బ్యాంకులలో నిలవలు ఉంచుకోవచ్చును. అయితే రిజర్వు బ్యాంకుకుతెలియజేయకుండా ఆ డబ్బుతో లావాదేవీలు జరపరాదు.

శ్రీశైలం ప్రాజెక్టు ప్రాధాన్యం

ఢిల్లీలో చర్చలకై అధికారుల యాత్ర

హైదరాబాదు, ఆగస్టు 22—శ్రీశైలం ప్రాజెక్టు విద్యుదుత్పత్తి నిర్మాణం కాబట్టి, విద్యుచ్ఛక్తి అత్యవసరం కాబట్టి, నాగార్జున సాగరం పోచంపాడులకు తగు ధనం లేకపోయినా, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణాన్ని మాత్రం కొనసాగించాలని ప్రభుత్వ సంకల్పం.

అయితే శ్రీశైలం డాము ఎత్తు విషయంలో ఇంకా తేలలేదు. ప్రాజెక్టు అధికారులు ఢిల్లీలో చర్చలకై వెళ్తున్నారు. చీఫ్ ఇంజనీరు శ్రీ జి. ఏ. నరసింహరావు కూడా తరుచు ఢిల్లీ వెళ్తూ ఉంటారు. శ్రీశైలం డాము నిర్మాణానికి ప్రాథమిక చర్యలకు సంవత్సరంన్నర పడుతుంది. 1965 జనవరిలో డాము నిర్మాణం ప్రారంభమై 1969 లో విద్యుదుత్పత్తి ప్రారంభమవుతుంది. (ప. వి.)

ఆథోనీ వెడ్జ్‌వుడ్ బెన్ ఎన్నికి విజయం

బ్రిస్టల్, ఆగస్టు 22—తనకు అయాచితంగా జన్మతః లభించిన 'ప్రభు'—బిరుదాన్ని రద్దు చేసుకొనేందుకు ఎంతో ప్రయత్నం చేసిన ఆంథొనీవెడ్జ్‌వుడ్‌బెన్, నిన్న పశ్చిమ ఇంగ్లండు బ్రిస్టల్ నియోజకవర్గం పార్లమెంటు ఉపఎన్నికలో స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురిపై అఖండ విజయం సంపాదించారు.

ఆ ఆంథొనీవెడ్జ్‌వుడ్‌బెన్, లార్డ్సు సభలో తన స్థానానికి రాజీనామా యిచ్చి, కార్మిక పక్ష అభ్యర్థిగా కామన్సుసభకు బ్రిస్టల్ ఉపఎన్నికలో నిలిచారు. కన్సర్వేటివ్, లిబరల్ పక్షాలు వీరికి పోటీ పెట్టలేదు. శ్రీ బెన్‌కు 20,313 వోట్లు, తక్కిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులకు కలిసి 4839 వోట్లు వచ్చాయి.

బ్రిటిష్ కామన్సు సభలో, ఇప్పుడు కన్సర్వేటివ్ తరుపునాయా సభ్యులు 360 మంది, లేబరు సభ్యులు 258 మంది, లిబరల్సు ఏడ్గురు, ఒక ఇండిపెండెంటు సభ్యులు ఉన్నారు. ఇంకా నాల్గు స్థానాలు ఖాళీగా ఉన్నవి.

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

ఇక నా కర్తవ్యాన్ని నెహ్రూ నిర్ణయిస్తారు

ఢిల్లీ వెళ్లుతూ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 24—కాంగ్రెసు పెద్దలు పదవుల రాజీనామా సమస్యపై చర్చించడానికి కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం మొన్నరాత్రి ఢిల్లీ వెళ్లుతున్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి మంత్రులు, శ్రీ బ్రహ్మయ్య వీడ్కోలు చెప్పారు.

"ముఖ్యమంత్రి పదవి వదలి కాంగ్రెసు సంస్థ పనికి వెళ్ళవద్దని చాలామంది నన్ను కోరుతున్నారు. కానీ నేను రాజీనామా యిచ్చాను. ఇక నా ముందు కర్తవ్యాన్ని నిర్ణయించవలసినవారు ప్రధాని శ్రీ నెహ్రూయే"—అని ముఖ్యమంత్రి అన్నారు.

వెనుకబడిన తరగతులు

సంజీవయ్య ప్రభుత్వ ఉత్తర్వు అమలు జరపాలని విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 23—వెనుకబడిన తరగతుల వారి శ్రేయస్సుకై శ్రీ దామోదరం సంజీవయ్య ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వత్తిడి చేసే నిమిత్తం ప్రదేశ వెనుకబడిన తరగతుల సమాఖ్య మొన్న ఇక్కడ సమావేశమై 11 మంది సభ్యులతో కార్యాచరణ సంఘం ఒక దానిని ఏర్పాటు చేశారు. పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ ఎవ్. నాగప్ప ఈ సంఘానికి అధ్యక్షుడు.

వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డు కులాల వారికి ఉద్యోగాల ప్రత్యేకింపు, ప్రత్యేక ప్రమోషన్ సదుపాయాలను గురించి శ్రీ సంజీవయ్య ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసినది.

సమావేశం శ్రీ వేముల కూర్మయ్య అధ్యక్షతన జరిగింది. వివిధ రాష్ట్రాలనుంచి 35 మంది ప్రతినిధులు హాజరయినారు.

శ్రీ గౌతు లచ్చన్న శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు ఉపన్యసించారు.

వివాహంకాని విద్యావతులు

ముఖ్యమంత్రి విచారం

హైదరాబాద్, ఆగస్టు 23—అల్లుళ్లను కొనుక్కో లేనందువల్ల తల్లిదండ్రులకు డబ్బులేక ప్రస్తుత సమాజంలో సౌందర్యవతులు, విద్యావతులు అయిన బాలికలకు కూడా వివాహం కావడం లేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మొన్న ఇక్కడ విచారం వెలిబుచ్చారు.

"కుటుంబనియంత్రణ—విద్యార్థులకు సలహాలు"—పై గాంధీ వైద్య కళాశాలలో జరిగిన సమ్మేళనంలో అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీ రెడ్డి ఇంకా ఇట్లా అన్నారు: "కట్నాలను నిషేధిస్తూ ప్రభుత్వం శాసనాన్ని అమలు జరిపినది. కానీ వరులు రహస్యంగా కట్నాలు పుచ్చుకొంటున్నారు. చదువుకొన్న అమ్మాయిలకు పెళ్లిళ్ళు చేయాలంటే మరీ ఎక్కువ కట్నాలు ఇవ్వాలి. ఒక్కో తండ్రి ఏ డెబ్బై వేలు కట్నమైనా కూడా ఇవ్వవలసి వస్తూ ఉంటుంది. వివాహం తరువాత కూడా కానుకలు ఇస్తూనే ఉండాలి.

"చాలా మంది బాలికలకు వివాహం కాకుండా ఉండటం సాంఘిక దురన్యాయం. దీనిని ఎట్లాగయినా నివారించాలి."

జపాన్‌లో అణుశక్తి ఉత్పత్తి

టోకియో, ఆగస్టు 22—జపాన్ 10000 కిలోవాట్ల థెర్మల్ శక్తికల అణుశక్తి రియాక్టరు అణుశక్తి ఉత్పత్తిలో ప్రథమ దశ నందుకోగల స్థాయికి మొన్న ఉదయం అందుకొన్నది.

ఈ రియాక్టరును జపాన్ స్వదేశంలోనే నిర్మించుకొన్నది. గత సెప్టెంబరులో రియాక్టర్ పని చెయటం ప్రారంభించింది. రేడియో ఐసోటోప్‌ల తయారీకి, ప్లుటోనియం ఉత్పత్తి పరిశీలనకు, అణుశక్తి ఇంధనాలను తిరిగి శుద్ధి చేసుకొనేందుకు మాత్రమే ఈ రియాక్టరును ఉపయోగిస్తున్నారు. అణుశక్తి ఉత్పాదన దీనిలో జరగదు.

పెద్ద పెట్టున మొదటి అణుశక్తి రియాక్టరు 166,000 కిలోవాట్ల శక్తితో పని చేయగల్గినది వేరొకటి టోకియోకు ఉత్తరంగా టోకియో మురాపద్ద ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నది.

త్వరలో మరొక ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఏర్పాటు

ఖనిజాల ఎగుమతి దిగుమతులకోసం

ఢిల్లీ, ఆగస్టు 24—**1963 అక్టోబరు నుంచి కొత్తగా మరొక ప్రభుత్వ వాణిజ్య సంస నెలకొనబోతున్నట్టు అంతర్జాతీయ వాణిజ్య శాఖామంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న లోకసభలో చెప్పారు. ఈ సంస్థ ఇనుపఖనిజం, మాంగనీసుఖనిజం, ఇతర ఖనిజాల ఎగుమతి వ్యవహారాలు, ఇనుము కాక ఇతర లోహాల దిగుమతి వ్యవహారాలు చూస్తుంది.**

రానున్న కొద్ది సంవత్సరాలలో ఎగుమతులు 150 కోట్ల రూపాయల మేరకు పెరుగుతాయనీ, దిగుమతులు 100 కోట్ల రూపాయల మేరకు వుంటాయనీ శ్రీ షా చెప్పారు. వారు ఇంకా ఇలా చెప్పారు. ఇనుపఖనిజం ఎగుమతి 1970—71 నాటికి 200 లక్షల టన్నులకు పెరుగుతుంది. ఇంత పెద్ద వ్యాపారం సాగించే వెలుసుబాటు ఇప్పుడున్న ప్రభుత్వ వాణిజ్య సంస్థకు లేదు. ఈ రెండు సంస్థలకు మధ్య సమన్వయ సాధనకు ఒక సంఘాన్ని స్థాపించవలసి ఉంది.

రవాణా, రేవు సదుపాయాల అభివృద్ధికి గనుల అభివృద్ధికి ఒక బృహత్పథకాన్ని త్వరలో లోక్ సభకు సమర్పిస్తారు. మైసూరులో కొత్త గనులలో దొరకగల ఖనిజాలను ప్రభుత్వం అంచనా వేస్తుంది.

గుజరాత్ ప్రభుత్వం -కాంగ్రెసు విభేదాలు

చర్యలు తీసుకొనడానికై త్రిభువనదాస్‌కు అధికారం

అహమ్మదాబాదు, ఆగస్టు 22—గుజరాత్ ప్రభుత్వం, ప్రదేశ కాంగ్రెసు సంస్థ మధ్య వివాదాల నివారణకై అవసరమైతే రాజ్యాంగ రీత్యా చర్యలు తీసుకొనడానికి ప్రదేశకాంగ్రెస్ కార్యవర్గం అధ్యక్షుడు శ్రీ త్రిభువనదాస్ పటేల్‌కు అధికారం ఇచ్చినది.

పంజాబ్‌లో బస్సు ప్రమాదం: 13 మంది మరణం

గురుదాస్‌పూర్, ఆగస్టు 24—**డల్‌హౌసీకి ఐదున్నర మైళ్ల దూరంలో మొన్న ఒక బస్సు రోడ్డు ప్రక్కనగల 500 అడుగుల లోయలోనికి దొర్లిపోయింది. 13 మంది మరణించారు. నలుగురు గాయపడ్డారు. ఇద్దరు ఏ గాయం తగులకుండా తప్పించుకోగలిగారు. ఒక వ్యక్తి కనిపించడంలేదు. బస్సు పూర్తిగా చిత్తుఅయిపోయింది.**

ఇది పంజాబ్ ప్రభుత్వ రవాణా సంస్థకు చెందిన బస్సు. డల్‌హౌసీ—పఠాన్‌కోట రహదారిపై ఈ ప్రమాదం సంభవించింది. బస్సు పఠాన్‌కోట దిశగా వెళ్తున్నది. మరణించినవారిలో ఇద్దరు స్త్రీలు, ఒక శిశువు ఉన్నారు. 12 మంది వెంటనే మరణించారు. గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో ఒకరు మరణించారు. [illegible] బస్సు వారిలో ఒక సాధువు ఉన్నారు. ఆస్పత్రిలో ఉన్న నలుగురి పరిస్థితి తీవ్రంగా ఉంది.

ఈ సంఘటనపై పంజాబ్ ప్రభుత్వం దర్యాప్తు జరిపిస్తున్నది.

కాశ్మీర్ పరిష్కారానికి శ్రీ షెర్మార్కె సలహా

పాకిస్తాన్‌నుంచి వచ్చిన వార్తలు అబద్ధం

ఢిల్లీ, ఆగస్టు 22—స్వయం నిర్ణయాధికార ప్రాతిపదికపై కాశ్మీరు సమస్యను పరిష్కరించుకోవలసిందని సోమాలీ ప్రధాని శ్రీషెర్మార్కె భారత పాకిస్తాన్లకు సూచించినట్లు పాకిస్తాన్ నుంచి వెలువడిన వార్తలు పూర్తిగా అబద్ధమని ఇక్కడ అధికారవర్గాల ద్వారా తెలిసింది. అసలు శ్రీషెర్మార్కె కాశ్మీరును గురించి ప్రస్తావించనే లేదు. మొన్న పాకిస్తాన్ అధ్యక్షుడు, సోమాలీ ప్రధాని చేసిన సంయుక్త ప్రకటనలో కూడా ఈ విషయం లేదు.

కొత్తగూడెంరామగుండంలలో టెలిఫోన్ ఎక్స్చేంజీలు

కొత్తగూడెం, ఆగస్టు 24—కొత్తగూడెంలో 200 లైన్లు, రామగుండంలో 100 లైన్లతో రెండు ఆటో టెలిఫోన్ ఎక్స్చేంజీలు [illegible] తపాలాశాఖ పరిశీలిస్తున్నది.

నాటక, నాటిక పోటీలు
1963 అక్టోబరు 22 నుండి 27 వరకూ నాటక, నాటిక, సంగీత పోటీలు జరుపబడును. ఉత్తమ నాటక, నాటిక ప్రదర్శనలకు రు. 250 లు, రు. 116 లు, ఉత్తమ రచనలకు రు. 116 లు, ఇతర బహుమతులు ఇవ్వబడును. దరఖాస్తులు సెప్టెంబరు 10 లోగా నాటకమునకు రు. 5 లు, నాటికకు రు. 3 లు, రుసుముతో పంపవలెను. వివరములకు :
సెక్రటరి,
మద్రాస్ సోషల్ & కల్చరల్ క్లబ్బు,
విజయరాఘవాచారి రోడ్డు – మద్రాసు–17.

ప్రకటన
మా ఆఫీసు 1963, జూన్ 10 నుండి దిగువ తెల్పిన విశాలమైన కొత్త చోటుకు మార్చబడినదని మేము ఇందుమూలముగ ప్రకటించుచున్నాము:
19, రాజేంద్రనాథ్ ముఖర్జీ రోడ్డు, (మిషన్‌రో) కలకత్తా-1
టెలిఫోన్లు: 23-4961 & 23-5175
భారత్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
"కిరణ్" లాంప్‌లు & "ట్రాపికల్" ఫాన్‌లు తయారు చేయువారు.
ఏజంట్లు :
ఓరియంటల్ మర్కెంటైల్ కం. లిమిటెడ్,
కలకత్తా – బొంబాయి – ఢిల్లీ – కాన్పూరు – మద్రాసు

4 వ వారం
బి.ఆర్.ఫిలింస్ వారి
గుమ్నామ్

అశోక్‌కుమార్, మాలాసిన్హా, సునీల్‌దత్
దర్శకత్వం బి.ఆర్.చోప్రా
సంగీతం రవి
విజయవాడ - శేష్‌మహల్
రాజమండ్రి - విజయ టాకీస్
రిలీజ్: శ్రీ దుర్గా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్




కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ గారి
దివ్యమైన
మూడు
ఔషధములు
నాణ్యతలో సాటిలేనివి అమోఘంగా పనిచేసి శీఘ్రమే గుణము నిచ్చును


వసంత కుసుమాకర రసం
అమూల్యమైన ఓషధులుగల ఖరీదైన ఆయుర్వేద ఔషధం. మేహ వ్యాధులకు అమోఘంగా పని చేస్తుంది. మధ్య వయస్కులు వృద్ధులు సేవించిన ధాతుపుష్టి, బలము చేకూరును.
సిద్ధ మకరధ్వజం
ఆయుర్వేద మందులలో గొప్ప పేరు, మెదడుకు, నరములకు బలము, పుష్టిచేకూర్చు దివ్యౌషధం దీనిని సేవించిన యువకుల్లా చురుగ్గా ఉత్సాహంగా పనిపాటులు చేయగలరు.
చ్యవనప్రాస
అన్ని ఊపిరితిత్తుల జబ్బులకు, ఆకలిలేమి, నిస్సత్తువ, అనారోగ్యం, తూకం తగ్గిపోవుట మొ॥ వాటికి అమోఘంగా పనిచేస్తుంది. పునరారోగ్య వంతులగుదురు. పిన్నలు, పెద్దలు, వృద్ధులుకూడా ఆరోగ్య మెలగున్నా సేవించినఆరోగ్యాన్ని కొలకొందురు.
adarts/3162
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిడ్. కలకత్తా-1
ఆంధ్రప్రదేశ్‌కు హోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్ అక్కిరెడ్డి ఏజన్సీస్, పల్లిపాటివారివీధి, విజయవాడ—1.

Regd. No. A-4

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802588

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 233 ★ చిత్తూరు: సోమవారం 26-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

రేణిగుంటలో సహకార చక్కెర కర్మాగార స్థాపన సంకల్పం

తిరుపతి, ఆగస్టు 25— రేణిగుంటలో సహకార చక్కెర కర్మాగారాన్ని నెలకొల్పటానికి గల వీలును పరిశీలించవలసినదిగా తిరుపతి సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రారును ప్రభుత్వం ఆదేశించింది. (మ. ఐ.)

'పార్కాలాం' జాతీయం కావాలి

హైదరాబాదు, ఆగస్టు 25— బేగంపేట విమానాశ్రయంలో కొంచెంసేపు ఆగిన శ్రీ కామరాజును పత్రికా ప్రతినిధులు అనేక ప్రశ్నలు వేశారు. శ్రీ కామరాజు సమాధానం ఇవ్వలేదు. శ్రీ కామరాజుకు ఏ ప్రశ్నకైనా సరే "పార్కాలాం" (చూదాం) అని జవాబు ఇవ్వటం అలవాటు. పత్రికా ప్రతినిధులు "పార్కాలాం"ను జాతీయభాషలో నానుడిగా చేయాలని సూచించగా, శ్రీ కామరాజు నవ్వారు.

ఆరుగురు కేంద్రమంత్రుల ఆరుగురు ముఖ్యమంత్రుల రాజీనామా

నెహ్రూ సిఫార్సుకు కాంగ్రెసు కార్యవర్గ ఆమోదం

ముందుముందు మరికొందరి విషయం తెల్పుతారట

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి

ఢిల్లీ, ఆగస్టు 25—

6 గురు కేంద్రమంత్రులు, 6 గురు రాష్ట్ర ముఖ్యమంత్రులు పదవుల నుండి విరమించి పార్టీ కార్యకలాపాలు చేపట్టవలెనని ప్రధాని నెహ్రూ చేసిన సిఫారసులను కాంగ్రెస్ కార్యవర్గం నిన్న అంగీకరించడంతో, కాంగ్రెస్ పునరుజ్జీవనానికి కామరాజ్ పథకం నిర్దుష్ట స్వరూపం ధరించినది.

అఖిలభారత కాంగ్రెస్ సంఘ తీర్మానానుసారం రాజీనామాలు సమర్పించిన వారిలో ఈ క్రింది 6 గురు కేంద్రమంత్రుల రాజీనామా సూచనలు ఆమోదించడం జరిగింది: శ్రీ మొరార్జీదేశాయ్ (ఆర్థికమంత్రి) శ్రీ జగ్జీవన్‌రాం (రవాణా-తంతి, తపాలాశాఖ) శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి (దేశీయాంగశాఖ) శ్రీ ఎస్. కె. పాటిల్ (ఆహార — వ్యవసాయశాఖ) శ్రీ బెజవాడ గోపాలరెడ్డి (సమాచార — ఆకాశవాణిశాఖ) డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి (విద్యాశాఖ).

శ్రీ మొరార్జీదేశాయ్

రాష్ట్ర ముఖ్యమంత్రులలో బక్షీ గులాం మహమ్మద్ (కాశ్మీర్ ప్రధాని) శ్రీ కామరాజ్ (మద్రాసు) శ్రీ విజయానంద్ పట్నాయక్ (ఒరిస్సా) శ్రీ వినోదానంద్ ఝా (బీహార్) శ్రీ చంద్రభాను గుప్తా (ఉత్తర ప్రదేశ్) శ్రీ బి. ఎ. మండ్లాయ్ (మధ్యప్రదేశ్) రాజీనామాలు ఆమోదించారు.

శ్రీ జగ్‌జీవన్‌రాం

6 గురు కేంద్ర మంత్రుల పదవీ విరమణకు ప్రధానమంత్రి తగు చర్యలు తీసుకుంటారు. వారి రాజీనామాలు ఎప్పటినుండి అమల్లోకి వచ్చేది వెంటనే తెలియడంలేదు.

కాని శ్రీ నెహ్రూ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రుల రాజీనామాలు వెంటనే అమలులోనికి వీలు లేదని, వారికి ... ప్రభుత్వం ... కొంత దశలవారీగా అమలు జరగాలని చెప్పారు.

నిన్న చేసిన సిఫారసులుగాక కొంతకాలం తర్వాత తను మరికొన్ని సూచనలు చేయవచ్చునని కూడా శ్రీ నెహ్రూ సూచించారు.

మంత్రుల రాజీనామా సూచనలలో మరికొన్నింటిని అంగీకరించే విషయమై శ్రీ నెహ్రూ తర్వాత సూచనలు చేస్తారని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రుల రాజీనామాలతో మంత్రివర్గ పునర్నిర్మాణం జరిగే రాష్ట్రాలలో అతి విస్తారం కాని మంత్రివర్గాలు నెలకొల్పడం వాంఛనీయమని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

మిక్కుటమైన మంత్రివర్గాల సూత్రాన్ని ప్రధాన మంత్రి కేంద్రంలో కూడా అనుసరిస్తారని భావించబడుతున్నది. కేంద్ర మంత్రివర్గంలో ఏర్పడే ఖాళీలు అన్నింటినీ భర్తీ చేయకపోవచ్చు.

ప్రధానమంత్రి కృతజ్ఞత

కార్యవర్గం నిన్న సాయంత్రం తన గృహంలో సమావేశం ప్రారంభించిన వెంటనే శ్రీ నెహ్రూ సమర్పించిన తన రెండు పేజీల నివేదికలో ముఖ్యమైన ప్రముఖులైన తన సిఫారసులను తెలియచేశారు.

కార్యవర్గానికి తన నివేదికను చదివి వినిపిస్తూ, ప్రభుత్వంలో, సంస్థలో కూడా అగ్రస్థానాలకు చెందిన 6 గురు కేంద్ర మంత్రులుచేసిన సత్ సృష్టికి, ఉదాత్తంగా వారు నిలకడగా చూపిన మర్యాద, సహకారానికి వారికి తాను చాల కృతజ్ఞుడనని చెప్పారు.

కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు యావన్మంది, రాష్ట్ర మంత్రులు అనేకులు రాజీనామా ఇస్తామని సూచించినట్లు కూడా చెప్పారు. విశేష సంఖ్యలో రాజీనామాలు సూచించిన వారినుండి ఎన్నుకోవడం చాల కష్టమైన పని అని పేర్కొన్నారు.



డా॥ బెజవాడ గోపాలరెడ్డి

... తను పదవిలో ఉండవలెనని ఆదేశిస్తూ, సంస్థ కార్యకలాపాలకోసం ఎన్నుకోవలసిన వారి పేర్లను సూచించే బాధ్యత తనపై మోపిన అఖిల భారత కాంగ్రెస్ ఆజ్ఞను తను నెరవేర వలసి ఉన్నదని శ్రీ నెహ్రూ వివరించారు.

కొందరు మంత్రుల రాజీనామావల్ల పరిపాలనకు కొంత కీడు కలగవచ్చు. కాని వారిని అందరినీ ప్రభుత్వంలో ఉంచినప్పుడు కూడా పార్టీ పునర్వ్యవస్థీకరణపై అఖిల భారత కాంగ్రెస్ తీర్మానంలోని భావం అంతా పోతుంది. కాబట్టి తను ఈ రెండు ఆలోచనలమధ్య హెచ్చు తగ్గులు లేకుండా చూడవలసి వచ్చిందని పేర్కొన్నారు. తను సిఫారసులు చేయడంలో పరిపాలనకు దెబ్బ లేకుండా చూడడంతోపాటు కాంగ్రెస్ తీర్మానంలోని ప్రధాన ఉద్దేశం నెరవేరే సంగతిని కూడా దృష్టిలో ఉంచుకోవలసి వచ్చిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఇది వర్తిస్తుందని చెప్పారు.

ఈ విషయంలో కేంద్రం రాష్ట్రాలలోని తన సహచరులు అందరు తనకు హృదయపూర్వక సహకారం ... ప్రకటించారు.

ఏ రాష్ట్రంలో కూడా ఖాళీ ఏర్పడకుండా సొంత వ్యాప్తి అట్టి రాష్ట్రాలలో మార్పులు అమలు జరపవచ్చునని నొక్కి చెప్పారు. ఆలస్యం వాంఛనీయం కానప్పటికీ, మార్పులు సరళంగా జరిగేందుకు పట్టింపుగా పని. పోయేందుకు రాష్ట్రాలలో కొంత వ్యవధిని అనుమతించవచ్చునని అన్నారు.

కాంగ్రెస్ సంపాదించిన పదవులు అధికారం చేత ప్రజలు అవర్ణింపబడదు కాంగ్రెస్‌కు ముఖ్యతం కాదని ప్రధానంగా స్పష్టం చేయదలచి కాంగ్రెస్ తీర్మానం ఆధారపడినట్లు ... 'ముఖ్యమంత్రులు ...' చెప్పారు. పదవులు అధికారాలన్న వ్యామోహాన్ని ఎలా అగ్గించాలన్నది ఎల్లప్పుడు ప్రశ్నగా ఉంటున్నదని పేర్కొన్నారు. అంతేకాక నిజాయితీపూర్వకంగా (కాంగ్రెస్) తీర్మానాన్ని అంగీకరించినప్పుడు, సంస్థ సేవకోసం ఇతర రకాల ప్రజా సేవకోసం పదవులనుండి విరమిస్తున్నవారు అగ్రశ్రేణి వ్యక్తులుగా ఉండాలని చెప్పారు.

కార్యవర్గ ఆశ్చర్యం

ఆమోదింపబడిన రాజీనామాల జాబితాలో కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్, కేంద్ర మంత్రులు శ్రీ గోపాలరెడ్డి, డాక్టర్ శ్రీమాలి పేర్లు చేర్చినందుకు కార్యవర్గం ఆశ్చర్యపడినట్లు తెలుస్తున్నది.

కార్యవర్గ సమావేశం 90 నిమిషాలకుపైగా జరిగింది.

ఆగస్టు 10 తేది అఖిల భారత కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానంలో, మంత్రుల పదవీ విరమణతోపాటు సంస్థను పునరుజ్జీవింపచేసే ... రూపొందించే కార్యక్రమం సిద్ధం చేయాలని సూచించారు.

ఇప్పటి కార్యవర్గ సమావేశంలో పార్లమెంటరీ సంఘ పునర్నిర్మాణం, సంస్థ వ్యవహారాలకోసం ఒక సంఘాన్ని నియమించడం అందుకు తొలి చర్యలుగా భావిస్తున్నారు. ఈ సంఘం పార్టీ కార్యకర్తల శిక్షణకు పథకం సరికొత్త సభ్యత్వ నివారణకు నిబంధనలు తయారు చేయడమేగాక పార్టీ మెరుగ్గా పని చేసేందుకు నిబంధనావళికి సవరణలు సూచిస్తారు.

కార్యవర్గ సమావేశ ప్రారంభానికి ముందు శ్రీ సి. బి. గుప్తా, శ్రీ వినోదానంద్ ఝా, శ్రీ కైరాన్, శ్రీ పట్నాయక్‌లతో ప్రధాని వేర్వేరుగా సమావేశాలు జరిపారు.

ఢిల్లీకి వచ్చిఉన్న కొందరు ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం కూడా జరిపారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కొంతసేపు శ్రీ నెహ్రూతో గడిపారు.

దశలవారీగా కేంద్ర మంత్రుల విడుదల

రాజీనామాలు ఆమోదించిన 6 గురు కేంద్ర మంత్రులను దశలవారీగా విడుదల చేస్తారని తెలుస్తున్నది.

(మిగతా 3 వ పేజీలో)

మంత్రుల తొలగింపు రాజ్యాంగ విరుద్ధం

శ్రీ మున్షీ వ్యాఖ్య

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బొంబాయి, ఆగస్టు 25— శాసనసభలకు బాధ్యులైన మంత్రులను పార్టీ ఆదేశానుసారం తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ కె. యం. మున్షీ అన్నారు.

ముఖ్యమంత్రులైనవారు ప్రభుత్వం నుండి తప్పుకోవడంవల్ల ఏర్పడిన ... రాజ్యాంగానికి అతీతం కాదని అన్నారు.

ఈ పథకం అంతా విఫలం కాబోతున్నది. దేశంలో అవాంతర స్థితి నెలకొని ఉన్న సమయంలో ఈ వ్యవహారం మరింత విందాస్పదమని శ్రీ మున్షీ పేర్కొన్నారు.

10 ఏండ్లుగా కాంగ్రెసులో ప్రజాస్వామ్యం క్షీణించింది

బొంబాయిలో శ్రీ పాటిల్ వివరణ: 'కుడి-ఎడమ' కొత్త జాడ్యంపై హెచ్చరిక

బొంబాయి, ఆగస్టు 25—కామరాజ్ పథకాన్ని అనుసరించి మంత్రి పదవికి తను యిచ్చిన రాజీనామాకు తిరుగులేదని, వీలైనంత త్వరగా మంత్రి పదవినుండి తప్పించవలసిందని తను ప్రధాన మంత్రిని కోరినట్లు కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న ఇక్కడ బొంబాయి కాంగ్రెస్ సంఘ సమావేశంలో చెప్పారు.

ఆహార శాఖను తను నిర్వహించిన తీరుపై కమ్యూనిస్టు సభ్యుల విమర్శలవల్ల తను మంత్రి పదవినుండి విరమించుకోవడం లేదని శ్రీ పాటిల్ స్పష్టం చేశారు.

కొత్త రక్తం ఎక్కించడంద్వారా కాంగ్రెసును పునరుజ్జీవింప చేయవలసిన అవసరం ఉందని అన్నారు.

కాంగ్రెస్‌లో వ్యాపిస్తున్న కొత్త జాడ్యం—కుడి ఎడమ తత్వాలు—విషయంలో కాంగ్రెస్ వాదులు మోసపోరాదని, కాంగ్రెసును చీల్చి బలహీనపరిచేందుకు కమ్యూనిస్టులు పన్నిన ఎల అది అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌వాదులు ఆ ఎత్తుకు లోబడరని ఆశిస్తున్నట్లు కూడా చెప్పారు.

కాంగ్రెస్‌లో ముఠాతత్వం కూడా వ్యాపిస్తున్నదని, సంస్థ సమైక్యతకోసం కాంగ్రెస్ వాదులు ధైర్యంగా ముందుకు వచ్చి స్వేచ్ఛగా వారి అభిప్రాయాలు ప్రకటిస్తూ, వారి పలుకుబడిని ఉపయోగించినప్పుడే ఆ ధోరణిని అరికట్టడం సాధ్యమని వివరించారు.

శ్రీ ఎస్. కె. పాటిల్

గత 10 ఏండ్లలో పార్టీ సంస్థల్లో ప్రజాస్వామ్యం నెమ్మదిగా హరించిపోతుందని వెల్లడించారు. కాంగ్రెస్‌వాదులు పార్టీ చర్చల్లో అన్నిటికి తలలూపే రణి చూపుతూ, వివాదాస్పదమైన విషయాలను బహిరంగ చర్చలోకి తీసుకొని వచ్చే నిమిత్తం వార్తా పత్రికలలో తొందరపడి ప్రకటనలు చేయడం ఇందుకు కారణమని అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ పాటిల్ కేరళ ఉదంతాన్ని ప్రస్తావిస్తూ అలాంటి ధోరణులపై గట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

చిత్రజగత్తు!

'ఇదిగో-రుచీ... రంగూ... వాసనా లేని ఈ కూర ఏం కూర?...'

'ఏమో!..మీరు తెచ్చిన వంటల పుస్తకంలో చదివే చేశాను!...'

రాజగిర్‌వద్ద వేడినీటి బుగ్గలు

పాట్నా, ఆగస్టు 25—ఇక్కడికి 70 మైళ్ళ దూరాన ఉన్న రాజగిర్‌లో గల వేడినీటి బుగ్గలు ఆరోగ్యానికి మంచివని వైద్యులు తేల్చారు. జఠర కోశంలో పుండు, మేహవాతం, చిడుము, గ్రహణి వగైరా వ్యాధులలో 80 శాతం ఈ బుగ్గలలో స్నానం వలన నయమైనాయట.



శ్రీ విజయానంద్ పట్నాయక్

కాంగ్రెస్ పార్లమెంటరీ సంఘ పునర్నిర్మాణం

సభ్యుల సంఖ్య 7 కు హెచ్చింపు

ఢిల్లీ, ఆగస్టు 25—కాంగ్రెస్ పార్లమెంటరీ సంఘ సభ్యుల సంఖ్యను 5 నుండి 7 కు పెంచుతూ సంఘాన్ని పునర్నిర్మాణం చేయాలని కార్యవర్గం నిన్న నిశ్చయించింది.

7 గురు సభ్యులుగాక, కాంగ్రెస్ అధ్యక్షుడు మామూలుగా పార్లమెంటరీసంఘానికి అధ్యక్షుడుగా ఉంటారు.

ఈ మార్పును అఖిల భారత కాంగ్రెస్ సంఘం జైపూర్‌లో జరుగనున్న మహాసభలో నిబంధనావళి సవరణ ద్వారా ఆమోదించవలసి ఉన్నది. అంతవరకు పార్లమెంటరీ సంఘ కొత్త శాశ్వత ఆహ్వానితులుగా సంఘ సమావేశాలకు హాజరు అవుతుంటారు.

కొత్త పార్లమెంటరీ సంఘ తొలి సమావేశం వారం రోజుల్లో జరుగుతుందని భావిస్తున్నారు.

పార్లమెంటరీ సంఘ కార్యకలాపాలకు తను పూర్తికాలం వినియోగించలేకపోతున్నందున్న సంఘ సభ్యత్వానికి శ్రీ యు. యన్. ధేబర్ నిన్న రాజీనామా యిచ్చారు.

కొత్త పార్లమెంటరీ సంఘంలో కాంగ్రెస్ అధ్యక్షుడుగాక శ్రీ మొరార్జీదేశాయ్ శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీ కె. కామరాజ్, శ్రీ జగ్జీవనరాం, హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, శ్రీ యస్. కె. పాటిల్ సభ్యులుగా ఉంటారు.

నిబంధనావళి సవరణ మీదట శ్రీ మొరార్జీదేశాయ్ రాజీనామా ఇచ్చిన శ్రీ ధేబర్‌స్థానం ఆక్రమిస్తారని, శ్రీ శాస్త్రి శ్రీ పాటిల్ కొత్త శాశ్వత సభ్యులుగా ఉంటారని తెలుస్తున్నది. అంతవరకు వారిని పార్లమెంటరీ సంఘ సమావేశాలకు శాశ్వత ఆహూతులుగా ఉంటారు.

పార్లమెంటరీ సంఘ సమావేశాలకు శ్రీ నెహ్రూను ఎల్లప్పుడు ఆహ్వానిస్తున్నారు.

ప్రత్యేకంగా కాంగ్రెస్‌వాదులపై వచ్చే తీవ్రమైన ఫిర్యాదులు అవినీతి ఆరోపణలను గురించి దర్యాప్తు చేసే నిమిత్తం పార్లమెంటరీ సంఘం ఒక ఉపసంఘం నియమిస్తుందని కూడా కార్యవర్గం నిర్ణయించింది.

సంస్థకు సంబంధించిన వ్యవహారాలకోసం మరొక సంఘం నియమించాలని కార్యవర్గం నిశ్చయించింది. కామరాజ్ పథకంపై అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఆమోదించిన తీర్మాన ఉద్దేశాన్ని నెరవేర్చడం ఈ సంఘ ప్రధాన బాధ్యతగా ఉంటుంది. దీనిలో కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, శ్రీ కామరాజ్, శ్రీ జగ్జీవనరాం, శ్రీ ధేబర్, శ్రీ యస్. కె. పాటిల్ శ్రీ అతుల్య ఘోష్, శ్రీ బి. పట్నాయక్ శ్రీ సి. బి. గుప్తా, శ్రీ బక్షీగులాం మహమ్మద్, సభ్యులు.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ సంఘానికి అధ్యక్షుడు.

కాశ్మీర్‌లో ఆందోళన

దేశంకోసం రాజీనామా ఇచ్చినట్లు బక్షి వివరణ

శ్రీనగర్, ఆగస్టు 25—ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ రాజీనామా ఇచ్చిన వార్త తెలియగానే, ఇక్కడ చాలామంది దుకాణాలు మూసివేశారు. రాజీనామా ఇవ్వరాదని నినాదాలు చేస్తూ ప్రధాని కారు వెంట పడిచారు. శ్రీ గులాంమహమ్మద్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరైలాగానే ఈ ఉద్రేకంపు ఏటు తైనది. రాజీనామా ఇస్తున్నానని శ్రీ గులాం మహమ్మద్ సాటి మంత్రులకుగానీ, జాతీయ మహాసభవారికిగానీ చెప్పలేదట.

దేశప్రజల సంక్షేమంకోసం, శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని బలపరచటంకోసం తాను రాజీనామా ఇచ్చానని శ్రీ గులాంమహమ్మద్ చెప్పారు. కాశ్మీరు పరిస్థితులను బాగా ఎరిగి, చర్చించే శ్రీ నెహ్రూ తన రాజీనామాను ఆమోదించినారని, శ్రీ నెహ్రూ మాట తనకు శిరోధార్యమనీ ప్రధాని చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షల ఒప్పందంలో నేపాల్

ఖాట్మాండు, ఆగస్టు 25— అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై నేపాల్ రేపు లండన్‌లో, మాస్కోలో, వాషింగ్టన్‌లో సంతకాలు పెట్టున్నదనీ, అక్కడి రాయబారులకు ఆదేశాలు వెళ్లినవనీ ప్రకటించారు.

బిగంపేటలో కామరాజ్‌కు స్వాగతం

ఆంధ్రప్రభ ప్రతినిధి

హైదరాబాదు, ఆగస్టు 25— శ్రీ కామరాజు, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ నిజలింగప్ప, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నేడు ఢిల్లీ నుంచి మద్రాసుకుపోతూ, శ్రీ సంజీవరెడ్డితోపాటు బీగంపేట విమానాశ్రయంలోదిగగా, కాంగ్రెసువారు శ్రీ కామరాజుకు ఘనంగా స్వాగతమిచ్చారు.



శ్రీ కామరాజ్

శ్రీ లాల్‌బహదూర్, శ్రీ కామరాజ్ ఈ అక్టోబరులో శ్రీశైలానికి వస్తారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. శ్రీ కామరాజ్ చాలా హుషారుగా ఉన్నారు. "మద్రాసు శాసనసభా కాంగ్రెసు పక్షం మరొక నాయకుని ఎన్నుకుంటుందా? ఎప్పుడు ఎన్నుకుంటుంది?— మీరు ముందు ముందు ఢిల్లీలో ఉంటారా?—" అని పత్రికా ప్రతినిధులు అడగగా శ్రీ కామరాజ్ "చెప్పేది ఏమీలేదు. ఇవన్నీ నేను ఇక్కడ మొదటిసారిగా వింటున్న ప్రశ్నలు" అన్నారు.

ప్రశ్న:—అసలు కామరాజ్ పథకం స్వరూప స్వభావాలు ఏమిటి?

శ్రీ కామరాజ్:— మీకు తోచినట్లు ఊహించుకోండి. నేను సరాసరి మదురైకి వెళ్తున్నాను. ఇదేమాట మద్రాసులో, తిరుచిరపల్లిలో మదురైలోని పత్రికా ప్రతినిధులకు కూడా చెప్తాను.

ప్రశ్న:—మీనాక్షిదేవి దర్శనం చేసుకోవాలని అనుకొంటున్నారా!

శ్రీ కామరాజ్:— అవును.

ప్రశ్న:— మీవద్దనుంచి సమాచారం ఏదీ పుట్టుకురాదేమి?

శ్రీ కామరాజ్:— పత్రికలవారు అందరూ అట్లాగే అంటున్నారు. ఏమన్నా ఉంటే చెప్తాను. అంతా ఢిల్లీనుంచి తెలిసిపోయింది. ఇక చెప్పేది ఏమి ఉంది?

నాలాగా మాట్లాడడు!

శ్రీ సంజీవరెడ్డి:— కామరాజుచేత మాట్లాడించటం సాధ్యంకాదు. కామరాజు వాలాంటివాడుకాదు. నేను ఏవేవో మాట్లాడి చిక్కులలో పడ్తూ ఉంటాను. (నవ్వులు) నేను కామరాజుతో ఇన్నాళ్లనుంచి 30 ఏళ్లనుంచి స్నేహం చేస్తున్నా, ఈ గుణం అలవడలేదు. ఇక ఇప్పుడు నేర్చుకునే కాలమూ కాదు (నవ్వులు).

మంత్రులు, ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు, శాసన సభ్యులు అనేకులు విమానాశ్రయానికి వచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ముఖ్యమంత్రిగా ఉంటున్నందుకు శాసన సభ్యులనేకులు సంతోషం వెల్లడించారు.

తర్వాత శ్రీ సంజీవరెడ్డి నివాసానికి పత్రికా ప్రతినిధులు వెళ్లి, సంగతులు ఏమిటని అడగగా, శ్రీ సంజీవరెడ్డి "నన్ను ఏమి చెప్పమంటారు? ఇది దశలవారీగా జరిగే కార్యక్రమమని ప్రధాన మంత్రి చెప్పారు" అని అన్నారు.

శ్రీ గోపాలరెడ్డి సేవలు ఇక లభిస్తాయి

"పెద్ద కాంగ్రెసు నాయకుడైన డా॥ బెజవాడ గోపాలరెడ్డి సేవలు ఇక కాంగ్రెసు సంస్థకు లభిస్తాయి" అని తాను సంతోషిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఇప్పటి మంత్రివర్గం రాష్ట్రంలో కొనసాగుతుందా అని అడుగగా, శ్రీ సంజీవరెడ్డి ఏమీ సమాధానం చెప్పలేదు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాల పరిశీలన నిమిత్తం, శ్రీ చవాన్‌కు మారుగా మంత్రి పదవిలేని మరొక నాయకునిని పంపుతారని ఇక్కడి కాంగ్రెసువారు అనుకుంటున్నారు. ఇదిగాక ఆంధ్రరాజకీయాలపై శ్రీ కామరాజు ఆది ప్రాయాలకు ఢిల్లీలో పరిగణన లభిస్తుందని కూడా అనుకుంటున్నారు.

శ్రీ అల్లూరికి శాసన మండలి అధ్యక్షపదవి?

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును, శాసన మండలి అధ్యక్షుడుగా ఉండవలసినదిగా, ముఖ్యమంత్రి కోరినట్లు కూడా చెప్తున్నారు.

ప్రదేశ కాంగ్రెసు సభ్యుల్లో చాలా అల్పమైనవసీ, విభేదాలు ఊహాజనితమైనవనీ, ప్రదేశ కాంగ్రెసు కార్యవర్గంలో అన్ని గ్రూపులకూ ప్రాతినిధ్యం ఇవ్వటానికి తాను యత్నించనని ముఖ్యమంత్రి సూచించారు. అల్ప సంఖ్యాకులు కొందరు, మిగిలినవారితో సమాన ప్రాతినిధ్యం కావాలంటున్నారనీ, తగాదాలు ఉంటే ఎవ్వరూ హర్షించరనీ, కొద్దిమంది చేసే పనులు పెద్ద తిరుగుబాటుకాదనీ కూడా అన్నారు. అల్ప సంఖ్యాకులను ఆదరించినట్లే అధిక సంఖ్యాకులను గౌరవించాలని కూడా ముఖ్యమంత్రి అంటున్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగా ఉంటుందనీ, ప్రస్తుతం రాజకీయ సుస్థిరత కలిగిందనీ, పరిపాలన బాగున్నదనీ, ఈ స్థితిని పోగొట్టుకోరాదనీ అన్నారు.

బక్షి గులాం మహమ్మద్ రాజీనామా కథ

కాంగ్రెసు నాయకులకు త్వరలో వివిధ బాధ్యతల అప్పగింత



బక్షీ గులాం మహమ్మద్

మద్రాసు, ఆగస్టు 25—

శుక్రవారంనాడు కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరైన కాశ్మీర్ ప్రధాని బక్షి గులాం మహమ్మద్, తన పదవికి రాజీనామాను శ్రీ నెహ్రూ చేతుల్లో పెట్టారు. శ్రీ గులాం మహమ్మద్ కాంగ్రెసులో లేదు కాబట్టి, వారు రాజీనామా ఇవ్వనక్కరలేదని చెప్పినా, వినకుండా, తాను వెంటనే కాంగ్రెసులో చేరుతున్నానని చెప్పారు.

ఆ విధంగా వారి రాజీనామాను అంగీకరించవలసి వచ్చినదని, శ్రీ కామరాజ్ చెప్పారు.

(కాశ్మీర్‌లో జాతీయ మహాసభ ఉన్నది. అది కాంగ్రెసు లాంటిదే కానీ, కాంగ్రెసులో అంతర్భాగం కాదు.)

పదవులకు రాజీనామాలు ఇచ్చిన కాంగ్రెసువారు సంస్థలో ఏవి బాధ్యతలు నిర్వహించాలో ... కాంగ్రెసు అధ్యక్షునికి ప్రధానమంత్రి సూచిస్తారని శ్రీ కామరాజ్ చెప్పారు.

మదురై నుంచి తిరిగి వచ్చిన తర్వాత శాసనసభా కాంగ్రెసు పక్ష సమావేశ ముహూర్తాన్ని నిర్ణయిస్తాననీ, ఆదివారంలో కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయటానికి తగు కార్యక్రమం నిర్ణయించే నిమిత్తం రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరపవలసినదిగా రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని కోరుతున్నానని కూడా శ్రీ కామరాజ్ చెప్పారు. శ్రీ కామరాజ్ తర్వాత శ్రీ భక్తవత్సలం ముఖ్యమంత్రి అవుతారని కాంగ్రెసువారు భావిస్తున్నారు.

ఉత్తరప్రదేశ్ నాయకత్వం

శ్రీ గుప్తా అభిప్రాయం

లక్నో, ఆగస్టు 25— కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరై, ముఖ్యమంత్రి శ్రీ చంద్రభాను గుప్త తిరిగివచ్చారు.

"ముఖ్యమంత్రి పదవిని వదలి, సంస్థ కార్యక్రమంలోకి దిగాలని ఎందుకంత నిర్ణయించుకొన్నారు" అని అడుగగా, శ్రీ గుప్తా ఇట్లా చెప్పారు:— "నన్ను సంస్థలో పనిచేయవలసినదిగా కాంగ్రెసు ఆదేశించింది. క్రమశిక్షణగల సేవకుడుగా నన్ను ఎప్పుడు ఏ హోదాలో ఏమి చేయమంటే, ఆ పని చేస్తాను".

"మీ తర్వాత ఎవరు ముఖ్యమంత్రి అవుతారు?" అని అడగగా, "ఆ విషయాన్ని పార్టీ నిర్ణయించాలి. నా అభిప్రాయం ... చెప్పను" అన్నారు.

స్ప్లిట్, ఆగస్టు 25—"సామ్యవాద కృషి విభజన విధానం" విషయంలో యుగోస్లేవియా యూరోపులోని ఇతర సామ్యవాద దేశాలకు సన్నిహితంగా వచ్చిందని రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ నిన్న ఇక్కడ ఒక ప్రసంగంలో వ్యాఖ్యానించారు.

సామ్యవాద కృషి విభజన విధానం అనేది తూర్పు యూరోపు కమ్యూనిస్టు దేశాల సమష్టి వివాదానికి మారుపేరు.

ముందు ముందు అనేక సంఘటనలు

తిరువనంతపురం, ఆగస్టు 25—కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరై ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ తిరిగి వచ్చారు. ప్రస్తుతం కొందరు నాయకులను రాజీనామా ఇమ్మని ఆదేశించటం, కాంగ్రెసు కార్యక్రమంలో మొదటిదశలని, ముందుముందు మన ఊహకు తట్టని అనేక సంఘటనలు జరగనున్నాయనీ శ్రీ శంకర్ చెప్పారు. కాంగ్రెసువారు సంస్థను బాగు చేయటానికి తీసుకుంటున్న ఈ చర్యలు కొంతవరకు నచ్చుతుంటాయని కూడా చెప్పారు.

సెర్వోటాల్

నరముల బలహీనతకున్నూ, రక్త పోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.

8 ఔ సీసా 5-75 పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ-2.

సింకారా



పిల్లలకెంతో ఇష్టము
పారిస్
మిల్క్ టాఫీ
తయారీ:
పారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

కాఫీ బోర్డు
బెంగుళూరు-1.

1963, సెప్టెంబరు నెలకు పూల్ కాఫీ అమ్మకపు బహిరంగ పూల్ కాఫీ వేలముల, స్థానిక అమ్మకముల ప్రోగ్రాము.

పూల్ కాఫీ అమ్మకము, బహిరంగ పూల్ కాఫీ వేలము, స్థానిక కాఫీ అమ్మకములు 1963 సెప్టెంబరునెలలో దిగువ తెల్పిన చోట్లలో ఆయా వాటికి ఎదురుగా తెల్పబడిన తేదీలలో జరుపబడును.

పూల్ కాఫీ అమ్మకములు

1. విజయవాడ	10—9—63
2. మైసూరు	19—9—63
3. కోయంబత్తూరు	30—9—63

1963 సెప్టెంబరు నెలలో బహిరంగ పూల్ కాఫీ వేలములు లేవు.

స్థానిక కాఫీ అమ్మకములు

1. విజయవాడ	9—9—63
2. గుంటూరు	12—9—63
3. మద్రాసు	16—9—63
4. బెంగుళూరు	13—9—63
5. [illegible]	16—9—63
6. తిరుచ్చి	18—9—63
7. తంజావూరు	20—9—63
8. మదురై	25—9—63
9. పాలకోట	27—9—63
10. [illegible]	25—9—63
11. [illegible]	27—9—63
12. [illegible]	30—9—63
13. [illegible]	30—9—63

[illegible]

ఆర్. సతీష్ చందర్,
[illegible] కాఫీ మార్కెటింగ్ ఆఫీసరుకూను.

బెణ్ణంగూరులో నాటక ప్రదర్శన

హోసూరు, ఆగస్టు 19—బెణ్ణంగూరు గ్రామం, విజయ [illegible] నాటక మండలివారు 'అనురాగ' అనే తెలుగు సాంఘిక నాటకాన్ని శ్రీ కే. ఎస్. కోదండరామయ్య అధ్యక్షత క్రింద ప్రదర్శించారు. నాటక మండలి ప్రధాన నాయకులలో నొకరగు, శ్రీ బి. ఎస్. నారాయణరెడ్డి నాటక రచయిత—పైగా ప్రధాన పాత్ర ధరించారు.

నాటు పెద్దలు శ్రీ లక్ష్మణరెడ్డి, శ్రీ బి. ఆర్. పిల్లారెడ్డి, శ్రీ చంద్రారెడ్డి తోడ్పడి ప్రోత్సహించారు. బెంగుళూరులోని బి. ధనపాల్ అండ్ సన్సు వారు ప్రత్యేకమైన శ్రద్ధతో అలంకరణ నిర్వహించారు. నాటకంలో శ్రీ బి. ఎస్. నారాయణరెడ్డి, శ్రీ పి. తిమ్మప్ప, శ్రీ కే. టి. రామప్ప, శ్రీ రామిరెడ్డి, శ్రీ మునిరెడ్డి, శ్రీ డి. ఎస్. ముత్యప్ప, శ్రీ విజయప్రకాశ్, శ్రీ నారాయణరావు, శ్రీ ఎం. రాజన్, శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ నరసింహన్, శ్రీ నారప్ప మొదలగు వారు నటించారు. బెంగుళూరునుండి వచ్చిన లలితకుమారి, కుమారి శీలావతి, కళ, అమోఘంగా నటించారు.

అధ్యక్షుడు శ్రీ కోదండరామయ్య నటీనటుల ప్రజ్ఞకు పరిచయమిస్తూ, విజయనాటకమండలివారిని, ముఖ్యంగా శ్రీ నారాయణరెడ్డిని, మరియు శ్రీ కే. టి. రామప్ప అభినందించారు. హోసూరు, మండల కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ రంగస్వామి [illegible] ఉన్నత పాఠశాల తెలుగు పండితుడు శ్రీ ఆర్. [illegible] ఉపన్యసించారు. [illegible] ప్రధానోపాధ్యాయుడు శ్రీ తిమ్మయ్య [illegible] తోడ్పడ్డారు.

హైదరాబాదులో సాంకేతిక కళాశాల

హైదరాబాదు, ఆగస్టు 25—జాతీయ ఇన్‌స్టిట్యూట్ భాషాభివృద్ధి సంఘం వారు ఇక్కడ డా. రాజేంద్రప్రసాద్ పేర ఒక విజ్ఞానశాస్త్ర సాంకేతికశాస్త్ర కళాశాలను స్థాపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది సాయంత్రపు కళాశాలగా పనిచేస్తుంది. పిసిలో పి. యు. సి. లను చేర్చుకుంటారు. వైద్యశాస్త్రం, ఇతర శాస్త్రాలు నేర్పుతారు. గణితోపాటు సివిల్, ఎలక్ట్రికల్, కాలిరం ఇంజనీరింగ్ టెక్నాలజీలో సాంకేతిక విజ్ఞాన పరిశోధనశాలను కూడా ఏర్పాటు చేయాలని సంకల్పించారు. ఈ క్రిందివారు స్థాపక మండలిగా ఏర్పడి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ సంస్థను అనుబంధసంస్థగా తీసుకోవాలని అభ్యర్థించారు: శ్రీ పి. రామచంద్రారెడ్డి, మహబూబ్‌నగరం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి, శ్రీ మంజూర్ హుస్సేన్ (వక్తులు). శ్రీయుతులు పద్మజానాయుడు, నూతపాటి హనుమంతరావు, యు. ఎస్. ఠేబర్ ఈ ప్రయత్నాన్ని ప్రోత్సహించినట్లు ఇన్‌స్టిట్యూట్ భాషాభివృద్ధి సంఘం కార్యదర్శి శ్రీ హేరంబ్ తెలియజేస్తున్నారు.

పుణ్యానికి పోతే పులి పట్టుకుంది!

నగరి, ఆగస్టు 20—తిరుత్తణిలో ఆడికృత్తికై ఉత్సవాలలో పోలీసుల బందోబస్తు కట్టుదిట్టంగా చేశారు. ఈ ఉత్సవాలలో దొంగతనాలు జరిగినవి. తిరునాళ్ళ చూడడ నికి వెళ్ళిన వారిలో చాలామందిని పట్టుకొని వారిని నిర్బంధించడం జరిగింది.

ఈ నిర్బంధంలో చిక్కుకున్న వారిలో ఎక్కువ మంది నగరి ప్రాంతం వారు. వీరిలో ఉపాధ్యాయులు, సరి టర ఉద్యోగులు, స్త్రీలు ఉన్నారు. రేకికి జామీను పత్రాలు సమర్పించి, వీరిని విడిపించుకొనటానికి నానాతిప్పలు పడ్డారు.

అసలు దొంగలను పట్టడం మాని పోలీసులు తిరునాళ్ళ చూచిరావటానికి వెళ్ళిన వారిని పట్టి నిర్బంధించడం జరిగింది.

పోలీసులు కొందరిని మద్రాసు సెంట్రల్ జెయిలుకు పంపడం కూడా జరిగింది. (మ.వి.)

కడప పట్టణ ఉపాధ్యాయ సంఘ సమావేశం

కడప, ఆగస్టు 20— కడప పట్టణ ప్రాథమికోపాధ్యాయ పరిషత్తు సమావేశము శ్రీ బి. సుబ్బన్న అధ్యక్షతన జరిగెను. సంబై మంది ఉపాధ్యాయులు హాజరైనారు. జిల్లాలో ఉపాధ్యాయ పరిషత్తు చేసిన కృషిని గురించి శ్రీ బి. సుబ్బన్న వివరించారు. తరువాత కె. సుబ్బయ్యసెట్టి ప్రసంగించారు. రిటైర్డు టీచర్లకు పెన్షన్ సౌకర్యాలు వెంటనే కల్పించాలనీ, ఉపాధ్యాయుల యోగ్యతలనుబట్టి అసలు వేతనము నిర్ణయించవలెనని, క్రాఫ్ట్ మాస్టర్లకు ఎక్కడ పనిచేయుచున్నను సమాన వేతనములు నిర్ణయించవలయునని, ఉపాధ్యాయులకు గృహవసతులు కల్పించవలయునని, పార్టుటైం హిందీ పండితులకు పూర్తి పనిని కల్పించి పూర్తి జీతము యివ్వవలెనని, స్పెషల్ ఎలిమెంటరీ పాఠశాలల హెడ్‌మాస్టర్లకు డ్యూటీ అలవెన్సు యిస్తూ [illegible] నిర్ణయించాలని, నాన్‌గెజిటెడ్ ఉద్యోగులవలె ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా మెడికల్ అడ్వాన్సులు యివ్వాలన్న తీర్మానాలు చేశారు.

కడప జిల్లా ఉపాధ్యాయ పరిషత్తు ద్వితీయ మహాసభ కడప పట్టణంలో జరుపుటకు నిశ్చయించి శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి, శ్రీ బి. వెంకటసుబ్బయ్య అధ్యక్ష కార్యదర్శులుగను శ్రీ ఎస్. గౌస్‌మొహిద్దీన్ కోశాధికారిగను, మరి 25 మందితో ఒక ఆహ్వాన సంఘము ఏర్పాటు చేశారు.

శ్రీ ఎస్. గౌసుమోదీన్ వందనసమర్పణ చేసిరి. (మ.వి.)

సారవాక్‌లో ఆగస్టు 31 న స్వపరిపాలన

కూచింగ్, ఆగస్టు 24—మలేషియా సమాఖ్య నిర్మాణం ఆలస్యమైనా కాకపోయినా ఆగస్టు 31 న సారవాక్‌లో స్వపరిపాలన ఏర్పడుతుందని సారవాక్ ప్రభుత్వ ప్రతినిధి ఒక ప్రకటన చేసింది.

తిరుపతి బస్సు కార్మికుల విజ్ఞప్తి

తిరుపతి, ఆగస్టు 24—తిరుపతి దేవస్థానం బస్సు పనివారు ఇట్లా ప్రకటిస్తున్నారు:—"ఒక రోజుకు 8 గంటలుగా పనిచేయించుకోవలసి వున్నా మేనేజిమెంటుకు అనేక సార్లు మనవి చేసినప్పటికిని నేటివరకు 8 గంటలకుమించి పనిచేయిస్తూనే ఉన్నారు. ఇంతవర్కు ఆగస్టు 15 నుంచి 8 గంటలు మాత్రమే పనిచేయ వలెనని మా సంఘములో తీర్మానించుకొని అదే విధంగా నడుచుకొనుచున్నాము. దీనికి మేనేజిమెంటువారు మాపై ఆగ్రహపడి చర్య పుచ్చుకొనే ఉద్దేశంతో ఉన్నట్లు తెలియుచున్నది. మేనేజిమెంటువారు ఈ విషయంలో ఏ చర్య పుచ్చుకొన్నను అది చట్ట విరుద్ధంగా అన్యాయంగా ఉంటుంది. అట్టి చర్యలకు గలుగు ఫలితములకు వారే బాధ్యులుగా ఉంటారు. ఆగస్టు 1 నుండి మాకు న్యాయంగా ఇచ్చే రోజు బత్తాలు ఇవ్వడములేదు. బెంగుళూరు, విజయవాడ, శ్రీశైలం, హిందూపురం వగైరా దూరపు ప్రాంతాలకు వెళ్ళి రాత్రి మకాం చేసినప్పటికీ కూడా ఆగస్టు 1 నుండి వారికి కూడ బత్తాలు ఇవ్వడములేదు. ఇందువలన కార్మికులు అన్ని కష్టాలకు గురియగుచున్నారు. 1961 నుండి క్రొత్త జీతాల స్కేల్లు ప్రకారం జీతం రెండు వాయిదాలలో బట్వాడ చేయుటకుగాను వప్పుకున్నా జూలై 17 వ మేనేజిమెంటు వారికి ఉత్తరవు చేసినప్పటికీ, ఈ [illegible] క్రొత్త జీతములు బట్వాడా చేయుటకు మేనేజిమెంటు అవసరమైన చర్య పుచ్చుకొనలేదు. పైగా మా బత్తాలు కూడా నిలుపుదల చేసినందున మేము చాలా కష్టపడుచున్నాము. మా జీతము, బత్తాలు మాకు బట్వాడ చేయునని మేము ఎంత చెప్పుకొన్నా మేనేజిమెంటువారు లెక్క చేయనందున, క్రొత్త జీతాలు పాత బత్తాలు మొత్తం సెప్టెంబరు 1 వ తేదీ లోపల మాకు పూర్తిగా బట్వాడ చేస్తేతప్ప మేము జీతాలు తీసుకొనకుండా నిరసనను తెలుపుతూ పని చేయవలెనని తీర్మానించుకొన్నాము. కనుక మా తీర్మానము గుర్తించి మేనేజిమెంటువారు మా జీతం బత్తాలు సెప్టెంబరు 1 లోపల బట్వాడా చేయవలెనని కోరుతున్నాము.

మాకన్న ముఖ్యాలకు పిలిపించక మేనేజిమెంటువారు మాకు [illegible] కలిగించినా మేము మాత్రం మా పనులు శ్రద్ధాభక్తులతో చేయుచూ యాత్రికులకు ఎలాటి ఇబ్బందులు కలుగకుండా పని చేయుచున్నాము. [illegible] ప్రజలందరు మా కష్టాలను గుర్తించి మాకు సహాయం చేయ ప్రార్థన."

పంచాయతీ-ప్రణాళిక శాఖ విభజన

సిబ్బందిలో మార్పులు

హైదరాబాదు, ఆగస్టు 24—ప్రదేశ పంచాయతీరాజ్ ప్రణాళికల శాఖను విభజించడంలో ఈ శాఖ కార్యదర్శి శ్రీ సి. నరసింహం ఇక ప్రత్యేక ప్రణాళికలశాఖకు మాత్రం సెప్టెంబర్ నుంచి కార్యదర్శిగా వ్యవహరిస్తారు. అడిషనల్ డెవలప్‌మెంట్ కమీషనర్ పదవిని కూడా వారు ఉంచుకొంటారు.

పంచాయతీ రాజ్ శాఖకు కార్యదర్శిని కూడ త్వరలో నియమిస్తారు.

ప్రస్తుత శాఖలో ఉపకార్యదర్శులు ఐదుగురిలో శ్రీ చి. ప్రతాపరెడ్డి మాత్రం ప్రణాళికల శాఖలో ఉంటారు. మిగతా నలుగురు ఉపకార్యదర్శులు శ్రీయుతులు హాషింఆలీఖాన్, వాసుదేవరావు, బి. కె. రావు, జాన్సన్ పంచాయతీ రాజ్ శాఖలో ఉంటారు.

సెలవులో ఉన్న శ్రీ వి. కె. రావు సెలవు అనంతరం పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా వ్యవహరిస్తారు. అంతవరకూ ఈ పదవిలో శ్రీ ఎస్. కె. శేటను నియమించారు.

అనంతపురం పట్టణంలో బీదలకు గృహ వసతి

అనంతపురం, ఆగస్టు 20— అనంతపురంలోని బీదలకు గృహవసతి కల్పించే నిమిత్తం సర్వే నెంబర్ 265లో పురపాలక సంఘానికి పట్టా ఇవ్వాలని జిల్లా కలెక్టరును కోరుతూ అనంతపురం పట్టణ పాలక సంఘ సమావేశంలో ఒక తీర్మానం చేశారు. ప్రస్తుతం [illegible] స్టేడియంలో వున్న పూరిగుడిసెల వారికి పై సర్వే నెంబరులో గృహాలను ఏర్పాటుచేసి ఒక కాలనీ స్థాపించాలని పురపాలక సంఘం అభ్యర్థించింది. ఇక్కడ జరుగుతున్న 'ఓపెన్ వెరైటీ షో' వల్ల ప్రజలలో జూదం అలవాటు పడటం తప్ప ఏలాటి శ్రేయస్సు కనిపించటంలేదని, ఈ కారణంగా పై ప్రదర్శనకు లైసెన్సు మంజూరు చేయరాదని సంఘం తీర్మానం చేశారు. ఈ ప్రదర్శన ఒక జూద గృహంగా ఉపయోగిస్తున్నదని శ్రీ పి. [illegible] ఆచార్యులు [illegible] అన్నారు. ఈ ప్రదర్శన ఫలితంగా పురపాలక సంఘానికి రాబడి వస్తున్నదని తెలియజేస్తూ లైసెన్సు అవసరమని అధికార పక్ష సభ్యులు తెలియజేశారు.

ఈ సమావేశంలో పట్టణ పాలక వ్యవహారాలను గురించి అధికారపక్షం, ప్రతిపక్షం మధ్య తీవ్రంగా విమర్శలు చెలరేగినవి. (మ.వి.)

పాక్ ముఠా అక్రమ దొంగతనం

కలకత్తా, ఆగస్టు 24—పశ్చిమ బెంగాల్ ఇరవై నాల్గు పరగణా జిల్లాకు చెందిన హరిదాస్‌పూర్ వద్ద (భారత పాక్ సరిహద్దున) కొందరు పాకిస్తాన్ దొంగ వ్యాపార ముఠా [illegible] భారత ప్రాంతంలో "షేరీ" [illegible] దొంగతనంగా పడవలో [illegible] భారత గస్తీ పోలీసులు వారిని [illegible] పట్టుటానికి ప్రయత్నించగా, లాఠీ రాళ్ళు, సోడాబుడ్లు మీదికి విసిరివేసారు. పోలీసులు కాల్పులు సాగించారు. దొంగల ముఠా సరిహద్దునుంచి నదిలోకి ఉరికి అవ్వలి గట్టున పాకిస్తాన్ ప్రాంతానికి ఈదుకొనిపోయారు. వారి సరుకు మాత్రం పోలీసులకు చిక్కాడు. [illegible] అరెస్టు చేసి పడవలో దొంగ రవాణా చేస్తున్న సామాను పోలీసులు స్వాధీనపరచుకొన్నారు.

నిరాశోపహతులకు ఆశాజ్యోతిగా భాసించిన ప్రకాశం పంతులు

శ్రీ ప్రకాశంగారికి బాల్యంలోనే పితృవియోగం కలగడంవల్ల కుటుంబ పోషణకోసం ఆయన తల్లి, ఒంగోలులో అష్టకష్టాలుపడి బిడ్డలను సాకవలసి వచ్చింది. వారి ఇల్లు ఒంగోలు మునసబుకోర్టుకు ఎదురుగా వుండేది. నల్లటి పొడుగైన కోట్లను ధరించి, ఆ కోర్టుకు వచ్చే ప్లీడర్లను చూచిన ప్రకాశంగారికి వారివలెనే తాను కూడా ప్లీడరు కావాలనే కోర్కె ఆ చిరుతప్రాయంలోనే నాటుకు పోయింది. తన కోర్కె నెరవేరడానికి ఎన్ని కష్టాలు ఎదుర్కోవల్సినా, ఆయన పట్టుదలతో వాటిని అధిగమించి, దుర్భర దారిద్ర్యాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో న్యాయవాది కావడమేగాక, తుదకు బారిష్టరు కూడా కాగలిగారు. తన లక్ష్యాన్ని చేరుకొనడంలో ఆయన పట్టుదల అట్టిది.

సుదీర్ఘమైన తన 86 సంవత్సరాల "జీవిత యాత్ర"లో ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలు, స్వతంత్ర వ్యక్తిత్వం, చూపిన పట్టుదల, నిస్వార్థత్వం నేటి యువకులకు మాత్రమేగాక, భావితరాలవారికి కూడా ఆదర్శప్రాయమైనవి.

సామాన్య కుటుంబంలో జన్మించి, కటిక పేదరికాన్ని అనుభవించి, స్వయంకృషితో న్యాయవాదియై, ఆ పిదప బారిష్టరై, లక్షలకొలది ధనాన్ని గడించి, సర్వస్వం దేశానికి అర్పించిన ఈ త్యాగధనుని చరిత్ర సామాన్యులకు ఉత్తేజకరమైనది. నిరాశోపహతులకు ఆయన జీవితం ఆశాజ్యోతి. భీరువులకు అది స్థైర్య ప్రేరణ. సామాన్యులు కూడా మహాపురుషులు కావచ్చునని అది తెలిపి, ఎలుగెత్తి చాటుతుంది.

అడుగడుగునా ఉత్తేజకరమైన — సాహసోపేతమైన ఆయన జీవితంలో చిరస్మరణీయమైన ఘట్టాలు అనేకం.

అది 1928 ఫిబ్రవరి 3 వ తేదీ. భారతీయుల స్వాతంత్ర్యానికి "అర్హుల్లో, అనర్హుల్లో" నిర్ణయించడానికి బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన సైమన్ కమీషన్ బొంబాయిలో అడుగిడిన రోజు అది. భారతీయులకు ప్రాతినిధ్యం లేని ఆ కమీషన్‌ను బహిష్కరించాలని కాంగ్రెస్ సంస్థ ఆదేశించింది. ఆ పిలుపును అందుకుని యావద్భారతం ఆ రోజున హర్తాళ్ సాగించింది. ఏ మారుమూల చూచినా, "సైమన్! వెనక్కి పో" అన్న నినాదాలతో దశదిశలు ప్రతిధ్వనిస్తున్నవి.

మద్రాసు హైకోర్టు సమీపంలో కూడా వేలాది ప్రజలు గుమికూడారు. "సైమన్! గోబాక్" అని ముక్తకంఠంతో వారు చేస్తున్న నినాదాలతో హైకోర్టు పరిసరాలు దద్దరిల్లిపోతున్నవి. ఇంతలో పోలీసులు, సైనికులు కూడా వచ్చారు. జనాన్ని చెదిరిపొమ్మని ఆదేశించారు. కాని, ఒక్కరూ కదలలేదు. "గోలీమారో" అన్నాడు ఆఫీసర్. సిపాయిచేతిలో తుపాకి ప్రేలనే ప్రేలింది. పార్థసారథి అనే యువకుడు నేల కొరిగాడు. జనంలో హాహాకారాలు చెలరేగినవి. ఆ మృతవీరుని సమీపించడానికి ఒక్కరికీ గుండెలు చాలడంలేదు. "ముందుకు వస్తే, కాల్చివేస్తా"మని సిపాయిలు బెదిరిస్తున్నారు. ఆ అపార ప్రజాసందోహం ఏమి చేయుడానికి తోచక, ఆవేశం పట్టలేక, ఆగ్రహాన్ని అపుకోలేక బారులుదీరివున్న వందలాది తుపాకుల వంక విభ్రాంతులై చూస్తూ నిలబడిపోయారు.

ఇంతలో వారి ఆవేశానికి, ఆగ్రహానికి ప్రతినిధి అన్నట్లు, ఆజానుబాహువైన అరవై సంవత్సరాల వ్యక్తి, సైనికుల తుపాకి గుండ్లకు గుండె చూపిస్తూ మృతవీరునివైపు నిర్భయంగా, నిరాటంకంగా నడుస్తున్నాడు.

సైనికులలో కలవరం హెచ్చింది. ప్రజలలో హాహాకారాలు చెలరేగాయి. "కదిలితే కాల్చివేస్తా"మని సైనికులు కేకలు పెడుతున్నారు. "అటువెళ్ళకండి! అటు వెళ్ళకండి! కాలుస్తారు!!" అని జనం ఆందోళనతో అరుస్తున్నారు. ఉహూ! ఆ వ్యక్తి యేమీ లెక్కచేయకుండా గంభీరంగా ముందుకు సాగిపోతున్నాడు. ఆగ్రహోద్రిక్తుడైన ఆఫీసరు "మారో" అనికేకపెట్టాడు. గుండెచూపించాడు ఆ అరవై సంవత్సరాల యోధుడు. "ప్రకాశం! హా ప్రకాశం!! హా ఆంధ్రకేసరి!!!" అని జనం గర్జించింది. సిపాయిలు అదిరిపోయారు. సిపాయిచేతిలో తుపాకి జారిపోయింది.

కాని, ఆ వ్యక్తి ఇదేమీ గమనించకుండా ఆ మృతయోధునివద్దకు వెళ్ళి, అతని పార్థివదేహంపై రెండు వేడికన్నీటి బొట్లురాల్చి, జోహార్లు అర్పించాడు. "ఆంధ్రకేసరి జిందాబాద్! ఆంధ్రకేసరి జిందాబాద్!" అని ప్రజపెట్టిన కేకలతో [illegible] హైకోర్టు కుడ్యాలు ప్రతిధ్వనించాయి.

* * * *

ఆయన స్వతంత్ర వ్యక్తిత్వానికి బాల్యంలోనే పునాదులు పడినవి. మెట్రిక్యులేషన్ [illegible] శ్రీ ప్రకాశం [illegible] ఆఫీసులో [illegible] పెట్టారు. ఆయన [illegible] పరీక్షించడానికని ఆయనను ఒకసారి [illegible] రిజిస్ట్రారు ప్రాశాడు. ఇలా అనడం తన ఆత్మగౌరవానికి భంగకరంగా శ్రీ ప్రకాశంగారికి తోచి, "అన్ని పరీక్షించే నాకు మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసయినట్లు యోగ్యతాపత్రం యిచ్చారు. ఇంకా నా తెలివిని పరీక్షచేయ దానికి మీ రెవ్వరు? మీ ఉద్యోగం అక్కర్లేదు పొండి!" అని ఆయన జవాబు వ్రాశారు. ఔను! చరిత్ర మరొకవిధంగా జరగాలని ఉంటే, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో ఆయన ఎలా యిముడుతారు?

* * * *

"ప్రమాదం ఉన్నచోటల్లా ప్రకాశం ప్రత్యక్షమౌతారు" అని ఒకసారి డాక్టర్ పట్టాభి అన్నారు. ఆమాట అక్షరాలా నిజం. ప్రమాదం వస్తే పలాయనం చిత్తగించడం మానవుని ప్రవృత్తి. కాని, "ప్రమాదాన్ని" వెంటపడి ఎదిరించడం ప్రకాశంగారికి నైజం. ఎక్కడ ప్రమాదం ఉంటుందో అక్కడే ఆయన ఉంటారు.

1907 లో సూరత్‌లో కాంగ్రెస్ మహాసభ జరిగింది. ఆ మహాసభకు శ్రీ ప్రకాశంగారు కూడా వెళ్ళారు. అప్పట్లో కాంగ్రెస్‌లో ఉద్రిక్తవాద, మితవాదవర్గాలమధ్య ఈ సభలో తీవ్రమైన సంఘర్షణ జరుగుతున్నదని ముందుగానే అందరూ అనుకున్నారు. అనుకున్నట్లుగానే జరిగిందికూడా. ఆ గలాభా ఎంతవరకు వెళ్ళిందంటే, ఒకరిపై నొకరు పాదరక్షలు ప్రయోగం చేసుకునేవరకు! గలాటా ప్రారంభంకాగానే శ్రీ వి. కృష్ణస్వామి అయ్యరు మొదలైన తమిళ కాంగ్రెస్‌నాయకులు అక్కడినుంచి వెళ్ళిపోయారు కాని, శ్రీ ప్రకాశంగారుమాత్రం అక్కడి నుంచి కదలక, పాదరక్షల ప్రహారాలు ఎవరెవరికి తగిలేటట్లో? అని అవలోకిస్తూ కూర్చున్నారట. తరువాత పోలీసులు వచ్చేవరకు కూడా ఆయన కూర్చున్నచోటునుంచి కదలలేదు!

మలబారులో మాప్లా-ముస్లిముల అల్లర్లు చెలరేగినప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం అచట నిజ పరిస్థితులను తెలుసుకొనడానికి ఇతర ప్రాంతీయులెవ్వరూ రాకూడదని నిషేధాజ్ఞ విధించింది. కాని, శ్రీ ప్రకాశంమాత్రం నిషేధాజ్ఞను ధిక్కరించి, అక్కడికి వెళ్ళి ప్రజలకు ధైర్యంచెప్పి, తిరిగి మద్రాసు వచ్చారు. నిషేధాజ్ఞను ధిక్కరించినా, ఆయనను వెంటనే అరెస్టుచేయడానికి బ్రిటిష్ ప్రభుత్వానికి గుండెదిటవు లేకపోయింది. కాని, దానిఫలితం ఊరికే పోలేదు. ఊటిలో ఆయన బంగళా జప్తు!

ఆయనను చూస్తే, బ్రిటిష్ ప్రభుత్వానికి ఎప్పుడూ సింహస్వప్నమే. సైమన్‌కమిషన్ రాకపూర్వం దానిపట్ల అవలంబించవలసిన వైఖరి విషయంలో ఆంధ్ర, తమిళనాయకుల మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు ఏర్పడినవి. సైమన్ కమిషన్ మద్రాసు పోర్టులో దిగకపూర్వమే నల్లజెండాలు ప్రదర్శించాలని శ్రీ ప్రకాశంగారు ఆంధ్రనాయకులు వాదించినా, శ్రీ శ్రీనివాస అయ్యంగారివంటి తమిళనాయకులు అంగీకరించలేదని చెప్పుకున్నారు.

శ్రీ ప్రకాశంగారి గృహంలో జరిగిన ఆంధ్ర నాయకుల సమావేశం ముందుగానే నల్లజెండాలతో తిరగాలని తీర్మానించగా, దానిలో శ్రీ కొండా వెంకటప్పయ్య, డాక్టర్ పట్టాభి మొదలగు ప్రముఖ ఆంధ్రనాయకులను బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టు చేసిందిగాని, శ్రీ ప్రకాశంగారిని అరెస్టు చేయడానికి దానికి గుండె చాలలేదు.

నిజాం సంస్థానంలో రజాకార్ల రాక్షసకృత్యాలు, నిరాయుధ, నిస్సహాయక ప్రజానీకాన్ని [illegible] ఆ ప్రాంతానికి వెళ్లడానికి భీతిజెందుచున్న సమయంలో 1948 ఏప్రిల్‌లో [illegible] చేయకుండా, తన ప్రాణాన్ని సంరక్షించకుండా శ్రీ ప్రకాశంగారు నిజాం సరిహద్దులలో పర్యటించి, ప్రజానీకానికి ధైర్యం చెప్పారు. ఆయన సాహసానికి రజాకార్లు కూడా అచ్చెరువొందారు. ఆయన [illegible] ప్రాంతానికి వచ్చినప్పుడు [illegible] అదిరిపోయారుకూడా.

83 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు కూడా ఆయన సాహసప్రవృత్తి [illegible] చెప్పడానికి ఈ క్రింది ఉత్తేజకరసంఘటన నిదర్శనం.

అది 1954 వ సంవత్సరంలో ఒకరాత్రి సమయం. అప్పుడు శ్రీ ప్రకాశం ఆంధ్రముఖ్యమంత్రి. వర్షం హోరున కురుస్తున్నది. కన్ను పొడుచుకున్నా కనిపించని కటికచీకటి. అలాంటి భయంకర సమయాలలో ప్రయాణించడం ఆయనకు వినోదం కాబోలు! శ్రీ ప్రకాశం ఆ కాళరాత్రి ఒక ఏరు దాటవలసి వచ్చింది. అంతకు పూర్వమే [illegible] వర్షం కురిసింది. ఆయన వెంటవున్న పోలీసు వ్యాను ఏరుదాటి వెళ్ళిపోయింది.

ఇంతలో ఏరు వచ్చే సూచనలు కనిపించినందున, ఇక ప్రయాణం ప్రమాదకరమని అధికారులు హెచ్చరిక చేశారు. ఎంత సాహసికుడైనా ఇక ప్రయాణాన్ని కట్టిపెట్టి వెనక్కి తిరిగిపోవలసిందే! వెనక్కి తిరిగి పోవడం ఆయన జీవితంలోనే లేదు. "ఏరూ లేదు, గీరూ లేదు—కారు పోనివ్వండ్రా" అన్నాడు సొంత ప్రాణాలతో చెలగాటలాడే ఆ సాహసికుడు. ఆయన ఆజ్ఞను కాదనలేక, అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని కారు నడుపుతున్నాడు డ్రయివరు.

ఏటిమధ్యకు వెళ్ళేసరికి ఏరు రానే వచ్చింది. 83 సంవత్సరాల వృద్ధాప్యం! ఒకప్రక్క వర్షం! మరొకప్రక్క అర్ధరాత్రి సమయం—కటిక చీకటి! "నట్టేట్లో" 'నావ' మునిగిపోనున్నది. జీవితంలో అంతకంటె భయంకర సమయం మానవునికి మరి వుంటుందా? కాని, చలించలేదు. నిశ్చలంగా, గంభీరంగా కారులో కూర్చున్నాడు. వెంట వున్నవారు గబగబా అక్కడవున్న ఒక చిన్న బోటును తీసుకువచ్చి, అందులో ఆయనను ఎక్కించారు. బోటు ఒడ్డు చేరిందో లేదో దానిచెక్క వూడిపోయింది! ఏటి మధ్యలోనే ఊడిపోతే.......

శ్రీ ప్రకాశంగారి నిర్భీకత్వం అద్భుతమైనది. తను విధిని విస్మరిస్తే, హైకోర్టు జడ్జీలను కూడా ఆయన లెక్కచేసేవారుకారు. ఒకసారి శ్రీ ప్రకాశంగారు ఒక కేసు సందర్భంలో హైకోర్టులో వాదిస్తున్నారు. కొంతసేపు అయిన తరువాత జడ్జీకి, పాపం, చిన్న కునుకు వచ్చింది. శ్రీ ప్రకాశంగారికి ఆగ్రహం కలిగి, వాదాన్ని విరమించి, తన స్థానంలో కూర్చున్నారు. తరువాత కొంతసేపటికి జడ్జీగారు కునుకునుంచి తెప్పరిల్లి, "మిస్టర్ ప్రకాశం! మన మెక్కడ వున్నాం?" అని ప్రశ్నించాడట. ఆయన ప్రశ్న అర్థం—వాదం ఏ దశలో వుందని! కాని, తాను వాదిస్తుండగా జడ్జీ నిర్లక్ష్యంగా నిద్రపోయినందుకు ఆగ్రహితులైన శ్రీ ప్రకాశంగారు వెంటనే "మైలార్డ్! మన మిక్కడే వున్నా"మని జవాబు చెప్పేసరికి ఆ జడ్జీగారు తెల్లపోయారట పాపం!

1926 లో ప్రకాశంగారు మోచర్ల రామచంద్రరావుగారితో పోటీచేసి, కేంద్ర శాసనసభకు ఎన్నికోబడ్డారు. ఆ పోటీ ఇండియాలోనే అద్వితీయమైనదని "హిందూస్తాన్ టైమ్స్" వ్రాసింది. అనధికార సభ్యులను "బుట్ట"లో వేసుకోడానికి ప్రభుత్వ పక్షం వారికి టీపార్టీలు మున్నగునవిచేసి, వారిని లోబరచుకునేవారు. ఈ ఎత్తులను ప్రకాశంగారిపై కూడా ప్రయోగించి ఆయనను వశపరచుకోవాలనే వుద్దేశ్యంతో అప్పటి హోమ్ మెంబర్ శ్రీ ప్రకాశంగారిని టెలిఫోన్‌లో "టీ"కి పిలువగా, ఆయన "షటప్" అని వెంటనే సమాధాన మిచ్చారట. ఆ తరువాత ఆ హోమ్ మెంబర్ ఈ సంగతి ఎనకు శ్రీ ప్రకాశంగారికి సమానంగా స్నేహితుడైన ఒక వ్యక్తికి చెప్పగా, "ఇంకా నయం! టెలిఫోన్‌లో పిలిచావు కాబట్టి "షటప్" అన్నాడు. స్వయంగా పిలిచి వుంటే, చెంపమీద కొట్టేవాడు" అని అన్నాడట. తనపై ఎత్తులు ప్రయోగింపవారిపట్ల శ్రీ ప్రకాశంగారు అంత నిర్భయంగా, అంత నిర్మొహమాటంగా ప్రవర్తించేవారు.

—శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావు

ఇద్దరు జెక్ మాజీ మంత్రులకు శిక్షలు

రాజకీయ నేరారోపణలు కల్పించిన నేరం

ప్రేగ్, ఆగస్టు 24—1949 నుంచి 1954 వ సంవత్సరం మధ్యకాలంలో "అబద్ధపు" నేరారోపణలు కల్పించి, బలాత్కారంగా న్యాయ విచారణలను ఉల్లంఘించి ప్రకటించిన నేరాలకు గాను జెకొస్లొవేకియా అంతరంగిక శాఖకు చెందిన ఇద్దరు మాజీ మంత్రులకు జైలుశిక్ష విధించడం జరిగిందని "రెపొరా" వార్తాసంస్థ తెలియజేసింది.

ఈ నేర విచారణ ప్రేగ్ సైనిక న్యాయస్థానంలో జూన్ నెల చివరి వారంలో జరిగింది. ఇందులో కర్నల్ అంటోనిన్ ప్రాచెలిక్‌కు ఆరు సంవత్సరాలు, కర్నల్ కరల్ కోష్టల్‌కు ఏడు సంవత్సరాలు జైలుశిక్ష విధింపడం జరిగింది. వారిద్దరికీ పౌర హక్కులను రద్దు చేశారు. వీరిద్దరూ 1956 వరకు ఉన్నత [illegible] ఉండినారని కూడా "రెపొరా" తెలిపింది.

బేగంపేటలోని వైమానిక ఇంజనీరింగ్ కేంద్రం

బదిలీచేయరాదని శాసనసభ్యులు విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 22—బేగంపేటలోని భారత్ వైమానిక సంస్థ ఇంజనీరింగ్ కేంద్రాన్ని మార్చకుండా చూడాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు, ఉపసభాపతి శ్రీ వాసుదేవనాయక్, హైదరాబాదు మేయరు శ్రీమతి కుముదినీదేవి ఒక విజ్ఞప్తి పత్రాన్ని ముఖ్యమంత్రికి సమర్పించారు.

ఈ కేంద్రాన్ని బేగంపేట నుంచి బదిలీచేయకుండా ముఖ్యమంత్రి తన పలుకుబడిని వినియోగించి కేంద్ర రవాణా శాఖ మంత్రి శ్రీ జగ్జీవన్ రాంతో సంప్రతించాలని వారు కోరారు.

ప్రస్తుతం భారత్ వైమానిక సంస్థ వద్ద 43డకోటా విమానాలు ఉన్నవి. ఈ కేంద్రాన్ని బేగంపేటనుంచి బదిలీ చేయటం వల్ల ఇక్కడ పనిచేస్తున్న వారందరినీ నిరుద్యోగం ప్రాప్తించటమే కాకుండా, రాష్ట్రంలో వైమానిక పరిశ్రమ కూడా దెబ్బతింటుందని వారన్నారు.

ఈ విజ్ఞప్తి పత్రానికి సంబంధించిన ఒక ప్రతిని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యకు కూడా యిచ్చారు. హైదరాబాదుకేంద్రం బొంబాయి, కలకత్తా, మద్రాసు వైమానిక కేంద్రాలకు చాల అందుబాటులో నున్నదనికూడా వారన్నారు.

రాయలసీమ పాలిటెక్నిక్ సంస్థల విద్యార్థులు

తిరుపతి, ఆగస్టు 22—రాయలసీమలోని పాలిటెక్నిక్ సంస్థల్లోగల 660 సీట్లకై ఈ పర్యాయం 1540 దరఖాస్తులు వచ్చినవి. పై సంస్థలన్నింటిలోనూ (తిరుపతి, నెల్లూరు, ప్రొద్దుటూరు, నంద్యాల, అనంతపురం) ఈ ఏడు సీట్లనుబట్టి 660 మంది విద్యార్థులను చేర్చుకొన్నారు.

తిరుపతి పాలిటెక్నిక్ సంస్థకు సంబంధించి నంతవరకూ ప్రతి విభాగంలోనూ 60 మంది విద్యార్థులను చేర్చుకొన్నారు. మిగతా సంస్థల్లో 40 మంది మేరకు విద్యార్థులను చేర్చుకొన్నారు.

తిరుపతి పాలిటెక్నిక్ సంస్థకు అనుబంధంగా వున్న జూనియర్ టెక్నికల్ పాఠశాలకు ఈ ఏడు 129 దరఖాస్తులు వచ్చినవి. ఈ సంస్థలో 60 సీట్లు మాత్రమే వున్నవి. ఇంతవరకూ 37 మంది విద్యార్థులను మాత్రం చేర్చుకొన్నారు. (మ.వి.)

ప్రొద్దుటూరులో సహాయ నాటకం వాయిదా

ప్రొద్దుటూరు, ఆగస్టు 22—ఈ నెల 23 వ తేదిని ఈ పట్టణంలో ప్రదర్శించదలచిన "శ్రీ కృష్ణతులాభారము" ఈ నెల 21 వ తేదీ అనివార్య పరిస్థితులవల్ల వాయిదా పడినది.

కడపలో నిర్మించబడుచున్న స్టేడియం నిమిత్తం ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. సుప్రసిద్ధ నటీనటులు నటించనున్నారు. (మ.వి.)

హోళగుంద పాఠశాల భవనం

ఆదోని, ఆగస్టు 22—రివెన్యూ మంత్రి శ్రీ సాకం [illegible] రెడ్డి హోళగుంద గ్రామంలోని జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల క్రొత్త భవనానికి శంకుస్థాపన చేశారు. సభకు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ [illegible] సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. పాఠశాల సంఘ అధ్యక్షుడు శ్రీ [illegible] వందన సమర్పణ చేశారు. (మ.వి.)

స్కోప్లీలో మళ్లీ భూకంపాలు

బెల్‌గ్రేడ్, ఆగస్టు 24—నిన్న [illegible] స్కోప్లీ ప్రాంతంలో భూమి కంపించింది. జూలై 26 నాటి పెద్ద భూకంపంతో కలిసి, ఇప్పటికి 328 పర్యాయాలు ఇక్కడ భూకంపాలు వచ్చాయి.

వినిమయదారుల సహకార సంఘం

ప్రొద్దుటూరులో ఏర్పాటు

ప్రొద్దుటూరు, ఆగస్టు 22—ప్రొద్దుటూరు కోఆపరేటివ్ సెంట్రల్ సప్లయ్ లిమిటెడ్ అనే సంఘము రిజిస్టరు చేశారు. ప్రస్తుతం దీని మూలధనం రు 20. వేలు.

ఈ సంఘ ప్రారంభకులు శ్రీ కొప్పరపు సుబ్బయ్య స్మారక భవనంలో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీ ఎస్. సుబ్బరామిరెడ్డి అధ్యక్షత వహించారు. కడపజిల్లా ఉత్తరం డిప్యూటి రిజిస్ట్రారు శ్రీ జి. రామమూర్తి ప్రత్యేక ఆహ్వానంపై హాజరయ్యారు.

సంఘ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన శ్రీ కొప్పరపు సుబ్బారావు వినిమయదారుల కార్యదక్షతపై ఈ సంఘాన్ని నెలకొల్పడం జరుగుతున్నదనీ, దీని అభ్యుదయం ప్రజల సహకారంపై ఆధారపడి ఉన్నదనీ అన్నారు. ప్రొద్దుటూరు సమితి అధ్యక్షుడు శ్రీ గూడా నారాయణరెడ్డి, శ్రీ జె. వేమయ్య కూడా ప్రసంగించారు. శ్రీ ఎ. నాగమల్లారెడ్డి (కల్లూరు) ప్రసంగిస్తూ సహకార సంఘాల నిర్వాహకుల అవకతవకలను వలనా, అధికారుల జాప్యం వలనా సహకార సంఘాలలో ప్రజలకు విశ్వాసం సడలిపడినీ, అటువంటి వాతావరణం మాత్రం కల్పించవలదనీ అన్నారు. ఈ సంఘ ప్రయోజనాలను పరిసర గ్రామాలకు విస్తృతం చేయుడం వాంఛనీయమనీ కూడా అన్నారు.

శ్రీ జి. రామమూర్తి ప్రసంగిస్తూ ఇతర జిల్లాలలోని సహకార సంఘాలకు ఇది మార్గదర్శి కావాలన్నారు.

శ్రీ చిమ్మని శీరాములు, శ్రీ బచ్చల వెంకటసుబ్బన్న, శ్రీ డి. మోహన్‌కుమార్, శ్రీ జె. వేమయ్య, శ్రీ సోమిశెట్టి చిన్నసుబ్బరాయుడు, శ్రీ గూడా నారాయణరెడ్డి, శ్రీ కొప్పరపు సుబ్బారావు, శ్రీ అంబటి గంగయ్యశెట్టి, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ ఆర్. నరసింహారెడ్డి డైరక్టర్లుగా ఎన్నికైనారు. సహకార సంస్థల తరపున శ్రీ చలపతిరావు సెంట్రల్ బ్యాంకు ప్రతినిధిగా శ్రీ ఎస్. సుబ్బరామిరెడ్డి ఎన్నికైనారు. (మ.వి)

పోచంపాడు ఎగువ కాల్వ

పథకం తిరిగి పరిశీలన

హైదరాబాదు, ఆగస్టు 20—పోచంపాడు ప్రాజెక్టుకు సంబంధించిన ఎగువ కాల్వ కేంద్ర ప్రభుత్వం ఒక రిజర్వాయరుగా మార్పు [illegible] ఫలితంగా, ఈ ప్రాజెక్టు ప్రధాన కాల్వను తిరిగి పునర్వ్యవస్థీకరించవలసి వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరన్నారు.

ప్రథమంలో ఈ ప్రధాన కాల్వ 40 మైళ్ళవరకూ పరిశీలన జరిపించడం జరిగింది. దానివల్ల 1.8 లక్షల ఎకరాలు సాగులోనికి రావాలని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఫలితంగా 70వ మైలువరకూ ఈ కాల్వను పరిశీలించి 6 లక్షల ఎకరాలకు సాగుకు వసతులు [illegible] రూపొందించాలని వారన్నారు.

ప్రస్తుతం పోచంపాడు ప్రాజెక్టు స్థలంలోని కేంద్ర కార్యాలయం వారు ఈ పరిశీలన కార్యక్రమాన్ని చేపట్ట వలసిందిగా ప్రభుత్వం కోరుతున్నదని, ప్రస్తుతం ఈ సిబ్బంది హెచ్చుగా ఉన్నందున ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం చాల చురుకుగా సాగని. ఈ ప్రాజెక్టు పనులను ఈ ఏడు రూ 15 లక్షలకు తోడుగా రూ 18లక్షలు మంజూరు చేయాలని, ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ సుబ్బారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుకై 1964-65లో రూ 2 కోట్లు మంజూరు చేయనున్నారనీ, ఈ ప్రాజెక్టుకు ప్రత్యేకించి ఒక ప్రధాన ఇంజనీరును నియమించే విషయం కూడా అప్పుడే నిర్ణయింపబడునని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

నెల్లూరు జిల్లాలో మశూచి నివారణ

నెల్లూరు, ఆగస్టు 21—నెల్లూరు జిల్లాలో మశూచి నివారణ ఉద్యమం1962సెప్టెంబరులో ప్రారంభించినా, దని ప్రయోజనాన్ని గురించి జిల్లాలోని ఉత్తర ప్రాంతం ప్రజలు హెచ్చుగా గ్రహించినట్లు అగుపించటంలేదు. ఉదాహరణకు ఉదయగిరి, కనిగిరి తాలూకాలలో ఈ కార్యక్రమాన్ని అమలు జరుపటానికి ఆరోగ్యశాఖ సిబ్బంది చాల ప్రయాసపడవలసి వచ్చింది. ఈ ప్రాంతాలలోని ప్రజలు చాలవరకూ బీదలుగానూ అవిద్యావంతులుగానూ వుండటంవల్ల ప్రభుత్వం తలపెట్టిన మశూచి నివారణ కార్యక్రమంలో సహకరించలేకపోయారు. ఈ టీకాలు వేసుకోవటంవల్ల కొందరికి పరిస్థితి తారుమారై అవుతున్న ఫలితంగా బీదలుగావున్నవారు కూలీలు, ఇతర పనులు చేసుకోటానికి అవరోధం కల్గుతున్నది. ఈ కారణంగా చాలమంది టీకాలు వేయించుకోటానికి ముందుకు రావటం లేదు. ఈ పరిస్థితుల కారణంగా మశూచి నివారణ కార్యక్రమంపై తాలూకాలలో పూర్తిగా స్తంభించిపోక తప్పదు.

ఈ టీకాలు వేసుకోవటంవల్ల కొందరు, 4, 5 రోజులు యింటివద్దనే వుండవలసి వస్తున్నందున, ప్రస్తుత వ్యవసాయ పనుల కారణంగా రైతులు ఇందుకు సమ్మతించటంలేదు. (మ.వి.)

త్రిపురలోకి పాకిస్తాన్ విమానాల అతిక్రమణ

రాష్ట్రప్రభుత్వ ఆక్షేపణ

అగర్తలా, ఆగస్టు 2—పాకిస్తాన్ వైమానికి చెందిన రెండు విమానాలు మొన్న ఉదయం భారత సరిహద్దును ఉల్లంఘించినందుకు త్రిపుర ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి తీవ్ర ఆక్షేపణ తెలియజేసిందని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

పాకిస్తాన్ విమానాలు సరిహద్దును అతిక్రమించి ఇక్కడి విమానాశ్రయంమీద మొన్న ఉదయం 8 గంటలవేళ రెండుసార్లు ఎగిరాయి. 1500 అడుగుల ఎత్తున ఈ విమానాలు ఎగిరాయట.

సంపాదకునకు లేఖలు:

సత్యవేడు సమితిలో అవకతవకలు

అర్యా!

రెండు మాసముల క్రితం ఒక సోదరుడు ఆంధ్రపత్రిక మూలముగా సత్యవేడు పంచాయతి సమితిలోని వుపాధ్యాయుల బాధ వెలిబుచ్చగా తాత్కాలికముగ కొన్ని చర్యలు తీసికొన్నారు. తిరిగి అన్ని పనులు మామూలుగా సాగుచున్నవి (1) సమితిలో పనిచేయు సిబ్బంది [illegible] బాధపడుచున్నారు. వారు క్యాంపుకు వెళ్ళి పంపిన టి. ఎ. బిల్లులు ఎనిమిది మాసములనుండి మూలబడియున్నవి. వీటిని లెక్కలతో యేమాత్రము సంబంధము లేని క్లెర్కుకు అంటగట్టినారు. ఆయనకు ఉదయము మొదలు సాయంకాలము వరకు క్లెర్కుపనులే కాలము జరుగుచున్నది. ఈ బిల్లులను లెక్కలు పాస్‌చేయ (అకౌంట్సు) ఉద్యోగికి అప్పగించిన బాగుండేది. ఎవరైనా సాహసించి బిల్లులు అడిగిన ఏవో తప్పులున్నవని సాకుతో తిప్పికొట్టడం జరుగుచున్నది. (2) కొన్ని వేల రూపాయలు ఖరీదుగు జీపును బి. డి. వో. కు ప్రభుత్వమువారు ఇచ్చినారు. ఆ జీపు ఎండకు ఎండి, వానకు తడిసి ఇంజను పూర్తిగా దెబ్బతిని [illegible] ఒక వర్కుషాపులో పడియున్నది. [illegible] రెండు రూపాయల ఖర్చుతో ఒక తాటి [illegible] షెడ్డు నిర్మించియుండిన ప్రజాధనము ఇంత వృథా అయ్యేదికాదుగదా!

(3) రెవిన్యూ బోర్డువారి [illegible] ప్రకారము చంద్రగిరి ఆర్. డి. ఒ. [illegible] ఈ ఆఫీసును తనిఖీ చేసి లోపములను సరిదిద్దవలసి ఉండినది. ఇంతవరకు తనిఖీ చేయలేదు. ప్రభుత్వమువారు వెంటనే తనిఖీ చేసి ఉద్యోగుల బాధలను విని, తీర్చవలయునని ప్రార్థించుచున్నాను.

ఇట్లు,
ఆర్. కృష్ణస్వామినాయుడు

సిమెంటు పర్మిట్లలో అవకతవకలు

ఆర్యా!

మన ప్రభుత్వం సిమెంటు కంట్రోలు చేసిన సంగతి అందరికీ తెలుసు. సిమెంటు కావలసినవారు [illegible] పర్మిట్ తీసుకొనవలెను. ఈ పర్మిట్లు ఇప్పటి రోజుల్లో అందరికీ సులభంగా లభించడం ఎంత దుర్లభమో చెప్పనక్కర్లేదు. పలుకుబడి, హోదాలువున్న వారికి అతిసులభంగా పర్మిట్ లభిస్తున్నది. అట్టివారు సునాయాసంగా పెద్దపెద్ద కట్టడాలు కట్టుకొంటున్నారేకాని సామాన్యునికి [illegible] వుంది.

ఈ పర్మిట్ పద్ధతిలో ఇక్కడ జరుగుతున్న వింతయేమనగా [illegible] సిమెంటుకొరకు దరఖాస్తు ఇప్పించి [illegible] సిమెంటు సంపాదించి [illegible] చేయుచున్నారు. సామాన్యులు ఎంతోశ్రమపడి పర్మిట్ సంపాదిస్తే సిమెంటు [illegible] స్టాకులేదని వాపసు పంపుతారు. సిమెంటు వ్యాపారస్థులు కోటా వచ్చినప్పుడు సంగతి పర్మిట్ ఇచ్చు అధికారికి తెలియదా? ఎంత సిమెంటు దిగివుంటే అన్ని బస్తాలకు మాత్రం పర్మిట్ ఇవ్వవలసిందేదా? అలాంటప్పుడు ఇచ్చిన పర్మిట్‌కు స్టాకు లేదంటే ఇందులోని అంతర్యమేమిటో పర్మిట్ ఇచ్చు అధికార్లూ, డీలరే తెలియాలి. పైగా ఇచ్చిన పర్మిట్‌వారును డీలరు రెండవసారి అధికారివద్దకు పంపించడమూ, అధికారి పర్మిట్ ఇచ్చినదానిలో మరలా తగ్గించడమూ— ఇలా నానారకములుగా అవకతవకలుగా వున్నవి. అడిగిన ప్రతివానికి సిమెంటు పర్మిట్ ఇవ్వడం, అక్కడ స్టాకు లేనడం జరుగుతున్నట్లు భావిస్తున్నాను. కాని ఇందుమూలంగా సామాన్యుడు పడే బాధ ఎట్టిదో వారు అర్థం చేసుకోవాలి.

ఇట్లు,
ఎస్. ఎస్. రంగప్ప, పెనుకొండ.

విద్యార్థులకు యూని ఫారం దుస్తులు

ఆర్యా!

అన్ని విధములైన పాఠశాలలలోనూ చదువు విద్యార్థి, విద్యార్థినులకు అప్పుటప్పుట యూనిఫారం దుస్తులు అలవాటుగా అమలుపరుస్తున్నారు. కానీ ఈ విధానం చాలాచోట్ల అమలు పరచటంలేదు. యూనిఫారం దుస్తుల పద్ధతి అమలుపరచడం వలన విద్యార్థులకు క్రమశిక్షణ అలవడును. మరియు వారిలో వారికి పొడచూపు ధనిక—పేదఅనే తారతమ్యము బట్టల ద్వారా ప్రత్యక్షముగాకుండా, ఉన్నత—నీచ భేదములేర్పడక, కుల మత భేదములు పొడచూపక, అందరిలో ఐక్యత పెంపొందుటకు అవకాశం కలుగును. ధరలు విపరీతంగా పెరిగిపోతున్న ఈ తరుణంలో తక్కువధరం బట్టలతో యూనిఫారం యేర్పరచిన సంరక్షకులకు, పిల్లల ఖర్చు చాలవరకూ తగును. ఆడపిల్లలకు విలువైన దుస్తులు కుట్టి యివ్వలేని వారికి సైతం ఈ విధానం ఎంతో హాయి కలిగించును. పిల్లలు యూనిఫారంలో తిరుగుటవలన వారిలో చదువుకుడనం పెరుగుటయేగాక అలంకారముల కాలవ్యయం చేయుటకు వీలులేక కాలము కలిసి వచ్చును.

గాన యావన్మంది విద్యా సంస్థల పెద్దలు, అన్ని జిల్లాపరిషత్, పంచాయతీ సమితి అధ్యక్షులు ఈ విషయంగూర్చి తగువిధమైన వుత్తర్వు లిప్పించి, తలిదండ్రులబాధ తప్పింతురని కోరుచున్నాను.

ఇట్లు,
పామిరెడ్డిపల్లి గోపాల్‌రెడ్డి.

పెనుబల్లి హత్యానేరం

హైకోర్టులో అప్పీలు తిరస్కృతి

హైదరాబాద్, ఆగస్టు 24—నెల్లూరు జిల్లా పెనుబల్లి హత్యానేరంలో ముద్దాయిలను విడుదలకు వ్యతిరేకంగా ప్రభుత్వం హైకోర్టులో చేసిన అప్పీలును న్యాయమూర్తులు శ్రీయుతులు బసిరెడ్డి, అనంతనారాయణఅయ్యర్ తిరస్కరించారు.

మధ్యప్రదేశ్‌లో హతులైన పోలీసులకు అంత్యక్రియలు

జబల్‌పూర్, ఆగస్టు 24—ఆగస్టు 20 వ తేదీని ఇక్కడకు 16 మైళ్ళ దూరంలోని భేడాఘాట్ గ్రామంలో హత్య గావించబడిన ఇద్దరు పోలీసులకు మొన్న ఉదయం ఇక్కడ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. గ్రామంలో ఘర్షణగా గాలించినమీదట ఊరిలో తలలు లేకుండా వారి మొండాలు రెండూ కనిపించాయి. తలలకోసం ఇంకా వెతుకుతున్నారు.

ఎంపైర్

Empire

మెలోసోనిక్ టోన్

కలిగిన ఒకే ఒక రేడియో

రు. 250/-

ఎక్సయిజుడ్యూటీ రు. 20/-

ఇతర పన్నులు అదనము

ఎసి, ఎసి/డిసి, ట్రాన్సిస్టర్, బైత్రిక్యాటరీ మాదిరీలలో అనేకమైన ఇతర మాడెల్‌లు కూడ దొరుకుతున్నవి.

మెస్సర్స్. మద్రాస్ ఏజన్సీ

16, జనరల్ పాటర్స్ రోడ్డు, మద్రాసు—2.

తయారు చేసినవారు:

ఎంపైర్ ట్రేడింగ్ కంపెనీ, ఢిల్లీ-6.

PARAMOUNT

తిరుమల తిరుపతి దేవస్థానం

బస్సు రవాణా డిపార్టుమెంటు తిరుపతి.

వేలం నోటీసు

పనికిరాని బస్సులు, బస్సు మరియు లారీ బాడీలు, ఇంజను బ్లాకులు, సిలెండర్ హెడ్‌లు, క్రాంకు షాఫ్టులు, గేర్ బాక్సులు, ఆక్సిల్స్, డిఫరెన్షియల్ హౌసింగ్‌లు, టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు, పాత ట్యూబులు వంటి పనికిరాని ఆటోమొబైల్ భాగములు, వివిధ ఉపకరణాలు, స్క్రాప్‌లు బహిరంగ వేలము తి. తి. దే. వర్క్‌షాపునందు 9—9—1963 సోమవారం ఉ. 11—00 గం లకు జరుపబడును. ఇతర వివరములకు, షరతులు నిబంధనలకు జనరల్ మానేజర్, తి. తి. దే. బస్సురవాణా, తిరుపతికి వ్రాయండి.

తిరుపతి, (సం) సి. అన్నారావు, 21—8—1963. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

సర్వే ఆఫ్ ఇండియా

టైపు 'ఏ' ట్రెయినీలు (Topo Trainees Type 'A') నలుగురు కావలెను—(3 ఉద్యోగములు షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు, ఒకటి షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి.) వయసు : నియమింపబడు తేదీనాటికి 18 నుంచి 30 సంవత్సరములు ఉండవలెను. నిర్ణయించి చేయబడిన కేంద్ర/స్టేట్ ప్రభుత్వపు ఉద్యోగులకు, నిర్వాసితులకు అనుమతింపదగినట్లు సడలింపబడ వచ్చును. అర్హతలు : అభ్యర్థులు (ఏ) ఒక భారతదేశపు యూనివర్సిటీ యొక్క ఇంటర్మీడియేట్ పరీక్షగాని, దానికి సమానమైనదిగాని గణితము ఒక సబ్జెక్టుగ ప్యాసయి యుండవలెను, లేక (బి) ఒక సివిల్ ఇంజనీరింగ్ కాలేజియొక్క అప్పర్ సబార్డినేట్ పరీక్ష లేక ఓవర్సీర్ సర్టిఫికెట్ పరీక్ష ప్యాసయి యుండవలెను. అవసరమైనప్పుడు సమీకరింపబడిన సర్వీసు యూనిట్లతో రంగస్థల మిలిటరీ సర్వీసు (Active Military Service) తో సహా, ఇండియన్ యూనియన్‌లో ఎక్కడ నైనను పనిచేయవలసియుందురు. సర్వీసు మొదట తాత్కాలికమైనది, కాని పర్మనెంటు కాదగియున్నది. జీతపు స్కేలు : అభ్యర్థులు దాదాపు 2 సంవత్సరములు ట్రెయినీలు ఉండెదరు. ఈకాలంలో వీరికి రు. 150—5—175 స్కేలుమీద, అపైన ఇతర అలవెన్సులు చెల్లింపబడును. వర్గీకరింపబడిన పిమ్మట సివిల్ సర్వేయర్ గ్రేడ్ ఇవ్వబడి, సాధారణముగ రు. 205—7—240—8—280 జీతం స్కేలుమీద, కేంద్ర ప్రభుత్వపు రేట్ల మీద అలవెన్సులతో గ్రేడ్ II లో వెయ్యబడగలరు.

షెడ్యూల్డు కులముల/తెగలకు చెందియున్నట్టి ఆంధ్రప్రదేశ్ వాసుల నుంచి మాత్రమే దరఖాస్తులు అవసరమైన డాక్యుమెంట్లతో సహా డైరెక్టర్, ట్రెయినింగ్ డైరెక్టరేట్, సర్వే ఆఫ్ ఇండియా, పోస్టు బాక్సు నెం. 124, హైదరాబాద్ (ఆం. ప్ర) కు 1963 సెప్టెంబరు 12 దాటకుండ చేరవలెను.

హైదరాబాద్ సికింద్రాబాద్‌లలో గాక బయట నివసించుచున్న అభ్యర్థులలో ఇంటర్వ్యూకు పోయెడు వారికి, వారు చేసిన ప్రయాణమునకు రైల్వే నగదు రసీదులు/బస్సు టిక్కెట్లు చూపినంతట, రూల్సు ప్రకారము మూడవ తరగతి సింగిల్ రైలుచార్జి (ప్యాసెంజర్) లేక బస్సు చార్జి చెల్లింపబడును. అయితే, అట్టి అభ్యర్థులు ఇంటర్‌వ్యూ/ టెస్టుల తేదీన ఈ చెల్లింపు ఆశించకూడదు.

DA-XVI(25)/63.

బాలరాజ్యం (మద్రాసు) తెలుగు మాసపత్రికను శ్రీ పంచాగ్నుల సూర్యనారాయణ ఇటీవల ఆవిష్కరించారు. ప్రక్కనున్న వారు సంపాదకుడు శ్రీ గోపేటి శ్రీ రామారావు

పిల్లల పత్రికలకు ప్రభుత్వ ప్రోత్సాహం

'బాలరాజ్యం' ప్రారంభ ఉత్సవంలో స్వామి విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 25—త్యాగరాజనగరం వాణీమహల్‌లో 'బాలరాజ్యం' అనే తెలుగుపిల్లల మాస పత్రికను తిరుపతి కాటన్ మిల్లు అధినేత శ్రీ పంచాగ్నుల సూర్యనారాయణ ఆవిష్కరించారు. హెచ్. ఎం. వి. గ్రామఫోను రికార్డింగు కంపెనీ మేనేజరు శ్రీ కె. యస్. అయ్యర్ అధ్యక్షత వహించారు.

శ్రీ జి. ఎల్. హారిసన్, శ్రీ డి. జి. శర్మ, పిల్లల పత్రికల ఆవశ్యకతను గూర్చి చెప్పారు. భావిపౌరులైన బాలబాలికలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి పిల్లలకు పాఠశాల విద్యతో బాటు, పత్రికా పఠనం కూడా అవసరమనీ, దీనికై ప్రత్యేకించి పిల్లల పత్రికలు కావాలనీ అన్నారు.

శ్రీ గోపేటి శ్రీరామారావు సంపాదకత్వాన 'బాలరాజ్యం' ఉపయుక్తమైన పిల్లల పత్రికగా రూపొందించగలదని తానాశిస్తున్నానని శ్రీ ముదిగొండ లింగమూర్తి అన్నారు.

డా. కె. వి. స్వామి మాట్లాడుతూ పిల్లల పత్రికలను విద్యాహీనత నుండి విజ్ఞతతో ప్రభుత కూడిన పనిజేనీ, ఆర్థికబలం కావాలనీ, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించి, పిల్లల పత్రికల నడిపే వారికి సహాయపడాలనీ అన్నారు. పిల్లల తల్లిదండ్రులుకూడా శ్రద్ధతీసుకుంటూ పాఠ్యగ్రంథాలతోబాటు 'బాలరాజ్యం' వంటి పత్రికలను కొనటం అవసరమన్నారు.

శ్రీ పంచాగ్నుల సూర్యనారాయణ 'బాలరాజ్యం' పిల్లల కుపయుక్తమైన పత్రిక అనీ, విజ్ఞానదాయకమైన పత్రిక అని చెప్పడానికి సుఖిల్లమే పిల్లలనీ చెప్తూ శ్రీ గోపేటి శ్రీరామారావు కృషి సఫలం కావాలని ఆశించారు.

శ్రీ కె. ఎస్. అయ్యర్ తనకు తెలుగు అంతగా రాదనీ, సభకు వచ్చి ఆనందభరితుడనయ్యాననీ అంటూ, ఈ పత్రిక పిల్లలను బాగా ఆకర్షిస్తుందనే నమ్మకం కలుగుతున్నదనీ, అన్నారు.

డా. జి. రాజారావు, శ్రీ పెల్లూరి ఫణిభూషణరావు, శ్రీ పందిరి మల్లికార్జునరావు, శ్రీ ఇంటూరి ప్రభృతులు ప్రసంగించారు. చిరంజీవులు శ్రీ డి. నరసింహారావు, బుర్రా సూర్యశ్రీ రెండు గంటలపాటు భరతనాట్యం చేశారు. శ్రీ పేకేటి శివరాం వందన సమర్పణ చేశారు.

మిరాసీ దార్లకు జీతాలు

తిరుపతి దేవస్థానం సంకల్పం

తిరుపతి, ఆగస్టు 25—తిరుమల తిరుపతి దేవాలయాలలో పనిచేసే అర్చకులు, అర్చకం గుమాస్తాలు, వేదపారాయణదార్లు వగైరా మిరాసీ దార్లకు, వస్తురూపేణా వేతనాలు ఇవ్వటంకంటే, డబ్బురూపేణా యివ్వటం ఉచితమని 1956 లోనే దేవస్థానం నిర్వహణ మండలి నిర్ణయించింది. 1957 లో మిరాసీదార్లు కొందరు దీనికి అభ్యంతరం చెప్పారు. కొందరు సమాధానం చెప్పలేదు. 1958 లో ప్రభుత్వ కార్యదర్శి కూడా ఈ విషయమై జాబు వ్రాయగా, మిరాసీదార్లు ఒప్పుకొనటంలేదని 1959 లో దేవస్థానం వారు జవాబు యిచ్చారు. బ్రహ్మోత్సవ కాలంలో మిరాసీదార్లను సమావేశపరచి, ఈ విషయమై తగు నిర్ణయం చేయాలని, దేవస్థానం నిర్వాహక మండలి శనివారం నాడు శ్రీ పి. ఎస్. అప్పారావు అధ్యక్షతన సమావేశమై నిర్ణయించింది.

కళాశాల ప్రిన్సిపాల్

శ్రీ వెంకటేశ్వర ఆర్ట్సు కళాశాలకు శ్రీ ఎస్. నాగయ్యను ప్రిన్సిపాల్‌గా దేవస్థానం మండలి నియమించింది.

ఈ ఉద్యోగం విషయమై ఇటీవల హైకోర్టులో దావాలు పడిన సంగతి పాఠకులకు విదితమే. మొత్తానికి ఈ నెల 7న, దేవస్థానమే తగు వారిని ప్రిన్సిపాల్‌గా నియమించాలని ప్రభుత్వం తాకీదు పంపింది. 4 జులై 1961 నుంచి శ్రీ నాగయ్యను ప్రిన్సిపాల్‌గా దేవస్థానం నియమించినా, ప్రభుత్వ ఉత్తరువుల వలన అది అమలు కాలేదు. ఇప్పుడు దేవస్థానం మండలి వారు శ్రీ నాగయ్యను ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఈ కళాశాలను 1945 లో స్థాపించారు. ప్రిన్సిపాల్‌గా నేటికి ఖాయంగా నియుక్తుడైన మొదటి వ్యక్తి శ్రీ నాగయ్య. (మ.వి.)

ఢిల్లీ, ఆగస్టు 25— ఉరుగ్వే జాతీయ దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉరుగ్వే అధ్యక్షునికి ఒక అభినందన సందేశాన్ని పంపారు.

శ్రీ సంజీవయ్య ప్రభుత్వ ఉత్తర్వు రద్దు చేయరాదు

ఆశయాలకు అనుగుణంగా కొంతసవరించాలని విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 25—1961 మధ్య శ్రీ సంజీవయ్య ప్రభుత్వం జారీచేసిన వెనుకబడిన తరగతుల ప్రమోషన్ ఉత్తర్వును పూర్తిగా రద్దు చేయకుండా, పై ఉత్తర్వు ఆశయాలకు అనుగుణంగా కొంత సవరిస్తే చాలునని రాష్ట్ర హరిజన వెనుకబడిన తరగతుల సంఘ సమావేశంలో తీర్మానించారు. ఈ ఉత్తర్వు ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించినంతవరకూ సీనియారిటీ నిబంధనలకు కొంత భిన్నంగా వున్నందున, శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వం అప్పుడప్పుడు ఈ ఉత్తర్వు అమలును గురించి ఉత్తర్వులు జారీ చేస్తూ వచ్చింది.

పై ఉత్తర్వులోని లోపాలను పరిశీలించే నిమిత్తం భారత వెనుకబడిన వర్గాల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ యు. నాగప్ప ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

పై ఉత్తర్వును పూర్తిగా రద్దుచేస్తూ ప్రభుత్వం తీసుకున్నచర్యలను తీవ్రంగాఖండిస్తూ ఈ సమావేశంలో తీర్మానాలు చేశారు. ఈ ఉత్తర్వులో ప్రభుత్వం ప్రభుత్వశాఖ లన్నింటిలోనూ సంపూర్ణంగా అమలు జరుపలేదని ప్రభుత్వ అనుబంధ సంస్థలుగావున్న రాష్ట్ర సహాయ మండలి విషయంలో మౌనంగా వుండిపోయిందని విమర్శించారు.

వైద్య కళాశాలలో మహిళలకై ప్రత్యేకించిన 30 శాతం సీట్లలో కొన్ని సీట్లను ప్రత్యేకించి వైద్యులు కులాలు వెనుకబడిన తరగతుల మహిళలకు ప్రత్యేకించాలని కోరుతూ మరొక శాసనం చేశారు.

శ్రీ సంజీవయ్య ప్రభుత్వ ఉత్తర్వును ఈ క్రింది విధంగా సవరించాలని పై సమావేశంలో తీర్మానించారు. షెడ్యూలు కులాలకు 16 శాతం, గిరిజనులకు 4 శాతం వెనుకబడిన తరగతుల (ముస్లింలు, క్రైస్తవులు కలసి) 52 శాతం, ఇతర కులాలవారికి 12 శాతం, పోటీ పరీక్షలకు 16 శాతం సీటు కేటాయించాలని సూచించటం జరిగింది.

షెడ్యూలు కులాల స్థానాలకు పై కులాల అభ్యర్థులు లభ్యం కానిపక్షాన ఈ స్థానాలన్నీ వెనుకబడిన తరగతులవారికి కేటాయించాలి. ఈవిధంగా కూడా భర్తీ కాని స్థానాలను రెండు సంవత్సరాల పాటు అట్లాగే వుంచి, ఆ తర్వాత అన్ని కులాలవారికే వదలివేయాలి.

ప్రస్తుతం ఆంధ్రలో యున్నప్పు అర్ధ జీతం వసతిని తెలంగాణాకు కూడా విస్తరింపజేస్తూ, మార్కులతో నిమిత్తం లేకుండా వెనుకబడిన తరగతులందరికి అన్వయింపజేయాలి. వెనుకబడిన తరగతుల విద్యార్థులకు సంబంధించి, ఉచిత, భోజన ఖర్చులకు గానూ సగం ఋణం గానూ, సగం సబ్సిడీలను మంజూరు చేస్తూ, పైఋణాలను 30 ఆర్థిక మండలు చెల్లించే లాగు చెయటానికి రూ. 5 కోట్లతో ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలి.

అస్సాం శాసనసభలో అరుపులు పెడ బొబ్బలు

కాంగ్రెసు, ప్రతిపక్షాల మధ్య ఘర్షణ

షిల్లాంగ్, ఆగస్టు 25—నిన్న శాసనసభలో కాంగ్రెసువారు, ప్రతిపక్షాలవారు అరుపులు పెడబొబ్బలతో ఘర్షణపడి సభా కార్యక్రమం సడవకుండా చేశారు. చాలిహా మంత్రివర్గంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చలో ఈ గలభా జరిగింది. చర్చ అసంపూర్తిగా జరిగి, సభ సోమవారానికి వాయిదా పడింది.

అవిశ్వాస తీర్మానాన్ని పురస్కరించుకుని శాసనసభ సమావేశాన్ని ఆగస్టు 28 వరకు పొడిగించాలని సభ వ్యవహారాల సలహా సంఘం నిర్ణయించినట్లు సభాపతి శ్రీ మహేంద్ర మోహన్ చౌదరి ప్రకటించారు.

కంట్రాక్టర్‌కు జరిమానా

భద్రాచలం, ఆగస్టు 22— భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరమ్మత్తులు చేయటానికి పైకప్పు యావత్తూ పూర్తిగా విప్పి తిరిగి కప్పువేయటంలో విపరీతమైన జాప్యం చేసి బాలబాలికలను, ఉపాధ్యాయులను చెట్ల క్రింద క్లాసులు జరుపుకొనవలసిన ఇబ్బంది కలిగించినందుకు స్థానిక కంట్రాక్టరు శ్రీ యిటుబల్లి సీతారామయ్యకు రు. 200 జరిమానా ఖమ్మం జిల్లా రోడ్ల శాఖాధికారి విధించారు. (మ.వి.)

కాంగ్రెస్ మంత్రుల రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

సెప్టెంబరు రెండో పక్షంలో ఈ కార్యక్రమం అంతా పూర్తి అవుతుందని భావిస్తున్నారు. సెప్టెంబరు 20 తేదీ పార్లమెంటు సమావేశం వాయిదా పడవలసి ఉన్నది.

వీలైనంత త్వరగా తనను మంత్రిపదవినుంచి విడుదల చేయాలని కోరుతున్నట్లు శ్రీ శాస్త్రి ప్రధానిని అభ్యర్థించారట.

పైక్కు అన్నీ వ్యవసాయమంత్రి డాక్టర్ రాంసుభగ్‌సింగ్‌కు పంపవలసిందని శ్రీ పాటిల్ ఇదివరకే తన శాఖ కార్యదర్శులకు ఉత్తర్వులిచ్చారు.

ముఖ్యమంత్రులు రాజీనామా చేస్తున్న రాష్ట్రాలలో మార్పులకు కేంద్రంలో పోలిస్తే దీర్ఘకాలం పట్టుతుంది.

విరమిస్తున్న ముఖ్యమంత్రులకు బదులుగా నాయకులను ఎన్నుకునే నిమిత్తం శాసనసభా కాంగ్రెస్ పక్షాల సమావేశం ఏర్పాటు చేయవలసి ఉన్నది. రాష్ట్రాలలో కొత్త మంత్రివర్గ నిర్మాణం విషయమై కొత్త పార్లమెంటరీ సంఘం సలహాలు యిస్తుంది.

కార్యవర్గ నిర్ణయం చరిత్రాత్మకమైనదనీ, సంస్థమీద దేశ ప్రజా జీవితంమీద దాని ప్రభావం గొప్పగా ఉండగలదని కాంగ్రెస్ వర్గాలు వర్ణించినవి.

కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణంలో, ముఖ్య శాఖలకు బదులు వ్యక్తులను కనిపెట్టడంలో ప్రధాన మంత్రి బాధిత కష్టమైనదని ఈ వర్గాలు గుర్తించినవి.

పదవులనుండి విరమిస్తున్న వారిలో కొందరు కేంద్రంలో లేదా రాష్ట్రాలలో చాలకాలంగా పదవుల్లో ఉంటున్నారు. శ్రీ జగ్జీవన్‌రాం 1946 సెప్టెంబరు 2 తేదీ ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంనుండి కేంద్రంలో మంత్రిగా ఉంటున్నారు. శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి 1952లో, శ్రీ మొరార్జీ దేశాయ్ 1956 లో కేంద్ర ప్రభుత్వంలో చేరారు. శ్రీ ఎస్. కె. పాటిల్ 6 ఏండ్ల బట్టి పైగా మంత్రివర్గంలో వివిధ శాఖలు నిర్వహించారు. శ్రీ గోపాలరెడ్డి 1958 లో కేంద్ర మంత్రివర్గంలో ప్రవేశించారు. విద్యాశాఖ సహాయ మంత్రిగా ఉంటూవచ్చిన డాక్టర్ శ్రీమాలి 1962 లో మంత్రి హోదా పొందారు.

మొత్తంమీద ప్రధాన మంత్రి అమలు జరపదలచిన ప్రకారం కామరాజ్ పథకం ప్రజలు ఊహించిన దానికన్నా మించిపోయినట్లు 'ఆంధ్రప్రభ' రాజకీయ విలేఖరి వ్రాస్తున్నారు.

ఆ పథకాన్ని తీవ్రమైన శ్రద్ధతో అనుసరిస్తున్నారని తెలిసినప్పటికి, ప్రధానమంత్రి దానిని అంత చక్కగా నిర్వర్తిస్తారని ఎవ్వరూ భావించలేదు.

ఈ మార్పులు గత 16 ఏండ్లలో ప్రధాన మంత్రి చేపట్టినఅత్యంతసమూల సంస్కరణలకు చిహ్నం.

శ్రీనగర్, ఆగస్టు 25—బక్షీ గులాం మహమ్మద్ రాజీనామా ఆమోదంపై కాశ్మీర్ విద్యామంత్రి శ్రీ జి. యం. సాదిక్ వ్యాఖ్యానిస్తూ 'దేశ శ్రేయస్సుకోసం ధైర్యంతో తీసుకొన్న చర్య అది' అని చెప్పారు.

విద్యుత్పరికరాల సంఘం ఏర్పాటు

అధ్యక్షుడుగా డా॥ భాభా నియామకం

ఢిల్లీ, ఆగస్టు 25—అణుశక్తి సంఘం సలహాపై ప్రభుత్వం విద్యుత్పరికరాల సంఘాన్ని ఏర్పాటుచేసినది.

విద్యుత్పరికరాల ఉత్పత్తి, పరిశోధన అభివృద్ధికై ఈ సంఘం సలహాలు ఇస్తుంది.

ఈ సంఘానికి అధ్యక్షుడుగా అణుశక్తి సంఘాధ్యక్షుడు డా. హెచ్. జె. భాభాను నియమించారు. ఈ సంఘంలో ఇంకా డా. ఎస్. భగవంతం, ఎ. ఎస్. రావు, డా. విక్రంశారాభాయ్ కూడా ఉన్నారు.

సైగాన్‌లో కర్ఫ్యూ సడలింపు

నిర్బంధితులలో పలువురిని విడుదల చేయనున్నారట

సైగాన్, ఆగస్టు 25—గత మంగళవారం నాడు విధించిన కర్ఫ్యూను నిన్నటినుండి రెండు గంటల కాలం తగ్గిస్తూ సైగాన్ గవర్నర్ నిన్న ఒక ఉత్తరువు జారీచేయడం జరిగింది.

గత మంగళవారం నాడు సైనిక పోలీసు దళాల దాడులలో అరెస్టుచేసిన బౌద్ధసన్యాసులనూ చాలా మందిని విడుదలచేయడానికి ప్రభుత్వం సంకల్పించిందనే వార్తలను మధ్యసైగాన్ గవర్నరుజనరల్ తాన్‌తత్‌దిన్ ఈ ఉత్తరువును జారీచేశారు.

హ్యూ నగరంలో ఉపాధ్యాయుల విడుదల

దేశంలో సైనిక శాసనం ప్రకటించిన అనంతరం హ్యూనగరంలో అరెస్టుచేసి ఉండిన ఉపాధ్యాయులలో చాలా మందిని విడుదలచేయడం, వారు తిరిగి తమ పనులు ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వం జారీచేసిన ఒక ప్రకటనను నేడు వియత్నాం వార్తాసంస్థ ప్రచురించింది.

ఉపాధ్యాయులూ విద్యార్థులూ స్పష్టమైన దృక్పథంతో, శాంతంగా ఉండాలని అందులో కోరారు.

హ్యూ నగరంలో ప్రస్తుతం ఏదో "కొద్ది మంది" ఉపాధ్యాయులూ, విద్యార్థులూమాత్రం నిర్బంధంలో వున్నట్లు అందులో తెలియజేశారు.

ఈ రోజునుండి చాలా మంది బౌద్ధ గురువులను కూడా వారి బౌద్ధారామాలకు వెళ్ళనివ్వడం జరుగుతుందనీ, ప్రభుత్వంతో బౌద్ధమత అధికార ప్రతినిధులు జరుపుతున్న సంప్రదింపులు బౌద్ధమతం దృష్ట్యా సంతృప్తికరమైన పరిష్కారం వైపుగా పురోగమిస్తున్నాయనీ అందులో తెలిపారు.

సైన్యంలో ఉద్యోగులకై రాష్ట్రాలకు అభ్యర్థన

ఇంజనీరింగ్ వైద్య విద్యార్థులలో సమర్థులను పేర్కొనమనిసూచన

ఢిల్లీ, ఆగస్టు 25—సమర్థులైన యువకులను సైన్యంలో ఇంజనీరింగ్, వైద్య శాఖలలో "కమిషన్ ఆఫీసర్లు" గా నియమించుకొనే కేంద్ర ప్రభుత్వ సైనికీకరణ విధానంలో సహాయపడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరింది.

కేంద్ర రక్షణమంత్రి శ్రీ చవన్ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా ఉత్తరం వ్రాస్తూ, కేంద్రం ఇటీవల ఇంజనీరింగ్, వైద్య విద్యలలో డిగ్రీ చదువులవారికి స్వల్పకాల సైనిక కమిషన్లలో చేరేవారికై కొత్తగ ఒక విశ్వవిద్యాలయ ప్రవేశ విధానం కల్పించినదని తెలిపారు.

ఈ పథకం ప్రకారం ఇంజనీరింగ్ డిగ్రీ చదువులలో చివరి సంవత్సరం క్లాసు చదువుతున్న విద్యార్థులకు తాత్కాలికంగా స్వల్పకాల సైనికోద్యోగాలలో ప్రవేశం అనుమతిస్తారు. శిక్షణ పూర్తి అయినతర్వాత స్వల్ప కాలికోద్యోగ పథకం రీత్యా ఐదు సంవత్సరాలపాటు మామూలు కమిషన్డ్ ఆఫీసర్లుగా వీరిని సైన్యంలో నియమిస్తారని శ్రీ చవన్ ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖలో తెలిపారు

మెడికల్ డిగ్రీకోర్సు చివరి సంవత్సరం చదువుతున్నవారికి తాత్కాలికంగా స్వల్పకాలిక సైనికోద్యోగాలు ఇస్తారు. విజయవంతంగా శిక్షణ పూర్తిచేసికొన్న తర్వాత ఐదు సంవత్సరాలపాటు వారికి రెగ్యులర్ కమిషన్డ్ ఆఫీసర్లుగా ఉద్యోగం ఇస్తారు. సైన్యంలో లెఫ్టినెంట్ రాంకులో రు. 450—30—540 జీతం గ్రేడులో వారికి ఉద్యోగం ప్రారంభించి యిస్తారు. ఆ తర్వాత కెప్టెన్ రాంకుకు ప్రమోషన్ ఇచ్చి రు. 630—40—990 లు స్కేలు జీతంలో ప్రారంభిస్తారు.

ఇంజనీరింగ్ డిగ్రీలు కలవారిని సరాసరి రెగ్యులర్ కమిషన్డ్ ఆఫీసర్లుగా ఐదు సంవత్సరాలపాటు తీసుకొనేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలలోగాని ప్రైవేటు కంపెనీల ఉద్యోగాలలో గాని ప్రస్తుతం పని చేస్తున్న ఇంజనీర్లను సైన్యంలోకి ఎన్నుకొనే పక్షంలో వారిని కూడా ఇలా సరాసరి ఐదేండ్లపాటు రెగ్యులర్ కమిషన్డ్ ఆఫీసర్లుగా తీసుకొంటారు. ఇప్పటికి సర్వీసులలో ఉన్న ఇంజనీర్లు ఇప్పటికి తమ ఉద్యోగ కాలం మరినాల్గు సంవత్సరాలు వెనుకకు మార్చుకొనేందుకు కూడా అనుమతించినట్లు శ్రీ చవన్ తన లేఖలో తెలిపారు.

అలాగే పౌర శాఖలలో డాక్టర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలలో ఉన్నవారితో సహా ఎమర్జెన్సీ కమిషన్డ్ ఆఫీసర్లుగా గాని లెఫ్టినెంట్ రాంకులో స్వల్పకాలిక కమిషన్డ్ ఆఫీసర్లుగా గాని తీసుకొని, ఒక ఏడాది ఉద్యోగం చేశాక కెప్టెన్ రాంకుకు ప్రమోషన్ ఇస్తారు. ఇట్టి ఎమర్జెన్సీ కమిషన్‌లలో తీసుకొన్న ఉద్యోగులు వారి సర్వీసులలో ఆరున్నర సంవత్సరాలు మించకుండా సర్వీసు తేదీ వెనుకకు వేసికొనవచ్చును.

కేంద్ర ప్రభుత్వ మెడికల్ ఇంజనీరింగ్ శాఖలలోని ఒకటి, రెండు, తరగతుల శాశ్వత ఉద్యోగపు ఖాళీ లన్నిటా సగానికి సగం మందిని అత్యవసర పరిస్థితి కాలంలో ఇంజనీరింగ్, మెడికల్ సైనిక శాఖలలో కమిషన్డ్ ఉద్యోగులుగా పనిచేసి విడుదలై వచ్చినవారినే డైరెక్టు రిక్రూట్‌మెంటు పద్ధతిలో ఉద్యోగాలలో చేర్చుకోవలసి ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇంతకుముందే ఉత్తరువు చేసిఉన్న విషయాన్ని రక్షణమంత్రి ముఖ్యమంత్రులకు గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే రీతిని కమిషన్డ్ ఆఫీసరుగా పనిచేసివచ్చిన డాక్టర్లకు, ఇంజనీర్లకు ఉద్యోగాలు కేటాయించి ఉంచవలసిందిగా రక్షణమంత్రి కోరారు.

కౌలాలంపూర్‌కు శాండీస్ రాక

మలయాసియా విషయమై లీక్వాన్‌యూతో సంభాషణలు

కౌలాలంపూర్, ఆగస్టు 25—బ్రిటన్ వలసల శాఖ మంత్రి శ్రీ డంకన్ శాండీస్ నిన్న ఇక్కడికి వచ్చి, నేడు మలయాసియా స్థాపనకు సంబంధించిన సమస్యలను గురించి సింగపూర్ ప్రధాని శ్రీ లీ క్వాన్‌యూతో సంప్రదింపులు జరిపారు.

ఈ సంప్రదింపులు తనకు సంతృప్తి నిచ్చాయనీ, అయినా మళ్ళీ మంగళవారం నాడు తాను సింగపూర్‌నుండిఇక్కడికి తిరిగివచ్చి శ్రీశాండీస్‌తో రెండవసారి సంభాషణలు జరుపుతాననీ శ్రీ లీ చెప్పారు.

మంగళవారం నాడు తాను ఇక్కడ మలయాసియాకు సంబంధించిన యితర ప్రాంతాల నాయకులతో కూడా సంప్రదింపులు జరుపనున్నట్లు శ్రీ లీ చెప్పారు. సారవాక్ ఉత్తర బోర్నియో ప్రాంతాల నాయకులు కూడా ప్రస్తుతం ఇక్కడే ఉన్నారు. వీరు నిన్న ఇక్కడ మలయా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్‌ను కలుసుకొని సంప్రదింపులు జరిపారు.

రాష్ట్రంలో మరి 43 పారిశ్రామిక వాడలు

హైదరాబాదు, ఆగస్టు 25—తృతీయ ప్రణాళికాలో రాష్ట్రంలో కొత్తగా 43 పారిశ్రామిక వాడలు ఏర్పాటుచేసుకోవాలని తీర్మానించటం జరిగింది. ద్వితీయ ప్రణాళికలో మన రాష్ట్రంలో నిర్మించిన 8 పారిశ్రామిక వాడలు అసంపూర్ణంగా నిలిచిపోయినందున తృతీయ ప్రణాళికలో పూర్తి చేయవలసివచ్చింది. ప్రస్తుతం సనత్‌నగర్‌లో 55 పరిశ్రమలు విశాఖపట్నంలో 17, విజయవాడలో 18, వరంగల్లులో 21, సిద్ధిపేటలో 9, నంద్యాలలో 8, కడపలో 8 పిల్లవాపు వర్ధతుల్లో పనిచేస్తున్నవి.

ఈ పరిశ్రమ ఉన్నింటిలోనూ సైకిళ్ళ, సైకిల్ సామానులు, ఇనుపఫర్నీచరు, శాస్త్రీయ విజ్ఞాన పరికరాలు, తంతితీగలు, మేలలు, రేడియో టేప్ రికార్డర్లు, విద్యుత్పరికరాలు, డైనమోలు ఇత్యాదులు, ఇతర సరుకులు ఉత్పత్తి అవుతున్నవి.

బొకారో నిర్మాణం సాగించితీరుతాం

అమెరికా సహాయం లేదన్నా ఆగరని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

మద్రాసు, ఆగస్టు 25— అమెరికా సహాయం చేసినా చేయకపోయినా భారత ప్రభుత్వం, బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణంకై సన్నాహాలు యథావిధిగా సాగిస్తుందని, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఢిల్లీనుండి నేడు మద్రాసు రాగానే విలేఖరులతో అన్నారు.

బొకారో కర్మాగారానికి ఈ సంవత్సరం లోగా ఎట్టి ధన సహాయం చేయటానికీ, అమెరికా ప్రతినిధుల సభ నిరాకరించటంపై వ్యాఖ్యానిస్తూ, భారత ప్రభుత్వం అప్పుడే అమెరికా సహాయం లేకపోయినా కర్మాగార నిర్మాణం సాగించటానికి ప్రత్యామ్నాయ విధానం ఏర్పరుచుకొన్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. అమెరికా సహాయం లేనందున కర్మాగారం ప్రమాణం తగ్గించుకోటం జరుగదన్నారు.

సహాయానికై ఇతరదేశాల నెవరినైనా భారతదేశం అర్థించనున్నదా అని. అడుగగా, ఎలాగో విదేశీమారకం ఇందుకొరకై కొంత సంపాదించవలసిమాత్రం ఉంటుందన్నారు.

నైవేల్లి బొగ్గు, సేలం ఇనుము ఉత్పత్తులు ఆధారంగా దక్షిణదేశంలోగా ఇనుము ఉక్కు కర్మాగార నిర్మాణానికి, ప్రాజెక్టు నివేదిక సంవత్సరాంతంలో అందగలదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

రాయలసీమ శిల్ప పారిశ్రామిక సంఘం

తిరుపతి, ఆగస్టు 24—శ్రీ త్యాగరాజ భవనంలో ప్రాంతీయ శిల్ప పారిశ్రామిక సంఘ సర్వసభ్య సమావేశం శ్రీమతి కోబాకు రుక్మిణమ్మ అధ్యక్షతన జరిగింది.

శ్రీ యంగ సేశాచారిస్వాగతంచెప్పారు. శ్రీటి. షణ్ముఖాచార్యులు, శ్రీ వి. పుల్లాచారి, శ్రీపుత్తేటి. శ్రీ నంబాటి ప్రభృతులు, స్వర్ణకారులకు తక్షణ ఆర్థిక సహకారం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రసంగించారు.

రాయలసీమ ప్రాంతీయ ప్రతినిధులుగా ఈ క్రింది వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు: చిత్తూరుజిల్లా: శ్రీ టి. యస్. షణ్ముగం (చిత్తూరు), శ్రీ యం. సమేశాచారి (తిరుపతి) శ్రీ యం.సుబ్బరాయాచారి (పీలేరు), అనంతపురంజిల్లా: శ్రీ కె. నరసింహాచారి (అనంతపురం), శ్రీ కె. వెంకటరమణాచారి (తాడిపత్రి), శ్రీ ఎ. వెంకటేశం ఆచారి (ధర్మవరం), నెల్లూరుజిల్లా: శ్రీమతి కోబాకు రుక్మిణమ్మ (వెంకటగిరి), శ్రీ పుత్తేటి సుబ్రహ్మణ్యాచారి (నెల్లూరు), శ్రీ చిలకపాటి నటరాజాచారి (కమూటి), కర్నూలుజిల్లా: శ్రీ సి. యస్. చిన్నయాచారి (నంద్యాల), శ్రీ యస్. రంగయ్యాచారి) కర్నూలు(, శ్రీ రాజాచారి) ఆత్మకూరు), కడపజిల్లా: శ్రీ పి. అగస్త్యాచారి (కడప), శ్రీ వి. పుల్లాచారి (కడప), శ్రీ కె. నాగాచారి) (ప్రొద్దుటూరు).

కార్యదర్శి శ్రీ సినాజ మునుస్వామి ఆచారి వందన సమర్పణ చేశారు.

భారత నాయకుల కార్యదీక్ష

ఇండొనీషియా మంత్రి ప్రశంస

ఢిల్లీ, ఆగస్టు 25—భారతదేశాన్ని గొప్ప దేశంగా రూపొందించుకొనే బృహత్కార్యానికి భారత నాయకులంతా తమ జీవితాలను అంకితం చేసుకొన్నారని— ఇండొనీషియా విమానాలయాల మంత్రి, వైమానిక దళాధిపతి వైస్ మార్షల్ ఉమర్‌దానీ భారతదేశంలో పర్యటనపై తమ అభిప్రాయాలను ప్రకటిస్తూ అన్నారు.

హిందూస్థాన్ కర్మాగారం వంటి పెద్ద విమానాల కర్మాగారం ఒకటి ఆసియా దేశాలలో ఒక దానిలో ఉండటం తనకు గర్వంగా ఉన్నదని ఇండొనీషియా మంత్రి ప్రకటించారు.

ఉభయదేశాలమధ్య సంబంధాలు భవిష్యత్తులో మరింత దృఢతరం అవుతాయని ఆశాభావం వెలిబుచ్చారు.

అన్నిరాష్ట్రాలకూ ఇనుము సరఫరా

న్యాయంగా జరుగగలదని శ్రీ సి. సుబ్రహ్మణ్యం హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 24—కొలిమి తయారీ ఇనుము సరఫరా, ఈ సంవత్సరం అన్ని రాష్ట్రాలకూ సక్రమంగా ఉత్పత్తి అయిన మొత్తంలో ఏ రాష్ట్రానికి అన్యాయం జరుగని విధంలో సమంగా జరుగగలదని ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ హామీ యిచ్చారు.

గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో ముక్క ఇనుము కొరత విషయం చెప్తూ దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ ఈ కొరత ఉన్నదనీ, దేశం మొత్తంగా 20 లక్షల టన్నుల ఇనుము అవసరమై ఉండగా 11 లక్షల టన్నులు ముక్క ఇనుము మాత్రమే దేశంలో ఉత్పత్తి అయినదని మంత్రి వివరించారు. మరిరెండు సంవత్సరాలవరకూ దిగుమతి చేసుకుంటే తప్ప ఇంతకు మించి లభ్యం కాదని చెప్పారు.

రక్షణ కృషికి, రైల్వేస్లీపర్లు మొదలైన వాటికి కొంత ఇనుము ప్రత్యేకంగా 1963 ఏప్రిల్‌నుంచి అమలులో ఉన్న పథకంలో కేటాయించారనీ, అసలు మొత్తంమీద అవసరాలకు ఉన్నసటుకుకూ క వారు. పూచ కొంటే ఈ ప్రత్యేక కేటాయింపుల వల్ల అదనంగా వచ్చిన ఇబ్బంది లేదని సమర్థించారు.

ఇనుప కొలుములలో తుక్కు ఇనుము కరిగించి పోతపొయ్యటం పెంచుకొన్నామని నూటికి ఇరువై మున్నై పాళ్ళు వీటి ఉత్పత్తి పెరుగగలదనీ, రైల్వే అవసరాలకు ప్రభుత్వ అవసరాలకు వదిలేస్తున్న పొండ్రీలలో తయారీ నూటికి 50 నుంచి 70 పాళ్ళవరకూ పెరుగుతుందనీ శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

అక్టోబరు 20 'సమైక్యత దినం'

ప్రజలచే 'ప్రతిజ్ఞ' చేయించడానికి ఏర్పాట్లు

ఢిల్లీ, ఆగస్టు 25—అక్టోబర్ 20 వ తేదీన దేశమంతటా 'సమైక్యత దినం'గా గుర్తించేందుకు కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం జాతీయ రక్షణ మండలికి చెందిన ప్రజా సంబంధాల సంఘం ఒక ఉపసంఘాన్ని నియమించింది. క్రిందటి సంవత్సరం అక్టోబరు 20 వ తేదీన చైనా మన సరిహద్దులపై దాడి జరిపింది. దేశ ప్రజ లందరిచేత—దాదాపు ఒకే సమయంలో—ప్రమాణాలు చేయించేందుకు గానూ ఒక ప్రతిజ్ఞా పత్రాన్ని ఈ ఉపసంఘం రూపొందిస్తుంది. ఈ ప్రతిజ్ఞను ఆకాశవాణి అన్ని ప్రాంతీయ భాషలలోనూ ప్రసారం చేస్తుంది. ఉపసంఘంలో సభ్యులు వీరు: శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ గోపాలరెడ్డి, శ్రీ ఖండూభాయ్ దేశాయ్, శ్రీ అశోక మెహతా. ఈ ఉపసంఘం నిన్న శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అధ్యక్షతన సమావేశమయింది.

నెహ్రూకు పంజాబీ గేయసంపుటి కానుక

ఢిల్లీ, ఆగస్టు 25—చైనా దురాక్రమణపై వ్రాసిన పంజాబీ గేయాల సంపుటిని ప్రధాని నెహ్రూ నిన్న స్వీకరించారు. "పంజాబీలు నాకు ఇచ్చిన కానుక లన్నింటిలోకి ఇది గొప్పది" అని వారు అన్నారు. ఈ పుస్తకం పేరు 'రాష్ట్ర నాద్'. దీనిని శ్రీ నెహ్రూకు అంకితమిచ్చారు. పంజాబీ సమీక్షా సభ అధ్యక్షుడు గ్యానీ గురుముఖ్ సింగ్ ముసాఫిర్ నిన్న శ్రీ నెహ్రూకు దీనిని అందజేశారు.

మద్రాసులో నాటక నాటికసంగీతపోటీలు

మద్రాసు, ఆగస్టు 25—మద్రాస్ సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యాన దసరాలో, క్లబ్ ఆవరణలోని ఆరుబయలు రంగస్థలంమీద తెలుగు నాటక, నాటిక పోటీలు జరపాలని పాలకవర్గం నిర్ణయించింది. అక్టోబరు 22 నుండి 27 వరకు నాటక, నాటిక, సంగీత పోటీలు జరుగుతాయి. ఉత్తమ నాటక ప్రదర్శనకు రు. 250, నాటిక ప్రదర్శనకు రు. 116, రచయితకు రు. 116, నటీ, నటుడు, హాస్య నటులకు ప్రత్యేక బహుమానాలు ఇస్తారు. శాస్త్రీయ లలిత గాత్ర సంగీత పోటీలు కూడా జరుపుతారు. 5 నాటకాల బృందాలవారికి, 10 నాటికల బృందాలవారికి ఉచిత వసతి కల్పించారు. సెప్టెంబరు 10 లోగా దరఖాస్తులు పంపవచ్చును. మద్రాస్ సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ సెక్రెటరీ 6 విజయరాఘవాచారి రోడ్డు, మద్రాసు—17కు దరఖాస్తులు పంపాలి. ప్రవేశ రుసుము నాటకానికి రు. 5. నాటికకు రు. 3. సంగీత నాటకానికి రు. 2.

క్షమాపణ కోరాలని క్యూబాకు బ్రిటన్ తాఖీదు

లండన్, ఆగస్టు 25—ఇటీవల బ్రిటిష్ బహమాస్ ప్రాంతంలోనికి క్యూబా సాయుధ దళాలు అక్రమంగా ప్రవేశించి అక్కడ 19 మంది క్యూబా కాందిశీకులను అరెస్టు చేసినందుకుగాను క్షమాపణ కోరుకోవలసినదిగా క్యూబా ప్రభుత్వానికి బ్రిటన్ ఒక తాకీదు పంపించిందని మొన్న ఇక్కడి విదేశాంగ శాఖ ప్రకటించింది.

క్యూబా సాయుధదళాలు జరిపిన ఈ అక్రమ ప్రవేశ చర్యకుగాను బ్రిటన్ ప్రభుత్వం క్యూబాకు తన తీవ్ర నిరసనను తెలియజేస్తూ, ఈ సంఘటన ఫలితంగా ఏర్పడిన తన హక్కుల నష్టిటినీ తాము పొందుపరచుకుంటున్నామని కూడా తెలియజేసింది.

అంతేకాకుండా క్యూబా సాయుధ దళాలవారు నిర్బంధించి తీసుకొని వెళ్ళిన 19 మంది క్యూబా కాందిశీకులనూ వెంటనే బహమాస్ ప్రాంతంలోని బ్రిటిష్ అధికారులకు తిరిగి అప్పజెప్పాలని కూడా బ్రిటన్ క్యూబాను కోరింది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

కర్నూలులోని కర్నూలు డివిజన్ తాలూకు, సెట్లను 1963—64 సం.లో రీ ట్రేడింగ్, రీకాపింగ్ చేసేనిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. ఖాళీ టెండరు ఫారములు హైదరాబాద్—20, ముషీరాబాద్‌లోని మా పర్చేజ్ ఆఫీసర్ (జనరల్) నుంచి ఒక్కొక్కు దానికి రు. 5—0 వంతున 1963 ఆగస్టు 24 నుంచి 30 వరకు పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లు 9—9—63 మ. 2—30 గం. లవరకు తీసుకొనబడి ఆరోజే మ. 3 గం.కు తెరవబడును.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ముషీరాబాద్, హైదరాబాద్.

సౌత్ ఈస్టరన్ రైల్వే

లోకల్ మరియు ఫారిన్ ఎక్సెస్ ఫేర్ పుస్తకాలు పోయినవి

వాల్తేరు డివిజన్‌లో రాయఘడకూ టిట్లాఘర్‌కూ మధ్య ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్, ఈ క్రింది ఎక్సెస్ ఫేర్ పుస్తకాలను పోగొట్టుకున్నట్లు తెలియజేయటమైనది—

(1) లోకల్ ఎక్సెస్ ఫేర్ బుక్ నెం. 075450 నుంచి 075499 వరకూ—పూర్తిగా ఉపయోగించినది, 075476 నుంచి 075499 వరకూ అక్నాలెడ్జ్‌మెంట్సు ఫాయిల్స్‌తో. (2) ఫారిన్ ఎక్సెస్ ఫేర్ బుక్ నెం. 241600 నుంచి 241699 వరకూ, ఉపయోగించని ఫాయిల్స్ 24612 నుంచి 241699 వరకూ. (3) ఏపిం 183 బుక్ నెం. 102250 నుంచి 102299 వరకూ, ఉపయోగించని ఫాయిల్స్ 102284 నుంచి 102299 వరకూ. (4) ఏపిం 146 (కం 42) బుక్ నెం. 425350 నుంచి 425399 వరకూ, ఉపయోగించని ఫాయిల్స్ 425285 నుంచి 425399 వరకూ.

ఈ పుస్తకాలను ఎవరైనా మోపంచేసి అంటగట్టకుండా ప్రజలు హెచ్చరికగా ఉండాలనీ, అటువంటి సంఘటన తమ దృష్టికి వచ్చినప్పుడు సమీప స్టేషన్ మాస్టరుకు ఫిర్యాదుచేయాలని ఇందుమూలముగా కోరటమైనది.

డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు, వాల్తేరు.

మా "కిరన్" లాంపులకు "ట్రాపికల్" పానులకు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు, స్టాకిస్టులు కావలెను.

—: వివరములకు :—

ఒరియంటల్ మర్కంటైల్ కంపెనీ లిమిటెడ్.

రిజిస్టర్డు ఆఫీసు:

36, ఏ అండ్ బి ప్రతాపాదిత్యా రోడ్డు, కలకత్తా-26.

నేడు ప్రారంభోత్సవము జరుగుచున్న

విజయవాడ మ్యునిసిపల్ ఆఫీసు నూత్న భవనమునకు

శానిటరీ వేర్ సప్లయర్సు.

శ్రీ భవానీ శానిటరీ సిండికేట్

బస్‌స్టాండు ఎదుట, విజయవాడ-2.





ఉచితం ఉచితం ఉచితం

మావద్ద కొన్న, సమకూర్చబడ్డ ఇంజన్లు లిస్టర్ లేక పెట్టర్ ఏవి గాని ఇంజనుగాని భాగములు గాని దోషముగలవిగ ఋజువయితే మేము ఉచితముగ తిరిగి వేసిపెట్టగలము.

డీజెల్స్ స్పేర్స్ సర్వీస్,
8/9, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు-1.

పి ఎన్ బి
ఇపుడు
ప్రత్యేక సేవింగ్స్
అకౌంట్సు
సౌకర్యములను
కల్పిస్తున్నారు

- సంవత్సరంలో 140 విత్‌డ్రాయల్సు
- ఒక వారంలోగాని, ఒక నెలలోగాని ఎన్నిపర్యాయము లైనా ఎంత మొత్తమైన తీసుకొనవచ్చును
- ముందుగా నోటీసు అవసరంలేదు

మా వద్ద నిలవచేయండి
ది పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్.
ఆధునికమైన ఇండియన్ బ్యాంకింగ్‌లో అతి ప్రాచీనమైన పేరు
దేశవ్యాప్తంగా 428 ఆఫీసులు కలవు
JWT-PNB-2832

భవిష్యత్తులో నిర్బంధ పంటల రక్షణ

శాసనాలను సవరించాలని రాష్ట్రాలకు కేంద్ర సూచన

ఢిల్లీ, ఆగస్టు 25— భవిష్యత్తులో ప్రత్యేకించిన ప్రాంతాలన్నింటిలోనూ నిర్బంధంగా పంటల తెగుళ్ళ నివారణ పథకాలను అమలుజరిపేందుకు వీలుగా శాసనాలను సవరించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనచేసింది.

ప్రస్తుత శాసనాల దృష్ట్యా [illegible] పంటలకు తెగుళ్ళు సంభవించిన ప్రాంతాలలో నిర్బంధంగా పంటల రక్షణ కార్యక్రమాన్ని అమలు జరుపటానికి రైతులు [illegible] కొంత కాలం వ్యవధి ఇవ్వటం జరిగింది. ఈ కారణంగా పంటల తెగుళ్ళ నివారణ కార్యక్రమం చాలా సులభంగా అమలు జరుపటానికి హెచ్చుగా ఇబ్బందులు ఎదుర్కొనటమే గాకుండా, కొన్ని ప్రాంతాలలో రైతులందరూ [illegible] ఆధారపడవలసి వస్తున్నది.

పంటలకు తెగుళ్ళు సంభవించినప్పుడు సరిపడే చర్యలు తీసుకొంటేనేగాని రాబోవు నష్టాలను నివారించటానికి వీలుండదు. దాని వల్ల తెగుళ్ళు పరిసర ప్రాంతాల భూములకు కూడా విస్తరించవచ్చు. కావున దేశ సంక్షేమం దృష్ట్యా రైతుల సమ్మతి లేకపోయినా నిర్బంధంగా తెగుళ్ళ నివారణ కార్యక్రమాలు అమలు జరుపవలసివున్నది. కావున విధిగా కొన్ని ప్రాంతాలలో పంటల తెగుళ్ళ నివారణ కార్యక్రమం అమలు జరుపటానికి రాష్ట్ర ప్రభుత్వాలు తమ శాసనాలను సవరించుకోవలసివుంది. కావున [illegible] రాష్ట్రాలన్నీ తమ శాసనాలను విధిగా సవరించవలెనని కేంద్రం రాష్ట్రాలకు ఒక విజ్ఞప్తి చేసింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల తెగుళ్ళ నివారణ శాసనాలను పరిశీలించి చూస్తే ఉత్తర ప్రదేశ్ శాసనం (1954) చాల ప్రయోజనకరంగా, లాభదాయకంగానూ వుంది. ఈ శాసనరీత్యా, పంటలకు తెగుళ్ళు సంభవించిన తోడనే ఇతరుల అనుమతితో నిమిత్తం లేకుండా ప్రభుత్వం త్వరపడి తెగుళ్ళు నివారణ కార్యక్రమాన్ని అమలు జరుపవచ్చు.

1960—61 సంవత్సరానికి సంబంధించినంత వరకూ వ్యవసాయానికి సంబంధించిన 'రాష్ట్ర కలాన్' బిరుదాన్ని పశ్చిమ బెంగాలు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు దక్కినవి. అండమాన్, నికోబార్ దీవులకుకూడా ఈ బహుమతి ఇచ్చారు.

1960—61లో అధిక వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమం క్రింద 6 రాష్ట్రాలు 15 శాతం అధికంగా ఉత్పత్తిని సాధించినవి. ఇందులో ఒక్క పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 29 శాతం ఉత్పత్తి సాధించినది.

ఈ విధంగా 'రాష్ట్ర కలాన్' బహుమతి పొందిన రాష్ట్రాలకు రు. 50వేల మేరకు బహుమతి ఇచ్చారు.

ఈ 'రాష్ట్ర కలాన్' బహుమతిని ప్రత్యేకించి కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా వేరుగా ఏర్పాటు చేశారు. ఈ కారణంగా అండమాన్, నికోబార్ దీవులకు కార్తీకం, వైశాఖం పంటలకు వేరు వేరు బహుమతులు దక్కినవి.

రాష్ట్ర వ్యవసాయ మంత్రుల సమావేశాలు

ఆగస్టు 29, 30న రాష్ట్ర వ్యవసాయ మంత్రుల సమావేశాలు ఢిల్లీలో జరుగనున్నవి. వ్యవసాయ అభివృద్ధి పథకాలు, పై కార్యక్రమాల అమలుకు సంబంధించిన కార్యక్రమం చర్చలు జరుగుతవి. ఈ సమావేశాలకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ రాంసుభగ్‌సింగ్ అధ్యక్షత వహిస్తారు. వ్యవసాయ శాఖలకు ప్రత్యేకించి, ఒకే జాతీయ సర్వీసును ఏర్పాటు చేయడాన్ని అంశంపై కూడా నిర్ణయాలు జరుగుతవి. ఈ ప్రతిపాదనపై పెక్కు రాష్ట్రాలు తమ సమ్మతి తెలియచేసినట్లు [illegible] కేంద్రం ఇందుకు ఒక శాసనం కూడా చేయవచ్చు.

బోర్నియో ప్రాంతాల పరిశీలన సమస్య

మనీలా, ఆగస్టు 24—మలయాసియా సమాఖ్య విషయమై బ్రిటిష్ బోర్నియో ప్రాంతాలలోని ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొనే సమితి పరిశీలక బృందం వెంట ఇండోనీషియా మలయా దేశాలు తమ దేశాల తరఫు ఒక్కొక్కరూ ఎనిమిదిమంది పరిశీలకులను పంపించవచ్చునని బ్రిటన్ క్రొత్తగా ఒక [illegible] పథకాన్ని ప్రతిపాదించిందనీ, దాన్ని ఆమోదించవలసినదిగా ఇండోనీషియా, మలయా దేశాలకు ఫిలిప్పైన్స్ విదేశాంగమంత్రి శ్రీ సాల్వడార్ లోపెజ్ నిన్న ఇక్కడ తెలియచేశారు.

ఆల్బేనియా సరిహద్దున క్రుశ్చేవ్ టిటోల పర్యటన

టిటోగ్రాడ్, ఆగస్టు 24—రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ టిటో నిన్న ఇక్కడ ఒక టాపులేని రోల్సురాయిస్ కారులో తమ ఉభయదేశాలకూ సిద్ధాంతాల విషయంలో తీవ్ర వ్యతిరేకులతో కొందరు నివసించే ఆల్బేనియా దేశం సరిహద్దుల వెంట రెండుగంటల కాలం పర్యటించారు.

యుగోస్లావియాలో మొత్తం 2200 మైళ్ల దూరం పర్యటించే నిమిత్తం ఈ నాయకులిరువురూ నిన్న విమానంలో ఇక్కడికి రావడం జరిగింది.

స్కాదర్ సరస్సు ఉత్తరం గట్టు మీదుగా ఆల్బేనియా యుగోస్లావియాదేశాల సరిహద్దు వెంట వెళ్లే రోడ్డు మీద వీరిరువురూ రోల్స్ రాయిస్‌కారులో టిటోగ్రాడ్‌నుండి సెటింజేవద్దకు వెళ్లగానే చాలామంది యుగోస్లావియా ప్రజలు అక్కడ వారికి స్వాగత మిచ్చారు. అక్కడ ఈ నాయకులిరువురూ ఒక మ్యూజియం సందర్శించారు.

అణ్వాస్త్ర యుద్ధంలో ఏలాటి తారతమ్యం ఉండదు

మొన్నరాత్రి బెల్‌గ్రేడ్‌లోని రష్యా రాయబార కార్యాలయంలో యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో గౌరవార్థం జరిగిన ఒక విందులో ప్రసంగిస్తూ రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఇలా అన్నారు: "అణ్వస్త్ర యుద్ధం వచ్చిందంటే దానికి శ్వేత నీగ్రోవర్ణ జాతులనే తారతమ్యంగానీ, ధనికులూ దరిద్రులనే తారతమ్యంగానీ ఉండదు."

"ఒక వేళ సామ్రాజ్యవాదులు ఒక నూతన ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభిస్తే అదే చివరిది అవుతుంది. దానికి కారణం యుద్ధాన్నీ విధ్వంసనాన్నీ, వాటివల్ల కష్టాలనూ తెచ్చిపెట్టే విధానాన్ని ప్రజలు బలపరచపోవడమే".

"శాంతియుత కార్యక్రమం విషయంలో తమ హక్కులను సంరక్షించుకొనడానికై రెండవ ప్రపంచయుద్ధంలో రష్యా యుగోస్లావియాలు చాలా త్యాగాలు చేశాయి."

"యుద్ధమంటే ఏమిటో, దానికి ఎటువంటి త్యాగాలు అవసరమో మన ఉభయదేశాలవారికీ బాగా తెలుసు. అందువల్లనే మన ప్రజలు శాంతికోసం దృఢంగా శక్తివంతంగా పోరాడుతున్నారు.

"పురోగామి శక్తుల నన్నింటినీ ఒకే సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంగా విలీనం చేయుడానికి చాలా మంచి అవకాశాలు ఏర్పడి ఉన్నాయి. ఇందులో సోషలిస్టు సమాజాన్ని నిర్మిస్తున్న ప్రజలు, అంతర్జాతీయ కార్మిక ఉద్యమం, ప్రజావిముక్తి ఉద్యమాలు, శాంతికై పోరాడుతున్న విస్తారమైన ఒక ప్రజాస్వామ్య ఉద్యమం ఉన్నాయి".

రష్యా యుగోస్లావియాల మధ్య ఎవరూ లొంగడం ఉండదు

శ్రీ క్రుశ్చేవ్ ప్రసంగానికి సమాధానమిస్తూ శ్రీ టిటో ఇలా అన్నారు: "శ్రీ టిటో యుగోస్లావియాను రష్యా కూటమిలో చేరుస్తారా లేక రష్యా తరపున శ్రీ క్రుశ్చేవ్ యుగోస్లావియాకు కొన్ని మినహాయింపులు చూపిస్తారా అనే విషయమై పాశ్చాత్యదేశాలలో చాలా ఊహాగానాలు ప్రారంభమయ్యాయని తెలిసింది. కానీ ఇక్కడ అటువంటి ప్రసక్తి ఏదీ ఉండదు. ఆ విషయమై ఎటువంటి సంభాషణలూ జరుగవు."

అటుపిమ్మట శ్రీ టిటో తమ ఉభయ దేశాలూ కొన్ని తప్పులు చేసి ఉన్నాయనీ, అయితే తాము ఇప్పుడు ఎవరి తప్పులను వారు గుర్తించగలగడం వల్ల పరస్పరం సుహృద్భావంతో ఉండ కలుగుతున్నామనీ, అలా కాకుండా చేసిన తప్పులను గుర్తించనివాడు ఎడపెడలు తప్పవనీ అన్నారు.



యెత్మాల్‌లో (మహారాష్ట్ర) మంగళవారంనాడు కూలిన మసీదు— ఈ ప్రమాదంలో 113 మంది మరణించారు

ప్రాక్పశ్చిమ సంగీత మేళన కార్యక్రమం

ఎడింబరో ఉత్సవంలో అపూర్వ ప్రయోగం

ఎడింబరో, ఆగస్టు 25— ప్రాచ్య పాశ్చాత్య సంగీత సంప్రదాయాలు రెండూ పరస్పర సమన్వయంతో, పరస్పర దోహదంతో ఔన్నత్యాన్నీ, విస్తృతినీ సాధించడం కోసం ఎడింబరో సంగీత నాట్యోత్సవంలో నిన్న ఒక అపూర్వమైన ప్రయోగం జరిగింది. ఈ కార్యక్రమంపేరు "ప్రాక్పశ్చిమ సంగీతమేళనం".

ఈ కార్యక్రమంలో ఏడుగురు పాశ్చాత్య సంగీత విద్వాంసులు, ఐదుగురు భారతీయ సంగీత విద్వాంసులు పాల్గొన్నారు. భారత సంగీత నాటక అకాడమీ కార్యదర్శి డాక్టర్ నారాయణమీనన్ ఈ కార్యక్రమాన్ని గురించి పరిచయం చేశారు.

[illegible]

నేపాల్ రాజు భారత సందర్శన

పరిశీలకుల అంచనాలు

ఢిల్లీ, ఆగస్టు 25— నేపాల్ మహారాజు [illegible] భారతదేశంలో ఆగస్టు 27 నుంచి 12 రోజులపాటు జరుపనున్న పర్యటన [illegible]

వాల్తేరునుండి దక్షిణ ప్రాంతాలకు రవాణా

రోజు వాగన్ల సంఖ్య 400 నుంచి 700 కు పెంచుతారట

హైదరాబాదు, ఆగస్టు 25— [illegible]

పోలెండ్‌తో సరుకునౌకల బేరం

[illegible]

భూసారం కొట్టుకుపోయి 85 లక్షల ఎకరాలు పర్ర!

పంజాబ్‌లో తీవ్ర నష్టం: పశ్చిమ బెంగాల్ ఉత్తరప్రదేశ్ అస్సాంలలో వరదలు

చండీగఢ్, ఆగస్టు 25— భూసారం కొటుకు పోవడం వల్ల పంజాబ్‌లో 85 లక్షల ఎకరాలు సాగుకు పనికిరాకుండా పోయినట్లు ఒక అధికార ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

[illegible]

సెప్టెంబరు 5 ఉపాధ్యాయులదినం

చండీఘర్, ఆగస్టు 25— సెప్టెంబరు 5వ తేదిన రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ఉపాధ్యాయుల దినోత్సవం జరుపాలని పంజాబ్ విద్యాశాఖ నిర్ణయించింది. మూడు లక్షల పతాకాలను అమ్మడంద్వారా నిధులను సేకరించాలనీ, ఆ ధనాన్ని ఉపాధ్యాయుల సంక్షేమానికి వినియోగించాలనీ ప్రభుత్వం నిశ్చయించింది.

సమాజంలో అత్యంత ప్రధానమైన వ్యక్తి ఉపాధ్యాయుడు అనీ, ప్రాచీన భారతీయ సంస్కృతిలో ముఖ్యమైన సంప్రదాయ గురువును గౌరవించడం అనీ పేర్కొంటూ శ్రీ నెహ్రూ ఒక సందేశం పంపారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

కొవ్వూరు శ్రీ మావులేటి సోమరాజు సంస్కృతోన్నతపాఠశాలలో పనిచేయుటకు విద్యాప్రవీణ (సాహిత్య లేక వ్యాకరణ) అర్హతగల సంస్కృత పండితులు (గ్రేడ్ 2) ఇద్దరు కావలెను. జీతము, ఇతర అలవెన్సులు గవర్నమెంటు స్కేలు ప్రకారం ఇవ్వబడును. అభ్యర్థులు తమ దరఖాస్తులను ది 31—8—63 తేదీలోగా క్రింది అడ్రసుకు పంపుచూ వాటి ప్రతులను Inspector of Oriental Schools, Andhra Pradesh, Gandhinagar, Vijayawada-3. వారికికూడ పంపవలెను.

(సం) పత్తిరాజు రామారావు,
కరస్పాండెంటు
శ్రీ మావులేటి సోమరాజు సంస్కృతోన్నత పాఠశాల, ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం, కొవ్వూరు, ప. గో. జిల్లా.

సిమెంటు ప్రాడక్టులకు ఒక కాన్వాసరు, కరెస్పాండెన్సు, అకౌంట్సు తెలిసిన ఒక టైపిస్టు కావలెను. వయస్సు 30 సం. లు లోపువుండి లోగడ అనుభవము కలిగివుండవలెను. పి. యు. సి. గాని, ఇంటర్మీడియేట్‌గాని ప్యాసై ఉండవలెను. వివరములకు : బాక్సు నం. 1931 కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

అమ్మకము

1960 మోడలు రాయలు ఎన్ఫీల్డు 1.5 హా.ప. చక్కని మోటారు సైకిలు మంచి కండిషనులో రూ. 1850 లకు అమ్మబడును. వలయువారు: డి. డ్రౌన్ మిషనరీ, ప్రత్తిపాడు, తాడేపల్లిగూడెం కాంటాక్టు చేయవచ్చును.

పోయినవి

బందరు బంటుమిల్లి బస్సులో 16—8—63 తేదీన నా ప్లాస్టిక్ సంచి పోయినది. అందులో నా తాలూకు బిల్లుబుక్కు, రశీదు బుక్కు, తెల్లచీర, ఇంకా ఇతర బ్యాంకు బుక్కులు వగైరా కలవు. వీటిని నాకు అందజేసినవారికి రు. 25— బహుమతి, రాను పోను ఖర్చులు ఇచ్చుకుందును. [illegible]

నందం సీతారామయ్య,
ప్రొప్రయిటరు, శ్రీ వెంకటేశ్వరా క్లాత్ అండ్ జనరల్ స్టోర్సు, పెడన, బందరు తాలూకా.

EDUCATIONAL

మెట్రిక్, ఎస్. ఎస్. ఎల్. సి., పి. యు. సి. (తప్పినవారు, ప్యాసైనవారు) డి. కాం. కోర్సు చదువవచ్చును. ఈ డి. కామ్. కోర్సు పోస్టు ద్వారాను, స్వయముగాను చదువవచ్చును. ఇది బి. కామ్. డిగ్రీతో సమానముగా భారత రాష్ట్ర ప్రభుత్వములచే గుర్తింపబడినది. క్లాసులు—2—9—63 నుండి ప్రారంభమగును. పూర్తి వివరములకు రూ 1—ఎం. ఓ. పంపవలయును.

కాస్మోపాలిటన్ కాలేజి,
హైదరాబాదు - 27

ఏజెంట్లు కావలెను

ఏజంట్లు కావలెను. షరతులకు వ్రాయండి. లేదా [illegible] రు 30 పంపండి. CALENDARS EMPORIUM (S-3), 493, Arthur Road, Bombay-34 WB.

మా చేనేత పడక దుప్పట్లు, దిండు గలీబులు, [illegible] కలిగిన ఏజెంట్లు కావలెను. వివరములకు: బాక్సు నం. 277, ఆంధ్రపత్రిక, మద్రాసు—2.

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమిషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి: The National Trading Corporation, Post Box No. 103, Sivakasi.

బ్లాకుల తయారీ

ఉత్తమంగా ముద్రించగల లైను, హాఫ్ టోన్, లైన్ బ్లాకులకు, మరియు ఆఫ్‌సెట్ [illegible] ఇంగ్లీషులో వ్రాయండి. వివరములకు: Dina Seithi Process, 101, Purushawalkam High Road, Madras-10 Phone: 62500.

వ్యాపార ప్రకటన

కుటీర పరిశ్రమలో రు. 500/— లు పెట్టుబడిపెట్టి నెలకు రు. 300/— లనుంచి రు. 400/— లవరకు సంపాదించండి. ఉచిత వివరములకు: INDUSCO (C) BOX 1853, DELHI-6.

అప్పులు

వేలను తాకట్టు లేకుండ, నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకై ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి: Citizen Traders (A.P.), Bombay-54.

పరమానందము

గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి తొణికిసలాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!

అసలైన గొల్లభామ డబ్బాలకే మూతమీద ఎంబాస్ ముద్ర ఉంటుంది.



గమనిక : డబ్బా మూతను పూర్తిగా తీయండి. లోపల పాలను గాజు జాడీ లోకో గిన్నె లోకో వంచండి.



గొల్లభామ మార్కు
పూర్తి మీగడగల తియ్యని గడ్డ పాలు
NESTLÉ
నెస్సల్ ఉత్పాదన
NP 2659(a)

శోభకృతునామ సంవత్సరం
భాద్రపద శుద్ధ సప్తమి
1963 ఆగస్టు 26, సోమవారం
శుక్ల సప్తమి: రా. 11—12 గం. వరకు
విశాఖ: రా. 11—00 గం. వరకు
వర్జ్యం: రా. 3—31 ల 5—18 గం. వరకు

రేడియో

(మంగళవారం, ఆగస్టు 27)

తెలుగులో వార్తలు:
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం.
ఇంగ్లీషులో వార్తలు:
ఉదయం 8; మధ్యాహ్నం 1-30.
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6—40 ఆం. వా. 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6—55 సూక్తి ముక్తావళి 7—00 తె. వా. 7—15 వీణా సంగీతం. 7—20 హిందూస్థానీ సంగీత శిక్షణ. 7—30 కమలాదేవి ద్వారా ఘజల్. 7—45 రాగమంజరి, 8—00 ఆం. వా, 8—15 విజయవాడ రిలే, మధ్యాహ్నం 11—40 ఉన్నత పాఠశాలలకు కర్ణాటక [illegible] ఎమ్. [illegible] హిందీ పాటలు 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రసారాంశం, 8—20 సు. సం. సంగీత్: ఉస్తాద్ అమాన్ శాంతి మాథుర్, మథజయాల్, 6—30 [illegible] (శ్రోతలకు; 7—00 తె. వా., 7—15 కన్నడ (శ్రోతలకు, 7—45 రేడియో వార్తావాహిని, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 క్లారినెట్: నిలయవిద్వాంసులు, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 కాఫీ హౌస్ మాగజైన్ కార్యక్రమం, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

కడప

హైదరాబాద్ (బి)

252.1 మీటర్లలో (1190 కిలోసైకిల్సు) 42.02 మీటర్లలో మధ్యాహ్నం 12—10 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 2—00 వాతావరణ సూచన, గ్రామ కదంబం, ఎస్. ఎల్. [illegible] కుమారి, మనిరి సుబ్రహ్మణ్య అయ్యర్, [illegible] అయ్యంగార్, సాయంకాలం: 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి (ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సాహిత్యసంచిక (విజయవాడ నుండి రిలే), 9—25 సరాగ సంగీతం, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని కాశీ కృష్ణాచార్య, బదరీనారాయణ సుప్రభాతం, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—2రా చతురంగం— కదంబ కార్యక్రమం, 7—30 భీమసేన్ జోషి, 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గేయాలు, 8—30 పి. వి. మాలతి: వీణ, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12—10 భారతదేశము: చైనా భూతం, 12—20 వాద్య సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 వనితావాణి—స్త్రీల కార్యక్రమం, 1—30 లలిత సంగీతం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, (వ్యవసాయ ధరలు, వాతావరణ వివరాలు, [illegible] ఎలా, ప్రసంగం జె. వెంకటశాస్త్రి, ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల సాహిత్య కార్యక్రమం, 7—45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే), 8—00 పాంచజన్యం రూపకం, 8—30 కీర్తనలు (శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా., 9—25 కొత్తపాట, 9—30 కాఫీ హౌస్ మాగజైన్ కార్యక్రమం, (హైదరాబాదు నుండి రిలే), 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416. మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—55 విరామ సంగీతం, 8—00 మధురగీతం మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 విరామ సంగీతం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు సాయంకాలం: 5—30 పి. రంగస్వామి 7—30 చిత్రగానం, 8—55 విరామ సంగీతం 9—00 సంగీతమాల, 9—15 దేశభక్తి పాటలు (హిందీ, 9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై గూడా), 10—00 సంగీతామృతం ఎస్. బాలచందర్: వీణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

బ్యాంకులు జాతీయం చేయాలి

లోక్‌సభలో అనధికార ప్రతిపాదనపై చర్చ

(ఆంధ్రప్రభ సర్వీసు)

ఢిల్లీ, ఆగస్టు 24—నిన్న లోక్‌సభలో అనధికార బిల్లుపై చర్చ, చాలా ఆసక్తిదాయకంగా సభ్యులలో చాలా ఉత్సాహం కలిగించింది.

బ్యాంకులు జాతీయం చేయాలంటూ వచ్చిన ప్రతిపాదనపై నిన్న వచ్చిన "[illegible]" రెండు [illegible] ఆర్థిక మంత్రి శ్రీ దేశాయ్ చెప్పినట్లు పూర్వం [illegible] ఈ సారి కాంగ్రెసు సభ్యులు శ్రీమతి సుభద్రా జోషి గారు ప్రతిపాదించిన చర్చ పట్ల మరింత ఉత్సాహం రేకెత్తించింది.

ఉదయ సమావేశంలో ప్రభుత్వ అధికారపక్షం మొదలైన [illegible] పూర్తిగా [illegible] సభ్యులు సమావేశంలో ఎక్కువ పాల్గొనలేదు. మిగిలిన పార్టీల వారందరూ ప్రతిపాదనను బలపరుస్తూ మాట్లాడారు.

డా. రామమనోహర్ లోహియా ఈ అవకాశం [illegible] దేశాన్ని శీఘ్రంగా పారిశ్రామికంచేయటంలో, వర్తకులు లాభ ఆసక్తులను పూర్తిగా బయటపెట్టకున్నారనీ, అందుచేత దేశ సంపద అంతా ప్రభుత్వం చేతుల్లోకి రావటం అవసరమని వాదించారు.

రాబోవు ఉన్నాయంటూ పెద్ద పెద్ద వ్యాపారులను పారిశ్రామికులను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారుగానీ, బ్యాంకులను జాతీయం చేయటానికి కారణాలను, అంకెలతో సహా శ్రీ [illegible] వివరించారు. జాతీయం చేసిన [illegible] బ్యాంకు డిపాజిట్ల [illegible] సంగా మారిపోతాయని అనుకొంటారనీ, వివియన్ బోస్ సంఘం నివేదికలో బయల్పడిన విధానంలో పెద్ద పెద్ద వ్యాపారులు పెద్ద మొత్తాలను [illegible] దుర్వినియోగించి, ధరలను అదుపులో పెట్టడం సాధ్యం కాకుండా ప్రవర్తిస్తున్నట్లు అరిస్టు సభ్యులు వాదించారు. బ్యాంకులను జాతీయం చేస్తే నూరుకోట్ల రూపాయలు వడ్డీలంగా [illegible] ఉంటుందనీ, తించేసినా లాభాలు ఉండే అవకాశం ఉందనీ, రెండు రోజులక్రితం శ్రీ మొరార్జీ దేశాయ్ చేసిన ప్రసంగము ఖండిస్తూ, ప్రభుత్వం ఇట్టి [illegible] బడా [illegible] రు. 47 కోట్ల 38 లక్షలకు మించి [illegible] బ్యాంకులను జాతీయం చేస్తే ఏటా 50 కోట్ల రూపాయలకు పైగా లాభాలు రాగలవని శ్రీ ఇంద్రజిత్ గుప్త అంకెలు ఉదహరిస్తూ వాదించారు.

చర్చ పూర్తిగా కాలేదు. అనధికార ప్రతిపాదనపై తిరిగి చర్చ జరుగవలసిన రోజు చర్చ సాగుతుంది.

పంజాబ్ శాసన సభ్యునిపై కేసు

మరొక కోర్టుకు మార్చాలని సుప్రీంకోర్టు ఉత్తర్వు

ఢిల్లీ, ఆగస్టు 2—అప్పీలుకోర్టు [illegible] వేసి స్టేట్ కోర్టులో పంజాబ్ శాసన సభ్యుడు శ్రీ మఖన్‌సింగ్ తారికాపై వా. సుప్రీంకోర్టు నాగల కేసును సరిగా జేపూర్ జిల్లాలోని కోర్టుకు బదిలీచేయాలని సుప్రీంకోర్టు ఉత్తర్వు చేసింది. ఈ శాసన సభ్యుడు కాంగ్రెసు అభ్యర్థిని ఓడించి శాసన సభకు ఎన్నికైనారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కైరాన్‌కు వ్యతిరేకంగా పోటీచేసిన అభ్యర్థి తాను చేసిన కలహాల వల్ల, ప్రభుత్వ విధానము విమర్శిస్తున్నందువల్ల ముఖ్యమంత్రి, ఇతర అధికారులు తన పట్ల శత్రుత్వం వహించారని శ్రీ మఖన్‌సింగ్ తారికా ఆరోపించారు.

కోసీగండి వెడల్పు పెరుగుదల

పాట్నా, ఆగస్టు 24—నేపాల్‌లోని దాల్వా ప్రాంతంలో కోసీనది పడమటి గట్టుకు పడిన గండి ఇంకా పెద్దదయిందని ఇక్కడకు చేరిన వార్తవల్ల తెలిసింది. 500 అడుగులు ఉన్న గండి వెయ్యి అడుగులకు పెరిగింది. పడమటి గట్టు వైపు సుమారు 20 గ్రామాల్లో నివసించేవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇంజనీర్లు రాత్రింబవళ్ళు పరిస్థితిని కనిపెట్టి ఉంటున్నారు.

నేపాల్—చైనా రాజమార్గం

ఖాట్మండూ, ఆగస్టు 2—నేపాల్—టిబెట్‌ల మధ్య చైనీయులు నిర్మిస్తున్న రాజమార్గానికి సర్వే పూర్తి అయినది. చైనీయ ఇంజనీర్లు రహదారి సర్వే అంతా ఒక సంవత్సరంపాటు జరిపారు. రోడ్డు నిర్మాణానికి పటు చైనా సేనా దళాలను పనిలో పెట్టారు. రోడ్డు నిర్మాణానికి కావలసిన 900 యంత్రాలు అప్పుడే సిద్ధంగా అందించారు. వర్షర్తువు గడిచిన వెంటనే రోడ్డు నిర్మాణ చురుకుగా ప్రారంభమౌ సాగగలదని ఈ పని చూస్తున్న చీఫ్ ఇంజనీర్ వెల్లడించారు.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6—35 పి. రంగస్వామి, 7—00 తె. వా., 7—15 గోటువాద్యం: నిలయవిద్వాంసుడు, 9—00 ఆం. వా., 9—30 సిరిసంపదలు రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (తెలుగు), 10— ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

స్వాతంత్ర్య దినోత్సవాలలో దేశ రక్షణకు ప్రతిన

బి. కొత్తకోటలో

బి. కొత్తకోట అభ్యుదయ సమాజం ఆవరణలో డా. ఎస్. బలరాం జాతీయ పతాకం ఎగుర వేశారు. శ్రీ ఎం. ఎల్. నరసింహులు, నాయక్ వి. వి. రఘునన్ [illegible] చారు. సభ్యులు కొందరు రు 15 రక్షణ నిధికి విరాళమిచ్చారు.

కోవెలకుంట్లలో

కోవెలకుంట్లలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మహాత్మాగాంధి పటంతో బ్యాండు వాయిద్యంతో జాతీయ గీతాలు పాడుతూ జయ జయ నినాదాలతో ఊరేగింపు జరిపి శ్రీ పాండురంగస్వామి దేవాలయంలో పూజలు జరిపారు. జెండా వందనం చేశారు. సభలో పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. అంకిరెడ్డి, తహసీల్దారు శ్రీ బయ్యస్వామి, తెలుగు పండితులు శ్రీ [illegible] గూర్చి మాట్లాడుతూ దేశాభివృద్ధిని గూర్చి, నైనాన్ని [illegible] దేశాన్ని రక్షించటానికి చేయదగు కృషిని గూర్చి ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎన్. సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు. అందరికీ పప్పులు బొరుగులు పెట్టారు. (మ. వి)

ఆత్మకూరులో

ఆత్మకూరు గ్రామంలో యువజన సంఘ భవనావరణలో బహిరంగ సభ జరిగింది. స్వర్ణోద్యమ [illegible] శ్రీ పి. [illegible] అధ్యక్షత వహించారు. శ్రీ పి. [illegible] ప్రార్థన చేశారు. తెలుగు పండితులు శ్రీ ఏ. నాగిరెడ్డి ఉపన్యసించారు. యువజన సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. [illegible] వందన సమర్పణ చేశారు. శ్రీ దేవరబాబు శ్రీ ఎం. వెంకటరమణ, శ్రీ నరసింహులు వాయిద్యాలు విన్పించగా కుమారి కమల నృత్యం చేసింది.

ఉమ్మాపురంలో

ఉమ్మాపురం గ్రామవీధులలో ప్రభాతభేరి జరిపారు. శ్రీ పి. హనుమంతప్ప పతాకావిష్కరణ చేశారు. బాలబాలికలకు, ఊరిలోని యువకబృందానికి ఆటల పోటీలు జరిపారు. మిఠాయిలు పంచారు. విద్యార్థులు లాటీ, లేజీము ప్రదర్శనలు చేశారు. సేవామందిర కార్యదర్శి శ్రీ పి. ఉమాపతి అధ్యక్షతన సభ జరిగినది. మందిర అధ్యక్షుడు శ్రీ పి. హనుమంతప్ప "విద్యార్థి వాణి" అనే పాఠశాల వార్షిక సంచికను ఆవిష్కరించారు. కళ్యాణదుర్గం ఉపాధ్యాయుడు శ్రీ బి. బసప్ప ఆటలు, సారస్వత పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు, యువకులకు బహుమతులు పంచారు. శ్రీ కె. నరసింహులు స్వాతంత్ర్య పోరాటాన్ని గూర్చి ఉపన్యసించారు. శ్రీ పి. రఘుమూర్తి వందన సమర్పణ చేశారు.

బదినేహాళ్‌లో

ఆదోని తాలూకా బదినేహాళ్ గ్రామంలో బజార్ ప్లేస్ శ్రీ బి. ఆర్. దత్తాత్రేయగౌడు అధ్యక్షతక్రింద సమావేశం జరిపారు. క్రీడాపోటీలు ఆటపోటీలు జరిపారు. గెలుపొందిన వారికి అధ్యక్షులు బహుమతులు పంచిపెట్టారు. జిల్లాపరిషత్తు మాధ్యమిక పాఠశాలలో శ్రీ బి. ఆర్. దత్తాత్రేయగౌడు పతాకావిష్కరణ చేశారు. తరువాత పిల్లల ఆటల పోటీలు జరిపి గెలిచిన వారికి బహుమతులు శ్రీ లక్ష్మిరెడ్డి పంచారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ [illegible] వందన సమర్పణ చేశారు.

నర్సాపురులో

నర్సాపూరు గ్రామంలో రంగు రంగుల కాగితపు జెండాతోను, పచ్చని మామిడి తోరణాలతోను, శుభ్రంగా అలంకరించి పంచాయతి ఆవరణలో గ్రామ ప్రజలు, విద్యార్థులు చేరారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బి. చింతారెడ్డి పతాకావిష్కరణ చేశారు. శ్రీ పుట్టపర్తిరెడ్డి ఉపన్యసించారు. విద్యార్థులు పతాక వందనం చేశారు. తరువాత దేశనాయకుల చిత్రాలతో వీధులవెంట ఉంచి మంగళ వాయిద్యములతో ఊరేగింపు చేశారు. పాఠశాల ఆవరణలో ఉంచి, మంగళ వాయిద్యములతో జాతీయ నినాదాలతో ఊరేగింపు చేశారు. పాఠశాల ఆవరణలో శ్రీ [illegible] విద్యార్థులకు మిఠాయి పంచారు. సీనియర్ బేసిక్ విద్యార్థులకు ఉపాధ్యాయులు శ్రీ కె. చెన్నారెడ్డి, శ్రీ బి. ఆర్. సింగ్ ఆటల పోటీలు జరిపారు.

బహిరంగ సభకు శ్రీ బి. చింతారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ [illegible] రెడ్డి స్వాగతం చెప్పారు.

శ్రీ వై. గంగిరెడ్డి 'గాంధీ' చిత్రపటం ఆవిష్కరించి జ్యోతి వెలిగించారు. శ్రీ ఎస్. [illegible] శ్రీ టి. [illegible], శ్రీ జె. శీనప్ప ఉపన్యసించారు. ఆట, పాటల పోటీలలో, వ్యాసరచనా పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ ఏ వెంకటరెడ్డి బహుమతులు పంచారు. శ్రీ కె. చెన్నారెడ్డి వందన సమర్పణ చేశారు.

పట్నంలో

ముదిగుబ్బ పంచాయతీ సమితిలోని పట్నం గ్రామంలో ఉన్న, వెదురు శిక్షణ—ఉత్పత్తి పారిశ్రామిక కేంద్రం వద్దను. సమితి ప్రాథమిక పాఠశాల ఆవరణములోను జాతీయ పతాకాలను సమితి అభివృద్ధి అధికారి శ్రీ సూర్యచంద్రారెడ్డి ఆవిష్కరించారు. బాలికలు జాతీయ గీతాలు పాడారు. తర్వాత జాతీయ నాయకుల చిత్రాలను బ్యాండుమేళంతో పురవాసులు బాల, బాలికలు ఊరేగించారు. బాల, బాలికలకు పప్పులు, బొరుగులు పంచిపెట్టారు.

ప్రొద్దుటూరులో

ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాలు శ్రీ వి. తాతబ్బాయి పతాకోత్సవం జరిపించారు. విద్యార్థి సైనికులు అభివందన విన్యాసం చేశారు.

పోలీసు స్టేషన్ మైదానంలో పోలీసు సిబ్బంది విన్యాసాలు జరిపిన పిమ్మట, ఇన్స్‌పెక్టరు శ్రీ పి. పరశురామయ్య పతాకోత్సవం జరిపి వందనం స్వీకరించారు.

పురపాలక కార్యాలయంలో పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ సోమిశెట్టి సుబ్బరాయుడు పతాకోత్సవం జరిపారు. కమీషనరు శ్రీ బి. ఎస్. చంద్ర ప్రసంగించారు. ప్రాథమిక పాఠశాలల అవశ్యకతపై

బాలలకు మిఠాయిలు పంచిపెట్టారు. న్యాయవాద సంఘంలో అదనపు జిల్లా మున్సిఫ్ శ్రీ పి. వెంకటరెడ్డి పతాకోత్సవం జరిపారు. పురపాలక సంఘ ఉన్నతపాఠశాల రోటరీ క్లబ్బు, బాలికోన్నతపాఠశాల, శ్రీ కన్య గిరిజనపాఠశాల, కె. సి. వి. ఎస్. మిడిల్‌స్కూల్, బేసిక్ ట్రైనింగ్ స్కూలు, పోస్టాఫీసు, విద్యుచ్ఛక్తి కార్యాలయం, తాలూకాఫీసు, బ్యాంకులు తదితర కార్యాలయాలన్నిటిలో స్వాతంత్ర్యోత్సవం జరిపారు.

పాకాలలో

పాకాల జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్. టి. రంగారెడ్డి, విద్యార్థి సైనికులు స్కౌట్లు, జూనియర్ రెడ్‌క్రాస్ చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. చిరంజీవి ఈశ్వరరాజు ప్రార్థనాగానం చేశారు. కుమారి ప్రభావతి పతాకావిష్కరణ చేయగా, కుమారి రంగనాయకి బృందం జెండాపాట పాడుతుండగా, అందరూ నిశ్శబ్దంగా నిలబడి జాతీయ పతాకంపట్ల భక్తి శ్రద్ధలు ప్రదర్శించారు. నేటి పరిస్థితులలో విద్యార్థుల కర్తవ్యం, మొదలగు అంశాలపై చిరంజీవులు వేణుగోపాల్‌నాయుడు, మారయ్య, చిన్నబ్బనాయుడు, జ్యోతిరెడ్డి, రఘునాథన్, భాస్కరనాయుడు, షహనాబేగం, మనోహరం, జనార్దనరెడ్డి మొదలగువారు ఆంధ్ర, ఆంగ్ల భాషలలో ప్రసంగించారు. ఉపాధ్యాయ బృందం తరఫున శ్రీయుతులు పి. రామచంద్రారెడ్డి, వి. కృష్ణ, టి. రామలింగపిళ్లె ప్రసంగించారు. శ్రీ రామకృష్ణరాజు ఒక దేశభక్తిగేయం గానం చేశారు.

పాఠశాల విద్యార్థి నాయకుడు చిరంజీవి దొరస్వామి వందన సమర్పణ చేశారు. కుమారి చారుమతి బృందం జాతీయగీతం పాడారు.

పుంగనూరులో

పుంగనూరు పట్టణంలో తహసీల్‌దారు శ్రీ బాలయ్యనాయుడు ఉత్సవం జరిపించారు. తాలూకా ఆఫీసునుంచి బాలబాలికలు త్రివర్ణ పతాకాలతో ఊరేగింపు జరిపారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టినారు. ఊరేగింపులో ఉర్దూ ప్రాథమిక పాఠశాల, హిందూ బాలబాలికల పాఠశాల, ఆర్. ఎస్. ఆర్ బాలికల పాఠశాల, స్పెషల్ పంచాయతీ సమితి హయ్యర్ ఎలిమెంటరీపాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాల, ఉపాధ్యాయుల ఉపాధ్యాయినులు ఉద్యోగులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

మదనపల్లెలో

మదనపల్లెలో ప్రభుత్వ ఫెరీ జరిపారు. మండల కాంగ్రెసు అధి పత్యంక్రింద పురపాలక సంఘ కార్యాలయ మండల కాంగ్రెసు అధిపత్యం క్రింద పురపాలక సంఘ కార్యాలయ ఆవరణ పట్టణ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పురప్రముఖులు సమావేశమైనారు. శ్రీ ఎస్. రాధాకృష్ణయ్య అధ్యక్షత వహించారు. చిత్తూరుజిల్లా భారత సేవక్‌సమాజ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. పాపన్నగుప్త పతాకావిష్కరణ చేశారు.

బిసెంటుథియసాఫికల్ కళాశాలలో విద్యార్థి సైనికుల అభివందనను పోలీసు శ్రీ నారాయణమూర్తి స్వీకరించారు. కళాశాల ప్రిన్సిపాలు డా. ఎస్. ఎస్. శర్మ ఉపన్యసించారు. స్థానిక పాఠశాలలోకూడా ఉత్సవం జరిపారు.

మహిళాసమాజంలో శ్రీమతి కె. సుందరీబాయి (ఉరుక్కుల్లారు) పతాకావిష్కరణ చేశారు. సరస్వతి టెక్నికల్ ఇన్స్టిట్యూట్‌లో కూడా జరిపారు. (మ. వి.)

బండెపురెడ్డి వారిపల్లెలో

రెడ్డికోటపల్లె, బండెపురెడ్డివారిపల్లె, ప్రాథమిక పాఠశాల కలిసి బండెపురెడ్డివారిపల్లె పాఠశాల ఆవరణలో స్వాతంత్ర్యదినోత్సవం జరిపారు. [illegible] శ్రీ బి. [illegible] అధ్యక్షత వహించారు. బండెపురెడ్డివారిపల్లె, పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి బి. [illegible] స్వాగతం చెప్పారు. శ్రీ టి. ఎన్. విశ్వనాథ్ ఉపన్యసించారు.

పై పాఠశాలల అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఇస్తామని పెద్దసంఖ్యలో గ్రామ మునసబు శ్రీ [illegible] రెడ్డికి ఉపాధ్యాయుల తరఫున ఒక సత్కారం అంజేశారు. విద్యార్థులకు, [illegible] పిల్లలకు మిఠాయిలు పంచారు.

తిరుమలలో

శ్రీ వేంకటేశ్వర పిల్లల ఉన్నత పాఠశాలలో పిల్లలు శ్రీ వి. పి. [illegible] జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. వి. [illegible] స్వాగతం చెప్పారు. శ్రీ [illegible] వందన సమర్పణ చేశారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

ఆదోనిలో

ఆదోనిలో పెక్కు సంస్థలు తమ తమ ఆవరణలలో స్వాతంత్ర్యదినోత్సవాలు జరుపుకున్నాయి.

స్థానిక కళాశాలలో సైనిక శిక్షణ ప్రవేశపెట్టిన సందర్భంలో, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ సుబ్బయ్య విద్యార్థి సైనికుల అభివందనం చేశారు. పురపాలక కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని శ్రీ సుబ్బయ్య ఎగురవేశారు. కమీషనర్ శ్రీ ఎస్. రామమూర్తి ప్రసంగించారు. బడిపిల్లలు సుమారు 2000 మంది డ్రిల్లు చేశారు. (మ. వి.)

వాయల్పాడులో

వాయల్పాడు పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పురజనులు, తదితర ఉద్యోగులు సమావేశమైనారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. దావుద్‌ఖాను ప్రార్థన చేసి స్వాతంత్ర్యదిన ప్రాముఖ్యాన్ని విద్యార్థుల బాధ్యతలను తెలిపారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సి. సురేంద్రనాథరెడ్డి, జాతీయ పతాకం ఆవిష్కరించారు. విద్యార్థి సైనికుల విన్యాసం జరిపారు. తహసీల్‌దారు శ్రీ మహేశ్వరరావు సైనిక వందనం స్వీకరించారు. పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టరు శ్రీ రామయ్య క్రమ శిక్షణ ప్రసంగించారు.

శ్రీ రంగనాథం చైనా దురాక్రమణ ముప్పుగు విషయాలను వివరించారు. ఊరేగింపు జరిగింది. మిఠాయిలు పంచిపెట్టారు.

నూతిమడుగులో

నూతిమడుగు పి. ఎస్. ఎలిమెంటరీ పాఠశాల బాలబాలికలు ప్రభాత భేరీ జరిపారు. పిమ్మట కల్యాణదుర్గం సమితి అధ్యక్షుడు శ్రీ ఏ. వి. చౌదరి పతాకావిష్కరణ చేశారు. వారు ఇలా అన్నారు: మన దేశ స్వాతంత్ర్యంకోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు మనం ప్రణామం అర్పించాలి. ఎంతో కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యం పోకుండా కాపాడుకోవాలి. [illegible] దేశ రక్షణకై కంకణం కట్టుకోవలెను. దేశరక్షణకై ఎక్కువగా విరాళాలు ఇవ్వవలెను. బి. డి. వో. శ్రీ సూర్యారావు కూడా ప్రసంగించారు. పిల్లలకు తినుబండారాలు పంచారు. సాయంత్రం పిల్లలకు ఆటపోటీలు పెట్టి గెలుపొందిన వారికి బహుమతులు పంచారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఏ. గోపీనాథరావు వందన సమర్పణ చేశారు.

కాళహస్తిలో

కాళహస్తి పట్టణంలో తాలూకా ఆఫీసు ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, మున్సిపలు ఆఫీసు లో స్వాతంత్ర్యోత్సవం జరిపారు. ఉన్నత పాఠశాలలో శ్రీ ఎస్. కృష్ణమూర్తి (జిల్లా మున్సిఫ్) అధ్యక్షత వహించారు. పతాకోత్సవం జరిపారు. నేడు భారతదేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నదని, దేశ రక్షణ అందరూ తోడ్పడవలెనని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు వందనసమర్పణ చేశారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. (వ. కి)

చిత్తూరులో

చిత్తూరు పి. సి. మహిళా విద్యాలయంలో (ప్రైవేట్) పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. జి. నరసింగరావు పతాకావిష్కరణ చేశారు. విద్యాలయ సంస్థాపకుడు శ్రీ డి. శ్రీనివాసఅయ్యంగార్, నాయుడుగారు ఒక కళాశాల [illegible] వారి ప్రయత్నం వల్లనే స్వాతంత్ర్య భారతదేశం నిలిచివున్నదని అన్నారు. శ్రీ [illegible] రావు ప్రసంగించారు. విద్యార్థినులలో కె. రమణి పి. శశిరేఖ, [illegible] విద్యార్థులలో ఎస్. ఎన్. కె. లక్ష్మణ్, టి. సుందరం, ఎం. రాజసుందరం, డి. [illegible], ఆర్. పద్మనాభం, [illegible] గేయాలను [illegible] ఎన్. గీతా [illegible] భజనలను పాడారు.

[illegible] సంబియార్, సంబియార్, [illegible] పద్మనాభ సంబియార్, [illegible] కన్నడంలో గోపాలకృష్ణభట్, తెలుగులో శ్రీనివాసశాస్త్రి ఉపన్యసించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. కె. కృష్ణస్వామి మన దేశనాయకుల ఉపదేశాలను వివరించారు. మన రాష్ట్ర భాష అయిన హిందీని నేర్చుకొనవలెను, స్వార్థ హిత భావంతో ఇతరులకు కూడా సోదరంగా ఉండాలన్నారు.

వెంకటగిరిలో

వెంకటగిరిలో జాతీయ జెండాలు అన్ని భాషా పేరా ఎగురవేశారు. బడిపిల్లలు, ఉపాధ్యాయులు—అధికార్లు అనధికార్లు పంచాయతీ ఆఫీసు ఆవరణలో జరిగే జాతీయ పతాకావిష్కరణోత్సవంలో పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యుడు శ్రీ వెల్లంకి కృష్ణయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. పంచాయతీ సమితి ఆఫీసు ఆవరణలో అధ్యక్షుడు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి జాతీయ పతాకావిష్కరణ జరిపారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. బడిపిల్లలు—ఉపాధ్యాయులు, అధికార్లు అనధికార్లతో ఊరేగింపు సమితి ఆఫీసునుండి బయలుదేరి పుణ్యక్షేత్రములగుండా నడిచింది. ఉన్నత పాఠశాలలో వెంకటగిరి రెండవ తరగతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పిల్లలకు 'బూంది' పంచిపెట్టారు. బాలికోన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయిని శ్రీమతి త్రిపుర సుందరమ్మ జాతీయ పతాకావిష్కరణ చేశారు. పిల్లలకు స్వీట్లు పంపకం చేశారు. సాయంకాలం పంచాయతీ కార్యాలయంలో శ్రీ పి. వెంకటస్వామి రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీ అల్లం కృష్ణయ్య—శ్రీ కె. ఎల్. నారాయణరావు—శ్రీ జె. వి. ఎస్. ధర్మారావు ఉపన్యసించారు. పంచాయతీ కార్యనిర్వాహకోద్యోగి శ్రీ కె. సుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

శాసనకోటలో

శాసనకోట (కోగిరపల్లి సమితి) పంచాయతీలో గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ కె. [illegible] రెడ్డి పతాకోత్సవం జరిపి సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుత ఎస్. నాగిరెడ్డి ఉపాధ్యాయులు ఉపన్యసించారు. పిల్లలకు మిఠాయిలు పంచారు. ఆటల పోటీలో గెల్చిన వారికి బహుమతులిచ్చారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ జాకబ్ [illegible] వందన సమర్పణ చేశారు.

చాగలమర్రిలో

చాగలమర్రిలో పో. ఫకీరబల్ [illegible] పతాకావిష్కరణ చేశారు. పిల్లలు "జెండా ఊంచా రహే హమారా" గానం చేశారు. అనంతరం పిల్లలు బారులు తీరి పుర వీధులవెంట నడిచి పైకి [illegible] తో గాంధీ పటం ఊరేగించారు.

ఆటల పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతులు పంచారు. విద్యార్థులను ప్రోత్సహించినవారిని, శ్రీ స్వాములవారికి ఆర్. సి. ఎం. పాఠశాల [illegible] అందజేశారు.

వెంగళరాజకుప్పంలో

వెంగళరాజకుప్పం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉదయం [illegible] సిరిగ్యా అభివృద్ధి సంఘ కార్యదర్శి శ్రీ రెబరెండ్ నోల్ ఖాన్ పతాకోత్సవం జరిపారు. వారి అధ్యక్షత క్రింద బహిరంగసభ జరిగింది. శ్రీమతి పర్ల్ జాన్, ప్రధానోపాధ్యాయుడు శ్రీ వై. ఎల్. శంకరనారాయణరావు, ఇతర ఉపాధ్యాయులు స్వతంత్ర దినోత్సవాన్ని ప్రస్తుత సరిహద్దు పరిస్థితులను గూర్చి, ప్రజాస్వామ్యాన్ని గూర్చి ఉపన్యసించారు. పాఠశాల విద్యార్థి కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. వెంకటాచలం వందన సమర్పణ చేశారు.

సంతపేటలో

సంతపేట (నెల్లూరు), పురపాలక ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకగా జరిపారు. ప్రధానోపాధ్యాయుడు

బొంబాయి కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు

శ్రీ భవాన్‌జీ ఖిమ్‌జీ ఏకగ్రీవ ఎన్నిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

బొంబాయి, ఆగస్టు 25—బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ అధ్యక్షునిగా శ్రీ భవాన్‌జీ ఖిమ్‌జీ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కాంగ్రెస్ సంఘం ఇక్కడ [illegible] ఎన్నికైనారు.

కాంగ్రెస్ ప్రధానకేంద్రం, ఆవరణ పి. జి. [illegible] శ్రీ ఎస్. కె. పాటిల్ [illegible] శ్రీ [illegible] కోశాధికారిగా ఎన్నికైనారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కొత్త అధ్యక్షుడు శ్రీ ఖిమ్‌జీ నలుగురు ప్రధాన కార్యదర్శులను నియమించారు. వారి పేర్లు: డాక్టర్ ఎం. యస్. పాటిల్, శ్రీ బహదూర్ శావాద్, శ్రీ ఆనాండజీభాయ్. శ్రీ యస్. పి. [illegible].

ఆఖరి వారకు కాంగ్రెసు సంఘానికి కొత్త ప్రతినిధుల పేర్లను కూడా అధ్యక్షుడు ప్రకటించారు. వారిలో శ్రీ యస్. కె. పాటిల్ ఉన్నారు.

అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ ఖిమ్‌జీ అభినందిస్తూ శ్రీ పాటిల్ ప్రసంగించారు.

అనేక ఏండ్లుగా శ్రీ ఖిమ్‌జీ బొంబాయి కాంగ్రెసు కోశాధికారిగా పని చేశారు.

తలసరి సగటు ఆదాయం

సోమవారం శ్రీ నందా ప్రకటన చేసే సూచన

ఢిల్లీ, ఆగస్టు 25—సరికొత్త సంఖ్యలు ఆధారంగా దేశంలో తలసరి ఆదాయం పై ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సోమవారం లోక్‌సభలో ఒక ప్రకటన చేయగలరని భావిస్తున్నారు.

ఈ వారం ప్రారంభంలో భారతదేశ జనాభాలో మూడింట రెండు వంతుల ప్రజల సగటు ఆదాయంపై ప్రధానమంత్రి చెప్పిన సంఖ్య నిజంకాదని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాంమనోహర్ లోహియా ఆక్షేపిస్తూ, 27కోట్ల మంది ప్రజలు రోజుకు 3 అణాల రాబడికై జీవిస్తున్నారని చెప్పారు.

సగటు రోజువారీ ఆదాయం 15 అణాలని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఈ విషయంలో పరిస్థితిని స్పష్టం చేసేందుకు శ్రీ నందా ప్రకటన చేస్తారు.

ప్రధాని మద్దతు ప్రదర్శనం

విరమించినట్లు ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 25—సెప్టెంబరు 3 తేదీన పంజాబు ప్రదేశ కాంగ్రెస్ ఢిల్లీలో జరపదలచిన ప్రదర్శనను ప్రధాన మంత్రి నెహ్రూమీద విరమించారు.

శ్రీ నెహ్రూకు మద్దతు ప్రకటించే నిమిత్తం పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ నాయకత్వంక్రింద అక్కడనుండి కాంగ్రెస్‌వాదులు ఢిల్లీ వీధుల వెంబడి ఊరేగింపు జరపాలని సంకల్పించారు.

పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ భగవత్ దయాళ్ శర్మ నిన్న ఒక ప్రకటన చేస్తూ ప్రదర్శనం విరమించిన సంగతి వెల్లడించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్‌వాదులు, అసంతృప్త నాయకులు ప్రదర్శన సంకల్పాన్ని ఆక్షేపించారు.

4 వ ప్రణాళికలో వెనుకబడిన తరగతుల సంక్షేమం

త్వరలో పరిశీలన మండలి ప్రాథమిక నివేదిక

ఢిల్లీ, ఆగస్టు 25—4 వ ప్రణాళికలో వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకాలు రూపొందించే నిమిత్తం ఏర్పాటైన కార్యాచరణ బృందం నిన్న చర్చలు ప్రారంభించింది. ఈ సంఘం రూపొందించనున్న నూతన పథకాలకు సంబంధించిన ఆశయాలు, కార్యక్రమాలను గురించి సెప్టెంబరు మధ్యలో రానున్న నవంబర్ నాటికి ప్రాథమిక నివేదికను సమర్పించగలదు. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్రాల [illegible] అంతిమ పథకాలు రూపొందిస్తారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాలను త్వరగానూ, ఫలప్రదంగానూ అమలు జరిపే నిమిత్తం ఈ కార్యవర్గ పరిశీలన బృందంవారు కొన్ని సూచనలు కూడా చేయనున్నారు.

ఈ బృందం జరిపిన చర్చలలో వెనుకబడిన తరగతులకు ప్రత్యేకించి లాభాలను చేకూర్చే పథకాలను అమలు జరపటంలో ఎదురైన ఇబ్బందులను గురించి ప్రణాళికా సంఘం సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు తెలియజేశారు. గిరిజనులు ఆర్థికాభివృద్ధికి సంబంధించిన కొన్ని పథకాలను గురించి కొన్ని సూచనలు చేస్తూ, వాటిని కలుపుకుని రూపొందించాలని వారన్నారు. వెనుకబడిన తరగతులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలను అమలు జరుపుటానికి అవసరమైన సాంకేతిక నిపుణులు కూడా పెద్దగా లభ్యం కావటం లేదు. ఇందుకు పెద్దమొత్తంలో శిక్షణ ఇచ్చే నిమిత్తం నూతన కార్యక్రమాన్ని చేపట్టాలని డాక్టర్ రావు అన్నారు.

శ్రీ రాఘవయ్య జాతీయ పతాకం ఎగురవేశారు. జెండా వందనమైన తరువాత జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు స్వాతంత్ర్యదిన ప్రాముఖ్యాన్ని గూర్చి వివరించారు. శ్రీమతి కె. రామకృష్ణమ్మ దేశ సౌభాగ్య సాధనకు స్వాతంత్ర్యం లభించిన నేటి బాలబాలికలు అవలంబించవలసిన మార్గాలను వివరించారు.

టెండరు నోటీసు

సోంపేట పంచాయతీ (శ్రీకాకుళం జిల్లా)

ఈ దిగువ పనులకు సీల్డు టెండర్లు, రిజిష్టర్డు కంట్రాక్టరు నుండి తేదీ 3—9—63 తేదీ సా. 4 గంటలకు పంచాయితీ ఆఫీసులో యీ దిగువ సంతకము చేసిన వారిచే తీసుకోబడి అదే రోజున 4—30 గంటలకు తెరువబడును. ఎస్టిమేటు మొత్తంలో 3% డిపాజిట్టు చెల్లించవలెను. వివరములు ఆఫీసు పనివేళల కాలములో తెలుసుకొనవచ్చును.

వరుస నం.	ఎస్టిమేట్లు వివరములు	ఎస్టిమేటు మొత్తం రు.	వేయబడిన పనియొక్క ఖర్చు రు.	ప్రస్తుతం వేయవలసిన పనియొక్క ఖర్చు రు.
1.	పెద్ద కోమటివీధి సిమ్మెంటు రోడ్డు వేయుట.	3800—00	687—00	3113—00
2.	తెలుకులవీధి సిమ్మెంటురోడ్డు వేయుట.	2600—00	529—00	2071—00
3.	సోమేశ్వర ఆలయంవీధి సిమ్మెంటురోడ్డు వేయుట.	2000—00	308—00	1692—00
4.	పట్నకూలవీధి సిమ్మెంటురోడ్డు వేయుట.	3000—00	622—00	2378—00
5.	మహాదేవపేట సిమ్మెంటురోడ్డు వేయుట.	3000—00	622—00	2378—00

ఆర్. వి. కృష్ణారావు,
కార్యనిర్వాహకోద్యోగి.

దర్శి పంచాయతీ సమితి

టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు శ్రీ దర్శి పంచాయతీసమితి బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే 2—9—63 సాయంత్రము 4—00 గంటలవరకు తీసికొనబడును. అదేరోజు సాయంత్రము 4—30 లకు అప్పటుహాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును.

2. టెండరుఫారములు, తదితర వివరములు 28—8—63 వ తేదీనుండి 31—8—63 వ తేదీవరకు ఆఫీసు పనివేయుకాలములో ఆఫీసు హెడ్‌గుమస్తాగారి వద్దనుండి పొందవచ్చును. టెండరుఫారములకొరకు పంపుదరఖాస్తుతో దాని ఖరీదును "దర్శి పంచాయతీసమితి ఫండ్సు"కు జమకట్టి, దాని చలానాను జతపరచి పంపవలెను. హైవేసు పి. డబ్ల్యుడి. మైనర్ ఇరిగేషన్, జిల్లాపరిషత్తు రిప్యుటెడ్ ఇంజనీరింగు ఫరమ్సు, కంట్రాక్టర్లు టెండర్లు పెట్టుటకు అర్హులు.

టెండరు ఏ ఒకటి గాని లేక అన్నియుగాని ఏకారణముతెలుపకయే నిరాకరించుటకు ఈ సమితి బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారు అధికారము కలిగియున్నారు. ఆదాయపుపన్ను బాకీ రద్దు సర్టిఫికేట్ టెండరుతో జతపరచి పంపవలెను.

వ. నెం.	పనిపేరు.	కంట్రాక్టు వివరము.	ముందుగా కట్టవలసిన డిపాజిట్టు	తర్వాత కట్టవలసిన డిపాజిట్టు	టెండరు ఫారముఖరీదు
1.	కురిచేడులో ప్రైమరీహెల్తుసెంటరు భవన నిర్మాణము	రేటెడ్	950	950	15—30
2.	పెద్దవరములో సబ్‌సెంటర్ భవన నిర్మాణము	రేటెడ్	125	125	5—10
3.	వెన్నుగంగవరములో సబ్‌సెంటర్ భవన నిర్మాణము.	రేటెడ్	130	130	5—10
4.	ఇండ్లచెరువులో సబ్‌సెంటర్ భవన నిర్మాణము.	రేటెడ్	125	125	5—10

(సం) యస్. నరసింహారావు,
బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు, దర్శి.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు నం. 2/63-64 కు సవరణ

సిబ్బంది క్వార్టర్ల ఎలెక్ట్రిఫికేషన్

టెండరు నం. & డివిజను	స్టేషన్	టైప్ I	టైప్ II	టైప్ III	టైప్ IV	ధరావతుసొమ్ము, తెరువబడు తేది
ESQ/4/63-64 —ఖరగ్‌పూర్	ఖరగ్‌పూర్	1000	200	10	—	రు. 6,870/— 20—8—63 నుంచి 2—9—63 కు పొడిగింపబడినది.
	మాచాడా	10	14	1	—	
	గార్డెన్‌రీచ్	—	14	—	—	
ESQ/5/63-64 ఖుర్దారోడ్డు	ఖుర్దా	1112	177	31	—	రు. 7,200/— 20—8—63 నుంచి 2—9—63 కు పొడిగింపబడినది.
	జర్సుగూడ	23	—	2	—	
ESQ/6/63-64 ఆద్రా	ఆద్రా	800	80	50	—	రు. 5,507/— 22—8—63 నుంచి 3—9—63 కు పొడిగింపబడినది.
	రాధానగర్	50	21	—	—	
ESQ/7-63-64 ఆద్రా	విష్ణుపూర్	59	7	—	—	రు. 3,600/— 22—8—63 నుంచి 3—9—63 కు పొడిగింపబడినది.
	బంకూరా	50	23	—	—	
	చాండిల్	28	7	—	—	
	అనారా	200	104	25	50	
ESQ/8/63-64 ఆద్రా	భోజుడి	800	200	—	—	రు. 5,500/— 26—8—63 నుంచి 4—9—63 కు పొడిగింపబడినది.
ESQ/9/63-64 ఆద్రా	భాగా	200	50	1	—	రు. 4,280/— 26—8—63 నుంచి —4—9—63 కు పొడిగింపబడినది.
	మొహుదా	200	100	7	—	
	బరకాకానా? [illegible]	36	12	2	—	
	పురూలియా	100	30	6	—	
ESQ/10/63-64 వాల్తేరు	విజయనగరం? [illegible]	17	16	1	—	రు. 470/— —29—8—63
	మహాసముంద్	41	4	2	—	
ESQ/11/63-64 చక్రధరపూర్	చక్రధరపూర్	500	—	—	—	రు. 3,554/— —29—8—63
	రాజ్‌ఖరసావన్	22	14	1	—	
	[illegible]	—	30	—	—	
	[illegible]	—	15	18	—	
	డంగోపోసి	—	30	5	—	
ESQ/12/63-64 బిలాస్‌పూర్	బిలాస్‌పూర్	566	114	2	1	రు. 6,225/— —31—8—63
	రాయపూర్	12	72	—	—	
	నాగ్‌పూర్? [illegible]	131	62	1	—	
	భిలాయి	53	21	2	2	
	రాయఘర్	6	14	4	—	
	[illegible]	19	6	1	—	
ESQ/13/63-64 నాగపూర్	నాగపూర్	753	10	—	—	రు. 4,290/— —31—8—63.
	చింద్వారా	42	32	—	—	

టెండరుడాక్యుమెంట్లు ఒక్కొక్కటి రు. 5/— ల ఖరీదు కలిగినవి అయినా టెండర్లు తెరువబడు తేదీకి ముందురోజువరకు జారీ చేయబడును. ప్రతిదినం లోగడ ప్రకటించబడిన టెండరు నోటీసు నం. 2 లోని ఇతర వివరములు, నిబంధనలతో మార్పు లేదు.

చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్.

నిర్దుష్టంగా వినడానికి

కోమర్ రేడియో

మోడల్ ప్రిన్స్
8 ట్రాన్సిస్టర్స్—3 బ్యాండ్స్
ధర రు. 375/- మాత్రం
(ఎక్సైజు డ్యూటీ, స్థానిక పన్నులు అదనం.)

వ్యాపార వివరములకు వ్రాయండి.
SINGH RADIO CO.
11, DARYAGANJ, DELHI-6

INTERADS

అణ్వాస్త్ర ఒప్పందంలో తూర్పు జర్మనీ స్థాయి

రష్యా అమెరికాల మధ్య వాద ప్రతివాదాలు

మాస్కో, ఆగస్టు 25—

మాస్కో, అణ్వాస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై సంతకం చేయడంవల్ల తూర్పు జర్మనీకి ఆ ఒడంబడికకు సంబంధించిన "అన్ని హక్కులూ, బాధ్యతలూ" లభించి ఉన్నాయని రష్యా ప్రభుత్వం మొన్న బ్రిటన్ అమెరికాలకు తెలియజేసిందని రష్యా ప్రభుత్వ వార్తాపత్రిక "ఇజ్వెస్తియా" నిన్నరాత్రి ప్రకటించింది.

మొన్న ఇక్కడి బ్రిటన్, అమెరికాల రాయబార కార్యాలయాలకు అందజేసిన పత్రాలలో రష్యా ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందని కూడా 'ఇజ్వెస్తియా' తెలియజేసింది.

ఆగస్టు 16న బ్రిటన్ అమెరికాలు అందజేసిన పత్రాలకు సమాధానంగా రష్యా మొన్న ఈ పత్రాలను వాటికి అందజేసింది.

"దేశాల మధ్య సంబంధాలను అభివృద్ధి చేయడం" ఈ అణ్వాస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడిక కర్తవ్యాలలో ఒకటిగా ఉన్నదనీ, "ఈ సంబంధాలను చికాకు పరచడం" ఈ ఒడంబడిక ఆశయంకాదనీ రష్యా తన పత్రాలలో తెలియజేసింది.

"ఈ పరిస్థితి దృష్ట్యా ఈ ఒడంబడికపై సంతకం చేసిన తూర్పు జర్మనీ విషయంలో బ్రిటన్ అమెరికాలు అనుసరిస్తున్న విధానం అసమంజసంగానూ, ఈ ఒడంబడిక ముఖ్య ఆశయానికి విరుద్ధంగానూ ఉంది" అని కూడా రష్యా తన పత్రాలలో వివరించిందని ఇజ్వెస్తియా తెలియజేసింది.

"జర్మనీ దేశాలు రెండూ అంతర్జాతీయ సంబంధాలలో సమానంగా ఉంటూ, సమానమైన హక్కులూ బాధ్యతలూ కలిగి ఉన్నాయి".

"అంతర్జాతీయ వ్యవహారాలలో జర్మనీ కంతటికీ తానే ఏకైక ప్రతినిధిగా ఉండాలన్న పశ్చిమ జర్మనీవాదం నిరాధారమైనదిగా ఉంది"

"ఈ వాదం అంతర్జాతీయ న్యాయసూత్రాల సూత్రాలు దోరణికి విరుద్ధంగా ఉంటూ, పశ్చిమ జర్మనీలోని కొన్ని వర్గాల సామ్రాజ్యవాదాన్ని ప్రతిబింబిస్తున్నది." అని కూడా రష్యా తన పత్రాలలో తెలియజేసింది.

అటుపిమ్మట జర్మనీ దేశాలలో ఏది ఇంకొక రాష్ట్రం ప్రాబల్యం కలదిగా లేదని చెబుతూ, "వాటిలో దేనికది తనకు చెందిన ప్రాంతంలో సంపూర్ణమైన సర్వ స్వాధికారం కలిగి ఉన్నాయి" అని వివరించింది.

కొన్ని ప్రభుత్వాలు ఇతర స్వతంత్రదేశాలకు చెందిన హక్కులపైనా అధికారాలపైనా అక్రమ జోక్యం కలిగించుకొనడానికి చేసే ప్రయత్నాలను రష్యా ప్రభుత్వం "పూర్తిగా నిరాకరిస్తుంది".

మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడిక ప్రధాన సభ్యులలో ఒకటిగా రష్యా ప్రభుత్వం ఆ ఒడంబడికపై సంతకం చేసిన తూర్పు జర్మనీకి ఆ ఒడంబడికకు సంబంధించిన అన్ని హక్కులూ బాధ్యతలూ సంక్రమించి ఉన్నట్లు పరిగణిస్తుంది" అని కూడా రష్యా తన పత్రాలలో వెల్లడించింది.

రష్యా ఆరోపణకు అమెరికా నిరాకరణ

వాషింగ్టన్, ఆగస్టు 25— మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై తూర్పు జర్మనీ చేసిన సంతకాన్ని గుర్తించడానికి అమెరికా నిరాకరించడం, ఆ ఒడంబడిక ఆశయానికి "విరుద్ధంగా" ఉన్నదని రష్యా చేసిన ఆరోపణను నిన్న ఇక్కడి అమెరికా విదేశాంగశాఖ కార్యాలయోద్యోగి నిరాకరించారు.

ఈ ఆరోపణతో కూడిన రష్యా ప్రభుత్వ పత్రం తమకు అందిందని దృఢపరుస్తూ ఈ ఉద్యోగి తూర్పు జర్మనీ సంతకాన్ని గుర్తించే ఉద్దేశ్యం అమెరికాకు లేదని పునఃస్మరించారు.

"రష్యా స్వాధీనంలోని తూర్పు జర్మనీని జాతీయ సార్వభౌమాధికారంగల ఒక దేశంగా గానీ, అక్కడి అధికార వ్యవస్థను ఒక ప్రభుత్వంగా గానీ, "అమెరికా గుర్తించలేదనీ, గుర్తించే ఉద్దేశంగూడా లేదనీ ఈ ఉద్యోగి తెలియజేశారు.

స్వతంత్ర పార్టీ కార్యవర్గం

మద్రాసు, ఆగస్టు 25—ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గానికి ఈ క్రిందివారిని నియమించారు:—అధ్యక్షులు: శ్రీ గౌతు లచ్చన్న, ఉపాధ్యక్షులు:—శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, శ్రీ జె. చంద్రమౌళి, శ్రీ సి. ఎల్. నరసింహారెడ్డి, శ్రీ రామచంద్రరావు దేశపాండే. కార్యదర్శులు శ్రీ పి. రామకృష్ణారెడ్డి, శ్రీ బి. ఎల్. ఎన్. శాస్త్రి. కోశాధికారి శ్రీ సైడా వెంకటనారాయణ. సభ్యులు శ్రీయుతులు తేళ్ళ కృష్ణమ్మ, ఎవ్. ఎస్. రెడ్డి, పి. కోటీశ్వరరావు, ఎస్. సత్యనారాయణ, జి. వెంకట సుబ్బయ్య, పి. సీతారామారావు, కె. బాపయ్య చౌదరి, ఎల్. టి. శేషగిరిరావు, జి. బి. అప్పారావు, వి. వి. రమణ, చీకటి పరశురామ నాయుడు, పి. రాజగోపాల నాయుడు, సి. వి. సిద్ధయ్యమూర్తి, పి. నారాయణరెడ్డి, వై. సి. వీరభద్ర గౌడ్, వి. సదాశివరెడ్డి, జి. సత్యనారాయణరావు, కె. నరసింహారెడ్డి, కె. దుర్గాప్రసాదరావు, డి. నరసింహం, పి. రామచంద్రారెడ్డి, డా. హెచ్. ఆర్. సరాంగే, బి. అచ్యుతరాజ, ఎన్. జి. రంగా.

షిమోగా పురపాలక అధ్యక్షుడు

కాంగ్రెస్‌వారిపై పార్టీ సోదరుల అవిశ్వాసం

షిమోగా, ఆగస్టు 26—ఉపాధ్యక్షుడు శ్రీ వెంకటప్పతోసహా షిమోగా పురపాలక సంఘ సభ్యులు 10 మంది, అధ్యక్షుడు శ్రీ డి. పి. ఒడయార్‌పై నిన్న అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు.

శ్రీ ఒడయార్ కూడా కాంగ్రెసుకు చెందిన వ్యక్తి.

ఆయన పదవీ కాలం గడువు పూర్తి అయిన మీదట రాజీనామా ఇచ్చేందుకు శ్రీ ఒడయార్ గోపిన చేసిన వాగ్దానాన్ని పాలించలేదని సభ్యులు ఆరోపించారు.

నగర పాలక సంఘం లోని 9 మంది ప్రతిపక్ష సభ్యులు మరొక అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు.

20 మంది సభ్యులలో 11 మంది కాంగ్రెస్ వారు.

పురపాలక సంఘ చరిత్రలో ఉపాధ్యక్షుడి మద్దతుతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ఇది మొదటిసారి.

ప్రత్యేక సమావేశంలో తీర్మానంపై చర్చ జరుగుతుంది.

శ్రీ ఒడయార్ జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి కూడా.

మూడవసారి బ్రహ్మపుత్ర వరద

అస్సాంలో పెక్కు గ్రామాలు జలమయం

గౌహతి, ఆగస్టు 24—ఎగువ పరీవాహ ప్రాంతాలలో తీవ్ర వర్షాల కారణంగా బ్రహ్మపుత్రా నదిలోనూ, దాని ఉప నదులలోనూ వరదలు తీవ్రంగా ఉన్నాయని ఇక్కడకు చేరుతున్న వార్తల వల్ల తెలుస్తున్నది. ఈ సంవత్సరం ఈ నదులు పొంగటం ఇది మూడవసారి. గడచిన కొద్ది రోజులుగా బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల నీటిమట్టం బాగా పెరిగిందనీ, కొన్నిచోట్ల ప్రమాద స్థాయిని మించి, పల్లపు పెక్కు ప్రాంతాలను ముంచివేశాయనీ తేజ్‌పూర్, డిబ్రూఘర్, ఉత్తర లఖింపూర్, గోల్‌ఘాట్‌ల నుంచి వార్తలు చేరాయి. రాష్ట్రమంతటా వర్షాలు బాగా కురుస్తున్నాయి. నిన్న సాయంత్రం గౌహతి వద్ద బ్రహ్మపుత్ర నీటి మట్టం విపరీతంగా పెరిగింది. ప్రమాదస్థాయి (160 అడుగులు) మించి సుమారు 3 అడుగులుపుంది. వరద తాకిడి శిబసాగర్ జిల్లాకు విశేషంగా తగిలింది. ఆ జిల్లాలో 1220 కుటుంబాలు కష్టనష్టాలకు గురి అయ్యాయి. కొన్ని గ్రామాలలో వరద నీరు గృహాలలోకి చొచ్చుకువచ్చి ఎదురు రొమ్ముల లోతున నిలిచి ఉన్నాయి.

పెక్కు ప్రాంతాలు జలమయమైనాయి. కొన్నిచోట్ల పంటలు దెబ్బతిన్నాయి.

చేతి పనులు

మీ కుపయోగించే వెన్నో ఉన్నాయి

ఈ క్రింద వివరించినవన్నీ అతి చౌకగా చాల సులభంగా, మీకు మీరే స్వంతంగా తయారు చేసుకొనే అతి తేలికపద్ధతులు "చేతిపనులు" అనే తెలుగు పుస్తకంలో పూర్తిగా ఉన్నాయి. ప్రతివారికి చాల సులభంగా అర్థంఅయేలా చక్కగా విడమర్చి వ్రాయబడ్డాయి.

పరిమళాలు	జబ్బుపడిన తేల్చేవి	శోభి పోవుటకు	రోగవిముక్తికి
గులాబి అత్తరు	ఉత్సాహాన్నిచ్చేవి	తామర పోగొట్టేవి	శరీర నొప్పులకు
మల్లెల అత్తరు	అశ్వగంధ పాకం	తాంబూల మాత్రలు	బలహీనతకు
సంపెంగ అత్తరు	రక్తపురుష	అయిన్‌ట్మెంటు	గుండెజబ్బుకు
పువ్వుల అత్తర్లు	మంచి షర్బత్తులు	వార్నీషులు	రక్తపోటుకు
చలవ నిమ్మనూనె	**దంతరక్షణ**	అందాన్నిచ్చేవి	సామాన్య జ్వరం
అగరు నూనె	చిగుళ్ళ రక్తంకట్టేవి	బట్టతలకు	విషపడిశం
పువ్వుల నూనెలు	దుర్వాస పాపేవి	వేడి తగ్గించేవి	అతిమూత్రం
తామరపువ్వు నూనె	పంటి పోటికి	మంచి వంట జిగురు	అజీర్ణానికి
నిమ్మపువ్వు నూనె	దంతాల గట్టికి	పురుగుల నశింపుకు	తలనొప్పికి
మల్లెల తలనూనె	మంచి పండ్లపొడులు	పురుగుల కాట్లకు	నడుం నొప్పికి
మంచి సెంట్లు	వివిధటూత్‌పేస్టులు	ముఖవిలాసిని	మూల శంఖకు
పువ్వుల సెంట్లు	చిగుళ్ళ బలానికి	కంటికి కాటుక	కడుపునొప్పికి
గులాబి పన్నీరు	**విలాసానికి**	చర్మ తెలుపుకు	మలబద్ధం
మంచి సేరాయిలు	శరీర తేజస్సుకి	చీమలు పోవుటకు	కురుపులకు
వేసలైనులు	శిరోజాలు పెంచేవి	నల్లుల నశింపుకు	కాట్ల విషాలకు
అగరు వత్తులు	పెదిమెల రంగు	రకరకాల సిరాలు	మశేరియాకు
ఆరోగ్యపాకాలు	శిరోజాల రంగు	**దీపావళి సరుకులు**	నీరసం పోగొట్టేవి
ఆకలి పుట్టించేవి	మంచి షేవ్ పౌడర్లు	టపాకాయలు	గాయాలు మాన్పేవి
మంచి ఆరోగ్యానికి	మంచి స్నోలు	రవ్వ మతాబులు	నోటిపూతకు
రుచి పుట్టించేవి	వివిధ సబ్బులు	ముత్యాల మతాబులు	పాముకాటుకు
దప్పి ఆపేవి	మంచి సబ్బు	తెల్ల మతాబులు	తేలు కాటుకు
పైత్య హరానికి	బట్టల సబ్బులు	పువ్వువత్తులు	కీటకకాట్లకు
వాత హరానికి	మొటిమలకు	చిచ్చుబుడ్లు	విషాల విరుగుళ్ళు
రక్తవృద్ధికి	అందమైన తిలకాలు	ఎగిరే పక్షిత్రాలు	శరీరపుష్టికి
మంచి బలానికి		బాణాసంచా	

ఈ పైవన్నీ, యింకా ఎన్నోరకాలు, "చేతిపనులు" అనే తెలుగు పుస్తకంలో సులువుగా చేసుకొనే పద్ధతులున్నాయి. వాటికి కావలసినవన్నీ బజారులో సులభంగా దొరికేవే. ప్రతిదీ చేసి చూచి వ్రాయబడింది. ఇంటింట అతిముఖ్యంగా ఉండతగిన పుస్తకం. మీ నిత్య జీవితాని కుపయోగించేవి ఎన్నో ఉన్నాయి. కావలసిన ప్రతిని అతి చౌకగా తయారు చేసుకోవచ్చు. రచన: ఎ. ఎస్. మూర్తి, యం. ఏ., ధర: రూ. 3—50. పేకింగు మరియు పోస్టుఖర్చులు ఒక రూపాయి ఉచితం. వ్రాయాలనుకొంటూనే మర్చిపోక వెంటనే వ్రాయండి. దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు, ఆంధ్రకు ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీకు ఒక పుస్తకం పంపబడును.

కార్మికునికి అన్యాయం జరిగితే పారిశ్రామిక శాంతి ఉండదు

చవన్ వివరణ: బొంబాయి సమ్మెను గురించి కన్నంవార్‌తో చర్చలు

బొంబాయి, ఆగస్టు 25—

పారిశ్రామిక రంగంలో శాంతిని పరిరక్షించాలంటే పారిశ్రామిక అభ్యుదయానికి మూలకర్త అయిన కార్మికునికి న్యాయం జరిగేటట్లు చూడాలని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నిన్న ఇక్కడ అన్నారు.

కిషన్‌చంద్, చల్లారాం వ్యాయ కళాశాలలో పారిశ్రామిక, కార్మిక చట్టాల డిప్లొమా తరగతిని ప్రారంభోత్సవంచేస్తూ వారు పై విషయం చెప్పారు. అయితే ఆయన ఇటీవల బొంబాయిలో జరిగిన పనివారల సమ్మెను—ఈ సందర్భంగా సూటిగా ప్రస్తావించలేదు. సమాజంలో ఒక వ్యక్తిపై మరొక వ్యక్తి పెత్తనం చెలాయించడం, పీడించడం వుండకూడదనీ, పారిశ్రామిక రంగం శాంతితోకుంటే అది సాధ్యం కాదనీ శ్రీ చవన్ అన్నారు.

శ్రీ చవన్ మొన్నరాత్రి ఇక్కడకు వచ్చారు. సమ్మెను గురించి, తదనంతర పరిస్థితినిగురించి ఆయన ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్‌తో చర్చించినట్లు తెలుస్తున్నది. కార్మికుల కష్టాలు తనను పూర్తిగా తెలుసుననీ, వారిపట్ల తనకు సానుభూతి వుందనీ, వారికి అన్యాయం జరగకుండా చూడగలనని శ్రీ కన్నంవార్ హామీ ఇచ్చారు. ఏదైనా ప్రత్యేకమైన సందర్భాలను తన దృష్టికి తీసుకువస్తే తాను స్వయంగా చూడగలనని కూడా వారు రక్షణమంత్రితో చెప్పారు.

శ్రీ కన్నంవార్ నిన్న మునిసిపల్ కమీషనరుతోనూ, బొంబాయి రవాణా, విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షునితోనూ నిన్న చర్చలు జరిపారు.



మీరు పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీని త్రాగినప్పుడు ఎక్కువ ఆనందమును పొందుదురు!



ఎందుచేతనంటే, కాని రుచి, సువాసన సంతృప్తికరముగా నుండును:

పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీ రుచి వేరు. జీర్ణమునకు సహాయపడు చికరీ దానిలో వున్నది .... కాఫీలో బాగా కలియును .... ఆనందకరమైన, వుత్సాహమిచ్చు కాఫీని తయారుచేయును.

మీరుకూడ పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీని త్రాగండి!

అమూల్యమైన ఉచిత బహుమానముల కొరకై మీ కూపనులను తీసుకొనుట మరువకండి—చిన్నపిల్లల పుస్తకములనుండి 30-పీస్ డిన్నర్ సెట్ వరకు ఏదైనా!

ధర్మదాయ సంస్థల్లోని సిబ్బందికి మినహాయింపు

నిర్బంధ పొదుపు పథకంపై కేంద్ర ప్రభుత్వ వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

పూనా, ఆగస్టు 25—

ప్రభుత్వేతర ధర్మాదాయ సేవా సంస్థల్లో పనిచేస్తున్న సన్నకారు ఉద్యోగులు రాబడి పన్ను మినహాయింపు పొందిన వారందరూ నిర్బంధ పొదుపు డిపాజిట్లు చెల్లించవలసిన అవసరం లేదని కేంద్ర ఆర్థికశాఖ ఒక వివరణ తెలియచేసింది.

ఈ ధర్మాదాయ సేవా సంస్థలకు సంబంధించిన ఉద్యోగుల వార్షిక రాబడి రూ. 1500కు పైగా ఉన్న రాబడి పన్ను మినహాయింపు పట్టాతో ఎక్కువగా వేతనాలు పుచ్చుకొంటూ, రాబడి పన్ను మినహాయింపు పొందిన వారందరూ నిర్బంధ పొదుపు డిపాజిట్లు చెల్లించవలసిన అవసరంలేదు.

ఈ ఉత్తర్వు ఫలితంగా దేశంలోని ప్రభుత్వేతర విద్యాసంస్థలన్నీ రాబడిపన్ను మినహాయింపు పొందినవి. ఈ సంస్థలలో పనిచేసే ఉద్యోగుల వేతనం రీత్యా వార్షిక రాబడి రు. 150కు పైగా ఉన్నా, రాబడి పన్ను మినహాయింపు కనీస పద్దుకు తక్కువగావుండే వారందరూ నిర్బంధ పొదుపు డిపాజిట్లు చెల్లించవలసిన అవసరం ఉండదు. దాన్నిబట్టి ప్రభుత్వేతర విద్యా సంస్థలకు సంబంధించిన పలువురు పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాలల్లోని లెక్చరర్లు, డెమాన్‌స్ట్రేటర్లు నిర్బంధ పొదుపు పథకంనుంచి మినహాయించారు.

ఈ మాటను ఉత్తర్వు రీత్యా సరిగా ... డిపాజిట్లు, మొత్తం రూ. 7 లక్షలకు తగ్గ ... ప్రస్తుతానికి చాలమంది ఈ సంస్థల ఉద్యోగులు ... డిపాజిట్లు చెల్లించి ... పైగా చెల్లించిన ...

ప్రధానితో కేరళ సంపాదకుడి భేటీ

మంత్రులపై అవినీతి ఆరోపణల పత్రాలు సమర్పణ

ఢిల్లీ, ఆగస్టు 25—కేరళ కమ్యూనిస్టు దినపత్రిక సంపాదకుడు శ్రీ వి. టి. ఇందుచూడన్ నిన్న ఇక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు.

శ్రీ ఇందుచూడన్ తర్వాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, కేరళ ముఖ్యమంత్రి మిగా ఒకరిద్దరు మంత్రులమీద మొన్న మొదట తన పత్రికలో ప్రచురించిన అవినీతి ఆరోపణలకు సంబంధించి కొన్ని దాఖలాలు ప్రధానికి అందచేసినట్లు చెప్పారు.

దాదాపు గంటసేపు తను శ్రీ నెహ్రూతో సమావేశం జరిపిన సందర్భంగా తన వద్దనుండి ప్రధాన మంత్రి అనేక స్పష్టీకరణలు కోరినట్లు వివరించారు.

ప్రాగ్, ఆగస్టు 24—చెకోస్లొవేకియా గ్రామీణ ... ప్రచారాన్ని కొనసాగిస్తున్నందుకు ... వార్తా సంస్థ ... కార్యాలయాన్ని మూసివేయించినట్లు ... చెకోస్లొవేకియా ... వార్తాసంస్థ "సెటెకా" మొన్న తెలియచేసింది.

వచ్చే సంవత్సరము ఇంటి కప్పు పెంకులతో నిర్మించబడునా ?

ఔహెూ! మంచి వ్యవసాయదారుడు ముందువచ్చు పరిస్థితులు బాగుండుటకై పని చేయును. తన భూమిని సాధ్యమైనంత వరకు సద్వినియోగ పరచుకొంటాడు. అతడు ఆధునిక వ్యవసాయ పద్ధతులలో నమ్మకమున్నవాడు. అతడు మంచి విత్తనములను వాడతాడు—మరియు వాటితో సమానముగా ముఖ్యమైన ఎరువులు, రేలీస్ వారిచే తయారు చేయబడినవి, వాడతాడు. రేలీస్ "చెట్టు బ్రాండ్" ఎరువులు ఎంతో నమ్మకమైనవి, ఎంతో సులభముగా దొరకును. ఎల్లప్పుడు రేలీస్‌వారి ప్రతినిధి సహాయ పడుటకు సిద్ధముగా నున్నారు!

RALLIS TREE BRAND FERTILIZERS

రేలీస్ ఇండియా లిమిటెడ్
బారతదేశ మంతటా

RFT-45 TEL

ఈ రోజున
బాట్లీబాయ్ అండ్ కంపెనీ
(యజమానులు: భోగిలాల్ లెహర్‌చంద్ ప్రై.లి.,)
వీరు తమ
కొత్త షోరూమ్ ప్రారంభోత్సవం
నం. 10-16-456, మ్యునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ
ఇచ్చట
ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ మరియు వాణిజ్యశాఖల మంత్రి
గౌరవనీయులు డాక్టర్. ఎమ్.ఎన్. లక్ష్మీనరసయ్యగారిచే
జరుపబడును.



BATLIBOI participants in planned progress

బాట్లీబాయ్ అండ్ కంపెనీ
యజమానులు: భోగిలాల్ లెహర్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ ఫోర్‌బస్ స్ట్రీట్ బొంబాయి-1

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౬౦౭౦౯౦

★★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 233 విజయవాడ 26-8-1963 సోమవారం 6 పేజీలు 8 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

దంతి వైద్యం

లండన్, ఆగస్టు 25 :— ఐదు సంవత్సరాల వయస్సు కలిగిన ఒక ఏనుగుగున్నకు శస్త్రచికిత్సచేసే నిమిత్తం 50 మంది మనుష్యులకు సరిపోయేటంత మత్తుమందు యివ్వవలసి వచ్చింది. బ్లాక్‌పూల్ పట్టణంలో ఇటీవల ఒక సర్కస్ ప్రదర్శనంలో పాల్గొంటుండగా ఈ ఏనుగుకు జబ్బు చేసిందట. చికిత్స జయప్రదంగా జరిగి ఏనుగుగున్న అన్నివిధాలా సురక్షితంగా ఉంది. స్వస్థత చేకూరేవరకు ప్రస్తుతం దీనికి పథ్యంగా రోజుకు 432 బొన్సులపాలు, 40 రొట్టెలు మాత్రం యిస్తున్నారు. భారతదేశానికి చెందిన ఏనుగు యిది. దీనిపేరు ప్రిన్సెస్.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ఎట్టి మార్పులు వుండకపోవచ్చునట

పి.సి.సి. వివాదాల పరిష్కారానికి శ్రీ చవన్ స్థానే మరొక నాయకుడు తోడ్పడగల అవకాశం

—: x :—

ఢిల్లీలో వర్కింగ్ కమిటీ చర్చలలో పాల్గొని రాజధానికి ముఖ్యమంత్రి పునరాగమనం

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 25:—

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ఎట్టిమార్పులు వుండవని, ఇక ముందుకూడా ప్రస్తుత మంత్రివర్గమే పరిపాలనను నిర్వహించగలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

రాష్ట్ర కాంగ్రెస్‌లోని విభేదాలను పరిష్కరించే బాధ్యతను శ్రీ చవన్ బదులు, పార్టీసేవ నిమిత్తం మంత్రి పదవులకు రాజీనామాలను సమర్పించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులలో ఎవరైనా ఒకరు స్వీకరించే అవకాశం కలదని కొందరు ఊహిస్తున్నారు.

ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొని శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. శ్రీ సంజీవరెడ్డితో పాటు అదే విమానంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, కేరళముఖ్యమంత్రి శ్రీ శంకర్, కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రయాణంచేసి హైదరాబాద్ చేరుకున్నారు.

బేగంపేట విమానాశ్రయంలో విలేఖరులు కలుసుకొని ఎంత ప్రయత్నించినప్పటికీ శ్రీ కామరాజ్ తన పథకం గురించి వివరించడానికి నిరాకరించారు. శ్రీ కామరాజ్ చాలా ఉత్సాహంగా వున్నట్లు కనిపించారు. శ్రీ సంజీవరెడ్డి ప్రభుతులతో ఆయన చలోక్తులాడారు.

మద్రాసు రాష్ట్రంలో ఏర్పరచేనూతన మంత్రివర్గం గురించి కొందరు ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాలకు నాయకత్వం వహిస్తారా? లేక ఢిల్లీలో ఎక్కువ కాలం గడప దలిచారా అని మరికొందరు ప్రశ్నించారు. విలేఖరులు అనేకవిధాల ప్రశ్నించినా, "నేను చెప్పవలచింది ఏమీ లేదు. అన్ని విషయాలు మీవద్ద నుంచేవింటున్నాను" అని సమాధానమిచ్చారు శ్రీ కామరాజ్.

కామరాజ్ పథకం అంటే ఏమిటో పూర్తిగా వివరించాలని కొందరు పట్టు బట్టగా "మీయిష్టం వచ్చినట్లు వూహించుకోండి అని సమాధానమిచ్చి తప్పు కొన్నారు.

"నేను చెప్పవలసిందేమీ లేదు. ప్రస్తుతం సూటిగా మధురై వెడుతున్నాను. మద్రాసులోను, తిరుచీలోను, చివరకు మధురైలోను ఎవరడిగినా ఇదే మాట చెబుతాను" అని అన్నారు శ్రీ కామరాజ్.

ఒకవిలేఖరి: బహుశా శ్రీమీనాక్షీ దేవిని దర్శించాలని మీరు భావిస్తూ వుండవచ్చు.

ఏ విషయం చెప్పకపోవడం బాగాలేదని ఒక విలేఖరి ప్రశ్నించారు. దానికి సమాధానమిస్తూ ఇతర విలేఖరులు కూడా ఇదే భావిస్తున్నారని, ఏదైనా చెప్పదలచినది ఉన్నప్పుడు చెప్పగలనని, ఢిల్లీలో ప్రతి విషయం ప్రకటించబడివుండగా ఇక చెప్పవలసినది ఏమున్నదని శ్రీ కామరాజ ఎదురు ప్రశ్న వేశారు.

మద్రాసు ముఖ్యమంత్రి తరచు ప్రయోగించే 'పార్క్‌లామ్'(చూస్తాము) అనే తమిళపదం దేశమంతటావాడుకలోకి రాగలదని ఒక విలేఖరి చమత్కరించగా విమానాశ్రయంలో చేరిన విలేఖరులందరితో పాటు శ్రీ కామరాజు నవ్వారు.

మొత్తంమీద విలేఖరులు శ్రీ కామరాజునుంచి ఏదైనా సమాచారాన్ని సంపాదించడానికి చేసిన ప్రయత్నంఎక్కువయింది. విలేఖరులకు,మద్రాస్ ముఖ్యమంత్రికి మధ్య జరుగుతున్న వాగ్యుద్ధాన్ని చూస్తూవున్న శ్రీ సంజీవరెడ్డి జోక్యం కలిగించుకొని యిలా అన్నారు. "శ్రీ కామరాజు తరహా వేరు. ప్రతిసారి అన్ని విషయాలపైన ఏదో మాట్లాడి ఇబ్బందులలో పడుతున్న నాకంటె ఆయన భిన్నమైన వ్యక్తి. (నవ్వు)

శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ, 30 సంవత్సరాలుగా శ్రీ కామరాజుతో కలిసి పనిచేస్తున్నా ఆయనవలె వ్యవహరించలేక పోతున్నానని ఇప్పటికీ ఇది సాధ్యమౌతుందో కాదో చెప్పలేను అన్నారు. (మరల నవ్వు).

కాంగ్రెస్‌వాదులలో సంతృప్తి

విమానాశ్రయంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య, యితర మంత్రులు స్వాగతం చెప్పారు. స్వాగతం చెప్పినవారిలో శాసనసభ్యులు చాలామంది ఉన్నారు.

విమానాశ్రయానికి వచ్చిన కాంగ్రెసు వాదులలో ముఖ్యమంత్రి పదవినుండి శ్రీ సంజీవరెడ్డి వైదొలగనందుకు సంతృప్తి కనుపించింది.

తరువాత గవర్నరును ముఖ్యమంత్రి కలుసుకునే ముందు విలేఖరులు 'గ్రీన్‌లాండ్స్' భవనంలో కలుసుకోగా నేను చెప్పవలసింది ఏముంది ? ప్రధాని చెప్పినవిధంగా ఇది దశలవారీ కార్యక్రమం మాత్రమే" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. శ్రీ గోపాలరెడ్డి పార్టీ సేవ నిమిత్తం బయటకు వచ్చినందుకు ముఖ్యమంత్రి సంతృప్తిని ప్రకటించారు.

ఇప్పుడున్న మంత్రివర్గం కొనసాగగలదా అని ప్రశ్నించగా, శ్రీ సంజీవరెడ్డి సమాధాన మివ్వలేదు.

ముఖ్యమంత్రి పదవినుండి శ్రీ సంజీవరెడ్డి వైదొలగనందుకు శాసనసభ్యులలో చాలామంది సంతృప్తిని ప్రకటిస్తున్నారు. రాష్ట్రంలో మరి రెండు విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభించిఉన్న ఈ సమయంలో శ్రీ సంజీవరెడ్డి నాయకత్వం అవసరమని వీరు భావిస్తున్నారు.

మాజీ అధ్యక్షుడుగా సీనియర్ కాంగ్రెసు నాయకులలో ఒకరుగా శ్రీ సంజీవరెడ్డి ముఖ్యలయినందున పార్టీ సేవకు అవసరమైన కాంగ్రెస్ నాయకుల పట్టికలో ప్రధాని చేర్చిఉంటారని అందరు భావించారు. కాని, కొంత ఆలోచించిన పిమ్మట మద్రాసు తప్ప మిగిలిన దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పుడున్న మంత్రివర్గాలలో మార్పులు చేయడం అనవసరమని ప్రధాని భావించి ఉండవచ్చు.

మంత్రివర్గంలో మార్పులు వుండవు

ప్రస్తుత మంత్రివర్గంలో ఎట్టి మార్పులు ఉండబోవని, ఇకముందు కూడా ఇదే మంత్రి

(మిగతా 2 వ పేజీలో)

పార్టీ సేవకు ముందుకు వచ్చిన రాష్ట్రాల మంత్రులు

కొందరి రాజీనామాలను ప్రధాని ఆమోదించవచ్చునని శ్రీ కామరాజ్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 25:— రాష్ట్రమంత్రులలో పార్టీ సేవ నిమిత్తం రాజీనామా యివ్వవలసిన వారిపేర్లను ప్రధాని నెహ్రూ తరువాత మరొకసారి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి సూచించగలరని ఢిల్లీనుండి రాగానే మద్రాసుముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ యిక్కడ ప్రకటించారు. విమానాశ్రయంలో విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ రాజీనామాను వర్కింగ్ కమిటీ అప్పటికప్పుడేఆమోదించిందని,కాంగ్రెస్‌సభ్యుడు కానందున రాజీనామా యివ్వవలసిన అవసరం

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'...మొన్న బొంబాయిలో కార్పొరేషన్‌వారు సమ్మెచేసినప్పుడు..జనం చచ్చారనుకో!...'
'అక్కడ సమ్మెచేసి జనాన్ని చంపేరు. కానీ-ఇక్కడ మున్సిపాల్టీవారు సమ్మె చెయ్యకుండానే జనాన్ని చంపుతున్నారు...'

'ప్రజాసేవ నిమిత్తమే పదవీత్యాగం చేశాను'

—: x :—

ఇక ఆ నిర్ణయానికి తిరుగు లేదని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షి ఉద్ఘాటన

—: x :—

ఆయన రాజీనామా ఉపసంహరించుకోవాలని శ్రీనగర్‌లో ఊరేగింపులు, ప్రదర్శనలు

శ్రీనగర్, ఆగస్టు 25:—

ప్రజాసేవ చేసేనిమిత్తమే కాశ్మీర్‌ప్రధాని పదవిని త్యాగం చేయడం జరిగిందని, కావాలనికోరి మరీ అందుకే రాజీనామా సమర్పించానని కాశ్మీర్‌ప్రధాని శ్రీ బక్షీఘులాం మహమ్మద్ నేడు ప్రకటించారు.

శ్రీనగర్‌లో నేడు పలుచోట్ల దుకాణాలు మూసివేశారు. పెద్దవూరేగింపులుజరిపి శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ రాజీనామా చేయరాదని నినాదాలుచేశారు. ఆయన అధికారనివాసం ముందు ప్రదర్శనలుజరిపి శ్రీ బక్షీతమ రాజీనామాను ఉపసంహరించుకోవాలని కోరారు.

ఢిల్లీనుంచి ఈఉదయం శ్రీ బక్షీ విమానంలో ఇక్కడకు రాగానే విమానాశ్రయంనుంచి ఆయన గృహంవరకు వూరేగింపు జరిగింది.

శ్రీ బక్షీ రాజీనామా ఆమోదింప వలదని ప్రధానికి పలువురు తంతిద్వారా విజ్ఞప్తులు పంపారు.

ఆయన అధికారనివాసంముందు వెయ్యిమంది జనం ప్రదర్శనలు జరిపారు.

కాశ్మీర్‌ప్రధాని శ్రీ బక్షీ ఘులాంమహమ్మద్ నేడిక్కడకు ఢిల్లీనుంచి తిరిగిరాగానే విలేఖరులతో ముచ్చటిస్తూ తనరాజీనామా కేవలం రాజకీయ నిర్ణయమేననీ అది అమలు కావడానికి రాజ్యాంగ పద్ధతిని జరుగవలసినదంతా యిక జరుగగలదని ప్రకటించారు.

'ఇక వర్కింగ్‌కమిటీని, నేషనల్ కాన్ఫరెన్సు కార్యవర్గాన్నినేను సంప్రతిస్తాను. ఇది చాలా పెద్ద చర్య. అందుచేత పాలకవర్గం, నాసహచరులు పూర్తిగా ఈనిర్ణయాన్ని బలపరచవలసిఉంది.'

పదవీత్యాగం ఎప్పుడు చేయగలరని ప్రశ్నించగా వచ్చిన తొందరేమీలేదని, పరిస్థితులు మృదువుగా జరిగేందుకు పదవీ బాధ్యతల అప్పగింత నెమ్మదిగానే జరగాలని శ్రీ నెహ్రూ అన్నమాటను శ్రీ బక్షీ పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో ఏర్పడిన పరిస్థితిని ఏమి యితరేతరమైన అదేమి సంభవించిందని దృష్టిలో ఉంచు

(మిగతా 3 వ పేజీలో)

విజయవాడ పురపాలకసంఘం నూతనకార్యాలయం మెట్లపై నిల్చున్న ముఖ్యమంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డి. మంత్రులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ యం. ఆర్. అప్పారావుకూడా ఈ చిత్రంలో వున్నారు

'మంత్రుల పదవీ పరిత్యాగం అపూర్వం'

విజయవాడ పురపాలక సంఘ నూతన కార్యాలయ భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి అభిభాషణ

విజయవాడ, ఆగస్టు 25 :—

బాపూజీ, మహాత్ముడు బోధించిన త్యాగతత్వం రక్తంలో తరతరాలుగా జీర్ణించుకున్న భారత దేశం నేడు ప్రపంచచరిత్రలో నూతనాధ్యాయాన్ని సృష్టిస్తున్నదని ప్రజాసేవకై పదవీత్యాగం చేయాలన్న కాంగ్రెసు నిర్ణయం ఏ దేశచరిత్రచూసినా ఎందునా లేని మహత్తర నిర్ణయమని చరిత్రాత్మకమైనదని నేడిక్కడ విజయవాడ పురపాలక సంఘ కార్యాలయ నూతన భవనాలకు ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఉద్ఘాటించారు.

కాంగ్రెస్‌కు దేశంలో పరిపూర్ణమైన అధికారబలం ఉన్నప్పటికీ స్వచ్ఛందంగా మంత్రులందరు ప్రజాసేవకై అధికారత్యాగం చేయబూనడం చరిత్రలో 'అద్వితీయమైన'ఘట్టమని శ్రీ సంజీవరెడ్డి వక్కాణించారు. పొరుగు దేశాలలో ప్రభుత్వాలు అంతం తమాత్రంగా ఉన్న తమబలాన్ని నియంతృత్వ రీతులలో పెంపొందించి కంటక పాలన ఏర్పాటుచేసి ఎలాగో పదవికి అంటిపెట్టుకుంటున్నవని మనదేశంలో పూర్తి మెజారిటీఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛందంగా పదవీత్యాగానికి సిద్ధపడుతున్నదని ముఖ్యమంత్రి వివరించారు. కాంగ్రెసు అధ్యక్షుడుగా భావనగర్‌లోతాము పదేళ్ళ పరిమితి విధిస్తూచేసిన సూచనకు పర్యాయము సహజ సంభవము అయిన నిర్ణయంగా దీనిని శ్రీ సంజీవరెడ్డి వర్ణించారు.

తిరుచినాపల్లిలో తాను, కామరాజ్, కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం చర్చించి ఈ పథకం తయారుచేశామని ఆయన ప్రకటించారు.గత మాసం ప్రధాని హైదరాబాద్ వచ్చినప్పుడు చర్చ ప్రత్యక్ష పరిశీలన జరిగిందన్నారు.పదవిలో ఎన్నాళ్ళున్నారనేది లెక్కచేయకుండానే స్వచ్ఛందంగా రాజీనామాచేసిన మంత్రులుప్రజాసేవ చేయాలని నిర్ణయించబడిందని ముఖ్యమంత్రి వివరించారు.

'సహజంగా పదవీ వ్యామోహంతో ఏదోపదవి సాధించాలని కోరిక ఉంటుంది. కాని,రాజీనామాలు అంగీకరించి పదవినుంచి విముక్తి కలిగించమనికోరే సంప్రదాయం కాంగ్రెస్ నెలకొల్పింది. పదవీత్యాగం చేయాలని నేనేయెంతగానో ఆతురత చెందాను. కాని ప్రధాని నిన్న నన్నుపిలిచి నేను గత 18 నెలలుగా మాత్రమే పదవిలో ఉన్నందున నా రాజీనామానుఅంగీకరించబోమనేమాటస్ఫురించేటట్లు చెప్పారు. కాంగ్రెస్ సంస్థకు సేవ ఇతరులతో కలిసిచేసేభాగ్యం ఆంధ్రప్రదేశ్‌కు కలగడం లేదనే చింతకలిగింది.అయితే సుప్రసిద్ధ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి రాజీనామాను అంగీకరించడంతో ఆ చింత కొంత తీరింది. ఆంధ్రులసేవత్యాగనిరతి మరెవరికీ తీసిపోదని నిరూపించే సదవకాశం మరల కలిగింది. పదేళ్లకు మించి పదవులలో వున్నమంత్రులురాజీనామా చేసి కాంగ్రెసుకు సేవచేసి ప్రజలతోసంబంధాలను తిరిగి నెలకొల్పుకోవాలి. కామరాజ పథకం వల్ల అది నిష్ప్రయోజనం కాలేదు. అని ముఖ్యమంత్రి వివరించారు.

కాంగ్రెసు వారిపై దారుణమైన అవినీతి ఆరోపణలు యథార్థం కావని కొన్ని అటువంటి సందర్భాలయితే వుండవచ్చునని అందుకని అందరూ అవినీతి పరులనడం పెద్ద పొరపాటని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ నేరారోపణలలో సత్యంలేదని నిరూపించడానికి కాంగ్రెస్ నాయకులకు కామరాజ్ పథ

(మిగతా 3 వ పేజీలో)

మీరా? నేనా?

విజయవాడ, ఆగస్టు 25:— నేడు ఇక్కడ పౌరసన్మానం పొందవలసి ఉన్న పదిమంది మంత్రుల అదృశ్యానికి తానే కారకుడనని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అంగీకరించారు.

'ఇక్కడ నేడు హాజరు కావలసి ఉన్న మంత్రుల జాబితా చూసి నేను భయపడిపోయాను. నిజానికి మంత్రులంతా యిక్కడేమూగితేప్రజలేమనుకుంటారు? మంత్రులకు మునిసిపల్ కౌన్సిల్ పౌర సన్మానాలు చేయవచ్చు. దానివల్ల ప్రజలకు వారు మరింత సన్నిహితులౌతారు కూడా.కానిపద్ధతియిదికాదు. మంత్రులు పనిపై వచ్చినప్పుడు గౌరవించవచ్చు.

ఇక మంత్రికి సన్మానమంటే ఒకటి రెండు రూపాయలతో సన్మానపత్రాన్ని పటం కట్టించియివ్వాలి. కౌన్సిల్‌హాల్‌లో లోనిరాడంబరంగా యిది జరగాలి. నూతన భవన ప్రారంభోత్సవానికి నేనైనా విజయవాడ వెళ్ళాలి. లేదా సన్మానాలకు మీరైనా వెళ్ళాలి అని నేను సూచించాను. వారు సంక్షేపించుకున్నారు. నేను వచ్చాను'అని ముఖ్యమంత్రి వెల్లడించారు.



రు 8.5 లక్షల వ్యయంతో నిర్మించబడిన విజయవాడ మునిసిపాలిటీ నూతనభవనం. దీనికి ఆదివారంనాడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు

మలేసియా సమస్య:

సింగపూర్, మలయాల ప్రధానులతో శాండ్సు చర్చ

—: x :—

జకార్తా, మనిలాలు కలిసివచ్చినా, మానినా మలేసియానిర్మాణంతప్పదని టుంకు ప్రకటన

కౌలాలంపూర్, ఆగస్టు 25:—

బ్రిటిష్ కామన్వెల్తు కలోనియల్ శాఖామంత్రి శ్రీ డంకన్ శాండ్స్ నేడు మలేసియా ఏర్పాటుకు సంబంధించిన సమస్యలనుగురించి సింగపూర్ ముఖ్యమంత్రి శ్రీ లీ కువాన్ యూతో చర్చించారు.

వీరి సమావేశం మలయాలోని బ్రిటిష్ హైకమీషనర్ సర్‌జియోఫ్రే టోరీ బసలో జరిగింది. ఉభయులు 40 నిమిషాలు సంభాషించారు.

బ్రిటిష్ మంత్రితో జరిపిన ఈ సంభాషణలు తనకు తృప్తినిచ్చినవని శ్రీ లీ అన్నారు.

మలేసియా 'చారిత్రికావసర' మనే సంగతి వచ్చే కొలదిరోజులలోను రుజు కాగలదని ఆయన పత్రికా ప్రతినిధులతో అన్నారు.

మలేసియన్ నాయకులు తమ అభిప్రాయాలను "నిర్దిష్టంగాను త్వరితంగాను" ఒకే ధోరణిలో వెలిబుచ్చగలగాలి అని శ్రీ లీ పేర్కొన్నారు.

శ్రీ డంకన్ శాండ్స్‌తోను, కౌలాలంపూర్‌కు వచ్చివున్న ఇతర మలేసియన్ ప్రాంతాల నాయకులతోను ఇంకా చర్చలు జరపడానికిగాను తాను కౌలాలంపూర్‌కు మంగళవారంనాడు తిరిగి రాగలనని అన్నారు.

శ్రీ శాండ్స్ మలేసియా అవతరణకుతోడ్పడే నిమిత్తం కౌలాలంపూర్‌లో కొన్నిరోజులు మకాం వెయ్యడానికి సిద్ధంగా వున్నారని బహుశా ఆయన సుమారు రెండువారాలపాటు యిక్కడ వుండవచ్చుననీ విశ్వసనీయవర్గాలవారు అన్నారు.

శ్రీ డంకన్‌శాండ్స్‌సింగపూర్‌ముఖ్యమంత్రితో సంభాషించడానికి పూర్వం మలయా ప్రధానితోను, ఉత్తర బోర్నియో, సారవాక్‌ల ముఖ్యమంత్రులు శ్రీ డొనాల్డ్‌స్టీఫెన్స్, శ్రీ స్టీఫెన్ కలాంగ్‌నింగ్‌కన్‌లతోను చర్చలు జరిపారు.

మలేసియా ఏర్పాటుకు ఒక కొత్త తేదీ అంగీకరించబడినట్లేనని శ్రీ స్టీఫెన్స్ ఆ తర్వాత పత్రికా ప్రతినిధులతో అన్నారు. కాని ఆ తేదీని వెల్లడించలేదు.

మిత్రరాజ్యసమితి జట్లు పనిచేస్తూ వుండగా ఆయన బోర్నియాకు వెళ్లబోరని తెలుస్తున్నది.

టుంకుప్రకటన

మిత్రరాజ్యసమితి కార్యదర్శి శ్రీ ఉథాంట్ పంపిన పరిశీలకుల నిర్ణయాలను ఇండొనేసియా, ఫిలిప్పీన్సులు అంగీకరించినా మానినా మలేసియా అవతరించగలదని మలయా ప్రధాని శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్ నేడు అన్నారు.

మలేసియాపై బోర్నియో ప్రజల అభిమతం తెలుసుకోవడం కొత్తరాజ్యం అవతరణకు షరతుగా ముందు విధించబడివుండలేదని ఆయన అన్నారు.

"మలేసియా తప్పక అవతరించగలదు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఇండొనేసియా, ఫిలిప్పీన్స్‌లచే మలేసియా అవతరణను హర్షించి ఆమోదించేటట్లుచెయ్యడంకోసమే" అనికూడా శ్రీ టుంకు యునైటెడ్ మలయాజనరల్‌అసెంబ్లీ వార్షికసమావేశంలోవక్కాణించారు. సమావేశానికి హాజరైన 700 మంది ప్రతినిధులు శ్రీ టుంకు ఈ ప్రకటన చెయ్యగానే హర్షధ్వానాలు చేశారు.

మలయేసియా సమస్యపై పొరుగు రాజ్యాలను సంతృప్తి పరచడానికి మలయా గట్టిప్రయత్నం చేసిందని ఆయన అన్నారు. మలేసియా ఫెడరేషన్‌లో చేరగోరే ప్రాంతాల ప్రజలు నిజంగా ఫెడరేషన్‌తో చేరడానికే అభిలషించినట్లు తమకు రూఢికాగానే దాని అవతరణను హర్షించగలమని ఇండొనేసియన్, ఫిలిప్పీన్స్ నాయకులు నొక్కి వక్కాణించారనీ, ఫలితం ఏవిధంగా వుండగలదన్న విషయంలో తనకు సందేహం ఏమీలేదనీ శ్రీ టుంకు అన్నారు.

మలేసియా సమస్యపట్ల మలయా వైఖరిని తాను ప్రెసిడెంట్ సుకర్నోకు, విదేశాంగ మంత్రి సుబాంద్రియోకు పూర్తిగా వివరించానని, ఈ వైఖరిని వారు మలేసియాను యిప్పటికీ వ్యతిరేకిస్తున్న యితర ఇండొనేసియన్ నాయకులకు తెలియజేయగలరనే తాను ఆశిస్తున్నానన్నారు.

తమ నాయకులే మాతో సమాధానం చేసుకొన్నప్పుడు మలేసియా నిర్మాణాన్ని వ్యతిరేకించడంవల్ల ఇండొనేసియన్ ప్రజలకు లాభం ఏమీ వుండదన్నారు.

పరిశీలకుల కార్యక్రమం

జెసెల్టన్,సారవాక్, ఆగస్టు 25:— సారవాక్, ఉత్తర బోర్నియోలలో ప్రజాభిప్రాయ

సేకరణకు మిత్రరాజ్య సమితి పరిశీలకుల జట్టు తలపెట్టిన కార్యక్రమం ఇండొనేసియన్, ఫిలిప్పీన్స్‌ల పరిశీలకులు వచ్చినా రాకున్నా ఆదిలో నిర్ణయించుకొన్నవిధంగా రేపే ప్రారంభం కాగలదని సమితి ప్రతినిధి శ్రీ జార్జి జేనర్ యిక్కడ పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

ఇండొనేసియన్ పరిశీలకుల జట్టు సభ్యులు ఏడుమందుగురు ఉత్తర బోర్నియో సారవాక్‌లకు రేపు ప్రత్యేక విమానంలో బయలుదేరగలరని వారికి విదేశాంగ మంత్రికి ప్రత్యేక సహాయోద్యోగిగా వున్న శ్రీ ఓట్టో అబ్దుల్ రహ్మాన్ నాయకత్వం వహించగలరని తెలుస్తున్నది.

సైగాన్‌లో విద్యార్థుల అరెస్టులు

ప్రదర్శనలు జరిపించడానికి యత్నించిన సందర్భంలో

సైగాన్, ఆగస్టు 25:— సైగాన్ నగరంలో పెద్దపెట్టున ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరగవచ్చుననే భయంతో దక్షిణవియత్నామ్ ప్రభుత్వం నేడు నగరాన్ని అభేద్యమైన కోటగా మార్చివేసింది. వందలాదిగా విద్యార్థులను యువకులను నగరవీధులలో అరెస్టుచేశారు.

మార్కెట్‌వద్ద విద్యార్థులు ప్రదర్శన జరపడానికి చేసిన ప్రయత్నం త్వరితంగా నిర్మూలించి నిరోధించబడింది. ఒక వియత్‌నమీస్ బాలిక కారుప్రమాదానికి గురియై మరణించింది.

బౌద్ధ మతస్థులతో జరుగుతున్న సంఘర్షణలను పురస్కరించుకొని గతమంగళవారం నాడు ప్రభుత్వం సైనిక శాసనాన్ని ప్రకటించడంపట్ల ఆక్షేపణగా విద్యార్థులు నిన్న సమావేశం జరిపారు. అమెరికన్ సైనిక ప్రధాన కార్యాలయంవద్ద విశ్వవిద్యాలయ భవనాలవద్ద మార్కెట్లవద్ద ప్రదర్శనలు జరపడానికి విద్యార్థులు ప్రయత్నించారు.

సైగాన్‌కు బయటి ప్రపంచానికి సంబంధం లేకుండా టెలిఫోన్ సౌకర్యాలు ఛేదించబడినవి. నగరంలోని కీలక స్థానాలు పోలీసులు, సైనికులు ఆక్రమించుకొన్నారు, సాయుధకవచ శకటాలు, విమాన విధ్వంసకతుపాకులుకూడానిలబడినవి. ప్రెసిడెంట్ ప్రాసాదంవద్ద బందోబస్తు తీవ్రం చెయ్యబడింది.

ఉదయం 8 గంటలకు అకస్మాత్తుగా పాఠశాలవద్ద పోలీసులు, సైనికులు మార్గావరోధం ఏర్పాటుచేసి, సైకిళ్ళమీదవచ్చిన ప్రతి విద్యార్థిని అరెస్టుచేశారు. హైస్కూళ్ళ దగ్గర కూడా పోలీసులు యిదేవిధంగా చేశారు.

సైగాన్‌కు దక్షిణంగా వున్న దింగ్‌టుఖాంగ్ రాష్ట్రంలో గత గురువారంనాడు పోరాటం జరిగినట్లు వచ్చిన వార్తలను ధ్రువపరచడానికి అధికారవర్గాలవారు నేడు నిరాకరించారు.

చిన్‌ఫువాన్ కోస్తా రాష్ట్రంలో వియత్‌కాంగ్‌కాల్పుల ఫలితంగా ఒక హెలికాప్టర్ విమానం తప్పనిసరిగా దిగవలసి వచ్చిందని అందులోని ఇద్దరు గాయపడ్డారనీ అమెరికన్ వర్గాలవారు అన్నారు.

జెరూసలెంలో సంఘర్షణ

ఒక ఇజ్రాయిలీ సైనికుని మృతి

జెరూసలెం, ఇ. మం., ఆగస్టు 25 :— జెరూసలెం నగరంలో నేటి ఉదయం జోర్డాన్ నాయకులకు, ఇజ్రాయిలీలకు మధ్య 40 నిమిషాలపాటు సాగిన కాల్పులలో ఒక ఇజ్రాయిలీ నిహతుడైనాడని ఒక ఇజ్రాయిలీ సైనిక ప్రతినిధి అన్నాడు.

జోర్డానియన్ స్థానాలనుంచి పాత నగర కుడ్యంపై [illegible] కాల్పుల ఫలితంగానే ఈ సంఘర్షణ జరిగిందని ఆయన అన్నారు.

పిల్లలకెంతో ఇష్టము
పారీస్
మిల్క్ టాఫీ
తయారీ.
పారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు
JWT/PRS-2267

మెహర్ బాబా భగవంతుని ప్రత్యక్ష అవతారం

"మెహర్ విహార్" ఆశ్రమ ప్రారంభోత్సవ సభలో భక్తుల అభివర్ణన

విజయవాడ, ఆగస్టు 25:— మెహర్ బాబా భగవంతుని ప్రత్యక్ష అవతారమని నిన్న ఇక్కడ రైస్ మిల్లర్ల సంఘం హాలులో జరిగిన సమావేశంలో వారి భక్తులు అనేకమంది అభివర్ణించారు.

మెహర్ విహార్ ఆశ్రమం ప్రారంభోత్సవ సందర్భంగా ఈ సమావేశం జరిగింది. ఆశ్రమానికి శ్రీ జి. ఎస్. ఎన్. మూర్తి ప్రారంభోత్సవం జరిపారు. "ఏకాంతవాసం" "ఉపవాసం" "సహవాసం" (మెహర్ బాబాతో జీవించడం) ఈ మూడుపదాలలో మెహర్ బాబా ప్రబోధాలను వ్యక్తంచేయవచ్చునని శ్రీ మూర్తి వక్కాణించారు. భగవానుని సందర్శించి, భక్తులు భగవంతునిలో లీనమవడానికి మెహర్ బాబా ఆశ్రమ ప్రతం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

యోగిశుద్ధానంద భారతీస్వామి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. వేదాలకు అనుగుణంగా మెహర్ బాబా ప్రబోధాలు ఉంటాయని చెప్పారు.

మహాప్రవక్తల ప్రవచనాలను కొన్నిటిని క్రోడీకరించి ఈ నేత్యాన్ని స్వాములవారు నిరూపించారు.

మెహర్ బాబాను గురించి స్వామీజీరచించిన గ్రంథాన్ని మెహర్ బాబా సోదరుడు శ్రీ జాల్ ఎస్. ఇరానీ ఆవిష్కరించారు.

మెహర్ బాబాపట్ల ఆంధ్రులు చూపుతున్న భక్తిశ్రద్ధలను ఆయన ప్రశంసించారు.

స్వామిసత్యప్రకాశ్ ఉదాసీన్ స్వాగతం చెప్పారు. శ్రీ టి. కుటుంబశాస్త్రి ఉపన్యాసాలను తర్జుమా చేసి చెప్పారు. శ్రీ ఆర్. ఎస్. ప్రకాశరావు ప్రార్థన జరిపారు. శ్రీ వి. వి. నారాయణరావునాయుడు శ్రీ ఆర్. దయానిధికూడా సమావేశంలో ప్రసంగించారు.

మెహర్ విహార్ లో సాయంకాలం భజన కాలక్షేపం జరిగింది. శ్రీ మాజేటి రామమోహనరావు బాబా పతాకాన్ని ఆవిష్కరించారు. వచ్చే తొమ్మిదినెలలు ప్రపంచానికి గడ్డుకాలమని బాబా తెలియజేశారని తమప్రసంగంలో శ్రీ జి. ఎస్. ఎన్. మూర్తి పేర్కొన్నారు. బాబా చిత్రపటాన్ని శ్రీ జాల్ ఎస్. ఇరానీ ఆవిష్కరించారు.

సూరంపల్లి హత్యాకేసు:

ముద్దాయీల విడుదల

మచిలీపట్నం, ఆగస్టు 23:— సూరంపల్లి దొమ్మీ మూడు హత్యల కేసులో పదిమంది ముద్దాయిలను, కౌంటర్ కేసులోని 35 మంది ముద్దాయిలను మంగళవారం కృష్ణాజిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ వి. కామేశ్వరరావు విడుదల చేశారు.

ప్రాసిక్యూషను కథనం: సూరంపల్లి సమీపంలోని నీటిపోగు చెరువు యాజమాన్యంపై ఈ సంఘటన సంభవించింది. రెండువందలమంది కమ్యూనిస్టులను ఎదుర్కోనడానికి ఆత్మరక్షణ కోసం ఒకటవ ముద్దాయి కాల్పులు జరిపాడు.

ప్రాసిక్యూషన్ ప్రధాన సాక్షులు ఇచ్చిన సాక్ష్యం నమ్మతగినదిగా లేదని, గ్రామోద్యోగులు చెప్పిన సాక్ష్యంలో సగం బయటపెట్టి మిగిలిన సగం బయటపెట్టలేదని జడ్జి పేర్కొన్నారు.

విజయవాడ వస్త్ర వ్యాపారస్తుల సంఘం

అమలుపరుస్తున్న విధానానికి శ్రీ ఖుద్దూస్ ప్రశంస

విజయవాడ, ఆగస్టు 25:—వ్యాపార వివాదాలను కోర్టుకు వెళ్ళకుండా సాధ్యమైనంతవరకు తానంతట అది వస్త్ర వ్యాపారస్తుల సంఘం పరిష్కరించుకుంటున్నందుకు విజయవాడమునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ ఖుద్దూస్ ప్రశంసించారు.

ఈ సంఘం ఇరవై తొమ్మిదవ వార్షికోత్సవానికి శ్రీ ఖుద్దూస్ నిన్న అధ్యక్షతవహించారు.

సంఘం కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ అతిథులకు స్వాగతం చెప్పారు. సంఘం అధ్యక్షుడు శ్రీ పి. వి. సుబ్బారావు సమావేశానికి అధ్యక్షతవహించారు.

అంతకుముందు ఉదయం శ్రీ జి. వి. ఎస్. ఆర్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘం పతాకాన్ని శ్రీ పి. శ్రీరంగనాయకులు ఆవిష్కరించారు.

శ్రీ సత్యనారాయణ వార్షిక నివేదికను సమర్పించారు.

చిలకలూరిపేట వర్తకుల సంఘం కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ గుడివాడ పేర్రాజు, శ్రీ గంధి లక్ష్మణస్వామి తదితరులు ప్రసంగించారు.

కార్యనిర్వాహకవర్గం

దిగువ సుదహరించినవారు కార్య నిర్వాహకులుగా ఎన్నికయారు.

శ్రీ గంధి లక్ష్మణస్వామి అధ్యక్షుడు. శ్రీ గంధి రఘునందనరావు ఉపాధ్యక్షుడు. శ్రీ వై. రామలింగేశ్వరరావు కార్యదర్శి. శ్రీ ఆర్. సుబ్బారావు సంయుక్త కార్యదర్శి.

అక్టోబరు 20 న దేశమంతటా సమైక్యతా దినం

ప్రజలు దీక్ష బూనడానికై జాతీయ రక్షణమండలి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 25:— ఈ సంవత్సరం అక్టోబరు 20వ తేదీనాడు భారత దేశమంతటా "సమైక్యతా దినంగా" పాటించే నిమిత్తం ఒక కార్యక్రమాన్ని రూపొందించడానికి జాతీయ రక్షణమండలి ప్రజా సంబంధాల సంఘం ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.

గత సంవత్సరం ఈ తేదీన అనగా అక్టోబరు 20 వాడు చైనీస్, ఇండియాపై పెద్దపెట్టున దాడి జరిపిన విషయం అందరికీ విదితమే.

ఆనాడు దేశ ప్రజలందరూ దీక్ష బూనడానికి అవసరమైన ఒక దీక్షాపత్రాన్ని ఈ ఉపసంఘం తయారుచేస్తుంది. ఈ దీక్షా సందేశాన్ని ఆకాశవాణి అన్ని ప్రాంతీయ భాషలలోను ప్రసారం చేస్తుంది.

ఈ ఉపసంఘంలో శ్రీమతిఇందిరాగాంధీ, కేంద్ర రేడియో, సమాచారశాఖమంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి, శ్రీకందూభాయ్ దేశాయ్, శ్రీఅశోక్ మెహతాలు ఉంటారు.

నర్సరావుపేట కౌన్సిల్ కు కోర్టు ఇంజంక్షన్

హెచ్చుపన్నుల వసూలునునివారిస్తూ

నర్సరావుపేట, ఆగస్టు 24:— నర్సరావుపేట మునిసిపల్ కౌన్సిల్ను హెచ్చుచేయబడిన పన్నుల వసూలునుంచి వారిస్తూ తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వును జారీచేసినజిల్లా మునిసిఫ్ శ్రీ ఎం. నారాయణస్వామి 1961 సంవత్సరపు రివిజన్ లో హెచ్చుచేయకముందున్న పద్ధతిని పన్నులుచెల్లిస్తుండవలెనని 1963వ సంవత్సరం మార్చితో అంతమగు అర్థసంవత్సరం వరకు గల బకాయి పన్నులను ఆగస్టు 31 వ తేదీ లోగా చెల్లించవలెననే షరతుతో తత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వును ఖాయంచేస్తూ జారీ చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి 55 వ జన్మదినోత్సవం

నరసారావుపేట, ఆగస్టు 25:—ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి 55వ జన్మ దినోత్సవం నరసారావుపేట ఏంజిల్ టాకీస్ లో రేపు ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుంది.

విజయవాడ, ఆగస్టు 25:— బాట్లీబాయ్ కంపెనీ పట్టణశాఖ కొత్త షోరూంకు పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య రేపు ప్రారంభోత్సవం చేస్తారు. డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ఆధ్యక్షత వహిస్తారు.

శ్రీ శోభకృత్ నామసంవత్సర

భాద్రపద శుద్ధ సప్తమి
1963 ఆగస్టు 26, సోమవారం
శుద్ధ సప్తమి రా. 8—20 వరకు
విశాఖ: రా. 9—21 వరకు
వర్జ్యం రా. 1—44 నుండి 3—30 వరకు

ఎంపైర్
Empire
మెలొఫోనిక్ టోన్
కలిగిన ఒకే ఒక రేడియో



రు. 250/-
ఎక్సైజుసుంకముతో రు. 20/-
ఇతర పన్నులు అదనము
ఎసి, ఎసి/డిసి, ట్రాన్సిస్టర్స్, త్రైసిక్ల్యూటరీ మాడలులలో అనేక మైన ఇతర మాడెళ్లు కూడా మావద్ద ఉన్నవి.
మెస్సర్స్. మద్రాస్ ఏజెన్సీ
14, జనరల్ ప్యాటర్స్ రోడ్డు, మద్రాసు—2.
తయారు చేసినవారు:
ఎంపైర్ ట్రేడింగ్ కంపెనీ, ఢిల్లీ-6.

సర్వే ఆఫ్ ఇండియా

టోపో 'ఏ' ట్రెయినీలు (Topo Trainees Type 'A') నలుగురు కావలెను—(3 ఉద్యోగములు షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు, ఒకటి షెడ్యూలు తెగల అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి.) వయసు: నియమించబడు తేదీన 18 మంచి 30 సంవత్సరములు ఉండవలెను. సడలించి వేయబడిన కేంద్ర/స్టేట్ ప్రభుత్వపు ఉద్యోగులకు, నిర్వాసితులకు అనుమతింపదగిన సడ్లు సడలింపబడ వచ్చును. అర్హతలు: అభ్యర్థులు (ఏ) ఒక భారతదేశపు యూనివర్సిటీ యొక్క ఇంటర్మీడియేట్ పరీక్షగాని, దనికి సమానమైనదిగాని గణితము ఒక సబ్జెక్టుగ ప్యాసయి యుండవలెను, లేక (బి) ఒక సివిల్ ఇంజనీరింగ్ కాలేజీయొక్క అప్పర్ సబార్డినేట్ పరీక్ష లేక ఓవర్సీర్ సర్టిఫికేట్ పరీక్ష ప్యాసయి యుండవలెను. అవసరమైనప్పుడు సమీకరించబడిన సర్వీసు యూనిట్టుతో రంగస్థాయి మిలిటరీ సర్వీసు (Active Military Service) లో నేవీ, ఇండియన్ యూనియన్ లో ఎక్కడనైనను పనిచేయవలసియుండును. పరీక్షను మొదట తాత్కాలికమైనదే, కాని పర్మనెంటు కాదగియుండును. జీతపు స్కేలు: అభ్యర్థులు దాదాపు 2 సంవత్సరములు ట్రెయినీలు ఉంటే దరు. ఈకాలంలో నెలకి రు. 150—5—175 స్కేలుమీద, అప్పైన ఇతర అలవెన్సులు చెల్లింపబడును. వర్గీకరింపబడిన పిమ్మట సీనియర్ సర్వేయర్ గ్రేడ్ ఇవ్వబడి, సాధరణముగ రు. 205—7—240—8—280 జీతం స్కేలుమీద, కేంద్ర ప్రభుత్వపు రేట్ల మీద అలవెన్సులతో గ్రేడ్ II లో వెయ్యబడగలరు.

షెడ్యూల్డు కులముల/తెగలకు చెందియున్నట్టి ఆంధ్రప్రదేశ్ వాసులనుంచి మాత్రమే దరఖాస్తులు ఆవసరమైన డాక్యుమెంట్లతో సహా డైరెక్టర్, ట్రెయినింగ్ డైరెక్టరేట్, సర్వే ఆఫ్ ఇండియా, పోస్టు బాక్సు నం. 124, హైదరాబాద్ (ఆం. ప్ర) కు 1963 సెప్టెంబరు 12 లోపల చేరవలెను.

హైదరాబాద్ సికింద్రాబాద్ లలో గాక బయట నివసించుచున్న అభ్యర్థులలో ఇంటర్వ్యూకు పిలువబడు వారికి, వారు చేసిన ప్రయాణమునకు రైల్వే నగదు రసీదులు/బస్సు టిక్కెట్లు చూపించుటచే, రాను పోను మూడవ తరగతి సింగిల్ రైలువార్జి (ప్యాసెంజర్) లేక బస్సు చార్జి చెల్లించబడును. అయితే, ఆట్టి అభ్యర్థులు ఇంటర్వ్యూ/టెస్టుల లోనే ఈ ఫెల్లు ఇవ్వబడిన ఆలించకూడదు.

DA-XVI(25)/63.

ప్రతిపక్షాల పేక మేడ



కాంగ్రెసు ప్రభుత్వంపై లోకసభలో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది

దక్షిణ వియత్నాం 'నాయకురాలు'

సైగాన్, ఆగస్టు 25:— దక్షిణవియత్నాం బౌద్ధులపై జరుగుతున్న అత్యాచారాలలో ప్రెసిడెంట్ దియమ్ కుటుంబంలోని వారందరకు భాగంవుంది. దియం కుటుంబసభ్యులు అందరు క్యాథలిక్కుమతస్థులు కావడం, దీనితోపాటు వీరు అందరు ముఖ్యమైన అధికారాలు నిర్వహిస్తూ వుండడంవల్ల ఈ ఆరోపణచేయవలసి వస్తున్నది.

ప్రెసిడెంట్ దియమ్ తమ్ముని భార్య శ్రీమతి ఎన్ గోదిన్ ఎన్ హూ వీరందరిని మించిపోయింది. కొత్తగా బౌద్ధమతాన్ని విడనాడి క్యాథలిక్ మతాన్ని స్వీకరించిన ఈవనిత ప్రాటిరుగుమనతం హెచ్చుబౌద్ధులపై ఇటీవల బహిరంగంగా ఎన్నో అభాండాలు వేసింది.

చైనాలో చాంకైషేక్ పాలనలో మదాం చాంకైషేక్ వలె, ప్రస్తుతం దక్షిణవియత్నాం ప్రభుత్వంపై శ్రీమతి ఎన్ గోదిన్ ఎన్ హూకు పలుకుబడివుంది. ఈ పలుకుబడివల్ల దారుణ ఫలితాలు సంభవించే ప్రమాదంవుంది.

ఇటీవల ప్రభుత్వవిధానాలకు నిరసనగా ఆత్మార్పణ కావించిన అయిదుగురు బౌద్ధభిక్షువులను దూషిస్తూ శ్రీమతి ఎన్ గోదిన్ నోటికి వచ్చినట్లు మాట్లాడింది. స్త్రీ నోటినుండి ఇలాంటిమాటలు వినవలసి రావడం నమ్మశక్యం కాకుండావుంది. బౌద్ధభిక్షువులతోపాటు ఒక బౌద్ధసన్యాసిని ఆత్మార్పణకావించినప్పుడు శ్రీమతి ఎన్ గోదిన్ ఈవిధంగా ప్రకటించింది.

"ఈ బౌద్ధులు మరొక 30 మంది స్త్రీలను తగలపెట్టినా, మనంవిచారించ నక్కర్లేదు. మనం ఆనందంతో చప్పట్లుకొడదాం. చట్టాన్ని వ్యతిరేకిస్తున్న వారిని తీవ్రంగా శిక్షించాలి. ముఖ్యంగా బౌద్ధభిక్షువులపట్ల మరింత కఠినంగా ప్రవర్తించాలి. వీరిని పదిరెట్లు చితకకొట్టడం నాకు యిష్టం."

నిస్సహాయులైన బౌద్ధులపై దక్షిణ వియత్నాం ప్రభుత్వం కక్షతో ఈధరుణహింసా కాండను ప్రారంభించడం విచారకరం. దక్షిణ వియత్నాం ప్రజలలో ఎక్కువమంది బౌద్ధులు.

ప్రెసిడెంట్ దియమ్ ముద్దుచెల్లెలు అయిన శ్రీమతి ఎన్ గోదిన్ ఎన్ హూ మొదట బౌద్ధమతస్థురాలు. క్యాథలిక్కుమతాన్ని ఇటీవలనే స్వీకరించింది. కొత్తగా మతాన్ని స్వీకరించేవారికి వుండేమతావేశం, అసహనం, ఈ గుణాలు అన్నీ ఈవిడకు వంటబట్టాయి. దక్షిణవియత్నాం ప్రభుత్వవిధానాలకు నిరసనగా బౌద్ధభిక్షువుల ఆసహాస్యంచేస్తూ శ్రీమతి ఎన్ గో ప్రకటించింది. బౌద్ధభిక్షువు 'అమెరికా పెట్రోలు' శరీరంపై చల్లుకొని నిప్పంటించుకొన్నాడని ఎత్తిపొడిచింది.

అమెరికనులు ఏదేశంతో వ్యవహరిస్తున్నా, ఆదేశప్రజలస్నేహాన్ని పోగొట్టుకొని, కేవలం ప్రభుత్వానేతలు తమచెప్పుచేతుల్లోవుంటే, సంతృప్తి పడతారు. పురుషునికంటె స్త్రీనుండి ప్రమాదం ఎక్కువని కిప్లింగ్ మహాకవి చెప్పిన మాటలు శ్రీమతి ఎన్ గోదిన్ విషయంలో అక్షరాలా నిజమని తేలింది.

దక్షిణ వియత్నాంలో బౌద్ధులపై దాడులు సమర్థనీయమేనట

బౌద్ధ మతగురువుధిచ్ దిన్ హోవా ప్రకటన

సైగాన్, ఆగస్టు 25:— ఇటీవలసైగాన్ బౌద్ధదేవాలయాలపై ప్రభుత్వం జరిపిన దాడులను, తరువాత జరిగిన అరెస్టులను దక్షిణ వియత్నాంబౌద్ధమతగురువులసంఘం అధ్యక్షుడు ధిచ్ దిన్ హోవా సమర్థించారు. దేశరక్షణకు, బౌద్ధమతరక్షణకు ప్రభుత్వం తీసికొన్నచర్యలు అత్యవసరమని సైగాన్ రేడియోలో ప్రసంగిస్తూ ధిచ్ దిన్ హోవా స్పష్టంచేశారు.

ప్రభుత్వసహకారంతో, సహనం, ఉదారత్వం, ప్రాతిపదికపై ప్రస్తుతం ఏర్పడిన మతవివాదాన్ని పరిష్కరించడానికై బౌద్ధమత సమావేశాన్ని ఏర్పరచాలని తలపెట్టినట్లు ధిచ్ దిన్ హోవా వెల్లడించారు. ఇటీవల దక్షిణవియత్నాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రారంభమైన బౌద్ధుల ఉద్యమంతో తానువిప్పుడూ ఏకీభవించలేదని ఆయన అన్నారు.

మంగళవారంనాడు దేశమంతటా వందలాది బౌద్ధులతోపాటు ధిచ్ దిన్ హోవాను దక్షిణ వియత్నాం పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టుకు ముందు తామబహిరంగంగా ఈ మాటలు చెప్పివుంటే 'ద్రోహి' అని పిలిచేవారని, ధిచ్ దిన్ హోవా అన్నారు.

ధిచ్ దిన్ హోవా వియత్నాం దక్షిణప్రాంతంలోని బౌద్ధులతెగకు చెందినవాడు. పోలీసులు కాపలావుండగా విలేఖరులముందు తమ అభిప్రాయాలను ధిచ్ దిన్ హోవా వివరించారు.

బౌద్ధులనాయకుడవని ధిచ్ దిన్ హోవాకు బలిమి చేసినట్లు చేయడానికి దక్షిణవియత్నాం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వదంతి వ్యాపించింది.

దక్షిణ వియత్నాంలో సమితి జోక్యం అవసరం

కంబోడియా విజ్ఞప్తి

పినాంఫెన్, ఆగస్టు 25:— దక్షిణ వియత్నాంలో మానవ హక్కుల పునరుద్ధరణ నిమిత్తం మిత్రరాజ్య సమితి వెంటనే జోక్యం కలిగించుకోవాలని కంబోడియా ప్రభుత్వం మిత్రరాజ్య సమితి కార్యదర్శి ఉథాంట్ కు కేబుల్ పంపారు. దక్షిణ వియత్నాం ప్రజల మత స్వాతంత్ర్య రక్షణకు వెంటనే జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరగాలని కంబోడియా కోరింది.

రంగూనులోని ప్రపంచ బౌద్ధసంఘం అధ్యక్షునకు పంపిన సందేశంలో దక్షిణ వియత్నాం బౌద్ధ సోదరుల హక్కుల రక్షణకు కంబోడియా సిద్ధంగా కలదని తెలియజేయబడింది.

పోలెండునుంచి నౌకల దిగుమతి

వార్సా, ఆగస్టు 25:— పోలెండునుండి పది వేల టన్నుల వరకు వాణిజ్యనౌకల దిగుమతికి భారత వాణిజ్య నౌకల కార్పొరేషన్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఇంతవరకు పోలెండులో నౌకల దిగుమతికి ఇండియా పెద్దఎత్తున ఒడంబడిక కుదుర్చుకోవడం యిదే మొదటిసారి.అని పోలిష్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఆత్మీయులు

రెండురోజులకే కళ్ళుకాయలు...

"పలకరింపులు" అనేవి మానవ జీవితాల్లో చాలా మధురమైన అధ్యాయాన్ని సృష్టిస్తాయి. వాటిల్లో ఎంతో ఆప్యాయత, అనురాగం, అన్యోన్యతా గోచరిస్తాయి. కొందరి పలకరింతలు నిజంగా ఎదుటివాళ్ళను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. పూర్వ కాలపు వాళ్లలో పలకరింపులు హృదయంలోనుంచి కదిలివచ్చేవి. ఇప్పటివాళ్ళకు పెదవులు చాలు. చేతనైనంత సందడి చేస్తాయి. వాటికి చెయ్యికూడా తోడవుతూవుంటుంది పట్టి గుంజడానికి.

వెనుకటివాళ్ళు ఎవరన్నా ఎరుగున్నవాళ్ళు కనిపించగానే ప్రాణం లేచివచ్చినంతపని అయి, ఠరాలున వారిని దగ్గరకు తీసుకుని "ఏంబాబూ!కనుపించావా! ఎన్నాళ్ళయింది చూసి!(చూసి రెండు రోజులన్నా కాదు, నిజానికి) కళ్ళు కాయలు కాసిపోయాయి. ... కులాసాగా ఉన్నావా ? క్రొత్త విశేషాలేమైనా వున్నాయా ? ఇంట్లో అంతా క్షేమంగా ఉన్నారు కదా ?" అంటూ అడుగుతారు.

"ఆ అంతా కులాసాగానే వున్నారు మీ దయవల్ల!" అని జవాబు.

"నా దయేమిటి నాయనా! అంతా భగవంతుని దయ. ఇవ్వాళ కనుపించావు ... కులాసాగా వున్నా నన్నావు ... అంతవరకు చాలు. ఆనిఆయన చెప్పుతూనే నెమరుతాడు. భుజం తడుతాడు, ఏదో చెప్పుకోలేని ఆనందం పొందుతాడు. అవతలి వ్యక్తి వెళ్ళొస్తానంటే—

"వెడతావా ? వెళ్ళాలా ! పనివుందా ? పోనీ ఈపూట మా యింటికి రాకూడదూ? కులాసాగా కబుర్లు చెప్పుకుందాం, అన్నం తిందాం" అంటాడు.

"లేదు. ఇంకోసారి వస్తా. ... కొంచెం పని మీద వెడుతున్నా ... ఏమీ అనుకోకండి."

"సరే, మళ్ళీ ఎప్పుడు కనుపిస్తావు?"

"రేపు సాయంత్రం !"

ఆదేదో పెద్ద గడువుగా భావిస్తాడతడు. కొంచెం కొసరడానికి ప్రయత్నిస్తాడు, "పోనీ రేపు పొద్దున కనుపించకూడదూ ! అట్టేసేపు అక్కరలేదులే ... కనిపించి వెళ్ళిపో ... కళ్ళతో చూసి పంపిస్తాను. అని ఎంతో జాలిగా అడుగుతాడు.

పెరుగు లేందే పిల్లలు పెరగరు...

అవతల వ్యక్తి కాదనలేక "అలాగే ఒకసారి వస్తా" నని వెళ్ళిపోతాడు. ఇలాంటివారి పలకరింపుల్లో యోగక్షేమం, అంతులేని ప్రేమ ద్యోతక మయ్యేవి. మాకో మేనత్త వుండేది. అవిడ ప్రొద్దున్నే ఒకసారి వచ్చి గభాలున పిల్లల్ని దగ్గరకు తీసుకొని "నాబాబే ! ఎంత చక్కని తండ్రివి ! అన్నం తిన్నావా ! ఏం వేసుకుని తిన్నావ్, పెరుగు పోసుకున్నావా ?" అని ప్రశ్నించేది.

"పెరుగు పోసుకున్నా అత్తయ్య" అంటే

"మా తండ్రే. రోజూ వేసుకో .., పెరుగు వేసుకోందే పిల్లలు పెరగరు. అది అవ్వుతంబాబు ... తల్లిదండ్రులు తెలిసి పెంచుతారు, పెరుగు తెలియకుండా పెంచుతుంది" అని చెప్పేది.

"ఇవాళ పెరుగు లేదు అత్తయ్యా!" అంటే

"నే వచ్చిపోయా బాబూ ! పెరుగు లేకుండా తిన్నావా ? ఎంతమాట విన్నారా బాబూ ! అడక్కుండావున్నావు పోయేది. పోనీ అకంచం పుచ్చుకొని మా ఇంటికి రాకపోయావు ? అయినా నాదే తప్పు కొంచెం ముందు రావలసింది. ఇంట్లో పనికాక ఇప్పుడొచ్చా. నాతో రా నిమ్మకాయంత అన్నం పెట్టి, చారెడు పెరుగుపోస్తా. రా ముందు" అని లాక్కుపోయేది.

ఆ అత్తయ్య పలకరింపులో భావి భాగ్యోదయం అంతా వున్నట్లు తోచేది. పిల్లలు ఆరోగ్యభాగ్యాన్ని మనస్సులో వుంచుకొని మరీ పలకరించేది. అంతే గాని "సుపోక ఉలిపిచాలుక అపుకోలేక పలుకరించడం కాదది.

ఒక్కొక్క రో జావిడ పరుగెత్తుకువచ్చి పిల్లల్ని దగ్గిరకి తీసుకుని "ఏం బాబూ ! రాత్రి నాకోసం ఏడ్చావా ?" చూడాలనుకొన్నావా ? చీకట్లో రాలేకపోయావా ? పోనీ అమ్మతో చెప్పకపోయ్యావా తీసుకువచ్చేదిగా" అని ఎంతో నొచ్చుకునేది. అత్తయ్య వస్తోందంటే పిల్లలకు ఎంతో పండగ్గా వుండేది. అవిడతో చెబితే కోర్కెలు నెరవేరుతాయని కొండంత బలం వచ్చేది.

అర్ధరాత్రివేళ నిద్రపోదామనుకుంటుండగా ఎక్కడైనా కొంచెం మాట వినపడితే "అత్తయ్య" వస్తుందన్లేవుందని లేచి కూర్చునేవాళ్ళం. అత్తయ్య పలకరింపులు తలుచుకుంటే ఇప్పటికీ చెవుల్లో తేనెలు చిలకరించినట్లుంటుంది.

బస్సు చెడితే ఇలా వచ్చావా...

ఈ రోజుల్లో బంధువుల పలకరింపులు బొత్తిగా మారిపోయాయి. ఖర్మం చాలక ఎవరింటికైనా వెడితే "హాహా వచ్చావే! ఏముబ్బా! ఇలా బుద్ధిపుట్టింది? బస్సుఏమన్నా ఈ ప్రాంతంలో ఆగిపోయిందా ? లేకపోతే నువ్వెందుకు వస్తావులే ! పోనీ ఏదోవిధంగా వచ్చావు ... అంతా కులాసాయేనా ! మీవాళ్ళకు మే మసలు జ్ఞాపకం వుంటామా ? అని జాణతనపు వీణమీద వికట రాగాలు వినిపించడం ప్రారంభిస్తుంది. అలాటి వాళ్ళకు సామాన్యంగా భర్తలు వంతపాటగాళ్ళుగా తయా రవుతారు. లేదా ఇంటవాద్యగాండ్రుగా నైనా రూపొందుతారు.

నువ్వన్నది నిజమే. మనబోటిగాళ్ళం జ్ఞాపకమెలా ఉంటాం ? చాలా పలుకుబడి కలవాళ్ళు. పైఎత్తువాళ్ళు కాదుటే ... అంటూ దేభితాళం వేయడం మొదలు పెడతారు. ఈ పాటకచ్చేరీ ఎక్కడ వినేదిరాబాబూ! అనిపిస్తుంది వెళ్ళిన వాళ్ళకు.

అద్దంలాటి ముఖంలో

ఆడబడుచు ప్రవేశం...

కొందరు ముఖ్యంగా వేసే ప్రశ్నలు "ఏం ఎంతజీత మిస్తున్నా రిప్పుడు ? ఇంకా పెంచలేదేం ? ఈ జీతం ఏం చాలుతుంది ? పైన ఏమన్నా దొరుకుతుందా ?" వగైరాలు.

"పైన ఏం దొరుకుతుంది ? పైన ఆకాశం వుంది. దాన్ని అందుకోవడం సాధ్యం కావడం లేదు. అని చెప్పాలి జవాబు. ఇంతట్లోనే ఇంట్లోనుంచి ఆవిడగారి కుంకుమ చెరిగిన ఆడబడుచో, కొంగు దుడుచుకుంటూ వచ్చి అలా అడిగితే చెబుతారేమిటి ? అడిగిపోతారని భయం. ఎప్పటిదప్పుడు బ్యాంకులో పడేస్తే ఇంట్లో ఎట్లా ఉంటుంది ? వాళ్ళ ఆవిడకు నగలు కావంపే వచ్చినప్పుడే అవి బైటి కొస్తాయి. లేదని లీద అరువులు అరవడం గొప్ప కులోజుల్లో" అనిఅక్కరలేని భామాకలాపం అభినయిస్తుంది.

ఆ మాటల్లో ఎంతో చమత్కారం ఉంది అని. ఆ అన్నా, వదినె అనే జుట్టుపోలిగాడు బంగారక్కా, పకపక నవ్వుకొంటారు. ఇలాంటి పలకరింపులు భరించాల్సి వస్తే దొక్కొక్కప్పుడు. అవి వినేపట్టుటికి మన పెదవులమీద తడి ఇంకిపోతుంది.

"రావాలని రాకపోయినా వచ్చావు గనుక, తినాలనుకోకపోయినా కొంచెం మాతోపాటు తినిపో" అంటుందా గృహిణి.

పూర్ ఫీడింగ్ కంటే కనాకష్టమైన ఆ భోజనం చెయ్యలేక ఏదోసాకుపెట్టి అవతలకువెళ్ళవలసి వస్తుంటుంది.

మీరువస్తే 'మూన్ లైట్' మాకు:...

ఈ రోజుల్లో చాలామంది తెచ్చిపెట్టుకున్న ఆప్యాయంతో పలకరిస్తూ ఉంటారు.

కాస్త అవసరమని తోచిన మనిషి రాగానే గభాలున లేచివచ్చి చెయ్యి పట్టుకుని "హల్లో, హల్లో" అంటూ మేక తుమ్మకొమ్మ పట్టుకుని గుంజినట్లు గుంజుతూ "వెరిగ్లాడ్, వెరి గ్లాడ్" గుడ్డే అంటూ పకపక నవ్వుతూ మొగరంభల్లాగ నాట్యంచెయ్యడం ప్రారంభిస్తారు. ముఖం విప్పారినట్లుగా అభినయిస్తారు. జన్మలో పొందని ఆనందాన్ని, జీవితంలో అనుభవించని అనుభూతిని పొందినట్లువుప్పొంగిపోతారు.

"ఆహా ! ఎంత సుదినం ! ఎంత సుదినం ! మీరు వస్తే మూన్ లైట్ లాగా ఉంటుంది. మీ మాటలు వింటుంటే జీడిపప్పు తిన్నట్లుంటుంది. ఎంత సంతోషం ? ఎంత సంతోషం ? అని పకపకనవ్వుతూ పలుకరిస్తూ ఉంటారు. నాగరిక ప్రపంచంలో మానవులు సన్మానుచేసే గిల్టు ఆభరణాల్లాంటి పలకరింపులు వీటిని గురించి మరోసారి...

—రావూరు

ప్రాక్పశ్చిమ సంగీత సమ్మేళన కార్యక్రమం

ఎడింబరో ఉత్సవాలలో ప్రయోగాత్మక ప్రదర్శన

ఎడింబరో, ఆగస్టు 25:— ఎడింబరో సంగీత ఉత్సవాల సందర్భంగా 'ప్రాక్పశ్చిమ మిశ్రమ సంగీత' కార్యక్రమం ఒకటి నిన్న ప్రదర్శింపబడింది.

భారతీయ పాశ్చాత్య సంగీత విధానాలను మేళవించి,తద్వారా రెండు విధానాలు సుసంపన్నంగా ఉండేటట్టు చేయడానికి ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

7 మంది పాశ్చాత్యకళాకారులు, నలుగురు భారతీయకళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత సంగీత నాటక అకాడమీ కార్యదర్శి డాక్టర్ నారాయణ మీనన్ ఈ కార్యక్రమాన్ని సమర్పించారు.

మాల్కొలమ్ గ్రహామ్ అను పాశ్చాత్య కళాకారుడు బెహాగ్ రాగాన్ని పాశ్చాత్యవాయిద్యం పైన అత్యద్భుతంగా వినిపించారు. అలాగే డాక్టర్ మీనన్ భారతీయవీణను వాయించి బాచ్ వేణుకృతిలో కొంతభాగాన్ని వీణపైన అత్యంత మధురమనోహరంగా పలికించారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో సంగీత శాఖ రీడరు పాశ్చాత్యసంగీత రచనాప్రవీణుడు అయిన శ్రీ వనరాజభాటియా, సర్వకల్పనచేస్తూ సంగీతకచేరి జరపగా, ఫ్లూట్, క్లారినెట్, వయోలిన్, డబుల్ బాస్, గైటర్ మున్నగువాయిద్యాలన్నీ ఆయన్ను అనుసరించాయి. ఈ ఆర్కెస్ట్రాను సిసిల్ ఆర్నోవిట్జ్ నిర్వహించారు.

పాశ్చాత్యకళాకారుల బృందం ఒకటి ఒక కల్పనా స్వరచిత్రం ప్రదర్శించగా అది అద్భుతంగా ఉండి, భారతీయశ్రోతలకు మోహనరాగంలో "నిన్నుకోరి" అనువర్ణాన్ని తలపుకుతెచ్చింది.

మరొక అంశం ప్రత్యేకంగా ప్రేక్షకులను ముగ్ధులను చేసింది. 'సింధుభైరవి' రాగం ఆలాపిస్తుండగా, ఉస్తాద్ అలీ అక్బర్ ఖాన్ ద్వార తాళాన్ని, అల్లారఖా తబలాను అద్భుతంగా వాయించారు. లారీ ఆడ్లెర్ అనే పాశ్చాత్యకళాకారుడు హార్మోనికా వాయిద్యాన్ని వాయించారు.

పంజాబులో ఇసుకమేటవల్ల నష్టమయిన భూమి

సుమారు 80 లక్షల ఎకరాలు ఉన్నటు వెల్లడి

చండీఘర్, ఆగస్టు 25:— ఇసుక మేట వేయడం వల్ల, వర్షపు నీరుతో వండ్రుమట్టి కొట్టుకుని పోవడంవల్ల పంజాబులో సుమారు 80 లక్షల ఎకరాలభూమి వ్యవసాయానికి పనికి రాకుండా పోయిందని అధికారరీత్యా తెలుస్తున్నది. ఇందులో వర్షపునీటివల్ల 50 లక్షల ఎకరాలు ఇసుక మేటవేయడంవల్ల 20 లక్షల ఎకరాల భూమి వ్యవసాయయోగ్యం కాకుండా పోయినవని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు.

పంజాబురాష్ట్రంలో భూసార సంరక్షక కార్యక్రమాన్ని అమలు జరుపడానికి సుమారు 70 కోట్ల రూపాయల వరకు అవసరమని అంచనా వేశారు. ప్రస్తుతం నష్టమయిన 80 లక్షల ఎకరాల భూమి 30 సంవత్సరాలు లోగా తిరిగి వ్యవసాయానికి పనికివచ్చే భూమిగా మార్చివేయడానికి పథకాన్ని రూపొందిస్తున్నారు.

భయ దారిద్ర్యాలకు యుద్ధకాంక్ష మూలం

టోకియోసభకు ప్రధాని నెహ్రూ సందేశం

టోకియో, ఆగస్టు 24:—ప్రపంచ ఫెడరలిస్టుల 4వ వార్షిక సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది. దానికో సందేశం పంపిస్తూ ప్రధాని నెహ్రూ ప్రపంచంలో భయం, పేదరికం— వీటికి మూలకారణం ఆయుధాల ధారణమేనని వక్కాణించారు.

సమావేశం సంపూర్ణనిరాయుధీకరణ మార్గాన్ని కనుగొనాలని ప్రధాని నెహ్రూను కోరారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో...

(1 వ పేజీ తరువాయి)

వర్గం పరిపాలనను నిర్వహించగలదని, పరిశీలకులు భావిస్తున్నారు.

రాష్ట్రకాంగ్రెసులో ఏర్పడిన ప్రతిష్టంభన అలాగే ఉంది. శ్రీ చెన్నారెడ్డి ప్రయత్నాల భవితవ్యం ఏవిధంగా వుండగలదో చెప్పడం కష్టం. కాని, పార్టీసేవ నిమిత్తం మంత్రి పదవులను విసర్జించిన కొందరు సీనియర్ కాంగ్రెసు నాయకులు రాష్ట్రకాంగ్రెస్ వివాదాలను పరిష్కరించడానికి ప్రయత్నించవచ్చునని కొందరు వూహిస్తున్నారు.

ఆంధ్ర వ్యవహారాలపై శ్రీ కామరాజ్ అభిప్రాయానికి ఢిల్లీలో ఎక్కువ విలువకు ఇస్తారు. రాష్ట్రకాంగ్రెస్ వివాదాలను పరిష్కరించడానికి చొరవతీసుకొనే శక్తి ఇప్పటికే శ్రీ సంజీవరెడ్డికి కలదు.

అల్లూరికి శాసనమండలి అధ్యక్షపదవి

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును. శాసనమండలి అధ్యక్ష పదవిని స్వీకరించవలసిందని శ్రీ సంజీవరెడ్డి కోరారని, ప్రస్తుతం శ్రీ అల్లూరి ఆరోగ్యం బాగా లేనందున ఈ పదవి ఆయనకు సరిపోగలదని కొందరు చెప్తున్నారు.

ప్రస్తుతం ఏర్పడిన సామరస్య వాతావరణం యికముందు కూడా కొనసాగితే కాంగ్రెసు సంస్థలోను, కార్యవర్గంలోను అన్ని వర్గాలవారికి తగిన ప్రాతినిధ్యం యిచ్చి సర్దుబాటు చేయడానికి సిద్ధంగాఉన్నట్లు శ్రీ సంజీవరెడ్డి సూచనచేశారు. ప్రస్తుతం ఏర్పడిన విభేదాలు స్వల్పమయినవని, ఇవి అన్నీ వూహాజనిత వివాదాలేనని ముఖ్యమంత్రి అభిప్రాయం.

మైనారిటీవర్గం అభిప్రాయాలను మన్నించి వారికి తగిన ప్రాతినిధ్యం యివ్వడం ఎంత సమంజసమో, మెజారిటీసభ్యుల అభిప్రాయాన్ని మన్నించడం కూడా అంత ముఖ్యమని శ్రీ సంజీవరెడ్డి భావిస్తున్నారు. అనేక ఇబ్బందులను గడచి గట్టెక్కిన ఆంధ్రప్రదేశ్ లో సుస్థిర ప్రభుత్వం ఉన్నదని, అందుచేత రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు గలదని శ్రీ సంజీవరెడ్డి ఆశాభావాన్ని ప్రకటిస్తున్నారు.

పార్టీసేవ నిమిత్తం కొందరు కేంద్ర మంత్రులు, రాష్ట్రముఖ్యమంత్రులు రాజీనామాను ఆమోదించడమనిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో దేనినీ చర్చించలేదని, రాజీనామా చేసిన మంత్రులకు పార్టీలో అప్పగించే బాధ్యతలు కూడా నిర్ణయించలేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. వీరికి అప్పగించవలసిన బాధ్యతను గురించి కొత్త పార్లమెంటరీబోర్డు సమావేశమై నిర్ణయించవలసి వుంటుందని శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

సింగపూర్, ఆగస్టు 25:— ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే సభలపైన, ప్రదర్శనాలపైన కాల్పులు జరపవలసిందిగా సైగాన్ జిల్లా మిలిటరీ గవర్నరు జనరల్ డిన్ సైనికదళాలన్నింటికి ఉత్తరువులుజారీచేసినట్లు నేడుసైగాన్ రేడియో ప్రకటించింది.

ఢిల్లీలో లక్షమంది ప్రదర్శన జరపాలన్న ప్రయత్నం విరమణ

శ్రీ నెహ్రూ సలహాఫలితం

(ఆంధ్రప్రభ విలేఖరి)

లూధియానా, ఆగస్టు 25:— ఢిల్లీలో లక్షమంది పంజాబు ప్రజలతో బ్రహ్మాండమైన ప్రదర్శన జరపాలన్న ప్రతిపాదన విరమించామని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ ప్రకటించారు. సెప్టెంబరు 3 వ తేదీన శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని బలపరుస్తూ, ఈ ప్రదర్శనను జరుపాలని శ్రీ కైరాన్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే.

ప్రధాని నెహ్రూయే ఈ ప్రదర్శనకు వ్యతిరేకత వెలిబుచ్చారని తెలుస్తున్నది. ఇంతవరకు ప్రదర్శనకు సన్నాహాలు సాగించడానికి తోడ్పడిన కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీ కైరాన్ కృతజ్ఞత వెలిబుచ్చారు.

సెప్టెంబరు 16 నాటికి మలయేసియా ఫెడరేషన్

కౌలాలంపూర్, ఆగస్టు 25:— బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాలమంత్రి డంకన్ శాండిస్ నిన్నమధ్యాహ్నం ఇక్కడకు చేరుకున్నతరువాత మలయేసియా సమస్యపై మలయా నాయకులతో చర్చించారు.మలయా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్,డిప్యూటీప్రధానిటున్ అబ్దుల్ రజక్ లతో మాట్లాడిన తరువాత సెప్టెంబరు 16 నాటికి మలయేసియా ఫెడరేషన్ను ఏర్పరచాలని నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణం

అమెరికాసహాయం లభించకపోయినా కొనసాగగలదని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

మద్రాసు,ఆగస్టు 25:—అమెరికా సహాయం అందజేసినా, అంద జేయక పోయినా, బొకారో ఉక్కు కర్మాగార స్థాపనకు తగు ఏర్పాట్లన్నిటినీ భారత ప్రభుత్వం పట్టుదలతో కొనసాగించగలదని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమల శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడకు రావడంతోనే పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు.ప్రస్తుతఆర్థికసంవత్సరంలో బొకారో ఉక్కు కర్మాగార స్థాపనకుఎట్టి సహాయం చేయరాదని నిషేధిస్తూ అమెరికా ప్రతినిధుల సభ చేసిన నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం పై విధంగా పేర్కొన్నారు. అమెరికా సహాయం లభించకపోయినా, బొకారోకర్మాగారం పరిమాణం మాత్రం తగ్గించబడబోదనిఆయన వివరించారు.

అల్జీరియాలో శక్తివంతమైన ప్రభుత్వం

ఏర్పరచాలని బెన్ బెల్లా ప్రయత్నం

అల్జీర్స్, ఆగస్టు 25:— అల్జీరియాలో మొదటిసారిగా ప్రెసిడెంట్ ఎన్నికలు జరపడానికి పార్లమెంటు ఆమోదించవచ్చు. పార్లమెంటు నిర్ణయాన్ని అమలుజరిపి దేశంలో తన నాయకత్వంక్రింద పటిష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పరచాలని అల్జీరియా ప్రధాని అహమ్మద్ బెన్ బెల్లా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

"గోపాలకృష్ణమూర్తిగారు మాట్లాడిన సందర్భమిది"

తెనాలి న్యాయవాదుల ప్రకటన

తెనాలి, ఆగస్టు 25:— శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారి అమెరికా పర్యటన సందర్భాన్ని పురస్కరించుకుని తెనాలి న్యాయవాద సంఘం ఏర్పాటుచేసిన వీడ్కోలు సభకు హాజరైన అడ్వొకేట్లు (శ్రీయుతులు వడ్లమూడి కోటయ్య చౌదరి, జెట్టి పాండురంగరావు, కొల్లి శివరామిరెడ్డి, పల్లాది రామకృష్ణశాస్త్రి, గోగినేని రంగనాయకులు, మోదుకూరి జాన్సన్, ప్రభల సుబ్రహ్మణ్యశాస్త్రి, దాసరి రాజేశ్వరరావుగార్లు తదితరులు మొత్తం 32 మంది కలిసి పంపిన ప్రకటనలోని ఈ దిగువ విషయాలను ప్రచురిస్తున్నాము. — ఎడిటరు.)

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారి అమెరికా పర్యటన సందర్భంలో — వారి గౌరవార్థం తెనాలి న్యాయవాద సంఘమువారు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు మేమందరము హాజరయినాము. ఆ సభలో శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు ప్రసంగించినట్లుగా—రెండు, మూడువాక్యములు మాత్రము ఆంధ్రప్రభలోను, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లోను ప్రచురించబడినవి. ఆయన ఉపన్యాస పాఠముగాని, సందర్భముగాని ప్రచురించబడలేదు. శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు అన్నట్లు ప్రచురించిన రెండు మూడు వాక్యములుకూడ యథాతథముగా లేక, పాఠకులకు అపోహలు కలుగునట్లుగా ప్రచురించబడినవి. అందుచేతనే ఆంధ్రప్రభలో అనవసరమైన వాదోపవాదములు రేగినవి. ఇంతేగాక కొందరున్యాయవాదులచేఅపోహలను బలపరుస్తూ వ్రాయించబడిన లేఖలు ఆంధ్రప్రభలో ప్రచురించబడటం జరిగింది.

ఆరోజు వీడ్కోలు సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా—ఒక వక్త... శ్రీ గోపాలకృష్ణమూర్తిగారిని విమర్శిస్తూ — "హిందూమతాన్ని గురించి ఏమీ తెలియకపోయినా, తెలిసినట్లు నటించు వితండవాదియని, ఆయననే అమెరికా ప్రభుత్వం యెందుకు ఆహ్వానించినదో తెలియనేరదని, అసందర్భంగాను, అకారణంగానూ ఎత్తిపొడవటం జరిగింది. మరొకవక్త— అమెరికాలో అబద్ధాలు చెప్పి, హిందూదేశానికి, హిందూమతానికి ప్రతిష్ఠ కల్పించవని సలహా యిచ్చారు. వివేకానందుని అడుగుజాడలలో వ్యవహరించమన్నారు.

శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు సమాధానమిస్తూ — తమను అమెరికా ప్రభుత్వం — హిందూమత ప్రచారము నిమిత్తం ఆహ్వానించలేదనిన్నీ, తాము న్యాయస్థానాలు, పత్రికలు, వ్యవసాయము మొదలగు రంగాలలో విషయాలను తెలుసుకొనుటకు వెళ్లుతున్నామని స్పష్టం చేశారు.

అబద్ధాలు చెప్పవలసిన అవసరం లేదనిన్నీ తమకు హిందూమతంలోనూ, అసలు ఏ మతంలోను నమ్మకం లేదనిన్నీ, తాము హిందువు కాదని, యీ మాట చెప్పటానికి తాను సిగ్గుపడుటలేదని, తాను హేతువాదానికి, మానవవాదానికి, ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణ్యంగా వుండువనే హామీ యిస్తున్నానని అన్నారు. అంతేగాని, తాను హిందువుగా జన్మించినందుకు సిగ్గుపడుతున్నాననిగాని, యీ మాటలు అమెరికాలో చెప్పుతాననిగాని అనియుండలేదు.

"యీ మహానుభావుడు వివేకానందుని గూర్చి ఏమి చెప్పుతాడో"— అనే మాటలో వ్యక్తం చేయబడ్డ భయానికి సమాధానం యిస్తూ — మూర్తిగారు — తాము వివేకానందునిగూర్చి ఏవిధమైన ప్రచారం చేయుటకు వెళ్లుటలేదు, ఎవరైనా ప్రశ్నిస్తే వివేకానందుని తత్త్వంలోని గుణదోషాలను గురించి, తమకు తోచినది చెప్పగలమన్నారు. అంతేగాని— ఆయన మాట్లాడినదానిలో హిందూమతాన్ని, వివేకానందుని దూషించినదిగాని, అమెరికాలో విమర్శిస్తాననీ చెప్పినదిగాని ఏమాత్రంలేదు.

దేశం తరఫున అనధికార రాయబారి అన్నదానికి సమాధానంగా — యీ గొప్పదేశంనుండి, ఆ గొప్పదేశానికి రాయబారిగా వెళ్లేటంత గొప్పవాడనని అనుకొనే అతిశయం తనకు లేదని, ముత్తంసెట్టిపాలెం నుండి వెళ్లుతున్న ఒక సామాన్య వ్యక్తినని తనను వ్యక్తిగత హోదాలోనే అమెరికా ప్రభుత్వం ఆహ్వానించిందని సవినయంగా చెప్పారు. తాము కేవలం హిందువుగా, భారతీయునిగా జాతి మత దురభిమానాలతో వెళ్లటంలేదని, విశాల మానవతాదృష్టితో, విషయాలను తెలుసుకోవాలనే అభిలాషతో వెళ్లుతున్నానని శ్రీ మూర్తిగారు స్పష్టంచేశారు. అంతేకాని తాము భారతీయులము కాదని అనియుండలేదు.

తమను ఎంత రెచ్చగొట్టినా, ఎంతో వినమ్రతతో, నిగ్రహంతో, శ్రీ మూర్తిగారు సమాధానం చెప్పారు. ఆయన హేతువాదని మతంలో నమ్మకంలేని వ్యక్తని, లోక విదితం. తెలిసియుండికూడ కొందరు వ్యక్తులు పైవిధముగా మాట్లాడడానికి కారణం అనూహ్యం. యథార్థము తెలియజేస్తున్నామేగాని మేమంతా మూర్తిగారి అభిప్రాయము లన్నింటితో ఏకీభవించువారమనుకోరాదు.

పాశ్చాత్య రాజ్యాల వాదానికి రష్యా తిరస్కృతి

మాస్కో, ఆగస్టు 25:— అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కోలో జరిగిన ఒడంబడికపై సంతకాలు చేసిన ఇతర రాజ్యాలకున్నట్టి హక్కులు తూర్పు జర్మనీకి లేవన్న పాశ్చాత్య రాజ్యాల వాదాన్ని రష్యా తిరస్కరిస్తూ శుక్రవారంనాడు యిక్కడి బ్రిటిష్, అమెరికన్ రాయబారి కార్యాలయాలకు సందేశాలను అందజేశారు.

ఈ సందేశాల సంగ్రహంగా 'ప్రావ్దా' పత్రికలో ప్రకటించబడ్డాయి.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒడంబడికపై తూర్పు జర్మనీ సంతకం చెయ్యడం ద్వారా అణ్వస్త్ర యుద్ధం చెయ్యబోసనే బాధ్యతను వహించిందని బ్రిటన్, అమెరికాలు ముఖ్యంగా పశ్చిమ జర్మనీ అభిప్రాయపడుతున్నాయి. ఈ ఒడంబడికలో జరగదగు మార్పులను గురించి చర్చించే సమావేశాలలోపాల్గొనే అధికారం దీనిపై సంతకంచెయ్యడంవల్ల తూర్పు జర్మనీకి లభించదని కూడా పాశ్చాత్య రాజ్యాలు పేర్కొన్నాయి.

సెప్టెంబరు 20 నాటికి మంత్రిత్వ బాధ్యతల నుంచి విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 24 :— తమ పదవులకు రాజీనామా లిచ్చిన కేంద్రమంత్రులు అధికార బాధ్యతలనుంచి దశలవారీగా తప్పించబడగలరని నేడిచ్చట తెలియవచ్చింది. ఈ కార్యక్రమం యావత్తు సెప్టెంబరు రెండవవారం ఆఖరుకు పూర్తి అవుతుంది. పార్లమెంటు సమావేశం సెప్టెంబరు 20 వ తేదీకి వాయిదా పడుతుంది.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తనను పదవినుంచి త్వరగా తప్పించవలసిందిగా ప్రధానిని అభ్యర్థించారని తెలియవచ్చింది. ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ తన మంత్రిత్వ శాఖకు చెందిన ఫైళ్ళను వ్యవసాయశాఖమంత్రి డాక్టర్ రాం సుబాగ్‌సింగ్‌కు అప్పగించవలసిందిగా మంత్రిత్వశాఖ కార్యదర్శులకు ఆదేశించినట్లు తెలియవచ్చింది.

వైదొలగనున్న ద్రాష్ట్ర ముఖ్యమంత్రుల రాష్ట్రాలలో మార్పులకు కొంతకాలంపడుతుంది. తొలగనున్న ముఖ్యమంత్రి స్థానంలో కొత్తవానిని ఎన్నుకోవడానికై రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పార్టీ సమావేశం జరుపవలసి ఉంటుంది. కొత్తగా పునర్నిర్మింపబడిన పార్లమెంటరీబోర్డు రాష్ట్రాలలో ఏర్పడనున్న కొత్త మంత్రివర్గాలకు సలహాలు యిస్తుంది.

కార్యవర్గంచే 2 ఉపసంఘాల నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 25:— అవినీతికి సంబంధించి కాంగ్రెస్ వాదులపై కావింపబడిన ఆరోపణలను ఇతర ఫిర్యాదులను విచారణ చేయడానికి వర్కింగ్ కమిటీ ఒక ఉపసంఘాన్ని నియమించాలని నిర్ణయించుకొన్నది.

కాంగ్రెస్ సంస్థవ్యవహారాలను చూడానికి ఒక ఉపకమిటీని నియమించడానికికూడా వర్కింగ్ కమిటీ నిర్ణయించుకొన్నది. కామరాజ్ తీర్మానంలోని ప్రధానలక్ష్యాన్ని అమలు జరిపించే బాధ్యత ఈకమిటీ స్వీకరిస్తుంది. ఈ కమిటీకి సభ్యులుగా కాంగ్రెస్‌అధ్యక్షుడు అధ్యక్షుడుగా, శ్రీ దేశాయ్, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ కామరాజ్, శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ డేబర్, శ్రీ పాటిల్, శ్రీ అతుల్యఘోష్, శ్రీ బి. పట్నాయక్, శ్రీ సి. బి. గుప్త, శ్రీ బక్షీగులాంమహమ్మదులు వుంటారు.

కాశ్మీర్ ప్రధానిగా శ్రీసాదిక్ ఎన్నుకొనబడే సూచన

ఢిల్లీ, ఆగస్టు 24:— కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాంమహమ్మద్ స్థానంలో విద్యామంత్రి శ్రీ సాదిక్ కాశ్మీర్ ప్రధాని కావచ్చునని తెలియవస్తున్నది. ఇతర రాష్ట్రాలలో ఎవరు కొత్తగా ముఖ్యమంత్రులుగా ఎన్నుకొనబడేదీ పూహాతీతం.

శ్రీ బక్షీ గులాంమహమ్మద్ ఇచ్చిన రాజీనామాను అంగీకరించడం ధైర్యవంతమైనచర్య అని ఆయన ఇప్పటికంటె ఎక్కువ ప్రజలకు సేవచేయడానికి నిర్ణయించుకొన్నారని అయితే ఆయన కాశ్మీర్ మంత్రివర్గ ముఖ్యనాయకుడు లేనిలోటు ఎప్పుడూ కనిపిస్తూనే వుంటుందని కాశ్మీర్ విద్యామంత్రి శ్రీ సాదిక్ శ్రీనగర్‌నుంచి ప్రకటించారు.

శ్రీ పాటిల్ చే రాజీనామా కారణాల వివరణ

బొంబాయి, ఆగస్టు 24:— మంత్రి పదవికి తాను యిచ్చిన రాజీనామా తిరుగులేని దని, 'కామరాజ్ పథకం' మేరకు తనను తక్షణం విడుదల చేయవలసిందని కోరానని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో చెప్పారు.

కొద్ది సేపటికి ఆయన రాజీనామా ఆమోదించబడినట్లు వార్త వస్తుందనగా శ్రీ పాటిల్ పైవిధంగా ప్రకటించారు.

ఆహారశాఖ మంత్రిత్వం వదలుకొనడం కమ్యూనిస్టుపార్టీ విమర్శలవల్ల ఏమాత్రం జరుగలేదని, శ్రీ పాటిల్ వివరించారు. ఒక సంవత్సరంగా పదవీత్యాగం చేసి సంస్థకు సేవచేయాలని కోరుతూ వచ్చానని 'కామరాజ్ పథకం' అందుకు అవకాశం కల్పించిందని శ్రీ పాటిల్ వెల్లడించారు.

కాంగ్రెస్‌పార్టీకి కొత్తరకం పట్టించి బలపరచవలసిన అగత్యం చాలా కలదని శ్రీ పాటిల్ వక్కాణించారు. సంస్థకై తాను జరిపే కృషిలో ఇదే ప్రధానమైనదని కూడా ఆయన తెలియజేశారు.

అతివాద, మితవాద ధోరణులపేర కాంగ్రెస్ సంస్థలో కొత్తజబ్బు ప్రవేశించినదని, ఇది కమ్యూనిస్టుల ఎత్తుగడ ఫలితమని శ్రీ పాటిల్ విమర్శించారు.

శ్రీ బక్షి ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

కునే శ్రీ నెహ్రూ తమ రాజీనామాను అంగీకరించారని శ్రీ బక్షీ వివరించారు.

'నారాజీనామాపై శ్రీ నెహ్రూ అంగీకారమే వాతుది నిర్ణయం' అని ఆయన ఉద్ఘాటించారు.

పుంఖాను పుంఖంగా పెద్దలనుంచివచ్చిన రాజీనామాలు దేశంలో, కాంగ్రెస్‌లో, నేషనల్ కాన్ఫరెన్సులో శ్రీ నెహ్రూకుగల సంపూర్ణ బలానికి నిదర్శనాలని శ్రీ బక్షీఘులాం మహమ్మద్ వక్కాణించారు.

శ్రీ కామరాజ్ ప్రకటన

[1 వ పేజీ తరువాయి]

లేదని సూచించినప్పటికీ, వెంటనే కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి తనపదవికి శ్రీ బక్షీగులాం మహమ్మద్ రాజీనామాయిచ్చారని శ్రీ కామరాజ్ వెల్లడిచేశారు.

శ్రీ కామరాజ్ మద్రాసునుండి మధురైకు వెళ్లారు. త్వరలోనే మద్రాసు శాసనసభ కాంగ్రెస్‌పార్టీని ఏర్పరచి పార్టీనాయకుని ఎన్నికను శ్రీ కామరాజ్ జరిపిస్తారు. తరువాత తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పరచి పార్టీని పటిష్ఠంచేయడానికి తీసుకోవలసిన చర్యలుగురించి చర్చించాలని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుని శ్రీ కామరాజ్ కోరవచ్చు.

శ్రీ కామరాజ్ స్థానంలో శ్రీ భక్తవత్సలం ముఖ్యమంత్రి కావచ్చునని కాంగ్రెస్‌వర్గాలవారు చెపుతున్నారు.



శుక్రవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెసుకార్యవర్గ సమావేశానికి హాజరవటానికి ప్రధానమంత్రి బయటువస్తున్న శ్రీ నెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి

మధ్య హిమాలయాలలో దుర్గమప్రాంతాలగుండా 400 మైళ్ల రహదారి నిర్మాణం

వచ్చేసంవత్సరాంతానికి పూర్తికానున్న వైనం

డెహ్రాడూన్, ఆగస్టు 25:— మధ్య హిమాలయ ప్రాంతంలోని ప్రధానమైన కనుమలను కలుపుతూ 400 మైళ్ల పొడవునా నిర్మిస్తున్న రహదారి వచ్చే సంవత్సరంనాటికి పూర్తి కాగలదని తెలుస్తున్నది.

హిమాలయ పర్వత ప్రాంతంలో అత్యంత రమణీయమైన ప్రదేశాలగుండా కెంప్టీ జలపాతం విరాట్‌నగర శిథిలాలు దేవ్‌బాన్ శిఖరం, మొదలైన చరిత్ర ప్రసిద్ధమైన స్థలాలను దాటి ఉత్తర సరిహద్దులకు సమాంతరంగా ఈ రహదారి ముందుకు సాగుతుంది.

ఈ రహదారికి ప్రత్యేకమైన కీలక ప్రాధాన్యం కలిగి ఉండడమే కాక, మారుమూల పర్వత ప్రాంతాలలోని ప్రజల ఆర్థికాభివృద్ధికి కూడా ఇది ఎంతైనా తోడ్పడగలదు.

ఉత్తరప్రదేశ్ పర్వత ప్రాంతాలలోను, హిమాచల్‌ప్రదేశ్‌లోను ఈ రహదారిపై వివిధ దశలలో నిర్మాణం కొనసాగుతున్నదని ఎక్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సి. ఎస్. మిశ్ర తెలియజేశారు.

నిర్మాణంపూర్తి అయ్యేసరికి చమోలీ జిల్లాలో నితి, మన్నా కనుమలకు చేరువగా, జోషీమఠ్ నుంచి హిమాచల్‌ప్రదేశ్‌లో షిపుకిలా కనుమకు చేరువలో గల రాంపూర్ వరకు మోటారు వాహనాలు ప్రయాణం చెయ్యడానికి అవకాశం ఏర్పడుతుంది. ముస్సోరీనుంచిచక్రతా వరకునిర్మిస్తున్న 50 మైళ్ళ రహదారి లో 30 మైళ్ళ భాగం ఈ సంవత్సరాంతంనాటికిపూర్తి కాగలదు. ఆన్నికాలాలలోను ఈ రహదారిపై ప్రయాణం సాగించడానికి వీలుగా జమునా నదిపై ఒకవంతెనకూడా నిర్మించబడుతుంది.

"ఇండియన్ అగ్రికల్చరల్ సర్వీసు"

కొత్త పథకం త్వరలోనే అమలుకు రాగల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 25 :—భారత ప్రభుత్వం కొత్తగా తలపెట్టిన "ఇండియన్ అగ్రికల్చరల్ సర్వీసు" ఈ నెల 29, 30 తేదీలలో ఢిల్లీలోజరుగనున్న రాష్ట్ర వ్యవసాయమంత్రుల సమావేశానంతరం ఆచరణరూపం ధరించవచ్చునని తెలుస్తున్నది.

భారత వ్యవసాయ పరిశోధక మండలి పాలకవర్గం సమావేశం సందర్భంగా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇక్కడికి రానున్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని వ్యవసాయోత్పత్తి పెంపుదల, దానికి తగు ప్రోత్సాహం ఇవ్వడానికిగాను ఋణసహాయం మొదలైన విషయాలను చర్చించే నిమిత్తం వ్యవసాయమంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పాటు చెయ్యబడింది. వ్యవసాయ విషయాలకు సంబంధించిన పాలకయంత్రాంగాన్ని కట్టుదిట్టంచేసే విషయంకూడా నాటి సమావేశంలో చర్చించబడుతుంది.

ఇండియన్ అగ్రికల్చరల్ సర్వీసు ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ఆహార వ్యవసాయమంత్రిత్వశాఖ రూపొందించిన పథకం తుది మెరుగుదిద్దు వ్యవసాయమంత్రుల పరిశీలనకు నివేదించబడుతుంది. హెచ్చుమంది మంత్రులుదీన్నిఅంగీకరించిన పక్షంలో అవసరమైన చట్టాలు రూపొందించబడి, త్వరలోనే ఈ పథకం అమలులోకి రాగలదు.

ఉరుగ్వే ప్రజలకు రాష్ట్రపతి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25:— ఉరుగ్వేజాతీయ దినోత్సవం సందర్భంగా, భారతప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు అందజేస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉరుగ్వేప్రభుత్వ జాతీయ మండలి అధ్యక్షునికి ఒకసందేశం పంపారు.

ఉరుగ్వే ప్రజల అభ్యున్నతిని, శాంతిసౌభాగ్యాలను కాంక్షిస్తూ భారతప్రజల తరఫున, ప్రభుత్వం తరఫున తామీసందేశం పంపుతున్నామని రాష్ట్రపతి తమసందేశంలో పేర్కొన్నారు.

వైద్య, ఇంజనీరింగ్ పట్టభద్రులకు సైన్యంలో కమిషన్‌లు

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు25:—సైనిక వైద్య దళాలలోను, సైనిక ఇంజనీరింగ్ దళాలలోను వైద్య, ఇంజనీరింగ్ పట్టభద్రులైన యువకులను కమిషన్డు ఆఫీసర్లుగా రిక్రూట్‌చేసుకునే విషయంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని అభ్యర్థించింది. ఈ విషయమై రక్షణమంత్రి శ్రీ వై.బి. చవన్ రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఒకలేఖ వ్రాశారు. వైద్య, ఇంజనీరింగ్ డిగ్రీకోర్సులు చదివే విద్యార్థులకు స్వల్ప సర్వీసు కమిషన్లమంజూరు చేసే నిమిత్తం విశ్వవిద్యాలయ ప్రవేశ పథకం ఒకటి కేంద్రం ఇటీవల ప్రవేశ పెట్టిందని రక్షణమంత్రి తమ లేఖలో రాష్ట్ర ముఖ్యమంత్రులకు తెలియజేశారు.

ఈ పథకం ప్రకారం వైద్య శాస్త్రంలోను, ఇంజనీరింగ్‌లోను చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్వల్ప సర్వీస్ రెగ్యులర్ కమిషన్లు మంజూరు చేయబడగలవని, శిక్షణను జయప్రదంగా పూర్తి చేసిన పిదప వారికి స్వల్ప సర్వీస్ రెగ్యులర్ కమిషన్లు అయిదు సంవత్సరాలపాటు మంజూరు చేయబడగలవని రక్షణమంత్రి తమ లేఖలో వివరించారు.

లెఫ్టినెంట్‌ర్యాంకులో(జీతం రు 450—30—540)వీరు సైనిక జీవితం ప్రారంభించగలరని ఒక సంవత్సరం సర్వీసు పూర్తి అయిన తరువాత కెప్టెన్ ర్యాంకుకు (రు 630—40—990) ప్రమోట్ చేయబడగలరని కూడా రక్షణమంత్రి తమ లేఖలో పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రింద పని చేస్తున్నట్టి లేదా ప్రభుత్వ రంగంలోనిసంస్థలలోపనిచేస్తున్నట్టి ఇంజనీరింగ్ పట్టభద్రులకు 5 సంవత్సరాల రెగ్యులర్ కమిషన్లు మంజూరు చేయవలసిందిగా కూడా ఉత్తర్వులు జారీ చేయబడినాయి.

అలాగే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలలో పని చేస్తున్న వారితో సహా సివిలియన్ డాక్టర్లు కూడా ఎమర్జెన్సీ కమిషన్డు ఆఫీసర్లుగా లేదా లెఫ్టినెంట్‌ర్యాంకులో స్వల్ప సర్వీసు కమిషన్డు ఆఫీసర్లుగా తీసుకో బడతారు.

కేంద్రం క్రింద గల ఇంజనీరింగ్, వైద్య సర్వీసులలోని 1, 2 తరగతులలో గల శాశ్వతఖాళీలలో నూటికి 50 చొప్పున రిజర్వు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, వైద్య ఇంజనీరింగ్ పట్టభద్రులు నేరుగా ఈ ఖాళీలకు రిక్రూట్ చేసుకో బడతారని రక్షణమంత్రి, ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకుని వచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ క్రిందగల పదవులకు రిజర్వేషన్లు చేయాలని కూడా హోం మంత్రిత్వశాఖకోరినట్లు రక్షణమంత్రి తెలియజేశారు.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, ఆగస్టు 25:—కృష్ణానది నీటి మట్టం నేటిరాత్రి విజయవాడవద్ద ఆనకట్ట పైన 13.7 అడుగులు వున్నది. నీటిమట్టం తగ్గే సూచన కలదని తెలియజేయబడింది.

సారవాక్‌లో మావో పంచమాంగదళం

కూచింగ్, ఆగస్టు 25:— సారవాక్‌లో చైనాకు అనుకూలమైన పంచమాంగ దళం ఒకటి పనిచేస్తున్నదని, చైనా జాతివారిలోనేకాక, ఇతర ప్రజలలోకూడా దీని ప్రభావం హెచ్చిందని వార్తలు వస్తున్నాయి.

ఇతర ఆగ్నేయాసియా దేశాలన్నిటిలోవలె సారవాక్‌లో కూడా చైనా జాతివారు కొంత ఎక్కువగానే వున్నారు. సారవాక్‌లో ఎనిమిది లక్షలమంది ప్రజలలోను రెండున్నలక్షలమంది చైనా జాతివారున్నారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో కమ్యూనిస్టుల పలుకు బడిగల సంస్థ ఒకటి వుండేది. దీనిని ఫాసిస్టు వ్యతిరేక సమితి అని పిలిచేవారు. యుద్ధం తరువాత విదేశాల చైనాయువజన సంఘం ఏర్పాటయింది. ఆతరువాతచైనీస్ ప్రజాస్వామిక యువజన లీగ్‌ను ఏర్పాటు చేశారు.

1952లో అత్యవసర పరిస్థితిఏర్పడినట్లు బ్రిటీష్ ప్రభుత్వం ప్రకటించినప్పుడు, సారవాక్ చైనీస్ లీగు చీలిపోయింది. ఈ లోగా మలయాలో తిరుగుబాటు సాగిస్తున్న కమ్యూనిస్టులతోచైనీస్ లీగు చేతులు కలిపింది.

1954లో సారవాక్ విమోచన సంఘంలో కమ్యూనిస్టులుకలసిపోయారు. దీనితరువాతసారవాక్ పురోగామి యువజన సంఘం ఏర్పడింది.

ఈ సంఘం సభ్యులు అందరు రహస్య విప్లవ జీవనానికి అలవాటు పడినవారు. ప్రతిసభ్యుడు మావో—సే—టుంగ్ విప్లవ సిద్ధాంతాలను అధ్యయనం చేయడానికి ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కలిగించడానికి కృషి చేయగలనని ప్రతిజ్ఞచేయడం అలవాటని పోలీసులకు పట్టుబడిన డాక్యుమెంట్లు తెలియ జేస్తున్నాయి.

చైనా జాతివారిలోనే కాక విద్యార్థులు, మేధావులలోకమ్యూనిస్టులు పలుకుబడిసంపాదించారు. సారవాక్‌యునైటెడ్ పీపుల్సు పార్టీలో కమ్యూనిస్టులు రహస్యంగా ప్రవేశించారు. ఈవిధంగా సారవాక్‌లో చైనాకు అనుకూలమైన పంచమాంగ దళం తయారయింది. (నాఫెన్

స్కాపుల్జేలో తిరిగి భూప్రకంపనం

స్కాపుల్జే, ఆగస్టు 25:— గతమాసంలో దారుణమైన భూకంపం సంభవించి సర్వ విధ్వంసానికి గురియైన స్కాపుల్జేనగరంలోనిన్నరాత్రి తిరిగి రెండుమారులు తీవ్రంగా భూమిప్రకంపించింది.

జూలై 26న భూకంపం సంభవించినతరువాత ఈ నగరంలో ఇప్పటికి 338సార్లు భూమిప్రకంపించినట్లు నమోదు చేయబడింది.

పార్టీసేవకై పదవులనుంచి మంత్రుల తొలగింపు

రాజ్యాంగ విరుద్ధమని శ్రీ మున్షీ వ్యాఖ్య

బొంబాయి, ఆగస్టు25:—శాసన సభలకు బాధ్యతవహించవలసిన మంత్రులను పార్టీఆదేశంపై అధికారంనుంచి తొలగించడంరాజ్యాంగరీత్యా విరుద్ధమైన చర్యకాగలదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ కె. ఎమ్. మున్షీ నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

"సమర్థవంతులైన వ్యక్తులు ప్రభుత్వంనుంచి నిష్క్రమించడంవల్ల పరిపాలన చక్కబడుతుందనిగాని, అవినీతి అంతరిస్తుందనిగానిఅనుకోవడానికి అవకాశం లేదు. దేశంలో అత్యవసర పరిస్థితి కొనసాగుతున్న ఈ సమయంలోఇటువంటి పథకాన్ని తలపెట్టడం నింతైనా శోచనీయం"

నాసర్, అరీఫ్‌ల చర్చల వైఫల్యం

కయిరో, ఆగస్టు 25:— ప్రెసిడెంట్ నాసర్, ఇరాక్ అధ్యక్షుడు అరీఫ్‌లమధ్యజరిగిన సంభాషణలలో ఏట్టి అంగీకారం కుదరలేదని తెలుస్తున్నది. రెండుదేశాల నాయకులు 13 గంటలవరకు చర్చలుకొనసాగించారు.

అరబ్ ఫెడరేషన్‌ను ఏర్పరచే నిమిత్తం ఈజిప్టు, సిరియా, ఇరాక్‌లమధ్య కుదిరిన ఒడంబడిక రద్దు కాకుండా రక్షించడానికి కయిరోలో చర్చలలో జరిగిన ప్రయత్నాలు ఫలించలేదని తెలుస్తున్నది. ఈ పథకం విఫలంకాక తప్పదు అని అన్నారు ఆయన.

ఇండియాలో నేపాల్‌రాజు పర్యటన

ఉభయదేశాల సంబంధాలు మరింత చక్కబడవచ్చునని రాజకీయ పరిశీలకుల భావన

న్యూఢిల్లీ, ఆగస్టు 25 :— పదహారు నెలల విరామం అనంతరం నేపాల్‌రాజు మహేంద్ర భారతదేశంలో ఆగస్టు 27 వ తేదీ నుంచి, తిరిగి 12 రోజులపాటు పర్యటించబోవడాన్ని బట్టి ఉభయదేశాలమధ్య గత రెండేండ్లనుంచి బెడిసిన సంబంధాలు తిరిగి చక్కబడుతున్నవనడానికి గట్టి అవకాశం కనిపిస్తున్నదని రాజకీయ పరిశీలకులు నిన్న యిక్కడ వ్యాఖ్యానించారు.

దీనికి ముందు ఈ విరామకాలంలో ఉభయదేశాలమధ్య అధికారస్థాయిలో పర్యటనలు జరిగాయి. ఉభయ దేశాలమధ్య సంబంధాలు ప్రక్రమమైన మార్గంలో కొనసాగేటట్లు చూడడానికి ఉభయ ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు ఒకరి తరువాత మరొకరు పర్యటనలు జరుపుతూ వచ్చారు. నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుడు, విదేశ వ్యవహారాలమంత్రి డాక్టర్ తులసిగిరి భారతదేశంలో పర్యటించారు. తర్వాత భారత హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేపాల్ వెళ్ళి పాది రోజులు పర్యటించారు. నేపాలు సర్వసేనాని ఆహ్వానంపై భారత యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ జె. ఎన్. చౌదరి కూడా నేపాల్‌లో పర్యటించారు.

ఉభయదేశాల నాయకులు జరిపిన ఈ పర్యటనలు,హోమ్‌మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేపాల్‌రాజు మహేంద్రతోను, నేపాల్ నాయకులతోను జరిగిన సంభాషణలు ఉభయదేశాలమధ్య అభిప్రాయ సామరస్యాన్ని సాధించడానికి ఎంతైనా తోడ్పడినటు భావించబడుతున్నది.

కొత్తభవనాలు

(1 వ పేజీ తరువాయి)

కం సదవకాశం కల్పిస్తున్నదన్నారు.

2. 3 ఎకరాల స్థలంలో నిర్మించిన ఈ నూతన భవనాలకు 85 లక్షల రూపాయల వ్యయం అయింది.

సభకు మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షతవహించారు.

నూతన భవనాలనుంచిపనిప్రారంభించినఅనంతరం పౌరులకు మునిసిపాలిటీ అనేక వసతులు కల్పించగలదని ఆస్తిపన్ను పెంపుదలకు నిరసనగా రేటుటు పేయర్లు కోర్టులకు వెళ్లడం గర్హ్యమని ఆయన అన్నారు.

పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. శ్రీ మాడపాటి హనుమంతరావు, మంత్రులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య,శ్రీఎం.ఆర్.అప్పారావుకు శ్రీ ఖుద్దూస్ పౌర సన్మాన పత్రాలు సమర్పించారు.

మునిసిపల్ కార్యాలయ పథకం నివేదికను కమిషనర్ శ్రీ బషీర్ అహమద్ చదివి వందన సమర్పణచేశారు.

నగరంలోని మునిసిపల్ హైస్కూళ్ల జూనియర్ ఎన్.సి.సి. బృందాలు తొలుత ముఖ్యమంత్రికి గౌరవవందనం జరిపాయి.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మరుపిళ్లచిట్టి నూతన భవనాలపై జాతీయ పతాకను ప్రతిష్ఠించారు.

శ్రీ కొప్పిసెట్టి వెంకటేశ్వరరావు అండ్ కంపెనీవారు(కంట్రాక్టరులు) భవనాన్ని నిర్మించారు.

మాస్కో, ఆగస్టు 25:— కెనెడియన్ సైనికదళాలకు అణ్వస్త్రాలు అమర్చబడిన రాకెట్లను సప్లయిచేసే విషయంపై అమెరికాతో ఒడంబడిక కుదుర్చుకున్నందుకు సోవియెట్ రక్షణమంత్రిత్వశాఖ పత్రిక 'రెడ్‌స్టార్' నిన్న కెనెడియన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించింది.

ఈ రోజున
బాట్లిబాయ్ అండ్ కంపెనీ
(యజమానులు: భోగిలాల్ లెహర్‌చంద్ ప్రై.లి.,)
వీరు తమ
కొత్త షోరూమ్ ప్రారంభోత్సవం
నం. 10-16-456, మ్యునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ
ఇచ్చట
ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ మరియు వాణిజ్యశాఖల మంత్రి,
గౌరవనీయులు డాక్టర్. ఎమ్.ఎస్. లక్ష్మినరసయ్యగారిచే
జరుపబడును.



BATLIBOI participants in planned progress
బాట్లీబాయ్ అండ్ కంపెనీ
యజమానులు: భోగీలాల్ లెహర్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీస్ ఫోర్‌బస్ స్ట్రీట్, బొంబాయి-1

వచ్చే సంవత్సరము ఇంటి కప్పు పెంకులతో నిర్మించబడునా ?

బహుశా ! మంచి వ్యవసాయదారుడు ముందువచ్చు పరిస్థితులు బాగుండుటకై పని చేయును. తన భూమిని సాధ్యమైనంత వరకు సద్వినియోగ పరచుకొంటాడు. అతడు ఆధునిక వ్యవసాయ పద్ధతులలో నమ్మకమున్నవారు. అతడు మంచి విత్తనములను వాడ తాడు—మరియు వాటితో సమానముగా ముఖ్యమైన ఎరువులు. రేలీస్ వారిచే తయారు చేయబడినవి, వాడతాడు. రేలీస్ "చెట్టు బ్రాండ్" ఎరువులు ఎంతో నమ్మకమైనవి, ఎంతో సులభముగా దొరకును. ఎల్లప్పుడు రేలీస్‌వారి ప్రతినిధి సహాయ పడుటకు సిద్ధముగా నున్నారు !



RALLIS TREE BRAND FERTILIZERS
రేలీస్ ఇండియా లిమిటెడ్
భారతదేశ మంతటా
RFY-45 TEL

సంగ్రహ ప్రకటనలు

కనపడుటలేదు

దుగ్గిరాలి శెట్టి భూశంకరరావు ఎత్తు 5'-2" వయస్సు 16సం.లు. ఎరుపు, మనస్థిమితములేక వెళ్లిపోయాడు. అంగవస్త్రము చుట్టుకొని, రెండు చేతులు భుజములపై మెలివేసుకొనుచుండును. తేదా వెనుకకు పెట్టును. తల విసరుచు, వెనుకకు చూచుకొను చుండును. పళ్ళు లేదు. ఈ క్రింది అడ్రసునకు అప్పగించిన వారికి ఆకర్షణీయంగా, తగిన బహుమతి ఇవ్వబడును.

శైరా భూపతి కృష్ణారావు,
పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.

అప్పులు

వేము తాకట్టు లేకుండ, నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరము లకై ఇంగ్లీషులో వ్రాయండి.

CITIZEN TRADERS (A.P.), BOMBAY-54

వ్యాపార ప్రకటన

కుటీర పరిశ్రమలలో రు. 500/—లు పెట్టుబడివేసి నెలకు రు. 300/—ల నుండి రు. 400/—ల వరకు సంపాదించండి. ఉచిత వివరములకు:

INDUSCO (C) BOX 1856, DELHI-6.

ఏజెంట్లు కావలెను

ఆఫ్‌సెట్ క్యాలెండర్ల ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషను. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి:

The National Trading Corporation, Post Box No. 103, Sivakasi.

మా చేనేత పడక దుప్పట్లు, వెండు గళ్ళుబులుండు గుడ్డలు, తలుపు తెర గుడ్డలకు ఆకర్షణీయమైన కమీషను పద్ధతిపైన ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు కావలెను. వివరములకు: బాక్సు నం.277, ఆంధ్రప్రభ, మద్రాసు—2.

బ్లాకులతయారీ

శీఘ్రముగా ముద్రించగల లైను, హాఫ్ టోన్, కలర్ బ్లాకులకు, మరియు, ఆఫ్‌సెట్ ప్రింటింగుకు కలర్ ట్రాన్స్‌పెరెన్సీలు, నెగెటివ్ కన్వర్‌టాలకు మమ్ము సంప్రదించండి. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

DINA SEITHI PROCESS, 101, Purasawalkam High Road, Madras-10. Phone: 62500

కావలెను

ఫొటోగ్రాఫర్ కావలెను

ప్రింటింగు, రీటచ్చింగు పూర్తిగా అనుభవము గలవారు జీతం నెలకు రూ. 100—00 లు. ఈ దినుండి అడ్రసువారిని ది 10—9—63 తేదీలోపల కలుసుకొనవలయును.

కృష్ణా ఫొటో స్టూడియో, మార్టేరు,
తణుకు తాలూకా, ప. గో. జిల్లా,
(ప్రొప్రయిటర్: సి. హెచ్. శ్రీరామారెడ్డి.

ప్రకటన

నా కుమారుడు కేటు. నారాయుణభార్య బొడ్డు కొనమ్మాయమ్మ తనకు జీవితపుదకుమాత్రము అనుభవ హక్కులు గలిగి నాకు ఆమె అనంతరం సంక్రమించవలసిన, నల్గొండజిల్లా, హుజూర్ నగర్ తాలూకా మేళ్ల చెరువు గ్రామంలోని భూములు ఆమ్మ అమ్మ చూపుచున్నది. కొనదలచుకొన్నవారు హెచ్చుపడగలరనియును సదరు హనుమాయమ్మకు భూములను అన్యాక్రాంతముచేసే హక్కు లేదని యును అందరికి తెలియ జేయునైనది.

కె. యం. రాజు, ప్లీడరు.
ఫర్ బొడ్డు రామకృష్ణయ్యభార్య, సీతమ్మ.

టెండరు

ఒకసారి వాడిన పంచదార గోనె సంచులు "ఏ" (ట్విల్స్), 2,00,000 "యాజ్ ఈజ్ వేర్ యాజ్" (AS IS WHERE IS) కండిషనులో కొనుటకు సీల్డు టెండర్లు, ప్యారీ కంపెనీ లిమిటెడ్, విశాఖపట్టణం, వారికి సోమవారం, 2-9-1963 తేదీలోగా చేరవలెను.

టెండరర్లు మొత్తము సంచులను కొనుటకు టెండర్లు పంపించవచ్చును. కాని 25,000 సంచులకు తక్కువ టెండర్లు అంగీకరించబడవు.

టెండర్లు 100 సంచుల చొప్పున రేటు తెలియపరుస్తూ రు. 1000 —లు ధరావత్తు నిమిత్తం, విశాఖపట్టణం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద, ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, విశాఖపట్టణం వారిపేర, డ్రాఫ్టు రూపములో పంపవలెను.

ఖాయమైన టెండరుదారు, ఖాయమైన 48 గంటలలోగా పూర్తిఖరీదు చెల్లించి, సదరు గోనె సంచులు, 7 రోజులలోగా విశాఖపట్టణంలో మా గోడౌనువద్ద డెలివరీ తీసుకొనవలెను. కట్టిన ధరావత్తుసొమ్ము ఆటుపైన వాపసు ఇవ్వబడును.

ఖాయమైన టెండరుదారు, పూర్తి సొమ్ము చెల్లించునప్పుడు అదనముగా సేల్సుటాక్సుకూడా చెల్లించి సదరు గోనె సంచులు డెలివరీ తీసుకొనవలెను.

పై విధముగా సొమ్ముచెల్లించి, నిర్ణీతకాలములోగా సంచులు డెలివరీ తీసుకొనని యెడల తేది మంగళవారం, 10—9—1963 తేదీలోగా ఖాయమైన టెండరుదారు, తన టెండరును ఉపసంహరించుకొని నట్లుయున, ధరావత్తుసొమ్ము "ఫర్‌ఫీట్" చేయబడును. సొమ్ము ఏంత మాత్రము వాపసుఇవ్వబడదు.

గోనె సంచుల కండిషను గురించి ఏవిధమైన ఫిర్యాదులుంటూ అంగీకరించబడదు.

ఏవిధమైన కారణం చూపకయే, కంపెనీ వారు టెండర్లు అంగీకరించుట, లేక అంగీకరించకపోవుట, యొక్క హక్కు కలిగియున్నారు.

ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్,
విశాఖపట్నం.

ఇజ్రాయెల్, సిరియా సరిహద్దు పరిస్థితిపై భద్రతాసంఘం చర్చ

మంగళవారంనాటికి వాయిదా

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 24:— ఇజ్రాయెల్, సిరియా సరిహద్దులలో ఏర్పడిన తీవ్ర పరిస్థితిని చర్చించుటకు నిన్న భద్రతాసంఘం సమావేశమయింది. తరవాత పాలస్తీనా యుద్ధ విరమణసంఘం ప్రతినిధినుండి నివేదిక వచ్చే వరకు భద్రతాసంఘం సమావేశాన్ని వాయిదా వేశారు.

సరిహద్దులలో తిరిగి ఎట్టి సంఘర్షణలు రాకుండా చూడాలని సిరియా, ఇజ్రాయెల్ దేశాలకు ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తి చేశారు. రెండు దేశాలు ప్రశాంతంగా వ్యవహరించినప్పుడు భద్రతాసంఘం సరిహద్దు పరిస్థితిని చర్చించుటకు వీలుండగలదని ఉథాంట్ అన్నారు.

అంతకుముందు ఇజ్రాయెల్ ప్రతినిధి ప్రసంగిస్తూ సిరియాపై తీవ్రచర్యలు తీసికోవాలని విజ్ఞప్తిచేశారు. సిరియన్ ప్రతినిధి సమాధానమిస్తూ నిర్యుద్ధమండలిని గుర్తించుటకు ఇజ్రాయెల్ నిరాకరిస్తున్న ఫలితంగానే ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఇజ్రాయెల్ విజ్ఞప్తిని అనుసరించే భద్రతాసంఘం సమావేశం ఏర్పాటుచేయబడింది.

ఇండియా నుండి డీసెల్ ఇంజన్ల ఎగుమతి

ఢిల్లీ, ఆగస్టు 24:— ఈ సంవత్సరం మొదటి అయిదు నెలలలోను 23,68,834 రూపాయల విలువగల డీసెల్ ఇంజన్లను ఇండియా విదేశాలకు ఎగుమతి చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో 23,11,960 రూపాయల విలువగల ఇంజన్లు దేశంనుండి ఎగుమతి అయ్యాయి.

ప్రపంచంలో సుమారు 25 దేశాలు ఇండియానుండి డీసెల్ ఇంజన్లను దిగుమతి చేసుకుంటున్నాయి. అన్ని దేశాలకంటే ఇరాక్ ఎక్కువగా ఇండియానుండి డీసెల్ ఇంజన్లను దిగుమతి చేసుకొన్నది. ఇరాక్‌తరువాత వియత్నాం, ఈజిప్టు, కాంబోడియా, బ్రాహైన్, టునీసియా, పాకిస్తాన్ దేశాలు ఇండియా ఇంజన్లను దిగుమతి చేసుకొన్నాయి.

తూర్పు జర్మనీ హక్కులు, బాధ్యతలు

పాశ్చాత్య రాజ్యాలకు రష్యా వివరణ

మాస్కో, ఆగస్టు 24:— మాస్కోలో జరిగిన అణ్వస్త్రపాటవ పరీక్షల నిషేధం ఒడంబడికపై సంతకం చెయ్యడంతో తూర్పు జర్మనీకి అన్ని హక్కులు, బాధ్యతలు కలిగినవని రష్యా బ్రిటన్, అమెరికాలకు తెలియజేసిందని సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' నేటి రాత్రి ప్రకటించింది.

రెండు పాశ్చాత్య రాజ్యాల రాయబారి కార్యాలయాలకు అందజేయబడిన సందేశాలలోనే ఈ ప్రకటన కలదని ఇజ్వెస్తియా అన్నది.

ఆగస్టు 18 వ తేది బ్రిటన్, అమెరికాలు రష్యాకు అందజేసిన సందేశానికే యిది సమాధానమట.

రెండు జర్మన్ దేశాలు అంతర్జాతీయ సంబంధాలలో సమానంగానే వున్నవనీ, సమానంగానే హక్కులను, బాధ్యతలను నిర్వహిస్తున్నవనీ, అంతర్జాతీయ వ్యవహారాలలో మొత్తం మీద జర్మనీకి పశ్చిమ జర్మనీయే ప్రాతినిధ్యం వహించగలదన్న వాదం నిరాధారమైనదని కూడా ఇజ్వెస్తియా అన్నది.

చైనా-పాక్ సంయుక్త సరిహద్దు నిర్దేశకసంఘం

కరాచీలో రెండవఘట్టం చర్చలు ప్రారంభం

కరాచీ, ఆగస్టు 24:—చైనా—పాకిస్తాన్ సంయుక్త సరిహద్దు గుర్తింపు ఏర్పాట్ల కమిషన్, రెండవ ఘట్టం చర్చలు నిన్న ఇక్కడ ప్రారంభమైనట్లు ఒక ప్రభుత్వ ప్రకటనద్వారా తెలియవచ్చింది.

చైనా—పాక్ సరిహద్దు ఒప్పందం గత మార్చిలో జరిగింది. దాని ప్రకారం ఏర్పాటుచేయబడిన ఈ కమిషన్ తొలిఘట్టం సంభాషణలు మే 31 నుండి జూన్ 11 వరకు పెకింగ్‌లో జరిగాయి.

దండి స్వామి శంకరఆశ్రమ్‌జీ నిర్యాణం

లూధియానా, ఆగస్టు 24:— పరమపూజనీయులు, గురుపాదులు ప్రసిద్ధ సనాతనధర్మ వేత్త, వేదాంతి అయిన శ్రీ దండి స్వామిశంకర ఆశ్రమ్‌జీ నిన్న ఉదయం ఇక్కడ నిర్యాణం చెందారు.

శ్రీ స్వామి పరిపూర్ణంగా 130 సంవత్సరాలు జీవించారు. సుమారు 70 ఏండ్లక్రితం ఆయన లూధియానాకువచ్చి అప్పటినుంచి అక్కడేఒక ఆశ్రమం నిర్మించుకుని ఉండిపోయారు. దాదాపు అన్ని రాష్ట్రాలలోను ఆయనకు శిష్యులు, అనుచరులు ఉన్నారు.

స్వామిజీ గౌరవార్థం నిన్న ఇక్కడ కొన్ని విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు మూసివేయబడినాయి.

రష్యాకు ఆస్ట్రియన్ కమ్యూనిస్టుపార్టీ సమర్థన

వియన్నా, ఆగస్టు 24:— సిద్ధాంత సమస్యలపై సోవియట్ యూనియన్ చైనాలమధ్య ఏర్పడిన వివాదంలో ఆస్ట్రియన్ కమ్యూనిస్టుపార్టీ రష్యాను గట్టిగా సమర్థించింది. సిద్ధాంత విభేదాలపై తమ పార్టీలో చీలికలు వున్నమాట నిజంకాదని పార్టీ కార్యదర్శి ప్రయుర్బుర్గు ప్రకటించారు.



విజయవాడ మునిసిపల్ ట్రావెలర్స్‌బంగాళా నూతన విభాగానికి ఆదివారంనాడు ప్రారంభోత్సవం జరిగినసందర్భంలో సభకు అధ్యక్షత వహించిన మునిసిపల్ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్య ప్రసంగిస్తున్న దృశ్యం. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, మునిసిపల్‌చైర్మన్ శ్రీ ఖుద్దూస్ గార్లను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

రాష్ట్రంలో అదనంగా 43 పారిశ్రామికుల ఎస్టేట్లు

తృతీయ ప్రణాళిక కాలంలో నెలకొల్పనున్నట్లు ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 25:—

తృతీయ ప్రణాళిక కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 43 పారిశ్రామిక ఎస్టేట్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించింది. కొత్త ఎస్టేట్ల నిర్మాణం పూర్తిఅయిన తరువాత రాష్ట్రంలో 51 పారిశ్రామిక ఎస్టేట్లు వుండగలవు.

ద్వితీయపంచవర్ష ప్రణాళిక' కాలంలో రాష్ట్రమంతటా ఎనిమిది ఎస్టేట్ల నిర్మాణం జరిగింది. సనత్‌నగర్, విశాఖపట్టణం, విజయవాడ, వరంగల్, సామర్లకోట, నంద్యాల, కడప, చందూలాల్ బరదారీ (హైదరాబాద్)ల వద్ద పారిశ్రామిక ఎస్టేట్లను నిర్మించారు. ఇందులో కడప, చందూలాల్ బరదారీలవద్ద ఎస్టేట్ల నిర్మాణం తృతీయప్రణాళిక కాలంలో కూడా జరిగింది.

ప్రస్తుతం రాష్ట్రంలో మామూలురకం పారిశ్రామిక ఎస్టేట్లు సనత్‌నగర్ (55 పరిశ్రమలు), విశాఖపట్టణం (17 పరిశ్రమలు), విజయవాడ (18 పరిశ్రమలు), వరంగల్ (21 పరిశ్రమలు), సామర్లకోట (9 పరిశ్రమలు), నంద్యాల (8 పరిశ్రమలు), కడప (ఎనిమిది పరిశ్రమలు) నగరాలలో వున్నాయి.

సైకిళ్లు, సైకిల్‌విడిభాగాలు, ఉక్కు కుర్చీలు, ఇతరసామానులు, శస్త్రపరికరాలు, రేడియోలు, టేప్‌రికార్డర్లు, ఎలక్ట్రిక్ కొలత పరికరాలు, సైకిల్ డైనమోలైట్లు, ఆటోమొబైల్ స్ప్రింగులు, ఏర్‌కండిషన్ పరికరాలు, రేజర్‌బ్లేడ్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, మొదలైనవాటిని ఈ పారిశ్రామిక ఎస్టేట్లలో తయారుచేయవచ్చునని ప్రభుత్వం తన ప్రకటనలో వివరించింది.

గిడ్డంగుల కార్పొరేషన్ సవరణ బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 24:—గిడ్డంగుల కార్పొరేషన్ (సవరణ) బిల్లుపై కొద్దిసేపు చర్చ జరిగిన అనంతరం బిల్లును నిన్న లోకసభ ఆమోదించింది.

కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని న్యూఢిల్లీనుంచి తమ ఇష్టమైన మరొకచోటుకు మార్చడానికి ఈ బిల్లు ప్రభుత్వానికి అధికారం ఇస్తున్నది.

ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఏ. యం. థామస్ ఈ సవరణ బిల్లును ప్రవేశపెడుతూ, దాని అవసరాన్ని గురించి తెలియజేశారు.

గిడ్డంగుల కార్పొరేషన్ ప్రధానకార్యాలయం న్యూఢిల్లీలోనే ఉండాలని మూలచట్టం పేర్కొంటున్నదని, దీనిని హైదరాబాద్‌కు, లేక ఆగ్రాకు తరలించాలని ప్రభుత్వం యోచిస్తున్నందున ఈ సవరణ బిల్లు అవసరమయిందని ఆయనఅన్నారు. కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఇప్పటి వరకు దేశంలో వివిధ ప్రాంతాలలో 78 గిడ్డంగులను నెలకొల్పిందని, వాటిలో 11 గిడ్డంగులు కార్పొరేషన్ నిర్మించిన భవనాలలోను, తక్కిన 67 అద్దె భవనాలలోను ఉంటున్నవని ఆయన వివరించారు. కార్పొరేషన్, తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరునాటికి ఆర్థికంగా స్వయం సమృద్ధం కాగలదని కూడా మంత్రి పేర్కొన్నారు.

సోషలిస్టు పద్ధతి శ్రమ విభజన

యుగోస్లావియా సుముఖతకు శ్రీ కృశ్చేవ్ హర్షం

స్ప్లిట్, యుగోస్లేవియా ఆగస్టు 24:— సోషలిస్టు పద్ధతి శ్రమ విభజన విషయంలో యుగోస్లావియా ఉత్తర యూరోపియన్ సోషలిస్టు దేశాలకు మరింత సన్నిహిత స్థితికి వచ్చిందని సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నేడు యిక్కడ చేసిన ఒక ప్రసంగంలో ధ్రువపరిచారు.

స్ప్లిట్‌లోని నౌకా నిర్మాణ కర్మాగారం పనివారినుద్దేశించి ప్రసంగిస్తూ, సోషలిస్ట్‌పద్ధతి శ్రమ విభజనలో పాల్గొనడానికి యుగోస్లావియా సిద్ధపడడం తనకు చాలా సంతోషం కలిగించిందని అన్నారు.

సోవియట్ కూటం రాజ్యాల పరస్పర ఆర్థిక సహాయక సంస్థలోని దేశాలకు పారిశ్రామిక వ్యవసాయోత్పత్తుల బాధ్యత వాటి శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా అప్పగించే పద్ధతి యిదేనని కూడా శ్రీ కృశ్చేవ్ అన్నారు.

కోలార్ గనులవద్ద భారీత్రవ్వకం యంత్ర పరికరాల ఫ్యాక్టరీ

నెలకొల్పడానికి కేంద్రం నిర్ణయం

బెంగుళూరు, ఆగస్టు 24:—భారీ త్రవ్వకం యంత్ర పరికరాలను తయారు చేసే ఫ్యాక్టరీ ఒక దానిని కోలారు బంగారపు గనుల ప్రాంతంలో నెలకొల్ప నున్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై భారతప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నట్లు, తనకు కొంత సమాచారం అందినదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీయస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఇలాంటి నిర్ణయం గైకొన్నందుకు రక్షణ మంత్రిత్వ శాఖకు, ఆర్థిక మంత్రికి శ్రీనిజలింగప్ప తమ కృతజ్ఞతలువెల్లడించారు. ఈఫ్యాక్టరీని స్థాపించడం మూలంగా కోలార్ గనులలో రిట్రెంచ్ చేయబడనున్న పనివారకు ప్రత్యామ్నాయుద్యోగ సౌకర్యాలు ఏర్పడగలవని కూడా సంతృప్తిని వ్యక్తపరిచారు.

డేరాడూన్‌లో మీర్జా నివసిస్తున్న మాట నిజంకాదు

ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 25:— డేరాడూన్‌లో పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా గత మూడునెలలుగా నివసిస్తున్నట్లు వెలువడిన వార్తలు నిజంకాదని ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు. ఈ వార్తలు కల్పితములని ఆయన అన్నారు.

డేరాడూన్‌లో ఇస్కందర్ మీర్జా వుంటున్నట్లు లాహోర్‌నుండి వెలువడే సివిల్ అండ్ మిలటరీ గెజెట్ పత్రిక ప్రకటించింది.

1958 లో ఇస్కందర్ మీర్జా పాకిస్తాన్ ప్రెసిడెంట్‌గా వున్నసమయంలో రాజ్యాంగ ప్రభుత్వాన్ని రద్దుచేసి సైనిక శాసనాన్ని అమలు జరిపారు. కాని తరువాత 20 రోజులలో అయూబ్ ఖాన్ మీర్జా ప్రభుత్వాన్ని కూలద్రోశాడు.

తరవాత మీర్జా దేశంవదలి వెళ్ళిపోవడానికి అయూబ్‌ఖాన్ అనుమతించారు. అప్పటినుండి లండన్‌లోనే మీర్జా నివసిస్తున్నారు.

ఆర్థికస్థితి ప్రాతిపదికగా 'వెనుకబడినతనం'

కేంద్రప్రభుత్వ సూచనను కొద్దిరాష్ట్రాలే అమలుజరిపినట్లు హోంమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23:— కుల ప్రాతిపదికగా కాకుండా, ఆర్థిక స్థితిగతులు ఆధారంగా ఒక వ్యక్తి 'వెనుకబడిన తనం' నిర్ణయించబడాలని, కేంద్ర ప్రభుత్వ వలహాలను కొన్ని రాష్ట్రాలు మాత్రమే పాటించడం జరిగిందని నిన్న లోకసభలో హోంమంత్రి శ్రీలాల్ బహదూర్‌శాస్త్రి తెలియజేశారు.

మైసూరు ఇతర రాష్ట్రాలు కొన్ని దీనికి అంగీకరించలేదనీ, 1961 లో మొదటి ఈ సూచన చేయబడిందని శ్రీ శాస్త్రి చెప్పారు. రాష్ట్రాలను మళ్లీ ఒకసారి ఈ సూచనను అమలు జరపవలసినదిగా కోరగలమని శ్రీ శాస్త్రి చెప్పారు. కాలక్రమేణా అన్ని రాష్ట్రాలూ అమలు జరపగలవని ఆయన ఆశించారు.

ఇండోర్, ఆగస్టు 25:— వచ్చేడిసెంబర్‌లో రాయపూర్‌లో అఖిలభారత సర్వోదయ సమ్మేళనం జరపడానికి ఏర్పాట్లు ప్రారంభించబడ్డాయి.

విజయవాడ ట్రావెలర్స్ బంగళా

కొత్త విభాగానికి శ్రీ మాడపాటిచే ప్రారంభోత్సవం

విజయువాడ, ఆగస్టు 25:— మునిసిపల్ ట్రావెలర్స్ బంగళా అదనవుబ్లాకుకు శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు నేడు ప్రారంభోత్సవం జరిపారు. ఈ బ్లాకులో నాలుగు గదులున్నాయి.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హాజరు కాలేక పోయినందున ఈ కార్యంనిర్వహించడానికి తమ కీ సదవకాశం కలిగినందుకు శ్రీ హనుమంతరావు హర్షంవెలిబుచ్చారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ ఖుద్దూస్ స్వాగతం చెప్పారు. కుమారి సుబ్బలక్ష్మి ప్రార్థనగీతం ఆలపించారు. కమిషనర్ శ్రీ బషీర్ అహమ్మద్ నివేదిక సమర్పించారు. ట్రావెలర్స్ బంగళా అవసరం హెచ్చినందున అదనపుబ్లాకు నిర్మించవలసిన అవసరం కలిగినదనీ, మొత్తంరు 29,200 లు ఖర్చుయినవనీ, ఈ ఆర్థికసంవత్సరంలో ఇంకో నాలుగుగదులు నిర్మించాలనే ప్రతిపాదన కలదని కమిషనర్ నివేదికలో వివరించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ హనుమంతరావుగారు తెలంగాణా జాతీయోద్యమపితఅని, వారు ఈ బ్లాకుకు ప్రారంభోత్సవం చేయడం శుభప్రదమనీ, మంత్రి వక్కాణించారు.

పట్టణ ప్రజలకు హెచ్చుసౌకర్యాలను కలుగజేయడంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో మునిసిపల్ కౌన్సిల్‌సభ్యులు సహకరిస్తున్నందుకు మంత్రి వారిని అభినందించారు.

సింధీని అధికార భాషల్లో చేర్చడానికి రాజ్యసభలో బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 24:—రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో పేర్కొనబడిన భాషల జాబితాలో సింధీనికూడా చేర్చడానికిగాను రాజ్యాంగాన్ని సవరించేనిమిత్తం ఉద్దేశించబడిన అనధికారబిల్లుపై చర్చను వాయిదా వేయడానికి రాజ్యసభ నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

బిల్లును జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపేయు ప్రవేశపెట్టగా, శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్ (నామినేటెడ్) దానిని బలపరిచారు.

అయితే బిల్లులక్ష్యాలు నెరవేరడానికివీలుగా కొంత వ్యవధిఇచ్చినట్లయితే ఈ విషయమై సమగ్రమైన పరిశీలన జరగడానికి అవకాశం ఉంటుందని, అందువలన బిల్లుపై చర్చను వాయిదా వేయాలని శ్రీ దౌలత్‌రామ్ సూచించారు.

ఇలా వాయిదావేయడానికి హోంమంత్రిత్వ శాఖలో మంత్రి, ప్రభుత్వంతరపున అంగీకరించారు. శ్రీ వాజపేయకూడా ఇదుకు ఒప్పుకున్నారు.

అంతకుముందు బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ వాజపేయ, 'ప్రాచీన భారతీయభాషలలో ఒకటి అయిన సింధీని, రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చకపోవడంవల్ల సింధీలకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.

సింద్ ఇండియానుంచి పోయినప్పటికీ,127 లక్షలమంది సింధీలు మాత్రం ఇండియాకువచ్చి ఇక్కడే పనులు చేసుకుంటూ స్థిరపడిపోయారని ఆయనఅన్నారు.

వీరిలో ఎక్కుమంది సరిహద్దు రాష్ట్రాలలో ఉన్నారని, సింధీభాషను రాజ్యాంగంగుర్తించనందున సింధీలు అనేకవిధాలుగా బాధపడవలసి వస్తున్నదని, వారి పిల్లలకు మాతృభాషద్వారా విద్య నేర్చుకునే అవకాశం లేకుండా పోయిందని ఆయన వివరించారు.

అనేక ప్రభుత్వశాఖలలో సింధీని ఒకవిదేశ భాషలా చూడడం జరుగుతున్నదని, రాజ్యాంగంలో చేరిస్తేతప్ప విద్యా, సాహిత్య రంగాలలో ఆభాష అభివృద్ధి కాజాలదనిఆయనఅన్నారు.

ఇది రాజకీయసమస్య కాదని, ప్రతిపక్షాలవారందరూ ఈ ప్రతిపాదనకు సుముఖంగా ఉన్నారనికూడా ఆయన తెలియజేశారు.

సరిహద్దుగాంధి స్వీయచరిత్ర

రావల్పిండి, ఆగస్టు 24:— పఖ్తూన్ నాయకుడు, సరిహద్దుగాంధి, ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ తమజీవిత చరిత్రను వ్రాశారని, నేటివరకు వివరాలు అందులో పొందుపరిచారని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

అబ్దుల్‌గఫార్‌ఖాన్‌కు ఇప్పుడు 73 ఏండ్లు, 29 సంవత్సరాలు ఆయన జైలులోనే గడిపారు. జైలులో ఉన్నప్పుడే ఆయన తన జీవితచరిత్రలో ఎక్కువభాగం వ్రాశారు. ఏమైనప్పటికీ చాలా విలువైన ఆయన కాగితాలను పాకిస్తాన్ అధికారులు ధ్వంసం చేశారని, గాంధీమహాత్ముడు శ్రీ నెహ్రూ, శ్రీ రాజేంద్రప్రసాద్‌లతో ఆయన జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలకు సంబంధించిన కాగితాలన్నీ 1948 లో ఆయన్ను రాజకీయ కారణాలచే జైలులో పెట్టినప్పుడే అధికారులు వాటిని తీసుకునిపోయి ధ్వంసం చేశారని అభిజ్ఞవర్గాలవారు పేర్కొన్నారు.

జాతివిచక్షణకు వ్యతిరేకంగా వాషింగ్టన్‌లో పెద్దయెత్తున ప్రదర్శనలకు సన్నాహాలు

న్యూయార్క్, ఆగస్టు 25:—

జాతి విచక్షణ విధానానికి వ్యతిరేకంగా అమెరికాలోని అన్నిప్రాంతాలకు చెందిన దాదాపు లక్షమంది నీగ్రోలు, శ్వేతజాతీయులు వచ్చే బుధవారంనాడు వాషింగ్టన్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరపడానికి సన్నహాలు సాగిస్తున్నారు.

"నీగ్రోలకు స్వాతంత్ర్యం ఇవ్వాలి", "శ్వేతజాతీయులతోపాటు ఉద్యోగాలు ఇవ్వాలి" అని నినాదాలుచేస్తూ, ప్రదర్శకులు ఆ రోజున వాషింగ్టన్‌కు మైలుదూరంలో ఉన్న అబ్రహాంలింకన్ స్మారక మందిరం వద్దకు పెద్ద ఊరేగింపు జరుపుతారు.

అమెరికాలోని అన్ని నీగ్రోసంస్థలు, క్రైస్తవమత సంస్థల ఆధ్వర్యం క్రింద ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ ప్రదర్శనలకు నాయకత్వం వహిస్తున్న శ్రీ బయార్డ్ రస్టిన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, నీగ్రోలకు వెంటనే స్వాతంత్ర్యం ఇవ్వాలనే విషయాన్ని అమెరికా ప్రభుత్వానికి, కాంగ్రెస్‌కు, ప్రెసిడెంట్‌కు నచ్చచెప్పడంకోసం ఈ ప్రదర్శనలు తలపెట్టబడినవని అన్నారు.

ప్రదర్శనల్లో పాల్గొన్నవారు తిరిగి తమతమ ప్రాంతాలకువెళ్ళి జాతి విచక్షణను నిర్మూలించే విషయంలో కాంగ్రెస్‌పైన, ప్రెసిడెంట్‌పైన గట్టి ఒత్తిడి తేవడానికి దోహదంచేసే విధంగా సాంఘిక కార్యకలాపాలలో అవ్యవస్థను సృష్టించడానికి కృషిచేస్తారని ఆయన అన్నారు.

ప్రదర్శనలు శాంతియుతంగాను, విజయవంతంగాను జరిగేటట్లు చేయడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు.

సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ ప్రదర్శనల్లో పాల్గొంటారు. ఇతర దేశాలకు చెందిన సానుభూతిపరులు, అంటే అమెరికాలోని విదేశ విద్యార్థులు కూడా ప్రదర్శనల్లో పాల్గొనగలరని భావించబడుతున్నది.

సరిగ్గా అదే రోజున అమెరికాలోని అన్ని రాష్ట్ర రాజధానులలో కూడా ప్రదర్శనలు, ఊరేగింపులు జరుగుతాయి.

అమెరికాలో యింతకు పూర్వం ప్రెసిడెంట్ హూవర్ హయాములో దేశం నలుమూలలనుంచి వేలాది ప్రజలు వాషింగ్టన్‌కు వచ్చి పెద్ద యెత్తున ఇటువంటి ప్రదర్శనలు సాగించడం జరిగింది. దేశంలో ఆర్థికమాంద్యం తలయెత్తడమే వాటి ప్రదర్శనలకు కారణం.

ఉద్యమ నాయకులు పదిమంది బుధవారం ఉదయము ప్రెసిడెంట్ కెన్నడీని, కాంగ్రెసు నాయకులను కలుసుకుని తమ కోరికలను తెలియజేస్తున్న ఒక జాబితాను వారికి సమర్పిస్తారు. నీగ్రోలకు వెంటనే పౌరహక్కులను కల్పిస్తూ తగువిధమైన చట్టాలను అమలులోకి తేవడం, నిరుద్యోగులైన నీగ్రోలకు, శ్వేతజాతికార్మికులు అందరికి గౌరవప్రదమైన ఉద్యోగాలు కల్పించడానికి బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టడం మొదలైనవి ఆ జాబితాలో చేర్చబడిన కోర్కెలలో ప్రధానమైనవి.

దుకాణాలముందు వస్తువుల ధరల పట్టికలు

లోకసభలో కాంగ్రెస్ సభ్యుని బిల్లుపై చర్చ

ఢిల్లీ, ఆగస్టు 24:— వర్తకులందరు తమ అంగళ్ళముందు వస్తువుల ధరల పట్టీలను తగిలించునట్లు ప్రభుత్వం చూడాలని కోరుతూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. యస్. తారిక్ ప్రవేశపెట్టిన బిల్లుపై లోకసభలో అన్ని రాజకీయపార్టీల సభ్యులు బలపరిచారు. అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా ప్రసంగిస్తూ బిల్లులోనిలక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వం వ్యవహరించగలదని హామీ యిచ్చారు.

ప్రతి దుకాణంముందు వస్తువులధరలు జాబితాలు వుండడం అవసరమని, ధరలపై బేరమాడే పద్ధతి పోవాలని ఈ బిల్లు సూచిస్తున్నది. పాశ్చాత్య దేశాలలో వస్తువులపై బేరాలు అంటూ వుండవని ఇండియాలో కూడా ఈ పద్ధతి అనుసరించాలని శ్రీ తారిక్ కోరారు.

శ్రీ మనూభాయ్ షా హామీ యిచ్చిన తరువాత బిల్లు ఉపసంహరించుకోబడింది.

మాస్కో, ఆగస్టు 24:— సోవియట్ యూనియన్, టోగ్లో ప్రభుత్వాలు పరస్పరం దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకోవడానికి నిర్ణయించుకున్నాయి.



ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు నం. 2/63-64 కు సవరణ

సిబ్బంది క్వార్టర్ల ఎలెక్ట్రిఫికేషన్

టెండరు నం. & డివిజను	స్టేషన్	సిబ్బంది క్వార్టర్లు టైప్ I	టైప్ II	టైప్ III	టైప్ IV	ధరావతుసొమ్ము, తెరువబడు తేదీ
ESQ/4/63-64 —ఖరగ్‌పూర్	ఖరగ్‌పూర్	1000	200	10	—	రు. 6,870/— 20—8—63 నుండి 2—9—63 కు పొడిగింపబడినది.
	మాదారా	10	14	1	—	
	గార్డెన్‌రీచ	—	14	—	—	
ESQ/5/63-64 ఖుర్దారోడ్డు	ఖుర్దా	1112	177	31	—	రు. 7,200/— 20—8—63 నుండి 2—9—63 కు పొడిగింపబడినది.
	బర్హంపూర్	23	—	2	—	
ESQ/6/63-64 ఆద్రా	ఆద్రా	800	80	50	—	రు. 5,507/— 22—8—63 నుండి 3—9—63 కు పొడిగింపబడినది.
	[illegible]	50	21	—	—	
ESQ/7-63-64 ఆద్రా	విష్ణుపూర్	59	7	—	—	రు. 3,600/— 22—8—63 నుండి 3—9—63 కు పొడిగింపబడినది.
	బంకూర	50	23	—	—	
	చాండిల్	28	7	—	—	
	అనారా	200	104	25	50	
ESQ/8/63-64 ఆద్రా	బోకారో	800	200	—	—	రు. 5,500/— 26—8—63 నుండి 4—9—63 కు పొడిగింపబడినది.
ESQ/9/63-64 ఆద్రా	భాగా	200	50	1	—	రు. 4,280/— 26—8—63నుండి —4—9—63 కు పొడిగింపబడినది.
	మొహూదా	200	100	7	—	
	బరవ్‌పూర్	36	12	2	—	
	పురూలియా	100	30	6	—	
ESQ/10/63-64 వాల్తేరు	చీపురుపల్లి	17	16	1	—	రు. 470/— —29—8—63
	మహాసముంద్	41	4	2	—	
ESQ/11/63-64 చక్రధర్‌పూర్	చక్రధర్‌పూర్	500	—	—	—	రు. 3,554/— —29—8—63
	రాజ్‌ఖర్‌సవాన్	22	14	1	—	
	రూర్కేలా	—	35	—	—	
	సిని	—	15	18	—	
	డంగోసి	—	30	5	—	
ESQ/12/63-64 బిలాస్‌పూర్	బిలాస్‌పూర్	566	114	2	1	రు. 6,225/— —31—8—63
	రాయపూర్	12	72	—	—	
	షహడోల్	131	62	1	—	
	భిలాయ్	52	21	2	2	
	రాయఘర్	6	14	4	—	
	చంపా	19	6	1	—	
ESQ/13/63-64 నాగపూర్	నాగపూర్	753	10	—	—	రు. 4,290/— —31—8—63.
	చింద్వారా	42	32	—	—	

టెండరుడాక్యుమెంట్లు ఒక్కొక్కటి రు. 5/— ఖరీదు కలిగినవి ఆయా టెండర్లు తెరువబడు తేదీకి ముందురోజువరకు జారీ చేయబడును. పత్రికలలో లోగడ ప్రకటింపబడిన టెండరు నోటీసు నం. 2 లోని ఇతర వివరములు, నిబంధనలలో మార్పు లేదు.

చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్.

దండకారణ్యం - బొలాంగిర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు నం. డేబి/46/63. తేది 19-8-63.

దిగువ సెక్షనులలో నెర్గుండి — ఖుర్దారోడ్డు డబ్లింగ్ ప్రాజెక్టు సందర్భమున ఒంటి అంతస్థు క్వార్టర్లు, చిల్లరపనులు నిర్మించే నిమిత్తం నిర్ణీత ఫారములలో అనుభవముగల కంట్రాక్టర్లనుంచి సీల్డు టెండర్లు వాల్తేరు — ఆర్. ఎస్. డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, ఇంజనీర్—ఇన్—చీఫ్ గారిచే కోరబడుతున్నవి.

			సుమారు కంట్రాక్టు విలువ	డిపాజిట్టు చేయవలసిన ధరావతుసొమ్ము
సెక్షన్ ఏ. రాజిట్‌గర్			రు	రు
టైపు 1	16	యూనిట్లు	99,550—	2,489—
టైపు 2	4	"		
కటక్				
టైపు 1	2	యూనిట్లు		
టైపు 2	1	యూనిట్		
సెక్షన్ బి: ఘంటికాల్				
టైపు 1	36	యూనిట్లు	2,22,100—	5,553—
టైపు 2	8	యూనిట్లు		
సెక్షన్ సి: నరాజ్ మార్థాపూర్				
టైపు 1	23	యూనిట్లు	1,33,035—	3,326—
టైపు 2	4	యూనిట్లు		
సెక్షన్ డి: బరంగ్				
టైపు 1	29	యూనిట్లు	2,00,765—	5,019—
టైపు 2	7	యూనిట్లు		
టైపు 4	1	యూనిట్		
సెక్షన్ ఇ: రెటంగ్				
టైపు 1	7	యూనిట్లు		
మంచేశ్వర్				
టైపు 1	7	యూనిట్లు		
భువనేశ్వర్				
టైపు 1	16	యూనిట్లు	1,36,596—	3,415—
టైపు 2	2	యూనిట్లు		

టెండర్లు 24—9—63 మ. 3 గం. వరకు తీసుకొనబడి ఆదేరోజు మ. 3—30 గం.కు వాల్తేరు: ఆర్. ఎస్. డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, ఇంజనీర్—ఇన్—చీఫ్ ఆఫీసులో తెరవబడును.

టెండరుదారులు ఒక సెక్షనుకుగాని ఎక్కువ సెక్షనులకుగాని టెండర్లు పంపవచ్చును.

ఈ ప్రాజెక్టులో రు. 25,000— పర్మనెంటు ధరావతుసొమ్ము కలిగి యున్న టెండరుదారులు ఎన్నిసెక్షనులకుగాని తమ పర్మనెంటు ధరావతుసొమ్ము డిపాజిట్టుక్రింద టెండర్లు పంపవచ్చును.

కంట్రాక్టు షరతులు వగైరాలతో సహా పనికి టెండరు ఫారములు 23—9—63 వరకు ఆఫీసు రోజులలో వాల్తేరు ఆర్. ఎస్. డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, ఇంజనీర్—ఇన్—చీఫ్ ఆఫీసు నుంచి పొందవచ్చును. ఇందుకుగాను రు. 10— (పది రూపాయలు) (వాపసు చేయబడదు) చీఫ్ క్యాషియర్ డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు, (ఆర్. ఎస్.) కు స్వయంగాగాని, మనీ ఆర్డరు ద్వారాగాని చెల్లించి సదరు రశీదును డాక్యుమెంట్ల పన్నయి కొరకు ఇంజనీర్—ఇన్—చీఫ్ ఆఫీసుకు పంపవలెను.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
డి. బి. కె. రైల్వే (ప్రాజెక్టులు, వాల్తేరు, (ఆర్. ఎస్.)

రేడియో

మంగళవారం – ఆగస్టు 27
శక 1885 భాద్రపద 5

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం:6—30సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15విరామ సంగీతం, 7—20 హిందూస్థానీ సంగీత శిక్షణ, 7—30కమలాదేవి ధన్‌శ్రీ, ఘజల్, 7—45 రాగమంజరి, మధ్యాహ్నము: 11—40ఉన్నత పాఠశాలలకు కర్ణుడు రూపకం రచన:ఎస్. నాగభూషణశర్మ హిందీ పాఠము, 12—30కార్మికుల కార్యక్రమము, కష్టజీవుడు నాటిక, 1—30వాద్యగోష్ఠి, నిలయవిద్వాంసులు, 1—50తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20హైదరాబాద్ బి వలె, సాయంత్రము:6—00స్థానిక ప్రకటనలు, 6—05గ్రాం. వా., 6—15ప్రస్తుతాంశము,6—20సుగం సంగీత్:ఉస్తాటాండన్,శాంతి మాథుర్ పుష్పా జయాల్, 6—30నగరవాణి, నగర కోతలకు, 7—00తె. వా., 7—45 రేడియో వార్తావాహిని, 8—00శ్రోతలుకోరిన పాటలు, 8—30 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 9—30కావాలి—వాగ్వైన్ కార్యక్రమం, 10—35వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నము: 11—40హైదరాబాద్ ఎ వలె, 12—10 క్లారినెట్:నిలయవిద్వాంసుడు, 2—00వాతావరణసూచన, గాత్ర కదంబం, ఎస్. ఎల్. వసంతకుమారి ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ అరియక్కుడి రామానుజఅయ్యంగార్, సాయంత్రము:6—00హైదరాబాద్ ఎ వలె, 6—20గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—00 తె. వా., 7—15గ్రామస్థుల కార్యక్రమము, 7—45హైదరాబాద్ ఎ వలె, 9—25విరామ సంగీతం,9—30హైదరాబాద్ ఎవలె,10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ – 357.1 మీ

ఉదయం:6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు,6—45భక్తిరంజని:కాశీకృష్ణాచార్య బదరీనారాయణసుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00తె. వా., 7—15 నేటి విశేషం, 7—20చతురంగం, కదంబకార్యక్రమము, 7—30భీమసేన్ జోషి, 8—15 దేశభక్తిగేయాలు, 8—30పి. వి. మాలతి:వీణ, మధ్యాహ్నము: 11—30 రాష్ట్రగానము, 12—10భారతదేశం, వైనాభాతం, 12—20 వాద్యసంగీతం, 1—00వనితావాణి, వివిక్షేత్రములు చూచిరో,హరిద్వారం హృషీకేశం ప్రసంగం, 1—30 లలితసంగీతం, 1—50తె. వా.,సాయంత్రము:6—00స్థానికప్రకటనలు,6—05గ్రాం. వా. 6—20గ్రామస్థులరేడియోగోష్ఠి,7—00 తె. వా., 7—15గ్రామస్థుల కార్యక్రమం, 7—30సాహిత్య నందిని సాహిత్య కార్యక్రమము, కథానిక స్వీయకవిత, 8—00పాంచజన్యం, రూపకము, 8—30కల్పలత—శ్రోతలు కోరినపాటలు, 9—25 కొత్తపాట, 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ – ఎ. 416.7 మీ

ఉదయం:6—45మంగళగానం, 7—05 వాద్య గోష్ఠి, 7—55విరామ సంగీతం,8—00 మధురగీతం, మధ్యాహ్నము:12—30మాధ్యమిక పాఠశాలలకు, 1—30గానమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు. సాయంత్రము: 5—30 పి. రంగస్వామి, 7—30చిత్రగానం, 8—55 విరామ సంగీతం, 9—00సంగీతమాల,10—00 సంగీతామృతం, ఎస్.బాలచందర్:వీణ.,10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ బి 211.3 మీ

ఉదయం:6—45మద్రాసు ఎ వలె,7—00 తె. వా., 7—15సంగీతమంజరి.మధ్యాహ్నము: 12—30మద్రాసు ఎ వలె, 1—00కదంబం, 1—40గీతమంజరి, 1—50తె. వా., 2—00 మధుర గీతం, 2—10మద్రాసు ఎ వలె,సాయంత్రము:6—35పి. రంగస్వామి, 7—00 తె. వా 7—15 గోటువాద్యం:నిలయ విద్వాంసుడు, 9—30 సిరిసంపదలు, రేడియోసంక్షిప్త శబ్ద చిత్రం (తెలుగు), 10—35ప్రసారసమాప్తి.

శ్రీశైలంలో ధర్మసత్ర నిర్మాణానికి మద్రాసు గవర్నర్‌చే శంకుస్థాపన

(ఆంధ్రప్రభ విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 24:— శ్రీశైలంవద్ద మంగళవారంనాడు మద్రాసుగవర్నర్ శ్రీ విష్ణురామ్‌మేధీ వేములవాడ రాజరాజేశ్వరి ధర్మసత్ర నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. ఈ ధర్మసత్రానికి అయ్యేఖర్చును నల్లగొండ జిల్లాలోని వేములవాడ రాజేశ్వరి దేవాలయంవారు, శ్రీశైలం దేవస్థానంవారు చెరిసగం భరించడానికి అంగీకరించారు.

యాత్రికుల సౌకర్యం నిమిత్తం 40 గదులుగల ఈ ధర్మసత్ర నిర్మాణానికి లక్షరూపాయలు ఖర్చుకాగలవు. రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో కలసి నాగార్జునసాగర్‌నుండి గవర్నర్ శ్రీ విష్ణురామ్‌మేధీ మంగళవారంనాడు ఇక్కడకు వచ్చారు. సాయంత్రం శ్రీశైలం ప్రాజెక్టుప్రాంతాన్ని, మల్లికార్జునస్వామి దేవాలయాన్ని దర్శించారు.

శ్రీశైలంప్రాజెక్టుకాలనీ వున్న సుండిపెంట వద్ద జరిగినసభలో ప్రాజెక్టు కార్మికుల పిల్లల శ్రేయోర్థం ప్రభుత్వ సెకండరీ పాఠశాలకు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీశైలానికి 70 మైళ్ళ దూరంలోవున్న పెద్దదుర్నాల గ్రామంలో శ్రీ భ్రమరాంబా మల్లికార్జున జిల్లాపరిషత్ హైస్కూలుకు గవర్నర్ శ్రీ మేధీ ప్రారంభోత్సవం జరిపారు. సమావేశానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ యస్. సుబ్బారెడ్డి కర్నూలు జిల్లాపరిషత్ వ్యవహారాలను వివరిస్తూ సన్మాన పత్రాలను సమర్పించారు. అతిస్వల్పకాలంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకాన్ని అమలుజరిపి అభివృద్ధిని సాధించినందుకు జిల్లాపరిషత్ అధ్యక్షుని గవర్నర్ శ్రీ మేధీ అభినందించారు.

పుల్లాపురం పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ జె. రామిరెడ్డి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

స్వర్ణకారుల పునరావాసం

ప్రభుత్వ సహాయానికి యలమంచిలి తాలూకాసభ అభ్యర్థన

యలమంచిలి, ఆగస్టు 24 :— యలమంచిలి తాలూకా స్వర్ణకారుల మహాసభ 21 వ తేదీని శ్రీ వీరభద్రస్వామి ఆలయం వద్ద తాలూకా సంఘాధ్యక్షులు శ్రీ నవర వెంకటరమణాచార్యులు యాజమాన్యమున జరిగింది. సభకు స్థానిక శాసనసభ్యుడు శ్రీ వీసం సన్యాసి నాయుడు అధ్యక్షత వహించారు. విశాఖజిల్లా సంఘాధ్యక్షులు శ్రీగార్తి వీరబ్రహ్మం సభను ప్రారంభిస్తూ, బంగారం కంట్రోలు వచ్చి ఏడు మాసాలు అయినప్పటికీ వీరి నిరుద్యోగ సమస్య తీరనందున స్వర్ణకారులు సంఘటిత శక్తితో కృషిచేయవలసిందిగా కోరారు.

ఆంధ్రప్రదేశ్ మహాసభాధ్యక్షుడు శ్రీ ఎస్. వీరాచారి బంగారం నియంత్రణవల్ల ఒకటిన్నర కోట్ల స్వర్ణకారులు పనులులేక అన్నాతురులై ఆకలిబాధకు ఆత్మహత్యలు కావించుకుంటున్నారని స్వర్ణకారులకు తిండి లభించుటకుగాను పరదేశాల నుండి సాలీనా 200 కోట్ల రూపాయల విలువగల గడియారములు, రేడియోలు వగైరా వస్తువులు దొంగతనంగా వచ్చేదానికి దిగుమతియగుచున్నందున వాటిని అరికట్టి ఆ పనులను స్వర్ణకారులచే చేయించవలెనని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ గనాల రాధాకృష్ణయ్య సంఘంలో కొందరు స్వర్ణకారులు, అనైక్యతకు దారితీయుచున్నందున అట్టి వారి విషయంలో జాగ్రత్త వహించి సంఘటిత శక్తితో స్వర్ణకారులు పనిచేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

విశాఖజిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి స్వర్ణకారుల పునరావాస కమిటీ సభ్యుడు అయిన శ్రీ ఆరాధ్యుల అప్పారావు స్వర్ణకారులకు ప్రభుత్వమునుండి జరుగవలసినంత ఉపకారము జరుగలేదని, స్వర్ణకారులు సంఘటిత శక్తితో ప్రభుత్వమునకు ఒత్తిడి తీసుకురావలసినదిగా సూచించారు. శ్రీ పొడుగు విశ్వనాధాచార్యులు, శ్రీ అకెళ్ళ శ్రీహరి కూడా మాట్లాడారు.

అధ్యక్షుడు తన అంత్యోపన్యాసమున స్వర్ణకారుల నిరుద్యోగ సమస్య తీరుటకుగాను తాను సర్వవిధములా వారికి తోడ్పడగలనని వాగ్దానం చేశారు.

"స్వర్ణ నియంత్రణ" వచ్చి ఏడు నెలలు అయినప్పటికీ యింతవరకు వారి నిరుద్యోగసమస్య తీరక, పునరావాసము కల్పింపబడనందున నేటి స్థితి రోజురోజుకు దిగజారుచున్నందున మహాత్ముని జన్మదినోత్సవము నాటికైనను ప్రభుత్వము సత్వరమే వీరి పునరావాస కార్యక్రమము చేపట్టవలసిందిగా కోరుచున్నాము" అని సభలో తీర్మానం చేశారు.

తాలూకా కార్యదర్శి శ్రీ పట్నాల శంకరం వందన సమర్పణతో సభ ముగిసింది.

అమెరికా వెడుతున్న డాక్టర్ శివాజీరావుకు వీడ్కోలు

గుడివాడ, ఆగస్టు 24 :— విశాఖపట్నం కె. జి. హాస్పటల్‌లో ప్రిన్సిపల్స్ అండ్ ప్రాక్టీస్ ఆఫ్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. శివాజీరావు మూత్రపిండములకు సంబంధించిన వ్యాధుల చికిత్సలో ఉన్నత శిక్షణ పొందడానికి అమెరికా వెళ్ళుతున్న సందర్భంలో స్థానిక డాక్టరు శ్రీ ఎ. వి. రాఘవయ్య శ్రీ శివాజీరావు గౌరవార్థం శరత్ టాకీసులో గుడివాడ సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతను తేనీటివిందు చేశారు.

డాక్టర్ ఎ. వి. రాఘవయ్య డాక్టర్ శివాజీరావును సభికులకు పరిచయం చేసిన తరువాత అధ్యక్షులు మాట్లాడుతూ మన రాష్ట్రంలో రొమ్ముజబ్బులకు సంబంధించిన నిపుణులు, వైద్యసదుపాయములు అంతగా లేవనీ, ఈ విషయంలో ప్రభుత్వం, డాక్టర్లు గుర్తించి అందులో ఎక్కువగా ఉన్నతశిక్షణావకాశాలను కలుగజేయాలని సూచించారు.

శ్రీ శివాజీరావును అభినందిస్తూ, శ్రీ కాకాని నరసింహారావు, డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎ. వి. రాఘవయ్య, మునిసిపల్ చైర్మను శ్రీ కోగంటి రాజబాపయ్య, మోటారు సమితి అధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తి వారి అమెరికాయాత్ర సఫలీకృతం కావాలని ఆకాంక్షిస్తూ మాట్లాడారు.

డాక్టరు శివాజీరావు కృతజ్ఞత తెలుపుతూ, మనదేశంలో నూటికి 75 వ్యాధులు తిండికొరత, ఆహారపదార్థాల కల్తీ, క్రిమి, కీటకాదులవల్ల వస్తున్నవని మనదేశం ఆహార విషయంలో స్వయంపోషకం కాగలిగి ప్రభుత్వం అమలు జరుపుతున్న వివిధ ఆరోగ్య పథకాలు పూర్తి అయిననాడు యీ వ్యాధులసంఖ్య దానంతట అదే తగ్గిపోగలదని అందుకు ప్రతివారూ కష్టపడి పనిచేయాలని అన్నారు.

శ్రీ ఎ. వి. శేషాచలదాసు అంత్యాభివందనములతో కార్యక్రమం ముగిసింది.

డాక్టరు శివాజీరావు గుడివాడ తాలూకా, చేటపల్లి వాస్తవ్యులు శ్రీ ఆట్లూరి లక్ష్మీనారాయణ పుత్రులు. (మ. వి.)

మహాత్మా మైత్రీబృందం నాటికల పోటీలు

పాలకొల్లు, ఆగస్టు 21 :— స్థానిక మైత్రీబృందం ద్వితీయ వార్షికోత్సవం అక్టోబరు 2 వ తేదీనుండి 6 వ తేదీ వరకు జరుపుటకు నిర్ణయించారు. గతంలోవలెనే గాంధీజీ సిద్ధాంతాలపై ప్రముఖుల ఉపన్యాసాలు, నాటికల పోటీలు జరుగుతవి. పాల్గొను సమాజాలువివరాల నిమిత్తం చల్లా రాజా, ప్రెసిడెంట్, మహాత్మా మైత్రీబృందం, పాలకొల్లుకు వ్రాయవచ్చును.

వైణికునికి సత్కారం

గుంటూరు, ఆగస్టు 21 :— వైణికుడు శ్రీ పి. హనుమంతయ్య నాయుడు (అనంతపురం జిల్లా)కు యిక్కడ శనివారం హిందూకాలేజీ బహూకార్థసాధక పాఠశాలలో సన్మానం చేశారు.

సభకు ఇండియన్ బ్యాంకు ఏజంటు శ్రీ ఎస్. శంకరన్ అధ్యక్షత వహించారు. శ్రీ కె. బసివిరెడ్డి అతిథికి స్వాగతం పలికారు.

శ్రీయుతులు టి. ఎస్. పి. వి. నరసింహాచార్యులు, వి. శ్రీనివాసాచారి, జె. మాధవరాయ శర్మ, వైణికుడు శ్రీ హనుమంతరావు విద్వత్తును గురించి మాట్లాడారు. ఆయనకు శాలువ, విధి బహూకరింపబడినవి.

తెలుగునాడు

పొన్నూరు

పొన్నూరు శ్రీ నటరాజ నాటక కళాసమితి (రిజిష్టర్డు)ద్వితీయవార్షికోత్సవం గత గురువారం సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. శ్రీ వై. రామారావు(రిటైర్డు సబ్ రిజిస్ట్రారు) జాతీయ పతాకమును ప్రతిష్ఠించినారు. ఇప్పటివరకు సమితి సాధించిన ప్రగతిని గురించి అధ్యక్షుడు చెప్పిన మీదట ప్రధాన కార్యదర్శి శ్రీ వాచా రాధాకృష్ణమూర్తి,సభ్యులు శ్రీయుతులు కోటంరాజు హనుమంతరావు, పాతూరు సుబ్రహ్మణ్యం, కె. బాపయ్య, ఎస్.వెంకటప్పయ్య, జి. సాంబయ్య చావలి శివరామకృష్ణయ్య, సమితి ఆదర్శాలను వివరించి ప్రసంగించారు.

మధిర

మధిరలో 15 వ తేదీని మహిళామండలి కార్యాలయం ముందు జాతీయ పతాకను శ్రీమతి ఆర్. హైమావతి (మహిళామండలి సెక్రటరీ) ఆవిష్కరించారు. మహిళామండలి సభ్యురాండ్రు యితర గ్రామ పెద్దలు, మొత్తం 200 మంది జండా వందనం స్వీకరించారు. శ్రీమతి జి. లక్ష్మి జాతీయజండాప్రాముఖ్యతలను స్వాతంత్ర్యం విలువను గురించి వుపన్యసించారు.

* * *

మధిరలో కిరాణా అసోసియేషన్ స్థాపించారు. దానికి అధ్యక్షుడు శ్రీ ఆర్వపల్లి చంద్రయ్య,కార్యదర్శి శ్రీనంబూరు శివసత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ వెచ్చా నర్సయ్య, సహాయ కార్యదర్శి శ్రీ దోనపాటి గురునాథం, కోశాధిపతి శ్రీ దాదేపల్లి శ్రీరంగం, మరి 10 మంది సభ్యులు.

కొత్తగూడెం

స్థానిక శ్రీ రామచంద్ర హైయ్యరు సెకండరీస్కూలు ఆడిటోరియంలో 17 వ తేదీని కవి సమ్మేళనం జరిగింది. సమ్మేళనం కార్యదర్శి శ్రీ శ్రీనివాసఉపాధ్యాయ అందరికీ స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు హరిమిలడాండి,కమల పెర్షాద్ కమల్ కాళీచరణరాయ, సలాలుల్కిర్‌నయ్యార్, నవాబ్ సాహెబ్ మజరుద్దీన్, హైదల్ హసాబ్ ఖ్యా (హైదరాబాద్), గులాం గౌస్, సేట్ సీతారాం, రాంనివాస్ ఉపాధ్యాయ, నగర్‌మల్ రాంకుమార్ (ఇల్లెందు) తాము రచించిన కావ్యాలను చదివారు,

భీమవరం

భీమవరం టవునుహాలు వార్షికోత్సవం శ్రీ వేగేశ్నవెంకటసోమరాజాఅధ్యక్షతనుజరుపబడినది. దీనికి ప్రధాన అతిథులుగా స్థానిక కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ యి. లక్ష్మీనాథరావు ఆహ్వానించబడ్డారు. క్రింది సభ్యులతో కార్యవర్గం యెన్నుకోబడింది. శ్రీయుతులు వేగేశ్న వెంకట సోమరాజు,(అధ్యక్షులు), తుమ్మలపల్లి మంగరాజు(ఉపాధ్యక్షులు),తటవర్తి వెంకటసుబ్బారావు)కోశాధికారి), గన్నాబత్తుల గోవిందరావు, నడూరి సుబ్బారాయుడు (కార్యదర్శులు)

తాడికొండ

తాడికొండ ఆరోగ్యకేంద్రం హెల్తు ఆఫీసరు శ్రీ కె.డేవిడ్‌రాజ స్థానిక,వివిధ పాఠశాలలనుపరిశీలించారు.వీరివెంట హెల్తు ఎడ్యుకేటరు శ్రీ పి.వి. నాయుడు, యిచట శిక్షణ పొందుచున్న అగ్జిలరి నర్సులుకూడ వచ్చారు. అగ్జిలరీనర్సులు తమతమ శిక్షణ పూర్తియైనపిమ్మట, యిచటి ఆరోగ్యకేంద్రంలో ప్రాక్టికల్ వర్కునందు అనుభవము గడించుచున్నారు.

దొడ్డిపట్ల

జీవితభీమాసంస్థ అధ్వర్యాన దొడ్డిపట్ల గ్రామంలో శ్రీ చేగొండి సూర్యనారాయణరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు జీవితభీమాసంస్థ ప్రచారశాఖ ఉద్యోగి సత్యనారాయణచెట్టి పాలకొల్లు ఏరియా జీవితభీమాసంస్థ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. సూర్యనారాయణరాజు జీవితభీమాసంస్థవల్ల వ్యక్తులకు కలుగు లాభాలనుగురించి ప్రసంగించారు. జీవితభీమాసంస్థకు చైనా యుద్ధానికి సంబంధించిన ఛాయాచిత్రాలు ప్రదర్శించారు.

విడదవోలు

విడదవోలు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ బి. భగవానులు ద్వారపూడి దేవస్థానాల ఎగ్జిక్యూటివు ఆఫీసరుగా బదిలీచేయబడ్డారు. ఆయన స్థానే శ్రీ హనుమకొండ సూర్యనారాయణరావు యిక్కడ ఛార్జి తీసుకున్నారు.

* * *

పశ్చిమ గోదావరిజిల్లా టీచర్సు గిల్డు అధ్యక్షులు స్థానిక బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చేబోలు లక్ష్మణరావు తమ ఉద్యోగము నుంచి 13వ తేదీని రిటైరు అయ్యారు.

తాళ్లూరు

గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం రక్షణ గ్రామిక బ్యాంకులలో సభ్యులను చేర్పించేందుకుగాను తూర్పు గోదావరిజిల్లా రంగంపేట పంచాయితీ సమితికి చెందిన తాళ్ళూరులో ఆగష్టు 12 వ తేదీన పంచాయితీ అధ్యక్షుడు శ్రీ మైణ్ణి సత్తిరాజు అధ్యక్షతన సభ జరిగింది. నెలకు ఒకరోజువంతున శ్రమదానం చెయ్యడానికి అక్కడి కక్కడే వందమంది వరకు సభలో వాగ్దానం చేశారు.

భీమవరం

భీమవరం రామమందిరం, పఠనాలయముల నిర్మాత శ్రీ తాడిమళ్ళ వెంకట రామారావు 68 వ జన్మదినోత్సవం రాం నగర్‌లోని 'ఆరామ లక్ష్మి' వైభవంగా జరిగింది. 'నా ఆదర్శం' అను విషయంపై వ్యాసరచన పోటీలో నెగ్గినవారికి శ్రీ పి.వి.నరసింహరాజ(రిటైర్డు జిల్లాకలెక్టరు) బహుమతులు పంచిపెట్టారు. శ్రీ పెమ్మరాజు రాజారావు, జక్కాల, రామారావుగారి గుణగణాలను శ్లాఘించారు. శ్రీ కాజ వెంకన్న, నర్సాపురం, వందన సమర్పణ చేశారు.

బందరు

హిందూకాలేజీ హైయర్ సెకండరీపాఠశాల విద్యార్థిసంఘం ప్రారంభోత్సవం ప్రధానోపాధ్యాయుడు శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి అధ్యక్షతను జరిగింది. తూర్పు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి ఎస్. సీతారామమ్మ ప్రారంభోపన్యాసం కావించారు. సంఘకార్యదర్శి శ్రీ నరసింహాచారి వందన సమర్పణ చేశారు.

రాజోలు

రాజోలు మహిళామండలి సమావేశానికి శ్రీమతి సి.తారా (యం. బి. బి. యస్.) అధ్యక్షత వహించారు. రాజోలు సమితి ముఖ్యసేవిక కుమారి కె.శకుంతల సమావేశ ప్రాధాన్యం గురించి చెప్పారు. హిందీ ప్రచారకుడు శ్రీ బూడిద సత్యనారాయణమూర్తి, పత్రికారచయిత శ్రీ యర్రాప్రగడ సత్యనారాయణమూర్తి మహిళామండలిస్థాపనావశ్యకతనుగురించి ముచ్చటించారు. మహిళామండలి నూతన కార్యవర్గం: శ్రీమతులు సి. తారా (అధ్యక్షురాలు), ఎర్రాప్రగడ సీతారామలక్ష్మి (ఉపాధ్యక్షురాలు), చాదా లక్ష్మీదేవి (కార్యదర్శిని), కె. రామానుజమ్మ (సహాయకార్యదర్శిని.) బిక్కిన సుబ్బాయమ్మ, హైమవతి, సి. జయలక్ష్మి, మున్న అన్నపూర్ణ, నేదునూరి లక్ష్మీభాస్కరం, సి. ఈశ్వరి హిందీ తరగతులనడపాలని, కుట్టుపనిశిక్షణకేంద్రంనిర్వహించాలని నిశ్చయించారు.

గుడివాడలో మాంటిసోరి స్కూలు

గుడివాడ, ఆగస్టు 23:— స్థానిక మహిళాసంఘం అనుబంధంగా యిక్కడ ఏర్పాటైన నర్సరీ అండ్ మాంటిసోరి స్కూలుకు 16 వ తేదీని తూర్పు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి యస్. సీతారామమ్మ జ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం జరిపారు. మాజీ పార్లమెంటు సభ్యురాలు డా. అచ్చమాంబ అధ్యక్షత వహించారు. మహిళాసంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి వెల్లంకి లక్ష్మీతులశమ్మ స్వాగతం చెప్పారు.

పాఠశాల కార్యదర్శిని శ్రీమతి అడుసుమిల్లి శశికళ కార్యదర్శి నివేదిక చదివారు. ఇప్పటివరకు శ్రీమతి అడుసుమిల్లి రాజరాజేశ్వరిదేవి, శ్రీమతి అడుసుమిల్లి జయప్రదాదేవి చెరి వెయ్యి రూపాయలు, శ్రీమతి పి. లక్ష్మీబాయమ్మ, శ్రీమతి ఎ. శశికళ చెరి రూ. 200 లు, శ్రీమతి వి. భానుమతి రూ. 101 లు, శ్రీమతి వి. రత్నమ్మ రూ. 116 లు శ్రీమతి యీ బోసమ్మ రూ. 50 లు యీ సంస్థకు విరాళాలు యిచ్చా రన్నారు.

అధ్యక్షురాలు డా. అచ్చమాంబ మాట్లాడుతూ, పుట్టినప్పటినుండి పిల్లలకు గ్రహణ శక్తి అభివృద్ధి చెందుతుందనీ, నాలుగుయేళ్ళ వయస్సులోనే వారితో విజ్ఞానము వికసింప చేయవచ్చుననీ, అదేవారి భవితవ్యమునకు పునాది అవుతుందన్నారు.

విజయవాడ మాంటిసోరి స్కూలు ప్రిన్సిపాల్ శ్రీమతి కోటేశ్వరమ్మ మాంటిసోరి విద్యాబోధనపద్ధతులకు, తమ పాఠశాల నిర్వహణలో కల్గుతున్న అనుభవములను, బాలబాలికలను తయారుచేయవలసినవిధానమును గురించి ప్రసంగించారు.

శ్రీమతి ఆవుల జయప్రదాదేవి తాము హైదరాబాద్‌లోను, గుంటూరులోను ఇలాంటి సంస్థలనువివిధంగా నిర్వహిస్తున్నదీ చెబుతూ గుడివాడ మహిళాసంఘం కృషిని ప్రశంసించారు. సాంఘిక,సంక్షేమసంఘసభ్యురాలిగాయీసంఘమునకుతామెచేయగల సహాయము చేస్తానన్నారు. శ్రీమతి మద్ది రంగనాయకమ్మ మాట్లాడిన పిదప శ్రీమతి పి.లక్ష్మీబాయి కృతజ్ఞత చెప్పారు.

ఈ స్కూలుకు అధ్యక్షురాలుగా శ్రీమతి డి. ఎ. త్యాగరాజా, కార్యదర్శి శ్రీమతి అడుసుమిల్లి శశికళ,కోశాధికారి శ్రీమతి పొట్లూరి లక్ష్మీబాయి, శ్రీమతి యిడ్డుగంటి బాపమ్మ, శిరం రమణమ్మ సభ్యులుగా ఎన్నికయారు.

ఖమ్మంలో ఆర్. టి. సి. బస్సుస్టాండు ప్రారంభోత్సవం

ఖమ్మం, ఆగస్టు 23 :— ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థవారు ఖమ్మం పట్టణంలో నూతనముగా నిర్మించిన బస్‌స్టాండుకు ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ అసదుల్లా సయూద్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో బహిరంగసభకు ఖమ్మం జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు.

రేపల్లెలో ఆర్. టి. సి. భవనాల ప్రవేశోత్సవం

రేపల్లె, ఆగస్టు 23:— ఇక్కడ నూతనంగా నిర్మించిన ఆర్. టి. సి. భవనాలకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వి. పి. రామారావు (ఐ. ఎ. ఎస్) ప్రారంభోత్సవం చేశారు. కంట్రాక్టరు శ్రీ చేకూరు సీతారామయ్య, సూపరు వైజరు ఇన్‌ఛార్జి శ్రీ టి. హెచ్. ప్రసాదరావు స్వాగతం చెప్పారు. హైవేస్ సూపరింటెండెంట్ శ్రీ సూర్యప్రకాశరావు సభకు అధ్యక్షత వహించారు. డివిజనల్ కంట్రోలర్ శ్రీ ఎం. ఏ. హాలీము ప్రసంగించారు.

రేపల్లె ముఖ్యమైన పట్టణం. అందువల్ల ఇక్కడ డిపో నిర్మించటమేగాక, పొన్నూరునుంచి, హైదరాబాద్ వెళ్ళే బస్సుకు, రేపల్లె నుంచి హైదరాబాద్‌కు నేరుగా ఇక్కడకు టికెట్టు కొన్నవారిని ప్రత్యేక బస్సులో ఇక్కడనుంచి పొన్నూరుకుచేరుస్తారు. ఇది మీకుచాలాసౌకర్యం. ఇక్కడ ఉదయం మీరు బస్సులో బయలుదేరితే సాయంత్రం హైదరాబాద్ వెళ్ళుతారు. మీ అందరి సహకారంతో యీ సంస్థయు కముందు ఇంకెన్నో సౌకర్యాలు కలిగిస్తుందని శ్రీ రామారావు అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీ శ్రీ శివరామయ్య వందన సమర్పణ గావించారు. (మ. వి.)

ఎలెక్ట్రిక్‌షాక్‌కు ఎద్దు చావు

రేపల్లె, ఆగస్టు 21:— అద్దంకి వారి పాలెం రైతు తన జోడెడ్ల బండిని ఆర్. టి. సి. డిపో వద్ద తోలుకు వస్తుండగా ముందువస్తున్న బస్సుకు ఎద్దులు బెదిరి ప్రక్కనున్న ఎలక్ట్రిక్ స్తంభం దగ్గర నేలలో పాతిన తీగకు గ్రుద్దుకున్నాయి. స్తంభం కదిలి కరెంటు ఆ తీగకు ప్రసరించగా ఒక ఎద్దు ఛచ్చిపోయింది.

వరిపైరుకు తెగులు

ఈ తాలూకాలోని కొన్ని గ్రామాలలో వరిపైరుకు స్టైంబోరర్సు అనే పురుగు పట్టి వరిపైరు పెరుగకుండా చంపుతున్నదని ఇదే మాదిరిగా గత రెండు సంవత్సరాలలోను యీ పురుగు వల్లనే పంటలు చాలవరకు తగ్గిపోయిన వని తిరిగి అట్టి ప్రమాదము సంభవించకముందే వ్యవసాయశాఖవారు యీ పురుగు నిర్మూలన చర్యలు తీసుకొనవలెనని రైతులు ఆందోళన చేయుచున్నారు.

శ్రీకాకుళం చెయిర్మన్ తొలగింపు

శ్రీకాకుళం, ఆగస్టు 22:— శ్రీకాకుళం చెయిర్మన్‌పై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించే నిమిత్తం కొందరు కౌన్సిల్ సభ్యుల కోర్కెపై రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ అక్బర్ ఆలీఖాన్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

ఇప్పటి మునిసిపల్ చెయిర్మన్ శ్రీ యం. రామారావు. ఈ సమావేశం ఏర్పాటు చేయవలసిందని 15 మంది కౌన్సిలర్లు రిక్విజిషన్ నోటీసుపై సంతకాలు చేశారు. కాని, సమావేశానికి 12 మంది మాత్రమే హాజరైనారు.

20 మంది కౌన్సిలర్లకు 12 మంది విశ్వాసరాహిత్య తీర్మానం ఆమోదించారు.

శ్రీ రామారావు చెయిర్మన్‌గా ఎన్నుకోబడినప్పుడు తన పదవీకాలం మధ్యలో ఆయన రాజీనామాచేసి, వైస్ చెయిర్మన్ శ్రీ యం. ఏ. రావూఫ్ చెయిర్మన్ కావడానికి అవకాశమివ్వాలని అంగీకరింపబడింది. కాని, ఆ నిర్ణయం ప్రకారం ఆయన రాజీనామా చెయ్యలేదు. అంతట ఆయనను విశ్వాసరాహిత్య తీర్మానంతోపదవినుంచి తొలగించడమైనది.

అమలాపురం కాలేజీ వ్యవహారాల దర్యాప్తుసంఘం నివేదిక

విశాఖపట్టణం, ఆగస్టు 22:— అమలాపురం కాలేజీ వ్యవహారాల దర్యాప్తుకు నియమింపబడిన అయిదుగురు సభ్యుల కమిటీ నివేదించిన రిపోర్టును, ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేటు ఆమోదించినదని తెలుస్తున్నది.

శ్రీనిమ్మగడ్డ నాగభూషణం మృతి

విజయవాడ, ఆగస్టు 22:— ప్రముఖ రైల్వే కంట్రాక్టర్లు వీరమాచనేని సుబ్బారావు అండ్ కంపెనీ భాగస్వామి శ్రీ నిమ్మగడ్డ నాగభూషణం (45) మొన్న సాయంత్రం గుండె జబ్బువల్ల ఆకస్మాత్తుగా మరణించారు.

ఆయనకు ఒక కుమార్తె కలదు.

కాకినాడ, ఆగస్టు 20:— ఒకటవ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నోరి నరసింహం ఇక్కడ 11 వ తేదీని కాలధర్మం చెందారు. స్వాతంత్ర్య సముపార్జనోద్యమంలో యీయన బాగా పనిచేశారు. పట్టణ కాంగ్రెస్ 15 వ తేదీని యీయన మృతికి సంతాపతీర్మానం కావించింది. (మ. వి.)

పొగాకు పరిశ్రమకు ఇతోధికంగా బ్యాంకింగ్ సౌకర్యాలు

గుంటూరుసభలో విజ్ఞప్తి

గుంటూరు, ఆగస్టు 21:— దేశంలోని పరిస్థితుల మార్పులను గమనించి తదనుగుణంగా బ్యాంకులు తమ పద్ధతులను మార్చుకుంటుండాలని బ్యాంక్ ఆఫ్ బరోడా రీజినల్ మేనేజర్ శ్రీ జి. ఎ. దేశపాండే గత ఆదివారం తనకిక్కడ భారత వాణిజ్యమండలి ఏర్పాటు చేసిన సన్మానసభలో సూచించారు.

సభకు ఇండియా టొబాకో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వై. కె. ఎస్. ప్రకాశరావు అధ్యక్షతవహించారు. ఈ జిల్లాలో పొగాకు పరిశ్రమవల్ల 18 కోట్ల రూపాయల విదేశీ మారకం లభిస్తున్నదని అధ్యక్షులు తెలియజేశారు. ఏటా వృద్ధిచెందుతున్న ఈ పొగాకు పరిశ్రమకు బ్యాంకులు యితోధికంగా సౌకర్యాలు కలుగజెయ్యాలని ఆయన కోరారు.

గుంటూరుజిల్లా హోల్‌సేల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ జె. చంద్రమౌళి ప్రసంగిస్తూ, బ్యాంకుల అధికారులు తమవద్దకు పరపతి సౌకర్యాలకోసం వచ్చే ప్రతివారిని అనుమానించడం తగదన్నారు. బ్యాంకులు వర్తక సంఘానికి సాధ్యమైనన్ని విధాల సహాయపడుతుండాలని కోరారు.

ఎగుమతి సరకులపై బ్యాంకులు వడ్డీరేటు తగ్గించాలని శ్రీ కె. రామకృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. అన్ని బ్యాంకులు సమానమైన వడ్డీరేటు తీసుకోవాలని కూడా సూచించారు.

శ్రీ కె. దేశపాండే తన సమాధానంలో తమ బ్యాంకికి యిప్పుడు 170 బ్రాంచీలు కలవన్నారు. తామిప్పుడు తమ ఖాతాదారుల సమస్యలను పరిశీలింపగలుగు తున్నామన్నారు.

శ్రీ జి. టి. డి. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

ఆహార కల్తీ నిరోధక చట్టంక్రింద 9 నెలలు కఠిన శిక్ష

బందరులో మరికొందరికి ఖైదు, జరిమానాలు

బందరు, ఆగస్టు 23 :— ఆహార కల్తీ నిరోధకచట్టంక్రింద బందరు అడిషనల్ మునిసిఫ్ మెజిస్ట్రేటు శ్రీ సత్యనారాయణమూర్తి పెక్కుమందికి శిక్షలు విధించారు.

ఐ. ఆదిశేషు, కొండూరి బాపనయ్యలకు తొమ్మిదేసి నెలలు కఠిన కారాగారశిక్ష విధింపబడింది. వీరు విక్రయించిన నేతిలో నూటికి 90 వంతులు కొవ్వు ఉన్నది. అసలు నెయ్యి నూటికి పదివంతులే వున్నది. డి. లక్ష్మీకాంతరావుకు ఆరు నెలలు కఠినశిక్ష విధింపబడింది. ఈయన అమ్మిన నువ్వుల నూనెలో నూటికి 85 వంతులు వేరుసెనగనూనె కలిపి వున్నది. పుట్టి ధర్మరాజు నూటికి 32 వంతులు నీళ్ళు కలిపి పాలు అమ్మినందుకు ఆతనికి 500 రూపాయలు జరిమానా విధించబడింది. అంతకంటె నీళ్ళు కొంచెం తక్కువగా కలిపి పాలు అమ్మినందుకు బోగి ఆంజనేయులుకు 350 రూపాయలు జరిమానా విధింపబడింది. కె. శివరామయ్యకు, కపిల శ్రీరాములుకు చెరి 200రూపాయలు జరిమానా విధించబడింది. కేసులు పెట్టినవారు మున్సిపలు హెల్తు ఆఫీసరు శ్రీ ఐ. వి. గోపాలరావు. ఈయన రోడ్డుప్రక్క న్యూసెన్సు కేసులుకూడా పెట్టగా అనేకమందికి జరిమానాలు విధించడమైనది. (మ.వి.)

గురజాడ సంచిక ఆవిష్కరణోత్సవం

సెప్టెంబరు 1 వ తేదీన

ఖమ్మం, ఆగస్టు 21 :— మహాకవి గురజాడ శతజయంతి కమిటీ సమావేశం మొన్న యిక్కడ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. విశ్వనాథం అధ్యక్షతన సమావేశమైంది. కార్యదర్శి శ్రీ కొలిపాక మధుసూదనరావు ఖర్చుల వివరాలు రిపోర్టులో నివేదించగా ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి. సభ్యులు శ్రీయుతులు డా. వై. రాధాకృష్ణమూర్తి, హీరాలాల్ మోరియా, పుల్లాభట్ల వెంకటేశ్వర్లు, పబ్బరాజు గోపాలరావు ఇంతవరకు జరిగిన కృషిని గురించి తమ సంతోషాన్ని వెలిబుచ్చుతూ అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు.

గురజాడ కమిటీ పక్షంగా నూతనంగా ప్రచురించిన ప్రత్యేక సంచిక ఆవిష్కరణ జిల్లా కలెక్టరు శ్రీఅసదుల్లా సయూద్ అధ్యక్షతన సెప్టెంబరు 1 వ తేదీన జరుపుటకు నిర్ణయించబడింది. ప్రస్తుత కమిటీ రద్దు అవుటకు ఆమోదిస్తూ నిర్ణయించడమైనది.

భారత సాహిత్య కళా పరిషత్తు సంస్థ వారు త్వరలో హిందూస్థానీలో ప్రకటించ తాము సంకల్పించిన గురజాడ ప్రత్యేక సంచిక కృషిని అభినందిస్తూ, సంచిక ప్రచురణలో ఇతోధిక ప్రోత్సాహ సహకారాలు యిచ్చుటకు నిశ్చయించుకున్నారు.

కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్. విశ్వనాథం ప్రసంగిస్తూ, ప్రత్యేక సంచిక వెలువరించడంలో ఎక్కువ శ్రద్ధ వైకొని కృషిచేసిన మిత్రులను అభినందించారు. సంచికకు దయతో ఆర్థిక సహాయమొనరించిన కలెక్టరుకు, మున్సిపలు చైర్మన్, సభ్యులకు, మిత్రులకు కృతజ్ఞత చెప్పారు. (మ. వి)

సింకారా

టెండరు కాల్ నోటీసు

నం. 1166 : దిగువ పనులకు సీల్డు టెండర్లు నిర్ణీత ప్రోఫార్మాలో 'ఏ' అంతకు పైతరగతి రిజిష్టర్డు కంట్రాక్టర్లనుంచి దిగువసంతకందారుచే 3—10—63 మ. 3గం.ల వరకు తీసుకొనబడి ఆదేరోజు సా. 3—30 గం. కు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షములో తెరవబడును. టెండరు ఫారములు సెట్టు 1 కి రు. 10— చెల్లించి దిగువ సంతకందారు ఆఫీసునుండి పొందవచ్చును. సదరు సొమ్ము దరిమిలా పి. డబ్ల్యియు. డి. ఫారం—ఎఫ్ 2 లో డ్రా చేయబడవలసి వున్నది. పనులు 31—3—64 కు పూర్తిచేయవలెను.

టెండర్లు స్వీకరింపబడు తుదితేదీన కాల్ నోటీసు అమ్మబడదు. ఏ టెండరుగాని, అన్ని టెండర్లుగాని ఎట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు పై అధికారికి హక్కు కలదు.

ఆ యా పనులకు ఎదుట తెలిపిన ధరావతుసొమ్ము నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు లేక నేషనల్ డిఫెన్సు సర్టిఫికెట్ల రూపంలో బలిమెల, డాం ప్రాజెక్టు, ఆర్తు డాం డివిజన్, ఎగ్జిక్యూటివు యింజనీరుపేర, సక్రమంగా హామీపెట్టి, టెండరుతో జతపరిచి పంపవలెను. ఇతర వివరములు, పని షరతులు, స్పెసిఫికేషను, ఆఫీసు వేళలలో దిగువ సంతకందారు ఆఫీసునుండి పొందవచ్చును.

పనుల జాబితా

పని ఒక్కొక్క రీచికి ఎదుట తెలిపిన వివరములు "మెటీరియల్సు కలెక్షను, రవాణా, ఆయా చోట్ల కంప్లీటుగా పరచుటసహా, డాం బేస్‌మీద, డౌన్‌స్ట్రీం రాకెట్‌లో మరియు స్పిల్ మెటీరియల్సు ఏర్పాటు" దిగువ యివ్వబడినవి. (ఏ) సుమారుఎస్టిమేటుఖరీదు (బి) ధరావతుసొమ్ము

1.	రీచ్ ఆర్. డి. 2300 నుంచి 2500	(ఏ)4,71,000—	(బి)4710—
2.	రీచి ఆర్. డి. 2500 నుంచి 2750	(ఏ)5,69,000—	(బి)5690—
3.	రీచి ఆర్. డి. 2750 నుంచి 3000	(ఏ)5,69,000—	(బి)5690—
4.	రీచి ఆర్. డి. 3000 నుంచి 3300	(ఏ)5,57,000	(బి)5570—
5.	రీచి ఆర్. డి. 3300 నుంచి 3600	(ఏ)4,91,000—	(బి)4910—
6.	రీచి ఆర్. డి. 3600 నుంచి 3900	(ఏ)4,91,000—	(బి)4910—
7.	రీచి ఆర్. డి. 3900 నుంచి 4200	(ఏ)4,68,000—	(బి)4680—
8.	రీచి ఆర్. డి. 4200 నుంచి 4500	(ఏ)4,05,000—	(బి)4050—
9.	రీచి ఆర్. డి. 4500 నుంచి 4900	(ఏ)5,01,000—	(బి)5010—
10.	రీచి ఆర్. డి. 4900 నుంచి 5300	(ఏ)4,48,000	(బి)4480—

జి. ఎన్. దాస,
ఎగ్జిక్యూటివు యింజనీర్,
అర్తు డాం డివిజన్, బలిమెలడాం ప్రాజెక్టు, ఒరిస్సా.

పరమానందము

గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించె పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటె ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి లోపికన లాదుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!



గొల్లభామ మార్కు
పూర్తి మీగడగల తియ్యని గడ్డ పాలు
NESTLÉ
నెస్సల్ ఉత్పాదన
JWT-NP 2659 (B)

మద్రాస్ గవర్నర్ దంపతులకు నర్సరావుపేటలో స్వాగతం

నర్సరావుపేట, ఆగస్టు 24 :— నాగార్జునసాగర్‌నుంచి శ్రీశైలంపోవుతున్న మద్రాసు గవర్నర్ దంపతులు శ్రీ విష్ణురాం మేధి శ్రీమతి మేధి నర్సరావుపేట పురపాలకసంఘ కార్యాలయంవద్ద కొద్దిసేపు ఆగారు. పురపాలకసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎం. వి. ఆర్. కే. కొండలరావు తుమ్మల రామకోటయ్య గవర్నర్‌కు పూలమాలలువేసి సత్కరించారు.

నెర్విటాల్

నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవయుక్తముగా చేయబడినది.

8 ఔ సీసా 5-75 పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.

తిరుమల-తిరుపతి దేవస్థానములు

బస్సు రవాణా డిపార్టుమెంటు, తిరుపతి

వేలం నోటీసు

పనికిరాని బస్సులు,మరియు బస్సు, లారీభాగములు మరియు ఇంజను బ్లాకులు, సిలెండర్ హెడ్‌లు, క్రాంక్ షాప్టులు, గేర్ బాక్సులు, ఆక్సిల్సు డిఫరెన్షల్ హౌసింగులు, రేడియేటర్లు, బ్యాటరీలు, టైర్లు,ట్యూబులు వంటి పనికిరాని ఆటోమొబైల్ భాగముల వివిధ ఉపకరణములు, స్క్రాప్‌ల బహిరంగ వేలము తి. తి. దేవస్థానం ప్రెస్ కాంపౌండు,తిరుపతిలో 9—9—1963 సోమవారం ఉ.11—00 లకు జరుపబడును. ఇతర వివరములకు, షరతులు నిబంధనలకు జనరల్ మానేజరు, తి. తి. దేవస్థానంలు, తిరుపతికి వ్రాయండి.

తిరుపతి, (సం) సి. అన్నారావు,
21—8—1963. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆగ్నేయ రైల్వే

లోకల్ అండ్ ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ పుస్తకముల గల్లంతు

దిగువ ఎక్స్‌ఛేంజ్ పుస్తకములు వాల్తేరు డివిజన్, రాయఘడ్ టెలిఫోన్ స్టేషన్ల ఇన్‌ఛార్జి ట్రావెలింగ్ టిక్కెట్టు ఎగ్జామినర్ పోగొట్టుకున్నట్లు తెలియజేయబడింది.

(1) లోకల్ ఎక్స్‌ఛేంజ్ బుక్కు నం. 075450 నుంచి 075499 వరకు, అందులో 075476 నుంచి 075499 వరకు అకౌంటు ఫాయిల్సు పూర్తిగా వాడబడినవి. (2) ఫారిన్ ఎక్స్ఛేంజ్ బుక్కు నం. 241600 నుండి 241699 వరకు అందులో 24612 నుంచి 24649 వరకు ఫాయిల్సు వాడినవి (3) ఏ ఎం 183 బుక్ నం: 102250 నుంచి 102299 వరకు అందులో 102284 నుంచి 102299 వరకు ఫాయిల్సు వాడినవి (4) ఏ. ఎం. 146 (కం.42) బుక్ నం. 425350 నుంచి 425399 వరకు అందులో 425385 నుంచి 425399 వరకు ఫాయిల్సు వాడినవి.

అవి మోసకృత్యంగా వాడబడకుండా ప్రజలు కనిపెట్టి ఉండవలసిందిగా కోరబడుతున్నారు. ఈరశీదులు కనబడినచో సమీపమునగల స్టేషన్ మాస్టరుకు వెంటనే తెలియజేయండి.

డివిజనల్ కమర్షియల్
సూపరింటెండెంట్ - వాల్తేరు.

కాఫీ బోర్డు

బెంగుళూరు-1.

1963, సెప్టెంబరు నెలకు పూల్ కాఫీ అమ్మకపు, బహిరంగ పూల్ కాఫీ వేలముల, స్థానిక అమ్మకముల ప్రోగ్రాము.

పూల్ కాఫీ అమ్మకము, బహిరంగ పూల్ కాఫీ వేలము, స్థానిక కాఫీ అమ్మకములు 1963 సెప్టెంబరునెలలో దిగువ తెల్పిన చోట్లలో ఆయా వాటికి ఎదురుగ తెల్పబడిన తేదీలలో జరుపబడును.

పూల్ కాఫీ అమ్మకములు

1.	విజయవాడ	10—9—63
2.	మైసూరు	19—9—63
3.	కోయంబత్తూరు	30—9—63

1963 సెప్టెంబరు నెలలో బహిరంగ పూల్ కాఫీ వేలములు లేవు.

స్థానిక కాఫీ అమ్మకములు

1.	విజయవాడ	9—9—63
2.	గుంటూరు	12—9—63
3.	మద్రాసు	16—9—63
4.	బెంగుళూరు	13—9—63
5.	కొట్టాయం	16—9—63
6.	తిరుచ్చి	18—9—63
7.	తంజావూరు	20—9—63
8.	మధురై	25—9—63
9.	పాలంకోట	27—9—63
10	ఆదోని	25—9—63
11.	బళ్ళారి	27—9—63
12.	ఢిల్లీ	30—9—63
13.	కలకత్తా	30—9—63

ఫలితముల ప్రకటన తేదీని గురించిన వివరములు అమ్మకపు కేంద్రముల వద్ద నోటీసు బోర్డులలో తెలుపబడును.

ఆర్. నతీష్ చందర్
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసర్‌కుగాను

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH

పెకింగ్ సభలో రష్యాపై తీవ్ర ఆరోపణలు

సమావేశంనుండి సోవియెట్ విలేఖరుల వాకౌట్

పెకింగ్, ఆగస్టు 25:— సోవియట్‌యూనియన్‌ను, మాస్కో అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికనుతీవ్రంగా విమర్శిస్తూ పెకింగ్‌లోనిన్నజరిగినబహిరంగసభలో ప్రసంగాలుజరిగాయి బహిరంగ సభకు హాజరయిన సోవియట్‌పత్రికా విలేఖరులు అసమ్మత సూచకంగా సమావేశం నుండి వెళ్లి పోయారు.

పెకింగ్‌లో ఇటీవల సోవియట్ దౌత్య ప్రతినిధులు, విలేఖరులు బహిరంగ సభలనుండి వాకౌట్ చేయడం ఇది నాలుగోసారి. సోవియట్ విలేఖరులతోపాటు ఒక జెక్ విలేఖరి కూడా సమావేశం నుండి వెళ్లి పోయారు. పోలెండు, తూర్పుజర్మనీ విలేఖరులుమాత్రం సభలోనే వుండి పోయారు.

సమావేశానికి దౌత్య ప్రతినిధులు ఎవరూ హాజరు కాలేదు. ఇటీవల హిరోషిమాలోజరిగిన అణ్వస్త్ర వ్యతిరేక మహాసభలో చైనీస్ ప్రతినిధులు సాధించిన విజయాలను ప్రశంసించడానికి ఈ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. మొత్తం 10వేలమంది ప్రజలు మాత్రం హాజరయ్యారు.

హిరోషిమా సభకు హాజరయిన చైనీస్ ప్రతినిధివర్గ నాయకుడు చావ్—పో—చూ, సోవియెట్ ప్రతినిధులతో హిరోషిమా సభలో జరిగినసంఘర్షణగురించి అరగంటసేపు వివరించారు. హిరోషిమా సభను విచ్ఛిన్నం చేయడానికి సోవియెట్ ప్రతినిధులుపిచ్చెన ఎత్తుగడలు అవలంబించారని చైనీస్ ప్రతినిధివర్గ నాయకుడు ఆరోపించారు.

చైనీస్ పత్రికలలోసోవియట్‌యూనియన్‌ను నిందిస్తూ ప్రచారం కొనసాగుతున్న సమయంలో ఈ బహిరంగ సభ జరిగింది. భారత దేశానికి సోవియట్‌రష్యా సహాయం, యుగోస్లావియాలో కృశ్చేవ్ పర్యటన గురించి వ్యాసాలను పెకింగ్ పత్రికలు ప్రకటించాయి. కృశ్చేవ్‌రివిజనిష్టు విధానాన్ని దుయ్య బడుతూ అల్బేనియా పత్రిక వ్రాసిన సంపాదకీయాన్ని తిరిగి పెకింగ్‌పత్రికలు ప్రకటించాయి

మీర్‌ఆలమ్ మండీ అభివృద్ధికి రు. 1 లక్ష

హైదరాబాద్ కార్పొరేషన్ నిధినుంచి ఖర్చుచేయాలని మంత్రి శ్రీ అలపాటి ఉత్తర్వు

హైదరాబాద్, ఆగస్టు 23:— హైదరాబాద్ నగరంలోని పెద్దకూరగాయల మార్కెట్ అయిన మీర్‌ఆలమ్‌మండీని నిన్న ఉన్నతస్థాయి మంత్రివర్గ బృందం పరిశీలించింది. మేయర్, కమిషనర్‌లు కూడా వారివెంట ఉన్నారు.

ప్రస్తుతం ప్రయివేట్ వ్యక్తుల పరిపాలనలో ఉన్న ఆమండి "చాలా అస్తవ్యస్థ స్థితి"లో ఉన్నది. ఈ మండి జంటనగరాల అవసరాలను గత ఆరుదశాబ్దాలుగా తీరుస్తున్నది. పూర్వం ఇది సాలార్‌జంగ్ ఎస్టేట్ క్రింద ఉండేది.

ఈ ఏర్పాటు విషయంలో కార్పొరేషన్ ఎప్పుడు కలుగజేసుకోలేదు. సాలార్‌జంగ్‌మరణించినతర్వాత ఆ ఎస్టేట్ కమిటీచేతిలోకి వెళ్లింది.

ఈ మండి పారిశుద్ధ్య ఏర్పాట్ల విషయంలో ఎప్పటికప్పుడు మునిసిపాలిటీకి అనేక ఫిర్యాదులు వస్తున్నవి.

ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్, భవన నిర్మాణశాఖమంత్రి శ్రీ మీర్ అహ్మద్‌అలీఖాన్, మున్సిపల్ పరిపాలనశాఖమంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్య, మేయర్ శ్రీమతి కుముదినీ దేవి, కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్‌లు స్వయంగా పరిస్థితిని పరిశీలించడానికి మండిని సందర్శించారు.

వీరు వస్తున్నారనే సమాచారం ఎలాగో తెలిసి, మార్కెట్టును"బాగా"ఉండేటట్లు చూడడానికి మున్సిపల్ సిబ్బంది యత్నించింది.

ప్రస్తుత మున్సిపల్‌చట్టాలకు అనుగుణంగా మార్కెట్టు ప్రాంతంఅంతా ఉండేటట్లు వెంటనే చర్య తీసుకోవాలని మంత్రి శ్రీ వెంకటరామయ్య కమిషనర్‌కు ఆదేశించారు.

ఈ మండి అభివృద్ధికి కార్పొరేషన్ నిధుల నుంచి ఒక లక్షరూపాయలు ఖర్చుచేయాలని మంత్రి ఉత్తర్వు చేశారు.

ఆ మండిలో పారిశుద్ధ్య పరిస్థితులను చక్కదిద్దడానికి కమిషనర్ సత్వరచర్యలు తీసుకున్నారు. మున్సిపల్ ఇంజినీరింగ్, ఆరోగ్య సిబ్బంది ఆదేశాల ప్రకారం అభివృద్ధిపనులను కొనసాగించాలని మండి యజమానులకు, కమిషనర్ నోటీసు ఇచ్చారు.

మండి యజమానుల, మున్సిపల్ భూమిని విడివిడిగా తేల్చడానికి ఒక పథకాన్ని రూపొందిస్తున్నారు. మండి అభివృద్ధికయే ఖర్చును యజమానులే భరించాలని కోరుతారు. ఎట్టి చర్య తీసుకోబడనిపక్షంలో, ఆ పనిని కార్పొరేషన్ చేపట్టి, యజమానులనుంచి ఖర్చును రాబట్టవచ్చు.

రాష్ట్రాలలో చీడల నివారణకు చర్యలు

ప్రస్తుతం వున్న చట్టాలసవరణకు సూచన

ఢిల్లీ, ఆగస్టు 25 :— రాష్ట్ర ప్రభుత్వాలు చీడల నివారణ చట్టాలు సవరించాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. చీడల నివారణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించుటకై చట్టాలను సవరించడం మంచిదని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది.

ప్రస్తుతం ఉన్న చట్టాలను అనుసరించి ప్రభుత్వంనిర్బంధంగా చీడల నివారణ కార్యక్రమాలు జరుపడానికివీలులేదు. ప్రభుత్వం తీసుకునే చర్యలకు రైతులు అభ్యంతరం చెప్పడానికి వీలుంది. రైతులు ప్రభుత్వచర్యలను వ్యతిరేకించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

కార్మికునికి న్యాయం చేకూర్చినప్పుడే పారిశ్రామిక శాంతి

రక్షణమంత్రి శ్రీ చవన్ అభిభాషణ

బొంబాయి, ఆగస్టు 25:— పారిశ్రామిక శాంతి, సామరస్యాలు కాపాడ వలెనంటే కార్మికునికి—శ్రమజీవునికి సరియైన న్యాయంచేకూరేటట్లు చూడవలసి ఉన్నదని కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నిన్న ఇక్కడ అభిభాషించారు.

ఇటీవల బొంబాయిలో జరిగిన సమ్మెను గురించి ఆయన ప్రత్యక్షంగా పేర్కొనక పోయినప్పటికీ అన్యాపదేశంగా ఆవిషయాన్ని ప్రస్తావించారు. సమఉజ్జీతో కూడిన మానవ సంబంధాలుగల ఒక సమాజంలో ఒకమనిషి మరొక మనిషిని పీడించి, దోపిడిచేసేపద్ధతి ఉండరాదని, ఇట్టిది లేకుండా చేయడం జాతీయలక్ష్యాలలో ఒకటి అని శ్రీ చవన్ పేర్కొన్నారు. ఇది లేనినాడు పారిశ్రామిక శాంతిసామరస్యాలను సాధించడం కష్టమని ఆయన అన్నారు.

పారిశ్రామిక కార్మిక చట్టాలలో ఒకసంవత్సరం డిప్లమోకోర్సుకు శ్రీ చవన్ నిన్నసాయంత్రం ఇక్కడ కిషన్‌చంద్ చెల్లారామ్ లా కళాశాలలో ప్రారంభోత్సవం జరుపుతూ ప్రసంగించారు. శ్రీ చవన్ మొన్నరాత్రి ఇక్కడికివచ్చేశారు.

బొంబాయిలో జరిగిన మునిసిపల్ పనివారల సమ్మెను గురించి, సమ్మెముగిసిన అనంతరం గలపరిస్థితిని గురించి శ్రీ చవన్, ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్‌తో చర్చించారని తెలుస్తున్నది.

పనివారల కష్టాలు తాముపూర్తిగా గ్రహించామని, వారిపట్ల తమకుపూర్తి సానుభూతి కలదని, వారికి ఏవిధంగాను అన్యాయం జరిగేటట్లు తాముచూడబోమని శ్రీ కన్నంవార్, శ్రీ చవన్‌కు హామీ ఇచ్చారని తెలుస్తున్నది.

కమ్యూనల్ జి. ఓ. రద్దు అనుచితం

వెనుకబడినజాతులసంఘం నాయకుల విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 23:— షెడ్యూల్డు కులాలకు, తెగలకు, ఇతర వెనుకబడిన జాతుల వారికి సాంఘికన్యాయం చేకూర్చడానికి వీలుగా ఏర్పాటు చేసిన జి.ఓ. అమలుజరిపే నిబంధనలను సంజీవరెడ్డి ప్రభుత్వం మార్చడం అభివృద్ధి నిరోధకమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ వెనుకబడినతరగతుల సంఘం నాయకులు నిన్న ఇక్కడ సమావేశమై తమ ఆందోళనను వ్యక్తంచేశారు.

మనిషికీ, మనిషికీ వ్యత్యాసం చూపుతూ జి. ఓ. అలోనూ, చట్టం నిబంధనలలోనూగల సౌకర్యాలను ఈ ఉత్తర్వు తగ్గించివేస్తుందని నిన్నటి సమావేశం అభిప్రాయపడింది.

1962 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రిపదవిని స్వీకరించినప్పుడు అన్ని జి. ఓ. లను గౌరవిస్తానని హామీ ఇచ్చారనీ, ఇప్పుడు ఇలా చేయడం చాలా గర్హనీయమని ఈ సమావేశం తీర్మానించింది.

విద్యాసంస్థలలో ఉపయోగించే రిజిస్టర్లలో 'ఇతర వెనుకబడిన తరగతులు' అనే 'కాలం' తీసివేయడంవల్ల తమకు మరింత అన్యాయం కలిగినదనీ, జూలై 19 వ తేదీన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వద్దగల ఫైళ్లనుప్రమోషన్లలో కొత్త ప్రతిపాదనలు సూచించడానికి ఆయా శాఖలకు పంపమని శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వం మరొక ఉత్తర్వు జారీచేసిందనీ, సంజీవయ్య మంత్రివర్గం జారీచేసిన జి. ఓ.లోని రిజర్వేషన్ సూత్రాలను అమలుజరపకుండా చేసిందనీ ఈ సమావేశం విమర్శించింది.

తమ ఇబ్బందులను, కష్టాలను తొలగించుకొడానికి వెనుకబడిన తరగతుల, విద్యార్థులు, నాయకులు, వివిధ సంస్థలు ఆందోళన చేయాలని, సమావేశాలు జరపాలని ఈ సమావేశం తీర్మానించింది.

శాసనసభ్యుడు శ్రీ గౌతు లచ్చన్న ఈ సంఘానికి అధ్యక్షుడు. ఆయన తమ సంఘం కొత్త కార్యవర్గంలో శ్రీయుతులు ఎస్. యాగంటి, ఎన్. వీరాచారి, కె. నారాయణరావు, (ఉపాధ్యక్షులు) పోలం వీరయ్య, అల్లం మాణిక్యాలరావు, వీరప్పరెడ్డి (ప్రధాన కార్యదర్శులు), కోడె అప్పారావు, జె. బి. ఎన్. రావు, ఆర్. రామచంద్రగౌడ్ (కార్యదర్శులు) గార్లను నియమించారు.

ప్రముఖ నాయకుడు శ్రీ ఎస్. నాగప్ప కూడా చర్చలలో పాల్గొన్నారు.

దార్-ఉల్-సలాం కేసు :

ప్రతివాదుల రాజీ ప్రయత్నాల వైఫల్యం

హైదరాబాద్, ఆగస్టు 25:— దార్-ఉల్-సలాం కేసులో రాజీ ప్రయత్నాలు విఫలమయాయని నలుగురు ప్రతివాదులు నిన్న ఫస్టు అడిషనల్ చీఫ్ సిటీ సివిల్ కోర్టుకు విన్నవించుకున్నారు.

అఖిల భారత-మజ్లీస్—ఇ—ఇత్తెహాద్—ఉల్—ముస్లమీన్,ఆంధ్రప్రదేశ్ మజ్లీస్ ఇత్తెహాద్-ఉల్—ముస్లమీన్, మజిలీ—ఇ—తమీర్—ఇ—మిలాత్, బేగం నూర్—ఇ—ఆలం, దార్ ఉల్—సలాం కేసులోని నలుగురుప్రతివాదులు రాజీ సంప్రతింపులకు కేసు విచారణ రెండు వారాలపాటు వాయిదా వేయించవలసిందిగా కోర్టును అర్థించారు. కోర్టు వారి కోరికప్రకారం కేసు విచారణ వాయిదా వేసింది. కాని రాజీ సంప్రతింపులు ఫలించ లేదు. అందువలన కేసు విచారణను కోర్టు తిరిగి నిన్న సాగించింది.

అఖిలభారత మజ్లీస్ తరఫున హాజీమహమ్మద్ మషిక్ విచారణ నిన్న జరిగింది.

ఈ సాక్షి వయస్సు అరవై సంవత్సరాలు.

ఇంతవరకు ఈ కేసులో పదకొండుమంది సాక్షుల విచారణ జరిగింది. వీరిలో తమీర్—ఇ—మిలాత్ తరపుసాక్షులు ఏడుగురు.

క్రాసు పరీక్షలో సాక్షి ఇలా చెప్పాడు:— "షూరాను గురించి నేను ఎరుగుదును. అయితే వారి పేర్లుమాత్రం చెప్పలేను. కనిపిస్తే వారిని గుర్తు పట్ట గలను. శ్రీ హబీబ్ మహమ్మద్‌ఖాన్, శ్రీ అబ్దుల్ అజీజ బంజార్దర్‌పేర్లు విన్నాను.

ఈ దావాకు సంబంధించినకొంత ఆస్తివేలం సందర్భంగా నేను కరీంనగర్‌కు వెళ్ళానవేమాట నిజంకాదు. ముంలాకతీ మజ్లీస్—ఇ—ఇత్తెహాద్—ఉల్—ముస్లమీన్‌కు దావా ఆస్తిని కొన్నారని మాత్రం విన్నాను".

కాంగ్రెస్‌లో ముఠాతత్వాలు అంతరిస్తేనే సంస్థ పురోభివృద్ధి

బొంబాయిలో కాంగ్రెస్‌వాదులకు కేంద్రమంత్రి శ్రీ పాటిల్ హెచ్చరిక

బొంబాయి, ఆగస్టు 20 :— కాంగ్రెస్‌లో అతివాద, మితవాద పక్షాలనే విభేదాలు ఏర్పడడం శోచనీయమని, ఈ వ్యాధి సత్వరం నిర్మూలింపబడితే తప్ప కాంగ్రెస్ జయప్రదంగా ముందుకు వేయజాలదని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న బొంబాయిలోని కాంగ్రెస్ వాదులను హెచ్చరించారు.

కొత్తగా ఏర్పాటైన బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్, కాంగ్రెస్‌లో ఈ వ్యాధిని ప్రవేశపెట్టినవారు కమ్యూనిస్టులేనని ఆరోపించారు. దురదృష్టవశాత్తూ కొద్దిమంది కాంగ్రెసువాదులు ఈ దుష్ప్రచారానికి బలికావలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

"కాంగ్రెస్‌సంస్థలో అల్లుకున్న అంతరంగిక కలహాలు, ముఠాతత్వాలు అంతరించాలి. కాంగ్రెస్‌సంస్థ మనగలగాలంటే, ముమ్ముందు కూడా అది ప్రజలకు సేవచేయాలంటే ఇవి సత్వరం అంతరించడం ఎంతైనా అవసరం"— అని వక్కాణించారు శ్రీ పాటిల్.

ఇందుకు ఆయన కేరళ రాష్ట్రంలో వ్యవహారాలను తార్కాణంగా పేర్కొన్నారు. కేరళ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రిపైన, అలాగే ముఖ్యమంత్రి కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడిపైన పరస్పరం ఆరోపణలు చేసుకోడం ఎంతైనా శోచనీయమని,తామనుకున్న అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షునిపై ఉన్నట్లయితే కేరళ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుని తొలగించి ఉండేవారమని సభికుల హర్షధ్వానాలమధ్య శ్రీ పాటిల్ ప్రకటించారు.

గాంధిమహాత్ముడు నాయకత్వం వహించిన కాలంలో కాంగ్రెస్‌సంస్థ ఒక గొప్ప ప్రజాస్వామిక సంస్థగా వెలుగొందినదని, ఇప్పుడు అట్టి ప్రజాస్వామిక చైతన్యం సంస్థలో కనుపించడంలేదని ఆయన అన్నారు.

శ్రీ కామరాజ్ పథకం, సంస్థలో సేవచేయాలనే అభిలాషను, చైతన్యాన్ని రేకెత్తించగలదని ఆయన ప్రశంసించారు. ఆపథకం ప్రతిపాదనకు వచ్చినప్పుడు ప్రధాని నెహ్రూకు రాజీనామా సమర్పించినవారిలో తాముప్రథములని, మంత్రిపదవిని త్యజించాలనే తమనిర్ణయం తిరుగులేనిదని, ఇహతాముతిరిగి ఎన్నడూ మంత్రిపదవిలోకి రామని, సంస్థకే తాము అంటిపెట్టుకుని ఉంటామని శ్రీ పాటిల్ తెలియజేశారు.

ఏమైనప్పటికీ మంత్రిగా తమ అనుభవాన్ని తమతరవాత వచ్చేవారికి అవసరమైతే చెప్పి వారికి తోడ్పడగలమని తాముప్రధాని నెహ్రూకు హామీ ఇచ్చానని కూడా ఆయన అన్నారు.

బొంబాయి ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షపదవి నుంచి విరమించుకుంటున్న శ్రీ బి. యం యాగ్నిక్‌కు శ్రీ పాటిల్ తమజోహార్లు అర్పిస్తూ ఆయన సేవలను ప్రశంసించారు.

బొంబాయిలో సమ్మెజరిగిన సందర్భంలో పరిస్థితిని చాలాసమర్థతతో నిర్వహించినందుకు ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్‌ను, హోంమంత్రిని కూడా ఆయన ప్రశంసించారు.

కల్తీనూనె అమ్మినందుకు రు. 500 ల జరిమానా

ఆకివీడు, ఆగస్టు 24 :— ఆకివీడు గ్రామ కాపురస్తులు శ్రీ సన్నిధి పుల్లయ్య కొబ్బరి మానెలో నూటికి 85 వంతులు వేరుశనగనూనె కలిపినందుక్కు ఆయనకుభీమవరంలో అడిషనల్ డిస్ట్రిక్టు మునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ కె. వి. రాఘవరావు 500 రూపాయలు జరిమానా విధించారు. ఆకివీడు పంచాయితీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కేసు పెట్టారు.

తూర్పుకోస్తాపొడవునా జంటరైలుమార్గం

రు. 65 కోట్ల వ్యయంతో నిర్మాణానికి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 24:— ముమ్ముందు హెచ్చుకానున్న రవాణా, రాకపోకలరద్దీని దక్షిణానికి మరలించే నిమిత్తం తూర్పుకోస్తా పొడవునా రు 65 కోట్లవ్యయంతో జంటరైలుమార్గం నిర్మించడానికి తామునిర్ణయించు కున్నామని ఆగ్నేయరైల్వే (కలకత్తా) అధికారి శ్రీ హ్యాటానాలిన్ నేడిక్కడ పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

ఆగ్నేయరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ జి. డి. ఖండేల్వాల్, నిన్నరాత్రి ఇక్కడికి వచ్చి తిరిగి నేటి ఉదయం మద్రాసు వెళ్లారు. ఆయనతో పాటు వచ్చిన శ్రీ హ్యాటానాలిన్ తరవాత పత్రికా విలేఖరులకు పై విషయాన్ని వెల్లడించారు.

వాల్తేరుస్టేషన్‌వద్ద ఇప్పుడు రోజుకు దాదాపు 400 వాగన్లు మార్పిడి చేయడం జరుగుతున్నది. కాని ముమ్ముందు హెచ్చుకానున్న రద్దీదృష్ట్యా ఇదిచాలదు. కనుక మూడవప్రణాళిక ఆఖరునాటికి వాల్తేరువద్ద రోజుకు 700 వాగన్ల మార్పిడి జరగడానికి పథకాలు రూపొందించ బడినాయి. ఖరగ్‌పూర్—విజయనగరంల మధ్యగల తూర్పుకోస్తాతీరం పొడవు 703 కిలోమీటర్లు. ఇందులో 190 కిలోమీటర్లదూరం పూర్తిగా ఆంధ్రప్రదేశ్ లోపల ఉంటుంది. అంచాత ముమ్ముందు రవాణా, రాకపోకలరద్దీ హెచ్చగలదనే దృష్టితో 65 కోట్ల రూపాయల వ్యయంతో తూర్పుకోస్తా పొడవునా జంట—రైలుమార్గం నిర్మించడానికి నిర్ణయించబడింది, జంటరైలుమార్గం నిర్మించడమేకాక ఆంధ్రప్రదేశ్ భూభాగంలోగల 12 స్టేషన్లవద్ద లూప్‌లైన్లు రు. 1 కోటి వ్యయంతో విస్తృతం చేయబడుతున్నాయి. వాల్తేరువద్ద ఇప్పుడున్న రవాణా, రాకపోకలసౌకర్యాలు చాలడంలేనందున మరోపెద్దయార్డు నిర్మించడానికి కొత్తస్థలం నిర్ణయించుకోబడింది. ఈ యార్డు పూర్తి అయినప్పుడు బండ్ల రాకపోకలకైన్ను ఎక్కువగా ఏర్పడి, ఎంతోసౌకర్యంగా ఉంటుంది. వాల్తేరు వద్ద ఒక ప్రధానమైన డీసెల్ ఇంజిన్లషెడ్ కూడా నిర్మించనున్నారు. దీనిలో 60 డీసెల్ ఇంజన్లను అట్టిపెట్టవచ్చు. దీని నిర్మాణానికి సుమారు 6 కోట్లరూపాయలు వ్యయంకాగలవు.

పలాసావద్ద యార్డును రు. 60 లక్షల వ్యయంతో పునర్నిర్మాణం చేయడానికి కూడా ఆగ్నేయరైల్వే పూనుకున్నది. ఇదికాక వాల్తేరు వద్ద ఆధునికసౌకర్యాలతో రు 32 లక్షల వ్యయంతో ఒక నూతన ఆధునికస్టేషన్ భవనం నిర్మించడానికి కూడా నిర్ణయం జరిగింది.

హైదరాబాద్, ఆగస్టు 23:—గత ఆదివారం నాడు వివేకవర్ధిని కళాశాలలో అమెచ్యూర్ ఆరేటర్స్‌క్లబ్ ఆధ్వర్యంక్రింద అరవింద జయంతి జరిగింది.డాక్టర్ మధుసూదనరెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీయుతులు శత్రుఘ్న, జి.వెంకట నారాయణరావు, ఎన్. మధుసూదనరాజ, గోపాలరావు రమేశ్‌బాబు ప్రసంగించారు.

చేతి పనులు

మీ కుపయోగించే వెన్నో ఉన్నాయి

ఈ క్రింద వివరించినవన్నీ అతి చౌకగా చాల సులభంగా, మీకు మీరే స్వంతంగా తయారు చేసుకొనే అతి తేలికపద్ధతులు "చేతిపనులు" అనే తెలుగు పుస్తకంలో పూర్తిగా ఉన్నాయి. ప్రతివారికి చాల సులభంగా అర్థంఅయేలా చక్కగా వివరిస్తూ వ్రాయబడ్డాయి.

పరిమళాలు	జబ్బుపడిన తేర్చేవి	కోడి పొవుటకు	రోగనివారణకు
గులాబి అత్తరు	ఉత్సాహాన్నిచ్చేవి	తామర పోగొట్టేవి	శరీర నొప్పులకు
మల్లెల అత్తరు	అశ్వగంధ పాకం	తాంబూల మాత్రలు	బలహీనతకు
సంపెంగ అత్తరు	రత్నపురుష	అయిన్‌క్రీంలు	గుండెజబ్బుకు
పువ్వుల అత్తర్లు	మంచి షర్బత్తులు	వార్నీషులు	రక్తపోటుకు
చలవ నిమ్మనూనె	దంతరక్షణ	అందాన్నిచ్చేవి	సామాన్య జ్వరం
అగరు నూనె	చిగుళ్ల రక్తంకట్టేవి	బట్టతలకు	విషపడిశం
పువ్వుల నూనెలు	దుర్వాస పాపేవి	వేడి తగ్గించేవి	అతిమూత్రం
తామరపువ్వు నూనె	పంటి పోటికి	మంచి వంట జిగురు	అజీర్ణానికి
నిమ్మపువ్వు నూనె	దంతాల గట్టికి	పురుగుల నశింపుకు	తలనొప్పికి
మల్లెల తలనూనె	మంచి పండ్లపొడులు	పురుగుల కాట్లకు	నడుం నొప్పికి
మంచి సెంట్లు	వివిధటూత్‌పేస్టులు	ముఖవిలాసిని	మూత్ర శంకకు
పువ్వుల సెంట్లు	చిగుళ్ల బలానికి	కంటికి కాటుక	కడుపునొప్పికి
గులాబి పన్నీరు	విలాసానికి	చర్మ తెలుపుకు	మలబద్ధం
మంచి హేరాయిలు	శరీర తేజస్సుకి	చెమట పోవుటకు	కురుపులకు
వేసిలైనులు	శిరోజాలు పెంచేవి	నల్లుల నశింపుకు	కాట్ల విషాలకు
అగరు వత్తులు	పెదిమెల రంగు	రకరకాల సిరాలు	మలేరియాకు
ఆరోగ్యపాకాలు	శిరోజాల రంగు	దీపావళిసరుకులు	సిరసం పోగొట్టేవి
ఆకలి పుట్టించేవి	మంచి ఫేస్ పౌడర్లు	టపాకాయలు	గాయాలు మాన్పేవి
మంచి ఆరోగ్యానికి	మంచి స్నోలు	రవ్వ మతాబులు	నోటిపూతకు
రుచి పుట్టించేవి	వివిధ సబ్బులు	ముత్యాల మతాబులు	పాముకాటుకు
దప్పి ఆపేవి	మంచి సబ్బు	తెల్ల మతాబులు	తేలు కాటుకు
శైత్య హరానికి	బట్టల సబ్బులు	పువ్వువత్తులు	కీటకకాట్లకు
వాత హరానికి	మొటిమలకు	చిచ్చుబుడ్లు	విషాల విరుగుళ్ళు
రక్తవృద్ధికి	అందమైన తిలకాలు	ఎగిరే నక్షత్రాలు	శరీరపుష్టికి
మంచి బలానికి		బాణాసంచా	

ఈ పైవన్నీ, యింకా ఎన్నోరకాలు, "చేతిపనులు" అనే తెలుగు పుస్తకంలో సులువుగా చేసుకొనే పద్ధతులున్నాయి. వాటికి కావలసినవన్నీ బజారులో సులభంగా దొరికేవే. ప్రతిదీ చేసి చూచి వ్రాయబడింది. ఇంటింట అతిముఖ్యంగా ఉండతగిన పుస్తకం. మీ నిత్య జీవితాని కుపయోగించేవి ఎన్నో ఉన్నాయి. కావలసిన ప్రతిది అతి చౌకగా తయారు చేసుకోవచ్చు. రచన : ఎ. ఎస్. మూర్తి, యం. ఏ., ధర: రూ. 3—50. పేకింగు మరియు పోస్టుఖర్చులు ఒక రూపాయి ఉచితం. వ్రాయగానేకొంటూనే మర్రి పొక్క వెంటనే వ్రాయండి. దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు. ఆంగ్లము ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీకు ఒక పుస్తకం పంపబడును.

మీరు పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీని త్రాగినప్పుడు ఎక్కువ ఆనందమును పొందుదురు!

ఎందుచేతనంటే, దాని రుచి, సువాసన సంతృప్తికరముగా నుండును.

పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీ రుచి వేరు. జీర్ణమునకు సహాయపడు చికరీ దానిలో వున్నది .... కాఫీలో బాగా కలియును .... ఆనందకరమైన, వుత్సాహ మిచ్చు కాఫీని తయారుచేయును.

మీరుకూడ పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీని త్రాగండి!

అమూల్యమైన ఉచిత బహుమానముల కొరకై మీ కూపనులను తీసుకొనుట మరువకండి—చిన్నపిల్లల పుస్తకములనుండి 30 పీస్ డిన్నర్ సెట్ వరకు ఏదైనా!

PCY-4



గెలవండి రూ.35,000

పోటీ ముగింపు తేదీ నవంబరు 5,1963

ఎవరెడి టార్చి పోటీలో పాల్గొనండి మీరు గెలువవచ్చును

మీరు ఏమి చేయాలో యీ దిగువ తెలుపబడినది: మీరిచ్చు డబ్బుకు "ఎవరెడి" టార్చి అధిక విలువ నిచ్చుననుటకు 12 కారణాలనుఎంట్రీ ఫారంలో తెల్పినాము. వీటిలోని 8 కారణాలను తీసుకొని ప్రాముఖ్యతనుబట్టి వాటిని వరుసగా వ్రాయండి.

నియమ నిబంధనలు

1. మీరు ఎన్ని ఎంట్రీలనైనా పంపవచ్చును, కాని ప్రతి ఎంట్రీఫారంతో అదనంగా ఒక టార్చిని కొన్న క్యాష్ మెమోలో "ఎవరెడి" టార్చి కొన్నట్లు తెలుపవలెను. (దుకాణం పేరు, ముద్ర వుండాలి) వగైరా పంపవలెను.
2. ఆగస్టు 15, 1963 నుండి నవంబరు 5, 1963 తేదీలలోపల క్యాష్ మెమోలో తెల్పాలి.
3. ఇతర యూనియన్‌లో ముద్రించిన సరియైన ఎంట్రీలు మాత్రమే అంగీకరించబడును.
4. వార్తాపత్రికలలో వచ్చు ఎంట్రీ ఫారాలు, లేక "ఎవరెడి" టార్చి డీలర్లనుండి తీసుకున్నవాటిని మాత్రమే పంపవలెను.
5. ఎంట్రీలను పంపేవారు తమపేరు, చిరునామా స్పష్టంగా వ్రాయవలెను.
6. ఎంట్రీలు అందకపోయినా, ఆలస్యంగా అందినా మా బాధ్యత లేదు.
7. మొదటి బహుమతి అత్యుత్తమమైన ఎంట్రీకి ఇవ్వబడును. 2,000 మంది పోటీదారులకు బహుమతులు ఇవ్వబడును.
8. పోటీ ముగింపుతేదీ తరువాత నిర్ణయించబడును.
9. ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు.
10. ఎంట్రీలను సరిపడినంత పోస్టేజి చెల్లించవలెను.
11. నిర్ణాయక సంఘము నిర్ణయము అంతిమమైనది.
12. యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్, ఇ. డి. ఏజెంట్లు ఈ పోటీలో పాల్గొనరాదు.

మీ ఎంట్రీలను ఈ క్రిందివారికి పంపండి :
"ఎవరెడి" టార్చి కంటెస్టు
పోస్ట్ బాక్స్ నం. 333, కలకత్తా - 1

ఎంట్రీ ఫారంలు రిజిస్టర్డ్ "ఎవరెడి" టార్చి డీలర్లవద్ద కూడా లభించును.

మొదటి బహుమతి

అల్విన్ 8.1 ఘ. అ. రెఫ్రిజిరేటర్; ఫిలిప్స్ మెజెస్టో రేడియో; బెంగాల్ పాటరీస్ డిన్నర్ సెట్టు; 8 జువెల్స్‌గల హెచ్.ఎమ్.టి. చేతి గడియారం; ఒక చెల్‌సీ, అంత పోర్టబుల్‌తో ఒక ఓ.కి.ఫ్రిగ్ ఎలక్ట్రిక్ కుకింగ్ రేంజ్; బాబుల 3" ఫ్యాన్ ఇండియా సీలింగ్ ఫ్యాను.

మరియు మీకు ఇష్టమైన ఏ షాప్ నుండైనా నెలకు గడియారము ఉంచుకొనే ఖర్చు, సినిమా టిక్కెట్లు, ఇతరములకు ఖర్చు రూ 600-/-లు, ఇవ్వబడును.

లేదా రూ.10,000 రొక్కం

రెండవ బహుమతి

హిమాలయా రెఫ్రిజిరేటర్; 5 జువెల్స్‌గల హెచ్.ఎమ్.టి. చేతి గడియారం; ఒక 50" స్విస్ ఇండియా సీలింగ్ ఫ్యాను; హి.మా.ఫా. కిలా స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు, రికార్డు ప్లేయర్‌తో ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ రేడియో; ఉషా కుట్టు మెషిన్ (హెడ్ మోడల్); బెంగాల్ పాటరీస్ టీసెట్; గ్లాస్ ఫ్లవర్ ఆర్టికల్స్.

లేదా రూ.4,000 రొక్కం

మూడవ బహుమతి

ఫిలిప్స్ ఎలెక్ట్రిక్ రేడియో, క్రౌన్ ఎలెక్ట్రిక్ గోడ గడియారం (12" వ్యాసం); అంబాసిడర్ ఎలెక్ట్రిక్ ఇస్త్రీపెట్టె; లేడీస్ సైకిల్; ఉషా కుట్టు మెషిన్; టేబుల్ ఫ్యాన్.

లేదా రూ.1,000 రొక్కం

ఇవిగాక ఒక్కొక్కటి రూ. 10/- విలువగల 2000 యితర బహుమతులున్నవి.

ఎంట్రీ ఫారం

1. దాని ఫోకస్ కాంతి శక్తివంతమైనది — ఉజ్వల కాంతినిచ్చును
2. మీకు కావలసినప్పుడు వెలిగించుకోవచ్చును
3. ఏ ఋతువుకి చెందిన రోజు కాంతి నిచ్చును
4. శ్రేష్ఠమైన రిఫ్లెక్టర్ అమర్చబడి వుంది
5. మీరిచ్చు డబ్బుకంటె హెచ్చు విలువ నిచ్చును
6. త్రిప్పుటకు వీలుగా బాగా దృఢంగా వుండే గట్టిం
7. ప్రపంచ ఖ్యాతి బడసిన "ఎవరెడి" సెల్స్ అమర్చబడి వుంది
8. ప్రతి అంగుళం ఓ "ఎవరెడి" టార్చి వుండితీరాలి
9. ఆక్సిజన్‌రోగం ప్రపంచంలోనే ఓ ఆధునాతన "ఎవరెడి" టార్చి ఫ్యాక్టరీలో తయారౌతున్నది
10. "ఎవరెడి" వారు రకరకాల అవసరాలకు తగినట్టి తరహా టార్చిలను తయారుచేస్తున్నారు
11. "ఎవరెడి" టార్చి అన్నింటి కన్నా దృఢమైనది, అందమైనది, బాగా పనిచేయునది
12. దాని "ఎవరెడి"వారు తయారుచేసారు. అనగా ప్రపంచంలోకెల్లా టార్చి పుట్టినిల్లు వారి ఆవిష్కరణ

ఈ ఎంట్రీ ఫారాన్ని పూర్తిచేయుట చాల సులభం. మాకు 12వ కారణం (దానిని "ఎవరెడి"వారు తయారుచేసారు.ప్రపంచంలోకెల్లా టార్చి పుట్టినిల్లు వారి ఆవిష్కరణ) అతి ముఖ్యమైనదిగా తోచుచున్నది. అందువల్ల దానిసంఖ్య 12ను మొదటి గడిలో వ్రాయుచున్నాము. ప్రాముఖ్యతనుబట్టి ఏ కారణం తరువాత మీకు తోచిన దాని 2వ గడిలో వ్రాయండి. ఉదా: టార్చిని ప్రాముఖ్యతనుబట్టి 2వ కారణమని తోచిన 2వ గడిలో వ్రాయండి. అలాగే మిగతా కారణాలు (దాని 8 గళ్ళు) పూర్తిచేయండి.

ప్రాముఖ్యత క్రమము

1st	2nd	3rd	4th	5th	6th	7th	8th	9th
12								

FOR OFFICE USE ONLY

పేరు (పెద్ద అక్షరములు) ....
చిరునామా (పెద్ద అక్షరములు) ....
డీలరు పేరు (పెద్ద అక్షరములు) ....
ఊరు (పెద్ద అక్షరములు) ....

JWT/UC 1888

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 234 ★ చిత్తూరు: మంగళవారం 27-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

బస్సు పైబడి 20 పశువుల మృతి: 50 పశువులకు గాయాలు

రాయ్‌పూర్, ఆగస్టు 27— బస్సు ఒకటి డ్రైవర్ పట్టుతప్పి పశువుల మందలోకి దూసుకుపోగా 20 పశువులు అక్కడికక్కడ మరణించాయి. మరి 50 పశువులకు గాయాలు తగిలాయి. ప్రమాద సమయంలో బస్సులో మనుషులు ఉన్నదీ, లేనిదీ ఇంకా తెలియ లేదు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

బొంబాయి సమ్మెపై ప్రభుత్వ చర్యలు

సానుభూతితో వ్యవహరించాలని నిర్ణయం

బొంబాయి, ఆగస్టు 26— [illegible] సమ్మెలో పాల్గొన్న కార్మికులపట్ల సానుభూతితో వ్యవహరించాలని, [illegible] ప్రభుత్వం నిశ్చయించింది. భారత రక్షణ [illegible] 30 [illegible] ప్రకటన [illegible] చేసినవారందరినీ విడుదల చేయటానికి [illegible] నిర్ణయించారు. ఇంతకు ముందే న్యాయస్థానాలలో [illegible] వారిపై [illegible] ఉపసంహరిస్తారు.

నెలకు రు. 8 నుంచి రు. 10 ఖర్చుమాత్రం చేయగల జనాభా ఉంది

లోక్‌సభలో మంత్రి శ్రీ నందా వివరణ

ఆదాయం సంగతి చెప్పాలని సభ్యుల కోర్కె: త్వరలో చర్చ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 26— విశ్వాసరాహిత్య తీర్మానంపై జరిగిన చర్చలో దేశంలో కనిష్ఠ ఆదాయం మూడు అణాలని డా॥ లోహియా చెప్పగా, 15 అణాలు అని శ్రీ నెహ్రూ అన్నారు. దానిపై నేడు ప్రణాళికా శాఖమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ గ్రామ ప్రాంతాలలో కొందరి నెలసరి సరాసరి ఖర్చు రూ. 8 అనీ పట్టణప్రాంతాలలో రూ. 10 అనీ, వీరి సంఖ్య చాలా స్వల్పం అనీ చెప్పారు. ఖర్చుమాట ఎట్లా ఉన్నా, రాబడి సంగతి చెప్పాలని సభ్యులు కోరారు. దీనిపైన చర్చకు అవకాశం ఇవ్వటానికి సభాపతి శ్రీ హుకుంసింగ్ ఆమోదించారు.

శ్రీ నందా ప్రకటనలో ఇలా ఉన్నది:— "సరి పేదలైన పది శాతం జనాభాలో, గ్రామాలలో వారి నెలసరి సగటు ఖర్చు రూ. 8—పట్టణాలలో వారి నెలసరి సగటు ఖర్చు రూ. 10. అంటే వీరు గ్రామాలలో రోజువారీ 4.3 అణాలు, పట్టణాలలో 5.3 అణాలు ఖర్చు పెట్టున్నారన్నమాట. రోజుకు 3 అణాలు రాబడి తెచ్చుకుంటున్నారని, డా. లోహియా చెప్పినమాట 27 కోట్లకు వర్తించకపోటం అట్లా ఉంచి, 220 లక్షల మందికి కూడా వర్తించదు. 1961—62లో దేశంలో రోజువారీ సరాసరి ఖర్చు 12 అణాలు. డా. లోహియా చెప్పిన 60 శాతం జనాభా సగటు ఖర్చు 7.5 అణాలు అవుతుంది. దీనిలోనే అనేక వర్గాలున్నాయి. పది అణాల నుంచి 14 అణాలు ఖర్చు పెట్టే వారు కూడా ఈ వర్గంలో ఉన్నారు."

శ్రీ నందా వివరణ సరిగాలేదని పలువురు సభ్యులు అనగా, సభాపతి దీనిపై వేరే చర్చకు అనుమతిస్తున్నారు. పైగా ఖర్చును గురించిన లెక్కల కంటే, ఆదాయం లెక్కలు ముఖ్యమని సభ్యులు కోరారు.

శ్రీ ప్రియాగుప్త (ప్ర. సో. ప.): ఒక వ్యక్తికి ఆదాయం 8 అణాలు కావచ్చు. కాని నాలుగు అణాలు అప్పుతీస్తూ ఉండవచ్చును.

డా. లోహియా ఇట్లా ప్రకటించారు: ప్రధాని ఊహాప్రపంచంలో ఉన్నారు. ప్రణాళికా మండలివారు నిజాన్ని కనుక్కునే బదులు, వాదం తయారు చేస్తున్నారు. జాతీయ ఆదాయాన్ని కనిష్ఠం, గరిష్ఠం, మధ్యమం, సరాసరి అనే వర్గాల క్రింద తేల్చాలి. ఏవేవో శాతాలు చెప్పి లాభంలేదు. రష్యాలో కూడా నెలసరి సగటు రాబడి రూ. 30 దాకా ఉండగా, భారత దేశంలో తగ్గుతున్నది. తప్పులెక్కలు చెప్పారు.

మసాచుసెట్స్, ఆగస్టు 26— బోస్టన్ సమీపంలో హల్ తీరానికి దగ్గరగా వున్న ఒక షికారు పడవ ప్రేలుడు ఫలితంగా కాలి నీటిలో మునిగిపోయింది.

చిత్రజగత్తు!



'ఏమయ్యా కవీ: హిందీ సినిమా రికార్డు యిచ్చి, అదే వరసలో తెలుగు పాట రాయమంటే— ఏదో కొత్తభాష సృష్టించావేంటి? సినిమాపాటల బాణీలతో—మనకంటే కుష్ఠురోగులు బెస్టుగా పాటలు రాస్తున్నారయ్యా!...'

అస్సాం సర్వ నదుల పొంగు

భారతనేపాల్ సరిహద్దులో కోసీ వరదలు

గౌహతి, ఆగస్టు 26—ఈమధ్య నిరంతరంగా వర్షాల వల్ల అస్సాంలో దాదాపు అన్ని నదులు పొంగుతున్నాయి. బ్రహ్మపుత్ర, సుర్మా లోయలలో పల్లపు ప్రాంతాలన్నీ మునిగిపోయినాయి.

నౌగాంగ్ పట్టణంలో [illegible] అంతా వరదనీరు క్రమ్ముకొని 25 వేలమంది ప్రజలకు బెడద కలిగించినది.

కోలాంగ్, కపిలి, జమునా, కీలింగ్, దిజా, మిస్సా నదులు విపరీతంగా పొంగిపొర్లిపోతున్నాయి.

కోలాంగ్ నది ప్రవాహం శివసాగర్ పట్టణపు ఒడ్డును ఇంకా కోసివేస్తూనే ఉన్నట్లు వార్త వచ్చినది.

మనుషులకు ప్రాణనష్టం కలుగకపోయినప్పటికీ పెక్కు పశువులు రోగాల వల్ల మేత లభించక మరణించినాయి.

బ్రహ్మపుత్రానది నీరు డిబ్రూఘుర్ పట్టణ ప్రమాదం మట్టంపై నాలుగు అంగుళాలు ఉన్నది.

పాట్నా: కోసీనది నేపాల్‌లోని జాలాపూర్ వద్ద గట్టును కోసివేస్తున్నది.

భారత సరిహద్దులో [illegible], కానౌలీ, దాలా గ్రామాలు వరదనీటిలో మునిగిపోయాయి.

ఒరిస్సా కాంగ్రెసు ఎన్నికలు

భువనేశ్వర్, ఆగస్టు 26— ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి 138 నియోజకవర్గాల నుంచీ జరిగే ఎన్నికలలో 82 నియోజకవర్గాలలో పోటీలేదు. తగినంత మంది సభ్యులులేక మరి రెండు నియోజకవర్గాలలో ఎన్నికలు జరగలేదు. ఒరిస్సాలో ప్రదేశ కాంగ్రెసు సంఘం, జిల్లా కాంగ్రెసు, మండల కాంగ్రెసు సంఘాల ఎన్నికలు నిన్నటితో ముగిసినాయి.

పోటీలేకుండా ఎన్నికయిన 82 మందిలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో, సహాయమంత్రులు శ్రీయుతులు నీలమణి రవుత్‌రాయ్, పవిత్ర మోహన్ ప్రధాన్, ఉపమంత్రులు శ్రీయుతులు సంతోష్‌కుమార్ సాహూ, చంద్రమోహన్‌సింగ్, బీరకిశోర మాదిత్యసింగ్ బరిహా, టి. సంగన్న ఉన్నారు.

ఓడిపోయిన వారిలో పార్లమెంటు సభ్యుడు శ్రీ భవానీచరణ పట్నాయక్ ఉన్నారు. వీరి స్థానంలో న్యాయవాది శ్రీ బ్రజమోహన్ మొహంతి ఎన్నికయినారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కానూ చరణ్ జేనా శాసన సభ్యుడు శ్రీ మురళీధర్ జేనా కూడా ఓడిపోయారు.

అస్సాం-పాక్ సరిహద్దు భారతీయులకు రక్షణ

లాఠీటిల్లా పరిసర గ్రామస్థులకు కావలసినప్పుడల్లా ఈయమని ఉత్తరువు

ఢిల్లీ, ఆగస్టు 26— అస్సాం—తూర్పు పాకిస్తాన్ సరిహద్దున లాఠీ టిల్లామండల గ్రామాల భారతీయ పౌరులకు అవసరం కలిగినప్పుడల్లా సాయుధ సైన్యాలను పంపి రక్షణ సమకూర్చవలసిందిగా అస్సాం రాష్ట్రప్రభుత్వాన్ని కేంద్రం కోరినట్లు ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

గత పది దినాలలో రెండు మార్లు సంఘర్షణకు గురిఅయిన ఈ ప్రాంత గ్రామాలలో శాంతంగా తమ నిత్య వృత్తులు సాగించుకొనే పౌరులపై తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాల దాడులు సాగిస్తూ వచ్చినందున వారికి సాయుధ రక్షణ కల్పించవలసినదిగా అస్సాం ప్రభుత్వానికి చెప్పామని, శ్రీ బెనర్జీ, [illegible] అడిగిన ప్రశ్నపై ప్రధాని నెహ్రూ ప్రకటించారు. తూర్పు పాకిస్తానీయులు భారతీయ గ్రామస్థులను, శాంతంగా తమ పనులు చేసుకొంటున్నవారిని బెదిరించి హడలగొట్టాలని చూస్తుండటంవలన ఈ చర్య తీసుకోవలసి వచ్చిందని ప్రధాని వివరించారు.

వివాదగ్రస్తమైన ఈ ప్రాంత సరిహద్దును త్వరగా నిర్ణయించవలసిందిగా ఎన్ని మార్లు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరినా వారి వద్ద నుంచి జవాబు లేదని, పాకిస్తాన్‌తో చేసుకొన్న ఒడంబడిక ప్రకారం, అధికారపూర్వకంగా ఈ ప్రాంతాలు అస్సాం ప్రభుత్వాధికారం క్రిందికి వచ్చాయని నెహ్రూ వెల్లడించారు.

అయితే పాకిస్తాన్‌కు ఎలాగో నచ్చచెప్పి సరిహద్దు రేఖ నిర్ణయానికి అత్యవసర పథానికి అంగీకరించవలసినదిగా ఒప్పించ ప్రయత్నిస్తామని, అలాచెప్పి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యం కాదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

"ఈ ప్రాంతంలో అవసరమైతే ఉభయ ప్రభుత్వాల కేంద్ర సర్వేల సహాయంతోనైనా, త్వరలో సరిహద్దు నిర్ణయించుకుందామన్న సూచనకు పాకిస్తాన్ వైముఖ్యం చూపించటం నిజాన్ని, లాఠీటిల్లా మండల గ్రామాలలో సంక్షోభ పరిస్థితి తొలగించాలనే ఆత్రం పాకిస్తాన్‌కు ఏకోశాన లేదేమో అన్న అనుమానం తోస్తోంది.

"దుమాబారీ గ్రామంలో ఆగస్టు 19కి ముందు భారత గస్తీ దళమే కాల్పులు సాగించిందనే దానిపై తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం ఆత్మరక్షణకై తిరిగి కాల్పులు సాగించవలసి వచ్చినదనీ—పాకిస్తాన్ చేసిన ఆరోపణ శుద్ధ అబద్ధం. భారత గస్తీ సైనికులు ఒక్క కాల్పుకూడా జరుపలేదు." అని నెహ్రూ పాక్ ఆరోపణను ఖండించినట్లు తెలిపారు.

"కొందరు భారతీయులు దుమాబారీ గ్రామంలో తమ పొలాల్లో కోతలకై వెళ్ళగా ఒక సుబేదారు వారిని అడ్డగించాడు. ఇంతలో ఒక హవల్దారు ముగ్గురు సిపాయిలు తూర్పు పాకిస్తాన్ వైపు నుంచి వచ్చి పంట కోసుకొరాదని గ్రామస్థులను ఆజ్ఞాపించారు.

భారత గస్తీ పోలీసులుకూడా అక్కడే ఉన్నారు. భారతీయులు అసలు ఆ గ్రామంలో ప్రవేశించరాదని పాకిస్తానీయులన్నారు. సహజంగా గ్రామస్థులు వారిమాట చెవిపెట్టలేదు.

ఇంతలో పాకిస్తాన్ సైనికులు ఒక 'బంకర్'లో ప్రవేశించి అకస్మాత్తుగా కాల్పులు సాగించారు. ఒక గ్రామస్థునికి గాయాలు తగిలాయి. కరీంగంజ్ ఆసుపత్రిలో చేర్చారు.

కాల్పుల శబ్దాలువిని ఇతర భారతీయ గస్తీ పోలీసులుకూడా అక్కడికి పరుగెత్తారు కాని పాకో పోలీసులను కలవలేకపోయారు.

ఆగస్టు 14న జరిగిన మరొక సంఘటనలో లాఠీటిల్లాలో కొన్ని యిండ్లపై 15 పాకిస్తాన్ జెండాలను ఎగురవేశారు. అస్సాం పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు గ్రామంలో ప్రవేశించబోగా పాకిస్తాన్‌నుండి వచ్చిపడ్డ తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు పోలీసులను బెదరించారు. పోలీసులు తిరిగివచ్చివేయవలసి వచ్చింది. నిన్న కొందరిపై కేసులు [illegible] రిజిష్టరు చేశారు. అని శ్రీ నెహ్రూ వివరించారు.

సరిహద్దు వివాదంతీరి సరిహద్దు రేఖ నిర్ణయించేవరకూ లాఠీటిల్లా ప్రాంతం అస్సాం ప్రభుత్వాధికారంలో ఉండాలని ఒడంబడికచేసుకొన్నాకకూడా పాకిస్తాన్ సరిహద్దు సైనికులు అక్రమంగా భారతభూభాగంలో ప్రవేశిస్తున్నారని నెహ్రూ తెలిపారు.

రాష్ట్రంలో పంచాయతీల తగ్గింపు కార్యక్రమం

కర్నూలుజిల్లాలో 900 నుంచి 700 కు కుదిస్తారట

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కర్నూలు, ఆగస్టు 26— రాష్ట్ర గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ ఉత్తర్వు ఫలితంగా కర్నూలు జిల్లాలోని 900 పంచాయతీలను 700 కు కుదిస్తారని జిల్లా పంచాయతీ శాఖ ఉద్యోగి శ్రీ ఆంజనేయులు తెలియజేశారు.

గత శనివారం జరిగిన జిల్లా పరిషత్తు సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడిచేశారు. పరిషత్తు సమావేశానికి శ్రీ యం. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

కర్నూలు జిల్లాలో 20 పంచాయతీలను రద్దుచేసే విషయమై కొన్ని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామనీ, ఈ ప్రతిపాదనలపై జనవరి మాసంలో అంతిమ నిర్ణయాలు జరిగి, ఫిబ్రవరి మాసంలో గెజెట్ ప్రకటన జరుగగలదని, ఈ నూతన పంచాయతీలలో రాబోవు మార్చి మాసంలో ఎన్నికలు జరుగుతవని శ్రీ ఆంజనేయులు తెలియజేశారు.

కంటికొట్టూరు సమితి అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి చేసిన ఆరోపణలపై సవరిస్తూ, ప్రభుత్వం పంట కాల్వల్లో నీరు వదలటం, నిలిపివేయటానికి ముందుగానే తేదీ నిర్ణయాలు జరుగవలెనని, ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో ఏ విధంగానూ మార్చరాదనీ పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దం సుబ్బారెడ్డి తెలియజేశారు.

తుంగభద్ర దిగువ కాల్వకు మైసూరు ప్రభుత్వ ఆధ్వర్యంలో వున్న ప్రాంతంలో గండి పడినందున పత్తికొండ, ఆదోని, కర్నూలు తాలూకాలలో వేరుశనగపంట హెచ్చుగా దెబ్బతిన్నదని శాసన మండలి సభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రయ్య (క) తెలియజేశారు.

గత మార్చి 2న గండి పడిందనీ, దానిఫలితం మార్చి 4 నుంచి 18 వరకూ నీరు నిలుపుదల చేశారనీ కావలావున్న భూముల విషయంలో నీటి సరఫరా మరికొంత ఆలస్యం జరిగిందనీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పురుషోత్తమరావు తెలియజేశారు. ఈ కారణంగా పంటలు 46 శాతం నుంచి 126 వరకూ నష్టపడినవని రివిన్యూ ఉద్యోగులు లెక్క చేశారు. ఈ విధంగా పంటలు దెబ్బతిన్న ప్రాంతంలో రివిన్యూ ఉద్యోగులు పరిశీలించి, శిస్తు మినహాయింపులు జారీ చేశారని స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శ్రీ వెంకటాచలం శెట్టి తెలియజేశారు.

ఈ ఏడు జాతీయ రహదార్ల క్రింద ఈ జిల్లాలో రూ. 3 లక్షలు మాత్రమే ఖర్చు అయినవనీ, పరిషత్తు సమావేశ లన్నింటికీ, ఉద్యోగులు హాజరు కావాలనీ, తమ ప్రతినిధులను పంపరాదని శ్రీ సుబ్బారెడ్డి ఒక విజ్ఞప్తి చేశారు.

గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండ ప్రాంతాలలో నీటి పారుదల వసతుల అభివృద్ధి చేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ధనాన్ని సద్వినియోగం చేసుకోవటానికి సమితులు అభివృద్ధి పథకాలు రూపొందించాలనీ సంయుక్త ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వెంకటాపతిరెడ్డి తెలియజేశారు.

జిల్లాలో రసాయనిక ఎరువులు సరఫరా చేసేనిమిత్తం ప్రభుత్వం రూ. 1 లక్ష మంజూరు చేసిందనీ, అవసరమైతే డిశంబర్ మాసంలో తిరిగి మంజూర్లు జరుగుతవనీ జిల్లా వ్యవసాయశాఖ ఉద్యోగి శ్రీ వి. రామకృష్ణారెడ్డి తెలియజేశారు.

జిల్లాలో తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు హెచ్చుమంది నిరుద్యోగంతో బాధ పడుతున్నందు ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 58 ఏండ్లనుంచి 55 ఏండ్లవరకూ తగ్గించాలని రుద్రవరం సమితి అధ్యక్షుడు శ్రీ జి. తిమ్మారెడ్డి కోరారు. ఈ సూచనను శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి బలపరిచారు.

ఉపాధ్యాయులు కొరతగా వున్న జిల్లాల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులందరినీ నియమించాలని శ్రీ సుబ్బయ్య (క) ఒక సూచన చేశారు.

మాస్కో, ఆగస్టు 26—ప్రపంచంలో కల్లా నేడు ఎక్కువ బొగ్గు ఉత్పత్తి చేసే దేశం సోవియట్ యూనియనే అని సోవియట్ ఇంధన శాఖ ప్రభుత్వ సంపాదకుడు శ్రీ నికొలాయ్ మెలిన్‌కోవ్ నిన్న ప్రావ్దా పత్రికలో ఒక వ్యాసం ప్రకటించారు.

రాపూరు ఎన్నికపై అర్జీ త్రోసివేత

ప్రజాహక్కుల రక్షణముఖ్యం

హైదరాబాదు, ఆగస్టు 26—రాపూరు శాసనసభా నియోజకవర్గం ఎన్నికలో గెల్చిన శ్రీ ఏ. పి. సుబ్బారెడ్డి, అక్రమాలు చేసినారనీ, మితిమీరిన ఖర్చులు పెట్టినారనీ, ఓటరు శ్రీ కోడూరు సుబ్బరామయ్య పెట్టిన దరఖాస్తును, ఎన్నికల న్యాయస్థానాధిపతి శ్రీ ఏ. శ్రీనివాసాచారి త్రోసిపుచ్చారు.

ఖర్చులను అర్జీదారు భరించుకోవాలని ఆదేశిస్తూ, న్యాయాధిపతి ఈ క్రింది అంశాలు ప్రకటించారు:—చట్టాలను అతిగమించటం ఎట్లా జరుగుతుందో చెప్పటానికి, ఈ దావా ఒక ఉదాహరణ. గట్టిగా ఆదేశించేవారకూ అర్జీదారు, న్యాయస్థానం ముందు హాజరు కాలేదు. తీరా హాజరై తాను పూర్వంచెప్పిన వాఙ్మూలంలో వివరాలు తనకు తెలియవన్నాడు. అభ్యర్థి తరఫు మనుషులు ఓట్ల శాలలవద్దకు వచ్చి ప్రచారం చేసినట్లూ, అభ్యర్థి తప్పు రసీదులు సృష్టించినట్లూ తాను లోగడచేసిన ఆరోపణలు, ఏవీ న్యాయస్థానం ముందు ఒప్పుకోలేదు. ఇవన్నీ చూడగా ఈ అర్జీ నిజాయితీతో పెట్టుకున్నదికాదని తేలుతున్నది. అర్జీదారు, ప్రతివాది కూడా న్యాయమైన విచారణ జరగాలని వాంఛిస్తున్నట్లు లేదు. అంతాఏదో అనుమానంగా ఉన్నది. ఎన్నికల దావాలు ఒకవ్యక్తి ఆసక్తి నిష్పత్తి పరిరక్షించటానికి వేయరాదు— అవి నియోజకవర్గం ఓటర్ల హక్కుల రక్షణకు ఉద్దేశించినవి.

అనేక వివరాలను పేర్కొంటూ అర్జీ దాఖలుచేసిన, ఈ అర్జీదారు తర్వాత విచారణలో ఏదీ చెప్పలేదు. అర్జీని ఉపసంహరించుకొనటానికి బదులు, సమాచారం చెప్పటం మానుకున్నాడు. అర్జీదారు, గెల్చిన అభ్యర్థి ఏకమై అర్జీ ఉపసంహరణ జరిగేటప్పుడు, లేక ఇరు పక్షాలలో ఒకరు మరణించినప్పుడు, ఏ ఓటరైనా వచ్చి సాక్ష్యం ఇవ్వవచ్చు. కాని అర్జీదారే తగు సాక్ష్యం ఇవ్వనప్పుడు జరిగేతతంగంపై, చట్టంలో తగు ఏర్పాట్లు లేవు. (పి.టి.)

కాంగ్రెసు వార్తలు

ఢిల్లీ, ఆగస్టు 26— కేంద్రమంత్రివర్గం నుంచి రాజీనామా చేస్తున్న ఆరుగురు మంత్రులకూ పార్లమెంటు కాంగ్రెసు పక్షం ఆగస్టు 29న వీడ్కోలు సత్కారం చేస్తుంది.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మండ్లోయ్ నేడు తనమంత్రివర్గం రాజీనామాను గవర్నరుకు అందజేశారు.

ఒరిస్సా శాసనసభ కాంగ్రెసుపక్షం సెప్టెంబరు 1న సమావేశమై కొత్త నాయకుని ఎన్నుకుంటుందనీ, ఆ తర్వాత కూడా తానే రాష్ట్ర ప్రణాళికా సంఘానికి అధ్యక్షుడుగా ఉంటాననీ ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ప్రకటించారు.

కేంద్రమంత్రుల రాజీనామాలు

"శ్రీ నెహ్రూ ప్రకటన సభా హక్కులకు భంగకరం"

ఢిల్లీ, ఆగస్టు 26—ఆర్గురు కేంద్ర మంత్రుల రాజీనామాల విషయమై శనివారం నాడు ప్రధాని నెహ్రూ కాంగ్రెసు కార్యవర్గంలో చేసిన ప్రకటన ముందు పార్లమెంటు సభకు తెలియచెప్పకుండా ఇతరత్రా ప్రకటించటం తమ సభకు అన్యాయం జరపటమనీ, సభాహక్కులకు భంగకరమనీ నేడు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు ఒక సభా హక్కుల భంగం పై ప్రతిపాదన చేశారు.

ఈ ప్రతిపాదనలో రాజ్యాంగప్రశ్న ఏమన్నా ఇమిడిఉన్నదిగాన దీని విషయమై తాను పరిశీలించిగాని సభలో ప్రతిపాదనకు అనుమతించవచ్చునోలేదో తాను నిర్ణయించజాలననీ, అందుకు వ్యవధి కావలెననీ రాజ్యసభ అధ్యక్షుడు డా: జకీర్ హుసేన్ సభికులకు తెలిపారు.

అంతకుముందు శ్రీ ఏ. బి. వాజ్‌పేయి (జనసంఘ్) శ్రీ దయాభాయ్ పటేల్ (స్వతంత్ర) శ్రీ అబ్దుల్ ఘనీలు (ఇండిపెండెంటు) తమ ప్రతిపాదనను అధ్యక్షునికి గుర్తుకు తెచ్చారు.

ప్రధాని నెహ్రూ తన సంకల్పాన్ని పార్లమెంటుకు ముందు తెలపకుండా ఇతరత్రా ప్రకటించడం పార్లమెంటుకు అన్యాయం చేయటమేనని అన్నారు.

తమపక్ష వాదనను కూడా చెప్పుకోనిచ్చిన తర్వాత ప్రతిపాదనను అనుమతించే విషయం అధ్యక్షులు నిర్ణయించాలని శ్రీ వాజ్‌పేయి కోరారు. చాలమంది కేంద్రమంత్రులకు సంబంధించిన విషయంకావున దీనిపై చర్చకు త్వరగానుమతియ్యాలని శ్రీ మురహరికోరారు.

రాబోయే ఎన్నికలకు కామరాజ్ పథకం పునాది

ఇతర రాష్ట్రాలకుకూడా విస్తరించాలని కొందరి ఆశ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 26— ప్రజలను మభ్యపరచటానికి ప్రధాని శ్రీ నెహ్రూ కామరాజ్ పథకాన్ని ప్రవేశపెట్టడం తప్ప ఇతరంగా ఏలాటి ప్రయోజనం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న వాదనలు వాస్తవంకాదనీ, కామరాజ్ పథకం రాబోవు ఎన్నికలకు పునాది కాగలదనీ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అన్నారు.

శ్రీ బ్రహ్మయ్య ఈ క్రింది విధంగా తెలియజేశారు:—శ్రీ కామరాజ్ పథకంపట్ల పెద్ద నాయకులందరూ తమ పదవులను వదులుకొని సంస్థ శ్రేయస్సుకై కృషి చేయనున్నందున దనివల్ల హెచ్చులాభదాయకమైన పరిణామాలు ఉద్భవించగలవని ఆశిస్తున్నాను. బహుశా శ్రీ కామరాజ్ పథకం రాబోవు ఎన్నికలలో కాంగ్రెసు విజయానికి పునాది కాగలదు.

ప్రజలకు ప్రస్తుతం ప్రభుత్వంపైగల అసంతృప్తి వాతావరణాన్ని పరిశీలించి ఆయా ప్రభుత్వాల లోపాలను సవరించటానికి కేంద్ర నాయకులు శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ ఎస్. కె. పాటిల్ హెచ్చుగా కృషి చేయగలరు. ప్రధాని శ్రీ నెహ్రూ తర్వాత అంతటి అనుభవం ప్రతిభగల శ్రీ కామరాజ్, దక్షిణాది రాష్ట్రాలనుంచి కేంద్రానికి వెళ్ళనున్నందున, తిరిగి ఇతరులు రాజీనామా చేయవలసిన అవసరం కన్పించలేదు. కేంద్రంలోని ఆంధ్ర ప్రతినిధిగావున్న శ్రీ బెజవాడ గోపాలరెడ్డి చాల కాలంగా మంత్రిగా పనిచేస్తూ వచ్చారు. వారు కాంగ్రెసు సంస్థలో కూడా హెచ్చుకాలం పనిచేస్తూ వచ్చారు. ఈ విధంగా కాంగ్రెసు సంస్థకు [illegible] అనువైన ప్రముఖులను పంపదంలో ఆంధ్రప్రదేశ్ గర్వించదగినది. శ్రీ సంజీవరెడ్డి ఆన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చుటానికి సిద్ధపడినా, ప్రజాభిప్రాయం అందుకు అనుగుణంగా లేనందున వారు తిరిగి పదవిలో వుండిపోవలసి వచ్చింది.

అసంతృప్తివర్గ నాయకుడు శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:— కేంద్ర కాంగ్రెసు కార్యవర్గంచేసిన నిర్ణయాలు చాల ప్రయోజనకరంగా వున్నవి. దనివల్ల కాంగ్రెసు సంస్థకు హెచ్చు లాభం చేకూరగలదు. ఇంతటితో ఆగిపోతే పరిస్థితులు కుదుట పడవు. ఆశించిన ఫలితం దక్కటానికి ఈ విధానాన్ని మరికొన్ని రాష్ట్రాలకు విస్తరింపజేయాలి. ఇందుకు తోడుగా ప్రజల ఆశయాలకు అనుగుణంగా నూతన కార్యక్రమాన్ని రూపొందిస్తూ, నూతన విధానాన్ని లేవదీయటానికి కేంద్ర కార్యవర్గంచే నియుక్తులైన 11 మంది సభ్యులు తీవ్రంగా కృషి చేయాలి. ఈ కార్యక్రమం అధికార వ్యామోహం, వాంఛ స్థానే త్యాగం, ప్రజాసేవ పెంపొందించే విధంగా వుండాలి. పై కాంగ్రెసు కార్యక్రమాలలో, అధికార వాంఛ రహితమైన విధానాలు ప్రవేశపెట్టకపోతే కాంగ్రెసు సంస్థలో పనిచేయ తలపెట్టిన ప్రముఖ నాయకుల కృషి వల్ల ఏలాటి ప్రయోజనం వుండదు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:—కేవలం పాలక వ్యవస్థనుంచి కాంగ్రెసు సంస్థకు కొందరిని బదిలీ చేయటంవల్ల ఏలాటి ప్రయోజనం వుండదు. ప్రజలంతా ఏవో కొత్త [illegible] ప్రధాని శ్రీ నెహ్రూ కామరాజ్ [illegible] ఆమోదించారు. కాంగ్రెసు సంస్థపట్ల ప్రజలకు [illegible] అసంతృప్తి పెరుగుతున్నందున [illegible] కేంద్ర మంత్రివర్గంనుంచి శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్ [illegible] ప్రధాని శ్రీ నెహ్రూ [illegible].

[illegible] శ్రీ సంజీవరెడ్డి [illegible] అభినందించాలని [illegible] ప్రతిపక్షాల [illegible] రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు [illegible] అన్నారు.

[illegible] కామరాజ్ పథకం [illegible] దనివల్ల [illegible] ప్రజలకు [illegible] అన్నారు.

[illegible] పేర కేంద్ర మంత్రులు శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్ [illegible] నాయకులు, తమ హర్షాన్ని వెలి బుచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి స్థానం [illegible] చాల మంది మంత్రులు తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

కామరాజ్ పథకం చాల లాభదాయకమైనదనీ దనివల్ల హెచ్చు లాభం చేకూరగలదనీ రాష్ట్ర ప్రణాళికల మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య అన్నారు.

కొత్త ముఖ్యమంత్రుల ఎన్నిక ప్రయత్నాలు

3 రాష్ట్రాల్లో కష్టం: ఇకనుంచి వివాదావకాశాలు ఉండవు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 23— కాంగ్రెసు సంస్థలో తలపెట్టిన మార్పులను, జనవరిలో కాంగ్రెసు మహాసభ జరిగినతర్వాత అమలు చేస్తారంటున్నారు. మంత్రి పదవులకు రాజీనామాలు ఇచ్చినవారు, తమ రాజీనామాలను ఆమోదించటం జరగగానే, నిర్ణయించిన పనులను చేపట్టారు. రాజీనామాలు చేసిన కేంద్ర మంత్రులకు సెప్టెంబరు 2 నాటితో పదవి నుంచి విముక్తి కలగవచ్చు. రాజీనామాలు చేసిన ముఖ్యమంత్రుల స్థానంలో కొత్త వారిని ఎన్నుకొనటానికి మూడు నాలుగు వారాలు పట్టుతుంది.

కొన్ని రాష్ట్రాలలో కొత్త నాయకుని ఎన్నికకై పార్టీ సమావేశం జరపటానికి మూడు వారాల గడువు ఇవ్వాల్సి ఉంది. మద్రాసు, ఒరిస్సా, కాశ్మీరులలో కొత్త నాయకుని ఎన్నిక తేలికే గానీ, ఉత్తరప్రదేశ్, బీహారు, మధ్యప్రదేశ్‌లలో నాయకుని ఎన్నిక తేలిక గాదు. మద్రాసులో శ్రీ భక్తవత్సలం, ఒరిస్సాలో శ్రీ బీరేన్ మిత్ర నాయకులుగా ఎన్నికవుతారు. కాశ్మీరులో శ్రీ గులాం మహ్మద్ పేర్కొన్న వ్యక్తినే నాయకుడుగా ఎన్నుకుంటారు.

ఇకనుంచి శాసనసభా కాంగ్రెసు పక్ష నాయకుల ఎన్నికల సందర్భంలో ప్రచారాలు, వివాదాలు ఉండవు అని ఆశిస్తున్నారు. ప్రచారాలు వివాదాలు అసలు కామరాజ పథకానికి విరుద్ధం కాబట్టి, ఇకనుంచి కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఇటువంటి వ్యవహారాలలో తగు ఆదేశాలు ఇస్తూ ఉంటుంది.

కొత్తగా 11మంది సభ్యులతో నియమించిన ఉపసంఘం, కాంగ్రెసు సంస్థలో సాధించవలసిన మార్పులను సూచిస్తుంది. ఈ మార్పులకోసం [illegible] జనవరిలో జరిగే కాంగ్రెసు మహాసభలో [illegible] సమావేశంలోనే, పార్లమెంటరీ బోర్డు సభ్యుల సంఖ్యను 5 నుంచి 7 కు పెంచటానికి నిబంధనను సవరిస్తారు. నాలుగు అణాల సభ్యత్వం రద్దు విషయమై కూడా [illegible] సభ్యుల ఉపసంఘం నిర్ణయం చేస్తుంది. [illegible] జరిగే మహాసభకు [illegible] అధ్యక్షులుగా ఉంటారు.

సంజీవయ్య ముఖ్యమంత్రిపై [illegible] ఆరోపణలను [illegible] కాంగ్రెసు అధ్యక్షునికి అందజేసినారు.

నిన్న అనేకులు పార్లమెంటు సభ్యులు శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ జగ్జీవన్‌రాం, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిలను కలుసుకొని వారిని అభినందించారు. శ్రీ లాల్‌బహదూర్ నిన్నరాత్రి రాష్ట్రపతిని కలుసుకున్నారు.

ఇండోర్, ఆగస్టు 26—ఆచార్య వినోబాభావే బీహారులో పర్యటించిన మూడు రోజులలో, 3500 కత్తాల భూమి, భూదానంగానూ, రు. 1300 లు నగదు దానంగానూ లభించినట్లు 'సర్వోదయ' సంఘం నేడిచట ప్రకటించింది.

సమాజంలో అవినీతి సర్వత్రా వుంది

బాధ్యత అంతా కాంగ్రెసుపై రుద్దటం సరికాదని శ్రీ కామరాజ్ వివరణ

మధురై, ఆగస్టు 26— ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నిన్నరాత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, కాంగ్రెసు ప్రభుత్వంలో అవినీతిని గురించి ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గురించి ప్రస్తావించి, అవినీతి ఒక్క కాంగ్రెసులోనే లేదనీ, అది పెక్కు సంవత్సరాలుగా మన సమాజంలో వున్న దురాచారమనీ వారు అన్నారు. ఈ దురాచారాన్ని తగురీతిగా అరికట్టాలనీ, అవినీతిని ప్రజల దృష్టికి తీసుకు రావాలనీ శ్రీ కామరాజ్ అన్నారు. సమాజంలో వున్న అవినీతికి బాధ్యతనంతా ఒక కాంగ్రెసు మీదనే రుద్దటం తప్పు అని వారు అన్నారు.

సరళంగా ప్రవహించే కాంతివంతమైన
ఐరిస్ సిరాలు
రిసర్చి కెమికల్ లేబొరేటరీస్
బెంగుళూరు—12 మద్రాసు—20

చిరస్థాయిగ నిర్మింపబడినవి

ప్రపంచంలోని ఏడు మహాద్భుతాలలో కల్లకెల్ల ఈజిప్టు దేశపు మహత్తరమైన పిరమిడ్లు 5000ల సంవత్సరాల పైబడిన తర్వాత ఇప్పటికీ నిలచి ఉన్నవి—ఏమంటే, అవి చిరస్థాయిగ నిర్మింపబడినవి.
చిరస్థాయిగ రీబిల్టు చేయబడినవి
ఏనుగు బ్రాండు రీబిల్టు టైర్లు ఏ ఇతర రీబిల్టు టైర్లకన్నా ఎక్కువ కాలం నిలిచియుండేటట్లు శాస్త్ర విజ్ఞానంతో నిర్మింపబడినవి.

ఏనుగు బ్రాండు రీబిల్టు టైర్లు
కాలికట్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ
హెడ్డాఫీసు: కాలికట్
బ్రాంచీలు: బెంగుళూరు, విజయవాడ, కడప, మద్రాసు, ఎర్నాకుళం
ఏజెంట్లు: మైసూర్ టైర్స్, మైసూరు. దక్కన్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ, సికింద్రాబాద్. టైర్ సర్వీస్ (ఇండియా), కలకత్తా.
sista's-CT/63-14 TEL
కాలికట్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ
మద్రాసు రోడ్డు, కడప.
ఫోను:129,156 గ్రాము:TYRETREADS

సైగాన్‌లో వందలాది విద్యార్థుల అరెస్టు

పోలీసు కాల్పులలో ఒక బాలిక మృతి

సైగాన్, ఆగస్టు 26—నిన్న సైగాన్ వీధులలో వందలాది విద్యార్థులనూ యువకులనూ అరెస్టు చేయడం జరిగింది.

నిన్న ఇక్కడ విద్యార్థులు పెద్ద పెట్టున ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శన ప్రారంభించగానే పోలీసులు వారిని చెదర గొట్టడానికై గాలిలోనికి కాల్పులు జరిపారనీ, ఆ సందర్భంలో ఒక తుపాకి గుండు తగిలి ఒక బాలిక మరణించిందనీ తెలుస్తోంది.

సైగాన్ నగరంలోని అన్ని వీధులనూ పోలీసులూ, సైనికులూ ఆక్రమించారు.

సైగాన్ విశ్వవిద్యాలయాన్ని నిరవధికంగా మూసివేయాలని ఉత్తర్వు జారీ చేయడం జరిగింది.

అనంతపురం వినిమయ సహకారసంఘం

పంటకాలంలోనే ఏడాది సరుకుకొనటం లాభమట

అనంతపురం, ఆగస్టు 26—అనంతపురంలోని వినిమయ సహకార సంఘాలన్నింటికీ ఒక ఏడాదికి అవసరమైన సరుకులన్నీ పంటకాలంలోనే నిల్వచేసుకోవటం వల్ల చాలా లాభదాయకరంగా ఉంటుందనీ, ఇందుకు అవసరంగా ... సరుకులు కావాలనీ వినిమయ సహకార సంఘాల ప్రతినిధులు, సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రారు శ్రీ యం. ఐజీయుద్దీన్‌కు ఒక విజ్ఞప్తి చేశారు.

పంటకాలంలో ఆహార ధాన్యాలను కొని నిల్వ ఉంచుకోవటం చాలాలాభదాయకరంగా ఉన్నందున ఈ సమస్యను ఉదారంగా పరిష్కరిస్తామని శ్రీ ఎం. ఐజీయుద్దీన్ హామీనిచ్చారు. ఈ వినిమయ సహకార సంఘం పనిచేసే విధానాలను గురించి అధ్యక్షుడు శ్రీ సూర్యనారాయణ, శ్రీ దేశాయ్, శ్రీ రంగారెడ్డి వివరించారు.

లెక్కలను వ్రాసే పద్ధతులు తదితర అంశాలను గురించి వ్యవహార నిర్వాహకుడు శ్రీ ...రావు వివరించారు. ఈ సమ్మేళనంలో ఉప్పు సరకుల వ్యాపారంను శ్రీ ఐజీయుద్దీన్ పరిశీలించారు. (ప. వి.)

కొత్తగా దొరికిన రెంబ్రాండ్టు చిత్రం

బ్రస్సెల్స్ (బెల్జియం), ఆగస్టు 26—ప్రసిద్ధ చిత్రకారుడు రెంబ్రాండ్టు సంతకంతో 1647 నాటి ప్రఖ్యాత చిత్రం ఒకటి కొత్తగా బ్రూజెస్‌లో పూర్వ చిత్రాలు సేకరించే ఒకరి వద్ద బయల్పడినదని, అది నిజమైన రెంబ్రాండ్టు చిత్రం అవునో కాదో బ్రూజెస్ మ్యూజియం నిపుణులకు ఇప్పుడే తెలుస్తున్నది.

"వ్యభిచారిణి" అన్న పేరుతో చిత్రించిన ఈ చిత్రం, బ్రూజెస్‌లోని ఒక న్యాయవాదికి, భార్య కుటుంబపు పూర్వీకుల ఆస్తులతో లభించినదట. ఆమె పూర్వీకులు ప్రెంచివారు.

పొగమూరి దుమ్ముకొట్టుకుని మురికిపోయి ఉన్న ఈ చిత్రాన్ని జాగ్రత్తగా దుమ్ము దులిపి శుభ్రం చేయగా రెంబ్రాండ్టు సంతకంతో ఉన్న ... చిత్రం బయల్పడినదట.

అంగోలాలో జాతీయోద్యమ దమన చర్యలు

లువాండా, ఆగస్టు ...—ఆగస్టు 14 నుండి 21 మధ్యకాలంలో అంగోలా జాతీయ వాదులతో జరిపిన ... నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

శోభకృతునామ సంవత్సరం
భాద్రపద శుద్ధ అష్టమి
1963 ఆగస్టు 27, మంగళవారం
శుక్ల అష్టమి: రా. 1—33 గం. వరకు
అనూరాధ: రా. 1—52 గం. వరకు
వర్జ్యం: లేదు

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 27, మంగళవారం

బొకారో

అమెరికా ప్రజా ప్రతినిధుల సభలో విదేశ సహాయపు బిల్లును మొన్న ఏకగ్రీవంగా ఆమోదించబడిన సవరణ ప్రకారం మన బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికై మనం యింతకాలం ఆశిస్తూ వచ్చిన అమెరికన్ సహాయం యీ సంవత్సరంలో లభించబోదని స్పష్టంగా తేలిపోయింది. పై సంవత్సరం సంగతి యిప్పుడిప్పుడే అంచనా కట్టడానికి వీలులేదు.

1964 సంవత్సరపు విదేశ సహాయ చట్టం రూపొందించబడే పర్యంతం 10 కోట్ల డాలర్లను మించిన అమెరికన్ పెట్టుబడి నపేక్షించే ఈ విదేశ ప్రాజెక్టుకూ సహాయం చెయ్యడానికి వీలులేదని ఈ సవరణ నిర్దేశిస్తున్నది. ఇది ఏకగ్రీవ నిర్ణయం అయినందువల్ల కెన్నెడీ ప్రభుత్వం సైతం తుద కీనిర్ణయానికి తలయొగ్గ వలసివచ్చినదని అనుకోక తప్పదు.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి అమెరికా తప్పక సహాయపడి తీరాలని లోగడ ప్రెసిడెంట్ కెన్నెడీ ఆనంద గ్రంగా వక్కాణించి ఉన్నాడు. సహాయం చెయ్యకపోవడం భారత అమెరికా దేశాల పరస్పర సంబంధాలకు హానికరంగా పరిణమించగలదని యింతకుముందు భారతదేశంలో అమెరికన్ రాయబారిగా పనిచేసిన ప్రొఫెసర్ గాల్‌బ్రెయిత్ స్వదేశీయులకు హెచ్చరిక చేశాడు కూడా. అయినప్పటికీ అమెరికా ప్రజాప్రతినిధుల సభలో పైన పేర్కొన్న నిర్ణయం జరగక తప్పలేదు.

ఈ నిర్ణయాన్ని అమెరికా సెనేటు తిరగదోడవచ్చుననే మాట వాస్తవమే. కాని, అట్టిది జరిగే అవకాశం ఎంతమాత్రం కనిపించదు. కెన్నెడీ ప్రభుత్వం సైతం దీనికొరకంతగా యిప్పుడు పట్టుపట్టబోదనే అనుకోవచ్చు. ఈ ప్రాజెక్టు పట్ల అనుకూల వాతావరణం యీ లోపల అమెరికాలో సహజంగా ఏర్పడితేతప్ప వచ్చే సంవత్సరం అయినప్పటికీ యీ విషయమై అమెరికన్ ప్రభుత్వ వైఖరిలో మార్పు అసంభావ్యం.

బొకారో ఫ్యాక్టరీ ప్రైవేట్ రంగంలోగాక ప్రభుత్వరంగంలో నిర్మాణం కానుండడం అమెరికాలో కొందరికి గిట్టలేదు. అమెరికన్ ఉక్కు వ్యాపార విస్తృతికి యీ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రతిబంధకమనే సంకుచితదృష్టి ప్రదర్శించినవారు కూడా కొందరున్నారు. కాని, ప్రెసిడెంట్ కెన్నెడీ యీ వైఖరులను ఖండించి, అమెరికన్ సహాయంతో యీ ఫ్యాక్టరీ నిర్మాణావశ్యకతను బలపరిచాడు. కాని, ఇప్పు డీసహాయం యింకా పరిశీలన జరగాలనే కారణాన్ని పురస్కరించుకొని వాయిదా పడుతున్నది.

బొకారో ఫ్యాక్టరీ వంటి బృహత్తరకం ప్రభుత్వ రంగంలో తప్ప ప్రైవేటు రంగంలో తలపెట్టబడే అవకాశం లేదని శ్రీ జే. డి. టాటా వంటి ఉక్కు పరిశ్రమాధినేతలు సైతం ప్రకటనలు గావించి ఉన్నారు. ఇటి సందర్భంలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సహాయాన్ని అమెరికా వాయిదా వెయ్యబూనడం ఆశాభంగం కలిగిస్తున్న మాట వాస్తవమే.

కాని, ఇంత మాత్రాన మనం ఈ ప్రాజెక్టును వదలుకోబోయేదిలేదు. అమెరికన్ సహాయం వచ్చినా రాకపోయినా, ఈ ఫ్యాక్టరీ నిర్మాణపు పని కొనసాగి తీరగలదని కేంద్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. అమెరికన్ సహాయపు ప్రసక్తి రాకముందే తృతీయ ప్రణాళికలో సంకల్పించబడిన ప్రాజెక్టిది. అమెరికన్ సహాయం లభించేటట్టున్న సందర్భంలో దీనికి మరింత విస్తృత రూపం యివ్వబడింది. ప్రస్తుతం అంత పెద్ద ఎత్తులో దీనిని నిర్మాణం చెయ్యడానికి వీలులేకపోయినా క్రమేణా అయినప్పటికీ దీనికి యీ బృహద్రూపం సాధించితీరవలసిన అవశ్యకత ఉన్నది. మనదేశపు ఉక్కు అవసరాలు ఏటేటా అతి వేగంగా పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో మనకు యింతకంటే మార్గాంతరం లేదు. ఇప్పుడు అమెరికా ప్రజాప్రతినిధి సభ చేసిన యీ నిర్ణయం మన నిర్మాణ శక్తికీ కార్యదీక్షకూ ఒక సవాలు.

కామరాజ్ పథకం

నూతన అధ్యాయమని శ్రీ సంజీవరెడ్డి వ్యాఖ్య

విజయవాడ, ఆగస్టు 26—శ్రీ కామరాజ పథకం ఫలితంగా కాంగ్రెసు సంస్థ చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభంకాగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి అన్నారు. విజయవాడ పురపాలక సంఘ నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ, 10 ఏండ్లకుపైగా మంత్రి పదవిలోనే వుంటూవుండిన వారందరూ సంస్థ సేవా కార్యక్రమాలను చేపట్ట వలసిన అవసరం ఏర్పడిందని వారన్నారు. వారందరూ సంస్థలో పనిచేస్తూ ప్రజల అభిప్రాయాలను, ఆశయాలను తెలుసుకొని యువకులకైన మంత్రులకు ఆదర్శప్రాయంగా వుంటారని ఆశిస్తున్నానని వారన్నారు.

కాంగ్రెసు వారందరూ చాల అవినీతి, అక్రమాలకు పూనుకొంటున్నారని చెప్పడం సరికాదనీ, ఏవో కొందరు తప్పులు చేయుటంవల్ల అందరినీ దూషించటం అనుచితమని వారన్నారు. ఈ ఆరోపణలను పూర్తిగా వరింప చేయుటానికి ప్రస్తుత పాత మంత్రులందరూ కృషిచేయగలరని తెలుస్తున్నది.

కేంద్ర, రాష్ట్ర వ్యక్తులు ప్రజలకు హెచ్చుగా సేవ చేయుటానికి తమ పదవులకు రాజీనామా చెయ్యటంవల్ల సంస్థలో గొప్ప పరివర్తన వచ్చిందని, ప్రధాని శ్రీ నెహ్రూ జాబితాలో శ్రీ గోపాలరెడ్డి పేరు చేర్చటం ఆంధ్ర ప్రజలను హెచ్చుగా గౌరవించినట్లు కాగలగిందని కేంద్ర నాయకులు హెచ్చుమంది కాంగ్రెసు సంస్థలో పని చేయుటానికి వస్తు వ్వుందున కాంగ్రెసు కార్యకర్తలు కూడా హెచ్చుగా కృషి చేయవలసి వుంటుందనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఆతర్వాత పురపాలక సంఘంవారు ఒక సన్మాన పత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర మంత్రులు శ్రీ అల్లపాటి వెంకట్రామయ్య మద్యనిషేధశాఖ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇజ్రేల్ దురాక్రమణ తత్వం అణగారాలి

సమితి రాజీ సూచనలకు సిరియా షరతులు

డమాస్కస్, ఆగస్టు 26—ఇజ్రేల్ వారు తమ వారి "దురాక్రమణ ఉద్దేశాన్ని" వదలుకొని వారి సైన్యాలను సరిహద్దు నుండి ఉపసంహరించుకొనినదే ఇజ్రేల్ సిరియాల సరిహద్దు తగాదాను పరిష్కరించడానికై సమితి చేయబోయే ఏలాటి పరిష్కారాలనూ తాము అంగీకరించమని సిరియా విదేశాంగశాఖ నిన్న ఒక ప్రకటన చేసింది.

"ఇజ్రేల్ దీనికి అంగీకరించనిచో సరిహద్దులలో శాంతి భద్రతలు ఏనాటికీ ఏర్పడవు" అని కూడా సిరియా విదేశాంగశాఖ ఆ ప్రకటనలో తెలియజేసింది.

సిరియాపై ఇజ్రేల్ చేస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా అభూతకల్పనలేనని కూడా అందులో వివరించారు.

అణ్వస్త్ర పరీక్షల సమస్యపై చైనాకు నేపాల్ జవాబు

ఖాట్మాండూ, ఆగస్టు 26—అణ్వస్త్ర పరీక్షల సంపూర్ణ నిషేధం విషయమై చైనా ప్రధాని చౌఎన్‌లై వ్రాసిన లేఖకు నేపాల్ రాజా శ్రీ మహేంద్ర సమాధానమిచ్చారని అందులో వారు ఈ సమస్య విషయంలో వివరాలకు ఉభయ దేశాల ధ్యేయాలు ఒకటేనని ఉన్నప్పటికీ, పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడిక విషయంలో మాత్రం తాము చైనాతో ఏకీభవించలేకుండా ఉన్నామని, ఆ ఒడంబడికపై హర్షించదగినదిగా ఉన్నట్లు తాము భావిస్తున్నామని వివరించినట్లు తెలిసింది.

లోక్‌సభ:

భారత భూభాగంపై చైనీయ అతిక్రమణలు

భూతల వియత్తలాలలో ఏప్రిల్ 1 నుండి 20 సార్లు జరిగినట్లు శ్రీ చవన్ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 26—1963 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఇప్పటివరకూ, భారత సరిహద్దును అతిక్రమించి చైనీయులు దొంగదాటుగా, భూతలాన్ని పదిసార్లు, వియత్తలాన్ని విమానాలలో మరొక పదిసార్లు ప్రవేశించినట్లు భారత రక్షణ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవన్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

శ్రీ పి. సి. బారువా మరి 32 మంది ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ అతిక్రమణ లన్నిటి విషయంలో ఎప్పటికప్పుడు చైనా ప్రభుత్వానికి మన అభ్యంతరాలను తెలిపామనీ, కొలంబో రాజీ ... ఈ అతిక్రమణ విషయం తెలిపామనీ శ్రీ చవన్ చెప్పారు.

అనుబంధ ప్రశ్నకు సమాధానాలలో శ్రీ చవన్ ప్రశ్నపై చర్చించుకొని ప్రధాని శ్రీ నెహ్రూ, లడఖ్ నిస్సైనికీకృత మండలంలో చైనావారు చాల పౌర గస్తీ దళాలను నెలకొల్పారని తెలిపారు. ఈశాన్య సరిహద్దున గాని లడఖ్‌లో గాని వారి సైన్యాలను మాత్రం పంపలేదని నెహ్రూ వివరించారు.

1962 సెప్టెంబరు 8 నుండి ఇంతవరకూ చైనావారు ఆక్రమించి ఆక్రమించుకొన్న భారత భూభాగ విస్తీర్ణం మొత్తం ఎంతో తెలుపవలసిందని శ్రీ హెచ్. వి. కామత్ కోరారు.

సమాధానం చెప్తూ ప్రధాని నెహ్రూ ఈశాన్య సరిహద్దున వాస్తవానికి చైనావారు ఆక్రమించిన మన భూభాగం ఏదీ మనది లేదని వివరించారు. "లడఖ్‌లో నిస్సైనిక మండలంలో చైనావారు స్థాపించిన సైనిక గస్తీ స్థావరాలు చాల ఉంటూ ఉండేవి. ఆ నిస్సైనికీకృత ప్రాంతంలో అంతకు పూర్వం మనవి కూడా చాలా పౌర గస్తీ దళాలు, సైనిక గస్తీ దళాలు కూడా ఉండేవి. అక్కడి ప్రాంతం అంతా ఎగుడు దిగుడుగా అడ్డ గోలుగా, సంకర దారులతో ఉండటంవలన, ఎంత భూభాగం ఎవరు ఆక్రమించినదీ చెప్పటం చాల కష్టం. ప్రస్తుతం అక్కడ భారతీయ గస్తీ స్థావరాలు (పౌర) ఏవీ లేవు. చైనావారు స్థాపించిన పౌర గస్తీ స్థావరాలు మాత్రం ఉన్నవి. ఇది మినహాయిస్తే, సెప్టెంబరు 1962 అనంతరం చైనావారు ఆక్రమించిన భూభాగం అంటూ మనది ఏదీలేదు" అని నెహ్రూ వివరించారు.

"చైనావారు స్థాపించిన పౌర గస్తీ స్థావరాలు నిజానికి సైనిక స్థావరాలు కావా? అయితే భారత సరిహద్దుకు అవి ఎంత దూరంలో ఉన్నాయి?" అని శ్రీమతి రేణు చక్రవర్తి ప్రశ్నించారు.

చైనీయుల పౌర స్థావరాలలో సాయుధ చైనీయులు ఉండే అవకాశం ఉన్నదనీ, వలంటీర్లమూ సైనికులమూ తేడా కనిపెట్టడం అక్కడ కష్టమనీ, "సివిల్ గస్తీ స్థావరాలని" మాత్రమే వాటిని వర్ణిస్తున్నామనీ నెహ్రూ తెలిపారు. ఇది దూరం విషయంలో భారత సరిహద్దుకు ఇవి ఐదారు మైళ్ళ దూరంలో ఉండవచ్చునని నెహ్రూ అన్నారు.

చైనీయ దురాక్రమణవలన స్వేచ్ఛగా మనం రాకపోకలకు అభ్యంతరం కల్గిన భూభాగ విస్తీర్ణం ఎంత ఉంటుందని శ్రీ కపూర్ సింగ్ అడిగిన ప్రశ్నకు 12000 చదరపు మైళ్ళు ఉంటుందని ప్రధాని నెహ్రూ జవాబు చెప్పారు.

అవ్రో విమానాల తయారీలో జాప్యం

కాన్పూర్ కర్మాగారంలో అవ్రో విమానాల తయారీలో కొంత జాప్యం జరిగిన మాట నిజమేనని, ఇప్పుడు పని తొందరగా సాగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో అంగీకరించారు.

శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు జవాబిస్తూ 'అప్పుడప్పుడు జరిగిన కొన్ని విశేషాలవల్ల ఈజాప్యం జరిగినదని' వివరించారు.

అవ్రో కర్మాగార పథకం అభివృద్ధిని గురించి తయారైన విమానాల మంచి చెడ్డలూ, దేశీ విమాన ప్రయాణాలలో వాటి వాడకాలను గురించి శ్రీ భగవత్ ఝా ఆజాద్ మరికొందరు ప్రశ్నించారు.

ఈ విమానాలు చాల బాగా పని చేసినవని గొప్ప ప్రశంస అందుకొన్నాయనీ, మొత్తమీద సాంకేతిక దృష్ట్యా విమానయానానికి చాల తగ్గవని చెప్పారని శ్రీ రఘురామయ్య తెలిపారు.

ప్రస్తుతం అవ్రో—748 సిరీస్ 1 రకం విమానాలను తయారు చేస్తున్నారనీ, సిరీస్ రెండు—విమానాల తయారీ ఇంకా ప్రారంభించలేదనీ మంత్రి చెప్పారు.

అవ్రో విమానాల ఉత్పత్తి ఆపు చేయవలసిందని సలహా ఇవ్వటంలో టాటా సంఘం పేర్కొన్న ప్రత్యేక కారణాలు వివరించవలసిందని శ్రీ ఇంద్రజిత్ గుప్త కోరారు.

శ్రీ రఘురామయ్య జవాబు చెప్తూ, గాలిలో చాలా ఎత్తు ప్రాంతాలలో ప్రయాణించటానికి అవ్రో విమానాలు తగినవి కావని టాటా సంఘం చెప్పిన కారణాలలో ఒకటి వివరించారు.

గాలిలో చాల ఎత్తైన ప్రయాణాలకు ప్రభుత్వం అప్పుడే కారిబూ విమానాలను కొన్నిటిని సేకరించినదనీ, కారిబూ విమానాల సేకరణకు ఒడంబడిక చేసుకొన్నదనీ, అవ్రో విమానాలు దేశంలో ప్రయాణీకులకు మాత్రమే వాడుతారని శ్రీ రఘురామయ్య వివరించారు.

ఇక దేశంలో ప్రయాణాలకు కావలసిన విమానాల విషయంలో వైమానిక సైన్యశాఖ తన అవసరాలను తెలిపిఉన్నదనీ, వాటి పథకం ప్రకారమే ఉత్పత్తి సాగుతున్నదని శ్రీ రఘురామయ్య వివరించారు.

"ఆవ్రో విమానాల ప్రయోజనం అర్హతలను గురించి ప్రఖ్యాతులైన నిపుణుల సలహాలు తీసుకొన్నారా? రవాణాశాఖ కూడా నమ్మకంగా ఈ విమానాలకోసం ఆర్డరు ఇస్తుందా?" అని ఆచార్య రంగా ప్రశ్నించగా, బ్రిటిష్‌వారి సహకారంతోనే ఈ విమానాలు నిర్మించామనీ, బ్రిటన్‌లో కూడా ఇవి తయారవుతున్నవనీ మంత్రి జవాబు చెప్పారు. అవ్రో 748 మొదటి విమానం ఆగ్నేయ దేశాలన్నిటా పర్యటించవచ్చినదనీ, సాంకేతిక నిపుణుల అభిప్రాయం ప్రకారం "ఇది చాల నమ్మకమైన మంచి విమానమేనని" కూడా తెలిపారు.

కొత్తగా స్థాపించిన ఆరు ఆయుధ కర్మాగారాలలో ఒకటి 1964 లో ఉత్పత్తి ప్రారంభిస్తుందనీ, తక్కినవి 1965 లో ఉత్పత్తి ప్రారంభిస్తాయనీ శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రశ్నకు శ్రీ కె. రఘురామయ్య సమాధానమిచ్చారు.

భారతదేశ రక్షణశక్తిని పెంపొందించటంలో ఆస్ట్రేలియా తోడ్పాటు కూడా సేకరించుకొనే నిమిత్తం భారత ఉద్యోగుల బృందం ఒకటి త్వరలో ఆస్ట్రేలియాకు వెళ్ళనున్నదని శ్రీ ఎన్. ఎన్. దాస్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ రఘురామయ్య వెల్లడించారు.

1963 జూలైలో ఆస్ట్రేలియా రక్షణ ఉత్పత్తి నిపుణుల బృందం ఒకటి భారతదేశానికి వచ్చి, భారతదేశానికి ప్రయోజనకరంగా సాంకేతిక సహాయం అందీయగల అవకాశాలను వివరించినదనీ, వారు అందజేస్తామని ఖచ్చితంగా చెప్పగానే ఒడంబడిక చేసుకొంటామనీ మంత్రి వివరించారు. ఏ ఏ రక్షణ రంగాలలో సహాయం కోరుకోవాలన్నది మాత్రమే ప్రశ్న అనీ, తప్పక ఆస్ట్రేలియా సహాయం భారతదేశానికి లభించగలదనీ శ్రీ రఘురామయ్య తెలిపారు.

కృపలానీ అలసట

శ్రీ నెహ్రూ విచారం

ఢిల్లీ, ఆగస్టు 26—లోక్‌సభలో ప్రభుత్వంపై విశ్వాసరహిత తీర్మానం చర్చ సందర్భంలో, సెంట్రల్ హాల్‌లో జరిగిన వివాద ఫలితంగా ఆచార్య కృపలానీ తీవ్రంగా అలసట చెందినట్లు, ఆయన తిరిగి చేసిన సంఘటనపట్ల శ్రీ నెహ్రూ విచారం వెలిబుచ్చారు.

కాంగ్రెసు సభ్యులు కొందరు శ్రీ కృపలానీ పట్ల సరిగా ప్రవర్తించలేదని శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రధానికి జాబు వ్రాశారు. దీనికి శ్రీ నెహ్రూ తన సమాధానంలో, శ్రీ కృపలానీ ప్రయోగించిన పదజాలం అభ్యంతరకరమైనదని కొందరు సభ్యులు భావించినారనీ, ఏమైనప్పటికీ శ్రీ కృపలానీని హైరాన పెట్టటం మంచిదికాదనీ, ఈ విషయమై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి తాను వ్రాసినాననీ, తెలియజేశారు.

ఆచార్య కృపలానీ ప్రస్తుతం వెల్లింగ్టన్ నర్సింగు హోంలో ఉన్నారు. వారి ఆరోగ్యం కుదుటపడింది.

విద్యాశాఖ డైరెక్టరుగా శ్రీ బుల్లెయ్య

హైదరాబాదు, ఆగస్టు 26—ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు డాక్టర్ వి. సి. వాసుదేవరావు సెప్టెంబరు 15 నుంచీ మూడు మాసాలు సెలవుపై వెళ్ళుతున్నారు. వారికి బదులు ప్రస్తుతం సంయుక్త డైరెక్టరుగా ఉన్న శ్రీ ఎల్. బుల్లెయ్యను విద్యాశాఖాధికారిగా నియమించారు. శ్రీ బుల్లెయ్య ప్రభుత్వ రీక్షల కమీషనరుగానూ, గ్రంథాలయాల డైరెక్టరు గానూ కూడా వ్యవహరిస్తారు.

ముదిరాజ సంఘ ఉపకార వేతనాలు

మద్రాసు, ఆగస్టు 26—ఉప్పురు ఆంధ్ర ముదిరాజసంఘసర్వసభ్య సమావేశం శ్రీ చెరుకూరు వెంకయ్య ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. కార్యవర్గానికి ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు: అధ్యక్షుడు శ్రీ కె. వి. రామయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షుడు శ్రీ బి.పి.సుబ్బరాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీ బి నారాయణముదిరాజ్, సహాయ కార్యదర్శి శ్రీ ఏ. దానయ్యముదిరాజ్, కోశాధికారి శ్రీ ఆర్. పెద్ద వెంకయ్యముదిరాజ్, సభ్యులు: శ్రీ కె. రాములుముదిరాజ్, శ్రీ కె. పోలులు ముదిరాజ్, శ్రీ ఆర్. పోతురాజ్, శ్రీ డి. వి. రాఘవరాజముదిరాజ్, శ్రీ సి. ఎం. నరసింహముదిరాజ్, శ్రీ కొండయ్య ముదిరాజ్. ఉప్పురు ఆంధ్ర ముదిరాజ సంఘం 19, తంబుశెట్టివీధి నుంచి 11, ముత్తుమారిశెట్టివీధి (మన్నాడి, మద్రాసు) కు మార్చారు. ఉపకారవేతనం కోరే విద్యార్థులు దరఖాస్తులు ఆగస్టు 31 లోపల పంపిన వారికి ఉచిత వేతనాలు పంపుతామని ప్రకటించారు.

బైటపడాలని ఝా కోరిక

పాట్నా, ఆగస్టు 26—బీహార్ ముఖ్యమంత్రి పండిట్ వినోదానంద్ ఝా నిన్న ఢిల్లీనుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు. కాంగ్రెసు సంస్థకోసం పనిచేయుడానికి గానూ సాధ్యమైనంత త్వరలో పదవి నుంచి విముక్తి పొందగోరుతున్నట్టు వారు విమానాశ్రయంలో విలేఖరులతో చెప్పారు.

తన స్థానంలో మరొక వ్యక్తి నియామకం కావడం వచ్చే శాసనసభ సమావేశం లోపుగా సాధ్యం కాకపోవచ్చునని వారు సూచించారు. ఈ వ్యవహారాన్నంతటినీ ప్రదేశ్ కాంగ్రెస్ తాత్కాలిక సంఘ సమావేశకర్త శ్రీ రాజేంద్ర మిశ్రాతోనూ, రాష్ట్ర మంత్రివర్గంతోనూ చర్చించవలసి ఉందని కూడా శ్రీ ఝా చెప్పారు.

"మీ వారసుని పేరు అధిష్ఠాన వర్గానికి సూచించారా" అని ప్రశ్నించగా సూచించలేదనీ, మళ్ళీ పదిరోజుల్లో ఇంకొకసారి ఢిల్లీ వెళ్లనున్నాననీ, అప్పుడీ విషయం చర్చిస్తాననీ ఆయన చెప్పారు.

బ్రిటన్ సరుకుల కొనుగోలు

భారతదేశ ఒప్పందం

ఢిల్లీ, ఆగస్టు 26—బ్రిటన్‌లో తయారయిన వివిధ రకాల సరకులను భారతదేశం కొనుక్కొనేందుకు కోటి పౌనులు (రు. 13 కోట్ల 33 లక్షలు) భారతదేశానికి బ్రిటన్ ఋణంగా ఇచ్చేటట్లు నేడు ఉదయం ఉభయ ప్రభుత్వాలు ఒడంబడిక కుదుర్చుకొన్నాయి.

పారిస్, వాషింగ్టన్ నగరాలలో ఇటీవల ఎయిడ్ ఇండియా కాన్సార్టియం సమావేశాలు జరిగినప్పుడు, బ్రిటన్ భారతదేశానికి అందిస్తానని చెప్పిన మొత్తం 40 కోట్ల రూపాయల మేరకు సహాయంలో ఇది భాగం మాత్రమే. తృతీయ ప్రణాళికలో 1963—64 సంవత్సరంలో ఆర్థికాభ్యుదయం నిమిత్తం భారతదేశానికి ఎయిడ్ ఇండియా కాన్సార్టియం చేయదలచుకొన్న సహాయంలో విదేశీమారకాల సర్దుబాటుకై ఇచ్చే మొత్తంలో తనవంతు రు. 40 కోట్లుగా బ్రిటన్ నిర్ణయించింది.

ఈ అప్పు 25 సంవత్సరాలలోగా తీర్చుకోవాలి. కాని చెల్లింపులు ఏడు సంవత్సరాల తర్వాతనే ప్రారంభం కావు.

భారతదేశ ప్రస్తుత ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా, (జూలై 17న బ్రిటిష్, స్వాస్థ్య ... మెంటులో కామన్వెల్తు సంబంధాల మంత్రి చేసిఉన్న ప్రకటన ననుసరించికూడా) మొదట ఏడు సంవత్సరాలకు వడ్డీకూడా బ్రిటన్ వదులుకొంటున్నదని తెలుస్తున్నది.

భారత ప్రభుత్వం తరఫున ఆర్థిక శాఖ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, బ్రిటన్ తరఫున తాత్కాలిక బ్రిటిష్ హైకమిషనరు శ్రీ బెల్చర్ సంతకాలు చేశారు.

శివాజమాసాగుదార్లకు నీటిపారుదల వసతి

అక్రమ నీటివాడకం ఉత్తర్వు ఉపసంహరించాలని విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 26—శివాజమా సాగుదార్లను ఉద్దేశిస్తూ ప్రభుత్వం జారీచేసిన అక్రమ నీటివాడకం ఉత్తర్వులను త్వరగా ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్ర రైతు సంఘ ప్రతినిధులు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డికి ఒక విజ్ఞప్తి చేశారు.

ఈ విషయమై రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు, నెల్లూరు రైతు సంఘ అధ్యక్షుడు శ్రీ బస్సారెడ్డి శంకరయ్య, రాష్ట్ర వ్యవసాయ కూలీల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. గోవిందయ్య రెవిన్యూ మంత్రిని కలుసుకొని ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

రాష్ట్రంలోని వివిధ పారుదల వనరుల క్రింద అక్రమ నీరు వాడకాలను గురించి నిర్ణయాలు చేయబోయేముందు త్వరగా రాష్ట్ర రెవిన్యూ, పబ్లిక్‌వర్క్సు శాఖల ప్రతినిధులు, ప్రముఖ సంఘాల ప్రతినిధులతో కూడా ఒక సమష్టి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు.

ఈ ప్రభుత్వ ఉత్తర్వు ఏ వర్గంవారిని ఉద్దేశించి జరిగినా మొత్తానికి రైతులందరికీ చాల నష్టదాయకమనీ, చాలకాలంగా బంజర్లు, పొరంబోకులు పల్లపుభూములుగా సాగు చేసుకొంటున్న శివాజరు సాగుదార్లు చాల కష్టాలను ఎదుర్కొనవలసి వస్తున్నదనీ, ఈ విధమైన నీటి పారుదల వసతుల్లో ప్రభుత్వం ఏ విధమైన అవరోధం కల్పించకుండా చూడాలనీ, రెవిన్యూ ఉద్యోగులకు ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా, అనుమతి ఇవ్వకున్నారనీ, దానివల్ల అధికాహారోత్పత్తి ఉద్యమం పూర్తిగా దెబ్బ తింటుందనీ వారన్నారు.

ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం గత మార్చి 15 న జారీచేసిన ఉత్తర్వును ఉపసంహరించుకొంటూ, ఇందుకు సంబంధించిన అసంపూర్ణమైన పనులను పూర్తి చేయుటానికి పూనుకోవాలనీ రైతు సంఘ ప్రతినిధులు కోరారు. గత 5 సంవత్సరాలుగా ఎడతెరిపి లేకుండా నీటి పారుదల వసతులు కల్గిన అన్ని రకాల భూములకు రక్షణ కల్పిస్తూ, ఆయకట్టుదార్లకు ఏలాటి అవరోధం కల్గకుండా చూడాలనీ వారు విజ్ఞప్తి చేశారు. ఈ వసతులు రైతులపై విధించిన అవరోధాలన్నీ ఉపసంహరించుకోవాలనీ, నీటి పారుదలకై అనుమతి పొందేనిమిత్తం దరఖాస్తులు చేసుకోవాలని ఈ ఏడు ప్రభుత్వం రైతులకు నిర్బంధించరాదనీ వారన్నారు.

ఈ విషయమై కష్టంగా ఆలోచిస్తామనీ, ప్రభుత్వ ఉత్తర్వువల్ల యిబ్బందికల్గిన విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తే, అవసరమైన రక్షణ కల్పిస్తామనీ మంత్రి హామీ యిచ్చారు.

భారత-అల్జీరియా ఆర్థిక సంబంధాలు

అల్జీర్స్‌లో సంప్రదింపులు

ఢిల్లీ, ఆగస్టు 26—భారతదేశం అల్జీరియా మధ్య ఆర్థిక సంబంధాలను మెరుగు చేసుకోవటానికై అల్జీర్స్‌లో ఆగస్టు 16 నుంచి ఆగస్టు 24 వరకూ చర్చలు జరిగినాయి. 1963 అక్టోబర్‌లో చర్చలు జరిపి మొదటి వాణిజ్య ఒడంబడికను కుదుర్చుకొంటాయి.

భారతదేశం తరఫున విదేశవాణిజ్యశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. ఖాన్, అల్జీరియా తరఫున దేశాంగశాఖ ఆర్థిక వ్యవహారాల డైరెక్టర్ శ్రీ లాముచియర్ ఇతర ప్రతినిధులతో కలసి చర్చలలో పాల్గొన్నారు.

నంద్యాలలో ఇల్లుకూలి దంపతుల మృతి

నంద్యాల, ఆగస్టు 26—ఇక్కడ బాగా వర్షం పడి, తెల్లవారు ఝామున రెండు గంటలకు ఒక ఇల్లుకూలి భార్యాభర్తలు మరణించారు. శ్రీ ... ఒక బిడ్డనూ శిథిల గృహం నుంచి రక్షించ గలిగారు. వారికి బాగా గాయాలైనాయి. గిరిజనవాడ ప్రక్కనున్నవారు బాగా సాయంచేశారు. అందరూ ఇళ్ళు ఖాళీ చేశారు. (ప. వి.)

సౌదీ ఎమెన్ సరిహద్దులో బ్రిటన్ బాంబుల ప్రయోగం

స్త్రీలతోసహా పలువురు పౌరులు మరణించారని సానా రేడియో ప్రకటన

ఏడెన్, ఆగస్టు 26—ఎమెన్ సైన్యాలు స్వాధీనం చేసుకొని ఉండిన ఒక గ్రామంపై మొన్న బ్రిటన్ సైన్యాలు బాంబులను వేశాయనీ, ఫలితంగా చాలామంది స్త్రీలూ, యువకులూ, వృద్ధులూ మరణించారనీ నిన్న రాత్రి సానా రేడియో ప్రకటించింది.

సౌదీ అరేబియా ఎమెన్‌ల సరిహద్దులోని ఒక ప్రాంతం నుండి 24 గంటల లోగా వెనుకకు పోవాలని ఆ ప్రాంతంలోని ఒక బ్రిటిష్ కమాండర్ ఎమెన్ సైన్యాలకు ఒక హెచ్చరిక చేసిన అనంతరం ఈ దాడి జరిగిందని, ఈ దాడి జరిగిన గ్రామంపేరు 'దార్బ్‌యిబూహీస్' అని దీనిపై బ్రిటిష్ సైన్యాలు ... 50 బాంబులను ప్రయోగించాయని సానా రేడియో వివరించింది.

అంతేకాకుండా సరిహద్దు ప్రాంతమైన ... ఆరుమైళ్ళు ... ... "స్వాతంత్ర్యవాద సైనిక బలాల" పై బాంబులు వేయడం ప్రారంభించి, ఆ గ్రామాన్ని ధ్వంసం చేశాయని కూడా సానా రేడియో ఆరోపించింది.

"బ్రిటన్ జరిపిన ఈ దౌర్జన్యపు దురాక్రమణను తీవ్రంగా ఖండించాలని" ఎమెన్ ఉప ప్రధాని అబ్దుల్ రహమాన్ అల్ ఇరియానీ అరబ్ లీగ్‌లోనూ ఉన్న ఎమెన్ ప్రతినిధులకు ఆదేశించారని కూడా సానా రేడియో తెలిపింది.

సౌదీ అరేబియా ప్రకటన

అయితే నిన్న రాత్రి సౌదీ అరేబియా సమాచార ప్రభుత్వం ఈ సంఘటన పుర్వాపరాలను గురించి ఈ క్రిందివిధంగా ప్రకటించింది:

ఈ నెల ప్రారంభంనుండి దార్బ్ అబీహీస్ వద్ద ఉండిన ఎమెన్ సైన్యాలు ప్రతి రోజూ రైఫిళ్ళతోనూ, మరతుపాకులతోనూ ... పై ప్రాంతంలోని సమాన స్థావరాలపై కాల్పులు జరుపుతూ వచ్చాయి. ఈ కాల్పులను ప్రతిఘటించాలని ... కాల్పులు జరిపాయి.

... ఎమెన్ సైన్యాలు సరిహద్దును దాటివచ్చి సౌదీ అరేబియాకు చెందినదార్బ్ అబీహీస్ అనే ఒక చిన్న గ్రామాన్ని స్వాధీనపరచుకొని, బుధవారంనాడు ఈ గ్రామంనుండి సౌదీ అరేబియా సైనిక శిబిరాలపై కాల్పులు జరిపాయి.

సౌదీ భూభాగాన్ని రక్షించడానికై ఈ పరిస్థితిలో తీసుకోవలసిన చర్యను గురించి ప్రభుత్వం సత్వర పరిశీలన జరుపుతూ ఉంది.

ఫార్మోజా పౌరుల స్వదేశ ప్రయాణం

కలకత్తా, ఆగస్టు 26—ఫార్మోజా (కొమింగ్‌టాంగ్ చైనా) జాతీయులు 12 మంది ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు వెళ్ళారు. అక్కడినుంచి ఫార్మోజాకు వెళ్తారు.

ఈ చైనా జాతీయులు కొన్ని నెలలుగా బండమాన్స్‌లో ఉన్నారనీ, ఇప్పుడు స్వదేశానికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నవని పోలీసులు తెలిపారు.

యూనివర్సిటీ వీణ

ఇది ... గుడి భద్రం.

అలనాడు ఇంటి భోజనంకంటే పూటకూళ్ళింటి భోజనం మహా రుచికరమన్నట్లు ప్రాచీన కవులు ఊరిస్తూ వచ్చారు.

శ్రీనాథ సరిలాంటి కవులకే ఆనాటి ఆ భోజనం అంత నోరూరించింది చే మరి నిజంగానే అంత బాగానూ ఉండేదేమో అనుకోవాలి.

రూకకే అంత షడ్రసోపేతమైన ఆహారం పెట్టేవారట మరి!

అంతేనా పూటకూళ్ళమ్మ వెనుకా ఎంత సంప్రదాయం అది ఉండేదని! ఎంత సాహిత్యం ఆవిడ నాశ్రయించి ఉద్భవించిందని!

ఏ ఊరి రాకుమారుడో అలా దేశాటనం బయలుదేరుతాడు.

అతనే కొత్త నగరానికో వెడతాడు.

ఆ రోజు స్టేషనుండి! సొంతన్నే గుర్రంవిగామా బయలుదేరితే కాస్త ఎండబడేసరికి మహారణ్యంలో పడిపోవడమేగా!

అక్కడ అతగాడు పూటకూళ్ళిల్లు వెదుక్కుంటాడు.

ఏ పేరుకు పెద్దమ్మో ఆ మహాభోజనశాలకు పెద్దగా ఉంటుంది.

మరి ఆవిడకు తెలియని విశేషమంటూ ఆ కొత్త ఊళ్ళో ఉండదు.

ఆమెకు తెలియని కోటలో రాణివారి రహస్యాలూ ఉండవు.

ఏమి టవ్వా ఈ నగరం విశేషాలు అని అడుగుతాడు, ఆ రాచబిడ్డడు.

ఇంకేం ఆ ఊరి రాకుమార్తె వ్యవహారం. ఆమె రూపురేఖాలావణ్యాలు వర్ణిస్తుంది.

ఇలాంటి పద్ధతిని మనకు బోలెడు.

* * * *

ఆ రోజులు అనాటి అవి అన్న విక్రయశాలలే. అయినా అందులో కొంత ఆత్మీయతా అవి అభ్యవర్యేవేమో మరి!

పైగా ఎక్కడివారు ఏ రహస్యం లానాలన్నా అవి ఆస్కారంగానూ ఉండేవి.

అందుకోసం వచ్చినవారి నాదరించేది తాలూకు ... వారిలో కొంత స్వాతంత్ర్యం, సౌఖ్యం కూడా ఉండే ఉంటాయి.

కాపలేకే ఊరికే ఆశ్రయమిచ్చి, అన్నీ అమర్చి పెట్టే ... మరి వీటి కెందుకు ఉన్నారో? అలాంటివి ఆ రోజుల్లో ఎక్కువ ఉండేవా!

మరి ఆనాడు ఎక్కడ చూచినా తిండిగింజల కొరతా, ఆహారం మార్పిడి గురించిన పథకాలూ, ఎప్పటికప్పుడు నిల్వఉన్నదో లేదో తెల్సిందా. ... ధాన్యం; ... అన్ని ఇతర వద్దాలూ.

కాబట్టే పూటకూళ్ళమ్మ వసతులు అంత విశిష్టంగా పెట్టేవారు.

మహారాజకుమారుడైతే వరహాలు విసిరేవాడు.

బ్రాహ్మణకుమారుడైతే ఏమనలో మరి కొంచెం కాసిని అప్పటికి తినిపెట్టి వెళ్ళేవాడు.

కాని ఆదరంతా వారి సంతోషంమీద ఇచ్చేదే.

* * * *

ఒకప్పు "అట్టకూళా జనపదా....." ఇక్కట్టానికి ఏరి బలిసిపోయి అన్నం అమ్మేవారు బయలుదేరుతారని పెద్దలంటూనే ఉండేవారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం.

అతిథితో ఎవడూ ఏ ఊరు పచ్చీ మాట్లాడుక్కు.

భోజనానికి కూర్చోబోయేముందు వెలుపలికివచ్చి అటూ ఇటూ చూచి ఎవరు కనిపించినా సహపంక్తికి పిలవడం ఆనాటి ధర్మం.

అతిథి, అభ్యాగతి ఆమాంతం నారాయణ స్వరూపుడే.

అలాగే ఊళ్ళోని ఏ చావిడిలోనో, ఏ రచ్చబండ కింద ఎవరో ఉన్నా పిలిచి ఎవరో ఆతిథ్యమిచ్చేవారు.

తిండి అన్న దొక వినుపుగా ఆనాటి గృహస్థులు తలచేది కూడా కాదేమో.

అందువల్ల అన్నం అమ్మడం ఆనాటి వింపు జరిపి ఉంటుంది.

కాని గ్రామాలు కాక నగరాలు బలిసేసరికి సహజంగా పూటకూళ్ళిల్లు పెరిగేయుంటాయి.

ఇకవానిని నిందించడం నామమాత్రం అయ్యా ఉంటుంది.

* * * *

మన నాగరికం బలిసిన కొద్దీ, పాశ్చాత్య సంస్కృతీ ప్రభావం హెచ్చినకొద్దీ మరి ఆధునిక పంగా అవే హోటళ్ళుగా, కెఫేలుగా, రెస్టారెంటులుగా—ఇప్పటికీ పాశ్చాత్య దేశాల్లో ఉన్న విభేదాన్ని మనకు లేవు. అన్నీ ఒకటే—భాషలు—అవతారమెత్తినవి.

అంతుతోపాటే వానిలోని పారిశుద్ధ్యం గూర్చీ వానిలోని వస్తువుల నిర్మలతను గూర్చీ వాటి గూర్చీ చాలానియమనిబంధనలూ బయలుదేరినవి.

ఇవేమో ఎన్ని పెరిగినా వాటిల్లో పారిశుద్ధ్యం మాట దేవు డెరుగును గాని, ఆరోగ్యానికి అత్యవసరమైన చర్యలైనా ఒక్కటి తీసుకొనే జవాబుదారీ ఎవరూ వహిస్తున్నట్టు తోచదు.

ఒకప్పటిలా పూటకూళ్ళింటి భోజనాన్ని పొగడేట్టు ... పోయింది. ఏవో హోటలు మెతుకులు అన్నీ తగ్గరకు వచ్చింది.

మరీ జేబు బరువుగా ఉన్నవారు మరీ ఖరీదైనా ఉన్నచోటికి వెడితే, మరీ ఖరీదైన వచ్చేసి ఏదో కొంత కమ్మగా పెట్టవచ్చునుగాని, అవి మరీ ఖరీదైనవి.

అలాగాక మామూలు చోట్ల, వెలలు పెరగడంలో ఉన్నంత మార్పు ఆహార పదార్థాల నాణ్యంలో లేదు.

తుదకు ఆయా పదార్థాలలో ఏ శుచీ ఏ రూపంలో ఎప్పుడు దర్శన మిస్తుందో కూడా తెలియని దశ వస్తున్నది.

ఒకానొక సంఘటలు ఇందుకు నిదర్శనంగా ఒక ... చదివిన, చూడండి.

... సభ్యులు ఏదో ... అది పారిశుద్ధ్యం ... తేలింది.

అందరూ ముచ్చటగా ఏ భోజనముందో ... తెప్పించుకొని తింటూ ఉన్నారు.

అమాంతం ఒక కూరపులో ఒక బ్లేడే ఉన్నదట!

ఇంక ఏమి మాత్రం వాటిలో దర్శన మివ్వదని నమ్మగలం?

ఎంత మార్పు! ఎంత మార్పు!

—విశ్వం.

మలయాసియా స్థాపనకు తుంకు దృఢనిశ్చయం

ఫిలిండోల అభిప్రాయాలపట్ల ఇక ఖాతరులేదని ప్రకటన

కౌలాలంపూర్, ఆగస్టు 26—

సమితి బృందాల పరిశీలనను ఇండొనీషియా ఫిలిప్పైన్స్ దేశాలు అంగీకరించినా అంగీకరించకపోయినా మలయాసియాను రూపొందించడం తప్పనిసరిగా కొనసాగుతుందని మలయా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

మలయాసియా స్థాపనకు ముందుగా బోర్నియో ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనడ మనేది ఒక షరతుగా లేదని కూడా తుంకు చెప్పారు.

"మలయాసియాను తప్పనిసరిగా రూపొందించడం జరుగుతుంది. ఇకపోతే ఈ విషయమై బోర్నియో ప్రాంతాల ప్రజాభిప్రాయాలను తెలుసుకొనే కార్యక్రమం ఇండొనీషియా, ఫిలిప్పైన్లు కూడా ఈ నూతన సమాఖ్య స్థాపనను హర్షించేటట్లుచేసే నిమిత్తం చేపట్టిన కార్యక్రమం మాత్రమే" అని తుంకు ప్రకటించారు.

మలయా జాతీయ సమైక్యతా సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, మనీలా అగ్రనాయక సమావేశంలో కుదుర్చుకున్న ఒడంబడికను ఇండొనీషియా, ఫిలిప్పైన్స్ దేశాలు గౌరవిస్తాయని తాను ఆశిస్తున్నానని కూడా తుంకు చెప్పారు.

మలయాసియా స్థాపన విషయమై తుంకు చేసిన ప్రకటనకు ఈ సమావేశంలో పాల్గొన్న 700 మంది ప్రతినిధులు బ్రహ్మాండమైన హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు.

తుంకు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, మలయా తన పరసర రాజ్యాల సంతృప్తికొరకు చాలా త్యాగబుద్ధిని ప్రదర్శించిందని అన్నారు.

మలయాసియాకు సంబంధించిన ప్రాంతాలలోని ప్రజలు నిజంగా ఈ సమాఖ్యతో చేరాలని కోరుతున్నట్లు తమకు దృఢంగా తెలిస్తే, తాము మలయాసియా స్థాపనను హర్షిస్తామని ఇండొనీషియా, ఫిలిప్పైన్స్ దేశాలు నొక్కి చెప్పిఉన్నాయని సూచిస్తూ తుంకు అబ్దుల్ రహమాన్, "ఈ ప్రజాభిప్రాయ పరిశీలన ఫలితం ఎలా ఉంటుందనే విషయంలో నాకు ఏలాటి సందేహం లేదు" అని కూడా అన్నారు.

మలయాసియా విషయమై మలయా విధానాన్ని గురించి ఇండొనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియోలకు తాను పూర్తిగా వివరించి చెప్పాననీ, ఈ విధానాన్ని గురించి సుకర్నో సుబాండ్రియోలు మలయాసియాను ఇంకా వ్యతిరేకిస్తున్న ఇతర ఇండొనీషియా నాయకులకు తెలియజేయగలరని తాను ఆశిస్తున్నాననీ తుంకు వెల్లడించారు.

పరస్పరం గౌరవ భావంతో స్నేహంగా ఉండడానికి ఇండొనీషియా అగ్రనాయకులు మాతో రాజీ కుదుర్చుకొని ఉండగా, ఇండొనీషియా ప్రజలు ఇంకా మాకు వ్యతిరేకంగా ప్రవర్తించడం కొనసాగిస్తే దానివల్ల ఏలాటి ప్రయోజనం ఉండదని నేను భావిస్తున్నాను" అని కూడా తుంకు హెచ్చరించారు.

మలయాసియా స్థాపనకు శాండీస్ నాయకత్వం

ప్రస్తుతం ఇక్కడి బ్రిటిష్ రాయబార కార్యాలయంలో ఉంటున్న బ్రిటన్ వలసలశాఖ మంత్రి శ్రీ డంకన్ శాండీస్ ఇక్కడ ఇంకా ఎనిమిది రోజుల కాలం ఉండవచ్చుననీ, వీరు మలయాసియా సమాఖ్య స్థాపన కార్యక్రమానికి నిర్వాహకత్వం వహిస్తారనీ నిన్న ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

మలయాసియా స్థాపనకు ఒక కొత్త తేదీని నిర్ణయించే విషయంలో "మొత్తంమీద ఒక అంగీకారం" కుదిరినట్లేనని ఉత్తర బోర్నియో ముఖ్యమంత్రి శ్రీ డొనాల్డ్ స్టీఫెన్స్ నిన్న ఇక్కడ శ్రీ శాండీస్‌తో ఒక గంటకాలం సంభాషణలు జరిపిన అనంతరం పత్రికా విలేఖరులకు చెప్పారు. అయితే ఈ క్రొత్త తేదీ ఏదో చెప్పలేదు. కాని ఈ క్రొత్త తేదీ సెప్టెంబరు మధ్యలోనో, ఆఖరునో ఉంటుందని ప్రభుత్వ వర్గాలవారు ఆశిస్తున్నారు.

బోర్నియో ప్రాంతాల్లో సమితి పరిశీలన ప్రారంభం

కూచింగ్, ఆగస్టు 26—ఉత్తర బోర్నియో సారవాక్ ప్రాంతాలలో సమితి బృందాల పరిశీలన కార్యక్రమం ఈ రోజున ప్రారంభమవుతుందనీ, ఈ కార్యక్రమంలో పాల్గొనడానికై ఇండొనీషియా, ఫిలిప్పైన్స్ దేశాల పరిశీలకులు వచ్చినా రాకున్నా ఈ బృందాలు మాత్రం తమ పనిని ప్రారంభించనున్నాయనీ నిన్న ఇక్కడ ప్రకటించడం జరిగింది.

మలయాసియా విషయమై త్వరలో ఒక ముఖ్య ప్రకటన

సింగపూర్, ఆగస్టు 26—మలయాసియా విషయమై ఆగస్టు 30 న సింగపూర్, ఉత్తర బోర్నియో, సారావాక్ ప్రాంతాలు ఒక ముఖ్యమైన ప్రకటన చేయనున్నాయని సింగపూర్ ప్రధాని శ్రీ లీక్వాన్ యూ నిన్న ఇక్కడ చెప్పారు. అయితే వివరాలు వెల్లడించడానికి నిరాకరిస్తూ, ఆ ప్రకటన ద్వారా ప్రస్తుత పరిస్థితినుండి తప్పుకుందాకొంత పురోగమించడం జరుగుతుందని సూచించారు.

ఉత్తర బోర్నియోకు అంతరంగిక స్వాతంత్ర్యం

కౌలాలంపూర్, ఆగస్టు 26—ఆగస్టు 31 న మలయాసియా ఏర్పడినా లేకున్నా ఉత్తర బోర్నియో రాష్ట్రం అంతరంగిక స్వపరిపాలనను ప్రకటించుకుంటుందని ఆ ప్రాంతం ముఖ్యమంత్రి శ్రీ డొనాల్డ్ స్టీఫెన్స్ నిన్న ఇక్కడ వెల్లడించారు. అయితే మలయాసియా ఏర్పడేవరకే తమకు ఈ అంతరంగిక స్వపరిపాలన ఉంటుందనీ, అటుపిమ్మట స్వాతంత్ర్యం వస్తుందనీ చెప్పారు.

వాషింగ్టన్‌లో నీగ్రోల ప్రదర్శన సన్నాహాలు

దీనికి అన్ని ప్రాంతాలనుండీ లక్షమంది హాజరయ్యేఏర్పాట్లు

న్యూయార్కు, ఆగస్టు 25—అమెరికాలోని జాతి విచక్షణకు నిరసనగా మున్నెన్నడూ కనివిని యుండనంతటి పెద్ద పెట్టున ఒక ప్రదర్శన జరిపే నిమిత్తం రేపు బుధవారం నాడు వాషింగ్టన్ నగరానికి దేశంలోని అన్ని ప్రాంతాలనుండీ నీగ్రోలూ, శ్వేతజాతీయులూ మొత్తం ఒక లక్ష మందికి పైగా వచ్చి చేరనున్నారు.

"స్వాతంత్ర్యం ఉద్యోగాలకు" సంబంధించిన తమ కోరికలను బలపరచడం, పౌరహక్కుల బిల్లును ఆమోదించవలసిందిగా పార్లమెంటుపై వత్తిడి తీసుకురావడం ఈ ప్రదర్శన లక్ష్యమని దీని ముఖ్య నిర్వాహకుడు శ్రీ బేయార్డ్ రస్టిన్ చెప్పారు.

ఈ ప్రదర్శనతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యపట్టణాలలోనూ ఒకేసారి ఇటువంటి ప్రదర్శనలు జరుపడానికి పథకాలువేయడం జరిగిందని అన్నారు.

అఖిల నీగ్రో రాజకీయ పక్షం స్థాపించే ప్రయత్నం

1964 లో అమెరికా జాతీయ ఎన్నికలలో పోటీచేసే నిమిత్తం ఒక అఖిల నీగ్రో రాజకీయ పక్షాన్ని స్థాపించడానికిగాను ఒక సంఘాన్ని స్థాపించడం జరిగింది.

ఈ సంఘం తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ క్రానాడ్లిన్ మొన్న ఇక్కడ విలేఖరులతో ప్రసంగిస్తూ "ది ఫ్రీడం నౌ" (తక్షణస్వాతంత్ర్య) పక్షం స్థాపనను లాంఛనప్రాయంగా రేపు బుధవారం నాడు వాషింగ్టన్‌లో బ్రహ్మాండమైన పౌరహక్కుల ప్రదర్శన సందర్భంలో ప్రకటిస్తామని చెప్పారు.

తమ పార్టీ ముఖ్యాశయం అమెరికా పార్లమెంటులోని ఉభయ సభలకూ నీగ్రో సభ్యులను ఎన్నుకొనడం, ప్రాంతీయ పదవులకు పోటీ చేయడంగా ఉంటుందని అన్నారు. దీనివల్ల రాజకీయంగా ప్రస్తుతం ఎందుకూ కొరగాకుండా ఉన్న నీగ్రోలకు తమ తరఫున పనిచేసే కొందరు ప్రతినిధులను ఏర్పాటుచేసుకొనే అవకాశం లభిస్తుందని అన్నారు.

మహిళను బావిలో త్రోసిచంపిన నేరం

ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష

చిత్తూరు, ఆగస్టు 25— పలమనేరు తాలూకా వాస్తవ్యుడు దాసరి హరిజన మునస్వామి అన్వేక్ష్మి నారాయణమ్మ అనే మహిళను బావిలో త్రోసి చంపినట్లు అభియోగంపై ముద్దాయికి యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ సెషన్సు అదనపు న్యాయమూర్తి శ్రీ వెంకటరంగంశెట్టి తీర్పు చెప్పారు. ముద్దాయి తన తల్లిని బావిలో త్రోసి చంపినట్లు అభియోగంపై కూడా శిక్ష విధించటం జరిగింది. పై రెండు శిక్షలు ఏకకాలంలో అమలుజరుగుతవి. ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ కె. రంగస్వామి అయ్యంగారు, ముద్దాయి తరఫున శ్రీ ఏ. టి. ఏ. రంగరామానుజం వాదించారు. (మ. వి.)

నరసింగరాయనిపేట ఉన్నత పాఠశాల

నరసింగరాయనిపేట, ఆగస్టు 25—చిత్తూరు కళాశాల ఆంధ్ర శాఖాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. ఎన్. ఆచార్య నరసింగరాయనిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘ ప్రారంభోత్సవం చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. వసంతపిళ్లై అధ్యక్షత వహించారు. తెలుగు అధ్యాపకుడు శ్రీ పి. నారాయణరెడ్డి స్వాగతం చెప్పారు.

శ్రీ ఆచార్య ఇట్లా అన్నారు: "ఈ విద్యాలయం చూడగానే గురుకుల వాసాలు స్మరణకు వస్తున్నాయి. అధ్యాపకుల బోధనలు విద్యార్థుల హృదయాలకు హత్తుకొనటానికి అనుకూలంగా ఉన్నది. ఉపాధ్యాయులుచెప్పే పాఠ్యంశాలేగాక, ఇతర పుస్తకాలు చదవటం ఇప్పటినుంచే అలవరచుకొనాలి. చేతిపుస్తకాలు గాక మంచి గ్రంథాలు చదువుకోవాలి. చిత్తూరు జిల్లా మహాత్ములకు పుట్టినిల్లు. రాష్ట్రపతి రాధాకృష్ణన్‌గారు, సి.ఆర్. కట్టమంచి రామలింగారెడ్డిగారు మొన్నగు మహనీయులు ఈ జిల్లావారే. విద్యార్థులు పట్టుదలతో విద్య నభ్యసించినట్లయితే వారివలెనే ప్రకాశించగలరు" అని వారి జీవిత విశేషాలు చెప్పారు.

హిందీ పండితుడు శ్రీ టి. జి. సుబ్రహ్మణ్యశాస్త్రి వందన సమర్పణ చేశారు.



మదనపల్లె హిందీ ప్రేమీ మండలి విద్యార్థులు కార్యవర్గ సభ్యులు

రక్తనాళాల వ్యాధి రాకుండా రక్షించుకునేదెట్లా?

మాస్కో, ఆగస్టు 26—రక్తనాళాలు పూడుకొనిపోయే వ్యాధి (ఎతిరోస్ క్లిరోసిస్) ప్రమాదకరమైన గుండె జబ్బులకు ప్రధాన కారణాలలో ఒకటి. అందుకని ఆ వ్యాధిని గురించి అందరూ తెలుసుకోడం అవసరం.

సోవియట్ డాక్టర్లు ఆ వ్యాధిని గురించి ఎంతో పరిశోధన చేశారు. దాన్ని గురించి వారు చెప్పే సిద్ధాంతం వైద్య ప్రపంచం అంతటా అంగీకరించుతున్నారు. శరీరంలో ఆహార పదార్థాన్ని సజీవ పదార్థంగా మార్చే విధానంలో (మెటబాలిజం) లోపంవచ్చినప్పుడు ఈ వ్యాధి సంభవిస్తుంది. దానిఫలితంగా కొలెస్టిరోల్ అనే ఒక కొవ్వులాంటి పదార్థం, రక్తనాళాల లోపలివైపున పేరుకుంటుంది. దానిమూలంగా రక్తప్రవాహం నిరోధించబడుతుంది. అప్పుడు అవయవాలకు కావలసిన రక్తం సరఫరాకాదు. గుండె, మెదడు దెబ్బతింటాయి.

కొన్ని ప్రతికూల పరిస్థితులలో శారీరకంగాగాని, మానసికంగాగాని శ్రమ అధికమైనప్పుడు ఆ రక్తనాళాలు పగిలిపోవచ్చు. అప్పుడు ప్రత్యేకించి గుండె పనిచేసే విధానంలో తేడాలు వస్తుంది. లేదా మెదడులో హెమరేజి (రక్తస్రావం) రావచ్చు. ఒక్కొక్కప్పుడు ఈ కొలెస్టిరోల్ ముద్దలుగా ఏర్పడి రక్తప్రవాహాన్నిపూర్తిగా అడ్డగించవచ్చు. అప్పుడు శరీరానికి తీవ్రమైన హాని కలుగుతుంది.

నిరోధక చర్యలు

అనేక సంవత్సరాలుగా దానిపై జరిపిన పరిశోధనల ఫలితంగా ఈ వ్యాధి రాకుండా నిరోధించడానికేకాకుండా, వస్తే దాని ప్రమాదాన్ని తగ్గించేటందుకు కూడా మార్గాలు లభించాయి.

ఎల్లప్పుడూ కదలకుండా కూర్చునేవారికే ఈ వ్యాధి ఎక్కువగా రావచ్చునని తెలుసుకున్నారు. అందుచేత, ఎక్కువ శరీర శ్రమలేని వృత్తి వ్యాపారాలలో వుండేవారు, సాధ్యమైనంతకాలం స్వచ్ఛమైన గాలిలో ఆటలలోనో, తోటపనిలోనో, నడకలోనో పాల్గొంటూ వుండాలి. ఉదయం లేవగానే వ్యాయామం చేయాలి. వ్యాయామం గుండెయొక్క కండరాలను బలపరుస్తుంది. శరీరంలో, ఆహారాన్ని సజీవ పదార్థంగా మార్చే విధానాన్ని చురుకు చేస్తుంది. ఆవిధంగా రక్తనాళాలలో కొలెస్టిరోల్ పేరుకొనకుండా నిరోధిస్తుంది.

సన్నగా వుండేవారికంటే, లావుగా వుండేవారికే ఈ ఎతిరోస్ క్లిరోసిస్ అనే వ్యాధి ఎక్కువగా వస్తుంది. ఈ లావును తగ్గించుకోడానికి ఉత్తమమార్గం ఎక్కువశరీర పరిశ్రమ చేయడం ఆహార నియమం పాటించడం. వారు ద్రవ పదార్థాలను తక్కువ తీసుకోవాలి. రోజుకి 1½ లేక 2 లీటర్లకంటె ఎక్కువ ద్రవ పదార్థం తీసుకోకూడదు. ద్రవపదార్థం అంటే నీరు, కాఫీ, పాలు, చారు వగైరా అన్నీ కలిపి. కొవ్వు, కొలెస్టిరోలు ఎక్కువగా వుండే ఆహార పదార్థాలు—అంటే, గుడ్లు, మాంసం, చేపలు వగైరా—ఖచ్చితంగా తగ్గించాలి. జున్ను, మజ్జిగ, పప్పు మొదలైనవి మంచిది. వీటిలో కొలెస్టిరోల్ ఏర్పడకుండా నిరోధించే పదార్థాలు ఎక్కువగా వున్నాయి.

పండ్లు, కూరగాయలు ఈ వ్యాధిని రాకుండా చేసే మంచి ఆహారాలు. వాటిలో 'సి' విటమిన్ ఎక్కువగా వుంటుంది. అది కొలెస్టిరోల్‌ను ఏర్పడనివ్వదు. అందుచేతనే డాక్టర్లు రోజుకు ఒక గ్రాము 'సి' విటమిను బిళ్లల చొప్పున 20 రోజులు తీసుకోవాలని, రెండునెలలకొకసారి ఇలా తీసుకోవాలని సలహా యిస్తారు. దానితోపాటు మన నిత్యాహారంలో బి1, బి2, బి12, ఇ విటమిన్లు కూడా తగినంతగా వుండేటట్లు చూసుకోవాలి.

చికిత్స

సోవియట్ యూనియన్‌లో ఈ వ్యాధికి కొవ్వును కరగించే మెతియోనిన్‌లాంటి లిపోట్రాపిక్ పదార్థాలతో వైద్యం చేస్తున్నారు. లినిటాల్, జెపిసిన్ అనే రెండింటితో తయారు చేసిన మందును ఇస్తున్నారు. పశువుల థైరాయిడ్ గ్రంథులనుండి తీసిన థైరాయిడిన్ ఈ వ్యాధికి మంచి మందు.

ఈ వ్యాధికి చాలకాలంగా అయొడిన్, దానినుండి తయారుచేసిన ఇతర మందులు వాడబడుతున్నాయి. కాని వాటిని జాగ్రత్తగా వాడాలి. లేకపోతే దురదలు, కన్ను ముక్కు నీరుకారడం మొదలైనవి రావచ్చు. నూటికి 5 పాళ్లున్న అయొడిన్ ద్రావణాన్ని వాడడం ఉత్తమం. ఒక గ్లాసు పాలలో రెండు మూడు చుక్కలు అయొడిన్ వేసి, రోజుకు రెండుసార్లు ఆహారంతోపాటు తీసుకోవాలి. దాన్ని రోజుకి రెండు మూడు చుక్కలు పెంచుకుంటూ 15 లేక 20 చుక్కల వరకూ తీసుకోవచ్చు. ఇలా మూడు, నాలుగు వారాలపాటు తీసుకోవాలి. సంవత్సరంలో రెండు మూడు దఫాలు ఇలా చేస్తే చాలు. ఎండాకాలం రోజూ, ఎంచుకుని రోజులలోను ఈ వైద్యం చేయడం మంచిది. ఈ ఎతిరోస్ క్లిరోసిస్ అనే వ్యాధిని నిరోధించడానికి ఇదే ముఖ్యసాధనం.

ఈ వ్యాధి వున్నదీ లేనిదీ తెలుసుకోడం అంత తేలికకాదు. కాని అనుభవంవల్ల తెలిసిన దేమంటే. 40 సంవత్సరాలు పైబడి లావుగా వున్నవారు పై సూచనలను అమలు జరపడం ద్వారా లాభం పొందుతారు. ఏమైనప్పటికీ డాక్టరు సలహా తీసుకోడంమాత్రం చాలా ముఖ్యం. ఏ సందర్భంలో ఏ చికిత్స పొందాలో వారే నిర్ణయించగలరు.

40 ఏళ్లు పైబడిన వారీ వ్యాసం చదివి నిరుత్సాహం చెంది ఒక్క సిగరెట్లు కాల్చుకుందామనుకోవద్దు. కాల్చకండి. పొగాకులో వుండే నికొటిన్ రక్తనాళాలను ముడుచుకుపోయేటట్లు చేస్తుంది. అదికూడ ఎతిరోస్ క్లిరోసిస్ లాగే ప్రమాదకరం.

శరీరంలో రక్తం అత్యంత ప్రధానమైన పాత్రను నిర్వహిస్తుందని అందరికీ తెలుసు. రక్తంలేనిదే మనిషి బ్రతకలేడు. కాని రక్తాన్ని గురించి ఎంత కొంత తెలుసు?

రక్తం మామూలుగా నిర్వర్తించే కర్తవ్యాలేగాక, నేడు చాలా ఇతర ప్రయోజనాలకు కూడా ఉపయోగిస్తున్నారు.

రక్త నిర్మాణం

రక్తాన్ని ఒక పింగాణీ పాత్రలో పోసి వుంచితే కొంతసేపటికి అది రెండు పొరలుగా విడిపోతుంది. అడుగునవుండే పొర, ఎర్రిత్రోసైట్స్, ల్యూకోసైట్స్, ఇతర రక్తకణాలతోను కూడి నల్లగా చిక్కగా వుంటుంది. పైన వుండే పొర తేలికగాను, అంబరు రంగుకలదిగాను వుంటుంది. దాన్ని ప్లాస్మా అంటారు.

ఈ ప్లాస్మాను కాసేపు ఒక గాజు కడ్డీతో కదిలిస్తే తెల్లటి పోగులుగా గడ్డకడుతుంది. ఫైబ్రిన్ అనే పదార్థం క్రిందికి పేరుకుంటుంది. ఈ ఫైబ్రిన్ లేని ప్లాస్మా తేలికరంగు కలిగిన ద్రవపదార్థం. దాన్ని సీరమ్ అంటారు. దీనిలో శరీరానికి కావలసిన పోషక పదార్థాలు అనేకం వుంటాయి.

ప్రముఖ సోవియట్ శాస్త్రజ్ఞుడు ఏ. ఫిలటోవ్ రక్తాన్ని విభజించే విధానాన్ని పరిశీలించాడు. దానిపైన ఒక గట్టి పొర ఏర్పడుతుందని తెలుసుకున్నాడు. అది నిర్మలమైన ఫైబ్రిన్‌లాగ కనిపించింది. ఈ పదార్థాన్ని గురించి తెలుసుకోటంకోసమే శాస్త్రజ్ఞులు చాలాకాలంగా కలలుగంటున్నారు. ఎందుచేతనంటే గాయాలను మాన్పడంలోను, వాటికి ఇతర అంటువ్యాధులు సోకకుండా రక్షించడంలోను ఈ పదార్థం చాలా చురుకుగా పనిచేస్తుంది. ఫైబ్రిన్ పొరలను తయారుచేసే పద్ధతులను నిరూపించారు. ఇప్పు డవి చాలా వైద్యశాలల్లో ఉపయోగించబడుతోంది. ఇతర ప్రాణాలలో పుండుపడిన భాగాన్ని తొలగించడం కాకుండా, ఆ పుండుమీద ఈ ఫైబ్రిన్ పొరను కప్పుతారు. అప్పుడది మానిపోతుంది.

రక్తాన్ని నిలవచేయడం

రక్తాన్ని ద్రవరూపంలోనే నిలవచేయడంలో చాలా చిక్కులున్నాయి. అందువల్లనే శాస్త్రజ్ఞులు దానిని ఎండబెట్టి ఆ రూపంలో నిల్వచేస్తున్నారు. ప్లాస్మాని ఎండబెట్టడం, గట్టిపడేటట్లు చేయడం, ఆ రూపంలో నిల్వచేయడం కష్టం కాదు. కాని ఎర్రిత్రోసైట్స్ వేడిచేస్తే అది ధ్వంసం అవుతుంది. దాన్ని నివారించడానికి వీలయింది. ధ్వనిసముద్రంలో డాక్టర్లు ఒక రోగికి రక్తం ఎక్కించవలసి వచ్చింది. అక్కడ చలికి రక్తం గడ్డకట్టుకుపోయింది. అందుచేత వారు దాన్ని కరగబెట్టవలసి వచ్చింది. వారికి మందు సూర్యం లేపోయింది. గడ్డకట్టిన రక్తం వృత్తి మంచి ఫలితాలనిస్తుందని అందరికీ నమ్మకం. ఆ చికిత్స విజయవంతం అయింది. దానిపై లెనిన్‌గ్రాడ్‌కు చెందిన ప్రముఖ శాస్త్రజ్ఞుడు ఏ. బెల్యాకోవ్ అనేక ప్రయోగాలు చేశాడు. ముఖ్యంగా రక్తాన్ని కరుడుకట్టించడంపై చేశాడు. కరుడుకట్టిన రక్తానికి గ్లూకోజు, సోడియం సిట్రేటు మొదలైనవి కలిపి చేసిన ద్రావణం కలిపితే మంచిదని సూచించాడు. ఆ ద్రావణం మైనస్ 14 డిగ్రీలలో కూడ రక్తంలో గడ్డలు ఏర్పడకుండా కాపాడుతుంది.

ఆవిధంగా ఎరిత్రోసైటిస్ గడ్డకట్టుకుపోవు. సోవియట్ శాస్త్రజ్ఞుడు కనిపెట్టిన ఈ కొత్త పద్ధతిని రక్తాన్ని మామూలుస్థితిలోనే ఇదివరకు వుంచుతున్న కాలంకంటె రెట్టింపు కాలం నిల్వవుంచడానికి వీలు కల్పించింది. ఈ రకంగా గడ్డకట్టించిన రక్తం 3 నెలల వరకు నిల్వవుంచి, ఎప్పుడుపడితే అప్పుడు రోగికి ఎక్కించవచ్చు. అనేక వ్యాధులను నయంచేసే మందులను తయారుచేయడానికికూడా ఈ రక్తాన్ని ఉపయోగించవచ్చు.

రక్తంనుంచి మేకులు

మొదట అది నమ్మరానిదిగానే కనిపిస్తుంది. కాని, నిజం. రక్తాన్ని మేకులు తయారుచేయడానికి ఉపయోగిస్తున్నారు. మేకులంటే, మనం గోడలో కొట్టే మేకులుకావు. శరీరంలోని ఎముకలను అతుకడానికి ఉపయోగించే మేకులు.

ఎముక విరగడమనేది ప్రమాదకరం. దాన్ని నయం చేయడం చాలాకష్టం. కొన్ని సందర్భాలలో ఆ మనిషి చాలా కాలంపాటు పనిచేయలేడు. విరిగిన ఎముకలను అతికే విధానాన్ని సుకరం చేయడానికి శస్త్రవైద్యులు రకరకాల ఆకారాలు గల లోహపు మేకులను ఉపయోగిస్తారు. వాటి సాయంతో ఎముకలు అతుక్కుంటాయి. తొందరగా నయం అవుతాయి.

కాని, నయం అయిన తరువాత మళ్లీ ఆపరేషను చేసి ఆ మేకులను తీసివేయాలి. వాటిని శరీరంలో వుంచకూడదు.

గట్టిపడిన రక్తకణాలను గురించి పరిశోధించేటప్పుడు, ప్రొఫెసర్ ఫిలటోవ్‌కి వాటిని అటువంటి నిర్మాణాత్మకమైన పనికి ఎందుకు ఉపయోగించకూడదు అనే ఆలోచన వచ్చింది. ఆయన సూచనపై ఒక ప్రత్యేక విధానం ద్వారా రక్తపు మేకులు తయారుచేశారు. అది సెలుసు కావు. విరగవు. నల్లగా ప్లాస్టిక్ మేకులాగ వుంటుంది. చదరపు సెంటిమీటరుకు 185 కిలో బరువు ఆపగలదు.

లోహపు మేకులలాగ వాటిని శరీరంలోనుంచి పైకి తీయనవసరంలేదు. కొంతకాలానికి అవి మెత్తబడి శరీరంలోని రక్తంతో కలిసిపోతాయి.

ఇంజనీరింగ్ కార్మికులకు వేతన నిర్ణయసంఘం కావాలి

కలకత్తా, ఆగస్టు 26—దేశంలోని ఇంజనీరింగ్ కార్మికులందరికీ ఆలస్యం లేకుండా వేతన నిర్ణయ సంఘాన్ని నియమించాలని జాతీయ ఇంజనీరింగ్ కార్మిక సంఘం వారు ఒక విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితుల దృష్ట్యా కార్మికుల శ్రేయస్సుకు సంబంధించిన అంశాలపట్ల అలక్ష్యం చూపరాదనీ ఈ విధంగా జరిగితే ఉత్పత్తి దెబ్బతింటుందనీ, పని నైపుణ్యాన్ని బట్టి కార్మికులను వర్గీకరిస్తూ న్యాయసమ్మతమైన వేతనాలు ఇచ్చేలాగు చూడాలనీ నూతన వేతనాలు పెరుగుతున్నధరలకు అనుగుణంగా ఉండాలనీ దానివల్ల కార్మిక వర్గంలో సంతృప్తికర వాతావరణం ఏర్పడుతుందన్నారు.

కేంద్రంలో మార్పులవల్ల నెహ్రూకు విస్తృతాధికారాలు

శ్రీ ఎస్. ఎం. జోషి వ్యాఖ్యానం: నెహ్రూ నియంత కాగలడని శ్రీ గాడ్గిల్ జోస్యం

పూనా, ఆగస్టు 26—

కేంద్రమంత్రివర్గ పునర్నిర్మాణంవల్ల ప్రధాని నెహ్రూకు అధికారాలు విస్తృత మవుతాయనీ, అసలు అందరికంటే ముందు వారే రాజీనామా చేయవలసిందనీ ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం. జోషీ నిన్న ఇక్కడ అన్నారు.

కాంగ్రెసుపార్టీ కోసం కృషి చేయడానికి కేంద్ర మంత్రివర్గంలో ఆరుగురిచేత పదవులు వదిలిపెట్టించాలని కాంగ్రెసు కార్యవర్గం చేసిన నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ జోషీ పై విధంగా అన్నారు. మంత్రులు రాజీనామా చేసినంతమాత్రాన విధానంలో మార్పు రాదనీ, అసలు జరపాలనేనని వారు చెప్పారు.

కొత్తగా రూపొందే మంత్రివర్గంపై అంతా ఆధారపడి వుంటుందనీ, ఇన్నాళ్ళూ ఇష్టం వుంటే లేనట్లుగా వ్యవహరించిన పరిపాలనను ఇప్పుడు కొత్త మంత్రివర్గం స్వీకరించవలసివుంటుందనీ వారు చెప్పారు.

'నెహ్రూ నియంతవౌతారు'—గాడ్గిల్ వ్యాఖ్యానం

కేంద్ర మంత్రివర్గంలోని అగ్రశ్రేణి మంత్రులూ బయటకుపోవడంతో శ్రీ నెహ్రూకు నియంతృత్వ అధికారాలన్నీ వాటి అంతటి అవే సంక్రమిస్తాయనీ, సంపూర్ణమైన నియంతృత్వ పరిపాలనకు దేశం సిద్ధపడి వుండాలనీ పంజాబ్ మాజీ గవర్నర్ శ్రీ ఎన్. వి. గాడ్గిల్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వపు ఆర్థిక విధానంలో మూలమట్టమైన మార్పువస్తే తప్ప, లేకుంటే కొద్దిమంది మంత్రులు పోయి కొత్తవారు వచ్చినంత మాత్రమే పరిస్థితి ఏమీ మారదని వారు ఒక ప్రకటనలో అన్నారు.

సోషలిజం సాధనలో నిశ్చయమైన పురోభివృద్ధి కనిపిస్తేనే స్వాతంత్ర్య రక్షణలో కాంగ్రెసుకుగల చిత్తశుద్ధిని సామాన్య ప్రజానీకం విశ్వసించగలుగుతుందని శ్రీ గాడ్గిల్ పేర్కొన్నారు. సరిహద్దుల్లోవున్న పంజాబ్, బెంగాల్ రాష్ట్రాల్లో ఈ మార్పులు చేయనందుకు సంతోషిస్తున్నాననీ, ముఖ్యమంత్రులు మారినంతమాత్రాన బీహారు, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో పరిస్థితులు మెరుగవుతాయన్న నమ్మకం తనకు లేదనీ వారు అన్నారు. బొంబాయి పారిశ్రామిక ఉత్పత్తులకు అత్యంత కీలకమైన ప్రదేశమనీ, అక్కడ కార్మిక సమస్యలపట్ల మరింత సమర్థవంతమైన, సరళమైన విధానాలు అవలంబించవలసిన ఆవసరం వుందనీ శ్రీ గాడ్గిల్ చెప్పారు.

తాడిపత్రి హత్యా ప్రయత్న నేరం

ముద్దాయిలకు కారాగార శిక్ష రద్దు

అనంతపురం, ఆగస్టు 25— తాడిపత్రి పురపాలకసంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ కర్నాటకం రంగయ్యశెట్టిని హత్య చేయటానికి ప్రయత్నించారన్న అభియోగంపై బోలిగాడు, రామస్వామిరెడ్డి, రంగారావు అనే వ్యక్తులకు సెషన్సు అదనపు న్యాయమూర్తి 3 ఏండ్లు కఠినశిక్ష విధించారు. ఈ తీర్పు పైకోర్టు అప్పీలు విచారణపై, ముద్దాయిలపై కారాగారశిక్ష, క్రింది కోర్టు న్యాయస్థాన తీర్పును రద్దుచేస్తూ, జిల్లా సెషన్సు న్యాయమూర్తి శ్రీ ఎస్. మధుసూదనరావు తీర్పు చెప్పారు.

శ్రీ కర్నాటకం రంగయ్యశెట్టిని హత్య చేయాలని ప్రయత్నించారని ఆరోపిస్తూ పోలీసులు హుసేన్ గౌస్ మొహిద్దీన్, రామస్వామిరెడ్డి, రంగారావు, బోలిగాడు, తోట రామస్వామి అనే వ్యక్తులపై నేరారోపణ చేశారు. ఇందులో ముగ్గురిపై నేరాన్ని త్రోసిపుచ్చుతూ ముగ్గురికి 3 ఏండ్ల కఠినశిక్ష విధిస్తూ అసిస్టెంటు సెషన్సు న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ఈ నేరంలో బోలిగాడు చెప్పుతున్న ఒప్పుకోలు వాఙ్మూలం స్వేచ్ఛాయుతంగా జరుగలేదనీ, గుర్తింపు సాక్ష్యంకూడా నమ్మదగినదిగా కన్పించడం లేదనీ న్యాయమూర్తి అభిప్రాయ పడ్డారు.

ముద్దాయిల తరఫున శ్రీయుతులు ఎం. మల్లిరెడ్డి, డి. అశ్వర్థప్ప, టి. రామలింగారెడ్డి, ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ కె. వి. వేమారెడ్డి వాదించారు. (మ. వి.)

వ్యవసాయోత్పత్తికి నూతన కేంద్రప్రణాళిక

జిల్లాలవారీగా పంటల రేటాయింపు పథకాలు

ఢిల్లీ, ఆగస్టు 26—దేశంలో వ్యవసాయోత్పత్తి పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నూతన వ్యవసాయ కార్యక్రమాలను ప్రవేశపెట్టనున్నది. పత్తి, ఆహారధాన్యాలు, నూనెవిత్తులకు సంబంధించినంతవరకు ఈ క్రింది విధంగా నూతన కార్యక్రమాలు అమలు జరుగనున్నాయి.

ఈ నూతన కార్యక్రమం ఫలితంగా 40 జిల్లాలలో పత్తి, 10 జిల్లాలలో ఆహారధాన్యాలు అధికంగా పండించడానికి నిర్ణయించుకొన్నారు. ఇందులో 40 శాతం జిల్లాలు సాంద్ర వ్యవసాయ కార్యక్రమాల క్రిందికి తీసుకరావడం జరిగింది. ఈ కార్యక్రమాల ఫలితంగా పై జిల్లాలలో ప్రణాళికాంతానికి 25 శాతం ఉత్పత్తి పెంచడమూ, భవిష్యత్తులో 50 శాతంవరకూ రాబడి పెంచనున్నారు.

ఇప్పటి కేంద్ర వ్యవసాయ కార్యక్రమం అమలు జరిపిన విధంగానే ఈ నూతన కార్యక్రమాలు కూడా అమలు జరుపుతారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, వారి సహకారాన్ని పొందే నిమిత్తం ఒక మధ్యవర్తిత్వ సంఘాన్ని నియమించుకొన్నారు. దాని ఫలితంగా చిన్న నీటిపారుదల వసతులు, భూసార పరిరక్షణ కార్యక్రమాలకు హెచ్చు ప్రాధాన్యం యివ్వనున్నారు.

చికాగోవద్ద బస్సు ప్రమాదం: 27 మందికి గాయాలు

చికాగో, ఆగస్టు 26— ఇక్కడికి సమీపంలో నిన్న ఒక బస్సు ఒక అంబులెన్స్ వ్యానుకు ఢీకొన్న ఫలితంగా 26 మంది పిల్లలతో సహా మొత్తం 27 మంది గాయపడ్డడం జరిగింది. వీరిలో నలుగురు విద్యార్థులను ఆస్పత్రిలో చేర్చారు.

ఇజ్రేల్‌తో వివాదంలో సిరియాకు అల్జీరియా మద్దతు

అల్జీర్స్, ఆగస్టు 26—ఇజ్రేల్‌తో గల సరిహద్దు వివాదంలో సిరియాకు తాము సంపూర్ణమైన మద్దతు నిస్తున్నామని అల్జీరియా ప్రభుత్వం నిన్న ఒక ప్రకటన చేసింది.

ఇల్లు కట్టండి, ఫాన్ పెట్టండి!

అవును, మీ గృహాన్ని ఆధునికం చెయ్యటానికి ఒక సొగసైన ఫానును నేడే మావద్దనుంచి ఎంచుకొనండి.



ఓరియంట్, ఉషా, క్రాంప్టన్, జియిడబ్లియు & రాలీన్ సహా మేము వివిధమైన టేబిల్, సీలింగ్ ఫాన్లను మిక్కిలి సరసమైన ధరలకు ఇవ్వగలం.

దయచేసి వ్రాయండి: అధికారము పొందిన ఫిలిప్స్ డీలర్లు:

జె. హజారిమల్ అండ్ కం.,
ఎలెక్ట్రికల్ సామానుల టోకు అమ్మకందార్లు,
126, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు-3.
పో. బా. 2830 తంతి: "HAZARI" ఫోన్: 32866.

VP

హైదరాబాదు సంస్కృత సంస్థకు ధన సహాయం

తిరుపతి దేవస్థానసంఘ నిర్ణయం వాయిదా

తిరుపతి, ఆగస్టు 26—హైదరాబాదులోని వేదాంత వర్ధినీ సంస్కృత కళాశాలకు సాలీనా ఆర్థిక సహాయం చేసే ప్రతిపాదనపై తిరుపతి తిరుమల దేవస్థాన సంఘం తమ నిర్ణయాన్ని వాయిదా వేసింది. హైదరాబాదులోని వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల నిర్వహణకు ప్రస్తుతం హెచ్చుగా ఇబ్బందులు ఏర్పడ్డాయి కనుక ధనసహాయం చేయాలని దేవస్థాన సంఘాన్ని కోరటం జరిగింది. ప్రస్తుతానికి తాము ఏలాటి సహాయం చేయలేకపోతున్నామని గత సెప్టెంబరు మాసంలో దేవస్థాన సంఘం తెలియచేసింది.

దాని ఫలితంగా పార్లమెంటు సభ్యుడు శ్రీ బూర్గుల రామకృష్ణరావు ఈ వ్యవహారాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ పై సంస్కృత సంస్థకు సాలీనా రూ 50 వేలు ఖర్చు చేయవలసి వస్తున్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకుగాను 18 వేలు మాత్రమే ధనసహాయం చేస్తున్నదనీ, తిరుపతి, తిరుమల దేవస్థానం వారు సాలీనా కొంత ధనాన్ని విరాళంగా యివ్వవచ్చునీ, తిరుపతి దేవస్థానంవారు వివిధ సంస్థలకు ధనసహాయం చేస్తున్నందున ఈ సంస్థకు కూడా ధనసహాయం చేయటం ఉచితమనీ అన్నారు.

తాము ధనసహాయం చేయడానికి వీలులేనట్లు, ఈ నూతన సంస్థ యాజమాన్యాన్ని దేవస్థాన సంఘం వారు స్వీకరించటంలో కేంద్ర సంస్కృత విద్యాసంస్థ ఆక్షేపణ ఎంతమాత్రమూ ఉండదని కూడ శ్రీ రావు తెలియజేశారు.

ఈ విషయాన్ని గత శనివారం జరిగిన సమావేశంలో దేవస్థాన కార్యనిర్వాహకోద్యోగి శ్రీ సి. అన్నారావు సభ్యుల దృష్టికి తీసుక వచ్చారు. ఈ సంస్థస్థాపన, లక్ష్యాల ప్రాధాన్యాన్ని గురించి కూడా శ్రీ అన్నారావు వివరించారు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉన్న ఇబ్బందుల వల్ల హెచ్చు విద్యాసంస్థలు సరిగా పనిచేయలేని పరిస్థితుల్లో దేవాలయ ధనాన్ని విద్యాసంస్థలకోసం ఖర్చు చేయటం ఉచితంగా లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకు తెలియజేసింది. ఈ పరిస్థితుల దృష్ట్యా హైదరాబాదు సంస్కృత సంస్థ విషయంలో ప్రభుత్వం చాల ఉదారంగా వ్యవహరించవచ్చు.

పరిస్థితులు ఈ విధంగా ఉన్నా, దేవస్థాన సంఘం వారు ఈ విషయమై తమ నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారు. (మ. వి.)

అనంతపురం భూమి తనఖాబ్యాంకు

మైసూరు ప్రతినిధి ప్రశంస

అనంతపురం, ఆగస్టు 26—అనంతపురంలోని భూమి తనఖా బ్యాంకు పనిచేస్తున్న తీరు, బ్యాంకు కార్యకర్తల సమర్థత ముఖ్యంగా చాలా ఆదర్శప్రాయంగా ఉన్నదని మైసూరు సహకారశాఖ అసిస్టెంటు రిజిస్ట్రారు శ్రీ దాస్ అన్నారు. ఇక్కడి సహకార బ్యాంకులు పనిచేస్తున్నతీరును పరిశీలించేందుకు శ్రీ దాస్ ఇక్కడికి వచ్చారు. శ్రీ దాస్, బ్యాంకు డైరెక్టర్లు, సిబ్బందితో 3 గంటలపాటు సమావేశాలు జరిపారు. బ్యాంకు పనిచేస్తున్నప్పుడు, ఋణపత్రాలపై విచారణ, ఋణాదాయాలు తదితర అంశాలను గురించి బ్యాంకు అధ్యక్షుడు శ్రీ మల్లిరెడ్డి వివరించారు.

ప్రాథమిక సహకార బ్యాంకులను గురించి కేంద్రబ్యాంకు కార్యదర్శి శ్రీ దత్తాత్రేయులతో సంప్రదించాననీ ఆంధ్రలోని భూమి తనఖా బ్యాంకులు చాల నిపుణంగాపనిచేస్తున్న విషయంలో ఏలాటి సందేహం లేదని శ్రీ దాస్ అన్నారు.

నమ్మినబంటు 'డెట్టాల్'

ఆమె దేహ ఆరోగ్య అవసరాలకు

మీ దేహ ఆరోగ్య అవసరాలకు 'డెట్టాల్' ఎల్లప్పుడూ నమ్మదగినది. డెట్టాల్ ప్రపంచమంతటా నమ్మిన క్రిమిసంహారిణి. క్రిములకు ప్రాణాంతకారైనా, సున్నితమైన శరీర ధాతువులకు చర్మానికి హానిచేయదు. 'డెట్టాల్' ఏవిధమైన క్రిమిదోషమూ సోకకుండా మిమ్మల్ని కాపాడును. ఆరాంతకాలకు గురికాకండి. "స్త్రీలు ఆధునిక ఆరోగ్య విధానము" అను యీ చిన్ని పుస్తకాన్ని ఉచితంగా పంపమని వ్రాయండి.

మీరు స్నానం చేసే నీటిలో 'డెట్టాల్'ను వేస్తే మనోహరమైన వుండి హాయినిచ్చును. నీటిలో వేసి గొంతు పుక్కిలిస్తూవున్నా, పుక్కిలించినా గొంతునొప్పిని, నునుమువను నివారించును. తెగినా, దెబ్బతిన్నా వెంటనే 'డెట్టాల్' రాయండి. క్రిమిదోషాన్ని సోకనీయదు.

DL 5 అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపితం) JWTAEL 4736A

జాండు

ఆస్త్మా - రిలీవర్

ఉబ్బసం, ఉబ్బసపు దగ్గు, రొమ్ముపడిశం, కక్కువాయి దగ్గు, వగైరాలను పోగొట్టును.

మత్స్య పరిశ్రమ సలహాసంఘం

హైదరాబాద్, ఆగస్టు 26— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఈ దిగువ పేర్కొన్న అధికార, అనధికార సభ్యులతో మత్స్య విషయాల సలహా సంఘాన్ని పునర్వ్యవస్థీకరించింది.

మత్స్యశాఖామంత్రి (అధికారం రీత్యా అధ్యక్షులు), ఆహార, వ్యవసాయ శాఖా కార్యదర్శి, ఆహార, వ్యవసాయశాఖ ఆర్థిక సలహాదారు శ్రీ కె. ఎస్. అనంతరామన్, జాయింట్ సహకార సంఘాలకి సంబంధించిన సహకార సంఘాల సంయుక్త రిజిస్ట్రార్, కాకినాడలోని రాష్ట్ర రేవుల అధికారి, సికిందరాబాదులోని సెంట్రల్ రైల్వే డివిజన్ సూపరింటెండెంట్, విశాఖపట్నంలోని సముద్ర మత్స్యం పరిశోధన కేంద్రం అసిస్టెంట్ డైరెక్టరు, మత్స్యశాఖ డైరెక్టరు (కార్యదర్శి)

అనధికార సభ్యులు: శ్రీయుతులు ఎస్. కృష్ణయ్య, ఎన్. వేమయ్య, జి. లచ్చన్న, ఎస్. సింహాచలరావు, పి. వెంకటస్వామి రెడ్డి, బాలె శ్రీరాములు, ఎమ్. పి. అబ్బాయి నాయుడు లంక వెంకటరావు.

ఈకొత్తసంఘం 1963 ఆగస్టు 19 నుంచి రెండు సంవత్సరాల పాటు పనిచేస్తుంది.

క్రీడాలోకం:

అంతర్జాతీయ హాకీకి భారత్ జట్టు

చరంజిత్‌సింగ్‌కు నాయకత్వం

జలంధర్, ఆగస్టు 25—ఫ్రాన్స్ యందలి లయాన్సులో జరిగే అంతర్జాతీయ హాకీ పోటీలలో పాల్గొనడానికి ఎన్నికైన 18 మంది భారత జట్టుకు పంజాబు ఆటగాడు చరంజిత్ సింగ్‌ను కెప్టెనుగా నిర్ణయించడం జరిగింది.

సర్వీసెస్‌కు చెందిన శంకర్ లక్ష్మణ్, బెంగాల్ ఆటగాడు గురుబక్స్ సింగ్ ఉపనాయకులుగా వ్యవహరిస్తారని అధ్యక్షుడు శ్రీ అశ్విని కుమార్ ఆధ్వర్యాన నేడిక్కడ జరిగిన భారత హాకీ సమాఖ్య వార్షిక సర్వసభ్య సమావేశానంతరం ప్రకటన జరిగింది.

లయాన్సు వెళ్ళే భారతజట్టులో యీ క్రింది వారు ఉన్నారు.

శంకర్ లక్ష్మణ్, ఆర్. ఏ. క్రిస్టి, గురుబక్స్ సింగ్, నటరాజన్, హరిసింగ్, ధరమ్ సింగ్, మొహిందర్ లాల్, చరంజిత్ సింగ్, బి. పసంత్, గుర్మిత్ సింగ్, జోగిందర్ సింగ్, బల్బీర్ సింగ్ (జూనియర్) పీటర్, హర్బిందర్ సింగ్, ఉధంసింగ్, జయపాటిల్, దర్శన్‌సింగ్, సైరాబ్.

అలెగ్జాండర్, కుషాల్ కుమార్, గురుబచన్ సింగ్, సైక్స్‌డియాస్ రిజర్వులుగా సభవారు ఎన్నుకున్నారు.

శ్రీ ఇందర్ మోహన్ మహాజన్ మేనేజరుగా శ్రీ దయాప్రసాద్ శిక్షణాచార్యుడుగా జట్టువెంట వెడతారు.

రాబోవు జాతీయ హాకీ పోటీలు జరిపే సంకల్పం ఢిల్లీలో మార్చి మొదట్లో నిర్వహించుటకు కూడా సభలో నిర్ణయించారు.

అఖిల భారత హాకీజట్టు నా సాయంత్రం జరిగిన పోటీలో పంజాబు జట్టును 3—1 గోల్సుతో ఓడించింది.

జబ్బల్పూరులో స్త్రీల జాతీయ హాకీ

13వ అఖిల భారత స్త్రీల జాతీయ హాకీ పోటీలు జబ్బల్పూరులో అక్టోబరు 27 మొదలు జరుగుతాయని ఇక్కడ ప్రకటన జరిగింది.

ఈ ఆటలో సుమారు 18 జట్లు పాల్గొంటాయి. సంఘ వార్షిక సర్వసభ్య సమావేశం జబ్బల్పూరులో నవంబరు 1 వ తేదీని జరుగుతుంది.

భారత్‌లో ఇంగ్లాండు హాకీ జట్టు పర్యటన

5 టెస్టుపోటీల ఏర్పాటు

జలంధర్, ఆగస్టు 25—రాబోయే శీతాకాలంలో భారత దేశంలో ఇంగ్లాండు జపాన్ దేశాల జట్లు పర్యటిస్తాయని భారత హాకీ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అశ్విని కుమార్ సమాఖ్య సమావేశానికి నేడిక్కడ అధ్యక్షత వహిస్తూ సభలో తెలియజేశారు.

ఇంగ్లండునుండి రాగల జట్టు డిశంబరు 28 నుండి 1964 జనవరి 11 వరకు భారతదేశంలో పర్యటిస్తూ 5 టెస్టు పోటీలతోసహా మొత్తం 9 పోటీలు ఆడుతుంది.

పోటీల కార్యక్రమం:

డిశంబరు 28 బొంబాయిలో బొంబాయి జట్టుతో డిశంబరు 29 అహ్మదాబాదులో టెస్టు పోటీ: డిశంబరు 31, ఢిల్లీలో టెస్టు: జనవరి 2 కానాల్‌లో పంజాబు జట్టుతో జనవరి 3 జలంధర్‌లో టెస్టు: జనవరి 4 లక్నోలో టెస్టు. జనవరి 5 కలకత్తాలో బెంగాల్ జట్టుతో జనవరి 7 మద్రాసులో టెస్టు పోటీ: జనవరి 8 మైసూరు జట్టుతో పోటీ జనవరి 9 హైదరాబాదులో ఆంధ్ర జట్టుతో.

జపాను హాకీ జట్టు డిశంబరు 5 నుండి 31వ తేదీవరకు భారతదేశంలో పర్యటన చేస్తూ 17 పోటీలు ఆడుతుంది. ఈ పోటీల కార్యక్రమం యింకా నిర్ణయం కాలేదు.

తిరుపతిలో క్రికెట్టు పోటీ

మద్రాసు జట్టుపై తిరుపతిజట్టు విజయం

తిరుపతి, ఆగస్టు 24—నిన్నటి దినము, మద్రాసునుండి వచ్చిన పెంటగల్ క్రికెట్‌జట్టుతో తిరుపతి యూనివర్సిటీ కళాశాలల జట్టు 40 పరుగులతో ఓడించినది.

కళాశాలల జట్టు 100 (నరసింహం 29,) రామనాథన్ 18, రామచంద్రన్ 28 పరుగు లిచ్చి 5 గురిని అవుట్‌చేశారు. త్యాగరాజన్ 26 పరుగులిచ్చి 3 గురిని అవుట్ చేశారు.

బెంగాలునుంచి నార తేయాకు ఎగుమతి

రూ. 300 కోట్లు విదేశీమారక ద్రవ్యం లభ్యం

కలకత్తా, ఆగస్టు 26—పశ్చిమ బెంగాలు నుంచి దిగుమతి అవుతున్న జనుము, తేయాకు వల్ల సాలీనా రూ 300 కోట్ల విదేశీ మారక ద్రవ్యం రాబడి వస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ తెలియజేశారు.

సుందరవనముల ప్రాంతంలో వన మహోత్సవ కార్యక్రమాలకు శ్రీ సేన్ ప్రారంభోత్సవం చేశారు.

అవిభక్త బెంగాలు రాష్ట్రంలో 6 లక్షల బేళ్ల జనుము ఉత్పత్తి అవుతూ ఉండేదనీ, ప్రస్తుతం ఈ ఉత్పత్తి 30 లక్షల బేళ్లకు పెరిగిందనీ, దానివల్ల రూ 60 కోట్ల విదేశీ విదేశీమారక ద్రవ్యం వస్తున్నదనీ, తేయాకువల్ల రూ 130 కోట్ల ద్రవ్యంవస్తున్నదనీ వారన్నారు.

ఈ ప్రాంతంలో కొబ్బరి, జీడిపప్పు చెట్లను పెంచడం వల్ల హెచ్చుగా రాబడి చెకూరే వీళ్లు కనిపిస్తున్నాయనీ, దానివల్ల స్థానిక ప్రజలకు కూడా జీవనభృతి కల్పించవచ్చుననీ ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఫలజాతులన్నీ పెంచడానికి సుందరవనాల అభివృద్ధి మండలిని ఒక దానిని ఏర్పాటు చేశావని కూడా వారన్నారు.

బాలల బొమ్మల పంపిణీ సంస్థ

మద్రాసు శాఖకు ప్రారంభోత్సవం

మద్రాసు, ఆగస్టు 25—బాలల బొమ్మల పంపిణీ సంస్థ మద్రాసు శాఖకు మద్రాసులో జర్మనీ కౌన్సల్ జనరల్ శ్రీ ఫిస్చెల్ మంగంబాకంలో నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఇది ప్రపంచ స్థాయీ సంస్థ. ఈ సంస్థలో 15 సంవత్సరాల వయస్సు బాలలు ఎవరయినా చేర వచ్చును. సభ్యత్వ రుసుం ఏడాదికి రు. 5. ప్రతి బాలుడు తను పోగుచేసుకున్న బొమ్మలనుంచీ విదేశాలలో బాలలకు వాటాఇచ్చి, ఆ బాలల బొమ్మలనుంచీ, తను వాటా తెచ్చుకో వచ్చును.

ప్రతిఏటా విదేశాలనుంచి బాలరాయబారులు ఇద్దరు భారతదేశానికి వస్తారు. భారతదేశంనుంచీ బాలరాయబారులు ఇద్దరు విదేశాలకు వెళ్లుతారు.

ఇంతవరకూ జపాన్, పశ్చిమ బెర్లిన్, ఆఫ్ఘనిస్తాన్‌ల నుంచి బాల రాయబారులు భారత దేశానికి వచ్చి వెళ్లారు.

ఈ సంస్థకు భారతదేశంలో బొంబాయి, కలకత్తా, అహమ్మదాబాద్, థానా, బాలాసోర్‌లలో శాఖలు ఉన్నాయి.

వివిధ దేశాల వారు చిన్నతనంనుంచీ ఒకరి కొకరు అర్థంచేసుకొనడానికి దోహదం చేయడం ఈ సంస్థ లక్ష్యం.

పెంటగల్ క్రికెట్ క్లబ్, మద్రాసు 60 (రాధాకృష్ణన్ 19)కి. జయరామ్, 26 పరుగులిచ్చి 4 గురిని అవుట్‌చేశారు. యం. యు. సి. ... సంపత్‌రావు 2 పరుగులిచ్చి 2 గురినిఅవుట్‌చేశారు. ఎన్. వేణుగోపాల్ 6 పరుగులిచ్చి 2 గురినిఅవుట్ చేశారు.

మినర్వాపై స్టేట్ బ్యాంక్ గెలుపు

ఎం. యు. సి. ఫుట్‌బాల్

మద్రాసు, ఆగస్టు 26—ఇక్కడ యం. యు. సి. రజతోత్సవ ఫుట్‌బాల్ క్వార్టరు ఫైనల్లో వింకో స్పోర్ట్సు క్లబ్‌ జట్టును 2—0 గోల్సుతో సులభంగా ఓడించింది.

అంతర్‌సర్కిల్ స్టేట్ బ్యాంక్ జట్టు మినర్వా జట్టును 4—2 గోల్సులో ఓడించి రెండవ పరుగును చేసుకుంది.

స్వర్ణ నియంత్రణ నిష్ఫలం -ప్రతిపక్షాల అభిప్రాయం

స్వర్ణకారుల ఆందోళనకు మద్దతు: మొరార్జీ పదవీవిరమణపై హర్షం

ఢిల్లీ, ఆగస్టు 26— **వివిధ ప్రతిపక్షాల నాయకులు స్వర్ణనియంత్రణ నిష్ఫలమయినదని అభిప్రాయపడుతూ ఉపసంహరించుకోవాలని కోరారు. స్వర్ణనియంత్రణ తొలగింపుకై స్వర్ణకారులు ఏ విధమైన ఆందోళన జరిపినా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి మండలి నుంచి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ వెళ్లిపోయినందుకు సంతోషించారు.**

అఖిల భారత స్వర్ణకార సంఘ సమ్మేళనంలో మాట్లాడుతూ ప్రతిపక్షాల నాయకులు పై అభిప్రాయాలు వెలిబుచ్చారు. ప్రముఖ న్యాయవాది శ్రీ ఎన్. సి. ఛటర్జీ అధ్యక్షత వహించారు.

దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగు చేయడం బంగారం దొంగ రవాణాను నివారించడం సర్వ నియంత్రణ లక్ష్యాలు.

శ్రీ ఛటర్జీ: స్వర్ణ నియంత్రణ అన్యాయమైన శాసనం. 20 లక్షల మంది బంగారం పని వారిపై ప్రయోగించిన అటంబాంబు. శ్రీ మొరార్జీ దేశాయ్ స్థానంలో ఎవరెవరు వచ్చినా ప్రజాభిప్రాయాన్ని గౌరవించక తప్పదు. నిరంకుశంగా పెంచిన స్వర్ణ నియంత్రణను తొలగించక తప్పదు.

సోషలిస్టు నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్: 14 క్యారెట్ల బంగారం ఈ ప్రభుత్వ పతనానికి దారితీస్తుంది. ప్రస్తుత రాజ్యం రాణీల రాజ్యం వంటిది. ఈ రాజ్యంలో దోపిడీలు, హత్యలు, ఇతర నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. నెహ్రూను నమ్మకండి. వారి సిద్ధాంతాలకూ నాటి ఆచరణకూ ఎక్కడా పోలికలేదు. ప్రభుత్వం అసలు జరిపిన కొత్త చట్టాలు, సవరించిన పాత చట్టాల ఫలితం ఒక్కటే—అధికార కేంద్రీకరణ.

పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. రామమూర్తి (కమ్యూనిస్టు): స్వర్ణ నియంత్రణ నెహ్రూ ప్రభుత్వ శాసనాలలో కెల్లా అతి వెర్రిది. ప్రస్తుత ఏర్పాట్ల కింద బంగారం అదుపు అసాధ్యమని శ్రీ నెహ్రూ తెలుసుకోవాలి. ప్రభుత్వం ప్రతిష్ఠ పంతాలను విడనాడి, స్వర్ణకారులపై దెబ్బతీసే స్వర్ణ నియంత్రణను ఉపసంహరించుకోవాలి. బంగారాన్ని అదుపులో పెట్టాలంటే పరిశ్రమలు, వ్యాపారాలు చేతికిందకు తీసుకోవాలి. ... ఇది సాధ్యం కాదు.

హిందూమహాసభ నాయకుడు శ్రీ దేశపాండే: స్వర్ణ నియంత్రణ బంగారం ధరను తగ్గించలేదు. కాంగ్రెసువారంతా ఈ చట్టాన్ని మార్పు చేయాలని కోరుతున్నారు. ఆర్థికమంత్రి స్థానంలోనుంచి శ్రీ మొరార్జీ దేశాయ్ తొలగిపోవడం వల్ల ఫలితం లేదు. అసలు స్వర్ణ నియంత్రణకే ఉద్వాసన చెప్పాలి.

జనసంఘ్ అధ్యక్షుడు ఆచార్య బాలరాజ్ మధోక్: ప్రజాస్వామ్య వ్యవస్థను నడిపించడానికి శ్రీ మొరార్జీ పనికిరారు. వీరు కేంద్ర మంత్రి పదవినుంచి తొలగిపోవడంతో స్వాతంత్ర్యం వచ్చినట్టుందని అనుకొను. శ్రీ నెహ్రూయే పదవి విరమణ చేయాలి.

శ్రీ అబ్దుల్ ఘనీధార్: కేంద్ర మంత్రిపదవినుంచి శ్రీ మొరార్జీ తొలగిపోవడం బంగారం పనివారికి పెద్ద విజయం. స్వర్ణకారులు తొందరపడి ఆందోళన ఏదీ ప్రారంభించరాదు.

కిరణ్‌సింగ్‌తో గులాంమహమ్మద్ భేటీ

శ్రీనగర్, ఆగస్టు 26—కాశ్మీర్ ప్రధాని బక్షి గులాం మహమ్మద్ నిన్నమధ్యాహ్నం సదర్—ఇ—రియాసత్ కరణ్‌సింగ్‌ను కలుసుకొని అరగంటసేపు సంభాషించారు.

కామరాజ్ పథకాన్ని అనుసరించి శ్రీ గులాం మహమ్మద్ సమర్పించిన రాజీనామాను కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించిన విషయంపాఠకులకు విదితమే. రాజ్యాంగనిబంధనలను అనుసరించి శ్రీ గులాం మహమ్మద్ లాంఛన ప్రాయంగా తన రాజీనామాను సదర్—ఇ—రియాసత్‌కు సమర్పించారో లేదో తెలియదు.



బ్రాంచి ఆఫీసు:
బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, కెంపెగౌడ రోడ్డు, బెంగుళూరు-9.
రిప్రెజెంటెటివ్ లు:
వెస్టై అండ్ కం. ప్రై. లిమిటెడ్, పోస్టుబాక్సు నం. 41, 183/184, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ 3. టెలిఫోన్: 74843. హార్బర్ ఎప్రోచ్ రోడ్డు, విశాఖపట్నం. టెలిఫోన్: 715. 15/5801, తిలక్ వీధి, కాకినాడ. టెలిఫోన్: 39. 22/235, శివాలయం రోడ్డు, గవర్నర్ పేట, బకింగ్‌హాంపేట పో. ఆ., విజయవాడ 2. టెలిఫోన్: 885.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసులు

అనంతపురం జిల్లా, హిందూపురం తా॥ గౌనివారిపల్లి పంచాయతీ.

15—9—63 తేదీ యీ దిగువ కనబరచిన పనులకు సీలువేసిన టెండర్లు 3 గంటల లోపల పై కనబరచిన ఆఫీసుకు చేరవలెను. పనుల వివరము పంచాయతీ ఆఫీసువద్ద తెలుసుకొనవలెను.

(1) గౌనివారిపల్లి గ్రామము మజరా జక్కసముద్రము గ్రామములో మంచినీటి బావిని త్రవ్వించుటకు — మొత్తము ఎస్టిమేటు రూ. 3 000—

(2) కదిరి, పాలసముద్రము రోడ్డుమండి, కోరేవాండ్లపల్లి వద్దనుండి, భగవంతపల్లి మార్గముగా పోయే రోడ్డు అభివృద్ధి చేయుట-మొత్తము ఎస్టిమేటు రూ. 5 000—

(3) గౌనివారిపల్లి గ్రామము లో వీధులలో బండలు పరిపించుట—మొత్తము ఎస్టిమేటు రు. 2 000—

(4) గౌనివారిపల్లి గ్రామములో స్కూలు బిల్డింగు ఎక్స్‌టెన్షన్ రూము కట్టించుటకు-ఎస్టిమేటు రూ. 2,500—

షరా— పై కనబరచిన టెండరు మొత్తమునకు రూ. 100—కి రూ. 5 చొప్పున డిపాజిట్లు టెండరు ఖాయపరచిన తరువాత కట్టవలెను.

ఇట్లు,
జి. రామచంద్రారెడ్డి,
పంచాయతీ బోర్డు ప్రెసిడెంట
గౌనివారిపల్లి, 27—8—63

భీమవరం మునిసిపాలిటీ

భీమవరం మునిసిపాలిటీ చెత్తబండ్లు, మైలబండ్లు సప్లయిచేయు నిమిత్తం 28—8—63 వ తేదీ సాయంకాలము 4—00 గంటల వరకు కమిషనరు గారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును. ప్రతి టెండరుదారు రు 25— లు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి టెండరు దాఖలుచేయవలెను. బండ్ల స్పెసిఫికేషన్ రు 1— లు చెల్లించి ఈదిగువ అడ్రసుకు వ్రాసిపొందగలరు:

సయ్యద్ హుస్సేన్,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్.

కావలెను

ఫోటోగ్రాఫర్ కావలెను

ప్రింటింగ్, రీటచ్చింగ్‌లో పూర్తిగా అనుభవము గలవారు జీతం నెలకు రూ.100—00లు ఈ దిగువ అడ్రసువారిని 10—9—63 తేదీలోపల కలుసుకొనవలయును.

కృష్ణా ఫోటో స్టూడియో, మార్టేరు.
తణుకు తాలూకా, ప. గో. జిల్లా.
ప్రొప్రయిటర్: సి. హెచ్. శ్రీరామరెడ్డి.

నోటీసు

విజయవాడ మునిసిపాలిటీ

మునిసిపల్ ఇంజనీర్ క్వార్టర్సులో ఎలెక్ట్రికల్, మెకానికల్, శానిటరీ ఫిట్టింగులు మిగులు ఉపకరణములు బహిరంగవేలంలో 2—9—63 తేదీ ఉ. 10 గం.కు మునిసిపల్ కమీషనర్‌చే గాని, ఆయనవల్ల అధికారం పొందినవారిచేగాని సదరు ఆవరణలో అమ్మబడును. అమ్మకం షరతులు, సుమారు మొత్తముల షెడ్యూలు ఆఫీసు వేళలలో మునిసిపల్ ఇంజనీర్ ఆఫీసులో చూడకొనవచ్చును. ఫిట్టింగులు ఏరోజునైనా ఉ. 10 గం. సా. 5 గం. మధ్య తనిఖీచూచుకొనవచ్చును. పాట పెట్టదలచినవారు ధరావతు సొమ్ము క్రింద రు 500 లు 31—8—63 తేదీనగాని, అంతకులోపుగాగాని మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి, సదరు రశీదును అమ్మకం సమయంలో చూపవలెను. గెలుపొందిన పాటదారు దరిమిలా మరొక రు. 500 డిపాజిట్టు కట్టవలెను.

(సం) మహమ్మద్ బషీర్ అహ్మద్,
కమీషనర్.

వేలం ప్రకటన

"జాతిరాళ్లు, ముత్యాలు, పుచకెంపులు వగైరాలు వేలం"

తెనాలి వాస్తవ్యులు పాన్‌బ్రోకర్లు, ఒగ్గు రంగారావుగారి వద్ద తెనాలి వాస్తవ్యులు తాడిపర్తి చినవెంకటస్వామిగారి కుమారుడు హనుమంతరావు (పాన్‌లెటరు ద్వారా తాకట్టు పెట్టి) 26—1—62, 27—4—62 తేదీలలో పాన్‌లెటరుద్వారా తాకట్టుపెట్టి సకాలములో తీసుకొని వెళ్లనందున పైరాళ్లు వగైరాలు 25—9—63 తేదీన ఉదయము 11 గంటలకు తెనాలి షరాఫ్ బజారులో భావనాఋషి దేవాలయంవద్ద క్యాటలాగులోని ప్రచురణ ప్రకారము నాడే వేలము వేయబడును.

(సం) ఎం. వరదేశరావు,
గవర్నమెంట్ అప్రూవ్డు పబ్లిక్ ఆక్షనర్.

కావలెను

శిక్షణ పొందిన ఉపాధ్యాయిని కావలెను.

The Principal,
Bangalore Montessori School, New Pet,
Palamaner, Chittoor Dt., A.P.

EDUCATIONAL

బోర్డు అండ్ లాడ్జి వుంది
P. T. T. W. T. COLLEGE,
Nidadavol, W.G. Dt.

ఎస్. ఎస్. ఎల్. సి., పి. యు. సి. ప్యాస్, ఫెయిల్ విద్యార్థులమండి, టెలిగ్రాఫిస్టు, సిగ్నలర్సు, ఎ.ఎస్.ఎం. ఆపరేటర్సుగ, 8 వారముల శిక్షణ పొందుటకు దరఖాస్తులు సెప్టెంబరు 15వ వరకు కోరబడుచున్నవి. ప్రాస్పెక్టసుకు 50 న. పై. ఎం. ఓ. లేక పోస్టల్‌స్టాంపులు పంపుడు.

ప్రిన్సిపాల్.

టెండరు

బాపట్ల పంచాయతీ సమితి

బాపట్ల గ్రామములో తాలూకా ఆఫీసు ఆవరణలోని బాపట్ల పంచాయతీ సమితి కార్యాలయమును పొడిగించి అదనపు భవనమును నిర్మించుటకుగాను, శ్రీ బాపట్ల పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే ది. 4—10—1963 తేదీ సాయంకాలము 3 గంటలవరకు సీలుచేసిన టెండర్లను నియమిత ఫారములలో రిజిస్టర్డు కాంట్రాక్టర్లవద్దనుంచి పొందబడును. టెండరు ఫారములు వగైరా ఈ సమితి కార్యాలయమునందు 5—9—63 తేదీ లగాయతు 3—10—1963 తేదీవరకు ఆఫీసు పనిచేయు వేళలందు సదరు ఫారములకు నిర్ణయించిన ఖరీదును చలానాద్వారా చెల్లించి దరఖాస్తుపైన పొందవచ్చును.

కంట్రాక్టు వివరములు: లంప్సం కంట్రాక్టు పని పూర్తిచేయుటకు నియమించిన కాలము: 31—3—1964 లోపల పూర్తికావలెను.

టెండరు (ఎర్నెస్టుమనీ) డిపాజిట్టు రు. 1200—

టెండరు ఫారముల ఖరీదు సేల్సుటాక్సుతో సహా రూ. 15—30.

టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. టెండర్లను ఎట్టి కారణములు తెలుపకుండనే తిరస్కరించుటకు సర్వహక్కులు బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరు గారికిగలవు. టెండరు డిపాజిట్టునుగాని, టెండరు ఫారము ఖరీదుగాని, బాపట్ల సబ్ ట్రెజరీలో బాపట్ల పంచాయతీ సమితి నిధికి చెల్లించి చలానా పంపవలయును. ఎట్టి పరిస్థితులలోను చెక్కులుగాని, బ్యాంకుడ్రాఫ్టులుగాని, నగదుగాని అంగీకరింపబడవు. ఇతర వివరములు సమితి కార్యాలయమునందు తెలుసుకొనవచ్చును.

(సం) వై. శివరామకృష్ణయ్య,
బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు, బాపట్ల.

ఒకసారి వాడిన పంచదార గోనె సంచులు "ఏ" (ట్విల్స్), 2,00,000 "యాజ్ ఈజ్ వేర్ యాజ్" (AS IS WHERE IS) కండిషనులో కొనుటకు సీల్డు టెండర్లు, ప్యారీ కంపెనీ లిమిటెడ్, విశాఖపట్నం వారికి సెప్టెంబరు 2—9—1963 తేదీలోగా చేరవలెను.

టెండరర్లు మొత్తము సంచులను కొనుటకు టెండర్లు పంపించవచ్చును. కాని 25,000 సంచులకు తక్కువ టెండర్లు అంగీకరించబడవు.

టెండర్లు 100 సంచుల చొప్పున రేటు తెలియపరుస్తూ రు. 1000—లు ధరావతు నిమిత్తం, విశాఖపట్టణం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియామీద, ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, విశాఖపట్టణంవారిపేర డ్రాఫ్టురూపములో పంపవలెను.

ఖాయమైన టెండరుదారు, ఖాయమైన 48 గంటలలోగా పూర్తిఖరీదు చెల్లించి, సదరు గోనెసంచులు 7 రోజులలోగా విశాఖపట్టణంలో మా గోడౌనులవద్ద డెలివరీ తీసుకొనవలెను. కట్టిన ధరావత్తుసొమ్ము అటుపైన వాపసు ఇవ్వబడును.

ఖాయమైన టెండరుదారు, పూర్తి సొమ్ము చెల్లించునపుడు అదనముగా సేల్సుటాక్సు కూడా చెల్లించి సదరు గోనె సంచులు డెలివరీ తీసుకొనవలెను.

పైవిధముగా సొమ్ముచెల్లించి, నిర్ణీత కాలములోగా సంచులు డెలివరీ తీసుకొనని యెడల లేక మంగళవారం 10—9—1963 తేదీలోగా ఖాయమైన టెండరుదారు, తన టెండరును ఉపసంహరించుకొనినట్లయిన, ధరావత్తుసొమ్ము "ఫర్‌ఫీట్" చేయబడును. సొమ్ము ఎంత మాత్రము వాపసు ఇవ్వబడదు.

గోనెసంచుల కండిషను గురించి ఏవిధమయిన కంప్లయింటు అంగీకరించబడదు.

ఏ విధమయిన కారణం చూపకయే, కంపెనీ వారు టెండర్లు అంగీకరించుట, లేక అంగీకరించకపోవుట యొక్క హక్కుకలిగియున్నారు.

ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్,
విశాఖపట్నం.

ఉచితము

గ్రహబలం కలిసిరాకున్న, మానవుని విశ్వప్రయత్నములు విఫలమై కష్టనష్టములకు, ఆశాపై ఆపదలకు దారితీయును. గ్రహములబలం ముందుగా తెలుసుకొని తెలివిగా వ్యవహరించినవారు అదృష్టం, ఆనందం, జయ విజయములు, శ్రేయోమానాదములు పొందెదరు. గొప్ప జ్యోతిష, పరిశోధనలు కల "గ్రహబలం" అను 40 పేజీల పుస్తకం 10. న. పై. పోస్టు స్టాంపు పంపినవారికి "ఉచితముగా" పంపబడును.

దయచేసి మీ అడ్రసు విపులముగా వ్రాయండి.

మెస్మరిక్ హోమ్,
పోస్టుబాక్సు: 5, మచిలీపట్నం.



రేడియో

(బుధవారం, ఆగస్టు 28)

తెలుగులో వార్తలు:
ఉదయం 7: మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8: మధ్యాహ్నం 1-30
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: ముకుందమాల, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా, 7—15 విరామ సంగీతం, 7—20 ఈమాసపు పాట, 7—25 వి. బి. కనకదుర్గ, 7—45 ఎస్. వి. పాటన్ కర్: వయొలిన్, 8—00 ఆం. వా, 8—15 దేశభక్తి పాటలు: ఎస్. విజయలక్ష్మి, బృందం, 8—30 వి. ఆర్. ధనం, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు రామాయణం లోని ద్వాపులు నిజమిగా అనాగరకులేనా? వర్తు నేటి పరిస్థితి పాఠశాలవార్తలు, 12—10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం 1—30 ఎస్. వి. పాటన్ కర్: వయొలిన్, 1—40 హిం. వా 1—50 తె. వా, 2—10 ఉర్దూలో వార్తలు, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 కన్నడ శ్రోతలకు, 7—15 ఆదాన్ ప్రదాన్ మార్క్సికాలోక్ సాహిత్య ఉదాహరణాత్మక ప్రసంగం (హిందీ), 8—00 నాటిక (విజయవాడ నుండి రిలే), 8—45 లలిత సంగీతం: వోలేటి వెంకటేశ్వర్లు పి. బి. శ్రీనివాసన్, 9—00 ఆం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 9—45 నాటిక (హిందీ), 10—15 ఎస్. వి. పాటన్ కర్: వయొలిన్, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీటర్లలో మధ్యాహ్నం: 12.10 వి. బి. కనకదుర్గ, 2—00 వాతావరణ సూచన, వి. ఆర్. ధనం, సాయంత్రం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సంస్కృత నాటిక (విజయవాడనుండి రిలే), 9—25 విరామ సంగీతం, 9—45 ఎస్. ఎల్. వసంత కుమారి, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 [illegible] 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా, 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం—కదంబ కార్యక్రమం, 7—30 ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్, ఎస్. ఎస్. అనంత రామన్: వయొలిన్, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 11—40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే) 12—10 భాగవతేశము: చైనాభూతం రూపకం, 12—20 గానమంజరి, 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళా సమాజం (హైదరాబాద్‌నుండి రిలే), 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—40 హిం. వా, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 సౌందర నందనం నాటిక (సంస్కృతం) (అశ్వఘోషుని సౌందర నంద కావ్యము 'ఆధారంగా') రేడియో అనుసరణ: కె. రామగోపాలకృష్ణమూర్తి 8—00 అనసూయ—అనసూయ నాటిక రచన: ఎస్. రంగనాయకమ్మ, 8—40 వాద్య బృందం, 9—00 ఆం. వా, 9—25 మణిమాల, 9—45 లలిత సంగీతం ఎస్. వి. రమణమూర్తి, 10—00 ఎస్. ఎస్. గోపాలకృష్ణన్, ఎస్. ఎస్. అనంతరామన్: వయొలిన్, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళవాద్యం, 7—05 వాద్య సంగీతం, 7—30 మయూరాం ఎస్. రాజం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 12—30 మాధ్యమిక పాఠశాలలకు, 1—30 గానమంజరి, 1—40 హిం. వా, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం: 5—30 సీతామణి, 8—00 ఎస్. రాజేశ్వరి: వీణ, 8—45 వాద్య సంగీతం, 9—00 ఆర్. ఎస్. శ్రీనివాసన్ 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా, 7—00 తె. వా, 7—15 వాద్య గోష్ఠి, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆం. వా, 1—40 గీతమంజరి, 1—50 తె. వా, 2—00 మధుర గీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం 6—00 ఆం. వా, 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు, (ఆంగ్లం), 6—35 కథానిక, 6—50 కదంబం, 7—00 తె. వా, 7—15 బృందగానం, 7—30 ఆర్. ఎస్. శ్రీనివాసన్, 7—45 విజ్ఞాన వీచికలు (ప్రసంగం డా. ఒ. వి. రామకృష్ణారావు), 8—00 అనసూయ—అనసూయ నాటిక (విజయవాడనుండి రిలే), 8—30 సీతామణి, 9—00 ఆం. వా 9—45 పాశ్చాత్య సంగీతం, 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)

నేటి పరిస్థితుల్లో సహకారోద్యమం

అనంతపురంలో చర్చలు

అనంతపురం, ఆగస్టు 25— ప్రస్తుత అత్యవసర పరిస్థితుల్లో సహకార సంఘాల పాత్ర గురించి చర్చించే నిమిత్తం నిన్న అనంతపురంలో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో సహకార సిబ్బంది, పరిశీలకులు అనధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా సహకార కేంద్రబ్యాంకు అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో అనంతపురం పట్టణంలో ఏర్పాటు చేయతలపెట్టిన వినియోగ సహకార సంఘ గిడ్డంగులను గురించి సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రారు వివరించారు. 50 వేలకు పైగా జనాభాగల పట్టణాల [illegible] 200 సహకార వినియోగ సంఘాలను ఏర్పాటు చేసే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రూ. 4 కోట్లు మంజూరు చేసిందని వారన్నారు. ఈ పథకం క్రింద ప్రజలు చెల్లించే వాటాధనానికి సమానంగా ప్రభుత్వం కూడా వాటాధనం చెల్లిస్తుంది. 2 లక్షలు వరకూ ఋణసదుపాయాలు, గిడ్డంగులు నిర్మించుకొనటానికి రూ. 1 లక్ష ధనసహాయం చేస్తారని వారన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు.

అనంతపురం జిల్లాలోని సహకార ఉద్యమ అభివృద్ధిని గురించి శ్రీ జి. వెంకటరావు వివరించారు.

ద్వితీయ ప్రణాళిక సంగ్రామ సమయంలో [illegible] ప్రవేశపెట్టినందున, సహకార సంఘాలు చాల ప్రముఖపాత్రను వహించినవని సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ సి. హనుమంతరావు తెలియజేశారు.

వ్యవసాయ ఉత్పత్తికిగాను జిల్లా సహకార బ్యాంకు చేస్తున్న కృషి, గురించి జిల్లా బ్యాంకు కార్యదర్శి శ్రీ వి. పక్కీర్‌రెడ్డి వివరించారు.

అనంతపురం జిల్లాలో సహకార ఉద్యమం హెచ్చుగా బలపడుతూ వచ్చిందనీ ఇటీవల సభ్యత్వ [illegible] ఫలితంగా కొంత అభివృద్ధి పొందిందనీ శ్రీ పి. రామానాయుడు అన్నారు.

ప్రస్తుతం జిల్లా మార్కెటింగ్ వినిమయ సరకుల విభాగంవారు సహకార గిడ్డంగుల ద్వారా నిత్య జీవితావసర సరకులన్నీ నూటికి రూ. 1 లక్ష విలువ వరకూ సరఫరా చేస్తున్నారని, ఈ సహకార గిడ్డంగుల ఉద్యమాన్ని హెచ్చుగా విస్తరింపజేసే నిమిత్తం సహకార సంఘాల నిబంధనావళిని సవరించాలని, అనంతపురంలో కొత్తగా సహకార సంఘాలు స్థాపించేవారు ఉన్న సంఘాలను ఉద్ధరించటం చాలా ముఖ్యమని, నామమాత్రం సంఘాలను రద్దుచేయాలని శ్రీ రామాచార్యులు అన్నారు.

శ్రీ పక్కీరప్ప వందన సమర్పణచేశారు. (మ. వి.)

అనాథ మహిళలకు సాంఘిక రక్షణ

రాష్ట్రమంత్రుల హితవు

హైదరాబాద్, ఆగస్టు 25—దేశంలో అనాథ మహిళలు, బిడ్డలను హెచ్చుగా రక్షించవలసివుందని, ఇందుకు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు హెచ్చుగా అవసరమనీ రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య, ఆర్థిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సభలో ఒక విజ్ఞప్తి చేశారు.

యూసఫ్‌గూడలోని మహిళా [illegible] ఏర్పాటుచేసిన జలోత్సవ—జీ—బారా సంస్థ [illegible] మంత్రి శ్రీ గురుమూర్తి ప్రారంభోత్సవంచేశారు. మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు. దేశంలో హెచ్చుగా అనాథ మహిళల విద్యాలయాలు ఏర్పాటుచేయటం, అనాథలకు ఆశ్రయం అవసరమని వారన్నారు.

అనాథ మహిళలు, బాలబాలికలకు సహాయం [illegible] అమెరికా, కెనడా, బ్రిటన్‌లాంటి దేశాలు భారతదేశానికి హెచ్చుగా సహాయం చేస్తున్నవనీ, కానీ ఎల్లప్పుడు విదేశీ సహాయంపై ఆధారపడకుండా భారతదేశంలోని స్త్రీలు [illegible] అభివృద్ధి చేసుకోవాలని డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నారు.

రాష్ట్ర సైన్యనిధి సలహాదారు శ్రీమతి జె. డి. ఆర్. రంజె, [illegible] బహుమతులను [illegible] బాలబాలికలకు పంచిపెట్టారు.

జలోత్సవ—జీ—బారా సంస్థ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎ. జబ్బార్ అహ్మద్ [illegible] బాలబాలికలను [illegible] 4 అనాథ [illegible] స్థాపించినట్లు [illegible].

శ్రీ వి. రహ్మత్ అలీ వందన సమర్పణ చేశారు.

జూలై వరకు విదేశాలకు రు. 426 కోట్ల ఎగుమతులు

ఢిల్లీ, ఆగస్టు 25— ఈ సంవత్సరం మొదటి ఏడు నెలల్లో భారతదేశం విదేశాలకు రు. 426 కోట్ల విలువకు సరకులు ఎగుమతి చేసింది.

1962 జనవరి—జూలై మాసాలలో జరిగిన ఎగుమతులకన్నా రు. 58 కోట్ల విలువకు ఈ ఏడు అదనంగా ఎగుమతి జరిగింది.

ఈ సంవత్సరం జూలై మాసంలో రు. 63 కోట్ల మేరకు ఎగుమతులు జరిగాయి. గత సంవత్సరం జూలైలో ఎగుమతుల విలువ రు. 58 కోట్లు మాత్రమే.

ఖుర్దూల స్థావరం ఇరాక్ సేనల వశం

బాగ్దాద్, ఆగస్టు 25— సెల్విరాన్ పర్వతంపైన ఉండిన ఖుర్దూల ఒక ముఖ్య స్థావరాన్ని ఇరాక్ సైన్యాలు ఖుర్దూ అనుబంధ సైనికుల సహాయంతో స్వాధీనం చేసుకోగలిగినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

మిర్జాసర్గాన్ నుండి బిరున్ [illegible] వెళ్ళే రోడ్డును ఈ స్థావరం నుండి అదుపులో పెట్టడం జరుగుతున్నదని ఆ ప్రకటనలో తెలిపారు.

హిందూపురంలో కళాశాల స్థాపనకై ప్రయత్నం

స్వాతంత్ర్యోత్సవంలో శ్రీ కల్లూరు సుబ్బారావు హితవు

హిందూపురం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ బహిరంగ సభలో పూజ్యులు, రాయలసీమ రాజకీయ పితామహుడు శ్రీ కల్లూరు సుబ్బారావు ప్రసంగిస్తూ, సముపార్జిత స్వాతంత్ర్య రక్షణమే నేటి యువకుల బాధ్యత [illegible] దేశ రక్షణకై ధనం సర్పించ సంసిద్ధులు కావాలని ఉద్బోధించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కట్టా లక్ష్మీనారాయణయ్య అధ్యక్షత వహించారు.

కార్యాలయంపై త్రివర్ణ పతాకను పురపాలక సంఘాధ్యక్షులు ఆవిష్కరించారు.

[illegible] పురపాలక సంఘ హాజీ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. కృష్ణయ్యశెట్టి, కెప్టెన్ జోసెఫ్ ప్రసంగించారు. శ్రీ జోసెఫ్ [illegible]. పురపాలక సంఘ కార్యాలయ మేనేజరు శ్రీ [illegible] వందన సమర్పణ చేశారు. జాతీయ గీతాలాపనానంతరం బడిపిల్లలకు [illegible] పంచిపెట్టారు.

3 వ వార్డు పురపాలక స్పెషల్ ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. ఎం. కృష్ణమూర్తి పతాకోత్సవం జరిపారు. సహోపాధ్యాయిని శ్రీమతి టి. జీవరత్నమ్మ [illegible] వివరించారు. సహోపాధ్యాయుడు శ్రీ జాన్ వందన సమర్పణం చేశారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

పట్టణ బాపూజీ కళానికేతన్ ఆవరణలో త్రివర్ణ పతాకమును నికేతన్ సభ్యుడు శ్రీ విజయకుమార్ ఆవిష్కరించారు. అధ్యక్షుడు శ్రీ ఆర్యనారాయణమ్మ అధ్యక్షతన సభ జరిగినది.

సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు కార్యాలయం ఆవరణలో డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎం. ఆర్. ఏకాంబరం జాతీయ పతాకం ఆవిష్కరించారు. సహకార సంఘాల సబ్ రిజిస్ట్రార్ శ్రీ బి. సుబ్బరాయుడు దిన ప్రాశస్త్యాన్ని వివరించారు.

తాలూకా ఆఫీసు కార్యాలయంపై తహసిల్దారు శ్రీ పూల నారాయణ మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు.

ప్రభుత్వ పశువైద్యుడు డా. బి. నాగరాజారావు పశు ఆసుపత్రి ఆవరణలో పతాకోత్సవం చేశారు. కిలక గ్రామ కేంద్రం పశువైద్యుడు డా. సి. శేషగిరిరావు, సెంట్రల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు ఎం. నారాయణ, బి. బాలయ్యశెట్టి ప్రసంగించారు.

మహాత్మాగాంధీ పురపాలక మహోన్నత పాఠశాలలో పట్టణ రెండవ తరగతి న్యాయాధికారి శ్రీ ఎం. సుందరేశం త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు [illegible] చెప్పారు. శ్రీ సుందరేశం ప్రధానోపాధ్యాయునితో సహా పాఠశాల [illegible] గౌరవ వందనం స్వీకరించారు. పాఠశాల ఎన్. సి. సి. ఆఫీసరు శ్రీ సుబ్బారావు దేశ రక్షణ నిధికి [illegible] స్వీకరింప చేశారు.

[illegible] 1500 మంది విద్యార్థులు, 50 మంది ఉపాధ్యాయులు, శ్రీ కల్లూరు సుబ్బారావు, ఇతర ప్రముఖులు ఉత్సవంలో పాల్గొన్నారు. పాఠశాల బహిరంగసభ జరిగింది. శ్రీ సుందరేశం అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం, తెలుగు పండితుడు శ్రీ పి. హనుమంతాచార్యులు ప్రసంగించారు. వివిధ పోటీలలో నెగ్గిన బాల బాలికలకు శ్రీమతి విజయలక్ష్మి బహుమతులు పంచిపెట్టారు.

[illegible] పురపాలక ఉన్నత పాఠశాలలో [illegible] పతాకోత్సవం జరిపారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. బి. కృష్ణమూర్తి [illegible] నిర్వహించారు. బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు. [illegible] పాఠశాలగా ఉన్న ఈ పాఠశాలను ఉన్నత పాఠశాలగా రూపొందించటం జరిగింది. ప్రారంభోత్సవ సభకు శ్రీ కల్లూరు సుబ్బారావు అధ్యక్షత వహించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కట్టా లక్ష్మీనారాయణయ్య ప్రారంభోత్సవం చేశారు. మహాత్మా గాంధీ పురపాలక మహోన్నత పాఠశాల [illegible] పాఠశాలపై రచించిన పంచరత్నాలను [illegible] చదివారు. శ్రీ వేదాల కృష్ణయ్య, శ్రీ చౌడూరు రామారావు తమ ప్రసంగములలో ఉపాధ్యాయులు [illegible] తయారై పిల్లలకు బోధించవలెనని, ఆదర్శంగా జీవించి విద్యార్థులకు పట్టుకొమ్మలు కావాలని, ఈ పాఠశాల అనతికాలంలోనే మహోన్నత పాఠశాలగా రూపొంది కళాశాల [illegible] శ్రీ కల్లూరు సుబ్బారావు, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కట్టా లక్ష్మీనారాయణయ్య, పరిపాలనాదక్షతగల కమీషనరు శ్రీ ఎస్. రంగారావుల కృషి ఫలితంగానే ఈ పాఠశాల ఉన్నత పాఠశాలగా రూపొందినదనీ, అచిర కాలంలో కళాశాలగా రూపొందటానికి [illegible] ఆకాంక్షించారు.

[illegible] పాఠశాల [illegible] పురపాలక సంఘాధ్యక్షులు ఆవిష్కరించారు. విద్యుద్దీపాలు వెలిగించారు. ఆకస్మిక విద్యుచ్ఛక్తి అప్పుడే వచ్చింది. ఇది శుభసూచన అని ప్రసంగికులు ఏకోక్తిగా అన్నారు.

శ్రీ నారాయణయ్య ఇట్లా అన్నారు:— 'ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు [illegible] సదుపాయాలు [illegible] కృషి చేయాలి. 4 ఉన్నత పాఠశాలలు ఈ పట్టణానికి అవసరం. ఇప్పటికి రెండింటిని నిర్వహిస్తున్నాము. పాఠశాలల నిర్వహణ ఎంతో కూడిన పని. ఈ పాఠశాల నిర్వహణ, [illegible] పరిసరాలు పురపాలక సంఘంవారే భరించినది. జనాభావృద్ధి, విద్యార్థుల వృద్ధి [illegible] ఉన్నత పాఠశాలగా రూపొందగలదు. [illegible] అనుబంధంగా ఉన్న హిస్పి (శ్రీరాములు ప్రధాన [illegible]

[illegible] పాఠశాలను ఉన్నతపాఠశాలగా అభివృద్ధి చేయుటకు [illegible] తీర్మానించుకొని ప్రయత్నం సాగించుచున్నాను"

(శ్రీ సుబ్బారావు కళాశాల స్థాపనకు శ్రీ లక్ష్మీనారాయణయ్యలాంటి ఉత్సాహవంతులైన యువకులు కొంతమంది కృషిచేసి పురపాలక సంఘం ఖాతానుండి లక్ష రూపాయలు, ప్రజలనుండి లక్ష రూపాయలు ప్రోగుచేసి, పురపాలక సంఘం ఒక కళాశాల సంఘాన్ని స్థాపించి కృషిచేస్తే ప్రభుత్వంచే రూ. 2 లక్షల నిరాశం ఇప్పించి [illegible] కళాశాల నిర్మాణానికై కృషి చేయగలనని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉమ్మడిగా కృషిచేసి, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం ఆటలు, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ రంగారావు బహుమతులు పంచిపెట్టారు.

పాఠశాల వ్యాయామ విద్యాబోధకుడు శ్రీ గోపాల్ వందన సమర్పణ చేశారు.

హిందూపురం తాలూకా కిరికెర గ్రామ సమీపాన ఉన్న బసవనపల్లి గ్రామంలో కిలక గ్రామ పశు వైద్యశాల ఉపకేంద్రం ప్రారంభోత్సవ సభకు కొడిగెనహళ్ళి పంచాయతీ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ అంజి రెడ్డి అధ్యక్షత వహించారు. కిలక గ్రామ కేంద్రం ఉద్యోగి డా. నారాయణరెడ్డి ఉపకేంద్ర ప్రారంభోత్సవంచేశారు. డా. బి. నాగరాజారావు (హిందూపురం ప్రభుత్వ పశువుల ఆసుపత్రి) ఉపన్యసించారు. కిలకగ్రామ పశు వైద్యశాల వైద్యుడు డా. పి. శేషగిరిరావు (హిందూపురం) వందన సమర్పణం చేశారు.

(శ్రీ [illegible] శ్రీరాములు ప్రాథమిక పాఠశాలలో జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ జి. ఎస్. సూర్యనారాయణ త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు శ్రీయుతులు [illegible] కృష్ణమూర్తి, [illegible] శర్మ ప్రభృతులు ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కృష్ణమ్మ వందన సమర్పణ చేశారు.

మాయలూరులో

మాయలూరు గ్రామంలో పుర జనుల సభ జరిపించారు. హైస్కూలు [illegible] పతాకావిష్కరణోత్సవం ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. సుబ్బారెడ్డి జరిపారు.

ప్రధాన ఉపాధ్యాయుడు, సహాయ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, దేశ భక్తుల [illegible] ప్రసంగించారు. [illegible]

నొస్సంలో

నొస్సంలో [illegible] శ్రీ విశ్వనాథరెడ్డి పుల్లారెడ్డి ఆధ్వర్యాన ఉన్నత పాఠశాల [illegible] జరిపారు.

పతాకావిష్కరణను ప్రధానోపాధ్యాయుడు శ్రీ వేణుగోపాలాచార్యులు చేశారు.

గ్రామోద్యోగి కార్యదర్శి శ్రీ ఎ. వేణుగోపాల కృష్ణమూర్తి ఉపన్యసించారు. [illegible]

క్షుద్బాధ నివారణోద్యమం

ఇంగ్లాండు పాదయాత్ర బృందంలో భారతీయ విద్యార్థి

లండన్, ఆగస్టు 25—ప్రపంచ క్షుద్బాధ నివారణోద్యమం క్రింద ఇంగ్లాండులోని వేల్స్ నుంచి 500 మైళ్ళ పాదయాత్ర చేసి నిన్న ఇక్కడకు వచ్చిన బృందంలో భారతీయ గాయకుడు శ్రీ కృష్ణసాహా (వయస్సు 29) కూడా ఉన్నారు.

ఈ బృందంలోని ఐదుగురిలో ఇద్దరు బాలికలు. వీరు ఏడు వారాలుగా డబ్బు [illegible] పాదయాత్ర చేశారు. నిన్న రాత్రి నుంచి 24 గంటలు నిరాహారదీక్షతో వీరు పాదయాత్రను ముగించారు.

పెకింగ్‌లో రష్యా వ్యతిరేక ప్రచారం

పెకింగ్, ఆగస్టు 25—నిన్న ఇక్కడి బహిరంగ సంఘంలో 10 వేల మంది ప్రేక్షకులతో కూడిన ఒక సభలో రష్యానూ, పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికనూ చాలా తీవ్రంగా దుయ్యబట్టడం జరిగింది.

ఇటీవల హిరోషిమాలో జరిగిన హైడ్రోజన్ బాంబు వ్యతిరేక మహా సభ విజయవంతం [illegible] దాని గౌరవార్థం జరిగిన ఈ సభలో ప్రపంచశాంతి సంఘటన కూడా [illegible] చెప్పుచేతలలో అమెరికా సామ్రాజ్యవాదానికి అనుగుణంగా [illegible] విధానాన్ని అనుసరిస్తున్నదని ఆరోపించారు.

దౌత్యోద్యోగులెవరూ ఈ సమావేశానికి హాజరు కాలేదు. [illegible] ఆ సమావేశాన్నుండి నిరసనగా వెళ్లిపోయారు. [illegible]

ఆరుటన్నుల ఇంధనం రాకెట్టు ప్రయోగ వైఫల్యం

టోకియో, ఆగస్టు 25—ప్రపంచంలో అన్నిటికంటె పెద్దదిగా తయారుచేసిన ఇంధనం రాకెట్టు లంబ్డా—3 ప్రయోగం నిన్న ఇక్కడ విఫలమయింది.

మొత్తం ఆరు టన్నుల బరువుగల ఈ రాకెట్టులో 386 పౌనుల బరువుగల సాధనాలను ఉంచటం జరిగింది. దీని రెండవ దశ [illegible] కాలంలో జరగవలసి [illegible] విఫలమయింది.

విమానాలలో 'రేడియో' సిబ్బంది

క్రమంగా తగ్గించటానికి విమానసంస్థ సంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బొంబాయి, ఆగస్టు 26—ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ సంస్థ, తమ ఆధునిక విమానాలలో రేడియో ఉద్యోగులను క్రమంగా తగ్గించి, విమానాలలో నౌకర్ల క్రింద విమాన స్థావర కార్యాలయాల్లోనే వినియోగించడానికి సంకల్పించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఒక సంవత్సరంలోగా ప్రస్తుతం ప్రయాణికుల విమానాలలో రేడియో ఆఫీసర్లుగా పనిచేస్తున్నవారిలో దాదాపు సగం మందిని, క్రింది కార్యాలయాల్లోనికి తీసుకొంటారని తెలుస్తున్నది.

ఆధునిక విమానాలలో "హై ఫ్రీక్వెన్సీ లాంగ్ రేంజి రేడియో" యంత్రాలను అమర్చినందువల్ల, సరాసరి విమాన చోదకుడే దూరాలనుంచి విమాన స్థావరాలతో సంభాషించగల అవకాశం ఏర్పడినందున ఈ విమానాలలో ప్రత్యేకంగా వేరే రేడియో ఆఫీసర్లు ఉండవలసిన అగత్యం లేదట.

ఐ. ఎ. సి. కార్పొరేషన్ ప్రస్తుతం నడుపుతున్న 'వైకౌంట్' 'ఫోక్కర్ ఫ్రెండ్‌షిప్' రకాల విమానాలలో యీ యంత్ర సౌకర్యాలున్నవని కొత్తగా రానున్న కారవెల్లీ జెట్ విమానాలకు కూడా ఈ ఆధునిక పరికరాలతో ఉన్నవని తెలుస్తున్నది.

ఎయిర్ ఇండియా సంస్థ విమానాలలో రేడియో ఆఫీసర్లను తొమ్మిది సంవత్సరాల క్రితమే తొలగించుకొన్నారు.

ఐ. ఎ. సి. అధికారులు, ప్రస్తుతం వాడుతున్న టర్బోప్రాప్, జెట్ విమానాల స్థానే వచ్చే సంవత్సరంనుండి ఇట్టి యంత్రాలు అమర్చిఉన్న కారవెల్లీ జెట్ విమానాలు స్వదేశంలో ప్రయాణాలకు కూడా వినియోగించ ప్రారంభించగానే వీటిలో ఉన్న రేడియో సిబ్బందిని కూడా తొలగించ నిశ్చయించారు.

ప్రస్తుతం ఐ. ఎ. సి. కార్పొరేషన్ విమానాలలో పనిచేస్తున్న 125 మంది రేడియో ఉద్యోగులలో దాదాపు 50 మందికి పైగా భూతలపు కార్యాలయాలలో ఉద్యోగాలిస్తారు.

ఎక్కువగా ఉన్నందువల్ల తొలగించిన సిబ్బందికి జీతాలకు నష్టం లేకుండా ఇతర ఉద్యోగాలు చూపించేందుకు ఆల్‌ఇండియా రేడియో ఆఫీసర్ల సంస్థతో కార్పొరేషన్ ఒడంబడిక చేసుకొన్నది. కాని విమానాలలో వారిని భూతల కార్యాలయాలలో కొత్తగా నియమించే పక్షంలో తమ సీనియారిటీలపై గ్రేడ్‌లు దెబ్బతింటవని సిబ్బంది ఆందోళన చెంది కార్పొరేషన్‌కు విన్నపం అందజేసింది. వీరిప్పటి జీతం ప్రమోషన్ గ్రేడ్ తగ్గించేట్లు రాకుండా అధికారులు హామీ యిచ్చినట్లు తెలిసింది.

జనాభా పెరుగుదలను విధిగా అరికట్టాలి

డాక్టర్ చంద్రశేఖర్ హితవు

తిరుపతి, ఆగస్టు 25—దేశంలో జనాభా పెరుగుదలను నిరోధించనిచో, దేశంలో ఆర్థిక పరిస్థితులు దారుణంగా దెబ్బతినగలవని, [illegible] జనాభా శిక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్. ఎస్. చంద్రశేఖర్ అన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర విద్యార్థుల సంఘానికి [illegible] ప్రారంభోత్సవం చేశారు.

విద్యార్థులందరూ ఈ జనాభా సమస్యను సరిగ్గా గుర్తించి పరిష్కరించాలని వారన్నారు.

ఈ సమావేశానికి ప్రిన్సిపల్ శ్రీ కె. నీలకంఠం అధ్యక్షత వహించారు. డాక్టర్ డి. యల్. నారాయణ్ స్వాగతం చెప్పారు. శ్రీ బి. మార్కొండయ్య వందన సమర్పణ చేశారు. (మ. వి.)

తాతా ఉక్కు సంస్థ కార్మికులకు బోనస్

జంషెడ్‌పూర్, ఆగస్టు 26—టాటా ఉక్కు, ఇనుము కర్మాగారం కార్మికులకు 1962—63 కు రూ. 1500000 బోనస్ ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జి. గోపాల్ తెలియజేశారు. పూర్వంవలె ఈఏడుకూడా బోనస్ ధనంనుంచి 25 శాతం అవసర పరిస్థితులకు నిల్వ వుంచటం జరుగుతుంది.

ఈ విధంగా ఈ ఏడు ప్రతి కార్మికునికి 89 రోజుల వేతనం బోనస్‌గా యివ్వనున్నారు. ఈ సంస్థల్లో నిరుటి సంవత్సరం కన్నా ఈ ఏడు ఉత్పత్తి 90 వేల టన్నుల అదనంగా జరిగిందనీ, ఒక వారం రోజులు సంప్రదింపుల తర్వాత ఈ బోనస్ ప్రకటనలు జరిగినవనీ వారన్నారు.

కర్మాగార కార్మికులకు వేతన సిఫార్సుల సంఘం చేయనున్న సిఫార్సులు కర్మాగారంలో పనిచేసే కార్మికులకు తప్పకుండా వర్తించగలదనీ, యజమానులు చేస్తున్న వాదనలు సరికావనీ, ఈ సిఫార్సులు అన్ని వర్గాలకు అన్వయింపచేయాలనీ వారన్నారు.

ప్రస్తుతం ఉక్కు సంస్థ ఉత్పత్తి అధికంగా పెరిగినందున కార్మికులందరికి సమానంగా బోనస్ పంచిపెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

శ్రీ వేంకటేశ్వర విద్యాలయ ప్రవేశ పరీక్షల ఫలితాలు

తిరుపతి, ఆగస్టు 25—శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ అరబ్బీ ప్రవేశ పరీక్షకు 6 వ నెంబరు గల ఒక విద్యార్థిమాత్రం పరీక్షకు హాజరైనారు. ఆ నెంబరు విద్యార్థి పరీక్షలో ఉత్తీర్ణులు కాలేదు.

అదీబ్—ఇ—ఫాజిల్ (పర్షియన్) పరీక్షకు హాజరైన విద్యార్థులలో 9, 10 నెంబర్ల [illegible] 8 నెంబరు [illegible] తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 26—

వెండి 1 కిలోగ్రాము	రు. 235—00
చిల్లర ధర 10 గ్రాములు	రు. 2—40

నూనె దరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా	
దేశవాళి పంట	రు. 78—00
జాలు	రు. 79—00
మేలు రకం	రు. 82—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ [illegible] ముంకంతోసహా	రు. 189—00
1964 జనవరి వాయిదా	రు. 180—00
(నామకం)	
ఆముదం బజారు రేటు, తిరువత్తూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	రు. 143—00
సేలం కమలము హంసవార్కు 16-6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—03
[illegible] కిలోగ్రాముల డబా సన్నుతోసహా ఎస్. ఎస్.	రు. 51—00
రాజా, ఆరోస్	రు. 50—00
[illegible] పెసగసప్పు 72 కిలోగ్రాముల బస్తా పెల్లక్సీర్ రకం	రు. 31—75

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 26—

వెండి రెడీ ఒక కిలోగ్రాము	రు. 231—50
ఆముదాలు జూన్	—
సెప్టెంబరు	156—50
మార్చి 1964	—
వేరుసెనగ ఎక్స్‌పెల్లర్ రకం జనవరి	382—50
వేరుసెనగ జూలై	—
జనవరి 1964	220—75
వేరుసెనగ నూనె రెడీ	19—80
అవిశగింజలు సెప్టెంబరు	37—44
మార్చి 1964	37—06
పత్తిగింజలు	—
వేరు సెనగ రెడీ	49-25
అవిశగింజలు రెడీ	37—37
అవిశనూనె రెడీ	15—35
ఆముదాలు రెడీ	31—37
జరిల్లా ప్రత్తి ఆగస్టు	715—00
మార్చి	7[illegible]8—00

నగరి మార్కెట్

నగరి, ఆగస్టు 24—

రాజా సంబావు వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 34—00
సంబావు వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 30—00
చిన్నబైకొండ వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 31—00
పెద్దబైకొండ వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 26—00
నెం. 2 వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 28—00
సన్న సంబావు వడ్లు 75 కిలోగ్రాములు బస్తా ధర	రు. 28—00
రాగులు 80 కిలోగ్రాములు బస్తా ధర	రు. 30—00
సజ్జలు 80 కిలోగ్రాములు బస్తా ధర	రు. 34—00
నూగులు 80 కిలోగ్రాములు బస్తా ధర	రు. 68—00
వేరు సెనగపప్పు 80 కిలోగ్రాములు బస్తా ధర	రు. 75—00

పాక్ తుపానుబాధితులకు ఎండు చేపలు

భారత ప్రభుత్వ సహాయం

ఢిల్లీ, ఆగస్టు 26—పాకిస్తాన్‌లోని చిటగాంగ్ ప్రాంతంలోని తుపాను బాధితుల సహాయార్థం భారతదేశం 35 టన్నుల ఎండుచేపలు ఎగుమతి చేసింది. ఈ విషయాన్ని కేంద్ర ఆహారశాఖ మధ్యవర్తిత్వ సంఘం సమావేశంలో వెల్లడి చేశారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రాంసుభగ్ సింగ్, ఉపమంత్రి శ్రీ ఏ. ఎం. థామస్, వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ జి. ఆర్. [illegible] కూడా పాల్గొన్నారు. భారతదేశంనుంచి పాకిస్తాన్‌కు 100 టన్నుల చక్కెర 170 టన్నుల చక్కెర దిమ్మలు, 27 టన్నుల తేయాకు, పంపినట్లు తెలియజేశారు. ఇండోనేషియాలోని బలిద్వీపానికి 200 టన్నుల ఎండుచేపలు కూడా ఎగుమతి చేశారట.

ఈ ఎగుమతులన్నీ అంతర్జాతీయ ఆహార ఒడంబడిక మేరకు జరిగినవి.

భారతదేశంలోని [illegible] ప్రాజెక్టుల క్రింద ఇతర దేశాల సహాయార్థం భారత ప్రభుత్వం ఇతర దేశాలతో ఒడంబడికలు చేసుకొంటున్నట్లు తెలుస్తున్నది.

ఎమెన్ అధ్యక్షుని ప్రమాద పరిస్థితి

ఏడెన్, ఆగస్టు 25— ఎమెన్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్లా ఎల్ సలాల్ ఎడమ భుజంపై తగిలిన ఒక తుపాకిగుండు గాయం ఫలితంగా ప్రస్తుతం అలెగ్జాండ్రియాలోని ఒక ఆసుపత్రిలో చాలా తీవ్రంగా అస్వస్థులై ఉన్నారని నిన్న ఇక్కడ విశ్వసనీయ వర్గాల ద్వారా చెప్పారు.

ఈ గాయం సరిగా నయం కాకుండా రక్త ప్రసరణ విధానంపై దెబ్బతీస్తున్నదని వారు చెప్పారు.

శ్రీ సలాల్ ఎమెన్ నుండి ఈజిప్టుకు వెళ్ళడానికి ముందుగా వారిపై హత్యా ప్రయత్నం జరిగిందనీ, అందులో వారు గాయపడటం జరిగిందనీ క్రితంలో కొన్ని వార్తలు వెలువడి ఉన్నాయి.

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజీ అట్టా వాడండి.
తయారు చేసినవారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్స్ (ప్రై) లిమిటెడ్, తాడేపల్లి.
[illegible] సెల్లింగ్ ఏజెంట్లు:
షా ఈశ్వర్‌లాల్ వాడిలాల్,
పి. ఓ. బాక్స్. 138. విజయవాడ.

జర్మెక్స్
అన్ని రకాల చర్మ వ్యాధులకు

ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉరుకు బొబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.
విటల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్. మద్రాసు.

టెండరు నోటీసు

పంచాయతీ సమితి, పద్మనాభం

ఈ దిగువ పనులకు రిజిష్టరు అయిన కంట్రాక్టర్లవద్ద నుండి సీలువేయబడిన టెండర్లు పద్మనాభం బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తే. 10—9—63 ది సాయంకాలము 2 గం. ల వరకు స్వీకరించబడును. టెండరు షెడ్యూలు తే 28—8—63 ది నుండి 9—9—63 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో పనిగంటలయందు పద్మనాభం పంచాయితీ సమితి ఆఫీసులో అమ్మబడును. ఇతర వివరములు ఆఫీసునుండి పొందవచ్చును.

నెం.	పనిపేరు	డిపాజిట్ మొత్తం	పనిచేయుటకు కాలం	షెడ్యూలు ఖరీదు	టెండరు విధానము
1.	వెంకటాపురం పద్మనాభం రోడ్డు మై 2/1+330నుండిమై 7/1కు 63—64 సం.కు మరామత్తులు	105	5 నెలలు	2—04	%2 పర్సెంటేజ్
2.	పద్మనాభం కొంత్యాం రోడ్డు మై 7/5 నుండి 16/2 కు 63—64 సం.కు మరామత్తులు.	170	,,	5—10	,,
3.	దాకమర్రి విలేజి రోడ్డుకు 63—64 కు మరామత్తులు.	60	,,	2—04	,,
4.	జొన్నవలస పినవేమలి రోడ్డు మై 2/4 నుండి 4/4కు 63—64 సం॥ కు మరామత్తులు.	70	,,	,,	,,
5.	ఆనందపురం విలేజి రోడ్డుకు 63—64 కు మరామత్తులు.	55	,,	,,	,,
6.	వెల్లంకి విలేజి రోడ్డుకు 63—64 కు మరామత్తులు.	55	,,	,,	,,
7.	పద్మనాభం కొంత్యాం రోడ్డుకు గొస్తనీ నదికి కుడివైపు రోడ్డుకు రిటైనింగ్ గోడలు నిర్మించుటకు.	75	,,	,,	%2 రేటెడ్

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు నం. 2/63-64 కు సవరణ

సిబ్బంది క్వార్టర్ల ఎలెక్ట్రిఫికేషన్

టెండరు నం. & డివిజను	స్టేషన్	సిబ్బంది క్వార్టర్లు టైప్ I	టైప్ II	టైప్ III	టైప్ IV	ధరావతుసొమ్ము, తెరువబడు తేది
ESQ|4|63-64 —ఖరగ్‌పూర్	ఖరగ్‌పూర్	1000	200	10	—	రు. 6,870/— 20—8—63 నుండి 2—9—63 కు పొడిగింపబడినది.
	మేచెడా	10	14	1	—	
	గార్డెన్‌రీచ్	—	14	—	—	
ESQ|5|63-64 ఖుర్దారోడ్డు	ఖుర్దా	1112	177	31	—	రు. 7,200/— 20—8—63 నుండి 2—9—63 కు పొడిగింపబడినది.
	బర్హంపూర్	23	—	2	—	
ESQ|6|63-64 ఆద్రా	ఆద్రా	800	80	50	—	రు. 5,507/— 22—8—63 నుండి 3—9—63 కు పొడిగింపబడినది.
	రాధానగర్	50	21	—	—	
ESQ|7|63-64 ఆద్రా	విష్ణుపూర్	59	7	—	—	రు. 3,600/— 22—8—63 నుండి 3—9—63 కు పొడిగింపబడినది.
	బంకూర	50	23	—	—	
	చాండిల్	28	7	—	—	
	అనారా	200	104	25	50	
ESQ|8|63-64 ఆద్రా	భోజూడి	800	200	—	—	రు. 5,500/— 26—8—63 నుండి 4—9—63 కు పొడిగింపబడినది.
ESQ|9|63-64 ఆద్రా	గోమో	200	50	1	—	రు. 4,280/— 26—8—63నుండి —4—9—63 కు పొడిగింపబడినది.
	మోహుడా	200	100	7	—	
	బరిన్‌పూర్	36	12	2	—	
	పరూలియా	100	30	6	—	
ESQ|10|63-64 వాల్తేరు	చీపురుపల్లి	17	16	1	—	రు. 470/— —29—8—63
	మహాసముంద్	41	4	2	—	
ESQ|11|63-64 చక్రధరపూర్	చక్రధరపూర్	500	—	—	—	రు. 3,554/— —29—8—63
	రాజ్‌ఖర్సావన్	22	14	1	—	
	[illegible]	—	35	—	—	
	సిని	—	15	18	—	
	డంగవోసి	—	30	5	—	
ESQ|12|63-64 బిలాస్‌పూర్	బిలాస్‌పూర్	566	114	2	1	రు. 6,225/— —31—8—63
	రాయపూర్	12	72	—	—	
	షహడోల్	131	62	1	—	
	భిలాయ్	52	21	2	2	
	రాయఘర్	6	14	4	—	
	చంపా	19	6	1	—	
ESQ|13|63-64 నాగపూర్	నాగపూర్	753	10	—	—	రు. 4,290/— —31—8—63.
	చింద్వారా	42	32	—	—	

టెండరుడాక్యుమెంట్లు ఒక్కొక్కటి రు. 5/— ల ఖరీదు కలిగినవి ఆయా టెండర్లు తెరువబడే తేదీకి ముందురోజువరకు జారీ చేయబడును. పత్రికలలో లోగడ ప్రకటింపబడిన టెండరు నోటీసు నం. 2 లోని ఇతర వివరములు, నిబంధనలలో మార్పు లేదు.

చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్.

అనంతపురంజిల్లాలో ఆబ్కారీ వేలాలు

మాసానికి రు. 1,88,210 రాబడి

అనంతపురం, ఆగస్టు 26—

అనంతపురం జిల్లాలో నూతనంగా ఏర్పాటైన 624 నీరా దుకాణాలను గత 5 రోజులుగా జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎం. హక్ వేలం వేశారు. ఈ వేలంలో సుమారు 6 వేలకు పైగా వేలందార్లు పాల్గొన్నారు. ఈ దుకాణాలన్నీ గ్రామాలవారీగా వేలం పెట్టారు.

దీనివల్ల మాసానికి రూ. 188210 రాబడి వస్తుంది. ఇందుకు తోడుగా నీరాతీసే చెట్లపైన ఇంతకుపైగా సుంకాలు వసూలు చేయవచ్చు. ఒక్క అనంతపురంలోని నీరా దుకాణాలవల్ల మాత్రం రూ. 9300 మాసానికి రాబడి వస్తున్నది.

ప్రథమంలో ఈ వేలం కార్యక్రమం కలెక్టరు విచారణాలయంలో ఏర్పాటైంది. కానీ హెచ్చుగా వేలందార్లు వచ్చినందున, ఒక బహిరంగ స్థలంలో లౌడ్ స్పీకర్ల సహాయంతో వేలం జరిపించారు. ఈ విధంగా 5 రోజులు ఉదయంనుంచి రాత్రి వరకూ గ్రామాలవారీగా వేలం జరుగుతూవచ్చింది.

నీరా దుకాణాదార్లలో కొందరు పులిసిన కల్లును విక్రయించటానికి పూనుకొన్నందున, వ్యాపారం పోటీ ఏర్పడినదనీ, దానివల్ల న్యాయంగా వ్యవహరించేవారికి ఇబ్బంది కల్గుతున్నదని కొందరు వ్యాపారులు అన్నారు. (స. వి.)

ఫోర్జరీచేసి మణియార్డరు కాజేసిన నేరం

తపాలా బంట్రోతు అరెస్టు

కడప, ఆగస్టు 25— కడప హెడ్ పోస్టు ఆఫీసులో తపాలా బంట్రోతుగా పనిచేస్తున్న సయ్యద్ ఆలీ అనే వ్యక్తి ఫోర్జరీచేసి ఒక మణియార్డరు కాజేశాడన్న అభియోగంపై సయ్యద్ ఆలీని అరెస్టు చేశారు.

కోడూరులో అటవీశాఖ గార్డుగా పనిచేస్తున్న శ్రీ ఎన్. దేవదానం అనే వ్యక్తి రు. 50 మణియార్డరు తన భార్య కమలమ్మకు పంపగా, ఆగస్టు 13 న సయ్యద్‌ఆలీ ఆమె వేలిగుర్తు మారుగా మరొక వేలిగుర్తు వేసి ఆ ధనం కాజేశాడు. వారిపై స్థానిక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ వి. ఎస్. మదార్‌సాహెబ్ నేరాన్ని లరిస్టరుచేసి దర్యాప్తు సాగిస్తున్నారు. (స. వి.)

జోర్డాన్ ఇజ్రేల్ సైనిక ఘర్షణ

జెరూసలేంలో ఒక ఇజ్రేల్ సైనికునికి గాయాలు

జెరూసలెం, ఆగస్టు 25—ఇజ్రేల్ జోర్డాన్ దేశాల మధ్య విభజించబడిఉన్న జెరూసలెంలో నేటి ఉదయం 40 నిమిషాలకాలం జోర్డాన్ ఇజ్రేల్ సైన్యాల మధ్య కాల్పులు జరిగాయనీ, అందులో ఒక ఇజ్రేల్ సైనికుడు గాయపడ్డాడనీ ఇజ్రేల్ సైనికోద్యోగి ఒకరు చెప్పారు.

జోర్డాన్ సైనిక శిబిరాల నుండి పురాతన నగర కుడ్యంపై మొదట కాల్పులు జరిగిన అనంతరం ఈ ఘర్షణ చెలరేగిందని ఆ ఉద్యోగి చెప్పారు.

ఈ విషయమై ఇక్కడి జోర్డాన్ ఇజ్రేల్ మిశ్రమ నిర్యుద్ధ సంఘానికి ఇజ్రేల్ తన నిరసనను తెలియజేసిందని కూడా చెప్పారు.

1962 జూలై నుండి జెరూసలెంలో ఉభయ దేశాల సైనికుల మధ్య ఘర్షణ జరగడం మళ్లీ ఇదే మొదటి పర్యాయం.''

ఆరబ్ సమైక్యతా సంప్రదింపులు

సరిగా సాగడంలేదని సన్నిహితుల వెల్లడి

కైరో, ఆగస్టు 25— ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్ ఇరాక్ అధ్యక్షుడు శ్రీ ఆరిఫ్ జరుపుతున్న సామరస్య సంప్రదింపులు ఏమంతగా విజయవంతం కావడం లేదనీ, వారొక అంగీకారానికి రాగలరన్న ఆశాభావం కూడా ఏమంత బాగా కనిపించడం లేదని సమాచార సన్నిహిత వర్గాలవారు చెప్పారు.

బుడమేటి వరదలలో నలుగురుస్త్రీలమృతి

గురువారంనాడు ఉంగుటూరు వద్ద

(ఆంధ్రప్రభ విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 26—

బుడమేటి వరదలలో గురువారం ఉంగుటూరువద్ద నలుగురు స్త్రీలు మరణించారు.

ఈ నలుగురు స్త్రీలు రెండెడ్ల బండిలో పయనిస్తున్నారనీ, బండి ఒక వంతెన దాటుతుండగా ఆకస్మికంగా వరద హెచ్చినదనీ, నలుగురు స్త్రీలతో సహా బండి కొట్టుకుపోయినదనీ తెలుస్తున్నది. బండి తోలుతున్నవాని జాడ తెలియలేదు. ఈదుకుంటూపోయి ప్రాణం రక్షించుకుని ఉండవచ్చు. నలుగురు స్త్రీలు మరణించారు. వాసవాముల పంచాయతీ అధ్యక్షుడు, శ్రీ కానూరు రంగదాసుభార్య మరణించిన వారిలో ఒకరు. సోదరి ఇంకొకరు.

శ్రీ రంగదాసు సోదరి పేరు శ్రీమతి కాకరాల మునెమ్మ. మిగిలిన ఇరువురు స్త్రీలు కూడా శ్రీ రంగదాసు బంధువులే.

బుడమేటికి మూడురోజులనుంచీ వరదనీరు తగిలింది. కేసరపల్లివద్ద మద్రాసు—కలకత్తా ట్రంకురోడ్డు మీద నీరు ప్రవహిస్తున్నది. ఏలూరు, గన్నవరం, తదితర ప్రాంతాలకు బస్సులు ఆగిపోయినాయి.

కృష్ణానది నీటిమట్టం

కృష్ణానది నీటిమట్టం ఆనకట్టపై 14.9 అడుగులకు పెరిగింది. పాలేరు, మునేరులకు వరదలు వచ్చినందున కృష్ణానది నీటిమట్టం హెచ్చింది. బుడమేరు మళ్ళింపు కాలువ వరద నీటిని తగ్గించడానికి ఉపకరించడ లేదు.

ఆనకట్టపై కృష్ణానది నీటిమట్టం నేటి మధ్యాహ్నం మూడున్నర గంటలకు 14.5 అడుగులకు తగ్గింది.

మహారాష్ట్రంలో భారీవర్షాలు పడుతున్నందున నీటిమట్టం తిరిగి పెరగవచ్చునని భయపడుతున్నారు.

కృష్ణలంక, అజిత్‌నగర్‌లలో పల్లపు ప్రాంతాలన్నీ నిన్న జలమయమయ్యాయి.

అమెరికా రవాణా వైమానిక సిబ్బంది

ఢిల్లీ, ఆగస్టు 25— ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోనూ, లడక్‌లోనూ సైనిక శిబిరాలకు సరఫరాల చేరవేతలో అమెరికా రవాణా వైమానిక సిబ్బంది గణనీయ సహాయాన్ని అందించినందుకు కృతజ్ఞత తెలియజేస్తూ అమెరికా ప్రభుత్వానికి ఢిల్లీలో అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ ద్వారా భారత రక్షణ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు ఒక సందేశం పంపారు.

అమెరికాదళం గత సంవత్సరం నవంబరు నుంచీ భారతదేశంలో ఉన్నది. వచ్చే వారంలో స్వదేశానికి తిరిగి వెళ్ళుతుంది.

ఫినిక్స బట్టలు
ఫ్యాషనులో
ముందంజ
వేస్తున్నాయి
వాయిల్స్
పాప్లిన్లు
సూటింగులు
ఫినిక్స్ మిల్స్
ఒక రుయా సంస్థ
చిల్లర షాపు : 33, రత్తన్‌బజార్, మద్రాసు–3.



ప్రవేశోత్సవము
ఆదోనిలో సిండికేట్ బ్యాంకు
క్రొత్త ఆఫీసు భవనము
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
గౌ॥ శ్రీ సంజీవ రెడ్డిచే
27-8-63 తేదీ మంగళవారము
ఆదోని. 53-ఏ జుమ్మా మసీదు రోడ్డునందు
ప్రారంభింపబడును.
కే. బి. షెనాయ్,
మేనేజరు, ఆదోని బ్రాంచి
సిండికేట్ బ్యాంక్
సిండికేట్ బ్యాంక్ బిల్డింగ్, ఆదోని
శిల్పైను: శ్రీ డి. రామస్వామి. బెంగుళూరు
నిర్మాణము : కల్యాణ్ బిల్డర్స్. ఆదోని
బ్రాంచిల మొత్తం సంఖ్య 186
వనరులు రు 40 కోట్లు పైగా
టి. ఎం. ఏ. పాయ్ చైర్మన్
టి. ఏ. పాయ్ మేనేజింగ్ డైరెక్టరు
ఆంధ్రప్రదేశ్‌లో బ్రాంచిలు :
కడప
హైదరాబాద్ :
జమ్మలమడుగు
ప్రొద్దుటూరు
తాడిపత్రి
ఆదోని
గుంతకల్లు
మొజంజాహి మార్కెట్
కాకినాడ
రాజమండ్రి
ఉరవకొండ
అనంతపూర్
గుంటూరు
పత్తర్‌గట్టి
నంద్యాల
రాయచోటి
విజయవాడ
బంగినపల్లి
హిందూపూర్
చిక్కడపల్లి
నెల్లూరు
సికిందరాబాద్





స్థాపితము 1925

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor Neelamraju Venkataseshaiah.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౮౦౨౦౮

★ ★ Regd. No. A-4

సంపుటి : 28 సంచిక : 234 విజయవాడ 27-8-1963 మంగళవారం 6 పేజీలు 8 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశంలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

సంగీత ప్రభావం

శ్రీనగర్, ఆగస్టు 26:— కాశ్మీర్‌లో కర్షక యువతీ యువకులు చేయి చేయి కలిపి పొలాల్లో హాయిగా పనిచేసుకుంటూ వరి మొక్కలు నాటుతున్నప్పుడు ఒంటరమెత్తు మధురగీతాలు గానం చేస్తారు. ఇలా మొక్కలు నాటుతూ పాటలు పాడే అభ్యాసం ఏనాటినుంచో ఉన్నది. ఈ చక్కని సంగీతం వరి మొక్కలకు ప్రాణంబనీ వాటికి తుష్టినీ, పుష్టినీ ఇచ్చి ధాన్యం బాగా పండేటట్లు చేస్తుందనీ కర్షకులు చెప్తారు. ముఖ్యంగా ఆభరణాలు ధరించి అందచందాలు విరజిమ్మే రైతుకన్యలు ఈ మధురగీతాలు పాడుతూ వరిమొక్కలు నాటితే తప్పకుండా మంచిపంట పండుతుందట!

గత 5 నెలల్లో భారతభూభాగంపై పదిసార్లు చైనీస్ అతిక్రమణ

ఈ విషయంపై పెకింగ్ కు నిరసన తెలియజేసినట్టు లోక్ సభలో రక్షణశాఖ ఉపమంత్రి ప్రకటన

—: x :—

కొలంబో రాజ్యాలకు పరిస్థితిని ఎప్పటికప్పుడు విశదీకరించినట్టుకూడా వివరణ

—: x :—

లడఖ్ లోని నిస్సైన్యీకరణ మండలంలో చైనీస్ అనేక గస్తీ స్థావరాలు నెలకొల్పినట్లు ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26:—

గత ఏప్రియల్ నుంచి ఇప్పటివరకు చైనీస్ విమానాలు, చైనీస్ సైనికులు భారతదేశ వియత్తలాన్ని 10 సార్లు, భూభాగాన్ని 10 సార్లు అతిక్రమించారని నేడు లోకసభలో రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవన్ ఒకప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

ఈ అతిక్రమణ అన్నింటిపట్ల భారత ప్రభుత్వం చైనాకు తన తీవ్ర నిరసనను తెలియజేసినదని, వీటిని గురించి, కొలంబో రాజ్యాలకు కూడా తెలియ జేసినదని, ఆయన వివరించారు.

మరికొన్ని ప్రశ్నలకు ఉపమంత్రి సమాధానం చెబుతున్నప్పుడు ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకొని, లడఖ్ లోని నిస్సైన్యీకరణమండలంలో చైనీస్, చాల గస్తీ స్థావరాలను నెలకొల్పారని, లడఖ్ లోనికిగాని, ఈశాన్య సరిహద్దు ప్రాంతాలవద్దకు గాని, తమ సైనికులను చైనీస్ పంపలేదని, వివరించారు.

1962 సెప్టెంబరు 8వ తేదీన చైనా దురాక్రమణ ప్రారంభమైనప్పట్నుంచి ఇప్పటివరకు భారత దేశానికి చెందిన ఎంత ప్రాంతం, చైనీస్ అధీనంలో వున్నదని శ్రీకామత్ ప్రశ్నించగా, ఈశాన్య సరిహద్దులలో చైనీస్ అధీనంలో ఏ ప్రాంతంలేదని, ప్రధాని సమాధానమిచ్చారు.

లడఖ్ లోని నిస్సైన్యీకరణమండలంలో ఇది వరకు అనేక చైనీస్ సైనిక స్థావరాలు వుండేవని, అంతకుముందు నిస్సైన్యీకరణమండలంలో ఇండియాకు చెందిన పౌరగస్తీ స్థావరాలువుండేవని, అవి ఇప్పుడు తారుమారైనందున చైనీస్ ఎంత ప్రాంతం ఆక్రమించారో చెప్పడం కష్టమని ప్రధాని తెలియ జేశారు. చైనీస్ అక్కడ అనేక పౌరగస్తీ స్థావరాలు నెలకొల్పారని, ఇంతకుతప్ప 1962సెప్టెంబరు కుపిమ్మట అదనంగా చైనీస్ స్వాధీనంలో వున్న ప్రాంతం ఏదీలేదని ఆయన వివరించారు.

చైనీస్ నెలకొల్పిన పౌరగస్తీస్థావరాలు, సైనికస్థావరాల వంటివేనా, అయితే అవి, భారత సరిహద్దు ప్రాంతానికి ఎంతదూరంలో వున్నవని శ్రీమతి సావిత్రినిగమం ప్రశ్నించారు.

చైనీస్ పౌరగస్తీస్థావరాలలో ఆయుధాలు ధరించిన వ్యక్తులు వుంటేవుండవచ్చునని, అట్టి అవకాశం కలదని, కాని వీరుసాయుధ వలంటీరు దళాలకు చెందినవారో, లేకసాక్షాత్తు సైనికదళాలకు చెందినవారో చెప్పడం కష్టమని ఇక ఈ గస్తీ స్థావరాలు మన సరిహద్దులకు అయిదారుమైళ్ల దూరంలో వున్నాయని ప్రధాని నెహ్రూ వివరించారు.

చైనీస్ దురాక్రమణ చర్యఫలితంగా, మన సరిహద్దు ప్రాంతాలలో అధికారుల అనుమతి లేనిదే మనపౌరులు ఎంతమేరవరకు, ప్రవేశించ రాదని నిషేధింపబడినదని ప్రశ్నించగా, ఈనిషిద్ధ ప్రాంతం 12000 చదరపుమైళ్ల ప్రాంతమని ప్రధాని నెహ్రూ తెలియచేశారు.

ఇండియాకు బ్రిటన్ అప్పు

ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26:— బ్రిటన్‌లో ఉత్పత్తయిన పలురకాల సరుకులు కొనుగోలుకై ఇండియాకు నూరులక్షల స్టెర్లింగ్‌లు (రు. 13.33 కోట్లు) బ్రిటన్ అప్పుగా ఇవ్వడానికి ఉద్దేశించిన ఒప్పందంపై ఈ ఉదయం ఇక్కడ సంతకాలు జరిగినవి.

ఇండియా సహాయకదేశాల సమావేశాలలో బ్రిటన్ ఇవ్వడానికి తన సంసిద్ధతను తెలియజేసిన మొత్తంలో (రు. 40 కోట్లలో) ఈ అప్పు ఒకభాగం.

25 ఏళ్లమీద ఈ అప్పును తీర్చుకోవలసి ఉంటుంది. ఏడవఏడు అనంతరం అసలులో చెల్లింపులు ప్రారంభమవుతవి.

ఇండియా తరఫున కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎల్.కె. ఝా, బ్రిటన్ తరఫున అక్టింగ్ బ్రిటిష్ హైకమిషనర్ శ్రీ బెన్‌చెర్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

వచ్చే కొద్దిమాసాలలో ఈ అప్పు ఇవ్వబడుతుంది.

చైనా ప్రతిపాదనకు సిహనౌక్ సమర్థన

హాంకాంగ్, ఆగస్టు26:— అణ్వస్త్రాలను ధ్వంసంచేసి, సంపూర్ణ నిరాయుధీకరణను సాధించడానికై ప్రపంచరాజ్యాల నేతల సమావేశం జరగాలన్న చైనా సూచనను కంబోడియారాజ్యాధినేత ప్రిన్స్ సిహనౌక్ బలపరిచారు.

చైనా ప్రధాని చౌ ఎన్—లై వ్రాసినలేఖకు ఆగస్టు 22వ తేదీన సమాధానమిస్తూ చైనీస్ ప్రభుత్వ ప్రతిపాదనను శాంతికాముకదేశమైన కంబోడియా బలపరుస్తున్నదని ప్రిన్స్‌సిహనౌక్ పేర్కొన్నట్లు చైనీస్ వార్తాసంస్థ ప్రకటించింది.

అస్సాం సరిహద్దులలో పాక్ సేనల మోహరింపు

—— x ——

లాతీతిల్లాలోని భారతీయులకు సాయుధ రక్షణకల్పించినట్లు లోకసభలో ప్రధానిప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26:—

అస్సాం తూర్పుపాకిస్తాన్ సరిహద్దులోని లాతీతిల్లా గ్రామాలలో భారతజాతీయులకు అవసరమైనప్పుడల్లా పూర్తిసాయుధరక్షణ కల్పించవలసిందని భారతప్రభుత్వం అస్సాంప్రభుత్వాన్ని ఆదేశించినటు ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు. ఇక అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దున పాకిస్తాన్ గస్తీకేంద్రాలు నెలకొల్పి బలపరచి పెద్దయెత్తున సేనలను సమీకరిస్తున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలీహా నేడు వెలడించారు.

లాతీతిల్లా ప్రాంతంలో గత పదిరోజులలోను రెండు సంఘటనలు జరిగాయని శ్రీ నెహ్రూ లోకసభలో వెల్లడించారు.

శ్రీ బెనర్జీ ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ నోటీసుకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ తూర్పు పాకిస్తాన్ రైఫిల్‌దళాలు ఆ ప్రాంతంలోని భారతీయుల శాంతియుత జీవనంలో జోక్యం కలిగించుకుని భయభ్రాంతులను చేస్తున్నందున అస్సాం ప్రభుత్వానికి అట్టి ఆదేశం ఇచ్చినట్లు తెలియజేశారు.

వివాదగ్రస్తమైన ఈ ప్రాంతంలో త్వరితగతిని సరిహద్దు గుర్తింపు జరుపుకోవాలని ఇండియా చేసిన సూచనకు పాకిస్తాన్‌నుంచి ప్రయోజనాత్మకమైన సమాధానమేమీ రాలేదని శ్రీ నెహ్రూ వివరించారు. 'యథాతథం' పరిస్థితి ఒప్పందంమేరకు ఈ ప్రాంతం అస్సాం పరిపాలన కింద ఉన్నదన్నారు.

సరిహద్దుల గుర్తింపుపని శీఘ్రతరంచేసి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని, ఇండియా తీవ్రకృషి సల్పిందని ఇకముందుకూడా అట్టికృషిని కొనసాగించగలదని అయితే పాకిస్తాన్ ఈ విషయంలో మౌనవ్రతం వహించడంవల్ల పాక్ ప్రభుత్వం ఉద్దేశ్యంపై అనుమానాలు కలుగుతున్నవని ప్రధాని వివరించారు. దాని ఈ వైఖరి ఉద్రిక్తత పెంచడానికి దోహదపడుతున్నదన్నారు.

ఆగస్టు 19వ తేదీన దుమాబారిగ్రామంలో భారతీయ గస్తీదళం తొలుత కాల్పులు సాగించందని అందుపై ఆత్మరక్షణకోసం తాముకాల్పులు జరిపామని పాకిస్తానీలు చేసిన ఆరోపణ పూర్తిగా అసత్యమని, భారతదళం ఒక్కగుండు కూడా ప్రేల్చలేదని శ్రీ నెహ్రూ స్పష్టీకరించారు.

ఆచార్య కృపలానీ సంఘటన

ప్రధాని నెహ్రూ విచారం

న్యూఢిల్లీ, ఆగస్టు 26:— అవిశ్వాస తీర్మానంపై లోకసభలో ఆచార్య కృపలానీ, కొందరు కాంగ్రెసు సభ్యులమధ్య జరిగిన తీవ్ర వాదోపవాదాల సందర్భంగా ఆగస్టు 22న పార్లమెంట్ సెంట్రల్ హాలులో జరిగిన సంఘటనకు ప్రధాని నెహ్రూ విచారాన్ని వ్యక్తపరిచారని భావించబడుతున్నది.

కొంతమంది కాంగ్రెసు వాదులు ఆచార్య కృపలానీపట్ల సవ్యంగా వ్యవహరించలేదనీ, తత్ఫలితంగా ఆయన అవేశంతో డస్సిపోయారనీ స్వతంత్ర సభ్యుడు శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి ఒక లేఖలో శ్రీ నెహ్రూకు ఫిర్యాదు చేశారు.

ఈ విషయంలో తాము కొంత దర్యాప్తు చేశామని ఆచార్య కృపలానీ కొంత "అనుచిత" భాషను వాడినట్టు ఇతర సభ్యులు తెలియజేశారని, శ్రీ శాస్త్రికి, శ్రీ నెహ్రూ తన లేఖలో వ్రాసినట్టు తెలుస్తున్నది. అస్థితిలోకూడా, శ్రీ కృపలానీపట్ల కఠినంగా ఇతరులు వ్యవహరించడం మంచిపనికాదని, ఈ సంఘటనను పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి దృష్టికి తెస్తున్నానని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

వెల్లింగ్‌టన్ నర్సింగ్ హోమ్‌లో చేరిన ఆచార్య కృపలానీ మామూలు పరిస్థితికి వచ్చినట్టు చెప్పబడుతున్నది.

చైనా దురాక్రమణను ప్రతిఘటించుతాము

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే ప్రకటన

అమృతసర్, ఆగస్టు 26:— భారతదేశంపై చైనా గతఅక్టోబరులో దురాక్రమణ కావించిన దని, భారతదేశంపై దురాక్రమణ కావించడానికి ఎవరు సాహసించినప్పటికీ, కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటించగలదని పార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే నిన్నయిచ్చట ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

లోకసభలో ఇటీవల ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించినందుకు ఆయన వాటిచర్యను తీవ్రంగా ఖండించారు. దేశంలో పరిపాలన నిర్వహించడానికి ప్రతిపక్షాలకు శక్తిలేదని, కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని తోసిరాజనగలశక్తి కమ్యూనిస్టుపార్టీకే కలదని ఆయన అన్నారు. బ్యాంకులను, జనరల్ ఇన్సూరెన్సు, నూనెకంపెనీలను జాతీయంచేసి రక్షణ వ్యయాన్ని భరించాలని, దేశ ఆర్థికపరిస్థితులు బాగుపరచాలని ఆయన కోరారు. పశ్చిమరాజ్యాల విమాన సైనికవిన్యాసాల ఏర్పాటును గర్హిస్తూ విదేశవైమానికులకు దీనివల్ల మనరహస్యస్థావరాల ఉనికితెలిసిపోగలదని ఆయన హెచ్చరించారు. విదేశాలు కొన్నిషరతులపై ఇండియాకు సహాయపడుతున్నవని, కాని సోవియెట్ యూనియన్ నిర్నిబంధంగా మనకు సహాయపడుతున్నదని ఆయన అన్నారు.

ప్రజలలో నిరాశకు నిస్పృహకు కాంగ్రెస్ దుష్పరిపాలన కారణమని, స్వాతంత్ర్యానంతరం దేశం ఆర్థికంగా, సాంఘికంగా పురోగమించినప్పటికీ, సోషలిజాన్ని నెలకొల్పడంలో కాంగ్రెస్ విఫలమైనదని ఆయన అన్నారు.

నిర్బంధ పొదుపుపథకాన్ని ప్రజలు భరించలేరని, దీనిని ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. పబ్లిక్ ప్రైవేటురంగాల పరిశ్రమలలో ఉత్పత్తి పెంచడానికి కార్మికులతో కమిటీలను ఏర్పరచాలని ఆయన సూచించారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 26:— విశాఖపట్టణం, కొచ్చిన్, కాండ్లా పెద్ద రేవుల పరిపాలనా నిర్వహణకు ఉద్దేశించబడిన పెద్దరేవుల ట్రస్టుల బిల్లును నేడు లోకసభ ఆమోదించింది.



నేడే న్యూఢిల్లీకి వస్తున్న నేపాల్ రాజ దంపతులు

మధ్యప్రదేశ్ మంత్రివర్గం రాజీనామా

—: x :—

గవర్నర్ శ్రీ పటాస్కర్‌కు ముఖ్యమంత్రి శ్రీ మండ్లాయ్‌చే సమర్పణ

భోపాల్, ఆగస్టు 26:— మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ భగవంతరావు మండ్లాయ్ నేడు తమ మంత్రివర్గం రాజీనామాను గవర్నర్‌కు సమర్పించారు. నేడు ఢిల్లీనుంచి తిరిగివచ్చినవెంటనే శ్రీ మండ్లాయ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్‌ను కలుసుకుని కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సూచనమేరకు తమ మంత్రివర్గం రాజీనామాను అందజేశారు.

తగు ఏర్పాట్లు జరిగేవరకు పదవీ బాధ్యతలు నిర్వహించవలసిందని గవర్నర్ శ్రీ మండ్లాయ్‌ని కోరారు.

విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ మండ్లాయ్ ప్రస్తుత పదవినుంచి సాధ్యమైనంత త్వరలో వైదొలగాలని తాము ఆతురత చెందుతున్నట్లు ప్రకటించారు.

కామరాజ్ పథకం కాంగ్రెస్ సంస్థను పటిష్ఠం చేయడమేకాక, దేశానికి కూడా చాలా శ్రేయస్సు చేకూర్చగలదనీ తమ సంపూర్ణ విశ్వాసాన్ని శ్రీ మండ్లాయ్ వెల్లడించారు. కాంగ్రెస్ సంస్థకు సేవచేయాలని తాము తహతహలాడుతున్నామని అందుకే తమను తాము పూర్తిగా అంకితం చేసుకోవాలని వాంఛిస్తున్నానని ఆయన తెలియజేశారు.

మీ వారసుడుగా ఎవరు ప్రభుత్వాధికారం చేపట్టగలరని ప్రశ్నించగా అధికార త్యాగం చేయనున్న తన కావిషయంతో నిమిత్తం లేదని, ఆ విషయం పార్టీకి మాత్రమే చెందినదని శ్రీ మండ్లాయ్ వివరించారు. అతిత్వరలో కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుని ఎన్నిక నిమిత్తం పార్టీ సమావేశం జరుగనున్నదని ఆయన చెప్పారు.

అక్టోబరు 3 నుంచి మధ్యప్రదేశ్ శాసనసభ సమావేశాలు జరుగనున్నందున వెంటనే నాయకుని ఎన్నిక జరిగి రాష్ట్ర రాజకీయాలు అతను అర్థం చేసుకునే అవకాశం కల్పించడం అత్యవసరమని శ్రీ మండ్లాయ్ వ్యాఖ్యానించారు.

ఆంధ్రలో మరి 600 ఎకరాల్లో కాఫీ పంట

శ్రీ సీతారామరెడ్డి వివరణ

బెంగుళూరు, ఆగస్టు 26:— విశాఖపట్టణం — తూర్పు గోదావరి జిల్లాల మధ్యగల ఏజెన్సీ ప్రాంతాలలో కాఫీ పంట సత్ఫలితాలను ఇస్తున్నందున, ఈ పంటను పండించే విస్తీర్ణాన్ని నాలుగువందల ఎకరాలనుంచి, 1,000 ఎకరాలకు దశలవారీగా పెంచడానికి సంకల్పించబడింది.

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ప్రస్తుతం 400 ఎకరాలలో ఈ పంటను పండించడానికి ఉపక్రమించింది. ఈ పంట జయప్రదంగా కొనసాగుతున్నదని తేలింది.

కాఫీ బోర్డు చైర్మన్ శ్రీ సీతారామరెడ్డితో చర్చలనిమిత్తం ఆ రాష్ట్ర ఫారెస్టు చీఫ్ కన్సర్వేటర్, రాష్ట్ర కాఫీ స్పెషలిస్ట్ ఇక్కడ ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పండే కాఫీ గింజలకు మార్కెట్ సౌకర్యాలు కలుగజేయడానికి కాఫీ బోర్డు అంగీకరించింది. ఈ ఏడాది 15 టన్నుల పంట ఉన్నది.

పై సమాచారాన్ని నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు శ్రీ సీతారామరెడ్డి తెలియజేస్తూ, ఏడాదికి 150 ఎకరాల వంతున, మొత్తం నాలుగేళ్లలో మరొక 600 ఎకరాలను కాఫీపంట క్రిందకు తేవాలని ఆంధ్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు.

ఇండియాలో దాదాపు మూడులక్షల ఎకరాలలో కాఫీపంట పండుతున్నదని, ఆ విస్తీర్ణంలో 65 శాతం మేరకు మైసూరు రాష్ట్రంలోనే ఉన్నదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాలవారీగా కాఫీ వాడకాన్ని వివరిస్తూ, ఆంధ్రలో 1,476 టన్నులను విడుదల చేస్తున్నారని, ఒక ప్రాంతంలో విడుదలైన సరుకు, మరొక రాష్ట్రానికి రవాణా అయే అవకాశం కలదని కూడా వివరించారు.

బక్షిరాజీనామా; కాశ్మీర్ మంత్రివర్గం సమ్మతి

శ్రీనగర్, ఆగస్టు 26:— కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ నిర్ణయానుసారం కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ పదవీపరిత్యాగం చేయడానికి కాశ్మీర్ మంత్రివర్గం నేడు తన ఆమోదం ప్రకటించింది.

శ్రీ బక్షీ రాజీనామానుగూర్చి చర్చించడానికై కాశ్మీర్ మంత్రివర్గం అత్యవసర సమావేశం జరిపి సుదీర్ఘచర్చ జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నది.

సీనియర్ పార్టీనాయకులు పదవులు వదలి పార్టీని పటిష్ఠం చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చేసిన నిర్ణయం సాధకబాధకాలను గురించి శ్రీ బక్షీ తమపాత్రను గూర్చి కూలంకషంగా వివరించి చెప్పినట్లు తెలుస్తున్నది.

లోపల మంత్రివర్గ సమావేశం జరుగుతుండగా సచివాలయంబయట ప్రదర్శకులు ఎక్కువగా మిల్లుకార్మికులు నేషనల్ కాన్ఫరెన్సు నాయకత్వాన శ్రీ బక్షీ నిర్ణయం మార్చుకోవాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు.

శ్రీ బక్షీ తమ రాజీనామాను ఉపసంహరించుకొనవలెనని కోరుతూ పలుచోట్ల వ్యాపారసంస్థలు మూసివేశారు.

జమ్మూలో రవాణాశాఖ సిబ్బంది ప్రధాని నెహ్రూ శ్రీ బక్షీ రాజీనామాను ఆమోదించరాదంటూ ప్రదర్శనలు, హర్తాళ్ జరిపారు.

వచ్చేవారం కాశ్మీర్ నూతన ప్రధాని ఎన్నిక జరుగ గలదని ప్రకటించబడింది.

ఈ నెలాఖరుకు 6గురు కేంద్రమంత్రుల విడుదల

—: x :—

రాజీనామా ఆమోదానికి తొందరపడవలదని శ్రీ గోపాలరెడ్డికి ప్రధాని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 26:—

ఈ నెలాఖరుకు రాజీనామాలు ఆమోదించి పదవీ బాధ్యతలనుంచి విముక్తులను చేయవలసిందిగా ఆరుగురు కేంద్రమంత్రులు ప్రధాని నెహ్రూకు లాంఛనంగా తమ రాజీనామాలు అందజేస్తూ కోరినట్లు తెలుస్తున్నది.

ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ తమను ఈ వారాంతానికే మంత్రిత్వ బాధ్యతలనుంచి తొలగించవలసిందిగా కోరుతూ ప్రధానికొక లేఖ వ్రాశారు.

హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఒక వారంలోపలనే పదవినుంచి విడుదల కాగలరని తెలుస్తున్నది.

ఆగస్టు 31వ తేదీనాటికి మిగతా నలుగురు మంత్రులు శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ ఎస్. కె. పాటిల్, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ కె. యల్. శ్రీమాలి రాజీనామాలు కూడా ఆమోదింపబడి వారు విడుదల కాగలరట.

వీరు విడుదల అయినపై ఆ యా శాఖల నిర్వహణకు ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు జరిపిన తర్వాత శ్రీ నెహ్రూ వీరి రాజీనామాలను రాష్ట్రపతికి అందజేస్తారని భావింపబడుతున్నది.

కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా బొంబాయి వెళ్ళిన శ్రీ ఎస్. కె. పాటిల్ నేటిరాత్రి తిరిగి ఢిల్లీ వచ్చారు. శ్రీ నెహ్రూ వీరి రాజీనామాను ప్రకటించినప్పుడు ఆయన ఢిల్లీలో లేరు. అయితే బొంబాయి వెళ్లేముందు శ్రీ పాటిల్ ప్రధానిని కలుసుకుని తమ రాజీనామాను అంగీకరించవలసిందని గట్టిగా వత్తిడి చేసినట్లు తెలుస్తున్నది. అంతేకాక తాము రాజీనామా చేయనున్నట్లు ఫైళ్లన్నీ శాఖలోని యితర మంత్రులకు పంపమని శ్రీ పాటిల్ లోగడనే ఆదేశించినట్లు తెలుస్తున్నది.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి పదవీబాధ్యతల పరిత్యాగానికి తొందరపడవలసినవసరం లేదని ప్రధాని నెహ్రూ ఆయనకు చెప్పారట. అయితే నెలాఖరుకే తామూ విడుదల పొందాలని డాక్టర్ రెడ్డి కూడా గట్టిగా కోరుతున్నారట.

మధ్యమధ్య కొద్దికొద్ది అంతరాయాలేర్పడినా మొత్తంమీద రాష్ట్రాలలోను కేంద్రంలోను కూడా డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గత 16 సంవత్సరాలుగా మంత్రిగా ఉన్నారు. పదవీపరిత్యాగం చేయడం ఆయన కిది నాలుగవసారి.

విడుదల కాబోతున్న మంత్రులందరూ పార్లమెంటు సభ్యులు. గృహవసతిశాఖమంత్రి శ్రీ మెహర్‌చంద్‌ఖన్నాను వారు తమకు చిన్న యిండ్లు కేటాయించవలసిందిగా కోరారట.

హోం, ఆర్థిక, ఆహార శాఖలకు ఎవరు మంత్రులు కాగలరనే విషయమై ముఖ్యంగా నేడు పార్లమెంటు లాబీలలో వూహాగానాలు చెలరేగాయి. ఈ విషయమై ఆలోచించడానికి ప్రధాని కొంత వ్యవధి తీసుకొనగలరనుకుంటున్నారు.

పునర్వ్యవస్థీకరణ జరిగిన అనంతరం కేంద్ర మంత్రివర్గంలో 12 మంది కేబినెట్ సభ్యులకు మించి ఉండరని తెలుస్తున్నది. ఒకప్పుడు కేబినెట్ మంత్రుల సంఖ్య 18. కాని నేడు 9 మందే వున్నారు. కొత్తగా చేరేవారిని మినహాయించి కొంతమంది జూనియర్ మంత్రులను కేబినెట్ హోదాకు 'ప్రమోట్' చేయడానికి ప్రధాని నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది.

'పార్లమెంట్ భవనం'లో రాజీనామా యిచ్చిన కేంద్ర మంత్రుల గౌరవార్థం కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ వీడ్కోలుసభ జరుపుతుంది. శ్రీ నెహ్రూ ఆటుతర్వాత పార్టీసభలో వారి వారి సేవానిరతినిగూర్చి ప్రస్తావిస్తారనుకుంటున్నారు.

గత 20ఏళ్లుగా శ్రీ మురార్జీ కార్యదర్శిగా వ్యవహరించిన శ్రీ వి. వై. తోంపే కూడా రిటైర్ కానున్నందున అందుకు వారికి సెలవు పెడుతున్నారు.

రాష్ట్రంలో త్వరితగతిని పారిశ్రామికీకరణ

శ్రీ మంత్రి లక్ష్మీనరసయ్య వివరణ

విజయవాడ, ఆగస్టు 26:— వివిధ కార్యక్రమాల నిర్వహణలో ఈ రాష్ట్ర ఉత్పాదకమండలి దేశంలో అగ్రతాంబూలాన్ని అందుకొన్నదని ఈ సాయంకాలం ఇక్కడ స్థానికమండలి కమిటీకి పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య చెప్పారు. ఈ మండలి కార్యక్రమాలు రాజధానికి, పట్టణాలకే కాకుండా, జిల్లాలకుకూడా వ్యాపించి ఉన్నవని మండలి కార్యదర్శి శ్రీ రామమూర్తి రాష్ట్రం నలుమూలలకు ఈ కార్యక్రమాలను కొనిపోగలరని ఆశిస్తున్నామన్నారు.

ఈ రాష్ట్రంలో పారిశ్రామికీకరణ త్వరితగతిని కొనసాగుతున్నదని, ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో పరిశ్రమలు నెలకొల్పబడుతున్నవని శ్రీ లక్ష్మీనరసయ్య వివరించారు. ఈనాడు రాష్ట్రంలో నైపుణ్యతగల కార్మికులు, ఇంజినీర్లు ఎంతైనా అవసరమున్నారు.

ఈ మండలి ఏర్పాటుచేసిన కోర్సులలో తర్ఫీదు పొందిన వ్యక్తులకు డాక్టర్ లక్ష్మీనరసయ్య యోగ్యతా పత్రాలను పంపిణీచేశారు.

శ్రీ పి. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. మండలి కార్యదర్శి శ్రీ ఏ. రామమూర్తి వందన సమర్పణ చేశారు.

స్థానిక కమిటీ క్రిందివారితో ఏర్పాటు అయింది. శ్రీయుతులు హరిశ్చంద్రప్రసాద్, డి. ఎస్. దత్తు, మాధవరావు, జి. ఎస్. రాజా, ఎన్. రామకృష్ణ, జె. ఎ. చలపతిరావు, ఎమ్, సీతారామరావు, ఉమామహేశ్వరరావు, టి. ఆర్. శ్రీనివాసన్, సాలమన్, భుల్‌కువాకె, రామచంద్రరావుగార్లు.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కార్యక్రమాల విస్తరణ

—: x :—

లోకసభలో మంత్రి మనూభాయ్‌షా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 26:— ప్రభుత్వ వాణిజ్యం కొనసాగితీరవలసిందేనని, రాగల సంవత్సరాలలో ఇంకా విస్తరించితీరవలసి ఉన్నదని నేడు ఇక్కడ లోకసభలో అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా వక్కాణించారు. ఇండియా తన ఎగుమతులను పెంచుకోవలసి ఉన్నదన్నారు.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్1961—62 వార్షిక నివేదికపై జరిగిన చర్చలో మంత్రి కలుగజేసుకుని కార్పొరేషన్ కార్యక్రమాన్ని వివరిస్తూ, ఈ సంస్థ సంపాదించే లాభాలు ప్రభుత్వ ఖజానాకు చేరుతవని, కొద్దిమంది వ్యాపారస్థుల జేబులకు చేరవని అన్నారు.

సాలీనా సగటున 300 లక్షల నుంచి 350 లక్షల టన్నుల మేరకు ఇనుప ఖనిజాన్ని ఇండియా ఎగుమతి చేయదలచుకొనేపక్షంలో, ఈ పనిని ఏ కొద్దిమందో పారిశ్రామికవేత్తలు జయప్రదంగా నిర్వర్తించజాలరన్నారు. పెద్ద ఎత్తున ఈ పనిని స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌మాత్రమే నిర్వర్తించగలదన్నారు.

ఈదేశపు ఎగుమతి, దిగుమతి వ్యాపారంలో ఈ కార్పొరేషన్ ఎంతో ఉపయోగకరమైన పాత్రను నిర్వర్తిస్తున్నదని మంత్రి చెప్పారు.

కార్పొరేషన్ కృషిని కొందరు సభ్యులు అభినందిస్తే, కార్పొరేషన్ కృషిని శ్రీ ఎన్. జి. రంగా (స్వ.పా.) ప్రభృతులు విమర్శించారు. ఈ సంస్థ కార్యక్రమాలను ఇంకా విస్తరింపజేయాలని శ్రీ ఇంద్రజిత్‌గుప్త (కమ్యూనిస్టు) కోరారు.

అక్కడక్కడా ఏవో కొన్ని లోపాలు జరిగినంత మాత్రాన, ఎగుమతి—దిగుమతుల వ్యాపారాన్ని జాతీయం చేయడం తగదని, నిజాయితీపద్ధతిని వ్యాపారాన్ని కొనసాగించే ప్రాచీన సాంప్రదాయాలను మన వ్యాపారస్థులు అనుసరించేటట్టు చూడాలని మంత్రి శ్రీ షా అన్నారు.

వచ్చేసంవత్సరం దాదాపు పదిలక్షల బేళ్ళ జనపనారను పంటదార్లనుంచి, కార్పొరేషన్ కొంటుందని మంత్రి చెప్పారు.

ఈ ఏడాది అయిదులక్షల టన్నుల పంచదారను కార్పొరేషన్ ఎగుమతి చేస్తుందన్నారు. చక్కెర ఉత్పత్తి పెరిగే పక్షంలో, పదిలక్షల టన్నులను ఎగుమతి చేయాలనుకొంటున్నారని చెప్పారు.

కార్పొరేషన్ కార్యక్రమాలు మరింతగా విస్తరించడం జరిగేపక్షంలో, ఇంకా అటువంటి కార్పొరేషనులను ఏర్పాటు చేయవలసిన అవసరం కలుగవచ్చని మంత్రి అన్నారు.

ఏటా ఎగుమతులు నలభైకోట్లనుంచి యాభైకోట్ల రూపాయలకు పెరిగేపక్షంలో, మనం మంచి అభివృద్ధిని సాధించినట్లేనని మంత్రి శ్రీ షా చెప్పారు.

సహకారసంఘం

నడపడానికి హైదరాబాద్ కార్పొరేషన్ పనివారల నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 26:— ఎన్. జి. ఓలు నిర్వహిస్తున్న పద్ధతిలో ఒక సహకార సంఘాన్ని నడపడానికి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పనివారలు నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ మజ్దూర్ సభ జనరల్ కౌన్సిల్ నిన్న ఇక్కడ సమావేశమై, కార్పొరేషన్‌ను ఈ క్రింది సౌకర్యాలను కోరడానికి అధ్యక్షుడు శ్రీ టి. గోవిందసింగ్‌కు అధికారం ఇచ్చారు. (1) పనివారల షేరుధనానికి రు.75 అప్పు. (2) సొసైటీనడపడానికిపరిపాలన ఖర్చులకు రు. 20,000. (3) వ్యాపార ఖాతాను నరసమైన వడ్డీ రేటుకు అప్పు.

"సహేతుకమైన తమ కోరికలను" తీర్చడానికి కార్పొరేషన్‌కు కొంత గడువును జనరల్ కౌన్సిల్ నిర్ణయించింది. ఆలోగా ఈ విషయంలో ఎట్టి చర్యలు తీసుకునే ఆశ కనిపించని పక్షంలో శ్రీ గోవిందసింగ్ నిరవధికంగా నిరశన దీక్షను ప్రారంభించడానికి కౌన్సిల్ అనుమతించింది.

చిత్రజగత్తు!

'ముద్దాయి వ్యభిచారగృహంలో వున్నాడని ఎలా చెప్పగలుగుతున్నావ్?'

'...ముద్దాయి రాకపూర్వం మంచి వేళక్కడే వున్నాగా!...'

పిరా బాగా కారును
ఐరిస్ ఇంకులు
శివర్సి కెమికల్ లేబరేటరీస్
విజయవాడ—12 —20

Ellison
ALL TRANSISTOR (TABLE MODEL) RADIO

ఎలిసన్ రేడియో
3 బ్యాండ్లు; 8 ట్రాన్సిస్టర్లు; హై ఫై
వెల రు. 375/—
ఎక్సైజ్ డ్యూటీ రు. 40/—
స్టాండర్డ్ రేడియో కార్పొరేషన్, జపాన్,
వారి సహాచర్యంతో నిర్మింపబడినది
రాజ్‌పాల్ ప్రైవేట్ లి.,
12, రాంబాగ్, ఢిల్లీ-6. ఫోన్: 220160

సంగ్రహ ప్రకటనలు

ఏజెంట్లు కావలెను
ఏజంట్లు కావలెను. షరతులకు వ్రాయండి. లేదా ఆదనపుదాఖలుకు రు 30/- పంపండి.
CALENDARS EMPORIUM (S-3), 493, Arthur Road, Bombay-34 WB.

కావలెను
బాపట్ల తాలూకా నరసాయపాలెంలో యస్. సి. ఏ. సెకండరీస్కూలుకు అర్హతగల (1) జూనియర్ తెలుగుపండితుడు (2) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచరు (లోయర్) కావలెను. దరఖాస్తుదారులు తమదరఖాస్తులను పాఠశాల కరస్పాండెంటుకును, నకలు బాపట్ల జిల్లావిద్యాశాఖాధికారికిని 31—8—63 లోపుగా పంపవలెను.
(సం) కె. పాపారావు, కరస్పాండెంటు.

సెయింట్ మేరీస్ ఎ. ఎ. ఎం. ఎం. హైస్కూలు, మాచవరం, మచిలీపట్నం.
ఈ స్కూలునందు సైన్సుటీచరు అప్లయింటు చేసుకొనుటకుగాను పూర్తి అర్హతలుగల బి. యస్. సి., బి. ఇ. డి. క్యాండిడేట్లు, స్త్రీ క్యాండిడేట్లు అయినచోను. అప్లికేషన్లు ది 1—9—'64 తేదీలోపుగా యీ స్కూలు కరస్పాండెంటుకుపంపుతూ అప్లికేషనుకాపీ మచిలీపట్నంలోని జిల్లావిద్యాశాఖాధికార్లు గార్కి పంపవలయును.
కరస్పాండెంటు.

ప్రకటన

నేను పాల్గుణమాసము క్రిందట జబ్బుపడి జబ్బులో కొంతకాలము విజయవాడలోను కొంతకాలము నా స్వగ్రామమగు బొడ్డపాడులోను ఉన్నాను. షుమారు రెండునెలల క్రిందట నేను స్వబుద్ధితోను, వ్యక్తతతోను వీలునామా వ్రాసి రిజిష్టరీ చేయించినాను. నా వీలులో నాకుఎట్టి ఋణములులేవని స్పష్టంగా వ్రాసినాను. నేనుజబ్బుగా ఉన్నకాలంలో నిద్రలోనున్నప్పుడు నా వ్రేలుముద్రలు తెల్లకాగితములపై తీసుకొని ఉన్నచో అట్టికాగితములపైన నేనువ్రాసిచ్చినట్లు ప్రామిసరీనోట్లు వగయిరాలు సృష్టింపబడిన వనిన్ని యిటీవల పుకార్లు వెలరేగినవి. నేను ఎట్టి ఋణములు ఎవర్కి బాకీలేను. ఋణములుచేయవలసిన అవసరముప్పూలేదు. నాకే బాకీలు లోకులవలన రావలసియున్నవి. గనుక అట్టి వ్రేలుముద్రకాగితములనుబట్టి ఎవరు నోట్లుపొందవిన్నీ అట్టికాగితములపై సృష్టింపబడిన ప్రామిసరీనోట్లువగయిరాలు నన్ను బాధించ వనిన్ని తెలియచేయడమైనది.

నిమ్మగడ్డ పున్నయ్యగారి కుమార్డు రత్తయ్య నిశాని.
విజయవాడ, 26-8-63

శ్రీ గోవిందసింగ్ నిరాహార దీక్ష

జంటనగరాల మున్సిపల్ కార్మికుల కోర్కెల పరిష్కారానికై

హైదరాబాద్, ఆగస్టు 26:—జంటనగరాలలోని మున్సిపల్ కార్మికుల కోరికలను సాధించేనిమిత్తం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ సహకార యూనియన్ అధ్యక్షుడు శ్రీ టి. గోవిందసింగ్ ఆమరణ నిరాహారవ్రతం ప్రారంభించనున్నారు.

నిన్న ఇక్కడజరిగిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ సహకారమజ్దూర్ యూనియన్ సమావేశం పరిస్థితిని సమీక్షించింది. దేశం జాతీయ విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్న ఈ తరుణంలో సమ్మెలు, ఆందోళనలు ప్రారంభించడం బావ్యంకాదని ఈ సమావేశం భావించింది. బహుకాలంగా మున్సిపల్ కార్మికులు కోరుతున్న కోర్కెలను ఈ సమావేశం కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకువచ్చింది. వచ్చే సెప్టెంబరు 15వ తేదీలోగా తమ కోర్కెలను పరిష్కరించవని కూడా ఈసమావేశం కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసింది.

తమ కోర్కెలు గనుక పై తేదీలోగా పరిష్కరింపబడకపోతే ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించవలసిందని ఈ సమావేశానికి అధ్యక్షతవహించిన శ్రీ టి. గోవిందసింగ్‌కు అధికారమిచ్చారు.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర భాద్రపద బహుళ అష్టమి
1963 ఆగస్టు 27, మంగళవారం
బహుళ అష్టమి రా. 10—18 వరకు
అనూరాధ. రా. 11—53 వరకు
వర్జ్యం లేదు.

ఆత్మానుభూతి

భగవత్సాక్షాత్కారాన్నీ, ఆత్మ జ్ఞానానుభూతినీ సాధించవలెనన్న తీవ్ర వాంఛయే, ఉద్రేకోన్మత్తతయే నిజమైన పారమార్థికత. ఆవేదన తీవ్రమైన కొలదీ, ఆత్మ నావరించియున్న మబ్బులు విరిసిపోయి, ఆత్మ విశ్వాసాలు ప్రబలతరముతై ఆత్మానుభూతికరతలామలకమై భాసిస్తుంది.. — శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 27, మంగళవారం

బొకారో

అమెరికా ప్రజాప్రతినిధుల సభలో విదేశ సహాయపు బిలుకు మొన్న ఏకగ్రీవంగా ఆమోదించబడిన సవరణ ప్రకారం, మన బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికై మనం ఇంతకాలం ఆశిస్తూవచ్చిన అమెరికన్ సహాయం ఈ సంవత్సరంలో లభించబోదని స్పష్టంగా తేలిపోయింది. పై సంవత్సరం సంగతి ఇప్పుడిప్పుడే అంచనాకట్టడానికి వీలులేదు.

1964 సంవత్సరపు విదేశ సహాయచట్టం రూపొందించబడే పర్యంతం 10 కోట్ల డాలర్లను మించిన అమెరికన్ పెట్టుబడి నపేక్షించే ఏ విదేశ ప్రాజెక్టుకూ సహాయం చెయ్యడానికి వీలు లేదని ఈసవరణ నిర్దేశిస్తున్నది. ఇది ఏకగ్రీవనిర్ణయం అయినందువల్ల కెన్నెడీ ప్రభుత్వం సైతం తుద కీనిర్ణయానికి తల యొగ్గవలసివచ్చినదని అనుకోక తప్పదు.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి అమెరికా తప్పక సహాయ పడితీరాలని లోగడ ప్రెసిడెంటు కెన్నెడీ అసందిగ్ధంగా వక్కాణించి వున్నాడు. సహాయం చెయ్యకపోవడం భారత అమెరికాదేశాల పరస్పర సంబంధాలకు హానికరంగా పరిణమించ గలదని ఇంతకుముందు భారతదేశంలో అమెరికన్ రాయబారిగా పనిచేసిన ప్రొఫెసరు గాల్‌బ్రెయిత్ స్వదేశీయులకు హెచ్చరిక చేశాడుకూడ. అయినప్పటికీ, అమెరికా ప్రజాప్రతినిధుల సభలో పైన పేర్కొన్న నిర్ణయం జరగక తప్పలేదు.

ఈ నిర్ణయాన్ని అమెరికా సెనేటు తిరగదోడదలుచుకుంటే తిరగదోడవచ్చునేమాట వాస్తవమే. కాని, అట్టిది జరిగే అవకాశం ఎంతమాత్రం కనిపించదు. కెన్నెడీ ప్రభుత్వం సైతం దీని కొరకంతగా ఇప్పుడు పట్టు పట్టబోదనే అనుకోవచ్చు. ఈ ప్రాజెక్టు పట్ల అనుకూల వాతావరణం ఈ లోపల అమెరికాలో సహజంగా ఏర్పడితే తప్ప, వచ్చే సంవత్సరమైనప్పటికీ ఈ విషయమై అమెరికన్ ప్రభుత్వ వైఖరిలో మార్పు అసంభావ్యం.

బొకారో ఫ్యాక్టరీ ప్రయివేటు రంగంలోగాక ప్రభుత్వరంగంలో నిర్మాణం కానుండడం అమెరికాలో కొందరికి గిట్టలేదు. అమెరికన్ ఉక్కు వ్యాపార విస్తృతికి ఈ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రతిబంధక మనే సంకుచిత దృష్టి ప్రదర్శించినవారుకూడా కొందరున్నారు. కాని ప్రెసిడెంటు కెన్నెడీ ఈ పై ఆటలను ఖండించి అమెరికన్ సహాయంతో ఈ ఫ్యాక్టరీ నిర్మాణావశ్యకతను బలపరిచాడు. కాని, ఇప్పుడీ సహాయం ఇంకా పరిశీలన జరగాలనే కారణాన్ని పురస్కరించుకొని వాయిదా పడుతున్నది.

బొకారో ఫాక్టరీవంటి బృహత్పథకం ప్రభుత్వరంగంలోతప్ప ప్రయివేటు రంగంలో తలపెట్టబడే అవకాశం లేదని శ్రీ జె. ఆర్. డి. టాటావంటి ఉక్కుపరిశ్రమాధినేతలు సైతం ప్రకటనలు గావించి వున్నారు. ఇటి సందర్భంలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సహాయాన్ని అమెరికా వాయిదా వెయ్యబూనడం ఆశాభంగం కలిగిస్తున్నమాట వాస్తవమే.

కాని, ఇంతమాత్రాన మనం ఈప్రాజెక్టును వదులుకోబోయేది లేదు. అమెరికన్ సహాయం వచ్చినా రాకపోయినా ఈఫ్యాక్టరీ నిర్మాణపు పని కొనసాగి తీరగలదని కేంద్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. అమెరికన్ సహాయపు ప్రసక్తి రాకముందే తృతీయ ప్రణాళికలో సంకల్పించబడిన ప్రాజెక్టిది. అమెరికన్ సహాయం లభించేటట్లున్న సందర్భంలో దీనికి మరింత విస్తృతరూపం ఇవ్వబడింది. ప్రస్తుతం అంతపెద్ద యెత్తులో దీనిని నిర్మాణం చెయ్యడానికి వీలులేకపోయినా క్రమేణా అయినప్పటికీ దీనికి ఈ బృహద్రూపం సాధించి తీరవలసిన ఆవశ్యకత వున్నది. మనదేశపు ఉక్కు అవసరాలు ఏటేటా అతివేగంగా పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో మనకు ఇంతకంటె మార్గాంతరం లేదు. ఇప్పుడు అమెరికా ప్రజాప్రతినిధిసభ చేసిన ఈ నిర్ణయం మనవిర్మాణశక్తికీ, కార్యదీక్షకూ ఒక సవాలు.

జనవరినాటికి కాంగ్రెస్ సంస్థ పునర్నిర్మాణం

ఢిల్లీ, ఆగస్టు 26:— వచ్చే జనవరినాటికి కాంగ్రెస్ మహాసభ పూర్తి అయిన తరువాత పార్టీ పునర్నిర్మాణం పూర్తి కాగలదని, అప్పటికి పార్టీ నూతన యంత్రాంగం స్వరూపం తెలియగలదని భావిస్తున్నారు. ఈలోగా మంత్రి పదవులనుండి విరమిస్తున్న మంత్రులు వెంటనే పార్టీ కార్యకలాపాలకు తమ పూర్తి కాలాన్ని వినియోగించి పనిచేస్తారు.

భవిష్యత్తులో పార్టీ నాయకుల ఎన్నిక విషయంలో వివాదాలు వుండరాదని, రాష్ట్ర శాసన సభ పార్టీలకు పార్లమెంటరీబోర్డు నిశ్చితమైన ఆదేశాలను పంపాలని కొందరు సూచిస్తున్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన 11 మంది సభ్యుల కమిటీ కాంగ్రెస్ పునరుజ్జీవనానికి పూర్తి వివరాలతో కార్యక్రమాన్ని రూపొందించగలదు. ఈ ప్రతిపాదనలను అమలు జరపడానికి పార్టీ నిబంధనావళిని సవరించవలసి వున్నందున జనవరిలో జరిగే పార్టీ మహాసభకు మొత్తం ప్రణాళికను సమర్పిస్తారు.

పార్లమెంటరీబోర్డు సభ్యుల సంఖ్యను అయిదు నుండి ఏడుగురుకు పెంచుతూ పార్టీ నిబంధనావళి సవరించాలన్న ప్రతిపాదనను జయపూర్ ఎ. ఐ. సి. సి. సభలో ప్రతిపాదిస్తారు. పార్టీ సభ్యత్వ విధానంలో మార్పులు రావాలని సూచిస్తున్నారు. పాత సభ్యత్వాన్ని తొలగించాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పరిశీలించింది. ప్రస్తుతం సభ్యత్వం విషయంలో సంస్కరణలు అమలు జరపాలని సభ్యులు చేసిన అనేక సూచనలు పరిశీలనలో వున్నాయి.

జనవరిలో మహాసభ జరిగే వరకు శ్రీ సంజీవయ్య కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుండగలరని తెలుస్తున్నది. గత రాత్రి హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకునారు.

ప్రధాని నెహ్రూ ప్రకటన కాంగ్రెస్ కార్యకర్తలలో ఉత్సాహాన్ని కలిగించింది. పార్లమెంటు సభ్యులు చాలమంది ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ పాటిల్, శ్రీ జగజీవన్‌రామ్‌ను కలుసుకున్నారు.

పంజాబు ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ పరికొత్త ఆరోపణలతో ఒక మెమొరాండాన్ని శుక్రవారం నాడు కాంగ్రెస్ అధ్యక్షునకు సమర్పించారు. ఈ మెమొరాండంపై పంజాబురాష్ట్ర ముఖ్యనాయకులు కొందరు సంతకాలు చేశారట.

వరకట్న నిరాకరణకు విద్యార్థుల భీష్మ ప్రతిజ్ఞ

—భీమవరం కాలేజీ సభలో

భీమవరం, ఆగస్టు 26:—

వరకట్న దురాచార పిశాచాన్ని నిర్మూలించడానికి యిక్కడ 12 మంది విద్యార్థులు బహిరంగసభలో ప్రతిజ్ఞ తీసుకొని, ప్రమాణ పత్రాలపై సంతకాలు చేశారు.

స్థానిక డబ్ల్యు. జి. బి. కాలేజీలో 19వ తేదీన శ్రీ ధూళిపాలఅర్క సోమయాజులు (ఎం. ఏ.) అధ్యక్షతను వరకట్నవిషేధ ప్రచారసభ జరిగింది. శ్రీ మేడిచర్ల గోపాలకృష్ణమూర్తి, శ్రీ ధూళిపాల రామమూర్తికవి, శ్రీ కె.వి. రాఘవరావు (ఎం.ఎస్.సి.) ప్రభృతులు ప్రసంగించారు. డిగ్రీతరగతుల విద్యార్థులు సభకు హాజరైనారు. వారిలో దిగువ పేర్కొన్నవారు వరకట్న నిషేధ ప్రమాణ పత్రములపై సంతకాలు చేశారు. శ్రీయుతులు వి. ఎస్. ఎస్. ప్రసాద్, ఎన్. ఆదినారాయణమూర్తి, పి. రమణమూర్తి, బి. ఆర్. పెదరెడ్డి, కె. హనుమంతరావు, కె. రాజారావు, సి. వి. కె. సుబ్బారావు, టి. ఆళ్వారు, కె. మునయ్య, కె. రఘురామారావు, ఏ. బి. సుబ్రహ్మణ్యగాంధీ, వి. బి. రామారావు.

శ్రీ అంజనేయులు వందన సమర్పణ చేశారు.

'వరకట్నాలను యువకులు దీక్షతో నిరాకరించాలి'

నర్సాపురంకాలేజీ సభలో ప్రముఖుల ఉద్బోధ

నర్సాపురం, ఆగస్టు 24:— నరసాపురం కాలేజీలో శ్రీ జొన్నలగడ్డ శ్రీ ధరశాస్త్రి అధ్యక్షతన సర్వోదయ సమాజము తరఫున వరకట్న నిషేధప్రచార సభ 21 వతేదీన జరిగినది. సభను ప్రారంభిస్తూ శ్రీ మేడిచెర్ల గోపాలకృష్ణమూర్తి దేశంలో ఉన్న రాజకీయ సమస్యలతోపాటు సాంఘిక సమస్యలుకూడ పరిష్కరము కానిదే మనము ముందుకు పోలేమని చెప్పారు.

వరకట్న నిషేధముకూడ నిర్మాణ కార్యక్రమములో ఒక అంశముగా చేర్చి దానికి కృషి చేయవలెనని, ఈదురాచారమును పోగొట్టుటకు విశాలభావములు కల విద్యార్థులే ముందుకు రావలసినదనియు కట్నము నిషేధించుటలో తల్లిదండ్రులను ఒప్పించ వలెనని కోరారు.

శ్రీ ధూళిపాల రామకవి మాట్లాడుచూ మగ పిల్లవానితో పాటు ఆడపిల్లకుకూడ చదువు చెప్పించుటకు ఖర్చు అగును గాన ఇరువురు సమానముగా చదువుకొన్న ఆడ పిల్లవద్దకూడ కట్నము అడుగుట న్యాయం కాదన్నారు.

శ్రీ పెమ్మరాజు రాజగోపాలం పురుషుడు స్త్రీ లేనిదే ఏకార్యము సంపూర్ణముగా నిర్వహించలేడని జంతువులలో లేని దురాచారాలకు మానవుడు వశుడవుతున్నాడని పవిత్రమైన వివాహ సంస్కారమునకు డబ్బుతో ముడిపెట్టుట మహా దోషమని చెప్పారు.

నర్సాపురం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి ఇలా ప్రసంగించారు:

'పూర్వము కన్యాశుల్కమునిచ్చు నపుడు కన్యకే విలువ ఉండెడిది. తరువాత ధనం పెరిగి ధనమునకు విలువ పెరిగి పురుషులకు ఉద్యోగములు మున్నగునవి రాగానే వారికి విలువ హెచ్చి కన్యవిద్దెమవనగా 'ఏమియిస్తారని' అడుగుతున్నారు. మానవుడు డబ్బు సంపాదించే మార్గాలన్నీ వెదుక నారంభించాడు. కూడని పనియైనా కట్నముద్వారా డబ్బు గుంజుకుంటున్నాడు. తన జీవితంలో విద్యార్థికి ముఖ్యమైన సమస్యలు రెండేకలవు. వివాహము, ఉద్యోగము. కాని, ఈ రెండు దురదృష్టవశాత్తు పైవారి చేతిలో పడినవి. విద్యార్థులే స్వయముగా పరిష్కరించు కొనుటకు మనము అవకాశము యిచ్చుట లేదు. ఈ రెండు విషయములో కాక ప్రతి విషయములోను విద్యార్థి స్వయముగా ఆలోచించుకొన వలసిన పరిస్థితి వచ్చినది. ఇతరదేశములలో కట్నములపద్ధతి లేనేలేదు. కాని, వరుని తల్లిదండ్రులు, అత్తమామలు వంటయింటి సామానులు, కొన్ని వస్తువులు మాత్రమే బహుమతిగా యిస్తారు. కట్నాల పద్ధతి పోవాలంటే విద్యార్థులు తమ కాళ్ళమీద నిలబడే శక్తి వచ్చే వరకు తల్లిదండ్రులు బలవంత పెట్టినప్పటికీ వివాహము చేసుకొనరాదు. వివాహము పెద్దవారి సమస్య కాదు. విద్యార్థి జీవితములో అది ముఖ్య ఘట్టము. వివాహముతో జీవితము ప్రారంభమగునే కాని అంతము కాదు. కావున విద్యార్థులే బాగుగా ఆలోచించుకొని నిర్ణయించుకొనవలసిన సమస్య యిది. కట్నములు గుంజుకున్నచో మన బాంధవ్యములు, మంచి మర్యాదలు చెడిపోవును. కావున యిది పెద్ద సాంఘిక దురాచారము. దీనిని రూపుమాపుటలో పెద్దలు కూడా సహకరించాలి.''

సభాధ్యక్షులు మాట్లాడుతూ గాంధీజీ బోధించిన నిర్మాణ కార్యక్రమములో ఆర్థిక సమానతకు కృషిచేయుటకు మనము మరచిపోతిమని, సర్వోదయ సమాజమువారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని, విద్యార్థులు ఈ దురాచారమును తుదముట్టించెదమని ప్రమాణము చేయవలెనని చెప్పారు.

శ్రీ వేపా కృష్ణమూర్తి (కామర్సు లెక్చరర్) వందన సమర్పణతో సభ ముగిసింది.

యెమెన్ గ్రామంపై బాంబుల వర్షం

బ్రిటిష్ సైనికుల చర్య: పెక్కుమంది స్త్రీలు మరణించినట్లు సానా రేడియో ప్రకటన

ఏడెన్, ఆగస్టు 26:—

యెమెన్ ఆక్రమణలో ఉన్న ఒక గ్రామంపై బ్రిటిష్ సైనిక దళాలు మొన్న బాంబులు కురిపించినట్లు, ఆ సందర్భంలో అనేకమంది స్త్రీలు మరణించినట్లు 'సానా' రేడియో నిన్నరాత్రి ప్రకటించింది.

దక్షిణ ఆరేబియా ఫెడరేషన్ సరిహద్దుకు చేరువలో ఉన్న 'దారల్ అబూ టూయామ్' అనే గ్రామంపై నిన్న 50 బాంబులు వేయబడినట్లు 'సానా' రేడియో వివరించింది. సరిహద్దులోని ఒకప్రాంతంనుంచి యెమెన్‌జాతీయులను 24 గంటలలో ఖాళీచేయించాలని స్థానిక బ్రిటిష్ కమాండర్ గతగురువారంనాడు యెమెన్‌సైనికాధికారులకు అల్టిమేటమ్ ఇచ్చినతర్వాత ఈ సంఘటన జరిగింది.

'ఇంపీరియలిస్టు సైనికదళాలు' తిరిగి నిన్న కూడా బాంబులు కురిపించాయని, 'ఖల్‌పత్ తలియ' అనేగ్రామం ఈదాడిలో విధ్వంసమైపోయిందని సానా రేడియో ప్రకటించింది.

బ్రిటన్ సాగించిన ఈ దురాక్రమణపట్ల తీవ్రనిరసన తెలియజేయవలసినదిగా యెమెన్ ఉపాధ్యక్షుడు జనరల్ హసన్‌అలీ అమ్రీ మిత్రరాజ్యసమితిలోని, అరబ్ లీగ్‌లోని యెమెన్ ప్రతినిధులకు ఆదేశాలు పంపినట్లు కూడా సానా రేడియో ప్రకటించింది.

చైనీస్ యుద్ధోన్మాదాన్ని చిత్రిస్తూ మాస్కో పత్రికలో కార్టూన్

మాస్కో, ఆగస్టు 26:— చైనా విధానాలను అపహాస్యం చేస్తూ సోవియట్ పత్రికలు మొదటిసారిగా కార్టూన్లు ప్రకటించాయి. రష్యన్ ఫెడరేషన్ అధికార పత్రిక అయిన 'సోవియట్ రష్యా' అణ్వస్త్రాలపట్ల అభిమానం చూపుతున్న కొన్ని దేశాల నాయకుల చిత్రాల సరసన చైనాను చిత్రించింది.

అగ్రరాజ్యాలతోపాటు అణ్వస్త్రాలతో తన హోదాను పెంచడానికి ప్రయత్నిస్తున్నట్టు ఫ్రెంచి నాయకుడు జనరల్ డిగోల్‌ను, నాజీల చిహ్నమయిన 'స్వస్తిక్' చిహ్నంగల మృదంగాన్ని వాయిస్తున్నట్టు, పశ్చిమ జర్మన్ రక్షణమంత్రి స్ట్రాస్‌ను, మాస్కో అణ్వస్త్ర పరీక్షల ఒడంబడిక ప్రకటనపైని పారిపోతున్నట్టు అమెరికన్ అణుశాస్త్రజ్ఞుడు టెల్లర్‌ను ఈ పత్రిక చిత్రించింది. వీరి తరువాత 'పిడివాద సూత్రాలు' అను ఉద్గ్రంథాన్ని చేతపట్టుకొని మహోన్మాదాన్ని ప్రదర్శిస్తున్న ఒక వ్యక్తి బొమ్మను పేరు లేకుండా చిత్రించారు. చైనీస్ భాషలో 'అందరూ వుండాలి లేదా చావాలి' అను వాక్యం వుంది. చైనాపేరు స్పష్టంగా పేర్కొనకపోయినప్పటికీ ఈ కార్టూన్ చైనీస్ యుద్ధోన్మాదాన్ని చిత్రిస్తున్నట్టు స్పష్టమయింది.

చైనా, రష్యాలలో పాకిస్తాన్ వర్తకం

పాక్ మంత్రి ప్రకటన

కరాచీ, ఆగస్టు 26:—పాకిస్తాన్ ప్రభుత్వం కమ్యూనిస్టుదేశాలతో ముఖ్యంగాచైనా,సోవియట్ యూనియన్‌తో తన వర్తకాన్ని ఎక్కువచేసుకోగలదని, వాణిజ్య మంత్రి శ్రీ వహీద్ ఖాన్ నిన్న సోవియట్ వర్తకకమిషన్‌తో సంభాషించిన అనంతరం ప్రకటించారు. పిమ్మట ఆయన చైనాలోని పాకిస్తాన్ రాయబారితో సంభాషించారు.

చైనా, రష్యాలతో వర్తకం ఎక్కువచేసు కొంటూనే, పశ్చిమ దేశాలతో తనకు గల వర్తక ఒప్పందాలను పాకిస్తాన్ పాటించగలదని ఆయన అన్నారు.

రాయ్‌పూర్, ఆగస్టు 26:— దుర్గ్ జిల్లాలోని బమెతెర గ్రామంలో జరిగిన ఒక బస్సు ప్రమాదంలో 20 పశువులు అక్కడికక్కడే మరణించాయనీ, మరో 50 పశువులు గాయపడ్డాయనీ, ఇక్కడకు సమాచారం అందింది.

దక్షిణ వియత్నాంలో బౌద్ధులపై హింసాకాండ

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26:— దక్షిణ వియత్నాంలో బౌద్ధమత గురువులను హింసించడం, భారతదేశ ప్రజలకు చాల బాధ కలిగిస్తున్నదని, ఈ విషయాన్నిగురించి ఈనెల 29వ తేదీన జరుగనున్న కాంగ్రెస్ పార్లమెంటరీ సమావేశం చర్చించగలదని, పార్టీకార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్, నిన్న ప్రకటించారు.

అహింసావాదులైన బౌద్ధమతస్థులపైన దక్షిణ వియత్నాం ప్రభుత్వం అత్యాచారాలు జరపడం, బుద్ధునిజన్మస్థలమైన ఇండియాలో అసంతృప్తి కలిగించినదని, ఈవిషయంలో శోకం కలిగించుకోవలసినదిగా పెక్కుమంది, అనేకసంస్థలు, ప్రధానినెహ్రూ, కాంగ్రెస్ పార్టీలను అభ్యర్థిస్తున్నారని ఆయన తెలియజేశారు.

సింకియాంగ్ హద్దులలో రష్యన్ సైనికుల సంచలనం

మధ్యఆసియా రిపబ్లిక్‌లలో వేలాది చైనీస్ ముస్లిం శరణార్థులకు ఆశ్రయం

లండన్, ఆగస్టు 26:—

సోవియట్ యూనియన్‌లోని మధ్య ఆసియా రిపబ్లిక్‌ల సరిహద్దులలో రష్యన్ సైనికుల సంచలనం ఎక్కువగా వున్నదని పాశ్చాత్య దేశాలకు వచ్చిన రష్యన్‌పత్రికల వార్తలవల్ల తెలుస్తున్నది. సరిహద్దులను చైనీస్ ఏజంట్లు దాటి రాకుండా నివారించడానికి రష్యా కట్టుదిట్టమైన చర్యలు తీసికొంటున్న సూచనలు కానవస్తున్నవని 'సండే టెలిగ్రాఫ్' పత్రిక ప్రకటించింది.

సరిహద్దులలో పెద్ద ఎత్తున రష్యన్ సైనికుల విన్యాసాలలో పాల్గొన్నట్లు ఒక పత్రిక ప్రకటించింది. కొన్ని గంటల వరకు వీరు సైనికవిన్యాసాలలో పాల్గొన్నారని, సరిహద్దులను ఉల్లంఘించి మధ్య ఆసియా రిపబ్లిక్‌లలోకి 'విదేశ ఏజంట్లు' అడుగుపెట్టకుండా నిరోధించడం ఈ విన్యాసాల లక్ష్యాలలో ఒకటి అని ఒక పత్రిక వివరించింది.

'కజకిస్తాన్ స్కాయా ప్రావ్దా' పత్రికలో ప్రచురించిన ఒక వార్తనుబట్టి చూడగా సింకియాంగ్, రష్యా సరిహద్దులలో కొన్ని సంఘటనలు జరిగినట్లు తెలుస్తున్నది. సింకియాంగ్‌లో అల్పసంఖ్యాక జాతులవారి తిరుగుబాటును రష్యన్ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు పాశ్చాత్య రాజ్యాలకు వార్తలు వస్తున్నాయి. సింకియాంగ్‌నుండి వచ్చిన తిరుగుబాటుదార్లను రష్యన్ అధికారులు ఆదరించి ఆశ్రయమిచ్చారని తెలుస్తున్నది.

కాని తిరుగుబాటు దారులతో సహా చైనీస్ గూఢచారులు తమ భూభాగంలోకి అడుగు పెట్టకుండా ఏవిధంగా నిరోధించడమన్నది రష్యన్ అధికారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. సరిహద్దు పరిస్థితిపట్ల రష్యన్ అధికారులు ఆందోళన ప్రకటిస్తున్నారు. అందుచేత సరిహద్దులలోని సైనికులు, స్థానిక ప్రజలు గూఢచారులు ఎవరు ప్రవేశించకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని రష్యన్‌అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రష్యా ఆనుకొనివున్న సరిహద్దులను తాము రక్షించుకొన వలసిన అవసరం కలదని చైనీస్ అధికారులు పదేపదే సూచిస్తున్నారు. సరిహద్దు ప్రాంతాలలో కాకలుదీరిన చైనీస్ సైనికులను కేంద్రీకరిస్తున్నారు. ఈ ప్రాంతాలలో వార్తా సంబంధాలను, రవాణా సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి తీవ్రప్రయత్నం జరుగుతూవుంది.

వేలాది చైనీస్ ముస్లింలకు రష్యాలో ఆశ్రయం

సింకియాంగ్‌నుండి పారిపోయివచ్చినకొన్ని వేలమంది చైనీస్ ముస్లింలకు దగ్గరలోనే వున్న మధ్య ఆసియా రిపబ్లిక్‌లలో సోవియట్ యూనియన్ ఆశ్రయం కలిగించిందని శ్రీనగర్‌కు చేరిన వార్తలు సూచిస్తున్నాయి. సింకియాంగ్‌లో అల్పసంఖ్యాక వర్గాల తిరుగుబాటును అణచివేయడానికి చైనీస్ కమ్యూనిస్టులు అమానుష చర్యలకు పూనుకుంటున్నారని, ఒకప్పుడు గోధుమపంటకు ప్రసిద్ధిగాంచిన సింకియాంగ్‌లో 'క్షామదేవత' నాట్యం చేస్తున్నదని వార్తలు వస్తున్నాయి. సింకియాంగ్‌లో ఉండిన గోధుమను స్థానికంగావున్న చైనీస్ సైనికులకు ఆహారంగా వినియోగిస్తున్నారట.

ఇటీవల కజక్ జాతివారు తిరుగుబాటు చేయడానికి రష్యన్ల ప్రోత్సాహం కలదని చైనీస్ అధికారులు ఆరోపిస్తున్నారు.

సింకియాంగ్‌లోని తిరుగుబాటును రష్యన్ అధికారులు చక్కగా ఉపయోగించుకుంటున్నారు. సింకియాంగ్‌నుండి తలదాచుకొనడానికి వచ్చిన కజక్ శరణార్థులను ఘనంగా సన్మానించి ఆప్యాయిస్తున్నారు. శరీరదార్ఢ్యంగల ఈ కజక్ శరణార్థులు మంచి అనుభవంగల రైతులు. ప్రస్తుతం రష్యాలో అధికాహారోత్పత్తికి రూపొందించిన కార్యక్రమాన్ని అమలు జరపడానికి వీరు బాగా ఉపయోగ పడతారు. వ్యవసాయ రంగంలోనే గాక కజక్‌జాతి ప్రజలకు కదనరంగంలో కూడా బాగా అనుభవం వుంది. అందుచేత రష్యాకు వీరివల్ల రెండువిధాలా ప్రయోజనం వుంది.

కజక్ జాతి తిరుగుబాటు సమయంలో సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహించని అధికారులను, కమ్యూనిస్టుపార్టీ సభ్యులను వారి పదవుల నుండి చైనీస్ ప్రభుత్వం తొలగించింది.(నాఫెన్)

క్రుశ్చేవ్ – టిటోల సంప్రతింపులు

పుహా, ఆగస్టు 26:— యుగోస్లావియా నాయకుడు మార్షల్ టిటోతో సంప్రతించడం కోసం,ఆయన విశ్రాంతితీసుకుంటున్న బ్రియోని ద్వీపులకు, సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నిన్న చేరుకొన్నారు. సంభాషణలు మూడు రోజులపాటు జరుగుతాయి.

సోషలిస్టుదేశాల మధ్యసమష్టిలో పాల్గొనడానికి యుగోస్లావియా అంగీకరించినదని, నిన్న క్రుశ్చేవ్ ప్రకటించారు. ఈ విషయంపై కూడా ఉభయనాయకులు సంప్రతించుకొంటారు.

శ్రీ ఎస్. ఆర్. మంత్రి గౌరవార్థం విందు

హైదరాబాద్, ఆగస్టు 26:— నాట్యశాస్త్రంలో డిప్లొమాకోర్సు అభ్యసించి ఇటీవలనే బ్రిటన్‌నుంచి తిరిగి వచ్చిన శ్రీ ఎస్. ఆర్. మంత్రి గౌరవార్థం మూర్తధారి సంపాదకుడు శ్రీ కృష్ణంరాజా విందుచేశారు. శ్రీమతి కూర్మా కస్తూరి బాయ్ ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

శ్రీ ఎ. ఆర్. కృష్ణ అధ్యక్షత వహించారు.

లేఖలు

ఎస్టేటుదారుగా పట్టాదారు మార్పు

ఆర్యా,

కేంద్ర ప్రభుత్వము గత మే నెలలో ప్రవేశపెట్టి, ఈ ఆగస్టులో జరుగనున్న లోక్ సభ సమావేశములో చర్చించి, చట్టంచేయనున్న 17 వ రాజ్యాంగ సవరణ బిల్లువలన ''ప్రస్తుతము పట్టాదారుగా నున్న రైతు ఎస్టేటుదారుగా మార్పు చెంది, భూమిపై తన హక్కులను కోల్పోగలడు. సమష్టి సహకార సేద్యమును నిర్బంధముగా అమలుజరుపుటకుగానీ, లేక మరొకదానికి గానీ, తన కవసరమని తోచిన నామమాత్రపు నష్టపరిహారమిచ్చి నిర్బంధముగ రైతు భూమిని స్వాధీనపరచుకొను హక్కు ప్రభుత్వమునకు లభించగలదు.

కావున రోజురోజుకూ రైతాంగంమీద వివిధ విధముల అధికపన్నులు విధించుటయేగాక, నిర్బంధపొదుపు విధానమును కూడ వర్తింపచేయుచూ మరల భూమిపై రైతులకుగల యాజమాన్యపు హక్కులను కూడా హరించుటకు గావించుచున్న ఈ 17వ రాజ్యాంగ సవరణ బిల్లును సకాలంలో రైతాంగం జాగరూకులై ప్రతిఘటించవలసిన ఆవశ్యకత ఎంతేని కలదు.

కేరళలో కమ్యూనిస్టుపాలనలోకూడా యిట్టి బిల్లునే శాసనముగ రూపొందించినప్పటికీ సుప్రీం కోర్టు రాజ్యాంగ చట్టములోని ప్రాథమిక హక్కులకు ఈ శాసనము భంగముగా నున్నందున అది చెల్లదనితీర్పు కూడ యిచ్చియుండుటచే అట్టి తీర్పు వలన వచ్చిన అడ్డంకులను అధిగమించుటకు మరల నేడు కేంద్రప్రభుత్వము ఈబిల్లుద్వారా రాజ్యాంగమునేసవరింపదలపెట్టినది.

దేశానికి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన అట్టి తరుణములో ఇట్టి ప్రజావ్యతిరేక చట్టములు గావింపక నూటికి 72 మందిగా నున్న రైతాంగం శ్రేయస్సు దృష్ట్యా, ఈ 17వ రాజ్యాంగ సవరణ బిల్లును ఉపసంహరించుకొనవలసినదిగా ప్రభుత్వమువారికి అలా ఉపసంహరింపబడువరకు నిరసన తెల్పుచూ, ఏకోన్ముఖముగా ఆందోళనసాగించవలసినదిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

టి. రామాచార్యులు, సహాయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనసంఘ్, తెనాలి.

క్షేత్రయ్య చిత్రపటం వ్రాసిన ఆర్టిస్టు ఎవరు?

ఆర్యా,

సుమారు 15 సంవత్సరముల క్రిందట ఆచార్య విస్సా అప్పారావుగారి కోరికపై శ్రీ వరదా వెంకటరత్నంగారి పర్యవేక్షణక్రింద శ్రీమంచిరాజు సూర్యనారాయణమూర్తిగారు క్షేత్రయ్య పటాన్ని త్రివర్ణచిత్రంగా రచించారు. ఆ చిత్రమే శ్రీ విస్సా అప్పారావుగారు ప్రచురించిన క్షేత్రయ్యపదాల పుస్తకంలో ప్రకటించబడింది. ఈ విషయాన్ని శ్రీ అప్పారావుగారు తమ పీఠికలో కూడా పేర్కొన్నారు.

అసలు విషయం ఇలా వుండగా ఈనెల 12వ తేదీని మొవ్వలోజరిగిన క్షేత్రయ్యత్రిశతవర్ధంతి సందర్భంలో ఆనాటిగోష్ఠిలో పాల్గొన్న ప్రసిద్ధులయిన కవులను, పండితులను సన్మానిస్తూ క్షేత్రయ్య చిత్రపటమును వ్రాసినందుకుగాను యం. యస్. మూర్తిగారనే శ్రీ మంచిరాజు సూర్యనారాయణమూర్తిగారిని సన్మానసంఘం వారు సత్కరించారు. మొవ్వఉత్సవంలో ప్రదర్శించబడిన క్షేత్రయ్యపటం ఆచార్యఅప్పారావుగారి పుస్తకములోని చిత్రమునుబట్టి తయారుచేయబడిన చిత్రపటమేగాని, ఈ మంచిరాజు సూర్యనారాయణమూర్తిగారువ్యయంగావూహించి చిత్రించినది కాదు. కాని, ఆహ్వానసంఘంతరఫున శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు ప్రసంగిస్తూ మంచిరాజుసూర్యనారాయణమూర్తిగారే క్షేత్రయ్యచిత్రాన్ని వూహించి రచించినట్లుగా పేర్కొన్నారు.

శ్రీ సూర్యనారాయణమూర్తిగారైనా అసలు విషయమును బయటపెట్టి లేనిగౌరవమును తనకు కట్టపెట్టవలదని చెప్పివుండవలసినది. అలా గాకుండా మౌనంవహించుటంచేత తానే ఒరిజినల్‌గా క్షేత్రయ్య బొమ్మను చిత్రించినవారన్నట్టు అపోహను కలగజేసినవారైనారు. రచయితల విషయంలోగాని చిత్రకారుల విషయంలో గాని ఇది మర్యాద అనిపించుకొనదు.

ఇరువురుపేర్లు పొడి అక్షరాలలో ''యం. యస్. మూర్తి'' అను సంకేతముతో వ్యవహరించబడుటమే ఇట్టి వంచనకు అవకాశమిచ్చినది.

—ఒక కళాభిమాని

దసరా, దీపావళి పండుగ తిథులు

ఆర్యా,

శ్రీ పిడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ దోగుపర్తి స్వామిగుప్త వారి వారి పంచాంగములలో శరన్నవరాత్రులు సెప్టెంబరు 18 నుండి 28 వరకు అని దీపావళి అక్టోబరు 17 న అనిన్నీ స్పష్టముగా వ్రాసియున్నారు.

శ్రీ పిసుపాటి సత్యనారాయణ సిద్ధాంతి, శ్రీ గొరిపెద్ది రామసుబ్రహ్మణ్య సిద్ధాంతిగారలు శరన్నవరాత్రములు అక్టోబరు 18 నుండి 27 వరకు అనిన్నీ దీపావళి నవంబరు 15 న అనిన్నీ వ్రాశారు.

శ్రీ దోగుపర్తి స్వామిగుప్త గారు వారి పంచాంగంలో దీపావళి అక్టోబరు 17 అని స్పష్టంగా వ్రాయుటయేగాక, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల శలవుదినమనిన్నీ కూడా వ్రాశారు. కాని, ప్రభుత్వ కార్యాలయాలకు దీపావళికిగాను నవంబరు 15న సెలవుదినం అని తెలియుచున్నది.

ఈ సంవత్సరం ఆశ్వయుజమాసము అధికమాసమని తెలియుచున్నది. సాధారణంగా పండుగలు మున్నగు కార్యములు నిజమాసములో చేయుదురుగదా. కాబట్టి సిద్ధాంతులీ విషయాన్ని పరిశీలించి, దసరా, దీపావళి పండుగలు ఏయే తేదీలయిందీ పత్రికద్వారా తెలియపరుస్తారని ఆశించుచున్నాను.

ఒక పౌరుడు.

హైదరాబాద్, ఆగస్టు 26:— లాల్‌గూడాలోని లోకో వర్క్‌షాపులను, మెట్టుగూడాలోని సిగ్నల్, టెలికమ్యూనికేషన్ వర్క్‌షాపును, స్టోర్స్ డిపోను మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ఏ. ఎస్. ముఖర్జీ నిన్న తనిఖీ చేశారు.

మోహినీవీణ

ఇంటి కంటే గుడి భద్రం.

అలాగే ఇంటి భోజనంకంటే పూటకూళ్ళింటి భోజనం మహారుచిరం మన్నట్టు ప్రాచీనకవులు ఊరిస్తూ వచ్చారు.

శ్రీనాథునిలాంటి కవులకే ఆనాటి ఆ భోజనం అంత నోరూరించిందంటే మరి నిజంగానే అంత బాగాను ఉండేదేమో అనుకోవాలి.

రాకకే అంత ఇష్టదాపేతమైన ఆహారం పెట్టేవారట మరి!

అంతేనా పూటకూళ్ళమ్మ మెనుకాపంతసంప్రదాయం అదీ ఉండేదట! ఎంత సాహిత్యం అవిద నాశ్రయించి ఉద్భవించిందని!

ఏ పూటి రాకుమారుడో అలా దేశాటనం బయలు దేరుతాడు.

అతనే కొత్త నగరానికో వెడతాడు.

ఆ రోజుల్లో ఏముంది! పొద్దస్తమానం బయలుదేరితే కాస్త ఎండుమేరికిమలో రాజ్యంలో పడిపోవడమేగా!

అక్కడ అతగాడు పూటకూళ్ళిల్లు వెదుక్కుంటాడు.

ఏ పేదరాశి పెద్దమ్మో ఆ మహాభోజనశాలను నడుపుతూ ఉంటుంది.

ఏది అడిగినా తెలియనిదేదీ ఆ ఊళ్ళో ఉండదు.

ఆమెకు తెలియని కోటలో రాచవారి రహస్యాలూ ఉండవు.

ఏమయినా ఈ నగరం విశేషాలు అని అడుగుతాడు, ఆ రాచ బిడ్డడు.

ఇంకేం ఆ పూట రాజకుమారుడి వ్యవహారం అదీ, ఆమె రూపురేఖలతోపాటు వర్ణిస్తుంది.

ఇలాంటి కథలు ఎన్నో చోటులు.

• • •

అప్పటి ఆనాడు అని అన్ని పత్రికలకారులే అయినా అందులో కొంత అతిశయోక్తి అయినా అవిశ్వసనీయమేమో ఏమో!

పైగా ఎక్కడికి పోయినా ఏ రహస్యం లాగాలన్నా అవి ఆస్కారాలుగానూ ఉండేవి.

అందులోను వచ్చినవారి నాదరించే తాలాపాళకంటే వీనిలో కొంత స్వాతంత్ర్యం, సౌఖ్యం కూడా ఉండే ఉండాలి.

లేకపోతే ఊరకే ఆశ్రయమిచ్చి, అన్నీ అవుర్ని పెట్టే సత్రాలను వదలి వీటి కెందుకు వస్తారని? అలాంటివి ఆ రోజుల్లో ఎక్కువ కూడానూ!

మరి ఆనాడు ఎక్కడ చూడినా తిండిగింజల కొరతా, ఆహారం సమస్యల గురించిన పథకాలూ, ఎన్ని బస్తాలు నిల్వవున్నాయో ఏమిటో లెక్కలూ ఉన్నట్టు లేవేమో! కావలసినంత ధాన్యం, కావలసినన్ని ఇతర పదార్థాలూ.

కాలుష్పే పిరికాకుండవేసే అంత వృద్ధిన్నాం పెట్టేవారు.

మహారాజకుమారుడైతే వరహాలు విసిరేవాడు.

ఇంకా మించినవాడైతే ఏమలు లో మాణిక్యాలో కాసిని గుప్పిట తీసిపెట్టి పోయేవాడు.

కాని అదంతా వాని సంతోషం మీద ఇచ్చేదే.

• • •

ఒకప్పుడు "అన్నదాతా సుఖీభవ....."

ఇత్యాదిగా కడు బలిపోయి అన్నంఅమ్మేవారు బయలుదేరుతారని పెద్దలంటూనే ఉండేవారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపమంటారు.

ఆకలితో ఎవడూ ఏ ఊరు వచ్చి పోరాదు.

భోజనానికి కూర్చోనేముందు వెలుపలికివచ్చి అటూ ఇటూ చూచి ఎవరు కనిపించినా సహపంక్తికి పిలవడం ఆనాటి ధర్మం.

అతిథి, అభ్యాగతి ఆవాంతం నారాయణ స్వరూపులే.

అలాగే ఊళ్ళోని ఏ చావిడిలోనో, ఏ రచ్చ మానుక్రిందో ఎవరో ఉన్నా పిలిచి ఎవరోఆతిథ్య మిచ్చేవారు.

తిండి అన్నదాక సమస్యగా ఆనాటి గృహాన్నలకు తోచేది కూడా కాదేమో.

అందువల్ల అన్నం అమ్మడ మేమిటన్న ఈసడింపు బలిసివుంటుంది.

కాని గ్రామాలు కాక నగరాలు బలిసేసరికి సహజంగా పూటకూళ్ళిళ్ళు పెరిగే ఉంటాయి.

ఇక వానిని నిందించడంవానుమాత్రం అయ్యో ఉంటుంది.

• • •

మరి నాగరికం బలిసిన కొలదీ, పాశ్చాత్యసంస్కృతి ప్రాబల్యంహెచ్చినకొలదీ మరి అధునికంగానే హోటళ్ళుగా కేఫ్‌లుగా, రెస్టారెంటులుగా—ఇవన్నిటికీ పాశ్చాత్య దేశాల్లో ఉన్న విభేదాలన్నీ మనకు లేవు. అన్నీఒకటే. దాదాపు—అవతారమెత్తినవి.

అందుతోపాటే వానిలోని పారిశుద్ధ్యంగూర్చీ వానిలోని వస్తువుల నిర్మలతను గూర్చి వాటి గూర్చీ చాలానియమనిబంధనలూ బయలుదేరినవి.

ఇవేమో ఎన్ని పెరిగినా వాటిల్లో పారిశుద్ధ్యం మాట దేవుడెరుగుగాని, ఆరోగ్యానికి అత్యవసరమైన చర్యలైనా అక్కడే తీసుకొనే జవాబుదారీ ఎవరూ వహిస్తున్నట్టు తోచదు.

ఒకప్పటి పూటకూళ్ళింటి భోజనాన్నిపొగడినట్టు పొగడడం పోయింది. ఏవో హోటలు మెరుకులు అన్న దగ్గరకు వచ్చింది.

మరి జేబు బరువుగా ఉన్నవారు మరీ భారీగా ఉన్నచోటికి వెడితే, మరీ భారీగా బిల్లువేసి ఏవో ఇంత కమ్మగా పెట్టవచ్చుగాని, అవి మరీభారీవి.

అలాకాక మామూలు చోట్ల, వెలలు పెరగడంలో ఉన్నంత మార్పు ఆహారపదార్థాల నాణ్యంలో లేదు.

తుదకు ఆయా పదార్థాలలో ఏ ప్రాణి ఏ రూపంలో ఎప్పుడు దర్శన మిస్తుందో కూడా తెలియని దశ వచ్చేస్తున్నది.

ఒకానొక సంఘటన ఇందుకు నిదర్శనంగాఒక పత్రికలో పడినది, చూడండి.

వనుపేట పురపాలక సంఘం సభ్యులు ఏవో వర్ణిస్తున్నారట, అది పారిశుద్ధ్యం విషయమో యేమో తెలీదు.

అందరూ ముచ్చటగా ఏ హోటలునుంచో చిరుతిండి తెప్పించుకొని తింటూ ఉన్నారు.

అమాంతం ఒక ఊతప్పంలో ఒక కప్పే ఉన్నదట!

ఇంక ఏవి మాత్రం వాటిలో దర్శన మివ్వవని నమ్మగలం?

ఎంత ఏరార్పు! ఎంత ఏరార్పు!

—విశ్వం

ఉత్తరకొరియాలో పలుకుబడి నిమిత్తం రష్యా, చైనాల పోటీ

హాంగ్‌కాంగ్, ఆగస్టు 26 :— ఉత్తరకొరియాలో పలుకుబడి సంపాదననిమిత్తం రష్యా, చైనాల మధ్య కొత్తగా పోటీప్రారంభమయిన సూచనలు కానవస్తున్నాయి. ఇటీవల ఉత్తర, దక్షిణకొరియా సరిహద్దులలో జరిగిన సాయుధ సంఘర్షణలు ప్రమాదభరితమైన ఈ రెండు దేశాల సరిహద్దు వైపు ప్రపంచ ప్రజల దృష్టిని కేంద్రీకరింప చేశాయి.

కొరియాను శాంతియుతంగా ఏకంచేయడానికి, అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న ప్రజాఉద్యమం 'రివిజనిస్టుల లొంగుబాటు'వల్ల విఫలమయినదని ఉత్తర కొరియాకు చైనా సూచిస్తున్నది. చైనీస్ నాయకులు ఈ పద్ధతిలోనే తీవ్రప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

మార్క్సిజానికి కృశ్చేవ్, ఆయన అనుచరులు యిస్తున్న భాష్యానికి 'రివిజనిజం' అని చైనీస్ నాయకులు పేరుపెట్టారు.

పెకింగ్‌లో ఇటీవల కొరియా యుద్ధవిరమణ దినోత్సవం సందర్భంగా జరిగినసభలో ప్రపంచ శాంతిమండలి ఉపాధ్యక్షుడు కూమోజో ప్రసంగిస్తూ చైనా, కొరియాలు రెండు ఏసందర్భంలోను సామ్రాజ్యవాదులకు లొంగిపోవని ఉద్ఘాటించారు. ఈ సభలో ఉత్తరకొరియా ప్రతినిధివర్గ నాయకుడు చైనీస్‌నాయకుల వాదాన్ని బలపరుస్తూ, కార్మికవర్గ చైతన్యాన్నిసడలించి, సామ్రాజ్యవాదంపట్ల ప్రజలలో లేనిపోని ఆశాహాలు కల్పించడానికి రివిజనిస్టులుప్రయత్నిస్తున్నారని తీవ్రంగా విమర్శించాడు. సామ్రాజ్యవాదానికి, దాని బంటుఅయిన రివిజనిజానికి వ్యతిరేకంగా కొరియన్‌ప్రజలు తీవ్రపోరాటాన్ని కొనసాగించగలమని ఉత్తరకొరియన్ ప్రతినిధివర్గనాయకుడు హామీయిచ్చారు. చైనాతో తమ దేశం స్నేహసంబంధాలను బలపరచుకోగలదని కూడా ఈ సందర్భంలో ఉత్తర కొరియన్ ప్రతినిధివర్గనాయకుడు అన్నారు.

చైనీస్ ప్రచారాన్ని ఎదుర్కొనడానికై అణ్వస్త్రదాడినుండి ఉత్తరకొరియాను రక్షించగలశక్తి తనకుమాత్రమేగలదని రష్యా ఉత్తర కొరియన్‌లను హెచ్చరిస్తున్నది. 1961 లో కొరియా, రష్యాల మధ్యకుదిరిన ఒడంబడికను 'ఇజ్వెస్తియా' పత్రిక ఇటీవల ఉదహరించింది. దక్షిణకొరియాలోకి ఆటంబాంబుల దిగుమతి పెరుగుతున్నదని, మరొకవైపు యుద్ధవిరమణ రేఖపొడవునా రెచ్చగొట్టేచర్యలు కొనసాగుతున్నవని, ఈ పరిశ్రమలలో ఉత్తరకొరియా రక్షణకు 1961 ఒడంబడిక మాత్రమే హామీయిస్తున్నదని 'ఇజ్వెస్తియా' హెచ్చరించింది. (నాఫెన్)

అవ్రో విమానాల ఉత్పత్తిలో కొంతజాగు

లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26:— కాన్పూర్ ఫ్యాక్టరీలో అవ్రో విమానాల ఉత్పత్తి సందర్భంగా కొంతజాగు ఏర్పడిన మాట వాస్తవమే అని రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోకసభలో అంగీకరించారు.

అయితే ఉత్పత్తి కార్యక్రమాన్ని చురుకుగా కొనసాగించడానికి ఇప్పుడు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలియజేశారు.

శ్రీ భక్తదర్శన్‌కు సమాధానమిస్తూ మంత్రి పైవిధంగా పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టు పురోభివృద్ధినిగురించి, ఈ అవ్రో విమానాలు పనిచేయడాన్ని గురించి, వాని ఉపయోగం గురించి శ్రీ భగవత్ ఝా, ఇంకా పలువురు సభ్యులు ప్రశ్నించగా అందుకు మంత్రి శ్రీ రఘురామయ్య జవాబిస్తూ, ఈ విమానాలు చాలా బాగా పనిచేస్తున్నట్లు ప్రశంసించడం, హర్షించడం జరిగిందని, మొత్తంమీద సాంకేతిక దృష్టితో చూస్తే ఇవి చాలా శ్రేష్ఠమైన విమానాలని విశ్వసించ బడుతున్నదని వివరించారు.

ప్రస్తుతానికి అవ్రో— 748 సీరీస్ 1 విమానాలు ఉత్పత్తి చేయబడుతున్నవని,సీరీస్ 2 విమానాలు-ఇంకా ఉత్పత్తి కాలేదని ఆయన తెలియజేశారు.

అణ్వస్త్రపరీక్షల నిషేధం సంధి

ఉ థాంట్ సూచన

మిత్రరాజ్యసమితి,న్యూయార్క్,ఆగస్టు 25: శాంతిస్థాపనకు, అభ్యుదయసాధనకు క్రొంగ్రొత్త ఆశలను చిగురింపజేసిన అణ్వస్త్రపాటవ పరీక్షల నిషేధం ఒడంబడికపై సంతకాలు చెయ్యవలసిందిగా మిత్రరాజ్యసమితి సెక్రెటరీజనరల్ శ్రీ ఉ థాంట్ నేడు ప్రపంచ రాజ్యాలన్నిటినీ కోరారు.

అంతర్జాతీయ పరిస్థితి చక్కబడిందనీ, గత సంవత్సరంలో సంభవించిన పరిణామాలమూలంగా సమితి బలపడిందనీ ఆయన అన్నారు.

ఇప్పటికీ సంపూర్ణ ఆయుధ విసర్జనసాధన అతిముఖ్యమైన సమస్యగావున్న సమయంలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై, మాస్కో-వాషింగ్టన్‌లమధ్య అత్యవసర టెలిఫోన్ సంబంధాలు ఏర్పాటుపైన ఒడంబడికలు కుదరడం విశేషమేనని శ్రీ ఉ థాంట్ అన్నారు.

జాతీయ ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకొని మానవజాతి ఎంతకాలంగానో నిరీక్షించిన ఈ ఒడంబడికను ఆమోదించడానికి అన్ని రాజ్యాలు సిద్ధపడగలవనే తాను ఆశిస్తున్నాననీ, క్యూబా పశ్చిమ ఇరియన్‌ల వంటి సమస్యల పరిష్కారానికి మిత్రరాజ్యసమితి సాధనంగా ఉపకరించిందనీ సమితి కార్యదర్శి అన్నారు.

ఎమెన్, ఉత్తర బోర్నియో, సారవాక్‌లలో సమితి ప్రతినిధులు ఏవో చిక్కుల నెదుర్కొంటున్నప్పటికీ ఉద్రిక్తతతగ్గించడానికి కృషి చేస్తున్నారనీ ఆయన అన్నారు.

'సైనికంగా' కాంగో పరిస్థితి యిప్పుడు చాలకుటుకు తెరిపిన పడ్డదనీ ఆయన అన్నారు. సమితి ఆర్థిక పరిస్థితి యిప్పటికీ క్లిష్టంగానే వున్నదన్నారు.

దక్షిణాఫ్రికాలో పరిస్థితి ఆందోళన కలిగిస్తున్నదన్నారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో భిన్న వ్యవస్థలను అనుసరించే రాజ్యాలకు సమితిలో స్థానంవుండాలని కూడా ఆయన అన్నారు.

పాట్నావద్ద ఉష్ణగుండం

పాట్నా, ఆగస్టు 25:— పాట్నాకు తూర్పున 70 మైళ్ళ దూరంలో రాజగిర్‌వద్దవున్న ఉష్ణగుండంలో స్నానంచేస్తే కీళ్ళనొప్పి,ఎగ్జిమా, వ్రణాలు మున్నగునవి తగ్గగలవని బీహార్ ఆరోగ్య విద్యాసంస్థ క్రిందటి డిసెంబర్‌లో పరిశీలించిన మీదట తెలిసినట్లు అధికారరీత్యా ప్రకటించబడింది.

కీళ్ళనొప్పి వున్న రోగులలో నూటికి 80 శాతం ఈ ఉష్ణజలగుండంలో స్నానంచేస్తే నయమైనదట.

మన్మాడ్-సికిందరాబాద్ రైల్వేలైనుకు గండ్లు

సరాసరి రైళ్ళరాకపోకల నిలుపుదల

హైదరాబాద్, ఆగస్టు 26:—భారీ వర్షాల మూలంగా రైల్వేలైనుకు అనేకచోట్ల తీవ్రంగా గండ్లు పడినందువలన మన్మాడ్—సికిందరాబాద్ మీటర్‌గేజ్ సెక్షనులో నిన్న మధ్యాహ్నం నుంచి సరాసరి రైళ్ల రాకపోకలు నిలిపి వేయబడినవనీ, కాచిగూడా, హుద్‌ఖేద, నిజామాబాద్‌ల మధ్య, మన్మాడ్ సాందేవ్, పూర్ణా, ఖాండ్వా మధ్య మాత్రం రైళ్ళునడుస్తాయనీ సికిందరాబాద్ డివిజనల్ సూపరింటెండెంటు కార్యాలయం ప్రకటించింది.

సరాసరి రాకపోకలు తిరిగి కల్పించడానికి దాదాపు నాలుగు రోజులైనా పట్టవచ్చునని కూడా తెలియజేయబడింది.

దేశంలో ప్రజల సగటు వ్యయం

ఒక్కొక్కరికి రోజుకు పన్నెండు అణాలని లోకసభలో శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26:—దేశంలో నూటికి 60మంది ప్రజలు అనగా 27 కోట్లమందిరోజుకు 3 అణాల రాబడితో జీవిస్తున్నారని డాక్టర్‌రామ్ మనోహర్‌లోహియా చేసిన ఆరోపణలను నేడు లోక్ సభలో ప్లానింగు కార్మిక వ్యవహారాలమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిరాకరించారు.

శ్రీ నందా నేడు లోక్ సభలో ఒక ప్రకటన చేస్తూ పట్టణ ప్రాంతాలలోనూ, పల్లెప్రాంతాలలోనూ అంతటా కలిపి ప్రజలు ఒక్కొక్కరు రోజుకు పన్నెండణాల రాబడితో జీవిస్తున్నట్లు 1961—62 లో అంచనా వేయబడిందని తెలియ జేశారు. రోజుకు ఒక్కొక్కరు మూడణాల రాబడితో 27 కోట్లమంది జీవిస్తున్నారని డాక్టర్ లోహియా చెప్పిన సంఖ్య తప్పని, అలా జీవిస్తున్నవారు 5 శాతం లేక 2.2 కోట్లు అని ఆయన వివరించారు.

శ్రీ నందా ప్రకటనలోని విషయాలు సత్యదూరములని కొందరు ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. అంతట స్పీకర్ శ్రీ హుకుంసింగ్ జోక్యం కలిగించుకుని ఈ విషయంపై డాక్టర్ లోహియా తమకు వ్రాశారని, ఈ విషయానికి సంబంధించిన వివిధ అంశాలు చర్చించడానికి అవకాశం ఇవ్వబడుతుందని తెలియ జేశారు.

శ్రీ పియు గుప్తా (పి. ఎస్. పి.)మాట్లాడుతూ, ఒక వ్యక్తి రోజుకు ఎనిమిదిణాలు సంపాదించవచ్చునని, అయితే కొనుగోలు వస్తువుల క్రింద రోజుకు పన్నెండణాలు వ్యయంకావడంతో తక్కిన నాల్గణాలు అప్పుతెచ్చుకోవలసివస్తున్నదని తెలియ జేశారు.

1961 సెప్టెంబరునుండి 1962 జూలై వరకు—జరిపిన జాతీయ పరిశీలన ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో సగటున ఒక్కొక్కరికి రోజుకు అయ్యేవ్యయం పది అణాలని, పట్టణ ప్రాంతాలలో పద్నాలుగు అణాలని శ్రీ నందా పేర్కొన్నారు.

సబ్బు పెట్టెలలో చేతి గడియారాలు

మీనంబాకంలో అధికారుల స్వాధీనం

మద్రాసు, ఆగస్టు 26:—సింగపూర్‌నుంచి వచ్చే ఒకవిమాన ప్రయాణీకునివద్దనుంచి అరవైవేల రూపాయలు విలువగల ఆరు వందల చేతి గడియారాలను నిన్నరాత్రి కస్టమ్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ గడియారాలను సబ్బుపెట్టెలలోనూ, ఓవల్ టిన్‌డబ్బాలలోనూ దాచి తీసుకువస్తున్నట్లుగా చెప్పబడుతున్నది.

మంత్రుల రాజీనామాలపై నెహ్రూ ప్రకటన సభా హక్కులకు భంగమట

రాజ్యసభలో ప్రతిపక్షసభ్యుల తీర్మానం

న్యూఢిల్లీ ఆగస్టు, 26:— పార్టీసేవ నిమిత్తం ఆరుగురు యూనియన్ మంత్రుల రాజీనామాలను ఆమోదిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన సభాహక్కులకు భంగకరమని రాజ్యసభలో కొందరు ప్రతిపక్ష సభ్యులు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

సభాహక్కుల తీర్మానాన్ని జనసంఘ సభ్యుడు శ్రీ వాజపేయ, స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ దహ్యాభాయ్ పటేల్, శ్రీ జి. మురహరి (సోషలిస్టు) శ్రీ అబ్దుల్‌ఘని (ఇండిపెండెంటు) కలసి ప్రవేశపెట్టారు.

ప్రశ్నోత్తరాల తరువాత అధ్యక్షుడు డాక్టర్ జకీర్‌హుసేన్ మాట్లాడుతూ, ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించినసభాహక్కులతీర్మానంలో 'రాజ్యాంగ సంబంధమైన సమస్య' ప్రస్తావనకువచ్చినందున, తామస్వయంగా పరిశీలించి, సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం సముచితమోగాదో నిర్ణయించగలనని ప్రకటించారు.

అంతకుముందు తాము సభాహక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించినట్లు రాజ్యసభ అధ్యక్షుని దృష్టికి ప్రతిపక్షసభ్యులు తీసికొనివచ్చారు.

మంత్రుల రాజీనామాను అంగీకరించినట్లు పార్లమెంటులో ప్రకటించకుండా ప్రధాని సభకు అన్యాయంచేశారని ఇండిపెండెంటుసభ్యుడు శ్రీ అహమ్మద్‌ఘని విమర్శించారు.

సభాహక్కుల తీర్మానంపై అధ్యక్షులు ఒక నిర్ణయానికి రావడానికిపిలుగా తమఅభిప్రాయాలను వివరించడానికి అనుమతి యివ్వాలని జనసంఘం సభ్యుడు శ్రీ వాజపేయ సూచించారు. చాలమంది కేంద్ర మంత్రుల రాజీనామాకు సంబంధించిన విషయంకాబట్టి, వీలయినంత త్వరలో చర్చకు అవకాశం కల్పించాలని సోషలిస్టు సభ్యుడు శ్రీ జి. మురహరి కోరారు.

తూర్పు బెర్లిన్‌కు ప్రసిద్ధ గాయకుడు పాల్ రాబ్సన్ పలాయనం

బెర్లిన్, తూర్పురంగం, ఆగస్టు 26:— అమెరికన్ నీగ్రోగాయకుడు పాల్ రాబ్సన్ లండన్ నుంచి నిన్న తూర్పుబెర్లిన్‌కు వెళ్లారు.

పాల్‌రాబ్సన్ వయస్సు 65 సంవత్సరాలు. ఆయనవెంట ఆయనభార్య ఇస్లాండా, మరొక అమెరికన్ స్నేహితురాలు ఉన్నారు.

తూర్పుబెర్లిన్ విమానాశ్రయంవద్ద తూర్పు జర్మనీ కమ్యూనిస్టు అధ్వర్యాన గల శాంతిసంఘం అధికారి ఒకరువారిని కలుసుకున్నారు.

రష్యాలో వర్గసంఘర్షణ జరుగుతున్నదట

చైనా పత్రికల ప్రచారం

మాస్కో, ఆగస్టు26:—సోవియట్ యూనియన్‌లో వర్గ సంఘర్షణ జరుగుతున్నదని చైనా కమ్యూనిస్టు పత్రికలు చైనాలో అదేపనిగా ప్రచారం చేయడాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' నిశితంగా ఖండించింది.

సోవియట్ యూనియన్‌ను ఖండించడానికి చైనీస్ పత్రికలు ఇంతకుముందెన్నడూ ఇంత తీవ్రంగా ప్రయత్నించలేదని, సోవియట్‌యూనియన్ వ్యవసాయక్షేత్రాలలో పరిశ్రమలలో అభివృద్ధికి కొనసాగుతున్న విమర్శలను ఆధారంగా చేసుకొని వాటిని మరొక విధంగా విపరీతార్థం కల్పిస్తూ చైనా ప్రత్రికలు నిందా ప్రచారం చేస్తున్నారయని ప్రావ్దా ప్రకటించింది.సోవియట్ యూనియన్‌లో వర్గ సంఘర్షణ జరుగుతున్నదని, నిందాప్రచారాన్ని ప్రారంభించిన చైనా, తన తప్పిదాలను కప్పిపుచ్చుకొనడానికి విఫలప్రయత్నం చేస్తున్నదని అయితే, సోవియట్ యూనియన్ సాధించిన విజయాలను అది మరుగు పుచ్చజాలదని ప్రావ్దా పేర్కొన్నది.

చైనా ప్రధాని లేఖకు నేపాల్ సమాధానం

ఖాట్మండూ, ఆగస్టు 26:—సంపూర్ణ అణ్వస్త్రపాటవ పరీక్షల నిషేధం తప్ప పాక్షిక నిషేధం ఒప్పందంవల్ల లాభంలేదని, చైనాప్రధానిచౌఎన్ లై వ్రాసిన లేఖకు నేపాల్ ప్రభుత్వం సమాధానం అందజేసింది. పూర్తి అణ్వస్త్రపాటవ పరీక్షల నిషేధం అవసరమేనని, దాని కొరకు ప్రపంచ ప్రజలునిరీక్షిస్తున్నారని, అయితేపాక్షికఒప్పందం, నిషేధానికి ఒక మెట్టువంటిదని నేపాల్ ప్రభుత్వం సమాధాన మిచ్చింది.

చక్కెర గరిష్ఠ ఉత్పత్తి సాధనకై ప్రోత్సాహక పథకం

వచ్చేనెలలో ప్రభుత్వం ప్రకటించవచ్చుని రాజ్యసభలో డిప్యూటీమంత్రి థామస్ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 26:— ఇంతవరకుగల వంట పరిస్థితి, ప్రభుత్వం తీసుకున్న చర్యలు దృష్ట్యా, 1963—64 పంటకాలంలో చక్కెర ఉత్పత్తిలో 33 లక్షల టన్నుల లక్ష్యాన్ని సాధించి తీరగలమనే విశ్వాసాన్ని నేడిక్కడ రాజ్యసభలో ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ థామస్ చెప్పారు.

దేశంలో చక్కెర కొరతపై జరిగిన చర్చలో కలుగజేసుకుని, చక్కెర కంట్రోల్ విధానాన్ని శ్రీ థామస్ సమర్థించారు. నవంబర్, ఆ తర్వాత మాసాలలో చక్కెర సరఫరా పరిస్థితి మామూలు స్థాయికి రాగలదని హామీ ఇచ్చారు.

గరిష్ఠస్థాయిలో ఉత్పత్తిని సాధించడానికి ఇవ్వవలసిన ప్రోత్సాహాలకు సంబంధించిన పథకాన్ని వచ్చేనెలలో ప్రభుత్వం ప్రకటిస్తుందని శ్రీ థామస్ సూచించారు. చక్కెర ఉత్పత్తిదార్లతో, బెల్లం, ఖండసారి (పటికబెల్లం) ఉత్పత్తిదార్లు మితిమీరినపోటీ పడకుండా చూడడానికి, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో కేంద్రం చర్యలను తీసుకొంటుందని శ్రీ థామస్ వివరించారు. చెరకు కొనుగోలుపన్ను పెంపుదల, ఖండసారిపై పన్నువిధింపువంటి చర్యలు తీసుకుంటా రన్నారు.

శ్రీ వాజ్‌పాయి సూచించిన ప్రకారం చక్కెర కంట్రోళ్లను కొంతమేరకు ప్రభుత్వం తొలగించడం జరిగేపక్షంలో పరిస్థితి "చాలా గందరగోళం"గా తయారుకాగలదని శ్రీ థామస్‌అన్నారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ వాజ్‌పాయి చెరకుధర కనీసం మణుగుకు రెండురూపాయలైనా పెంచాలని కోరారు. "కంట్రోల్‌ను పాక్షికంగా" తొలగించాలని సూచించారు. ఈనాడు జరగవలసింది ఉత్పత్తినిపెంచడమేనని,కంట్రోల్స్ కాదని, ఉత్పత్తిని పెంచడానికి కంట్రోల్స్ సహాయపడజాలవని, బ్లాక్‌మార్కెట్ పెరుగుదలకు మాత్రమే తోడ్పడగలవని ఆయన పేర్కొన్నారు.

చక్కెర విషయంలో ప్రభుత్వం "దూరదృష్టి విధానాన్ని" అనుసరించడం లేదని శ్రీ వాజ్‌పాయి ఆరోపించారు.

శ్రీ శ్రీరామరెడ్డి చక్కెరకొరత ఉన్నంతకాలం, పూర్తికంట్రోల్స్ ఉండితీరా లన్నారు. శ్రీ గోవిందన్‌నాయర్‌కట్టుదిట్టంగా కంట్రోల్స్‌ను అమలు పర్చాలన్నారు.

శ్రీ సీతారామ్ జైపూరియా చెరకు సెస్సును రద్దుపర్చి, దానిస్థానే అభివృద్ధి సెస్సును ప్రవేశపెట్టాలని సూచించారు. కంట్రోల్సే ఈనాటి చక్కెర దుస్థితికి కారణమని అభిప్రాయపడుతున్నా మన్నారు.

1962—63 లో చెరకు సెస్సు— కొనుగోలు పన్ను రూపంలో వివిధ రాష్ట్రాలలో దాదాపు రు. 11.09 కోట్లు వసూలైనదని, చెరకు అభివృద్ధికి రు. 2.54 కోట్లు ఖర్చు చేయబడిందని డిప్యూటీ మంత్రి శ్రీ థామస్ చెప్పారు.

పెద్దయెత్తున నిల్వలుచేయడానికి యోచన

శాశ్వతంగా పెద్దఎత్తున చక్కెర నిల్వలను ఉంచడానికి ఉద్దేశించిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాజ్యసభలో శ్రీ థామస్ చెప్పారు. బాగా నిల్వలు ఉండేటట్లు చూడడానికి కొన్నేళ్లు పట్టవచ్చున్నారు.

హైదరాబాదు పటణ అభివృద్ధి కార్యక్రమంలో శ్రీమతి కుముదినీదేవి ఆసక్తి

మేయర్ పదవినుండి విరమించిన తరువాతకూడా శ్రద్ధ చూపగలనని ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 26:— హైదరాబాద్ మేయరు పదవినుండి ఆగస్టు 31వ తేదీన విరమిస్తున్నప్పటికీ, పట్టణాభివృద్ధి కార్యక్రమాలలో ఆసక్తి ఇకముందుకూడా ప్రదర్శించగలనని శ్రీమతి కుమిదినీదేవి గతరాత్రి ప్రకటించారు. హైదరాబాద్ అభివృద్ధి కార్యక్రమాలలో కమిషనర్ తన సహాయాన్ని ఎప్పుడైనా స్వీకరించవచ్చునని అన్నారు.

మేయర్ శ్రీమతి కుముదినీదేవి, ఆమె భర్త శ్రీ రామదేవరావు గతరాత్రి కార్పొరేషన్ సభ్యులకు, పత్రికా విలేఖరులకు రాజాప్రతాప్‌గిరి కోఠీలో విందు ఏర్పాటు చేశారు. మేయర్ పదవినుండి శ్రీమతి కుముదినీదేవి విరమిస్తున్న సమయంలో ఈ విందు ఏర్పాటు చేయబడింది.

కార్పొరేషన్ కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్, అడిషనల్ కమిషనర్ శ్రీ ధర్మరాజ్ మాథూర్, మాజీ కమిషనర్ శ్రీ యమ్. లోకనాథమ్, హింద్ మజ్‌దూర్ సభ అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మహదేవసింగ్ విందుకు హాజరయినారు.

ఆగస్టు 28 వ తేదీన కాంగ్రెసు మునిసిపల్ పార్టీ సమావేశమై మేయర్‌పదవికి అభ్యర్థిని నిర్ణయిస్తుంది. 30 వ తేదీన ఎన్నిక జరుగుతుంది. డిప్యూటీ మేయర్ పదవికి కూడా అభ్యర్థిని నిర్ణయిస్తారు.

29వ తేదీన నౌబత్‌పహాడ్ రోడ్డులో నౌబత్ పహాడ్ అభివృద్ధిపథకానికి ప్రారంభోత్సవం జరుపుతారు. రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రా రెడ్డి సమావేశానికి అధ్యక్షతవహిస్తారు.

హైదరాబాద్, ఆగస్టు 26:— హైదరాబాద్‌లో ప్రభుత్వ వినియోగదార్ల సహాకారి స్టోర్స్ అధ్యక్షుడుగా 1933—64 సంవత్సరానికి శ్రీ ఏ. వామనరావు ఎన్నిక అయారు.

ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎస్. టి. కన్నప్ప, కార్యదర్శిగా శ్రీ జి. రాజయ్య, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎన్. బి. అనంతరావు ఎన్నిక అయారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, ఆగస్టు 26:—

క్రితం క్లోజింగ్	33.62
నేటి ఓపెనింగ్	33.60

పంజాబ్ ముఖ్యమంత్రిపై ఆరోపణల పత్రం

ప్రతికూల పక్షంవారిచే కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పణ

చండీఘర్, ఆగస్టు 26:— పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై ఒక ఆరోపణపత్రాన్ని గతవారం ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు, ప్రతికూలపక్ష కాంగ్రెసువాదులు సమర్పించారు. కాంగ్రెసు అధిష్ఠానవర్గం నియమించే కమిటీ ఈ ఆరోపణలను విచారించాలని కోరారు.

ప్రతికూలపక్ష నాయకులు ఈ సమాచారాన్ని నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ముఖ్యమంత్రిపై చేయబడిన ఆరోపణలు, అవినీతి, అధికార దుర్వినియోగంవంటి అంశాలకు సంబంధించి ఉన్నవని నాయకులలో ఒకరైన శ్రీ రావెలా చెప్పారు. ఆయన ఈ ఆరోపణపత్రాన్ని 23 న ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పించారు.

చేనేత పరిశ్రమకు ఎక్కువ నిధులు కేటాయించాలి

ముఖ్యమంత్రికి రాష్ట్ర సహకార సంఘ ప్రతినిధుల విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 26:— రాష్ట్రంలో చేనేత పరిశ్రమాభివృద్ధికిగాను 1963—64 సంవత్సరానికి ప్రణాళికలో కేటాయించిన మొత్తాన్ని 45 లక్షలనుంచి కనీసం 140 లక్షలకు పెంచవలసినదిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి రాష్ట్ర చేనేతపారిశ్రామికసంఘ ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు.

ఈ ప్రతినిధులు నిన్న ముఖ్యమంత్రిని రాష్ట్రప్రభుత్వ అతిధిగృహంలో కలుసుకొని రాష్ట్ర చేనేత సహకారసంఘానికి రు 15 లక్షలు అప్పుఇచ్చి, ప్రాథమిక సహకార సంఘాలవద్ద నిల్వవున్నసరుకును కొనేందుకు తోడ్పడమనీ, తద్వారా మందకొడిగా వుండేకాలంలో చేనేత పారిశ్రామికులకు పనికల్పించేందుకు తోడ్పడమని కూడా విజ్ఞప్తిచేశారు.

తృతీయప్రణాళికలో చేనేత అభివృద్ధికి మన రాష్ట్రానికి కేటాయించిన రు.540 లక్షలలోనూ మొదటిసంవత్సరంలో రు 55.38 లక్షలు మాత్రమే మనరాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసినదనీ, మూడవసంవత్సరానికి రు 45 లక్షలు కేటాయించినదనీ, ఈవిధంగా ఇంతవరకూ రు 169.54 లక్షలుమాత్రమే ఖర్చుచేయడం జరిగిందనీ ఇంకా రు 370.46 లక్షలు మిగిలివున్నదనీ ఈ పద్ధతిన మిగిలిన సొమ్మును వచ్చే రెండుసంవత్సరాలలోను ఖర్చుచేయడం అసాధ్యమనీ వీరు ముఖ్యమంత్రికి సూచించారు. అందుచేత తృతీయసంవత్సరానికి రు 140 లక్షలు కేటాయించమని వీరుకోరారు.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఆర్. జగన్నాథరావు, ప్రగడకోటయ్య, అక్కలకోటయ్య ప్రభృతులు వున్నారు.

వ్యవసాయోత్పత్తి అభివృద్ధికి కేంద్రప్రభుత్వ కొత్తపథకం

న్యూఢిల్లీ, ఆగస్టు 26:— ఉత్పత్తి హెచ్చుకుండా యథాతథంగా ఉన్న పరిస్థితిని తొలగించేందుకు వ్యవసాయ కార్యక్రమాలను తిరిగి రూపొందిస్తున్నారు.

వరి, జొన్నలు, పప్పుగింజలు పత్తి ఉత్పత్తిని అభివృద్ధిచేయడానికి కేంద్ర ఆహార వ్యవసాయశాఖ కార్యక్రమాలను రూపొందించింది. ఉత్పత్తిలో శీఘ్రమైన అభివృద్ధి కనుపించడానికి గట్టి చర్యలు తీసుకోడానికి ఈ కార్యక్రమాలు ఉద్దేశింపబడ్డాయి.

వరిపంట అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను ఎన్నుకోబడిన పదిహేను జిల్లాలలోను జొన్నలు, పప్పుగింజలకు సంబంధించిన కార్యక్రమాలను వంద జిల్లాలలోను అమలు పరుస్తారు.

మొదటి సంవత్సరం సాంద్రవ్యవసాయకార్యక్రమాన్ని మొత్తంసాగు భూమిలో దాదాపుఇరవై శాతం మేరకు రెండవ సంవత్సరంలో నలభై శాతం మేరకు మూడవ సంవత్సరంఅరవై శాతం మేరకు, అమలుపరుస్తారు.

ఉత్పత్తి అభివృద్ధికి ఈ జిల్లాలలో ఆధునిక పద్ధతిలో వ్యవసాయకార్యక్రమాలను అమలుపరుస్తారు.

తృతీయ ప్రణాళికాకాలం అంతమయేసరికి ఈ పంటలలో ఇరవై అయిదు శాతం మేరకు హెచ్చు ఉత్పత్తికనుపిస్తుందని అనుకుంటున్నారు. తుదకు యాభై శాతం వరకు రాలుబడి హెచ్చుగలదని భావిస్తున్నారు.

ఇంత క్రితం సాంద్ర వ్యవసాయానికిఎన్నుకోబడిన పదిహేను జిల్లాలు గాక ఈ కార్యక్రమాలకు కొత్తగా ఆయాజిల్లాలను ఎన్నుకుంటారు.

హైద్రాబాద్‌లో మరోనాలుగు బాల్కన్-జి-బారీ విభాగాలు

నెలకొల్పాలనే సంకల్పం

హైదరాబాద్, ఆగస్టు 26:— అనాథ స్త్రీలకు, పిల్లలకు పునరావాససౌకర్యం కల్పించి, వారు ఉచితరీతిని జీవించేమార్గం ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరమని శనివారంరాత్రి పరిశ్రమలమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య, రవాణామంత్రి శ్రీ గురుమూర్తి సూచించారు.

బాల్కన్—జి—బారీ కార్యక్రమానికి శ్రీ గురుమూర్తి ప్రారంభోత్సవం జరిపారు. యూసూఫ్‌పురా మహిళల వర్క్‌షాపు సిటీ కేంద్రం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమాల అమలుకు విదేశాల, ప్రత్యేకించి ప్రపంచ సంస్థ సహాయం పొందడంతో సరిపోదనీ, దేశంలో భాగ్యవంతులు ఉదారంగా ఇట్టికార్యక్రమాలను నిర్వహించే సంస్థలకు విరాళా లివ్వాలనీ శ్రీ గురుమూర్తి సూచించారు.

విదేశ సహాయంపై ఎల్లప్పుడూ ఆధారపడి ఉండకుండా దేశంలోనే తగు ఆధారాలను ఏర్పాటు చేసుకోవాలని డాక్టర్ లక్ష్మీనరసయ్య పేర్కొన్నారు.

శ్రీమతి జడ్. ఆర్. రంజి, కెనడానుంచి వచ్చిన కానుకలను పంచిపెట్టారు. శ్రీమతి ఏ. వాహబుద్దీన్ అహమ్మద్ స్వాగతంచెప్పారు.

నగరంలో బాల్కన్—జి—బారీవిభాగాలు మరో నాలుగు ఏర్పాటుచేయాలనే సంకల్పం కలదని ఆమెతెలియజేశారు.

బాల్కన్—జి—బారీ తరఫున సరిహద్దులో సైనికులకు ఉన్నిదుస్తులు విరాళంగా సమర్పించబడ్డాయి.

శ్రీ రహ్మత్ ఆలీ అభినందనలు తెలిపారు.

హైద్రాబాద్-భీమవరాలకు సరాసరి బోగీ

నడపాలని రైల్వే అధికారికి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 26:— హైదరాబాద్ నుంచి భీమవరం వరకూ సరాసరి ప్రయాణం చేయడానికి వీలుగా ఒక బోగీని ఏర్పాటుచేసే ప్రతిపాదనను బుట్టదాఖలు చేయవద్దని భీమవరం రైల్వేస్టేషన్ సలహాసంఘం సభ్యులూ, సర్కార్స్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరూ అయిన డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రి నిన్న ఇక్కడ డివిజనల్ కమ్మర్షియల్ సూపరింటెండెంటు శ్రీ డి. జగన్నాథంకు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

నరసాపురం, భీమవరంల నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణీకులు నిడదవోలులోగాని,తాడేపల్లిగూడెంలోగాని టిక్కట్లు కొనుక్కోవాల్సి వస్తున్నదనీ, అందుచేత ఇందుకు భీమవరంనుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణీకుల సంఖ్యా వివరాలను పరిగణనలోనికి తీసుకోవడం తగదనీ ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ జగన్నాథం ఈవిషయమై శ్రద్ధగా పరిశీలించగల నన్నారు.

రక్షణసామగ్రి ఉత్పత్తికై ఆస్ట్రేలియా సహకారం

త్వరలోనే అచ్చటకు భారతప్రభుత్వ అధికారుల బృందం పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 26:— రక్షణ పరికరాల ఉత్పత్తిని అధికంగా సాధించే నిమిత్తం ఆస్ట్రేలియా సాంకేతిక నిపుణుల సహకారాన్ని పొందడంకోసం భారత ప్రభుత్వ అధికారుల ప్రతినిధివర్గం త్వరలోనే ఆస్ట్రేలియాకు పయనమై వెడుతున్నది.

లోక్‌సభలో నేడొక సభ్యుని ప్రశ్నకు సమాధానంచెప్తూ, రక్షణమంత్రి శ్రీ రఘురామయ్య పై విషయాన్ని తెలియ జేశారు. 1963 జూలైలో ఆస్ట్రేలియా సాంకేతిక నిపుణులదళం, భారతదేశానికి వచ్చినదని, ఏ యే విషయాలలో తాము సహకరించగలరో, వారు భారత దేశానికి వివరించారని, ఆస్ట్రేలియా సహాయాన్ని మనం వినియోగించుకోగలమని ఆయన తెలియ జేశారు.

ఆస్ట్రేలియా నిపుణులతో మన ప్రతినిధివర్గం, యావత్ రక్షణ ఉత్పత్తిని గురించి చర్చించగలదని, ఆయన వివరించారు. ఏ విషయంలో ఆస్ట్రేలియా సహకారాన్ని మనం స్వీకరించవలసి వుంటుందీ ఆ చర్చలలోనిర్ధారించబడగలదని ఆయన అన్నారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిపై ఎన్నికల పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 26:— నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఎన్నిక చెల్లనేరదని దాఖలుచేసిన పిటిషన్‌ను ఏక సభ్య ఎన్నికల ట్రిబ్యునల్ న్యాయమూర్తి శ్రీ ఏ. శ్రీనివాసాచారి నేడు కొట్టివేశారు.

నమ్మినబంటు 'డెట్టాల్'

ఆమె దేహ ఆరోగ్య అవసరాలకు

మీ దేహ ఆరోగ్య అవసరాలకు 'డెట్టాల్' ఎల్లప్పుడూ నమ్మదగినది. డెట్టాల్-ప్రపంచ మంతటా నమ్మిక క్రిమిసంహారిణి. క్రిములకు ప్రాణాంతకమైనా, సున్నితమైన శరీర ధాతువులకు చర్మానికి హానిచేయదు.

'డెట్టాల్' ఎటువంటి క్రిమిదోషమూ సోకకుండా తోడ్పడి మిమ్ము కాపాడును.అవాంతరాలకు గురికాకండి. "స్త్రీల ఆధునిక ఆరోగ్య విధానము" అను యీ చిన్న పుస్తకాన్ని వుచితంగా పంపమని వ్రాయండి.

మీరు స్నానంచేసే నీటిలో 'డెట్టాల్'ను చేర్చి సుఖాలితమా పొంది హాయిఅనుభవిస్తూ నీటిలోవేసి గొంతు పుక్కిలిస్తున్నా. పుక్కిలించినా గొంతునొప్పిని, నున్నసమను విరిగిపోయినా, తెగినా, దెబ్బతిన్నా వెంటనే 'డెట్టాల్' రాయండి. క్రిమిదోషాన్ని సోకనీయదు.

DL 5 అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపితం) JWTAEL 4736A

చౌకపారుకు లోభించితే-చాలా దుఃఖం నిక్కం!

'లంగర్ గుర్తు' ప్లైవుడ్ ఉపయోగించేవారికి ఈ వాక్యం అనువర్తించదు! ఇంత శ్రేష్ఠమైన ప్లైవుడ్ ఇంతకు ముందెప్పుడూ మనం చూచియుండలేదు. దీని దృఢత్వం, మన్నిక, అత్యంత సొగసు, పొగడ శక్యంకాదు. దీనితో ఏ సామానునైనా, అతి సులభంగాను, అనుకూలంగాను నిర్మించవచ్చు. ఎన్ని సంవత్సరాలు వాడుకలో వున్నప్పటికీ, దాని సొగసు చెక్కు చెదరదు. అందుచేతనే మా ఖాతాదారులు సర్వదా సంపూర్ణ సంతుష్టినొంది మా పనితనాన్ని వేనోళ్ళ పొగడుదురు.

- 'లంగర్ గుర్తు' ప్లైవుడ్ ప్రతీ పలకయున్ను చదునుగాను, తిన్నగాను వుంటుంది — చక్కని ముగింపు గలిగివుంటుంది— పనిచేయుటకు సులభం — మేజాబల్లలు, కుర్చీలు, మంచములు, పార్టిషన్ హద్దులు, ప్యానెల్లింగ్, డ్రెస్సింగ్ బల్లలు, బీరువాలు, మొదలైనవి నిర్మించుటకు దివ్యమైనది. అత్యంత పొదుపును, అధిక లాభాలను గలిగిస్తుంది.

'లంగర్ గుర్తు' ప్లైవుడ్‌తో నిర్మించబడిన ప్రతీ సామానూ, చాలా మంచిది, మన్నికైనది.



దీ ఇండియన్ ప్లైవుడ్ మేన్యుఫేక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, 8. వల్లాస్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి-1

SRB/IPTF/TL101

బ్రాంచి ఆఫీసు: బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, కెంపెగౌడ రోడ్డు, బెంగుళూరు-9

రిప్రెజెంటేటివ్‌లు

బెస్టై అండ్ కం. ప్రై. లిమిటెడ్, పోస్టుబాక్సు నం. 41,183/184, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్ 3 టెలిఫోన్: 74843
హార్బర్ ఎప్రోచ్ రోడ్డు, విశాఖపట్నం. టెలిఫోన్: 715. 15/5801, తిలక్ వీధి, కాకినాడ. టెలిఫోన్ 39.
22/235, శివాలయం రోడ్డు, గవర్నర్‌పేట, బకింగ్‌హాంపేట పో. ఆ., విజయవాడ 2. టెలిఫోన్

కుటుంబ నియంత్రణా కార్యక్రమాలు

పంచవర్ష ప్రణాళికలకు సహాయకారి కాగలవని డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 26:— కుటుంబనియంత్రణ కార్యక్రమాలు పంచవర్ష ప్రణాళికలను జయప్రదంగా అమలుపరచడానికి సహాయకారికాగలవని ప్లానింగ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నిన్న ఇక్కడ వక్కాణించారు.

నైతిక, సాంఘిక పారిశుద్ధ్యసంఘం ఆధ్వర్యాన "విద్యార్థులకు సలహా" అనే విషయంపై ఏర్పాటు చేసిన సదస్సుకు మంత్రి అధ్యక్షతవహించారు. గాంధీ వైద్య కళాశాలలో ఈ సదస్సు జరిగింది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలుపరచడానికి మరికొందరు మహిళా కార్యకర్తలు పూనుకోవాలని మంత్రి సూచించారు.

చాలాగ్రామాలలో ఇటీవల కుటుంబ నియంత్రణపట్ల ప్రజలు శ్రద్ధాసక్తులు ప్రకటిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. కుటుంబనియంత్రణకు సంబంధించిన సమాచారం తెలుసుకోడానికి పల్లె ప్రాంతాలలో ప్రజలు ముందుకు రావాలని మంత్రి సూచించారు.

విద్యార్థులకు సలహా అవసరం

వ్యామోహంలో పడకుండా విద్యార్థులకు ముందుగాసలహా యిచ్చేకార్యక్రమాన్ని అమలు పరచడం ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. క్రమ విధానంలో ఇరవై సంవత్సరాలలోపు విద్యార్థులకు సలహా యివ్వాలన్నారు. ఆసందర్భంగాఅవసరమైన విషయాలను విద్యార్థులకు బోధించాలన్నారు.

కుటుంబ నియంత్రణకార్యక్రమాలకు, తదితర సాంఘిక కార్యక్రమాలకు తగు ప్రాధాన్యం నిర్ణయించడానికి ప్లానింగు శాఖ కూడాప్రయత్నిస్తున్నదని మంత్రి వెల్లడించారు. కుటుంబ నియంత్రణకార్య క్రమాలకు కేటాయించిన నిధులు, ఇతర కేటాయింపులతోపోల్చిచూస్తే, చాలా తక్కువేనని మంత్రి అంగీకరించారు. అయితే ముందు ముందు ఈ కేటాయింపు హెచ్చింపబడుతుందని తెలియ జేశారు.

ఈ రంగంలో సేవ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు తగు సహాయం చేయడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

డాక్టర్ మోహిత్ సేన్, శ్రీమతి భగవాన్‌దాస్, శ్రీమతి విద్యాసాగర్, కుమారి డి. రాధాకృష్ణన్ తాము రచించిన వ్యాసాలు చదివారు.

శ్రీమతి భగవాన్‌దాస్ అభినందనలు తెలిపారు.

నాటక విద్యా సప్తాహం

హైదరాబాద్‌లో సెప్టెంబరు 2వ తేదీనుంచి

హైదరాబాద్, ఆగస్టు 26:— వై. ఎం. సి. ఏ. హాలులో సెప్టెంబరు రెండవతేదీ నుంచి నాటకవిద్యా సప్తాహం జరుగుతుంది. మంత్రి శ్రీ అప్పారావు ఈ సప్తాహానికి ప్రారంభోత్సవం చేస్తారు.

నాటక సాహిత్యం, (రంగస్థలం) వేషధారణలు, ఫోటోలు, దుస్తుల ప్రదర్శన కూడా ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడుతుంది.



ఎన్. సి. సి. కేడెట్లకు తుపాకి శిక్షణ

బందరులో

బందరు, ఆగస్టు 24:— ఆంధ్ర ఎన్. సి. సి. బెటాలియన్, 64 వ రైఫిలు బెటాలియన్ల సంయుక్త ఆధ్వర్యాన హిందూ కళాశాల మైదానములో ఎన్. సి. సి. కేడెట్లకవాతు ప్రదర్శన జరిగింది. దీనికి శ్రీ తాతారావు ఆఫీసరు ఇన్ చార్జి అధ్యక్ష్యం వహించారు.

ప్రిన్సిపాలు డాక్టర్ ఎం. గౌరీపతిశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ బి. ఆర్. పశుపతిరావు జిల్లా సెషన్సుజడ్జి రైఫిల్ బెటాలియన్ ప్రారంభోత్సవం చేశారు.

[illegible] జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యమును, దేశంలో ఉన్న యుద్ధ పరిస్థితి దృష్ట్యా యువకుల కర్తవ్యాన్ని గూర్చి ఎన్. సి. సి. [illegible] ప్రసంగించారు. [illegible] 64 బెటాలియన్ [illegible].

చీరాలలో నిర్బంధ సైనిక శిక్షణ ప్రారంభం

చీరాల, ఆగస్టు 20:— ద్వితీయ, తృతీయ కాలేజీ విద్యార్థులందరికీ నిర్బంధ సైనికశిక్షణకు ప్రారంభోత్సవం స్థానిక వి. ఆర్. ఎస్. వై. ఆర్. ఎన్. కాలేజీ మైదానంలో గత గురువారంనాడు జరిగింది. ఇక్కడ కాలేజీ, హైస్కూలు, విద్యార్థులు 900 మంది ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. లెఫ్టినెంట్ ఎం. డి. ముత్తు (ఐ. ఎన్. ఆఫీసరు కమాండింగ్ 14 ఎ ఆంధ్ర నావల్ యూనిట్) కేడెట్లచేత ప్రమాణస్వీకారం చేయించారు.

కాలేజీ ప్రిన్సిపాలు డాక్టర్ టి. రామారావు ప్రసంగిస్తూ, విద్యాభ్యాసానికితోడు సైనికశిక్షణ కూడాపొందినప్పుడేవిద్యసమగ్రంకాగలదనిచెప్పారు. విద్యాభ్యాసంలో సైనికశిక్షణ ముఖ్యభాగమన్నారు. సర్వతంత్ర స్వతంత్ర ప్రజాస్వామ్య దేశంలో అర్హతగలపౌరులను తర్ఫీదుచెయ్యడానికి ఈసైనిక శిక్షణ ఉద్దేశించబడిందని ఆయన చెప్పారు.

ఇంతకుముందు జాతీయపతాకం ప్రతిష్ఠింపబడింది.

అదిభట్ల నారాయణదాసు వర్ధంతి

హరికథా పితామహుడు అదిభట్ల నారాయణదాసు వర్ధంతి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరిగింది. పండిట్ ఈశ్వర సత్యనారాయణశర్మ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ నారాయణాచార్యులు సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ వి. వెంకటరమణ శ్రీ సోమేశ్వరశర్మ నారాయణదాసు హరికథా సాహిత్యాన్ని గురించి ముచ్చటించారు.

క్షేత్రయ్య జీవిత చరిత్ర ఆవిష్కరణ

ఇల్లెందు వర్ధంతిసభలో

ఇల్లెందు, ఆగస్టు 20:— ఖమ్మంజిల్లా ఇల్లెందుగ్రామంలో ఇటీవల శ్రీ త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవ సభ ఆధ్వర్యాన క్షేత్రయ్య త్రిశతవర్ధంతి మహోత్సవాలు జరిగినవి. ఇల్లెందు తాలూకా తహసీల్దార్ శ్రీ దయాకరరావు జ్యోతిని వెలిగించి ఉత్సవములను ప్రారంభించారు.

ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తాతినేని లోకేశ్వరరావు క్షేత్రయ్య పటావిష్కరణము గావించారు.

శ్రీ పువ్వాడ వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి క్షేత్రయ్యపదముల ప్రాశస్త్యమును, వాటియందలి సరసానుకూలతనుగూర్చి ప్రసంగించారు. పిదప ఉన్నత పాఠశాలోపాధ్యాయులు శ్రీ కొంపెల్ల కృష్ణమూర్తి రచించి "క్షేత్రయ్య" జీవిత చరిత్రను ప్రధానోపాధ్యాయులు లోకేశ్వరరావు ఆవిష్కరించారు. గ్రంథమునందలి ముఖ్య శీర్షికలు రచయిత చదివి వినిపించారు. ఉన్నతపాఠశాల తెలుగు పండితులు శ్రీ ఉప్పల రాజగోపాలం గుప్త, బాలికోన్నతపాఠశాలతెలుగు పండితులు శ్రీ ఎస్. నారాయణాచార్యులు క్షేత్రయ్యనుగూర్చి ఉపన్యసించిరి. శ్రీ చివలూరి లక్ష్మీనరసింహాచార్యులు క్షేత్రయ్యపదములను పాడి వినిపించారు. ఆవిష్కరింపబడిన "క్షేత్రయ్య" జీవిత చరిత్ర అచ్చువేయించి యిచ్చుటకు శ్రీ దయాకరరావు (తహసీల్దార్) అబ్దుల్‌వాహిద్ సాహెబ్‌మునిసిపల్ చైర్మన్ ప్రధానోపాధ్యాయులకు వాగ్దానం చేశారు.

క్షేత్రయ్య చిత్రపటమును స్థానికోన్నతపాఠశాల డ్రాయింగ్ మాస్టరు బఖావుల్లాఖాన్ చిత్రించియిచ్చారు.

శ్రీపువ్వాడవెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ కల్లూరి వెంకటసుబ్రహ్మణ్య దీక్షితులు క్షేత్రయ్య పదములందలి శృంగారరసమునుగూర్చి ఉపన్యసించారు. కవి సమ్మేళనం జరిగినది. ఇందు సర్వశ్రీ, కల్లూరు వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు, శ్రీ చివలూరి లక్ష్మీనరసింహాచార్యులు, శ్రీకొంపెల్లకృష్ణమూర్తి ఉప్పల రాజగోపాలం గుప్త శ్రీ బి. శేషుభూషణరావు వకీలు. ఎస్. నారాయణాచార్యులు, శ్రీ జి. వి. సుబ్బారావు, శ్రీ కె.సుబ్బారెడ్డి శ్రీ శంకరశాస్త్రి, అబ్దుల్‌సత్తార్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

14వ తేదీని గాన విద్వాన్ బి. శంకరశాస్త్రి గాత్ర కచేరీ చేశారు. బాలికోన్నతపాఠశాల బాలికలకు భగవద్గీతా పఠన పరీక్షలు నిర్వహించారు.

సాయంత్రం పెమ్మరాజు ప్రొఫెసర్‌చే క్షేత్రయ్య పదగానము పాటకచేరి జరుపబడింది. పిదప శ్రీ చివలూరి లక్ష్మీనరసింహాచార్యులవారిచే హరికథా కాలక్షేపము జరుపబడినది.

కార్యదర్శి శ్రీ గొట్టుముక్కల సుబ్బారావు కృతజ్ఞతాంజలులను సమర్పించారు.

ఖమ్మంలో క్షేత్రయ్య వర్ధంత్యుత్సవం

ఖమ్మం, ఆగస్టు20:—స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సుప్రసిద్ధ ఆంధ్ర వాగ్గేయకారుడు శ్రీక్షేత్రయ్య త్రిశతవర్ధంత్యుత్సవముజరుపబడింది. సభకు ఖమ్మంజిల్లా కలెక్టర్ శ్రీఅవదుల్లాయూద్ అధ్యక్షత వహించారు. గాయత్రీపీఠాధిపతులు శ్రీవిద్యా శంకర భారతీ స్వాములవారు పర్యవేక్షణ జరిపారు.

స్థానిక రచయిత శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు క్షేత్రయ్య పదరచనా పద్ధతినిగురించి ప్రసంగించారు. ఆంధ్రవాగ్గేయకార చరిత్రలో క్షేత్రయ్యకు అజరామరమైన స్థానం వున్నదనీ, అసదృశ ప్రతిభాశాలియైన ఈ మహనీయునికి మన ఆంధ్ర దేశంకలకాలం కృతజ్ఞమై వుండగలదనీ అన్నారు. ఆంధ్ర వాగ్గేయకారత్రయముఖ్యులలో క్షేత్రయ్యది ప్రథమస్థానంగా పరిగణించబడవలసివున్నా ఆయనకుఇంత వరకు అట్టి స్థానం లభింపజేయకపోవడానికి కారణం మనఉపేక్షాభావమేనని శ్రీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

జిల్లా రచయిత సంఘాధ్యక్షులు శ్రీహీరాలాల్‌మోరియా ప్రసంగిస్తూ "సంస్కృతంలోని భక్త శ్రీ జయదేవుని గీతాలకు ఎంత విశిష్టత వుందో తెలుగులో శ్రీ క్షేత్రయ్య పదాలకు అంత విశిష్టతవుంది. జయదేవ కవి ప్రభావం క్షేత్రయ్యపై బాగా వున్నట్లు గోచరిస్తుంది. సంప్రదాయబద్ధమై, సరళసుందరమైన ఈతని పదరచనా పద్ధతి అనన్యసామాన్యమైనది. మహమ్మదీయ నవాబుల రసహృదయాల్ని కూడా ఆకట్టుకున్న క్షేత్రజ్ఞాని కళాప్రతిభసామాన్యం కాదు. కూడా. ఈ ప్రసిద్ధ వాగ్గేయకారుని పదరచన సంగీత లోకంలో శాశ్వతంగా నిలిచిపోగలదన్నారు.

జాతీయ సమగ్రాభివృద్ధికి రాజకీయ చైతన్యంతోపాటు, సాంస్కృతిక వికాసం కూడా అత్యంతావశ్యకము. సామాజికవైన్నత్యం బాహ్య దృష్టి తోపాటు ఆధ్యాత్మిక అంతర్దృష్టితోపాటు ఆధ్యాత్మిక అంతర్దృష్టి ముఖ్యావసరం సౌందర్య దృష్టి. కళోపాసన ఆత్మానంద హేతువులు. క్షేత్రయ్య యావద్భారతదేశానికి ఆదర్శప్రాయుడైన దామూర్తి అని శ్రీ మోరియాపేర్కొన్నారు. శ్రీ యజ్ఞం విశ్వనాథం గుప్త క్షేత్రయ్య ప్రశంసా పద్యాలు వినిపించారు. (మ. వి.)

గుడివాడలో

గుడివాడ, ఆగస్టు 24:— క్షేత్రయ్య త్రిశతవర్ధంత్యుత్సవాలు గుడివాడలో శ్రీ రామవిలాస సభ ఆధ్వర్యాన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో సబ్‌జడ్జి శ్రీ కె. హెచ్. భూషణరావు అధ్యక్షతను జరిగినవి.

అధ్యక్షులు క్షేత్రయ్య గొప్పతనం గురించి చెప్పారు. ఆయన రచించిన పదము లన్నింటిని సేకరించుట ఆంధ్రుల ప్రథమ కర్తవ్యమన్నారు. శ్రీ వెంపరాల చినరామస్వామి క్షేత్రయ్య జీవిత విశేషములను వివరించారు. శ్రీ మాచిరాజు వెంకట కృష్ణశర్మ క్షేత్రయ్య రచనా విధానమును అందలి ప్రత్యేకతను తెలియజేశారు. వారి రచనలో శృంగార భూయిష్ఠమైన పదము లున్నవని వాటిని విసర్జింపవలెనని చేసే వాదంలో సబబు లేదన్నారు.

శ్రీవేదం రామబ్రహ్మ మాట్లాడుతూక్షేత్రయ్య పదములలోని మాధుర్యము [illegible]

విజయవాడలో వైద్య కళాశాల

స్థాపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

పటమటలంక, ఆగస్టు 26:— పటమటలంకలో 18వ తేదీ ఉదయం శ్రమదానం జరిగింది. ఇందు ఉపాధ్యాయులు, విద్యార్థులు, రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మురుగు కాల్వల తాలూకు సిమెంటు తూములలో పేరుకొన్న మట్టిని తీసివేసి, మురుగు పారుదలకు ఏర్పాట్లు చేసినారు. అగ్నికుల క్షత్రియుంపేటలో 2 వీథులు, పద్మశాలీల పేటలో 1 వీథి, రజకపేటలో 1 వీథి వెరసి 4 వీథులు పూడ్చి చెత్తను ఎరువుగా భద్రపర్చినారు.

అనంతరం శ్రీ సైకం సుబ్బారావు అధ్యక్షతను సభ జరిగింది. శ్రీయుతులు జాస్తి భాస్కరరావు తంగిరాల కృష్ణప్రసాద్, వి. పరశురామరాజు, కె. వెంకటేశ్వరరావు వగయిరాలు పొదుపు—దాని ప్రాముఖ్యం గురించి మాట్లాడారు.

విజయవాడలో హాస్పిటలు కట్టుటకు ఆంధ్రప్రభుత్వమువారు లోగడ సుమారు 90 యకరముల భూమిని ఆయోలాకాలేజి సమీపములో యెక్వయిరు చేసివున్నారు. సదరు భూమిలో వెంటనే హాస్పిటలు. మెడికలు కాలేజి స్థాపించవలసినదిగా కోరుతూ తీర్మానించడమయినది.

పటమటలంక శ్రీ కోదండరామ దేవాలయ ధర్మకర్తలు, గ్రామసేవకులు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, శ్రీ అవనిగడ్డ సత్యనారాయణ మృతికి సంతాపతీర్మానం చేశారు.

తమిళులు, కన్నడిగులుకూడ తెలుగు నేర్చుకొన్నారని, అదియే వారి రచనలలోని గొప్పతనము చాటుచున్నదన్నారు.

కార్యదర్శి శ్రీ గడ్డమణుగు సీతారామాంజనేయులు అంత్యాభివందనములతో కార్యక్రమం ముగిసినది. (మ. వి.)

బందరులో

బందరు, ఆగస్టు20:—స్థానికరోటరీ సమావేశంలో శ్రీ చాగంటి అచ్యుతలింగం పంతులు, క్షేత్రయ్య జీవితవిశేషాలను పేర్కొంటూ వారి అపూర్వపదాలను కొన్నిటిని గానం చేశారు. త్యాగరాజ కృతులుకూడ పాడారు.

శ్రీ తురగా వెంకటరావు గవర్నమెంటు ప్లీడరు శ్రీ అచ్యుతలింగంను ఎరుకపరిచారు. పెక్కురు రోటరీసభ్యులు శ్రీయుతులు శ్రీ పేటూరి కామేశ్వరరావు అడిషనల్ సెషన్సుజడ్జి ప్రభృతి అతిథులు వచ్చారు. రోటరీ అధ్యక్షుడు శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి అధ్యక్షత వహించారు.

పర్చూరులో

చీరాల, ఆగస్టు24:— ఇచ్చటికి 12 మైళ్ల దూరంలో నున్న పరుచూరులోని వై. ఆర్. హైస్కూలులో క్షేత్రయ్య త్రిశతవర్ధంతి జరిగింది. శ్రీ సి. రామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. "ప్రఖ్యాత సంగీత సాహిత్యవేత్త, సరసశైలీవిశేషంతోపదాలల్లినభక్తకవి శ్రీక్షేత్రయ్య" అన్నారు శ్రీ రెడ్డిగారు.

భారత కవిత్రయంవలె అన్నమయ్య,క్షేత్రయ్య త్యాగయ్య గేయకవిత్రయము వంటివారు వారిలో అన్నమయ్య తరువాత రెండవ స్థానాన్ని అలంకరింపదగిన వారు క్షేత్రయ్య అని శ్రద్ధాంజలి సమర్పించారు, శ్రీబృందావనరంగాచార్యులు.

శ్రీయుతులు ఇక్కుర్తి కోదండరామయ్య, ఆర్. ఎన్. విప్పయ్య కూడా ప్రసంగించారు.

'ఆంధ్రప్రజకు ఆత్మీయుడు శ్రీ ప్రకాశం'

శ్రీ తెన్నేటి జోహార్లు

విశాఖపట్నం, ఆగస్టు 26—ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు జీవితంలోని ఉత్తేజకరమైన ఘట్టాలను గురించి శాసన సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం గతశుక్రవారం యిక్కడ జరిగిన సభలో వివరించిచెప్పారు.

శ్రీ ప్రకాశం జన్మదినోత్సవ సందర్భంలో యిక్కడ సభ ఏర్పాటు చెయ్యబడింది. సభకు శ్రీ విశ్వనాథం అధ్యక్షతవహించారు. ప్రకాశం అంటే ఆంధ్రప్రజానీకానికి ఎంతటిఆత్మీయులో నిరూపించడానికి అధ్యక్షులు ఎన్నో ఉదంతాలను పేర్కొన్నారు. ఆయన శ్రీ ప్రకాశం ఔదార్యాన్ని దీక్షనీ వర్ణిస్తూ, అవమానీయుడు వేసిన ప్రాతిపదికపైనే నేటి ఆంధ్రప్రదేశ్ నిర్మితమైనదని వచించారు.

సభికులకు శ్రీ నిష్కల సోమయాజులు (యం. ఎల్. సి) స్వాగతవాక్యాలు పలికారు. శ్రీయుతులు దివాకర్ల రామమూర్తి, టి. వి. రాఘవాచారి, కె. ఎస్.శాస్త్రి ఉపన్యసించారు. శ్రీ వీరాస్వామి తాను ఆంధ్రకేసరిపై వ్రాసిన పద్యాలు చదివారు. శ్రీ భరద్వాజ వందన సమర్పణ చేశారు.

ఆంధ్రకేసరి కాంస్య విగ్రహం

గోదావరి స్టేషన్‌వద్ద ప్రతిష్ఠించడానికి మునిసిపాలిటీ నిర్ణయం

రాజమండ్రి, ఆగస్టు 26:— ఆంధ్రకేసరి యువజనసమితి ఆధ్వర్యాన మొన్న సాయంకాలం మునిసిపల్ కౌన్సిల్ హాలులో మునిసిపల్ చైర్మన్ శ్రీ నిడమర్తి వెంకట నరసింహం అధ్యక్షతను ఆంధ్రకేసరి స్వర్గీయ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 91 వ జన్మదినోత్సవం జరుపబడింది.

శ్రీ నరసింహం తన అధ్యక్షోపన్యాసంలో "ఆంధ్రదేశానికి, యావద్భారతానికి తన నిరుపమాన ధైర్య సాహసాలతో నిశ్చలమైన దేశభక్తితో కీర్తి ప్రతిష్ఠ లార్జించినవారు ప్రకాశం పంతులుగారు. ఆయన చాలాకాలం రాజమండ్రిలో వివిధ రంగాలలో ప్రజాసేవచేసి, రాజమండ్రి ప్రతిష్ఠనుకూడా పెంచారు. ఆయన కాంస్య విగ్రహాన్ని రాజమండ్రి మునిసిపాలిటీ గోదావరి స్టేషన్‌వద్ద ప్రతిష్ఠించ మున్నదని" అన్నారు.

శ్రీ క్రొవ్విడి లింగరాజు "ప్రకాశం పంతులు దేశ స్వాతంత్ర్యంకోసం, ప్రజాభ్యుదయం కోసం సాగించిన పోరాటాలు ఆంధ్రప్రజాహృదయంలో కలకాలం నిలిచిపోగలవు. నిర్భయంగా మనసులో వున్నది వున్నట్లు చెప్పేధైర్యం మనం ఆయనవుంచినేర్చుకో వలసిన విషయం" అన్నారు.

శ్రీ వరదా బ్రహ్మానందంఇలాచెప్పారు." ప్రజల నిత్య జీవితావసర వస్తువులు సక్రమమైన ధరలకు దొరికేటట్లు ఉత్పత్తిదార్లకు సరియైన ధర కిట్టేటట్లు శ్రీ ప్రకాశం పంతులుపెట్టిన ఉత్పత్తి వినియోగదార్ల సహకార సంఘాలను స్వార్థంకోసం ఆరోజున కొంతమంది దెబ్బతీశారు. నేటికైనా వారియందు భక్తి ప్రపత్తులు ప్రకటించే ప్రజానాయకులు వాటిని పునరుద్ధరించి, నిత్యావసర వస్తువులు విపరీతంగా పెరిగిపోయిన యీ కాలంలో వాటి సక్రమ నిర్వహణకు పూనుకొంటే చాలా మంచిది"

శ్రీయుతులు పాలకోడేటి సూర్యప్రకాశరావు, మద్దూరి శివరామ కృష్ణయ్య, జి. రాజన్న, శ్రీపాద పట్టాభి, ఆర్. సీతారామస్వామి, వి.ఎల్.ఎస్. వెంకట్రామయ్య ప్రభృతులు పంతులుగారి జీవితంలోని వివిధ ఘట్టాలను స్పృశిస్తూ ప్రసంగించారు.

శ్రీ వై.వి. సుబ్బారావు సభారంభంలో స్వాగతం చెప్పారు. శ్రీ ఎం. గణపతి వందన సమర్పణ చేశారు.

స్వర్ణ సత్రంలో

ప్రకాశం పంతులుగారి జన్మదినోత్సవం స్వర్ణ సత్రంలో డాక్టర్ ఎస్. సి. కృష్ణమాచార్యుల అధ్యక్షతను జరిగింది.

డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు శ్రీ పంతులు గారి మహోన్నతమైన రాజకీయ జీవితాన్ని బహుముఖంగా ప్రశంసించి,త్యాగానికి, దేశభక్తికి ఆయనకు ఆయనేసాటి అనీ ఎన్ని ఆపదలు వచ్చినా, ప్రకాశంగారు ప్రజాసేవలో బ్రతికివున్నవాళ్ళ ముందే వుంచున్నారని చెబుతూ ప్రకాశంగారి జీవితంలో సంఘటిల్లినఅనేకరాజకీయ, సాంఘిక సంఘటనలను గురించి చెప్పారు.

శ్రీయుతులు వి. ఎల్.ఎస్. వెంకట్రామయ్య జి. రాజన్న, శ్రీపాద పట్టాభి, ఎస్. విశ్వపతి కూడా ప్రకాశం పంతులు జీవిత విశేషాలను గురించి ధైర్య స్థైర్యాలను గురించి ప్రసంగించారు.

శ్రీ ఎం. వి. కృష్ణారావు సభారంభంలో స్వాగతం చెప్పారు. శ్రీ వి. సుబ్బారావు వందన సమర్పణ గావించారు. (మ. వి.)

శ్రీ టేక్‌చంద్ కమిటీ సిఫారసులు

వచ్చే డిశంబరునాటికి ప్రభుత్వానికి అందగలవని కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు26:— మద్యనిషేధవిధానాన్ని పరిశీలించడానికి నియమింపబడిన 'టేక్ చంద్ కమిటీ' తన నివేదికను వచ్చే డిశంబరు నెలాఖరుకు ప్రభుత్వానికి సమర్పించగలదని నేడు లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్, శ్రీ యశ్‌పాల్‌సింగ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ తెలియజేశారు.

మద్య నిషేధాన్ని రద్దు చేయరాదని ఈ సంఘం సిఫారసుచేయరాదని ముందుగానేప్రభుత్వం షరతు విధించిన మాటనిజమేనాఅని శ్రీ హెచ్.వి. కామత్ ప్రశ్నించగా కార్మికమంత్రి శ్రీ నందా జోక్యం కలుగజేసుకుని మద్యనిషేధాన్ని జయప్రదంగా అమలు జరపడానికే ప్రభుత్వం నిశ్చయించినదనీ, అందుకోసం అవసరమైన సూచనలు ఇవ్వమనే ఈ సంఘం ఏర్పాటైనదనీ అన్నారు.

శాసనసభ సమావేశం అనంతరం బీహార్ మంత్రివర్గంలో మార్పులు

జరుగవచ్చునని ముఖ్యమంత్రి సూచన

పాట్నా, ఆగస్టు 26:—'తనకు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా పార్టీ సేవకు విడుదల కావాలని వున్నదనే అభిప్రాయాన్ని బీహార్‌ముఖ్యమంత్రి శ్రీవినోదానంద్‌ఝా నిన్న ఇక్కడకు ఢిల్లీనుంచి తిరిగి రాగానే పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ వ్యక్తం చేశారు.

ఢిల్లీలో జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న తర్వాత ఆయన పాట్నా తిరిగి వచ్చారు.

వచ్చే శాసనసభ సమావేశంవరకూ బీహార్ మంత్రివర్గంలో మార్పులు జరగడం సాధ్యంకాకపోవచ్చును. అని ఆయన సూచించారు.

యావత్తు విషయమూ బీహార్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కన్వీనరు శ్రీ రాజేంద్రమిశ్రతోనూ, మంత్రివర్గ సభ్యులతోనూ చర్చించి నిర్ణయించవలసియున్నదని ఆయన చెప్పారు.

మీ తర్వాత ముఖ్యమంత్రి కాగలవారి పేరు ఏదైనా కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి సూచించారా అని ప్రశ్నించగా—నేను అలాంటి సూచన ఏదీ చేయలేదనీ, ఈ విషయాన్ని తిరిగి పదిరోజులలో ఢిల్లీ వెళ్లినప్పుడు తాను చర్చించవచ్చునని శ్రీ ఝా చెప్పారు.

ఇండియా వైఖరిపట్ల పశ్చిమరాజ్యాల సంతృప్తి

జనరల్ తిమ్మయ్య వివరణ

మద్రాసు, ఆగస్టు25:—భారత— చైనాల మధ్య ఏర్పడిన సంఘర్షణ ప్రజాస్వామ్యం, నియంతృత్వాలమధ్య ఏర్పడిన సంఘర్షణ అని పశ్చిమరాజ్యాలు గ్రహించినవని జనరల్ తిమ్మయ్య నిన్నఇక్కడ పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

యుద్ధ వ్యూహ రచనకు సంబంధించిన లండన్ సంస్థ అమెరికాలోని లాస్ ఏంజలస్‌లో ఏర్పాటు చేసిన ఒక సభకు హాజరైన తిమ్మయ్య జనరల్ తిమ్మయ్య నిన్న ఉదయం తిరిగిఇక్కడికి వచ్చేశారు.

పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఆయన, భారత ప్రభుత్వం సుస్థిరంగా ఉన్నదని, ప్రజాస్వామ్యంపట్ల భారత ప్రజలు బద్ధకంకణులై ఉన్నారన్న విషయం కూడా పశ్చిమ రాజ్యాలు అవగతం చేసుకున్నవని తెలియ జేశారు. ఇండియాకు కనుక దుస్థితివస్తే, ఆగ్నేయ ఆసియా అంతటికీఅట్టి పరిస్థితివచ్చినట్లే—నని వారు సామాన్యంగా భావిస్తున్నారని కూడా ఆయన చెప్పారు.

ఆగ్నేయ ఆసియాలో పెక్కు దేశాలు—ఒక్క చైనా తప్ప తక్కిన దేశాలు లాస్ ఏంజలస్ మహా సభలో ప్రాతినిధ్యం వహించిన వని, ఆగస్టు 15 మొదలు ఆగస్టు 18వరకు జరిగిన ఈ సభలో ఆగ్నేయ ఆసియా శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలు చర్చించబడినవని జనరల్ తిమ్మయ్య వివరించారు.

విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ జనరల్ తిమ్మయ్య,ప్రస్తుతం పాకిస్తాన్ అనుసరిస్తున్న వైఖరిని పశ్చిమ రాజ్యాలు గమనించినవని,పాకిస్తాన్ ఇండియాకు వ్యతిరేక ధోరణిని అవలంబించినట్లు కూడాతెలుసుకున్నవని పేర్కొన్నారు.

మహా సభలో ఎట్టి నిర్ణయముతీసుకోడం జరుగలేదని కూడా ఆయన తెలియ జేశారు.

అంగోలాలో ముగ్గురు పోర్చుగీసు సైనికులవధ

లువాండా, ఆగస్టు26:—ఆగస్టు 14నుండి 21 వరకు అంగోలా జాతీయవాదులతో జరిగిన సంఘర్షణలలో ముగ్గురు పోర్చుగీసుసైనికులు మరణించారు. ఎనిమిదిమంది సైనికులకు గాయాలు తగిలాయి.

పోర్చుగీసుఅధికారవార్తా సంస్థ ఈ వివరాలను వెల్లడిచేసింది. ఉత్తరఅంగోలాలో జాతీయవాదుల కేంద్రాలను కనిపెట్టడానికి పోర్చుగీసు సైన్యాలు తీవ్రచర్యలు సాగిస్తున్నాయి.

బీహార్‌లో ఆచార్య భావేకు భూదానసమర్పణ

ఇండోర్, ఆగస్టు 26:— భూదాన ఉద్యమ నాయకుడు ఆచార్యవినోబాభావే పశ్చిమబెంగాల్‌లో పదినెలసాలపాటు పాదయాత్ర చేసిన అనంతరం బీహార్‌కువచ్చి అక్కడ మూడురోజులు గడిపారు. ఈ మూడురోజులలోను ఆయనకు 2500 'కతాల' భూమిన్నీ, రు 1300 లు నగదు రూపంలోను విరాళంగా వచ్చాయి.

నిన్న ఇక్కడ సర్వోదయ పత్రికా ప్రకటన ఒకటి ఈ విషయాన్ని వెల్లడించింది.

హైదరాబాద్, ఆగస్టు 26:— ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న ఉదయం రాష్ట్ర గవర్నరు [illegible] సందర్శించారు.

గంగానదిపొంగి బీహార్‌లో వరదలు

మాంఘీర్ జిల్లాలో పెక్కు ప్రాంతాలు జలమయం

మాంఘీర్, ఆగస్టు 25:— పొంగిప్రవహిస్తున్న గంగానది మాంఘీర్‌జిల్లాలో సుమారు వందచదరపుమైళ్ళ ప్రదేశాన్ని ముంచివేసిందని, పల్లెప్రాంతాలకుపోయే మార్గాలన్నీ జలమయమై రాకపోకలకు అవరోధం ఏర్పడిందని, దాదాపు లక్షమంది ప్రజలకు ఈ వరదలవల్ల నష్టం వాటిల్లిందని నిన్న ఇక్కడ అందిన వార్తలవల్ల తెలియవచ్చింది.

గంగానది వరదనీటిమట్టం ప్రమాదస్థాయిని అందుకున్నది. ఈ సంవత్సరం వర్షాకాలంలో వరదనీరు ఇలా ప్రమాదస్థాయిని చేరుకోడం ఇదేమొదటిసారి. మాంఘీర్‌జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ జి. యస్. ఠాకూర్, బీహార్‌లోని భాగల్పూర్, పూర్ణియాజిల్లా అధికారులకు, పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా అధికారులకు హెచ్చరికలు అందజేశారు.

ముఫాసిల్, మూరజ్‌ఫూర్ థానాలలో దాదాపు 10 వేల ఎకరాలలోగల పైరువరదకు గురి అయిందని తెలుస్తున్నది. అనేకచోట్ల వరద నీరు రైలుమార్గాన్ని తాకుతున్నదని వార్తలు తెలుపుతున్నాయి.

నదీప్రాంత మందలి అనేక గ్రామాలలో ప్రజలు తమపశువులతో సహా సురక్షితమైన ఎగువప్రాంతాలకు తరలి వెడుతున్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేయడానికి, తదితర సహాయకార్యక్రమాలకు పడవలు విరివిగా పనిచేస్తున్నాయి.

నేపాల్‌లో దల్వావద్ద కోసీనది భూమిని కోయడంవల్ల పశ్చిమగట్టున ఏర్పడిన గండి నిన్నమరికొంచెం వెడల్పయిందని, అయితే కోసీ వరదనీటిమట్టం మరికొంత తగ్గిందని బీర్‌పూర్ నుంచి వచ్చిన వార్తలవల్ల తెలియవచ్చింది.

కేరళ ముఖ్యమంత్రిపై అవినీతి ఆరోపణలు

కమ్యూనిస్టు దినపత్రిక సంపాదకునిచే ప్రధానికి కొన్ని పత్రాలు సమర్పణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25:— కేరళ కమ్యూనిస్టు దినపత్రిక 'దేశాభిమాని' సంపాదకుడు శ్రీ వి. టి. ఇందుచూడన్ నిన్న యిక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు.

తరువాత శ్రీ ఇందుచూడన్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, కేరళ ముఖ్యమంత్రిపైన, మరో మంత్రిపైన తమ పత్రిక కొన్ని అవినీతి ఆరోపణలు చేసిందనీ, వాటికి సంబంధించినపత్రాలను తాము ప్రధాని నెహ్రూకు అందజేశామని, తెలియజేశారు. తాము ప్రధానితో ఒక గంటసేపు సమావేశం జరిపామని, తమనుండి కొన్ని స్పష్టీకరణలను ప్రధాని కోరారని శ్రీ ఇందుచూడన్ చెప్పారు.



ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, సాంకేతిక విద్యాశాఖ

నోటిఫికేషన్

దిగువ సాంకేతిక వృత్తి పనులలో 15—9—63 నుండి ప్రారంభమగు కోర్సులకు స్టేటు ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్సు — సెంటర్సులో అడ్మిషను నిమిత్తం అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. కమ్మరం.
2. వడ్రంగం.
3. ఫిట్టరు.
4. షీట్‌మెటల్.
5. వైర్‌మన్.

పై వృత్తిపనులు స్టేటులో దిగువ ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్సు—కేంద్రములందు ఆయా అంకములకు ఎదుట తెలిపిన ప్రకారం నేర్పబడును.

వరుస నం.	ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూటు—సెంటరు పేరు	ఇన్‌స్టిట్యూటులో నేర్పబడు పై వృత్తి పనుల వరుస సంఖ్య.
	(1) ఆంధ్రప్రాంతం	
1.	ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ బొబ్బిలి (శ్రీకాకుళంజిల్లా)	1, 2, 3, 5
	(2) తెలంగాణా ప్రాంతం	
1.	ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, నల్లగొండ.	1, 2, 3, 4.

శిక్షణ:— సాంకేతికవృత్తులకు శిక్షణ కాలపరిమితి, ఇండస్ట్రియల్ఎస్టాబ్లిష్‌మెంట్లలో, వర్కుషాపు పరిస్థితులక్రింద, 6 మాసముల నిర్బంధఅప్రెంటీసు ట్రెయినింగు కలుపుకొని మొత్తం రెండు సంవత్సరములు.

ప్రవేశమునకు అర్హతలు:— మెట్రిక్యులేషన్ లేదా ఎస్. ఎస్. ఎల్. సి. కి రెండు స్టాండర్డుల దిగువ స్థాయి వరకు అభ్యర్థులు చదివి వుండవలెను. లేదా దానికి సమానమైన అర్హత కలిగివుండవలెను.

వయః పరిమితి:— అడ్మిషనుకు అభ్యర్థులు 1—9—63 తేదీ నాటికి 16 సం.లు. నిండి 25 సం. ల వయస్సు మించి వుండరాదు. అయితే షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు గరిష్ఠ వయఃపరిమితి 1—9—63 తేదీనాటికి 28 సం. లు. స్టేటులోని ఏరాజీ సర్వీస్‌మెన్, మాజీ జంగారు పనివారు 1—9—63 నాటికి వరుసగా 36 సం. లు, 35 సం. లు నిండక అన్యథా అర్హులైనచో అడ్మిషనుకు తీసుకొనబడుదురు.

రిజర్వేషనులు:—సీట్లలో 12½ శాతం షెడ్యూల్డు కులాలకు, 5 శాతం షెడ్యూల్డు తెగలకు కేటాయించబడినవి. పై ఒక్కొక్క ఇన్‌స్టిట్యూషనులో ఒక్కొక్క వృత్తిలో సీట్లలో 10 శాతం స్త్రీలకు రిజర్వు చేయబడినవి. పై ఇన్‌స్టిట్యూషనులలో ఒక్కొక్క దానిలో 5 సీట్లు మాజీ సర్వీస్‌మెన్‌కు రిజర్వు చేయబడినవి.

శిక్షణ ఉచితము. తగిన కొద్దిమంది ట్రెయినీలకు స్టయిఫెండ్సు యివ్వబడును.

దరఖాస్తు ఫారములు, ఇతర వివరములు విశాఖపట్టణం, వరంగల్ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూషనుల ప్రిన్సిపాల్సునుండి, స్వయంగాగాని, 15 న. పై. పోస్టేజిస్టాంపులు అంటించి స్వంత అడ్రెసు వ్రాసిన కవరుపంపి రిక్విజిషన్‌ద్వారా గాని 1—9—63 తరువాత పొందవచ్చును. పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు బొబ్బిలి ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూటులో అడ్మిషను నిమిత్తం విశాఖపట్టణం ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాలుకు, నల్లగొండ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూటులో అడ్మిషను నిమిత్తం వరంగల్ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాలుకు 10—9—63 మధ్యాహ్నం లోపున చేరునట్లు పంపవలెను.

వయస్సు నిరూపణ, విద్యార్హతలు, ఇంటర్వ్యూ సమయంలో ఒరిజనలులో చూపవలెను. ఇంటర్వ్యూ తేదీ అభ్యర్థులకు ఆయా ఇన్‌స్టిట్యూషనుల ప్రిన్సిపాల్సుచే తెలియపరచబడును. ఇంటర్వ్యూకు పిలవబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో హాజరుకావలెను.

ఇతర అర్హతలు సమానంగా ఉన్నచో, పరిగణించబడిన మరియు ప్రభుత్వ సహాయం పొందుచున్న అనాథ శరణాలయముల తరఫున పంపబడు బాలురకు, బాలికలకు, జంగారు పనివారికి, డిఫెన్సు సర్వీసెస్ జవానుల పిల్లలకు ప్రాధాన్య మివ్వబడును.

దరఖాస్తు ఫారముల ఎన్నికకు యితర వివరములకు, రిక్విజిషనులు హైదరాబాద్, టెక్నికల్ ఎడ్యుకేషన్, జాయింటు డైరెక్టరు అడ్రెసుకు పంపినచో పరిశీలింపబడవు. అవిధంగానే పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు హైదరాబాద్, టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింటు డైరెక్టరుకు పంపినచో అవి వెంటనే నిరాకరింపబడును.

జాయింటు డైరెక్టర్
టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు.
హైదరాబాద్, ఏ. పి.

హైదర్‌గూడా,
హైదరాబాద్, దక్కన్.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు నం. 2/63-64 కు సవరణ

సిబ్బంది క్వార్టర్ల ఎలెక్ట్రిఫికేషన్

టెండరు నం. & డివిజను	స్టేషన్	సిబ్బంది క్వార్టర్లు టైప్ I	టైప్ II	టైప్ III	టైప్ IV	ధరావతుసొమ్ము తెరువబడు తేదీ
ESQ/4/63-64 —ఖరగ్‌పూర్	ఖరగ్‌పూర్	1000	200	10	—	రు. 6,870/— 20—8—63 నుండి 2—9—63 కు పొడిగించబడినది.
	మూవాడా	10	14	1	—	
	గార్డెన్‌రీచ్	—	14	—	—	
ESQ/5/63-64 ఖుర్దారోడ్డు	ఖుర్దా	1112	177	31	—	రు. 7,200/— 20—8—63 నుండి 2—9—63 కు పొడిగించబడినది.
	బర్హంపూర్	23	—	2	—	
ESQ/6/63-64 ఆద్రా	ఆద్రా	800	80	50	—	రు. 5,507/— 22—8—63 నుండి 3—9—63 కు పొడిగించబడినది.
	రాధానగర్	50	21	—	—	
ESQ/7-63-64 ఆద్రా	విష్ణుపూర్	59	7	—	—	రు. 3,600/— 22—8—63 నుండి 3—9—63 కు పొడిగించబడినది.
	బంకూరా	50	23	—	—	
	జాండిల్	28	7	—	—	
	అనారా	200	104	25	50	
ESQ/8/63-64 ఆద్రా	భోజుడి	800	200	—	—	రు. 5,500/— 26—8—63 నుండి 4—9—63 కు పొడిగించబడినది.
ESQ/9/63-64 ఆద్రా	భాగా	200	50	1	—	రు. 4,280/— 26—8—63 నుండి —4—9—63 కు పొడిగించబడినది.
	మొహుదా	200	100	7	—	
	ఇరన్‌పూర్	36	12	2	—	
	పరూలియా	100	30	6	—	
ESQ/10/63-64 వాల్తేరు	చీపురుపల్లి	17	16	1	—	రు. 470/— —29—8—63
	మహాసముంద్	41	4	2	—	
ESQ/11/63-64 చక్రధర్‌పూర్	చక్రధర్‌పూర్	500	—	—	—	రు. 3,554/— —29—8—63
	రాజ్‌ఖర్‌సవాన్	22	14	1	—	
	రూర్కేలా	—	35	—	—	
	సిని	—	15	18	—	
	దంగాపోసి	—	30	5	—	
ESQ/12/63-64 బిలాస్‌పూర్	బిలాస్‌పూర్	566	114	2	1	రు. 6,225/— —31—8—63
	రాయపూర్	12	72	—	—	
	షహడోల్	131	62	1	—	
	భిలాయ్	52	21	2	2	
	రాయఘర్	6	14	4	—	
	చంపా	19	6	1	—	
ESQ/13/63-64 నాగపూర్	నాగపూర్	753	10	—	—	రు. 4,290/— —31—8—63.
	చింద్వారా	42	32	—	—	

టెండరుఫారమ్మెట్లు ఒక్కొక్కటి రు. 5/— ల ఖరీదు కలిగినవి ఆయా టెండర్లు తెరువబడు తేదీకి ముందురోజువరకు జారీ చేయబడును. పత్రికలలో లోగడ ప్రకటింపబడిన టెండరు నోటీసు నం. 2 లోని ఇతర వివరములు, నిబంధనలలో మార్పు లేదు.

చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్.

రేడియో

బుధవారం - ఆగస్టు 28
శక 1885 భాద్రపద 6

హైదరాబాదు - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: ముకుందమాల, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 వివిధ సంగీతం, 7—20 ఈ నాసవు పాట, 7—25 ఏ. బి. కనకదుర్గ, 7—45 ఎస్. వి. పాటన్కర్: వయొలిన్, 8—15 దేశభక్తి పాటలు: ఎస్. విజయలక్ష్మి బృందం, 8—30 ఓ.ఆర్. ధనం. మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు రామాయణములోని రాక్షసులు నిజముగా అనాగరికులేనా? ప్రసంగం, 1—00 ఏహి... హిమాలయ ప్రాంతాల లోని... ప్రసంగము, 1—30 ఎస్. వి. పాటన్కర్: వయొలిన్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ ఓ వళి. 2—20 హైదరాబాద్ ఓ వళి. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—15 సమ్మతాంశం, 7—00 తె. వా., 8—45 లలిత సంగీతం: హోటలి వెంకటేశ్వర్లు, పి. ఓ. శ్రీనివాస్, 10—15 ఎస్. వి. పాటన్కర్: వయొలిన్.

హైదరాబాద్ - ఎ 89.4 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఏ వళి, 12—10 ఏ. బి. కనకదుర్గ, 2—00 వాతావరణ సూచన, ఓ.ఆర్. ధనం. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఏ వళి, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము—వెన్నెలో ఉన్న వార్తలు, 9—25 వివిధ సంగీతం, 9—45 ఎస్. ఎల్. వసంతకుమారి, 10—30 హైదరాబాద్ ఏ వళి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 చతురంగం: కదంబ కార్యక్రమము, 7—30 ఎస్. ఎస్. గోపాలకృష్ణన్, ఎస్. ఎస్. అనంతరామన్: వయొలిన్, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 12—10 భారత దేశము: వైవాహితము—రూపకము, 12—20 గానము, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సౌందర నందం నాటిక (సంస్కృతం—అశ్వఘోషుని సౌందరనంద కావ్యము నాధారంగా), 8—00 అనసూయ—అనూయ: నాటిక, రచన: ఎస్. రంగనాయకమ్మ, 8—40 వాద్యబృందము, 9—25 మణిమాల, 9—45 లలిత సంగీతం: ఎస్. వి. రమణమూర్తి, 10—00 ఎస్. ఎస్. గోపాలకృష్ణన్, ఎస్. ఎస్. అనంతరామన్: వయొలిన్.

మద్రాసు - ఏ. 416.7 మీ

ఉ:6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 మయూరం: ఎస్. రాజం, 8—00 మధురగీతం. మ:12—30 మాధ్యమిక పాఠశాలలకు. 1—30 గానమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సా:5—30 సీతామణి, 8—00 ఎస్. రాజేశ్వరి—వీణ, 8—45 వాద్య సంగీతం, 9—00 ఆర్. ఎస్. శ్రీనివాసన్, (9—30 నుండి 10—30 వరకు షార్ట్ వేవ్ పై కూడా)

మద్రాసు - బి 211.3 మీ

7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, మ:12—30 మద్రాస్ ఏ వళి, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఏ వళి. సా:6—50 కదంబం, 7—00 తె.వా., 7—15 బృందగానం, 7—30 ఆర్. ఎస్. శ్రీనివాసన్, 7—45 విజ్ఞాన వీధులు.

హిందీ విద్యార్థినులకు సర్టిఫికెట్ల ప్రదానం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 26 :— "ఇటీవలనే జిల్లా పరిషత్తు నుండి మునిసిపాలిటీకి అప్పగించబడిన సత్రం ప్రాంగణం లోని అక్రమ ఆక్రమణలు తొలగింపబడితే ప్రక్కనేవున్న అనంతమ్మ చెరువు పూడ్చి గాంధిపార్కు, ఆడిటోరియం, నిర్మించాలనే అభిప్రాయం ఉంది" అని శ్రీ పి. బాలకృష్ణారావు (మున్సిపలు కమీషనరు) యిచట ఆదర్శ మహిళాసంస్థ నిర్వహించిన హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి సర్టిఫికెట్లు యిచ్చేందుకు ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షతవహిస్తూ అన్నారు.

శ్రీయుతులు బొమ్మిరెడ్డిపల్లె రామలింగేశ్వరరావు, డాక్టరు తేతలి సత్యనారాయణమూర్తి, ఎ. సుబ్బారావు (అసిస్టెంటు యింజనీరు డ్రైన్సు) యద్దనపూడి సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ, పట్టణానికంతకూ అవసరాలు తీర్చగల ఒక ఆడిటోరియం నిర్మించడం అవసరమన్నారు. శ్రీ కొల్లివరపు కోటేశ్వరరావు (తాడేపల్లిగూడెం) పిల్లల సంఘం అధ్యక్షులు), సభను ప్రారంభించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. బహుమతులు శ్రీ ఎ. చక్రధరరావు (అసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసరు), అందించారు. హిందీ సర్టిఫికెట్లు శ్రీమతి పంద్రవాక అయ్యప్రదాదేవి (వర్కిల్ యిన్స్పెక్టరు సతి) విద్యార్థులకు అందజేశారు.

శ్రీమతి రెంటాల సుబ్బలక్ష్మి (ప్రిన్సిపాల్, ఆదర్శ మహిళాసంస్థ) వందన సమర్పణ కావించారు. (మ. వి.)

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 26:—ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం ఆగస్టు 30వ తేదీన గుడివాడలో జరుగుతుంది. అతిముఖ్యమైన నిర్ణయాలు ఈ సమావేశంలో తీసుకొంటారు.

ఇదే సమయంలో రాష్ట్ర స్వతంత్రపార్టీ సానుభూతి పరులు, కార్యకర్తలు 31వ తేదీన గుడివాడలో సమావేశం కాగలరు. కార్యవర్గ సమావేశం మూడు రోజులపాటు కొనసాగే అవకాశం కలదట.

'సుందర భారతి' రచనలో విశిష్టత

కృతిసమర్పణోత్సవంలో శ్రీ పింగళి లక్ష్మీకాంతం ప్రశంస

తిరుపతి, ఆగస్టు 24:— శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాల ఆంధ్ర భాషాచార్యులు శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారి అధ్యక్షత క్రింద శ్రీ త్యాగరాజ మందిరంలో జరిగిన సభలో 'ప్రసన్నకవి' శ్రీ శంకరంబాడి సుందరాచారి తాము రచించిన "సుందర భారతి" కావ్యాన్ని శతావధాని శ్రీ సముద్రాల రాఘవాచార్యులకు కృతి సమర్పణ చేశారు.

వేదగానానంతరం శ్రీ సుందరాచారి శిష్యులకు స్వాగతం చెప్పారు.

శ్రీ వేదాల సుబ్రహ్మణ్యశర్మ తాను పింగళి లక్ష్మీకాంతంపైన, శ్రీ సుందరాచారిపైన, శ్రీ రాఘవాచార్యులపైన రచించిన పద్యాలు చదివారు.

శ్రీ పి. ఎస్. వెంకటనారాయణ సభ జయప్రదంగా జరగాలని కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రభృతుల వద్దనుండి వచ్చిన సందేశాలను చదివారు. శ్రీ అన్నావఝల వెంకటేశ్వరరావు కవికి శాలువ బహూకరించారు.

శ్రీ లక్ష్మీకాంతం తమ ప్రసంగంలో ఇలా అన్నారు: "వివాహం చేసేందుకు కన్యాదాతలు వెదుకుతున్నట్టు శ్రీ సుందరాచారి ఇంతవరకుపడ్డారు. ఆయనపడిన ఆవేదనచూస్తే కవిత్వం ఎందుకురా అనిపిస్తుంది. మనుష్యులోని ఆవేదనలను నోటితో అంటే చాలు. అదే కవిత్వం. వాల్మీకి రామాయణం అట్లానే ఉద్భవించింది. బ్రహ్మ దాన్ని లోకానికినాను వ్రాయమన్నారు. కవిత్వం వ్రాయటం లోకక్షేమంకోసం. అందుకే భారతాన్ని వ్యాసుడు వ్రాశారు. కొంత మందికి తల్లిదండ్రులు పెట్టిన పేరు సార్థకమవుతుంది. సుందరాచారిగారి సంగతి అది. తిరుపతి శాస్త్రిగారు వెంకటశాస్త్రిగారు 20 వ ఏట కలిశారు. కలుస్తారని ఎవ్వరో పెట్టిన పేర్లు కావు. కాని, తిరుపతి వెంకట కవులపేరు సార్థకమైనది. సుందరాచారిగారి భారతం సుందరమైన భారతం అయింది. భారతం ఇతిహాసం. ఇతిహాసం అంటే జాతియ చరిత్ర. పురాణం అంటే ప్రపంచ చరిత్ర. రామాయణం ఒక కాలం చరిత్ర. భారతం మానవజాతి చరిత్ర. మూడు తరాల చరిత్ర. వ్యాసుడు, వైశంపాయనుడువంటివారు వ్రాసిన ఉత్కృష్టమైన గ్రంథం. వ్యాసుడు పక్షపాతం లేని మహర్షి. వ్యాసుని ఉపదేశాన్ని విన్నవారు బాగు పడ్డారు. వినినవారు చెడిపోయారు. తన మాట వినలేదేఅని వారిని వ్యాసుడు నిందించ లేదు.

"తెలుగు వారికి భారతం ముఖ్యగ్రంథం. ద్వాపరాంతంలో సాంఘిక దావాగ్నిలో ధర్మం దగ్ధమై అనాగరకులకులో నైపోయే పరిస్థితి ఏర్పడింది. ధర్మాలను పునరుద్ధరించడానికి వ్యాసులవారు గ్రంథ రచన సాగించారు. మన నాగరకతకు బహుశ్రుతి భీష్ముడు. భీష్ముడు ముందుగానే చనిపోతే, మనకు సంస్కారం లేకుండా పోయేది. సంస్కారహేతువైన ధర్మాలను భీష్ముని ద్వారా లోకానికి చాటారు వ్యాసులవారు. నన్నయ, తిక్కన చరిత్రపైన దృష్టినిపెట్టలేదు. సంస్కరణలను ధర్మాలను దృష్టిలో పెట్టుకొని రచన చేశారు. ఆదికవి వాల్మీకిపైకంటే తెలుగువారు వ్యాస భారతానికే అధికగౌరవం చూపిస్తున్నారు. వాల్మీకి మహాకవి. వ్యాసుడు మహావేత్త. ప్రజల జీవితాన్ని తీర్చి దిద్దేది భారతం. ఆ గ్రంథం తప్ప వేరే లేదు. సంక్షిప్తం చేయడం అంత సులభం కాదు. సుందరాచారిగారి జీవితం భారత రచనతో సార్థకమైనది. "మా తెనుగుతల్లికి మల్లె పూదండ" అనే పాటను సూర్యకుమారి పాడగా విన్నాను. అప్పుడే అనుకొన్నాను. తెలుగులో పాటలు రచించేవారు ఉన్నారని. కవిత్వంలో శ్రుతి పక్వత ఉండాలి. దానికనుగుణంగా శబ్దాల కూర్పు ఉండాలి. ఇది మన చెవులకు తెలుస్తుంది. తంబురాకు, కంఠానికి గల సంబంధమే- ఛందస్సుకు కవిత్వానికీ ఉన్నది. హద్దుతప్పి వ్రాయ కూడదు. ఛందస్సు అనే నియమాన్ని తప్ప కూడదు. దాన్ని సడలిస్తే వ్రాసేవారిబాధ్యత ఎక్కువ. గీతపద్యాలలో ఛందస్సు సడలుతుంది. నియమం సడలినా శ్రుతి తప్పక వ్రాసిన వారు మన సుందరాచారి గారే. అద్భుతంగా వ్రాశారు. సర్వ విధాలా ఉత్తమమైన గ్రంథం "సుందర భారతం". న్యూలంనుంచినూక్ష్మాన్ని గ్రహించారు. భారతంలో ని స్థూలత్వాన్ని వదలిపెట్టి సూక్ష్మాన్ని పట్టుకొనికావ్యం సృష్టించిధన్యుడైనాడు మన సుందరాచారి."

అంతట శ్రీసుందరాచార్యులు, ఫలపుష్ప చందన తాంబూలాలతో తన కావ్యాన్ని శ్రీ రాఘవాచార్యులకు కృతినిచ్చారు. శ్రీ రాఘవాచార్యులు, కృతికర్తను కాశ్మీరు శాలువతో సత్కరించారు. శ్రీ చిత్తూరు నాగయ్యమాట్లాడుతూ శ్రీసుందరాచారి, కవితాశక్తిని కొనియాడారు. శ్రీ సముద్రాల రాఘవాచారి "ఈ కావ్యకన్యను స్వీకరించడం నాకు ఎంతో సంతోషం. ఇటీవలనే వారికి మేము షష్టిపూర్తి చేశాం. ఇప్పుడు మరొక ఉత్సవం చేస్తున్నాం. వారు ఈ కావ్యకన్యకతో షష్టిపూర్తి చేసుకోవాలని ఆశిస్తున్నాను" అన్నారు. శ్రీ కనకమేడల వెంకటేశ్వరరావు, శ్రీ వి.ఎస్. వెంకటనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

విద్వాన్ విశ్వం ఈ క్రింది విధంగా వ్రాసి పంపిన వ్యాసాన్ని శ్రీ వై. కె. వి. నరసింహాచారి చదివారు. "మహాభారత మంతటి ఉద్గ్రంథాన్ని అన్ని విధాలా వైజ్ఞానికధార్మిక విశేషాల ప్రోపుగా ఉన్న దానిని, ఎక్కడి కక్కడ, కావ్యమిది సుమా అన్నట్లు రచించడం, ఎవరికోగాని సాధ్యం కానిపని. వచనంలోకొందరు, ద్విపదలలో కొందరు, నాటకాలుగా కొందరు ఇలా పలుపురు పలు రూపాలలో దానిని కుదించుకున్నా, దానిని కావ్యంగానే వ్రాసినవారు అట్టే లేరు. శ్రీసుందరచారి ఆ సాహసము చేసినారు. ఇలాంటి సంగ్రహాలలో ఎంత చేయి తిరిగిన వారికైనా అటంకంగా, కానవచ్చేది, దేనిని విడువలెనన్నది. శ్రీ సుందరాచారి సమర్థంగా ఈ సంగ్రహితలో నెగ్గుకొనిరాగల్గినారు. తేట గీతుల నెంతో జాగరూకతతో, ఎబ్బెట్టుగా తోచకుండా, నడుపుకొని వచ్చిన కవి చెవి చాలా సున్నితమైన దని తెలుస్తూనే ఉన్నది. ఇలాంటి అనేకమహాగ్రంథ సంగ్రహాలను సంతరించి, వాటిపై సన్నగిలుతున్న పాఠకుల ఆసక్తిని ఈ కవి పునరుద్ధరిస్తారని ఆశిస్తున్నాను."

శ్రీ సుందరాచారి వందన సమర్పణ చేశారు.

'జ్ఞానార్జన లక్ష్యం నైతికస్థాయి పెంపు'

కొనూరు సభలో హితవు

నిడదవోలు, ఆగస్టు 26 — ఇక్కడికి సమీప గ్రామమైన కానూరులో ని సెకండరీ పాఠశాలలో 9 వ తరగతి ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంలో పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ అల్లూరి బాపినీడు ఇలా అన్నారు:

"నైతికస్థాయిస్తన్నప్రవర్త నపెంపొందడానికే విజ్ఞాన సముపార్జన. పూర్వ చక్రవర్తులవద్ద అంగరక్షధారులైన నిస్వార్థ సహాయదారులుండి రాజ్యాన్ని నడిపేవారు. రాజకీయాలను వృత్తిగా పెట్టుకునేవారు దేశంలో ఉండకూడదు. నేను ఈ జిల్లా పరిషత్తు చైర్మన్ పదవిని వదలిపెట్టి పురల జిల్లా కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించాలని చూస్తున్నాను. మన మంత్రులు తమ పదవులను విడిచిపెడుతుంటే పదవులు కావాలని కొందరు ముందుకు పరుగెత్తుతున్నారు. దేశంలో ఇలాంటి దుస్థితి ఉండకూడదు. మనమే పెద వారమై తప్పుడు పనులు చేస్తుంటే ఉద్యోగస్థులను లంచాలు ఎందుకు తీసుకుంటున్నారని అడిగే హక్కు మనకు ఏది? పవపులలో ఉన్న వారిని మీరు దేశంకొరకు ఏమిచేశారని నిలదీసి అడగండి. ప్రతివారూ తమదేశంకొరకు ఏమిచేస్తున్నామని ప్రశ్నించుకోవాలి. భవనాలలోని మనుషుల రాళ్ళపై ఉండవలసిన పేర్లు విరాళమూ, అధికార్లవి కావు, యిచ్చిన దాతలవి.

ఇప్పుడు మనదేశం ప్రమాదస్థితిలో ఉంది. అందరూ సమైక్యంగా శత్రువును ఎదుర్కోవాలి."

పెరవలి పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ పెన్మెత్స విజయ నరసింహరాజు పతాకాన్ని ఎగురవేశారు. సభకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. మల్లికార్జునుడు అధ్యక్షత వహించారు. బిల్డింగు కమిటీ అధ్యక్షులు శ్రీ అనసూరి సత్యనారాయణమూర్తి శ్రీ అల్లూరి బాపినీడుకు స్వాగతపత్రం సమర్పించారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వేమల నరసింహమూర్తి పాఠశాల నివేదికను సమర్పించారు. శ్రీయుతులు కర్రి పుల్లనాయుడు, వేదాంతకవి విద్వాన్పడిపైన శ్రీ బాపినీడు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

కానూరులో నూతనంగా నిర్మించిన కేశవస్వామి దేవాలయ భవనానికి శ్రీఅల్లూరి బాపినీడు ప్రారంభోత్సవం చేశారు. (మ. వి)

రాజమండ్రిలో థియేటరు ఆవశ్యకత

మున్సిపల్ చైర్మన్ సూచన

రాజమండ్రి, ఆగస్టు 23:— శ్రీ హిట్టి శ్రీరాములు ఆర్ట్ థియేటర్ వారు 17 వ తేదీని 'వాణిసంయుక్త' నాటకానిక్కడ విక్రమహాలులో ప్రదర్శించారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ ఠాకూర్ లాల్ జాతియోత్తేజాన్ని కలిగించే నాటకాల ప్రదర్శన నేడు చాలా అవసరమన్నారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. వి. నరసింహం వర్తమాన నాటకసంఘాలు ఎంతో కళాత్మకంగా నాటక ప్రదర్శన లివ్వగలిగే ప్రదర్శనకు యోగ్యమైన రంగస్థలం లేక రాజమండ్రిలో చాలా ఇబ్బంది పడుతున్నారని, ఆకొరత సాధ్యమైనంత త్వరలోనే తీరగలదని తామాశిస్తున్నామనిచెప్పారు.

పృథ్వీరాజుగా శ్రీ సోమరాజు, జయచంద్రుడుగా శ్రీ ఎం. నాగరాజు, వరదాయిగా శ్రీ గురుమూర్తి, సంయుక్తగా కుమారి అక్కిరాజు నటించారు.

లయన్స్క్లబ్ లక్ష్యాలు

గుంటూరు సభలో వివరణ

గుంటూరు, ఆగస్టు 21 :— విషయ పరిజ్ఞానం, చొరవ, నిస్వార్థ సేవ, ఆయనిజం అభివృద్ధికి ముఖ్యసూత్రాలని లయన్స్ ఇంటర్నేషనల్ 317 జిల్లా గవర్నరు డాక్టర్ టి. వి. వెంకటేశన్ గత ఆదివారం యిక్కడ లయన్స్క్లబ్లో ఉపన్యసించారు. మానవ సేవకు ఇతోధికంగా కార్యక్రమాలు నిర్ణయించి అమలుపరచవలసిందిగా ఆయన సలహా యిచ్చారు.

ఇంతకు ముందు ప్రెసిడెంట్ శ్రీ ఎం. పి. సుదర్శనం గవర్నరుకు స్వాగతం పలుకుతూ, క్లబ్ యాజమాన్యాన గుంటూరు నార్సు క్లబ్, మాంటిసోరి స్కూలు, స్త్రీలకు కుట్టుపని కేంద్రం స్థాపింపబడిన వన్నారు.

కార్యదర్శి శ్రీ తాతయ్య చౌదరి వందన సమర్పణ చేశారు.

డాక్టరు వెంకటేశన్ మాంటిసోరిస్కూలు ప్రభుత్వ హాస్పిటలులోని శిశు చికిత్సావార్డును దర్శించారు. ఈ హాస్పిటల్కు ఈ క్లబ్ శిశువుల నిమిత్తం ఎయిర్ కండిషన్డ్ యూనిట్ ఎలెక్ట్రిక్ పంకాలు విరాళ మిచ్చింది.

గవర్నరుకు హాస్పిటలు సూపరింటెండెంటు డాక్టర్ కోదండరామయ్య స్వాగత మిచ్చారు.

పాలకొల్లుఇండస్ట్రియల్ ఎస్టేటు కమిటీ సమావేశం

పాలకొల్లు, ఆగస్టు 26 :— పాలకొల్లు ఇండస్ట్రియల్ ఎస్టేట్సు కమిటీ సమావేశం మాజీ చైర్మను శ్రీ బోళ్ళ వెంకటసుబ్బారావు అధ్యక్షతను సమితి ఆఫీసులో జరిగింది. జిల్లా ఇండస్ట్రియల్ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ పి.సీతారామస్వామి పరిశ్రమల ప్రాముఖ్యాన్నిగురించి చెప్పారు. పాలకొల్లు విస్తరణాధికారి శ్రీ ఎం. వెంకటేశ్వరరావు ఇంతవరకూ జరిగిన కృషిని సమీక్షించారు. ముందు కార్యక్రమాన్ని తెలియజేశారు. శ్రీయుతులు బొండాడ వెంకటాజగుప్త, తాళ్ళ కోటివీరయ్య, ఈరంకి సూర్యనారాయణ ప్రసంగించారు.

ఈ ఇండస్ట్రియల్ ఎస్టేటు స్థాపనకు ఇంతవరకు పదిహేనుమంది సభ్యులు సమకూడారు. ఈ కృషికి పరిశ్రమల విస్తరణాధికారి శ్రీ వెంకటేశ్వరరావు ముఖ్య కారకులు.

సభకు వచ్చినవారిలో శ్రీయుతులు గోవిందరాజులు నాయుడు, చిత్తూరు సుబ్రహ్మణ్యం పిళ్ళై, ఎం. ఎస్. ప్రకాశరావు, వా. వెంకటరామయ్య, తిమ్మానర్సుల కోదండరామయ్య ప్రభృతులు కలరు.

నిస్వార్థ ప్రజాసేవతో గ్రామస్వరాజ్య సాధన

తెనాలి స్వాతంత్ర్యదినోత్సవంలో ప్రబోధం

తెనాలి, ఆగస్టు 26:— తెనాలి శ్రీ కృష్ణ ఆనుస్పత్రిలో తెల్లవారుజామున ప్రార్థనతో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం గతవారంలో ప్రారంభమైంది. అప్పటినుంచి మధ్యాహ్నం 1 గంటవరకు అఖండసూత్రయజ్ఞం జరిగింది. ఆసుపత్రి ఆవరణలో డా. శ్రీ వెంపటి సూర్యనారాయణ ఆధ్వర్యాన ఆసుపత్రి కార్యకర్తలు, సర్వోదయ కార్యకర్తలు, సర్వోదయ విద్యార్థులు, సర్వోదయ సేవాకేంద్ర విద్యార్థులు, హాస్పిటలు రోగులు మొదలగువారు పతాక వందన కార్యక్రమము జరిపారు.

శ్రీ దేవభక్తుని రత్నయ్య (అడ్వకేటు) జాతీయ జెండాను ఎగురవేస్తూ మన ప్రభుత్వం అశోక చక్రం ఆదర్శాన్ని అనుసరించకుండా స్కూళ్ళలోను, కాలేజీలలోను నిర్బంధ సైనిక శిక్షణ ఇవ్వటం శోచనీయమని, ఇందునిమిత్తం చేయుచున్న వ్యయప్రయాసల్ని అహింసావిధానంలో క్రమశిక్షణ నేర్పటానికి వినియోగించటం ప్రభుత్వ కర్తవ్యమని సూచించారు. పిమ్మట జరిగిన సమావేశంలో మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన ప్రసిద్ధ సర్వోదయ కార్యకర్త శ్రీ గోపాల్ విఠల్ కోరడే తమ ఉపన్యాసంలో ప్రస్తుతం మనదేశానికి స్వరాజ్యం వచ్చిందేగాని గ్రామాలకు, పట్టణాలకు స్వరాజ్యం రాలేదని కాబట్టి గ్రామస్వరాజ్యంకోసం ఈనాడు మనం దీక్షాకంకణబద్ధులం కావాలని ఉద్బోధించారు.

సాయంకాలం సమావేశంలో డాక్టర్ వెంపటి సూర్యనారాయణ ఆచార్య వినోబాజీ హిందీ ఉపన్యాసాన్ని చదివి ప్రస్తుతం మనకు లభించింది రాజ్యమేగాని, స్వరాజ్యం కాదని, ఇతరులచేత శాసించబడటంకాక ప్రతివ్యక్తి తనను తాను శాసించుకొని సన్మార్గంలో నడవగలిగినపుడే నిజమైన స్వరాజ్యం వచ్చినట్లని, అధికార రాజకీయాలతో ప్రమేయంలేని నిస్వార్థనిష్కామ ప్రజాసేవ వలననే అట్టి స్వరాజ్యం సిద్ధించగలదని చెప్పారు.

సాయంకాల ప్రార్థనానంతరము సర్వోదయ వైజ్ఞానికదళంవారు భగవద్గీత కర్మయోగం బుర్రకథ వినిపించారు. శ్రీ పెర్ల జనార్దనస్వామి వందన సమర్పణ చేశారు.

బందరులో ప్రసూతి కేంద్రానికి లయన్స్క్లబ్ విరాళం

బందరు, ఆగస్టు 26:— లయన్సు ఇంటర్నేషనల్ 304 జిల్లాగవర్నరు డా. టి. వెంకటేశన్ మొన్న స్థానిక లయన్సుక్లబ్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. డా. దాలిపర్తి సుబ్బారావు (క్లబ్ అధ్యక్షుడు) అధ్యక్షత వహించారు.

అనంతరం బందరు క్లబ్‌పక్షాన శ్రీ వెంకటేశన్ ఇనుగుదురులోని మున్సిపలు ప్రసూతి కేంద్ర ఉపయోగార్థం పూర్తి పరికరాలతో రు. 600— కిమ్మతుకల రెండు మంచాలను మున్సిపల్ చైర్మన్ శ్రీ సన్నాలవేణుగోపాలరావుకు అందజేయగా వారు కృతజ్ఞతతో స్వీకరించారు.

శ్రీ వెంకటేశన్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కృష్ణాజిల్లాశాఖ సమావేశం ఆసుపత్రిలో జరుగగా అందుపాల్గొని చర్మవ్యాధులను గూర్చి వివరించారు. డా. హెచ్. ఎం. రావు (డి. ఎం. ఓ) అధ్యక్షత వహించారు. (మ. వి)

'హిందీ భాషాభ్యసనం సులభం'

ఖమ్మం విద్యాలయ వార్షికోత్సవంలో ప్రబోధం

ఖమ్మం, ఆగస్టు 26:— ఖమ్మంహిందీ మహావిద్యాలయ వార్షికోత్సవం ఇటీవల ఆంధ్ర బాలికోన్నతపాఠశాలలో జరుపబడింది. సభకు ఉభయవేదాంత విద్వాన్ శ్రీ దాశరథి వెంకటాచార్యులు అధ్యక్షత వహించారు. హిందీ ప్రేమీమండలి ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీ యలమంచిలి రాధాకృష్ణమూర్తి ఉత్సవాన్ని ప్రారంభించారు.

స్థానిక ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు హిందీభాషావశ్యతను, ఉద్యమపటిష్ఠతనుగూర్చి చెప్పారు.

హిందీప్రేమీమండలి కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా తమప్రసంగంలో ఇలాపేర్కొన్నారు:

"హిందీఉద్యమం పేరిటకొన్నిసంస్థలుక్రుత్రిమ విధానాలను అవలంబిస్తు విద్యార్థులకు పివాత్రతం పరిశ్రమలేకుండాసర్టిఫికేట్లుకూడాఇస్తున్నట్లు తెలుస్తున్నది. ఇదితప్పుడువిధానం. ఇందువల్ల హిందీ ఉద్యమానికి తీరని నష్టంవాటిల్లగలదు.

"దక్షిణభారత హిందీప్రచారకసభ క్రమపద్ధతిన శక్తివంతంగా హిందీప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. రాష్ట్రంలో అధిక సంఖ్యాకులు నేడు హిందీలో ఉన్నతడిగ్రీలు సంపాదించి గణనీయమైన సేవచేస్తున్నారు."

ఆంధ్రబాలికోన్నతపాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయిని శ్రీమతి హేమలత ప్రసంగిస్తూ "హిందీ అభ్యసించడం కొందరు కష్టమని భావించడం విన్నాను. కాని అంతటితేలికభాష మరొకటి లేదు. తప్పక అందరూ కృషిచేసి ప్రావీణ్యత గడిస్తారని ఆశిస్తున్నాను. ప్రభుత్వప్రోత్సాహం కొంత మందకొడిగా వున్నది. ఇంకాధికారి సహకారం జరిపి హిందీభాషావ్యాప్తికి సమగ్ర దోహదం కల్పిస్తారని ఆశిస్తున్నాను" అన్నారు.

హిందీమహావిద్యాలయ అధ్యాపకుడు శ్రీ జి. రాజగోపాలం పాఠశాల నివేదిక వినిపించారు. విద్యార్థులపక్షాన శ్రీ కృష్ణమాచారి అతిథులకు స్వాగతంచెప్పారు.

సభాధ్యక్షుడు శ్రీ దాశరథివేంకటాచార్యులు అన్నభాషలకు సంస్కృతభాష మాతృక. హిందీ భాషకు సంస్కృతభాషతో విడదీయరాని ఆత్మీయ బాంధవ్యంవున్నది. కనుక హిందీవిద్యార్థులు సంస్కృతభాషనుకూడావిధిగాఅభ్యసించడం పెట్టుకోవాలి" అన్నారు.

ప్రేమీమండలి అధ్యక్షులు శ్రీమున్గల అక్షయలింగంగుప్త స్థానిక 'హిందీమహావిద్యాలయ' విద్యాబోధన పద్ధతిని ప్రశంసించారు. తదుపరి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శ్రీ గుప్త ప్రమాణపత్రం దానంచేశారు. మహావిద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ నండూరి శోభనాద్రాచార్య కృతజ్ఞతలు తెలిపారు.

భారత సేవక సమాజం స్థాపన దినోత్సవం

నిడదవోలులో

నిడదవోలు, ఆగస్టు 26:—పశ్చిమగోదావరి జిల్లా భారత సేవక సమాజం ఆధ్వర్యాన స్థానిక జిల్లా పరిషత్తు హయ్యరు సెకండరీస్కూలు ఆవరణలో "భారత సేవక సమాజం" స్థాపన దినోత్సవం యిటీవల జరుపబడింది.

సభకు పశ్చిమ గోదావరిజిల్లా టీచర్సు గిల్డు అధ్యక్షులు శ్రీ చేబోలు లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా భారత సేవక్ సమాజం అధ్యక్షులు శ్రీ ఇవటూరి చెన్నమల్లికార్జునరావు సభికులకు స్వాగతం చెబుతూ, భారతసేవకసమాజంఆశయాలనుతెలియజేశారు. నేటికి భారత సేవక సమాజాన్ని స్థాపించి 12 ఏళ్ళు అయిందనీ, దీనికి పార్టీ పక్షపాతం లేదనీ, దీని కార్యక్రమాలలో అందరూ పాల్గొనవచ్చుననీ, శ్రీ మల్లికార్జునరావు అన్నారు.

హైస్కూలు ఉపాధ్యాయులు శ్రీ రామకృష్ణ పరమహంస శ్రీ గోపరాజు వెంకటానందం, శ్రీ జె. వి. ఆర్. జె. పరమహంస ప్రసంగించారు. బ్యాంకు డెవలప్మెంటు ఆఫీసరు శ్రీ... తాటిపల్లి సహకార ఫెడరేషను డిప్యూటీ రిజిస్ట్రారు కార్యదర్శి మహమ్మద్ ఎం. ఎ. వ్యక్తిని, అనేకమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు స్థానిక మహిళాసమాజం బాలికలు, కూడా సభకు వచ్చినవారిలో కలరు. (మ.వి)

ఏలూరులో మహమ్మద్ పైగంబర్ జయంతి

ఏలూరు, ఆగస్టు 20:— మహమ్మదు ప్రవక్త జయంతి యిక్కడ 18 వ తేదిని అంజుమాని ఇస్లామ్‌భవనాలలో జరిగింది.

సభకు జిల్లాజడ్జి జనాబ్ సయద్ షియనత్ హుసేన్ అధ్యక్షత వహించారు. విశ్వమానవ సౌభ్రాతృత్వమే కొరాను ఆశయమని, యీ ఆయాన్నే మహమ్మద్ ప్రచారం చేసింది కూడా అని ఆయన చించారు. శ్రీయుతులు బుటు నరసింహం, ఎర్సేనాశర్ఫత్మే కూడా ప్రసంగించారు.

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజి అట్టా
వాడండి.
తయారుచేసినవారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (ప్రై) లిమిటెడ్,
తాడేపల్లి.



జర్మెక్స్
అన్ని రకాల చర్మ వ్యాధులకు



ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.
ఎటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు

ఇల్లు కట్టండి, ఫాన్ పెట్టండి!



అవును, మీ గృహాన్ని ఆధునికం చెయ్యటానికి ఒక సొగసైన ఫాన్‌ను నేడే మావద్దనుంచి ఎంచుకొనండి.
ఓరియంట్, ఉషా, క్రాంప్టన్, బయిడబ్లియు & కాలిన్ సహా మేము వివిధమైన టేబిల్, సీలింగ్ ఫ్యానులు మిక్కిలి నరసమైన ధరలకు ఇవ్వగలం.
దయచేసి వ్రాయండి:
అధికారము పొందిన ఫిలిప్స్ డీలర్లు:
జె. హజారిమల్ అండ్ కం.,
ఎలెక్ట్రికల్ సామాన్ల టోకు అమ్మకందార్లు,
126, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు-1.
పో. బా. 2830 తంతి: "HAZARI" ఫోన్: 32866.
VP

జాండు
ఆస్తమా-రిలీవర్
ఉబ్బసం, ఉబ్బసపు దగ్గు, రొమ్ము పడిశం, కక్కువాయి దగ్గు, వగైరాలను పోగొట్టును.



కామరాజ్ పథకం:

ఢిల్లీ నిర్ణయాలపట్ల రాష్ట్ర కాంగ్రెస్‌నాయకుల హర్షం

ప్రజల దృష్టిని మరల్చడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని ప్రతిపక్షాల ఆరోపణ

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, ఆగస్టు 26:—

కామరాజ్ పథకాన్ని అనుసరించి పార్టీసేవనిమిత్తం 12 మంది సీనియర్ మంత్రులను వారి పదవులనుండి తొలగిస్తూ ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనవల్ల కాంగ్రెసువర్గాలవారు హర్షాన్ని వెలిబుచ్చారు. ప్రతిపక్షనాయకులు మాత్రం ప్రజలదృష్టిని మరల్చడానికి తీసికొన్న బూటకపుచర్య అని విమర్శించారు.

శ్రీ నెహ్రూ తీసికొన్న నిర్ణయాలలో ఆయన రాజనీతిజ్ఞత వెల్లడయినదని, వచ్చే జనరల్ ఎన్నికలకు ఈ నిర్ణయాలు పునాది కాగలవని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య అన్నారు. రాష్ట్రాలలోను, కేంద్రంలోను పార్టీలోను, ప్రభుత్వ యంత్రాంగంలోను మార్పులురాగలవని, ఈ మార్పులవల్ల కాంగ్రెస్ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడించ గలవని పేర్కొన్నారు.

శ్రీ బ్రహ్మయ్య యింకా యిలా అన్నారు: "శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ పాటిల్, శ్రీ మురార్జీ దేశాయ్‌వంటి నాయకులు ప్రజల సమస్యలను, వారిలోని అసంతృప్తి కారణాలను సులభంగా గుర్తించగలరు. దక్షిణ భారతానికి చెందిన శ్రీ కామరాజ్ ప్రస్తుతం దేశంలో శ్రీ నెహ్రూ తరువాత రెండవ నాయకుడుగా ముందుకువచ్చాడు. పార్టీ సేవకు శ్రీ కామరాజు నిర్ణయించుకున్నాడు. అందుచేత ఇక పదవులను అందరు వదలుకోవలసిన అవసరంలేదు. ఆంధ్రప్రదేశ్‌నుండి శ్రీ గోపాలరెడ్డిగారు పార్టీసేవనిమిత్తం మంత్రిపదవిని వదలుకొన్నారు. 1937 నుండి శ్రీ గోపాలరెడ్డిగారు మంత్రిపదవులను నిర్వహిస్తూ వచ్చారు. అవిభాజ్య మద్రాసు రాష్ట్రంలోనే శ్రీ రాజాజీ మంత్రివర్గంలో ఆయన పనిచేశారు. జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి, అధ్యక్ష పదవులను ఆయన నిర్వహించారు. అటు పరిపాలనలోను, ఇటు పార్టీ నిర్మాణ కార్యక్రమాలలో బాగా అనుభవం వున్న వ్యక్తిని పార్టీసేవ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ పంపడం నిజంగా గర్వించదగిన విషయం."

"ముఖ్యమంత్రి పదవిని విసర్జించడానికి శ్రీ సంజీవరెడ్డి ముందుకు వచ్చినా, చివరకు ప్రజల కోరిక నెగ్గింది."

మరికొన్ని మార్పులు అవసరం

కాంగ్రెస్‌లోని ప్రతికూలపక్ష నాయకుడు శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సాహసోపేతమైన నిర్ణయాలు తీసికొన్నదని, ఈ నిర్ణయాలు సత్ఫలితాలను యివ్వగలవని ప్రకటించారు. కాని ఇంతటితోనే వూరుకోవడం మంచిది కాదని, మరికొన్ని రాష్ట్రాలలో కూడా మార్పులు అవసరమని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న మాట్లాడుతూ ప్రజలదృష్టిని మరల్చడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ చర్య తీసికొన్నదని విమర్శించారు. శ్రీ లచ్చన్న యింకా యిలా అన్నారు:

"ఈ నిర్ణయాలవల్ల ఏదో మహాద్భుత కార్యం జరుగగలదని కొందరు భావిస్తున్నారు. పదవుల నుండి పార్టీసేవకు కొందరిని తరలించినంత మాత్రాన ముఖ్యమైన మార్పులు ఏవీ జరుగబోవు. ప్రజలలో పెల్లుబుకుతున్న అసంతృప్తిని కప్పిపుచ్చడానికై కాంగ్రెస్ పార్టీచేసిన ప్రయత్నమిది. పరిపాలనారంగంలో అప్రతిష్ఠపాలయిన కొందరు కాంగ్రెస్ మంత్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పోయిన ప్రతిష్ఠకోసం ప్రయత్నిస్తున్నారు."

"కేంద్ర మంత్రివర్గంనుండి శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ పాటిల్‌లను తొలగించడం ద్వారా కమ్యూనిస్టుపార్టీ ఒత్తిడికి ప్రధాని నెహ్రూ లొంగిపోవడం దురదృష్టకరం."

ముఖ్యమంత్రిపదవినుండి శ్రీ సంజీవరెడ్డి వైదొలగనందుకు ఆంధ్రప్రజలు సంతృప్తిని ప్రకటిస్తున్నారని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి ప్రకటించారు. ప్రతిపక్షాల అభిప్రాయాలు లెక్కచేయకుండా, ఆంధ్రప్రదేశ్ విషయంలో ఎట్టి మార్పులు ప్రవేశపెట్టరాదని ఆయన అన్నారు.

ఫలితం శూన్యం

ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఈశ్వరీబాయి ఒక ప్రకటన చేస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీసికొన్న చర్యవల్ల ఎట్టి ఫలితాలు వుండవని, ప్రజల దృష్టిని మరల్చడానికి తీసికున్న బూటకపు చర్య మాత్రమేనని విమర్శించారు.

శ్రీ పాటిల్, శ్రీ మురార్జీ దేశాయ్‌లను మంత్రివర్గంనుండి తొలగించినందుకు కమ్యూనిస్టు నాయకులు హర్షాన్ని వెలిబుచ్చారు. శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిపదవినుండి వైదొలగనందుకు చాలమంది మంత్రులు సంతృప్తిని ప్రకటించారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీసుకొన్న నిర్ణయాల ప్రభావం ప్రజలపై వుండగలదని, దేశంలో ప్రజాస్వామ్యవ్యవస్థను పెంపొందించడానికి ఈనిర్ణయాలు ప్రాతిపదికకాగలవని ప్లానింగ్ మంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రకటించారు. దేశంలో కాంగ్రెస్‌ను పటిష్ఠంచేయడానికి ఈనిర్ణయాలు తోడ్పడ గలవని, శ్రీ సంజీవరెడ్డిని ముఖ్యమంత్రి పదవిలోనే వుంచడానికి అంగీకరించడం మంచిదని పరిశ్రమలమంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య వ్యాఖ్యానించారు.

పార్టీ సేవకు మరికొందరు మంత్రుల విడుదల

త్వరలోనే రెండవ జాబితా ప్రకటిస్తారని కేరళ ముఖ్యమంత్రి ప్రకటన

త్రివేండ్రం, ఆగస్టు 26:— ఢిల్లీలో జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న తర్వాత కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు.

పార్టీ సేవకై కొందరు మంత్రులు ఇచ్చిన రాజీనామాలను కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించటంపట్ల సర్వత్రా హర్షం ప్రకటిస్తున్నారని పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ శంకర్ అన్నారు.

రెండవదఫా విడుదల ఆయే జాబితాలో మరి కొందరిమంత్రుల రాజీనామాలను ఆమోదించడం జరుగుతుందనీ, రెండవ జాబితా త్వరలో విడుదల కాగలదనీ శ్రీ శంకర్ అన్నారు.

కాంగ్రెస్ సంస్థను పటిష్ఠం చేయడానికి అనువైన కార్యక్రమం త్వరలో రూపొందించబడుతుందనీ ఆయన చెప్పారు.

వృత్తి కళాశాలలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన రిజర్వేషన్‌ల పద్ధతిని కేరళ హైకోర్టు రద్దుచేస్తూ ఇచ్చిన తీర్పుపై ప్రశ్నించగా, ఆ తీర్పును ప్రభుత్వం పరిశీలించి తగినవిధంగా చర్య తీసుకుంటామని శ్రీ శంకర్ అన్నారు.

కాజ మల్టీపర్పస్ సొసైటీ బిల్లు పుస్తకాల స్వాధీనం

మంగళగిరి, ఆగస్టు 26:— పెదకాకాని పంచాయతీ సమితిలోని కాజ మల్టీ పర్పస్ కో ఆపరేటివ్ సొసైటీపై వచ్చిన ఆరోపణలను పురస్కరించుకొని సహకార సంఘాల సబ్ రిజిస్ట్రారు, వ్యవసాయ శాఖోద్యోగి 16 వ తేదీన కాజ సహకార సంఘంతాలూకు బిల్లు పుస్తకాలు స్వాధీనపరుచుకొని దర్యాప్తు చేస్తున్నారు. (మ.వి.)

5 వేల పైగా జనాభా గల గ్రామాలకు విద్యుచ్ఛక్తి

తృతీయప్రణాళిక ముగిసేలోగా సప్లయి కాగలదని అధికార ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26 :—

5 వేలకుపైగా జనాభాగల అన్ని గ్రామాలకూ తృతీయప్రణాళిక ముగిసేలోగా విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగజేయబడుతుందని నిన్న ఇక్కడ విడుదల అయిన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేయబడింది.

అలాగే 2వేలనుంచి 5 వేలవరకు జనాభా గల గ్రామాలలో సగం గ్రామాలకు కూడా ఈ కాలంలో విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగ జేస్తారని ఈ ప్రకటన వివరిస్తున్నది.

ఈ సంవత్సరం మార్చి నెలాఖరుకు 32,500 పట్టణాలకు, గ్రామాలకూ వివిధ రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి సౌకర్యం ఏర్పాటు చేయబడింది.

ఇందులో 3,314పట్టణాలు, గ్రామాలు5 వేలకు పైన జనాభాకలవి. మిగిలినవి అంతకు తక్కువ జనాభా కలిగినవి.

కేంద్ర పాలిత ప్రాంతాలుగా వున్న పుదుచ్చేరి, గోవా, డామన్, డయ్యూలలో 36 పట్టణాలు మొదటి శ్రేణికి చెందినవీ, 1,164 ద్వితీయ శ్రేణికి చెందినవీ ఈ కాలంలో విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని పొందాయి.

హైదరాబాద్‌లో ఐ.ఏ.ఎస్. శిక్షణతరగతులు

హైదరాబాద్, ఆగస్టు 26:— జీవితంలో ప్రతిరంగంలోను న్యాయ దృష్టిని అలవరచుకుని, న్యాయం జరిగేటట్లుల చూడాలనిన్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఐ. ఏ. ఎస్. శిక్షణ తరగతులకు ప్రారంభోత్సవంచేస్తూ, సలహా యిచ్చారు.

భావి నిర్వహణాధికారులుగా వారు విచక్షణను అలవరచుకోవాలనీ, వ్యక్తికి పరిపాలనకు మధ్య సామరస్యం పాటించేటట్లుల వ్యవహరించాలనీ, ఇతర ఆలోచనలను పెట్టుకోక న్యాయమార్గంలోనే ప్రతి నిర్ణయం చేయాలనీ న్యాయమూర్తి సలహా యిచ్చారు.

ఐ. ఏ. ఎస్. తరగతులకు హాజరవుతున్నవిద్యార్థులు విరివిగా చదవాలనీ, వివిధ విషయాలపై ప్రముఖ నాయకులు ప్రముఖ రచయితలువెల్లడించిన అభిప్రాయాలను తెలుసుకోవాలనీ న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి సూచించారు.

సంఘం కార్యదర్శి శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్. సీతారామిరెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ ఎస్. వెంకటేశన్ అభినందనలు తెలిపారు.

రాష్ట్రం అంతటికి ఒకే ఉపాధ్యాయుల యూనియన్

ఏర్పాటు చేయాలని సూచన

హైదరాబాద్, ఆగస్టు 26:— రాష్ట్రమంతటికి ఒకే ఒక ఉపాధ్యాయుల యూనియన్ ఉండాలని తక్కువ వ్యవధి బి. ఇడి., కోర్సు శిక్షితుల సంఘం వీడ్కోలు సమావేశంలో సూచింపబడినది.

రాష్ట్రోపాధ్యాయుల యూనియన్ ఆవరణలో ఈ సమావేశం జరిగింది. జమిస్తాన్‌పూర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. వి. రామకృష్ణ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వి. పి. రాఘవాచారి, కె. రామచంద్రారెడ్డి, ఎస్. సుబ్రహ్మణ్యం, కె. వి. యోగేంద్ర, జి. రాధాకిషన్, ఆనందరావుఫోటా, తదితరులు ప్రసంగించారు.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 26 —

వెండి 1 కిలోగ్రాం	235-00
" చిల్లర 10 గ్రాములు	2-40

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డ్	79-00
సుపీరియర్	82-00
వేరుశనగనూనె ఎక్స్‌మిల్లు చెన్నుతో	
మద్రాసు గోడవును వద్ద	189-00
తిరుపుత్తూరు ఆముదముఎక్సుపెల్లరి	
మద్రాసు గోడవున్	139-00
కొబ్బరినూనె	51-00
రాజా ఆరోని	50-00
వేరుశనగ కేక్	31-75

పార్టీ సేవకు కాంగ్రెసువాదులు సిద్ధంగా వుండాలి

యు. పి. ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త విజ్ఞప్తి

లక్నో, ఆగస్టు 26:— కాంగ్రెసు కార్యవర్గం సమావేశంలో పాల్గొన్న తర్వాత నిన్న ఇక్కడకు తిరిగివచ్చిన యు. పి. ముఖ్యమంత్రి శ్రీ సి. బి గుప్తాను 'పార్టీ సేవకు-మిమ్మల్ని ఎన్నుకోవడంపై మీ అభిప్రాయం ఏమిటని విలేఖరులు ప్రశ్నించగా 'పార్టీ ఇప్పుడు నన్ను కోరుతున్నది. పార్టీని సేవచేయడానికి నేను క్రమశిక్షణగలవాడినై నిలబడి సిద్ధంగా వున్నాను' అని శ్రీ సి. బి. గుప్త జవాబు చెప్పారు.

మీ తర్వాత ఎవరు యు. పి. ముఖ్యమంత్రి కాగలరని ప్రశ్నించగా అది పార్టీకి సంబంధించిన విషయమనీ తన అభిప్రాయాన్ని అడిగితే ఇవ్వగలననీ ఆయన చెప్పారు. కొత్తగా తాను నిర్వర్తించబోయే కార్యక్రమం తనకెంతో సంతోషకరమైనదనీ, ప్రధానమంత్రి తనను అందుకు ఎన్నుకొన్నందుకు కృతజ్ఞుడనై వుండగలననీ శ్రీ గుప్త చెప్పారు.

కొత్త నాయకుని ఎన్నుకునేందుకు త్వరలోనే యు. పి. కాంగ్రెసుపార్టీ సమావేశం ఏర్పాటు చేయబడగలదని ఆయన చెప్పారు.

పార్టీలో ఐకమత్యం, సుహృద్భావం ఎప్పుడూ నెలకొనగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పార్టీ శ్రేయస్సుకు ప్రతి కాంగ్రెసువాది పార్టీకి విధేయుడై పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మహావిజ్ఞాపన పత్రంపై సంతకాలు

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 26:—మహావిజ్ఞాపనపత్రంపై జంట నగరాలలో 30 వేలమంది ప్రజలు సంతకాలు చేశారని, సంతకాల ఉద్యమం పట్ల ప్రజలు మహోత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని హైదరాబాద్ పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రాజబహదూర్‌గౌడ్ నిన్న పార్టీ సమావేశంలో ప్రకటించారు. శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు మఖ్దూంమొహియుద్దీన్ ప్రసంగిస్తూ సెప్టెంబరు అయిదువరకు సంతకాల సేకరణకు కమ్యూనిస్టుపార్టీ ప్రథమప్రాధాన్యం యివ్వగలదని అన్నారు. పార్టీ నాయకులు కూడా వీధులలోకివెళ్ళి సంతకాలను సేకరించగలరని ప్రకటించారు.

పార్లమెంటు ముందు బ్రహ్మాండమైన ప్రదర్శనలో పాల్గొనడానికై ఢిల్లీకిచాలమంది ప్రజలను పంపాలని పార్టీ సమావేశం నిర్ణయించినది.

అస్సాంలో బ్రహ్మపుత్ర వరదల ఉధృతం

పెక్కు ప్రాంతాలు జలమయం; వరద నీటిమట్టం ప్రమాదస్థాయి దాటినట్లు వార్తలు

గౌహతి, ఆగస్టు 26:— గత అనేక రోజులుగా ఎడతెరిపి లేకుండా కుంభవృష్టి కురుస్తున్న కారణంగా అస్సాంలో దాదాపు అన్ని నదులూ వరదలతో పొంగి ప్రవహిస్తున్నాయి. బ్రహ్మపుత్ర, సుర్మా లోయలలో పల్లపుప్రాంతాలన్నీ వరదలలోమునిగిపోయినట్లు వార్తలు అందాయి.

నౌగాంగ్ పట్టణం మూడువంతులు వరదలలో మునిగినదని అక్కడనుంచి ఒక వార్త వచ్చింది. నగరంలోని 25 వేలమంది జనాభా ఈ వరదలకు గురి అయినారు. గత అయిదు రోజులబట్టీ ఆకాశం చిల్లులుపడ్డట్టు తెంపులేని వర్షాలు. కోలాంగ్, కపిలీ, యమున, కలింగ్, దిజూ, నిస్సా నదులు వాటి ఉపనదులతోసహా ఉధృతంగా వరదలతో పొంగి ప్రవహిస్తున్నాయి. అంతులేని వరదనీరు గట్లమీదిగుండా పొర్లి వస్తున్నది. వరదనీటిమట్టం చాలా భయంకరంగా పెరుగుతున్నదని వార్తలు తెలియజేస్తున్నాయి.

నగరంలో వరదనీటిమట్టం నిన్న మరికొంత పెరిగింది. దీంతోపాటు కోలాంగ్ వరద నీటిమట్టం కూడా పెరగడంతో నగరంలో రేవుకు ప్రమాదం సంభవించేటట్లు కనుపిస్తున్నది. కోలాంగ్ వరదనీటిమట్టం నిన్న మధ్యాహ్నానికి గరిష్ఠస్థాయికి మరోరెండడుగులు పైన ఉన్నట్లు తెలుస్తున్నది.

అమోల్‌పట్టీలో శివస్థాన్ అడ్డకట్ట రోడ్డు వద్ద, నగరంలోపల రిజర్వుపోలీసుక్వార్టర్సు సమీపంగాఖాటీ కొలియావద్ద కోలాంగ్ దక్షిణపు ఒడ్డు ఇప్పటికే కోసుకుని పోతున్నదని వార్తలు తెలియజేస్తున్నాయి.

జననష్ట మేమీ లేకపోయినప్పటికీ, పశువులు అనేకం క్షేత దొరక్క, రోగాలవల్ల మరణించినట్లు తెలుస్తున్నది.

గౌహతికి సుమారు 48 మైళ్ళలోగల బరాపహర్‌వద్ద జాతీయరహదారి కొంతభాగం బ్రహ్మపుత్ర వరదనీటిలో మునిగిపోయి, రాకపోకలకు పూర్తిగా అంతరాయం కలిగించింది.

బ్రహ్మపుత్ర వరదనీరు అంతకంతకూ పెరిగి వస్తున్నందున దిబ్రూగర్‌కు పశ్చిమాన మూడు మైళ్ళలోగల ప్రదేశంలోను, దిబ్రూగర్ పశ్చిమ భాగాన ఫెర్రీఘాట్, మోహన్‌ఘాట్‌ల మధ్యగల ప్రాంతాలలోను వరదప్రమాదం, భూమికోసుకునిపోవడం విపరీతంగా ఉంది.

నగరానికి 6 మైళ్ళదూరంలో ఎగువప్రవాహంవద్ద మొథోలా టీ ఎస్టేట్ ప్రాంతంలో భూమి విపరీతంగా కోసుకునిపోతున్నదని సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. విలేఖరికి తెలియజేశారు. తగిన తాత్కాలిక రక్షణచర్యలు గైకొనబడినవని, లేనిచో ప్రమాదం మరీఎక్కువయ్యేదని ఆయన అన్నారు.

ఇది ఇలా ఉండగా సిస్సీ, హేమాజీ ఉత్తరపు ఒడ్డు ప్రాంతాలలో వరదలపరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నదని తెలుస్తున్నది. అధికారికమైన వివరాలకోసం ఎదురుచూస్తున్నారు.

దిబ్రూగర్‌వద్ద బ్రహ్మపుత్రానది వరదనీటిమట్టం ప్రమాదస్థాయిని కూడా దాటిందని, వరదనీటిమట్టం ప్రమాదస్థాయిపైన 4 అంగుళాలు ఉన్నదని తెలుస్తున్నది.

కోలాంగ్‌నది వరదలవల్ల నౌగాంగ్‌కు 7 మైళ్ళలోగల పూర్యాంయుగూడం బస్తీకూడా జలమయమైంది. పబ్లిక్‌వర్క్సుశాఖ కార్యాలయం సమీపానగల భూమిలో కొంతభాగంవరదనీటివల్ల కోసుకుని పోయింది.

నౌగాంగ్‌నుండి దాదాపు 32 మైళ్ళలోగల జఖలాబియాధావద్ద జాతీయరహదారిలో చాలాభాగం వరదనీరు ఆక్రమించి భూమిని కోసివేసింది.

గౌహతివద్ద బ్రహ్మపుత్ర వరదనీటిమట్టం చాలా వేగంగా పెరుగుతున్నది. నిన్నమధ్యాహ్నం వేళకు వరదనీటిమట్టం గరిష్ఠస్థాయిపైన 4 అడుగులు ఉన్నది. నదికి ఇరుదరులా పల్లపు ప్రాంతాలన్నిటికీ వరద నీటిప్రమాదం ఏర్పడింది. ఎగువప్రవాహప్రాంతాలలో అనేకచోట్ల పెక్కు గ్రామాలు జలమయమైనాయి. శాలీపైరుకు నష్టం వాటిల్లింది.

భవనం కూలి ఇద్దరు పిల్లలు మృతి

అలెగ్జాండ్రియాలో సంఘటన

కయిరో, ఆగస్టు 26:—అలెగ్జాండ్రియాలో నిన్న మూడంతస్తుల భవనం ఒకటి కూలిపోయిన ఫలితంగా ఇద్దరు పిల్లలు మరణించారు. వారిలో ఒకరు అబ్బాయి. ఒకరు అమ్మాయి. అబ్బాయికి 4ఏండ్లు. అమ్మాయికి మూడేండ్లు. వారిద్దరూ అన్నాచెల్లెళ్లు.

ఈ సంఘటనలో వారి తల్లికి, మరో అయిదు మందికి తీవ్రంగా గాయాలు తగిలినవి కూడా



ప్రవేశోత్సవము

ఆదోనిలో సిండికేట్ బ్యాంకు
క్రొత్త ఆఫీసు-భవనము

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
గౌ॥ శ్రీ సంజీవ రెడ్డిచే
27-8-63 తేదీ మంగళవారము
ఆదోని, 53-ఏ జుమ్మా మసీదు రోడ్డునందు
ప్రారంభింపబడును.

కే. బి. షెనాయ్,
మేనేజరు, ఆదోని బ్రాంచి

సిండికేట్ బ్యాంక్

సిండికేట్ బ్యాంక్ బిల్డింగ్, ఆదోని
శిల్పి: శ్రీ డి. రామస్వామి, బెంగుళూరు
నిర్మాతలు: కల్యాణ్ బిల్డర్స్, ఆదోని

టి. ఎం. ఎ. పాయ్ — చైర్మన్
కె. ఎ. పాయ్ — మేనేజింగ్ డైరెక్టరు

బ్రాంచిల మొత్తం సంఖ్య 186
వనరులు-రు 40 కోట్లు పైగా

ఆంధ్రప్రదేశ్‌లో బ్రాంచిలు:



కడప, హైదరాబాద్, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, తాడిపత్రి
ఆదోని, గుంతకల్లు, మొజంజాహి మార్కెట్, కాకినాడ, రాజమండ్రి, ఉరవకొండ
అనంతపూర్, గుంటూరు, పత్తర్‌గట్టి, నంద్యాల, రాయచోటి, విజయవాడ
బంగినపల్లి, హిందూపూర్, చిక్కడపల్లి, నెల్లూరు, సికిందరాబాద్



స్థాపితము 1925

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

...Public Relations, Hyd. A.P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802590

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 235 ★ చిత్తూరు: బుధవారం 28-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

మంత్రులు మారిపోయినా బియ్యం తినేవారు ఉంటారు

ఢిల్లీ, ఆగస్టు 27— మంత్రులు మారుతున్నారు కాబట్టి, బియ్యం నిలవచేయాలనే విధానంలోకూడా ఏమైనా మార్పులు వస్తాయా అని లోక్‌సభలో ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ అడగగా, ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ "మారిన పరిస్థితులలోకూడా, ప్రజలు బియ్యం తినాలనే వాంఛిస్తారు" అని చెప్పారు.

పుస్తకాలు ఉపాధ్యాయులు ఏవీలేని పాఠశాలలు

నగరి, ఆగస్టు 27— కార్వేటినగరం, పుత్తూరు, పిచ్చాటూరు, సత్యవేడు సమితులలో ప్రాథమిక పాఠశాలలు తెరిచి 3 నెలలు అయినా, పాఠ్యపుస్తకాలు రాకపోవడంవల్ల విద్యార్థుల తలిదండ్రులు నగరికి వచ్చి పాఠ్యపుస్తకాలు తీసుకొని వెళ్ళడం జరుగుతున్నది. భవనాలు, పరికరాలు, ఉపాధ్యాయులు, గడియారాలు, పాఠ్యపుస్తకాలు లేని పాఠశాలలున్నాయి. (ప. వి.)

ప్రణాళిక కార్యక్రమాల్లో పార్లమెంటు సభ్యులను కలుపుకోవాలట

ప్రణాళికామండలితో చర్చలు జరపాలని కాంగ్రెసుపక్ష పూనిక

వ్యవసాయోత్పత్తుల పరిశీలనలు గ్రామాలవారీగా సాగించాలని సూచన

ఢిల్లీ, ఆగస్టు 27—

అభివృద్ధి ప్రణాళికల అమలుకార్యక్రమంలోనూ, సమీక్షా కార్యక్రమంలోనూ, ఆయారాష్ట్రాలలోని పార్లమెంటు సభ్యులను చేర్చుకుని పనిజరిగించే విషయమై ప్రణాళికా మండలితో చర్చించటానికి పార్లమెంటు కాంగ్రెసు పక్ష కార్యవర్గం ఐదుగురితో ఒక ఉపసంఘాన్ని నియమించింది. వ్యవసాయోత్పత్తుల పరిశీలనను గ్రామాలవారీగా జరిపించాలని శ్రీ త్యాగీ చేసిన సూచననుగూడా ఈ ఉపసంఘం వారు ప్రణాళికా మండలికి చెప్తారు. ఈ ఉపసంఘంలో సభ్యులు శ్రీ ఎస్. ఎన్. మిశ్ర, శ్రీ భక్తదర్శన్, శ్రీ ఎస్. డి. పాటిల్, శ్రీ అజిత్ ప్రసాద్ జైన్, శ్రీ మహావీర్ త్యాగి.

ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక సంస్థల ఆదాయవ్యయాలను పని తీరు తెన్నులనూ గురించి పరిశీలన చేయటానికి పార్లమెంటు ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించాలని లోగడ చేసిన సూచనపై తిరిగి కార్యవర్గం చర్చించింది. ఇటువంటి సంఘాన్ని నియమించాలని పార్లమెంటులో ప్రభుత్వం లోగడ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించి, లోకసభ సభ్యులకు రాజ్యసభ సభ్యులకూ మధ్య వచ్చిన ఒక తగాదావలన, ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు. ఈ తగాదా ఏ సభ సభ్యులకు ఎంతటి హక్కులు ఉన్నాయి అనే సమస్యపైన వచ్చింది.

ప్రభుత్వ ఖర్చుల పరిశీలక సంఘం అధ్యక్షుడు, ప్రభుత్వ అంచనాల పరిశీలక సంఘం అధ్యక్షుడు, ప్రధానవిప్పు (సచేతక్) కలసి, లోకసభ సభాపతితోనూ, రాజ్యసభ అధ్యక్షునితోనూ ఈ విషయమై చర్చించి, ఇరు సభల సభ్యుల హక్కులను గురించి తేల్చాలని, కార్యవర్గం కోరింది. ఈ సంఘం, ప్రభుత్వ ఖర్చుల పరిశీలక సంఘం చేసేపనిలో ప్రమేయం కలిగించుకోరాదని కూడా కార్యవర్గం వ్యక్తం చేసింది.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ సత్యచరణ్ శాస్త్రి మృతికి సంతాపం వెల్లడించారు.

ఢిల్లీకి నేపాల్ రాజు రాక

రాష్ట్రపతి స్వాగతం

ఢిల్లీ, ఆగస్టు 27— నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర, రాణి శ్రీమతి రత్న నేడు ఢిల్లీకి వచ్చారు. వారు 12 రోజులు భారతదేశంలో పర్యటిస్తారు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుసేన్, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీ, రాజదంపతులకు స్వాగతమిచ్చారు. రాజదంపతులతో నేపాల్ మంత్రి మండలి అధ్యక్షుడు శ్రీ తులసీగిరి, శ్రీమతి గిరి కూడా వచ్చారు.

విమానాశ్రయాన్ని చక్కగా అలంకరించారు. మంత్రులు, అధికారులు, సైనికాధికారులు, విదేశీ దౌత్యోద్యోగులు, నేపాలీ ఉద్యోగులు, నేపాలీలు అనేకులూ వచ్చారు. రాజు గౌరవార్థం 21 ఫిరంగులు పేల్చారు. రాష్ట్రపతి, ప్రధాని నేపాల్ రాజుతో కరచాలనం చేశారు. ఢిల్లీ మేయరు శ్రీ నూరుద్దీన్ వారికి పూలహారం వేశారు. విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ ఎస్. కె. బెనర్జీ, అక్కడ ఉన్న ఉన్నతోద్యోగులకూ, సేనానులకూ రాజును పరిచయం చేశారు. ఆ తర్వాత రాజు సైనికాభివందనం స్వీకరించారు. ఇరుదేశాల జాతీయ గీతాలనూ సైనికులు బ్యాండుపైన ఆలాపించారు.

అస్పృశ్యతా నివారణచట్టం

కమీషనర్ సూచనలు

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 27—గ్రామ సేవకులు తమ తమ గ్రామంలో అస్పృశ్యతా నివారణ చట్టాన్ని ఉల్లంఘించిన సంఘటనలను వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తూ ఉండాలని, అస్పృశ్యతా నివారణ చట్టం అమలు జరుగుతున్న పద్ధతిపై, షెడ్యూలుకులాల సంఘం కమీషనర్ కేంద్ర ఆంతరంగిక శాఖకు సమర్పించిన నివేదికలో సూచించారు.

తమ తమ రాష్ట్రాలలో ఇంకా అస్పృశ్యత ఎంతవరకు వ్యాప్తిలో ఉన్నదో నిర్ణయించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సంఘాలను నియమించాలని నివేదికలో సూచించారు.

క్షౌరశాలలకు, హోటళ్లకు లైసెన్సులు ఇచ్చేటప్పుడు, "హరిజనుల ప్రవేశానికి అభ్యంతరం లేదు అని యజమానులు తమ హోటళ్ళు క్షౌరశాలల ముందు పెద్ద బోర్డులు కట్టి ప్రకటించేందుకు అంగీకరిస్తేనే లైసెన్సులు ఇవ్వాలని కమీషనర్ నివేదికలో సూచించారు.

కాశ్మీర్ సరిహద్దులమీదుగా పాకిస్తానీల కాల్పులు

జమ్మూ, ఆగస్టు 27—

ఇక్కడకు 35 మైళ్ళ దూరంలోగల ఛాంబ్ సరిహద్దు మీదుగా పాకిస్తానీలు జరుపుతున్న కాల్పులవల్ల పెక్కు పశువులు మరణించాయి. ఒక భారతీయునికి గాయాలు తగిలాయి. గడచిన వారంరోజులుగా కాల్పులు జోరుగా సాగిస్తున్నారు.

భారతీయ పశువుల కాపరులకు రక్షణ కల్పించడానికి భారత సరిహద్దు పోలీసులు కట్టుదిట్టాలు ఎక్కువ చేస్తున్నారు.

సాయుధులైన పెక్కుమంది పాకిస్తానీలు తమ ప్రభుత్వపు అండజూచుకొని భారత భూభాగంలోనికి తరచుగా చొచ్చుకువచ్చి పశువులను ఎత్తుకు పోతున్నారని, భారతీయులకు ఇబ్బంది పెడుతున్నారని ఇక్కడకు చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

చిత్రజగత్తు!



'నేను ఢిల్లీ వెళ్ళంగానే—సుప్ప చెప్పినట్టూ మంత్రిపదవికే ప్రయత్నిస్తాను: అది దొరికే ఆశ లేని పక్షంలో ప్రతిపక్షంలో చేరిపోతాను....'

మద్రాసు కొత్త మంత్రివర్గం

అక్టోబరు 2 న ప్రమాణ స్వీకారం

మద్రాసు, ఆగస్టు 27—అక్టోబరు 2 తేదీ గాంధీజయంతి నాడు మద్రాసు కొత్తమంత్రివర్గం ప్రమాణం స్వీకరిస్తుంది.

శాసనసభ కాంగ్రెస్ పక్షం సెప్టెంబరు 30 తేదీ సమావేశమై శ్రీ కామరాజ్ బదులు కొత్త నాయకుణ్ని ఎన్నుకుంటుంది. ఆ సమావేశంలో శ్రీ కామరాజ్ తన రాజీనామా ప్రకటిస్తారు.

కొత్తమంత్రివర్గంలో 8 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతమంత్రివర్గంలో 9 మంది ఉన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నేడు ఇచ్చట పత్రికా ప్రతినిధులకు ఈ విషయాలు చెప్పారు.

తమిళనాడు కాంగ్రెసు సంఘం సెప్టెంబరు 29 తేదీ సమావేశమై కొత్త అధ్యక్షుడిని కార్యకర్తలను ఎన్నుకుంటుంది.

జాతీయరక్షణ సంఘం, జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనే నిమిత్తం శ్రీ కామరాజ్ సెప్టెంబరు 12 తేదీ ఢిల్లీకి వెళ్ళతారు.

సజీవ సమాధినుండి ప్రాణాలతో బయల్పడ్డ వ్యక్తులు

గనిలో కూరుకొనిపోయినవారిని రక్షించటానికి 14 రోజుల అవిరళకృషి

హేజల్‌టన్, ఆగస్టు 27—

పెన్సిల్వేనియా హేజల్‌టన్ గనులలో 300 అడుగుల లోతున మటి కప్పబడి చిక్కుకొనిపోయి 14 రోజులుగా బైటికి తీయటానికి వీలుచిక్కని ఇద్దరు గని పనివారలను నేడు ఉదయం అతి కష్టంమీద ప్రాణాలతో బయటికి తీసుకొని రాగలిగారు.

హెన్రీ త్రోన్ (28 సం)ను ముందుపైకి తీసికొని వచ్చారు. తర్వాత పదిగంటలకు డేవిడ్‌ఫెల్లిన్ (58 సం) కూడా బయటికి రాగలిగాడు. ఇద్దరినీ ఆసుపత్రికి పంపించారు.

గనిలోపల కూలి పట్టి అడ్డం పడిపోయినందున వీరున్నచోటికి 25 అడుగుల దూరాన ఇరుక్కునిపోయిన 42 ఏళ్ల బాయాబోవా మరొక గనిపనివాని పత్తా ఇంకా తెలియలేదు. ఇతని దగ్గరనుంచి చివరిసారి పర్యాసం గత సోమవారం నాడు అందింది. ఆ తర్వాత తిరిగి ఇతను ప్రాణాలతో ఉన్నదీ, లేనిదీ కూడా ఇంకా తెలియలేదు.

గనిలోనుంచి మొదట బైటికి వచ్చిన హెన్రీ త్రోన్, బయటి ఆకాశం, మనుష్యులూ, నేల కనబడే మాత్రం ఎత్తుకు గనిలిఫ్ట్‌లో వచ్చి పైన ఉన్న మనుష్యులు కనబడగానే—ఆనందంతో "అబ్బాయిలూ ఇది భలేయాత్ర" అంటూ సంతోషంతో ఒక్కగావుకేక పెట్టాడు. ఆసుపత్రిలో ఇప్పుడూ ఇద్దరూ తేరుకొంటున్నారు.

లారీ లోయలో పడి 11 మంది మృతి

2000 అడుగుల లోతుకుజారి మరి 15 మందికి గాయాలు

ఖాట్మండూ, ఆగస్టు 27—

ఖాట్మండూనుండి భారత సరిహద్దు పట్టణం రాక్సాల్ వరకూ కొండల నడుమవేసిన "త్రిభువనరాజపథం" పై వస్తున్న ఒక లారీ నిన్న కొండ మలుపులలో అంచు నుండి దొర్లి 2000 అడుగుల లోతుకు ప్రక్కలోయలో పడిపోవటంలో 11 మంది చనిపోయారు లారీలోని 26 మందిలో తక్కిన 15 మందీ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ 15 మందిని ఆస్పత్రిలో చేర్చారు.

ఎమెన్‌లో ఈజిప్టు సైనిక నష్టాలు

40 మంది సైనికుల మృతి: ఒక సైనిక శకటం ధ్వంసం

అమ్మాన్, ఆగస్టు 27— ఎమెన్ రాజరిక సైన్యాలతో ఎమెన్‌లో జరిగిన పోరాటాలలో 40 మంది ఈజిప్టు సైనికులు మరణించారని ఇమామ్‌అల్ బదార్ కేంద్ర కార్యాలయం ప్రకటించిందని మక్కా రేడియో నిన్న తెలియజేసింది.

అంతే కాకుండా సాదాకు ఉత్తరాన ఒక చోట రాజరిక సైన్యాలు ఏర్పాటు చేసిన ఒక మందుగుండు కందకంలోపడి ఈజిప్టు సైనిక శకటం కూడా ఒకటి ధ్వంసమైపోయిందని ఆ ప్రకటనలో తెలియజేశారు.

అణ్వస్త్ర ఒప్పందంపై స్విట్జర్లాండ్ సంతకం

మాస్కో, ఆగస్టు 27—పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై ఇక్కడి స్విట్జర్లాండ్ దౌత్యోద్యోగి శ్రీ ఆల్బర్ట్ నాచురల్ నిన్న మధ్యాహ్నం సంతకం చేశారు.

మాస్కోలో ఈ ఒడంబడికపై సంతకం చేసిన దేశాలలో స్విట్జర్లాండ్ 61 వది.

సత్రం కూలిపడి నలుగురిమృతి

హైదరాబాదు, ఆగస్టు 27— ఇక్కడి ఆగాపురాలోని మూసేసీ సాహెబ్ దర్గాపెద్ద పున్న ఒక పాత సత్రం ఈ మధ్యాహ్నం కూలిపడి నలుగురు (ముగ్గురు బాలికలతో సహా) మరణించారు.

ఆగ్నేయాసియా దేశాల నుంచి బియ్యం దిగుమతి

అస్సాం బీహారు ప్రాంతాల్లో ఆకలిచావులు సత్యదూరం

ఢిల్లీ, ఆగస్టు 27—

ఆగ్నేయాసియా దేశాల నుంచి ఎగుమతి దిగుమతి చేసుకోవాలని తీర్మానించుకొన్నామనీ, అస్సాం, ఒరిస్సా, బీహారు, పశ్చిమ బెంగాల్, త్రిపుర ప్రాంతాలలో ఆకలి చావు వార్తలు సత్యదూరమనీ కేంద్ర ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ లోక్‌సభలో అన్నారు.

పై ప్రాంతాలలో ఆకలిచావులు సంభవించినట్లు కొన్ని ఆరోపణలు జరిగినదరిమిలా, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలచే విచారణ జరిపించటం జరిగిందనీ, ఈ చావులకు ప్రకృతి కారణాలు తప్ప ఆకలి చావుల ప్రసక్తి కన్పించలేదని మంత్రి అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో ఆహార ధాన్యాల కొరతకు సంబంధించిన వివరాలు తెలియజేసే నివేదికను పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. సిందే లోకసభలో ప్రతిపాదించారు. ఈ ప్రాంతాలలో ప్రభుత్వం అమలు జరిపిన రక్షణ కార్యక్రమాలను కూడా వివరించటం జరిగింది. ఈ నివేదికలో ఆంధ్ర, బీహారు, గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మణిపూర్, త్రిపుర ప్రాంతాలలో ఆహార ధాన్యాలలోటు కన్పిస్తున్నట్లు తెలియజేశారు.

అమెరికా, ఐక్యఅరబ్, బర్మా, ఆగ్నేయాసియా దేశాల నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకున్నామనీ, ఆయా దేశాల సరకు నాణ్యాన్ని బట్టి దిగుమతులు నిర్ణయిస్తామనీ, శ్రీ ఏ. ఎస్. సిందే తమ నివేదికలో పేర్కొన్నారు.

దేశంలోని ఆహార ధాన్యాలను హెచ్చుగా నిల్వవుంచాలన్న సంకల్పంతో ఈ దిగుమతులు చేసుకున్నామని మంత్రి శ్రీ థామస్ అన్నారు.

ఈ సరకుల ధరలను గురించి దిగుమతి ఒడంబడికల సందర్భంలో చర్చలు జరుపుతామని, ప్రస్తుతానికి ప్రభుత్వ గిడ్డంగుల్లోనే 20 లక్షల టన్నుల ధాన్యాన్ని నిల్వచేసుకొన్నామని మంత్రి అన్నారు.

సొరంగ మార్గంలో రెండు రైళ్లు ఢీ

ఎనిమిది మంది మృతి: 16 గురికి గాయాలు

లియాన్స్, (ఫ్రాన్స్), ఆగస్టు 27— ఇక్కడి సెయింట్‌పాల్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక సొరంగంలో ఒక రైలు ఇంజన్ ఇంకొక రైలుకు ఢీ కొనడంవల్ల ఎనిమిది మంది మరణించారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. 13 మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు.

మొత్తం 800 మీటర్ల నిడివిగల ఈ సొరంగ మార్గంలో ఒక రైలు నింపాదిగా స్టేషన్‌వైపు వస్తుండిన సందర్భంలో, ఇంకొక రైలు అదే మార్గం మొదటి దానికి ఢీ కొన్న ఫలితంగా ఈ దుస్సంఘటన జరిగిందనీ, సొరంగంలో కటిక చీకటి ఆవరించి ఉండిన ఫలితంగా బాధితుల రక్షణ కార్యక్రమానికి అవరోధం కలిగిందనీ తెలిసింది.

కెన్నెడీతో రష్యా రాయబారి సమావేశం

వాషింగ్టన్, ఆగస్టు 27— అమెరికాలోని రష్యా రాయబారి శ్రీ ఎ. ఎఫ్. డోబ్రినిన్ నిన్న ఇక్కడ అధ్యక్షుడు శ్రీ కెన్నెడీని కలుసుకొని ఒక గంటసేపు సంభాషణలు జరిపారు.

ఈ సమావేశంలో శ్రీ డోబ్రినిన్ రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ పంపిన ఒక సందేశాన్ని శ్రీ కెన్నెడీకి అందజేశారు.

ఈ సందేశంలో ప్రపంచశాంతి సంబంధాల అభివృద్ధికి సంబంధించిన అంశాలు ఉన్నాయని శ్రీ డోబ్రినిన్ చెప్పారు.

మంత్రివర్గం తొలగి ఎన్నికలు జరపాలి

రాజస్థాన్ శాసనసభలో ప్రతిపక్షాల కోర్కె

జైపూర్, ఆగస్టు 27—రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలని, కొత్తగా ఎన్నికలు జరిపించాలని నిన్న రాజస్థాన్ శాసన సభలో జాతీయ ప్రతిపక్షాలు కోరినవి.

కమ్యూనిస్టులు మినహా ఇతర ప్రతిపక్షాలు ప్రతిపాదించిన 5 అవిశ్వాస తీర్మానాలపై తొలి రోజు చర్చలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ లక్ష్మణ్‌సింగ్ మాట్లాడుతూ ఆహారం—వస్త్రం—ఆశ్రయం వంటి ప్రజల ప్రాథమిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేకపోయిందని చెప్పారు.

పన్నులభారం దుర్భరంగా పరిణమించిందని అన్నారు.

రాష్ట్రంలో అవినీతి ఉధృతంగా అల్లుకొనిపోయిందని శ్రీ లక్ష్మణ్‌సింగ్ పేర్కొన్నారు.

జనసంఘ్ నాయకుడు శ్రీ భైరాన్‌సింగ్ ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శిస్తూ, ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోతున్నవని, పన్నులభారం ఎక్కువ అవుతుందని, ప్రజల్లో స్థైర్యం నశించినట్లు వివరించారు.

నెలాఖరులోగా మొరార్జీకి విముక్తి?

ఢిల్లీ, ఆగస్టు 26—ఈ నెలాఖరులోగా తనకు పదవి నుంచి విముక్తి కలిగించవలసిందని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రధాని నెహ్రూను కోరినట్లు తెలిసింది. ఈ నెలాఖరులోగా శ్రీ నెహ్రూ ఆర్థికశాఖకు కొత్తమంత్రిని నియమించలేకపోతే శ్రీ దేశాయ్ తాత్కాలికంగా మరికొంతకాలం పదవిలో వుంటారు.

ఉ. ప్రదేశ్ అసంతుష్ట మంత్రుల రాజీనామాలు

గవర్నర్ ఆమోదం: శ్రీఅల్గురాయ్‌రాజీనామా ఫలితం

లక్నో, ఆగస్టు 27—

ముగ్గురు మంత్రులూ, ఒక సహాయమంత్రీ, ముగ్గురు ఉపమంత్రులూ, ఒక గౌరవ పార్లమెంట్ కార్యదర్శీ రాజీనామాలను ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వనాథదాస్ నిన్న మధ్యాహ్నం ఆమోదించినట్లు అసాధారణ గెజెట్‌లో ప్రకటించారు.

రాజీనామా యిచ్చిన వారిపేర్లివి: శ్రీ చరణ్‌సింగ్ (వ్యవసాయ మంత్రి), శ్రీ కమలాపతి త్రిపాఠి (ఆర్థికమంత్రి), శ్రీ చతుర్భుజశర్మ (సహకారశాఖ మంత్రి), శ్రీ గోవింద్ సహాయ్ (వైద్యశాఖ సహాయ మంత్రి), శ్రీ బల్దేవ్‌సింగ్ ఆర్య, శ్రీ హేమవతీనందన్ బహుగుణ, శ్రీ కైలాసశర్మ (ఉపమంత్రులు), శ్రీ ధరం దత్త వైద్య (గౌరవ పార్లమెంటరీ కార్యదర్శి).

అసంతుష్ట వర్గానికి చెందిన ఈ 8 మంది ముఖ్యమంత్రితో విభేదాలు కారణంగా ఆగస్టు 1 వేదే వారి రాజీనామాలను శ్రీ చంద్రభాను గుప్తాకు సమర్పించారు.

అటవీశాఖ మాజీ మంత్రి శ్రీ అల్గురాయ్ శాస్త్రి రాజీనామాను ఆమోదించిన వెంటనే వీరు రాజీనామాలు సమర్పించడం జరిగింది.

శ్రీ గుప్తా నిన్న 8 మంది రాజీనామాలను అంగీకరిస్తూ తన సిఫారసులతో వాటిని గవర్నర్‌కు పంపారు.

పత్రికా ప్రతినిధులు శ్రీ గుప్తాను కలుసుకోగా, అసంతుష్ట మంత్రులువారి రాజీనామాలను అంగీకరించాలని కోరినట్లు, అందువల్ల వాటిని తను గవర్నరుకు సిఫారసు చేయవలసివచ్చిందని వివరించారు. వీరితో కలిసి పనిచేయడం వారికి ఇష్టం లేదని కూడా చెప్పారు.

శ్రీ కమలాపతి త్రిపాఠిని కలుసుకోగా, ఆలస్యం అయినప్పటికీ రాజీనామాలు ఆమోదించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు ప్రకటించారు. తన రాజీనామా ప్రకటన మీదట అసంతుష్ట మంత్రుల రాజీనామాలను ముఖ్యమంత్రి అంగీకరించినందుకు సంతోషిస్తున్నామనికూడా అన్నారు.

అస్సాం సరిహద్దులలో పాక్ కాపలా కేంద్రాలు

దృఢం చేసుకుంటున్నారని శ్రీ చాలిహా వెల్లడి

షిల్లాంగ్, ఆగస్టు 27—

కచార్, కాశీ - జైన్తియా సంయుక్త జిల్లాలను ఆనుకొని ఉన్న భారత - పాకిస్తాన్ సరిహద్దు పొడవునా కాపలా కేంద్రాలను పాకిస్తాన్ దృఢం చేస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వానికి వార్తలు అందినవని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలప్రసాద్ చాలిహా నిన్న శాసనసభలో చెప్పారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ తారాపద భట్టాచార్జీ సరిహద్దులో పాకిస్తాన్ సేనల కేంద్రీకరణ, యుద్ధ సన్నాహాలకు సంబంధించిన విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూ ప్రవేశపెట్టిన తీర్మానానికి ముఖ్యమంత్రి తన సమాధానమిస్తూ, లతితిల్లాపర్ద పాకిస్తాన్ పతాకావిష్కరణ సంఘటనపై ఈనెల 20 తేదీ తను చేసిన ప్రకటనలో పేర్కొన్నట్లు, కొత్తగా ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి పెరుగుతున్నదని వివరించారు. అంతేగాక కాశీ—జైన్తియా సంయుక్త జిల్లాలో మైన్‌త్రికాల్, సిల్హెట్ మొదలగు కొన్ని భూభాగాలపై పాకిస్తాన్ కొత్తగా తనహక్కులను బలపరచుకోదానికి ప్రయత్నిస్తున్నదని కూడా చెప్పారు.

కచార్, కాశీ—జైన్తియా సంయుక్త జిల్లాలను ఆనుకొని ఉన్న భారత—పాకిస్తాన్ సరిహద్దులో పాకిస్తాన్ తన కాపలా కేంద్రాలను దృఢం చేసుకొంటున్నదని జూలై నెలనుండి ప్రభుత్వానికి అనేక వార్తలు అందినట్లు శ్రీ చాలిహా పేర్కొన్నారు. కొత్త ఆశ్రయాల నిర్మాణం, కందకాల త్రవ్వకం, కొత్త సైనికుల రాక, తరచుగా సైనిక సంచలనం ముమ్మరంగా సాగుతున్నట్లు కూడా గమనించడం జరిగింది.

ఒకవేళ సరిహద్దులో నివసిస్తున్న ప్రజలను ఖాళీ చేయవలసివస్తే తూర్పు పాకిస్తాన్ అధికారులు ఉత్తర్వు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై తూర్పు పాకిస్తాన్ పరుసగా అనుమతి ప్రకటిస్తూ, ఈ కార్యకలాపాలను భారత ప్రభుత్వ దృష్టికి తీసుకొనిపోవడం జరిగిందని శ్రీ చాలిహా పేర్కొన్నారు.

ఈలోగా, పథారియా లతితిల్లా ప్రాంతంలో భారీఎత్తున సైనిక సమీకరణ, ఆశ్రయాలు, కందకాలు నిర్మాణం విషయమై కూడా వార్తలు అందినవి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిస్థితిని పూర్తిగా గ్రహించినవి. పరిస్థితిని ఎదుర్కొనే నిమిత్తం సాధ్యమైన అన్ని చర్యలు తీసుకొంటారు. రక్షణ కారణాల దృష్ట్యా చర్యలను వెల్లడించే వీలులేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కామరాజ్ పథకం: ఆచార్య భావే హర్షం

పన్నుల మేళ్లపై ప్రచారం చేయాలని హితవు

కలకత్తా, ఆగస్టు 27—కామరాజ్ పథకం అమలుకు ఆచార్య వినోబాభావే హర్షం వెల్లడిస్తూ, ఆ పథకం చక్కటి ఆదర్శమని పేర్కొన్నారు.

బాధ్యతాయుతులైన నాయకులు ప్రజల మధ్య పని చేయవలసిన అవసరం ఇంతకాలానికి కాంగ్రెసువారి ఆలోచనకు రావడం మేలు అని చెప్పారు. కాని మరొక పదవిలో ప్రవేశపెట్టే నిమిత్తం ఒక వ్యక్తిని అతని పదవినుండి తొలగించడంలో అర్థంలేదని ఆచార్యభావే గత ఆదివారం బాలసోర్ జిల్లాలో జాలియాపాల్ కార్యకర్తల సమావేశంలో చెప్పినట్లు ఇచ్చటి సర్వోదయ కార్యాలయం ద్వారా తెలిసింది.

మంత్రి పదవులు త్యజించేవారు పార్టీ కార్యాలయాలలో కూర్చొన్నప్పుడు వీరి ప్రయోజనం ఉండదని కూడా ఆచార్య భావే పేర్కొన్నారు.

దేశ నాయకులు ఆర్థికంగా అట్టడుగు స్థాయిలోని ప్రజల పక్కకు వెళ్ళి, దేశ సౌభాగ్యం కోసం వారితో కలసి పని చేయాలని అన్నారు.

అధిక పన్నులు, నిర్బంధపొదుపు పథకం సువర్ణనియంత్రణ ఉత్తర్వు మొదలగు వాటి ప్రాముఖ్యాన్ని ఉగ్గడిస్తూ వారు సంచారం సాగించవలెనని ఆచార్య భావే ప్రబోధించారు.

ఆశపోతు చైనా-ఆగ్నేయ ఆసియా అంతా తనదేనట!

ఢిల్లీ, ఆగస్టు 27—

భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలు, ఆగ్నేయాసియాలోని పెక్కుదేశాలు చైనాలో అంతర్భాగాలని సూచించే ఒక పటాన్ని ఇటీవల చైనా ఒక పుస్తకంలో ప్రచురించింది. దేశీయాంగ సహాయ మంత్రి శ్రీ హజార్నవీస్ ఈ రోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పారు.

చైనా ప్రచురించిన పుస్తకం పేరు "నవచైనా సంక్షిప్త చరిత్ర". అందులో ప్రచురించిన పటంలో—అస్సాం, ఈశాన్య సరిహద్దు ప్రాంతం, నాగాలాండ్, సిక్కిం, భూటాన్, బర్మా, మలయా, సింగపూర్, థాయిలాండ్, ఉత్తరవియత్నాం, దక్షిణవియత్నాం, లావోస్, కంబోడియా, ఉత్తర కొరియా, దక్షిణ కొరియాలు చైనాలో అంతర్భాగాలని సూచించారని మంత్రి చెప్పారు. ఈ పుస్తకం మన దేశంలో విక్రయం కావడంలేదని, చైనా సామ్రాజ్య దాహాన్ని వెల్లడిస్తున్నది కావడంవల్ల ఈ దేశపటం మన దృష్టిని ఆకర్షించిందని వారు చెప్పారు.

ఈ పుస్తకాన్ని భారతదేశంలోకి రానివ్వరని శ్రీ హజార్నవీస్ చెప్పారు.

సారవాక్‌లో సమితి పరిశీలన

బటంగ్ లూపార్ జిల్లానుండి ప్రారంభం

సిమంగాంగ్, సారవాక్, ఆగస్టు 27— నిన్న ఇక్కడ బటంగ్ లూపార్ జిల్లా మండలిని కలుసుకొనడం ద్వారా సమితి పరిశీలక బృందం ఇక్కడ తన కార్యక్రమాన్ని ప్రారంభించింది.

మలయాసియా అనుకూల సారవాక్ మైత్రీపక్షం ప్రాబల్యంలేని నాలుగు జిల్లా మండలులను నిన్న ఈ పరిశీలక బృందం కలుసుకొనడం జరిగింది.

అయితే ఫిలిప్పైన్స్ ఇండొనేషియాల పరిశీలకులెవరూ ఇంకా ఇక్కడికి రాలేదు.

నిన్న ఈ మండలి రహస్య సమావేశంలో పలువురు ఇబాన్ (సీద్యాక్) సభ్యులు, ఇండొనేషియా భూభాగంలో నుండి సారవాక్ లోనికి కొందరు బందిపోటులు దాడులు జరుపుతున్నట్లు సమితి బృందానికి ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ మండలికి చెందిన వర్గాలవారు చెప్పారు.

సింగపూర్‌లో ఆగిపోయిన ఫిలిప్పైన్స్ పరిశీలక బృందం

మనిలా, ఆగస్టు 27— ఉత్తర బోర్నియో సారవాక్ ప్రాంతాలకు వెళ్లవలసి ఉన్నఫిలిప్పైన్స్ పరిశీలక బృందాలకు చెందిన ముగ్గురు "సహాయ పరిశీలకుల" విషయంలో బ్రిటన్ అనుమతిని నిరాకరించిందనీ, ఫలితంగా వారికి కూడా అనుమతి లభించేవరకూ అందరూ సింగపూర్ లోనే ఉండిపోవాలని తాము తమ పరిశీలక బృందాల సభ్యులకు ఆదేశించామని ఫిలిప్పైన్స్ విదేశాంగ మంత్రి శ్రీ సాల్వడార్ లోపెజ్ నిన్న ఇక్కడ చెప్పారు.

నా కుమార్తె వివాహం తిరుచానూరులో 1 సెప్టెంబర్ 1963 నాడు జరిపించాలని పెట్టుకున్న ముహూర్తాన్ని, కొన్ని అనివార్యకారణాల వల్ల ప్రస్తుతానికి విరమించుకోబడినది.

కె. హరికృష్ణన్,
ఆడిటర్.
చిత్తూరు 27—8—1963



హోల్ డిస్ట్రిబ్యూటర్లు:
శ్రీ శివహరి ఏజెన్సీ (టెంపుల్) ప్రై. లి. 1, బందర్ స్ట్రీట్, మద్రాసు-1.

సంగ్రహ ప్రకటనలు

నపడుటలేదు

సి. పాండురంగయ్యశెట్టి, సి. యు. సి. (శ్రీ) దామ కన్యకాపరమేశ్వరి హైస్కూలునందు 4వ ఫారం—వయస్సు 22 సం. చాయ: నలుపు, పుండుమచ్చ. 5 ½ అ॥ ఎత్తు. వార్డులో జాలుగా అతని గాని తెలియలేదు. ఎవరైనా తెలిసిన ఎడల దీనికింది అడ్రసుకు తెలిపి వారును. నీవు తల్లిదండ్రులు, అక్కచెల్లెండ్రు, అన్న, వదిన చాల చింతిల్లుచున్నారు. గాన నీవు తప్పక స్వగ్రామం చేరవలెనని కోరుచున్నాను.

సి. ఎన్. వెంకటరమణశెట్టి,
కందూరుపోస్టు, పుంగనూరు తాలూకా, చిత్తూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

బ్లాకుల తయారీ

ఉత్తమంగా ముద్రించగల లైను, హాఫ్‌టోన్, కలర్ బ్లాకులకు, మరియు ఆఫ్‌సెట్ ప్రింటింగుకు కలర్ ట్రాన్స్‌పెరెన్సీలు, నెగెటివ్, ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి. విలాసము:

Dina Seithi Process, 101, Purushawalkam High Road, Madras-10
Phone: 62500.

EDUCATIONAL

పెం(టెక్, ఎస్. ఎస్. ఎల్. సి., పి. యు. సి. (తప్పినవారు, ప్యాసైనవారు) డి. కాం. కోర్సు చదువవచ్చును. ఈ డి. కామ్. కోర్సు పోస్టు ద్వారాను, స్వయముగాను చదువవచ్చును. ఇది బి. కామ్. డిగ్రీతో సమానముగా భారత రాష్ట్ర ప్రభుత్వములచే గుర్తింపబడినది. క్లాసులు—2—9—63 నుండి ప్రారంభమగును. పూర్తి వివరములకు గా 1—ఎం. ఓ. పంపవలయును.

కాస్మోపాలిటన్ కాలేజి,
హైదరాబాదు - 27

ఎం. ఏ., బి. ఏ., బి. కాం., బి. ఎల్., 64కు మా నూతనమైన, మిక్కిలి ప్రయోజనకరమైన "సక్సెస్—స్కీము"తో కూర్చోండి — చదువుకు సహాయముతోబాటు ఎన్‌రోల్‌మెంటుకు తోడ్పాటు. ప్రాస్పెక్టసుకు 75 నయాపైసలు ఎం. ఓ. ద్వారా పంపండి. శాంతి ట్యుటోరియల్స్, హనుమాన్‌పేట, విజయవాడ—3.

ప్రకటన

20—8—63 తేదీ "ఆంధ్రప్రభ" లో వెలువడిన మా ప్రకటనలో ప్రస్తావింపబడిన శ్రీ కె. జి. రావు (కె. గణపతిరావు) మా కమీషన్ ఏజంటుగ ఉండిరి. మా రికార్డుల ప్రకారం ఆయున అడ్రసు 14, పెరుమాళ్ముదలి వీధి, ఎగ్మూరు, మద్రాసు. మా ప్రతినిధిగ వీరితో వ్యవహరించు వారు తమ స్వంత 'రిస్కు' మీదనే అట్లు చేయగలరు.

మెస్సర్స్. పటేల్ ఇండియా ప్ర. లి., 36—బి, హ్యారిస్ రోడ్డు, మద్రాసు—2.

పాల్ రోబ్సన్

తూర్పుబెర్లిన్, ఆగస్టు 26—(నీగ్రో గాయకుడు 65 సంవత్సరాల వృద్ధ) పాల్‌రోబ్సన్ లండన్ ఆసుపత్రిలో చికిత్సానంతరం తేరుకొని నిన్న విమానంలో లండన్ నుండి తూర్పు బెర్లిన్ చేరుకొన్నారు. తూర్పు బెర్లిన్ విమానాశ్రయంలో తూర్పు జర్మనీ ప్రముఖ్యాన్నిస్తు శాంతిమండలి ప్రతినిధులు పాల్ రోబ్సన్‌కు స్వాగతం పలుకుతూ పూలు యిచ్చారు.

శోభకృతునామ సంవత్సరం
భాద్రపద-శుద్ధ నవమి
1963 ఆగస్టు 28, బుధవారం
శుద్ధ నవమి: రా. 3—30 గం. వరకు
జ్యేష్ఠ: రా. 4—21 గం. వరకు
వర్జ్యం: ఉదయం గం. 8—4 ల
9—50 వరకు

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 28, బుధవారం

పదవీపరిత్యాగం

మంత్రిపదవులనుంచి వైదొలగి కాంగ్రెస్ అగ్రనాయకులు పార్టీ నిర్మాణానికి పాటుబడాలని శ్రీ కామరాజనాడార్ చేసిన సూచనపై లోగడ మేము వ్యాఖ్యానిస్తూ గత పదిహేను సంవత్సరాలలో కాంగ్రెస్ పునరుజ్జీవనానికై నాయకులు పుచ్చుకున్న చర్యలలో యిది అత్యంత ప్రధానమనీ, యిప్పటికీ కాంగ్రెస్‌లో చైతన్యం నశించలేదనడానికి కిది ప్రబల నిదర్శనమనీ వ్రాశాము.

కామరాజనాడార్ సూచనను పురస్కరించుకుని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, మొరార్జీదేశాయ్ లతో సహా ఆరుగురు కేంద్ర మంత్రుల రాజీనామాలను, శ్రీ కామరాజ్‌తోపాటు రాష్ట్రాలలో ఆరుగురు ముఖ్యమంత్రుల రాజీనామాలను ఆమోదించడంలో పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ప్రధాని నెహ్రూ సమయోచితంగా ప్రవర్తించారనే మేము భావిస్తున్నాము.

ఈ రాజీనామాలవల్ల కాంగ్రెస్‌కుగాని, దేశానికిగాని ఏమాత్రం ప్రయోజనం ఉండదనీ, ఇది కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ పన్నిన పన్నాగమన్నీ విమర్శలు చేసేవారు లేకపోలేదు. ఇట్టి విమర్శలు చేస్తున్నవారిలో ఎక్కువమంది ప్రతిపక్షాలకు చెందిన పెద్దలే. ఈ చర్యల వల్ల కాంగ్రెస్‌కు దేశంలో మరింత బలం చేకూరుతుందన్న భయమే కాంగ్రెసేతరుల ఆక్షేపణకు బహుశా కారణం కావచ్చు.

గత చరిత్రనుబట్టి, గాంధీజీ నాయకత్వంలో నెలకొల్పబడిన సంప్రదాయాలనుబట్టి చూచిన పక్షంలో యితర ప్రజాస్వామిక దేశాలలోవలె కాంగ్రెస్ కేవలం అధికారాన్ని చలాయించే రాజకీయ పక్షంవంటిదికాదు. కుల, మత, భాషా విభేదాలను విడనాడి అశేష భారత ప్రజల ఉత్తమాశయాలను ప్రతిబింబించవలసింది కాంగ్రెస్. భారతీయుల ప్రాచీన మహత్తును కాపాడి, వారి భవిష్యత్తుకు బాటలు వేయవలసింది కాంగ్రెస్. అధికారంతోగాక సేవతో, ఆడంబరంతోగాక త్యాగంతో ప్రజాహృదయంలో పట్టాభిషేకం కట్టుకోవలసింది కాంగ్రెస్. కమ్యూనిస్టుల వర్గవైషమ్యంద్వారాగాక, ప్రజాస్వామిక సామ్యవాదమనే ప్రేమ మార్గంద్వారా ఆర్థిక సమతను సాధించవలసింది కాంగ్రెస్.

అయితే, కాంగ్రెస్‌వారే ఉన్నత లక్ష్యాలనుంచి యిటీవల కొంత దిగజారారు. సేవా త్యాగాలవల్లగాక, అధికార స్థానాల నాక్రమించడంద్వారా నాయకత్వాన్ని చేపట్టజూచారు. మంత్రిపదవి నధిష్ఠించడమే కాంగ్రెస్ వాదులకు పరమార్థమైనది. యీ ప్రలోభమే కాంగ్రెస్‌సంస్థలలో, మంత్రివర్గాలలో ముఠా రాజకీయాలకు మూలకారణంగా పరిణమించింది.

ఇట్టి పరిస్థితిలో పదవీ పరిత్యాగంపై శ్రీ కామరాజనాడార్ చేసిన సూచన కాంగ్రెస్ పునరుద్ధరణకు దివ్యౌషధమని చెప్పవచ్చు. చిత్తశుద్ధితో దానిని అమలుజరిపినట్లయితే కాంగ్రెస్ పునరుజ్జీవనానికి కది కాయకల్ప చికిత్స కాగలదు.

కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నంతవరకూ కొందరు నాయకులు మంత్రిపదవులను ఖాళీ చేసినా మరికొందరా స్థానాలను భర్తీ చెయ్యక తప్పదుకదా! ఇందులో విశేషమేమి అన్న ప్రశ్న ఉదయించవచ్చు. అయితే, శ్రీ కామరాజ్ సూచన ప్రస్తుతం మంత్రిపదవులలో ఉన్న నాయకులకుమాత్రం వర్తించినా, మొత్తంమీద కాంగ్రెస్‌వాదుల మనస్తత్వంలో మార్పు తేవడమే దాని ముఖ్యోద్దేశ్యం. పదవీ ప్రలోభంతో నైతికపతనం, పరిత్యాగంతో ప్రజానురాగం అన్నదే దాని ప్రధాన సూత్రం.

అగ్రనాయకులే పదవులను పరిత్యజించాలి అనడంలో కూడా ఔచిత్యం లేకపోలేదు. నాయకులైనవారు పదవులనుంచి తప్పుకొని ప్రజాసేవకు సిద్ధపడినప్పుడు వారి ఆదర్శం యితరులందరికు అనుసరణీయం కావడం సహజమేకదా. "యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః" అన్నదే ప్రమాణం.

ఇతర రాజకీయ పక్షాలవలె కాంగ్రెస్‌కూడా పదవులకై ప్రాకులాడే పార్టీగా పరిణమించింది. వేలూ, లక్షలూ వెచ్చించి కాంగ్రెస్ అభ్యర్థులను శాసనసభల ఎన్నికలలో గెలిపించుకోవలసిన పరిస్థితి సంభవించింది. ఇందునిమిత్తం కాంగ్రెస్ లక్ష్యంలో నమ్మకంలేని ధనికవర్గాలను బిచ్చమెత్తవలసిన దుస్థితి నైతం దాపురించింది.

కామరాజ్ సూచనను త్రికరణశుద్ధితో అమలుజరిపినయెడల కాంగ్రెస్ నష్ట కేర్పడిన కళంకాన్ని కడిగివెయ్యవచ్చు. కాంగ్రెస్‌వాదుల నైతిక పతనాన్ని అరికట్టవచ్చు. తద్వారా కాంగ్రెస్ సంస్థ తిరిగి ప్రజలకు సన్నిహితం కాగలదు. స్వతంత్ర సంపాదన సందర్భంలోవలె ప్రజాదరణను చూరగొనగలదు.

అంతేకాదు—కాంగ్రెస్ నాయకుల యీ స్వార్థపరిత్యాగం, యీ సేవాపరాయణం యితర రాజకీయ పక్షాలకునైతం ఆదర్శప్రాయాలై, వాటినికూడా పునీతం చేయవచ్చు. నేటి ప్రజాజీవితాన్ని కలుషితంచేస్తున్న అనేక దుష్టశక్తులకు విరుగుడుగా పనిచెయ్యవచ్చు.

కాంగ్రెస్ భవిష్యత్తును గురించి తన నిర్ణయానికిముందు గాంధీ మహాత్ముడు సూచించిన ప్రణాళిక ఇది కాకపోవచ్చు. కాని, మంత్రి పదవీ పరిత్యాగంతోనే తమ కర్తవ్యం నెరవేరిందని తృప్తిపడక, కాంగ్రెస్‌వాదులంతా ఆ సూత్రంలో యిమిడిఉన్న మనస్తత్వాన్ని అనుసరించే పక్షంలో కాంగ్రెస్ తిరిగి దేశంలో తన పూర్వ వైభవాన్ని సంపాదించుకోగలదనడానికి సందేహంలేదు.

అస్సాం శాసనసభలో అవిశ్వాసతీర్మానం

షిల్లాంగ్, ఆగస్టు 27—చాలిహా మంత్రివర్గంపై స్వతంత్ర సభ్యుడు శ్రీ తారాపాద భట్టాచార్జీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై మూడవ రోజు చర్చ సందర్భంగా నిన్న అస్సాం శాసన సభలో గగ్గోలు ఏర్పడింది.

పరిస్థితిని సర్దుబాటుచేసే నిమిత్తం సభాపతి శ్రీ మహేంద్రమోహన్ చౌదరి 6 దఫాలకుపైగా చర్చలో జోక్యంకలిగించుకోవలసివచ్చింది. సమావేశం నిన్న రాత్రి 7—30 గంటల వరకు జరిగింది. కాని చర్చ పూర్తికాలేదు.

పరిశ్రమల మంత్రి శ్రీ కె. పి. త్రిపాఠి తన సమాధానం కొనసాగిస్తూ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అస్సాం సర్వతోముఖాభివృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణ వ్యాప్తిలో సభ్యులు సహకరించాలని కోరారు.

కొండ నాయకుల మహాసభ సభ్యుడు శ్రీ హైన్నీవెట్టామాట్లాడుతూదేశంలోనికిమాత్రమేగాక ప్రభుత్వంలోకి కూడా పాకిస్తానీల అక్రమ ప్రవేశం వల్ల రాష్ట్ర భద్రతకు ముప్పు కలిగిందని చెప్పారు. మాజీ ముస్లింలీగ్ సభ్యులు ఎందరు ప్రభుత్వంలో ప్రవేశించినదీ తెలియచేయాలని కోరారు. అస్సాంలోని కొండజాతుల వారిని రెండో రకం పౌరులుగా ఆదరిస్తున్నట్లు ఆలోచించారు.

రాజధాని విశేషాలు

మా ప్రత్యేక ప్రతినిధి

దోసపాదులు కాదు. క్రోటనుగుబుర్లు

సంతానం ఆనందప్రదం కాకపో దెవరికైనా. ఎంత బీదవారికైనా సంతానాన్ని సిరిగా భావించాలనిపిస్తుంది. తల్లిదండ్రులకూ సంతానానికీగల బాంధవ్యముద్ర ఆధ్యాత్మిక ప్రవృత్తికి చెందుతుంది.

సంతానం జీవితధర్మం—

పూర్వం అందరూ ప్రతి ఇల్లూ దోసపాదుగా వుండాలనీ, పిల్లలు తల్లిచుట్టూ దొబ్బాడులాడాలనీ, ఎన్నెన్నో విధాలుగా కలలు కనేవారు... అనపత్యం అంతులేని పాపానికి చిహ్నమని భావించి, జీవితసాగరంలో సంతానమనే ముత్యాలవంటి పండించుకోవాలని, వ్రతాలు, యాగాల్లు చేసేవారు. ఇప్పుడు క్రోటన్సుగా మాత్రమే వుండాలని కోరుకొంటున్నారు.

భారత సావిత్రి అనే గ్రంథంలో విదురుడు కోరాడు "నాయింట ఎప్పుడూ నూర్గురు కుమారులూ, నూర్గురు కుమార్తెలు వుండవలెను... సందడితో నిండవలెను" అని. అది ఒక దివ్యస్వప్నం. అలాంటి సంతానాన్నే పొందిన ధృతరాష్ట్రుడు, వారందరూ అధర్మపరులవడంవల్ల... ఆ విషాదాన్ని లోలోపల అణుచుకొని బాధపడ్డాడు. వారి చెడుచేష్టలు వినడమేగాని—వారి దుష్టస్వరూపాలు చూడకుండా అంధత్వం ఆయనకు తోడ్పడింది.

అందువల్ల అధిక సంతానంవల్ల కలిగే ఆనందంతోపాటు, అవస్థలుకూడా ఎక్కువేవుంటాయి. తక్కువ సంతానాన్ని గురించిన జాగ్రత్త ఎప్పుడూ అవసరమే అవుతుంది తల్లిదండ్రులకు. కాంప్రవాహం చాలాదూరం పరుగెత్తుకువచ్చింది. క్రొత్తసీమలో పయనిస్తుంది. పరిసరాలలో మార్పూ, పరిస్థితిలో మార్పు గోచరిస్తున్నాయి.

ఈనాటి ఆర్థిక, ఆరోగ్య, మానసిక శాస్త్రవేత్తలు సంతానాన్ని గురించిన విషయాలు పరిశీలించారు. అధిక సంతానంవల్ల చెప్పరాని ఇక్కట్లున్నాయని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇబ్బడి సంతాన మొక్కటే మార్గమన్నారు. సంతాన వాంఛను—కొంతదూరంలో త్రుంచి వెయ్యాలన్నారు. 'పొలంవంటనుబట్టి—కడుపు పంట' గాని వలపు పంటనుబట్టి కాదనే విషయాన్ని సూత్రీకరించారు.

అధికసంతానంవల్ల — పోషణభారం అధికమవుతుందనీ, ఆహార సమస్య క్లిష్ట పరిస్థితినుంచి తప్పించుకోలేదనీ ఆందోళన ప్రారంభించారు. 'మానవుని భవిష్యత్తు' అనే గ్రంథంలో ప్రొఫెసరు, మేడావర్ అనే ఆయన ఇలా వ్రాశాడు: 'సంతానాన్ని అదుపులో వుంచుకోలేకపోతే పోను పోను భరించరాని దారిద్ర్యం, దీనత్వం తప్పదు. అంతగా తెలివితేటలులేని మానవులు అధిక సంతానం పొందుతూపోస్తే — పోను పోను... ప్రపంచంలో తెలివితేటలేనేవే వెలవెలబడిపోయే విపరీత పరిస్థితి దాపురించవచ్చు' అని.

ఎందుకు పరుగెత్తుతున్నదో, ఎలా పరుగెత్తుతున్నదో చెప్పలేంగాని, ప్రపంచ మానవజాతి... వంచకల్యాణిలాగా పరుగులు తీస్తున్నది. 1953 లో మానవజాతి సంఖ్య 254 కోట్ల 10 లక్షలు. ఏటా 3 కోట్ల చొప్పున పెరుగుతున్నది. ఈ లెక్కప్రకారం 1980 నాటికి 360 కోట్లు అవుతుందని ప్రపంచ జనాభా సంఘం సూచించింది. ప్రపంచ మానవ చరిత్రలో ఇంత తీవ్రాభివృద్ధి మరెప్పుడూ లేదన్నారు.

భారతదేశంలో కూడా 'జనాభా' అభివృద్ధి ఏమాత్రం వెనకడుగు వేయలేదు. అధిక పంటల కార్యక్రమం తలపెట్టినా, జనాభాకు సరిపడినంత ఆహారం లభ్యమయ్యే పరిస్థితి కలగడంలేదు. అందరికీ ఆహార మందించాలి...ఆరోగ్యం కాపాడాలి....విద్యాబుద్ధులు గరపాలి..అన్నిటికి దోహదమయ్యే ఉద్యోగాలు కల్పించాలి. ఇది అంతులేని భారమైంది... పరిపాలకుల్ని చింతాక్రాంతుల్ని చేసింది. ఈ స్థితిలోనే నెహ్రూజీ అనివుంటారు: 'ఇప్పుడున్న జనాభాలో మన జనాభా సగమేవుంటే దేశం ఎంతగా అభివృద్ధి చెందేదో'' అని.

ఈ సమస్యను పరిష్కరించడానికి అప్పటినుంచి ప్రయత్నం ప్రారంభమైంది. కుటుంబ నియంత్రణ, పరిశోధన కార్యక్రమ సంఘం ఏర్పాటైంది. ఈ సంఘం 1954 లో తమ నివేదిక నందచేసింది. దీనిలో రెండు ముఖ్యాంశాలు పేర్కొనబడ్డాయి. ఒకటి — కుటుంబ రక్షణ, రెండవది — సంతాన నిరోధం. అంటే అధిక సంతానంతో శతమంత కాకుండా, తగినంత సందని కలిగి వుండటం— "ముచ్చటగా ముగ్గురు" అనే నిర్ణయం కూడా చేశారీ విషయంలో.

సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక సంపదలతో తులతూగేవిధంగా చక్కటి కుటుంబాలను సరిదిద్దుకోవడం — ఫామిలీ ప్లానింగు ఆదర్శమని నిర్వచించారు. దీనికిగాను శృంగార జీవనకు సంబంధించిన ఉద్బోధనా, గృహిణులకు సలహాలు, స్త్రీల ఆరోగ్యం, తక్కువ సంతానం......ఈ అన్నిటిమీద శిక్షణ గరపడం ఆవశ్యకమని తేల్చారు.

ఈ కార్యక్రమాన్ని పంచవర్ష ప్రణాళికల్లో జతపరిచారు: మొదటి ప్రణాళికలో 65 లక్షలు, రెండోదానిలో 497 లక్షలు కేటాయించారు. ఈ పథకాన్ని అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా, కొన్ని సాంఘిక సంస్థలు కూడా రూపొందినాయి. వాటికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తున్నది.

జంటనగరాలలో - సెమినార్

పైన చెప్పినవిధంగా ఈ శాఖలో అవిరళ కృషి చేస్తున్న సంస్థల్లో హైదరాబాదులోని ఫామిలీ ప్లానింగ్ సంస్థ ఒకటి. దీనికి శ్రీమతి ప్రేమలతా గుప్త అధ్యక్షురాలు. శ్రీమతి సులోచనా నరోత్తమరెడ్డి కార్యదర్శి. వీరి వారంలో ఒక "సెమినార్" ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ గవర్నరు జనరల్ శ్రీనగేశ్‌గారు ప్రారంభోత్సవం చేశారు దీనికి. ఈ సంస్థ ఆశయాల్ని గ్రామీణులకు కూడా ప్రసరింప చెయ్యడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ "గ్రామాలలో కూడా ఈ ప్రచారాన్ని వ్యాపింపచెయ్యడానికి తగినంత సిబ్బంది లేదనీ, అందువల్ల సాంఘిక సంస్థలు కూడా పాల్గొని పనిచేయడం అవసరమనీ ఉద్బోధించారు. శ్రీమతి ప్రేమలతాగుప్త గారి విషయంలో చేస్తున్న కృషి అభినందించారు. ఈ సెమినార్ ఆరు రోజులు ఏర్పాటు చేయబడింది. అనుభవజ్ఞులు అనేకమంది పాల్గొంటున్నారు. ఈ సందర్భంలో హైదరాబాదు ఫామిలీ ప్లానింగ్ శాఖ నిర్వహించిన కార్యక్రమాలు సింహావలోకనం, చెయ్యడం జరిగింది.

ఈ సంస్థ 1951లో స్థాపించబడింది. ఇప్పటికి ఖమ్మం, పశ్చిమగోదావరి, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, మెదక్ జిల్లాలలో శాఖలు ఏర్పాటైనాయి. జంటనగరాలలో ఆరు కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇంత వరకు—106078 మంది స్త్రీలు కేంద్రాలకు హాజరై సంతాన నిరోధక పద్ధతులను పొందారు.

గ్రామాలలో కూడా క్లినిక్కు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. చాల గ్రామాల నుంచి అర్జీలు వస్తున్నాయి. దీనికి ప్రభుత్వం సహాయం చేయవలసివుంది. ఎసోసియేషన్ ఆఫీసుకు పురుషులకు అవసరమైన సహాయం ప్రతినిత్యం ఇవ్వడానికి అవకాశాలు కల్పించబడ్డాయి. గ్రామాలలో వుండే సర్పంచి, బ్లాకు ఉద్యోగులు, సభ్యులు వగైరాలకు శిక్షణ ఇచ్చి, వారిద్వారా ఈ సూత్రాలను ప్రచారం చేయించే నిమిత్తం శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఇంత వరకూ 14 శిబిరాలు ఏర్పాటయినాయి. ఈ సంవత్సరం 15 శిబిరాలు ఏర్పాటు చేయాలని ఈ శాఖవారు ప్రయత్నిస్తున్నారు.

ఇతరప్రాంతాల్లో శాఖలు

ఈ శాఖవారు ఎగ్జిబిషన్లుకూడా ఏర్పాటు చేస్తున్నారు. గత సంవత్సరం, మచిలీపట్నం, కాకినాడ, రాజమహేంద్రవరం, వరంగల్, హైదరాబాదు నగరాలలో ఇవి ఏర్పాటు చేయబడ్డాయి. హైదరాబాదు ఎగ్జిబిషను సుమారు మూడు లక్షలమంది చూడటం జరిగింది. టౌనింటి గ్రాంటు లేకపోవడంవల్ల ఈ ఎగ్జిబిషన్లు నాయి. నిర్విఘ్నంగా జరుపడానికి అవకాశాలు తక్కువైనాయి.

"కుటుంబమిత్ర" అనే పత్రికను వీరు నడుపుతున్నారు. ఇంత వరకు ఎనిమిది పత్రికలు వెలువడినాయి. సుమారు రెండువేల ప్రచారంలో వున్నాయి. జిల్లాపరిషత్తుల ద్వారా ప్రచారాన్ని పెంచడం అవసరమని అధ్యక్షురాలు కోరింది. ప్రచారానికిగాను ఎంతోమందో శిక్షితులైన వారు కావాలి. అందువల్ల ఒక ట్రైనింగ్ సెంటర్ స్థాపించవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరిగింది. వారు అంగీకరించారు. కేంద్ర ఆర్థిక మంత్రిణి శ్రీమతి మోతాలానయ్యర్ దీనికి కొద్ది కాలంక్రింద ప్రారంభోత్సవం చేశారు. దీనిలో 40 మంది స్త్రీలు శిక్షణ పొందుతున్నారు. వీరిని ఫామిలీ ప్లానింగ్ క్లినిక్కులకూ, ప్రైమరీ హెల్త్ సెంటర్లకూ పంపుతారు తర్వాత.

ఈశాఖ ప్రత్యేకంగా ఒక ఆఫీసు నిర్వహిస్తున్నది. ఈ సమస్యకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు అందజేయడానికి ప్రయత్నిస్తున్నది. 1959 నుంచి ప్రచార కార్యక్రమమంతా స్టేటు ఆనరరీ ఎడ్యుకేషన్ లీడరు నడుపుతున్నారు. స్టేటు ఎడ్వైజరీ బోర్డు ఈ శాఖకు అన్ని విధాల సహకారం అందజేస్తున్నది.

రెండు వత్సరాల క్రింద ఫామిలీ ప్లానింగ్ ఆల్‌ఇండియా సంస్థను హైదరాబాదుకు ఆహ్వానించారీశాఖవారు. చాలామంది విదేశ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఒక సైంటిఫిక్ సెమినార్‌కూడా జరిపారు. ఇంటర్ నేషనల్ పేరెంట్‌హుడ్ సభకు ఈశాఖనుంచి ప్రతినిధులు వెళ్ళి పాల్గొన్నారు. ఇన్ని విధాలుగా ఈ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు మెచ్చుకోతగ్గవి. ప్రజల, ప్రభుత్వ సహకారంతో వీరు మరింత సేవ చేయ కలుగుతారనడంలో సందేహం లేదు.

వీరు "మోరల్ ఎండ్ సోషల్ హైజీన్" శాఖనుకూడా నిర్వహించారు. ఇప్పుడు జరుగుతున్న సెమినార్లో ఈ సమస్యపైన కూడా చర్చలు జరుగుతున్నాయి. దీన్ని గురించి మరో సారి ప్రస్తావిస్తాను.

క్షేత్రయ్య... షేక్స్‌పియర్

ఆంధ్రప్రదేశ్ సాహిత్య—సంగీత నాటక ఎకాడమీల ఆధ్వర్యాన జరిగిన ఉత్సవాలద్వారా క్షేత్రయ్య పదాలకు కొంత ప్రచారం వచ్చింది. వాటిని గురించి పలువురు ప్రముఖులు ప్రసంగించారు. వాటిలోని ప్రాముఖ్యాన్ని ఉగ్గడించారు. కుమారి స్వర్ణ పసుపులేటి వాటి సంగీత కౌశల్యాన్ని చూసేటట్లు ఈ ఉత్సవాల సందర్భంలో ప్రదర్శించడం జరిగింది. ఈమె మరికొన్ని పదాలతో ప్రత్యేకం వాటిని అభినయించింది. మరింత ఎక్కువగా వాటిపైన అభిరుచి కల్పించడానికి ప్రయత్నించవలసిన అవసరం ఉందని విశదీకరించారు. సంగీత నాటక ఎకాడమీవారే పూనుకుంటే మంచిదన్నారు.

ఈ ఉత్సవాల సందర్భంలో ముఖ్యంగా ఆల్ ఇండియా రేడియోవారు జరిపిన కార్యక్రమాలు ఎంతో సంతృప్తి కల్పించాయి. సంగీత కచేరీలు సెమినార్లు...విలువైనవిగా వున్నాయి. శ్రీ దేవులపల్లి వారు ప్రత్యేకించి వ్రాసిన "రాసవిహరి క్షేత్రయ్యను కళ్ళముందు నిలిపినట్లయింది. ప్రముఖుల ఉపన్యాసాలు...విలక్షణంగా ఉన్నాయి.

ఢిల్లీ నుంచి జరిపిన సెమినారులో శ్రీ చంద్రశేఖర్‌గారు ప్రసంగిస్తూ "రెండు షేక్స్‌పియర్ నాటకాలు రేగే, ఇంగ్లీషు పరిశీలన విధానం ఎలా నున్నదో, అలాగే రెండు క్షేత్రయ్య పదాలు కొందే, సంగీతంలో పరిశీలనవిధానం సాగుతూడదు" అని పరీక్షాధికారులతో ఒకరు అన్నారని చెప్పారు. క్షేత్రయ్యనెన్నడు గల అభిమానానికి గొప్ప ఉదాహరణ.

కనుక పద్ధతితోనే సృష్టి చెయ్యకుండా క్షేత్రయ్యని పదాలు—పోషించడం, వాటిని అభినయింపచేయడం, పరీక్షలలో కొన్నిటిని నియమింపడం కొన్ని పరిశోధనా గ్రంథాలు వ్రాయడం... మొదలయిన కార్యక్రమాలు కొనసాగించడం అవసరం.

వినాయకచవితి....హాస్యం

ఎకౌంటెంట్ ఆఫీసుకు చెందిన సిబ్బంది శాఖవారు నిర్వహించే "రంజని" సహజాంబుజం వినాయక చవితి సందర్భంగా హాస్యరచనల, ఉపన్యాసాల సమావేశం ఒకటి ఏర్పాటు చేశారు..... దీనికి హాస్యంలో చిరాకుకొన్ని అందుకొన్న ముఖ్యులు హాస్యాన్ని అందిస్తూ వారు అద్భుత హాస్యం పంచారు. హాస్యం అనేక చిక్కు సమస్యలను తీరుస్తుంది. హాస్యం సేవారు ఎక్కడా చిక్కుముఖం వెయ్యక్కరలేదు... 'హాస్యం అందరూ అలవరచుకోవాలి.... ఆనందించాలి' అని వారు ఉపదేశించారు.

శ్రీ పాలంకి శ్రీరామచంద్రమూర్తి, శ్రీ ముట్నూరి కృష్ణమోహనరావు, శ్రీ భద్రిరాజు, శ్రీమతి జానకీరాణి ప్రభృతులు సభలో పాల్గొన్నారు. రంజని అధ్యక్షులు శ్రీ ఉప్పులూరి దక్షిణామూర్తిగారు ఉపన్యాసకులను పరిచయం చేశారు.

హతులయిన పోలీసుల తలలు లభ్యం

బస్తర్‌లో మరి ఇద్దరు ఆదివాసుల అరెస్టు

జగ్దల్‌పూర్, ఆగస్టు 26— ఇక్కడకు సమీపంలో జెజె పాదర్ గ్రామం (బస్తర్ జిల్లా) వద్ద గత బుధవారం కనుపించిన ఇద్దరు పోలీసుల మొండెములకు చెందిన తలలు పాంద్రిపానా గ్రామం (జగ్దల్‌పూర్‌కు 4 మైళ్ళు) వద్ద ఒక గుంటలో కనుపించినాయి.

బస్తర్‌లో గిరిజన ఆందోళన సందర్భంగా ఇద్దరు ఆదివాసులను అరెస్టు చేసే నిమిత్తం ఈ పోలీసులు ఇద్దరిని పంపారు. [redacted] తిరిగిరాకపోవడంవల్ల పోలీసు [redacted] గాలించగా తలలు లేకుండా వీరి మొండెములు మాత్రం కనుపించాయి. ఇద్దరు ఆదివాసులనూ అరెస్టు చేశారు.

పోలీసులు ఈ సందర్భంగా మరి ఇద్దరు ఆదివాసులను నిన్న అరెస్టు చేశారు.

చైనా రష్యాలతో పాకిస్తాన్ వ్యాపారం

ఇకపై ఎక్కువ అవుతుందని వహీద్ ఉజ్జమాన్ ప్రకటన

కరాచీ, ఆగస్టు 26— కమ్యూనిస్టు దేశాలతో ముఖ్యంగా చైనా రష్యాలతో పాకిస్తాన్ తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటుందని పాక్ వాణిజ్య వ్యవహారాల మంత్రి వహీద్ ఉజ్జమాన్ నిన్న ఇక్కడ రష్యా వ్యాపార వ్యవహారాల కమిషనర్‌ను కలుసుకున్న పిమ్మట చెప్పారు.

ఆటుపిమ్మట శ్రీ ఉజ్జమాన్ చైనాలోని పాక్ రాయబారి జనరల్ రెజాను కలుసుకున్నారు.

కమ్యూనిస్టుదేశాలతో నూతన వ్యాపార సంబంధాలను కుదుర్చుకున్నప్పటికీ పాకిస్తాన్ పాశ్చాత్యదేశాలతో తనకు వ్యాపార ఒడంబడికలను గౌరవిస్తుందని చెప్పారు.

[illegible] వీణ

ఏ దేశంలో, ఎక్కడ, ఏదో పూర్తిగా చెడిపోయి వుంటున్నది.

ఎక్కడ ఏ నరం తెగిపోయిందో, ఏది నలిగిపోయిందో సరిగా తెలియదు.

కానీ, మొత్తంమీద మన జాతీయ జీవనంలో ఏదో చిత్రమైన మార్పు వచ్చింది.

కాకపోతే పశ్చిమ వంగపాలంలో రోజూ ఏడుగురుఆత్మహత్యలెందుకు చేసుకుంటున్నట్లు?

వారందరికీ ఏవో కారణాలున్నవన్న మాట నిజమే.

అందులో మన స్థిమితం తప్పడం, తీరని రోగాలు, ప్రేమ భంగాలు, ఆర్థికమైన ఇబ్బందులు ముఖ్యమైనవే కావచ్చు.

అయితే మాత్రం వీటితో ఇలా ఇంతమంది రోజూ ఆ చిన్నరాష్ట్రంలో అలా చేతులారా తమ్ము తాము చంపుకోవాలా?

అవి తీరే అవకాశమే ఇక లేదేమో నన్న దారుణమైన నిస్పృహ ఊరకే పుట్టుకొని వస్తుందా?

ఎక్కడ మాత్రం ఏవో సమస్యలుండవనా?

అసలు ఆర్థికమైన ఇబ్బందులతో మనుషులు చచ్చేంత దుస్థితి ఎందుకు రావాలి?

ఎందుకు మన స్థిమితం మాత్రం ఎందుకు తప్పుతుంది?

అందుకు బోలెడు కారణాలు ఉండనే ఉంటాయి.

వాటిని, అలాంటి వాటిని తొలగించే ఉపాయం లేదా?

జీవనం వానిని తొలగించేందుకు ఏదో జరుగుతున్నదన్న విశ్వాసం, లోకం, జీవితం, తనతోబాటు బాగుపడుతుందన్న నమ్మకం—కనీసం జనంలో నెలకొంటే, నెలకొనే అవకాశం ఉంటున్నంతే ఎవరు కిలాంటి సంఘటనలు, ఇంతగా జరుగుతాయి?

* * * *

ప్రతి విషయాన్ని విమర్శించడానికి రెండు రకాల దృక్పథాలు ప్రాతిపదిక అవుతాయి.

ఒకటి మనిషి, వాని మనసూ చెడిపోతూంది.

వాడూ, వాని మనసూ బాగుపడాలి. అంతకంటే ఎవరు చేయగలదీ లేనేలేదు.

ఇదొక రకం.

రెండోది—అసలు పరిస్థితులు దారుణంగా నడుస్తున్నవి.

వానిని సర్దాలి, ఆ మార్పు మనిషినీ, మనసునూ ఉత్తేజపరచాలి.

పరిస్థితుల నిలాఉంచి వానిని మారమంటే మారలేడు.

ధర్మాన్ని, నీతి సత్యాన్ని ఇంతకంటే సరిగా నడిపితే అందరికీ న్యాయం ఎప్పుడో జరిగితీరుతుంది—అన్న నమ్మకం ఏర్పడేలా పరిస్థితులు మారుతూ వస్తుంటే జనంలో నైరాశ్యం పెరగదు.

మనిషిని మార మనడం సరే. మారవలసిందే.

కాని వానికి నిత్య జీవితావసరాలలో అత్యవసరమైనవే అందుబాటులోకి రాకపోతే, కొందరు వానిని ఆతిసులువుగా, ఏ అన్యాయంతో సంపాదిస్తున్నా అక్కడ, అగ్గి ఉన్నట్లు కనిపించకపోతే మరి వాడు మాత్రం అన్యాయానికి దూరంగా ఎలా ఉంటాడు?

* * * *

అలాంటప్పుడే జనంలో విపరీతమైన మనోవైకల్యాలు పైకి వస్తాయి?

ఎవరో చేతనైనవారు తెగబడి అందరిలాగే అన్యాయమో, న్యాయమో తామూచేసి, తామూ ఫలాలు గెట్టి వెలిగిస్తాడు.

చేతగానివాడు, అలా ఎన్నటికీ కాలేననుకునే వాడూ ఇలా నిరాశా నిస్పృహలతోఉడికి ఆత్మహత్యల పాలవుతాడు.

కాదూ, నిర్వ్యాపారి అయిపోయి మూల కూచుంటాడు.

అది కాదూ అందరూ మారాలనో, లోకం బాగా లేదనో అంటూ లోక సంస్కర్మ ఖడ్గాలు పోయి కళ్ళు ఆకాశంవేపు తేలేస్తాడు.

మరి ఎవరికి వారికి మీరు మారండంటే, ఎవరికివారు మారడం తప్ప ఇంకో విమోచన మార్గం లేదనేట్లుంటే మరి ఈ రాజకీయాలు, ఈ సాంఘికాలు, ఈ మహాసభలు, టాకీలూ పెద్ద పెద్ద అందరూ ఆడడం, ఆడించడం దేనికి?

* * * *

మనిషి కేవలం పరిస్థితుల చేతి కీలుబొమ్మకావచ్చునా?

అలాగే మనిషి కేవలం స్వతంత్ర ప్రాణి కూడా కాదు.

పరిస్థితులు వానిని బలంగా ప్రభావితుని చేస్తాయి.

ఎక్కడో ఎవరో అలా కానీకుండా ముందుకురికి ఈ మనిషినే ఉపయోగించి పరిస్థితులను మారుస్తారు.

అప్పుడు సౌభాగ్యాలు పూరించడం ఆరంభిస్తారు.

ఇదే లేకుండా ప్రతిదానికీ మీకు మారమంటే, ఇక మీరుండడం దేనికి?

మతాలు, ప్రవక్తలూ, ఆధ్యాత్మిక ప్రవచనాలూ, ప్రబోధాలూ, వేదాంతాలూ ఇలాంటివెన్నో మనిషినీ, మనసునూ మార్చాలని ప్రయత్నించే ఉన్నవి.

అవే ఆ పని చేయగా మారి, మారి అవస్థపడుతున్నవి.

మరి వానిపాటి పని ఆ రంగంలో, ఆ దారిలోని చేస్తుండగా—మరి రాజకీయం, శాసనాలు, నేటి రాజకీయ ఆధిభౌతికములు మరి మరో దారిని పని చెయ్యవలసిన అవసరం లేదా?

* * * *

ఏ తరహాలో ప్రవక్తల్లా ప్రవచించడం మానుకునిగాలికి, పరిస్థితులను బాగుపరచి, ఆ మనిషి మారడానికి అనువైన వాతావరణం కల్పించడంకోసం ఇన్ని పని చెయ్యవలసిన అవసరం లేదా?

ప్రతి అనుభూతికీ మందు నీకల రోగనింకేవలాను మనిషి పిచ్చెక్కిపోయినా, వాడు బాగుపడలేకపోయానంతే లాభం లేదు.

మరి సమాజం ఏదో ఘోరమైన విచిత్ర విపరీత పరిస్థితులలోనికి జారుతున్నది.

ఇప్పటికే విపరీతమైన నైరాశ్యం, నిస్పృహ, ఇక మరింత పెరిగిపోతే ఇక ఈ భావాలు మనిషిని బాగుపరచడం సాధ్యమై పోయే దశ రావచ్చు.

అలా రాకుండు గాక.

—విశ్వం

[illegible]

రెండురోజులకే తిక్కు కాయలు...

'పలకరింపులు'' అనేవి మానవ జీవితాల్లో చాలా మధురమైన అధ్యాయాన్ని సృష్టిస్తాయి. వాటిల్లో ఎంతో ఆప్యాయతా, అనురాగం, అన్యోన్యతా గోచరిస్తాయి. కొందరి పలకరింతలు నిజంగా ఏడుటివాళ్ళను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. పూర్వకాలపు వాళ్ళలో పలకరింపులు హృదయంలో నుంచి వెలువడేవి. ఇప్పటివాళ్ళకు పెదవులుదాటి. చేతనైనంత సందడి చేస్తాయి. వాటికి చెయ్యికూడా తోడవుతూ ఉంటుంది పట్టి గుంజడానికి.

వెనుకటివాళ్ళు ఎవరన్నా ఎరుగున్నవాళ్ళు కనిపించగానే ప్రాణం లేచివచ్చినంతపని అయి, ఢభాలున వారిని దగ్గరకు తీసుకొని "ఏం బాబూ కనుపించావా! ఎన్నాళ్ళయిందిచూచి (నూసి రెండు కొజాలున్నా కాదు, నిజానికి) కళ్ళు కాయలుకాసిపోయాయి. ... కలాసాగా ఉన్నావా? క్రొత్తశిపాలేమైనా ఉన్నాయా? ఇంట్లో అంతా క్షేమంగా ఉన్నారుకదా?'' అంటూ అడుగుతారు.

"ఆ అంతా కులాసాగానే ఉన్నారు మీ దయవల్ల'' అని జవాబు.

"నా దయమేమిటి నాయనా! అంతా భగవంతుని దయ. ఇవ్వాళ కనుపించావు...కులాసాగా వున్నావన్నావు...అంతే వదలరువారు. అని ఆయన వెన్నుపూస నిమురుతాడు. భుజం తడుతాడు. ఏదో చెప్పలేకొలేని ఆనందం పొందుతాడు. ఆ అతిశయోక్తి విశ్వాసానికంటే—

"వెడతావా? వెళ్ళాలా! పనివుందా? పోనీ ఈపూట నాయింటికి రాకూడదూ? కులాసాగా ఏబుద్ధులు చెప్పుకుందాం, అన్నం తిందాం'' అంటాడు.

'లేదు ఇంకోసారి వస్తా....కొంచెం పనిమీద వెడుతున్నా...ఏమీ అనుకోకండి.''

"సరే మళ్ళీ ఎప్పుడు కనుపిస్తావు?''

'రేపు సాయంత్రం''

ఆదేదో పెద్ద గడువుగా భావిస్తాడతడు. కొంచెం కొనసాగడానికి ప్రయత్నిస్తాడు. పోనీ రేపు ప్రొద్దున కనుపించకూడదు! అక్కడే రేపు అక్కరలేదంటే...కనిపించి వెళ్ళితే...కళ్ళతో చూచి పంపిస్తాను. అని ఎంతో జాలిగా అడుగుతారు.

పెరుగులేందే పిల్లలు పెరగరు...

అవతల వ్యక్తి కాదనలేక అలాగే వస్తానని వెళ్ళిపోతాడు. ఇలాంటివారి పలకరింపుల్లో యోగక్షేమం, అంతులేని ప్రేమ దోబూచులాడేవి. మాకో మేనత్త ఉండేది. ఆవిడ పిల్లలెవరైనా ఒకసారి వచ్చి గభాలున పిల్లల్ని దగ్గరకు తీసుకొని "నాయనా! ఎంత చిక్కినిత్రండిని! అన్నం తిన్నావా! ఏం వేసుకొని తిన్నావ్, పెరుగు పోసుకున్నావా?'' అని ప్రశ్నించేది.

"పెరుగు పోసుకున్నా అత్తయ్య'' అంటే "మా తండ్రే. రోజూ వేసుకో.... పెరుగు వేసుకోందే పిల్లలు పెరగరు. అది అమృతం బాబు ....తల్లిదండ్రులు తెలిసి పెంచుతారు, పెరుగు తెలియకుండా పెంచుతుంది'' అని చెప్పేది.

"ఇవాళ పెరుగు లేదు అత్తయ్యా!'' అంటే "నే చచ్చిపోయా బాబూ! పెరుగు లేకుండా తిన్నావా? ఎంతమాట విన్నారా బాబూ! అలాగుండా వున్నావేమిటి. పోనీ ఆకంచం పుచ్చుకొని మా ఇంటికి రాకపోయావు? అయినా నాదే తప్పు కొంచెం ముందు రావలసింది. ఇంట్లో పనికాక ఇప్పుడొచ్చా. నాతోరా నిమ్మకాయంత అన్నంపెట్టి, చారెడు పెరుగుపోస్తా రా ముందు'' అని లాక్కుపోయేది.

ఆ అత్తయ్య పలకరింపులో భావి భాగ్యోదయం అంతా ఉన్నట్లు తోచేది. పిల్లలు ఆరోగ్య భాగ్యాన్ని మనస్సులో వుంచుకొని మరీ పలకరించేది. అంతేగాని "నాసుపోక ఉలిపినాలుక అప్పుకోక పలకరించడం కాదది.

ఒక్కొక్క రో జావిడ పరుగెత్తుకువచ్చి పిల్లల్ని దగ్గరకు తీసుకొని "ఏం బాబూ! రాత్రి నాకోసం ఏడ్చావా? చూడాలని కొన్నావా? పోనీ ఒళ్ళో రాలేక పోయావా? పోనీ అమ్మతో చెప్పిపంపొచ్చుకదా తీసుకవచ్చేదిగా'' అని ఎంతో నొచ్చుకునేది. అత్తయ్య వస్తోందంటే పిల్లలు ఎంతో సంబరపడేవాళ్ళు. ఆవిడతో చెబితే కోర్కెలు నెరవేరుతాయని కొండంత బలం వచ్చేది.

అర్ధరాత్రివేళ నిద్రపోదా మనుకుంటుండగా ఎక్కడైనా కొంచెం మాట వినపడితే"అత్తయ్య వస్తుందిలాగుంది అని లేచి కూర్చునేవాళ్ళం. అత్తయ్య పలకరింపులు తలచుకుంటే ఇప్పటికీ చెవుల్లో మాట వినబడినట్లుంటుంది.

బస్సు చెడితే ఇలా వచ్చావా...

ఈ రోజుల్లో బంధువుల పలకరింపులు క్రొత్తగా మారిపోయాయి. ఖర్మం చాలక ఎవరింటికైనా వెడితే "ఓహో వచ్చావే! ఏమిట్రా! ఇలా బుద్ధి పుట్టింది? బస్సు ఏమన్నా ఈ పాటుంలో ఆగిపోయిందా? లేకపోతే నువ్వెందుకు వస్తావు! పోనీ ఏదోవిధంగా వచ్చావు... అంతా కులాసాయేనా! మీ వాళ్ళకు మేమసలు జ్ఞాపకం వుంటామా? అని జాలిగా పెనితో వినుకునే రాగాలు వినిపించటం ప్రారంభిస్తుంది. ఇలాంటి వాళ్ళకు సాధ్యమైనంతగా దగ్గరలు ఎంతోపెరుగనివాళ్ళు కూడా లేవు. లేదా బంధువులంటేనే భయం అనిపించేటట్లు చేస్తారు.

నువ్వున్నది నిజమే మనసులోనున్నట్లుగ జ్ఞాపకం వున్నట్టే ఉంటాం? చాలా పలుకుబడి కలవాళ్ళు పైపై ఎత్తులు వాళ్ళు కాదంటే...అంటూ దెబ్బకొట్టేయడం మొదలెట్టారు. ఈ సాటుబందువే ఎక్కడ వినదగ్గ బాబు! అనిపిస్తుంది వెళ్ళువాళ్ళకు.

అద్దంలాంటి ముఖంలో ఆడబడుచు ప్రవేశం...

కొందరు ముఖ్యంగా వేసే ప్రశ్నలు "ఏం ఎంత జీతమిస్తున్నారిప్పుడు? ఇంకా పెంచలేదేం? ఈ జీతం ఏం చాలుతుంది? పైన ఏమన్నా దొరుకుతుందా?'' వగైరాలు.

"పైన ఏం దొరుకుతుంది? పైన ఆకాశం వుంది. దాన్ని అందుకోవడం సాధ్యంకాదు. అని జవాబు చెప్పాలి. ఇంతట్లోనే ఇంట్లోనుంచి ఆవిడగారి కుంకుమ చెరిగిన ఆడబడుచో, కొంగు సుడుచుకుంటూ వచ్చి అలా అడిగితే చెబుతాడేమిటి? అడిగిపోతారని భయం. ఎప్పటిదప్పుడు బ్యాంకులో వడేస్తే ఇంట్లో ఎట్లా ఉంటుంది? వాళ్ళ ఆవిడకు నగలు కావాలని వచ్చినప్పుడే అవి బైటికొస్తాయి. లేదని బీద అరుపులు అరిచేం గొప్పే ఈ రోజుల్లో'' అని అక్కరలేని భాషాకలాపం అభినయిస్తుంది.

ఆ మాటల్లో ఎంత చమత్కారం ఉంది. అవి. ఆ అన్నా, వదినె అనే జట్టు సాగినాడు బంగారక్కా, పకపక నవ్వుకొంటారు. ఇలాంటి పలకరింపులు భరించాల్సిన స్తుందొక్కొక్కప్పుడు. అవి వినేటప్పటికి మన పెదవులమీద లడి ఇంకిపోతుంది.

'రావాలని రాపోయినా వచ్చావు గనుక, తినాలనుకోకపోయినా కొంచెం మాతోపాటు తినిపో' అంటుందా గృహిణి.

పుర్ ఫిడింగ్ అంటే కనాకష్టమైన ఆ భోజనం చెయ్యలేక ఏదోసాకుపెట్టి అవతలకు వెళ్ళాలని వస్తుంటుంది.

మీరువస్తే "మూన్‌లైట్'' మాకు...

ఈ రోజుల్లో చాలామంది తెచ్చిపెట్టుకున్న ఆప్యాయంతో పలకరిస్తూ ఉంటారు.

కాస్త అవసరమని తోచిన మనిషి రాగానే గభాలున లేచివచ్చి చెయ్యిపట్టుకొని "హల్లో, హల్లో' అంటూ చేక తుమ్మకొన్ను పట్టుకొని గుంజిగట్లు గుంజుతూ "వెరీగ్లాడ్, వెరీగ్లాడ్" సుబ్బడే అంటూ పకపక నవ్వుతూ మొగురంబల్లాగా నాట్యం చెయ్యడం ప్రారంభిస్తారు. ముఖం నవ్వీవిరిసినట్లుగా అభినయిస్తారు. జన్మలో పొందని ఆనందాన్ని, జీవితంలో అనుభవించని అనుభూతిని పొందినట్లు ఉప్పొంగిపోతారు.

"ఆహా! ఎంతమంచిది! ఎంత మంచి మాటలన్నారు. మూన్‌లైట్ లాగా ఉంటుంది మీ మాటలు వింటూంటే జీవితమంతటా ఉంటుంది. ఎంత సంతోషం? ఎంత సంతోషం! అని పకపకనవ్వుతూ పలుకరిస్తూ ఉంటారు. నాగరిక ప్రపంచంలో మానవులు సృష్టించిన ఇట్టి ఆకర్షణల్లాంటి పలకరింపులు వీటిని గురించి మరో సారి.......

—రాపూరు.

పదవులనుండి నిష్క్రమణకు మొరార్జీ ప్రభృతుల తొందర

ప్రధానమంత్రికి లాంఛనంగా రాజీనామాల సమర్పణ

ఢిల్లీ, ఆగస్టు 27—ఈ వారాంతంలోగా తన పదవి నుండి విడుదలచేయవలసిందని కోరుతూ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రధాన మంత్రికి వ్రాసినట్లు తెలుస్తున్నది.

దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కూడా వారం రోజుల్లో తన పదవిని త్యజిస్తారని భావించబడుతున్నది.

కేంద్ర మంత్రివర్గం నుండి విష్క్రమిస్తున్న మిగతా 4 గురు మంత్రులు—శ్రీ జగ్జీవన్‌రాం, శ్రీ యస్. కె. పాటిల్, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ కె. యల్. శ్రీమాలి కూడా ఈ వెలాఖరులోగా పదవుల నుండి విడుదల కావడం సంభవం.

పార్టీ కార్యక్రమం చేపట్టే నిమిత్తం మంత్రి పదవుల నుండి విరమించగలమని 6 గురు మంత్రులు చేసిన సూచనలను అంగీకరించడంతో వారు లాంఛనంగా వారి రాజీనామాలను ప్రధానికి సమర్పించారు.

వివిధ శాఖల నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంచేసిన మీదట ప్రధాన మంత్రి ఈ రాజీనామాలను రాష్ట్రపతికి పంపుతారని భావిస్తున్నారు.

కాంగ్రెస్ సంస్థ ఎన్నికల సందర్భంగా బొంబాయికి వెళ్లిన శ్రీ పాటిల్ నిన్న రాత్రి ఢిల్లీకి తిరిగి వచ్చారు.

పార్టీపనికోసం మంత్రిపదవుల నుండి విడుదల చేస్తున్నవారి పేర్లను ప్రధానమంత్రి గత శనివారం కాంగ్రెస్ కార్యవర్గంలో ప్రకటించినప్పుడు శ్రీ పాటిల్ ఢిల్లీలో లేరు. కాని బొంబాయికి బయలుదేరే ముందు శ్రీ పాటిల్ ప్రధాన మంత్రిని కలుసుకొని తన రాజీనామాను అంగీకరించవలసిందిగా ఒత్తిడిచేశారు. తను పదవినుండి విరమిస్తున్నట్లు శ్రీ పాటిల్ తనశాఖకు తెలియచేస్తూ, సైళ్లను తన శాఖలోని ఇతర మంత్రులకు పంపవలసిందిగా ఉత్తర్వు చేశారు.

మంత్రి పదవిని వదలిపెట్టడంలో తొందర పడవలసిన అవసరం లేదని శ్రీ గోపాలరెడ్డికి ప్రధానమంత్రి తెలియచేశారట. కాని నెలాఖరులోగా విష్క్రమించాలని శ్రీ రెడ్డి కూడా పట్టుదలగా ఉన్నారు.

మధ్య మధ్య ఏదో కొంత వ్యవధితో, శ్రీ గోపాలరెడ్డి రాష్ట్రంలో, కేంద్రంలో 16 ఏండ్లుగా మంత్రిగా ఉంటున్నారు. ఆయన మంత్రి పదవిని త్యజించడం ఇది 4—వ సారి.

నిష్క్రమిస్తున్న మంత్రులు పార్లమెంటు సభ్యులుగా కొనసాగుతారు. తమకు ఇప్పటికన్నా చిన్న గృహవసతులు ఏర్పాటు చేయవలసిందని వారు గృహవసతుల మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నాను కోరారు.

మంత్రివర్గ పునర్నిర్మాణంపై ఊహాగానాలు

ఈ మంత్రుల నిష్క్రమణతో ఏర్పడిన ఖాళీలలో కొన్నింటికీ, ముఖ్యంగా దేశీయాంగ ఆర్థిక ఆహార శాఖలకు బదులుగా వచ్చే వ్యక్తులను గురించి నిన్న పార్లమెంటు వరండాలలో ఊహాగానాలు జరిగినవి. ఖాళీలకు నియమించే బదులు వ్యక్తులను గురించి ప్రధానమంత్రి ఒక నిర్ణయానికి రావడానికి కొన్ని రోజులు పట్టవచ్చునని తెలుస్తున్నది.

పునర్నిర్మాణం పిమ్మట మంత్రివర్గంలో 12 మంది మంత్రులకు ఎక్కువ మంది ఉండక పోవచ్చునని రాజకీయ వర్గాల భావం. ఒకప్పుడు 18 మంది ఉండిన మంత్రివర్గ బలం యిప్పుడు 9 మందికి తగ్గిపోయింది. కొత్తగా ప్రవేశించే వారు కొందరుగాక, చిన్న మంత్రులు కొందరిని ప్రధాని పైస్థాయికి నియమించవచ్చునని తెలుస్తున్నది.

పదవులు వదలి పెట్టుతున్న మంత్రులకు వీడ్కోలు చెప్పే నిమిత్తం కాంగ్రెస్ పక్షం 29 తేది గురువారం పార్లమెంటు భవనంలో ఒక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నది. ఆ తర్వాత కాంగ్రెస్ పక్ష సమావేశం జరుగుతుంది. ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ, ఇతరులు నిష్క్రమిస్తున్నమంత్రుల సేవలను ప్రస్తావిస్తారు.

గత 20 ఏండ్లుగా శ్రీ మొరార్జీ దేశాయ్‌కి కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ వి. వై. టాంపే బొంబాయి ప్రభుత్వోద్యోగి శ్రీ టాంపే పదవీ విరమణకు ముందు సెలవుమీద పోతున్నారు. 1937లో అయన శ్రీ దేశాయ్ సిబ్బందిలో చేరే ముందు కాంగ్రెస్ క్రియాశీలకార్యకర్తగా ఉండేవారు. ఇకమీదట మహారాష్ట్రలో సహకార ఉద్యమంలో నిమగ్నం కావాలని సంకల్పించారు.

సెప్టెంబరు నెలాఖరులో వాషింగ్టన్‌లో జరుగనున్న ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశాలకు శ్రీ మొరార్జీదేశాయ్ హాజరు కావడంలేదని 'ఆంధ్రప్రభ' ప్రతినిధి వ్రాస్తున్నారు. అంతకుముందుగా సెప్టెంబరు 24, 26 తేదీల్లో లండన్‌లో జరిగే కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశంలో కూడా పాల్గొనరు.

పదవినుండి నిష్క్రమిస్తున్న కారణం చేత ఆ సమావేశాలలో తను పాల్గొనడం భావ్యంకాదని శ్రీ దేశాయ్ భావం.

వచే కొన్నిరోజుల్లో శ్రీ దేశాయ్ రాజీనామాను ప్రధానమంత్రి ఆమోదించడం సంభవం.

బక్షీ రాజీనామాకు మంత్రివర్గ ఆమోదం

శ్రీనగర్, ఆగస్టు 27—కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ రాజీనామా సూచనను ఈ వారాంతంలో ప్రధాని నెహ్రూ అంగీకరించవచ్చునని వారి చట్ట వ్యక్తీకరణను సవరించుకొని ఇవ్వబోయే తేదీ (?) ... కోరుతున్నది.

జిల్లాల నుండి పార్టీ కార్యకర్తలు ఇవాళ దేశంలో విస్తృత బక్షీగులాం మహమ్మద్ ప్రస్తుతం ఉపసంహరించుకోవాలని ఒకే నిర్ణయం తీసుకున్నది [illegible] చెప్పారు.

దేశానికి ప్రజలకు సేవ చేసేందుకు, మత తత్వం అభివృద్ధినిరోధక శక్తులు మొదలగు సంఘ విద్రోహ శక్తులను ప్రతిఘటించేందుకు తను విస్తృతరంగంలో ప్రవేశిస్తున్నట్లు వివరించారు.

అఖిలభారత కాంగ్రెసు ఆదేశానుసారం ప్రధాని పదవినుండి విరమించాలని బక్షీగులాం మహమ్మద్ తీసుకున్న నిర్ణయాన్ని మంత్రివర్గం ఆమోదించినట్లు తెలుస్తున్నది. ఈ విషయమై మంత్రివర్గ అత్యవసర సమావేశంలో సుదీర్ఘ చర్చ అనంతరం ఆమోదం ప్రకటించారు.

మంత్రివర్గం చర్చ జరుపుతూండగా సచివాలయ భవనం వెలుపల ప్రదర్శకులు బక్షీ గులాం తన నిర్ణయం మార్చుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు. పట్టణంలోని కొన్ని పేటలలో వ్యాపారం కట్టివేశారు. బక్షీ గులాం నిర్ణయానికి అసమ్మతిగా జమ్మూలో రవాణా నిర్వాహకులు హర్తాళ్ జరిపారు.

విమానదళానికి ఎన్నిక

చిత్తూరులో రిక్రూట్మెంటు

చిత్తూరు, ఆగస్టు 27—విమానదళానికి సిబ్బందిని ఎన్నికచేసే నిమిత్తం సెప్టెంబరు నాలుగు ఐదు తేదీలలో చిత్తూరులోని బేసిక్ ట్రైనింగ్ స్కూలులో రిక్రూట్మెంటు జరుపుతారు. అభ్యర్థులు మెట్రిక్యులేషన్ (సైన్సు, మాథమాటిక్స్) చదివి ఉండాలి. వారిని టెక్నికల్ ఉద్యోగాలకు తీసుకుంటారు. మెట్రిక్యులేషన్ చదవని వారిని టెక్నికల్ కాని ఉద్యోగాలకోసం పరీక్షించుతారు. అభ్యర్థుల వయస్సు 17 ఏళ్లకూ 20 ఏళ్లకూ మధ్యన ఉండాలి. అభ్యర్థి 5 అడుగుల ఎత్తుకు పైన ఉండాలి. ఛాతీ 30 అంగుళాల నుంచీ 32 అంగుళాలు ఉండాలి. బరువు 105 పౌన్లు ఉండాలి.

ప్రొద్దుటూరులో కోర్టు స్టాంపులకై కటకట

ప్రొద్దుటూరు, ఆగస్టు 27—గడచిన ఒక నెలనుంచీ ఈ పట్టణంలో ఒక రూపాయి మరియు తక్కువ విలువగల కోర్టు స్టాంపులు (అర్జీ బిళ్లలు) లభ్యంకావడంలేదు. ప్రస్తుతం లభ్యమయ్యే స్టాంపు కనీసపు విలువ రు. 1—50 మాత్రమే. ఈ కారణంగా కక్షిదారులు చాల వ్యయప్రయాసలకు గురిఅవుతున్నారు. (మ.వి)

రామకృష్ణమాచారికి సన్మానం

హిందూపురం, ఆగస్టు 26—యువజన వినోద సంఘం పంచమ వార్షికోత్సవం ఇటీవల శ్రీ కల్హారు సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. అనంతపురం ప్రభుత్వ కళాశాల ఆంధ్ర భాషోపన్యాసకుడు డాక్టర్ నండూరి రామకృష్ణమాచార్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

క్లబ్‌లో చదరంగం, కేరమ్స్, టెన్నిస్, బ్యాడ్‌మింటన్, ఫుట్‌బాల్, వాలీబాల్‌లాంటి క్రీడలు కూడా సంఘంవారు ప్రవేశపెట్టాలనీ, గ్రంథాలయం, గోష్ఠులు నిర్వహించాలనీ శ్రీ సుబ్బరావు అన్నారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ కె. ఏ. నాగభూషణం స్వాగతం చెప్పారు. అధ్యక్షులు శ్రీ పి. జి. ఆనందయ్య అధ్యక్షునికి పూలమాలలు వేశారు.

మైసూరు విశ్వవిద్యాలయం శ్రీ నండూరికి పిహెచ్. డి. బిరుదు ప్రసాదించి గౌరవించారనీ, 'తారతోరణం', శ్రీ కృష్ణదేవరాయల చరిత్ర లాంటి గ్రంథాలను భావోత్సుకతతో, సరళశైలిలో రచించి శ్రీ నండూరి అశేష కృషిచేశారనీ శ్రీ సుబ్బరావు తమ పరిచయ వాక్యాలలో వివరించారు.

కార్యదర్శి వార్షిక నివేదికను చదివారు. క్లబ్ నిర్వహించుచున్న వ్యాయామశాల, గ్రంథాలయం తగురీతిగా సభ్యులకు ఉపయోగపడుతున్నదనీ, రక్షణ నిధికి విరాళములు సేకరించి తోడ్పడటంలో సభ్యులు కృషిచేశారనీ నివేదికలో పేర్కొన్నారు. శ్రీరామకృష్ణమాచార్య 'వర్తమానప్రపంచంలో మన కర్తవ్యం' అనే శీర్షికపై ప్రసంగించారు.

క్లబ్ కార్యదర్శి తదనంతరం శ్రీ నండూరికి కాశ్మీరు శాలువ, ఫల, పుష్పతాంబూలాదులు బహూకరించారు.

ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు పాటకచ్చేరి జరిపారు. ప్రక్కవాయిద్యాలు నిర్వహించినవారికి బహుమతులను శ్రీ సుబ్బరావు పంచిపెట్టారు.

శ్రీ కె. ఎస్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

శ్రీ పురుషోత్తం చిన్నగుండయ్యశ్రేష్ఠి గారి విద్యార్థి వసతి గృహంలో ఆహూతులకు క్లబ్ సభ్యులు విందుచేశారు.

సమావేశమునకు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కట్టా లక్ష్మీనారాయణశ్రేష్ఠి, పట్టణ బాపూజీ కళానికేతన్ అధ్యక్షుడు శ్రీ ఆర్యనారాయణ వర్మ, నికేతన్ గ్రంథాలయాధికారి శ్రీ జి. నంజుండప్ప, జిల్లా కాంగ్రెస్ సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ జి. ఎస్. సూర్యనారాయణ, పట్టణ ప్లానింగ్ సంఘ అధ్యక్షుడు శ్రీ కె. అనంత రామయ్య పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎం. జి. బాబు ప్రభృతులు వచ్చారు.

శ్రీమతి ప్రేమా హౌసర్ దాస్:—ప్రముఖ చిత్రకారిణి. పుట్టినది స్విట్జర్లాండ్‌లో అయినా పౌరసత్వం స్వీకరించారు. భారతీయుని పెండ్లి చేసుకున్నారు. వీరు శ్రీ సారంగధరదాస్ సతీమణి. అది ప్రథమ ప్రపంచ సంగ్రామకాలం. భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం సాగుతున్నది—శ్రీమతి దాస్‌కు ఈ ఉద్యమంపట్ల అభిమానం. బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభువులు శ్రీమతి దాస్‌పట్ల కినుక వహించింది. కాని ఆమె దానికి భయపడలేదు. యూరప్‌లో అనేకులు సహృదయులు భారత ఉద్యమంపట్ల అభిమానం కలిగి ఉన్నప్పట్లే, శ్రీమతి దాస్‌కు కూడా అభిమానంఉండేది. అర్థంలేని ఆధునిక కళ అంటే శ్రీమతి దాస్‌కు ఇష్టం లేదు. ఇదిగాక శ్రీమతి దాసు ఆరు పుస్తకాలు కూడా వ్రాశారు. భారతీయ మహిళల విముక్తినీ, వారు హరిజనులకోసం చేసే కృషినీ వర్ణించే పుస్తకం "ఇంటు ది సన్" అనేది గాంధీజీ జరిపిన 1920 నుంచి 1930 వరకూ జరిపించిన సంఘిక ఉద్యమాలను గురించి వ్రాసినది. గాంధీజీ శ్రీమతి దాస్ పట్ల హితురాలు. గాంధీజీని గురించి రెండు చిత్రాలు కూడా వేశారు. దక్షిణాది బాల పెళ్లి మాతుల్లను గురించి మరి రెండు నవలలు, "ది లోటస్ బ్రైడ్", "సుందర ఆఫ్ ఆల్" వ్రాశారు. "మ్యారేజ్ టు ఇండియా" అనేది దాదాపు ఆమె ఆత్మకథ. కోతులను గురించి కూడా వ్రాశారు. ప్రస్తుతం బెంగుళూరులో శ్రీమతిదాస్ "చిత్ర ప్రదర్శన" సాగుతున్నది. కానీ ఇక్కడ విదేశాలలోవలె, చిత్రాలు కొనే భాగ్యవంతులు లేరని, శ్రీమతి దాస్ ఆశాభంగం!

భారత ప్రభుత్వం 'నియంత' పాలనకు సన్నిహితమౌతోంది

మంత్రుల రాజీనామాలు 'స్వచ్ఛందం' కావని అమెరికా పత్రికల వ్యాఖ్య

(ఆంధ్రప్రభ ప్రతినిధి ద్వారా)

వాషింగ్టన్, ఆగస్టు 27—భారత కాంగ్రెస్ పునరుద్ధరణ కృషికై కేంద్ర మంత్రులలో ముఖ్యులను ఆర్థికం మంత్రి పదవుల నుండి తప్పించి ప్రధాని నెహ్రూ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించుకోటంతో, భారతదేశం పూర్వ ఏనాటికన్నా కూడా ఏక వ్యక్తి పరిపాలనకు నేడు మరింత సన్నిహితంగా తయారయింది అని బాల్టిమోర్ సన్ పత్రిక ఢిల్లీ విలేఖరి లాయి సుకేసర్ నిన్నటి పత్రికలో వ్రాశారు.

"నోరుగల విశ్వాత్యాభిమానులు అయిన పెద్దలను ముగ్గురిని" గొడ్డలితో నరికివేసినట్లు మంత్రి పదవులను ఊడ్చిపెట్టివేసిన ఈ చర్య వల్ల, భారతదేశంలోని వాపాపక్షవాదులొక్కరికే సూత్రమే ప్రీతి చెందారు" అని ఈ పత్రిక వ్యాఖ్యానించింది. "ఇంకా చాలమంది తమ సంగతి ఏమవుతుందో తెలియక వెర్రెత్తిపోయినట్లు గంటలువేస్తూ తాము రాజీనామాలు సమర్పించటంలో స్వచ్ఛందంగా చేసినదేమీ లేదని" రహస్యంగా చెప్పుకొంటున్నారు.

శ్రీ మొరార్జీదేశాయ్ "ముందు స్వదేశంలో నిగ్రహంతో పొదుపుగా కొద్ది కాలంలో జీవించటం అలవాటుచేసి, తర్వాత నెహ్రూను విదేశాల సహాయాన్ని ఆర్థించనీయుండి" అంటూ నెహ్రూ చర్యపట్ల సంతృప్తి వెల్లడించారని బాల్టిమోర్ విలేఖరి వ్రాశారు.

ఇక శ్రీ గోపాలరెడ్డి, వాయిస్ ఆఫ్ అమెరికా ఒడంబడికపై తను పక్షాలు తీసిన విమర్శంక ప్రధాని సందిగ్ధ స్థితిలో పడగా తానుదానిని సమర్థిస్తూ "ప్రధానినెహ్రూ సంతోషంపూర్వమే దీనిని స్పష్టంగా ఆమోదిస్తూ ప్రత్యేకించి చెప్పెటని" రహస్యం బైటపెట్టటంతో ప్రధాని నెహ్రూ ఆగ్రహానికి గురిఅయినట్లు విశ్వసనీయ వర్గాలవల్ల తెలుస్తున్నదని" లూయిస్ కేర్ (బాల్టిమోర్ సన్ పత్రిక ఢిల్లీ విలేఖరి) వ్రాశారు.

పాశ్చాత్య వర్గాలపట్ల ప్రకటితంగా అభిమానం ప్రదర్శించే శ్రీయుతులు మొరార్జీ, పాటిల్, గోపాలరెడ్డి ప్రభృతులలో ఇంతటి దుగ్ధ రాజకీయాలలో [illegible] ప్రధాని కొంచెం వారిని ఎక్కువ కాలం అనుయాయులుగా, విశ్వాసపాత్రులుగా [illegible] ఇక ముందు నెహ్రూ తన మంత్రి వర్గంలో నియమించుకోవచ్చునని విశ్వసనీయ వర్గాలవల్ల తెలిసినట్లు బాల్టిమోర్ సన్ పత్రిక వ్రాశారు. తను కొందరు మంత్రులను పదవులు కొని [illegible] మాటలే అంటే సూచన సుంతా తెలిసినట్లు [illegible] మాత్రం బయటపెట్టకుండా ఈ విలేఖరి వ్రాశారు.

ప్రధాని నెహ్రూ తన స్వంత రాజకీయ పునర్వ్యవస్థీకరణ అభిప్రాయాలను కూడా సాగించుకోగల ఉద్దేశంలో ఈ పథకానికి ఆమోదం తెలిపి ఉన్నారు" అని వ్యాఖ్యానించింది.

అయితే ఈ విమర్శలలో గల కాఠిన్యాన్ని తగ్గిస్తూ నోరు తీపి చేసేందుకు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌ను సమితి ప్రతినిధి వర్గ నాయకురాలుగా పంపించటాన్ని హర్షిస్తూ అమెరికా పత్రికలు సంపాదకీయాలు వ్రాశాయి.

"శ్రీమతి పండిట్‌ను సమితి ప్రతినిధి వర్గ నాయకురాలుగా పంపటంలో నెహ్రూ మిజన్ మార్గం పదలి వాస్తవిక పథకాలను గుర్తించి వాటికి చేరువవుతున్నారని" న్యూయార్కు టైమ్సు పత్రిక సంపాదకీయంలో ప్రశంసించింది.

నెహ్రూ చూపిన ఈ వాస్తవిక దృక్పథాన్ని తాముకూడా ప్రతిబింబిస్తూ టోకారో కర్మాగారానికి సహాయం విషయంలో అమెరికా ప్రతినిధుల సభ వాస్తవిక దృక్పథాన్ని ప్రదర్శించాలని ఈ పత్రిక వ్రాసింది.

శ్రీకాకుళం పురపాలక అధ్యక్షుని తొలగింపు

శ్రీకాకుళం, ఆగస్టు 26—శ్రీకాకుళం పురపాలకసంఘ అధ్యక్షునిపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించే నిమిత్తం కొందరు సభ్యుల కోర్కెపై రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ అక్బర్ అలీఖాన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

ఇప్పటి అధ్యక్షుడు శ్రీ ఎం. రామారావు. ఈ సమావేశం ఏర్పాటు చేయవలసిందని 15 మంది సభ్యులు నోటీసుపై సంతకాలు చేశారు. కాని, సమావేశానికి 12 మంది మాత్రమే హాజరైనారు.

20 మందిలో 12 మంది విశ్వాసరాహిత్య తీర్మానం ఆమోదించారు.

శ్రీ రామారావు అధ్యక్షుడుగా ఎన్నికైనప్పుడు తన పదవీకాలం మధ్యలో రాజీనామాచేసి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఏ. రవూఫ్ అధ్యక్షుడు కావడానికి అవకాశ మివ్వాలని అంగీకరించారు. కాని, ఆ నిర్ణయం ప్రకారం వారు రాజీనామా చెయ్యలేదు. విశ్వాసరాహిత్య తీర్మానంతో పదవినుంచి తొలగించడమైనది.

దక్షిణ వియత్నాంతో దౌత్య సంబంధాలు తెంచుకోవాలి

ప్రభుత్వానికి కాంబోడియా పార్లమెంటు విజ్ఞప్తి

నాంపెన్, ఆగస్టు 27—**దక్షిణ వియత్నాంతో గల దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని నిన్న కాంబోడియా పార్లమెంటు, రాజరిక మండలి కలిసి జరిపిన సంయుక్త సమావేశంలో ప్రభుత్వానికి ఏకగ్రీవంగా ఒక విజ్ఞప్తిని చేశాయి.**

కాంబోడియా సరిహద్దులను దక్షిణవియత్నాం సాయుధ దళాలు అనేక పర్యాయాలు ఉల్లంఘించినందుకూ, బౌద్ధుల పట్ల దక్షిణవియత్నాం ప్రభుత్వం తీసుకొంటున్న అక్రమ చర్యలకూ నిరసనగా దానిపై ఈ చర్య తీసుకోవాలని పిలుపు కోరారు.

సిబ్బంది యావత్తూ రాజీనామా చేసింది

వాషింగ్టన్, ఆగస్టు 27—బౌద్ధులపై దక్షిణ వియత్నాం ప్రభుత్వం తీసుకొంటున్న దమన చర్యలకు నిరసనగా వాషింగ్టన్‌లోని దక్షిణ వియత్నాం రాయబార కార్యాలయంలోని సిబ్బందికి చెందిన సభ్యులందరూ వారి పదవులకు రాజీనామా లిచ్చారు.

భారత ప్రభుత్వానికి మహాబోధి సంఘం విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 27—దక్షిణ వియత్నాంలో చిత్రహింస చేయబడుతున్న "అమాయకులైన" బౌద్ధుల సంరక్షణార్థం మానవ సహజమైన సానుభూతితో సాధ్యమైన చర్యలు తీసుకోవలసినదిగా భారతదేశానికి చెందిన మహాబోధి సంఘం నిన్న భారత పార్లమెంటులోని కాంగ్రెసు పార్టీకీ, దాని నాయకుడు ప్రధాని నెహ్రూకూ ఒక విజ్ఞప్తి చేసింది.

ఈ విషయమై ఈ రోజు ఇక్కడ జరుగనున్న పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ కార్యవర్గ సమావేశంలో చర్చిస్తారు.

విదేశాంగమంత్రి నిర్బంధం

సైగాన్, ఆగస్టు 27—ప్రభుత్వ బౌద్ధ వ్యతిరేక చర్యలకు నిరసనగా తన పదవికి రాజీనామా నిచ్చిన దక్షిణవియత్నాం విదేశాంగ మంత్రి శ్రీ వూవాన్‌మావ్ నిన్న రాత్రి తీర్థయాత్రల నిమిత్తం భారతదేశానికి వెళ్లడానికై ఒక విమానంలో ఎక్కబోతున్న సమయంలో వారిని నిర్బంధించడం జరిగిందని విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

రసాయనిక ఎరువుల ఉత్పత్తి

అంచనాలు దుస్సాధ్యమని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 27—తృతీయ ప్రణాళికా కాలంలో రసాయనిక ఎరువుల ఉత్పత్తి అంచనాలను సాధించలేకుండా వున్నామని కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్రహ్మణ్యం రాజ్యసభలో అన్నారు.

దేశంలో నత్రత ఎరువులు తయారు చేయటానికి 5.7 లక్షల టన్నులవరకూ నూతన లైసెన్సులు మంజూరు చేయటం జరిగిందనీ, ఇందులో కొన్ని లైసెన్సులు తిరిగి ఉపసంహరించుకొన్నందువల్ల, దాని ప్రభావాన్ని ఎదుర్కొనాలని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ప్రస్తుతం రసాయనిక ఎరువుల అభివృద్ధి మండలివారు హెచ్చుగా కర్మాగారాలను స్థాపించటానికి ముందుకు వస్తున్నారనీ, ఈ సంస్థ ఆర్థికస్తోమతు చాల పరిమితంగా వున్నందున హెచ్చు ప్రాజెక్టులను నిర్మించలేకున్నామనీ, దుర్గాపూరు ప్రాజెక్టును చేపట్టే విషయమై యోచిస్తున్నామనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మహేంద్రరాజు భారత ప్రయాణం

తాత్కాలిక రాజ్యనాయకునిగా సోదరుని నియామకం

ఖాట్మండూ, ఆగస్టు 27—భారతదేశ, ఇటలీ పర్యటనలకై బయలుదేరుతూ, నేపాల్ రాజు మహేంద్ర, తన వర్యాటనంలో తాత్కాలికంగా, రిజెన్సీ కౌన్సిల్ ముఖ్యాధిపతిగా తన సోదరుడు వసుంధరరాజకుమారుని తనకు మారుగా నియమిస్తున్నట్లు ప్రజలకు ఒక సందేశంలో నేడు తెలిపారు.

మిత్రదేశమైన భారతదేశ అధ్యక్షుడు, డా. రాధాకృష్ణన్ తన ఆహ్వానంపై త్వరలో నేపాల్ రానున్నందుకు తాను చాలా సంతోషిస్తున్నట్లు కూడా ఈ సందేశంలో తెలిపారు.

ఆధునిక ప్రపంచంలో ప్రముఖ నాయకుల మధ్య తరుచు సంప్రదింపులు జరగటం చాలా ప్రయోజనకరమని రాజు మహేంద్ర సందేశంలో వ్యాఖ్యానించారు.

వామపక్షాల వైపు మొగ్గు

నెహ్రూ మంత్రివర్గంలో మార్పులు వామపక్షంవైపు ఎక్కువ మొగ్గు చూపిస్తున్నాయని ఇతర అమెరికన్ పత్రికలు వ్యాఖ్యానించాయి.

'నెహ్రూ రాజీనామా చేయవలసిన మంత్రులను ఎన్నికోవటంలో, కాంగ్రెసులో కలతలను సరిదిద్దుకోవాలనీ, అవినీతిని రూపుమాపాలనీ, ఆందోళన వ్యక్తమవుతున్నా, ఒక్కొక్కప్పుడు తన విధానాలకు సరిగా తాళం వేయని కుడి పక్ష నాయకులను మంత్రివర్గం నుండి తొలగించటానికి అవకాశంకూడా ప్రధాని నెహ్రూకు లీజగా కలిసి వచ్చింది" అని వాషింగ్టన్ స్టార్ విలేఖరి వ్రాశారు.

"శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, పాటిల్, ఇద్దరూకూడా అమెరికాతో మంచి పలుకుబడి ఉన్నవారు. ప్రధాని నెహ్రూ స్వీకరించిన రాజీనామాలన్ని భారత రాజకీయాలలో వారు పట్టు తప్పే మంచి ప్రోత్సాహం కల్పించుగుదని రాజకీయ పెద్దలంటున్నారు" అని వాషింగ్టన్ స్టార్ పత్రిక వ్రాసింది.

'వాషింగ్టన్ పోస్టు' పత్రిక ఇలా వ్రాసింది: 'కామరాజ్ పథకం, నెహ్రూ పట్ల అభిమానం గల కాంగ్రెసు పార్టీ నాయకులచే మొదట ప్రోత్సహించబడి ఒప్పించబడినట్లు కనబడుతుంది.

మంత్రుల విరమణ

హక్కుల తీర్మానాలకు అనుమతి నిరాకరణ

ఢిల్లీ, ఆగస్టు 27—కామరాజ్ పథకం ప్రకారం పార్టీ పనికోసం 6 గురు కేంద్రమంత్రులను వారి పదవుల నుండి విడుదల చేయాలని తను సంకల్పించినట్లు ప్రధాని మంత్రి క్రిందటి వారం కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో చేసిన ప్రకటనపై కొందరు ప్రతిపక్షసభ్యులు ప్రస్తావించదలచిన సభాహక్కుల తీర్మానాలకు పార్లమెంటు ఉభయసభలలో నేడు అనుమతి నిరాకరించారు.

లోక్‌సభలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ కపూర్‌సింగ్ తెచ్చిన తీర్మానాన్ని సభాపతి నిరాకరిస్తూ, రాజ్యాంగం క్రింద మంత్రుల నియామకం లేదా బర్తరఫ్‌కు సిఫారసు చేయటం ప్రధాని మంత్రి హక్కు అని, ఆ విషయంలో జోక్యం కలిగించుకోవడానికి సభవారికి హక్కులేదని నిర్ణయించారు.

అలాంటి ముఖ్య పరిణామంపై పార్లమెంటు సమావేశం జరుగుతుండగా మొదట పార్లమెంటులో ప్రకటనచేసి ఉండాలని, ప్రభుత్వంనుండి ఆ మర్యాద పొందడానికి సభకు హక్కుకలదని శ్రీ కపూర్‌సింగ్ ప్రభృతులు వాదించారు.

రాజ్యసభలో నిన్న ప్రతిపాదించిన అలాంటి సభాహక్కుల తీర్మానంలో సభాహక్కుల ఉల్లంఘనమేదీ లేదని తనకు నమ్మకం ఏర్పడినందువల్ల, తీర్మానానికి అనుమతి నిరాకరించినట్లు సభాధ్యక్షుడు డాక్టర్ జకీర్ హుస్సేన్ నేడు చెప్పారు.

ఈ నిర్ణయంపై శ్రీ ముల్కా గోవిందరెడ్డి (ప్రజాసోషలిస్టు) ఆక్షేపణను కూడా సభాపతి తిరస్కరించారు.

పార్లమెంటు కాంగ్రెసు పక్ష కార్యవర్గహర్షం సహకారం

పార్లమెంటు కాంగ్రెస్ పక్ష కార్యవర్గం నేటి ఉదయం ఇచ్చట సమావేశం జరిపి కామరాజ్ పథకానికి హర్షం ప్రకటిస్తూ, పార్టీని పునర్వ్యవస్థీకరించి దృఢంచేసేందుకు కాంగ్రెస్ కార్యవర్గం తీసుకుంటున్న చర్యలను హృదయపూర్వకంగా బలపరచగలమని పేర్కొన్నది.

కార్యవర్గం, పార్టీ నాయకుడు నెహ్రూ ధైర్యంగా తీసుకున్న నిర్ణయాన్ని కార్యవర్గం ప్రశంసిస్తూ, కాంగ్రెస్ సభ తీర్మానానుసారం రాజీనామా యిచ్చిన మంత్రులను ఒక తీర్మానంలో అభినందించారు.

ప్రధాని నెహ్రూ నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు.

కామన్‌వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశం

సెప్టెంబరు 24–25 తేదీలలో

లండన్, ఆగస్టు 27—కామన్వెల్తు దేశాల ఆర్థికమంత్రుల సమావేశంలో ఇక్కడ సెప్టెంబరు 24, 25 తేదీలలో జరుగుతుందని విన్న ఇక్కడ ప్రకటించారు.

"కామన్వెల్తు దేశాల వాణిజ్య వ్యవహారాల సలహా మండలి" సభ్యులుగా వీరు ఇక్కడ ఈ సమావేశంలో పాల్గొంటారనీ, "ఆర్థిక పరిస్థితి—అభివృద్ధి" అనే అంశాలకు ప్రాధాన్యమిస్తూ వీరు అందరికీ సంబంధించిన ఆర్థిక వ్యవహారాలను గురించి చర్చిస్తారనీ ఇక్కడ ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రపతిచే రాజమన్నార్ శిల్పం ఆవిష్కరణ

మద్రాసులో సెప్టెంబరు 26న

మద్రాసు, ఆగస్టు 27—సెప్టెంబరు నెలాఖరులో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ దక్షిణాది పర్యటించే సందర్భంలో సెప్టెంబరు 26వ తేదీనవారు మద్రాసు హైకోర్టులో రాష్ట్ర మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ పి. వి. రాజమన్నార్ శిల్పాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రపతి సెప్టెంబరు 25 సాయంత్రం ఇక్కడకు వస్తారు. అడయారులోని కళాక్షేత్రాన్ని వారు సందర్శిస్తారు.

మధురై, రామేశ్వరం, కూడా సందర్శించి సెప్టెంబరు 28న వారు మధురై నుంచి తిరువనంతపురానికి బయలుదేరివెళ్తారు.

ప్రమాదాన్ని సరిగా ప్రభుత్వమూ ప్రజలూకూడా గుర్తించలేదు

అవసరస్థితి ఉన్నదీ లేనిదీ నిర్ణయించే హక్కు ప్రతివారికీ లేదని సెతల్వాడ్ వ్యాఖ్య

(ఆంధ్రప్రభ విలేఖరి)

బొంబాయి, ఆగస్టు 27—

"దేశం ప్రత్యక్షంగా ఇంతటి ప్రమాద స్థితిలోపడి ఆపత్కర స్థితిలో ఉంటే, అటు ప్రభుత్వం గాని, ఇటు ప్రజలుగాని ఇది సరిగా గుర్తించినవారు వ్యవహరించవలసిన రీతిగా వ్యవహరించకపోవటం చాల శోచనీయం" అని మాజీ అటార్నీ జనరల్ శ్రీ హెచ్. సి. సెతల్వాడ్ నిన్న ఇక్కడ విమర్శించారు.

దేశంలో అత్యవసర పరిస్థితి ఉన్నదీ లేనిదీ పౌరులు ఎవరికి వారే తామే నిర్ణయిస్తామంటూ బయలుదేరేందుకు హక్కులేదనీ, అట్టి నిర్ణయం పరిపాలన నిర్వాహకుల కొక్కరికి మాత్రమే ఉంటుందనీ, అలా ఉండటం సహజమనీ శ్రీ సెతల్వాడ్ వ్యాఖ్యానించారు.

'అత్యవసర పరిస్థితులలో రాజ్యమూ పౌరులూ' అన్న విషయంపై అభ్యుదయ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ, ఆధునిక కాలాలలో, 'అత్యవసర పరిస్థితి దేశంలో నెలకొన్నప్పుడు, దేశంలోని సంపదను మొత్తంగా దేశరక్షణ కృషికి వినియోగించటం అవసరం అని, దేశ ప్రజలు యావన్మంది, ఒక్కపట్టున ఒకే ఒక వ్యక్తివలె సంఘీభావంతో నిలబడటం, ఈ ఆపదకాలంలో అత్యవసరమని శ్రీ సెతల్వాడ్ హెచ్చరించారు.

మనకు అందుతున్న వార్తలనుబట్టి చూస్తూవుంటే ప్రభుత్వ అధికారంలో ఉన్న పార్టీలోనే, అనేక ముఠాలు పరస్పర వైరుధ్యాలతో, ఈర్ష్యాసూయలతో, విభేదాలతో పోరాడుకొంటున్నట్లు తెలుస్తున్నది.

అధికార పక్షమే ఇలా విభక్తమైఉంటే, ఇట్టి ఆపదలో దేశం ప్రదర్శించవలసిన ఐక్యతా కృషి సాధ్యం కాగలదా?" అని శ్రీ సెతల్వాడ్ ప్రశ్నించారు.

"ఇక ప్రతిపక్షాల విషయంచూస్తే, కేవలం దూషణలతో, ఉపన్యాసాలు దంచుతూ, చర్చలతో కాలం వృథాపుచ్చుతూ, ప్రభుత్వ చర్యలు కొన్నింటికి విరుద్ధంగా పెద్దపెట్టున సమ్మెలు నిరసన ప్రదర్శనలు ఉద్యమాలు లేవదీస్తున్నారు. దేశంలో ఉత్పత్తిని భంగపరుస్తూ, సమ్మెలు ప్రారంభించటానికి ఇది సమయం కానేకాదు.

ఇక ప్రదేశంలోనే దేశంపట్ల సంపూర్ణమైన భక్తిలేని కొన్ని శక్తుల కూటమిగా ఉంటున్న విద్రోహశక్తులను కూడా ప్రభుత్వం ఇదే సమయంలో వ్యవహరించవలసి వస్తున్నది" అని సెతల్వాడ్ అన్నారు.

పన్నులు హెచ్చించినందుకు నిరసనగా బయలు దేశం యావత్తూ ఇంత ఆపదలో ఉన్నకాలంలో కొందరు భాగ్యవంతులు కూడా పన్నులు హెచ్చా తేరు. అన్ని అత్యవసర సమయాల్లో "భారతయని పిల్లాపెద్దలూ [illegible] వారు వ్యక్తం చేస్తుండాలి" అని సెతల్వాడ్ అన్నారు.

"విద్యావంతులు, పెద్దలు దేశం ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని సరిగా గుర్తించడం మాత్రమే చాలదు. ప్రమాదాన్ని సరిగా గుర్తించి ప్రజలందరికీ కూడా ఆ విషయం సరిగా తెలియచెప్పేందుకు విద్యావంతులు ప్రయత్నించాలి" అని శ్రీ సెతల్వాడ్ హెచ్చరించారు.

"అత్యవసర సమయాలలో ప్రభుత్వానికి చాల ఎక్కువగా సర్వాధికారాలు సంక్రమిస్తాయి. కానీ ప్రభుత్వాలు ఈ అధికారాలను వినియోగించటంలో, నిగ్రహంచూపి, ప్రజాభిప్రాయంకూడా తను సర్వ సమయాలలో ఉంటోటున్నట్లు చూస్తూ కొంటూ జనానికి చెప్పగలదని తగు జాగ్రత్తతో వ్యవహరించవలసి ఉంటుంది. కాని మన ప్రభుత్వం కొన్ని విషయాలలో ఇంటి దూరాలోచన ప్రదర్శించలేదన్న మాట మాత్రం నిజం" అని శ్రీ సెతల్వాడ్ అన్నారు.

సభలో, ఒకరులేచి, "ఇట్టి అత్యవసర పరిస్థితిలో, రు. 200 కోట్లు కంట్రాక్టర్లు, ప్రభుత్వోద్యోగులు స్వాహాచేస్తున్నారని వార్తలు తెలుస్తున్నాయి. ప్రభుత్వం ఇలా చేయనివ్వటం న్యాయమేనా?" అని శ్రీ సెతల్వాడ్‌ను ప్రశ్నించారు.

ఆ వార్త ఎక్కడిది, నిదర్శనం చూపవలసిందని శ్రీ సెతల్వాడ్ అడుగగా ప్రచ్ఛకులు అందుకు సమాధానం చెప్పలేదు. 'ఒక పెద్ద వ్యాపారి, మంత్రులను చూడాలంటే చప్రాసీలకు పదిరూపాయలు లంచం ఇచ్చుకోవలసి వస్తున్నదని నాతో చెప్పారు.' అని సభికుడు అన్నారు.

"దేశం అత్యవసర పరిస్థితులలో ఉన్నప్పుడు ఇలాంటి వార్తలను వినటంగాని ప్రచారం చేయటంగాని తన ధర్మమెరిగిన పౌరుడెవ్వడూ చేయరాదు. అది పౌరుల ప్రాథమిక బాధ్యత ధర్మాలలో ఒకటి" అని శ్రీ సెతల్వాడ్ హెచ్చరించారు.

"మంత్రివర్గాలను మార్చి పునరుద్ధరించటానికి ఇది అదనైన సమయమేనా" అని ఒక మహిళ అడిగిన ప్రశ్నకు, కాంగ్రెసు మంత్రివర్గాల పునర్వ్యవస్థీకరణ, జాతి అవసరాలకన్నా పార్టీ ప్రయోజనాలకు ఎక్కువ ప్రాముఖ్యమిచ్చి జాతికన్నా పార్టీకి ఉన్నతస్థానం ఇవ్వటమే అని ప్రజలు చాలమంది అభిప్రాయపడుతున్నారు" అని శ్రీ సెతల్వాడ్ సమాధానమిచ్చారు.

ఖాట్మాండూ, ఆగస్టు 27—లండన్‌లోని నేపాల్ రాయబార కార్యాలయంలో ప్రథమ కార్యదర్శిగా ఉండిన శ్రీ భరత్ రాజభండారీని పాకిస్తాన్‌లో నేపాల్ మొదటి దౌత్యోద్యోగిగా నియమిస్తున్నట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ భండారి [illegible] పాకిస్తాన్‌కు వెళ్లి అక్కడ మొదటిసారిగా నేపాల్ దౌత్యకార్యాలయాన్ని ఏర్పాటుచేస్తారు.

పాకిస్తాన్ నుంచి దౌత్యోద్యోగిగా శ్రీ కర్మ అష్రన్ అహ్మద్ గత బుధవారంనాడు ఇక్కడికి వచ్చి తమ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొనడం జరిగింది.

చైనా-భారత సరిహద్దు తగాదావల్ల అనర్థాలు

—ఆచార్య తుకిన్ వివరణ

మాస్కో, ఆగస్టు 27—చైనా—భారత సరిహద్దు తగాదా ఆ రెండు దేశాల మధ్య సంబంధాలను చెడగొట్టడమేగాక, అంతర్జాతీయ ఉద్రిక్తత పెరుగుదలకు కొత్తగా ఒక క్షేత్రం సృష్టించినట్లు రష్యా ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' నిన్న ప్రకటించిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు.

ఆచార్య గ్రిగోరి ఇవానోవిచ్ తుకిన్ సంతకం క్రింద ప్రచురించిన ఆ వ్యాసాన్ని రష్యా వార్తాసంస్థ 'టాస్' ఉదహరించింది. సామ్రాజ్యవాదంపై ఆసియా ప్రజల పోరాటాన్ని సరిహద్దు తగాదా చిక్కుల పాలు చేసినట్లు కూడా వ్యాసంలో పేర్కొన్నారు. సరిహద్దు విషయమై సాయుధ పోరాటాలు అనే కత్తి సర్వదా తమ మీద వ్రేలాడేందుకు ప్రజలు అవకాశం యిచ్చే వీలులేదనీ, ఇప్పరాదని వివరిస్తూ, అంటున్న ప్రపంచానికి అణుయుద్ధ ప్రమాదం కలుగుతుందని చెప్పారు.

అంతర్జాతీయ న్యాయశాస్త్ర నిపుణుడైన ఆచార్య తుకిన్, లోడనే శాంతియుత ఉపయోగంపై ఐక్యరాజ్య సమితి న్యాయశాస్త్ర ఉపసంఘంలో క్రిందటి ఏడాది ప్రతినిధిగా పాల్గొన్నారు.

సరిహద్దు తగాదా అభ్యుదయ శక్తుల పోరాటాన్ని మరింత కష్టమైనదిగా చేసి భారతదేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులను పుంజుకొనింప చేసిందని అన్నారు.

శాంతిని, శాంతియుత సహజీవనాన్ని కాపాడే నిమిత్తం ప్రస్తుత సరిహద్దులకు భంగంలేకుండా రక్షణ కలిగించాలని చెప్పారు.

మామూలు కారణాల వల్ల న్యాయశాస్త్ర, రాజకీయకారణాల వల్ల సరిహద్దులకు సంబంధించిన అన్ని విభేదాలను శాంతియుత సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని శ్రీ తుకిన్ పేర్కొన్నారు.

వివిధ ప్రభుత్వాలక్రింది రాజ్యాల మధ్య శాంతియుత సహజీవనం, సామ్రాజ్యవాదంపై పోరాటానికి సంబంధించిన అత్యంత ముఖ్య రూపాలలో ఒకటని, అది సామ్రాజ్యవాద కూటమిని బలహీనపరిచి, దౌర్జన్యవాద వర్గాలను ఏకాకి చెయ్యగలదని వివరించారు.

అనాసిన్
జలుబులకు, జ్వరమునకు
చాలా మంచిది



అనాసిన్ నొప్పిని నివారించును-జ్వరమును తగ్గించి నరముల పోట్లను శమనపరచును మరియు నీరసమును తొలిగించును

అనాసిన్ సురక్షితమైన వైద్యుని ఔషధయోగము వంటిది. వీటిలో వైద్య శాస్త్రీయంగా ఆమోదించబడిన ఓషధి పదార్థముల కూడిక వున్నది. అది తలనొప్పులు, జలుబులు, జ్వరం, పంటి నొప్పి వొళ్లు నొప్పులను పూర్తిగాను, అతిశీఘ్రంగాను నివారించును.



2 బిళ్లలు
13 న.పై. మాత్రమే

Registered User: GEOFFREY MANNERS & CO LTD.
T. 29 TEL

వియత్నాం ప్రభుత్వంపట్ల టోకియోలో నిరసన

నిరాహారదీక్ష వహించిన సన్యాసిని ప్రమాదస్థితి

టోకియో, ఆగస్టు 26— దక్షిణ వియత్నాం ప్రభుత్వం [illegible] చర్యలకు నిరసనగా ఇక్కడ [illegible] విరమణ ప్రకటం కొనసాగిస్తున్న 29 సంవత్సరాల బౌద్ధ సన్యాసిని [illegible] స్థితిలో ఉన్నట్లు తెలిసింది.

ప్రస్తుతం ఆమె స్పృహ తప్పిన [illegible] ఉన్నదనీ. ఇంకా [illegible] విరమించే విషయంలో [illegible] నిరాహార దీక్ష కొనసాగిస్తున్న [illegible] జీవాలయుండొని ఒక సన్యాసి తెలియజేశారు.

ఇది ఇలా ఉండగా నేడు ఇక్కడి దక్షిణ వియత్నాం రాయబార కార్యాలయం ఎదుట ఒక జపాన్ బౌద్ధ సన్యాసి నిరాహార దీక్ష ప్రారంభించారు.

అమెరికా రాయబారికి సైగాన్ విద్యార్థుల విజ్ఞప్తి

సైగాన్, ఆగస్టు 26— నిన్న [illegible] ప్రదర్శన జరిపినందుకు గాని నిర్బంధి [illegible] విద్యార్థి నాయకులు [illegible] నేడు సైనిక నాయకులకూ, అమెరికా నూతన రాయబారికి ఒక విజ్ఞప్తిని పంపించినట్లు తెలిసింది.

అందులో ఈ విద్యార్థి నాయకులు, "[illegible] వ్యతిరేక పోరాటాన్ని ప్రస్తుతం మేము [illegible]

చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రచారం

ఢిల్లీలో చైనా దౌత్యాలయ చర్యపై ప్రభుత్వ ఆక్షేపణ

ఢిల్లీ ఆగస్టు 26— చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘానికి వ్రాసిన లేఖ [illegible] న్యూఢిల్లీలోని చైనీయ దౌత్యాలయం పంపి పెట్టినందుకు భారత ప్రభుత్వం తన అత్యంత తీవ్ర పెకింగ్ ప్రభుత్వానికి తెలిపినట్లు, విదేశాంగశాఖలో మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ (శ్రీ రాంరజన్ గుప్త ప్రశ్నకు సమాధానం తెలిపారు.

ఆ లేఖను పంపిపెట్టడం వెంటనే ఆపివేయ వలసిందని, భారతదేశానికి మిత్రరాజ్యమైన సోవియట్ రష్యాపై ఇటువంటి దుష్ప్రచారం నిలిపి వేయవలసిందని ఢిల్లీలోని చైనా దౌత్యాధి కారులను ప్రభుత్వం హెచ్చరించినట్లు చెప్పారు.

[illegible] అమెరికా రాయ బారికి తెలియజేశారని తెలిసింది.

అమెరికా రాయబారిగా శ్రీ కాబట్ లాడ్జ్

అమెరికా [illegible] ఇక్కడి [illegible] శ్రీ హెన్రీకాబట్ లాడ్జ్ నేడు ఇక్కడ [illegible] శ్రీ దియెం [illegible] సమర్పిస్తూ అమెరికా అధ్యక్షు [illegible] శ్రీ కెన్నడీ పంపిన ఒక ప్రత్యేక సందేశాన్ని [illegible] శ్రీ దియెంకు అందజేశారు.

టెండరు కాల్ నోటీసు

నం. 1166: దిగువ పనులకు సీల్డు టెండర్లు నిర్ణీత ప్రోఫార్మాలో 'ఏ' అంతకు పైతరగతి రిజిష్టర్డు కంట్రాక్టర్లనుంచి దిగువసంతకందారుచే 3—10—63 వ. 3గం.ల వరకు తీసుకొనబడి అదేరోజు సా. 3—30 గం. కు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షములో తెరవబడును. టెండరు ఫారములు సెట్టు 1 కి రు. 10— చెల్లించి దిగువ సంతకందారు ఆఫీసునుండి పొందవచ్చును. సదరు సొమ్ము దరిమిలా పి. డబ్ల్యు. డి. ఫారం—ఎఫ్ 2 లో డ్రా చేయబడవలసి వున్నది. పనులు 31—3—64 కు పూర్తి చేయవలెను.

టెండర్లు స్వీకరింపబడు తుదితేదీన కాల్ నోటీసు అమ్మబడదు. ఏ టెండరుగాని, అన్ని టెండర్లుగాని ఎట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు పై అధికారికి హక్కు కలదు.

ఆ యా పనులకు ఎదుట తెలిపిన ధరావతుసొమ్ము నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు లేదా నేషనల్ డిఫెన్సు సర్టిఫికెట్ల రూపంలో బలిమెల, డాం ప్రాజెక్టు, అర్త్ డాం డివిజన్, ఎగ్జి క్యూటివు యింజనీరుపేర, సక్రమంగా హామీపెట్టి, టెండరుతో జతపరిచి పంపవలెను. ఇతర వివరములు, పని షరతులు, స్పెసిఫికేషను, ఆఫీసు వేళలలో దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును.

ప ను ల జా బి తా

పని ఒక్కొక్క రీచికి ఎదుట తెలిపిన వివరములు "మెటీరియల్సు కలెక్షను, రవాణా, ఆయా పోట్లు కంప్లీటుగా పరచుటనూ, డాం బేస్‌మీద, డౌన్‌స్ట్రీం రాక్‌టో మరియు ఫిల్టర్ మెటీరియల్సు ఏర్పాటు" దిగువ యివ్వబడినవి. (ఏ) సుమారుఎస్టిమేటుఖరీదు (బి) ధరావతుసొమ్ము

1.	రిచ్ ఆర్. డి. 2300 నుంచి 2500	(ఏ) 4,71,000—	(బి) 4710—
2.	రిచి ఆర్. డి. 2500 నుంచి 2750	(ఏ) 5,69,000—	(బి) 5690—
3.	రిచి ఆర్. డి. 2750 నుంచి 3000	(ఏ) 5,69,000—	(బి) 5690—
4.	రిచి ఆర్. డి. 3000 నుంచి 3300	(ఏ) 5,57,000	(బి) 5570—
5.	రిచి ఆర్. డి. 3300 నుంచి 3600	(ఏ) 4,91,000—	(బి) 4910—
6.	రిచి ఆర్. డి. 3600 నుంచి 3900	(ఏ) 4,91,000—	(బి) 4910—
7.	రిచి ఆర్. డి. 3900 నుంచి 4200	(ఏ) 4,68,000—	(బి) 4680—
8.	రిచి ఆర్. డి. 4200 నుంచి 4500	(ఏ) 4,05,000—	(బి) 4050—
9.	రిచి ఆర్. డి. 4500 నుంచి 4900	(ఏ) 5,01,000—	(బి) 5010—
10.	రిచి ఆర్. డి. 4900 నుంచి 5300	(ఏ) 4,48,000	(బి) 4480—

జి. ఎస్. దాస్,
ఎగ్జిక్యూటివు యింజనీర్,
అర్త్ డాం డివిజన్, బలిమెలడాం ప్రాజెక్టు, ఒరిస్సా.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1,500 రూపాయల బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శోభకృతులోకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400

మూడవ బహుమతి 300

రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100

దీపావళి కథల పోటీ నిబంధనలు :

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకవైపునే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి త్రిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని త్రిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది — **1963 అక్టోబరు 1**

క్రీడాలోకం:

టెస్టులలో ఇంగ్లాండుపై వెస్టు ఇండీస్ గెలుపు

హంటే అవుటుగాక 108

లండన్, ఆగస్టు 26— **కానాడ్ హంటే అత్యంత ప్రజ్ఞతో అవుటుగాక 108 పరుగులు రోహన్ కన్హై సాహసంతో సాధించిన 77 పరుగులతో వెస్టు ఇండీస్ పర్యటకులు యీ దినం ఓవల్‌లో కడపటి 5 వ టెస్టులో 8 వికెట్ల తేడాతో ఇంగ్లాండును ఓడించి టెస్టు సీరీస్‌ను గెలుచుకోగలిగారు.**

రెండవ ఇన్నింగులో రాడ్రిగ్సు వెంగిపోగానే అడవచ్చిన రోహన్‌కన్హై అసమాన ప్రజ్ఞతో విజృంభిస్తూ తన జట్టు విజయానికి విశేషం తోడ్పడ్డాడు.

ప్రారంభ ఆటగాడు హంటే చెక్కుచెదర కుండా ఆడుతూ అవుటుగాక 108 పరుగులు సాధించగలిగాడు. హంటే తన 50 పరుగులను 183 నిమిషాలలో సాధించాడు. ఆయన యిందులో 3 బౌండరీలు మాత్రమే కొట్టాడు. కాని కన్హై మాత్రం కడు తొందరగా సాహసంతో పరుగులు సంపాదించాడు. అతడు 66 పరుగులలో 42 పరుగులను ఒక గంటలో సాధించాడు.

ఆయన సంపాదించిన 77 పరుగులు చేయ టానికి 90 నిమిషాలు పట్టింది. అందులో ఒక సిక్సరు 10 బౌండరీలు ఉన్నాయి. రెండవ వికెటు భాగస్వామ్యంలో 90 నిమిషాలలో 113 పరుగులు చేకూరినయి. విజయం చేకూరిన టానికి 90 నిమిషాలు పట్టింది. అందులో ఒక సిక్సరు 10 బౌండరీలు ఉన్నాయి. రెండవ వికెటు భాగస్వామ్యంలో 90 నిమిషాలలో 113 పరుగులు చేకూరినయి. విజయం చేకూరిన పరుగును బుచ్చర్ ఆట సామాన్యంగా ముగిసే వేళకంటే ఒకగంట 5 నిమిషాలముందుగానే గావించి తన జట్టుకు విజయాన్ని సంపాదించాడు.

వెస్టు ఇండీస్‌జట్టు అభిమానులు యీ విజయానికి ముఖ్య కారకుడైన హంటేను భుజంమీదికి ఎత్తుకొనిపోయి తమ ఉత్సాహాన్ని ప్రదర్శించారు.

వెస్టు ఇండీస్ 5 టెస్టులలో మూడింటిని గెలుచుకుంది. ఇంగ్లాండు ఒక టెస్టు గెలవగా మిగిలిన ఒక టెస్టు సమమైంది.

స్కోరు:—

ఇంగ్లాండు 1 వ ఇన్నింగు 275 మళ్లీ 223. వెస్టుఇండీస్ 246. మళ్లీ 2 వికెట్లకు 255 (సి. హంటే అవుటుకాక 108 ఆర్. కన్హై 77. బుచ్చర్ అవుటుకాక 31.

మెకినె రాల్‌స్టన్ జట్టుకు డబుల్సు బిరుదు

బ్రూక్లిన్, ఆగస్టు 26—వింబుల్డన్ ఛాంపియన్ చక్‌మెకిన్లె, డెనిస్ రాల్‌స్టన్ (అమెరికా) కలసి మెక్సికో ఆటగాళ్లు రాఫెల్ ఒసూనా, ఆంటోనియో పాల సాక్సులను 9—7,4—6, 5—7, 6—3, 11—9 తో వోడించి యిక్కడ టెన్నిస్ డబుల్సు బిరుదును గెలుచుకున్నారు.

మార్గరెట్‌స్మిత్ రాబిన్ ఎబ్బర్సు (ఆస్ట్రేలియా) డార్లిన్‌హార్డ్ (అమెరికా) మెరియా బూనో (బ్రెజిల్) జట్టును 4—6, 10—8, 6—3 తో వోడించి స్త్రీల డబుల్సు బిరుదు గెలిచారు.

మాధవ్, పాల్, ఫైనలుకు చేరిక

లయోలా టెన్నిస్

మద్రాసు, ఆగస్టు 26— మైసూరు జాతీయ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి వసంత్‌మాధవ్ ఐ.ఐ.టి. విద్యార్థి లయనల్‌పాల్ అనేవారు లయోలాకాలేజి నిర్వహిస్తున్న స్టాన్లి కప్ టెన్నిస్ ఫైనలుకు యీవాళ సాయంత్రం చేరుకున్నారు.

వసంత్‌మాధవ్ శ్రీ రామన్‌ను 6—4, 7—5తో వోడించి గోపాల్ అజిత్ శెట్టిని (లయోలా) 7—5, 6—4 తో గెలిచాడు.

రైల్వే ఇన్‌స్టిట్యూట్‌పై పోలీసు జట్టు గెలుపు

ఎం. యు. సి. ఫుట్‌బాల్

మద్రాసు, ఆగస్టు 26— మద్రాసు రాష్ట్ర పోలీసు జట్టు యీ సాయంత్రం ఎమ్మసెట్ లోయయుసి రజతోత్సవ ఫుట్‌బాల్ పోటీలో రైల్వే ఇన్‌స్టిట్యూట్ జట్టును 3—1 గోలుతో వోడించి రెండవ పరుసను ప్రవేశించింది.

రైల్వే ఇన్‌స్టిట్యూటు ఉత్తరార్థంలో 15 నిమిషాలపాటు పోటీమిని తప్పుకొనేందుకు తలపెట్టి ఆడినపుడు తప్ప మిగతా సమయంలో పోటీస్థాయి చాలా సామాన్యంగా ఉండింది.

క్వార్టరు ఫైనలుకు ఎలెక్ట్రానిక్సు జట్టు

బెంగుళూరు, ఆగస్టు 26—చీఫ్ ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ ఎలెక్ట్రానిక్సు జట్టు యీదినం సాయంత్రం బి. ఆర్. వి. గ్రౌండులో హిందూస్తాన్ ఏయిర్ క్రాఫ్టు జూనియర్ జట్టును 1—0 ఏకైక గోలుతో వోడించి రెడ్ ట్రయాంగిల్ ఫుట్‌బాల్ క్వార్టరు ఫైనలు చేరుకుంది.

విజయం చేకూరిన ఏకైక గోలునుసి. ఐ. యిల్ సెంటర్ ఫార్వర్డు స్టాన్లీ సాధించాడు.

జపాన్‌కు ప్రపంచగాప్ బిరుదు

కొరాకాడో, ఆగస్టు 26—జపానుజట్టు నిన్న యిక్కడ అమెరికా జట్టును ఒక దెబ్బతో

శ్రీశైలంలో ధర్మసత్రం

మద్రాసు గవర్నర్ చే శంకుస్థాపన

(ఆంధ్రప్రభ విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 26—శ్రీశైలం వద్ద మంగళవారంనాడు మద్రాసు గవర్నర్ శ్రీ విష్ణురాంమేధీ వేములవాడ రాజరాజేశ్వరి ధర్మసత్ర నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. ఈ ధర్మసత్రానికి అయ్యేఖర్చును నల్లగొండ జిల్లాలోని వేములవాడ రాజేశ్వరి దేవాలయం వారు, శ్రీశైలం దేవస్థానంవారు చెరిసగం భరించ డానికి అంగీకరించారు.

యాత్రికుల సౌకర్యం నిమిత్తం 40 గదులు గల ఈ ధర్మసత్ర నిర్మాణానికి లక్షరూపాయలు ఖర్చు కాగలవు. రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో కలసి నాగార్జునసాగర్‌నుండి గవర్నర్ శ్రీ మేధి మంగళవారంనాడు ఇక్కడకు వచ్చారు. సాయంత్రం శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతాన్ని, మల్లికార్జునస్వామి దేవాలయాన్ని దర్శించారు.

శ్రీశైలం ప్రాజెక్టు వాడ ఉన్న మండపెండ వద్ద జరిగిన సభలో ప్రాజెక్టు కార్మికుల పిల్లల సౌకర్యార్థం ప్రభుత్వ సెకండరీ పాఠశాలకు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు, శ్రీశైలానికి 70 మైళ్ల దూరంలో ఉన్న పెద్దదోర్నాల గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున జిల్లా పరిషత్ హైస్కూలుకు శ్రీ మేధి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి కర్నూలుజిల్లా పరిషత్ వ్యవహారాలను వివరిస్తూ సన్మాన పత్రాలను సమర్పించారు. అతి స్వల్పకాలంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకాన్ని అమలు జరిపి అభివృద్ధిని సాధించినందుకు జిల్లాపరిషత్ అధ్యక్షుని శ్రీ మేధి అభినందించారు.

మర్కాపురం పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ జె. రామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

తూర్పు కోస్తా పొడవునా జంట రైలుమార్గం

రు. 65 కోట్ల వ్యయంతో నిర్మాణానికి నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 24—ముందుముందు హెచ్చుకాన్న రవాణా, రాకపోకల రద్దీని దక్షిణానికి మరలించే నిమిత్తం తూర్పుకోస్తా పొడుగునా రు. 65 కోట్ల వ్యయంతో జంటరైలుమార్గం నిర్మించడానికి తాము నిర్ణయించుకున్నామని ఆగ్నేయరైల్వే (కలకత్తా) అధికారి శ్రీ పాత్రానాబిస్ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఆగ్నేయరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ జి. డి. ఖండేల్వాల్ నిన్నరాత్రి ఇక్కడకు వచ్చి తిరిగి నేటి ఉదయం మద్రాసు వెళ్లారు. ఆయనతో పాటు వచ్చిన శ్రీ పాత్రానాబిస్ తరువాత పత్రికా విలేఖరులకు పై విషయాన్ని వెల్లడించారు.

వాల్తేరు స్టేషన్‌వద్ద ఇప్పుడు రోజుకు దాదాపు 400 వాగన్లు మార్పిడి చేయడం జరుగుతున్నది. కాని ముందుముందు హెచ్చుకానున్న రద్దీ దృష్ట్యా ఇది చాలదు. కనుక మూడవ ప్రణాళిక ఆఖరునాటికి వాల్తేరువద్ద రోజుకు 700 వాగన్లు మార్పిడి జరగడానికి పథకాలు రూపొందించబడినాయి. ఖరగ్‌పూర్—విజయనగరంలమధ్యగల తూర్పుకోస్తా తీరం పొడవు 703 కిలోమీటర్లు. ఇందులో 190 కిలో మీటర్లదూరం పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లోపల ఉంటుంది. అందుచేత ముందుముందు రవాణా, రాకపోకలరద్దీ హెచ్చుగలదనే దృష్టితో 65 కోట్ల రూపాయల వ్యయంతో తూర్పుకోస్తా పొడవునా జంట రైలుమార్గం నిర్మించడానికి నిర్ణయించబడింది.

జంటరైలుమార్గం నిర్మించడమేగాక ఆంధ్రప్రదేశ్ భూభాగంలోగల 12 స్టేషన్లవద్ద లూప్‌లైన్లు రు. 1 కోటి వ్యయంతో విస్తృతం చేయబడుతున్నాయి. వాల్తేరువద్ద ఇప్పుడున్న రవాణా రాకపోకల సౌకర్యాలు చాలడం లేనందున పలో పెద్దయార్డు నిర్మించడానికి కొత్తస్థలం నిర్ణయించుకోబడింది. ఈయార్డు పూర్తి అయినప్పుడు బండ్ల రాకపోకలకెంతో ఎక్కువగా వీల్పడి, ఎంతో సౌకర్యంగా ఉంటుంది. వాల్తేరువద్ద ఒక ప్రధానమైన డీసెల్ ఇంజన్ షెడ్ కూడా నిర్మించనున్నారు. దీనిలో 60 డీసెల్ ఇంజన్లను ఉంచి పెట్టవచ్చు. దీని నిర్మాణానికి సుమారు 6 కోట్ల రూపాయలు వ్యయం కాగలవు.

పలాసవద్ద యార్డును రు. 60 లక్షల వ్యయంతో పునర్నిర్మాణం చేయడానికి కూడా ఆగ్నేయరైల్వే పూనుకొన్నది. ఇవికాక వాల్తేరు వద్ద ఆధునిక సౌకర్యాలతో రు. 32 లక్షల వ్యయంతో ఒక నూతన ఆధునిక స్టేషన్ భవనం నిర్మించడానికి కూడా నిర్ణయం జరిగింది

పాతకోటలో అక్రమ సిమెంటు జప్తు

వెంకటగిరి, ఆగస్టు 27— పాతకోటలో ఒక వర్తకుని గోదామునుంచి 60 సంచుల సిమెంటును అధికారులు జప్తుచేశారు. ఆ వర్తకునికి సిమెంటు నిల్వ అనుమతి లేదు. (ప. వి.)

లండన్‌లోని భారత రక్షణనిధి వసూళ్లు

2,35,000 పౌనులు

లండన్, ఆగస్టు 27— లండన్‌లోని భారత రక్షణ నిధి సంఘం ఇంతవరకు 2,35,000 పౌనుల ధనం సేకరించినట్లు సంఘం కార్యదర్శి శ్రీ బిశ్వనాథ్ ముఖర్జీ తెలియజేశారు. విరాళాల కోసం నేరుగా విజ్ఞప్తి చేయడం క్రిందటి నెలనుంచి ఆపివేసామనీ, అయినా భారతీయులు నుంచి, బ్రిటిష్‌వారినుంచి కూడా విరాళాలు చేరుతునే వున్నాయనీ వారు చెప్పారు.

శ్రీ బి. ఆర్. నందా రచించిన "మోతీలాల్ జవాహర్లాల్ నెహ్రూలు" అనే గ్రంథం ప్రతులను మూడింటిని ఇటీవల ఒక సమావేశంలో వేలంవేయగా 110 పౌనులు వచ్చిందని వారు చెప్పారు. ఈ పుస్తకంలో శ్రీ నెహ్రూ సందేశం, సంతకం వున్నాయి.

సత్యవేడు తాలూకా

నగరి, ఆగస్టు 26— చంద్రగిరి రెవెన్యూ డివిజనులోని సత్యవేడు తాలూకాను చిత్తూరు రెవెన్యూ డివిజనుకు బదిలీ చేయాలనే ఉద్దేశం అధికారులలో వున్నట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం చంద్రగిరి రెవెన్యూ డివిజనులో చంద్రగిరి, తాలూకా, కాళహస్తి తాలూకా, సత్యవేడు తాలూకాలు వున్నవి. చిత్తూరు రెవెన్యూ డివిజన్‌లో చిత్తూరు, పుత్తూరు తాలూకాలు వున్నవి.

చిత్తూరు రెవెన్యూ డివిజనులో కన్న చంద్రగిరి రెవెన్యూ డివిజనులో ఎక్కువ కార్యకలాపాలు వుండడంవల్ల, పరిపాలన సౌలభ్యానికి ఈ మార్పు చేయబోతున్నట్లు తెలుస్తున్నది.

ప్రజోపయోగకరమైన సాహిత్యం వెలువడాలి

నూతనభావాలు ఉద్ధరించేవారు రచనలు చేయాలని విజ్ఞప్తి

పాముదుర్తి గ్రామంలో శ్రమదానం రోడ్డు

అనంతపురం, ఆగస్టు 26—బుక్కపట్నం—ముదిగుబ్బ రోడ్డునుంచి పాముదుర్తి గ్రామానికి 1½ మైళ్ళ రస్తాను పాముదుర్తి గ్రామస్థులు శ్రమదానంతో నిర్మించారు. ఈ శ్రమదాన కార్యక్రమాలకు పెనుగొండ తాలూకా పోలీసులు సహకరించారు. పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. డి. సంపత్ గ్రామస్థులను అభినందించారు. ఈ ప్రాంతంలో ప్రయాణం చేసే బస్సులన్నీ పాముదుర్తి గ్రామంవరకూరావాలని వారొక విజ్ఞప్తి కూడా చేశారు.

ఈ గ్రామానికి డి. ఎస్. పి. శ్రీ గుల్తాన్ కూడా వచ్చి చూచారు. గ్రామస్థులందరూ మోటారుబండ్లు ప్రయాణంచేసే విధంగా రస్తాను మరికొంత అభివృద్ధి చేయాలని ఒక విజ్ఞప్తి చేశారు. (మ. వి)

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 27— **ప్రస్తుత రచనా వ్యాసంగం ఏమంత ఆశాజనకంగా లేదనీ. ప్రజోపయోగకరంగా నూతన భావాలు ఉదరించేలాగు కవులు రచనలు సాగించాలనీ రాష్ట్ర పట్టణపాలక శాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య తెలియజేశారు.**

ఈ నాటికీ 'రామాయణ' 'మహాభారత' ప్రాధాన్యం నశించలేదని ప్రజలలో [illegible] బలపరచటానికి పై గ్రంథాలు హెచ్చుగా [illegible] చేస్తున్నాయని మంత్రి అన్నారు.

కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం ఉత్సవాలకు మంత్రి అధ్యక్షత వహించారు. హైదరాబాదు ఆకాశవాణి కేంద్ర గ్రామీణ కార్యక్రమం నిర్వాహకుడు ఎన్. వి. ఎస్. ప్రసాదరావు [illegible] సాహిత్య సంఘం వారు సన్మానం చేశారు. ప్రస్తుతం రచనల్లో నూతనత్వం హెచ్చుగా కన్పించటం లేదనీ, ఈ కారణంగానే పేంద్రభారతి కార్యక్రమాలు హెచ్చు మంది ప్రజలను ఆకర్షించ లేకపోతున్నవని మంత్రి అన్నారు. ఆకాశవాణి గ్రామీణ కార్యక్రమాల స్థాయిని పెంచుతూ, గ్రామీణ ప్రజలలో నూతన ఉత్సాహం ఉత్పన్నించేలాగు చూడాలనీ, కొందరు గ్రామీణ కార్యక్రమాలను చాల ఉన్నత స్థాయి భాషలో రచిస్తున్నారనీ, గ్రామీణ ప్రజలస్థాయి పెరిగేలాగు పై రచనల్లో నూతన మార్పులు రావాలని మంత్రి అన్నారు.

ప్రభుత్వ ప్రధాన అర్థశాస్త్ర ఉద్యోగి శ్రీ కోయి భీమన్న స్వాగతం చెప్పారు. ప్రస్తుత సంస్కృతి కార్యక్రమాల్లో నూతనత్వం హెచ్చుగా వుండిని ఆకర్షించే విధంగా నూతన మార్పులు [illegible] రావాలని వారన్నారు.

గ్రామీణ ప్రజలకు అవసరమైన కార్యక్రమాలను గురించి తెలుసుకునే నిమిత్తం శ్రీ ప్రసాదరావు మన రాష్ట్రంలో పర్యటించాలని శాసన సభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు అన్నారు. శ్రీయుతులు ఆర్. వి. సత్యనారాయణరావు, [illegible] శ్రీహరిరావు, బి. కృష్ణంరాజు, శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మీదేవి ఉపన్యాసించారు. శ్రీ సీతారాం వందనసమర్పణ చేశారు.

ఎగుమతులు పెంచటానికి ప్రభుత్వవ్యాపారంవుండాలి

ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ అదుపు అనివార్యం

ఢిల్లీ, ఆగస్టు 27— **భారతదేశంనుంచి దిగుమతులు హెచ్చుగా పెంచటానికి ప్రభుత్వ వ్యాపారం విధిగా అవసరమై వున్నదనీ, దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ అదుపు వుంటేనేతప్ప ఆశయాలు సిద్ధించవనీ ఆంతరంగిక వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా లోక సభలో అన్నారు.**

ప్రభుత్వ వాణిజ్యసంఘం 1961—62 నివేదికపై లోకసభలో 2 గంటలకాలం జరిగిన చర్చకు సమాధానం చెప్పుతూ మంత్రి శ్రీ షా ఈ క్రిందివిధంగా అన్నారు:—దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ అదుపు వుండటానికి ప్రభుత్వ వాణిజ్యం ప్రధాన అంగంగా [illegible] కోవాలి. ఈ సంస్థవల్ల వచ్చే రాబడి వ్యాపారులకు రాక ప్రభుత్వానికే చెందుతున్న విషయం గమనించాలి.

ప్రస్తుత వాణిజ్య ఒడంబడికల ప్రకారం భారతదేశంనుంచి విదేశాలకు 3, 4½ కోట్ల టన్నుల ఖనిజపదార్థం విదేశాలకు ఎగుమతి చేయవలసి వుంటుందనీ, భవిష్యత్తులో ఇతర ఒడంబడికల కూడా హెచ్చుగా చేసుకోవలసి వుంది. ఈ కార్యక్రమాన్ని కొన్ని ప్రైవేటు వ్యాపారులు నిర్వహించటం చాల కష్టసాధ్యమైన విషయం కాగలదు. ఇందుకు ప్రభుత్వ వాణిజ్యసంఘం అన్నివిధాలా సిద్ధంగా వున్నది.

పెట్టుబడి దేశాలలో కూడా విదేశీయ వాణిజ్య వ్యాపారాలు ప్రత్యేకంగా ఒక సంస్థగా ఏర్పాటు చేసుకొంటున్నారు. ఇటువంటి భారీ కార్యక్రమాలను [illegible] వ్యాపారులు వ్యక్తిగతంగా నిర్వహించటం చాల కష్టసాధ్యమైనవి.

దేశంలో చాలా కొరతగావున్న వస్తువులను దిగుమతి చేసుకోటంగానీ, ఎగుమతి చేయటంగానీ ప్రభుత్వ సంస్థల ద్వారానే నిర్వహించటం చాల లాభదాయకంగా వుంటుంది. ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఎగుమతి, దిగుమతి వ్యాపారంలో హెచ్చు ప్రాధాన్యం వహిస్తున్నది.

ఈ సంస్థ అధిక లాభాలు గడించే నిమిత్తం [illegible] వ్యాపారాన్ని [illegible] ఆచార్య రంగా (స్వ. పా.) అన్నారు. ఈ సంస్థ కార్యక్రమాలు విరివిగా విస్తరింపజేస్తూ, ఎగుమతి, దిగుమతి వ్యాపారం నానాటికీ అభివృద్ధి చేయటానికి పూనుకోవాలని శ్రీ ఇంద్రజిత్ గుప్త (క) అన్నారు.

భారతీయ ఎగుమతులు, దిగుమతులను గురించి [illegible] ఆతిశయోక్తిగా మాట్లాడుతున్నారనీ పూర్వం భారతీయ వ్యాపారులు విదేశాలలో వాణిజ్య ఒడంబడికలు హెచ్చుగా చేస్తూ సహాయపడి, కొంతవరకు మన వ్యాపారంలో విశ్వాసం వుంచి నూతన వ్యాపార వృద్ధి చెందేలాగు కృషిచేయాలని మంత్రి అన్నారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ వల్లనూ ప్రజలకు ఎక్కువ సహాయం చేస్తున్నదనీ, ఉదాహరణకు బీహారు, అస్సాం, బెంగాలు రాష్ట్రాల్లోని జనపనార పంట రైతులకు హెచ్చుగా లాభం కల్గించిందనీ అన్ని, వ్యాపారాల రైతులకు సహాయం చేయకుండా ప్రభుత్వ వ్యాపారానికి అడ్డం వుండరాదని మంత్రి అన్నారు. కేరళలోని కొబ్బరి రైతులు ధరలు పడిపోయినపుడు ప్రభుత్వ వాణిజ్యసంఘం ద్వారా ధరల స్థిరీకరణకు పూనుకొన్నామని, కాశ్మీర ఎగుమతులకు సంబంధించినంతవరకు ఈ ఏటి 5 లక్షల టన్నులు, రాబోవు సంవత్సరం 7½ లక్షల టన్నులు ఎగుమతి చేయనున్నామని మంత్రి అన్నారు. కావున ప్రభుత్వ వాణిజ్య సంఘం విభాగాలను విరివిగా విస్తరించేటటువంటి అవసరం వున్నదని వారన్నారు

కూచ్‌బీహార్‌లో వరదలు

రైలుపంతెన రక్షణగట్టు వరదపాలు

కూచ్‌బిహార్, ఆగస్టు 27— తోర్సానదిని రైలు వంతెనకు రక్షణగా వున్నగట్టు క్రిందటి శనివారంనాడు తోర్సా, [illegible] కొట్టుకుపోయింది. ఈ రెండు నదులు ఉత్తర బెంగాల్‌లోనివి.

కూచ్‌బిహార్‌లో సాదర్ సబ్‌డివిజన్‌లోని 28 గ్రామాలు, తుఫాన్‌గంజ్ డివిజన్, మెఖ్లిగంజ్, మాతాభంగా సబ్‌డివిజన్లలోనుంచి 18 గ్రామాలు వరద తాకిడికి గురియైనాయి. 6 వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో 1500 మందికి ప్రభుత్వ శిబిరాలలో ఆశ్రయమిచ్చారు. వీరికి ప్రభుత్వం ఉచితంగా తిండిగింజలు సరఫరా చేసింది. సుమారు 8 వేల ఎకరాల్లో 'అమాన్' పంట నష్టమయింది.

అస్సాం వరదల పరిస్థితి యథాతథం

గౌహతి, ఆగస్టు 27— అస్సాంలో నిన్న కూడా వరదల పరిస్థితి ఏమీ మెరుగు కాలేదు. కొన్ని ప్రదేశాల్లో పరిస్థితి మరీ హీనమయింది. బ్రహ్మపుత్రా, ఇతర నదులు ఇంకా పెరుగుతున్నాయి. కొత్తగా ఇంకా పెక్కు ప్రాంతాలకు వరద తాకిడి తగిలినట్లు వార్తలు చేరాయి. ఎగువ పరీవాహ ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున వరదలు పెరుగుతున్నాయి.

గౌహతివద్ద నిన్న బ్రహ్మపుత్ర నీటిమట్టం ప్రమాదస్థాయి(160 అడుగులు)కిపైని నాలుగు అడుగులు వుంది. ఉగ్రే సూచన కనిపించటం లేదు.

ఉత్తరప్రదేశ్‌లో వరదలు

లక్నో, ఆగస్టు 27— ఉత్తర ప్రదేశ్ వరదలవల్ల మరొక వ్యక్తి మరణించినట్లు నిన్న వార్త చేరింది. గోరఖ్‌పూర్, దేవ్‌రియా, పిలిభిత్, బులంద్‌షహర్, గోండా జిల్లాల్లోని 1792 గ్రామాల్లోని 4 లక్ష 26 వేల మంది ప్రజలు వరద నష్టాలకు గురియైనారు. పిలిభిత్ జిల్లాలో 252 గృహాలు కూలిపోయాయి. 143 గృహాలు దెబ్బతిన్నాయి. షాజహాన్‌పూర్ జిల్లాలో 37530 ఎకరాల్లో, పిలిభిత్ జిల్లాలోని 8 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

కాళహస్తి సహకార గృహనిర్మాణ సంఘం

కాళహస్తి, ఆగస్టు 27—సహకార గృహ నిర్మాణ సంఘానికి ఈ క్రింది డైరెక్టర్లను ఎన్నుకున్నారు :—అధ్యక్షుడు శ్రీ సి. వెంకురెడ్డి, కార్యదర్శి శ్రీ ఆర్. ఏ. రహీం సాహెబ్, సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి, డైరెక్టర్లు శ్రీయుతులు ఎస్. ఎల్లమ్మరెడ్డి, ఏ. రామకృష్ణారెడ్డి, ఏ. జయరామయ్య, ఎస్. జనార్దననాయుడు. (ప. వి.)

డా॥ కె. సి. రాజా మృతి

కాలికట్, ఆగస్టు 27—కేరళ విశ్వవిద్యాలయ మాజీ ఉపాధ్యక్షుడు డా: కె. సి. కె. ఇ. రాజా నేడు ఉదయం స్వగృహంలో గుండెపోటు వల్ల ఆకస్మాత్తుగా మరణించారు.

డా: రాజా నిన్ననే తన 70 వ జన్మదినోత్సవం చేసుకున్నారు.

గ్రామీణ గృహనిర్మాణ పథకాల అమలు

పార్లమెంటుసలహాసంఘచర్చ

ఢిల్లీ, ఆగస్టు 27—గ్రామీణ గృహనిర్మాణ పథకాల అమలును గురించి కేంద్ర వర్క్స్ హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పార్లమెంటు సలహా సంఘంలో చర్చలు జరిగినవి. ఈ పథకాలను సంబంధించిన పద్ధతులను రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేయకుండా, ఆ ధనాన్ని నియమిత గ్రామాలలో పద్ధతి ప్రయోగం కావటానికి చర్యలు తీసుకోవాలని కొందరు సూచించారు.

ఈ కార్యక్రమం క్రింద 18767 గృహాల నిర్మాణం అయినదనీ గ్రామీణ ప్రజలకు ఆధునిక గృహనిర్మాణంలో సంకేతిక సహాయాన్ని అందజేస్తు పరిమితంగా అధికంగా సహాయం చేసే ఉద్దేశంలో ప్రవేశపెట్టామని కేంద్ర వర్క్స్ హౌసింగ్ శాఖమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా అన్నారు.

గ్రామాలలో ప్రస్తుతం 5—0 లక్షల గృహాలు వున్నాయనీ, ఇందులో 500 లక్షల గృహాలు చాల పాతకాలపు గృహాలనీ ఈ గృహాల్ని ఆధునికంగా అభివృద్ధి చేసే నిమిత్తం రూ. 5000 కోట్లు కావాలని మంత్రి అన్నారు. ఈ విధంగా అన్ని గ్రామాలను అభ్యుదయం చాల పెద్దదిగా వున్నందున తృతీయ ప్రణాళికలో ఈ కార్యక్రమాన్ని 5 వేల గ్రామాలకు మాత్రం విస్తరింపజేశామనీ వారన్నారు.

పట్టణాలలో గృహ నిర్మాణం, స్థలాలను ఒకటిగా నిర్మాణ పథకంలో చేర్పించాలని మరికొందరు సభ్యులు సూచనలు చేశారు.

ఆగస్టు 28 న దక్షిణరాష్ట్రాల మేయర్ల సమావేశం

తిరువనంతపురం, ఆగస్టు 27— ఆగస్టు 28 న తిరువనంతపురంలో దక్షిణ రాష్ట్రాల మేయర్ల సమావేశం 2 రోజులపాటు జరుగుతుంది. దక్షిణ రాష్ట్రాలలోని 4 నగరాలకు సంబంధించిన సామాన్య పరిస్థితులను గురించి చర్చలు జరుపుతారు. ఈ సమావేశంలో దక్షిణ రాష్ట్రాలలోని 6 నగరాలమేయర్లు పాల్గొంటారు. రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నగరాలన్ని ప్రత్యేక కేటగిరీలుగా ప్రకటించే విషయమై ఈ సమావేశంలో చర్చలు జరుపుతారనీ, ఈ నగరాలకు అవసరమైన వైద్య పరికరాలు, గొట్టాల సరఫరాలో వ్యాపారులు సక్రమంగా సరఫరా చేయకుంటున కేంద్ర రాష్ట్ర ప్రభు

మా రెగ్యులర్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 27—

వెండి 1 కిలోగ్రాము	రు. 235—00
విల్లర ధర	
10 గ్రాములు	రు. 2—40

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా	
వేసవి పంట	రు. 78—00
బళ్ళు	రు. 79—00
మేలు రకం	రు. 82—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్	
మద్రాసువద్ద మంకంతోపహారికిరు.	188—50
1964 జనవరి వాయిదా	రు. 180—00
(వామకం)	
ఆముదం బజారు రేటు, తిరుపత్తూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ విల్లర ధర	
	రు. 143—00
సేలం కమలము హింసమార్కు	
16-6 కిలోగ్రాముల డబ్బా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
గ్రాముల డబ్బా నన్నుతోసహా	
ఎస్. ఎస్.	రు. 52 50
రాజా, ఆరెస్	రు. 51—50
పెసరపిట్టు 72 కిలోగ్రాముల బస్తా	
ఫెల్ప్‌క్సర్ రకం	రు. 31—87

బొంబాయి

బొంబాయి, ఆగస్టు 27—

వెండి రెడి ఒక కిలోగ్రాము	రు. 233—00
ఆముదాల జూన్	—
సెప్టెంబరు	159—25
మార్చి 1964	163—75
వేరుశనగ ఎక్స్‌పెల్లర్ రకం జనవరి	383—00
వేరుశనగ జాత్రె	—
జనవరి 1964	220—12
వేరుశనగ మూనె రెడి	19—95
అవిసెగింజలు సెప్టెంబరు	37—12
మార్చి 1964	37—00
పత్తిగింజలు	—
వేరుసెనగ రెడి	49 62
అవిసెగింజలు రెడి	37—00
అవిసెనూనె రెడి	15—35
ఆముదాల రెడి	31 62
బరిల్లా ప్రత్తి ఆగస్టు మార్చి	713—75

న్యూయార్క్ పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్క్, ఆగస్టు 26—

నేటి ప్రారంభ ధర	33—60
నేటి ముగింపు ధర	33—61

దక్షిణాఫ్రికాలో భారతీయ వ్యవహారాలకు మండలి

స్థాపనకు సహకరించాలని భారత నాయకులకు వెర్వోర్డ్ విజ్ఞప్తి

డర్బాన్, ఆగస్టు 27— **రంగుజాతి (మిశ్రమజాతి) వారి వ్యవహారాలు చూసేందుకు రూపొందించిన కేంద్ర మండలి మాదిరిగానే, భారతీయుల వ్యవహారాలు చూసేందుకు ఒక ప్రత్యేక మండలిని తన ప్రభుత్వం స్థాపించదలచిందనీ, ఈ విషయంలో సహకరించవలసిందనీ దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ వెర్వోర్డ్ నిన్న దేశంలోని వివిధ ప్రాంతాల్లోగల భారత నాయకులకు విజ్ఞప్తి చేశారు.**

ప్రధాని వెర్వోర్డ్, భారత వ్యవహారాల మంత్రి శ్రీ విల్లెంమహారి, 15 మంది భారతీయ ప్రతినిధులు నిన్న సమావేశమైన సందర్భంలో శ్రీ వెర్వోర్డ్ ఈ విజ్ఞప్తి చేశారు.

తమను దక్షిణాఫ్రికా ప్రజలుగానే గుర్తించి తమ సమస్యలను, కష్టనష్టాలను విచారించాలని ఈ విషయాలను పరిశీలించడానికి ప్రధాని, భారత వ్యవహారాలతో సంబంధంగల మంత్రులు, భారత ప్రతినిధులు సమావేశం కావాలనీ భారతీయ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను స్వయంగా తాను పరిశీలించజాలననీ, భారతీయులకు అవకాశాలు కల్పించాలన్న విషయంలో ప్రభుత్వపు చిత్తశుద్ధిని భారతీయులు విశ్వసించాలనీ ప్రధాని వెర్వోర్డ్ విజ్ఞప్తి చేశారు.

భారతీయులు దక్షిణాఫ్రికాలోని ఇతర వర్గాలవలెనే అభివృద్ధి చెందడానికి తగు అవకాశాలు కల్పించాలంటే జాతీయ భారతీయ మండలిని ఒకదాన్ని ఏర్పాటు చేయుటయే మార్గమనీ ప్రభుత్వ సంకల్పం అదేననీ వారు అన్నారు. ఈ సంకల్పాన్ని భారతీయులు పాల్గొనకపోయినా తనకు ఆశ్చర్యంగా వుండని కూడా వారన్నారు.

ఈ మండలిద్వారా భారతీయులు వివిధ మంత్రులతో మంతనాలు జరిపే వీలుంటుందనీ, ఈ మండలికేవలం ఒక సలహా సంఘం మాదిరిగానే గాక భారతీయ వ్యవహారాల నిర్వాహణ సంస్థగా కూడా అభివృద్ధి చెందగలదనీ శ్రీ వెర్వోర్డ్ చెప్పారు.

[illegible] సహాయంతో వీనినిఁగా పై నరుకుల ఉత్పత్తి అయ్యేందుకు తీసుకోవలసిన చర్యలను గురించిచర్చలు జరుపనున్నారని తిరువనంతపురంమేయరు శ్రీ నీలకంఠన్ నాయర్ తెలియజేశారు.

రేడియో

(గురువారం, ఆగస్టు 29)

తెలుగులో వార్తలు:
ఉదయం 7: మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం
ఆంగ్లములో వార్తలు:
ఉదయం 8: మధ్యాహ్నం 1-30
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతం, 7—20 హిందూస్థానీ సంగీత శిక్షణ, 7—30 లలిత సంగీతం: ఎమ్. చిత్తరంజన్, 7—45 ఈమని శంకర శాస్త్రి: వీణ, 8—00 ఆం. వా., 8—15 విజయవాడ రిలే, మధ్యాహ్నం: 11—40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 స్త్రీలకు (ఉర్దూ), 1—30 సితార: వైద్యచిత్రం నిలయ విద్వాంసులు, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రసన్నతాంశం, 6—20 ఉవాల్ ఏహల్ ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 మరాఠీ శ్లోకలు, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 విరామ సంగీతం, 8—45 నారాయణరావు వ్యాస్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా. 9—30 కవితాగోష్ఠి (విజయవాడ నుండి రిలే), 10—00 రమేష్ వద్య్కన్లు: ఖయాల్, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి) కడప

252.1 మీటర్లలో (1190 కిలో సై).
42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 వేణువు: నిలయవిద్వాంసుడు, 1—00 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2—00 వాతావరణ సూచన, వేణువు: నిలయవిద్వాంసుడు, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 రాష్ట్రవికాసవేదిక గోష్ఠి, 8—45 లలిత సంగీతం, 9—25 విరామ సంగీతం, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ:

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: అధ్యాత్మరామాయణ కీర్తనలు: పి. లక్ష్మి, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, చతురంగం— కదంబ కార్యక్రమం, 7—30 పాకాల సావిత్రీదేవి, 8—00 ఆం. వా., 8—30 వాసా కృష్ణమూర్తి: వాద్యస్వరం, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు పాఠశాల కార్యకలాపాలు: సంస్కృత శబ్దాలు, హిందీ పాఠము, 12—10 భారతదేశం వైనాభూగోళం, 12—20 లలిత సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే), 1—00 పాకాల సావిత్రీదేవి, 1—30 ఫిల్మ్ సంగీతము, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రవచనం (హైదరాబాదు నుండి రిలే), 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే), 8—40 లలిత సంగీతము, 9—00 ఆం. వా., 9—25 లలిత సంగీతం, 9—30 కవితాగోష్ఠి పాల్గొనువారు: జె. బాపయ్యశాస్త్రి, బొడ్డు బాపిరాజు, వి. ఎల్. నరసింగరావు, కొల్లా కృష్ణారావు, 10—00 సంగీత రూపకముల నుండి పాటలు, హరిహర శీలావిలాసము, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళవాద్యం, 7—05 వాద్యగోష్ఠి, 7—30 జె. రామయ్య: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 మహిళా మండలి (స్త్రీల కార్యక్రమం), 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంకాలం: 5—30 వి. మాణిక్యం: వాద్యస్వరం, 7—40 పాటువయ్యగారం, 8—15 గీతమంజరి, 8—40 వాద్య సంగీతం, 9—00 శారదా శంకర్ (9—30 నుండి 10—30 వరకు షార్టు వేవ్ పై కూడా), 10—00 సంగీతామృతం టి. కె. రంగాచారి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—00 కదంబం, 1—30 ఆ. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంకాలం: 5—30 పాశ్చాత్య సంగీతము, 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6—35 జె. రామయ్య: వయొలిన్, 7—00 తె. వా., 7—15 వీణాయుగళం: నిలయ విద్వాంసులు, 7—30 శారదా శంకర్, 7—45 రాగం, తానం, పల్లవి టి. విశ్వనాథన్: వేణువు, వి. త్యాగరాజన్: వయొలిన్, టి. రంగనాథన్: మృదంగం, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆం. వా., 9—30 కవితాగోష్ఠి (విజయవాడ నుండి రిలే), 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

సంపాదకునకు లేఖలు:

పొదుపుగా ఉపాధ్యాయుల జీతాల బట్వాడాకు అడ్డు

అయ్యా!

మన ఆంధ్రప్రదేశములో నాకు తెలిసినంత వరకు ఎక్కువ పాఠశాలలు వివిధ మేనేజిమెంట్ల నుండి తొలగింపబడి సమితుల యాజమాన్యము క్రిందికి తేబడినవి. సమితులు ఎక్కువ భాగము ఖర్చు చేయబడునది యీ విద్యాశాఖకే. ఇదే సమితుల పట్టుకొమ్మ. ప్రస్తుత అత్యవసర పరిస్థితుల మూలముగా వృధా ఖర్చులను తగ్గించి పొదుపు చెయవలెనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు వివిధ శాఖలకు సూచించుచున్నవి. ఇద్దులో సమితులు తమ ఉపాధ్యాయులకు మాసవారీగా జీతములను వివిధ రకములుగా బట్వాడా చేయుచున్నవి. ముఖ్యముగా ఎక్కువ సమితులు మనియార్డర్ల మూలముగా బట్వాడా చేయుచున్నవి. ఈ మనియార్డర్ల కమీషన్లు కొన్నిటికి 2 వందలకు పైబడుచున్నవి. ఈ పద్ధతిని తొలగించి ఉపాధ్యాయులకు ప్రతి నెల ఉపాధ్యాయ సంఘ సమావేశములు జరుగుచున్నవి. ఆ యా కేంద్రములోని ఉపాధ్యాయుల కివ్వవలసిన జీతములను సంఘ కార్యదర్శికి చెక్కుల మూలముగా యిచ్చిన అతను ఖజానానుండి పైకమును తెచ్చి ఉపాధ్యాయులకు విద్యా విస్తరణ అధికారి సమక్షమున బట్వాడా చేయును. అందువలన సకాలానికి జీతములు బట్వాడా అగును. సమావేశములకు 100 కి 100 పాళ్ళు ఉపాధ్యాయులు హాజరగుదురు. ఈ పనివలన సంఘపు కార్యక్రమానికి విలాటి ఆటంకమున్ను యుండదు.

మేము కార్వేటినగరం సమితి అభివృద్ధి అధికారికి ఈ సలహా యిచ్చి యీ పద్ధతిని ప్రవేశపెట్టించినాము. ఇందుమూలముగా ఒక నెలకు సుమారు 2 వందల రూపాయలు పొదుపు అయినది. చాలా సక్రమముగా జీతములు బట్వాడా అగుచున్నవి. కాని విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఆర్.సి.నెం. 529ఇ202—1—41 63 తేదీ 11—7—63 ప్రకారము పైకమునకు భద్రత లేదనే నెపముతో దీనిని నిలిపివేసినారు. భద్రతకేమియు భంగములేదు. ప్రెసిడెంటు ఫండున్నవారికి ఖాయము ఉపాధ్యాయులకే చెక్కు యిచ్చినారు. మనియార్డరు పంపుటవలన వృధా ఖర్చులగుటయేగాక ఉపాధ్యాయులకు సకాలానికి జీతము అందుటలేదు.

మనదేశములో రాజకీయముగాను, పరిపాలన దృష్ట్యాను ముందంజ వేయుచున్న మద్రాసు రాష్ట్రము యీ పద్ధతినే అనుసరించుచున్నది. వారు జీతములు ఉపాధ్యాయ సంఘ సమావేశములలో గాక ప్రత్యేకముగా జీతముల బట్వాడ కేంద్రములను ఏర్పరచి కేంద్ర ప్రధానోపాధ్యాయుని ద్వారా పరిసర ప్రధానోపాధ్యాయులకు ప్రతి నెల 1, 2 తేదీలలో జీతములు బట్వాడా చేయుచున్నారు. ఇది చాలా మంచి పద్ధతి. కావున సమితులవారున్ను కనీసము ఈ పద్ధతిని అనుసరించి కొంత పొదుపుచేసి దేశాభివృద్ధికి ఈ అత్యవసర పరిస్థితులలో తోడ్పడవలెనని ప్రార్థన. విద్యాశాఖవారున్ను ఆమూలాగ్రముగా ఆలోచించి యీ పద్ధతిని మరల ప్రవేశపెట్టెదరని ప్రార్థన.

ఇట్లు,
పి. రామస్వామిరాజు, సహాయ కార్యదర్శి, చిత్తూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ పరిషత్తు, పాలసముద్రం.

ఇంజనీరింగ్ చదివినవారు

అయ్యా,

దేశంలో ఇంజనీర్లు, మరియూ ఇంజనీరింగ్ డిప్లమా పొందిన వ్యక్తుల కొరత తీవ్రంగా ఉందని రోజూ పేపర్లలోనూ, అధికారుల ఉపన్యాసాలలోనూ కనబడుతోంది. శిక్షణ పొందిన అనేకమందికి ఉద్యోగాలు దొరకక నెలల తరబడి ఊరికే ఉండిపోవటం జరుగుతోంది. దీనికి కారణం అభ్యర్థులను సరాసరి ఉద్యోగాలలో తీసుకునే ఏర్పాటు లేకపోవటమే అనేది గమనించతగింది. అంతేగాక, మెకానికల్ మరియూ ఎలెక్ట్రికల్, ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు తగిన ఖాళీలు లేక, స్వరాష్ట్రం విడిచి ఇతర రాష్ట్రాలకు వలసపోవలసివస్తోంది. అనేక లక్షల వ్యయంచే మనరాష్ట్రంలో శిక్షణ పొందిన విద్యార్థులు ఇట్లా మనరాష్ట్రానికి ఉపయోగ పడకపోవటం శోచనీయం. కనుక శిక్షణ పూర్తి అయిన విద్యార్థులను డైరెక్టుగా కాలేజీ నుండి ఉద్యోగాలలో తీసుకునేటట్లుగానూ, మరియూ అభ్యర్థులకు స్వరాష్ట్రంలోనే ఉద్యోగాలు లభించేటట్లుగానూ, ఒక పథకం తయారు చేయాలని అధికారులను కోరుతున్నాను.

ఇట్లు,
జె. ఆర్. సుందరరావ్, అనంతపురం.

వినాయకచవితికి సెలవు లేదు

అయ్యా!

వినాయకచవితి మన జాతీయ పర్వదినము. నేటి హిందువు భక్తి ప్రపత్తులతో ఆచరించే పండుగ.

నోరైనా తిరగని, అర్థముకాని, ఆచరించని ఎన్నో పండుగలకు చిత్తూరుజిల్లా పరిషత్తువారు నిర్ణయించిన సెలవు జాబితాలో చోటు ఉన్నది.

కాని పూజనీయుడు పిల్లల కన్నుని కలికి … కల్పనచేసే, ఒజ్జలకు ఆచరింప ఆసక్తి … వినాయక చవితి పండుగకు మాత్రము సెలవు జాబితాలో చోటులేదు.

ప్రధానోపాధ్యాయుల దయా ధర్మ … "… లోకల్ హాలిడే" ఐతేనప్పు ఈ పర్వదినాన్ని సర్వులు ఆచరించే అలుబాటు …

రాబోయే సంవత్సరాల్లోనైనా వినాయకచవితిని … విద్యాశాఖ … తగు చర్య తీసుకోవలసిందిగా విన్నవించుకుంటున్నాను.

ఇట్లు,
బడి పంతులు.

రాష్ట్రప్రభుత్వాల విదేశీ వ్యాపారం

సుంకాల సవరణబిల్లు లోక్ సభలో ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 26— రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా ఉత్పత్తులు చేసిగాని, చేయించిగాని విదేశాలకు ఎగుమతులు చేసే సరకులపైనా దిగుమతి చేసే సరకులపైనా కూడా రేవు సుంకాలను ఎక్సైజు పన్నులను విధించే అధికారమిస్తూ ఒకబిల్లును నేడు లోక్ సభ ఆమోదించింది.

ఆర్థిక ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ఈ బిల్లును ప్రవేశపెడుతూ, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఎగుమతి దిగుమతి వ్యాపారాలను స్వయంగా ప్రభుత్వాల పరంగాగాక వేరే కార్పొరేషన్లను ఏర్పరచి ప్రభుత్వశాఖలుగా, కాకుండా, నిర్వహణ సాగించవలసిందని కేంద్రప్రభుత్వం హెచ్చరిస్తూ వచ్చినా కొన్ని రాష్ట్రాలు ఇంకా వినలేదని, ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వ వ్యాపారాలపై, ఎక్సైజు, కస్టమ్సు పన్నులను సుంకాలను, ప్రైవేటు వ్యాపారులపైనా కేంద్ర ప్రభుత్వ వ్యాపారాలపైనా కూడా విధించే ఈ కాలం ఉన్నా రాజ్యాంగరీత్యా రాష్ట్ర ప్రభుత్వ వ్యాపారాలపై పన్ను విధించే వీలుండదు ఉన్నదని, అందుచేత ఈ బిల్లు అవసరమైనదని వివరించారు.

శ్రీయుతులు కాశ్మీర్ గుప్తా, ఎస్. ఎం. బెనర్జీ, కె. కె. వారియర్లు చర్చలో పాల్గొన్నారు. దాదాపు సభికులందరూ బిల్లును బలపరిచారు.

చేనేత పరిశ్రమ ప్రణాళికా పద్దు

పెంచాలని ముఖ్యమంత్రికి చేనేత నాయకుల విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 26— రాష్ట్ర చేనేత పరిశ్రమకు సంబంధించిన 1963—64 ప్రణాళికా పద్దులను రూ.45 లక్షల నుంచి రూ. 140 లక్షలకు పెంచాలని కోరుతూ నిన్న రాష్ట్ర చేనేత సహకార సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. ప్రస్తుతం ప్రాథమిక చేనేత సహకార సంఘాల వద్ద హెచ్చుగా సరకు నిల్వ వున్నందున ఈ సరకును కొనటానికి రాష్ట్ర ప్రభుత్వం స్వల్పకాలిక ఋణంగా రూ. 15 లక్షలు మంజూరు చేయాలని వారు కోరారు.

చేనేత పరిశ్రమకు సంబంధించిన తృతీయ ప్రణాళికా పద్దులోని రూ. 540 లక్షలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ సంవత్సరం రూ. 69.156 లక్షలు మాత్రమే మంజూరు చేసింటని ఇంత వరకూ రూ. 169.54 లక్షలు మాత్రమే ఖర్చు అయివున్నందున మిగతా రూ. 370.46 లక్షలు రాబోవు రెండు సంవత్సరాలలో ఖర్చు చేయవలసి వున్నదని వారు తెలియజేశారు. ఈ కారణంగా 1963—64 పద్దుల మొత్తం రూ. 140 లక్షలకు పెంచాలని వారన్నారు.

ఈ సందర్భంలో శ్రీ జగన్నాథరావు, శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ అక్కల కోటయ్య, తదితరులు ముఖ్యమంత్రిని కలుసుకొని చర్చలు జరిపారు.

నిర్లక్ష్యంగా లారీని నడిపాడన్న అభియోగం

ముద్దాయిపై నేరం రద్దు

తిరుపతి, ఆగస్టు 25—టి. వి. యస్. లారీ డ్రైవర్ రంగనాథం అనే వ్యక్తి నిర్లక్ష్యంగా లారీని నడిపి ప్రాణహాని కలిగించాడన్న అభియోగంపై ముద్దాయిపై నేరాన్ని త్రోసిపుచ్చుతూ తిరుపతి మునసబు మేజిస్ట్రేటు శ్రీ యం. గోపాలాచార్యులు తీర్పు చెప్పారు.

ముద్దాయి ఒక లొట్టిగల లారీని నడుపుకొని తిరుపతి నుంచి చిత్తూరుమార్గంగా వెళ్ళుతున్నప్పుడు 11/7 మైలువద్ద ఎదురుగా వస్తున్న మరొక లారీని గుద్దుకొని, రస్తా ప్రక్క వున్న పూరిగుడిసెపై పడింది. దానివల్ల ఇంటిలోని బాలరాజ్ అనే బాలునికి హెచ్చుగా గాయాలు తగిలి కొంతసేపటికి చనిపోయాడు. అబ్బాయి తండ్రి గురప్ప అనే వ్యక్తికి గాయాలు తగిలినవి.

ఈ నేరం 1963 మే 21వ తేదీ సంభవించింది.

లారీని తోలుతున్నప్పుడు ముద్దాయి చాలా జాగ్రత్తగానే ఉన్నాడనీ, ఎదురుగా వస్తున్న లారీ డ్రైవరు కె. రాము లారీ లొట్టికి కూడావియస్ లారీగా భావించి, ప్రక్కకు త్రిప్పిన ఫలితంగా ఈ సంఘటన సంభవించిందనీ, లారీ స్టీరింగ్, సింగులు చెడిపోకుండా వుండిఉంటే, ముద్దాయి తన లారీని అదుపులో పెట్టగలిగేవాడనీ, న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు. ఈ ప్రమాదం అనివార్య పరిస్థితుల్లో జరిగిందని న్యాయమూర్తి అభిప్రాయ పడ్డారు.

ముద్దాయి తరుపున శ్రీ అల్లూరి రామకృష్ణ, శ్రీ ఆర్. సుబ్బారావు వాదించారు. (మ. వి.)

'తెలియని రోదసి' కాంస్యశిల్పం

రష్యాకు భారత ప్రభుత్వ బహుమతి

ఢిల్లీ, ఆగస్టు 26— ప్రముఖ భారతీయ శిల్పి శ్రీ అమర్‌నాథ్ సెగల్ తయారు చేసిన 'తెలియని రోదసి' అనేకాంస్య శిల్పాన్ని రష్యాకు భారత ప్రభుత్వం గత శుక్రవారం మాస్కోలో బహూకరించినది.

ఈ శిల్పాన్ని మొదట మాస్కోలోని భారత ప్రదర్శనలో ప్రదర్శించారు.

ప్రథమంగా శ్రీ యూరీగగారిన్ రోదసీ యాత్ర చేసిన సంఘటనపై ఉత్తేజితుడై శిల్పి అపూర్వమైన ఈ శిల్పాన్ని తయారు చేశారు. మొదటి రోదసీ యాత్రికుడు రష్యావాడు కావడంవల్ల ఈ శిల్పంపై రష్యాకు హక్కు ఉన్నది అని మాస్కోలో భారత రాయబారి బహుమతి ప్రదానోత్సవంలో మాట్లాడుతూ అన్నారు.

రోదసీ శక్తిని శాంతి ప్రయోజనాలకు ఉపయోగించాలన్న ఆశాభావం ప్రకటిస్తూ రోదసీ పరిశోధనలో రష్యా, అమెరికాల సహకార ఒప్పందంపై హర్షం వెలిబుచ్చారు.

బహుమతిని రష్యా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి … శ్రీ … స్వీకరిస్తూ "భారత—సోవియట్ మైత్రికి ఇది మరొక చిహ్నం"— అని అన్నారు.

తునిపురపాలక ఎన్నికలలో కాంగ్రెసుకు విజయం

కాకినాడ, ఆగస్టు 26— తునికి కొత్తగా ఏర్పాటు అయిన పురపాలక సంఘానికి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్‌కు పెద్ద విజయం కలిగింది. మొత్తం 18 వార్డులకుగల 20 స్థానాల్లో కాంగ్రెస్‌కు 18 వచ్చినవి.

అధ్యక్ష పదవికి అభ్యర్థి శ్రీ పత్సవాయి జగపతి రాజు అని అనుకొంటున్నారు.

ఈ ఏడు 33 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి

కేంద్ర మంత్రి శ్రీ థామస్ వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 27— **1963—64 సంవత్సరానికి దేశంలో మన అంచనాలమేరకు 33లక్షలటన్నుల చక్కెరఉత్పత్తి కాగలదని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ రాజ్యసభలో అన్నారు.**

దేశంలో చక్కెర కొరతను గురించి రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానం చెప్పుతూ మంత్రి ఈ క్రింది విధంగా అన్నారు: దేశంలో చక్కెర అదుపు నిబంధనలు సమర్థనీయంగానూ అనివార్యమైనవిగానూ వున్నవి. రాబోవు నవంబర్ మాసంనుంచి చక్కెర సరఫరా సంపూర్ణంగా జరుగగలదని ఆశిస్తున్నాను. చక్కెర కర్మాగారాల ఉత్పత్తిస్థాయి నిరుటి సంవత్సరంకన్నా ఈ ఏడు 25.1 లక్షల టన్నులనుంచి 26.8 లక్షలటన్నులకు పెంచటంజరిగింది. రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో చక్కెర అధికోత్పత్తికిగానూ కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకరమైన ఒక పథకాన్ని ప్రకటించనున్నది. ఈ కొరత పరిస్థితులను కండ చక్కెర పరిశ్రమవారు తమ స్వార్థానికి వాడుకోకుండా తగువిధంగా కట్టుదిట్టం చేయటం జరుగుతుంది. భవిష్యత్తులో చక్కెరపై కొనుగోలు పన్నును పెంచుతూ, కండ చక్కెరపై నూతనంగా సుంకాలు విధించవచ్చును.

ప్రస్తుత చక్కెర కొరత పరిస్థితులవల్ల కంట్రోళ్ళ విధించటం తప్ప వేరే గత్యంతరం కనిపించదు. ఈ కంట్రోళ్లను పటిష్ఠంగా తొలగించే పట్ల పెద్ద అయోమయ పరిస్థితి ఏర్పడటం తప్ప వేరే గత్యంతరం కన్పించదు.

చక్కెర ధరలను కనీసం రూ. 2 కు పెంచాలని శ్రీ అటల్ బిహారీ వాజపేయ్ సూచించారు. రైతులకు కనీస ధరలు ఇవ్వకుంటే చెఱకు హెచ్చుగా కండచక్కెర పరిశ్రమకు వెళ్ళుతుంటుంది, ఈ కారణంగా కంట్రోళ్లు పటిష్టంగా తొలగించాలని వారన్నారు. చక్కెర కొరతను నివారించటానికి ఉత్పత్తిని పెంచితేనేతప్ప కంట్రోళ్ల వల్ల ఏలాటి లాభంలేని చీకటి వ్యాపారం వృద్ధి చెందగలదని వారన్నారు.

ప్రభుత్వ కంట్రోళ్ల విధానం చాలా లాభదాయకంగా వున్నదని శ్రీ శిరామరెడ్డి (మైసూరు) అన్నారు. దక్షిణ రాష్ట్రాలలో హెచ్చుగా చక్కెర కర్మాగారాలను స్థాపించేటట్లు కొరత పరిస్థితులు తొలగించే … వారన్నారు.

కంట్రోళ్ల అవసరం హెచ్చుగా వున్నా చక్కెర ఉత్పత్తి పెరిగే విధంగా ప్రభుత్వ విధానంలో మార్పులు … శ్రీ ఎం. గోవిందన్ నాయర్ (కేరళ) అన్నారు.

ప్రస్తుతం చెరుకుపై విధిస్తున్న సుంకాలను రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆహారోత్పత్తి అభివృద్ధి … ప్రవేశపెట్టాలని శ్రీ సీతారాం … అన్నారు.

కామరాజ్ పథకంపై శ్రీ చవన్ వివరణ

ఏడాది క్రిందటే ఈ ప్రతిపాదన చేశారట

బొంబాయి, ఆగస్టు 26— 'కామరాజ్ పథకం కాంగ్రెసు సంస్థ పునర్వికాసానికి దోహదం చేయగలదనీ, రానున్న ఐదులేక పది సంవత్సరాల్లో అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోగల జవసత్వాలు కాంగ్రెసుకు లభించగలవనీ రక్షణ మంత్రి శ్రీ చవన్ నిన్న మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది. (ప్రదేశ్ కాంగ్రెసులో శ్రీ చవన్ కూడా సభ్యుడు).

కాంగ్రెసులో ప్రజలకు తిరిగి పూర్తి విశ్వాసం కలిగించే వుద్దేశంతో—సంస్థకోసం కృషి చేయ డానికి అగ్రనాయకులు పదవులు వదలాలన్న ప్రతిపాదనను శ్రీ కామరాజ్ ఏడాదిక్రిందటనే చేశారనీ, ఆ తర్వాత చైనా దురాక్రమణ ఫలితంగా క్లిష్ట పరిస్థితి ఏర్పడటంవల్ల ఈ ప్రతిపాదనకు శ్రీ నెహ్రూ అంగీకరించవలసి వచ్చిందనీ వారు చెప్పారు.

"పదవీ వ్యామోహం అన్నది ఏదేశ చరిత్రలోగానీ కొత్తకాదు— అది ప్రజాస్వామ్యంలో కావచ్చు, నియంతృత్వ వ్యవస్థలో కావచ్చు. అది భారతదేశానికీ వర్తిస్తున్నది. అయితే దీనికి తగిన పరిష్కారం కనుగొన్న మొదటి దేశం భారతదేశమే. కామరాజ్ పథకమే దీనికి పరిష్కార మార్గం. కాంగ్రెసును ప్రజల పార్టీగా, ప్రభుత్వాన్ని ప్రజల ప్రభుత్వంగా రూపొందించడానికి కార్యవర్గ సభ్యులు శ్రద్ధగా కృషిచేయాలి" అని శ్రీ చవన్ చెప్పారు.

మహారాష్ట్రంలో కాంగ్రెసును పటిష్ఠం చేయవలసిన అవసరాన్ని గురించి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వినాయకరావు పాటిల్ ప్రసంగించారు. సమావేశానికి కార్యవర్గ సభ్యులు కాని మంత్రులు, ఉపమంత్రులు కూడా వచ్చారు. వారందరూ సంస్థకోసం పదవులు వదులుకోవడానికి సంసిద్ధత ప్రకటించారని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

సత్యవేడు పాఠశాల వాగ్వర్ధనీ సభ

సత్యవేడు, ఆగస్టు 24—జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాగ్వర్ధనీ సభ శాసనసభ్యుడు శ్రీ టి. బాలకృష్ణయ్య అధ్యక్షతన జరిగినది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కే. వెంకటసుబ్రహ్మణ్యం అధ్యక్షునీ, ఉపన్యాసకులు అష్టావధాని వల్లా లక్ష్మీనారాయణ శాస్త్రులుగారిని, ప్రసన్నకవి శ్రీ శంకరంబాడి సుందరాచారిని పరిచయం చేశారు.

శ్రీ బాలకృష్ణయ్య ఇట్లా అన్నారు: ఈనాటి విద్యార్థులలో రేపటి మహా కవులు, రాజకీయవేత్తలు ఎందరో ఉండిఉంటారు. ఎందరో మహనీయులు తయారుకావాలి. భాష నిత్య వ్యవహారంలో అడుగడుగునా అభివృద్ధికి సహాయపడే ప్రణవస్తువు. విద్యార్థులు చక్కని వక్తలుగా ఈ సంఘాన్ని ఆధారం చేసికొని పెరిగి, దేశానికి సహాయపడాలి. పోతనలాంటి మహాకవులు—కవిత్రయం వారిని, ప్రాచీన శతకాలను చదివి అర్థం చేసికొని ఆనందించగల యోగ్యతలు గడించుకోవాలి"

శ్రీ వల్లా లక్ష్మీనారాయణ శాస్త్రి తాను సంరెండు సంవత్సరాలు ఈ పాఠశాలలో బోధించినారనీ, బోధిస్తూ ఉండటం అర్థంలేని పని అవుతుందని చెప్తూ, తమ మైత్రీ, భగవద్గీత, విరివాన, వెంకటేశ ప్రవత్తి మొదలగు కావ్యాల నుంచి కొన్ని పద్యాలను అర్థాన్ని వివరిస్తూ గానం చేశారు.

శ్రీ సుందరాచారి ప్రారంభోత్సవం చేసి ఇలా ప్రసంగించారు:—మామూలు భావ ప్రకటనకు మాత్రమే భాష అనే తృప్తితో కూర్చుంటే మిగా హక్కులు పక్షిల్లటానికి మార్గాలు కనపడవు. నవీన ఉత్తమ భావ ప్రకటనకు అనువైన భాషను, ప్రకటన శక్తినీ నేర్పాలి. ప్రపంచంలో అన్ని శాఖలలోనూ ఉన్నదానిని వృద్ధికి తెచ్చుకోవలసిన ఆసక్తి పుట్టాలి. భాషలోని అంద చందాలను అర్థం చేసుకుని ఆనందించే అవకాశాలను కలిగించుకోవాలి. భాషకు కావలసిన అన్ని విధాల పరికరాలా నిండా కలిగిన గ్రంథాలు మనకు మూడే—రామాయణం, భారతం, భాగవతం. వాటిని చేపట్టి చదవండి. ఆసక్తితో మరీ మరీ చదవండి. అంతకంటే భాషాభివృద్ధికి మీకు చూపగలిగిన మార్గం లేదు."

ప్రధాన ఆంధ్రోపాధ్యాయుడు శ్రీ ఇ. వి. సుబ్రహ్మణ్యం వందన సమర్పణచేసి, కవులకు ఇర్వురికి జరీ వస్త్రాలుపెట్టి సన్మానించారు.

స్వర్ణకారుల ఉద్యమం ప్రస్తుతానికి వాయిదా

ఢిల్లీ, ఆగస్టు 27—అఖిల భారత స్వర్ణకార సంఘం, స్వర్ణనియంత్రణకు నిరసనగా ప్రస్తుతం ఉద్యమం సాగించరాదని తీర్మానించినట్లు సంఘ అధ్యక్షుడు శ్రీ భవానీశంకర్ ఎ. సోని, కార్యదర్శి శ్రీ అనిల్ బాసూ నిన్న ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

కామరాజ్ పథకానుగుణంగా అర్హులగు కేంద్ర మంత్రులను మారుస్తున్నందువల్ల పరిస్థితులు బాగుపడగలవన్న ఆశతో ఉద్యమాన్ని ప్రస్తుతం ఆపివేస్తున్నామనీ, అలా ఏమీ జరుగకపోతే సెప్టెంబరు 4 వరకూ కూడా స్వర్ణ నియంత్రణ చట్టం ఉపసంహరణ సూచన కన్పించకపోతే అప్పుడుఉద్యమం ప్రారంభిస్తామని తెలిపారు. కలకత్తా సమావేశ నిర్ణయ ప్రకారం ఆగస్టు 27న స్వర్ణకారుల ఉద్యమం ప్రారంభించవలసి ఉన్నది.

కుప్పంలో కాన్వెంటు పాఠశాల

'సెంట్ ఆన్స్' వారి కృషి

కుప్పం, ఆగస్టు 26—మదరాసు (రాయపేట) సెంట్ ఆన్స్ కాన్వెంటుఆధ్వర్యాన కుప్పం రాజా భవనంలో మొన్న ఒక కాన్వెంటు పాఠశాల స్థాపించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రెవరెండు ఫాదర్ ఎస్. లాజర్ అధ్యక్షత వహించారు. కుప్పం సమితి అభివృద్ధి అధికారి శ్రీ ఎస్. బాలగురునాథం స్వాగతమిచ్చారు. రెవరెండు మదర్ మేరియా దెరెసాకు జనులు వారి సహాయక ప్రారంభోత్సవం చేశారు.

ఫాదర్ లాజర్ ఇట్లా ప్రసంగించారు:—"కుప్పం ప్రజల కోరికపై మేము కాన్వెంటు పాఠశాలను స్థాపించుతున్నాము. క్రమశిక్షణకు లోబడి తమ శిక్షణను ప్రయోజనకరమైన విధానమును బాలబాలికలకు నేర్పాలి. ఏంత ప్రచారంలో మేము శోక్యం కల్పించుకోము. ప్రజలు పాఠశాల పురోభివృద్ధికి సర్వవిధాలా కష్టపడాలి"

శ్రీయుతులు ఏ. పి. వజ్రవేలు, డి. రామబ్రహ్మం డి. వి. గోపాల్‌రావు, వి. పట్టాభి నాయుడు, తదితరులు ఈ పాఠశాలను కుప్పంలో స్థాపింప జేయటానికి సమితి అధ్యక్షుడు శ్రీ డి. వెంకటేశం చూపిన శ్రద్ధను మెచ్చుకున్నారు. శ్రీ వెంకటేశం మాట్లాడుతూ తనతో సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు అర్పించారు.

పోతవోలులో స్వాతంత్ర్య దినోత్సవం

పోతవోలు, హిందూ పాఠశాల, … పాఠశాల, గొంగపల్లె, కురుబపల్లె పాఠశాలల బాలబాలికలు … పాఠశాలలో … ఏర్పాటు చేశారు. … శ్రీ జి. అప్పిరెడ్డి అధ్యక్షత వహించారు. హిందూ పాఠశాల ఉపాధ్యాయుడు, శ్రీ ఎం. రామమోహన్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ జనార్దన్ …, కురుబపల్లె పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ ఎం. వెంకటరమణ, గొంగపల్లె పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ కె. అంజనేయులు స్వాతంత్ర్యదినోత్సవాన్ని గురించి ఉపన్యసించారు. బాలబాలికలు … పంచారు.

చౌడేపల్లిలో

పుంగనూరు తాలూకా చౌడేపల్లిలో స్వాతంత్ర్యదినోత్సవం సమితి ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యాన జరిగింది.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ కేశవులు పతాకావిష్కరణ చేశారు. పిల్లలు … జయ జయధ్వానాలలో ఊరేగారు.

సమితి అభివృద్ధి అధికారి శ్రీ పి. ఆర్. వేణుగోపాలు, పాఠశాలల ఇన్‌స్పెక్టరు శ్రీ … సందేశాలు ఇచ్చారు. పిల్లలకు తినుబండారాలు పంచారు.

భారత నేపాల్ దేశాలమధ్య స్నేహ సహకార సంబంధాలు

నెహ్రూ రాధాకృష్ణన్ మహేంద్రల సందేశాలు

ఢిల్లీ, ఆగస్టు 27— **భారత నేపాల్ దేశాలమధ్య స్నేహపూరితమైన సహకారం ఇంకా పెంపొందుతుందనీ, అది ఉభయదేశాల ప్రజలకు ప్రయోజనకరం కాగలదనీ ప్రధాని నెహ్రూ ఒక సందేశంలో పేర్కొన్నారు.**

నేపాల్‌రాజు మహేంద్ర భారతదేశాన్ని సందర్శించ బోతున్న సందర్భంగా భారత ప్రభుత్వం ప్రచురించిన చిన్న పుస్తకంలో శ్రీ నెహ్రూ సందేశం ప్రచురించారు.

రాష్ట్రపతి తనసందేశంలో ఇలా పేర్కొన్నారు: "అనేక శతాబ్దాలుగా మన ఉభయదేశాల మధ్య స్నేహ సంబంధాలు ఉన్నాయి. మన సాంస్కృతిక వారసత్వం ఒక్కటే. ఒకరికొకరు ఆర్థికరంగంలో సహకారం అందజేసుకోవటం ద్వారా మన రెండు దేశాలమధ్య సంబంధాలు పటిష్ఠమవుతున్నాయి."

శ్రీ మహేంద్ర తన సందేశంలో నేపాల్‌లో … రవాణా సౌకర్యాలు, వ్యవసాయం, ఆరోగ్యం మున్నగు సౌకర్యాల అభివృద్ధికి భారతదేశం చేస్తున్న సహాయానికి కృతజ్ఞత తెలియజేశారు.

ఈ పుస్తకాన్ని ఆర్ట్ పేపర్‌పై, రంగు రంగుల ఛాయా చిత్రాలతో ప్రచురించారు.

నేపాల్‌లో భారతదేశ సహాయంతో నిర్మాణమవుతున్న ప్రాజెక్టుల ఫోటోలు … పుస్తకంలో ప్రచురించారు.

విశాఖపట్నం, ఆగస్టు 27—ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం రాష్ట్ర గవర్నరు (విశ్వవిద్యాలయ ఛాన్సలర్) శ్రీ ఎస్. ఎం. శ్రీనాగేష్, అధ్యక్షతను వచ్చే డిసెంబరు 14 న జరుగనున్నది. (మ. వి.)

పరిపాలనాదక్షత కమ్యూనిస్టులకేవుంది

శ్రీ డాంగే అభిప్రాయం

అనంతపూర్, ఆగస్టు 26— బ్యాంకులు నా… ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని భీమా వ్యాపారాన్ని, పెట్రోలు కంపెనీలనూ జాతీయం చేయాలని దేశ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచి, రక్షణ స్వయంభారాన్ని భరించగలగాలంటే అదేమార్గమని భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే నిన్న ఒక బహిరంగ సభలో అన్నారు.

ప్రభుత్వం నిర్వహించదలచిన సంయుక్త విమాన విన్యాసాలను వారు విమర్శించారు. ఈ విన్యాసాలలో విదేశీ వైమానికులు పాల్గొనడంవల్ల మన దేశ రక్షణ ఏర్పాట్లు రహస్యాలు వారికి తెలిసిపోతాయని వారు చెప్పారు. చైనా దురాక్రమణను మా వారు ఖండించారు. ఏదేశమైనా సరే భారత భూభాగంపై దురాక్రమణ జరిపితే భారతకమ్యూనిస్టు పార్టీ ప్రతిఘటించగలదని వారు అన్నారు.

ఇటీవల లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని కూడా శ్రీ డాంగే విమర్శించారు. కాంగ్రెసు ప్రభుత్వాన్ని తొలగించి, ఆ స్థానంలో నిలిచి దేశ పరిపాలన సమర్థవంతంగా నిర్వహించగల శక్తి ఒక్క కమ్యూనిస్టుపార్టీకే వుందని వారు అన్నారు. ప్రజలలో అశాంతికి, జీవనవ్యయం పెరుగుటకు కారణం కాంగ్రెసు ప్రభుత్వపు అసమర్థ పరిపాలనేనని కూడా వారన్నారు.

సామ్రాజ్యవాదదేశాలు స్వార్థప్రయోజనాల కోసం అనేక షరతులు పెట్టి భారతదేశానికి సహాయం చేస్తున్నాయనీ, ఏ షరతులు లేకుండా సహాయం చేస్తున్నది ఒక్క రష్యాయేనని శ్రీ డాంగే అన్నారు.

దండకారణ్య - బొలాంగిర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టుల

టెండరు నోటీసు నం. కెవి/46/63. తేది 19-8-63.

దిగువ సెక్షనులలో నెర్గుండి — ఖుర్దారోడ్డు డబ్లింగ్ ప్రాజెక్టు సందర్భమున ఒంటి అంతస్థు క్వార్టర్సు, చిల్లరపనులు నిర్మించే నిమిత్తం నిర్ణీత ఫారములలో అనుభవముగల కంట్రాక్టర్లనుంచి సీల్డు టెండర్లు వాల్తేరు — ఆర్. ఎస్. డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, ఇంజనీర్—ఇన్—చీఫ్ గారిచే కోరబడుతున్నవి.

			సుమారు కంట్రాక్టు విలువ	డిపాజిట్టు చేయవలసిన ధరావతుసొమ్ము
సెక్షన్ ఏ: రాజ్‌గంగ్‌పూర్			రు	రు
	గ్రూపు 1	16 యూనిట్లు	99,550—	2,489—
	గ్రూపు 2	4 ,,		
కటక్				
	గ్రూపు 1	2 యూనిట్లు		
	గ్రూపు 2	1 యూనిట్		
సెక్షన్ బి: ఘంటికాల్				
	గ్రూపు 1	36 యూనిట్లు	2,22,100—	5,553—
	గ్రూపు 2	8 యూనిట్లు		
సెక్షన్ సి: నరాజ్ మార్తాపూర్				
	గ్రూపు 1	23 యూనిట్లు	1,33,035—	3,326—
	గ్రూపు 2	4 యూనిట్లు		
సెక్షన్ డి: ఖరంగ్				
	గ్రూపు 1	29 యూనిట్లు	2,00,765—	5,019—
	గ్రూపు 2	7 యూనిట్లు		
	గ్రూపు 4	1 యూనిట్		
సెక్షన్ ఇ: ఢెంకానల్				
	గ్రూపు 1	7 యూనిట్లు		
జుంచేశ్వర్				
	గ్రూపు 1	7 యూనిట్లు		
భువనేశ్వర్				
	గ్రూపు 1	16 యూనిట్లు	1,36,596—	3,415—
	గ్రూపు 2	2 యూనిట్లు		

టెండర్లు 24—9—63 మ. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు మ. 3—30 గం.కు వాల్తేరు ఆర్. ఎస్. డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, ఇంజనీర్—ఇన్—చీఫ్ ఆఫీసులో తెరవబడును.

టెండరుదారులు ఒక సెక్షనుకుగాని ఎక్కువ సెక్షనులకుగాని టెండర్లు పంపవచ్చును.

ఈ ప్రాజెక్టులో రు. 25,000— పర్మనెంటు ధరావతుసొమ్ము కలిగి యున్న టెండరుదారులు ఎన్నిసెక్షనులకుగాని తమ పర్మనెంటు ధరావతుసొమ్ము డిపాజిటుక్రింద టెండర్లు పంపవచ్చును.

కంట్రాక్టు షరతులు వగైరాలతో పై పనికి టెండరు ఫారములు 23—9—63 వరకు ఆఫీసు రోజులలో వాల్తేరు ఆర్. ఎస్. డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, ఇంజనీర్—ఇన్—చీఫ్ ఆఫీసునుంచి పొందవచ్చును. ఇందుకుగాను రు. 10— (పది రూపాయలు) (వాపసు చేయబడదు) చీఫ్ కాషియర్ డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు, (ఆర్. ఎస్.) కు స్వయంగాగాని, మనీ ఆర్డరు ద్వారాగాని చెల్లించి సదరు రశీదును డాక్యుమెంట్ల నిమిత్తము కొరకు ఇంజనీర్—ఇన్—చీఫ్ ఆఫీసుకు పంపవలెను.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు, (ఆర్. ఎస్.)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు, సాంకేతిక విద్యాశాఖ

నోటిఫికేషన్

దిగువ సాంకేతిక వృత్తి పనులలో 15—9—63 నుండి ప్రారంభము కాగల కోర్సులకు స్టేటు యందలి ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్సు — సెంటర్సులో అడ్మిషను నిమిత్తం అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. కమ్మరం.
2. వడ్రంగం.
3. ఫిట్టరు.
4. షీట్‌మెటల్.
5. వైర్‌మన్.

పై వృత్తిపనులు స్టేటులో దిగువ ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్సు—కేంద్రములందు ఆయా అయిటములకు ఎదుట తెలిపిన ప్రకారం నేర్పబడును.

వరుస నం.	ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్సు—సెంటరుపేరు	ఇన్‌స్టిట్యూటులో నేర్పబడు పై వృత్తి పనుల వరుస సంఖ్య.
	(1) ఆంధ్రప్రాంతం	
1.	ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ బొబ్బిలి (శ్రీకాకుళంజిల్లా)	1, 2, 3, 5.
	(2) తెలంగాణా ప్రాంతం	
1.	ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, నల్లగొండ.	1, 2, 3, 4.

శిక్షణ:— సాంకేతికవృత్తులకు శిక్షణ కాలపరిమితి, ఇండస్ట్రియల్ఎస్టాబ్లిష్‌మెంట్లలో, వర్కుషాపు పరిస్థితులక్రింద, 6 మాసముల ఇన్‌ప్లాంటు ట్రెయినింగు కలుపుకొని మొత్తం రెండు సంవత్సరములు.

ప్రవేశమునకు అర్హతలు:— మెట్రిక్యులేషన్ లేదా ఎస్. ఎస్. ఎల్. సి. కి రెండు స్టాండర్డుల దిగువ స్థాయి వరకు అభ్యర్థులు చదివి వుండవలెను. లేదా దానికి సమానమైన అర్హత కలిగివుండవలెను.

వయః పరిమితి:—అడ్మిషనుకు అభ్యర్థులు 1—9—63 తేదీ నాటికి 16 సం.లు. నిండి 25 సం. ల వయస్సు మించి వుండకూడదు. అయితే షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు గరిష్ఠ వయఃపరిమితి 1—9—63 తేదీనాటికి 28 సం. లు. స్టేటులోని మాజీ సర్వీస్‌మెన్, మాజీ జంగారు పనివారు 1—9—63 నాటికి వరుసగా 36 సం. లు, 35 సం. లు వీండక అన్యథా అర్హులైనచో అడ్మిషనుకు తీసుకొనబడుదురు.

రిజర్వేషనులు:—సీట్లలో 12½ శాతం షెడ్యూల్డు కులాలకు, 5 శాతం షెడ్యూల్డు తెగలకు కేటాయింపబడినవి. పై ఒక్కొక్క ఇన్‌స్టిట్యూషనులో ఒక్కొక్క వృత్తిలో సీట్లలో 10 శాతం స్త్రీలకు రిజర్వు చేయబడినవి. పై ఇన్‌స్టిట్యూషనులలో ఒక్కొక్క దానిలో 5 సీట్లు మాజీ సర్వీస్‌మెన్‌కు రిజర్వు చేయబడినవి.

శిక్షణ ఉచితము. తగిన కొద్దిమంది ట్రెయినీలకు స్టయిపెండ్లు యివ్వబడును.

దరఖాస్తు ఫారములు, ఇతర వివరములు విశాఖపట్నం, వరంగల్ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూషనుల ప్రిన్సిపాల్సునుండి, స్వయంగాగాని, 15 న. పై. పోస్టేజిస్టాంపులు అంటించి స్వంత అడ్రెసు వ్రాసిన కవరువంపి రిక్వెజిషన్‌మీద గాని 1—9—63 తరువాత పొందవచ్చును. పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు బొబ్బిలి ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూటులో అడ్మిషను నిమిత్తం విశాఖపట్నం ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాలుకు, నల్లగొండ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూటులో అడ్మిషను నిమిత్తం వరంగల్ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాలుకు 10—9—63 మధ్యాహ్నం లోపుగా చేరునట్లు పంపవలెను.

వయస్సు నిరూపణ, విద్యార్హతలు, ఇంటర్వ్యూ సమయంలో ఒరిజనలులో చూపవలెను. ఇంటర్వ్యూ తేదీ అభ్యర్థులకు ఆయాఇన్‌స్టిట్యూషనుల ప్రిన్సిపాల్సుచే తెలియపరచబడును. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో హాజరుకావలెను.

ఇతర అర్హతలు సమానంగా ఉన్నచో, పరిగణింపబడిన మరియు ప్రభుత్వ సహాయం పొందు తున్న అనాథ శరణాలయముల తరఫున పంపబడు బాలురకు, బాలికలకు, జంగారు పనివారికి, డిఫెన్సు పర్సనల్ జవానుల పిల్లలకు ప్రాధాన్య మివ్వబడును.

దరఖాస్తు ఫారముల నమ్మయుకై యితర వివరములకు, రిక్వెజిషనులు హైదరాబాద్, టెక్నికల్ ఎడ్యుకేషన్, జాయింటు డైరెక్టరుకు అడ్రెసుకు పంపినచో పరిశీలింపబడవు. అవిధంగానే పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు హైదరాబాద్, టెక్నికల్ ఎడ్యుకేషన్ జాయింటు డైరెక్టరుకు పంపినచో అవి వెంటనే నిరాకరింపబడును.

జాయింటు డైరెక్టర్
టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు
హైదరాబాద్. ఎ. పి.

సైఫాబాద్,
హైదరాబాద్, దక్కన్.

ఉత్పత్తి పనివారుగ ఉద్యోగం

దిగువ తెల్పిన అర్హతలు గల యువకులకు ప్రశస్తమైన ఉద్యోగావకాశాలు ఉన్నవి :

చదువు : ఇ. ఎస్. ఎల్. సి. లేక తత్సమానమైన పరీక్ష ప్యాసయియుండాలి.

ఎత్తు : 5' 7'' (కనీసం)

బరువు : 135 పౌన్లు (కనీసం)

వయస్సు : 18, 25 సంవత్సరాల మధ్య.

లోగడ ఉద్యోగం చేసియున్నవారి విషయంలో పనిలో వారికి గల అనుభవం మేరకు వయోపరిమితి సడలింపబడవచ్చును. పూర్వానుభవం అవసరంలేదు. సెలెక్టు కాబడినవారు ఒక సంవత్సరం ట్రెయినింగు పొందబడి నెలకు ఇంచుమించు రు. 120/- ల కనీసపు స్టయిపెండు ఇవ్వబడగలరు. ట్రెయినింగు కాలంలో కూడ హెచ్చు రాబడి ఆర్జించటానికి ప్రశస్తమైన అవకాశాలు ఉండగలవు.

ఎత్తు, బరువు, వయస్సు, అర్హత, పనిలో అనుభవము కలిగియుండిన కాలము యొక్క వివరాలు తెల్పుచు, కవరుమీద దరఖాస్తు చేస్తున్న ఉద్యోగపు పేరు తెల్పుచు, దరఖాస్తులు దిగువవారికి పంపండి :

పర్సనెల్ ఆఫీసర్
పోస్టుబాక్సు నం. 5285, మద్రాసు-19.

HANDLING OIL?

Let **Wasp** HAND PUMPS make it easier!



Transferring oil from one block to another is easy with WASP semi-rotary hand pumps. Available for 1" to 3" suction delivery, thes pumps can be mounted on walls or drums, as convenient

For heavy duties, WASP Heavy Duty double-action hand pumps fitted with special plunger cups and gaskets are ideal. These can be installed on a fixed foundation or made portable, by mounting on trolley or plank. It takes two men to work these pumps Hundreds of these pumps are rendering useful service in Oil Companies and other Industries.

For catalogue and prices, please contact:
WATER SUPPLY SPECIALISTS PVT, LTD.
330, Thambu Chetty St., Madras-1.

WS-53

Hyderabad Depot: 2670-74, Ghasmundy Road, Secunderabad. (A.P.)

కార్బొరండమ్ యూనివర్సల్ అబ్రేసివ్‌ల

అమ్మకపు ఏర్పాట్లలో

మార్పు

తమ సుప్రసిద్ధమైన బాండెడ్ అబ్రేసివ్ ఉపకరణాలను తామే అమ్ముటకు ఇప్పుడు మద్రాసులో కార్బొరండమ్ యూనివర్సల్ బ్రాంచి ఏర్పాటుకావింపబడింది
అన్ని వర్తలు (వ్యాపారిక మరియు వినియోగ)
దయచేసి ఈ చిరునామాకు వ్రాయండి :
కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్సు (2వ అంతస్తు)
362, ఎస్ప్లనేడు – మద్రాసు-1
టెలిఫోను : 21437
వ్యాపారం సాగే ప్రదేశాలు :
గ్రైండింగ్ చక్రాలు, ఇంకా ఇతర బాండెడ్ అబ్రేసివులకు :
మద్రాసు, పాండిచెరీ, కేరళ, మైసూరు రాష్ట్రాలు
ఆంధ్రా కోస్తా మరియు రాయలసీమలోని భాగము
ఇన్ని సంవత్సరాలుగా తమ బాండెడ్ అబ్రేసివుల పంపిణీలో అమూల్య సహాయంచేసిన మెస్సర్స్ విలియం జాక్స్ & కంపెనీ లిమిటెడ్, మద్రాసు వారికి కార్బొరండమ్ యూనివర్సలువారు ఎంతో కృతజ్ఞులు.

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు : 52/53 జహంగీర్ స్ట్రీటు, మద్రాసు-1 టెలిఫోను: 29141 (3 లైనులు) కార్ఖానా : తిరువత్తియూరు

"బాలల బొమ్మల పంపిణీ" సంస్థ ఒకటి మద్రాసు (నుంగంబాకం) లో శనివారంనాడు ప్రారంభించినప్పుడు, మద్రాసులోని జర్మన్ కాన్సల్ జనరల్ శ్రీ ఫిషర్ ఒక బాలికకు బొమ్మలు బహూకరించారు

ప్రజ్ఞగల విద్యార్థులకు ఉపకార వేతనాలు

రాష్ట్ర ప్రభుత్వ పథకం: రూ. 350 వేలు మంజూరు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 27—

రాష్ట్రంలోని ప్రజ్ఞగల బాల బాలికల విద్యాస్థాయి, నైపుణ్యం పెంచటానికి వీలుగా మాసానికి రూ. 300 లోపుగా రాబడిగల కుటుంబాలవారికి ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థికసహాయంచేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది.

ఈ పథకం మేరకు పి. యు. సి. హయ్యర్ సెకెండరీ, ఇంటర్ మీడియట్, ప్రీ మెడికల్, ప్రీ ఇంజనీరింగ్, ప్రీ అగ్రికల్చరల్, ప్రీ వెటర్నరీ తదితర వృత్తి విద్యలలోనూ డిగ్రీ పరీక్షలలోనూ ప్రథమ శ్రేణిలోగాని, లేక 60 శాతం మార్కులు వచ్చిన వారికిగానీ ఉపకార వేతనాలు మంజూరు చేస్తారు. ఈ విధంగా పి. యు. సి. తర్వాత తరగతుల వారికి, పోస్టు గ్రాడ్యుయేట్ తరగతుల వారికి ఉపకార వేతనాలు మంజూరు చేసే నిమిత్తం ఈఏడు రు. 2.50 లక్షలు మంజూరు అయినది.

ఈ ఉపకార వేతనాలుపొందవారి విద్యార్థులకు రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషను పోటీ పరీక్షలు నిర్వహిస్తుంది. పి. యు. సి. తర్వాత తరగతుల వారి వయస్సు 16—18గానూ, పోస్టు గ్రాడ్యుయేట్ తరగతి విద్యార్థుల వయస్సు 20—25గానూ ఉండాలి. ఈ వయోపరిమితి రాబోవు జూలై 1 నుంచి జరుగనున్న పోటీ పరీక్షల కాలానికి లెక్కకు వస్తుంది.

ప్రతి ఏటా ఈ క్రింది విధంగా ఉపకార వేతనాలు యిస్తారు. పి. యు. సి. తర్వాత తరగతుల వారికి 300, పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులకు వారికి 100, పై రెండు వర్గాల విద్యార్థులలోనూ రాష్ట్రం వెలుపలి సంస్థల్లో చదువుతున్న రాష్ట్ర విద్యార్థులకు 50 ఉపకార వేతనాలు కేటాయించారు. మిగతా ఉపకార వేతనాలు రాష్ట్రంలోని విద్యా సంస్థలకు సంబంధించిన విద్యార్థులకు యిస్తారు.

ఈ విధంగా ఉపకార వేతనాలకు రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషనుచే సెలెక్టు అయిన వారు, ఇతర ఉపకార వేతనాలను పుచ్చుకుంటూ వుండేటట్లు, ఏ ఒక్కటి మాత్రమే పుచ్చుకొని రెండోకటి వదలుకోవాలి. ఈ ఉపకార వేతనం పి. యు. సి. తర్వాత తరగతుల విద్యార్థులకు రాష్ట్రంలో వుంటే మాసానికి రు. 75, రాష్ట్రం వెలుపల రు. 100 యిస్తారు. పోస్టు గ్రాడ్యుయేట్ తరగతుల విద్యార్థులకు రాష్ట్రంలోపల రు. 100, రాష్ట్రం వెలుపల రు. 125 మేరకు 10 మాసాలపాటు ఉపకార వేతనం యిస్తారు.

ఈ ఉపకార వేతనాలు మంజూరుచేసే నిమిత్తం రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషను వారు ప్రతిఏటా జూలై మాసంలో పోటీ పరీక్షలను నిర్వహిస్తారు. ఈఏడు మార్చి—ఏప్రిల్ మాసాల మధ్య డిగ్రీ కోర్సు ప్రథమ పరీక్షకు కూర్చున్నవారు కూడా ఈ పోటీ పరీక్షలకు అర్హులు.

ఈ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసేవారందరూ తహసిల్దారు లేక తహసిల్దారు పదవిని నిర్వహిస్తున్న డిప్యూటీ తహసిల్దారు నుంచి రాబడి యోగ్యతాపత్రం సమర్పించాలి. ఉద్యోగుల బిడ్డలకు సంబంధించినంతవరకూ ఆయా శాఖాధిపతులద్వారా రాబడి యోగ్యతాపత్రం సమర్పించవలసి ఉంటుంది.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపకార వేతనాల పథకం క్రింద ఉపకార వేతనం పుచ్చుకొంటున్నవారు, ఈ ఉపకార వేతనాలకు అర్హులు కారు.

పోటీ పరీక్షలు ఇంగ్లీషు, ద్వితీయ భాష (తెలుగు, హిందీ, ఉర్దూ, తమిళం, కన్నడం, మరాఠీ) విజ్ఞానం సబ్జెక్టులలో పోటీలు వుంటవి. ఈ విధంగా ఉపకార వేతనాలు పొందినవారు తమ ఉపకార వేతనాన్ని సరిగా వినియోగం చేసుకోవాలి. సాలీనా విద్యార్థికి విధిగా 50 శాతం మార్కులు వస్తూ ఉండాలి.

విద్యార్థులు మధ్యకాలంలో హాజరు ప్రతిభ మారుతుండాలని, మధ్యలో చదువు ఆపేస్తేకాని ఉపకార వేతనాన్ని రద్దు చేస్తారు. విద్యార్థుల సమయముల హాజరు, ప్రవర్తనమూడా ప్రధానాంశాలుగా గుర్తిస్తారు.

ఇందుకు అవసరమైన దరఖాస్తులు రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ కార్యదర్శి ద్వారా పొందవచ్చు.

నేపాల్ జాతీయ సారథ్య మండలి ప్రారంభోత్సవం

ఖాట్మాండు, ఆగస్టు 26— తన అధ్యక్షత క్రింద ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన జాతీయ సారథ్య మండలికి నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర నిన్న ప్రారంభోత్సవం చేశారు.

మొత్తం 31 మంది సభ్యులలో కూడిన ఈ మండలి సమావేశాలకు రాజు హాజరు కాని సమయాలలో నేపాల్ మాజీ ప్రధాని శ్రీ తాంకా ప్రసాద్ ఆచార్య అధ్యక్షత వహిస్తారు.

త్వరలో వాషింగ్టన్ సైగాన్‌లమధ్య ఘర్షణ

బౌద్ధుల సమస్యపై పాశ్చాత్య దౌత్యవర్గాల అభిప్రాయం

సింగపూర్, ఆగస్టు 27—

దేశంలోని పరిస్థితిని తిరిగి మామూలుదశకు తీసుకొని రాలేకపోతే దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ దియెం దాని ఫలితంగా చాలా తీవ్రపరిణామాలను ఎదుర్కొనవలసి ఉంటుందని అమెరికా అధికారులు చేసిన హెచ్చరికవల్ల వాషింగ్టన్ సైగాన్‌ల మధ్య ఘర్షణ ఏర్పడబోతున్నట్లు ద్యోతకమవుతూ ఉంది.

ఈ హెచ్చరిక పరోక్షంగా చేసినదే అయినప్పటికీ, దక్షిణ వియత్నాంకు అమెరికా నూతన రాయబారిగా మొన్ననే సైగాన్ చేరుకున్న శ్రీ హెన్రీ కాబట్‌లాడ్జ్ దీన్ని బలపరుస్తున్నారని తెలుస్తోంది.

ఈ సమస్య విషయమై శ్రీ దియెం నిన్న శ్రీ లాడ్జ్‌ని తన నివాసానికి ఆహ్వానించి సంప్రదింపులు జరిపారు. వివరాలు వెల్లడికాలేదు.

నూ అధ్యక్షుడవుతాడని గట్టి ప్రవాదాలు

సైగాన్, ఆగస్టు 27—దేశంలోని బౌద్ధ వ్యతిరేక చర్యలకు మూలకారకుడుగా ఉన్న శ్రీ ఎంగోదిన్‌నూ తన సోదరుడైన శ్రీ దియెంను అధ్యక్షపదవినుండి కూలద్రోసి తానే బహిరంగం అధ్యక్ష పదవిని అలంకరించనునాడని నిన్న సైగాన్‌లో గట్టి ప్రవాదాలు చెలరేగాయి.

నగరంలోని కొన్ని బహిరంగ భవనాలలో అధ్యక్షుడు శ్రీ దియెం చిత్రపటాలను తొలగించి శ్రీ నూ చిత్ర పటాలను తగిలించడంతో ఈ ప్రవాదం బయలుదేరింది.

అయితే శ్రీ నూ నాయకత్వం క్రిందగల యువజనోద్యమం, సభ్యులలో కొందరు మితిమీరిన పక్షపాతంతో ఈ పని చేశారేగాని, దీనికి అధికారుల విధానానికీ సంబంధం లేదని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు. కాని శ్రీ నూ తన చిత్రపటాలను పదిలక్షలకు పైగా తయారుచేయించుకొని యువజనోద్యమ సభ్యులకు పంచిపెట్టి ఉన్నారని తెలిసింది. ఈ చర్యను శ్రీ నూ దేశ నాయకత్వాన్ని బహిరంగంగా చేపట్టడానికి ముందుగా తీసుకున్న ఒక ప్రాథమిక చర్యగా ఉండవచ్చునని ఇక్కడి పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. శ్రీ నూ దేశనాయకత్వాన్ని నూతన మంత్రివర్గంలోని ప్రధానమైన శాఖలను తీసుకొనడంద్వారానో, లేక అధ్యక్షుని విజ్ఞప్తిని గౌరవిస్తున్నట్లు పేర్కొనడం ద్వారానో, ఈ దేశంలోని యువజన విజ్ఞప్తిని కాదనలేనట్లు స్వీకరిస్తున్నట్లు నటించి అధికారాన్ని కైవసం చేసుకొనవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

సాధ్యమైనంత త్వరలో తీవ్రతను సడలిస్తారు

సాధ్యమైనంత త్వరలోనే ప్రభుత్వం దేశంలోని తీవ్రతను సడలింప చేస్తుందని, బౌద్ధులతో సహా నిర్బంధితులనందరినీ విడుదల చేయుడానికి పథకాలు వేస్తున్నదని ఇక్కడి అభిజ్ఞులు చెప్పారు. సైగాన్ తదితర ప్రాంతాలలో కర్ఫ్యూ నిబంధనలను క్రమశః సడలించడం జరుగుతుందని అన్నారు.

మొన్న అరెస్టు చేసిన విద్యార్థులలో సైన్యంలో చేర్చుకొనడానికి తగిన యోగ్యతలు గలవారిని సైన్యంలో చేర్చుకుంటూ, మిగిలిన వారిని త్వరలో విడుదల చేస్తారట.

నగరంలోని కళాశాలలూ, పాఠశాలలూ ఇంకా మూసివేయబడి ఉన్నాయి. వీథులలో సైనికులు గస్తీ తిరుగుతున్నారు.

హ్యూనగరంలో కూడా కర్ఫ్యూ నిబంధనలను కొద్దిగా సడలించడం జరిగింది.

దియెంకు బౌద్ధనాయకుడు తిక్‌తిన్ ఖియెత్ లేఖ

గతవారం క్సాలోయి పగోడాపై జరిగిన పోలీసుల దాడి ఫలితంగా కొద్దిగా గాయపడి నిర్బంధితుడైన బౌద్ధుల ముఖ్యపరివ్రాజకాచార్యులు శ్రీ తిక్‌తిన్ ఖియెత్ సైగాన్‌లోని ఒక సైనిక ఆసుపత్రినుండి నిన్న దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ ఎంగోదిన్ దియెంకు ఒక లేఖ వ్రాస్తూ, బౌద్ధుల సమస్యను పరిష్కరించే కర్తవ్య నిర్వహణకుగాను తాను నలుగురు బౌద్ధ సన్యాసులను ముఖ్యులైన వారిని నియమిస్తున్నట్లు తెలియజేశారని వియత్నాం అధికార వార్తా సంస్థ ప్రచురించింది.

నిశ్వాస పాత్రులై ఉండికూడా నిర్బంధితులైన బౌద్ధులను, బౌద్ధ సన్యాసులను, సన్యాసినులనూ శ్రీ దియెం "దయార్ద్రహృదయంతోనూ దృష్టితోనూ" చూస్తారని, వారికి మళ్లీ మత దేవతాన్ని పునః ప్రారంభించడానికి అనుమతి నిస్తారనీ తాను నమ్ముతున్నానని కూడా శ్రీ తిక్‌తిన్ ఖియెత్ తన లేఖలో పేర్కొన్నారు.

ఖైదులో బౌద్ధసన్యాసుల నిరాహారదీక్ష

ప్రస్తుతం నిర్బంధింపబడిఉన్న బౌద్ధ నాయకులలో కనీసం ఏడుగురు నిరాహారదీక్షను ప్రారంభించారని సైగాన్ నుండి నిన్న సింగపూరుకు చేరిన వార్తలవల్ల తెలిసింది.

అంతేకాకుండా ఈ ప్రభుత్వ చర్యలకు నిరసనగా ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. గుయెన్ నోథో తో సహా ఇంకా పలువురు మంత్రివర్గ సభ్యులుకూడా రాజీనామాలు సమర్పించనున్నారని ఆ వార్తలు తెలిపాయి.

మధ్యప్రదేశ్‌లో కొత్త ముఖ్యమంత్రి

కట్జూగానీ, మిశ్రాగానీ ఎన్నిక కాగల సూచన

భోపాల్, ఆగస్టు 26— మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మండ్లాయ్ నేటి ఉదయం ఢిల్లీ నుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు. తన రాజీనామాను ఈరోజే గవర్నరుకు సమర్పిస్తానని వారు చెప్పారు.

కామరాజ్ పథకాన్ని అనుసరించి—కాంగ్రెసు సంస్థ కోసం కృషి చేయడానికి శ్రీ నెహ్రూ ఎన్నిక చేసిన ముఖ్యమంత్రులలో శ్రీ మండ్లాయ్ ఒకరు.

అక్టోబరు 3వ తేదీన శాసనసభ వర్షాకాలపు సమావేశం ప్రారంభమయేలోగా కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవడానికి వీలుగా వెంటనే శాసనసభ కాంగ్రెసు పార్టీని తాను సమావేశపరుచబోతున్నట్లు వారు చెప్పారు. కొత్త నాయకుని ఎన్నుకోవడంలో అధిష్ఠానవర్గం ఉత్తరువు చేయదనీ, ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఎన్నిక జరుగుతుందనీ శ్రీ మండ్లాయ్ చెప్పారు.

కాంగ్రెసు సంస్థకోసం తాను చేయవలసిన పని ఏమిటో త్వరలో తెలుస్తుందనీ, రాష్ట్రం నుంచి మరి కొందరు మంత్రులను కూడా పార్టీకోసం ఎంచుకోవచ్చుననీ వారు చెప్పారు.

శ్రీ మండ్లాయ్ ముఖ్యమంత్రి పదవికి స్వస్తి చెప్పిన తర్వాత మధ్యప్రదేశ్ కాంగ్రెసు తాత్కాలిక సంఘ సమావేశకర్తగా పనిచేయవచ్చునని తెలుస్తున్నది. ఇప్పుడు సమావేశకర్తగా అధిష్ఠానవర్గంచే నియమితులైన శ్రీ ఆర్. డి. తోట్లా పనిచేస్తున్నారు.

కొత్తముఖ్యమంత్రిగా డాక్టర్ కైలాసనాథ్ కట్జూగాని, శ్రీ డి. పి. మిశ్రాగాని ఎన్నిక కావచ్చునని అనుకుంటున్నారు.

నర్సరావుపేటలో పన్నుల వసూలుపై ఇంజంక్షన్

నర్సరావుపేట, ఆగస్టు 24—నర్సరావుపేట పురపాలక సంఘాన్ని హెచ్చుచేసిన పన్నుల వసూలునుంచి వారిస్తూ తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వులను జారీచేసిన జిల్లామున్సిఫ్ శ్రీ ఎం. నారాయణస్వామి 1961 సంవత్సరపు రివిజన్‌లో హెచ్చుచేయకముందున్న పద్ధతిని పన్నులను చెల్లిస్తుండవలెనని, 1963 సంవత్సరం మార్చితో అంతమయ్యే అర్ధ సంవత్సరం వరకు గల బకాయి పన్నులను ఆగస్టు 31వ తేదీలోగా చెల్లించవలెననే షరతుతో తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వును ఖాయంచేస్తూ జారీచేశారు.

మూలవ్యాధి ఇంక సమస్య కాదు

కొత్త నివారణ పదార్థము, దురద, మంట, మరియు నొప్పిని నివారించి మొలలను అణచుచున్నది అని బాధితులు తెలుపుచున్నారు.

ప్రపంచ ఖ్యాతి బొందిన రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఒక కొత్త ఓషధి పదార్థమును కనిపెట్టినది. అది నొప్పి లేని కొత్త విధానమున మొలలను అణచివేసి మూలవ్యాధిని నివారించుచున్నది. అది నిమిషాల్లో దురదను, మంటను పోగొట్టి, పగిలిన మొలలను వేగంగా నివారించును, ఆ సమయ మందే మొలలు అణిగిపోవును.

డాక్టర్ల పర్యవేక్షణలో జరుపబడిన పరిశీలనలు ఈ యదార్థమును బుజువు పరచినవి — 10-20 ఏళ్ల నుండియు విలువున్న వ్యాధుల సందర్భంలో సహితం. దీనిని మించిన ఆశ్చర్యం ఏమంటే ఈ అద్భుత నివారణ అనేక మాసములవరకూ నిలిచియుంటుంది!

నిజంగా ఫలితములు పూర్తిగా సంతృప్తికరం గనుకనే 'మూలవ్యాధి ఇంక సమస్య కాజాలదు' అని బాధితులు తెలుపగలిగారు. నార్కొటిక్స్, ఎస్ట్రింజంట్సుగాని లేక వివిధమైన అనస్తటిక్స్ గాని ఉపయోగించ నక్కర్లేకుండానే ఈ నివారణంతయు సంభవమైయున్నది

ఈ కిటుకు ప్రశంసనీయమైన కొత్త నివారణ ఓషధి పదార్థము (బయోడైన్*) ఇది పగిలిన మొలలను వేగంగా నివారించి, ఆరోగ్యవంతమైన కండరముల పునర్ సృష్టిని పురికొల్పుతుంది. ఇది ప్రిపరేషన్, హెచ్.* అనే అయింట్‌మెంటు రూపంలో లభించుచున్నది. ప్రిపరేషన్ హెచ్. వల్ల మొలలను అణచివేయుటతో పాటు నొప్పి లేకుండా కరిగిపోవు ఉపశమనము. మూల వ్యాధికి ముఖ్యకారణమైన అంటును నిరోధించును.

ఉచిత పుస్తకం

మీరు మూల వ్యాధివల్ల బాధపడుచున్న యెడల "ట్రీట్‌మెంట్" ఫర్ పైల్స్ న్యూ పెయిన్‌లెస్ వే" అనే ఉచిత చిన్న పుస్తకం (ఇంగ్లీషు, హిందీ, తెలుగు, భాషలలో లభించును.) నేడే ఈ చిరునామాకు వ్రాయండి: డిపో, 'ఆ.ప్ర.' జాఫ్రె మేనర్స్ అండ్ కం., లిమిటెడ్., పోస్టు బాక్సు నం. 378, బొంబాయి-1.

ప్రిపరేషన్ హెచ్*
అయింట్‌మెంటు *రిజిస్టర్డ్ మార్కు.



పొలములకు, కార్ఖానాలకు నమ్మకమైన యంత్ర శక్తి

లిస్టర్ 6 హెచ్.పి., 650 ఆర్.పి.ఎమ్. ఆయిల్ ఇంజను— క్రూడ్ ఆయిల్‌తో పనిచేయును



- తేలికగా నడపగలిగేది; తేలికైన నిర్మాణము
- క్రూడ్ ఆయిల్‌మీద పనిచేస్తుంది కనుక పొదుపైనది
- ప్రపంచమంతటా ఉపయోగింపబడి నమ్మకమైనదని నిరూపించబడినది
- విడి భాగములు వెంటనే లభిస్తాయి
- వాల్టాస్‌వారి అమ్మకము తర్వాత సర్వీసునిచ్చే సౌకర్యము కలది

పేరుగాంచిన బ్రిటిష్ కంపెనీ అగు ఆర్. ఎ. లిస్టర్ & కంపెనీ లిమిటెడ్‌వారి లైసెన్సు క్రింద లక్ష్మీరతన్ ఇంజినీరింగ్ వర్క్సు లిమిటెడ్ వారిచే తయారుచేయబడుతోంది.

డిస్ట్రిబ్యూటర్లు: VOLTAS వాల్టాస్ లిమిటెడ్ హెడ్ ఆఫీస్: బొంబాయి-1
115-116, అర్మీనియన్ వీధి, మద్రాసు—1.

పనుచిగుళ్ల బాధలు, దంతక్షయం సఫలసిద్ధంగా నిరోధించబడినవి ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు వల్లనే

అయాచితమైన యోగ్యతా పత్రములవల్ల ఋజువైనది *

* ఈ యోగ్యతా పత్రములను జాఫ్రె మేనర్స్ అండ్ కం., లి. వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.



నేను ఫోర్‌హన్స్‌ను 20 ఏళ్లకు మించి వాడుచున్నాను. దానిఫలితమేమనగా, నేటికి నావయస్సు 65 ఏళ్ల 6 మాసములు అయినా ఇప్పటికీ నా 32 పళ్లున్నూ బాగుగా పనిచేయుచూ ఆరోగ్యవంతంగా వున్నవి. ఈ రోజువరకూ ఏపళ్ల బాధయూ ఎరుగను.
డి.ఎస్.డి. అస్సాం

నా పళ్ల మెరుపు, ఈ తెలుపు. నేనువాలా కాలంనుంచీ వాడుచున్న ఫోర్‌హన్స్ టూత్ పేస్టుమహిమయే. నేను ఇరువది ఏడుఏళ్ల యువకుడను. నిత్యంతాంబూలం పొగాకు నములుతుంటాను. మీకు తెలిసియే వుండవచ్చు, పొగాకునమిలేవారి పళ్లు మరకలుతో నల్లగా గారపట్టి వుంటాయి. కాని ఫోర్‌హన్స్ పేస్టు చమత్కారం మరకలన్నింటినీ తొలిగించివేసి నా పళ్లను మెరిసే తెల్లగావుంచుతున్నది.
ఎస్.బి. బెంగుళూర్

నా. ఫోర్‌హన్స్ మహోపకారమును చూచినప్పటినుంచీ మాకుటుంబంలో అందరు ఫోర్‌హన్స్ నే వాడుచున్నారు. పళ్లనొప్పులు, పనుచిగుళ్ల బాధలు నిత్యమూ అనుభవించుచుండేనాపళ్లు ఇప్పుడు గట్టిగాను, తెల్లగాను వున్నవి. నా పనుచిగుళ్లు ఆరోగ్యంగా వున్నవి. ఫోర్‌హన్స్ కు రుణ్యవాదాలు కొన్ని ఏళ్లనుంచీ పనుకురుపులు లేవు, నేను మరియొక టూత్‌పేస్టును వాడుటకు కలలోనైనా తలంపను.
జి.ఎస్. ఢిల్లీ

సంపూర్ణ సమ్మేళనం కోసం
ఫోర్‌హన్స్ ద్విగుణ చర్యగల టూత్ బ్రష్ వాడండి
- మీ పనుచిగుళ్లను మెల్లగా తోమే టూత్ బ్రష్ ఇది ఒక్కటే.
- మీ పళ్లను శుభ్రపరచును కూడా.

T. 32-TEL

Printed and Published By S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor: Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్. నీలంరాజు వెంకట శేషయ్య

★ ★ Regd No A 4

సంపుటి 28 సంచిక 235 విజయవాడ 28-8-1963 బుధవారం 6 పేజీలు 8 న పై

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగిరి ద్వారా ఏరేశంలో రు. న పై	పోస్టుద్వారా రు. న పై
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

కుతుబ్ మీనార్ రహస్యం

న్యూఢిల్లీ ఆగస్టు 27 — కుతుబ్‌మీనార్ నిజానికి క్రీ. పూ. 280 ప్రాంతంలో సముద్రగుప్తుడు నిర్మించిన ఒక గ్రహవేధ శాల మధ్య గోపురమనీ దాని అసలుపేరు విష్ణుధ్వజ అనీ పాట్నాలోని ఆర్యభారత్ డైరెక్టర్ డాక్టర్ డి. సి. త్రివేది ప్రకటించారు. మీనార్ దిగువఅంతస్థులోని 27 కిటికీలనుబట్టి అది గ్రహవేధశాల అని గ్రహించవచ్చునని ఆయన అన్నారు.

ఇండియా-నేపాల్ స్నేహసంబంధాలకు మహేంద్రరాజు సంతృప్తి

నేపాల్ రాజదంపతులకు పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతి ప్రభృతుల అఖండ స్వాగతం

—:x:—

ఆధునికయుగం తెచ్చిపెట్టిన సవాల్‌ను ధైర్య సాహసాలతో ఎదుర్కొనాలని డాక్టర్ రాధాకృష్ణన్ అభిభాషణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27:—

నేపాల్‌ను ఎదుర్కొంటున్న సమస్యలను అవగాహనచేసుకొనడంలో భారతదేశం ప్రదర్శిస్తున్న నిగ్రహానికి నేపాల్‌రాజు మహేంద్ర నేడు సంతృప్తి ప్రకటించారు.

భారతదేశంలో 12 రోజులపాటు అధికార పర్యటన సాగించేనిమిత్తం నేపాల్‌రాజు మహేంద్ర, సతీసమేతంగా నేటి సాయంత్రం ఇక్కడికి విచ్చేసిన సందర్భంలో ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ స్వాగత ప్రసంగానికి సమాధానం ఇస్తూ ఆయన పై విధంగా అన్నారు.

కేంద్ర మంత్రులు, దౌత్యవర్గాల ప్రతినిధులు, త్రివిధ సైనికాధికారులు, పార్లమెంటు సభ్యులు, ఢిల్లీలోని నేపాలీస్ జాతీయులు, ఇండో—నేపాల్ మిత్రమండలి సభ్యులు పెక్కుమంది నేపాల్ రాజదంపతులకు విమానాశ్రయం వద్ద ఘనస్వాగతం చెప్పారు.

నేపాల్‌రాజు మహేంద్ర తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"ప్రస్తుత అధునాతన యుగంలో ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న వివిధక్లిష్టసమస్యలను పరస్పర సహకారంతో, సుహృద్భావంతో పరిష్కరించుకొనవచ్చునని నేపాల్ మొదటినుంచి కూడా విశ్వసిస్తున్నది. గతంలోనేకాదు, ఇప్పుడూ, ఇకముందుకూడా నేపాల్ ప్రజల లక్ష్యం అదే. నేపాల్‌ను ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకొనడంలో భారత ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిగ్రహానికి ఈ సందర్భంలో మేము సంతృప్తిని ప్రకటించకుండా ఉండలేము.

"ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ ఆహ్వానంపై భారతదేశంలో తిరిగి కొద్దిరోజులు పర్యటించే నిమిత్తం నేటి సాయంత్రం మేము ఇక్కడికి వచ్చినందుకు, శాంతికాముకులైన నేపాల్ ప్రజల తరఫున భారత ప్రజలకు సర్వసౌభాగ్యాన్ని, సుఖశాంతులను కాంక్షిస్తూ శుభాకాంక్షలు అందజేయగలుగుతున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉన్నది.

"ప్రపంచంలోని అన్నిదేశాలతో నేపాల్ శాంతిని కోరుతున్నది. ఆదినుంచీ కూడా మేము ఇదే లక్ష్యసిద్ధికి కృషిచేస్తున్నాము. స్వీయసాంప్రదాయాలకు, అవసరాలకు అనుగుణ్యంగా పంచాయతీ వ్యవస్థ పరిధికి లోబడి సత్వర జాతీయాభివృద్ధి సాధనకు యథాశక్తి మేము కృషి సాగిస్తున్నాము. ఇతరదేశాలతో వివాదాలకు దిగడంగాని, ఇతరుల వ్యవహారాలలో జోక్యం పెట్టుకోవడంగాని మాకు ఎంతమాత్రం ఇష్టంలేదు. ఈ సంగతి అందరికీ తెలిసినదే.

"భారత రాష్ట్రపతి హోదాలో తొలిసారిగా మీరు ఇచ్చిన ఈ ఘనస్వాగతానికి మా తరఫున, మావెంట వచ్చిన పరివారంతరఫున మా హృదయపూర్వకమైన కృతజ్ఞతాభివందనలు తెలియజేస్తున్నాము."

రాధాకృష్ణన్ స్వాగత వచనాలు

నేపాల్‌లో ఇటీవల అనేక భూసంస్కరణలను సాంఘిక సంస్కరణలను ప్రవేశపెట్టినందుకు ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ మహేంద్రరాజును పరిపరివిధాల ప్రశంసించారు. నేపాల్ ప్రజల విమోచనానికి అవి ఎంతైనా తోడ్పడగలవని డాక్టర్ రాధాకృష్ణన్ శ్లాఘించారు.

"నిత్యం ఒకేవిధంగా జీవించడాన్ని జీవితం అనడానికి వీలులేదు. ప్రపంచం రోజురోజుకు మారిపోతున్నది. కాలగతిలో ఏర్పడిన నూతన పరిణామాలకు అనుగుణ్యంగా మానవజాతి పరివర్తనం తెచ్చుకోవాలి. ఆధునిక ప్రపంచం తెచ్చిపెట్టిన ఈ సవాల్‌ను ధైర్యంతోను, విజ్ఞతతోను ఎదుర్కొనాలి. నేపాలుకు సంబంధించి సంతవరకు అట్టి పరివర్తనాన్ని సాధించడానికి మీరు సాగిస్తున్న కృషి మాకందరికీ తెలుసు" అని అన్నారు డాక్టర్ రాధాకృష్ణన్.

నేపాల్ రాజదంపతులకు స్వాగతం చెపుతూ డాక్టర్ రాధాకృష్ణన్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"భారతదేశానికి మీరు కొత్తకాదు. ఇవాళ మీరు ఇక్కడికి విచ్చేయడం మాకెంతో సంతోషంగా ఉన్నది. భౌగోళికంగా నైతేనేమి, చరిత్ర, సంస్కృతులవల్లనైతేనేమి మన ఉభయ దేశాలు అనేక శతాబ్దాలనుంచి పరస్పరం ఎంతో సన్నిహితంగా మనుగడ సాగిస్తూవచ్చాయి. మీదేశంలో స్థిరనివాసం కల్పించుకున్న హిందూ, బౌద్ధ మతాలు రెండూ కూడా ఎట్టి సంఘర్షణలకు దౌర్జన్య, దురహంకారాలకు తావు ఇవ్వకుండా పరస్పర సహనంతో, సఖ్యతతో వర్థిల్లుతూ వచ్చాయి. ఆధునికయుగధోరణులను, అవసరాలను కూడా మీరు గుర్తించారు.

(మిగతా 3 వ పేజీలో)

పదవీపరిత్యాగం చేసే మంత్రుల రెండవజాబితా

ప్రకటనకై తొందరపడడం లేదని నెహ్రూ వివరణ

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— పార్టీ సేవకై పదవీ పరిత్యాగం చేయవలసిన మంత్రుల రెండవ జాబితా ప్రకటన విషయంలో తాము అంతగా తొందరపడదల్చుకోలేదని నేడిక్కడ శ్రీ నెహ్రూ స్పష్టీకరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విధంగా పేర్కొన్నారట.

శ్రీ కామరాజు తీర్మానంపై ఏ. ఐ. సి. సి. విశ్లేషణకే కార్యవర్గం హర్షాన్ని వెలిబుచ్చింది. పదవులను పరిత్యజించే మంత్రులను అభినందించింది.

కాంగ్రెస్ సంస్థను పునర్వ్యవస్థీకరించి, పటిష్ఠవంతం చేయడానికి వర్కింగ్ కమిటీ తీసుకున్న చర్యలను కార్యవర్గం హృదయపూర్వకంగా సమర్థించింది.

ఆయా రాష్ట్రాలలో ప్రణాళికల అమలు, సమీక్ష విషయాలతో పార్లమెంట్ సభ్యులకు మరింతగా సాన్నిహిత్యాన్ని సాధించే విషయమై ప్లానింగ్ కమిషన్‌తో చర్చించడానికి అయిదుగురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించారు. ఈ సంఘంలో శ్రీయుతులు ఎస్. ఎన్. మిశ్రా, భక్తదర్శన్, ఎన్. డి. పాటిల్, ఏ. పి. జైయిన్, మహావీర్ త్యాగి ఉన్నారు.

దేశంలో వ్యవసాయ ఉత్పత్తి ప్రణాళికల విషయంలో గ్రామవారీ సర్వేలను జరపాలన్న శ్రీ త్యాగి సూచనను ఈ సంఘం అమలు పర్చాలని కోరారు.

నెహ్రూప్రకటనపై పార్లమెంట్‌లో సభాహక్కులతీర్మానం త్రోసివేత

మంత్రివర్గాన్ని పెంచడానికి, తగ్గించడానికి ప్రధానికి పూర్తిఅధికారం కలదని రూలింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 27:—

పార్టీకి సేవచేసే నిమిత్తం ఆరుగురు కేంద్రమంత్రుల రాజీనామాలను ఆమోదిస్తూ గత శనివారంనాడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన సభాహక్కులకు భంగకరమని లోకసభలోను, రాజ్యసభలోను కొందరు ప్రతిపక్ష సభ్యులు ఒక తీర్మానం ప్రవేశపెట్టడానికి చేసిన ప్రయత్నం విఫలమైంది.

ఉభయసభలలోను ఈ తీర్మానం త్రోసివేయబడింది.

ఈ తీర్మానంపై నేడు లోకసభలో స్పీకర్ తమ రూలింగ్ ఇస్తూ, రాజ్యాంగంప్రకారం తమ మంత్రివర్గాన్ని పునర్నిర్మించుకోడానికి, తగ్గించుకోడానికి, లేదా సంస్కరించుకోడానికి ప్రధానికి అధికారం కలదని తెలియజేశారు.

ముందుగా పార్లమెంటులో ప్రకటించకుండానే ఆరుగురు కేంద్ర మంత్రుల రాజీనామాలు ఆమోదిస్తూ ప్రధాని నెహ్రూ ప్రకటన చేయడం సభా హక్కులకు భంగకరమని తీర్మానం ప్రవేశపెడుతూ దానిని చర్చించాలని లోకసభలో శ్రీ కపూర్‌సింగ్ (స్వతంత్ర) నోటీసు ఇచ్చారు. మరో ఇండిపెండెంట్ సభ్యుడు డాక్టర్ యల్. యం. సింఘ్వీ కూడా ఇలాగే నోటీసు ఇచ్చారు.

అందుపై స్పీకర్ తమ రూలింగ్ ఇస్తూ రాజ్యాంగం ప్రకారం తమ మంత్రివర్గాన్ని నిర్ణయించుకునే హక్కు ప్రధానమంత్రికే కలదని, ఈ హక్కుద్వారానే తమ మంత్రివర్గాన్ని తగ్గించుకోడానికి, లేదా పెంచుకోడానికి లేదా పునర్నిర్మించుకోడానికి ఆయనకు అధికారం సంక్రమిస్తున్నదని విస్పష్టం చేశారు. ఈ అధికారాన్ని అనుసరించే ప్రధాని, మంత్రుల రాజీనామాలను ఆమోదిస్తూ రాష్ట్రపతికి సిఫార్సు చేశారని ఆయన పేర్కొన్నారు.

సభవారు కాని లేదా ఒక సభ్యుడుకాని ఒక మంత్రిని గురించి లేదా మంత్రివర్గాన్ని గురించి ఏదైనా చెప్పదలచుకుంటే అభిశంసన లేదా అవిశ్వాస తీర్మానాలను ప్రతిపాదించ వచ్చునని కూడా లోకసభ స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

శ్రీ హెచ్. వి. కామత్ (పి. ఎస్. పి.) మంత్రుల రాజీనామాలను ఆమోదించ వలసింది రాష్ట్రపతి కాగా, ప్రధాని నెహ్రూ తామే ఆమోదించినట్లు ప్రకటించారని పేర్కొన్నారు.

ప్రధాని నెహ్రూ ప్రకటన సభా హక్కులకు భంగకరమని రాజ్యసభలో కూడా కొందరు ప్రతిపక్ష సభ్యులు నిన్న ఒక తీర్మానం ప్రవేశపెట్టి దానిపై నేడు చర్చ జరపాలని కోరగా సభాధ్యక్షులు డాక్టర్ జకీర్‌హుస్సేన్ దాన్ని నిరాకరించారు. ఈ తీర్మానంపై అధ్యక్షులు తమ రూలింగ్ ఇస్తూ ఇందులో సభాహక్కులకు భంగకరమైన దేమీ లేదని తాము విశ్వసిస్తున్నామని తెలియజేశారు.

తమ రూలింగ్‌పై శ్రీ యం. గోవిందరెడ్డి (పి. యస్. పి.) తెచ్చిన 'పాయింట్ ఆఫ్ ఆర్డర్'ను కూడా అధ్యక్షులు అనుమతించలేదు.

చాలిహా మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానం త్రోసివేత

షిల్లాంగ్, ఆగస్టు 27:— శ్రీ చాలిహా మంత్రివర్గంపై గౌనిరాబడిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని అస్సాం శాసనసభ నేడు 73—17వోట్లతో త్రోసివేసింది.

స్వతంత్ర సభ్యుడు శ్రీ తారాపాద భట్టాచార్జి ప్రతిపాదించిన ఈ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని మొత్తం 18మంది ప్రతిపక్ష సభ్యులు బలపరిచారు.

పంజాబీ సాహిత్య సమీక్షాబోర్డు అధ్యక్షుడు శ్రీ గురుముఖ్‌సింగ్‌ముసాఫిర్ 70 మంది పంజాబీ కవులు రచించిన గేయసంపుటి 'రాష్ట్రీనాద్' మొన్న గురువారంనాడు న్యూఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూకు సమర్పించారు

గోదావరికి తిరిగి ఉధృతంగా వరద

—:x:—

గంటకు 5 అంగుళాలచొప్పున నీటిమట్టం పెరుగుతున్నట్టు వార్త

(మన విలేఖరి) భద్రాచలం, ఆగస్టు 27:—

గోదావరికి తిరిగి ఉధృతంగా వరదప్రమాదం సంభవించింది.

వారంరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షపాతంవల్ల గోదావరి ఉపనదులు శబరి, ప్రాణహిత, వైనగంగ ఉధృతంగా ఉప్పొంగి వరద మట్టం త్వరితగతిని పెరుగుతున్నది.

నేటి సాయంత్రం 7 గంటలకు అందిన వార్తల ప్రకారం భద్రాచలంవద్ద నీటిమట్టం సముద్రమట్టానికి 154.6 అడుగులు ఉన్నది. నదీగర్భంనుంచి నీటిమట్టం 47.6 అడుగులు.

దుమ్ముగూడెం ఆనకట్టపైన 18 అడుగులు ఉన్నట్టు వార్తలు చేరాయి.

వరదమట్టం సాయంత్రం 4 గంటలనుంచి గంటకు 5 అంగుళాలచొప్పున పెరుగుతున్నందున రేపు ఉదయానికి వరదమట్టం ప్రమాదస్థాయికి అనగా 160 అడుగులకు రావచ్చునని ఆందోళన వెల్లడించబడుతున్నది. ఈ పెరుగుదల ఇదే విధంగా కొనసాగితే రాగల 24 గంటలలో భద్రాచలంలో కొంతభాగం జలమయం కావచ్చునకదా అనుకుంటున్నారు.

స్థానిక డెప్యూటీ కలెక్టర్, ఫ్లడ్ డ్యూటీ అధికారి శ్రీ జి. వెంకటరెడ్డి అత్యవసరంగా, ఏర్పాటు చెయ్యబడిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ వరద నీటిమట్టం ఉధృతంగా పెరుగుతున్నందువల్ల ఎగువప్రాంతమైన హైదరాబాద్ జిల్లాలోని పోన్‌వద్ద నీటిమట్టం నేటి ఉదయం 32.4 అడుగులవరకు పెరిగినట్టు సమాచారం అందిందని అన్నారు.

నిన్న ఉదయం పోన్‌వద్ద నీటిమట్టం 19.4 అడుగులు మాత్రమే ఉన్నది.

రాజమండ్రి—కూనవరములమధ్య మోటారు లాంచి సర్వీసు లేనందువల్ల, కూనవరం బ్లాకులో తిండిగింజలకొరత ఏర్పడిందని, కావలసిన నిల్వలను ఆ యా అవసర ప్రాంతాలకు తరలించడం జరుగుతున్నదని స్థానిక డిప్యూటీ కలెక్టర్ తెలియజేశారు.

రాజమండ్రివద్ద

రాజమండ్రి, ఆగస్టు 27:— నిన్నటి నుంచీ గోదావరికి వరద వచ్చింది. ఈ ఋతువులో గోదావరి వరద రావటం ఇది మూడవ సారి.

వచ్చే రెండురోజులలోను ధవళేశ్వరం వద్ద ఆనకట్టపై నీటిమట్టం 12 అడుగులు దాటే సూచన గానవస్తున్నందున, అధికారులు గత రాత్రి వరద సిబ్బందికి హెచ్చరిక చేశారు.

నేటిసాయంత్రం ధవళేశ్వరం ఆనకట్టపైన నీటిమట్టం 9.2 అడుగులు, రైల్వే బ్రిడ్జికింద నీటిమట్టం 55.2 అడుగులువుంది. దుమ్ముగూడెం, భద్రాచలం, కూనవరం వద్ద వరదమట్టం క్రమంగా పెరుగుతున్నది.

హైదరాబాద్‌లో భవనం కూలి నలుగురి మృతి

హైదరాబాద్, ఆగస్టు 27:— ఈనగరంలోని అగాపురంలో హుస్సేన్‌సాహెబ్ దర్గాను చేరి ఉన్న పురాతనపు సత్రంలో ఒకభాగం ఈ మధ్యాహ్నం హఠాత్తుగా కూలిపోయిన ఫలితంగా, నలుగురు మరణించారు. వారిలో ముగ్గురు చిన్న బాలికలు ఉన్నారు.

కూలిపోయిన ఇంటిక్రిందనుంచి భౌతిక దేహాలను బైటికి తీయడానికి పోలీసులు, అగ్నిమాపకదళంవారు గంటన్నరకు పైగా శ్రమించారు. కొన ఊపిరితో ఉన్న ఒక బాలికను ఆస్పత్రిలో చేర్చడానికి తీసుకువెడుతూ ఉండగా మార్గ మధ్యంలోనే మరణించింది.

ఈ దుస్సంఘటనలో మరణించినవారి పేర్లు: (1) హుస్సేన్ మియాన్—హైదరాబాద్ జిల్లానుంచి ఈ ఉదయమే ఇక్కడకు వచ్చాడన్న ఒక వ్యాపారస్థుడు. (2) సజీదాబేగం (3) మున్నా (4) హుస్సేనీ బేగం.

సైఫాబాద్ డివిజన్ ఏ. సి. పి. శ్రీ జి. రాఘవరెడ్డి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ శ్రీ డి. సి. హెచ్. ఎస్. రాజు పర్యవేక్షణలో సహాయక కార్యక్రమాలు జరిగినవి.

శాంతి, భద్రతల శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. పాపయ్య, ట్రాఫిక్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ మహమ్మద్ ఆలీ సంఘటన జరిగిన స్థలాన్ని సందర్శించారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ స్థానిక నర్సింగ్‌హోమ్‌లో ఆచార్య కృపలానీని చూచివచ్చారు.

ఆచార్య కృపలానీ తీవ్రపలిసటపలన అస్వస్థులై గతవారం నర్సింగ్‌హోమ్‌లో చేరారు.

ఆయన బహుశా రేపు ఆసుపత్రినుంచి విడుదల కావచ్చు.

ఇండియాపై చైనా సైనిక దురాక్రమణకు పూనుకోబోదట

—:x:—

ఇండొనీషియా విదేశాంగమంత్రి వివరణ

జకార్తా, ఆగస్టు 27:—

ఇండియాపై సైనిక దురాక్రమణకు చైనా పూనుకోదనే హామీని తానుపొందానని నేడిక్కడ ఇండొనీషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో వక్కాణించారు.

అణ్వస్త్ర నిషేధంపై ప్రపంచ దేశాల సమావేశం ఏర్పాటుకు చైనా చేసిన ప్రతిపాదనను గురించి ఇక్కడ ఉన్న చైనీస్ రాయబారితో తాను చర్చలు జరిపానని డాక్టర్ సుబాంద్రియో చెప్పారు.

చైనా — ఇండియాల మధ్య సరిహద్దు తగాదాను గురించి కూడా తాము చర్చించామని చెప్పారు.

ఇండియాపై సైనిక దాడులకు చైనా పూనుకోదనే హామీని సంపాదించగలిగానని, చైనాపై ఇండియా దాడిచేసే పక్షంలో, ఆ సమస్యను కొలంబో దేశాలకు చైనా తీసుకుపోగలదని విదేశాంగ మంత్రి పేర్కొన్నారు.

చైనీస్ రాయబారితో యాభై నిమిషాలు చర్చలు జరిపిన పిమ్మట, డాక్టర్ సుబాంద్రియో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇటీవల మాస్కోలో సంతకాలు చేసిన అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందం, అన్ని అణ్వస్త్ర పరీక్షల మొత్తం నిషేధానికి నాందిగామాత్రమే ఇండొనీషియా భావిస్తున్నదన్నారు. అన్ని అణ్వస్త్ర పరీక్షలను పూర్తిగా రద్దు చేసేందుకు కృషి జరగాలన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ రాజ్యాల సమావేశం ఏర్పాటు కావాలన్న చైనా ప్రతిపాదనకు, ఇండొనీషియా అంగీకరించగలదన్నారు. ఈ సమావేశం ఏర్పాటుకు ఆసియా — ఆఫ్రికా దేశాలు ప్రధానంగా పూనుకోగలవన్నారు.

ఇండియా రాయబారికి ఒక లేఖను చైనా అందజేసింది.

అట్టివారిని చైనాకు పంపే విషయమై చర్చలు జరపాలని ఢిల్లీలోని చైనీస్ రాయబారికి ఆదేశించినట్లు నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది.

చైనా సైన్యాల మోహరింపు

తైపే, ఆగస్టు 27:— చైనా తన నైఋతి ప్రాంతాల పొడుగునా పెద్ద ఎత్తున సైన్యాలను కేంద్రీకరించడంద్వారా ఇండియా, తదితర ప్రాంతాలతో సరిహద్దులను కమ్యూనిస్టు చైనా మూసివేసినట్లయిందని స్థానిక కె. ఎమ్. టి. దినపత్రిక "చైనా న్యూస్" పేర్కొన్నది.

అంత పెద్ద ఎత్తున సైన్యాల తరలింపు విషయంలో పెకింగ్ భావాలేమిటో తెలిసి రావడంలేదని, కొన్నినెలలక్రితం సింకియాంగ్, టిబెట్‌లలో కేంద్రీకరించిన కమ్యూనిస్టు సైన్యాలను, యునాన్, సేన్ స్వాన్ కేంద్రంగా నైఋతి ప్రాంతానికి తరలించినట్టు రహస్య పోలీసుశాఖద్వారా తెలుస్తున్నదని ఆ పత్రిక ప్రకటించింది.

ఇండియాపై చైనా ఆరోపణలు

పెకింగ్, ఆగస్టు 27:— చైనా దేశీయులు చాలామంది ఇండియాలో నిలిపివేయబడ్డట్టు ఆరోపణలను పునరుద్ఘాటిస్తూ నేడిక్కడ

భారత సరిహద్దులలో చైనీస్ సైన్యాలు

శ్రీ బి. కె. నెహ్రూ వివరణ

పశ్చిమ కావినా, కాలిఫోర్నియా, ఆగస్టు 27:— భారత సరిహద్దు పొడుగునా చైనీస్ సైన్యాల మోహరింపు జరపడం, ఇండియాపై మరొకసారి దాడి జరగడానికిగానీ, లేదా ఇండియాను భయపెట్టడానికిగానీ నాంది కాగలదని అమెరికాలో ఇండియా రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ గత రాత్రి ఇక్కడ చెప్పారు.

గతసారి ఇండియాపై దాడి జరపడానికి పూర్వం ఉన్నవాటి కంటె, ఇప్పుడు పెద్దఎత్తున సరిహద్దులపొడుగునా సైన్యాలను చైనా సమీకరిస్తున్నదని, దాని ఉద్దేశమేమిటోనునం పూహింపజాలమని పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

చైనీస్‌ను ప్రతిఘటించడానికై తన సైన్యాలను బలపర్చుకోడానికి ఇండియా విదేశసహాయంపై ఆధారపడి ఉన్నదని, ప్రస్తుతం అమెరికా నుంచి సైనిక అవసరాలను ఇండియా సంపాదించుకొంటున్నదని, సోవియట్ యూనియన్ నుంచి కూడా మరింతగా సహాయం రావచ్చునని ఇండియా రాయబారి వివరించారు.

కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యవర్గ సమావేశం ఏర్పాటు

శ్రీనగర్, ఆగస్టు 27:— కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ రాజీనామాను పరిశీలించడానికి జమ్ము—కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యవర్గం సెప్టెంబర్ నాలుగున ఇక్కడ సమావేశమవుతుందని ప్రకటించబడింది. సెప్టెంబర్ 5 న పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుంది. ఆ తర్వాత కొత్త నాయకుని ఎన్నుకోడానికి పార్టీ శాసనసభ విభాగపు సమావేశం జరుగవచ్చునని తెలుస్తున్నది.

అధికారభాషగా హిందీ వినియోగం: హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టే సందర్భంగా, హిందీ మాట్లాడని సిబ్బందికి "ఎట్టి ఇబ్బంది"ని ప్రభుత్వం కలుగజేయాలనుకోవడం లేదని నేడిక్కడ రాజ్యసభలో హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటించారు.

ఈ విషయంలో మనం జాగ్రత్తగా పురోగమించవలసి ఉంటుందని, ఇదే ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టీకరించారు.

అరవై శాతంకుపైగా హిందీ తెలిసినసిబ్బంది ఉన్నచోట కొన్ని సెక్షనులలో హిందీ నోటింగును ప్రవేశపెట్టే రైల్వేబోర్డు ఉత్తర్వును శ్రీ ఏ. డి. మణి పేర్కొంటూ, ఈ ఉత్తర్వు హోమ్‌మంత్రి చెప్పిన విషయానికి విరుద్ధమని అన్నారు.

ఇదేమీ కొత్త ఉత్తర్వు కాదని, బిల్లు రాకముందే ఈ ఉత్తర్వు ఉన్నదని హోమ్‌మంత్రి సమాధానమిచ్చారు. అయితే ఈ ఉత్తర్వు ఎక్కడైనా అచరణలో ఉన్నదో, లేదో తనకు తెలియదన్నారు. రైల్వేశాఖలో పనిచేసే ఏ వ్యక్తయినా తనకు హితమైన ఏ భాషనైనా వాడేందుకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చితీరాలని శ్రీ శాస్త్రి చెప్పారు.

హోమ్‌మంత్రి హామీని ఎలా ప్రభుత్వం అమలుపర్చదలచిందని శ్రీ మణి ప్రశ్నించారు.

హిందీలో, ఇంగ్లీషులో ఉత్తర్వులు జరగాలన్నదే ప్రభుత్వ విధానమని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

ఏ పరిస్థితులలోనూ హిందీ రానివారికి ఎట్టి ఇబ్బందిని ప్రభుత్వం కలుగజేయదలచుకోలేదని స్పష్టీకరించారు.

చిత్రజగత్తు!

'మరీ...యీ చైనావాళ్ళ అల్లరి ఎక్కువయింది పిన్నిగారూ...'

'ఏంచేస్తాం' చిన్న పిల్లలు! తన్నాకా తప్పుతుందా?...'

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు

ఇష్టాగోష్ఠి సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— కొత్తగా ఏర్పడిన కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఈ సాయంకాలం ఇక్కడ ఇష్టాగోష్ఠిగా సమావేశమైనది. పార్టీ సేవకై, పదవీ పరిత్యాగం చేయాలని కోరబడ్డ ఆరుగురు ముఖ్యమంత్రుల స్థానే, కొత్తవారిని ఎన్నుకోడానికి సంబంధించిన అంశాలను వారు చర్చించినట్టు భావిస్తున్నారు.

వచ్చే వారంలో బోర్డు సమావేశం జరుగవచ్చు. అయితే తేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

ఈనాటి సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ జగ్జీవన్‌రామ్, శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్, శ్రీ ఎస్. కె. పాటిల్ హాజరైనారు.

ఆ తర్వాత శ్రీ శాస్త్రి, ప్రధాన మంత్రిని కలుసుకుని, ముఖ్యమంత్రులకు పైనా వారితో గడిపారు.

రేపే ప్రారంభము (ఉదయం 8 గం. 6 ని. లకు)

శ్రీ సత్యన్నారాయణ టాకీస్, నరసారావుపేట.

ప్రారంభకులు: గౌ. శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు

ప్రొజెక్టర్ స్విచ్ ఆన్: శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు, మానేజింగ్ పార్ట్నర్: నవయుగ ఫిలింస్

అధ్యక్షులు: శ్రీ శ్రావణకుమార్ I.A.S. గుంటూరుజిల్లా కలెక్టరు

ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్సు చిత్రం పునర్జన్మ మ్యాటినీలో



బ్రియోనిదీవిలో క్రుశ్చేవ్, టిటోల సంభాషణలు

పులా, ఆగస్టు 27:— సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్, యుగోస్లేవియా ప్రెసిడెంటు మార్షల్ టిటో, బ్రియోనదీవిలోని విశ్రాంతి కేంద్రంలో రాజకీయ సంభాషణలు ప్రారంభించారని యుగోస్లేవియా వార్తాసంస్థ ప్రకటించింది. రెండు దేశాలనాయకులు స్నేహపూర్వక వాతావరణంలో పరస్పరం అభిప్రాయాలను తెలియజేసుకొన్నారని ఈ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

అంతర్జాతీయపరిస్థితిపైన, ప్రపంచ కార్మికోద్యమం ఎదుర్కొంటున్న ప్రధానసమస్యలపై రెండున్నరగంటలసేపటు ఇరువురు సంభాషించారు. బ్రియోనిదీవిలో మార్షల్ టిటోకు ప్రత్యేకంగా విశ్రాంతి మందిరం ఉంది.

పత్రికావిలేఖరులను ఈ విశ్రాంతి కేంద్రం వద్దకు రానీయ్యటంలేదు. క్రుశ్చేవ్ బ్రియోని కీరితో మూడులోజులపాటు గడుపుతారు.

దక్షిణ వియత్నాంకు అమెరికా సహాయం

తగ్గించేసూచన లేదట

వాషింగ్టన్, ఆగస్టు 27:— బౌద్ధులపై అణచుచుంటున్నా దక్షిణ వియత్నాం నిర్బంధ విధానాన్ని కొనసాగించే పక్షంలో ఆర్థిక సైనిక సహాయాన్ని అమెరికా తగ్గించగలదని వెలువడిన వార్తలను వాషింగ్టన్ అధికారులు ఖండించారు.

ఆదివారంనాడు ఆగ్నేయాసియా దేశాల ప్రజలకు ఉద్దేశించి చేసిన వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారంలో ప్రెసిడెంట్ దియం బౌద్ధులపై అత్యాచారాలకు ఒడిగట్టిన పోలీసు అధికారులను తొలగించని పక్షంలో సహాయాన్ని తగ్గించే అవకాశం ఉందని ప్రకటించబడింది.

కాని, వాయిస్ ఆఫ్ అమెరికా ప్రకటన పొరపాటనివాషింగ్టన్ అధికారులుతరువాత ప్రకటించారు.

శ్రీ దోనేపూడి ఈశ్వర వెంకటేశ్వర్లు మృతి

విజయవాడ, ఆగస్టు 27:— జైహింద్ టాకీస్ ప్రొప్రయిటరు, ప్రముఖ వ్యాపారస్థులూ, కాంట్రాక్టరూ అయిన శ్రీ దోనేపూడి ఈశ్వర వెంకటేశ్వర్లు (52) నేటి ఉదయం ఇక్కడ స్వర్గస్థులైనారు. ఆయన కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు.

ఆయన గౌరవార్థం నేడు విజయవాడలోగల అన్ని సినిమా హాల్సులోనూ మ్యాటినీ ఆటలు నిలిపివేశారు. శ్రీ వెంకటేశ్వర్లు అనేక ప్రజాహిత సంస్థలలో పనిచేశారు.

ఆయనకు ముగ్గురు మగపిల్లలు, ఐదుగురు ఆడపిల్లలు కలరు.

ఫ్రాన్సులో రైలుప్రమాదం

లయన్స్ (ఫ్రాన్స్), ఆగస్టు 26:— సెయింట్ పాల్ రైల్వేస్టేషన్‌వద్ద నేడు ఒక సొరంగంలో ఒక రైలు, మరొక రైలును ఢీకొన్నపుడు సంభవించిన ప్రమాదంలో ఆరుగురు ప్రయాణీకులు మరణించారని 20 మంది గాయపడ్డారని తెలుస్తున్నది. స్టేషన్‌లోకి మెల్లగా వెడుతున్న రైలును, దాని వెనుకనే వేగంగా వచ్చిన రైలు ఢీకొనడంవల్లనే ఈ ప్రమాదం జరిగిందట.

అస్సాం మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానంపై చర్చ

షిల్లాంగ్, ఆగస్టు 26:— చాలిహా మంత్రివర్గంపై ప్రతిపాదించబడిన "అవిశ్వాస తీర్మానం" నేడు మూడవరోజున కూడా అస్సాం అసెంబ్లీలో తీవ్రవాదోపవాదాలు జరిగినవి. చర్చ బుధవారం నాడు పూర్తికాగలదని భావిస్తున్నారు.

ఒంగోలు, ఆగస్టు 26:— ఇక్కడికి అయిదు మైళ్ళ దూరంలో నున్న ఏడు గుండ్ల పాడులో 17వ తేదీ రాత్రి ఆర్. వెంకటసుబ్బయ్యను ఎవరో కత్తితో పొడిచి చంపినట్లు తెలియవస్తున్నది.

పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. చంద్రయ్య గుప్త 302 సెక్షన్ క్రింద కేసు రిజిష్టరు చేశారు. దర్యాప్తు జరుగుతున్నది. (మ. వి)

శ్రీ శోభకృతనామసంవత్సర
భాద్రపద శుద్ధ నవమి
1963 ఆగస్టు 28, బుధవారం
శుద్ధ నవమి రా. 12—1 వరకు
జ్యేష్ఠ రా. 2—11 వరకు
వర్జ్యం ఉ. 6—1 మొదలు 7—46 వరకు

ఇహం-పరం

ఇహం, పరం అనేవి పిల్లలను భయపెట్టే మాటలు. అంతా 'భూతే'. ఇహముననే, ఈ జన్మముననే మనం భగవద్గీత జీవులము, భగవద్గీత విహారులము కావాలి. ఇందుకు మనలో అహంకారం నశించాలి. మూఢవిశ్వాసం అంతరించాలి. —శ్రీ వివేకానంద.

ఆంధ్రపత్రిక

1963 ఆగస్టు 28, బుధవారం

పదవీ పరిత్యాగం

మంత్రి పదవులనుంచి వైదొలగి కాంగ్రెసు అగ్ర నాయకులు పార్టీ నిర్మాణానికి పాటుబడాలని శ్రీ కామరాజ్ నాడార్ చేసిన సూచనపై లోగడ మేము వ్యాఖ్యానిస్తూ, గత పదిహేను సంవత్సరాలలో కాంగ్రెసు పునరుజ్జీవనానికై నాయకులు పుచ్చుకున్న చర్యలలో ఇది అత్యంతప్రధానమనీ, ఇప్పటికీ కాంగ్రెసులో చైతన్యం నశించలేదనడానికి ఇది ప్రబల నిదర్శనమనీ వ్రాశాము.

కామరాజ్ నాడార్ సూచనను పురస్కరించుకుని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, మురార్జీదేశాయిలతో సహా ఆర్గురు కేంద్ర మంత్రుల రాజీనామాలను, శ్రీ కామరాజ్‌తోపాటు రాష్ట్రాలలో ఆర్గురు ముఖ్యమంత్రుల రాజీనామాలను ఆమోదించడంలో పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ప్రధాని నెహ్రూ సమయోచితంగా ప్రవర్తించారనే మేము భావిస్తున్నాము.

ఈ రాజీనామాలవల్ల కాంగ్రెసుకుగాని, దేశానికిగాని ఏ మాత్రం ప్రయోజనం ఉండదనీ, ఇది కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెసు పన్నిన పన్నాగమనీ విమర్శలు చేసేవారు లేకపోలేదు. ఇట్టి విమర్శలు చేస్తున్నవారిలో ఎక్కువమంది ప్రతిపక్షాలకు చెందిన పెద్దలే. ఈ చర్యలవల్ల కాంగ్రెసుకు దేశంలో మరింత బలం చేకూరుతుందన్న భయమే బహుశా కాంగ్రెసేతరుల ఆక్షేపణలకు కారణం కావచ్చు.

గత చరిత్రనుబట్టీ, గాంధీజీ నాయకత్వంలో నెలకొల్పబడిన సంప్రదాయాలను బట్టీ చూచిన పక్షంలో, ఇతర ప్రజాస్వామిక దేశాలలోవలె, కాంగ్రెసు కేవలం అధికారాన్ని చలాయించే రాజకీయ పార్టీవంటిదికాదు. కుల మత భాషావిభేదాలను విడనాడి అశేష భారత ప్రజల ఉత్తమాశయాలను ప్రతిబింబించవలసింది కాంగ్రెసు. భారతీయుల ప్రాచీన మహత్తును కాపాడి, భావిభవిష్యత్తుకు బాటలు వేయవలసింది కాంగ్రెసు. అధికారంతో గాక సేవతో, ఆడంబరంతో గాక త్యాగంతో ప్రజా హృదయంలో పట్టాభిషేకం కట్టుకోవలసింది కాంగ్రెసు. కమ్యూనిస్టుల వర్గవైషమ్యంద్వారా గాక, ప్రజాస్వామిక సామ్యవాదమనే ప్రేమమార్గంద్వారా ఆర్థిక సమతను సాధించవలసింది కాంగ్రెసు.

అయితే, కాంగ్రెసువారికి ఉన్నత ఆశయాలనుంచి ఇటీవల కొంత దిగజారారు. సేవాత్యాగాలవల్లగాక, అధికారస్థానాలద్వారా నాయకత్వాన్ని చేపట్టజూచారు. మంత్రిపదవిని సదిష్టించడమే కాంగ్రెసువాదులకు పరమోద్దేశమైంది. ఈ ప్రలోభమే కాంగ్రెసు సంస్థలలో, మంత్రివర్గాలలో ముఠా రాజకీయాలకు మూలకారణంగా పరిణమించింది.

ఇట్టి పరిస్థితిలో పదవీ పరిత్యాగంపై శ్రీ కామరాజ్‌నాడార్ చేసిన సూచన కాంగ్రెసు పునరుద్ధరణకు దివ్యౌషధమని చెప్పవచ్చు. చిత్తశుద్ధితో దానిని అమలుజరిపినట్లయితే కాంగ్రెసు పునరుజ్జీవనానికి అది కాయకల్ప చికిత్స కాగలదు.

కాంగ్రెసుపార్టీ అధికారంలో ఉన్నంతవరకూ, కొందరు నాయకులు మంత్రిపదవులనుఖాళీచేసినా మరికొందరా స్థానాలను భర్తీచెయ్యక తప్పదుకదా. ఇందులో విశేష మేమిటన్న ప్రశ్న ఉదయించవచ్చు. అయితే, శ్రీ కామరాజ్ సూచన ప్రస్తుతం మంత్రి పదవులలో వున్న నాయకులకు మాత్రం వర్తించినా, మొత్తం మీద కాంగ్రెసువాదుల మనస్తత్వంలో మార్పుతేవడమేదాని ముఖ్యోద్దేశ్యం. 'పదవీ ప్రలోభంతో నైతికపతనం, పరిత్యాగంతో ప్రజానురాగం' అన్నదే దాని ప్రధానసూత్రం.

అగ్రనాయకులే పదవులను పరిత్యజించాలి అనడంలోకూడా ఔచిత్యం లేకపోలేదు. నాయకులైనవారు పదవులనుంచి తప్పుకొని ప్రజా సేవకు సిద్ధపడినప్పుడు వారి ఆదర్శం ఇతరులందరకూ అనుసరణీయం కావడం సహజమే కదా. "యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్త దేవేతరో జనః..." అన్నదే ప్రమాణం.

అనేక కారణాలవల్ల కాంగ్రెసు సంస్థ ప్రజలకు దూరమైపోయింది. ఇతర రాజకీయ పక్షాలవలె కాంగ్రెసుకూడా పదవులకై ప్రాకులాడే పార్టీగా పరిణమించింది. వేలూ లక్షలూ వెచ్చించి కాంగ్రెసు అభ్యర్థులను శాసనసభల ఎన్నికలలో గెలిపించుకోవలసిన పరిస్థితి సంభవించింది. ఇందునిమిత్తం కాంగ్రెసు ఆశయాలలో నమ్మకం లేని ధనికవర్గాలను చిప్పమెత్త వలసిన దుస్థితిసైతం దానికి దాపురించింది.

కామరాజ్ సూచనను త్రికరణశుద్ధితో అమలుజరిపిన యెడల కాంగ్రెసు సంస్థ కేర్పడిన కళంకాన్ని కడిగివెయ్యవచ్చు. కాంగ్రెసువాదుల నైతిక పతనాన్ని అరికట్టవచ్చు. తద్వారా కాంగ్రెసు సంస్థ తిరిగి ప్రజలకు సన్నిహితమై, స్వాతంత్ర్య సంపాదనా సందర్భంలో వలె ప్రజాదరణను చూరగొనగలదు.

అంతేకాదు; కాంగ్రెసు నాయకుల ఈ స్వార్థపరిత్యాగం, ఈ సేవాపరాయణం ఇతరరాజకీయ పక్షాలకుసైతం ఆదర్శప్రాయాలై వాటినికూడా పునీతంచేయవచ్చు. నేటి ప్రజాజీవితాన్ని కలుషితం చేస్తున్న అనేక దుష్టశక్తులకు అది విరుగుడుగా పనిచెయ్యవచ్చు.

కాంగ్రెసు భవిష్యత్తును గురించి తన నిర్యాణానికిముందు గాంధిమహాత్ముడు సూచించిన ప్రణాళిక ఇది కాకపోవచ్చు. కాని, మంత్రిపదవీ పరిత్యాగం తోనే తమ కర్తవ్యం నెరవేరిందని తృప్తిపడక, కాంగ్రెసువాదులంతా ఆ సూత్రం వెనుకనున్న మనస్తత్వాన్ని అలవరచుకునేపక్షంలో కాంగ్రెసు తిరిగి దేశంలో తన పూర్వవైభవాన్ని సంపాదించుకోగల దనడానికి సందేహం లేదు.

ఇండియా-పాకిస్తాన్ దేశాలమధ్య వాణిజ్యం

కరాచీ, ఆగస్టు 27:— కొత్తగా వాణిజ్య ఒడంబడిక చేసుకొనడానికి గాను ఇండియా—పాకిస్తాన్‌దేశాలమధ్య శుక్రవారం నుంచి ఇక్కడజరుగుతున్న చర్చలు తిరిగి నిన్న ఉదయం ఇక్కడ ప్రారంభమైనాయి. ఇండియా పాకిస్తాన్‌దేశాల ప్రతినిధులు, ఇండియా హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి ఇచ్చిన విందుకు హాజరైనారు.

వివాహం

మద్రాసు, ఆగస్టు 27:— ఆంధ్రసభ మేనేజరు శ్రీ ఎస్. వి. స్వామిగారి కుమారుడు బి. వి. సుందరం, ఐ. ఎ. ఎస్. కూ, హెచ్. డి. రాజా (ఎం. పి.) గారి కుమార్తె సౌ. ఉషకూ (శ్రీ ఉదయకుమార్ రాజా సోదరి) ఆదివారం ఉదయం అబ్బట్సుబరీలో అతి వైభవంగా వివాహం జరిగింది.

వరకట్నం పేరిట నరమాంస విక్రయం నాగరకత లక్షణమా?

'మనదేశములోని విద్యాధికులు మూఢులకు దారిచూప సాహసింపక, తామే మూఢుల దారిని నడచుచున్నంతకాలము దేశముయొక్క దౌర్భాగ్యము వదలదు'.

వీరేశలింగం పంతులుగారు ఈ మాటలువ్రాసి అర్థశతాబ్దం దాటినా దేశాన్ని ఆవహించిన కొన్ని దురాచారాలు ఇప్పటికింకా దీర్ఘరోగాలుగా శల్యగతమై నిలిచిపోయాయి. పేరు, పలుకుబడిగల పెద్దమనుష్యులనేకులు చేతులలో నిరాఘాటంగా సాగిపోతూ వుండటంచేత అవి సదాచారాలుగానే చెల్లుబడి అవుతున్నాయి. ముఖ్యంగా మనదేశంలో మతాచారం, కులాచారం పేరటనేగాక, కేవలం ధనాశవల్ల కూడా సంఘంలో జీర్ణించిన రుగ్మతలెన్నో దేశాన్ని పీల్చి పిప్పిచేస్తున్నాయి. ధనాశాపిశాచం మనుష్యుని అనేక రీతుల సాధించి లోబరుచుకొంటుంది. సంఘనీతిని చెరిచే ధనాశయొక్క దుస్వరూపం ఈనాడెక్కడ కనబడుతున్నదనే ప్రశ్నకు మధ్యతరగతి సంఘాన్ని ఎముకలు కొరికి తినివేస్తున్న వరకట్నాల దౌర్జన్యమని సూటిగా జవాబువస్తుంది.

మనకాలంలో మున్ముందు జరుగవలసిన జాతి సంస్కరణ అస్పృశ్యతానివారణమని గాంధిమహాత్ముడు చెపుతూ వుండేవాడు. కాని, వరకట్నాల బాధకూడ తత్తుల్యమైన అమానుష కృత్యమనడానికి సందేహంలేదు. కన్యాశుల్కం, వరశుల్కం అనగా క్రయధనం నగదుగా పోసి వరులను వధువులను కొనుక్కునే దురాచారం ఈదేశమంతటా అన్నికులాలలోను శతాబ్దాలుగా వ్యాపించివుంది. ముసలివాళ్ళు డబ్బిచ్చి బాలికలను భార్యలుగా కొనుక్కొనడం, ధనాశచేత బాలికల తల్లిదండ్రులు ఆడబిడ్డలనా ముసలివాళ్ళకు కట్టబెట్టడం అందరెరిగిన విషయమే. దీనికి నరమాంస విక్రయమని పేరుపెట్టినవారు వీరేశలింగం పంతులుగారు. ఈసందర్భంలో ఆమహానుభావుని నిర్వచనం అక్షరాలా వర్తిస్తుంది. ఇదిట్లావుండగా ఈమధ్య కాలంలో పాల్‌ఘాట్ ప్రాంతపు ఆడపిల్లలను తెచ్చి మన ప్రాంతపు వయోవృద్ధులకు అంటగట్టే దళారీవాసపు వ్యాపారంకూడా మనకు పరిచితమైనదే. రాను రాను సంఘంలో లజ్జాకరంగా తలపబడడంచేత జ్ఞానం వచ్చిన ఆడపిల్లలు బానిసలుగ అమ్ముడు పోవడానికి అంగీకరించకపోవడంవల్ల కొంత 'ఈనరమాంస విక్రయ వ్యాపారం' క్రమశః సన్నగిలడం శుభదాయకమే.

చదువులో మెట్టు మెట్టుకూ వరకట్నం పెరుగుదల

అయితే వరశుల్కాన్ని గురించి మాత్రం ఏటి శుభసూచకపు మాటచెప్పలేము. ఈనాడు ఆడపిల్లల పెళ్ళిళ్ళ బెంగతో హతమారిపోతున్న సామాన్య గృహస్థులసంఖ్య లెక్కకు మిక్కిలిగా పెరిగిపోతున్నది. ఆర్పడానికి అలవికానట్లుగా సంఘాన్నంతను చుట్టుముట్టిన దావానలమిది. ఇప్పటి వరశుల్కమనే పదానికికూడ అర్థంలేదేమో! ఇక్కడ విక్రయింపబడేవారు వరుడుకాదు. 'నేనడిగినంత డబ్బిస్తేనే నీ కుమార్తెను తీసికొనిపోయి ఏలుతాను" అనేదే ఇప్పటి వైవాహిక నీతి! కోరినంత ధనాన్ని (అంటే భూవసతికూడ) వధువును యిచ్చివేసేదే వ్యాపారసరళి. విద్యావ్యాప్తితో సాంఘిక దురాచారాలు నశిస్తాయంటారు. ఇదేమి విద్యోకాని, హైస్కూలు, కాలేజీ చదువులలో మెట్టు మెట్టుకూ వరకట్నదాహం విపరీతంగా పెరిగి కన్యాదాతలకు ప్రాణాంతకం అవుతున్నది! దీన్నిబట్టే ఈ చదువులసత్తా ఎంతో, వీటి ప్రయోజనమెంతో తేలిపోతుంది. చదువుకు స్వస్తిచెప్పి కాస్త సంపాదనలో పడ్డవాడు కొన్ని వేల సంఖ్యమీద ఉంటాడు. పెళ్ళికాకుండానే డాక్టరో, ఇంజనీరో అయినవాడు లేక కాబోయేవాడు కేవలం వెక్కెక్కి కూర్చుంటాడు. వాని తల్లిదండ్రులు కూడ అహర్నిశలు తనరాని కలలుగంటూ బేరాలురాబడతారు. కొంతమొత్తానికి ఒక కన్యాదాతకు ముందు మాటయిచ్చి నీతినియమాలు గాలికి వదలి మరిరెండువేలపైపాటకు మరొకనికి ఖాయపరచుకొనే పెద్ద మనుష్యులను గూర్చి వింటూ వుంటాము. ఇట్లా పెండ్లి పేరిట వీలైనంతడబ్బు కొట్టుకొని వచ్చే తల్లిదండ్రులమాటను (ఈవిషయంలో మట్టుకు) జవదాటనివారే ముప్పాతిక మువ్వీసం పెండ్లికొడుకులు ఉన్నంతలో వధూవరుల వయస్సు శీలం, రూపం, తెలివినంతలో ఇరువక్షాల (కుటుంబాల) సత్సంప్రదాయం కాబోయే దంపతుల వరుపు మర్యాదలతో బతుకగల జీవనాధారం. ఇవి వివాహానికి ప్రాతిపదికలని పెద్దలమాట. నేటికి అదంతాపోయి వివాహమనేది అంగడి సరుకుగా తయారవడమెంత శోచనీయం! వధువుకూడ నావలె చదువుకున్నదే కనుక కట్నం కోరకుండా నేనామెనే వరిస్తానని సాహసించే వరుడొక్కడు కానరాడు. ఉంటే కోటికొక్కడు. సద్వంశంలో పుట్టి మాతాపితల ఉత్తమ శిక్షణలో పెరుగుతూ పట్టపరీక్షలలో ఉత్తీర్ణురాలై వృత్తుంధ వృత్తిలో ప్రవేశించిన ఒక సుగుణవతికి రాకరాక ఒక వరుడు వచ్చాడట. ముందుగానే వరుడు అత్తవారివద్ద కొన్నివేలు గుంజకొని, 'నీవు పరాయి మగవాళ్ళతో మాట్లాడుతున్నావు కనుక నిఖానాకూ చెల్లు" అన్నాడట ఆ యువతితో. ఇంతవరకూ నిండింది దేశంలో పాపభాండం! నా చదువుకు ఖర్చుపడిన డబ్బంతా అత్తవారు నా కిచ్చుకోవలసిందే అనేవాడొకడు. రెండుకాలాలు వ్రాస్తామంటే పిల్లకుగాదు తనకే వ్రాయాలని తెంపుకొనేవాడు ఒకడు. పిల్లపేర వ్రాయిస్తే తరువాత ఆమెకు పూసిరాడకుండ చేసి తనపేర వ్రాయించుకొనేవాడు మరొకడు. కట్నం పేరిట తెచ్చుకొనిన చీటీ పాటికి పుట్టినింటనుండి అది ఇదితెమ్మని భార్యలను పీక్కుతినేభర్తలెందరు లేరు? వరకట్న విషవృక్షం కోళ్ళపాకాలివి. ఈ తల్లిదండ్రులకు వరకట్నాలబాధ తప్పించడానికిగాను అక్కడక్కడ ఆత్మహత్యలు చేసుకొనే ఆడపిల్లల ఉసురు ఎవరికి తగులుతుంది?

ఈ వైరితలను తుంచి వేసేది ఎవరో! ఎప్పటికో! సంఘంలో నేటికీ గడ్డు సమస్యగా కూర్చున్నట్లుంటుంది. అతి బాల్యవివాహాల క్రూర కర్మ కొంతకాలం నడిచింది. అదిక్రమంగా ఈనాటికి రూపుమాస్తోందంటే పులిమీద పుట్రలాగున దాని బలంకూడా తానేపోసుకొని ప్రళయతాండవం చేస్తున్నది ఈ వరకట్న పిశాచం.

మహిళాసమాజాల కర్తవ్యం

విద్యాభివృద్ధితోనే దురాచారాలు నిర్మూలం కావాలనడం సరే! మంచిమాటే. ఏదోవిధమైన సేవకావృత్తిలో రాకలు నాల్గు కొనడమేవరమావధిగాగల ఈనాటి వ్యాసంగంతో ఏమవుతుంది? వివేకం, హృదయవైశాల్యం విద్యకు మూలమైన నాడు సంఘం మొత్తంలో నీతి నిష్ఠలు నెల

శ్రీ తల్లాప్రగడ ప్రకాశరాయుడు

కొంటాయి. వైవాహికంలోని పవిత్రతను గుర్తించినవాడు డబ్బుశరతులు పెట్టడానికి వెరుస్తాడు. లజ్జపడతాడు. అవసరమైతే తల్లిదండ్రులమాట అను తోసివేసి వరకట్నాలను తిరస్కరించే యువకులు ఒకరికిద్దరు ఇద్దరికి ముగ్గురు బయలుదేరి నైతికబలం, ధర్మబలం చేకూర్చుకోవాలి.

స్త్రీ జనాభ్యుదయానికి ఇటీవల చాలచోట్ల ఏర్పడుతూన్న మహిళాసమాజాలు గట్టిగా తలచుకుంటే వరకట్న కుసంస్కారం కూలిపోయి నట్లే. అసలిది చిక్కరమైన స్త్రీసమస్యేకదా! అవి మగపిల్లల విషయంలో వరకట్న నిషేధం సమాజ ముఖ్యోద్దేశాలలో ఒకటి కావలెను. ఇంటు ప్రభుత్వానికి విందు బాధ్యత ఎప్పుడూ వుంది. ఇది సంఘసంస్కర్తల పనియని చెప్పే ప్రభుత్వాలు తమ పనికిమాలిన తనాన్ని తామే బుజాపుచేసుకుంటాయి. అంటే మట్టని శాసనాలు పుస్తకాలలో వ్రాసుకున్నంత మాత్రాన పని జరుగదు. చోరీ, దొమ్మీ, హత్య మొదలైన నేరాలవలెనే సంఘ దురాచారాలను మాన్పడానికి కంకణం గట్టుకొనని ప్రభువు ప్రజాద్రోహి అనబడతాడు.

భారతౌన్నత్యాన్ని మిన్నుముట్టించిన అశోకుని, శ్రీహర్షుని, రాజ్యాధిపతులనడంకంటే కేవలం లోకసేవకులనడమే సత్యం. వారు బ్రతికినది చచ్చినది ప్రజలకోసమే. వారి మహత్తరత్యాగాలు శిబి, హరిశ్చంద్రాదిపురాణ పురుషుల త్యాగాలకే సరిపోలుతాయి. కనుక ధర్మసాహసాలు కల రాజ్య నిర్వాహకులే ఈదేశానికిప్పుడు అవసరం. సర్వవిధాల కుంగి కృశించిన భారతదేశం అట్టిబలమైన సహాయంకోసమే ఎదురు చూస్తున్నది.

బెల్లం, కలకండలపై లెవీ విధించే సూచన

లోకసభలో శ్రీ థామస్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— బెల్లం, కలకండలపై లెవీని విధించే విషయమై ఆహార, ఆర్థిక శాఖల మధ్య చర్చలు కొనసాగుతున్నవని త్వరలోనే మంత్రివర్గం లెవీ విధింపుపై నిర్ణయం తీసుకోగలదని ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. యమ్. థామస్ లోకసభలో ప్రకటించారు.

శ్రీ మహావీర్ త్యాగి, మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, బెల్లం, కలకండలపై లెవీని విధించే విషయమై రాష్ట్రాలతో సంప్రదించామని, ఆర్థిక శాఖతో సంప్రదించిన పిమ్మట కొన్ని ప్రతిపాదనలను ఆహారశాఖ తయారుచేసిందని శ్రీ థామస్ వివరించారు.

చెరకు ఉత్పత్తిదారులకు ప్రభుత్వం అందజేసే ప్రోత్సాహం గురించి శ్రీ జశ్వంతలాల్ మెహతా ప్రశ్నకు సమాధానమిస్తూ, దేశంలో చెరకుధర అప్పుడే పెంచామని, ఇదికాక, ఉత్పత్తిదారులకు మరికొంత ప్రోత్సాహం యివ్వాలని ఆలోచిస్తున్నామని ఆహారమంత్రి శ్రీ పాటిల్ అన్నారు.

దొంగసారా ఉత్పత్తికి బెల్లాన్ని ఉపయోగించడంవల్లనే బెల్లంధర పెరిగినమాట నిజమేనా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా ప్రభుత్వం ఈ విషయమై దర్యాప్తు సాగిస్తున్నదని శ్రీ పాటిల్ సమాధానమిచ్చారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, పంచదార మిల్లులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రతిపాదన లేదని ఆహారమంత్రి స్పష్టంచేశారు. పంచదార ఉత్పత్తిని 33 లక్షల టన్నులనుండి 40 లక్షల టన్నులకు పెంచే విషయమై మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్టులో పంచదార గిరాకి వున్నందున ఐదు లక్షల టన్నుల మేరకు పంచదార ఉత్పత్తిని పెంచటం జాతీయ ప్రయోజనాల దృష్ట్యా మంచిదని ఆహారమంత్రి వివరించారు.

సహకార రంగాలలో పంచదార ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని శ్రీ పాటిల్ మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

అమెరికా, బర్మా, అరబ్ రిపబ్లిక్, ఇతర ఆగ్నేయాసియా దేశాలలో ధరలు అనుకూలంగా వున్నపక్షంలో బియ్యాన్ని దిగుమతిచేసుకోవడానికి ఇండియా ప్రయత్నించగలదని ఆహార వ్యవసాయ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. షిండే లోకసభలో ప్రకటించారు. దేశంలో 20 లక్షల టన్నుల మేరకు బియ్యాన్ని నిల్వచేయడానికి ఈ దేశాలనుంచి దిగుమతులను వినియోగించుకోవచ్చునని డిప్యూటీమంత్రి శ్రీ థామస్ సూచించారు. కొందరుసభ్యులడిగిన ప్రశ్నకుసమాధానమిస్తూ, అస్సాం, బీహార్, బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో ఆకలి చావులు సంభవించినమాట నిజంకాదని శ్రీ ఎ. ఎం. థామస్ ప్రకటించారు. అంతకుముందు ఆ యా రాష్ట్రాలలోఆహారధాన్యాల కొరతగురించి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ షిండే కొన్ని వివరాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మణిపూర్, త్రిపుర రాష్ట్రాలలో ఆహార ధాన్యాల కొరతవున్న ప్రాంతాలను గురించి ప్రకటన చెయ్యబడింది.

విజయవాడలో ఫొటోగ్రాఫర్ల సమావేశం

విజయవాడ, ఆగస్టు 27:— సౌత్‌ఇండియా ఫొటోగ్రాఫిక్ అండ్ ఎల్లైడ్ ట్రేడ్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు శ్రీ కె. కె. దాన్, శ్రీ పి. సి. కళ్యాణసుందరంగార్లు మొన్న ఆదివారంనాడు విజయవాడవచ్చి కృష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరు, నెల్లూరుజిల్లాలకు చెందిన సభ్యులతో వ్యాపార విషయాలపై చర్చలు జరిపారు.

డైరెక్టర్లు శ్రీ గరటయ్య, శ్రీ పి. రాధాకృష్ణమూర్తిగార్లతోబాటు, శ్రీవిస్. అప్పారావు, పి. వీరన్న, కె. వెంకటేశ్వరరావు ప్రభృతులు వారికి తమఇబ్బందులను వివరించారు.

సంఘంతరఫున ఒకబులిటెన్ నడపాలనీ, సంవత్సరానికి ఒకసారి అంతర్జాతీయ ఫొటోగ్రఫీ ప్రదర్శన నిర్వహించాలనీ తెలియజేస్తూ శ్రీ వీరన్న వారికి విజ్ఞప్తిని అందజేశారు.

మద్రాసులో కొత్త మంత్రివర్గం

గాంధీజయంతినాడు పదవీస్వీకారం

మద్రాసు, ఆగస్టు 27:— మద్రాసురాష్ట్ర కొత్త మంత్రివర్గం వచ్చేగాంధిజయంతి (అక్టోబరు 2)నాడు పదవీస్వీకారం చేస్తుంది.

కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సెప్టెంబరు 30 న సమావేశమై శ్రీ కామరాజ్ స్థానంలో కొత్తనాయకుని ఎన్నుకుంటుంది.

కొత్తమంత్రివర్గంలో ఎనిమిది మంది మంత్రులు వుంటారు. ఇప్పటి మంత్రుల సంఖ్య తొమ్మిది.

లేఖలు

స్వాతంత్ర్యోద్యమ చరిత్ర

ఆర్యా,

స్వాతంత్ర్యం సిద్ధించి 16 సంవత్సరములైనది. ఆంధ్ర రాష్ట్రంవచ్చి 10 సంవత్సరములు నిండింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఏడు సంవత్సరములైనది. 1953 సంవత్సరములో కేంద్ర ప్రభుత్వము, భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర వ్రాయుటకై రాష్ట్ర ప్రభుత్వములన్నిటిని ఆదేశించినది. మన ప్రభుత్వం 1956 సంవత్సరంలో యీ పనికై ఒక కమిటీని నియమించింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడేవరకు స్వర్గీయ త్రిపురనేని గోపీచంద్‌గారు యీ కమిటీకి కన్వీనరు. అంతవరకు కొంత పని జరిగినట్లు తెలుస్తున్నది. 1957 సంవత్సరంలో విద్యాశాఖ మంత్రి యీ కమిటీని మార్చిమరికొంత మందిని చేర్చినారు. ఈ కమిటీ యింతవరకు పని చేసినట్లు తెలుస్తున్నది. కాని, యింతవరకు యీ చరిత్రలో ఒక్క భాగమైనను ప్రచురించినట్లు లేదు. ఈ కమిటి ఏమిచేయు చున్నది, ఎట్లు పని చేయుచున్నది, ఎవరికి తెలియదు.

స్వాతంత్ర్యం, సేవ, దేశాభిమానము లేని వ్యక్తులను కొంతమందిని యీకమిటీలో వేశారు. విషయ సేకరణలో అనుభవముగాని, ఉద్యోగ బాధ్యతగాని తెలియని ముక్కుపచ్చలారని కాలేజీ కుర్రవాని కొకనిని విషయ సేకరణ బాధ్యత యిచ్చిరి. సుమారు 10 లక్షల రూపాయలకు పైగా ఖర్చు పెట్టినట్లు తెలుస్తున్నది. ఆంధ్ర జిల్లాలతో ఎట్టి పరిచయముగాని, అభిమానముగాని లేని ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు చెందిన ఒక మహమ్మదీయ సోదరుని యీ కమిటీకి కన్వీనరుగా నియమించారు.

మన రాష్ట్రంలోని కొన్ని జిల్లాలు, తాలూకాలలో ఆయా కాంగ్రెసు కమిటీలు, అట్టి చరిత్రలను తొందరనే ప్రచురించి యున్నవి. అస్సాం, బీహారు, మహారాష్ట్ర మొదలగు యితర రాష్ట్రములు వారి చరిత్రలను కొన్ని సంవత్సరముల క్రిందటనే ప్రచురించినవి. మన రాష్ట్రం చరిత్రలో ఒక్క భాగమైనను యింతవరకు ప్రచురించక పోవుటకు కారణం తెలియదు. 10 లక్షల రూపాయలు ఎందుకు ఎట్లు ఖర్చు చేసినారో తెలియదు.

ఈ విషయమై శ్రద్ధ వహించి యీ పనిని త్వరలో పూర్తి చేయించవలసినదిగా విద్యా శాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు గారికి నా ప్రత్యేక ప్రార్థన.

—మాగంటి బాపినీడు. (మద్రాసు)

అధికమాస నిర్ణయం

ఆర్యా!

ఈ సంవత్సరము కొన్ని పంచాంగములలో ఆశ్వయుజ మాసము అధిక మాసమని, మరి కొన్ని పంచాంగములలో కార్తీకమాసము అధిక మాసమని పంచాంగ కర్తలు వ్రాసినారు. ఇలా పలువిధములుగా వ్రాయుటవలన అధికమును విషయములో ఏది ఆచరించవలెనో, ఏది ఆచరించ నక్కరలేదో తెలియుటలేదు. పండుగల విషయములో గూడ దసరా పండుగలు కొంతమంది సెప్టెంబరునెల అని, మరి కొంతమంది అక్టోబరు నెల అని వ్రాసినారు. కాన దయవుంచి ప్రముఖ పంచాంగకర్తలు పై సందేహము పత్రికా ప్రకటనద్వారా వివృత్తి చేయవలసినదిగా కోరుచున్నాను.

కూచిభొట్ల వెంకటేశ్వర్లు,
రాజమండ్రి.

దేవీ నవరాత్రములు, దీపావళి చేసుకొనవలసిన దేమాసంలో?

ఆర్యా,

ఈ సంవత్సరము ఆశ్వయుజ మధికమాసము, దానిని సంసర్పాధికమాసమనిరి. తరువాతిదినిజ ఆశ్వయుజము. మార్గశిర పుష్యమాసములు కలసి అంహస్పతిమాసమైనది. సాధారణముగా వచ్చుచుండెడి అధికమాసములకు మలమాసమనియు, నపుంసక మనియుకూడ పేర్లు గలవు. కాని సంసర్పాధికమాసమట్టిది కాదని, శుద్ధమైనదని కొన్ని ధర్మశాస్త్రగ్రంధములందు కన్పడు చున్నది. కనుక దేవీ నవరాత్రములు, దీపావళి మొదలుగుపండుగలు సంసర్పాధికాశ్వయుజము నందే చేయవలెనని కొందరను చున్నారు. శ్రీ చింతలపాటి వారి పంచాంగములోసంసర్పాధిక మాసమెప్పుడును అరువది రోజులుగా వుండరాదని ప్రమాణ వాక్యమును చూపించి, ఆశ్వయుజ మొకే మాసముగ వ్రాసి మార్గశిర మధికమాసముగ వ్రాసినారు. కనుక పై పండుగ లెప్పుడు చేయవలెనో తెలియ కున్నది.

మామూలుగా ప్రత్యాబ్దికములను అధిక మాసములో సంకల్ప శ్రాద్ధముచేసి, నిజ మాసములో పూర్తిగా పెట్టు ఆచారము కలదు. సంసర్పాధికమాసమున పిండప్రదానముతో సహా పూర్తి శ్రాద్ధముపెట్టవలెనని కన్పడు చున్నది. కనుక సంసర్పాధిక మాసములో పూర్తి శ్రాద్ధము పెట్టవలెనా? సంకల్ప శ్రాద్ధముచేసిన చాలునా? సంసర్పాధికములో పూర్తి శ్రాద్ధము పెట్టిన, నిజ మాసములో పెట్టవలెనా? మానవలెనా? రెండు మాసములలో పూర్తి శ్రాద్ధము చేయుట ప్రత్యవాయజనకమా?

ఈ సందేహములను పీఠాధిపతులుకాని, పంచపన్నధార్మికులుకాని పండిత పరిషత్తు నేర్పాటు చేసి ధర్మ నిర్ణయముచేసి లోకమున కెరుకపరుప ప్రార్థన.

ధర్మ శర్మాభిమాని.

హైదరాబాద్ కార్పొరేషన్ ఆదాయం

అభివృద్ధి చేయడానికి కౌన్సిలర్లు సహకరించాలని ఆర్థికమంత్రి సలహా

హైదరాబాద్, ఆగస్టు 27:— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్‌తో జంటనగరాలకు చెందిన కౌన్సిలర్లు అందరూ హృదయపూర్వకంగా సహకరించి, కార్పొరేషన్ ఆదాయాన్ని అభివృద్ధిచేసి, పాతబస్తీ పారిశుద్ధ్యాన్ని పెంపొందించాలని ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు సలహాయిచ్చారు.

అంబర్‌పేటలో వరదబాధితుల పునరావాస కేంద్రం శంకుస్థాపన మహోత్సవానికి మంత్రి అధ్యక్షత వహించారు. పదవినుంచి విరమించనున్నమేయరు శ్రీమతి కుముదినీదేవి గుణగణాలను మంత్రి కొనియాడారు. కార్పొరేషన్ అభివృద్ధికి ఆమె కృషిచేసినదని చెప్పారు. నగరంలో గృహనిర్మాణ సమస్యను పరిష్కరించడానికి తగుపథకాన్ని కార్పొరేషన్ తయారుచేయాలని మంత్రి సూచించారు. పాతబస్తీలో మురికిపేటలను నిర్మూలించే కార్యక్రమాన్ని అమలుపరచవలసిందిగా మంత్రి కొత్త కమిషనర్‌కు సూచించారు.

అంతకుముందు వరదబాధితుల పునరావాస కేంద్రానికి శ్రీమతి కుముదినీదేవి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు రెండులక్షలరూపాయలమేరకు గ్రాంటుమంజూరు చేసినందుకు ప్రభుత్వానికి ఆమెకృతజ్ఞత తెలిపారు.

క్రిందటి వర్షాకాలంలో జంటనగరాలలో వరదబాధలకుగురైన దాదాపు రెండువందల కుటుంబాలకు ఈ కేంద్రంలో వసతి ఏర్పడగలదు.

రెవిన్యూమంత్రి శ్రీరామచంద్రారెడ్డి, రవాణా మంత్రి శ్రీ గురుమూర్తి సమావేశానికి హాజరయారు.

డిప్యూటీమేయర్ శ్రీ జయాచారి స్వాగతం చెప్పారు. స్థాయీసంఘం అధ్యక్షుడు శ్రీ బలరామ్ అభినందనలు తెలిపారు.

కామరాజ్ పథకం ఆదర్శమైనది

ఆచార్య వినోబా భావే ప్రశంస

కలకత్తా, ఆగస్టు 27:—కామరాజుపథకం అమలు జరుగుతున్నందుకు ఆచార్య వినోబాభావే తన హర్షాన్ని ప్రకటించారు. ఆ పథకం మంచి ఆదర్శవంతమైనదని ఆయన అన్నారు.

ప్రజలతో కలిసిమెలసి బాధ్యతలు గలకాంగ్రెస్ నాయకులు పనిచేయాలనే సిద్ధాంతానికి కాంగ్రెస్ అగ్రనాయకులు అంగీకరించడం గొప్పవిషయం అని ఆయన అన్నారు.

బాలసూర్ జిల్లాలోని బిలియపాల్‌లో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలోమాట్లాడుతూ ఆయన ఒక ఉద్యోగంలో ఉన్న వ్యక్తిని ఒత్తిడి చేసి మరొక పనిలోనియమించడంఅర్థంలేని పని అన్నారని కూడా ఇక్కడగల సర్వోదయ కార్యాలయం ప్రకటించింది.

మంత్రి పదవులను వదిలినవారు ఆర్థికంగా తక్కువస్థాయిలో వుండే ప్రజలతో కలిసిమెలసి పనిచేయాలనీ, పార్టీ ఆఫీసులలోకూర్చోవడం గాక దేశాభ్యుదయానికి కృషిచేయాలనీ శ్రీ భావే చెప్పారు.

మాణిక్య వీణ

ఏమిటో, ఎక్కడో, ఏవో పూర్తిగా చెడిపోయినట్లున్నది.

ఎక్కడ ఏ మర తొలగిపోయిందో, ఏది పదునయిపోయిందో సరిగా తెలియదు.

కాని, మొత్తంమీద మన జాతీయ జీవనంలో ఏదో చిత్రమైన మార్పు వచ్చింది.

కాకపోతే పశ్చిమవంగప్రాంతంలో రోజుకు ఏడుగురు ఆత్మహత్య ఎందుకు చేసుకుంటున్నట్టు?

వా రందరికీ ఏవో కారణా లున్న వన్నమాట నిజమే.

అందులో మనస్థిమితం తప్పడం, తీరని రోగాలు, ప్రేమభంగాలు, ఆర్థికమైన ఇబ్బందులు ముఖ్యమైనవే కావచ్చు.

అయితేమాత్రం వీటితో ఇలా ఇంతమంది రోజూ ఆ చిన్న రాష్ట్రంలో అలా చేతులారా తమ్ము తాము చంపుకోవాలా?

అవి తీరే అవకాశమే ఇక లేదేమో నన్న దారుణమైన నిస్పృహ పూరికే పుట్టుకొనివస్తుందా?

ఎక్కడమాత్రం ఏవో సమస్య లుండవనా?

అసలు ఆర్థికమైన ఇబ్బందులతో మనుషులు చచ్చేంతటి దుస్థితి ఎందుకు రావాలి?

తుదకు మనస్థిమితం మాత్రం ఎందుకు తప్పుతుంది?

అందుకు బోలెడు కారణాలు ఉండనే ఉంటాయి.

వాటినీ, అలాంటివాటినీ తొలగించే ఉపాయం లేదా?

కనీసం వానిని తొలగించేందు కేదో జరుగుతున్నదన్న విశ్వాసం—లోకం, జీవితం, తనతోబాటు బాగుపడుతుందన్న నమ్మకం — కనీసం జనంలో నెలకొంటే, నెలకొనే అవకాశం ఉందనుకుంటే ఏందు కిలాంటి సంఘటనలు ఇంతగా జరుగుతాయి?

* * *

ప్రతివిషయాన్నీ వివరించడానికి రెండురకాల దృక్పథాలు ప్రాతిపదిక అవుతాయి.

ఒకటి మనిషి, వాని మనసూ చెడిపోతూఉంది. వాడూ, వాని మనసూ బాగుపడాలి. అంతకంటె ఎవరు చేయగలది లేనేలేదు.

ఇదొక రకం.

రెండవది — అసలీ పరిస్థితులు దారుణంగా పరిణమిస్తున్నవి.

వానిని మార్చాలి. ఆ మార్పు మనిషినీ, మనస్సునూ ఉత్తేజపరచాలి.

పరిస్థితుల నిలా ఉంచి వానిని మారమంటే మారరు.

జీవితాన్నీ, లోకవృత్తాన్నీ ఇంతకుపై సరిగా నడిపితే అందరికీ న్యాయం ఎప్పుడో జరిగి తీరుతుంది — అన్న నమ్మకం ఏర్పడేలా పరిస్థితులు మారుతూ వస్తుంటే జనంలో నైరాశ్యం పెరగదు.

మనిషిని మారమనడం సరే, మారవలసిందే.

కానీ, వానికి నిత్యజీవితావసరాలలో అత్యవసరమైనవే అమర్చలేకపోతే, కొందరు వానిని అతి సులువుగా ఏఅన్యాయంతో సంపాదిస్తున్న లక్ష్మీ, ఆగీ ఉన్నట్లు కనుపించకపోతే మరి వాడుమాత్రం అన్యాయానికి దూరంగా ఎలా ఉంటాడు?

* * *

ఇలాంటప్పుడే జనంలో విపరీతమైన మనోవైకల్యాలు పైకి వస్తాయి.

ఎవరో చేతనైనవారు తెగబడి అందరిలాగే అన్యాయమో, న్యాయమో తామూ చేసి, తామూ నవాబుదర్జా వెలిగిస్తారు.

లేనివాడూ, అలా ఎన్నటికీ కాలేననుకునేవాడూ ఇలా నిరాశానిస్పృహలతోడై ఆత్మహత్యకు పాలుపడతాడు.

కాదూ, నిర్వ్యాపారి అయిపోయి మూల కూచుంటాడు.

అదీకాదూ, అందరూ మారాలనో, లోకం బాగాలేదనో అంటూ లోక వినాశకుడైపోయి కాళ్ళు ఆకాశంపైపు తేలవేస్తాడు.

మరి ఎవరికి వారికి మీరు మారండంటే, ఎవరికివారు మారడం తప్ప ఇంకో విమోచన మార్గం లేదనేట్టుంటే మరి ఈరాజకీయాలు, ఈ సాంఘికాలు, ఈ మూపిలా, టాకీలా పెద్ద లందరూ ఆడడం, ఆడించడం దేనికి?

* * *

మనిషి కేవలం పరిస్థితులచేతి కీలుబొమ్మ కాకపోవచ్చు?

అలాగే మనిషి కేవలం సర్వతంత్రస్వతంత్రుడూ కాడు.

పరిస్థితులు వానిని బలంగా ప్రభావితుని చేస్తాయి.

ఎక్కడో ఎవరో అలా కానీకుండా ముందుకురికి ఈ మనిషినే ఉపయోగించి పరిస్థితులను మారుస్తారు.

అప్పుడు సామాన్యులూ మారడం ఆరంభిస్తారు.

అదేం లేకుండా ప్రతిదానికీ మీరు మారాలంటే, ఇక మీ రుండడం దేనికి?

మఠాలు, ప్రవక్తల్లూ, ఆధ్యాత్మిక ప్రవచనాలూ, ప్రబోధాలూ, వేదాంతాలూ ఇలాంటివెన్నో మనిషినీ, మనసునూ మార్చాలని ప్రయత్నించేవి ఉన్నవి.

అవే ఆ పని చేతగాక మారి, మారి అవన్న పడుతున్నవి.

మరి వానిపాటి కవి రంగంలో, ఆ దారిలో పని చేస్తుండగా— మరి దొరతనం, శాసనాలవగైరా అది భౌతికశక్తులూ మరి మరో దారిన పని చెయ్యనవసరం లేదా?

* * *

ఎంతసేపటికీ ప్రవక్తల్లా ప్రవచించడంలో మునిగిపోక, పరిస్థితులను బాగుపరచి, ఆ మనిషిలో రానున్న మార్పునకు తగినవాతావరణం కల్పించడంకోసం ఇవన్నీ పనిచెయ్యవలసిన అవసరం లేదా?

ప్రతి అవినీతికీ ముందు సకలరోగ సంజీవనిలా మనిషి పాడైపోయాడు. వాడు బాగుపడా లంటూ కూచుంటే లాభం లేదు.

మరి సమాజం ఏదో దుర్భరమైన విచిత్ర విపరీత మనస్తత్వంలోనికి జారిపోతున్నది.

ఇప్పటికే విపరీతమైన నైరాశ్యం, నిస్పృహ ఇక మరింత పెరిగిపోతే ఇక ఈ మామూలు మనిషిని బాగుపరచడం అసాధ్యమైపోయే దశ రావచ్చు.

అలా రాకుండు గాక!

—విశ్వం

దక్షిణ వియత్నాంకు అమెరికా తీవ్రహెచ్చరిక

బౌద్ధులపై హింసాకాండను విరమించాలని సూచన; ప్రెసిడెంట్ దియమ్ సోదరుడు అధికారాలను హస్తగతంచేసుకున్నట్లు వార్త

(ఆంధ్రప్రభ ప్రతినిధి) సింగపూర్, ఆగస్టు 27:— బౌద్ధులపై అత్యాచారాల ఫలితంగా అల్లకల్లోలమై వున్న దక్షిణ వియత్నాంలో తిరిగి మామూలుపరిస్థితిని నెలకొల్పాలని పక్షంలో తీవ్ర పరిణామాలకు గురికావలసివుంటుందని ప్రెసిడెంట్ దియమ్‌కు అమెరికా తీవ్రహెచ్చరిక చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

వాషింగ్టన్ హెచ్చరిక పరోక్షంగా చేయబడినప్పటికీ దీనిఫలితంగా దక్షిణ వియత్నాం. అమెరికా సంబంధాలు కొంతవరకు బెడిసాయి. నిన్ననే అమెరికా కొత్త రాయబారి హెన్రీ కాబట్ లాడ్జ్ తన అధికారపత్రాలను ప్రెసిడెంట్ దియమ్‌కు సమర్పించారు.

ప్రెసిడెంట్ దియమ్ వాషింగ్టన్ సలహాలను పెడచెవినిపెట్టి బౌద్ధులపై నిర్బంధ విధానాన్ని కొనసాగించే పక్షంలో అమెరికా ఎట్టి చర్యలు తీసికోగలదో ఇప్పుడే చెప్పడం కష్టం. బహుశా ప్రెసిడెంట్ దియమ్ చర్యలు ప్రతీకారంగా అమెరికా తన సహాయాన్ని తగ్గించవచ్చు. దక్షిణ వియత్నాంలో ప్రజాస్వామిక విధానం అమలు జరగాలని, బౌద్ధులపై నిర్బంధ విధానాన్ని సడలించి, వీలయితే తన సోదరుడు ఎన్‌గోదిన్ పలుకుబడినుండి ప్రెసిడెంట్ దియమ్ ఎంత వరకు బయటపడగలరని అమెరికా భావిస్తున్నది.

కాని ప్రెసిడెంట్ దియమ్ చేతుల్లో అధికారం లేదని, అతని సోదరుడు ఎన్‌గోదిన్ హువు అప్పుడే అధికారాలను హస్తగతంచేసికొని పరిపాలన సాగిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. తన సోదరుని ఉత్తరువుపై సంతకాలు చేయడం తప్ప ప్రెసిడెంట్ దియమ్‌కు మరెట్టి అధికారం లేదని వార్తలు వస్తున్నాయి. మంత్రివర్గంనుండి దియమ్ పూర్తిగా ఏకాకిఅయినందున తనసోదరుని సహకారంలేనిదే దియమ్ పరిపాలన కొనసాగించే స్థితిలో లేరట.

దియమ్ సోదరునిచే అధికారాల హస్తగతం

త్వరలోనే దియమ్ సోదరుడు బాహాటంగా అధికారాన్ని చేపట్టవచ్చునని సైగాన్‌లో వదంతులు వ్యాపించాయి. అనేక ప్రభుత్వ భవనాలనుండి ప్రెసిడెంట్ దియమ్ చిత్రాలు మాయమవుతున్నాయి. అప్పుడే దియమ్ సోదరుని చిత్రాలను ఆఫీసులలో అలంకరిస్తున్నారు.

ఇటీవల బౌద్ధులపై అమలు జరిగిన దారుణ హింసాకాండకు ప్రెసిడెంట్ దియమ్ సోదరుడే ప్రధానకారకుడు. బౌద్ధులపై కాల్పులు జరుపవలసిందని ఉత్తరువు చేసినది ఈ ప్రబుద్ధుడే. ప్రెసిడెంట్ దియమ్‌కు ఈవిషయం తెలుసు. బౌద్ధ దేవాలయాలపై దాడులు జరిగించవలసిందని జారీచేసిన ఉత్తరువు చివరకు సేనానాయకులకుకూడా విభ్రాంతి కలిగించింది.

ప్రస్తుతం వియత్నాం అంతటా పైకి ప్రశాంత పరిస్థితి నెలకొనివుంది. వైమానిక దళం ప్రెసిడెంట్ దియమ్‌పట్ల విశ్వాసాన్ని ప్రకటించలేదని, అందుచేత యుద్ధ విమానాలను కదలకుండా ఎక్కడ కక్కడే నిలిపివేశారని వార్తలు వస్తున్నాయి.

ప్రెసిడెంట్ దియమ్‌కు మరికొందరు మంత్రులు రాజీనామాలను సమర్పించే అవకాశం వుంది. అమెరికా రాయబారి హెన్రీ కాబట్‌లాడ్జి ఒకటి రెండు రోజులలో తిరిగి ప్రెసిడెంట్ దియమ్‌ను కలుసుకునే సూచన వుంది.

అమెరికా రాయబారికి కొందరు విద్యార్థులు రహస్యంగా ఒక ఉత్తరాన్ని అందజేశారు. ఇందులో "ప్రెసిడెంట్ దియమ్‌కు వ్యతిరేకంగా పోరాడవలసిన బాధ్యత మీకు అప్పగిస్తున్నాము." అని వుంది.

సైగాన్‌లో వందలాది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దయెత్తున విద్యార్థులు ప్రదర్శన జరుపగలరని పసిగట్టి పోలీసు అధికారులు అకస్మాత్తుగా యూనివర్శిటీపైన, కాలేజీలపైన దాడులుచేసి అరెస్టులు సాగించారు.

కెన్నెడీ సందేశం

ప్రెసిడెంట్ కెన్నడీనుండి హెన్రీకాబట్‌లాడ్జి ఒక సందేశాన్ని ప్రెసిడెంట్ దియమ్‌కు తీసికొని వెళ్ళారని న్యూయార్క్ టైమ్సు పత్రిక ప్రకటించింది.

దక్షిణ వియత్నాం ప్రభుత్వం నెమ్మదిగా ఉద్రిక్త పరిస్థితిని సడలించడానికి చర్యలు తీసుకోవచ్చునని త్వరలోనే నిర్బంధంలోవున్న బౌద్ధులను విడుదలచేయవచ్చునని తెలుస్తున్నది.

దక్షిణ వియత్నాంతో దౌత్య సంబంధాలను తెగ తెంపులు చేసుకోవాలని కంబోడియా పార్లమెంటు తీర్మానించింది. కంబోడియా సరిహద్దులను దక్షిణ వియత్నాం సైనికులు పదే పదే ఉల్లంఘిస్తువుండున ఈ చర్యలు తీసికోవాలని కంబోడియా పార్లమెంటు సూచించింది.

నిర్బంధంలో వున్నవారిలో ఏడుగురు బౌద్ధులు నిరాహారదీక్ష ప్రారంభించారని సింగపూర్ చేరిన వార్తలు తెలుపుతున్నాయి. సైగాన్ నగరంలో నిన్న సుమారు రెండువేలమంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారట.

అమెరికా నిశితవిమర్శ

వాషింగ్టన్, ఆగస్టు 27 :— దక్షిణ వియత్నాం అంతటా గతవారం బౌద్ధ దేవాలయాలపై జరిగిన దాడులలో దక్షిణ వియత్నాం సేనానాయకులకు, సంబంధంలేదని స్పష్టమయిందని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది. బౌద్ధ దేవాలయాలపై దాడుల విషయం దక్షిణ వియత్నాం సేనానాయకులకు తెలియదని, విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

కాని, దేశంలో సైనిక శాసనాన్ని ప్రవేశపెట్టడం సముచితమేనని సేనానాయకులు సమర్థించారని సైనికశాసనాన్ని అమలు జరుపడంవల్ల బౌద్ధుల ఆందోళనవల్ల ఏర్పడిన విషమ పరిస్థితిని పరిష్కరించవచ్చునని వీరు భావించారని విదేశాంగశాఖ ప్రతినిధి వివరించారు.

ప్రెసిడెంట్ దియమ్ విధానాలకు నిరసనగా

వాషింగ్టన్‌లోని దక్షిణవియత్నాం రాయబారి కార్యాలయానికి చెందిన ఉద్యోగులు అందరూ రాజీనామా యిచ్చారు. దక్షిణ వియత్నాం రాయబారి గతవారం రాజీనామా యిచ్చారు.

శ్రీ నెహ్రూకు మహాబోధిసంఘం విజ్ఞప్తి

ఢిల్లీ, ఆగస్టు 27 :— దక్షిణ వియత్నాం బౌద్ధుల హక్కుల రక్షణకు జోక్యం కలుగజేసుకోవాలని ప్రధాని నెహ్రూకు ఇండియాలోని మహాబోధిసంఘం విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి మహాబోధిసంఘం తన విజ్ఞప్తిని పంపింది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి దక్షిణ వియత్నాం పరిస్థితులపై దేశం నలుమూలలనుంచి అనేక సంస్థలు, పార్టీలు విజ్ఞప్తులను పంపినవి.

కెన్నెడీకి క్రుశ్చేవ్ సందేశం

వాషింగ్టన్, ఆగస్టు 27:— సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌నుండి ఒకసందేశాన్ని ప్రెసిడెంట్ కెన్నెడీకి వాషింగ్టన్‌లోని రష్యన్ రాయబారి అనటోలీ డోబ్రినిన్ నిన్న అందజేశారు. గత వారమే డోబ్రినిన్ రష్యాలో రెండు నెలలు విశ్రాంతి తీసికొని తిరిగి వాషింగ్టన్ వచ్చారు.

విలేకరులతో మాట్లాడుతూ అమెరికా రష్యా సంబంధాల అభివృద్ధికి తీసికోవలసిన చర్యల గురించి ప్రెసిడెంట్ కెన్నెడీతో చర్చించానని డోబ్రినిన్ వెల్లడిచేశారు.

మాస్కోలో ఇటీవల కుదిరిన అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒడంబడికపట్ల క్రుశ్చేవ్ తన సందేశంలో సంతృప్తిని వెలిబుచ్చారు. అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్, కొందరు సెనేటర్లు ఇటీవల రష్యాను సందర్శించడం ఉపయోగకరంగా వున్నదని క్రుశ్చేవ్ పేర్కొన్నారు.

సమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో అమెరికాను దర్శించినప్పుడు రెండు దేశాల సంబంధాలలో తాజా పరిస్థితిని గురించి చర్చించాలన్న అభిలాషను కెన్నెడీ వెలిబుచ్చారని డోబ్రినిన్ పేర్కొన్నారు. క్రుశ్చేవ్ స్వయంగా సమితి సమావేశాలకు హాజరు కాగలరా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ ప్రశ్నకు సమాధానమిచ్చే స్థితిలో లేనని అన్నారు.

పాట్నా, ఆగస్టు 26:— సింద్రీ ఎరువుల కర్మాగారం ప్రాంతంలో 5 గురుకన్న ఎక్కువ మంది గుమికూడటంగాని, సమావేశం కావడం గాని కూడదని ధన్‌బాద్ సబ్‌డివిజనల్ ఆఫీసరు నిషేధపు ఉత్తర్వులను నిన్నటినుంచి అమలు జరిపారు. ఈ ఉత్తర్వులు 15 రోజుల వరకూ అమలులో వుంటాయి.

ఆంధ్ర, మద్రాసు మార్కెట్లలో 30 శాతం ధాన్యంధర పెరుగుదల

ఆంధ్రప్రభుత్వ విధానమే ఈ పరిస్థితికి కారణమట

(ఆంధ్రప్రభ విలేఖరి) మద్రాసు, ఆగస్టు 27:— ఆంధ్ర, తంజాపూర్ మార్కెట్లలో గత పదిహేను రోజులలోనే ధాన్యంధర 30 శాతం హెచ్చింది. మద్రాసు నగరానికి ఆంధ్ర ప్రాంతంనుండి బియ్యం సరఫరా కావడంలేదని, బియ్యం కొరత కృత్రిమంగా సృష్టిస్తున్నారని, ఆంధ్రప్రాంతంలో ధాన్యాన్ని దాచి పెడుతున్నారని వార్తలు వస్తున్నాయి.

తంజావూరు మార్కెట్‌నుండి కేరళకు ఎగుమతి చేసే బియ్యంధర బాగా పెరిగిపోయింది. ఉదాహరణకు 38 రూపాయలకులభిస్తున్న చిన్న బస్తా బియ్యం ధర 50 రూపాయల వరకు పెరిగిందని వర్తకులు చెపుతున్నారు. చివరకు ఈ రేటుకు కూడా కావలసినన్ని బియ్యం లభించడం లేదు.

ముఖ్యంగా మేలురకం బియ్యం, ధాన్యం కొరత స్పష్టంగా కనిపిస్తున్నది.

మార్కెట్‌లో బియ్యంధర పెరగడానికి కారణం ఆగస్టు 12 వ తేదీన ఆంధ్ర ప్రభుత్వం బియ్యం రవాణాపై చేసిన ప్రకటన కారణమని వర్తకులు ఆరోపిస్తున్నారు. ఇంతవరకు దక్షిణ మండలం వెలుపలకు బియ్యం రవాణాపై నిషేధం అమలు వుండేది. కాని బెంగాల్, తూర్పు మండల రాష్ట్రాలకుబియ్యం ఎగుమతికి ఆంధ్రప్రభుత్వం అనుమతి యిచ్చింది. బెంగాల్, తూర్పు మండల రాష్ట్రాలలో బియ్యంధర ఇక్కడకంటె 50 శాతం హెచ్చు. ఆంధ్రప్రభుత్వం ప్రకటన వెలువడిన వెంటనే ధాన్యంధర చకచకా పెరగడం ప్రారంభించింది.ఇంతవరకురహస్యంగా బెంగాల్‌కు సాగుతున్న బియ్యంరవాణా ఆంధ్రప్రభుత్వ ప్రకటనతో చట్టబద్ధ మయింది.

దక్షిణ మండలంలోను, మద్రాసు ప్రాంతంలోను ఈ మూడు నెలలలోను బియ్యం కొరత ఎక్కువగా వుండవచ్చునని వర్తకులు ఆందోళన ప్రకటిస్తున్నారు. ఆంధ్రప్రభుత్వ ప్రకటన దక్షిణ రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానానికి విరుద్ధమని వర్తకులు ఆరోపిస్తున్నారు. దక్షిణ మండలం మిగులు రాష్ట్రాలతో తరుగు రాష్ట్రాలను కలిపి ఏర్పాటుచేయబడిందని, బెంగాల్ రాష్ట్రానికి అవసరమయితే ప్రభుత్వనిల్వలనుండి ఎగుమతి చేసివుండవలసిందని వర్తకులు భావిస్తున్నారు.

ప్రజా సేవకై అగ్ర నాయకుల పదవీత్యాగం

కాంగ్రెస్ ఔన్నత్యానికి నిదర్శనమని శ్రీ కృష్ణమీనన్ అభిభాషణ

బెంగుళూరు, ఆగస్టు 27:— కామరాజ్ పథకంపై ప్రధాని అనుసరిస్తున్న వైఖరి, పదవులలో ఉన్న అగ్రనాయకులు పదవులు పరిత్యజించి దేశసేవకై సన్నద్ధులు కావడం కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహించిన జాతీయ ఉద్యమం తాలూకు గొప్పతనాన్ని ఋజువు పరుస్తున్నవని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న సాయంత్రం ఇక్కడ ఉద్ఘాటించారు.

మైసూర్ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ కమిటీవారి అధ్వర్యాన నిన్నసాయంత్రం ఇక్కడ బసవనగుడిలో ఏర్పాటుచేయబడిన ఒక బహిరంగ సభలో శ్రీ మీనన్ ప్రసంగించారు. జాతీయ ఉద్యమం అందించే పిలుపుకు ఇలాంటి చైతన్యం, ఉత్సాహం, ఇంతటి దేశభక్తి కనుపించడం సర్వవిధాల పురోగమింపచేశక్తి దానికి కలదని, దేశాన్ని ఇప్పటికంటె ఇంకా మహత్తరంగా అదిముందుకు నడిపించ గలదని విస్పష్టమవుతున్నదని ఆయన తెలియజేశారు.

అటుపార్లమెంటు హాలులోను, ఇటు ఇతర ప్రదేశాలలోను ముందు ఏంజరుగనున్నది, దేశం ఏంకానున్నది అనువిషయాలపై సాగుతున్న ఊహాగానాలను శ్రీ మీనన్ ఖండించారు.

ప్రధాని తాముతప్పుకుంటామని తెలియజేశారని, అయితే ఇతరులు అలా వీలులేదని పట్టుబట్టారని, దానివల్ల ఆయన అలాగే కార్యభారం పైనవేసుకొనవలసి వచ్చిందని ఆయన అన్నారు.

"ప్రధానికి ఎంతోధైర్యం, దృఢసంకల్పం, అవగాహనశక్తి అవసరం తరువాత చర్యతీసుకోడానికి. అటుసరిహద్దులో శత్రువు, ఇటుదేశంలో ఆర్థికప్రణాళికల పరిస్థితి ఉన్న ప్రస్తుతసమయంలో నావనునడిపే నావికునికి గమనాన్ని మార్చడం చాలా కష్టంతోను చిక్కులతోను కూడిన పని. ఆవిషయం ప్రధానికి తెలుసు. అయినా కూడా ఆయన తమసహచరులను అడిగి వారి రాజీనామాలను అంగీకరించారు. ఇందులో ఒత్తిడి ఏమాత్రంలేదు. పదవుల్లో ఉన్న అగ్రనాయకులు ఇష్టపూర్తిగా పదవులు త్యజించడానికి సన్నద్ధులైనారు. ఇదిచాలాగొప్పవిషయం" అని వివరించారు శ్రీ మీనన్.

ప్రపంచం అంతటాను, ఇండియా లోపల జరుగుతున్న మార్పులను, వాటి విలువలను, ప్రాధాన్యతను విద్యార్థులు ఎప్పటికప్పుడు గమనిస్తూ అవగతం చేసుకోడం అవసరమని ఆయన ఉద్బోధించారు. ప్రజాస్వామిక సోషలిస్టువ్యవస్థ మనలక్ష్యమని, దేశమునుగడకు అదే ఆధారమని పేర్కొన్నారు. దారిద్ర్యంతో, వ్యత్యాసాలతో దేశం, ప్రజలు మనగలగలేరని అన్నారు.

ప్రణాళికా బద్ధమైన వ్యవస్థకు వ్యతిరేకంగా స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యం. ఆర్. మసాని వైఖరిని శ్రీ మీనన్ నిశితంగా విమర్శించారు. ప్రజాస్వామ్యము, సోషలిస్టుపద్ధతి సమాజము పరస్పరం అవినాభావ సంబంధం కలవని, ఒకటి లేకుండా మరొకటి లేదని, ఆధునిక యుగంలో ఏజాతికూడా ప్రపంచ శాంతితో సంబంధంలేకుండా మనజాలదని శ్రీ మీనన్ వివరించారు. జాతీయ ఉద్యమానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ దేశ నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలను సరియైన దృష్టితో అవగతంచేసుకుని ప్రతి ఒక్కరూ ఇందులో తమ పాత్రను నిర్వహించాలని విద్యార్థులకు సలహా ఇచ్చారు.

మైసూర్ ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ డి. యం. సిద్దయ్య సభకు అధ్యక్షత వహించారు.

వియంటియేన్, ఆగస్టు 27:— లావోస్ మిశ్రమ ప్రభుత్వంలో సమాచారమంత్రిగా పనిచేస్తున్న ఫేమావాంగ్విస్ పాథెట్‌లావో కేంద్రమయిన ఛాంగ్ కేసుండి తిరిగి వియంటియేన్ చేరుకున్నారు.పాథెట్ లావో రాజధానిలో ఈయన నాలుగునెలలపాటు వున్నారు.

దక్షిణ వియత్నాం పరిస్థితిపై ఇండియా ఆందోళన

ప్రెసిడెంట్ దియంకు తెలియజేసినటు నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27:—దక్షిణ వియత్నాం బౌద్ధులపై అమలు జరుగుతున్న నిర్బంధ విధానంపట్ల భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ దియంకు ఆందోళన తెలియజేసిందని కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యవర్గ సమావేశంలో ప్రధాని నెహ్రూ తెలియజేశారు.

దక్షిణ వియత్నాం పరిస్థితిపట్ల ఉథాంట్‌కు ఆందోళన తెలియజేయ వలసిందని సమితిలోని భారతప్రతినిధికి భారత ప్రభుత్వం ఆదేశించిందని కూడా ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ అన్నారు. ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో దక్షిణ వియత్నాం సంఘటనలను గురించి వివరించారు.

దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రి అరెస్టయినట్లు ఈసందర్భంలో శ్రీ నెహ్రూ వెల్లడిచేశారు. బౌద్ధులపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా ఈయన ఇటీవలనే రాజీనామా యిచ్చారు. దక్షిణ వియత్నాం జనాభాలో 80 శాతం బౌద్ధులు. ఇప్పుడున్న విషమ పరిస్థితి ఇకముందు కూడా కొనసాగే అవకాశం లేదని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

తాజావార్తలు

శ్రీ నందా హోమ్ మంత్రి అయే సూచన

స్వరణ్ సింగ్ ఆహారమంత్రి కాగలరట

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— పార్టీ సేవకై పదవీ పరిత్యాగం చేయాలన్న ఏ. ఐ. సి. సి. తీర్మానం ప్రకారం, కేంద్ర మంత్రివర్గంనుంచి తప్పుకునే ఆరుగురు మంత్రులలో, ఇద్దరుస్థానే కొత్తవారిని ప్రధానమంత్రి అప్పుడే నిర్ణయించినట్లు విశ్వసించబడుతున్నది.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి స్థానే, శ్రీ నందా హోమ్‌మంత్రి కావడం, శ్రీ పాటిల్ స్థానే, సర్దార్ స్వరణ్‌సింగ్ ఆహార, వ్యవసాయమంత్రి కావడం దాదాపు ఖాయమేనని భావిస్తున్నారు. శ్రీ స్వరణ్‌సింగ్ సమాజాభివృద్ధి శాఖను కూడా నిర్వహిస్తారు.

శ్రీ మురార్జీ దేశాయ్ స్థానే, ఆర్థికమంత్రి పదవికి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పేరు పేర్కొనబడుతున్నప్పటికీ, ఆ పదవికి ఒకవేళ శ్రీ టి. టి. కృష్ణమాచారిని నిర్ణయించవలసివచ్చే పక్షంలో శ్రీ సుబ్రహ్మణ్యం అడ్డుపడకపోవచ్చు.

మాంటిసోరీ స్కూలుకు స్థలం మంజూరు

మంత్రి శ్రీ అప్పారావు వివరణ

విజయవాడ, ఆగస్టు 26:— మాంటిస్సోరీ స్కూలుకు అనుకొనిఉన్న అయిదు ఎకరాల స్థలం వారికి మంజూరు చేయాలన్న ఆ పాఠశాల పాలక వర్గం కోరికను ఆమోదించడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగానే ఉన్నదని, ఆ స్థలాన్నిమంజూరు చేస్తూ త్వరలో ఉత్తర్వులు జారీచేయబడగలవని నేడిక్కడ ఎక్సైజ్‌మంత్రి శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు చెప్పారు.

ఆ పాఠశాల నాటక, సాంస్కృతిక సంఘానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. పాఠశాల పురోభివృద్ధిపట్ల ప్రభుత్వం సంతృప్తిచెందిందన్నారు.

ఈనాడు మహిళలకు విద్యగరపడం ఎంతైనా అవసరమని, పాఠశాలను అన్నిహంగులుగల బాలికల హైస్కూలుగా మార్చాలని ఆయన సూచించారు.

సంగీతం, నాట్యం, నాటకాల విషయంలో బాలికలకు ఇస్తున్న శిక్షణపట్ల మంత్రి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ పాఠశాలకు అన్నివిధాలా సహాయపడడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

సభకు అధ్యక్షతవహించిన డాక్టర్ కె. అచ్యుతాంబ పాఠశాల సాధక బాధకాలను వివరించారు.

ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ స్వాగతం చెప్పారు. ప్రభుత్వం, ప్రజలు తమ సంస్థ అభివృద్ధికి ఇస్తున్న సహాయానికి కృతజ్ఞతను తెలియజేశారు.

పాఠశాలకమిటీ కార్యదర్శి శ్రీ ప్రసాదరావు వందన సమర్పణ చేశారు.

తూర్పుపాకిస్తాన్ నదులద్వారా అంతర రాష్ట్ర వాణిజ్యం

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— తూర్పుపాకిస్తాన్ నదులగుండా పశ్చిమబెంగాల్, బీహార్, అస్సాం రాష్ట్రాలమధ్య జరిగేవాణిజ్యంపై పాకిస్తాన్ ప్రభుత్వం పన్నువిధించ సంకల్పించుకున్నదనే సమాచారం వాస్తవంకాదని కేంద్ర నౌకావాణిజ్య శాఖామంత్రి శ్రీ రాజబహదూర్ నేడు లోకసభలో తెలియజేశారు.

సరిహద్దులో ఏదైనా నూతన పరిణామం సంభవించేయెడల, పాకిస్తాన్ అనుసరిస్తున్న అమిత్రవైఖరిదృష్ట్యా బెంగాల్ అస్సాంల మధ్య సరుకుల రవాణాకు భంగంరాకుండా ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదా అని శ్రీ వసువాతరి ప్రశ్నించారు.

మంత్రి శ్రీ రాజబహదూర్ జవాబిస్తూ, కలకత్తానుండి అస్సాంకు ట్రాన్సుపోర్టు సర్వీసులు నడపడానికి ప్రభుత్వరోడ్డురవాణాసంస్థ ఏర్పాటును గురించి ప్రస్తావించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉత్పన్నమయితే ఈ ఏర్పాటును వినియోగించుకోవచ్చునని ఆయన అన్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 27:—

నిన్నటి క్లోజింగ్	33.61
నేటి ఓపెనింగ్	33.62

నేపాల్‌రాజు సంతృప్తి

(1 వ పేజీ తరువాయి)

"ఇటీవల మీరు మీదేశంలో ప్రవేశపెట్టిన భూసంస్కరణలు, సాంఘిక సంస్కరణలు మీ ప్రజల విమోచనానికి ఎన్నోవిధాల తోడ్పడగలవనడంలో ఎటువంటి సందేహంలేదు. నేపాల్ ప్రజల జీవితాన్ని సుఖమయం చేయడానికి తప్పనిసరిగా అవి గట్టిచేయూత నిస్తాయి. ఎప్పుడూ ఒకేవిధంగా జీవించడం జీవితంకాదు. ప్రపంచం రోజురోజుకు మారిపోతున్నది. కాలగతిలో ఏర్పడిన నూతన పరిణామాలకు అనుగుణ్యంగా మన జీవితాలకు మనం కొత్తరూపం ఇవ్వడానికి ప్రయత్నించాలి. ఆధునికయుగం తెచ్చిపెట్టిన ఈ సవాల్‌ను ధైర్యంతోను, విజ్ఞతతోను మనం ఎదుర్కోవాలి. నేపాలుకు సంబంధించినంతవరకు అట్టి పరివర్తనాన్ని సాధించడానికి మీరు సాగిస్తున్న కృషి మాకందరికీ తెలుసు.

"విదేశ వ్యవహారాలలో మన ఉభయదేశాల మధ్య సాదృశ్యమైన విషయాలు చాలా ఉన్నాయి. మన ఉభయులం కూడా సైనిక కూటాలకు దూరంగా ఉంటూ తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నాము. అణ్వస్త్ర పరీక్షలను పాక్షికంగా నిషేధిస్తున్న మాస్కో ఒప్పందంపై నిన్నగాక మొన్ననే మీరు సంతకం చేశారు. కొద్దిరోజుల క్రిందట మేముకూడా సంతకం చేశాము.ప్రపంచ శాంతి, అంతర్జాతీయ సహకార సాధనకు కృషి చెయ్యడంపట్ల మనం ఉభయులం కూడా ఎంతో అభిలాష కలిగి ఉన్నాము. మీరు ఇక్కడ గడిపే కొద్దిరోజులలోను, మీ సాహచర్యం మాకు ఎంతో సంతోషాన్ని, ప్రయోజనాన్ని సమకూర్చగలదనడంలో ఎట్టి సందేహంలేదు. మీకు కూడా ఆదేవిధంగా ఉండగలదని నేను ఆశిస్తున్నాను.

విమానాశ్రయంవద్ద ప్రెసిడెంట్ రాధాకృష్ణన్, వైస్—ప్రెసిడెంట్ శ్రీ జకీర్ హుస్సేన్, ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధి ప్రభృతులు రాజదంపతులకు స్వాగతం ఇచ్చారు.

నేపాల్‌రాజు మహేంద్ర, రాణీ రత్న వారివెంట వచ్చిన పరివారాన్ని తీసుకువచ్చిన విమానం సాయంత్రం 5 గంటలకు పాలం విమానాశ్రయంలో దిగింది.

రాజదంపతులవెంట నేపాల్ మంత్రి మండలి అధ్యక్షుడు డాక్టర్ తులసీగిరి, ఆయన సతీమణి కూడా వచ్చారు. విమానాశ్రయం ఆవరణం అంతటా నేపాల్, భారత జాతీయ పతాకాలు అలంకరించబడ్డాయి. రాజదంపతులకు స్వాగతం ఇవ్వడానికి ప్రత్యేకంగా నిర్మించిన షామియానాలు ప్రజలతో క్రిక్కిరిసిపోయాయి. నేపాల్ రాజు విమానంనుంచి దిగి క్రిందికి అడుగుపెట్టగానే వందన పురస్కారంగా 20 ఫిరంగులు ప్రేల్చబడ్డాయి. ప్రెసిడెంట్ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ ముందుకు వెళ్లి రాజుతో కరస్పర్శచేసి ప్రేమపూర్వకంగా ఆయనకు స్వాగతం చెప్పారు. ఢిల్లీ మేయరు శ్రీ నూరుద్దీన్ మహమ్మద్ నేపాల్ రాజును పూలమాలలతో సత్కరించారు. రాణికి పుష్పగుచ్ఛాన్ని సమర్పించారు.

రాజదంపతులకు స్వాగతం ఇవ్వడానికి వచ్చిన ప్రముఖులలో హోమ్‌మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, న్యాయశాఖామంత్రి శ్రీ ఏ. కె. సేన్, అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయి షా, విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎమ్. జె. దేశాయి, సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ జె. ఎన్. చౌధురి మొదలైన ప్రముఖులు ఉన్నారు.

పరిచయ వాక్యాల అనంతరం మహేంద్రరాజు ఎర్రతివాచీ కప్పబడిన స్వాగతవేదికపై నుంచుని సైనికదళాలు సమర్పించిన వందనాన్ని స్వీకరించారు.

సైనిక వాద్యబృందం నేపాల్, భారత జాతీయ గీతాలను ఆలపించింది.

ప్రోటోకాల్ చీఫ్ వెంటరాగా నేపాల్ రాజదంపతులు తర్వాత వివిధదేశాల దౌత్య ప్రతినిధులు వేచిఉన్న విభాగంవద్దకు నడిచివెళ్లి వరుసగా ఒక్కొక్కరితో కరస్పర్శ చేశారు.

రాజదంపతులు ప్రజల విభాగందగ్గరికి వెళ్లినప్పుడు కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. అనేకమంది ప్రజలు ముందుకువచ్చి రాజు మెడలో పూలమాలలు వేశారు.

విమానాశ్రయంవద్ద స్వాగత సత్కారాల అనంతరం రాజదంపతులు ప్రెసిడెంట్ రాధాకృష్ణన్‌తో కలిసి వివిధ రాజోచిత లాంఛనాలతో రాష్ట్రపతి భవనానికి తరలివెళ్లారు.

లూధియానా, ఆగస్టు 27:— పెరిగిపోయిన ధరలను, పన్నులను తగ్గించటంలో ప్రభుత్వం విఫలమయ్యేయెడల వచ్చే అక్టోబరునుంచి దేశవ్యాప్తంగా సమ్మెను ప్రారంభించవచ్చునని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. ఏ. డాంగే గతరాత్రి ఇక్కడ అన్నారు.

కోటిమంది సంతకాలతో సెప్టెంబరు 13 వ తేదీన భారత ప్రభుత్వానికి మహావిజ్ఞాపనపత్రం సమర్పించే సందర్భంలో పార్లమెంటు భవనం యెదుట జరిగే ప్రదర్శన ప్రభుత్వం లక్ష్యపెట్టకపోయే యెడల సమ్మె జరుగవచ్చునని శ్రీ డాంగే అన్నారు.

ఆసియాఖండం అంతా చైనాదేనట

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— చైనాలోని ఇ—వాంగ్ ప్రభుత్వ ప్రచురణాలయం ప్రచురించిన 'నవ చైనా సంగ్రహ చరిత్ర' అనే గ్రంథంలో ఇండియాతోసహా మొత్తం ఆసియా అంతా చైనాదనే సూచించే వ్యాఖ్యఒకటి కలదని హోంవ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ ఆర్. ఎం. హజర్నవీస్ రాజ్యసభలో నేడు శ్రీ రత్నస్వామికి లిఖితపూర్వకంగా యిచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

అస్సాం, నేఫా, నాగాలాండ్, సిక్కిం, భూటాన్, బర్మా, మలయా, సింగపూర్, థాయ్‌లెండ్, కంబోడియా, వియత్నామ్, లావోస్, కొరియాలు చైనాలో భాగమనే ఈ వ్యాఖ్య సూచించిందట.

వి. ఒ. ఏ. ఒప్పందం

కొన్ని షరతులు మార్చడానికి యత్నం

హైదరాబాద్, ఆగస్టు 27:— ఈ దేశంలో నెలకొల్పదలచిన వి. ఒ. ఏ. ట్రాన్స్‌మిటర్‌కు సంబంధించిన షరతులపై తిరిగి ప్రభుత్వం సమాలోచనలు జరుపుతున్నదని నేడిక్కడ కేంద్ర సమాచారశాఖ కార్యదర్శి శ్రీ నవాబ్‌సింగ్ తెలియజేశారు. కొన్ని షరతులను మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్న వన్నారు.

వి. ఒ. ఏ. కు సంబంధించిన ఒప్పందం అలానే ఉన్నదని, దీనిప్రకారం నెలకొల్పబడే ట్రాన్స్‌మిటర్‌ను వాయిస్ ఆఫ్ అమెరికా వాడుకునే షరతు మాత్రం "వివాదాస్పదంగా" తయారైనట్లు కనిపిస్తున్నదని శ్రీ నవాబ్‌సింగ్ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఇండియాలో వి. ఒ. ఏ. ట్రాన్స్‌మిటర్ రిలే స్టేషన్‌గా ఉంటుందని ఆయన స్పష్టీకరించారు. వాషింగ్టన్‌నుంచి ప్రసారాలను, ఆగ్నేయాసియా దేశాల భాషలో ప్రసారం చేయడానికి ఈ ట్రాన్స్‌మిటర్ ఉద్దేశించబడిం దన్నారు. ఈ ట్రాన్స్‌మిటర్‌ను ఇండియా వాడుకోవచ్చు, కాని పాకిస్తాన్‌వైపు ప్రచారాలకు వాడరాదని, ఉర్దూలోగానీ, బెంగాలీలోగానీ ఇండియా ప్రసారం చేయజాలదని పేర్కొన్నారు. అయితే, పాకిస్తాన్‌పై ప్రచారానికి దీనిని వాడరాదనేది ఏమంత పెద్ద సమస్య కాదని, మనం పాకిస్తాన్‌పై పెద్దఎత్తున ప్రచారం చేసుకోవాలంటే, మనకు కలకత్తా, గౌహతి, శ్రీనగర్, సిమ్లా, ఢిల్లీలలో ట్రాన్స్‌మిటర్లు ఉన్నవని, అందువల్ల వి. ఒ. ఏ. ట్రాన్స్‌మిటర్‌ను పాకిస్తాన్‌పై ప్రచారానికి వాడవలసినంత అవసరం మనకేముంటుందని ఆయన వివరించారు.

ఇలా ఒప్పందం చేసుకోవడంలో కొత్తదనం ఏమీ లేదని, ఇతర దేశాలతో ఇండియా ఒప్పందాలు చేసుకున్నదని ఆయన వివరించారు.

ఏ. ఐ. ఆర్. ట్రాన్స్‌మిటర్లను వి. ఒ. ఏ. వాడుకున్నదనటం "పూర్తిగా పొరపాటు" అని ఆయన పేర్కొన్నారు.

వి. ఒ. ఏ. ట్రాన్స్‌మిటర్‌ను థాయ్‌లాండ్ అనుమతించడానికి నిరాకరించిందని, ఇండియా అందుకు సిద్ధపడిందనిఅంటే విషయాలు యథార్థంకాదన్నారు.

ప్రతిరాష్ట్రంలోని ప్రధానమైన భాషలో వార్తాప్రసారాలను చేయడం ఏ. ఐ. ఆర్. విధానమని, ఆంధ్రప్రదేశ్ ప్రధానమైనభాష ఉర్దూ కాదని తాను భావిస్తున్నానని, అందువల్ల హైదరాబాద్ స్టేషన్‌నుంచి ఉర్దూభాషలో ప్రాంతీయ ప్రసారాలు జరిపే ప్రసక్తే తలెత్తదని అన్నారు.

హైదరాబాద్, విజయవాడలోని ఏ. ఐ. ఆర్. భవనాల కాలువిషయమై తానిక్కడకు వచ్చానని శ్రీ సింగ్ చెప్పారు.

కంట్రాక్టు—ఆర్టిస్టుల షరతుల విషయం పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారని, ఆ ఆర్టిస్టుల ఇబ్బందులు ఏమైనా ఉంటే వారు పరిశీలిస్తారని ఆశిస్తున్నామని శ్రీ సింగ్ చెప్పారు.

ఏ. ఐ. ఆర్.లో గానీ, సమాచారశాఖలోగానీ పనిచేసే జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌లో సభ్యులుగా ఉండడానికి వీలుకాదన్నారు.

దక్షిణ వియత్నాం విదేశాంగమంత్రినిర్బంధం

ఇండియాకు బయలుదేరివస్తున్న సమయంలో సైగాన్ పోలీసులచర్య

సైగాన్, ఆగస్టు 27:— ప్రెసిడెంట్ దియమ్‌కు రాజీనామా సమర్పించిన దక్షిణ వియత్నాం విదేశాంగమంత్రి వువాన్‌మావ్, భారతదేశంలోని బౌద్ధక్షేత్రాలను దర్శించడానికై బయలుదేరి రావడానికి ప్రయత్నిస్తుండగా సైగాన్‌లో గతరాత్రి అరెస్టుచేశారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. దక్షిణవియత్నాంలో బౌద్ధులపై జరుగుతున్న హింసాకాండకు నిరసనగా వువాన్‌మావ్ ఇటీవలనే రాజీనామాను సమర్పించిన విషయం తెలిసినదే.

సైగాన్ విమానాశ్రయంలో వువాన్‌మావ్‌కు వీడ్కోలుచెప్పడానికి విదేశాల దౌత్యప్రతినిధులు నిన్న చాలసేపు ఎదురుచూశారు. విమానాశ్రయానికి వువాన్‌మావ్ కారులో ప్రయాణం చేస్తున్న సమయంలో దారిలోనే అటకాయించి పోలీసుఅధికారులు ఆయనను అరెస్టుచేశారని తెలియవచ్చింది.

తరువాత వువాన్‌మావ్‌ను ఇంటికిపోవడానికి అనుమతించారని, కాని ఇంటిచుట్టూ పోలీసుల కాపలా వుంచబడిందని తెలుస్తున్నది. వువాన్‌మావ్ రాజీనామాను ప్రెసిడెంట్ దియమ్ ఆమోదించలేదు. ప్రభుత్వంనుండి అనుమతి పత్రాలులేవనుమిషపై వువాన్‌మావ్ కారును పోలీసులు అటకాయించారట.

అఖిలభారత సర్వీసుల సవరణబిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— అఖిలభారత సర్వీసుల సవరణ బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది.

తృతీయప్రణాళికలో ఎరువుల ఉత్పత్తి

నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యంకాదని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

ఢిల్లీ ఆగస్టు 27:— తృతీయ ప్రణాళిక కాలంలో ఎరువుల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకొనుటకు సాధ్యంకాదని భారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రాజ్యసభలో నేడు ప్రకటించారు. ప్రైవేటు రంగంలో 5.7 లక్షల టన్నుల నత్రజని ఎరువుల ఉత్పత్తికి లైసెన్సులను జారీ చేశామని ఈ సందర్భంలో మంత్రి వెల్లడి చేశారు.

శ్రీ యస్. యస్. గోవిందన్‌నాయర్ అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ ప్రైవేట్ రంగంలో ఎరువుల ఉత్పత్తికై జారీచేసిన లైసెన్సులలో కొన్నిటిని తిరిగి ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని, దీనివల్ల ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోవడం కష్టమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ప్రభుత్వరంగంలోనే వీలయినంతవరకు ఎక్కువ ఎరువులఫ్యాక్టరీల స్థాపనకు ఎరువుల కార్పొరేషన్ ప్రయత్నించగలదని భారీపరిశ్రమలమంత్రి వివరించారు. ప్రస్తుతం కార్పొరేషన్‌కువున్నశక్తి పరిమితమని, అందుచేత ఎక్కువపరిశ్రమలను స్థాపించడం సాధ్యంకాదని పేర్కొన్నారు. ప్రైవేట్ పారిశ్రామికవేత్తలు తిరిగియిచ్చివేసిన లైసెన్సులనుఅమలుజరపడానికి ప్రభుత్వ ఎరువుల కార్పొరేషన్ నిర్ణయించిందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

యు.పి. ప్రతికూలపక్ష మంత్రుల రాజీనామాలు

గవర్నర్ ఆమోదం

లక్నో, ఆగస్టు 26:— ముగ్గురు కాబినెట్ మంత్రులు, ఒక స్టేట్‌మంత్రి, ముగ్గురు డిప్యూటీ మంత్రులు, ఒక గౌరవ పార్లమెంటరీ సెక్రెటరీల రాజీనామాలను ఈరోజున ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథ్‌దాస్ అంగీకరించారు. ఈ మధ్యాహ్నం నుంచి, అవి అమలులోకి వచ్చినవని ఈ సాయంకాలం ఇక్కడ అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడింది.

మంత్రులు: శ్రీ చరణ్‌సింగ్, శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీ చతుర్భుజ్ శర్మ, శ్రీ గోవిందసహాయ్.

డిప్యూటీమంత్రులు: శ్రీ బల్‌దేవ్‌సింగ్‌ఆర్య, శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, శ్రీ జైరామ్‌వర్మ.

పార్లమెంటరీ కార్యదర్శి : శ్రీ వైద్య.

ముఖ్యమంత్రితో తలెత్తిన విభేదాల సందర్భంగా వీరందరూ లోగడే ముఖ్యమంత్రి శ్రీ గుప్తకు రాజీనామాలను సమర్పించారు.

ఈ రాజీనామాలను నేడు శ్రీ గుప్త ఆమోదించి, తన సిఫార్సులతో వాటిని గవర్నర్‌కు పంపారు.

శ్రీ నెహ్రూ చర్యపై అమెరికన్ పత్రికలు వ్యాఖ్యానాలు

వాషింగ్టన్, ఆగస్టు 26:— భారీఎత్తున భారత ప్రభుత్వంలో జరుగుతున్న మార్పులను వామపక్ష ధోరణులవైపు మొగ్గుఅని అమెరికన్ పత్రికలు నేడు వ్యాఖ్యానించాయి.

కాంగ్రెస్ సంస్థలో అవినీతి విభేదాలు మున్నగు కుళ్ళుపై శ్రీ నెహ్రూ ఆందోళనను వ్యక్తం చేయడమేకాకమితవాదపక్ష నాయకులనదగినవారిని మంత్రివర్గంలో అప్పుడప్పుడు తమ విధానాలను అనుసరించనివారిని తొలగించే అవకాశంకూడా పొందినారని 'వాషింగ్టన్‌స్టార్' వివరించింది.

అమెరికాలో శ్రీ మురార్జీ, శ్రీ పాటిల్ యిద్దరూ మంచి పలుకుబడి కలవారు.

'న్యూయార్కుటైమ్సు' ఇలా వ్రాసింది:

'శ్రీ నెహ్రూ ఆమోదించిన రాజీనామాలు భారత రాజకీయాలలో అతివాదులకు మరింత ప్రోత్సాహకరంగా ఉన్నాయి'

'వాషింగ్టన్ పోస్ట్' కామరాజ్ పథకం శ్రీ నెహ్రూను జోకొట్టడానికి పార్టీనాయకులు పన్నిన పథకం అని వర్ణించింది. శ్రీ నెహ్రూ తమ రాజకీయ పటిష్ఠతకు ఈపథకాన్ని పూర్తిగా వినియోగించుకున్నారని ఆ పత్రిక వ్రాసింది.

ఏకవ్యక్తి ప్రభుత్వానికి శ్రీ నెహ్రూచర్య ఇండియాను మరింత సన్నిహితం చేసిందని బాల్టిమోర్‌సన్ వ్రాసింది.

రాజస్థాన్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాలు

జైపూర్, ఆగస్టు 26:— రాష్ట్రమంత్రి వర్గం రాజీనామాచేసి, తిరిగి ఎన్నికలు జరపాలంటూ నేడు రాజస్థాన్ అసెంబ్లీలో కమ్యూనిస్టేతర ప్రతిపక్ష సభ్యులు కోరారు.

కమ్యూనిస్టేతర ప్రతిపక్షపార్టీలు ప్రతిపాదించిన అయిదు అవిశ్వాస తీర్మానాలపై నేడు చర్చ ప్రారంభమైనది.

అమెరికన్ విద్యార్థుల క్యూబా సందర్శన

లాస్‌ఏంజిల్స్, ఆగస్టు 27:—క్యూబాసందర్శనపై విధించబడిన నిషేధాజ్ఞను ఉల్లంఘించిన 55 మంది అమెరికన్ విశ్వవిద్యాలయాల విద్యార్థులు హవానానుంచి మాడ్రిడ్‌కు నిన్నరాత్రి విమానంలో వచ్చారు. వీరి ప్యాస్‌పోర్టులు ఉపసంహరించబడగలవనిఅమెరికన్‌విదేశాంగశాఖఅన్నది.

లియోపోల్డ్‌విల్, ఆగస్టు 26 — కాంగోలోని కివూరాష్ట్రంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర జరిగినట్లు వెల్లడి కావడంతోఆ రాష్ట్రం రాజధాని బుకావూలో సైనికశాసనం ప్రకటించబడినట్లు యిక్కడి అధికారవర్గాలవారు అన్నారు.

క్రీడాలోకం

ఇంగ్లండ్-వెస్టిండీస్ క్రికెట్ అఖరు టెస్టులో

వెస్టిండీస్ ఘన విజయం

లండన్,ఆగస్టు26:—ఇంగ్లండ్—వెస్టిండీసు దేశాలమధ్య 4 రోజులనుంచి ఇచ్చట జరిగిన 5 వ ఆఖరు టెస్టు పోటీలో వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో గెల్చింది. దీంతో 3—1 స్కోరుతో "రబ్బరు"కూడా గెల్చింది.

క్రిందటి మూడు టెస్టు పోటీలలో మాదిరి ఈ పోటీకూడా మొదటి నుంచి చివరవరకు ఎవ్వరు గెల్చేది చెప్పడం కష్టమయింది. 4 వ రోజున ఆటప్రారంభంఅయ్యేసరికి, వెస్టిండీస్ వారు విజయానికి 253 పరుగులు తమరెండవ ఇన్నింగులో చేయాల్సిఉంది. వర్షం వెలిసి, బాగా గాలి వెలుతురు ఉండడంవల్ల ఆటస్థలం ఆరింది. వికెట్టువర్షంవల్ల దెబ్బతినకుండా కప్పబడింది. వెస్టిండీస్‌కు ఈ పరిస్థితులు అనుకూలిం. దీనికి తోడు ఇంగ్లండు జట్టుకు ముఖ్యఆధారగా ఉంటున్న ట్రూమన్ కాలికిదెబ్బతగిలి బౌలుచేయ లేకపోయాడు. దీంతో ఇంగ్లీషు బౌలింగ్ కుంటుపడింది.

పరిస్థితులు అనుకూలం కాగా, వెస్టిండీస్ బాట్సుమన్, తమ సహజ ధోరణిలో విజృంభించారు. హంటే, రోడ్రిగెజులు మొదటివికెట్టుకు 78 పరుగులు చేశాక, రోడ్రిగేజ అవుటయ్యాడు. రంగంలో కన్హై ప్రవేశంతో ఆట రసవత్తరమయింది. ఉద్వేగంతో పేరుగుతుండగా బౌండరీలద్వారాసాధించి 77 పరుగులు చేశాడు. ఆ తర్వాత హంటే సెంచరి పూర్తిచేసి, బాసిల్ బుచ్చర్(31 పరుగులు)సహాయంతో వెస్టిండీస్ వారికి విజయం సాధించాడు.

కన్హై,బుచరల బ్యాటింగ్ ఎప్పుడూ కనువిందే. అందులోనే, అనుకూల పరిస్థితులలో ఈరోజున వారి బ్యాటింగ్ ప్రేక్షకులకు అమితానందం కల్గించింది.

ఈ టెస్టు పోటీలో యువకుడైన వెస్టిండీస్ వికెట్టు కీపరు,ముర్రే(20సం.) కొత్త ప్రపంచ రికార్డు సాధించాడు. 24 గురు బాట్సుమన్‌ల వికెట్లు పడగొట్టడంలో సాయపడ్డాడు. ఇదివరకు వెయిట్ (ఆఫ్రికా), (అలెగ్జాండర్ వెస్టిండీస్), గ్రౌట్,(ఆస్ట్రేలియా) 23 బాట్సుమన్‌ల వికెట్లు పొగొట్టి ఉన్నారు. వారిది జాయింట్ రికార్డుగా ఉండేది.

ఈ టెస్టు తర్వాత, వెస్టిండీస్‌జట్టు నాయకుడు వారల్ ఆటనుంచి విరమిస్తున్నాడు. ఇతడు క్రికెట్టు ఆటకు చేసిన సేవ అపారం, అమూల్యం. వినయ పద్ధతిలో, ఆట కుంటుపడుతూన్న క్రికెట్టు టెస్టు పోటీలు అథోగతిపాలయ్యే పరిస్థితులు 1960లో ఏర్పడ్డాయి. "ఎంతమందే డబ్బిచ్చి ఆటను సహనంతో చూడగలరా? ఇక ఈ ఆట ఇంతేనా?"అన్న రోజులలో, ఇతడు పూర్తిగా ఆట వైనం, కథనం, మార్చేసాడు. "ఆట గెల్వడం ప్రధానం కాదు....ఆట ఆకర్షణీయంగా ఉండాలి....ప్రేక్షకులకు ఆనందం కూడా మనం ఒక కంట కనిపెట్టాలి...గెల్పు ఓటములు, ఈర్ష్య స్పర్ధలతో, ఆట ఆడేవానికి, అంత పట్టవు. కాని, ఓటమి రాకుండా తప్పనిసరై ఎప్పుడోగాని ఆట వైనం చూసుకూడదు....ఆ పరిస్థితులలో అట్టిపోరాటం అందరాశ్లాఘిస్తారు."ఇవేఫ్రాంక్ వారల్ ముఖ్యసూత్రాలు. ఆటను సజీవపద్ధతికి మార్చి క్రికెటు ఆటను నిలబెట్టాడు. క్రికెట్ ఇతిహాసంలో ఇతనిపేరు చిరస్మరణీయంగా ఉండిపోగలదు.

ఈ పోటీలో వెస్టిండీస్ తరపున గ్రిఫిత్, హంటే, కన్హై, సోబర్సు, ముర్రేలు.

ఇంగ్లండుతరపున షార్పే,ట్రూమెన్,క్లోజులు బాగా ఆడారు. ఆల్ రౌండర్‌గా సోబర్సు తనకు తనే సాటి అనిపించుకున్నాడు.

ఈ పోటీలలో ప్రదర్శనంవల్ల ప్రపంచంలో వెస్టిండీస్‌వారిదే అగ్రస్థానం అని అభిజ్ఞుల అభిప్రాయం.

పూర్తి స్కోరు వివరాలు:

ఇంగ్లండ్: మొదటి ఇన్నింగ్స్—275
రెండవ ఇన్నింగ్సు—223
వెస్టిండీస్: మొదటి ఇన్నింగ్సు—246
రెండవ ఇన్నింగ్సు 255(2 వికెట్లకు)

అమెరికన్ టెన్నిసు: ఛాంపియన్ షిప్

బ్రూకులిన్, ఆగస్టు 27 :—నిన్న ఇచ్చట పూర్తి అయిన, అమెరికన్ టెన్నిస్ డబుల్సుఛాంపియన్‌షిప్ పోటీలలో మెకిన్లే, రాల్స్టన్‌లు (అమెరికా), గెల్చారు. ఫైనల్సులో, ఒసూనా, పాలఫాక్స్(మెక్సికో)లను, 9—7, 4—6, 5—7, 6—3, 11—9 స్కోరుతో ఓడించారు.

ఈ విజయంతో అమెరికన్లదే పైచేయి అని తేలింది.

క్రిందటి పక్షంలో జరిగిన డేవిస్‌కప్పు పోటీలో కూడా మెకిన్లే రాల్స్టన్ గెల్చిన సంగతి మనకు తెల్సిందే.

స్త్రీల డబుల్సులో మిస్ స్మిత్, ఎబ్బరన్ (ఆస్ట్రేలియా), హార్డు, బూనోలను 4—6, 10—8, 6—3స్కోరుతో ఓడించారు. ఇట్లు జరగడం ఇది రెండవసారి. 72పోటీలలో బూనో హార్డు ఓడిపోవడంకూడా ఈ రెండుసార్లే.

పాక్ - చైనాల విమాన యాన ఒడంబడిక

ప్రభుత్వానికి సమాచారం అందలేదని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27:—పాకిస్తాన్—చైనాల మధ్య విమానయాన ఒడంబడిక జరిగినట్లు వచ్చిన వార్తలను గురించి, దానివలన ఇండియా రక్షణకు ఏమైనా ప్రమాదం కలదా అన్న విషయంగురించి నిన్న రాజ్యసభలో కాంగ్రెసుసభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది.

పాకిస్తాన్, చైనాలమధ్య జరిగిందని చెప్పబడే విమానయాన ఒడంబడికనుగురించి శ్రీకృష్ణన్ ... కు సమాధానమిస్తూ రవాణా, పౌరవిమానయాన శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అహమద్ మొహియుద్దీన్ వార్తా పత్రికలలో వచ్చిన వార్త మినహా ప్రభుత్వానికి ఈ విషయమై ఎట్టి సమాచారము అందలేదని తెలియజేశారు.

"పాకిస్తాన్, చైనాలమధ్యవిమానయాన ఒడంబడిక జరిగిందని, చైనీస్ ప్రయాణీకులతో విమానాలు భారతభూభాగంమీదుగా ప్రయాణం చేస్తున్నవని పత్రికలలో వార్తలు వచ్చాయి. ఈ విషయమై ప్రభుత్వం ఏమి చేయదలచుకున్నది?" అని ఎ.బి. వాజపేయి ప్రశ్నించారు.

అందుకు రవాణా, కమ్యూనికేషన్స్‌మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ జవాబిస్తూ— "మనదేశం మీదుగా ప్రయాణంచేయడానికి గల హక్కును గురించి అలా ప్రయాణంచేసే దేశంవారు మనల్ని వచ్చి అడిగేదాకా, ప్రస్తుతం మనం చేయగలిగిందేమీ లేదు. అలా అడిగినప్పుడు ఈ చర్యలు గైకొనబడతాయి"—అని వివరించారు.

శ్రీ బిశన్‌రాయ్‌కి జవాబిస్తూ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థలో ఇండియా, పాకిస్తాన్‌లకు సభ్యత్వం కలదని, ఆ ఒడంబడిక ప్రకారం ఇండియా విమానాలు పాకిస్తాన్‌లో కొన్నిభాగాలపైన, అలాగే పాక్ విమానాలు ఇండియాలో కొన్ని ప్రాంతాలపైన ప్రయాణం చేయవచ్చునని, అయితే చైనాకు మాత్రం అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థతో సభ్యత్వం లేదని స్పష్టపరిచారు.

ఒక సభ్యత్వ దేశానికి మరొకదేశానికి విమానయాన ఒడంబడికలు జరిగితే ఆ విషయం సభ్యత్వ దేశాలకు తెలియజేయడం అంతర్జాతీయ సంస్థ సంప్రదాయమనికూడా ఆయన పేర్కొన్నారు.

ఈ విషయమై పాకిస్తాన్‌ను అడిగి సమాచారం ఎందుకు తెలుసుకోరాదని శ్రీ పి.డి. ... ప్రశ్నించారు.

అందుకు శ్రీ జగజీవన్‌రామ్, అలా దర్యాప్తు చేయడం మన తెలివితక్కువవనే కాగలదని సమాధానం ఇచ్చారు.

'జాతీయరక్షణమహాసభను జరపాలి'

ప్రధానికి శ్రీ వి. జి. దేశపాండే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 26:— రాజకీయపార్టీల నాయకులతోనే గాక, వివిధ రంగాలకు చెందిన ఇతర ప్రముఖులతో కూడిన ఒక జాతీయ రక్షణ మహాసభను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఏర్పాటు చేయాలని అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ వి. జి. దేశపాండే నిన్న ఇక్కడ సూచించారు.

ఈ మహాసభలో ముఖ్యమైన అంతర్ విషయాలపైనా, విదేశ విధానాలపైనా సూచనలు ఇవ్వవచ్చునని ఆయన అన్నారు.

ఈ సమావేశం చేసేసూచనలను ప్రభుత్వం ఆమోదించడానికి సిద్ధంగా వుండాలని, అలాంటి విశాల దృష్టిని ప్రభుత్వం అవలంబించి, సజాయితీ కలిగిన మంత్రులు సమర్థవంతమైన పరిపాలనను ప్రజలకు అందిస్తూ వుంటే ప్రభుత్వంపట్ల ప్రజలకు గల అసంతృప్తి మాయం కాగలదని, చైనానుంచిగాని, పాకిస్తాన్‌నుంచిగాని మనకు రాగల దురాక్రమణను ఎదుర్కొనడానికి తగిన శక్తి దేశానికి వుండగలదని శ్రీ దేశపాండే అన్నారు.

శ్రీ దేశపాండే నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ మొరార్జీ దేశాయ్ రాజీనామాను అంగీకరించినంత మాత్రాన పరిస్థితులు చక్కబడవని, ఆయన ప్రవేశపెట్టిన బంగారం వంటి హానికరమైన విధానాలు ఉపసంహరించబడాలని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌ను పునీతం చేయడమే కామరాజ్ పథకం లక్ష్యం

—రక్షణమంత్రి శ్రీ చవన్ వివరణ

బొంబాయి, ఆగస్టు 26:— భారతదేశ చరిత్రలో రానున్న పది సంవత్సరాలకాలం అత్యంత క్లిష్టమైనదని, దీనిని ఎదుర్కొనడానికి కాంగ్రెస్ సంస్థ పునరుజ్జీవింపబడాలని, కామరాజ్ పథకం ఈలక్ష్యంతోనే అమలు జరుగుతున్నదని, రక్షణమంత్రి శ్రీ చవన్ నిన్న యిచ్చట ప్రదేశ్ కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గ జనాంతిక సమావేశంలో ప్రసంగిస్తూ వివరించారు.

అధికారంలోవున్న కాంగ్రెస్‌వాదులు, కాంగ్రెస్‌పట్ల ప్రజలవిశ్వాసాన్ని పెంపొందించడానికి ప్రయత్నించాలని, ఉన్నతపదవులలోవున్న వ్యక్తులు, తమపదవులకు రాజీనామా ఇచ్చి కాంగ్రెస్‌సంస్థపనులను నిర్వహించాలని ఏడాది క్రితం, శ్రీ కామరాజ్‌నాడార్ సూచించారని, ఆయనిప్పుడు చైనాదురాక్రమణవల్ల విపరీత పరిస్థితులు ఉత్పన్నంకావడం, దేశరక్షణకు వ్యయంపెరగడం, ఆర్థికవ్యవస్థ పెక్కు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనవలసి రావడం, జరిగినదని, వీటన్నిటిదృష్ట్యా ఇప్పుడు ప్రధాని నెహ్రూ ఈ పథకాన్ని అమలుజరపడానికి నిశ్చయించారని శ్రీ చవన్ తెలియచేశారు.

పదవులకోసం ప్రాకులాడడం, ప్రజాస్వామిక దేశాలలోను, నియంతృత్వదేశాలలోను, సహజంగానే వున్నట్లు చరిత్రలో మనం గమనిస్తూనే వున్నామని, ఇది ఒక్క ఇండియాలోనేవున్న దుర్లక్షణంకాదని, ఏమైనప్పటికీ ఈ సమస్యను ఎదుర్కొనడంలో భారతదేశమే ఇతరదేశాలకు మార్గదర్శకం కాగలిగినదని, ఈ సమస్యకు సమాధానం "కామరాజ్‌పథకమే"అని ఆయన పేర్కొన్నారు.

ప్రజలపార్టీగా కాంగ్రెస్‌ను రూపొందించి, నిర్దుష్టమైన పరిపాలన కొనసాగడానికి కాంగ్రెస్ వాదులు ప్రయత్నించాలని ఆయనఉద్బోధించారు.

ప్రదేశ్‌కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గ సభ్యులు 41 గురు, మంత్రులు ఉపమంత్రులు పార్టీ కార్యక్రమంలో పాల్గొనడానికి తమసంసిద్ధతను వ్యక్తంచేశారు. ప్రదేశ్‌కాంగ్రెస్‌ను సిద్ధాంతాల ప్రాతిపదికపై పునర్నిర్మించడం అవసరమని, దీనికొరకు పార్టీసభ్యులను విద్యావంతులను కావించాలని ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వినాయకరావ్‌పాటిల్ ఉద్ఘాటించారు.

గ్రామాలలో ఇప్పటికింకా హరిజనులు ఇతర కులాలవారికి దూరంగా నివసించడం సహించరానిదని, పార్టీసభ్యులు ఈ సమస్యపట్ల గ్రామాలలో ప్రచారంచేసి ప్రజల హృదయాలను సంస్కరణవైపు మళ్లించాలని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌సంస్థలో ఏ ఒక్కరి చేతిలోను అధికారం కేంద్రీకృతం కాకుండా చూడాలని, జిల్లాపరిషత్‌లో సభ్యత్వాన్ని, జిల్లాసహకార బ్యాంకులు, జిల్లాకాంగ్రెస్ సంఘాలలో పదవులను, అధ్యక్షపదవులను ఒకేసారి ఒకేవ్యక్తి నిర్వహించరాదని కమిటీ నిర్ణయించింది.

బొంబాయి మ్యునిసిపల్ కార్మికులు సమ్మె విరమించారుకనుక, వారి కోరికలను నెరవేర్చడానికి తగుచర్యలు తీసుకోవాలని నిర్ణయించబడింది.

చెకోస్లోవేకియాపై చైనా కడుపుమంట

ప్రాగ్‌లో తన వార్తాసంస్థను మూసివేయడం అన్యాయమట

పెకింగ్, ఆగస్టు 27:— చెకోస్లోవేకియా ప్రభుత్వం, ప్రాగ్‌లోని చైనా వార్తాసంస్థను మూసివేయించినందుకు, టెలికమ్యూనికేషన్ సంబంధాలను రద్దు చేసినందుకు, చైనాప్రభుత్వం చెకోస్లోవేకియాపై విరుచుకుపడుతూ, ఒక ప్రకటన కావించింది.

ప్రేగ్‌లోని చైనా వార్తాసంస్థ చెకోస్లోవేకియాలో, చెకోస్లోవేకియా వ్యతిరేక ప్రచారాన్నిమరింత తీవ్రస్థాయిని కొనసాగించడంవల్ల చెక్ ప్రభుత్వం గత గురువారం, నవచైనావార్తా సంస్థను మూసివేయించింది.

అంతకుముందు గత నెలలో, ఇదే కారణంపై చైనీస్ వార్తా విలేఖరులు బహిష్కరింప బడ్డారు. నవచైనా వార్తాసంస్థ, తన ప్రభుత్వ కరపత్రాలను ప్రభుత్వ మర్యాదలను ఉల్లంఘించి, పంచిపెట్టడ మారంభించింది.

164 మంది నాగా విద్రోహుల శరణాగతి

లోకసభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— 1963 జూలైలో క్షమాభిక్ష ప్రకటించబడినప్పటినుంచి ఇంతవరకు 164 మంది నాగావిద్రోహులు శరణాగతులైనారని, వారందరికీ పునరావాసం కల్పించబడిందని విదేశ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న లోకసభలో తెలియజేశారు.

నాగాప్రాంత తాత్కాలిక పాలకవర్గంయొక్క క్షమాభిక్ష ప్రతిపాదనను భారత ప్రభుత్వం ఆమోదించిందని కూడా శ్రీ సింగ్, ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలియజేశారు.

ఆగస్టు 31 వ తేదీ లోపున ఈవిధంగా క్షమాభిక్ష అవకాశాన్ని వినియోగించుకొన్నవారికి నాగాప్రాంత ప్రభుత్వం పునరావాస సౌకర్యాలు కల్పించవలసి వుంటుంది.

శ్రీ లోకనాథపవెల్ అనునొక ప్రత్యేకదూతను ప్రధాని నెహ్రూ నాగాప్రాంతానికి పంపగా, ఆయన కొంతమంది నాగాలతో తిరిగివచ్చి విదేశాంగశాఖ కార్యదర్శికీ, ప్రధానమంత్రికీ నాగాప్రాంత పాలకవర్గ అధ్యక్షుడు శ్రీ ఆవోపై అభియోగపత్రాన్ని సమర్పించారా అని దానిని బట్టే శ్రీ ఆవోపై ప్రధానికి విశ్వాసం తగ్గిందా అని శ్రీ స్వెల్ ప్రశ్నించారు.

ఏవిధమైన ప్రత్యేక కార్యక్రమంపైన ఎవరినైనా పంపారనటం సరికాదని ప్రధానినెహ్రూ అన్నారు.

శ్రీ స్వెల్ పేర్కొనిన వ్యక్తి, చాలాకాలంగా నాగాప్రాంతం సందర్శించడానికి అనుమతి కోరుతున్నాడని అన్నారు. అతని కోరిక గవర్నరుకు తెలియజేయగా, గవర్నరు, ఆయన అక్కడకు రావటానికి అనుమతించారు. ఆయన అక్కడకు వెళ్ళి, మేము తలచినవిధంగా ఆయన సంచరించక ప్రస్తుత నాగాప్రాంత ప్రభుత్వానికి ప్రతికూలంగా ఆయన కొంత ప్రచారం సాగించాడని, అన్నారు. మేము ఆయనను పంపామనే ప్రశ్నకు తావే లేదన్నారు. ఆ విషయం మాకు తెలియగానే, ఆయనను తిరిగి పంపివేయవలసిందిగా గవర్నరుకు తెలియజేశాము.

నాగావిద్రోహులు పెకింగ్‌తో చేతులు కలుపుతున్న సంగతి ఆధారపూర్వకంగా ధృవపడలేదని, అయితే తాము దర్యాప్తు కొనసాగిస్తున్నామని శ్రీ హేంబారువా ప్రశ్నకు ప్రధానమంత్రి సమాధానమిచ్చారు.

పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన అవిశ్వాస తీర్మానం

ప్రజాస్వామ్య పటిష్టతకు చిహ్నమని మంత్రి సుబ్రహ్మణ్యం అభిభాషణ

మద్రాసు, ఆగస్టు 27:— ఇటీవల పార్లమెంటులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టబడిన అవిశ్వాస తీర్మానం దేశంలో బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ఒక శుభలక్షణమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ వక్కాణించారు. కొన్ని పత్రికా వార్తలు పేర్కొన్నట్లుగా ఈ తీర్మానం పరిపాలనపై ఎట్టి దురభిప్రాయాన్ని కలిగించేది కాదని కూడా ఆయన తెలియజేశారు

మద్రాసుసమీపంలో పోతఇనుము గొట్టాలు తయారుచేసే ఒక ఫ్యాక్టరీకి మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న మధ్యాహ్నం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, గత వారంలో దేశంలో చరిత్రాత్మకప్రాధాన్యతగల గొప్ప సంఘటనలు రెండు జరిగినవని అభివర్ణించారు. మొదటిది పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం, రెండవది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో సీనియర్ మంత్రులు పదవీత్యాగంచేయాలని నిర్ణయించుకోడం అని వివరించారు. బాధ్యతనుండి తప్పుకోడానికి కాక, ప్రజలకు మరింతగా సేవచేయడానికే ఈ నిర్ణయం గైకొనబడిందని ఆయన పేర్కొన్నారు.

ఇప్పుడు కొత్తగానిర్మించనున్న ఈఫ్యాక్టరీలో ఏడాదికి 50వేల టన్నుల పోతఇనుము గొట్టాలు తయారుచేయబడగలవని మంచినీటి సరఫరాలో ఏర్పడిన గొట్టాలకొరతను తీర్చడానికి ఫ్యాక్టరీ ఎంతో తోడ్పడగలదని ఆయన తెలియజేశారు.

ఈ శంకుస్థాపన మహోత్సవంలో రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ కూడా పాల్గొన్నారు.

రాష్ట్రప్రభుత్వాల సరకులపై సుంకాల విధింపు(సవరణ)బిల్లు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— రాష్ట్రప్రభుత్వాలు ఉత్పత్తిచేసిన లేక తయారుచేసినట్టి ఎగుమతి చేయబడిన లేదా దిగుమతి చేయబడిన సరుకులన్నిటిపైన కస్టమ్స్, ఎక్సైజు డ్యూటీలు విధించడానికి ఉద్దేశించిన ఒకబిల్లును నిన్న లోకసభ ఆమోదించింది.

ఈ బిల్లు పేరు సుంకాల విధింపు (సవరణ) బిల్లు. దీనిని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ప్రవేశపెట్టారు. చర్చలో పాల్గొన్న సభ్యులందరూ దీనిని మొత్తంమీద సమర్థించారు.

శ్రీ కాశీరామ్‌గుప్తా, శ్రీ యస్. యం. బెనర్జీ (ఇండి), శ్రీ కె. కె. వారియర్ (కమ్యూనిస్టు) బిల్లుపై ప్రసంగించారు.

బొంబాయి సమ్మెలో అరెస్టయినవారి విడుదల

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, ఆగస్టు 27:— ఇటీవల బొంబాయిలో జరిగిన సమ్మెలో పాల్గొన్న వారిపట్ల మహారాష్ట్రప్రభుత్వం సాను భూతిని ప్రదర్శిస్తూ, భారత రక్షణచట్టం నిబంధనలక్రింద అరెస్టయిన వారిని విడుదల చేయడానికి పోలీసు కమీషనర్ నిర్ణయించారనీ, నిన్న ప్రభుత్వం విడుదలచేసిన ఒకప్రకటన తెలియజేస్తున్నది.

దౌర్జన్యం, హింసాకాండలో పాల్గొన్నవారు మినహా మిగతావారిపై కేసులు ఉపసంహరించబడతాయి. ఇంతకుముందు శిక్షలు విధించబడినవారిపైగల శిక్షలను రద్దుచేయడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

మూలవ్యాధి ఇంక సమస్య కాదు

కొత్త నివారణ పదార్థము, దురద, మంట, మరియు నొప్పిని నివారించి మొలలను అణచివేయుచున్నది అని బాధితులు తెలుపు చున్నారు

ప్రపంచ ఖ్యాతి పొందిన రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఒక క్రొత్త ఓషధి పదార్థమును కనిపెట్టినది. అది నొప్పి లేని క్రొత్త నివారణమున మొలలను అణచివేసి మూలవ్యాధిని నివారించుచున్నది అని నిమిషాల్లో తెలిసినది. మంటను పోగొట్టి, పగిలిన మొలలను వేగంగా నివారించును, ఆ వచ్చిన మంటే మొలలు అణగిపోవును.

ఆశ్చర్యకర ఫలితాలు కలిగిన ఈ ఔషధమును ... 10-20 ఏళ్ళ నుండి బాధపడుచున్న వ్యాధుల సందర్భంలో సహితం దీనిని వాడిన ఆశ్చర్యం ఏమంటే ఈ అద్భుత నివారణ అనేక మాసములవరకూ నిలిచియుండును.

మొలలు పరిశీలనలు పూర్తిగా సంతృప్తికరం గమనించే 'మూలవ్యాధి ఇంక సమస్య కాదు' అని బాధితులు తెలుపగలిగారు. ... ఏదేమైన అజ్ఞానం గాని ఉపయోగించి ... ఈ నివారణలు సంపూర్ణమై యున్నది.

ఈ కొత్త ప్రశంసనీయమైన క్రొత్త నివారణ ఓషధి పదార్థము (బయోడైన్) అది పగిలిన మొలలను వేగంగా నివారించి, ఆరోగ్యవంతమైన కణజాలము పెరిగే శక్తిని ఇస్తుంది. ఇది ప్రిపరేషన్ హెచ్ అనే ఆయింట్‌మెంటు రూపంలో లభించుచున్నది. ప్రిపరేషన్ హెచ్ శరీర్గ మొలలను అణచివేయుటలో పాటు నొప్పి లేకుండా చేసి దురదను ... వ్యాధికి ముఖ్యకారణమైన ... విరోధించును.

ఉచిత పుస్తకం

మీరు మూల వ్యాధిపట్ల బాధపడుతున్న యెడల "ప్రిపరేషన్ హెచ్" ... ఉచిత చిన్న పుస్తకం (ఇంగ్లీషు, హిందీ, తెలుగు భాషలలో లభించును) నేడే ఈ చిరునామాకు వ్రాయండి: ... లిమిటెడ్, పోస్టు బాక్స్ నం 878, బొంబాయి-1

ప్రిపరేషన్ హెచ్
ఆయింట్‌మెంటు ...

సంగ్రహ ప్రకటనలు

PERSONAL

దృష్టి దోషమైనా, దృష్టి పరీక్షణ యంత్రంతో కనుగొనబడి సరైన కళ్ళజోడు ఇవ్వబడును. ఆప్టిషియన్ వి. శ్రీనివాసన్, బి. ఎ. ఎస్‌సి., గారిచే చూడబడును. ఆంగ్లో అమెరికన్ ఆప్టికల్ కం., 68, కమర్షియల్ వీధి, బెంగుళూరు—1. ఫోన్ 4229.

EDUCATIONAL

ఎం. ఏ., బి. ఏ., బి. కాం., బి. ఎల్., 'రీతుకు మా నూతనమైన మిక్కిలి పాదుపైన "సక్సెస్—స్కీము" తో కూర్చొనండి — చదువుతో సహాయముతోపాటు ఎస్‌ఐరోలెమెంటుకు తోడ్పాటు. ప్రాస్పెక్టసుకు 75 న. పై. ఎం. ఓ. ద్వారా పంపండి. కాంతి ట్యుటోరియల్స్, హనుమాన్‌పేట, విజయవాడ—3.

EDUCATIONAL

మెట్రిక్, యస్. యస్. యల్. సి., పి. యు. సి (అప్లీనవారు ప్యాసైనవారు) డి.కామ్, కోర్సు చదువవచ్చును. ఈ డి.కామ్ కోర్సు పోస్టు ద్వారాను, స్వయముగాను చదువవచ్చును. ఇది బి.కామ్. డిగ్రీతో సమానముగా భారతరాష్ట్ర ప్రభుత్వముచే గుర్తింపబడినది. క్లాసులు 2—9—63 నుండి ప్రారంభమగును. పూర్తి వివరములకు రూ 1—ఎం.ఓ పంపవలయును.

కాస్మోపొలిటన్ కాలేజి,
హైదరాబాదు - 27

బాకు అత యారీ

ఉత్తమంగా ముద్రించగల లైను, హాఫ్‌టోన్, కలర్ బ్లాకులకు, మరియు, ఆఫ్‌సెట్ ప్రింటింగుకు కలర్ ట్రాన్స్‌పరెన్సీలు, నెగిటివ్ పాజిటివ్‌లకు మమ్ము సంప్రదించండి. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

DINA SEITHI PROCESS,
101, Purasawalkam High Road,
Madras-10. Phone: 62500

ప్రకటన

20—8—63 తేదీ "ఆంధ్రపత్రిక"లో వెలువడిన మా ప్రకటనలో ప్రస్తావింపబడిన శ్రీ కె.జి. రావు (కె. గణపతిరావు) మా కమిషన్ ఏజంటుగ ఉండిరి. మా రికార్డుల ప్రకారము ఆతను అడ్రసు 14, పిరసామిపిళ్ళె వీధి, ఎగ్మూరు, మద్రాసు. మా ప్రతినిధిగ పేరితో వ్యవహరించువారు తమస్వంత 'రిస్కు' మీదనే అట్లు చేయుగలరు.

ఇంటర్నేషనల్ పసెల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,
కెరి—ఓ, మౌంట్‌రోడ్డు, మద్రాసు—2.

నోటీసు

కొవ్వూరు డి॥ మునిసబు కోర్టులో
1st A DMC Os 116/1963

వాది: పైడిబోయిన హనుమంతరావు.
ప్రతివాది: బొమ్మువిశ్వేశ్వరరావు వగైరాలు
వాయిదా: 30—8—63.

ఈ నెంబరు ప్లెయింటు పరిహారమునిమిత్తంవాది, 1 బొమ్మువిశ్వేశ్వరరావు 2. పువ్వుల పేరంజేయులు గార్లపయిన దావా చేసినందున అందుకు 2 ప్రతివాది, పువ్వుల పేరంజేయులుకు ఆక్షేపణలుంటే 30—8—63 తేదీన పగలు 11 గంటల్కు పైకోర్టులో హాజరై తెల్పుకోవలెను. లేనియెడల పరోక్షముతో విమర్శించి తీర్పుచెప్పబడును.

పోతూరి వీరభద్రరావు,
20-8-63. అడ్వొకేట్, కొవ్వూరు.

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్నతరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13— ఇంగ్లీషులో రు. 12-50 పోస్టేజి రు. 1-61

COTTAGE INDUSTRY (P.N. 41)
P.B. 1262 Jumna Road, Delhi.

అమ్మకము

బిల్లలు, కెంచీలు, ప్లాటుఫారంలు, నల్లబల్లలు మొదలైన స్కూల్‌సామాన్లు అమ్మకమునకు ఉన్నవి. వివరములు సర్కార్స్ టెక్నికల్ కాలేజి ఏలూరురోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ—2. లో పొందవచ్చును.

టెండరు నోటీసు

నల్లజర్ల పంచాయతీ సమితి
(ప. గోదావరి జిల్లా)

నల్లజర్ల పంచాయతీసమితిలోని క్రింద తెలిపిన పనులు నిర్వహించుటకుగాను సీలువేసిన టెండర్లు నిర్ణీతఫారములో రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్లవద్దనుండి నల్లజర్ల పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగారిచే కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది 10—9—63 సాయంకాలము 2 గంటలవరకు తీసుకొనబడి, సాయంకాలము 4 గంటలకు టెండరర్ల యెదుటగాని, వారిచే అధికారము పొందబడిన ఏజంట్ల యెదుటగాని, బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరులేక అధికార మివ్వబడిన యితరులచేగాని తెరువబడును. టెండరుఫారములు పొందగోరువారు నిర్ణీతపైకము పరియు అమ్మకపు పన్ను, సమితి ఏద్దుకుచెల్లించిన చలానా జతపరచిన దరఖాస్తుద్వారా సమితి కార్యాలయములో పనిచేయు అన్నిరోజులలోను ది 2—9—1963 నుండి ది 9-9-'63 మ. 1 గంటవరకు పొందవచ్చును. సదరుపైకము ఎట్టి పరిస్థితులలోను వాపసుచెల్లింపబడదు.

టెండరు తీసుకొనుటకు నిర్ణయించబడిన తేది అసాధారణ సెలవురోజు అయినచో మరుసటి రోజు యథా విధిని పైచెప్పిన కాలములో తెరువబడును.

కారణము తెలుపకనే ఏ ఒకటి లేక మొత్తము టెండర్లను నిరాకరించుటకు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువారికి అధికారముకలదు.

అమ్మకపు, రాబడిపన్నులు పూర్తిగా చెల్లించినట్లు తెలుపు సర్టిఫికెట్లు జతపరచి పంపవలెను. రేట్లు రూపాయలు, నయాపైసలలో వ్రాయవలెను.

ప్రతి టెండరర్ ఎర్నెస్టుమని, డిపాజిట్ పైకమును క్రింది తెలిపిన పనులకు వాటి వాటి ఎదురుగా తెలిపిన మేరకు సమితి ఏద్దుకు చెల్లించి, తాడేపల్లిగూడెం ట్రజరీ చలానులేక నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరువారి పేరున నమోదు కాబడినవి జతపరిచి పంపవలెను.

వేరువేరు పనులకు వేరువేరు చలానాలు పంపవలెను. బ్యాంక్‌డ్రాఫ్టులు, చెక్కులు ఎట్టి పరిస్థితులలోను చెల్లబడవు.

నల్లజర్ల

1. నల్లజర్లబ్లాక్

పనిపేరు :— విస్తీర్ణాధికార్ల నివాసగృహము బ్లాక్ 4.

టెండరు దరఖాస్తు వెల రు 5-10 న. పై.
ఎర్నెస్టుమని. డిపాజిట్టు రు. 855—00
పూర్తిచేయుటకు నిర్ణయించినతేది: 31—3—64.
కంట్రాక్టువిధము కె. 2
ఎస్టిమేటువిలువ రు. 17,100—

(సం) పి. శ్రీరామమూర్తి,
బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు, నల్లజర్ల.

సాహిత్యంలో కృశ్చేవ్ అభిరుచి

జీన్‌పాల్‌సార్త్రే ప్రశంస

మాస్కో, ఆగస్టు 27:— "సాహిత్యం సంస్కృతి విషయాలపట్ల నికితాకృశ్చేవ్‌కున్నంత శ్రద్ధాసక్తులు పాశ్చాత్య ప్రభుత్వనాయకు లెవరికీ లేదు" అన్నారు ప్రసిద్ధ రచయిత, నాటక కర్త జీన్‌పాల్ సార్త్రే.

ఇటీవల లెనిన్‌గ్రాడ్‌లో జరిగిన యూరోపియన్ రచయితలసంఘ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు నికితాకృశ్చేవ్‌తో జరిపిన ఇష్టాగోష్ఠి గూర్చి "లిటరేచర్నాయా గజెటా" పత్రికా విలేఖరితో మాట్లాడుతూ జీన్‌పాల్‌సార్త్రే పై విధంగా అన్నారు. "సోవియెట్ ప్రభుత్వాధిపతితో జరిపిన సంభాషణ ఫలితంగా మాకు, సాంస్కృతిక సమస్యకు సమాజజీవితంతో అవినాభావ సంబంధమున్నదని మరొకసారి దృఢవిశ్వాసమేర్పడింది" అన్నారు జీన్‌పాల్ సార్త్రే.

సింహళంలో పౌరసత్వం లేని భారతీయుల సమస్య

ప్రధాని నెహ్రూకు శ్రీమతి బండారనాయకే లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— సింహళంలోని భారతీయుల సమస్యను గురించి సింహళం, భారత దేశాల ప్రతినిధులు సంభాషణలు ప్రారంభించినప్పుడు, ఇదివరకు ఉభయప్రభుత్వాలు కావించిన ప్రకటనలదృష్ట్యాకాక, యావత్‌సమస్య కొత్తగా పరిశీలింపబడగలదని ప్రధాని నెహ్రూ నిన్న లోక్‌సభలో తెలియచేశారు.

నెహ్రూ కోట్‌వాల ఒప్పందాన్ని పురస్కరించుకొని, ఉభయదేశాలమధ్య సంప్రతింపులు జరుగుతున్నవా అని శ్రీ హేంబారువా ప్రశ్నించగా ప్రధాని పైవిధంగా ప్రత్యుత్తరమిచ్చారు.

పదిహేనురోజులక్రితం సింహళ ప్రధాని శ్రీమతి భండార్‌నాయకే, భారతప్రధానికి వ్రాసిన ఉత్తరంలో ఏయే అంశాలు ప్రస్తావించబడ్డాయని శ్రీ భక్తదర్శన్ ప్రశ్నించారు. సింహళ ప్రధాని, తనకు ఈ సమస్యపై దీర్ఘంగా ఒకలేఖ వ్రాశారని, సింహళంలో పౌరసత్వంలేని భారతీయుల బాధ్యతను భారతప్రభుత్వం స్వీకరించాలని ఆమె సూచించారని ప్రధాని నెహ్రూ వివరించారు. సింహళప్రధాని వ్రాసిన లేఖ పరిశీలించబడుతున్నదని, తగుసమాధానం త్వరలోనే ఆమెకు అందజేయబడగలదని, అంతకుముందు విదేశ వ్యవహారాలమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియచేశారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వు ఆశించినలక్ష్యాలుసాధించలేదు

ఉత్తర్వును ఉపసంహరించాలని అఖిల రాజకీయపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 26:- బంగారం కంట్రోలు ఉత్తర్వు ఆశించిన లక్ష్యాలను సాధించజాలకపోయింది కనుక దానిని ఉపసంహరించాలని వివిధ రాజకీయపార్టీల నాయకులు నిన్న ఇక్కడ ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.

ఈ ఉత్తర్వును ఉపసంహరించడానికి స్వర్ణకారులు ఎట్టిపోరాటాన్ని జరిపినాసరే దానిని తాముబలపరుస్తామని నాయకులు శపథంచేశారు. కేంద్రమంత్రివర్గంనుండి శ్రీ మురార్జీదేశాయ్ వైదొలగినందుకు హర్షాన్ని వెలిబుచ్చారు కూడా

అఖిలభారతీయ స్వర్ణకారసంఘంవారు నిన్న సాయంత్రం ఇక్కడ దర్బారుహాలులో ఒకపెద్ద సభనేర్పాటుచేశారు. వివిధ రాజకీయపక్షాల నాయకులు ఈ సభలో ప్రసంగించారు. శ్రీ యస్. సి. చటర్జీ సభకు అధ్యక్షత వహించారు.

సభలో ప్రసంగించినవారిలో అఖిలభారత సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ రాజనారాయణ్, అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ వి. జి. దేశపాండే, శ్రీ పి. రామమూర్తి యం. పి. (కమ్యూనిస్టు), శ్రీ అబ్దుల్‌గనీ, యం. పి. (ఇండి), డాక్టర్ యం. యస్. అనే యం. పి., ఢిల్లీ రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ బలరాజ్ మధోక్‌మున్నగు ప్రముఖులు ఉన్నారు.

శ్రీ చటర్జీ మాట్లాడుతూ బంగారు కంట్రోలు ఉత్తర్వు "న్యాయవిరుద్ధమైన ఉత్తర్వు" అని అభివర్ణిస్తూ ఇది రద్దుకావాలని కోరారు. 20 లక్షలమంది స్వర్ణకారులపై ఇది ఒక ఆటంబాంబు అని పేర్కొన్నారు.

శ్రీ రాజనారాయణ్ ప్రసంగిస్తూ, ఆశించిన లక్ష్యాలను ఈ ఉత్తర్వుసాధించ లేకపోయిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెసు పరిపాలన రావణాసురుడి పరిపాలనకంటె అధ్వాన్నంగా ఉన్నదని, దోపిళ్ళు, దొంగతనాలు, అవినీతి, లంచగొండితనం దేశంలో అంతకంతకూ పెరిగిపోతున్నవని ఆయన విమర్శించారు.

శ్రీ పి. రామమూర్తి మాట్లాడుతూ, ఈ ఉత్తర్వు, ఇప్పటికే అధికపన్నులభారంతో క్రుంగిపోతున్న సన్నకారురైతులను, మధ్యతరగతి ప్రజలను మరింత క్రుంగదీస్తున్నదని, ప్రభుత్వం ఈ ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని, అది తమప్రతిష్ఠకు భంగకరమని ప్రభుత్వం భావించరాదని తెలియజేశారు.

శ్రీ దేశపాండే ప్రసంగిస్తూ ఈ ఉత్తర్వు వల్ల అటు దొంగబంగారం వ్యాపారం అరికట్టడం గాని, ఇటుబంగారంధర తగ్గేటట్లు చేయడంగాని జరగలేదని అన్నారు. శ్రీ మురార్జీ మంత్రివర్గంనుండి వైదొలగినంతమాత్రాన స్వర్ణకారులకు లాభంచేకూరబోదని, ఉత్తర్వును ఉపసంహరించినప్పుడే వారికి ప్రయోజనం కలుగగలదని వివరించారు.

శ్రీ కామరాజ పథకాన్ని శ్రీ దేశపాండే నిశితంగా విమర్శిస్తూ, ఇది పరిపాలనలో ఉన్నపార్టీ ఆడుతున్న ఒక నాటకంఅని అవహేళన చేశారు.

ఆగస్టు 27 నుండి పార్లమెంటుముందు సత్యాగ్రహాన్ని ప్రారంభించాలని సభతీర్మానం చేయసంకల్పించుకున్నది. అయితే దీనిపై ఒక నిర్ణయంతీసుకునే నిమిత్తం రాత్రిదాకా వాయిదా వేసుకున్నారు.

హైద్రాబాద్, ఆగస్టు 27:—అన్వరుల్—ఉలూమ్ కళాశాల విద్యార్థుల యూనియన్‌కు నిన్న ఆంగ్ల సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. కె. గోకక్ ప్రారంభోత్సవం జరిపారు.

మైసూర్ మంత్రివర్గ సంఖ్యను తగ్గించే ప్రశ్న

అక్టోబరు మాసాంతంలో యోచించబడగలదట

బెంగుళూరు, ఆగస్టు 26:— మైసూర్ రాష్ట్ర మంత్రుల సంఖ్యను తగ్గించే విషయం ఇప్పుడు జరుగుచున్న అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం, అక్టోబరు చివరలో ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప యోచించగలరని తెలుస్తున్నది.

మైసూర్ అసెంబ్లీ సెప్టెంబరు 2వ తేదీన ప్రారంభమై దాదాపు 6 వారాలపాటు కొనసాగ మన్నట్లు తెలుస్తున్నది.

ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ తమ మంత్రివర్గ సహచరులరాజీనామాలు ఏవీ తాము ఆమోదించడం లేదని, ఎవరెక్కడున్నారో అక్కడేఉండగలరని తెలియజేశారు.

రాష్ట్రమంత్రుల సంఖ్యను తగ్గించడం అనేది శ్రీ కామరాజ పథకంలో ఒకభాగంకాదని, ప్రభుత్వంలోని నాయకులు కొందరు కాంగ్రెసు పార్టీ సేవకై పూనుకునే నిమిత్తం శ్రీ కామరాజ పథకం ఉద్దేశించబడిందని శ్రీ నిజలింగప్ప వివరించారు.

కేంద్రమంత్రివర్గంలో మైసూర్‌కు ఇతోధిక ప్రాతినిధ్యం ఉండవలసిన అగత్యాన్ని గురించి ఆయన నొక్కి చెపుతూ, ఇప్పుడీ వ్యవహారం యావత్తూ ప్రధానమంత్రికి విడిచిపెట్టబడిందని అన్నారు. కేంద్రమంత్రివర్గంలో అదనంగా మంత్రులను నియమించడం జరిగితే మైసూర్‌ను విస్మరించబోరని విశ్వాసం తమకు కలదని తెలియజేశారు.

పార్టీ సేవకై 6 గురు కేంద్ర మంత్రులు తమ పదవులు విడిచిపెట్టాలని వర్కింగ్‌కమిటీ చేసిన నిర్ణయాలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ నిజలింగప్ప వీరు దీర్ఘకాలం కాంగ్రెసుకు ఎంతో సేవ చేసిన వారని, వీరి నాయకత్వాన ఇప్పుడు కాంగ్రెసుసంస్థ నూతన చైతన్యంతో భాసించగలదని పేర్కొన్నారు.

పార్టీ సేవకు కేంద్ర మంత్రుల రాజీనామాలు

పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ జోషీ వ్యాఖ్య

పూనా, ఆగస్టు 26:—కేంద్రమంత్రివర్గంలో జరిగిన రాజీనామాలవల్ల ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు విశేషాధికారాలు లభిస్తున్నాయని, మొదట శ్రీ నెహ్రూ రాజీనామా చేసివుండవలసినదని పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి నిన్న ఇక్కడ అన్నారు.

పార్టీసేవకు ఆరుగురు కేంద్రమంత్రులను విడుదలచేస్తూ కాంగ్రెసుకార్యవర్గం తీర్మానించిన విషయమై వ్యాఖ్యానిస్తూ, మంత్రివర్గ సభ్యులు రాజీనామా యిచ్చినంతమాత్రాన విధానంలో ఏవిమార్పులువచ్చినట్లుకాదని, ప్రభుత్వము నిర్దుష్టమైన విధానాలను అమలు జరపడమే ప్రజలకు ఆసక్తి కలిగించగల విషయంగా వుండగలదని శ్రీ జోషి అన్నారు.

శంకర్ శరణ్ ట్రిబ్యునల్ సిఫారసులు

కొన్ని రైల్వేలు అమలుజరిపాయని రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— స్టేషన్‌మాస్టర్లు అసిస్టెంటుస్టేషన్‌మాస్టర్ల ఉద్యోగాలస్థాయిని పెంచాలని శంకర్‌శరణ్ ట్రిబ్యునల్ చేసిన సిఫారసులను కొన్నిరైల్వేలు అమలుజరిపాయని నిన్నరాజ్యసభలో శ్రీ ఎ. బి. వాజపేయి అడిగిన ఒకప్రశ్నకు సమాధానంచెప్తూ, కేంద్రరైల్వే శాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి తెలియజేశారు.

ఇతరరైల్వేలు ఈ సిఫారసులను అమలుజరపడానికి ప్రయత్నిస్తున్నట్లు కూడాఆయనచెప్పారు.

జాతీయ రక్షణనిధికి లండన్‌లో విరాళాలు

లండన్, ఆగస్టు 27:— లండన్‌లో ఏర్పడిన భారత రక్షణనిధి సేకరణ సంఘం ఇంతవరకూ 235,000 పౌన్లను సేకరించినదని కార్యదర్శి శ్రీ విశ్వనాథ ముఖర్జీ తెలియజేశారు.

గత నెలలో నిధికి విరాళాలు ఇవ్వవని నేరుగా విజ్ఞప్తి చేసే పద్ధతి మానుకున్నప్పటికీ లండనులోను, ఇతర రాష్ట్రాలలోనూగల బ్రిటిష్ పౌరులు, భారతీయులవద్దనుంచి విరాళాలు అందుతూనే వున్నాయి.

ROC. No. 395/63A/Dated 26-8-63

టెండరు నోటీసు

ద్వారపూడి పంచాయతి

ఈ దిగువ మదహరించిన పనులకు గాను సీలువేయబడిన టెండర్లు ద్వారపూడి పంచాయతీ ఆఫీసులో పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరువారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని ది 10—9—1963 తేదీ మంగళవారం మధ్యాహ్నం 2—00 గంటల వరకు తీసికొనబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2—30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండర్లు దాఖలుచేయువారు 100 కి రూ. 5— లు చొ. న ధరావతు చెల్లించవలెను. ధరావత్తులేని టెండర్లు, సకాలములో రాని టెండర్లు పరిశీలించబడవు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెల్సికొనవచ్చును.

వ. నెం.	పని పేరు.	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
1.	పేరా రామచంద్రపురం రోడ్డు 2/2 నుండి 2/7 వరకు గ్రావెలు వేయుట.	రూ. 4800—	రూ. 240
2.	పేరారామచంద్రపురం రోడ్డుకు 2/2, 2/6 ల మధ్య అవసరమైనచోట్ల రాతితో రివెట్టుమెంటు చేయుట.	రూ. 5000—	రూ. 250—
3	వేములపల్లిలోని ఆర్. ఎస్. నెం. 274/2 లో గల శ్మశానం దక్షిణభాగమున గోడకట్టి వాల్గుగోడలు ప్లాస్టరింగు చేయుట.	రూ. 2500—	రూ. 125—

(సం) నవాబ్ పాషా,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పంచాయత్ సమితి ఆఫీసు, నందిగామ

చిట్ టెండరు నోటీసు

Rc. No. 3434/63-D-dt. 22-8-63.

దిగువ పనులకు నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు రిజిష్టర్డు కంట్రాక్టర్లనుంచి నందిగామ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుచే ఆయన ఆఫీసులో 28—9—63 మ. 3 గం. వరకు తీసుకొనబడి అదేరోజు సా. 4 గం. కు హాజరైన టెండరుదారుల లేదా వారి ఏజంట్ల సమక్షములో నందిగామ పంచాయత్ సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుచేగాని, ఆయన డిప్యూటీచేగాని తెరవబడును. టెండరు డాక్యుమెంట్లు 6—9—63 నుంచి 25—9—63 వరకు ఆఫీసువేళలలో జారీచేయబడును. ఇందుకుగాను దిగువ ఆయా పనికి ఎదుట తెలిపిన టెండరు షెడ్యూల్సు ఒక్కొక్క సెట్టు ఖరీదును ట్రెజరీలో నందిగామ పంచాయత్ సమితి జమకు "పంచాయత్ సమితి జనరల్‌ఫండ్సు" క్రింద చెల్లించి సదరు చలాను లిఖితపూర్వకమైన దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. రూపాయకు 2 న. పై. వంతున అమ్మకం పన్ను "XII-General-Sales-tax." హెడ్‌క్రింద చెల్లించవలెను. ఈ మొత్తములు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండర్లు తీసుకొనబడు కడపటి తేదీ అసాధారణ శెలవురోజు అయినపక్షంలో, మరునాడు యిదివరకు నిర్ణయించిన వేళకుతీసుకొనబడి పైన తెలిపిన ప్రకారం తెరవబడును.

ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు నందిగామ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుకు హక్కు కలదు.

అన్ని రేట్లు మాటలలోను అంకెలలోను రూపాయలు, నయాపైసలలో తెలుపవలెను.

ఇన్‌కంటాక్సు లేదా సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు టెండర్లతో తప్పక జతపరిచి పంపవలెను.

దిగువ ఒక్కొక్క పనికి యెదుట తెలిపిన ధరావతుసొమ్ము డిపాజిట్టు సబ్‌ట్రెజరీలో నందిగామ పంచాయత్ సమితి ఫండ్సు జమకు చెల్లించి సదరు చలానుగాని, నందిగామ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు పేర ఎండార్సు చేయబడిన నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లుగాని ప్రతి టెండరుతో జతపరిచి పంపవలెను. టెండరుపెట్టిన ఒక్కొక్క పనికి ధరావతు సొమ్ము డిపాజిట్టు క్రింద చలాను విడివిడిగా పంపవలెను. ఏ పరిస్థితులలోను, చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టులు, నగదు అంగీకరింపబడవు.

వ. నం.	పనిపేరు.	ఎస్టిమేటు మొత్తం. రు.	ఒక్కొక టెండరు డాక్యుమెంటు ఖరీదు.	ధరావతు సొమ్ము డిపాజిట్టు.	టెండరు అంగీకరించుటకు ముందు చెల్లించవలసిన దరిమిలా సెక్యూరిటి డిపాజిట్టు.	పని పూర్తిచేయవలసిన కాలము.	కంట్రాక్టు స్వభావం.
1.	బ్లాక్ టాపింగ్ నందిగామ పూండి రోడ్డు — మైలు 1 లో	10,000	2—00+ 0—4 సేల్సుటాక్సు	250	250	కలెక్షన్ 31—12—63 కన్‌సాలిడేషన్ 31—1—64 పూర్తి కంప్లీషన్ 15—3—64	కె 2 లంప్సం
2.	1963—64 కు నందిగామ-పూండి రోడ్డు మెయింటెనెన్సు.	20,000	డిటో	500	500	పూర్తిగా సామగ్రి కలెక్షను 31—12—63 కన్‌సాలిడేషన్, పని పూర్తి 15—3—64	కె 2 లంప్సం
3.	లక్కిరెడ్డిపురం రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు.	10,000	డిటో	250	250	సామగ్రి కలెక్షన్ 31—12—63 పూర్తి 15—3—64	కె 2 లంప్సం
4.	నందిగామ — పూండి రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు.	10,000	డిటో	250	250	సామగ్రి కలెక్షన్ 31—12—63 పూర్తి 15—3—64	కె 2 లంప్సం

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

రేడియో

గురువారం – ఆగస్టు [illegible]
శక 1885 భాద్రపద 7

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామసంగీతం, 7—20 హిందుస్థానీ సంగీతశిక్షణ, 7—30 లలితసంగీతం: ఎమ్. చిత్తరంజన్, 7—45 ఈమని శంకర శాస్త్రి: వీణ. మధ్యాహ్నము: 12—30 కార్మిక కార్యక్రమము: చిన్నతరహ పరిశ్రమలు—ప్రసంగం సహాయము—ప్రసంగం, 1—30 విహారిక: వార్త చిత్రం, నిలయవిద్వాంసులు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వెలె, 2—20 హైదరాబాద్ బి వెలె. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వెలె, 7—45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే), 8—40 విరామ సంగీతం, 8—45 నారాయణరావు వ్యాస్, 10—00 రమేష్‌సదర్శి: ఖయాల్.

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—10 వేణువు: నిలయ విద్వాంసుడు, 12—30 హైదరాబాద్ ఎ వెలె, 1—00 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 1—30 హైదరాబాద్ ఎ వెలె, 2—00 ప్రార్థన సూచన, వేణువు: నిలయవిద్వాంసుడు. సాయంత్రము: 6—20 గ్రామస్థుల కార్యక్రమం: చైత్యరేఖలు, రూపక కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము: ఇది మనదారి—రూపకం, 7—30 రాష్ట్ర వికాసవేదిక—గోష్ఠి, 7—45 హైదరాబాద్ ఎ వెలె, 8—45 లలితసంగీతం, 9—25 విరామసంగీతం.

విజయవాడ – 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, అధ్యాత్మ రామాయణ కీర్తనలు, పి. లక్ష్మి, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటివిశేషం, చతురంగం, కదంబ కార్యక్రమము, 7—20 పాకాల సావిత్రీదేవి, 8—30 నాగిరి వేంకటకృష్ణ: నాదస్వరం. మధ్యాహ్నం: 11—30 [illegible]గానము, 11—40 మాధ్యమిక పాఠశాలలకు: పాఠశాల కార్యకలాపాలు, సంస్కృత రంగాలు, 12—10 భారతదేశం, చైనాభూతం, 12—20 లలితసంగీతం, 1—00 పాకాల సావిత్రీదేవి, 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—50 తె. వా. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—45 రాగం, తానం పల్లవి (మద్రాసునుండి రిలే), 8—40 లలిత సంగీతం, 9—25 లలిత సంగీతం, 9—30 కవితాగోష్ఠి, పాల్గొనువారు: జి. పాపయ్యశాస్త్రి, బొడ్డుబాపిరాజు, వి. ఎల్. నరసింగరావు, కొల్లా కృష్ణారావు, 10—00 సంగీత రూపకములనుండి పాటలు, హరిహర లీలావిలాసము.

మద్రాస్ – ఎ. 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—30 జి. రామయ్య: వయొలిన్, 8—00 మధురగీతం. మధ్యాహ్నం: 1—00 మహిళామండలి, స్త్రీల కార్యక్రమం వ్యగతము: కుంతీ—పఠనం: పి. భానుమతి, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీత మంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రము: 5—30 వి. వాణిక్యం: నాదస్వరం, 8—15 గీతమంజరి, 8—40 వాద్య సంగీతం, 9—00 శరణాశంకర్, (9—30 నుండి 10—30 వరకు షార్ట్‌వేవ్‌పై గూడా) 10—00 వంగీతావృతం: టి. కె. రంగాచారి.

మద్రాస్ – బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వెలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వెలె. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—0 మధురగీతం. సాయంత్రము: 6—35 జి. రామయ్య: వయొలిన్, 7—00 తె. వా., 7—15 వీణాయుగళం: నిలయ విద్వాంసులు, 7—30 శారదా శంకర్, 7—45 రాగం, తానం, పల్లవి: — టి. విశ్వనాథన్: వేణువు, వి. త్యాగరాజన్: వయొలిన్, టి. రంగనాథన్: మృదంగం, 8—30 శ్రోతలు కోరిన పాటలు.

ఏలూరు బేసిక్ ట్రెయినింగ్ విద్యార్థులకు సర్టిఫికెట్లు

తాడేపల్లిగూడెం, ఆగస్టు 24:— ఏలూరు బేసిక్ ట్రైనింగుస్కూలులో 1961—1963 సంవత్సరంలో శిక్షణపొంది ఉత్తీర్ణులయిన ఉపాధ్యాయులు 36 మందికి ప్రభుత్వ పరీక్షల కార్యదర్శివద్దనుంచి సర్టిఫికెట్లువచ్చి మూడుమాసము లయినా యింతవరకు ఉపాధ్యాయులకు ఇవ్వకపోవడంపట్ల ఆందోళన తెలియజేస్తూ, మంగళవారం యిచట సమావేశమయిన ఉపాధ్యాయులు తీర్మానించారు.

సమావేశానికి శ్రీ మాజా నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఆదే తీర్మానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఈ విషయంలో వెంటనే కలుగజేసుకుని సర్టిఫికెట్లు యిప్పించవలసిందనికూడా కోరారు.

గుంటూరుజిల్లా హోమియో వైద్యుల సమావేశం

నర్సరావుపేట, ఆగస్టు 24:— గుంటూరు జిల్లా హోమియో వైద్యసంఘ సమావేశం డాక్టరు ఎం. వి. ఎల్. నారాయణరావు అధ్యక్షతన స్థానిక హోమియో డాక్టర్ శ్రీ సి. కృష్ణమూర్తి ఆదర్శ హోమియోశాల భవనంలో జరిగింది. జిల్లాలో పలుతావులనుంచి హోమియోవైద్యులు సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ సి. కృష్ణమూర్తి "నొసోడ్స్" గురించి ప్రసంగించారు.

హోమియోవైద్య విశిష్టతను గురించి ప్రజలలో విరివిగా ప్రచారము చేయుటకు ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. (మ. వి)

సకాలానికి ఎరువులు లేక చెరకుపంట నష్టం

శ్రీ వి. ఆర్. జి.కె. ఎం. ప్రసాద్ ప్రకటన

నిజామాబాద్, ఆగస్టు 22:— అధికోత్పత్తిని సాధించే నిమిత్తం నేడు వ్యవసాయాన్ని యుద్ధ ప్రాతిపదికపై సాగించాలని మంత్రులు నిరంతరం ఉద్బోధ చేస్తున్నప్పటికీ, తరుణం మించిపోకముందు రైతులకు ఎరువులు సరఫరా అయ్యేటట్లు మాత్రం వారు చర్య తీసుకొనడంలేదని ముఖ్యాల జమీందారు శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్ నేడొక ప్రకటనలో విమర్శించారు. నిజామాబాద్ జిల్లాలో — ముఖ్యంగా బోధన్ తాలూకా ప్రాంతంలో సకాలానికి ఎరువులు దొరక్క రైతులు పడుతున్న అగచాట్లను గురించి ఆయన ఇలా పేర్కొన్నారు:

"బోధన్ చక్కెర ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసే రైతులందరు నెలరోజులుగా ఎరువులు లేక చాలా అవస్థలు పడుతున్నారు. బోధన్ చక్కెర ఫ్యాక్టరీ ప్రభుత్వం ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న సంస్థ. మామూలుగా రైతులకు సప్లయిచేసే నిమిత్తం రసాయనికపు ఎరువులను ఈ ఫ్యాక్టరీ అజమాయిషీ కిందనే నిల్వచేసి వుంచేవారు. ఈసారి ఆ నిల్వలు నిండుకొన్నాయి. అందువల్ల చెరకుపంట దెబ్బతినే సూచనలు కనబడి రైతులు చాలా ఆందోళన పడుతూ వచ్చారు. అయితే నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ శాఖవారి ఆధ్వర్యంలో వేలకొద్దీ టన్నుల ఎరువులు నిల్వవున్నాయి. ముందే ఎరువులను చెరకు రైతులకు సప్లయిచేస్తే తమ పట్టం గమనిస్తుందని వారు మొర పెట్టుకొన్నారు. బోధన్ చక్కెర ఫ్యాక్టరీకింద వున్న ఎరువులైనా, వ్యవసాయ శాఖకిందవున్న ఎరువులైనా — ప్రభుత్వానికి చెందినవే. అందువల్ల అలా సప్లయి చేయడంలో చిక్కులేమీ వుండనక్కరలేదు. ఈ విషయమే మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ఎరువుల పంపిణీజరగవలసిన పద్ధతిని కూడా ఆ సమావేశంలోనే నిర్ణయించబడింది.

"అయినప్పటికే ఈరోజువరకు ఎరువుల విడుదల జరిగలేదు. తరుణం దాటి అప్పుడే పదిరోజులైపోయింది. ఇంకా ఆలస్యమైతే రైతులు అప్పో సప్పోచేసి ఎరువులు కొన్నా ఫలితం వుండదు. రైతులకు అనుకూలంగా మంత్రివర్గం నిర్ణయించినప్పటికీ ఆనిర్ణయం అమలు జరగడంలో ఆలస్యం జరుగుతోందంటే "రెడ్ టేప్" మాత్రమే దానికి కారణమని స్పష్టపడుతోంది. ఒక పక్క చక్కెర కొరత, మరొక పక్క ధాన్యం కొరత తీవ్రంగా వున్న రోజులలో ఇటువంటి జాప్యం జరగడం చాలా శోచనీయం. అధికోత్పత్తిని గురించి ఉపన్యాసాలివ్వడంకంటె రైతులకు కావలసిన ఎరువులు ఉపకరణాలు సకాలానికి సరఫరా చేస్తే ఎక్కువ పంట వారే పండిస్తారు. ప్రభుత్వం యిప్పటికైనా శ్రద్ధచూపి, నిజామాబాద్ జిల్లా వ్యవసాయకులకు వెంటనే ఎరువుల పంపిణీ జరిగేటట్లు చూడవలసిందని మనవి చేస్తున్నాను.''

'ఆంధ్రకేసరి' జన్మదినోత్సవం

అచ్యుతాపురంలో

రాజనగరం, ఆగస్టు 24:— తూర్పుగోదావరిజిల్లా కోరుకొండ పంచాయతీ సమితికి చెందిన అచ్యుతాపురంలో అభ్యుదయ సమితి ఆధ్వర్యాన నిన్న "ఆంధ్రకేసరి" శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిఉత్సవం జరుపబడింది.

ఈ సందర్భంగా నాటి సాయంత్రం శ్రీ ఏ. ఎస్. ప్రకాశరావు అధ్యక్షతన జరిగినసభలో అభ్యుదయ సమితి వ్యవస్థాపకకార్యదర్శి శ్రీ దేశాల గోవిందరాజులు శ్రీ ప్రకాశంగారి గుణగణాలను గురించి ఉపన్యసించారు.

సమితి సహాయ కార్యదర్శి శ్రీ బత్తుల సీతారామయ్య వందన సమర్పణ చేశారు. (మ. వి.)

విశాఖలో పెట్రో-కెమికల్ పరిశ్రమస్థాపనకు యోచన

బాట్లిబాయ్‌కంపెనీ భాగస్వామి శ్రీ పరీక్ విశదీకరణ

విజయవాడ, ఆగస్టు 26:— బాట్లిబాయ్ కంపెనీ "షోరూమ్" ప్రారంభోత్సవం సందర్భంగా నేడిక్కడ కంపెనీ భాగస్వామి శ్రీ పరీక్ మాట్లాడుతూ విశాఖపట్టణంలో తన కంపెనీ పెట్రో—కెమికల్ పరిశ్రమను ప్రారంభించాలనుకొంటున్నదని చెప్పారు. ఆ పరిశ్రమకు రు. 9 కోట్లు పెట్టుబడి కావలసి ఉంటుందనుకొంటున్నారు.

ప్రారంభోత్సవసభకు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు అధ్యక్షతవహిస్తూ, ఈ కంపెనీ ఆంధ్రలో ఏదైనా పరిశ్రమను ప్రారంభించాలని సూచించారు.

శ్రీ పరీక్ తన కంపెనీ కృషిని వివరించారు.

"షోరూమ్"కు మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య ప్రారంభోత్సవం చేస్తూ, రాష్ట్రం త్వరితగతిని పారిశ్రామికవంతం కావలెనన్నలో, పురోభివృద్ధి కుంటుపడగలదన్నారు. బాట్లిబాయ్ కంపెనీ కృషిని అభినందించారు.

బాట్లిబాయ్ స్థానికశాఖ మేనేజర్ శ్రీ తిరువెంగడం తమ కంపెనీ పనిచేసే తీరును వివరించారు.

శ్రీ సిహెచ్. వెంకటరావు వందనసమర్పణ చేశారు.

శ్రీ అంకెం ధర్మారావు మృతి

బందరు, ఆగస్టు 26:— రిటైర్డు తహసీల్దార్ శ్రీ అంకెం ధర్మారావు, 23 వ తేదీ సాయంత్రం, బందరు భాస్కరపురంలోని స్వగృహంలో స్వర్గస్థులయినారు. ఈయన వయస్సు 58 ఏళ్లు. ఈయనరెండు మాసాలుగా జబ్బుగా వున్నారు.

ఈయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె గలరు. (మ. వి.)



విజయవాడ మాంటిసోరీ స్కూలు సారస్వతసంఘానికి సోమవారంనాడు రాష్ట్ర ఆబ్కారీశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రారంభోత్సవం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. కోటేశ్వరమ్మ స్వాగతం చెప్పారు

సహకార విద్య ప్రాధాన్యం

పొందూరులో విద్యాప్రణాళిక ప్రారంభోత్సవసభలో వివరణ

పొందూరు, ఆగస్టు 24:— శ్రీకాకుళంజిల్లా షేరుమహమ్మద్‌పురం పంచాయతీ సమితి ప్రాంతంలో సహకారసంఘ పంచాయతీదార్ల సభ్యుల, తదితరుల విద్యా ప్రణాళికకు పొందూరు గ్రామంలోని దివ్యజ్ఞాన సమాజ భవనంలో ప్రారంభోత్సవం జరిగింది.

సభ కన్వీనర్గా వహించిన రాష్ట్ర సహకార సేద్య సహకారసంఘ సభ్యులు శాసనసభ్యులు, శ్రీ కొత్తపల్లి పున్నయ్య, "ఏ యుగంతో సంబంధం లేకుండా మధ్యేమార్గంగా బలవత్తరమైన సంఘంగా సహకార ఉద్యమాన్ని పెంపొందించి, ప్రజలు ఆత్మవిశ్వాసాన్ని అనుభవించాలని అందుకు నాందిగా సహకార సూత్రాలపైనను, తదితర విషయాలపైనను వారికి శిక్షణ గరపటం అవసర మన్నారు.

సమితి ఉపాధ్యక్షులు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టరు శ్రీ కార్యకూరి కృష్ణారావు ప్రణాళికను ప్రారంభిస్తూ, దీని అమలుకు సమితి బ్యాంకు సహకారం ఉంటుం దన్నారు.

పంచాయతీఅధ్యక్షులు శ్రీ పాలిసెట్టి సూర్యం ఆహ్వానసంఘం తరపున స్వాగతోపన్యాసమిచ్చారు. ఆంధ్రస్టేట్ కోఆపరేటివ్ యూనియన్ ఆధ్వర్యాన యీ ప్రణాళికను అమలు జరిపే జిల్లా సహకారవిద్యాప్రచారక్ శ్రీ వై. ఎస్. నరసింహారావు సహకార విద్యాప్రణాళికాశయాలను గురించి చెప్పారు. శ్రీ కృష్ణ ప్రార్థనతో సభ ప్రారంభమైంది.

శ్రీకాకుళం న్యాయవాది శ్రీ కె. నరసింగరావు భారతదేశానికి మూలమైన గ్రామం అభివృద్ధికి సహకారసంఘం విశేషంగా తోడ్పడగలదని, పెరిగిపోతున్న జనాభాకు ఆహార సమస్యను పరిష్కరించుటకు సహకారసేద్యం అవసరమన్నారు.

ఈ ప్రణాళికను అమలు జరిపే జిల్లా సహకారవిద్య ప్రచారక్ శ్రీ వై. ఎస్. నరసింహారావు సహకార విద్యాప్రణాళికాశయాలను గురించి చెప్పారు. శ్రీ కృష్ణప్రార్థనతో సభ ప్రారంభమైంది.

భారతదేశానికి మూలమైన గ్రామం అభివృద్ధికి సహకారసంఘం విశేషంగా తోడ్పడగలదని పెరిగిపోతున్న జనాభాకు ఆహార సమస్యను పరిష్కరించుటకు సహకారసేద్యం అవసర మన్నారు.

ఖాదీ సంఘాధ్యక్షులు శ్రీ మాడుగుల పాపారావు సంఘనిర్వహణకు నిజాయితీఅవసరమన్నారు. స్వార్థరహితులైన ప్రజాసేవకులు ముందుకు రావాలని శ్రీ జి. వి. రామకృష్ణారావు అన్నారు.

ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. ఏ. నరసింహం బినామి అప్పుల విషయం ఆలోచించాలన్నారు.

సమితి సాంఘిక విద్యాప్రచారక్ శ్రీ రాఘవాచార్యులు అత్యవసర పరిస్థితిలో సహకారానికి విలువ హెచ్చిం దన్నారు.

కోపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. ఎస్. అప్పారావు సహకారోద్యమ చరిత్రను తెలియజేశారు.

కోపరేటివ్ సబ్‌రిజిస్ట్రారు శ్రీ ఆర్. ఎల్. నారాయణమూర్తి వట్టిమాటలు కట్టిపెట్టోయ్ అన్న గురజాడ సూక్తిని జ్ఞప్తిచేసుకుని సంఘకార్యకర్తలు నిజాయితీతో వ్యవహరించా లన్నారు.

సభ యేర్పాటు చేసిన చేనేత సహకారసంఘం బిజినెస్ మేనేజరు శ్రీ ఎస్. రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

ఖూనీకేసులో ముద్దాయికి యావజ్జీవ శిక్ష

బందరు, ఆగస్టు 24:— కృష్ణాజిల్లా సెషన్సుజడ్జి శ్రీ బి. ఆర్. చలపతిరావు మొన్న కైకలూరు తాలూకా లింగాల ఖూనీకేసులో శిక్ష చెపుతూ నిందితుడు చెట్లపల్లి లక్ష్మయ్యకు ఐ. పి. సి. 302 క్రింద యావజ్జీవ కైదుశిక్ష విధించారు.

ముద్దాయి లక్ష్మయ్య, చంపబడిన బొమ్మా కృష్ణమూర్తి స్నేహితులు. పేకాటలో కృష్ణమూర్తి లక్ష్మయ్యకు రు. 10 బాకీపడి కొంత గడ్డి తోలి రు. 7 బాకీ తీర్చగా రు. 3 లు మిగిలి వుంది. ఆ మూడు రూపాయలకుగా ఈ సంఘటన జరిగిన 1963 మార్చి 7 వ తేదీకిపూర్వం నిందితుడు పెక్కు గలాటాలు జరిపి చివరకు ఆరోజు ఉదయం గం. 9—00 లకు జరిగిన సంఘర్షణ సందర్భంలో కృష్ణమూర్తి గుండెపై బాకుతో పొడిచాడు. కృష్ణమూర్తి వెంటనే క్రిందపడి చనిపోయినాడు.

ప్రాసిక్యూషన్ శ్రీ జి. వి. బ్రహ్మయ్య నాయుడు నడుపగా, శ్రీ దత్తాత్రేయులు శ్రీ డి. రామకృష్ణయ్య నిందితుని పక్షాన వాదించారు.

తెలుగునాడు

ఖమ్మం

స్థానిక ప్రభుత్వ మల్టీపర్పస్ హైస్కూల్ విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావుచే జరుపబడింది. జిల్లాకలెక్టరు శ్రీ యం. అమీనుల్లా నవాబ్ ప్రత్యేకాహ్వానితులుగా సభలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఖాజా అబ్దుల్ మజీద్, స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. సాంబయ్య అతిథులకు స్వాగతంచెప్పారు. విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ సీతారామారావు కృతజ్ఞత తెలిపారు.

గుంటూరు

గుంటూరు మునిసిపల్ ఏజంటు శ్రీ సవరం శ్రీనివాసరావు పదవీవిరమణ సందర్భమున మునిసిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యాన వీడ్కోలుసభ ఏర్పాటుచేయబడింది. మునిసిపల్ ఇంజనీరు స్పెషల్ ఆఫీసరు శ్రీ సి.వి. వరుడు అధ్యక్షతవహించారు. శ్రీ శ్రీనివాసరావును నూతనవస్త్రాలంకృతునిగావించారు. పలువురు మాట్లాడినమీదట ఆయన ఉచితరీతిని సమాధానం చెప్పారు.

• • •

నెహ్రూనగర్ యువజన కాంగ్రెసు సంఘం శ్రీ సీలం మస్తాన్‌రావు అధ్యక్షతను సమావేశమై సంఘం స్థాపించడానికి నిశ్చయించి, కార్యవర్గానికి ఎన్నుకొన్నారు: ప్రధాన కార్యదర్శి: శ్రీ శనక్కాయల పరశురాం, కార్యదర్శులు: దంతాల శ్రీరాములు, వెలుగోటి జ్యోతి నరసింహారెడ్డి, కోశాధికారి: అప్పు తిరుపతయ్య, ఏడుగురు సభ్యులు.

యాదవోలు

యాదవోలు ప్రాథమికోపాధ్యాయుల సెంటరు ఉపాధ్యాయులసభ స్కూళ్ల ఇన్‌స్పెక్టరు శ్రీ ఇ. సత్యనారాయణ అధ్యక్షతను జరిగినది. శ్రీ పి రాఘవాచార్యులు సెంటరు ఉపాధ్యాయుల తరపున కార్యదర్శిగాను, శ్రీ వి సూర్యనారాయణమూర్తి సహాయ కార్యదర్శిగాను, ఎన్నుకోబడ్డారు. యాదవోలుసెంటరు ఉపాధ్యాయుల సహకార సంఘమునకు శ్రీ పి. రాఘవాచార్యులు ప్రెసిడెంటుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ తానింకి వెంకటరత్నం, శ్రీ పి. నారాయణశాస్త్రి, శ్రీ పి.ఎన్.ఆర్. సోమయాజులు, శ్రీ యం. ఎడ్విన్ శ్రీ కె. దీవ, శ్రీ టి. సుందరరావు బ్యాంకు డైరెక్టర్లు. శ్రీ తోట పద్మనాభరావు బుట్టాయగూడెం పంచాయతీసమితి బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరుగా ఛార్జీ స్వీకరించారు.

కాకినాడ

కాకినాడ రామారావుపేటలోని వేదపాఠశాలయను ఈశ్వరపుస్తక భాండాగారమునచేర్చి, నిర్మింపబడిన "యేచూరివారిహాల్" అనే వేద పరిషత్ భవనానికి ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ చావలి రామసోమయాజులు సదరు హాలులో దాత తండ్రిగారు రిటైర్డు తహసీలార్ యేచూరి సర్వేశ్వరసోమయాజి దంపతుల చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ చతుర్వేదుల శ్రీ కొల్లూరి సోమశేఖరశాస్త్రి వేదము, సనాతనధర్మము శాకుంతలము, భరతదేశంగూర్చి ఉపన్యసించారు. మరునాడు వేదసభలో వేదము చదువుకున్న వారికి సన్మానంజరిగింది. సాయంత్రం శ్రీ దంటుభాస్కరరావు దాత శ్రీ యేచూరి సీతారామారావు దంపతుల చిత్రపటం ఆవిష్కరించి వారిని ప్రశంసించారు. మూడవరోజు, నాల్గవరోజు సభలు యేర్పాటు చెయ్యబడినవి. ప్రముఖులు ఆర్ష ధర్మంగురించి ఉపన్యసించారు.

రాజమండ్రి

రాజమండ్రి ప్రభుత్వకళాశాల భూగోళ శాస్త్ర అసిస్టెంటులెక్చరర్ శ్రీ సయ్యద్ షంషీర్‌అలీ శ్రీ కొవ్వూరినాగిరెడ్డి అధ్యక్షతను జరిగిన రోటరీ క్లబ్ సాధారణ సమావేశంలో "భూమి— దాని పుట్టు పూర్వోత్తరాలు" గురించి ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ ఇక్బల్ అలీ వందన సమర్పణ గావించారు.

సిద్ధాంతం

సిద్ధాంత గ్రామంలో హైవేస్ డివిజనల్ ఇంజనీరు కార్యాలయం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో డివిజనలు ఇంజనీరు శ్రీ ఎస్. హనుమంతరావు జెండా ప్రతిష్ఠాపన చేశారు. ఆ మరునాడు రాత్రి 10 గం. లకు పురజనుల సమక్షంలో శ్రీ కొడాలిచే రచించబడిన "అభిమానం" సాంఘిక నాటకం శ్రీ అభ్యుదయ కళాసమితివారు ప్రదర్శించారు. ఈ సందర్భంలో డాక్టర్ జోగారావు సమితికి వెండికప్పు బహూకరించారు.

ఆచంట

ఆచంటగ్రామంలో పంచాయతీబోర్డు ప్రెసిడెంటు, తదితర పురప్రముఖుల ఆధ్వర్యమున జెండా ప్రతిష్ఠాపన, పూరేగింపు జరిగింది. ఆ తరువాత మిఠాయి పంచిపెట్టబడింది.

కొప్పెరపాడు

గుంటూరు జిల్లా, ఒంగోలు తాలూకా, కొప్పెరపాడు గ్రామంలో జులై 2 వ తేదీ నుండి ఆగస్టు 5 వ తేదీ వరకు తెనాలి వాస్తవ్యులు సుప్రసిద్ధ హరికథకులు శ్రీ ఎం. [illegible] భాగవతార్ మహాభారతం హరికథా కాలక్షేపం చేశారు. పట్టాభిషేక సందర్భంలో గ్రామస్థులు భాగవతార్‌కు రు. 1116 లు బహూకరించారు.

ఒంగోలు

స్థానిక హైదర్‌ఖాన్‌పేట దినోత్సవము శ్రీ టి. రాజగోపాలావారి (ఆర్. డి. వి. క్లబ్ అధ్యక్షులు) అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంలో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి జనాబ్ యం. ఎ. పాకం (ప్రిన్సిపల్ సబార్డినేట్ జడ్జి) బహుమతులు పంచిపెట్టారు. శ్రీ ఆర్. విజయరాఘవ నాయుడు కార్యదర్శి నివేదికను సమర్పించారు.

తాడేపల్లిగూడెం

కమర్షియల్‌టాక్స్ ఆఫీసరు శ్రీ ఎస్. శివరావు యిచట కొత్తగా కమర్షియల్‌టాక్సు ఆఫీసు ప్రారంభించారు. ఈ ఆఫీసువల్ల తాడేపల్లిగూడెం తణుకు తాలూకా వర్తకులకు వారికి ఎక్కువ సదుపాయం వుంటుంది. ఇంతవరకు ఈ రెండు తాలూకాలూ ఏలూరులోవున్న ఆఫీసు అధీనంలో వుండేవి.

ఏలూరు

ఏలూరు పట్టణకాంగ్రెసు 5వ మండలం, అభ్యుదయ ఆర్టోడియోటురు. 4వ మండలం సంయుక్త సమావేశం పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బొల్లా భీమేశ్వరరావు అధ్యక్షతను జరిగింది. వటుడు శ్రీ తెర్లి అప్పారావు సంతాప తీర్మానం చేశారు. ఆర్టోడియోటురు అధ్యక్షులు శ్రీ తాడి గురుమూర్తి, 3వమండలు కార్యదర్శి శ్రీ దాసరి రంగారావు మరికొందరు మాట్లాడారు.

'జగజ్జీవేశ్వరతత్వము' ఆవిష్కరణ

ఖమ్మం, ఆగస్టు 26:— గాయత్రీ పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతీ స్వామివారు రచించిన "జగజ్జీవేశ్వరతత్వము" గ్రంథావరణోత్సవం 14వతేదీన స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరుపబడింది. ఈ సందర్భంలో ఖమ్మం జిల్లాజడ్జి శ్రీ డి. గోవిందరాజులు నాయుడు అధ్యక్షతను సభ జరిగింది.

"ఈ గ్రంథంలో గంభీరమైన పారమార్థిక విషయాలు చర్చింపబడినవి. స్వామివారి అసదృశ వైదుషి, సర్వమతసామరస్యం, అద్వైత విశిష్టత ఇందులో విశేషంగా ప్రస్ఫుటం అవుతున్నవి'' అని అధ్యక్షులు చెప్పారు.

శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ జగజ్జీవేశ్వరతత్వము పేరిట, స్వామివారు ఇటీవల రచించిన ఈ గ్రంథం, ఖమ్మం పట్టణం నుండి ఈ చాతుర్మాస్య దీక్ష కొనసాగింపబడుతున్న ఈరోజులలో వెలువడడం, మనఅదృష్ట విశేషం. ముక్తసంగులైన శ్రీ స్వామివారి విశిష్టతను గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదని, లోకోపకార పరాయణులైన ఈ మహనీయుని కృతి అందరికీ జ్ఞానభిక్ష పెట్టగలదన్నారు.

పండిత శ్రీకల్వల రాజారాం గ్రంథ ప్రాశస్త్యాన్ని ఉగ్గడించారు. శ్రీయుతులు కొలిపాక మధుసూదనరావు, యర్రం విశ్వనాథం గుప్త, స్వామివారిని ప్రశంసిస్తూ పద్యాలు వినిపించారు.

దేవస్థానం కార్యదర్శి శ్రీ కొంకిమళ్ళ చంద్రశేఖరం గుప్త కృతజ్ఞతతో సభ ముగిసింది.

రాజమండ్రి జైలులో అంబర్ చరఖా శిక్షణ

రాజమండ్రి, ఆగస్టు 20:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే తీసుకొనబడిన నిర్ణయము ప్రకారము హైదరాబాద్, వరంగల్, రాజమండ్రి, విశాఖపట్నం, సెంట్రల్ జైళ్ళలో ఆడఖైదీలకు అంబర్ చరఖా శిక్షణాలయం నెలకొల్పి, వడుకు పనిలో శిక్షణ యిచ్చుటకు నిశ్చయింపబడింది. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమును పురస్కరించుకొని జాతీయ పతాక వందనానంతరం జైలు సూపరింటెండెంటు శ్రీ గురుప్రతాప్ అంబరు చరఖా నేరువిలు శిక్షణాలయానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ హెచ్. హుస్సేన్ పీరా (రాష్ట్ర అంబర్ చరఖా ఆర్గనైజరు) చరఖా ప్రయోజనంగూర్చి ముచ్చటించారు. సైనికులు యుద్ధరంగంలో వలెనే వ్యవసాయదారులు అధికాహారోత్పత్తి సాధనలో వలె ఖాదీ నిర్మాణ కార్యకర్తలు అంబరు చరఖా ద్వారా దేశసేవ చెయ్యాలని ఆయన చెప్పారు.

శ్రీ కె. వెంకటరామయ్య (ఖాదీబోర్డు గ్రూపు ఏరియా ఆర్గనైజరు, రాజమండ్రి), ఖద్దరు పరిశ్రమను గురించి ప్రసంగించారు.

అమలాపురం కాలేజీపై దావాల ఉపసంహరణ

అమలాపురం, ఆగస్టు 24:— యూనివర్సిటీ సిండికేట్‌వారు అమలాపురం కాలేజీ వ్యవహారాలను దర్యాప్తు కావించి నియమించిన అయిదుగురు సభ్యుల కమిటీ వారి ప్రయత్నాల ఫలితంగా యింతవరకు యిప్పటు కాలేజీపై స్థానిక జిల్లా మునసబు కోర్టులో జరుగుతున్న వ్యాజ్యాలు అన్నియు బేషరతుగా ఉపసంహరింపబడినవి. అందుపై జిల్లా మునసబు శ్రీ టి. నరసింగరావు సదరు వ్యాజ్యము లన్నింటిని డిస్మిస్ చేశారు. ఖర్చుల విషయమై కాలేజివారు కోరలేదు. ఈ రీతిగా ఉపసంహరింపబడిన దావాలు నాలుగు.

ఓ. ఎస్. 136/1962 శ్రీ జి. పి. రామేశం గారుతన ప్రిన్సిపల్ నియామకము క్రమమైనదని.

ఓ. ఎస్. 184/62 శ్రీ రవణం రామచంద్రరావుగారు, మరి నలుగురు వాదులు.

ఓ. ఎస్. 7/63 లోగడ కమిటీ అధ్యక్షులై పదవ్యుతులైన శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారు తమ అధ్యక్ష పదవినిగురించి వేసిన వ్యాజ్యము

ఓ. ఎస్. 29/1963 శ్రీ పి. వి. ఎస్. రామారావు, మరొకరు వేసిన దావా.

ఇందు శ్రీ రామేశంగారు వి. 1961 జులై 18 న అధ్యక్షుని రెండవ వోటుతో ప్రిన్సిపల్‌గా నియమితులైనారు. ఈసమావేశం సరియైనది కాదని, క్రొత్తగా పాలకవర్గ సమావేశం జరిగించి ప్రిన్సిపాల్‌ను నియమించుకొనుమని యూనివర్సిటీ సిండికేటు 1961 ఆగస్టు 7 వ తేదీని ఉత్తర్వు చేసింది. అందుపై శ్రీ రామేశం హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. సదరు పిటీషన్ కొట్టివేయబడినను 1961 సెప్టెంబరు 4 వ తేదీ నుండి యిప్పటివరకు కోర్టు యింజంక్షను ఆర్డర్లవల్లనే వారు [illegible] వచ్చారు. మధ్యలో ఉభయ పక్షీయులకు ఒక ఒడంబడిక కుదురుటవల్ల 1962 జులైలో తమ దావాలు శ్రీ రామేశం ఉపసంహరించుకున్నారు.

కాని, అది బేషరతు ఉపసంహరణ కాకపోవుటచే ఆ ఒడంబడిక వెడిపోగానే తిరిగి వారు యింకొక దావా దాఖలు చేశారు. ఇదేవిధముగా శ్రీరామభద్రరాజుగారు తాము వి 1962 మే 29 వ తేదీన కోల్పోయిన అధ్యక్షపదవినిగూర్చి లోగడ ఒక దావా వేసిరి. జులై 1962 లో ఉపసంహరింపు కొనిరి. ఈయేడు తిరిగి ఆ దావాను దాఖలు చేశారు. మిగిలిన రెండు దావాలు శ్రీ రాజుగారు పాలకవర్గ తీర్మానమునకు వ్యతిరేకముగా 310 మంది సభ్యులను చేర్చుకున్న విషయమై ఇటీవల సిండికేటువారు నియమించిన కమిటీవారి ప్రయత్నముల ఫలితముగ యిప్పుడీ దావా లన్నియు బేషరతుగా ఉపసంహరింపబడినవి.

ఇందులో గత రెండేండ్లనుండియు కాలేజీ యెరుక్కొన్న దావా వ్యవహార మంతయు ముగిసినట్లే భావించుచున్నారు. సిండికేటు కమిటీవారు కాలేజీకి సంబంధించిన యితర వ్యవహారము లన్నింటిని పరిశీలించి,రనితెలియుచున్నది. వివరములకు ఎల్లరు ఎదురు చూచుచున్నారు. సిండికేటు నిర్ణయము వచ్చేవరకు శ్రీ రామేశంగారే ప్రిన్సిపాల్‌గా వ్యవహరింతురు. (మ. వి.)

మంగళగిరి సమితితో నిర్బంధ విద్య

మంగళగిరి, ఆగస్టు 23:— మంగళగిరి పంచాయతీసమితి ఏరియాలో 27 గ్రామాలలో నిర్బంధ ప్రాథమికవిద్య ఈ సంవత్సరం నుంచి అమలుపరుస్తున్నారు. ఈ గ్రామాలలో ఆరేళ్లు మొదలు 8 సంవత్సరాల వయస్సుగల బాలబాలికలు 7,962 మంది ప్రాథమిక పాఠశాలలో చదువుకొంటున్నారు. 251 మంది ఉపాధ్యాయులు సమితి పాఠశాలలో పనిచేయుచున్నారు. (మ. వి)

కృష్ణాడివిజన్‌లో ఇతోధిక తపాలా సౌకర్యాలు

బందరు, ఆగస్టు 24:— కృష్ణాడివిజన్ పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ ఎం.ఎ.హాడీ బందరు పెద్ద పోస్టాఫీసు లో ప్రముఖులతో సభ ఏర్పాటు చేశారు. పోస్టల్ సర్వీసులో గల సాధక బాధకాల సమీక్ష ఈ సమావేశం ఉద్దేశ్యం.

ఈ సంవత్సరం 81 ఆఫీసులలో సేవింగ్సు బ్యాంకు సదుపాయాలు ఏర్పాటుచేస్తారనీ, అదనంగా ఆరు డిపార్టుమెంటు పోస్టాఫీసులు మేడూరు, విజయవాడ బస్సుస్టాండు, సత్యనారాయణపురం, రమణక్కపేట, ముసునూరులలో ఏర్పాటు చేస్తారని సూపరింటెండెంటు చెప్పారు.

సర్వీసు అభివృద్ధి సందర్భంగా శ్రీ వై. ఎస్. నారాయణ, శ్రీ ఎం. శేషాచలం, శ్రీ తురగా వెంకటరావు, పెక్కు సూచనలు చేశారు. నగ పేటలో పోస్టలు సలహాసంఘం ఏర్పాటు అయినట్లు తెలియజేశారు.

అధికాహారోత్పత్తిపట్ల మరింతశ్రద్ధ అవసరం

సాంద్రవ్యవసాయపథకం సలహాదారు సూచన

విజయవాడ, ఆగస్టు 26:— ఆహార ఉత్పత్తి పెంపుదల, పెరిగే జనాభాకు ఆహారం సమకూర్చడం, దిగుమతులపట్ల శ్రద్ధచూపడంవంటి ప్రధాన సమస్యలను ఈనాడు భారతీయులు శ్రద్ధగా పరిశీలించాలని నేడిక్కడ పశ్చిమగోదావరి సాంద్రవ్యవసాయ పథకం సలహాదారు ఎలక్ వి. బాకన్ అన్నారు.

శ్రీ పెన్‌దాస్ అధ్యక్షతన జరిగిన స్థానిక రోటరీక్లబ్ సమావేశంలో శ్రీ బాకన్ మాట్లాడారు. పశ్చిమగోదావరిలో పంట ఉత్పత్తిని మరింతగా పెంచడానికి తగుపరిశోధనలు కొనసాగించడం ఎంతైనా అవసర మన్నారు.

శ్రీ గోపాలరావు వందనసమర్పణ చేశారు.

అనాసిన్
జలుబులకు, జ్వరమునకు
చాలా మంచిది



అనాసిన్ నొప్పిని నివారించును-జ్వరమును తగ్గించి నరముల పోట్లను శమనపరచును మరియు నీరసమును తొలిగించును.

అనాసిన్ సురక్షితమైన వైద్యుని ఔషధయోగము వంటిది. వీటిలో వైద్య శాస్త్రీయంగా ఆమోదించబడిన ఓషధి పదార్థముల కూడిక వున్నది. అది తలనొప్పులు, జలుబులు, జ్వరం, పంటి నొప్పి నొప్పులను పూర్తిగాను, అతిశీఘ్రంగాను నివారించును.

అనాసిన్ చాలా మంచిది ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును



2 బిళ్లలు
18 వ పై. మాత్రమే

Registered User. GEOFFREY MANNERS & CO LTD.
T. 29 TEL

కార్బోరండమ్ యూనివర్సల్ అబ్రేసివ్‌ల
అమ్మకపు ఏర్పాట్లలో
మార్పు

తమ సుప్రసిద్ధమైన బాండెడ్ అబ్రేసివ్ ఉపకరణాలను కాసే అమ్మకాలు ఇప్పుడు మద్రాసులో
కార్బోరండమ్ యూనివర్సల్ బ్రాంచి ఏర్పాటుకావింపబడింది
అన్ని వర్తకులు (వ్యాపారిక మరియు ఏజెంటు)
దయచేసి ఈ విభాగానికి వ్రాయండి:
కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్సు (2వ అంతస్తు)
362, ఎస్ప్లనేడు — మద్రాసు-1
టెలిఫోను: 21487
వ్యాపారం సాగే ప్రదేశాలు:
గ్రైండింగ్ చక్రాలు, ఇంకా ఇతర బాండెడ్ అబ్రేసివులుకు:
మద్రాసు, పాండిచెరీ, కేరళ, మైసూరు రాష్ట్రాలు
ఆంధ్రా కోస్తా మరియు రాయలసీమలోని భాగము
ఇన్ని సంవత్సరాలుగా తమ బాండెడ్ అబ్రేసివుల పంపిణీలో
అమూల్య సహాయంచేసిన మెస్సర్స్ విలియం
జాక్స్ & కంపెనీ లిమిటెడ్, మద్రాసు వారికి
కార్బొరండమ్ యూనివర్సలువారు
ఎంతో కృతజ్ఞులు.

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 52/53 జహంగీర్ స్ట్రీటు, మద్రాసు-1 టెలిఫోను 29141 (8 లైనులు) కార్ఖానా: తిరువత్తియూరు

అలంకార్- విజయవాడలో
ముచ్చటైన 3 వ వారం
ఏ. జి. ఫిలింస్‌వారి

ఏక్ రాజ్

డైరెక్షన్: శక్తిసామంత్
మ్యూజిక్: చిత్రగుప్త

30-8-63 నుండి

గుంటూరు - న్యూసిటీ టాకీస్
భీమవరం - వెల్‌కం టాకీస్

రోజుకు 3 ఆటలు
— త్వరలో —
విశాఖపట్నం - పూర్ణా
రాజమండ్రి - వెంకట నాగదేవి పిక్చర్ పేలస్
ప్రీమియర్ రిలీజ్.

TARAKA

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 27:—

వెండి 1 కిలోగ్రాం	235—00
" చిలర 10 గ్రాములు	2—40

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బొల్లు	79—00
సుపీరియర్	82—00
వేరుశనగనూనె ఎక్స్ట్రా పన్నుతో మద్రాసు గోడవును వద్ద	188—50
తిరుపుత్తూరు ఆముదములు ఎక్సువైర్ మద్రాసు గోడవున్	143—00
కొబ్బరినూనె	52—00
రాజా ఆరోని	51—50

శాసనమండలి ఎన్నికల వివాదంపై అప్పీలు

విచారణకు హైకోర్టు సమ్మతి

హైదరాబాద్, ఆగస్టు 27:— 1962 జూన్‌నెలలో శాసనమండలికి జరిగిన ఎన్నికలపై శ్రీ పైడా వెంకటనారాయణ దాఖలుచేసిన ఎన్నికల పిటీషను విచారించిన ట్రిబ్యునల్ తీర్పుపై హైకోర్టులో ఆయన పెట్టుకున్న అప్పీలును న్యాయమూర్తులు సత్యనారాయణ రాజు, వెంకటేశంగార్లతో కూడిన డివిజన్‌బెంచి విచారణకు చేకొన్నది.

1962 జూన్‌లో శాసనమండలికి జరిగిన ఎన్నికలలో శ్రీ పైడా వెంకటనారాయణ ఓడిపోవడానికి కారణం ఓట్ల లెక్కింపులో జరిగిన తప్పులూ, పొరపాట్లేనని ఆయన ఎన్నికల పిటిషన్‌ను దాఖలుచేశారు. ఆ పిటిషను ట్రిబ్యునల్ న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారి విచారించి కొట్టివేశారు.



ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మేనేజరు శ్రీ టి. కె. త్యాగరాజన్, దినమణి ఎడిటర్-ఇన్-చార్జి శ్రీ వి. సంతానం, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ స్టాఫ్ ఫొటోగ్రాఫరు తీసిన చిత్రాల ఆల్బమ్‌ను కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకరాచార్యులవారికి నారాయణపురంలో జరిగిన విద్వత్ సదస్సులో అందజేసినప్పటి చిత్రం

ఇండియా చైనా సరిహద్దు వివాదంపై ఇజ్వెస్తియా తీవ్ర విమర్శ

మాస్కో, ఆగస్టు 27:— చైనా, ఇండియా సరిహద్దు సంఘర్షణ ఫలితంగా రెండుదేశాల సంబంధాలు బెడిసిపోవడమేకాక, సరికొత్త అంతర్జాతీయ ఉద్రిక్త కేంద్రం ఏర్పాటయిందని సోవియెట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' తీవ్రంగా విమర్శించింది.

ప్రపంచాన్ని భస్మీపటలం చేయగల అణ్వస్త్ర యుద్ధానికి దారితీయగల యుద్ధపరిస్థితి సరిహద్దులలో ఎల్లకాలం కొనసాగనీయరాదని ప్రజలు ఈ యుద్ధపరిస్థితి కొనసాగడానికి సమ్మతించరని 'ఇజ్వెస్తియా' స్పష్టంచేసింది.

అంతర్జాతీయ న్యాయశాస్త్ర నిపుణుడు ప్రొఫెసర్ టుంకిన్ "సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆసియా ప్రజల పోరాటం" అన్న శీర్షిక క్రింద వ్రాసిన వ్యాసంలో భారత చైనా సరిహద్దు పరిస్థితి ప్రస్తావించబడింది.

సరిహద్దు పరిస్థితి ఫలితంగా భారతదేశంలో అభ్యుదయశక్తుల పోరాటాన్ని సాగించడం క్లిష్టతరమయినదని, ఇదేసమయంలో అభివృద్ధి నిరోధకశక్తులు విజృంభించడానికి ఈ పరిస్థితి దారితీసిందని 'ఇజ్వెస్తియా' వివరించింది.

ప్రొఫెసర్ టుంకిన్ తన వ్యాసంలో యింకా యీవిధంగా వివరించారు:

"సరిహద్దు సంఘర్షణలు చైనా, ఇండియా సంబంధాలను బెడిసిపోవునట్లు చేశాయి. శాంతిని, సహజీవనపరిస్థితిని కొనసాగడానికి వీలుగా సరిహద్దులలో ప్రశాంత పరిస్థితిని నెలకొల్పడం అవసరం."

"శాంతియుత సంప్రతింపులద్వారా, సరిహద్దు వివాదాలన్నిటిని పరిష్కరించుకోవచ్చు. విభిన్నసాంఘికవ్యవస్థలు గల దేశాలమధ్య శాంతియుత సహజీవనం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కొనసాగించే పోరాటపద్ధతులలో ఒకటి. సామ్రాజ్యవాదాన్ని సహజీవన విధానం బలహీనపరచగలదు. అత్యంత దురాక్రమణశక్తులనుండి సామ్రాజ్యవాదాన్ని ఏకాకిని చేయడానికి ఈవిధానం ఉపయోగపడగలదు."

రోదసిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించేవిధానాల పరిశీలనకు సమితి ఏర్పాటుచేసిన న్యాయశాస్త్రనిపుణుల ఉపసంఘంలో ప్రొఫెసర్ టుంకిన్ పనిచేశారు.

'సైనికులకు అఖండ గౌరవం'

దేశంలో నేడు కలదని రాష్ట్ర గవర్నరు వివరణ

హైదరాబాద్, ఆగస్టు 27:— దేశంలో నేడు సైనికునకు అఖండ గౌరవం కలదని రాష్ట్ర గవర్నరు శ్రీనగేశ్ నిన్న ఇక్కడ వక్కాణించారు.

నేటి పరిస్థితికి తగినటుల వీరోచితంగా వడుచుకుని, దేశ రక్షణ కృషికి దేశ భక్తితోతోడ్పడాలని ఎన్. సి. సి. ఉద్యోగులకు గవర్నరు విజ్ఞాపన చేశారు.

ప్రణాళికల అమలు ద్వారా దేశ దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి ప్రతి భారతీయుడు శాయశక్తులా ప్రయత్నించాలని గవర్నరు పేర్కొన్నారు. జీవన ప్రమాణాన్ని హెచ్చించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

జ్యూబిలీ హాలులో ఎన్. సి. సి. యూనిట్ కమాండర్లసమావేశానికి గవర్నరు ప్రారంభోత్సవం జరిపారు.

సరిహద్దు పరిస్థితిని విశ్వ విద్యాలయం విద్యార్థులకు నచ్చచెరితిలో, యూనిట్‌కమాండర్లు వివరించి చెప్పాలని గవర్నరు సూచించారు.

సరిహద్దు పటాలను చూపిస్తూ ఆయా విషయాలను సుస్పష్టంగా గవర్నరు తెలియజేశారు. పాకిస్తాన్ సహాయంతోగాని, తనంతటతాను గాని చైనా ఇప్పుడు ఏయే ఎత్తులువేయవచ్చునో గవర్నరు వివరించి చెప్పారు.

ఎన్. సి. సి. డైరెక్టర్ ఎయిర్ కమొడోర్ పి సత్యనారాయణ గవర్నరుకు స్వాగతం చెప్పారు.

తూర్పురైల్వే ఆదాయం పెరుగుదల

కలకత్తా, ఆగస్టు 27:— 1962—63 సంవత్సరంలో తూర్పురైల్వే ఆదాయం 17 శాతం పెరిగింది. ఆసంవత్సరంలో ఆదాయం రు 83 కోట్లువచ్చిందని ఒక పత్రికా ప్రకటన వెలువడింది.

1961—62 లో రైల్వేఆదాయం రు 71 కోట్లు.

భారతీయ రైల్వేలపై టిక్కెట్లులేని ప్రయాణికులు

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— 1962—63 సంవత్సరంలో భారతరైల్వేలపై 85,75,250 మంది టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేశారనీ, వారి వద్దనుంచి రు. 13.33 లక్షలు జుల్మానాల రూపంలో వసూలు అయిందనీ నిన్న రాజ్యసభలో ప్రకటించారు. 85,310 మందిని జైళ్లకుపంపారు.

సభలు-సమావేశాలు

విజయవాడ, ఆగస్టు 26:— విద్యార్థి సంగీతసభ విజయవాడ ఆగస్టునెల కార్యక్రమం ఈనెల 28వ తేదీ బుధవారం సాయంత్రం గం. 7—45 లకు విజయవాడ, గాంధీనగరం, శ్రీరం ఫైబరు హాలులో జరుగుతుంది. శ్రీ సి. హెచ్. వైద్యనాథ భాగవతార్ గాత్రం, శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం ఫిడేలు వాయిద్యం, శ్రీ వి. కమలాకరరావు మృదంగం.

• • •

ఆంధ్రప్రదేశ్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ల అసోసియేషను గుంటూరుజిల్లాశాఖ కార్యదర్శి (దుగ్గిరాల) గుంటూరుజిల్లా రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ల అసోసియేషను సర్వసభ్య అత్యవసర సమావేశం సెప్టెంబరు 1 వ తేదీని గుంటూరులోని రామమోహన్ ఆయుర్వేద కాలేజీ భవనంలో జరుగుతుందని వ్రాస్తున్నారు.

ఆహారం, ఔషధాలలో కల్తీ నిరోధం

మున్సిపాలిటీలు మరింత శ్రద్ధవహించాలని డాక్టర్ సుశీలానయ్యర్ విజ్ఞప్తి

భోపాల్, ఆగస్టు 26:— ఆహారంలో ఔషధాలలో కల్తీ జరగకుండా మున్సిపాల్టీలు, స్థానిక సంస్థ చూడవలసిన సమయం వచ్చిందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్ నిన్న ఇక్కడ జరిగిన మధ్యప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్‌బోర్డుల అధికారుల, అధ్యక్షుల సమావేశాన్ని ప్రారంభిస్తూ హెచ్చరించారు.

నకిలీ ఔషధాలను తయారు చేయడం,అమ్మడం హత్యా నేరంతో సమానమైనదనీ, ఆహార పదార్థాలలో కల్తీ చేయడం చాలా పెద్దపనిఅనీ డాక్టర్ సుశీలానయ్యర్ అన్నారు.

దీటిని నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర అభివృద్ధి శాఖమంత్రి శ్రీ శాకత్‌మల్ జైన్ ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు.

డాక్టర్ నయ్యర్ తమ ప్రసంగంలో వివిధ రాష్ట్రాలలో గల మంచినీటి సరఫరా సమస్యలను ప్రస్తావించి ఈ సమస్యను పరిష్కరించేందుకు వివిధ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నదన్నారు.

వివిధ ప్రాంతాలలోగల మంచినీటి కొరతను నివారించడానికి గల అవకాశాలను పరిశీలించాలనేది ప్రతిపాదన కలదని ఆమె అన్నారు.

మున్సిపల్ బోర్డులలో అసమర్థత, మందకొడితనం ప్రవేశించినాటుకుపోయిందని ఆమె అన్నారు.

ప్రజారోగ్యాన్ని అభివృద్ధిచేయడానికి మున్సిపాల్టీలు సమర్థతతో, జాగరూకతతో పని చేయాలని ఆమె అన్నారు.

ఖాట్మండూ, ఆగస్టు 27:— నేపాల్ నుంచి ఇండియాకు వెళ్ళే వ్యాపారస్తులపై ఇండియా సరిహద్దు పోలీసులు రెండు సందర్భాలలో అత్యాచారం జరిపారనే ఆరోపణలను స్థానిక దినపత్రికలు ప్రకటించాయి.

'నేటి రచనలు నిరుపయోగం'

మంత్రి శ్రీ ఆలపాటి ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 27:— ప్రజోపయోగకరమైన సాహిత్యాన్ని నేటి కవులు సృష్టించనందుకు మునిసిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నిన్న రాత్రి విచారం వెలిబుచ్చారు.

రామాయణం, మహాభారతం ఇప్పటికీ ప్రజలను ఉత్తేజపరుస్తున్నవని మంత్రి పేర్కొన్నారు.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం గ్రామీణ కార్యక్రమాల ప్రయోక్త శ్రీ ఎస్. వి. ఎస్. ప్రసాదరావు గౌరవార్థం శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి శ్రీ వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. సుశీలా నికేతన్, సనత్‌నగర్ సాంస్కృతికసంఘం సంయుక్తంగా ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశాయి.

ఉపయోగకరమైన సాహిత్యాన్ని కవులు, రచయితలు సృష్టించ నందుననే రవీంద్ర భారతిలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు కూడా చాలా మంది ప్రజలను ఆకర్షించ లేకుండా ఉన్నాయని మంత్రి వివరించారు.

ఆకాశవాణి గ్రామీణ కార్యక్రమాలు రైతులకు మేలుకలిగేరీతిలో రూపొందాలనీ, హైదరాబాద్ కేంద్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉండాలనీ మంత్రి సూచించారు.

శ్రీ ప్రసాదరావు సముచితరీతిని సమాధానమిచ్చారు.

శ్రీ బోయిభీమన్న స్వాగతంచెప్పారు.

ఏయే కార్యక్రమాలు మరీ ఉపయోగకరంగా ఉంటాయో రాష్ట్రంలో పర్యటించి తెలుసుకోవలసిందిగా శ్రీపి. రాజగోపాలనాయుడు సూచించారు.

శ్రీయుతులు ఆర్. వి. సత్యనారాయణ రావు, పోలవరపు శ్రీహరిరావు, బి. కృష్ణంరాజు శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మీదేవి సమావేశంలో ప్రసంగించారు. శ్రీ సీతారాం అభినందనలు తెలిపారు.

శ్రమదానంతో పంటకాల్వల త్రవ్వకం

కృష్ణునిపాలెంలో

రాజానగరం,ఆగస్టు 26:—తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ పంచాయతీ సమితికి చెందిన కృష్ణునిపాలెంలో 21 వతేదీని స్థానిక గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం, రక్షణశ్రామిక బ్యాంకు సభ్యులు శ్రమదానంతో పంటకాల్వలను త్రవ్వారు.

ఈ కార్యక్రమంలో కృష్ణునిపాలెం గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సిద్దా వీర్రాజు, దళపతి శ్రీ శెనంసెట్టి సూర్యారావు పలువురు పుర ప్రముఖులతోపాటు, స్థానిక గ్రామీణ స్వచ్ఛందసేవాదళంవారు, రక్షణ శ్రామికబ్యాంకు సభ్యులు 20 మంది పాల్గొన్నారు. (మ. వి)

శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

ఈమని, ఆగస్టు 26:— ఈమని సమితి ఏరియాలో ఏర్పాటు చెయ్యబడిన లేబరు బ్యాంకు అధ్వర్యాన 22 వ తేదీన దాదాపు 200 మంది గ్రామస్థులు పెదపాలెం నుండి పెదకొండూరు మధ్య 3 ఫర్లాంగుల పక్కా కంకర రోడ్డును శ్రమదానం చేసి నిర్మించారు. శ్రమదానంలో పెదకొండూరు, వీరులపాలెం, గొడవర్రు గ్రామాలకు చెందిన డిఫెన్సు లేబరు బ్యాంకు సభ్యులు పాల్గొన్నారు.

ఈమని సిబ్బంది సహకారసంఘం

ఈమని, ఆగస్టు 26:— ఈమని పంచాయతీ సమితి సిబ్బంది వినియోగదార్ల కోఆపరేటివ్ స్టోర్సులిమిటెడ్ (నెం బి 2115)ను వినాయకచతుర్థినాడు శ్రీ పుటుంబాక శ్రీరాములు (సమితి అధ్యక్షులు) ప్రారంభించారు. స్టోర్సు 66 మంది సభ్యులతో రు. 1100—ల వాటాతో ప్రారంభించబడినదనీ, యింకను అభివృద్ధి చెందుటకై వాటాధనం పోగుచేయవలెననీ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ యన్. చక్రవర్తి చెప్పారు. శ్రీ వి. రామలింగం (సహకారశాఖ విస్తరణ శాఖాధికారి) వందన సమర్పణ గావించారు.

హైదరాబాద్, ఆగస్టు27:—గ్రామస్థాయి కార్యకర్తల సహకారంతో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను గ్రామ సీమలో అమలు పరచవలెనని సమాచార న్యాయశాఖలమంత్రి శ్రీ నరసింహారావు నిన్న ఇక్కడ సూచించారు. కుటుంబనియంత్రణపై అయిదు రోజులపాటు సాగిన సదస్సు పీడ్కోలు సభలో మంత్రి ప్రసంగించారు.

కొచ్చిన్‌వద్ద రెండవ నౌకానిర్మాణ కేంద్రం

జపాన్‌తో సంప్రతింపులు సాగుతున్నట్లు రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— కొచ్చిన్‌వద్ద రెండవ షిప్‌యార్డును ఏర్పాటుచేసే నిమిత్తం జపాన్‌తో ఇంకా సంప్రతింపులు కొనసాగుతున్నవని నిన్న రాజ్యసభలో షిప్పింగ్‌శాఖామంత్రి శ్రీ రాజ బహదూర్, శ్రీ యం. యన్. గోవిందన్ నాయర్ ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక ఒడంబడిక పూర్తి అయిన పిమ్మట పని ప్రారంభం కాగలదని కూడా- మంత్రి వెల్లడించారు.

శ్రీ సీతారామ్ జయపూరియా ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి, ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక సహకారంపై ఒక ఒప్పందం చేసుకోడానికి సంప్రతింపులు జరుగుతున్నవని, వీలయినంత త్వరలో సంప్రతింపులు ముగించడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వివరించారు. సాంకేతిక సహాయం విషయంలో ఇబ్బంది ఏమీ లేదని, ఆర్థిక సహాయం విషయం ఒక్కటే ఇప్పుడు పరిష్కారం కావలసి ఉన్నదని ఆయన అన్నారు.

శ్రీ అర్జున్ అరోరాకు సమాధానమిస్తూ మంత్రి, కొచ్చిన్‌వద్ద నిర్మించనున్న రెండవ షిప్పింగ్ యార్డులో, పని మొదలుపెట్టిన మూడవ సంవత్సరంలో నౌకానిర్మాణం ప్రారంభం కాగలదని, ఇందుకు రు. 16 కోట్లు వ్యయం కాగలవని జపాన్ నిపుణులు అంచనావేశారని తెలియజేశారు.

దార్-ఉల్-సలాం కేసు:

హాజీ మహమ్మద్ మషేక్ సాక్ష్యం

హైదరాబాద్, ఆగస్టు 27:— వెనుకటి మజ్లిస్ అధ్యక్షుని హోదాలో పిసల్‌బండాలో జరిగిన బహిరంగసభకు శ్రీ అబ్దుల్‌వహీద్ ఒవైసీ అధ్యక్షత వహించాడని అఖిలభారత మజ్లిస్ తరఫు అయిదవ సాక్షిహాజీ మహమ్మద్ మషేక్ నిన్న దార్—ఉల్—సలాం కేసులోఫస్టు అడిషనల్ చీఫ్ 'సిటీ' సివిల్‌కోర్టులో చెప్పాడు.

ఆ సంస్థ అధ్యక్షుడుగా పోస్టర్లలో శ్రీఒవైసీని పేర్కొనడం కూడా చూచానని సాక్షి తెలియజేశాడు. మజ్లిస్ ఎంత కాలం పనిచేయకుండా ఉన్నదీ, తిరిగి దానిని ఎప్పుడు ఏర్పాటు చేసిందీ సాక్షి చెప్పలేనన్నాడు.

నాగార్జునసాగర్ కార్మికుని నిరశనదీక్ష

అవమానపరిచారనే కారణంగా

హైదరాబాద్, ఆగస్టు 27:— కార్మికుల పట్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అసభ్యంగా ప్రవర్తించాడనే కారణంగా, ఆగస్టు 24 వ తేదీనుంచి రవాణాసెక్షన్‌లో ఒక కార్మికుడు నిరశనవ్రతం చేస్తున్నాడు.

శ్రీ జి. వెంకటస్వామి, శ్రీమతి సుమిత్రాదేవి, శ్రీ ఎం. ఏ. రషీద్‌లను వెంటనిడుకొని నీటిపారుమంత్రి శ్రీ సుబ్బారెడ్డిని సందర్శించి పరిస్థితిని ఆయన మంత్రికి ఎరుకపరిచారు. ఆనకట్ట వద్ద కుకూడావెళ్ళి సమ్మెచేయవద్దని కార్మికులకు ఆయన సలహాయిచ్చారు.





పొలములకు,
కార్ఖానాలకు
నమ్మకమైన
యంత్ర శక్తి

6 హెచ్.పి., 650 ఆర్.పి.ఎమ్.
లిస్టర్ ఆయిల్ ఇంజను—
క్రూడ్ ఆయిల్‌తో పనిచేయును



- తేలికగా నడపగలిగేది: తేలికైన నిర్మాణము
- క్రూడ్ ఆయిల్‌మీద పనిచేస్తుంది కనుక పొదుపైనది
- ప్రపంచమంతటా ఉపయోగింపబడి నమ్మకమైనదని నిరూపింపబడినది
- విడి భాగములు వెంటనే లభిస్తాయి
- వాల్టాస్‌వారి అమ్మకము తర్వాత సర్వీసువల్ల సౌకర్యము కలది

పేరుగాంచిన బ్రిటిష్ కంపెనీ అగు ఆర్.ఎ. లిస్టర్ & కంపెనీ లిమిటెడ్‌వారి లైసెన్సు క్రింద లక్ష్మీరతన్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ వారిచే తయారుచేయబడుతోంది.

డిస్ట్రిబ్యూటర్లు: VOLTAS వోల్టాస్ లిమిటెడ్ హెడ్ ఆఫీస్: బొంబాయి-1
115-116, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1.

ఉత్పత్తి పనివారుగ ఉద్యోగం

దిగువ తెల్పిన అర్హతలు గల యువకులకు ప్రశస్తమైన ఉద్యోగావకాశాలు ఉన్నవి:

చదువు: ఇ. ఎస్. ఎల్. సి. లేక తత్సమానమైన పరీక్ష ప్యాసయివుండాలి.
ఎత్తు: 5' 7" (కనీసం)
బరువు: 195 పౌన్లు (కనీసం)
వయస్సు: 18, 25 సంవత్సరాల మధ్య.

లోగడ ఉద్యోగం చేసియున్నవారి విషయంలో పనిలో వారికి గల అనుభవం మేరకు వయోపరిమితి సడలింపబడవచ్చును. పూర్వానుభవం అవసరంలేదు. సెలెక్టు కాబడినవారు ఒక సంవత్సరం ట్రెయినింగు పొందవలసి వుండును. నెలకు ఇంటుమించు రు. 120/- ల భత్యము స్టయిపెండు ఇవ్వబడగలదు. ట్రెయినింగు కాలంలో కూడ హెచ్చు రాబడి ఆర్జించుటకు ప్రశస్తమైన అవకాశాలు ఉండగలవు.

ఎత్తు, బరువు, వయస్సు, అర్హత, పనిలో అనుభవము కలిగియుండిన కాలము యొక్క వివరాలు తెల్పుచూ, కవరుమీద దరఖాస్తు చేస్తున్న ఉద్యోగపు పేరు తెల్పుచు, దరఖాస్తులు దిగువవారికి పంపండి:

పర్సనెల్ ఆఫీసర్
పోస్టుబాక్సు నం. 5285, మద్రాసు—19.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1,500 రూపాయల బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శోభకృతులోకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400
మూడవ బహుమతి 300
రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100

దీపావళి కథల పోటీ నిబంధనలు:

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకప్రక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరుమీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి త్రిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని త్రిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది — **1963 అక్టోబరు 1**

పనుచిగుళ్ల బాధలు, దంతక్షయం సఫల సిద్ధంగా నిరోధించ బడినవి ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు వల్లనే

అయాచితమైన యోగ్యతా పత్రములవల్ల ఋజువైనది*

* ఈ యోగ్యతా పత్రములను జాఫ్రెమేన్నర్స్ అండ్ కం., లి. వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

Printed and Published by S. V. SWAMY. B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4
THE LARGEST CIRCULATED TELUGU DAILY
ANDHRA PRABHA, CHITTOOR

క్రుశ్చేవ్ హాయిగా నిద్రించినరోజు!

న్యూయార్క్, ఆగస్టు 28—"కమ్యూనిస్టు దురాక్రమణ తత్వానికి వ్యతిరేక పోరాటంలోనూ, ప్రపంచంలో అమెరికాకు భద్రతా కృషి లోనూ 'కీలకమైన ఆయుధం' విదేశాలకు సహాయం. ఈ పద్దును చాలా వరకూ తగ్గించివేస్తూ కాంగ్రెసు (పార్లమెంటు) ఓటుచేసిన రోజున (గత శుక్రవారం) కమ్యూనిస్టు రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ హాయిగా నిద్రపోయారు"-అని అమెరికా సహాయమంత్రి శ్రీ హారిమన్ విచారం ప్రకటించారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య
802591
SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

భారతదేశానుకూల కమ్యూనిస్టులు ఉన్నారా అని ప్రశ్న

ఢిల్లీ, ఆగస్టు 28- దేశంలో చైనా అనుకూల కమ్యూనిస్టులు, రష్యా అనుకూల కమ్యూనిస్టులు ఉన్నట్లే భారత అనుకూల కమ్యూనిస్టులు ఉన్నారా అని లోక్‌సభలో శ్రీ రామనాథన్ చెట్టియార్ ప్రశ్నించగా, ఆ ప్రశ్నను సభాపతి తోసిపుచ్చారు. అయినా కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హాజీపీదాజీ లేచి "ఇదిగో-ఇక్కడ మేము ఉన్నాం" అని సమాధానం చెప్పగా, శ్రీ త్యాగి "శ్రీ దాజీ మంత్రి అయిపోయారు" అన్నారు.

సంపుటి: 26 — సంచిక: 236 ★ చిత్తూరు: గురువారం 29-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

మనరాష్ట్రంలో జాతీయ రహదార్ల దుస్థితి

శ్రీ సంజీవరెడ్డి విచారం

హంద్రీ, రంగాపురం వంతెనలకు ప్రారంభోత్సవాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కర్నూలు, ఆగస్టు 28—కేంద్రం జాతీయ రహదార్ల నిర్వహణకు అన్ని రాష్ట్రాలమధ్య సమానంగా పద్దులు మంజూరుచేస్తూ వున్నా, మన రస్తాలు అధ్వాన్నంగా వుండటానికి కారణం ఏమిటో ఇంతవరకూ తెలియ రాలేదని హంద్రీ వంతెనకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

బెనారస్, కన్యాకుమారి జాతీయ రహదారిపై కర్నూలు గల హంద్రీపై 700190 అడుగుల పొడవుగల వంతెన నిర్మాణం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర రహదార్ల శాఖ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు. రహదార్ల శాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ సంజీవరావు స్వాగతం చెప్పారు. ఈ హంద్రీ వంతెన రంగాపురం వంతెనకు మార్గాన్ని కలుపుతూనిర్మించామని వంతెనల నిర్మాణ ఉద్యోగి శ్రీ బి. బాలకాంతరావు అన్నారు.

నాగార్జునసాగర్ వద్ద కృష్ణానదిపై వంతెన 18 మాసాలలో పూర్తిచేశామనీ, రంగాపూరు వంతెన నిర్మాణం పూర్తికావటానికి 4 ఏండ్లు పట్టిందనీ, ఇంజనీర్లు ఈవిధంగా ప్రజాధనం వృథాకాకుండా చూడాలనీ, కర్నూలు జిల్లాలో రహదార్ల పరిస్థితి [illegible] ఇరుప్రక్కల తారుడబ్బాలు హెచ్చుగా కన్పిస్తున్నవేకానీ మరమ్మతు పనులు సాగటం లేదనీ,ఈ జిల్లాలో రహదార్ల శాఖ ప్రాంతీయకార్యాలయాలు రెండుఉన్నా ప్రయోజనం కల్పించలేదనీ ముఖ్యమంత్రి అన్నారు.

హంద్రీ వంతెన సకాలంలో పూర్తి చేయగలిగినందుకు ముఖ్యమంత్రి ఇంజనీర్లను అభినందించారు.

రహదార్లశాఖ సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ పి. వి. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

రంగాపురం వంతెనకు ప్రారంభోత్సవం

కర్నూలు, మహబూబ్‌నగరంజిల్లా సరిహద్దుల్లోనిరంగాపురం వంతెనకు కూడా ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ వంతెనవల్ల రాయలసీమ, తెలంగాణాల మధ్యమార్గాన్ని సన్నిహిత సంబంధాలు వృద్ధి చెందగలవనీ హైదరాబాదు మైసూరు, కాశ్మీరు— కన్యాకుమారి, మధ్య ఈ మార్గం ప్రధాన రహదారిగా ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ వంతెన నిర్మాణానికి రు. 25 లక్షలు ఖర్చు అయినది.

భారత ఆకాశంలో చైనావారి ప్రయాణం

తిరస్కరించడానికి ఢిల్లీ హక్కుపై పాక్ అభ్యంతరం

రావల్పిండి, ఆగస్టు 28—చైనాజాతీయులు పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ విమానంలో భారత భూ భాగం ప్రయాణాన్ని నివారించడానికై భారతదేశానికి హక్కులేదని పాకిస్తాన్ అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

భారతదేశం అభ్యంతరం చెప్పుతున్నట్లు పత్రికలలో చూచి పాకిస్తాన్ ప్రతినిధి పై వ్యాఖ్యానం చేశారు. ఈ విషయంపై భారతదేశం నుంచి ఇంకా సందేశం ఏదీ రాలేదని తెలిపారు.

సరాసరి రాబడిపై లోక్‌సభలో ప్రస్తావన

ఢిల్లీ, ఆగస్టు 28—దేశంలో 26 కోట్ల మంది దినసరి రాబడి 3 అణాలు అని తాను చెప్పిన మాట సరికాదు అని మంత్రి శ్రీ నందా చేసిన ప్రకటన తప్పులని ఈ విషయమై సభాపతి ఏమిచేయనున్నారనీ లోక్‌సభలో డా. లోహియా అడగగా, డా. లోహియాజాబును తాను మంత్రికి పంపినాననీ, జవాబు వచ్చేదాకా వేచిఉండాలని సభాపతి శ్రీ హుకుంసింగ్ చెప్పారు.

కౌలాలంపూర్, ఆగస్టు 28—మలయాసియా ఏర్పాటుకు కొత్త ముహూర్తం నిశ్చయించే విషయమై ఇక్కడి చర్చలు సంతృప్తిగా ముగిసినాయి. సెప్టెంబర్ నెలలో తేదీ నిర్ణయించడానికి మలయా, ఇండోనేషియా, ఇతర [illegible]

త్రిపురాపై పాక్ విమానాలచే రెండుసార్లు దురాక్రమణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 28— పాకిస్తాన్ యుద్ధ విమానాలు రెండు త్రిపురా ప్రాంతంపై దురాక్రమణ జరిపినాయనీ, పాకిస్తాన్‌కు ఈ విషయమై త్రిపురాపరిపాలకులు నిరసన తెలియజేసినారనీ, రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ లోక్‌సభలో చెప్పారు.

మంత్రి ఈ వివరాలు చెప్పారు:— ఆగస్టు 22 ఉదయం 8—20 కు రెండు విమానాలు 500 అడుగుల ఎత్తున సోనామూరా సబ్ డివిజన్‌లోని కలంచూరా ప్రాంతంపై ఎగిరి వచ్చి, అగర్తాలా విమానాశ్రయంపైగా తిరిగి తూర్పు పాకిస్తాన్‌లోకి వెళ్లిపోయినాయి. త్రిపురా రాష్ట్ర నిరసనకు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వ సమాధానం ఇంకా రాలేదు.

శ్రీ హేంబారువా:— ఈ మధ్య పాకిస్తాన్ ప్రభుత్వం భారత వ్యతిరేక చర్యలను తీవ్రంగా సాగిస్తున్నది. ఒక చైనా సైనిక బృందంకూడా పాకిస్తాన్‌లో పర్యటిస్తున్నది. అందువలన ఇట్లా అక్రమంగా వచ్చే విమానాలను ఎందుకు వలన కాల్చివేయటంలేదు?

శ్రీ చవన్:— అగర్తాలా పౌర విమానకేంద్రం. అక్కడ మన యుద్ధవిమానాలు ఏవీ లేవు. అగర్తాలా కేవలం సరిహద్దులో ఉన్నది. విదేశీ విమానాలు ఇట్లా వస్తే ఏమి చెయ్యాలో, మన విమానదళానికి తగు ఆదేశాలు ఇవ్వటం జైనది. కానీ ఈ చోట, తగు సౌకర్యాలు ఉంటేనే, అటువంటి విమానాలపై కాల్చటం సాధ్యం. భారతదేశాన్ని రెచ్చగొట్టటం పాకిస్తాన్ లక్ష్యం. మనం రెచ్చుతామా అనేది వేరే విషయం.

స్వర్ణ నియంత్రణ ప్రభుత్వ చర్య

'నా సొంతం కాదు' అని శ్రీ మొరార్జీ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 28—స్వర్ణ నియంత్రణ ఉత్తరువు తన సొంత చర్యకాదనీ, ఇది ప్రభుత్వ చర్య అని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ రాజ్యసభలో చెప్పారు. స్వర్ణకారులు ఈ ఉత్తరువు ఫలితంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారనే వార్తలు అనుమానాస్పదమైనవనీ, బీహారులో రెండు ఆత్మహత్యలు వేరే కారణాల వలన జరిగినాయనీ మంత్రి అన్నారు.

నార్వేలో మిశ్రమ మంత్రిమండలి ఏర్పాటు

ఓస్లో, ఆగస్టు 28—నాలుగు రాజకీయ పక్షాల ప్రతినిధులతో నార్వేలో కొత్త మిశ్రమ ప్రభుత్వాన్ని నిన్న ఏర్పాటుచేశారు. కన్సర్వేటివ్ ప్రతినిధి శ్రీ జాన్‌వింగ్‌ను ప్రధానిగా ఎన్నుకున్నారు.

అరమైలు లోతున 25 మంది చిక్కుదల

మోబ్ (ఉటా) ఆగస్టు 28— ఒక పొటాసియం గనిలోకి మార్గం నిర్మిస్తున్న 25 మంది పనివారు అరమైలు లోతున చిక్కుకు పోయారు. అచోట ప్రేలుడు జరిగిందట, 900 అడుగుల లోతుదాకా ఒక సహాయక బృందం వెళ్లింది. అక్కడినుంచి మార్గం కప్పు పడిపోయిందనీ, చాలావేడిగా ఉన్నదనీ చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో వరదలు

6 లక్షలమందికి కష్టనష్టాలు

లక్నో, ఆగస్టు 28—ఉత్తరప్రదేశ్‌లో వరదలవల్ల తొమ్మిదిజిల్లాల్లో 2255 గ్రామాలలో సుమారు 6 లక్షల మంది ప్రజలు కష్టనష్టాలకు గురియైనట్లు తాజా వివరాలవల్ల తెలుస్తున్నది. 14 జిల్లాలలోని నదులు వరదల్లో ఉన్నాయి.

పిలిభిత్ జిల్లాలో 352 గృహాలు కూలిపోయాయి. 734 గృహాలు దెబ్బతిన్నాయి. ఫైజాబాద్‌జిల్లాలో 37530 ఎకరాల పంట, మీరట్ జిల్లాలో 12 వేల ఎకరాల పంట దెబ్బ తిన్నది.

క్యూబాలో రష్యా సేనను ఉపసంహరించుకోవాలి

అమెరికా పార్లమెంటు సభ్యుని విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 28—అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం దృష్ట్యా క్యూబానుంచి, బెర్లిన్ గోడవద్దనుంచి తమ సైన్యాలను రష్యా ఉపసంహరించుకోవాలని అమెరికా పార్లమెంటు రిపబ్లికన్ సభ్యుడు శ్రీ బారీగోల్డ్‌వాటర్ విజ్ఞప్తి చేశారు. రష్యా ఈ చర్యతీసుకొని పక్షంలో అణ్వస్త్ర పరీక్షల ఒప్పందానికి 'ఉత్పత్తి కాగితం ముక్క' కంటె ఎక్కువ విలువ ఉండదని శ్రీ గోల్డ్‌వాటర్ అన్నారు.

చైనా అనుకూల కమ్యూనిస్టుల చర్యలపై ప్రభుత్వ నిఘా

అటువంటివారు లేరనే వాదం సరికాదు అని శ్రీ లాల్ బహదూర్ వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 28—పశ్చిమ బెంగాల్‌లో చైనా అనుకూల కమ్యూనిస్టులు చేస్తున్న విద్రోహ చర్యలపై ప్రభుత్వం నిఘాపెట్టి ఉన్నదని దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పగా, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆనందన్ నంబియార్ "ఈ ఆరోపణ సరికాదు. మా పార్టీలో చైనా అనుకూల లేరు అన్నారు." శ్రీ నంబియార్ చెప్పేది 'సరి' అయిఉండాలనే ఆశిస్తున్నానన్నారు మంత్రి.

డార్జిలింగ్ ప్రాంతంలోనూ ఇతర బెంగాల్ ప్రాంతాల్లోనూ ఈ చైనా అనుకూల కమ్యూనిస్టులు తమ చర్యలు సాగిస్తున్నారనీ, బీహార్ ప్రాంతంలో కూడా అటువంటివారు ఉండి ఉండవచ్చునని మంత్రి చెప్పారు. అయితే వీరి విషయమై ప్రజలు, రాజకీయ పక్షాలూ ఎక్కువ హెచ్చరిక వహించాలని కూడా చెప్పారు. ఈ చైనా అనుకూల కమ్యూనిస్టుల బెడదను నివారించటానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్న దన్నారు. "ఈ చైనా అనుకూల ముఠా బలీయం కావటానికి, చైనాకు సహాయకారిగా పని చేయటానికి యత్నిస్తున్నది" అని మంత్రి చెప్పారు.

శ్రీ లాల్‌బహదూర్ ఇంకా ఇట్లా చెప్పారు:—"ఈ చైనా అనుకూల కమ్యూనిస్టులకు చైనా నుంచి ఆదేశాలు వస్తున్నాయని అనుకోను. అట్లా చేయాలనే చెస్తున్నారని నా అభిప్రాయం. పైగా ఆ ప్రాంతంలో ఉన్న చైనావారు కూడా వీరికి తోడ్పడుతున్నా రనుకోను. భారతదేశ వ్యతిరేకులయిన చైనావారు నిర్బంధంలో ఉన్నారు. అస్సాంలో బెంగాల్‌లోని చైనా దుకాణాలు అన్నీ మూత పడినాయి."

కుతుబ్‌మీనార్ నిర్మాత ఎవరు?

ఢిల్లీ, ఆగస్టు 28—కుతుబ్‌మీనార్‌ను అసలు సముద్రగుప్తుడు కట్టాడు. అది నక్షత్ర పరిశీలన శాల. దాని అసలు పేరు 'విష్ణు ధ్వజం' దీనికిగల 27 కిటికీలు, 27 నక్షత్రాలకు చెందినవి. ఇది కైలాస' పర్వతానికి ముఖాముఖిగా ఉంది—కాబా (మక్కా)కు కాదు. దీని రాళ్ళపై ఉన్న దేవనాగరి అక్షరాలు ఏడవ శతాబ్దాంలో గోవిందపాలుడు వ్రాయించినవి. ఖుతుబ్ నామా' అనేది పూర్వపు అరబ్ నావికులు ఉపయోగించిన దిక్సూచి' పేరు—అంతేగానీ, ఖుతుబుద్దీన్‌పేరిట వచ్చినది కాదు. ఈ స్తంభం దక్షిణానికి 5 డిగ్రీలు వాలిఉంది. అందువలన జూన్ 23(దిన ప్రమాణం ఎక్కువ) నాడు కూడా నీడపడదు.

—పై వివరాలను పాట్నాలోని ఆర్ష భారత డైరెక్టరు డా. త్రివేదీ వెల్లడించారు.

రష్యాపై బెల్జియం కమ్యూనిస్టు పెకింగ్‌వర్గ ఆరోపణ

(బ్రసెల్స్), ఆగస్టు 28— రష్యా ప్రభుత్వం సోదర సోషలిస్టు దేశాలనుంచి చౌకగా ముడి పదార్థాలు తెచ్చుకొని పారిశ్రామికోత్పత్తులను అత్యధికమైన ధరలకు అమ్ముతున్నదని బెల్జియం కమ్యూనిస్టు పార్టీలోని చైనా అనుకూలవర్గం ఆరోపించినది.

ఢిల్లీ, ఆగస్టు 28— భారత సేవక్ సమాజ్ యువజన విభాగానికి కార్యదర్శిగా శ్రీ జగన్నాథ్ పహడియాను నియమించారు.



వెండితెర నవల అమ్మకమునకు సిద్ధముగా యున్నది. వెల ఒక రూపాయి. పోస్టేజి 20 న. పై. ప్రతులకు: మధు బుక్సు మొగల్రాజపురం, విజయవాడ—2.

Tarpaulins

ఏనుగ మార్కు
100% వాటర్ ప్రూఫ్
టార్పాలిన్సు
తయారు చేయువారు:
MORARJI PERAJ & CO.,
TALPATRIWALA
138, Masjid Bunder Road, Bombay-3.
Tel: 322352. Gram: Talpatri.
ఏజెంట్ బుకింగ్ ఏజంట్లు కావలెను.

పశువుల వేలం నోటీసు

కాకినాడ క్యాటిల్ కమ్‌డ్రైరి ఫారముకు చెందిన (34) వేరివేయబడిన (6) ముర్రాజాతి గేదెలు (4) ఒంగోలు ఆవులు (8) ముర్రాజాతి దూడలు ఒక ఒంగోలుగిత్త (15) మాండ్యాజాతి గొర్రెలు 10—9—1963 తేదీ ఉదయం 11—00 గంటలనుండి కాకినాడ క్యాటిల్ కమ్‌డ్రైరి ఫారం ఆవరణలో బహిరంగవేలము వేయబడును. వేలములో పాల్గొనదలచిన వారు పాటకుముందు రూ. 100—00 ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. ధరావత్తు సొమ్ము వేలములో గెలుపొందని వారికి యిచ్చివేయబడును. వేలము విషయమై యీ క్రింద ఇచ్చిన అడ్రస్సుకు వ్రాసి తెలుసుకొనవచ్చును. అమ్మకపుపన్ను అదనముగా చెల్లించవలెను.

సూపరింటెండెంటు,
క్యాటిల్ కమ్‌డ్రైరి ఫారము
కాకినాడ.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు నం. 6-VP/63

వాల్తేరులో పర్మనెంటు సిబ్బంది క్వార్టర్లు రెండు అంతస్థుల టైప్ II (ఒక్కొక్క బ్లాకుకు 4 యూనిట్లుగల) బ్లాకులు 9, రెండు అంతస్థుల టైప్ I (ఒక్కొక్క బ్లాకుకు 12 యూనిట్లుగల) బ్లాకులు 3, నిర్మించుటకు, ఇందుకు సంబంధించిన వివిధమైన ఇతర పనులకు నిర్ణీతఫారంలలో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు దిగువ తెల్పువారిచే బిలాస్‌పూర్‌లో వారి ఆఫీసునందు 30—9—63 సా. 3—00 గం. ల వరకు తీసికొనబడి, అప్పుడు బహిరంగముగ తెరువబడును.

ధరావతు సొమ్ము రు. 6,875/—.

పూర్తి వివరాలతో టెండరుఫారములు, ఇందుకుగాను పెట్టు 1 కి విడిగా రు. 5/— (వాపసు చేయబడదు) డివిజనల్ సూపరింటెండెంట్ (కన్‌స్ట్రక్షన్)/ఆగ్నేయ రైల్వే, బిలాస్‌పూర్‌కు చెల్లించి ఆ రసీదును హాజరుపెట్టి, దిగువ తెల్పిన వారి ఆఫీసునుండి ఆఫీసు రోజులలో పని రోజులలో పని వేళలలో పొందవచ్చును.

ఇంజనీర్ ఇన్ చీఫ్ (కన్‌స్ట్రక్షన్).

ప్రసంగ ప్రకటనలు

కనపడుట లేదు

దూబిశెట్టి భూశంకరరావు, ఎత్తు 5'-2", వయస్సు 16 సం. లు, ఎరుపు-మనిషి మితంలేక వెళ్ళిపోయాడు. అంగవస్త్రము చుట్టుకొని, రెండుచేతులు భుజములపై మెలివేసుకొనుచుండును. లేదా వెనుకకు పెట్టును. తల విసరుచు, వెనుకకు చూచుకొనుచుండును. షర్టు లేదు. ఈ క్రింది అడ్రసుకు అప్పగించినవారికి ఖర్చులతో తగిన బహుమతి ఇవ్వబడును:

బైరా భూపతి కృష్ణారావు,
పురుషోత్తపట్నం, చిలకలూరిపేట,
గుంటూరు జిల్లా.

PERSONAL

ఎట్టి దృష్టిదోషమైనా, దృష్టి పరీక్షణ యంత్రంతో కనుగొనబడి సరైన కళ్ళజోడు ఇవ్వబడును. రిఫ్రాక్షను వి. శ్రీనివాసన్, డి.ఒ.ఎస్‌సి, గారిచే చూడబడును. ఆంగ్లో అమెరికన్ ఆప్టికల్ కం, 68. కన్నింగ్‌హామ్ రోడ్, బెంగుళూరు—1. ఫోన్ 4229.

హేజిలన్ గనిలో చిక్కిన 3 వ వ్యక్తి

మరణించినట్లు అనుమానం

హేజిల్టన్, పెన్సిల్వేనియా, ఆగస్టు 28—ఇక్కడి ఒక గని సొరంగంలో 120 మీటర్ల లోతులో పూడుకుపోయి 14 రోజుల అనంతరం మృత్యువు కౌగిలినుంచి బతికి బయటపడిన కార్మికులు హెన్రీ త్రోన్, డేవిడ్ ఫెల్లిన్ ఆసుపత్రిలో బాగా కోలుకొంటున్నారు.

మూడవ వ్యక్తి లూయిస్ బోవా జాడ ఇంకా తెలియలేదు. మొదటి ఇద్దరికీ 10 మీటర్ల దూరంలో ఇతను చిక్కుకుపోయినాడు. మధ్యలో మరొకప్పుడు కూలిపోవడంవల్ల ముగ్గురు ఒకచోట చేరుకొని పరస్పరం కనిపెట్టుకొని ఉండే అవకాశం లేకుండా పోయినది.

మూడవ కార్మికుడు చనిపోయినట్లేనని ఉద్యోగులు అనుమానం వెలిబుచ్చారు.

దొంగనోట్ల నేరం విచారణ

మద్రాసు, ఆగస్టు 28— ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి శ్రీ ఎస్. గణేశన్ దొంగనోట్ల విచారణను సెప్టెంబరు 2 కు వాయిదా వేశారు.

ముద్దాయిల తరపున పేర్కొన్న ఈ క్రింది అభ్యంతరాలను జడ్జి త్రోసిపుచ్చారు.—ఈ అభియోగంలో మూడు కుట్రలు ఉన్నవని నేరారోపకులు అంటుంగా, ముద్దాయిలనందరినీ కలిపి విచారణకు పెట్టటం సరికాదు. పైగా ఆరోపణలో పేర్కొన్న సంఘటనలు బళ్లారి, అనంతపురం, తిరుపతి వగైరాచోట్ల (మద్రాసు రాష్ట్రంలోని చోట్ల) జరిగినాయి కాబట్టి, వాటిని విచారించే హక్కు ఈ న్యాయస్థానానికి లేదు.

శోభకృతునామ సంవత్సరం
భాద్రపద శుద్ధ దశమి
1963 ఆగస్టు 29. గురువారం
శుద్ధ దశమి: రా. 4—53 గం. వరకు
మూలం: రా. పూర్తి వర్జ్యం:
తెల్లవారు 4—43 ల 4—27 వరకు

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 29, గురువారం

ఓరియంటల్ కాలేజి అధ్యాపకులలోటు

మన దేశభాషలు, వాటికి సంబంధించిన సాహిత్యాలు, శాస్త్రాలు చాలా గొప్పవనీ, వాటిని పోషించి పెంపొందించవలసిన ఆవశ్యకత ఉన్నదనీ దేశాభిమానం కలిగిన ప్రతి ఒక్కరూ అంగీకరించేదే. కాని, అందుకు తగిన దోహదంచేసే సదవకాశం లభించినప్పుడు ఉత్సాహంతో ఆ పనికి పూనుకొనే దేశభక్తులుమాత్రం మృగ్యంగా ఉన్నారు. స్వతంత్ర భారతంలో కూడా మన ఓరియంటల్ కళాశాలలపై ప్రభుత్వాలు చూపే సవతితల్లి ప్రేమకు కారణం యింతకంటె వేరే యేదీ కనిపించడంలేదు.

పరాయి ప్రభుత్వ హయాములో వీటికి తగిన గౌరవం, ఆదరణ లేకపోయాయంటే కొంత అర్థముంది. కాని, స్వరాజ్యం సాధించినపిమ్మట కూడా వీటి గౌరవ ప్రతిపత్తిని గుర్తించే సుదిన మింకా రాకపోవడం శోచనీయమే. వీటి గౌరవ ప్రతిపత్తిని గుర్తించడమంటే— యిందు పనిచేసే అధ్యాపకుల గౌరవ ప్రతిపత్తిని గుర్తించడమన్నమాట. ఇది వీరి వేతనాల స్కేళ్ళను సరియైన స్థాయికి సవరించడం పైన ఆధారపడిఉంది.

మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిట్టి సవరణ చెయ్యడానికని ఎంతో దీర్ఘాలోచనే చేసింది. కాని తీరా నిర్ణయం చేయవలసి వచ్చేసరికి హృదయం సంకుచితమై, కన్ను చిన్నచూపే చూచింది. చేయి ముడుచుకొనిపోయింది. ఓరియంటల్ కళాశాలల అధ్యాపకులు హైస్కూల్సు అధ్యాపకుల పాటుగానైనా ప్రభుత్వం దృష్టికి ఆనలేదు. స్థలాంతరమున ప్రకటించబడిన ఆంధ్రప్రదేశ్ విద్యాపరిషత్తు ప్రధాన కార్యదర్శి లేఖనుబట్టి యీ విషయం స్పష్టంగా తెలుసుకోవచ్చు.

ఓరియంటల్ కళాశాలలలో ఉత్తీర్ణులైనవారు ఆర్ట్సుకాలేజీలలో అధ్యాపకులుగా పనిచెయ్యడానికి సైతం యోగ్యత కలవారుగా పరిగణించబడుతున్నారు. అట్టివారికి యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ సిఫారసు ప్రకారం రు. 200—500 జీతం స్కేలు యివ్వబడుతూ ఉన్నది. కాని, అదేయోగ్యత కలిగి అట్టివారిని తయారుచేసే ఓరియంటల్ కళాశాలలలో పనిచేసే అధ్యాపకులకు ఆంధ్ర ప్రభుత్వం దీర్ఘాలోచన చేసి చేసి నిర్ణయించిన స్కేలు రు. 87-175 మాత్రమే. ఇది ఎంత సమంజసంగా ఉన్నదో!

ఆర్ట్సు కళాశాలలో ఎం. ఏ. డిగ్రీకల లెక్చరర్లకు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ సిఫారసు ప్రకారం యిస్తున్నది కూడా రు. 200-500 ల స్కేలే. కాని అదే డిగ్రీ కలవారు ఓరియంటల్ కళాశాలలో నియోగించబడితే అట్టివారికి ఆంధ్ర ప్రభుత్వం అత్యుదారంగా ఆమోదించిన స్కేలు రు. 130-250. సెకెండరీ స్కూళ్ళలో ఒకటవ గ్రేడ్ పండితుని కిచ్చే యీ వేతనంటరియంటల్‌కళాశాలలకు ఎం. ఏ. డిగ్రీ హోల్డర్లను ఆకర్షించడానికి ఎంతమాత్రం సమర్థం కానేరదని ప్రత్యేకించి చెప్పవలసిన పనిలేదు.

ఓరియంటల్ కళాశాలలలో ప్రిన్సిపాలుల వేతనం సెకెండరీ స్కూళ్ళలో హెడ్ మాస్టర్ల వేతనంకంటె హీనంగా నిర్ణయించబడింది. ఇదివరకటి యీ జీతాల స్కేళ్లు తెలంగాణాలోని ఓరియంటల్ కళాశాల అధ్యాపకుల స్కేళ్ళకంటె తక్కువ. ఆంధ్ర ప్రదేశానికంతకూ ఒకే స్థాయిలో జీతాల స్కేళ్ళ హెచ్చింపు అమలు జరిపిందా లన్న ఉదారతను సైతం ప్రభుత్వం ప్రదర్శించలేకపోయింది. డబ్బు కొరతను కారణంగా చూపి యీ వ్యత్యాసాలను యింకా నిలబెట్ట చూడడం నిశ్చయంగా హాస్యాస్పదమే.

దేశంలో దేశభాషలు గట్టిగా నేర్చిన పండితులు క్రమేణా కరువైపోతున్నారు. సెకెండరీ స్కూళ్ళలో దేశభాషలు బోధించడానికి తగిన పండితులు లేకపోతే, విద్యార్థుల భాషాజ్ఞానం ఎలా వృద్ధి చెందుతుంది? విద్యార్థుల విజ్ఞానస్థాయి పెరగడం ఎలాగా అని ఒకప్రక్క ఆదుర్దా చెందుతూ వేరొకప్రక్క అందుకు కావలసిన పండితులను తృప్తిచేసే ఓరియంటల్ కళాశాలలను చిన్నచూపుచూడడం వివేకం గలవారి లక్షణమా?

సెకెండరీ స్కూళ్ల విద్యార్థుల భాషాజ్ఞానాభివృద్ధికి పునాది వెయ్యడానికేకాదు, కాలేజీలలో ఉన్నత విద్య పరిశ్రమకు, పరిశోధనలకు సైతం ఉపయోగపడగల పండితులను ఉత్పత్తి చేయజాలినవి ఓరియంటల్ కళాశాలలు. ఇందలి అధ్యాపకులకు తగిన జీతాలిచ్చి ప్రోత్సహించకపోవడం మన భాషా సంస్కృతులపట్లనే అపచారం చేసుకోడం.

దీనికంతటికీ ఒకటే కారణం కనిపిస్తూ ఉన్నది: దేశాభిమానం, భాషాభిమానం, జాతీయాభిమానం మనకు ఎంతగా ఉన్నదని చెప్పుకుంటున్నా, మన భాషలపట్ల, మన పండితులపట్ల అంతర్గతంగా మన కున్న చులకనభావం యింకా పోలేదు. తగిన జీతాలిచ్చి వారిని గౌరవించుకోకుండా మన చెయ్యి వెనుకాడిస్తున్నది అదే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిప్పటికైనా యీ వైపరీత్యం గుర్తించి, పండితుల పట్లగల చులకనభావాన్ని పోగొట్టుకొని, వారికి తగిన న్యాయం వెంటనే చేయగలరని ఆశిస్తున్నాము. ఇతర అధ్యాపకులకు వేతనాల హెచ్చింపు మూడు నాలుగు సంవత్సరాల క్రిందటే జరిగి ఉండగా వీరి కింత ఆలస్యంగా అమలుజరుపుతూ తగిన పరిహారం చూపకపోవడం కూడా అన్యాయమే.

సమితి, ఆగస్టు 28— ఎంపికలో విద్యారాజ్య సమితి పరిశీలకబృంద నాయకుడు జనరల్ కాంటే నాస్టెసన్ పన్ హౌస్ రాజీనామా ఇచ్చినట్లు సమితి కేంద్ర కార్యాలయం ప్రకటించింది. రాజీనామాకు కారణాలు వ్యక్తిగతమైనవని తెలుస్తున్నది.

చిత్రజగత్తు!

'...మొన్న బొంబాయిలో కార్పొరేషన్‌వారు సమ్మెచేసినప్పుడు... జనం చచ్చారనుకో!...'

'అక్కడ సమ్మెచేసి జనాన్ని చంపేరు. కానీ-ఇక్కడ మున్సిపాలిటీ వారు సమ్మె చెయ్యకుండానే జనాన్ని చంపుతున్నారు!....'

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, ఆగస్టు 28—శ్రీ వి. కె. రావు సెలవు తర్వాత పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పనిచేస్తారు. శ్రీ వి. కె. రావు సెలవులో వున్న కాలంలో పరిశ్రమలశాఖ ఉపకార్యదర్శి శ్రీ ఎన్. కె. సేథ్ పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విధులను అదనంగా నిర్వహిస్తారు.

శ్రీ పి. సీతాపతిని భారత ప్రభుత్వంనుంచి రివర్టు అయిన తర్వాత ఒంగోలు సబ్‌కలెక్టర్‌గా నియమిస్తూ లోగడ జారీచేసిన ఉత్తర్వులను రద్దు పరిచారు.

వ్యవసాయశాఖ తాత్కాలిక డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథరెడ్డిని 1960 మార్చి 10 తేది నుంచి ఉద్యోగంలో ఖాయం చేశారు.

హైదరాబాదు వాణిజ్య పన్నుల డిప్యూటీ కమీషనరు శ్రీ పి. సాంబమూర్తి, ప్రస్తుత ఉద్యోగ బాధ్యతల నుంచి విడుదల అయిన తర్వాత రెవిన్యూబోర్డు (వాణిజ్య పన్నులు) సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తారు.

ప్రణాళికా, పంచాయతిరాజ్ శాఖను విడదీసి సెప్టెంబరు మొదటితేదీ నుంచి ప్రణాళికాశాఖ పంచాయతిరాజ్ శాఖ అనే రెండు శాఖలను ఏర్పాటు చేస్తున్నందువల్ల దిగువ నియామకం ఉత్తర్వులు జరిగాయి.

ప్రణాళికా, పంచాయతిరాజ కార్యదర్శి శ్రీ సి. నరసింహం ప్రణాళికాశాఖ కార్యదర్శిగానూ, అదనపు అభివృద్ధి కమీషనరుగానూ ఉంటారు.

శ్రీ బి. ప్రతాపరెడ్డి ప్రణాళికాశాఖ ఉపకార్యదర్శిగా, శ్రీ కె. వాసుదేవరావు, శ్రీ బి. కె. రావు, శ్రీ జంగిర్, పి. జాన్సన్, శ్రీ హాష్మంఅలీఖాన్ పంచాయతిరాజ్ శాఖ ఉపకార్యదర్శులుగా ఉంటారు.

పంచాయతిరాజ్ శాఖ కార్యదర్శి నియామకం ఉత్తర్వులను విడిగా జారీచేస్తారు.

ఎస్టేట్ సర్వే-అభ్యర్థనలకు గురువు పొడిగింపు

హైదరాబాదు, ఆగస్టు 28—ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) ఎస్టేట్ల (రద్దు రైత్వారీ మార్పిడి) చట్టం క్రింద సకటించి స్వాధీనం చేసుకొన్న ఎస్టేట్లలో సర్వే, సెటిల్‌మెంట్ పనులు జరిపిన సందర్భంలో దృష్టికి వచ్చిన పొరపాట్లను సరిచేయడానికి ప్రభుత్వం 1962 మే 31న ఒక పత్రికా ప్రకటనను విడుదలచేసింది. ఆ ప్రకటనలో ఇబ్బందులకు లోనయ్యే రైతులు తమ తమ పరిస్థితిని అసిస్టెంటు సెటిల్‌మెంట్ అధికారికి అందులోని పొరపాట్లను తెలియజేస్తూ, వివాదాస్పద విషయాలను వ్యక్తం చేస్తూ దరఖాస్తు పెట్టుకోమని కోరడం జరిగింది.

ప్రభుత్వం ఇచ్చిన గడువుకాలం పంటకాలం గనుక ఆ కాలంలో రైతులు వ్యవసాయ పనుల్లో మునిగి వుండడం వలన తమ తమ సాధక బాధకాలను తెలియజేసుకునే వ్యవధి ఉండదని ప్రభుత్వానికి విజ్ఞాపనలు అందాయి. అందువల్ల, దరఖాస్తులు చేరవలసిన గడువును 1963 అక్టోబర్ 31 వరకూ పొడిగించడం జరిగింది.

ఇక్కట్లను లోనయ్యే రైతులు తమ తమ ఇబ్బందులను తొలగించుకోవడానికి ఇది ఒకే ఒక్క అవకాశం. ఈ గడువు తర్వాత అందే విజ్ఞప్తులను పరిశీలించడం జరగదు.

ఇక అణ్వస్త్రాల ఉత్పత్తి ఆపుచేయాలి

శ్రీ ఉస్మానీ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 28— అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం తరువాత చర్య క్రింద ఇక అణ్వస్త్రాల ఉత్పత్తిని ఆపుచేయడానికి ఒడంబడిక కుదుర్చుకోవాలని పాకిస్తాన్ అణుశక్తి సంఘాధ్యక్షుడు డా: ఐ. టి ఉస్మానీ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఈ విషయమై అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపిన అనంతరం స్వదేశానికి నిన్న తిరిగివెళ్లారు.

టర్కీ ఉపప్రధాని రాజీనామా ఇస్తారట

అంకారా, ఆగస్టు 28—టర్కీ ఉపప్రధాని నూతన టర్కీ పక్ష అధ్యక్ష పదవులకు రాజీనామా ఇవ్వనున్నట్లు శ్రీ అలికన్ ప్రకటించారు.

మిశ్రమప్రభుత్వంలోని మూడు పక్షాలమధ్య సామరస్యం కుదరకపోవడంవల్ల తన ప్రతిష్ఠ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఉపప్రధాని తెలిపారు.

కెన్నెడీకి నడుమునొప్పి

వాషింగ్టన్, ఆగస్టు 28—అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీకి నడుమునొప్పి వచ్చి కొద్దిగా అస్వస్థత చెందినారు. అయినప్పటికీ రోజువారీ వ్యాయామం చేస్తూనే ఉన్నారు. ఈ మాట వెల్లడించారని అధ్యక్ష భవన ప్రతినిధి తెలిపారు.

నడుమునొప్పివల్ల శ్రీ కెన్నెడీచాలాసంవత్సరాలు బాధపడినారు. పాత నొప్పి ఇపుడు తిరగబెట్టినది.

సాలజార్ మొండితనం

లిస్బన్, ఆగస్టు 28—వలస భూభాగాలలో తమ విధానాలను ఏమాత్రం మార్చుకొనేదిలేదని పోర్చుగీసు ప్రధాని శ్రీ సాలజార్ మరొకసారి స్పష్టీకరించారు.

మొజాంబిక్‌లోని లూరెంకోలో పోర్చుగీసు తాత్తులయిన నీగ్రోలు, తెల్లవారు మిశ్రమజాతియులు కొందరు తమకు పోర్చుగీసు పాలనే కావాలంటూ ప్రదర్శనలు జరిపారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం: మరి 2 దేశాల సంతకాలు

వాషింగ్టన్, ఆగస్టు 28— రష్యా, అమెరికా బ్రిటన్‌ల మధ్య కుదిరిన అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికపై దహోమీ, కామరూన్ దేశాలు నిన్న సంతకాలు చేశాయి. వీటితో సహా మొత్తం 80 దేశాలు ఈ ఒప్పందపై సంతకాలు చేసినట్లు

అనంతపురం జిల్లాలో పుష్కలంగా వర్షాలు

వర్షం ఆలస్యంగా పడినందున పంటలమార్పువల్ల పూర్తిసాగు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
అనంతపురం, ఆగస్టు 28—

ఇటీవల అనంతపురం జిల్లాలో వర్షాలు పుష్కలంగా పడినందున క్షామభయం పూర్తిగా తీరిపోయిందనీ, వర్షాలు ఆలస్యంగా పడినా పంటల మార్పువల్ల హెచ్చుగా మెట్టపంటలసాగు జరుగుతున్నదనీ జిల్లా ఉద్యోగులు తెలియజేశారు.

వర్షాలు కొంత ఆలస్యంగా పడినందున వేరుశనగ సాగు విస్తీర్ణం ఈ ఏడు కొంత తగ్గియుండినీ, ఈ విడాలలో కొర్ర, సజ్జ, రాగి, పప్పుదినుసులు హెచ్చుగా పంటపెట్టారనీ పత్తి, ఆరికెలు, ఉలవలు మొదలగునవి తాలూకాలలో వర్షం ఫలితంగా వేరుశనగ తీసులు సరించిందని 15 రోజులకు ఒక పర్యాయం వర్షం పడుతూ విజయవంతంగా పంటలు పండుతవని జిల్లా వ్యవసాయశాఖ ఉద్యోగి శ్రీ ఎస్. కృష్ణమూర్తిరావు తెలియజేశారు.

ఇంతవరకూ జలాశయాలలో పుష్కలంగా నీరు చేరినని 2 వారాలలో నీరు జలాశయాలకు హెచ్చుగా రానిపట్ల పల్లపు పంటలకు చాలవరకూ అపలోధం కల్గుతుందని వారన్నారు.

అనంతపురం జిల్లాలో ప్రస్తుతం సూచనంగా నూలువిల్లులన్నిటిలో జరుగుతున్నందున రైతులు దీర్ఘకాలిక పత్తి పంట పండించేవట్ల గిట్టుబాటు ధరలు లభ్యం కాగలవని హిందూపురం రైతులకు సలహానిచ్చారు. హిందూపురంలో ఏర్పాటు కానున్న సహకార చక్కెర ఫ్యాక్టరీ కొనసాగుటకు కూడ రైతులు హెచ్చుగా సహకరించవలసి చేయాలని వారు సలహా యిచ్చారు.

అనంతపురం సహకార పరపతిసంఘానికి పునాది

అనంతపురంలోని సహకార పరపతి సంఘ భవనాలకు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎ. శంకుస్థాపన చేశారు. ఈ సమావేశానికి పురపాలకసంఘ అధ్యక్షుడు శ్రీ డి. నరసింహులు అధ్యక్షత వహించారు. వ్యవసాయదార్లు పెడిసాగరుల అవసరాలకు లోనుకాకుండా సహకార సంఘాలద్వారా ఋణాలు పుచ్చుకోవచ్చని జిల్లా కలెక్టరు అన్నారు.

రైతుల ఆర్థిక అభివృద్ధికి, పంటలు గిట్టుబాటు ధరలకు అమ్ముకోవటంలోనూ సహకార సంఘాలు హెచ్చుగా సహాయం చేస్తున్నవని శ్రీ నరసింహులు అన్నారు.

ఈ సంఘ అధ్యక్షుడు శ్రీ వెంకటాచలపతి స్వాగతం చెప్పారు. ఈ సహకార సంఘ భవనాలకు గిడ్డంగులకు రూ. 26 వేల ఖర్చుతో భవనాలు నిర్మిస్తున్నామనీ, ఈ సంఘంద్వారా రైతులకు అవసరమైన రసాయనిక ఎరువులు, విత్తనాలను కూడా సరఫరా చేస్తున్నామనీ వారన్నారు.

జిల్లాలో ఆహార ధాన్యాలను హెచ్చుగా నిల్వ చేసుకోవటానికి గిడ్డంగి వసతులను పెంచాలని శ్రీ పి. రామాచార్యులు కోరారు. శ్రీ బి. గోపాల కృష్ణ వందన సమర్పణ చేశారు.

అమెరికా వైమానిక ఉద్యోగికి సత్కారం

జనరల్ చౌదరిచే అశోక స్తంభం బహూకరణ

ఢిల్లీ, ఆగస్టు 28—లడక్, ఈశాన్య సరిహద్దు ప్రాంతాల్లో సైనికులకు అవసర వస్తువులను విమానాల ద్వారా చేరవేయడంలో చేసిన సేవకు ప్రశంసా పురస్కారంగా భారత సైన్యాధ్యక్షుడు జనరల్ జె. ఎన్. చౌదరి నిన్న అమెరికా విమానదళానికి చెందిన కల్నల్ చార్లెస్ డబ్ల్యు. హెలాకు వెండితో చేసిన ఒక అశోకస్తంభాన్ని బహూకరించారు.

జనరల్ చౌదరి కార్యాలయంలో జరిగిన ఈ బహుమతి ప్రదానోత్సవానికి ఎయిర్ మార్షల్ ఎ. ఎం. ఇంజనీర్, అమెరికా విమాన దళాధిపతి మేజర్ జనరల్ జాన్ ఇ. కెల్లీ, ఇతర అమెరికా సైనిక అధికారులు హాజరైనారు.

అమెరికా విమానదళంలోని 322 వ విభాగం లడక్, ఈశాన్య రంగాలకు సరఫరాలు చేరవేయడంలో చేసిన సేవను ప్రస్తుతిస్తూ జనరల్ చౌదరి ప్రసంగించారు. కల్నల్ హెలా కృతజ్ఞత తెలియజేస్తూ భారత విమానదళంతో కలిసి పనిచేయడం తనకు గర్వ కారణంగా వుందని అన్నారు. తన అవసరం కలిగి తనను పిలిపిస్తే సంతోషంగా రాగలనని వారు చెప్పారు.

మొన్నరాత్రి పాలెం విమానాశ్రయంలో పాశ్చాత్య ఎయిర్ కమాండ్ అధికారుల అతిథిగృహంలో కల్నల్ హెలాకి గౌరవార్థం విందు జరిగింది. ఆ సందర్భంలో ఎయిర్ వైస్ మార్షల్ ఇ. డబ్ల్యు. పింటో పాశ్చాత్యఎయిర్ కమాండ్‌లోని అన్ని హోదాల అధికారుల తరపున వెండితో చేసిన ఒక దేగబొమ్మను కల్నల్ హెలాకు బహూకరించారు.

చైనా సమీకరణలోని ఉద్దేశాలు తెలియవు

భారత రాయబారి నెహ్రూ వివరణ

వశ్చిమకోవినా (కాలిఫోర్నియా), ఆగస్టు 28—భారత సరిహద్దు వెంబడి చైనా కమ్యూనిస్టు సేనల సమీకరణ భారతదేశంపై కొత్త దండయాత్రకు నాంది కావచ్చునని లేదా కేవలం బెదిరింపుగా ఉండవచ్చునని అమెరికాలోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న ఇచ్చట చెప్పారు.

క్రిందటిసారి దండయాత్రకు ముందు కన్నా సరిహద్దులో చైనా ఎక్కువ సేనలను కేంద్రీకరిస్తున్నదని, వారి ఉద్దేశాలు భారతదేశానికి ఖచ్చితంగా తెలియడంలేదని శ్రీ నెహ్రూ వివరించారు.

లాస్‌ఏంజెల్స్ ప్రపంచ వ్యవహారాల మండలి యాజమాన్యం క్రింద ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో భారత రాయబారి ఆ విధంగా చెప్పారు.

చైనాను ప్రతిఘటించేందుకు తగినవిధంగా భారతదేశం తన సైనికశక్తిని వృద్ధి చేసుకోడానికి తన దేశం విదేశీ సహాయంపై ఆధారపడి ఉన్నదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. అమెరికా నుండి భారతదేశానికి ఇప్పుడు సైనిక సామగ్రి అందుతున్నదని చెబుతూ, బహుశా రష్యానుండి ఎక్కువ లభించగలదని వివరించారు.

పట్టై గ్రామకలతపై పోలీసు దర్యాప్తు ప్రారంభం

మద్రాసు, ఆగస్టు 28—మద్రాసు, మహాబలిపురం మధ్యగల పట్టై గ్రామంలో జరిగిన సంఘటనలను గురించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సంఘటనలో 9 మంది నావికా సిబ్బంది, ముగ్గురు మహిళలు గాయపడ్డారు.

ఇటీవల 45 మంది నావికా సిబ్బంది మహాబలిపురానికి విహారంవెళ్లి బస్సులో తిరిగివస్తుండగా వెనుక కారు కూడా ప్రయాణం చేస్తుండి పైబస్సును మళ్లించుకొని ముందుకు వెళ్లింది. ఈ సంఘటన జరిగినపుడు బస్సులో ప్రయాణం చేస్తుండిన నావికా సిబ్బందిలో ఎవరో ఒక చేసను విసరగా కారులో పడిందట. ఈ సంఘటన తర్వాత పై రెండుబండ్లు పెట్టైగ్రామం చేరుకున్న తర్వాత ఉభయపక్షాల మధ్య కొంత వాదోపవాదాలు జరిగినవట. ఈ కలత ఫలితంగా కారులోని ప్రయాణికుల్లో ముగ్గురు పురుషులు, ఒక మహిళకు గాయం తగిలింది.

ఈ సందర్భంలో పెట్టైగ్రామ వాస్తవ్యులు జోక్యం కల్గించుకొని నావికా సిబ్బందిపై అనుమానంవల్ల వారిపై రాళ్లు రువ్వారు. దానివల్ల 12 మంది నావికా సిబ్బందికి గాయాలుతగిలినవి.

లూసియానా పాఠశాలలో బాంబు

బురాస్, లూసియానా, ఆగస్టు 28—ఇక్కడి ఒక కాథోలిక్ పాఠశాలలో మొన్నరాత్రి బాంబు పేలి జాతి వివక్షణ దృష్ట్యా ప్రత్యేకించిన ఒకగది శిథిలమైపోయింది. ఎవరికీ ప్రాణహాని కలుగలేదు.

బాంబు వేయనున్నట్లు పాఠశాలలోని సన్యాసినులకు టెలిఫోన్ సందేశం వచ్చింది.

భారతదేశంలో చైనా జాతీయులు

పాత ఆరోపణలతో పెకింగ్ కొత్తపత్రం

పెకింగ్, ఆగస్టు 28— చైనా నిన్న ఇచ్చట భారతీయ రాయబారి కార్యాలయానికి అందజేసిన పత్రంలో, అనేకమంది చైనా జాతీయులను భారతదేశంలో ఇప్పటికీ నిర్బంధించి ఉంచినట్లు మళ్ళీ పాత ఆరోపణను వల్లించింది.

వారిని నౌకలో చైనాకు పంపే విషయమై ఏర్పాట్లను గురించి చర్చించవలసిందిగా ఢిల్లీలోని చైనా రాయబారి కార్యాలయాన్ని ఆదేశించినట్లుకూడా ఆ పత్రంలో పేర్కొన్నారు.

స్వదేశానికి తిరిగి వచ్చే 4వ జట్టు చైనా జాతీయులకోసం చైనా ఒక నివేదికను పంపుతుందని పేర్కొంటూ జూలై 31 తేది ఢిల్లీలో అందజేసిన పత్రాన్ని నిన్న పత్రంలో సూచించారు.

నవచైనా వార్తాసంస్థ ఈ సంగతి ప్రకటిస్తూ, భారతదేశంలోని చైనా జాతీయులు తమను స్వదేశం తిరిగిపంపాలని కోరడం పట్ల భారత ప్రభుత్వం సమాధానమిచ్చినట్లు పేర్కొన్నది. కాని నిన్నటి పత్రంలో ఆ సమాధానం పూర్తిగా నిరాధారమైనదని పేర్కొన్నారు.

రష్యన్లను కాథోలిక్కులుగా మార్చాలని పోప్ సంకల్పం

అస్సిసీ, ఇటలీ, ఆగస్టు 28—రష్యా ప్రజలందరినీ కాథోలిక్ మతస్థులుగా మార్చాలని పోప్ 23 వ జాన్ నిశ్చయించినట్లు పోప్ అంతరంగిక కార్యదర్శి మాన్సినార్ లారిస్ కాపోవిలా మొన్న ఇక్కడ ప్రకటించారు.

పోప్ జాన్ రష్యాలో క్రైస్తవ వ్యవస్థను పరిశీలించినమీదట ఈ నిర్ణయానికి వచ్చినట్లు కార్యదర్శి తెలిపారు.

రష్యా దొంగసారాయి తీసుకు వెళ్లే ఫిన్‌లాండ్ నౌకలు

హెల్సింకి, ఆగస్టు 28—రష్యా నుంచి నౌక ఒకదానినుంచి దొంగసారాయి తీసుకు వెళ్లుతూ రష్యా యుద్ధ నౌకలు చిక్కిన ఫిన్‌లాండ్ నౌకలు మూడింటినీ నేడు పట్టిపెట్టారు.

శ్రీ సులైమాన్‌కు సన్మానం

గుంతకల్లు నాటక సమాజాలవారిచే

గుంతకల్లు, ఆగస్టు 27— రైల్వే వైద్య విభాగం సాంస్కృతిక సంఘం ప్రథమ వార్షికోత్సవంలో వాని ఆర్ట్సు అమెచ్యూర్స్ వారు శ్రీ సులైమాన్ రచించిన 'రైలు దోపిడి' అనే నాటికను ప్రదర్శించారు. నాటిక కర్తను సభలో సన్మానించారు.

డివిజనల్ ఇంజనీరు శ్రీ కన్నన్ అధ్యక్షతన జరిగిన ఈ సభ రైల్వే ఇన్‌స్టిట్యూటులో జరిగింది. నాటక సమితి కార్యదర్శి శ్రీ కన్నయ ఆహ్వానంపై శ్రీ కన్నన్‌మీనన్, శ్రీ సులైమాన్, డా. రాజగోపాల్, కుమారి డా. మెహరున్నిసా తమ తమ స్థానాలను అలంకరించారు. శ్రీ బి. నారాయణ్ వారందరినీ పూలమాలాలంకృతులజేశారు. శ్రీ కన్నన్‌మీనన్ నాటిక రచయితను శాలువనకప్పి సన్మానించిన పిదప, శ్రీ సులైమాన్‌కు వివిధ నాటక మండలుల తరపున పూలహారాలు సమర్పించారు.

స్థానిక రైల్వే సిబ్బంది సంఘ కార్యదర్శి యువజన అభ్యుదయ నాట్యమండలి అధ్యక్షుడు శ్రీ టన్నేటిరావు నాటక కర్తను పరిచయం చేస్తూ, మద్రాసునుంచి జి. ఎం. ఆఫీసులో చీఫ్ హెడ్‌క్లార్కుగా పనిచేస్తున్న శ్రీ సులైమాన్ ఉద్యోగం చేస్తూ, నాటక రచనపై గత పదిహేను ఏండ్లుగా ఎంతో కృషి చేస్తున్నారనీ, వీరు నాటక రచయితలలోనే గొప్ప నటులని అన్నారు. 'రైలు ప్రమాదం', 'రైలుదోపిడి', 'హంతకుడు', 'రక్తసింధూరం', 'కసాయివాడు' అనే నాటికలు వారు వ్రాశారనీ మొదటి రెండు నాటికలు సైనిత్యాంగంలో రైల్వే ఉద్యోగి విద్యుక్త ధర్మ నిర్వహణను చూపుతాయనీ, మూడవ దానిలో ఒక బందిపోటు సన్మార్గుడై తుదకు పూజ్యునిగా మారినీ, నాల్గవ నాటిక దేశభక్తిని నిరూపిస్తుందనీ, చైనా దురాక్రమణ తర్వాత దేశభక్తి ప్రసక్తిపై వచ్చిన నాటకాల్లో ఇది అగ్రగణ్యమనీ, చివరినాటికలో కసాయి వానిలో కూడా హృదయమున్నదని నిరూపిస్తుందని అన్నారు.

గత ఏడాది సికింద్రాబాదు రైల్వే కళా సమితి నిర్వహించిన నాటక పోటీల్లో వీరి 'రైల్వే ప్రమాదం' యువజన అభ్యుదయ నాట్యమండలి ప్రదర్శించగా, మూడు ఉత్తమ ప్రథమ బహుమతులను అందుకోవడమేగాక ప్రసంసాపత్రాలు కూడా పొందిందనీ, ఈ సంవత్సరపు నాటక పోటీల్లోకూడా వీరి 'రైలు దోపిడి'ని రాజేశ్వరి నాట్యమండలి ప్రదర్శించి రెండు ఉత్తమ ప్రథమ బహుమతులను, ఒక ద్వితీయ ఉత్తమ బహుమతిని అందుకొన్నదనీ, వీరి 'రక్తసింధూరం' ని రివర్సిటీ దినోత్సవంలో ఇక్కడ ప్రదర్శించి పండితపామరుల మన్ననపొందటం జరిగిందనీ, గుంతకల్లు నాటక రంగంలో ఒక చరిత్ర సృష్టించిన శ్రీ సులైమాన్‌కు స్థానిక నాట్య మండలులు ఎంతో రుణపడి ఉన్నాయని అన్నారు.

రైల్వే ప్రమాదాలపై నాటికల్లు వ్రాసినందుకు మెచ్చుకొంటూ 'రైలు ప్రమాదం', 'రైలు దోపిడి' నాటికలు ప్రతి రైల్వే కార్మికుడు చూడవలసినవన్నారు. ధర్మాన్ని నిరూపించేటువంటి నాటికలను, రైల్వే అధికారులు ప్రచారంచేస్తే ఎంతో ఉపయోగం ఉంటుందని సూచించారు.

శ్రీ కన్నన్‌మీనన్ మాట్లాడుతూ, కళకై కృషిచేసే, ఈలాంటి రచయితలను, కళాకారులను సన్మానించడం మంచిదనీ, ఇది అందరికీ సంతోషించిన విషయమనీ, కళాభిమానులు, కళాకారులు భవిష్యత్తులో ఎక్కువగా ఈలాంటి సన్మాన కార్యక్రమాలకు పూనుకోవాలని అన్నారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ సులైమాన్ సమాధానమిస్తూ, ఈ సన్మానం వలన తన యొక్క బాధ్యత మరింత పెరిగిందనీ, నాటకకర్తకు ప్రజల ఆదరణ, కళాకారుల ప్రోత్సాహం చాల ముఖ్యమనీ, అది ఇక్కడ లభించడం తనకెంతో సంతోషం కలిగించిందంటూ, స్థానిక కళాకారులు గుంతకల్లు నాటక పోటీల్లోనేగాక విజయవాడ నాటక పోటీల్లో కూడా తన నాటికలను ప్రదర్శించి ఎన్నో బహుమతులను అందుకొని కలిగినందుకు వీరి శ్రమ శ్లాఘనీయమనీ అన్నారు. తన నాటిక రైలు దోపిడి తొలిసారిగా, చెన్నపురి ఆంధ్ర మహాసభలో వేశారనీ మద్రాసులో అనేక పోటీల్లో ప్రదర్శించబడ్డా తన నాటికను ప్రత్యక్షంగా నేడు చూచేభాగ్యం కలిగించిన వాని ఆర్ట్సు అమెచ్యూర్స్ బృందానికి, సన్మానించిన పుర ప్రజలకు, కళ కారులకు కృతజ్ఞత తెలియజేశారు.

అంతకు ముందు వాని ఆర్ట్సు అమెచ్యూర్స్ వారు 'రైలు దోపిడి' నాటికను ప్రదర్శించారు. ఇందులో చలపతిగా శ్రీ కృష్ణప్ప, సూరిగా శ్రీ నారాయణస్వామి, దోపిడీ దొంగల నాయకుడుగా శ్రీ బి. నారాయణ్, ఇన్‌స్పెక్టరుగా శ్రీ కన్నయ్య నటించారు. రైలు వాగన్ సెట్టును శ్రీ దొరస్వామి చక్కగా నిర్మించారు. నాటిక అనంతరం, ఉత్తమ నటుడుగాను శ్రీ బి. నారాయణ్‌కు బహుమతి బహూకరించారు.

మరునాటి రోజు నాటక సమాజాలు అన్నీ కలిసి శ్రీ సులైమాన్‌కు సన్మానం చేశారు. దీనికి ఆదర్శ నాట్య మండలి అధినేత శ్రీ నాయుడు అన్ని ఏర్పాట్లు చేశారు. శ్రీ మోహన్ అధ్యక్షత వహించిన ఈ సన్మాన సమావేశంలో వాని అమెచ్యూర్స్, శ్రీ ఆదర్శనాట్యమండలి రైల్వే కళా సమితి, అభ్యుదయ నాట్యమండలి, రాజేశ్వరి నాట్యమండలి, మిత్ర నాట్య మండలి, గౌతమ నాట్యమండలి మున్నగువారేగాక తమిళ నాటక మండలివారుకూడా పాల్గొన్నారు. శ్రీయుతులు టన్నేటిరావు, పుల్లయ్య, సైమన్, లక్ష్మిపతి, మోహన్ మొదలగువారు ఉపన్యసించారు. ఈలాంటి సన్మానసభలచేతనేగాక, ఆర్థికంగా కూడా సహాయం చేయవలసిన అవసరం ఉందని ఏకకంఠంతో చెప్పారు. తమిళ కళ సంఘం కార్యదర్శి, కళ కారులకై తాము ఏలాంటి సహాయాన్ని చేయగల్గినంతవరకు చేస్తామని చెప్పారు. శ్రీ సులైమాన్‌గారు నాటకకళ అభివృద్ధికి, అంగీకారంతో, అభినయానికి సహకరించారు. వారు శ్రీ నాయుడు వందన సమర్పణ చేశారు.

రూర్కేలా కర్మాగారంలో కార్మికుని మృతి

రూర్కేలా, ఆగస్టు 27—రూర్కేలా ఉక్కు కర్మాగారంలో 'బ్లూమింగ్ స్లాబింగ్ మిల్లు' లో పనిచేస్తున్న ఒక కార్మికుడు నిన్నసాయంత్రం మిల్లులో ఒక బరువు మోత యంత్రం క్రింద బడి నలిగి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.

మొటిక్కె వీణ

"సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్ న బ్రూయాత్ సత్యమప్రియం" అన్న దొడ్డ సూక్తి.

నిజం చెప్పాలి. ప్రియముగా చెప్పాలి. సత్యమైనాసరే అప్రియం చెప్పరాదు.

అలాగే ప్రియమని అబద్ధం చెప్పకూడదని అందుతోనే తెలుస్తుంది.

ఏదో ఒకటి కుండ బద్దలుకొట్టినట్టు చెప్తున్నానని ఎదిరి మనసును నొప్పించే మాటలు మాట్లాడడం ఎన్నడూ నాగరకం కాదు.

ఎంత నిర్మొహమాటంగా మాటలాడగలననుకునే వ్యక్తి అయినా, ఒకరి విషయంలో అలా ఉండగలడేమోకాని, తన సంగతి వచ్చేసరికి అలా ఎలాగూ ఉండలేడు.

ఎదిరి మనసు నొప్పించడం సులువుగా తోచినా, తనదాకా వచ్చేసరికి, తన మనసు చివుక్కుమంటుందేమో అనుకునే సరికి తాను వెనుకంజ వేయనే వేస్తాడు.

అలాంటిది ఇతరుల విషయంలో పాటిస్తే మంచిదే కదా!

"ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు, తానొరుల కవి సేయ కునికి సరాయణము పరమధర్మ పథముల కెల్లన్" అన్నారు పెద్దలు.

ఇతరులు ఏవి చేస్తే తన మనసుకు కష్టం వేస్తుందో, అవి ఇతరులకు తాను చేయకూడదు. అంతకంటే మరో ధర్మమేం కావాలి?

* * * *

అలాగే ఏదో తొందరపడి చేయకూడదు, అనకూడదు అన్న సూక్తి.

"సహసా విదధీత న క్రియాం, అవివేకః పరమాపదాం పదం, వృణుతేహి విమృశ్యకారిణం గుణలుబ్ధా స్స్వయమేవ సంపదః"

ఏదీ త్వరపడి చేయరాదు. అవిమృశ్యకారిత్వం ఆపదలకు మూలం. ఆలోచించి పనిచేసేవానిని అన్ని సంపదలూ వరిస్తాయి వారి.

ఇది చేత కేకాక మాటలకూ అన్వయించేదే. ఏదో తోచింది తోచినట్టు వెను వెంటనే ఏదో చెప్పివేయవలెనని మొదలు పెడితే అనాలోచితంగా మాటలు వెడలిపోగలవు.

ఆలోచించినప్పుడు దని పూర్తిగా సరైనది కాదని తోచవచ్చు.

వాని ఫలితం తానాశించినట్టు ఉండదని తెలిసిరావచ్చు.

నేనేది మనసులో ఉంచుకోని ఏదో ఒకటి అనేవారిరనే, నేనేది నాన్ననని గబాలున అని వేసేవారూ తర్వాత విచారించే పరిస్థితి ఏర్పడవచ్చు.

ఆ తర్వాత విచారించీ, ఆ అని జరిగినది బంధనంవల్ల వచ్చే ప్రయోజనం కానరాదు.

* * * *

ఈ విషయం ... ఏరిగినవారు ... త్వరపడి ఏదీ తెల్చి చెప్పరు.

అలాగే ఏదో గబగబా చేసివేయరు.

ఎవరినీ నొప్పించేట్టు ఏదో ఉన్నదున్నట్టు చెప్తున్నానని అనివేయరు.

అలాంటివారి కోవకో చేరడం కాస్త అప్పటి ఒక విధంగా ఇతరులకు తోచినా మెమ్మది వారిమాటమీదే జనం మక్కువ చూపుతారు.

ఇంతదాకా మదరాసు ముఖ్యమంత్రిగా ఉంటూ వచ్చుడు పదవి వదలివేయబోతున్న కామరాజ గారిని విలేఖరులు ప్రశ్నించారు.

మీ 'పార్కలాం' జాతీయం చేస్తారా అని.

నిజానికది జాతి కందరకూ చెందవలసిన మాటే.

"చూతాం" అనడం ఉదాసీనభావ ద్యోతకం కాదు.

అలాగే ఏదీ తేల్చకుండా నాన్చాలన్న ఉద్దేశానికి సూచకంకాదు.

ఏదీ చేయను పొమ్మనేదుకది ప్రతీక కాదు.

కాస్త ఆలోచించి, ముందు వెనుకలు చూచిగాని ఏమీ చెప్పలేనన్నందుకే అది గుర్తు. ఏదో చెప్పగానే తానేదో ఎలా తేల్చడం?

ఆ మాట ఆయన సొత్తుగా ఇటీవలి రాజకీయ రంగంలో చలామణి అవుతున్నది.

ఇందులో నిజానికి దిక్కులేనంత దూర దృష్టి అది కానవస్తుంది.

* * *

ఏకో ఏదీ తేల్చలేని సంశయాత్మతో, డోలాయమాన మనస్సుతో ఆ మాట అనదానికి కారణమైతే దానికంత పరువం రాదు.

కొందరు సంశయాత్ముల లా అనడం వలదు.

ఏ తకూ ఏదీ చెప్పకుండా చూతాం, చూతాం అని గడిపివేయడం, ఏదో కాలమే ఆ సమస్యకు పరిష్కారమార్గం కల్పిస్తుందేమోనని ఎదురు చూడడం ధీర లక్షణం కాదు.

అలాంటి వారనే ఆ మాటకు అర్థమేమీ.

* * * *

చూతాంది ముఖ్యంగా అధికారంలో ఉన్నవారు, తామేదీ న్యాయమన్నది తెలియజేయాలని ఒక మాట అనగానే ఏదో అనివేస్తారు.

అలాంటివారు అలా అన్నతర్వాత, అందుకు విరుద్ధంగా ఎన్ని అంశాలు వెలువడినా, తర్వాత తెలిసివచ్చినా వారు అన్నాం కదాఅని తమ మాటమీదే నిలువ పలిసిరావచ్చు.

అలా అన్యాయం జరగనూవచ్చు.

అందుకనే దేనినీ సమగ్రంగా పరిశీలించేదాకా "పార్కలాం" అన్న సమాధానమే సర్వోత్తమం అనిపిస్తుంది.

అదే మాటే ఎవరిని అనవసరంగా ఆశగొల్పి మోసపుచ్చే ఉద్దేశంతో అంటే నుటుకు నింద్యమే అవుతుంది.

ఇక్కడ అలాంటిదేదీ లేదుకనుకనే మంచిదిగా పరిగణితమవుతున్నది.

ముఖ్యంగా ప్రజాజీవనానికి సంబంధించిన వ్యవహారాలలో విరివిగా పాలు నేరు ఇలాంటి పద్ధతే అవలంబిస్తే అందరకూ మంచిదే.

ఎంత ఆలస్యమైనా అసలు న్యాయం చేకూరుతుందన్న ఆశైనా ఉంటుంది.

ఏ మాటయినా దాని వెనుకవున్న ఉద్దేశాన్ని బట్టి ఉంటుంది.

అది సమదేశంగా ఉన్నంత వరకూ ఆ మాటకు డోకాలేదు.

అదే "పార్కలాం" అన్న మాటకు అంత ప్రచారంలోకి తెచ్చింది.

—విశ్వం.

పంజాబ్ ముఖ్యమంత్రి మరో 5 గురిపై నేరారోపణ

తన హత్యకు కుట్రచేశారని రాంప్యారాచే ఫిర్యాదు దాఖలు

కర్నాల్, ఆగస్టు 28— తన్ను హత్య చేసేందుకు కుట చేశారని ఆక్షేపిస్తూ శాసన సభ్యుడు శ్రీ రాంప్యారా, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ మీద, ఆతని కుమారుడు సర్దార్ సురిందర్‌సింగ్ కైరాన్ మీద, మరో 4 గురిమీద నిన్న కర్నాల్ జిల్లా అదనపు న్యాయాధికారి కోర్టులో ఫిర్యాదు దాఖలు చేశారు.

మిగతా నలుగురి పేర్లు, ఇవి సర్దార్ నిషెన్ సింగ్ (కర్నాల్ గౌరవ సబ్ రిజిస్ట్రారు) సర్దార్ జోగిందర్ సింగ్ న్యాయవాది —కర్నాల్ శాల్నేక్ సింగ్, శాంతవాల్మికి (గంఘోరి గ్రామస్థులు.)

శ్రీ రాంప్యారాపై దౌర్జన్యం చేసిన ఆరోపణల క్రింద చివరి ఇద్దరి మీద న్యాయ విచారణ జరుగుతున్నది.

శ్రీ రాంప్యారా ఫిర్యాదుపై అవసర చర్య తీసుకొనే నిమిత్తం దానిని ప్రథమ శ్రేణి న్యాయాధికారి శ్రీ ఆర్. యస్. పూరీకి పంపించారు.

సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉన్నందువల్ల, ఈదశలో సాక్షుల వారి పేర్లను వెల్లడించడానికి బిడియపడుతున్నట్లు, ముద్దాయిలను న్యాయస్థానానికి రప్పించేలోగా సాక్షుల జాబితాను దాఖలు చేస్తానని శ్రీ రాంప్యారా తన ఫిర్యాదులో తెలియజేశారు.

జూలై 18 తేది కర్నాల్‌లో శ్రీ రాంప్యారాపై దౌర్జన్యం జరిగింది. హత్యజరిగే అంతటి దౌర్జన్యం అందుకు ప్రోత్సహించిన నేరారోపణల క్రింద నగర న్యాయాధికారి న్యాయస్థానంలో ముగ్గురు హుకుంచంద్, శాల్నేక్‌సింగ్, శాంతవాల్మికి విచారణలో ఉన్నారు. ఈ విచారణకు మరొక న్యాయస్థానానికి బదిలీ చేయించేనిమిత్తం శ్రీ రాంప్యారా దరఖాస్తు [illegible] విచారణ ఆయిందా చేశారు.

బదిలీ దరఖాస్తును సుప్రీంకోర్టులో [illegible] శ్రీ రాంప్యారా నిన్న ఢిల్లీకి [illegible] వెళ్ళారు.

పుట్టుపూర్వోత్తరాలు

నిన్న శ్రీ రాంప్యారా దాఖలు చేసిన ఫిర్యాదులో కొన్ని విషయాలు యివి: ముఖ్యమంత్రి కుట్రలను, దుష్ట కార్యాలను శ్రీ రాంప్యారా సమర్థించడంవల్ల 1957 నుండి ముఖ్యమంత్రితో తన సంబంధాలు చెడినవి. పంజాబ్ శాసన సభలో శ్రీ రాంప్యారా ముఖ్యమంత్రిపై కొన్ని ఆరోపణలు చేశారు. తత్ఫలితంగా శ్రీ రాంప్యారా శాసన సభ కాంగ్రెస్ పక్షం నుండి బహిష్కరించడం జరిగింది. ముఖ్యమంత్రి కుమారుడు సర్దార్ సురిందర్‌సింగ్ కైరాన్‌చే పన్నుల ఎగవేత, ఆస్తిపాస్తుల ఆర్జన మొదలగు విషయాలను కాంగ్రెసు అధిష్ఠానవర్గం దృష్టికి తీసుకొని రావడానికి తను బాధ్యుడు.

సర్దార్ నిషాన్‌సింగ్, సర్దార్ జోగిందర్ సింగ్ ముఖ్యమంత్రికి మిత్రులు. కర్నాల్ హత్యానేరంలో మాజీ పోలీసు సూపరింటెండెంటు ఇతర పోలీసు ఉద్యోగులపై నేర విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సాక్షులుగా పాల్గొన్నవారు ఉభయులు అప్పటినుండి వెలుగులోకి వచ్చారు.

ముఖ్యమంత్రివల్ల తన ప్రాణానికి ముప్పు కలుగుతుందని భయపడుతున్నట్లు గతమార్చి 9 తేది శ్రీ రాంప్యారా దేశీయాంగ మంత్రికి లేఖ వ్రాశారు.

తన ఫిర్యాదులో పేర్కొన్న 6 గురు వ్యక్తులు తన్ను హత్య చేసేందుకు చండీఘర్, కర్నాల్ మొదలగుచోట్ల వారిలోవారు కుట్ర పన్నినట్లు శ్రీ రాంప్యారా వివరించారు.

దక్షిణరైల్వే ఆంధ్రకళామండలి

మద్రాసు, ఆగస్టు 27— దక్షిణ ప్రాంతి రైల్వే ఆంధ్ర కళామండలి ఈ క్రిందివారిని 1963—64 సంవత్సరానికి కార్యవర్గంగా ఎన్నుకున్నారు:— అధ్యక్షుడు శ్రీ సి. వెంకటేశ్వర్లు. ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. జగన్నాథం. కార్యదర్శి శ్రీ జి. వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు వి. రాంమోహన్ రావు, ఎస్. అప్పారావు కోశాధిపతి శ్రీ బి. బాలసుబ్బప్ప. లలిత కళ విభాగం, గ్రంథాలయం నిర్వాహకులు శ్రీయుతులు ఏ. వి. మోహనరావు మహమ్మద్ గౌస్, ఎం. వీరభద్రరావు. సభ్యులు:— శ్రీయుతులు ఎస్. ఏ. రషీద్, వి. జెస్సీ, పి. సూరిబాబు, సి. వి. శేషగిరిరావు, యు. నాగభూషణం, పి. వెంకటేశ్వరాయన్, జి. సంజీవరాజు, పి. సుబ్బారావు, గత సంవత్సరం నివేదికను మునుపటి కార్యదర్శి శ్రీ రషీద్ చదివారు. శ్రీ సి. వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

రేణిగుంట పాఠశాల

తిరుపతి, ఆగస్టు 27—రేణిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పారస్వత సంఘాల ప్రారంభోత్సవం జిల్లా పరిషత్ ఉపకార్యదర్శి శ్రీ షేక్ హిమాం అధ్యక్షత క్రింద జరిగింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ [illegible] ఉపన్యాసకులు శ్రీ కమలనాథన్ ప్రారంభోత్సవం చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. ఏ. [illegible] స్వాగతం చెప్పారు. (ఎ.పి.)

విద్యార్థుల జాతీయ ఉపకార వేతనాలు

ఆంధ్రలో స్కూల్ ఫైనల్ ఉత్తీర్ణులైనవారికి

హైదరాబాదు, ఆగస్టు 28—స్కూల్ ఫైనల్ పరీక్షలో వచ్చిన మార్కులను బట్టి, ఈ క్రింది ఆంధ్ర విద్యార్థులకు 1963—64 సంవత్సరానికి భారత ప్రభుత్వం జాతీయ పథకం క్రింద, ఉపకార వేతనాలు మంజూరు చేశారు. ఈ అభ్యర్థులు విద్యాశాఖ కార్యదర్శిని కలుసుకొని, లాంఛనాలు పూర్తి చేయాలి. టి. సూర్యనారాయణ (కర్నూలు) బి. శివకుమార్ కాచిగూడా, హైదరాబాద్ ఆర్. విద్యావతి (షెర్మన్ బాలికల ఉన్నత పాఠశాల చిత్తూరు). వై. సుబ్బరామయ్య చెట్టి ఒంటిమిట్ట) సి. హెచ్. సత్యనరసింహారావు (బద్వేలు) కె. ఆర్. మురుగేశన్ (నగరి) సి. హెచ్. కృష్ణమూర్తి (చంద్రగిరి) డి. ఎన్.షణ్ముగం (పుంగనూరు), పింగళి సరస్వతి (నెల్లూరు), రాజాసిద్దయ్య (ప్యాపలి). జి. కృష్ణవేణి సాయిబాబా పురపాలక సంఘ బాలికల పాఠశాల (అనంతపురం) వి. రంగయ్య (బంగారుపాళయం). వి. సుబ్బారెడ్డి (సింగరాయకొండ) బి. నరసింహరాజు (బేతంచెర్ల) ఎన్. రామభీమయ్య (ఉరవకొండ). జి. అర్జున (మదనపల్లె). నిడుమర్తి దేవిదత్ (బేతంచెర్ల) ఎల్. శ్రీనివాసులు (హిందూపురం) పెనుబాక సుబ్బరామిరెడ్డి (మహమ్మదాపురం). బి. పి. వెంకటరెడ్డి (తర్నపాడు). కొప్పుల బాయారెడ్డి (గాండ్లపెంట) జి. ఎస్. అబ్దుల్ లతీఫ్ (వాయల్పాడు) వీరుగాక కోస్తా తెలంగాణా ప్రాంతాలనుంచి మరి 90 మంది ఉన్నారు.

ఉర్దూ ఉన్నత పాఠశాల అవసరం

హిందూపురం ముస్లిముల విజ్ఞాపన

హిందూపురం, ఆగస్టు 26—దాదాపు 200 మంది ముస్లిములతో ఇక్కడ ఒక ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రారంభం చేయవలసినదిగా కోరే విజ్ఞాపన పత్రాన్నొకదానిని పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కట్టా లక్ష్మీనారాయణయ్యకు సమర్పించారు.

విజ్ఞాపనపత్రంలో ఇలాఉంది:—"15,000 మంది ఉర్దూ భాష మాట్లాడేవారు పట్టణంలో నివసించుచున్నారు. ఉర్దూ ప్రాథమిక పాఠశాలలు 9, ఒక హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల ఉన్నవి. 8 వ తరగతి వరకూ ఉర్దూ భాషలోనే అన్ని సబ్జక్టులు నేర్చుకొంటున్న విద్యార్థులకు ఉర్దూ ఉన్నత పాఠశాల లేనికారణాన నిరుత్సాహం కలుగుతున్నది. ఉన్నత పాఠశాలలో తెలుగులో సాంఘిక విద్య, సైన్సు, లెక్కలు చదవాలి. ఉర్దూ పాఠశాలలలో 8 వ తరగతివరకూ ఉర్దూ చదివిన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఉర్దూ భాషలో కృషిచేసే వీలులేకుండాపోతున్నది. హిందూపురానికి చేరువనే ఉన్న పెనుకొండ, మడకశి, లేపాక్షి, చౌళూరు, పరిగిలలో చదువుకునే ఉర్దూ విద్యార్థులకు ఈ పట్టణంలో ఉర్దూ బోధనా భాషగల ఉన్నత పాఠశాల సహాయకారి కాగలదు."

పొదుపు పత్రాల అమ్మకం

గడిచిన నాలుగునెలల్లో విశేషంగా పెరుగుదల

ఢిల్లీ, ఆగస్టు 27— 1963 జూలైతో అంతమైన నాలుగు నెలల్లో చిన్న మొత్తాల పొదుపుపత్రాల అమ్మకం అంతకు ముందెన్నడూ లేనంత ఎక్కువగా జరిగింది. ఆ నాలుగు నెలల్లో 25 కోట్ల 44 లక్షల రూపాయల విలువగల పత్రాలు అమ్ముడు పోయాయి. క్రిందటి సంవత్సరం అదే నాలుగునెలల కాలంలో అమ్ముడుపోయిన పత్రాల విలువ 8 కోట్ల 16 లక్షల రూపాయలు మాత్రమే. ఈ సంవత్సరం ఒక్క జూలై నెలలో 12 కోట్ల 23 లక్షల రూపాయల పత్రాలు అమ్ముడుపోయాయి.

ఈ మొత్తాల్లో ఎక్కువభాగం జాతీయ రక్షణ పత్రాలద్వారానూ, రక్షణ పొదుపు పత్రాలద్వారానూ లభించాయి. దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ వీటి అమ్మకం విశేషంగా పెరిగింది. మహారాష్ట్రం ప్రథమస్థానం సంపాదించింది. రెండవస్థానం బెంగాల్ రాష్ట్రానిది. మహారాష్ట్రంలో అమ్మకాల విలువ 5 కోట్ల 49 లక్షల రూపాయలు, బెంగాల్‌లో అమ్మకాల విలువ 5 కోట్ల 40 లక్షల రూపాయలు.

కీ॥ శే॥ నారాయణస్వామి అయ్యర్

తిరువణ్ణామలై, ఆగస్టు 28—శ్రీ రమణాశ్రమంలో 20 ఏళ్ళుగా కార్యాలయ నిర్వహణలో తోడ్పడుతున్న శ్రీ ఏ. నారాయణస్వామి అయ్యర్ మొన్నరాత్రి చనిపోయినారని తెలియ [illegible]. వారు భగవాన్ శ్రీ రమణమహర్షికి పూర్వాశ్రమ బంధువులు. [illegible]



శ్రీశైలంక్షేత్రంలో శ్రీ గణపతి సన్నిధిలో మద్రాసు గవర్నరు శ్రీ బిష్ణురాంమేధీ. శ్రీమతి మేధీ ఇటీవల అర్చన చేసినారు

ఫోటో: స్టార్స్‌ఆర్ట్స్.

భారత - నేపాల్ సంబంధాలను మరింత దృఢతరం చేయవచ్చు

రాష్ట్రపతి విందులో రాజు ప్రసంగం: ఉమ్మడిలక్ష్యంపై రాధాకృష్ణన్ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 28— ఒకరిపట్ల మరొకరి స్నేహపూర్వక విధాన ప్రాముఖ్యాన్ని గురించి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, నేపాల్‌రాజు మహేంద్ర మంగళవారంరాత్రి ప్రస్ఫుటంగా చెప్పారు.

నేపాల్‌రాజు గౌరవార్థం రాష్ట్రపతి భవనంలో జరిగిన విందు సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగానికి మహేంద్ర రాజు సమాధానమిస్తూ, నేపాల్ భారతదేశాలు అనేక యుగాలనుండి శాంతి స్నేహబంధ్య కలిసి జీవిస్తున్నవని, మన ఉభయ దేశాలమధ్యగల ఈ చారిత్రక సంబంధాలను మరింత దృఢతరంచేసే వీలున్నదని తను గాఢంగా విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇట్లా చెప్పారు: స్వతంత్రమైన రెండు ఇరుగుపొరుగు దేశాలమధ్య కొన్ని సందర్భాలలో విభిన్న సమస్యలను గౌరవప్రదంగా, పరస్పర సుహృద్భావ ప్రాతిపదికపై స్వేచ్ఛగా నిర్మొగమాటంగా పరస్పర అభిప్రాయ వినిమయ వాతావరణంలో పరిష్కరించుకోవచ్చునని నేపాల్ ప్రజల గట్టి నమ్మకం. అదే సమయంలో ప్రతి నేపాలీ పౌరుడు తన దేశ క్షేమం ప్రజాక్షేమంపట్ల ఎల్లప్పుడు అచంచలమైన దీక్షతో ఉన్నాడని చెప్పడం కొత్త సంగతి కాదు.

రెండు రాజ్య కూటములుగా చీలిపోయిన ప్రపంచంలో ఇటీవల ఆశాజనకమైన పోకడలు గోచరించడం స్వల్ప ప్రాధాన్యం కలిగిన విషయం కాదు, దానివల్ల కలిగే సంతోషం కూడా స్వల్పం కాదు.

అందరితో శాంతి—స్నేహం—సుహృద్భావం అనిన వాతావరణాన్ని, అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్తతను క్రమంగా తగ్గించడం ద్వారా నెమ్మదిగా సృష్టించి గట్టిగా నెలకొల్పాలని మన ప్రగాఢ విశ్వాసం. అందుకోసం దీక్షాబద్ధమైన విధానం అనుసరిస్తున్నాము.

అనుభవజ్ఞులు శాంతికాముకులు అయిన భారత నాయకుల నాయకత్వంక్రింద ప్రపంచంలోని ఈ ప్రాంతంలో శాంతి స్నేహాలకోసం భారతదేశం నిర్విరామ కృషి చేస్తుందని మేము ఆశించడమేగాక విశ్వసిస్తున్నాము కూడా.

రాష్ట్రపతి తన ప్రసంగంలో ఔదార్యంగా స్నేహపూర్వకంగా చెప్పిన మాటలకు మహేంద్ర రాజు తన మనఃపూర్వక కృతజ్ఞత వెల్లడించారు.

ఈ విందుకు ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ ప్రధాని నెహ్రూ మంత్రులు సైనిక శాఖా అధిపతులు మొదలగువారు దాదాపు 100 మంది హాజరైనారు.

నేపాల్ సంస్కరణలకు రాష్ట్రపతి ప్రశంస

అంతకుముందు డాక్టర్ రాధాకృష్ణన్ ఇటీవల నేపాలులో ప్రవేశపెట్టిన సంస్కరణలను ప్రస్తావిస్తూ, "మీరుఇటీవల అమలులోపెట్టిన సంస్కరణలు చట్టంముందు స్త్రీ పురుష సమానత్వాన్ని స్థిరపరుస్తున్నవి, బహుభార్యాత్వాన్ని నిషేధించి, వితంతు పునర్వివాహాలు, మతాంతర వివాహాలకు ప్రోత్సాహమిచ్చి అసమాన వివాహాలను ఖండిస్తున్నవి" అని పేర్కొన్నారు. అసమాన వివాహాలవల్ల ఎలాంటి వినాశకర ఫలితాలు సంభవించినదీ చాటేందుకు మన చరిత్రలో అనేక నిదర్శనలు కలవని అన్నారు. రామచంద్రుడి గాథ మీకు తెలుసు—అనగా ఒక భార్య తన కుమారుడు సింహాసనం అధిష్టించాలని కోరింది.

మన పురాణాలు ఇన్ని పాఠాలు నేర్పుతున్నప్పటికీ మన సంఘ ప్రవృత్తి అసమానంగా, స్వభావం అన్యాయంగా ఉన్నది. ఈ సాంఘిక దురాచారాలు ప్రాచీన యుగాలనుండి మనకు సంక్రమించినవి. వాటిని రద్దు చేసేందుకు గొప్ప ధైర్యం అవసరం. కాని మీరు ధైర్యంతో వాటిని రద్దుచేసి, కొత్త సాంఘిక నిబంధనావళి ప్రవేశపెట్టడం మా అందరికి సంతోషదాయకమైన విషయం. కాని నిబంధనావళిలో ఏదో ఒకటి చేర్చడం, ఆచరణలో దానిని అమలు జరపడం విభిన్నమైనవని రాష్ట్రపతి హెచ్చరించారు.

ఆయన యింకా యిట్లా ప్రసంగించారు: మా నిబంధనావళిలో అస్పృశ్యతా నివారణ, ప్రజా సంబంధాలకు సంబంధించినంతవరకు మత ప్రమేయరాహిత్యం విషయాలు చేర్చాము. కాని వ్యక్తుల మనస్సుల్లో అవి ఇప్పటికీ నాటుకొని పోయి ఉన్నవి. ఈ సూత్రాలు ఆచరణలో వాస్తవరూపం ధరించడానికి ప్రజాభిప్రాయాన్ని సృష్టించే ప్రబోధం ప్రచారం అవసరం. అన్ని కాలాలలో ఈ విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి.

మీరు ప్రణాళికాబద్ధమైన పురోభివృద్ధి కోసం, అందరు వ్యక్తులకు అవసరమైన కనీస సౌకర్యాలు సమకూర్చేందుకు కూడా అత్యుత్సాహ ప్రయత్నం చేస్తున్నారు.

మానవుల అమానుష జీవన నివారణ కృషి

ప్రపంచం మొత్తంమీద ప్రతి చోటా మన ప్రజలలో అస్వస్థాది నిరక్షరాస్యులుగా ఉన్నారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ప్రజలు అమానుష పరిస్థితులలో జీవిస్తున్నారు. ఈ చెడుగును తొలగించాలంటే మన సంపదను పెంపొందించడం, అభివృద్ధి ప్రణాళికలు, పరిశ్రమల అభివృద్ధి అవసరం. 'మీపట్ల తగిన శ్రద్ధ మహిమా మా భావాలను ప్రకటించేందుకు తగిన సౌకర్యాలు కలిగిస్తున్న దేశానికి చెందినవారమని చెప్పుకోడానికి గర్విస్తున్నాము' అని మన సామాన్య ప్రజలు చాటడానికి వీలు కలిగించాలి.

ప్రజలకు సాంఘిక మత ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చినయెడల వారు జాతి విధేయులవను. చిన్న చిన్న మత భావాలను అధిగమించి జాతీయ విప్లవ కృషి చేస్తారు. జాతీయ భావం వృద్ధిచెందుతుంది—పరిపాలనా కృషిలో, ప్రభుత్వ ప్రక్రియలో తాము గట్టిగా పాల్గొంటున్నామని వ్యక్తులు భావిస్తారు.

మీరు తీసుకున్న చర్యలు ప్రారంభ దశకు చెందినవి. కాని వీటిని జయప్రదంగా నెరవేర్చిన యెడల సవాగరిక నేపాల్ నిర్మాణానికి దోహదం చేయగలవు. అలాంటి రాజ్యానికి మీరు కర్త అవుతారని రాష్ట్రపతి వివరించారు.

మన ఉభయ దేశాలమధ్య అనేక ఉమ్మడి విషయాలు ఉన్నవి. మన దేశాలు ఇరుగుపొరుగు ఉన్నవి కాబట్టి మా భద్రత నిలకడ మీకు ఎంత ప్రముఖమో—మీ భద్రత స్థిరత్వం మాకు అంత ప్రధానం అని డాక్టర్ రాధాకృష్ణన్ వివరించారు. అందువల్ల మన ఉభయదేశ ప్రజలను మరింత సుఖవంతులుగాచేసే ఈ ఉమ్మడి లక్ష్యంతో మనం పని చేయవచ్చునని పేర్కొన్నారు.

భారత వైఖరిపట్ల సంతృప్తి

నిన్న ఢిల్లీకి వచ్చినమీదట, విమానాశ్రయంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ స్వాగత వచనాలకు మహేంద్రరాజు సమాధానం చెబుతూ నేపాల్ సమస్యలను అర్థం చేసుకోడానికి భారతదేశం ప్రయత్నిస్తున్న తీరుపట్ల సంతృప్తి ప్రకటించారు.

నేటి యుగంలో ప్రపంచ సమస్యలు అన్నిటిని పరస్పర సహకారం సుహృద్భావం ద్వారా పరిష్కరించవచ్చునని నేపాల్ ప్రజలు దృఢ విశ్వాసంతో ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో నేపాల్ సమస్యలను అర్థం చేసుకోడానికి భారతదేశం ప్రయత్నిస్తున్న తీరుపట్ల మహేంద్రరాజు సంతృప్తి ప్రకటించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ తన స్వాగతోపన్యాసంలో ఇటీవల సంస్కరణలు ప్రవేశపెట్టినందుకు నేపాల్ రాజును ప్రశంసిస్తూ, నేపాల్ ప్రజల విముక్తికి అవి గొప్ప చర్యలని అభివర్ణించారు.

యథాతథ పరిస్థితి జీవిత విధానం కాదని అంటూ, ప్రపంచం క్రమబద్ధంగా పురోగమిస్తున్నదని, కొత్త పరిస్థితులతో మనం సర్దుబాటు కావాలని చెప్పారు. సవాలును ధైర్యంగా సాహసంగా ఉబో పోకలతో ఎదుర్కోవాలని అన్నారు.

మహేంద్రరాజు సమాధానమిస్తూ భారత రాష్ట్రపతి స్నేహపూర్వక ఆహ్వానంపై ఢిల్లీకి వచ్చినందుకు, శాంతిప్రియులైన నేపాల్ ప్రజల తరపున భారతదేశానికి భారత పౌరులకు సంతోషం సౌభాగ్యం సమకూరవలెనని శుభాకాంక్షలు అందజేస్తున్నందుకు తాను సంతోషిస్తున్నట్లు చెప్పారు.

నేపాల్ అన్ని దేశాలతో శాంతి కోరుతున్నది. దేశ సంప్రదాయాలు అవసరాలకు అనుగుణంగా ప్రజానిర్ణయంపై ఆధారపడిన పంచాయితీ పద్ధతికి లోబడి పురోగామిపథం వెంబడి పయనించేందుకు నేపాల్ తనప్రయత్నాలలోనిమగ్నమై ఉన్నందువల్ల ఏ దేశంతో కూడా తగదా పెట్టుకోవడం, ఘర్షణపడడం ఇష్టంలేదని వివరించారు.

రాజదంపతుల [illegible] వెంబడివచ్చిన వారి తరపున మహేంద్రరాజు స్వాగతానికి ధన్యవాదాలు చెప్పారు.

విమానాశ్రయంలో స్వాగత కార్యక్రమంపిమ్మట నేపాల్ రాజదంపతులు రాష్ట్రపతి వెంట రాజలాంఛనాలతో కాపులో రాష్ట్రపతి భవన్‌కు వచ్చారు. పతాకాలు తోరణాలతో అలంకరించిన దోవ వెంబడి ప్రజలు విశేషంగా గుమికూడి హర్షధ్వానాలు చేశారు.

పారిశ్రామిక శాంతి తీర్మానాల అమలు

రాష్ట్రాలముఖ్యమంత్రులకు కేంద్రమంత్రి లేఖలు

ఢిల్లీ, ఆగస్టు 27—పారిశ్రామిక శాంతి స్థాపనా సంఘం చేసినతీర్మానాలన్ని తు.చ. తప్పకుండా అమలు జరపటానికి రాష్ట్ర ముఖ్యమంత్రులందరూ హెచ్చు శ్రద్ధవహించాలని కోరుతూ కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా రాష్ట్ర ముఖ్యమంత్రులందరికీ లేఖలు వ్రాసినట్లు పార్లమెంటు సభాసంఘం సమాచారంలో తెలియజేశారు.

ఈ తీర్మానాలలో ధరలను అదుపులో పెట్టే నిమిత్తం హెచ్చుగా సూచనలు, చౌక దుకాణాల ఏర్పాటు, 300 కార్మికులు వున్న కార్ఖానాలలో విధిగా వినిమయ సహకార గిడ్డంగులు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ తీర్మానాలను రక్షణ చట్టం ప్రతిపదికగా విధిగా అమలు జరపవలసి ఉంటుంది.

ఈ చౌకదుకాణాలు [illegible] పని చేయటానికి [illegible] ఏర్పాటుచేయవలసిఉంది. ఈ సంబంధంగా 1000కి పైగా సహకార వినిమయ గిడ్డంగులు ఏర్పాటుచేయవలసిఉంది.

హైదరాబాదు, ఆగస్టు26—ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం ఆగస్టు 30 న గుడివాడలో జరుగుతుంది.

ఇదే సమయంలో రాష్ట్ర స్వతంత్ర పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు 31 న గుడివాడలో సమావేశం కాగలరు. కార్యవర్గ సమావేశంలో కొన్ని [illegible] చర్చించడానికి అవకాశం కలదట.

మశూచి క్షయ వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు

ఢిల్లీ, ఆగస్టు 28— **దేశంలోని 44 కోట్లజనాభాలో 11 కోట్ల 10 లక్షల మందిపైగా ప్రజలకు మశూచివ్యాధి నిర్మూలన జాతీయ కార్యక్రమంక్రింద టీకాలువేయడం జరిగిందని అధికారపూర్వకంగా తెలిసింది. 1962 లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పుడు దేశవ్యాప్తంగా అమల్లో వుంది.**

ఈ కార్యక్రమంక్రింద పంజాబ్, జమ్మూ, కాశ్మీర్‌లలో సగానికిపైగా జనాభాకు టీకాలు వేశారు. మిగతా రాష్ట్రాలలో నాటికి 15 నుంచి 30 మందికి టీకాలు వేశారు. మశూచి నిర్మూలన కార్యక్రమాన్ని ప్రచారం చేయటానికి సెప్టెంబరు 25 నుంచి మశూచి నిర్మూలన వారోత్సవం జరుపుతారు.

ఇకపై పుట్టిన ప్రతి బిడ్డకు టీకాలు తప్పనిసరిగా వేయాలనీ, ఆ తర్వాత ప్రతి ఐదేసి సంవత్సరాలకు ఒకసారి టీకాలు వేయాలనీ ఈ కార్యక్రమ లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని అనుసరించి అన్ని రాష్ట్రాలకూ, కేంద్ర పాలిత ప్రాంతాలకూ ఉచితంగా టీకాల మందు సరఫరా చేస్తున్నారు.

దేశంలో 50 లక్షల మంది క్షయరోగులు

దేశంలో 50 లక్షలమంది క్షయరోగంతో బాధపడుతున్నారనీ, వీరిలో అతి శీఘ్రమైన చికిత్స అవసరమైనవారు 15 లక్షలమంది వున్నారని పరిశీలనవల్ల తెలిసింది. కేంద్రం, రాష్ట్రాలకూడా జాతీయ ప్రాతిపదికపై క్షయవ్యాధి నిరోధక చర్యలు తీసుకుంటున్నాయి. తృతీయ ప్రణాళికక్రింద క్షయ నిరోధక పథకాలను అమలు జరపవలసినబాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అయినప్పటికీ, వాటిని కేంద్ర సహాయంతో నిర్వహించే పథకాలుగా ప్రణాళికలో చేర్చారు. వాటికి కేటాయించిన మొత్తం 11 కోట్ల 82 లక్షల రూపాయలు.

ఈ పథకాలకు మొదట్లో అయ్యే ఖర్చులో నాటికి 75 వంతులు పునరావర్తమయ్యే ఖర్చులో సగభాగం కేంద్రం భరిస్తుంది.

కార్వేటినగరం, ఆగస్టు 28—ప్రభుత్వ బేసిక్ ఉపాధ్యాయ శిక్షణాలయం విద్యార్థులు మొన్నటి నుంచి సమ్మె చేస్తున్నారు.

ఉరవకొండలో నూలు మిల్లు స్థాపన సన్నాహం

ఉపసంఘ సిఫార్సులపై చర్చ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

అనంతపురం, ఆగస్టు 28— **ఉరవకొండ ప్రాంతంలో ఉన్నతమైన పత్తి హెచ్చుగా పండుతున్నందున అనంతపురం జిల్లా సహకార సంఘ ఆధ్వర్యంలో ఒక నూలుమిల్లు స్థాపించాలని ఇటీవల జరిగిన కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.**

ఈ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. నూలుమిల్లును స్థాపించే విషయమై వీలును పరిశీలించేందుకు ఏర్పాటైన ఒక ఉప సంఘాన్ని నియమించారు. పై ఉపసంఘం ఈ క్రింది విధంగా సిఫార్సులు చేసింది. ఉరవకొండ ప్రాంతంలో నూలుమిల్లు స్థాపించే పట్ల, స్థానికంగా పండే పత్తిని సద్వినియోగం చేసుకోవటమే కాకుండా ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం తాలూకాలలోని 6 వేల చేనేత కార్మిక కుటుంబాల వారికి జీవనభృతి కల్పించవచ్చుని, ఈ ప్రాంతంలో 150000 ఎకరాలలో పత్తి పండుతున్నదనీ సిఫార్సు చేసింది. ఇక్కడ ప్రథమంగా 12500 కదుర్లతో నూలు మిల్లును స్థాపించి, కదుర్ల సంఖ్య 25 వేల వరకూ పెంచవచ్చుని పై సంఘం సిఫార్సు చేసింది. ఈ ప్రాంతంలో 15 వేల బేళ్లనుంచి 60 వేల బేళ్ళవరకూ నూలు ఉత్పత్తి జరుగువచ్చునీ, 20, 30 నెంబర్ దారం ఉత్పత్తికావటంవల్ల రాయలసీమ చేనేత కార్మికులకు హెచ్చుగా ఉపయోగపడగలదనీ పై ఉపసంఘం సిఫార్సు చేసింది.

ఈ మిల్లు స్థాపనకు రూ. 45,00,000 ఖర్చు కావచ్చు. ఇందుకు స్థానిక ప్రజలు, జిల్లా మార్కెటింగ్ సంఘంనుంచి రూ. 15 లక్షలు వసూలు చేయటానికి వీలున్నది. మిగతా ధనం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మంజూరుచెయ్యాలి. ఈ ఉపసంఘంలో శ్రీ డి. అశ్వర్థప్ప, శ్రీ ఎం. మల్లిరెడ్డి, శాసనసభనుండి సభ్యుడు శ్రీ ఎస్. రామరెడ్డి సభ్యులుగా వున్నారు.

ఈ సిఫార్సులను విధిగా అమలు జరుపటానికి కృషిచేయాలని శ్రీ పి. రామచార్యులు, శ్రీ వి. అశ్వర్థప్ప కోరారు. ఇందుపై అంతిమ నిర్ణయం చేయటానికి త్వరలో జిల్లా మార్కెటింగ్ సంఘ డైరెక్టర్ల సమావేశం జరుగనున్నది.

ఈ మిల్లు స్థాపనకు అవసరమైన పాలక సన్నాహాలు చేసే నిమిత్తం గుంతకల్లు, చీరాల సహకార నూలుమిల్లులనుంచి అవసర సమాచారాన్ని సేకరించవలసిందిగా వ్యాపార నిర్వాహకుడు శ్రీ ఏ. ఎస్. నారాయణను నియమించారు.

ఈ విషయమై సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ పి. హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలో ఒక సమగ్ర నివేదికను సమర్పించనున్నారు.

అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, హిందుపురంలలో నూలుమిల్లులు స్థాపించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రెండు లైసెన్సులు వ్యాపారుల పేర మంజూరు చేసింది. హిందూపురంలో రూ. 60 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న నూలు మిల్లు స్థాపన సంతృప్తికరంగా సాగుతూవుంది. జపాన్‌నుంచి యంత్రాలు దిగుమతి చేసుకొని రాబోవు సంక్రాంతినాటికి ఉత్పత్తి ప్రారంభం కావచ్చుని తెలుస్తున్నది.

తాడిపత్రి నూలుమిల్లు స్థాపనకు సంబంధించిన స్థలాన్ని నిర్ణయించే నిమిత్తం నిపుణుల పరిశీలనలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు లేకుంటే అయోమయం

శ్రీ మథుర్‌దాస్ మాథూర్ భావం

జయపూర్, ఆగస్టు 28—దేశంలో కాంగ్రెస్ పాలన తప్పితే, అయోమయ పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని రాజస్థాన్ ఆంతరంగిక శాఖ మంత్రి శ్రీ మథుర్‌దాస్ మాథూర్ శాసన సభలో అన్నారు.

ప్రభుత్వంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై రెండవ రోజు జరిగిన చర్చకు సమాధానం చెప్తూ, ఈనాడు రాజస్థాన్‌లోని కాంగ్రెసు ప్రభుత్వం రాజీనామా చేసినా, ప్రస్తుతం ఏర్పాటైన ప్రతిపక్షాల కూటమి రాజ్యపాలన భారం వహించజాలదని వారన్నారు.

చైనా దురాక్రమణల ఫలితంగా రక్షణ అవసరాలకు గాను నూతన పన్నుల విధానం సమర్థనీయంగా వున్నదనీ, పన్నులు లేకుండా రాబడి వనరులను పెంచటం వీలుకాదనీ, ప్రస్తుతం తరచుగా లోటు బడ్జెట్టు విధానాలకు పూనుకొంటే ధరలు విపరీతంగా పెరిగిపోతవనీ, నిర్బంధ పొదుపువల్ల హెచ్చుమంది రైతులకు ఏలాంటి యిబ్బంది వుండదనీ వారన్నారు.

భారత-పాకిస్తాన్ వాణిజ్య సంభాషణలు

కరాచీ, ఆగస్టు 27—క్రిందటి శుక్రవారం ఇక్కడ ప్రారంభమైన భారత పాకిస్తాన్ వాణిజ్య సంభాషణలు నిన్న ఉదయం కూడా కొనసాగాయి. కొత్త వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే ఉద్దేశంతో ఈ చర్చలు జరుపుతున్నారు.

భారత, పాకిస్తాన్ ప్రతినిధి వర్గాల సభ్యుల గౌరవార్థం నిన్న సాయంత్రం భారత రాయబారి శ్రీ జి. పార్థసారథి విందు చేశారు.

ఉరవకొండలో ఉపాధ్యాయుని నిరశనం

ఉరవకొండ, ఆగస్టు 28—మొన్న 24 వ తేదీనుంచి శ్రీ కె. హనుమన్న (సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు) పంచాయతీ సమితి కార్యాలయం ముందు నిరశనం వహించారు. సమితి అధికారులవల్ల తనకు న్యాయం కలగనందున ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావటానికి నిరాహారదీక్ష పూనినారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 28—

వెండి 1 కిలోగ్రాము	రు. 235—00
చిల్లర ధర 10 గ్రాములు	రు. 2—40

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా	
వేసవి పంట	రు. 78—00
బీటలు	రు. 80—00
మేలు రకం	రు. 83—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద సుంకంతోసహా రేటు	రు. 188—50
1964 జనవరి వాయిదా	రు. 180—00
(నాముకం) ఆముదం బజారు రేటు, తిరువత్తూరు సరకు, మద్రాసు వద్ద క్వింటాల్ చిల్లర ధర	రు. 143—00
సేలం కమలము [illegible] 16.6 కిలోగ్రాముల డబా 1 కి	26—00
కొబ్బరినూనె ఒక టిన్ను	16—06
గ్రాముల డబా పన్నుతోసహా ఎస్. ఎస్.	రు. 52—50
రాజా, ఆరెంజ్	రు. 51—50
పెపగపిట్టు 72 కిలోగ్రాముల బస్తా పెల్లక్కర్ రకం	రు. 31—87

న్యూయార్క్ పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 27—

నేటి ప్రారంభ ధర	33—62
నేటి ముగింపు ధర	33—52

ప్రజాస్వామ్యంలో ప్రజల సహకారం స్థాయి

శ్రీ కామరాజ్‌నాడార్ వివరణ

మద్రాసు, ఆగస్టు 28—ప్రజాస్వామ్యంలో ప్రజల సహకార స్థాయిగా వుండాలనీ ప్రభుత్వ కార్యకలాపాలన్నింటిలోనూ ప్రజలు సహకరిస్తూ, పాలక వ్యవస్థలోని లోటుపాట్లను వివరిస్తూ రానిదే ప్రజాస్వామ్యం బాగుపడదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ అన్నారు.

అడయార్ నదిపై నిర్మించిన వంతెన విస్తరణ పథకానికి శ్రీ కామరాజ్ శంకుస్థాపన చేశారు. భారతదేశంలో పరిశ్రమలు అభివృద్ధి చెందటానికి రవాణా హెచ్చుగా అభివృద్ధి చెందాలని, వాణిజ్యాభివృద్ధికి, ధరల స్థిరీకరణకు సత్వర సరకుల రవాణా అవసరమనీ, మద్రాసు ఓడరేవులకు హెచ్చుగా సరకులు దిగుమతి అవుతున్నందున, ఈ వంతెన సరకుల రవాణాకు చాల వరకు దోహదం చేయగలదనీ వారన్నారు.

ఈ సమావేశానికి రాష్ట్ర పబ్లిక్‌వర్క్సుశాఖ మంత్రి శ్రీ వి. రామయ్య అధ్యక్షత వహించారు. ఈ వంతెన విస్తరణ కార్యక్రమం నియమిత కాలంలోగానే పూర్తి కాగలదని వారన్నారు.

ఈ వంతెనపై రస్తా వెడల్పు 19 అడుగుల నుంచి 72 అడుగులకు పెంచుతూ, 10 అడుగుల ఎత్తుగల కాలబాటను కూడా ఏర్పాటు చేస్తున్నామని రహదార్లశాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ కె. సైరాజుద్దీన్ అన్నారు.

పరమానందము

గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి తొణికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!

గొల్లభామ మార్కు

పూర్తి మీగడగల తియ్యని గడ్డ పాలు

NESTLÉ

నెస్సల్ ఉత్పాదన

మద్రాసు చేనేత పరిశ్రమ ప్రత్యేక సమస్యలు

రెండవపర్యాయం విచారణ మండలి పర్యటన

మధుర, ఆగస్టు 28—మద్రాసులోని చేనేత పరిశ్రమలకు ప్రత్యేకంగా కొన్ని సమస్యలు ఎదురైనందున ఈ సమస్యలను గురించి క్షుణ్ణంగా తెలుసుకొనే నిమిత్తం మద్రాసు రాష్ట్రంలో రెండవసారి పర్యటిస్తున్నామని చేనేత విచారణ మండలి అధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా తెలియజేశారు.

ఈ సంఘం నిన్న మధుర జిల్లాలో తమ విచారణ ప్రారంభించింది. ఇతర రాష్ట్రాలలో 4, 5 మరమగ్గాలు ఒకటిగా పని చేస్తున్నవనీ, దక్షిణ మద్రాసు రాష్ట్రంలో మరమగ్గాలు హెచ్చుగా వున్న మధ్యరకం కర్మాగారాలు హెచ్చుగా వున్నవనీ, మరమగ్గాల సంఖ్యలనుబట్టి ఎక్సైజు సుంకాలు విధిస్తున్నందున ఈ ప్రాంతంవారు ప్రత్యేకమైన యిబ్బందులను ఎదుర్కొనవలసివస్తున్నదని శ్రీ మెహతా అన్నారు.

ఇతర రాష్ట్రాలలో మరమగ్గాల ఏర్పాటు, అభివృద్ధి సహకార సంఘాల ద్వారా జరుగుతున్నదనీ, మద్రాసు రాష్ట్రంలో సహకార సంఘాల స్థానే చేనేత సంఘాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చేయటం జరుగుతున్నదనీ, ఈ కారణంగా మద్రాసు రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించేనిమిత్తం రెండవ పర్యాయం పర్యటిస్తున్నామనీ వా రన్నారు.

రష్యా-యుగోస్లావ్ సంబంధాలు

కృశ్చేవ్ టిటోల ఒడంబడిక

బెల్‌గ్రేడ్, ఆగస్టు 28—రష్యా—యుగోస్లావియా సంబంధాలు, ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలపై ప్రధాని శ్రీ కృశ్చేవ్, అధ్యక్షుడు శ్రీ టిటో మధ్య ఒడంబడిక కుదిరినట్లు నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

శ్రీ కృశ్చేవ్‌తో శ్రీ టిటో మొన్న నిన్న జరిగిన చర్చలను గురించి ఒక ప్రకటన వెలువడినది. ఉభయదేశాలమధ్య సంబంధాలను అన్ని రంగాలలోనూ వృద్ధి చేసుకొనే విషయమై ప్రత్యేకంగా చర్చించినట్లు శాంతియుత సహజీవనం, నిరాయుధీకరణ, అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయంలో రష్యా—యుగోస్లావియా సహకారాన్ని గురించి కూడా ఉభయ నాయకులు చర్చించుకొన్నారనీ ప్రకటనలు పేర్కొన్నారు.

పత్రికా రచయితల ప్రదర్శన

పూలా తీవ్రమైన భద్రతా చర్యలవల్ల ఆగ్రహావేశులైన పత్రికా రచయితలు పూలా రోడ్డుపై నిన్నరాత్రి ప్రదర్శనం జరిపి ఆక్షేపణపూర్వకమైన నినాదాలు చేస్తూ శ్రీ కృశ్చేవ్, శ్రీ టిటోల ఉద్యోగ కార్లను ఆపివేశారు.

శ్రీ కృశ్చేవ్ శ్రీ టిటో నిన్న సాయంత్రం కలుసుకొన్న పెరదులా కోటలోని హోటల్ నుంచి పత్రికా ప్రతినిధులను తరిమి వేయడం వీరు శ్రీయుతులు కృశ్చేవ్, టిటోలతో మాట్లాడటానికి ప్రయత్నించడంవల్ల వారిచేత ఖాళీచేయించవలసి వచ్చినదని భద్రతా పోలీసులు తెలిపారు.

పత్రికా ప్రతినిధులను బ్రూనీ (శ్రీ టిటోవేసవి విడిదిగల పట్టణం) కి ఆహ్వానించడం జరిగినది.

ఐ. సి. ఎ. ఆర్. ప్రచురణలు

వ్యవసాయము, పశుపోషణ, ఉద్యానవన కృషికి సంబంధించిన సాంకేతిక, జనరంజక సాహిత్యాన్ని ప్రచురించడములో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చికి చెందిన ప్రచురణల విభాగం భారతదేశములో మిక్కిలి పెద్దది. ఐ.సి.ఎ.ఆర్. ప్రచురణలలో ఒక ప్రత్యేక విషయముపై వ్రాసిన పుస్తకములు, గ్రంథములు, చిన్న పుస్తకములు, పరిశోధన సమాచార పత్రాలు, వ్యవసాయ సమాచార పత్రాలు, నివేదికలు, పత్రికలు వున్నాయి.

ఈ కౌన్సిల్ వారిచే ప్రచురింపబడే జనరంజకమైన పత్రికలు:

ఇండియన్ ఫార్మింగ్ (ఆంగ్ల మాసపత్రిక) — ఇండియన్ లైవ్ స్టాక్ (ఆంగ్ల త్రైమాసిక పత్రిక)
ఇండియన్ హార్టికల్చర్ (ఆంగ్ల త్రైమాసిక పత్రిక) — ఖేతీ (హిందీ మాసపత్రిక)
పశుపాలన్ (హిందీ త్రైమాసిక పత్రిక)

ఇటీవల ఈ కౌన్సిల్ వారిచే జారీ చేయబడిన ప్రత్యేక విషయముపై వ్రాయబడిన పుస్తకములు, ఇతర గ్రంథములు:

లైవ్ ఇన్ ఇండియా — హేండ్‌బుక్ ఆఫ్ యానిమల్ హస్బెండ్రీ
అగ్రికల్చర్ అండ్ యానిమల్ హస్బెండ్రీ ఇన్ ఇండియా — ఫ్రూట్ కల్చర్ ఇన్ ఇండియా
క్రాప్ డిసీజెస్ కేలెండర్ — ఫార్మర్స్ ఆఫ్ ఇండియా (I. II భాగాలు)

మీరు కోరినట్లయితే ఐ.సి.ఎ.ఆర్. ప్రచురణల పూర్తి పట్టిక ఉచితముగా పంపబడుతుంది.

మీకు కావలసిన తక్కిన వివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి: బిజినెస్ మేనేజర్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్, కృషి భవన్, న్యూఢిల్లీ

DA-63/296.

ప్రభుత్వ పరిశ్రమలవల్ల కొందరికి ఇబ్బందులు

పునరావాసానికి అన్ని ఏర్పాట్లు జరిపామని మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) ఢిల్లీ, ఆగస్టు 28—

ప్రభుత్వ పరిశ్రమల స్థాపన ఫలితంగా విధుద్యోగులౌతున్నవారందరికి పునరావాస కార్యక్రమాలను ఏర్పాటుచేయటంలో అన్ని రాష్ట్రాలవారికీ సంతృప్తికరమైన కార్యక్రమాన్ని రూపొందించామని దేశీయాంగ శాఖ ఉపమంత్రి శ్రీమతి చంద్రశేఖర్ అన్నారు.

ఈ సమస్యకు సంబంధించిన అన్నిరకాల అంశాలను క్షుణ్ణంగా పరిశీలించటం జరిగిందనీ, ఇందుపై ఇతర శాఖల మంత్రులతో కూడా సంప్రదింపులు జరిపామనీ, షెడ్యూలు కులాలు గిరిజన ప్రాంతాల అభివృద్ధిని గురించి ఢేబర్ సంఘం చేసిన సిఫార్సులలో హెచ్చువాటికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సమ్మతించాయనీ, ఈ సిఫార్సులన్నింటినీ త్వరగా అమలు జరపడం జరుగుతుందనీ, తృతీయ ప్రణాళికాంతానికి దేశంలోని వివిధ రాష్ట్రాలలో 450 గిరిజన అభివృద్ధి బ్లాకులు ఏర్పాటు కాగలవని వా రన్నారు.

గిరిజన ప్రాంతాలకు సంబంధించిన భారత సర్వీసు ఉద్యోగాలలో గత 2 సంవత్సరాలుగా గిరిజన కులాలవారినే నియమిస్తున్నామనీ, కొన్ని రాష్ట్రాలలో గిరిజన పొంక వ్యవస్థను గురించి సహకార, సమన్వయం సాధించేందుకు కొన్ని ప్రత్యేక సంస్థలు ఏర్పాటైనవనీ వారన్నారు.

గిరిజన బ్లాకుల్లో ఉద్యోగులుగా నియుక్తులైనవారికి గిరిజనుల సాంఘిక వ్యవహారాలకు సంబంధించినంతవరకూ ప్రత్యేక తర్ఫీదు స్వల్పకాలిక శిక్షణ వసతి ఏర్పాటు చేశామని వా రన్నారు.

గత కొద్ది సంవత్సరాలుగా గిరిజన కులాలవారిలో విద్యాస్థాయి పెరుగుతున్నదనీ, వారికి సాంకేతిక శిక్షణలో కూడా తర్ఫీదు యిస్తున్నామనీ శ్రీమతి చంద్రశేఖర్ అన్నారు. గిరిజన ప్రాంతాలకు సంబంధించిన త్రాగునీటి సరఫరా పథకాలకు అయ్యే ఖర్చును పూర్తిగా కేంద్రం భరిస్తున్నదని వారన్నారు. ఈ నిర్ణయం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంత నీటి సరఫరా పథకాలపట్ల ఆసక్తి చూపగలవని మంత్రి అన్నారు.

గిరిజన కులాల సంక్షేమానికై ఏర్పాటు కానున్న సహకార అటవీ, కార్మిక సంఘాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక ప్రాధాన్యం చూపబోతున్నవనీ మంత్రి తెలియజేశారు.

గిరిజన కులాలవారు రాష్ట్ర ప్రభుత్వాల వద్ద తీసుకొన్న విత్తు సంబంధమైన ఋణాలను తిరిగి వసూలు చేయటంలో ఏలాటి దౌర్జన్యాలకు పూనుకోవటం లేదని దేశీయాంగశాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తెలియజేశారు.

కొరుటూరులో ఆంధ్రకేసరి జయంతి

కొరుటూరు, ఆగస్టు 27—నెల్లూరుజిల్లా కొరుటూరు గ్రామంలో గత శనివారం ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు జయంతి జరిపారు.

ఉదయం శ్రీ గండవరపు హనుమారెడ్డి సెంథరులు ఉంకర భవనంలో ఆంధ్రకేసరి మొదలగు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలు చేసి జోహార్లు అర్పించారు.

సాయంత్రం గ్రామ పంచాయతీ గ్రంథాలయం ముందు శ్రీ యన్. జాన్ సాహెబ్ (పంచాయతీ సభ్యులు) అధ్యక్షత క్రింద సభ జరిగింది.

ఆంధ్రకేసరి చిత్రపటమును పూలమాలలతో అలంకరించి, హాజరైయున్న జోహార్లు అర్పించారు.

శ్రీ హనుమారెడ్డి ఈ సభలో ఉపన్యసిస్తూ దక్షిణ భారతదేశంలో రాజకీయ కేంద్రంగా ఖ్యాతి గాంచిన కొరుటూరుకు సున్నపుడి చరిత్రను వివరించారు. 1913 లో ప్రకాశం పంతులు, నాగేశ్వరరావు పంతులు, ఉన్నవ లక్ష్మీ నారాయణ, అయ్యంకి వెంకటరమణయ్య ప్రభృతి నాయకులు కొరుటూరుకు వచ్చి ఉంకర గ్రంథాలయమును, కృష్ణదేవరాయల సభాభవనమును స్థాపించినట్లు గుర్తుకు తెచ్చారు.

తర్వాత శ్రీ హనుమారెడ్డి ప్రకాశంపంతులు సేవాత్యాగములను, జీవిత విశేషాలను వివరించారు.

సభాంతమున పిల్లలకు పప్పుబెల్లాలు పంచి పెట్టబడినవి.

లాఠీతిల్లాలో పాక్ జెండాలు

కాంగ్రెసువారు ఎగుర వేయలేదని నెహ్రూ ఖండన

ఢిల్లీ, ఆగస్టు 27—నేడు లోక్‌సభలో అస్సాం సరిహద్దున లాఠీతిల్లా మండల గ్రామంలో ఆగస్టు 14 న పాకిస్థాన్ జాతీయ జండాలను ఇండ్లపై ఎగురవైచిన సంఘటనపై తిరిగి చర్చ సాగినప్పుడు "కాంగ్రెసు సభ్యుడే ఒకడు లాఠీతిల్లాలో ఒక యింటిపై పాకిస్థాన్ జండాను ప్రతిష్ఠించినట్లు అస్సాం శాసనసభలో జరిగిన ఆరోపణలను" ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ ప్రధాని నెహ్రూకు గుర్తుకు తెచ్చారు.

"ఆగస్టు 14 న లాఠీతిల్లా గ్రామంలో ఒక కాంగ్రెసు సభ్యుడే పాకిస్థాన్ జెండాను ఇంటిమీద ఎగురవేశాడనీ, అంతకుముందు పాకిస్థాన్ సాయుధ వ్యక్తులకు తావే, ఆశ్రయమిచ్చి అక్కడికి చేరేందుకు సహాయం చేశాడనీ అస్సాం శాసనసభలో ఇటీవల జరిగిన ఆరోపణ ప్రధాని గమనికకు వచ్చినదా? ప్రభుత్వం అస్సాంలోకి పాకిస్థానీల అక్రమ ప్రవేశాన్ని అరికట్టటంలో చచ్చునీరస విధానాన్ని అవలంబించటంవలననే దేశ విరోధులు విచ్చలవిడిగా, నిర్భయంగా చెలరేగిపోటం జరిగింది కదా?" అని శ్రీ కామత్ ప్రధాని నెహ్రూను ప్రశ్నించారు.

సభ్యుడు తెలుపుతున్న అద్భుత విషయాన్ని తా నెక్కడా వినలేదనీ చూడలేదనీ ప్రధాని నెహ్రూ జవాబు చెప్పారు.

"మాకు తెలిసినంతవరకూ ఈ చిన్ని పాకిస్థానీ జెండాలను పాకిస్థాన్‌నుండి వచ్చిన కొద్దిమందే రహస్యంగా ఇళ్ళపై ఎగురవైచినట్లు మాత్రమే. పాకిస్థానీయులు కొందరు గృహస్థులచే బలవంతంగా కూడా పాక్ జండాను ఎగురవేయించారు." అని నెహ్రూ వివరించారు.

రాడ్‌క్లిఫ్ అవార్డులో పటానికి వ్రాతలో సరిహద్దు వివరణకూ తల భేదాలవల్లనే ఈ ప్రాంత సరిహద్దు నిర్ణయం సందిగ్ధంగా ఉండిపోయిందనీ, అయినా వ్రాత మూలకంగా తెల్పిన వివరాలవల్ల ఈ గ్రామాలు భారతదేశానివే అని స్పష్టంగా తెలుస్తూనే ఉన్నదనీ, ఈ విషయమై సత్వరం సరిహద్దు రేఖ నిర్ణయానికై సంప్రదింపులు జరపాలని పాకిస్థాన్‌కు తిరిగి తెలిపామనీ శ్రీ నెహ్రూ వివరించారు. గ్రామ పౌరులకు సాయుధ రక్షణలు ఎంత కల్పించినా పాకిస్థాన్ ప్రభుత్వంతో ఈ సమస్యను పరిష్కరించుకొనేవరకు ఈ చిలిపి సంఘర్షణలు ఇట్లా సాగుతూనే ఉంటవని నెహ్రూ అన్నారు.

కారులో గంధపు కొయ్యలదొంగరవాణా

రూ. 3 వేల సరకు జప్తు

తిరుపతి, ఆగస్టు 28—మొన్న రాత్రి ఒక కారులో గంధపు కొయ్యల దొంగ రవాణా అవుతుండగా పోలీసులు అనుమానించి, ఆ కారును పట్టుకోవటానికి వెంబడించారు. గంధపు కొయ్యలు తీసుకవెళ్ళుతున్న కారుపై అనుమానం కల్గి తిరుపతి అసిస్టెంటు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ డి. నారాయణస్వామి పోలీసు జీపులో కారును వెంబడించారు. కారు వేగంగా వెళ్ళుతూ రేణిగుంట, తిరుపతి రైలుగేటుకు గుద్దుకొన్నది. ఈ సంఘటన జరిగిన తోడనే కారులోవున్న డ్రైవరు, మరి ఇద్దరు పరారీ అయినారు. కారును సోదా చేయగా రూ. 3 వేలువిలువగల గంధపు కొయ్యలు దొరికినవి. ఈ సంఘటనపై ఒక నేరాన్ని రిజిష్టరుచేసి పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ జయరాం దర్యాప్తు సాగిస్తున్నారు. (మ. వి.)

రాష్ట్రాలలో కొత్త నాయకుల ఎన్నికప్రశ్న

కాంగ్రెస్ పార్లమెంటరీ సంఘ ఇష్టాగోష్ఠి చర్చలు

ఢిల్లీ, ఆగస్టు 28—పునర్నిర్మాణం చేసిన కొత్త కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ సంఘం నిన్న ఇచట ఇష్టాగోష్ఠి జరిపింది. ఈ సందర్భంలో, పదవులకు రాజీనామా యిచ్చి పూర్తిగా పార్టీ కార్యక్రమం చేపట్టవలెనని కోరిన 6 గురు రాష్ట్ర ముఖ్యమంత్రులకు బదులు వ్యక్తుల విషయమై చర్చించినట్లు తెలుస్తున్నది.

పార్లమెంటరీ సంఘం వచ్చేవారం లాంఛనంగా సమావేశం జరుపవచ్చునని తెలుస్తున్నది కాని తేదీ యింకా నిర్ణయించలేదు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యగాక, నిన్నటి సమావేశానికి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ జగ్జీవనరాం, హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, శ్రీ ఎస్. కె. పాటిల్ హాజరైనారు.

ఆ తర్వాత శ్రీ శాస్త్రి ప్రధాన మంత్రిని కలుసుకొని 30 నిముషాలకు పైగా ఆయన వద్ద ఉండినారు.

3 రాష్ట్రాలలో చిక్కులు

కాంగ్రెసు కార్యవర్గ చారిత్రాత్మక కార్యవర్గంవట్ల వెలువడిన అభిప్రాయాలను ముఖ్యం రాష్ట్ర కాంగ్రెసు పార్టీల అభిప్రాయాలను పార్లమెంటరీ సంఘం గుర్తించినట్లు తెలుస్తున్నది.

బక్షీ గులాం మహమ్మద్, శ్రీ కె. కామరాజ్, శ్రీ బిజయానంద పట్నాయక్ స్థానాలకు బదులు వ్యక్తులను ఎన్నుకోవడం చిక్కు ఉండదని పార్లమెంటరీ సంఘం భావిస్తున్నది. కాని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ ఎన్నికలు సాఫీగా జరుగకపోవచ్చునని భయపడుతున్నారు.

ఈ 3 రాష్ట్రాలలోని కాంగ్రెసు పార్టీలు అనేక ఏండ్లుగా ముఠాలతో నిండి ఉన్నవి. వివిధ ముఠాలు నాయకత్వానికి లేదా మంత్రి పదవులకు వారి వారి హక్కులకు వెల్లడిస్తున్నారు.

కామరాజ్ పథకం ఉద్దేశాన్ని చెక్కుచెదరకుండా ఉంచాలని పార్లమెంటరీ సంఘం అభిప్రాయపడుతున్నదట. రాజీనామా యిచ్చిన ముఖ్యమంత్రులకు బదులు నాయకుల ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలనీ, లోగడలాగ ముందు ప్రచారం కూడదని భావిస్తున్నారు. అందుకోసం పార్టీ వ్యవహారాలపై పార్లమెంటరీ సంఘం గట్టి చర్యలు తీసుకోవడం సంభవం.

అయినప్పటికీ రాష్ట్ర శాసనసభ కాంగ్రెసు పక్షాలవారు నాయకులను ఎన్నుకునేందుకు పార్లమెంటరీ సంఘం మొదటి అవకాశమిస్తుంది. వారి పోటీలు ఉన్నప్పుడు అధిష్ఠానవర్గం, పార్టీ సభ్యులతో అత్యధికుల అభిప్రాయాన్ని ఇష్టాగోష్ఠిగా తెలుసుకోవచ్చు. లేదా ఏకాభిప్రాయ సాధనకోసం ప్రతినిధులను పంపవచ్చు.

ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నాయకుల పలుకుబడికి అనుచరులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వరాదని తెలుస్తున్నది.

రాష్ట్రాలలో బదులు నాయకత్వం ప్రశ్నను గురించి చర్చించిన సందర్భంగా పేర్లు ఉదాహరించలేదని కూడా తెలుస్తున్నది.

ముఖ్యమంత్రులు, మంత్రులు ఇతరకాంగ్రెస్ వాదులపై వచ్చే అవినీతి ఆరోపణల దర్యాప్తుకు నియమించవలసిన ఉపసంఘం అనుసరించే పద్ధతిని గురించి కూడా పార్లమెంటరీ సంఘం చర్చించింది.

వచ్చే వారం జరిగే సమావేశంలో ఈది నిర్ణయం తీసుకుంటారు. శ్రీ నెహ్రూ శ్రీ కామరాజ్ ఈ సమావేశానికి హాజరు అవుతారు.

క్రీడాలోకం:

భారత్‌కు ఎం. సి. సి. జట్టు

15 గురిలో ముగ్గురు యువక ఉద్వేగ బౌలర్లు

లండన్, ఆగస్టు 27—రాబోయే సంవత్సరం భారతదేశంలో పర్యటించనున్న 15 మంది సభ్యులుగల యం. సి. సి. జట్టులో ముగ్గురు యువక ఉద్వేగ బౌలర్లు జాన్ ప్రైస్ (మిడిల్ సెక్స్), డేవిడ్ లార్టర్ (నార్తాంప్టన్‌షయర్), జెఫ్ జోన్సు (గ్లామర్గన్) కూడా ఉన్నారు.

ఈ జట్టు భారతదేశంలో అయిదు అధికార టెస్టులు మరి అయిదు మూడురోజుల పోటీలు ఆడుతుంది.

ఇదివరకే ప్రకటించిన మేరకు యీ జట్టుకు కాలిన్ కౌడ్రే నాయకుడుగాను, మైక్ స్మిత్ ఉపనాయకుడుగాను ఉంటారు.

మిగిలిన ఆటగాళ్ళంతరూ యిదివరకు ఇంగ్లాండు తరఫున ఆడిన అనుభవజ్ఞులైనవారే. వాళ్ళు భారతదేశం పిచ్‌లలో తమ ప్రజ్ఞను బాగా ప్రదర్శించగలుగుతారని అనవచ్చు.

ఇందులో నాలుగు ఉద్వేగ బౌలర్లు ఉన్నారు. బౌలర్లుగాను, ఆటగాళ్ళుగాను సమానప్రజ్ఞ అనుభవము కలిగిన బార్రి నైట్ యితఃపూర్వం భారతదేశంలో పర్యటించినవారే. టిట్మస్, విల్సన్ అనే ముగ్గురు స్పిన్ బౌలర్లు ఉంటున్నారు.

నిన్న ముగిసిన ఓవల్ టెస్టులో వెస్టిండీస్ జట్టుతో ప్రారంభ ఆటగాళ్ళుగా ఆడిన బోలస్, ఎడ్రిచ్ అనే ఉభయులు మాత్రమే యీ యం. సి. సి. జట్టులో ప్రారంభ ఆటగాళ్ళుగా ఉన్నారు. కౌడ్రే, స్మిత్, బారింగ్టన్, పార్క్స్ (వికెట్‌కీపర్), టిట్మస్, మార్టిమార్, నైట్ మొదలైనవారంతా ప్రజ్ఞావంతులైన ఆటగాళ్ళు.

బోలస్, ప్రైస్, విల్సన్, బింక్సులుకూడా ఇదివరకు ఇంగ్లాండు జట్టులో ఆడి ఉండలేదు. [illegible]

జట్టు ఆటగాళ్ళ సరాసరి వయస్సు సుమారు 27 పైగా ఉన్నది. అందరికన్నా బారింగ్టన్ (32) వయస్సులో పెద్దవాడు కాగా, జోన్సు (22) అందరికన్నా చిన్నవాడు.

ఎం. సి. సి. జట్టు:— యం. సి. కౌడ్రే (కెంట్—కేప్టెన్), యం. జె. కె. స్మిత్ (వార్విక్‌షైర్—వైస్ కెప్టెన్), కె. ఎఫ్. బారింగ్టన్ (సర్రే), జె. జి. బింక్సు (యార్క్‌షైర్—వికెట్‌కీపర్), జె. బి. బోలస్ (నాటింగ్‌హాంషయర్), జె. హెచ్. ఎడ్రిచ్ (సర్రే), ఐ. జె. జోన్సు (గ్లామర్గన్), బి. ఆర్. నైట్ (ఎస్సెక్సు), జె. డి. ఎఫ్. లార్టర్ (నార్తాంప్టన్), జె. యం. పార్క్స్ (ససెక్సు—వికెట్‌కీపర్), జె. యస్. ఇ. ప్రైస్ (మిడిల్‌సెక్సు), ఎఫ్. జె. టిట్మస్ (మిడిల్‌సెక్సు), డి. విల్సన్ (యార్క్‌షయరు)

తిరుపతి క్రికెట్ సంఘ పునర్వ్యవస్థీకరణ

తిరుపతి, ఆగస్టు 28—తిరుపతిలోని క్రికెట్ సంఘాన్ని పునర్వ్యవస్థీకరిస్తూ, ఈ సంఘాన్ని ఆంధ్ర క్రికెట్ సంఘంలో అనుబంధం చేయాలని తిరుపతిలోని క్రికెట్ ఆటగాళ్ళ సమావేశంలో ఒక తీర్మానం జరిగింది. ఈ సంఘానికి తిరుపతి పత్తిమిల్లు మేనేజర్ ఎం. వెంకట్రామయ్య అధ్యక్షుడుగా ఎన్నికైనారు. డాక్టర్ ఎస్. వి. రామకృష్ణ, డాక్టర్ బి. వి. రామానుజం ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఆర్. రామమూర్తి, శ్రీ ఎ. శ్రీరాములు కార్యదర్శులుగానూ ఎన్నికైనారు. (మ. వి.)

విశ్వవిద్యాలయం ఫుట్‌బాల్‌లో ఆంధ్రకు బై

హైదరాబాదు, ఆగస్టు 27—ఇక్కడ నైజాం కాలేజి గ్రౌండులో సెప్టెంబర్ 5 నుండి ప్రారంభం కాగల అంతర్విశ్వ విద్యాలయ దక్షిణ మండలం ఫుట్‌బాల్ పోటీలలో ఆంధ్రజట్టు ఒకదానికి మాత్రమే బై లభించి ఉన్నది.

ఈ టోర్నమెంటులో 15 జట్లు పాల్గొంటున్నవి. పోటీల కార్యక్రమం యీ రీతిగాఉంది:

తొలివరుస: మైసూరు మరాట్వాడా (ఏ) జట్లమధ్య పోటీ సెప్టెంబరు 29, ఉత్కళ్ నాగపూర్ (బి) జట్లకు పోటీ సెప్టెంబరు 25, కేరళ బరోడా (సి) జట్లకు పోటీ సెప్టెంబరు 26, కర్నాటక్, బొంబాయి (డి) జట్లమధ్య పోటీ సెప్టెంబరు 26, ఉస్మానియా గుజరాత్ (ఇ) జట్లకు పోటీ సెప్టెంబరు 25, అన్నామలై విద్యాపీ జట్లకు పోటీ (ఎఫ్) సెప్టెంబరు 26. మద్రాసు పూనా జట్లమధ్య పోటీ (జి) సెప్టెంబరు 27, ఆంధ్ర బై.

రెండవ వరుస: (ఎ) విజేతలకు (బి) విజేతలకు (హెచ్) సెప్టెంబరు 29, (సి) విజేతలకు (డి) విజేతలకు (ఐ) సెప్టెంబరు 28, (ఇ) విజేతలకు (ఎఫ్) విజేతలకు (జె) సెప్టెంబరు 28, (జి) విజేతలకు ఆంధ్రకు (కే) సెప్టెంబరు 29.

సెమిఫైనల్సు: (హెచ్) విజేతలకు (జె) విజేతలకు (ఎల్) సెప్టెంబరు 30, (ఐ) విజేతలకు (కే) విజేతలకు (ఎం) సెప్టెంబరు 30.

ఫైనలు పోటీ అక్టోబరు 2 వ తేదీ జరుగుతుంది.

ప్రారంభదిన పోటీలు ఉస్మానియా గుజరాత్ జట్లకు ఉత్కళ్ నాగపూరు జట్లకు సాగుతాయి.

సెమిఫైనలుకు వింకో జట్టు చేరిక

పాండిచేరి జట్టు ఓటమి

మద్రాసు, ఆగస్టు 27—వింకో స్పోర్ట్సు జట్టు నేడిక్కడ ఎస్సెన్‌డీ గో పాండిచేరి జట్టును 3—0 గోలతో ఓడించి యం. యు. సి. రజతోత్సవ ఫుట్‌బాల్ సెమిఫైనలు చేరుకుంది. వింకో జట్టు పాండిచేరి జట్టుకంటే నేర్పుతో ఆడారు.

విజేతల పక్షాన విలియంను, మణి, అలగిరి స్వామి చెరి ఒక గోలు చేశారు.

పశ్చిమ రైల్వేపై ఐ. సి. ఎఫ్. గెలుపు

రైల్వే ఫుట్‌బాల్ టోర్నమెంటు

గోరఖ్‌పూర్, ఆగస్టు 27—రైల్వేల ఫుట్‌బాల్ క్వార్టరు ఫైనల్సులో మద్రాసు ఇంటెగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీ జట్టు పశ్చిమ రైల్వే జట్టును 2—0 గోలులతో ఓడించింది.

ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీవారు ఆగస్టు 29 వ తేదీ కలకత్తా ఆగ్నేయ రైల్వే జట్టుతో సెమిఫైనల్సు పోటీ ఆడవలసి ఉంది. విరామం ముందే ఉభయ గోలులు విజేతలు సాధించారు.

హ్యూనగరంలో ప్రశాంత స్థితి

బౌద్ధ మృతవీరులకు బర్మాలో స్మారక చిహ్నాలు

హ్యూ, దక్షిణ వియత్నాం, ఆగస్టు 28—సైనిక శాసనాన్ని అమలు జరపడంతో హ్యూ నగరంలో ప్రభుత్వ వ్యతిరేక బౌద్ధ ప్రదర్శనలు ఆగిపోయి స్వస్థత నెలకొన్నది. వియత్నాం ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు ప్రప్రథమంగా ఇక్కడనే గత మేలో ప్రారంభమైనాయి.

ఇప్పటికి 900 మంది బౌద్ధమత గురువులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు తదితరులు నిర్బంధంలో ఉన్నట్లు తెలుస్తున్నది.

కవచధారులైన సాయుధ సైనికులు పోలీసులు నగరమంతటా గస్తీ తిరుగుతున్నారు.

రంగూన్: దక్షిణ వియత్నాంలో బౌద్ధులు కాథొలిక్ ప్రభుత్వం మధ్య సంఘర్షణలో బౌద్ధ మృతవీరులకు బర్మాలో స్మారక చిహ్నాలను నెలకొల్పాలని బర్మా బౌద్ధ రామాలన్నీ నిశ్చయించాయి.

ఫ్నాంపెన్, కాంబోడియా: నగరంలోని బౌద్ధులు వియత్నాం జాతీయులుకొన్ని వేలమంది దక్షిణ వియత్నాం దౌత్య కార్యాలయంముందు నిన్న ప్రదర్శనలు జరిపి బౌద్ధ మతానికి విరుద్ధంగా దక్షిణ వియత్నాం ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు.

శృంగేరీమఠంలో విద్వత్‌సభ

శృంగేరి, ఆగస్టు 28—శృంగేరి శ్రీ శంకరాచార్య ఆధ్వర్యాన శ్రీ శారదా పీఠంలో సెప్టెంబరు 3 వరకూ విద్వత్ సభ జరుగుతున్నది. దేశం నలు చెరగులనుంచీ 100 మంది విద్వాంసులు పాల్గొంటున్నారు. చివరిరోజును శ్రీ శంకరాచార్య, పండితులను సత్కరిస్తారు.

ROC. No. 395/63A/Dated 26-8-63.

టెండరు నోటీసు

ద్వారపూడి పంచాయతి

ఈ దిగువ నుదహరించిన పనులకు గాను సీలువేయబడిన టెండర్లు ద్వారపూడి పంచాయతీ ఆఫీసులో పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరువారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని ది 10—9—1963 తేదీ మంగళవారం మధ్యాహ్నం 2—00 గంటల వరకు తీసికొనబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 2—30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండర్లు దాఖలుచేయువారు 100 కి రూ. 5— లు చొ. న ధరావతు చెల్లించవలెను. ధరావత్తు లేని టెండరు, సకాలములో రాని టెండర్లు పరిశీలించబడవు. మిగతా వివరములు ఆఫీసు పనివేయు కాలమందు తెల్సికొనవచ్చును.

క్ర. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
1.	పేరా రామచంద్రపురం రోడ్డు 2/2 నుండి 2/7 వరకు గ్రావెలు వేయుట.	రూ. 4800—	రూ. 240
2.	పేరారామచంద్రపురం రోడు కు 2/2, 2/6 ల మధ్య అవసరమైనచోట్ల రాతితో రివెట్టు మెంటు వేయుట.	రూ. 5000—	రూ. 250—
3.	వేములపల్లిలోని ఆర్. ఎస్. నెం. 274/2 లో గల శ్మశానము దక్షిణభాగమున గోడకట్టి వాల్సుగోడలు ప్లాస్టరింగు వేయుట.	రూ. 2500—	రూ. 125—

(సం) నవాబ్ పాషా,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



మీ ఖర్చుల్ని గురించి మీరు మళ్లీ ఆలోచించారా? ఇంటి అద్దె, జీవిత భీమా, బడి జీతాలు మొదలగు అత్యవసరమైన వాటిలో ఆదా చేయటం సాధ్యం కాదు. ఐతే, ఇతరమైన వాటిపై ఖర్చు తగ్గించుకోవచ్చుగా. మీ ఖర్చులు అన్నిటిని పద్దువ్రాసి మీరేచూచుకోండి

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు.

సంగ్రహ ప్రకటనలు

సిద్ధౌషధ చికిత్స

ఉబ్బసము, కడుపులో పుండు, నొప్పి, గుండెజబ్బు, మధుమేహములకు ఆస్పత్రి

ఇతర వైద్యములతో కుదరని పై వ్యాధులు పథ్యములేకుండా మా బాధ్యతతో పూర్తిగా నయముచేయబడును. డా: పి. భీమారావుగారు 31-8-63వరకు విజయవాడ, గాంధీనగర్, నాగేశ్వరరావుపంతులురోడ్ బ్రాంచిలో సంప్రదించండి. హెచ్.ఓ. హైదరాబాద్, ఆంధ్రబ్యాంకుతూర్పున.

ఏజెంట్లు కావలెను

ప్రముఖ చిత్రకారులచే డిజైను చేయబడిన 1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లు కాన్వాస్ చేయుటకు సమర్థులైన ఏజెంట్లు కావలెను. మంచి కమిషను. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి:

SRI AMBAL OFFSET PRINTERS,
Post Box No. 85, Sivakasi.

ఏజెంట్లు కావలెను. షరతులకు వ్రాయండి. తేపా అడసపురాబడిస్కీముకు రు 30 వంపండి.

CALENDARS EMPORIUM (S-3),
493, Arthur Road, Bombay-34 WB.

స్కూలువలకు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రాబడి 500— వరకు. బహుమతులు అదనం. శాంపిళ్ళు ఉచితం.

JINDALS, LUDHIANA.

మృతి

శ్రీమతి డాక్టర్ ఏ. రామకృష్ణమ్మ త్యాగరాజన్ గారు ఆకస్మికముగ 26—8—63 వ తేదీ మ. 12—10 గం.కు వారి కీల్పాక్ గార్డెన్స్ స్వగృహమునందు హృద్రోగమువలన స్వర్గస్థులయిరి.

దుఃఖితులయిన భర్త, బంధుమిత్రవర్గము.

కావలెను

బాపట్ల తాలూకా నరసాయపాలెంలో ఎస్. పి. ఏ. సెకండరీస్కూలుకు అర్హతగల (1) జూనియర్ తెలుగు పండితుడు, (2) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (లోయర్) కావలెను. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను పాఠశాల కరస్పాండెంటుకును, నకలు బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారికిని 31—8—63 తేదీ లోపుగా పంపవలెను.

(సం) కె. ప్రాప్తారావు,
కరస్పాండెంట్.

సెయింట్ మేరీస్ ఏ. ఏ. ఎం. ఎం. హైస్కూలు, మాచవరం, మచిలీపట్నం.

ఈ స్కూలునందు సైన్సు టీచరును అప్పాయింట్ చేయుటకును తగు అర్హతలుగల బి. ఎస్‌సి., బి.ఇడి. క్యాండిడేట్లు—స్త్రీ క్యాండిడేట్లు అయిన తగును— అప్లికేషన్లు 1—9—64 తేదీ లోపుగా ఈ స్కూలు కరస్పాండెంట్‌కు పంపుతూ అప్లికేషన్ కాపీ మచిలీపట్టణం కృష్ణా జిల్లా విద్యాశాఖాధికార్లు వారికి పంపవలయును.

కరస్పాండెంట్.

ప్రకటనలు

నా కుమారుడు లేటు నారాయణభార్య బొడ్డు హనుమాయమ్మ తనకు జీవితముపరకుమాత్రము అనుభవ హక్కులు గలిగి నాకు ఆమె అనంతరం సంక్రమించవలసిన నల్లగొండజిల్లా, హుజూర్‌నగర్ తాలూకా మేళ్లచెరువు గ్రామంలోని భూములను అమ్మ చూపుచున్నది. కొనదలచుకొన్నవారు నష్టపడగలరనియును సదరు హనుమాయమ్మకు భూములను అన్యాక్రాంతముచేసే హక్కు లేదనియును అందరికి తెలియజేయనైనది.

జి. యం. రాజు. ప్లీడరు
ఫర్ బొడ్డు రామకృష్ణయ్య భార్య, సీతమ్మ.

నేను నాల్గుసంవత్సరముల క్రిందట జబ్బుపడి జబ్బులో కొంతకాలము విజయవాడలోను కొంత కాలము నా స్వగ్రామమగు బొడ్డుపాడులోను వున్నాను. సుమారు రెండునెలల క్రిందట నేను స్వబుద్ధితోను, వ్యక్తతతోను వీలునామా వ్రాసి రిజిస్ట్రీ చేయించినాను. నా వీలులో నాకు ఎట్టి రుణములులేవని స్పష్టంగా వ్రాసినాను. నేను జబ్బుగా వున్నకాలంలో నిద్రలోవున్నప్పుడు నా వ్రేలుముద్రలు తెల్లకాగితములపై తీసుకొని బహుశ వాటిపై అట్టి కాగితములపైన నేను వ్రాసి నట్లు ప్రామిసరీ నోట్లు వగైరాలు సృష్టించబడవచ్చునని యెవరో పుకార్లు చేసారు. నేను ఎట్టి రుణములు ఎవరికి బాకీలేను. రుణములు చేయవలసిన అవసరముకూడాలేదు. నాకే బాకీలు లోకులవలన రావలసియున్నవి. గనుక అట్టి వ్రేలుముద్ర కాగితములనుబట్టి ఎవరు మోసపోవద్దనిన్ని అట్టి కాగితములపై సృష్టింప బడిన ప్రామిసరీనోట్లు వగైరాలు నన్ను బాధించవనిన్ని తెలియచేయడమైనది.

నిమ్మగడ్డ పున్నయ్యగారి కుమారుడు
రత్తయ్య నిశాని.
విజయవాడ, 26—8—63.

నోటీసు

కొవ్వూరు డి॥ మునసబు కోర్టులో
1st A DMC Os 116|1963

వాది : పైబోయిన హనుమంతరావు.
ప్రతివాదులు: బొమ్మ విశ్వేశ్వరరావు వగైరాలు.
వాయిదా: 30—8—63.

ఈ నెంబరు క్లయింటు పరిహారములు నిమిత్తం వాది, 1. బొమ్మ విశ్వేశ్వరరావు, 2. పువ్వుల వీరాంజనేయులుగార్లపైన దావా చేసినందున అందుకు 2వ ప్రతివాది పువ్వుల వీరాంజనేయులుకు ఆక్షేపణలుంటే 30—8—63 తేదీన పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరై తెల్పుకోవలెను. లేనియెడల వలోక్ష మందు విమర్శించి తీర్పు చెప్పబడును.

పాతూరి వీరభద్రరావు,
20—8—63. అడ్వొకేట్, కొవ్వూరు.

రేడియో

(శుక్రవారం, ఆగస్టు 30)

తెలుగులో వార్తలు : ఉదయం 7; మధ్యాహ్నం 1-50 సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు : ఉదయం 8; మధ్యాహ్నం 1-30. రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని: సుబ్రహ్మణ్య స్తుతి, 6—55 సూక్తిముక్తావళి: ఖురాన్—షరీఫ్, 7—00 తె. వా., 7—15 గాంధీ మార్గము, 7—30 టి. ఎస్. రాజప్పంపిళ్లై నాదస్వరం, 7—45 కె. మహమూద్‌బేగ్ సన్మీ 8—00 ఆం. వా., 8—15 దేశభక్తి గీతాలు: ఏ. వసంత బృందం, 8—30 కవిత్వ మహోత్సవం, మధ్యాహ్నం: 11—40 హార్యముక పాటశాలలకు (విజయవాడ నుండి రిలే), 12—10 మాధ్యమిక పాటశాలలకు ఉద్యా), 12—30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడ నుండి రిలే), 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—10 ఉ. వా., సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 (ప్రాంతీయ వార్తలు, 6—15 పసుసంరక్షణ, 6—20 మరాటీ కోలకు, 7—0 ౩. వా., 7—15 గాంధీఢిద్ (హిందీ), 7—45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 నాటిక (విజయవాడ నుండి రిలే), 7—45 కె. మహమూద్‌బేగ్ సన్మీ వసఫా హుసేన్: ఖయాల్, 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీటర్లలో (1198 కి॥సై)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 12—10 సయొలిన్: నిలయవిద్వాంసులు, 2—00 వాతావరణ సూచన, వయొలిన్: నిలయ విద్వాంసుడు, సాయంకాలం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 జయభేరి నాటిక (మద్రాసు నుండి రిలే), 9—25 చిరాపు సంగీతం, 9—45 బసుజ్యోతి మహాలింగం 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 సుభోదయం, 6—25 (నేటి పిన్నలు 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే), 6—00 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీతము, 7—20 నా. శ్రీకార్యము (హైదరాబాదు నుండి రిలే), 7—30 గుజరాతీ సామయిక పాటలు: క్లారినెట్, 8—00 ఆం. వా., 8—15 విజయవాడ వలె, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానము, 11—40 హార్యమిక పాటశాలలకు గృహదీపిక ప్రసంగం: ౩మి. జయప్రద, 12—10 భారతదేశము: వ్యవసాయం, 12—20 వ్యాస సంగీతం 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి స్త్రీల కార్యక్రమం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంకాలం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—00 ప్రాంతీయ వార్తలు 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం 7—20 జయభేరి రూపకం (మద్రాసు నుండి రిలే), 7—45 సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే), 9—00 ఆం. వా., 9—25 గ్రామసంగీతి, 9—30 నిరంతరాస్సి నాటిక. 9—45 బలిజేపల్లి రామసుబ్బన్నశాస్త్రి 10—30 ఆం. వా., 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (ఏ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 గాంధీ అంజలి. 8—10 సంగీతము, మధ్యాహ్నం: 12—30 హార్యమిక పాఠశాలకు, 1—00 హిందుస్థానీ సంగీతం, రవిశంకర్: సితార్, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాటశాలలకు, 2—40 విరామ సంగీతం, 2—45 పాటశాలలకు (తెలుగు), మహాభారత కథ: ప్రసంగం, వి. ఆర్. వ్రాయన్, గాంధీజీ దృష్టిలో—సింఫొని మెలొ, ప్రసంగం: ఎన్. వి. రంగాచార్య, సాయంకాలం: 5—30 వి. పార్థసారథి, 7—45 వి. డి. రామనాథన్, టి. ఎన్. కృష్ణన్: వయొలిన్, మద్రాస్ ఎ. కణ్ణన్: మృదంగం. 8—55 విరామ సంగీతము, 9—00 వార్తలు, 9—15 కదంబం (9—30 నుండి 10—30 వరకు షార్టువేవ్‌పై గూడా), 9—45 సంగీతామృతం టి. బృంద, టి. ముక్త, 10—00 చిత్రగానం, 10—20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఆం. వా., 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—20 ఆం. వా., 1—40 గీతమంజరి 1—50 తె. వా., 2—00 మధురగీతం సాయంకాలం: 5—30 పిల్లల సంగీతము 6—00 ఆం. వా., 6—20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—25 వి. పార్థసారథి. 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 జయభేరి రూపకం, 9—00 ఆం. వా., 9—45 పిల్లల సంగీతము, 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

192.5 మీటర్లలో వివిధభారతి (రిలే).

జాతీయ సమైక్యత దృష్ట్యా బక్షి రాజీనామా

జాతీయమహాసభ కాంగ్రెస్‌లో భాగమేనని వివరణ

శ్రీనగర్, ఆగస్టు 28—దేశంలో జాతీయ సమైక్యత రాజకీయ పటిష్టం దృష్ట్యా ప్రధాని పదవికి రాజీనామా యిచ్చాననీ, కాశ్మీరు జాతీయ మహాసభ కాంగ్రెసు సంస్థలో అంతర్భాగమై వున్నందున కామరాజ్ సమస్య కాశ్మీరుకు కూడా అన్వయిస్తుందనీ కాశ్మీరు ప్రధాని బక్షి గులాం మహమ్మద్ అన్నారు.

తమ రాజీనామాను త్వరగా ఉపసంహరించుకోవలసిందిగా కొందరు విద్యార్థులు తమ గృహముందు ప్రదర్శనలు చేశారు. ఈ విద్యార్థుల నుద్దేశించి శ్రీ గులాం మహమ్మద్ ఈ క్రింది విధంగా అన్నారు:—శ్రీ కామరాజ్ పథకం కాశ్మీరుకు కూడా అన్వయిస్తుంది. దేశ సంక్షేమం, జాతీయ సమైక్యత దృష్ట్యా వలుగురితోపాటు నేను కూడా రాజీనామా యిచ్చాను. కాశ్మీరు జాతీయ మహాసభ కాంగ్రెసు సంస్థలో ఒక అంతర్భాగంగానూ, అనుబంధ సంస్థగానూ పనిచేస్తున్న విషయం అందరికీ విదితమే.

శ్రీ కామరాజ్ పథకంరీత్యా కేంద్ర కాంగ్రెసు అధిష్ఠానం ప్రకారం శ్రీ బక్షి గులాం మహమ్మద్ చేసిన రాజీనామాను గురించి చర్చించేనిమిత్తం యిమ్మా, కాశ్మీరు జాతీయ మహాసభ కార్యవర్గం సెప్టెంబర్ 4 వ సమావేశం అవుతున్నట్లు అధికారికంగా ప్రకటించటం జరిగింది.

ఆ తర్వాత సెప్టెంబర్ 5 వ కాశ్మీరు అధికార పక్ష సర్వసభ్య సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో నూతన నాయకుని ఎన్నుకొనే నిమిత్తం కాశ్మీరు శాసనసభ అధికారపక్షం తిరిగి సమావేశం కానుందని తెలుస్తున్నది.

అందుకు సరియైన వ్యక్తి దొరకనందున, వారి రాజీనామాపై అధిష్ఠానవర్గం మౌనంగా వున్నట్లు వార్తలు వాస్తవం కావని శ్రీ రూహీ తెలియజేశారు.

బొమ్మసముద్రం పాఠశాల

వివిధ ఉత్సవాలు

బొమ్మసముద్రం, ఆగస్టు 27—జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన సభకు చిత్తూరు పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ కె. కుప్పిరెడ్డి అధ్యక్షత వహించారు.

వానదొడ్డిపుర వాస్తవ్యులు శ్రీ పైడిపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ జీవరాసులన్నీ స్వేచ్ఛా సంచారాన్ని అభిలషిస్తాయనీ, దీపావళివలె ఆ నాటి స్వాతంత్ర్య దినోత్సవమేనని అన్నారు. వారు ఈ పద్యం చెప్పారు:—

"సంవాదెండ్లను పూండ్లనష్ట పడి
పల్లాంకి సిద్ధించితో
ఘన సర్వాగ్రహ శాంతిసంగరమురీఫీన్ జల్లి
కాన్పుసొందు వివారం
బున సృష్టి చిప్ప వివరణ బ్రాహ్మస్వతం
(లా ఘనం
ధునధ్వారిప్పుడు గోలుపీటు మహోన్నతం
బూవ నిద్ధాలినిన్."

శ్రీ కె. పీరారెడ్డి, శ్రీ పి. నాగిరెడ్డి కూడా ప్రసంగించారు.

పాఠశాల ప్రధానాచార్యులు కె. సుబ్రహ్మణ్యరెడ్డి అధ్యక్షులను, ఉపన్యాసకులను పరిచయం చేశారు. పి. భాస్కరరెడ్డి ధన్యవాదాలర్పించారు.

శ్రీ కుప్పిరెడ్డి యిట్లా ప్రసంగించారు:— "ఉద్యోగాలకోసమే చదువుతున్నామనే దృష్టి మానుకోవాలి. పరిమితమైన సంఖ్యాధిక్యత లేకుండా ఉంటేనే దేశం బాగుపడుతుంది. దేశ జనాభా పూర్తిగా రాజకీయపరంగా తే దేశం మెరుగవుతుంది? మీ మీద లభించ్రతుకు పెట్టుకొన్న ఆశల్ని నిరాశలు చేయకండి. క్రమశిక్షణతో మెలగడం నేర్చుకోండి. పాటలలో "నాయకుడు" మరు జాతి ముఖ్యులు. రాజకీయాలకు, భాషా వైషమ్యాలకు దూరంగా ఉండండి. అదుపాజ్ఞలు విద్యార్థుల్లో లోపిస్తున్నాయి. ఇట్టి స్థితి దేశానికి శ్రేయస్కరం మంచిదికాదు. మంచి చేయడం వడిపిస్తుంటే జరగాలి."

చిత్తూరు సహకార చక్కెర కర్మాగారం అధ్యక్షుడు శ్రీ చిన్నమరెడ్డి వన మహోత్సవ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ రెడ్డి ఈ తోటలను నిర్మించిన కీర్తి శేషులు కొండా మునిరెడ్డి సమాధిపై పుష్పమాల నుంచారు. ఒక తియ్య మామిడి మొక్కను నాటారు. రైతులను చెట్లను పెంచటం నేర్చుకునవలెననీ, పరి పాలా కప్పి ఆకును ఇచ్చే చెట్లను, పిల్లలు తినడానికి పండ్లనిచ్చే చెట్లను, దేవునికి సమర్పించే బావుల గట్లపై మామిడిచెట్లను, దేవునికి ఫలాలను అర్పించటానికి కొబ్బరిచెట్లను పెంచుతారనీ, అయినా చెట్లను పెంచకపోయినా ఉన్నవాటిని కొట్టకుంటే చాలునని శ్రీ చిన్నమరెడ్డి అన్నారు.

శ్రీ బి. మునస్వామిరెడ్డి మాట్లాడుతూ, రోడ్ల పక్క పెట్టిన "వాయుమానులు" నేడు పోడుకైనాయనీ, చెట్లు నరికేవాని చేతులు తీసే చట్టం కావాలనీ, ప్రభుత్వం ప్రజలు సహకరించితేనే వృక్ష రక్షణ సాధ్యమనీ అన్నారు.

శ్రీ కుప్పిరెడ్డి యిట్లా అన్నారు:—దైవ సందర్శనం నాటినాటి నుంచే సభలో గో హానను పూజిస్తారు. ఆ పుష్పాలు ప్రసాదించే వృక్షాలను ఆరాధిస్తారు. మన వరవరాలలో జీర్ణించిపోయిన ప్రాచీన సత్సంప్రదాయమే వన మహోత్సవం. ఈ పాఠశాల ఉద్యానవనం వృక్షశాస్త్ర విద్యార్థి పఠనానికి అనువైన వనంగా వృద్ధిచేయటానికి తగివుంది. ఈ వనాన్ని పెంచిన శ్రీ కె. ఎం. రెడ్డిని ప్రశంసించారు. అందరూ పిచ్చివారన్నారు. అవి ఫలితాలు నిచ్చేటప్పుడు మతి మార్చుకొన్నారు.

సారస్వత సభకు చిత్తూరు బహుళార్థపాఠశాల సంస్కృత పండితుడు శ్రీ మేటి మునిరెడ్డి అధ్యక్షత వహించారు.

పలమనేరు ఉన్నత పాఠశాల తెలుగు పండితుడు శ్రీ వేణుగోపాలనాయుడు భాగవత కర్త రచయిత శ్రీ పోతనను గురించి ఉపన్యసించారు.

తెలుగు పండితుడు శ్రీ వెంగళాయనాయుడు "జగిలిగిగ" అల్లికచేసిన స్వాతంత్ర్యోద్యమసంఘ కావ్యాన్ని, దాని లౌకిత్యాన్ని గురించి మాట్లాడినారు.

శ్రీ సి. వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు.

బాలికల సంస్కృతి సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షత వహించారు. కుమారి ఏ. నంద్రమ్మ స్వాగతం చెప్పారు.

కుమారి ఏ. జయమ్మ మాట్లాడుతూ నేటికాలంలో స్త్రీకి గౌరవస్థానం ఉన్నదనీ ఆనాడు, ఈ నాడు అన్ని రంగాల్లో స్త్రీలు ముఖ్య పాత్ర నిర్వహించారు అనీ అన్నారు.

శ్రీ వేణుగోపాలనాయుడు ఉపన్యసించారు.

శ్రీమతి సి. లీలావతి వందన సమర్పణచేశారు. దైవ ప్రార్థన చేశారు.

శ్రీ కె. కుప్పిరెడ్డి విద్యార్థి సైనిక దళానికి స్కౌటు దళానికి ప్రారంభోత్సవం జరిపారు. సమాజం ఆవిష్కరించి విద్యార్థుల విన్యాసాలను తిలకించారు. శ్రీ ఎం. దొరస్వామి విద్యార్థి సైనిక దళాన్నిగురించి, శ్రీ సి. వేణు బాలభటోద్యమాన్ని గురించి ముచ్చటించారు.

మహారాష్ట్ర మంత్రివర్గంపై అధిష్ఠానవర్గ మౌనం

మహారాష్ట్ర మంత్రివర్గ పునర్నిర్మాణాన్ని గురించి అధిష్ఠానవర్గం యింకా ఏలాటి వర్తమానం యింతవరకూ పంపలేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ తెలియజేశారు.

రాష్ట్ర మంత్రివర్గం చాలా సవ్యంగావుందనే ఉద్దేశంతో కొందరు సహాయ, ఉపమంత్రులను తొలగిస్తారన్న పత్రికల వార్తలపై వ్యాఖ్యానిస్తూ, రాష్ట్రంలోని సహాయ ఉపమంత్రులందరూ చాలా దేశభక్తి కల్గిన కాంగ్రెసువాదులుగా వున్నందున కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ చేయబోయే నిర్ణయాలకు అందరూ కట్టుబడి వుంటారని శ్రీ కన్నంవార్ అన్నారు.

ఉత్తరప్రదేశ్ మంత్రుల శాఖల్లో మార్పులు

ఉత్తరప్రదేశ్ మంత్రులపై కొందరు అసమ్మతి వర్గ నాయకులు చేసిన ఆరోపణ ఫలితంగా కొందరు మంత్రుల శాఖలను మార్చుతూ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త ఈ క్రింది విధమైన మార్పులు చేశారు.

భవిష్యత్తులో అంతరంగిక శాఖను ముఖ్యమంత్రి నిర్వహిస్తారు. ప్రాంతీయ రక్షణ దళ ఏర్పాటు కార్యక్రమాలు, ప్రాంతీయ భవనశాఖ మంత్రి శ్రీమతి సుచేతా కృపలానికి అప్పజెప్పారు. యింతకూ కొన్ని శాఖలను ఇతర మంత్రులమధ్య సర్దుబాటు చేశారు.

ఇదివరకూ శ్రీ చరణ్‌సింగ్ నిర్వహిస్తున్న వ్యవసాయ, పశు సంక్షేమ శాఖలను రివిన్యూ మంత్రి శ్రీ హుకుంసింగ్‌కు అందజేశారు.

ఆర్థికశాఖను, న్యాయశాఖ మంత్రి శ్రీ అలీ జహీర్‌కు అందజేశారు. వారు అమ్మకం పన్ను ఎక్సైజు తదితర శాఖలను కూడా నిర్వహిస్తారు.

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ ముజఫర్ హుసేన్ సహకారశాఖను కూడా నిర్వహిస్తారు.

రాజీనామాలు యిచ్చినవారు గ్రూపునాయకులు కారాదు

రాజీనామాలు చేసిన ముఖ్యమంత్రులందరూ పలానా, పలానా నాయకులుగా వ్యవహరిస్తూ, తాము చెప్పినవారినే తిరిగి ముఖ్యమంత్రిగా నియమించాలని పట్టుపట్టడం అనుచితంగా వుంటుందని బీహారు ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద్ అన్నారు.

వారు ఇటీవల తమ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ ఝా ఈ క్రింది విధంగా అన్నారు:—రాజీనామా యిచ్చిన ముఖ్యమంత్రులు గ్రూపు నాయకులుగా వ్యవహరిస్తూ, తన వర్గాల నంబంధించినవారినీ, ప్రత్యేకించి తమ కులంవారిని తిరిగి ముఖ్యమంత్రులుగా నియమించాలని పట్టుపట్టకుండా, ప్రధాని శ్రీ నెహ్రూ ఆశయాలకు, కాంగ్రెసు సామ్యవాద సిద్ధాంతాల ఆశయసిద్ధికి, ప్రజాసేవ చేయటానికి పూనుకోవాలని వారన్నారు.

కాంగ్రెసు ప్రణాళికదృష్ట్యా దేశంలోనూ, పరిపాలనలోనూ నూతన మార్పులు తీసుకురావటానికి కాంగ్రెసు సంస్థచేసిన నిర్ణయాలు చాలా ప్రశంసించదగినవి. దీనివల్ల కాంగ్రెసు సజీవమైన సంస్థగా రుజువైనది. "కులాను గుణంగా ఆకులు రాల్చే చెట్లు సజీవమైనవని భావించటానికి వీలౌను. ఎండుటాకులు రాలితేనే తిరిగి చిగురు వేయటానికి వీలౌతుంది" అని అన్నారు.

తన వారసుడుగా ముఖ్యమంత్రి పదవికి ఎవరిని నిర్ణయించనున్నారు అన్న అంశంపై ఉపన్యసిస్తూ, అన్ని ఆశయాలకు అనుగుణంగా పున్నవారు తన దృష్టిలో ఒకరికన్నా హెచ్చుగా వున్నారనీ, అటువంటి వ్యక్తులు రాష్ట్ర మంత్రివర్గంలోనివారో, బయటి వ్యక్తుల్లో కావచ్చుననీ వారు నాయకులైనా, లేక ఫుట్బాల్‌లైనా వీలాటి పట్టింపులు వుండరాదని శ్రీ ఝా అన్నారు.

తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చినందున, వారిస్థానే మరొక వ్యక్తిని నియ

అండమాన్‌కు వెళ్లే భారత నౌకాదళం

వైస్ అడ్మిరల్ సోమన్‌చే వెండుర్తివద్ద పర్యవేక్షణ

ఎర్నాకుళం, ఆగస్టు 27—అండమాన్ దీవులో స్థావరంగా ఉండడానికై త్వరలో అక్కడికి వెళ్లనున్న భారత నౌకాదళంలోని ఒక బృందాన్ని భారత నౌకాదళపతి వైస్ అడ్మిరల్ బి. ఎస్. సోమన్ నేడు ఇక్కడ పర్యవేక్షణ చేశారు.

భారత నౌకాదళ విన్యాసాల మైదానం వెండుర్తి వద్ద ఈ రోజు ఉదయం జరిగిన విన్యాసాలలో కొచిన్ నౌకాదళ స్థావరంలోని వారితోబాటు అండమాన్స్‌కు వెళ్లనున్న ఈ బృందానికి చెందిన నావికులు ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంలో ఈ బృందాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, అడ్మిరల్ సోమన్, ఈ బృందం కర్తవ్యంలోని కొన్ని ముఖ్య విశేషాలను గురించి ప్రసంగిస్తూ, మొత్తంమీద ఈ కర్తవ్యం కొంత కష్టమైనదిగానే ఉంటుందని చెప్పారు. అయినా ఈ బృందంలోని వారు ప్రశంసనీయమైన రీతిగా తమ నూతన కర్తవ్యానికి అలవాటు పడగలరని తాను దృఢంగా విశ్వసిస్తున్నానన్నారు.

ఆటు పిమ్మట ఈ బృందానికి వీడ్కోలు చెబుతూ, నౌకాదళంలో తాను మొదటి ప్రవేశించిన నాటి సంగతులను గురించి ముచ్చటిస్తూ, అండమాన్ దీవులలో అప్పుడప్పుడు తాను కూడా ట్రైనింగ్ కర్తవ్యాలనునిర్వహించుతున్నానన్నారు. ప్రస్తుతం ఆ దీవులలో చాలా నిర్మాణాత్మక కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, అందులో ఈ బృందం వారు తమ కర్తవ్యాన్ని ప్రశంసనీయంగా నిర్వహించగలరని తాను భావిస్తున్నాననీ చెప్పారు.

వెండుర్తి, గరుడ, సంజీవిని అనే పేరుగల భారత నౌకాదళ వరుసగా కెప్టెన్ గౌతంసింగ్, కమాండర్ పి. మధుర్, సర్జన్ కమాండర్ మార్టిన్‌ల నాయకత్వం క్రింద గౌరవ వందనం సమర్పించారు.

విన్యాసాల మైదానం వద్దకు రాగానే అడ్మిరల్ సోమన్‌ను కొచిన్‌లోని నౌకాదళ కమ్మొడోర్ బి. ఎస్. కపూర్ స్వాగతం చెప్పారు.

పతకాల ప్రదానం

విన్యాసాలను పరిశీలించిన అనంతరం అడ్మిరల్ సోమన్ గత సంవత్సరం రాష్ట్రపతి బహూకరించిన పతకాలను—సర్జన్ కమ్మాండర్ ఎం.ఎస్. ఎస్. మూర్తికి తమ విశిష్ట "సేవాపతకం" ఒక విశిష్ట ఉద్యోగి ఎ. పి. బక్షికి "సపసేవా పతకం" అందజేశారు.

అడ్మిరల్ సోమన్ రేపు ఇక్కడినుండి గోవాకు వెళ్తారు.

జార్జియా రాష్ట్రంలో 2100 మంది శతవృద్ధులు

మాస్కో, ఆగస్టు 27—రష్యాలోని దక్షిణ భాగంలో గల జార్జియా రిపబ్లిక్‌లో ప్రస్తుతం 2100 మంది శతవృద్ధులున్నారని, వారిలో పదుగురైన శ్రీ ద్జిఫ్పాల స్వేత్షిన్‌వా ఒకరు 121 సంవత్సరాల వయసు కలిగి ఉండి కూడా ఇంకా బాగా బలంగా ఉన్నాడనీ "టాస్" వార్తా సంస్థ తెలియజేసింది.

147 సంవత్సరాల వయసుగల ఇంకొక వ్యక్తి ఇటీవలనే మరణించడం జరిగిందనీ, అతనికి ఒక కుమార్తె (90 సంవత్సరాల వయసు) ఒక కుమారుడు (36 సం॥) ఉన్నాడనీ "టాస్" తెలిపింది.

పెట్రోలు శుద్ధి కర్మాగారాల విస్తరణ

శ్రీ అలగేశన్ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 27—బర్మాషెల్, ఎస్సో, కాల్టెక్స్ పెట్రోలు శుద్ధి కర్మాగారాల విస్తరణ ప్రతిపాదనలను ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తున్నదని సహాయ ఇంధనముల శాఖామంత్రి శ్రీ అలగేశన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఈ కర్మాగారాలు పీటి గరిష్ఠ ఉత్పాదకశక్తితో పనిచేయవచ్చునని ఇదివరకే అనుమతించడం జరిగిందని వారు చెప్పారు.

బర్మాషెల్‌కు 20 లక్షల టన్నుల ఉత్పత్తి, ఎస్సోకు, 12 లక్షల టన్నుల ఉత్పత్తికి, కాల్టెక్సుకు 675 వేల టన్నుల ఉత్పత్తికి మొదట లైసెన్సులు యివ్వడం జరిగిందనీ, వీటిలో బర్మాషెల్ గరిష్ఠ ఉత్పాదకశక్తి ఏడాదికి 37.5 లక్షల టన్నులు, ఎస్సో ఉత్పాదకశక్తి 25 లక్షల టన్నులు, కాల్టెక్స్ ఉత్పాదకశక్తి 10 లక్షల 50 వేల టన్నులు అనీ శ్రీ అలగేశన్ తెలియజేశారు. బర్మాషెల్ 57.5 లక్షల టన్నులకు, ఎస్సో 45 లక్షల టన్నులకు, కాల్టెక్స్ 25 లక్షల టన్నులకు ఉత్పాదక శక్తిని పెంచుకోడానికి ప్రతిపాదనలు అందజేశాయనీ, వాటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ వారు చెప్పారు.

ఇక ప్రభుత్వం రంగంలోని పెట్రోలు శుద్ధి కర్మాగారాల విస్తరణ తృతీయ ప్రణాళికలో పూర్తిచేయడానికి మంజూరుచేయడం జరిగిందనీ, వీటిలో గౌహతివద్ద నున్న కర్మాగారం ఉత్పాదకశక్తిని 750 వేల టన్నుల నుంచి 1250 వేల టన్నులకు, బరౌనీ కోయలీ కర్మాగారాల ఉత్పాదకశక్తిని 20 లక్షల నుంచి 30 లక్షల టన్నులకు పెంచుతారనీ శ్రీ అలగేశన్ తెలియజేశారు.

కొచ్చిన్ వద్ద నెలకొల్ప దలచిన పెట్రోల్ శుద్ధి కర్మాగారం ఉత్పాదకశక్తిని 25 లక్షల నుంచి 35 లక్షల టన్నులకు పెంచుతారని చెప్పారు.

ఎరువులు ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం అన్నివిధాలా కృషిచేస్తున్నదనీ, ఈ కర్మాగారాల విస్తరణ జరిగిన తర్వాత కూడా కిరసనాయిలు కొరత పూర్తిగా తీరదనీ వారు చెప్పారు.

తిరుపతి పట్టణంలో విశ్వవిద్యాలయ ప్రాంతం

తటస్థ మండలం ఏర్పాటుకు పౌరసంఘ ప్రతిఘటన

తిరుపతి, ఆగస్టు 28—తిరుపతి పట్టణ పరిసరాల్లో ప్రత్యేకించి విశ్వవిద్యాలయ ప్రాంతం మధ్య తటస్థ ప్రాంతాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదనలపట్ల తిరుపతి పట్టణ పాలక సంఘం తన నిరసన తెలియజేసింది. ఇటీవల జరిగిన తిరుపతి పాలక సంఘ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. గురవారెడ్డి అధ్యక్షత వహించారు. పురపాలక సంఘ ప్రాంతంలో విశ్వవిద్యాలయ ప్రాంగణానికి సంబంధించినంతవరకు తటస్థ ప్రాంతాల ఏర్పాటువల్ల ప్రజలకు హెచ్చుగా అననుకూలమైన పరిస్థితులు ఏర్పడగలవనీ, విశ్వవిద్యాలయాధికారులు, తమ విశ్వవిద్యాలయ ప్రాంతంలోగా తటస్థ ప్రాంతాన్ని ఏర్పాటు చేసుకొని, తూర్పు దిశలో భవనాల నిర్మాణం చేయకుండా వుండాలనీ కోరుతూ పురపాలక సంఘంవారు తీర్మానాలు చేశారు. (మ. వి.)

కృపలానీ ఆరోగ్యం: రాష్ట్రపతి పరామర్శ

ఢిల్లీ, ఆగస్టు 28— రాష్ట్రపతి రాధాకృష్ణన్ నిన్న స్థానిక నర్సింగ్‌హోంలో ఆచార్య కృపలానిని కలుసుకున్నారు.

అంతకుముందు ఆచార్య కృపలానీ క్రిందటి వారం నర్సింగ్‌హోంలో ప్రవేశించారు.

టిటో క్రుశ్చేవ్ సంభాషణలు

పులా, ఆగస్టు 26— యుగోస్లావియాలో పర్యటిస్తున్న రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ నిన్న స్ప్లిట్‌రేవు నుండి బ్రియోని ద్వీపంలోని యుగోస్లావియా అధ్యక్షత వ్రిశాంతి గృహానికి చేరుకున్నారు. ఈ రోజు నుండి ఈ నాయకు లిరువురు అక్కడ మూడు రోజులకాలం సంభాషణలు కొనసాగిస్తారని తెలిసింది.

భారత సరిహద్దు పోలీసుల కాఠిన్యం

నేపాలీలను అరెస్టు చేస్తున్నారని ఆరోపణ

ఖాట్మండు, ఆగస్టు 27—బీహారు సరిహద్దుల్లో గల పిసిత ప్రదేశాలను వెళ్ళే నేపాల్ ప్రజల పట్ల భారత సరిహద్దు ఆధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నట్లు నిన్న స్థానిక వార్తాపత్రికలు ఆరోపించాయి. సరుకులు కొనుక్కునేందుకు వెళ్లిన నేపాలీయులను కొందరిని సరిహద్దు పోలీసులు అరెస్టుచేశారనీ, ఈ విషయమై నేపాల్ ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్నదనీ ఈ పత్రికలు పేర్కొన్నాయి.

ఆగ్నేయ రైల్వే

చేపలు పట్టుట, గడ్డి కోయుట వగైరా హక్కుల వేలము

ఈ రైల్వే వాల్తేరు (ఇంజనీరింగ్) డివిజన్‌లోని దిగువ తెల్పిన సెక్షన్లకు (1) రైల్వే స్థలంలో గడ్డి కోసుకొనుటకు, (2) రిజర్వాయుర్లు, మూతులు, ఎక్స్‌ప్లేషన్ కమిటీ ఏరియాలు మినహా, రైల్వే హద్దులవెంబడి తవ్వుడు గోతులనుండి నీరు తీసికొనుటకు, వాటిలో చేపలు పట్టుటకు, (3) రైల్వే స్థలంలో ఉన్న చెట్ల పండ్లు కోసుకు, తీసుకువెళ్లుటకు హక్కులను కౌలు కిచ్చుటకు బహిరంగ వేలము జరుపబడును.

కౌలు కాలము 1—10—1963 నుంచి 30—6—1964 వరకు.

వ. నెం.	సెక్షన్	వేలంతేది, టైము	వేలం జరుపబడుచోటు
1.	మైలు 3 ఆర్ (సహా) నుంచి భీంభోజ్ (మినహా) వరకు.	19—9—1963 ఉ. 8 గం. లు	పి.డబ్ల్యు.ఐ. గారిఆఫీసు మహాసముండ్.
2.	భీంభోజ్ (సహా) నుంచి లఖ్నా (మినహా) వరకు.	20—9—1963 సా. 4 గం. లు	ఖేరియల్ రోడ్డు రెస్టుహౌస్ వద్ద.
3.	లఖ్నా (సహా) నుంచి టిటిలాఘర్ (మినహా) వరకు.	20—9—1963 సా. 4 గం. లు.	డిటో
4.	టిటిలాఘర్ (సహా) నుంచి దొయ్‌కల్లు (మినహా) వరకు.	21—9—1963 సా. 4 గం. లు.	పి. డబ్ల్యు. ఐ. గారి ఆఫీసు, అంబదోలా.
5.	దొయ్‌కల్లు (సహా) నుంచి రాయుఘడ (మినహా) వరకు.	22—9—1963 ఉ. 11 గం.లకు.	ఎ.ఇ.ఎన్. గారి ఆఫీసు, రాయఘడ.
6.	రాయఘడ (సహా) నుంచి పార్వతీపురం (మినహా) వరకు.		
7.	పార్వతీపురం (సహా) నుంచి విజయనగరం (మినహా) వరకు.	23—9—1963 ఉ. 11 గం.లకు.	బొబ్బిలివద్ద 1, 2 తరగతుల వెయిటింగ్ హాలు.
8.	బొబ్బిలి (మినహా) నుంచి సాలూరు (సహా) వరకు.		
9.	విజయనగరం (సహా) నుంచి తిలారు (మినహా) వరకు.	18—9—1963 ఉ. 10—30 గంటలకు.	అసిస్టెంట్ ఇంజనీర్ గారి ఆఫీసు, విజయనగరం.
10.	తిలారు (సహా) నుంచి పలాసా (మినహా) వరకు.		
11.	విజయనగరం (మినహా) నుంచి పెందుర్తి (సహా) వరకు.		
12.	నౌపడ (మినహా) నుంచి గుణుపూరు (సహా) వరకు.		
13.	పెందుర్తి (మినహా) నుంచి ఛీంపా చలం (సహా) వరకు.		
14.	ఎక్స్ సింహాచలం సహా వాల్తేరు సెక్షన్‌లోని బి.ఎన్.ఐ.టి.ఎన్. ఏరియా నుంచి వాల్తేరుకు, మరియు వాల్తేరు నుంచి విశాఖపట్నం టౌన్ (సహా) వరకు.	20—9—1963 ఉ. 11 గం.లకు.	అసిస్టెంట్ ఇంజనీర్ గారి ఆఫీసు, వాల్తేరు.

గమనిక : పైన తెల్పిన సెక్షన్లనుంచి స్టేషన్‌యార్డులు మినహాయింపబడినవి.

హక్కులు మిక్కిలి హెచ్చుమొత్తము పాటపెట్టిన వారికి ఇవ్వబడును.

గెలుపొందిన పాటదారు పాట (Bid) ముగిసిన వెంటనే పాట సొమ్మునందు 25% సెక్యూరిటీ డిపాజిటు క్రింద కట్టవలసియుండును. కౌనుగోలుదారు అంగీకారపు తేదీనుంచి ఏడు పూర్తిరోజులలోపున పార్టీ చేత జరుపవలసిన అగ్రిమెంటు స్టాంపు ఖరీదు, అగ్రిమెంటు ఫారముతో బాటు పాట పూర్తి మొత్తము ధరావతు చేయక తప్పినచో, ఈ సెక్యూరిటీ డిపాజిట్టు మొత్తము రైల్వేకు దఖలుపడును.

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్)/ వాల్తేరు.

చాలిహా మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

షిల్లాంగ్, ఆగస్టు 28—చాలిహా మంత్రివర్గంపై శాసన సభలో ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానం నిన్న వీగిపోయింది. తీర్మానానికి వ్యతిరేకంగా 72 వోట్లు రాగా, అనుకూలంగా 17 వోట్లు మాత్రమే వచ్చాయి. స్వతంత్ర సభ్యుడు శ్రీ తారాపాద భట్టాచార్జీ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. 16 మంది ప్రతిపక్ష సభ్యులు దీనిని బలపరిచారు.

అవిశ్వాస తీర్మానాన్ని న్యాయ రోజు జరిగిన చర్చలో ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ప్రసంగిస్తూ, దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట సమయంలో నిరాశావాదులైన రాజకీయ నాయకులందరూ చేరి అశాంతినీ, సంక్షోభాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

కొండ జిల్లాలవారి ఆరోపణలకు సమాధానమిస్తూ, కొండజిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు.

సిరియా చర్యలను సమితి ఖండించాలి

ఇజ్రేల్ ప్రధాని ప్రకటన

టెల్‌అవివ్, ఆగస్టు 27—ఇజ్రేల్ సరిహద్దు ప్రాంతంలో "ప్రశాంత పరిస్థితి" ఏర్పడక పోతే ఇజ్రేల్ "తగుచర్యలు" తీసుకొనవలసి ఉంటుంది అని ప్రధాని శ్రీ లెవీఎషోల్ హెచ్చరించారు.

నిన్న ఇక్కడ పార్లమెంటులో ప్రసంగిస్తూ శ్రీ ఎషోల్ ఇంకా ఇలా అన్నారు: "సిరియాతో ప్రస్తుత వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనడానికై మేము ప్రయత్నిస్తున్నప్పటికీ సరిహద్దు ప్రాంతాలలో ప్రశాంత పరిస్థితి ఏర్పడకపోతే, మా సార్వభౌమాధికార హక్కుల సంరక్షణార్థం మేము అవసరమైన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అట్టి చర్యలు తీసుకొనే హక్కు మాకు ఉంది."

"ఈ విషయమై భద్రతాసంఘం అస్పష్టమైన ఏ నిర్ణయం తీసుకున్నా మాకు సంతృప్తి ఉండదు. సిరియా చర్యలను లాంఛనప్రాయంగా ఖండించాలి."

అతేకాకుండా ఇటీవల జెరూసలెంలో కాల్పులు జరిపిన జోర్డాన్ సైనికులను శిక్షించాలని కూడా శ్రీ ఎషోల్ కోరారు.

పంచాయత్ సమితి ఆఫీసు, నందిగామ

చిట్ టెండరు నోటీసు

Rc. No. 3434/63-D-dt. 22-8-63.

దిగువ పనులకు నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుంచి నందిగామ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుచే ఆయన ఆఫీసులో 28—9—63 మ. 3 గం. వరకు తీసుకొనబడి ఆదేరోజు సా. 4 గం. కు హాజరైన టెండరుదారుల లేదా వారి ఏజంట్ల సమక్షములో నందిగామ పంచాయత్ సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుచేగాని, ఆయన డిప్యూటీచేగాని తెరవబడును. టెండరు డాక్యుమెంట్లు 6—9—63 నుంచి 25—9—63 వరకు ఆఫీసువేళలలో జారీచేయబడును. ఇందుకుగాను దిగువ ఆయా పనికి ఎదుట తెలిపిన టెండరు షెడ్యూల్సు ఒక్కొక్క సెట్టు ఖరీదును ట్రెజరీలో నందిగామ పంచాయత్ సమితి జమకు "పంచాయత్ సమితి జనరల్‌ఫండ్సు" క్రింద చెల్లించి సదరు చలాను లిఖితపూర్వకమైన దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. రూపాయకు 2 న. పై. వంతున అమ్మకం పన్ను "XII-General-Sales-tax." హెడ్ క్రింద చెల్లించవలెను. ఈ మొత్తములు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడవు. టెండర్లు తీసుకొనబడు కడపటి తేదీ అసాధారణ శలవురోజు అయినపక్షంలో, మరునాడు యిదివరకు నిర్ణయించిన వేళకుతీసుకొనబడి పైన తెలిపిన ప్రకారం తెరవబడును.

ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు నందిగామ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుకు హక్కు కలదు.

అన్ని రేట్లు మాటలలోను అంకెలలోను రూపాయలు, నయాపైసలలో తెలుపవలెను.

ఇన్‌కంటాక్సు లేదా సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు టెండర్లతో తప్పక జతపరిచి పంపవలెను.

దిగువ ఒక్కొక్క పనికి యెదుట తెలిపిన ధరావతుసొమ్ము డిపాజిట్టు సబ్ ట్రెజరీలో నందిగామ పంచాయత్ సమితి ఫండ్సు జమకు చెల్లించి సదరు చలానుగాని, నందిగామ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు పేర ఎండార్సు చేయబడిన నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లుగాని ప్రతి టెండరుతో జతపరిచి పంపవలెను. టెండరుపెట్టిన ఒక్కొక్క పనికి ధరావతు సొమ్ము డిపాజిట్టు క్రింద చలాను విడివిడిగా పంపవలెను. ఏ పరిస్థితులలోను, చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టులు, నగదు అంగీకరింపబడవు.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం రు.	ఒక్కొక్క టెండరు డాక్యుమెంటు ఖరీదు.	ధరావతు సొమ్ము డిపాజిట్టు.	టెండరు అంగీకరించుటకు ముందు చెల్లించవలసిన దరిమిలా సెక్యూరిటీ డిపాజిట్టు.	పని పూర్తిచేయవలసిన కాలము.	కంట్రాక్టు స్వభావం.
1.	బ్లాక్ టాపింగ్ నందిగామ పూండి రోడ్డు — మైలు 1 లో	10,000	2—00 + 0—4 సేల్సుటాక్సు	250	250	కలెక్షన్ 31—12—63 కన్‌సాలిడేషన్ 31—1—64 పూర్తి కంప్లీషన్ 15—3—64	శే 2 లంప్సం
2.	1963—64కు నందిగామ-పూండి రోడ్డు మెయింటెనెన్సు.	20,000	డిటో	500	500	పూర్తిగా సామగ్రి కలెక్షను 31—12—63 కన్‌సాలిడేషన్, పని పూర్తి 15—3—64	శే 2 లంప్సం
3.	లక్కిరెడ్డిపురం రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు.	10,000	డిటో	250	250	సామగ్రి కలెక్షన్ 31—12—63 పూర్తి 15—3—64	శే 2 లంప్సం
4.	నందిగామ — పూండి రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు.	10,000	డిటో	250	250	సామగ్రి కలెక్షన్ 31—12—63 పూర్తి 15—3—64	శే 2 లంప్సం

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

నేడే ప్రారంభము (ఉదయం 8 గం. 6 ని. లకు)

శ్రీ సత్యన్నారాయణ టాకీస్, నరసారావుపేట.



ప్రారంభకులు: గౌ. శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు

ప్రొజెక్టర్ స్విచ్ ఆన్: శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు, మానేజింగ్ పార్ట్‌నర్: నవయుగ ఫిలింస్

అధ్యక్షులు: శ్రీ శ్రావణకుమార్ I.A.S. గుంటూరుజిల్లా కలెక్టరు

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు చిత్రం **పునర్జన్మ** మ్యాటినీతో



"ష్...చూడు, దుర్మార్గుడైన ఒక నూతన వ్యక్తి వస్తున్నాడు" అని టాటా ఫైసన్‌తో అన్నాడు.

అది విని అతను "నాపేరు రాలి" అని తెచ్చి పెట్టుకొన్న వినయముతో అన్నాడు "రాలీసా? హుం...ఎక్కడోవిన్నట్లుగా వుందే...వేరుశనగకాయల విషయములోనా !"

"అసలు మీరు పత్రికలు చదువుతూ వుంటే నన్ను, మరియు జరుగుతూ వున్న మార్పులు మీకు తెలిసి వుండును." అని రాలి అన్నాడు.

"ఓహో, అల్లాగా !" అన్నాడు టాటా.

"పత్రికలా...నిజంగా !" అన్నాడు ఫైసన్.

"ఏం, మమ్మల్ని గురించి ప్రకటించబడినదేమోనని ప్రజలు, ప్రత్యేకముగా, పత్రికలు చదివిన రోజులున్నాయి. టాటా-ఫైసన్ అంటే, మేమే !" అని టాటా-ఫైసన్ గర్వంగా అన్నారు.

"అవును, క్రిములకు సంబంధించిన విషయములోలాగవుంది" అని రాలి కళ్లలో పరిహాసం కనబరుస్తూ అన్నాడు.

"ఇంక చాలు" అని టాటా అన్నాడు.

"అతను ఇంకా చాల నేర్చుకోవాలి" అని ఫైసన్ చెప్పాడు.

"భారత దేశములో క్రిమి సంహారిణులకు, నాచు సంహారిణులకు మేము అత్యధిక ఉత్పత్తిదారులము. మేము ఏ రకమైన పంటనైనా, ఏ విధమైన, క్రిముల నుండైనా రక్షించగలము. 1957 నుండి..." అని టాటా-ఫైసన్ గొప్పగా చెప్పుతూ వుంటే రాలీ కల్పించుకొని ఇలా అన్నాడు.

"1957 !...నేను ఒక శతాబ్దమునకు పూర్వము నుండి ఈ రంగంలో నున్నాను. పంటల విషయములో, ఏ వ్యవసాయదారుని అడిగినా, అతడు మార్కెట్‌లో రాలీస్‌వారి ఎరువులు సర్వోత్తమమైనవని అంటాడు."

"ఎరువులా, ఆహా, మా ఉత్పత్తులు పంటల క్రిములను నిస్సందేహముగా సంహరించును" అని టాటా-ఫైసన్ కోపంతో చెప్పారు.

"మా ఎరువులు ముందరగా ముఖ్యము, అని ఎవరైనా చెప్తారు. అసలు, మీ పంటలు బలహీనముగాను అనారోగ్యకరముగాను, వున్నప్పుడు క్రిములను సంహరించుటవల్ల ప్రయోజనమేమిటి?" అని రాలి అడిగారు.

"రెండు వైపులా చెప్పవచ్చును. క్రిములు నాశనము చేసేటట్లయితే ఆరోగ్యకరమైన పంటలను పెంచుటవలన ప్రయోజన మేమిటి?" అని టాటా-ఫైసన్ అడిగారు.

సంప్రదింపులు స్తంభించాయి. ఒకరినొకరు తీక్షణముగా చూచుకొన్నారు. ఆ నిశ్శబ్ద వాతావరణములో ఆలోచిస్తూ వుండి పోయారు. అకస్మాత్తుగా, ఫైసన్ నవ్వాడు. రాలి నవ్వాడు. ఆఖరికి టాటా కూడ నవ్వాడు.

"మేము అనుకుంటూవున్నదే నువ్వు కూడ అనుకుంటూ వుంటే..." అని టాటా-ఫైసన్ మొదలు పెట్టేటప్పటికి,

"నేను అనుకుంటూ వున్నది మీరు కూడ అనుకుంటూవుంటే" అని రాలి అన్నాడు.

"మనము చేయగలిగినది, బహుశా, ఒకటే" అని అందరు అన్నారు. వారందరు చేతులు కలుపుకొని ఉజ్వలమైన భవిష్యత్తులోకి వెళ్లారు. ఒక మలుపు తిరిగే టప్పటికి, రాలి రహస్యముగా ఇలా అన్నాడు. "ష్, అంత గట్టిగా మాట్లాడవద్దు. ఎవరికి తెలియకూడదు. దీనిని ఆలోచించి ఏర్పాటు చెయ్యాలి..."

టాటా-ఫైసన్ రాలీలు ఏం చెయ్యబోతున్నారు? మేము ఇప్పుడు చెప్పకూడదు. కాని అది చాల పెద్ద విషయము. వాళ్లు ఈ పత్రికలో కొద్ది రోజులలోనే ప్రకటిస్తారు.

మీరా? నేనా?

విజయవాడ, ఆగస్టు 28— నేడు ఇక్కడ పౌరసన్మానం పొందవలసి ఉన్న పదిమంది మంత్రుల అదృశ్యానికి తానే కారకుడనని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అంగీకరించారు.

"ఇక్కడ నేను హాజరు కావలసి ఉన్న మంత్రుల జాబితా చూసి నేను భయపడిపోయాను. నిజానికి మంత్రులంతా యిక్కడేవుంటే ప్రజలేమనుకుంటారు? మంత్రులకు పౌర సన్మానాలు చేయవచ్చు. దానివల్ల ప్రజలకు వారు మరింత సన్నిహితులౌతారుకూడా. కానీ పద్ధతి యిది కాదు. మంత్రులు ఎవిస్తే వచ్చినప్పుడు గౌరవించవచ్చు.

ఇక మంత్రికి సన్మానమంటే ఒకటి రెండు రూపాయలలో సన్మానపత్రాన్ని పటం కట్టించియివ్వాలి. నిరాడంబరంగా యిది జరగాలి. నూతన భవన ప్రారంభోత్సవానికి నేనైనా విజయవాడ వెళ్ళాలి. లేదా సన్మానాలకు మీరైనా వెళ్ళాలి అని నేను సూచించాను. వారు సంతోషించుకున్నారు. నేను వచ్చాను' అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

నాసర్‌కు ఇరాక్ అధ్యక్షుని ఆహ్వానం

అక్టోబర్‌లో ప్రయాణ కార్యక్రమం

కైరో, ఆగస్టు 27—ఇరాక్ అధ్యక్షుడు మార్షల్ అబ్దుల్‌సలాం ఆరెఫ్ ఆహ్వానాన్ని స్వీకరించిన ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్ రేపు అక్టోబరు నెలలో ఇరాక్‌ను వెళ్తారని నిన్న అలెగ్జాండ్రియాలో ఈ నాయకులిరువురూ ఐదు రోజుల చర్చలు ముగించిన అనంతరం వెలువరించిన ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

అరబ్ రాజ్యాల సంబంధాలలో పెరుగుతున్న విభేదాలను ఆపివేయాలనీ, అరబ్ సమైక్యత కోసం, ఒక నూతన వాతావరణాన్ని సృష్టించడం కోసం కృషిచేయాలని ఈ నాయకులిరువురూ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఈశాన్యంలో సరిహద్దు చైనా చే బంద్!

భారీఎత్తున సైనిక సమీకరణ

తైపే, ఆగస్టు 28— నైరుతిదిశలో (భారత దేశానికి ఈశాన్య దిశలో) భారతదేశం తదితర పొరుగు ప్రాంతాలతో సరిహద్దును కమ్యూనిస్టు చైనా 'మూసివేసి' భారీఎత్తున సైన్యాలను సమీకరిస్తున్నట్లు 'చైనా న్యూస్' పత్రిక ప్రకటించినది.

"ఈ చర్యలో పెకింగ్ ఉద్దేశాలు ఏమిటో తెలియవు. కానీ సింకియాంగ్ టిబెట్‌లలో కొద్ది మాసాల క్రింద మోహరించిన కమ్యూనిస్టు చైనా సైన్యాలను ఇపుడు యూనాన్, సిక్‌స్వాన్‌లు స్థావరాలుగా తిరిగి నైరుతిదిశకు తరలించి ఉండాలని రహస్య వర్గాల ద్వారా తెలుస్తున్నది" అని "చైనా న్యూస్" వివరించింది.

బి. కె. నెహ్రూ ప్రకటన: ఇండొనీషియా మంత్రినమ్మకం

పశ్చిమ కోవినా, కాలిఫోర్నియా: అమెరికాలో భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ భారత సరిహద్దులో చైనాచే సైన్యాల మోహరింపు భారతదేశంపై కొత్త దాడికి నాంది అయినా కావచ్చు లేక కేవలం బెదిరింపు కోసమయినా కావచ్చుని అన్నారు.

"చైనా ఉద్దేశాలు ఏమిటో తెలియడం లేదు. చైనా విపత్తునుంచి రక్షణకై ఆయుధ సామగ్రి విషయంలో భారతదేశం ప్రస్తుతం విదేశాలపైననే ఆధారపడి ఉన్నది. అమెరికా నుంచి ఇపుడు ఆయుధ సామగ్రి వస్తున్నది. రష్యానుంచి ఇంకా ఎక్కువ రావచ్చును.

జకర్తా: భారతదేశంపై చైనా దాడి జరపదని తను నమ్ముతున్నట్లు ఇండొనీషియా విదేశాంగమంత్రి డా: సుబాండ్రియో నిన్న ఇక్కడ తెలిపారు.

అణ్వస్త్రాల నిషేధంపై అఖిల ప్రపంచ సమ్మేళనాన్ని గురించి ఇక్కడి చైనారాయబారితో డా: సుబాండ్రియో నిన్న చర్చించారు.

"భారత—చైనా వివాదంపై కూడా మేము చర్చించాము" అని డా: సుబాండ్రియో తెలిపారు.

కర్మాగారాల స్థాపనవల్ల భూమి కోల్పోయిన ప్రజలకు వసతులు

లోక్‌సభలో శ్రీమతి చంద్రశేఖర్ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 28— ప్రభుత్వ రంగంలోని కర్మాగారాల స్థాపనలవల్ల భూవసతిగానీ, జీవనోపాధిగానీ కోల్పోయిన ప్రజలకు పునరావాసం కల్పించడానికై 'సర్వత్రా వర్తింపచేయదగిన, సంతృప్తికరమైన' విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నదని దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి ఎం. చంద్రశేఖర్ నిన్న లోకసభలో చెప్పారు.

ఈ సమస్యపై దేశీయాంగశాఖ ప్రత్యేక పరిశీలన జరిపిందనీ, పునరావాస కల్పన విధానానికి సంబంధించిన వివరాలను ఇతర శాఖలతో సంప్రతించిందనీ ఆమె చెప్పారు. షెడ్యూలు ప్రాంతాలు, షెడ్యూలు జాతుల వ్యవహారాల పరిశీలక సంఘం నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆమె పై విషయం చెప్పారు. (ఈ సంఘానికి అధ్యక్షుడు శ్రీ దేబర్).

కర్మాగారాల స్థాపనకోసం భూమిని స్వాధీనం చేసుకొన్నప్పుడు ఆ భూమి పట్టాదారులకు కేవలం నష్టపరిహారం చెల్లిస్తే చాలదన్న విషయం ఆమె అంగీకరించారు. గిరిజన సంక్షేమ వ్యవహారాలను చూస్తే రాష్ట్ర మంత్రులు క్రిందటి సంవత్సరం జూలై నెలలో సమావేశమైనప్పుడు—ఈ విధంగా భూమికోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించడంతోపాటు, వారికి మరొక జీవనోపాధి కల్పించాలని అభిప్రాయం ప్రకటించారని ఆమె తెలియజేశారు.

అస్సాం కొండజిల్లాలకు ప్రత్యేక రాష్ట్రం

చర్చలో అస్సాం స్వతంత్ర సభ్యుడు శ్రీ జి. జి. స్వెల్ మాట్లాడుతూ, అస్సాంలోని కొండ ప్రాంతీయుల రాజకీయ సమస్యలకు త్వరగా తగు పరిష్కారాన్ని సాధించలేకపోతే నాగాలాండ్‌లో జరిగిందే జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొండజిల్లాలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరితే వారికి బాధ్యత తెలియదనీ, దేశభక్తి లేదనీ నిందించవానికి వీల్లేదనికూడా వారన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కొండజిల్లాల ప్రజలకు బాధ కలిగించేవిగా వున్నాయనీ, కొండ జిల్లాలపట్ల సవతితల్లి ఆదరణ చూపుతున్నారనీ శ్రీ స్వెల్ అన్నారు.

గిరిజన ప్రాంతాల్లో నీటిపారుదల, విద్య, వైద్య సౌకర్యాలను అభివృద్ధి చేయాలని బీహారు కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. ట్రిసా విజ్ఞప్తి చేశారు.

కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ కూడా గిరిజన వ్యవహారాల శాఖను గిరిజన ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు అప్పగించాలని అస్సాం కాంగ్రెసు సభ్యుడు శ్రీ బాసుమాతరీ సూచించారు. వీరు పరిశీలక సంఘంలో సభ్యుడు కూడా.

కేంద్ర శాఖల్లో ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు హాజరయ్యే షెడ్యూల్డ్ కులాలు, జాతుల విద్యార్థులకు ప్రత్యేకంగా వేరే పరీక్షలు పెట్టాలనీ, వారు నీరతా విద్యార్థులతో పోటీ చేయగల స్థితిలో లేరనీ రాజస్థాన్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ డి. మీనా సూచించారు.

అలంకార్- విజయవాడలో
ముచ్చటైన 3 వ వారం
ఏ. జి. ఫిలింస్‌వారి

ఏక్ రాజ్

డైరెక్షన్: శక్తిసామంత్
మ్యూజిక్: చిత్రగుప్త
30-8-63 నుండి
గుంటూరు - న్యూసిటీ టాకీస్
భీమవరం - వెల్‌కం టాకీస్
రోజుకు 3 ఆటలు
— త్వరలో —
విశాఖపట్నం - పూర్ణా
రాజమండ్రి - వెంకట నాగదేవి పిక్చర్ పేలస్
ప్రీమియర్ రిలీజ్.
TARAKA

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగా పనిచేయు
రింగోజోన్
ఆయింట్‌మెంట్ లేక లోషను
RINGOZONE
RINGWORM OINTMENT... LOTION
జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13



ELEPHANT BRAND
బిర్లా జూట్ తివాసీలు
అందానికి మరియు ఉపయోగానికి
తయారుచేసినవారు:
బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,
జూట్ కార్పెట్సు & వెబ్బింగ్సు డిపార్టుమెంటు,
14, రాధా బజార్ నందు, కలకత్తా—1. ఫోన్: 22-9241/2/3. తంతి: JUTWEAVER
ఆంధ్ర, మద్రాసు, కేరళకు సెల్లింగ్ రిప్రెజెంటేటివ్‌లు:
మోడరన్ ట్రేడ్ ప్రమోటర్స్.
గాంధినగర్, విజయవాడ—3. 42, లింగిచెట్టి వీధి, మద్రాసు-1
తంతి: PROMOTERS ఫోన్: 457. తంతి: JUTEMAT

3 వ వారం

RAJALAKSHMI PRODUCTIONS
రాజలక్ష్మి పొడక్షన్స్‌వారి మహోజ్వల చలన చిత్రం

బందిపోటు

(ఈస్ట్‌మన్ కలర్ దృశ్యములతో)
దర్శకుడు: విఠలాచార్య ● నిర్మాతలు: సుందర్‌లాల్‌నహాతా, డూండి
రాజశ్రీ రిలీజ్

Printed and Published By S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor: Neelamraju Venkataseshaiah.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

★★ Regd. No A-4

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య ౧౦౭౯౩

సంపుటి : 28 సంచిక : 236 విజయవాడ 29-8-1963 గురువారం 6 పేజీలు 8 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్ల ద్వారా ప్రదేశంలో రూ. న.పై.	పోస్టుద్వారా రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

తొలి వాక్కు

న్యూఢిల్లీ, ఆగస్టు 28 —

ఎవరు తొలిసారిగా మాటాడినది: పురుషుడా స్త్రీయా: అని భారత వైజ్ఞానిక శాస్త్రవేత్తల సంఘం సమావేశంలో ప్రశ్నించగా స్వీడిష్ భాషావేత్త ప్రొఫెసర్ బిజోర్న్ కాలిండార్ జవాబిస్తూ స్త్రీయే తొలివాక్కు పలికినదనడానికి శాస్త్రీయాధారం లేదన్నారు. కోతులు యితర జంతువులనుబట్టి ముందుమాట స్త్రీదేకావచ్చు ననడానికి ఆధారం లేదన్నారు.

భారత గగనతలాన్ని అతిక్రమించే విమానాలపై తీవ్రచర్యలు

వైమానికదళానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసిందని లోకసభలో రక్షణమంత్రి ప్రకటన

అగర్తాలా పై ఇటీవల రెండు పాక్ జెట్ విమానాలు విహరించినందున తీవ్ర అసమ్మతి తెలియజేసినట్లు వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, ఆగస్టు 28:—

భారత గగనతలాన్ని అతిక్రమించే విదేశీయ విమానాల విషయంలో అనుసరించవలసిన విధానంగురించి వైమానికదళానికి ఉత్తరువులను జారీచేశామని లోకసభలో రక్షణమంత్రి శ్రీ చవన్ ప్రకటించారు.

త్రిపురలో అగర్తాలా నగరంపై రెండు పాకిస్తాన్ జెట్ విమానాలు ఇటీవల విహరించిన ఉదంతంపై కొందరు సభ్యులు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ శ్రీ చవన్ పై విధంగా అన్నారు.

ఉత్తరువుల వివరాలను తానుచెప్పడం మంచిది గాదని, కాని విదేశీయవిమానాలను అవసరమైతే భారతవిమానాలు నేలకూల్చే అవకాశం లేకపోలేదని రక్షణమంత్రి స్పష్టంచేశారు. భారత భూభాగాన్ని అతిక్రమించే విదేశీవిమానాలను ఎందుకు నేలకూల్చడంలేదని, ఇండియాకు చెందిన కాన్‌బెర్రా విమానాన్ని పాకిస్తాన్ కూల్చిన విధంగానే భారతప్రభుత్వం ఎందుకు గట్టిచర్యలను తీసికోవడంలేదని ప్రజాసోషలిస్టుసభ్యుడు శ్రీ హేమ్‌బరువా సూటిగా ప్రశ్నించారు.

ఆగస్టు 22 వ తేదీన తూర్పుపాకిస్తాన్ నుండి రెండుజెట్‌విమానాలు 500 అడుగుల ఎత్తున అగర్తాలా నగరంపైనుండి వెంటనే తిరిగివెళ్ళిపోయినవని రక్షణమంత్రి వివరించారు.

ఈ సందర్భంలో త్రిపురప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌కు అసమ్మతి తెలియజేసిందని వెల్లడిచేశారు. కేవలం భారతప్రభుత్వాన్ని రెచ్చగొట్టడానికే పాకిస్తాన్ విమానాలు అగర్తాలా వైపు వచ్చినవని అన్నారు.

ఇటీవల తూర్పుపాకిస్తాన్‌కు చైనీస్ వైమానికోద్యోగులు దర్శించినందున, పాకిస్తాన్ విమానాలపై భారతప్రభుత్వం ఎందుకు తీవ్రచర్యలు తీసుకోలేదని కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ హేమ్‌బరువా ప్రశ్నించారు.

శ్రీ హేమ్‌బరువా వెలిబుచ్చిన ఆందోళన తాను అర్థంచేసుకుంటున్నానని చెబుతూ, అగర్తాలావద్ద వున్నది సివిల్ విమానాశ్రయం

(మిగతా 3 వ పేజీలో)

నేపాల్ రాజుతో ప్రధాని చర్చలు

ఢిల్లీ, ఆగస్టు 28:— ప్రధాని నెహ్రూ రాష్ట్రపతి భవనంలో నేపాల్ రాజు మహేంద్రను కలుసుకొని 90 నిమిషాలపాటు సంభాషించారు. విదేశ వ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూతో, కార్యదర్శి శ్రీ యమ్. జె. దేశాయ్‌తో కలసి శ్రీ నెహ్రూ ఈ సంభాషణలలో పాల్గొన్నారు.

నేపాల్ రాజుతోపాటు నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుడు డాక్టర్ తులసిగిరి చర్చలలో పాల్గొన్నారు.

11—30 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ సంభాషణలు జరిగాయి. తరువాత నేపాల్ రాజదంపతులు ప్రధాని యింటికి వెళ్ళి ఆయనతో కలసి విందారగించారు. అంతకు ముందు రక్షణమంత్రి శ్రీ చవన్ రాష్ట్రపతి భవన్‌లో నేపాల్ రాజును కలుసుకున్నారు.

రాజఘాట్ సందర్శన

నేపాల్ రాజు మహేంద్ర, భార్య శ్రీమతి రత్నాదేవి కలసి రాజఘాట్‌లో మహాత్మా గాంధీజీ సమాధిని దర్శించి సమాధిపై పూలగుత్తిని వుంచారు. నేపాల్ మంత్రి మండలి అధ్యక్షుడు డాక్టర్ తులసిగిరి రాజదంపతుల వెంట వున్నారు.

యుద్ధ సమయంలో కార్మికులకు భద్రత

నష్టపరిహారం చెల్లించే బిల్లుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 28:—

అన్యదేశాలనుంచి దాడిజరిగిన సందర్భంలో గాయపడిన కార్మికులకు యజమానులు తగుపరిహారం చెల్లించాలని ప్రతిపాదిస్తున్న బిల్లును లోకసభ నేడు కొద్దిసేపు చర్చ అనంతరం ఆమోదించింది.

ఈ బిల్లుప్రకారం ఫ్యాక్టరీలు, గనులు, ప్రధానమైన ఓడరేవులు, కాఫీ, తేయాకు తోటలు, అత్యవసర సర్వీసులకు చెందిన యజమానులు తమతమ సంస్థలలో పనిచేసే కార్మికులకు తప్పనిసరిగా తగు నష్టపరిహారం చెల్లించవలసి ఉంటుంది.

విదేశ దురాక్రమణవల్ల ప్రజలకు నష్టం సంభవించే ప్రమాదం ఏర్పడినప్పుడు కేంద్ర ప్రభుత్వం మాత్రమే ఈ బిల్లును అమలులోకి తెస్తుంది.

కార్మికులకు నష్టపరిహారం క్రింద ముందుగానే తగునిధులు ఏర్పాటు చెయ్యడానికిగాను ఆ యా సంస్థల యజమానులచే భీమా చేయించడానికి కూడా ఈ బిల్లులో అవకాశాలు కల్పించబడ్డాయి.

యజమానులు చెల్లించే ప్రీమియమ్‌ల ద్వారా ఏర్పడిన నిధులనుంచి కార్మికులకు నష్టపరిహారం చెల్లించబడుతుంది. బిల్లుక్రింద ప్రభుత్వం భీమా చెయ్యవలసిన అవసరం లేదు.

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!



'గురూ: నా తపస్సు ఫలించింది: మీ ఎదురింటి అమ్మాయి నన్ను చూసి నవ్వింది...'

'పాపం! పిచ్చి బాగా ముదిరిపోయింది అన్నమాట! నెలరోజులుగా ఆ పిల్లకి పిచ్చెక్కిందిట!'

గోదావరి వరద నీటిమట్టం పెరుగుదల

(మన విలేఖరి) భద్రాచలం, ఆగస్టు 28—

గోదావరినదివరదనీటిమట్టం క్రమేపీ పెరుగుతున్నది. ఈ మధ్యాహ్నం సందుగంటలకు ఇక్కడ వరద నీటి మట్టం 15౮.౬ అడుగులు (సముద్రమట్టానికి) ఉన్నది.

ఈ ప్రాంతంలో భారీ ఎత్తున వర్షాలు పడినవి.

(మిగతా 3 వ పేజీలో)

కృష్ణానదిపై శ్రీశైలంవద్ద నాలుగవ వంతెన

రంగాపురం వంతెనకు ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 28:—

కృష్ణానదిపై శ్రీశైలంవద్ద నాలుగవవంతెనను ప్రభుత్వం నిర్మించ దలచిందని ఈ సాయంకాలం కృష్ణానదిపై రంగాపురం వంతెనకు ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రకటించారు.

ప్రారంభోత్సవ సభకు మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు. మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలనుంచి వేలాదిగా ప్రజలు ఈ ఉత్సవానికి హాజరైనారు.

శ్రీశైలంవద్ద కట్టదలచిన వంతెన, నది ఒక ఒడ్డునుంచి మరొక వైపునకు సిమెంటువంటి పరికరాలు చేరవేతకు తోడ్పడగలదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఈ రంగాపురం వంతెనను రు. 38.50 లక్షలలో నిర్మించిన ఇండియా ప్రభుత్వానికి నాలుగేళ్ళలో పనిని ముగించిన కంట్రాక్టర్లకు ఆయన కృతజ్ఞత తెలియజేశారు. కృష్ణానదిపై నిర్మించిన ఈ మూడు వంతెనలకు తామే ప్రారంభోత్సవం చేయగలిగినందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు.

నిజామ్‌కొండ, బిచవల్లి దేవాలయం సమీపాన సుందరవంతమైన స్థలంలో ప్రజోపయోగకర

ఈ పనిని నిర్వహించినవారి నందరిని అభినందించవలసి ఉన్నదన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రజలను ప్రేమించారని, వారిని ప్రజలు ప్రేమించారని, తత్ఫలితంగా ఇటువంటి మంచిపనులు జరుగుతున్నవని, వీరి నాయకత్వంక్రింద రాష్ట్రం పురోభివృద్ధిని సాధిస్తున్నదని, ఇంకా మరింతగా ప్రజలకు సౌకర్యాలు పెరగగలవని ఆశిస్తున్నామని శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ ప్రస్తుతించారు.

కృష్ణానదిపై మహబూబ్‌నగర్ జిల్లాలో జాతీయరహదారిపై రంగాపురంవంతెనకు ఈరోజు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేయడంతో, తెలంగాణా—రాయలసీమ ప్రాంతాల మధ్య సాన్నిహిత్యం పెరగడానికి, పరిశ్రమలు, వాణిజ్యం పెంపొందడానికి మరింతగా అవకాశం ఏర్పడింది.

(మిగతా 3 వ పేజీలో)



వెండితెర నవల వెల ఒక రూపాయి. పోస్టేజి 20 న. పై. ప్రతులకు: మధు బుక్స్, మొగల్‌రాజపురం, విజయవాడ-౨.

Tarpaulins

ఏనుగు మార్కు
100% వాటర్‌ప్రూఫ్
టార్పాలిన్సు

తయారు చేసినవారు:
MORARJI PERAJ & CO.,
TALPATRIWALA
138, Masjid Bunder Rd., B'bay-3.
Tel: 322352   Gram Talpatri
ఇండెంట్ బుకింగ్ ఏజంటు కావలెను.

పశువుల వేలం నోటీసు

కాకినాడ క్యాటిల్ కమ్ డైరీఫారం ఫారమునకు చెందిన (34) చేరివేయబడిన (6) ముర్రాజాతి గేదెలు (4) ఒంగోలు ఆవులు (8) ముర్రాజాతి దూడలు ఒక ఒంగోలుగిత్త (15) హ్యాండ్యజాతి గొర్రెలు 10—9—1963 తేది ఉదయము 11—00 గంటలనుండి కాకినాడ క్యాటిల్ కమ్ డైరీఫారం ఆవరణలో బహిరంగవేలము వేయబడును. వేలములో పాల్గొన దలచిన వారు పాటకుముందు రూ 100—00 ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును. ధరావత్తుసొమ్ము వేలములో గెలుపొందని వారికి యిచ్చివేయబడును. మిగిలిన వేలము వివరములు యిూక్రింద ఇచ్చిన అడ్రస్సుకు వ్రాసి తెలుసుకొనవచ్చును. అమ్మకపుపన్ను అదనముగా చెల్లించవలెను.

సూపరింటెండెంటు,
క్యాటిల్ కమ్ డైరీఫారము
కాకినాడ.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు నెం. 6-VP 63

వాల్తేరులో పర్మనెంటు సిబ్బంది క్వార్టర్లు రెండు అంతస్థుల టైప్ II (ఒక్కొక్క బ్లాకుకు 4 యూనిట్లు గల) బ్లాకులు 9, రెండు అంతస్థుల టైప్ I (ఒక్కొక్క బ్లాకుకు 12 యూనిట్లు గల) బ్లాకులు 3, నిర్మించుటకు, ఇందుకు సంబంధించిన వివిధమైన ఇతర పనులు విర్మితఫారంలలో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు దిగువ తెల్పినవారిచే బిలాస్‌పూర్‌లో వారి ఆఫీసునందు 30—9—63 సా॥ 3—00 గం. ల వరకు తీసికొనబడి, అప్పుడు బహిరంగముగ తెరువబడును.

ధరావతు సొమ్ము రు. 6,875/—.

పూర్తి వివరములతో టెండరుఫారములు, ఇందుకుగాను సెట్టు 1 కి విడిగా రు. 5/— (వాపసు చేయబడదు) డివిజనల్ పేమాస్టర్ (కన్‌స్ట్రక్షన్)/ఆగ్నేయ రైల్వే, బిలాస్‌పూర్‌కు చెల్లించి ఆ రసీదును హాజరుపెట్టి, దిగువ తెల్పిన వారి ఆఫీసునుండి ఆఫీసు రోజులలో ఆఫీసువేళలలో పొందవచ్చును.

ఇంజనీర్ ఇన్ చీఫ్ (కన్‌స్ట్రక్షన్).

కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తాటిబెల్లం సహకార పరిషత్తు లిమిటెడ్

(రెం. నెం. 909)
నిడదవోలు (ఆంధ్రప్రదేశ్).

ఈదిగువ చూపబడిన ఉద్యోగములకు అర్హత కలిగినవారు తమదరఖాస్తులు నిర్ణయించిన ఫారములో ది 10—9—1963 తేదీలోగా చిరునామాకు పంపవలెను.

ఉద్యోగంపేరు: సీనియర్ పామ్‌గర్ ఇన్‌స్ట్రక్టర్లు; జీతం: రు. 130-5-150-7½—200—10—250. కావలసినవారు: 5.

2. పామ్‌గర్ ఇన్‌స్ట్రక్టర్లు, జీతం 100—4—120—5—135. కావలసినవారు 12.

ఉద్యోగములకు దరఖాస్తులు చేయు అభ్యర్థులు వార్థా, దహను, కదలవారులల్లోని శిక్షణాలయములోగాని, ఉడిపి, ఇండోరు, నిడదవోలు, మలవస్‌లలోగల తాటిబెల్లం సైలటు సెంటర్లలోగాని శిక్షణపొందినవారై యుండవలెను. తాటిబెల్లం సహకార సంస్థలలోగాని, తాటిబెల్లం పరిశ్రమలోగాని పనిచేసినవారై యుండవలెను. దరఖాస్తు చేసిన అభ్యర్థులు మౌఖిక, వ్రాతపరీక్షలకు తమస్వంత ఖర్చులపై నిర్ణీతప్రదేశమునకు రావలెను. అభ్యర్థులందరు తెలుగుభాష బాగా వచ్చినవారై యుండవలెను. అభ్యర్థులు తాటిబెల్లం, తాటిపంచదార చేయుటలో మూడుసంవత్సరములు అనుభవం కలిగియుండవలెను. కనీసం ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసై యుండవలెను. వరుసగా మూడుసంవత్సరములుపైగా తాటిబెల్లం పరిశ్రమలో అనుభవమును కలిగియున్నవారి విషయములో విద్యార్హతను, వయఃపరిమితిని తొలగించుటను గురించి ఆలోచించబడును.

ఎం.ఎస్.ఎం.డి. కమ్రుద్దీన్,
డిప్యూటీరిజిస్ట్రారు — సెక్రటరీ.

గమనిక: దరఖాస్తుఫారములకు అయిదు రూపాయలు పైచిరునామాకు పంపినచో పొందగలరు. ఇతర వివరములకు తమఅడ్రసుగల పోస్టుకవరును పంపవలెను.

బోర్నియోకు పరిశీలకులు

ఇండోనేసియా పంపబోదట

జకార్తా, ఆగస్టు 28:— మలేసియా నిర్మాణం సందర్భంగా బోర్నియోకు ఎవరుండు గురు పరిశీలకుల జట్టును ఇండోనేసియా పంపకపోవచ్చునని ప్రభుత్వానికి సన్నిహితులైన వర్గాలవారు అన్నట్లు ఇండోనేసియన్ వార్తాసంస్థ అంటారా నేడు ప్రకటించింది.

బ్రిటన్ తెర్చిపెట్టిన కొన్ని సాంకేతికన్మైన చిక్కులవల్లంగా పరిశీలకులను పంపకుండా పుండడానికే ఇండోనేసియా నిశ్చయించిందని, ఈ సంగతి సమితి సెక్రటరీ జనరల్ శ్రీ ఉథాంట్‌కు తెలియజేయబడుతున్నదని, కాగా పరిశీలకుల నొట్టు సాధించే ఫలితాలపట్ల తామ అనుసరించవలసిన వైఖరిని నిర్ణయించుకొనే అధికారం ఇండోనేసియాకుకలదనికూడాఆప్రకటనసూచిస్తున్నది.

శ్రీ శోభకృతునామసంవత్సర
భాద్రపద శుద్ధ దశమి
1963 ఆగస్టు 29, గురువారం
శుద్ధ దశమి రా. 1—21 వరకు
మూల రా. 4—5 వరకు
వర్జ్యం ప. 10—49 మొదలు 12—33 వరకు

జిహ్వేంద్రియ నిగ్రహం

జిహ్వకు స్వేచ్ఛనిస్తే, తక్కిన ఇంద్రియములుకూడా విశృంఖలంగా ప్రవర్తిల్లక తప్పవు.
—శ్రీ వివేకానంద

అంతర్వాణి

1963 ఆగస్టు 29, గురువారం

ఓరియంటల్ కాలేజీ అధ్యాపకుల గోడు

మన దేశభాషలు, వాటికి సంబంధించిన సాహిత్యాలు, శాస్త్రాలు చాలగొప్పవని, వాటిని పోషించి పెంపొందించవలసిన ఆవశ్యకత ఉన్నదనీ దేశాభిమానం కలిగిన ప్రతి ఒక్కరూ అంగీకరించేదే. కాని, అందుకు తగిన దోహదం చేసే సదవకాశం లభించినప్పుడు, ఉత్సాహంతో ఆపనికి పూనుకొనే దేశభక్తులమాత్రం మృగ్యంగా వున్నారు. స్వతంత్ర భారతంలో కూడా మన ఓరియంటల్ కళాశాలలపై ప్రభుత్వాలు చూపే సవతితల్లి ప్రేమకు కారణం ఇంతకంటె వేరేదీ కనిపించడం లేదు.

పరాయి ప్రభుత్వ హయాములో వీటికి తగిన గౌరవం, ఆదరణా లేకపోయాయంటే కొంత అర్థముంది. కాని, స్వరాజ్యం సిద్ధించిన పిమ్మటకూడా వీటి గౌరవప్రతిపత్తిని గుర్తించే సుదినమింకా రాకపోవడం శోచనీయమే. వీటి గౌరవప్రతిపత్తిని గుర్తించడమంటే, ఇందు పనిచేసే అధ్యాపకుల గౌరవప్రతిపత్తిని గుర్తించడమన్నమాట. ఇది వీరి వేతనాల స్కేళ్లను సరియైన స్థాయికి సవరించడం పైన ఆధారపడి వుంది.

మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇట్టి సవరణచెయ్యడానికని ఎంతో దీర్ఘాలోచనే చేసింది. కాని, తీరా నిర్ణయం చేయవలసివచ్చేసరికి, హృదయం సంకుచితమై, కన్ను చిన్నచూపే చూచింది. చేయి ముడుచుకొనిపోయింది. ఓరియంటల్ కళాశాలల అధ్యాపకులు హైస్కూళ్ల అధ్యాపకుల పాటిగానైనా, ప్రభుత్వదృష్టికి ఆనలేదు. స్థలాంతరమున ప్రకటించబడిన ఆంధ్రప్రదేశ్ విద్యాపరిషత్ ప్రధానకార్యదర్శి లేఖనుబట్టి ఈవిషయం స్పష్టంగా తెలుసుకోవచ్చు.

ఓరియంటల్ కళాశాలలలో ఉత్తీర్ణులైనవారు ఆర్ట్సుకాలేజీలలో అధ్యాపకులుగాపనిచెయ్యడానికి సైతం యోగ్యతకలవారుగా పరిగణించబడుతున్నారు. అట్టివారికి యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ సిఫారసు ప్రకారం రు. 200 — 500 జీతం స్కేలు ఇవ్వబడుతూవున్నది. కాని, అదే యోగ్యతకలిగిఅట్టివారినియమించే ఓరియంటల్ కళాశాలలలో పనిచేసే అధ్యాపకులకు ఆంధ్రప్రభుత్వం దీర్ఘాలోచన చేసిచేసి నిర్ణయించిన స్కేలు రు. 85—175 మాత్రమే! ఇది ఎంత సమంజసంగా వున్నదో!!

ఆర్ట్సు కళాశాలల్లో ఎం. ఏ. డిగ్రీకల లెక్చరర్లకు యూనివర్సిటీ (గ్రాంట్సు) కమిషన్ సిఫారసు ప్రకారం ఇస్తున్నదికూడా రు. 200—500 ల స్కేలే. కాని, ఆదే డిగ్రీకలవారు ఓరియంటల్ కళాశాలల్లో నియోగింపబడితే అట్టివారికి ఆంధ్రప్రభుత్వం అత్యుదారంగా ఆమోదించిన స్కేలు రు. 130—250. సెకండరీ స్కూళ్లలో ఒకటవగ్రేడు పండితునికిచ్చే ఈ వేతనం ఓరియంటల్ కళాశాలలకు ఎం. యే. డిగ్రీ హోల్డర్లను ఆకర్షించడానికి ఎంతమాత్రం సమర్థంకానేరదని ప్రత్యేకించి చెప్పవలసినపనిలేదు.

ఓరియంటల్ కళాశాలలలో ప్రిన్సిపాలుల వేతనం సెకండరీ స్కూళ్లలో హెడ్మాస్టర్ల వేతనం కంటె హీనంగా నిర్ణయించబడింది. ఇదిగాక ఈ జీతాల స్కేళ్లు తెలంగాణాలోని ఓరియంటల్ కళాశాలాధ్యాపకుల స్కేళ్లకంటె తక్కువే. ఆంధ్రప్రదేశానికింతకూ ఒకేసాయిలో జీతాల స్కేళ్లు హెచ్చింపు అమలు జరిపించాలన్న ఉదారతను సైతం ప్రభుత్వం ప్రదర్శించలేకపోయింది. డబ్బు కొరతను కారణంగా చూపి ఈ వ్యత్యాసాలను ఇంకా నిలబెట్టజూడడం నిశ్చయంగా హాస్యాస్పదమే.

దేశంలో దేశభాషలు గట్టిగా నేర్చిన పండితులు క్రమేణా కరవైపోతున్నారు. సెకండరీ స్కూళ్లలో దేశభాషలు బోధించడానికి తగిన పండితులులేకపోతే విద్యార్థుల భాషాజ్ఞానం ఎలా వృద్ధిచెందుతుంది? విద్యార్థుల విజ్ఞానస్థాయి పెరగడం ఎలాగా అది ఒకప్రక్క ఆదుర్దాచెందుతూ, వేరొకప్రక్క అందుకు కావలసిన పండితుల నుత్పత్తిచేసే ఓరియంటల్ కళాశాలలను చిన్నచూపు చూడడం వివేకంగలవారి లక్షణమా?

సెకండరీస్కూళ్ల విద్యార్థుల భాషాజ్ఞానాభివృద్ధికి పునాది వెయ్యడానికే కాక, కాలేజీలలో ఉన్నతవిద్యా పరిశ్రమకు పరిశోధనలకుసైతం ఉపయోగపడగల పండితులను ఉత్పత్తి చేయజాలినవి ఓరియంటల్ కళాశాలలు. ఇందలి అధ్యాపకులకు తగిన జీతాలిచ్చి ప్రోత్సహించకపోవడం మన భాషాసంస్కృతులపట్లనే అపచారంచేసుకోడం.

దీనికంతకీ ఒకటే కారణం కనిపిస్తూవున్నది. దేశాభిమానం, భాషాభిమానం, జాతీయాభిమానం మనకు ఎంతగా ఉన్నదని చెప్పుకుంటున్నా మనభాషలపట్ల, మన పండితులపట్ల అంతర్గతంగా మనకున్న చులకనభావం ఇంకా పోలేదు. తగిన జీతాలిచ్చి వారిని గౌరవించుకోకుండా మనచెయ్యి వెనకాడిస్తున్నది అదే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికైనా ఈ వైపరీత్యం గుర్తించి, పండితుల యెడగల చులకనభావాన్ని పోగొట్టుకొని, వారికి తగిన న్యాయం వెంటనే చేయగలదని ఆశిస్తున్నాము. ఇతర అధ్యాపకులకు వేతనాలహెచ్చింపు మూడు నాలుగు సంవత్సరాల క్రిందటే జరిగి వుండగా వీరికింత ఆలస్యంగా అమలు జరుపుతూ తగిన పరిహారం చూపకపోవడంకూడా అన్యాయమే.

భారతదేశాన్ని దర్శిస్తున్న నేపాల్‌రాజు మహేంద్ర

నేపాల్ రాజదంపతులు రెండవసారి ఇప్పుడు భారతదేశాన్ని సందర్శిస్తున్నారు. రాజామహేంద్ర, రాణిరత్నాదేవి భారతదేశాన్ని సందర్శించడం అంటే కొంచెంహెచ్చు తస్సగా స్వదేశంలోనే పర్యటిస్తున్నారని చెప్పవచ్చు. భారతదేశానికి నేపాల్‌తో అంతటి సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ సన్నిహితత్వం ఇప్పటిదికాదు. అనాదినుంచి అవిచ్ఛిన్నంగా వర్ధిల్లుతున్నది.

శ్రీమద్రామాయణంలో నాయకి సీత దక్షిణ నేపాల్‌లోని జనకపురంలో జన్మించింది. సీతారాముల కళ్యాణం అత్యంత శోభాయమానంగా జనకపురంలోనే జరిగింది.

అతిశక్తివంతమైన పాశుపతాస్త్రంకోసం అర్జునుడు ఖాట్మండూలోనే పశుపతిని గురించి ఘోరమైన తపస్సుచేశాడు.

హిమాలయపర్వత ప్రాంతంలో, పంచదేవతలను అత్యంత భక్తితో పూజిస్తూ ఉంటారు. అమర్‌నాథ్ (కాశ్మీర్) పశుపతినాథ్, ముక్తినాథ్ (నేపాల్)—కేదార్‌నాథ్ బదరీనాథ్ (ఇండియా) ఇవి ఆ అయిదుదేవతల పేర్లు. ఈ అయిదు దేవతలు ఏవు సరిహద్దులను పరిరక్షిస్తూ ఉంటారనే విశ్వాసంకలదు.

ఇచ్ఛామతి, మనోమతి, భాగ్మతి, రుద్రమతి, విష్ణుమతి అనే అయిదునదులు ఖాట్మండూవద్ద ప్రవహిస్తూ ఉంటాయి.

శంకరుడు, బుద్ధుడు

శ్రీపశుపతినాథ్ దేవాలయంలో మూలవిగ్రహానికి పంచముఖా లున్నాయి. ఆదిశంకరులు నేపాల్ సందర్శించారు.

పశుపతినాథ్ ఆలయంలో ఒక ప్రధాన వైదికర్చుడు దక్షిణభారతంనుంచి ఎన్నుకోబడి, శృంగేరిపీఠాధిపతి ఆదేశించినటుల పూజలు జరుపుతూ ఉంటారు.

ఏరి నామంతో మనదేశం పిలువబడుతున్నదో ఆ భరతుడు నేపాల్‌లో ముక్తినాథ్‌వద్ద తపస్సుచేశాడు.

గౌతమబుద్ధుడు లుంబిని (నేపాల్)లో జన్మించారు. నేపాల్‌లో యథార్థానికి విభిన్నమతాభిప్రాయా లున్నవారు మైత్రీభావంతో సహజీవనం చేస్తున్నారు. హిందూ బౌద్ధమతాలు రెండూ సోదరులవలె రాణిస్తున్నాయి.

పాటన్ (లలిత్‌పూర్)లో వైష్ణవదేవాలయం ఉంది. శ్రీకృష్ణుని విగ్రహం ఆకర్షణీయంగా మలచబడినది. ఈ గుడిపైన కైలాసపతి విగ్రహం ఉంది. శైవవైష్ణవ మతాలు అలా సన్నిహితమయాయి.

పురాతన రాజభవనంలో ఆదికన్య, ఆదివరాహ, ఆదివిష్ణువు ఆలయం ఉంది. విజయదశమి పండుగనాడు నేపాల్ రాజదంపతులు ఉదయం ఎనిమిదిగంటలనుంచి రాత్రిపదిగంటల వరకు రాజభవనంలో వేలకొలది భక్తులకు స్వాగతం చెపుతారు.

ప్రపంచంలో హిందూరాజ్యం నేపాల్. హిమాలయ ప్రాంతంలో హిందూరాజ్యం. నేడు ఇది ఒక్కటే స్వతంత్ర హిందూరాజ్యం.

రాజా మహేంద్ర

రాజా మహేంద్ర నిరాడంబరజీవి. వారివన్నీ మంచి అలవాట్లు. సంస్కృతం, హిందీ, ఆంగ్లం, నేపాలీ భాషలలో ప్రముఖగ్రంథాల నెన్నిటినో ఆయన పఠించారు. పఠిస్తూనే ఉంటారు. వేటలో ఆయన పాల్గొంటారు. గుర్రపుస్వారీ చేయడం ఇష్టం. అయినప్పటికీ అప్పుడప్పుడు చదరంగం టెన్నిస్ ఆటలపట్ల అభిరుచి ప్రకటిస్తారు. విదేశాలలో పర్యటించారు.

నేపాల్ ప్రజల జీవనప్రమాణాన్ని అభివృద్ధిచేయడానికి రాజా మహేంద్ర అమితమైనశ్రద్ధ తీసుకుంటారు. రోజుకు ఆయన బల్లవద్ద కూర్చుని పన్నెండుగంటలసేపు పనిచేస్తారు.

ప్రజలక్షేమంకోసం సాంఘిక, రాజకీయ సంస్కరణల నెన్నిటినో నేపాల్‌లో రాజా మహేంద్ర ప్రవేశపెట్టారు.

రాజా మహేంద్ర 1920 జూన్ 11 వ తేదీన జన్మించారు. వారి జనకుడు రాజా త్రిభువన్ జూరిచ్‌లో మరణించారు. ఆ వెంటనే ఆంటే 1955 మార్చి 14 వ తేదీన రాజామహేంద్ర సింహాసనం అధిష్ఠించారు.

భారతసైనికులు నేపాల్‌లో ఉత్తర సైనిక స్థావరాలను ఇప్పుడు కాపాడుతున్నారు. ఈ కార్యక్రమం అవసరాన్ని నేపాల్‌రాజు ప్రత్యేకంగా గుర్తించడం గమనించడనీయం.

చైనీస్ ప్రకటించిన మ్యాపులు, పుస్తకాలు

ఇండియాకు చేరుకొన్నవట

న్యూఢిల్లీ, ఆగస్టు 28:— కొన్ని చైనీస్ మ్యాపులు గ్రంథాలు ఇండియాకు వచ్చినవని, అవి రహస్యంగా ఏన దేశంలోనికి గొనిరాబడినవని, అటువంటి సాహిత్యం దేశంలో ప్రవేశించకుండా నారించడానికి అగిన చర్యలు గైకొనబడుతున్నవని హోం వ్యవహారాల శాఖలోని మంత్రి శ్రీ ఆర్. ఎం. హజరనవీస్ నేడు లోకసభలో పేర్కొన్నారు.

మేయర్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి

శ్రీ రామారావు దోశే

నిర్ణయింపబడే సూచన

హైదరాబాద్, ఆగస్టు 28:— ఆగస్టు 30 వ తేదీన జరుగనున్న మేయర్ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా శ్రీ రామారావుదోశే నిర్ణయింపబడే సూచన కనుపిస్తున్నది. ఈ సందర్భంగా శ్రీ దోశే, శ్రీ బనార్సీలాల్‌గుప్తా పేరు తరచుగా వినిపిస్తున్నా రహస్యబాలట్ శ్రీ దోశేకు అనుకూలంగా ఉన్నటుల తెలుస్తున్నది. కార్పొరేషన్‌లో కాంగ్రెసుపార్టీ రేపు సమావేశమయి అభ్యర్థిని నిర్ణయిస్తుంది.

పాకిస్తాన్‌లో విదేశాల జోక్యానికి వ్యతిరేకంగా సంతకాల ఉద్యమం

కరాచీ, ఆగస్టు 28:— పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో విదేశాలకు గల పలుకుబడికి, జోక్యానికి వ్యతిరేకంగా మౌలానా బాషానీ సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించారు. మౌలానా బషానీ నేషనల్ అవామీ పార్టీ నాయకుడు.

సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించే ముందు పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో విదేశాల పలుకుబడిని ఖండిస్తూ ఒక ప్రకటన చేశారు.

విదేశాల జోక్యం ఫలితంగా ముస్లిందేశాలతో పాకిస్తాన్ సంబంధాలు చెడిపోయినవని ఆసియా ఆఫ్రికా దేశాలతో సంబంధాలుకూడా బాగా లేవని అన్నారు.

శ్రీ వసుంధర వీర విక్రమ షా

నేపాల్ తాత్కాలిక అధిపతిగా నియామకం

ఖాట్మండూ, ఆగస్టు 27:— తాను దేశంలో లేని సమయంలో రాజ్యాధికారాలను నిర్వహించడానికి తన సోదరుడు అయిన శ్రీ వసుంధరను నియమిస్తూ నేపాల్‌రాజు మహేంద్ర ఒక ప్రకటన చేశారు. శ్రీ వసుంధర స్టేట్ కౌన్సిల్ అధ్యక్షుడుగా ఉంటున్నారు.

శ్రీ మహేంద్ర అధికారహోదాలో ఇండియా, ఇజ్రాయిల్ దేశాలలో పర్యటించే నిమిత్తం బయలుదేరి వెడుతూ నేపాల్ ప్రజలకు ఒక సందేశం ఇచ్చారు.

మంత్రివుండలి సభ్యులు రోజువారీకార్యక్రమాన్నినిర్వహిస్తూవుండగలరనీ, తాను నిర్వహించే పనులను తన సోదరుడు వసుంధర వీరవిక్రమషా నిర్వహిస్తారనీ, ఇందుకోసం స్టేట్ కౌన్సిల్ ఒకదానిని ఏర్పాటుచేసి దానికి శ్రీ వీర విక్రమను అధ్యక్షుడుగా నియమించామని రాజు మహేంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.

తమ కుమారుడయిన యువరాజు శ్రీ బీరేంద్ర విక్రమ షా దేవకు ఇంకా మైనారిటీ తీరనందున ఇలాంటి ఏర్పాట్లు చేయాల్సివచ్చాయని ఆయన వివరించారు.

తాము ఇండియా, ఇజ్రాయిల్ దేశాల ప్రెసిడెంట్ల ఆహ్వానాలపై అధికారహోదాలో ఆ దేశాలలో పర్యటనకై వెడుతున్నామని, త్వరలోనే రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను మనదేశం రెండవసారి పర్యటించడానికి మనం ఆహ్వానించామనీ, ఇది ఎంతో సంతోషకరమైనవిషయమని శ్రీ మహేంద్ర అన్నారు.

రు. 364 కోట్ల ఋణసేకరణ

శ్రీ మురార్జీ దేశాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 28:— ఈ ఆర్థిక సంవత్సరంలో 364 కోట్ల రూపాయల మేరకు ఋణసేకరణ జరిగిందని, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ రాజ్యసభలో ప్రకటించారు. మే 18 నాటికి పూర్తి అయిన మొదటి ఋణసేకరణ కార్యక్రమం క్రింద 138.79 కోట్ల రూపాయలు, జులై 22 వ తేదీ నాటికిపూర్తి అయిన రెండవ ఋణసేకరణ కార్యక్రమం క్రింద 225 కోట్ల రూపాయలు లభించాయి.

వాషింగ్టన్, ఆగస్టు 28:— జపానునుంచి అమెరికా 1963 నుంచి 1965 వరకు వస్త్రాలు దిగుమతి చేసుకోడానికి సంబంధించి ఒక ఒడంబడిక జరిగినట్లు రెండు దేశాలు నేడు ప్రకటించాయి.

విదేశ భూభాగాలలో పోర్చుగల్ విధానం

—మారబోదని సాలజార్ ప్రకటన

లిస్బన్, ఆగస్టు 28:—

అంగోలా, మొజాంబిక్‌లు సహా తన సముద్రాంతర భూభాగాలలో ప్రస్తుత విధానాన్ని కొనసాగించడానికే పోర్చుగల్ నిర్ణయించుకొని వున్నదని పోర్చుగల్ ప్రధాని డాక్టర్ అంటోనియా డి ఒలివిరియా సాలజార్ నిన్న యిక్కడ పునరుద్ఘాటించారు.

ప్రభుత్వం సముద్రాంతర భూభాగాల విధానానికి అనుకూలంగా ప్రదర్శన జరిపిన పౌరులనుద్దేశించి దేశసమైక్యతను కాపాడుకోవాలన్న దృఢసంకల్పం యొక్కటే దీనికి కారణం అని ఆయన అన్నారు.

దేశంలో ప్రస్తుతం జరుగుతున్న కృషికి తోడ్పడవలసిందని ప్రధాని పోర్చుగీస్ కార్మికులకు, మేధావులకు కూడా విజ్ఞాపనచేశారు.

కొంత మేయర్ ప్రసంగిస్తూ ఎట్టిపరిస్థితినైనా ఎదుర్కొనడానికి పోర్చుగల్ సిద్ధంగా వున్నదన్నారు.

అంగోలాలోని వాంపులా ప్రతినిధిగా వచ్చిన డాక్టర్ పెడ్రో బేయెట్టి మాట్లాడుతూ పోర్చుగీస్ సర్వసత్తాకప్రతిపత్తిని అంగోలను లందరూ సమర్థిస్తున్నారని అన్నారు.

మొజాంబిక్‌లో పౌరుల ప్రదర్శన

లారెంకో(మార్క్వెస్) ఆగస్టు 28:— మొజాంబిక్ పోర్చుగీస్ అధికారం క్రిందనే వుండాలని మాదిమ్మూ ఒకపెద్దగుంపు నిన్నయిక్కడి గవర్నర్ జనరల్ భవనంముందు ప్రదర్శన జరిపింది.

నీగ్రోలు, శ్వేతజాతివారు, భారతీయులు, గోవనులు, ఇతర మిశ్రజాతులవారు పోర్చుగల్ తన ఆఫ్రికన్ ప్రాంతాలకు స్వాతంత్ర్య మివ్వాలని మాటిమ్మ త్రదశాంపుం చేసిన తీర్మానాన్ని తిరస్కరించాలనే నినాదాలుగల అట్టలతో ఊరేగింపు జరిపారు.

రక్షణకృషికి అత్యధిక ప్రాధాన్యం

ఇవ్వాలని మంత్రి శ్రీ నరసింహారావు సూచన

హైదరాబాద్, ఆగస్టు 28:— దేశరక్షణ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సమాచార న్యాయశాఖలమంత్రి శ్రీ నరసింహారావు నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఆంధ్రసారస్వత పరిషత్ ఆడిటోరియంలో జాతీయసమైక్యత, రక్షణ, అభివృద్ధిపై ప్రత్యేక డాక్యుమెంటరీ ఫిలింప్రదర్శనకు మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

ఫీల్డ్‌పబ్లిసిటీవ్యవస్థ ప్రాంతీయోద్యోగి శ్రీ పి. ఏ. ఎస్. రావు మంత్రికి స్వాగతం చెప్పారు. అన్నిజిల్లాలలో ఈ చిత్రాలు నెలకు ఇరవైరోజులు ప్రదర్శించ బడతాయని ఆయన చెప్పారు.

తొమ్మిది ఫిల్ములు ఎనభై నిమిషాలపాటు ప్రదర్శింపబడ్డాయి.

కాన్బెర్రా, ఆగస్టు 27:—ఆసియాలోకెల్లా పెద్ద న్యూక్లియర్ ఫ్యాక్టరీ ఇక్కడ ఉత్పత్తి ప్రారంభించింది.

బంగారం కంట్రోలు విధానం

తనదొక్కడిదేకాదని రాజ్యసభలో శ్రీ మురార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 28:— ఆర్థికశాఖ మంత్రి పదవికి శ్రీ మురార్జీ దేశాయ్ రాజీనామా ఇచ్చిన కారణంగా బంగారం కంట్రోలు రద్దు కాగలదా? అని ప్రశ్నించినా ఆది ప్రభుత్వం రూపొందించిన విధానం అనీ తన స్వంత విధానం కాదనీ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ శ్రీ మురార్జీ దేశాయ్ తెలియజేశారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వులు అమలు జరుపుతున్న కారణంగా కొందరు స్వర్ణకారులు ఆత్మహత్యలు పాల్పడుతున్నారని పత్రికలలో వచ్చే వార్తలను ఆయన అంగీకరించలేదు. ఇందుకు నిదర్శనగా ఆయన బీహార్‌లో జరిగిన రెండు ఉదంతాలను పేర్కొని ఈ రెండు సందర్భాలలోనూ స్వర్ణకారుల ఆత్మహత్యలకు వేరే కారణాలు వున్నవని శ్రీ మురార్జీ తెలియజేశారు.

ఆయుధ కర్మాగారాలను నూతన పద్ధతులతో అభివృద్ధి చేయడానికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని బ్రిటన్‌నుంచి స్వీకరించే అవకాశం కలదని ఆర్థిక రక్షణ సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, మరొక ప్రశ్నకు ప్రత్యుత్తరంగా సమాధానం చెప్పారు.

ఉపాధ్యాయుల జీతాల అభివృద్ధి

రాష్ట్రాలకు కేంద్రం సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 28:— దేశంలో మెట్రిక్యులేషన్ చదివి ట్రైనింగ్ పూర్తిచేసిన ఉపాధ్యాయులందరూ, నూరు రూపాయలు తక్కువ లేకుండా నెల జీతాన్ని సంపాదిస్తున్నారని నేడు లోక్‌సభలో డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి తెలియజేశారు.

శ్రీ విభూతి మిశ్రా, మరికొందరు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ ఈ జీతంమొత్తం అంత సంతృప్తికరమైనది కాదనీ, ప్రభుత్వం ఉపాధ్యాయుల హోదాను, స్థాయిని అభివృద్ధి చేయడానికి తన ప్రయత్నాలు కొనసాగిస్తున్నదనీ ఆయన అన్నారు.

ఉపాధ్యాయుల జీతాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వంనుంచి నూటికి 50 వంతుల సహాయాన్ని పొందవచ్చునని కూడా ఆయన తెలియజేశారు.

ఈ సహాయం ప్రణాళికా కేటాయింపులకు లోబడే వుండగలదని ఆయన చెప్పారు.

లేఖలు

ఓరియంటల్ కాలేజీ అధ్యాపకుల వేతనాలు

ఆర్యా,

సెకండరీస్కూళ్ళ ఉపాధ్యాయులకు ఆర్ట్సు కాలేజీల అధ్యాపకులకు, మూడు నాలుగు సంవత్సరాలకు పూర్వమే వేతనాలను అభివృద్ధిచేసి అందరికంటె ఆలస్యంగా 1963 ఏప్రిల్‌నుంచి వర్తించే విధంగా ఓరియంటల్ కాలేజీ అధ్యాపకుల వేతనాలను సవరిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన జి. ఓ. దేశభాష, శాస్త్రాల అభివృద్ధికే పెద్ద గొడ్డలిపెట్టుగా ఉన్నది.

వెనుకటి సంవత్సరాలనుండి తమకు రాగలవనుకొన్న వేతనాల వ్యత్యాసపు సొమ్ములు కూడా వీరికి దక్కకపోవడం కడు శోచనీయమైన విషయం. బ్రిటిష్ ప్రభుత్వంనాటి నుండి ఆర్ట్సు కాలేజీలకు ఓరియంటల్ కాలేజీలకు గల భేదభావంగాని, డిగ్రీహోల్డర్లకు — టైటిలు హోల్డర్లకు—అన్యాయంగా వేతనాలలో కల్పింపబడిన వ్యత్యాసం గాని, స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ప్రప్రథమంగా వేతనాలను సవరించిన ఇంతకాలానికి కూడా ఈ జి. ఓ. లో తొలగింపక పోగా, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల మధ్యగల తేడాకూడా (తెలంగాణాలో ఇంతకంటె వేతనాలు హెచ్చుగాగలవని జి. ఓ. లోనే వున్నది) మామూలుగా కొనసాగడం సమంజసంగాదు.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో సిసలైన జాతీయ కళాశాలలుగా విలసిల్లిన ఓరియంటల్ కళాశాలలకు హైస్కూళ్ళకంటే తక్కువ ప్రతిపత్తిని కలుగజేయడం అత్యంత విచారకరం.

ఆర్ట్సు కాలేజీలలో ఎం. ఏ. డిగ్రీకల లెక్చరర్లకు యు. జి. సి. స్కేలు రు. 200 —500 వున్నూ, ప్రిన్సిపాల్‌కు రు. 500 పైగా ను వేతనాలు లభిస్తూండగా, ఓరియంటల్ కాలేజీలో లెక్చరర్‌కు ప్రిన్సిపాల్‌కు ఒకే వేతనం రు. 130—250 గా ఇప్పుడు నిర్ణయించడం అన్యాయంగా ఉన్నది. సెకండరీస్కూళ్ళలో ఒకటవగ్రేడు పండితుల కిచ్చే ఈ వేతనం పొందడానికి ఎం. ఏ. డిగ్రీ హోల్డర్లు ఓరియంటల్ కాలేజీలకు ఇకముందు ఎలా వస్తారో ప్రభుత్వమునకే తెలియాలి.

ఓరియంటల్ టైటిలు కలవారు ప్రయివేటు అనుబంధ కళాశాలలలో ఎం. ఏ. డిగ్రీ హోల్డరుతో సమానంగా వేతనం పొందుతూండగా, గవర్నమెంటు కాలేజీలలో మాత్రం వారిని రెండవగ్రేడు లెక్చరర్లుగా ఒక కేటగిరి కల్పించి తక్కువ రకపు స్కేలు అమలు పరిచారు. ఆ ఓరియంటల్ టైటిలు గలవారే ఓరియంటల్ కాలేజీలలో లెక్చరర్‌గాఉంటే అంతకంటే తక్కువ రు. 85—175 న్ను, ప్రిన్సిపాల్‌గాఉంటే రు. 100—200 న్ను వేతనాలుగా నిర్ణయించడం అత్యంత విషాదకరం. వీరిపద్ధ విద్యనభ్యసించిన టైటిలు హోల్డరు సెకండరీస్కూలులో ఒకటవగ్రేడు పండితుడయితే వచ్చే వేతనమే (రు. 135—250) ఇంతకంటెమెరుగుకావడంవల్ల ఈతక్కువ వేతనాలకోసం దేశభాషా శాస్త్రాధ్యాపకులు ఈ కళాశాలలకు ఇకముందు ఎలా ఆకర్షింపబడతారో ప్రభుత్వమే ఆలోచించాలి. డిగ్రీహోల్డరుకు సయితం భాషాబోధచేసే పండితులకు ఈ విధమయిన మరీ తక్కువ రకపు వేతనాలు నిర్ణయింపబూనడం ప్రాచీన విద్యల భవిష్యత్తుకే ప్రతిబంధకమని స్పష్టమవుతున్నది.

ఆర్ట్సు కాలేజీ ప్రిన్సిపాల్ వేతనంమాట అటుంచి, సెకండరీస్కూలు హెడ్మాస్టరు వేతనం రు. 180 — 350 కంటె కూడా తక్కువగా ఓరియంటల్ కాలేజీ ప్రిన్సిపాల్ వేతనం నిర్ణయించడం మరీ విచిత్రంగా ఉంది.

ఓరియంటల్ టైటిలుతో లెక్చరర్‌గాఉన్న వారిలో నాలుగవవంతు వారిని సీనియర్లుగాను, తక్కినవారిని జూనియర్లుగాను విభజించి, వేతనాలలో వ్యత్యాసం చూపడం చూడగా, ఎక్కడికక్కడ విభజించి పాలించు సూత్రం ఇంకా అమలుజరుపబడుతూనే ఉన్నదని తెల్లమవుతున్నది.

సెకండరీ స్కూళ్ళలో పనిచేసే పండితులకు సహితం తక్కువ వేతనాలు అమలు పరచటంవల్లను, పై స్కేలు పొందడానికి మెట్రిక్ పరీక్ష నిబంధన విధించడం మూలంగాను, ఓరియంటల్ టైటిలు పరీక్షలు చదివేవారి సంఖ్య నానాటికీ క్షీణించిపోయింది. చాలాకాలం క్రిందటనే అన్నిరకాల సెకండరీ స్కూళ్ళలోను దేశభాషలు బోధించే పండితుల కొరత తీవ్రంగా ఏర్పడింది. ఈ సంగతి ప్రభుత్వం గమనించికూడా ఆ లోటును భర్తీ చేయడానికి తగు ప్రయత్నం చెయ్యకపోగా అంతగానో—ఇంతగానో ఏదోవిధంగా పండితులను సృష్టిస్తూ, ప్రభుత్వమునకు ఉపకరిస్తున్న ఓరియంటల్ కాలేజీలకు హైస్కూళ్ళకంటే తక్కువ స్థాయి కల్పించడం సాధారణ విద్యాభివృద్ధికి సయితం ఆటంకమేనని చెప్పవలసి ఉంది.

కేంద్ర సంస్కృత విద్యాసంస్థ అభివృద్ధిగాని, సాహిత్య అకాడమీల భవిష్యత్తుగాని సమర్థులైన భాషాశాస్త్ర సాహిత్య వేత్తలపైన ఆధారపడివుంది. అట్టివారిని తయారుచేసే సంస్థలు ఓరియంటల్ కాలేజీలనే సంగతి ప్రభుత్వం విస్మరించరాదు.

తక్కువ వేతనాలతో జీవించలేక ఇప్పటికే కొందరు అధ్యాపకులు ఓరియంటల్ కాలేజీలు విడిచి వెళ్ళిపోయారు. క్రొత్తవారెవరూ ఈ పదవులకు ఆశపడటం లేదు. ఇప్పుడు పనిచేస్తున్న అధ్యాపకులుసైతం ఈ క్రొత్తవేతనాలు చూసి నిస్పృహ చెందారు. ఈ విషయాలన్నీ పరిశీలించి చూడగా, సంస్కృత గ్రంథాలమాట అటుంచి తెలుగు గ్రంథాలకు సైతం అర్థవివరణ చేయగల పండితులు త్వరలోనే కరువైపోవడం — తద్వారా ఓరియంటల్ కాలేజీలు మూతబడిపోవడం రాబోవు పరిణామంగా గోచరిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ అంతటా రెండు మూడు పందల సంఖ్యకు మాత్రమే పరిమితమై ఉన్న ఓరియంటల్ కాలేజీ అధ్యాపకుల వేతనాలు (తక్కిన ఆర్ట్సు కాలేజీలతో సమానంగా) హెచ్చుగా ఇచ్చినంతమాత్రాన ప్రభుత్వమునకు భరింప శక్యముకాని భారం మీదపడేదీ కూడా లేదు. ఒకవేళ ఏ సహ్మాసాంసమైనా భారమయితే, దేశంలో ఏర్పడిన భాషా పండితుల కొరత నివారణ దృష్ట్యా, దానిని భరించడం ప్రభుత్వమున కంత కష్టం కాజాలదు.

కాపున ఈ విషయాలన్నీ పునఃపరిశీలించి, డిగ్రీహోల్డర్లకు టైటిల్ హోల్డర్లకు ఎలాంటి భేదం కల్పించకుండా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకంతకు ఏకంగా వర్తించేటట్లు యు. జి. సి. సిఫార్సు ప్రకారం ఆర్ట్సు కాలేజీల ప్రిన్సిపాల్‌కు లెక్చరర్లకు ఇచ్చే వేతనాలనే ఓరియంటల్ కాలేజీల ప్రిన్సిపాల్‌కు, లెక్చరర్లకు వర్తింపచేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

లే॥ యేటి భానుమూర్తి..
ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ విద్యాపరిషత్,
విజయవాడ.

'అమెరికా విదేశ సహాయంలో కోత విధించరాదు'

హారిమన్ ప్రకటన

రోచెస్టర్, ఆగస్టు 28:— అమెరికా విదేశ సహాయకార్యక్రమానికి కేటాయించిన మొత్తంలో పెద్దయెత్తున కాంగ్రెస్ ప్రతినిధులసభ కోత విధించడం కమ్యూనిస్టులకు సహాయకారి కాగలదని అమెరికా ఉప విదేశాంగమంత్రి హారిమన్ ప్రకటించారు. ప్రపంచ ప్రతిష్ఠ చర్చ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ, కమ్యూనిస్టు దురాక్రమణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో "విదేశ సహాయ కార్యక్రమం" ప్రధానమైనపాత్ర వహిస్తున్నదని హారిమన్ వివరించారు. కాంగ్రెస్ ప్రతినిధుల సభ నిర్ణయం సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కు ఆనందాన్ని కలిగించి ఉండగలదని అన్నారు.

విదేశ సహాయ కార్యక్రమానికు ప్రెసిడెంట్ కెన్నెడీ, కేటాయించిన 410 కోట్ల డాలర్లలోను మొత్తంమీద 110 కోట్ల వరకు కోత విధిస్తూ కాంగ్రెస్ ప్రతినిధులసభ తీర్మానించిన విషయం తెలిసిందే.

ఆయుర్వేద ఫార్మసీల సంఘం సమావేశం

విజయవాడ, ఆగస్టు 28:— ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మసీలసంఘ సర్వసభ్య సమావేశం మొన్న సోమవారంనాడు సార్వస్వతుడఁడపాలో ఆయుర్వేదాచార్య శ్రీ శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతన జరిగింది.

డ్రగ్స్ అండ్ కాస్మటిక్సు చట్టంలో ఆయుర్వేద ఔషధములను చేర్చకూడదనీ, అల్లోపతీని యెడల ఫార్మసీలు అభివృద్ధి చెందడానికి కేంద్రప్రభుత్వానికి ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. కేంద్రప్రభుత్వం పంపిన ఆయుర్వేద ఫార్మకోపియా ప్రశ్నావళికి సమాధానం పంపుటకు కార్యదర్శికి అధికారమిచ్చారు.

శ్రీయుతులు కంభంమెట్టు విష్ణువర్ధనరావు, యు. ఎస్. మోహన్, చక్రవర్తుల నరసింహాచార్యులు, బృందావనం వెంకటనారాయణాచార్యులు రామకృష్ణమాచార్యులు, పుల్లాపంతులగౌరయ్య, దూటుగుంట రాధాకృష్ణమూర్తి, యం. కె. కృష్ణమూర్తి ప్రభృతులు ఈ సమావేశానికి హాజరైనారు.

హైదరాబాద్, ఆగస్టు 27:— కనిగిరి తాలూకా నాన్‌గెజిటెడ్ ఆఫీసర్ల సంఘసర్వసభ్య సమావేశం ప్రభుత్వ సెకండరీశిక్షణ పాఠశాల హెడ్మాష్టరు శ్రీ సి. నాగభూషణం అధ్యక్షతన ఇటీవల జరిగింది.

మాణిక్య వీణ

"సత్యంబ్రూయాత్, ప్రియంబ్రూయాత్ న బ్రూయాత్ సత్య మప్రియమ్" అన్న దొక సూక్తి.

నిజం చెప్పాలి. ప్రియముగా చెప్పాలి. సత్యమైనా సరే అప్రియం చెప్పరాదు.

అలాగే ప్రియమని అబద్ధం చెప్పకూడదని అందుతోనే తెలుస్తుంది.

ఏదో ఒకటి కుండబద్దలు కొట్టినట్లు చెప్తున్నానని ఎదిరి మనసును నొప్పించే మాటలు మాట్లాడటం ఎప్పుడూ నాగరకత కాదు.

ఎంత నిర్మొహమాటంగా మాటలాడగల శక్తి కునే వ్యక్తి అయినా, ఒకరి విషయంలో అలా ఉండగలడేమోకాని తన సంగతి వచ్చేసరికి అలా ఎలాగూ ఉండలేడు.

ఎదిరిమనస్సు నొప్పించడం సులువుగా తోచినా తనదాకా వచ్చేసరికి, తనమనస్సు చివుక్కుమంటుంటే దేవా అనుకునేసరికి తాను వెనుకంజవేయవలసొస్తుంది.

అలాంటిది ఇతరుల విషయంలో పాటిస్తే, మంచిదే కదా!

"ఒరు లేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు, తా నొరుల కవి సేయకునికి పరాయణము పరమధర్మపథములకెల్లన్" అన్నారు పెద్దలు.

ఇతరులు ఏవిచేస్తే తన మనసుకు కష్టం వేస్తుందో, అవి ఇతరులకు తాను చేయకూడదు. అంతకంటె పరోధర్మం ఏం కావాలి?

అలాగే ఏదీ తొందరపడి చేయకూడదు, అనకూడదు అన్నారొకరు.

"సహసా విదధీత న క్రియాం, అవివేకః పరమాపదాం పదం, వృణుతే హి విమృశ్యకారిణం గుణలుబ్ధాః స్వయమేవ సంపదః."

ఏదీ త్వరపడి చేయరాదు. అవిమృశ్యకారిత్వం ఆపదలకు మూలం. ఆలోచించి పనిచేసేవానిని అన్ని సంపదలూ వరిస్తాయి సుమీ.

ఇది చేతలకే కాక మాటలకూ అన్వయించేదే. ఏదో తోచింది తోచినట్లు వెనువెంటనే ఏదో చెప్పివేయవలెనని మొదలుపెడితే అనాలోచితంగా మాటలు వెడలిపోగలవు.

ఆలోచించినప్పుడు పూర్వాపరాలు సరైనను కాదని తోచవచ్చు.

వాని ఫలితం తా నూహించినట్లు ఉండదని తెలియవచ్చు.

నే నేదీ మనసులో ఉంచుకోనని ఏదో ఒకటి అనేవారివలెనే, నే నేదీ దాచనని గబాలున అని వేసేవారూ తర్వాత విచారించే పరిస్థితి ఏర్పడవచ్చు.

ఆ తర్వాత విచారించీ, ఆ గుణిభిలపెట్టుకొన్నవల్ల వచ్చే ప్రయోజనం కానరాదు.

ఈ విషయం బాగా ఎరిగినవా రెప్పుడూ త్వరపడి ఏదీ తెల్పి చెప్పరు.

అలాగే ఏదో గబగబా చేసివేయరు.

ఎవరిని నొప్పించేట్లు ఏదో ఉప్పుదుప్పట్లు చెప్పుకున్నారు అనివేయరు.

ఆలాంటివారి కోవలో చేరడం కాస్త అప్పటికి ఒకవిధంగా ఇతరులకు తోచినా నెమ్మదిగా వారి మాటమీదనే జనం మక్కువ చూపుతారు.

ఇంతదాకా మదరాసు ముఖ్యమంత్రిగా ఉంటూ ఇప్పుడు పదవి వదలివేయబోతున్న కామరాజ్‌గారిని విలేఖరులు ప్రశ్నించారు.

మీ 'పార్కలాం' జాతీయం చేస్తారా అని.

నిజాని కది జాతి కందరకూ చెందవలసిన మాటే.

"చూతాం" అనడం ఉదాసీనభావద్యోతకం కాదు.

అలాగే ఏదీ తేల్చకుండా వాన్నాలన్న ఉద్దేశానికి సూచకం కాదు.

ఏదీ చేయను పొమ్మనేందు కది ప్రతీక కాదు.

కాస్త ఆలోచించి, ముందు వెనుకలు చూచి గాని ఏమీ చెప్పలే నన్నందుకే అది గుర్తు.

ఏదో చెప్పగానే తా నేదో ఎలా తేల్చడం?

ఆ మాట ఆయన సాక్షిగా ఇటీవలి రాజకీయ రంగంలో చలామణి అవుతున్నది.

ఇందులో నిజానికి దిక్కులేనంత ధూర్తదృష్టి అదీ కానవస్తుంది.

ఏదో ఏదీ తేల్చలేని సంశయాత్మతో, డోలాయమాన మనస్కతో ఆ మాట అనడానికి కారణమైతే దాని కంత పరువం రాదు.

కొందరు సంశయాత్ము లలా అనడం కలదు.

ఎంతకూ ఏదీ చెప్పకుండా చూతాం, చూతాం అని గడిపివేయడం, ఏదో కాలమే ఆ సమస్యకు పరిష్కారమార్గం కల్పిస్తుందేమోనని ఎదురు చూడడం ధీరలక్షణం కాదు.

అలాంటివా రనే ఆ మాటకు అర్థమే వేరు.

చాలామంది ముఖ్యంగా అధికారంలో ఉన్నవారు తా మేదీ నాన్నమన్నది తెలియజేయాలని ఒక మాట అనగానే ఏదో అనివేస్తారు.

అలాంటివారు అలా అన్నతర్వాత, అందుకు విరుద్ధంగా ఎన్ని అంశాలు వెలువడినా, తర్వాత తెలిసివచ్చినా వారు అన్నాం కదా అని తమ మాట మీదే నిలువవలసి రావచ్చు.

ఆలా అన్యాయం జరుగమూ వచ్చు.

అందుకనే దేనిని సమగ్రంగా పరిశీలించేదాకా "పార్కలాం" అన్న సమాధానమే సర్వోత్తమం అనిపిస్తుంది.

అదేమాట ఎదిరిని అనవసరంగా ఆశగొల్పి మోసపుచ్చే ఉద్దేశంతో అంటే మటుకు నింద్యమే అవుతుంది.

ఇక్కడ అలాంటి దేదీ లేదు కనుకనే మంచిదిగా పరిగణిత మవుతున్నది.

ముఖ్యంగా ప్రజాజీవనానికి సంబంధించిన వ్యవహారాలలో విరివిగా పాల్గొనేవారు ఇలాంటి పద్ధతే అవలంబిస్తే అందరకూ మంచిదే.

ఎంత ఆలస్యమైనా అసలు న్యాయం చేకూరుతుందన్న ఆశైనా ఉంటుంది.

ఏ మాటయినా దాని వెనుకఉన్న ఉద్దేశాన్ని బట్టి ఉంటుంది.

అది సదుద్దేశంగా ఉన్నంతవరకూ ఆ మాటకు ధోకా లేదు.

ఆదే "పార్కలాం" అన్న మాటను అంత ప్రచారంలోకి తెచ్చింది.

—విశ్వం

చిత్ర సమీక్ష :

పునర్జన్మ

ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్సువారు ఎన్నో ఉత్తమ చిత్రాన్ని అందచేశారు. చిత్రం యొక్క విజయం చాలావరకు కథను ఎన్నుకోవడం మీద ఆధారపడి వుంటుంది. స్వయంగా రచయిత కూడా కనుక దర్శకులు ప్రత్యగాత్మ గారిసిషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకొంటూ వుంటారు.

హృదయాలకు హత్తుకొనే కథ లభించిన తర్వాత దర్శకులు దానికి మెరుగులు దిద్దడంలో తన కళానైపుణ్యాన్ని వెలిబుచ్చవచ్చు. కథ సరి అయినది లేనప్పుడు దర్శకుని కృషి గాలిలో పోరాటం మాత్రమే అవుతుంది. ప్రత్యగాత్మ గారు హిందీలో గుల్షన్ నందాగారు రచించిన కథ స్వీకరించి, ఎంతో చక్కగా దాన్ని వెండి తెరకు తీసుకురాగలిగారు.

మంచి కథ అన్నప్పుడు—ప్రేక్షకులను రంజింప చేసేది మాత్రమే కాకుండా అందులో పాల్గొనే నటీనటులు తమ అభినయ కౌశలాన్ని నిరూపించుకొనేందుకు తగిన పాత్రలు కూడా అవసరం. ఈ చిత్రంలో పాత్రలు గోపి (నాగేశ్వరరావు), రాధ (కృష్ణకుమారి), జాగీర్దార్ (గుమ్మడి), వాసంతి (వాసంతి)—ఇవి ముఖ్యంగా వారి వారి అభినయ కౌశలానికి నిలువుటద్దాలుగా నిలిచినాయి.

వీటికితోడు సంభాషణలు, పాటలు, చక్కటివి సమకూడినాయి. సంగీత దర్శకత్వం ఒకటి రెండు పాటల్లో ముఖ్యంగా తేనె సోనలు చిందించ కలిగింది. చలపతిరావుగారినీ సందర్భంలో అభినందించాలి. సెల్వరాజ్ కెమెరా, జి. వి. సుబ్బారావుగారి కళాదర్శకత్వం...తక్కినవాటితోపాటే చేసినట్లుగా రూపొందాయి. శ్రీశ్రీగారు రచించిన "ఎవరవో, నీవెవరవో... నారాయణ రెడ్డి గారి "నాగానం...నాప్రాణం" దాశరథి గారి 'పూలు విరిసెను—తేనె కురిసెను' అన్న పాటలు ముత్యాల మూటలుగా రూపొందినాయి.

చిత్రంలో ఇతివృత్తం త్యాగపూరితమైన ఒక నర్తకి జీవితగాథ... శీలానికి కళంకం రాకుండా, నృత్యంతో పలువురిని మెప్పించి వచ్చిన సొమ్ము తల్లిదండ్రులకుఅప్పగిస్తున్న నర్తకి రాధ.పవిత్ర జీవితంకోసం హృదయం లోలోపల గగ్గోలు పడుతూ వుండేది.

ఒక జాగీర్దారు కుమారుడు గోపి చిత్రకారుడు. అతనిప్రపంచం శిల్పం, గానం, నృత్యం. అలాటి పరిస్థితిలో అతని మతి చలించింది. ఒక సౌందర్యవతి, నృత్యగానాలవల్ల మాత్రమే అతడు తిరిగి స్థిమితం పొందగలడనే సలహా చెప్పారు డాక్టర్లు. రాధ ఆ పవిత్ర సేవను అంగీకరించింది. కృతకృత్యురాలైంది. ఆసమయంలో గోపి ఆమెకు మంగళసూత్రం కట్టాడు. 'భార్య' అని సంబోధించాడు.

అతనికి పిచ్చికుదిరిం దామెసేవలో. చీకటి తొలగి వెలుగు ప్రసరించింది. కాని ఆమె కా వెలుగులో నిలిచి నృత్యంచేసే అవకాశం లేకపోయింది. గోపికి పిచ్చిని గురించిన వివరాలు తెలియచేయవద్దన్నారు డాక్టర్లు. అందువల్ల రాధకు గోపిని దర్శించే అవకాశమే లేకపోయింది పాపం. ఆ దీనస్థితిలో ఆశలన్నీ దూసుకొని వెళ్ళిపోయింది తన ఇంటికి. చివరకు భర్తను కలుసుకో కలుగుతుంది—సినిమా సాంప్రదాయం ప్రకారం.

కథలో గోపిపాత్ర నాగేశ్వరరావు నటనకు మాత్రమే కాకుండా, రాధపాత్ర పోషణక్కూడా ఎంతో అవకాశం కల్పించింది. ఉదాత్తమైన, ఉజ్జ్వలమైన సన్నివేశాలతో, కరుణారసపూరితమైన ఘట్టాలతో నడిచినాయి ఆ పాత్రలు. దర్శకులు, నటుల సన్నివేశాలను స్వంతంగా పంతరించుకోకలిగారు. కథాప్రారంభం —గోపికి పిచ్చిపోయి తెలివి వచ్చిన సన్నివేశం— సమర్థతతో నిర్వహించబడినాయి; హాస్యం పరిమితంగా వుండటమే కాకుండా కథకు దూరంగా వుండి, గమనానికి నేరం చెయ్యలేదు. నాగేశ్వరరావు ప్రతిభ ద్విగుణీకృతంగా గోచరించింది. చిత్రం చక్కటి కళాఖండంగా అవతరించింది.

—రావూరు



మంగళవారంనాడు ఆగాపురం (హైదరాబాద్)లో కూలిపోయిన రెండు అంతస్తుల సత్రం శిథిలాలు. హుస్సేన్‌సాహెబ్‌దర్గాకు చేరివున్న ఈ సత్రం కూలిపోయినప్పుడు నలుగురు వ్యక్తులు మరణించారు

కృష్ణపై వంతెన

(1 వ పేజీ తరువాయి)

మన రాష్ట్రంలో కృష్ణానదిపై ఇది మూడవ వంతెనగా పరిగణించబడుతున్నది. ఒకటి విజయవాడ వద్ద, రెండవది నాగార్జునసాగర్ డాం వద్ద ఉన్నవి.

రంగాపురం వద్ద వంతెన నిర్మాణంతో హైదరాబాద్—మైసూరు మధ్య మరింత దగ్గిర రహదారి, కాశ్మీర్—కన్యాకుమారిని కలిపే జాతీయ రహదారి సౌకర్యాలు ఏర్పడినవి.

శ్రీ బూర్గుల రామకృష్ణారావు 1959 ఏప్రిల్ 6 న ఈ వంతెనకు శంకుస్థాపన జరిపారు. వంతెన నిర్మాణం పని ప్రారంభించిన పిమ్మట, నీటి ప్రవాహవడి వంటి వాటిని తిరిగి పరిశీలించి వంతెన నిడివిని మరొక 120 అడుగులకు పొడిగించడం జరిగింది. వంతెన పొడవు 3086 అడుగుల, ఆరు అంగుళాలు. వంతెన వెడల్పు 24 అడుగులు.

హైవేస్ చీఫ్ ఇంజినీర్ శ్రీ శాయోజీరావు స్వాగతోపన్యాసంలో హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అవతరించిన తర్వాత, హైదరాబాద్—కర్నూలు మధ్య మరింతగా రాకపోకలు పెరిగినవని, దానితో ఈ వంతెనల నిర్మాణం జరగవలసిన అవసరం ఎంతైనా పెరిగిందని అన్నారు.

1960 లో కర్నూలువద్ద తుంగభద్రపై రోడ్డు బ్రిడ్జిని నిర్మించారని, తర్వాత రంగాపురం సమీపాన కృష్ణానదిపై ఈ వంతెన కట్టాలని నిర్ణయించారని పేర్కొన్నారు. జాతీయ రహదారిని మళ్ళించవలసి వచ్చినదని, కొత్తమళ్ళింపు రోడ్డు రంగాపురం, జంకలపల్లి, ఐత్పలపాడు, యుదవల్లి, ఫుట్నూరు మీదుగా పోతుందనీ, దీని పొడవు 30 మైళ్ళ నాలుగు ఫర్లాంగులని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణానికి ఖర్చు రు. 25 లక్షలు. ఈరోడ్డుపై ఇంకా రెండు చిన్న వంతెనలను కట్టవలసి ఉన్నదని, త్వరలో అపని పూర్తి కాగలదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాకపోకలకు ఎట్టి అవరోధం లేకుండా, ఆ వాగులపై తాత్కాలిక ఏర్పాట్లు చేయబడినవన్నారు. ఈ రోడ్డు, సికిందరాబాద్—ద్రోణాచలం రైల్వే లైనును 119 వ మైలువద్ద క్రాస్ చేస్తుంది. అక్కడ ఒక లెవెల్ క్రాసింగును కట్టవలసి వస్తుందనీ, ఆ పని కూడా రైల్వేల ఆధ్వర్యాన కొద్ది మాసాలలో పూర్తికాగలదని, ఆ తర్వాత సరాసరి రవాణాకు ఎట్టి ఇబ్బంది ఉండదనిపేర్కొన్నారు.

ఇండియా ప్రభుత్వ డిప్యూటీ బ్రిడ్జిస్ ఆఫీసర్ శ్రీ బి. బల్వంత్‌రావు కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రసంగిస్తూ రోడ్డు రవాణా ప్రాధాన్యాన్ని వివరించారు.

మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్తు ఛైర్మన్ శ్రీ కె. రామచంద్రారెడ్డి, కర్నూలు జిల్లాపరిషత్తు ఛైర్మన్ శ్రీ ఎస్. సుబ్బారెడ్డి, మహబూబ్‌నగర్ కలెక్టర్ శ్రీ దస్తగిర్ కురేషి, శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, శ్రీ డి. కె. సత్యారెడ్డి ప్రభృతులు హాజరైనారు.

పెకింగ్ అభిమానులైన కమ్యూనిస్టుల చర్యలు

ప్రభుత్వం శ్రద్ధగా గమనిస్తున్నదని లోకసభలో హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 28 :—

పశ్చిమబెంగాల్ సరిహద్దుప్రాంతాలలోగల పెకింగ్ అనుకూల కమ్యూనిస్టుల కార్యకలాపాలను ప్రభుత్వం ఒక కంట కనిపెట్టి చూస్తున్నదని అవసరమైనపుడు తగిన చర్య తీసుకుంటున్నదని నేడు లోకసభలో హోంశాఖమంత్రి శ్రీలాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటించారు.

శ్రీ పి. ఆర్. చక్రవర్తి, డాక్టర్ సంఘ్వీ ప్రభృతులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ, ఈ కమ్యూనిస్టులు మామూలుగా చైనీయుల విధానాలకు అనుకూలంగావుండేవిషయాలను వీరు ప్రచారం చేస్తూవుంటారని, కొందర్ని అరెస్టు చేశారనీ, ఆయన చెప్పారు.

జాతీయ సమితి తీర్మానాన్ని దేశంలోని కమ్యూనిస్టులు అందరూ ఆమోదించారని, భారత కమ్యూనిస్టు పార్టీలో పెకింగ్ అనుకూలురు ప్రతికూలురు అనే వర్గాలు లేవనే విషయం ప్రభుత్వానికి తెలుసునా అని శ్రీ ఆనందన్‌నంబియార్ (కమ్యూనిస్టు) ప్రశ్నించారు.

శ్రీ ఆనందన్ నంబియార్ తెలియజేసినట్లుగా వుంటే బాగావుంటుందని ప్రభుత్వం భావించినప్పటికీ, దురదృష్టవశాత్తూ, పరిస్థితి అలా వుండలేదని, భారతకమ్యూనిస్టుపార్టీ ఆమోదించిన తీర్మానంతో పూర్తిగా ఏకీభవించని, కొందరు 'క్రామేడులు' ఇంకా ఉన్నారని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాలులోని డార్జిలింగ్‌లో ఇతర ప్రాంతాలలోకన్నా పెకింగ్‌అనుకూలురైన కమ్యూనిస్టుల కార్యకలాపాలు ఎక్కువగా ఉన్నమాట వాస్తవమేనని శ్రీ ఎస్. ఆర్. ఘోష్ కు సమాధానంగా శ్రీ శాస్త్రి తెలియజేశారు.

పెకింగ్ అనుకూలురు చేసే ప్రచారాన్ని ఎదుర్కొనడానికి అనధికార్లు, యితర రాజకీయ పక్షాలవారు కృషి చేయాలనీ, ప్రభుత్వం కూడా తన విధిని నిర్వర్తించగలదని, మరొక ప్రశ్నకు సమాధానంచెప్తూ తెలియజేశారు.

పశ్చిమ బెంగాలులోని కమ్యూనిస్టు పార్టీలో పెకింగ్ అనుకూలురైనవారు ఎక్కువగా ఉన్నారనే విషయాన్ని ఇండియాకు వ్యతిరేకంగా తన సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి పశ్చిమ బెంగాలును ప్రధాన స్థావరంగా చేసుకోవాలనుకుంటున్న విషయాన్ని ప్రస్తావించి, ఇందుకు కాలింపాగ్, కలకత్తాలలోను గల చైనావారి బూటకపు దుకాణాలను ఇతర సంస్థలను తొలగించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటున్నదా ? అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

అందుకు సమాధానం చెప్తూ చైనా అనుకూల విధానాలను బలపరిచేవారు, చైనా నాయకత్వం క్రింద పనిచేస్తున్నారని తాను భావించడం లేదని, అది తన అభిప్రాయమనీ అదిపూర్తిగా నిజంకాక పోవచ్చుననీ శ్రీ శాస్త్రి వివరించారు.

ఆ యా ప్రాంతాలలో నివసించే చైనావారు వీరికి సలహాలు యిస్తూవున్నారనే విషయాన్ని ఆయన ప్రస్తావించి అలాంటిఅభిప్రాయాలు కలిగివున్న భారత వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగించేవారు అక్కడ ఎవరూ లేరని ఆయన అన్నారు.

మనకుఅనుమానంగల చైనీయులు డిటెన్షన్‌లో ఉన్నారనీ, బయటవున్న చైనీయులు ప్రమాదం కలుగజేసేవారని ప్రభుత్వం భావించడంలేదని శ్రీ శాస్త్రి చెప్పారు.

అస్సాంలో చైనా దూకాణాలు చాలా మూసివేశారని, పశ్చిమ బెంగాలులోని చైనా దుకాణాలు కూడా చాలావరకు మూసివేశారనీ, శ్రీ శాస్త్రి చెప్పారు.

విదేశీ విమానాలపై తీవ్ర చర్యలు

(1 వ పేజీ తరువాయి)

కాబట్టి అక్కడ యుద్ధవిమానాలు లేవనీ సరిహద్దుకు సమీపంలోనే అగర్తాలా వున్నదని, ఈ రెండుకారణాలవల్ల పాక్ విమానాలపై చర్యలు తీసికోలేదని రక్షణమంత్రి వివరించారు. పాక్ విమానాలు చాల్రకిందుగా ఎగరడం ఇండియాను రెచ్చగొట్టడానికేనని స్పష్టంచేశారు.

అగర్తాలావైపు తూర్పుపాకిస్తాన్‌లోని మైనామతినుండి రెండు జెట్‌విమానాలు వచ్చినవని మైనామతివద్ద పెద్దఎత్తున యుద్ధవిమానాలు కేంద్రీకరించారని కలకత్తా పత్రికలు ప్రకటించిన వార్తను రక్షణమంత్రి దృష్టికి శ్రీ యస్. రంజన్. బెనర్జీ తీసికొని వచ్చారు.

కార్మికులకు భద్రత

[1 వ పేజీ తరువాయి]

1923 కార్మికుల నష్టపరిహార చట్టం క్రిందగాని, 1948 కార్మికుల ప్రభుత్వ భీమా చట్టంక్రిందగాని ఒక కార్మికుడు తగుప్రయోజనం పొందుతున్నా, లేకపోయినా కష్టతగాత్రులైన కార్మికులందరికీ ఈ బిల్లు క్రింద సమాన ప్రాతిపదికపై పరిహారం చెల్లించబడుతుంది.

ఈ బిల్లుప్రకారం యజమానులు నిర్బంధ భీమాక్రింద చెల్లించవలసిన ప్రీమియములు ప్రతి 3 నెలల కొకసారి వసూలు చేయబడతాయి. సంవత్సరంలో యే మూడు నెలల్లోనైనా కార్మికులకు చెల్లించే మొత్తం జీతం 1500 రూపాయలకు తక్కువగాఉన్న చిన్నసంస్థలకు ఈ నిర్బంధ భీమా వర్తించదు.

కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ బిల్లును ప్రవేశపెడుతూ ఆ యా సంస్థలలో తాత్కాలికంగా పనిచేసే కార్మికులకు కూడా నష్టపరిహారం పొందే అవకాశాన్ని ఈ బిల్లు కల్పించగలదని అన్నారు. అయితే గాయపడిన సమయంలో నెలరోజులకంటె తక్కువ సర్వీసు గలిగిఉన్న తాత్కాలిక సిబ్బందికి మాత్రం పరిహారం చెల్లించవలసిన బాధ్యత యజమానికి ఉండదు. అయినప్పటికీ ఈ బిల్లు క్రింద ఏర్పాటు చెయ్యబడే నిధినుంచి గాయపడిన తాత్కాలిక పనివారికి ప్రభుత్వమే తగునష్టపరిహారం చెల్లించగలదని ఆయన వివరించారు.

వెనుకబడిన తరగతులకు ప్రభుత్వోద్యోగాలు

ఆర్థిక ప్రాతిపదికపై కేటాయించడానికి మైసూరునిర్ణయం

బెంగుళూరు, ఆగస్టు 28:— వెనుకబడిన తరగతులవారికి ప్రభుత్వోద్యోగాలు కల్పించే విషయంలో కులాన్నిగాక వారి వారి ఆర్థిక, సాంఘిక స్థితిగతులను ప్రాతిపదికగా తీసుకొనడానికి మైసూరు ప్రభుత్వం నిర్ణయించింది. మైసూరు ప్రభుత్వం ఇట్టి నిర్ణయం గైకొనడం ఇటీవలి చరిత్రలో ఇదే ప్రథమం.

గోదావరి వరద

(1 వ పేజీ తరువాయి)

ఈ నాటివరద నీటిమట్టం ప్రమాద స్థాయికి 1.2 అడుగులు తక్కువగా ఉన్నది.

రాజమండ్రి వద్ద

రాజమండ్రి, ఆగస్టు 28:— ధవళేశ్వరం ఆనకట్టపై గత 24 గంటలలో గోదావరి వరద నీటిమట్టం 1.8 అడుగులు పెరిగింది. ఈ సాయంకాలం ఆనకట్టపై నీటిమట్టం 11 అడుగులు, రైల్వేవంతెనవద్ద 57 అడుగులు ఉన్నది.

వరద నిరోధక చర్యలను నిర్వహించే ఆఫీసర్లు ఈ ఉదయం తమ విధుల నిర్వహణకు పూనుకున్నారు.

నేపాల్ భద్రత ఇండియాకు క్షేమకరం

మహేంద్రరాజు గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 28:—

నేపాల్-ఇండియాల మధ్య పరస్పర స్నేహసంబంధాల ప్రాధాన్యతను గురించి నిన్నరాత్రి జరిగిన విందులో ప్రెసిడెంట్ రాధాకృష్ణన్, మహేంద్రరాజు నొక్కి చెప్పారు. రెండు దేశాలమధ్య చారిత్రక, భౌగోళిక, సాంస్కృతిక సంబంధాలు కలవని భారత నేపాల్ దేశాల మధ్యగల స్నేహానికి ఈ సంబంధాలే ప్రాతిపదిక అని డాక్టర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

నేపాల్, ఇండియాదేశాల సన్నిహిత సంబంధాలను ప్రస్తావించి, భారతదేశానికి నేపాల్ భద్రత ప్రధానమని డాక్టర్ రాధాకృష్ణన్ స్పష్టంచేశారు. రెండుదేశాలప్రజలు సుఖప్రదమైన జీవితాన్ని గడపడానికివీలుగా కృషిచేయాలనివిజ్ఞప్తిచేశారు.

ప్రపంచ శాంతిరక్షణ అవశ్యకతనుగురించి రెండుదేశాల రాజ్యాధినేతలు ప్రత్యేకంగా నొక్కి చెప్పారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఈ సందర్భంలో యింకా యిలా అన్నారు:

"నేపాల్ ఇండియాదేశాలు రెండు ఇరుగుపొరుగుదేశాలు. అందుచేత నేపాల్ భద్రత ఇండియాకుచాల ప్రధానం. నేపాల్ సుస్థిరంగా వుండడం ఇండియాకు క్షేమకరం".

"ప్రజలకు సాంఘిక, ఆర్థిక, మతస్వాతంత్ర్యాలను సమకూర్చినప్పటికీ ప్రపంచంలో శాంతిని రక్షించనంతకాలం ప్రయోజనంలేదు. బుద్ధభగవానుడు ప్రవచించిన మైత్రీభావం, భగవద్గీత బోధించిన స్నేహశీలత లేనిదే ప్రపంచ శాంతిరక్షణ అసాధ్యం".

నేపాల్ రాజా మహేంద్ర సమాధానమిస్తూ రెండురాజ్యకూటాలుగావిలిపోయిన ప్రపంచంలో ఇటీవల జరిగిన కొన్నిసంఘటనలు ఆశాజనకంగా వున్నవని, వీటిప్రాధాన్యతను తగ్గించరాదని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్తపరిస్థితిని క్రమంగా సడలించడంద్వారానే శాంతి, స్నేహవాతావరణాన్ని ఏర్పరచుటకు వీలుండగలదని స్పష్టంచేశారు.

భారతదేశం, శాంతికాముకులైన నాయకుల ఆధ్వర్యాన, ఈప్రాంతంలో స[illegible]ంతి ప్రయత్నాలను కొనసాగించగలదనే [illegible]శాభావాన్ని మహేంద్రరాజా వెలిబుచ్చారు. ఇండియా నేపాల్

[మిగతా 5 వ కాలంలో]

[8 వ కాలం తరువాయి]

దేశాలు శతాబ్దాల తరబడి శాంతి, స్నేహసంబంధాలు కలిగివున్నవని, రెండుదేశాలమధ్యగల వారిత్రక సంబంధాలను సుస్థిరం చేయడానికి ప్రయత్నించాలని విజ్ఞప్తిచేశారు.

రెండుస్వతంత్రరాజ్యాలమధ్య ఏర్పడేవివాదాలను గౌరవప్రదంగా పరిష్కరించుకోవడం సాధ్యంకాగలదని నేపాల్ దృఢంగా విశ్వసిస్తున్నదని మహేంద్రరాజా విశదంచేశారు. డాక్టర్ రాధాకృష్ణన్ స్వాగతవచనాలకు కృతజ్ఞతను వెలిబుచ్చుతూ మహేంద్రరాజా తనప్రసంగాన్ని ముగించారు.

విందుకు ప్రధాని నెహ్రూ, మంత్రులు, త్రివిధబలాధిపతులతోసహా 100 మంది అతిథులు హాజర్యారు.

పరమానందము

గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తీయండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థము నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తీయని తాజా పాలు రుచికరంగా మీగడంత చిక్కగా గట్టిపరచబడి నిండ తొణికిన లాడుతూంటుంది. కుటుంబంలో అందరికి ఇష్టమై శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!

అసలైన గొల్లభామ డబ్బాలకే మూతమీద ఎంబాస్ ముద్ర ఉంటుంది.

గమనిక : డబ్బా మూతను పూర్తిగా తీయండి. లోపల పాలను గాజు జాడి లోకో గిన్ని లోకో వంచండి.

గొల్లభామ మార్కు
పూర్తి మీగడగల తియ్యని గడ్డ పాలు
NESTLÉ
నెస్సల్ ఉత్పాదన
IWT-NP 2455(R)

మీ పొలంలో పాతు ఉంది

మీ పొలంలో ఫాస్ఫేటు కొరతను భర్తీచేస్తే ఫలసాయం తగినంతగా పెరుగుతుంది. కొథారీవారి 'గుఱ్ఱము' మార్కు సూపర్‌ఫాస్ఫేటు తప్పనిసరిగా కావలసిన ఫాస్ఫేటు మూల పదార్థాన్ని వరపరా చేస్తుంది. ఎక్కువగా పుష్టిని కల్గించే పదార్థాలు చేరి ఉండడంచేత ఇది మొక్కల వేళ్ళకు బలాన్ని కల్గించడానికి, మొక్కలు త్వరగా ఏపుగా పెరగడానికి, ఫలసాయం అనేక రెట్లు పెరగడానికి సహకరిస్తుంది.

కొథారీవారి సూపర్‌ఫాస్ఫేటు రేణువులుగా దొరుకుతుంది. ఇది గడ్డకట్టనివ్వదు. నిర్భయంగా నిల్వ చేయవచ్చు. నాగటిచాలుల్లో సులువుగా చేరి వృథాగా ఎగిరిపోనీయకుండా సమంగా చల్లడానికి సహకరిస్తుంది.

కొథారీవారి 'గుఱ్ఱము' మార్కు సూపర్‌ఫాస్ఫేటుతో మీ పొలంలోని అదనపు సౌభాగ్యాన్ని అనుభవించండి

తయారీ :
బ్లూ మౌంటెన్ ఎస్టేట్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
(ఓరియంటల్ బిల్డింగ్స్, ఆర్మీనియన్ స్ట్రీటు, మద్రాసు.)

పదవుల నుంచి వైదొలగుతున్న సీనియర్ మంత్రులు

ప్రధాని నెహ్రూ ప్రశంస

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 28:— పార్టీసేవకై కేంద్రంలోని సీనియర్ మంత్రులు కొందరు రాజీనామా ఇవ్వడానికి కారణభూతమైన పరిస్థితులను గురించి ప్రధాని నెహ్రూ నేడు తన సహచరమంత్రులతోచర్చించినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వానికి వెలుపల ఉండి ఇంతకంటె ప్రయోజనకరమైన కృషి సాగించడానికిగాను మంత్రులు ఐచ్ఛికంగా తమంత తామే రాజీనామాలు సమర్పించారని శ్రీ నెహ్రూ వివరించారు.

కామరాజ్ పథకాన్ని ఎ. ఐ. సి. సి. ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని గురించి ప్రస్తావించి కాంగ్రెస్ మంత్రులు ప్రస్తుతం గైకొన్న ఈ చర్య సంస్థ పునరుజ్జీవనానికి ఎంతైనా దోహదం చెయ్యగలదని శ్రీ నెహ్రూ వక్కాణించారు.

పార్టీసేవకై అధికారంనుంచి విడుదల చేయబడుతున్న తన సహచర మంత్రుల పరిపాలనా దక్షతను, వారు ఇంతవరకు సాగించిన కృషిని శ్రీ నెహ్రూ వేనోళ్ళ ప్రస్తుతించారు.

డాంగే సమ్మె బెదిరింపు

లూధియానా, ఆగస్టు 27:— పెరిగిపోయిన ధరలను, పన్నులను తగ్గించటంలో ప్రభుత్వం విఫలమయ్యేయెడల వచ్చే అక్టోబరునుంచి దేశవ్యాప్తంగా సమ్మెను ప్రారంభించవచ్చునని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. ఏ. డాంగే గతరాత్రి ఇక్కడ అన్నారు.

కోటిమంది సంతకాలతో సెప్టెంబరు 13 వ తేదీన భారత ప్రభుత్వానికి మహావిజ్ఞాపనపత్రం సమర్పించే సందర్భంలో పార్లమెంటు భవనం యెదుట జరిగే ప్రదర్శనాన్ని ప్రభుత్వం లక్ష్యపెట్టకపోయే యెడల సమ్మె జరుగవచ్చునని శ్రీ డాంగే అన్నారు.

గ—స్కేలా, ఆగస్టు 27:— రూర్కేలా కర్మాగారం లోని స్లాబింగ్ విభాగంలో పనిచేసే ఒక కార్మికుడు నిన్న సాయంత్రం క్రేన్‌క్రిందపడి చనిపోయినట్లు పోలీసులు ప్రకటించారు



అంబర్ పేట (హైదరాబాద్)లో మేయరు శ్రీమతి కుముదినీదేవి మంగళవారంనాడు గ్రు ఉపాధికల్పన కేంద్రానికి శంకుస్థాపన చేసినప్పటి చిత్రం

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 28:—

నిన్నటి క్లోజింగ్	33 52
నేటి ఓపెనింగ్	33.40

దేశభాషల అభివృద్ధి జరిగేవరకు ఇంగ్లీషునే వినియోగించాలి

ద్రవిడమున్నేట్రకజగం తీర్మానం

తంజావూరు, ఆగస్టు 27:— హిందీని బలవంతంగా జాతీయభాషగా బోధించడంవల్ల తమిళనాడు ప్రజలు రెండవతరగతి పౌరులయ్యే ప్రమాదం వున్నందున దీనికి వ్యతిరేకంగా తగిన చర్యలు తీసుకోవాలని ద్రవిడ మున్నేట్రకజగం ప్రాంతీయ మహాసభ సిఫార్సు చేసింది. ఈ సమావేశానికి అన్నాదురై ప్రభృతులు హాజరయ్యారు.

పార్లమెంటు ఆమోదించిన అధికార భాషల బిల్లు ఇతర ప్రాంతాల భాషల ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నదని, అందుచేత దేశంలో తమిళం, ఇతర ప్రాంతీయ భాషలు బాగా అభివృద్ధి అయ్యే వరకు ఇంగ్లీషు అధికార భాషగా కొనసాగించాలని కోరుతూ ఈ సమావేశం తీర్మానించింది.

సిస్నాహిమాల్ శిఖరారోహణ ప్రయత్నం

లక్నో, ఆగస్టు 28:— నేపాల్ ప్రాంతంలోని హిమాలయ పర్వతశిఖరం సిస్నాహిమాల్ శిఖరాన్ని అధిష్ఠించడానికి పశ్చిమ జర్మనీకి చెందిన నుగ్గురు పర్వతారోహకులు నిన్న వాయువ్యదిశగా బయలుదేరి వెళ్లారు.

కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం మంచి ఫలితాలను ఇస్తుంది

పశ్చిమ జర్మనీ టెలివిజన్ బృందం ఇంటర్వ్యూలో శ్రీ బక్షీ ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 28:— కాశ్మీర్ ప్రధాన మంత్రి పదవికి తాను రాజీనామా ఇవ్వడం ఎవరి ప్రోద్బలంపైనా జరిగింది కాదనీ, అందులో రాజకీయ ప్రయోజనాలకు కాదనీ, శ్రీ బక్షీ గులాం మహమ్మద్ నిన్న ఇక్కడ అన్నారు.

తాను అందరితోపాటుగానే, భారతదేశ ఐక్యతను, ప్రాదేశిక సమగ్రతను ముఖ్యంగా కాపాడేందుకై రాజీనామా చేశానని ఆయన అన్నారు.

శ్రీ బక్షీ ఇచ్చిన రాజీనామాను ఉపసంహరించుకోవాలని కోరుతూ, విద్యార్థులు తన ఇంటి ఎదుట ప్రదర్శనలు జరపగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన స్పష్టంగా చెప్పారు.

నేషనల్ కాన్ఫరెన్సు, భారత జాతీయ కాంగ్రెస్‌తో అనుబంధం కలిగి ఉండటంచేత 'కామరాజ పథకం' కాశ్మీర్‌కు కూడా వర్తిస్తుందని ఆయన అన్నారు.

అంతకుముందు ఆయన పశ్చిమ జర్మనీకి చెందిన టెలివిజన్ బృందంతో జరిపిన ఇంటర్వ్యూలో కాంగ్రెస్ కార్యవర్గంచేసిన తీర్మానం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు.

అస్సాం - తూర్పుపాకిస్తాన్‌ల మధ్య సరిహద్దు ఏర్పాటు సమస్య

లోకసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— అస్సాం, తూర్పు పాకిస్తాన్‌లమధ్య సరిహద్దును సత్వరం నిర్దేశించి ఆ ప్రాంతంలో గల 'లతీతిల్లా' గ్రామాల యాజమాన్యం ఇటో అటో తేల్చుకోవలసిందిగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వాన్ని మరోసారి కోరిందని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఆగస్టు 14న లతీతిల్లాలో కొన్ని ఇళ్ళపై పాకిస్తాన్ జెండాలు ఎగురవేయడాన్నిగురించి, మరొక సంఘటనను గురించి నిన్న తాను లోక్‌సభలో చేసినప్రకటనపై సభ్యులడిగినప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ సంఘటనలు వాస్తవమే అయినప్పటికీ ఈ గ్రామాలు ఇండియా అధికారసరిహద్దులోనే ఉండాలని పాకిస్తానీ అధికారులు అంగీకరిస్తూ సరిహద్దును నిర్దేశించడంమాత్రం అలాగే అట్టిపెట్టి ఉంచారని, కాని వారు ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించి అక్కడఉన్న భారత జాతీయుల కార్యకలాపాలలో జోక్యంకలిగించుకుంటున్నారని విపులీకరించారు.

పాకిస్తాన్‌నుంచి వచ్చిన ప్రజలే పాకిస్తాన్ జెండాలు ఎగురవేశారని, వారి బలవంతంవల్ల ఎవరో కొద్దిమంది కూడా ఆ జెండాలు ఎగురవేశారని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై కృశ్చేవ్ టిటోల ఒడంబడిక

బెల్‌గ్రేడ్, ఆగస్టు 28:—

ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై న. సోవియెట్-యుగోస్లావ్ సంబంధాలపైన శ్రీ కృశ్చేవ్, ప్రెసిడెంట్ టిటోలమధ్య ఒడంబడిక కుదిరిందని నిన్నరాత్రి యిక్కడ ప్రకటించబడింది.

బ్రియోనిలో మొన్న నిన్న శ్రీ కృశ్చేవ్‌కు, ప్రెసిడెంట్ టిటోకు మధ్య జరిగిన సంభాషణలపై వెలువడిన ప్రకటన రష్యా, యుగోస్లావియాలమధ్య అన్ని రంగాలలోను సంబంధాలను అభివృద్ధి చేసుకొనడానికి ప్రత్యేక ప్రాధాన్య మీయబడిందని తెలుపుతున్నది.

శాంతియుత సహజీవన విధానాన్ని అమలు జరుపడానికి సంబంధించిన సమస్యలను గురించి కూడా ఉభయులూ చర్చించారట.

శ్రీ వాజపేయయాజుల హరికథా కథనకౌశలం

శ్రీ నేతి లక్ష్మీనారాయణ భాగవతుల జోహార్లు

విజయవాడ, ఆగస్టు 28:— శ్రీ నేతి లక్ష్మీనారాయణభాగవతులు ఇలా వ్రాస్తున్నారు: "శ్రీ వాజపేయయాజులసుబ్బయ్యభాగవతులు అన్నగారు శ్రీ మదజ్జాడాదిభట్టనారాయణదాస సద్గురువర్యులను చిరకాలము సేవచేసి విద్యనార్జించి, గురుకటాక్షమును పొందినవారిలో ప్రధానశిష్యులు. వారివలననే నాకును శ్రీవారి వద్దకుచేరి గురుశుశ్రూషచేసి, విద్యాభ్యాసము చేయుభాగ్యము లభించినది. శ్రీ సుబ్బయ్య భాగవతులు అన్నగారు నేనుసహాధ్యాయులము. మా ఉభయులకు శ్రీ నారాయణదాససద్గురువర్యులు.

"రామాయణాది యక్షగానములుచెప్పి విద్యాభ్యాసముపూర్తి అయిన తరువాత శ్రీ గురుపాదులు మమ్ము "రామాయణసోదరులు" అని ఆశీర్వదించి వారే రచియించిన రామాయణాది యక్షగానములు పాడుచు, ఆడుచు, కాలము గడుపుచుండినభుక్తి, ముక్తి, లభించగలవని శలవిచ్చి హస్తమస్తక సంయోగముచేసి మమ్ము యింటికి పంపిరి.

"శ్రీగురుపాదుల యాజ్ఞప్రకారము ఉభయులముకలిసి కొంతకాలము రామాయణ గానముచేసితిమి. మాగురువర్యుల సంప్రదాయములో శ్రీ సుబ్బయ్యభాగవతులు అన్నగారు హరిదాసలక్షణములు అన్నియుకలవారు, సుందరమైన విగ్రహము, మధురగంభీరమైన గాత్రము, శ్రుతిపక్వమైన శారీరము, చక్కని లయ, మధురభావభరితమైన నృత్యము, "యోన్యత్యతిసేరజీ" పాట, మాటలు నవరసభరితమైన ఉపన్యాస చతురతతో వేలమంది శ్రోతలను మైకులులేని ఆ కాలమున ఆనందాబ్ధిలో ఓలలాడించిన మహామహుడు.

"శ్రీ గురుపాదులు రచించిన మార్కండేయలో "పున్నాగవరాళిరాగం మిశ్ర "బాలచంద్ర మౌళిపాదముద్విజక" యనుకీర్తన గురుపాదులు పాడిన తరువాత శ్రీ సుబ్బయ్యభాగవతులు అన్నగారు పాడవలసినదేగాని మరియేశిష్యునికి ఆమహాభాగ్యమబ్బలేదు. మాగురుపాదుల శిష్యపరంపరలో యిన్నిలక్షణములతో హరికథాగానముచేయువారు మరిలేరు. మా జ్యేష్ఠ కనిష్ఠన్యాయముగలదు, "భ్రాతాహతా దక్షిణబాహుభిన్నవ" అనునట్లు అన్నగారుపరమపదించినందుకు మిక్కిలి దుఃఖించుచు శ్రీ సుబ్బయ్యభాగవతులు అన్నగారి ఆత్మకు శాంతియును, మాతృసమానురాలగు వారి ధర్మపత్నికి దుఃఖోపశమనము కలిగించుగాకయని శ్రీ సీతారాములను ప్రార్థించుచున్నాను".

శ్రీ వాజపేయయాజుల సుబ్బయ్య భాగవతార్ సంగీత సాహిత్యసేవ

తాడేపల్లిగూడెం, ఆగస్టు 24:— శ్రీ వాజపేయాజుల సుబ్బయ్య భాగవతార్(86) యిక్కడకు సమీపమందున్న ఉంగుటూరు గ్రామంలో ఈ నెల 13 వ తేదీన స్వర్గస్థులైనారు. ఈయన ఆదిభట్ల నారాయణదాసుగారి ప్రియశిష్యులు. అనేకచోట్ల అనేక విధాలుగా ఘనంగా సన్మానం పొంది, అనేకమంది శిష్యులను తయారు చేశారు. ఈయనకు భార్య ఉన్నారు.

ఈయన కృషినిగుర్తించి వృద్ధాప్యంలో యిచ్చే పారితోషికంగా మొదట ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు నెలకు రు. 25 లు, తరువాత కేంద్ర శాస్త్రీయ పరిశోధన శాఖవారు నెలకు రు. 50 లు పారితోషికమిచ్చారు. తణుకులో జరిగిన ఆంధ్రనాటకకళాపరిషత్తు ఈయనను సన్మానించింది. స్థానిక లలితకళాసమితిలో గౌరవ జీవిత సభ్యుడు. జీవితాంతం వరకు సంగీత సాహిత్య కృషి అభిలాష విడువలేదు.

1959 వ సంవత్సరంలో ఆకాశవాణివారు ఆయన హరికథ ఫణితని రేపురికార్డుచేసి రేడియోలో ప్రసారం చేశారు. (వ. వి.)

దార్-ఉల్-సలాం కేసు:

అఖిల భారత మజ్లిస్ తరఫు 5వ సాక్షి క్రాసుపరీక్షసమాప్తం

హైదరాబాద్, ఆగస్టు 28:— దార్-ఉల్-సలాం కేసులో ఫస్టు అడిషనల్ చీఫ్ సిటీ సివిల్ కోర్టులో అఖిలభారత మజ్లిస్ తరఫు అయిదవ సాక్షి హాజీ మహమ్మద్ మసీకేసు క్రాసుపరీక్ష చేయడం నిన్న పూర్తి అయింది.

ముస్లిముల యోగక్షేమాల పరిరక్షణకోసం మొదట మజ్లిస్ స్థాపించబడిందని, మాజీ హైదరాబాద్ సంస్థానాన్ని ముస్లిం రాష్ట్రంగా కాపాడటమే మొకటి మజ్లిస్ రాజకీయ ఆశయమే, అయితే, నిబంధనావళి ననుసరించి దాని ఆశయ మేమిటో తనకు తెలియదని సాక్షి సమాధానమిచ్చారు.

ఆముదాలవలస సమితి ప్రాంతంలో క్షామ పరిస్థితులు

సత్వర సహాయానికి అభ్యర్థన

ఆముదాలవలస, ఆగస్టు 27:— ఆముదాలవలస సమితి యిటీవల జరిపిన సమితి సాధారణ సమావేశంలో సకాలంలో వర్షాలు లేకపోవుటచే వరి వుభాలు చాలావరకు కాలేదని, వరినారు మాడిపోవుతున్నదని ఆందోళన తెలియజేస్తూ తీర్మానం చేసింది. బ్లాకు ఏరియాలో వరిసాగు క్రిందగల 24,000 ఎకరాలలో సగంకూడా నేటికీ ఉభాలు కాలేదు.

వర్షంపై ఆధారపడిన 14,000 ఎకరములలో 28,00 ఎకరములు మాత్రమే వుభాలు జరిగినవి. 11,200 ఎకరములలో వర్షములు లేక దమ్ములు కాలేదు.

నారుమడులు నాశనమగుటచే ముందుముందు వుభాలు జరుగుననే ఆశలేదు. రైతులు ఈతీరని నష్టమునకు క్లేశమును పొందుచున్నారు. కావున వెంటనే ఆముదాలవలస సమితి ఏరియాను "క్షామప్రాంతంగా" ప్రకటించి, క్షామనివారణ పనులను ప్రారంభించవలసినదని, రైతులకు భూమిశిస్తు రెమిషన్ యిప్పించవలసిందని విజ్ఞప్తి చేయడమైనది.

ఒక్క ఆముదాలవలస బ్లాకు ఏరియాయేగాక, జిల్లా మొత్తము అంతయూ వర్షంపై ఆధారపడిన ప్రాంతాలలో వుభాలు కాలేదు.

ఉన్నత విద్యాభ్యాసానికి ప్రభుత్వ సహాయం

ఈ ఏడాదికి రు. 3.5 లక్షలు కేటాయింపు

హైదరాబాద్, ఆగస్టు 27:— తెలివితేటలుగల బాల బాలికల ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైనఆర్థికసహాయం చేయడానికిప్రభుత్వంనిర్ణయించింది. మూడువందల రూపాయలకు తక్కువ ఆదాయంవచ్చేవారి పిల్లలకుమొదటి డివిజన్లో ఉత్తీర్ణులైతేనూ, మొదటి డివిజన్‌లేని ఎందర్నాలుల్లో ... 60 మార్కులు సరాసరి వచ్చేనా ఈ సహాయం లభిస్తుంది.

పోస్టు మెట్రిక్ స్కాలరు షిప్పులు, పోస్టు—పి.యు. సి., పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులవిద్యార్థులకు ఇచ్చే స్కాలరు షిప్పులకు అవలంబించవలసిన పథకాన్ని ప్రభుత్వం రూపొందించింది.

ఈ సంవత్సరంలో ఈ పథకం అమలు జరపడానికి రు 3.50లక్షలు మంజూరు అయింది.

ఈ అవార్డులు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ నిర్వహించే పోటీ పరీక్షల ఫలితాలననుసరించి ఇవ్వబడతాయి.

ప్రతి సంవత్సరం పోస్టు పి. యు. సి., దశలో 300ల మందికి, పోస్టుగ్రాడ్యుయేట్‌దశలో 100మందికి ఈ అవార్డులు ఇవ్వబడతాయి.

జె ఇంజనీరింగ్ ఫ్యాక్టరీ కార్మికులు

సెప్టెంబరు 10 వ తేదీన సమ్మెచేయడానికి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 27:— జె ఇంజనీరింగ్ ఫ్యాక్టరీకార్మికులు సెప్టెంబరు పదవతేదీన నిరసన సూచకంగా సమ్మెచేయడానికి నిర్ణయించారని ఆ ఇంజనీరింగ్ పనివారల యూనియన్ అధ్యక్షుడు శ్రీ మహేంద్ర నేడు ఇక్కడ తెలియజేశారు. క్రమశిక్షణ నిబంధనావళిపై నిర్వాహకవర్గం సంతకంచేయలేదని కార్మికుల నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ మహేంద్ర విమర్శించారు.

మేనెలలో సంతకంచేసిన ఒడంబడికను నిర్వాహకవర్గం అమలుపరచలేదని యూనియన్ కార్యదర్శి శ్రీ ఏ. రాములు చెప్పారు.

భారత భూభాగంపై పాక్ విమానాలలో చైనీస్ ప్రయాణాలు

అభ్యంతరం చెప్పే హక్కు ఇండియాకు లేదట?

రావల్పిండి, ఆగస్టు 28:— చైనీస్ పౌరులు భారతభూభాగాలపై ముఖ్యంగా పాకిస్తాన్ అంతర్జాతీయ విమానాలలో పయనించకుండా వారించడానికి భారతప్రభుత్వానికి ఏమి హక్కున్నదని ఒక పాకిస్తాన్ అధికారవర్గంవారు నేడు ప్రశ్నించారు.

భారత భూభాగంపై చైనీస్ పౌరులు విమానాలలో ప్రయాణంచెయ్యకుండా వారించడానికి ఇండియా ప్రభుత్వ రవాణామంత్రిత్వశాఖ ఆలోచిస్తున్నట్లు భారతీయపత్రికలను ఉదహరిస్తూ, పాకిస్తానీ పత్రికలు ప్రకటించిన వార్తలపై వ్యాఖ్యానించిన సందర్భంలోనే పాకిస్తాన్ అధికారి పైవిధంగా అన్నారు.

ఈ విషయంలో యింతవరకు ఇండియా ప్రభుత్వం నుంచి ఏ విధమైన లేఖ అందలేదని, ఒకవేళ ఇండియా ప్రభుత్వం ఈ ధోరణిలో చర్య తీసుకోవడమే జరిగితే అది సక్రమచర్య కాబోదని కూడా ఈ అధికారి అన్నారు.

ఇండియాకు కెనడా ఆయుధ సహాయం

రెండుదేశాలమధ్య చర్చలు కొనసాగుతున్నవట

న్యూఢిల్లీ, ఆగస్టు 28:— ఇండియాకు అదనంగా కెనడానుండి ఆయుధ సహాయం లభించే అవకాశం కలదని తెలుస్తున్నది. ఇండియాలో ఉమ్మడి వైమానిక విన్యాసాలు ఒకవైపు జరుపడానికి సన్నాహాలు సాగిస్తూనే భారతదేశ రక్షణ శక్తిని పెంపొందించడానికి ఆయుధ సహాయాన్ని అందజేయాలని కెనడా భావిస్తున్నది.

ముఖ్యంగా పర్వత ప్రాంతాలలో పనికివచ్చే ఆయుధాలను కెనడా సరఫరా చేయవచ్చునట. భారతప్రభుత్వంచే పర్వత సైనిక డివిజన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది. కెనడా నుండి ఎంతవరకు సహాయం రాగలదో ఇంతవరకు నిర్ణయం కాలేదు.

తమకు కావలసిన ఆయుధాలు గురించి కెనడాకు భారత ప్రభుత్వం తెలియజేసిందని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. ప్రస్తుతం కెనడా ఇండియాల మధ్య ఆయుధ సహాయంపై సంప్రతింపులు జరుగుతున్నాయి. (నాఫెన్)

కావేరీ ప్రాంతంలో నూనె నిమిత్తం త్రవ్వకాలకు ఏర్పాట్లు

మద్రాసు, ఆగస్టు 28:— కావేరీ ప్రాంతంలో నూనె పరిశోధన నిమిత్తం త్రవ్వకాలు సాగించడానికి యంత్ర పరికరాలు సిద్ధంగా ఉన్నాయి. పట్టుకొట్టై వద్ద డ్రిల్లింగ్ యంత్రాలను నెలకొల్పారు. కారైకుడి ప్రాంతంలో నూనెనిమిత్తం సర్వే కొనసాగుతూ ఉంది.

ఈ ప్రాంతంలో బొగ్గు లభించే సూచనలు ఉన్నాయి. నైవేలీ వద్ద లభించే లిగ్నైటుకంటె ఈ బొగ్గు శ్రేష్ఠమయినది.

కలకత్తాలో బస్సుప్రమాదం

ముగ్గురు ప్రయాణీకుల మృతి

కలకత్తా, ఆగస్టు 28:— కలకత్తా ఉత్తర ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన ఒకప్రయాణీకులబస్సు కాశీపూర్‌రోడ్డుమీద గల లెవెల్ క్రాసింగ్‌వద్ద నేటి ఉదయం ఒక రైలువ్యాగెనుకు 'ఢీ'కొన్న కారణంగా జరిగిన ప్రమాదంలో ముగ్గురుప్రయాణీకులు మరణించారు. ఆరుగురుప్రయాణీకులు గాయపడ్డారు.

రష్యాచే ఫిన్లెండ్ నౌకల నిర్బంధం

హెల్సింకీ, ఆగస్టు 28:— ఫిన్లెండ్‌కు చెందిన రెండు ట్రాలర్ నౌకలు ఒక మోటారు పడవను సోవియెట్ యుద్ధనౌకలు నిర్బంధించాయి. సోవియెట్ యూనియన్ సరిహద్దు అనుకుని ఫిన్లండు నౌకలు వెళ్ళినందున వీటిని నిర్బంధించడం జరిగింది.

దామోదరలోయకార్పొరేషన్ నిర్మాణం ఖర్చుల పంపిణీ

సక్రమంగానే జరిగిందని మధ్యవర్తి శ్రీ బచ్చు జగన్నాధదాసు తీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 28:— దామోదరలోయ కార్పొరేషన్ డాంల నిర్మాణం ఖర్చుల విషయంలో బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలకూ, కేంద్ర ప్రభుత్వానికీ మధ్య వచ్చిన తగాదాను పరిష్కరించడానికి మధ్యవర్తిగా నియమితులైన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ బచ్చు జగన్నాథదాసు తీర్పును ప్రకటించారు.

లంబన తన తీర్పులో దామోదర్‌లోయ కార్పొరేషన్ చేసిన నిర్ణయం సరైనదే నన్నారు. ఆయా ప్రాజెక్టులవల్ల తమకు కలిగే లాభాలను అనుసరించి నిర్మాణ వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకోవాలని దామోదరలోయ కార్పొరేషన్ చట్టంలో నిర్దేశించబడింది. ఆ ప్రకారం 1958 నవంబరులో ఆచట్టంలోని 33 వ సెక్షన్ క్రింది నాలుగు డాంల నిర్మాణానికి సంబంధించి రు. 41.5 కోట్లను దామోదరలోయ కార్పొరేషన్ పంపిణీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ కేటాయింపులను ఆంగీకరించింది. కాని బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు అంగీకరించలేదు. అందుచేత ఈవివాదాన్ని దామోదరలోయ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 49 క్రింద సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మధ్యవర్తి పరిష్కారానికి పంపించారు.

ఈ వివారణలో బెంగుళూరులోను, న్యూఢిల్లీలోనూ, 32 రోజులపాటు విచారించారు. ఇరుపక్షాలకు చెందిన ప్రముఖులనేకమంది సాక్ష్యం ఇచ్చారు. శ్రీయుతులు పి. ఎస్. రావు, ఎ. బి. గంగూలై, కోసీ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీ దేవేష్ ముఖర్జీ ప్రభృతులు ఈ సాక్ష్యం ఇచ్చినవారిలో వున్నారు.

శ్రీ జగన్నాథదాసు తన తీర్పుపై 1963 ఆగస్టు 14 వ సంతకం చేశారు.



ఆగ్నేయ రైల్వే

చేపలు పట్టుట, గడ్డి కోయుట వగైరా హక్కుల వేలము

ఈ రైల్వే, వాల్తేరు (ఇంజనీరింగ్) డివిజన్‌లోని దిగువ తెల్పిన సెక్షన్లకు (1) రైల్వే స్థలంలో గడ్డి కోసుకొనుటకు, (2) రిజర్వాయర్లు, నూతులు, ఎక్స్ స్టేషన్ కమిటీ ఏరియాలు మినహా, రైల్వే హద్దుల వెంబడి తవ్వుడు గోతులనుండి నీరు తీసికొనుటకు, వాటిలో చేపలపట్టుటకు, (3) రైల్వే స్థలంలో ఉన్న చెట్ల పండ్లు కోసుకు, తీసుకు వెళ్ళుటకు హక్కులను కౌలుకిచ్చుటకు బహిరంగ వేలము జరుపబడును.

కౌలు కాలము 1—10—1963 నుంచి 30—6—1964 వరకు.

వరుస సం.	సెక్షన్	వేలంతేది టైము	వేలం జరుపబడు చోటు
1.	మైలు 3 ఆర్ (సహా) నుంచి ఖీంభోజా (మినహా) వరకు	19—9—1963 ఉ. 8 గం. లు	పి. డబ్ల్యు. ఐ. గారి ఆఫీసు, మహాసముంద్.
2.	ఖీంభోజ (సహా) నుంచి లఖ్నా (మినహా) వరకు	20—9—1963 సా. 4 గం. లు	ఖేరియార్ రోడ్డు రెస్టుహౌస్ వద్ద.
3.	లఖ్నా (సహా) నుంచి టిటిలాఘర్ (మినహా) వరకు	20—9—1963 సా. 4 గం. లు	డిటో
4.	టిటిలాఘర్ (సహా) నుంచి దొయ్‌కల్లు (మినహా) వరకు	21—9—1963 సా. 4 గం. లు	పి. డబ్ల్యు. ఐ. గారి ఆఫీసు, అంబదోలా.
5.	దొయ్‌కల్లు (సహా) నుంచి రాయఘడ (మినహా) వరకు	22—9—1963 ఉ. 11 గం. లకు	ఎ.యి.ఎన్.గారి ఆఫీసు, రాయఘడ.
6.	రాయఘడ (సహా) నుంచి పార్వతీపురం (మినహా) వరకు		
7.	పార్వతీపురం (సహా) నుంచి విజయనగరం (మినహా) వరకు	23—9—1963 ఉ. 11 గం. లకు	బొబ్బిలివద్ద 1,2 తరగతుల వెయిటింగ్‌హాలు.
8.	బొబ్బిలి (మినహా) నుంచి సాలూరు (సహా) వరకు		
9.	విజయనగరం (సహా) నుంచి తిలారు (మినహా) వరకు		
10.	తిలారు (సహా) నుంచి పలాస (మినహా) వరకు	18—9—1963 ఉ. 10—30 గం. లకు	అసిస్టెంట్ఇంజనీర్‌గారి ఆఫీసు, విజయనగరం.
11.	విజయనగరం (మినహా) నుంచి పెందుర్తి (సహా) వరకు		
12.	నౌపడ (మినహా) నుంచి గుణుపూరు (సహా) వరకు		
13.	పెందుర్తి (మినహా) నుంచి సింహాచలం (సహా) వరకు	20—9—1963 ఉ. 11 గం. లకు	అసిస్టెంట్ఇంజనీర్‌గారి ఆఫీసు, వాల్తేరు.
14.	ఎక్స్. సింహాచలం సహా వాల్తేరు సెక్షన్‌లోని బి. ఎన్. ఐ. టి. ఎన్. ఏరియానుంచి వాల్తేరుకు, మరియు, వాల్తేరునుంచి విశాఖపట్నం టౌన్ (సహా) వరకు		

గమనిక: పైన తెల్పిన సెక్షన్లనుంచి స్టేషన్‌యార్డులు మినహాయింపబడినవి.

హక్కులు మిక్కిలి హెచ్చుమొత్తము పాటపెట్టిన వారికి ఇవ్వబడును.

గెలుపొందిన పాటదారు పాట ముగిసిన వెంటనే పాట సొమ్మునందు 25% సెక్యూరిటీ డిపాజిటుక్రింద కట్టవలసి యుండును. కొనుగోలుదారు, అంగీకారపు తేదీనుంచి ఏడు పూర్తి రోజులలోపున పార్టీచేత జరుపబడవలసిన అగ్రిమెంటు స్టాంపు ఖరీదు, అగ్రిమెంటు ఫారముతో బాటు పాట పూర్తి మొత్తము ధరావతు చేయక తప్పినచో, ఈ సెక్యూరిటీ డిపాజిటు మొత్తము రైల్వేకు దఖలుపడును.

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్). వాల్తేరు.



ELEPHANT BRAND

బిర్లా జూట్ తివాసీలు

అందానికి మరియు ఉపయోగానికి

తయారుచేసినవారు:

బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,
జూట్ కార్పెట్సు & వెబ్బింగ్సు డిపార్టుమెంటు,
14, రాధా బజార్ సందు, కలకత్తా—1. ఫోన్: 22-9241/2/3. తంతి: JUTWEAVE

ఆంధ్ర, మద్రాసు, కేరళకు సెల్లింగ్ ఏజెంటులు:

మోడరన్ ట్రేడ్ ప్రమోటర్స్,

గాంధీనగర్, విజయవాడ—3. తంతి: PROMOTERS ఫోన్: 457.

42, అంగప్పనాయక వీధి, మద్రాసు—1. తంతి: JUTEMAT ఫోన్: 73718

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మా భవాని కాటన్, సిల్కు జంపకానాలకు, గట్టి చాయ దుప్పట్లకు కమీషన్ ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి.

శ్రీ ఉమా టెక్స్‌టైల్సు, భవాని పోస్టు (వయా) ఈరోడ్డు.

మా భవాని సిల్కు, కాటన్ జంపకానాలకు, దుప్పట్లకు ఆర్డర్లు సంపాదించడానికి అనుభవం ఉ కమీషన్ ఏజంట్లు కావలెను.

టి. కే. ఎస్. హేండ్‌లూం టెక్స్‌టైల్సు, భవాని పోస్టు, (వయా) ఈరోడ్డు.

పేరొందిన మా ఆర్టు సిల్కు, కాటన్ జంపకానాలకు, గట్టి చాయ దుప్పట్లకు ఆర్డర్లు సేకరించేనిమిత్తం ఏజంట్లుకావలెను. వివరములకు:

ఆర్. వి. వరదప్ప చెట్టియార్, కార్పెట్ మర్చంటు, భవాని పోస్టు, ఈరోడ్డు (వయా) ద. ఇండియా.

శిక్షణ పొందిన ఉపాధ్యాయిని కావలెను.

The Principal, Bangalore Montessori School. New pet, Palamaner, Chittoor Dt., A.P

కాకినాడలో బంగారు చినవెంకట్రావుగారి ధర్మసత్రంలో పనిచేయుటానికి గుమాస్తా కావలెను.

బి. వి. నరసింహారావు, ట్రస్టీ అద్దేపల్లిమార్వన్ — పాలకొల్లు ప. గో. జిల్లా.

యాదవ హైస్కూలు, పాతగుంటూరు గుంటూరు-1.

మా స్కూలునందు పనిచేయుటకు ఈదిగువ ఉపాధ్యాయులు కావలెను:
(1) తెలుగుపండితుడు—గ్రేడు 2.
(2) డ్రాయింగ్‌టీచరు.

పూర్తి అర్హతలు గలవారు అప్లికేషన్లు 5—9—'63 లోగా ఈ క్రింది అడ్రసుకు పంపవలెను.

కాదిసేడి సత్యనారాయణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంటు.

మృతి

శ్రీమతి డాక్టరు ఎ. రేవమ్మకృష్ణమ్మత్యాగరాజన్ గారు, ఆకస్మికముగ 26—8—63 వ తేదీ ఉ. 12-10 గం.కు వారి కిల్పాకు గార్డెన్స్ స్వగృహమునందు హృద్రోగమువలన స్వర్గస్థులయిరి.

దుఃఖితులయిన భర్త, బంధుమిత్రవర్గము.

టెండరు నోటీసు

అనంతపురంజిల్లా, హిందూపురం తా॥ గౌనివారిపల్లె పంచాయతీ

15—9—63 తేదీ యీ దిగువ కనబరచిన పనులకు సీలువేసిన టెండర్లు 3 గంటల లోపల పైకనబరచిన ఆఫీసుకు చేరవలెను. పనుల వివరము పంచాయతీ ఆఫీసువద్ద తెలుసుకొనవలెను.

(1) గౌనివారిపల్లి గ్రామము మజరా జక్కలచెరువు గ్రామములో మంచినీటి బావిని త్రవ్వించుటకు — మొత్తము ఎస్టిమేటు రూ. 3,000—

(2) కదిరి, పాలసముద్రము రోడ్డునుండి, కోటేవాండ్లపల్లి వద్దనుండి, భగవంతపల్లి ద్వారముగా పోయేరోడ్డు అభివృద్ధిచేయుట. మొత్తము ఎస్టిమేటు రూ. 5,000—

(3) గౌనివారిపల్లి గ్రామములో వీధులలో బండలు పరిపించుట—మొత్తము ఎస్టిమేటు రు. 2,000—

(4) గౌనివారిపల్లి గ్రామములో స్కూలు బిల్డింగు ఎక్స్‌టెన్షన్ రూము కట్టించుటకు ఎస్టిమేటు రూ. 2,500—

షరా:— పై కనబరచిన టెండరు మొత్తమునకు రూ. 100—కి రూ. 5 మేరకు డిపాజిట్టు టెండరు ఖాయపరిచిన తరువాత కట్టవలెను.

ఇట్లు,
శ్రీ రామచంద్రారెడ్డి,
పంచాయతీబోర్డు ప్రెసిడెంటు,
గౌనివారిపల్లి, 27—8—63.

అమ్మకము

పాత బిల్డింగ్ ఇంటిసామగ్రి అనగా, టేకు కొయ్య, ఇంటివాసములు, తలుపులు, కిటికీలు, పెంకులు, కడపబండలు, రాళ్ళు, జి. ఐ. సి. షీట్లు, దూలములు, టింబర్లు, ఇనుపసామగ్రి, పంకాలు, ఏ. సి. షీట్లు వగైరా సామగ్రి దిగువచోట అమ్మకమునకు దొరకును.

పాతమునిసిపల్ ఆఫీసు, విజయవాడ-1

పుస్తకములు

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6— ఎలెక్ట్రికల్ భాగము రు. 6, స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, మెకానిక్స్ గైడ్ రు. 5, అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ ఎం. ఇ. చింతగుంటపాలెం, బందరు పోస్టు (కృష్ణాజిల్లా).

ఏజంట్లు కావలెను

శాలలకు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రాబడి 500 —పైగా, బహుమతులు అదనం, శాంపిల్సు ఉచితం.

JINDALS, LUDHIANA

మా మేలిరకపు జంపకానాలకు, ఆర్టు సిల్కు షర్టింగులకు, నాణ్యమైన దుప్పట్లకు ఆర్డర్లు కాన్వాసు చేసేనిమిత్తం కమీషన్ ఏజంట్లు కావలెను. జాబులుఇంగ్లీషులో వ్రాయండి.

DEEPAK TEXTILES, Bhavani P.O. S. India.

ప్రముఖ చిత్రకారులచే డిజైను చేయబడిన 1964 ఆఫ్‌సెట్ క్యాలెండర్లు కాన్వాస్‌చేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. మంచి కమిషను. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి.

Sri Ambal Offset Printers, Post Box No. 85, Sivakasi.

టెండరు నోటీసులు

శ్రీకాకుళం మునిసిపాలిటి

1963—64 సం. నకు కావలసిన స్టేషనరీ సామానులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కమీషనరువారిచే 30—9—63 తేదీ సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడును. ప్రతి టెండరుదారుడును టెండరుతో రూ 50 ధరావత్తు చేర్చి పంపవలెను.

టెండరు దాఖలుచేయువారు మ్యునిసిపల్ ఆఫీసు ట్రజరీలో ఒకరూపాయి చెల్లించి పిదప టెండరుషరతులు పొందవచ్చును.

కమీషనరు.

మైలవరం పంచాయతీ, కృష్ణాజిల్లా

ఈ దిగువపనులకు సీలువేయబడిన టెండర్లు ది 2—9—63 తేదీ సాయంకాలం 4 గంటలకు (ఆఫీసుటైము)వర్కు మైలవరం పంచాయతీ ఆఫీసులో యీదిగువ సంతకముదారుచే స్వీకరింపబడును. టెండర్లు అదేరోజుసాయంకాలము 4—30 గంటలకు తెరువబడును. టెండరుతో పాటు యెస్టిమేటు మొత్తములో నూటికి రు 5 —లు చొ. న టెండరు ధరావతు చెల్లించి రసీదును టెండర్కు జతపర్చవలెను. ధరావతులేని టెండర్లు నిరాకరించబడును.

1. తోలుకోడురోడ్డుకు గ్రావెలుపని మట్టిపని. ఎస్టిమేటుమొత్తము రూ. 1200 —
2. ఇ. టి. రోడ్డునుండి గిలకలబావిరోడ్డుకు గ్రావెలు మట్టిపని. ఎస్టిమేటుమొత్తము రూ. 1050 —
3. పంచాయతీబావులకు దూలాలు, గిలకలు వేయుట. ఎస్టిమేటుమొత్తము రూ. 500 —
4. 3 వ వార్డులో కల్వర్టు రిపేరు ఎస్టిమేటుమొత్తం రూ. 180 —
5. ఎరుకలకాలనీరోడ్డు రిపేరు ఎస్టిమేటుమొత్తం రూ. 30 —

షరా: టెండరుషరతులు, మిగతావివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) వి.యం.యం. చిదంబరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు ప్రకటన

ఇరగవరం పంచాయతీ, తణుకుతాలూకా, పశ్చిమగోదావరిజిల్లా.

ఈ దిగువతెల్పిన పనికి రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి సీలువేసిన టెండర్లు పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే ది. 19—9—1963తేది సాయంకాలము 3గంటల వరకు పంచాయతీ ఆఫీసునందు స్వీకరించబడును. టెండర్లు అదేరోజుసాయంకాలము 3—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలుఫారము 1 కి రు 1—00 చొ. న చెల్లించి పొందవచ్చును. టెండరుషరతులు పనిచేయు కాలమందు తెలిసికొన వచ్చును.

పనివివరము: డి. యల్. కె. రోడ్డునుండి తెన్నేటి సత్యనారాయణగారు యింటి వర్కు మెటలురోడ్డు

ఎస్టిమేటు రూ. 3000 —
టెండరుడిపాజిట్టు రూ. 150 —

(సం) ఆర్. ప్రహ్లాదుడు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ప్రకటనలు

విశాఖపట్నం జిల్లా కోర్టులో

O.P. 38/1963

In the matter of the debts due to late Sukkuru Rama Rao (deceased)

1. బూర్లె చంద్రమ్మ, 2. కల్లూరి మహాలక్ష్మమ్మ, 3. రావాడ రామయ్యమ్మ—పిటీషనర్లు.

1. సుక్కురు జగన్నాథం, 2. యీ వెంకటరమణమ్మ—రెస్పాండెంట్లు.

ఇందువల్ల సమస్తమైనవారికి తెలియజేయునదేమనగా చనిపోయిన సుక్కురు రామారావుగారికి హిందూస్థాన్ షిప్‌యార్డువారివలన రావలసిన ప్రావిడెంటుఫండు మొత్తమున్ను, యిన్సూరెన్సు కంపెనీవారివలన రావలసిన మొత్తమున్ను వగైరా బాకీలు వసూలుచేసుకొనుటకు పిటీషనర్లు తమకుసక్సెషన్ సర్టిఫికెట్టు యిప్పించమని పై నంబరున పిటిషను దాఖలుచేసియున్నారు. ఎవరికైననూ ఆక్షేపణఉన్నచో పై కోర్టులో తే 3—9—63 పగలు 11 గం. కు హాజరయి మనవిచేసుకోవలెను.

వడమాని శ్రీరామమూర్తి, పిటిషనర్ల ఎడ్వొకేటు.

యీ దిగువ సంతకములుచేసిన 1 అన్నవరపు కోటయ్య, 2. కోడూరు రామబ్రహ్మంలున్నూ మరియుసూ 31—3—1963 లగాయతు మా షరంనుండి విడిపోయిన కోడూరునాగేంద్రం అనువారలము తెనాలి గ్రామములో జాయింటుగా 1946 సం. లగాయతు 31—3—1963 తేదీవరకును అన్నవరపుకోటయ్య అనుషరం పేరుతో జాయింటువ్యాపారమునుచేసియుంటిమి. మా జాయింటువ్యాపారములో ఆరంభమును రు 0—4—0 లున్నూ దరిమిలా వైదొలగువరకునూ రు 0—5—0 లు వాటా కలిగిన కోడూరు నాగేంద్రంగారు తమవాటా తాలూకు 31—3—1963 తేదీవరకును సక్రమముగా లెఖ్ఖలు తేల్చుకొని షరముతాలూక గుడ్‌విల్ క్రింద కూడా క్రమముయిన ప్రతిఫలమును మా వద్దనుండి పుచ్చుకొని వారి వాటానువదలుకొని పై షరంనుండి జాయింటు వ్యాపారమును విరమించుకొనుచూ మా యిద్దరి పేరిటకు 25—7—1963 న హక్కు విడుదలదస్తావేజుకూడా వ్రాయించి రిజిష్టరుచేసి యిచ్చియుండెను. సదరుషరమునకు రావలసిన, యివ్వవలసిన బాకీలు వగైరాలతో కోడూరు నాగేంద్రంగారికి 31—3—1963 తేదీలగాయతు యేవిధమైన సంబంధ బాధ్యతలులేవు. కాబట్టి పైషరం డిజాల్వు ఐనందున మా ఖాతాదారులు యీదిగువ సంతకములుచేసిన వారలతో సంప్రతింపుకొని వారియిష్టానుసారం తమఖాతాలను పరిష్కరించి రద్దుపరచుకొనవలెసినదనియున్నూ, అన్నవరపుకోటయ్య అన్న పేరుకలిగిన షరం ది 31—3—1963 తేదీతో డిజాల్వుచేయబడినదనియున్నూ పైషరంకు సంబంధించిన ఖాతాదారులకును తదితరులకును యిండియన్ పార్టనర్‌షిప్ యాక్టు 72 వ సెక్షన్ప్రకారం ప్రచురణచేయ డమైనది.

తెనాలి, 1. అన్నవరపు కోటయ్య
2. కోడూరు రామబ్రహ్మం

రేడియో

శుక్రవారం — ఆగస్టు 30
శా 1885 భాద్రపద శు

హైదరాబాద్ — ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని : సుబ్రహ్మణ్య స్తుతి, 6—55 సూక్తిముక్తావళి : ఖురాన్—ఏ—షెరీఫ్, 7—00 తె. వా., 7—15 గాంధి మార్గము, 7—30 టి. ఎన్. రాజరత్నంపిళ్లే : నాదస్వరం, 7—45 కె. మహమూద్‌బేగ్ తుమ్రీ, 8—15 దేశభక్తి పాటలు : వి. వసంత, బృందం, 8—30 కుకవల్లి మహాలింగం, మధ్యాహ్నం 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వా., 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 7—45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే). 9—45 కె. మహమూద్‌బేగ్ : తుమ్రీ, ఇలాహీ హాస్సేన్ : ఖయాల్.

హైదరాబాద్ — బి 80.4 మీ

మధ్యాహ్నం 12—10 వరకు : నిలయ విద్వాంసులు, 2—00 వాతావరణ సూచన, వయొలిన్ : నిలయవిద్వాంసులు, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 జయభేరి వాటిక (మద్రాస్‌నుండి రిలే), 7—45 హైదరాబాద్ ఎ వలె, 9—25 విరామ సంగీతం, 9—45 కుకవల్లి మహాలింగం.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—35 క్షీర విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—30 పెమునంచిప్రోలు పెదమస్తాన్ సాహెబ్ : క్లారినెట్, మధ్యాహ్నం 11—30 రాష్ట్రగానము, 11—40 పాఠ్యశాల పాఠశాలలకు, 12—10 భారతదేశం : వైభవాభాతం, 12—20 వాద్య సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి, 1—50 తె. వా., సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వా., 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము.7—30 జయభేరి రూపకం (మద్రాస్‌నుండి రిలే), 7—45 సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే), 9—25 స్వరతరంగిణి, 9—30 నిరంతరాస్ని : నాటిక, 9—45 బలిజేపల్లి లక్ష్మీకాంతకవి.

మద్రాసు ఎ. 416.7 మీ

ఉదయం 6—45 మంగళగానం, 7—00 గాంధీ అంజలి, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం 1—00 హిందుస్థానీ సంగీతం, రవిశంకర్ : సితార్, 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, 2—10 ఉన్నత పాఠశాలలకు, 2—40 విరామ సంగీతం, 2—45 పాఠశాలలకు (తెలుగు), సాయంత్రం 6—30 ... 7—45 [illegible] టి. ఎస్. కృష్ణన్ : వయొలిన్, మద్రాస్ ఎ. కణ్ణన్ : మృదంగం, 8—55 విరామ సంగీతం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, 9—45 సంగీతామృతం: టి. బృంద, టి. ముక్త 10—00 చిత్రగానం.

మద్రాసు బి 211.3 మీ

ఉదయం 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, మధ్యాహ్నం 1—40 గీతమంజరి, 1—50 తె. వా.,2—00 మధురగీతం, 2—10 మద్రాస్ ఎ వలె, సాయంత్రం 6—35 వి. పార్థసారథి, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 జయభేరి : రూపకం, 7—45 మద్రాస్ ఎ వలె.

రాజమండ్రిలో భారత సేవక్ సమాజ్ వార్షికోత్సవం

రాజమండ్రి, ఆగస్టు 24 :— భారత సేవక్ సమాజ్ రాజమండ్రి శాఖ ద్వాదశ వార్షికోత్సవం తూర్పు గోదావరిజిల్లా భారత సేవక్‌సమాజ్ చైర్మన్ శ్రీ క్రొవ్విడి లింగరాజు అధ్యక్షతను మున్సిపల్ కౌన్సిలు హాలులో జరిగింది.

మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎన్. వి. నరసింహం ప్రసంగిస్తూ, ప్రజలకు అనేక విధాల సేవచేస్తున్న భారత సేవక్‌సమాజ్‌లో అందరూ చేరి బలపరచాలని చెప్పారు.

సమాజ్ కన్వీనరు శ్రీ ఉండవిల్లి శంకర కోటేశ్వరరావు భారత సేవకసమాజ్ రాజమండ్రిలో సాగిస్తున్న వివిధకార్యక్రమాలనుగురించి చెప్పారు.

అధ్యక్షులు శ్రీ లింగరాజు పంచవర్ష ప్రణాళిక విజయానికి ప్రజలంతా భారతసేవక్ సమాజ్‌ను బలపరచడంద్వారా పాటుపడాలని చెప్పారు.

తూర్పు గోదావరిజిల్లా పౌర సమాచారశాఖోద్యోగులు శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి పంచాయతీ సమితి స్థాయిలోనూ, భారత సేవక్‌సమాజ్ ఏర్పాటయిన పని చెయ్యాలని చెప్పారు.

శ్రీ వతేఖానా భాస్కరరావు, శ్రీమతి తోలేటి శేషమ్మ కూడా ప్రసంగించిన తరువాత మెహర్ బాబా దళంవారు చైనా దురాక్రమణ బుర్రకథ చెప్పారు.

శ్రీ శంకర కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (మ. వి)

ఫోన్సు రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 24 :— ఫోన్సు రిక్రియేషను క్లబ్బు నాలుగవ వార్షికోత్సవము శ్రీ కె. నరసింహారావు (యుంజనీరింగు సూపరువైజరు ఫోన్సు, టెలిఫోను ఎక్సేంజి) అధ్యక్షతను జరిగింది. శ్రీ డి. మల్లికార్జునరావు (కార్యదర్శి) నివేదిక సమర్పించారు. కార్యనిర్వాహకవర్గం ఎన్నిక జరిగింది.

శ్రీయుతులు ఎ. నరసింహారావు (యుంజనీరింగు సూపరువైజరు ఫోన్సు), అధ్యక్షుడు డి. మల్లికార్జునరావు (ఉపాధ్యక్షులు), ఎన్. సత్యనారాయణ, ఆర్. రామయ్య, కె. యు. పరశురాం, ఎన్. శాంబశివరావు, వి. వి. నారాయణరావు, (కార్యదర్శులు). జె. నరసింహం (ఆడిటరు.)

ఈ సందర్భంలో ఆటల పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించబడినవి. గెలుపొందినవారికి శ్రీ కోలంగి సత్యనారాయణబాబు బహుమతులు ఇచ్చారు. శ్రీనివాస్ కేఫ్ లో విందు జరిగింది.

నారాయణపురంలో జరుగుతున్న పిప్పల్ సెమినార్లో గత శనివారంనాడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ బుడ్డల రామమూర్తి పార్టీవారు బుర్రకథ రూపంలో భగవద్గీతను గానంచేశారు. ఉప్పులూరు సత్యనారాయణ, మల్లికార్జునశర్మలు వంతపాడారు.

అష్టావధానికి ఘన సత్కారం

కాకినాడ, ఆగస్టు 20 :— కాకినాడ ఆంధ్ర కళాపరిషత్తు ఆధ్వర్యంలో స్థానికసూర్యకళామందిరములో శ్రీ సి. వి. సుబ్బన్న శతావధాని మొన్న అష్టావధానం చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ పి. శ్రీరామం సభకు అధ్యక్షత వహించారు. శ్రీచిలుకూరి పాపయ్యశాస్త్రి అష్టావధానవిధాన క్రమాలను విశదీకరించారు. కళాపరిషత్తు ప్రధాన కార్యదర్శి రమణ శ్రీ స్వాగతంచెప్పారు. జిల్లా ప్రోహిబిషన్ ఆఫీసరు శ్రీ గోటేటి సత్యనారాయణమూర్తి శతావధానిని సభకు పరిచయం చేశారు.

నిషిద్ధాక్షరికి శ్రీ ద్వివేది సత్యకవి, దత్తపదికి శివ శ్రీ బండారు తమ్మయ్య, సమస్యాపూర్తికి శ్రీ జ్ఞానానందకవి, వర్ణనకు శ్రీ పాలంకి గంగాధర శాస్త్రి, ఆశువుకు శ్రీ వేదుం రామచంద్రకీర్తి, పురాణపఠనమునకు శ్రీసోమంచిసూర్యనారాయణ శర్మ, అప్రస్తుత ప్రసంగమునకు శ్రీ కామఋషి సత్యనారాయణ వర్మ, శ్రీ దేవిత రామం గంటం పరీక్షకుడుగాను ఉన్నారు. మిగిడ నరసింహారెడ్డి ప్రభృతులు అవధానమును ప్రశంసించారు. శ్రీ రోళ్ల సీతారామయ్య నాయుడు అవధానిని దుశ్శాలువతో సత్కరించారు.

సంగీత కార్యక్రమం

సాయంకాలం కళా ప్రదర్శనలు జరిగాయి. ప్రాడ్ అండ్ పార్టీవారి ఆర్కెస్ట్రాతో సంగీత ప్రదర్శనం జరిగింది. మెడికల్ విద్యార్థి శ్రీ నాగభైరవు అప్పారావు పాటలు పాడారు. శ్రీ దామెర వరహాలు, శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహాచార్యులు శ్రీ కొచ్చర్లకోట సత్యనారాయణ, హాస్యాభినయం కావించారు. జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంటు లెఫ్టినెంట్ కర్నల్ డాక్టర్ పి. నారాయణరావు అధ్యక్షతను కళాకారులకు, పరిషత్తు సన్మానం చేసింది. శ్రీ కామఋషి సత్యనారాయణ వర్మ, శ్రీ కుసుమంచి పాపారావు ప్రసంగించారు. (ఎ. వి)

వ్యాసరచన పోటీలో విజేతలు

హైదరాబాద్, ఆగస్టు 28 :— స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా రాష్ట్ర సమాచార కేంద్రం నిర్వహించిన వ్యాసరచన పోటీలో శ్రీ ఆజిం ఎస్. ఖురేషీకి మొదటి బహుమతి, శ్రీ వి. సురేష్‌చంద్రప్రసాద్‌కు రెండవ బహుమతి వచ్చినట్లు ప్రకటింపబడింది.

ఈ పోటీలలో వివిధకళాశాలలకు చెందిన విద్యార్థులు మొత్తంయాభైఒక్కమంది పాల్గొన్నారు.

సింగరేణి కాలరీసులో ఫోన్ సౌకర్యం విస్తరణ

కొత్తగూడెం, ఆగస్టు 24 :— హైదరాబాదు టెలిగ్రాఫ్స్ డివిజనలు యింజనీరు శ్రీ వి. ఆర్. బాలసుబ్రహ్మణ్యం విజయవాడ సబ్ డివిజనలు అధికారి శ్రీ యజ్ఞనారాయణ శర్మ, యిక్కడకు విచ్చేశారు కొత్తగూడెం బొగ్గుగనుల కేంద్రం నుంచి రామగుండం మందమర్రి, మొదలగు బొగ్గుగనులను ట్రంకు టెలిఫోను ద్వారా కలుపుటకుగాను సింగరేణి కాలరీస్ అధికార్లతో యిక్కడ సంప్రతించారు.

కొత్తగూడెంలో సెంట్రలు ఎక్స్చేంజివుంచి రామగుండం, రామవరం, మొదలగు బొగ్గుగనుల ప్రాంతాలలో చిన్న కేంద్రాలు నెలకొల్పబడునని కొత్తగూడెంలో ప్రప్రథమంగా 300 టెలిఫోన్లు, ఆటోఎక్స్చేంజి ప్రారంభింపబడి పదిరోజులలో ట్రంకు లైన్సు కొత్తగూడెం విజయవాడలకు యివ్వబడగలవని ఆయన అన్నారు.

తొమ్మిది లైన్ల గల ప్రయివేటు ఆటో బాక్సు ఎక్సేంజిలు కూడా బొగ్గుగనుల ప్రాంతాలోనూ, బేరియం కెమికల్ కును, యివ్వబడగల వన్నారు.

భద్రాచలం, కొత్తగూడెం మధ్యగల ట్రంకు లైను భద్రాచలప్రాంత ఏజన్సీలో ట్రంకు టెలిఫోను సౌకర్యాలు పెంపొందించు విషయం టెలిగ్రాఫు డైరెక్టరు పొన్నుస్వామి జనరల్ ఆలోచనలోనున్నదరు. (మ. వి.)

శ్రీ రాజేంద్రాస్‌గుప్త మృతికిసంతాపం

రాజమండ్రి, ఆగస్టు 24 :— కలకత్తాలో మరణించిన సేన్ అండ్ పండిట్ జెనరల్ మేనేజర్ శ్రీ రాజస్థాన్ గుప్తాగారి గౌరవార్థం మొన్న రాజమండ్రిలోని సైకిలుషాపులన్నీ మూసివేశారు.

రాజమండ్రి సైకిల్ డీలర్ల సంఘ ఆధ్వర్యాన శ్రీపడాల రామిరెడ్డి అధ్యక్షతను జరిగిన ఒక సభలో శ్రీ గుప్త మరణం పట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ వారి ఆత్మకు చిర శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి సానుభూతి చూపిస్తూ తీర్మానించారు. పలువురు సభ్యులు స్వర్గీయ గుప్త గుణగణాలను ప్రశంసిస్తూ వారు దేశంలో సైకిళ్ల పరిశ్రమాభివృద్ధికి చేసినకృషి శ్లాఘిస్తూ ప్రసంగించారు.

శ్రీ గుప్త వయస్సు 68 ఏళ్ళు.

ఆశయాలకు సాఫల్యం అనుష్ఠానంవలనే

రొటేరియన్లకు హితవు

కాకినాడ, ఆగస్టు 23 :— రొటేరియన్లలో ఎవరైనా రోటరీ ముఖ్యసూత్రమయిన నిస్వార్థ సేవాధర్మాన్ని అనుసరిస్తున్నారా అని యిక్కడి ప్రిన్సిపల్ సబార్డినేట్‌జడ్జి శ్రీ రామచంద్రరాజు యిక్కడ రోటరీక్లబ్ సమావేశంలో ప్రశ్నించారు.

రొటేరియన్లలోని లాయర్లు, వైద్యులు, పేదలకు ఉచితంగా ఒక్కసారైనా సేవచేశారా అని అడిగారు. వ్యాపారస్థులు తమలాభాలను నిజాయితీగా నివేదిస్తున్నారా అన్నారు.

నేటి జీవితసమస్యలను గురించి ఆయన ప్రసంగిస్తూ, జాతీయ సమైక్యం వర్ణాంతర వివాహాల వల్లనే సాధ్యమని, వర్ణాంతర వివాహాలను శాసనం వల్ల నిర్బంధించాలని, ఆయన సూచించారు. మద్య నిషేధం వలెనే కేవలం శాసనంవలితాన్ని సాధించజాలదని ఇతర విధానాలుకూడ వ్యవస్థలో పరిణామాలు తీసుకురావాలని ఆయన సూచించారు.

సామర్లకోట సమితి ఉపాధ్యాయ సభ

కాకినాడ, ఆగస్టు 24 :— తూర్పు గోదావరి జిల్లాలోని సామర్లకోట పంచాయతీ సమితి ప్రాథమికోపాధ్యాయమహాసభ ఆటవల వేట్లపాలెం గ్రామములో జరిగింది. సభకు ప్రాంతీయ రీజనల్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. గోపాలకృష్ణన్ అధ్యక్షత వహిస్తూ, పాఠశాలలలో వస్తుప్రదర్శనశాలల ప్రాముఖ్యం గురించి చెప్పారు. తాము యూనిట్ పద్ధతులలో విద్యాపద్ధతులను గురించి ఆయన చెప్పారు. సామర్లకోట పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ చెలికాని వెంగళరావు సభా ప్రారంభోపన్యాసము కావించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి వస్తుప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం కావించారు. ఉదయం వేట్లపాలెం పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ కొండపల్లి కృష్ణమూర్తి జండాను ఎగురవేశారు.

ఉపాధ్యాయ యూనియన్ తరపున శ్రీ వింజమూరి సూర్యనారాయణమూర్తి విద్యాధికారులకు వినతిపత్రములు సమర్పించారు. రాష్ట్రపతి బహుమానవిజేతలైన శ్రీ కొరిపెల్ల వీరన్న చౌదరి శ్రీమతి బి. రాజవిజయమ్మ లను ఉపాధ్యాయులు సన్మానించారు. సామర్లకోట సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ సి. రామమోహనరావు శ్రీమతి కె. శేషరత్నమ్మ, శ్రీ భాగవతుల గౌరీనాథం, శ్రీ మిత్తింటి అన్నప్ప సోమయాజులు, శ్రీ మారెళ్ళపూడి వీరభద్రరావు, శ్రీ ఎం. పుత్ర సత్యశర్మ ప్రభృతులు ఉపన్యసించారు. ఉపాధ్యాయులు వినోద ప్రదర్శనలు గావించారు.

స్వర్ణోత్సవం

నాటి ఉదయం స్థానికసమితి ప్రాథమిక పాఠశాల సువర్ణోత్సవము సమితి అధ్యక్షులు శ్రీ చెలికాని వెంగళరావు అధ్యక్షతను జరిగింది. శ్రీ కొండపల్లి వెంకటరావు సభా ప్రారంభము గావించిరి. పాఠశాలపూర్వవిద్యార్థి శ్రీ పుట్టా రుద్రయ్య స్వర్ణోత్సవ నివేదికను సమర్పించిరి. శ్రీమతి కె. శేషరత్నమ్మ డా. జి.వి. ప్రధాన్, శ్రీ ఎ.జి. రామారావు శ్రీమారెళ్ళపూడి పుత్రసత్యశర్మ, శ్రీవింజమూరి సూర్యనారాయణ, శ్రీపి. రామకృష్ణ ప్రభృతులు పాఠశాల అభ్యున్నతిని ప్రస్తుతించారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. బుచ్చిరాజును సన్మానించారు. (మ.వి.)

నర్సాపురం న్యాయవాది మృతి

నర్సాపురం, ఆగస్టు 26:— ప్రముఖ న్యాయవాది, సంఘసంస్కర్త, రాజకీయ నాయకుడు శ్రీ నోరి నారాయణమూర్తి 22వ తేదీని ఆకస్మాత్తుగా మరణించారు.

శ్రీ నారాయణమూర్తి, మహిళా మండలికి సుమారు 50 వేల రూపాయల విలువైన భవనాలను సంపాదించారు. బీద సాదలకు హోమియోవైద్యం చేస్తుండేవారు. ఇటీవల తనకాలం పూర్తిగా సాంఘికకార్యాలకు వినియోగించారు. పట్టణంలో వివిధ పార్టీలవారు శ్రీ నారాయణమూర్తి మృతికి సంతాపం ప్రకటించారు.

శ్రీ నారాయణమూర్తికి సతీమణి ఉన్నారు.

శ్రీ ముదునూరి వీరరాఘవరాజు మృతికి సంతాపం

భీమవరం, ఆగస్టు 26:— భీమవరం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొత్తపల్లి నర్సరాజు అధ్యక్షతను కొంతమంది కాంగ్రెసు కార్యకర్తలు సమావేశమై, నిష్కళంక దేశభక్తుడు కాంగ్రెసుసేవకుడు, గ్రామపంచాయతీ అధ్యక్షులు, కోపల్లెమండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ముదునూరి వీరరాఘవరాజు హఠాన్మరణమునకు సంతాపం తెలియపరుస్తూ తీర్మానించారు.

వీరవాసరం మండలి కాంగ్రెసుసంఘం కూడా సంతాపసభ జరిపింది. (మ. వి)

కాంగ్రెసు సంస్థ ఎన్నికల నిర్వాహణకు అబ్జర్వర్ల నియామకం

విజయవాడ పట్టణ కాంగ్రెసు తీర్మానం

విజయవాడ, ఆగస్టు 27 :— విజయవాడ పట్టణకాంగ్రెసు కమిటీ కార్యవర్గ అత్యవసర సమావేశము, మండల కాంగ్రెసుకమిటీలఅధ్యక్ష, కార్యదర్శులసంయుక్త సమావేశము మరుసిళ్ల చిట్టి అధ్యక్షతను పట్టణ కాంగ్రెసు కార్యాలయములో నిన్న సాయంత్రము జరిగింది. ఈ క్రింది తీర్మానములను ఏకగ్రీవంగా ఆమోదించారు.

కాంగ్రెసు ఎన్నికల సక్రమ నిర్వహణకుగాను, డి. ఆర్. ఓ., ఏ. ఆర్. ఓ. తదితర ఎన్నికాధికారులను నియమించుటలోను, ఎన్నికలను నిర్వహించుటలోను తోడ్పడడానికి అబ్జర్వర్లను నియమించుటకు పట్టణకాంగ్రెసు అధ్యక్షులకు సంపూర్ణ అధికారమిచ్చారు.

సీనియర్ కాంగ్రెసు నాయకులు ప్రభుత్వ స్థానములను విడిచి పార్టీకార్యక్రమాన్ని చేయాలని వచ్చిన అఖిలభారత కాంగ్రెసు కమిటీచేసిన చరిత్రాత్మకమైన నిర్ణయానికి యీ సమావేశము వారు అభినందనలు తెలుపుతూ ప్రధానినెహ్రూ నివేదికలోని అంశములప్రకారం కాంగ్రెసుపార్టీ పునర్నిర్మాణకార్యక్రమాన్ని పటిష్ఠంగా కొనసాగించడానికి దీక్షబూనారు.

అఖిలభారత కాంగ్రెసుకమిటీ తరఫున విజయవాడ పట్టణములోని పదిమండలములలోను కాంగ్రెసు పార్టీ ఆర్గనైజేషన్ పటిష్ఠంగా చేయుటకును, వివిధరంగాలలోను సంఘటిత పరచుటకు గాను యీ దిగువ సభ్యులతో కూడిన కాంగ్రెసు ఆర్గనైజేషన్ కమిటీని యేర్పాటు చేశారు.

కాంగ్రెసు ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు: శ్రీయుతులు సిరిపురపు కోటేశ్వరరావు, పసుపులేటి అప్పలస్వామి, వాండ్రాశి పోతన్న(కన్వీనరు), పోతిన వెంకన్న, సయ్యద్ నూరుద్దీన్ సాహెబ్, కంచిపల్లి పద్మనాభం, రాచర్ల చంద్రశేఖరం, పోతిన చిన్నా, బొప్పా కొండలరావు, ఘుమ్మనేని వెంకటూచయ్య(ప్రధానకార్యదర్శి), వైడిపాటి అప్పలస్వామి, పెదర్ల సుబ్బయ్య, అబ్దుల్ అజీజ్ ఖాన్‌సాహెబ్, షేక్ దాదాసాహెబ్, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, పోతిన యల్లయ్య, కొలకలూరి కనకరాజు, అట్ల వెంకయ్య నాయుడు, యుద్ధపాటి హనుమంతరావు.

శ్రీ గోరా షష్టిపూర్తి సన్మాన సంఘం

విజయవాడ, ఆగస్టు 26:— శ్రీ గోరా షష్టిపూర్తి సన్మానసంఘ సమావేశం శ్రీ యల్. విరంజీవరావు అధ్యక్షతన విజయట్యుటోరియల్ కాలేజీలో నిన్న జరిగింది. సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లోని, వివిధప్రాంతాలకార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సమావేశ ప్రారంభంలో శ్రీ యల్. విరంజీవరావు రు 116 లు సన్మాననిధికి విరాళమిచ్చారు. శ్రీ సాహిరెడ్డి వెంకటేశ్వరరావు రు 116 విరాళం ప్రకటించారు.

శ్రీ గోరాకు షష్టిపూర్తి సన్మానం డిసెంబరు 1వ తేదీని విజయవాడలో జరుపుటకు తీర్మానించుచు, ఈసభకు శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ రామమనోహర్ లోహియా, డా: యస్. చంద్రశేఖర్‌లను ఆహ్వానించ దానికి నిర్ణయించారు.

అభినందనసంచిక ప్రచురించుటకు శ్రీ పి. వి. నాగేశ్వర్ కన్వీనర్‌గాను, శ్రీయుతులుఅంతటి నరసింహం, పాతూరి నాగభూషణం, సాగిరెడ్డి వెంకటేశ్వరరావు, యన్. వి. బ్రహ్మం, తుమ్మల గోపాలకృష్ణయ్య, అద్దెపల్లి పూర్ణచంద్రరావుగార్లు సభ్యులుగాను ఉపసంఘం ఏర్పాటు చేశారు.

"వికసించని కుసుమాలు" కృతిసమర్పణ

హైదరాబాద్, ఆగస్టు 24.—"ఆధునిక సాహిత్యం అనేక ముఖాల వికసిస్తున్నది వానిలో పేర్కొందగ్గది నవలారంగం. తెలుగులో నవల విస్తరిల్లినంతగా, పెంపొందినంతగా మరొక ప్రక్రియయేదీ వర్ధిల్లలేదు" అంటూ శ్రీ పోతుకూచి సాంబశివరావు యిటీవల జరిగిన వికసించని కుసుమాలు కృతిసమర్పణోత్సవసభకు అధ్యక్షత వహించిన సందర్భంలో ప్రసంగించారు.

శ్రీ సి. శేషగిరిరావు తామురచించిన "వికసించని కుసుమాలు" నవలికను తమగురుతుల్యులయిన శ్రీ వి. కేసరి హనుమాన్‌గారికి అంకితంచేశారు. సభ హాల్స్ ట్యుటోరియల్ కాలేజీలో జరిగింది.

ప్రచురణకర్తలు నాగార్జున బుక్ డిపో వారు స్వాగత మిచ్చారు. రచయిత శ్రీ సి. శేషగిరిరావు సత్కృందనాదులతో నూతన వస్త్రాలతో తమ కృతిని సమర్పించారు.

'వికసించని కుసుమాలు' నవలికను గురించి ఇతివృత్త, శిల్పకలనుగురించి శ్రీ 'ఉష శ్రీ' ప్రసంగించారు.

శ్రీ వి. కేసరి హనుమాన్ ఆశీఃపూర్వకంగా రచయిత కృషిని అభినందించి నూతన వస్త్రాలు సమర్పించారు.

వీరవాసరం హైస్కూలులో గాంధీజీ విగ్రహావిష్కరణ

వీరవాసరం, ఆగస్టు 21 :— శ్రీ మద్దాల రామకృష్ణమ్మ జిల్లా పరిషద్ఉన్నత పాఠశాలలో శ్రీ మంచెం సత్యనారాయణమూర్తి చే బహూకరింపబడిన గాంధీ విగ్రహమును మొన్న శ్రీ వీరవల్లి సుబ్బారావు ఆవిష్కరించారు. మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. నరసింహమూర్తి జాతీయ జెండా ఎగురవేశారు.

పాఠశాల ప్రధానదాత శ్రీ మద్దాల రామకృష్ణమ్మ ఈ పాఠశాలలో ప్రతి సంవత్సరం యెక్కువ మార్కులు సంపాదించిన విద్యార్థులకు మొదటబహుమతిగాను, ద్వితీయ బహుమతిగా అర్ధ నూటపదహారులు వాగ్దానంచేశారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ పొడారు కనకభూషణరావు, శ్రీమంచెం సత్యనారాయణమూర్తి, ప్రసంగించారు. శ్రీ కంచర్ల వెంకటేశ్వరావు వందన సమర్పణ చేశారు. (మ. వి)

ఎన్. జి. ఓ. ల సమస్యలు

సానుభూతితో పరిశీలించి సహాయం చెయ్యాలని గుంటూరుసభలో విజ్ఞాపన

గుంటూరు, ఆగస్టు 27:— "సివిల్ ఉద్యోగులు తమ నడవడికను గురించిన విధి నిషేధాలు, నియమ నిబంధనలు తామే రూపొందించుకొనడం వాంఛనీయం" అని విద్యాశాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. ఆదినారాయణ గుంటూరుజిల్లా నాన్ గెజెటెడ్ ఉద్యోగుల సంఘానికి మొన్న ప్రారంభోత్సవం చేస్తూ హితవు పలికారు. ఆయన అత్యయిక పరిస్థితిలో సివిల్ ఉద్యోగుల కర్తవ్యం గురించి కొన్ని సూచనలు చేశారు.

సభ ఏకా దండయ్యపంతులు హాలులో జరిగింది. సభకు రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. బి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. సంఘం కార్యదర్శి శ్రీ దక్షిణామూర్తి సభికులకు స్వాగతవాక్యాలు పలికారు.

రాష్ట్ర సంఘం ఆసోసియేటెడ్ ప్రెసిడెంటు శ్రీ జె. రాజారావు తన ప్రసంగంలో నాన్ గెజెటెడ్ ఉద్యోగుల కష్ట నిష్ఠూరాలను పేర్కొన్నారు. తమ సమస్యలపట్ల స్టాఫ్‌కౌన్సిల్స్ సానుభూతి లేకుండా వ్యవహరిస్తున్నవని వక్కాణించారు.

కరవుభత్యం, ఇంటి అద్దె, గృహవసతి, ఇన్సూరెన్సు స్కీము మున్నగు సౌకర్యాలనుగురించి తమ సంఘం కోర్కెలను అధ్యక్షుడు స్పష్టం చేశారు. నిర్బంధ పొదుపు పథకాన్ని విరమించి బ్యాంకులను జాతీయం చెయ్యవలసిందని ఆయన సూచించారు.

శ్రీ కొండయ్య వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్, ఆగస్టు 27:—నల్గొండజిల్లా చిన కొండూరు నియోజకవర్గంనుంచి రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన శ్రీ గురునాథరెడ్డి (కమ్యూనిస్టు) ఎన్నిక చెల్లనేరదని దాఖలుచేసిన పిటీషన్ సందర్భంగా ఏక సభ్య ఎన్నికల ట్రిబ్యునల్ న్యాయమూర్తి శ్రీ ఉమాపతిరావు నిన్న పిటీషనర్ తరవు వాదనను విన్నారు.

ఒంగోలు కాలేజీ విద్యార్థి యూనియన్

అనుబంధసంస్థల ప్రారంభోత్సవం

ఒంగోలు, ఆగస్టు 26:—స్థానిక సి.ఎస్.ఆర్. శర్మ కళాశాల విద్యార్థియూనియన్ యితర అనుబంధ సంస్థలకు మునిసిపల్ కమిషనరు శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ ప్రారంభోత్సవం చేశారు.

సభకు శ్రీ కె. వి. పున్నయ్య (కాలేజ ప్రిన్సిపాల్) అధ్యక్షత వహించారు.

శ్రీ వి. చిరంజీవి (యూనియన్‌ఉపాధ్యక్షులు) సభికులకుస్వాగతం చెప్పారు. యూనియన్ ఛైర్మన్ శ్రీ సయ్యద్ శఫియుల్లా కాలేజీలో స్వాగతోపన్యాసం చేశారు. సంయుక్త కార్యదర్శి శ్రీ వేంకటేశ్వరరెడ్డి నూతన విద్యార్థులతరఫున సమాధానమిచ్చారు. ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. పున్నయ్య విద్యాసంస్కరణలను గురించి ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ యం. సుబ్బారావు వందన సమర్పణ గావించారు.

యలమంచిలి ప్రాంతంలో చిరుతపులి పిల్లలు దొరికిన వైనం

యలమంచిలి, ఆగస్టు 21:— మామిడివాడ కాపురస్థుడు కోన వరసింహాలు కట్టెల నిమిత్తం యిచ్చటకు మూడుమైళ్ళ దూరమునగల పెదపల్లె అడవికి మొన్నటి దినము వెళ్ళగా అచ్చట చిరుతపులి పిల్లలు రెండు నేలపై పండుకొని యుండుట గాంచెను. చిరుతపులి ఒక్కటి, రెండు రోజులక్రిందట ఆ పిల్లలను ప్రసవించిన దనుటకు నిదర్శనముగా ఆ పిల్లలు యింకను కండ్లు తెరువలేదు.

అతడు తన దగ్గరఉన్న బుట్టలో ఆ రెండు పిల్లలను పెట్టి సాయంత్రము యిచ్చటకు తీసుకొనిరాగా, ప్రజలందరు వింతగా చూచిరి.

ఈ గ్రామమునగల ఒక జ్యోతిష్యుడు సదరు పులిపిల్లలను కొని భద్రపరచి పాలుపోసి పెంచుచుండెను.

'ఔషధ చట్టాన్ని మన్నించాలి'

రాజమండ్రి వ్యాపారస్థుల సంఘ సమావేశంలో విజ్ఞప్తి

రాజమండ్రి, ఆగస్టు 26:— రాజమండ్రి మందుల వ్యాపారస్థుల సంఘ ఆరవ వార్షిక సర్వసభ్య సమావేశం శ్రీ మన్యం అప్పయ్య అధ్యక్షతను జరిగింది. ఇంస్పెక్షను మందుల ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మణరావు కల్తీ మందుల నిరోధానికి ప్రభుత్వం తీసుకొంటూన్న చర్యలను బలపరచమనీ, మందుల చట్టాన్ని ఖచ్చితంగా అమలుపరచమనీ కోరారు.

అధ్యక్షులు అన్ని మందులకూ ఒకే ఒక పన్ను ఉండేటట్లు ప్రభుత్వం చూడాలన్నారు. మందుల మంచి చెడ్డలు, నాణ్యత, మందుల ఉత్పత్తి అయేచోటే నిర్ణయించి మార్కెట్టులోకిపంపి మందులే వచ్చేటట్లు చూడవలసిందిగ ప్రభుత్వాన్ని కోరారు.

కార్యదర్శి శ్రీ ప్రగళ్లపాటి గవర్రాజు నివేదికను సమర్పించారు. రాబోయే సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డాక్టర్ కారుమూరి చిన్నయ్య — అధ్యక్షులు, శ్రీ ప్రగళ్లపాటి గవర్రాజు — కార్యదర్శి, శ్రీ ఎం. సుబ్బారావు—సహాయ కార్యదర్శి, శ్రీ బలభద్ర సూర్యనారాయణమూర్తి — కోశాధికారి, ఆరుగురు సభ్యులు. (ఎ. వి.)

శ్రీ బందా కనకలింగేశ్వర రావుకు సత్కారం

గుంటూరు, ఆగస్టు 27:— శ్రీ బందాకనకలింగేశ్వరరావుకు మొన్న యిక్కడ జైహింద్ క్లబ్‌లో సత్కారం జరిగింది. ఆయన లలిత కళలను గురించి ఉపన్యసించారు.

క్లబ్‌వారుఆయనకు శాలువపహూకరించారు. సభకు శ్రీ పి. యం. రావు అధ్యక్షత వహించారు. క్లబ్ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

వెలంపల్లి ఖూనీకేసు

సెషన్స్‌కు పంపుతూ సెకండ్‌క్లాసు మేజిస్ట్రేటు తీర్పు

ఒంగోలు, ఆగస్టు 26:— ఒంగోలు జ్యుడిషియల్ రెండవ తరగతి మేజిస్ట్రేటు శ్రీ యం. వీరయ్యచౌదరి వెలంపల్లి ఖూనీకేసులో తీర్పు చెబుతూ నలమలపు వెంకారెడ్డి (ముద్దాయి)ని సెషన్సుకు కమిట్‌చేయడమైన.

గృహ కలతలవల్ల ముద్దాయి తన బావమరిది మద్దా దాసి సివా రెడ్డిని 1963 జూన్ 10వ తేదీని కొట్టి, గొంతు పిసికి చంపాడని ప్రాసిక్యూషన్ కథనం.

ఒంగోలు తాలూకా పోలీసువారు ఛార్జిషీటు దాఖలుచేశారు.

బందరులో లలితకళాపోషక సంఘం

బందరు, ఆక్టోబరు 24 :— బందరులో లలితకళలను ముఖ్యముగా నాటకప్రదర్శనములు నిర్వహించుటకు ఈనెల 18 న 'బృందావన కళా సమితి' స్థాపింపబడింది. పట్టాభి భవన్ కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన కళాకారులసభలో శ్రీ బొరాగడ్డ వాయునందనరావు అధ్యక్షత వహించారు. క్రింది కార్యవర్గం ఏర్పాటైంది: అధ్యక్షుడు శ్రీ బి. వాయునందనరావు, ఉపాధ్యక్షులు, శ్రీయుతులు వాదెప్పు పురుషోత్తమశాస్త్రి, వైకుంఠ వెంకటరామయ్య, దుర్గా ఫిలిప్సు, పి. వి. నారాయణరాజు, ప్రధాన కార్యదర్శి, శ్రీ విడియాల చంద్రశేఖరరావు, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు లితో కృష్ణమూర్తి, సి. వేణుబాబు, వి. వెంకటేశ్వరరావు, కోశాధికారి శ్రీ కె. రామకృష్ణ పరమహంస, సభ్యులు శ్రీయుతులు కె. సత్యనారాయణశాస్త్రి, ఎస్. గోవిందరావు, సి. వెంకటరత్నం, కె. శివశ్రీ, పి. రామారావు, ఆషీం ఇపుహాని, సి. ఎస్. నారాయణ, శ్రీమతి సి. వాణి.

అక్కడి కక్కడ సభలో రు. 300 విరాళాల వాగ్దానాలు జరిగాయి. (మ. వి)



మీ ఖర్చుల్ని గురించి మీరు మళ్లీ ఆలోచించారా? ఇంటి అద్దె, జీవిత భీమా, బడి జీతాలు మొదలగు అత్యవసరమైన వాటిలో ఆదా చేయటం సాధ్యం కాదు. ఐతే, ఇతరమైన వాటిపై ఖర్చు తగ్గించుకోవచ్చుగా. మీ ఖర్చులు అన్నిటిని పద్దువ్రాసి మీరేచూచుకోండి

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు.

RSP-LIC Z 2

పంచాయతీ సమితి, భద్రాచలం

టెండరు నోటీసు

ఈ దిగువ పనులకు నిర్ణీత ఫారములలో టెండర్లు 16—9—63 న 3 గం. వరకు సమితి ఆఫీసులో తీసుకొనబడును. చేరిన టెండర్లు ఆదేరోజు సా. 4 గం. హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు రు. 10—20 కు (ట్రజరీలో) సమితి జనరల్ ఫండ్సుకు చెల్లించి (ఈ సొమ్ము వాపసుచేయబడదు) బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు వారిదగ్గర నుంచి 6—9—63 తేదీనుంచి పొందవచ్చును. ఈ పనులను జిల్లా పరిషత్తు రిజిష్టర్డు కంట్రాక్టర్ల దగ్గరనుంచి మాత్రమే టెండర్లు స్వీకరించబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

నం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	ఎర్నెష్టు డిపాజిటుమొత్తం
1.	భద్రాచలంలో రామాలయం దగ్గరనుంచి గోదావరివద్దు వరకు సిమెంటు కాంక్రీటు రోడ్డు వేయుట.	40000—	1000—
2.	రామాలయం దగ్గరనుంచి తాతగుడి వరకు బ్లాక్ టాపింగ్ వేయుటకు	10500—	278—

(సం) యమ్. సత్యనారాయణ,
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, భద్రాచలం.

వెనుకబడి ఉన్న పాతపట్నం తాలూకా

అభివృద్ధిచేసే పథకాలను ప్రభుత్వం అమలుపరచాలని శ్రీ గున్నయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 28:— శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తాలూకాలో ఆరు చిన్నసీటి సాగు-పథకాలను శీఘ్రంగా అమలుపరచాలని అభ్యర్థిస్తూ శాసన సభ్యుడు శ్రీ పోతుల గున్నయ్య ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి, నీటిపాగు విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ సుబ్బారెడ్డికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఈ ఆరు పథకాలను అమలు పరిస్తే పన్నెండు వేల ఎకరాల భూమి సాగుక్రిందికి వస్తుందనీ, ఆరు లక్షల రూపాయలు మాత్రమే నీటికి ఖర్చు కాగలవనీ, విజ్ఞాపన పత్రంలో శ్రీ గున్నయ్య వివరించారు.

పాతపట్నం తాలూకా చాలా వెనుకపడి ఉన్నదనీ, ఈ తాలూకా అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే శ్రద్ధ వహించాలనీ, ఆయన పేర్కొన్నారు.

తాలూకాలో ఎస్టేటు రోడ్లకు మరమ్మత్తు చేయించాలనీ, ప్రభుత్వం వాటిని స్వాధీనపరచుకుని అభివృద్ధి చేయాలనీ, శ్రీ గున్నయ్య సూచించారు

బామిని గిరిజనవాడ పథకం కొత్తూరు నివాగమ హరిజనవాడ పథకం నివాగమ ఉన్నత పాఠశాల హాస్టల్ భవనం, కడుము హరిజన బోర్డింగ్ గృహం పథకం, చావరా హరిజన బోర్డింగ్ గృహం పథకం, వీటి నన్నింటినీ ఆ ప్రాంతంలోని హరిజన గిరిజనుల సహాయార్థం ప్రభుత్వం శీఘ్రంగా అమలు పరచాలని శ్రీగున్నయ్యసూచించారు.

ఈ తాలూకా అభివృద్ధికి అవసరమైన సహాయం చేస్తామని ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి వాగ్దానం చేశారని తెలుస్తున్నది.

అక్రమ నీటిసాగుపై ప్రభుత్వ ఉత్తర్వు

వెంటనే రద్దుచేయాలని రెవిన్యూమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 27:—అక్రమ నీటి సాగుపై రెవిన్యూశాఖ జారీ చేసిన ఉత్తర్వును వెంటనే రద్దు చేయాలనీ, ఈ ఉత్తర్వు రైతులకు అపకారం చేస్తుందనీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు, నెల్లూరు జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు శ్రీ బి. శంకరయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీటి. గోవిందయ్య, రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఈ విషయాన్ని గురించి చర్చించడానికి రెవిన్యూ పబ్లిక్ వర్క్సుశాఖల ఉద్యోగుల, ప్రధానసంస్థల ప్రతినిధుల సంయుక్త సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని విజ్ఞాపన పత్రంలోకోరారు.

ఈ విషయాన్ని పరిశీలిస్తానని మంత్రివాగ్దానంచేశారు. కొత్త ఉత్తర్వువల్ల బాధలు కలిగిన ప్రత్యేక కేసులను తన దృష్టికి తీసుకు రావలసిందిగా ప్రతినిధివర్గాన్ని మంత్రి కోరారు..

"ఆహారవిధానం"

న్యూఢిల్లీ, ఆగస్టు 27— 'ఆహారశాఖలో జరుగనున్న మార్పుల దృష్ట్యా' పెద్దఎత్తున ఆహార ధాన్యాలను నిల్వచేయాలన్న విధానంలో ఏమైనా మార్పు ఉంటుందా అని నేడు లోకసభలో శ్రీ బాజ్‌పాయ్ ఆహారమంత్రిని అడిగారు.

శ్రీ ఎస్ కె పాటిల్ ఇలా సమాధానమిచ్చారు: "అలా మారేపరిస్థితులలో కూడా, ప్రజలు బియ్యాన్నే తింటారు."

క్రీడాలోకం

ఇండియా పర్యటనకు ఇంగ్లండు క్రికెట్ జట్టు

లండన్, ఆగస్టు 27 :— వచ్చే జనవరిలో భారతదేశం లో పర్యటన చేస్తున్న ఇంగ్లండు క్రికెట్ జట్టులోని వారిపేర్లు ఈరోజున తెలియపర్చబడినవి.

పేర్లు : కౌడ్రే (కెప్టెన్), స్మిత్ (వైస్ కెప్టెన్), బారింగ్టన్, బింక్స్, బోలస్, ఎడ్రిచ్ జోన్సు, నైట్, లార్డర్, మార్టిమోర్, పార్ఫిట్, ప్రైస్, షార్పె, టిట్‌మస్, విల్సన్.

ఈ జాబితాలో ట్రూమెన్, డెక్స్టర్ పేర్లు లేవు. అయినను, ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఇంగ్లండు పంపగల జట్టులో ఇంతకన్న మెరుగులు దిద్దడం కష్టం. పై ఇద్దరు రాగల్గిన మరింత బాగుండేది. మొన్న ముగిసిన టెస్టులో ఆడిన జట్టుకన్న ఈ జట్టులో బాటింగ్ ప్రతిభ ఎక్కువగా కన్పడుతుంది. ఈ జట్టులో నైట్, టిట్‌మస్, మార్టిమోర్ ల ఆల్ రౌండు-ప్రతిభమీద వీరి జయాపజయాలు ఆధారపడి ఉంది. బవులింగు మాత్రం యువకులమీద బాధ్యత వేయార్సివచ్చింది. ఇది తప్పలేదు. ఇట్టి జట్టును ఎన్నిక చేసినందుకు ఎం. సి. సి. వారు అభినందనీయులు.

వారల్‌కు ఘనసన్మానం

కింగ్‌స్టన్, ఆగస్టు 27 :— ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ దేశాల పర్యటనలలో తమ క్రికెట్ జట్టులను అపూర్వ ప్రతిభతో నడపడమేకాక, క్రికెట్ ఆటను సజీవంచేసినందుకు గౌరవసూచకంగా వెస్టిండీస్ కెప్టెన్ వారల్‌కు కింగ్‌స్టన్ పట్టణ గౌరవ పౌరసత్వం యువ్వడానికి నిర్ణయం చేశారు. ఇట్టి మర్యాదకు వారల్ ఎంతో అర్హుడు. క్రికెట్ ఇతిహాసంలో ఈ సముచిత సన్మానం చిరస్థాయిగా ఉండిపోగలదు.

ఐ. సి. ఏ. ఆర్. ప్రచురణలు

వ్యవసాయము, పశుపోషణ, ఉద్యానవన కృషికి సంబంధించిన సాంకేతిక, జనరంజక సాహిత్యాన్ని ప్రచురించడములో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్‌కి చెందిన ప్రచురణల విభాగం భారతదేశములో మిక్కిలి పెద్దది. ఐ.సి.ఏ.ఆర్. ప్రచురణలలో ఒక ప్రత్యేక విషయముపై వ్రాసిన పుస్తకములు, కరపత్రములు, చిన్న పుస్తకములు, పరిశోధన సమాచార పత్రాలు, వ్యవసాయ సమాచార పత్రాలు, నివేదికలు, పత్రికలు వున్నాయి.

ఈ కౌన్సిల్ వారిచే ప్రచురింపబడే జనరంజకమైన పత్రికలు:

ఇండియన్ ఫార్మింగ్ (ఆంగ్ల మాసపత్రిక)	ఇండియన్ లైవ్‌స్టాక్ (ఆంగ్ల త్రైమాసిక పత్రిక)
ఇండియన్ హార్టికల్చర్ (ఆంగ్ల త్రైమాసిక పత్రిక)	ఖేతీ (హిందీ మాసపత్రిక)
	పశుపాలన్ (హిందీ త్రైమాసికపత్రిక)

అలాగే ఈ కౌన్సిల్‌వారిచే జారీ చేయబడిన ప్రత్యేక విషయముపై వ్రాయబడిన పుస్తకములు, ఇతర పుస్తకములు

రైస్ ఇన్ ఇండియా	హేండ్‌బుక్ ఆఫ్ యానిమల్— హజ్బెండ్రీ.
అగ్రికల్చర్ అండ్ యానిమల్—హజ్బెండ్రీ ఇన్ ఇండియా.	ఫ్రూట్ కల్చర్ ఇన్ ఇండియా.
క్రాప్ డిసీజెస్ కేలెండర్	ఫార్మర్స్ ఆఫ్‌ఇండియా. (I, II భాగాలు)

మీరు కోరినట్లయితే ఐ.సి.ఏ.ఆర్. ప్రచురణల పూర్తి పట్టిక ఉచితముగా పంపబడుతుంది.

మీరు వంపే ఆర్డరుకు, ఇతర వివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి: బి బిజినెస్ మేనేజర్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్, కృషి భవన్, న్యూఢిల్లీ

DA-63/228.

"ష్...టాటా, మర్యాదస్థుడైన ఒక నూతన వ్యక్తి వస్తున్నాడు" అని టాటా సైపస్‌తో అన్నాడు.

అది విని అతను "వాసేదు రాలి" అని తెచ్చి పెట్టుకొన్న సంతోషముతో అన్నాడు "రాలీసాహేబ్ హలం...ఎక్కడో విన్నట్లుగా వుందే...వేరుశనగకాయల విషయములోనా !"

"ఆకులు మీరు పత్రికలు చదువుతూ వుంటే మన్ను, మరియు జరుగుతూ వున్న మార్పులు మీకు తెలిసి వుండును." అని రాలి అన్నారు.

"ఓహో", అల్లాగా !" అన్నారు టాటా.

"పత్రికలా...వినంగా !" అన్నాడు సైపస్.

"అవును, మమ్మలిని గురించి ప్రకటించబడినదేమోనని ప్రజలు, ప్రత్యేకముగా, పత్రికలు చదివిన శోకులున్నాయి. టాటా-సైపస్ అంటే, మేమే !" అని టాటా-సైపస్ గర్వంగా అన్నారు.

"అవును, క్రిములకు సంబంధించిన విషయములోలాగవుంది" అని రాలి కళ్లలో పరిహాసం కదలుతూ అన్నారు.

"ఇంక దాటు" అని టాటా అన్నారు.

"ఆ తరువాత ఇంకా కొంత చేర్చుకోవాలి" అని సైపస్ చెప్పాడు.

"భారత దేశములో క్రిమి సంహారిణులకు, నాడు సంహారిణుల మేము అత్యధిక ఉత్పత్తిదారులము. మేము ఏ రకమైన పంటనైనా, ఏ విధమైన, క్రిముల మంచైనా రక్షించగలము. 1957 నుండి..." అని టాటా-సైపస్ గొప్పగా చెప్పుతూ వుంటే రాలీ కల్పించుకొని ఇలా అన్నాడు.

"1857 నుండి...నేను ఒక శతాబ్దమునకు పూర్వము నుండి ఈ రంగములో వున్నాము. పంటల విషయములో ఏ ప్రత్యేకతలు ఉన్నాయి, అతడు మార్కెట్‌లో రాలీసవారి ఎరువులు సర్వోత్తమమైనవని అంటాడు."

"ఎరువులా, అహో, మా ఉత్పత్తులు పంటల క్రిములను నిస్సందేహముగా సంహరించును" అని టాటా-సైపస్ కోపంతో చెప్పారు.

"మా ఎరువులు మొదటగా ముఖ్యము, అని ఎవరైనా చెప్తారు. కాని, మీ పంటలు బలహీనముగాను అనారోగ్యకరముగాను, వున్నప్పుడు క్రిములను సంహరించుటవల్ల ప్రయోజనమేమిటి ?" అని రాలి అడిగారు.

"రెండు వైపులా చెప్పవచ్చును. క్రిముల నాశనము చేసేటట్లయితే ఆరోగ్యకరమైన పంటలను పెంచుటవలన ప్రయోజనమేమిటి ?" అని టాటా-సైపస్ అడిగారు.

కంప్రదింపులు స్తంభించాయి. ఒకరినొకరు తీక్షణముగా చూచుకొన్నారు. ఆ నిశ్శబ్ద వాతావరణములో ఆలోచిస్తూ వుండి పోయారు. అకస్మాత్తుగా, సైపస్ నవ్వాడు. రాలి నవ్వాడు. ఆఖరికి టాటా కూడ నవ్వాడు.

"మేము అనుకుంటూవున్నదే మన్ను కూడ అనుకుంటూ వుంటే..." అని టాటా-సైపస్ మొదలు పెట్టేటప్పటికి, "నేను అనుకుంటూ వున్నది మీరు కూడ అనుకుంటూవుంటే" అని రాలి అన్నారు.

"మనము చేయగలిగినది, బహుశా, ఒకటే" అని అందరు అన్నారు. వారందరు చేతులు కలుపుకొని ఉజ్వలమైన భవిష్యత్తులోకి వెళ్లారు. ఒక మలుపు తిరిగే టప్పటికి, రాలి రహస్యముగా ఇలా అన్నారు. "ష్, అంత గట్టిగా మాట్లాడవద్దు. ఎవరికి తెలియకూడదు. దీనిని ఆలోచించి ఏర్పాటు చెయ్యాలి..."

టాటా-సైపస్ రాలీలు ఏం చెయ్యబోతున్నారు ? మేము ఇప్పుడు చెప్పకూడదు. కాని అది చాల పెద్ద విషయము. వాళ్లు ఈ పత్రికలో కొద్ది రోజులలోనే ప్రకటిస్తారు.

తోప్‌ఖానా స్త్రీ అపహరణ కేసు :

బెయిల్ దరఖాస్తు హైకోర్టుచే కొట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 28:— తోప్‌ఖానా స్త్రీ అపహరణ కేసులో ఒకటవ ముద్దాయి రామచంద్ర సింగ్ తరపున దాఖలుచేసిన 'బెయిల్' దరఖాస్తును హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే నిన్న కొట్టివేశారు.

ఈ కేసువిచారణజరిపి సికింద్రాబాద్‌లో ఆయిదవ అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి ఒకటవ ముద్దాయి రామచంద్రసింగుకు, ఇంకో నలుగురు ఇతర ముద్దాయిలకు అయిదుసంవత్సరాలపాటు కఠినశిక్షకు విధించారు.

ఇంతక్రితమే ఆంటే కొన్నిరోజులక్రిందట బెయిల్ దరఖాస్తును ఒకటవ ముద్దాయి తరపు న్యాయవాది శ్రీ ఏ. కె. సిద్దికి దాఖలుచేశారు. ఈ కేసులో ఒకటవ ముద్దాయికి మిగిలిన నలుగురు ముద్దాయిలతో సంబంధం ఉన్నదని రుజువుకాలేదని న్యాయవాది పేర్కొన్నారు.

క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 73 వ సెక్షను ప్రకారం నేరారోపణపత్రం దాఖలుచేయబడలేదని న్యాయవాది మరొక కారణాన్ని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

ట్రయల్ కోర్టులో ఈ రెండుకారణాలను గురించి ప్రస్తావించినా వీటిని అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి పరిశీలించలేదని శ్రీ సిద్దికి వాదించారు.

శ్రీ సిద్దికి దాఖలుచేసిన అఫిడవిట్‌పై ట్రయల్ జడ్జి నివేదికను అందజేయవలసిందిగా న్యాయమూర్తి శ్రీ ఎక్బోటే ఆదేశించారు.

ట్రయల్ జడ్జి అందజేసిన నివేదికను న్యాయమూర్తి శ్రీ ఎక్బోటే పరిశీలించారు. జామీనుపై ఒకటవ ముద్దాయిని విడుదల చేయవలసిన కారణం కనుపించడంలేదని న్యాయమూర్తి దరఖాస్తును కొట్టివేశారు.

ముద్దాయితరపున శ్రీ ఏ. భుజంగరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బదులు శ్రీ సి. పద్మనాభరెడ్డి హైకోర్టుకు హాజరయారు.

వైద్యంలో పునశ్చరణ తరగతులు

ఏర్పాటు చేయడానికి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 27:— కేంద్రప్రభుత్వ ఆర్థికసహాయంతో డాక్టర్ల ఉపయోగార్థం పునశ్చరణ తరగతులు ఏర్పాటుచేయడానికి జనరల్ ప్రాక్టీషనర్ల కాలేజి సలహామండలి నిన్న నిర్ణయించింది.

శాసనమండలి సభ్యుడు డాక్టర్ టి. కనకరాజు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని వివిధ వైద్యకళాశాలలలోను, బోధనా ఆసుపత్రులలోను యీ కాలేజిశాఖలు (ఫాకల్టీ) ఏర్పాటుచేయడానికి సమావేశం నిర్ణయించింది.

ఈ సందర్భంగా కావలసివచ్చే గ్రాంటులు మంజూరుచేయడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది.

కర్నల్ వాఫే అభినందనలు తెలిపారు. పునశ్చరణకోర్సుముగియడానికి సంవత్సరం పడుతుందనీ, రిజిస్టరయిన డాక్టర్లు అందరూ ఈ కోర్సులో చేరవచ్చునని డాక్టర్ కనకరాజు ఆంధ్రప్రభవిలేఖరికి ఆతరువాత తెలియజేశారు.

స్పెషలిస్టులు, ఇతర జనరల్ డాక్టర్ల మధ్య నేడుసమన్వయంలేదనీ, పునశ్చరణ తరగతులు ఈ సమన్వయంసాధించడానికి యత్నిస్తాయనీ ఆయన వివరించారు.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 28 —

వెండి 1 కిలోగ్రాం	235—00
" చిల్లర 10 గ్రాములు	2—40

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	80—00
సుపీరియర్	83—00
వేరుశనగనూనె ఎక్సైజు పన్నుతో మద్రాసు గోడవుని వద్ద	188—50
తిరుపుత్తూరు ఆముదపు ఎక్స్‌పెల్లరు మద్రాసు గోడవున్	143—00
కొబ్బరినూనె	52—50
రాజా ఆంధి	51 - 50
వేరుశనగ పిండి	38—32



నేడే సా॥ 6 గం. ఆటతో గొప్ప ప్రారంభం!
విశాఖపట్టణం - పూర్ణా ధియేటర్‌లో
రోజూ 3 ఆటలు. ఆదివారములు ఉ॥ 9.30 ఆటకూడా కలదు.



పుష్పా పిక్చర్సువారి
తాజ్ మహల్
(పూర్తి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం)

బీనారాయ్, ప్రదీప్‌కుమార్, రహిమాన్, జబీన్, హెలెన్, వీణా, జీవన్.
సంగీతం: రోషన్. దర్శకత్వం: యం. సాదిక్.

విజయవంతమైన 2వ వారం
ఆనందమహల్ - గుంటూరు
— పూర్ణా ప్రొడక్షన్స్ విడుదల.

SUVARNA

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR.

మెహర్ క్లాత్ షాప్
పెబూరురోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-2. ప్రొ: మాజేటి రామమోహనరావు

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 802592

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

సంపుటి: 26 — సంచిక: 237 ★ చిత్తూరు: శుక్రవారం 30-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

పాక్ చైనా విమాన సంధి

కరాచీ, ఆగస్టు 29— పాకిస్తాన్ చైనాలు నేడు ఒక విమానయాన ఒప్పందం కుదుర్చుకున్నాయి. పాశ్చాత్య సైనిక కూటంలో సభ్యత్వంగల ఒక దేశానికీ, ఒక కమ్యూనిస్టు దేశానికీ ఇటువంటి ఒప్పందం జరగటం ఇదే మొదలు. ఈ ఒప్పందంవలన ఒకరి దేశంలో ఒకరు విమానయానాలు జరుపుకొనవచ్చును.

దేశీయాంగ ఆర్థిక ఆహారశాఖలకు కొత్త మంత్రుల నియామకం

గుల్జారీలాల్ నందా కృష్ణమాచారి స్వరణ్ సింగ్‌లకు అప్పగిస్తూ రాష్ట్రపతి భవనం ప్రకటన

శాస్త్రి మొరార్జీ ప్రభృతుల రాజీనామాలకు ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 29—

నేటి సాయంత్రం రాష్ట్రపతి భవనం నుండి జారీ చేసిన పత్రికా ప్రకటనలో శ్రీ గుల్జారీలాల్ నందాను దేశీయాంగ మంత్రిగా, శ్రీ టి. టి. కృష్ణమాచారిని ఆర్థిక మంత్రిగా, సర్దార్ స్వరణ్‌సింగ్‌ను ఆహార-వ్యవసాయ శాఖ మంత్రిగా నియమించినట్లు ప్రకటించారు.

మంత్రిపదవులకు శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ జగ్జీవనరాం, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ యస్. కె. పాటిల్, శ్రీ బి. గోపాలరెడ్డి, డాక్టర్ కె. యల్. శ్రీమాలి రాజీనామాలను రాష్ట్రపతి అంగీకరించినట్లు కూడా ప్రకటించారు.

పత్రికా ప్రకటనలో యిలా చెప్పారు: "రాజ్యాంగ చట్టంలోని 75—వ సూత్రం లోని 2—వ క్లాజు క్రింద, మంత్రులు శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ జగ్జీవనరాం, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ బి. గోపాలరెడ్డి, డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి వారి పదవులకు యిచ్చిన రాజీనామాలను రాష్ట్రపతి విచారంతో అంగీకరించారు.

ప్రధానమంత్రి సలహామీద శ్రీ గుల్జారీలాల్ నందాను దేశీయాంగ మంత్రిగా, శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆర్థిక మంత్రిగా, సర్దార్ స్వరణ్ సింగ్ ఆహార—వ్యవసాయశాఖ మంత్రిగా ఉండ[illegible] రాష్ట్రపతి సంతోషపూర్వకంగా ఆదేశం [illegible]."

తను మళ్ళీ వారి సేవలను కోరుతామని చెప్పినట్లు తెలుస్తున్నది.

వారు స్వచ్ఛందంగా పదవులనుండి విరమించుకున్నట్లు కూడా ప్రధాని చెప్పారు.

సెప్టెంబరు 5 పార్లమెంటరీ సంఘ సమావేశం

పార్టీ పనికోసం పదవీ విరమణ చేస్తున్న 6 గురు ముఖ్యమంత్రులకు జరుగలు వాయకుల నిర్ణయం ఏర్పాట్లను సిద్ధంచేసేందుకు కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ సంఘం సెప్టెంబరు 5 వ తేదీ ఇక్కడ సమావేశం అవుతుందని తెలుస్తున్నది.

అవినీతి ఆరోపణల దర్యాప్తు ఉపసంఘం సభ్యుల పేర్లనుకూడా ఈ సమావేశంలో నిర్ణయిస్తారు.

రాజ్యసభ సభ ఖాళీలకు అభ్యర్థులను నిర్ణయించే నిమిత్తం సెప్టెంబరు 1 వ తేది పార్లమెంటరీ సంఘం క్యాబినెట్ సమావేశం జరుగ వచ్చునని తెలుస్తున్నది.

సిరియా ఇజ్రేల్ సరిహద్దు సమస్య

భద్రతా సంఘంలో చర్చ పునఃప్రారంభం

సమితి, ఆగస్టు 29—ఇరుగు పొరుగు రాజ్యాలైన సిరియా ఇజ్రేల్‌లు ఒకదానిపై ఇంకొకటి చేసుకున్న దురాక్రమణ ఆరోపణలను గురించి భద్రతాసంఘంలో చర్చ పునః ప్రారంభమయింది.

అయితే గత వారం ఈ రెండు దేశాలు కుదుర్చుకున్న యుద్ధ విరమణ ఏర్పాటు క్రమంగా అమలు జరుగుతూ ఉండడం "సంతోషదాయకంగా" ఉన్నదని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ తెలియ జేశారు.

తాము జరిపిన పరిశీలన మూలంగా ఈ ఉభయ దేశాలలో ఏవైపునా సైనిక సమీకరణ అనేది ఏదీ జరగడంలేదనీ, ఒడంబడిక క్రింద అనుమతించిన సంఖ్యలో మాత్రమే అక్కడ ఉభయుల సేనలూ ఉన్నాయని చెప్పారు.

లారీక్రింద పడి 5 గురి మృతి

చెన్నై, ఆగస్టు 29— రుద్రవరం నుంచి వస్తున్న లారీ క్రిందపడి ఇద్దరు పోలీసులతో సహా మొత్తం ఐదుగురు మరణించారు. నలుగురు అక్కడికక్కడే మరణించారు. ఐదవ వ్యక్తి ఆస్పత్రిలో మరణించాడు.

లారీ మొదట ఒక పోలీసు, కానిస్టేబుల్‌పై గా వెళ్ళింది. ఆ తరువాత సైకిళ్ళపై వచ్చే మరి ఇద్దరిపైగా వెళ్ళింది.

చైనా బ్యాంకులో రు. 28 లక్షల వరకూ భారతీయుల ఖాతాలు

రూ. 186 లక్షల మేరకు లావాదేవీలు

ఢిల్లీ, ఆగస్టు 29—

చైనా బ్యాంకు వ్యవహారాలను గురించి ప్రత్యేక పోలీసు శాఖ దర్యాప్తు సాగుతున్నదనీ, ఈ బ్యాంకులో భారతీయుల ఖాతాలు రూ. 28 లక్షలవరకూ ఉన్నట్లు తేలినదనీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లోక్ సభలో చెప్పారు. మొత్తం 2260 ఖాతా లున్నాయనీ, బ్యాంకును రద్దు చేసే నాటికి దాని లావాదేవీలు రూ. 186 లక్షలనీ ఉప మంత్రి శ్రీ [illegible] భగత్ చెప్పారు.

దర్యాప్తు చాలా నిదానంగా సాగుతున్నదని సభ్యులు చేసిన ఆరోపణ సరికాదని శ్రీ దేశాయ్ చెప్పారు.

శ్రీ హేంబారువా: రిజర్వు బ్యాంకుకు తెలియకుండా ఈ బ్యాంకు ఆర్థిక స్థితిని సన్నగా ఉంచుతున్నట్లు, ఈ బ్యాంకులో ఒక పత్రం, చైనా భాషలో వ్రాసినది దొరికిందట నిజమేనా? సైగా ఒక రాజకీయ పక్షానికి చెందినవారికి రూ. 40 లక్షలవరకూ ఈ బ్యాంకు అప్పు లిచ్చినదట నిజమేనా? ఈ నిధంగా అప్పులు పొందగలిగిన అదృష్టవంతుల పేర్లు ఏమి?

శ్రీ మొరార్జీ దేశాయ్: ప్రత్యేక పోలీసుల దర్యాప్తు పూర్తి కాగానే ఈ వివరాలన్నీ తెలుస్తాయి.

శ్రీ మహావీర్ త్యాగి: చైనా అనుకూల కమ్యూనిస్టులకు ఈ బ్యాంకులో ఖాతాలున్నట్లు తెలుస్తున్నది. ఈ కమ్యూనిస్టుల రాబడి ఎక్కడ నుంచి వస్తున్నదో ప్రభుత్వం విచారణ జరిపినదా? ఏ రాజకీయ పక్షానికైనా ఈ బ్యాంకుతో లావాదేవీలు ఉన్నాయా?

శ్రీ మొరార్జీ దేశాయ్: రెండువేల మందికి పైగా ఖాతాదార్లు ఉన్నారు. కేవలం ఖాతాను బట్టి ఏమీ చెప్ప సాధ్యం కాదు. పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్‌కు ఖాతా ఉన్నదని లోగడనే చెప్పాను. ఈ డబ్బు ఎక్కడనుంచి వస్తోందీ వగైరా వివరాలను తెలుసుకుంటున్నారు. భారతీయుల ఖాతాల మొత్తం రూ. 28 లక్షలున్నది.

శ్రీ హరిశ్చంద్ర హెడా అడిగిన ఒక ప్రశ్నకు ఉపమంత్రి శ్రీ భగత్ ఈ క్రింది వివరాలు తెలియజేశారు:—దీనిలో డిపాజిట్ చేసుకున్నవారి వ్యవహారం, ఇవ్వ వలసిన ఇతర మొత్తాల వ్యవహారం తేలినది. బ్యాంకుకు రావలసిన మొత్తాలను రాబట్టుతున్నారు. డిపాజిట్ భీమా పథకం క్రింద 1963 జూలై 1 నుంచి డిపాజిట్‌దార్లకు వారి వారి మొత్తాలను లిక్విడేటర్ ఇచ్చివేస్తున్నారు. రూ. 1500 మించని డిపాజిట్లను వాపసు [illegible]

చేస్తున్నారు. [illegible] సంబంధమైన అధికారాలు లేవనీ ప్రభుత్వం [illegible] విషయమై దర్యాప్తు సాగించేటం [illegible] చట్టం క్రింద ఈ అధికారాలు [illegible] స్వీకరించి, ప్రత్యేక పోలీసు శాఖ దర్యాప్తులు చేస్తున్నది.

సైగాన్‌లో సైనిక ఉపసంహరణ చర్య

నిర్బంధితులలో చాలామంది విడుదలైనట్లు వెల్లడి

సైగాన్, ఆగస్టు 29—సైనిక శాసనాన్ని అమలు జరిపే నిమిత్తం గత వారం ఇక్కడికి తీసుకొని వచ్చిన సైనిక దళాలను నిన్న ఇక్కడి నుండి ఉపసంహరించడం జరిగింది.

ఆగస్టు 25 నుండి ఇక్కడి సైనిక శిక్షణ శిబిరంలో నిర్బంధించి ఉంచిన 1400 మంది విద్యార్థులలో పలువురిని విడుదలచేయడం జరిగినదని వియత్నాం వార్తా సంస్థ తెలిపింది. పాఠశాలలను మళ్ళీ తెరిచారని కూడా తెలిపింది.

అమెరికా రాయబారి శ్రీ లాడ్జి నిన్న వియత్నాం ఉపాధ్యక్షుడు ఎంగ్యెన్ ఎంగోక్‌తోను కలుసుకోవడం జరిగింది.

ఇదిఇలాఉండగా గతవారం బౌద్ధులపై తీసుకున్న కఠిన చర్యలకు బాధ్యత తమదేననీ, అట్టి చర్యలు తీసుకొనవలసినదిగా ప్రభుత్వాన్ని తామే కోరామని ఇక్కడి సైనిక కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన చేసింది.

అంతే సైనిక కార్యాలయముంచేసిన ఈ ప్రకటన సైనిక అధిష్ఠానవర్గంపై అధ్యక్షుని సలహాదారుడు శ్రీ నూ తీసుకొని వచ్చిన ఒత్తిడి వల్ల వెలువడినదేకాని ఐచ్ఛికంగా వెలువడినది కాదని అభిజ్ఞులు చెబుతున్నారు.

మద్రాసుకు కృష్ణ నీటి సరఫరా

నదీజలాల పంపిణీపై తీర్పు రాష్ట్రాల పరిశీలనలో ఉంది

ఢిల్లీ, ఆగస్టు 29—

"మద్రాసునగరానికి కృష్ణానదినుంచి మంచినీటి సరఫరా చేయరాదని మహారాష్ట్ర ప్రభుత్వం అనలేదు. ఉన్న కాలువల నుంచి నీరు తీసుకోవచ్చునని మాత్రమే అన్నారు. ఈ విషయం పరిశీలనలో ఉన్నది. మైసూరు, ఆంధ్రప్రదేశ్ దీనిపై ఏమీ ఇంకా తెలియజేయలేదు కాబట్టి వారికి మద్రాసుకు మంచినీరు ఇవ్వటానికి అభ్యంతరం లేదనుకోవాలి" అని కేంద్ర నీటి పారుదలల విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి డా॥ కె. ఎల్. రావు రాజ్యసభలో చెప్పారు.

మహారాష్ట్ర ప్రభుత్వం మద్రాసుకు నీరు ఇవ్వనన్న తర్వాత, ఆంధ్ర ప్రభుత్వం అన్నదికదా అని శ్రీ రామనాథన్ చెట్టియార్ అడిగిన ప్రశ్నకు డా. రావు స్పష్టంగా చెప్పారు.

నదీజలాల పంపిణీపై కేంద్రప్రభుత్వం సూచించిన సూత్రాన్ని అనుసరించుటానికి మహారాష్ట్ర నిరాకరించింది కదా అని శ్రీమతి విమలాదేవి అడగా, మహారాష్ట్ర అటువంటి ప్రకటన చేసినట్లు కేంద్రప్రభుత్వానికి తెలియదని డా. రావు అన్నారు. పూర్వపు నీటిపారుదల—విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి చెప్పిన తీర్పును, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయని కూడా మంత్రి చెప్పారు.

శ్రీమతి ఉమా నెహ్రూ మృతి

లక్నో, ఆగస్టు 29—రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి ఉమానెహ్రూ (వయస్సు 69) మహాత్మాగాంధి స్మారక ఆసుపత్రిలో నిన్నరాత్రి మరణించారు.

పది సంవత్సరాలుగా లోక్‌సభ సభ్యురాలు. శ్రీమతి శ్యాంకుమారీ ఖాన్ వీరి పుత్రిక.

చైనాతో రాజీకై రష్యా ప్రయత్నాలు

ఇంతటితో ఆగిపోవని శ్రీ కృశ్చేవ్ వెల్లడి

మాస్కో, ఆగస్టు 29—రష్యా చైనాల మధ్య ఎన్ని విభేదాలున్నా, చైనాతో ఒక అంగీకారానికి రావడానికై రష్యా ప్రయత్నించిందనీ, ఇకముందు కూడా ప్రయత్నిస్తుందనీ రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ జపాన్‌కు చెందిన వార్తా పత్రికల సంపాదకులు, ప్రచురణకర్తలతో కూడిన ఒక బృందానికి తెలియజేశారని రష్యా వార్తా సంస్థ "టాస్" ప్రచురించింది.

ఉభయులకూ సత్ఫలదాయకమైన ఆర్థిక సాంస్కృతిక సహకార ప్రాతిపదికపై జపాన్‌తో శాంతి సౌహార్ద సంబంధాలు కలిగి జీవించాలని రష్యా ప్రజలు కోరుకొంటున్నారని కూడా శ్రీ కృశ్చేవ్ వారికి చెప్పారట.

కర్నల్ భట్టాచార్య విచారణ

ఢిల్లీ, ఆగస్టు 29—పాకిస్తాన్ ప్రభుత్వం తన్ను తన దుచేసిన మిద్దలపై పాకిస్తాన్ సుప్రీం కోర్టులో విచారణకై కర్నల్ భట్టాచార్య పెట్టు[illegible] [illegible] జరుగవలసిన [illegible] అక్టోబరు సమావేశానికి [illegible] ప్రధాని నెహ్రూ [illegible] శ్రీ వాజపేయి ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు.

సరిహద్దు సమస్యపై రాజ్యసభ చర్చ

ఢిల్లీ, ఆగస్టు 29—భారత—చైనా సరిహద్దు సమస్య, అంతర్జాతీయ వ్యవహారాలపై [illegible] సెప్టెంబరు 2న చర్చిస్తుంది.

[illegible] సంపిణీపై డా. రాం మనోహర్ లోహియా ప్రతిపాదనను లోక్‌సభ సెప్టెంబరు 6న చర్చిస్తుంది.

పాటిల్‌తో తనకు భేదం లేదని నందా ప్రకటన

ఆహార విధానాల పై వివరణ

ప్రణాళికా మండలి సమాచారం సేకరించి పరీక్షిస్తూ ఉంటుంది

ఢిల్లీ, ఆగస్టు 29—

ఆహార విధానానికి సంబంధించినంతవరకూ తనకూ ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కూ భేదాభిప్రాయాలు ఏవీ లేవని ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా రాజ్యసభలో శ్రీ ఫరీద్ అన్సారీ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా [illegible] విధానాలను ప్రభుత్వం ఆమోదిస్తుంది. రాష్ట్రాలలో ప్రణాళికల అమలు విషయంలో కూడా రాష్ట్రాలకూ ప్రణాళికామండలికీ సంఘర్షణలు ఏవీ లేవు" అని మంత్రి చెప్పారు.

శ్రీ నందా ఇంకా ఇట్లా చెప్పారు:— కేంద్రశాఖల నుంచీ, రాష్ట్రాల నుంచీ ప్రణాళికల అమలు ప్రగతిపై, ప్రణాళికామండలి నిరంతరం సమాచారం సేకరిస్తూ ఉంటుంది. ఎక్కడెక్కడ అమలు విషయంలో చిక్కులు వస్తున్నవో తెలుసుకుంటూ ఉంటుంది. ఈ సమాచారాన్ని దృష్టిలో ఉంచుకొని, కార్యక్రమాల అమలును మెరుగు చేయటానికి సుగమం చేయటానికి చర్యలు తీసుకొంటూ ఉంటారు.

నాగాలవద్ద పట్టుబడ్డ ఆయుధాలు

విదేశాలు ఏవి ఇచ్చాయో తెలుసుకొనే యత్నం

ఢిల్లీ, ఆగస్టు 29—నాగా విద్రోహుల వద్ద పట్టుబడ్డ ఆయుధాలు ఏ దేశం నుండి సరఫరా అయినాయో తెలుసుకోనేందుకు ప్రభుత్వ ఆయుధ పరిశీలక నిపుణులు పరిశోధిస్తున్నట్లు, విదేశాంగ శాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో శ్రీ ఫరీద్ అన్సారీ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

"క్రైదీగా చిక్కిన ఒక నాగా విద్రోహి తనకు ఆయుధాలు చాలావరకు పాకిస్తాన్ నుండి లభించినట్లు తెలిపాడు. కాని ఆయుధాలపై నిదర్శనంగా గుర్తులేవీ లేనందువల్ల రూఢిగా చెప్పేందుకు వీలు లేదు" అని శ్రీమతి మీనన్ అన్నారు.

"అమెరికాలో తయారుచేసిన గుర్తులేవైనా పట్టుబడ్డ ఆయుధాలపై ఉన్నాయా" అని శ్రీ లల్హాన్ అరోరా అడిగిన ప్రశ్నకు "స్పష్టంగా అట్టి గుర్తులేవుంటే తెలుసుకొనేందుకు కష్టమే లేదు కదా. ఆయుధాలు అంతర్జాతీయ బజారు లన్నిటా లభ్యమవుతాయి. నాగా విద్రోహులు వీటిని నరాసరి అమెరికానుండి తెప్పించారా, లేక మరెవ్వరిద్వారానైనా తెప్పించుకున్నారో, పాకిస్తాన్ లేక మరో ప్రాంతంనుండి సేకరించారో, మూలం ఎక్కడో రూఢిగా చెప్పడం కష్టం" అని శ్రీమతి మీనన్ అన్నారు.

కైరాన్‌పై ఆరోపణలు పరిశీలనలో ఉన్నాయి

కోట్ల రూపాయల వ్యవహారం లేదని ప్రధాని నెహ్రూ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 29—

పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై రాష్ట్రంలోని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను, నిపుణుల సహాయంతో తాను పరిశీలిస్తున్నట్లు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ రాజ్యసభలో చెప్పారు. శ్రీ కైరాన్ తన కుమారుల వ్యాపారాభివృద్ధికై అధికార దుర్వినియోగం చేసినట్లు సభ్యులు చెప్పున్న మాట, పెద్దగా ఆధారం కలిగిన ఆరోపణగా కన్పించటం లేదని ప్రధాని అన్నారు.

శ్రీ కైరాన్ కుమారులు అనేక వ్యాపారాలు, సినిమాలు, కోల్డ్ స్టోరేజ్ వగైరాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలను గురించి తాను విచారణ జరుపుతున్నానని శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ వ్యాపారాలను సక్రమంగా అప్పులు సంపాదించుకునే నడుపుతున్నట్లు తనకు లభించిన సమాధానాలు వ్యక్తంచేస్తున్నవని కూడా చెప్పారు.

ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నలతో వాటిపై కాంగ్రెసు సభ్యుల నిరసనలతో సభ కల్లోలమైనది. "ప్రస్తుత పరిస్థితులలో గానీ, భవిష్యత్తులో గానీ, పంజాబు పరిస్థితి దిగజారిపోయే ప్రమాదం లేదు" అని ప్రధాని అన్నారు. అయితే పంజాబు పరిస్థితులపై తాను ఒక ఆసక్తితో ఒక కన్నువేసి ఉంచినానని శ్రీ నెహ్రూ చెప్పారు.

రాష్ట్రపతికి పంజాబు కమ్యూనిస్టేతర ప్రతిపక్షంవారు సమర్పించిన ఆరోపణపత్రాలపై ప్రతిపక్షాలు ప్రశ్నలు వేశారు. ఇన్ని రకాల ఆరోపణలు చేయటం చూడగా, ఈ ఆరోపణలు ఏవీ నిజం కావనే భావం కలుగుతుందని శ్రీ నెహ్రూ హెచ్చరించారు. తాను సంయమనంతో సమాధానాలు ఇస్తున్నాననీ, ఇటువంటి ఆరోపణలు చేయటంవల్ల సభ్యుల గౌరవం అతిశయించదనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీ వాజపేయి, శ్రీ బి. డి. ఖోబ్రాగడే, శ్రీ దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ వినోద్‌సింగ్ "ఈ ఆరోపణలపైన శ్రీ కైరాన్ పంపిన సమాధానాలను ప్రధాని పరిశీలిస్తున్నారు" అని చెప్పారు.

దివాన్ చమన్‌లాల్: ఈ సభలో లేని వ్యక్తిపైన ఇటువంటి ఆరోపణలు చేయవచ్చునా?

అధ్యక్షుడు డా. జకీర్ హుస్సేన్: రాష్ట్రపతికి సమర్పించిన విజ్ఞాపనను గురించి మాత్రమే శ్రీ వాజపేయి ప్రశ్న వేస్తున్నారు.

శ్రీ వాజపేయి:—అవినీతిపరులైన మంత్రులను ఇట్లా కాపాడాలనే ప్రయత్నం దేనికో నాకు [illegible]

(మిగత 2వ పేజీలో)

చాగ్లాకు కేంద్రంలో మంత్రి పదవి?

ఢిల్లీ, ఆగస్టు 29—

కాంగ్రెస్ కార్యవర్గం ఆజ్ఞ మేరకు పార్టీ కార్యక్రమం చేపటనున్న 6 గురు కేంద్ర మంత్రులను ఈ వారాంతంలో పదవులనుండి విడుదలచేస్తారని తెలుస్తున్నది.

బ్రిటన్‌లో హైకమీషనర్ పదవినుండి విరమించి త్వరలో స్వదేశానికి తిరిగివస్తున్న శ్రీ యం. సి. చాగ్లాకు మంత్రి పదవి ఇస్తారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

మంత్రివర్గ మార్పులో కొన్నిటిని మాత్రం తక్షణం వెల్లడించడం సంభవమని, మంత్రివర్గంలో కొత్త వ్యక్తుల ప్రవేశం శాఖల పునర్విభజన మొదలగు ఇతర మార్పులను కొన్ని రోజుల తర్వాత ప్రకటించ వచ్చునని తెలుస్తున్నది.

నిష్క్రమిస్తున్న మంత్రులకు వీడ్కోలు సమావేశంగా నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రధానమంత్రి పదవీ విరమణ చేస్తున్న మంత్రులకు [illegible] కొనియాడినట్లు తెలిసింది.

ప్రభుత్వంనుండి వారు నిష్క్రమించడం తనకు కష్టమైనదే నిజమేనని, కాని ముఖ్యమైన ఇతర కార్యక్రమం కోసం వారు నిష్క్రమిస్తున్నట్లు అనుగ్రహించినట్లు కూడా ప్రధాని చెప్పారు.

ఇతర కారణాల వల్ల వారిని పంపివేయాలని తను నిశ్చయించినట్లు మావిస్తున్న వార్తలను ప్రధాని గట్టిగా ఖండిస్తూ, అవసరమైతే [illegible]

చిత్రజగత్తు!



'ముద్దాయి వ్యభిచార గృహంలో అబ్దుల్ గనీ ఈ విషయమై ప్రశ్నలు వేసినప్పుడు ఉన్నాడని ఎలా చెప్పగలుగుతున్నావ్?'

'....ముద్దాయి రాకపూర్వం నుంచీ నే నక్కడే వున్నాను....'

కాశ్మీర్ ప్రధాని రాజీనామాలో రాజ్యాంగ సంబంధమైన చిక్కు

జమ్మూ, ఆగస్టు 29—అధికార పదవికి రాజీనామా యివ్వాలని తను తీసుకున్న నిర్ణయం యింకా తుది నిర్ణయం ధరించలేదని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నిన్న చెప్పారు.

తన రాజీనామాను ప్రధాని నెహ్రూకు సమర్పించినట్లు, కాని దానిని సదర్—ఇ—రియాసత్‌కు సమర్పించవలసి ఉన్నందువల్ల అది ఇంకా రాజ్యాంగబద్ధమైన స్వరూపం ధరించలేదని వివరించారు.

బక్షీ గులాం ఒక బహిరంగసభలో మాట్లాడుతూ రాజ్యాంగ చట్టం ప్రకారం తన రాజీనామాను అంగీకరించేందుకు సదర్—ఇ—రియాసత్‌కు మాత్రమే అధికారం కలదని చెప్పారు.

గత 25 ఏండ్లుగా తాను ప్రజలకోసం పని చేసినట్లు చెబుతూ, తన రాజీనామాకు జాతీయ మహాసభ ఆమోదం తీసుకోవలసి ఉన్నట్లు కూడా వెల్లడించారు.

బక్షీ గులాం మహమ్మద్ నిన్న ఇచ్చటికి వచ్చినప్పుడు ప్రజలు ఘన స్వాగతమిస్తూ 'మీ రాజీనామా ఉపసంహరించుకోవాలి' అని నినాదాలు చేశారు.

తన రాజీనామా వివరాలను శాసనసభా పక్షానికి సమర్పిస్తామనీ, వారు తన చర్యను ఆమోదించని పక్షంలో ఇతర మార్గాలు ఆలోచిస్తామనీ బక్షీ గులాం ప్రకటించారు.

ఏ పరిస్థితులలో కూడా ప్రజలను వదిలిపెట్టమని అన్నారు.

తను ఎక్కడ ఉన్నా, ఏ పదవిలో ఉన్నా రాష్ట్ర పురోభివృద్ధిని సర్వదా వాంఛిస్తూ ఉంటామని కూడా చెప్పారు.

అసమ్మతి హర్తాళ్

అనంతనాగ్ జిల్లా బీజబెహార పట్టణంలో నిన్న బక్షీ గులాం మహమ్మద్ రాజీనామా నిర్ణయానికి అసమ్మతిగా అంగళ్ళు మూసివేసినట్లు శ్రీనగరు వార్తలు వచ్చినవి.

ప్రధాని పదవినుండి విరమించుకునే తన నిర్ణయంపై తాను పునరాలోచన చేయనున్నానని కాశ్మీర్ ప్రధాని విద్యార్థుల సమావేశంలో చెప్పినట్లు కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలను ఖండించారు.

సెప్టెంబరు 4, 5 తేదీలల్లో జాతీయ మహాసభ కార్యవర్గం, ప్రతినిధిసభ, శాసనసభాపక్ష సమావేశాలు ఏర్పాటు చేసినట్లు బక్షీ గులాం ఆ సభలో వ్యక్తపరిచారు.

జాతీయ మహాసభ కార్యవర్గ నిర్ణయానికి బక్షీగులాం కట్టుబడాలని కోరుతూ కాజిగూడ్ ప్రాంతంలోని 11 గ్రామాలవారు తీర్మానం చేసినట్లు కూడా వార్తలు వచ్చినవి.

కొత్త ఇంజనీరింగ్ సంస్థల స్థాపన వీలుకాదు

ఉన్న సంస్థల్లో అదనంగా 4,370 సీట్లు పెంచుతారట

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 29—

నూతనంగా ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించే వీలు హెచ్చుగా కన్పించనందున వున్న వాటిని విస్తరింపజేస్తూ అదనంగా 4,370 సీట్లు పెంచనున్నామని శాస్త్రీయ పరిశోధనల శాఖ మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ అన్నారు.

ప్రస్తుతం దేశంలోని ఇంజనీరింగ్ విద్యాసంస్థల సీట్ల సంఖ్య 17,870 నుంచి 1965—66 కల్లా 21,165కు పెంచనున్నామని పార్లమెంటు సలహా మండలి సమావేశంలో మంత్రి అన్నారు. ఇందుకు ప్రస్తుతం ఇంజనీరింగ్ సంస్థలలోని సీట్ల సంఖ్యను అదనంగా 4,370 పెంచనున్నామనీ, దానివల్ల తృతీయ ప్రణాళికా అంచనాలు 20 వేల సీట్లు పూర్తి కాగలవనీ మంత్రి తెలియజేశారు.

దేశంలో అత్యవసర పరిస్థితులు పూర్తిగా అగ్గిపోయేటట్లు, ఇంతకుపూర్వం మంజూరైన ఇంజనీరింగ్ విద్యా సంస్థ లన్నింటినీ విధిగా స్థాపిస్తూ, సీట్ల సంఖ్యను 22,720 కి పెంచగలమని వా రన్నారు.

ప్రస్తుతం డిప్లొమోలు మంజూరుచేసే పాలిటెక్నిక్ సంస్థలు 231 మాత్రమే వున్నవనీ, ఇందులో సీట్ల సంఖ్య 30,830గా వున్నదనీ, 1965—66 కల్లా ఈ సీట్ల సంఖ్య 50 వేలకు పెరుగగలదనీ, ఇందుకు 134 పాలిటెక్నిక్ సంస్థలలో 9,720 సీట్లను అదనంగా పెంచనున్నామనీ నూతనంగా 25 పాలిటెక్నిక్ సంస్థలను స్థాపిస్తూ 2,500 సీట్లను ఏర్పాటు చేయగలమనీ మంత్రి అన్నారు.

మలయాసియా పట్ల జకార్తా విధానం

ఇప్పటికీ వ్యతిరేకమేనని సుకర్నో ప్రకటన

పర్వోకెర్తో, జావా, ఆగస్టు 29— మలయాసియా పథకాన్ని ఇండొనీషియా ఇప్పటికీ వ్యతిరేకిస్తూనే వున్నదనీ, అయితే ఉత్తర బోర్నియో ప్రాంతాలలోని ప్రజలు నిజంగా మలయాసియాలో చేరాలని కోరుకొంటూ ఉంటే, 'వారి కోరికలకు ఇండొనీషియా లొంగిపోతుం'దని ఇండొనీషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో నిన్న ఇక్కడ వెల్లడించారు.

జావా కేంద్ర ప్రాంతంలోని పర్వోకెర్తో వద్ద నిన్న ఇండొనీషియా జాతీయ పక్షం దశమ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ సుకర్నో ప్రజల అభిప్రాయం గౌరవించడం ఇండొనీషియా విధానంలోని మూల సూత్రమని కూడా ప్రకటించారు.

"ఇండొనీషియాకు చెందిన బోర్నియో ప్రాంతంలోని ప్రజలుగానీ, సెలెబీస్, లేక వేరే ఇంకొక ప్రాంత ప్రజలుగానీ తమ ప్రాంతానికి స్వపరిపాలన కావాలని అభిలషించేటట్లయితే దానికి ఇండొనీషియా అంగీకరిస్తుంది" అని కూడా డాక్టర్ సుకర్నో చెప్పారు.

"ప్రజల అభీష్టాలకు వ్యతిరేకంగా ఏ జాతి బలప్రయోగం చేసే ఉద్దేశం మాకు లేదు" అని చెబుతూ డాక్టర్ సుకర్నో, సావాంగ్ నుండి మెరవుకే వరకు గల ఇండొనీషియా ప్రజలందరూ సమైక్యంగా ఒకే భాషకలిగి ఒకే పతాకం క్రింద ఉండాలని అభిలషిస్తున్నారని తాను దృఢంగా చెప్పగలనని అన్నారు.

వియత్నాం రాయబారిగా వాషింగ్టన్‌కు శ్రీ వాంగ్‌లీ

సైగాన్, ఆగస్టు 29—ప్రస్తుత దేశంలో దక్షిణ వియత్నాం కాన్సల్ జనరల్‌గా ఉంటున్న శ్రీ దోవాంగ్‌లీని అమెరికాలో దక్షిణ వియత్నాం నూతన రాయబారిగా నియమిస్తూ అధ్యక్షుడు శ్రీ దియెం ఉత్తరువులు జారీచేశారని ఇక్కడి అధికార వర్గాల వారు చెప్పారు.

విమానానికి అగ్నిప్రమాదం

ఫోర్ట్ లోటాస్, బెచునాలాండ్, ఆగస్టు 29 — నేడు ఇక్కడి నుంచి 28 మంది దక్షిణ ఆఫ్రికా కాందిశీకులను టాంగానికా కు తీసుకొనివెళ్ళవలసి ఉండిన ఒక విమానం అగ్నిప్రమాదంవల్ల కాలిపోయింది. ఇది విద్రోహకర శక్తుల చర్యయేమో పోలీసులు అనుమానిస్తున్నారు.

అస్సాంతో ఈశాన్య ప్రాంతవిలీనం సమస్య

జాగుకూడదని శాసన సభ్యుల విజ్ఞప్తి

షిల్లాంగ్, ఆగస్టు 29— అస్సాంతో ఈశాన్య సరిహద్దు ప్రాంతాన్ని కలిపి పరిపాలన సాగించాలని ఈశాన్యానికి గత ఏప్రిల్‌లో వెళ్ళి వచ్చిన శాసనసభ్యుల బృందం అస్సాం శాసనసభకు సమర్పించిన నివేదికలో విజ్ఞప్తి చేశారు.

'చైనాదాడి సమస్యను తెరిపించింది. విదేశాలతో సంబంధం లేకుండ ఈశాన్య సరిహద్దు ప్రాంతాన్ని ప్రత్యేకంగా పాలించే పాత పద్ధతికి ఇక స్వస్తి చెప్పాలి'—అని నివేదికలో సూచించారు.

అస్సాం శాసనసభ్యుల బృందం ఈశాన్యంలోని కామెంగ్, లోహిత్, తిరప్ ప్రాంతాలలో ఏప్రిల్ 22—ఏప్రిల్ 30 మధ్య పర్యటించినప్పుడు.

ప్రకటనలు

అమ్మకము

బిళ్లలు, బెంచీలు, ప్లేయుపౌండులు, నల్ల బల్లలు మొదలైన స్కూలుసామానులు అమ్మకమునకు వున్నవి. వివరములకు సర్కార్స్ టెక్నికల్ కాలేజి, ఏలూరు రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ—2 లో పొందవచ్చును.

పుస్తకములు

తెలుగులో కొత్తగా కాటేజ్ ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్నతరహా లాభసాటి పరిశ్రమలు వివరించబడ్డవి. 854 పేజీలు. రు. 13—ఇంగ్లీషులో రు.12—50 పోస్టేజి రు.1—61.
COTTAGE INDUSTRY (P.N. 41)
P.B. 1263 Jumna Road, Delhi.

ప్రకటన

ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, ఫ్రీప్రెస్ పత్రికలను ఉంబు స్వంత బాధ్యతపై ... యుంచుటకు పెల్లిచెట్టి (కూరు జిల్లా)కు ఏజెంటు కావలెను. వివరాలకు:
సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ లిమిటెడ్, చిత్తూరు.

టెండరు నోటీసు

నల్లజర్ల పంచాయతీ సమితి
(ప. గోదావరి జిల్లా)

నల్లజర్ల పంచాయతీసమితిలోని క్రింద తెలిపిన పనులు నిర్వహించుటకుగాను సీలువేసిన టెండర్లు నిర్ణీతఫారములో రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లవద్దనుండి నల్లజర్ల పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గారిచే కోరబడుచున్నవి. సదరు టెండర్లు 10—9—63 తేదీ సాయంకాలము 2 గంటల వరకు తీసుకొనబడి, సాయంకాలము 4 గంటలకు టెండర్లు యెదుటగాని, వారిచే అధికారము పొందబడిన ఏజెంట్లు యెదుటగాని, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ లేక అధికార మివ్వబడిన ఇతరులచే గాని తెరువబడును. టెండరు ఫారములు పొందగోరువారు నిర్ణీతపైకము, మరియు అమ్మకపు పన్ను సమితి పద్దుకు చెల్లించిన చలానా జతపరచి దరఖాస్తుద్వారా సమితి కార్యాలయమునుండి ఏదేనియు పనిరోజులలో 2—9—1963 తేదీ నుండి 9—9—63 తేదీ 1 గంటవరకు పొందవచ్చును. సదరు పైకము ఏట్టి పరిస్థితులలోను వాపసు చెల్లించబడదు.

టెండరు తీసుకొనుటకు నిర్ణయించబడిన తేదీ ఏదైనా కారణమువలన సెలవుదినమైనచో మరుసటి రోజు యీ టెండర్లు పైచెప్పిన కాలములో తెరువబడును.

కారణము తెలుపకనే ఏ ఒకటి లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరువారికి అధికారము కలదు.

అమ్మకపు, రాజధన్నులు పూర్తిగా చెల్లించినట్లు తెలుపు సర్టిఫికెట్లు జతపరచి పంపవలెను. రేట్లు రూపాయలు, నయాపైసలలో వ్రాయవలెను.

ప్రతి టెండరర్ ఎర్నెస్టుమనీ, డిపాజిట్ పైకమును క్రింద తెలిపిన పనులకు వాటి వాటి ఎదురుగా తెలిపిన మేరకు సమితి పద్దుకు చెల్లించిన, తాడేపల్లిగూడెం ట్రెజరీ చలాను లేక పోస్టల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరువారి పేరున ఏమోదు కాబడినవి జతపరచి పంపవలెను.

వేరు వేరు పనులకు వేరు వేరు జతానాలు పంపవలెను. బ్యాంక్ డ్రాఫ్టులు, చెక్కులు ఏట్టి పరిస్థితులలోను చెల్లబడవు.

నల్లజర్ల
1. నల్లజర్ల బ్లాక్.
పనిపేరు:— విస్తరణాధికార్ల నివాస గృహము బ్లాక్ 4.
టెండరు దరఖాస్తు వెల రు. 5-10 న.పై.
ఎర్నెస్టుమనీ డిపాజిట్టు రు. 855—00
పూర్తిచేయుటకు నిర్ణయించిన తేదీ: 21—3—64.
కంట్రాక్టు విధము కె—2.
ఎస్టిమేటు విలువ రు. 17,100—
(సం) పి. శ్రీరామమూర్తి.
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, నల్లజర్ల.

బ్లాకుల తయారీ

అందముగా ముద్రించుటకు లైను, హాఫ్‌టోన్, కలర్ బ్లాకులకు, మరియు ఆఫ్‌సెట్ ప్రింటింగుకు కలర్ ట్రాన్స్‌పరెన్సీలు, నెగెటివ్, ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి. వివరాలకు:
Dina Seithi Process, 101, Purushawalkam High Road, Madras-10
Phone: 62500.

అప్పులు

వేయి తాకట్టు లేకుండ, నెలసరి వాయిదాలలో తీర్చునట్లు ఋణ ఏర్పాటు చేసెదము. వివరములకై ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి:
Citizen Traders (A.P.), Bombay-54.

రెంగ్మానాగాల సభాభవనం

డిప్యూటీ కమీషనర్‌చే ప్రారంభోత్సవం

కోహిమా, ఆగస్టు 29—కోహిమా డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎస్. ఎం. కృష్ణమూర్తి నిన్న తాపిమన్యా గ్రామంలో 'రెంగ్మా నాగాలసభ భవనాన్ని' ప్రారంభోత్సవం చేశారు.

''ఈ భవనం విజ్ఞానాన్ని, ఉన్నతాదర్శాలను, శాంతియుతజీవనాన్ని మీలో ప్రేరేపించి, ప్రజలను సన్మార్గంలో పెట్టటానికి మీకు ప్రయోజనకారి కాగలదని ఆశిస్తున్నాను'' అని డిప్యూటీ కమీషనర్ ప్రసంగిస్తూ తన ప్రారంభ ఉపన్యాసంలో చెప్పారు.

శోభకృతునామ సంవత్సరం
భాద్రపద శుద్ధ ఏకాదశి
1963 ఆగస్టు 30, శుక్రవారం
శుద్ధ ఏకాదశి: తెల్లవా. 5—34 గం. వరకు
మూల: ఉ. 6—24 గం.ల తర్వాత పూర్వాషాఢ
వర్జ్యం: 4—34 ల 6—15 వరకు

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 30, శుక్రవారం

అమెరికన్ నీగ్రోల బృహత్ప్రదర్శన

అమెరికాదేశంలోని నీగ్రోలకు పౌరహక్కులు సంపాదించే మహోద్యమంలో ఒక భాగంగా ఈ నెల 28 వ తేదీన వాషింగ్టన్‌లో జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శనం దాదాపు రెండు లక్షల మంది పాల్గొన్నదైనా చక్కని క్రమశిక్షణతో నడవడం అత్యంత ప్రశంసనీయం. దేశం నలుమూలలనుండి వచ్చిన నీగ్రో జాతీయులతోపాటు వారి సమస్య పట్ల సానుభూతిగల పెక్కుమంది శ్వేతజాతీయులు కూడా యీ ప్రదర్శనలో పాల్గొన్నారు.

నీగ్రో సమస్యపట్ల సానుభూతి యీ సామాన్య పౌరులకే గాక అమెరికా ప్రెసిడెంటుకు కూడా పుష్కలంగా కలదనేది యిచట గమనించదగిన విశేషం. అయినప్పటికీ, ఆ సమస్యా పరిష్కారమాత్రం కడుంగడు దుర్ఘట కార్యంగానే ఉన్నది. అమెరికన్ రాజ్యాంగ దృష్టిలో నీగ్రోలూ, శ్వేతజాతీయులూ సమానులే అయినా అమెరికాలోని పెక్కు ప్రాంతాలలో జాతిపై షమ్యదృష్టి శ్వేతజాతీయులలో యింకా నశించక పోవడమే యీ విషమ పరిస్థితికి కారణం.

జాతి విభేద విధానాలను అమెరికన్ సుప్రీంకోర్టు అసందిగ్ధ వచనాలతో నిషేధిస్తూనే ఉన్నా ఆ నిషేధం అమలు జరగడం ఒకపట్టాన సాధ్యపడడంలేదు. సుప్రీంకోర్టు ఆజ్ఞకు తలయొగ్గనొల్లని రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఉంటూ ఉండే పరిస్థితిలో యీ సమస్య ఏలా అవలీలగా పరిష్కారమౌతుంది? ఆయా రాష్ట్రాలలోని శ్వేతజాతి ప్రజల జాతీయ దురహంకారమే ఆ రాష్ట్ర ప్రభుత్వాలలో ప్రతిబింబిత మౌతున్నది.

ముఖ్యంగా యీ జాతీయ దురహంకారం దక్షిణ రాష్ట్రాలలో తీవ్రరూపాన తిష్ఠవేసుకొని ఉండడంచేత దానిని నిర్మూలించడం ఎలాగనేది ఒక జటిల సమస్యగా తయారయింది. ఏది ఎలాఉన్నప్పటికీ, నీగ్రోలు యిక ఎల్లకాలం యీ దుర్విధిని సహిస్తూ ఊరుకోజాలరు. శ్వేతజాతీయులతో సమానంగా తమ పౌరహక్కులు తాము సంపాదించుకోడానికి పోరాటం నిర్విరామంగా కొనసాగించే తీరుతారు. నిద్రాణమైవున్న ఆత్మవిశ్వాసం వారిలో యిప్పుడు ప్రబుద్ధమయింది.

హింసాత్మకమైన పద్ధతులలో కూడా యీ పోరాటం కొనసాగడానికి అవకాశమున్నమాట వాస్తవం. కాని, మార్టిన్ లూథర్ కింగ్‌వంటి అహింసాప్రియుల నాయకత్వాన యీ ఉద్యమం కాంతిపట్టింది. అద్భుతమైన క్రమశిక్షణతో వాషింగ్టన్‌లో మొన్న జరిగిన బృహత్ప్రదర్శనం ఆ ఉత్తమ నాయకత్వానికి నిదర్శనమే.

ప్రెసిడెంట్ కెన్నెడీ కూడా యీ ప్రదర్శకులు ప్రదర్శించిన సమ్యమనానికి ఎంతో సంతోషించారు. వారి ఆశయాలపట్ల తనకు గల సంపూర్ణ సానుభూతిని వారి నాయకుల ఎదుట వ్యక్తం చేశారు. అయితే, యిక్కడ ముఖ్యంగా కావలసినది సానుభూతి మాత్రమే కాదు—దానికి క్రియారూపమివ్వజాలిన దీక్షాదక్షత్వం.

దాదాపు రెండుకోట్ల జనాభా కలిగిన అమెరికన్ నీగ్రోలలో నిరుద్యోగుల సంఖ్య నేడు చాల ఎక్కువగా ఉన్నది. ఉద్యోగావకాశాలు శ్వేతజాతీయులకు లభించినంతగా నీగ్రోలకు లభించడంలేదు. ఈ వైపరీత్యాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిస్థితిని చక్కజేయించడమే నీగ్రోలు మొన్న జరిపిన ప్రదర్శనకు ముఖ్యోద్దేశ్యం.

ప్రెసిడెంట్ కెన్నెడీ యీ లక్ష్యసాధనకు ఎట్టి చర్యలు గైకొనగలడో చూడవలసి ఉన్నది. నిజంగా యిది అతనికి పరీక్షాసమయం. ఒకవైపున నీగ్రోల హక్కులపట్ల పూర్ణ సానుభూతి, వేరొకప్రక్క కొన్ని రాష్ట్రాలలో శ్వేతజాతీయుల తీవ్రవైముఖ్యం. వచ్చేసంవత్సరం అమెరికాలో క్రొత్త ఎన్నికలు జరగవలసివున్నాయి. ఈ సందర్భంలో తాను సాహసించి ఏమిచేస్తే ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతవోనన్న సంకోచం అతని కుండడం సహజం.

కాని, యిప్పటికే కాలాతీతమయింది. అమెరికన్ నీగ్రోలకు యీ న్యాయం ఏనాడో జరిగి ఉండవలసింది. ఇకనైనా కాలహరణం లేకుండా జరిపినప్పుడే అమెరికా పేరు, అమెరికా ప్రజాస్వామ్యం పేరు అకళంకమై నిలిచి అగ్రరాజ్యంగా దాని మనను పెంపొందిస్తుంది. నీగ్రో సమస్య అమెరికాలో రావణకాష్ఠంలాగా రగులుతూ ఉన్నంతకాలం అమెరికాకు ఉజ్జ్వల భవిష్యత్తు లేదు.

క్రైస్తవ క్రైస్తవేతర వర్గాలమధ్య ఘర్షణ

అలెప్పీ సమీపంలో—

11 మందికి గాయాలు

అలెప్పీ, ఆగస్టు 29— ఇక్కడకు 14 మైళ్ళదూరంలో తాయికాల్ వద్ద నిన్న సాయంత్రం క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు మధ్య సాయుధ ఘర్షణ సంభవించగా 11 మంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సెయింట్ ఫ్రెడ్రిన్ ఆఫ్సీ చర్చికి చెందిన ఆవరణలో కాథలిక్కులు ఒక శవాన్ని ఖననం చేయడానికి ప్రయత్నించగా ఈ ఘర్షణ జరిగింది.

ఘర్షణలో ఇరు పక్షాలకు కొన్ని వందల మంది పాల్గొన్నారు. కొట్లాటలో కత్తులు, బాకులు యితేచ్ఛగా ఉపయోగించారు. సాయుధ పోలీసులువచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఆ ప్రాంతంలో గస్తీ ఏర్పాటు చేశారు.

చర్చి ఆవరణమంతా కొత్తగా గోడ కట్టారు. గోడకు అవతలవున్నవారు క్రైస్తవేతరులు. వారికి చర్చి అధికారులకూ గోడకట్టిన ప్రదేశంపై వివాదం వచ్చింది. వివాదగ్రస్తమైన ప్రదేశంలో శవాన్ని ఖననం చేయబోగా క్రైస్తవేతరులు అభ్యంతరం చెప్పారు. రెండు గంటలసేపు తీవ్రమైన ఘర్షణ జరిగిన తర్వాత వివాదగ్రస్త ప్రదేశంలోనే శవానికి ఖనన క్రియలు జరిపించారు.

తీవ్రంగా గాయపడిన ఇద్దరిని నిన్న సాయంత్రం ఇక్కడి ఆస్పత్రికి తీసుకు వచ్చారు. వారిలో ఒకరి స్థితి ఆందోళనకరంగా వుంది.

వెంకటగిరిలో వేణుంకరా శ్రీనివాసరావుకు సన్మానం

వెంకటగిరి, ఆగస్టు 28— రాజాగారి నాటకశాలలో ఉభయ భాషా ప్రవీణ శ్రీ మంగిపూడి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ''జనతా ఆర్ట్సు''వారు 'నటరాజ' ఏకాంకిక రచయిత, నటుడు, దర్శకుడు అయిన శ్రీ వేణుకు సన్మానం చేశారు. ప్రొద్దుటూరు 'కల్పన ఆర్ట్సు థియేటర్సు'' వారు కూడా సన్మానపత్రం సమర్పించారు.

అదే వేదికపై 'నటరాజ'గా నటించి ఉత్తమ నటుడుగా బహుమతి పొందిన ప్రొద్దుటూరు శ్రీ మండ్యాల శ్రీనివాసరావుకు శ్రీ వేణు తాను రచించిన 'నటరాజ' ఏకాంకికను కృతి నిచ్చారు.

శ్రీ జి. వి. నరసింహారావు, కృతికర్త, కృతి భర్తల గుణగణాల్ని, వారి నటనా చాతుర్యాన్ని గురించి ఉపన్యసించారు.

శ్రీనివాసరావు శ్రీ వేణు సన్మానానికి, కృతజ్ఞత తెల్పినారు.

ఆ పిమ్మట వేణు రచించిన 'నటరాజ' ఏకాంకికను (శ్రీవేణు నటరాజుగా) ప్రదర్శించారు.

శ్రీ పి. ఎస్. శాస్త్రి వందనసమర్పణ చేశారు. (మ. వి.)

వాషింగ్టన్‌లో లక్షలాది నీగ్రోల ప్రదర్శన

వెంటనే సమానహక్కులు ఇవ్వాలని విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 28— మున్నెన్నడూ ఎరుగనంతటి పెద్దపెట్టున నిన్న ఇక్కడ అమెరికా నీగ్రోల పౌరహక్కుల ప్రదర్శన కొనసాగింది.

ఈ ప్రదర్శన మొదట ఒక లక్ష మందితో ప్రారంభమయింది. అటుపిమ్మట ఈ ప్రదర్శన బృందం 175 వేలమందిగానూ, మరికొంత సేపటికి రెండు లక్షల మందిలో కూడినది గానూ పెరిగిపోయిందని పోలీసు విభాగం తెలియజేశారు.

ఈ ప్రదర్శన చాలా హుషారుగా సాగింది, సంతోషంతో కూడిన వాతావరణంలో ఏలాటి అనర్థాలూ లేకుండా జరిగింది. ఈ ప్రదర్శనలో పాల్గొన్నవారిలో చాలమంది యువకులూ, విద్యార్థులూ, ఉండినారు. నాయక శ్రేణిలో చాలామంది క్రైస్తవ మత సంస్థలకు చెందిన ఉద్యోగులు ఉండినారు. ... కూళ్ళని ఏవిదిల్లాలు కూడా చాలా మంది ఈ ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది.

ప్రదర్శనలో పాల్గొన్న ప్రముఖులలో నాయకులైన ... మార్లీ, ... ఆటిన్ అండివీనీ జాకీరాబిన్సన్, సెనెట్ పార్టీకి చెందిన ప్రముఖ సభ్యుడు వార్మన్ థామస్ మొదలైన వారు ఉండినారు. ఈ ప్రదర్శనను నిర్ణీత కాలానికంటే 15 నిమిషాలు ముందుగానే ప్రారంభించడం జరిగింది.

స్త్రీలూ, పురుషులూ, ఏవిదిడిగా రెండు బృందాలుగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

వాషింగ్టన్‌లోని ప్రాచీన స్మృతి ... నుండి ఈ ప్రదర్శన బృందాలు రెంటూ అబ్రహాంలింకన్ సంస్మరణ మందిరం వరకు ఊరేగింపు జరిపాయి. అయితే ఈ బృందాలలో ఒకటి రాజ్యాంగ భవనం మీదుగానూ, ఇంకొకటి స్వాతంత్ర్య భవనం మీదుగానూ ఈ ఊరేగింపు జరిగాయి.

లింకన్ సంస్మరణ మందిరం వద్ద జరిగిన బ్రహ్మాండమైన సభలో నీగ్రో నాయకులు మార్టిన్ లూథర్‌కింగ్, రాయ్ విల్కిన్స్, కార్మిక నాయకుడు వాల్టర్ రూథర్ ప్రభృతులు పలువురు ప్రసంగించారు. వీరందరూ నీగ్రోలకు సమాన పౌర హక్కులనూ, ఉద్యోగాలలో సమాన అవకాశాలనూ వెంటనే కల్పించాలని కోరారు. ఈ ఆశయాలకోసం ఈ ప్రదర్శనలో పాల్గొన్న వారందరూ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్ళిన తరువాతకూడా గట్టిగా కృషి చేయాలని కోరారు.

ఈ ప్రదర్శన నాయకులు అమెరికా అధ్యక్షుడు, ఉపాధ్యక్షులయిన శ్రీ కెన్నడీని, శ్రీ జాన్‌సన్‌నూ కలుసుకొని తమ కోరికలను పొందుపరచిన విజ్ఞప్తి పత్రాలను వారికి సమర్పించి, ఈ ప్రదర్శనలో పాల్గొనవలసినదిగా కోరారు. కాని రాజకీయ కారణాల దృష్ట్యా వారు ఈ ప్రదర్శనలో పాల్గొన నిరాకరించారు.

కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 29— దేశంలోని రెండు కోట్లమంది నీగ్రోలకు సమానమైన స్వాతంత్ర్యాన్నీ, హక్కులనూ చేకూర్చే నిమిత్తం కొనసాగుతున్న నీగ్రోల ఉద్యమం నేడు ఇక్కడజరిగిన పౌర హక్కుల ప్రదర్శన మూలంగా పురోగమించగలదని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ నిన్న రాత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ ప్రదర్శనకోసం దేశంలోని నలుమూలల నుండి నిన్న ఇక్కడికి వచ్చిన ప్రదర్శకుల తీవ్రమైన ఉద్వేగం, ప్రశాంతమైన గాంభీర్యం తనకు ఎంతగానో నచ్చినాయనికూడా శ్రీ కెన్నెడీ తమ ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసిన 10 మంది నాయకులతో 75 నిమిషాలకాలం సంభాషణలు జరిపిన అనంతరం చేసిన ప్రకటనలో శ్రీ కెన్నెడీ ఇలా తెలియజేశారు:

''ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో జరిగే ప్రదర్శనతో పోల్చి చూసుకొన్నప్పుడు ఈ దేశం నేడు ఇక్కడ జరిగిన ప్రదర్శనకు గాను నిజంగా గర్వించవచ్చు. ఈ ప్రదర్శన ఎంతో ఒక్కగా, క్రమ పద్ధతిలో కొనసాగింది. ఈ ప్రదర్శనను ఏర్పాటుచేసిన నాయకులూ, ఇందులో పాల్గొన్నవారూ మా ప్రశంసకు పాత్రులై ఉన్నారు.''

ఈ ప్రదర్శన ఆశయాలలోని రెండు ముఖ్యఆశయాలైన సమాన ఉద్యోగావకాశాల కల్పన, ఉద్యోగాలలో వివక్షతా నిర్మూలనం అనేవాటి విషయంలో తమ ప్రభుత్వం తన కృషిని కొనసాగిస్తుందని శ్రీ కెన్నెడీ వారికి హామీనిచ్చారు.

1335 మందికి ప్రథమ చికిత్స

ఈ ప్రదర్శనలో పాల్గొన్న వారిలో 1335 మందికి జనసమ్మర్దంవల్ల జనించిన ఉక్కపోతవలనగాను ప్రథమ చికిత్స చేయడం జరిగిందనీ, 56 మందిని ఆసుపత్రులకు పంపడం జరిగిందనీ ఇక్కడి ప్రజారోగ్య శాఖ వెల్లడించింది.

అమెరికా నీగ్రోల నాయకుని నిరాశ

ఈ ప్రదర్శనకు వ్యతిరేక ప్రదర్శన చేయదలచిన అమెరికా నాజీల నాయకుడు శ్రీ రాక్‌వెల్ చాలా నిరాశ చెందవలసి వచ్చింది. వీరు పదివేలాది మంది తనకు తోడుగా వస్తారనుకోగా 40 మంది మాత్రమే వీరికి తోడు వచ్చారు. వీరి ప్రయత్నం విఫలమయింది.

ఇతరదేశాలలో సానుభూతి ప్రదర్శనలు

ఇజ్రేల్, ఢిల్లీ, టర్కీ, హాంగ్‌కాంగ్, రష్యాలలో అమెరికా నీగ్రోల పౌరహక్కుల ప్రదర్శనకు సానుభూతి సూచకంగా ప్రదర్శనలు జరిగాయి.

ఇటలీలోని రోమన్ కాథలిక్ పత్రికకు చెందిన రేడియో కూడా వాషింగ్టన్‌లో జరిగిన నీగ్రోల ప్రదర్శనను ప్రశంసించింది.

గాంధీమార్గం మంచిది

ఢిల్లీ, ఆగస్టు 29— భారతదేశంలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బౌల్స్ నిన్న వాషింగ్టన్‌లోని నీగ్రో ప్రదర్శకులకు ఒక వ్యక్తిగత సందేశాన్ని పంపిస్తూ, గాంధీజీ బోధనలనూ, ఆయన మార్గాన్నీ అనుసరించి శాంతియుతంగా సమాన హక్కుల ఉద్యమాన్ని కొనసాగించి విజయం పొందవలసినదిగా సిఫారసు చేశారు.

''సిద్ధాంతరీత్యా ముఖ్యమైన విషయాలు ప్రజలకు హేతువాదంవల్ల లభించవు. బాధలకు భయపడక కృషి చేయడం వల్లనే లభిస్తాయి'' అని గాంధీజీ బోధించి ఉన్నారని శ్రీ బౌల్స్ తమ సందేశంలో తెలిపారు.

నెహ్రూ వివరణ

(1 వ పేజీ తరువాయి)

బోధపడుట లేదు.

దివాన్ చమన్‌లాల్:—నేను ఎవ్వరినీ కాపాడాలని ప్రయత్నం చేయుటంలేదు. సభా సంప్రదాయాలను పాటించాలంటున్నాను.

శ్రీ వాజపేయి:—కొన్ని సంవత్సరాలుగా, తన కొడుకుల వ్యాపారాభివృద్ధికోసం పంజాబు ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగం చేస్తున్నారు అనేదే నా ప్రశ్న. దీనిపై విచారణకు ప్రధానమంత్రి ఒక న్యాయమూర్తిని నియమిస్తారా?

శ్రీ నెహ్రూ:—ప్రస్తుతం నేనే కొందరుమంత్రుల సహాయంతో ఆరోపణలను, వాటిపై వచ్చిన సమాధానాలను పరిశీలిస్తున్నాను. ఇంతవరకు ఏమి తేల్తుందో చెప్పలేను గాని, ప్రతిపక్ష సభ్యులు చెప్తున్నంత నేరాలు ఏవీ కానరావటం లేదు. శ్రీ కైరాన్ కుమారులు నడుపుతున్న వ్యాపారాలపైన ఆరోపణలు ప్రధానమైనవి. పరిశీలన జరుగుతున్నది. ఈ వ్యాపారాలలో చాలా భాగం, సక్రమంగా తీసుకున్న అప్పుల సహాయంతో ప్రారంభమైనవి. అప్పులు తీర్చవలసివచ్చే స్థితిగా అది కోట్ల రూపాయల వ్యవహారం అవటం సరికాదు. తీర్చవలసిన అప్పులమేరకు ఆస్తి విలువను చాలావరకూ కట్టవలసివస్తుంది. ఇంకా విచారణ తేలలేదు.

శ్రీ వాజపేయి:—శింలాప్యారాస్పై జరిపిన హత్యా ప్రయత్నాన్ని గురించి ప్రధానికి విజ్ఞాపన చేరినది. దీని దృష్ట్యా అక్కడి వ్యవహారాలలో కేంద్రం జోక్యం పుచ్చుకోనిదే శాంతి భద్రతలు దెబ్బతింటాయనే విషయమై ఆలోచించారా?

శ్రీ నెహ్రూ:—పంజాబులో జరుగుతున్న సంఘటనలను గురించి చాలా శ్రద్ధతో చూస్తున్నాము. అక్కడి పరిస్థితులు ఇప్పుడు గానీ, ముందు గానీ దిగజారిపోతవని అనుకోను. అప్పుడు చర్యలు తీసుకుంటే, దిగజారవచ్చు. గౌరవ సభ్యులకి పంజాబును గురించి బాగా తెలిసినట్లున్నది. కానీ పంజాబులో వారి అభిప్రాయాలు, గౌరవ సభ్యులు చెప్పేవాటికి వ్యతిరేకంగా ఉన్నాయి. కొద్దిమంది, అవే ఆరోపణలను తిరిగి తిరిగి చేస్తున్నారు. ఈఆరోపణలలోచాలావాటిపై తొలిదవిచారణ జరపటమైనది. కొత్త ఆరోపణలు కొన్ని చేర్చి, పాతవే చెప్తున్నారు.

శ్రీ అబ్దుల్ గని:—శ్రీ కైరాన్ కుమారులకు ఎనిమిది సినిమా థియేటర్లు ఉన్నాయా లేవా? ఉద్యోగులకు శ్రీ కైరాన్ చేస్తున్న అన్యాయాలను గురించి కూడా విజ్ఞాపనలో ఉన్నది కదా?

శ్రీ ఏ. డి. మణి: శ్రీ కైరాన్ సహాయంతో వారికుమారుల సహాయంతో, అక్రమంగా బంగారం రవాణా జరుగుతున్నట్లు కూడా ఆరోపణ ఉన్నదా?

అధ్యక్షుడు: ఈ ఆరోపణలను తాను పరిశీలిస్తున్నానని ప్రధాని చెప్పారు. మీరు ఊరికే ప్రశ్నలు పేర్చుతున్నారు.

శ్రీ ఏ. డి. మణి: ఆరోపణలపై శ్రీ కైరాన్ పంపిన సమాధానాలను ప్రధాని పరిశీలిస్తున్నారా లేక మరొక సందర్భంలో చేసినట్లు వాటిని ఆడిటర్ జనరల్ పరిశీలనకు పంపుతున్నారా?

శ్రీ నెహ్రూ: ఇప్పటికి నేనే పరిశీలిస్తున్నాను.

శ్రీ ప్యారీలాల్ కురీల్: ఆ ఆరోపణలను, శ్రీ కైరాన్ సమాధానాలను, సభవారికి అందజేయాలి కదా?

శ్రీ అబ్దుల్ గని: కుమారులు చేసిన పనులలో తండ్రికి బాధ్యత ఏదీ లేదా?

శ్రీ నెహ్రూ: కొందరు నాయకుల కుమారులు పనికిరానివారు. (నవ్వులు)

శ్రీ దాయాభాయ్ పటేల్: ప్రధానికి ఈ విచారణలో తోడ్పడుతున్న నిపుణులు ఎవరు?

అధ్యక్షుడు: ఈ ప్రశ్న కూడదు.

శ్రీ వాజపేయి: ప్రధాని దీనికి సమాధానం ఇవ్వాలి. ఈ సహాయకులు కాంగ్రెసు నిపుణులా, శ్రీ కైరాన్‌కు మద్దతునిచ్చే వారా లేక ప్రత్యేక పోలీసు శాఖవారా?

ఇంతలోగా అనేకులు లేచి ప్రశ్నలు వేయసాగారు.

శ్రీ నెహ్రూ ''ఇటువంటి ఆరోపణలు చేయటం గౌరవ సభ్యులకు గౌరవప్రదం కాదు'' అన్నారు.

శ్రీ దాయాభాయ్ పటేల్: అయితే ఆ ఆరోపణలు నిజం కావు అని ఋజువు చెయ్యండి.

శ్రీ వాజపేయి: శ్రీ కె. డి. మాలవీయాను ఇట్లాగే ప్రధాని కాపాడజూశారు—తీరా శ్రీ మాలవీయా రాజీనామా చేయవలసివచ్చింది.

అధ్యక్షుడు: సభ్యులు సంయమనం పాటించాలి. కూర్చోవాలి.

సంపాదకునకు లేఖలు:

పట్టాదారు ప్యాసు పుస్తక ప్రభావం

అయ్యా,

ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన పట్టాదారు ప్యాసు పుస్తకమునందు ''అనుభవదారుని పేరు, అనుభవమునందున్న విస్తీర్ణము'' అను పద్దులు వ్రాయుటకు గ్రామ లెక్కలందు ఆధారములు లేవు. న్యాయస్థానముల కెక్కిన వాటిని రుజువుచేయు ఆధారములో అంతటికీ లేవు. రైతులలో దాన విక్రయాది పరివర్తనలు జరిగినవేళ విక్రయించినవారు పట్టాదారు కారని, రిజిష్టర్డు పట్టాదారు పరివర్తనకు సమ్మతించకపోయినచో యిత్యాది కారణములచేత తాలూకాలో టి. ఏ. లు పైకములకాని, అథవా సైరు మంజూరు కాబడుటయో జరిగిన వేళ గ్రామ లెక్కలు సవరణలు కానందువలన పట్టాదారు ప్యాసు పుస్తకములందు వారసులు నమోదు చేయుటకు వీలుండుటావున ప్యాసు పుస్తకములు వాటి యిచ్చుటలో అర్థములేదు. గ్రామ లెక్కల మాన్యువలు ప్రకారం 11 వ నెంబరు 1 వ భాగం పట్టాలు రైతులకు యిచ్చుచున్నారు. గాన యీ ప్యాసు పుస్తకములు అనావశ్యకము. కాబట్టి సోదర గ్రామకరణములు ... యీ పట్టాదారు ప్యాసుపుస్తకములయొక్క అనావశ్యకతను ప్రభుత్వ దృష్టికి తేవలెనని ఆశించినాను.

ఇట్లు,
కరణం హనుమంతరావు,
రాయపల్లి,
పుసుకొండ పశ్చ తాలూకా.

లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు డిప్లొమా

అయ్యా,

లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ డిప్లొమాకోర్సు పేర నొకటి ఇండియాలోని అనేక రాష్ట్ర రాజధానులందు 1958 వ సంవత్సరము నుండి యున్నది. రాష్ట్ర లోకల్‌బాడీస్ ఆడిట్ స్టేట్ ఇన్‌స్పెక్టర్ జనరల్, గౌరవ అధ్యక్షులుగా హైదరాబాదునందు కూడ ఈ కోర్సు యివ్వబడుచున్నది. ఎస్. ఎస్. ఎల్. సి. దీని కనీస యోగ్యత అయినను పట్టభద్రులు కూడ యిందు శిక్షణ పొందుచున్నారు. ఇందు స్థానిక సంస్థల ఉద్దేశ్యములను, అక్కౌంటులను, చట్టములను గురించిన బోధన విపులముగా జరుపుదురు. అంతేకాక ప్రాథమిక విద్యావిధానం, స్థానిక సంస్థల లెక్కలు, ఆడిట్లు, ఇంటి పన్నుల విధానము, ప్లానింగు, పబ్లిక్ హెల్త్, టౌన్‌ప్లానింగ్ మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ మొదలగు అనేక అంశములను గూర్చి ఆంగ్లములోనే శిక్షణ యొసంగుదురు. స్థానిక సంస్థల పాలన మరింత పట్టుదిట్టముగా చురుకుగా జరుగుటయే ఈ కోర్సుయొక్క ముఖ్యోద్దేశ్యము. 1958 వ సంవత్సరమునకు పూర్వం దీనిని ఆడిషనల్ క్వాలిఫికేషన్‌గానే పరిగణించి నామమాత్రపు గౌరవమునే యిచ్చుచుండిరి. పిమ్మట గవర్నమెంటువారు జాగ్రత్తగ పరిశీలించి జీ. ఓ. ఎం.ఎస్. నెం. 2189 ఎల్. ఏ. డి. 8—9—1958 ప్రకారము ఈ కోర్సు పొందినవారికి ఉద్యోగాలలో మొదటి అవకాశము యివ్వవలెనని ఆంధ్రప్రదేశ్ సర్వీసు కమీషన్ వారికి సిఫార్సుచేసినారు. సదరు సిఫార్సు మేరకు తెలంగాణాలోని అన్ని స్థానిక సంస్థలలోను, జిల్లా పరిషత్తులలోను, ఉద్యోగాల నియామకములలో మొదటి అవకాశము కల్పించుచున్నారు. ఈ శిక్షణ పొందిన అభ్యర్థులు ఆడిటర్లుగాను, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగాను, పంచాయితీ ఆఫీసర్లుగాను పనిచేయుచున్నారు.

ఆంధ్రప్రాంతములోని అన్ని మునిసిపాలిటీలు, జిల్లా పరిషత్తులు ఈ శిక్షణ పొందిన అభ్యర్థుల సర్టిఫికెట్లకు విలువ యివ్వవలసి యున్నది. ఈ ప్రాంతములో యిట్టి శిక్షణ పొందినవారు బహుకొలదిగా ఉన్నారు. అట్టివారి సేవ వినియోగించుటకు వారిని పిలిచి ఉద్యోగాలివ్వవలసియున్నది. కాని ఆదేమిచోద్యమో సంవత్సరాల తరబడి ఉద్యోగాన్వేషణ చేస్తున్నను, జిల్లాపరిషత్తు సెలక్షన్ కమిటీయెదుట తమ సర్టిఫికెట్లను, గవర్నమెంటు ఉత్తర్వులతో సహా చూపించినను పెద్దగా చేయుటలేదు అంటే గవర్నమెంటు సంస్థలలో ఎల్. ఎస్. జి. సి. వ్యాసానవారు అదనముగా ఈ శిక్షణ పొందిన నేరముచేతనేమో ఈ నిరుద్యోగస్థితి! చెప్పవచ్చినదేమంటే యిట్టివారికి ఉద్యోగములు యిప్పించుట ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమై యున్నది. వారు తక్షణచర్య గైకొని రాష్ట్రములోని అన్ని జిల్లాపరిషత్తులకు, మునిసిపాలిటీలకు ''లోకల్ సెల్ఫ్‌గవర్నమెంటు డిప్లమా'' పొందినవారికి ఉద్యోగాలలో మొదటి అవకాశము యివ్వవలెనట్లు ఆదేశాలను యిచ్చి న్యాయము కలిగింతురని.

ఇట్లు,
కె. పుల్లయ్య.

శ్రీ కాళహస్తి ఆసుపత్రి చీకటిమయం

అయ్యా!

కాళహస్తి ప్రభుత్వాస్పత్రికి విద్యుద్దీపాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రజలు, అస్పత్రి అధికారులు గత 4, 5 సంవత్సరాలుగా విజ్ఞప్తి చేసినప్పటికి, ఆయా సంవత్సరము, మరు సంవత్సరమునకు ఇద్దామటులేదంటూ వాయిదా వేయుచున్నారు. ఎస్టిమేటు రు. 4300 —ఈ మొత్తము తాలూకా కేంద్ర ప్రభుత్వాస్పత్రికి వెచ్చించుటకు డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసుకు మనసు లేనట్లున్నది. ఈ విషయమై ప్రభుత్వానికి అనేక పర్యాయములు మంత్రుల ద్వారాను, సభ్యులు గారి ద్వారాను విజ్ఞప్తి చేసినప్పటికి యీ స్వల్ప కార్యయమును వెనుకవేయుట కాళహస్తి పౌరుల దురదృష్టము.

ఈ ఆస్పత్రిలో ప్రస్తుతము ఒక మగ డాక్టరు, ఇద్దరు ఆడ డాక్టర్లు పని చేయుచున్నారు. ఇచ్చట ప్రసూతి కేసులు ఇతరకేసులు అన్ని వేళల జరుగవలసియున్నది. అనేక ప్రమాదకేసులు రాత్రులలో సంభవిస్తు యుంటవి. ఇట్టి పరిస్థితులలో ఆస్పత్రికి విద్యుద్దీపాల ఎంతేని అవసరం, ప్రభుత్వం యిప్పటికైనా గుర్తించి పై కోరికను తీర్చవలసినదిగా కోరుచున్నాము.

పి. ఈశ్వరయ్య శెట్టి.

చక్రరాజవేముల హత్యానేరం

ముద్దాయిలకు యావజ్జీవ శిక్ష విధిస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాదు, ఆగస్టు 29—కోవెలకుంట్ల తాలూకా చక్రరాజవేముల గ్రామం హత్యానేరంలోని ముద్దాయి ఎం. సుబ్బరాయుడుకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ హైకోర్టు డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ బసిరెడ్డి, శ్రీ అనంతనారాయణ అయ్యర్ తీర్పుచెప్పారు.

ఈ హత్యానేరాన్ని కర్నూలు జిల్లా సెషన్స్ అదనపు న్యాయమూర్తి విచారించి, ముద్దాయి హత్యచేయటం అకస్మాత్తుగా కలిగిన ఉద్రేకం ప్రధాన కారణమని అభిప్రాయపడుతూ ముద్దాయికి 7½ ఏండ్ల శిక్ష విధించారు.

ఈ హత్య 1960 డిసెంబర్ 31 న సంభవించింది. ముద్దాయి హత్యచేయటంలో అకస్మాత్తుగా ఉద్రేకం కలిగినట్లు కన్పించటంలేదని డివిజన్ బెంచి న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.

దుప్పల్లిలో 5 మైళ్ల పంట కాల్వ

రూ. 20 వేలుచేసే శ్రమదానం

హైదరాబాదు, ఆగస్టు 29— నల్గొండ జిల్లా దుప్పల్లి గ్రామంలో గ్రామ ప్రజలు శ్రమదానంతో నదికి అడ్డంగా ఆనకట్ట కట్టి మూలకంగా ఒక పంటకాల్వను త్రవ్వుకొన్నారు. ఈ శ్రమదానకార్యక్రమం విలువ రూ. 20 వేలు. ఈ పంట కాల్వ ఫలితంగా గ్రామస్థులకు స్థిరనివాసం ఏర్పాటైనది. పూర్వం ఈ గ్రామస్థులు సంవత్సరం పొడుగునా వ్యవసాయ పనులు లేక పరిసర గ్రామాల్లో కూలికోసం వెళ్ళవలసి వుండేది.

ఈ కాల్వ 5 మైళ్ళు పొడవునా త్రవ్వారు. దానివల్ల గత 40 సంవత్సరాలుగా బీడుపడివున్న 505 ఎకరాల భూమి సాగులోకి వస్తుంది.

బాలవాఙ్మయం— పిల్లల గ్రంథాలయాలు

బెజవాడ, ఆగస్టు 29— ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం ఇలా వ్రాస్తున్నారు: ప్రపంచ విజ్ఞాన సమితివారు బాల వాఙ్మయానికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. దక్షిణ దేశ భాషలలోని బాల వాఙ్మయానికి సంబంధించిన అన్ని సమస్యలు, అనగా రచన, ప్రచురణ, పంపకములను గూర్చిన నివేదికను తయారు చేయుటకై దక్షిణ భారత ప్రచురణ సంస్థ వారిని వీరు నియమించినారు. దీనికిగాను తెలుగు దేశంలోని ప్రత్యేక బాల గ్రంథాలయాలు, వివిధ గ్రంథాలయాల నిర్వహణలోనున్న బాలశాఖలు, గ్రంథాలయాలలో పిల్లల నిమిత్తం పెట్టిన పుస్తకాది పఠన పరికరాల వివరాల కొరకు పై సంస్థవారు మాకు వ్రాసియున్నారు. వివరించేయుటకుగాని, దానికి సంబంధించిన పరిస్థితులను తెలిసికొనుట అవసరము. భావిపౌరులగు బాలబాలికల విజ్ఞానమై ప్రపంచ విజ్ఞాన సమితివారు పూనిన పనికి, మన మన్ని విధముల సహకరించుట మన విధియేగాక, దీనివల్ల ఎంతో ప్రయోజనమును మనము పొందగలుగుదుము. కనుక ఆంధ్రదేశంలోని గ్రంథాలయాలవారు తాము పిల్లల విజ్ఞాన వ్యాప్తికై చేయుచున్న కృషి—అనగా వారు నిర్వహించు బాలశాఖలు, వారి గ్రంథాలయాలలోని పిల్లల పుస్తకాలు, పత్రికలు పిల్లల కార్యక్రమాల, వివరాలను అక్టోబరు నెలాఖరులోపల చేరునట్లు క్రింది చిరునామాకు పంపగోరుచున్నాము: ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘము, పటమట, విజయవాడ.

స్వాతంత్ర్యోద్యమచరిత్ర

అయ్యా!

స్వాతంత్ర్యం సిద్ధించి 16 సంవత్సరములైనది. ఆంధ్రరాష్ట్రంవచ్చి 10 సంవత్సరములు నిండింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఏడు ఏండ్లు పూర్తిఅయినది. 1953 సంవత్సరములోనే కేంద్ర ప్రభుత్వము, భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచనకై రాష్ట్ర ప్రభుత్వములన్నిటిని ఆదేశించినది. మన ప్రభుత్వం 1956 సంవత్సరంలో యీ పనికై ఒక కమిటీని నియమించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడేవరకు స్వర్గీయ త్రిపురనేని గోపీచంద్‌గారు యీ కమిటీకి కన్వీనరు. అంతవరకు కొంత పని జరిగినట్లు తెలుస్తున్నది. 1957 సంవత్సరంలో విద్యాశాఖ మంత్రి ఈ కమిటీనిమార్చి మరికొంత మందిని చేర్చినారు. ఈ కమిటీ యింతవరకు పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది. కాని, ఇంతవరకు ఈ చరిత్రలో ఒక్క భాగమైనను ప్రచురించినట్లు లేదు. ఈ కమిటీ ఏమిచేయుచున్నది, ఎట్టి పనిచేయుచున్నదీ ఎవరికి తెలియదు.

స్వాతంత్ర్యం, సేవ, దేశాభిమానము లేని వ్యక్తులను కొందరను యీ కమిటీలో వేశారు. వీరికి ''సేకరణ''లో అనుభవముగాని, ఉద్యోగ బాధ్యతగాని తెలియని ముఖ్య ఏకారులని కాలేజీ క్వార్టర్సు వొకటికి విషయ సేకరణ బాధ్యత యిచ్చింది. సుమారు 10 లక్షల రూపాయలకుపైగా ఖర్చు పెట్టినట్లు తెలుస్తున్నది. ఆంధ్ర జిల్లాలలో ఎట్టి పరిశోధనగాని, అభిమానముగాని లేని ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు చెందిన ఒక మహమ్మదీయ ప్రొఫెసరుని యీకమిటీకి కన్వీనరుగా నియమించినారు.

మన రాష్ట్రంలో కొన్ని జిల్లాలు, తాలూకాలలో ఉన్న కాంగ్రెసు కమిటీలు అట్టి చరిత్రలను ప్రచురించి యున్నవి. అస్సాం, బీహారు, మహారాష్ట్ర మొదలగు యితర రాష్ట్రములు వారి చరిత్రలను కొన్ని సంవత్సరముల క్రిందటనే ప్రచురించినవి. మన రాష్ట్రం చరిత్రలో ఒక్క భాగమైనను యింతవరకు ప్రచురించక పోవుటకు కారణం తెలియదు. 10 లక్షల రూపాయలు ఎందుకు ఎట్లు ఖర్చు చేసినారో తెలియదు.

ఈ విషయమై శ్రద్ధ వహించి యీ పనిని త్వరలో పూర్తి చేయించవలసినదిగా విద్యాశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు గారికి నా ప్రత్యేక ప్రార్థన.

—గాదెగిడి నాసీరుడు (మద్రాసు)

మాణిక్య వీణ

''ఏమిటోనన్యాయపు జీవుడుగా'' అని ఒక పూర్వాంకం అన్నాయన.

అంత దౌర్భాగ్యపుజాతిగా ఎలా బతుకుతున్నావయ్యా అంటే, పక్రమ న్యాయంగా ఉన్నాడు.

ఏమైనేనా పురుగు బుడలాడు.

అవి మరి విషం తినే జీవిస్తాయి.

ఏలాగంటే అడంతే.

అన్నిజీవులూ అంతేనేమో.

మొండిప్రాణం—అని కొందరినే అంటూ టాము.

కానీ నిజానికి ప్రాణంలేవాళ్ల మొండిప్రాణం మనిషిదేననిపిస్తుంది.

కాకపోతే లోకంలో ఇన్ని దుర్భరపరిస్థితులలో ఇంతకాలం ఈ మానవ ప్రాణి నిలిచిఉండేదా?

ఎన్ని కరువులు, ఎన్ని కాటకాలు, ఎన్ని తుపానులు, ఎన్ని భూకంపాలు—అయినా మనిషిలో బతికి బయటపడుతూనే ఉన్నాడు.

ఎన్ని తిరుగుబాటులు, ఎన్ని విప్లవాలు, ఎన్ని యుద్ధాలు—అయినా మనిషి బ్రతికి బయట పడుతూనే ఉన్నాడు.

ఎందరు నియంతలు, ఎందరు నిరంకుశ ప్రభువులు, ఎందరు ... అయినా మనిషి బ్రతికి బయట తిరుగుతూనే ఉన్నాడు.

* * * *

ఆ మొండిప్రాణం కావబట్టే ఇంత నిరుపేదలసంఖ్యా, ఇంత నిస్సహాయము దారిద్ర్యంలోనూ ... ముగిసిపోకుండా కనిపించి, ఎప్పుడో ఒకపాటు తేలుతూనే ఉన్నాడు.

కాకపోతే కడుపు కట్టుకొని, కాలుకట్టుకొని, గాలితిని, నీళ్లు త్రాగి ఎలాగ జీవిస్తూనే ఉంటాడా?

అంటుగా తానో అతడు ... బతుకుతున్నాడని అర్థమిగా కాదు.

అతడు బ్రతకడమే బాధగా ఉనెందుకు నిదర్శనం ఏలాగా కాదు.

ఆ మహాప్రస్థానంలో అతని పరంపరలో అనేకమ్యాలు ... రాలిపోతూనే ఉన్నారు.

పోయినవారు పోగా మిగిలినవాళ్ళ ఆలా ముందుకు సాగుతూనే ఉన్నారు.

ఊరికే జీవిస్తూ ఆనే మాటకు కొలతలు.

సమున్నతాలు తన దారికి అడ్డుపడితే మళ్లీ ఏపటం అంటుకు రాదు.

దాటడానికి వేరో ఉపాయం ఆలోచిస్తాడు.

అందులో తాను పోయినా అతని సంతానం.

అది కాకపోతే దాని సంతానం ఎప్పుడో ఏదో ఒకటి ఆ దరిని చేరుతారు.

* * * *

కాలిక్కు ఇంత అధ్వాన్న పరిస్థితులలోనూ ... ప్రస్తుతం సాగుతూనేఉన్నది.

మన దేశంలోనే ... అట్టడుగున అనేకులు రోజుకు 24 నయాపైసల వ్యయంతో జీవిక నడుపుతున్నారట.

అందులో మొట్టమొదటి ... పదిమంది 70 [illegible] తీర్చుకుంటున్నారట.

అంటే ఇన్ని పైసలు లెక్కలు.

ఆరకం వారి అందరి ఖర్చులూ కలిపి సగటు కట్టిన లెక్క అన్నమాట.

అందులోనూ దేశమంతా లెక్క వేయడంకాదు, అది సాధ్యమూకాదు.

ఎక్కడో ఒకచోట ఒక నిర్ణీత సమయంలో, ఒక నిర్ణీత ప్రాంతంలో లెక్కలు తీస్తారు.

వాటినన్నీ చేర్చి, సరిచూసి, ఆరకం లెక్కలు కట్టే నిపుణులూ, వారూ ఈ సరాసరి గణితాలు వేస్తారు.

అందులో కాస్త అటూ ఇటూ ఉన్నా ... తెలిపి ఏస్తుంది.

అంటే మన జనంలో చిట్ట చివరి కొంచెం వున్న పదిమంది ఖర్చు సగటు లెక్క కూడా రూపాయి దాటదు, వగైరాలోనే.

మరి అట్టడుగున వారి లెక్కేమో పావలా దాటదు, పక్కల్లో.

అయితే ఒకటి. రోజుకు వందల ఖర్చు పెట్టేవారూ ఉండవచ్చు. రోజుకు ఆ పావలా కాదు, నయాపైసా పెట్టలేనివాడూ ఉండవచ్చు.

కానీ మొత్తం మీద జన సామాన్య పరిస్థితి పైమాత్రం జీవించడానికి వీలయిన స్థితిలో కూడా ఉన్నట్లు లేదనడం నిజం.

అయినా జనం బ్రతుకుతూనే ఉన్నారు.

అంటే బ్రతకడానికి కాదు, చావలేకపోవటమే.

* * * *

ఇంక లెక్కలూ ఏవి శాస్త్రీయంగా కట్టకపోయినా, ఈ విషయంలో అతి నిపుణుల శాస్త్రాలు వివరించకపోయినా కాస్త ఏ యింత దూరం జనంలోకి వెళ్ళి కాస్త కళ్ళు తెరిచి చూచినా మన స్థితులు దారుణంగా కొట్టవస్తున్నట్లు కనిపిస్తుంది.

వేపోళ్ల జన దారిద్ర్యం తన సింహభాగాన వాటుతుంది.

ఇంత గంజికి నోచుకోనివారు, ఆ ఖాళీ గంజికోసమైనా ఒక్క దమ్మిడైనా దొరకని వారూ ఎందరున్నారో చెప్పలేం?

ఇంతదారుణంగా జనసందోహం ఉండిపోబడుతుంటే మరి ఆశా వివేకంవేస్తూ, అక్కడకు అందజేసే పెడుతూఉన్న అల్పాల్ప సంఖ్యాక వర్గం ఆలా ఉంటూనే ఉంది.

ఈ రెండు వర్గాలమూ ఉన్న తారతమ్యం తగ్గుతూ వున్నదా అనేది కూడా అనుమానంగా పరిణమిస్తున్నది.

పైకానికి అట్టడుగున కాస్త పైకి ఎత్తడానికి మనే ఇన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్నా అదేం కర్మమో తెలియదు కానీ, ఆ ప్రయత్నం పైవారిని మరింత పైకి లేపుతున్నదేమో, అడుగున మరింత అధఃపాతాళంలోకి పడిపోయిందా అక్కడ తేలవేసి చూడడం జరుగుతున్నదే తప్ప అసలు ఉద్దేశం నెరవేరడం లేదు.

మరి పైవారుకూడా నేడెల్లా అంత అధ్వాన్నంగా ఉంటే ఎలా బ్రతుకుతుంటాడూ? బ్రతుకుతున్నారు గనుక ఏదో సంపాదంలో దొరుకని అన్నట్లు ''రొట్టెలు లేకపోతే, కేకులు తింటారులే'' అన్నారు మంటున్నారేమో?

ఏమైనా పరిస్థితి ఇలా కాదు.

ఎప్పుడో అది మారాలి. మంత్రదండంతో మార్పు రాదు పనే.

కానీ ఆ మార్పే మార్గంలోనైనా పడలేదు.

ఆ ఆశలోనే బ్రతుకుతున్నాడు గాబట్టి!

— విశ్వం.

దేశ ఆర్థిక వ్యవస్థలో ఉద్ధృతం నశించింది

జాతీయోత్పాదకమండలి అధ్యక్షుడుఅయ్యంగార్ వివరణ

'ప్రణాళికా సంబంధమైన కంట్రోళ్లు పురోభివృద్ధికి ప్రతిబంధకంగా ఏర్పడినవి'

బొంబాయి, ఆగస్టు 29—

రెండుఏండ్ల క్రిందట వ్యావసాయిక, పారిశ్రామిక, తదితర ఉత్పత్తి రంగాలలో కనుపించిన ఉధృతం నశించి నిశ్చలత్వం ప్రవేశించినట్లు జాతీయోత్పాదక మండలి అధ్యక్షుడు శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ చెప్పారు.

శ్రీ అయ్యంగార్ నిన్న బొంబాయి నిర్వాహక మండలి కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ, దేశం గత రెండు ఏండ్లుగా అతి భీషణమైన కాలంలో ఉన్నదని, మొదటి రెండు ప్రణాళికల సమయంలో గోచరించిన పురోభివృద్ధి ప్రస్తుత ప్రణాళికాకాలంలో చదును అయిందని వివరించారు.

ఈ దేశంలో విదేశీ పెట్టుబడుల విషయమై మాట్లాడుతూ, విదేశీయుల ఆసక్తి ఆతురత పూర్తిగా మారిపోయి, బదులుగా తటసటాయింపు ఏర్పడినట్లు పేర్కొన్నారు.

చైనా దురాక్రమణ ఒక కారణం కావచ్చు. నేడు-భారతదేశంలోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం చాలవరకు తగ్గిపోయి కేవలం సన్నటి ధార అయింది. అయినప్పటికీ భారత సహాయక బృంద వైఖరి, వారి సహాయం అభించిన దానికన్నా చాల తక్కువ అయినప్పటికీ ఇచ్చే సహాయాన్ని వినియోగించుకునే విషయమై అతిగా ప్రశ్నలు అడిగినప్పటికీ, అసాధారణ సహాయకారిగా ఉన్నదని ఆయన చెప్పారు.

ఈ కారణాల ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థలో ఉద్ధృతం నశించిపోవడం విధిగా జరిగిందని శ్రీ అయ్యంగార్ పేర్కొన్నారు. జనాభా పెరుగుదల, రక్షణ ఖర్చులు విస్తారంగా పెరిగిపోవడం కూడా ఉద్ధృతం నశించడానికి మరికొంత తోడ్పడినట్లు వివరించారు.

సత్వర నిర్ణయాలకు బదులు అధర్మమైన ఆలస్యం

దేశం క్లిష్ట స్థితిలో ఉండగా సంప్రదింపులు ... దశలను పూర్తిగా కనీస స్థాయికి ... సత్వర నిర్ణయాలు ... కావడానికి ఇబ్బంది లేకుండాపోయి ... సులభం అవుతుందని శ్రీ అయ్యంగార్ ... వివరించారు.

... బదులుగా జరుగుతున్నది ఏమి ... మరింత అధికారాన్ని వికేంద్రీకృతం చేయడం. వాటిని సమన్వయం చేసేందుకు సమ... నెలకొల్పారు. వీటి మూలంగా అధర్మమైన జాగు ఆలస్యం జరుగుతున్నట్లు చెప్పారు.

స్వతంత్ర ప్రణాళికను ఎవ్వరూ ఆక్షేపించరు —వ్యతిరేకించరు. కాని దానికి సంబంధించిన కంట్రోళ్ళు ప్రణాళికా పురోభివృద్ధికి వాస్తవిక అవరోధంగా తయారైనవి. భారతదేశం వంటి సువిశాల దేశంలో అన్నిరకాల కంట్రోళ్ళ పద్ధతి కష్టమైనవని. ఏకీకృత నియంతృత్వ దేశాలలో అలాంటి కంట్రోళ్ళు జయప్రదం కావచ్చు. కాని ఈ దేశపు ప్రజలకు వాటి విషయంలో అవసరమైన మానసిక అనుభవంలేదు. భారతదేశంలో అలాంటి కంట్రోళ్ళవల్ల యంత్రాంగం ఘనీభవించిపోయి ప్రతి దశలో అవినీతి ఏర్పడిందని విశదీకరించారు.

కాబట్టి ప్రజాస్వామిక దేశంలో కంట్రోళ్ళ వల్ల అనవసర బాధలు పడకుండా చేసే నిమిత్తం వాటిని పూర్తిగా కనీస స్థాయికి కుదించాలని చెప్పారు.

"మనవారు కొత్తగా పరిస్థితిని సమీక్షచేసి విధానంపై పునరాలోచన చేయడం సాధ్యమని భావిస్తున్నాను" అని శ్రీ అయ్యంగార్ చెప్పారు.

శ్రీ అయ్యంగార్ రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ కూడా.

ఆకలి నివారణ ఉద్యమ పథకాలు

పరిశీలనకై ప్రత్యేక ఉపసంఘం ఏర్పాటు

ఢిల్లీ, ఆగస్టు 29— రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ఆకలి బరువుల పెట్టిన ఆకలి నివారణ ఉద్యమ పథకాలను పరిశీలించే నిమిత్తం ఒక ప్రత్యేక ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విషయమై చర్చించే నిమిత్తం నిన్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ అధ్యక్షతన జాతీయ ఆకలి నివారణోద్యమ మండలి సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో ఈఏడు 7 నూతన ప్రాజెక్టులను ఆరంభించనున్నారు. ఈ ప్రాజెక్టుల మేరకు ఆంధ్రలోని విజయవాడలో పశుగ్రాస మిశ్రమ కేంద్రాన్ని రు. 20 లక్షల ఖర్చుతో నిర్మించనున్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రు. 14 లక్షల ధనం ఇస్తుంది. మిగతా ఖర్చులను ఆకలి నివారణోద్యమ మండలి భరిస్తుంది.

ఈ కేంద్రంలో 40 వేల నుంచి 60 వేల టన్నుల పశుగ్రాస మిశ్రమం తయారు కాగలదు. దీనితో 70 వేల పశువులకు ఆహారం సమృద్ధిగా లభ్యం కాగలదు. దీని ఫలితంగా రాష్ట్రంలో అదనంగా పాల ఉత్పత్తి 2 లక్షల లీటర్లకు పైగా పెరుగగలదు.

గుజరాత్‌లో ఇటువంటి కేంద్రాలు మూడింటిని ఏర్పాటు చేయనున్నారు. ఉత్తర ప్రదేశ్‌లో కూడా ఈ ఏడు 3 ప్రాజెక్టులు ఏర్పాటు ...

బ్రిటన్-రైలు దోపిడి

ప్రభువులలో ఒకరిపై పోలీసుల అనుమానం

లండన్, ఆగస్టు 29— బ్రిటన్‌లో ఇటీవల జరిగిన పెద్ద రైలు దోపిడి సందర్భంలో దొంగలకోసం వెదుకుతున్న బ్రిటిష్ పోలీసులకు, 'ప్రభువుల'లో ఒకరికి ఈ దొంగలతో సంబంధం ఉన్నట్లు ఆధారాలు తెలిసి, ఆయనపై 'ఘూపేసి ఉంచి' కనిపెట్టుస్తున్నట్లు, లండన్ డెయిలీమెయిల్ పత్రిక ప్రకటించింది.

పేరు చెప్పకుండా ప్రభువులలో ఒకరినిమాత్రం చెప్తూ, వీరి నిత్య వ్యాసంగాలు ... వెన్నంటి కనిపెట్టా చూడవలసిందని, ఆ ప్రభువు వెళ్ళే విందులకూ విలాసాలకూ, విశాగ ప్రవేశం కల్పించుకొని, పరిచయం వృద్ధి చేసుకోవలసిందని, అతి జాణలైన మహిళా అపరాధ పరిశోధకురాండ్రను కొందరిని బ్రిటిష్ పోలీసులు నియమించినట్లు డెయిలీ మెయిల్ పత్రిక వివరించింది. మేఫెయిర్ (లండన్ ధనికులుండేపేట)లో ఈ ప్రభువు విలాస జీవితంలోకి చొచ్చుకొనిపోవలసిందిగా ఈ మహిళా పరిశోధకు రాండ్రకు ఉత్తర్వులిచ్చారట.

ఇద్దరు యువతుల హత్య

న్యూయార్కు, ఆగస్టు 29— ప్రఖ్యాత రచయిత ఫిలిప్‌వైలీ సోదరుని కుమార్తె 21 సంవత్సరాల సియుస్నికల జేనస్‌వైలీని అమె స్నేహితురాలు 23 ఏండ్ల యువతి ఎమిలీహాఫర్టును మొన్నరాత్రి మాన్‌హాటన్‌లో వారివసతి గృహం గదిలో నిద్రపోతుండగా ఎవరో హత్య చేశారు. వారిద్దరితోపాటు అక్కడే బసచేస్తున్న పాట్రిషియాటోలిస్ అను స్నేహితురాలు మిస్ వైలీ తండ్రి మాక్స్‌వైలీ, ఇద్దరూ మర్నాడు ఉదయం ఆ ఇద్దరూ గదిలో హతులై పడి ఉండగా చూశారట.

దొంగతనానికని వచ్చి, హింసాత్మకులైన దుష్కరులెవరో ఈ పనిచేసి ఉంటారని పోలీసులు చెప్తున్నారు.

ప్రొద్దుటూరు బస్సు యజమానిపై తీర్పు

ప్రొద్దుటూరు, ఆగస్టు 29— స్థానిక ప్రిన్సిపాల్ మున్సిఫ్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ వై. ఎల్. నరసింహం, పురపాలక సంఘ సభ్యుడు బస్సు యజమాని శ్రీ ఎస్. కె. ఖాజాహుసేన్‌పై వచ్చిన ఒక ఫిర్యాదు విచారించి 'నిర్దోషి' అని తీర్పు చెప్పారు.

శ్రీ గుజదుర్తి రామిరెడ్డి ఫిర్యాదును దాఖలు చేస్తూ, 1962 అక్టోబరు 30న శ్రీ ఖాజాహుసేన్ తన బస్సును మోసగించి తీసుకొనిపోయి, బస్సు సామానులను తీసుకున్నట్లు అభియోగం చేశారు.

వారి తరఫు ఏడుగురు సాక్షులను, ప్రతివాది తరఫున ఐదుగురిని విచారించారు.

శ్రీ రామిరెడ్డి తరఫున శ్రీ వి. కొండారెడ్డి, శ్రీ జి. దత్తాత్రేయ, శ్రీ సి. నాగరాజరావు వాదించారు. ముద్దాయి తరఫున శ్రీ ఆర్. రంగనాథం (కడప), శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డి, శ్రీ ఆర్. బయపురెడ్డిగారు వాదించారు. (మ. వి.)

ప్రొద్దుటూరు, ఆగస్టు 29— మొన్న రాత్రి బొంబాయి నుంచి మద్రాసుకు వెళ్ళే మెయిల్ కదలి వెళ్తుండగా, జెల్లం అనే స్త్రీ (వయస్సు 60 సంవత్సరాలు) రైలు పెట్టెలోనికి ఎక్కటానికి ప్రయత్నించగా, చేతులు జారి ప్లాటుఫారానికి రైలుకూ మధ్య పడినదట. రైలు ఆమెమీదగా వెళ్ళి వెంటనే ఆమె మరణించినది. శ్రీ వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్‌లో ఆమె కుమారుడు, శ్రీ సి. ఆర్. రాజేంద్రన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. (మ. వి.)

ఎర్రగుంట్ల స్టేషన్‌లో రైలుక్రింద స్త్రీ మృతి

వెంకటగిరి, ఆగస్టు 29— ఈవూరి గాంధీజీ రోడ్డులో వెంకటగిరి సంస్థానం వంద సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ కాశీ విశ్వనాథస్వామి కళ్యాణ మండపంలో, మరుగుపడిన శిల్పాలకు వెంకటగిరి చిత్రకారుడు శ్రీ ఎ. పి. రాజా రంగు రంగుల అలంకరణచేసి సరికొత్త కళాక్షేత్రంగా రూపొందించారు. అక్కడ ఈ సందర్భంలో శ్రీ గణపతి నిలువెత్తు విగ్రహం లభించింది. దానిని అలంకరించి వెంకటగిరి రాజకుమార్ సమక్షంలో దీవఢూపనైవేద్యపూజలు శ్రీరామకృష్ణ భక్త సంఘంవారు జరిపారు.

ఆ మరునాటి రాత్రి మహావైభవోపేతంగా విద్యుద్దీపాలంకరణతో శ్రీ గణపతిని ఊరేగించి ఉత్సవం చేశారు. (మ. వి.)



డోర్నాలలో శ్రీ భ్రమరాంబా మల్లికార్జున జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు మద్రాసు గవర్నరు శ్రీ బిష్ణురాంమేధీ ఇటీవల శంకుస్థాపన చేశారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, దేవాదాయమంత్రి శ్రీమతి సదాలక్ష్మి, శ్రీమతి మేధీ, మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి-శ్రీ మేధీ, శ్రీమతి బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు —ఫోటో: స్టార్స్‌అండ్‌కో.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ

జాతీయ సంస్థగా ప్రకటిస్తే అదనవ్యయం ఉండదని రాజ్యసభలో మంత్రి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 29—

దక్షిణ భారత హిందీప్రచార సభను జాతీయ స్థాయిలో ముఖ్యమైన సంస్థగా ప్రకటించే బిల్లుపై రాజ్యసభ నిన్న అసంపూర్తి చర్చ జరిపినది. సభ కేంద్ర కార్యాలయం మద్రాసులో ఉన్నది.

విద్యా మంత్రి డా. కె. ఎల్. శ్రీమాలి: "సభను జాతీయ సంస్థగా చేసినప్పటికీ ప్రభుత్వం అనవసర వ్యయం కల్పించుకోదు. సభ స్వతంత్రాధికారాలకు భంగం ఉండదు.

"సభను ... స్థాపించినప్పటినుంచి ... తరువాత 70 ... హిందీలో ... జాతీయ సంస్థగా ప్రకటించడంవల్ల అదనపు ధన వ్యయంకూడా వుండదు. సభ ఆర్థిక పరిస్థితి మెరుగుగానే ఉన్నది. సభకు 1961—62లో ఆదాయం రు. 630 వేలు. వ్యయం రు. 229 వేలు ...

"ప్రస్తుత నిబంధనల ప్రకారమే సభ పని చేస్తుంది. సభ లెక్కలు, కార్యాలాపాలను గురించిన సమాచారం ప్రభుత్వానికి తెలియజేయవలసి ఉంటుంది. అయితే, అది ప్రభుత్వ అదుపు క్రింద ఉండదు. సభ కార్యనిర్వహణను పరిశీలించే నిమిత్తం ఒక సంఘాన్ని నియమించే అధికారం కూడా ప్రభుత్వానికి ఉంటుంది."

శ్రీ పి. టి. మాధవన్ (కాంగ్రెస్—ఆంధ్ర): దక్షిణ దేశంలో హిందీ వ్యాప్తికై సభ చేసిన సేవ ఎనలేనిది. సభను ప్రభుత్వం ఇంకా నిధులు ఇవ్వాలి.

శ్రీయుతులు బి. ఎన్. భార్గవ, శీల భద్రయాజీ (కాం), శ్రీ ఆర్. ఎస్. ఖాండేకర్, డా. బార్లింగరాజుకృష్ణారావు (కాం) కూడా సభ సేవను ప్రశంసించారు.

భీమానిధి నుంచి పెట్టుబడులు

పట్టాదార్ల శ్రేయస్సుకు ప్రాధాన్యం

కలకత్తా, ఆగస్టు 29—జీవితభీమాసంస్థలో ప్రస్తుతం 90 లక్షల మంది భీమాదార్లున్నారు. వీరినుంచి ప్రీమియం క్రింద గత సంవత్సరంలో రాబడి రు. 150 కోట్లు. ఈ ఏడు సంవత్సరంలో రాబడి రూ. 180 కోట్లు.

పట్టాదార్లు రక్షించి సంపాదించిన ఈ సొమ్మునుంచి పెట్టుబడులకు ఇవ్వడంలో పట్టాదార్ల శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తాము—అని జీవిత భీమా సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. కే. కౌల్ తెలిపారు. ఈ మాసాంతంతో సంస్థకు ఏడున్నర ఏండ్లు నిండి ఎనిమిదవ సంవత్సరం ప్రారంభమవుతుందని ప్రకటించారు.

గాంధి స్మారకనిధి గ్రంథాలయ ప్రారంభం

షిల్లాంగ్, ఆగస్టు 29—ఇచటి ఆత్మప్రచార సభా భవనంలో గాంధి స్మారకనిధి గ్రంథాలయాన్ని కొకటదానికి అస్సాం గవర్నర్ శ్రీ విష్ణుసహాయ్ ప్రారంభోత్సవం చేశారు.

యువతరంవారు మహాత్మాగాంధీ ప్రబోధాలు జీవిత విశేషాలను గురించి ఎక్కువగా తెలుసుకోవడానికి ఈ గ్రంథాలయం నుంచి విజ్ఞాన భాండాగారం ప్రయోజనకారి కాగలదని శ్రీ సహాయ్ ఆశ వెలిబుచ్చారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలా ప్రసాద్ చాలిహా సభావేశానికి అధ్యక్షత వహించారు. అంతకుముందు అస్సాం శాసనసభ సభాపతి శ్రీ మహేంద్ర మోహన్ చౌధురి ప్రసంగిస్తూ అస్సాం రాష్ట్రంలో నెలకొల్పిన గాంధి స్మారకనిధి గ్రంథాలయ కేంద్రాలలో ఇది ఆరవదని, సహాయ్యాని గ్రంథాలయం 'కాశీ' భాషలోను ఇతర అస్సాం జాతుల భాషల్లోనూ కూడా తయారు చేసేందుకు గాంధి స్మారకనిధి సంఘం ప్రయత్నిస్తున్నదని వివరించారు.

సమితి సమావేశానికి వెళ్లే ఉద్దేశంలేదు

కృశ్చేవ్ వెల్లడి

బ్రియోని, యుగోస్లేవియా, ఆగస్టు 29—రేపు సెప్టెంబరులో జరిగే సమితి సర్వసభ్య మండలి సమావేశానికి హాజరయ్యే "సంకల్పం లేదు" అనుకుంటాను రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ కృశ్చేవ్ నిన్న ఇక్కడ యుగోస్లేవియా అధ్యక్షుడు టిటోతో కలిసి మొత్తం 4 వందల యుగోస్లేవియా, విదేశీ విలేఖరులకు తేనీటి విందు ఏర్పాటు చేసిన సందర్భంలో 20 నిమిషాల కాలం ఉపన్యాసంగా ప్రసంగాలు చేస్తూ, వారు ప్రశ్నలకు సమాధాన మిచ్చారు.

ప్రస్తుతం తాను ... ఇంకా ... నిర్ణయించుకోలేదని, అయితే దానికి ఇంకా తేదీ ఏదీ నిర్ణయించలేదని అన్నారు.

సామ్యవాద కృషి విభజన స్వరూపం

(ప్రశ్న—)రష్యా యుగోస్లేవియాల మధ్య ఏర్పడనున్న సామ్యవాద కృషి విభజన స్వరూపం ఎలా ఉంటుంది?

శ్రీ టిటో:—అది నాకు తెలియదు. ఆ విషయమై మేము సంభాషించలేదు.

ప్రశ్న:—మొత్తంమీద సామ్యవాద దేశాల కృషి విభజన స్వరూపం ఏమిటి?

శ్రీ కృశ్చేవ్:—(మాటలతో సమాధానం చెప్పకుండా ...) "ఇవ్వాళ సామ్యవాదం తో జరిపే పోరాటంలో కృషి విభజన అనేది ఏదీ ఉండదు. సహకారం మాత్రమే ఉంటుంది.

మాస్వంతవ్యవహారాలతో నీకేంపని

ప్రశ్న:—రష్యా యుగోస్లేవియాల సిద్ధాంత భేదాల పరిస్థితి ఎలా ఉంది?

శ్రీ కృశ్చేవ్:—అది మా అంతరంగిక వ్యవహారం. అందులో వేలుపెట్టవలసిన పని మీ కేమిటి?

ఆటుపిమ్మట రష్యా యుగోస్లేవియాల మధ్య జీవన ప్రమాణం విషయంలోగల తారతమ్యాలను గురించి వ్యాఖ్యానించవలసిందిగా కోరినప్పుడు కూడా శ్రీ కృశ్చేవ్ దీనికి ముందు ప్రశ్నకు ఇచ్చినటువంటి సమాధానమే ఇచ్చారు. (యుగోస్లేవియా ప్రజల జీవనస్థాయి మెరుగ్గా ఉన్నదని పాశ్చాత్యుల అభిప్రాయం.)

చైనా రష్యాల విభేదాలను గురించి ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ కృశ్చేవ్, "మేమేమన్నామైనా సరే చైనాను గురించి తెలుసుకోవాలని ఉంటే చైనాకు వెళ్ళు" అని జవాబిచ్చారు.

ప్రశ్న:—పాశ్చాత్య విలేఖరులకు మీరు గతవారం ఒక ప్రసంగంలో సూచించిన విధంగా కమ్యూనిజం రానానే "భేష్మైన అంత్యక్రియలు" జరుపుకుండా ఏర్పాటు చేస్తారా?

శ్రీ కృశ్చేవ్:—నా మాటలలోని అర్థం అది కాదు. కమ్యూనిజం వచ్చిన వెంటనే భూస్వామ్యం నశిస్తుందని, అప్పుడు ఈ విలేఖరులు కమ్యూనిజానికి సేవ చేస్తారని నేను చెప్పిన మాటలకు అర్థం.

శ్రీ టిటో:—మీరు (విలేఖరులు) సరిగా అర్థం చేసుకున్నట్లులేదు. అంత్యక్రియలంటే మామాటలు అంత్యక్రియలు కాదు. అది వారి తరహాలోని ఒక విశేషం.

ఆటుపిమ్మట రష్యా యుగోస్లేవియాల సహకారానికి యుగోస్లేవియా తటస్థ విధానం అడ్డురావడంలేదని శ్రీ కృశ్చేవ్ ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

హోవె, ఆగస్టు 29—నిన్న ఇక్కడ ఒక పాఠశాలయం గనిలో ప్రేలుడు ఫలితంగా దావావ్ల ఒక ఆరవైలు లోతున చిక్కుపడిన 25 మంది కార్మికులలో 16 మంది సజీవంగా రనీ, తొమ్మిది మంది మాత్రమే జీవించి ఉన్నారని తెలిసింది.

చిక్కుపడి ఉండిన వారిలో ముగ్గురిని వెలికి తీసుకొని రాగలిగారు.

విద్యార్థులకు బస్సు ఉద్యోగులకు ఘర్షణ

భోపాల్‌లో సంఘటన—10 మందికి గాయాలు

భోపాల్, ఆగస్టు 29—స్థానిక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, మధ్యప్రదేశ్ రహదారి రవాణా సంస్థ ఉద్యోగులకూ మధ్య మొన్న రాత్రి ఘర్షణ సంభవించగా 10 మంది గాయపడ్డారు. రెండు బస్సులు రాళ్లవర్షానికి గురియై పాడైపోయాయి. నగరంలోని ఒక బస్సుమార్గంలో నిన్నటి రోజంతా బస్సుల రాకపోకలను నిలుపు చేశారు.

గాయపడ్డవారిలో ఆరుగురు విద్యార్థులు. వీరిలో ఒకరిని ఆస్పత్రికి చేర్చారు. రవాణా సంస్థకు చెందిన నలుగురు ఉద్యోగులను ప్రశ్నలు వేయడానికిగాను పోలీసులు నిర్బంధంలోనికి తీసుకున్నారు.

ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల వసతిగృహం సమీపంలో గల ఒక బస్సు డిపో వద్ద రవాణా సంస్థ ఉద్యోగులు గణపతి పూజ ఉత్సవ సందర్భంగా పాటకచేరీ జరుపుకుంటూ ఉండగా విద్యార్థులు వచ్చి అల్లరిచేశారని ఉద్యోగులు ఆరోపించారు. రవాణా సంస్థ ఉద్యోగులు కొందరు వసతి గృహంలోనికి వచ్చి తమపై దాడిచేశారని విద్యార్థులు ఆరోపించారు. నిన్న ఉదయం విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల కాపునేని రెండు బస్సులపై దాడిచేశారు. ఈ సంఘటన ఫలితంగా ఆ మార్గంలో బస్సుల రాకపోకలు నిలిపివేశారు. రహదారి రవాణా ఉద్యోగులలో ఇద్దరిని బర్తరఫ్ చేశారు. ఇద్దరిని తాత్కాలికంగా ఉద్యోగాలనుంచి తొలగించారు.

సైనికులకు ఇళ్లు, పొలాలు

పశ్చిమ బెంగాల్‌లో 6 వేల ఎకరాల ప్రత్యేకింపు

కలకత్తా, ఆగస్టు 29—సైనికుల పైనియమ కుటుంబాలకై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నివాస స్థలం, పంట పొలాలు మొత్తం 6 వేల ఎకరాల భూమిని ప్రత్యేకించినట్లు రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ శ్యాందాస్ భట్టాచార్య శాసన సభలో ప్రకటించారు.

ప్రతి కుటుంబానికి 10 కట్టాల (60 కట్టాలు ఒక ఎకరం) నివాసస్థలం, 2 ఎకరాల పొలం పంటును పంచిపెట్టుతారు.

అమెరికా రేడియో ఒప్పందం

పరతులు మార్చేందుకు చర్చలు సాగుతున్నవట

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 29—

వాయిస్‌ఆఫ్ అమెరికా ఒప్పందానికి సంబంధించిన ఒడంబడికలోని పరతులను కొన్నింటిని మార్చటానికి ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రతింపులు సాగుతున్నవని కేంద్ర సమాచారశాఖ కార్యదర్శి శ్రీ నవాబ్‌సింగ్ తెలియజేశారు.

ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ నవాబ్‌సింగ్ ఈ క్రింది విధంగా అన్నారు: వాయిస్ ఆఫ్ అమెరికా ఒడంబడికను గురించి ఏమంత ఆక్షేపణలు వచ్చిందని చెప్పినా, ఈ ట్రాన్స్‌మిటర్‌ను వాయిస్ ఆఫ్ అమెరికా ఉపయోగించుకుంటోనా, వారి నిర్ణయాలను సంబంధించిన అంశాలు కొంత వివాదగ్రస్తమైనవున్నది. భారతదేశంలో స్థాపించనున్న ఈ అమెరికా ట్రాన్స్‌మిటర్ ఒక రిలే కేంద్రంగా మాత్రమే పనిచేస్తుంది. కావున ఇక్కడ నుంచి సొంతంగా ప్రచారాలు సాగించే సమస్య ఎంతమా ఉద్భవించదు. ఈ ట్రాన్స్‌మిటర్ ద్వారా భారతదేశం పాకిస్తాన్ను ఉద్దేశిస్తూ ఉర్దూ, బెంగాలీ భాషల్లో ప్రచారాలు, విలే కార్యక్రమాలకు పూనుకోరాదన్న నిబంధన కూడా పరిశీలించాలి.

పాకిస్తాన్‌ను ఉద్దేశిస్తూ ప్రచారాలు సాగించటానికి భారతదేశానికి అమెరికా ట్రాన్స్‌మిటర్‌పై ఆధారపడవలసిన అవసరం లేదు కనుక కలకత్తా, గౌహతి, శ్రీనగర్, ఢిల్లీ నగరాల్లో ఆకాశవాణి ప్రసార కేంద్రాలు వున్నందున పాకిస్తాన్ను ఉద్దేశించి జరిగే ప్రసారాల ప్రసక్తి ఎందునా ఉత్పన్నించదు.

అమెరికాతో చేసుకొన్న ఈ ఒడంబడికలో చాల అసాధారణ షరతులతో కూడి వున్నదని చెప్పడం సరికాదు. వివిధ దేశాల మధ్య ఆకాశవాణి కార్యక్రమాలు, డాక్యుమెంటరీ చలనచిత్రాల మార్పు ఒక అసాధారణ చర్యగాని వున్నది. ఇటువంటి ఒప్పందాలు భారతదేశం ఇతర దేశాలతోకూడా చేసుకొని వున్నది. ఈ విషయం అందరికీ తెలిసినదే.

వాయిస్ ఆఫ్ అమెరికా సంస్థవారు భారత ఆకాశవాణి కేంద్రాలను ఉపయోగిస్తారన్న ప్రచారాలు అనుచితమైనవి.

ఇంత వరకూ అమెరికా ట్రాన్స్‌మిటర్ ఒప్పందంపై విదేశీ వ్యవహారాల శాఖ అంతిమ నిర్ణయాలు చేయలేదు. ఇంకా సంప్రతింపులు సాగుతూనే ఉన్నవి. ప్రతి రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన భాషల్లో వార్తలను ప్రసారం చేయుటమే ఆకాశవాణి సంస్థ ప్రధాన ఆశయం.

ఈ ఒడంబడికలోని అసంగతమైన షరతులను గురించి అంతిమ నిర్ణయాలను చేయుటానికి ఒక ప్రత్యేక సంఘాన్ని కూడా నియమించటం జరిగింది.

ఆకాశవాణి కేంద్రాలలో నియుక్తులౌతున్న ప్రతికా రచయితలందరూ ప్రభుత్వ ఉద్యోగ నిబంధనావళిని అనుసరించివలసి వున్నందున, వారు పత్రికా రచయితల సంఘాలలో సభ్యులుగా వుండరాదు.

ఎడింబరో ఉత్సవంలో ప్రాక్పశ్చిమ వాద్యగోష్ఠి

రవిశంకర్ అలీ అక్బర్ మెనూహిన్ జార్జిమాల్కొంల పాండిత్య ప్రకర్ష

ఎడింబరో, ఆగస్టు 29—

ఎడింబరో సంగీత నాట్యోత్సవంలో మొన్నరాత్రి ఏర్పాటైన ప్రాక్పశ్చిమ సంగీత కార్యక్రమంలో ప్రసిద్ధ భారతీయ సంగీత విద్వాంసులు పండిట్ రవిశంకర్, ఉస్తాద్ అలీ అక్బర్‌ఖాన్, పాశ్చాత్య విద్వాంసులు యాహూదీ మెనూహిన్, జార్జి మాల్కొం కలిసి వాద్యగానం చేశారు.

రెండు గంటలసేపు జరిగిన ఈ సంగీత కచేరీ శ్రోతలను సమ్మోహితులను చేసింది. సెయింట్ కుత్‌బర్ట్స్ చర్చిలో ఈ కచేరీ జరిగింది.

ఈ నలుగురు సంగీత విద్వాంసులలో పండిట్ రవిశంకర్ హిందువు. ఉస్తాద్ అలీ అక్బర్ ఖాన్ ముస్లిం. యాహూదీ మెనూహిన్ యూదు మతస్థుడు. జార్జి మాల్కొం క్రైస్తవ మతస్థుడు. రవిశంకర్, అలీ అక్బర్ ఖాన్ బావ బావమరదులు. రవిశంకర్ సితార్ వాయించారు. అలీ అక్బర్‌ఖాన్ సరోద్ వాయించారు. యాహూదీమెనూహిన్ వైలిన్ వాయించారు.

రవిశంకర్ వాయించిన హిందూస్తానీ 'శుద్ధకళ్యాణ్' రాగం శ్రోతలను ఉర్రూతలూగించింది. కాని కచేరీ జరిగింది చర్చి కావడంవల్ల, చర్చి మర్యాదలను పాటించవలసి వుంది కనుక శ్రోతలు ప్రశంసాపూర్వకంగా కరతాళ ధ్వనులు చేయడానికి వీల్లేకపోయింది. వారి ప్రశంస గంభీరమౌనంలోనే వ్యక్తమయింది.

'అరువు'పై లోక్‌సభలో ప్రశ్న

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, ఆగస్టు 29—శరీర గాయాల నష్టపరిహారం భీమా బిల్లుపై ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ నిన్న లోక్‌సభలో ప్రసంగిస్తూ 'అరువు' అనే పదానికి నిర్వచనం చెప్పవలసిందని కార్మిక వ్యవహారాల శాఖ ఉపమంత్రిని అడిగారు.

వివిధరకాల గాయాల జాబితాను బిల్లుకు అనుబంధంగా చేర్చారు. దానిలో '3 అడుగుల దూరంలోని అరువు' అనే అంశాన్ని గురించి శ్రీ కామత్ ప్రస్తావిస్తూ 'అరువు' అంటే ఏమిటి? దానిని ఎలా నిర్ణయిస్తారు? కాంగ్రెస్ పక్ష ప్రమాణాల ప్రకారం నిర్ణయిస్తారా లేక ప్రతిపక్ష ప్రమాణాల ప్రకారం నిర్ణయిస్తారా' అని ప్రశ్నించారు.

అరువు దడపే ప్రధాన మంత్రి కూడా అరువన్నారని శ్రీ కామత్ చెప్పారు.

ఉపమంత్రి శ్రీ షట్నాభిరామన్ ఆ పదానికి నిర్వచనం చెప్పకుండా శ్రీ కామత్ మాట్లాడుతారు కాని అరువని తన విల్లుస్తుడా భావిస్తున్నట్లు చెప్పారు.

శ్రీ సుందరం నిరశనం సమాప్తి

తిరువనంతపురం, ఆగస్టు 29—పెరుమేడులో తేయాకు తోట కార్మికుల కోర్కెలను తీర్చాలని కోరుతూ కేరళ శాసన సభ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం. ఎం. సుందరం 16 రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షను రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ కె. టి. అచ్యుతన్ జోక్యం కల్పించుకొనడంతో నిన్న విరమించుకొన్నారు.

తేయాకుతోట కార్మికులు 800 మంది వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు.

రైతులనుంచి తక్కువ ధరలకు జనుము క్రయం

దళారీ వ్యాపారులపై ప్రభుత్వ చర్యలు

ఢిల్లీ, ఆగస్టు 29—జనుము పండిస్తున్న రైతులనుంచి అక్రమ లాభాలు సంపాదించాలని తలంపుతో మధ్యవున్న వ్యాపారులు ప్రభుత్వ నిర్ణయ ధరలకన్నా తక్కువగా కొనుగోలు ... ప్రభుత్వం ... శాఖమంత్రి శ్రీ ... చేశారు.

అస్సాం, పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో జనుము పండించే రైతులకు నిర్ణయ ధరలు లభ్యంచేసే నిమిత్తం తీసుకోవలసిన చర్యలను గురించి కేంద్ర వ్యవసాయశాఖ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభా సంఘ సమావేశంలో శ్రీ నిత్యానారాయణ్ ... కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డా॥ రాం సుభాగ్‌సింగ్ కూడ పాల్గొన్నారు. ఈ ఏడు ప్రభుత్వం పెద్దఎత్తున 400 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి, రైతులనుంచి జనుము కొనాలని తీర్మానించుకొన్నదనీ ఇందుకు ప్రభుత్వ వాణిజ్య మండలి ఏర్పాటు చేస్తున్నదని మంత్రి శ్రీ షా అన్నారు. అస్సాం రైతులు కలకత్తాలో జనుము అమ్ముతున్నవారందరికీ మణుగు జనుము ధర రూ. 30 గా నిర్ణయించామని మంత్రి తెలియజేశారు.

జనుము పిల్లలపై భవిష్యత్తులో విధిగా 7 మాసాలకు అవసరమైన జనుము నిల్వ పుంచుకోవాలని, ప్రభుత్వం ఈ ఏడు 45 లక్షల బేళ్ళను రైతులనుంచి కొనదలచుకొన్నది. సహకార సంఘాలు కూడా రూ. 2 కోట్లు వెచ్చించి జనుమును కొంటాయని మంత్రి అన్నారు. ఈ చర్యల ఫలితంగా రైతులకు గిట్టుబాటు ధరలు లభ్యం కాగలవని మంత్రి అన్నారు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 29—

వెండి 1 కిలోగ్రాము	రు.	235—00
బిల్లర ధర 10 గ్రాములు	రు.	2—40

నూనె ధరలు

నేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా

నేడిన వంటు	రు.	78—00
బోల్డు	రు.	80—00
మేలు రకం	రు.	83—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ ... దామువద్ద సుంకంలోపారీ	రు.	188—50
1964 జనవరి వాయిదా	రు.	180—00

(వాయిదా)

ఆముదం బజారు రేటు, తిరువత్తూరు సరకు, మద్రాసు వద్ద క్వింటాల్ బిల్లర ధర రు. 143—00

సేలం కాయలను పొందినవాటు

16-6 కిలోగ్రాములు డబ్బా 1 కి		26—00
కొబ్బరినూనె ఒక టిన్ను		16—06

గ్రాముల డబ్బా వస్తుతోపాటు

ఎస్. ఎస్.	రు.	52—50
రాజా, ఆరోప్	రు.	51—00

... పెనగిపిట్టు 72 కిలోగ్రాముల బస్తా పెల్లర్స్ రకం రు. 31—75

న్యూయార్కు పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు 28—

నేటి ప్రారంభ ధర	33—40
నేటి ముగింపు ధర	33—50

జి. ఐ. పైప్‌లకు & ఎం. ఎస్. పైప్‌లకు
దయచేసి మాకు వ్రాయండి:
శ్రీ వత్స
ఇంజనీరింగ్ అండ్ ట్రేడింగ్ కం.,
316, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 24506

ఏజంట్లు కావలెను
ఐ. సి. సి.
హైడ్రాలిక్ సిమెంటు
కట్టడపు పనులన్నిటికి ప్రశస్తమైనది
వితరణులు:— ఐ. సి. సి. హైడ్రాలిక్ సిమెంట్ కంపెనీ,
డి. 3/28, చెల్లప్పపురం, కంగాయం రోడ్డు, తిరుపూర్ (ద. రైల్వే)
షరా. దయచేసి ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయండి.

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును

ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాఫిల్
గడువు పొడిగింపు
ముగింపు తేదీ: 31 డిసెంబరు 63
డ్రా తేదీ: 15 ఫిబ్రవరి 64
రు. 25,000/— రు. 10,000/— రు. 5,000/— ఇంకను 185 ఇతర రొక్కం బహుమతులు.
టిక్కెట్లు ఎగ్జిబిషన్ గ్రౌండ్సు, హైదరాబాదులోను, అన్ని పంచాయతీ ఆఫీసులలోను దొరకును.

R.S. DAYAL INK REGD.
దయాళ్ ఇంక్
BEST FOR ALL PENS
DAYALBAGH INK FACTORY KAKINADA

పెరీరావారి గ్రైపెండ్

పసివిడ్డల వ్యాధులను పోగొట్టు మందు
బిడ్డలను ఆరోగ్యంగాను సంతోషంగాను ఉంచును.

పెరీరావారి గ్రైపెండ్ అందరికీ తెలిసినదే. చంటిబిడ్డ చేష్టలు, అమ్లము, కడుపుబ్బరం, కడుపునొప్పి మొదలైన పసిబిడ్డల జబ్బులకు నమ్మకమైన చికిత్స. బిడ్డలకు గ్రైపెండ్ తప్పక వాడవలెను. ఒక సీసా ఎల్లప్పుడు సిద్ధంగా ఉంచుకొనండి. గ్రైపెండ్‌లో మత్తు ద్రవ్యములు లేవు. అందువల్ల దానిని సురక్షితంగా వాడవచ్చును. అది అలవాటుకాదు.

వివరములకు వ్రాయండి.

విల్‌ఫ్రెడ్ పెరీరా (ప్రైవేట్) లి.
మాన్యుఫాక్చరింగ్ కెమిస్టులు
వేపేరి - మద్రాసు-7.
WP

పంజాబ్ బస్సు బోల్తాలో మృతులు

పదిమంది కుటుంబాలకు పరిహారం చెల్లింపు

చండీఘర్, ఆగస్టు 28— ఉల్హాస్—పఠాన్‌కోట రోడ్డుపై ఇటీవల బస్సు ప్రమాదంలో మరణించినటి పదిమందికుటుంబాలకు 5వేల రూపాయలు తాత్కాలిక పరిహారంగా చెల్లించాలని పంజాబ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రమాదంలో 12-మంది మరణించారు. పెక్కు మందికి గాయాలు తగిలాయి. పదిమంది ప్రయాణికులు కాక డ్రైవరు, క్లీనరు కూడా ప్రమాదంలో మరణించారు. వారి కుటుంబాలకు పరిహారం చెల్లించే విషయం ప్రత్యేకంగా పరిశీలిస్తారు.

ఎమెన్‌లో పోరాటం

41 మంది ఈజిప్టు సైనికుల మృతి

అమ్మాన్, ఆగస్టు 29—నిన్న ఎమెన్‌లో అయిదు గంటలకాలం జరిగిన తీవ్ర పోరాటంలో ఎమెన్ రాజరికపు సైన్యాలు ఈజిప్టు సైనికులను 41 మందిని హతమార్చి, 53 మందిని గాయపరిచాయని ఎమెన్ రాజరిక సైన్యాల కేంద్ర కార్యాలయం చేసిన ఒక ప్రకటనను నిన్న మక్కా రేడియో ప్రసారం చేసింది.

అయితే అందులో ఈ పోరు ఎక్కడ జరిగినదీ తెలుపలేదు.



మంగళవారంనాడు ఢిల్లీకి వచ్చిన నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర, రాణి శ్రీమతి రత్నలకు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుసేన్, ప్రధాని శ్రీ నెహ్రూ ప్రభృతులు స్వాగతమిచ్చారు

క్రీడాలోకం

కెంట్ జట్టు తొలి ఇన్నింగు 321

వెస్టు ఇండీస్ జట్టుతో పోటీ

క్యాంటర్బరీ, (కెంట్) ఆగస్టు 28—ఓవల్ టెస్టు అనంతరం ఒక రోజు విశ్రాంతి తీసుకొన్న తరువాత నేడు వెస్టుఇండీస్ జట్టు కెంట్ జట్టుతో ఆడిన పోటీలో కెంట్ ఆటగాళ్ళు తమ తొలి ఇన్నింగులో 321 పరుగులు సాధించి అంతటా చెంగిపోయారు. పర్యటకులకు యీ ఇన్నింగులో ప్రేక్షకులు ఆశించినంత విజయం లభించలేదు.

కెంట్ ఆటగాడు లెస్లీస్ అత్యంత సామర్థ్యంతో అద్భుతంగా 80 సాధించాడు. ఆయన బ్రియాన్ లక్‌హర్స్టుతో కలిసి మూడవ వికెట్ భాగస్వామ్యంలో 118 నిమిషాలలో 91 పరుగులు మొత్తానికి చేర్చారు. లక్‌హర్స్టు దురదృష్టవశాత్తూ సెంచరీకి 4 పరుగులు ఉండగా అవుటయ్యాడు.

కెంట్‌జట్టు తొలి ఇన్నింగు మొత్తం 321.

ఎం. సి. సి. జట్టు భారత పర్యటన

విదేశీ మారకం మంజూరు

ఢిల్లీ, ఆగస్టు 28—రాబోవు శీతకాలంలో భారతదేశమందు యం. సి. సి. పర్యటన జరిగేందుకు విదేశీ మారకాన్ని భారత క్రికెట్ బోర్డుకు మంజూరుచేసిన సంగతిని విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీమాలి లోక్‌సభలో నేడు ధృవపరచారు.

ఆత్యయిక పరిస్థితులలో యీ రీతిగా విదేశీ మారకం మంజూరు చేసేందుకు కారణాలు అడగ్గా, అభివృద్ధి రాజ్యాలమధ్య పరస్పర సంబంధాల పెంపుదల సుద్దేశించి జరిగే యీ పోటీల నిర్వహణావశ్యకతనుబట్టి యీ చర్య తీసుకోడం జరిగిందని విద్యామంత్రి వ్రాతపూర్వక ప్రత్యుత్తరంలో తెలిపారు.

సాధ్యమైనదానిలో ఉత్తమ జట్టు

రాబోయే సంవత్సరం భారతదేశంలో పర్యటించే యం. సి. సి. జట్టు సాధ్యమైనదానిలో ఉత్తమ జట్టు అని భారత క్రికెట్ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం. ఏ. చిదంబరం నేడు మద్రాసులో చెప్పారు. ప్రస్తుత స్థితిలో దీనికంటే ఉత్తమ జట్టును ఇంగ్లాండు పంపజాలదని ఆయన అన్నారు. ఆ జట్టుకన్న భారతీయులు బాగా పోటీ యివ్వగలరని తా మాశిస్తున్నట్లు కూడా చెప్పారు.

నతేకర్, సేత్‌లకు విజయాలు

న్యూజిలాండ్ బాడ్మింటన్ పోటీలు

వెల్లింగ్టన్, ఆగస్టు 28—ఇక్కడ న్యూజిలాండ్ బాడ్మింటన్ చాంపియన్ షిప్పులో ఎస్. ఎం. నతేకర్, టి. ఎన్. సేత్ (భారత్) విజయాలు సాధించి నాల్గవ వరుస చేరుకున్నారు. డిపూహోవ్స్, డి. దేవదాస్‌లు మాత్రం వోడిపోయారు.

నతేకర్ పి చూంగ్ సెంగ్‌ను గెలిచాడు. మూడవ సెట్టులో నతేకర్ 12—3 తో పైచేయిగా ఉన్నప్పుడు చూంగ్ సెంగ్ ఆటనుండి విరమించాడు.

అంతకుముందు ఉభయులూ చెరి ఒక సెట్టు గెలిచితుండినారు.

టి. ఎన్. సేత్ డి. బి. హాగిన్సును 15—6, 15—12 తో వోడించాడు. ఏ. పర్చన్సు దేవదాస్‌ను 15—5, 7—15, 15—5 తో గెలువగా సెక్యూసా డిపూహోవ్స్‌ను 15—3, 15—9 తో వోడించాడు.

అల్జీరియా నూతన రాజ్యాంగం

జాతీయ శాసనసభ ఆమోదం

అల్జీర్స్, ఆగస్టు 29—అల్జీరియాలో ఒకే రాజకీయపక్షం ఉండాలనీ, అధ్యక్షునికే సమస్త వాక్కులూ ఉండాలనీ నిర్దేశించే అల్జీరియా మొదటి రాజ్యాంగంలోని అన్ని అధికరణాలనూ నిన్న అల్జీరియా జాతీయ శాసనసభ ఆమోదించింది.

ఈ రాజ్యాంగంపై వోట్లు తీసుకున్న సందర్భంలో దీనికి అనుకూలంగా 138 మంది, ప్రతికూలంగా 23 మంది వోట్లు వేశారనీ, ఎనిమిదిమంది తాటస్థ్యం వహించారనీ అధికార వర్గాల ద్వారా తెలిసింది.

మొత్తం 78 అధికరణాలలో కూడిన ఈ రాజ్యాంగాన్ని అల్జీరియా ప్రధాని శ్రీ అహ్మద్ బెన్‌బెల్లా నాయకత్వం క్రిందగల జాతీయవిముక్తి ఉద్యమ పక్షంవారు గత శనివారంనాడు జాతీయ శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ రాజ్యాంగాన్ని ప్రజల ఆమోదంకోసం సెప్టెంబరు 8 న దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణకు సమర్పిస్తారనీ ప్రధాని బెన్ బెల్లాయే అల్జీరియా మొదటి అధ్యక్షుడు కాగలడనీ తెలుస్తోంది.

ఈ రాజ్యాంగానికి తీవ్ర వ్యతిరేకులైన శ్రీ ఫెర్హాత్ అబ్బాస్, శ్రీహుసేన్ ఆయిత్ అహ్మద్‌లు ఈ రాజ్యాంగంపై జరిగిన చర్చలకు హాజరు కాలేదు.

ఈ చర్చలు ప్రారంభం కాకముందు శ్రీ హామిద్ ఈ నూతన రాజ్యాంగం ఒక "రాష్ట్ర సత్యం"గా ఉన్నదని విమర్శించారు. అలాగే శ్రీ అబ్బాస్ ఈ రాజ్యాంగాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, దీనికి నిరసనగా తాను నిర్వహిస్తూ ఉండిన అల్జీరియా జాతీయ శాసనసభాపతి పదవికి రాజీనామా నిచ్చారు.

ఈ రాజ్యాంగం ప్రకారం ఒకసారి ఎన్నికైన అధ్యక్షుడు అయిదేండ్లవరకు పదవిలో ఉంటారు.

మీరు నిల్వచేసిన సొమ్మును సక్రమంగా పెట్టుబడి పెట్టితే దానికదే సంపాదిస్తుంది

సాంప్రదాయము స్థానే అభివృద్ధి పద్ధతి అవసరం

పాత పద్ధతుల స్థానే సురక్షితమైన క్రొత్త పెట్టుబడి పద్ధతులు ఆక్రమించినవి. అందులో ఒకటి బ్యాంకు డిపాజిటు పద్ధతి. అది బ్యాంకిలో వడ్డీ యిచ్చే సేవింగ్సు అక్కౌంటుగా గావచ్చు. లేదా ఫిక్సెడ్ డిపాజిట్లు అయినా కావచ్చు. వడ్డీ చేరుతూ పైకము పెరుగుతూంటుంది.

సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లపైన సంవత్సరానికి వడ్డీ 3%

ఫిక్సెడ్ డిపాజిట్లపైన వడ్డీ 3 రోజులనుండి 5 ఏండ్లు అంతకుపైన — సంవత్సరానికి 3 1/4% to 5 1/4%

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్,

కె. యస్. రత్ ఛైర్మన్ — హెడ్డాఫీసు: మచిలీపట్నం — టి. ఆర్. భగవత్ జనరల్ మేనేజరు

దేశరక్షణ నిధికై ఉదారంగా విరాళాలు యివ్వండి.

ఫిలిప్స్ మైక్రోఫోన్ ఏంప్లిఫైయర్ లౌడ్‌స్పీకర్





స్వాభావికంగా, స్వచ్ఛంగా వినిపించును
ఇబ్బంది లేకుండా పనిచేయును
చాలా తక్కువ కరెంటు తీసుకొనును
దీనికయ్యే ఖర్చు చాలా తక్కువ

ఫిలిప్స్ డీలరునో లేక ఫిలిప్స్ ఆఫీసుకో వెళ్లి వివరాలు తెలుసుకోండి

PHILIPS ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ కలకత్తా • బొంబాయి • మద్రాసు • ఢిల్లీ • కాన్పూరు • పాట్నా • బెంగుళూరు

ఆమె పంటినొప్పి వలన బజారుకు వెళ్లలేక పోయెను...

సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహమును కలిగించును

సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా స్వస్థత కలిగించును. పంటినొప్పి, తలనొప్పి, ఒంటినొప్పి, జ్వర చిహ్నములు, మామూలు అస్వస్థతలకు సారిడన్ వేసుకోండి. పెద్దవారికి 1 బిళ్ళ; పిల్లలకు ¼ నుండి ½ బిళ్ళ వరకు.

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వోల్టాస్ లిమిటెడ్



ఒకే సారిడన్ బిళ్ళ చాలును
ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు

IWT-VT-4797

నెహ్రూ-మహేంద్ర చర్చలు

భారత-నేపాల్ సంబంధాల సమీక్ష: సాయానికి నెహ్రూ హామీ

ఢిల్లీ, ఆగస్టు 29—ప్రధాని నెహ్రూ, నేపాల్ రాజు మహేంద్ర నిన్న ఉదయం రాష్ట్రపతి భవనంలో గంటన్నర సేపు సంభాషణలు జరిపారు. భారత-నేపాల్ సంబంధాలకు చెందిన సర్వ విషయాలను గురించి-ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలలో పరస్పర సహకారాన్ని గురించి-ఉభయులూ సమీక్షించినట్లు తెలుస్తున్నది.

సాయంత్రం ... శ్రీ నెహ్రూ నివాసంలో జరిగిన విందుకు హాజరైనారు.

నేపాల్ సమస్యలను భారతదేశం అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నదన్న పరిపూర్ణమైన సంతృప్తితో శ్రీ మహేంద్ర ఈ సారి భారతదేశాన్ని సందర్శిస్తున్నారు. 16 నెలల క్రితం వారు భారతదేశానికి వచ్చినప్పుడు ఆయన మనస్సులో కొన్ని అనుమానాలున్నాయి. భారతదేశంలో నివసిస్తున్న 'స్వచ్ఛందాన్న పరులైన నేపాళీలు' ఉభయ దేశాల మధ్య అపార్థాలు కల్పిస్తున్నారని అప్పుడు ఆయన ఫిర్యాదుచేయడం జరిగింది.

నిన్నటి చర్చలలో శ్రీ మహేంద్ర భారతదేశ సహాయంతో తమ దేశంలో నిర్మిస్తున్న ప్రాజెక్టులను, కర్మాగారాలను శీఘ్రంగా పూర్తి చేయవలసిందనీ, ఇంకా ఎక్కువగా ఆర్థిక సహాయం చేయాలనీ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నేపాల్ ఆర్థికాభివృద్ధి కార్యక్రమానికి సహాయం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ప్రధాని నెహ్రూ హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. చర్చలు చాలా స్నేహ సౌహార్ద భావాలతో జరిగినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

చర్చలలో భారతీయ పక్షాన విదేశాంగ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, నేపాల్‌లోని భారత రాయబారి శ్రీ హరీశ్వర్ దయాల్ కూడా పాల్గొన్నారు. నేపాల్ పక్షాన శ్రీ మహేంద్రతోబాటు మంత్రి మండలి అధ్యక్షుడు డాక్టర్ తులసీగిరి, విదేశాంగ కార్యదర్శి మేజర్ జనరల్ పద్మబహదూర్ ఖత్రి, భారతదేశంలో నేపాల్ రాయబారి శ్రీ వై. ఎస్. థాపా పాల్గొన్నారు.

నేపాల్ చిత్రకళాప్రదర్శన ప్రారంభోత్సవం

శ్రీ మహేంద్ర నిన్న సాయంత్రం నేపాల్ చిత్రకళా ప్రదర్శనను ప్రారంభోత్సవం చేశారు. రాజు రాక సందర్భంగా నేపాల్ వ్యవహారాల మండలి ఈ ప్రదర్శనకు ఏర్పాటు చేసింది. సీటీ రంగులలో చిత్రించిన చిత్రాలు, నేపాల్ కుటీర శిల్పాలు ఈ ప్రదర్శనలో ఉన్నాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, నేపాల్ వ్యవహారాల మండలి అధ్యక్షుడు అయిన శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రదర్శనలోని వివిధ విభాగాలను రాజదంపతులకు చూపించారు. రాజదంపతులు సుమారు 15 నిమిషాలసేపు ప్రదర్శనలో గడిపారు.

భారతదేశంలోనూ, ప్రపంచంలోనూ కూడా నేపాల్ పట్ల ప్రజల అవగాహనను పెంపొందింపచేయడానికి ఒక కేంద్రం స్థాపించడం ఈ మండలి ఉద్దేశమని శ్రీ సత్యనారాయణసిన్హా రాజదంపతులకు స్వాగతమిస్తూ చెప్పారు. భారత నేపాల్ దేశాలు అంతర్జాతీయ సంబంధాలలోనూ, నూతన పరిశ్రమ సృష్టించగలవన్న ఆశాభావంతో ఈ మండలి నెలకొన్నదని వారు చెప్పారు. ఉభయ దేశాలమధ్య సంబంధాలను పటిష్ఠం చేయడానికి ఇదివరకే కొన్ని సంస్థలున్నప్పటికీ, వాటి కార్యకలాపాలన్నింటిని సమన్వయపరచి సంఘటితం చేయడానికి ఈ మండలిని నెలకొల్పినట్లు వారు తెలియచేశారు.

ఈ మండలి ఒక ముఖ్యమైన విద్యా సంస్థ కేంద్రంగా రూపొందగలదనీ, ఈ సంస్థ నేపాల్ చరిత్ర, సంస్కృతుల అధ్యయనానికి ఒక కేంద్రాన్ని, 'నేపాల్ భవన్' పేరిట నెలకొల్ప సంకల్పించినదనీ శ్రీ సిన్హా చెప్పారు.

ప్రదర్శన ప్రారంభోత్సవానికి ముందు మండలి ఏర్పాటుచేసిన ఒక నాటక కార్యక్రమాన్ని రాజ దంపతులు తిలకించారు. ఇక్తియార్ అహ్మద్ ఖాన్ వాయించారు. మణిపురి నృత్యం, నేపాలీ జానపద సంగీతం, నృత్యం ఈ కార్యక్రమంలో ఇతర అంశాలు.

భారత-నేపాల్ మైత్రి సంఘం చేసే సత్కారం

భారత-నేపాల్ మైత్రి సంఘం రాజదంపతుల గౌరవార్థం విందు చేసింది. ఈ విందుకు కేంద్రమంత్రులు, దౌత్యప్రముఖులు, పార్లమెంటు సభ్యులు హాజరైనారు. మొత్తం అతిథుల సంఖ్య 2 వేలు.

నేపాల్ మంత్రి మండలి అధ్యక్షుడు డాక్టర్ తులసీగిరి ఈ సందర్భంలో హిందీలో ప్రసంగిస్తూ, మతము, సంస్కృతి, భాష, జాతి విధానాల ద్వారా సంబంధించిన భారత నేపాల్ దేశాల మధ్య ఏకత్వం వుందని చెప్పారు. ఇప్పుడైనా ఉభయ దేశాల మధ్య విభేదాలు వినవస్తున్నా అవి కుటుంబ తగాదాలవంటివేననీ, పరస్పర సంప్రదింపుల ద్వారా వాటిని పరిష్కరించుకోవచ్చుననీ వారు అన్నారు.

రాజుకు రాజకీయ పార్టీలతోనూ, ఇతర వర్గాలతో సంబంధం ఉండదు గనుక ప్రజలను నిష్పక్షపాతంగా పాలించగలరనీ, ఈ అభిప్రాయంతో కొందరు ఏకీభవించలేకపోవచ్చుననీ వారు అన్నారు.

నేపాల్ రాయబారి విందు

రాజదంపతుల గౌరవార్థం భారతదేశంలో నేపాల్ రాయబారి శ్రీ థాపా కూడా నిన్న విందు చేశారు. విందుకుహాజరైన వారిలో ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్, ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ, కేంద్రమంత్రులు, పౌర, సైనిక ఉన్నతాధికారులు ఉన్నారు.

శ్రీ మహేంద్ర నిన్న ఉదయం రాజఘాట్‌ను సందర్శించి మహాత్మాగాంధీ సమాధిపై పూలమాలలు సమర్పించారు.

రక్షణ మంత్రి శ్రీ చవాన్, దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మర్యాద పురస్సరంగా రాజును కలుసుకున్నారు.

ప్రభుత్వ కాంపౌండర్ల పరీక్షలు

హైదరాబాదు, ఆగస్టు 29—ప్రభుత్వ కాంపౌండర్ల (అనుబంధ) పరీక్షలు (లిఖిత) 1963 అక్టోబరు 4, 5 తేదీలలో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంటవరకు హైదరాబాదులోని ఉస్మానియా వైద్య కళాశాల ఫార్మకాలజీ శాఖలో జరుగుతాయి. పరీక్షలు జరిగే సమయం అభ్యర్థులకు కాంపౌండరు పరీక్షకుల బోర్డు డిప్యూటీ ఛైర్మను అయిన హైదరాబాదులోని ఉస్మానియా వైద్య కళాశాల ఫార్మకాలజీ ప్రొఫెసర్ తెలియజేస్తారు.

అభ్యర్థులు దరఖాస్తులను నిర్ణయించిన పత్రాలపై పూర్తిచేసి పరీక్షకుల బోర్డు డిప్యూటీ చైర్మను అయిన హైదరాబాదులోని ఉస్మానియా వైద్యకళాశాల ఫార్మకాలజీ ప్రొఫెసరుకు సెప్టెంబరు 23 లోగా అందజేయాలి. ఆ తరువాత వచ్చే దరఖాస్తులను పరిశీలించడం జరుగదు.

పరీక్ష ఫీజు రూ. 12. అభ్యర్థులు ఈ ఫీజును "23, జి. మెడికల్ మిసిలేనియస్" పద్దు కింద ప్రభుత్వ ట్రెజరీలోనైనా చెల్లించవచ్చు. ఈ ఫీజు మొత్తం ఏ పరిస్థితులలోనూ వాపసు చేయరు. సప్లిమెంటరీ అభ్యర్థులకు ఒకేసారి అవకాశం ఇస్తారు. అంటే సెప్టెంబరులో జరిగే పరీక్షలతోబాటు 1964 మార్చిలో మరొకసారి అవకాశం యివ్వడం అన్నమాట. మార్చి అనంతరం యిక ఏ విధమైన అనుబంధ పరీక్షలూ ఉండవు.

నిర్ణయించిన దరఖాస్తు పత్రాలలో ఈ దిగువ సమాచారం ఉండాలి. అభ్యర్థి పేరు, పూర్తి చిరునామా, అంతకుముందు హాజరయిన పరీక్షల రిజిస్టరు నెంబరు, లోగడ హాజరయిన పరీక్షలు జరిగిన కేంద్రం, లోగడ హాజరయిన పరీక్షలు జరిగిన నెల, సంవత్సరం.

భారత విదేశాంగ విధానంలో మార్పులు

జనరల్ కరియప్ప సూచన

హైదరాబాదు, ఆగస్టు 29—ప్రస్తుత ఆత్యయిక పరిస్థితుల దృష్ట్యా భారత ప్రభుత్వం ఇతరదేశాలతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకొనేలాగు మన విదేశీ విధానంలో మార్పులు తీసుకురావాలని భారత మాజీ సర్వసైన్యాధిపతి జనరల్ కె. ఎం. కరియప్ప ఒక సూచన చేశారు.

రిట్జ్ హోటలులో జరిగిన రోటరీ క్లబ్ సమావేశంలో ఉపన్యసిస్తూ, లడక్, ఈశాన్య సరిహద్దుల్లో మన సైనికులకు హెచ్చుగా యిబ్బందులు కలిగినా, చాల చాకచక్యంగా పోరాడారని శ్రీ కరియప్ప అన్నారు. దేశంలో సైనిక బలాల అభివృద్ధి చాల అవసరమనీ, ఇందుకు ప్రతిమనిషీ సైనిక శిక్షణ పొందాలనీ, దేశంలో 15 లక్షలమంది సైనికులు ఏర్పడడం అవసరమనీ, దేశంలో కమ్యూనిస్టులు చైనా దురాక్రమణదారులకు పరోక్షంగాను, ప్రత్యక్షంగాను దోహదం చేశారనీ వారన్నారు.

దేశంలో రాను రాను అవినీతి పెరుగుతున్నదనీ, అవినీతి చర్యలకు పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలనీ వారన్నారు. రోటరీ అధ్యక్షుడు శ్రీ తారాపోర్ స్వాగతం చెప్పారు. శ్రీ సత్యదేవ్ వందన సమర్పణ చేశారు.

దేవీ నవరాత్రుల నిర్ణయం

ఏలూరు, ఆగస్టు 29—శోభకృతు ఆశ్వయుజ కార్తీక మాసాలను గురించి అభిప్రాయ భేదాలు వస్తున్నాయి. భేదాభిప్రాయము లుండటంవలన దేవీ నవరాత్రులు ఎప్పుడు జరపాలి అని శ్రీ పుష్పగిరి శంకరాచార్యులవారికి విన్నపాలు వస్తున్నాయి. దీనిపై శ్రీ శంకరాచార్యులవారు ఇలా తెలియజేశారు.

"మేము పంచాంగకర్తల రెండు వాదములు చూచినాము. పూర్వ పద్ధతి గణితాన్ని అవలంబించడమే శ్రేయస్కరమని మా అభిప్రాయము. ముఖ్య శోభకృతు భాద్రపద మాసము తర్వాత శోభకృతు అధిక ఆశ్వయుజ మాసము వస్తుంది—ఆ తర్వాత వచ్చే నిజ ఆశ్వయుజ మాసములో శుద్ధ ప్రతిపత్ శుక్రవారము ప్రభృతి (18—10—1963) దేవీ నవరాత్రములు జరిపించాలని మా నిర్ణయము."

ఆంధ్రదేశంలో పుష్పగిరి పీఠ శిష్యులు పై విధముగా నవరాత్రములు జరుపగలరని ఆశించుట సముచితమైనది.

చైనావారిని భారత్ హింసిస్తున్నదట!

పెకింగ్ పత్రిక సంపాదకీయ వ్యాఖ్య

పెకింగ్, ఆగస్టు 29— భారతదేశంలోని చైనా జాతీయులను భారత ప్రభుత్వం పట్టుదలగా హింసిస్తున్నదని పెకింగ్ 'పీపుల్స్ డైలీ' పత్రిక నిన్న పేర్కొన్నది.

భారత ప్రభుత్వం ఒకవైపు అనేకమంది చైనా జాతీయులకు జీవనోపాధి లేకుండాచేసి, మరోవైపు వారిని బలవంతంగా నిర్బంధించి ఉంచుతూ, చైనా ప్రభుత్వం వారిని స్వదేశానికి తీసుకుపోకుండా నివారించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆ పత్రిక సంపాదకీయంలో వ్రాసినట్లు నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది.

భారతదేశంలోని తమ సోదర దేశీయులను చైనాకు తిరిగి పంపునట్లు చైనా ప్రభుత్వం సర్వ విధముల కృషి చేస్తుందని కూడా సంపాదకీయంలో వెల్లడించారు.

సహారా ఎడారిలో మంచినీటి కర్మాగారం

కేంబ్రిడ్జి, ఆగస్టు 29—స్పానిష్ సహారా ఎడారిలో రోజుకు 37,800 లీటర్ల మంచినీరు (త్రాగేందుకు పనికి వచ్చేది) క్షార జలాల నుండి వేరు చేసేది) తయారుచేసే ఒక కర్మాగారాన్ని ఎల్ ఆయూన్‌వద్ద 35000 డాలర్ల పెట్టుబడితో 'అయోనిక్స్ ఇన్ కార్పొరేటెడ్' అనే అమెరికన్ కంపెనీ స్థాపించి, మంచి నీరు తయారుచేస్తున్నదని మసాచూసెట్స్ రాష్ట్రం కేంబ్రిడ్జి నగరంలోని ఈ కంపెనీ ప్రతినిధులు నిన్న వెల్లడించారు.

క్షార జలాలనుండి 'ఎలక్ట్రోడయాలిసిస్' విధానం ద్వారా తయారుచేసే ఈ మంచి నీటిని సహారా ఎడారిలోని ఈ ప్రాంత స్థానిక ప్రజలకు సప్లై చేసి, సోడా కంపెనీలకు అమ్ముతున్నారు.

క్షార జలాలనుంచి మంచినీటిని తయారుచేసే ఇలాటి కర్మాగారాలను ఒక పందవరకూ 'అయోనిక్స్' కంపెనీ ఉత్తర ఆఫ్రికాలోనూ మధ్యప్రాచ్య దేశాలలోనూ ఇతర ప్రాంతాలలోనూ స్థాపించి ఉన్నారు. ఉత్తర ఆఫ్రికా మధ్యప్రాచ్య ప్రాంతాలలోనే మూడింట రెండు వంతులు. ఈ కర్మాగారం కువాయత్‌లో స్థాపించారు. ఆ కర్మాగారంలో రోజూ 3 లక్షల 7 వేల లీటర్ల మంచినీటిని తయారుచేస్తున్నారు.

రాష్ట్రంలో విద్యాభివృద్ధి పథకాల అమలు

ప్రభుత్వేతర సంస్థల సహకారం అవసరమని మంత్రి శ్రీ రాజు హితవు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 29—

ప్రస్తుతం మనరాష్ట్రంలో అమలుజరుగుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలుజరగటానికి ప్రభుత్వేతర సంస్థల సహకారం హెచ్చుగా అవసరమనీ, విద్యాసంస్థల్లో విద్యార్థుల రద్దీ హెచ్చుగా కన్పిస్తున్నదనీ విద్యాశాఖమంత్రి శ్రీ పి.వి.జి. రాజు అన్నారు.

ఈ జిల్లా సర్వోదయ పాఠశాల అధ్యాపకులు సమర్పించిన సన్మానపత్రానికి సమాధానం చెప్తూ మంత్రి శ్రీ రాజు ఈ క్రింది విధంగా అన్నారు: రాష్ట్రంలోని విద్యాభివృద్ధి కార్యక్రమాలన్నీ యథాతథంగా అమలు జరగటానికి ప్రభుత్వంతోపాటు ప్రభుత్వేతర సంస్థలు కూడా శక్తివంచన లేకుండా పాటుపడాలి. కాని ప్రస్తుత ప్రభుత్వేతర విద్య సంస్థలు చాలవరకూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం అందరికీ తెలిసినదే. పాఠశాలలు నిర్వహిస్తున్న సంస్థలు హెచ్చుగా యిబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. ఈ ప్రభుత్వేతర సంస్థల ఆర్థిక రాబడి పెరుగుటానికి అవసరమైన నిధులు పరిశీలించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఇందుకు తోడుగా రాష్ట్ర విద్యా విధానంలో నూతన సంప్రదాయాలను ప్రవేశపెట్టవలసి వుంది. రాష్ట్రంలో విద్యా ప్రమాణం పెరుగుతున్నదని ప్రజలకు విశదపరచటానికి కాంటి కళాశాలల ఆదర్శప్రాయమైన సంస్థలు నూతన సంప్రదాయాలను ప్రవేశపెట్టడానికి ముందుకు రావాలి. ఈ కళాశాల ఇతర విద్యాసంస్థలకు కూడా ఆదర్శప్రాయంగా వుండాలని ఆశిస్తున్నాను.

పాఠశాల ఉపాధ్యాయులు మంత్రి శ్రీ రాజు సేవను గురించి కొనియాడారు. రాష్ట్ర విద్యాభివృద్ధికి వీరి నాయకత్వం, కృషి చాల అవసరమని వా రన్నారు. పాఠశాల అధ్యాపకు లందరికీ విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయ మండలి వేతనాలను అన్వయించమని ఉత్తర్వులు జారీచేసినందుకు కృతజ్ఞత తెలియజేశారు.

ఇక్కడ జరుగుతున్న వివేకానంద శత వార్షికోత్సవాలలో పాల్గొనటానికి విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు వచ్చారు.

రేడియో

(శనివారం, ఆగస్టు 31)

తెలుగులో వార్తలు :
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం

ఇంగ్లీషులో వార్తలు :
ఉదయం 8; మధ్యాహ్నం 1-30,
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్ కార్యక్రమ వివరాలు. 6—45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా, 7—15 ... 7—20 సంగీత శిక్షణ 7—30 ... 7—45 దేశభక్తి గీతాలు (హిందీ), 8—00 ఇం. వా, 8—15 ... మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 ... (విజయవాడనుండి రిలే), 1—30 ... 1—40 హిం. వా, 1—50 తె. వా, 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 బాలానందం పిల్లల కార్యక్రమం, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 ప్రస్తుతాంశం, 6—20 ... ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 వార్త, 7—25 ... (ఉర్దూ), 7—45 యాత్రికుని ప్రస్థానం రూపకం (జాన్ బనియన్ పిల్గ్రిమ్స్ ప్రోగ్రెస్ ఆధారంగా) రచన: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, 8—00 ... హిందీ), ... విద్యాలంకార్, 8—40 విరామ సంగీతం, 8—45 ... 9—00 ఇం. వా, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం రమేష్ ప్రేమ్ కిశోర్ ఆమోంకర్ (ఢిల్లీనుండి రిలే), 11—05 వాతావరణ సూచన, జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీటర్లలో (1190 కిలో సై.)

42.02 మీటర్లలో మధ్యాహ్నం: 2—00 వాతావరణ సూచన, వేణువు, క్లారినెట్ సంగీత విద్యాంశములు, సాయంత్రం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 (గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ప్రసంగం (విజయవాడనుండి రిలే), 7—40 విరామ సంగీతం, 8—00 ఆధ్యాత్మ, 9—25 విరామ సంగీతం, 11—05 వాతావరణ సూచన, జనగణమన. ప్రసారసమాప్తి.

విజయవాడ :

... మీటర్లలో ఉదయం: 6—30 ... 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా, 7—15 నేటి విశేషం, 7—20 సంగీతశిక్షణ, 7—30 వాద్యబృందం, 8—00 ఇం. వా, 8—15 'దేశభక్తి' గేయాలు, 8—30 ఎస్. ఆర్. జానకిరామన్, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 రేడియో కళాశాల పదంబ కార్యక్రమం, 1—30 భారతదేశంపై వ్యాఖ్యానం, 1—40 హిం. వా, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 దేశభక్తుడు కొండా వెంకటప్పయ్య (ప్రసంగం, 7—40 విరామ సంగీతం, 7—45 యాత్రికుని ప్రస్థానం రూపకం (హైదరాబాద్ నుండి రిలే), 8—00 ఫిల్మ్ సంగీతం, 8—40 లలిత సంగీతం, 9—00 ఇం. వా, 9—25 పల్లెపాట, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం రమేష్ ప్రేమ్ కిశోర్ ఆమోంకర్ (ఢిల్లీనుండి రిలే), 11—00 ఇం. వా, 11—05 వాతావరణ సూచన జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 ... 7—05 వాద్య సంగీతం, 7—30 లక్ష్మీ ఆర్చ్యన్, 8—00 ... మధ్యాహ్నం: 1—00 ... 1—30 ... 1—40 హిం. వా, 1—50 వాతావరణ సూచన గీతాంజలి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 ఇంద్రా వెంకట రత్నం, సాయంత్రం: 5—30 వెంకటలక్ష్మయ్య వేణువు, 7—20 శ్రీ వి. కృష్ణన్ ... ఎస్. రామస్వామి, 8—40 వాద్య కదంబం: ... 9—00 ... 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం రమేష్ ప్రేమ్ కిశోర్ ఆమోంకర్ (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 6—40 ఇం. వా, 7—00 తె. వా, 7—15 ... సంస్కృత కార్యక్రమం, 8—00 ఇం. వా, మధ్యాహ్నం: 1—30 ఇం. వా, 1—40 గీతాంజలి, 1—50 తె. వా, మధ్యాహ్నం: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఇం. వా, 6—20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం), 6—35 ... వేణువు, 7—00 తె. వా, 7—15 సంగీతసూచిక, 8—30 లక్ష్మీ ఆర్చ్యన్, 9—00 ఇం. వా, 10—00 పాశ్చాత్య సంగీతం, 11—05 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు (సి)

19... మీటర్లలో వివిధభారతి (రిలే)

అమెరికా రవాణా విమానదళం నాయకుడు కల్నల్ చార్లెస్‌హోకు పశ్చిమ భారత ప్రాంత విమానదళం తరపున ఢిల్లీలో సోమవారంనాడు సత్కారంచేసి, విమానదళాధిపతి వైస్‌మార్షల్ పింటో ఒక వెండి ట్రోఫీని బహూకరించారు

వరకట్నం పేరిట నరమాంస విక్రయం నాగరకత లక్షణమా?

"మనదేశంలోని విద్యాధికులు ... తామే ... చదువుకున్నంతమాత్రాన దేశమునకు ... " —

వీరేశలింగం పంతులుగారు ఈ మాటలు వాసి అర్ధశతాబ్దం దాటినా దేశాన్ని ... కొన్ని దురాచారాలు ... పేరు, ... దేశంలో ... తర్వాత ... తపనలను ... నిరూపణలు ... వివాహం ... ధనాశ ... వీలులేకుండా ...

"ఈనాటి ముఖ్యమైన జాతి ... "

ఆడపిల్లను ... వివాహం ... (పూర్తిగా చదవలేనంత మసకగా ఉంది)

చదువులో మెట్టుమెట్టుకూ వరకట్నం పెరుగుదల

'అయితే వరకట్నాన్ని గురించి ... ఆడపిల్లల పెళ్ళిళ్ళ ... వరకట్నం ... విద్యావ్యాప్తితో ... వాడు కొన్నివేల సంఖ్యలో ఉంటాడు. ... వరకట్నాల ... పెళ్ళి వరుల వయస్సు, రూపం, విద్యార్హతలు ... వరకట్నం (కుటుంబాల) సంప్రదాయం ...

మనేది అంగడి సరుకుగా తయారవడం ఎంత కోచనీయం! ... కొటికొవ్వటం. స్వదేశంలో పుట్టి ... ఒక గుణానికి ... మూలకారణం ...

"మీరు ... నాకు ... చెల్లి" అన్న ...

మహిళా సమాజాల కర్తవ్యం

విద్యావ్యాప్తితోనే దురాచారాలు నిర్మూలం కావాలనటం సరే! ... హృదయపూర్వకంగా ... దేశంలో ... సాంఘిక ... ప్రభుత్వానికి ... దురాచారాలు ... తమ ... కార్యకర్తల ... నాటకాలు ... స్త్రీలు ... పరిష్కారం ... సహాయం ...

కృష్ణానదిపై 4 వ వంతెన నిర్మాణం

శ్రీశైలం వద్దనని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 29—కృష్ణానదిపై 4 వ వంతెనను శ్రీశైలంవద్ద నిర్మించనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు. కృష్ణానదిపై రంగాపురంవద్ద నిర్మించిన వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర రహదార్లశాఖ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

(శ్రీశైలంవద్ద నిర్మించనున్న వంతెన పని ... రాష్ట్ర ... ప్రాంతాల ... వంతెనలు ... ముఖ్యమంత్రి అన్నారు.)

రహదార్లశాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ హెచ్. ఆర్. ... స్వాగతం చెప్పారు. ముఖ్యమంత్రి ప్రతినిధి మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ ప్రసంగించారు.

శ్రీ తల్లాప్రగడ ప్రకాశరాయుడు

... "నీవు ..." ... (చదవలేనంత మసకగా ఉంది)

నందిమండలంలో వనమహోత్సవం

రైతులకు 2 వేల కొబ్బరి చెట్లు పంపిణీ

కడప, ఆగస్టు 28—పెండ్లిమర్రి సమితి ప్రాంతంలోని ... గ్రామంలో ... వనమహోత్సవం జరిగింది. ... జిల్లా కలెక్టరు శ్రీ వి. సుందరేశన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ ... శ్రీ డి. సి. ... శ్రీ డి. వి. కృష్ణయ్య ... ఈ సందర్భంలో సమితి వారు 2 వేల కొబ్బరిచెట్లను ... రైతులకు పంపిణీ చేశారు. ...

ఈ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 10 వేలు విరాళం ఇచ్చిన శ్రీ పి. వెంకట సుబ్బారెడ్డిని జిల్లాకలెక్టరు అభినందించారు. ...

శ్రీ వై. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు. (మ.వి.)

విజయవంతంగా హృదయ కవాటాల అమరింపు

టోక్యో, (ఇంగ్లండు) ఆగస్టు 29—... 38 సంవత్సరాల యువతి ... శస్త్ర చికిత్స ... విజయవంతంగా ఈ శస్త్ర చికిత్స చేయగలిగారు.

కార్వేటినగరం, ఆగస్టు 28—... కార్వేటినగరం ప్రభుత్వ బేసిక్ ఉపాధ్యాయ శిక్షణాలయం విద్యార్థులు సమ్మెను కొనసాగిస్తున్నారు.

రేపటినుంచి వసతి గృహంలో ఈ విద్యార్థులకు భోజనం వుండదని ప్రధానోపాధ్యాయులు నోటీసు బోర్డు తెలియజేశారు.

గ్రామీణ స్వచ్ఛందదళాల కార్మిక బ్యాంకుల ఏర్పాటు

పోలికలు ఒకేవిధంగా వుండరాదు

ఢిల్లీ, ఆగస్టు 29—గ్రామీణ స్వచ్ఛంద దళాలు, కార్మిక బ్యాంకుల ఏర్పాటు ఒకే విధంగా వుండటం, ఒకేరకమైన సభ్యులు చేరకుండా ఆ రెండు పథకాల పోలికలు వేరువేరుగా వుండే నిమిత్తం ఒక ప్రత్యేక కార్యవర్గాన్ని ఏర్పాటుచేశామని కేంద్ర సమాజ వికాస శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే అన్నారు.

పార్లమెంటు సలహా సంఘ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ డే ఈ క్రిందివిధంగా అన్నారు: స్వచ్ఛంద దళాలు, కార్మిక బ్యాంకుల ఏర్పాటులో వ్యవసాయ, సహకార శాఖలమధ్య హెచ్చు సమన్వయం సాధించవలసి వుంది. ఇందుకు తోడుగా సమాజవికాసశాఖ, పంచాయితీరాజ్ శాఖలమధ్య కూడా హెచ్చు సమన్వయం అవసరం.

గ్రామీణ స్వచ్ఛంద దళాలకు సంబంధించి ఇంతవరకూ ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి నూతన కార్యక్రమాలను రూపొందించవలసిందిగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ రాం సుభాగ్ సింగ్ అధ్యక్షతలో ఒక నూతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

కాని పై రెండు పథకాలమధ్య సన్నిహిత సంబంధం వుండేలాగు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించనున్నారు. ఈ కార్యక్రమాలపరిశీలన 2 మాసాలలోగా పూర్తికాగలదు.

గ్రామాలలో స్వేచ్ఛగా శ్రమదానానికి సమ్మతించేవారినే కార్మిక బ్యాంకుల్లో సభ్యులుగా చేర్చటం జరుగుతుంది. గ్రామాలలో గృహాలు లేనివారికి విధిగా గృహాల ఏర్పాటు జరుగుతుంది. గ్రామాలలో నిరక్షరాస్యత నివారణ ఉద్యమంలో పనిచేసే ఉపాధ్యాయులకు కొంత పరిహారం కూడా ఇవ్వటం జరుగగలదు.

ప్రమాదంలో డ్రైవర్ శ్రీ జాకబ్ మరణం

కుటుంబానికి సహాయంకై విరాళాలకోసం విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 28—ఈనెల 17 న కర్నూలు ... బస్సు ... శ్రీశైలం ... వద్ద ... బోల్తా పడటం వలన ప్రయాణీకులు 21 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. తక్షణం ప్రయాణీకులతో బాటు కండక్టర్‌ను, డ్రైవర్‌ను కర్నూలు జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. వైద్య ప్రముఖులు రాత్రింబగళ్ళు ఎంతగా ప్రయత్నించినప్పటికి డ్రైవర్ శ్రీ జాకబ్ 25 సాయంత్రం మరణించారు. ఆ సమయంలో వారి భార్య చెంతవున్నారు. శ్రీ జాకబ్ మరణానికి రోడ్డు రవాణా సంస్థ కార్మికులు, ఉన్నతాధికారులు, పురప్రజలు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. రామరెడ్డి అధ్వర్యాన శ్రీ జాకబ్‌కు మతసంప్రదాయం ప్రకారం మేళతాళాలతో బ్రహ్మాండమైన పూరేగింపు జరిపి అంత్యక్రియలు జరిపారు. అధికారులు, రవాణా శాఖ కార్మికులు పలువురు పాల్గొన్నారు. డ్యూటీ చేస్తూ మరణించిన శ్రీ జాకబ్ కుటుంబానికి ఆర్థిక సహాయంచేసే నిమిత్తం ఐ. ఎన్. టి. యు. సి. వారు విరాళాలు సేకరిస్తున్నారు. రవాణా సంస్థ కార్మికులందరూ విరివిగా విరాళాలిచ్చి శ్రీ జాకబ్ కుటుంబానికి జీవనోపాధి కల్పించవలసిందిగా కార్మిక అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ జి. రామిరెడ్డి, శ్రీ ఓ. ప్రకాదాస్ విజ్ఞప్తి చేస్తున్నారు.

ఖాక్సార్ నాయకుడు అల్లామా మష్రాకీ మృతి

రావల్పిండి, ఆగస్టు 29—ఖాక్సార్ నాయకుడు అల్లామా మష్రాకీ మంగళవారంనాడు లాహోరు ఆస్పత్రిలో పుట్టక్రణం వ్యాధివల్ల పీడితులై మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరాలు.

కొన్ని వారాలక్రితమే వ్యాధి తీవ్రంగా ప్రకోపించినందున మష్రాకీని ఆస్పత్రిలో చేర్చారు.

మష్రాకీ విద్యావేత్త, గణితశాస్త్ర పండితుడు కేంబ్రిడ్జి క్రైస్ట్ కాలేజీలో విద్యనభ్యసించారు. 1930 లో ... ఖాక్సార్ ఉద్యమం ప్రారంభించారు. ఈ ఉద్యమం కొద్ది లక్షలమంది అనుయాయులను సంపాదించుకోగల్గింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో బ్రిటిష్ ప్రభుత్వం వీరిని జైలులో వుంచింది.

పాకిస్తాన్ విభజన అనంతరం కూడ వరుసగా పాక్ ప్రభుత్వాల విధేశాంగ నీతిని ఖండిస్తూరావటంవల్ల అర్వాత కూడా చాలసార్లు జైలు అనుభవించారు.

1957 లో 3 లక్షలమంది అనుయాయులను సమీకరించి "కాశ్మీర్ విమోచనం" పేరిట భారత పాక్ సరిహద్దును యుద్ధం ప్రారంభిస్తానంటూ బయలుదేరారు. కాని తర్వాత వెనక్కు తగ్గారు. ఖాక్సారు సంస్థ కూడా రద్దుచేయబడింది.

ధర్మవరం పతనాలయం సహాయార్థం నాట్యం

ధర్మవరం, ఆగస్టు 29—స్థానిక పతనాలయం సహాయార్థం నాట్య ప్రదర్శనం జరిపిన శ్రీమతి టి. కె. స్వామ్యకుమారి బృందం (మద్రాసు) ను, వారి నాట్యాచార్యుడు శ్రీ టి. ఆర్. చంద్రన్‌ను, హైదరాబాదు కుమారి తారాదేవి బృందం (హైదరాబాదు) ను, వారి నాట్యాచార్యుడు శ్రీ కృష్ణకుమార్‌ను పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పల్లెం వెంకటేశం అధ్యక్షతన సన్మానించారు.

జిల్లా మద్యనిషేధాధికారి శ్రీ వి. రామచంద్రన్ కళాకారులకు బహుమతులు పంచుతూ విరాళాలు ఇచ్చిన దాతలను ప్రశంసించారు.

కార్యదర్శి శ్రీ ఆర్. నారాయణశాస్త్రి ఈ ప్రదర్శనము సొంత ఖర్చుతో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ సుబ్బరావుగారు (కర్నూలు), ఉచితంగా ప్రదర్శనకు సినిమా థియేటరు ఇచ్చిన శ్రీ పుట్లూరు సుబ్బయ్యగారు, విరాళాలు ఇచ్చిన దాతలకు, సభికులకూ తమ కృతజ్ఞత తెలిపారు.

నంద్యాలలో ముగ్గురు శిశువులను కన్న స్త్రీ

నంద్యాల, ఆగస్టు 29—మొన్న సాయంకాలం ప్రభుత్వ ఆసుపత్రిలో బాలస్వామి అనే ఆమెకు ముగ్గురు మొగపిల్లలు కలిగినారు. వారిలో ఒకపిల్లవాడు చనిపోయినాడు. మిగిలిన ఇద్దరు పిల్లలు, తల్లి క్షేమంగా ఉన్నారు. ఈమె భర్తపేరు బాలిరెడ్డి, వీరిది వైఎస్‌నగర్, ఆళ్లగడ తాలూకా. (మ. వి.)


ఆరోగ్యానికి బలానికి శ్రేష్ఠమైనది
బాలాజీ బ్రాండ్
మైదా సూజీ అట్టా వాడండి.
తయారుచేసినవారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్స్ (ప) లిమిటెడ్, కాకినాడ.
...
షా ఈశ్వర్‌లాల్ వాడిలాల్,
పి. ఓ. బాక్స్ 138. విజయవాడ.

ప్లాటినమ్ - పల్లేడియమ్
– 14 క్యారట్ బంగారంతో
మనోజ్ఞంగా అడుగు కప్పకుండ పొదగటానికి
బాపాలాల్ అండ్ కంపెనీ,
మాన్యుఫాక్చరింగ్ జ్యూయలర్లు,
రత్తన్ బజార్, మద్రాసు-3.
ఫోన్: 32396 తంతి: ...

డిలైట్
ఈనాటి దేశమంతటా ఫ్లోరెసెంట్ ఫిక్స్చర్స్
మరియు బల్లాస్ట్‌కు ప్రఖ్యాత నామము
ది ప్రీమియర్ లైటింగ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
... బిల్డింగ్, 348/352, అబ్దుల్ రహమాన్ స్ట్రీట్, బొంబాయి-3.

పంచాయతీ సమితి, భద్రాచలం

టెండరు నోటీసు

ఈ క్రింద పనులకు ప్రింటు ఫారములలో టెండర్లు 16—9—63 న 3 గం. వరకు సమితి ఆఫీసులో తీసుకొనబడును. చేరిన టెండర్లు అదేరోజు సా. 4 గం. హాజరైన టెండరు దారుల సమక్షమున తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు రు. 10—20 కు ... సమితి జనరల్ ఫండుకు చెల్లించి ... బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారివద్ద నుంచి 6—9—63 తేదీవరకు పొందవచ్చును. ఈ సమితిని కల్ల పనిచేసి ... కంట్రాక్టర్ల దగ్గరనుంచి మాత్రమే టెండర్లు స్వీకరించబడును. ... ఆఫీసు పనివేళల్లో తెలుసుకోవచ్చును.

నం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	ఎర్నెస్టు డిపాజిటుమొత్తం
1.	భద్రాచలంలో రామాలయం దగ్గరనుంచి గోదావరివద్దు వరకు సిమెంటు కాంక్రీటు రోడ్డు వేయుట.	40060—	1000—
2.	రామాలయం దగ్గరనుంచి తాతగుడి వరకు బ్లాక్ టాపింగ్ వేయుటకు	10500—	278—

(సం) యమ్. సత్యనారాయణ,
బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, భద్రాచలం.


సోవియట్
డీజెల్ ట్రాక్టర్ శ్రేణికి
ఒక
ముఖ్యమైన
చేర్పు

BYELARUS 50 H.P.

సరికొత్త మాడెల్ ఎంటిజడ్ 50 పిఎల్
ఉపయోగకరమైన అనేక నూతనాంశములు కలిగియున్నది

సోవియట్ టెక్నీషియన్లు గడించిన అనుభవసంపత్తి చేత, సాధించిన విజయాలచేత ఆధారితమై నిర్మించబడిన ఈ ట్రాక్టరు మిక్కిలి విశ్వసనీయమైనది. సాటిలేని కవిచేసేది కావటంచేత భారతదేశపు వ్యవసాయానికి, పారిశ్రామిక పనులకూ బ్రహ్మాండంగా తోడ్పడగలదు.

ఎస్‌టిసి చే నిర్ణయింపబడిన ధర కలకత్తావద్ద, రు. 11,262/- ● స్టాకువద్ద లభించగలదు.
డి. టి. 28, 28 హెచ్. పి.
డి. టి. 14 బి, 14 హెచ్. పి. కూడ లభిస్తున్నవి

అమ్మకం తర్వాత సర్వీసుకు, విడిభాగాలకు, మోటార్ పంపు సామ్రాజ్య ఇండియా & ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజంట్లయిన దిగువవారిని కలుసుకొనండి

భారత్ ఇండస్ట్రీస్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్
ఎ. ఆర్. హౌస్, డాల్‌హౌసీ స్క్వేర్, కలకత్తా-1.
తంతి: BHARATSEED ● సెంట్రల్ వర్కుషాపు: ... టి. రోడ్డు, ... 24 పరగణాలు (పశ్చిమ బెంగాల్).
సబ్ డీలర్లు:
నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్
ప్రకాశం రోడ్డు, విజయవాడ

సోవియట్
డీజెల్
ట్రాక్టర్లు

V/O TRAKTOROEXPORT
MOSCOW, U.S.S.R.

నేడే సా॥ 6 గం. ఆటతో గొప్ప ప్రారంభం!

విశాఖపట్టణం - పూర్ణా థియేటర్‌లో

రోజూ 3 ఆటలు. ఆదివారములు ఉ॥ 9-30 ఆటకూడా కలదు.



పుష్పా పిక్చర్సువారి

తాజ్ మహల్

(పూర్తి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం)

బీనారాయ్, ప్రదీప్‌కుమార్, రహిమాన్, జబీన్, హెలెన్, వీణా, జీవన్.

సంగీతం: రోషన్. దర్శకత్వం: యం. సాదిక్.

ఏజయవంతమైన 2వ వారం

ఆనందమహల్ - గుంటూరు

—పూర్ణా ప్రొడక్షన్స్ విడుదల.

SUVARNA



శ్రీశైలం దేవాలయ ప్రాంగణంలో మద్రాసు గవర్నరు శ్రీ మేధీ — వరసలో రెండవవారు శ్రీశైలం చీఫ్ ఇంజనీరు శ్రీ జి. ఏ. నరసింహారావు, దేవాదాయ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య, శ్రీ మేధీ, శ్రీమతి మేధీ, శ్రీమతి బ్రహ్మానందరెడ్డి, వారి వెనుక శ్రీ బ్రహ్మానందరెడ్డి, వారితర్వాత మహిళకు ఇవతల మంత్రి శ్రీమతి సదాలక్ష్మి ప్రభృతులు — ఫోటో: స్టార్స్-ఆండ్‌కో

విషాహారంవల్ల ఆరుగురి మృతి

రాజోలు, ఆగస్టు 29—విషాహారంవల్ల ... గ్రామంలో ఆరుగురు మరణించారు. మరి ... ఆసుపత్రిలో చేర్చారు.

ఆరుగురూ ఒకే కుటుంబానికి చెందిన వారు. భోజనం చేయగానే అస్వస్థత చెందారు. ... ఆరుగురు మరణించారు. ... 14 ఏళ్ల బాలుడు ఆసుపత్రిలో కోలుకొంటున్నారు.





కండచక్కెరపై కేంద్ర నిర్బంధాలు కూడవు

నిరుద్యోగం పెరుగుతుందని గ్రామీణ ఖాదీమండలి విజ్ఞప్తి

బొంబాయి, ఆగస్టు 29—

కండచక్కెర పరిశ్రమపై కేంద్రం విధించనున్న నిర్బంధాల ఫలితంగా ఈ పరిశ్రమకు సంబంధించిన పలువురు నిరుద్యోగులు కాగలరని భారత ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి ఒక విజ్ఞప్తి చేసింది.

చెరుకును హెచ్చుగా చక్కెర పరిశ్రమలపై కేంద్రీకరించే నిమిత్తం, కండచక్కెర ఉత్పత్తిని నిగ్రహించటానికి కేంద్ర వ్యవసాయశాఖ విధించనున్న అధిక నిర్బంధాల పట్ల తాము నిరసన తెలియజేస్తున్నట్లు తీర్మానాలు చేశారు. ప్రస్తుతం దేశంలో కండచక్కెర పరిశ్రమ హెచ్చు మందికి జీవనభృతి కల్పిస్తున్నదనీ, ఈ కారణంగా చక్కెర కర్మాగారాలకన్నా కండచక్కెర పరిశ్రమకు హెచ్చుగా రక్షణ కావాలన్న విషయాన్ని కేంద్రం అలక్ష్యం చేస్తున్నదని ఖాదీ మండలి తీర్మానించింది.

ప్రస్తుతం దేశంలో హెచ్చు మంది కండచక్కెర పరిశ్రమలో బ్రతుకుతున్నందున, కేంద్ర నిర్బంధాలవల్ల, ఈ కార్మికులకు వేరే జీవనోపాధి చూపడం చాల కష్టమనీ, ఈ నిర్బంధాల ఫలితంగా చెరుకుసాగు రైతులు తమ సరకును అమ్ముకోవటంలో ఇబ్బంది కలుగుతుందనీ, ఆరోగ్య అంశాల దృష్ట్యా కూడా చక్కెరకన్నా కండచక్కెర చాల లాభదాయకమనీ, రైతుల శ్రేయస్సు దృష్ట్యా కేంద్రం దానిపై నిర్బంధాలను ప్రవేశపెట్టరాదని కోరుతూ తీర్మానాలు జరిగినవి.

ఈ సమావేశానికి శ్రీ యు. ఎన్. ఢేబర్ అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ ఓడిన ఉపఎన్నికలు

దర్యాప్తు సంఘ నిర్ణయం

ఢిల్లీ, ఆగస్టు 29—ఇటీవలి ఉపఎన్నికలలో ఓటమిని గురించి దర్యాప్తు చేసేనిమిత్తం కాంగ్రెస్ నియమించిన సంఘం నిన్న ఇక్కడ సమావేశమై, కాంగ్రెస్ ఓడిపోయిన 3 నియోజక వర్గాలలో అందుకుగల కారణాలకు సంబంధించిన సమాచార సేకరణ నిమిత్తం సంఘ సభ్యులు కొందరిని అక్కడికి పంపవలెనని నిశ్చయించింది.

శ్రీ ఎస్. ఎం. ఘోష్ అమ్రోహాకు, శ్రీ హెచ్. సి. దాసప్ప శ్రీ అమరనాథ్ విద్యాలంకార్ ఫరూకాబాద్‌కు, శ్రీ మహావీర్ త్యాగి, శ్రీ సాదిక్ అలీ రాజ్‌కోట్‌కు పోతారు. సెప్టెంబరు 3 వ వారంలో వీరు ఆయా నియోజక వర్గాలను సందర్శిస్తారని తెలుస్తున్నది.

జైపూర్ కాంగ్రెస్ సభలోగా దర్యాప్తు సంఘంవారి నివేదికను సిద్ధం చేస్తారని తెలుస్తున్నది.

అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఇటీవల నిర్ణయించిన ప్రకారం దర్యాప్తు సంఘంలో సభ్యురాలుగా చేరవలసిందని శ్రీ ఎస్. ఎన్. మిశ్రాను శ్రీమతి రేణుకా రేను కాంగ్రెస్ అధ్యక్షుడు నిన్న ఆహ్వానించారు.

రాజస్థాన్ అవిశ్వాస తీర్మానాలు

శాసనసభ నిరాకరణ

జైపూర్, ఆగస్టు 29—రాష్ట్ర ప్రభుత్వంపై జాతీయ ప్రతిపక్షాలు ప్రతిపాదించిన 5 అవిశ్వాస తీర్మానాలను రాజస్థాన్ శాసనసభ నిన్న రాత్రి నిరాకరించింది.

స్వతంత్రపార్టీ, జనసంఘ్, ప్రజాస్వామిక సమైక్య కూటమి, సోషలిస్టు పార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీ ఈ తీర్మానాలను ప్రతిపాదించినవి.

చర్చకు ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా జవాబు చెప్పినపిదప, ముఖ్యమంత్రికి సమాధానం ఇవ్వడానికి వ్యవధి కావాలని ప్రతిపక్షాలు కోరినవి.

కాని సభాపతి ప్రతిపక్ష నాయకుడు ప్రసంగించడానికి మాత్రం అవకాశమిచ్చారు.

శ్రీ సుఖాడియా చర్చకు సమాధానమిస్తూ రాజస్థాన్ భూ పరిమితుల చట్టాన్ని ఈ ఏడాది ఆఖరులోగా అమలు జరుపబడుతుందని ప్రకటించారు.

ప్రతిపక్షాల వాదనలను ఆయన ఖండించారు.

రాజస్థాన్ భవిష్యత్ అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికల ద్వారా గట్టి పునాదులు వేసినట్లు చెప్పారు. రాష్ట్రం వార్షిక అభివృద్ధి చెందినది, వార్షిక బడ్జెట్ మొత్తం 1951లో రు. 16 కోట్లు కాగా ఈ ఏడాది రు. 88 కోట్లకు పెరిగిందని వివరించారు.

అవినీతి సందర్భాలను వివారించి రేపట్టు ... జరుగుతుందని సభకు హామీ ఇచ్చారు.

పాక్ మంత్రివర్గంలో తూర్పుపాక్ ప్రాతినిధ్యం

రావల్పిండి, ఆగస్టు 29—తూర్పు పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. టి. ఎం. ముస్తఫా పాకిస్తాన్ జాతీయ శాసనసభలోని తూర్పు పాకిస్తాన్ సభ్యుడు శ్రీ అబ్దుల్లా అల్ మహమ్మద్‌ను పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా నియమిస్తున్నట్లు అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆంధ్ర మద్రాసులలో ధాన్యంధర 30 శాతం వృద్ధి

ఆంధ్రప్రభుత్వ విధానమే ఈ పరిస్థితికి కారణమట

(ఆంధ్రప్రభ విలేఖరి) మద్రాసు, ఆగస్టు 29—

ఆంధ్ర, తంజావూర్ మార్కెట్లలో గత పదిహేను రోజులలోనే ధాన్యం ధర 30 శాతం హెచ్చింది. మద్రాసు నగరానికి కొరత కృత్రిమంగా సృష్టిస్తున్నారని, ఆంధ్ర ప్రాంతంలో ధాన్యాన్ని దాచిపెడుతున్నారని వార్తలు వస్తున్నాయి.

తంజావూర్ మార్కెట్టునుండి కేరళకు ఎగుమతి చేసే బియ్యం ధర బాగా పెరిగిపోయింది. ఉదాహరణకు 28 రూపాయలకు లభిస్తున్న చిన్న బస్తా బియ్యం ధర 50 రూపాయల వరకు పెరిగిందని వర్తకులు చెబుతున్నారు. చివరకు ఈ రేటుకు కూడా వలసినన్ని బియ్యం లభించడం లేదు.

ముఖ్యంగా మేలురకం బియ్యం, ధాన్యం,కొరత స్పష్టంగా కనిపిస్తున్నది.

మార్కెట్‌లో బియ్యం ధర పెరగడానికి కారణం ఆగస్టు 12వ తేదీన ఆంధ్రప్రభుత్వం బియ్యం రవాణాపై చేసిన ప్రకటన కారణమని వర్తకులు ఆరోపిస్తున్నారు. ఇంతవరకు దక్షిణ మండలం వెలుపలకు బియ్యం రవాణాపై నిషేధం అమలులో ఉండేది. కాని బెంగాల్, తూర్పు మండలం రాష్ట్రాలకు బియ్యం ఎగుమతికి ఆంధ్రప్రభుత్వం అనుమతి ఇచ్చింది. బెంగాల్, తూర్పు మండల రాష్ట్రాలలో బియ్యం ధర ఇక్కడకంటె 50 శాతం హెచ్చు. ఆంధ్రప్రభుత్వం ప్రకటన వెలువడిన వెంటనే ధాన్యంధర చకచకా పెరగడం ప్రారంభించింది. ఇంతవరకు రహస్యంగా బెంగాల్‌కు పోతున్న బియ్యం రవాణా ఆంధ్రప్రభుత్వ ప్రకటనలో చట్టబద్ధమైనది.

దక్షిణ మండలంలో, మద్రాసు ప్రాంతంలోను ఈ మూడు నెలల్లోను బియ్యం కొరత ఎక్కువగా ఉండవచ్చునని వర్తకులు ఆందోళన ప్రకటిస్తున్నారు. ఆంధ్రప్రభుత్వం ప్రకటన దక్షిణ రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాన్ని విరుద్ధమని వర్తకులు ఆరోపిస్తున్నారు. దక్షిణ మండలం మిగులు రాష్ట్రాలతో లోటుగల రాష్ట్రాలను కలిపి ఏర్పాటుచేయబడిందని, బెంగాల్ రాష్ట్రానికి అవసరమయితే ప్రభుత్వ నిల్వల నుంచి ఎగుమతి చేయవలసి ఉండని వర్తకులు భావిస్తున్నారు.

భారత భూభాగంపై చైనావారి ప్రయాణం

నివారణకు ఢిల్లీ యత్నంపై పాకిస్తాన్ ఆక్షేపణ

రావల్పిండి, ఆగస్టు 29—చైనా జాతీయులు విమానాలలో, ప్రత్యేకంగా పాకిస్తాన్ అంతర్జాతీయ విమానయాన సంస్థ విమానంలో భారత భూభాగంమీదుగా ప్రయాణం చేయకుండా నివారించేందుకు భారత ప్రభుత్వ చర్యను నిన్న అధికారవర్గం ఆక్షేపించింది.

రవాణా—తంతి తపాలాశాఖ జారీచేసిన ప్రకటనప్రకారం, చైనా జాతీయులు విమానాలలో భారత భూభాగంమీదుగా ప్రయాణం చేయకుండా నివారించేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని భారత పత్రికా వార్తలను ఉదహరిస్తూ పాకిస్తాన్ పత్రికలు ప్రచురించిన వార్తలపై అధికారవర్గం వ్యాఖ్యానిస్తూ ఆ విధంగా చెప్పింది.

సంతకాలకు సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్న పాకిస్తాన్ అంతర్జాతీయ విమానయాన సంస్థ—చైనా విమానయాన సంస్థ పౌర విమానయాన ఒప్పందాన్ని భగ్నం చేయడమే ఆ ప్రయత్నంలోని ఉద్దేశమని అధికారవర్గం పేర్కొన్నది.

ఈ విషయమై పాకిస్తాన్ ప్రభుత్వానికి ఇంతవరకు భారత ప్రభుత్వం వద్దనుండి ఏలాంటి వర్తమానం అందలేదని కూడా చెప్పారు. భారత ప్రభుత్వం ఆ విధంగా చర్య తీసుకుంటే వారి ఆధారం పటిష్ఠంగా ఉండదని చెప్పారు.

పాకిస్తాన్‌లో విదేశాల జోక్య వ్యతిరేక ఉద్యమం

కరాచీ, ఆగస్టు 28—పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో విదేశాల జోక్యానికి వ్యతిరేకంగా పాత ఆవామీ లీగ్ అధ్యక్షుడు మౌలానా భాషాని నిన్న ఇక్కడ సంతకాల ఉద్యమం ప్రారంభించారు. సర్దార్ హింతంలో ముందు తను సంతకం చేసి తనచుట్టూ చేరిన వారందరినీ సంతకాలు చేయవలసిందిగా కోరారు.



సెల్లింగ్ ఏజంట్లు: మెస్సర్స్ హిందుస్తాన్ జనరల్ ఏజన్సీస్, 5/16 పాత పోస్టాఫీసు రోడ్డు, కోయంబత్తూరు.



భవిష్యత్తులోని సవాళ్లను ఎదుర్కొనడానికి అతన్ని సమర్థునిగా చేయండి

ఆమె తన బిడ్డకు ఇచ్చిన జీవితమనే బహుమానముతో పాటు, ఆ బిడ్డ భవిష్యత్తులోని సవాళ్లను ఎదుర్కొనే సమర్థత కోసం ఇతర బహుమతులను ఇవ్వవలెను. ... ఆమె ఆ బిడ్డయొక్క పెరుగుదల అభివృద్ధులను అదృష్టానికి వదలి వేయజాలదు. సర్వసాధారణమైన ఇతర పోషకాలుగాక ముఖ్యంగా కావలసినవి—ఆరోగ్యకరమైన పెరుగుదలకు, అంటువ్యాధులనుండి నిరోధకానికి, మంచి కంటి చూపుకి ఎ విటమిను; మరియు గట్టి పండ్లకు, బలమైన ఎముకలకు డి విటమిను.

అడమిన్, ప్రపంచమునకే శ్రేష్ఠ క్యాప్సూల్ ... ఈ ఎ, డి విటమినులను సరియైన నిష్పత్తిలో కలిగియున్నది. ఈ విటమినుల దైనిక ఆవశ్యకతను ఖచ్చితముగా పొందుటకు 10 సంవ. పైబడిన పిల్లల కొక్క క్యాప్సూల్ అగును.

Adamin

అడమిన్

(ద్రవము మరియు క్యాప్సూల్స్)

ఎ, డి విటమినుల దోహదకారులు

ద్రవము 15 ml, 40 ml, 125 ml లలో ఉంచబడినవి
క్యాప్సూల్స్ 25, 50, 100 లగా ఉంచబడినవి.

గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కాలికట్-1.

విటమిన్ నూనెల ఉత్పత్తిలో ప్రథములు. (కేరళ ప్రభుత్వపు ఒక సంస్థ)

SISTA'S-GOF-623

Printed and Published By S. V. Swamy, B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor: Neelamraju Venkataseshaiah.

Dept. of Information & Public Relations, Hyd A. P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Dept. of Information & Public Relations, Hyd A. P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Dept. of Information & Public Relations, Hyd A. P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Dept. of Information & Public Relations, Hyd A. P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

హెడన్సా

మూలవ్యాధుల
నుండి
త్వరితగతిని
నిరపాయముగ
నివారణ
కలిగిస్తుంది
హెడన్సా లో పూర్వజ్ఞానము పోగొట్టు మందులేని లేవు—బిడ్డలకు మరకకాదు.
DZ-1286 TG



గాజియాబాద్ రైతులకు నష్టపరిహారం

ఉదారంగా చెల్లించగలమని లోక్‌సభలో ప్రధాని హామీ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 29:— 'ఢిల్లీ' బృహత్ ప్రణాళికను అమలు జరిపేందుకు, ఢిల్లీ పరిసరాలలోని గాజియాబాద్ గ్రామ రైతుల వద్ద స్వాధీనం చేసుకున్న భూమికి నష్టపరిహారం ఉదారంగా ఇవ్వబడుతుందనీ, వారికి ఎలాంటి చిక్కులు కలుగకుండా చర్యలు తీసుకుంటామనీ, నేడు లోక్‌సభలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ హామీ ఇచ్చారు.

పార్లమెంటు ఎదుట ఎద్దులతోనూ, ఇతర వ్యవసాయ సామానులతోనూ బైఠాయింపు ప్రదర్శన జరుపుతున్న అనేకమంది గాజియాబాద్ రైతుల విషయాన్ని ప్రస్తావించి ప్రధానమంత్రి ఒక ప్రకటన చేశారు.

గాజియాబాద్ రైతులవద్ద నుంచి మొదటగా ఆ భూమి స్వాధీనం చేసుకునేందుకు అమలు జరిగే నిబంధనల ననుసరించి భూమి స్వాధీనం చేసుకుని ఊరకే ఉండకగాక, బజారు ధరల ప్రకారం లెక్కగట్టి నష్టపరిహారం చెల్లిస్తున్నారని శ్రీ నెహ్రూ చెప్పారు. మంచి వ్యవసాయ భూమిని, గృహనిర్మాణ పథకాలకు సేకరించరాదని కేంద్ర ప్రభుత్వం సూచించినదనీ, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 29 వేల ఎకరాల భూమిని కేటాయించినదనీ, 35 వేల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రతిపాదించబడినదనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

గాజియాబాద్ రైతులు ప్రదర్శనలు జరపడం ఇది మొదటిసారి కాదనీ, ఇదివరకు అనేక సార్లు వారు ఢిల్లీ వచ్చారనీ, తాను వారితో చర్చించాననీ గత ఏప్రియల్‌లో చివరిసారిగా వారిని తాను కలుసుకున్నాననీ శ్రీ నెహ్రూ వివరించారు.

గాజియాబాద్ భూమి సేకరణ ప్రతిపాదన ప్రణాళికా సంఘంతో సంబంధించినది కాదనీ అనేక సంవత్సరాల పరిశోధనల తర్వాత విదేశీయులు, భారతీయులు సభ్యులుగావున్న నిపుణుల సంఘం ఢిల్లీ అభివృద్ధికిగాను తయారు చేసిన బృహత్ ప్రణాళికను అమలు జరిపేందుకు ఈ భూమిని సేకరించారనీ ప్రధాని తెలియజేశారు.

విద్యార్థులు: వారి విధులు

శ్రీ ఆర్. డి. కటారి ఉద్బోధ

హైదరాబాద్, ఆగస్టు 29:— విద్యార్థులు డిగ్రీలు సముపార్జించడంతో సరిపోదనీ, డిగ్రీలు తీసుకుని గ్రామాలకువెళ్ళి వారికి తెలిసిన విషయాలను తెలియని వారికి బోధించాలని ఆర్. టి. సి. అధ్యక్షుడు శ్రీ ఆర్. డి. కటారి వివేకవర్ధిని కళాశాల, వాటి అనుబంధసంస్థల విద్యార్థుల యూనియన్‌కు నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ ప్రబోధించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యాలేకర్ అధ్యక్షత వహించారు. విద్యావసరంతిలో సైనిక శిక్షణ ఒక భాగంగా ఉండాలనీ, ఎవరైతే తమ్ముతాము రక్షించుకోగలరో వారిని అందరూ గౌరవిస్తారనీ ఆయన పేర్కొన్నారు.

యూనియన్ ఎన్నికలలోకి రాజకీయాలను తీసుకురావద్దని శ్రీ కటారి విద్యార్థులకు సలహా యిచ్చారు.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకట్రామిరెడ్డి అతిథులకు స్వాగతంచెప్పారు. శ్రీ పాటిల్ వద్మన్న నివేదికను సమర్పించారు.

ఒరిస్సాలో ప్రైమరీ స్కూళ్ళకు ఇంగ్లీషు ఉచ్చారణ రికార్డుల సరఫరా

భువనేశ్వర్, ఆగస్టు 29:— ఒరిస్సాలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు, పార్శ్వగ్రంథాల ప్రాతిపదికగా ఇంగ్లీషులో ఉచ్చారణకు సంబంధించిన రికార్డులు సరఫరా చేయడానికి ఒరిస్సా ప్రాథమిక విద్యాబోర్డు నిర్ణయించింది.

విద్యార్థులకు ఇంగ్లీషు భాషలో సరియైన ఉచ్చారణ భావ ప్రకటన నేర్పేందుకై ఇట్టి రికార్డులు సరఫరా చేయడానికి బోర్డు నిర్ణయించింది.

నిన్న యిక్కడ జరిగిన ఒక సమావేశంలో బోర్డు ఈ నిర్ణయం గైకొన్నదని నిన్న ఇక్కడ విడుదల చేయబడిన ఒక పత్రికా ప్రకటన తెలియజేసింది. బోర్డు అధ్యక్షుడు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బి. పట్నాయక్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ శోభకృతు నామ సంవత్సరం
భాద్రపద శుద్ధ ఏకాదశి
1963 ఆగస్టు 30, శుక్రవారం
శుద్ధ ఏకాదశి రా. 2—19 వరకు
పూర్వాషాఢ తె. 5—30 వరకు
వర్జ్యం ప. 2—19 మొదలు 4—01 వరకు

పుణ్యపాపాలు

లోకములో పుణ్యమూ లేదు, పాపమూ లేదు. అవిద్యమాత్రమే ఉన్నది. అద్వైతానుభూతి కలుగగానే అవిద్య చెల్లాచెదరై పోతుంది.

—శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 30, శుక్రవారం

అమెరికన్ నీగ్రోల బృహత్ప్రదర్శన

అమెరికా దేశంలోని నీగ్రోలకు పౌరహక్కులు సంపాదించే మహోద్యమంలో ఒక భాగంగా ఈ నెల 28 వ తేదీన వాషింగ్‌టన్‌లో జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శనం దాదాపు రెండులక్షల మంది పాల్గొన్నదైనా చక్కని క్రమశిక్షణతో నడవడం అత్యంత ప్రశంసనీయం. దేశం నలుమూలలనుండీ వచ్చిన నీగ్రో జాతీయులతోపాటు, వారిసమస్య పట్ల సానుభూతిగల పెక్కుమంది శ్వేతజాతీయులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

నీగ్రోసమస్యపట్ల సానుభూతి ఈ సామాన్య పౌరులకే గాక అమెరికా ప్రెసిడెంటుకు కూడ పుష్కలంగా కల దనేది ఇచట గమనించదగిన విశేషం. అయినప్పటికీ ఆ సమస్యాపరిష్కారం మాత్రం కడుంగడు దుర్ఘటకార్యంగానే వున్నది. అమెరికన్ రాజ్యాంగ దృష్టిలో నీగ్రోలూ, శ్వేత జాతీయులూ సమానులే అయినా అమెరికాలోని పెక్కు ప్రాంతాలలో జాతివైషమ్యదృష్టి శ్వేత జాతీయులలో ఇంకా నశించకపోవడమే ఈ విషమ పరిస్థితికి కారణం.

జాతివిభేద విధానాలను అమెరికన్ సుప్రీంకోర్టు అసందిగ్ధ వచనాలతో నిషేధిస్తూనేవున్నా, ఆ నిషేధం అమలుజరగడం ఒక పట్టాన సాధ్యపడడంలేదు సుప్రీమ్‌కోర్టు ఆజ్ఞకు తలయొగ్గనొల్లని రాష్ట్రప్రభుత్వాలునైతం ఉంటూవుండే పరిస్థితిలో ఈ సమస్య ఎలా అవలీలగా పరిష్కారమౌతుంది? ఆయా రాష్ట్రాలలోని శ్వేతజాతిప్రజల జాతీయ దురహంకారమే ఆ రాష్ట్రప్రభుత్వాలలో ప్రతిబింబిత మౌతున్నది.

ముఖ్యంగా ఈ జాతీయ దురహంకారం దక్షిణ రాష్ట్రాలలో తీవ్రరూపాన తాండవించుకొని వుండడంచేత దానిని నిర్మూలించడం ఎలాగనేది ఒకజటిల సమస్యగా తయారయింది. ఏది ఎలా వున్నప్పటికీ నీగ్రోలు ఇక ఎల్లకాలం ఈ దుర్విధిని సహిస్తూ ఊరుకోజాలరు, శ్వేతజాతీయులతో సమానంగా తమ పౌరహక్కులు తాము సంపాదించుకోడానికి పోరాటంనిర్విరామంగా కొనసాగించే తీరుతారు. నిద్రాణమై వున్న ఆత్మవిశ్వాసం వారిలో ఇప్పుడు ప్రబుద్ధమయింది.

హింసాత్మకమైన పద్ధతులలో కూడా ఈ పోరాటం కొనసాగడానికి అవకాశ మున్నమాట వాస్తవం. కాని, మార్టిన్‌లూథర్ కింగ్‌వంటి అహింసాప్రియుల నాయకత్వాన ఈఉద్యమం శాంతి పథంపట్టింది. అద్భుతమైనక్రమశిక్షణలో వాషింగ్‌టన్‌లో మొన్న జరిగిన బృహత్ప్రదర్శనం ఆ ఉత్తమ నాయకత్వానికి నిదర్శనమే.

ప్రెసిడెంట్ కెన్నెడీకూడా ఈ ప్రదర్శకులు ప్రదర్శించిన సంయమాని కెంతో సంతోషించాడు. వారిఆశయాలపట్ల తనకు గల సంపూర్ణ సానుభూతిని వారి నాయకులయెదుట వ్యక్తం చేశాడు. అయితే, ఇక్కడ ముఖ్యంగా కావలసినది సానుభూతిమాత్రమే కాదు. దానికి క్రియారూపమివ్వజాలిన దీక్ష దక్షత్వం.

దాదాపు రెండుకోట్ల జనాభా కలిగిన అమెరికన్ నీగ్రోలలో నిరుద్యోగుల సంఖ్య నేడు చాల ఎక్కువగా ఉన్నది. ఉద్యోగావకాశాలు శ్వేతజాతీయులకు లభించినంతగా నీగ్రోలకు లభించడం లేదు. ఈ వైపరీత్యాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చి పరిస్థితిని చక్కజెయించడమే నీగ్రోలు మొన్న జరిపిన ప్రదర్శనకు ముఖ్యలక్ష్యం.

ప్రెసిడెంటు కెన్నెడీ ఈ లక్ష్యసాధనకు ఎట్టి చర్యలు గైకొనగలడో చూడవలసివున్నది. నిజంగా ఇది అతనికి పరీక్ష సమయం. ఒకవైపు నీగ్రోల హక్కులపట్ల పూర్ణ సానుభూతి. వేరొక ప్రక్క కొన్ని రాష్ట్రాలలో శ్వేతజాతీయుల తీవ్ర వైషమ్యం వచ్చే సంవత్సరం అమెరికాలో క్రొత్త ఎన్నికలు జరగవలసివున్నాయి. ఈ సందర్భంలో తాను సాహసించి ఏమిచేస్తే ఎన్నికల ఫలితాలు ఎలా వుండబోతవోనన్న సంకోచం అతని కుండడం సహజం.

కాని, ఇప్పటికే కాలాతీతమయింది. అమెరికన్ నీగ్రోలకు ఈ న్యాయం ఏనాడో జరిగివుండవలసింది. ఇకనైనా కాలహరణం లేకుండా జరిగినప్పుడే, అమెరికా పేరు, అమెరికా ప్రజాస్వామ్యం పేరు అకలంకమై నిలిచి అగ్రరాజ్యంగా దాని ఘనతను పెంపొందిస్తుంది. నీగ్రోసమస్య అమెరికాలో రావణకాష్ఠంలాగా తగలబడుతూ వున్నంతకాలం అమెరికాకు ఉజ్జ్వలభవిష్యత్తు లేదు.

కాలిబాటలపై దుకాణాలు

విజయవాడ పోలీసుల దాడి

విజయవాడ, ఆగస్టు 29:— విజయవాడ పట్టణ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. లక్ష్మయ్య నాయకత్వాన నిన్న సాయంత్రం గవర్నరుపేట, గాంధీనగరం ప్రాంతాలలో కాలిబాటలమీద అక్రమంగా దుకాణాలు నెలకొల్పి వ్యాపారం సాగించే వారిపై పోలీసులు దాడులు జరిపి 63 మంది వ్యక్తులపై కోర్టులో కేసులు పెట్టారు.

పోలీసులు స్థానిక క్లబ్‌లపై దాడి జరిపి 20 మంది జూదగాండ్రను కోర్టులో హాజరు పరిచారు. దీపం లేకుండా సైకిళ్ళు తొక్కే వారిని 40 మందిని కూడా పోలీసులు పట్టుకున్నారు.

సబ్ ఇన్‌స్పెక్టర్లు రాయన్న, శ్రీ నివాసరావు, మూర్తి ఈ దాడులలో పాల్గొన్నారు.

గఫార్‌ఖాన్‌ను బేషరతుగా విడుదలచేయడానికి పాకిస్తాన్ అసమ్మతి

కరాచీ, ఆగస్టు 29:— సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను బేషరతుగా విడుదల చేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఇష్టపడడం లేదన్న వార్తను పాకిస్తాన్ న్యూస్ ఏజన్సీ నిన్న ప్రచురించింది.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అధ్యక్షత క్రింద నిన్న ముర్రేవద్ద జరిగిన రాష్ట్ర గవర్నర్ల ఇష్టాగోష్ఠి సమావేశానికి సంబంధించిన వార్తను ప్రచురిస్తూ పాకిస్తాన్ న్యూస్ ఏజన్సీ, రాజకీయ ఖైదీల విడుదలను గురించి, ప్రత్యేకంగా ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్ విడుదల విషయమై జాతీయ అవామీపార్టీ నాయకుడు మౌలానా భాషానీ ఇటీవల చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు కనుపిస్తున్నవని పేర్కొన్నది.

విడుదలచేసిన పిమ్మట సరిహద్దు గాంధీ, పాకిస్తాన్ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొననని హామీ ఇవ్వాలని ప్రభుత్వం కోరుతున్నదనికూడా న్యూస్ ఏజన్సీ తెలియజేసింది. అయితే అలాంటి హామీలు ఇవ్వడానికి ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ ఇష్టపడడంలేదు.

మానీ రైలుస్టేషన్‌ను కాపాడటానికి ప్రయత్నాలు

పాట్నా, ఆగస్టు 29:— గంగానది మానీ రైల్వే స్టేషనును కోసివేయడం నిరోధించడానికి ఈశాన్య రైల్వే అధికారులు పెద్ద పెద్ద రాళ్ళను తెచ్చి గట్టు నిర్మిస్తున్నారు.

ఇందుకు 15 లక్షల రాళ్ళు కావలసివుంటాయని అంచనా వేయబడింది. జాతీయ రహదారికి వెయ్యి మైళ్ళ దూరంలో నది ప్రవహిస్తున్నది.

నది ఎడమగట్టున నిర్మించిన గట్టును ఈఏడు మరింత బలం చేశారు.

భోపాల్, ఆగస్టు 29:— సైనిక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, మధ్యప్రదేశ్ రోడ్డు రవాణా సిబ్బంది మధ్య మంగళవారం జరిగిన సంఘర్షణవల్ల నగరంలో ప్రభుత్వ రవాణాలో బుధవారం రోజంతా బస్సుసర్వీసు బందయింది.

చైనా బ్యాంకు వ్యవహారంపై ప్రత్యేక పోలీసుశాఖ దర్యాప్తు

సాగుతున్నదని లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29:— రిజర్వుబ్యాంకి రద్దుచేసిన చైనా బ్యాంకి వ్యవహారాలనుగురించి ప్రత్యేక పోలీసు సిబ్బంది దర్యాప్తుచేస్తున్నదని నేడు లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ తెలియజేశారు.

చైనాబ్యాంకివ్యవహారాలదర్యాప్తు మందకొడిగా సాగుతున్నదన్న ఆరోపణను శ్రీ దేశాయ్ ఖండించారు. ఈ వ్యవహారంపై సభ్యులు వేసిన ప్రశ్నలకు శ్రీ దేశాయ్ సమాధానమిస్తూ పైపేర్కొన్న సంగతి తెలియజేశారు.

బ్యాంకి వాస్తవిక ఆర్థికపరిస్థితి, బ్యాంకి వ్యాపారం, రిజర్వు బ్యాంకికి తెలియ జేయలేదనీ, ఆ బ్యాంకిలో సభ్యులుగా చేరిన కొంతమందికి సలభై లక్షల రూపాయల మేరకు అప్పులు ఇవ్వబడ్డాయని, ఈ సభ్యులందరూ ఒక రాజకీయ పార్టీకి చెందినవారనీ చైనా బ్యాంకి తాలూకు ఒక పత్రం (చైనా భాషలో రచించినది) దొరికినందువల్ల బయట పడ్డమాట నిజమేనా అని శ్రీ హేంబారువా ప్రశ్నించారు.

చైనా బ్యాంకిచే ఇలా ఉదారంగా అప్పులు ఇవ్వబడినవారి పేర్లను తెలుపవలసినదిగా కూడా ఆ సభ్యుడు కోరాడు.

ఈ అంశాలపై సమాచారం దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక పోలీసు సిబ్బంది నివేదిక అందిన పిమ్మట తెలుస్తుందని శ్రీ దేశాయ్ సమాధాన మిచ్చారు.

శ్రీ మహావీర్‌త్యాగి: ఈ బ్యాంకిలో ప్రా— చైనా కమ్యూనిస్టులకు పెద్ద పెద్ద ఖాతాలున్నట్టు కనుపిస్తున్నది. వారి ఆదాయానికి ఏయే ఆధారాలున్నాయో ప్రభుత్వం తెలుసుకోగలిగిందా? ఏదైనా ఒక రాజకీయపార్టీకి ఆ బ్యాంకిలో ఖాతా ఉన్నదా?

మంత్రి: ఆ బ్యాంకిలో రెండువేలకు పైగా ఖాతాలున్నాయి. అయితే ఆ ఖాతాల ద్వారా వెంటనే ఏ విషయం బయట పడలేదు. చైనా బ్యాంకిలో పీపుల్సు పబ్లిషింగ్ హౌస్‌కు అక్కౌంటు కలదని సభలో ఇంతక్రితమే విశదం చేశాను. ఈ మొత్తాలకు గల ఆధారాలు, తదితర విషయాలను గురించి విచారణ జరుగుతున్నది. ఇరవై ఎనిమిది లక్షల రూపాయల వరకూ భారతీయుల పేర్లతో ఈ బ్యాంకిలో ఖాతాలు ఉన్నాయి.

ఈ బ్యాంకిలో 2,260 ఖాతాలున్నాయనీ, బ్యాంకి రద్దయే సమయానికి రు 1.86కోట్ల వరకూ బ్యాంకి చెల్లించవలసిఉన్నదనీ ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ ఒకప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

డిపాజిటర్లకు, మరికొంతమందికి ఇవ్వవలసిన మొత్తాలు పరిష్కరింపబడ్డాయనీ, బ్యాంకికి రావలసిన మొత్తాలను వసూలుచేస్తున్నారనీ, ఖాతాలన్నిటినీ రిజర్వుబ్యాంకి జాగరూకతతో పరిశీలించినదనీ, ప్రత్యేక అధికారం ఉంటేనే ఇంకా దర్యాప్తు చేయడానికి వీలు కలదని ఆ తరువాత తెలుసుకున్నారనీ, దేశ రక్షణ నిబంధనల ప్రకారం అధికారం పొందబడినదనీ, ఈ వ్యవహారమంతా ప్రత్యేక పోలీసు సిబ్బంది దర్యాప్తు చేస్తున్నదనీ శ్రీ భగత్ వివరించారు.

రాజ్యసభ చర్చ

(1 వ పేజీ తరువాయి)

కాపాడడానికి ప్రధాని ప్రయత్నిస్తున్నారనేభావం పంజాబ్‌లో వ్యాపించిందే అని శ్రీ వాజపేయ అడుగుతూ ఉండగా కాంగ్రెస్‌సభ్యులు 'లేదు, లేదు' అని కేకలు పెట్టారు.

శ్రీ వాజపేయ, శ్రీ అబ్దుల్‌గనీ మున్నగువారు, పంజాబ్ ప్రతిపక్షనాయకులు సమర్పించిన మెమోరాండంను గురించి ప్రశ్నించగా, అందుకు ప్రధానమంత్రి తరఫున డిప్యూటీమంత్రి శ్రీ దినేష్‌సింగ్ జవాబిస్తూ పంజాబ్‌లోని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలవారు రాష్ట్రపతికి ఒక మెమోరాండం సమర్పించారని, ఆయన దానిని ప్రధానికి పంపగా ప్రధాని ఆవిషయం ముఖ్యమంత్రికి తెలిపారని అందుకుముఖ్యమంత్రి మెమోరాండంలో తెలుపబడిన పెక్కు అంశాలపై తమసమగ్రమైన సమాధానాన్ని అందజేశారని, దానినే ఇప్పుడు పరిశీలించడం జరుగుతున్నదని విశదపరిచారు.

సభలో హాజరుకానట్టి ఏవ్యక్తిపైనైనా ఆరోపణలు చేయవచ్చునా అని దివాన్ చమన్‌లాల్ ఒక 'పాయింట్ ఆఫ్‌ఆర్డరు'ను తీసుకునివచ్చారు.

అధ్యక్షులు: మెమోరాండంలోని విషయాలను గురించి శ్రీ వాజపేయ విచారణ చేస్తున్నారు.

శ్రీ వాజపేయ: మంత్రుల అవినీతిని మధ్యపెట్టే ఈ వ్యవహారం నాకేమీ అర్థం కాకుండా ఉంది.

దివాన్ చమన్‌లాల్: నేను ఎవరినీ మధ్య పెట్టడంలేదు. గౌరవనీయుడైన నా మిత్రుని ఈ సభామర్యాద పాటించవలసిందిగా కోరుతున్నాను.

పంజాబ్ ముఖ్యమంత్రి తమకుమారుల వ్యాపారాభివృద్ధికై తమ అధికారాన్ని దుర్వినియోగం చేశారనేది, గత కొద్దిసంవత్సరాలలోను ఆయన కుమారులు కోట్లుగడించారనేది నిజం కాదా?— అని శ్రీ వాజపేయ తిరిగి ప్రశ్నించారు. ఈ ఆరోపణల విచారణకై ఒక న్యాయమూర్తిని నియమించడం వాంఛనీయమనే విషయాన్ని ప్రధాని యోచిస్తున్నారా అని కూడా అడిగారు.

అందుకు ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ ఇంతకుముందు పేర్కొన్నట్లుగా, ప్రస్తుతం ఈ ఆరోపణలను గురించి తామేస్వయంగా పరిశీలిస్తున్నామని, యథాతథపరిస్థితినిబట్టి చూస్తే, సభ్యులు చెప్పినటువంటి ప్రత్యక్ష ఆరోపణలు ఏమీకనుపించడంలేదని, శ్రీకైరాన్ కుమారులకుగల వ్యాపారాలు న్యాయంగా ఋణం తెచ్చుకున్న సొమ్ముతోనే ప్రారంభించబడినట్లు సమాచారం అందినదని, ఈ ఋణమొత్తాలు తిరిగి ఇచ్చివేయ బడనున్నవని, వాస్తవానికి కోట్ల రూపాయలు వారుగడించారన్నది పూర్తి అబద్ధమని విస్పష్టంచేశారు.

"ఇలాన్యాయపద్ధతులద్వారా ఋణంతెచ్చుకున్న డబ్బు, దాదాపు మొత్తం ఆస్తుల విలువకు సరిపోతుంది. ఏమైనా ఇంకా ఈ వ్యవహారాన్ని లోతుగా పరిశీలించవిదే నేను ఏవిషయం కచ్చితంగా చెప్పజాలను" అని కూడా శ్రీ నెహ్రూ తెలియజేశారు.

అంతట శ్రీ వాజపేయ, శ్రీ రామ్‌ప్యారా మెమోరాండంసమర్పించిన విషయం, ఆయనపై హత్యాప్రయత్నం జరిగిన విషయం ప్రస్తావించారు. కేంద్రం జోక్యం కలిగించుకుంటే తప్ప లేనిచో పంజాబ్‌లో శాంతిభద్రతలు క్షీణించగలవన్న విషయం ప్రధాని యోచించారా అని కూడా ప్రశ్నించారు.

అందుకు శ్రీ నెహ్రూ ఇలా సమాధానం ఇచ్చారు:

"పంజాబ్‌లో సంభవిస్తున్న విషయాలకు నేనుఎంతో ఆందోళన పడుతున్నాను. ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిస్థితులు తెలుసుకుంటూ పరిశీలిస్తున్నాను. ప్రస్తుతపరిస్థితులనుబట్టి, నేనుముందు చూడగల పరిస్థితులనుబట్టి పంజాబ్‌లో పరిస్థితి క్షీణిస్తుందని నేను అనుకోడంలేదు. ఈవిషయంలో ఏదైనా అక్రమ చర్యలు తీసుకుంటేమాత్రం పరిస్థితి సన్నగిలవచ్చు"

శ్రీ అబ్దుల్‌గనీ ప్రసంగిస్తూ శ్రీ కైరాన్ కుమారులకు ఎనిమిది సినిమా లైసెన్సులలేవా అనిప్రశ్నించారు. మెమోరాండంలోని తక్కిన ఆరోపణలను గురించి కూడా తాముతెలుసుకోగోరుతున్నామని అన్నారు.

శ్రీ ప్రతాప్‌సింగ్‌కైరాన్‌కే ఆయన కుమారులు లాలూచీతో బంగారం దొంగవ్యాపారం జరుగుతున్నదనే ఆరోపణ కూడా ఒకటి లేదా అని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించారు.

సభాధ్యక్షుడు: వ్యవహారం యావత్తూ స్వయంగా పరిశీలిస్తున్నామని ప్రధానమంత్రి స్పష్టంచేశారు. మరి మీరుకేవలం అవిషయాన్ని పెంచుతున్నారు.

శ్రీ మణి అడిగిన మరోప్రశ్నకు ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ ఈవ్యవహారమంతా సొలిసిటర్ జనరల్‌కు పంపడంలేదని, తామే పరిశీలిస్తున్నామని తెలియజేశారు.

ముఖ్యమంత్రిపై జేయబడిన ఆరోపణలు అందుకు ఆయన ఇచ్చిన సమాధానాలు సభముందు పెట్టాలని శ్రీ ప్యారేలాల్‌కురీల్ కోరారు.

ప్రధాని సంప్రతిస్తున్న నిపుణులెవరో తెలపాలని శ్రీ దయాభాయ్‌పటేల్ అడిగారు.

అయితే అధ్యక్షులు ఈ ప్రశ్నకు అనుమతించలేదు.

ప్రధాని నెహ్రూ సంప్రతిస్తున్న నిపుణులు ప్రత్యేక పోలీసుశాఖ అధికారులా లేక కాంగ్రెస్ నిపుణులా లేక కైరాన్‌ను బలపరిచేవారా అని శ్రీ వాజపేయ తిరిగి ప్రశ్నించారు. ఇదేసమయంలో పలువురు ప్రతిపక్ష సభ్యులులేచి ప్రశ్నలు వేయడానికి ఉద్యుక్తులైనారు.

దానిమీదట ప్రధాని నెహ్రూ, ఆరోపణలు తీసుకుని వచ్చేతీరు గౌరవనీయసభ్యులకు ఏమంత గౌరవప్రదమైనదిగా కనుపించడంలేదని పేర్కొన్నారు.

శ్రీ వాజపేయ: ప్రధాని నెహ్రూ, శ్రీ కె. డి. మాలవీయాకు రక్షణ ఇచ్చారు. ఆయన రాజీనామా చేయవలసి వచ్చింది.

అంతట సభాధ్యక్షులు, సభ్యులను కూర్చోవలసిందని, నిగ్రహంతో వ్యవహరించవలసిందని కోరారు.

సమితి అసెంబ్లీ సమావేశం

తాను ఈసారి హాజరుకాదలచుకోలేదని శ్రీ కృశ్చేవ్ ప్రకటన

బ్రియోనిదీవి, యుగోస్లావియా, ఆగస్టు 28:— ఈ శరదృతువులో తాను మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనే ఆలోచన ఏదీ లేదని సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ ప్రెసిడెంట్ టిటో బసలో పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

20 నిమిషాలపాటు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను సందర్శించవలసివుందనీ, అయితే ఇంకా తేదీనిర్ణయం కాలేదన్నారు. ప్రెసిడెంట్ టిటోతో కలిసి ఆయన రెండురోజుల చర్చలకు పిమ్మట నేడు విశ్రాంతి తీసుకొంటున్నారు.

విషాహారం తిన్న ఫలితంగా ఆరుగురి మరణం

రాజకోట్, ఆగస్టు 29:— విషాహారం తిన్న ఫలితంగా ఆరుగురు వ్యక్తులు సవసారా గ్రామములో మరణించారనీ, మరొక ఇరువురు ఆస్పత్రిలో చేరారనీ, ఇక్కడకు నిన్న అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

వీరంతా ఒక కుటుంబంలోనివారేననీ, మధ్యాహ్నంభోజనాలు అయిన తర్వాత చాలామందికి సుస్తీ చేసిందనీ, ఆరుగురు వ్యక్తులు ఆస్పత్రిలో చేర్చేముందుగానే మరణించారనీ ఆ సమాచారం తెలియజేసింది.

సనాతన భాగవత భక్త సమాజ వార్షికోత్సవం

విజయవాడ, ఆగస్టు 29:— శ్రీ సనాతనభాగవత భక్త సమాజవార్షికోత్సవ సప్తాహం ఇక్కడ గోపువారిసత్రంలో ఇటీవలజరిగింది. సమాజఅధ్యక్షులు శ్రీ శిష్ట్లా చంద్రమౌళిశాస్త్రి, సంయుక్త కార్యదర్శులు శ్రీ కొరా కోటయ్యశాస్త్రి, శ్రీ చెర్వుశేశ్వరం సహాయంతో భజనలు, హరికథలు, పారాయణ అనుష్ఠానములు, కల్యాణములు వేదార్థ ప్రవచనలు, రాసక్రీడ, పూర్ణాహుతి జరిగినది. ఉభయ దాతల సహాయంతో అన్నదానం జరిగినది.

త్రివేండ్రం, ఆగస్టు 29:— కొట్టాయం జిల్లా పెరుమీ—వ్యాలీ—టీ—ఎస్టేటులో కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ సుందరం పదహారు రోజులనుంచి సాగిస్తున్న నిరశనదీక్షను మంగళవారంరాత్రి విరమించారని తెలుస్తున్నది.

బంగారం కంట్రోలు నిబంధనలు కారణంగా జరిగిన ఆత్మహత్యలు

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29:— బంగారం కంట్రోలు నిబంధనలు అమలుజరిపిన కారణంగా నిర్వాసులైన స్వర్ణకారులలో 17 మంది ఈ సంవత్సరం జనవరి 10 వ తేదీనుంచి ఆగస్టు 19 వ తేదీవరకు గలకాలంలో ఆత్మహత్యలకు పాల్పడినట్లు సమాచారం అందినదని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్నరాజ్యసభలో శ్రీ దయాభాయ్‌పటేల్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెప్తూ తెలియజేశారు.

పత్రికలలో వచ్చిన సంఖ్యకూ, ప్రభుత్వం తెలియజేసిన సంఖ్యకూ చాలా తేడావుండటానికి కారణమేమిటని ప్రశ్నించగా, పత్రికలలోని వార్తలలో చాలా అతిశయోక్తులు వున్నాయని శ్రీ భగత్ అన్నారు. ఆత్మహత్యచేసుకున్నవారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వలేదనీ, దానిని ఎవరూ కోరటంకూడా జరగలేదనీ శ్రీ ఎ. డి. మణికి, ఆర్థికశాఖామంత్రి శ్రీ మురార్జీదేశాయ్ తెలియజేశారు.

బీహార్‌లో సంభవించిన ఆత్మహత్యలకు అనారోగ్యమే కారణమనీ, బంగారం కంట్రోలు ఉత్తర్వులకూ వాటికీ సంబంధంలేదనీ ఆయన చెప్పారు. బంగారం కంట్రోలు నిబంధనలు అమలుజరిపినందువల్ల నిర్వాసులైన స్వర్ణకారులసంఖ్య సరిగాతెలియదనీ, ఇతరవృత్తులు చేపట్టినవారిసంఖ్య ప్రభుత్వానికి సరిగా తెలియజేయబడలేదని మరొకప్రశ్నకు ఆర్థికమంత్రి వ్రాతమూలకంగా జవాబుచెప్పారు.

అమెరికన్ రైల్వే పనివారి సమ్మె

నిలుపుదలకు యూనియన్ నాయకుల నిర్ణయం

వాషింగ్టన్, ఆగస్టు 28:— రైల్వే కంపెనీలు తాము ప్రవేశపెట్టిన కొత్త పని నిబంధనలను అమలు జరిపే ఉత్తరువును ఉపసంహరించనున్నందున రైల్వే యూనియన్ నాయకులు నేటి అర్ధరాత్రి ప్రారంభం కావలసివున్న సమ్మెను నిలిపివేశారు.

రైల్వే కంపెనీల [illegible]తో తక్షణమే రాయబారాలు ప్రారంభించడానికి తాము సిద్ధంగా వున్నామని యూనియనుల నాయకులు అన్నారు.

దీనికి ముందు నాలుగేళ్ళుగా సాగుతున్న వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా తప్పనిసరిగా పరిష్కరించుకొనడానికి అవకాశమిచ్చే బిల్లును ప్రతినిధులసభ ఆమోదించింది. సెనెట్ నిన్ననే ఆమోదించిన ఈ బిల్లు ప్రెసిడెంట్ కెన్నెడీ సంతకం నిమిత్తం వైట్ హౌస్‌కు పంపబడింది.

మలేసియా అవతరణ

సెప్టెంబర్ 16 న జరగగలదట

కౌలాలంపూర్, ఆగస్టు 29:— మలేసియా ఫెడరేషన్ అవతరణ సెప్టెంబర్ 16 వ తేదీని జరగగలదని నేడు యిక్కడ ప్రకటించబడింది. మలయా, సింగపూర్, బ్రిటిష్, ఉత్తర బోర్నియో, సారవాక్‌లలో ఫెడరేషన్ ఏర్పాటుకు ఆదిలో ఆగస్టు 31 వ తేదీ నిర్ణయించబడింది. అయితే యిది ఇండొనీసియా, ఫిలిప్పీన్స్‌ల ఒత్తిడి పరంగా వాయిదా వేయబడింది.

ఫెడరేషన్ అవతరణకు ముందు ఉత్తర బోర్నియో ప్రాంతాల ప్రజల వైఖరిని మిత్రరాజ్య సమితి తెలుసుకోవాలన్న సూచనకు బ్రిటన్, మలయాలు అంగీకరించాయి. ఉత్తర బోర్నియో ప్రాంతాల ప్రజాభిప్రాయ సేకరణకు సమితి పరిశీలకులు ఈవారమే పని ప్రారంభించారు.

బోర్నియోలోని సమితి పరిశీలకుల జట్టు తన కార్యక్రమాన్ని సెప్టెంబర్ 14 వ తేదీ నాటికి పూర్తిచెయ్యగలదని మలయా విదేశ వ్యవహారాలమంత్రిత్వశాఖ అన్నది. మలేసియా అవతరణకు నిర్ణయించబడిన కొత్త తేదీ సంగతి ఇండొనీసియన్, ఫిలిప్పీన్స్ రాయబారులకు తెలియజేయబడిందని ఈ ప్రకటన తెలుపుతున్నది. ఫెడరేషన్ థాయ్‌లెండ్‌నుంచి ఫిలిప్పీన్ సముద్ర సరిహద్దుల వరకు వ్యాపించగలదనీ, మలై, చైనీస్, భారతీయ, బోర్నియన్ ప్రజలు కోటిమంది ఫెడరేషన్‌లో వుండగలరనీ తెలుస్తున్నది.

దీని అవతరణతో బ్రునై, హాంగ్‌కాంగ్‌లు మినహా బ్రిటిష్‌వారి ఆగ్నేయ ఆసియా సామ్రాజ్యం ముగియగలదని చెప్పవచ్చు.

మలేసియా కొత్త తేదీని మలయా రాజు ప్రకటించారు.

సుకర్నో ప్రకటన

ఉత్తర బోర్నియో, సారవాక్‌ల ప్రజలు మలేసియాలో చేరడానికి అంగీకరిస్తే "మనం మన శిరస్సులను వంచి అంగీకరించవలసిందే" నని ఇండొనీసియా ప్రెసిడెంట్ శ్రీ సుకర్నో నేటరాత్రి అన్నారు.

అయితే బ్రిటిష్‌వారు రూపొందిస్తున్న ఈ మలేసియాను వారు తిరస్కరించగలరనే తాను నమ్ముతున్నా నన్నారు.

తాను ఈ ఫెడరేషన్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూనే వుంటానని ఆయన అన్నారు.

మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధ సంధిపై ఇండొనీసియా సంతకం చెయ్యగలదనీ, పూర్తి నిషేధంపై చర్చలకు అన్ని రాజ్యాలు సమావేశం కావాలన్న చైనీస్ ప్రతిపాదనను కూడా తాము ఆమోదిస్తామని శ్రీ సుకర్నో అన్నారు.

ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమికి కారణాల దర్యాప్తు

నియోజకవర్గాలలో త్వరలో కమిటీ సభ్యుల పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29:— ఇటీవల ఉప ఎన్నికలలో పరాజయాలను గురించి విచారణ చేయడానికై నియమించబడిన కాంగ్రెసు ఉప ఎన్నికల సంఘం నిన్న యిక్కడ సమావేశమై కాంగ్రెసు ఓడి పోయినట్లు మూడు పార్లమెంటరీ నియోజకవర్గాలలోను పర్యటించి పరాజయ కారణాలను సేకరించే నిమిత్తం ఉపసంఘసభ్యులను కొందరిని పంపాలని నిర్ణయించింది.

ఈ నిర్ణయం ప్రకారం శ్రీ యస్. యం. ఘోష్ అమ్రోహానియోజక వర్గంలోను, శ్రీ హెచ్. సి. దాసప్ప, శ్రీ అమర్‌నాథ్‌విద్యాలంకార్‌లు ఫరూకాబాద్‌లోను, సంఘంలోని తక్కిన ఇద్దరు సభ్యులు శ్రీ మహావీరత్యాగి, శ్రీ సాదిక్ ఆలీలు రాజకోట్ నియోజకవర్గంలోను పర్యటిస్తారు. వీరు సెప్టెంబరు 3 వ వారంలో ఆయా ప్రాంతాలలోపర్యటించవచ్చునని తెలుస్తున్నది. ఏ. ఐ. సి. సి. జయపూర్ మహాసభకు ముందే సంఘం తన నివేదికను అందజేయవచ్చునని కూడా తెలుస్తున్నది.

ఇటీవల ఏ. ఐ. సి. సి. గైకొన్న నిర్ణయానుసారం ఉప ఎన్నికల సంఘంలో చేరవలసిందిగా శ్రీ యన్. యన్. మిశ్రా, శ్రీమతి రేణుకా రే లకు కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నిన్న ఆహ్వానాలు పంపారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యంలో తగ్గుదల

త్వరలో భర్తీచేయబడుతుందని రాజ్యసభలో డాక్టర్ కె. ఎల్. రావు ప్రకటన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 29:— తృతీయ ప్రణాళికలోని మొదటి రెండు సంవత్సరాలలోనూ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యం 1.33 మిలియన్ కిలోవాట్లకుగాను, 0.21 మిలియన్ కిలోవాట్లకు తగ్గిందని నిన్న రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్‌కు తెలియజేశారు.

ఈ తగ్గుదలకు ప్రధాన కారణం విదేశాలనుంచి రావలసిన పరికరాలు సమయానికి రాకపోవడమేననీ, ఈ కొద్ది తగ్గుదలనూ కొద్ది నెలలలో భర్తీచేయడం జరుగుతుందనీ ఆయన తెలియజేశారు.

భద్రాద్రి రామునికి విరాళాలు

సేకరిస్తున్న దొంగ ముఠాలకు మోసపోవలదని హెచ్చరిక

భద్రాచలం, ఆగస్టు 29:— శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"కొంతమంది ముఠాలుగా తిరుగుతూ, భద్రాచలంలోని శ్రీరాములవారి కొత్త కళ్యాణ మంటపమునకు అన్నశాంతి నిమిత్తం విరాళాలు సేకరిస్తున్నారు. అచ్చురసీదులుయిచ్చి సృష్టించి ప్రజలను మోసగిస్తున్నారు. ఆ రసీదులపై భద్రాచలం దేవస్థానం అనే కృత్రిమ రబ్బరుసీలు వేస్తున్నారు. ఆరసీదులు,రబ్బరుసీళ్ళు నిజమైనవి కావు. వాటినిచూపి సేకరించేవిరాళాలు దేవస్థానం వారికి చేరేవికావు. ఆ ముఠాలు పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో పర్యటిస్తున్నారు. దేవాలయానికి చందాలు పంపగోరేవారు నేరుగాదేవస్థానానికే పంపవలసిందిగా కోరుతున్నాను. ఏ వ్యక్తికీ యిచ్చి మోసపోవలదని మనవి చేస్తున్నాను."

అహ్మదాబాద్ వద్ద నూనె లభించే అవకాశం

లోక్‌సభలో అలగేశన్ ధృవీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29:— అహ్మదాబాద్ వద్ద కొత్తగా నూనె కనుగొనబడిందని, కేంద్ర ప్రభుత్వ ఇంధనాలు, గనులశాఖమంత్రి శ్రీ ఓ.వి. అలగేశన్ నిన్నలోక్‌సభలో ధృవపరిచారు.

శ్రీ విశ్వనాథ్‌రాయ్ అడిగిన ఒకప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానంచెప్తూ, అహ్మదాబాద్‌కు 15 మైళ్ళదూరంలోగల నవగాం గ్రామంవద్ద బరాజాబావివద్ద నూనె కనుపించిందని ఆయనచెప్పారు. ఇక్కడ ఎంతనూనెలభించగలదో ఇప్పుడప్పుడే చెప్పడం వీలుకాదని కూడా ఆయనచెప్పారు.

రఫీ అహ్మద్ కిద్వాయ్ స్మారక బహుమతులు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 29:— వ్యవసాయ పరిశోధనలకు స్వర్గీయ రఫీ అహ్మద్ కిద్వాయ్ పేరిట, ప్రతి సంవత్సరం ఇస్తున్నబహుమతులను 1960, 1961 సంవత్సరాలకు, మైసూరులోని కేంద్ర ఆహారపరిశోధన సంస్థకుచెందిన డాక్టర్ హెచ్.సి. శ్రీవాత్సవకూ, డైరెక్టరు డాక్టరు వి. సుబ్రహ్మణ్యంకూ లభించాయి.

విజయవాడ కమిషనర్‌కు వీడ్కోలు

విజయవాడ, ఆగస్టు 29:— విజయవాడ మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. బషీర్ అహ్మద్, గుంటూరుకు బదిలీఅయి వెడుతున్న సందర్భంగా ఇండో జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ సౌహార్దసంఘం అధ్యక్షుడు శ్రీ షేరీఫ్ ఎ. హుస్సేన్ అహ్మద్ నిన్న ఉదయం అల్పాహారవిందు చేశారు.

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వక్కా రామారావు అధ్యక్షత వహించారు.

కమిషనర్ ఇన్‌చార్జి శ్రీ కె. సత్యనారాయణ శాసనసభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, షేరీఫ్ నూరుద్దీన్ ప్రభృతులు బషీర్ అహ్మద్ విజయవాడకు చేసిన సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ బషీర్ అహ్మద్ ఉచితరీతిని సమాధానం చెప్పారు.మహబూబ్ ఆలీ అభినందనలు తెలిపారు.

మాణిక్య వీణ

"విషక్రిమిన్యాయం జీవన్యాయం" అన్నాడట పూర్వానికి ఒకాయన.

అంత దౌర్భాగ్యపుపూర్గో ఎలా బ్రతుకుతున్నావయ్యా అంటే, విషక్రిమి న్యాయంగా నన్నాడు.

విషంలోనూ పురుగు లుంటాయట.

అవి మరి విషంతినే జీవిస్తాయి.

ఎలాగంటే అదంతే.

అన్నిజీవులూ అంతేనేమో.

మొండిప్రాణం—అని కొందరినే అంటుంటాము.

కాని విజానికి ప్రాణులలోకల్లా మొండిప్రాణం మనిషిదేననిపిస్తుంది.

కాకపోతే లోకంలో ఇన్నిదుర్భర పరిస్థితులలో ఇంతకాలం ఈ మానవప్రాణి నిలిచిఉండేదా?

ఎన్ని కరువులు, ఎన్ని కాటకాలు, ఎన్ని తుపానులు, ఎన్ని భూకంపాలు—అయినా మనిషి ఎలా బ్రతికి బట్టకడుతూనే ఉన్నాడు.

ఎన్ని తిరుగుబాటులు, ఎన్ని విప్లవాలు, ఎన్ని యుద్ధాలు—అయినా మనిషి బ్రతికి బయట పడుతూనే ఉన్నాడు.

ఎందరు నియంతలు, ఎందరు నిరంకుశ ప్రభువులు, ఎందరు రాక్షసులు అయినా మనిషి బ్రతికి బయట తిరుగుతూనే ఉన్నాడు.

• • •

అంత మొండిప్రాణం కాబట్టే ఇంత నిరుపేదతనంలోనూ, ఇంత కష్టసముద్రంలోనూ ఇట్టే మునిగిపోతున్నట్టే కనిపించి, ఎక్కడో ఒకచోట తేలుతూనే ఉన్నాడు.

కాకపోతే కడుపు కట్టుకొనీ, కాలుకట్టుకునీ, గాలితినీ, కన్నీళ్లు త్రావీ ఎలాగో జీవిస్తూనే ఉంటాడా?

అంతమాత్రానవే అతడు హాయిగా బ్రతుకుతున్నాడని అర్థమూ కాదు.

అతను బ్రతకడమే బాగున్నా డనేందుకు నిదర్శనం ఎలాగూ కాదు.

ఆ మహాప్రస్థానంలో అతని పరంపరలో అసంఖ్యాకులు నడుమ రాలిపోతూనే ఉన్నారు.

పోయినవారు పోగా మిగిలిన సార్థవాహం అలా ముందుకు సాగుతూనే ఉన్నది.

పూరకే జీతోస్మి అనే ఘటం కాదతను.

సముద్రాలు తన దారికి అడ్డవస్తే మళ్ళిపోవడం అతనికి రాదు.

దాటడానికి ఏదో ఉపాయం ఆలోచిస్తాడు.

అందులో తాను పోయినా తన సంతానం, అది కాకపోతే దాని సంతానం ఇలా ఎప్పుడో ఎవడో ఒకడు ఆ దరిని చేరుతాడు.

• • •

కాబట్టే ఇట్టి అధ్వాన్న పరిస్థితులలోనూ మానవప్రవృత్తి మిల్లా ప్రవృత్తమవుతూనేఉన్నది.

మనదేశంలోసటా నూటికి అట్టడుగున నున్న అయిదుగురూ రోజుకు 24 నయాపైసలు వెచ్చంతో జీవిక గడుపుతున్నారట.

అందులో మొట్టమొదటి కోవ నూటికి పదిమంది 70 నయాపైసలతో తమ అవసరాలు తీర్చుకుంటున్నారట.

అంటే ఇవన్నీ సగటు లెక్కలు.

ఆ రకం వారి అందరి ఖర్చులూ కలిపి సగటువేసి కట్టిన లెక్క అన్నమాట.

అందులోనూ దేశమంతా లెక్కవేయడంకాదు. అది సాధ్యమూకాదు.

ఎక్కడో ఒకచోట ఒక నిర్ణీత సమయంలో, ఒక నిర్ణీత ప్రాంతంలో లెక్కలు తీస్తారు.

వాటినేవో చేర్చి, పరిచూచి, ఆరకం లెక్కలు కట్టేనిపుణులూ, వారూ ఈ సరాసరి గణితాలు వేస్తారు.

అందులో కాస్త అటూ ఇటూ ఉన్నా ఆ ధోరణి తెలిసి వస్తుంది.

అంటే మన జనంలో చిట్టచివారి కొన్నాళ్లలో ఉన్న పదిమంది ఖర్చు సగటు లెక్క కూడా రూపాయి దాటదు, నగరాలలోనే.

మరి అట్టడుగు వారి లెక్కేమో పావలా దాటదు, పల్లెల్లో.

అయితే ఒకటి. రోజుకు వందలు ఖర్చు పెట్టేవారూ ఉండవచ్చు. రోజుకు ఆ పావలా కాదు, నయాపైసా పెట్టలేనివారూ ఉండవచ్చు.

కాని మొత్తంమీద జన సామాన్య పరిస్థితి ఏమాత్రం జీవించడానికి వీలయిన స్థితిలో కూడా ఉన్నట్టు లేదనడం నిజం.

అయినా జనం బ్రతుకుతూనే ఉన్నారు.

అంటే బ్రతకగలిగి కాదు, చావలేకమాత్రమే.

• • •

ఇన్ని లెక్కలూ ఆ శాస్త్రీయంగా కట్టకపోయినా, ఈవిషయంలో అతి నిపుణుల శాస్త్రాలు వినకపోయినా కాస్త ఏ యింత దూరం జనంలోకి వెళ్లి కాస్త కళ్లుతెరచి చూచినా పరిస్థితుల దారుణత కొట్టవచ్చినట్లు కానవస్తుంది.

వేనోళ్ల జన దారిద్ర్యం తన గంభీరతను చాటుతుంది.

ఇంత గంజికి నోచుకోలేనివారూ, ఆ ఇంత గంజిలోనికి ఒక్క ఉప్పురాయి దొరకని వారూ ఎందరున్నారో చెప్పలేం?

ఇంతదారుణంగా జనసందోహం ఈడిగిలబడుతుంటే మరి ఆకాశ విహారంచేస్తూ అగ్గలకు అందలాలపై వెడుతూఉన్న అత్యల్ప సంఖ్యాక వర్గం అలా ఉంటూనే ఉంది.

ఈ రెండు వర్గాలకూ ఉన్న తారతమ్యం తగ్గుతూ వస్తున్నదా అనేది కూడా అనుమానంగా పరిణమిస్తున్నది.

నిజానికి అట్టడుగును కాస్త పైకి ఎత్తుదామనే ఇన్ని రకాల ప్రయత్నాలూ జరుగుతున్నా అదేం కర్మమో తెలియదు కానీ, ఆ ప్రయత్నం పైవారిని మరింత పైకి లేపుతున్నదేతప్పి, అడుగునువారింత అధఃపాతాళంలోనికి వెడిపోతుండగా కళ్లు తెలవేసి చూడడం జరుగుతున్నదే తప్ప అసలు ఉద్దేశం నెరవేరడంలేదు.

మరి పైవారనుకొనేదల్లా అంత అధ్వాన్నం ఉంటే ఎలా బ్రతుకుతుంటారూ? బ్రతుకుతున్నారు గనుక ఏదో మరీ ఎవరో దొరసాని అన్నట్టు "రొట్టెలు లేకపోతే, కేకులు తింటారుకదా" అన్నను కుంటున్నారేమో?

ఏమైనా పరిస్థితేం బాగులేదు.

ఎప్పుడో ఇది మారాలి. మంత్రదండంతో మార్చలేరు సరే.

కాని ఆ ఏర్పాటే మార్గంలోనైనా పడితేచాలు, ఆ ఆశతోనే బ్రతుకుతున్నాడు మనిషి!

—విశ్వం

తొలిరాజ్యాంగానికి అల్జీరియా నేషనల్ అసెంబ్లీ ఆమోదం

బెన్‌బెల్లాయే మొదటిప్రెసిడెంట్ కావచ్చునట

– అల్జీర్స్, ఆగస్టు 28:—

అల్జీరియన్ నేషనల్ అసెంబ్లీ నేడు అల్జీరియా తొలిరాజ్యాంగంలోని అన్ని సూత్రాలనూ ఆమోదించడంతో అది ప్రెసిడెంట్ అధికారంలోని రిపబ్లిక్‌గాను, ఏకపక్షప్రభుత్వంకల దేశంగాను అవతరించింది.

రాజ్యాంగానికి అనుకూలంగా 136 మంది, వ్యతిరేకంగా 23 మంది—సభ్యులు వోటు వేశారనీ, ఎనమండుగురు తటస్థంగా వుండిపోయారనీ అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

ఎఫ్. ఎల్. ఎన్. ఎన్నుకొనే ప్రెసిడెంట్‌గల రిపబ్లిక్‌గా దేశాన్ని రూపొందించడానికి అవకాశమిచ్చే ఈ రాజ్యాంగంలోని ప్రతి ఆర్టికల్‌పైన వోటు తీసుకొన్న పుడు ప్రభుత్వానికి పెద్ద మెజారిటీ లభించేది.

రాజ్యాంగంపై సెప్టెంబర్ ఎనిమిదవ తేదీని ప్రజాభిప్రాయసేకరణ జరగబోతున్నది. అల్జీరియాకు శ్రీ బెన్‌బెల్లాయే తొలి ప్రెసిడెంట్ కాగలడని మొత్తంమీద అందరు భావిస్తున్నారు.



నేపాల్ రాజదంపతులకు మంగళవారంనాడు పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి ప్రభృతులు స్వాగతం చెప్పారు

జంటనగరాల్లో భిక్షాటన నిరోధకచట్టం

అక్టోబరు 2 నుంచి అమలు

హైదరాబాద్, ఆగస్టు 28:— జంట నగరాలలో భిక్షాటన నిరోధక చట్టాన్ని మహాత్మాగాంధి జయంతి — అంటే అక్టోబరు 2 నుంచి ప్రవేశ పెడతారు.

గురువారం పదవీ విరమణ చేసే సందర్భంగా, ఈరోజున ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మేయర్ శ్రీమతి కుముదినీదేవి, జంటనగరాలలో భిక్షకుల బెడద ఆందోళనకరంగా తయారైనదన్నారు. భిక్షాటన నిరోధక చట్టం గాంధి జయంతి పర్వదినంనుంచి అమలులోకి రాగలదని చెప్పారు.

జంట నగరాలలో దాదాపు 9000 భిక్షుకులు ఉన్నారని, వారి సహాయ ఏర్పాట్లకు తోడ్పడదంచే దాతలు వారి విరాళాలను కార్పొరేషన్ ద్వారా ఇస్తే ఎంతో బాగుంటుందని, తద్వారా భిక్షకులకు శాశ్వత పునరావాస కేంద్రాలను నెలకొల్పడానికి తోడ్పడినవారవుతారని ఆమె అన్నారు.

ఈ సందర్భంగా లాలాపేటలో ఒక భిక్షకుల శరణాలయానికి శంకుస్థాపన జరిగిందని, సంఘసేవా, హోమ్, విద్యాశాఖల సమిష్టికృషి, దాతల సహకారం ఎంతైనా అవసరమని చెప్పారు.

మేయర్‌పదవి గడువు ఏడాది వాలననే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తపరిచారు.

జంటనగరాలలో మురికిపేటల సమస్య పరిష్కారానికి, భూములను స్వాధీనపర్చుకునే విషయంలో ఇబ్బందులను శ్రీమతి కుముదినీదేవి వివరించారు. తమ మేయర్ హయాంలో వారు సాధించిన కొన్ని కార్యక్రమాలను పేర్కొన్నారు.

కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, నిజామ్ ఆస్తులపై, పన్నులు విధించడమా, లేదా అనే విషయాన్ని పరిశీలిస్తున్నామన్నారు.

కొన్ని రోడ్లను వెడల్పుచేయడానికి పూనుకున్నామని, అశోక్‌నగర్ వంతెన రెండునెలలలో పూర్తి కాగలదని చెరువుగట్టును అభివృద్ధి చేయడానికి కార్పొరేషన్‌కు రు. 5 లక్షల సహాయక గ్రాంటును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, అక్కడ ఒక రెస్టారెంట్‌ను నడపాలను కొంటున్నామని శ్రీ అజిత్‌సింగ్ పేర్కొన్నారు.

"సదర్ - ఇ - రియాసత్‌కు రాజీనామాను ఇంకా సమర్పించలేదు"

కాశ్మీర్ ప్రధాని వివరణ

జమ్ము, ఆగస్టు 28:— ఏ. ఐ. సి. సి. పిలుపు ననుసరించి తన పదవిని పరిత్యజించే విషయంలో ఇంకా తాము తుదినిర్ణయాన్ని తీసుకోలేదని వేడిక్కడ కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ ప్రకటించారు.

శ్రీనగర్ నుంచి శ్రీ బక్షీ ఇక్కడకు వచ్చి, బహిరంగసభలో ప్రసంగించారు. "నేను ఇంకా నా రాజీనామాను సదర్—ఇ—రియాసత్‌కు సమర్పించలేదు" అని ఆయన చెప్పారు.

నేషనల్ కాన్ఫరెన్స్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని శ్రీనగర్‌లో తాము ఏర్పాటు చేశామని, తన రాజీనామా విషయంలో తాను తీసుకోదలచిన చర్య వివరాలను తాను విపులీకరించగలనని శ్రీ బక్షీ చెప్పారు. తన రాజీనామాను పార్టీ ఆమోదించని పక్షంలో, ఏమి చేయవలసిందీ అప్పుడు ఆలోచిస్తామన్నారు.

నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి తాను వైదొలగడం లేదని, ఏ హోదాలో ఎక్కడ ఉన్నప్పటికీ, ఈ రాష్ట్ర పురోభివృద్ధిని తాము కాంక్షిస్తామని ఆయన చెప్పారు.

నేపాల్ రాజదంపతులకు ఇండో-నేపాల్ సంఘం విందు

న్యూఢిల్లీ, ఆగస్టు 28:— అఖిల భారత ఇండో—నేపాల్ స్నేహసంఘంవారు, నేపాల్ రాజ దంపతులకు ఈ సాయంకాలం ఇక్కడ ఇండియా ఇంటర్నేషనల్ కేంద్రంలో విందు చేశారు.

కేంద్ర మంత్రులు, దౌత్యవర్గాల సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల —సాంఘిక సంస్థల నాయకులు, పార్లమెంట్ సభ్యులు, తదితరులు దాదాపు రెండువేలమంది హాజరైనారు.

నేపాల్ మంత్రిమండలి వైస్—చైర్మన్ డాక్టర్ తులసీగిరి హిందీలో మాట్లాడుతూ, నేపాల్, భారతీయుల సంస్కృతి, మతం, భాష, జీవన విధానాల మధ్య సారూప్యం ఉన్నదని అన్నారు. ఏవైనా కొన్ని విభేదాలు ఉంటే, పరస్పరం అవగాహనద్వారా, చర్చలద్వారా వాటిని తొలగించుకో వీలున్న దన్నారు.

ఈ ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలు శాశ్వతంగా కొనసాగగలవని విశ్వసిస్తున్నా మన్నారు.

సంఘ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీ బి. పి. జెయిన్ మాట్లాడారు.

శ్రీ కెన్నెడీ హర్షం

(1 వ పేజీ తరువాయి)

చంద్రులు తమ బిడ్డలను భుజాలపై ఎత్తుకొని యాత్రలో పాల్గొన్నారు. పాటకులు వెనా హార్నె, బాబీ డేరింగ్, బేస్‌బాల్ ఆటగాడు జాకీ రాబిన్‌సన్, ప్రెసిడెంటు పదవికి సోషలిస్టుపార్టీ అభ్యర్థిగా ఆరుసార్లు నిలబడిన నార్మన్‌థామస్‌లు యాత్రకుముందు అక్కడ గుమిగూడివున్న వారికి పరిచయం చెయ్యబడ్డారు.

నేటి యాత్రలో పాల్గొన్న సుమారు రెండు లక్షలమంది ప్రదర్శకులలోను ఎక్కువఅలసిపోయినటువంటివారికి, గాయపడినవారికి 1135మందికి ప్రథమ చికిత్స చెయ్యబడింది.

56 మంది ఆసుపత్రికి పంపబడ్డారు. కాని ముగ్గురిని మాత్రమే అక్కడ చికిత్స వినియోగము పుంచారు.

'ఇది అమెరికా చరిత్రలో మహోజ్జ్వలదినం' అని ప్రెసిడెంటు కెన్నెడీతో సంభాషించిన వాయకులలో ఒకరైన డాక్టర్ కింగ్ అన్నారు.

వాషింగ్టన్ స్మారానికి, లింకన్‌స్మారకచిహ్నానికి మధ్యగా ప్రదర్శకులు వెళ్లినప్పుడు 'ఏదో ఒక రోజున మనం ఈ కష్టాలను అధిగమించగలం' అని అర్థమిచ్చే గేయాన్ని పాడారు.

ప్రదర్శన సందర్భంగా అల్లరులు జరుగకుండా వారించడానికి వేలాదిగా పోలీసులు డ్యూటీకి హాజరైనారు. అయితే వారు చెయ్యవలసిన పని ఏమీ లేకపోయింది.

అత్యవసరపరిస్థితి ఏర్పడవచ్చునని రప్పించబడిన సైనికులకుకూడా చెయ్యవలసిన పని ఏమీ లేకపోయింది.

అమెరికన్ నాజీపార్టీ నాయకుడుజార్జి లింకన్ రాక్‌వెల్ 40 మంది అనుచరులతో రాగా పోలీసులు చుట్టు ముట్టారు. నీగ్రో, యూదు వర్గాల వ్యతిరేకి అయిన ఇతడు తాము వ్యతిరేక ప్రదర్శనలు చెయ్యడానికి రాలేదనీ, పరిశీలకులుగానే వచ్చామనీ అన్నారు. యాత్రను ప్రెసిడెంట్ కెన్నెడీ టెలివిజన్‌లో చూస్తూ వచ్చారు.

పౌరహక్కులు, జీవనోపాధికల్పన, స్వాతంత్ర్యం కావాలి, మంచివేతనాలుయివ్వాలి, వసతి కల్పించాలి, జాతి విచక్షణ కూడదు అనే నినాదాలు గల అట్టలతో వీరు ఊరేగింపు జరిపారు.

15 మంది నీగ్రోలకు ఒక శ్వేతజాతీయుడు వంతున యీ యాత్రలో పాల్గొన్నారు.

వాటికన్ రేడియో ప్రశంస

వాషింగ్టన్‌లో జరిగిన నేటి నీగ్రోస్వాతంత్ర్య యాత్రకు వాటికన్ రేడియో జోహారులర్పిస్తూ 'జాతివిచక్షణను పూర్తిగా రూపుమాపడమే యిప్పుడు జరుగవలసి వుంది' అన్నది. టెలివిజ, ఆఫ్రికా లలో అమెరికనులు సానుభూతిప్రదర్శనలు జరిపారు.

హేగ్‌నుంచి, హాంగ్‌కాంగ్ నుంచి యాత్రను హర్షిస్తూ సందేశాలు పంపబడ్డాయి.

మాస్కోలో సోవియెట్ వార్తాసంస్థ టాస్ "ఈ యాత్ర దుష్ప్రభావం అమెరికాదేశ పరిస్థితిపై ఎక్కువగా ప్రసరించవచ్చునని, నీగ్రో ఉద్యమం నీగ్రోలనే గాక శ్వేతజాతీయులను కూడా ఆకరిస్తున్న"దని అన్నది.

చెస్టర్ బౌల్స్ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 29:— పౌరహక్కులసాధనకై వాషింగ్టన్‌లో యాత్రసాగిస్తున్న నీగ్రో యాత్రికులకు ఇండియాలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బౌల్స్ నిన్న తంతిద్వారా ఒక సందేశం పంపిస్తూ వారి చర్యను హర్షించారు.

మానవ స్వేచ్ఛ, గౌరవప్రతిష్ఠల ప్రాతిపదికగా సమగ్రమైన సమాజ సాధనకై జరుగుతున్న ఈ పోరాటంలో గాంధిమహాత్ముని బోధనలు తార్కాణంకావడం ఎంతైనా హర్షదాయకమని ఆయన తమ సందేశంలో ప్రశంసించారు.

ఖాక్సార్ నాయకుడు అల్లామా మష్రికీ మృతి

రావల్పిండి, ఆగస్టు 28:— ఖాక్సార్ నాయకుడు శ్రీ అల్లామా ఇనయతుల్లాఖాన్ మష్రికీ గతరాత్రి లాహోర్‌లో కాన్సర్ వ్యాధివల్ల మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు.

శ్రీమతి ఉమానెహ్రూ మృతి

లక్నో, ఆగస్టు 28:— రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి ఉమానెహ్రూ (79) ఈ రాత్రి మహాత్మాగాంధి మెమోరియల్ ఆస్పత్రిలో మరణించారు. గురువారం అంత్యక్రియలు జరుగుతవి.

రాష్ట్రంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ

తొలగింపునకై ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29:— ప్రభుత్వ భూములను ఆక్రమించే కొందరు ధనికుల ధోరణిని ఈ సాయంకాలం ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిశితంగా విమర్శించారు. ఇకముందు ఆటువంటి పనుల జరుగకుండా చూసేందుకు వీలుగా, రాష్ట్రంలోని అటువంటి అనుమతిలేని ఆక్రమణల వన్నిటిని సర్వే చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన ప్రకటించారు.

నౌబత్‌పహాడ్ అభివృద్ధి పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ, అటువంటి దురాక్రమణలన్నిటిని ఖాళీచేసి, ఆ భూములను ప్రజోపయోగకర పనులకు వినియోగించగలమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పథక ప్రారంభోత్సవ సభకుఅధ్యక్షతవహిస్తూ రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమణలను నిరోధించడానికి పట్టణ తహసీలులను నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. హైదరాబాద్ నగరంలో, ఇతర పెద్దపట్టణాలలో త్వరలో ఈ భూముల సర్వే ప్రారంభం కాగలదన్నారు.

చరిత్రాత్మకమైన నౌబత్‌పహాడ్ కొండను సుందరవంతమైన ప్రాంతంగా రూపొందించాలని హైదరాబాద్ కార్పొరేషన్ నిర్ణయించింది. ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం పదిహేనురోజుల క్రిందట, కార్పొరేషన్‌కు స్వాధీనపర్చింది. ఒక కాన్‌టీన్ తెరిచి, పరిసరప్రాంతాన్ని అభివృద్ధి చేయదలిచారుకూడా. జంటనగరాలలో కేంద్రస్థానంలో ఈ కొండ ఉన్నందున, ఇది అత్యంత ప్రధానమైన ప్రాంతం కాగల అవకాశం ఎంతగానో ఉన్నది.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ నగరాన్ని అభివృద్ధిచేసి, ప్రజలకు సౌకర్యాలను కలుగజేయవలసిన ప్రధాన కర్తవ్యం కార్పొరేషన్‌పై ఉన్న దన్నారు.

పన్నుల, ప్రధానంగా నీటికుళాయిల పన్నుల వసూళ్ల విషయంలో కార్పొరేషన్‌లో మందగాడితనం ఉన్నదని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించి, పన్నుల వసూళ్ళు జరిగేటట్లు చూడాలన్నారు. ఈ సందర్భంగా కొందరు పలుకుబడిగల వ్యక్తుల మధ్య అసంతృప్తి ఏర్పడగలదని భయపడవలసినపని లేదన్నారు. కార్పొరేషన్ ఆదాయాన్ని మూటికి మూరుపాళ్ళు పెంచితీరాలని, ఇంటిపన్ను, నీటిపన్ను వంటివాటి విషయంలో ఒకేరీతి పద్ధతిని సాధించగలిగితే, కార్పొరేషన్ ఆదాయం బాగా పెరగగలదని మునిసిపల్ పరిపాలనమంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్య భావిస్తున్నారని చెప్పారు.

నగరంలోని ఆక్రమణలను గురించి ప్రస్తావిస్తూ, ఏ స్థలం ప్రభుత్వానిదో, ఏ ప్రదేశం ఎవరిదో తెలుసుకోవడం చాలా కష్టంగా తయారైనదని, ప్రభుత్వ భూములను ఆక్రమించడం చాలా అనుచితమైనపని ముఖ్యమంత్రి అన్నారు.

కొందరు ధనవంతులు, పలుకుబడిగలవ్యక్తులు అట్టి చర్యలకు పాల్పడుతున్నా రన్నారు. బీద ప్రజలు కూడా ఆక్రమిస్తున్నారని, అయితే వారు కొన్ని గుడిసెలు వేసుకొంటున్నారని, వారికి వేరే స్థలాలు చూపిస్తే, వెళ్ళిపోతారని పేర్కొన్నారు.

అటువంటి భూముల వన్నిటిని రెవిన్యూశాఖచే సర్వే చేయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అట్టి ఆక్రమణ చర్యలకు స్వస్తిచెప్పించి, ఆ భూములను ప్రజోపయోగకరమైన పనులకు వినియోగించాలని ముఖ్యమంత్రి అన్నారు.

ఏడాది వ్యవధిలో మేయర్‌గా ఈ నగరానికి శ్రీమతి కుముదినీదేవి చేసిన సేవలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. అనేకమంది పనులను స్వల్పవ్యవధిలో చేయడానికి ఆమె అవిరళకృషి చేశారన్నారు. ఏడాది గడువు చాలా స్వల్పమైనదే అయినప్పటికీ, ఆ కొద్ది వ్యవధిలోనే గమనించదగ్గ పనులను చేయడానికి ఆమె చిత్తశుద్ధితో యత్నిస్తూ వచ్చారని చెప్పారు.

వ్యవసాయ డైరెక్టరేట్ ప్రక్కనగల దాదాపు ఆరు ఎకరాల భూమిని, ఆఫీసు భవనాలకై కార్పొరేషన్‌కు అప్పగించాలని ఆమె కోరారని, ప్రభుత్వం ఆ స్థలంలో ఏమైనా భవనాలు కట్టవలసి ఉంటుందేమోననే విషయాన్ని పరిశీలించవలసి ఉన్నందున, అలా అప్పగించడం జరుగలేదన్నారు.

వాటర్‌వర్క్సువల్ల ఏడులక్షల రూపాయలు నష్టం వస్తున్నదని, కార్పొరేషన్ ఆ నష్టాన్ని భరించే పక్షంలో, వాటర్ వర్క్సును, కార్పొరేషన్‌కు అప్పగించే విషయం యోచిస్తామని, ఆర్థికస్థితి చక్కబడిన తర్వాతనే, ఈ విషయం పరిశీలించబడగలదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మహిళా మేయర్ కావడంవల్లనే, ఈ మంచి పనులన్నిటిని వారు చేయగలిగా రన్నారు. భవిష్యత్తులో కూడా మేయర్‌పదవికి మహిళ ఉంటే బాగుంటుందన్నారు. (నవ్వులు)

కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్‌ను ముఖ్యమంత్రి కొనియాడారు. విజయవాడ, విశాఖపట్టణం వంటి రెండు ప్రధాన పట్టణాలలో గణించిన అనుభవంతో ఆయన ఇక్కడకు వచ్చారని, వారి అనుభవాన్ని ప్రజోపయోగకరమైన పనులకు పూర్తిగా వినియోగించుకోవాలని సలహాయిచ్చారు. నగర అభివృద్ధికి పాటుబడుతున్న డిప్యూటీ మేయర్‌ను, కార్పొరేషన్ సభ్యులను ముఖ్యమంత్రి అభినందించారు.

కొందరు ప్రభుత్వ భూములను కాజేయ యత్నిస్తున్నారని, లెక్కలు చూసుకోకుండానే కొందరు అట్టి భూములను కొన్నారని, అనుమతి లేని ఆక్రమణలద్వారా కొందరు లాభాలను పొందారని, ఇకముందు ఇట్టి చర్యలను ప్రభుత్వం సహించదని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

శ్రీమతి కుముదినీదేవి స్వార్థరహిత సేవలను ఆయన కొనియాడారు.

మేయర్ శ్రీమతి కుముదినీదేవి పట్టణ ప్లానింగ్ శాఖను విమర్శించారు. బృహత్ ప్రణాళికను అమలు పర్చడంలో ఇబ్బందులు కలవని, దీని అమలు విషయంలో సహాయపడాలని ముఖ్యమంత్రిని ఆమె కోరారు. టౌన్ ప్లానింగ్‌కు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయదలిచామన్నారు.

డిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి మాట్లాడారు. స్టాండింగ్ కమిటీ చైర్మన్ శ్రీ బలరామ్ వందన సమర్పణ చేశారు.

శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, ఏ. పి. సుబ్బారెడ్డి, శివరామప్రసాద్, అలపాటి వెంకటరామయ్య, బి. వి. గురుమూర్తి, హయగ్రీవాచారి, ఎమ్. ఎస్. వి. సుబ్బరాజు ప్రభృతులు హాజరైనారు. శ్రీ అజిత్‌సింగ్, మేయర్ అతిథులకు స్వాగతం చెప్పారు.

'దేశానికి ఉపయోగమో కాదో వేచి చూడాలి'

కామరాజ్ పథకంపై శ్రీ మసాని వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 29:— కామరాజ్‌పథకం అమలు జరపడంవల్ల దేశానికి ఎట్టి మేలు చేకూరనున్నదో తమకుతెలియడంలేదని స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఆర్. మసాని పేర్కొన్నారు.

నిన్న ఇక్కడ ఢిల్లీ స్వతంత్ర క్లబ్‌వారు తమకు ఇచ్చిన స్వాగత విందులో మాట్లాడుతూ శ్రీ మసాని "అనుభవం, సామర్థ్యం, చిత్తశుద్ధి గల మంత్రుల రాజీనామాలు ఆమోదించబడినాయి. ఇంతకంటె సమర్థులైనవారు కూడా కొందరు కాంగ్రెస్‌లో ఉండవచ్చు. ఆ వచ్చే కొత్తవా రెవరో మనం వేచి చూడాలి. అప్పుడు గాని ప్రభుత్వంలోకి మరింత సమర్థులు వచ్చిందీ లేనిదీ మనం చెప్పలేం" అని తెలియజేశారు.

శ్రీ కామరాజ్ పథకం కాంగ్రెస్ తన ఇల్లు తాను చక్కదిద్దుకోడానికి చేసిన ప్రయత్నమని కూడా శ్రీ మసానీ పేర్కొన్నారు.

నెహ్రూ విచారం

(1 వ పేజీ తరువాయి)

శాంగ విధానానికి భిన్నంగా ఉన్నవని అంటూ కమ్యూనిస్టులు చేసిన ఆరోపణలను కూడా శ్రీ నెహ్రూ ఖండించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతి తమ ప్రసంగాలలో ఇండియా విదేశాంగ విధానాన్ని పూర్తిగా సమర్థించారని, అమెరికాలో ఆయన ప్రసంగాలు అక్కడి ప్రజలను ఎంతగానో ఆకర్షించినవని, బాధ్యత తెలియకుండా ఆయనపై అకారణంగా ఇట్టి ఆరోపణలు చెయ్యడం అత్యంత విచారకరమైన విషయమని శ్రీ నెహ్రూ అన్నారు.

సమావేశానంతరం పార్టీ ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు కొందరు ఈవిధంగా బాధ్యతారహితమైన ఆరోపణలు చెయ్యడంవల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడగలదని శ్రీ నెహ్రూ హెచ్చరించారని చెప్పారు.

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశం

సెప్టెంబరు 5 న సంభవం

న్యూఢిల్లీ, ఆగస్టు 29:—కాంగ్రెస్‌సంస్థకు సేవచేయడానికి, పూర్తిగా తమ కాలాన్ని వినియోగించడానికై కోరబడిన ఆరుగురి రాష్ట్ర ముఖ్యమంత్రుల స్థానంలో తిరిగి ముఖ్యమంత్రులను ఏర్పాటుచేసే విషయమై తుదినిర్ణయాలు చేయడానికి పునర్నిర్మించబడిన కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సెప్టెంబరు 5 వ తేదీన సమావేశం కావచ్చునని తెలుస్తున్నది.

అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేసే ఉపసంఘంలో ఉండవలసిన సభ్యులనుగురించి కూడ ఆనాటి సమావేశంలోనే నిర్ణయించబడగలదని తెలుస్తున్నది.

బోర్డు ఇష్టాగోష్ఠి సమావేశం సెప్టెంబరు 1 వ తేదీన జరగవచ్చు. పశ్చిమబెంగాల్‌నుంచి, పుదుచ్చేరిలో మూడు అసెంబ్లీనియోజకవర్గాలనుంచి రాజ్యసభకు ఉపఎన్నికల నామినేషన్లగురించి కూడా ఆనాడు నిర్ణయాలు చేస్తారు.

ఫిలిం పరిశ్రమకు ఆంధ్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం

మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటన

నర్సరావుపేట, ఆగస్టు 29 :—"సినిమా పరిశ్రమకు ఆర్థిక సహాయం చెయ్యడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఏ మేరకు సినిమా పరిశ్రమలోని ఏ యే శాఖలకు సహాయం చెయ్యదగునో నిర్ణయించడానికి ఒక కమిటీ నియమింపబడగలదు. ఈకమిటీలో ఆర్థిక, ప్లానింగ్, న్యాయ శాఖల మంత్రులు సభ్యులుగా ఉండగలరు. కమిటీ ఈ విషయమై నివేదికలు త్వరలోనే ప్రభుత్వానికి అందజెయ్యగలదు" అని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడుయిక్కడ శ్రీ సత్యనారాయణటాకీస్‌కు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రకటించారు. ఆయన తన ఉపన్యాసంలో యింకా ఇలా చెప్పారు:

"ప్రజల సాంఘిక, నైతిక, ఆర్థిక జీవితంపై సినిమాల ప్రభావం శక్తివంతమైనది. నేడు ప్రజా జీవితాన్ని తీర్చి దిద్దుతువుది సినిమాలే."

తెలుగు ఆర్టిస్టులు తమిళ, హిందీ చిత్రాలలో జయప్రదంగా నటించగలుగుతున్నందుకు మంత్రి సంతృప్తి తెలియజేశారు.

హైదరాబాద్ అనువైన నగరం

ఫిలిం పరిశ్రమకు హైదరాబాద్ అన్నివిధాల అనువైన నగరమని మంత్రిసూచించారు. అక్కడి అవకాశాలను సినిమా ప్రొడ్యూసర్లు పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఆంధ్ర ఫిలిం పరిశ్రమకు హైదరాబాద్ కేంద్రం కావాలన్నారు.

ఇక్కడ ఈ థియేటర్‌ను యింత ఘనంగా నిర్మించినందుకు ఆయన థియేటర్ యజమానులను అభినందించారు.

నవయుగ ఫిలిమ్సు మేనేజింగు పార్టనర్ శ్రీ కె. శ్రీనివాసరావు ప్రొజెక్టర్‌ను స్విచ్ ఆన్ చేశారు.

కృష్ణలీలలు లోని కొన్ని సీనులు, పునర్జన్మ లోని కొన్ని సీనులు ప్రదర్శించబడినవి.

థియేటర్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ టి. రామకోటయ్య వందన సమర్పణ చేశారు. ఆహూతులకు అల్పాహారవిందు చెయ్యబడింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 29:—

నిన్నటి క్లోజింగ్	33.50
నేట ఓపెనింగ్	33.45

ధాన్యం ధరల పెరుగుదల వార్త

'కేవలం అసంగతమైనదని' వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి వ్యాఖ్య

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 29:—

"**ఆంధ్ర**ప్రాంతంలో కల్పితమైన కొరత, ఎక్కువగా నిల్వలను దాచడం"ఫలితంగా ధాన్యందరలు మద్రాసులో 30 శాతంకు పెరిగినవన్న వార్త "కేవలం అసంగతమైనదని" వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి వ్యాఖ్యానించారు.

దక్షిణమండలంలో బియ్యం రవాణాపై ఎట్టి నిర్బంధాలు లేవని, మద్రాసుకు కావలసిన 'మొలగొలుకులు'సన్నబియ్యంలోజా స్వేచ్ఛగా నెల్లూరు నుంచి మద్రాసుకు లారీలలో రవాణా అవుతున్నవని మంత్రి చెప్పారు.

ఈ సన్నరకం బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించడం లేదని, రైతులు స్వేచ్ఛగా విక్రయిస్తున్నారని, రవాణా జరుగుతూనే ఉన్నదని పేర్కొన్నారు.

బెంగాల్‌కు పదివేల టన్నుల నల్లార్ల బియ్యాన్ని రవాణా చేయాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిందని, ఈరకం బియ్యం మద్రాసు, మైసూరు, కేరళలకు ఎగుమతికాదని, బెంగాల్‌లోనే వాడుతారని అన్నారు. సేకరణ పద్ధతిక్రింద అయిదువేల టన్నులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రవాణాచేసి, మరి అంతసరుకు స్వేచ్ఛా ఎగుమతికి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని మంత్రి అన్నారు.

కల్పితకొరత అనేది లేదని, ఇంతవరకు ప్రభుత్వం 1.7 లక్షల టన్నులను సేకరించిందని, వీటిలో 1.4 లక్షల టన్నులు రవాణా చేయబడినవని, మిగిలిన 30 వేల టన్నులు ఇంకా రవాణా కావలసి ఉన్నవని మంత్రి అన్నారు.

పంటలకాలంకాని మూడునెలలలో మామూలుగా ధరలు స్వల్పంగా పెరగడం పరిపాటేనన్నారు.

మహారాష్ట్రకు, గుజరాత్‌కు బంగారుతీగలు బియ్యాన్ని 15 వేల టన్నులు రవాణా చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని, మిల్లర్లు ఈరకం బియ్యాన్ని ఎగుమతి చేయడానికి అనుమతించడం జరిగిందని అయితే, ఆ రాష్ట్రాలలోని "అనాకర్షణీయ ధరల" కారణంగా, మిల్లర్లు అందుకు ముందుకు రాలేదన్నారు. ఈసందర్భంగా కూడా 10 వేల టన్నులకు మాత్రమే ప్రభుత్వం పర్మిట్లు ఇస్తుందని, మిగతావాటి విషయం పరిశీలించడం జరుగుతుందని మంత్రి అన్నారు.

ఆంధ్ర పరిస్థితి చాలా బాగున్నదని, చౌక దుకాణాల అవసరమే కనిపించడంలేదని, ప్రస్తుతం ఉన్న 246 దుకాణాలలో వ్యాపారం చాలా మందకొడిగా ఉన్నదని శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

వ్యవసాయదార్లకు తరుచు బాగా గిట్టుబాటైన ధరలు లభించకపోయినప్పటికీ, ఆంధ్ర న్యాయంగా వ్యవహరిస్తూ వస్తున్నదని పేర్కొన్నారు.

శ్రీ భట్టాచార్య అప్పీలు విచారణ

ఈ నెలలో జరుగుతుందని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29:— తనపై విధించబడిన ఖైదు శిక్షను రద్దుచేయవని కోరుతూ లెఫ్టినెంటు కలనల్ భట్టాచార్య అప్పీలు చేసుకునేందుకు పాకిస్తాన్ సుప్రీంకోర్టు అనుమతించినదనీ, ఈనెలలోపాకిస్తాన్ సుప్రీంకోర్టు సర్క్యూట్ బెంచి ఢాకాలో విచారణ జరపగలదని నేడు రాజ్యసభలో శ్రీ వాజ్‌పేయి అడిగినప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ తెలియజేశారు.

భోపాల్‌లో విద్యార్థులు, ఆర్. టి. సి. సిబ్బంది మధ్య సంఘర్షణ

ఈ సంఘర్షణలో పదిమందికి—వీరిలో ఆరుగురు విద్యార్థులు—గాయాలు తగిలాయనీ, రాళ్ళురువ్వినందున రెండుబస్సులకు నష్టం సంభవించినదనీ, గాయపడిన ఒకవిద్యార్థిని స్థానిక ఆసుపత్రిలో చేర్చారనీ అధికారవర్గాలవల్ల తెలుస్తున్నది.

నాందేర్—ముగట్ స్టేషన్లమధ్య రైళ్ళ రాకపోకలు

హైదరాబాద్, ఆగస్టు 29:— కాచిగూడా—పూర్ణా సెక్షన్‌లోని నాందేర్, ముగట్ స్టేషనుల మధ్య రైళ్ళ రాకపోకలు శుక్రవారం మధ్యాహ్నం నుంచి యథాతథంగా కొనసాగగలవని భావిస్తున్నారు.

'నేఫా'పరిపాలన అస్సాంతో విలీనం చేయాలి

అస్సాం శాసనసభ్యుల విజ్ఞప్తి

షిల్లాంగ్, ఆగస్టు 29.— 'నేఫా' పరిపాలనను, అస్సాం పరిపాలనతో త్వరగా కలిపివేయడానికి సత్వర చర్యలు గైకొనాలని ఇటీవల 'నేఫా'లో పర్యటించిన 12 మంది శాసనసభ్యులు, శాసనసభకు సమర్పించిననివేదికలో తెలియజేశారు.

చైనా దురాక్రమణ మనకు కనువిప్పు కలిగించింది. వేర్పాటు విధానం పనికిరాదని, ఈ నివేదికలో తెలియజేయబడింది.

నా కుమార్తె వివాహం తిరుచానూరులో 1 సెప్టెంబర్ 1963 నాడు జరిపించాలని పెట్టుకున్న ముహూర్తాన్ని, కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రస్తుతానికి విరమింపజేయబడినది.

కె. హరికృష్ణన్,
ఆడిటర్,
చిత్తూరు, 27—8—1963

ప్లాటినమ్ - పల్లేడియమ్
—14 క్యారట్ బంగారంలో
మనోజ్ఞంగా అడుగు కప్పకుండ పొదగటానికి
బాపాలాల్ అండ్ కంపెనీ,
మాన్యుఫాక్చరింగ్ జ్యూయలర్లు,
రత్తన్ బజార్, మద్రాసు—3.
ఫోన్: 32396 తంతి: Necklace

ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్ రాఫిల్
గడువు పొడిగింపు
ముగింపు తేది: 31 డిసెంబరు 63
డ్రా తేది: 15 ఫిబ్రవరి 64
రు. 25,000/— రు. 10,000/— రు. 5,000/— అంకెలను
185 ఇతర రొక్కం బహుమతులు.
టిక్కెట్లు ఎగ్జిబిషన్ గ్రౌండ్సు, హైదరాబాద్‌లోను, అన్ని పంచాయత్ ఆఫీసులలోను దొరకును.

జి. ఐ. పైప్‌లకు & ఎం. ఎస్. పైప్‌లకు
దయచేసి మాకు వ్రాయండి:
శ్రీ వత్స
ఇంజనీరింగ్ అండ్ ట్రేడింగ్ కం.,
316, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.
ఫోన్: 24506

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును

పెరీరావారి గ్రైపెండ్
పసిబిడ్డల వ్యాధులను పోగొట్టు మందు
బిడ్డలను ఆరోగ్యంగాను సంతోషంగాను ఉంచును.

పెరీరావారి గ్రైపెండ్ అందరికీ తెలిసినదే. చంటిబిడ్డ చేష్టలు. అజీర్ణము. కడుపుబ్బరం. కడుపునొప్పి మొదలైన పసిబిడ్డల జబ్బులకు నమ్మకమైన చికిత్స. బిడ్డలకు గ్రైపెండ్ తప్పక వాడవలెను. ఒక సీసా ఎల్లప్పుడు సిద్ధంగా ఉంచుకొనండి. గ్రైపెండ్‌లో మత్తు ద్రవ్యములు లేవు. అందువల్ల దానిని సురక్షితంగా వాడవచ్చును. అది అలవాటుకాదు.
విల్‌ఫ్రెడ్ పెరీరా(ప్రైవేట్)లి.
మాన్యుఫాక్చరింగ్ కెమిస్టులు
వేపేరి - మద్రాసు-7.

మీరు నిల్వచేసిన సొమ్మును సక్రమంగా పెట్టుబడి పెట్టితే దానికదే సంపాదిస్తుంది
సాంప్రదాయము స్థానే అభివృద్ధి పద్ధతి అవసరం
పాత పద్ధతుల స్థానే సురక్షితమైన క్రొత్త పెట్టుబడి పద్ధతులు ఆక్రమించినవి. అందులో ఒకటి బ్యాంకు డిపాజిటు పద్ధతి. అది బ్యాంకిలో వడ్డీ యిచ్చే సేవింగ్సు అక్కౌంటుగా గావచ్చు. లేదా ఫిక్సెడ్ డిపాజిట్లు అయినా కావచ్చు. వడ్డీ చేరుతూ పైకము పెరుగుతూంటుంది.
సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లపైన 3% సంవత్సరానికి వడ్డీ
ఫిక్సెడ్ డిపాజిట్లపైన వడ్డీ 3 రోజులనుండి 5 ఏండ్లు, అంతకుపైన } సంవత్సరానికి 3 1/4% to 5 1/4%

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్,
కె. యస్. రవ్ చైర్మన్ | హెడ్డాఫీసు: మచిలీపట్నం | టి. ఆర్. భగవత్ జనరల్ మేనేజరు
కోరినచో విధిక వివరాలు పంపబడును.

మహారాష్ట్ర మంత్రివర్గంలో మార్పులు

అధిష్ఠానవర్గం సలహా అందలేదని శ్రీ కన్నంవార్ ప్రకటన

బొంబాయి, ఆగస్టు 28:— మహారాష్ట్ర మంత్రివర్గంలో మార్పులను సూచించే సలహా సీటీ అధిష్ఠానవర్గంనుంచి తనకు ఇంతవరకూ అందలేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ నిన్న యిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

రాష్ట్ర మంత్రివర్గాన్ని తగ్గించడానికిగాను కొందరు మంత్రులనూ, డిప్యూటీ మంత్రులనూ తగ్గించనున్నట్లు వాస్తవమేనా అని విలేఖరులు ప్రశ్నించగా, పార్లమెంటరీబోర్డు చేసే నిర్ణయాన్ని తుచతప్పకుండా కాంగ్రెసువాదు లందరివలెనే మంత్రులూ,డిప్యూటీ మంత్రులూ,కూడా పాటిస్తారని శ్రీకన్నంవార్ చెప్పారు.

బ్రాహ్మణకోడూరు గ్రామప్రముఖుని మృతి

విజయవాడ, ఆగస్టు 28:— బ్రాహ్మణకోడూరు గ్రామ ప్రముఖులు, అన్నదానప్రదాత, కాంగ్రెసు సేవాపరాయణుడు, శ్రీ మద్దిలక్ష్మీనరసింహ శ్రేష్ఠి 21 తేదీన స్వర్గస్థులయినారు. ఈయనకు కుమారులు కుమార్తెలు, మనుమలు, మనుమరాండ్రు 203 మంది కలరు.

భారతీయ నాయకులకు వెర్వోర్డ్ విజ్ఞప్తి

ప్రత్యేక సమితి ఏర్పాటుకు సహకరించవలసిందని

డర్బాన్, ఆగస్టు 28:— దక్షిణాఫ్రికాలో రంగు (మిశ్రమ) జాతుల ప్రజలకోసం ప్రత్యేకమైన సమితి ఏర్పాటు చేసినట్లే భారతీయులకు కూడా దేశవిస్తృతంగా ప్రత్యేకమైన సమితిని ఏర్పాటు చెయ్యడం లోను, ప్రత్యేక వర్గంగా తమ భావిని తీర్చిదిద్దుకొనడంలోను సహకరించవలసిందని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ హెండ్రిక్ వెర్వోర్డ్ నిన్న దేశంలోని వేర్వేరు ప్రాంతాలలోగల భారతీయ నాయకులకు విజ్ఞాపన చేశారు.

భారతీయ వ్యవహారాల మంత్రి శ్రీ విల్లెండ్ మారితోని, దేశంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన 15 మంది భారతీయ ప్రతినిధులతోను సమావేశానికి పిమ్మటనే ప్రధాని ఈ విజ్ఞాపన చేశారు.

రాజస్థాన్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాలు: శాసనసభ త్రోసివేత

జైపూర్, ఆగస్టు 29:— కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు రాజస్థాన్ మంత్రివర్గంపై ప్రతిపాదించిన ఐదు అవిశ్వాసతీర్మానాలనూ నిన్న రాత్రి రాజస్థాన్ శాసనసభ త్రోసివేసింది.

సైనికులకు భూమి కేటాయింపు

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, ఆగస్టు 29:— సాయుధదళాల సభ్యులకు ఇళ్ళుకట్టుకోడానికి, సేద్యంచేసుకోడానికి ఆరువేల ఎకరాలభూమిని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రత్యేకించిందని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ శ్యామదాస్‌భట్టాచార్‌జీ నిన్న రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ప్రతి కుటుంబానికి పది కఠాలభూమిని (60 కఠాలు ఒకఎకరం) ఇళ్ళు కట్టుకోడానికి లేదా రెండుఎకరాలభూమిని సేద్యంచేసుకోడానికి ఇవ్వడానికి నిర్ణయించామని కూడా ఆయన అన్నారు.

అంతేకాక సరిహద్దులో వారు సాయుధదళాలలో పనిచేస్తున్నంత కాలం భూమిశిస్తు చెల్లించడమునుంచి కూడా వారిని మినహాయించడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు.

మొజాంబిక్‌లోని భారతీయుల స్థిరాస్తులు

స్వాధీనపర్చుకోడానికే పోర్చుగీస్ ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 27:— మొజాంబిక్‌లోని భారతీయుల స్థిరాస్తులు తమ స్వాధీనం చేసుకోవాలన్న విధానాన్ని కొనసాగించడానికే పోర్చుగీసులు సంకల్పించుకున్నట్లు తెలుస్తున్నదని ప్రధాని నెహ్రూ నిన్న లోక్ సభలో తెలియ జేశారు.

సమైక్య అరబ్‌రిపబ్లిక్ ప్రతినిధులు మొజాంబిక్‌లో రెండవవమాటుపర్యటించిఅందజేసిన నివేదికను బట్టి ఈ విషయం ద్యోతకమవుతున్నదని కూడా ఆయన అన్నారు.

పోర్చుగీసు లిక్విడేషన్ కమిటీవారిచే భారతజాతీయుల ఆస్తులు న్యాయంగా, సక్రమంగా అమ్మకం చేయబడగలవనే హామీ కూడా ఏమీ లేదని శ్రీ పి. సి. బారువాకు వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ ప్రధాని వివరించారు.

భారతజాతీయులు తమ స్థిరాస్తులను పోర్చుగీసు జాతీయులైన తమ కుమార్తెలకు బదిలీ చేసుకోడాన్ని కూడా నిషేధించడం జరిగిందని, తమ తల్లి దండ్రుల ఆస్తులు కొనుక్కోడానికి వారసులకు కూడా ఎట్టి ప్రాధాన్యత ఇవ్వబడలేదని ప్రధాని పేర్కొన్నారు. ఇప్పటికీమొజాంబిక్‌లో ఉన్న భారతజాతీయులకు వారలాగే ఉండి పోవడానికై అనుమతిస్తున్నట్లు ఎట్టి హామీ కూడా ఇవ్వబడలేదని అన్నారు.

పోర్చుగీసు వలసలలోని భారతీయుల రక్షణార్థం భారత ప్రభుత్వం యథావిధిగా దౌత్య విధానాలను అనుసరిస్తూనే ఉండగలదని శ్రీ నెహ్రూ తెలియ జేశారు.

ప్రభుత్వానికి లభ్యమైన సమాచారాన్నిబట్టి మొజాంబిక్‌నుండి, తదితర పోర్చుగీసువలసప్రదేశాలనుండి దాదాపు 2330 మంది భారతీయులు ఇండియాకు తిరిగి వచ్చారని, సుమారు 100 మంది భారతీయులు ఇంకా అక్కడ ఉన్నారని శ్రీ ఎస్. ఎన్. దాస్‌కు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

అలెప్పీ సమీపంలో రెండు వర్గాలమధ్య సంఘర్షణ

పదకొండుమంది గాయపడినట్లువార్త

అలెప్పీ, ఆగస్టు 29:— ఇక్కడికి 14 మైళ్ళ దూరంలోనున్న షేర్‌తలైలో తైకాల్‌వద్ద క్రైస్తవ — క్రైస్తవేతరవర్గాలమధ్య నిన్న సాయంకాలం సంభవించిన సంఘర్షణలో పదకొండుమందికి గాయాలు తగిలాయి. అందులో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. కేథలిక్ మతానికి చెందినవారు ఒకచోట ఒకరి అంత్యక్రియలు చేయడానికి ప్రయత్నించగాఈ సంఘర్షణ ప్రారంభమయింది. ఆ చోటుకు సంబంధించిన వివాదంలో ఈసంఘర్షణ దాదాపు రెండు గంటలసేపు సాగింది. సాయుధపోలీసులు రావడంతో పరిస్థితి చక్కబడింది. గందరగోళంలో ఆచోటనే అంత్యక్రియలు జరిగాయని పోలీసు వర్గాలవల్ల తెలుస్తున్నది.

బీదప్రజల ఆదాయం: లోకసభలో తిరిగి ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 29:— బీదప్రజల రోజువారి సగటు ఆదాయంపై నిన్న తిరిగి లోక్‌సభలో ప్రస్తావన వచ్చింది.

దేశంలోని 26 కోట్లమంది ప్రజల రోజువారీ సగటుఆదాయం మూడుఅణాలు అని తాను లోగడ చెప్పిన విషయాన్ని నిన్న డాక్టర్ లోహియా తిరిగి ప్రస్తావించి ప్రణాళికామంత్రి శ్రీ నందా సోమవారంనాడు చేసిన ప్రకటన తననూ, మరికొందరినీ 'అవిధేయులైనవారుగా' చిత్రిస్తున్నదని అన్నారు.

స్పీకరు మాట్లాడుతూ ఈ విషయంపై డాక్టర్ లోహియా వ్రాసినలేఖ తనకు అందినదనీ, దానిని మంత్రికి పంపాననీ, జవాబువచ్చేవరకూ వేచివుండవలసి డాక్టర్ లోహియాను కోరారు.

లోహియా తనస్థానంలో కూర్చోబోతూ 'క్షుద్రాధకూ, అవిధేయతకూ ముడివేయడం మంత్రికి భావ్యంకా'దని అన్నారు.

బీహార్ ముఖ్యమంత్రి కాగోరేవారికి శ్రీ ఝా పరతులు

పాట్నా, ఆగస్టు 28:— తనవారసుడుగా ముఖ్యమంత్రి కాగోరేవ్యక్తి ఏవర్గానికీ చెందని వ్యక్తిగానూ, కులమతాధి కానివాడుగానూ, సామ్యవాదపద్ధతి సంస్థాపన ధ్యేయంగా కలవాడుగా వుండాలని బీహార్ ముఖ్యమంత్రి పండిత వినోదానందఝా నిన్న ఇక్కడ అన్నారు.

ముఖ్యమంత్రిపదవికి శ్రీ ఝా, ఇచ్చిన రాజీనామాను కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించిన విషయం పాఠకులకు విదితమే.

కామరాజ పథకాన్ని అమలుజరపడంద్వారా కాంగ్రెసుసంస్థ చైతన్యవంతమైనదని ఋజువు అయినదని ఆయన అన్నారు.

అస్సాం, పంజాబ్, గుజరాత్ లలో వరదలు

బ్రహ్మపుత్ర,యమున,తపతి నదుల విజృంభణ వలన వేలాది ప్రజలు నిర్వాసులైనట్లు వార్తలు

గౌహతి, ఆగస్టు 29:— అస్సాంలో వరద పరిస్థితిలో ఏమీ మార్పు కనుపించలేదు. బ్రహ్మపుత్రనదిలోని వరదనీరు దాని ఉపనదులలోనికి ప్రవహిస్తున్న కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వరదనీరు ఆందోళన కలుగజేస్తున్నదని ఇక్కడకు అందిన సమాచారం తెలియజేస్తున్నది.

దిబ్రూఘర్‌లో బ్రహ్మపుత్ర నీటిమట్టం కొద్దిగా తగ్గినప్పటికీ, గౌహతి వద్ద నీటిమట్టం ప్రమాదస్థాయికి నాలుగు అడుగులకు ఎక్కువగా అంటే 160 అడుగులు వున్నది.

దిబ్రూగర్‌వద్ద 760 అంగుళాలు తగ్గింది.

అస్సాంలోని వివిధ జిల్లాలలో వర్షాలు కురుస్తున్నట్లు వార్తలు అందాయి. బ్రహ్మపుత్ర ఉపనదులు పొంగుతున్నాయి.

కొన్ని జిల్లాలలో గట్లు తెంచుకుని ప్రవహిస్తున్న ఈ ఉపనదులు అనేక ప్రాంతాలను జలమయం చేస్తున్నాయి.

తేజ్‌పూర్‌నుంచి వచ్చిన వార్తల ప్రకారం దరాంగ్ జిల్లాలోని కొండప్రాంత నదులన్నీ పొంగినట్లు తెలుస్తున్నది.

ఈ వర్షరుతువులో మూడవసారి సంభవించిన వరదల మూలంగా దిబ్రూగర్ సబ్‌డివిజన్‌లో 19 వేలమందికిపైగా ప్రజలు నిర్వాసులైనారు అని డిప్యూటీ కమీషనర్ తెలియజేశారు.

గైనాడి, మరిధాల్ నదుల విజృంభణవల్ల 150 రైతుల ఇండ్లు మునిగిపోయాయి. వరదలలో 182 కుటుంబాలు నిర్వాసులైనట్లు తెలిసింది.

నౌగాంగ్‌లో పరిస్థితి

కలోంగ్ నదిలో నీటిమట్టం పెరిగిన కారణంగా నౌగాంగ్‌లో వరద పరిస్థితి మరింత దుర్భరమైందనీ, ఇంకా నీటిమట్టం త్వరితగతిని పెరుగుతున్నందున కొత్త ప్రాంతాలకు వరదనీరు వ్యాపిస్తున్నదనీ, అనేక రోడ్లమీద నీరు ప్రవహిస్తున్నదనీ, సమాచారం అందింది.

వరదదెబ్బవల్ల నిర్వాసులైన కుటుంబాలను ప్రభుత్వ కార్యాలయాలకు ధర్మశాలలకు, విద్యాసంస్థలకు, తరలించారు.

నౌగాంగ్‌లోని విద్యుచ్ఛక్తి ఉత్పాతక కేంద్రానికి వరదనీరువల్ల ప్రమాదం కలుగుతుందని, భయపడుతున్నారు.

నౌగాంగ్‌కు పదహారుమైళ్ళ దూరంలో గల రౌమొరివద్ద బ్రహ్మపుత్ర గట్టుకు గల ఒక స్లూయీస్ పడిపోయిందని కూడా సమాచారం తెలియవచ్చింది.

నివారణకు అవసరమైన చర్య తీసుకుంటున్నట్లు మంత్రి ప్రకటన

షిల్లాంగ్, ఆగస్టు 28:— నౌగాంగ్ పట్టణంలో వరదను నిరోధించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని అస్సాం స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రి శ్రీచత్రసింగ్ టెరాన్ నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

నౌగాంగ్ పట్టణం గత శుక్రవారంనుంచి నీటిలో మునిగి వుంది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎల్. పి. గోస్వామి ప్రతిపాదించిన ఒక కాల్‌అటెన్షన్ మోషన్‌కు సమాధానంచెప్తూ, నౌగాంగ్ మున్సిపల్‌బోర్డు వరదను నిరోధించడానికి కొన్ని సూచనలు చేసిందనీ, వాటిని ప్రభుత్వం పరిశీలిస్తుందనీ, కూడా మంత్రి చెప్పారు.

వరద కంట్రోలు వ్యవహారాలమంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌదరీ మాట్లాడుతూ, నౌగాంగ్ వరదదెబ్బ తగలకుండా దీర్ఘకాల ప్రణాళికను అమలు జరుపవల్సి ఉన్నదన్నారు. ఈ విషయాన్ని రేపు తాను ఢిల్లీ వెళ్ళినప్పుడు కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుతో చర్చిస్తాననికూడా ఆయన చెప్పారు.

నౌగాంగ్‌లో వరద నీరు నిలిచివున్న కారణంగా అంటువ్యాధులు వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకొంటున్నట్లు ఆరోగ్యమంత్రి శ్రీ వైద్యనాథ్ ముఖర్జీ చెప్పారు.

అంతకు ముందు కాల్ అటెన్షన్ మోషన్‌ను ప్రవేశపెడుతూ,నౌగాంగ్‌లో మురుగునీటి పారుదల సౌకర్యం సరిగా లేదని శ్రీ గోస్వామి విమర్శించారు.

ఉత్తరప్రదేశ్‌లో వరదల తీవ్రత

రెండువేలగ్రామాలకు తీవ్రనష్టం

లక్నో, ఆగస్టు 28:— ఉత్తరప్రదేశ్ అంతటా వరదలవల్ల తొమ్మిది జిల్లాలలో 2225 గ్రామాలకు నష్టంకలిగిందని, మొత్తం 4.27 లక్షల ఎకరాలభూమిలో పైర్లు చెడిపోయినవని ప్రభుత్వానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

రాష్ట్రంలో 14 జిల్లాలలో నదులకు వరదనీరు ఉధృతంగా వచ్చింది. సుమారు 6 లక్షల ప్రజలు వరదలవల్ల ఇబ్బందులపాలయ్యారని తెలుస్తున్నది.

మదోపూర్, రాంపూర్ గ్రామాలమధ్య ఒక చెరువుకు గండిపడినందున 25 గ్రామాలు నీటిలో మునిగిపోయినవి.

పంజాబ్‌లో వరదలు

చండీఘర్, ఆగస్టు 29:— పంజాబులో వరదలవల్ల 946 గ్రామాలు దెబ్బతిన్నాయని, అధికారులు అంచనా వేశారు. ఆర్థికశాఖ కమీషనర్ (రెవిన్యూ) శ్రీఎ.ఎల్.ఫ్లెచర్ వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చిన తరువాత నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, రోటక్ జిల్లాలోని 8 గ్రామాలలో వరదనీరు ఇండ్లలో ప్రవహిస్తున్నదని చెప్పారు.

గోహానా తహసీల్‌లో మురుగుకాల్వ ఒకటి పొంగినకారణంగా విపరీత నష్టం జరిగిందని అధికారరీత్యా తెలిసింది.

-274 గ్రామాలు రోటక్ జిల్లాలో వరదలవల్ల దెబ్బతిన్నాయి. రు. 1.15 లక్షల ఎకరాలలోని పంట నీటిలో మునిగి వున్నది. 5 వేల ఇండ్లకు నష్టం జరిగింది. 92 వేలమంది ప్రజలు నిర్వాసులైనారు.

యమునానది వరదలలో 'సాహ్రా' అనే గ్రామంపూర్తిగా కొట్టుకు పోయింది.

హరిజనులకు ఎక్కువగా ఈ వరదలవల్ల దెబ్బతగిలిందనీ, కొన్ని గ్రామాలలో రోడ్లమీద వారు నివసిస్తున్నారని కమీషనర్ చెప్పారు.

తపతి విజృంభణ

సూరత్, ఆగస్టు 29:—తపతినదిలో నీటిమట్టం సూరత్‌వద్ద నిన్న సాయంత్రం 77 అడుగులకు పెరిగింది. ఈ పెరుగుదల అంత ప్రమాదకరమైనదిగాక పోయినప్పటికీ, ఎగువ భాగాన త్వరితగతిని నీటిమట్టం పెరుగుతున్నందున ప్రజలు ఆందోళనపడుతున్నారు.అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

జలగావ్‌నుంచి వచ్చిన సమాచారాన్ని అనుసరించి 315 కిలోమీటర్ల ఎగువన నదిలో నీటిమట్టం ప్రమాదస్థాయిని దాటిందని తెలుస్తున్నది.

కిన్‌వాట్ - ఆదిలాబాద్ మధ్య రైళ్ళరాకపోకలకు అంతరాయం

హైదరాబాద్, ఆగస్టు 28:— విడవకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మెయిన్‌లైను మీద గట్లుపడినందున, సెంట్రల్ రైల్వే సికిందరాబాద్ డివిజన్‌లోని కిన్‌వాట్—ఆదిలాబాద్ స్టేషనుల మధ్య రైళ్లరాకపోకలకు ఇంకా అంతరాయం కలుగుతున్నదని నేడు ఇక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

నాందేర్—ముగట్ మధ్య కూడా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది.

రైలుమార్గం మరమ్మతు పనులు చురుకుగా సాగుతున్నవని కూడా పేర్కొనబడింది.

ఏమెని గ్రామంపై విమాన దాడి

బ్రిటన్ చర్యకు ఆక్షేపణ

కయిరో, ఆగస్టు 28:— ఏమెన్‌కు దక్షిణంగా గల హారిబ్ ప్రాంతంలో బ్రిటన్ 'దురాక్రమణ' ను నిరసిస్తూ, ఏమెనీ ప్రభుత్వం మిత్రరాజ్యసమితికి, లీగ్‌కు ఆక్షేపణను అందజేసిందని కయిరో రేడియో ప్రకటించింది.

బ్రిటిష్ విమానాలు శుక్రవారంనాడు ఏమెన్ దక్షిణ అరేబియన్ ఫెడరేషన్ సరిహద్దులకు దగ్గరగావున్న హారిబ్ ప్రాంతంలో ఒక గ్రామంపై బాంబులు వేసినవని ఏమెన్ ఆరోపించింది.

ఏమెనీ తాత్కాలికాధ్యక్షుడు శ్రీ హస్సన్ అల్ ఎమరీ నిన్న ప్రజలనుద్దేశించి ఒక ప్రకటన చేస్తూ, 1.56 లో పోర్ట్ సయ్యద్ వద్ద నేర్చినట్టే పాఠమే బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు నేర్పడానికి ఏమెన్ సిద్ధంగా వున్నదన్నారు.

కీన్యా స్వాతంత్ర్య ప్రదానంపై సంభాషణలు

లండన్‌లో సెప్టెంబరు 25 నుండి ప్రారంభం

లండన్, ఆగస్టు 28:— సెప్టెంబరు 25 నుండి లండన్‌లో కీన్యా స్వాతంత్ర్యప్రదానంపై సంభాషణలు ప్రారంభం కాగలవని బ్రిటిష్ వలస వ్యవహారాలశాఖ ప్రకటించింది. కీన్యా తరఫున ఈ సమావేశంలో పదిమంది ప్రతినిధులు పాల్గొంటారు.

డిసెంబరు 12 నాటికి కీన్యాకు స్వాతంత్ర్యం లభించగలదు. జాంజిబార్‌కు స్వాతంత్ర్య ప్రదానంపైకూడా సెప్టెంబరు 20 నుండి సంభాషణలు ప్రారంభం అవుతాయి. డిసెంబరు 15 నాటికి జాంజిబార్‌కు కూడా స్వాతంత్ర్యం లభించగలదు.

శ్రీ ఆర్. ఆర్. సహదేవ్

సెప్టెంబరు 1 న గోవాగవర్నరుగా పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 28:— గోవా లెఫ్టినెంట్ గవర్నరుగా నియమింపబడిన శ్రీ ఆర్. ఆర్. సహదేవ్ తన నూతన పదవిని సెప్టెంబరు 1 వ తేదీన స్వీకరిస్తారు. శ్రీ సహదేవ్ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ కార్యదర్శిగా వుంటున్నారు. ఇప్పుడు గోవా లెఫ్టినెంట్ గవర్నరుగా వున్న శ్రీ టి. శివశంకరన్ నిన్నరాత్రి గోవా రేడియోనిలయంనుంచిప్రసంగించేస్తూ గోవా పోర్చుగీసువారి పరిపాలన నుంచి విముక్తి అయిన తర్వాత గడ్డురోజులు దాటాయనీ, పరిస్థితి ఇప్పుడు ఆశాజనకంగా వున్నదనీ అన్నారు.

పాముల పహాడ్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

హైదరాబాద్, ఆగస్టు 28:— మిరియాలగూడా పంచాయతీ సమితిలోని పాములపహాడ్‌లో రు. 50 వేల ఖర్చుతో 12 పడకలుగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించాలని నల్గొండ జిల్లా పరిషత్ తీర్మానించినట్లు చైర్మన్ శ్రీ జి. ఎస్. రెడ్డి నిన్న తెలియజేశారు.

152 పాఠశాల భవనాల మరమ్మత్తు పనులకు గాను పరిషత్తు రు 29 వేలను మంజూరు చేసింది.

గ్రామాలలో మంచినీటి సరఫరా పథకాలకు మొదటి వాయిదాగా రాష్ట్ర ప్రభుత్వం రు. 2.62 లక్షలు మంజూరు చేసింది. దీనితో 1,094 బావులను త్రవ్వుతారు.

సిరియాకు ఇరాక్ ప్రెసిడెంట్ రాక

నాసర్‌తో విభేదాల తొలగింపు ప్రయత్నాల సందర్భంగా

డమాస్కస్, ఆగస్టు 28: సిరియా, ఇరాక్‌లలోని బాత్‌పార్టీకి, ప్రెసిడెంట్ నాసర్‌కు మధ్య ఏర్పడిన విభేదాలను తొలగించడం నిమిత్తం శ్రీ నాసర్‌తో సంభాషణలకు పిమ్మట యిక్కడకు వచ్చిన ఇరాక్ ప్రెసిడెంట్ ఫీల్డ్‌మార్షల్ అబ్దుల్ సలాం ఆరిఫ్‌కు సిరియా నిన్న ఘనమైన స్వాగతమిచ్చింది.

ఆయన గౌరవార్థం 21 ఫిరంగులు ప్రేల్చబడ్డాయి.

బాత్‌పార్టీ జనరల్ అబ్దుల్ కాసిం కరీమ్ ప్రభుత్వాన్ని క్రిందటి ఫిబ్రవరిలో అధికారం నుంచి కూలద్రోసిన పిదప జనరల్ ఆరిఫ్ సిరియా దర్శించడానికి దే మొదలు.

ఈయన గొనివచ్చిన ప్రతిపాదనల ను సిరియన్ అధికారులు ఆమోదించే పక్షంలో ప్రెసిడెంట్ నాసర్‌కు, సిరియాకు మధ్య సామరస్య సాధనకు తగిన అనుకూల వాతావరణం ఏర్పడగలదని తెలుస్తున్నది.

సిరియాలో ప్రెసిడెంట్ ఆరిఫ్ చేసే ప్రయత్నాలు ఫలించని పక్షాన కయిరోకు,సిరియా,ఇరాక్‌లకు మధ్యగల సంబంధాలు చాల కాలంవరకు చక్కబడక పోవచ్చునని యిక్కడి రాజకీయ పరిశీలకులు అన్నారు.

ఇరాక్ ప్రెసిడెంట్ కోరికపై ప్రెసిడెంట్ నాసర్ వచ్చే అక్టోబర్‌లో ఇరాక్‌ను దర్శిస్తారని నేడు కయిరోలో ప్రకటించబడింది.

అరబ్ రాజ్యాల మధ్య బెడిసిపోయిన సంబంధాలను చక్కబరచి, సమైక్యతను సాధించగల నూతన వాతావరణాన్ని నెలకొల్పాలనే ప్రెసిడెంట్ ఆరిఫ్ ప్రెసిడెంట్ నాసర్‌లు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

సమితి పరిశీలకుల దర్యాప్తు

ఇజ్రాయల్, సిరియాసరిహద్దులోని నిస్సైన్య మండలాలలో

జెరూసలెం, (ఇజ్రాయల్ విభాగం) ఆగస్టు 27:— మిత్రరాజ్య సమితి సైనికుల పరిశీలకుల జట్లు నిన్న సిరియా, ఇజ్రాయలీ సరిహద్దుకు ఇరువైపులవున్న నిస్సైన్య మండలాలను "రక్షణ ప్రాంతాలను" పర్యవేక్షించ వారంభించారని సమితి ప్రతినిధి ఒకరు అన్నారు.

యుద్ధ విరమణ సంధిలో నిషేధించబడినట్టి ఆయుధాలను ఉభయ పక్షాలలో ఏపక్షమైనా ఈ ప్రాంతాలకు గొనివస్తున్నారేమోనని వీరు పరిశీలిస్తున్నారు.

సైనిక కేంద్రీకరణను గురించి కూడా పరిశీలకులు దర్యాప్తు చేస్తున్నారని సరిహద్దునుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

జెరూసలెం పాతనగరంవద్ద ఇజ్రాయలీ, జోర్డానియన్ సైనికుల మధ్య నిన్న జరిగిన సంఘర్షణ విషయమై జోర్డాన్, ఇజ్రాయలీ యుద్ధ విరమణ సంఘ సభ్యులు కూడా ఇదే సమయంలో సమావేశ మవుతున్నారు.

మలయేసియా ఫెడరేషన్

ఒకటి రెండు రోజులలో అధికార ప్రకటన

కౌలాలంపూర్, ఆగస్టు 27:—మలయేసియా ఫెడరేషన్ సెప్టెంబరు 15 నాటికి అమలులోకి రాగలదని మలయా ప్రభుత్వాధికారులు ప్రకటించారు. ఒకటి రెండు రోజులలో ఫెడరేషన్ నిర్మాణం గురించి ప్రకటన వెలువడగలదు.

మలయేసియా ఫెడరేషన్ ఏర్పాటుకు తేదీని నిర్ణయిస్తూ ప్రకటన చేసేముందు బ్రిటన్, మలయా, సింగపూర్, ఉత్తరబోర్నియో, సారవాక్ రాజ్యాధినేతల సమావేశం జరుగుతుంది. బ్రిటన్ తరఫున కామన్వెల్తు వ్యవహారాల మంత్రి డంకన్ శాండీస్ ఈ సమావేశంలో పాల్గొంటారు.

మలయేసియాలో చేరడానికి సారవాక్, బోర్నియో ప్రజలు ఎంతవరకు సుముఖంగావున్నదీ తెలుసుకోడానికి సమితి అధ్వర్యాన సర్వే సాగిస్తారు.

సారవాక్‌లో చైనీస్ అల్లర్లు

సారవాక్, ఆగస్టు 27:—మలేసియా సమాఖ్య నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపిన చైనీస్ జాతీయులు దాదాపు 3 వేల మంది నేడు సిబూ అనే ఒక పట్టణంలోని ప్రాథమిక పాఠశాలపై రాళ్లురువ్వి తలుపులు, కిటికీలు విరగగొట్టారు. రాళ్లదెబ్బలుతగిలి ముగ్గురు పోలీసులు గాయపడ్డారు కూడా.

మలేసియా సమాఖ్యనిర్మాణంపై సారవాక్‌లో ప్రజాభిప్రాయ సేకరణకై వచ్చిన సమితిబృందం ఈ పాఠశాలలోనే బసచేస్తూ ఉంది.

ప్రదర్శకులు రాళ్ళురువ్వుతుండగా సమితి ప్రతినిధులు పాఠశాల భవనం రెండవ అంతస్థులో నుంచుని ఈ అల్లరినంతా చూశారు.

నార్వేలో మిశ్రమ ప్రభుత్వం

ఆస్లో, ఆగస్టు 28:—నార్వేలో 28 సంవత్సరాలకాలం లేబర్ ప్రభుత్వం కొనసాగిన తరువాత మిశ్రమ మంత్రివర్గం నిన్ననే ప్రమాణస్వీకారం చేసింది. మిశ్రమ ప్రభుత్వానికి కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడు జాన్ లైయింగ్ నాయకుడు.

గత శుక్రవారంనాడు లేబర్‌పార్టీ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని పార్లమెంటు ఆమోదించిన ఫలితంగా రాజీనామా యిచ్చింది.

అంగోలాలో విప్లవకారుల విజృంభణ

టునిస్, ఆగస్టు 28:— అంగోలా అంతటా అనేక ప్రాంతాలలో గత 15 రోజులలోనుజాతీయ విమోచన సైనిక దళాలు పెద్దయెత్తున సైనిక చర్యలు ప్రారంభించాయి.

ఈ సంఘర్షణలలో 340 మంది పోర్చుగీసు సైనికులు మరణించారని, జాతీయ విమోచన సైనికులు 80 మంది మాత్రమే మృతిచెందారని అంగోలా విప్లవ ప్రభుత్వం ప్రకటించింది.

వ్యవసాయ పరిశోధనలో శీఘ్ర పురోభివృద్ధి

ఈ ఏడాది పెక్కు కొత్త పథకాల మంజూరు

న్యూఢిల్లీ, ఆగస్టు 29:—

1962-63 లో భారత వ్యవసాయ పరిశోధకమండలి చేసిన కృషి అభివృద్ధికరంగా ఉన్నట్లు తెలియవచ్చింది.

గత సంవత్సరంలో రు. 44.69 లక్షల వ్యయంతో 76 కొత్త పథకాలు మంజూరు చేయబడగా ఈ సంవత్సరంలో రు. 87.23 లక్షల ఖర్చుతో 99 కొత్త పథకాలు మంజూరు చేయబడినవని నిన్న ఇక్కడ విడుదల చేయబడిన భారత వ్యవసాయ పరిశోధకమండలి పత్రికాప్రకటన తెలియజేసింది.

ప్రస్తుత పథకాలు కొనసాగించడానికి రు. 71.11 లక్షలు మంజూరు చేయబడినాయి. గత సంవత్సరంలో వీటికి మంజూరు చేసింది రు. 37.72 లక్షలు మాత్రమే.

పరిశీలన ప్రకారం మండలి ఆదాయంకూడా పెరిగినట్లు తేలింది. గత సంవత్సరంలో మండలి ఆదాయం రు. 93,79,576 లు కాగా ఈ సంవత్సరం ఆదాయం రు. 119,56,133 లకు పెరిగింది.

పరిశోధకమండలి నిర్వహించిన వ్యవసాయ పరిశోధక పథకాలలో కొత్తరకాల ఉత్పత్తి, మేలురకం విత్తనాల పంపిణీ, ఆధునిక పనిముట్లు, భూసార పరిరక్షణ, ఎరువుల వినియోగం, క్రిమినాశక ఔషధాలు, మైనర్ ఇరిగేషన్ మున్నగు వాటికి సంబంధించినవి ఉన్నాయి.

మండలి ఆధ్వర్యాన కొనసాగినట్టి పెక్కు పరిశోధక పథకాలనుండి సేకరించిన ఫలితాలప్రకారం దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రత్యక్ష ప్రయోజనాల ప్రదర్శనకై ప్రయోగాత్మక పథకాలు అనేకం అమలు జరుపబడినట్లు వెల్లడి అయింది.

ప్రస్తుతం ఏర్పడిన అత్యవసర పరిస్థితి సందర్భంగా గొర్రెల పెంపకం, ఉన్ని అభివృద్ధి పట్ల వ్యవసాయ పరిశోధక మండలి ప్రత్యేక శ్రద్ధ గైకొంటున్నట్లు పత్రికా ప్రకటన తెలియజేసింది.

గొర్రెల పెంపకం, వాటిఅభివృద్ధి మున్నగు విషయాలపై ఎక్కువశ్రద్ధ తీసుకుని పరిశోధన కొనసాగించడానికై రాజస్థాన్‌లో మాల్పూరావద్ద కేంద్ర గొర్రెల, ఉన్ని పరిశోధకకేంద్రం ఒకదానినినెలకొల్పడానికి భారత ప్రభుత్వంతగు చర్యలు గైకొంటున్నది. ఈ కేంద్రంలో ఉన్ని ఉత్పత్తి, గొర్రెల ఆరోగ్యం, మున్నగుఅంశాలపై సాంకేతిక పరిజ్ఞానంతో పరిశోధనలు నిర్వహించబడతాయి కూడా. ఈ సంస్థకు హిమాచల ప్రదేశ్‌లోని కులూ లోయలోనూ, మద్రాస్‌లోని కొడైకెనాల్ వద్దను ఉపకేంద్రాలుకూడా ఉంటాయి.

పరిశోధక కార్యకలాపాలకుగాను కేంద్రవంస్థలో ఉన్నతస్థాయి సిబ్బందికి శిక్షణ యివ్వడం కూడ జరుగుతుంది. విపులుల రూపంలోను, పరికరాల రూపంలోను అమెరికా ప్రత్యేకనిధి ఈ సంస్థకు తోడ్పడుతుంది.

ధాన్యం దిగుబడి పెంచడానికికూడా అన్ని రాష్ట్రాలలో తగు చర్యలు, పథకాలు అమలు జరుపబడుతున్నాయి.

వ్యవసాయ విద్యారంగంలో కూడా గత సంవత్సరం కంటె అభివృద్ధి కావవస్తున్నది. వ్యవసాయ కళాశాలలసంఖ్య 55 నుంచి 62 కు పెరిగింది. వీటిలో చేర్చుకున్న విద్యార్థులసంఖ్యకూడా 6392 నుండి 7483 కు హెచ్చింది. తృతీయ ప్రణాళికాకాలంలో శిక్షణ సౌకర్యాలు అభివృద్ధి పరచడానికై ప్రయివేటు వ్యవసాయ కళాశాలకు సహాయంచేసే నిమిత్తం, రు. 40 లక్షలు కేటాయించబడినవి కూడా. ఇంతవరకు రెండు ప్రయివేటు వ్యవసాయ కళాశాలలకు రు. 13.68 లక్షలు మంజూరు చేయబడినాయి.

ఇండియా - నేపాల్ దేశాల స్నేహసంబంధాలు

ఇరుదేశాలప్రజలకుఉపయోగకరంగా అభివృద్ధి కాగలవని నెహ్రూసందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 28:— ఇండియా—నేపాల్‌దేశాల మధ్యస్నేహ సహకారాలు, ఇరుదేశాల ప్రజలకు ఉపయోగకరంగా అభివృద్ధి కాగలవని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ 'కో—ఆపరేషన్ ఫర్‌ప్రోగ్రస్ ఇన్‌నేపాల్' అనేపేరుతో భారతప్రభుత్వం ప్రకటించిన కరపత్రానికి పంపిన సందేశంలో పేర్కొన్నారు.

నేపాల్ రాజదంపతుల ఇండియారాకసందర్భంగా ఈ కరపత్రం ప్రకటించబడింది. రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ సందర్భంలో ఒకసందేశం పంపుతూ తరాబ్దాలుగా మనరెండుదేశాలమధ్య స్నేహసంబంధాలు కలిగివున్నాయని అవి ఇప్పుడు మరింతగా బలపడుతున్నాయనీ అన్నారు.

రాజమహేంద్ర తనసందేశంలో నేపాల్, ఇండియాచేస్తున్న సహాయానికి కృతజ్ఞతాభావం వెలిబుచ్చారు.

కంబోడియాలో వేలాది బౌద్ధుల ప్రదర్శన

దక్షిణవియత్నాం విధానాలకు నిరసనగా

ఫానంపెన్, ఆగస్టు 28:— ఫానంపెన్ నగరంలో దక్షిణవియత్నాం రాయబారి కార్యాలయంముందు బౌద్ధభిక్షువులతోకలసి వేలాది వియత్నాంపౌరులు నిరసన ప్రదర్శనలు జరిపారు. బౌద్ధులపై దక్షిణవియత్నాంలో జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా ఈ ప్రదర్శనలు జరిగాయి.

ప్రదర్శన అనంతరం రైల్వేస్టేషన్‌వద్ద ప్రార్థనలు జరిపారు.

బర్మా అంతటా బౌద్ధదేవాలయాలలో దక్షిణవియత్నాంలో ఇటీవల ప్రభుత్వ వ్యతిరేకోద్యమంలో అసువులుబాసిన బౌద్ధులజ్ఞాపకార్థం స్మారకచిహ్నము ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. నిన్న రంగూన్‌లో జరిగిన బౌద్ధుల సమావేశంలో దక్షిణవియత్నాం ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ తీర్మానించారు.

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

వేము తాకట్టు లేకుండ, నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

CITIZEN TRADERS (A.P.), BOMBAY-54

కనపడుటలేదు

నా పాండురంగయ్య శెట్టి పి. యు. సి. మద్రాసు కన్యకాపరమేశ్వరి హైస్కూలునందు టీచర్-వయస్సు 22 సం. చాయ నలుపుగుండు ముఖం. 5½ అ. ఎత్తు. వారం రోజులుగాఅతని జాడ తెలియ లేదు. ఎవరైనా తెలిపిన తను రీతి సత్కరించబడును. నాయనా నీ గురించి నీ తల్లి దండ్రులు,అక్కచెల్లెండ్రు, అన్న వదిన చాల చింతిల్లు చున్నారు. గాన నీవు తప్పక స్వగ్రామం చేరవలసినదని కోరు చున్నాను.

సి. ఎన్. వెంకటరమణశెట్టి,
కందూరుపోస్టు, పుంగనూరు తాలూకా, చిత్తూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

సవరణ

ఆంధ్రప్రభ దినపత్రిక 15—8—63 తేదీ 4 వ పేజీ 7, 8 కాలములో 1. కపిలవాయి అన్నపూర్ణ, 2. కోలపల్లి రాజరత్నం పేర్లతో ప్రచురించబడిన ప్రకటనలోని షెడ్యూలులో "నరేంద్రపురం గ్రామం తాలూకు ఎస్. సం. 37/1 య 1—29 ట్లు" బదులు "నరేంద్రపురం గ్రామం తాలాకు ఎస్ నం. 352 రు. య 6—26 ట్లు, పూడిమాడి గ్రామము తాలాకు ఎస్. నం. 37/1 య 1—29 ట్లు" అని చదువుకొనవలెను.

టెండరు నోటీసులు

గుంటూరుజిల్లా తేనె పరిశ్రమరైతుసంఘం పనులయందు 1000, తేనెపెట్టెలుసప్లయిచేయుటకు గాను టెండర్లు ది 5—9—63సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును. టెండరు ఫారములకు, రు 2—లు. మణిఆర్డరు ద్వారాగాని, స్వయముగా ఆఫీసులోనాని చెల్లించి ఫారములపొందవలెను. ఇతర వివరములకు ఆఫీసులో తెలుసుకొనవలయును.

(సం) వాసిరెడ్డి మీనయ్య.
గుంటూరు జిల్లా తేనె పరిశ్రమ రైతుసంఘము పెదపూడి, (వయా) తెనాలి.

కడవకొల్లు పంచాయతీ

R.C. No. 20/63-64; D/28-8-63

ఈ దిగువ సుదహరించిన పనులకుగాను సీలువేయబడిన టెండర్లు కడవకొల్లు పంచాయితీ ఆఫీసులో పంచాయితీ ప్రెసిడెంటు గారిచే గాని, వారిచే అధికారము పొందినవారిచేగాని ది. 9—9—63 వ తేదీ సోమవారం మధ్యాహ్నం గం. 2—00 ల వరకు తీసుకొనబడి, అదేరోజు మ. 2-30 గం.కు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండర్లు దాఖలుచేయువారు నూటికి రు. 5 లు చొప్పున ధరావతు చెల్లించవలెను. ధరావతు లేని టెండర్లు సకాలములో రాని టెండర్లు పరిశీలింపబడవు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. పీరవల్లి మొఖసా మెయిన్‌బజారు రబ్బీసు వేసి మెటలు వేయుట
   ఎస్టిమేటు మొత్తం రూ. 2,000
   ధరావత్తు రు. 100
2. పీరవల్లి మొఖసా ఉత్తరవైపు బజారు రబ్బీసువేసి మెటలు వేయుట
   ఎస్టిమేటు మొత్తం రూ. 1800
   ధరావత్తు రూ. 90
3. కడవకొల్లు పెట్లపాడు రోడ్డుకు 6 వ ఫర్లాంగు నుండి ఒక ఫర్లాంగు రబ్బీసు వేయుట
   ఎస్టిమేటు మొత్తం : రూ. 800
   ధరావత్తు రూ. 40
4. ఈ పంచాయితీ ఏరియాలో మురుగు పోవుటకుగాను రోడ్లకు 6'—0 పొ, 1'—0 వ్యాసము గల తూములు అమర్చి మట్టి పోయుట :
   ఎస్టిమేటు మొత్తం రూ: 120
   ధరావత్తు రూ. 6

(సం) యాదంరెడ్డి వియ్యన్న,
ప్రెసిడెంటు.

బ్లాకులు తయారీ

ఉత్తమంగా ముద్రించగల లైను, హాఫ్‌టోన్, కలర్ బ్లాకులకు, మరియు, ఆఫ్‌సెట్ ప్రింటింగుకు కలర్ ట్రాన్స్‌పెరెన్సీలు, నెగిటివ్ వగైరాలకు మమ్ము సంప్రదించండి. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

DINA SEITHI PROCESS,
101, Purasawalkam High Road,
Madras-10. Phone: 62500

కావలెను

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో, మెకానికల్ ఇంజనీరింగ్ వర్కుషాపులకు వర్కుషాపు సూపర్‌వైజరు ఉద్యోగంనిమిత్తం దరఖాస్తులు కోరబడుతున్నవి. రూ. 180—10—300 స్కేలున్ను, సదరు గ్రేడుకు అనుమతింపబడు మామూలు అలవెన్సులున్ను యివ్వబడును.

అర్హతలు : అభ్యర్థులు పరిగణింపబడిన ఏ ఇన్‌స్టిట్యూషనులనుండి అయినా, మెకానికల్ ఇంజనీరింగులో ఎల్. ఎం. ఇ. లేదా డిప్లమో కలిగియుండి, పేరొందిన ఏవర్కుషాపులోనైనా కనీసము 5 సంవత్సరములఅనుభవముకలిగివుండవలెను. లేదా ఇంజనీరింగులో లైసెన్సియేట్ డిప్లమో కలిగివుండి, పేరొందిన వర్కుషాపులో కనీసము 8 సం. ల అనుభవము కలిగివుండవలెను.

అభ్యర్థులు పనివారిని కంట్రోలు చేయగలిగివుండి,విద్యాసంస్థలలోఉపయోగించే అన్నిరకముల వర్కుషాపు మెషినరీ, ఎక్విప్‌మెంట్ గురించి క్షుణ్ణమైన పరిజ్ఞానము కలిగివుండవలెను.

దరఖాస్తులు 20—9—63 గాని, అంతకు లోపుగాగాని ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రారుకు చేరవలెను. ఇప్పుడు ఉద్యోగములోవున్న అభ్యర్థులు దరఖాస్తులను తమ అధికారులద్వారా పంపవలెను. అభ్యర్థులు అవసరమైనచో వాల్తేరులో ఇంటర్వ్యూ, పరీక్ష నిమిత్తం తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను.

కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.
యూనివర్సిటీ ఆఫీసు,
వాల్తేరు, 22—8—63.

టెండరు నోటీసు

మండపేట మునిసిపాలిటి

మండపేట మునిసిపాలిటీలో యీ దిగువ సుదహరించిన పనులు చేయుటకు మునిసిపలు రిజిస్టర్డు కంట్రాక్టరుల వద్దనుంచి ది. 16—9—63 వ తేదీ సోమవారం 4 గం. ల వరకు సీలువేసిన టెండర్లు మునిసిపలు కమిషనరు గారిచే తీసుకొనబడును. యితర వివరములు టెండరు షెడ్యూల్సు మునిసిపలు ఆఫీసుకువ్రాసి కాని, ఆఫీసు పనిచేయు కాలములో స్వయముగా హాజరైగాని పొందవచ్చును.

1. మేకల కబేళాకు యింటి నిర్మాణము :
   ఎస్టిమేటు రు 9,150 ధరావత్తు రు 460
2. మునిసిపలుపార్కులో నీటిసరఫరా ఏర్పాట్లు చేయుట :
   ఎస్టిమేటు రు 10,600 ధరావతు రు 530
3. మునిసిపలు ఆఫీసు రోడ్డుకు తిర్గి మెటలు వేసి తారుపూత వేయుట
   ఎస్టిమేటు రు. 4,725 ధరావత్తు రు 235
4. పోస్టాఫీసు వీధి రోడ్డు
   ఎస్టిమేటు రు. 3,675 ధరావతు రూ. 185
5. బోనగిరివారివీధి రోడ్డు
   ఎస్టిమేటు రూ. 2,730 ధరావతు రు. 130
6. పెద మునసబుగారి వీధి రోడ్డు ;
   ఎస్టిమేటు రూ. 3,675 ధరావతు రు. 185
7. కొండపల్లివారి వీధి రోడ్డు
   ఎస్టిమేటు రు. 3,150 ధరావతు రు. 160
8. స్టైదర్లీపేట నెం. 1 రు వీధి
   ఎస్టిమేటు రూ. 5,250 ధరావతు రూ. 265
9. డిటో 2
   ఎస్టిమేటు రు. 3,675 ధరావతు రూ. 185
10. డిటో 3
   ఎస్టిమేటు రు. 4,725 ధరావతు రూ. 235
11. వాళంవారి వీధి
   ఎస్టిమేటు రూ 5,775 ధరావతు రూ. 290
12. గొల్లపుంత రోడ్డు
   ఎస్టిమేటు రూ. 5,250 ధరావతు రూ. 265
13. మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలకు ఫర్నిచరు సప్లయిచేయుట ;
   ధరావతు రూ. 75

య. సుబ్రహ్మణ్యం,
కమీషనర్

దక్షిణ రైల్వే

TENDER NOTICE NO. 7/CN/BZA/1963 OF 26-8-63.

దిగువ పనులకు విడివిడిగా సీలువేసిన టెండర్లు దిగువ తేదీలలో మ. 1 గం. వరకు విజయవాడ—2, దక్షిణ రైల్వే, కన్‌స్ట్రక్షన్, డిప్యూటీ చీఫ్ యింజనీరుచే కోరబడుచున్నవి.

వరుస నం.	పని వివరణ	పని సుమారు నగదు విలువ	ధరావతు సొమ్ము
1.	నార్తు ఈస్టు లైన్‌మీద తుని, గోపాలపట్టణం బ్లాకు మధ్య జంటమార్గము.	రు.	రు.
	1. రేగుపాలెం(పహా) యలమంచిలి (పహా) మధ్య,మొదటి బాలస్టింగుకు ఇసుక బాలస్టు, 1½" సైజు 1" సైజు గట్టి గ్రానైట్ రాతి బాలస్టు సప్లయి.	96,000—	2,400—
	2. యలమంచిలి (మినహా) బయ్యవరం (సహా) మధ్య మొదటి బాలస్టింగుకు, ఇసుక బాలస్టు, 1½" సైజు, 1" సైజు గట్టి గ్రానైట్ రాతిబాలస్టు సప్లయి.	1,35,000—	3,375—
	3. రేగుపాలెములో స్టేషన్ బిల్డింగు, ప్యాసెంజర్ ప్లాట్‌ఫారములు, మరుగుదొడ్లు వగైరా నిర్మాణము.	22,400—	560—
	4. తునిలో గుడ్సుషెడ్డు, అప్రోచి రోడ్డు, ప్యాసెంజర్ ప్లాట్‌ఫారం, మరుగుదొడ్లు వగైరా నిర్మాణం.	56,000—	1,400—

ఒక్కొక్క అయిటముకు టెండరు ఫారం ఖరీదు. రు. 10—

అన్ని అయిటములకు టెండరు ఫారములు జారీచేయుటకు కడపటి తేది	19—9—63
అన్ని అయిటములకు ధరావతు సొమ్ము డిపాజిటుకు కడపటి తేది	19—9—63
అన్ని అయిటములకు టెండర్లు తీసుకొనుటకు కడపటి తేది	21—9—63
అన్ని అయిటములకు టెండర్లు తెరచు తేది	21—9—63

పని పూర్తిచేయవలసినకాలము 1, 2, 4 అయిటములకు 3 నెలలు, 3వ అయిటముకు 2 నెలలు.

పైన తెలిపిన ప్రకారం ధరావతుసొమ్ము ముందుగా విజయవాడ, దక్షిణరైల్వే, డివిజనల్ పే మాస్టరుకు పైన తెలిపిన తేదీ మ. 12 గం. లోపల చెల్లించవలెను.

టెండర్లు పైన తెలిపిన తేదీ మ. 2—30 గం. కు తెరవబడును.

టెండరుతో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు తప్పక జతపరచి పంపవలెను. ఇంతకు ముందుగా పంపి వున్నయెడల అది ఏపనికొరకు పంపబడినదో సదరు రిఫరెన్సు తెలుపవలెను.

మిగతా వివరములు, టెండరు ఫారములు (ఒకరిని మరి యొకరికి మార్చుకొనుటకువీలులేదు) ఒక్కొక్క సెట్టు ఖరీదుక్రింద రు 10. విజయవాడ—2, దక్షిణరైల్వే, డివిజనల్ పే మాస్టరుకు గాని, దక్షిణరైల్వే తాలూకు ఏ స్టేషన్ మాస్టరుకుగాని చెల్లించి (ఈ సొమ్ము వాపసు చేయబడదు) సదరు రశీదు చూపించినమీదట పైనతెలిపిన తేదీ మ. 10—00లోగా విజయవాడ—2 దక్షిణ రైల్వే, కన్‌స్ట్రక్షన్, డిప్యూటీ చీఫ్ యింజనీరు ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదుక్రింద చెల్లించబడు సొమ్ము పనిచేసి విజయవాడ—2, కన్‌స్ట్రక్షన్, డిప్యూటీ చీఫ్ యింజనీరుచే తీసుకొనబడదు.

రేడియో

శనివారం – ఆగస్టు 31
శక 1885 భాద్రపద 9

హైదరాబాద్ – ఎ 405.4 మీ

ఉదయం 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 విరామ సంగీతం, 7—20 సంగీత శిక్షణ, 7—30 సంగీత రూపకముల షెండి పాటలు, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వళె, 2—20 హైదరాబాద్ బి వళె, 3—30 బాలానందం, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వా., 6—15 వస్తుతాంశం, 7—00 తె. వా., 7—15 పాట్, 7—45 యాత్రికుని ప్రస్థానం : రూపకం, 8—40 విరామ సంగీతం, 8—45 పరిచయ పత్రం, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము రమేష్ ప్రేమ్‌కిశోరీ అమోంకర్ (ఢిల్లీ నుండి రిలే).

హైదరాబాద్ – బి 89.42 మీ

మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వళె, 2—00 వాతావరణ సూచన, వేణువు, క్లారినెట్ : నిలయ విద్వాంసులు, 3—30 హైదరాబాద్ ఎ వళె, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వళె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—40 విరామ సంగీతం, 7—45 హైదరాబాద్ ఎ వళె, 8—00 లయవిన్యాసము, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వళె.

విజయవాడ – 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 నేటి విశేషం, 7—20 సంగీత శిక్షణ, 7—30 వాద్యబృందం, 8—15 దేశభక్తిగేయాలు, 8—30 ఎస్. ఆర్. జానకిరామన్, మధ్యాహ్నం 1—00 రేడియో కళాశాల కదంబ కార్యక్రమం, 1—30 భారతదేశము : చైనాభూతము, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన కొమ్మరెల్ల, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వా., 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 దేశభక్తుడు కొండా వెంకటప్పయ్య ప్రసంగం, 7—40 విరామ సంగీతం, 8—00 ఫిల్మ్ సంగీతము, 8—40 లలిత సంగీతము, 9—25 పల్లెపాటు, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము : రమేష్ ప్రేమ్‌కిశోరీ అమోంకర్ (ఢిల్లీ నుండి రిలే).

మద్రాస్ – ఎ. 416.7 మీ

ఉదయం 6—45 మంగళగానము, 7—05 వాద్యసంగీతం, 7—30 లక్ష్మీ అర్జునన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—00 కదంబం, 1—30 గానమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 ఇంద్రా వెంకటరత్నం, సాయంత్రం 5—30 సెంజి లక్ష్మయ్య : వేణువు, 7—30 కె. వి. కృష్ణన్, చిత్తూర్ గోపాలకృష్ణన్ : వయొలిన్, కోయంబత్తూర్ ఎన్. రామస్వామి, 8—40 వాద్యకదంబం : నిలయ విద్వాంసులు, 9—00 చిత్రగానం, 9—3 అఖిల భారత సంగీత కార్యక్రమము : రమేష్ ప్రేమ్‌కిశోరీ అమోంకర్ (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ బి 211.3 మీ

ఉదయం 6—45 మద్రాస్ ఎ వళె, 7—00 తె. వా., 7—15 సుప్రభాతం : సంస్కృత కార్యక్రమము, 7—30 మద్రాస్ ఎ వళె, మధ్యాహ్నం 1—00 మద్రాస్ ఎ వళె, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం 6—35 సెంజి లక్ష్మయ్య : వేణువు, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 లక్ష్మీ అర్జునన్.

సత్తెనపల్లి తాలూకా మహేంద్ర సంఘ వార్షికోత్సవం

సత్తెనపల్లి, ఆగస్టు 27:— సత్తెనపల్లి తాలూకా మహేంద్రసంఘం 13వ వార్షికోత్సవం 22వ తేదీన గుంటూరుజిల్లా మహేంద్రసంఘ అధ్యక్షులు శ్రీ తుమ్మల సుబ్బారావు అధ్యక్షతన జరిగినది. గత సంవత్సరం జరిగిన అభివృద్ధి కార్యకలాపాలు, జమాఖర్చులు, కార్యదర్శి ప్రవేశపెట్టగా కొంతచర్చ జరిగినమీదట ఆమోదింపబడినవి.

నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షులు : శ్రీ తుమ్మల పిచ్చయ్య, ఉపాధ్యక్షులు : శ్రీ జొరిగె రామయ్య, కోశాధికారి : శ్రీ పిల్లి మస్తానయ్య, సభ్యులు : శ్రీయుతులు చందా వెంకటేశ్వరరావు, చందా కృష్ణమూర్తి పంతులు, చందా వెంకట కోటేశ్వరావు, పిల్లి ఏడుకొండలరావు, చందా రాములు, జొరిగె పుల్లయ్య.

సంఘ కార్యదర్శిని నిర్ణయించుకొనుటకు, అధ్యక్షునికి అనుమతి యిచ్చారు.

సహకారసంఘం

తాలూకా మహేంద్ర పారిశ్రామిక సహకార సంఘానికి శ్రీ తుమ్మల సుబ్బారావు (జిల్లా మహేంద్రసంఘ ప్రెసిడెంటు) ప్రారంభోత్సవం చేశారు. పారిశ్రామిక సహకార సంఘానికి కార్యవర్గం ఎన్నుకొనబడింది. అధ్యక్షుడు : శ్రీ చందా కోటయ్య, కార్యదర్శి శ్రీ పిల్లి వీరరాఘవయ్య, డైరెక్టర్లు : శ్రీయుతులు జొరిగె రోశయ్య, జొరిగె కోటయ్య, చందా వీరయ్య, చందా సుబ్బారావు, సూదేపల్లి లక్ష్మీనారాయణ, ఈ సంఘము పారిశ్రామిక సహకార సంఘము క్రింద రిజిష్టరు చేయించుటకు తీర్మానించారు.(మ.వి.)

సభలు–సమావేశాలు

విజయనగరం ... నిర్వహింపబడుచున్న శ్రీ ద్వారం నరసింగరావు స్మారక సంగీత పాఠశాల ద్వితీయవార్షికోత్సవము సెప్టెంబరు 4, 5తేదీలలో కొత్తఅగ్రహారం బొడ్డువారి సత్రమందు జరుగుతుంది. 4 వ తేదీ కార్యక్రమమున శ్రీ ఎం. నరసింహాచార్యులు (ప్రిన్సిపల్ జిల్లా మునసబు)అధ్యక్షత వహిస్తారు. శ్రీ వసంతరావు వెంకటావు(ప్రిన్సిపల్, ఎం.ఆర్.కాలేజీ) ఉపన్యసిస్తారు. 5వ తేదీ కార్యక్రమమున శ్రీ ఎ. అప్పన్నదొర (ఎం.ఎల్.సి.) అధ్యక్షతవహిస్తారు.

ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి పథకాలు

గిరిజన సలహా సంఘ సమావేశంలో చర్చ

విశాఖపట్నం, ఆగస్టు 28 :— ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ అభివృద్ధి పథకాలను గిరిజనుల సలహాసంఘ సమావేశంలో కలెక్టరు శ్రీ కె. వి. విద్యాసాగర్ సమీక్షించారు.

సమావేశం పాడేరులో సోమవారం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధికృషి పథకాల అమలు గిరిజనుల సమస్యలను గురించి తెలుసుకోడానికి చర్చలు జరుపడానికి ఈ సమావేశం ఏర్పాటు చెయ్యడమైనదని కలెక్టరుచెప్పారు.

ఎగ్జిక్యూటివ్ యింజనీరుకూడా సమావేశానికి హాజరై చింతలపూడి, అడ్డుమండ మైనర్ ఇరిగేషన్ స్కీముల పరిశీలనలు పూర్తి అయినవని తెలియజేశారు. అయితే, వాటిని ఈ ఏడు అమలు పరచడానికి డబ్బు మంజూరుచేయలేదని ఆయన చెప్పారు.

పోడు వ్యవసాయంపై ఆధారపడిన గిరిజనులకు కొంత భూమి కేటాయించడానికి అటవీశాఖ అంగీకరించింది.

సమావేశంలో వ్యవసాయం, సహకారం, పరిశ్రమలు, కాలనీల నిర్మాణం, మున్నగు సమస్యలు చర్చించబడినవి.

సంఘ, గిరిజనసంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి, విశాఖ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సాగి సీతారామరాజుకూడా చర్చలో పాల్గొన్నారు.

కాశ్మీర్ చారిత్రక, సాంస్కృతిక విశేషాలు

విశాఖ లయన్స్‌క్లబ్‌లో ప్రసంగం

విశాఖపట్టణం, ఆగస్టు 28 :— ఆంధ్ర మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్, యిటీవల వరకు కాశ్మీర్‌లోని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. ఎస్. మూర్తి నిన్నరాత్రి విశాఖపట్టణం లయన్స్‌క్లబ్ ప్రధాన అతిధిగా కాశ్మీర్‌లోని విశేషాలను గురించి ఉపన్యసించారు.

సభకు లయన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎల్. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

డాక్టర్ మూర్తి కాశ్మీర్ చారిత్రక, రాజకీయ సాంస్కృతికవిశేషాలను గురించి హృదయరంజకంగా ప్రసంగించారు. సభికులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు.

ఈ క్లబ్ సభ్యుల సంఖ్యాధిక్యానికి లయన్స్ ఇంటర్నేషనల్ అవార్డు వచ్చినదని కార్యదర్శి శ్రీ జి. జె. రావు ప్రకటించారు.

లయన్ ఎల్. గోపాలశాస్త్రి క్లబ్ సివిక్ ఇంప్రూవ్‌మెంటు కమిటీ కార్యకలాపాల నివేదిక తెలియజేశారు. బీచ్ దగ్గర పిల్లల పార్కు నిర్మాణం ఈ క్లబ్ నిర్వహిస్తున్న పెద్ద పనులలో ఒకటి.

లయన్ డాక్టర్ శివయ్య వందన సమర్పణ చేశారు.

వేములపల్లి హత్యకేసులో ముద్దాయికి 4 ఏళ్ళ శిక్ష

రాజమండ్రి, ఆగస్టు 27 :— తూర్పు గోదావరిజిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ బి. ఎస్. రావు మోహనరావు 22 వ తేదీని వేములపల్లి హత్య కేసులో పేరూరి పోతురాజు అనే ముద్దాయికి 304 పార్ట్ 2 ఇండియన్ పీనల్‌కోడ్ ప్రకారం నాలుగుసంవత్సరాల కఠినశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ కథనంప్రకారం ముద్దాయి పేరూరి పోతురాజు, మరణించిన సూర్యారావు అన్నదమ్ములు. వారిరువురికి ఈ సంఘటన జరిగిననాడు వేములపల్లిదగ్గర పంగిడిమెట్ట అడవి ప్రాంతానికి ఎండు పుల్లలు ఏరుకోవటానికి వెళ్ళారు. పుల్లలు యేరుకొని కట్టలు కట్టుకుని కావిళ్ళు మోసుకుంటూ కొంతదూరం వెళ్ళాక ఏదో గొడవమీద మాటామాటా పెంచుకొని కొట్టుకొన్నారు. ముందు చేతులతో ఒకళ్ళు గూబనొకొక్కళ్ళు అదరకొట్టుకొని తర్వాత ఎవరికావిడబద్దలను వారు ఉపయోగించుకొని ఒకళ్ళనొకళ్ళు బాదుకున్నారు. ముద్దాయి పోతురాజు సూర్యారావు నడుముమీద మోదటంవల్ల ఆతుని కుడి మూత్రపిండం గాయపడింది. దాని వల్ల తర్వాత మరణించాడు. గ్రామమునసబుకి స్టేటుమెంటు ఇచ్చాక ఆసుపత్రికి చేర్చబడ్డాడు ఆసుపత్రిలో మరణించాడు.

ముద్దాయి తాను-తన ఆత్మరక్షణలో కొట్టిన మాట నిజమేననీ అయినా మృతుణ్ణి చంపే ఉద్దేశ్యం తనకు లేదనీ ఫ్రీ—ఫైట్‌లో తగిలిన దెబ్బకాని మర్డర్ ఉద్దేశ్యంతో కొట్లాట జరగలేదనీ వాదించాడు.

ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి. ఎల్. ఎస్. రెడ్డి, ముద్దాయి తరఫున శ్రీ ఎం. బి.బిఎస్. ఆర్. శర్మ, శ్రీ కాసాని భుజంగరావులు వాదించారు. (మ. వి.)

కావలిలో వివేకానందస్వామి శతజయంత్యుత్సవం

నెల్లూరు, ఆగస్టు 28 :— కావలిలోని విశ్వోదయ సంస్థ యాజమాన్యాన జరుగుతున్న వివేకానందస్వామి శతజయంత్యుత్సవాలను జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ ప్రారంభిస్తూ వివేకానంద భారతదేశ కీర్తిప్రతిష్ఠలను యినుమడింపజేయడానికి సాగించిన కృషికి జోహారులర్పించారు. వివేకానందుని దివ్యప్రభావం నేటికీ సజీవంగా ఉన్నదని ప్రస్తుతించారు.

ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం డైరెక్టర్ శ్రీ సేన్‌గుప్త తన ప్రసంగంలో కావలి కాలేజీని, హైస్కూళ్ళను నిర్వహిస్తున్న విశ్వోదయ సంస్థ విద్య, సాంస్కృతిక కార్యకలాపాలను సాగిస్తున్నందుకు అభినందించారు. వివేకానందుని కృషి, సందేశం భారతదేశ చరిత్రలో శకారంభం వంటిదన్నారు.

ఇంతకు ముందు కావలి కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. ఆర్. వి. భుజంగరాయశర్మ అతిథులకు స్వాగత వాక్యాలు పలికారు.

శ్రీమతి యామినీకృష్ణమూర్తి నృత్యప్రదర్శనం జరిగింది.

లెక్చరర్ శ్రీ కె. ఎస్. రావు వందన సమర్పణ చేశారు.

విద్యాభివృద్ధికి ప్రయివేటు సంస్థల కృషి పరిశీలన

కమిటీ నియమింపబడగలదని మంత్రి శ్రీ పి వి. జి. రాజు ప్రకటన

కావలి, ఆగస్టు 28 :— ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యాప్తి జరుగుతున్నప్పటికీ విద్యా విధానంలో నూతన సంప్రదాయం ఏర్పాటు కావడం అవసరమని తోస్తున్నదని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు యిక్కడచెప్పారు విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రయివేటు సంస్థలు చేస్తున్న కృషికి సమన్వయం అవసరమన్నారు. ప్రయివేటు సంస్థలు విద్యావ్యాప్తికి డబ్బుకోసం కటకటపడుతున్నవను సంగతి తనకు తెలుసు నన్నారు. విద్యాభివృద్ధికి ప్రయివేటు సంస్థల సహాయ ప్రోత్సాహాలు ఎంత ఎక్కువప్రయోజనకరంగా వినియోగించుకొనదగునో పరిశీలించడానికి రాష్ట్రప్రభుత్వం త్వరలో కమిటీని నియమింపగలదని తెలియజేశారు.

కావలిలో విశ్వోదయ కాలేజీ సిబ్బంది తనకు నిన్న స్వాగతమిచ్చిన సందర్భంలో మంత్రి సమాధానం చెబుతూ, పైని పేర్కొన్న విషయాలు తెలియజేశారు.

మంత్రి విశ్వోదయ సంస్థను, కావలి కాలేజీ పాలకవర్గాన్ని అభినందించారు. ఈ సంస్థ రాష్ట్రంలోని, యితర విద్యాసంస్థలకు మార్గదర్శకం కాగలదన్న ఆశాభావం ప్రకటించారు.

విశ్వోదయసంస్థ మంత్రికి కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీకాకుళంజిల్లాలో విద్యుత్‌సరఫరా కొరత

శ్రీకాకుళం, ఆగస్టు 28 :— శ్రీకాకుళం జిల్లా ఆర్థిక పారిశ్రామిక రంగాలలోనే కాకుండా విద్యుత్ సరఫరాలో కూడా చాలా వెనుక పడి వున్నది.

3050 గ్రామాలలోనూ 190 గ్రామాలకే విద్యుచ్ఛక్తి సరఫరా అయినది. 1963 మార్చి చివరకు 6.23 శాతం కాగలదని అంచనా. మొత్తం ప్రదేశ్‌లో ఇది చాలా తక్కువ.

మొత్తం 11,500 సర్వీస్ కనెక్షనులు ఉన్నాయి. అందులో 271 నాన్‌ఇండస్ట్రియల్ 133వ్యవసాయమునకుసంబంధించినవి. ప్రజలలో వుండేఆర్థికస్తోమతకుంటుపడినందువలన పరిశ్రమలు నెలకొల్పి విద్యుచ్ఛక్తిని ఉపయోగించలేకపోతున్నారు. ఈ జిల్లాలోని పరిశ్రమలు రెండే రెండు. గరివిడిలోనున్న ఫెర్రో అల్లాయిస్ ఫ్యాక్టరీ, ఆమదాలవలసలోనున్న పంచదార మిల్లు.

జిల్లాలో హెచ్చుమంది ప్రజలు వ్యవసాయదారులు. చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పి తద్వారావిద్యుచ్ఛక్తిని ఉపయోగించుకుంటేనే గాని ఆర్థికంగా పురోగమించడం కష్టతరమని యిక్కడివారు భావిస్తున్నారు.

స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డువారు వారికి కావలసింది ఎలక్ట్రిసిటీద్వారా లాభం—అంటే పెట్టిన విద్యుచ్ఛక్తిమీద 15 శాతం అయినా రావాలని వారి నిర్ణయం. అలాటప్పుడు ఈ జిల్లాకు ఈ నిర్ణయం దెబ్బతీస్తుంది. కాబట్టి ఈ జిల్లాకు 10 శాతం రిటర్ను మునుపటివలె ఉండాలనడం న్యాయమని అభిప్రాయ పడుతున్నారు.

విద్యుత్‌శాఖ అధికారులు వెనుకపడిన జిల్లా శ్రీకాకుళం జిల్లాకు రూల్సు కొంత సడలించి జిల్లా ప్రజల భాగ్యోన్నతికి ఆశాజ్యోతి ప్రసరింపచేయవలసిందిగా యిక్కడివారు కోరుతున్నారు.

• • •

హరికథా పితామహుడు ఆదిభట్లనారాయణదాసు వర్ధంతి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరిగినది. పండిట్ ఈశ్వరసత్యనారాయణశర్మ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ నారాయణాచార్యులు సదస్యులకు స్వాగతంచెప్పారు. శ్రీ ఎ. వెంకటరమణ, శ్రీ సోమేశ్వరశర్మ నారాయణదాసు హరికథా సాహిత్యాన్ని గురించి ముచ్చటించారు. (మ. వి)

ఉభయ గోదావరిజిల్లాల తాటిబెల్లం పారిశ్రామికుల సభ

నిడదవోలు, ఆగస్టు 26:— తూర్పు, పశ్చిమగోదావరిజిల్లాల తాటిబెల్లం ఉత్పత్తి సహకార సంఘాల అధ్యక్షుల సమావేశం యిటీవల నిడదవోలులోని రాష్ట్ర తాటిబెల్లం ఫెడరేషను ఆవరణలో జరిగింది.

సభకు రాష్ట్ర తాటిబెల్లం సహకార ఫెడరేషను ఉపాధ్యక్షులు శ్రీ పుర్రింక సీతారామయ్య అధ్యక్షత వహించారు. పశ్చిమగోదావరిజిల్లా తాటిబెల్లం సహకార మార్కెటింగు అధ్యక్షుడు శ్రీ సానబోయిన రామదాసు, శ్రీ పెంకేసుందరేశ్వరరావుమాట్లాడుతూ నీరాపాటలవేలం మూలంగా తాటిబెల్లం పరిశ్రమ కుంటుపడుతున్నదని అన్నారు.

ఖాదీకమిషను (తాటిపరిశ్రమశాఖ) రీజినల్ ఆర్గనైజరు శ్రీ చుండిజగన్నాథం మాట్లాడుతూ తాటిబెల్లం పరిశ్రమాభివృద్ధికి కొన్ని సూచనలుచేశారు. సభకు రెండు జిల్లాలనుండి సుమారు వందమంది గీతపారిశ్రామికులు వచ్చారు. శ్రీ వి. సీతారామయ్య వందనసమర్పణతో సభముగిసింది. (మ. వి)

రాజమండ్రిలో సినీ ఆర్టిస్టులకు స్వాగతం

రాజమండ్రి, ఆగస్టు 26:— రాజమండ్రి మంగళవారపు పేట ఆకులవారి వీధిలో గణపతి ఉత్సవకమిటీ ఆధ్వర్యాన శ్రీ గణపతినవరాత్ర మహోత్సవాలు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ నిడమర్తి నరసింహం అధ్యక్షతను శాసనసభ్యులు శ్రీ పోతుల వీరభద్రరావు ప్రారంభించారు.

రెండవరోజు రాత్రి సుప్రసిద్ధ సినీనటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్య, శ్రీమతి గిరిజ రాజమండ్రి వచ్చిన సందర్భంలో ఈ మహోత్సవాలకు హాజరైనారు వారికి శ్రీ సబ్బారావు చెల్లారావు స్వాగతం చెప్పి ఈ ఆర్టిస్టులు తెలుగు సినిమా రంగానికి వన్నె తెస్తున్నారని, ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారని'' సంతోషం ప్రకటించారు.

శ్రీ రేలంగి, శ్రీమతి గిరిజ ఉచితరీతిని సమాధానమిచ్చారు. (మ.వి)

పణిదంలో ఆరోగ్య కేంద్రం స్థాపన

సత్తెనపల్లి పంచాయతీ సమితి నిర్ణయం

సత్తెనపల్లి, ఆగస్టు 27:— సత్తెనపల్లి పంచాయతీ సమితి అత్యవసర సమావేశం సమితి కార్యాలయంలో అధ్యక్షులు శ్రీ వినుకొండ నరసింహారావు అధ్యక్షతను 24వ తేదిని జరిగినది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సమితి పరిధిలోని ఏగ్రామంలోనెలకొల్పవలెనను ప్రధానమైన తీర్మానములో అధికార అనధికారేతర పక్షాలకు పెద్దమైన వాగ్వాదం జరిగింది. అధికార పక్షం తరఫున శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు పణిదం గ్రామంలో ఆరోగ్యకేంద్రం పెట్టవలెనని ప్రతిపాదించగా అనధికారపక్షంనుండి శ్రీ బండారుపల్లి తిరుపతయ్య రెంటపాళ్ళ గ్రామంలో నెలకొల్పవలెనని సూచించారు. ఇక వోటింగు తప్పదు అన్న పరిస్థితిలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కలుగజేసికొని చేసిన సూచనపై శ్రీ బండారుపల్లి తిరుపతయ్య తన ప్రతిపాదనను విరమించుకొన్నారు. పణిదంలో ఆరోగ్యకేంద్రం నెలకొల్పాలనే శ్రీ వెంకటేశ్వర్లు ప్రతిపాదన ఏకగ్రీవంగా అంగీకరింపబడినది. ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పు పక్షంలో పణిదం గ్రామవాస్తవ్యులు రెండు ఎకరాలస్థలం, పదివేల రూపాయలు ఇచ్చుటకు సమితి వారికి వాగ్దానంచేశారు.

సత్తెనపల్లి, అబ్బూరు, దమ్మాలపాడు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలు నడుపబడుతున్న ఇండ్లఅద్దె నిల్వలను పూర్తిగా ఇవ్వడానికి తీర్మానించారు. మరికొన్ని తీర్మానాలు కూడా ఏకగ్రీవముగా అంగీకరింపబడినవి.

పెదకూరపాడులో గ్రంథాలయ స్థాపన

గుంటూరు, ఆగస్టు 28:—''రక్తం ధారపోసి అయినా సరే మనం స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోడానికి దేశంలోని ప్రజలు, ముఖ్యంగా గ్రామాలలోని రైతులు శాయశక్తులా ప్రభుత్వానికి అన్నివిధాలా సహాయపడాలి. దేశాన్ని చైనా బారినుండి రక్షించుకోవాలి'' అని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి పెదకూరపాడు గ్రామంలో గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ, విజ్ఞప్తి చేశారు. గ్రంథాలయ భవనంలో జ్యోతిని వెలిగించారు.

సభకు జిల్లా గ్రంథాలయసంఘం అధ్యక్షులు శ్రీ కె. ఉమామహేశ్వరరావు అధ్యక్షతవహించారు.

శ్రీ వెంగళరెడ్డి తమ ప్రసంగంలో ఇప్పుడు భారతదేశానికి చైనా, పాకిస్తాన్‌లు రెంటినుంచి ప్రమాదం ఉందని, అందుకు కేంద్రప్రభుత్వం అన్నివిధాలా సిద్ధమౌతున్నదని, ప్రజలు విరాళాలు, పన్నులు ఇచ్చి సహకరించాలని అన్నారు.

దేశంలోపంచాయతీరాజ్ ద్వారా గ్రామాభివృద్ధికి అనేక కార్యక్రమాలు తలపెట్టారని, ఆ కృషి అంతా ప్రజలసహకారంమీద ఆధారపడి ఉంటుందని ప్రతి చిన్నదానికి జిల్లా, రాష్ట్ర అధికారుల వద్దకు పోయి మంజూరు చేసుకోనక్కరలేదని, గ్రామస్థులు అధికారులకు సహకరించాలని శ్రీ వెంగళరెడ్డి కోరారు.

తాళ్ళూరు సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్ని అభిప్రాయభేదాలు ఉన్నా, అభివృద్ధి కార్యక్రమంలో అంతా సహకరించి పనిచేస్తామని అన్నారు.

శ్రీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఈ గ్రంథాలయానికి ఎటువంటి రాజకీయ సంబంధం లేదని, ప్రజలు ఇక్కడి పుస్తకాల ద్వారా వారి మేధాశక్తిని పెంపొందించుకోవాలని కోరారు.

పుస్తకాల విరాళం

శ్రీ కొల్లా కృష్ణారావు గ్రంథాలయానికి రూ. 116 ల విలువ చేసే పుస్తకాలు బహూకరిస్తానని వాగ్దానం చేశారు.

శ్రీయుతులు జి. తిరుపతిరెడ్డి, బి. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వచ్చే సంవత్సరానికి ఈ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసి, అనేకపుస్తకాలు చేకూర్చుకోవాలని, గ్రామస్థులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నమతా లలితకళాసమితివారు ఈ గ్రంథాలయం వాడకానికి భవనాన్ని ఇచ్చారు.

శ్రీ నాదెండ్ల అప్పారావు వందన సమర్పణ చేశారు. రాత్రి అతిథులకు విందు జరిగింది. (మ. వి)

తిరువూరులో క్షేత్రయ్య త్రిశత వర్ష వర్ధంతి సభ

తిరువూరు, ఆగస్టు 28 :— ఇక్కడి శ్రీ త్యాగరాజగానకళా సమితి ఆధ్వర్యాన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయమందు శ్రీ విశ్వనాథ రామమూర్తి అధ్యక్షతక్రింద క్షేత్రయ్య త్రిశత వర్ష వర్ధంత్యుత్సవసభ జరుపబడింది. శ్రీ మారేపల్లి సుబ్బారావు, శ్రీ పెమ్మరాజు వేణుగోపాలకృష్ణమూర్తి కవి, శ్రీ దేవరకొండ సుబ్రహ్మణ్యం శ్రీ ఎం. ఎస్. రామమూర్తి ప్రసంగించారు.

సభానంతరం కార్యదర్శి శ్రీ ములుకుట్ల చంద్రమౌళీశ్వరశర్మ వందన సమర్పణ చేశారు. శ్రీ ముళ్ళపాటి కామేశ్వరరావు కుమారి అల్లాడ సీతాదేవి మువ్వగోపాల కీర్తనములతో గాత్రకచేరి జరుపబడింది. శ్రీ మరింగంటి పురుషోత్తమాచార్యులు వాయులీనం, శ్రీ రామతారకం మృదంగం వాయించారు.

విశాఖపట్టణానికి కేంబ్రిడ్జి విద్యార్థుల రాక

విశాఖపట్టణం, ఆగస్టు 28 :— ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న కేంబ్రిడ్జి విద్యార్థులు నలుగురిలో ముగ్గురు గత బుధవారం విశాఖపట్టణం రోటరీక్లబ్ సమావేశంలో అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఆ ముగ్గురు విద్యార్థులు వీరు : శ్రీ క్రిస్టోఫర్ శాండర్స్, శ్రీ మార్టిన్ లాడెవ్, శ్రీ మిచెల్ సి. ఎ. ఈటెన్.

సమావేశానికి రోటేరియన్ ప్రెసిడెంట్ శ్రీ జి. ఎస్. కె. ఆర్య అధ్యక్షత వహించారు.

కేంబ్రిడ్జి విద్యార్థులు తాము భారతదేశానికి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు రావడంలో తమ ఉద్దేశ్యం తెలియజేశారు. తాము అనేకవిషయాలు నేర్చుకోవగోరడమే తమపర్యటన లక్ష్యమని చెప్పారు.

200 మందికి గ్రామ సహాయక శిక్షణ

తిమ్మరాజుపాలెంలో శిబిరం నిర్వహణ

చీరాల, ఆగస్టు 27:— పరుచూరు పంచాయతీ సమితి ఆధ్వర్యాన తిమ్మరాజుపాలెంలో శనివారం మొదలు సోమవారంవరకు గ్రామ సహాయక శిక్షణ తరగతులు జరిగినవి. రెండు వందలమంది తరగతులకు హాజరై శిక్షణ పొందారు. సదరు పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ మద్దుకూరి నారాయణ శిక్షణ శిబిరమునకు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ కొల్లా సుబ్బారావు నవీన వ్యవసాయ పద్ధతులమీద బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ జి. వి. కె. మల్లికార్జునరావు, శిబిరం ఆశయములు, ప్రాముఖ్యం గురించి సమితి విస్తరణాధికారి వ్యవసాయము, సహకారము, పంచాయతీ పరిపాలన, గ్రామపారిశుద్ధ్యము, గురించి ఉపన్యసించారు.

తిమ్మరాజుపాలెం యువజన సంఘం తరఫున వ్యవసాయ పోటీలు, ఆటల పోటీలు జరుపబడినవి. పోటీలలో గెలుపొందినవారికి శ్రీ బాచిన లక్ష్మయ్య బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ నాదెళ్ల వెంకట్రావు షష్టిపూర్తి ఉత్సవం

కొవ్వూరు, ఆగస్టు 28:— పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు న్యాయవాది సంఘం యిచ్చట ఆ సంఘ సభ్యులు, రచయిత శ్రీ నాదెళ్ల వెంకట్రావుకు శ్రీ రాంపల్లి లక్ష్మీనరసింహం అధ్యక్షతను షష్టిపూర్తి ఉత్సవం చేసింది.

శ్రీ చామర్తి సుందరకామేశ్వరరావు స్వాగతం చెప్పారు.

శ్రీ వేదుల సూరిచే ఈ సందర్భంలో రచింపబడిన 'పద్యహారము' సంపుటం తరఫున శ్రీ కె. వి. రమణరావు సమర్పించారు.

శ్రీ పోడూరి రామచంద్రరావు శ్రీ వెంకట్రావు రచనా పాటవంగురించి మాట్లాడారు.

శ్రీయుతులు చామర్తి లక్ష్మీ వెంకట రమణ రావు, రాయప్రోలు సూర్యనారాయణ, యం. శ్రీరాములు, మంచిరాజు రామ నారాయణ రావు, పి. ఆర్.రావు మున్నగువారు మాట్లాడారు.

శ్రీ వెంకట్రావుకు వేదాశీర్వచనాలతో దుశ్శాలువులు బహూకరించారు.

శ్రీ వెంకట్రావు ఉచితరీతిని సమాధానమిచ్చారు. (మ.వి)

నిడమర్రు చెరువు మరమ్మత్తుకు రు 7,500 మంజూరు

మంగళగిరి, ఆగస్టు 28:— మంగళగిరి పంచాయతీసమితి సాధారణ సమావేశం శ్రీ ఆకులధర్మలింగేశ్వరరావు (సమితి అధ్యక్షులు) అధ్యక్షతను యిటీవల జరుపబడింది.

మండలంలోవున్న పశువుల హాస్పటలు డాక్టరు అన్నిగ్రామాలలో సంచారం చేయవలసి వచ్చినదువల్ల రెసిడెన్షల్ డాక్టరు అవసరమని, పరిషత్‌వారు అదనంగా డాక్టరునునియమించాలనికోరారు.

నిడమర్రు మైనరుఇరిగేషన్ చెరువు మరమ్మత్తు నిమిత్తం రు 7,500 —లు మంజూరు చేయుటమైనది.

కురగల్లు మెట్టభూముల మురుగునీరు పోవుకాలవ ఏర్పాటుచేయుటకు పి. డబ్ల్యు డిపార్టుమెంటువారిని కోరుచూ తీర్మానించారు. (మ. వి)

స్వర్ణకారుల మెమోరాండం

మంగళగిరి, ఆగస్టు 27:— మంగళగిరి స్వర్ణకారులు సుమారు 50 మంది శ్రీ తెనాలి చంద్రయాచార్యులు నాయకత్వాన పట్టణంలో వూరేగింపుతో స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌వద్దకు 22 వ తేదీన వెళ్లారు. పట్టణ సంఘ అధ్యక్షులు శ్రీ డి. మార్కండేయులు స్వర్ణకారుల యిబ్బందులు వివరించి, వారికి వెంటనే ప్రభుత్వం సహాయము చెయ్యవలసిందని మెమోరాండం సమర్పించారు. (మ.వి)

మంగళగిరి స్వర్ణకారుల సంఘానికి కార్యవర్గం

మంగళగిరి పట్టణ స్వర్ణకారులు శ్రీ టి. చంద్రయాచార్యులు అధ్యక్షతను 22 వ తేదీని సమావేశమై తమ సంఘానికి కార్యవర్గం ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ తామర్ల మార్కండేయులు, ఉపాధ్యక్షులు : శ్రీ షయ్యద్ యిబ్రహిం, కార్యదర్శులు : శ్రీ టి. బసవాచార్యులు, శ్రీ డి. కనకసుందరరావు, కోశాధికారి : శ్రీ చేబ్రోలు సాంబయ్య, ఆరుగురు సభ్యులు.

శ్రీ తెనాలి చంద్రయాచార్యులు ఆధ్వర్యాన జిల్లాలోని గ్రామాలలో విషయ సేకరణ సంఘాల స్థాపనకు పాదయాత్ర ప్రారంభోత్సవం జరుపబడింది. (మ. వి.)

"మలేరియా నిర్మూలనకు డాక్టర్లు ఇతోధికంగా శ్రద్ధవహించాలి"

శ్రీకాకుళం, ఆగస్టు 27:— శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన డాక్టర్ల సమావేశంలో, జిల్లాలో మలేరియావ్యాధి నిర్మూలనకు ప్రతి డాక్టరు హెచ్చుగా కృషిచేయాలని విజ్ఞప్తి చేయబడింది. సమావేశానికి డిప్యూటీ డైరెక్టరు (రీజనల్ కోఆర్డినేటింగ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్) హాజరయ్యారు.

డిప్యూటీ డైరెక్టర్, జోనల్ ఆఫీసర్ డాక్టర్ మహంతి, యూనిట్‌ఆఫీసర్ డా. శ్రీరాములుతో బయలుదేరి ఏజెన్సీ ప్రాంతంలో అనేక గ్రామాలు సందర్శించి మలేరియావ్యాధుల నిర్మూలనకు చర్చలు జరిపారు. (మ. వి.)

శ్రీ వాసిరాజు సీతారామయ్య జన్మదినోత్సవం

చీరాల, ఆగస్టు 27:— ఇక్కడకు 12 మైళ్ళలో వున్న పరుచూరులో శనివారం సాయంత్రం ప్రసిద్ధ సంగీత విద్వాంసులు, హరికథాకథన నిపుణులు శ్రీ వాసిరాజు సీతారామయ్య 52 వ జన్మదినోత్సవం గానకళాసరస్వతీ సమాజంపక్షాన ఘనంగా జరుపబడింది.

శ్రీయుతులు బృందావనం రంగాచార్యులు, ఇక్కుర్తి కోదండరామయ్య, పెంజెంద్ర పార్వతీలింగం మాట్లాడారు. శ్రీ కోవ సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షతవహించారు. (మ. వి.)

కవి పండిత గాయక ఘనసన్మానసభ

పిఠాపురంలో

పిఠాపురం, ఆగస్టు 27:— పిఠాపురంలోని కిర్లంపూడి షుగర్ మిల్సు సిబ్బంది కార్మికుల యూనియన్ ఆధ్వర్యాన వారి కార్యాలయ ఆవరణలో గణపతి పూజోత్సవ సందర్భంగా స్థానిక కవి, పండిత, గాయక సన్మానసభ జరిగింది.

సభకు సంఘాధ్యక్షులు శ్రీ మాడభూషి భావనాచార్యులు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు తమ తొలి పలుకులో యిలా అన్నారు: ''పిఠాపురం అనేక శతాబ్దాలుగా కవి, పండిత, గాయక, కళాకారులకు నెలవై యున్నది. ఇది ప్రజాతంత్రయుగము. కాన, ప్రజాసంస్థలే కళాకారులను సత్కరించి, సాంస్కృతిక కాంతులను ప్రజలపరం చేయ్యాలి. ఈ సదుద్దేశ్యంతో చంద్రుని కొక నూలుపోగు భాతిగా యీ సన్మానసభను మా కార్మికసంఘం ఏర్పాటుచేసింది. ఈ సంప్రదాయాల నన్నిటిని ప్రజా సంస్థలు, చేపట్టాలని నేను మనవి చేస్తున్నాను.''

సభను ప్రారంభిస్తూ, కాంగ్రెసు నాయకులు డాక్టరు తణికెళ్ల సత్యనారాయణమూర్తి యిలా అన్నారు:

''ఈ కవి పండిత గాయక పరిషత్తును చూస్తుంటే దసరా ఉత్సవాలకు పిఠాపురం సంస్థానంలో జరిగే పరిషత్తులు జ్ఞప్తికి వస్తున్నాయి. ఈ సత్సంప్రదాయం అవిచ్ఛిన్నంగా ముందుకు సాగాలి అని యీ సభను ప్రారంభిస్తున్నాను.''

సన్మానితులను, సదస్యులకు అధ్యక్షులు శ్రీ భావనాచారి పరిచయం చేశారు.

శ్రీ వేదుల సూర్యనారాయణశాస్త్రి వేదోక్తంగా ఆశీర్వదించారు.

శ్రీ వన్నాల మల్లికార్జున దీక్షితులు తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ ఇలాఅన్నారు:

'' ఈ సత్కార స్వరూపము యీ మహా సంకల్పము, ఎంతో ఉత్కృష్టమైనది. పంచదార మిల్లు కార్మిక సంస్థవారు ఇంత మాధుర్యధురీణులై విద్యలపట్ల సంభావితులై ప్రదర్శించిన యీ సహృదయత చిరకాలము వర్ధిల్లు గాక అని కోరుతున్నాను.''

శ్రీ రావూరి లక్ష్మీనారాయణశాస్త్రి (అచ్చన్నగారు) వేదపండితులకు, శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రికి, కవులు శ్రీ అల్లంరాజు రంగనాయకులు, చిప్పాడ, రామ్మూర్తి ఉస్మాన్‌షా, దాసరి లక్ష్మణ కవి, శ్రీ బాలాంత్రపు వెంకట్రావులకు సన్మానం జరిగింది.

తదనంతరం శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి తమకు జరిగిన సన్మానమునకు కృతజ్ఞత తెలియజేస్తూ ఇలా చెప్పారు.

''నేను మీలో ఒకణ్ణి, నేను గాయకుణ్ణి కాని, పండితుణ్ణిగాని కాను. ఏవో కథలు, వ్యాసాలు వ్రాసుకొనేవాణ్ణి. అందులోనూ హాస్యరసంగా వ్రాసేవాణ్ణి. వారచవలు కొందరు చాలా గొప్పవని అన్నారు. కొందరుపెదవివిరచారు. ఏమైనా రచయిత కాలంచేస్తేనే తప్ప రచనలు బ్రతికేదీ లేనిదీ తేలదన్న శ్రీ బెర్నార్డ్‌షా సూక్తి నిజం. ఈనాడు మీరు జరిపిన సత్కారం ఎంతో మహత్కార్యం. రాజావారు తలపెట్టి ఎంతో ఉత్కృష్టంగా జరిపించిన విద్వద్గోష్ఠులను జ్ఞాపకం చేశారు. యీవాడు. యీ ఉద్యమం జయప్రదంగా కొనసాగాలని కోరుతున్నాను''.

సన్మానితులు శ్రీ అవంత్స సోమసుందర్‌ని సదస్యులకు అధ్యక్షులు పరిచయంచేస్తూ ఇలా అన్నారు:

''సుమారు 20 సంవత్సరాల నుంచి కవిత్వంవ్రాస్తూ శ్రీశ్రీ స్థాపించిన నవమానవోద్యమ కవితా పరంపరలో ప్రముఖస్థానం అలంకరించి, అటు కవితారంగంలోనూ, ఇటు రాజకీయరంగంలోనూ, సేవచేస్తున్న కవి సైనికుడు శ్రీసోమసుందర్. వీరి వజ్రాయుధం, కాహళివంటి అనేక కావ్యాలు చిరకాలం కవిని బ్రతికించగలిగిన చేవ కలవి.

సన్మానం అందుకొని, శ్రీ సోమసుందర్, యిలా కృతజ్ఞత వెల్లడించారు. ''ఈ సన్మానం నా జీవిత చరిత్రలో చిరస్మరణీయ స్వర్ణఘట్టంగా నేను భావిస్తాను''.

గాయకులు, సంగీతవిద్వాంసులు శ్రీ వేదునూరి కృష్ణమూర్తి, రేగిళ్ళ సుబ్బారావు, తమ్మరాడ సత్యనారాయణ శాస్త్రిగార్లకు కూడా సన్మానం జరిగింది. సంగీత విద్వాంసుల అందరి తరుపున శ్రీ రేగెళ్ళ సుబ్బారావు కృతజ్ఞత ప్రకటించారు.

సన్మానితులు శ్రీ మల్యాల సత్యనారాయణ గారు తమ కృతజ్ఞతను సంస్కృతంలో చెప్పారు.

సన్మానితులందరికీ చందనదాంబూలాదులు, ఇద్దరు శాలువలు సమర్పించబడ్డాయి.

శ్రీ వల్లూరు బలరామరాజు మృతి

రేపల్లె, ఆగస్టు 27:— శ్రీ వల్లూరు బలరామరాజు కొంతకాలంనుంచి అస్వస్థతగావుండి 23 వ తేదీన యిక్కడ స్వర్గస్థులయినారు. ఈయన జాతీయోద్యమంలో జైలుకు వెళ్లారు. ఈయనవయస్సు 50 ఏళ్లు. ఈయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగపిల్లవాడు వున్నారు. (మ. వి.)

ఆరోగ్యానికి బలానికి జీవశక్తికి
బాలాజీ బ్రాండ్
మైదా సూజి అట్టా
వాడండి.
తయారుచేయువారు:
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్సు (పి) లిమిటెడ్,
తాడేపల్లి.


ప్రతి కట్ మరియు సెక్షనులో దొరుకుతుంది.
ఫైలును కొనేటప్పుడు ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.
పనివాళ్ళ ఉపయోగించే పరికరాల మీద ఆధారపడివుంటుంది.
జె. కె. ఇంజనీర్స్ ఫైల్సు ఈ నాడు భారతదేశంలో అత్యంత సమగ్రమైన అనేక రకాల ఇంజనీర్స్ ఫైల్సు తయారు చేస్తున్నారు. ఉత్కృష్టమైన దిగుమతి చేసిన ఉక్కుతో తయారు చేసిన, సన్‌ఫ్లవర్ బ్రాండ్ జె. కె. ఫైల్సు చాలా నాణ్యమైనవి.
ప్రతి ఒక్క పనికి ఒక ప్రత్యేకమైన జె. కె. ఫైలు.
A J.K. product
జె. కె. ఇంజనీర్స్ ఫైల్సు
జె. కె. బిల్డింగ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.
సెల్లింగ్ ఏజంట్లు: మెసర్స్ హిందూస్థాన్ జనరల్ ఏజన్సీస్, 5/16, పాతపోస్టు ఆఫీసురోడ్డు, కోయంబత్తూరు.

భవిష్యత్తులోని సవాళ్లను ఎదుర్కొనడానికి అతణ్ణి సమర్థునిగా చేయండి
ఆమె తన బిడ్డకు ఇచ్చిన జీవితమనే బహుమానములో కాదు, ఆ బిడ్డ భవిష్యత్తులోని సవాళ్లని ఎదుర్కొనే సమర్థత కోసం ఇతర బహుమతులను ఇవ్వాలి. ఆలోచనాపరులైన ప్రతి తల్లికి తెలుసును. ఆమె ఆ బిడ్డయొక్క పెరుగుదల అభివృద్ధులను అదృష్టానికి వదలి వేయజాలదు. సర్వసాధారణమైన ఇతర పోషకాలుగాక ముఖ్యంగా కావలసినవి—దృఢమైన పెరుగుదలకు, అంటువ్యాధులనుండి నిరోధకానికి, మంచి కంటి చూపుకి ఎ విటమిను మరియు గట్టి పండ్లకి, బలమైన ఎముకలకు డి విటమిను.
అడమిన్, ద్రవముగాను లేక క్యాప్సూల్ రూపములోను, ఈ ఎ. డి విటమినులను సరియైన నిష్పత్తిలో కలిగియున్నది. ఈ విటమినుల దైనిక అవశ్యకతను అపేక్షితముగా పొందుటకు 10 నయా పైసల కన్న తక్కువే ఖర్చు అగును.
Adamin
అడమిన్
ద్రవము మరియు క్యాప్సూల్స్
ఎ, డి విటమినుల దోహదకారులు
ద్రవము 15 ml, 40 ml, 125 ml లలో ఉంచబడినది
క్యాప్సూల్స్ 25, 50, 100 లగా ఉంచబడినవి.
గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కాలికట్-1.
విటమిను నూనెల ఉత్పత్తిలో ప్రథములు. (కేరళ ప్రభుత్వపు ఒక సంస్థ)
SISTAS-GOF-423

ఫిలిప్స్
మైక్రోఫోన్
ఏంప్లిఫైయర్
లౌడ్‌స్పీకర్


స్వాభావికంగా, స్వచ్ఛంగా వినిపించును
ఇబ్బంది లేకుండా పనిచేయును
చాలా తక్కువ కరెంటు తీసుకొనును
దీనికయ్యే ఖర్చు చాలా తక్కువ
ఫిలిప్స్ డీలరునో లేక ఫిలిప్స్ ఆఫీసుకో వెళ్ళి
వివరాలు తెలుసుకోండి
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ కలకత్తా • బొంబాయి • మద్రాసు • ఢిల్లీ • కాన్పూరు • పాట్నా • బెంగుళూరు

డేలైట్
భారత దేశమందు ఫ్లోరెసెంట్ ఫిక్స్చర్స్ మరియు బల్లాస్ట్సుకు ప్రఖ్యాత నామము
ది ప్రీమియర్ లైటింగ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
కువేరి బిల్డింగ్, 348/852, అబ్దుల్ రహమాన్ స్ట్రీట్, బొంబాయి-3.
ఏజంటు: శంకర ఎలెక్ట్రిక్ స్టోర్సు. 31, మహాత్మాగాంధీ రోడ్డు, సికింద్రాబాద్



కాశ్మీర్ ప్రజలపై భారత, పాకిస్తాన్ ప్రజలకు హక్కు లేదట

శ్రీ రాజాజీ వింత వ్యాఖ్య

మద్రాసు, ఆగస్టు 28:— కాశ్మీర్ ప్రజల భవిష్యత్తును తేల్చివేసే అధికారం భారత, పాకిస్తాన్ ప్రజలకు లేదని తాను విశ్వసిస్తున్నానని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి నిన్న ప్రకటించారు. స్వరాజ్య పత్రికలో వ్రాసిన ఒక వ్యాసంలో 'కాశ్మీర్ ప్రజలు ఇటీవల వరకు ఒక స్వతంత్ర పరిపాలకుని క్రింద జీవించారని, భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలలో దేని క్రింద వారు వుండలేదని' ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ రాజాజీ 'స్వతహాగా' వేర్పాటు ధోరణులు గల వ్యక్తి అని పార్లమెంటులో ఖాదిల్కార్ చేసిన వ్యాఖ్యను ప్రస్తావించి, నిరంకుశత్వాన్ని వ్యతిరేకించడం తన లక్షణమని, కేవలం పశుబలంతో ఇతరులపై ఆధిపత్యాన్ని సంపాదించాలన్న విధానానికి తాను వ్యతిరేకుడనని వ్యాఖ్యానించారు.

పార్టీసేవ నిమిత్తం పదవుల పరిత్యాగం

అధికారం నిమిత్తం కాంగ్రెసువారు చేస్తున్నారని రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, ఆగస్టు 28:— పార్టీ సేవ నిమిత్తం మంత్రిపదవులను కొందరు కాంగ్రెస్ వారు విసర్జించడం, భవిష్యత్తులో ఎక్కువ అధికారాలను సంపాదించడానికేనని, కాంగ్రెస్ సంస్థ పునీతంచేయడానికి దీనికి ఎట్టిసంబంధం లేదని స్వతంత్రపార్టీనాయకుడు శ్రీ రాజగోపాలాచారి నిన్న వ్యాఖ్యానించారు.

అధికార పదవులను నిర్వహించిన వారెవ్వరూ ప్రజలవిశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్‌సంస్థలో పనిచేయడానికై తమపదవులను ఆయాచితంగా విసర్జించడం జరుగదని 'స్వరాజ్య' పత్రికలో వ్రాసిన వ్యాసంలో శ్రీ రాజగోపాలాచారి స్పష్టం చేశారు. దేశాన్ని, రాజకీయపార్టీలను పట్టి పీడిస్తున్న 'రోగాల' నివారణకు అధికారపదవుల విసర్జన మార్గంకాదని చెపుతూ శ్రీ రాజగోపాలాచారి యింకా యిలా అన్నారు:

"అధికారంలో వున్నపార్టీ' ప్రభుత్వంకలసి తమచేతుల్లో అదనంగావున్న అధికారాన్ని విసర్జించాలి. ప్రస్తుతం పదవులు లభించగలవని ఆశిస్తున్నవారుమాత్రమే కాంగ్రెస్‌లోవుంటున్నారు. వీరికి కాంగ్రెస్ రాజకీయాలలో, పరిపాలనలో నమ్మకంలేదు. అందుచేతనే ఉన్నతస్థాయిలో కూడా కాంగ్రెస్‌లో ముఠాలు, విభేదాలువున్నాయి. ఇటీవల జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ బలహీనత స్పష్టమయింది.

ఢిల్లీకి రాష్ట్రమంత్రి శ్రీ బలరామిరెడ్డి పయనం

హైదరాబాద్, ఆగస్టు 28 :— కేంద్ర వ్యవసాయ పరిశోధన సంస్థ సలహాసంఘం సమావేశంలో పాల్గొనే నిమిత్తం రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు ఢిల్లీ వెళ్లారు.

బురాస్ (లూయిసియానా), ఆగస్టు 27:— న్యూఆర్లియన్స్‌బిషప్ ఉత్తరువుపై క్రిందటి సంవత్సరం జాతివిచక్షణ రద్దుచెయ్యబడిన యిక్కడి కేధలిక్ పాఠశాలలో నిన్నరాత్రి ఒక బాంబు ప్రేలడం ఫలితంగా ఒకతరగతిగది ధ్వంసమైనదట.

ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులలో సీట్లు

1965-66 కి నాలుగు వేలకు పైగా అదనంగా లభించే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 29:—

ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులలో 1965-66 కి నాలుగువేల మందికి పైగా అదనంగా విద్యార్థులకు ప్రవేశంకలుగజేయడానికి వీలు కలుగుతుందని కేంద్ర శాస్త్ర పరిశోధనశాఖ మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నిన్న ఆ శాఖ పార్లమెంటరీ సలహాసంఘం సభలో తెలియజేశారని తెలుస్తున్నది.

1962—63లో ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులలో 17,070మంది విద్యార్థులను చేర్చుకోడానికి అవకాశం ఉంది. 1965—66కి 21,165 మందివిద్యార్థులను చేర్చుకోడానికి వీలు ఏర్పడగలదని భావిస్తున్నటుల మంత్రి తెలియజేశారు.

అత్యవసరపరిస్థితిలో కొత్తగా ఇంజనీరింగ్ కళాశాలలను ప్రారంభించడం కష్టం. నిర్ణయించిన కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలలో సీట్ల సంఖ్యను హెచ్చించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వివరించారని తెలుస్తున్నది.

సైన్స్ గ్రాడ్యుయేట్లకు ప్రత్యేక మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులు ప్రారంభించడంద్వారా మరికొన్ని సీట్లు లభించగలవన్నారు. ఈ కార్యక్రమాలను అమలుపరచినందున తృతీయ ప్రణాళికకు నిర్ణయించిన ఇరవై వేల సీట్లలక్ష్యానికి మించి సాధించగలమనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తంచేశారు.

అత్యవసర పరిస్థితితొలగి, ఇంతక్రితం మంజూరైన కొత్త కళాశాలలను ప్రారంభిస్తే 22,720మంది విద్యార్థులకు ప్రవేశం కలుగజేయడానికి అవకాశం కలుగ గలదని మంత్రి పేర్కొన్నారు.

ఇక డిప్లమాస్థాయిలో 231 పాలీ టెక్నిక్ సంస్థ లున్నాయనీ, 1962—63లో 30,830 మందిని ప్రవేశపెట్టుకోడానికివీలున్నదనీ, ఈసంఖ్య 1965—66 కి నిర్ణయించిన లక్ష్యం యాభై వేలకు హెచ్చగలదనీ మంత్రి పేర్కొన్నారు.

పౌర సమైక్యత

హైదరాబాద్, ఆగస్టు 28:— తూర్పు గోదావరిజిల్లా, తుని మునిసిపాలిటీలో సభ్యులు ఇరవైమంది సమైక్యంగా వ్యవహరిస్తున్నామనీ, వ్యతిరేక వర్గం లేదనీ, అందరూ సంయుక్తంగా ప్రకటించారు. రాష్ట్రప్రభుత్వ ఆశయానికి తగినరీతిని మునిసిపాలిటీ వ్యవహరిస్తున్నదని వీరు పేర్కొన్నారు.

కర్నూలు-హైదరాబాద్ నగరాలమధ్య ఆర్.టి.సి.బస్సులు

హైదరాబాద్, ఆగస్టు 28 :— సెప్టెంబరు 1 నుంచి కర్నూలు, హైదరాబాద్‌ల మధ్య సరాసరి బస్సులను నడపాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ నిర్ణయించింది.

ఈ బస్సులు జడ్‌చర్ల, బిజనపూర్, వనపర్తి, పెబ్బేరులు మీదుగా నడుస్తాయి.

ఇండియా వైదేశిక విధానం

మారాలని జనరల్ కరియప్ప సూచన

హైదరాబాద్, ఆగస్టు 29 :— కొన్ని మిత్ర దేశాలతో కలియడానికి వీలుగా తగిన ఏర్పాట్లు చేసుకునేందుకు ఇండియా వైదేశిక విధానంలో మార్పులు చేయవలసిందిగా భారత మాజీ సర్వసేనాని జనరల్ కరియప్ప నిన్న యిక్కడ సూచించారు.

"రిట్జ్" హోటలులో ఏర్పాటుచేసిన రోటరీ క్లబ్ సమావేశంలో జనరల్ కరియప్ప ప్రసంగించారు. లడక్‌లోను, ఉత్తర సరిహద్దులోను అపజయాలు సంభవించినప్పటికీ భారతసైనికులు చైనాదళాలను వీరోచితంగా ఎదుర్కొని పోరాడారని పేర్కొన్నారు.

భారతరక్షణ దళాలను మరింత పటిష్ఠవంతం చేయాలనీ, కనీసం పదిహేను లక్షలవరకు మన సైనికబలం ఉండాలనీ, చైనాకు ఇరవై అయిదు లక్షల సైనికబలం, మూడుకోట్ల మేరకు పౌరరక్షణబలం ఉన్నదని జనరల్ కరియప్ప వివరించారు. పెద్దవిమానదళం చైనాకు ఉన్నదనీ, ఈ బలం ప్రథమ శ్రేణికి చెందుతుందనీ, రష్యా, బ్రిటన్ తరువాత చైనాకు చెప్పుకోతగినంత వైమానికబలం ఉన్నదని జనరల్ విశదం చేశారు.

కమ్యూనిస్టుల వైఖరిని ఆయన విమర్శించారు. రక్షణనిధికి విరివిగా కమ్యూనిస్టులు విరాళాలు యివ్వాలనీ, ఉత్పత్తిని అభివృద్ధిచేయడానికి వారు తోడ్పడాలనీ, జనరల్ కరియప్ప సూచించారు.

ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుని అవినీతిని నిర్మూలించాలని ఆయన పేర్కొన్నారు.

ఈసారి ఇండియాపై చైనా దాడిచేస్తే వెనుకకు తరిమివేయడానికి భారతీయులు సన్నద్ధులై ఉండాలని జనరల్ కరియప్ప విశదంచేశారు.

రోటేరియన్ ప్రెసిడెంట్ శ్రీ తారాపోర్ జనరల్ కరియప్పకు స్వాగతం చెప్పారు.

రోటేరియన్ సత్యదేవ్ అభినందనలు తెలిపారు.

జనరల్ కరియప్ప నిన్నరాత్రి విమానంలో ఢిల్లీకి బయలుదేరారు.

అయూబ్ బ్రిటన్ పర్యటన వాయిదా

కరాచి, ఆగస్టు 28 :— పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ బ్రిటన్ పర్యటన కార్యక్రమాన్ని ప్రస్తుతానికి విరమించుకున్నారని పార్లమెంటు స్పీకర్ మౌల్వీ తమిజుద్దీన్‌ఖాన్ మృతి ఫలితంగా పర్యటనను వాయిదా వేసుకున్నారని అధికారరీత్యా ప్రకటించబడింది.

అక్టోబరు నెలలో బ్రిటన్‌ను దర్శించాలని శ్రీ ఆయూబ్‌ఖాన్ నిర్ణయించుకున్నారు. కాని, ప్రస్తుతం వాయిదా పడినందున వచ్చే సంవత్సరం పర్యటనతేదీ నిర్ణయించగలరు.

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 29:—

వెండి 1 కిలోగ్రాం	235—00
" చిల్లర 10 గ్రాములు	[illegible]—40

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	80—00
సుపీరియర్	83—00
వేరుశనగనూనె ఎక్స్ట్రా మిల్లులో	
మద్రాసు గోడవును వద్ద	188—50
తిరువొత్తూరు ఆముదము ఎక్స్‌పెలర్	
మద్రాసు గోడవున్	143—00
కొబ్బరినూనె	[illegible]
[illegible]	51—50
వేరుశనగ కేక్	31—75

సారిడన్ 'రోష్'
నొప్పిని పోగొట్టును, సేదదేర్చును, నవోత్సాహమును కలిగించును
సారిడన్ నొప్పులనుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా స్వస్థత కలిగించును. పంటినొప్పి, తలనొప్పి, ఒంటినొప్పి, జ్వర చిహ్నములు, మామూలు అస్వస్థతలకు సారిడన్ వేసుకోండి. పెద్దవారికి 1 బిళ్ల; పిల్లలకు ¼ నుండి ½ బిళ్ల వరకు.
'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు : వాల్టాస్ లిమిటెడ్
ఒకే సారిడన్ బిళ్ళ చాలును
ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు
SWT-VT-479





సోవియట్ డీజెల్ ట్రాక్టర్ శ్రేణికి ఒక ముఖ్యమైన చేర్పు
BYELARUS 50 H.P.
సరికొత్త మాడెల్ ఎంటిజడ్ 50 పిఎల్
ఉపయోగకరమైన అనేక నూతనాంశములు కలిగియున్నది
సోవియట్ టెక్నీషియన్లు గడించిన అనుభవసంపత్తిమీద, సాధించిన విజయాలమీద ఆధారపడి నిర్మించబడిన ఈ ట్రాక్టరు మిక్కిలి విశ్వసనీయమైనది. పొదుపుగా పనిచేసేది. వాడుటచేత భారతదేశపు వ్యవసాయానికీ, పారిశ్రామిక పనులకూ బ్రహ్మాండంగా తోడ్పడగలదు.
ఎస్‌టిసి చే నిర్ణయింపబడిన ధర కలకత్తావద్ద, రు. 11,264/- ● స్టాకులవద్ద లభించగలదు.
డి. టి. 28, 28 హెచ్. పి.
డి టి. 14 బి, 14 హెచ్. పి. కూడ లభిస్తున్నవి
అమ్మకం తర్వాత సర్వీసుకు, విడిభాగాలకు, మొబైల్ వర్కుషాపుకు తూర్పు ఇండియా & ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజంటయిన దిగువవారిని కలుసుకొనండి
భారత్ ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్
టవర్‌హౌస్, చౌరింఘీస్క్వేర్, కలకత్తా-1.
తంతి. BHARATSEED ● సెంట్రల్ వర్కుషాపు: 8 బి. టి. రోడ్డు, బెల్ఘేరియా, 24 పరగణాలు (పశ్చిమ బెంగాల్).
డిస్ట్రిబ్యూటర్లు:
నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్
ప్రకాశం రోడ్డు, విజయవాడ
సోవియట్ డీజెల్ ట్రాక్టర్లు
V/O TRAKTOROEXPORT MOSCOW, U.S.S.R.

Printed and Published by S. V. SWAMY B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

Regd. No. A-4

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, CHITTOOR.

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య 802593

SIMULTANEOUSLY PUBLISHED FROM CHITTOOR & VIJAYAWADA

చక్కెరకై చిక్కులు-కారణాలు అనేకం

చిత్తూరు, ఆగస్టు 30–ఇతర ప్రాంతాలకన్నా నగరికి ఇస్తున్న చక్కెర కోటా చాలా తక్కువై అయినందువలన ఇక్కడ చక్కెర కరువు ఏర్పడుతున్నదంటున్నారు. ఈ చక్కెర కోటాల పంపకం రకరకాలుగా జరుగుతున్నది. పలుకుబడినిబట్టి కొన్ని జరుగుతున్నవంటారు. చక్కెర కోటాలు సకాలంలో టోకు వర్తకులకు అందడంలేదట. చిల్లర వర్తకులు చక్కెర పంపకంలో ఆలస్యాలు జరుపుతున్నారు. (మ. వి.)

ప్రావిడెంట్ ఫండ్ పెంచే సంకల్పం

ఢిల్లీ, ఆగస్టు 30– కర్మాగారాలలో కంట్రాక్టు కార్మికులను నియమించే పద్ధతిని రద్దుచేయటానికీ, ప్రావిడెంటు ఫండును 12 శాతానికి పెంచటానికీ ప్రభుత్వం సంకల్పించిందని కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ పట్టాభిరామన్ లోక్‌సభలో చెప్పారు. కంట్రాక్టు కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ వసతి కల్పించే బిల్లును లోక్‌సభ ఆమోదించింది.

సంపుటి: 26 — సంచిక: 238 ★ చిత్తూరు: శనివారం 31-8-1963 ★ 6 పేజీలు — వెల: 8 న. పై. (విమానం ద్వారా 11 న. పై.)

"సహకారశాఖలో రాజకీయ పెత్తందారీ ప్రమేయం ఇక లేదు"

మంత్రి శ్రీ డే వివరణ

ప్రభుత్వోద్యోగుల జోక్యం కూడా తగ్గించివేస్తున్నారట

ఢిల్లీ, ఆగస్టు 30— "దేశంలోని సహకార ఉద్యమం యావత్తూ నేడు ప్రభుత్వ రాజకీయ పెత్తందారీ ఉద్యోగుల బారినుండి పూర్తిగా విముక్తమయింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం కూడా ఈ శాఖలో ఇక తగ్గించి వేస్తున్నాము" అని కేంద్ర సహకార శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే నేడు రాజ్యసభలో హామీ యిచ్చారు.

గత పుష్కరకాలంలో సహకార ఉద్యమం చాలా పురోగమించి ప్రముఖమైన అభివృద్ధిని సాధించినట్లు డే వివరించారు.

సోషలిస్టు సంఘ నిర్మాణ పథకానికి అనుగుణంగా సహకార ఉద్యమాన్ని అభివృద్ధి పరచగల సూచనలు చేసే నిమిత్తం ఒక పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ప్రతిపాదనపై జరుగుతున్న చర్చలో కలుగజేసుకొని శ్రీ డే పరిస్థితులను వివరించిన మీదట, శ్రీ రెడ్డి తన ప్రతిపాదనను ఉపసంహరించుకున్నారు.

ప్రతిపాదన పఠితులలో పెక్కుమంది ఆమోదం లభించినా, సహకారోద్యమ విధాన ... [illegible] ... పార్లమెంటు సభ్యులు కూడ ఉన్నారు. 4వ ప్రణాళిక లక్ష్యాల దృష్ట్యా ఇంతవరకూ వీరి సిఫార్సులపై ఎట్టి నిర్ణయాలూ ప్రభుత్వం తీసుకోలేదు. ఉభయసభల సభ్యుల అభిప్రాయాలు ప్రకటించే అవకాశం కల్పించకుండా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోదు కూడా!" అని శ్రీ డే హామీ యిచ్చారు.

సోషలిస్టు సంఘ నిర్మాణ లక్ష్యం సాగాలంటే సహకార సంస్థలను బలపరచి వృద్ధిపరచాలనీ, రాజకీయ పెత్తనదారులు, ప్రభుత్వ ఉద్యోగులు సంఘాలను గుత్తగా తమ ఆధీనాలలోకి తెచ్చుకోవడంలో అవినీతి చాల పెరిగిపోతుందనీ, ... ఎక్కువ ... చేయటమే కాకుండా ... [illegible] ... 1960–1961 ...

(మిగత 2 వ పేజీలో)

భారత దేశంలో కార్ల ఉత్పత్తి

తక్కువ కాబట్టి ధరలు ఎక్కువ

ఢిల్లీ, ఆగస్టు 30— భారతదేశంలో కార్ల ఉత్పత్తి తక్కువ కాబట్టి, ధరలు ఎక్కువ అని మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్‌సభలో చెప్పారు.

బ్రిటన్‌లో తయారుచేసే 'మారిస్' కారు కంటే, భారతదేశంలో తయారుచేసే 'అంబాసిడర్' కారు ధర ఎందువలన ఎక్కువగా ఉంది అని శ్రీ హరిశ్చంద్ర హెడా అడగగా, మంత్రి ఇంకా ఇట్లా చెప్పారు:— బ్రిటన్‌లో ఉత్పత్తి అధికం. ఎక్కువగా ఉత్పత్తి చేస్తే, ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి.

శ్రీ త్యాగీ:— మనదేశంలో తక్కువ ఉత్పత్తికి కారణం ఏమి?

మంత్రి:— ఉత్పత్తికి కావలసిన పరికరాలను దిగుమతి చేసుకొనటానికి, విదేశీధనం లభించటం లేదు. 'అంబాసిడర్' కారు ఉత్పత్తిలో 73.91 శాతం భాగాలు మనదేశంలో తయారవుతున్నవే. ఈ ఏడాదిలోపల 90 శాతం స్వదేశీ భాగాలు ఉంటాయని ఆశిస్తున్నారు. ఈ కారు ఉత్పత్తిలో వచ్చే లాభం కొన్ని వందలు మాత్రమే. కంపెనీ వారు ధరలు పెంచటానికి వీలులేదు. ధరల స్థితిని ప్రభుత్వం పరిశీలిస్తుంది. గత ఐదు ఏళ్ళలో ధరలను పెరగనీయలేదు. ఖర్చు కలిసి రావాలంటే కనీసం లక్షకార్లనైనా ఉత్పత్తి చేస్తూ ఉండాలి. గత సంవత్సరం మారిస్ కారు రు. 10800... [illegible]

... నంలో శ్రీనగర్‌కు బయలుదేరిన నేపాల్ రాజు శ్రీ మహేంద్ర, రాణి శ్రీమతి రత్న ఈ మధ్య ... [illegible] ... ప్రయాణానుకూలం కాని వాతావరణం ఏర్పడింది.

కామరాజ్ పథకానికి అర్థాలు తీయడం తప్పు

-ప్రధాని నెహ్రూ వివరణ

ఢిల్లీ, ఆగస్టు 30— కామరాజ్ పథకం క్రింద కాంగ్రెస్ అగ్రనాయకులు రాజీనామా ఇవ్వడం ఒక ఆదర్శాన్ని నెలకొల్పి పార్టీకి అధికార వ్యామోహం లేదని నిరూపించినట్లు ప్రధాని నెహ్రూ నిన్న పార్లమెంటు కాంగ్రెస్ పక్ష సమావేశంలో చెప్పినట్లు తెలిసింది.

పదవులనుండి నిష్క్రమిస్తున్న 6 గురు కేంద్ర మంత్రులను అభినందించడంకోసం ఏర్పాటుచేసిన కాంగ్రెస్‌పక్ష సర్వసభ్య సమావేశంలో ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, మంత్రివర్గంలో విభేదాలు కారణంగా మంత్రులు రాజీనామా ఇచ్చారనే సూచనలను ఖండించారు. కామరాజ్ పథకానికి కొందరు అర్థాలు తీయడానికి ప్రయత్నిస్తున్నారని, కాని ఇది తప్పు అని పేర్కొన్నారు.

మంత్రులు ప్రభుత్వంనుండి నిష్క్రమించినప్పటికీ పార్లమెంటు సభ్యులుగా ఉంటారు. వాస్తవానికి వారు మరింత ప్రసిద్ధులు అవుతారు. వారి సలహా ఎల్లప్పుడు తనకు లభించగలదని ... ప్రధాని చెప్పారు.

నిష్క్రమిస్తున్న మంత్రులను అభినందిస్తూ కాంగ్రెస్ పక్షం ఒక తీర్మానం ఆమోదించింది. పార్టీ ఉపనాయకుడు శ్రీ సురేంద్ర మోహన్ ఘోష్ తీర్మానం ప్రతిపాదించగా మరొక ఉపనాయకుడు శ్రీ హెచ్. సి. దాసప్ప బలపరిచారు. కామరాజ్ పథకం, తర్వాత తీసుకున్న చర్యలు పార్టీ క్రమశిక్షణకు జవసత్వాలను చాటుతున్నవని తీర్మానంలో పేర్కొన్నారు. సంస్థను పునర్వ్యవస్థీకరించి దృఢతరం చేసేందుకు కాంగ్రెస్ కార్యవర్గం తీసుకున్న చర్యలకు హృదయపూర్వకమైన మద్దతు కూడా ప్రకటించారు.

రాజీనామాల అవసరం

సమరత నేర్పు కలిగిన సహచరులు నిష్క్రమించడంవల్ల తప్పకుండా కొన్ని చిక్కులు ఏర్పడగలవని శ్రీ నెహ్రూ చెప్పారట. కాని ప్రముఖ నాయకులు ఆదర్శం నెలకొల్పి కామరాజ్ పథకాన్ని పటిష్ఠంగా అమలు జరపడం కోసం రాజీనామా ఇవ్వడం అవసరమైనట్లు వివరించారు. వాస్తవానికి వారు సంస్థను దృఢతరంచేసే గొప్ప బాధ్యత వహిస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వంలోని ఇతరులు ఇతోధిక బాధ్యతలు వహించవలసి ఉన్నది.

కామరాజ్ పథకం యావన్మంది కాంగ్రెస్ వారికి వర్తిస్తుంది. ముఠాలను ముగించవలసిన సమయం వచ్చింది. సంస్థను దృఢపరిచేనిమిత్తం రాష్ట్రాలలోని కాంగ్రెస్‌వాదుల మధ్య అన్ని తగాదా...

(మిగత 2 వ పేజీలో)

సమితికి భారత ప్రతినిధులు

ఇద్దరు ముఖ్యుల తొలగింపు: మెహతాకు సభ్యత్వ సూచన

(ఆంధ్రప్రభ రాజకీయ విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 30— ఐక్యరాజ్యసమితి మరుసటి సమావేశానికి హాజరయ్యే భారత ప్రతినిధివర్గ సభ్యుల జాబితాలో అనేక ముఖ్యమార్పులు చేశారు.

లోగడ నిర్ణయించిన శ్రీ జి. ఎస్. పథక్ (రాజ్యసభ సభ్యుడు)ను, కాశ్మీర్ విద్యాశాఖ మంత్రి శ్రీ జి. ఎం. సాదిక్‌ను ప్రతినిధివర్గంనుండి ఉపసంహరిస్తున్నారు. వారి స్థానాలలో శ్రీ ఎస్. ఎస్. మోరే (లోక్‌సభ సభ్యుడు) శ్రీ ఎం. ఆర్. షెర్వానీ (రాజ్యసభ సభ్యుడు)ని నియమిస్తున్నట్లు తెలుస్తున్నది.

... విజయలక్ష్మి ... అభ్యర్థన మీద ప్రతినిధి సభ్యత్వం అంగీకరించవలసిందని శ్రీ అశోక్ మెహతాను కోరుతున్నారు. శ్రీ మెహతా ... ఎదురుచూస్తున్నారు.

... అంగీకరించిన ఏడుగు ప్రతినిధి వర్గం ... శ్రీమతి విజయలక్ష్మి (నాయకురాలు), ... (సమితిలో భారత శాశ్వత ప్రతినిధి), శ్రీ ఎస్. ఎస్. మోరే, శ్రీ ఎం. ఆర్. షెర్వానీ, శ్రీ అశోక్ మెహతా సభ్యులుగానుంటారు. ఐదుగురు ప్రత్యామ్నాయ ప్రతినిధులు అధికారులుగా ఉంటారని తెలుస్తున్నది. లోగడ శ్రీ కృష్ణమీనన్ నాయకత్వం క్రింద వెళ్ళిన ప్రతినిధి వర్గాల లాగ ఈ దఫా సలహాదారులు బహుశా ఉండకపోవచ్చు.

శ్రీ పథక్, శ్రీ సాదిక్ ఉపసంహరణకు ప్రాధాన్యం యిస్తున్నారు. శ్రీ పథక్‌ను కేంద్రంలో మంత్రిగా నియమిస్తారని భావిస్తున్నారు. శ్రీ సాదిక్ బక్షీ గులాం మహమ్మద్ బదులు కాశ్మీర్ ప్రధాని అవుతారని తెలుస్తున్నది.

కాని ఇతర కారణాలు కూడా ఉన్నవి. సమితిలో కాశ్మీర్ సమస్య చర్చకు వస్తుందనే భావంతో వారు ఇద్దరిని ప్రధానంగా ప్రతినిధులుగా నిర్ణయించారు. వారు ఇప్పుడు దేశంలో అవసరం కావచ్చుననే భావంతో వారిని సమితికి పంపరాదని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

భవితవ్యానికి పునాది

ప్రణాళికలపై మంత్రి సంతృప్తి

ఢిల్లీ, ఆగస్టు 30—గత 12 సంవత్సరాలలో ప్రణాళికా కార్యక్రమాలక్రింద 'గణనీయమైన' అభివృద్ధినే సాధించామనీ, భవితవ్యానికి మంచి పునాది ఏర్పడినదనీ ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా పార్లమెంటు సలహా సంఘ సమావేశంలో మాట్లాడుతూ సంతృప్తిని ప్రకటించారు.

మరి 10 సంవత్సరాలలో ఆర్థిక సమానత్వాన్ని మరింత సాధించవచ్చునీ, జీవన ప్రమాణాలను కనీస స్థాయికి పెంచవచ్చునీ మంత్రి అన్నారు.

ప్రణాళికల మంత్రి పదవిని పరిత్యజించనున్న శ్రీ నందాను దేశ ఆర్థిక పరిస్థితిపై ఒక ప్రకటన చేయవలసినదిగా సలహా సంఘ సభ్యులు అభ్యర్థించినమీదట మంత్రి పైవిధంగా అన్నారు. మంత్రి తమపై నమ్మకాన్ని ప్రకటించి అనేక విషయాలను తెలియజేసినందుకు సభ్యులు సంతృప్తిని ప్రకటించారు.

బొకారో కర్మాగారానికి అమెరికా సహాయం

అవకాశాలు మరింత తగ్గుదల

వాషింగ్టన్, ఆగస్టు 30— భారతదేశంలో బొకారో ఉక్కు కర్మాగార స్థాపనకై సహాయాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నిధులనుంచి సహాయం చేసే విషయమై ఇపుడు నిర్ణయించడానికి అమెరికా సిద్ధంగా లేదని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అమెరికా ప్రతినిధి శ్రీ డేవిడ్ బెల్ ప్రకటించారు.

పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు జవాబులిస్తూ "వారు (అమెరికా కాంగ్రెసు సభ్యులు) చాలా మంచివారని ఎప్పుడూ అనుకోకండి. బొకారో కర్మాగారం మరీ పెద్దదవడంవల్ల, ప్రభుత్వ రంగంలో స్థాపించాలని భారతదేశం నిర్ణయించడం వల్ల సహాయం చేసే ప్రతిపత్తం ఆమోదించడానికి కాంగ్రెసు (అమెరికా పార్లమెంటు) సభ్యులు వెనకాడుతున్నారు. శ్రీ బ్రూంఫీల్డ్ సవరణను కాంగ్రెసు ఆమోదించడాన్నిబట్టే కాంగ్రెసు అభిప్రాయాలు తెలుసుకోవచ్చును" అని శ్రీ బెల్ వివరించారు.

పాకిస్తాన్ జాతీయులు ఐదుగురి అరెస్టు

కలకత్తా, ఆగస్టు 30— తగిన ప్రయాణ అనుమతి పత్రాలు లేకుండా భారత భూభాగంలో ప్రవేశించిన పాకిస్తాన్ జాతీయులు ఐదుగురిని సరిహద్దు గ్రామం హరిదాస్‌పూర్‌లో అరెస్టు చేశారు.

మంత్రుల రాజీనామాకూ ప్రభుత్వ విధానాలకూ సంబంధం లేదు

కాంగ్రెసు తలపెట్టిన అసాధారణచర్య అని లోక్‌సభలో శ్రీ నెహ్రూ వివరణ

శాఖల మార్పులపై కొద్దిరోజులలో నిర్ణయాలు

ఢిల్లీ, ఆగస్టు 30— కేంద్ర మంత్రిమండలినుంచి ఆరుగురు మంత్రులు రాజీనామా ఇవ్వటం ప్రభుత్వ విధానాలకు సంబంధించిన చర్య కాదనీ, ఒక అసాధారణ పరిస్థితిలో వారు రాజీనామాలు చేసినారనీ, కాంగ్రెసు పక్షం అనేక అసాధారణ చర్యలకు అలవాటుపడినదనీ శ్రీ నెహ్రూ లోక్‌సభలో చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా వివిధశాఖల నిర్వహణకు ఏర్పాట్లు చేయటం జరుగుతున్నదనీ, కొత్త శాఖలు స్వీకరించిన వారు పాతశాఖలనుకూడా నిర్వహిస్తూ ఉంటారనీ, కొద్దిరోజులు చూసి, కొత్త ఏర్పాట్లు ఏవైనా చేయవలసిఉంటే చేస్తాను అనీ కూడా ప్రధాని చెప్పారు.

ఆచార్య ఎన్. జి. రంగా: విశ్వాసరాహిత్య తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్ రాజీనామా చేయాలని కమ్యూనిస్టు సభ్యులు అడిగినారు గాని, అంతవరకూ ప్రధాని అమలు చేస్తున్నారా?

శ్రీ నెహ్రూ: కమ్యూనిస్టుల విమర్శ నాకు చాలా బాధ కలిగించింది. ఈ ఇద్దరినీ ప్రత్యేకించి వారు విమర్శించటం అనుచితం. మామూలుగానో అవిశ్వాస తీర్మానాలపై జరిగేచర్చలలో, విధానాలను గురించి విమర్శిస్తారుగానీ, వ్యక్తులను గురించి విమర్శించరు. ఈ ఇద్దరు మంత్రులకూ సంబంధించినంతవరకూ, వారు అనుసరించినవి ప్రభుత్వ విధానాలు. అందువలన వీరి రాజీనామాలను ఆమోదించవలసినదిగా నేను రాష్ట్రపతికి సిఫార్సుచేయటంలో విశ్వాసరాహిత్యానికి సంబంధించిన ప్రసక్తి లేదు—పైగా మంత్రులంపైన ఈ సభవారికి విశ్వాసం ఉన్నట్లు స్పష్టం కావటం ప్రభుత్వానికి మరింత బలం.

(మిగత 2 వ పేజీలో)

చైనాకు బ్రిటన్ అమ్మే విమానాలు సైనికులకు పనికిరావట

గోర్ బూత్ ప్రకటన: పెకింగ్‌కు ఆయుధాలు సరఫరా చేయము- అని స్పష్టీకరణ

మద్రాసు, ఆగస్టు 30— చైనాకు బ్రిటన్ ఎప్పుడూ కూడా ఆయుధసామగ్రి సరఫరా చేయలేదనీ, ఇకముందు కూడా సరఫరా చేసేది లేదనీ, భారత-చైనా సరిహద్దు వివాదంలో భారతదేశ శ్రేయస్సునే బ్రిటన్ కోరుతున్నదనీ బ్రిటన్ హైకమీషనర్ శ్రీ పాల్‌గోర్ బూత్ నిన్న ఇక్కడ స్పష్టీకరించారు.

బ్రిటన్ నుంచీ శ్రీ గోర్‌బూత్ మొన్న తిరిగి వచ్చారు. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇంకా ఇట్లా అన్నారు: "అత్యవసర పరిస్థితికి ముందు చైనాతో వాణిజ్యంలో భారతదేశం ఎటువంటి పరిమితులు పెట్టుకొనలేదు కాని బ్రిటన్ కొన్ని పరిమితులు విధించినది. ఆ పరిమితులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

"శాంతికి సంబంధించిన సరుకుల విషయంలో మాత్రమే చైనాతో బ్రిటన్ వాణిజ్య సంబంధాలు పెట్టుకున్నది. చైనా విదేశీ ద్రవ్యపరిస్థితి దెబ్బతినడంతో ఈ కొద్దిపాటి వర్తకం కూడా గత సంవత్సరంలో మరీ తగ్గిపోయింది.

"చైనాకు బ్రిటన్ ఆయుధాలు సరఫరా చేయదు. భారతదేశాన్ని చైనా ఎదుర్కొన్నప్పటినుంచీ భారతదేశంపైనే మా సానుభూతి ఎక్కువయినది. చైనాతో బ్రిటన్ వాణిజ్య సంబంధాలు ఏ సమయంలో అయినాసరే భారతదేశ వివక్షరమైన ప్రభావం చూపే పక్షంలో మేము (బ్రిటన్) తీవ్రంగా పరిశీలించి తగుచర్యలు తీసుకొంటాము.

"చైనాకు బ్రిటన్ వైకౌంట్ విమానాల అమ్మకానికి ఒప్పందం భారతదేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించకముందు ఎప్పుడో కుదిరినది. విమానాలను సరిహద్దుకు చైనా సేనల చేరవేతకు ఉపయోగించకుండా షరతు ఉంటుంది. అసలివి సైనికుల ఉపయోగానికి పనికి రావు."

ప్రశ్న: భారతదేశానికి ఏ సహాయం కావాలన్నా ఇస్తామని చైనా దాడి చేసినప్పుడు బ్రిటన్ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఇప్పుడూ ఉన్నదా లేక సవరించారా?

శ్రీ గోర్ బూత్: బ్రిటన్ శక్తి మేరకు సహాయం చేసేట్లు సవరణ జరిగినది. ఆసియా-ఆఫ్రికా...

(మిగతా 2 వ పేజీలో)

చిత్రజగత్తు!



"మరీ.... యీ చైనావాళ్ళ అల్లరి యెక్కువయింది పిన్నిగారూ..."

"'ఏంచేస్తాం'. చిన్నపిల్లలు! కన్నుకొ[illegible] కష్టపడుంటా"

రాష్ట్రాలలో కొత్త నాయకుల ఎన్నిక

పదవీవిరమణ చేస్తున్నవారి అభ్యర్థులు నెగ్గే సూచన

ఆంధ్రప్రభ ప్రతినిధి

ఢిల్లీ, ఆగస్టు 30— పదవినుండి విరమిస్తున్న 6 గురు ముఖ్య మంత్రులు, వారి స్థానాలకు కొత్తనాయకుల ఎన్నికల్లో ఎక్కువగా తమ పలుకుబడి ఉపయోగించకలుగుతారు.

కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ నిర్ణయించే కొత్త నాయకులు పోటీ లేకుండా ఎన్నిక అయ్యే వీలున్నది.

ఉత్తర ప్రదేశ్‌లో కూడా తను నిర్ణయించే అభ్యర్థి నాయకుడుగా ఎన్నిక అయ్యేందుకు శ్రీ సి. బి. గుప్తాకు తగిన బలం ఉన్నది.

బీహారులో వెనుకబడిన తరగతుల అభ్యర్థిని బలపరచాలని ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద్ ఝా అభిప్రాయం. వాస్తవానికి మంత్రివర్గంలోని ఇద్దరి మధ్య ఎవరో ఒకరిని కొత్త నాయకుడుగా నిర్ణయించాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారట. వారిలో ఒకరు హరిజనుడు.

మధ్యప్రదేశ్‌లో డాక్టర్ కట్జూ, శ్రీ డి. పి. మిశ్రా మధ్య ఒకరు కొత్త ముఖ్యమంత్రి అయ్యే సూచనలు కనుపిస్తున్నవి. కాని నేటిముఖ్యమంత్రి శ్రీ మండ్లోయ్, శ్రీ ... [illegible] ... బలపరచ వచ్చునని తెలుస్తున్నది.

నిరాయుధీకరణ సమావేశం వాయిదా

సమితి సమావేశానంతరం పునఃప్రారంభం

జెనీవా, ఆగస్టు 30—సెప్టెంబరు 17న ప్రారంభం కానున్న సమితి సర్వసభ్య మండలి సమావేశంలో నిరాయుధీకరణ చర్చలను జరపడానికి వీలు కల్పించే నిమిత్తం 17 దేశాల నిరాయుధీకరణ సమావేశాన్ని నిన్నటినుండి వాయిదావేయడం జరిగింది.

ఈ సమావేశాన్ని పునఃప్రారంభించే విషయమై ఈ సమావేశం ఉమ్మడి అధ్యక్షులైన రష్యా అమెరికాల ప్రతినిధులు సంప్రదింపులు జరుపుతారు. అయితే సమితి సర్వసభ్య మండలి సమావేశం ముగిసిన తరువాత వారం రోజుల లోపుగానే ఈ నిరాయుధీకరణ సమావేశం పునఃప్రారంభమవుతుందని తెలుస్తోంది.

తపతి గొహామా నదుల పొంగు

సూరత్, ఆగస్టు 30—తపతీనది ఇంకా పొంగుతున్నది. నిన్న రాత్రి 10—30 కు నీటి మట్టం 82.5 అడుగుల వరకూ పెరిగింది. ప్రమాదమట్టానికి కిక రెండున్నర అడుగులు మాత్రం ఉన్నవి. ఉద్యోగులు జాగ్రత్తపడుతున్నారు.

నిన్న ఒక్కరోజే నీటిమట్టం ఐదున్నర అడుగులు పెరిగింది.

నీటిమట్టం 85 అడుగులకు పెరుగుతే హోప్ వంతెనపై రాకపోకలు నిలిచిపోతాయి.

పాట్నా: కోశినది పొంగుతున్నదికానీ, గొహామా నది పొంగు ఎక్కువౌతున్నది.

గొహామా వరద నీరుతో బొదాయ్, చిక్న మధ్య 6 మైళ్ళ ప్రాంతం పెద్ద చెరువుగా మారిపోయింది. పలు గ్రామాలలో ... ఉన్నాయి. రైళ్ళ రాకపోకలకు ఆటంకం కలిగింది.

కడపజిల్లాలో అబ్కారీ వేలాలద్వారా రాబడి

ఇప్పటికి నెలకు రూ. 28,582: రాయచోటికి ప్రథమస్థానం

ఆంధ్రప్రభ ప్రతినిధి

కడప, ఆగస్టు 30— జిల్లాలో 234 సీరా దుకాణాలలో 225 దుకాణాలను మూడురోజుల పాటు కలెక్టరు పరసనల్ అసిస్టెంటు శ్రీ భూషణం వేలంవేశారు. 800 మంది వచ్చి వేలం పాడారు. ఈ దుకాణాలద్వారా నెలకు రూ. 28582 లభిస్తుంది. వేలంలో పాల్గొన్నవారు కట్టిన స్టాంపు రుసుంద్వారా రూ. 1500 లభించింది. జిల్లాలోని 9 తాలూకాలలోనూ రాయచోటి తాలూకా నుంచి నెలకు రూ. 9585 లభిస్తున్నది. కనిష్ఠ ఆదాయం ఇస్తున్న తాలూకా ప్రొద్దుటూరు—నెలకు రూ. 342 మాత్రమే.

నిన్న వేలంలో అమ్ముడుపోని దుకాణాలు ... [illegible] ... ఉన్నాయి:—ప్రొద్దుటూరు పట్టణం, వేంపల్లె, చిట్వేలి, వెంకటరాజుపల్లె. వేలం పాడిన ధనం కాక, ఈ అబ్కారీ వ్యాపారులు ప్రతినెల్లకూ రూ. 6.52 ఒక పన్ను, 52 నయాపైసలు మరొక పన్ను చెల్లించాలి. ఇవి చెల్లింపుపట్టి ఉంటాయి. వేలం పాడిన దుకాణాలలో గరిష్ఠ ధనానికి అమ్మకం అయిన దుకాణం రూ. 1800—కనిష్ఠ ధనం రూ. 6. కొన్ని దుకాణాల వేలం అయిపోయినా, వేలందారు ... వాటి అమ్మకాన్ని ఖరారు చేయలేదు. వీటికి తిరా పెద్ద ఫలం ... [illegible]

మరక పడకూడదు...చెడగొట్ట కూడదు!

కాలుచుండే సిగరెట్‌ను ఏ కర్ర సామాను మీదనూ వేయకుండుట, లేదా ఏ శృంగారముగ నున్న బల్లమీదనైనా నొక్కి ఆర్పకుండుట ఆవశ్యకమైన మర్యాద. యాష్‌ట్రే దగ్గరుంచుకోండి. మీరు బల్లమీద కాలిన ఆనవాళ్లు గాని లేక చలవరాతి పీటమీద మచ్చలుగాని కలిగించకుండా వుండగలరు.

ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా



ప్రత్యేక పంపిణీదారులు: గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి 58.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప ...

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మదరాసు-17

కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీ తాటిబెల్లం సహకార పరిషత్తు లిమిటెడ్

(రెం. న. 909)

విజయవాడ (ఆంధ్రప్రదేశ్)

ఈ దిగువ చూపబడిన ఉద్యోగములకు అర్హత కలిగినవారు తమ దరఖాస్తులను నిర్ణయించిన ఫారములో 10—9—1963 తేదీలోగా పై చిరునామాకు పంపవలెను.

1. ఉద్యోగంపేరు: సీనియర్ పాంగర్ ఇన్‌స్పెక్టర్లు. జీతం: రు. 130-5-150-7½—200—10—250. కావలసినవారు: 5.
2. పాంగర్ ఇన్‌స్పెక్టర్లు. జీతం 100—4—120—5—135. కావలసినవారు 12.

పై ఉద్యోగములకు దరఖాస్తులు చేయు అభ్యర్థులు వార్ధా, దహాను, పసలూరులోగల ఏ శిక్షణాలయములోగాని, ఉడిపి, ఇండోరు, సిడదవోలు, మలవల్లిలోగల తాటిబెల్లం పైలయి సెంటర్లలోగాని శిక్షణ పొందినవారై యుండవలెను. తాటిబెల్లం సహకార సంస్థలలోగాని, తాటిబెల్లం పరిశ్రమలోగాని పనిచేసినవారై యుండవలెను. దరఖాస్తు చేసిన అభ్యర్థులు పరీక్షల, ఇంటర్వ్యూలకు తమస్వంత ఖర్చులపై నిర్ణీత ప్రదేశమునకు రావలెను. అభ్యర్థులందరు తెలుగుభాష బాగా వచ్చినవారై యుండవలెను. అభ్యర్థులు తాటిబెల్లం, తాటిపంచదార చేయుటలో మూడుసంవత్సరములు అనుభవం కలిగి యుండవలెను. కనీసం ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసై యుండవలెను. వరుసగా మూడు సంవత్సరములపైగా తాటిబెల్లం పరిశ్రమలో అనుభవము కలిగియున్నవారి విషయములో విద్యార్హతను, వయఃపరిమితిని తొలగించుటను గురించి ఆలోచించబడును.

ఎం.ఎస్.ఎం.డి. కమ్రుద్దీన్,
డిప్యూటీ రిజిస్ట్రారు—సెక్రటరీ.

గమనిక : దరఖాస్తు ఫారములకు అయిదు రూపాయలు పై చిరునామాకు పంపినచో పొందగలరు. తదితర వివరములకు తమ ఆ [illegible] పోస్టు కవరును పంపవలెను.

గోర్‌బాత్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

లో కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకొన్న దేశాలకు కూడా సహాయం చేస్తామని బ్రిటన్ మాట ఇచ్చినది.

"కాశ్మీర్ సమస్యను భారతదేశం పాకిస్తాన్‌లు ప్రతిష్ఠ—సమతా దృక్పథంతో పరిష్కరించుకోవాలని బ్రిటన్ కోరుతున్నది. భవిష్యత్తులో ఈ రెండు పొరుగు దేశాల భద్రతకూ కూడా ఈ పరిష్కారం అవసరం. సంప్రదింపులు కొనసాగడానికి మార్గాన్ని నిరాటంకం చేసుకోవాలి.

"భారతదేశం, పాకిస్తాన్‌లు రెండూ బ్రిటన్‌కు మిత్రదేశాలు. కామన్వెల్త్‌లో సభ్య దేశాలు. వీటిమధ్య విభేదాలు ఉండటం కాక కామన్వెల్త్‌ను కూడా బలహీనపరుస్తుంది" అని హైకమీషనర్ హెచ్చరించారు.

కామన్వెల్త్‌ను గురించి ప్రస్తావిస్తూ ఈ సమాఖ్య ప్రపంచానికి చాలా మంచి చేస్తున్నదన్నారు. ఈ సమాఖ్యను రద్దు చేయడం ప్రపంచానికి ద్రోహం చేసినట్లేనని, వివిధ జాతులు, సంస్కృతులు గల దేశాలను ఒక బృందం దగ్గరకు చేర్చిన సంస్థ ప్రపంచంలో ఇది ఒక్కటేనని శ్రీ గోర్‌బాత్ తెలిపారు.

"కొన్ని చిక్కులు అభిప్రాయభేదాలు సంభవించినప్పటికీ మొత్తమీంద జాతి విచ్ఛిన్నతవంటి కొన్ని సమస్యలపై కసికట్టుగా నిలిచాయి. మానవ హక్కులపై మొక్కవోని విశ్వాసాన్ని ప్రకటించాయి. పుత్తి, సంప్రదాయాలు, రాజకీయ రంగాలలో సమష్టి కృషిచేసి కామన్వెల్త్ సభ్య దేశాలేకాక ప్రపంచానికి కూడా మేలు చేకూర్చాయి. ఇందుకు బ్రిటన్‌లో ఇటీవల జరిగిన కామన్వెల్త్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమ్మేళనం ఒక ఉదాహరణ" అని హైకమీషనర్ వివరించారు.

ఆగ్నేయాసియాలో పరిస్థితులు స్థిరపడితే మలయాసియా నిర్మాణం శాంతియుతంగా త్వరలో జరుగుతుందని శ్రీ గోర్‌బాత్ ఆశాభావం వెలిబుచ్చారు.

బ్రిటన్‌లో భారత రాష్ట్రపతి పర్యటన, భారతదేశంలో ఉత్సవ కళాకారుల పర్యటన [illegible] ఏడింబరో కళా సమ్మేళనం ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత పటిష్టం చేశాయి.

రష్యా-పాకిస్తాన్ వాణిజ్యం

కోటి రూపాయలసరకు మార్పిడికి ఒడంబడిక

కరాచీ, ఆగస్టు 30— కోటి రూపాయల విలువకు సరకులను పరస్పరం మార్పిడి చేసుకొనేందుకు, సోవియట్ రష్యా పాకిస్తాన్‌లు నేడొక ఒడంబడికపై సంతకాలు చేసినారు.

కమ్యూనిస్టు దేశాలతో వాణిజ్యం పెంచుకోవాలని పాకిస్తాన్ ఇటీవల అవలంబించిన విధానానికి అనుగుణంగానే ఈ ఒడంబడిక జరిగింది.

ఉభయ దేశాలు ఒడంబడికపై చేసిన సంయుక్త ప్రకటనలో పాకిస్తాన్ పశ్చిమ రైల్వే. రైల్వే మార్గానికి పట్టాల క్రింద స్లీపర్లను 50 లక్షల విలువకు రష్యా పాకిస్తాన్‌కు [illegible]. అంత విలువకు రష్యాకు [illegible] తర్వార [illegible] తారు.

శోభకృతునామ సంవత్సరం
భాద్రపద శుద్ధ ద్వాదశి
1963 ఆగస్టు 31, శనివారం
శుద్ధ ద్వాదశి: తె.వ. 5—29 గం. వరకు
పూర్వాషాఢ: ఉ. 7—40 గం. ల వరకు
వర్జ్యం: ప. 3—51 ల 5—29 వరకు

ఆంధ్రప్రభ

1963 ఆగస్టు 31, శనివారం

వీడరాని అనుబంధం

భారతదేశానికి అతిథులుగా విచ్చేసిన నేపాల్ రాజదంపతులకు న్యూఢిల్లీలో జరిగిన స్వాగత సత్కారాల వార్తలు పరిశీలించిచూస్తే, ఈ ఉభయ దేశాలమధ్య యిటీవల పెంపొందిన అపోహలు పూర్తిగా పటాపంచలై పోయాయనీ, దృఢతరమైన సఖ్యానుబంధం యికమీద ఎట్టి అవరోధం లేకుండా వృద్ధి పొందగలదనీ నిస్సంకోచంగా మనం విశ్వసించవచ్చు.

భారత రాష్ట్రపతి నేపాల్ రాజుకు చేసిన విందు సందర్భంలోనేమి, నేపాల్‌రాజు భారత రాష్ట్రపతికి చేసిన విందు సందర్భంలోనేమి ఉభయత్రా వెల్లడించబడిన ఆశయాలూ, అభిప్రాయాలూ యీ విశ్వాసానికెంతో బలం పూరిస్తున్నాయి. ఒక పెద్ద పీడకలలోంచి మేల్కొన్నట్టుగా ఉన్నది యీనాటి పరిస్థితి.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పేర్కొన్నట్టు ప్రాదేశికంగా, చారిత్రికంగా, సాంస్కృతికంగా, యింకా ఎన్నో విధాలుగా భారత-నేపాల్ దేశాలకు వీడరాని అనుబంధం ఉన్నది. ఎల్లకాలానికీ యిది యిలా కొనసాగిపోవలసినదే. దీనికి భిన్నంగా జరగడం ఉభయదేశాలకూకూడా హానికరమే. ఇది గుర్తించగలిగిననాడు యే అపోహలూ చిరకాలం గూడుకట్టుకొని యిరు దేశాలలోనూ ఒండొంటికి దూరం చెయ్యజాలవు.

సఖ్యానుబంధాన్ని పెంపొందించుకోవలసిన రాజ్యాలు ఒండొంటి ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్పించుకోరాదన్నమాట యథార్థమే. నేపాల్ ఆంతరంగిక వ్యవహారాల్లో భారతదేశం ఎన్నడూ ఆలా జోక్యం కల్పించుకోలేదు. కాని, అవాంతర పరిస్థితులు కొన్ని లేనిపోని అపోహలను నేపాల్‌రాజుకు కలిగించాయి. ఇప్పుడా పరిస్థితులు అంతరించిపోవడంతో ఆ అపోహలుకూడా అంతర్థానమైనాయి. నేపాల్‌రాజు స్తిమిత చిత్తంతో తన దేశక్షేమం విచారించుకొని, భారతదేశంతో పెంపొందించుకోవలసిన వీడరాని అనుబంధంపట్ల అత్యంతాసక్తుడు కాగలిగాడు.

అపోహలను తలెత్తకుండా చెయ్యడానికి భారతప్రభుత్వం కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి కృషిచేసింది. సరిహద్దులో చైనా మహోపద్రవకరంగా పరిణమించి కూర్చున్నతరుణంలో మిత్రరాజ్యమైన నేపాల్‌కు చిత్తవిక్షేపం కలిగించే అపోహలకు తావివ్వడం భారతదేశానికి మాత్రం క్షేమకరమా? దురాక్రమణ వారిభలు యేకోశానా లేని భారతదేశం, —తన స్వాతంత్ర్యంతోపాటు తన పొరుగు రాజ్యపు స్వాతంత్ర్యాన్ని కూడా గౌరవించనేర్చిన భారతదేశం, —విశుద్ధమైన తన ధీరోదాత్తగుణం చేతనే నేపాల్ హృదయాన్ని చూరగొనవలసి ఉంది. ప్రస్తుత సందర్భంలో యీ శుభపరిణామమే యిచట సంఘటిల్లడం గమనించదగింది.

నేపాల్, భారత దేశాల క్షేమాభివృద్ధులకు అవినాభావ సంబంధమున్నదనీ, చైనా విస్తరణం భారతదేశంతోపాటు నేపాలుకు కూడా అత్యంతోపద్రవకరమనీ గుర్తించనేరని అవివేకికాదు నేపాల్ రాజు. అట్లని చైనాతో అతడు కయ్యం పెట్టుకోవాలని ఎవ్వరూ అనరు. విదేశ వ్యవహారాల్లో భారతదేశం అవలంబించే అలీన విధానమే నేపాలుకు కూడా అనుసరణీయంకాని, తన అభ్యుదయం మాత్రం, భారతదేశ అభ్యుదయంతోనే పెనవేసుకొని ఉన్నదని అది తన ఆంతర్యంలో గుర్తించకుండా ఉండడానికి వీలులేదు.

నేపాల్‌రాజు తన రాజ్యంలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సంస్కరణల మంచిచెడలతో మనకిప్పుడు ప్రసక్తి లేదు. కాని ఒక విధమైన సంస్కరణోత్సాహంతోనే అత దీకార్యక్రమం చేపట్టాడని చెప్పక తప్పదు. అతడు దేశంలో యిటీవల ప్రవేశపెట్టిన సాంఘిక, ఆర్థిక సంస్కరణలుకూడా అతని చిత్తశుద్ధిని నిరూపిస్తూ ఉన్నవి. నేపాల్ ప్రజకూ, నేపాల్ రాజుకూ గల అనుబంధం ఏ విశిష్టపరిణామాన్ని పొందినా, అది నేపాల్‌కు సంబంధించిన విషయమేకాని మరెవ్వరికీ సంబంధించినది కాదు. భారతదేశం కోదనిగిన దెల్లా తోడి పొరుగురాజ్యంతో వీడరాని సఖ్యానుబంధం.

నేపాల్ ఆర్థికాభివృద్ధికి భారతదేశం ఎన్ని విధాలుగానో సాయపడుతూ ఉన్నది. ఈ కార్యక్రమం మరింత చురుకుగా కొనసాగే సాధనవిధానాలను గురించి ప్రధాని నెహ్రూతో నేపాల్ రాజు యీ సందర్భంలో విపులంగా చర్చించినట్టు తెలుస్తూ ఉన్నది. ఈ విషయంలో భారతదేశం తన శక్తివంచన లేకుండా యథోచితశ్రద్ధతో కృషిచేసి నేపాల్‌కు అన్నివిధాలా సహాయసంపత్తు లందివ్వగలదనడంలో సందేహం లేదు.

సహకార వ్యవసాయ ప్రయోగాత్మక పథకాలు

కడపజిల్లాలో 5 గ్రామాల్లో సేద్య సంఘాల ఏర్పాటు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కడప, ఆగస్టు 30—

ప్రయోగాత్మకంగా సహకార వ్యవసాయ పథకాలను ప్రవేశపెట్టే నిమిత్తం రాష్ట్రప్రభుత్వం కడప జిల్లాను ఎన్నుకొన్నది. ఈ పథకంరీత్యా 1963-64 లో 5 గ్రామాలలో సేద్య సహకార సంఘాలను ఏర్పాటుచేస్తారు. ఈ సంఘాలన్నీ ప్రదర్శన కేంద్రాలుగా పని చేస్తవి.

ఈ ప్రయోగాత్మక పథకాలద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచే నైపుణ్యసంతమైన ఆధునిక విధానాలను ప్రచారం చేయటం జరుగుతుంది. ఈ పథకంపట్ల తృతీయ ప్రణాళికాంతానికి 1, 2 బ్లాకుల్లో 10 సహకార సంఘాలవరకూ ఏర్పడ గలవు.

ప్రస్తుతానికి రాజంపేట తాలూకాలోని తాండూరు గ్రామంలోని చింతకాయలపల్లి గ్రామస్థులు ఒక సమష్టి వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటుచేసుకొని 128 ఎకరాల భూమిని సమష్టిగా 5 ఏండ్లపాటు సాగుచేయడానికి తీర్మానించుకొన్నారు.

ఇదేవిధంగా కడప తాలూకాలోని తిప్పేపల్లి రైతులు ఒక సమష్టి సహకార వ్యవసాయ సంఘంగా ఏర్పడి, వ్యవసాయ ఉత్పత్తి అభివృద్ధి పథకాలను, తదితర కార్యక్రమాలను అమలు జరుపడానికి తమ సమ్మతితెలియజేశారు. ఇంతేగాక కడప సమితి ప్రాంతంలోని పొరుమామిళ్ళ గ్రామస్థులు కూడా సహకార సేద్యాన్ని గురించి సహకారశాఖ ఉద్యోగులకు దరఖాస్తులు చేసుకున్నారు.

సహకార సేద్య సంఘాల ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రాష్ట్ర సహకారశాఖ జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ ఎం. ఎస్. హనుమంతరావు ఇటీవల కడపకువచ్చి, సహకారసేద్య సంఘాల ఏర్పాటుకు సంబంధించిన వీలును పరిశీలించారు. ఈ కార్యక్రమం పట్ల హెచ్చుగా ఆసక్తి చూపుతున్న రైతులతో చర్చలు జరిపారు. ఇంతేకాక ఆహారధాన్యాల ఉత్పత్తికి సంబంధించిన గ్రామదాన సర్వోదయ సహకార సంఘాలను ఏర్పాటుచేస్తున్న మైదుకూరులోని నవ నిర్మాణ సమితి ప్రతినిధులు శ్రీ వీరబ్రహ్మంతో కూడా చర్చలు సాగించారు.

కడపజిల్లాలో గ్రామదానం క్రింద 512 గ్రామాలను దానం చేయటం జరిగింది. ఈ గ్రామదానాలవల్ల 53 ఎకరాల భూమి లభ్యమైనది. ఈ గ్రామాలలోని భూములను సాగుకొనికి తీసుకురావడానికి కేంద్ర సహకార, సమాజ వికాసశాఖ వారు గ్రామదాన సర్వోదయ సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ 3 లక్షలు ధన సహాయం చేశారు. ఈ సంఘము సత్వరం తీసుకోవలసిన చర్యలను గురించి శ్రీ ఎం. ఎస్. హనుమంతరావు సూచనలు చేశారు. ఇంతకుపూర్వం కడపజిల్లాలో 11 గ్రామదాన సర్వోదయ సహకార సంఘాలు ఉండేవి. ప్రస్తుతం ఈ సంఘాల సంఖ్య 43కు పెరిగింది. 1963 సెప్టెంబరు ఆఖరుకల్లా 100 సంఘాలను ఏర్పాటు చేయాలని మైదుకూరు గ్రామ సర్వోదయ సంఘ కార్యకర్తలు కృషిచేస్తున్నారు. ఈ సంఘాల వాటా ధనం క్రింద సమితులు ధన సహాయం చేయాలనీ, దానివల్ల పై సేద్య సంఘాలు సహకార బ్యాంకుల ద్వారా సత్వకాలిక ఋణాలు తీసుకోవడానికి వీలుంటుందనీ పలువురు సూచనలు చేశారు.

రాయవరం గ్రామంలోని బంజరు భూమిలో సహకార వ్యవసాయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వం తీర్మానించుకున్నది. ఈ సంఘ ఏర్పాటుకై జిల్లా కలెక్టర్ తన సన్నాహాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది.

కడపజిల్లాలో సహకార వ్యవసాయ ఉద్యమం త్వరగా బలపడి, హెచ్చుమంది సన్నకారు రైతులకు సభ్యత్వం లభ్యంకాగలదని ఆశించడం జరుగుతున్నది.

శ్రీ హనుమంతరావు వివిధసహకార సంఘాలు సహకారశాఖ ఉద్యోగులు, జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిపారు.

శ్రీ డే వివరణ

(1 వ పేజీ తరువాయి)

మధ్య ఎలా పెరిగిందీ వివరించారు. వివిధ రంగాలలో [illegible] ఉత్సాహం కల్పించింది [illegible] మార్కెట్ ఉత్సాహం కల్పగ దని అన్నారు. సహకార సభ్యులలో నూటికి 60 మంది రైతులేననీ, వీరిలో చెరకు పండించేవారు నూటికి 17 వంతులకుపైగా సభ్యులుగా ఉన్నారనీ వివరించారు.

చక్కెర సహకార సంఘాలలో 57 [illegible] లకు ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి [illegible] వీటిలో 40 సంఘాలు ఇప్పుడు [illegible] పని, మరొక 20 సంఘాలకు కూడా ప్రభుత్వం లైసెన్సులిచ్చి, దేశంలో చక్కెర ఉత్పత్తిని పెంచదలచిందని శ్రీ డే వివరించారు.

అన్ని రంగాలలో కూడా సహకార ఉద్యమ ప్రణాళికా లక్ష్యాలు దాదాపు సాధించినట్లు శ్రీ డే వివరిస్తూ, తృతీయ ప్రణాళిక లక్ష్యాల దృష్ట్యా చూచుకుంటే, సహకార ఉద్యమ లక్ష్య సాధనలో ప్రశస్తంగానే పనిచేసినట్లు విదితం కాగలదని తాను ఆశిస్తున్నట్లు శ్రీ డే వివరించారు.

సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాలను, పెట్టుబడులను ఇప్పించటానికి ఇతోధికంగా ప్రయత్నాలు జరుగుతవని వివరిస్తూ, "అయితే దేశమంతటా ఒకేరేటు ఎప్పీపై ఋణాలిప్పించటం మాత్రం ఆచరణసాధ్యం కాదు" అని ఖండించారు.

దేశంలో రసాయనిక ఎరువుల కర్మాగారాలు

అమెరికా డచ్ ప్రభుత్వాల సాంకేతిక సహాయం

ఢిల్లీ, ఆగస్టు 30— భారతదేశంలో నూతనంగా స్థాపించ తలపెట్టిన రసాయనిక ఎరువుల కర్మాగారాలకు అమెరికా, డచ్ దేశాలు సాంకేతిక సహాయం చేయటానికి సమ్మతించినవని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్‌సభలో తెలియజేశారు.

గోవాలో ఒక రసాయనిక ఎరువుల కర్మాగారాన్ని స్థాపించాలని యోచిస్తున్నట్లు మంత్రి అన్నారు.

శ్రీ పి. పి. బారువా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తుతూ మంత్రి ఈ క్రిందివిధంగా అన్నారు:— కొత్తగూడెం, విశాఖపట్నంలలో నూతనంగా స్థాపించనున్న కర్మాగారాలు తప్ప మిగతా అన్ని ప్రభుత్వ రసాయనిక కర్మాగారాలు తృతీయ ప్రణాళికా కాలంలో ఉత్పత్తి ప్రారంభించనున్నవి. పై రెండు ప్రాజెక్టులు 4వ ప్రణాళిక ప్రథమ సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభించవచ్చు.

ఇందుకు తోడుగా మరికొన్ని రసాయనిక ఎరువుల కర్మాగారాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అభిలషిస్తున్నది. మధ్యప్రదేశ్‌లో స్థాపించ తలపెట్టిన రసాయనిక ఎరువుల కర్మాగారానికి ఒక వ్యాపార సంస్థకు లైసెన్సు మంజూరు చేశాము. కానీ ఈ లైసెన్సు తిరిగి రద్దుచేసి, ప్రభుత్వం పై కర్మాగారాన్ని స్థాపించాలని అభిప్రాయపడుతున్నది.

దుర్గాపూర్‌లో స్థాపించతలపెట్టిన ఎరువుల కర్మాగారం తమవల్ల కాదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలియజేస్తే, ఈ కర్మాగారాన్ని భారత రసాయనిక ఎరువుల మండలి చేపట్టాలని కోరింది.

ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ కర్మాగారానికి సంబంధించిన స్థల సేకరణ కార్యక్రమంలో స్థానిక ప్రజలు సత్యాగ్రహం చేసినందున పనిపూర్తిగా నిలిచిపోయింది. ఈ విషయమై పార్లమెంటు సభ్యులు స్థానిక రైతులను కలుసుకొని నచ్చచెప్పాలని కోరుతున్నాము. ఈ కర్మాగారంలో యూరియా ఎరువు ఉత్పత్తి 1965—66 నుంచి ప్రారంభం కావచ్చునని [illegible] వుంది.

శ్రీ నెహ్రూ వివరణ

(1 వ పేజీ తరువాయి)

ఆచార్య రంగా: ఇదంతా నిరంకుశత్వంగానున్నది.

శ్రీ నెహ్రూ: రంగాగారు తానే సరీ నియంతగా ఆలోచించటానికి అలవాటు పడ్డారు. ఈ రాజీనామాలకు దారితీసిన వ్యవహారాలు అసాధారణమైనవి. ఇటువంటి చర్యకు ఎక్కడా సామ్యాలు లేవు. కొన్ని శాఖలకు శ్రీ నందా, శ్రీ కృష్ణమాచారి, శ్రీ స్వర్ణసింగ్‌లను మంత్రులుగా నియమించటం జరిగింది. ఈ మార్పు రెండు మూడు రోజులలో తెమలు అవుతుంది. రాజీనామాచేసిన మంత్రులలో కొందరు చాలా పెద్దవారు. ప్రభుత్వంలోనూ ఈ సభలోనూ మహనీయులు. వారి రాజీనామా కారణాలు పత్రికలలో వెలువడినాయి. ఆరుగురు రాజీనామా చేసినప్పటికీ, వారు ఈ సభలో ఉంటారు. వారి సలహా సహకారాలు పొందుతూ ఉంటాము.

శ్రీ కామత్ : ఆరుగురు మంత్రులు రాజీనామా చేయటం, వారికి సభవారి విశ్వాసంలేదని ప్రకటించినట్లు అయినది. అందువలన ప్రధానమంత్రి రాజీనామాచేసి, మంత్రివర్గాన్ని తిరిగి ఏర్పాటు చేసుకొనటం మంచిది. రాజ్యాంగం 75వ అధికరణంలోని రెండవ, మూడవ అంశాలలోని ప్రకారం, మంత్రులు రాష్ట్రపతికి ఇష్టమున్నన్నాళ్ళూ ఉంటారు—ప్రధానికి ఇష్టమున్నన్నాళ్ళూ కాదు. పైగా వీరి రాజీనామాలను గురించి ముందుగా కాంగ్రెసు కార్యవర్గంలో ప్రకటించటం అనుచితం. అందువల్ల ప్రధాని మంత్రిమండలి అందరూ రాజీనామా చేయాలి.

సభాపతి శ్రీ హుకుంసింగ్: శ్రీ కామత్ చెప్తున్నది సరికాదు. ప్రధానిని రాష్ట్రపతి నియమిస్తారు. ప్రధాని సలహాలపై మంత్రులను రాష్ట్రపతి నియమిస్తారు. ఈ ఆరుగురు మంత్రుల రాజీనామాలనూ ఆమోదించాలని రాష్ట్రపతికి ప్రధాని సిఫార్సు చేశారు. ఆ సిఫార్సును రాష్ట్రపతి ఆమోదించారు. శ్రీ కామత్ చెప్తున్నట్లు దీనిలో రాజ్యాంగ విరుద్ధమేమీ లేదు.

లాపాజ్ (బొలీవియా) ఆగస్టు 30—పశ్చిమ బొలీవియా ఖనిజ సంపద పరిశీలనకై విమానంనుండి ఛాయాచిత్రాలు తీయడానికి బయలుదేరిన సహిత విమానం ఒకటి నిన్న ఎస్‌సిద్దాస్ పర్వతపు పేలుపాటి విమానంలోని వారు కూడు, మరొక ఇంజనీరు ఇద్దరూ చనిపోయారు.

ఉక్కు రేకులకై బ్రిటన్‌తో బేరం

లోక్‌సభలో

శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

ఢిల్లీ, ఆగస్టు 30—బ్రిటన్‌నుండి ఉక్కు రేకులను భారతదేశానికి సరఫరా చేసేందుకు ఆగస్టు 23 న ఒక ఒప్పందం కుదుర్చుకున్నట్టు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

బ్రిటన్‌నుండి మాత్రమే సరుకులు కొనే పద్ధతిలో భారతదేశానికి బ్రిటన్ ఇస్తున్న ఒక ఋణ పథకం క్రింద ఈ ఉక్కు రేకులను కొనుక్కొంటున్నట్లు కూడా మంత్రి వివరించారు.

ద. కొరియా అధ్యక్షుని ఎన్నికల సన్నాహం

సైనిక వేషంత్యజించి మామూలు పౌరుడుగామార్పు

సియోల్, ఆగస్టు 30—దక్షిణ కొరియా సైనిక పాలక సంఘ అధ్యక్షుడు జనరల్ పార్క్ చొంగ్ హీ నేడు సైనిక దుస్తులను అలంకారాలను త్యజించి, అక్టోబరు 15న జరిగే అధ్యక్షుని ఎన్నికలలో సామాన్య పౌరుడుగా, అభ్యర్థిగా నిల్చునిమిత్తం మామూలు పౌరుడుగా మారిపోయాడు.

సైన్యం నుండి వీరి విరమణోత్సవం సియోల్ సైనిక దళ కేంద్రంలో జరిగింది.

రేపు శనివారం నాడు సియోల్‌లో ప్రభుత్వ అధికార పక్షమైన డెమొక్రాటిక్ రిపబ్లికన్ పార్టీ సమావేశం జరుగనున్నది. ఆ పార్టీ తరఫున అధ్యక్ష స్థానానికి అభ్యర్థిగా పార్క్‌ను ఎన్నుకొంటారు.

రాజామహేంద్రాకు ఢిల్లీలో వీడ్కోలు

భారత ఆతిథ్యానికి నేపాల్‌రాజు ప్రశంస

ఢిల్లీ, ఆగస్టు 30— నేపాల్‌రాజు మహేంద్ర, రాణీ రత్నాదేవి, నేడు ఉదయం విమానంలో కాశ్మీర్‌కు తొమ్మిది రోజుల పర్యటనకై బయలుదేరి వెళ్ళేటప్పుడు, రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుసేన్, ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీ, భారత సేనాధిపతిత్రయం, ప్రముఖ ఢిల్లీ పౌరులు, వారిని సాగనంపుతూ విమానాశ్రయంలో ఘనమైన వీడ్కోలు ఇచ్చారు.

రాజా మహేంద్ర విమానంలో బయలుదేరే ముందు ఒక సందేశం యిస్తూ, ఢిల్లీలో తాను చాలా సంతోషంగా గడిపాననీ, భారత ప్రజలు తనకు చూపిన ఆదరం, అనుకిచ్చిన ఆతిథ్యం, నిత్యం తన మనస్సులో పదిలంగా నిలుస్తాయనీ అన్నారు.

భారత నేపాల్ ప్రజల మధ్య నిరంతర స్నేహ సౌహార్ద్రాలు వర్థిల్లాలని తన హృదయపూర్వకమైన ఆకాంక్ష వెలిబుచ్చారు.

రాజా మహేంద్ర తొమ్మిది మంది రక్షక సైనికులు వెంట మోటారు సైకిళ్ళపైనా కార్లలోనూ వస్తూండగా సకిలమేళాలై ఒక పల్లకినుంచి కారులో వచ్చి విమానాశ్రయంలో దిగారు. రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ వారికి ఎదురేగి కరచాలనంచేసి, తన ప్రక్కనున్న ఉపరాష్ట్రపతి జకీర్‌హుసేన్‌ని, ప్రధాని నెహ్రూ, తదితర ప్రముఖులను రాజా మహేంద్రకు పరిచయం చేశారు.

కుశల ప్రశ్నాదివాలం అనంతరం రాజా మహేంద్ర, ప్రక్కనే ఢిల్లీలోని నేపాలీ ప్రజలంతా తమ రాజుకై ఎదురు చూస్తూ కూర్చున్న కూర్చున్న చివరకు వద్దకు వెళ్ళి చేతులు జోడించి నమస్కరిస్తూ, వారి నమస్కారాలను అందుకొన్నారు. కొందరు పౌరులు పుష్పహారాలను, పుష్పగుచ్ఛాలను రాజుకు సమర్పించారు.

నేపాల్ భారత జాతీయ గీతాలాపనల మధ్య భారత సైన్యత్రయం అర్పించిన సైనిక వందనం స్వీకరించారు.

మహారాజతన బృందంతో విమానంలోకి ఎక్కగానే ఆయనకు వందనం మాత్రంగా 21 ఫిరంగులు పేల్చారు. నేపాల్‌రాజు బృందం ఎక్కిన డకోటా విమానం శ్రీనగర్ వెళ్తున్నది.

మహేంద్రరాజు తన వీడ్కోలు సందేశం ఇలా తెలిపారు.

భారతదేశ రాజధానిలో రెండవసారి మా రాజ సందర్శనం ముగించుకొని నేడు బయలుదేరి వెళ్తున్నాము. మా కార్యక్రమం ప్రకారం, ఇచట నుంచి కాశ్మీర్ సందర్శించి, అమర్‌నాథ్ యాత్ర ముగించుకొని ఆ తర్వాత ఇతరదేశాలు పర్యటించనున్నాము. తిరుగు ప్రయాణంలో భారతదేశం మీదుగానే స్వదేశానికి వెళ్తాము.

ఈ సందర్శన కాలంలో మాపట్ల ప్రదర్శించిన గౌరవాదరణలు ఘన ఆతిథ్యాల స్మృతి విశేషాలు నిత్యమూ మా మనస్సులలో చిరస్థాయిగా కొత్తగానే నిలిచిపోతాయి.

మాతో వచ్చిన మా బృందం తరపునా, మా తరపునా మీ స్నేహ సద్భావాలకు హృదయపూర్వకమైన కృతజ్ఞతను వెల్లడిస్తూ, మన ఉభయ దేశాల ప్రజల మధ్య నిరంతరం స్నేహ సంబంధాలు ఇతోధికంగా వర్థిల్లగలవని ఆశిస్తున్నాను."

అణ్వస్త్ర ఒప్పందానికి సెనేట్ సంఘ ఆమోదం

16 ఓట్లు అనుకూలం: ఒకరుమాత్రం వ్యతిరేకం

వాషింగ్టన్, ఆగస్టు 30—పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒడంబడికకు అమెరికా సెనేట్‌కు చెందిన విదేశీ వ్యవహారాల సంఘం నిన్న అత్యధిక సంఖ్యాబలంతో ఆమోదించింది.

ఈ సంఘంలోని సభ్యులలో 16 మంది దీనికి అనుకూలంగానూ, ఒకరు మాత్రం ప్రతికూలంగానూ వోటు చేశారు.

ఇక ఈ ఒడంబడికకు అంతిమ ఆమోదం కోసం సెనేట్‌కు సమర్పించవలసి ఉంది. సెనేట్‌లో కూడా దీన్ని అత్యధిక సంఖ్యాబలంతో ఆమోదిస్తారని తెలుస్తోంది.

సెనేట్ విదేశీ వ్యవహారాల సంఘం ఈ ఒడంబడికను ఏలాటి మినహాయింపులూ లేకుండా ఆమోదించింది.

దీనికి వ్యతిరేకంగా లూసియానా ప్రాంతానికి చెందిన డెమొక్రటిక్ సభ్యుడు శ్రీ రస్సెల్ లాంగ్ మాత్రం వోటు వేశారు.

ఇక సెప్టెంబరు 9 న సోమవారంనాడు ఈ ఒడంబడికను సెనేట్‌కు సమర్పించాలని తమ సంఘం అంగీకరించిందని ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. విలియంపుల్‌బ్రైట్ వెల్లడించారు.

వియత్నాం ప్రభుత్వంపై డీగాల్ అవ్యాజప్రేమ

కెన్నెడీని నొప్పించే నిమిత్తం పూర్తి సహాయానికి వాగ్దానం

పారిస్, ఆగస్టు 30— దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి సంపూర్ణమైన సహాయం చేయడానికి ఫ్రాన్స్ వాగ్దానం చేసినట్లు వెలువడిన వార్తను ద్రు పరచడంద్వారా అధ్యక్షుడు డీగాల్ నిన్న ఇక్కడ తన మంత్రులతో సహా అందరికీ ఆశ్చర్యాన్ని కలుగజేశారు.

జనరల్ డీగాల్ ఇట్టి వాగ్దానం చేసినట్లు వారి మంత్రులకు కూడా ముందుగా ఏమాత్రం సూచన లభించిఉండలేదనీ, ఈ ప్రకటన వారికి ఆశ్చర్యం కలుగజేసిందనీ తెలిసింది.

"అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీని నొప్పి పెట్టడానికి ఇది ఒక కొత్త పద్ధతి కాబోలు" అని ఫ్రెంచి వ్యాఖ్యాతలు పత్రికా విలేఖరుల సమావేశంలో తమ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. అయితే ఈ వ్యాఖ్యానాన్ని సమర్థించే సూచనలేవీ అధికార వర్గాలనుండి లభించలేదు.

కామరాజ్ పథకం

(1 వ పేజీ తరువాయి)

లకు విభేదాలకు స్వస్తి చెప్పేందుకు ఇప్పుడు కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని అన్నారు.

ముందు విషయాలు

కామరాజ్ పథకం పూర్వగాథను సమీక్షచేస్తూ ఆ ఆలోచన కొత్తదని అన్నారు. వాస్తవంలో 2 నెలల క్రిందట శ్రీ కామరాజ్ తన రాజీనామా విషయమై తనతో చర్చించినట్లు చెప్పారు. పూర్తి కాలాన్ని పార్టీ కార్యక్రమంకోసం వినియోగించే నిమిత్తం రాజీనామా చేస్తామని శ్రీ కామరాజ్ చెప్పారు. ఆ తర్వాత ఒరిస్సా ముఖ్యమంత్రి కూడా అలాంటి సూచన చేశారు. తను హైదరాబాద్‌కు వెళ్ళిన సందర్భంగా ఈ విషయమై శ్రీ కామరాజ్‌తో చర్చించినట్లు ప్రధానమంత్రి తెలియజేశారు. ఈ పథకాన్ని ఎలా అమలు జరిపేది మొదట తనకు స్పష్టంగా తెలియలేదని, ముఖ్య సహచరుల రాజీనామావల్ల కొన్ని చిక్కులు ఏర్పడడం అందుకు కారణమని వివరించారు. అంతేకాని ఆ పథకం వెనుక ఉద్దేశం ఏమీలేదని ప్రకటించారు.

తర్వాత ఈ పథకం కాంగ్రెస్ వాదులలో ఉత్సాహం కలిగించినట్లు, వారి సమాధానం యాచ్చికమైనదని చెప్పారు.

పంచాయతీ స్థాయిలో కూడా పదవీవ్యామోహం

పంచాయతీ స్థాయిలో కూడా అధికార వ్యామోహం ఆనేది కలదని శ్రీ నెహ్రూ చెప్పినట్లు తెలిసింది. ఈ సంస్థల్లో (పంచాయతీలు) పదవులను పట్టంచేసుకోవాలని ప్రజలు ఎప్పుడలా ఉన్నట్లు, కనుపిస్తున్నది. వారి వాంఛ మితిమీర సంతపనకు హర్షదాయకమైనదని పేర్కొన్నారు.

అంతకుముందు శ్రీ సురేంద్ర మోహన్ ఘోష్ తీర్మానం ప్రతిపాదిస్తూ దేశీయ సమస్యలను ఎదుర్కొనడమేగాక విదేశాలలో మన దేశానికి గౌరవ స్నేహాలు పెంపొందించగల గొప్ప నాయకుడిని కాంగ్రెస్‌లో శ్రీ నెహ్రూ సృష్టించినట్లు చెప్పారు. ప్రజాస్వామిక వ్యవస్థకు తోడిడి సోషలిస్టు తరహా సమాజ నిర్మాణానికి ప్రయత్నించడంలో కాంగ్రెస్ గొప్ప ప్రయోగం జరుపుతున్నదని పేర్కొన్నారు. ఇది చరిత్రాత్మకమైన నిర్ణయం అని చెప్పారు.

కాంగ్రెస్‌లో కుడి ఎడమ వర్గాలు లేవని అన్నారు. పార్టీ ఒకటిగా ఉన్నది. శ్రీ నెహ్రూ నాయకత్వం ప్రపంచ యుద్ధంలోని రెండు పక్షాలమధ్య కూడా కొంత సామరస్యం తెచ్చిపెట్టిందని అన్నారు.

ప్రపంచలోకెల్లా అద్భుతప్రయోగం

శ్రీ దాసప్ప తీర్మానాన్ని బలపరుస్తూ ఇటీవలి కాంగ్రెస్ సభలో అన్ని విభేదాలను బలహీనతలను అధిగమించి ఉత్కృష్ట భావం ఏర్పడినట్టు చెప్పారు. కామరాజ్ పథకం ప్రపంచంలో ఎప్పుడు ఎవ్వరు కూడా ఆలోచించని అద్భుతప్రయోగమని పర్కొ[illegible].

శ్రీ [illegible] తీర్మానాన్ని అంగీకరించవలదని కాంగ్రెస్ కార్యవర్గం చేసిన నిర్ణయాన్ని శ్రీ దాసప్ప హర్షించారు. పార్టీకి ప్రభుత్వానికి ఆయన నాయకత్వం కొనసాగడం అవసరమని చెప్పారు.

రాజీనామాలవల్ల, సన్మ ఖ్యాతి, పదవులనుండి విరమించినవారి ప్రతిష్ఠ పెరిగిందని అన్నారు.

పార్టీ కార్యవర్గంలో ఒకరైన శ్రీ రఘునాథ సింగ్ ప్రసంగిస్తూ శ్రీ మొరార్జీ దేశాయ్ ఇక కాంగ్రెస్ నైతికశక్తిని పెంపొందించడంలో తోడ్పడగలరని ఆశిస్తున్నట్టు చెప్పారు.

కాంగ్రెసువారు, కమ్యూనిస్టులను ఫాసిస్టులను కూడా ప్రతిఘటిస్తారని, కాంగ్రెసువారు శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని అనుసరించినప్పుడు ఆయన వారి మేలు కూడా కోరుతారని ఆశిస్తున్నట్టు చెప్పారు.

విందులో ప్రత్యేక వంటకాల వడ్డన

ప్రభుత్వంనుండి నిష్క్రమిస్తున్న 6 గురు కేంద్ర మంత్రుల గౌరవార్థం పార్లమెంటు కాంగ్రెస్‌పక్షం ఏర్పాటుచేసిన విందుకు ప్రధాన మంత్రి, ఇతర మంత్రులు, అనేకమంది పార్లమెంటు సభ్యులు వచ్చారు.

నిష్క్రమిస్తున్న మంత్రుల 6 స్వరాష్ట్రాలకు ప్రత్యేకమైన తీపుపదార్థాలు రుచికరమైన వంటకాలు అతిథులకు వడ్డించారు.

భారతదేశంలో వియత్నాంమంత్రి యాత్ర

ఢిల్లీ, ఆగస్టు 30—దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రి శ్రీ ఉవాన్ మావూ, ఆయన భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురుతో కలసి ఇక్కడకు వచ్చారు.

బౌద్ధ పుణ్య క్షేత్రాలను సందర్శించే నిమిత్తం భారతదేశానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు.

ప్రశ్న: ప్రాణభయంతో మీరు ఇక్కడకు రాలేదు కదా?

శ్రీ మావూ: ఈ 20 వ శతాబ్దంలో ఒక దేశ విదేశాంగ మంత్రికి అటువంటి విపత్తు సంభవించవచ్చని అనుకొంటున్నారా?

ఒక విలేఖరి: ఏమైనా జరగవచ్చు.

శ్రీ మావూ: అయితే భయపడాల్సింది కాదని నేను భయపడటం లేదు.

దక్షిణ వియత్నాంలో బౌద్ధులకూ ప్రభుత్వానికి మధ్య పరిస్థితి విషమించినది.

అధ్యక్షుడు తన రాజీనామాను అంగీకరించకపోవడంవల్ల తను ఇంకా దక్షిణ వియత్నాం మంత్రిగానే ఉన్నట్టు శ్రీ మావూ అన్నారు.

అల్లామా మష్రాకీ అంత్యక్రియలు

లాహోర్, ఆగస్టు 30—గత మంగళవారం నాడు పక్షవాత వ్యాధితో 75వ ఏట అస్తమించిన ఖాక్సార్ నాయకుడు అల్లామా మష్రాకీ అంత్యక్రియలు నిన్న యిక్కడ జరిగాయి.

దాదాపు లక్ష మంది జనం పూలతో ఊరేగింపు వెంట నడిచి అంత్యక్రియలు జరిపించారు.

కొరాన్‌పై అల్లామా మష్రాకీ వ్రాసిన భాష్యం, మధ్యప్రాచ్యదేశాలలో గొప్పవేదాంతి, పండితుడని పేరు ప్రఖ్యాతులు తెచ్చాయి. గణితశాస్త్రంలో కూడా అల్లామా మష్రాకీ మంచి పేరు గడించారు.

మాణిక్యవీణ

"నిత్యత్వం, సత్యత్వం, రసజ్ఞత్వం" అన్నారు పెద్దలు.

శిశువులూ, పశువులూ, పాములూ కూడా సంగీతంలోని మాధుర్యం తెలుస్తుందట.

జోలపాడితేనాని నిద్రించని పసిపిల్లలకు పాట పాడి ఆపాట సొంపు వాళ్ళకూ తెలుస్తున్నట్లే తోస్తుంది.

మరి ఆ శైశవం నాటి గడిచి బాల్యంలో చదివనరికి పాట వినగానే, లేదా ఏ వాద్యమో విననానే ఆడుకునేసే ఉత్సాహం కూడా కలుగుతూ ఉండడం మనం చూస్తున్నదే.

మరి పశువుల సంగతి గనుక ప్రత్యక్షంగా తెలియకపోయినా, ఇందుకు కావలసినంత సాహిత్య సాక్ష్యం ఉంది.

గోపికృష్ణుని మురళీగానం వినవచ్చినందులు, మందలు మొదలుగా అవి వచ్చి చేరేవి.

ఇందుకు చిలువచిత్ర సాక్ష్యము ఉండనేఉంది. మరి పాముల సంగతి కొందరు ఔననీ, కొందరు కాదనీ అంటున్నారు.

అయితేనేం ఆవాదిగా మనకూ నమ్మకం ఉంది. ఎవరువులను ఎరుగులవాడి వాద్య సంగీతం వింటూ పరవశమై పడగవిప్పి ఆడుతున్న పాము ను మనం చూస్తూనే ఉన్నాం.

అది వినబడుతున్నదానీ, ఆ నాదత్వాన్ని వింటే మూస్తుంటుందనీ ఆధునిక శాస్త్రజ్ఞుల మతం.

* * * *

వికీతోట పెంపకం సంగీతంతో బాగా పెంచే తాయన్న సిద్ధాంతం మొదట బయలుదేరింది.

ఈ సంగతి మీరు ఇప్పుడు వింటున్నారేమోగానీ పూర్వమే మనవారు గ్రహించారనేందుకు నిదర్శనాలు లేవా.

వసంతసేనలో తుమ్మెదలు పాడిపోవటికైనా, నిట్టలను నోప్పిన పొడి పాటలన్నీ ఎందుకంటారు మరి!

ఆ శాకాహా పాలితమనుర్శి మన కవ్వాలలో వివరీతంగా పట్టించిన పట్టాలు శక్యూకు మిక్కిలిగా నున్నవి.

ఒకాయనంటాడూ, ఆయన పాడుతుంటే వింటూ ఆవులు పాలు ఎక్కువ ఇస్తాయని విటూ ఉన్నారట.

ముందలే తేనె లేకపోవడం బండిని చేయాన్నా అని కూతుని వాడటం లేదు.

అందువల్ల ఆమె అసలు వానిని గ్రామము అసంపూర్ణ సంపద పోయినది.

అని పాడుటడానికి వచ్చినట్లుల్లానని కాని పై రూపేయడానికి కాదుగా మరి!

ఈ విధంగా పల్లెపడుచులు పాడడం ఆ పూర్వకాలంనాటే కాదు, స్త్రీ పల్లెలు వెళ్ళినా వారిని కనిపించే దృశ్యమే.

* * * *

ఈ సంగతి ఇప్పుడు కాశ్మీరులోయలో [illegible] రైతులు చెప్పారట. [illegible] ఆ [illegible] నేటికి గనుక పట్టి [illegible] [illegible] పాడుకుంటున్నారు.

ఆ సంగతి తెలిసికావచ్చునాళ్ళలో, కోతలో, కాపులో ఒకటేలో అదేదిమిటే?—అసలు ప్రతి వృత్తిలో కార్యక్రమంలో పాటలు పాడడం మామూలే అనుకోవాలి.

వంట బాగా పండుతుందనికాక, పనిచేసేవారికి అలుపూ సొలుపూ తెలియకుండా ఉంటుందని ఈ పాటలు అలవాటులోనికి వచ్చినవని ముందు అనుకోవాలం అనుకోండి.

పోనీ ఇలానే అనుకొందాం, ఏం పోయిందీ?

అంటే పాటలోని తీపిని కేవలం శిశువులూ, పశువులూ, పాములేకాక, పంటలూ గ్రహించగలవని తేలిపోయ్యేనాలు.

* * * *

మరి ఇంకొకటే అంటున్నారు.

సంగీతంవల్ల కొన్ని రోగాలు పోతాయట.

బాను మరి ఎందుకు పోవు!

కాస్త హాయిగా సంగీతం వినవస్తుంటే ఒక విధమైన మనశ్శాంతి వచ్చినా కలుగుతుంది.

అది కాస్త వింటికి సందించిన నారిలా ఉన్న నరాలను సర్దుకునేటట్టు చేస్తుంది.

ఏదో ఒక అనిర్వచనీయమైన ఆనందం సహజంగా మనసునుండ, ఒడలిని ఓదారుస్తుంది.

అందుకనే కొన్ని రకాల సంగీతాలను కొన్ని రకాల రుగ్మతలకు ఔషధాలుగా కొన్ని కొన్నిచోట్ల ఉపయోగిస్తున్నారు.

* * * *

మరి ఇన్నితెలిసినందునాలా, ఇంకా తెలియనిమంది కొన్ని సునాలా కలిది నునుకనే సంగీతమంటే జనం తొలినుంచీ అంత సుమతి చూపుతున్నారు.

సామగానం అనాటిదీ ఈనాటిదీ మరి!

ఆ బ్రహ్మ నారద తుంబురులూ పాటా అల వైకుంఠపురంబులో ఆ సామప్రియుడు గానలోలుడు శంకరుడు [illegible] నునిచితను దాని ప్రసిద్ధికే నిదర్శనం కదా!

కళగా అభ్యసించినవారు అభ్యసిస్తూ ఉండగా, శాస్త్రంగా విచారణా పూరణాలూ చేస్తున్నవారు చేస్తుండగా సంగీతం వినిపి విన్పిస్తుంది.

* * * *

మరి ఇంత నియమబద్ధంగాకాక, కేవలం నాలికవాటూనా, గారిపాటునా ప్రతి పల్లెపడుచూ, ప్రతి పల్లె యువకుడూ పాడుకొని వేడుకవేడుకతోను గుప్పించినారు.

వాని మూలంగా అటు చేలలో పనులుగానీ, రాళ్ళపై పనులుగానీ, ఇళ్ళపనులుగానీ అన్నీ సంగీతమయమైపోయినవి.

ప్రతి శుభానికి పాట పెడుతునడం ఆచారమయింది.

ఊయలూపడం మొదలు, నిద్రపుచ్చడం మొదలు, నలుగు పెట్టడం మొదలు—పెళ్ళి చేయు ప్రతిపనికీ, పలితర్పణాలు, ప్రతి క్రియకూ ఈ సంగీతం శృతి పెట్టుదులానే వచ్చింది.

ఏమాటకామాట రానివాయుంగా, ఆమరాగమయంగా జీవితాన్ని నడిపించిన ఆ సంగీతం ఎన్ని మెట్లు మెరమెట్టుకుంటున్నా సమ్మతిపడింది.

కానీ రానురాను యాంత్రిక యుగంలో వినిపోయిన సంగీతం వినిపించకపోయి—ఒక్క పల్లె పాటా అదీ తప్పే.

అందుకే విశేషా [illegible] మామిడవాడ్ యాంత్రిక సంగీతం, తాను విసుగుపడుతున్నారు.



ఢిల్లీలోని భారత నేపాల్ మైత్రీసంఘం బుధవారంనాడు నేపాల్ రాజు శ్రీ మహేంద్రకూ, రాణి శ్రీమతి రత్నకూ, మంత్రిమండలి అధ్యక్షుడు శ్రీ తులసిగిరికీ సన్మానం చేశారు. శ్రీ తులసిగిరి ప్రసంగిస్తున్నప్పుడు ....

సారవాక్‌లో పోలీసుల కాల్పులు

సమితి బృందం ఎదుట చైనా జాతీయుల ప్రదర్శనలు

మిరి సారవాక్, ఆగస్టు 30—

మలయాసియా విషయమై సారవాక్ ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనే కార్యక్రమాన్ని కొనసాగించే నిమిత్తం సమితి పరిశీలకబృందం నిన్న ఇక్కడికి రాగానే ఇక్కడ తిరుగుబాటు లేవదీసిన చైనా యువకులను అరికట్టే నిమిత్తం పోలీసులు లాఠీలనూ, రాళ్ళనూ, బాష్ప వాయువునూ ఉపయోగించిచూసి, చివరకు కాల్పులు ప్రారంభించడం జరిగింది.

ఈ తిరుగుబాటు ఫలితంగానూ, పోలీసుల ఏర్పలవల్లనూ ఏడుగురు పోలీసులూ, కనీసం పదిమంది ప్రదర్శకులూ గాయపడ్డారనీ, అందులో ఒక పోలీసు పరిస్థితి తీవ్రంగా ఉన్నదనీ నిన్నరాత్రి ఇక్కడి పోలీసు ఉద్యోగి ఒకరు చెప్పారు. ప్రదర్శకులలో ఇద్దరు తుపాకి కాల్పులవల్ల గాయపడ్డవారున్నారనీ, వారి పరిస్థితి ఏ మాత్రం ప్రమాదకరంగా లేదనీ చెప్పారు.

ఈ తిరుగుబాటు ప్రారంభమైన అనంతరం రెండు గంటలకు, అంటే నిన్న అపరాహ్ణవేళకు మిరి పట్టణంలోని పరిస్థితి మళ్ళీ ప్రశాంతమయింది. అయినా లోలోనకుములుతూ మొహం మాడ్చుకొనివున్న చైనా యువతీ యువకుల బృందాలు మాత్రం ఇంకా కాఫీహోటళ్ళలోనూ, వీధులలోనూ కనిపిస్తూ ఉండినారు. పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసులూ, సైనికులూ గస్తీ తిరుగుతూ ఉండినారు.

విమానాశ్రయంనుండి పట్టణంలోనికి వచ్చే దారిని నిరాటంకం చేయడానికై బాష్పవాయు ప్రయోగంచేసిన భద్రతా దళాల వారు అటు పిమ్మట సమితి పరిశీలక బృందం విడిది చేసిన హోటల్ ఎదుట జరిగిన ప్రదర్శన విషయంలో మాత్రం జోక్యం కలిగించుకోకుండా దూరంగా ఉండిపోయారు. అలాగే ఆ సమీపంలోనే నిలిచి ఉండిన బ్రిటిష్ సైనికులు కూడా ఆ ప్రదర్శన విషయంలో జోక్యం కలిగించుకోలేదు.

సబా ప్రాంతంలో తమ కార్యక్రమాన్ని ముగించుకొని ఈ సమితిబృందం నిన్ననే ఇక్కడికి వచ్చింది. సిబూలో గత మంగళవారం నాడు ఈ బృందం తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ఉండిన ఒక పాఠశాలపై ప్రదర్శకులు రాళ్ళు రువ్వడం జరిగింది.

ఏదో అల్లరి జరుగవచ్చునన్న అభిప్రాయంతో అధికారులు మిరి పట్టణంలో సంపూర్ణమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగినప్పటికీ, ఇలా హింసాత్మకమైన తిరుగుబాటు జరుగుతుందని వారు ఊహించి ఉండలేదు.

రెండు రోజుల క్రితం సిబూ పట్టణంలో వలెనే నిన్న ఇక్కడి ప్రదర్శకులు కూడా తమ కోపోద్రేకంతటినీ మలే జాతీయులైన పోలీసులపైనే చూపెట్టారు.

సెప్టెంబరు 16న మలయాసియా నిర్మాణం

కౌలాలంపూర్, ఆగస్టు 30—మలయాసియా సమాఖ్య స్థాపనకుగాను సెప్టెంబరు 16న క్రొత్త తేదీగా నిర్ణయించడం జరిగిందని నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రస్తుతం మలయా ఉత్తర ప్రాంతంలోని అలోర్‌స్టార్ వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మలయా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ నిన్న పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, బోర్నియో ప్రాంతానికి తన పరిశీలకులను పంపకూడదని ఇండొనీషియా ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు స్పష్టమవుతూ ఉన్నదనీ, ఇది చాలా ముదావహమైన విషయమనీ, ఇలాగే ఫిలిప్పైన్స్ కూడా తన పరిశీలకులను పంపించకుండా ఉంటుందని తాను ఆశిస్తున్నాననీ అన్నారు.

బోర్నియో ప్రాంతాలలో సమితి బృందాల కార్యక్రమాన్ని పరిశీలించడానికై ఇండొనీషియా ఆ ప్రాంతాలకు తన పరిశీలకులను పంపించే అవకాశం నూటికి 99 పాళ్లు ఇక లేనట్లేనని ఇండొనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియా నిన్న జకార్తాలో వెల్లడించారు.

అలాగే బోర్నియో ప్రాంతాలకు తమ పరిశీలకులను పంపించకుండా ఉండాలనేవిషయమై ఫిలిప్పైన్స్ ప్రభుత్వం "తీవ్రంగా పరిశీలన" జరుపుతున్నదని నిన్న మనిలాలోని విదేశాంగ శాఖ వారు తెలియజేశారు.

బోర్నియో ప్రాంతాలను మూటినీ ఏకంచేయాలి

బ్రూని సుల్తాన్ ఆధిపత్యంక్రింద బోర్నియో ప్రాంతాలను మూడిటినీ ఒకే స్వతంత్రరాజ్యంగా రూపొందించాలనే ఒక విజ్ఞప్తి కూడా నిన్న మిరిలో సమితి పరిశీలక బృందం వారి ఎదుటికి వచ్చింది.

సారవాక్‌లోని మలే జాతీయులైన కెదాయాన్ అనే పేరుగల బృందం వారు ఈ విజ్ఞప్తిని చేశారు. ఈ విజ్ఞప్తిని సమర్పించిన వారిలో గత డిసెంబరులో బ్రూనీ తిరుగుబాటులో పాల్గొన్న నేరానికి తొమ్మిది నెలలు జైలులో ఉండి బయటికి వచ్చిన ఒక వ్యక్తి కూడా ఉన్నాడు.

మలయాసియా వ్యతిరేక పక్షం వారి ప్రాబల్యంతో కూడిన మిరిజిల్లా మండలిని కూడా సమితి సంఘం కలుసుకుంది. తిరుగుబాటుదారులైన చైనాజాతీయులపై పోలీసులు తీసుకున్న చర్యలను ఖండిస్తూ ఈ మండలి నిన్న సాయంకాలం ఒక ప్రకటన చేసింది.

వ్యవసాయ విశ్వవిద్యాలయం

వచ్చే ఏడాదినుంచే ప్రారంభిస్తారని వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 30— రాజేంద్రనగర్‌లో స్థాపించ తలపెట్టిన వ్యవసాయ విశ్వవిద్యాలయం రాబోవు ఏడాది నుంచి ప్రారంభం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

రాజేంద్ర నగర్‌లోని వ్యవసాయ కళాశాలకు సంబంధించిన విస్తరణ విద్యా కేంద్రానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయ బిల్లు ప్రస్తుతం శాసనసభ పరిశీలనలో వున్నదని, రాబోవు అక్టోబర్, నవంబర్ మాసాల సమావేశాలలో శాసనం చేయటం జరుగుతుందనీ ముఖ్యమంత్రి అన్నారు.

ఈ స్వల్పకాలిక శిక్షణలకు సంబంధించిన విజ్ఞానాన్ని తూ.చ. తప్పకుండా అమలు జరుపాలనీ, ఇట్లా జరుగకుంటే ఈ కార్యక్రమాల క్రింద ఖర్చు చేస్తున్నధనం వృధా కాగలదనీ వారన్నారు.

ఈ సమావేశానికి ఉస్మానియా విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ డి. యస్. రెడ్డి అధ్యక్షత వహించారు. వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్‌అలీ రజ్వీ స్వాగతంచెప్పారు.

"నాతర్వాత...."

బక్షీగులాం వివరణ

జమ్మూ, ఆగస్టు 30— ప్రధాన మంత్రి పదవికి తన రాజీనామావల్ల రాష్ట్ర పరిపాలనలో మార్పు ఉండదని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ నిన్న ఇచ్చట చెప్పారు.

జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ మరుసటి ప్రధానిగా ఎవరు వచ్చినప్పటికీ జాతీయ మహాసభ విధానాలను అనుసరించవలసి ఉంటుందని అన్నారు.

భూమి, రవాణా, విద్యా విధానాలకు సంబంధించినంత వరకు ఏమార్పు ఉండదని, లోపాలు ఏమైనా ఉంటే వాటిని మాత్రం తొలగిస్తారని చెప్పారు.

తన తర్వాత ప్రధానిగా ఎవరు వచ్చినప్పటికీ, జాతీయ మహాసభ నిర్ణయించిన విధానాలను ఆయన అనుసరించని ఎడల రెండోజులు కూడా ఆయన అధికారంలో ఉండేందుకు అవకాశం యివ్వరని ప్రకటించారు.

జాతీయ మహాసభ రాష్ట్రంలో సమున్నత సంస్థ అని, తన తర్వాత ప్రధానిగా వచ్చే వ్యక్తి ఆ సంస్థకు విధేయులుగా ఉండాలని చెప్పారు.

ప్రధాని పదవి నుండి విరమించుకోవాలని తను నిర్ణయం తీసుకున్నమీదట ప్రజల ప్రదర్శించిన ప్రేమాభిమానాలు అద్భుతమైనవని అన్నారు.

గత 10 సంవత్సరాలలో రాష్ట్రం అన్ని విధాల పురోగమించినట్లు చెప్పారు.

తన స్థానంలో వచ్చే వ్యక్తి వల్ల ఉపయోగం లేని పక్షంలో లేదా సంస్థలో తగాదాలు సృష్టించి మహాసభ విధానాలను నెరవేర్చని పక్షంలో తను మళ్ళీ అధికారం చేపట్టగలనని బక్షీ వెల్లడించారు.

రాబడిపన్ను ముందుగా చెల్లిస్తే ముదరా

కేంద్ర ఆర్థికశాఖ ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 30— ఆయా సంవత్సరాలకు సంబంధించిన రాబడి పన్ను జనవరి మాసం 1లోగా చెల్లించే వారికి రాబడిపన్ను చట్టం 140—ఏ సెక్షన్ రీత్యా 1 శాతం ముదరా యిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది.

రాబడిపన్ను చెల్లించవలసినవారు జనవరి 1లోగా లెక్కలు సమర్పించకుండా ఆలస్యం చేసినట్లు, ఈ విధంగా ఆలస్యం జరుగు కాలానికి 2 శాతం మేరకు వడ్డీ చెల్లించాలి.

1961 రాబడిపన్ను చట్టంలోని 140—ఏ మేరకు పై విధంగా సవరణలు, అపరాధ వడ్డీ, తదితర అంశాలను భారత ఆర్థిక శాసనం (1963)లో పొందుపరచినట్లు ఈ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

విదేశాల్లో భారతీయ సరుకుల ప్రదర్శన

బొకారోపై లోక్ సభలో మంత్రి ప్రకటన

ఢిల్లీ, ఆగస్టు 30— ఎగుమతులను పెంచే నిమిత్తం మాస్కోలోనూ ఇతర విదేశాల రాజధానులలోనూ భారతీయ సరుకుల ప్రదర్శన దుకాణాలను ఏర్పాటు చేయనున్నట్లు అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షా లోక్‌సభలో ప్రకటించారు.

శీతకాలపు ప్రదర్శనలు తూర్పు యూరప్ దేశాలలో భారతీయ వాణిజ్య ప్రదర్శనలు సాఫల్యవంతమయినప్పటికీ దేశాలలో శాశ్వత ప్రదర్శనలను ఏర్పాటు చేసే ఉద్దేశం లేదని శ్రీ షా తెలిపారు.

బొకారో కర్మాగారానికి అమెరికా సహాయం సమస్యపై వచ్చే వారంలో ప్రకటన చేస్తానని ఉక్కు—భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోక్‌సభలో హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో నెలకు 15 వేల టన్నుల చక్కెరకు గిరాకీ

కోటా కనీసం 2 వేల టన్నులు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 30—

రాష్ట్రి చక్కెర అవసరాలు మాసానికి 15 వేల టన్నులుగా వున్నందున ప్రస్తుతం కేటాయిస్తున్న 8 వేల టన్నుల చక్కెర చాలదనీ, కనీసం 2 వేల టన్నులైనా అదనంగా పెంచాలనీ రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి ఒక విజ్ఞప్తి చేసినట్లు అధికారవర్గాలవల్ల తెలియవచ్చింది.

కేంద్రం మన రాష్ట్రానికి కనీసం మాసానికి 10 వేల టన్నులు కోటా యిచ్చేవట్లు ఏదో ఒక విధంగా సర్దుకోవటానికి వీలు వుంటుందనీ, ఈ విషయమై నిన్న ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి కేంద్రంపై ఒత్తిడి తీసుకురాగలరని తెలుస్తున్నది.

కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో మంజూరు అయిన కోటా చాలదని చాలవరకూ ఫిర్యాదులు వస్తున్నందున, ఈ వారాంతంలో పర్యటనకై రాష్ట్ర సివిల్‌సప్లై డైరెక్టరు శ్రీ ఎం. గోపాలకృష్ణన్ చెప్పారు. ఉభయ గోదావరిజిల్లాలో చక్కెర సరఫరా పరిస్థితులు చాల సంతృప్తికరంగా వున్నట్లు తెలుస్తున్నది.

దీపావళి, దసరా పండుగల సందర్భంగా కేంద్రం మన రాష్ట్రానికి అదనంగా 704 టన్నుల చక్కెర మంజూరు చేసింది. ఈ అదనపు కోటాను ఆగస్టు 30న పంపిణీ చేయటం జరుగుతుంది.

రాష్ట్రం మొత్తంమీద చక్కెర పంపిణీకి 5 వేల జనాభాకు పైగాగల ప్రతి పట్టణంలోనూ గుర్తింపు కార్డులు మంజూరు చేయటం జరిగిందనీ, చక్కెర గార్మాగారాల నుంచి ప్రస్తుతం సరకు సరఫరా ఏలాటి ఇబ్బందులూ లేవనీ శ్రీ గోపాలకృష్ణన్ తెలియజేశారు.

శ్రీ గోపాలకృష్ణన వివిధ జిల్లాలలో చక్కెర పంపిణీ, ధాన్య సేకరణ విధానాలను పరిశీలించి సెప్టెంబరు 4 న హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఇండియన్ పోస్ట్స్ అండ్ టెలిగ్రాఫ్స్ డిపార్టుమెంటు

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లా

ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ల, రిపీటర్ స్టేషన్ అసిస్టెంట్ల రిక్రూట్‌మెంటు

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లాలో (1) ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ల, (2) రిపీటర్ స్టేషన్ అసిస్టెంట్ల కేడర్లకు వరుసగా రు. 180—10—290—ఇబి—15—380, రు. 150—5—160—8—240—ఇబి—8—280—10—300 స్కేళ్ళు ఆ పైన మామూలు ఎలవెన్సులతో రిక్రూట్‌మెంటుకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. అర్హతలు: అభ్యర్థులు ఒక పరిగణింపబడిన యూనివర్శిటీలో ఇంటర్మీడియట్ పరీక్ష లేక తత్సమానమైన పరీక్ష, లేదా ఒక పరిగణింపబడిన యూనివర్శిటీయొక్క మూడు సంవత్సరముల డిగ్రీ కోర్సు యొక్క మొదటి సంవత్సరమును మాథెమాటిక్స్, ఫిజిక్స్ అప్షనల్ సబ్జక్టులుగ, ఆ సబ్జక్టుల్లో 40% తక్కువగాని మార్కులతో, ఫిజిక్స్, మాథెమాటిక్స్ సబ్జక్టులుగ ఢిల్లీ యూనివర్శిటీ ప్రీ-ఇంజనీరింగ్ పరీక్ష, లేదా ఇంజనీరింగ్ డిప్లమాలలో ఒకటి, లేదా దరఖాస్తులతో పంపబడు ఇన్‌స్ట్రక్షన్లలో వివరింపబడిన పరిగణింపబడిన యూనివర్శిటీలచే ఇవ్వబడు డిప్లమాలలో ఒకటి ప్యాసయియుండవలెను.

3. వయసు: వయసు 1—1—1963 నాడు 18 (పదునెనిమిది) సంవత్సరములకు తక్కువగాకుండను, 24 (ఇరువదినాలుగు) సంవత్సరములకు పైబడకుండను ఉండవలెను. అనగా అభ్యర్థులు 1—1—1945, 2—1—1939 (రెండు దినములు చేర్చుకు) మధ్య జన్మించి యుండవలెను. ఎగువ వయో పరిమితి షెడ్యూల్డ్ కులముల, తెగల అభ్యర్థుల విషయమున అయిదు సంవత్సరముల వరకు సడలింపబడవచ్చును. ఎగువ వయోపరిమితి అభ్యర్థులకు ఇన్‌స్ట్రక్షన్లలో వివరించబడిన కొన్ని తరగతుల వారికి కూడ సడలింపబడ వచ్చును.

4. సెలెక్షను: అర్హులైన అభ్యర్థులు, షెడ్యూల్డు కులములకు, తెగలకు రిజర్వేషనుకు లోబడి, ఇంటర్మీడియేట్ లేక దానికి సమానమైన పరీక్షలో పొందిన మార్కులు, ఆపైన హెచ్చు విద్యాయోగ్యతలు, క్రీడలకు బోనస్ మార్కులు ఆధారముగ ప్రతిభ క్రమమునసెలెక్టు చేయబడెదరు.

5. ట్రెయినింగు: సెలెక్టు చేయబడిన అభ్యర్థులకు ఒక సంవత్సర కాలము ట్రెయినింగు ఇవ్వబడును.

6. ఖాళీల సంఖ్య: ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ల ఖాళీల సంఖ్య సుమారు 9. ఇందు షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు రెండు (2) ఉద్యోగములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రెండు (2) ఉద్యోగములు రిజర్వు చేయబడియున్నవి. రిపీటర్ స్టేషన్ అసిస్టెంట్ల ఖాళీల సంఖ్య సుమారు 15. ఇందు 3 ఉద్యోగములు షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు, 2 ఉద్యోగములు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి. ఖాళీల సంఖ్య మారవచ్చును.

7. అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారములో దరఖాస్తు చేయవలెను. ఈ ఫారములు క్రాస్ చెయ్యబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేక పోస్టాఫీసులచే జారీ చెయ్యబడు నగదు రసీదు రూపేణా రు. 0—50 న.పై. చెల్లించి హైదరాబాద్—29, టెలిఫోన్స్, డిస్ట్రిక్టు మేనేజరుగారి ఆఫీసునుండి పొందవచ్చును. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజిలలో రిజిస్టరు చేసి కొన్న అభ్యర్థులు ఆట్టి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజిలనుంచి కూడ ఉచితముగ పొందవచ్చును. పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములను కావలసిన డాక్యుమెంట్లు చేర్చి సరాసరిగాని, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజిద్వారాగాని హైదరాబాద్—29, టెలిఫోన్స్, డిస్ట్రిక్టు మేనేజరుగారి ఆఫీసుకు 30—9—1963 నాటి కిటుపక చేరునట్లు పంపవలెను. గవర్నమెంటు సర్వీసులో ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను సక్రమ మార్గము పంపవలెను. లోపములుగల దరఖాస్తులు, చేరవలసిన తేదీ తరువాత చేరిన దరఖాస్తులు నిరాకరించబడును. DA-XVII(340)63.

సహకారశాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణ పొందినవారు

ఉద్యోగాల్లో ప్రత్యేక ప్రాధాన్యం: రాష్ట్రాలకు కేంద్ర ఆదేశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) విశాఖపట్నం, ఆగస్టు 30—

సహకారం, తదితర అనుబంధ శాస్త్రాలలో ప్రత్యేక నైపుణ్యం పొందిన విశ్వవిద్యాలయ పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఉద్యోగ నియామకాలలో ప్రత్యేక ప్రాధాన్యం యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాల కన్నింటికీ కేంద్రం ఒక ఉత్తర్వు జారీచేసింది.

సహకార శాస్త్ర విద్యార్థులందరికీ ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక ప్రాధాన్యం వుండేలాగు నిబంధనలను సవరించుకోవాలని కూడా కేంద్రం కోరింది. ఈ సందర్భంలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఎం. ఏ. సహకార శాస్త్రాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం తన వర్తమానంలో ఉదహరించింది. భవిష్యత్తు జాతీయ ఆర్థిక వ్యవస్థలో సహకారానికి హెచ్చు ప్రాధాన్యం వుండడంవల్ల, కేంద్ర సమాజవికాస, సహకారశాఖ ప్రతినిధులు కేంద్ర విద్యాశాఖ ప్రతినిధులతో చర్చించి పై ఉత్తర్వులు జారీ చేశారు.

సహకార శాస్త్రాన్ని పాఠశాలలు, కళాశాలల్లో వృద్ధి చేయాలని కూడా ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. ప్రస్తుతానికి కొన్ని విశ్వవిద్యాలయాల్లో సహకార శాస్త్రానికి సంబంధించినంత వరకూ పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమో తరగతులు ప్రారంభించటం జరిగింది.

ఈ శాస్త్రాలలో ప్రత్యేక నైపుణ్యం సాధించిన విద్యార్థులకు సహకార తదితర శాఖల్లో ప్రయోజనకరంగా ఉపయోగించుకోవటానికి వీలు వుంటుంది. ఈ విధంగా పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమోలు పొందినవారు సహకారశాఖ అసిస్టెంటు రిజిస్ట్రార్లు, పంచాయతీ ఆఫీసర్లు, సాంఘిక విద్యా ప్రచారకులు, విస్తరణోద్యోగులు, ఉద్యోగాలకు అర్హులు.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సంబంధించిన సహకారశాస్త్ర విద్యార్థులు ఈ విషయమై ముఖ్యమంత్రికి ఇటీవల ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. తమకు ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక ప్రాధాన్యం వుండేలాగు చూడాలని వారు కోరారు.

హైకోర్టు తీర్పుపై 6 గురు కమ్యూనిస్టుల విడుదల

మళ్ళీ 5 గురి అరెస్టు

నాగపూర్, ఆగస్టు 30— భారత రక్షణ నిబంధనల్లోని 30—వ నిబంధన క్రింద నాగపూర్ కమ్యూనిస్టుల 6 గురిని నిర్బంధంలో ఉంచడం చట్టవిరుద్ధమని అధికార రహిత చర్యఅని నాగపూర్‌లోని మహారాష్ట్ర హైకోర్టు విభాగం నిన్న నిర్ణయించింది.

వారిని అరెస్టు చేసిన తేదీ నుండి 6 నెలల తర్వాత వారి నిర్బంధం ధ్రువపరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు చేయడం అందుకు కారణమని పేర్కొన్నారు.

6గురు నిర్బంధితులను విడుదల చేయాలని కూడా హైకోర్టు విభాగం ఉత్తర్వు చేసింది.

1962 నవంబరు 10 తేదీ నాగపూర్ జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వు ప్రకారం వారిని భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు.

6 నెలల తర్వాతకూడా తమ నిర్బంధం ధ్రువపరచకుండా నిర్బంధంలో ఉంచడం చెల్లదని వారు 6గురు హైకోర్టులో హెబియస్‌కార్పస్ పిటిషన్లు దాఖలు చేశారు.

నిన్న హైకోర్టు విభాగం తీర్పు చెప్పిన వెంటనే 6గురు నిర్బంధితులను విడుదల చేశారు. కాని ఒక్కరు మినహా మిగతా 5గురిని కొంతసేపు తర్వాత పోలీసులు మళ్ళీ అరెస్టు చేశారు.

హోసూరులో శ్రీ ఘంటసాల కచ్చేరి

హోసూరు, ఆగస్టు 30—హోసూరులో శ్రీ వినాయక చవితి సందర్భాన్ని పురస్కరించుకొని భజన మంటపంలో పూజా కైంకర్యాదులు నేర్పాటు చేశారు. ప్రతి పూటా భజనలు, హరికథలు, పాటు కచ్చేరీలు జరిపారు. వేదికలతోబాటు ఉత్సవాలు, బీద సాదలకు అన్నదానాలు జరిగాయి.

శ్రీ వినాయక స్వామి పూజా మండలివారు ప్రముఖ సినిమా గాయకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావును ఆహ్వానించి సంగీత కచ్చేరి, ఇప్పస్థానంలో ప్రత్యేకంగా నిర్మించిన రంగ మంటపంలో జరిపించారు.

శ్రీ కె. ఎస్. కోదండరామయ్య, శ్రీ వెంకటేశ్వరరావును వారి వాద్య బృందాన్ని ప్రస్తుతించి స్వాగత పద్యాలను చదివారు. వెంకటేశ్వరరావుగారు దాదాపు 3 గంటలసేపు మృదుమధురంగా పాటలను, పద్యాలను పాడినారు. పిదప పూజా మండలివారికి తమ ధన్యవాదాలను తెలియజేస్తూ, హోసూరు తమకు చాలా నచ్చిందని, ప్రజలలో కనబడుతున్న ఉత్సాహం తమకు సంతోషాన్ని కల్గించిందని, మండలివారు వినాయకస్వామికి ఒక శాశ్వత పూజా మందిరాన్ని నిర్మించ ప్రయత్నించవలయునని మరియొకప్పుడు మండలి వారు తమకు అవకాశాన్ని కలిగించినచో తప్పక వచ్చి స్వామివారి సేవా కైంకర్యంలో పాల్గొనగలమని శ్రీ వెంకటేశ్వరరావు చెప్పారు.

నిర్బంధ పొదుపుపై కార్మికనాయకుల చర్చ

హైదరాబాదు, ఆగస్టు 30— నిర్బంధ పొదుపు పథకం, ధరల పెంపు, ఆ అధిక పన్నుల భారాన్ని గురించి రాష్ట్ర కార్మిక నాయకులు నిన్న చర్చలు జరిపారు. ఈ చర్చలలో కమ్యూనిస్టు కార్మిక సంఘ నాయకుడు శ్రీ కె. ఎల్. నరసింహం, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్మిక సంఘం జరుపదలచుకొన్న ఉద్యమం పట్ల అన్ని వర్గాలమధ్య హెచ్చు ఉత్సాహం కన్పిస్తున్నదని, ఈ ఉద్యమంపట్ల ఇతర కార్మిక సంస్థలోకూడా తమ సహకారాన్ని అందచేస్తున్నవని వారన్నారు.

ఈ ఉద్యమంపట్ల కాంగ్రెసు కార్మిక సంస్థ నాయకులు ప్రతిఘటనలు తెలియజేస్తున్నారని, సెప్టెంబర్ 13న సమర్పించనున్న బృహత్తర విజ్ఞప్తి పత్రంద్వారా ప్రజల అభిప్రాయాలు ప్రభుత్వానికి హెచ్చుగా ఎరుక కాగలవని వారన్నారు.

జబల్‌పూర్ కాంగ్రెస్ ప్రముఖులపై చర్య

జబల్‌పూర్, ఆగస్టు 30— జబల్‌పూర్ నగరపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ నారాయణ్ ప్రసాద్ చౌదరి (శాసన సభ్యుడు), మరి 12 మంది సభ్యులు క్రమ శిక్షణకు విరుద్ధంగా వ్యవహరించినారనే నేరంపైన వారిని కాంగ్రెసు నుంచి సస్పెండు చేశారు. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఇచ్చిన ఆదేశానికి విరుద్ధంగా వీరు నగరపాలక సంఘ అధ్యక్షుని ఎన్నికలో వ్యవహరించారట. (ప. పి.)

కాకినాడలో శ్రీసుబ్బన్న అవధానం

కాకినాడ, ఆగస్టు 30—కాకినాడ ఆంధ్ర కళా పరిషత్తు ఆధ్వర్యంలో శ్రీ సి. వి. సుబ్బన్న శతావధాని అష్టావధానం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ పి. శ్రీరామం సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పిలకలూరి పాండురంగశాస్త్రి, అష్టావధాని విధానాలను వివరించారు. కళాపరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ స్వాగతం చెప్పారు. శ్రీ గోటేటి సత్యనారాయణమూర్తి అవధానిని సభకు పరిచయం చేశారు.

నిషిద్ధాక్షరికి శ్రీ ద్వివేది సుబ్బారావు, దత్తపదికి శ్రీ బండారు అమ్మయ్య, సమస్యా పూరణకి శ్రీ జ్ఞానానందకవి, వర్ణనకు శ్రీ ఫాలంకి గంగాధరశాస్త్రి, ఆశువుకు శ్రీ వేదుల రామచంద్ర [illegible] నారాయణ [illegible] రాముం [illegible] మిగిల నరసింహారెడ్డి [illegible] ప్రశంసించారు. శ్రీ రొబ్బ సీతారామయ్యనాయుడు అవధానిని దుశ్శాలువలో సత్కరించారు.

దావాలపై జప్తులకు మినహాయింపు

లోక్‌సభలో సవరణ బిల్లు ఆమోదం

ఢిల్లీ, ఆగస్టు 30— సివిల్ ప్రొసీజర్ కోడ్‌కు ఒక సవరణను లోక్‌సభ ఆమోదించింది. జీతాలు పుచ్చుకునే ఉద్యోగులపైన సివిల్ దావాల డిక్రీల ఫలితంగా చేసే జప్తులలో లోగడ నూరు రూపాయల వరకు మినహాయించేవారు. ఈ సవరణవలన రెండు వందలు మినహాయించవలసి ఉంటుంది. ప్రభుత్వ సిబ్బంది చేసుకొన్న విజ్ఞాపన ఫలితంగా ఈ సవరణను చేస్తున్నట్లు న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ బిభుదేంద్రమిశ్ర వివరించారు.

ఈ ఒక్కరికి, జీతాలు తెచ్చుకునే వారికే గాక, తక్కువ ఆదాయం వచ్చే వ్యాపారులు రైతులకు కూడా వర్తింపజేయాలని సభ్యులు కోరారు.

శ్రీ తెన్నేటికి అస్వస్థత

విశాఖపట్నం, ఆగస్టు 30— శాసన సభ్యుడు శ్రీ తెన్నేటి [illegible] పున్నాయిన వైద్య పరీక్ష చేయించుకొనే నిమిత్తం నిన్న విశాఖపట్నంలోని కింగ్‌జార్జి ఆస్పత్రిలో చేరారు.

రాష్ట్రపతి మొరార్జీ పాటిల్‌లపై కమ్యూనిస్టు విమర్శలు

—ప్రధాని నెహ్రూ విచారం

ఢిల్లీ, ఆగస్టు 30—

ఆచార్య కృపలానీ అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభ చర్చ సందర్భంగా పదవులనుండి నిష్క్రమిస్తున్న ఆర్థిక, ఆహార శాఖల మంత్రులమీద, అమెరికాలో ఇటీవల చేసిన ప్రసంగాలకుగాను రాష్ట్రపతిమీద కమ్యూనిస్టుల విమర్శలకు ప్రధాని నెహ్రూ విచారం ప్రకటించినట్లు తెలుస్తున్నది.

పార్లమెంటు కాంగ్రెసుపక్ష సమావేశంలో శ్రీ నెహ్రూ మాట్లాడుతూ, నిర్ణయాలు తీసుకునే బాధ్యత మొత్తం మంత్రివర్గంమీద ఉండగా ఈ మంత్రులను విమర్శించిన తీరు తనకు సమ్మతంగా లేదని చెప్పారు. అలాంటి విమర్శలు చాల అనుచితమని అన్నారు.

అమెరికాలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ చేసిన ఉపన్యాసాలు భారతదేశ విదేశాంగ నీతికి విభిన్నంగా ఉన్నవని కమ్యూనిస్టులు చేసిన ఆరోపణలను ప్రధాని ఖండించినట్లు తెలుస్తున్నది.

భారతదేశ అభిప్రాయాలను రాజ్యాధినేత ప్రశంసనీయంగా వివరించి అమెరికాలో చాలా సద్భావం సృష్టించినట్లు ప్రధాని చెప్పారు.

రాష్ట్రపతి భారతదేశ విదేశాంగ నీతిని పూర్తిగా బలపరిచారని శ్రీ నెహ్రూ చెప్పినట్లు తెలుస్తున్నది. అంతేగాక విదేశాంగశాఖ ఉన్నతోద్యోగులు ఆయన వెంబడి అమెరికాకు వెళ్ళారని, వారివద్దనుండి సలహా కోరదలచినప్పుడే అందుకు వారు సర్వదా సిద్ధంగా ఉండినట్లు పేర్కొన్నారు. అందువల్ల అలాంటి బాధ్యతారహిత పద్ధతిలో రాష్ట్రపతిని విమర్శించి నిష్కారణంగా దుష్ప్రచారం చేసినందుకు శ్రీ నెహ్రూ విచారం ప్రకటించారు.

సమావేశం తర్వాత పత్రికా ప్రతినిధులకు విషయాలు చెప్పిన పార్టీ ప్రతినిధి, ప్రతిపక్ష సభ్యులు కొందరు బాధ్యతారహితంగా మాట్లాడిన తీరువల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పని చేసేందుకు ముప్పు కలిగినట్లు శ్రీ నెహ్రూ చెప్పారని తెలియజేశారు.

కాని కాంగ్రెస్‌వాదులు ఆ విధంగా వ్యవహరించనంతవరకు, తగు బాధ్యతాయుత భావం చూపుతున్నంతవరకు ఈ ముప్పును ఎదుర్కొనవచ్చునని శ్రీ నెహ్రూ చెప్పినట్లు కూడా పార్టీ ప్రతినిధి తెలియజేశారు.

నిరుద్యోగం వృద్ధి

అవాంతర పరిస్థితుల ఫలితం

ఢిల్లీ, ఆగస్టు 30— అత్యవసర పరిస్థితుల వల్ల దేశంలో నిరుద్యోగం తగ్గేందుకు మారుగా ఉద్యోగ సహాయ కేంద్రాల లెక్కల్లో నిరుద్యోగుల సంఖ్య రానురాను పెరుగుతున్నది. ఈ కేంద్రాలలోని రిజిస్టర్లలో నిరుద్యోగుల సంఖ్య గత మే మాసంలో 19.8 లక్షల నుంచి 26.3 లక్షల వరకూ పెరిగింది. కానీ రాష్ట్రాల ఉద్యోగ సహాయ కేంద్రాలలో అత్యవసర పరిస్థితుల ఫలితంగా నిరుద్యోగుల సంఖ్య చాలవరకూ తగ్గుతూవచ్చినా, కొత్తగా అంతకన్నా హెచ్చు మంది ఉద్యోగాలకై రిజిస్టరు చేసుకుంటూ వచ్చారు.

తృతీయ ప్రణాళికాంతానికి దేశంలో నిరుద్యోగులుగా వున్న విద్యావంతుల సంఖ్య 20లక్షలు కాని ఈ సంఖ్య తృతీయ ప్రణాళికాంతానికి కొత్త సభ్యు తోచేర్చి 30 లక్షలకు పెరగవచ్చు.

ప్రస్తుత తాజా లెక్కలనుబట్టి ప్రభుత్వ పరిశ్రమల్లో ఉద్యోగుల సంఖ్య 5.2 శాతం పెరిగింది. తృతీయ ప్రణాళిక 2వ సంవత్సరానికి మరో 7.2 శాతం పెరిగింది. ఇందులో స్థానిక సంస్థలకు చెందిన ఉద్యోగుల సంఖ్య హెచ్చుగా కన్పిస్తూవుంది.

పరిస్థితులు యిట్లా ఉన్నా పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక పనివారి సంఖ్య చాల కొరతగా వున్నది.

‘షుద్రాధమ నిజాయితీ లోపాన్ని అంటకట్టవద్దు’

లోక్‌సభలో డా॥ లోహియా చతురోక్తి

ఢిల్లీ, ఆగస్టు 29—దేశంలో తలసరి దినాదాయాన్ని గురించి ‘3 అణాలు—15 అణాలు’ వివాదంపై డా. రామమనోహర్ లోహియా (సో) లోక్‌సభలో నిన్న తిరిగి సిర్యాదులుచేసి సభ్యులను నవ్వించారు.

"మంత్రి శ్రీ నందా, మరి కొందరుసభ్యులలో నిజాయితీ లోపించిందని ఆరోపించారు. అయితే స్పద్రాధకు నిజాయితీ లోపాన్ని అంటకట్టరని ఆశిస్తాను" అని డా. లోహియా ప్రకటించడంతో సభ్యులంతా గొల్లున నవ్వారు.

డా. లోహియా లేఖ తనకు అందినదనీ జవాబు కోసం మంత్రికి పంపాననీ సభాపతి తెలిపారు.

భారత రాజకీయ వాతావరణంలో మార్పు

బ్రిటన్ ప్రజల విశేషాసక్తి: ఏనోటవిన్నా కామరాజ్ ప్రసక్తి

మద్రాసు, ఆగస్టు 30—

భారతదేశ రాజకీయరంగంలో కొత్త మార్పులు, కొత్త వ్యక్తులు, కొత్త వాతావరణాన్ని బ్రిటన్ ప్రజలు విశేషమైన శ్రద్ధతో పరిశీలిస్తూ, భారత దేశంలో సమాచారాలు తెలుసుకోవడానికి అత్యంత ఆసక్తి చూపిస్తున్నారని భారతదేశంలో బ్రిటన్ హైకమీషనర్ శ్రీ పాల్ గోర్‌బూత్ ప్రకటించారు.

కాంగ్రెసు పార్టీ పనికై పెద్దమంత్రుల పదవీ విరమణ వార్త ప్రభావమే బ్రిటన్ ప్రజలలో ఆసక్తికి కారణమని హైకమీషనర్ తెలిపారు.

"కాంగ్రెసు పార్టీని పటిష్ఠవంతం చేయడానికై ప్రతిపాదనలు చేసిన తరువాత ఇప్పుడు శ్రీ కామరాజ్ నుగురించి యింకా యింకా తెలుసుకోవాలని బ్రిటన్ ప్రజలు ఆసక్తిచూపుతున్నారు. బ్రిటన్‌లోని కొన్ని పత్రికలు శ్రీ కామరాజ్ ఛాయాచిత్రాలను కూడా ప్రచురించాయి"—అని హైకమీషనర్ వివరించారు.

హైకమీషనర్ బ్రిటన్‌కు వెళ్ళి మొన్న తిరిగి వచ్చారు.

వియత్నాంలో కొత్తరకం మశూచి

కొన్ని గంటల్లోగా 37 మంది బాలల మృతి

సైగాన్, ఆగస్టు 20—ఇక్కడికి నైరుతి దిశగ గల లాంగ్జుయెన్ ప్రాంతంలో ఒక వింత వ్యాధి వ్యాపిస్తున్నదనీ, దీనిఫలితంగా పూంలాం, లాంగ్‌సన్ అనే రెండు గ్రామాలలో 10 సంవత్సరాల బాలబాలికలు మొత్తం 37 మంది కొన్ని గంటలలో మరణించారనీ నిన్న ఇక్కడి అధికారవర్గాల వారు తెలియజేశారు.

ఈ వ్యాధి సోకిన బాలురకు తీవ్రమైన జ్వరం వచ్చి, దేహంపై నల్లటి మచ్చలు ఏర్పడి, ముక్కునుండి, పెద్దప్రేవునుండి రక్తం స్రవిస్తున్నదని చెప్పారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం: గాంధీ శాంతిసంస్థ హర్షం

ఢిల్లీ, ఆగస్టు 30— అమెరికా, రష్యా, బ్రిటన్‌ల మధ్య అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం కుదరడం దానిపై 100 దేశాలకు పైగా సంతకాలు చేయడంపై గాంధీ శాంతి సంస్థ కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది.

పూర్తిగా కడిగివేయునది!
క్వింక్
వాషబుల్ రాయల్ బ్లు
ఇది ఒక్కటే సాల్వ్-x గల సిరా— మీరు వ్రాయుచుండగా మీ పెన్ను శుభ్రపరచును.
భారతదేశంలో తయారుచేయువారు: పెర్‌పార్కర్ కంపెనీ లిమిటెడ్
మద్రాసు 32
ఇది, ప్రపంచంలో ఎక్కువగా కోరబడే పెన్నులు నిర్మించే ది పార్కర్ పెన్ కంపెనీ ఉత్పత్తి

శిరోజాలు రాలుట

సహజంగా నిలుప వచ్చును విూరు చేయ వలసిం దల్లా ఇంతే

మీరు వాడే తల నూనెలో అర కిలో కొబ్బరి నూనె లేక ఆముదంలో ఝరణ్ ఒక సీసాడు కలపండి. ఈ విధంగా తయారైన మిగుల గుణకారిమైన నూనెను రోజూ తలకు రాసుకొని శిరోజాలు రాలి పోయే అవస్థను తొలిగించుకోండి. ఇంతేగాక మీ శిరోజాలు దట్టంగా ను పొత్తుగాను పెరుగుతాయి.

ఝరణ్

పొత్తయిన పొడవగు శిరోజాల కోసం

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:- సుగంధ హర్ అహమదాబాద్-1
ఏజెంట్లు:- సి. నరోత్తమ్ అండ్ కం., బొంబాయి-2.

MPS-TEL.

స్టాకిస్టులు: విశాఖపట్నం: మెసర్స్, వైజాగ్ ఎంపోరియం, మెయిన్‌రోడ్డు. విజయవాడ: మెసర్స్, పువ్వాడ పుల్లయ్య అండ్ సన్స్. కాకినాడ: మెసర్స్, కృపా ఎంపోరియం.
శ్రీకాకుళం ఏజంటు: మెసర్స్, శ్రీ కృష్ణా మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, శ్రీకాకుళం (ఏ.పి.)

టెండరు నోటీసు

కదిరి పంచాయతీ

ఈ దిగువ పనులు చేయుటకు 12—9—63 వ తేదీ సాయంత్రం 4—00 గంటల వరకు సీలువేసిన టెండర్లు కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు	డిపాజిట్టు
1.	1వ వార్డులో బండలు పరచుట	రు. 3000/—	రు. 150/—
2.	హాస్పిటల్ — చాకు తారు రోడ్డు	రు. 11,900/—	రు. 595/—
3.	రైల్వే ఫీడర్ రోడ్డు రిపేర్లు	రు. 8,800/—	రు. 440/—
4.	4వ వార్డులో కాలువ మరియు బండలు పరచుట	రు. 5000/—	రు. 250/—
		రు. 3550/—	రు. 180/—
5.	5వ వార్డులో సిమెంటు కాంక్రీటు రోడ్డు	రు. 3600/—	రు. 180/—
6.	6వ వార్డులో ఖునాడు సిమెంటు కాంక్రీటు రోడ్డు	రు. 5000/—	రు. 250/—
		రు. 1500/—	రు. 75/—
		రు. 1500/—	రు. 75/—
7.	టౌనువార్డులో రెండురోడ్లు పరచుట	రు. 2100/—	రు. 105/—
		రు. 1450/—	రు. 75/—

కదిరి, (అనంతపురం జిల్లా)
22—8—1963.

(సం) ఏ. బదిరి నారాయణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
కదిరి పంచాయతీ.

దక్షిణ రైల్వే

TENDER NOTICE NO. 7/CN/BZA/1963 OF 26-8-63.

దిగువ పనులకు విడివిడిగా సీలువేసిన టెండర్లు దిగువ తేదీలలో మ. 1 గం. వరకు విజయవాడ—2, దక్షిణ రైల్వే, కన్‌స్ట్రక్షన్, డిప్యూటీ చీఫ్ యింజనీరుచే కోరబడుతున్నవి.

వరుస నెం.	పని వివరణ	పని సుమారు నగదు విలువ	ధరావతు సొమ్ము
1.	నార్తు ఈస్టు లైన్‌మీద తుని, గోపాలపట్నం స్టేషను మధ్య జంటమార్గము.	రు.	రు.
1.	రేగుపాలెం (సహా) యలమంచిలి (సహా) మధ్య మొదట బాలస్టింగుకు ఇసుక బాలస్టు, 1½" సైజు 1" సైజు గట్టి గ్రానైట్ రాతి బాలస్టు సప్లయి.	96,000—	2,400—
2.	యలమంచిలి (మినహా) బయ్యవరం (సహా) మధ్య మొదటి బాలస్టింగుకు, ఇసుక బాలస్టు, 1½" సైజు, 1" సైజు గట్టి గ్రానైట్ రాతిబాలస్టు సప్లయి.	1,35,000—	3,375—
3.	రేగుపాలెములో స్టేషన్ బిల్డింగు, ప్యాసెంజర్ ప్లాట్‌ఫారములు, మరుగుదొడ్లు వగైరా నిర్మాణము.	22,400—	560—
4.	తునిలో గుడ్సుషెడ్డు, అప్రోచి రోడ్డు, ప్యాసెంజర్ ప్లాట్‌ఫారం, మరుగుదొడ్లు వగైరా నిర్మాణం.	56,000—	1,400—

ఒక్కొక్క అయిటముకు టెండరు ఫారం ఖరీదు. రు. 10—

అన్ని అయిటములకు టెండరు ఫారములు జారీచేయుటకు కడపటి తేది	19—9—63
అన్ని అయిటములకు ధరావతు సొమ్ము డిపాజిటుకు కడపటి తేది	19—9—63
అన్ని అయిటములకు టెండర్లు తీసుకొనుటకు కడపటి తేది	21—9—63
అన్ని అయిటములకు టెండర్లు తెరచు తేది	21—9—63

పనిపూర్తిచేయవలసినకాలము 1, 2, 4 అయిటములకు 3 నెలలు, 3వ అయిటముకు 2 నెలలు.

పైన తెలిపిన ప్రకారం ధరావతుసొమ్ము ముందుగా విజయవాడ, దక్షిణరైల్వే, డివిజనల్ డీ మాస్టరుకు పైన తెలిపిన తేదీ మ. 12 గం. లోపల చెల్లించవలెను.

టెండర్లు పైన తెలిపిన తేదీ మ. 2—30 గం. కు తెరవబడును.

టెండరుతో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు తప్పక జతపరిచి పంపవలెను. ఇంతకు ముందుగా పంపి పున్నయెడల అది ఏపనికొరకు పంపబడినదో సదరు రిఫరెన్సు తెలుపవలెను.

మిగతా వివరములు, టెండరు ఫారములు (ఒకరివి మరియొకరికి మార్చుకొనుటకువీలులేదు) ఒక్కొక్క సెట్టు ఖరీదు క్రింద రు 10. విజయవాడ—2, దక్షిణరైల్వే, డివిజనల్ సే మాస్టరుకు గాని, దక్షిణరైల్వే తాలూకు ఏ స్టేషను మాస్టరుకుగాని చెల్లించి (ఈ సొమ్ము వాపసు చేయబడదు) సదరు రశీదు చూపించినమీదట పైనతెలిపిన తేదీ మ. 10—00లోగా విజయవాడ—2 దక్షిణ రైల్వే, కన్‌స్ట్రక్షన్, డిప్యూటీ చీఫ్ యింజనీరు ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారములు ఖరీదుక్రింద చెల్లింపబడు సొమ్ము నరాసరి విజయవాడ—2, కన్‌స్ట్రక్షన్, డిప్యూటీ చీఫ్ యింజనీరుచే తీసుకొనబడదు.

రేడియో

(ఆదివారం, సెప్టెంబర్ 1)

తెలుగులో వార్తలు :-
ఉదయం 7; మధ్యాహ్నం 1-50
సాయంత్రం 7 గం

ఆంగ్లములో వార్తలు :-
ఉదయం 8; మధ్యాహ్నం 1-30.
రాత్రి 9 గం.

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లలో ఉదయం: 6—30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి సంస్కృత కార్యక్రమం 'తస్మాత్ యుధ్యస్వభారత' ప్రసంగం గుర్రుగంటుల లక్ష్మణశాస్త్రి, 7—45 శైలజా మహాబలేశ్వర్‌కర్, 8—00 ఆం. వా, 8—15 దేశభక్తి పాటలు; ఎస్. గోవిందాచారి బృందం, 8—30 శైలజా మహాబలేశ్వర్‌కర్, 8—45 పిల్లలకు పాటలు, 9—00 బచ్చోంకేలియే, మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1—40 హిం.వా 1—50 తె. వా, 2—0 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, వాతావరణ సూచన, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 బాలవినోదం; 3—00 విజయవాడ వలె, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 6—20 నగరవాణి నగర శ్రోతలకు, 7—00 తె. వా, 7—15 ఆట డైరీ (ఉర్దూ), 7—20 విరామ సంగీతం, 7—30 మేరీ జిందగీకీ కహానీ ప్రసంగం (ఉర్దూ) రాధేశ్యామ్ కథావాచక్, 7—50 విరామ సంగీతం, 8—00 చిత్ర సీమ, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—45 శైలజా మహాబలేశ్వర్‌కర్: ఖయాల్, 9—00 ఆం.వా, 9—15 ఉర్దూలోవార్తలు, 10—35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీటర్లలో (1190 కిలోసైకిల్స్)

89.42 మీటర్లలో ఉదయం: 8—30 ఈ విశ్వకరశాస్త్రి: వీణ వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, మధ్యాహ్నం: 2—10 ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, సాయంత్రం: 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 8—45 లలిత సంగీతం, 9—25 విరామ సంగీతం, 9—45 సంగీతామృతం వేదునేనారి కృష్ణమూర్తి, 10—30 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ :

357.1 మీటర్లలో ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రభాత వార్తలు, 6—40 ఆం. వా, 6—45 భక్తిరంజని తరంగాలు: వోలేటి వెంకటేశ్వర్లు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా, 7—15 సంగీత శిక్షణ, 7—30 అమరవాణి (హైదరాబాద్‌నుండి రిలే), 7—45 త్యాగరాజ కృతి సమారాధనం: ఎస్. పి. వి. జగన్నాధాచార్యులు, 8—00 ఆం. వా, 8—15 దేశభక్తిగేయాలు 8—30 పాలవెల్లి—పిల్లల కార్యక్రమం, మధ్యాహ్నం: 12—30 టి. కె. జయరామ అయ్యర్: వయొలిన్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే), 1—40 హిం. వా, 1—50 తె. వా, 2—00 వాతావరణ సూచన, 3—00 పాలభంజిక నాటిక రచన 'హితశ్రీ', సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా, 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 శ్రీరంగం గోపాలరత్నం డి. పాండురంగరాజు: వయొలిన్, క్రొవ్విడి హనుమంతరావు: మృదంగం, అన్నవరపు గోపాలం: ఘటం, 8—10 ఢిల్లీనుండి రిలే, 8—40 ఫిల్మ్ సంగీతం, 9—00 ఆం. వా, 9—25 ఈనెలపాట, 9—45 లలిత సంగీతం వి. సరళ, 10—00 టి. కె. జయరామఅయ్యర్: వయొలిన్, 10—35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

416.7 మీటర్లలో ఉదయం: 6—45 మంగళగానం, 7—05 ఉపాసన పాట, 7—30 చిత్రగానం, 8—15 ఆర్. వేదవల్లి ఆర్. కె. వెంకటరామశాస్త్రి: వయొలిన్ పాల్ఘాట్ కె. కుంజుమణి: మృదంగం, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందుస్థానీ సంగీతం వజీకత్ అలీ సలామత్ అలీ, 1—30 గానమంజరి, 1—40 హిం.వా, 1—50 వాతావరణ సూచన గీతమంజరి, 2—25 కలప్. గోవిందరాజపిళ్లె, సాయంత్రం: 5—30 కె. ఎస్. వేదనాయకి, 7—00 హరికేశవల్లూర్ ఎస్. వైద్యలింగం, 8—00 కె. ఎస్. వేదనాయకి, 8—30 ఢిల్లీనుండిరిలే, 8—45 విరామ సంగీతం, 9—00 హరికేశవల్లూర్ ఎస్. వైద్యలింగం, 10—30 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

211.3 మీటర్లలో ఉదయం: 7—00 తె. వా, 7—15 సంగీతమంజరి, 7—30 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 8—00 ఆం. వా, మధ్యాహ్నం: 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమం, 12—00 హనుమతె కన్నడ కదంబ కార్యక్రమం, 1—00 వాద్యగోష్ఠి 1—30 ఆం. వా, 1—40 గీతమంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం, 3—00 బి. రాజం అయ్యర్, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 6—00 ఆం.వా, 6—20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6—35 శ్రోతలు కోరినపాటలు, 7—00 తె. వా, 7—15 వాద్య సంగీతం, 7—45 దివాష్ డు సీరియల్ స్కెచ్, 8—30 జయలక్ష్మి శేషాద్రి: వీణ, 9—00 ఆం. వా, 9—45 పాశ్చాత్య సంగీతం, 10—35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు (సి)

193.5 మీటర్లలో వివిధభారతి (రిలే)



ప్రస్తుతం యూరప్‌లో పర్యటిస్తున్న మైసూరు గవర్నర్, వారి బృందం- పోప్ పాల్‌ను కలుసుకున్నారు

పొరుగుదేశ వ్యవహారాల్లో తటస్థంగా వుండాలి

పరస్పర స్నేహ సహకారాలకు మూలమని నేపాల్ రాజు హితవు

ఢిల్లీ, ఆగస్టు 30— **పొరుగుదేశాల వ్యవహారాల్లో అనవసరంగా జోక్యం కల్గించుకోకుండా తటస్థంగా వుండటం పరస్పర స్నేహ సహకారాలవృద్ధికి మూలమని నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర అన్నారు.**

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గౌరవార్థం నేపాల్ రాయబారి కార్యాలయంలో జరిగిన విందు సందర్భంలో నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:— నేపాల్‌పట్ల భారతదేశం చూపుతున్న ప్రేమ విశ్వాసాలు, సహకారం ప్రాతిపదికగా ఉభయ దేశాలకు సంబంధించిన పరస్పర సమస్యలను త్వరగా పరిష్కారం కాగల ... ఉభయ దేశాల సరిహద్దు మేర నూరుమైళ్ళవరకూ విస్తరించి వుంది. శతాబ్దాల తరబడి భారత నేపాల్ ప్రజలు పరస్పర ప్రేమ, సహకారాలతో జీవిస్తున్నారు. దీన్నిబట్టి చూస్తే ఉభయ దేశాల మధ్య సన్నిహిత, అవినాభావ సంబంధం ఉన్నది దనటంలో ఏలాంటి సందేహమూలేదు. నేపాల్ విద్యార్థులకు భారతీయ విద్యా సంస్థలలో హెచ్చుగా ఆదరణ లభించినందుకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను.

ప్రపంచ దేశాల మధ్యగల తీవ్ర వాతావరణాన్ని తగ్గించటానికి అగ్ర రాజ్యాలు చేస్తున్న కృషి హర్షించ తగినది. కానీ పొరుగు దేశాల మధ్య కలతలు ఉద్భవించటం కొంత విచారకరమైన విషయమే. పొరుగు దేశాల కలతలకు సంబంధించి నంతవరకూ ఇతరులు అనవసర జోక్యం కల్గించుకోకుండాపూర్తిగా తటస్థ విధానాన్ని అవలంబించడం పరస్పర స్నేహ సంబంధాల వృద్ధికి మూలం కాగలదు.

నేపాల్ సంప్రదాయాలనుబట్టి పార్టీ రహిత విధానాన్ని చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలలో మేముఎడతెరిపిలేకుండా కృషి చేస్తున్నాము. ఇతరుల వ్యవహారాలను గురించి ఆలోచించగల వ్యవధి మాకులేదు.

నేపాల్‌దేశాన్ని సందర్శించ వలసిందిగా మేము అందజేసిన ఆహ్వానంపట్ల రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తమ సమ్మతి తెలియజేశారు. త్వరలోనే వారు నేపాల్ దేశాన్ని సందర్శించవచ్చని ఆశిస్తున్నాను. ఈ విధమైన పరస్పర పర్యటనలు ఉభయదేశాల స్నేహ సంబంధాలను వృద్ధి చేయగలవని ఆశిస్తున్నాను.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ఈ క్రింది విధంగా అన్నారు:—భారత నేపాల్ స్నేహసంబంధాలు ఉభయదేశాల ప్రజల సంక్షేమం దృష్ట్యా జరుగుతున్నవి. ఈ ఉభయ దేశాలపైన ప్రపంచ సమస్యల వల్ల కలిగే ప్రమాదాలను ఎదుర్కొనటానికి ఉభయులు సమిష్టిగా కృషి చేయాలని కోరుతున్నాను.

ఈ సందర్భంలో అజాద్ భవనంలో ఏర్పాటైన నేపాల్ కళా ప్రదర్శనకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు. ఆయాదేశాల కళ, సంస్కృతి, శిల్పం ద్వారానే ప్రజల జీవన విధానాలను అర్థం చేసుకోవచ్చునని, ఇటువంటి ప్రదర్శనలు ఉభయదేశాల స్నేహసంబంధాలను వృద్ధి చేయగలవని రాష్ట్రపతి అన్నారు.

ఉభయదేశాల స్నేహసంబంధాలు, ఐక్యమత్యం, సంస్కృతి, కళాసంప్రదాయాల దృష్ట్యా అవగత మవుతున్నదని భారత సంస్కృతి వ్యవహారాల శాఖమంత్రి శ్రీ హుమయూన్‌కబీర్ అన్నారు. మరొక స్వాగత పత్రాన్ని సమర్పించారు. ఉభయదేశాలమధ్య ఇటువంటి ప్రదర్శనలు హెచ్చుగా ఏర్పాటు కావాలని వారన్నారు.

నేపాల్‌రాజు మహేంద్రకు భారతదేశంలో తయారైన ఒక సైకిల్‌ను బహూకరించారు. భారతదేశంలోని సైకిళ్ళ తయారీనిగురించి శ్రీ బిశ్వాంభర్‌దాస్‌కుమార్ వివరించారు. ఇటువంటి కర్మాగారాలను నేపాల్లో కూడా స్థాపించాలని శ్రీ మహేంద్ర అన్నారు. పంజాబ్‌లోని సోనా పేటలో తయారవుతున్న సైకిళ్ళ కర్మాగారాన్ని నేపాల్ రాజు ఈ రోజు సందర్శిస్తారు.

ఈ విందుకు ప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, శ్రీ వై. బి. చవన్, నేపాల్ రాయబారి హరీశ్వర్‌దయాళ్, శ్రీమతి దయాళ్ శ్రీ మనుభాయ్‌షా తదితరులు హాజరైనారు.

దిగుమతుల వృద్ధికి త్యాగాలు చేయాలి

మంత్రి శ్రీ పాటిల్ హితవు

ఢిల్లీ, ఆగస్టు 30—అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థదృష్ట్యా మనకు అవసరమైన సరకులను విదేశాలనుండి దిగుమతిచేసుకోవలసి వచ్చినపుడు భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాల ... వరకూ త్యాగం చేయవలసిన అవసరం ... ఈ విధానం రీత్యా భారతదేశం ... కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

నిన్న వ్యవసాయ పరిశీలక మండలి సమావేశం జరిగింది. శ్రీ పాటిల్ ఈ సమావేశానికి హాజరు కాకపోయినా, వారి ఉపన్యాసాన్ని సమావేశంలో చదివారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ శాస్త్రజ్ఞులు వ్యవసాయ రాబడి పెరిగేటందుకూ, పంటలు ఆహార ధాన్యాలు హెచ్చుగా వృద్ధిఅయ్యే లాగు హెచ్చుగా కృషిచేయాలని శ్రీ పాటిల్ అన్నారు. ఇందుకు కేంద్ర వ్యవసాయ పరిశీలక మండలి హెచ్చుగా కృషి చేయాలి వారన్నారు.

వ్యవసాయాభివృద్ధికి రైతులకు ఆర్థికాభివృద్ధి మండలి, ఋణ విముక్త సంస్థలు ఏర్పాటు కావటం హర్షదాయకమనీ, రైతులు ఋణవిముక్తికై రిజర్వుబ్యాంకు వారు నూతన కార్యక్రమాలను, రూపొందిస్తున్నారనీ, రైతులకు దీర్ఘకాలిక అప్పులుయిచ్చేవిషయంలో ప్రభుత్వం నూతన చర్యలు తీసుకున్నదనీ వారన్నారు. ఇంతే కాక ఒక్కొక్క ప్రాంతంలో వ్యవసాయనిపుణులు మరొక ప్రాంతానికి ఉపయోగపడేలాగు వ్యవసాయ శాఖలో భారత సర్వీసును ఏర్పాటు చేస్తున్నామనీ మంత్రి అన్నారు.

దేశానికి అవసరమైన రసాయనిక ఎరువుల అవసరాలను, రసాయనిక ఎరువుల ఉత్పత్తిని గురించి యిటీవల సమగ్రమైన సర్వే జరిపించామని, రసాయనిక ఎరువుల ఉత్పత్తి, ఖర్చులు, గిడ్డంగి వసతులను-గురించి కూడా ప్రాథమిక పరిశీలనలు జరిగినవనీ కేంద్రవ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ తెలియజేశారు. ఈ చర్చలలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, సమాజ వికాస శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే, ప్రణాళికా మండలి సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ పాల్గొన్నారు.

కొన్ని రాష్ట్రాలలో రసాయనిక ఎరువుల ధరలు చాల హెచ్చుగా ఉన్నందువల్ల రైతులు విరివిగా ఎరువులను వాడుకోలేకున్నారని కొందరన్నారు. రసాయనిక ఎరువుల తయారీలో ధరలు అధికంగా పెరగటానికి, అధిక ఖర్చులతో యంత్రాలను దిగుమతి చేసుకోవటం ప్రధాన కారణంగా ఉన్నదనీ, ఈ కారణంగా హెచ్చుగా లాభాలు కూడా గడించటానికి వీలు లేకున్నదని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

రసాయనిక ఎరువుల ఉత్పత్తి స్వయంసమృద్ధి చెందటానికి మరికొంతకాలం పట్టనున్నందున స్థానికంగా లభ్యమయ్యే ప్రకృతిఎరువుల ఉత్పత్తిని గురించి హెచ్చుగా శ్రద్ధ చూపాలని శ్రీ శ్రీమన్నారయణ్ సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించినంతవరకూ గ్రామీణ ఉత్పత్తి పథకాలు ఏమంత వాస్తవికంగా కన్పించటంలేదనీ వారన్నారు.

సెప్టెంబరు 23 న మైసూరు శాసనమండలి ఉపఎన్నిక

ఢిల్లీ, ఆగస్టు 30—మైసూరు శాసనమండలికి సెప్టెంబరు 23 న తేది ఉపఎన్నిక జరగాలని నిర్ణయించారు.

అభ్యర్థిపత్రాల దాఖలుకు సెప్టెంబరు 9 తుది గడువు. 11 తేది పరిశీలన జరుగుతుంది. 16 తేది ఉపసంహరణకు ఆఖరు గడువు.

సిరియా చర్యలను ఖండించే తీర్మానం

భద్రతా సంఘంలో అమెరికా బ్రిటన్‌ల ప్రతిపాదన

సమితి, ఆగస్టు 30—ఆగస్టు 19 న "ఉద్దేశపూర్వకంగా" ఇజ్రేల్ పౌరుల నిద్దరిని "ఖూనీ" చేయడంతో కూడిన సంఘటనను ఖండించాలని కోరుతూ అమెరికా బ్రిటన్‌లు నిన్న భద్రతా సంఘంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"జోరాన్ నదివైపునుండి ఇజ్రేల్ భూభాగంలోనికి ప్రవేశించిన ఒక సాయుధ బృందం ఈ ఖూనీ సంఘటనకు బాధ్యత వహించవలసి ఉన్నట్లుగా ద్యోతకమవుతూ ఉంది" అని సమితి ఉద్యోగి ఒకరు ఈ సంఘటన విషయమై సమర్పించిన నివేదికలో ఉన్న భాగాన్ని నిరూపణకోసం సిరియాకు చూపించాలని కూడా బ్రిటన్ అమెరికాలు తమ తీర్మానంలో భద్రతా సంఘాన్ని కోరాయి.

ఇంతకూ ఈ సంఘటన విషయమై ఈ తీర్మానంలో సిరియాను ప్రత్యక్షంగా నిందించడం లేదు.

సిరియా — ఇజ్రేల్ దేశాల పరస్పర దురాక్రమణ ఆరోపణలను గురించి భద్రతాసంఘంలో నిన్న మూడవరోజు చర్చల సందర్భంలో ప్రవేశపెట్టిన ఈ తీర్మానంలో ఇరుగు పొరుగు రాజ్యాలుగా ఉన్న సిరియా ఇజ్రేల్‌లు త్వరగా యుద్ధవిరమణ సంఘంతో సహకరించే విధంగా చేయాలనీ, ఈ రెండుదేశాల సరిహద్దులలోని తీవ్రతను సడలించడానికై సమితి యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘం ముఖ్యోద్యోగి జనరల్ ఆడ్ బుల్ ప్రతిపాదించిన చర్యలను అమలు జరపడానికి ఈ రెండు దేశాలూ అన్నివిధాలా సహకరించాలనీ కోరడం జరిగింది.

ఈ తీవ్రతను ఎడలించే చర్యలను అమలు జరపడంలో సాధ్యపడే అభివృద్ధి విషయమై డిసెంబరు 31 న ఒక నివేదికను సమర్పించవలసినదిగా సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్‌ను కోరడం జరుగుతుంది.

గతవారం ఇజ్రేల్ పౌరుల నిద్దరిని హత్యచేసినందుకూ, ఈ సంవత్సరంలో ఇంతవరకూ ఇజ్రేల్‌పై 97 సార్లు కాల్పులు జరిపినందుకూ సిరియాను ఖండించాలని కోరుతూ ఇజ్రేల్ భద్రతా సంఘం ఎదిటికి వచ్చింది.

ఇజ్రేల్‌కు చెందిన 15 సైనిక శకటాలు సైనికి మండలంలో నుండి సిరియాలోని ఒక గ్రామంపై కాల్పులు జరిపాయనీ, దీనికి గాను ఇజ్రేల్‌ను ఖండించాలని కోరుతూ సిరియా భద్రతా సంఘం ఎదిటికి వచ్చింది.

అమెరికా, బ్రిటన్‌ల తీర్మానంపై ఇంకా చర్చ జరుగవలసి ఉంది. భద్రతా సంఘంలో ఈ రోజు కూడా ఈ చర్చను కొనసాగిస్తారు.

వెనుకబడిఉన్న పాతపట్నం తాలూకా

అభివృద్ధికై శ్రీ గున్నయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 30—శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తాలూకాలో ఆరు చిన్న నీటిపారు పథకాలను శీఘ్రంగా అమలుపరచాలని అభ్యర్థిస్తూ శాసన సభ్యుడు శ్రీ పోతుల గున్నయ్య ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి, నీటి సాగు విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ సుబ్బారెడ్డికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఈ ఆరు పథకాలను అమలుపరిస్తే పన్నెండు వేల ఎకరాల భూమి సాగుక్రిందికి వస్తుందనీ, ఆరు లక్షల రూపాయలు మాత్రమే వీటికి ఖర్చు కాగలవనీ విజ్ఞాపన పత్రంలో శ్రీ గున్నయ్య వివరించారు.

పాతపట్నం తాలూకా చాలా వెనుకబడి ఉన్నదనీ, ఈ తాలూకా అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే శ్రద్ధ వహించాలనీ పేర్కొన్నారు.

తాలూకాలో ఎస్టేటు రోడ్లను మరమ్మత్తు చేయించాలనీ, ప్రభుత్వం వాటిని స్వాధీనపరచుకుని అభివృద్ధి చేయాలనీ శ్రీ గున్నయ్య సూచించారు.

జామిని గిరిజనవాడ పథకం, కొత్తూరు నివాగను హరిజనవాడ పథకం, నివాగను ఉన్నత పాఠశాల హాస్టల్ భవనం, కల్లుము హరిజన బోర్డింగ్ గృహం పథకం, చాపరా హరిజన బోర్డింగ్ గృహం పథకం నీటి నన్నింటినీ ఆ ప్రాంతంలోని హరిజన, గిరిజనుల సహాయార్థం ప్రభుత్వం శీఘ్రంగా అమలుపరచాలని శ్రీ గున్నయ్య సూచించారు.

ఈ తాలూకా అభివృద్ధికై అవసరమైన సహాయం చేస్తామని ముఖ్యమంత్రికీ ఆర్థికమంత్రి వాగ్దానం చేశారని తెలుస్తున్నది.

క్రీడాలోకం:

సెమి ఫైనల్సుకు ఇద్దరు భారతీయుల చేరిక

న్యూజీలాండ్ బాడ్మింటన్ పోటీలు

వెల్లింగ్టన్, ఆగస్టు 29—భారత ఆటగాళ్ళు నందూ నతేకర్, త్రిలోక్‌నాథ్‌సేత్ యిక్కడ హామిల్టన్‌లో సాగుతున్న న్యూజీలాండ్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ సెమిఫైనల్సుకు చేరుకున్నారు. వాళ్ళతోపాటు యిద్దరు మలయా వారు టెక్యూసాన్, ఈ చెంగ్‌హోలునహా యీ వరుసను చేరారు.

భారత మేటి ఆటకాడు నతేకర్ మలయా ఆటకాడు టాన్‌సీఖాన్‌ను 15—2, 15—9తో సులభంగా వోడించగా సేత్ మలయా ఆటకాడు న్యాటూన్‌బీని 12—15, 15—8, 15—7 తో కొంత కష్టంతో గెలిచాడు.

మరి రెండు క్వార్టర్ ఫైనల్స్‌లో డే దక్షిణాఫ్రికా ఆటకాడు పార్సన్సును 15—5, 15—6తో గెలువగా ఈ రాబ్సన్‌ను (న్యూజీలాండ్) 15—7, 15—2 తో వోడించాడు.

సెమిఫైనల్స్ పోటీలు యీ క్రింది ఆటగాళ్ళకు జరుగుతాయి. సేత్‌కు టెక్యూసాన్‌కు పోటీ. నతేకర్ ఈ చెంగ్‌హోకు పోటీ.

ఇతర ఫలితాలు:—

(స్త్రీల సింగిల్సు (క్వార్టరుఫైనల్సు) మిసెస్ జే. రాబ్సన్ (న్యూజీలాండ్) మిసెస్ జే. బ్రయాన్ (దక్షిణాఫ్రికా) ను 11—1, 11—1 తో వోడించింది. మిసెస్ కే. స్వారిడిన్ (దక్షిణాఫ్రికా) మిస్. కే. విలియంసు (న్యూజీలాండ్) ను 11—7 11—3తో గెలిచింది. మిస్. ఏ. ప్రిచర్డు (న్యూజీలాండ్) మిసెస్. ఏ. బట్లర్‌నర్‌ను (న్యూజీలాండ్) 11—6, 11—1 తో వోడించింది.

వెస్టుఇండీస్‌పై కెంట్ ఆధిక్యత

మాక్‌మారిన్ సెంచరీ

క్యాంటర్బరీ, ఆగస్టు 29—కెంట్ జట్టు వెస్టు ఇండీస్ పర్యటకులను రెండవ రోజు ఆటలో 232 పరుగులకే అందరిని వోడించినపుడు వాళ్ళకు 89 పరుగులతో తొలి ఇన్నింగు ఆధిక్యత చేకూరింది. వెస్టు ఇండీస్ జట్టు ప్రారంభ ఆటకాడు మాక్‌మారిన్ యిందులో సెంచరీని సాధించాడు—కెంట్‌జట్టు బౌలరు ఆండర్‌ఉడ్ 66 పరుగులకు 5 వెస్టు ఇండీస్ ఆటగాళ్ళను చెంగిపడేశాడు.

సాయంత్రం ఆట ముగిసే సమయానికి కెంట్ జట్టు తన రెండవ ఇన్నింగులో ఒక వికెటు నష్టపోయి 55 పరుగులు సంపాదించింది.

స్కోరు:—కెంట్‌జట్టు 321, మళ్ళీ ఒక వికెటుకు 55.

వెస్టుఇండీస్ జట్టు 232.

భారత్‌కు పటౌడి తిరుగు ప్రయాణం

లండన్, ఆగస్టు 28—ఇంగ్లాండు కౌంటీ పోటీలలో ససెక్సు తరపున ఆడుతూ వచ్చిన పటౌడినవాబు త్వరలో స్వదేశానికి వెళ్ళనున్నారు. ఆయన యీ సారి పోటీలలో ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయం జట్టుకు నాయకత్వం వహించాడు. పటౌడి నవాబు భవిష్యత్ కార్యక్రమం ఇంకా స్థిరం కాలేదు. అతడు రాబోయే సంవత్సరం కూడా తమ ససెక్సు జట్టు తరపున ఆడాలని తామాశిస్తున్నామనికాని అది జరుగగలదని ధైర్యంగా విశ్వసించలేమనీ ససెక్సు జట్టు కార్యదర్శి జార్జిగిన్నస్టన్ నేడు చెప్పాడు.

క్వార్టరు ఫైనలుకు ఏ. ఎస్. సి. జట్టుచేరిక

రెడ్‌ట్రయాంగిల్ హాకీ

బెంగళూరు, ఆగస్టు 29—ఇక్కడ బి. ఆర్. వి. గ్రౌండ్సులో ఈ దినం సాయంత్రం ఏ.యస్.సి. జట్టు రెడ్ ట్రయాంగిల్ హాకీ పోటీయందు అశోక్ క్లబ్‌ను 10—0 గోలులతో చిత్తుగా వోడించి క్వార్టరు ఫైనలు చేరుకుంది.

ఏ. యస్.సి. సెంటర్ ఫార్వర్డు ఆంతోనీ వరుసగా 4 గోలులు 16 నిమిషాలలో సాధించాడు. శాంతకుమార్, దావుద్‌లు తొలి అరగంటలోనే చెరీ ఒక గోలు సంపాదించి స్కోరు 6—0 అయ్యే లాగున చేశారు.

ఉత్తరార్థంలో ఏ. ఎస్. సి. వారు మరి నాలుగు గోలులు ఆంతోనీ, దావుద్‌లు చెరీ ఒక గోలు కబీర్ రెండు గోలులు సంపాదించారు.

లాయోలా, మైసూరు జట్లకు పోటీ

ఎర్క్ స్సైనెక్‌కప్ టెన్నిస్

మద్రాసు, ఆగస్టు 30—లయోలాకాలేజి నిర్వహిస్తున్న ఎర్క్‌స్సైనెక్‌కప్ టెన్నిస్ టోర్నమెంటు డబుల్సు ఫైనలులో లయోలాకు చెందిన అజిత్ శెట్టి చంద్రకుమార్ జట్టు మైసూరు జట్టు వసంత్‌మాధవ్, డెరెక్‌డెసోలు ఆడతారు.

లయోలాజట్టు ఆటగాళ్ళు నిన్న సాయంత్రం తొలి సెట్టును నష్టపోయి ఇంజనీరింగ్ ఆటగాళ్ళు రామమూర్తి, హైదరీలను 5—7, 6—1 6—1తో వోడించారు.

కడపజిల్లా క్రీడా వ్యాయామసంఘం

కడప, ఆగస్టు 30—కడపజిల్లా వ్యాయామ క్రీడా సంఘ సమావేశం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఏ. పి. నాయుడు అధ్యక్షతన మేరియాపురంలోని సెంట్‌జోసెఫ్స్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ప్రాంతీయ వ్యాయామ విద్యా ఇన్‌స్పెక్టరు (అనంతపురం) కూడా హాజరైనారు. జిల్లా వ్యాయామక్రీడోత్సవాలు శ్రీ రామకృష్ణ ఉన్నత పాఠశాల మైదానంలో జరపాలని నిశ్చయించారు. ఈ క్రింది వారితో సంఘాన్ని ఏర్పాటు చేశారు:—అధ్యక్షుడు శ్రీ ఏ. పి. నాయుడు. ఉపాధ్యక్షుడు శ్రీ జోగిరెడ్డి. కార్యదర్శి శ్రీ వై. వి. సుబ్బయ్య. వీరుగాక రాజంపేట, వేంపల్లె, ప్రొద్దుటూరు, కడప ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల వ్యాయామ విద్యా డైరెక్టర్లు సభ్యులుగా ఉంటారు. (మ. వి)

లయాన్సుకు వెళ్లే భారత హాకీజట్టు

ఢిల్లీ జట్టుతో ప్రదర్శన పోటీ

జలంధర్, ఆగస్టు 29— లయాన్స్‌లో అంతర్జాతీయ హాకీ పోటీలలో పాల్గొనటానికి వెళ్ళే భారత హాకీ జట్టు నేడిక్కడనుండి హిస్సార్‌కు బయల్దేరి వెళ్ళింది. ఆ జట్టు రేపిక్కడ ఢిల్లీ జట్టుతో ప్రదర్శన పోటీ ఆడుతుంది. భారతజట్టు సెప్టెంబరు 1వ తేదీని కర్నాల్‌లో మరొక ప్రదర్శన పోటీ ఆడి, సెప్టెంబరు 5వతేదీని ఢిల్లీ విమానా వైరోబీకి వెళ్తారు. కెన్యానుండి భారతజట్టు లయాన్సు వెడుతుంది.

దేశానికి ఎలా సహాయకారి?

కామరాజ్ పథకంపై శ్రీ మసానీ వ్యాఖ్య

ఢిల్లీ, ఆగస్టు 29—కామరాజ్ పథకం అమలు జరపడంవల్ల దేశానికి ఎలా ఉపకరించేది తనకు తెలియదని స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ చెప్పారు.

ఢిల్లీ స్వతంత్ర క్లబ్ విన్న తను చేసిన సందర్భంగా శ్రీ మసానీ ... కేంద్ర మంత్రివర్గం నుండి ... న్నున్న మంత్రులు అందరు అనుభవజ్ఞులు, సమర్థులు, నిజాయితీపరులు అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో మరింత శీలవంతులు, సమర్థులు ఉండవచ్చు. కొత్తవారికోసం వేచివుండాలి. అప్పుడుమాత్రమే ప్రభుత్వం ఎక్కువ సమర్థవంతంగా తయారు అయినదీ లేక సామర్థ్యం తగ్గినదీ తెలుస్తుందని అన్నారు.

కామరాజ్ పథకం, తన ఇంటిని చక్కదిద్దడానికి కాంగ్రెస్ ప్రయత్నమని పేర్కొన్నారు.

గోపాలన్ వ్యాఖ్య

కోయంబత్తూరు, ఆగస్టు 29—కాంగ్రెస్ పార్టీ ఆమోదించిన విధివిధానాన్ని ప్రభుత్వం నెరవేర్చలేకపోవడం కామరాజ్ పథకం వల్ల కలిగే ఫలితంగా ఉంటుందని లోక్‌సభ కమ్యూనిస్టు వర్గ నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

పార్టీని దృఢపరిచే విషయంతో దేశానికి నేడు నిమిత్తం లేదని, ప్రజా సంక్షేమాన్ని దృఢపరిచే నిమిత్తం కాంగ్రెస్ అభ్యుదయ విధానాలను దృఢపరచడంతో దేశానికి ఆసక్తి కలదని వివరించారు.

సువర్ణ నియంత్రణ ఉత్తర్వును, నిర్బంధ పొదుపు పథకాన్ని రద్దుచేసినప్పటికీ, ప్రభుత్వ ఆర్థిక విధానం మారుస్తారా లేదా అనేది మళ్ళీ ప్రశ్నగా ఉంటుందని చెప్పారు.

అధికలాభాల నివారణ, చీకటి వ్యాపార నిర్మూలన, అధిక ధరల బాధానివారణ మొదలగు ప్రశ్నలకు లభించే సమాధానాలనుబట్టి, కామరాజ్ పథకం ఆధారంగా తీసుకొని వచ్చిన మార్పులు నిజమైనవా కావా అనే విషయం వెల్లడి అవుతుందని పేర్కొన్నారు.

క్షయాధికమాస నిర్ణయ మహాసభ

హైదరాబాదు, ఆగస్టు 30—శ్రీ శాస్త్రుల విశ్వనాథశాస్త్రి, శ్రీ వేలేటి రాఘవశాస్త్రి, శ్రీ అవధానుల వీరభద్రశర్మ ఇట్లా ప్రాస్తున్నారు: ఈ శోభకృద్వత్సరమందు ఏర్పడిన అధిక క్షయ మాసములు పంచాంగములందు భిన్న భిన్నములుగా నున్నందున, ఆస్తికులగు ప్రజలకు ఆందోళనకలిగినది. ఏతన్నివారణమునకై "సభాముఖమున" సరియగు విషయము తేల్చుట ఉచితమని భావించి రాజధాని యందలి ఆస్తిక మహాశయులు, మహాసభ జరిపి పంచాంగ కర్తలగు విద్వాంసులను ఒకచో సమావేశపరచి చర్చింపచేసి "సిద్ధాంతమును" ప్రజల కందింప వలయునే తలంపుతో ఆహ్వాన సంఘ మేర్పడి పని జరుపుచున్నది. పంచాంగ కర్తలు స్వకృత పంచాంగమును పంపుతూ, దయచేసి "సభాముఖమున" తమ వాదమును నిరూపించుటకై రావలసినదిగా కోరుచున్నాము. సెప్టెంబరు 4 నుంచి 8 వరకూ మహాసభలు జరుగును. కావున సెప్టెంబరు 3 నాటికే దయచేయ ప్రార్థన. అంగీకారమును, పంచాంగమును తిరుగు టపాలో పంపగలరు. వెళ్ళునపుడు రానుపోను ఖర్చులు ఇవ్వబడును. ఈ ఆహ్వాన పత్రికను వెంటతేగలరు. హైదరాబాదు నాంపల్లి స్టేషనులోగాని లేక కాచిగూడలో గాని దిగి, వైశ్యభవన్ (పీలుఖానా) కు రాగలరు.

సరిహద్దు రహదార్ల నిర్మాణంలో కుట్ర నేరం

ప్రత్యేక న్యాయమూర్తిముందు 8 మంది ముద్దాయిలు హాజరు

గౌహతి, ఆగస్టు 30— కోర్టు జారీచేసిన సమన్లమీద సరిహద్దు రహదార్ల నిర్మాణ సంస్థకు చెందిన 4 గురు భారత సైనికోద్యోగులు, తేజ్‌పూర్‌లోని రెండు కాంట్రాక్టర్ల కంపెనీలకు సంబంధించిన మరో 4 గురు వ్యక్తులు నిన్న ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ బి.ఆర్. దాస్ వద్ద హాజరైనారు.

సైనికోద్యోగుల పేర్లు ఇవి: లెఫ్టినెంట్ కల్నల్ జి. కె. ఆప్టే, మేజర్ బి. ఎస్. తల్వార్, మేజర్ కె. ఎస్. ఖన్నా, మేజర్ ఎ. సి. లాలా.

ఇండియన్ పీనల్‌కోడ్‌లోని 120—బి సెక్షన్ (కుట్రనేరం) 420—వ సెక్షన్ క్రింద, 1947 అవినీతి నిరోధక చట్టంక్రింద వీరు నేరముచేసినందుకుగాను భారత ప్రభుత్వ అవినీతి నిరోధక ప్రత్యేక పోలీసు సంస్థ అభియోగం మోపింది. వారిపై ప్రాసిక్యూషన్ పక్షం 3 ప్రత్యేక అభియోగ పత్రాలు దాఖలు చేసింది.

ప్రత్యేక న్యాయమూర్తి కేసులను వాయిదా వేసుకున్నమీదట, సైనికోద్యోగులను వారి స్వంత పూచీ పత్రాలమీద, ఇతరులను జామీనుపై విడుదల చేశారు.

కేసుకు సంబంధించిన పత్రాలు దాఖలు చేసేందుకు అక్టోబరు 10 వ తేది గడువుగా నిర్ణయించారు.

సాంకేతిక శిక్షణ సంస్థల్లో సిబ్బంది

చాలా కొరతగా ఉందని జహంగీర్ గాంధీ వివరణ

కలకత్తా, ఆగస్టు 28—సాంకేతిక శిక్షణా బోధనకు సుశిక్షితులయిన ఉపాధ్యాయులు లభించకపోవటం ప్రధాన సమస్యగా తయారయిందని అఖిల భారత సాంకేతిక విద్యాసంస్థలలోని తూర్పు ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు సర్ జహంగీర్ గాంధీ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ సంఘపు 24వ మహాసభలో మాట్లాడుతూ వారు పై విషయం చెప్పారు. సమస్యను సంఘం సిఫార్సులను పురస్కరించుకొని ఖరగ్‌పూర్‌లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పైన్స్ పట్టభద్రులకు మూడేళ్ళ ఇంజనీరింగ్ డిగ్రీ తరగతిని, బీహారులోని రెండు సంస్థలలోనూ, బెంగాల్‌లోని మూడు సంస్థలలోనూ రెండేళ్ళ సాంకేతిక నిపుణుల డిప్లొమా తరగతిని ప్రవేశపెట్టడం జరిగిందని వారు చెప్పారు.

డిప్లొమా సంస్థల్లో ఉపాధ్యాయులు మరీ తక్కువగా ఉన్నారని శ్రీ జహంగీర్ గాంధీ చెప్పారు.

భారత జాతీయ కార్మికసంఘ ఆదర్శం

ఢిల్లీ, ఆగస్టు 29— ఇండోనేసియా కార్మిక సంఘాల సంయుక్త మండలి ప్రతినిధి నిన్న ఆసియా-ఆఫ్రికా కార్మిక సమ్మేళనానికి సహా సహాయక కర్తగా వ్యవహరించడానికి భారత జాతీయ కార్మిక సంఘం తిరస్కరించింది.

శాంతి, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం వంటి అత్యుత్తమ లక్ష్యాలతో పురోగమిస్తున్న భారతదేశంపై దురాక్రమించి శాంతి నిబంధనలను ఉల్లంఘించిన చైనాను వంత పలికిన దేశాలు ఏర్పాటు చేసే ఈ సమావేశంతో సహకరించడం ఉచితంకాదని భారత సంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. కె. భట్ సమావేశ సంఘ కర్తకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

వివాహాల చట్టం సవరణబిల్లు

లోక్‌సభలో తీవ్ర విమర్శ

ఢిల్లీ, ఆగస్టు 29— వివాహాల చట్టం సవరణ బిల్లును పలువురు సభ్యులు, వ్యాయశాస్త్ర పండితులు, పలు సంప్రదాయాల అనుయాయులు లోక్‌సభలో నిన్న తీవ్రంగా విమర్శించారు.

సకీ దగ్గరి బంధువులమధ్య పెళ్ళిళ్ళను ఈ సవరణ బిల్లు నిషేధిస్తుందని వ్యాయశాఖ ఉపమంత్రి శ్రీ మిశ్రా తెలిపారు.

ఈ బిల్లు అవాంఛనీయమైనదనీ, ప్రజల ఆచారాలలో జోక్యం కల్గించుకుంటున్నారనీ, ఆవతేవు ఆరోపణ పలికిన పలువురు సభలోని వివిధ వర్గాలు విమర్శించారు.

ఈ బిల్లును దేశంలో ఎవ్వరూ కోరడంలేదని శ్రీ యు. ఎం. త్రివేది (జనసంఘం) అన్నారు.

ఉపమంత్రి శ్రీ హెచ్. వెంకటసుబ్బయ్య 'ఆధునిక మనువు'తో పోల్చి వ్యాయశాఖ సంప్రదాయాలను నిర్వచించి ఉంచాల్సిందని హేళనగా పలికారు. సంప్రదాయిక వివాహాల చట్టం ద్వారా ఒక చేత్తో కల్పించిన సదుపాయాలను ఈ కొత్త బిల్లు ద్వారా మరొక చేత్తో తొలగించినట్లు అవుతుందని కొందరు సభ్యులు అన్నారు.

అభిప్రాయాలు ఇటువంటి విమర్శలు చేస్తున్నారని శ్రీ మిశ్రా అన్నారు.

భువనేశ్వర్‌లో జీవ శాస్త్ర పరిశోధనలు

ఆచార్య హాల్డేన్ వివరణ

భువనేశ్వర్, ఆగస్టు 29—జీవశాస్త్ర పరిశోధనకు 'ప్రపంచ కేంద్రం'గా భువనేశ్వర్‌ను రూపొందించనున్నట్లు తాము, తన సహచరులు ఆశిస్తున్నట్లు ప్రముఖ జీవశాస్త్రజ్ఞుడు ఆచార్య జె. బి. ఎస్. హాల్డేన్ నిన్న ఇక్కడ చెప్పారు.

తమ పరిశోధనా స్థానాన్ని కలకత్తానుండి భువనేశ్వర్‌కు మార్చిన తర్వాత గడచిన ఏడాదిలో తాము వివిధ శాస్త్ర విషయాలపై 18 వ్యాసాలు ప్రచురించినట్లు వారు గర్వంగా తెలియజేశారు. ఈ పరిశోధనా వ్యాసాలను ఇంకా పెద్ద పత్రికలు, ఇతర వారిలు మాకు తాము ప్రచురించామని శ్రీ హాల్డేన్ చెప్పారు.

తమ కృషి జయప్రదమయ్యేందుకు ముఖ్యకారణం ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ఎంతో శ్రద్ధ తీసుకుని సౌకర్యాలు కల్పించడమేనని ఆయన చెప్పారు.

జీవోత్పత్తిపై సెప్టెంబరు 1 నుంచి 10 తేదీలలో హేగ్‌లో జరిగే 11వ అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు ఆచార్య హాల్డేన్ రేపు బయలు దేరివెళ్తున్నారు.

ఇద్దరు వ్యవసాయ శాస్త్రజ్ఞులకు బహుమతి

ఢిల్లీ, ఆగస్టు 29—వ్యవసాయ పరిశోధనలను సిఫారసు చేసిన కిద్వాయ్ స్మారక బహుమతిని 1960, 1961 సంవత్సరాలకుగాను మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధన సంస్థకు చెందిన డాక్టర్ హెచ్. ఏ. బి. శ్రీనివాసన్, ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ వి. సుబ్రహ్మణ్యన్‌కు ఇచ్చారు. తాజా ఫలాలు, కూరగాయలను నిల్వచేయడం, భద్రపరచడంలో జరిపిన పరిశోధనలకుగాను వారికి ఈ బహుమతి లభించింది. ఈ బహుమతి 5 వేల రూపాయల మొత్తంలో డాక్టర్ శ్రీనివాసన్ 3 వేల రూపాయలు, డాక్టర్ సుబ్రహ్మణ్యన్ 2 వేల రూపాయలు తీసుకుంటారు.

ఈ రెండు భారత వ్యవసాయ పరిశోధన మండలి వార్షిక సమావేశంలో ఈ బహుమతులు లభించిన శాస్త్రజ్ఞులకు అందజేస్తారు.

ప్రధాని శ్రీ నెహ్రూ, నేపాల్ రాజు శ్రీ మహేంద్ర బుధవారంనాడు మంతనాలు జరిపారు

పోర్చుగీసు గినియాలో 3 సైనిక విమానాలు ధ్వంసం

జాతీయ విప్లవకారుల చర్య

కొనాక్రీ, ఆగస్టు 30— పోర్చుగీసు గినియా ప్రాంతంలో పోరాటం కొనసాగిస్తున్న గెరిల్లా విప్లవకారులు ఇటీవల పోర్చుగీసు సైనిక విమానాలను మూడింటిని కాల్చి కూల్చివేశారని గినియా, వెర్డే ద్వీపాల స్వాతంత్ర్య పక్షంవారు నిన్న ఇక్కడ ఒక ప్రకటన చేశారు.

ఉత్తరదిశన ఫన్స్‌డా సమీపంలో పోర్చుగీసు సైనికులపై విప్లవకారులు దాడిజరిపి పలువురు పోర్చుగీసు సైనికులను హతమార్చినందుకు ప్రతీకారంగా చర్యలు తీసుకొనే నిమిత్తం ఈ మూడు విమానాలూ వచ్చి ఉండినాయని కూడా ఆ ప్రకటనలో తెలిపారు.

హేగ్ పరిషత్తుకు హాల్డేన్‌కు ఆహ్వానం

ఢిల్లీ అధికారుల జాప్యం

భువనేశ్వర్, ఆగస్టు 29 — సెప్టెంబరు 1వ తేదీ నుండి, హేగ్‌లో జరుగనున్న అంతర్జాతీయ జనుశాస్త్రజ్ఞుల 11 వ వార్షిక మహాసభలో అంతిమ ఉపన్యాసం ఇవ్వవలసిందిగా తనను కోరుతూ వ్రాసిన ఉత్తరం తనకు అందేముందు ఢిల్లీ ప్రభుత్వ కార్యాలయాలలో రెండు నెలలు పడివుండటం మూలాన సకాలంలో తాను ఆహ్వానం స్వీకరించే విషయం మహాసభకర్తలకు తెలుపలేకపోయాననీ, అందువేత మరొకరిని ఉపన్యాసానికి వారు నియమించుకున్నారనీ ఆచార్య జె. బి. ఎస్. హాల్డేన్ నిన్న ఇక్కడ విలేఖరులకు తెలిపారు.

అయినా మహాసభలో ఒక ఉపన్యాసం తాను ఇయ్యనున్నట్లు హాల్డేన్ తెలిపారు. తన ఉపన్యాసం భారతదేశంలో మానవ జనుశాస్త్రం పై భారతదేశంలో జరిగిన అపూర్వ పరిశోధనల ప్రభావాన్ని వెల్లడించినట్లు హాల్డేన్ వివరించారు.

భారతదేశంలో వర్ణాశ్రమ ధర్మంలోని వివిధ ఆచారాలు, దక్షిణ భారతదేశంలో మేనరికాలు, మేనకోడళ్ళతో పెళ్ళిళ్ళు మొదలైన వివాహ విశేషాలను ఈ ఉపన్యాసంలో ఉటంకిస్తారట.

ఆచార్య హాల్డేన్ ఆగస్టు 30న భారతదేశం నుండి బయలుదేరి వెళ్ళి పరిషత్తులో పాల్గొని అక్కడ నుంచి జూరిచ్‌లో గణిత భౌతికశాస్త్రజ్ఞుల మహాసభకు కూడా హాజరై సెప్టెంబరు 19వ తేదీకి తిరిగి భారతదేశానికి వస్తారు.

క్షయరోగులకు ఎక్స్‌రే కేంద్రం

6 నెలల్లో 2 లక్షలమందిని పరీక్ష చేయగల్గుతారట

ఢిల్లీ, ఆగస్టు 30— ఢిల్లీ నగరంలో క్షయవ్యాధి వ్యాప్తిని పరిశీలించే నిమిత్తమై, పెద్ద పెట్టున ఎక్స్‌రే ఫోటోలు నిత్యం తీయగల ఒక ఎక్స్‌రే పరీక్షా కేంద్రాన్ని నగర మధ్యంలో జుమా మసీద్ ప్రాంతంలో నిన్న కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీమతి సుశీలా నయ్యర్ ప్రారంభించారు.

ఈ కేంద్రంలో ఆరు నెలలో రెండు లక్షల మంది రోగులకు ఎక్స్‌రే ఫోటోలు తీయగల్గుతారట.

ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తూ కేంద్ర మంత్రి, క్షయ రోగులకు తరువాత ఇండ్ల వద్దనే గృహ చికిత్స చేయించే అవకాశం కల్పించటం అత్యవసరమని అన్నారు. ఆధునిక వైద్యశాస్త్ర పరిశోధనలవల్ల క్షయ రోగులకు ఇండ్ల వద్దనే, తక్కిన కుటుంబాలవారికి వ్యాధి వ్యాపించకుండా, చికిత్స చేయ వీలు కల్గినదని తెలిపారు.

"ముందు ఈ వ్యాధి వ్యాపించకుండా చూపుకోటం ఈనాడు అత్యవసరం. క్షయవ్యాధి బాగా ముదిరిన కేసులలో కూడా చికిత్స చేయగల్గటం కూడా అవసరమే. అందువేత ఇప్పటికి ప్రజలలో ఈ వ్యాధి ఎంతగా వ్యాపించి ఉన్నదీ ముందు తెలుసుకోటం అత్యవసరం. క్షయ రోగ నివారణ పథకాల నిర్వహణకు ఢిల్లీ యక్స్‌రే కేంద్ర స్థాపన, నాందిగా పరిణమించాలి.

ఆధునిక వైద్య విధానాల ననుసరించి, రోజుకు 14 నయాపైసలు మాత్రం ఖర్చుతో, అంటే ఏడాదికి 50 రూపాయలకన్న తక్కువ ఖర్చుతో ఇంజెక్షనుల అవసరం లేకుండా, తినేందుకు ఇచ్చే మాత్రలతోనే, సమర్థంగా ఈ వ్యాధికి చికిత్స చేయవచ్చును" అని డా. సుశీలా నయ్యర్ వివరించారు.

ఢిల్లీలో స్థాపించిన ఈ ఎక్స్‌రే కేంద్రం పూర్వపు యంత్రాలవల్ల ఏటా 50 వేల మందికి మాత్రమే ఎక్స్‌రే పరీక్ష చేసే అవకాశం ఉండేదని అంటుజాడ్యంగా క్షయవ్యాధి ఉన్న కేసులను కనుగొనేందుకు ఒక్కొక్క కేసుకు 300 రూపాయలు ఖర్చు అవుతూ ఉండేది అనీ, ఇప్పుడు ఇంతకు ఆరురెట్లు ప్రజలను పరీక్షించే అవకాశం పెద్ద యంత్ర స్థాపనవల్ల కేంద్రానికి ఏర్పడినదనీ ఎక్స్‌రే కేంద్రాల వారు వివరించారు.

తెలంగాణాలో భిక్షకుల నివారణచట్టం

అక్టోబర్ 2 నుంచి జంటనగరాల్లో అమలు

హైదరాబాదు, ఆగస్టు 29—అక్టోబర్ 2 నుంచి జంటనగరాలలో తెలంగాణా ప్రాంత భిక్షుకుల నివారణ చట్టాన్ని అమలుజరపనున్నామనీ, గాంధీజయంతి నాడు ఈ నూతన కార్యక్రమం ప్రవేశపెట్టడం హర్షదాయకమనీ హైదరాబాదు మేయరు శ్రీమతి కుముదినీదేవి అన్నారు.

శ్రీమతి కుముదినీదేవి పదవీకాల పరిమితి నేటితో ముగియనున్నది. ప్రస్తుతం జంట నగరాలలో భిక్షుకుల రద్దీ హెచ్చుగా ఉన్నదనీ, ఈ నూతన చట్టంవల్ల జంట నగరాలలోని 9 వేల మంది భిక్షుకులకు పునరావాసం ఏర్పాటుచేస్తూ, భిక్షాటన చేయకుండా నివారించటం జరుగుతుందనీ, ఈ కార్యక్రమానికి దాతలందరూ ఉదారంగా విరాళాలుయివ్వాలనీ శ్రీమతి కుముదినీదేవి విజ్ఞప్తి చేశారు.

భిక్షుకులకు పునరావాసంఏర్పాటుచేసేనిమిత్తం లాలాపేటలో ఒక భిక్షుక గృహానికి ఇటీవల శంకుస్థాపన చేయటం జరిగిందనీ, ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి రాష్ట్ర అంతరంగిక, విద్యాశాఖలు, పరిపాలనాశాఖలు హృదయపూర్వకంగా సహకరించాలనీ వా రన్నారు.

హోటళ్ళలో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యాన్ని తరచుగా పరిశీలిస్తూ, హోటళ్ళలోని వంటశాలలను అప్పుడప్పుడు తనిఖీచేయటంజరుగుతుందని వా రన్నారు.

పన్నా వజ్రాల వేలం

భోపాల్, ఆగస్టు 29—ఏటా రెండుసార్లు జరిగే పన్నా వజ్రాల వేలం సెప్టెంబరు 20 వ తేదీన పన్నాలో జరుగనున్నది. ఈ వేలం పాటలో విక్రయానికి దొరికిన 500 వజ్రాలను అమ్మకానికి పెట్టారు.

విక్రయ రోజున రాక పైపైన దొరికిన వజ్రాలతో ఇటీవల దొరికినవాటిలో కెల్లా అతి పెద్దదైన 'విజయ' వజ్రాన్ని కూడా ఈ వేలం పాటలో ఉంచారు. విజయ వజ్రం 44.55 క్యారట్ల తూకం కలిగి 48 పలకలు చెక్కి ఉన్నది.

ఈ వజ్రాలతోపాటు పారిశ్రామికంగా ఉపయోగపడే మరొక నూరు వజ్రాలను కూడా అమ్ముతారు. వాటి వేలంపాట పది రోజుల అనంతరం జరుగుతుంది.

అస్సాం పంజాబ్‌లలో వరదలు

గౌహతి, ఆగస్టు 29—అస్సాంలో వరదల పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదు. రాష్ట్రమంతటా ఇంకా వర్షాలు పడుతూనే ఉన్నాయి. గౌహతి, మారిగావ్‌లలో వ్యవసాయదార్ల ఇళ్ళు 150 వరదలలో మునిగిపోయినాయి. నౌగాంగ్ పట్టణంలో ఇంకా కొత్త ప్రాంతాలలోకి కొలాంగ్ నది వరదల నీరు ప్రవహించినది.

చండీఘర్ పంజాబ్‌లో కొన్ని వందల గ్రామాలు వరద నీటిలో మునిగి విపరీతమైన నష్టం కలిగినది.

మూరల్; అంటే కూడా పొంగుతున్నది. వరదలు విపరీతంగా వచ్చే ప్రమాదం ఉన్నది.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, ఆగస్టు 30—పశు పోషణశాఖ డిప్యూటీ డైరెక్టరు (లైవ్ స్టాక్) శ్రీ బి. ఏ. షిరాజీని అమెరికానుంచి తిరిగి వచ్చిన తరువాత డిప్యూటీ డైరెక్టరు (పశుగణం)గా ఈ ఉద్యోగ బాధ్యతలను అదనంగా నిర్వహిస్తున్న శ్రీ ఏం. మహాలింగం స్థానే నియమించారు.

కామరాజ్-మీనన్ సంప్రదింపులు

మద్రాసు, ఆగస్టు 29—నాటి రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్‌ను సచివాలయంలో కలుసుకొని ఒక గంటసేపు సంప్రదింపులు జరిపారు.

శ్రీ భక్తవత్సలం కూడా సంభాషణలలో పాల్గొన్నారు.

మద్రాసులో ప్రిపేర్, మహూరాలో ఒక పాటశాలను స్థాపించటం విషయమై అనంతరము విద్యామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతోనూ శ్రీ మీనన్ సంప్రదింపులు జరిపినట్లు శ్రీ కామరాజ్ అర్వాత విలేఖరులకు తెలిపారు. ఒక విద్యా సంస్థ సంకల్పించిన ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత సహాయం చేయగలదో తెలుసుకుందామని శ్రీ మీనన్ తమ వద్దకు వచ్చినట్లు వివరించారు.

రష్యాలో కవికి పేరు రావాలంటే-

మాస్కో, ఆగస్టు 28— స్వతంత్ర వ్యక్తి రేకంగా రష్యావిరి శ్రీ అలెగ్జాండర్ ట్వార్డొవిస్కీ వ్రాసిన 'టెర్కిన్ ఇన్ అనదర్ వరల్డ్' అనే పద్యకావ్యం నేటికీ, కవిని డాంటే, వాల్టేర్ ఆదిగా మహా కవులతో పోలుస్తూ పలువురు వ్రాసిన పెద్ద లేఖలను సోవియట్ ఇజ్వెస్టియా పత్రిక నిన్న ప్రచురించింది.

కవిని సంపాదకుడు శ్రీ అలెక్సి అడ్జుబీ కిష్ణోవ్‌తో కూ. ఆగస్టు 17 న ఇదే పత్రికలో ప్రచురించారు.

చదువరుల లేఖల అనంతరం నిపుణులైన అభిప్రాయాలను ప్రచురించనున్నట్లు పత్రిక పేర్కొన్నది.

సుప్రీంకోర్టులో రాంప్యారా అర్జీ

ఢిల్లీ, ఆగస్టు 30— ఒక నేరానికి సంబంధించిన విచారణను కర్నాల్ నగర న్యాయాధికారి న్యాయస్థానం నుండి రాష్ట్రం వెలుపల మరొక న్యాయస్థానానికి బదిలీ చేయవలసిందని కోరుతూ పంజాబ్ కాంగ్రెసుసభ్యుడు శ్రీ రాంప్యారా నిన్న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

శ్రీ రాంప్యారాను హత్య చేయాలనే సంకల్పంతో ఆతనిపై దౌర్జన్యం చేసిన నేరం క్రింద హుకుంచంద్, ఈశ్వర్‌సింగ్, శాంతవాల్మీకి ఈ విచారణలో ముద్దాయిలు.

మార్కెట్ ధరలు

వెండి బంగారు

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 30—

వెండి 1 కిలోగ్రాము	రు.	235—00
విల్లర ధర 10 గ్రాములు	రు.	2—40

నూనె ధరలు

వేరుసెనగ పెద్దవి 80 కిలోగ్రాముల బస్తా వేసవి పంట	రు.	78—00
బోల్డ్	రు.	80—00
మేలు రకం	రు.	83—00
వేరుసెనగ నూనె ఒక క్వింటాల్ మద్రాసువద్ద సుంకంతోసహా రెడీరు.		188—50
1964 జనవరి వాయిదా	రు.	179—00

(నామకం)

ఆముదం బజారు రేటు, తిరువత్తూరు వరకు, మద్రాసు వద్ద క్వింటాల్ విల్లర ధర	రు.	143—00
సేలం కమలకు హెంసవారకు 16-6 కిలోగ్రాముల డబా 1 కి		26—00
కొబ్బరినూనె ఒక టిన్ను		16—06
కిలోగ్రాముల డబా పప్పులోనూ ఎస్. ఎస్.	రు.	52—50
రాజా, ఆరోస్	రు.	51—50
వేరుసెనగపిట్టు 72 కిలోగ్రాముల బస్తా పెల్లకర్ రకం	రు.	31—75

న్యూయార్కు పత్తిధర

(అక్టోబరు)

న్యూయార్కు, ఆగస్టు —29

నేటి ప్రారంభ ధర	33—45
నేటి ముగింపు ధర	

ఆముదాలవలస సమితిలో క్షామం

సత్వర సహాయానికై అభ్యర్థన

ఆముదాలవలస, ఆగస్టు 30—ఆముదాలవలస సమితి సమావేశంలో సకాలంలో వర్షాలులేక పరి సరిగా పెరగలేదని, వరినారు మాడిపోతున్నదని ఆందోళన తెలియజేస్తూ తీర్మానం చేసింది. వరిసాగు క్రిందగల 24,000 ఎకరాలలో సగం కూడా నేటికీ వేయలేదు.

నారుమడులు నాశనమయినాయి. పంటపై ఆశలేదు. వెంటనే ఆముదాలవలస సమితిని "క్షామ ప్రాంతంగా" ప్రకటించి, క్షామ నివారణ పనులను ప్రారంభించవలసినదనీ, రైతులకు భూమి శిస్తు మాఫీ చేయవలసినదనీ విజ్ఞప్తి చేయడమైనది.

జిల్లా మొత్తంలో వర్షంపై ఆధారపడిన ప్రాంతాలలో పైరు సరిగా లేదు.

రాష్ట్రంనుంచి బియ్యం ఎగుమతుల కోటాలు

జిల్లా కేటాయింపులు నిష్పాక్షికంగావుండాలనివిజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 29—రాష్ట్రంనుంచి ఎగుమతిచేస్తున్న బియ్యం కోటాల విషయంలో ప్రభుత్వం వివిధ జిల్లాల మధ్య నిష్పాక్షికంగా వ్యవహరించనిపక్షంలో, మిల్లు యజమానులు తమ మాట నిలుపుకోలేకపోవటానికి వెనుదీయవలసి వస్తుందని రాష్ట్ర బియ్యంమిల్లు యజమానుల సంఘ సహాయ కార్యదర్శి శ్రీ కె. రోశయ్య అన్నారు.

వారి క్రిందివిధంగా తెలియజేశారు. రాష్ట్ర ధాన్య సేకరణ విధానం ఫలితంగా వ్యాపారులు హెచ్చుగా నష్టాలను ఎదుర్కొంటున్నందు, ఈ నష్టాన్ని భర్తీచేసుకోవటానికి బంగాళా తీగల బియ్యాన్ని మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు ఎగుమతిచేయటానికి కోటాలు మంజూరు చేయాలని మునుపటినుంచీ వ్యాపారులు కోరుతూనే వున్నా ప్రభుత్వం ఆలక్ష్యం చూపుతున్నది.

రాబోవు డిసెంబరు మాసం లోగా రాష్ట్రం నుంచి 2½ లక్షలటన్నుల బియ్యం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావలసిఉంది. ఇంతవరకూ బియ్యం మిల్లుల యజమానులు 1.8 లక్షల టన్నుల వరకూ ఎగుమతికై ఒడంబడికలు చేసుకొన్నారు. మిగతా సరకునైనా స్వేచ్ఛగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతిచేయటానికి ప్రభుత్వం కోటాలు మంజూరుచేయాలి. ఈ కోటాలను కోస్తాలు, వరంగల్లు జిల్లాలవారికివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇందుకుభిన్నంగా పై కోటాలు అన్ని జిల్లాల వారికి పంచిపెట్టడం సముచితంగా లేదు.

ఒకవేళ వివిధ జిల్లాల వారికి కోటాలు ఇచ్చే పక్షంలో ఈసంవత్సరం,పూర్వంబియ్యం ఎగుమతుల పరిమాణం ప్రాతిపదికగా సాగాలి. ప్రతి మిల్లు యజమాని సరఫరాచేసిన 100 బస్తాలకు 3 బస్తాల ప్రకారం ఎగుమతి కోటాలు మంజూరుచేయాలి. ఇందుకు భిన్నంగా ప్రభుత్వ నిర్ణయాలు జరుగరాదని విజ్ఞప్తిచేస్తున్నాను.

ఆఫ్గన్ రాజు సమక్షంలో భారతీయ నృత్య ప్రదర్శనం

ఢిల్లీ, ఆగస్టు 30—ప్రస్తుతం కాబూల్‌లో ప్రదర్శన లిస్తున్న భారతీయ నాట్య గాయక బృందం ఆగస్టు 27న ఆఫ్గన్‌రాజు, రాణి, రాజబంధువుల సమక్షంలో భారతీయ నృత్యప్రదర్శన జరిపారు. మార్షల్ షావాలీఖాన్, కొందరు ముఖ్యమంత్రులు కూడా ప్రదర్శనకు వచ్చారు.

ఆఫ్గన్‌రాజు జహీర్‌షా, ఆఫ్గన్‌రాణి ఇద్దరూ కూడా నృత్యప్రదర్శనాన్ని గొప్పగా ప్రశంసించారు. ఆఫ్గన్‌రాజు జహీర్‌షా, కాబూల్‌లో భారత రాయబారికి అభినందనలు తెల్పి, ఆఫ్గనిస్థాన్‌కు ఇంతటి మంచి గాయకులను, నర్తకులను పంపినందుకు భారత ప్రభుత్వానికి తమ కృతజ్ఞత తెలుపవలసిందని కోరుతూ ఇంతటి గొప్ప కళాకారులను పంపటం భారత ఆఫ్గనిస్థాన్‌ల మధ్య గల సౌహార్ద్ర సత్సంబంధాలకు చిహ్నమని ప్రశంసించారు.

మద్రాసు రాష్ట్రంలో బియ్యంధర పెరగలేదు

వార్తలు సత్యదూరమని మంత్రి శ్రీ బలరామ రెడ్డి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 30—ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపారులు ధాన్యాన్ని అక్రమంగా నిల్వచేసిన ఫలితంగా,కృత్రిమమైన కొరత ఏర్పడి మద్రాసు రాష్ట్రంలో బియ్యం ధరలు 30 శాతం పెరిగినవని ఇటీవల వెలువడిన వార్తలు సత్యదూరమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అద్దూరి బలరామరెడ్డి అన్నారు.

చాల సున్నితమైన మొలకొలుకులు బియ్యం దక్షిణ మండలంలో రవాణా కావటానికి ఏలాటి నిర్బంధాలు విధించలేదనీ, నెల్లూరునుంచి లారీలలో మద్రాసుకు హెచ్చుగా బియ్యం రవాణా అవుతున్నదనీ, ఈ సరకును రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులనుంచి కొనటంలేదనీ, రైతులు స్వేచ్ఛగా వ్యాపారులకు అమ్ముకొంటున్నారనీ శ్రీ బలరామరెడ్డి అన్నారు.

ప్రస్తుతం బెంగాలు రాష్ట్రంలో బియ్యం కొరత హెచ్చుగా వున్నందున 10 వేల టన్నుల ముతకబియ్యాన్ని దిగుమతి చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిందనీ ఈ సరకు ఒక్క బెంగాల్‌కు తప్ప మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలకు ఎగుమతి కావటంలేదనీ, ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వం 5 వేల టన్నులు మాత్రమే ఎగుమతి చేసిందనీ మంత్రి అన్నారు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రభుత్వం 1.7 లక్షల టన్నులు మాత్రమే సేకరించినందున, ఆహార ధాన్యాలలో కృత్రిమమైన కొరత ఏర్పడినదని చెప్పడం సరికాదనీ, వేసవికాలంలో కొత్త పంటలు రావటంవల్ల ధరలు కొంత తగ్గటం, వర్షాకాలంలో ధరలు కొంత పెరుగుటం సహజమైన పరిస్థితులేనని మంత్రి అన్నారు.

మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు 15 వేల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయుటలపెట్టామని, ఈ నష్టాన్ని భర్తీ చేయుటానికి మర్లీ యజమానులకు కోటాలు కూడా మంజూరు చేస్తున్నామనీ మంత్రి అన్నారు. పై రాష్ట్రాలకు కూడా ప్రథమంలో 10 వేల టన్నులు మాత్రమే ఎగుమతిచేసి, తర్వాత పరిస్థితులు ఆలోచించి, మిగతా సరకును ఎగుమతి చేసే విషయమై నిర్ణయాలు చేస్తామనీ, ఆంధ్రలో ఆహార ధాన్యాల సరఫరా పుష్కలంగా వున్నందున చౌక దుకాణాల అవసరం హెచ్చుగా కన్పించటంలేదనీ, పూర్వం 1000 చౌకదుకాణాలు వుండేవనీ ప్రస్తుతం 246 కు తగ్గినవనీ మంత్రి అన్నారు.

శ్రీ గోరా షష్టిపూర్తి సన్మాన సంఘం

విజయవాడ, ఆగస్టు 30—శ్రీ గోరా షష్టిపూర్తి సన్మానసంఘ సమావేశం శ్రీ ఎల్. సుందరరావు అధ్యక్షతన విజయ ట్యుటోరియల్ కాలేజీలో జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సమావేశ ప్రారంభంలో శ్రీ చిరంజీవిరావు రు. 116 సన్మాననిధికి విరాళమిచ్చారు. శ్రీ సాని రెడ్డి వెంకటేశ్వరరావు రు. 116 విరాళం ప్రకటించారు.

షష్టిపూర్తి సన్మానం డిసెంబరు 1 వ విజయవాడలో జరపాలని తీర్మానించుతూ, ఈ సభకు శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ రామమనోహర్ లోహియా, డా. యస్. చంద్రశేఖర్‌లను ఆహ్వానించడానికి నిర్ణయించారు.

ఆవిసందన సంచిక ప్రచురణకు శ్రీ పి. వి. నాగేశ్వర్, శ్రీయుతులు అంతటి నరసింహం, పెతూరి నాగభూషణం, సానిరెడ్డి వెంకటేశ్వరరావు, ఎస్. వి. బ్రహ్మం, తుమ్మల గోపాలకృష్ణయ్య, అద్దెపల్లి పూర్ణచంద్రరావుగార్లు సభ్యులుగా ఉపసంఘం ఏర్పాటు చేశారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

వహా భవాని కాటన్, సిల్కు జంపకానాలకు, గట్టివాయి దుప్పట్లకు కమీషన్ ఏజెంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి:

శ్రీ ఉమా టెక్స్‌టైల్సు,
భవాని పోస్టు (వయా) ఈరోడ్డు.

యాదవ హైస్కూలు, పాతగుంటూరు, గుంటూరు-1.

మా స్కూలునందు పనిచేయుటకు ఈ దిగువ ఉపాధ్యాయులు కావలెను :
(1) తెలుగు పండితుడు—గ్రేడు 2.
(2) డ్రాయింగ్ టీచరు.

పూర్తి అర్హతలు గలవారు అప్లికేషన్లు 5—9—63 లోగా ఈ క్రింది అడ్రసుకు పంపవలెను:

బావిసెడ్డి సత్యనారాయణ,
సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్.

ఏజెంట్లు కావలెను

ప్రఖ్యాతి పొందిన మా ఆర్టు సిల్కు, కాటన్ జంపకానాలకు, గట్టివాయి దుప్పట్లకు అర్హతలు సేకరించే నిమిత్తం ఏజెంట్లు కావలెను. వివరములకు:

ఆర్. వి. వరదప్పచెట్టియార్,
కార్పెట్ మర్చంట్సు, భవానీపోస్టు,
(వయా) ఈరోడ్డు ద. ఇండియా.

మా భవాని సిల్కు, కాటన్ జంపకానాలకు, దుప్పట్లకు ఆర్డర్లు సంపాదించడానికి అనుభవం గల కమీషన్ ఏజెంట్లు కావలెను.

జి. కె. ఎస్. హాండ్‌లూం టెక్స్‌టైల్స్,
భవాని పోస్టు (వయా) ఈరోడ్డు.

మా మేలిరకము జంపకానాలకు, ఆర్టుసిల్కు షర్టింగులకు, నాణ్యమైన దుప్పట్లకు ఆర్డర్లు కాన్వాసుచేసే నిమిత్తం కమీషన్ ఏజెంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

DEEPAK TEXTILES,
Bhavani P.O. S. India.

ప్రముఖ చిత్రకారులచే డిజైను చేయబడిన 1964 ఆఫ్‌సెట్‌క్యాలెండర్లు కాన్వాస్‌చేయుటకు సమర్థులైన ఏజెంట్లు కావలెను. మంచి కమీషను. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి:

SRI AMBAL OFFSET PRINTERS,
Post Box No. 85, Sivakasi.

టెండరు నోటీసు

శ్రీకాకుళం మునిసిపాలిటీ

1963—64 సం. నకు కావలసిన స్టేషనరీ సామానులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కమీషనర్‌వారిచే 30—9—63 తేదీ సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడును. ప్రతి టెండరుదారుడును టెండరుతో రూ. 50 ధరావతు చెల్లి పంపవలెను.

టెండరు దాఖలుచేయువారు మునిసిపల్ ఆఫీసు ప్రెజరీలో ఒకరూపాయి చెల్లించి వివరు టెండరు షరతులు పొందవచ్చును.

కమీషనర్.

నోటీసు

పంచాయతీ సమితి కార్యాలయం
తేదీ. 29—8—'63.

ఇందుమూలముగా తెలియజేయుడమేమనగా 21—8—63 వ తేది ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రకటించబడిన వేంపల్లి పంచాయతీ సమితి "సమితి సిబ్బంది గృహావలి కట్టడము"లను నిర్మించుటకు పిలువబడిన టెండరు నోటీసు రద్దు చేయబడినది.

(సం) ఏ. సుబ్బారావు,
బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసరు ఇన్‌చార్జి.

అమ్మకము

పాత బిల్డింగ్ ఇంటిసామగ్రి—అనగా టేకు కొయ్య, ఇంటివాసములు, తలుపులు, కిటికీలు, పెంకులు, కడుబండలు, రాళ్ళు, జి. ఐ. సి. షీట్లు, దూలములు, టింబర్లు, ఇనపసామగ్రి, సంకాలు, ఏ. సి. షీట్లు వగైరా సామగ్రి దిగువచోట అమ్మకమునకు దొరకును:

పాతమునిసిపల్ ఆఫీసు, విజయవాడ-1.

ప్రకటనలు

ఈ దిగువ సంతకములు చేసిన 1. అన్నవరపు కోటయ్య, 2. కోడూరు రామబ్రహ్మంలున్నూ మరియును 31—3—1963 లగాయతు మా ఫరంనుండి విడిపోయిన కోడూరు నాగేంద్రం అనువారలము తెనాలి గ్రామములో జాయింటుగా 1946 సం. లగాయతు 31—3—1963 తేదీవరకును అన్నవరపు కోటయ్య అను ఫరం పేరుతో జాయింట్ వ్యాపారమునుచేసియుంటిమి. మా జాయింటు వ్యాపారములో ఆరంభమును రు. 0—4—0 లున్నూ, దరిమిలా పైరొలగు వరకునూ రు. 0—5—0 లు వాటా గలిగిన కోడూరు నాగేంద్రంగారు తమ వాటా తాలూకు 31—3—1963 తేదీవరకును సక్రమముగా లెక్కలు తేల్చుకొని ఫరము తాలూకు గుడ్‌విల్ క్రింద కూడా క్రమమయిన ప్రతిఫలమును మావద్దనుండి పుచ్చుకొని వారి వాటాను వదలుకొని పై ఫరంనుండి జాయింటు వ్యాపారమును విరమించుకొనుచూ మా యిద్దరి పేరిటకు 25—7—1963 వ హక్కు విడుదల దస్తావేజుకూడా వ్రాయించి రిజిస్టరుచేసి యిచ్చియుండెను. సదరు ఫరమునకు రావలసిన, యివ్వవలసిన బాకీలు వగైరాలతో కోడూరు నాగేంద్రంగారికి 31—3—1963 తేదీలగాయతు ఏ విధమైన సంబంధబాధ్యతలులేవు. కాబట్టి పై ఫరం డిజాల్వు అయినందున మా ఖాతాదారులు యీ దిగువ సంతకములుచేసిన వారలతో సంప్రతించుకొని వారి యిష్టానుసారం తమ ఖాతాలను పరిష్కరించి రద్దుపరచుకొనవలసినదనియున్నూ, అన్నవరపు కోటయ్య అను పేరుకలిగిన ఫరం 31—3—1963 తేదీతో డిజాల్వు చేయబడినదనియున్నూ పై ఫరంకు సంబంధించిన ఖాతాదారులకును, తదితరులకును ఇండియన్ పార్టనర్‌షిప్ యాక్టు 72 వ సెక్షన్ ప్రకారం ప్రచురణ చేయడమైనది.

తెనాలి 1. అన్నవరపు కోటయ్య
2. కోడూరు రామబ్రహ్మం

ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, స్క్రీన్ పత్రికలను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు పెట్టిబెట్ట (కూర్నూలు జిల్లా)కు ఏజెంటు కావలెను. వివరాలకు:

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ లిమిటెడ్, చిత్తూరు.

విశాఖపట్నం జిల్లా కోర్టులో

O.P. 38/1963
In the matter of the debts due to late Sukkuru Rama Rao (deceased)

1. బూర్లె చంద్రమ్మ, 2. కల్లూరి మహాలక్ష్మమ్మ, 3. రావాడ రామయ్యమ్మ—పిటీషనర్లు.
1. సుక్కూరు జగన్నాధం, 2. యూ. వెంకటరమణమ్మ—రెస్పాండెంట్లు.

ఇందువల్ల సమస్తమైనవారికి తెలియజేయునదేమనగా చనిపోయిన సుక్కూరు రామారావుగారికి హిందూస్థాన్ షిప్‌యార్డువారివలన రావలసిన ప్రావిడెంటుఫండు మొత్తమున్ను ఇన్స్యూరెన్స్ కంపెనీవారివలన రావలసిన మొత్తమున్ను వగైరా బాకీలు వసూలుచేసుకొనుటకు పిటీషనర్లు తమకు సక్సెషన్ సర్టిఫికెట్టు యిప్పించవలెనని పై నంబరున పిటీషను దాఖలుచేసియున్నారు. ఎవరికైననూ ఆక్షేపణలున్నచో పై కోర్టులో 3—9—63 తేది పగలు 11 గం. కు హాజరయి మనవిచేసుకోవలెను.

వడ్లమాని శ్రీరామమూర్తి,
పిటీషనర్ల అడ్వొకేటు.

ఈ క్రింది స్థలాలలో ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, స్క్రీన్ పత్రికలను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను:
1. పోలాల్ (రెడ్‌హిల్స్ సమీపం) చెంగల్పట్టు జిల్లా.
2. పల్లావరం—చెంగల్పట్టు జిల్లా.
3. వేలూరు—ఉ. ఆర్కాటుజిల్లా.
4. సత్యమంగళం—కోయంబత్తూరు జిల్లా.
5. కొడుమడి—కోయంబత్తూరు జిల్లా.
6. మకందహళ్ళి—సేలంజిల్లా.
7. ద్రోణాచలం—కర్నూలు జిల్లా.

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రప్రభ లిమిటెడ్, చిత్తూరు.

కావలెను

కాకినాడలో బంగారు చిన్నకోటనాద్రిగారి ధర్మసత్రంలో పనిచేయుటానికి గుమాస్తా కావలెను.

బి. వి. నరసింహారావు, ట్రస్టీ
అడ్మినిస్ట్రేషన్—పాలకొల్లు, ప.గో. జిల్లా.

పుస్తకములు

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6 ఎలక్ట్రికల్ భాగము రు. 6, స్టీమ్‌ఇంజన్ డ్రైవింగ్ రు. 5, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5, మెకానిక్స్ గైడ్ రు. 5. అన్నియు తెలుగు పుస్తకములు. కోట యజ్ఞరామశర్మ ఎం. ఇ. చింతగుంటపాలెం బందరు పోస్టు (కృష్ణాజిల్లా).

టెండరు

మైలవరం పంచాయతీ, కృష్ణాజిల్లా.

ఈ దిగువ పనులకు సీలువేయబడిన టెండర్లు 2—9—63 తేదీ సాయంకాలం 4 గంటలకు (ఆఫీసుటైము) వరకు మైలవరం పంచాయతీ ఆఫీసులో యీ దిగువ సంతకముదారుచే స్వీకరింపబడును. టెండర్లు అదేరోజు సాయంకాలము 4—30 గంటలకు తెరువబడును. టెండరుతో పాటు ఎస్టిమేటు మొత్తములో నూటికి రు. 5—లు చొప్పన టెండరు ధరావతు చెల్లించి రసీదును టెండరుకు జతపరచవలెను. ధరావతు లేని టెండర్లు నిరాకరించబడును.

1. తోలుకోడురోడ్డుకు గ్రావెల్‌పని, మట్టిపని- ఎస్టిమేటు మొత్తము రూ. 1,200—
2. ఇ. టి. రోడ్డునుండి గిలకలబావి రోడుకు గ్రావెల్ మట్టిపని- ఎస్టిమేటు మొత్తము రూ. 1,050—
3. పంచాయతీ బావులకు ఏతాలు, గిలకలు వేయుట- ఎస్టిమేటు మొత్తము రూ. 500—
4. 3 వ వార్డులో కల్వర్టు రిపేరు- ఎస్టిమేటు మొత్తము రూ. 180—
5. ఎరుకల కాలనీరోడ్డు రిపేరు- ఎస్టిమేటు మొత్తము రూ. 30—

షరా: టెండరు షరతులు, మిగతా వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) బి. ఎం. ఎం. చిదంబరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

వ్యాపారము

అనంతపురం జిల్లా (ఆంధ్రప్రదేశ్) లో ఫ్యాక్టరీ ప్రదేశము, విద్యుచ్ఛక్తి కలిగియున్న ఒక బొంబాయి ఫరము అనుభవజ్ఞులవారివద్దనుండి కొత్త, అభ్యుదయకరమైన పరిశ్రమలు ప్రారంభించుటకు దరఖాస్తులు కోరుచున్నది. స్కీమును సంగ్రహముగ వివరించుచు బాక్సు నం. 278, కేరాఫ్ ఆంధ్రప్రభ, మద్రాసు-2 కు వ్రాయండి.

వేలం అమ్మకం

పెద్ద మొత్తం ఇత్తడి బార్లు మరియు కస్టమ్స్ స్వాధీనపరచుకొనబడిన లతుకులేని ఇత్తడి ట్యూబులు, ఇత్తడి, స్టెయిన్‌లెస్ స్టీల్ మరియు జి. ఐ. షీట్లు, పి. వి. సి. హోస్, ఎం. ఎస్. ఫిట్టింగ్స్‌లు, చానెళ్లు, రౌండ్లు, తీగెస్ట్రిప్పులు, వివిధ సైజుల తోలు, పీచు వాషర్లు వగైరా అధిక పరిశ్రమలలో ఉత్పత్తికి ఉత్తమంగా ఉపయోగపడగలవి. కాదంబెట్టి (పూనమల్లి దగ్గర) లోని మెస్సర్స్ షావాలేస్ అండ్ కం., లిమిటెడ్ వారి ప్రీమియర్ ఫ్యాక్టరీ ఆవరణలో 1963, సెప్టెంబరు 12, గురువారం ఉ. 10—30 గంటలకు ప్రారంభము. 11—9—63 న తనిఖీ చేయవచ్చును. ఇతర వివరములు వేలందార్లు, ఇక్కయు సన్స్ (ప్రైవేట్) లిమిటెడ్, నం. 150—బి, మౌంట్‌రోడ్డు, మద్రాసు—2 నుండి పొందవచ్చును. ఫోన్: 86747.

టెండరు ప్రకటన

ఇరగవరం పంచాయతీ

తణుకుతాలూకా, పశ్చిమగోదావరి జిల్లా.

ఈ దిగువ తెల్పిన పనికి రిజిస్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి సీలువేసిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే 19—9—1963 తేదీ సాయంకాలం 3 గంటల వరకు పంచాయతీ ఆఫీసునందు స్వీకరించబడును. టెండర్లు అదేరోజు సాయంకాలము 3—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారము 1 కి రు. 1—00 చొప్పన చెల్లించి పొందవచ్చును. టెండరు షరతులు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

పనివివరము : డి. యల్. కె. రోడ్డునుండి తెన్నేటి సత్యనారాయణగారి ఇంటి వరకు మెటల్‌రోడ్డు.

ఎస్టిమేటు రూ. 3,000—
టెండరు డిపాజిట్టు రూ. 150—

(సం) ఆర్. ప్రహ్లాదుడు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

నేడే చూడండి

శ్రీకృష్ణా టాకీసులో

సిరిసంపదలు

ధనికులచే ప్రభుత్వ స్థలాల దురాక్రమణ

రాష్ట్రం మొత్తంపైన సర్వే: శ్రీ నీలం సంజీవరెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 30—

ప్రభుత్వ స్థలాలను చాలమంది ధనికులు, పలుకుబడిగలవారు దురాక్రమణ చేసుకొనివున్నందున, ఇటువంటి చర్యలను అరికట్టే నిమిత్తం రాష్ట్రం మొత్తంపైన సర్వే జరిపించనున్నట్లు ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి తెలియజేశారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని వున్న వారిని త్వరగా ఖాళీ చేయించి ఆటువంటి స్థలాలను ప్రజాపయోగకరమైన పనులకు వినియోగిస్తామని 'నౌబత్ పహాడ్' అభివృద్ధి పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సమావేశానికి రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. వారు క్రింది విధంగా అన్నారు:—పరుల ఆక్రమణలోవున్న ప్రభుత్వ స్థలాలను త్వరగా ఖాళీ చేయించే నిమిత్తం ప్రభుత్వం ప్రధాన పట్టణాలు తాలూకా కేంద్రాలలో సర్వే జరిపించనున్నది. ఈ కార్యక్రమం ప్రత్యేకించి ప్రధాన నగరాలన్నింటిలోనూ త్వరగా ప్రారంభం కాగలదు.

'నౌబత్ పహాడ్'ను సుందరమైన ఉద్యానవనంగా అభివృద్ధి చేయటానికి హైదరాబాద్ నగర పాలక సంఘం తీర్మానించింది. ఈ కొండపై నుంచీ పూర్వపు మొగల్ రాజుల కాలంలో నగారా వాయించేవారట. ఈ నగారా శబ్దం 9 మైళ్ళ దూరంలోగల పరిసరాలన్నింటికీ వినిపించేదట.

జంట నగరాలు భారతదేశంలో 5 వ ప్రధాన నగరంగా వున్నందున, ఈ నగరాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయవలసిన అవసరం హెచ్చుగా వున్నదనీ, ప్రస్తుతం నగర పాలక సంఘంవారు పనులను సక్రమంగా నమూలు చేయటం లేదనీ, హైదరాబాదు పట్టణానికి సంబంధించినంతవరకూ తిరిగి సర్వే జరిపించనిదే ప్రభుత్వ స్థలాల విస్తీర్ణం సరిగా బోధపడదనీ ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకోవటంలో ధనికులు, పలుకుబడిగలవారు చాల ఆసక్తి చూపుతున్నారనీ, వారు పై స్థలాలను ఖాళీ చేయటానికి సమ్మతించటం లేదనీ, బీదలు కూడా కొంతవరకు స్థలాలను ఆక్రమించుకొనివున్నా, వారికి ఇతరంగా గృహవసతి చూపేవట్క, తమ గృహాలను ఖాళీ చేస్తున్నారనీ ముఖ్యమంత్రి అన్నారు.

కావున ప్రభుత్వ స్థలాలు సర్వే జరిపించే నిమిత్తం రెవిన్యూ శాఖవారు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందనీ, నూతన సర్వే ఫలితంగా తిరిగి ప్రభుత్వ స్థలాల ఆక్రమణ జరుగకుండా అరికట్టడం జరుగగలదని వారన్నారు.

నగర పాలక సంఘ మేయరు శ్రీమతి కుముదినీ దేవి సేవను ముఖ్యమంత్రి హెచ్చుగా కొనియాడారు. ఆమె విధి, విరామం లేకుండా ప్రజా శ్రేయస్సుకు సంబంధించిన కార్యక్రమాలలో హెచ్చుగా సేవ చేస్తూవచ్చిందనీ, నగర పాలక సంఘ రాబడిలో 12½ శాతం సిబ్బంది వేతనాల క్రింద కేటాయించాలన్న ఉత్తర్వులను ప్రభుత్వం ఉపసంహరించుకుంటుందనీ, ఈ పథకం క్రింద రూ. 65 లక్షలు ఖర్చు అవుతున్నదనీ ముఖ్యమంత్రి అన్నారు.

నౌబత్ పహాడ్ ప్రాంతం వాస్తవానికి చాల సుందరమైన ప్రాంతమనీ, దాన్ని అభివృద్ధి చేస్తే హెచ్చుమందిని హైదరాబాదువట్ల ఆకర్షించవచ్చనీ ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సమావేశానికి శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, రాష్ట్ర మంత్రులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ యార్లగడ్డ శివరామ ప్రసాద్, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, తెలంగాణా ప్రాంతీయ మండలి అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి, కాంగ్రెసు ప్రధాన విప్పు శ్రీ యం. ఎస్. వి. సుబ్బరాజు తదితరులు హాజరైనారు.

హారిమన్‌తో శ్రీ బి. కె. నెహ్రూ సమావేశం

ఆసియా దేశాల పరిస్థితి విషయమై చర్చలు

వాషింగ్టన్, ఆగస్టు 30—అమెరికాలోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న ఇక్కడ అమెరికా విదేశాంగశాఖలోని రాజకీయ వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఆవెరెల్ హారిమన్‌ను కలుసుకొని, దాదాపు ఒకగంటసేపు సంప్రదింపులు జరిపారు.

ఈ సమావేశం ముగిసిన పిమ్మట శ్రీ నెహ్రూ విలేఖరులతో ప్రసంగిస్తూ, తాము ప్రపంచ పరిస్థితిని గురించి, ముఖ్యంగా ఆసియాదేశాలలోని పరిస్థితిని గురించి చర్చలు జరిపినట్లు తెలిపారు.

నూతన రాజ్యాంగంపై అల్జీరియాలో ఓటింగ్

అల్జీర్స్, ఆగస్టు 30—అల్జీరియా నూతన రాజ్యాంగంపై దేశంలో వోటింగ్ జరపడానికి గాను ప్రవేశపెట్టిన ఒక బిల్లును జాతీయ రాజ్యాంగ శాసనసభ నిన్న ఆమోదించింది.

ఈ బిల్లు ప్రకారం సెప్టెంబరు 8 వ దేశంలోని ప్రజలు ఈ రాజ్యాంగం తమకు ఇష్టమో కాదో తెలియజేస్తూ వోటింగ్‌లో పాల్గొనడం జరుగుతుంది.

విమానాల్లో ఆహారం సరఫరా

అందోల్ తాలూకాలో పశువులకాపరులకు

హైదరాబాదు, ఆగస్టు 30—మెదక్‌జిల్లా అందోల్ తాలూకాలో మంజీరానది దీవంలో చిక్కుకొన్న 6 గురు పశుకాపరులకు రక్షణ శాఖ విమానంలో 50 ఆహార పదార్థాల పొట్లాలను సరఫరా చేశారు. ఈ దీవంపై విమానంపై ఆహార పొట్లాలను పడవేసింది. ఈ పశుకాపరులు గత 6 రోజులుగా ఆహారం దొరకక అలమటించారు. వీరికి ఆహారం సరఫరా చేయాలని శాసనసభ్యురాలు శ్రీమతి లక్ష్మీదేవి పంపిన విజ్ఞప్తి ఫలితంగా రక్షణ విమానం ద్వారా ఆహారం సరఫరా చేయటం జరిగింది.

పొమ్మన్నా పోని సిగ్గుమాలినవారు

రోం, ఆగస్టు 30—యాత్రా సంబంధాల ప్రపంచ మహాసభనుండి వెళ్లిపొమ్మనినదిగా దక్షిణాఫ్రికా, పోర్చుగల్ దేశాల ప్రతినిధులను కోరుతూ ఒక తీర్మానం చేశారు. అయినా ఈ సభకు చెందిన రెండు సంఘాల సమావేశాలకు ఆ రెండుదేశాల ప్రతినిధులూ హాజరయ్యారు. అందులో ఒక సంఘంలో దక్షిణాఫ్రికా ప్రతినిధి పిలువని పేరంటంగా ముందుకు వచ్చి ప్రసంగించడం ప్రారంభించాడు. అప్పుడు ఆఫ్రికాదేశాల ప్రతినిధులందరూ ఒకే మోతగా బల్లలను గుద్దటం ప్రారంభించి దక్షిణాఫ్రికా ప్రతినిధి వేదికదిగి వెళ్ళేవరకు మానలేదు. ఆటుపిమ్మట ట్యునీషియా ప్రతినిధి ప్రసంగిస్తూ, తాము చేసిన గోలకు క్షమాపణచెప్తుతూ మహాసభ తీర్మానాన్ని లెక్కచేయని సిగ్గుమాలిన వారిని దారిలో పెట్టడానికి అలాగోలచేయ తప్పింది కాదని అన్నారు.

కటాంగాలో తిరుగుబాటు వ్యతిరేకచర్యలు

ఎలిజబెత్‌విల్లీ, ఆగస్టు 30—కటాంగా మాజీ సాయుధదళాలవారైన తిరుగుబాటుదారులకు రక్షణ లేకుండా చేసే నిమిత్తం కటాంగా కేంద్ర ప్రాంతంలోని యొత్వాబియొన్ పట్టణాన్ని నిన్న సమితి సైనికులూ, కాంగో జాతీయ సైనికులూ కలసి స్వాధీన పరచుకున్నారు.

ఇలాగే ఇంకా కొన్ని ముఖ్యమైన ప్రాంతాలను కూడా స్వాధీన పరచుకొనడం జరుగుతుందని ఒక సమితి ఉద్యోగి చెప్పారు.

మణిపూర్‌లో నాగా విద్రోహుల దౌర్జన్యాలు

దేశభక్తులయిన నాగాలు 16 మంది హతం: 35 మంది అపహరణ

ఇంఫాల్, మణిపూర్, ఆగస్టు 30—

మణిపూర్‌లోని తామెంగ్లాంగ్ ప్రాంతంలో దేశభక్తులయిన నాగాలపై నాగావిద్రోహులు దౌర్జన్యాలు జరుపుతూ గత నాలుగు నెలలలో 16 మందిని చంపివేశారనీ, 35 మందిని ఎత్తుకుపోయారనీ అధికార వర్గాలు తెలిపారు.

మాండూ, తేపెన్, కాండిఖాంగ్ అనే మూడు గ్రామాలను తగులబెట్టారు.

లెఫ్టినెంట్ జనరల్ కాండెత్, కోహిమా సేనాని మేజర్ జనరల్ ఏతావియా ఇటీవల ఇక్కడకు వచ్చి ఉద్యోగులను కలుసుకొని మణిపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితిని గురించి విచారించారు.

మణిపూర్‌లో సాయుధ నాగా విద్రోహుల దుండగాలను అరికట్టడానికై తీసుకోదగిన వివిధ చర్యలను గురించి చర్చించారు.

నాగా విద్రోహ నాయకుడు గిడాన్లో నడిపిస్తున్న హరాకా ఘుతా మణిపూర్‌లోని భక్తులయిన నాగా ప్రజలపై ఈ దౌర్జన్యాలు జరుపుతున్నది.

ముగ్గురు నాగా విద్రోహుల హతం

సాయుధ నాగా దుండగులకూ, సాయుధ గస్తీ సైనికులకూ మధ్య ఉఖ్రాల్ సమీపంలో ఆగస్టు 19 వ జరిగిన పోరాటంలో ముగ్గురు నాగా దుండగులు హతులయినారు.

ఉఖ్రాల్‌కు ఉత్తరంవైపు 12 మైళ్ల దూరంలో ఈ సంఘర్షణ జరిగింది.

అమినిదీవులలో రోం చక్రవర్తుల నాణాలు

క్రీ॥ శ॥ ఒకటవ శతాబ్దంనాటి 15 బంగారు మొహర్లు లభ్యం

కాలికట్, ఆగస్టు 30—కేంద్ర పాలిత లక్కా ద్వీపమండలంలోని అమినిదీవులకు చెందిన కడమత్ ద్వీపంలో క్రీస్తుశకం ఒకటి, రెండు శతాబ్దాల నాటి రోమన్ చక్రవర్తుల మొహరులు కల బంగారు నాణాలు పది హేను దొరికినట్లు, లక్కాద్వీపపాలక అధికారి నిన్న ఒక ప్రకటనలో తెలిపారు.

ద్వీపంలో ఇసుకగోతుల వద్ద ఆడుకొంటున్న ఒక మూడేళ్ళ పసిపిల్లకు 5 అడుగుల లోతు గోతిలో ఈ నాణాలు దొరికినవట. నాణాలన్నీ కూడా భూమిలో 5 అడుగుల మాత్రం లోతునవే బయల్పడ్డాయి.

మద్రాసు ప్రభుత్వ మ్యూజియం సూపరింటెండెంట్ వీనిని పరిశీలించి ఈ బంగారు నాణాలలో ఐదునాణాలు క్రీ. శ. 70—79 మధ్యకాలంలో రోమన్ చక్రవర్తి వెస్పాసియన్ ముద్రలుకలవనీ మరి తొమ్మిది నాణాలు క్రీ. శ. 138—161 మధ్యకాలపు రోమన్ చక్రవర్తి ఆంటోనియస్ పయస్ కాలపువనీ తెలిపారు. ఈ చక్రవర్తుల బొమ్మలు, పేర్లు కూడా నాణాలపై ముద్రితమయి ఉన్నవి.

ఆరోజుల్లో భారతదేశానికి రోమన్ సామ్రాజ్యానికి మధ్య నిత్యం వాణిజ్యం జరుగుతూ ఉండి తత్ఫలితంగా ఈ నాణాలు ఈ దీవులలో కూడ లభించి ఉండవచ్చునని వీరు చెప్పుచున్నారు.

భారతదేశ సుగంధద్రవ్యాలను ఇతర విలువైన సరకులను రోమన్ వ్యాపారులుతమ స్వర్ణనాణాలు ఇచ్చి ఆరోజులలో కొనుక్కొని పోతుండేవారని చరిత్ర సిద్ధంగా తెలియవస్తున్నది.

ఒక సారి మీరు పోల్సనవారి ఫ్రెంచి కాఫీని త్రాగిన యెడల.... మీరు ఎల్లప్పుడు దానిని మాత్రమే త్రాగుదురు!

ఎందుచేతనంటే, దాని రుచి, సువాసన సంతృప్తికరముగా నుండును!

పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీ రుచి వేరు.
జీర్ణమునకు సహాయపడు చికరీ
దానిలో వున్నది .... కాఫీలో బాగా కలియును ....
ఆనందకరమైన, పుత్సాహమునిచ్చు కాఫీని తయారు చేయును.

మీరు కూడ పోల్సన్ వారి ఫ్రెంచి కాఫీని త్రాగండి!

అమూల్యమైన ఉచిత బహుమానములకొరకై మీ సాసపలను ఉంచుకొనుట మరువకండి — చిన్నపిల్లల పుస్తకముల నుండి 30 పిన్ డిన్నర్ సెట్‌వరకు ఏదైనా.



వాల్వులు

TYPE	PRICE	TYPE	PRICE
1. EZ 80	Rs. 3-30	10. UBC 81	Rs. 3-80
2. EBC 81	Rs. 3-80	11. UF 89	Rs. 4-55
3. EF 89	Rs. 4-55	12. UL 84	Rs. 4-55
4. EL 84	Rs. 4-55	13. UCH 81	Rs. 4-75
5. ECH 81	Rs. 4-75	14. UM 84	Rs. 5-00
6. EM 84	Rs. 5-00	15. UCL 82	Rs. 5-00
7. ECL 82	Rs. 5-00	16. UBF 89	Rs. 5-00
8. EBF 89	Rs. 4-55	17. EL 86	Rs. 5-00
9. UY 85	Rs. 3-50	18. EC 81	Rs. 8-50
		19. ECH 83	Rs. 8-50

ట్రాన్సిస్టర్లు

TYPE	PRICE	TYPE	PRICE
1. OA—79	Rs. 2-10	5. AF—114	Rs. 6-25
2. AC—125	Rs. 5-45	6. AF—115	Rs. 5-85
3. AC—126	Rs. 5-85	7. AF—116	Rs. 5-35
4. AC—128	Rs. 6-10	8. AF—117	Rs. 5-35

ధరలు ఒకొక్కటికి. స్థానిక పన్నులు చేరలేదు.

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్
జలహల్లి పోస్టు, బెంగళూరు-13
డిస్ట్రిబ్యూటర్లు

టి. సిక్వీరా అండ్ కంపెనీ (ప్రై.) లిమిటెడ్ బిర్‌సాగర్, శాండర్స్ట్ బ్రిడ్జి [illegible] రోడ్డు, బొంబాయి-7.

యూనివర్సల్ రేడియో కంపెనీ, చాందినీ చౌక్, ఢిల్లీ-6.

ఓరియంటల్ రేడియో కార్పొరేషన్, [illegible] హైదరాబాద్.

[illegible] రేడియో కార్పొరేషన్, 11. [illegible] బిల్డింగ్, [illegible] రోడ్డు, బొంబాయి-1.

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్, ఫిలిప్స్ హౌస్, 7. జస్టిస్ చంద్రమాధవ్ రోడ్డు, కలకత్తా-20.

మహమ్మద్ ఇబ్రహీం అండ్ కంపెనీ, [illegible] హౌస్, 7/8. మౌంట్ రోడ్డు, మద్రాసు-2.

జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ (ప్రై) లిమిటెడ్ 6 ప్రెస్కాట్ రోడ్డు, బొంబాయి-1.

[illegible] అండ్ కంపెనీ, [illegible] ఛేంబర్స్, [illegible] బజార్ వీధి, బొంబాయి-1.

EP-BEL-13



Comet SHAVING BLADES

మీ డబ్బుకు ఎక్కువ క్షౌరములు, ఎక్కువ శుభ్రమైన, నున్నటి క్షౌరములు.

మేలురకపు దిగుమతి చేయబడిన ఉక్కునుంచి తయారు చేయబడిన ఈ సూపర్-షార్ప్ క్షౌరపు బ్లేడ్లు మిక్కిలి పదునైనవి, ఎక్కువ శుభ్రమైన, నున్నటి క్షౌరములను గ్యారంటీ చేస్తున్నవి.

BALUBHAI & BROTHERS.
87, CANNING STREET, CALCUTTA-1.

Comet BLADE DOUBLE EDGED

మీ పొలంలో పాతు ఉంది

మీ పొలంలో ఫాస్ఫేటు కొరతను భర్తీచేస్తే ఫలసాయం తగినంతగా పెరుగుతుంది. కొఠారీవారి 'గుఱ్ఱము' మార్కు సూపర్‌ఫాస్ఫేటు తప్పనిసరిగా కావలసిన ఫాస్ఫేటు మూల పదార్థాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కువగా పుష్టిని కల్గించే పదార్థాలు చేరి ఉండడంచేత ఇది మొక్కల వేళ్ళకు బలాన్ని కల్గించడానికి, మొక్కలు త్వరగా ఏపుగా పెరగడానికి, ఫలసాయం అనేక రెట్లు పెరగడానికి సహకరిస్తుంది.

కొఠారీవారి సూపర్‌ఫాస్ఫేటు రేణువులుగా దొరుకుతుంది. ఇది గడ్డకట్టనివ్వదు. నిర్భయంగా నిల్వ చేయవచ్చు. నాగటిచాలులో సులువుగా చేరి వృథాగా ఎగిరిపోనీయకుండా సమంగా చల్లడానికి సహకరిస్తుంది.

కొఠారీవారి 'గుఱ్ఱము' మార్కు సూపర్‌ఫాస్ఫేటుతో మీ పొలంలోని అదనపు సౌభాగ్యాన్ని అనుభవించండి



KS

తయారీ:
బ్లూ మౌంటెన్ ఎస్టేట్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
ఓరియంటల్ బిల్డింగ్స్, అర్మీనియన్ స్ట్రీటు, మద్రాసు-1

ఒక సోవియట్ డీజల్ ట్రాక్టర్‌ను గెలుపొందండి



యు.ఎస్.ఎస్.ఆర్. నుండి ఇండియాకు 5000 వ వ్యవసాయపు ట్రాక్టరు చేరుచున్నప్పుడు వేస్తున్న ఉత్సవ సందర్భాన.

మా ప్రిన్సిపాల్స్ అగు వి/ఓ ట్రాక్టరోఎక్స్‌పోర్ట్, మాస్కో, వారితో సహకర్యంతో మేము మా ప్రదేశంలో యు.ఎస్.ఎస్.ఆర్. ట్రాక్టర్లను ఉత్తమంగా ఉపయోగపరచిన వారికి ఒక సోవియట్ డీజల్ ట్రాక్టరు డి. టి. 148. 14 హెచ్.పి., ని బహూకరించుటకు నిశ్చయించినాము.

- ఏ మోడల్ సోవియట్ ట్రాక్టర్లనైనను ఉపయోగించువారు ఈ పోటీలో పాల్గొనుటకు అర్హులు.
- సోవియట్ డీజల్ ట్రాక్టరు ఉపయోగించేవారిలో ఒక్కరు మాత్రమే సెలెక్టు చేయబడెదరు.
- సెలెక్షను విషయమున మా నిర్ణయము తుదియైనది, శైంటింగ్ అయినది లేయుంటుంది. ఎట్టి ఉత్తరప్రత్యుత్తరములును జరుపబడవు.
- పోటీ 1963, సెప్టెంబరు 15 వ ముగియును.

ఎంట్రీని గురించిన వివరములకు తూర్పు ఇండియా, ఆంధ్రప్రదేశ్‌లకు సోల్ ఇంపోర్టర్లమైన మాకు వ్రాయుండి:

ఈ ట్రాక్టరు 1963, సెప్టెంబరు చివరి వారంలో యూనియన్ వ్యవసాయ మంత్రి గౌరవనీయ డా. రామ్ సుభగ్‌సింగ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సెన్‌గార్ల సమక్షంలో బహూకరింపబడును.

భారత్ ఇండస్ట్రీస్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్

టవర్‌హౌస్, చౌరింఘీ స్క్వేర్, కలకత్తా-1. తంతి: "BHARATSEED" ఫోన్: 23-6571 (3 లైన్లు)

V/O TRAKTOROEXPORT MOSCOW, U.S.S.R.

Printed and Published By S. V. Swamy. B.A., on behalf of Andhra Prabha Limited and Printed at Andhra Prabha Press and published at Chittoor. Editor: Venkataseshaiah.

... Relations, Hyd A.P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

★ ★ Regd. No A-4

సంపుటి : 28 సంచిక : 238 విజయవాడ 31-8-1963 శనివారం 6 పేజీలు 8 న.పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

నీటిలో ఫొటోలు తీసే కెమేరా

మాస్కో, ఆగస్టు 30 — సోవియెట్ యూనియన్‌లో తయారుచేయబడి నీటిలో దానంతటదే ఫొటోలుతీసే కెమెరాను ఏడాది క్రితం ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో న్యూఫౌండ్‌లాండ్‌కి దక్షిణాన పరీక్షించారు. దాని సహాయంతో అఖిల సోవియట్ మత్స్య, సముద్రపరిశోధక సంస్థవారు సముద్రంలో 60—70 మీటర్ల అడుగున వుండే చేపలగుంపులను ఫొటోలు తీశారు. వాటి ప్రవర్తన ఎలావుంటుందో పరిశీలించారు. ఆ కెమేరా ఇప్పుడు మరింత అభివృద్ధిచేయబడింది.

ప్రభుత్వ విధానాలకు మంత్రుల రాజీనామాలకు సంబంధం లేదు

కాంగ్రెసునిర్ణయందృష్ట్యా వారు పదవులు త్యజించవలసివచ్చినట్లు లోకసభలో నెహ్రూ ప్రకటన

—: x :—

మంత్రిత్వశాఖల పునర్నిర్మాణం విషయమై త్వరలో ప్రకటించనున్నట్లు ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 30:— ప్రభుత్వ విధానానికి సంబంధించిన అభిప్రాయ భేదాలవల్ల మంత్రులు రాజీనామా ఇవ్వడం సాధారణంగా జరుగుతూ వుంటుందని, కాని ఆరుగురు కేంద్ర మంత్రుల రాజీనామాలకు, దీనికి ఎట్టిసంబంధం లేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో స్పష్టంగా ప్రకటించారు.

కాంగ్రెసుపార్టీ "అసాధారణ పద్ధతి" అనుసరించిందని, "అసాధారణ పరిస్థితులు" వీరి రాజీనామాలకు కారణమైనవని ఆయన పేర్కొన్నారు.

కేంద్రమంత్రివర్గంలో తన సహచరులు ఆరుగురి రాజీనామాలను తాను అంగీకరించడం, మరి కొందరు కొన్ని కొత్త మంత్రిత్వ శాఖలను స్వీకరించడంపై ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటన కావిస్తూ పైవిధంగా తెలియజేశారు.

ప్రస్తుతం తాను కొన్ని తాత్కాలిక ఏర్పాట్లను మాత్రమే తలపెట్టానని, దీని ప్రకారం మంత్రులు తమ కొత్త శాఖలను నిర్వహించడమే కాక, పాతశాఖలను సైతం నిర్వహిస్తూ ఉంటారని ఆయన వివరించారు. మంత్రులు ఇదేవిధంగా తమ శాఖలను నిర్వహించవలసి వుంటుందా, లేక ఈ శాఖలకు మరికొన్ని శాఖలు చేర్చడం అవసరమా అనే విషయాన్ని గురించి తాను కొద్దిరోజులలోనే నిర్ణయించగలననీ, తుది ఏర్పాటు చేయబడిన పిమ్మట సభవారికి ఈ విషయాన్ని తెలియజేయగలననీ ఆయన అన్నారు.

కేంద్రమంత్రులు శ్రీ మురార్జీ, శ్రీ పాటిల్‌లు రాజీనామా యివ్వాలని కమ్యూనిస్టుపార్టీ కోరినందుననే వీరి రాజీనామాలను ప్రధాని నెహ్రూ అంగీకరించారా, కమ్యూనిస్టులు తమ ప్రభుత్వం పట్ల వ్యక్తం చేసిన పరిమితవిశ్వాసానికి ఇది ప్రతిఫలమా అని స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా ప్రశ్నించగా, కమ్యూనిస్టులు ఆర్థిక, వ్యవసాయశాఖల మంత్రులను ప్రత్యేకం కేటాయించి, విమర్శించడం సరియైన పద్ధతికాదనీ, వీరు రాజీనామా యివ్వాలనీ, కమ్యూనిస్టులు ఆందోళన చేయడం తనకెంతో బాధ కలిగించిందని ప్రధాని సమాధాన మిచ్చారు.

విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చ జరిగేటప్పుడు సాధారణంగా ప్రభుత్వవిధానాలను తప్ప వ్యక్తులను విమర్శించరని, ఈ ఇద్దరి మంత్రుల విధానాలకు సంబంధించినంతవరకు అవి ప్రభుత్వ విధానాలే అని, కనుక, వీరి రాజీనామాలు అంగీకరించవలసిందిగా [illegible] పతికి సిఫారసుచేయడానికి, పార్లమెంటులో విశ్వాస రాహిత్య తీర్మానంపై జరిగిన చర్చకు సంబంధం లేదనీ ఆయన స్పష్టీకరించారు.

ప్రభుత్వ సభ్యులు పార్లమెంటు సభ్యుల పూర్తి విశ్వాసాన్ని పొందగలుగుతున్నారనే సత్యం ఈ చర్చవల్ల మరొకసారి ధృవపడినదని ఆయన అన్నారు.

రాజీనామా యిచ్చిన మంత్రులపేర్లను ప్రకటించుతూ, శ్రీ నందాకు హోం మంత్రిత్వ శాఖను, శ్రీ కృష్ణమాచారికి ఆర్థిక శాఖను అప్పగించామని, ఈ మార్పులు రెండు మూడు రోజులలో అమలులోకి రాగలవని ఆయన ప్రకటించారు.

ప్రధాని నెహ్రూ వ్యవహరించిన పద్ధతి నియంతృత్వాన్ని తలపింపజేస్తున్నదని ప్రొఫెసర్ రంగా రిమార్కు చేయగా, నియంతృత్వ పద్ధతులలో తనుగురించి తాను విపరీతంగా ఆలోచించుకోవడం రంగాకు అలవాటు అని ప్రధాని సమాధాన మిచ్చారు.

పదవులనుంచి తొలగుతున్న కొందరు మంత్రులు చాల అనుభవశాలురని, పార్లమెంటు సభ్యుల విశ్వాసాన్ని చూరగొన్న వ్యక్తులని, వారి రాజీనామాలకు గల కారణాలను గురించి తాను ప్రస్తావించదలచుకోలేదని ప్రధాని నెహ్రూ అన్నారు.

రాజీనామాలకు కారణాలు పత్రికలలో యిప్పటికే అచ్చు అయ్యాయనీ, ఆరుగురు మంత్రులు రాజీనామా యిచ్చినప్పటికీ పార్లమెంటు సభ్యులుగానే ఉంటారనీ, వారి సహకారం, సలహాలను మనం స్వీకరిస్తూ ఉంటామనీ ఆయన అన్నారు.

ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ కామత్ ప్రసంగిస్తూ, పార్లమెంటులో విశ్వాస రాహిత్య తీర్మానంపై చర్చ జరగడం, దానిని సభవారు త్రోసిపుచ్చడం, పిమ్మట ఆరుగురువ్యాత్రం రాజీనామా యివ్వడం జరిగినదని, రాజీనామాలకు కారణమైన వింత పరిస్థితులు ఉత్పన్నమైనదృష్ట్యా మొత్తం కేంద్రప్రభుత్వమే రాజీనామాయివ్వడం సముచితమని వాదించారు.

మంత్రుల రాజీనామాలను గురించి పార్లమెంటుకు చెప్పకుండానే ప్రధాని కాంగ్రెస్ వర్కింగ్

మిగతా 3 వ పేజీలో)



గత బుధవారంనాడు రాష్ట్రపతి భవనంలో నేపాల్‌రాజు మహేంద్ర, ప్రధాని నెహ్రూ సంభాషణలు జరిపారు

చిత్రజగత్తు!

'నాన్నా, నువ్వేమో పొదుపు... పొదుపు అంటూ ప్రయివేటు మానిపించేశావు; మాష్టారేమో... ప్రయివేటు వద్దన్న దగ్గర్నుంచీ ప్రశ్నలన్నీ నన్నే అడి...చితక బాదుతున్నారు!'

హైద్రాబాద్ కార్పొరేషన్ సభలో పెద్దగలభా

—: x :—

మేయర్ పదవికి ఇద్దరు కాంగ్రెసుఅభ్యర్థుల పోటీ: ఉద్రిక్తవాతావరణంలో సమావేశం వాయిదా

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 30:— మేయర్ ఎన్నిక సందర్భంగా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో నేడు అయిదుగంటలకుపైగా గందరగోళపరిస్థితి ఏర్పడింది.

కార్పొరేషన్ చరిత్రలో ప్రప్రథమంగా మేయర్‌పదవికి ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థుల పేరులను ప్రతిపాదించడం జరిగింది. శ్రీ బనారీలాల్ గుప్త, శ్రీ ఎమ్. ఆర్. శామారావు.

మేయర్‌కాక మొత్తం 93 గురి కౌన్సిలరులలో 84 మంది సమావేశానికి హాజరైనారు.

కాంగ్రెసు పార్టీ సభ్యులు 66 మందిఉన్నారు.

మేయర్‌పదవికి అభ్యర్థిని నిర్ణయించుకోవడంలో కాంగ్రెసు మునిసిపల్‌పార్టీ గతరాత్రి ఏకగ్రీవనిర్ణయానికి రాలేకపోయింది. అధికారఅభ్యర్థి శ్రీ బనార్సీలాల్‌గుప్త పేరును ప్రతికూల పక్షంవారు త్రోసిపుచ్చి, శ్రీ శామారావుపేరును ప్రతిపాదించారు.

కాంగ్రెసు సభ్యులకు ఈరోజున రెండుసారులు విప్ ఆదేశం ఇవ్వబడినది.

వోటింగ్ రహస్య బ్యాలెట్‌ద్వారా జరగాలా, చేతులు ఎత్తేపద్ధతిద్వారా జరగాలా అనే సమస్యపై మూడు గంటలు తర్జనభర్జనలు జరిగినవి. ఒకరిపై ఒకరు నిందారోపణలు, ప్రతినిందారోపణలు, చేసుకోవడం సంభవించింది. ఎన్నిక పద్ధతిపై వోటింగ్ తీసుకోవడానికి మేయర్ శ్రీమతి కుముదినీదేవి నిర్ణయించారు. ఈ వోటింగ్ జరిగినప్పుడు, కార్పొరేషన్ హాలులో ఉన్న దాదాపు 500 మంది ప్రేక్షకులను, పత్రికా ప్రతినిధులను అక్కడనుంచి వెళ్లి పోవలసిందిగా కోరడం జరిగింది.

దీనితో ప్రేక్షకుల అలజడి మరింత ఎక్కువైనది.

ప్రజలు ఉద్రేకపూరితులైనారు. శాంతి, భద్రతల రక్షణకు పోలీసులు వచ్చారు. హాలు తలుపులన్నీ మూసివేశారు. తలుపులు మూయడానికి సోషలిస్టు సభ్యుడు శ్రీ గోస్వామి అభ్యంతరం చెప్పి, వాటిని తెరిచివేశారు. ప్రజలు లోపలికి ప్రవేశించారు. పోలీసులు కలుగచేసుకుని ప్రజలను బయటికి నెట్టివేశారు. ఈ సమయంలో శ్రీ గోస్వామికి కొన్ని బెత్తం దెబ్బలు తగిలినవి. మజ్లిస్ సభ్యుడు శ్రీ జి. పాందానికి కూడా బెత్తం దెబ్బలు తగిలినవి.

హైదరాబాద్ కార్పొరేషన్ చట్టంలోని 88 (ఇ) సెక్షన్ ప్రకారం, ప్రేక్షకులు లేకుండా ఏ సమావేశం జరుగరాదని పేర్కొనబడింది.

మేయర్ ఎన్నిక, చేతులు ఎత్తే పద్ధతిని జరపాలని 45 కౌన్సిలర్లు వోటుచేశారు. రహస్య బ్యాలెట్ పద్ధతికై 42 మంది వోటుచేశారు.

ప్రేక్షకులపై చేయి చేసుకోవడం, ఇద్దరు కౌన్సిలర్లకు తగిలినవని ఆరోపించబడిన బెత్తం దెబ్బల సమస్యలపై చర్చ ప్రారంభమైనది. ఒకరిని ఒకరు బెదిరించుకోవడం మొదలుపెట్టారు.

కార్పొరేషన్ హాలులో గందరగోళ పరిస్థితి, కేకలు, వేయడం అల్లరి చెలరేగింది. ఈ సమయంలో మేయర్ బల్లమీద ఉన్న ఎలెక్ట్రిక్ గంట వైరింగ్‌లోని లోపం ఫలితంగా, శ్రీమతి కుముదినీదేవి "ఎలెక్ట్రిక్ షాక్"కు గురికావడం సంభవించింది. దానితో సమావేశాన్ని, ఆమె అరగంట వాయిదా వేశారు.

వాతావరణం మరింత ఉద్రిక్తమైనది. ప్రేక్షకుల అలజడి ఎక్కువైనది.

ఈ స్థితిలో సభాకార్యక్రమం కొనసాగించడానికి వీలుపడనందున, సమావేశాన్ని శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు మేయర్ వాయిదా వేశారు.

మునిసిపల్ పరిపాలన శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఈ వ్యవహారాన్నంతా స్వయంగా తిలకించారు.

కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ కూడా హాజరైనారు.

గోదావరి వరద తగ్గుముఖం

భద్రాచలం, ఆగస్టు 30:— [illegible] వరద నీటిమట్టం ఇక్కడ మూడు రోజులుగా ఒకేరీతిగా ఉంటూవచ్చింది. సముద్రమట్టానికి 158.6 అడుగులు ఉంటున్నది. తత్ఫలితంగా దుమ్ముగూడెం—కూనవరంలమధ్య అయిదురోజులుగా మోటార్ లాంచీలు తిరగడంలేదు. కూనవరం—రాజమండ్రి మధ్య ఇరవైరోజులుగా, మోటార్ లాంచీలు లేవు.

ఈ ఉదయం నుంచి వరద నీటిమట్టం తగ్గుముఖం పెట్టుతున్న సూచనలు కనిపిస్తున్నవి. ఈ మధ్యాహ్నం ఒంటిగంటకు ఇక్కడ సముద్రమట్టానికి నీటిమట్టం 158 అడుగులున్నది. దుమ్ముగూడెం ఆనకట్టపై 19.2 అడుగులున్నది.

రాజమండ్రివద్ద

రాజమండ్రి, ఆగస్టు 30:— ఈ సాయంకాలం ధవళేశ్వరం ఆనకట్టపై గోదావరినది నీటిమట్టం 12.1 అడుగులు, రైల్వే వంతెనక్రింద 58 అడుగులు ఉన్నది. ఈ ఉదయం నుంచి ఆ రెండుచోట్ల నీటిమట్టం యథాతథంగా ఉన్నది.

శ్రీ అల్లూరి ఆరోగ్యస్థితి

హైదరాబాద్, ఆగస్టు 30:— ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు బాగా కోలుకొంటున్నారు. ఇప్పటికి 23 రోజులుగా ఆసుపత్రిలో ఆయన ఉన్నారు. డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ నాయక్ ఆయనకు చికిత్స చేస్తున్నారు. శ్రీ అల్లూరి త్వరలో కోలుకొంటున్నారని వారు తెలియజేస్తున్నారు.

ఆసుపత్రినుంచి శ్రీ అల్లూరిని ఎప్పుడు విడుదలచేసేదీ నిర్ణయించడానికి మరి కొంత వ్యవధి పట్టవచ్చు.

ఢిల్లీ, ఆగస్టు 30:— అఖిలభారత వ్యవసాయ సర్వీసును ఏర్పరచాలన్న ప్రతిపాదనను రాష్ట్ర వ్యవసాయమంత్రులు నేడు ఆమోదించారు. ఇరిగేషన్ సౌకర్యాలను అభివృద్ధిపరచి, పశు సంపదను ఎక్కువచేయడానికి తీసికోవలసిన చర్యలపై వీరు ఏకాభిప్రాయానికి వచ్చారు.

నేపాల్‌కు ఇండియా సహాయ సహకారాలు

—: x :—

ఇక ముందుకూడా లభించగలవని మహేంద్ర రాజుకు శ్రీ నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 30:— అభివృద్ధి పొందుతున్న దేశాల పురోభివృద్ధి సాధనకు శాంతిరక్షణ, శాంతియుత వాతావరణం అత్యవసరమను అంశాలపై తమకు ఏకాభిప్రాయం కలదని నేపాల్‌రాజు మహేంద్ర, భారత ప్రధాని నెహ్రూ నేడు ప్రకటించారు.

ఢిల్లీలో సంప్రదింపుల అనంతరం విడుదలయిన సంయుక్త ప్రకటనలో మాస్కో అణ్వ్యాస్త్రపరీక్షల పాక్షికనిషేధ ఒడంబడిక సంపూర్ణ నిరాయుధీకరణసాధనకు తొలిమెట్టు కాగలదని వీరు స్పష్టం చేశారు.

ఢిల్లీ చర్చలలో పరస్పరం అభిప్రాయాలను నిర్మొగమాటంగా తెలియజేసుకొనడంవల్ల భారత, నేపాల్ దేశాల స్నేహసంబంధాలు దృఢతరం కావడానికి దోహదం జరిగిందని నేపాల్‌రాజు, భారత ప్రధాని అంగీకరించారు.

నేపాల్‌లో ప్రస్తుతం ఉభయ ప్రభుత్వాల ఆధ్వర్యాన వివిధ పథకాలు, ప్రాజెక్టులను ఢిల్లీ చర్చలలో సమీక్షించారు. నేపాల్ అభిప్రాయాన్ని అనుసరించి రెండు దేశాల మధ్య వివిధ పథకాలను అమలు జరుపుటలో సహకారాన్ని కొనసాగించాలని, ఇతర రంగాలకు కూడా దీనిని విస్తరింపచేయాలని అంగీకరించబడింది.

ఢిల్లీలో గడపిన నాలుగు రోజులలోను నేపాల్ రాజు మహేంద్ర రాష్ట్రపతిని, హోంశాఖ, రక్షణశాఖ మంత్రులను కలుసుకొని ఉభయదేశాలకు ఆసక్తిగల అనేక అంశాలపైన, అంతర్జాతీయ పరిస్థితిపైన చర్చించారు.

నేపాల్ అభివృద్ధినిమిత్తం భారతదేశం సహాయాన్ని అందజేస్తున్నందుకు మహేంద్రరాజు కృతజ్ఞతను తెలియజేశారు. నేపాల్ ఆర్థికాభివృద్ధి నిమిత్తం నేపాల్ వాణిజ్యరంగం అభివృద్ధికి అవకాశాలు కల్పించవలసిన అవసరం కలదని మహేంద్రరాజు వివరించారు. రెండు దేశాల మధ్య ఎట్టి నిర్బంధాలు లేకుండా వర్తకం కొనసాగడం నేపాల్‌కు ఉపయోగకరమని కూడా ఈ సందర్భంలో మహేంద్రరాజు తెలియజేశారు.

నేపాల్ ఇండియాల మధ్య ప్రత్యేక సౌకర్యాల ప్రాతిపదికపై వాణిజ్యాభివృద్ధి జరగాలని ప్రధాని నెహ్రూ ఆశాభావాన్ని వెలిబుచ్చారు. నేపాల్ సాంఘిక, ఆర్థికాభివృద్ధికి ఇండియా అన్నివిధాలా సహాయం చేయగలదని శ్రీ నెహ్రూ హామీ యిచ్చినట్లు సంయుక్త ప్రకటన తెలియజేస్తున్నది.

నేపాల్ ఉత్తర, పశ్చిమ భాగాలతో ఉత్తరప్రదేశ్‌ను కలిపే సోనాలీ—పోఖరారోడ్డు నిర్మాణానికి ఒడంబడిక కుదిరినట్లు మహేంద్రరాజుకు శ్రీ నెహ్రూ తెలియజేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా చెంపపెట్టు

పెకింగ్‌తో స్నేహానికి నిరసనగా ఆర్థికసహాయ ఒడంబడికకై సంతకాలు వాయిదా

(ఆంధ్రప్రభ విలేఖరి)

వాషింగ్టన్, ఆగస్టు 30:— చైనాతో పాకిస్తాన్ విమానయాన ఒడంబడికను కుదుర్చుకొన్నందుకు నిరసనగా 40 లక్షల డాలర్ల ఋణ సహాయ ఒడంబడికపై సంతకాలను కాల నిర్ణయం లేకుండా అమెరికా నిలుపుదల చేసింది. తూర్పు పాకిస్తాన్ రాజధాని ఢాకాలో నూతన విమానాశ్రయ నిర్మాణంనిమిత్తం ఈ ఋణం ఉద్దేశించబడింది.

ఒడంబడిక పత్రంపై సంతకాలు నిలుపుదల చేస్తూ తీసికొన్న ఈ చర్యతో అమెరికా పాకిస్తాన్‌పట్ల నూతన విధానాన్ని అనుసరించ నిశ్చయించినట్లు భావించవచ్చు. చైనాతో పాకిస్తాన్ స్నేహ సంబంధాలు దిన దిన ప్రవర్ధమానం అవుతున్నందుకు అమెరికా ఈవిధంగా తన ఆందోళనను వెలిబుచ్చుతున్నదని, ఋణాలు నిలుపుదల చేయడం పాకిస్తాన్‌కు చెంపపెట్టు వంటిదని వాషింగ్టన్ పోస్టు పత్రిక ప్రకటించింది.

ఢాకాలో నూతన విమానాశ్రయ నిర్మాణానికై 40 లక్షల డాలర్ల ఋణ సహాయానికి కుదిరిన ఒడంబడికపై సంతకాలు వాయిదా

(మిగతా 6 వ పేజీలో)

విశాఖ, కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీలు

—: x :—

నాల్గవ ప్రణాళికలో ఉత్పత్తి ప్రారంభం; తక్కిన ఫ్యాక్టరీలు మూడవప్రణాళికలోనే ఉత్పత్తిమొదలుపెట్టనున్నట్లుమంత్రిప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30:— ఎరువుల ఫ్యాక్టరీలు నెలకొల్పడంలో ఇండియాకు తోడ్పడగలమని డచ్ ప్రభుత్వం, అమెరికాతో సహా మరికొన్ని దేశాలు తమ అభిమతాన్ని వ్యక్తపరిచినవని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, కొత్తగూడెంలవద్ద ప్రారంభించనున్న ఫ్యాక్టరీలు తప్ప ప్రభుత్వరంగంలోని దాదాపు తక్కిన ఫ్యాక్టరీలన్నీ తృతీయప్రణాళికాకాలంలోనే ఉత్పత్తి ప్రారంభించగలవనికూడా ఆయనవెల్లడించారు.

నేడు లోకసభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పై విషయాలను తెలియజేశారు.

శ్రీ పి. సి. బారువా, మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ ఆయన ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనలో సాధించిన పురోభివృద్ధిని సమీక్షించారు. ప్రభుత్వరంగంలోని [illegible] ఎరువుల ఫ్యాక్టరీలు తృతీయప్రణాళికా కాలంలోనే ఉత్పత్తిని ప్రారంభించగలవని, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, కొత్తగూడెంలవద్ద నెలకొల్పనున్న ఎరువులఫ్యాక్టరీలలో మాత్రం నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఆ ప్రాంతంలో ఉత్పత్తి ప్రారంభంకాగలదని మంత్రి వివరించారు.

గోవాలో ఎరువులఫ్యాక్టరీని నెలకొల్పే అవకాశాలనుగురించి ప్రస్తుతంపరిశీలనలో ఉన్నదని కూడా ఆయన తెలియజేశారు. ప్రభుత్వ రంగంలో ఇంకాకొన్నిఎరువులఫ్యాక్టరీలనుస్థాపించే విషయం కూడా యోచనలో ఉన్నదని చెప్పారు.

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఒక ఫ్యాక్టరీని నెలకొల్పడానికై ఆ రాష్ట్రంలో ఒక ప్రయివేటు కంపెనీకి మంజూరుచేసిన లైసెన్సు ఇప్పుడురద్దు చేయబడిందని, ఆఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలోనే నెలకొల్పబడనున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దుర్గాపూర్‌వద్ద ఒక ఎరువుల ఫ్యాక్టరీని నడపవలసిఉన్నదని, అయితే రాష్ట్రప్రభుత్వం ఇందుకు తమ అశక్తత వ్యక్తపరిచిందని, ఈ ఫ్యాక్టరీని భారతఎరువుల కార్పొరేషన్ నిర్వహించవచ్చునని కేంద్రప్రభుత్వాన్ని అభ్యర్థించిందని, ఈ అభ్యర్థన ఇప్పుడు పరిశీలనలో ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం ధృవపరిచారు.

జపాన్‌సహకారంతో ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌వద్ద నెలకొల్పనున్న ఎరువులఫ్యాక్టరీని [illegible] శ్రీ సురేంద్రపాల్‌సింగ్, ఇంకా ఇతర సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ ఫ్యాక్టరీని నెలకొల్పడానికై అవసరమైన భూమిని సేకరించడంలో, అందుకు వ్యతిరేకంగా ఒక సత్యాగ్రహం ప్రారంభమైనందున పనినిలుపుకోవలసివచ్చిందని సభ్యులకు తెలియజేశారు.

ఈ విషయంలో పార్లమెంటు సభ్యులు ప్రభుత్వంతో తగు విధంగా సహకరించి, ప్రాజెక్టుస్థాపనకు అవసరమైన భూమిని రైతులుఇచ్చేటట్లు చూడగలరని తాముఆశిస్తున్నామనికూడా ఆయన అన్నారు.

భూమి సేకరణ విషయంలో చిక్కు ఏర్పడి ఈ ఫ్యాక్టరీలో యూరియా ఎరువుఉత్పత్తి కాగలదని, ఉత్పత్తి 1965—66లో ప్రారంభం కావలసి ఉన్నదని మంత్రిపేర్కొన్నారు.

సూరత్, ఆగస్టు 30:— సూరత్ వద్ద తపతి నది నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. నేటిమధ్యాహ్నానికినీటిమట్టం 80అడుగులుఉంది.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హైదరాబాద్‌లో గురువారంనాడు నౌబత్ పహాడ్ అభివృద్ధి పథకాని[illegible] సందర్భంలో మేయర్ శ్రీమతి కుముదినీదేవి, కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ నౌబత్‌పహాడ్ [కొండ] నుంచి కనిపించే నగర భాగాలను చూపుతున్న దృశ్యం

మరక పడకూడదు...చెడగొట్టకూడదు!

ధూమపాన అవసరం,



కాలుచుండే సిగరెట్‌ను ఏ వస్త్ర సామాను మీదనూ వేయకుండుట, లేదా ఏ శృంగారముగ నున్న బల్లమీదనైనా నొక్కి ఆర్పకుండుట ఆవశ్యకమైన మర్యాద. ఏష్‌ట్రె దగ్గిరుంచుకోండి, మీరు బల్లమీద కాలిన తొఱ్ఱనుగాని లేక చలవరాతి పీటమీద మట్టిరంగు మరక గాని కలిగించకుండా వుండగలరు.

ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

ఇవి చివరి దమ్మువరకూ మంచివి

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-58.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

పండిత
డి గోపాలాచార్యులుగారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

నోటీసు

శాంతి కుటీరం లిమిటెడ్, తణుకు

షేరుహోల్డర్లకు

రాబోవు కంపెనీ వార్షిక సమావేశంలో సిద్ధపు తేదీ తీరిపోయినందున నుంచి 10 సంవత్సరాలు, 1—9—62 తేదీన, డైరెక్టర్లచే ఆమోదించబడిన ప్రకారం, 1956 ఇండియన్ కంపెనీల యాక్టు క్రింద, మేనేజింగు డైరెక్టరుగా శ్రీ జి. బి. కె. మూర్తి పునర్నియామకము ఆమోదించుటకు.

బోర్డు వారి ఉత్తరువు ప్రకారం.

జి. బి. కె. మూర్తి.
మేనేజింగు డైరెక్టరు.

జిల్లా పరిషత్, ఖమ్మం ప్రకటన

ఇందుమూలముగా ఖమ్మం జిల్లాలోని రైతులకు తెలియజేయున దేమనగా, క్రొత్త బావుల మంజూరీ కై లిబరలైజిడ్ లోను — కమ్ — సబ్సిడి స్కీము క్రింద 1963—64 సంవత్సరములో యీ క్రింద నుదహరింపబడిన కార్యాలయాధికారులకు ది. 30—9—1963 లోగ నిర్ణీత ఫారములలో దరఖాస్తులు పెట్టుకొనవలెను.

క్రొత్త బావికి పై నుదహరించిన స్కీము క్రింద రు. 2,000 లు మంజూరు చేయబడును. మొదటి విడతగా పై మొత్తములో సగమును (ఋణముగా) చేయుదురు. మిగిలిన సగము బావి తీరియున్నట్లుగా పైన యిచ్చిన రు. 1,000—00 ఈ సొమ్ముగా వినియోగింపబడినవని స్థిరపడిన కూడా ప్రయత్నం. బావి పూర్తిగా నిర్మాణము 1965 నాటికి పూర్తిచేసి ఆ బావి క్రింది ... వరుసగా మూడు సంవత్సరములు పండించవలెను.

సదరు బావి నిర్మాణముపూర్తి అయి, వరిసాగు చేయుచుండిన పైన రెండుదఫాలవారీగా యిచ్చిన మొత్తములో 37½ శాతముగాని, లేక రు. 750 లు ఎక్కువగాకుండా యుండు మొత్తమును సబ్సిడీ క్రింద మాఫీ మిగతా మొత్తమును ఋణముల క్రింద వాయిదాల వారీగా వసూలు చేయుదురు.

సదరు గడువు తేదీ దాటిన పిదప వచ్చు దరఖాస్తులు స్వీకరింపబడవని తెలియజేయడమైనది.

పేరియడు:
1. పంచాయితీ సమితులలోని రైతులు
కార్యాలయము: సమితి కార్యాలయములు
అధికారులు: బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లు

పేరియడు:
2. పంచాయితీ సమితులకు చెందని రైతులు
కార్యాలయము: వారికిచెందిన తాలూకాఫీసులో
అధికారులు: తహశీల్‌దార్లు (లేక) డిప్యూటీ తహశీల్‌దార్లు.

(సం) వి. వెంకటనరసయ్య,
సెక్రటరీ, జిల్లా పరిషత్, ఖమ్మం.

బెల్లం పరిశ్రమపై నిర్బంధాలు

విధించవద్దని అభ్యర్థన

బొంబాయి, ఆగస్టు 29:— బెల్లం, పటిక బెల్లం ఉత్పత్తిపై నిర్బంధాలు విధించవద్దనీ, అలా విధించేపక్షంలో ఆ పరిశ్రమలోనున్న అనేకమందికి జీవనాధారం లేకుండా పోతుందనీ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞాపన చేసింది.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ నిన్న ఇక్కడ సమావేశమయి ఆ పరిశ్రమపై నిర్బంధాలు ప్రవేశపెట్టవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మహాత్మా గాంధీ జీవితంపై చలన చిత్రం

శ్రీ గోపాలరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29:— బ్రిటిష్ చలన చిత్ర నిర్మాత ఒకరు ఇండియాలో మహాత్మా గాంధీ జీవితంపై ఒక చలనచిత్రాన్ని నిర్మించనున్నట్లు ప్రకటించినట్లు నేడు పార్లమెంటులో శ్రీ కృష్ణచంద్ర అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ సమాచారశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి తెలియజేశారు.

ఆ నిర్మాతకు మామూలుగా అభ్యంతరంలేదని తెలియజేశామనీ, ఫిలిం స్క్రిప్టు అందిన తర్వాత తదితర విషయాలు ఆలోచించగలమనీ, స్క్రిప్టు అక్టోబరులో అందగలదనికూడా ఆయన చెప్పారు.

(6 వ కాలం తరువాయి)

ఇండియాలోని బౌద్ధ యాత్రా కేంద్రాల సందర్శనకు దక్షిణ వియత్నామ్ విదేశాంగ మంత్రి వచ్చారనీ, ఆయనకు సర్వవిధాల సదుపాయాలు చెయ్యబడగలవనీ శ్రీ నెహ్రూ అన్నారు.

ఇదే సమయంలో దక్షిణ వియత్నామ్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య శాంతియుత పరిష్కార సాధనకు తీసుకోదగు చర్యలను గురించి మిత్రరాజ్య సమితిలో ప్రాతినిధ్యంగల సింహళ ప్రభుత్వంతోను, యితర ప్రభుత్వాలతోను భారత ప్రభుత్వం చర్చలు జరుపుతూనే వున్నదని కూడా ప్రధాని విశదీకరించారు.

శ్రీ శోభకృత నామసంవత్సర
భాద్రపద శుద్ధ ద్వాదశి
1963 ఆగస్టు 31, శనివారం
శుద్ధ ద్వాదశి రా. 2—45 వరకు
ఉత్తరాషాఢ పూర్తి
వర్జ్యం ప. 1—56 మొదలు 3—36 వరకు

ధనవంతుల పూజ

ఏ పుణ్యభూమిపై నైనా సరే ధనవంతులను పూజింప నారంభింతురో వారి పతనము ఆనాడు ఆరంభమైనట్లే!

— శ్రీ వివేకానంద

ఆంధ్రప్రభ
1963 ఆగస్టు 31, శనివారం

వీడరాని అనుబంధం

భారతదేశానికి అతిథులుగా విచ్చేసిన నేపాల్ రాజదంపతులకు న్యూఢిల్లీలో జరిగిన స్వాగత సత్కారాల వార్తలు పరిశీలించి చూస్తే, ఈ ఉభయ దేశాలమధ్యా ఇటీవల పెంపొందిన అపోహలు పూర్తిగా పటాపంచలై పోయాయనీ, దృఢతరమైన సఖ్యానుబంధం ఇకమీద ఏటి అవరోధం లేకుండ వృద్ధిపొంద గలదనీ నిస్సంకోచంగా మనం విశ్వసించవచ్చు.

భారత రాష్ట్రపతి నేపాల్ రాజుకుచేసిన విందుసందర్భంలోనేమి నేపాల్‌రాజు భారతరాష్ట్రపతికి చేసిన విందు సందర్భంలోనేమి, ఉభయత్రా వెల్లడించబడిన ఆశయాలూ, అభిప్రాయాలూ ఈవిశ్వాసానికెంతో బలం పూరిస్తున్నాయి. ఒక పెద్ద పీడకలలోంచి మేల్కొన్నట్టుగా ఉన్నది ఈ నాటి పరిస్థితి.

రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ పేర్కొన్నట్టు, ప్రాదేశికంగా, చారిత్రికంగా, సాంస్కృతికంగా, ఇంకా ఎన్నో విధాలుగా భారత-నేపాల్ దేశాలకు వీడరాని అనుబంధం వున్నది. ఎల్లకాలానికీ ఇది ఇలా కొనసాగిపోవలసినదే. దీనికి భిన్నంగా జరగడం ఉభయదేశాలకూకూడా హానికరమే. ఇది గుర్తించగలిగిననాడు, ఏ అపోహలూ చిరకాలం గూడుకట్టుకొని ఇరుదేశాలనూ ఒండొంటికి దూరంచెయ్యజాలవు.

సఖ్యానుబంధాన్ని పెంపొందించుకోవలసిన రాజ్యాలు ఒండొంటి ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్పించుకోరాదన్నమాట యథార్థమే. నేపాల్ ఆంతరంగిక వ్యవహారాల్లో భారతదేశం ఎన్నడూ అలా జోక్యం కల్పించుకోలేదు. కాని, ఆవాంతర పరిస్థితులు కొన్ని లేనిపోని అపోహలను నేపాలు రాజుకు కలిగించాయి. ఇప్పుడా పరిస్థితులు అంతరించి పోవడంతో ఆ అపోహలుకూడా అంతర్ధానమైనాయి. నేపాలురాజు స్థిమితచిత్తంతో తన దేశక్షేమం విచారించుకొని, భారతదేశంతో పెంపొందించుకోవలసిన వీడరాని అనుబంధంపట్ల అత్యంతాసక్తుడు కాగలిగాడు.

అపోహలను తలయెత్తకుండా చెయ్యడానికి భారత ప్రభుత్వంకూడా ప్రత్యేకశ్రద్ధ వహించి కృషిచేసింది. సరిహద్దులో చైనా మహోపద్రవకరంగా పరిణమించి కూర్చున్న తరుణంలో మిత్రరాజ్యమైన నేపాలుకు చిత్తవిక్షేపం కలిగించే అపోహలకు తావివ్వడం భారతదేశానికిమాత్రం క్షేమకరమా? ఎన్నటికీకాదు. దురాక్రమణ వాంఛలు ఏ కోశానా లేనిభారతదేశం - తన స్వాతంత్ర్యంతో పాటు తన పొరుగు రాజ్యపు స్వాతంత్ర్యాన్నికూడా గౌరవించ నేర్చిన్న భారతదేశం-విశుద్ధమైన తన ధీరోదాత్త గుణంచేతనే నేపాలు హృదయాన్ని చూరగొనవలసివుంది. ప్రస్తుత సందర్భంలో ఈ శుభపరిణామమే ఇచట సంభవించడం గమనించదగింది.

నేపాల్, భారతదేశాల క్షేమాభివృద్ధులకు అవినాభావ సంబంధమున్నదనీ, చైనా విజృంభణం భారతదేశంతోపాటు నేపాలుకు కూడా అత్యంతోపద్రవకరమనీ గుర్తించనేరని అవివేకి కాదు నేపాలురాజు. అటని చైనాతో అతడు కయ్యం పెట్టుకోవాలని ఎవ్వరూ అనరు. విదేశవ్యవహారాలో భారతదేశం అవలంబించే అలీనవిధానమే నేపాలుకు కూడా అనుసరణీయం. కాని, తన అభ్యుదయం మాత్రం భారతదేశ అభ్యుదయంతోనే పెనవేసికొని వున్నదని అది తన అంతర్యంలో గుర్తించకుండా వుండడానికి వీలులేదు.

నేపాల్‌రాజు తన రాజ్యంలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సంస్కరణల మంచిచెడలతో మన కిప్పుడు ప్రసక్తి లేదు. కాని, ఒకవిధమైన సంస్కరణోత్సాహంతోనే ఆతడీ కార్యక్రమం చేపట్టాడని చెప్పక తప్పదు. అతడు దేశంలో ఇటీవల ప్రవేశపెట్టిన సాంఘిక, ఆర్థిక సంస్కరణలుకూడా అతని చిత్తశుద్ధిని నిరూపిస్తున్నవి. నేపాలు ప్రజలకూ, నేపాలు రాజుకూగల అనుబంధం ఏవిశిష్టపరిణామాన్ని పొందినా అది నేపాలుకు సంబంధించిన విషయమే కాని మరెవ్వరికీ సంబంధించేది కాదు. భారతదేశం కోరదగినదెల్ల తన పొరుగు రాజ్యంతో వీడరాని సఖ్యానుబంధం.

నేపాల్ ఆర్థికాభివృద్ధికి భారతదేశం ఎన్ని విధాలుగానో సాయపడుతూవున్నది. ఈ కార్యక్రమం మరింత చురుకుగా కొనసాగే సాధన విధానాలను గురించి ప్రధాని నెహ్రూతో నేపాలురాజు ఈ సందర్భంలో విపులంగా చర్చించినట్టు తెలుస్తూవున్నది. ఈ విషయంలో భారతదేశం తన శక్తి వంచన లేకుండా ఇతోధిక శ్రద్ధతో కృషిచేసి నేపాలుకు అన్నివిధాలా సహాయసంపతు లందివ్వగల దనడంలో సందేహం లేదు.

'ఇండియా-నేపాల్ మైత్రి కలకాలం వర్ధిల్లాలి'

మహేంద్రరాజు వీడ్కోలు సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 30:— ఢిల్లీలో అధికార పర్యటన పూర్తి కావించుకొని నేపాల్‌రాజు మహేంద్ర, రాణీ రత్న, కాశ్మీర్‌లో తొమ్మిది రోజులు గడిపే నిమిత్తం నేటి ఉదయం యిక్కడ నుండి శ్రీనగర్‌కు బయల్దేరి వెళ్ళారు.

పాలం విమానాశ్రయం వద్ద ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జకీర్ హుస్సేన్, ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధి, త్రివిధ రక్షణ దళాల అధిపతులు, పుర ప్రముఖులు, పెక్కుమంది రాజదంపతులకు వీడ్కోలు చెప్పారు. విమానం ఎక్కబోయేముందు మహేంద్రరాజు ఒక సందేశం ఇస్తూ, ఢిల్లీలో తమ పర్యటన ఎంతో ఆనందదాయకంగా సాగిందని, భారతప్రభుత్వం, భారత ప్రజలు తమయెడల ప్రదర్శించిన ఆదరాభిమానాలను ఎన్నటికీ మరువజాలమని అన్నారు.

ఇండియా, నేపాల్ దేశాలమైత్రి ఇదేవిధంగా కలకాలంవర్ధిల్లాలని మహేంద్రరాజు తమ ఆకాంక్షను వెల్లడించారు.

మహేంద్రరాజు నల్లని కారులో ఎక్కి మిలటరీ రక్షకభటులు మోటారు సైకిళ్ళపై వెనుక తోడురాగా విమానాశ్రయానికి తరలి వచ్చారు.

ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ మొదట మహేంద్రరాజుకు ఎదురు వెళ్ళి ఆయనతో కరస్పర్శ చేశారు. తర్వాత ఆయన వైస్‌ప్రెసిడెంటును, ప్రధానిని, తదితర ప్రముఖులను మహేంద్రరాజుకు పరిచయం చేశారు.

పరిచయవాక్యాల అనంతరం మహేంద్రరాజు తమ దర్శనార్థమై వేచియున్న జనసమూహం దగ్గరకు నడిచివెళ్ళారు. వారిలో ఎక్కువభాగం అంతా నేపాలీస్ జాతీయులు. మహేంద్రరాజుకు వీడ్కోలు చెప్పడానికై ఢిల్లీలోని నేపాలీస్ జాతీయులంతా విమానాశ్రయానికి తరలివచ్చారు. రాజు తమ దగ్గరకు రాగానే వారంతా, ఆయనకు ముకుళిత హస్తాలతో నమస్కారం చేశారు. కొందరు శిరస్సువంచి ప్రణామంచేశారు. మహేంద్రరాజుకు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు సమర్పించబడ్డాయి.

తర్వాత సైనిక వాద్యబృందం ఇండియా, నేపాల్ జాతీయ గీతాలను ఆలాపిస్తూ ఉండగా మహేంద్రరాజు త్రివిధరక్షకదళాలసిబ్బంది సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.

వందన పురస్సరంగా 21 ఫిరంగులు ప్రేల్చబడ్డాయి.

వీడ్కోలు సత్కారాల అనంతరం మహేంద్రరాజు తమను శ్రీనగర్‌కు తీసుకువెడుతున్న భారత డకోటా విమానంలో ఎక్కి ప్రజలు

(మిగతా 7 వ కాలంలో)

సార్వజనిక గ్రంథాలయోద్యమ వ్యాప్తికి ప్రణాళిక

శ్రీ అయ్యంకి వేంకటరమణయ్య

ఆంధ్రదేశమందు గ్రంథాలయోద్యమము 1914సంవత్సరమున ఒక ఉద్యమరూపమునుదాల్చి ఏబదివత్సరములుకావచ్చినది. 1948 సం.న గ్రంథాలయచట్టము ఏర్పడి 15 సంవత్సరములైనది.

కృష్ణా లోకల్ లైబ్రరీ అథారిటీవారు ఈ నెల 30 వ తేదీ, సెప్టెంబరు 1 వ తేదీలయందు విజయవాడలో ఆంధ్రదేశగ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావుగారి అధ్యక్షత క్రింద గ్రంథాలయముల గోష్ఠి జరిపి— ముందు గ్రంథాలయోద్యమముయొక్క రూపమును గూర్చి, లక్ష్యమునుగూర్చి చర్చించబోవుచున్నారు.

ఆ సందర్భమున నాకు తోచిన సూచనలను ఇందు మూలముగా సమీక్ష చేయుచున్నాను.

సార్వజనిక గ్రంథాలయోద్యమము

ఈ కాలమున సార్వజనిక గ్రంథాలయోద్యమము ముఖ్యముగా అమెరికా—ఇంగ్లాండుదేశములందు బాగుగా వ్యాప్తికి దేబది పతాకస్థాయి నందుకున్నది.

ఆదేశములందు అక్షరాస్యులుకానివా రుండరాదను సిద్ధాంతమును అమలులో పెట్టుటతో తృప్తిపడలేదు. దానితోపాటు దేశమునందరికీ— కొండలయందైన, కోనలయందైన, ఎంత మారు మూల ప్రదేశములయందున్నప్పటికి వారి వారి తరగతులను బట్టి, అర్హతలను బట్టి, ఏ విషయమును గూర్చిన గ్రంథము ఎవరికి కావలసిన-వారి కది అందుబాటులోనుండవలయునను సూత్రమును గమనించి సంకల్పించిరి. కొన్నిసంవత్సరములు ప్రణాళికలను రూపొందించి అమలుపరచిన యనంతరము—అట్టి ఆశయసిద్ధిని పొందగలిగిరి.

గ్రామ విశ్వవిద్యాలయాలు

విద్యార్థులు అన్నివిధములైన చదువులకు సంబంధించిన విజ్ఞానమును పొందుటకు కావలసిన సదుపాయములన్నియు విశ్వవిద్యాలయములందు గలవు. ఇక జనసామాన్యము అన్ని విధములైన చదువులకు సంబంధించిన విజ్ఞానమును వికాసమును సంపాదించుటకు ఆ దేశములందు గ్రంథాలయములే సార్వజనిక విశ్వవిద్యాలయములై వెలసినవి.

ఆంధ్రగ్రంథాలయోద్యమము

ఆంధ్రదేశమున నవీనగ్రంథాలయోద్యమమునకు బీజములు 1886సం.లోనే అంకురించినవి. అప్పటినుండి క్రమాభివృద్ధి నొందుచు 1940 సం.న ఆంధ్రగ్రంథాలయ సంఘము స్థాపింపబడినప్పటినుండియు, అది యొక ఉద్యమరూపమును దాల్చినది. ఆంధ్ర గ్రంథాలయములన్నియు ఆంధ్రోద్యమమునకు, ఆంధ్రవికాసమునకు జీవగర్రలై—ప్రధాన ప్రచారశాఖలుగా రూపొందినవి. మరియు 1916సం.లో అనీబిసెంటుగారి హోంరూలుఉద్యమమునకును, 1923సం.న గాంధి మహాత్ముని సహాయోద్యమమునకును శ్రీరామచంద్రునకు వానరసైన్యములవలె—బంటులై విజృంభించినవి.

నలుమూలల విజ్ఞానపిపాస ఎక్కువైనది. వివిధ విషయములను గూర్చిన గ్రంథములలోటు గనుపించినది. అందుకొరకై ప్రత్యేక తరిబీతు కూడ అవశ్యకమైనది.

ప్రభుత్వమువారి తోడ్పాటు

ప్రజలెంత గ్రంథాలయోద్యమమును ప్రచారము చేసి స్థాపింపజేసినను, ప్రభుత్వమువారి తోడ్పాటును, సహాయమును ఉండినగాని ఇతర దేశములందువలె సర్వతోముఖమైన కృషి జరుగుటకు అవకాశము గనుపింపదాయె.

దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు మద్రాసు లెజిస్లేటివు ఎసెంబ్లీయందు కృషిచేసి, ప్రభుత్వమువారినుండి ఏటేట కొంత సహాయమును గ్రంథాలయములకు సాధించినను అది ఆవగింజలో అరభాగమైన గాకుండెను.

గ్రంథాలయ చట్టము

అట్టిస్థితిలో మనదేశమునందు గ్రంథాలయోద్యమము పరిపాలన కొక ప్రత్యేకమైనచట్టము ఉండిన యెడల బాగుండుననియు, గ్రంథాలయోద్యమము తాబేలు నడకను వదలి కుందేలుస్థాయి నడక నందుకొనగలదనియు ప్రయత్నించితిమి. అట్టి ప్రయత్నము 1933సం.న ప్రారంభమైనను, అది కార్యరూపము దాల్చు పరిశీ చాలకాలము పట్టి, 1948సం.న మద్రాసు రాష్ట్ర గ్రంథాలయ చట్టము ఆవిర్భవించినది.

కాని ఆ చట్టముయొక్క ఫలితము మనమాశించినదానికంటె వేరాయెను. సార్వజనిక గ్రంథాలయములు ప్రజలయొక్క స్వయంశక్తిమీద—కృషిమీద, అప్పటికి 60సంవత్సరములపై కాలమునుండి విజృంభించియుండెను గదా!

ఆంధ్ర గ్రంథాలయోద్యమ విస్మరణ

దేశమునందు అంతవరకు ప్రజ్వలితమైన గ్రంథాలయోద్యమముయొక్క ప్రవాహముగా ఈ క్రొత్త గ్రంథాలయచట్టము రూపొందలేదు. ఈ చట్టము ఏర్పడునప్పటికి దేశమునందు వ్యాప్తమై—నలుమూలల జ్ఞానజ్యోతిని ప్రసరింపజేయుచు, గ్రామసీమలయందు పట్టణప్రాంగణములందుగూడ సాంఘికసంక్షేమ కేంద్రములై విలసిల్లిన ధర్మగ్రంథాలయముల యునికిని అనుభవమును గుర్తించి, వానిని ప్రాతిపదికగ దీసికొని, ఈ గ్రంథాలయ చట్టమును నిర్మించవలసియుండగా, అట్టి పనిని చేయకుండుటయే గాక, వానిని విస్మరించి దీని నిర్మాణము గావింపబడెనని చెప్పుట సుమ్మాటికి నిజము.

ఈ చట్టము శాసనమైనప్పుడు, సుప్రసిద్ధ విజ్ఞానవేత్త, సహకారోద్యమ నాయకులు, కీర్తిశేషులైన శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు చెప్పినటుల, ఈ శాసనమువలన కలుగవలసిన లాభముకన్న నష్టములును, ఉత్తనష్టములే గాక అనర్థకములును ఎక్కువగా నుండెను.

క్రొత్త గ్రంథాలయ చట్టము

పిమ్మట హైదరాబాద్ రాజ్యమునకొక ప్రత్యేక గ్రంథాలయ చట్టముచేయబడినది. ఆంధ్రప్రదేశ ప్రభుత్వము ఏర్పడిన పిమ్మట, ఈ రెండు చట్టములను సమీకరించి, సంయుక్తముగా ఒక చట్టముగా రూపొందింపబడినది దీనియందు అనేక మార్పులు చేసినారు. కాని అసలు లోపము మాత్రము కొంచెమైన మారలేదు. దీనియందు జరిగిన గొప్పమార్పు, గ్రంథాలయోద్యమమునకు మూలాధారమైన ఆంధ్రదేశగ్రంథాలయ సంఘమునకు ప్రతి లోకల్ లైబ్రరీ అథారిటీయందును రెండు స్థానముల నిమ్మట.

అయినప్పటికీ ప్రయోజనమునందు మాత్రము అభివృద్ధి గలుగలేదు. గ్రంథాలయ చట్టమువందు ఆవిర్భవించిన అసలు లోట్లు యథాతథముగనే యున్నవి.

గ్రంథాలయ కార్యకర్తలకు తగు స్థానము

ఇంకొక ముఖ్యమైన విషయము. ప్రస్తుతము చట్టములోను నిబంధనలలోను అమలులోవున్న పద్ధతులనుబట్టి నిబంధనలనుబట్టి గ్రంథాలయోద్యమములో పనిచేయు కార్యకర్తలు ఎన్నికలో వచ్చుట సులభ సాధ్యముగాదు. మామూలు ఎన్నికలలో వడు అన్నివిధములైన అవస్థలకు లోనైనగాని కృతకృత్యులు కానేరరు.

ప్రస్తుతము "లోకల్ లైబ్రరీ అథారిటీ"లకు ఎన్నుకొనబడిన కార్యకర్తలు ఎక్కువమంది గ్రంథాలయ నిర్వహణములోగాని గ్రంథాలయ ఉద్యమములోగాని సంబంధములేనివారే.

ఇక ప్రభుత్వము వారు నియమించు "లోకల్ లైబ్రరీ అథారిటీ" సభ్యుల స్థితికూడ అటులనే యున్నది. కడచినసారి ప్రభుత్వమువారిచే 21 లోకల్ లైబ్రరీ అథారిటీలలోను నియమింపబడిన 84 "నామినేటెడ్" స్థానములలోను సరాసరి గ్రంథాలయ పరిపాలనతో సంబంధము గలవారు పదిమందికూడా లేరని చెప్పిన, అతిశయోక్తి కాదు, రాజకీయ వాతావరణము ఈ పైపు గూడ వీచినదేమో!

కావున సార్వజనిక ధర్మ గ్రంథాలయముతో సన్నిహితమైన సంబంధముగలవారే అట్టి కార్యకర్తలుగా వచ్చుటకు పూర్తిగా సావకాశమును కలుగజేయవలయును. అప్పుడే గ్రంథాలయములు సేవాకేంద్రములుగా వెలయగలవు.

గ్రంథ భాండాగారులు

గ్రంథాలయములలో పనిచేయు గ్రంథ భాండాగారుల యోగ్యతమీదనే గ్రంథాలయముల ఉపయోగమంతయు ఉన్నది. వారు సేవాదీక్షితులై యుండవలయును. గ్రంథాలయములు సార్వజనిక విశ్వవిద్యాలయము లన్నసంగతి గుర్తించి, వానిని అట్లు నడుపుటకు తగిన శక్తివంతులై యుండవలయును. అట్టి మనఃప్రవృత్తి గలవారినే ఈ కార్యమునందు నియమించవలయును. మామూలు ఉద్యోగులు ఇందుకు పనికిరారు.

ఈ యుద్యమస్థితికి అది ప్రాతిపదిక.

"లోకల్ లైబ్రరీ అథారిటీ"

జిల్లాకొక లోకల్ "లైబ్రరీ అథారిటీ", దాని

(మిగతా 6 వ పేజీలో)

దక్షిణ వియత్నాం పరిస్థితి :

ఆసియాలోని బౌద్ధదేశాలసభకు భారత బౌద్ధ ప్రతినిధులు

—లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30:—

దక్షిణ వియత్నామ్‌లో పరిస్థితుల పరిణామాన్ని గురించి చర్చించడం నిమిత్తం ఆసియాలోని బౌద్ధ రాజ్యాల సమావేశానికి ఇండియా బౌద్ధ ప్రతినిధులను పంపగలదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో పేర్కొన్నారు.

దక్షిణ వియత్నామ్‌లో యిప్పుడు ఏర్పడి వున్న పరిస్థితిపట్ల ప్రపంచంలోని బౌద్ధ మతస్థు లందరు ఆందోళన పడుతున్నా రన్నారు.

[మిగతా 1 వ కాలంలో]

దక్షిణ వియత్నాం పరిస్థితిపై ఒక ప్రకటన చేసినపిదప అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆ సమావేశానికి చైనాను ఆహ్వానిస్తే తాను హాజరు కావడానికి ఇండియా ... ఒక పి. ఎస్. పి. సభ్యుని సూచనను శ్రీ నెహ్రూ తిరస్కరించారు. చైనాతో సంఘర్షణ పడుతున్నప్పటికీ అటువంటి సమావేశంలో పాల్గొనడానికి ఇండియా నిరాకరించడంవల్ల బౌద్ధుల వాదానికి దెబ్బ తగులగలదనీ, ఇండియాకు ఏవిధంగాను మేలు చేకూరబోదనీ ప్రధాని అన్నారు.

ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలు ఈవిషయాన్ని చర్చించ బూనినపుడు తనకు ప్రభుత్వంనుంచి ఆదేశాలు అందలేదని ఇండియా ప్రతినిధి అన్నట్టు వార్తాపత్రికలు ప్రకటించినవని శ్రీ బెనర్జీ సూచించగా కొలంబోనుంచి వచ్చిన పత్రికలే ఈ వార్తను ప్రచురించి వుంటాయనీ, యిది ఎంతమాత్రం నిజంకాదనీ శ్రీ నెహ్రూ అన్నారు. మిత్రరాజ్య సమితిలోని ఇండియా ప్రతినిధికి ప్రతిరోజూగాని రోజువిడిచి రోజుగాని ఈవిషయమై ఆదేశాలు పంపబడుతున్నవన్నారు.

దక్షిణ వియత్నామ్‌లోని పరిస్థితిపట్ల ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల ప్రతినిధులకు, తదితరులకు ఇండియా తన ఆందోళన తెలియజేసిందన్నారు. ఇతర ఆఫ్రో-ఏషియన్ రాజ్యాల ప్రతినిధులతో సంప్రదించి వ్యవహరించ వలసినదిగా ఇండియా ప్రతినిధికి ఆదేశించ బడిందన్నారు.

శ్రీ త్రిదిబ్ చౌధురి, శ్రీ హేమ్‌బారువాల ప్రశ్నలకు జవాబిస్తూ, ఈవిషయమై అమెరికా ప్రభుత్వంతో ఇంతవరకు ఇండియా సంప్రదింపులు జరపలేదన్నారు.

మిత్రరాజ్య సమితిలోని భారత ప్రతినిధి ఈ విషయమై అమెరికన్ ప్రతినిధితో సంభాషించా రన్నారు. ఈవిషయంలో అమెరికన్ ప్రభుత్వం అభిప్రాయ మేమో తాను చెప్పజాలనన్నారు. అమెరికా కూడా ఆందోళన పడుతూ అక్కడి పరిస్థితి చక్కబడడగు మార్గాన్నిగురించి ఆలోచిస్తుండవచ్చునన్నారు.

ఇది ఆంతరంగిక వ్యవహారమైనందున ఇతర దేశాల ప్రభుత్వాలు జోక్యం పెట్టుకోవడం కష్టమనీ, దక్షిణ వియత్నామ్ ప్రభుత్వంతో అమెరికన్ ప్రభుత్వానికి మరింత సన్నిహిత సంబంధాలున్నందున అవసరమైన చర్యలను అమెరికన్ ప్రభుత్వం తీసుకొంటున్నదనే తాను నమ్ముతున్నానన్నారు.

కేవలం ఆందోళన వెలిబుచ్చడం తప్పితే సాధికార ప్రతిపాదన చెయ్యడానికి ఏదీ లేకపోవడమే అమెరికన్ ప్రభుత్వంతో సరాసరిగా ఇండియా సంప్రదింపులు జరపని కారణమనీ, ఏ చర్య అయినా తీసుకోవలసి వుంటే బౌద్ధ రాజ్యాలతోను, ఇతర రాజ్యాలతోను కలిసే తీసుకోవలసి వుంటుందనీ ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు. ఇండియా ఇతర రాజ్యాల అభిప్రాయాలను తెలుసుకొంటున్నదన్నారు.

తన లేఖకు ప్రెసిడెంట్ దియమ్ జవాబిచ్చారా అని శ్రీ కామత్ ప్రశ్నించగా తన ప్రభుత్వానికీ, వియత్నమీస్ బౌద్ధులకు మధ్య సామరస్యం కుదిరిందనీ, పరిస్థితి చక్కబడగలదనే తాను ఆశిస్తున్నాననీ శ్రీ దియమ్ సమాధానమిచ్చారని ప్రధాని వివరించారు.

అయితే బౌద్ధుల ఇబ్బందులు తృప్తికరంగా తీర్పబడలేదని, బౌద్ధులతో ఒప్పందం కుదిరినప్పటికీ దానిని ప్రభుత్వం అమలు జరపలేదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

దీనికి ముందు దక్షిణ వియత్నామ్‌లో సంభవిస్తున్న 'విషాద సంఘటనల' సరళిని శ్రీ నెహ్రూ సభ్యులకువివరించి ఒకస్వతంత్రదేశం ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం పెట్టుకోవడం యుక్తం కానందునసే ఇండియా ఎట్టి చర్యను తీసుకోలే దన్నారు.

లోకసభ ఉప ఎన్నికల సందర్భంగా ఫిర్యాదులు

ఎన్నికల కమిషన్‌కు అందినట్లు లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30 :— ఉత్తర ప్రదేశ్, గుజరాత్‌లలోని నాలుగు పార్లమెంటరీ నియోజకవర్గాలలో ఇటీవల జరిగిన ఉపఎన్నికల సందర్భంగా కొన్ని ఫిర్యాదులు ఎన్నికల కమిషన్‌కు అందినవని న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడు లోకసభలో తెలియజేశారు.

ఈ ఫిర్యాదులు కొన్నింటిలో చేయబడిన ఆరోపణలను గురించి దర్యాప్తు చేయడం జరిగిందని, ఆరోపణలు నిరాధారము, అక్రమము అని తేలిందని, తక్కిన అభియోగాల విషయమై నివేదికల కోసం వేచిఉన్నామని, శ్రీ సేన్ వివరించారు.

శ్రీ ప్రకాశ్‌వీరశాస్త్రికి వ్రాతపూర్వకమైన సమాధానమిస్తూ, మంత్రి ఈ ఆరోపణలు అనేక రకాలుగా ఉన్నవని, అవినీతి, అక్రమ చర్యలకు ఒడికట్టడం, దొంగవోట్లు వేయించడం మున్నగునవి వీటిలో చేరిఉన్నవని తెలియజేశారు. ఈ ఫిర్యాదులు బొంబాయి, నాగపూర్, జాన్పూర్, లక్నో, న్యూఢిల్లీ, అమ్రోహా, సంభల్, ఫరూకాబాద్ మున్నగు ప్రదేశాలనుంచి వచ్చినవని అన్నారు.

(3 వ కాలం తరువాయి)

కరతాళధ్వనులు చేస్తూండగా, అందరివద్ద సెలవు గైకొన్నారు.

మహేంద్రరాజు తమ సందేశంలో ఇలా అన్నారు:

"భారతదేశంలో రెండవ అధికార పర్యటన పూర్తి గావించుకొని ఢిల్లీనుంచి మేము ఇవాళ తిరిగి బైల్దేరి వెళుతున్నాము. మా నిర్ణీత కార్యక్రమం ప్రకారం మేము కాశ్మీరు, ఆ తర్వాత అక్కడినుండి శ్రీ అమర్‌నాథ్‌కు వెళ్ళవలసిఉంది. ఆటుపైన నెలరోజులపాటు ఇతర దేశాలలో పర్యటించి, భారతదేశం మీదుగా తిరిగి మా దేశం చేరుకుంటాము.

"ప్రస్తుత పర్యటనలో భారత ప్రభుత్వం, భారత ప్రజలు మా యెడల ప్రదర్శించిన ఆదరాభిమానాలను ఎన్నటికీ మేము విస్మరించలేము. మా తరపున మావెంట వచ్చిన పరివారం తరపున మేము హృదయపూర్వకమైన కృతజ్ఞతాభివందనలు తెలియజేస్తూ, ఇండియా, నేపాల్ దేశాల మధ్య మైత్రి యిదేవిధంగా కలకాలం వర్ధిల్లాలని కోరుతున్నాము."

శ్రీనగర్‌కు మహేంద్రరాజు ప్రయాణానికి ఆటంకం

వాతావరణం సరిగా లేనందున ఢిల్లీకి తిరుగు ప్రయాణం

శ్రీనగర్, ఆగస్టు 30 :— నేపాల్‌రాజు మహేంద్రను ఆయన పరివారాన్ని శ్రీనగర్‌కు తీసుకువెళుతున్న విమానం వాతావరణం పరిస్థితులు సరిగాలేనందువల్ల మార్గమధ్యంలో తిరిగి ఢిల్లీకి బైల్దేరినట్టు ఇక్కడికి చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

లేఖలు

విజయవాడమున్సిపల్ పన్నుల బకాయి-వసూలు విధానం

ఆర్యా!

విజయవాడ పురపాలక సంఘ భవనము తెరచు సందర్భమున మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య తనకు పురపాలక సంఘము వారు సమర్పించిన వినతి పత్రానికి సమాధానం చెప్పుచూ మునిసిపాలిటీలో పన్నులు అద్దె విలువపై నూటికి రు. 22— రూపాయిల చొప్పున మాత్రమే వున్నదని, ఇతరచోట్ల ఇంకా ఎక్కువగా వున్నదని, పన్నుల బకాయి రు. 59,54,740— వున్నదని, యిందుకు రేటు పేయర్లు వేసిన దావాకారణమని సెలవిచ్చియున్నారు.

ఈ పట్టణంలో పన్నుల రేటు నూటికి రు. 24— రూపాయిల చొప్పున వున్నది. దీనిపైన ప్రభుత్వం విధించిన సర్‌చార్జి వసూలు చేయబడుచున్నది. అయినను ముఖ్య వసతులు అనగా రోడ్లు, మంచినీరు, పారిశుద్ధ్యము లేని ప్రాంతములు చాలా కలవు. బకాయి 59 లక్షలలో 25 లక్షలు వెనుకటి సంవత్సరమునకు చెందినది. వీటికి రేటుపేయర్ల దావా కారణం కాదు. వాల్యుయేషన్ ఆఫీసరు రివిజన్ క్రమ పద్ధతిలో చేయనందున రేటు పేయర్లు దావా వేయవలసి వచ్చినది. వాల్యుయేషన్ ఆఫీసర్ల లోపములు కోర్టువారి తీర్పు చదివిన తెలియగలదు. రేటు పేయర్ల దావాలో సబ్‌కోర్టువారు ఇచ్చిన టెంపరరీ యింజెక్షన్ హైకోర్టువారు వెంటనే అపుదల చేసినను 3, 4 నెలల వరకు కమీషనరు రివిజన్ పిటీషనుల పరిష్కారమునకు ఏమీ చర్య తీసుకొనలేదు.

1963 ఫిబ్రవరిలో రివిజన్ పిటీషనుల విచారణ ప్రారంభింపబడెను. హైకోర్టువారి ఆర్డరు వచ్చిన వెంటనే తగు చర్య తీసుకొనిన యెడల రివిజన్ పిటీషనులు, అప్పీళ్ళు కూడా 1963 సంవత్సరము మార్చి లోపల పరిష్కారమగుటకు, పన్నులు వసూలు చేయుటకు అవకాశము కలదు. రివిజన్‌లో పన్నులు హెచ్చింపబడిన ఇండ్ల పన్నుల వసూలు చేయుటకు కూడా సకాలములో కమీషనరు ఏమీ చర్య తీసుకొనలేదు. ఈ విషయములను పరిశీలించినచో మంత్రి రేటుపేయర్లను నిందించుటకు అవకాశము లేదు. గడచిన ఏడు సంవత్సరములలో యీ పురపాలక సంఘం రెండు పర్యాయములు రద్దుచేయబడినది. పట్టణం స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో షుమారు 5 సంవత్సరములు వుండెను. అయినను పన్నుల వసూలు సరిగా నిర్వహింపబడలేదని స్పష్టమగుచున్నది. 1961—62లో రు. 1,56,000, 1962—63 సంవత్సరములలో రు. 1,41,350లకు కాల దోషముపట్టినట్లు పరిపాలననివేదికలో తెల్పబడెను. ఇందుకు బాధ్యులెవరో ప్రభుత్వం వారు పరిశీలింపవలసి వున్నది. చైర్మన్‌ల పరిపాలనలోనే యీ పట్టణములో నూటికి 80,85 పంతున పన్నులు వసూలు చేయబడుచుండెను. స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో 1961—62 లో నూటికి 54 చొప్పున వసూలు అగుటవల్లను, హెచ్చు మొత్తములు కాలదోషము పట్టుటవల్లను, షుమారు లక్ష రూపాయలు బిల్లు కలెక్టర్లు అపహరించుటవల్లను పరిపాలన ఎట్లున్నదో తెలియగలదు. ఈ విషయములో మంత్రిపుంగవులు తగు శ్రద్ధ వహించెదరని ఆశింపవచ్చును.

రేటుపేయరు.

రేపల్లె తాలూకాలో వరి పంటకు తెగుళ్ళు

ఆర్యా,

రేపల్లె తాలూకాలో వరినాటు జూన్, జూలై మాసములలో వేశారు. అప్పటినుండి పైరులు ఒకవిధంగా పెరుగుదల అవుతూ వస్తున్నవి. కాని, యిప్పుడు భట్టిప్రోలు, అద్దేపల్లి, దోనేపూడి మొదలగు గ్రామాలలో వరిచేలలో చాలచోట్ల దుబ్బులు, చచ్చిపోతూ, పట్టబందువేస్తున్నవి.

అట్టిదుబ్బులు తీసిచూస్తే అన్నైరు కాండంలో తెల్లపురుగు ¼ అంగుళం పొడవున వుంటున్నది. ఈ ప్రాంతంలో గత రెండుసంవత్సరములనుండి వరిచేలలోతెల్లపురుగుపడి, పైరులు పొట్టబొందువేశీగాని, తెల్లకంకివేశీగాని, ఎకరానికి 4 బస్తాలుకన్న ఎక్కువపండలేదు. అట్టిపరిస్థితులు తిరిగి వరిపైరులో ఈపురుగు కనిపించేటప్పటికి రైతులకు చాల భీతావహంగా వున్నది.

వ్యవసాయశాఖవారుగాని, బ్లాకులుగాని యిప్పటివరకు యెట్టిచర్య తీసుకొన్నట్టులేదు. ఇప్పటికైనా విమానంలో మందుచల్లించటమో లేక ఏ ఇతరమైన సక్రమచర్య తీసుకోకపోతే ఈ సంవత్సరంగూడా పైరులు దక్కేటట్టులేవు. ప్రభుత్వంవారు వెంటనే చర్యతీసుకొందురని ఆశిస్తున్నాను.

ఒకరైతు (అద్దేపల్లి).

జీడిపేట చెరువు మరమ్మత్తు

ఆర్యా,

రాయిపాడు రెవిన్యూ గ్రామునకు చెందిన లోగడ పెద్ద నీటివనరుగా ప్రసిద్ధి కెక్కిన జీడిపేట మైనరు ఇరిగేషను చెరువు నలుబది ఏండ్లుగా నిష్ప్రయోజనంగా ఉంది. ఈ చెరువుం 200 ఎకరాలు కలిగినది. ఇది ఉపయోగపడే పక్షంలో ప్రభుత్వానికిఆదాయం రాగలదు.

పంచాయితీ సమితి యిందును గూర్చి శ్రద్ధ వహించలేదు. సమితికి ఆర్థిక స్తోమత లేదన్న నెపం చూపబడుతున్నది. కాని, ఇదివరకే మంజూరయిన ఎస్టిమేట్లు మూడుపార్లు రద్దు అయినవి.

మైనరు ఇరిగేషను పనులను గూర్చి తరచుగా ప్రసంగింపబడుతున్న ఈ రోజులలో యీ "కొత్తచెరువు"గూర్చి సావధానముగా యోచించి మరమ్మత్తులు జరిపించ ప్రార్థన.

సంపతిరావు లక్ష్మీపతి
ప్రెసిడెంటు, మేఘవరం పంచాయితీ.

[illegible] వీణ

"శిశుర్వేత్తి, పశుర్వేత్తి, వేత్తిగానరసంఫణి" అన్నారు పెద్దలు.

శిశువుకూ, పశువుకూ, పాముకూ కూడా సంగీతంలోని మాధుర్యం తెలుస్తుందట.

జోలపాడితేగాని నిద్రించని పసిపాపలకు పాటలోని ఇంపో సొంపో కాస్తోకూస్తో తెలుస్తున్నట్టే తోస్తుంది.

మరి ఆ శైశవం కాస్త గడిచి బాల్యంలో పడేసరికి పాట వినగానే, లేదా ఏ వాద్యమో వినగానే అడుగువేసే ఉత్సాహం కలుగుతూ ఉండడం మనం చూస్తున్నదే.

మరి పశువులసంగతి మనకు ప్రత్యక్షంగా తెలియకపోయినా, ఇందుకు కావలసినంత సాహిత్య సాక్ష్యం ఉంది.

గోపకిశోరుని మురళీగానం వినేసరికి మందలు మందలు మొదవులూ, అవీ వచ్చి చేరేవట.

ఇందుకు చలనచిత్రసాక్ష్యమూ ఉండనే ఉంది.

మరి పాముల సంగతి కొందరు అవుననీ, కొందరు కాదనీ అంటున్నారు.

అయితేనేం అనాదిగా మనకా నమ్మకం ఉంది.

ఎందుకయితేనేం పాములవాని వాద్య సంగీతం వింటూ పరవశమై పడగవిప్పి ఆడుతున్న పాములను మనం చూస్తూనే ఉన్నాం.

అది వినడంవల్ల కాదనీ, ఆ బూరత్రిప్పుతుంటే చూస్తుంటుందనీ ఆధునికశాస్త్రజ్ఞుల మతం.

ఏటికితోడు పంటలు సంగీతంతో బాగాపండుతాయన్న సిద్ధాంత మొకటి బయలుదేరింది.

ఈ సంగతి వీరు ఇప్పుడు కనుక్కున్నారేమోగానీ పూర్వమే మనవారు గ్రహించా రనేందుకు నిదర్శనాలు బోలెడు.

మంచెమీద చంచలాక్షులు వడిసెలవిసురుతూ పిట్టలను పోపుతూ పాడే పాటలన్నీ ఎందుకంటారు, మరి!

ఆ శాలికాపాలికలనుగూర్చి మన కావ్యాలలో విపరీతంగా వర్ణించిన పట్టులు లెక్కకు మిక్కిలిగా నున్నవి.

ఒకాయనంటాడూ, ఆవిడ పాడుతుంటే వింటూ మృగాలు అలా చెవులప్పగించి వింటూ ఉన్నవట.

ముందరే తేనె తలవడి పండిన చేలున్నా అవి మూతి వావడం లేదట.

అందువల్ల ఆమె అసలు వానిని త్రోలవలసిన అవసరమే లేకుండా పోతున్నది.

అవి పాటవినడానికి వచ్చినట్లున్నవి కానీ పైరుమేయడానికి కాదుగా మరీ!

ఈ విధంగా పల్లెపడుచులు పాడడం ఆ పున్నకాలంలోనే కాదు, ఏ పల్లెకు వెళ్ళినా దారిని కనిపించే దృశ్యమే.

ఈ సంగతినే ఇప్పుడు కాశ్మీరులోయలో కొందరు రైతులు చెప్పారట.

ఆ సంగతి వేటిదీ గనుక పత్రికల కెక్కింది. వారేమో పాడుతూ విత్తితే పంట విరగ పండుతుం దన్నారట.

ఆ సంగతి తెలిపేకావచ్చు నాట్లలో, కోతలో, కాపులో ఒకటిలో అనే దేమిటి?—అసలు ప్రతి కృషీవలకార్యక్రమంలోనూ పాటలు పాడడం మామూలే అయిపోయింది.

పంట బాగా పండుతుందని కాక, పనిచేసేవారికి అలుపూ సొలుపూ తెలియకుండా ఉంటుందని ఈ పాటలు అలవాటులోనికి వచ్చినవని ముందు అనుకోవేరాం అనుకోండి.

పోనీ ఇలాగే అనుకొందాం, ఏం పోయింది? అంటే పాటలోని తీపిని కేవలం శిశువులూ, పశువులూ, పాములేకాక, పంటలూ గ్రహించగలవని తేలుతోందిగా?

మరి ఇంకొకటి అంటున్నారు.

సంగీతంవల్ల కొన్ని రోగాలూ పోతాయట.

అవును మరి ఎందుకు పోవు!

కాస్త హాయిగా సంగీతం వినవస్తుంటే ఒక విధమైన మనశ్శాంతి వద్దన్నా కలుగుతుంది.

అది కాస్త వింటికి సంధించిన నారిలా ఉన్న నరాలను సర్దుకునేటట్టు చేస్తుంది.

ఏదో ఒక అనిర్వచనీయమైన ఆనందం సహజంగా మనసునే కాక, ఒడలినీ హోదారుస్తుంది.

అందుకనే కొన్ని రకాల సంగీతాలను, కొన్ని రకాల రుగ్మతలకు ఔషధాలుగా కొన్నికొన్నిచోట్ల ఉపయోగిస్తున్నారు.

మరి ఇన్నితెలిసినగుణాలూ, ఇంకా తెలియనివిమరి కొన్ని గుణాలూ కలదిగనుకనే సంగీతమంటే జనం తొలినుంచి అంత మమత చూపుతున్నారు.

సామగానం ఆనాటిదీ ఈనాటిదీ మరి!

ఆ తర్వాత నారద తుంబురులూ వారూ అంత వైకుంఠపురంబులోనో, ఆ పాలసముద్రంలోనో శేషశాయికి వినిపించి మెప్పుపొందినా రనడమూ దాని ప్రాచీనతకే నిదర్శనం కాదా!

కళగా అభ్యసించినవారు అభ్యసిస్తూ ఉండగా, శాస్త్రంగా వివరణలూ సవరణలూ చేస్తున్నవారు చేస్తుండగా సంగీతం విరిసి విప్పారింది.

మరి ఇంత నియమబద్ధంగాకాక, కేవలం గాలివాటుగా, గాలిపాటుగా ప్రతి పల్లెపడుచూ, ప్రతి పల్లె యువకుడూ పాడుకొని వేలకువేల కైతలను గుప్పించారు.

వాని మూలంగా ఆటు చేలలో పనులుగానీ, రాళ్ళపై పనులుగానీ, ఇళ్ళపనులుగానీ అన్నీ సంగీతమయమై పోయినవి.

ప్రతి శుభానికీ పాట వెనుకమేళమవడం అలవాటయింది.

దంచడం మొదలు, విసరడం మొదలు, నలుగు పెట్టడం మొదలు — ఒకటేమిటి ప్రతిపనికీ, ప్రతికర్మకూ, ప్రతి క్రియకూ ఈ సంగీతం శ్రుతి కల్పుతూనే వచ్చింది.

ఏటుచూచినా రాగమయంగా, అనురాగమయంగా జీవితాన్ని కల్పించిన ఆ సంగీతం ఎన్ని మేళ్ళు చేకూరుస్తుందన్నా నమ్మవలసిందే.

కానీ రానురానూ యాంత్రిక యుగంలో పనితోచేరి సంగీతం వినిపించదు— ఒక్క చక్రాల ఘోషా అదీ తప్ప.

అందుకే విడిగా దాన్ని సమకూర్చుకోవాలని మనిషితాపత్రయపడుతున్నాడు.

—విశ్వం

షెడ్యూల్డ్ తరగతులకు ఉద్యోగాల కేటాయింపు

—సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 30:—

ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించిన శాఖలలో, షెడ్యూల్డు తరగతులవారికి, కేటాయించబడిన స్థానాలను ఏ సంవత్సరాని కాసంవత్సరం భర్తీ చేయాలే తప్ప, ఒకఏడు భర్తీచేయబడని స్థానాలను తర్వాత సంవత్సరానికి లెక్క క్రిందకు తీసుకువచ్చి భర్తీచేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఇట్టిరూలు చెల్లనేరదని, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు 5 గురులో 4 గురు ఏకగ్రీవాభిప్రాయంతో తీర్పు ఇచ్చారు.

తీర్పును ప్రకటిస్తూ, న్యాయమూర్తి శ్రీ ముధోల్కర్, ఇట్టి సూత్రం కేవలం చెడ్డదని పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని 16 ఆర్టికల్‌కు ఈ రూలు విరుద్ధమని, చెల్లనేరదని, సెక్రటేరియట్ ఉద్యోగి శ్రీ దేవదాసన్ దాఖలుచేసిన రిట్ పిటీషన్‌పై సుప్రీంకోర్టు పైవిధంగా తీర్పు ప్రకటించింది.

ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో దేశంలోని పౌరులందరకు సమాన అవకాశాలు కలవని రాజ్యాంగంలోని 16 వ ఆర్టికల్ హామీ యిస్తున్నది.

సా 1952 జనవరి 28 వ తేదీన ఉత్తర్వులో మొత్తం ఉద్యోగాలఖాళీ సంఖ్యలో పదిహేడున్నర వంతులు వెనుకబడిన కులాలవారికి, గిరిజనులకు కేటాయించ బడినట్లు ప్రకటించ బడింది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఈవిధంగా వెనుకబడిన తరగతులవారికి కేటాయించబడిన స్థానాలు భర్తీకానప్పుడు, అవి ఆ ఏటితోనే అంతంకాగలవని ఆ, యా అస్థానాలలో ఇతర అభ్యర్థులు నింప బడగలరని కూడా, స్పష్టీకరించబడింది. ఈవిధంగా ఇతర తరగతుల అభ్యర్థులచే నింపబడిన స్థానాల సంఖ్య, ఆ మరుసటి ఏడాది లెక్కకట్టబడగలదని ఆ మరునటి ఏడాదికూడా ఈవిధంగా ఖాళీలు నింపబడినట్లయితే, మూడవ సంవత్సరంకూడా ఇదేవిధంగా లెక్కకట్టబడగలదని, అయితే; ఈ మూడవ ఏడాది, మొత్తం ఆ ఏడాదిలో నింపబడే స్థానాలలో వెనుకబడిన తరగతుల స్థానాలు నూటికి పదిహేడున్నర వంతులే వుంటుందని పేర్కొనబడింది.

రిట్ పిటిషన్ దాఖలుచేసిన శ్రీ దేవదాసన్, తాను 1960 లో అసిస్టెంటు సూపరింటెండెంటు ఉద్యోగానికై పబ్లిక్ సర్విస్ ఎక్జామినేషన్‌కు హాజరైనానని, ఆఏడు ప్రభుత్వం మొత్తం 45 స్థానాలలో 29 స్థానాలను వెనుకబడిన తరగతుల వారికి కేటాయించినదని, ఇది రూలులో చెప్పిన ప్రకారం పదిహేడున్నరశాతం కాక 65 శాతమని వాదించారు. కేటాయింపులు, పదిహేడున్నర శాతానికె పరిమితం అయినట్లయితే వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు 8 మాత్రమే వెడతాయని, మిగిలినవి యోగ్యతార్హతలనుబట్టి ఇతర తరగతులవారికి చెందాలని పిటిషన్‌దారుడు వాదించాడు.

ఈవిధంగా అయినట్లయితే తనకు పరీక్షలలో 61 మార్కులు వచ్చాయి కనుక, తనకు ఉద్యోగం వచ్చివుండేదని ఆయన చెప్పారు.

సుప్రీంకోర్టు ఇట్టి రూలు చెడ్డదని, చెల్లనేరదని, తీర్పు యిచ్చినప్పటికీ, ఉద్యోగ స్థానాలు ఇప్పటికే భర్తీ కావడంవల్ల పిటిషనర్‌కు రిలీఫ్ యివ్వలేదు.

"రాజీనామాలకు విభేదాలు కారణం కాదు"

శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29:— కామరాజ పథకాన్ని అనుసరించి పార్టీ సేవకై కాంగ్రెస్ అగ్రనాయకులు మంత్రి పదవులకు రాజీనామాలు సమర్పించడం అత్యంత శ్లాఘనీయమైన విషయమని, కాంగ్రెస్‌సంస్థకు పదవీవ్యామోహం లేదని దీనివల్ల మరింత స్పష్టంగా రుజువయిందని ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రకటించినట్టు తెలుస్తున్నది.

పదవినుంచి విరమిస్తున్న ఆరుగురు కేంద్ర మంత్రులకు అభినందనలు తెలియజెయ్యడానికి ఏర్పాటు చెయ్యబడిన పార్టీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, మంత్రివర్గంలో విభేదాల దృష్ట్యా ఈ మంత్రులు రాజీనామాలు సమర్పించినట్లు కొందరు చేస్తున్న వ్యాఖ్యానాలను శ్రీ నెహ్రూ తీవ్రంగా ఖండించారు.

"కామరాజ పథకానికి పెడర్థాలు లాగడానికి కొందరు ప్రయత్నించారు. కాని అది ఎంత మాత్రం నిజంకాదు" అని అన్నారు శ్రీ నెహ్రూ.

ఈ మంత్రులు ప్రభుత్వం నుంచి వైదొలగుతున్నప్పటికీ పార్లమెంటు సభ్యులుగా తమ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఉంటారని, నిజానికి వారు మరింత సన్నిహితులుగా మెలగుతూ అవసరమైనప్పుడల్లా తనకు తగిన సలహాలు ఇస్తూ ఉంటారని గట్టిగా విశ్వసిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు.

మంత్రులను అభినందిస్తూ డిప్యూటీ నాయకుడు శ్రీ సురేంద్రమోహన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని పార్లమెంటరీపార్టీ ఆమోదించింది. కామరాజ పథకం, దాన్ని పురస్కరించుకొని జరిగిన పరిణామాలు పార్టీ క్రమశిక్షణను, శక్తిసామర్థ్యాలను సూచిస్తున్నవని ఆ తీర్మానంలో పేర్కొనబడింది. పార్టీని పునర్నిర్మించి, దాన్ని పటిష్టతరం చెయ్యడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీసుకొన్న చర్యలను తీర్మానం గట్టిగా సమర్థించింది.

మంత్రివర్గంనుంచి సమర్థవంతులైన సహచరులు కొందరు నిష్క్రమించడంవల్ల కొన్ని కష్టాలను ఎదుర్కొనవలసి ఉంటుందని శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో అన్నట్టు తెలుస్తున్నది.

అయితే కామరాజా పథకాన్ని సమర్థవంతంగా అమలుజరపడానికి, ఇతరులకు మార్గదర్శకత్వం వహించడానికి ప్రముఖ నాయకులు రాజీనామా ఇవ్వడం తప్పనిసరి అయిందని శ్రీ నెహ్రూ అన్నారు. నిజానికి ఇప్పుడు దీనివల్ల పార్టీ నిర్మాణ విషయంలో వారిపై మరిన్ని హెచ్చుబాధ్యతలు పడ్డాయి. అదేవిధంగా ప్రభుత్వంలోని వ్యక్తులు కూడా మరింత హెచ్చు కార్యభారాన్ని మోయవలసిన పరిస్థితి ఏర్పడింది" అని అన్నారు శ్రీ నెహ్రూ.

కామరాజా పథకం కాంగ్రెస్‌వాదులందరికీ వర్తిస్తుందని, పార్టీలో ముఠాలు అనేవి దీనితో పూర్తిగా అంతరించిపోవాలని శ్రీ నెహ్రూ నొక్కివక్కాణించారు.

"రాష్ట్రాలలో కాంగ్రెస్‌వాదులు తమలో తమ విభేదాలకు, వివాదాలకు స్వస్తిచెప్పి పార్టీని శక్తివంతం చెయ్యడానికి దీక్షతో కృషిసాగించాలి" అని అన్నారు శ్రీ నెహ్రూ.

జనరల్ అసెంబ్లీకి భారతప్రతినిధివర్గం

శ్రీ అశోక్ మెహతా సభ్యుడు కాగల సూచన

(మన విలేకరి)

ఢిల్లీ, ఆగస్టు 29:— వచ్చే మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనే ప్రతినిధివర్గ సభ్యులపేర్ల జాబితాలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేయబడ్డాయి.

ఈ జాబితాలో ఆదిలో పేర్కొనబడిన శ్రీ జి. ఎస్. పథక్ ఎమ్. పి., శ్రీ జి. ఎమ్. సదిక్ (కాశ్మీర్‌మంత్రి) గార్ల పేర్లు ఇప్పుడు తొలగించబడ్డాయి. ఈ ఇద్దరికీ బదులుగా శ్రీ ఎస్. ఎస్. ఠాకూర్ (లోకసభ), శ్రీ ఎమ్. ఆర్. షేర్వానీ గార్లు నియమించబడవచ్చునని తెలుస్తున్నది.

ఈ ప్రతినిధివర్గంలో సభ్యుడుగా వుండవలసినదిగా శ్రీ అశోక్‌మెహతా కోరబడుతున్నట్లు తెలుస్తున్నది కూడా. శ్రీ మెహతా త్వరలోనే ఢిల్లీకి రానున్నారు.

శ్రీ అశోక్‌మెహతా ఈ ఆహ్వానాన్ని ఆమోదిస్తే భారత ప్రతినిధివర్గంలో ఈ క్రిందివారు సభ్యులుగా వుండగలరు: శ్రీమతి విజయలక్ష్మి పండిట్ (నాయకురాలు), శ్రీ బి. ఎన్. చక్రవర్తి (సమితిలో భారత శాశ్వత ప్రతినిధి), శ్రీ ఎస్. ఎస్. ఠాకూర్, శ్రీ ఎమ్. ఆర్. షేర్వానీ, శ్రీ అశోక్‌మెహతా.

న్యూయార్కు ప్రతి

న్యూయార్క్, ఆగస్టు 30:—

నిన్నటి క్లోజింగ్	33 48
నేటి ఓపెనింగ్	33.45

ఇండియా-నేపాల్ స్నేహం సుస్థిరమైనది

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30:—నేపాల్, ఇండియాల లక్ష్యాలు అభిన్నమైనవి కనుక, వాటి స్నేహం [illegible] కాగలదని, నేడు ప్రపంచాన్ని సవాల్ చేస్తున్న సమస్యలను ఉభయదేశాలు, సమష్టిగా ఎదుర్కొనగలవని, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న యిచ్చటనేపాల్ రాజదంపతులకు ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

నేపాల్ ఇండియాలు రెండూ, సాంఘికార్థిక విప్లవాలను కొనసాగిస్తున్నవని, ఉభయదేశాల ప్రజలు శాంతి సౌభాగ్యాలతో తులదూగాలంటే ప్రపంచ దేశాలలోవలె మనం ప్రజలకు ఆర్థిక సాంఘిక సమానత్వాన్ని సాధించి తీరాలని ఆయన ఉద్ఘాటించారు.

రాజా మహేంద్ర నాయకత్వాన నేపాల్ సాధిస్తున్న సాంఘిక ఆర్థికాభ్యున్నతికై, ఇండియా సహాయం చేయగలదని, ప్రధాని నెహ్రూ రాజా మహేంద్రకు వాగ్దానం చేసినరీతిగా, ఈ సహాయం అందజేయ బడగలదని ఆయనఅన్నారు.

అంతకుముందు రాజా మహేంద్ర ప్రసంగిస్తూ, అనేక రంగాలలో ఉభయ దేశాలమధ్య సత్సంబంధాలను పెక్కు ఏండ్లుగా నెలకొని వున్నవి కనుక పరస్పర సుహృద్భావాన్ని స్నేహాన్ని ద్విగుణీకృతం చేసుకోడానికి ఎప్పుడూ అవకాశం వుంటుందని, ఇండియా అందజేస్తున్న సహాయానికి నేపాల్ కృతజ్ఞత వ్యక్తం చేస్తున్నదని, ఇండియాలో అనేకమంది నేపాలీయులు చదువుకొంటున్నారని అన్నారు.

అంతర్జాతీయంగా ఉద్రిక్తత సడలడానికి అగ్రరాజ్యాలు ప్రయత్నించడం ముదావహమని కాని ఇరుగు పొరుగు దేశాల సరిహద్దులవద్ద ఉద్రిక్తత నెలకొనివుండడం నేపాల్‌కు అత్యంత విచారకరమని, స్నేహపూర్వకమైన విధానమే సరియైనదని నేపాల్ ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్‌కు చెంపపెట్టు

(1 వ పేజీ తరువాయి)

పడినందున, వచ్చేవారం కరాచీని దర్శిస్తున్న అమెరికా ఉప విదేశాంగ మంత్రి జార్జి బాల్ పాకిస్తాన్ అధికారులతో ఈ సమస్యపై సంభాషణలు కొనసాగిస్తారు. అమెరికానుండి ఆయుధ సహాయం లభించాలంటే, పాకిస్తాన్ తన నిజాయితీని బుజువు పరచుకోవలసి వుంటుందని జార్జిబాల్ ఆయూబ్‌ఖాన్‌కు నిర్మొహమాటంగా చెప్పగలరని వాషింగ్టన్ పోస్టు వెల్లడిచేసింది.

భారతదేశం ఆసియాలో ప్రజాస్వామ్య వ్యవస్థ రక్షణకు మూలస్తంభమని అమెరికా భావిస్తూవుంది. ఈ పరిస్థితులలో పెకింగ్‌తో పాకిస్తాన్ స్నేహ సంబంధాలను ఎక్కువగా పెట్టుకొనడంపట్ల అమెరికా ఆందోళన ప్రకటిస్తూ వుంది. పెకింగ్‌తో కుదుర్చుకొన్న విమానయాన ఒడంబడికను అనుసరించి అమెరికాలో తయారయిన జెట్ విమానాలను పాకిస్తాన్ చైనా మీదుగా ప్రయాణాలకు వినియోగించే పక్షంలో పాకిస్తాన్‌కు అమెరికా తనసహాయాన్ని విరమించే అవకాశం వుంది. కమ్యూనిస్టు చైనాకు, సైనికరీత్యా కీలకమయిన పరికరాల ఎగుమతి చేసే దేశాలకు అమెరికా సహాయాన్ని నిరాకరిస్తూవుంది.

'గ్రామోద్యోగుల ప్రతిపత్తి యథాతథంగా కొనసాగాలి'

మద్రాసు పద్ధతిని అనుసరించాలని ప్రభుత్వానికి శ్రీ వీరభద్రరావు సూచన

హైదరాబాద్, ఆగస్టు 29:— గ్రామోద్యోగుల ప్రతిపత్తిని యథాతథంగా ఉంచాలని మద్రాసు అసెంబ్లీ అంచనాల సంఘం చేసిన సిఫార్సును అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి నేడిక్కడ ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు సూచించారు.

గ్రామోద్యోగుల పనిభారాన్ని తగ్గించడానికి వీలుగా పెద్ద గ్రామాలను చిన్న గ్రామాలుగా విభజించాలని, తాలూక్ డివిజన్ గుమాస్తా స్థాయికి జీతాలు పెంచాలని కూడా మద్రాసులో సూచించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

స్థానిక అధికారుల చర్యల ఫలితంగా గ్రామోద్యోగులు రోజువారీ పనులలో ఇబ్బందులను ఎదుర్కోవలసివస్తున్నదని, వారి చర్యలు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా ఉంటున్నవో, లేదో తెలియదని అన్నారు. రాష్ట్రంలోని గ్రామోద్యోగులకు తాత్కాలిక సహాయానికై ప్రభుత్వం ఉత్తర్వు చేసినప్పటికీ, కొందరకు ఏవో కారణాలతో అట్టి సహాయాన్ని చెల్లించడం జరుగలేదని శ్రీ వీరభద్రరావు వివరించారు.

వారి విషయాన్ని గురించి చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వకుండా, కొందరు గ్రామోద్యోగులకు, స్థానిక అధికారులు జుల్మానాలను విధిస్తున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

అధికార్ల చట్టవిరుద్ధ చర్యలను విచారించి, గ్రామోద్యోగుల హక్కులను రక్షించాలని రెవిన్యూ మంత్రికి విజ్ఞప్తిచేశారు.

సెప్టెంబర్ మూడవవారంలో విశాఖపట్టణంలో జరిగే గ్రామోద్యోగుల మహాసభలో ఈ సమస్యలన్నీ చర్చించబడగలవని, ఆ సభకు రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారని, సమాచారమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహిస్తారని అన్నారు.

సుప్రీమ్‌కోర్టు నిర్ణయం కారణంగా ఉత్పన్నమైన గ్రామోద్యోగుల ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వానికి వివరించడానికి ఆ మహాసభ తర్వాత ఒక రాయబారవర్గం ఢిల్లీకి వెడుతుందని శ్రీ వీరభద్రరావు చెప్పారు.

హాంకాంగ్, ఆగస్టు 30:—ఒక భారతవిమానం టిబెట్‌లోని పెక్కు కేంద్రాలపై గత మంగళవారంనాడు ఎగిరిందని పెకింగ్‌రేడియో నిన్నరాత్రి ఆరోపించింది.

'చైనాకు బ్రిటన్ ఆయుధాలను విక్రయించదు'

శ్రీ గోర్‌బూత్ హామీ

మద్రాసు, ఆగస్టు 29:— ఇండియా-చైనా వివాద సందర్భంగా, చైనాకు బ్రిటన్ ఆయుధాలను విక్రయించే అవకాశం ఏమీ లేదని నేడిక్కడ ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ శ్రీ పాల్‌గోర్‌బూత్ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

హైదరాబాద్ కార్పొరేషన్ భవననిర్మాణానికి యోచన

హైదరాబాద్, ఆగస్టు 29:— సెక్రెటేరియట్ సమీపాన మత్స్య పరిశ్రమశాఖ డైరెక్టర్ ఆఫీసుకు ఎదురుగా ఇక్కడ ఒక కొత్త మున్సిపల్ కార్పొరేషన్ భవనాన్ని కట్టదలచినట్లు కమిషనర్ చెప్పారు. జంటనగరాలలో మున్సిపల్ కార్పొరేషన్ భూముల ఆక్రమణలను నిరోధించే సంకల్పంతో, త్వరలో సర్వే ప్రారంభించనున్నారన్నారు.

బృహత్ ప్రణాళిక పథకం త్వరలో కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి సమర్పించబడగలదన్నారు. ఈలోగా శిథిలావస్థలోఉన్న భవనాలను పడగొట్టాలని యజమానులకు నోటీసులు ఇవ్వడానికి అన్నిచర్యలు తీసుకున్నారన్నారు.

ఆదాయంపన్ను చెల్లింపు సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 30:— ఆదాయపు పన్నును, అందుకు సంబంధించిన సంవత్సరంలో జనవరి ఒకటవతేదీలోగా చెల్లించినవారికి నూటికి ఒకశాతం తగ్గింపు సౌకర్యం కలుగజేయబడుతుందని ఆర్థికశాఖ నిన్న ఒక పత్రికా ప్రకటన జారీ చేసింది.

జనవరి ఒకటవ తేదీలలోగా ఆ సంవత్సరానికి సంబంధించిన తమ రిటర్నులను దాఖలు చేయని వారు రెండు శాతం వడ్డీని చెల్లించవలసి వుంటుందని కూడా ఆ ప్రకటన పేర్కొన్నది.

రాష్ట్రస్థాయిని యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్

విద్యారంగంలో పురోగతికి అవసరమని మంత్రి శ్రీ పి.వి.జి.రాజు సూచన

నెల్లూరు, ఆగస్టు 30:—

విద్యాప్రమాణం పెంపొందడానికి, వివిధ రంగాలలోని విద్యా పద్ధతులను సమన్వయపరచడానికి, విద్యావసరాలు తీరడానికి రాష్ట్రస్థాయినియూనివర్శిటీ గ్రాంట్సుకమిషన్‌ను నియమించడం ఉపయోగకరమని విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు ఇక్కడ సూచించారు.

విద్యా సమస్యల ముఖ్యవిషయాలు సహితం సవ్యంగా అవగాహన చేసుకోబడినట్టు లేదనికూడా మంత్రి అభిభాషించారు.

కావలిలో ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీల ప్రయివేటు కాలేజీల మేనేజిమెంట్ల ప్రతినిధుల సమావేశానికి బుధవారం మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, పైన పేర్కొన్న సూచన చేశారు.

సమావేశానికి సంఘ సంక్షేమ శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. సమావేశానికి ఆంధ్రప్రాంతంలోని ప్రయివేటు, ఎయిడెడ్ కాలేజీల ప్రతినిధులు 24 మంది హాజరైనారు.

మంత్రి శ్రీ పి. వి. జి. రాజు తమ ప్రసంగంలో "అసలు విద్యా సమస్యల ముఖ్యసూత్రాలు సహితం సవ్యంగా అవగాహన చేసుకోబడినట్టు లేదు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు యిది ప్రమాదకరమైన పరిస్థితే" అన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యాభివృద్ధికి ఖర్చు తగ్గింపును మంత్రి ఆక్షేపిస్తూ, మూడవ ప్రణాళికలో విద్యాభివృద్ధికి చాలా అవరోధం కలిగినదని మంత్రి చెప్పారు. మూడవప్రణాళిక లోపభూయిష్ఠంగా ఉన్న దన్నారు. ఉన్నతస్థాయిలో విద్యాభివృద్ధికి ప్రతిబంధకం కలిగినదని వచించారు. ఆయన యింకా యిలా చెప్పారు:

"ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక పాఠశాలలలో 43 లక్షల మంది బాలబాలికలు చదువుకుంటున్నారు. నేడిది రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద సమస్య అయింది. వివిధ స్థాయిలలో నున్న విద్యార్థులకు తగు వసతి కల్పించడంలో హేతుబద్ధమైన క్రమం అనుసరించబడ్డంలేదు.

సమన్వయపూర్వకమైన పథకం

"వివిధ స్థాయిలలోని విద్యార్థులను దృష్టియందుంచుకుని సమన్వయపూర్వకమైన సమగ్ర పథకం రూపొందించాలి. దానిని ఒక పద్ధతిని అంచెలంచెలుగా అమలు పరచాలి. నాల్గవ ప్రణాళికలో నయినా, వివిధ దశలలో యిప్పుడున్న అసమానత్వం తొలగించబడగలదని ఆశిస్తున్నాను.

"మానవుని మనోవికాసాన్ని అలక్ష్యం చేయడం తగని పని. చరిత్రగతిని మార్చగలిగినవాడు మనుష్యుడే. బాలబాలికల చదువు విషయమై అశ్రద్ధ కూడదని. చరిత్రను మార్చేవి పథకాలు, కొండలు, లోయలు ఏటి ప్రాజెక్టులు కావుకదా! కాని, ప్రభుత్వానికి ఆ ప్రాజెక్టులే మనోవికాసంకంటె ఎక్కువ ముఖ్యంగా కనబడుతున్నవి. విద్యాభివృద్ధికి కేటాయించవలసిన ధనం, ఇరిగేషన్, విద్యుత్ ప్రాజెక్టులకు మరలించడం పెద్ద పొరపాటు."

ఇంతకు ముందు నెల్లూరు వి. ఆర్. కాలేజీ కమిటీ చైర్మన్ శ్రీ ఆర్. ఎల్. రెడ్డి సభికులకు, మంత్రులకు స్వాగతం చెప్పారు.

తీర్మానాలు

ప్రయివేటుకాలేజీలకు వచ్చేలోటులో నూటికి 90 వంతులు డబ్బు ప్రభుత్వం భరించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. ఇంకా దిగువ తీర్మానాలు ఆమోదింపబడినవి.

"సెనేటువంటి యూనివర్శిటీ సంస్థలలో ప్రయివేటు మేనేజిమెంట్లకు ప్రాతినిధ్యం యివ్వాలి. కులాల ప్రసక్తి లేకుండా యోగ్యతలను బట్టి స్కాలర్‌షిప్పులు యివ్వాలి. షెడ్యూల్డు తరగతులకు, జాతులకు యిప్పటి సౌకర్యాలు యిక ముందుకూడా చెయ్యాలి.

తీర్మానాలను తెనాలి కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ జి. శివరామప్రసాద్ ప్రతిపాదించారు. తీర్మానాలపై శ్రీయుతులు టి. రామారావు, (చీరాల కాలేజీ ప్రిన్సిపాల్), ఎస్. జె. కె. మూర్తి, (నర్సాపురం కాలేజీ ప్రిన్సిపాల్), రంగనాయకులు (గుడివాడ కాలేజీ ప్రిన్సిపాల్), ఎన్. వెంకటరావు(ఎం. ఎల్. ఎ. కరస్పాండెంటు, తెనాలి కాలేజీ) ప్రసంగించారు.

ఆంధ్ర లయోలాకాలేజీ(విజయవాడ), ప్రిన్సిపాల్ ఫాదర్ గోర్డన్ రాజకీయ కారణాలను పురస్కరించుకుని స్కాలర్‌షిప్పులు నిర్ణయిస్తున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

శ్రీ ఎస్.పార్థసారథి అయ్యంగార్ (కార్యదర్శి, మద్రాస్ స్టేట్ అసోసియేషన్ ఆఫ్ ప్రయివేటు మేనేజిమెంట్), ప్రయివేటు మేనేజిమెంట్ల అలిండియా ఫెడరేషన్ ఏర్పాటు చెయ్యదగునని సూచించారు.

శ్రీ ఎం. రంగనాథశాస్త్రి (మద్రాసు స్టేటు అసోసియేషన్ ఆఫ్ ప్రయివేటు మేనేజిమెంట్స్ సంయుక్త కార్యదర్శి) జపాన్‌లో వలె మహిళా విశ్వవిద్యాలయం స్థాపించదగునని సూచించారు.

తిరుపతిలోని పద్మావతి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రాజేశ్వరీమూర్తి అన్ని కాలేజీలలో హోంసైన్సు నిర్బంధంగా బోధించతగునని చెప్పారు.

శ్రీ డి. రామచంద్రారెడ్డి (కావలి కాలేజీ) వందన సమర్పణ చేశారు.

సీట్లరిజర్వేషన్ హానికరం

మంత్రి కాలేజీలలో సీట్లు నూటికి 42 వంతులు వెనుకబడిన తరగతులవారికి కేటాయించడం గురించి ప్రస్తావించి యిలా అన్నారు:

"విద్యాస్థాయి ఉన్నత ప్రమాణంలో వుండాలనుకొంటే, సంస్కృతిప్రమాణం యిప్పటికంటె పై స్థాయిలో వుండడం అవసర మనుకొంటే రిజర్వేషన్ పద్ధతి పనికిరాదు. వెనుకబడిన తరగతుల విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా విద్యాసంస్థలను ఏర్పాటుచేయవచ్చు.

"ప్రయివేటు మేనేజిమెంట్లు విద్యారంగంలోని పెద్ద కొరత తీరుస్తున్నవి. ప్రయివేటు మేనేజిమెంట్లకు ప్రోత్సాహం కలిగించడం చాలా అవసరం. ఉన్నతమయిన విద్యా ప్రమాణాలు సాధించడానికి వారి సంస్థల అభివృద్ధికి అవకాశం కల్పించాలి. ప్రభుత్వం ప్రాథమిక విద్యను తన చేతిలోకి తీసుకున్నప్పుడు పై స్థాయిలలో విద్యను కూడా స్వాధీనం చేసుకోవాలనే విషయం ప్రభుత్వ విధానంలో యిమిడి ఉంది. కాని, ఆ విధానం దేశానికి క్షేమకరమైనది కాదు. విద్యావిధానాన్ని సంపూర్ణంగా అన్నిదశలలో ప్రభుత్వమే స్వాధీనం చేసుకుంటే అధికారంలోవున్న పార్టీ ఆశయానికే గాని, మరొక ఆశయానికి తావుండదు. మేధాశక్తి వృద్ధికావడానికి కావలసిన స్వాతంత్ర్యం ఉండదు.

"ఇటీవల ప్రయివేటు మేనేజిమెంటుల విషయంలో కలుగజేసుకోవలసినదని ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తులు వచ్చినవి. ఉపాధ్యాయుల జీతాలు హెచ్చు చేయించవలసిందని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాభివృద్ధి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దూరాలోచనతో ఈ విషయాన్ని వివేచించాలి. విద్యారంగంలో ఉన్నతోన్నత దశలు సాధించాలంటే, ఈ రంగం కొంత ప్రభుత్వం చేతిలో వుండాలి. కొంత ప్రయివేటు మేనేజిమెంటుల ఆధీనంలో ఉండాలి.

"ప్రయివేటు మేనేజిమెంటుల క్రింద ఉన్న పాలిటెక్నిక్ సంస్థలకు గ్రాంటు లెక్కువగా యివ్వాలనే విషయం సహజంగానే తోస్తుంది. ప్రభుత్వం టీచింగ్ గ్రాంట్ల క్రింద మూడింట రెండు వంతులనుండి నాల్గింట మూడు వంతులకు గ్రాంటు పెంచినది. ఇది ప్రయివేటు మేనేజిమెంటులకు ప్రోత్సాహం కలిగించాలనే విధానానికి అనుగుణమైనదే.

"ప్రయివేటు మేనేజిమెంట్ల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. ఇందునిమిత్తం ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షుడుగా ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీవల్ల ఆశించిన ఫలితం కలుగగలదని భావిస్తున్నాను.

"అమెరికాలోవలె యిక్కడకూడా కాలేజీలను ఎ, బి, సి తరగతులుగా విభజించడం మంచిదని తోస్తున్నది."

సభాధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రయివేటు మేనేజిమెంట్లు విద్యారంగంలో చేస్తున్న కృషిని అభినందించారు. ప్రీ యూనివర్శిటీ కోర్సు రెండు సంవత్సరాలు ఉండాలనే సూచనను ఆయన బలపరిచారు. మునుపటి కాలేజీ విద్యావిధానమే ఉపయోగకరమని, ఆ పద్ధతినే తిరిగి అమలు పరచడం చాలా మంచిదని అని, స్పష్టమవుతున్నదన్నారు. ఏడవఫారం ఉండటం అవసరమే నన్నారు. ప్రయివేటు మేనేజిమెంటుల ఆధీనంలో ఉన్న కాలేజీల విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందని ఆయన యూనివర్శిటీ గ్రాంట్సు కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రతి జిల్లాకు ఒక మహిళా కళాశాల ఉండాలని ప్రభుత్వం అభిమతి మన్నారు. అధ్యాపకులకు యూనివర్శిటీ గ్రాంట్సుకమిషన్ నిర్ణయించిన జీతాలవ్వాల్సి, యువకులు అధికాధికంగా అధ్యాపకవృత్తి నవలంబించగలరన్న ఆశాభావం ఆయన ప్రకటించారు.

సివిల్ ప్రొసీజర్‌కోడ్ సవరణ

ఢిల్లీ, ఆగస్టు 29:— సివిల్ ప్రొసీజర్ కోడ్‌ను సవరించడానికి ఉద్దేశ్యమైన బిల్లును కొంతసేపు చర్చజరిగినపిదప నేడు లోకసభ ఆమోదించింది.

గోరఖ్‌పూర్, ఆగస్టు 30:— ఒర్మాంఖీ సార్సి స్టేషన్‌లమధ్య రైలుమార్గానికి పెక్కుచోట్ల గండ్లు పడిన ఫలితంగా ఈశాన్య రైల్వే మండలంలో పూర్ణియా, సహర్సా సెక్షన్‌లో రైళ్ళు సరాసరి రాకపోకలు నిలిపివేయబడినట్లు రైల్వే అధికారులు నిన్న ప్రకటించారు.

వెనుకబడినతరగతుల నాయకుల సమావేశం

శ్రీ వేముల కూర్మయ్య వివరణ

హైదరాబాద్, ఆగస్టు 30:— శ్రీ సంజీవరెడ్డిపై, ఆయన పరిపాలనపై వ్యతిరేకంగా కాంగ్రెసు అగ్రనాయకులకు శ్రీ ఎస్. నాగప్ప చేసిన విజ్ఞాపనలను నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ అఖిల వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ వేముల కూర్మయ్య ఖండించారు. వాటితో తమకు ఎట్టి ప్రమేయం లేదని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ నాయకుల సమావేశమని చెప్పబడే సభచేసిన తీర్మానాలతో తనకు ఎట్టి ప్రమేయం లేదని, రాష్ట్రం నలుమూలలనుంచి షెడ్యూల్డ్ కులాల, జాతుల, ఇతర వెనుకబడిన తరగతుల నాయకులు ఆ సమావేశానికి హాజరు కాలేదని శ్రీ కూర్మయ్య పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అఖిల వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ నాయకుల సమావేశం, వర్కింగ్ కమిటీ తన అధ్యక్షతన ఆగస్టు 22 న తాజ్ మహల్ హోటలులో జరిగినదన్న వార్త తమకు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు.

శ్రీ నాగప్ప ఆగస్టు 20 న హైదరాబాద్‌లో తమను కలుసుకుని, వర్కింగ్ కమిటీ సమావేశం నోటీసును ఇచ్చి, సమావేశానికి రావాలని కోరారని, ఫెడరేషన్ ఉపాధ్యక్షుని హోదాలో వర్కింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేసే హక్కు వారికి లేదని తాను చెప్పానని శ్రీ కూర్మయ్య వివరించారు. తమ సలహాను పాటించకుండా, శ్రీ నాగప్ప ఆ సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఆ సమావేశం నియమ విరుద్ధమని చెప్పడానికి తాము ఆ సమావేశానికి హాజరైనామని, అసలు కోరంలేనందున ఆ సమావేశం వాయిదా పడిందని వివరించారు. ఆ తరువాత ఆ సమావేశాన్ని నాయకుల సభగా మార్చాలని శ్రీ నాగప్ప చెప్పారని, అది సరికాదని తాము చెప్పి, వెళ్ళిపోయామని పేర్కొన్నారు. నాయకుల సభ తమ అధ్యక్షతన జరిగిన దన్న వార్త యథార్థం కాదని శ్రీ కూర్మయ్య స్పష్టీకరించారు.

రాష్ట్ర సోషలిస్టుపార్టీ ఆఫీసు సోదా

హైదరాబాద్, ఆగస్టు 30:—ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ ఆఫీసును, కమర్షియల్ ప్రింటింగ్ ప్రెస్‌ను నేడిక్కడ మధ్యప్రదేశ్ పోలీసు ఆఫీసర్లు, నగరపోలీసుల సహాయంతో సోదా చేశారు. ఆ ప్రెస్‌లో లోగడ "చౌఖంబా" అనే హిందీ వారపత్రికను అచ్చువేస్తూ ఉండేవారు.

కొన్ని కరపత్రాలను, పత్రికలను పోలీసులు స్వాధీనపరచుకున్నటు చెబుతున్నారు.

నెహ్రూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కమిటీకి ఈ విషయాన్ని తెలియచేయడం క్రమవిరుద్ధమని, కాగా, ఈ క్రమవిరుద్ధమైన పరిస్థితిని సరిదిద్దాలంటే అందరు మంత్రులు రాజీనామా యివ్వాలని, అప్పుడు ప్రధాని మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలని ఆయన సూచించారు.

శ్రీ కామత్ వాదనను తిరస్కరిస్తూ, మంత్రివర్గాన్నంతటినీ, పునర్నిర్మించడం అనవసరమని, విశ్వాసరాహిత్యతీర్మానాన్ని పార్లమెంటు త్రోసిపుచ్చినందున మంత్రివర్గంపట్ల తనకు విశ్వాసం కలదని పార్లమెంటు పునరుద్ఘాటించినదని, స్పీకర్ హుకుమ్‌సింగ్ స్పష్టీకరించారు.

ప్రధాని వలె, మంత్రులు కూడా రాష్ట్రపతి విశ్వాసాన్నిచూరగొంటున్నందున వారి రాజీనామాలను సరాసరి ప్రధాని ఆమోదించడంరాజ్యాంగానికి అనుగుణంగా లేదని, శ్రీ కామత్ చేసినవాదం అసంబద్ధంగా వున్నదని ప్రధాని, రాష్ట్రపతిచే నియమించి ప్రధాని సలహాపైమాత్రమే రాష్ట్రపతి, మంత్రులను నియమిస్తారని, కనుక, ప్రధాని చర్య రాజ్యాంగానికి అనుగుణంగానే వున్నదని స్పీకర్ ప్రకటించారు. ఆరుగురు మంత్రుల రాజీనామాలను అంగీకరించ వలసినదిగా తాను రాష్ట్రపతికి సిఫారసు చేసినట్లు ఆయన తన సిఫారసులను ఆమోదించినట్లు ప్రధాని పార్లమెంటుకు తెలియచేశారని, కాగా యిందులో రాజ్యాంగ నిబంధనలను పాటించక పోవడమనే ప్రశ్న లేనేలేదని స్పీకరు వివరించారు.

రాజేంద్రనగర్ వద్ద వ్యవసాయ విశ్వవిద్యాలయం

వచ్చే విద్యాసంవత్సరంనుంచి పనిచేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 30:—

రాజేంద్రనగర్‌లో ఏర్పాటుచేస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వచ్చే విద్యాసంవత్సరంనుంచి పనిచేయడం ప్రారంభించగలదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ కళాశాలవద్ద విస్తృత విద్యా సంస్థకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, ఇందుకు సంబంధించిన బిల్లు శాసన సభముందువున్నదనీ, అక్టోబరు, నవంబరు నెలలలో జరిగే శాసనసభ సమావేశాలలో ఆమోదించబడగలదనీ అన్నారు.

విస్తృత విద్యాపథకాలద్వారా తెలుసుకున్న విజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా వినియోగించవలసిన అవసరం ఎంతైనా కలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నొక్కివక్కాణించారు.

కొత్త విద్యాపథకాలకు పూరికే సొమ్ము ఖర్చు చేయడంవల్ల లాభంలేదనీ, వాటిలో తెలుసుకున్న విధానాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలనీ ఆయన అన్నారు.

విస్తృతవిద్యా పథకాలను అమలు జరిపేవారు ఆపథకాలు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయో అంచనా వేసుకోవడం అవసరమనీ, ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు గట్టిగా వాటినిమార్చుకోవాలని కూడా ఆయన సూచించారు.

రాష్ట్రప్రభుత్వాలూ, కేంద్రప్రభుత్వమూ అనేక పథకాలను అమలు జరుపుతున్నప్పటికీ, దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగక పోవడం, స్వయం సమృద్ధిని సాధించలేకపోవడం విచారకరమనీ, ఇందులో ఏదో లోపం వున్నట్లు కనిపిస్తున్నదనీ, ఆలోపాన్ని సవరించాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వ విస్తృతవిద్యాకార్యక్రమాల డైరెక్టర్ డాక్టర్ జె. సి. రామచంద్రానీమాట్లాడుతూ, ఫోర్డుఫౌండేషన్ సంస్థ సహకారంతో కేంద్ర ప్రభుత్వం మూడు విస్తృత విద్యా కేంద్రాలను స్థాపించడానికి నిర్ణయించినదని చెప్పారు.

వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ ఆలీరజీ స్వాగతం చెప్పారు.

ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

దక్షిణవియత్నామ్‌లో పరిస్థితిపట్ల ఆఫ్రేషియన్ రాజ్యాల ఆందోళన

ఉ థాంట్‌కు తమ ఆందోళన వెలిబుచ్చే నిమిత్తం 6 రాజ్యాలతో ప్రతినిధివర్గం ఏర్పాటు

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, ఆగస్టు 30:—

దక్షిణ వియత్‌నామ్ పరిస్థితి పట్ల మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ శ్రీ ఉ థాంట్‌కు తమ ఆందోళనను తెలియజేయడం నిమిత్తం సమితిలోని ఆఫ్రేషియన్ రాజ్యాల కూటం ఆరు రాజ్యాల ప్రతినిధి వర్గాన్ని నియమించినట్లు ఇక్కడ నిన్న ప్రకటించబడింది.

ఈ ప్రతినిధివర్గంలో సింహళం, ఆఫ్గనిస్తాన్, అల్జీరియా, బర్మా, లైబీరియా, సెనెగల్‌లు వున్నవి.

దక్షిణ వియత్‌నామ్‌లోని బౌద్ధమతస్థుల 'మానవహక్కుల'ను ప్రభుత్వం భంగపుచ్చుడాన్ని గురించి చర్చించడంకోసం మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని జరిపించాలనే అభిప్రాయంతో ఇతర రాజ్యాలను కూడ గట్టుకొనడానికి సింహళం ప్రయత్నిస్తున్నది.

సింహళ ప్రతినిధి వర్గ నాయకుడు సర్ సెనెరత్ గుణవర్ధనె జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరిపించదగు సమయాన్ని గురించి ఈ ప్రతినిధివర్గం శ్రీ ఉ థాంట్‌తో చర్చించగలదని అన్నారు.

ప్రత్యేక సమావేశం జరిపించడం విషయమై తమ ప్రభుత్వాలనుంచి ఆదేశాలకోసం పెక్కు ఆఫ్రేషియన్ ప్రతినిధివర్గాలు నిరీక్షిస్తున్నవని సర్ సెనెరత్ అన్నారు.

దక్షిణ వియత్‌నామ్‌కు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం లేదు.

రాజోలు ప్రాంతంలో బస్సు ప్రమాదం

ఒకవ్యక్తి మరణం

రాజోలు, ఆగస్టు 30:— బొబ్బర్లంక—సఖినేటిపల్లి రూటుమీద తిరిగే ఒక ప్రయాణీకుల బస్సు నిన్న మొండెపులంక లాకుసమీపాన ప్రమాదానికి గురైనది. గాయపడినవారిని రాజోలు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు.

ఈ ప్రమాద సందర్భంగా ఒకవ్యక్తి మరణించారు. ఆస్పత్రిలో చేర్చిన కొద్దిమందికి స్వల్ప గాయాలు తగిలినవి.

మెహసానా, ఆగస్టు 30:— అహమ్మదాబాద్-ఢిల్లీ రైలుమార్గంలో గతరాత్రి ఎరిక్‌పురా స్టేషన్‌వద్ద ఒక గూడ్సు ట్రయిన్‌కు ప్రమాదం సంభవించి అయిదు బోగీలు పట్టాలు తప్పినవి.



గుంటూరు	31 ఆగస్టు	...	శ్రీ పద్మనాభ మెడికల్ స్టోర్సు
విజయవాడ-1	1 సెప్టెంబరు	...	శ్రీ ఉమా డ్రగ్ స్టోర్సు
వరంగల్	2 ..	...	బెలిదె మార్కండేయ, [illegible]
హైదరాబాద్	3 ..	...	హోటల్ బృందావన్, నాంపల్లి

టెక్కలి డిస్పెన్సరీ లివర్ రెమెడీ హోమ్ (రిజిష్టర్డు నెం.139) విశాఖపట్నం-1

వాల్వులు

TYPE	PRICE	TYPE	PRICE
1. EZ 80	Rs. 3-30	10. UBC 81	Rs. 3-80
2. EBC 81	Rs. 3-80	11. UF 89	Rs. 4-55
3. EF 89	Rs. 4-55	12. UL 84	Rs. 4-55
4. EL 84	Rs. 4-55	13. UCH 81	Rs. 4-75
5. ECH 81	Rs. 4-75	14. UM 84	Rs. 5-00
6. EM 84	Rs. 5-00	15. UCL 82	Rs. 5-00
7. ECL 82	Rs. 5-00	16. UBF 89	Rs. 5-00
8. EBF 89	Rs. 4-55	17. EL 86	Rs. 5-00
9. UY 85	Rs. 3-50	18. EC 81	Rs. 8-50
		19. ECH 83	Rs. 8-50

ట్రాన్సిస్టర్లు

TYPE	PRICE	TYPE	PRICE
1. OA—79	Rs. 2-10	5. AF—114	Rs. 6-25
2. AC—125	Rs. 5-45	6. AF—115	Rs. 5-85
3. AC—126	Rs. 5-85	7. AF—116	Rs. 5-35
4. AC—128	Rs. 6-10	8. AF—117	Rs. 5-35

ధరలు ఒక్కొక్కటికి. స్థానిక పన్నులు చేరలేదు.

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్
జలహల్లి పోస్టు, బెంగళూరు-13

పంపిణీదార్లు

టి. సిల్వాన్ అండ్ కంపెనీ (ప్రై.) లిమిటెడ్, హరిసాగర్, కాంతర్‌స్టు బ్రిడ్జి, హ్యూస్ రోడ్డు, బొంబాయి-7.

యూనివర్సల్ రేడియో కంపెనీ, కాశ్మీర్ గేట్, ఢిల్లీ-6.

ఓరియంటల్ రేడియో కార్పొరేషన్, 8. పూసా రోడ్డు, న్యూఢిల్లీ-5.

లాల్వానీ రేడియో కార్పొరేషన్, 11. లవ్‌వాలా బిల్డింగ్, త్రిభువన్ రోడ్డు, బొంబాయి-4.

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్, ఫిలిప్స్ హౌస్, 7. జస్టిస్ చంద్రమాధవ్ రోడ్డు, కలకత్తా-20.

మహమ్మద్ ఇబ్రహిం అండ్ కంపెనీ, ఎక్సెల్ హౌస్, 7/8. మౌంట్ రోడ్డు, మద్రాసు-2.

జనరల్ రేడియో అండ్ అప్లయెన్సెస్ (ప్రై) లిమిటెడ్, 6 న్యూ మెరీన్ లైన్స్, బొంబాయి-1.

వరక్‌రాం అండ్ కంపెనీ, పోద్దార్ ఛాంబర్స్, పార్సీ బజార్ వీధి, బొంబాయి-1.

EP-BEL-13

ఢిల్లీలో క్షయరోగులకు ఎక్స్-రే కేంద్రం

డాక్టర్ సుశీలానయ్యర్ చే ప్రారంభోత్సవం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 30:— క్షయరోగుల కోసం జన బాహుళ్యానికి ఉపయోగపడే ఒక ఎక్స్—రే కేంద్రానికి నిన్న ఇక్కడ కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ఎక్స్—రే కేంద్రం జన సంకీర్ణమైన తిమూమసీదు ప్రాంతంలో నెలకొల్ప బడింది. దాదాపు అరువసాల కాలంలో రెండు లక్షల మంది క్షయరోగులను ఈ ఎక్స్—రే కేంద్రంలో పరీక్ష చేస్తారు.

కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ సుశీలా నయ్యర్, క్షయరోగులు ఆస్పత్రులకు పోకుండా వారి ఇళ్లవద్దనే చికిత్స పొందడం చాలా ముఖ్యమైన విషయమని పేర్కొన్నారు. కుటుంబంలో ఉన్న తక్కినవారికి క్షయరోగం వ్యాపించకుండా చూస్తూనే క్షయరోగులకు వారి ఇళ్లవద్ద చికిత్స చేసే అవకాశం ఆధునిక వైద్య శాస్త్రాభివృద్ధి ద్వారా సాధ్యపడిందని మంత్రి వివరించారు.

బందరు జైహింద్ స్కూలు వార్షికోత్సవం

బందరు, ఆగస్టు 28:— స్థానిక జైహింద్ హాయ్యరుసెకండరీస్కూలు వార్షికోత్సవం శ్రీ వేటూరి కామేశ్వరరావు (జిల్లా అడిషనల్ సెషన్సుజడ్జి) అధ్యక్షతను జరిగింది. పూర్వం భారతంలో గురుకులాలలోనిగురు శిష్య సంప్రదాయాలను గుర్తుకుతెచ్చి నేటి విద్యార్థుల కర్తవ్యాన్ని గూర్చి ఉద్బోధించారు. శ్రీమతి ఎన్. సీతారామమ్మ జిల్లావిద్యాశాఖాధికారిణి బహుమతులు పంచిపెట్టారు. పాలకవర్గ అధ్యక్షుడు శ్రీ కాశీపట్నం పరసింహమూర్తి స్వాగతం చెప్పగా హెడ్మాస్టరు శ్రీ కె. ఎల్. ఎన్. శర్మవందనా లర్పించారు.

లక్షదీవులలో రోమక చక్రవర్తుల బంగారు నాణాలు

కాలికట్, ఆగస్టు 30:— కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షదీవులలో ఒక భాగమైన అమిని దీవిలోని కడమత్ ద్వీపంలో క్రీ. శ. ప్రథమ, ద్వితీయ శతాబ్దాలనాటి రోమన్ చక్రవర్తుల బంగారు నాణాలు 15 దొరికాయి.

ఈవిషయం లక్షదీవుల ప్రభుత్వాధికారి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. దీవులలో ఒకచోట మూడు, నాలుగు సంవత్సరాల వయస్సుగల ఒక అమ్మాయి ఇసుకలో ఆడుకుంటూఉండగా ఈ నాణాలు దొరికినవని ఆయన వెల్లడించారు.

మద్రాసు, ఎగ్మూర్‌లోని ప్రభుత్వ మ్యూజియం సూపరింటెండెంట్ ఈ పదిహేను బంగారు నాణాలలో 5 నాణాలు వెస్పాషియన్ చక్రవర్తి (క్రీ. శ. 70—79) కాలం నాటివని, 9 నాణాలు అంటోనినస్ పియస్ చక్రవర్తికి (క్రీ. శ. 138—161) చెందినవని, ఒక నాణెం కొమూడస్ చక్రవర్తి (క్రీ. శ. 166—192) కాలంనాటిదని తెలియజేశారు. చక్రవర్తుల పేర్లు, వారి బొమ్మలు ఈ నాణాలపై చెక్కబడి ఉన్నవని కూడా ఆయన వివరించారు.

ఆకాలంలో భారత, రోమక సామ్రాజ్యాల మధ్య విరివిగా వర్తకం సాగుతుండేదని రోమన్‌లు మన దేశంనుండి సుగంధ ద్రవ్యాలు మున్నగునవి తీసుకుని వాటి విలువకు రోమన్ బంగారు నాణాలు ఇచ్చివెదుతుండేవారని, కనుక ఈ దీవులలో ఈ నాణాలు బయల్పడడం సంభవమేనని భావిస్తున్నారు.



ఆంధ్రకళా పరిషత్తువారు కాకినాడ సూర్యకళామందిరంలో ఇటీవల శ్రీ సి. వి. సుబ్బన్నశతావధానిగారి అష్టావధానమును ఏర్పాటు చేసినప్పటి చిత్రం

పఖ్తూనిస్తాన్ హక్కులకు ఆఫ్ఘనిస్తాన్ సమర్థన

పాకిస్తాన్ సుహృద్భావంతో వ్యవహరించ గలదని ఆఫ్ఘన్‌రాజు ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 30:—

పఖ్తూనిస్తాన్ హక్కులను దాని నాయకులు, ప్రజల అభిమతాలకు అనుగుణ్యంగా ఆఫ్ఘనిస్తాన్ పూర్తిగా బలపరుస్తున్నదని ఆఫ్ఘన్ రాజు జహీర్ షా పునరుద్ఘాటించారని ఇక్కడ అందిన ఒక వార్త వల్ల తెలియవచ్చింది.

ఆఫ్ఘన్‌రాజు ఇటీవల కాబూల్‌లో జషన్‌ఉత్సవాలను ప్రారంభిస్తూ, మనపఖ్తూన్‌సోదరులు ఇప్పటికీ తమ హక్కులను పోగొట్టుకునిబాధపడుతున్నారని, వారి అభిమతాలు ఇప్పటికీ సఫలం కాలేదని, ఇది చాలావిచారకరమైన విషయమని పేర్కొన్నారు. పఖ్తూనిస్తాన్‌నాయకుల,ప్రజల అభిమతాలకు అనుగుణ్యంగా వాస్తవదృక్పథంతో, సాంఘిక న్యాయంచేకూర్చే విధంగా ఈ సమస్య పరిష్కారంకాగలదని ఆశిస్తున్నదని తాము అంటున్నామని కూడా ఆయన తెలియజేశారు. ఏమైనప్పటికీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థ విధానం, ఏకూటమిలోను చేరకుండా ఉండడం, మిత్రరాజ్య సమితిసూత్ర ప్రణాళికకు కట్టుబడి వుండడం—మున్నగునవి నిరాటంకంగా కొనసాగుతూనే ఉండగలవని ఆఫ్ఘన్‌రాజుస్పష్టపరిచారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధం పైన జరిగిన ఒప్పందాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆఫ్ఘన్‌రాజు అది అంతర్జాతీయఉద్రిక్తతను సడలింపజేయడానికి, అంతర్జాతీయసమస్యల పరిష్కారానికి ప్రాతి పదికగా తోడ్పడగలదని,సుస్థిరమైన శాంతికి పునాదికాగలదని వ్యాఖ్యానించారు.

ఆఫ్ఘన్ ప్రధాని డాక్టర్ మహమ్మద్‌యూసఫ్ కాబూల్ రేడియో నుంచి ఒక ప్రసంగంచేస్తూ, ఇటీవల భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆఫ్ఘన్‌స్థాన్ పర్యటనను గురించి ప్రస్తావించారు. ఆఫ్ఘన్‌స్థాన్, భారత రిపబ్లిక్‌లమధ్య మైత్రి సంబంధాలుదృఢంగా నెలకొనిఉన్నవని, అవి ఇలాగే సంతృప్తికరంగా కొనసాగగలవని ఆయన తెలియజేశారు. డాక్టర్ రాధాకృష్ణన్ పర్యటన, ఈ రెండు దేశాలమధ్యగల చారిత్రక సంబంధాలకు మరొక మెట్టుగా భాసించగలదని పేర్కొన్నారు.

పాకిస్తాన్‌తో తమకుగల సంబంధాలనుగురించి ప్రస్తావిస్తూ ఆఫ్ఘన్‌స్థాన్‌ప్రధాని, పఖ్తూనిస్తాన్ సమస్యపై ఈ ఉభయ దేశాల మధ్యనున్న రాజకీయ విభేదాలు పరస్పర అవగాహనతో,విశ్వాసంతో పరిష్కారమై, సుహృద్భావసంబంధాలు తిరిగి నెలకొనగలవని ఆశిస్తున్నామని వివరించారు.

తమ ప్రాంతంలోనికి ఇండియా సైనికులు ప్రవేశించారట

చైనా ఆరోపణ

పెకింగ్, ఆగస్టు 30:—చైనా—ఇండియా సరిహద్దులకు తూర్పుప్రాంతంలో, ఇండియా సైన్యాలు, సరిహద్దురేఖనుఅతిక్రమించి తమ ప్రాంతంలోనికివచ్చినవని, పెకింగ్ ప్రభుత్వం మొగుణ్ణికొట్టి మొగసాల కెక్కినట్లు తిరిగి ఆరోపించింది.

ఆగస్టు 26వ తేదీన చైనా ప్రభుత్వ విదేశాంగశాఖభారత ప్రభుత్వానికికొక నిరసనపత్రం అందజేస్తూ, "వెంటనే ఈ అతిక్రమణలను నిలిపివేయవలసినదిగా కోరింది."

ప్రత్యక్ష అధీన రేఖను అతిక్రమించి, పరిస్థితులలో ఉద్రిక్తత రెచ్చగొట్టడానికి ఇండియా నిరంతరం ప్రయత్నిస్తూనే వున్నదని, చైనా నిందవేసింది. ఆగస్టు 10వ తేదీన ఇద్దరు భారత సైనికులు, ప్రత్యక్ష అధీన రేఖనుదాటి, తమ ప్రాంతంలోనికి ప్రవేశించారని చైనా, పేర్కొన్నది.

ఆగస్టు 29వ తేదీన భారత విమానమొకటి టిబెట్టు ప్రాంతంమీదుగా విహరించినదని, ప్రత్యక్షఅధీన రేఖకు 100కిలోమీటర్లదూరంలోనికి దూసుకువచ్చిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

సుప్రీం కోర్టులో శ్రీ రాంప్యారా పిటీషన్

తనపై హత్యాప్రయత్నం కేసును రాష్ట్రం వెలుపలి కోర్టుకు బదిలీ చేయమని కోరుతూ

న్యూఢిల్లీ, ఆగస్టు 30:—పంజాబ్ శాసన సభ్యుడు శ్రీ రామ్‌ప్యారాపై జరిగిన హత్యానేరంవిచారణకు కర్నాల్ నగరకోర్టునుంచి,రాష్ట్ర వెలుపలగల మరొక కోర్టుకు బదిలీచేయమని కోరుతూ శ్రీ రామ్‌ప్యారా నిన్న సుప్రీంకోర్టులో ఒక పిటీషన్‌ను దాఖలు చేశారు.

శ్రీ రామ్‌ప్యారాపై హత్యాప్రయత్నం జరిపారనే ఆరోపణపై ఈ కేసులో హుకుంచంద్, 'కుకి', తార్‌లోక్‌సింగ్, సాంతా అనే వారిపై విచారణ జరుగుతున్నది.

గ్రంథప్రచురణ ప్రాజెక్టు

ప్రపంచ విజ్ఞానసంస్థ ప్రాంతీయ సంఘం సభ ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 29:—గ్రంథప్రచురణ ప్రాజెక్టువిషయాలకు సంబంధించిన, ప్రపంచ విజ్ఞానసంస్థ ప్రాంతీయ సమన్వయసంఘం తొలి సమావేశం నేడు ఇక్కడ విజ్ఞాన్‌భవన్‌లో ప్రారంభమైంది.

కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ (శ్రీమతి) టి. ఎస్. సౌందరం రామచంద్రన్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. ఆఫ్ఘనిస్తాన్, బర్మా, సింహళం, ఇండియా, నేపాల్, పాకిస్తాన్, థాయ్‌లెండ్ దేశాలలో గ్రంథప్రచురణకు సంబంధించిన సమస్యలన్నీ ఒక మాదిరే ఉంటాయని ఆమె చెప్పారు.

ఈ సమావేశం నాలుగు రోజులపాటు జరుగుతుంది.

దక్షిణ ఆసియాలో అక్షరాస్యుల సంఖ్య పెరుగుతున్నదనీ, ఈ సందర్భంగా ఇంకాఎంతో చేయవలసి ఉన్నదనీ ఆమె చెప్పారు.

నేపాల్, పాకిస్తాన్, థాయ్‌లెండ్, ఇరాన్, బర్మా, ఆఫ్ఘనిస్తాన్, సింహళం ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయారు.

1956లో ఈ ప్రాజెక్టు ప్రారంభమైనదనీ, ఇప్పుడీ సంస్థ రచన, ముద్రణ, ప్రచురణ, అమ్మకం మొదలగు వాటిని సమన్వయించి అభివృద్ధి చేయడానికి బృహత్ కార్యక్రమం రూపొందించబడినదని ఆమె తెలియజేశారు.

మున్నంవారిపాలెం హత్యకేసు

ముద్దాయిలను సెషన్సుకుపంపుతూ మేజిస్ట్రేటు తీర్పు

బాపట్ల, ఆగస్టు 29:— బాపట్ల జుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ జె. భీమారావు, మున్నంవారి పాలెం వాస్తవ్యుడు కె.సుబ్బారెడ్డి హత్యకేసులో ముద్దాయిలు యం. పోలిరెడ్డి, మరియిద్దరిని, గుంటూరుజిల్లా సెషన్సు కోర్టులో విచారణకు పంపారు. ఆకేసులో ప్రత్యక్షసాక్షులు యిద్దరు విచారింపబడ్డారు.

ముద్దాయిలు పోలిరెడ్డి మరియిద్దరు బాపట్ల శివారు మున్నంవారి పాలెంలో కె. సుబ్బారెడ్డిని కర్రలతో కొట్టారని, దానివల్ల బలవత్తరమైన గాయాలు తగిలినవని ఆకొట్టడం 1963 మే 1వ తేదీని జరుగగా ఆదెబ్బలవల్ల సుబ్బారెడ్డి జూన్ 2వ తేదీని మరణించాడని ప్రాసిక్యూషను కేసు పెట్టారు. (మ.వి)

ప్రజల ఆర్థికస్థాయి పెంచడానికిప్రయత్నం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 30:— గత పన్నెండు ఏళ్లనుంచి ప్లానింగ్ సంతృప్తికరంగా కొనసాగినదని, ప్రజల ఉజ్వల భవిష్యత్‌కై పునాదులు వేయబడినవని, కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ నందా, పార్లమెంటు సలహాసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ప్రజల జీవన ప్రమాణాన్ని కొనుగోలు శక్తిని పెంచడానికి, ఉన్నత జీవిత స్థాయిని చేకూర్చడానికి, ఆర్థిక సమాన స్వాతంత్ర్యాన్ని సాధించడానికి పదేళ్లకాలం పట్టవచ్చునని ఆయన అన్నారు. ఇతర ఆసియా దేశాలకంటె మన దేశంలో ఆర్థిక పురోగతి మందంగానే వున్నదని కొందరు సభ్యులు పేర్కొన్నారు. దీనికి కారణం మిగిలిన ఆసియా దేశాలకు ఇండియాకంటె ఎక్కువ విదేశ సహాయం అందినదని, జనాభా పెరుగుదల మున్నగునవి కూడా మనకు హెచ్చు అని ఆయన సమాధాన మిచ్చారు.

నేపాలీ చిత్రకళ, పురావస్తు ప్రదర్శన

రాష్ట్రపతి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు30:—నేపాలీ చిత్రకళ చేతి పనుల ప్రదర్శనను నిన్నసాయంకాలంఆజాద్ భవన్‌లో రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ సూచనగా ఆయన ఒకజ్యోతిని వెలిగించారు.

నేపాల్ రాజ దంపతులు కూడా ఈ ఉత్సవానికి హాజరైనారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ "ఒకజాతి ప్రజల జీవితాన్నిగురించి తెలుసుకోడానికిగానువారి కళాసంస్కృతి, పురావస్తు సంపదలను గురించి తెలుసుకోవడం ఉత్తమ మార్గమని" రాష్ట్రపతి అన్నారు. ఈ ప్రదర్శన చిన్నదైనప్పటికీ నేపాల్ ప్రజల జీవనవిధానాన్ని చక్కగా ప్రతిబింపజేస్తున్నదని రాష్ట్రపతి ప్రశంసించారు.

ఇలాంటి ప్రదర్శనలు ఇరు దేశాలమధ్యగల స్నేహాన్ని మరింత బలపర్చగలవని నేపాల్‌రాజు మహేంద్ర అన్నారు.

అంతకుముందు సాంస్కృతిక సంబంధాలభారతీయసమితి అధ్యక్షుడు హుమయూన్‌కబీర్ స్వాగతం చెప్పారు.

ఆ తర్వాత రాష్ట్రపతి నేపాల్ రాజదంపతులతో కలసి ప్రదర్శనను తిలకించారు.

నేపాల్ రాజదంపతులు భారతదేశంలో పర్యటిస్తున్న సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. దేశంలో 15 రోజులపాటు పర్యటించేందుకు 4గురునేపాల్ చిత్రకారులను సంస్కృతి సంబంధాల భారతీయ సమితి ఆహ్వానించింది.

ఇజ్రాయలీ, సిరియా ఫిర్యాదులు

భద్రతాసంఘం సమావేశంలో తిరిగి చర్చ

మిత్రరాజ్య సమితి, న్యూయార్క్, ఆగస్టు 29:— ఇజ్రాయల్, సిరియాలు తమ సరిహద్దులపై దురాక్రమణ జరిగిందంటూ ఒకదానిపై ఒకటి చేసుకొన్న ఫిర్యాదులపై భద్రతాసంఘం నిన్న చర్చను పునః ప్రారంభించింది.

గతవారంలో ఉభయ పక్షాలు అంగీకరించిన యుద్ధవిరమణ మన్నించబడుతున్నదని సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ ఉథాంట్ భద్రతా సంఘానికి తెలియజేశారు.

సమితి పరిశీలకుల జట్టు చేసిన దర్యాప్తులో నిస్సైన్య మండలంలో ఏపక్షం సైన్యాలను కేంద్రీకరించలేదనే తేటపడిందని ఆయనఅన్నారు.

అల్మగర్ సెటిల్మెంటు వద్ద ఆగస్టు 10 వ తేదీని ఇద్దరు ఇజ్రాయలీ సైనికులు చంపివేయబడ్డారని ఇదే రెండు దేశాలమధ్య సంఘర్షణకు దారితీసిందనీ , ఈ సంఘటనను నిరసించాలనీ అమెరికన్ ప్రతినిధి శ్రీ ఆడ్లాయ్ స్టీవెన్‌సన్ అన్నారు.

సైగాన్‌నుంచి కొన్ని సేనల ఉపసంహరణ

ఉద్రిక్తత సడలించేనిమిత్తం

సైగాన్, ఆగస్టు 28:— సైనిక శాసనాన్ని అమలు జరపడం నిమిత్తం సైగాన్‌కు గొనిరాబడిన కొన్ని సైన్యాలు రాజధాని నుంచి ఉపసంహరించబడుతున్నాయి. సైగాన్‌లో ఉద్రిక్తత సడలించడంకోసమే ఈ చర్య తీసుకొనబడినట్లు కనిపిస్తున్నది. సైనికులు సైగాన్ శివార్లకు చేరువగా ఆట్టేపెట్ట బడుతున్నారు.

ఎడింబరోలో ప్రాక్పశ్చిమ సంగీత సమ్మేళనం

ఎడింబరో, ఆగస్టు 29:— ఎడింబరోలో సంగీత ఉత్సవాల సందర్భంగా మంగళవారంనాటి రాత్రి ప్రాక్పశ్చిమ సమ్మిళిత సంగీత కార్యక్రమం ఒకటి వైభవోపేతంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో భారతసంగీతవిద్వాంసులు రవిశంకర్, అలీ అక్బర్‌ఖాన్‌లు పాశ్చాత్యకళాకారులు యహూది మెనుహిన్, జార్జ్‌మాల్కోక్‌లు పాల్గొన్నారు.

పద్దెనిమిదవశతాబ్దపు సెయింట్ కట్బర్ట్సుచర్చిలో రెండుగంటలపాటు జరిగిన ఈ కార్యక్రమానికి విశేషంగా ప్రేక్షకులు విచ్చేశారు. కార్యక్రమంలో ఒక హిందువు, ఒక ముసల్మాను, ఒకక్రైస్తవుడు, ఒకయూదు పాల్గొనడం ఎంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది.

రవిశంకర్ హిందూస్తానీ 'శుద్ధకల్యాణి' రాగంతో అమోఘంగా సితారువాయించి శ్రోతలను ముగ్ధులను కావించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన శ్రోతలు ఆనందపరవశులైనారు.

సారవాక్‌లో చైనీస్ ప్రదర్శకుల పైకాల్పులు

సమితి పరిశీలకులు వచ్చినప్పుడు అల్లరులు జరిపిన సందర్భంలో

సిబూసారవాక్, ఆగస్టు 29:—

మలేసియా ఫెడరేషన్ నిర్మాణంపట్ల ప్రజాభిప్రాయసేకరణకు మిత్రరాజ్యసమితి పరిశీలకుల బృందం నేడు యిక్కడకువచ్చిన సమయంలో చైనీస్ యువకులు అల్లరులు చేయకుండా వారించడానికై పోలీసులు కాల్పులు జరిపారు, లాఠీలను బాష్పవాయు ప్రయోగించారు కూడా.

ఒక పోలీసు తీవ్రంగా గాయపడ్డాడనీ, ఆరుగురు స్వల్పంగా గాయపడ్డారనీ, పదిమంది ప్రదర్శకులు స్వల్పంగా గాయపడ్డారనీ, ఒక పోలీసు ప్రతినిధి నేటరాత్రి అన్నారు.

మధ్యాహ్నం అల్లరులు జరిగిన తరువాత రెండు గంటలకు మరి ప్రశాంతంగా ఉన్నది. అయితే కోపావేశ వివశులైన చైనీస్ యువకులు, యువతులు వీధులలోను, హోటళ్ళవద్ద గుంపులు గుంపులుగా గుమికూడుతూ వచ్చారు. పోలీసులు, సైనికులు పట్టణం చుట్టూ పెక్కు స్థానాల వద్ద గస్తీ ఉన్నారు.

విమానాశ్రయం నుండి వున్న రోడ్డునుంచి ప్రదర్శకులను ఖాళీ చేయించడంకోసం బాష్పవాయువు ప్రయోగించిన పోలీసులు. ఆ తర్వాత మిత్రరాజ్యసమితి పరిశీలకుల బృందం వున్న హోటలు వెలుపల జరిగిన ప్రదర్శనలో జోక్యం పెట్టుకోలేదు. మిరీలో ఉన్న బ్రిటిష్ సైనికులు కూడా జోక్యం పెట్టుకోలేదు.

మిత్రరాజ్యసమితి పరిశీలకుల బృందం సిబూనుంచి యిక్కడకు విమానంలో వచ్చింది. సిబూలో ఈ బృందం ఒక పాఠశాలభవనంలో ప్రజల అభిప్రాయాలను వింటూవుండగా, ప్రదర్శకులు మంగళవారంనాడు రాళ్ళు రువ్వారు.

ప్రదర్శకులకు సిబూలో వలెనే ముఖ్యంగా పోలీసులపైనే కోపంగా ఉన్నట్లు తోచింది. ఈ పోలీసులలో పెక్కుమంది మలేలు.

ఉత్తర మలయాలోని అలార్‌స్టార్ వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మలయా ప్రధాని శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్ ఒక పత్రికా ప్రతినిధితో ప్రసంగిస్తూ, ఉత్తర బోర్నియోకు పరిశీలకులను పంపకుండా ఉండడానికి ఇండోనేసియా నిర్ణయించుకోవడంపట్ల హర్షం వెలిబుచ్చారు. ఫిలిప్పైన్స్ కూడా అదేవిధంగా నిర్ణయించుకోగలదనే ఆశిస్తున్నా నన్నారు.

జకార్తాలో ఇండోనేసియన్ విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియోకు నేడు ఒక ప్రకటన చేస్తూ, ఉత్తర బోర్నియోకు ఇండోనేసియా పరిశీలకులను పంపే అవకాశాలు చాలా తక్కువ అన్నారు.

[illegible] పంపకుండా ఉండటం విషయమై, ఫిలిప్పైన్స్ తీవ్రంగా ఆలోచిస్తున్నదని మనీలాలోని ఒక విదేశాంగశాఖ ఉద్యోగి అన్నారు.

బ్రునైసుల్తాన్ అజమాయిషీలో మూడు బోర్నియో ప్రాంతాలను ఏకం చెయ్యాలని కొందరు కెడయన్‌లు (మలే జాతికి చెందిన సారవాక్ ప్రజలు) సమితి పరిశీలకులతో చెప్పారు.

అమెరికన్ నీగ్రోల పౌరహక్కుల బిల్లు

కాంగ్రెస్ ఉపసంఘం పరిశీలనలో విలంబన

వాషింగ్టన్, ఆగస్టు 29:— రెండు లక్షల మంది నీగ్రోలు,శ్వేత జాతీయులు నిన్నస్వాతంత్ర్య యాత్ర జరిపిన సందర్భంలో పౌర హక్కులకై చేసిన నినాదాలను మొత్తంమీద అమెరికా ఆమోదించినమాట నిజమే అయినప్పటికీ కాంగ్రెస్ ఈ నినాదాలను గమనించి తగు చర్య తీసుకొనగలదా అనే పెక్కుమంది ప్రశ్నిస్తున్నారు.

రెండుకోట్లమంది నీగ్రోల ఉద్యమానికి నిన్నటి ప్రదర్శన నాంది పలికిందన్న ప్రెసిడెంట్ కెన్నెడీ అభిప్రాయంతో తాము ఏకీభవిస్తున్నట్లు పెక్కు పత్రికలు సంపాదకీయాలు వ్రాసినవి. అయితే స్వాతంత్ర్య యాత్ర జరిపించిన నాయకులు రెవరెండ్ మార్టిన్ లూథర్ కింగ్, శ్రీ ఫిలిప్ రాండాల్ఫ్‌లతో, శ్రీ కెన్నెడీ ఇతరనాయకులతోను చెప్పినట్లు పౌరహక్కుల బిల్లును కాంగ్రెస్ ఆమోదించాలంటే ఉభయ పక్షాలు కూడా ఎక్కువగా సమర్థించవలసి వుంటుంది.

పౌర హక్కుల చట్టాన్ని కాంగ్రెస్ త్వరగా పరిశీలించే సూచనలు కనిపించవు. ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రతిపాదించిన బిల్లును ప్రతినిధుల సభకు చెందిన న్యాయసమస్యల ఉపసంఘం పరిశీలించడానికి 10 రోజుల విలంబన జరుగుతుందని ప్రకటించబడింది.

అబ్రహాం లింకన్ స్మారక విగ్రహం వద్ద జరిగిన నిన్నటి స్వాతంత్ర్య యాత్ర బిల్లు ఆమోదానికి దోహద మీయగలదని ఆ ఉపసంఘం అధ్యక్షుడు శ్రీ ఇమ్మాన్యుయెల్ సెల్లర్ అన్నారు.

అయితే పెక్కుమంది సభ్యులు విశ్రాంతిపై సెలవుమీద వెడుతున్నందున సెప్టెంబర్ తొమ్మిదవ తేదీవరకు తమ కార్యక్రమాన్ని నిలుపవలసి వచ్చిందని కూడా ఆయన అన్నారు.

"నిన్నటి యాత్ర ప్రభావం పౌరహక్కుల సమరంపై ఎక్కువగా ప్రసరించగలదు" అని శ్రీ రాండాల్ఫ్ అన్నారు.

'అమెరికన్ సమాజంలోని లోపాలను యీ ప్రదర్శన బయట పెట్టింది. రెండుకోట్లమంది అమెరికన్ నీగ్రోలు ఏవిధంగా అణచివేయ బడుతున్నదీ నిరూపించింది' అని మాస్కోనుంచి రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

హారిమన్‌తో శ్రీ ఆర్. కె. నెహ్రూ భేటీ

వాషింగ్టన్, ఆగస్టు30:— అమెరికాలోని ఇండియా రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ, నిన్నమధ్యాహ్నం అమెరికా విదేశాంగశాఖమంత్రి హారిమన్‌తో ప్రపంచ పరిస్థితులను, ముఖ్యంగా ఆగ్నేయ ఆసియా పరిస్థితి గురించి చర్చించారు.

'నా రాజీనామావల్ల రాష్ట్ర పరిపాలనలో మార్పు ఉండబోదు'

కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ స్పష్టీకరణ

జమ్మూ, ఆగస్టు 30:—తాను ప్రధానిపదవికి రాజీనామా ఇచ్చినంతమాత్రాన రాష్ట్ర పరిపాలనలో ఎట్టి మార్పు రాబోదని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాంమహమ్మద్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ బక్షీ, తమతరవాత ఎవరు ప్రధాని అయినప్పటికీ, ప్రజలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు ప్రసాదించి, ప్రతి క్లిష్ట సమయంలోను, గడ్డు రోజులలోను తమకు మార్గదర్శకంగాఉన్న జాతీయ మహాసభ విధానాలనే అనుసరించగలరని స్పష్టం చేశారు.

"భూమి, రవాణా, విద్యావిధానాలకు సంబంధించినంతవరకూ ఏమాత్రం మార్పులు ఆవేవీ ఉండవు. ఏమైనా దోషాలు ఉన్నట్లయితే వాటిని మాత్రం తొలగించడం జరుగుతుంది. నా తరవాత ఎవరు ప్రధాని అయినప్పటికీ ఆయన, జాతీయ మహాసభ విధానాలను తూ. చ. తప్పక పాటించనట్లయితే అయిదు రోజులు కూడా ఆయన పదవిలో ఉండరు" అని శ్రీ బక్షీ విపులీకరించారు.

జాతీయమహాసభ అత్యున్నతసంస్థఅనీ, తమ తరవాత వచ్చే వారు ఆ సంస్థకు తలఒగ్గి దాని అడుగు జాడలలో నడవ వలసివున్నదని ఆయన అన్నారు.

గత పదేండ్లలోను రాష్ట్రం అన్ని విధాల పురోగమించిందని, ప్రజలు ఏమతానికిలేక సంప్రదాయానికిచెందినవారైనాసరే సుఖంగా జీవిస్తున్నారని ఇందుకు జాతీయ మహాసభ యే కారణమని ఆయన పేర్కొన్నారు.

తమ తరవాత వచ్చేవారు ఏమాత్రం అసమర్థతతో వ్యవహరించినా, జాతీయ మహాసభ విధానాలఅనుసరించకపోయినా,సంస్థకుసంబంధించిన సంఘర్షణలకు కారకులైనా తిరిగి రాష్ట్ర పరిపాలనా బాధ్యతను తామే స్వీకరించగలమనిసభికుల హర్షధ్వానాలమధ్య శ్రీ బక్షీ తెలియజేశారు.

భారతీయ సరుకుల అమ్మకంచట్టం (సవరణ) బిలు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు30:— భారతీయ సరుకుల అమ్మకంచట్టం (1930)సవరణకై ఉద్దేశించిన ఒక బిల్లును నిన్న లోక్ సభ ఆమోదించింది.

ఈ బిల్లును రాజ్య సభ ఇదివరకే ఆమోదించింది.

లా కమిషన్ ఎనిమిదవ నివేదిక ప్రకారం 'సరుకులు'అన్న పదంలో విద్యుచ్ఛక్తి, నీరు, సహజవాయువు—వీటినిచేర్చరాదని బిల్లు పేర్కొన్నది.

బిల్లుపై జరిగిన సంగ్రహ చర్చలో సభ్యులు మొత్తంమీద బిల్లును హర్షించారు.

బిల్లు ఉద్దేశాలను న్యాయశాఖ మంత్రి శ్రీ అశోకసేన్ వివరించారు.

నేపాల్ రాజదంపతులకు విందు

న్యూ ఢిల్లీ, ఆగస్టు 30:— నేపాల్ రాజదంపతుల గౌరవార్థం నేపాల్ రాయబార కార్యాలయంలో విందు జరిగింది. విందుకు ప్రధాని నెహ్రూ, హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, రక్షణమంత్రి శ్రీ చవన్, నేపాల్‌లోని ఇండియా రాయబారి శ్రీ హరీశ్వర్ దయాళ్, శ్రీమతి ఇందిరాగాంధి హాజరయారు.

నిన్న రాజభవన్‌లో రాజా మహేంద్రకు ఇండియాలో తయారైన సైకిల్ బహూకరించబడింది.

తపతినదిలో నీటిమట్టం పెరుగుదల

సూరత్, ఆగస్టు 30 :— నిన్నటిరోజున సూరత్ వద్ద తపతి నదిలో నీటిమట్టం పెరుగుతూనే ఉన్నది. ఉదయం 10—30 గంటలకు 82.5 అడుగులు వున్నది. ఇంకా రెండున్నర అడుగులు పెరిగితే ప్రమాదస్థితిఏర్పడుతుంది.

నిన్న ఉదయం మండి సాయంత్రం లోపున నదిలో నీటిమట్టం మూడు అడుగులు పెరిగింది.

ఈ నీటిమట్టం 856 అడుగులకు పెరిగితే నదిమీదగల 'హోప్' వంతెనమీద రాకపోకలను నిలిపివేస్తారు.

ఇక్కడకు 65 కిలోమీటర్ల ఎగువన కక్రాపార్ ఆనకట వద్ద నీటిమట్టం నిన్న 162.5 అడుగులకు పెరిగింది.

ఇది ఇట్లా వుండగా, 340 మైళ్ళ ఎగువన భుసావల్‌వద్ద తపతి నదిలో నీటిమట్టం తగ్గుతున్నదనీ, వర్షాలు ఆగిపోయినాయనీ వర్తమానం అందింది.

సమితి కమిటీ సమావేశంలో దక్షిణ ఆఫ్రికా ప్రతినిధులు

రోమ్, ఆగస్టు 30:—సమావేశంలోపాల్గొనరాదని, సమితి సాధారణ సమావేశం నిర్దేశించినప్పటికీ, దక్షిణాఫ్రికా ప్రభుత్వ ప్రతినిధులు నిన్న సమితికి చెందిన యాంత్రికుల సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో దక్షిణాఫ్రికా ప్రతినిధులు ప్రసంగిస్తున్నప్పుడు ఆఫ్రికా దేశాల ప్రతినిధులు నిరసనసూచకంగాబల్లలు గుద్దుతూ, ఉపన్యాసాలకు అడ్డు తగిలారు.

'పది సంవత్సరాలవరకూ బ్యాంకుల రికార్డులు జాగ్రత్త పరచాలి'

రాజ్యసభలో ఆర్థికమంత్రి వివరణ

న్యూ ఢిల్లీ, ఆగస్టు 29:— బొంబాయిలోని ఒక షెడ్యూల్డు బ్యాంకు 1961, 1962 సంవత్సరంలో రికార్డులను నిర్మూలన చేసినట్లు బొంబాయి సంస్థ ఒకటి ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిందని నిన్న రాజ్యసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయ్, శ్రీ దయాభాయ్ పటేల్‌కు తెలియజేశారు.

ఆ బ్యాంకుపై చర్య తీసుకోవడానికి వీలులేకపోయిందనీ, ఆ బ్యాంకుకు కొన్ని రికార్డులను నిర్మూలన చేయడానికి అనుమతి ఇవ్వబడిందనీ శ్రీ దేశాయ్ చెప్పారు.

ఇక మీదట వర్తమాన సంవత్సరానికి పది సంవత్సరాల వెనుక రికార్డులను నిర్మూలించ కూడదని షెడ్యూల్ బ్యాంకులకు, రిజర్వుబ్యాంకు సూచనలను పంపినదని కూడా శ్రీ మురార్జీ దేశాయ్ తెలియజేశారు.

ఇండియన్ పోస్ట్సు అండ్ టెలిగ్రాఫ్సు డిపార్టుమెంటు

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లా

ఇంజనీరింగ్ సూపర్‌వైజర్లు, రిపీటర్ స్టేషన్ అసిస్టెంట్ల రిక్రూట్‌మెంటు

హైదరాబాద్ టెలిఫోన్ జిల్లాలో (1) ఇంజనీరింగ్ సూపర్‌వైజర్లు, (2) రిపీటర్ స్టేషన్ అసిస్టెంట్ల కేడర్లకు వరుసను రు. 180—10—290—ఇబి—15—380, రు. 150—5—160—8—240—ఇబి—8—280—10—300 స్కేళ్ళు ఆ పైన మామూలు అలవెన్సులతో రిక్రూట్‌మెంటుకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. అర్హతలు : అభ్యర్థులు ఒక పరిగణింపబడిన యూనివర్శిటీలో ఇంటర్మీడియేట్ పరీక్ష లేక తత్సమానమైన పరీక్ష, లేదా ఒక పరిగణింపబడిన యూనివర్శిటీయొక్క మూడు సంవత్సరముల డిగ్రీ కోర్సు యొక్క మొదటి సంవత్సరపు మాథెమాటిక్స్, ఫిజిక్స్ ఆప్షనల్ సబ్జెక్టులుగ, ఈ సబ్జెక్టులలో 40% తక్కువగాని మార్కులతో, లేదా ఫిజిక్స్, మాథెమాటిక్స్ సబ్జెక్టులుగ ఢిల్లీ యూనివర్శిటీ ప్రీ—ఇంజనీరింగ్ పరీక్ష, లేదా ఇంజనీరింగ్ డిప్లమాలలో ఒకటి, లేదా దరఖాస్తులతో పంపబడు ఇన్‌స్ట్రక్షన్లలో వివరింపబడిన పరిగణింపబడిన యూనివర్శిటీలచే ఇవ్వబడు డిప్లమాలలో ఒకటి ప్యాసయియుండవలెను.

3. వయసు : వయసు 1—1—1963 నాడు 18 (పదునెనిమిది) సంవత్సరములకు తక్కువగాకుండును, 24 (ఇరువదినాలుగు) సంవత్సరములకు పైబడకుండును ఉండవలెను. అనగా అభ్యర్థులు 1—1—1945, 2—1—1939 (రెండు దినములు చేర్చుకు) మధ్య జన్మించియుండవలెను. ఎగువ వయోపరిమితి షెడ్యూల్డ్ కులముల, తెగల అభ్యర్థుల విషయమున అయిదు సంవత్సరముల వరకు సడలింపబడవచ్చును. ఎగువ వయోపరిమితి అభ్యర్థులకు ఇన్‌స్ట్రక్షన్లలో ఎగువవయోపరిమితి అభ్యర్థులకు ఇన్‌స్ట్రక్షన్లలో వివరించబడిన కొన్ని తరగతుల వారికి కూడ సడలింపబడ వచ్చును.

4. సెలెక్షను : అర్హులైన అభ్యర్థులు, షెడ్యూల్డు కులములకు, తెగలకు రిజర్వేషనుకు లోబడి, ఇంటర్మీడియేట్ లేక దానికి సమానమైన పరీక్షలో పొందిన మార్కులు, అపైన హెచ్చు విద్యాయోగ్యతలు, క్రీడలకు బోనస్ మార్కులు ఆధారముగ ప్రతిభ క్రమమున సెలెక్టు చేయబడెదరు.

5. ట్రెయినింగు : సెలెక్టు చేయబడిన అభ్యర్థులకు ఒక సంవత్సర కాలము ట్రెయినింగు ఇవ్వబడును.

6. ఖాళీల సంఖ్య : ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ల ఖాళీల సంఖ్య సుమారు 9. ఇందు షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు రెండు (2) ఉద్యోగములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రెండు (2) ఉద్యోగములు రిజర్వు చేయబడి యున్నవి. రిపీటర్ స్టేషన్ అసిస్టెంట్ల ఖాళీల సంఖ్య సుమారు 15. ఇందు 3 ఉద్యోగములు షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు, 2 ఉద్యోగములు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి. ఖాళీల సంఖ్య మారవచ్చును.

7. అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారములలో దరఖాస్తు చేయవలెను. ఈ ఫారములు క్రాస్ చెయ్యబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేక పోస్టాపీసులచే జారీ చెయ్యబడు నగదు రశీదు రూపేణా రు. 0—50 న.పై. చెల్లించి హైదరాబాద్—29, టెలిఫోన్స్, డిస్ట్రిక్టు మేనేజరుగారి ఆఫీసునుండి పొందవచ్చును. ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలలో రిజిస్టరు చేసికొన్న అభ్యర్థులు అట్టి ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిలనుంచి కూడ ఉచితముగ పొందవచ్చును.పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములను కావలసిన డాక్యుమెంట్లు చేర్చి సరాసరిగాని, ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజిద్వారాగాని హైదరాబాద్—29, టెలిఫోన్స్, డిస్ట్రిక్టు మేనేజరుగారి ఆఫీసుకు 30—9—1963 నాటి కితప్పక చేరునట్లు పంపవలెను. గవర్నమెంటు సర్వీసులో ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను సక్రమ మార్గమున పంపవలెను. లోపములుగల దరఖాస్తులు, చేరవలసిన తేదీ తరువాత చేరిన దరఖాస్తులు నిరాకరించబడును. DA-XVII(340)63

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

ప్రముఖ చిత్రకారులచే డిజైను చేయబడిన 1964 ఆఫ్‌సెట్‌క్యాలెండర్లు కన్వాస్‌చేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. మంచి కమిషను. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి.

Sri Ambal Offset Printers,
Post Box No. 85, Sivakasi.

వ్యాపారము

అనంతపురంజిల్లా (ఆంధ్రప్రదేశ్‌లో) ఫ్యాక్టరీ [illegible] బాయి పరము అనుభవము కలవారివద్దనుండి కొత్త అభ్యుదయకరమైన పరిశ్రమను ప్రారంభించుటకు దరఖాస్తులు కోరుచున్నది. వివరములు సంగ్రహముగా వివరించుచు. బాక్సునెం.278 కేరాఫ్ ఆంధ్రపత్రిక,మద్రాసు 2 కు వ్రాయండి.

వేలం అమ్మకం

పెద్దమొత్తం ఇత్తడి బార్సు, మరియు ఖద్దీ సొగక్కొట్టబడిన అతుకులేని ఇత్తడి ట్యూబులు, ఇత్తడి స్టెయిన్‌లెస్‌స్టీల్ మరియు జి. ఐ. పైప్‌లు, పి. వి. సి. హోస్, ఎం. ఎస్. హెక్సాగన్‌లు, చానెల్‌లు, రవుండ్లు, తీగెక్లిప్పులు, వివిధసైజుల తోలు,పీచు వాసర్లు వగైరా. లఘుపరిశ్రమలలో ఉత్పత్తికి ఉత్తమంగా ఉపయోగపడగలవి. కాడువెట్టి (పూనమల్లి దగ్గర) లోని మెస్సర్స్ పి వాలెస్ అండ్ కం. లిమిటెడ్ వారి ప్రేయర్ ఫ్యాక్టరీ ఆవరణలో 1963, సెప్టెంబరు 12, గురువారం ఉ. 10—30 గం. లకు ప్రారంభము. 11—9—63 బుధవారంనాడు చూచుకొనవచ్చును. ఇతర వివరములు వేలందార్లు, జక్రియ సన్స్ (ప్రైవేట్) లిమిటెడ్, నం. 150—బిమ్మపుంట్ రోడ్డు, మద్రాసు 2 నుంచి పొందవచ్చును. ఫోన్ : 86747.

నోటీసు

ఇందుమూలమున తెలియపరచున దేమనగా 1956 కంపెనీస్ ఆక్టు 25 సెక్షను ప్రకారం, 'లిమిటెడ్' అనే మాటగాని 'ప్రైవేట్‌లిమిటెడ్' అనే మాటలుగాని చేర్చకుండా, పరిమితమైన లయబిలిటీతో, కంపెనీగా, గుంటూరు చిల్లీస్ మర్చంట్సు అసోసియేషన్ అనుపేరుతో నిర్మాణము కానున్న సంస్థను రిజిస్టరు చేయవలసిందిగా కోరుతూ లైసెన్సు నిమిత్తం, భారత ప్రభుత్వమునకు, ఒక దరఖాస్తు పెట్టుకొనబడినది.

2. కంపెనీ ప్రధానోద్దేశ్యము లివి :

(1) దేశంలో సామాన్యంగా వాణిజ్యం, పరిశ్రమ, వ్యాపారమును స్థాపించి, అభివృద్ధిపరిచి, పోషించుట, ముఖ్యంగా మెరపకాయల పరిశ్రమ, వాణిజ్యం, వ్యాపారమును స్థాపించి, అభివృద్ధి పరచి, పోషించుట.

(2) అట్టి పరిశ్రమ, వాణిజ్యం, వ్యాపారముకు సంబంధించిన అన్నిసమస్యలను పరిశీలించుట.

(3) మెరపకాయ వర్తకుల సమర్థత, నిజాయితీ పెంపొందించుట వగైరా.

3. ఇందుమూలమున తెలియపరచున దేమనగా, ఏ వ్యక్తిగాని, ఫరంగాని, కంపెనీగాని, కార్పొరేషన్‌గాని, ఈ దరఖాస్తుకు ఆక్షేపణ తెలుపగోరినచో, అట్టి ఆక్షేపణలు కేంద్ర ప్రభుత్వమునకు, ఈ నోటీసు ప్రచురణతేదీ మొదలు ముప్పయి రోజులలోపల, న్యూఢిల్లీ, రిజర్వు బ్యాంక్ బిల్డింగ్సు, డిపార్టుమెంట్ ఆఫ్ కంపెనీ లా అడ్మినిస్ట్రేషన్,పరిశ్రమలమంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, సెక్రటరీ అండ్రెసుకు వ్రాతమూలకంగా తెలియపరుచుకోవలెను.

ఈ 1963 ఆగస్టు 17 వ తేది.

(సం) ఎం. రామయ్య.

అమ్మకము

ముర్రాజాతి దున్నపోతు అమ్మకానికి ఉంది. ఖరీదు రు. 400/— వివరములకు :

మండవ వీరరాఘవయ్య, సన్ ఆఫ్ వాగయ్య, (మొవ్వ పోస్టు, దివితాలూకా), కృష్ణాజిల్లా.

నోటీసు

విశాఖపట్నంజిల్లా జడ్జి అండ్ ఎస్టేట్ ఎబాలిషన్ ట్రిబ్యునల్‌వారి కోర్టులో

ఓ. ఓ. పి. 52/1963

పిటీషనర్లు : దవళ రామకృష్ణ వగైరాలు.

రెస్పాండెంట్లు : పూసుగంటి అప్పల నరసింహం వగైరాలు.

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం తాలూకా, సిరిపురం అగ్రహారంకు సంబంధించిన యినాం రింబర్సుమెంట్ కంపెన్సేషన్ల డిపాజిటుగా యున్న మొత్తంలోనుండి పిటీషనర్లకు రావలసిన వాటాలు క్లయింపుచేస్తూ, పిటీషనర్లు పై నంబరు పిటీషను దాఖలుచేసి యున్నారు. సదరు పిటీషనుకు ఎవరైనా అభ్యంతరము పెట్ట దలచినచో పై కోర్టువారి యెదుట తే. 3—9—1963 దీని పగలు 10—30 గంటలకు హాజరై అభ్యంతరములు తెలుపుకోవలెను.

యినుగంటి నరసింహమూర్తిపంతులు, పిటీషనర్ల తరఫు అడ్వకేటు.

విజయనగరం, తే. 24—8—1963

వేలం నోటీసు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫయిలు ఓ. పి. 417/53లో కంపెనీ అప్లికేషన్ నెం.68/63 రు లో ది 19—7—1963 న జారీ కాబడిన ఉత్తరువుల ప్రకారం నన్ను కమీషనరుగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను బహిరంగ వేలంలో అమ్మవలసినదిగా హైకోర్టు వారిచే నియమితుడనైనాను. కావున, సదరు ఆస్తులను ది. 25 సెప్టెంబరు 1963 ఉదయం 8 గంటలు లగాయితు సాయంత్రం 5 గంటల వరకు నా యింటివద్దను అనగా, బందరు, రాజుపేటలో మునిసిపల్ డోరు నెం. 4/19 రు సాదక్‌రోడ్డు ప్రక్కన వున్న నా యింటివద్దను నాచే వేలం వేయబడును. పాట పాడదలచినవారు కమీషనరు గారి అనుమతి పొంది ఆస్తులను పాటతేదీలోగా పరిశీలించుకొనవచ్చును. పాట షరతులు పాటకాలమందు తెలియపరచబడును. క్రయమునకు చూపబడ్డ ఆస్తులమీద ఏవైనా యిన్‌కంబ్రెన్సులు ఉన్నయెడల అవి పాటదారే చెల్లించుకోవలెను.

వేలం కాబడు ఆస్తుల వివరం :

1 వ అయిటం : కృష్ణా డి. బందరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా బందరు గ్రామంలో వున్నటువంటి మెరకభూమి వివరం :

ఏ. రీసర్వే నెం. 321/2 రు యు 4—06 ట్లు
బి. " " 322 రు యు 4—07 ట్లు
సి. " " 334 రు "4—11 ట్లు

2 వ అయిటం : కృష్ణా డి. బందరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా పోతేపల్లి గ్రామంలోని స్థిరాస్తి వివరం: మెరకభూమి.

డి. సర్వే నెం. 38/3 రు. యు 1—31 ట్లు

3 వ అయిటం : కృష్ణా డి. బందరు సబ్ రిజిస్ట్రారువారి యిలాకా, బందరు గ్రామంలో మునిసిపల్ 26 వ వార్డులో రివిన్యూ అన్ సెర్వే భూమిగా ఉన్న యిండ్లస్థలముకు హద్దులు

తూర్పు : హుస్సేనీమహల్ స్థలం,
దక్షిణం : హుసేగల్, హుస్సేనీ వగయిరాల స్థలం
పడమర : దేవాంగులవీధి (రాజవీధి)
ఉత్తరం : ఎ. వి. ఎస్. పి. లక్ష్మణస్వామి, ఎవ్. వెంకటసుబ్బయ్య, వి. రామనాథం, పాగోలు సత్యనారాయణ, వి. వి. గంగాధరరావు అండ్ కో, వి. శేషయ్య, ఇనాబ్ బేగం, యీ హద్దుల మధ్యవున్నమైన 12,377 చదరపు గజముల విస్తీర్ణముగల స్థలం.

వి. నిరంజనరావు,
కమీషనరు అండ్ అడ్వకేటు, మచిలీపట్నం.

రేడియో

ఆదివారం - సెప్టెంబరు 1
శక 1885 భాద్రపద 10

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉ:6—30 ప్రభాత్ కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంకీర్తన, 7—30 అమరవాణి, సంస్కృత కార్యక్రమము 'ఉస్మాల్ యుద్ధస్వభారత' ప్రసంగం కుప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, 7—45 శైలజా మహాబలేశ్వర్‌కర్, 8—15 దేశభక్తి పాటలు: ఎస్. గోవిందాచారి బృందం, 8—30 శైలజా మహాబలేశ్వర్‌కర్, 8—45 పిల్లలకు పాటలు, మ: 12—30-చిత్రజగత్, 1—00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం మణిమంజరి: కదంబ కార్యక్రమము, పాటలు విదేశాలలో స్త్రీ సంక్షేమం ప్రసంగం, 1—50 తె. వా., 2—00 ప్రాదేశిక్ సంగం సంగీతం, వాతావరణ సూచన, 2—20 బాలవినోదం భగీరథ ప్రయత్నం నాటిక, సా:6—0 ప్రాదేశిక ప్రకటనలు, 6—05 ప్రాం.వా., 6—15 ప్రస్తుతాంశం, 6—20 నగరవాణి, వీర శ్రోతలకు 7—00 తె. వా. 7—20 విరామసంగీతం, 7—30 విరామసంగీతం 7-45 హైదరాబాద్ ఎ వలె, 8—00 చిత్రసీమ 8—30 ఢిల్లీనుండిరిలే, 8—45 శైలజామహాబలేశ్వర్‌కర్ ఖయాల్, 9—45 హైదరాబాద్ బి వలె.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉ: 8—00 హైదరాబాద్ ఎ వలె, 8—30 ఉమయని శంకరశాస్త్రి: వీణ: వి. ఎస్. లక్ష్మీనారాయణ:మృదంగం,మ:2—0 హైదరాబాద్ ఏవలె, 2—10 ఎ. కె.సి. నటరాజన్:క్లారినెట్:2—20 హైదరాబాద్ ఎవలె, సా:6—0 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థులకార్యక్రమము,7—00 తె. వా.,7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 వాద్యగోష్ఠి: పిలయ విద్వాంసులు, 8—00 హైదరాబాద్ వలె,8—45 లలిత సంగీతం, 9—25 విరామ సంగీతం, 9—45 సంగీతామృతం వేదుమూరి కృష్ణమూర్తి.

విజయవాడ - 357.1 మీ

ఉ:6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని తత్వంగాలు,6-55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—45 త్యాగరాజకృతి సమారాధనం ఎస్. సి.వి. జనార్దనాచార్యులు, 8—15 దేశభక్తి గేయాలు, 8—30 పాలవెల్లి పిల్లల కార్యక్రమము, మ:12—30 టి. కె. జయరామ అయ్యర్: వయొలిన్, 1—50 తె. వా.,3—00 సాలభంజిక నాటిక, రచన 'హితశ్రీ', సా:6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం.వా., 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం పరశురామవధ, 7—00 తె.వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 శ్రీరంగం గోపాలరత్నం, డి. పాండురంగరాజు వయొలిన్, క్రొవ్విడి హనుమంతరావు: మృదంగం, అన్నవరపు గోపాలం ఘటం, 8—10 ఢిల్లీనుండిరిలే, 8—40 ఫిల్మ్ సంగీతము, 9—25 ఈనెల పాట, 9—45 లలిత సంగీతం: వి. సరళ; 10—00 టి. కె. జయరామ అయ్యర్: వయొలిన్.

మద్రాస్ - ఎ. 416.7 మీ

ఉ: 6—45 మంగళగానం, 7—05 ఉమాశివ పాట, 7—30 చిత్రగానం, 8—15 ఆర్. కిదంబి, ఆర్.కె. వెంకటరామశాస్త్రి వయొలిన్, పిల్లట్ కె.మంజునామణి:మృదంగం,మ:12—30 కీర్తనమాల, 1—00 హిందూస్థానీ సంగీతం పఠకల్ ఆలీ సలామత్ ఆలీ,1—30 గానమంజరి సా: 7-30 హరికేశవల్లూర్ ఎం. వైద్యలింగం, 8-20 కె.ఎస్. వేదనాయకి, 8—30 ఢిల్లీనుండి రిలే,8—55 విరామ సంగీతం, 9—00 హరికేశవల్లూర్ ఎమ్. వైద్యలింగం.

మద్రాస్ బి 211.3 మీ

ఉ: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె.వా., 7—15 సంగీతమంజరి,7—20 క్లారినెట్ సిలయ విద్వాంసుడు, 8—15 మద్రాస్ ఎ వలె, మ: 10—45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము సమర్పణ: పి. నాగేంద్రప్రసాద్, 1—00 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం,3—00బి. రాజంఅయ్యర్ సా: 6—35 శ్రోతలుకోరిన పాటలు, 7—00 తె. వా., 7—15 వాద్య సంగీతం, 8—30 జయలక్ష్మి శేషాద్రి: వీణ.

పాలకొల్లు వాణిజ్య మండలి వార్షికోత్సవం

పాలకొల్లు, ఆగస్టు 29:— పాలకొల్లు వాణిజ్య మండలి వార్షికోత్సవం శ్రీ అత్యం కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగింది.

భీమవరం వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ బొండాడ బంగార్రాజు సభను ప్రారంభించారు.

శ్రీయుతులు బంగారు రామారావు, అత్యం నరసింహమూర్తి, భూపతిరాజు రామచంద్రరాజు, చుండూరి వెంకటనారాయణ, వర్తక సంఘాల ఆవశ్యకతనుగూర్చి ప్రసంగించారు. శ్రీ వంకాయల పురుషోత్తం వార్షికనివేదిక సమర్పించారు.

పాలకొల్లు కలక్షనుడిపో వక్రెజరీగా మార్చవలసిందిగా తీర్మానించారు.

పిమ్మట నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది: శ్రీ బొండాడ వెంకట్రాజుగుప్త—అధ్యక్షులు, శ్రీయుతులు బంగారు రామారావు, అద్దేపల్లి నాగేశ్వరరావు, బంగారు చిననరసింహారావు—ఉపాధ్యక్షులు, శ్రీ రేపాక వెంకయ్య—కార్యదర్శి, శ్రీ అద్దేపల్లి సూర్యరామచంద్రరావు, శ్రీ కంచర్ల సత్యనారాయణగుప్త—కార్యదర్శులు, మరి పదమూడుమంది కార్యనిర్వాహకసంఘ సభ్యులు. (మ. వి.)

రేపల్లెతాలూకా

రైలు ప్రయాణీకుల సంఘం

రేపల్లె, ఆగస్టు 27:— రేపల్లె తాలూకా రైలు ప్రయాణీకుల సంఘ స్థాపనకు శ్రీ వేదాంతం లక్ష్మీపతి (అడ్వకేటు) అధ్యక్షతను సభ జరిగింది. రైలు ప్రయాణీకుల సంఘం ఆవశ్యకతను గూర్చి ప్రసంగాలు జరిగినమీదట కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు : అధ్యక్షులు : శ్రీ వేదాంతం లక్ష్మీపతి, ఉపాధ్యక్షులు : డా. నాదెళ్ల కృష్ణారావు, కార్యదర్శి : శ్రీ కొత్రపాటి రామమోహన్రావు (అడ్వకేటు), ఎనిమిదిమంది సభ్యులు.

గ్రంథాలయోద్యమ వ్యాప్తికి ప్రణాళిక

(2 వ పేజీ తరువాయి)

కొక కేంద్రగ్రంథాలయము, కొన్ని శాఖా గ్రంథాలయములు ఏర్పరచినారు.

ఉదాహరణకు కృష్ణాజిల్లాను తీసికొందము. ఈజిల్లాయందు రమారమి ఒక వెయ్యి గ్రామములు కలవు. ఆంధ్రదేశమందెల్ల ఎక్కువ శాఖాగ్రంథాలయములుగల ఈ జిల్లాను లెక్కచూచుకొనగా, ఇదివరకున్న శాఖలు 43, ఈ సంవత్సరము పెట్టనున్నవి 13 ఈరెండు కలుపుకొంటే 56 శాఖలు. వీనికితోడు స్థాపింపదలంచిన "పుస్తకపెట్టెల సెంటరు"లు 50, వెరసి జిల్లాలోగల వెయ్యి గ్రామములలో 56+50 గ్రామములకు గ్రంథాలయసేవ (ఆదర్శముగా గాకపోయినను ఒక మోస్తరుగా నైన) ఇవ్వగలరన్నమాట. ఈశాఖా గ్రంథాలయ నిర్వహణమునందుగాని, వాని పరిపాలనా దక్షత యందుగాని గ్రామస్థుల కెట్టిసంబంధమును లేదు. అధమము సహకార సంఘముల స్థాయిలోనైనా గ్రామస్థులకు సంబంధం వుండుట అత్యంత అవశ్యకము.

అయితే జిల్లాలోగల మిగిలిన 900 గ్రామముల గతి యేమి?

ఇప్పటికి జిల్లా కేంద్ర గ్రంథాలయంయొక్క ఖర్చు కలుపుకొని సుమారు అయిదులక్షల రూపాయలు వ్యయమగుచున్నవి.

ప్రతి శాఖా గ్రంథాలయమునకు తరిబీతు పొందిన గ్రంథభాండాగారి —అటెండరు— వాచిమన్—కొన్నింటికి ప్రత్యేకం బంట్రోతు—ఈరీతిగా ఒక్కొక్క బ్రాంచి లైబ్రరీకి సంవత్సరమునకు సుమారు రు. 3,000 లు ఖర్చు అగుచున్నది.

కమిటీ గ్రంథాలయములు : వాటి దీనస్థితి

కడచిన 60 పంవత్సరములనుండి దేశ సౌభాగ్యమునకు గ్రామజీవనోత్తేజమునకు, పునాదులు వేసి రాజకీయచైతన్యమును కలుగజేసినవి ఈ కమిటీ గ్రంథాలయాలు. ఇంతేగాక ఈ గ్రంథాలయములయొక్క అధ్యక్షుడు, కార్యదర్శి గాంధీ రాజ్యముయొక్క మునసబుగాను, కరణముగాను మారి ఆనహాయోద్యమమందు తీవ్రముగా పని జేసిరని 1924 సం. వ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించి ఎక్కాణించిరి.

దేశసౌభాగ్యమునకు ఇట్టి మహత్తర సేవ చేసినట్టి, ఇపుడు చేయుచున్నట్టి, ఇకముందు చేయనున్నట్టి "కమిటీ" పరిపాలనలోనున్న పేలకొలది గ్రామ, పట్టణ గ్రంథాలయములకు ఈ "లోకల్ లైబ్రరీ అథారిటీల" యొక్క, వాటి బ్రాంచిలయొక్క సరివారి పరిపాలనలోగాని నిర్వహణలోగాని ద్రవ్యసహాయంలోగాని స్థానము లేక పోవుట మిక్కిలి శోచనీయము.

అయితే ఈ కమిటీ గ్రంథాలయములలో అల్పసంఖ్యకుమాత్రం ప్రభుత్వంవారు ప్రత్యేకంగా తమ — పాత—మామూలు ధోరణిలో—అవిచావకుండ, బ్రతుకకుండ స్వల్పమునోవర్తనను మాత్రము ఇచ్చుచున్నారు.

గ్రంథాలయచట్టము నొకదానిని ప్రత్యేకము ఏర్పాటుచేసి అందుకై ప్రత్యేకము పన్నులను వసూలుజేసి—ఆ పన్నుల పరిపాలనకై ప్రత్యేకము లోకల్ లైబ్రరీ అథారిటీలను గ్రంథాలయోద్యమ వ్యాప్తికై ఏర్పాటు చేసినప్పుడు 'కమిటీ' గ్రంథాలయములకు వేరే చందాలను ఎట్లు ఇత్తు మనిపూర్వము గ్రంథాలయములకు మామూలుగా విరాళములిచ్చు దాతలు ప్రశ్నించుచున్నారు.

అందుచేత "కమిటీ" గ్రంథాలయములకు దాతలు మునుపటి వలె విరాళముల నిచ్చుట లేదు. లోకల్ లైబ్రరీ అథారిటీలు ద్రవ్యసహాయంగాని, గ్రంథాలయ సహాయంగాని చేయుటకు సావకాశంలేదు. అందుచేత కమిటీ గ్రంథాలయముల గతి రెంటికి చెడిన రేవడి తీరైనది.

ఒక దృష్టాంతం చూడండి: విజయవాడ వంటి పట్టణంలో అనేక ధర్మ గ్రంథాలయము లున్నవి. అందులో ప్రముఖమైనవి శ్రీ రామమోహన గ్రంథాలయము, భ్రమరాంబా మల్లేశ్వర గ్రంథాలయం, కార్మిక గ్రంథాలయం, హనుమంతరాయ గ్రంథాలయం, భారత మహిళామండలి గ్రంథాలయం, మహమ్మదీయ యువకగ్రంథాలయం, దివ్యజ్ఞానసమాజ గ్రంథాలయాలు. వీటి అన్నింటికీ స్వంత భవనాలు కూడా ఉన్నవి.

విజయవాడలో ప్రత్యేకంగా కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీవారు ఒక శాఖా గ్రంథాలయాన్ని పెట్టినారు. ఇటీవలనే మునిసిపాలిటీవారు నడుపుచున్న వేరొక గ్రంథాలయాన్ని స్వాధీనపరుచుకొన్నారు.

విజయవాడలో లోకల్ లైబ్రరీ అథారిటీ వారిచే నడుపబడుచున్న ఈ రెండు గ్రంథాలయములకున్నూ—అదే విజయవాడలో నడుపబడుచున్న పైన వివరించిన ఏడు కమిటీ గ్రంథాలయములకున్నూ ఏవిధమైన సహకారమున్నూ లేదు. వేటికవియే.

లోకల్ లైబ్రరీ అథారిటీవారు ఈ ఏడు కమిటీ గ్రంథాలయములతోసహకరించి గ్రంథాలయసేవకు పథకము వేసినయెడల మహత్తరమైన గ్రంథాలయసేవ లభించియుండెడిది. ముందు జరుగవలసిన పని:

"లోకల్ లైబ్రరీ అథారిటీలు" శాఖాగ్రంథాలయ నిర్మాణముతోబాటు, కమిటీ గ్రంథాలయములయొక్క సహకారమును సేవను తమయందు ఇముడ్చుకోవాలి.

"లోకల్ లైబ్రరీ అథారిటీలు" జిల్లాకొక ప్రశస్తమైన కేంద్ర గ్రంథాలయమును నడుపుతూ, తాలూకా, లేక సమితికొక బ్రాంచి గ్రంథాలయమును నడుపవలెను. తాలూకాలో ఇపుడున్న 'కమిటీ' గ్రంథాలయముల సేవను సమీకరింపవలయును. "కమిటీ" గ్రంథాలయములు లేని గ్రామములందు అట్టి వాటిని నిర్మింపవలయును. మరియు చిన్న గ్రామములను ప్రక్కనున్న కమిటీ గ్రంథాలయమునకు "జెలికరీ స్టేషను"గా చేయవలయును.

జిల్లా కేంద్ర గ్రంథాలయము, తాలూకా సమితి గ్రంథాలయముద్వారా గ్రామములందు పట్టణమునందు ఉన్న "కమిటీ" గ్రంథాలయములకు పుస్తక సంచయమును అందజేయాలి. గ్రామములందున్న "కమిటీ" గ్రంథాలయములకు పుస్తకములను అందజేయుటయే గాక, వాని సిబ్బంది వగయిరా ఖర్చులక్రింద—పెద్దవానికి ఒక వెయ్యిరూపాయిలును, చిన్నవానికి రు. 500 లును సాలు 1—కి ఇచ్చుచుండవలయును. అట్టి గ్రామ గ్రంథాలయముల భాండాగారికులకు (ఇంగ్లీషు చదువుకొనివారైనా పనికివస్తారు) కేంద్ర గ్రంథాలయంగాని, ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘంగాని, తగుమాత్రపు శిక్షణ నివ్వవలెను, ఎందుచేతననగా వర్గీకరణము—చీట్లు అంటించుట—మొదలగు పనులు యావత్తు కేంద్ర గ్రంథాలయమందే జరుగగలవు.

ఒక జిల్లాయందున్న గ్రంథసంచయమంతయు జిల్లా కేంద్ర గ్రంథాలయమునకు— తాలూకా లేక సమితి కేంద్ర గ్రంథాలయములకును చెంది యుండును. గ్రామ గ్రంథాలయమందును రిఫరెన్సు గ్రంథములు—నిత్యము నైమిత్తికముగా అవసరమగుచుండుపురాణాదులుమాత్రముండును. మిగిలినా గ్రంథములన్నిటిని జిల్లా—తాలూకా సమితి గ్రంథాలయములనుండి అప్పుడప్పుడు అందజేయబడుచుండును. ఇందువలన తక్కువ గ్రంథములతో ఎక్కువ ప్రయోజనము కలుగును.

ఇట్టి ప్రణాళికతో ఇప్పుడు పైన చెప్పిన కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ ఖర్చు పెట్టుచుండిన ద్రవ్యముతో జిల్లాలోగల సగము గ్రామములకు కేంద్ర గ్రంథాలయమునుండి తాలూకా సమితి గ్రంథాలయములనుండి గ్రంథాలయ సేవను అందజేయగలమని నావనవి.

రెండు పంచవర్ష ప్రణాళికలతో—ఇటుల జిల్లా కంతకును గ్రంథాలయ సేవ అందుకొనగలదు.

అట్లు అవలంబించే యెడల పాత గ్రంథాలయోద్యమము చేసిన సేవ ఫలితములు—"కమిటీ" గ్రంథాలయములద్వారా—పది సంవత్సరముల కాలములో రాష్ట్రమందంతటను పడుగు—పేకగా—అల్లుకొనగలవు.

ఈ కార్యక్రమమునకు అవసరమైన సవరణలు గ్రంథాలయచట్టమందు చేయదగును.

అప్పుడు ఆంధ్రదేశము భారత వర్షమున కంతకును గ్రంథాలయ సేవయందు మార్గదర్శకము కాగలదు.

హైదరాబాదులోని శ్రీ వెంకటేశ్వర హిందీ మహావిద్యాలయ హిందీ తరగతుల సమావర్తనోత్సవం. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వేణుగోపాలనాయుడు, డాక్టరు గిడుగు సీతాపతి, హిందీ ప్రేమీమండలి కార్యదర్శి శ్రీ చవాకుల నరసింహమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ చిత్రంలో వున్నారు

కుష్ఠు నివారణకు పథకం

బొబ్బిలికి డాకర్ ఆర్. వి. వడేకర్ రాక

బొబ్బిలి, ఆగస్టు 28 :— కుష్ఠురోగ నివారణకు కావలసిన ఔషధం తయారుచేసే నిమిత్తం కెమో ప్రొఫిలాక్సిస్ ప్రాజెక్టు ప్రారంభించడానికి గాంధీ మెమోరియల్ లెప్రసీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. వి. వడేకర్ యిక్కడికి వచ్చారు.

ఈ ప్రాజెక్టు క్రింద 56 గ్రామాలు రాగలవు. వీటి మొత్తం జనాభాను సుమారు 45 వేలు. ఈ గ్రామాలు బొబ్బిలి చుట్టుపట్లనే ప్రాజెక్టు ప్రారంభ పరిశీలనలు పూర్తి అయినవి. ప్రస్తుతానికి 12 చికిత్సాలయాలకు పథకం నిర్ణయించబడింది.

డాక్టర్ వడేకర్ దేశంలోని పెక్కు ప్రాంతాలలో చికిత్సాలయాలు స్థాపించారు. వాటిలో ఒకటి యిక్కడికి సమీపంలోగల చిలకలపల్లిలో వుంది.

'వరకట్నాల నిర్బంధం సాంఘికానర్థం'

ధర్మోత్తేజంతో విద్యార్థులలో భావపరివర్తనం కలిగించాలని రాజమండ్రి సభలో ఉద్బోధ

రాజమండ్రి, ఆగస్టు 29:—

వరకట్న దురాచారం నానాటికి ప్రబలుతుండడంచేత సంఘజీవితంలో అనేక అనర్థాలు కలుగుతున్నవని, ఈ దురాచారాన్ని ప్రతిఘటించ వలసిన ఆవశ్యకతను విద్యార్థులకు నచ్చచెప్పాలని మొన్న యిక్కడ జరిగిన వరకట్ననిషేధప్రచారసభలో వక్తలు పలువులు ఉద్ఘాటించారు.

విక్రమహాలులో జరిగిన ఈ సభకు హితకారిణీ సమాజం మేనేజరు శ్రీ అంకరాజు శంకరరావు అధ్యక్షత వహించారు. శ్రీ వెన్నేటి సత్యనారాయణ సభను ప్రారంభిస్తూ నేడుసంఘజీవితం అనేకవిధాల భ్రష్టమైపోయినదని, దానికి ఒక ప్రబల కారణం యీ వరకట్న వివాహాలేనని చెప్పారు. కావున కట్నాలకోసం వరులతల్లిదండ్రులు పెట్టేబాధలవల్ల కన్యకలకు వివాహాలు కావడంలేదని, కన్యకు నలుబది యేండ్లువచ్చినా ఆమెకు 25 ఏండ్లేవయస్సని అబద్ధమాడవలసి వస్తూన్నదని చెప్పారు. దీనినిబట్టిచూడగా పూర్వులు చేసిన బాల్యవివాహములే మంచివేమో నమకోవలసినపరిస్థితి ఏర్పడిన దన్నారు. ఇట్టి మహాచారమువలన కొంతమంది వ్యక్తులుకలసి దీక్షగా పనిచేయవలసిన అవసరం కలదని చెప్పారు.

శ్రీ పెమ్మరాజు రాజగోపాలం మాట్లాడుతూ వరకట్నాలు అడ్డమువచ్చుటచేత సకాలంలో వివాహం కావలసిన ఆడపిల్లలకు ఆరోగ్యంచెడిపోయి, లుకోరియా, హిస్టీరియా మున్నగు వ్యాధులు వస్తున్నవని, ఆటు వరులకుకూడ కాలనిర్ణయంలేక సకాలంలో వివాహాలు కాకపోవడం వల్ల శుక్లనష్టం, నరాల దుర్బలత్వము, మున్నగు వ్యాధులు వచ్చుచున్నవని యుదేస్థితిలో యీదురాచారము సాగనిచ్చినచో స్వల్పకాలంలో మనభారతజాతికే ముప్పువాటిల్ల గలదని హెచ్చరించారు.

శ్రీ ధూళిపాళరామమూర్తి కవి మాట్లాడుచూ కట్నము ఒకవేడుకగా ప్రారంభమై హక్కుగాను, ముఖ్యమైన వ్వరతగాను పరిణమించడంచేత ఆది మహాదోషమగుచున్నదని, కన్యను, కన్యాదాతను ఉమారుమనిపించి విడిపిస్తున్నారని, ఇది చాల హేయమని చెప్పారు. ముఖసంతోషములతో కన్యాదానమును స్వీకరించుటచేనే ఆ దంపతులకు సత్సంతానము కలుగుటయేగాక వారి పురోభివృద్ధికి దోహద మగునని చెప్పారు.

శ్రీ రంపశంకరశాస్త్రి మాట్లాడుచూ ధర్మార్థకామమోక్షములగు చతుర్విధ పురుషార్థములు వివాహ వ్యవస్థలో యిమిడి ఉన్నవని చెప్పారు. భారతదేశములో స్త్రీకి ఉన్నతస్థానము అనాదినుండి యిచ్చుచునే వచ్చుచున్నామని, పవిత్రమైన, దేవతాస్వరూపమైన కన్యను స్వీకరించుటకు వరకట్నముకోరుట రాక్షసత్వమని దానివలన నాగరికత దిగజారినదని చెప్పారు.

శ్రీ ఓగేటి శివరామకృష్ణశాస్త్రి మాట్లాడుచూ వరకట్నమువల్ల బాగుపడిన సంసారమే తనకేమీ కనపడ లేదన్నారు.

చదువు పెట్టుబడి మాత్రమే

సభాధ్యక్షులు క్రింది విధంగా వక్కాణించారు:

"శ్రీవీరేశలింగంగారు జీవించిన ఈపురంలో యిట్టి సంఘసంస్కరణసభ జరుగుట చాల ప్రశంసనీయము. శ్రీవీరేశలింగంగారి కాలంలో వారి ప్రభావమువల్ల స్త్రీసమస్యలు చాల పరిష్కారమైనవి. ఈ వరకట్న దురాచారమాయన కాలంలో యింతగా ప్రబలలేదు. కాని, యీ కాలంలో ఆడపిల్లలకు వివాహాలు అసలుజరుగుట సంభవము కాదేమోనని ప్రజలు భయపడుతున్నారు. చదువుకేవలం ఒకపెట్టుబడిక్రింద కట్నములు గుంజుకునేందుకు తయారైనది.

ఆడపిల్లలనుకూడ దీర్ఘకాలము చదివించుట వలన వివాహసమస్య జటిలమైనది. అసలు బాల్యవివాహములు మంచివా? వయోజన వివాహములు మంచివా? అని ఆలోచించినచో వాదృష్టిలో వయోజన వివాహములవలన సంసారములు విచ్ఛిన్నమగుచున్నవి. డబ్బుచేత అనురాగము సంపాదించలేముకావున దాంపత్యము కలకాలము శోభిల్లవలెనన్న యీ కట్నములపద్ధతి వెంటనే వశించవలెను. దీనికిమార్గము కళాశాల విద్యార్థులవద్దకువెళ్లి వారికి హృదయపరివర్తనము తీసికొని వచ్చుటయే. అట్లుచేసినచో విశాలభావములు కల విద్యార్థులు తప్పక మారగలరని, వారు తమ తల్లిదండ్రులనుకూడ మార్చగలరని నాపూర్తివిశ్వాసము.

"గతంలో శ్రీవీరేశలింగంగారుకూడ ఏసమస్యా పరిష్కారముకైనను విద్యార్థులనే పట్టుకొనెడి వారు. కావున యీ కృషిలో మేమూర్తిగా ఏకీభవించుచున్నాను".

శ్రీ మేడిచెర్లగోపాలకృష్ణమూర్తి వందన సమర్పణ చేయుచూ సంఘసంస్కరణకు నాంది పలికిన యీ సభకు శ్రీ వీరేశలింగంగారి ప్రతినిధిగా శ్రీ శంకరరావు వచ్చి అధ్యక్షత వహించినందుకు వారిని అభినందించారు. వీరు ఒకేకోరిక తల్లిదండ్రులను కోరుతున్నామని చెప్పారు. ఏ విశాలభావములుకలుగజేయుటకు విద్యార్థులకు డబ్బుఖర్చుపెట్టి చదివించుచుంటిరో ఆభావము అన్నియు కట్నమును తీసికొనుటలో నశించుచున్నవి. జీవితములో విద్యార్థికి లంచగొండితనము దీనితో నేర్పుచున్నాము. కావున వెంటనే తల్లిదండ్రులుకూడ మా కృషితో సహకరించ గోరుచున్నామని తల్లిదండ్రులను వేడికొనిరి.

సభాంతమున శ్రీ ధూళిపాళ రామమూర్తి తామురచించిన 'కన్యావిలాపము' అనుఖండ కావ్యములోని పద్యాలను వినిపించారు.

కొవ్వూరులో

కొవ్వూరు, ఆగస్టు 27:— ఇక్కడి ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలోను పెద్ద బజారులోను జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో శ్రీ వారణాసి సత్యనారాయణశాస్త్రి తాము రచించిన "కట్నంలేని కమలమ్మ పెండ్లి" బుర్రకథను పాడి వినిపించారు. నవరాత్రులలోను వరకట్న నిషేధప్రచారం గురించి ప్రముఖ పండితకవుల ఉపన్యాసాలు ఏర్పాటు చేయ బడినవి.

సింగరేణిలో ఆంధ్రకేసరి కాంస్యవిగ్రహం

గని కార్మికుల కృషితో ప్రతిష్ఠాపన

కొత్తగూడెం, ఆగస్టు 28 :— సింగరేణి బొగ్గు గని కార్మికులు ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం కాంస్యవిగ్రహాన్ని ప్రతిష్ఠించి ఆయనయందు తమ పూజ్యభావాన్ని ప్రకటించారు.

విగ్రహం శనివారం యిక్కడ సి. ఇ. ఆర్. క్లబ్బులో ప్రతిష్ఠించబడింది.

విగ్రహం తయారుచేసిన శిల్పి శ్రీ వి. ఆర్. కృష్ణ (మద్రాసు).

గనుల మేనేజర్ శ్రీ ఎస్. కె. వర్‌గుండాకర్ కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరిస్తూ, శ్రీ ప్రకాశం త్యాగశీలాన్ని ప్రస్తుతించారు. కార్మికులెల్లరు జాతిక్షేమం కాంక్షిస్తూ, శ్రద్ధతో తమ విధిని నిర్వహించవలసిందిగా ఆయన సలహా యిచ్చారు.

శ్రీయుతులు ఎల్. ఆర్. శర్మ, టి. వెంకటప్పయ్య, సాంబ వెంకటేశం, వి. బి. ఎస్. టి. రామారావు, ఐ. వి. రమణయ్య, వి. రామారావు, మరి కొందరు ప్రసంగించారు.

విగ్రహ ప్రతిష్ఠామహోత్సవ కమిటీ కార్యదర్శి శ్రీ ఎస్. కె. శ్రీనివాసన్ ఈ విగ్రహం తయారు చేయించడానికి కార్మికులు రెండువేల రూపాయిలు మేనేజిమెంటు వేయి రూపాయిలు విరాళం ఇచ్చారని తెలియజేశారు.

'ఉపాధ్యాయుల గృహం'

జి. బి. స్కూలులో శనివారం ఉపాధ్యాయుల గృహానికి రాష్ట్ర ఉపాధ్యాయసంఘ అధ్యక్షుడు శ్రీ కె.రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

సభకు యూనియన్ ఖమ్మంజిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. నారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఓ. ఆర్.విద్యాసాగర్ సభికులకు స్వాగత వాక్యాలు పలికారు.

శ్రీ వి. పి. రామచారి (ఎం. ఎల్. సి.) ప్రసంగిస్తూ, తెలంగాణలో ఉపాధ్యాయుల నియామకం గురించి ప్రభుత్వం 1958 వ ఉత్తరువుకు విరుద్ధంగా వ్యవహరించిన దన్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి మూడవ తరగతిలోనే ఇంగ్లీషు ప్రవేశపెడుతున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

శ్రీ రామబ్రహ్మం ఉపాధ్యాయు లెల్లరు యూనియన్‌ను బలపరచవలసిందిగా కోరారు.

పామర్రులో 'ఆంధ్రకేసరి' జన్మదినోత్సవం

పామర్రు, ఆగస్టు 28:— భారతిసమితి ఆధ్వర్యాన శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు 94వ జన్మదినోత్సవం 24 వ తేదీని జరిగింది. శ్రీ చాగంటి శరభయ్య సభ కధ్యక్షతవహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు టి. వీరాంజనేయులు ప్రసంగించి ప్రకాశం పంతులు ధైర్యసాహసాలను గొనియాడి జోహారులర్పించారు.

సభలు-సమావేశాలు

ఏ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణాబ్రాంచి అయిదవ మహాసభ సెప్టెంబర్ 1 వ తేదీని, విజయవాడ దుర్గాభవన్ హాలులో (బస్సుస్టాండువద్ద) జరుగుతుంది.

కోరుకొండ సమితిలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

మరి వెయ్యిమందికి వసతి కలుగజేయడానికి నిర్ణయం

రాజానగరం, ఆగస్టు 29:— తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ పంచాయతీ సమితి సమావేశం 26 వ తేదీన సమితి అధ్యక్షులు శ్రీ పుల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో శ్రీరంగపట్నంలోని గ్రామీణ సామాజిక కార్యాలయాలకు, రు. 11,460 లు, గోకవరంలోని సార్వజనీన సదుపాయ కేంద్రానికి రు. 7,000 లు కేటాయిస్తూ తీర్మానించారు.

సమితి ఏరియాలోని 8 గ్రామాలలో మరి వెయ్యిమంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు "కేర్" సంస్థవారి మధ్యాహ్న భోజన సదుపాయం విస్తృతపరచాలనికూడా ఆమోదించబడింది. ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి రు. 2,000ల విలువగల భవనాన్ని దానం చేసిన మధురపూడి పంచాయతీ అధ్యక్షులు శ్రీ తిరుమలచాదుని మాధవన్నగారి దానాన్ని స్వీకరిస్తూ ఆయనను అభినందించారు.

జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం, రక్షణ శ్రామిక బ్యాంకుల ప్రధాన లక్ష్యాలను గురించి చెబుతూ సామూహిక విద్యాకార్యక్రమాన్ని చేపట్టి విద్యావంతులు ప్రజలలో నూతన చైతన్యాన్ని సృష్టించాలని ఉద్బోధించారు. తమ తమ గ్రామాలలో గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం, రక్షణ శ్రామికబ్యాంకుల సభ్యులకు సమితిసభ్యులు తమంతటతాముపూర్తిగా సహకరించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

జిల్లా జాతీయ పొదుపు ఉద్యమ నిర్వాహక్ పుల్లేడి రఘురామారావు పొదుపు ఉద్యమ ఆవశ్యకతను గురించి చెప్పారు.

ఈ సమావేశానికి జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ బి. విశ్వేశ్వరరావు, జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ సి. శేషగిరిరావు ప్రభృతులు కూడా వచ్చారు.

బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ తంత్రవహి జోగిరాజు ఒక నివేదికను సమర్పిస్తూ గత సమావేశం నాటినుంచి ఈరోజువరకు జరిగిన కృషిని సమీక్షించారు. (మ. వి.)

బందరు రేవు అభివృద్ధి

చురుకుగా జరగగలదని మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ అభిభాషణ

బందరు, ఆగస్టు 28:— కమ్యూనికేషన్సు శాఖమంత్రి శ్రీ మీర్‌అహ్మద్ ఆలీఖాన్, స్పెషల్ ఇంజనీర్ శ్రీ ఎల్. వెంకటకృష్ణఅయ్యర్, స్టేటు పోర్టు ఆఫీసర్ శ్రీ ఎల్. టి. పెట్టీ ప్రభుత్వ ఉన్నతాధికారులు మొన్న యిక్కడికి వచ్చారు. ఇక్కడ జిల్లాకలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం మంత్రికి స్వాగతమిచ్చారు. అందరు కలసి లాంచీలలో సుదూరముపోయి, లంగరువేసి ఉన్న స్టీమర్ల పరిస్థితిని పరిశీలించి వచ్చారు. పిమ్మట అభివృద్ధి పథకాల వివరాలను గురించి చర్చించారు.

మంత్రి గౌరవార్థం భారతి మెరైన్సు, శ్రీ రామారావు కంపెనీ మున్నగువారు రాత్రి బందరు కోటలో విందుచేశారు. షిప్పింగు ఏజెంట్లు, ఆంధ్ర ఓడరేవు కార్మికసంఘం ప్రభృతులు మంత్రికి వినతు లందజేశారు. భోజనానంతరం, కొంత ఇష్టాగోష్ఠి జరిగింది. మంత్రి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పద్దెరు సంవత్సరాంతానికి రాగలదనీ, అద్దంకాల్వ త్రవ్వకం పనైరా పనులు వర్షకాలం వెళ్లగానే ప్రారంభింపబడగలవనీ, పనులు చురుకుగా జరిపించబడగలవనీ చెప్పారు.

బందరు విమానా ఏడవల నిర్మాణానికి స్థాపిత శ్రామికవాద ప్రతిపాదన ఏమిచేశారని అడుగగా, అందుకు అనధికారులగు వ్యాపారులు ముందుకు రావాలనీ, కేంద్ర ప్రభుత్వం యిచ్చే ఆర్థిక సహాయానికి (ఋణాలు) రాష్ట్ర ప్రభుత్వం హామీ యివ్వడానికి అంగీకరించిందనీ చెప్పారు.

పౌర సన్మానం

శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్‌కు పురమందిర మున మొన్నసాయంత్రం పౌరసన్మానం జరిగింది. శ్రీ సన్నాల వేణుగోపాలరావు, కౌన్సిలర్లు మంత్రికి ఎరుకపరిచి, సన్మానపత్రం చదివి సమర్పించారు.

మంత్రి సమాధానమిస్తూ, రేవు అభివృద్ధి విషయంలో పథకాలు రూపొంది, కార్యక్రమం అచిరకాలంలో ప్రారంభం కాగలదన్నారు. బందరు నుండి వ్యాపారాభివృద్ధికి తమశాఖవల్ల కాదగిన సాయము కలగగలదన్నారు. బందరుకు — అటు గోల్కొండ—హైదరాబాదులకుగల సన్నిహితత్వాన్ని ఉదహరించారు. జాతీయ నాయకు

[మిగతా 6 వ కాలంలో]

[8 వ కాలం తరువాయి]

లను, చరిత్రను సృష్టించిన బందరుకు మంచి భావి ఉన్నదన్నారు. మెమొరాండంలోని మిగిలిన కోర్కెలను పరిశీలించగల నన్నారు.

రోటరీ సమావేశం

కృష్ణా కోఆపరేటివు సెంట్రలు బ్యాంకు హాలులో జరిగిన రోటరీ సమావేశంలో మంత్రి ప్రసంగించారు. రోటరీ అధ్యక్షులు శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి మంత్రికి స్వాగతంచెప్పారు. సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పోలవరపు నాగేశ్వరరావు మంత్రిని పుష్పమాలాలంకృతుని చేశారు.

మంత్రి రోటరీ నిర్వహిస్తున్న ఉచిత వైద్యశాలద్వారాను ఉత్తరోత్తరా చేస్తున్న సాంఘిక సేవను ప్రస్తుతించారు. నిన్న పుదయం మంత్రి జలాల్‌పేటలోని వైద్యశాలను దర్శించారు. బందరు—గోల్కొండకూగల సన్నిహితత్వము పేర్కొంటూ, మత్స్యము గోల్కొండ రాజాలచిహ్నమనీ, మచిలీ బందరు రేవును వారు వాడేవారనీ అన్నారు. బందరురేవు అభివృద్ధి అయిన హైదరాబాదుకు, సముద్రమార్గానికి అత్యంత సన్నిహితమై వద్దై వ్యాపారాభివృద్ధికి తోడ్పడగలదన్నారు.

శ్రీ ఎస్. శ్రీధరం వందనా లర్పించారు.

ఇటీవల పాలకొల్లు ఛాంబర్ ఆఫ్ కామర్సు వార్షికోత్సవం జరిగినప్పటి చిత్రం

శిరోజాలు రాలుట

సహజంగా
నెరుపు వచ్చును
నివారు చేయు
పలసిం దర్జా
అంతే

యురణ్

కొత్తయవ్వనపాదవగు శిరోజాల కొరకు

స్టాకిస్టులు : విశాఖపట్నం: మెసర్స్, వైజాగ్ ఎంపోరియం, మెయిన్‌రోడ్డు. విజయవాడ: మెసర్స్, పువ్వాడ పుల్లయ్య అండ్ సన్స్. కాకినాడ: మెసర్స్, కృష్ణ ఎంపోరియం. శ్రీకాకుళం ఏజంటు : మెసర్స్, శ్రీ కృష్ణా మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, శ్రీకాకుళం (వి.పి.)



Comet SHAVING BLADES

మీ డబ్బుకు ఎక్కువ క్షౌరములు, ఎక్కువ శుభ్రమైన, నున్నటి క్షౌరములు.

మేలురకపు దిగుమతి చేయబడిన ఉక్కునుంచి తయారు చేయబడిన ఈ సూపర్-షార్ప్ క్షౌరపు బ్లేడ్లు మిక్కిలి పదునైనవి, ఎక్కువ శుభ్రమైన, నున్నటి క్షౌరములను గ్యారంటీ చేస్తున్నవి.

BALUBHAI & BROTHERS
87, CANNING STREET, CALCUTTA-1.

Comet
BLADE
DOUBLE EDGED

ఫరక్కా బ్యారేజి నిర్మాణ కార్యక్రమం

రెండునెలలలో ప్రారంభం కానున్నట్లు మంత్రి డాక్టర్ కె. యల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30:— పశ్చిమ బెంగాల్‌లో ఫరక్కా-బ్యారేజి నిర్మాణం రెండు నెలలలో ప్రారంభం కానున్నదనీ చతుర్థప్రణాళిక నాల్గవ సంవత్సరంలో పూర్తి కానున్నదనీ కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి డాక్టర్ కె. యల్. రావు నిన్న లోకసభలో ప్రకటించారు.

శ్రీ యశ్‌పాల్‌సింగ్ ప్రభృతులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక దర్యాప్తులన్నీ పూర్తి అయినాయనీ, ఇందుకు అనేక చిక్కులు వచ్చినప్పటికీ, వాటినన్నిటినీ అధిగమించి నిర్మాణ కార్యక్రమం రూపొందించబడిందని డాక్టర్ కె. ఎల్. రావు తెలియజేశారు.

బ్యారేజి నిర్మాణం చాలా పెద్ద ఇంజనీరింగ్ పనితో కూడినదైయున్నప్పటికీ, విదేశీ నిపుణులను వినియోగించవలసిన అవసరం వుంటుందని తాను భావించడం లేదని డాక్టర్ రావు చెప్పారు.

రు 36.76కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ బ్యారేజి పథకంలో బ్రాడ్‌గేజ్ జంటరైలు వంతెన నిర్మాణం కూడా ఇమిడివున్నదనీ బ్యారేజి నిర్మాణంతోబాటుగా ఈ రైలువంతెన నిర్మాణం కూడా కొనసాగుతుందనీ డాక్టర్ రావు చెప్పారు.

1964లో హుగ్లీనది నీటిని కొనిపోయేందుకు గాను ఒక పిల్లకాల్వను త్రవ్వాలని అనుకుంటున్నట్లు కూడా ఆయన చెప్పారు.

ప్రావిడెంటుఫండ్ సవరణబిల్లు

ఫ్యాక్టరీలలోనూ, ఇతర సంస్థలలోనూ కాంట్రాక్టుకార్మికులను నియమించే పద్ధతికి నెమ్మదిగా స్వస్తి చెప్పడానికి సంబంధించిన ఒకబిల్లు ఇప్పుడు సిద్ధంచేయబడుతున్నదని కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ నిన్న లోక్‌సభలో ఎంప్లాయీస్ ప్రావిడెంటుఫండ్ (సవరణ) బిల్లుపై జరిగిన చర్చకు జవాబుఇస్తూ తెలియజేశారు.

ఈ సవరణద్వారా కాంట్రాక్టు కార్మికులకు కూడా ప్రావిడెంటుఫండ్ సౌకర్యం లభిస్తుంది.

కొంత చర్చ జరిగిన తర్వాత బిల్లు ఆమోదించబడింది.

ఈ చట్టంక్రింద 79 రకాల పరిశ్రమలలోనూ, సంస్థలలోనూ పనిచేసే 36లక్షలమందికి సౌకర్యం కలుగుతున్నదనిడిప్యూటీ కార్మికమంత్రి చెప్పారు.

శ్రీయుతులు ఎలియాస్(కమ్యూ), ఎస్.ఎమ్. బెనర్జీ (ఇండి) కాశీనాథ్‌పాండే(కాం) కాశీనాథ్‌గుప్త (ఇండి), జి. ఎస్. మేల్కోటే(కాం) ఈ బిల్లును పార్థించారు.

కాన్పూరులో విమానాల ఉత్పత్తి

ప్రమాణాలలో స్థిరీకరణ వాంఛనీయమైనప్పటికీ కాన్పూరు డిపోలో తయారయే విమానాలు దేశావసరాలదృష్ట్యా వివిధ రకాల నమూనాలలో తయారు చేస్తున్నారని రక్షణ ఉత్పత్తి శాఖమంత్రి శ్రీ కె. రఘురామయ్య నిన్న లోక్‌సభలో శ్రీ అరోరా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ తెలియ జేశారు.

శ్రీ అరోరా, కాన్పూరులో ఒకేరకమైన రవాణా విమానాలను తయారుచేయడంసాధ్యం కాదా అని ప్రశ్నించగా శ్రీ రఘురామయ్య పై సమాధానం చెప్పారు.

అమెరికా విమానాలు తమ పనిని పూర్తిచేసుకున్నందున రవాణా పనులు నిర్వర్తించడానికి ప్రత్యామ్నాయఏర్పాట్లు చేశారా అనగా—చేసినట్లు మంత్రి తెలియ జేశారు.

పార్లమెంటుసభ్యుల క్వార్టర్లు

పార్లమెంటు సభ్యులకు కేటాయించే గృహాలను సభ్యులు కానివారు ఆక్రమించుకోకుండా చూడమని హౌస్‌కమిటీ చైర్మన్(పార్లమెంటు) తన వద్దకు వచ్చారనిగృహనిర్మాణాలు, పునరావాసశాఖమంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా నిన్నలోకసభలో తెలియ జేశారు.

ఆక్రమంగా నివసించేవారిని ఖాళీ చేయించడానికి వీలు కలిగించే సవరణబిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడుతూ ఢిల్లీలో ఒక పార్లమెంటు సభ్యునికి కేటాయించిన ఇంట్లోనుంచి ఒకవ్యక్తిని గత ఎనిమిది మాసాలుగా ఖాళీ చేయించడంసాధ్యం కాలేదని శ్రీ ఖన్నా చెప్పారు.

కళాసుల జీతాలు

కళాసుల జీతాలు త్రైపక్షసంఘంనిర్ణయించినదనీ, వారికి వేరే జీతాల కమిటీవేయవలసిన అవసరం లేదనీ, కార్మికశాఖఉపమంత్రి శ్రీ ఆర్. కె. మాలవీయ, శ్రీ ఆర్. ఎస్. కాకటికితెలియజేశారు.

హిందూస్తాన్ విమాన కర్మాగారం

బెంగుళూరులోని హిందూస్థాన్ విమాన నిర్మాణకర్మాగారంలో పనివారికి ఉద్యోగాలు ఇచ్చే సందర్భంగా లంచగొండితనం ఎక్కువగా ఉన్నదని వచ్చిన ఆరోపణలు విచారణ జరుగుతున్నదని రక్షణ ఉత్పత్తి వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్య, శ్రీ పి.కె.కుమారన్‌కు నిన్న రాజ్యసభలో తెలియ జేశారు. ఈ విచారణకు సంబంధించిన వివరాలు ఈ దశలో విడుదల చేయడం భావ్యం కాదనీ, విచారణపూర్తి అయిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రిచెప్పారు.

నాగవిద్రోహుల ఆయుధాలు

నాగవిద్రోహులవద్ద స్వాధీనంచేసుకున్నఆయుధాలను అవి విదేశంనుంచి వారికిఅందినదీ తెలుసుకునేందుకు ప్రేలుడు పదార్థాల నిపుణులు ఇంకా పరిశీలిస్తున్నారని కేంద్ర ప్రభుత్వ దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీమతి లక్ష్మి మీనన్ నిన్న రాజ్యసభలో తెలియ జేశారు.

ఈ ఆయుధాలు ముఖ్యంగా పాకిస్తాన్‌నుంచి అందుతున్నాయని ఒక నాగవిద్రోహి తెలియజేసినప్పటికీ, దానిని ధృవపరిచేగుర్తులేవీ ఆయుధాలపై కనిపించలేదని శ్రీమతి లక్ష్మీమీనన్ శ్రీ అర్జున్ అరోరాకు చెప్పారు.

వార్తాపత్రికలకు న్యూస్‌ప్రింట్ సరఫరా

జమ్మూ—కాశ్మీర్‌లోని వార్తాపత్రికలకు కావలసిన న్యూస్‌ప్రింటు కోటాను ఆ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసుననుసరించి ప్రెస్‌రిజిస్ట్రార్ నిర్ణయిస్తారని సమాచారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ నిన్న రాజ్యసభలో, శ్రీ ఎ. ఎం. తారిఖ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెప్తూ తెలియజేశారు. ప్రెస్ రిజిస్ట్రారుకు జమ్మూకాశ్మీర్ రాష్ట్రంపై జ్యూరిస్‌డిక్షన్ లేదని మంత్రి చెప్పారు. గాజియాబాద్‌లో న్యూస్‌ప్రింటు అమ్ముతున్నారనే విషయం తనకు తెలియదని ఆయన చెప్పారు. రాష్ట్రప్రభుత్వం ద్వారా పరిశీలన జరిపిన తర్వాత రాష్ట్రంలోని వార్తాపత్రికలకు కావలసిన న్యూస్‌ప్రింటుసరఫరా చేస్తున్నామని కూడా మంత్రి చెప్పారు.

తెలుగు, తమిళ దినపత్రికల సర్క్యులేషన్ 1961—62నాటికన్న పెరగలేదనీ, ఏ ప్రాతిపదిక మీద ఈ పత్రికలకు కోటాయిస్తున్నారని శ్రీ అరోరా ప్రశ్నించగా ఇందుకు నిర్ణయించబడిన ప్రభుత్వవిధానాన్ని అనుసరించి కోటాలు నిర్ణయిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

1961—62 సంవత్సరపు సర్క్యులేషన్‌ను ప్రభుత్వం ప్రమాణంగా తీసుకున్నది.

ఈ విధానంవల్ల కొన్ని దేశభాషాపత్రికలకు ఇబ్బందులు కలిగివుండవచ్చుననీ, అయినప్పటికీ 1961—62 స్థాయిని ప్రమాణంగా తీసుకున్న విధానాన్ని మార్చేందుకు విదేశీద్రవ్యంకొరతవల్ల వీలులేదనీ కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీ బి. డి. ఖోబ్రగడే అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ తెలియ జేశారు.

చిన్న ఆయుధాల ప్రదర్శన

మన ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో ఉత్పత్తిఅయే చిన్న ఆయుధాలు, మందుగుండుసామగ్రి, ఇతర సామానుల ప్రదర్శన ఒకటి పార్లమెంటుభవనంలో ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన కలదని రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. రఘురామయ్య నిన్న రాజ్యసభలో శ్రీ యం. రత్నస్వామికి తెలియజేశారు.

బ్లేడుతో గాయపరచిన ముద్దాయిలకు బెయిలు నిరాకరణ

నర్సరావుపేట, ఆగస్టు 28:— ఇటీవల దాట్ల మధుసూదనరాజును రేజర్ బ్లేడుతో కోసినందుకు అరెస్టుచేసిన, ఆరోపణపై రిమాండులో వుంచబడిన యేలూరి మల్లికార్జునరావు, అతని సోదరులు లక్ష్మీనారాయణ, చంగల్‌రావు, సుబ్బారెడ్డి తరఫున దాఖలుచేయబడిన జామీను దరఖాస్తును గుంటూరు సెషన్సు జడ్జి నిరాకరించారు.

ఇంతవరకు ప్రాసిక్యూషన్‌వారు సేకరించిన కథనం ప్రకారం ఇలా తెలుస్తున్నది:

మధుసూదనరాజు కామిక్ యాక్టరుగా పనిచేస్తున్నాడట డ్యాన్సు పార్టీ స్త్రీలపై మల్లికార్జునరావు వగైరా యింటిలో జొరబడి దౌర్జన్యము చేయబోగా రాజు అడ్డుపడినందున అతనిని తీవ్రముగా కొట్టేవారట. తర్వాత రాజు తనకు పైవారలవల్ల ప్రాణహాని జరుగగలదనే భయంతో రక్షణకు పోలీసువారికి అభ్యర్థనను వ్రాసుకొంటున్న తరుణంలో అతను కూర్చొనివున్న స్టూడియోలోనికి పైవారలు ప్రవేశించి రాజును రేజరు బ్లేడుతో ముఖంపైన, మెడపైన తీవ్రంగా కోసివారడ.

ఆచోకీ తెలిసిన పోలీసువారు నేరస్థులను అక్కడికక్కడే క్షణములో అరెస్టు చేసినట్లు నమోదు చేయబడినది.

ముద్దాయిలతరుపున శ్రీ బసివిరెడ్డి, ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ కర్రావరసింహారావు వాదించారు. సీనియర్ యస్. ఐ. కె. శ్రీనివాసరావు అసిస్టెంట్ ఎ. మల్లయ్య దర్యాప్తు కొనసాగిస్తున్నారు. (మ. ప్ర.)

రు. 2,800 లు జేబుదొంగతనం

రాజమండ్రి, ఆగస్టు 29:— రామచంద్రపురం తాలూకా నల్లూరు నివాసి అయిన శ్రీ చుండూరు వెంకట్రాజు అనే రైతు అక్కడ తనయెడ్లు అమ్ముకొని హైద్రాబాద్ పోతూ నిన్న వెంకటేశ్వర టాకీస్‌లో సినిమా రెండవ ఆటకు వెళ్లగా ఆయన జేబులోని 28 వంద రూపాయల నోట్లు ఎవరో తస్కరించారు.

రాజమండ్రి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. వరహాలరాజు పట్టణంలోని సబిన్‌స్పెక్టర్ల సహాయంతోనూ డిటెక్టివ్ స్క్వాడ్ సహాయంతోను నక్కెళ్ల తాతారావు అనే 12 ఏళ్ల కుర్రవానిని 25 వందరూపాయల నోట్లతో పట్టుకున్నారు. 3 వంద రూపాయల నోట్లతో పరారైనవాని సహచరుడు చామకూడ హనుమంతరావును పట్టుకోవటానికి ప్రయత్నం జరుగుతున్నది. (మ. ప్ర.)

కుర్తాళం పీఠాధిపతి జన్మదినోత్సవం

కుర్తాళం, ఆగస్టు 27:— కుర్తాళం పీఠాధిపతి జగద్గురు శ్రీ రామానంద భారతీ స్వామి 63 వ జన్మదిన మహోత్సవం కుర్తాళంలో శ్రీ సిద్ధేశ్వరీపీఠం దత్తాత్రేయ మందిరంలో 21 వ తేదీన వైభవోపేతంగా జరిగింది. శ్రీ స్వామి భక్తులకు ఆశీర్వచనములతో తీర్థప్రసాద లిచ్చారు. పీఠములోగల ఐదు దేవాలయములకు పూరేగింపుతో మంగళవాద్యములతో ఉపనిషత్‌మంత్ర పఠనములతో ప్రదక్షిణలు చేశారు. బెంకాడి పురవాసులు, ప్రముఖన్యాయవాదులు శ్రీ రామనాథ అయ్యర్ దంపతులు స్వామివారికి నూతనవస్త్రములు సమర్పించి, పాదపూజ గావించారు. వారిని శ్రీ స్వామి ఆశీర్వదించారు.

తర్వాత ఆజ్యధారా హోమము శ్రీ రాజరాజేశ్వరీదేవికి పూర్ణకుంభాభిషేకము పూజలు గావింపబడినవి. పిమ్మట సమారాధన జరిగింది.



హైదరాబాదులోని రవీంద్రభారతి ఆగస్టు 24 వ తేదీన ఏర్పాటుచేసిన గురజాడ అప్పారావుపై గోష్ఠిలో శ్రీ రావూరి వెంకట సత్యనారాయణ ప్రసంగించారు. శ్రీయుతులు బోయి భీమన్న, ఖండవల్లి లక్ష్మీరంజనం, గిడుగు సీతాపతి కూడా ఈ చిత్రంలో వున్నారు

పంట దిగుబడిని పెంచడానికి నూతనపద్ధతుల అన్వేషణ

అవశ్యకమని వ్యవసాయపరిశోధకమండలి వార్షికసమావేశంలో పాటిల్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30: అభివృద్ధికై సాగిస్తున్న ఒకానొక కృషిలో, మున్ముందు మరికొంతఉన్నత స్థాయి పురోభివృద్ధిని సాధించాలంటే ప్రస్తుతం మనకు గల సౌకర్యాలు కొన్నింటిని త్యాగంచేయక తప్పదని నిన్న ఇక్కడ 'భారత వ్యవసాయపరిశోధక మండలి పాలకవర్గం వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ వక్కాణించారు.

వివిధ పరిశ్రమల నిర్మాణానికై విదేశమారకద్రవ్యం సంపాదించుకోవలసివచ్చినప్పుడు పంచదార విషయంలో మన అవసరాలు కొంత తగ్గించుకొని పంచదారను ఎగుమతి చేసుకోవచ్చునని ఆయన తెలియజేశారు.

శ్రీ పాటిల్ ఈ సమావేశానికి హాజరుకాజాలనందున ఆయన ప్రసంగాన్ని ఆయన తరఫున భారతవ్యవసాయ పరిశోధకమండలి ఉపాధ్యక్షులు శ్రీ ఏ. డి. పండిట్ చదివి వినిపించారు. వ్యవసాయపరిశోధన నిర్వహించవలసిన ప్రముఖపాత్రను గురించి ప్రస్తావిస్తూ శ్రీ పాటిల్ తమ ప్రసంగంలో వ్యవసాయ శాస్త్రజ్ఞులు ఈనాడు పంట దిగుబడి అభివృద్ధి కావడానికి పద్ధతులు కనుగొనడమేకాక, పైరులపుష్టికరమైనపదార్థాలను అభివృద్ధి పరచడానికికూడా మార్గాలు అన్వేషించవలసి ఉన్నదని వివరించారు. ఈ ప్రకారం వ్యవసాయ పరిశోధక మండలి తన పరిశోధన కార్యక్రమాన్ని పునరుజ్జీవింపజేసి, దేశంలో పరిశోధన కృషికి మరింత నిర్దిష్టమైన స్వరూపాన్ని ఇవ్వగలదనే తాము ఆశిస్తున్నామని అన్నారు.

వ్యవసాయకుల్‌ఫైనాన్సు కార్పొరేషన్‌ఏర్పాటు వ్యవసాయరంగంలో మరొక మైలురాయి అని శ్రీ పాటిల్ పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ పనిచేయడానికి ఇండియా రిజర్వుబ్యాంకు ఇప్పుడు తోడ్పడుతున్నదని అన్నారు.

వివిధ రకాల దీర్ఘకాలపు పంటలకు ముఖ్యంగా మిరియాలు, ఏలకులు మున్నగుసుగంధద్రవ్యాలకు సంబంధించిన పంటలకు ఋణాలు లభించేటట్లు చేయడానికి నమూనా పథకాలు రూపొందించబడినవని ఆయన తెలియజేశారు.

వ్యవసాయ పరిపాలననుగురించి ప్రస్తావిస్తూ శ్రీ పాటిల్, సిబ్బంది ఉద్యోగ పరిస్థితులు అభివృద్ధిపరిస్తేతప్ప, వ్యవసాయశాఖ ఉద్యోగాలలోకి సమర్థులైనవారిని, అర్హులైనవారిని ఆకర్షించజాలమని అంగీకరించారు. అఖిలభారత వ్యవసాయ సర్వీసు ఏర్పాటు చేయడానికి ప్రాథమిక చర్యలు గైకొనబడుతున్నవని కూడా శ్రీ పాటిల్ విశదపరిచారు.

రసాయనిక ఎరువుల ధరలు

తగ్గించాలని సూచన

న్యూ ఢిల్లీ, ఆగస్టు 30:— నిన్న ఇచ్చట కేంద్ర వ్యవసాయశాఖమంత్రి డాక్టర్ రామ్‌సుభాసింగ్ అధ్యక్షతను, రాష్ట్ర వ్యవసాయ మంత్రుల సమావేశం అధిక ఆహారోత్పత్తి దృష్ట్యా అవసరమైవున్న రసాయనిక ఎరువుల సప్లయ్ గురించి చర్చించింది.

దేశంలో వివిధ రాష్ట్రాలలో రసాయనిక ఎరువులను నిలవచేయడం, ధరలు, మున్నగు సమస్యలపై సమావేశం దీర్ఘంగా సమాలోచించింది.

సమావేశానికి కేంద్ర మంత్రులు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ ఎస్. కె. డే, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్‌లు హాజరయారు.

రసాయనిక ఎరువుల ధరలు మనదేశంలో విపరీతంగా వున్నాయనీ, రైతులకు అందుబాటులో వుండేవిధంగా ధరలు తగ్గించాలని రాష్ట్ర మంత్రులు సూచించారు.

బంగారం కంట్రోలు నిబంధనలు ఉల్లంఘన

జులై నెలలో రు. 6.2 లక్షల విలువగల సరకు స్వాధీనం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 30:— బంగారం మొదలైన వస్తువులను అక్రమంగా రవాణా చేస్తున్న సందర్భాలలో ప్రభుత్వ అధికారులు గత జులై నెలలో రు. 30.6 లక్షల విలువగల వాటిని స్వాధీన పరుచుకున్నారు. ఇదే నెలలో గత సంవత్సరం వారు పట్టుకున్న వస్తువుల విలువ రు. 12.08 లక్షలు.

ఈ జులై నెలలో స్వాధీనం చేసుకున్నవాటిలో బంగారం విలువ రు. 6.29 లక్షలు వుంటుంది. ఈ విలువను అంతర్జాతీయ రేటును అనుసరించి అంచనా వేశారు. ఈ బంగారంలో బంగారం కంట్రోలు నిబంధనలు ఉల్లంఘించిన వారివద్ద నుంచి స్వాధీనం చేసుకున్న బంగారం కూడావుంది.

ఎనిమిది కేసులలో ప్రకటించిన కోర్టు తీర్పులలో నేరస్తులకు ఖైదు, జుల్మానాలు విధించబడ్డాయి.

స్త్రీపై దురాగతానికి తెగించిన యువకుడు

గ్రామస్థులు పట్టుకొని పోలీసులకప్పగించిన వైనం

సత్తెనపల్లి, ఆగస్టు 27:— రెంటపాళ్ల వాస్తవ్యుడు బత్తుల రాయప్ప(25) 22 వ తేదీ ఇరుకుపాలెం గ్రామ పొలంలో గడ్డికొరకై వచ్చిన యువతి షేక్ మదార్ బీ(20)ని బలాత్కరించి మానభంగం చేయ ప్రయత్నించి విఫలుడయి కోపోద్రేకంతో ఆమెను చెవులదగ్గర, చెంపలవద్ద రేజరు బ్లేడుతో గాయపరచి భయపెట్టి లొంగతీసికొన బోయినాడట. ఆమె వెర్రికేకలు విని కొందరు అచ్చటికి పరుగెత్తి వచ్చారు. వారిని చూసి రాయప్ప స్త్రీనివదలి, ప్రక్కన ఏపుగా పెరిగిన జొన్నచేలో జొరబడ్డాడు. గ్రామంలోని వారు దాదాపు 50 మంది వచ్చి చేనుచుట్టూ ముట్టడివేసి, రాయప్పను పట్టుకొని యుచ్చటి పోలీసుస్టేషన్‌కు తీసికొనివచ్చి అప్పగించారు. మదార్‌బీని హాస్పిటల్‌లో చేర్చారు. నెమ్మదిగా కోలుకొంటున్నది.

పోలీస్‌వారు విచారించగా రాయప్ప స్వగ్రామమైన రెంటపాళ్ళనుండి ఇరుకుపాలెం గ్రామ పొలంలోగుండా తన అత్తవారున్న నార్నెపాడు గ్రామం వెడుతుండగా పొలంలో ఒంటరిగా కనుపించిన మదార్‌బీపై ఈ చర్య చేసినట్లు తెలుస్తున్నది. పోలీస్ దర్యాప్తు జరుగుతున్నది.

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఆగస్టు 30:—

వెండి 1 కిలోగ్రాం	235—00
" చిల్లర 10 గ్రాములు	2—40

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	80—00
సుపీరియర్	83—00
వేరుశనగనూనె ఎక్సైజు పన్నుతో మద్రాసు గోడవును వద్ద	188—50
తిరుపుత్తూరు ఆముదముఎక్సువెల్లర మద్రాసు గోడవున్	143—00
కొబ్బరినూనె	51—50
రాజా ఆరని	51—50
వేరుశనగ కేక్	51—75

పెద్దపెద్ద సంస్థలలో కార్మికుల తొలగింపు

నిరోధించడానికి ఆర్డినెన్సు అవసరమని శ్రీ వేదుల విజ్ఞప్తి

విజయవాడ ఆగస్టు 20:— పెద్దపెద్ద సంస్థలలోకార్మికులను పెద్దయెత్తున అక్రమంగా తొలగించే విధానాన్ని నిరోధించడానికి రాష్ట్రప్రభుత్వం ఒక ఆర్డినెన్సును ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ శాఖీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు విజ్ఞప్తి చేశారు.

ఆయన గుంటూరు జిల్లాలో పర్యటించిన తర్వాత నిన్న సాయంత్రం ఇక్కడకు వచ్చారు. దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితిని ఆసరాగా తీసుకుని కొన్ని సంస్థలలో కార్మికులను తొలగించడానికి ప్రయత్నిస్తున్నారనీ, ముఖ్యంగా ఐ. ఎల్. టి. డి. సంస్థలో 8 వేల కార్మికులను తొలగించనున్నారనీ, ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు.

ఐ. ఎల్. టి. డి. పాలకవర్గం తో కమ్యూనిస్టు యూనియన్ 'కుమ్మక్కు' అయిందనికూడా ఆయన ఆరోపించారు. కార్మికులను తొలగించడం పారిశ్రామిక శాంతి ఒడంబడికకు వ్యతిరేకమనీ, ఇందుకు కార్మిక ప్రతినిధులు అంగీకరించవలసి వున్నదనీ, ఆయన విశదీకరించారు. విజయవాడలో కూడా కార్మిక విద్యాకేంద్రం ఏర్పాటు చేస్తున్నారనీ, కార్మికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలనీ, ఆయన చెప్పారు.

పాలకొల్లు శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు, హోమ తర్పణాలతో పండ్రెండుమంది ఋత్విక్కులచే వైభవంగా జరిగినవి.

విజయవాడ-నాగార్జున సాగర్ ఎక్స్‌ప్రెస్ బస్

సెప్టెంబరు 1 నుంచి నడపడానికి ఆర్. టి. సి. నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 29:— జగ్గయ్యపేట, మిర్యాలగూడాల మీదుగా విజయవాడ—నాగార్జున సాగర్‌లమధ్య ఎక్స్‌ప్రెస్సు బస్సుసర్వీసును సెప్టెంబర్ ఒకటినుండి ప్రవేశ పెట్టడానికి రోడ్డు రవాణా కార్పొరేషన్ నిర్ణయించింది. ఆ రోజునుంచి హైదరాబాద్—నర్సాపురం రాత్రి ఎక్స్‌ప్రెస్సుసర్వీసులో కొత్త సౌకర్యాలు ప్రవేశ పెట్టడానికి కూడా నిర్ణయించారు.

విజయవాడ—నాగార్జున సాగర్ బస్సు విజయవాడలో మధ్యాహ్నం 12—30 కు బయలుదేరి రాత్రి ఏడుగంటలకు నాగార్జునసాగర్ చేరుకుంటుంది. అక్కడి నుంచి బస్సు ఉదయం ఆరుగంటలకు బయలుదేరి, విజయవాడకు మధ్యాహ్నం 12—30 చేరుకుంటుంది. బస్సు రేటు రు.7—20. విజయవాడనుంచి సెప్టెంబర్ 1 న మొదటి బస్సు బయలు దేరుతుంది. నాగార్జునసాగర్ నుంచి మర్నాడు మొదటిబస్సు బయలుదేరుంతుంది.

హైదరాబాద్— నర్సాపురం రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్సు మారుటేరు పెనుగొండ లలో కూడ ఆపుతారు. సెప్టెంబరు 1 నుంచి ఈ సర్వీసును భీమవరం నుంచి కనెక్షనులను పాలకొల్లులో ఏర్పాట్లు చేస్తారు. భీమవరం, హైదరాబాద్ లలో ముందుగాటిక్కెట్లు యిచ్చే ఏర్పాట్లు చేశారు. బస్సులలో మచినీటి సదుపాయాలు ఏర్పాట్లు చేస్తున్నారు.

'నేత' సహకార నూలుమిల్లుకు ఆర్థిక సహాయం

ప్రభుత్వానికి శ్రీ కొండా లక్ష్మణ్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 29:— నేత, సహకార నూలు మిల్లుల పాలకవర్గం మాజీ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ నిన్న ఒక ప్రకటన చేస్తూ, మిల్లు సమర్థవంతంగా పని చేయడానికి వెంటనే రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సహాయం చేయా అన్నారు.

స్వల్పకాల ఋణంగా రు. 15 లక్షలు సహాయం యిమ్మని గత ఏప్రిల్ నెలలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయబడిందనీ, ఇంతవరకూ ఎట్టి చర్యా తీసుకోలేదనీ ఆయన తెలియజేశారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం ఇవ్వకుండా ఉంటే మిల్లు పనిచేయటం కష్టమని శ్రీ బాపూజీ వివరించారు.

మిల్లు పరిపాలనలో లోపాలు ఉన్నాయని చేసిన ఆరోపణలలో నిజం లేదనీ, మిల్లు డైరెక్టర్లలో ఎక్కువమంది [illegible] ఆయన చెప్పారు.

పాలకొల్లులో నాటికల పోటీ

దరఖాస్తులకు గడువు

పాలకొల్లు, ఆగస్టు 29:— పాలకొల్లు మహాత్మా మైత్రీబృందం సమావేశమై నూతన కార్యవర్గం ఎన్నుకొన్నది. శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి గౌరవ అధ్యక్షులు, శ్రీ వల్లూ రాజా—అధ్యక్షులు, శ్రీ యియ్యపు వీరభద్రరావు, శ్రీ పోలిసెట్టి వీరస్వామి (బేబీ), శ్రీ నిల్లా వీరమల్లన్న—ఉపాధ్యక్షులు, శ్రీ కె. యస్. శంకరరావు—గౌరవ కార్యదర్శి, శ్రీ అడబాల వీరాస్వామిరాజా—కార్యదర్శి, శ్రీ చీకట్ల నరసింహమూర్తి, శ్రీ పోకల జగన్నాథరావు, శ్రీ యస్. సింహాద్రి సహాయ కార్యదర్శులు, శ్రీ వల్లూరి వీరభద్రరావు—కోశాధికారి, శ్రీ అందే పిచ్చయ్య—ఆర్గనైజరు, మరికొంతమంది సభ్యులు.

ఈ బృందం నిర్వహించనున్న నాటికల పోటీలకు సమాజాలవారు సెప్టెంబరు 15 లోగా రచనలు పంపాలని తెలియజేస్తున్నారు. (మ. ప్ర.)

ఎస్‌కార్ట్స్ బ్లేడులకు
గుడ్‌మార్నింగ్ సేఫ్టీ రేజర్లకు
ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా,
డిస్ట్రిబ్యూటర్లు కావలెను
వివరములకు:
గోకుల్ ట్రేడింగ్ ఏజన్సీస్
జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డు, ఫోన్: 42154. హైదరాబాద్, ఏ. పి.



పూర్తిగా కడిగివేయునది! 51
క్వింక్
వాష్‌బుల్ రాయల్ బ్లు
ఇది ఒక్కటే సాల్వ్-X గల సిరా— మీరు వ్రాయుచుండగా మీ పెన్‌ను శుభ్రపరచును.
భారతదేశంలో తయారుచేయబడును.
పెల్‌పార్కర్ కంపెనీ లిమిటెడ్ మద్రాసు 32

ఒకసారి మీరు పోల్సనువారి ఫ్రెంచి కాఫీని త్రాగిన యెడల.... మీరు ఎల్లప్పుడు దానిని మాత్రమే త్రాగుదురు!
ఎందుచేతనంటే, దాని రుచి, సువాసన సంతృప్తికరముగా నుండును.
పోల్సన్‌వారి ఫ్రెంచి కాఫీ రుచి వేరు.
జీర్ణమునకు సహాయపడు చికరీ
దానిలో వున్నది .... కాఫీలో బాగా కలియును ....
ఆనందకరమైన, ఉత్సాహమునిచ్చు కాఫీని తయారు చేయును.
మీరు కూడ పోల్సన్ వారి
ఫ్రెంచి కాఫీని త్రాగండి!



అమూల్యమైన ఉచిత బహుమానములకొరకై మీ కూపనులను తీసుకొనుట మరువకండి — చిన్నపిల్లల పుస్తకము నుండి 30 పీస్ డిన్నర్ సెట్ వరకు ఏదైనా.

ఒక సోవియెట్ డీజెల్ ట్రాక్టర్‌ను గెలుపొందండి



వి/ఓ ట్రాక్టరోఎక్స్‌పోర్ట్, మాస్కో, వారితో సహకారంతో మేము మా ప్రదేశంలో యు.ఎస్.ఎస్.ఆర్. ట్రాక్టర్లను ఉత్సాహంగా ఉపయోగించిన వారికి ఒక సోవియట్ డీజెల్ ట్రాక్టరు డి. టి. 148. 14 హెచ్.పి., ని బహూకరింపటకు నిశ్చయించినాము.

- ఏ మోడల్ సోవియట్ ట్రాక్టర్లనైనా ఉపయోగించేవారు ఈ పోటీలో పాల్గొనుటకు అర్హులు.
- సోవియట్ డీజెల్ ట్రాక్టరు ఉపయోగించేవారితో ఒక్కరు మాత్రమే పెట్టు చేయబడెదరు.
- సెలక్షను విషయములో మా నిర్ణయము తుదియైనది, బైండింగ్ అయినది అయియుంటుంది. ఎట్టి ఉత్తరప్రత్యుత్తరములును జరుపబడవు.
- పోటీ 1963, సెప్టెంబరు 15 వ ముగియును.

ఎంట్రీలు గురించిన వివరములకు తూర్పు ఇండియా, ఆంధ్రప్రదేశ్‌లకు సోల్ ఇంపోర్టర్లమైన మాకు వ్రాయండి:

యు.ఎస్.ఎస్.ఆర్. నుండి ఇండియాకు 5000 వ వ్యవసాయపు ట్రాక్టరు చేరుచున్నప్పుడు చేస్తున్న ఉత్సవ సందర్భాన.

ఈ ట్రాక్టరు 1963, సెప్టెంబరు చివరి వారంలో యూనియన్ వ్యవసాయ మంత్రి గౌరవనీయ డా. రామ్ సుభగ్‌సింగ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌గార్ల సమక్షంలో బహూకరింపబడును.

భారత్ ఇండస్ట్రీస్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్

V/O TRAKTOROEXPORT MOSCOW, U.S.S.R.

ట్రూఫాక్. వాసింప్ సేఎ్. కలకత్తా—1 • తంతి: "BHARATSEED" ఫోన్: 23-6571 (3 లైన్లు)

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.